

ఆంధ్రపత్రిక
ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు
సంపుటి : 38 సంచిక : 142 విజయవాడ 1-6-1973 శుక్రవారం 8 పేజీలు 16 పైసలు

ప్రొద్దుతిరుగుడు నూనె
శ్రీ రామానంద ఆయిల్ మిల్
సత్తెనపల్లి, గుంటూరు జిల్లా.

వచ్చే ఖరీఫ్ పంటలో ఆహార ధాన్యాల సేకరణ ధర హెచ్చింపు

1973-74లో 11 కోట్ల 50 లక్షల టన్నుల ఉత్పత్తి సాధనకు నిర్ణయం

కేంద్ర వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ షిందే ప్రకటన

న్యూఢిల్లీ, మే 31: వచ్చే ఖరీఫ్ సంవత్సరాలలో ధాన్యాలు, బియ్యం ప్రొక్యూర్మెంటు ధరలు గత ఏడాది నిర్ణయించిన ప్రస్తుత ధరలకంటె ఎక్కువగా వుంటాయని కేంద్ర ఆహారశాఖ స్టేటుమంత్రి శ్రీ ఎ. పి. షిందే నేడు ఇక్కడ సూచించారు. 1973—74లో 11కోట్ల 50 లక్షల ఆహారధాన్యాలను పండించాలని కేంద్రం నిర్ణయించిందని కూడా శ్రీ షిందే తెలిపారు. ఇప్పటి సూచనలబట్టి ఈసారి ఖరీఫ్ పంట వచ్చి బాగా వుంటుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

రేపు జూన్ 1 వ తారీఖున వ్యవసాయ పంట తరం ఆరంభం కానున్న సందర్భంగా శ్రీ షిందే నేడు విలేఖరుల సమావేశంలో సంవత్సరంలో వ్యవసాయోత్పత్తి ...

ఇప్పటి ఆహార ధాన్యాల సేకరణ ధర క్వింటాల్ 1 కి రు. 56 అని, గత ఏడాది వ్యవసాయధరల కమిషన్ సిఫారసుల ప్రాతిపదికపై ఈ ధర నిర్ణయించబడిందని ఆయన చెప్పారు.

ఆ కమిషన్ వచ్చే ఖరీఫ్ పంట ధరల ... జూన్ 14 న ఇక్కడ సమావేశం ... ధరలను నిర్ణయించగలదని శ్రీ షిందే చెప్పారు.

కమిషన్ ఆ నివేదికను అంతా సమర్పించ ... వచ్చే ఏడాది ఖరీఫ్ పంట ధరలు రు. 56 కంటె ఎక్కువగా వుండగలవని విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

1973—74 సంవత్సరానికి ఆహార ధాన్యాల ఉత్పత్తి లక్ష్యాన్ని 11 కోట్ల 50 లక్షల టన్నులుగా కేంద్రం నిర్ణయించిందని, ఇందులో ఖరీఫ్ పంట లక్ష్యం 6 కోట్ల 70 లక్షల టన్నులని ఆయన తెలిపారు.

రాష్ట్రాలకు అధికార బృందాలు

ఖరీఫ్ పంట ఉత్పత్తి కార్యక్రమానికి ...

మిగతా 3 వ పేజీలో

లోకో సిబ్బంది సమ్మె విరమణ

న్యూఢిల్లీ, మే 31: ఉత్తరాదిలో వివిధ రైల్వేలలో ... సిబ్బంది సమ్మె విరమించారు.

... శ్రీ నారాయణరావు ...

హైదరాబాద్ సమీపంలో బస్సు లూటీ: 12 మందికి కత్తిపోట్లు

ప్రయాణీకుల వద్దనుండి నగదు, నగలు దోచుకున్నారు

హైదరాబాద్, మే 31: ... హైదరాబాద్ ... 20 మందిదుండగులు ... ధనం, బంగారు ... పంచాయతీ సమితి ... హైదరాబాద్‌కు 40కి.మీ. దూరంలో వుంది. ...

... దొంగలు 12 మందిపైగా ప్రయాణికుల్ని కత్తులతో పొడిచారు. వారిలో ... గుర్తించారు. ఈ దొంగలు ప్రయాణికుల వద్దనుండి ...

నల్గొండ నుండి హైదరాబాదు వస్తుం...

మిగతా 3 వ పేజీలో

ఆంధ్రప్రదేశ్, వెల్లూరు, మద్రాసుల పిలుపు
కవిరాజ్ పండిట్
దుర్గాదత్ శర్మ
వైద్యసౌలభ్యాలను ఈ క్రింది హోటళ్లలో సంప్రదించండి.

హైదరాబాద్: జూన్ 1, 2 ఉదయం 8—00 గం. నుండి మధ్యాహ్నం 1—00 గం. సాయంత్రం 4—00 గం. నుంచి రాత్రి 7—00 గం. తాజమహల్ హోటల్, కింగ్ కోటి రోడ్, ఫోన్ 40181
వరంగల్: జూన్ 3, ఉదయం 8. 0 నుంచి సాయంత్రం 5.00 గం. వరకు, హోటల్ నటరాజ్, బోర్డింగు అండ్ లాడ్జింగు, స్టేషన్ రోడ్డు, ఫోన్: 262
ఖమ్మం: జూన్ 4, ఉదయం 8. 0 నుంచి సా. 5.00 గం. ... లాడ్జింగు, ... ఫోన్: 166
... జూన్ 5 ఉదయం 8 00 గం. నుంచి సా. 5గం. వరకు ... ఫోన్: 90.
కాకినాడ: జూన్ 6, ఉదయం 8.00 గం.నుంచి సాయంత్రం 6.00 గం ఉడిపి లాడ్జి, ... ఫోన్: 368
తుని: జూన్ 7, ఉదయం 8.00 నుంచి సాయంత్రం 6.00 టి.బి. (ట్రావెలర్స్ బంగళా)
విశాఖపట్నం: జూన్ 8, ఉదయం 8.00 గం.నుంచి మధ్యాహ్నం 1.00 సాయంత్రం 4.00 గం.నుంచి రాత్రి 7.00 గం. హోటల్ ... ఫోన్: 3175
రాజమండ్రి: జూన్ 9, ఉదయం 8.00 గం.నుంచి సాయంత్రం 6.00 గం. వరకు హోటల్ అప్సర, ఫోన్: 827.
భీమవరం: జూన్ 10, ఉదయం 8.00 గం.నుంచి సాయంత్రం 6.00 గం. ... ఫోన్: 418
విజయవాడ: జూన్ 11, ఉదయం 8.00 గం.నుంచి మధ్యాహ్నం 1.00 గం. సాయంత్రం 4.00 గం.నుంచి రాత్రి 7 00 గం. ... గాంధీనగర్, ఫోన్: 2386.
తెనాలి: జూన్ 12, ఉదయం 8.00 గం. నుంచి సాయంత్రం 6.00 గం. రత్నం లాడ్జింగ్, గాంధీచౌక్ దగ్గర, ఫోన్: 286.
గుంటూరు: జూన్ 13, ఉదయం 8.00 గం.నుంచి సాయంత్రం 6.00గం. ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్‌రోడ్డు, ఫోన్: 181
ఒంగోలు: జూన్ 14, ఉదయం 8.00గం. నుంచి సాయంత్రం 5.00 గం. హోటల్ ... జి.టి. రోడ్డు, ఫోన్: 171
నెల్లూరు: జూన్ 15, ఉదయం 8.00 గం నుంచి సాయంత్రం 5.00 గం. శ్రీ కోమల లాడ్జి, ... వీధి, ... ఫోన్: 376
తిరుపతి: జూన్ 16, ఉదయం 8 00 గం నుంచి సాయంత్రం 5.00 గం బాలాజీ లాడ్జి, ఫోన్: 304
మదనపల్లె: జూన్ 17, ఉదయం 8.00 గం.నుంచి సాయంత్రం 5.00 గం. జ్యోతిలాడ్జి, సి టి ఎం రోడ్డు, ఫోన్: 80
కడప: జూన్ 18, ఉదయం 8 00 గం.నుంచి సాయంత్రం 5.00 గం.వరకు ... రోడ్డు.
అనంతపూర్: జూన్ 19, ఉదయం 8 00 గం.నుంచి సాయంత్రం 5.00గం. హోటల్ ఆరామ్, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, ... ఫోన్: 218
కర్నూలు: జూన్ 20, ఉదయం 8.00 గం.నుండి సాయంత్రం 5.00 గం. ... హోటల్, ఫోన్: 220.
... జూన్ 21, ఉదయం 8.00గం.నుంచి సాయంత్రం 5.00 హోటల్ ... రోడ్డు, ఫోన్: 711
వెల్లూరు: జూన్ 22, ఉదయం 8.00 గం.నుంచి సాయంత్రం 5.00గం ... గాంధీరోడ్డు, ఫోన్: 1103
మద్రాసు: జూన్ 23, 24. ఉదయం 8.00 గం.నుంచి మధ్యాహ్నం 1.00గం. సాయంత్రం 4.00 గం.నుంచి రాత్రి 7 గం. ... హోటల్, ... రోడ్డు, మైలాపూర్, ఫోన్: 83111.
...

KALPA PHARMACY
Navratna Chowk, JULLUNDUR CITY, (Punjab)
BT-PP-12

... విమానయాన, పర్యాటకశాఖ స్టేట్ మంత్రి డాక్టర్ సరోజిని మహిషి మే 27 న దేవాలయం దర్శించినప్పటి చిత్రం

భారత నౌకాదళానికి త్వరలో కొత్త యుద్ధ నౌకల ఏర్పాటు

విశాఖపట్నంలో అడ్మిరల్ ఎస్. ఎన్. కోహ్లి ప్రకటన

విశాఖపట్నం, మే 31: ఎట్టి అవాంతరాన్ని పరిస్థితులనైనా ఎదుర్కొనడానికి సిద్ధంగా వుండేందుకు త్వరలోనే భారత నౌకాదళం కొత్త యుద్ధ నౌకలను, జలాంతర్గాములను ఏర్పరచుకోగలదని నౌకాదళ సిబ్బంది ప్రధానాధికారి అడ్మిరల్ ఎస్. ఎన్. కోహ్లి నేడు యిక్కడ అన్నారు.

ప్రస్తుతం భారతనౌకాదళానికి సోవియట్ యూనియన్ యిచ్చిన నాలుగు జలాంతర్గాములు ఉన్నాయి.

తన గౌరవార్థం ఏర్పాటైన పెరేడ్‌ను తిలకించిన అనంతరం శ్రీ కోహ్లి మాట్లాడుతూ 1971లో పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధ సమయంలో తూర్పు నౌకాదళం సాధించిన వివిధ ఘన కార్యాలను ఆయన అభినందించారు.

న్యూఢిల్లీలో ఒక వారం రోజులక్రిందట జరిగిన అనేక సమావేశాలలో నౌకాదళానికి, వైమానిక దళానికి, సైనిక దళానికి ఒక సమగ్రమైన పథకాన్ని రూపొందించాలని నిర్ణయించినట్లు శ్రీ కోహ్లి చెప్పారు.

వచ్చేపది సంవత్సరాలలో పాత నౌకలను తీసివేసి, కొత్త వాటిని ఏర్పాటు చేయుగలమని, ప్రస్తుతం వెంటనే కొన్ని పాతనౌకల స్థానే కొత్త వాటిని ఏర్పాటు చేయగలమని ఆయన చెప్పారు.

తూర్పు, పశ్చిమ ప్రాంత నౌకాదళాలకు ... కేంద్ర ...

టెక్ నౌకాశాఖకు ప్రాధాన్యత ... ఆయన అన్నారు. నౌకాశాఖ సిబ్బంది ... పరిస్థితులను ఆకళింపుచేసుకుని, ... తమను తాము నిర్వర్తించాలని చెప్పారు.

నావికులు, అధికారులు వారి కుటుంబాల క్షేమం తనకు అత్యంత ప్రధానమని శ్రీ కోహ్లి అన్నారు.

సేకమిషన్ వినోదిక వివిధశాఖల ముఖ్య అధికారులకు పంపబడినదని, వారు దానిని పరిశీలించి, కొన్ని లోపాలను, చిక్కులను కనుగొన్నారని శ్రీ కోహ్లి చెప్పారు.

అధికారులు, నావికులు పూర్తిగా ... సహకరించనే తాను విజయాన్ని సాధించగలనని ఆయన అన్నారు. ... ప్రకటించారు.

భలే - భలే

మురికి కూపంగా ఉన్న ఆమదాలవలస హరిజన హాస్టల్: శ్రీ శరేన్ ఆకస్మిక తనిఖీ

శ్రీకాకుళం, మే 31 : ఆమదాలవలస ... హాస్టలును గవర్నరు సలహాదారు శ్రీ ... శరేన్ ... నిన్న సందర్శించారు.

అక్కడ హాజరుపట్టీలో 15 మంది ఉపాధ్యాయులు ... వారిలో ... హాస్టల్ మేనేజర్ ... ఉన్నారు. ... హాస్టల్, ఆ పాతకాల 'భోగస్' అని తేలింది.

శ్రీ శరేన్ హరిజన్ హాస్టలులో వంటయింటి బ్లాక్‌కి వెళ్లి అక్కడ బియ్యం మాత్రమే ఉండటాన్ని చూశారు. వేరే పదార్థాలు, కూరగాయలు ఏమీ లేవు. తమకు ఉదయంపూట గంజి యిస్తున్నారని, మధ్యాహ్నం భోజనం లోనూ, రాత్రిపూట భోజనంలోనూ కూరలు వుండటంలేదని విద్యార్థులు ఫిర్యాదు చేశారు.

ఆ ప్రదేశమంతా మురికి కూపంగా ఉంది. విద్యుచ్ఛక్తి బిల్లులు చెల్లించని కారణంగా హాస్టల్ అంతా చీకటిగా వుంది.

శ్రీ శరేన్ ఆ చీకటి హాస్టలులోకి కూడా దీపంతో వెళ్లి చూశారు. హాస్టల్ అంతా జలమయమై ఉంది. ఎనిమిది అడుగులు, 12 అడుగులగదిలో 12మంది విద్యార్థులు కటిక నేలమీద నిద్రిస్తున్నారు. హాజరు పట్టీలో ఏప్రిల్ నెలలో 262 మంది హాజరులో ఉన్నట్లుగా పేర్కొనబడిందని, కాని 116 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నట్లు హరిజన్ దీనం సహాయంతో శ్రీ శరేన్ లెక్కపెట్టగా తేలింది.

మేనేజరు గ్రాంటులను స్వాహా చేయడానికి రెండు రిజిస్టర్లను నిర్వహిస్తున్నట్లు గాతేలింది. శ్రీ శరేన్ సంక్షేమశాఖ అధికారులను ఈ 'భోగస్' సంస్థకు ఎంతసొమ్ము చెల్లించారని ప్రశ్నించారు.

సాంఘిక సంక్షేమ శాఖ ఈ సంస్థ మేనేజర్‌తో పరోక్షంగా చేతులు కలిపినదా? అనే సందేహం కలిగింది.

ఇటీవల కొన్ని బోగస్ హరిజన హాస్టళ్లపై కల్లోలం చెలరేగింది. (మా. వి)

కృష్ణా జిల్లాలో 234 సబ్సిడీ హాస్టళ్ళు స్వాధీనం

విజయవాడ, మే 31: ప్రభుత్వం నచ్చే సబ్సిడీతో నిర్వహిస్తున్న హాస్టల్ల కృతరంగం ఎలా ఉండేదంటే సబ్సిడీ హాస్టళ్లు యూనిట్టూ ఒకకట్టు కథలా తయారైనదని జిల్లా ఉన్నతాధికారి ఒకరు నిన్న ఇక్కడ సంజీవయ్య హర్షంతి సభలో అన్నారు.

ఈ హరిజన హాస్టళ్ళలో అసలు హరిజనులు ఉండటం లేదనీ సర్ణ హిందువులు హరిజనుల పేరులో వీటిలో వసతులు పొందుతున్నారని ఆయన చెప్పారు. కొన్ని చోట్ల ఈ హరిజన హాస్టళ్ళు రికార్డులలోనూ వాస్తవంగా వెళ్ళి చూస్తే అక్కడేమీ ఉండవన్నారు. హాస్టళ్ళ నిర్వాహకులు చాలీచాలనంత భోజన పెడుతూ హాస్టళ్ళను ఒక వ్యాపారంగా నిర్వహిస్తున్నారని వెంగళరెడ్డి కమిటీ పేర్కొన్నది. హరిజన హాస్టళ్ళలో ఉంటున్న వారు అసలు విద్యార్థులు కారని కొన్ని సందర్భాలలో తేలినట్లు ఆయన చెప్పారు. ఈ అన్యాయాలన్నింటినీ చూచి వెంగళరెడ్డి కమిటీ ఈ హాస్టళ్ళను ప్రభుత్వం స్వాధీనపర్చుకోవడం అవసరమని సిఫార్సు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నది.

సబ్సిడీపొందుతున్న హాస్టళ్ళు కృష్ణా జిల్లాలో మొత్తం 234 ఉన్నవి. వాటిలో 164 షెడ్యూల్డ్ జాతులు, 72 షెడ్యూల్డ్ తరగతులకు చెందినవి. పట్టణ ప్రాంతాలలో ఉండే హాస్టళ్ళలో విద్యార్థికి రు. 35లు చొప్పున లోగడ యిచ్చేవారు. పల్లె ప్రాంతాలలోనున్న హాస్టల్ వాసులకు రు. 23లు చొప్పున యిచ్చేవారు. ఇటీవల ఏప్రిల్ 1 నుండి బోర్డింగ్ గ్రాంటును మరి అయిదు రూపాయలు పెంచడం జరిగింది. జులై 1 నుండి రానున్న విద్యాసంవత్సరంనుండి ఈ హరిజన హాస్టళ్ళను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటున్నది.

ఆంధ్రలో పరిస్థితిపై కేంద్ర హోంశాఖ ...

న్యూఢిల్లీ, మే 31 : ఆంధ్రలో పరిస్థితిపై కేంద్ర హోం మంత్రిత్వశాఖ నేడు పర్యాలోచించినట్లు తెలుస్తున్నది. ముఖ్యంగా గత కొద్ది వారాలలో జరిగిన పరిణామాలను హోంశాఖ సమీక్షించినట్లు భావించ బడుతున్నది.

... ఆయన కొండిరెడ్డి ... పరువు, విద్యుచ్ఛక్తి కొరత, ఆహార కొరత, వివిధ రాష్ట్రాలలో ఎట్లా ఉన్నదీ ప్రస్తావించారు. ప్రభుత్వానికి విద్యుత్ కొరత ఉన్నప్పు...

... అన్నారు ... ప్రారంభించే ... ఏ రోజున ప్రారంభించే కూడదూ?





జీవితమంతా డబ్బుకోసమేనా పనిచేయడం? డబ్బేమీకు పనిచేసి పెట్టే పద్ధతి ఉందికదా! ఆ పద్ధతి ఏమిటో మీకు చూపటానికి మార్గదర్శి ఉండనే ఉంది. లాభసాటిగా ఉండే మార్గదర్శి పథకాలు అనేకం. వాటిని వినియోగించుకోండి. సులభమైన వాయిదాల చెల్లింపు ద్వారా ఒకేసారి అధిక మొత్తం పొందటానికి, ప్రతి పథకమూ కలిగించే సౌకర్యాలు గమనించండి. ఏ పద్ధతిలోనైనా సరే, మీరు పొందే ఉనిడెంట్లు చూసుకుని మీరే ఆశ్చర్యపోతారు. ఎంతో మంచి పద్ధతి. ఏమంటారు? కాబట్టి దీని గురించి ఇంకా మరికొన్ని విషయాలు తెలుసుకోడానికి, ఇదే ఉత్తమమయిన తరుణం. కాదా?

డబ్బుకోసమేనా మీ చింత? మార్గదర్శి ఉన్నది మీ చెంత!
మార్గదర్శి
చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్,
హైదరాబాదు-1 * సికిందరాబాదు-3 * విజయవాడ-2
విశాఖపట్నం-1 * గుంటూరు-2

50000 రు. 1000 నెలకి 50 నెలలు
20000 రు. 400 నెలకి 50 నెలలు = 5000 రు. 100 నెలకి 50 నెలలు
10000 రు. 200 నెలకి 50 నెలలు = 2500 రు. 100 నెలకి 25 నెలలు
5000 రు. 200 నెలకి 25 నెలలు = 2500 రు. 50 నెలకి 50 నెలలు

శ్రీప్రమాదీచ నామ సంగర
వైశాఖ అమావాస్య
1973 జూన్ 1 శుక్రవారం
అమావాస్య ప. 10-46
రోహిణి రా. 9-27
వర్జ్యం: ప 2-06 ము 3-31 వరకు
2-38 ము. 4-07

అంతా జగజ్జననిదే

బుద్ధ్యపు నీ సొంతానికే వినియోగించుకొనే సందర్భంలో నీకు ఉన్నదీ, నీవు సంపాదించేదీ, దొరికేదీ, అంతా జగజ్జననిదిగానే భావించు. నీ కోరకై నీవేమీ కోరకు. ఆమె నీకు ఏమి ప్రసాదిస్తే దానిని స్వీకరించి, ఏ ప్రయోజనముల కొరకై ప్రసాదించబడినదో వాటి కొరకే దానిని వినియోగించ నేర్చుకో.

— శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ

1973 జూన్ 1, శుక్రవారం

వడ్డీరేటు హెచ్చింపు

రిజర్వుబ్యాంకు వడ్డీ రేటును నూటికి 6 నుంచి 7కు పెంచినందువల్ల, రిజర్వు బ్యాంకు ఎరంగా వుండవలసిన షెడ్యూల్డ్ బాంకుల నిల్వలనిష్పత్తిని నూటికి 3 నుంచి 5 వరకూ హెచ్చించినందున, బాంకులు యిచ్చే అప్పులపై వడ్డీని నూటికి 10 వరకూ పెంచినందున ద్రవ్యోల్బణ దుష్ఫలితాల ప్రభావం కొంతవరకైనా తగ్గుతుందని రిజర్వు బ్యాంకు అధికారులు ఆశించడం సహజమే. ఈ చర్యల ద్వారా చలామణిలో వున్న ద్రవ్యాన్ని కొంతవరకు పరిమితం చేయడం సాధ్యంకావచ్చు. గాని, అంత మాత్రాన ధరలు అదుపులో వుండ గలవని విశ్వసించేందుకు ఆధారాలు లేవు. కేంద్రప్రభుత్వం ధాన్యం టోకువ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవడంచేత ధాన్యం వ్యాపారస్థులు, రైతులు బాంకుల నుంచి విత్తనధరులపై అప్పులు తీసుకునే పూర్తిగా తగ్గింది. ...సమగ్రంగానూ,

ఈ ... వ్యాపారం రిజర్వు బాంకు ప్ర... నిబంధనలు అవరోధాలు కా... స్తుదు. కేంద్ర ప్రభుత్వం ధాన్య వ్యాపారాన్ని నిర్వహించేందుకు కావలసిన నిధుల కొరకు తిరిగి తరుగు ద్రవ్యవిధానం మీదనే ఆధారపడవలసి వస్తుంది. వివిధ బాంకులకు వ్రాసిన లేఖలో రిజర్వు బాంకు గవర్నరు ధరల పెరుగుదలకు వ్యవసాయోత్పత్తి తగ్గిపోవడం ఒక కారణమైనా, కేంద్ర రాష్ట్రప్రభుత్వాల బడ్జెట్లలో విపరీతంగా తరుగు ఏర్పడ్డం ప్రధాన కారణంగా పేర్కొన్నప్పుడు, ఈ కారణాలను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వమూ, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవలసి వున్నదని సూచించి యుండక పోవడం ఆశ్చర్యంగా వుంది.

జాతీయ సంపద పెరుగుదలతో నిమిత్తం లేకుండా చలామణిలో వున్న ద్రవ్యాన్ని హెచ్చిస్తూ రావడంవల్ల దేశంలో అసాధారణ పరిస్థితి ఏర్పడింది. బాంకుల ఋణవిధానాన్ని మార్పు చేయడం ద్వారా చలామణిలో వున్న ద్రవ్యం పరిమితం కాదు. చలామణిలో వున్న ద్రవ్యం క్రిందటి సంవత్సరం కంటే ఈ సంవత్సరం నూటికి 16 వంతుల ఎక్కువగా వున్నట్లు రిజర్వుబాంకు గవర్నరు వెల్లడించారు. ఈ నిష్పత్తిలో వస్తూత్పత్తి పెరిగివుంటే ధరలు 12 నెలల్లో నూటికి 20 వంతులు పెరగడానికి అవకాశం వుండేది కాదు. ప్రతిఫలంలేని పెట్టుబడులకు ఎక్కువ ద్రవ్యం వినియోగమవుతున్నంత కాలం ఆర్థిక వ్యవస్థ ఈ విషవలయం నుంచి బయటపడే అవకాశం లేదు. రిజర్వు బాంకు వరంగా వుండవలసిన షెడ్యూల్డు బాంకుల నిధుల మొత్తాన్ని పెంచినందున బాంకులనుంచి వ్యాపారస్థులు, పారిశ్రామికులు ఋణం పొందే సౌకర్యం పరిమితమై ప్రయివేటు వడ్డీవ్యాపారం విస్తృతంగా సాగే ప్రమాదం ఏర్పడుతున్నది.

ద్రవ్యోల్బణ దుష్ఫలితాలను కొంతవరకైనా పరిమితం చేయడానికి బాంకు వడ్డీ రేటును పెంచడం అవసరమే గాని, ఆ ఒక్క చర్యవల్ల పరిస్థితులు మెరుగుపడవు. బాంకుల ఋణ విధానాన్ని క్రమబద్ధం చేయదలచినప్పుడు వస్తూత్పత్తిని పెంచే పథకాలకు ఎక్కువ పరపతి సౌకర్యాలను కల్పించడం గురించి ప్రత్యేకంగా ఆలోచన చేయవలసి వుంటుంది. బాంకుల వడ్డీ రేటు హెచ్చింపు చలామణిలో వున్న ద్రవ్యాన్ని పరిమితం చేయడానికి ఎంత వరకు తోడ్పడుతుందో రానున్న మూడు మాసాల్లో గాని వెల్లడిగాదు. కాని వడ్డీరేటు పెరుగుదల ప్రభావం వస్తువుల ధరలపై కొంతవరకైనా వుంటుంది. పరపతి సౌకర్యాలను పరిమితంచేస్తే వస్తూత్పత్తి తగ్గిపోయే ప్రమాదం కూడా వుంది. విద్యుచ్ఛక్తి కొరత కారణంగానూ, ముడిపదార్థాలు తగినంతగా లభింపకపోవడంవల్లనూ, అనేక పరిశ్రమలలో నెలసరి ఖర్చులు తగ్గకపోయినా వస్తూత్పత్తి పడిపోవడంచేత ఉత్పత్తి ఖర్చులు పెరిగి ధరలను హెచ్చించక తప్పని పరిస్థితి ఏర్పడింది.

ఇటీవల అనేక దేశాలు బాంకు వడ్డీరేటును పెంచినవి. అయితే ఆ దేశాల్లో ప్రభుత్వ వ్యయంపై అదుపు వుంటున్నది. భారతదేశంలో ప్రభుత్వ వ్యయంపై ఎట్టి అదుపూ లేదు. సంపదను వృద్ధిచేయడం ద్వారా అవసరాలకు తగ్గట్టుగా ద్రవ్యాన్ని సంపాదింపవలసిన సమయంలో ప్రభుత్వం తరుగు ద్రవ్యవిధానాన్ని అనుసరించి అవసరాలను తీర్చుకునేందుకు దగర దారిని అనుసరిస్తున్నది. దేశం ఎదుర్కొంటున్న క్లిష్ట సమస్యలకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక, ద్రవ్యవిధానాలే కారణం. ప్రభుత్వ వ్యయ కర్తన పద్ధతులలో మార్పు తీసుకురావడం రిజర్వు బాంకుకు కూడా సాధ్యంగాక ప్రయివేటు వ్యాపారస్థుల, పారిశ్రామికుల ఖర్చులపై హానికరమైన పరిమితిని విధించడం సమంజసం గాదు. రిజర్వుబ్యాంకు ఇప్పుడు ప్రకటించిన నిర్బంధాలవల కొన్ని పరిశ్రమలు మూతపడే ప్రమాదం కూడా వుంది. చలామణిలో ద్రవ్యం ఎక్కువగా వుండవలసిన సమయంలో పరిశ్రమల తగ్గడానికి అవకాశం వుండేది. కాని ఆ వడ్డీరేటును మాత్రం రిజర్వు బాంకు హెచ్చింపలేదు. బాంకులిచ్చిన వెయ్యికోట రూపాయిల అప్పులో కొంతభాగం వస్తూత్పత్తిని పెంచని వ్యాపారానికి వినియోగమై వుంటుంది. బాంకులను జాతీయం చేస్తూ కేంద్రప్రభుత్వం స్వయంగా ఉపాధి కల్పించుకునే వర్గాలకు విరివిగా ఋణాలు మంజూరు చేయించినందున, ఋణాలవసూలు సక్రమంగా జరగనందున ద్రవ్యవిపణిలో వికృతమైన పరిస్థితులు ఏర్పడినవి. ప్రభుత్వ విధానాలలో, పద్ధతులలో వున్న లోపాలను సర్దుబాటు చేయడానికి ప్రయత్నింపవలసిన సమయంలో రిజర్వు బాంకు ప్రయివేటురంగంలోని పారిశ్రామికుల, వ్యాపారస్తుల పరపతి సౌకర్యాలను కుదించి చలామణిలో వున్న ద్రవ్యం కొద్దిమంది పరం కావడానికి దోహదంచేసి ధరలు ఇంకా పెరగడానికి అనుకూల పరిస్థితిని కల్పించింది.

రైతులకు ఋణాలు

కాళహస్తి, మే 31: శ్రీ కాళహస్తి సమితిలో విస్తృత ఎరువుల పథకం క్రింద ఖరీఫ్ పంట కాలానికి రు. 75 వేల వరకు రైతులకు అప్పులు ఇచ్చినట్లుగా వ్యవసాయ విస్తరణశాఖ అధికారి శ్రీ రామచంద్రయ్య తెలియ జేశారు.

ఒంగోలు విద్యుత్ రెవిన్యూ ఆఫీసు మార్పుకు విజ్ఞప్తి

గిద్దలూరు, మే 31: గిద్దలూరు పట్టణ విద్యుచ్ఛక్తి వినియోగదార్ల సమావేశం మే 28న యిక్కడ జరిగింది. జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. భాస్కరరెడ్డి అధ్యక్షత వహిస్తూ గిద్దలూరుకు సమీపంలో అడవులెక్కువగా వున్నందున ముఖ్యముందు పరిశ్రమలను స్థాపించడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని, గిద్దలూరు, పొదిలి, మార్కాపురం తాలూకాలలో రూరల్ స్కీములలో కింద దాదాపు 15 వేల సర్వీసులుగలవని, గిద్దలూరు, మార్కాపురం తాలూకాలు [illegible] లభిస్తున్న బోర్డులో చేరి ప్రస్తుతం ఒంగోలులో గల విద్యుచ్ఛక్తి రెవిన్యూ ఆఫీసును గిద్దలూరులో స్థాపించినట్లయితే — దాని వలన కొంత మందికి ఉద్యోగాలు లభిస్తాయని, యిందు విషయమై తగిన శ్రద్ధ తీసుకోవాలని విద్యుచ్ఛక్తి బోర్డు వారిని విజ్ఞప్తి చేశారు. శ్రీ వేంకటసుబ్బయ్య కూడా మాట్లాడారు. (ము. వి.)

బీహార్ పట్టణంలో హోటళ్ళ లూటీ
బాష్పవాయు ప్రయోగం

చైబాసా బీహార్ మే 31: చైబాసా బంద్ సందర్భంగా నిన్న ఒక గుంపు ఇక్కడి హోటళ్లను రెస్టారెంట్లను లూటీ చేస్తుండగా వారిని చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువును ప్రయోగించి లాటీ చార్జీ చేశారు.

కొన్ని వేలమంది ఆదివాసులు విల్లులు బాణాలతో నిషేధాజ్ఞలను ఉల్లంఘించి ముఖ్య వీధులలో తిరగడం ప్రారంభించారు. కొంతమంది ప్రదర్శకులు దుర్మార్గంగా హోటళ్ల రెస్టారెంట్లపై దాడి చేయడంతో అల్లర్లు ప్రారంభ మయ్యాయి. పోలీసులు వారిని చెదరగొట్టడానికి వచ్చినపుడు ఆదివాసులు వారిపై దాడిచేశారు. ఒక పోలీసు కానిస్టేబుల్కు గాయాలు తగిలాయి. ఇంతవరకు ఎవరిని అరెస్టు చేయలేదని పోలీసు డిప్యూటీ కమీషనర్ తెలియజేశారు.

అఖిల భారత జార్ఖండ్ పాల్ జార్ఖండ్ పార్టీల పిలుపును పురస్కరించుకొని ఈబంద్ జరిగింది.

చౌక దుకాణాల ద్వారా ఆహారధాన్యాలను సరఫరా చేయాలని సహాయ కార్యక్రమాలను నిర్వహించాలని ప్రత్యేక జార్ఖండ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు.

అలహాబాద్లో బంద్: మేయర్ అరెస్టు

అలహాబాద, మే 31: అలహాబాద్ బంద్ సందర్భంగా నేడు అరెస్టయిన 32 మంది ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలలో అలహాబాద్ మేయర్ శ్రీ ఎస్. పి. మాళవియకూడా ఉన్నారు.

నిషేధాజ్ఞను ఉల్లంఘించి నేటి ఉదయం ఊరేగింపు జరిపినప్పుడు 23 మంది ఇతరులతో పాటు మేయరునుకూడా అరెస్టు చేశారు.

చౌక్ ప్రాంతం, కాత్రా దారాగంజ మార్కెట్లవద్ద దుకాణాలన్నిటిని మూసివేశారు.

కొత్త కాంగ్రెసు ప్రభుత్వపు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సంయుక్త సోషలిస్టుపార్టీ, జనసంఘం, సోషలిస్టుపార్టీ, ముస్లింలీగు, సి. పి. ఎమ్. సంస్థా కాంగ్రెస్ ప్రతిపక్షపార్టీలు అలహాబాద్ బందుకు పిలుపునిచ్చాయి.

ఒరిస్సా పరిశ్రమలలో 2 వేలమంది కార్మికుల లే ఆఫ్

భువనేశ్వర్, మే31: ఒరిస్సా రాష్ట్రంలో ... శాతం విద్యుచ్ఛక్తి కోత విధించిన కారణంగా వివిధపారిశ్రామిక విభాగాలలో సుమారు 2,000 మంది శాశ్వత సిబ్బందిని తొలగించినట్లు ప్రకటించబడినట్లు అధి... [illegible]

పశ్చిమ బెంగాల్లో కార్మిక సంఘర్షణలు
గత నాలుగేళ్ళలో 500 మంది మృతి

కలకత్తా, మే 31: కార్మిక సంఘాల మధ్య కక్షలు, అంతఃకలహాల కారణంగాను, కార్మికులలో సాంఘిక చైతన్యం లేకపోవడం వల్లను పశ్చిమ బెంగాల్లో గత నాలుగు సంవత్సరాలలో 500 మందికి పైగా ట్రేడ్ యూనియన్ నాయకులు చంపివేయబడ్డారని భారత ట్రేడ్యూనియన్కు చెందిన నేషనల్ ఫ్రంట్ అధ్యక్షుడు శ్రీ నారెన్సేన్ నిన్న ఇక్కడ తెలియ జేశారు.

కార్మిక రంగంలో జనాభా పెరుగుదల కారణంగా సాంఘిక చైతన్యం లోపిస్తున్నదని జనాభాను అదుపులో పెట్టనంతవరకు కార్మిక రంగం కొంతకాలం పాటు కొన్ని సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుందని ఆయన అన్నారు.

దుర్గాపూర్లో ఘర్షణలు: ఏడుగురికి గాయాలు

దుర్గాపూర్, మే 31: భారతజాతీయ ట్రేడ్యూనియన్ కాంగ్రెసు, అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు మద్దతుదార్ల మధ్య వివిధప్రాంతాలలో మొన్నరాత్రి జరిగిన ఘర్షణలలో ఏడుగురికి గాయాలు తగిలినట్లు, వారిలో ఇద్దరికి తీవ్రంగా గాయాలు తగిలినట్లు పోలీసులు తెలియజేశారు.

గాయపడిన వారిని ఆస్పత్రిలో చేర్పించారు.

పోలీసులు టవున్లో గస్తీ తిరుగుతున్నారు. ఇంతవరకు ఎవరిని అరెస్టు చేయలేదు.

లోకో సిబ్బంది నాయకుల నిరాహార దీక్ష

న్యూఢిల్లీ, మే 31: భారత రక్షణ నిబంధనం క్రింద రైల్వేలలో సమ్మెలను రద్దు చేస్తున్నందుకు నిరసనగా, సమ్మెచేస్తున్న లోకో సిబ్బందికి చెందిన పదిమంది నాయకులు నేడు నిరాహారదీక్ష ప్రారంభించారని అఖిలభారత లోకో సిబ్బంది అసోసియేషన్ ఢిల్లీ డివిజనల్ ప్రెసిడెంట్ శ్రీ నారాయణ్ దేసంతీ తెలియజేశారు.

లోకో సిబ్బంది ప్రతినిధులతో రైల్వే అధికారులు చర్చలు జరపడానికి అనుకూల పరిస్థితిని సృష్టించడానికి, డి. ఐ. ఆర్. తొలగించాలని వారు నిరాహారదీక్ష చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

లోకో సిబ్బంది సమస్యలపై అసోసియేషన్ నాయకులతో గాని, వారి ప్రతినిధులతోగాని చర్చలు జరపవలసిందిగా ఆయన రైల్వేమంత్రికి విజ్ఞప్తి చేశారు.

తెలంగాణాలో దుర్భిక్ష పరిస్థితులు అత్యంత విషమం
తక్షణం చర్యలు గైకొనాలని గవర్నరుకు చెన్నారెడ్డి ప్రభృతుల వినతిపత్రం

హైదరాబాద్, మే 31: గత మూడు సంవత్సరాలుగా తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితుల కారణంగా సుమారు 1 కోటి 60 లక్షలు మంది పౌరులు నానా యిబ్బందులు పడుతున్న తెలంగాణా ప్రాంతంలో తగు సహాయ కార్యక్రమాలను సత్వరం అమలు జరపడానికి తగు చర్యలు గైకొనాలని కోరుతూ తెలంగాణా శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, జిల్లాపరిషత్ అధ్యక్షులు, సమితుల చైర్మెన్లు, నేడిక్కడ గవర్నరు శ్రీఖండూభాయ్ దేశాయ్కు 12 పేజీల వినతి పత్రాన్ని సమర్పించారు.

35 మంది శాసన సభ్యులు, 10మంది ఎం. ఎల్. సి. లు, 8 మంది జిల్లా పరిషత్ అధ్యక్షులు, 70 మంది సమితి చైర్మన్లు, తొలుత ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్ ఫోరం అధ్యక్షుడు శ్రీ ఎం. చెన్నారెడ్డి నాయకత్వాన మందు కోడలో రాజ్భవన్ వద్దకు ఊరేగింపుగా వెళ్ళారు.

అనంతరం శ్రీ చెన్నారెడ్డితో బాటు మరి 15 మంది ప్రతినిధులు తెలంగాణాలో నెలకొని వున్న దుర్భిక్ష పరిస్థితుల గురించి వివరించిన వినతి పత్రాన్ని గవర్నరుకు అందజేశారు.

క్షామకారణంగా పశువులు, మనుష్యులు యెన్నో యిబ్బందులు పడుతున్న తెలంగాణా ప్రాంతాలను గవర్నరు కాని ఆయన సలహాదారులు కాని సందర్శించ లేదని, వీరు విమర్శించారు.

ఈ జిల్లాలకు క్షామ నివారణ కార్యక్రమాలకై కేంద్రం తగు నిధులు మంజూరు చేయలేదని, కేటాయించిన సొత్తును సైతం పూర్తిగా వెచ్చించ లేదని, తగ్గులు కూడా పూర్తిగా వినియోగించలేదని, ఈ పత్రంలో విమర్శించారు.

తెలంగాణాలో దుర్భిక్ష నివారణ కార్యక్రమాల అమలు గురించి సలహాలు యిచ్చేందుకు ఒక కమిటీని యేర్పాటు చేయాలని సూచించారు.

వెనుకబడిన వర్గాల విద్యార్థులకు శ్రీ లక్ష్మణ్ సలహా

మహబూబ్నగర్, మే 31: వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులు సంఘాలను ఏర్పాటుచేసుకుని వారిసౌకర్యాలు, హక్కులకోసం ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడాలని మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఇక్కడ టవున్హాలులో జరిగినసభలో విజ్ఞప్తిచేశారు.

శ్రీయుతులు ఎన్. నరసప్ప, లక్ష్మీనారాయణ, ఇ. లింగయ్య, అంజయ్య, డి. లక్ష్మరాజు ప్రభృతులు ప్రసంగించారు. వెనుకబడిన తరగతుల సంఘం అధ్యక్షుడు శ్రీ వి. భీమయ్య అధ్యక్షత వహించారు.

మొగలు కాలంనాటి వెండి నాణాలు

సుందర్నగర్ (హిమాచల ప్రదేశ్) మే 31: సుందర్నగర్కు పది కిలోమీటర్ల దూరంలోగల గురుకోట్లా కోట వద్ద మొగలు కాలానికి చెందిన కొన్నివందల వెండి నాణాలుగల యిత్తడి పాత్ర దొరికింది.

సిక్కుల 10 వ మత గురువు గురుగోవిందసింగ్ మొగల చక్రవర్తి ఔరంగజేబుతో పోరాడుతూ కొన్నాళ్ళు యీ కోటవద్ద ఉన్నాడట.

ఈ ఇత్తడి పాత్రను గవర్నమెంటు హైస్కూలు లో 7 వ తరగతి విద్యార్థి గతవారం కనుగొన్నాడట.

ఈ రజత నాణాలపై అరబ్బీ భాషలో కొన్ని అక్షరాలు ఉన్నాయి.

రైతులకు విద్యుచ్ఛక్తి రేటు తగ్గింపు
శ్రీ బాలా గోవిందవర్మ సూచన

మద్రాస్, మే 31: గ్రామీణ వాడకందారులకు విద్యుచ్ఛక్తి టారిఫ్ను తగ్గించాలని నిన్న కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి డిప్యూటీ మంత్రి శ్రీబాలగోవిందవర్మ సూచన చేశారు.

గ్రామాలలో విద్యుచ్ఛక్తి వినియోగదారుల ఇబ్బందులను చూసే కమిటీ తన సిఫార్సులు చేసేటప్పుడు ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొంటుందని ఆ కమిటీ చైర్మన్ కూడా అయిన శ్రీ వర్మ అన్నారు.

పట్టణాలలో పరిశ్రమలకు చౌకరేట్లలో విద్యుచ్ఛక్తిని సప్లయిచేయగలిగితే, వ్యవసాయ ప్రయోజనాలకై విద్యుత్ను వినియోగించే రైతులకు టారిఫ్ను తగ్గించడానికి వీలు అవుతుందని శ్రీ వర్మ అన్నారు.

రైతుల ఇబ్బందులదృష్ట్యా సహాయం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలని ఆయన అన్నారు.

పిడుగురాళ్ళలో రైతు శిక్షణ కేంద్రం

పిడుగురాళ్ళ, మే 31: గుంటూరుజిల్లా పల్నాడు తాలూకా పిడుగురాళ్ళ పంచాయతీ సమితి కార్యాలయంలో నిన్న రైతులకు వ్యవసాయ శిక్షణ తరగతులు ప్రారంభించబడ్డాయి, ఈ శిక్షణ తరగతులను బి. డి. ఒ శ్రీ కె. నరహరి ప్రారంభించారు. జిల్లా వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ నాసు దేవరావు శిక్షణ ఆవశ్యకతను గురించి మాట్లాడారు. ఈ శిక్షణ కేంద్రం అయిదురోజుల పాటు నిర్వహింప బడుతుంది. వ్యవసాయ అధికారులు 50 మంది రైతులకు శిక్షణ యిస్తారు.

బియ్యం వ్యాపారం స్వాధీనానికి విజ్ఞప్తి

కాకినాడ, మే 31: కమ్యూనిస్టుపార్టీ స్థానిక శాఖ ఇతర ట్రేడ్యూనియన్ల నాయకులు జిల్లాకలెక్టరుద్వారా గవర్నరుకు పంపిన విజ్ఞప్తిలో బియ్యం వ్యాపారాన్ని వెంటనే ప్రభుత్వం స్వాధీనంచేసుకోవాలనీ, లెక్కలలోని నిల్వలను స్వాధీనంచేసుకోవాలనీ విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీలో శ్వేతజాతి ఘరానాభిక్షుకులు

న్యూఢిల్లీ, మే 31: న్యూఢిల్లీ 'కన్నాట్ పార్క్' యీనాడు శ్వేతజాతి ఘరానా భిక్షుకులకు ఆవాసమయింది. ఇక్కడ పశ్చిమ జర్మనీ, స్విట్జర్లాండ్, డెన్మార్క్, కెనడాలకు చెందిన ... 'హిప్పీ' సంస్కృతిని ... వీరు జంట జంటలుగా బయలుదేరి ఢిల్లీలో 'ఘరానాగా భిక్షాటన' చేసి ఆనందంగా కాలం గడుపుతున్నారు.

అందమైన ఒక యువతితో మరొక యువకుడు బయలుదేరి గత కొన్ని రోజులుగా తిండి తినలేదని జాలికలిగేటట్లు భిక్షాటన మొదలుపెడితే రోజుకు రు. 15 ల వరకు సంపాదిస్తున్నారు. యువతి కనక ముష్టి ప్రారంభిస్తే రు. 25 ల వరకు సంపాదిస్తారట.

ఇలా సంపాదించిన దానిలో వీరు 75 శాతం తిండికి ఖర్చుపెడతారు. మిగిలిన సొమ్మును బీడీలకు, సిగరెట్లకు, మద్యపానానికి వెచ్చిస్తారు. ఈ వృత్తిలో వీరు అవలంబిస్తున్న విశేషం ఒకటి ఉంది.

జంటలుగా బయలుదేరిన యువతి యువకులు వంతుల ప్రకారం ముష్టి అడుగుతారు. ఒకసారి యువతి భిక్ష మర్దిస్తే, రెండవసారి యువకుడు భిక్షాటన చేస్తాడు.

వీరి యీ స్వచ్ఛంద, స్వేచ్ఛాజీవిత సరళిని సన్నిహితంగా పరిశీలించిన ఒక పత్రికా రచయిత "వీరు హిప్పీల వంటి వారు కారు. కాని మానసిక, శారీరక శాంతిని కోరిన వీరు సమాజ నియమాలనట్ల 'తామరాకుమీది నీటిబొట్టువలె' అంటి అంటనట్లు ఉంటారు.

శాంతి అన్వేషణలోనే వీరు తమ జన్మస్థలాలను వదిలి యిలా తిరుగుతున్నారు — అని వ్రాశాడు.

అంతేకాక తమ బంధువులు, స్నేహితులు పంపే మనియార్డర్లు ఆలస్యంగా వచ్చినప్పుడు కొందరీ ఘరానా భిక్షుక వృత్తికి పాల్పడుతున్నారు.

ఈ వృత్తిపట్ల మీకు ఏహ్యభావం లేదా? — అని యీ పత్రికారచయిత ప్రశ్నించగా "ఆశయాల నెరవేర్చి శరీరాన్ని, ఆత్మను వేరుపరచడం మా ధ్యేయం కాదు. మేం 'పేమెంటు'ల మీద మర...ంచాలని మీరు కోరుకుంటున్నారా?— అని తిరుగు ప్రశ్న వేశారట.

కన్నాట్ పార్క్లో వీరు ఒకరకమైన సామాజిక జీవితం నిర్వహిస్తున్నారు.

వీరిలో యెవరూ భార్యా భర్తలు కారు. కాని కలిసి ఉండడానికి యెవరికీ యెలాంటి అభ్యంతరాలు లేవు.

టెలిఫోన్కు జ్ఞాపకశక్తి

న్యూఢిల్లీ, మే 31: ఒక 'బటన్' నొక్కితే చాలు అవసరమైనవారి టెలిఫోన్ను 'రింగప్' చేయగల అద్భుతమయిన అధునాతన టెలిఫోన్ను న్యూఢిల్లీలోని 'టెలి కమ్యూనికేషన్ పరిశోధనాలయం' నిపుణులు తయారు చేశారు.

ఈ టెలిఫోన్కు మామూలు 'డయల్'తోబాటు కొన్ని ప్రధాన టెలిఫోన్ నంబర్ల 'కోడ్'ను యిమిడ్చిన 'ఎలక్ట్రానిక్' వలయాలు అమరిక గల 31 బటన్లు, వాటిమీదుండి ఆ టెలిఫోన్ యజమాని పేరువుంటాయి. మనం మనకు అవసరమైన వారికి ఫోన్ చేయాలను కుంటే ఆ బటన నొక్కితేచాలు ... మంచిమీద అవతలమనిషి పలుకుతారు.

ఆహా ప్రపంచం

పగటిపూట పారాహుషార్

వాషింగ్టన్, మే 31: అనుభవ పూర్తులలో పరధ్యానంగా ఉండేవారిని హెచ్చరించే అధునాతన అలారం పరికరాన్ని అమెరికా నౌకా ఆకాశవిమాన పరిశోధకులు తయారుచేశారు. ఈ పరికరం నౌకలలో పనిచేసే సాంకేతిక నిపుణులను, విమాన చోదకులను, రాడార్, సోనార్లను నడిపేవారికి పరధ్యానానికిగురి కాకుండా హెచ్చరిక చేస్తుంది.

అంటే పగటికలలు కనేవారికిది 'పహరా హుషార్' అని హెచ్చరిక చేస్తుందన్నమాట.

లెక్కలుచేసే విద్యార్థి పరధ్యానంగా ఉండి, మరొక అంశంమీద బుద్ధిని మరలిస్తున్నప్పుడు అవసరమైతే యీ పరికరంపెద్ద ధ్వనితో హెచ్చరిక చేస్తుంది.

పరధ్యానపు తీవ్రతనుబట్టి యీ పరికరం ధ్వనిని విడుదల చేస్తుంది.

చిల్లుల స్టాంపు

న్యూఢిల్లీ, మే 31: తపాలా స్టాంపులను నోటితడిపి అతికించడం పరిపాటి. అయితే యిది అసహ్యంగా ఉండడమే కాక ఆరోగ్యానికి భంగకరమని వైద్యులు ప్రకటించారు. తడిచేసి అంటించ నవసరంలేని విధంగా కొత్తరకం చిల్లుల స్టాంపును బ్రిటన్లోని ఒక ప్రైవేటు సంస్థ తయారుచేసింది.

ఈ స్టాంపుల వెనక చిల్లుల పేపర్ వుంటుంది. లోపల గమ్ ఉంటుంది. దీనిని కవరుపై పెట్టి నొక్కితే సూక్ష్మరంధ్రాలద్వారా లోపలి గమ్ వెలికివచ్చి, అతుక్కుంటుంది. ఇదేచిల్లులస్టాంపుకథ.

వనదేవతారాధకుల ఉద్యమం

డెహ్రాడూన్, మే 31: పూలహారాలు ధరించి, నుదుట పెరతిలకం దిద్దుకొని, ఆ కొండజాతి ప్రజలు [illegible] 'వయిన్' చెట్లప్రక్కన నిలబడి నీటిని కొట్టేముందు మా గొడ్డళ్ళతో మమ్మల్ని నరకండి'' అని కేకలు వేస్తుంటారు.

చైనా సరిహద్దులలోని పితోర్ఘర్ చమోలి, ఉత్తరకాశీ జిల్లాలలో యీ ఆటవికులు అటవీసంపదను నిర్లక్ష్యంగా నాశనంచేసి, అక్రమంగా లాభాలు ఆర్జిస్తున్న కంట్రాక్టర్లను, ఫారెస్టు అధికారులను ఎదిరించి ఉద్యమాన్ని ప్రారంభించినట్లు ఇటీవల ఆ ప్రాంతాన్ని పర్యటించిన పత్రికా ప్రతినిధి తెలియజేశారు.

సముద్ర మట్టానికి 3 వేలమీటర్ల ఎత్తున గల యీ పర్వత వాసులలో యీ ఉద్యమంపట్ల ఆసక్తి బాగా పెరిగింది.

వనదేవతను రక్షించుకొందుకు ముందుకువచ్చే యీ వనవాసులబృందాలకు గిరిజన పడతులు పూలదండలు వేసి, తిలకాలుదిద్ది వీడ్కోలు యిస్తారు. వీరు డోళ్ళు, బాకాలు వాయిస్తూ వనదేవతారాధనకు బయలుదేరుతారు.

ఈ ప్రాంతాలలో అడవులను పాటపాడే కంట్రాక్టర్లను 'మాల్దార్స్' అని పిలుస్తారు.

వీరు యిక్కడి కలపను చవకగా కొని హెచ్చుధరకు విక్రయిస్తున్నారని, అంతేకాక విచక్షణారహితంగా లేతమొక్కలను కూడా నరికివేస్తున్నారని, యీ గిరిజన వాలంటీర్లు చెప్పారు.

స్థానికప్రజలకు అటవీసంపదను వేలం వేసే ఏర్పాటుచేయాలని, అందువల్ల కలపవ్యాపారంలో చెక్కుమంది గిరిజనులు పాల్గొనే అవకాశం ఉందని, వీరు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి వినతిచేశారు.

ఉద్యమకారుల కోరికలను సానుభూతితో పరిశీలించగలనని, యు. పి. అటవీశాఖ మంత్రి శ్రీ నరేందర్సింగ్ భండారీ వీరికి హామీ యిచ్చారు.

లేఖలు

ప్రయివేట్ కాలేజీల గ్రాంట్లకు విజ్ఞప్తి

అయ్యా, ఆంధ్ర ప్రాంతంలో విద్యార్థులకు కాలేజీలలో తగినన్ని సీట్లు దొరకనపుడు వేలాదిమంది విద్యార్థులు ప్రవేశానికి నోచుకోనపుడు, కొంతమంది దాతలు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా విరాళాలిచ్చి కాలేజీలను నెలకొల్పారు. తెలంగాణాతో పోలిస్తేపుడు ఆంధ్ర ప్రాంతములో ప్రభుత్వ కాలేజీలు తక్కువ సంఖ్యలోను, ప్రైవేటు కాలేజీలు అధిక సంఖ్యలోను ఏర్పాటయ్యాయి. ఏర్పాటయిన ప్రైవేటు కాలేజీలకు, ప్రభుత్వం గ్రాంటు యిస్తుంది. ఒక ప్రైవేటుకాలేజీ స్థాపించిన తర్వాత, మొదటి ఐదు సంవత్సరముల కాలం అయ్యేఖర్చు అంటే లెక్చరర్లు ఇతర ఉద్యోగస్తుల జీతాలు, తదితర ఖర్చులు, ఆ ప్రైవేటు కాలేజీ కమిటీయే భరించాలి. ఐదు సంవత్సరాల తర్వాత అయ్యేఖర్చు ప్రభుత్వం గ్రాంటు రూపంగా ఇస్తుంది. గ్రాంటు సకాలంలో రానినాడు ఆ కాలేజీలో ఉద్యోగస్తులకు జీతం సరిగా అందదు.

ఈనాడు ఆంధ్ర ప్రాంతంలో ఐదు సంవత్సరాలుపూర్తిచేసిన కాలేజీలు గుంటూరు, అమరావతి, పెదనందిపాడు, చిలకలూరిపేట, వెంకటగిరి—మొదలగు పట్టణాలలో దాదాపు 10 కాలేజీలున్నాయి. చట్టప్రకారం ఆ పది కాలేజీలకు ప్రభుత్వం గ్రాంట్లు యివ్వాలి. కాని ఆ కాలేజీలు ఆంధ్ర ప్రాంతంలో వుండటం వల్లనో ఏమికాని వాటికి ఇంతవరకు గ్రాంట్లు లభించలేదు. ఆ కాలేజీలలో పని చేస్తున్న దాదాపు 1,500మంది ఉద్యోగస్తులకు నెలల తరబడి జీతాలు లభించక నానా యిబ్బందులకు గురఅవుతున్నారు. ఈపరిస్థితి చాలా ఆందోళన కలిగిస్తున్నది. తెలంగాణాలో ఏర్పడినప్రతి ప్రైవేటు కాలేజీకి గ్రాంట్లు లభిస్తున్నాయి. మాజీ మంత్రి శ్రీ పి.వి.నరసింహారావు, తన భార్యపేరుతో నెలకొలిపిన కాలేజీకి రూల్సు పాటించకుండా ఆ కాలేజీ స్థాపించిన నాటినుండే గ్రాంటు యిస్తున్నారు. పై పరిస్థితులవల్ల, ప్రభుత్వం పాక్షికదృష్టితో ఆంధ్రప్రాంతంలోవున్న కాలేజీలకు గ్రాంట్లు విడుదల చేయటం లేదనిపిస్తుంది.

అందుచేత ప్రభుత్వం వెంటనే ప్రైవేటు కాలేజీలకు రావలసిన 2 కోట్ల రూపాయల గ్రాంటులను వెంటనే విడుదల చేయాలి లేదా ఆ కాలేజీలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నడపాలి.

సాధారణంగా ప్రతిభ గలిగిన విద్యార్థులకు ప్రభుత్వం స్కాలర్షిప్పులు ఇస్తుంది. అలాంటి విద్యార్థులు, ఇరు ప్రాంతాలలోను వున్నారు. వారికి ప్రతి సంవత్సరం ప్రభుత్వం స్కాలర్షిప్పులు మంజూరు చేస్తుంది. మంజూరు అయిన తర్వాత రాష్ట్ర విద్యాశాఖాధికారి డబ్బును విడుదల చేస్తారు. అలాగా ఈ సంవత్సరం ఇరు ప్రాంతాల విద్యార్థులకు స్కాలర్షిప్పులు మంజూరు చేయటం జరిగింది. కాని విద్యాశాఖాధికారి తెలంగాణా ప్రాంతంలోని విద్యార్థులకు డబ్బు విడుదలచేసి, ఆంధ్రప్రాంతం విద్యార్థులకు మాత్రం వచ్చే సంవత్సరం ... తర్వాత విడుదల చేస్తానంటున్నారు. ఈ చర్య చాలా అన్యాయమని పాక్షికదృష్టితో ... కుంటున్నాం.

గవర్నరు సలహాదారు శ్రీ శరీఫ్పై విషయాలను పరిశీలించి వెంటనే ఆంధ్ర ప్రాంతములోని ప్రైవేటు కాలేజీలకు గ్రాంటులను విద్యార్థులకు స్కాలర్షిప్పులు మొత్తాలను వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాను. ఆనాడే పి.వి. ప్రభుత్వం ఆంధ్రులపట్ల చేసిన పాక్షిక నిర్ణయాలను కొంత వరకయినా సరిచేసినవారు కాగలరు.

మూదాల జానకిరాం,
వ్యవస్థాపకుడు, ఆంధ్రసేన.

స్వాతంత్ర్యయోధుల పెన్షన్లు

ఆర్యా, రాష్ట్రపతి భారత ప్రధాని స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ల మంజూరు కార్యక్రమాన్ని వచ్చే ఆగస్టు నెల 15వ తేదీ నాటికి పూర్తి చేయాలని ప్రకటించి యున్ననూ యింతవరకు ఈ కార్యక్రమం అమలు జరుగుతున్న తీరును పరిశీలిస్తే ఆగస్టు నెలలో పూర్తిగాక పోవచ్చుననే అభిప్రాయం గలుగుచున్నది.

ఆంధ్రప్రదేశ్ లోని దాదాపు అన్ని జిల్లాలలోను ఈ పెన్షన్ల మంజూరు కార్యక్రమం అమలు జరుగుచున్న విధానం పట్ల స్వాతంత్ర్య సమరయోధు లనేకమంది అసంతృప్తి వదుటయే గాక పిటీషన్లు దాఖలు పర్చుకొనే విధానమే సరిగా తెలియక బాధపడుచున్నారు. పేదలైన అసంఖ్యా స్వాతంత్ర్య సమరయోధులు పెట్టుకొన్న దరఖాస్తులపై అధికారుల నుండి జారీచేయబడిన అనేకరకాల క్వెరీలను సరిచేసి తిరిగి ఆ కాపీలను అధికారులకు పంపుకొనుటకై అయ్యేవ్యయ ప్రయాసలను భరించలేక పోవుచున్నారు.

ఈ పరిస్థితుల దృష్ట్యా ఆంధ్రప్రదేశ్లోని అన్ని జిల్లాల స్వాతంత్ర్య సమర యోధులు అందరు తమ జిల్లా స్వాతంత్ర్య సమర యోధుల సమావేశాలను జరిపి జిల్లా ప్రతినిధులను ఎన్నుకొని పెన్షన్ల మంజూర్లు త్వరగానూ—సక్రమంగాను వ్యయప్రయాసలు లేకుండా సాధించుటకై కృషి చేయవలెను. ఈ సమావేశాలు మే నెల మొదటి వారంతో వికి పూర్తి చేయవలెను.

రాష్ట్రస్థాయిలో ఈ పెన్షన్ల మంజూరు సత్వరంగా సాధించుటకై విజయవాడలో మేనెల రెండవ వారంలో రాష్ట్ర స్వాతంత్ర్య సమరయోధుల జిల్లా ప్రతినిధుల సమావేశం ఏర్పరచుటకై తగిన కృషి చేయబడుచున్నది. ఈ జిల్లాల ప్రతినిధుల సమావేశంలో రాష్ట్ర ప్రతినిధులను ఎన్నిక చేసి హైదరాబాదు, ఢిల్లీ లలో పెన్షన్ల మంజూరు ఆయే కార్యక్రమంలో జరిగే జాప్యాన్ని తొలగించుటకు, పెన్షన్ల మంజూరు చేయుచున్న పద్ధతిలో అస్పష్టంగా మిగిలిపోయిన సమస్యలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరుపుటకు కూడా ఏర్పాట్లు చేయబడుచున్నవి.

తమ్మాకాన జిల్లా ప్రతినిధులు తమ జిల్లాలో ఉన్న సమరయోధుల పెన్షన్ల మంజూర్లకు సంబంధించిన అన్ని వివరాలను సేకరించి ఒక రిపోర్టును తయారు చేసి ఆ రిపోర్టు ఒక కాపీని జిల్లా కలెక్టరుకు నివేదించి మరొక కాపీని రాష్ట్ర సమావేశమునకు నివేదించుటకై తీసికొని రావలెనని శ్రీ యలమంచిలి భాస్కరరావు తెలియజేయుచున్నారు.

ఎన్నికైన జిల్లా ప్రతినిధుల అడ్రసులను శ్రీ యలమంచిలి భాస్కరరావు, రామచంద్ర నగర్, పాలిటెక్నిక్ పి.ఒ. విజయవాడ—8కి వ్రాసి తెలియజేస్తే ఆహ్వానాలు పంపుటకు యిబ్బంది లేకుండా పోవునని గూడా శ్రీ భాస్కరరావు విజ్ఞప్తి చేయుచున్నారు.

యలమంచిలిభాస్కరరావు
విజయవాడ

గ్రహబలం

2-6-73 శనివారం

శ్రీప్రమాదీచ జ్యేష్ఠ శుద్ధ పాడ్యమి ఉదయం 8—18 కు మృగశిరార్తి 7—45 కు ఉత్తరశృంగ చంద్రోదయము కరవీరవ్రతము. ఈరోజు ఉదయం 8—18 తరువాత వర్జ్యమును గమనించి ప్రయాణములు, నూతన వృత్తి స్వీకారము, అద్దె ఇండ్లు మారుట చేయవచ్చును.

మేషం: మీరుచేపట్టిన కార్యాలు ఒకదారికి వస్తాయి. ఆశలు ఫలిస్తాయి. వృత్తి ఉద్యోగాలు యోగదాయకంగా వుంటాయి. సంఘంలో కీర్తిప్రతిష్ఠ లుంటాయి.

వృషభం: వృత్తి ఉద్యోగాలలో ఇబ్బందు లుంటాయి. ఊపిరిసలుపని కార్యక్రమాలు విసుగుకలిగిస్తాయి. కుటుంబ సమస్యలున్నా ప్రత్యక్షమయిన హానివుండదు. మృగశిరవారికి శుభాధిక్యత.

మిథునం: అంతరంగికమయిన అశాంతి మీలో కలుగుతూ, పోతూ లేవచ్చు. బాధ్యతతో కార్యాలు, వ్యవహారాలు విముకులిగి ఫలిస్తాయి. వృత్తి ఉద్యోగాలు శుభాంతరం కొంత లిస్తాయి.

కర్కాటకం: త్రిప్పట — శ్రమగల వ్యవహారాలుంటాయి. అనేకరకాల ప్రమాదాల కవకాశంవుంది. జాగ్రత్త మంచిది. ప్రయాణ తొందర లుంటాయి. వృత్తిలో చిరాకుసంభవం. పుష్యమివారికివోర్పుఅవసరం.

సింహం: పట్టుదలతో కార్యాలు సాధిస్తారు. దురదృష్టం వెంటతరిమినా వృత్తి ఉద్యోగాలు కొంతప్రోత్సాహకరంగా వుంటాయి. కుటుంబ సమస్యలు చిరాకుకలిగిస్తాయి. జాగ్రత్త సూచన.

కన్య: ఉత్తరోగ ఋణాల బాధలు అదుపులో వుంటాయి. వ్యవహారాలు విజయవంతంగా వుంటాయి. వృత్తి ఉద్యోగాలు అభివృద్ధి దాయకంగా వుంటాయి.

తుల: అంతరంగిక ఆందోళన — కోపతాపాలు చిరాకు ఉంటాయి. వోర్పుచూపి పట్టుదలగా కార్యాలు సాధించండి. కుటుంబ సమస్యలున్నా మనుపంగా కాలంగడపండి. చిత్తవారికి శుభాధిక్యత.

వృశ్చికం: స్థిరాస్థి వ్యవహారాలు కొంత చిరాకు కలిగిస్తాయి. వృత్తి ఉద్యోగాలు శ్రమకు లోనుచేస్తాయి. ప్రయాణ తొందర లుంటాయి. బంధు మిత్రులతో వృక్షల కవకాశంవుంది. అనూరాధవారికివోర్పుఅవసరం.

ధనుస్సు: అనుకూలమయినరోజు. కీర్తి ప్రతిష్ఠ లుపయోగపడి కార్యాలు ఫలిస్తాయి. సర్వక్రమం ప్రశంసాపాత్రమవుతుంది. వ్యవహారాలు విజయవంతంగా వుంటాయి.

మకరం: కుటుంబ సమస్యలుంటాయి. మాటలలో పొరపాట్లుదొర్లనీయకండి. మనువంగా కాలక్షేపం చేయడం మంచిది. ధనిష్ఠ వారికి వోర్పు మంచిది.

కుంభం: కొన్నిపట్టుదలలతో మీరు మథనపడతారు. వృత్తి ఉద్యోగాలలో శ్రమకు లోనవుతారు. ముఖ్యకార్యాలు వాయిదా వేయండి. ధనిష్ఠవారికి వోర్పు అవసరం.

మీనం: ప్రయాణాలలో జాగ్రత్త మంచిది. కుటుంబ సమస్యలు — వ్యవహారాలు వేధిస్తాయి. కాని హానివుండదు.

గూఢచారి కారిగన్ — విలియమ్సన్, ఆర్చి గుడ్విన్



పాయకరావుపేట రిక్షా పుల్లర్స్ సహకారసంస్థకు మే 29 న గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్ ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం



వివేకానంద విద్యానికేతన్ బాలురచే వ్యాయామ ప్రదర్శనలు

విజయనగరం కేంద్రంగా త్వరలో జిల్లా ఏర్పాటు తథ్యం

కాంగ్రెస్ కార్యకర్తల సభలో శ్రీ భాట్టం శ్రీరామమూర్తి వెల్లడి

విజయనగరం, మే 31: విజయనగరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా త్వరలో ఏర్పడటం తథ్యమని మాజీ విద్యామంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి మే 27న ఇక్కడ కో-ఆపరేటివ్ బ్యాంకులో, తాలూకా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సభలో మాట్లాడుతూ అన్నారు. సభకు పార్లమెంటు సభ్యుడు శ్రీ యస్. ఆర్. యస్. అప్పలనాయుడు అధ్యక్షత వహించారు.

చరిత్రలో కనీవినీ ఎరుగని కరువును ఎదుర్కొంటున్న విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలను వెంటనే అనావృష్టి ప్రాంతాలుగా ప్రభుత్వం ప్రకటించాలని, బియ్యం సక్రమంగా పంపిణీ జరగాలంటే రేషనింగు విధానం అమలు జరపాలని, వ్యవసాయదారులకు సకాలంలో ఎరువులు అందజేసే కార్యక్రమం చేపట్టాలని శ్రీ శ్రీరామమూర్తి అన్నారు.

విశాఖపట్నం ఉక్కు కర్మాగారం గురించి ఆయన ప్రస్తావిస్తూ, దీనికి సంబంధించిన పని చురుకుగా సాగగలదని తనకు గట్టి హామీ కేంద్ర ఉక్కు, గనుల మంత్రి శ్రీ మోహన కుమారమంగళం నుంచి లభించినదని, అయితే ఉద్యోగాల విషయంలో స్థానికులకు విధిగా అవకాశం కలుగ జేయాలని అన్నారు. వ్యక్తులను నుండి ఆక్రమించిన భూములకు పరిహారం ప్రస్తుత మార్కెట్టు రేటునననుసరించి యివ్వాలని ఆయన చెప్పారు.

శ్రీ యస్. ఆర్. యస్. అప్పలనాయుడు ప్రసంగిస్తూ, ప్రస్తుతం మండిపోతున్న ధరలు, ఆహార ధాన్యాల కొరతవలన ప్రజలు చెందుతున్న ఆందోళన ప్రభుత్వ దృష్టికి తీసికొని రావడమే యీ సమావేశం ముఖ్యోద్దేశ్యం అన్నారు. ప్రజలందరూ కలసి ప్రభుత్వంపై తగిన ఒత్తిడి తీసికొని రాకపోవడం చేతనే యీ ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా ప్రభుత్వం ప్రకటించలేదన్నారు.

భారతదేశంలో జీవితం దుర్భరమయిపోవడంతో అనేక మంది భారతీయులు, బర్మా, మలేసియా, దక్షిణాఫ్రికాకు వలసవెళ్లిపోవలసి వచ్చినట్లు తాను యీ మధ్యనే తన విదేశ పర్యటనలో తెలుసుకున్నానన్నారు. అండమానుకు వలసపోయిన 17,000 మందిలో, 12,000 మంది విశాఖ, శ్రీకాకుళం జిల్లాలకు చెందినవారని ఆయన చెప్పారు.

ప్రభుత్వం యివ్వవలసిన గ్రాంట్లు విడుదల చేయక పోవడంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కుంటుబడి పోయాయని, ప్రజలందరూ భేదాలు లేకుండా కలసికట్టుగా కలసి పనిచేయాలని శ్రీ అప్పలనాయుడు చెప్పారు.

శాసన సభ్యుడు శ్రీ యస్. వి. గంగరాజు, శ్రీమతి బొడ్డు కళావతి, పెందుర్తి పంచాయతి సమితి అధ్యక్షుడు శ్రీ అప్పల నరసింహరాజు, చిట్టివలస ఐ. యస్. ట్రే. యు. సి. కార్యదర్శి శ్రీ కె. అన్నాజీరావు పుపన్యసించారు.

అంతకు ముందు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యస్. కె. జగన్నాధరావు స్వాగతం చెప్పారు. (మ. వి.)

విద్యుచ్ఛక్తి ఓల్లుల బాకీ చెల్లింపునకు సౌకర్యం

విశాఖపట్నం, మే 31: ప్రత్యేక ఆంధ్ర ఆందోళన సమయంలోని బాకీ మొత్తాన్ని 1973 జూన్ జూలై, ఆగస్టు నెలల్లో మూడు సార్లుగా విద్యుచ్ఛక్తి బిల్లులను వినియోగదారులు చెల్లించవచ్చునని, జై ఆంధ్ర ఫ్రంట్ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాధంకు విద్యుచ్ఛక్తి బోర్డు చైర్మన్ శ్రీ కె. వి. శ్రీనివాసరావు ఒక లేఖ వ్రాశారు.

ప్రత్యేక రాష్ట్రంపై శ్రీకృష్ణమూర్తినాయుడు దృఢ వైఖరి

విశాఖపట్నం, మే 31: ఆంధ్రరాష్ట్రం సాధించడానికి కాంగ్రెసు కార్యాచరణ సమితి, భవిష్యత్కార్యక్రమం గూర్చి పరిశీలించడానికి త్వరలో సమావేశం కాగలదని మాజీమంత్రి, సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు శ్రీకాకుళంలో పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు.

వేర్పాటు కోరుతున్న కాంగ్రెసు వాదుల వైఖరిలో ఎట్టిమార్పు లేదని ఆయన అన్నారు. మొదట్లో వారు షరతులులేని ఆంధ్రప్రదేశ్‌ను కోరారని — కాని ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కావాలని అంటున్నారని ఆయన అన్నారు.

ఈసారి మేము ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగచేయం. మేము (కాంగ్రెసువాదులం) పోరాడి, వేర్పాటుకోసం త్యాగం చేస్తాం'' అని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి కావాలనుకున్న వారు, మంత్రి పదవులు కోరేవారు అనేకవిధాలైన ప్రతిపాదనలు చేస్తున్నారు. చతుస్సూత్ర పథకం, దాదాపుగా షరతులులేని ఆంధ్రప్రదేశ్ ఇటువంటి ప్రతిపాదనలు వారు చేస్తున్నారే గాని ప్రజలు మాత్రం వాటిని పరిశీలించేందుకు ఈదశలో సిద్ధంగా లేరు.'' అని శ్రీ నాయుడు అన్నారు. సమితి చైర్మన్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నుండి తనకు ఒక లేఖ అందినదని హైదరాబాద్ సమావేశంలో నియమించిన కమిటీ నివేదికకై ఎదురుచూస్తున్నామని శ్రీ నాయుడు అన్నారు.

కేరళలో బియ్యం రేషన్ హెచ్చింపు

త్రివేండ్రం, మే 31: కేరళలో వచ్చేవారం నుండి బియ్యం రేషన్ 80 గ్రాములనుండి 100 గ్రాములకు హెచ్చింపబడు తుందని గోధుమల రేషన్ కూడా పెంచబడుతుందని కేరళ ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుత మీనన్ నిన్న తెలియజేశారు.

హైదరాబాద్ వద్ద బస్సు లూటి

1 వ పేజీ తరువాయి

బంగారు గొలుసులు, రిస్టువాచీలు, ఉంగరాలు, ఇతర వస్తువులు, ధనం తీసుకొన్నారు. కొంతమంది దొంగలు తమను పొడుస్తారేమోనన్న భయంతో తమ వస్తువుల్ని వారికి అప్పగించారు.

శ్రీ అనంతరెడ్డి తమ వ్రేలి ఉంగరాన్ని కొంత ధనం వారికి ఇచ్చి వేశారు.

కండక్టర్ క్యాష్ పెట్టెనుండి రు.400లు కూడా లూటీ చేశారు.

బంగారు నగలు, నగదు మొత్తం విలువ రు. 20 వేలు. గాయపడిన వారిలో ఒక సబ్ ఇన్‌స్పెక్టర్ కూడా వున్నారు.

మరొక బస్సుపై దాడికి విఫలయత్నం

హుజూర్ నగర్‌నుండి వస్తున్న మరొక బస్సుపై దొంగలు దాడి చేయడానికి ప్రయత్నించగా డ్రైవర్ బస్సు దిగి వారిపై తిరిగి రాళ్ళు విసిరాడు. ప్రయాణీకులు వారిని తరిమికొట్టారు.

ఈ బస్సు డ్రైవర్‌కు తలపైన గాయాలు తగిలాయి. అతి స్వల్పకాలంలో మరి రెండు బస్సులు అక్కడికి రావడం చూసి దొంగలు పారిపోయారు. నల్గొండ జిల్లాలోని చౌటుపల్లి నుండి పోలీసులు హుటాహుటి అక్కడికి బయలుదేరి వెళ్లారు.

కత్తితో బెదిరించి నగదు దోపిడి

మచిలీపట్నం, మే 31: పామర్రు నుండి మచిలీపట్నం వైపుగా ప్రయాణం చేస్తున్న ఒక టాక్సీలో వస్తున్న గూడూరులో వ్యాయామ శిక్షకుడుగా వున్న శ్రీ జాన్‌ను తరకటూరుకు చెందిన మరొక వ్యక్తి కత్తి చూపి, నగదు, చేతిగడియారాలు, కలం దొంగిలించారని డి. ఎస్. పి. శ్రీ సి. వి. వి. సత్యనారాయణ తెలియజేశారు.

ఆ ప్రయాణీకులు ఇరువురూ పామర్రులో బస్సుస్టాండువద్ద బస్సుకోసం వేచి వుండగా ఒక టాక్సీవారి ముందుకువచ్చి ఆగిందని, అందులో వారు ఎక్కారని తెలిసింది. టాక్సీ విజయవాడకు చెందినదని భావిస్తున్నారు.

డ్రైవరుతోసహా ఐదుగురు ప్రయాణీకులు గల ఆ టాక్సీ పామర్రు దాటగానే నేరస్తుడు ప్రయాణీకులను బెదిరించి వారివద్ద గల వస్తువులు, నగదు దొంగిలించి ఇందరుకు 14 మైళ్ల దూరంలో వదిలి పెట్టారు.

ఇటువంటి సంఘటన విజయవాడ వద్ద బందరు రోడ్డు మీద ఇంతకు ముందు జరిగినదని పోలీసులు తెలియ జేశారు.

కారు ప్రమాదంలో ఒకని మృతి

కాళహస్తి, మే 31: కాళహస్తి—నాయుడుపేట రోడ్డుమీద నిల్చివున్న ఒక లారీని, పెండ్లివారిని తీసుకువెడుతున్న ఒక కారు పొయ్య గ్రామంవద్ద ఈ నెల 27 వ తేదీన ఉదయం ఢీకొన్న కారణంగా అక్కడికక్కడే గంధి గంగరాజు అనేవ్యక్తి (70) మరణించాడు. మరొక నలుగురికి దెబ్బలు తగిలాయి. పెండ్లి కుమారునికి 10 సంవత్సరాలుగల అతని సోదరునికి ఏవిధమైన దెబ్బలు తగలలేదు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రెండు బస్సులు ఢీకొనగా ఇరువురి మృతి: 61 మందికి గాయాలు

పనాజి, మే 31: వాస్కోడిగామా నుండి సదాశివ్‌గఢ్ వెళ్లేబస్సు, బెంగుళూరుకు చెందిన ఒక టూరిస్టు బస్సులో నిన్న కంకోలిన్‌దగ్గర ఢీకొనగా ఒక బస్సు డ్రైవరు, ఎనిమిది సంవత్సరాల బాలుడు మరణించారు.

చనిపోయిన ఇద్దరు గోవా బస్సుకు చెందినవారు. రెండు బస్సులలో ప్రయాణంచేసిన మొత్తం 108 మంది ప్రయాణీకులలో 61 మందికి గాయాలు తగిలాయి. మార్గో ఆస్పత్రిలో 19మంది పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

రెండు బస్సులు ఒక మలుపుదగ్గర ఢీకొన్నట్లు ప్రమాదాన్ని ప్రత్యక్షంగా చూసిన ఒక వ్యక్తి తెలిపారు.

బస్సు ప్రమాదంలో అయిగురి మృతి

బొంబాయి, మే 31: ధూలియా జిల్లాలోని సకారి వద్ద ఒక బస్సు నిన్న బోల్తాపడినప్పుడు అయిదుగురుమరణించగా, 35 మందికి గాయాలు తగిలినట్లు ఇక్కడికిసమాచారం అందినది.

నాగపూర్‌లో వడదెబ్బకు నలుగురి మృతి

నాగపూర్, మే 31: వడదెబ్బవల్ల నిన్న నలుగురు మరణించినట్లు నగరంలో ప్రభుత్వం నడుపుతున్న ఆస్పత్రులనుంచి సమాచారం అందినది. డాగా ఆస్పత్రిలో వడదెబ్బకు గురియైన ఏడుగురిని చేర్పించారు. అక్కడ ఇద్దరు చనిపోయినట్లు తెలిసింది. మాయో జనరల్ ఆస్పత్రిలో మరో ఏడుగురిని చేర్పించారు. నాగపూర్ వైద్య కళాశాల ఆస్పత్రిలో ఒక శిశువు మరణించినట్లు, వడదెబ్బతగిలిన 14 మందిని ఆస్పత్రిలో చేర్పించినట్లు వార్త అందినది.

నిన్న 43.5 సెంటిగ్రేడు డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డు చేయబడింది.

ధాన్యం సేకరణ ధర హెచ్చింపు

1 వ పేజీ తరువాయి

నరమైన బుణాలు, విత్తనాలు, పరికరాల అవసరాల గురించి చర్చించడానికి కేంద్ర ఆహార శాఖ వివిధ రాష్ట్రాలకు ప్రత్యేక అధికార బృందాలను పంపుతున్నదని శ్రీ షిండే వెల్లడించారు. ఈ కార్యక్రమం గురించి వివరిస్తూ, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలు వ్రాసినట్లు ఆయన తెలిపారు.

ఖరీఫ్ పంట ఉత్పత్తి కార్యక్రమం గురించి ఆయన వివరిస్తూ, మొత్తంమీద అన్ని పంటలు ఆశాజనకంగా వున్నవని, మామూలుగా వర్షాలు పడవచ్చునని, ఈ సందర్భంగా ఈశాన్యప్రాంతంలో వర్షాలు పడటం శుభసూచకమని, ఈ వర్షాలు అక్కడ జనుము పంటకు తోడ్పడగలవని చెప్పారు.

అలాగే భక్రా నంటే. రిజర్వాయర్లలో నీటిమట్టం కూడా ఆశాజనకంగా వుందని, మొత్తంమీద వేసవి పంటలకు వాతావరణం అన్నివిధాలా అనుకూలంగా వుందని శ్రీ షిండే చెప్పారు.

1973—74 లో ఆహార ధాన్యాల ఉత్పత్తిని అధికం చేయడానికి ఈ క్రింది ఆరు ప్రధానాంశాలు నిర్దేశించబడినవి.

ముఖ్యమైన పంటలు పండే భూముల విస్తీర్ణాన్ని పెంచడం, ఎక్కువ ప్రాంతాలలో మేలురకం వంగడాలు వేయడం పంటలు చక్కగా పండేట్లు చూడటం, ఇరిగేషన్ సౌకర్యాలను పెంపొందించడం రైతులకు బుణ సౌకర్యాలను క్రమబద్ధంచేసి, వ్యవసాయోపకరణాలు సక్రమంగా సరఫరా అయ్యేట్లు చూడటం అనేవి ఈ కార్యక్రమంలో ప్రధానాంశాలని శ్రీ షిండే వివరించారు.

గోధుమల దిగుమతి

ఈ ఏడాది గోధుమలను కొంతవరకు దిగుమతి చేసుకోవలసి వుంటుందని శ్రీ షిండే చెప్పారు.

గోధుమ సేకరణ 60 లక్షల టన్నులు దాటితే కద్ది మొత్తాన్ని మాత్రమే దిగుమతి చేసుకోవలసి ఉంటుందనీ, సేకరణ ఆ లక్ష్యాన్ని దాటకపోతే ఎక్కువ మొత్తాన్ని దిగుమతి చేసుకోవలసి వుంటుందని ఆయన సూచించారు.

గోధుమల హోల్‌సేల్ వాణిజ్యాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంలో భాగంగా నిన్న సాయంత్రం వరకు 29.58 లక్షల టన్నుల గోధుమలు సేకరించబడినవని గత ఏడాది ఇదే సమయానికి 33.68 లక్షల టన్నులు సేకరించబడినవని ఆయన తెలిపారు.

గోధుమల హోల్‌సేల్ వాణిజ్యం స్వాధీనం జయప్రద మవుతుందా లేదా? అన్న విషయంపై ఇప్పుడప్పుడే ఏమీ చెప్పజాలనని శ్రీ షిండే ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

బియ్యం వాణిజ్యం స్వాధీనం సమస్య

మరొక ప్రశ్నకు శ్రీ షిండే సమాధానమిస్తూ, వచ్చే ఖరీఫ్‌పంట కోతలకాలంనుండి బియ్యం హోల్‌సేల్ వాణిజ్యాన్ని స్వాధీనం చేసుకోవాలనే ప్రభుత్వం ఇంతవరకూ అనుకుంటున్నదని, అయితే ఈ మూడు నెలల అనుభవం దృష్ట్యా పరిస్థితిని పరిశీలించే స్వేచ్ఛ ప్రభుత్వానికి గలదని అన్నారు.

హోల్‌సేల్ వాణిజ్యం స్వాధీనానికి నిర్ణయం తీసుకొనకుంటే ప్రజలకు ఆహార ధాన్యాల సరఫరాకు ఆటంకం కలిగేదని ఆయన అన్నారు.

భీమవరంలో స్త్రీ హత్య

భీమవరం, మే 31: భీమవరం పేటలో అమ్ముకునే వి. సుబ్బారావు అనేవ్యక్తి తనభార్య శీలాన్ని శంకించి, ఆమెను కత్తితో పొడిచి చంపి, ఆమె కుడిచేతివేలికి, దానితో పాటు కత్తినికూడా తీసుకుని తాలూకాపోలీసు స్టేషన్‌కు నడిచివెళ్లాడు పోలీసులు నేరస్థుణ్ణి అరెస్టుచేసి రిమాండుకు పంపారు. (మ.వి)

పొన్నూరులో వడదెబ్బవల్ల ఇరువురి మృతి

విడుబ్రోలు, మే 31: ఈ వారంలో పొన్నూరు, విడుబ్రోలులలో ఒక వృద్ధుడు, ఐదు సంవత్సరాల బాలిక వడదెబ్బవల్ల మరణించారని చెప్పబడు తున్నది.

ప్రైవేటు నర్సింగ్ హోంలో మరొక పదుగురు వడదెబ్బ తగిలిన కారణంగాచేరారు. వారికి అక్కడ చికిత్స జరుగుతున్నది. ఇక్కడ ఈ వారంలో ఉష్ణోగ్రత 106 డిగ్రీల స్థాయికి చేరింది.

మణీ'స్ చిల్డ్రన్స్ స్కూల్
(ఇంగ్లీషు మీడియం, కాన్వెంట్ స్టైల్)
115. బి మౌబ్రేస్ రోడ్డు,
మద్రాసు-600018
పిల్లలకు చక్కని హాస్టలు
కన్యేయస్సు ఏర్పాటు కలదు.
కె. జి నుండి 5 వ తరగతివరకు తమిళం, తెలుగు లేదా హిందీలో ప్రొఫెసర్ ఎస్. ఎస్. మణి డైరెక్షన్‌లో సరియైన, క్రమబద్ధమైన శిక్షణ, ట్యుయినింగు.
స్కూలు తిరిగి తెరచు తేదీ
4-6-1973
అడ్మిషన్లు యిప్పుడు తీసుకొనబడుచున్నవి.

22 కే. టి. బంగారు అందమైన నగలు & ఆకర్షణీయమైన వెండి పాత్రలు
మా సేలు నాణ్యతకు ప్రతిరూపము
బాపాలాల్ & కం.,
నగల ఉత్పత్తిదార్లు, రతన్ బజారు, మద్రాస్-3

సపట్ మలామ్
తామర, గజ్జిక్లేదిడుము పాదములమీద మరియు వేళ్ల మధ్య పగుళ్లను బోగొట్టుటకు దివ్యమైనది.
SAPAT & CO., BOMBAY 2.
ఏజంటు : ది ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్, బకింగ్‌హాంపేట, విజయవాడ-2.

చౌక ధరలకు నాణ్యమైన బట్టలు
రోజువారీ వాడుకకు — మల్లులు, కోరాలు లాంగ్‌క్లాత్‌లు, తెలుపు, కాకి, బ్లూ డ్రిల్లులు కేస్మెంట్లు, షర్టింగులు, కోటింగులు చాపులు, చీరలు సరసమైన మిల్లు ధరలకు లభించును.
లక్ష్మీ జనరల్ స్టోర్స్
బీసెంటు రోడ్డు విజయవాడ-2.

వివేకానంద విద్యానికేతన్ ఆదర్శ కృషి

నందిగామ, మే 31: స్థానిక వివేకానంద విద్యానికేతన్ (గురుకుల్) చతుర్థ వార్షికోత్సవం వాణిజ్య పన్నులశాఖ అధికారి శ్రీ ఎం. ఎస్. పి. ఆర్. స్వామి అధ్యక్షత వహించారు. విద్యానికేతన్ వ్యవస్థాపకులు శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు స్వాగతం చెపుతూ వివేకంతో కూడిన విద్యాబోధన, క్రమశిక్షణ, సచ్ఛీలం, దేశభక్తి మాతసంస్థ ఆశయాలని అన్నారు.

ప్రముఖ రచయిత శ్రీ రెంటాల గోపాలకృష్ణ మాట్లాడుతూ — స్వాతంత్ర్యం వచ్చి 26 సంవత్సరాలు అయినా వేలాదికోట్ల రూపాయలు వ్యయ పంచవర్ష ప్రణాళికలలో వ్యయపరచినా, విద్యావిధానానికి ఒక చక్కటి స్వరూపాన్ని ప్రభుత్వం ఇవ్వలేకపోయినదని అన్నారు. విద్యాలయాల సంఖ్య పెరిగినా మన సంస్కృతి, సాంప్రదాయం, మన వాతావరణానికి అనుకూలమైన విద్యావిధానం మాత్రం రూపొందకపోవడం శోచనీయం అన్నారు. చక్కటి సాంప్రదాయంతో, క్రమశిక్షణతో కూడిన విద్య గరుపుతున్న విద్యానికేతన్ పరిపాలకులను శ్రీ రెంటాల ప్రశంసించారు.

నందిగామ డిప్యూటీ స్కూల్స్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. సుబ్బుసింగ్ వివేకానంద నికేతన్ ఈ ప్రాంతంలోని ఆదర్శ పాఠశాలలలో ఒకటన్నారు.

బాలబాలికలు యోగాసన, ప్రదర్శనలు, డ్రిల్లు చేశారు. భగవద్గీత, హనుమాన్‌చాలీసా, వెంకటేశ్వర సుప్రభాతం, దేశభక్తి గీతాలను సామూహికంగా పాడారు. పరీక్ష నాటిక ప్రదర్శించారు.

చి. ఉదయకుమార్, చి. రమేష్‌లు హనుమాన్ చాలీసా బాగాచదివి ప్రశంసలు పొందారు.

ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె. రామమోహన్‌రావు కృతజ్ఞతలు తెలిపారు.



పశ్చిమ గోదావరి జిల్లా ఖాదీ గ్రామపరిశ్రమల సంస్థ తంగెళ్ళమూడిలో నూతనంగా నిర్మించిన భవనాలకు కలెక్టర్ శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్ ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం

తంగెళ్ళమూడిలో ఖాదీగిడ్డంగి ప్రారంభం

ఏలూరు, మే 31: ఖాదీ కమిషన్ మంజూరుచేసిన గ్రాంట్లతో పశ్చిమగోదావరి జిల్లా తంగెళ్లమూడి పంచాయతి ప్రాంతంలో జిల్లా ఖాదీ గ్రామ పరిశ్రమలసంస్థ (ఏలూరు) నూతనంగా నిర్మించిన ఖాదీ గోడవును, సున్నం పరిశ్రమ గోడవును, విత్తనాల సేకరణ గోడవులకు, నేత షెడ్లకు కలెక్టర్ శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్ మే 19 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో అక్కడ నూతనంగా ప్రవేశపెట్టిన ఆరుకదుర్ల కొత్త మోడల్ చర్ఖా యూనిట్ శ్రీమతి కుంతల గోవిందరాజన్ ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో కలెక్టర్ శ్రీ గోవిందరాజన్ మాట్లాడుతూ నిరుద్యోగం ప్రబలుతున్న ఈ సమయంలో ఈ కుటీర పరిశ్రమల ప్రాముఖ్యం ఎంతో ఉపయోగకరమని, ఆరుకదుర్ల రాట్నాలవల్ల ఎంతో ఉత్పత్తి అధికం కాగలదని అన్నారు. జిల్లాలో ప్రతి గ్రామంలో ఒక యూనిట్‌ను నెలకొల్పడం ఎంతో అవసరమని, వెనుకబడిన ప్రాంతమైన బుట్టాయగూడెంలో యిట్టి కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషమని కలెక్టర్ చెబుతూ అందరూ ఖాదీని ప్రోత్సహించాలని చెప్పారు.

శ్రీ సిరసనగండ్ల వెంకటనారాయణ, శ్రీ మాగో వెంకటనారాయణ, శ్రీ పి.వి. కృష్ణయ్య, డాక్టర్ పరాత్పరరావు, శ్రీ సంగర్ల రామమోహనరావు, శ్రీ టి. బి. శంకరం, శ్రీ ఎస్. గోపాలరావు వివిధ విషయాలపై మాట్లాడారు.

సంస్థచే సత్కరింపబడిన సేవాలు నడకపోటీలో గెల్చినవారికి కలెక్టర్ సతీమణి బహుమతి ప్రదానం చేశారు.

బీదలకు అన్నదానం చేశారు.

సహగమనం నిర్మూలనకు రామమోహన్‌రాయ్ కృషి

శతజయంతి సభలో డాక్టర్ గోపాలరెడ్డి జోహార్లు

కాకినాడ మే 31: బ్రహ్మ సమాజం పూర్వం ఉన్నంత ఉన్నత స్థితిలో లేకపోయినా సమాజంలో స్వేచ్ఛావాతావరణం సృష్టించడానికి దాని అభివృద్ధికి బ్రహ్మసమాజం కారణమని ఉత్తర ప్రదేశ్ మాజీ గవర్నరు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి మే 29న తేదీన ఇక్కడ అన్నారు. ఆయన రాజా రామమోహనరాయ్ శతి జయంతి ఉత్సవాలకు అధ్యక్షత వహించారు. 'సహగమనం' అనవాటను సమాజంలో నిర్మూలించడానికి శ్రీరామమోహనరాయ్ ఎలా కృషిచేసింది ఆయన వివరించారు.

రామమోహనరాయ్, టాగూర్ వైవాహిక మధ్య అనేక పోలికలు వున్నాయని ఆయన అన్నారు.

జమునా వాస్‌ప్రసా, తారకం తెలుగులో రచించిన రామమోహనరాయ్ జీవితం (గ్రంధాన్ని డాక్టర్ గోపాలరెడ్డి విడుదల చేశారు.

శతజయంతి ఉత్సవసంపుటం ఇచ్చిన రు 2 వేలతో ఆంధ్ర యూనివర్సిటీ ఎం. ఎ.లో తత్వశాస్త్రంలో ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్థికి ప్రతి సంవత్సరం ఒక బహుమతిని ఇవ్వడానికి అంగీకరించినదని శ్రీ తారకం చెప్పారు.

విజ్ఞానపరిషత్తు చైర్మన్ శ్రీ ఎస్. బి. పి. బి. కె. సత్యనారాయణరావు సభను ప్రారంభించారు.

ఆంధ్రప్రదేశ్ భూమి గరిష్ఠ పరిమితుల చట్టంపై శ్రీ వడ్డమాని వెంకటరమణ వ్రాసిన గ్రంథాన్ని ఆర్. టి. ఒ. శ్రీ కె. సింహాచలం ఆవిష్కరించారు. రంగరాయమెడికల్ కళాశాల అధ్యక్షుడు డాక్టర్ పి. వి. ఎస్. రాజు అధ్యక్షత వహించారు.

మృతి

కుంభకోణం, మే 31: శ్రీమతి మద్దూరి కవలమ్మ (69) మే 23 న ఇక్కడ స్వర్గస్థులైంది. ఆమెకు ఇరువురు కుమారులు, ఒక కుమార్తె కలరు.

పశ్చిమగోదావరిజిల్లా మిలర్ల ఇబ్బందులు

తాడేపల్లిగూడెం, మే 31: బియ్యం అమ్మకందార్లకు నారు సరుకు కొనుక్కోడానికి ఓప్యంతరంలేదు'' అని ధ్రువపత్రం లను కలెక్టరు జారీచేయని కారణంగా రు. 60,00 000 లు విలువగల 40 000 టన్నుల బియ్యం ఎక్కడ గోదావరిజిల్లా మిల్లర్ల వద్ద నిల్వవుండిపోయాయి.

లెవీబియ్యం ప్రభుత్వానికి ఇచ్చిన తర్వాత మిల్లర్లు ప్రైవేటు మార్కెట్లో అమ్ముకోవడానికి రవాణా పర్మిట్లు సివిల్‌సప్లయిలు అధికారులనుండి మిల్లర్లుపొందుతున్నారు.

బియ్యంకొరతగల జిల్లాలలో కలెక్టర్లు పర్మిట్లు ఇవ్వకపోవడంవల్ల మిగులు జిల్లా అయిన పశ్చిమ గోదావరి జిల్లాలోని మిల్లర్లు నేటిపరిస్థితికి కారణం అయింది.

ఉలవపాడు సమితి అధ్యక్షుని మృతి

ఉలవపాడు, మే 31: ఉలవపాడు పంచాయతి సమితి అధ్యక్షుడు శ్రీ ఉప్పలపాటి రంగరాజు మే 21 వ తేదీన హృద్రోగం వల్ల మృతి చెందారు. సమితి సభ్యులు, సిబ్బంది మే 28 న సమితి కార్యాలయంలో సమావేశమై శ్రీ రంగరాజు మృతికి సంతాపం వెలిబుచ్చారు.

తమిళనాడులో నక్సలైట్ కార్యకలాపాలు తగుముఖం

శ్రీ ఎఫ్. వి. అరుల్ వివరణ

మద్రాసు, మే 31: ధర్మపురి జిల్లాలో రెండు నెలల క్రితం ఒక ధనికుని హత్య మినహా తమిళనాడులో నక్సలైట్ కార్యకలాపాలలో పెరుగుదలం లేదని రాష్ట్ర పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎఫ్. వి. అరుల్ వెంట తెలియజేశారు.

కొంతమంది నక్సలైట్లపై పోలీసులు గాలిస్తున్నారని కూడా ఆయన అన్నారు.

ప్రత్యేకమైన అభిరుచిగల వారికి
చెమ్స్‌ఫోర్డ్
ప్రీమియమ్ లాగర్ బీర్
భోపాల్ సరస్సులో లభించే మధుర పానీయం, నాణ్యమైన మాల్ట్, జెకొస్లేవేకియా యొక్క హాప్స్, తయారు చేయుటకు అపూర్వ, అనుభవ యోగ్యమైన టెక్నిక్, అధునాతనమైన ఆటోమాటిక్ యంత్ర సముదాయము మరియు మాస్టర్ బ్రూవర్ యొక్క చూపు. ఇవన్నియూ, చెమ్స్‌ఫోర్డ్ ప్రీమియమ్ లాగర్ బీర్ తయారు చేయుటకు ఉపకరిస్తాయి. దీని నుండి మీరు విభిన్న అభిరుచులు పొందగలుగుతారు. ఎల్లప్పుడు చెమ్స్‌ఫోర్డ్ ప్రీమియర్ లాగర్ బీర్‌నే సేవించండి.

లీలాసన్స్ బ్రూవరీస్ ప్రైవేట్ లిమిటెడ్, భోపాల్.
JAISONS-1292 TEL

వర్ధశ్రీ ఫైనాన్స్ కార్పొరేషన్
(రిజిస్టర్డు). ప్రొద్దుటూరు
13 వ "డ్రా" ఫలితములు

శ్రీ క్రిష్ణం వెంకటసుబ్బయ్య చాగలమర్రి రు. 2116—00 శ్రీ బద్రె వీరారెడ్డి నరికవల్లె గ్రామం రు. 1116.00 లు శ్రీ రేచింతల సుబ్రహ్మణ్యం ప్రొద్దుటూరు రు. 516—00 లు.

ప్రొద్దుటూరు 25.5.73. బసెట్టి రామచంద్రయ్య, మేనేజింగ్ పార్టనర్.



రూ. 15/-లలోనే రేడియో



మా నావల్ క్విక్స్ క్రింద ట్యూబరీ సెల్యులతో నడిచే ట్రాన్సిస్టర్ పొంద వచ్చును. పార్సిలు జపాన్‌లో తయారు చేయబడినవి. చార్జీలు, వెంగితేల వివరాలు ప్రపంచంలో చిక్కుద్ద నవీన స్టాంపు రు 3 — వి.పి.పి. సార్టిఫికేట్ వ్రాయండి. ఆకోణిందరిబడుకు సోనే ధర తెర చెల్లించబడుతుంది.

BUNTY RADIOS (B-12)
DURGIANA AMRITSAR.

డీసెల్ ఆయిల్ కొరత నివారణకు ప్రత్యేక చర్యలు

జూలై నాటికి పరిస్థితి మెరుగయే సూచన

న్యూఢిల్లీ, మే 31: దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న డీసెల్‌నూనె కొరత వచ్చే జూలై నాటికి తొలగిపోతుంది. జూన్‌లో 60 000 టన్నుల సౌదీ అరేబియా క్రూడ్ ఆయిల్ దిగుమతి చేసుకోవడంలో దేశంలో అప్పటికి నూనె ఉత్పత్తి కూడా పెరుగుతుంది. వచ్చే నెల 40 000 టన్నుల నూనె దిగుమతి కానున్నది.

వచ్చే వర్షాకాలంలో, విద్యుచ్ఛక్తి పరిస్థితి మెరుగుపడడంతో డీసెల్ నూనెకు ఉన్న అవసరం తగ్గుతుంది. వివిధ రాష్ట్రాలలో విద్యుచ్ఛక్తి కొరత కారణంగా ప్రస్తుతం నూనెకు మంచి డిమాండ్ ఉన్నది.

వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ఫిర్యాదులను తెలుసుకోవడానికి, వివిధ ప్రాంతాలకు నూనె సరఫరా చేయడానికి తగిన చర్యలను తీసుకునే నిమిత్తం పెట్రోలియం, రసాయనాల మంత్రిత్వశాఖ ఒక ప్రత్యేక కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటుచేసింది.

రసాయనాల మంత్రిత్వశాఖ, హర్యానా, పంజాబ్, ఢిల్లీలోని డిపోలకు కో ఆర్డినేటింగ్ ఆఫీసర్లను కూడా నియమించింది.

రైళ్ళద్వారా నూనె ఉత్పత్తుల రవాణా జరగనంతవరకు పై రాష్ట్రాలలో సరఫరా పరిస్థితిలో మార్పురాదు.

పంజాబ్, హర్యానా, ఢిల్లీలో పాటు వివిధ ప్రాంతాలకు డీసెల్ నూనెను సరఫరా చేయడానికిమూడు విదేశ సంస్థలు ప్రభుత్వానికి పూర్తి సహకారాన్ని అందిస్తున్నాయని మంత్రిత్వశాఖ వర్గాలు తెలియజేశాయి. ఒక విదేశీ సంస్థ తన మెనేజిమెంటు ఉద్యోగులకు సెలవు ఇవ్వడానికి నిరాకరించినట్లు తెలుస్తున్నది.

వాయువ్య ప్రాంతానికి ఎక్కువ మొత్తం లో డీసెల్ నూనె సరఫరాచేయబడుతున్నది. ఆ ప్రాంతానికి ప్రతిరోజు చేయబడుతున్న సరఫరాలపై మంత్రిత్వశాఖ గట్టిచర్యలు తీసుకుంటున్నది.

అన్ని పెద్ద నూనెడిపోలవద్ద నూనెవస్తువుల ఉత్పత్తుల విడుదలపై కో ఆర్డినేటింగ్ ఆఫీసర్లు పరిశీలనలు జరుపుతున్నారు.

పెట్రోలియం ఉత్పత్తుల సరఫరా ఈ నెలలోకూడా క్లిష్టతరంగా ఉన్నట్లు దక్షిణ ప్రాంతంలో విద్యుచ్ఛక్తి కోతను ఎదుర్కొడానికి అనేక డీసెల్ జనరేటింగ్ సెట్లను నెలకొల్పడంతో డీసెల్ నూనె అవసరం బాగా పెరిగినట్లు మంత్రిత్వశాఖ తెలియజెసింది.

డీసెల్‌నూనె అధిక మొత్తంలో లభ్యం కావడానికి అంతర్జాతీయ ఎయిర్‌లైన్సుకు సరఫరా చేయబడుతున్న విమాన ఫ్యూయల్ లో కొంత కోత విధించారు. రాష్ట్రాలకు సరఫరా చేయబడుతున్న కిరసనాయిలు మొత్తంలో కూడా 25 శాతం కోత విధించారు. అదనంగా డీసెల్ నూనె దిగుమతికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రపంచ శాంతిస్థాపన కృషికై భారత చెక్ విదేశాంగమంత్రులదీక్ష

ప్రాగ్ మే 31: ప్రపంచ శాంతి స్థాపనకు అవిరళంగా కృషి కొనసాగించడానికి భారత చెకొస్లొవాకియా విదేశాంగమంత్రులు దీక్ష వహించారు.

భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ గౌరవార్థం నిన్న ఏర్పాటైన విందుసందర్భంగా రెండుదేశాల విదేశాంగమంత్రులు పైవిధంగా నిర్ణయించుకున్నారని చెకొస్లొవాకియా వార్తా సంస్థ సిటేకా ప్రకటించింది.

శ్రీ స్వరణ్‌సింగ్ చ్నైపెక్ అంతకుముందు రెండుదేశాలకు సంబంధించిన సమస్యలపై చర్చలు జరిపారు.

శ్రీ స్వరణ్‌సింగ్ నేడు చెకొస్లొవాకియా అధ్యక్షుడు శ్రీ లడ్విక్‌స్వొబోడాను ప్రధాని లుబోమీర్ స్ట్రౌగల్‌ను కూడా కలుసుకున్నారు.

ఆయన శ్రీ స్ట్రౌగల్‌ను కలుసుకొన్నప్పుడు ప్రస్తుతం భారతదేశంలో పరిస్థితులను గురించి అనేక అంతర్జాతీయ సమస్యలపై భారత ప్రభుత్వం అభిప్రాయాలను గురించి ఆయనకు వివరించారు.

ప్రెసిడెంట్ స్వొబోడాలో శ్రీ స్వరణ్‌సింగ్ సమావేశం సుహృద్భావ వాతావరణంలో కొనసాగినట్లు సిటేకా వార్తాసంస్థ తెలియచేసింది.

చెక్ ఇండియాల మధ్య ఒప్పందం

ప్రాగ్, మే 31: ఇండియా, చెకస్లవాకియాల మధ్య శాస్త్రీయ సాంకేతిక పారిశ్రామిక రంగాలలో సహకారానికై ఆ రెండు దేశాలు నిన్న ఇక్కడ ఒక ఒప్పందంపై సంతకాలు చేశాయి.

ఒప్పందంపై ఇండియా విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణసింగ్ చకస్లవాకియా విదేశాంగ మంత్రి సంతకాలు చేసినట్లు 'టాస్' ప్రకటించింది.

ఈ ఒప్పందం యంత్రాల నిర్మాణం, ఎలక్ట్రానిక్ పరికరాల వస్త్ర పరిశ్రమ పరికరాల ఉత్పత్తి వంటి వివిధశాఖలలో పరస్పర సహకారాన్ని నిర్దేశిస్తుంది.

భారత ఉపఖండంలో పరిస్థితిపై యుగొస్లావ్ వైఖరి

బెల్‌గ్రేడ్, మే 30. భారత ఉపఖండంలో అన్ని వివాదాలను సమస్యలను పరిష్కరించుకొవడానికి ద్వైపాక్షిక సంప్రతింపుల విధానాన్ని తమ దేశం సమర్థించగలదని యుగొస్లావ్ ప్రెసిడెంట్ జోసిఫ్‌బ్రాజ్ టిటో నేడు ప్రకటించారు.

ఉపఖండంలోని అన్ని దేశాలు పరస్పరం ఆమోదయోగ్యమైన ఒక పరిష్కారానికి రాగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

యుగొస్లావ్ పర్యటనకై వచ్చిన ఇరాన్ రాజు రేజాషా పహ్లవీ గౌరవార్థం నిన్న రాత్రి ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ శ్రీ టిటో పైవిధంగా అన్నారు. ఉపఖండంలోని అన్ని దేశాలతో యుగొస్లావియాకు సత్సంబంధాలు వున్నవని అందువల్ల ఉపఖండంలో పరిణామాల పట్ల యుగొస్లావియాకు ఆసక్తి వున్నదని ఆయన అన్నారు.

బొగ్గు ఉత్పత్తి పెంపుదలకు చర్యలు

లారీలలోకూడా రవాణాకు ఏర్పాట్లు

న్యూఢిల్లీ మే 31: గృహవినియోగానికి లఘుపరిశ్రమలకు ఇటుకరాళ్ళ ఆవములకు సహజమైన ధరలకు పుష్కలంగా బొగ్గును సమకూర్చే నిమిత్తం బొగ్గు ఉత్పత్తిని ఇతోధికం గావించి దాని పంపిణిని క్రమబద్ధంచేయడానికి ప్రభుత్వం అనేక చర్యలను గైకొనడం ప్రారంభించింది.

ఈ విషయాన్ని నేడిక్కడ అధికారికోత్యా ప్రకటించారు.

రైలువ్యాగన్లలో బొగ్గును తరలించడంతో పాటు దగ్గర ప్రాంతాంలో వున్న వినియోగదారులకు సత్వరం లభ్యంచేసే నిమిత్తం పెద్ద లారీలలో బొగ్గును రవాణాచేయడానికి సంస్థలు చర్యలుగైకొంటున్నవి.

బెంగాల్ బీహార్‌లలోని గనుల స్థావాలకు ఇప్పటికే బొగ్గువ్యాగన్లు చేరినట్లు తెలుస్తున్నది.

త్రిపుర వరద బాధితులకు ప్రధాని విరాళం

కలకత్తా, మే 30 : త్రిపురలో వరద బాధితుల సహాయార్థం ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ, తమ నిధినుండి రు. 50,000 విరాళం ఇచ్చినట్లు ముఖ్య మంత్రి శ్రీ సుఖమయ్ సేన్ గుప్త నేడిక్కడ తెలియజేశారు.

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో సంక్షోభం

సమ్మెలు, ప్రదర్శనల విరమణపై భుట్టో, ఖయూమ్‌లమధ్య ఒప్పందంకుదిరినట్లుప్రకటన

ఇస్లామాబాద్, మే 31: పాకిస్తాన్‌కు పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రభుత్వానికి మధ్య సంక్షోభ పరిష్కారానికి నిన్న ఇక్కడ ఒక అంగీకారం కుదిరినట్లు అధికార పూర్వకంగా ప్రకటించారు.

ప్రెసిడెంట్ భుట్టోకు ఆక్రమిత కాశ్మీర్ ప్రెసిడెంట్ సర్దార్ అబ్దుల్ ఖయ్యూమ్‌ల మధ్య నిన్న సాయంత్రం సమావేశానంతరం ఈ ఒప్పందం కుదిరింది.

ఆ వెంటనే ప్రెసిడెంట్ ఖయ్యూమ్ అన్ని సమ్మెలు, ప్రదర్శనలను నిలిపివేయవలసిందిగా ఆక్రమిత కాశ్మీర్‌లోని విద్యార్థులు, రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు.

ఒప్పందం వివరాలను పాక్ న్యాయశాఖ మంత్రి శ్రీ అబ్దుల్ హఫీజ్ పీర్జాదా, ఆర్థిక మంత్రి డాక్టర్ ముబాషెర్ హసన్‌లతో సంప్రదించిన పిమ్మట 'ప్రెసిడెంట్' ఖయ్యూమ్ నేడు ప్రకటించనున్నారు.

కదిలా వుండగా ప్రెసిడెంట్ ఖయ్యూమ్‌కు అనుకూలంగా వ్యతిరేకంగా కూడా ప్రదర్శనలు జరుగుతున్నట్లు పాక్ ఆక్రమిత కాశ్మీర్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ మంజర్‌మసూద్ నిన్న ఉదయం తెలిపారు.

ప్రెసిడెంట్ ఖయ్యూమ్‌పై అవిశ్వాస తీర్మానానికి ప్రతిపక్షాల నుంచి ఇంతవరకు తనకు ఎట్టి నోటీసు అందలేదని ప్రెసిడెంట్ ఖయ్యూమ్‌కు అసెంబ్లీలో మెజారిటీ వుందని శ్రీ మసూద్ తెలిపారు.

ఫ్రెంచివిమానప్రదర్శనలో రష్యన్ దౌత్యాధికారి నిర్బంధం

పారిస్ మే 31: పారిస్‌లో విమాన ప్రదర్శనను తిలకించి బయటకు వచ్చిన ఒక సోవియట్ రాయబార కార్యాలయోద్యోగి వద్ద కొన్ని ఎలక్ట్రానిక్ పరికరాలుండడంతో ఫ్రెంచి పోలీసులు నిన్న ఆయనను నిర్బంధించారు.

రష్యారాయబార కార్యాలయంలో వైమానిక విభాగం డిప్యూటీ అయిన లెఫ్టినెంట్ కల్నల్ ఎవిష్ని నికొలాయ్‌విచ్ మిరోంకిన్ (42) ప్రదర్శన ప్రధాన మందిరం నుంచి బయలు దేరగానే అధికారులు ఆయనను నిలిపివేశారు.

అప్పుడాయన తన వద్ద గల ఒక పాకెట్‌ను ఏదోవిధంగా వదిలించుకోడానికి ప్రయత్నించారు. ఆ పెట్టెలో గైరోస్కోపు లేజర్ పరికరాలు వంటి ఎలక్ట్రానిక్ సామగ్రి వుండడంతో ప్రత్యేక పోలీసు అధికారులను పిలిపించారు.

ఈ పరికరాలు విమాన ప్రదర్శనలోని ఫ్రెంచి ఎలక్ట్రానిక్స్ కంపెనీ విభాగం నుంచి తీసుకు రాబడినట్లు పోలీసులు తెలిపారు.

ఆక్రమిత ప్రాంతాలనుంచి వైదొలగనిచో ఇజ్రేల్‌పై చర్యలు

ఆఫ్రికాసమైక్యతాసంస్థ శిఖరాగ్రసమావేశం హెచ్చరిక

అడిస్ అబాబా, మే 30: ఇజ్రేల్ తన దురాక్రమణ ద్వారా ఆక్రమించుకున్న దేశాల భూభాగాలనుంచి వైదొలగడానికి ఇంకా నిరాకరించే పక్షంలో ఆఫ్రికా సమైక్యతా సంస్థలోని 41 దేశాలు ఇజ్రేల్‌పై ఉమ్మడిగా గాని, విడిగాగాని రాజకీయ, ఆర్థిక చర్యలు గైకొనడానికి నిర్ణయించాయి.

ఇక్కడ జరుగుతున్న ఆఫ్రికా, ఆసియా సంస్థ 10 వ శిఖరాగ్ర సమావేశం నిన్న ఈమేరకు తీర్మానాన్ని ఆమోదించిన పిమ్మట ముగిసింది.

ఈ సంస్థ ద్వితీయ దశాబ్దంలో సాధించవలసిన లక్ష్యాలకు ఆర్థిక, రాజకీయ వ్యూహాన్ని కూడా ఈ సమావేశంలోపాల్గొన్నదేశాధినేతలు, ప్రభుత్వాలు ఆమోదించాయి.

సోమాలి, ఇథియోపియాల సరిహద్దు వివాదంపై 8 దేశాలతో ఒక సుహృద్భావ సంఘాన్ని నియమించడానికి కూడా ఈ సమావేశం నిర్ణయించింది.

పశ్చిమాసియా సంక్షోభంపై మాత్రం ఈ సమావేశం ఆమోదించిన తీర్మానం తీవ్ర దోరణిలో వుంది.

నిక్సన్ విజ్ఞప్తి

వాషింగ్టన్, మే 30: పశ్చిమాసియాలో సుస్థిర శాంతికి తగు పరిష్కార సాధనకు అరబ్ దేశాల మధ్య ప్రత్యక్షంగా గాని తీవ్ర స్థాయిలో చర్చలుప్రారంభించాలని ప్రెసిడెంట్ నిక్సన్ నిన్న కోరారు.

ఐక్యరాజ్యసమితిలో అమెరికా రాయబారి శ్రీ జాన్ ఏ. స్కాలి నిక్సన్‌తో అరగంట చర్చల పిమ్మట విలేకరులతో మాట్లాడుతూ ఏ పరిష్కారానికైనా 1967 నవంబర్‌లో భద్రతా సంఘం ఆమోదించిన తీర్మానం ప్రాతిపదిక కావాలని అమెరికా అభిప్రాయపడుతున్నదని తెలిపారు.

యువకుల్లో మత్తుద్రవ్యాల వినియోగాన్ని తెలుసుకునే కొత్త పద్ధతి

బోస్టన్, మే 30 : యువకులు సాధారణంగా కొన్ని దురభ్యాసాలకు లోను కావడం సహజం. కొందరు మరిజువానా మత్తుకు దాసులు కావచ్చు. మరి కొందరు మద్యపానాసక్తులు కావచ్చు. ఇంకా కొందరు అత్యధునాతనమైన మత్తు మందులకు బానిసలు కావచ్చు. అయితే వీరిలో ఎవరు మరిజువానా వాడేది, ఇంకా మరెవరు ఔషధాలు వాడుతున్నదీ, అసలు మత్తు పదార్థాల జోలికి పోని వారెవరో ముందుగానే తెలుసుకొనే పద్ధతిని కనుగొన్నట్లు పరిశోధకులు చెబుతున్నారు.

మసాచుసెట్స్ జనరల్ ఆస్పత్రిలోని మానసిక వైద్య శాస్త్ర విభాగానికి చెందిన ఈ పరిశోధకులుమొత్తం 2,222 మంది జూనియర్ హైస్కూల్, హైస్కూల్ విద్యార్థుల వద్దనుంచి సేకరించిన సమాచారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, రూపొందించిన ఒక నివేదికలో ఈ విషయం పేర్కొన్నారు.

పాఠశాలలో విద్యాభ్యాసం, ధూమపానం వంటి ఇతర విషయాలను సంబంధించిన 1969వ సంవత్సరపు వివరాలు ఆధారంగా 1972 లో ఈ విద్యార్థుల్లో మత్తు ద్రవ్యాల వినియోగానికి సంబంధించిన ఖచ్చితమైన అంచనాలను ఈ పరిశోధకులు రూపొందించగలిగారట.

ఐస్‌లాండ్‌కు నిక్సన్ పాంపిడోల ఆగమనం

రేక్జావిక్, మే 31: అమెరికా ప్రెసిడెంట్ నిక్సన్, ఫ్రెంచి ప్రెసిడెంట్ జార్జి పాంపిడోలు ఆర్థిక, వాణిజ్య, రాజకీయ సమస్యలపై రెండు రోజులపాటు కీలకప్రాయమైన చర్చలు జరపడానికి గతరాత్రి ఐస్‌లాండ్‌కు వచ్చారు.

మొదట ఫ్రెంచి ప్రెసిడెంట్ పాంపిడో కెఫ్లవిక్ సమ్మగల విమానాశ్రయంలో నుంచి దిగుతుండగా ఫ్రెంచి జాతీయగీతం ఆలపించబడింది.

ఆ తర్వాత 90 నిముషాలకు ప్రెసిడెంట్ నిక్సన్ కూడా అనుకున్న సమయం కంటె కొంత ఆలస్యంగా వచ్చారు.

ఐస్‌లాండ్ ప్రెసిడెంట్ శ్రీ క్రిట్జన్ ఎల్డార్న్ నిక్సన్‌కు స్వాగతం ఇచ్చారు.

ఫ్రాన్స్, అమెరికాల మధ్య అపోహలను తొలగించే కృషిలో భాగంగా ప్రెసిడెంట్ నిక్సన్ నేడు శ్రీ పాంపిడోను కలుసుకొని చర్చలు జరుపనున్నారు.

రక్షణశాఖ కార్యాలయంలో ఆచూకీతెలియనిఅజ్ఞాతవ్యక్తి

న్యూఢిల్లీ, మే 31: ఇక్కడి సెక్రటేరియట్ దక్షిణ విభాగంలోని రక్షణ మంత్రిత్వశాఖ కార్యాలయంలో మే 23వ తేదీ సాయంత్రం అతి విచిత్ర పరిస్థితులలో దాక్కున్న వ్యక్తిని పోలీసులు ఎంత విచారించినా ఇంత వరకు అతని వివరాలు జాతీయత అంతు పట్టలేదు.

ఈ వ్యక్తి మే 23వ తేదీ సాయంత్రం ఆఫీసు వేళ ముగియ గానే రక్షణశాఖ కార్యాలయంలో వున్న దక్షిణ విభాగంనుంచి ప్రక్కనే గల మరొక భవనం కప్పుమీదకు గెంతిపోతుండగా వాచ్‌మెన్ చూచికేకలు వేశాడు. దానితో అతడు అదృశ్యమయినాడు. అయితే శ్రీ దెబా, కానిస్టేబుల్ సిబ్బంది తీవ్రంగా గాలించిన పిమ్మట ఆ వ్యక్తి రక్షణ మంత్రిత్వశాఖ కార్యాలయంలో సొరు బడిన మెట్లక్రింద కనుపించాడు.

అప్పుడతనిని అరెస్టు చేశారు. కాని ఆ కణం నుంచి అతను మూగవానివలె నటిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులకు ఆ వ్యక్తి పేరుగాని, అభిరుకులతను ఏ దేశంవాడో కూడా ఇంతవరకూ తెలియలేదు.

ఇంతవరకు అనామకుడైన ఈ వ్యక్తిని మే 24వ తేదీనే మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా, ఆయన జూన్ 1వరకు అతన్ని పోలీసు నిర్బంధంలో వుంచవలసిందిగా ఆదేశించారు.

పోలీసులు అతనిని ఎంత ప్రశ్నించినా ఒక్క మాట కూడా అతనిచే చెప్పించలేక పోయారు.

అతను మూగవానివలె వ్యవహరిస్తున్నట్లు పోలీసులు చెప్పారు. అయితే మే 23వ తేదీ సాయంత్రం వాచ్‌మెన్ మొదట అతన్ని పట్టుకున్నప్పుడు తాను ఆ భవనం నుంచి బయటకు వెడడానికి చూస్తున్నట్లు చెప్పాడట.

ఈ అనుమానితుడిని పోలీసులు వైద్య పరీక్షకై పంపారు.

లోకోసిబ్బంది సమ్మెపై భారత గృహిణుల సమాఖ్య ప్రకటన

న్యూఢిల్లీ, మే 31: ప్రస్తుత పరిస్థితులలో లోకో సిబ్బంది సమ్మె చేయడం దేశభక్తికి వ్యతిరేక చర్య అని భారత గృహిణుల సమాఖ్య ఒక ప్రకటనలో పేర్కొన్నది.

సమాఖ్య నిన్న ఇక్కడ జరిపిన సమావేశంలో ఒక తీర్మానం చేస్తూ, డి. ఇ. ఆర్. అమలులో ఉన్నప్పటికీ అక్రమంగా సమ్మె చేస్తున్న లోకోసిబ్బందిని బాయ్‌కాట్ చేయాలని అన్నారు.

సమ్మె చేస్తున్న సిబ్బందిని తిరిగి పనులలో చేరవలసిందిగా విజ్ఞప్తి చేయడానికి, తుగ్లకాబాద్, ఘజియాబాద్, ఢిల్లీ, న్యూఢిల్లీ స్టేషన్లకు గృహిణుల ప్రతినిధి వర్గాలను పంపించినట్లు సమాఖ్య తెలియజేసినది. గృహిణులు కొంతమంది ఉద్యోగులను కలుసుకున్నారు. సమ్మె ఎందుకు చేస్తున్నారో వారికే తెలియడంలేదని గృహిణులు తెలిపారు.

రేడియో

శనివారం జూన్ 2
శక 1895 జ్యేష్ఠ 12

హైదరాబాద్ ఏ. 405.4 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, 6—04 మంగళధ్వని కార్యక్రమ వివరాలు, 6—10 భక్తిరంజని, శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, 6—45 వాద్యగోష్ఠి 7—04 కార్యక్రమ వివరాలు 7—15 ఎమ్. ఎస్. మహదేవన్ 7—40 ప్రాంతీయ వార్తలు 7—45 చిత్రగీతాలు 8—20 విజయవాడ నుండి మ: 12—40 కార్మికుల కార్యక్రమము 1—10 ఎ. కె. సి. నటరాజన్ క్లారినెట్ 1—30 ఎమ్. ఎస్. మహదేవన్ 2—10 చిత్రగీతాలు 2—30 బాలానందం, సా: 5—30 లలితసంగీతం 5—55 సుభాసంపారం, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—25 ప్రసార విశేషాలు, 6—30 గ్రామసీమలు, 6—55 సేద్య సమాచారం, 7—00 అనగ అనగ కథానిక, 7—15 ఇల్లూ వాకిలి, 7—45 వార్తా వాహిని, 8—00 మీరుకోరిన పాటలు, 8—45 వాద్యబృందం, 9—15 కథా వస్తువు నాటిక, 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమము కీ.శే. ఉస్తాద్‌ముస్తాక్ హుస్సేన్ ఖాన్ రికార్డుల నుండి కొన్నిఖయ్యాలు, 11—04 ప్రసారసమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 5—55 వందేమాతరం, శుభోదయం ప్రసారవిశేషాలు, 6—04 భక్తిరంజని, శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, అష్టపది, 7—04 ప్రసార విశేషాలు, 7—15 పాలవెల్లి, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 సంగీత శిక్షణ: దేశభక్తి గేయం, 8—20 డి. ఉమ: గోటువాద్యం, మ: 11—45 చిత్రతరంగిణి, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 పసిడి పంటలు, 1—20 చిత్ర తరంగిణి, 1—30 హైదరాబాద్ నుండి, 2—10 డి. ఉమ: గోటువాద్యం, సా: 5—30 హైదరాబాద్ నుండి, 5—55 శుభసంపారం, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 స్థానిక ప్రకటనలు, 6—20 లలిత సంగీతం, 6—45 కబుర్లు, 6—55 సేద్య సమాచారం, 7—00 రసమాధురి, 7—15 వంటసీమలు 8—00 యువభారతి, 8—30 లలిత సంగీతం, 9—15 నాటిక (హైదరాబాద్ నుండి రిలే) 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమము 11—04 ప్రసారసమాప్తి.

మద్రాసు-ఏ 416.7 మీ,

ఉదయం: 5—55 వందేమాతరం, మంగళగానం, 6—04 కురళముతం, 6—10 తుడిప్పాడలగల్ 6—35 శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, ఎమ్.ఎస్.సుబ్బలక్ష్మి, 7—00 తని ఆవర్తనం, ఇన్నిసై పాడల్‌గల్ 7—25 వాద్యసంగీతం, 7—45 ఎమ్. ఎస్. అనంతరామన్: వయులిన్, 9—04, చిత్రగానం, మధ్యాహ్నం 12—04 సంగీతం, 12 50 గీతమంజరి, 1—04 టి.ఎస్.కృష్ణ, వేణు, 1—30 చిత్రగానం, 2—10 వాద్యగోష్ఠి, 2—30 గాత్రం, 3—01 కృష్ణవేణి, 4—45 సంగీతం, 5 04 టి.కె. విశ్వనాథ శర్మ: వయులిన్ 6—05 చిత్రగానం, 6—15 వార్తలు, గోష్ఠి, 7—00 చిత్రగానం, 8—15 వార్తలు, 8—30 ఇన్నిసై, గోవిందరాజన్, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—00 తె.వా., 7—45 హిందూస్థానీ సంగీతం, మధ్యాహ్నం12—30 తె.వా., సాయంత్రం 4—13 కార్యక్రమ వివరణ, 6 30 వనములు, 7—05 తె.వా. 8—30 మద్రాస్ ఎ నుండి, 11—00 ప్రసార సమాప్తి.

సంగ్రహ ప్రకటనలు

ఏజంట్లు కావలెను

హైక్వాలిటీ షర్టింగులకు, సూటింగులకు తీరిక వేళలో ఆర్డర్లు బుక్ చేసి నెలకు రు. 500—లేదా అంతకు పైన ఆర్జించండి.
SAROJ TEXTILE MILLS, LUDHIANA

FINANCIAL

భూమి: కల్లడము, షాపులు దీ పేటుగ, ఫ్యాక్టరీలు, బిల్డింగులు, ప్యాక్టరీలు, ప్లాంట్లు, షిప్పులు వగైరాలమీద అభివృద్ధి విధానాలపై పెట్టుబడి లభించగలదు. వివరములకు: SHAH & COMPANY 107 C. P. Tank Road Bombay-4 ఉత్తరములు ఇంగ్లీషులోనే వ్రాయవలెను ఫోన్ నెం. 339092

ఎడ్యుకేషనల్

లక్షల బి. కాం., ఎం. ఏ.,ఎం. కాం., లక్ష్యాలు, మద్రాస్, కర్నాటక, వెంకటేశ్వర యూనివర్శిటీలు) మరియు డి.కాం. ప్రయివేటుగా చదవండి. వివరాలకు రు. 2/—లు పంపండి.
National College of Commerce, 8, South Masi Street, Madurai-1

మెండోహా ఇంగ్లీషు మీడియం స్కూలు (బాల, బాలికలకు)

పొన్నూరు, బాపట్ల తాలూకా, గుంటూరు జిల్లాలో ఆరోగ్యవంతమయిన హాస్టలు వసతులతో, అనుభవజ్ఞులయిన అధ్యాపకులతో, వ్యక్తిగత పర్యవేక్షణలో నర్సరీ తరగతి నుండి 5వ తరగతి వరకు 7—6—73 నుండి ప్రారంభించుచున్నామని తెలియచేయుటకు సంతసించు చున్నాము.

నర్సరీ క్లాసులకు ఆంగ్లో-ఇండియన్ టీచర్లచే శిక్షణ గరపబడును. 1—6—73నుండి పై తరగతులకుఅడ్మీషనులు తీసుకొనబడును. వివరములకు: కరస్పాండెంటుకు వ్రాయండి.

కావలెను

విజయవాడలో కాన్వాసింగ్ చేయుటకు 10వ తరగతి చదివినస్త్రీలు కావలెను. జీతం. 150/ యిస్తాము. ప్రభాకరరావు, 11—10—25, అమ్మిసెట్టి వారి వీధి, విజయవాడ—1.

వైద్యము

కడుపు కొప్పులు (ఆపరేషన్ లేకుండ) పురుషుల నరముల బలహీనత, సుఖవ్యాధులు స్త్రీల వ్యాధులకు గ్యారంటీ చికిత్స. రవీంద్ర నర్సింగ్‌హోం, (రిజిస్టర్డు) చీరాల, ఒంగోలు జిల్లా, ఫోన్: 259.

పుస్తకములు

తీరిక వేళలో రు. 20— కే ప్రతి ఒక్కరూ స్వంతంగా ఒక రేడియో తయారు చేయుట నేర్పుటకు తెలుగు పుస్తకం గలదు. రు. 6.50 రేడియో మెకానిజం పూర్తి కోర్సు రు. 23/—. సుభాష్ పబ్లికేషన్స్, నకిరేకల్ పోస్టు, నల్లగొండ జిల్లా, ఏ.పి.

ప్రకటన

రు. 500 — సంపాదించండి. పెట్టుబడి అక్కరలేదు. వివరములకు: M/s. PREET TEXTILES, LUDHIANA-1.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు నెం. 30/73
తేది: 26—5—1973.

ఈ క్రింది మూడు పనులకు చీఫ్ ఇంజనీరు (కన్‌స్ట్రక్షన్), దక్షిణ రైల్వే, బెంగుళూరు—560006 వారిచే సీలువేయబడిన టెండర్లు సిద్ధిదిగా 28—6—1973, మధ్యాహ్నం 3—00 గంటలవరకు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం 3—30 గంటలకు తెరువబడును. ఇతర వివరాలు తేది 28—6—1973 మధ్యాహ్నం 12.00 వరకు విక్రయించబడే టెండరు ఫారముల నుంచి గ్రహించవచ్చును.

కేట్ నెం. వైనేపి.

1. 0 నుంచి 10600 వరకు సుమారుగా విలువ రు. 10,86 000 ఎర్నెస్టుమనీ ధరావతు రు. 20 000
2. 10600 నుంచి 21400 వరకు. సుమారుగా విలువ రు. 17,42,000 ఎర్నెస్టుమనీ ధరావతు రు. 20.000
3. 21,400 నుంచి 24600 వరకు సుమారుగా విలువ రు. 10 08 000 ఎర్నెస్టుమనీ ధరావతు రు. 20.000

టెండరు ఫారాల ఖరీదు రు. 12—ఒక్కొక్కటి (స్వయంగా తీసుకుంటే రు. 10—) వాపసు యివ్వబడదు. రిజిస్టర్ పోస్టులో సీనియరు ఆఫీసరు, కన్‌స్ట్రక్షన్, దక్షిణ రైల్వే, బెంగుళూరు—560006కు గాని దక్షిణ రైల్వేలోని ఏ స్టేషన్ మాస్టరుకు గాని రైల్వేవారికి చెల్లించి తీసుకొన్న రసీదును టెండరు ఫారాలు కోరే అభ్యర్థనకు జతపరచి పంపవలెను.

No. Pub 4/1/A/9/83

స్క్రీన్ చదవండి
సుప్రసిద్ధమైన
ఫిలిం వార పత్రిక

తమిళనాడు ఖాదీ అండ్ విలేజి ఇండస్ట్రీస్ బోర్డు

పోటరీ ట్రెయినింగ్ సెంటర్

షైన్వాపేట్ తిరూరు (పోస్టు)
చెంగల్పట్ జిల్లా తమిళనాడు.

పోటరీ ట్రెయినింగ్ సెంటర్ షైన్వాపేట తిరూరు పోస్టు చెంగల్పట్ జిల్లా తమిళనాడుపెద్ద విలేజి పోటరీ (కుంభకారకత్వం) లో అభివృద్ధికర విధానాలలో ఆయిదు నెలల ట్రెయినింగుకు భారతీయ పౌరులైన పోటరీవర్కర్సు (కుంభకారులు) నుంచి, ఇతరులనుంచి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి.

ఈ కోర్సు 1—7—73 నుంచి ప్రారంభమగును. ట్రెయినీకి నెలకు రు. 75 — స్టయిఫెండు యివ్వబడును. ఎన్నికైన అభ్యర్థులకు అతి తక్కువ దారిలో మూడవతరగతి రైలుచార్జీలు యివ్వబడును.

ట్రెయినింగులో చేరునపుడు రు 75—డిపాజిట్/కాషన్ అడ్వాన్సుక్రింద హాస్టల్‌కు చెల్లించవలెను.

అర్హతలు: 8 వ తరగతివరకు చదివి, పోటరీపరిశ్రమలో పూర్వానుభవం కలిగి వుండవలెను.

వయస్సు: 18—35 సం. రాల మధ్య. ఖాదీ అండ్ విలేజి ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో గ్రామీణ పోటరీ స్కీములు నడుపు చున్న గిరిజనుల నుంచి పంపబడినవారికి సంప్రదాయాను గతంగా కుంభకారక వృత్తిలో వున్నవారికి ప్రాధాన్యమివ్వబడును.

ఈ ట్రెయినింగులోను సర్టిఫికెట్ల కాపీలతోను దరఖాస్తులు ది మేనేజర్ పోటరీ ట్రెయినింగ్ సెంటర్ షైన్వాపేట్ తిరూరు పోస్టు. చెంగల్పట్టు జిల్లా తమిళనాడుకు 10 6 1973 వ గాని అంతకు ముందుగాని చేరునట్లు పంపవలెను.

దరఖాస్తు ఫారం

1. అభ్యర్థిపేరు.
2. అభ్యర్థి పూర్తి చిరునామా,
3. పుట్టినతేదీ, వయస్సు
4. సాధారణ విద్యార్హతలు.
5. సాంకేతిక విద్యార్హతలు (ఏమైనావుంటే)
6. పోటరీపరిశ్రమలో పూర్వానుభవం.
7. ఎవరైనా పంపిన అభ్యర్థి అయితే సిఫార్సుచేసిన సంస్థపేరు.

(సం) సి. కృష్ణన్,
జిల్లా ఖాదీ అండ్ విలేజి
ఇండస్ట్రీస్ ఆఫీసర్ మద్రాసు

ఐ—3287/73.

నవంబర్‌లో ప్రిన్సెస్ ఆనీ, లెఫ్టినెంట్ ఫిలిప్స్‌లవివాహం

లండన్, మే 31: బ్రిటిష్ రాణి ఎలిజబెత్ కుమార్తె ప్రిన్సెస్ ఆనీ, ఆమె ప్రేమించిన లెఫ్టినెంట్ మార్క్ ఫిలిప్స్‌కు వివాహం నిర్ణయమైనట్లు బకింగ్‌హామ్ భవనం నుంచి వెలువడిన ఒక ప్రకటన వెల్లడించింది.

ప్రిన్సెస్ ఆనీని కొంతకాలంగా ఎల్లప్పుడూ కనిపెట్టుకొని అను వెంటే వుండే ఆశ్వికదళాధికారి అయిన లెఫ్టినెంట్ ఫిలిప్స్—ప్రిన్సెస్ యానీల వివాహం గురించి కొంతకాలంగా వదంతులు వినిపిస్తున్నా వాటిని వారిద్దరూ కూడా ఖండిస్తున్నారు. అయితే బకింగ్‌హామ్ పాలెస్ నిన్న వారి వివాహ విషయాన్ని ప్రకటించింది.

ఎలిజబెత్ రాణి ప్రతినిధి వ్యవహారాల కార్యదర్శి ఒక ప్రకటనచేస్తూ 'లెఫ్టినెంట్ ఫిలిప్స్‌ను కొంతకాలంగా ఎరిగిన రాణి, ప్రిన్స్‌ఫిలిప్‌లు ఈ వివాహానికి సంతోషిస్తున్నారు'' అని తెలిపారు.

వీరి వివాహం నవంబర్‌లో రావచ్చు వెయ్యి సంవత్సరాలుగా బ్రిటిష్ సింహాసనానికి వారసులైన వారి పట్టాభిషేకం, వివాహమహోత్సవాలు జరుగుతున్న వెస్ట్‌మినిస్టర్ అబేలోగాని, లండన్ వెలుపల విండ్సర్ కోటలోని సెంట్‌జార్జ్ చర్చిలో గాని జరుగగలవని రాజప్రాసాద వర్గాలు తెలిపారు.

ప్రిన్సెస్ యానీ (22), లెఫ్టినెంట్ ఫిలిప్స్ (24)లకు కొంతకాలం నుంచి స్నేహం ఏర్పడింది. లెఫ్టినెంట్ ఫిలిప్స్‌కు ప్రిన్సెస్ యానీకి గుర్రాలంటే తగని మక్కువ.

బ్రిటిష్‌రాణి నలుగురు సంతానంలో ప్రిన్సెస్ యానీయే పెద్దది. ఫిలిప్స్ ఒక సంపన్నుని కుమారుడు. ఆయన ప్రిన్సెస్ యానీని మొదటిసారిగా 1968 మెక్సికో ఒలంపిక్ పోటీలలో బ్రిటిష్ బృందానికి ఇచ్చిన విందు సందర్భంలో కలుసుకున్నారు. అప్పుడాయన ఆ బృందంలో అదనపు అశ్వికునిగా వున్నారు. ఆ పోటీలలో ఆయన స్వర్ణ పతకాన్ని కూడా గెలుచుకున్నారు.

లెఫ్టినెంట్ ఫిలిప్స్ గతవారాంతపు సెలవును రాజకుటుంబంతోను, ప్రిన్సెస్ యానీతోను గడిపిన పిమ్మట ఈ వివాహం గురించి అధికార ప్రకటన వెలువడింది.

డాక్టరేట్

రామచంద్రపురం, మే 31: అన్నామలై విశ్వవిద్యాలయం, గత నెలలో శ్రీ సి. రామకృష్ణారావుకు (పి.హెచ్.డి.) అగ్రికల్చర్ డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేసింది.

బాంగ్లాదేశ్‌లో అవామీలీగ్ యం. పి. హత్య

ఢాకా, మే 31: బాంగ్లాదేశ్ పార్లమెంటులో అధికార పక్షమైన అవామీలీగ్‌కు చెందిన శ్రీ నూరుల్ హక్‌ను గతరాత్రి ఎవరో కొందరు సాయుధ వ్యక్తులు ఫరీదపూర్ జిల్లాలోని ఆయన స్వగ్రామంలో కాల్చి చంపారు.

బాంగ్లాదేశ్‌లో ప్రస్తుతం సాగుతున్న రాజకీయ హత్యాకాండలో ఒక పార్లమెంట్ సభ్యుడిని హత్యచేయడం ఇదే ప్రథమం.

ఢాకాకు వాయువ్యంగా 100కి. మీ. దూరంలోగల ఫరీద పూర్ ప్రధాని షేక్ ముజిబర్ రెహమాన్ స్వస్థలం కూడా.

శ్రీ నూరుల్‌హక్ స్వగ్రామమైన నండిర్ షరీఫ్‌లో స్వగృహంలో మిత్రులతో మాట్లాడుతుండగా గత రాత్రి 9గంటల ప్రాంతంలో ఆయన హత్యకావించబడినట్లు ఇక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నవి.

హోంమంత్రి శ్రీ అబ్దుల్‌మాలిక్ ఉకిల్, ఆహారమంత్రి శ్రీ ఫణిముజుందార్, అవామీలీగ్ కార్యదర్శి శ్రీ అబ్దుల్‌రజాక్ నేటి ఉదయం ఢాకానుంచి ఫరీదా పూర్‌కువెళ్ళారు.

కొంతకాలం స్వల్పంత విరామం తర్వాత ఇటీవల కొంతకాలంగా రాజకీయ హత్యలు తిరిగి ప్రారంభమైనవి. ఈ హత్యాకాండపట్ల అధికార పక్షం, ప్రతిపక్షం కూడా ఆందోళన చెందుతున్నాయి.

వివాహాలు

హైదరాబాద్, మే 30: దక్షిణ భారత హిందీ ప్రచారసభ 'ఢిల్లీ శాఖ' కార్యదర్శి శ్రీ వేమూరి ఆంజనేయశర్మ జ్యేష్ఠ పుత్రిక చి. సౌ. యశోదా రాఘవకుమారిని మచిలీపట్నం వాస్తవ్యులగు శ్రీ లంక సూర్యనారాయణశర్మ సోదరుడు చిరంజీవి లంక లక్ష్మీ నరసింహ శాస్త్రికి మే 24వ తారీఖున దక్షిణ భారత హిందీ ప్రచారసభ ప్రాంగణములో వివాహం జరిగింది. శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ టి. హయగ్రీవాచారి, శ్రీ వి. పి. రాఘవాచారి ఇంకా అనేకమంది పెద్దలు వధూవరులను ఆశీర్వదించారు.

♦ ♦ ♦

భట్టిప్రోలు, మే 31: భట్టిప్రోలు ఆంధ్రప్రభ ఏజెంటు శ్రీ పి. ఎస్. ఎస్. మూర్తి సోదరి, శ్రీ చదలవాడ వెంకట నరసింహారావు పుత్రిక చి. సౌ. లక్ష్మి శ్రీవల్లికి శ్రీ పెద్దిభట్ల వెంగయ్య శాస్త్రి గారి కుమారుడు శ్రీనివాసుకు మే 23వ తేదీ సగర్నపరంలో వివాహం జరిగింది.



కెనడాపై డెన్‌మార్కు సంపూర్ణ విజయం

జకార్తా, మే 31: ఇక్కడ జరుగుతున్న థామస్ కప్పు షటిల్ బాడ్మింటన్ పోటీలలో, డెన్మార్కు, భారత విజేతలైన కెనడాపై 9—0తో ఒక్క పోటీ ఓడకుండా సంపూర్ణ విజయం సాధించింది.

ఫైనలులో, డెన్మార్కు, ఇండొనేషియాపై ఆడాలి. (డేవిస్ కప్పులో మాదిరి ఇందులో గూడా ఛాలెంజి రౌండు పద్ధతి రద్దు చేయబడింది.) నిన్న, సంపూర్ణ విజయం సాధించినా, ఇండొనేషియా,డెన్మార్కుపై గెల్వగలదని అంచనా. ప్రపంచ నేటి టాప్ హర్టానో ఆట 2 సింగిల్స్ గెల్చుట ఖాయమని, డబుల్సులో ఇండొనేషియన్ జతలు ప్రపంచ అగ్రగాములుగా చెప్పబడుచున్నారు. కప్పు గెల్వ 4 డబుల్సు గెల్వాలి. కావట్టి ఇండొనేషియా 6—3తో గెల్చే అవకాశం బాగా వున్నది.

ఆర్.ఎ.సి. బికనీర్ విజయం

హైదరాబాద్, మే 31: ఇక్కడ జరుగుతున్న ఫైజాబాద్ గోల్డుకప్పు ఫుట్‌బాల్‌లో, రాజస్థాన్ ఆర్మ్‌డ్ కానిస్టేబ్యులరీ, బికనీర్ మరొక సారి ఎ.ఓ.సి. ఆంధ్ర టీ, బెంగుళూరుపై 6—1 గోల్సుతో ఓడించి సెమీఫైనలు చేరింది.

శార్దూలసంతతి సంరక్షణకై కరణ్‌సింగు చర్చలు

నైరోబి (స్విట్జర్లాండ్),మే 31: భారత పర్యాటక విమానయానశాఖమంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ ప్రపంచం నుంచి శార్దూల సంతతి నశించి పోకుండా సంరక్షించడానికై గైకొనవలసిన చర్యలుగురించి ప్రపంచ వన్యప్రాణినిధి అధికారులతో నిన్న యిక్కడ చర్చలుజరిపారు.

అంతర్జాతీయ ప్రకృతి సంపద పరిరక్షణసంఘం ప్రతినిధులు కూడా యీ చర్చలలో పాల్గొన్నారు.

పెద్దపులులసంరక్షణకు భారతప్రభుత్వంతో యీ రెండు సంస్థలతో రూపొందించిన ఆరేళ్ళ పథకం గురించి శ్రీ కరణ్‌సింగ్ యీ చర్చలలో ప్రస్తావించారు.

ప్రపంచంలో ప్రస్తుతం 5 వేల పెద్ద పులులు మాత్రమే ఉన్నాయి. వీటిలో 2వేల శార్దూలాలు భారతదేశంలో ఉన్నాయి.

ఈ సంతతిని పరిరక్షించడానికై ప్రపంచ వన్యప్రాణి నిధి భారత దేశానికి 10 లక్షల రూపాయల సహాయాన్ని అందించడానికి యిదివరకే అంగీకరించింది.

ది ఒరిస్సా ఫారెస్ట్ కార్పొరేషన్ లిమిటెడ్
ఒరిస్సా ప్రభుత్వం నిర్వహిస్తున్న సంస్థ
టెండరు సేల్ నోటీసు

మా జగన్నాథపూర్ (జైపూర్) డిపోవద్ద పేర్చబడివున్న కలప విక్రయానికై సీలు వేయబడిన టెండర్లు సాదాకాగితంపై ఆహ్వానించబడుతున్నవి. టెండర్లు 12.6.73 తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు స్వీకరించబడి, అదేరోజున మధ్యాహ్నం 3—15 గంటలకు తెరువబడును. వివరాలకు దిగువ సంతకంచేసినవారిని సంప్రదించండి.

డివిజనల్ మేనేజర్

ది ఒరిస్సా ఫారెస్ట్ కార్పొరేషన్ లిమిటెడ్., జైపూర్ డివిజన్ (వార్తు), పోస్టు బాక్సు నెం. 7, జైపూర్, కోరాపుట్ జిల్లా.

ఆంధ్ర యూనివర్సిటీ
నోటిఫికేషన్

1973 జూలై, ఆగస్టులలో జరుగవలసివున్న యీ క్రింది పరీక్షలు — వాటికెదురుగా సూచించబడిన తేదీలలో ప్రారంభం కాగలవు. ఈ పరీక్షలకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు తాము ఎన్నుకొన్న సెంటరుకు పరీక్షలు ప్రారంభంకావడానికి అయిదు రోజులు ముందుగానైన్నా, తమ ఐడెంటిటి సర్టిఫికెట్లు ఆ సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్‌కు చూపి స్వయంగా హాల్ టిక్కెట్లు, ప్రైవేటిల్ కాపీలు తీసుకొనవలెను. ప్రైవేటిల్ కాపీలకై రిజిస్ట్రార్ ఆఫీసుకు పంపే అభ్యర్థనలు గమనించబడవు. అయితే ఆంధ్రప్రదేశ్ వెలుపల నివసించే అభ్యర్థులు తాము హాజరుకాగల పరీక్షలు ప్రారంభం తేదీకి 15రోజులు ముందుగా యూనివర్సిటీ ఆఫీసునుంచి స్వంత చిరునామా వ్రాసి, స్టాంపు అంటించిన కవరుపంపి పొందవచ్చును.

మెట్రిక్యులేషన్ (పాత మరియు కొత్త నిబంధనలు)	2—7—1973	మధ్యాహ్నం 2—30 గం. నుంచి
ప్రీ యూనివర్శిటీ పార్టు 1	2—7—73	
పార్టు 2	4—7—73	మధ్యాహ్నం 2—30 గం. నుంచి
పార్టు 3	6—7—73	

బి.ఏ, బి ఎస్.సి., (హానర్స్ సహా) మరియు బి.కామ్ (సవరణ చెయ్యబడిన నిబంధనల క్రింద

రెండవ సంవత్సరాంతానికి పార్టు 1	1—8—73	మధ్యాహ్నం 2—00 గం.నుంచి
పార్టు 2	7—8—73	మధ్యాహ్నం 2—00 గం.నుంచి
మూడవ సంవత్సరాంతానికి పార్టు 2	23—7—73	ఉదయం 8—00 గం. నుంచి.

బి. ఏ., బి. ఎస్., సి., బి. ఎస్. సి.(ఆనర్స్ సహా) మరియు బి.కామ్ కొత్త స్కీము క్రింద

మొదటి సంవత్సరాంతానికి	20—8—73	ఉదయం 8—00 గం.నుంచి
రెండవ సంవత్సరాంతానికి	23—8—73	ఉదయం 8—00 గం. నుంచి
ఓరియంటల్ టైటిల్ పరీక్షలు	23—7—73	మధ్యాహ్నం 2—00 గం.నుంచి
సంగీతంలో డిప్లొమా పరీక్ష	3—8—73	ఉదయం 8—00 గం. నుంచి
పి. ఒ. ఎ. పరీక్ష	3—8—73	మధ్యాహ్నం 2—00 గం. నుంచి

యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు, 27—4—1973.

సి హెచ్. శ్రీరామమూర్తి
కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్.

ఫారెస్టు డెవలప్‌మెంట్ బోర్డు టింబరు డిపో
బల్లార్షా వద్ద కలప వేలం

మధ్య, పశ్చిమ చందా ఫారెస్టు ప్రాజెక్టు డివిజనులనుంచి సేకరించిన టేకు గుండ్రని కలప ఇతర రకాల వేలాల అమ్మకం ఫారెస్టు డెవలప్‌మెంట్ బోర్డు, టింబరు డిపో, బల్లార్షా వద్ద 6—6—73 నుంచి 12—6—73 వరకు ప్రతిరోజు ఉదయం 8 గంటలకు జరుగును.

ఉత్పత్తి రకం.	పరిమితి	వాల్యూమ్ ఎం/3 లో
టేకు దూలాలు.	775	94.220
టేకు గడలు.	603	18.133
బిజా దూలాలు.	500	104.956
బిజా గడలు.	7	0.605
అయిన్ దూలాలు.	2663	446 132
అయిన్ గడలు.	227	19.333
చిల్లర మల్లర దూలాలు.	10665	1778.109

ప్రతి పాటదారు దిగువ వివరించబడినట్లు పాటకు ముందు రొక్కంగాను దిగువ సంతకందారు పేరున డిమాండు డ్రాఫ్టు గాని ఎర్నెస్టు మనీ చెల్లించవలెను.

కలప విలువ.	చెల్లించవలసిన ఎర్నెస్టు మనీ.
రు 10 000 కు తక్కువ	రు. 500
రు. 10 000 మించి	రు. 3.000

ఇతర వివరాలు దిగువ సంతకం దారునుంచి లేదా డిపోఆఫీసరు ఫారెస్టు డెవలప్‌మెంట్ బోర్డు బల్లార్షా నుంచి గాని పొందవచ్చును.

[సం] ఏ. జి. ఓకా,
డిప్యూటీ డైరెక్టర్,
ఫారెస్టు ప్రాజెక్టు డివిజను,
సెంట్రల్ చందా, చంద్రపూర్.

టెండరు నోటీసు

1973—74 లో కోక్, బొగ్గు, ఇనుము, ఉక్కుషీట్లు, ప్లేట్లు, రవుండ్ బోయిస్తులు వగైరా మరియు ఉక్కు ఇనుము హాండ్లింగ్ (రవాణా)కు ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టరులనుంచి. సీలువేయబడిన టెండర్లు ఆహ్వానించబడుతున్నవి.

1. విజయవాడ రైల్వే గూడ్సు యార్డు, మినరల్ సైడింగ్ నుంచి విజయవాడ లోని టాటా ఐరన్ అండ్ స్టీల్ కో లిమిటెడ్ స్టాక్‌యార్డ్ నుంచి తొలగించి విజయ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని రామెటీరియల్ సర్వీసింగ్ సెంటర్ గోడవున్ వద్ద డెలివరీ యివ్వవలెను.
2. విశాఖపట్నం టవున్ రైల్వేస్టేషన్ గూడ్సు యార్డు నుంచి తొలగించి విశాఖపట్నం ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని రామెటీరియల్ సర్వీసింగ్ సెంటర్ గోడవున్ వద్ద డెలివరీ చెయ్యవలెను.
3. కడప రైల్వే స్టేషన్ గూడ్సు యార్డ్ నుంచి కడప ఇండస్ట్రియల్ ఎస్టేటులోని రామెటీరియల్ సర్వీసింగ్ స్టేషన్ గోడవున్‌వద్ద డెలివరీ యివ్వవలెను.

టెండరు షరతులు వివరాలు, టెండరు ఫారములు వగైరా ఈ క్రింది స్టోర్సు ఆఫీసర్లనుంచి లేదా దిగువ సంతకం చేసిన వారి నుంచి రు. 10— (పది రూపాయలు మాత్రం) చెల్లించి వ్రాతపూర్వకమైన అభ్యర్థనపై 26—5—1973 నుండి 5—6—1973 వరకు ఉదయం 10 గంటలనుంచి సాయంత్రం 4 గంటల లోపల పొందవచ్చును.

1. ది స్టోర్సు ఆఫీసర్, రామెటీరియల్ సర్వీసింగ్ సెంటర్, ఇండస్ట్రియల్ ఎస్టేటు, విజయవాడ.
2. ది స్టోర్సు ఆఫీసర్, రామెటీరియల్ సర్వీసింగ్ సెంటర్, ఇండస్ట్రియల్ ఎస్టేటు విశాఖపట్నం.

ది స్టోర్సు ఆఫీసర్, రామెటీరియల్ సర్వీసింగ్ సెంటర్, 1ఇండస్ట్రియల్ ఎస్టేట్, కడప.

టెండర్లు ఒక రామెటీరియల్ సర్వీసింగ్ సెంటర్ మించి ఎక్కువ సెంటర్లకు రేటు తెలుపగోరువారు ప్రతి సెట్టుకు రు. 10—(పదిరూపాయలు మాత్రం) చొప్పున కావలసిన టెండరు ఫారములు తెప్పించుకొనవలెను.

టెండరు దారులు తమ టెండర్లను పైనపేర్కొన్న స్టోర్సు ఆఫీసరువద్దగాని 12—6—73 తేదీ లోపుగా గాని దిగువ సంతకం చేసినవారికి 15.6.1973 తేదీ మధ్యాహ్నం గంటలలోపుగా గాని చేరునట్లుగా దాఖలు చెయ్యవలెను.

టెండర్లు 15—6—1973 తేదీ సాయంత్రము 4 గంటలకు టెండరుదారుల లేదా అధికారం పొందిన ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

మేనేజింగ్ డైరెక్టర్.
ఆంధ్రప్రదేశ్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్,
6-1-144, పబ్లిక్ గార్డెన్ రోడ్,
హైదరాబాద్ -500004.

ద్రవ్యోల్బణం అరికట్టి ధరలు తగ్గించటానికి రిజర్వుబ్యాంక్ చర్యలు
బ్యాంక్‌వడీరేటు హెచ్చింపు; ఋణాలపై కనీసరేటు నిర్ణయం: రిజర్వుబ్యాంక్‌వద్ద వాణిజ్యబ్యాంకుల డిపాజిట్ పరిమితి హెచ్చింపు

బొంబాయి, మే 31 : బ్యాంకు వడ్డీ రేటును 6 శాతంనుండి 7 శాతానికి హెచ్చించినట్లు రిజర్వు బ్యాంక్ నేడు ప్రకటించింది.

వాణిజ్య బ్యాంకులు రిజర్వు బ్యాంకులో వుంచవలసిన రిజర్వునిధులను మూడు నుండి ఐదు శాతానికి హెచ్చించినట్లు కూడా రిజర్వు బ్యాంకు ప్రకటించింది.

బ్యాంకులు మంజూరు చేసే ఋణాలపై వడ్డీ రేటు కనీసం 10 శాతానికి తగ్గరాదని కూడా రిజర్వు బ్యాంక్ ప్రకటించింది.

దేశంలో ద్రవ్యోల్బణాన్ని అరికట్టి ధరల పెరుగుదలను నిరోధించడానికే రిజర్వుబ్యాంక్ ఈ చర్యలు గైకొన్నది. ఈ వివిధ చర్యలవలన దేశంలో బ్యాంకులలో డిపాజిట్లు పెరిగి బ్యాంకులు మంజూరు చేసే ఋణాల మొత్తాలు తగ్గే అవకాశం వున్నదనీ, ఫలితంగా చెలామణిలోని నిధుల మొత్తం తగ్గగలదనీ రిజర్వు బ్యాంక్ ఆశిస్తున్నది.

ముఖ్యంగా దేశంలో బ్యాంకులు మంజూరు చేసే ఋణాల మొత్తాలను సాధ్యమైనంతగా తగ్గించటమే ఈ చర్యల ప్రధాన లక్ష్యమని రిజర్వు బ్యాంక్ గవర్నర్ శ్రీ ఎస్. జగన్నాథన్ వాణిజ్య బ్యాంకులకు వ్రాసిన లేఖలో స్పష్టం చేశారు.

వాణిజ్య బ్యాంకులు రిజర్వు బ్యాంక్ వద్ద విధిగా వుంచవలసిన డిపాజిట్లను మూడు శాతం నుండి 5 శాతానికి హెచ్చించిన ఫలితంగా బ్యాంకులు ఇప్పటికంటె దాదాపు రు. 90 కోట్ల మేరకు అదనపు నిధులను రిజర్వు బ్యాంక్ వద్ద డిపాజిట్ చేయవలసి వుంటుంది. అంటే బ్యాంకులు మంజూరు చేయగల ఋణాలు ఆ మేరకు తగ్గిపోగలవు.

ఈ ఐదు శాతానికి హెచ్చించిన ఫలితంగా రిజర్వు బ్యాంక్ వద్ద డిపాజిట్ చేయవలసిన అదనపు నిధులను బ్యాంకులు జూన్ 29 లోగా డిపాజిట్ చేయవలసి వుంటుంది.

పెద్ద మొత్తాలతో వాణిజ్యం చేసే ఖాతాదారులను ఆకర్షించి, తమ బ్యాంకులలో వారి ఖాతాలను ప్రారంభించాలన్న దృష్టితో బ్యాంకులు ఇటీవల తక్కువ వడ్డీ రేటుకే ఋణాలను మంజూరు చేయటంలో ఒకదానితో ఒకటి పోటీ పడటం ప్రారంభించినాయి. ఈ పోటీని అరికట్టి, బ్యాంకులు మంజూరు చేసే ఋణాలను తగ్గించటం ద్వారా, ద్రవ్యోల్బణాన్ని అరికట్టటమే ఈ చర్యల ప్రధాన లక్ష్యమని కూడా రిజర్వు బ్యాంక్ గవర్నర్ శ్రీ జగన్నాథన్ తన లేఖలో స్పష్టం చేశారు.

లోటు బడ్జెట్‌తో బాటుగా, ఈ ఏడాది వ్యవసాయోత్పత్తి కూడా తగ్గిపోవటం ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని శ్రీ జగన్నాథన్ వివరించారు. అయితే ఈ పరిస్థితులలో బ్యాంకులు అధికంగా ఋణాలు మంజూరు చేయటం ద్రవ్యోల్బణాన్ని మరింతగా అధికం చేయగలదని ఆయన హెచ్చరించారు.

వాణిజ్యబ్యాంకులు మంజూరుచేసిన ఋణాలు గత అక్టోబర్‌కంటె ఇప్పటికి రు. 1000 కోట్లకు పైగా పెరిగిపోయినాయని, ఇది అసాధారణమైన పరిస్థితి అనీ శ్రీ జగన్నాథన్ హెచ్చరించారు.

ప్రస్తుతం ప్రజలవద్ద చలామణిలో ఉన్న ధనం, గత సంవత్సరంలో ఉన్న మొత్తంకంటె 16 శాతం అధికంగా వున్నది. ధరలు గత సంవత్సరం కంటె 20 శాతం పెరిగినాయి. హోల్‌సేల్ ధరల సూచిక సంవత్సరం క్రిందట 192.9 ఉండగా ఈ మే 12 వ తేదీన 231.9 ఉన్నది.

మనదేశంలో బ్యాంక్ వడ్డీ రేటును 7 శాతానికి హెచ్చించటం ఇదే మొదటి పర్యాయం.

బ్యాంకులు మంజూరు చేసే ఋణాలపై కనీసం వడ్డీరేటు 10 శాతం ఉండాలన్న నూతన ఆదేశం కొన్నిరకాల రుణాలకుమాత్రమే వర్తిస్తుంది. ప్రత్యేకంగా మినహాయింపుకు ఉన్న లఘు పరిశ్రమలకు, ప్రాథమిక సహకార సంఘాలకు ప్రభుత్వ రంగంలో ఆహార ధాన్యాల సేకరణకు, గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ రంగంలోని వారికి ఇచ్చే ఋణాలకు ఇంత వడ్డీ రేటు ఉండదు. కొత్త ఉత్తరువులు వీరికి వర్తించవు.

రిజర్వుబ్యాంకు ఆఫీసర్ల వేతనాల పెంపుదల

న్యూఢిల్లీ, మే 30 : రిజర్వు బ్యాంకు లోని ఆఫీసర్ల వేతనం స్కేళ్లను సమీక్షా సంఘం సిఫారసు ప్రాతిపదికగా సవరించడానికి ఉద్దేశించిన ప్రతిపాదనను కేంద్ర మంత్రి వర్గం నిన్న ఆమోదించింది.

రిజర్వు బ్యాంకు బోర్డు చేసిన సవరణలతో పాటు సమీక్షా సంఘం నివేదికను మంత్రివర్గం పరిశీలించింది.

విద్యుత్ వినియోగంపై ఆంక్షలు జులై మొదటివారంలో తొలగింపు
గవర్నర్ సలహాదారు శ్రీ శరీన్ ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

విశాఖపట్నం, మే 30 : కొత్తగూడెం థర్మల్ విద్యుత్ కేంద్రంలోని బి. స్టేషన్ పనిచేయడం ప్రారంభంకావడంతో సూత్వరలో కురవనున్నవర్షాలవల్ల నూనవిద్యుత్ సరఫరా మెరుగుకావచ్చునని,విద్యుచ్ఛక్తి వినియోగంపై ప్రస్తుతం విధించిన అన్నిఆంక్షలను జులై మొదటివారానికల్లా తొలగించడం జరుగుతుందని గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్ నిన్న అర్ధరాత్రి ఇంటర్వ్యూలో వెల్లడించారు.

విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో పర్యటన ముగించిన అనంతరం రాయలసీమ, తెలంగాణాలతో సహా రాష్ట్రంలోని తక్కిన ప్రాంతాలలో కూడా తాను సందర్శించగలనని శ్రీ శరీన్ తెలియజేశారు.

రాష్ట్రంలో ప్రారంభించిన 800 స్వయం ఉపాధి పథకాలలో 600పథకాలు కేవలం రాజధాని నగరంలో మాత్రమే నెలకొల్పడం ఎడల తన అసంతృప్తిని వ్యక్తం చేశారు.

విద్యావంతులైన నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలను సృష్టించే నిమిత్తం రు. 6 కోట్లు అనులుజరుపుతున్న పేలాదిపథకాల విషయంలో వికేంద్రీకరణ విధానాన్ని తాను అనుసరించి దీనిని సరిదిద్దడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

జూన్ 1 వ తేదీన యిక్కడ జరుగనున్న రాష్ట్రంలోని కోస్తా ప్రాంత జిల్లాలకలెక్టర్ల ప్రాంతీయ మహాసభ ఈ స్వయం ఉపాధి పథకాలను పరిశీలించగలదని శ్రీ శరీన్ ప్రకటించారు.

యిదేవిధమైన ప్రాంతీయసభలు తర్వాత వరంగల్లు, కరీంనగర్ తిరుపతిలలో ఏర్పాటు చేయడం జరుగగలదని ఆయన చెప్పారు.

ఆంధ్రలో స్కూల్స్‌కు వేసవి సెలవులు

హైదరాబాద్, మే 30: ఆంధ్రప్రాంతంలోని అన్నిస్కూల్సును వేసవి సెలవులనిమిత్తం జూన్ 1 వ తేదీ నుండి మూసివేయడానికి అనుమతి ఇస్తున్నట్లు విద్యాశాఖ డైరెక్టర్ జారీచేసిన పత్రికా ప్రకటన తెలుపుతున్నది. వేసవి సెలవుల అనంతరం జూలై 6వ తేదీన స్కూల్సును తిరిగి తెరవవలసి వుంటుంది. ఏడవ తరగతిమినహా తక్కిన అన్ని క్లాసులకు వార్షిక పరీక్షలను జూలై 9 నుండి 14 వ తేదీ వరకు నిర్వహించాలి.

అయితే, అన్ని స్కూల్సులోను పదవతరగతికి సంబంధించి క్లాసులు జూన్ 23 వ తేదీ వరకు కొనసాగించాలని పత్రికా ప్రకటన తెలుపుతున్నది.

ఆంధ్ర పరిస్థితిపై ప్రధాని ఇందిరతో బ్రహ్మానందరెడ్డి చర్చలు

న్యూఢిల్లీ, మే 30 : ఫైనాన్సు కమిషన్ చైర్మన్ శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ భవితవ్యంపై హైదరాబాదులో తాను ఆంధ్ర, తెలంగాణా నాయకులతో జరిపిన చర్చల వివరాలను శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రధానికి నివేదించినట్లు తెలుస్తున్నది.

హైదరాబాదులో మూడు రోజుల పర్యటన అనంతరం శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇక్కడకు తిరిగి వచ్చారు.

మంత్రివర్గంలో రెండు ప్రాంతాలవారికి ప్రాతినిధ్యం నిష్పత్తి
శ్రీ రాజమల్లు వివరణ

హైదరాబాద్ మే 31 : రాష్ట్ర సమైక్యతకు అవరోధాల్పెటినీ తొలగింగి షరతులులేని సమైక్య రాష్ట్రం ప్రతిపాదనకే తాను పూర్తిగా సమర్థిస్తున్నట్లు తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ రాజమల్లు నిన్న పునరుద్ఘాటించారు. అయితే మంత్రివర్గంలో ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు చెందిన వారి నిష్పత్తి ముఖ్యమైన శాఖల పంపిణీ, తెలంగాణా ప్రాంతానికి ప్రత్యేకంగా ప్రాంతీయ కాంగ్రెసు మొదలైన అంశాలపై పార్టీ స్థాయిలో ప్రస్తుతం ఉన్న ఏర్పాట్లను తొలగించాలని తాను సూచించడంలేదని ఆయన స్పష్టం చేశారు.

కొత్త ప్రయత్నాలకు అనువైన సమయం
రఘురామయ్య అభిప్రాయం

న్యూఢిల్లీ, మే 31: ఆంధ్ర భవిత్యం సమస్య పరిష్కారానికై నూతన ప్రయత్నాలు ప్రారంభించడానికి సమయం ఆసన్నమైనదనే తాను భావిస్తున్నానని యిటీవల హైదరాబాద్‌లో కాంగ్రెసు వాదులలో పలువర్గాలతో చర్చలు జరిపి యిక్కడకు వచ్చిన పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్య భావిస్తున్నారు.

శ్రీ రఘురామయ్య మే 28వ తేదీన న్యూఢిల్లీకి తిరిగివచ్చారు. ఆయన ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి, హోం మంత్రి శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్‌కు, శ్రీ కె.సి. పంత్‌కు, శ్రీ రామ్‌నివాస్‌మీర్ధాకు తన పర్యాలోచనలను గురించి వివరించారు.

శ్రీమతి గాంధి జూన్ ద్వితీయార్థభాగంలో విదేశ పర్యటనకై బయల్దేరనున్న దృష్ట్యా, కేంద్రం ఆంధ్ర సమస్యను జూలై లోగా పరిష్కరించలేక పోవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

పోలీసులందరికీ గృహవసతి కల్పనకు బృహత్ ప్రణాళిక
ఏడు సంవత్సరాలలో పూర్తి కాగలదని ఎచ్చెర్లలో శ్రీ శరీన్ వివరణ

శ్రీకాకుళం, మే 31: పోలీసులకు ఏడు సంవత్సరాలలో గృహ సౌకర్యాలు కలుగచేయడానికి బృహత్ ప్రణాళిక తయ్యారు అయిందని రాష్ట్ర గవర్నరు సలహాదారు శ్రీ హెచ్.సి. శరీన్ ఎచ్చెర్ల సరిహద్దులో సాయుధ పోలీసులకు నిర్మించిన కాలనీకి ప్రారంభోత్సవం చేస్తూ ఉద్ఘాటించారు. ఎస్.సి. కార్యాలయం విజయనగరం నుండి యిక్కడకు మార్చడంతో ఈ జిల్లా పరిపూర్తి పొందినదని ఆయన అన్నారు.

ఆందోళన సమయంలో పోలీసులు అపాయకరమైన ప్రజల ఆస్తులు నష్టంగాకుండా వారిని రక్షించినందుకు పోలీసుల సేవాతత్పరతను శ్రీ శరీన్ కొనియాడారు.

ఉన్నత పోరశాలను పోలీసు కాలనీకి మార్చవలసిన అవసరం కలదని కలెక్టరు ఈ విషయంలో తగిన చర్య గైకొంటున్నారని అన్నారు. పోలీసుల గృహనిర్మాణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం వల్ల జాప్యం తగ్గిందని అందుకు ఈ కాలనీ నిర్మాణమే ఉదాహరణ అని శ్రీ శరీన్ అన్నారు.

వేదిక మీద వున్న మాజీ హోంశాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు నైపు తిరిగి ఈ కాలనీ నిర్మాణం ఆయన హయాంలో ప్రారంభం అయినదనీ అది పూర్తికావడం సంతోషకరమనీ శ్రీ శరీన్ అన్నారు.

శ్రీకాకుళం జిల్లా కలెక్టరు శ్రీ కె. పురుషోత్తం నాయుడు మాట్లాడుతూ, పోలీసు పరిపాలనా కార్యాలయం యిక్కడకు మార్చడంతో శ్రీకాకుళం జిల్లాలో పోలీసు పరిపాలన పటిష్టవంతం అయినదని అన్నారు.

హవుసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎ.ఎస్. సాల్దానా శ్రీ శరీన్ ప్రభృతులకు స్వాగతం చెప్పారు. ఎచ్చెర్ల కాలనీలో 341 ఇండ్లు కలవనీ, రు. 47.5 లక్షల ఖర్చుతో నిర్మించారనీ అన్ని సౌకర్యాలు కలవనీ అన్నారు.

నక్సలైట్లను అరెస్టు చేసిన వారి పేర్లను జిల్లా పోలీసుఅధికారి శ్రీ ఆర్. ప్రభాకర్‌రావు చదివారు. వారికి శ్రీ శరీన్ నగదు అవార్డులు యిచ్చారు. వారి పేర్లు: శ్రీ శేషాద్రిరావు (పోలీసు ఇన్‌స్పెక్టర్), బి. రత్నాకర్, ఎస్.వి. సత్యనారాయణ (ఎస్.ఐ.లు) పి. జగన్నాథరావు హెచ్.సి. (డి.ఐ.జి.) శ్రీ మహేంద్రరెడ్డి ముఖ్య అతిథులకు స్వాగతంచెప్పారు.అర్చిటెక్టు శ్రీ ఎస్. ఎస్. చావాలా నివేదిక చదివారు.

మరొక పర్యాయం చైనా సందర్శనకై నిక్సన్ తహతహ

వాషింగ్టన్, మే 31 : తిరిగి మరొక పర్యాయం చైనాను సందర్శించాలని తాను అభిలషిస్తున్నట్లు అమెరికా ప్రెసిడెంట్ రిచర్డ్ నిక్సన్ ఇక్కడ నూతన చైనీసుకమ్యూనిస్టు దౌత్య వేత్తతో చెప్పారు.

"ఇది నిజంగా చాలా ఆనందదాయకమైన విషయం" అని చైనా లయజాన్ ఆఫీసు నూతన అధికారి దౌత్య వేత్త, శ్రీ హ్వాంగ్ చెన్ వ్యాఖ్యానించారు. శ్రీ హ్వాంగ్ చెన్ తననూతన పదవీ బాధ్యతలను స్వీకరించడానికి నిన్నే పెకింగ్ నుండి వాషింగ్టన్‌కు చేరుకున్నారు.

ప్రెసిడెంట్ నిక్సన్ బిస్‌కేన్‌ల్యాండుకు బయలుదేరడానికి గంట పూర్వం శ్రీ హ్వాంగ్ చెన్‌ను కలుసుకుని స్వాగతం చెప్పారు.

చైనాను తిరిగి సందర్శించాలన్న తమ అభిలాషను ప్రెసిడెంట్ నిక్సన్ ఆటో గ్రాఫ్ పత్రిక విలేఖరులసమక్షంలో వ్యక్తం చేయడం జరిగింది.

ఆయుర్వేద పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులో సీట్ల హెచ్చింపునకు విజ్ఞప్తి

హైదరాబాద్ మే 30: ఆయుర్వేద వైద్య పట్టభద్రుల సంఘం రోగడ మంజూరు చసిన మేరకు పోస్టు గ్రాడ్యుయేట్ సీట్ల సంఖ్యను 20కు పెంచాలని రాష్ట్ర గవర్నరుకు వేడి క్కడ విజ్ఞప్తి చేశారు.

ఆయుర్వేద కళాశాలలో 50 శాతం సీట్లను తెలంగాణా విద్యార్థులకు మిగిలిన 50 శాతం సీట్లను ఆంధ్ర ఆంధ్రేతర ప్రాంతాల విద్యార్థులకు కేటాయించాలని, అలా చయని పక్షంలో 10 సంవత్సరాల ఆయుర్వేద వైద్యానుభవం వున్న వారికి పోటీ పరీక్షలు పెట్టి అభ్యర్థులను ఎన్నిక చేయాలని ఈ సంఘం సూచించింది.

ఉత్తర ఎమెన్ అధ్యక్షమండలి సభ్యుని హత్య

సానా, మే 31 : ఉత్తర ఎమెన్ రిపబ్లిక్ అధ్యక్ష మండలిలోని ముగ్గురుసభ్యులలో ఒకరైన షేక్ మహమ్మద్ అలీ ఉస్మాన్ నేడు గావించబడినట్లు ఎమెనీ ప్రభుత్వ ప్రకటించింది.

తాయిజ్‌లోని తన స్వగృహం ఆయన తుపాకీ కాల్పులకుగురై మరణి రేడియో తెలియజేసింది.

పొరుగునే వున్న దక్షిణ ఎమెన్ నుంచి వచ్చిన హంతకులే ఈ దురాగతానికి పాల్పడినట్లు రేడియో ప్రకటించింది.

క్షామ నివారణ కార్యక్రమాల్లో కలకత్తా విద్యార్థుల ముందంజ

కలకత్తా, మే 31 : 'క్షామ నివారణలో యువకులు' పథకం క్రింద కలకత్తా విశ్వవిద్యాలయానికి చెందిన 2 వేల 4 వందల మంది విద్యార్థులు పశ్చిమబెంగాల్‌లోని 28 గ్రామాల పునర్నిర్మాణ కార్యక్రమాలను నిర్వహిస్తారు.

వీరిలో 800 మంది గ్రామ ప్రాంతాలకు చెందిన విద్యార్థులుకూడా ఉన్నారు.

24 పారిశ్రామిక సంస్థలలో 21 వేల కార్మికుల లే ఆఫ్

న్యూఢిల్లీ, మే 30 : దేశంలోని 24 పారిశ్రామిక సంస్థలలో వివిధ కారణాలవల్ల గత జనవరి నెలలో సుమారు 21,115 కార్మికులకు 'లే ఆఫ్' ప్రకటించారు.

ఇందులో 24 సంస్థలలో ముడి సరుకుల కొరత, యంత్రాల లోపం, విద్యుత్ సంక్షోభం కారణంగా లే ఆఫ్ ప్రకటించారు.

వీటిలో 12 సంస్థలలో 20,413 కార్మికులకు లే ఆఫ్ ప్రకటించి పశ్చిమ బెంగాల్ ప్రథమ స్థానం ఆక్రమించింది.

మధ్యప్రదేశ్‌లో కేవలం 7 గురికి మాత్రమే 'లే ఆఫ్' ప్రకటించారు.

నేటిల విడుదలయిన ఇండియన్ లేబర్ జర్నల్‌లో ఈ వివరాలు ప్రకటించారు.

హైదరాబాద్, మే 30: ఆంధ్రప్రదేశ్ వెటర్నరీ అండ్ యానిమల్ హస్బెండ్రీ విభాగం ఉద్యోగుల సంఘం తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ టి. హుస్సేన్ "ఈ విభాగంలో కాంపౌండర్లకు జరుగుతున్న అన్యాయాలను" సాధ్యమైనంత త్వరగా రూపుమాపాలని, ఈ విభాగం డైరెక్టరేట్‌కు విజ్ఞప్తి చేశారు.



క్రిక్కిరిసిన ప్రేక్షకులతో
నడుస్తూంది!
నేడే చూడండి!
వైజాగ్ - శ్రీ సరస్వతీలో
రోజూ 3 ఆటలు
గుడ్డి
[ఈస్ట్మన్ కలర్]
ధర్మేంద్ర, జయభాదురి
SUVARNA

భారతీయ డాక్యుమెంటరీ చిత్రానికి వెనిస్ బహుమతి

బొంబాయి, మే 31: భారత ప్రభుత్వ ఫిల్మ్స్ డివిజన్ నిర్మించిన "సృష్టికర్త విశ్వకర్మ" అనే డాక్యుమెంటరీ చిత్రానికి మే నెలలో ఇటలీలోని వెనిస్‌లో జరిగిన 16 వ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో రజిత పతకం లభించినట్లు ఫిల్మ్స్ డివిజన్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది.

శ్రీ హెూమీ సేత్నా దర్శకత్వంలో నిర్మించిన ఈ డాక్యుమెంటరీ చిత్రంలో అపూర్వ దారు శిల్పాలను వెలయించిన జాతీయ కళాకారులకు జోహార్లు ఘటించారు. దారువుపై చెక్కిన అప్పురూప కళాఖండాలను ఈ చిత్రంలో అతి రమ్యంగా ప్రతిబింబింప చేశారు.



రేపే విడుదల!
ఈ దిగువ కేంద్రములలో
ఉదయం ఆటతో ప్రారంభం!

విజయవాడ	నవరంగ్ థియేటర్ (ఎ సి)
హైదరాబాద్	బాలాజీ చిత్ర మందిర్
హైదరాబాద్	సాగర్ టాకీస్
సికింద్రాబాద్	తివోలి
విశాఖపట్టణం	దసపల్లా చిత్రాలయ
విజయనగరం	న్యూ పూర్ణా థియేటర్
గుంటూరు	శేష్ మహల్
రాజమండ్రి	కుమారి పిక్చర్ ప్యాలెస్
కాకినాడ	సినిమా మెజిస్టిక్
వరం	శ్రీ మారుతి టాకీసు
గుడివాడ	శ్రీ గంగా మహల్
మచిలీపట్టణం	శ్రీ నవకళా
ఏలూరు	శ్రీ పాండురంగా
అమలాపురం	లీలా మహల్
తాడేపల్లిగూడెం	రేలంగి చిత్ర మందిర్
అనకాపల్లి	శ్రీ సత్యనారాయణ పిక్చర్-ప్యాలెస్ (డీలక్సు)
కడప	శ్రీ కృష్ణా పిక్చర్ ప్యాలెస్
కర్నూలు	నేతాజీ థియేటర్
తిరుపతి	మిని ప్రతాప్
ఖళ్ళారి	ముబారక్
వరంగల్	లక్ష్మి టాకీస్
ఖమ్మం	రాఘవ మహల్
తెనాలి	రాజ్యం పిక్చర్ ప్యాలెస్
నెల్లూరు	?



చిత్ర సమీక్ష



'ధనమా? దైవమా?' లో ఎన్. టి. రామారావు, జమున

ధనమా? దైవమా?

ధనమా ? దైవమా ? —ఈ రెంటిలో ఏది ముఖ్యం? సుఖాలు అనుభవించాలన్నా, అవసరాలు తీర్చుకోవాలన్నా ధనం ముఖ్యం. అయితే, ఆత్మశాంతి, సంతృప్తి ధనంలో కాక, దైవసాన్నిధ్యంలోనే లభిస్తాయి.

డి.వి. ఎస్. రాజు, సి. ఎస్. రావు దర్శకత్వంలో నిర్మించిన ఈ చిత్రం ఇదే విషయాన్ని చాటి చెపుతుంది.

శ్రీధరు రామచంద్రరావుది పెద్దకుటుంబం. భార్య, పిల్లలు, చదువుకుంటున్న తమ్ముడు, పెళ్ళి కావలసిన చెల్లెలు వున్నారు.

నీతిగా, ధర్మంగా ప్రవర్తించేవాడు కావడం వల, అక్రమాలు సహించలేక అందరితోపాటు ధనం ఆర్జించలేక పోయాడు. అతని వ్యాయ బుద్ధికి నిదర్శనంగా పేదరికం మిగిలింది. దైవాన్నెంతగా నమ్ముకున్నా ఫలితం శూన్యం. చివరకు బిడ్డలకు కడుపునిండా తిండి పెట్టలేని స్థితి ఏర్పడింది. చెల్లెలు ఒక దుర్మార్గుడి కామ వాంఛకు బలిఅయి ఆత్మహత్య చేసుకున్నది. వైద్యంలేక కొడుకు చనిపోయాడు.

రామచంద్రరావు విరక్తుడై ధనసంపాదనే లోకంలో ప్రధానమని తెలుసుకున్నాడు. తప్పుడు కేసులుపట్టి, తన బుద్ధిబలంతో అన్యాయాన్ని న్యాయంగా చెలామణి చేసి లక్షలు గడించాడు.

అయితే ఇప్పుడతనికి భార్య బిడ్డలతో గడప డానికికూడా క్షణం తీరికలేదు. భార్య జానకికి ఈ జీవితం వద్దన్నది. అతను వినలేదు. ధనదాహం తీరని రామచంద్రరావుకు మనశ్శాంతి లేకుండా పోయింది. నిద్రకు నోచుకు లేదు.

ఒక నగలాడి అతనిపై వలపన్నింది. మరో కడు అతని తమ్ముణ్ణి త్రాగుబోతుగా చేశాడు. తుదకు జానకికూడా అతనికి శాశ్వతంగా దూర మయ్యే పరిస్థితి వచ్చింది.

అప్పుడు రామచంద్రరావు ధనము దైవము ఈ రెంటిలో ఏది కావాలనుకున్నాడనేది పతాక సన్నివేశం.

రులాయ రామచంద్రరావుగా పద్మశ్రీ ఎన్. టి. రామారావు వైవిధ్యంగల ఆ పాత్రను గొప్పగా పోషించారు. ఆయన నటన ప్రేక్షకులను అలరిస్తుంది. అలాగే జానకిగా జమున ఆ పాత్రలో జీవించింది.

చంద్రమోహన్ వెన్నిరాడై నిర్మల ప్రేక్షకుల జంటగా చక్కని నటన ప్రదర్శించారు. విలన్ గా సత్యనారాయణ కనిపిస్తాడు. నర్తకి వైజయంతిగా జి. వాగరత్నం నటన ప్రశంసనీయంగా ఉంది. శ్రీధరు గుమాస్తాగా పద్మనాభం కొంత హాస్యం అందించాడు.

చిత్రంలో ఇంకా వరలక్ష్మి విజయభాను, ముక్కామల, సాక్షి రంగారావు, అల్లు రామలింగయ్య మున్నగువారున్నారు.

మాటలు జాన్సన్, సముద్రాల జూనియర్. పాటలు నారాయణరెడ్డి. కే: కే: టి.వి. రాజు కమ్మని సంగీతం సమకూర్చారు. గుడు గుడు గుంజం గుండేరాగం అనుపాట, చిత్రీకరణ ఆహ్లాదకరంగా ఉన్నాయి. జి.కె. రాము ఫోటోగ్రఫీ ఆకర్షణీయంగా ఉంది. ఎన్. టి. ఆర్. జన్మదిన కానుకగా వెలువడిన ఈ చిత్రాన్ని విజయ పిక్చర్సువారు విడుదల చేశారు.

— రెంటాల

'మిలాప్'లో సరిత

మిలాప్ జూను 1 విడుదల

రాజు, రుక్మిణి ప్రేమించుకొన్నా, కులాలు వేరుకావడంవల్ల పెళ్ళిచేసుకో లేక పోయారు. రుక్మిణి మరొకరికో పెళ్ళి చేశారు. రాజు ఆత్మహత్య చేసుకున్నాడు. తరువాత జన్మలో రుక్మిణి ఒక సాముల వానికి పుట్టింది. ఆమె పేరురాణి. రాజు ఠాకూ సాముగా జన్మించాడు. మరో జన్మ వచ్చేవరకు ఆమెచుట్టూ తిరిగాడు. మూడవ జన్మలో తిరిగి ఏలాకలుసుకొన్నారు? అనే శత్రుఘ్న సిన్హా (అయిదుపాత్రలు) రీనారాయ్, డానీ డెంజాంగ్పా, మన్‌మోహన్‌కృష్ణ, సరిత మున్నగువారితో ఈస్ట్‌మన్ కలర్‌లో నితిన్ ఫిలింస్ ఇంటర్నేషనల్ బ్యానర్ క్రింద బి. ఆర్. ఇషారా నిర్మించిన 'మిలాప్' కథాంశం. బ్రిజ్‌భూషణ్ సంగీత దర్శకుడు. రామకృష్ణా ఫిలింస్ ద్వారా విజయవాడ లోను, ఇతర కేంద్రాలలోను జూన్ 1 వ విడుదల.

• • •

రాణి సౌజన్యమూర్తి అయిన కాంచన గాను, అల్లరిపిల్ల కామినిగాను ద్విపాత్రాభినయం చేసిన సుబోధ్‌ముఖర్జీ ప్రొడక్షన్స్ వారి ఈస్ట్‌మన్‌కలర్ హిందీచిత్రం 'షర్మిలీ'

శశికపూర్, నరేంద్రనాథ్, అజిత కుమార్, సులోచన, అనీతాదత్, కుందన్ మున్నగువారు నటించిన ఈ చిత్రంలో కథానాయకుడు శశికపూర్. సచిన్‌దేవ్‌బర్మన్ సంగీత దర్శకుడు ఎస్. డి. బర్మన్ సంగీతసారథి. గిరిష్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా ఆంధ్రలో విడుదల కానున్న చిత్రం.

సోమవారం వ్రత మహత్మ్యంలో గీతాంజలి

అద్దంకిలో కళాభారతి ఆడిటోరియం

అద్దంకి, మే 31: కళాకారుల సమ్మేళనం మే 27 న ఇక్కడ జరిగింది. డాక్టర్ ఆర్. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

సాహితీపరులు, కళాకారులు, శ్రీయుతులు తాపీ ధర్మారావు, బలరాజు సాహనీ, అద్దంకి, కె. వెంకటేశ్వరరావుల మృతికి సంతాపం తెలిపారు.

శ్రీ కె. వి. నరసింహారావు నటులు, కళాకారుల ఇబ్బందులు వివరించారు.

శ్రీ బి. వెంకట్రావు అభ్యుదయాభిలాషులు తీసుకోవలసిన జాగ్రత్తలుగూర్చి ప్రసంగించారు. కళాభారతి కరస్పాండెంటు శ్రీ ఎం. కృష్ణమూర్తి కృతజ్ఞతలు తెలిపారు.

కళాభారతి ఆడిటోరియంను శ్రీ బి. వెంకటరావు (బి. డి. ఒ.) ప్రారంభించారు.

మే 27వ తేదీన అద్దంకిలో 'కళాభారతి' ఆధ్వర్యాన జరిగిన కళాకారుల సమ్మేళనం

గాయ్ ఔర్ గోరి

విజయకు ఒక ఆవుతప్ప ఎవరెవ్వరూ లేరు. ఆ గోమాత ఆమెకు పంచప్రాణాలు. గ్రామంలో ప్రజలందరికీ ఆమె తలలో నాలుక.

జమీందారుడు, శ్రీమంతులబిడ్డ అయిన అరుణ్ ఒకనాడు తనపట్ల అసభ్యంగా ప్రవర్తించి నందుకు విజయ అతన్ని జైలుకు పంపింది. ఇది మనసులో పెట్టుకొని ఆయువకుడు విడుదలై రాగానే ఒక నాటకం ఆడి, విజయను పెళ్ళాడాడు. ఆ తరవాత ఆమెను నిరాదరణచేసి ఆవిధంగా పగ తీర్చుకొడానికి ప్రయత్నించాడు. ఒకనర్తకిని ఇంట్లో తెచ్చి పెట్టుకున్నాడు. విజయను ఆమె ప్రాణ సమానమైన ఆవును వేరుచేసి, వెళ్ళగొట్టాడు.

అయితే విజయ, అనేకకష్టాలుపడి తుదకు భర్త మనసును ఎలా మార్చిందీ, ఈ కార్య సాధనలో గోమాత ఆమెకు ఎలా తోడ్పడింది చిత్రం పతాక సన్నివేశం.

దండాయుధపాణి ఫిలింస్ పేరుతో శాండో చిన్నప్ప దేవర్, తిరుముగం దర్శకత్వంలో ఈస్ట్‌మన్‌కలర్ నిర్మించిన ఈ చిత్రం మరొక ప్రజారంజకమైన చిత్రం.

అరుణ్‌గా శత్రుఘ్నసిన్హా కొత్తతరహా పాత్రలో బాగా రాణించాడు. విజయగా జయభాదురి గొప్పగా నటించింది. లక్ష్మి అన్న ఆవు చేసిన అద్భుతాలు అందరినీ ఆకర్షిస్తాయి. నర్తకిగా బిందు, అరుణ్ తల్లిగా సులోచన నటించారు. చిత్రంలో ఇంకా మోహన్‌చోటి మన్‌మోహన్ మున్నగువారున్నారు.

లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీతం హాయిగా ఉంది. ముఖ్యంగా వెంకటరత్నం ఫోటోగ్రఫీ ఈచిత్రానికి ఎంతో వన్నె తెచ్చింది.

వ్యయప్రయాసలకోర్చి నిర్మించిన ఈ చిత్రం ప్రేక్షక హృదయాలను ఆకట్టుకునే సన్నివేశాలు అనేకం ఉన్నాయి. శ్రీ విజయలక్ష్మి ఫిలింస్‌వారు విడుదల చేశారు.

గాయ్ ఔర్ గోరి లో జయభాదురి. చిన్నప్పదేవర్ ఆవు (లక్ష్మి)

గావ్ హమారా శహర్ తుమారా

బిర్జూ పల్లెటూరు యువకుడు. అక్కడ ఎవరూ లేక బస్తీకి వచ్చాడు. ఒకప్పుడు తను పూరికిచ్చి, అనకొన్నిసాటి అప్పని చేసి క్కించుకుని, బస్తీలో ఈచేత దుకాణం పెట్టి స్తానని వాగ్దానం చేసిన ఒక పెద్దమనిషి ఇంటికి వెళ్ళాడు.

ఆ పెద్దమనిషి అతనిభార్య, రామ్, శ్యామ్ అనే ఇద్దరు కొడుకులు, బిందు అనే కూతురు, అంతా బస్తీ మనుషులు. మనసు, మనుతు మానవతలేని ఆత్మవంచకులు. వారు బిర్జూను వంచించి, అతనిచేత అడ్డమైన చాకిరి చేయించుకున్నారు. అమాయకుడగు బిర్జూకు వారి మాయలు మర్మాలు అర్థంకాలేదు. ఆ ఇంట్లో వంట మనిషి పార్వతి మాత్రం అతనికి మనసు యిచ్చింది. బస్తీ మనుషులవిషయం, తెలియ చెప్పింది.

ఇంతలో బిర్జూకు ఒక లాటరీలో లక్షలు వచ్చాయి. వెంటనే ఇంట్లో అంతా అతన్ని ఆకాశానికి ఎత్తారు. డబ్బుకోసం కృత్రిమ ప్రేమాభిమానాలు ఒలకపోశారు.

తుదకు వారి నిజరూపాలు బయటపడడం బిర్జూ, పార్వతి, ఆ డబ్బుతో పల్లెటూరు వెళ్ళి పొలం సంపాదించుకుని ప్రశాంతంగా జీవించడం చిత్రానికి ముగింపు.

దర్శక, నిర్మాత నరేష్ కుమార్ రూపొందించిన ఈ చిత్రంలో బిర్జూగా రాజేంద్రకుమార్, పార్వతిగా రేఖచాలా బాగా నటించారు. బస్తీ పెద్దమనిషి కుటుంబ సభ్యులుగా కన్హయలాల్, లలితాపవార్ సునిల్ కుమార్ కిర్లి కొట్టు యజమానిగా మెహమూద్, తమ తమ పాత్రలను చక్కగా పోషించారు. సిద్ధూ భన్నా నృత్యం ఉన్నది.

చిత్రం మొదటినుండి చివరిదాకా చాలా సీట్‌గా, నిర్దుష్టంగా నడుస్తుంది. లక్ష్మీకాంత్‌ప్యారే లాల్ సంగీతం బాగుంది. ఈ ఈస్ట్‌మన్ కలర్ హిందీ చిత్రాన్ని ఎస్. ఎస్. ఫిలింస్‌వారు విడుదల చేశారు.

తాపీ ధర్మారావు మృతికి సంతాపం

కురుమద్దాలి, మే 31: ఇటీవల కురుమద్దాలిలోని శ్రీ మల్లేశ్వరస్వామి దేవాలయములో శ్రీ తాపీధర్మారావు మృతికి సంతాప సభ జరిగింది. శ్రీ యలమంచిలి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కోగంటి ... గుళ్ళపల్లి ..., మారెళ్ళ మోహనరావు ... .

మే 12 న న్యూయార్క్‌లో తెలుగు చలన చిత్రోత్సవం ప్రారంభమైన సందర్భంగా గుమ్మడి వెంకటేశ్వరరావు, కాట్రగడ్డ శ్రీనివాసరావు (నవయుగ), వాణిశ్రీ, అసోసియేషన్ అధ్యక్షుడు పద్మభూషణ్ జి. ఎ. నరసింహారావు చర్చిస్తున్నప్పటి చిత్రం

కుమారి జమునారాణి నృత్య ప్రదర్శన

యువనర్తకి సుజుంలో మంచి భవిష్యత్తు కల కళాకారిణి కుమారి నందమూరి జమునారాణి. విజయవాడ చేసెల సప్తాహం సందర్భంగా క్రిందటి నెల జరిగిన కుమారి జమునారాణి నృత్య ప్రదర్శనలోని అంశాలన్నీ నేత్ర పర్వంగా ఉన్నాయి.

కుమారి జమునారాణి మొదట సరస్వతీ పూజా నృత్యం చతురశ్ర, ఖండగతులలో ప్రతిభావంతంగా ప్రదర్శించి తరువాత మోహన రాగంలోని ప్రసిద్ధమైన బాలాయణ తిర్మాణం బాలగోపాల తరంగం అభినయించారు. మంచిల యజ్ఞానికితోకు చూపిన కడలి కగంల కుమారి జమునారాణి ఈ తరంగాన్ని రమణీయంగా అభినయించారు.

'ఇందిరా మందిర' అనే పాట లో ప్రదర్శించిన హావభావాలు రసవత్తరంగా వున్నాయి. ఈ అంశంలోనే కలశాన్ని తలపై ఉంచుకుని, పళ్ళెంపై ఆమె నృత్యం చేసిన తీరు ఆమె శక్తిసామర్థ్యాలను ప్రదర్శించింది.

ప్రత్యేకంగా పేర్కొనదగిన మరొక అంశం 'దశావతారాలు' రాగమాలిక. సుప్రసిద్ధమైన రాగాలతో చక్కగా కూర్చిన ఈ అంశం కుమారి జమునారాణి చక్కని హావభావాలతో అభినయించిన తీరు ప్రేక్షకులకు రసానుభూతి కలిగించింది. శాంత, రౌద్ర శృంగారాది రసాలను ఆమె తన ముఖ కవళికలతో రసవత్తరంగా ప్రదర్శించారు. చక్కని లైటింగ్ ఎఫెక్ట్స్ కూడా ఈ అంశం రక్తికట్టడానికి తోహదం చేసింది.

తోడిపదవర్ణంలో కుమారి జమునారాణి మంచి అభినయాన్ని ప్రదర్శించారు. శాస్త్రీయమైన భరతనాట్యంలో ప్రావీణ్యం ప్రదర్శించటానికి పదవర్ణం సరియైన అంశం. తోడిపదవర్ణం చాలా చక్కని రచన. నర్తకి జమునారాణి శాస్త్రీయమైన భరత నాట్యంలో తనకుగల ప్రతిభను ఈ అంశం ద్వారా నిరూపించుకున్నారు. చివరిభాగంలో ఆమె కబ్డం వాగనృత్యం - మొక్కజొన్న తోటలో మొదలైన అంశాలను ప్రదర్శించారు. నృత్యకళలో సమర్థవంతురాలైన ఈ నర్తకికి నృత్యంకూర్చటంలో కూడా సహజమైన నైపుణ్యం వుందన్న సంగతి నేడామె ప్రదర్శించిన 'దశావతారాలు' మొదలైన అంశాలలో నిరూపితమైంది. శ్రీ పి. పి. ఆనంద్ నట్టువాంగం కుమారి వి. విజయలక్ష్మి నేపధ్యగానం కార్యక్రమం రక్తికి చాలా దోహదంచేశాయి. వాద్య సంగీతంలో శ్రీ మునుమూరి రాధాకృష్ణమూర్తి మృదంగం శ్రీ ... హార్మోనియం శ్రీ ... ఫ్లూటు వాయించారు.

— మోహన



స్వయం ఉపాధి కల్పనకు హెచ్చుగా కేంద్రసహాయం

విశాఖ సభలో శ్రీ ఖరీన్ ప్రకటన

విశాఖపట్నం, మే 31 : మంచి ఫలితాలను యిచ్చే స్వయం ఉపాధి కల్పనా పథకాలను ప్రారంభించినట్లయితే కేంద్ర ప్రభుత్వం రు. 6 కోట్లకు పైగానే ఆర్థిక సహాయం అందజేయడానికి సంసిద్ధంగా ఉంది — అని గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. ఖరీన్ విన్నిక్కడ ప్రకటించారు.

ఆర్థికంగా వెనుకబడినవర్గాల గృహవసతికై స్థానిక సర్క్యూట్ హౌస్ రోడ్డువద్ద రు. 42 లక్షల వ్యయంతో నిర్మించిన నెహ్రూ నగర్ వసతి వాడకు ఆయన ప్రారంభోత్సవం చేశారు.

ఫలితాలనిచ్చే స్వయం ఉపాధి పథకాలు ఎక్కడ అమలు పరిచినప్పటికీ ప్రభుత్వం ఎక్కువ ఆర్థిక సహాయం చేస్తుంది. కేంద్రం యీ రు. 6 కోట్లను ఒక్క పెద్ద నగరాలకు కాక, అన్ని జిల్లాలలోను, తాలూకాలలోను యీ పథకాల అమలుకు యిస్తుంది — అని ఖరీన్ అన్నారు.

గృహవసతి సౌకర్యాలు కలిగించడంలో మాజీ మంత్రి శ్రీ బుకలాపు లక్ష్మణదాసు చేసిన కృషిని ఆయన శ్లాఘించారు.

ఈ ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన శ్రీ బుకలాపు లక్ష్మణదాసు ప్రసంగిస్తూ "విశాఖ పథకాలు సత్వరం అమలు జరిగి, ఫలితాలు రావడానికి పాలనా యంత్రాంగంలో సంస్కరణలు అవసరమని— యీసంస్కరణల భారాన్ని శ్రీ ఖరీన్ చేపట్టగలరని", ఆశాభావం ప్రకటించారు.

హరిజన హాస్టళ్ళను ప్రారంభం చేసుకుంటూ శ్రీ ఖరీన్ గైకొన్న చర్యలను ఆయన కొనియాడారు.

శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో తరుచు అగ్నిప్రమాదాలకు గురి అయ్యే పేదల యిళ్ళకై కప్పులు సమకూర్చే (ఫైర్‌ప్రూఫ్) అందుకు రు. 20 కోట్ల పథకం ఉంది. ఈ పథకాన్ని అమలు పరచాలని, ఆయన కోరారు.

జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. ఎస్. ఆచంట స్వాగతోపన్యాసం యిస్తూ "రు. 42 లక్షల యీ గృహవసతి పథకాన్ని కేంద్రంచే ఆమోదింపజేసిన శ్రీ లక్ష్మణదాసు కృషిని" శ్లాఘించారు.

ఆయన యింకా 'గిరిజనాభివృద్ధికి రు. 50 లక్షల పథకం, భీమునిపట్నం బీచ్‌కి రు. 30 లక్షల పథకం, జంతు ప్రదర్శనశాల ఏర్పాటుకు రు. 120 లక్షల పథకం యీ జిల్లాలో అమలు జరుగుతున్నాయని'', అన్నారు.

విశాఖ మున్సిపల్ ఛైర్మన్ శ్రీ జి. వి. రమణ ప్రసంగించారు. (మ. వి.)

మృతి

కొయ్యలగూడెం, మే 28: తక్కెళ్లపాడు స్వస్థలు ప్రముఖ రైతు శ్రీ ముల్లంగి వీరవెంకటరెడ్డి మే 14న మృతిచెందారు. వీరికి ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు వున్నారు. (మ. వి)

విజయవాడ సంఘటనపై శ్రీ కాతా జనార్దనరావు ప్రకటన

కాకినాడ, మే 30 : కాకినాడకు చెందిన ఏడుగురు సభ్యులుగల నిండు కుటుంబం తిండిలేక, విజయవాడ వద్ద కృష్ణానదిలో ఆత్మహత్యకు పాల్పడినారనే వార్త ప్రతి ఒక్కరికీ ఆశ్చర్యం కల్గించినదని ఆంధ్ర సోషలిస్టు పార్టీ ఛైర్మన్ శ్రీ కాతా జనార్దనరావు, ఒక ప్రకటన చేశారు.

ఈ సంఘటన, తిండిలేక ఎవరూ చనిపోలేదని పదే పదే ప్రకటించే అధికార పార్టీకి కనువిప్పు కాగలదని, దారిద్ర్యం ఎలా దేశంలో తాండవిస్తున్నదో పరిశీలించడానికి, ఇటువంటి సంఘటనలు తిరిగి జరగకుండా చూడటానికీ, ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన అన్నారు.

వ్యక్తుల ఆదాయంపై పరిమితికి శ్రీ మోహన్ ధారియా సూచన

శ్రీనగర్, మే 30 : రాష్ట్రపతికి, ఉపరాష్ట్రపతికి తప్ప మరే వ్యక్తికీ ప్రధాన మంత్రికంటె ఎక్కువ వేతనం వుండకుండా చూడాలని కేంద్ర ప్రణాళికా శాఖ స్టేట్ మంత్రి శ్రీ మోహన్ ధారియా వేడిక్కడ సూచించారు.

ఇక్కడ ఒకరోజు గడిపిన పిమ్మట చండీఘర్ వెళ్ళేముందు శ్రీ ధారియా విలేఖరులతో మాట్లాడుతూ పై స్థాయినుంచి దిగువ స్థాయివరకు వ్యక్తిగత ఆదాయం, ఆస్తుల విషయంలో ఏదో ఒక క్రమశిక్షణను అనుసరించాలని అన్నారు.

ఇక్కడ ఆస్తులు అంటే సహేతుకంగా వుంచుకోదగిన స్థిరాస్తులు, చరాస్తులు కూడా నని ఆయన అన్నారు.

"అయితే ఒక రిఫ్రిజిరేటర్, ఒక కారు, ఒక మంచి ఇల్లు వంటి కొన్ని ఆధునిక సౌకర్యాలకు నేను వ్యతిరేకినికాను'' అని శ్రీ ధారియా అంటూ ఈ విషయంపై భిన్న వర్గాల అభిప్రాయాలను సేకరించాలని అన్నారు.

రేజావిక్, మే 31 : ఐస్‌లాండ్ నౌకల రాకపోకలపై రహస్య సమాచారాన్ని బయట పెట్టినందుకు బ్రిటిష్ దవుత్యవేత్త మైకేల్ ఎలియాట్‌ను దేశంనుండి బహిష్కరించాలని ఐస్‌లాండ్ ప్రభుత్వం నేడు నిర్ణయించింది.

ప్రముఖ కళాకారుల మృతికి ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ సంతాపం

హైదరాబాద్, మే 30: ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ శ్రీ కె. వి. గోపాలస్వామి అధ్యక్షతన నిన్న యిక్కడ సమావేశమై ప్రముఖ రచయితలు శ్రీ ముద్దుకృష్ణ, శ్రీ మొక్కపాటి నరసింహశాస్త్రి, శ్రీ తాండ్ర సుబ్రహ్మణ్యం, శ్రీ తాపీధర్మారావు, నటుడు శ్రీ అద్దంకి శ్రీరామమూర్తి, నాటక దర్శకుడు, నటుడు శ్రీ కె. వెంకటేశ్వరరావుల మృతికి సంతాపం ప్రకటించారు.

శ్రీయుతులు ఎం. నాగభూషణశర్మ, సి. శ్రీరామశాస్త్రి, శ్రీనివాసచక్రవర్తి, ఇవి రామరావు, శ్రీమతి విజయలక్ష్మి ప్రభృతులు ప్రసంగించారు.

సంతాప సూచకంగా సభలో రెండు నిముషాల మౌనం పాటించారు.

అనంతరం శ్రీ కె. రామకృష్ణారావు వందన సమర్పణ చేశారు.

అద్దంకి మృతికి శ్రీ కేశవరాయు సంతాపం

అంగలూరు, మే 30: ప్రముఖ నటుడు శ్రీ అద్దంకి శ్రీరామమూర్తి మృతికి శ్రీ కొడాలి కేశవరాయుడు గాఢ సంతాపం తెలియజేస్తూ "మేము ఇరువురం అతిసన్నిహితులమని'' ఆయన సరసన భీమునిపాత్ర ధరించే అవకాశం ఎన్నోసార్లు లభించినదనీ, ధర్మరాజు, దశరథుడు, హరిశ్చంద్రుడు, కణ్వుడు, నక్షత్రకుడు మున్నగు పాత్రలలో అద్దంకి పద్యాలు పాడుతూ చదివేవార''ని శ్రీ రాయుడు అన్నారు.

• • •

వాంపల్లి శ్రీరామ భక్త కళాసమితి శ్రీ చల్లపల్లి వెంకట చలపతిరావు అధ్యక్షతన సమావేశమై శ్రీ అద్దంకి, శ్రీ వెంకటేశ్వరరావుల మృతికిసంతాపం తెలియ చేస్తూ తీర్మానించింది.

అసమానతల తొలగింపునకు సంఘటిత పోరాటం

శ్రీ సంజీవయ్య వర్ధంతి సభలో హరిజనులకు ఉద్బోధ

విజయవాడ, మే 31: హరిజనులు గిరిజనులు, షెడ్యూల్డు జాతుల వారు తమకు గల హక్కులను సాధించుకునేందుకు సాంఘిక అసమానతలను తొలగించి అగ్రవర్ణాల వారి అరాచకాలను అఘాయిత్యాలను అరికట్టడానికి సంఘటితం కావాలని కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ కె.ఆర్. వేణుగోపాల్ నిన్న సాయంత్రం యిక్కడ శ్రీ దామోదరం సంజీవయ్య ప్రథమ వర్ధంతి మహాసభలో విజ్ఞప్తి చేశారు.

స్వాతంత్ర్యం వచ్చి 25 సంవత్సరాలయినా అగ్రవర్ణాల వారు అమాయకులు, ఆర్థికంగా వెనుకబడిన హరిజనులపై కేవలం అసూయతో అధికార దర్పంతో నేటికి అత్యాచారాలను జరుపుతున్నారని రాష్ట్ర వ్యాప్తంగా యిన్ని జరుగుతున్నా పోలీసు శాఖ వాటిని గూర్చి ఎక్కువ శ్రద్ధ తీసుకోక పోవడం శోచనీయమైన విషయమని ఆయన పేర్కొన్నారు. ఈ హరిజనులకు పోలీసు వారి రక్షణ నేడు ఎంతైనా అవసరమని ఆయన అన్నారు. ఇకముందు యిటువంటి అత్యాచారాలు, అఘాయిత్యాలు జరుగకుండా నివారించడానికి హరిజనులంతా సమైక్యమై సంఘటిత శక్తితో ఎదురు నిల్చి తమ హక్కులను సాధించుకొనవలసి యున్నదని ఆయన ఉద్బోధించారు. హరిజనుల సంక్షేమ కార్యక్రమాల ద్వారా అభివృద్ధిలోకి వస్తున్నారని భూస్వాములు, సమాజంలోని పెద్దలు, సవర్ణ హిందువులు సహించలేక అసూయతో ఇటువంటి అఘాయిత్యాలకు పాల్పడుతున్నట్లు, విచారణ ద్వారా వెల్లడయినదని ఆయన ప్రకటించారు.

కమిటీ నియామకం

ఇకముందు హరిజనులకు న్యాయం జరిగేటట్లు చూడటానికి ఒక కమిటీని నియమించామని అందులో జిల్లా కలెక్టరు అధ్యక్షులుగా, ఎస్.పి., డి.ఇ.ఒ. జిల్లా సంక్షేమ శాఖాధికారి, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి ఆఫీసర్ సభ్యులుగా వుంటారని వారు హరిజనులకు అన్ని రంగాలలో న్యాయం జరిగేటట్లు చూడగలరని అన్నారు.

హరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందితే సాంఘికంగా కూడా వారు పురోభివృద్ధిని సాధించగలరన్నారు. హరిజనులు రాష్ట్రంలో 57 లక్షలు వుండగా హరిజనులకు తగినట్లుగా నిధులు ఖర్చు చేయడం లేదన్నారు. హరిజన నిధులను యితర కార్యక్రమాలకు వినియోగించడం జరుగుతుందన్నారు. ఉన్న నిధులను ఎల్.ఐ.సి. బ్యాంకులు, దరితర ఆర్థిక సంస్థల సహాయంతో వృద్ధి చేసి హరిజన సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించవలసియున్నదన్నారు.

తూర్పు రేంజి డి.ఐ.జి. శ్రీ ఆర్.కె. మునుస్వామి మాట్లాడుతూ దళితజాతుల ఆశాజ్యోతి శ్రీ సంజీవయ్య హరిజన కుటుంబంలో పుట్టి మహోన్నత స్థితికి వచ్చిన ప్రజానాయకుడని అన్నారు. సభాధ్యక్షులు శ్రీ ఎన్. లక్ష్మీనారాయణ, శ్రీ జె.నారాయణమూర్తి (లేబర్ ఆఫీసర్) ఎం.జె.సుందరరావు (ఆర్.టి.ఒ) శ్రీ టి. జీవరత్నం ప్రభృతులు శాసనసభ్యుడుగా రాష్ట్ర కేంద్ర మంత్రిగా ముఖ్యమంత్రిగా కాంగ్రెసు అధ్యక్షుగా దేశానికి దళిత జాతులకు శ్రీ సంజీవయ్య చేసిన సేవను కొనియాడారు.

జూన్ 5 న వేర్పాటు వాదుల సమన్వయసంఘం సమావేశం

హైదరాబాద్, మే 30 : ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యాచరణ సంఘం, ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్ ఫోరమ్‌ల సమన్వయ సంఘం జూన్ 5 వ తేదీన హైదరాబాద్‌లో సమావేశమై రాష్ట్ర విభజనకొరకు రెండు సంస్థలు అనుసరించదగిన సమైక్య కార్యక్రమాన్ని రూపొందించటానికై చర్చలు జరుపుతుంది.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన రాష్ట్ర విభజన వాదుల సమావేశానికి ఒక తేదీని కూడా ఈ సమన్వయ సంఘం నిర్ణయించగలదని శ్రీ పి. బసిరెడ్డి తెలియజేశారు.

కన్యకాపరమేశ్వరీ ఆలయ శంకుస్థాపన

ర్యాలి, మే 31 : అంబాజీపేటలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ, పంచాయతనాలయ శంకుస్థాపన మహోత్సవం, శ్రీసమర్థ సద్గురు హనుమత్కాశీపతి ప్రసాదరావుచే జరుపబడింది.

ఆ సందర్భంలో విగ్రహాలను, సింహద్వార నిర్మాణాలను చెరువు త్రవ్వించుటకు దాని త్రవ్వించుటకు, ఆలయ నిర్మాణానికి పలువురు భక్తులు విరాళాలు వాగ్దానం చేశారని శ్రీఎస్.ఎస్.రామచంద్రమూర్తి వ్రాస్తున్నారు.

గుంటూరు జిల్లాలో పేదల గృహ వసతికి రు. 4 కోట్ల పథకం

గుంటూరు, మే 31 : గుంటూరు జిల్లాలో సుమారు 1.44 లక్షలమంది భూమిలేని పేదలకు యింటి స్థలాలు సమకూర్చే నిమిత్తం రు. 4.82 కోట్ల పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిశీలన నిమిత్తం పంపినట్లు, జిల్లాకలెక్టర్ శ్రీ కె. జయభారతరెడ్డి నిన్న ఇక్కడ తెలిపారు.

ఈ పథకాన్ని ప్రభుత్వం ఆమోదించిన వెంటనే 4,544 ఎకరాల నివేశన స్థలాన్ని 'ఎక్వయిర్' చేస్తారు—అనిఆయనవివరించారు.

'నిక్సన్ స్వయంగా సాక్ష్యం ఇచ్చే ప్రసక్తి లేనే లేదు'

వైట్ హౌస్ ప్రకటన

వాషింగ్టన్, మే 30: వాటర్‌గేట్ వ్యవహారం గురించి దర్యాప్తు చేస్తున్న సెనెట్ ప్రత్యేక ఉపసంఘం, ఫెడరల్ గ్రాండ్ జ్యూరీ ముందు ప్రెసిడెంట్ నిక్సన్ స్వయంగా సాక్ష్యం యిచ్చే ప్రసక్తి లేనేలేదని వైట్‌హౌస్ నిన్న ప్రకటించింది.

ప్రెసిడెంట్ నిక్సన్‌ను విచారించడం సమర్థనీయమేనని ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజంట్లు న్యాయశాఖకు తెలిపినట్లు "వాషింగ్టన్ పోస్టు'' పత్రిక వార్త గురించి ప్రెసిడెంట్ పత్రికా వ్యవహారాల కార్యదర్శి శ్రీ రోనాల్డ్ జిగ్లర్ ప్రస్తావించి ప్రెసిడెంట్ నిక్సన్ ఫెడరల్ గ్రాండ్‌జ్యూరీ ముందు హాజరు కావడం "రాజ్యాంగరీత్యా అనుచితం'' అని అలాగే సెనెట్ ఉపసంఘం ముందు ప్రెసిడెంట్ హాజరయ్యే అవకాశం లేదని వివరించారు.

కంబోడియాపై విమాన దాడులకు నిధుల తగ్గింపు బిలు సవరణకు అమెరికా సెనెట్ తిరస్కృతి

వాషింగ్టన్, మే 30 : కంబోడియాపై విమానదాడులకు నిధులలో కోతవిధింపుబిల్లుకు సవరణను అమెరికా సెనెట్ నిన్న తిరస్కరించింది. ఇక ఈ బిల్లును యథాతథంగా సెనేట్ ఈ వారంలోనే ఆమోదించే అవకాశం ఉంది.

ఈ బిల్లు సెనెట్ ఆమోదం పొంది, శాసనం అయినట్లయితే కంబోడియాపై విమాన దాడులను ప్రెసిడెంట్ నిక్సన్ తక్షణమే విరమించ వలసి వుంటుంది.

యూరప్ దేశాలలో డాలరు విలువ తగ్గుదల

లండన్, మే 31 : పారిస్ విపణిలో అమెరికా డాలర్ విలువ లోగడ ఎన్నడూ లేనంతగా పడిపోయింది. యూరపులోని ఇతర మార్కెట్లలో కూడా డాలర్ విలువ పడిపోయింది. బంగారం ధర విపరీతంగా పెరిగిపోయింది.

కాకినాడవద్ద ఎరువుల ఫ్యాక్టరీ, రేవు అభివృద్ధి

కేంద్రప్రభుత్వం ఆమోదించినట్లు వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

విశాఖపట్నం, మే 31 : కాకినాడ రేవును విస్తృత పరచడానికి కేంద్రం సమ్మతించిందనీ, కాకినాడలో ఒక ఎరువుల కర్మాగారం నెలకొల్పబడనున్నదనీ గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. ఖరీన్ 29రాత్రి ఇక్కడ చెప్పారు.

ఆంధ్రప్రభ ప్రతినిధితో మాట్లాడుతూ కాకినాడ రేవునుంచి ఏడాదికి 30 లక్షల మేరకు ఎగుమతులు జరుగుతాయనీ, ఈ రేవు రాష్ట్రంలో రెండవ పెద్ద రేవుకాగలదనీ కూడా ఆయన అన్నారు. అక్కడ నిర్మాణమయ్యే ఎరువుల కర్మాగారంలో రోజుకు 1300 టన్నుల మేరకు ఎరువులు తయారవుతాయనీ, ఈ ఎరువుల ఉత్పత్తికి అవసరమయ్యే ముడిసరుకులను సుమారు 20లక్షల టన్నుల వరకు విదేశాలనుంచి దిగుమతి చేసుకోవలసిన అవసరం ఉన్న దృష్ట్యా, రేవును విస్తృతపరచవలసిఉన్నదనీ శ్రీ ఖరీన్ చెప్పారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం త్వరలోనే ఒక సమగ్రమైన నివేదిక రూపొందించనున్నది.

శ్రీ ఖరీన్ కృషి ఫలితంగానే కేంద్రం ఈ రెండు నిర్ణయాలు గైకొన్నదని కేంద్ర ప్రభుత్వ అధికారి ఒకరు చెప్పారు.

శ్రీ ఖరీన్ గవర్నర్ సలహాదారుగా తన బాధ్యతలు పూర్తి చేసుకుని రాష్ట్రంనుంచి వెళ్ళేలోగా—రాష్ట్రంలో ఒక కొత్త రైలు మార్గం నిర్మాణానికి కూడా కేంద్రం అంగీకరించవచ్చుననీ, రాష్ట్రంలో—స్వాతంత్ర్యం అనంతరం కొత్త రైలుమార్గం ఒక్కటి కూడా నిర్మించబడని దృష్ట్యా, శ్రీ ఖరీన్ కేంద్రానికి పదేపదే ఈ విషయంపై విజ్ఞప్తి చేస్తున్నారని కూడా ఈ అధికారి చెప్పారు.

ఖండవల్లి బస్సు ప్రమాదంలో గాయపడిన ప్రయాణీకుల పరామర్శ

డివిజనల్ కంట్రోలర్‌నుంచి ఒక్కొక్కరికి రు 50 చెల్లింపు

తణుకు, మే 30: తణుకు రావులపాలెం మధ్య ఖండవల్లి వద్ద మే 28వ తేదీన విజయవాడ—విశాఖపట్నం బస్సు తలక్రిందులై 20 మంది ప్రయాణీకులు గాయపడ్డారు.

నిన్న ఆర్.టి.సి. డివిజనల్ కంట్రోలరు శ్రీ పి. రామకృష్ణారావు తణుకు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి ఒక్కొకరికి రు. 50లు యిచ్చారు. ప్రమాద కారణాలు దర్యాప్తు చేస్తున్నారు.

గూడూరి రామలింగేశ్వర గురుక్కళ్ కాలధర్మం

పెడన, మే 30 : సుప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులు కృష్ణా జిల్లా ఆయుర్వేద మండలి స్థాపకులు, రామలింగేశ్వర గురుక్కల్ (78) మే 26 తేదీన పరమపదించారు. వారు ఉప్పు సత్యాగ్రహంలో జైలుకు వెళ్లారు. గుడివాడలో చాలాకాలం ప్రాక్టీసు చేశారు. గుడివాడ సత్యాగ్రహోద్యమం నడిపినవారిలో వీరొకరు. బందరు తాలూకా కాంగ్రెసు ప్రెసిడెంటుగా చాలా కాలం పనిచేశారు.

దారిద్ర్యబాధకు తాళలేక దుర్మరణం చెందిన కాకినాడ కుటుంబం విషాదగాథ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

విజయవాడ, మే 31 : దారిద్ర్య బాధకు తట్టుకోలేక, ఇక్కడ మే 23 వ తేదీ రాత్రి కృష్ణా నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన కుటుంబం గురించి పూర్తి వివరాలు నేడు తెలియవచ్చినవి. ఒకేసారి ఏడుగురు కుటుంబ సభ్యులు నీట మునిగి ప్రాణాలు కోల్పోయిన దారుణ విషాద సంఘటన ఇటీవలికాలంలో ఎప్పుడూ జరుగలేదు. ఈ కేసులోని వివరాలను గూర్చి విజయవాడ పట్టణ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎ. ఆర్. మురళీధర్ నేటి సాయంత్రం తెలిపారు.

కాకినాడకు చెందిన ఈ కుటుంబానికి పెద్ద శ్రీ గుమ్మిసెట్టి వీరభద్రరావు(55) వైశ్యకులానికి చెందినవాడు. అతని భార్య శ్రీమతి సీతామహాలక్ష్మమ్మ (48), కుమార్తెలు కుమారి సంజ(16), అన్నపూర్ణ (13), మణి (11), పద్మ (7), కుమారుడు బాబు (9) వీరంతా మే 23వ తేదీ రాత్రి విజయవాడ కృష్ణానదిలో దూకి దుర్మరణం చెందారు.

శ్రీ వీరభద్రరావు కుటుంబం ఒకప్పుడు బాగా బ్రతికినది. అయితే, కుటుంబ పెద్ద అయినవీరభద్రరావు దుర్వ్యసనాలకు లోను కావడంతో కుటుంబం క్రమంగా రు. 1,35,000 ల ఆస్తిని క్రమంగా కోల్పోయింది. అతనికి ఒక సోదరుడు వున్నాడు. ఆయన స్టేటుబ్యాంకు ఏజంటుగా పని చేస్తున్నాడు. శ్రీ వీరభద్రరావు చెల్లెలును ఎలెక్ట్రిసిటీ డివిజనల్ ఇంజనీర్‌కు ఇచ్చి వివాహంచేశారు. శ్రీ వీరభద్రరావు వ్యాపారం చేస్తూ ఉండేవాడు. వ్యసనాలకులోనై యావదాస్తిని కోల్పోవడం అప్పులబాధలు ఎక్కువయినవి. వీరభద్రరావుకు అప్పులు ఇచ్చినవారు వాటిని తిరిగి జమకట్టాలని రోజూ వత్తిడిచేస్తూ ఉండేవారు. అతను దివాళాకోరు అయ్యాడు. అతను ఆత్మహత్య చేసుకోవడానికి నాలుగు నెలలు ముందు అనకాపల్లి దగ్గర ఒక గ్రామానికి వెళ్లాడు. అతనికి అప్పులు యిచ్చినవారు అతని ఆచూకీ తెలుసుకుని ఆ గ్రామానికివెళ్లి అప్పులు చెల్లించాలని ఒత్తిడి తీసుకు వచ్చారు. అతను ఆ గ్రామంనుండి బయలుదేరి మే మొదటి వారంలో కుటుంబంతో పాటు విజయవాడ చేరుకున్నాడు.

తాము కష్టాలలో ఉన్నామనీ, విజయవాడలో ఉద్యోగం దొరకనందువలన అరుగులమీద, వత్తాలలో పడుకుని నిస్తులు వుంటున్నామని శ్రీ వీరభద్రరావు భార్య తన ఆడపడుచు (ఏజెంట్‌భార్య)కు రెండు ఉత్తరాలు వ్రాసింది. శ్రీ వీరభద్రరావు పేరిట విజయవాడకు రు. 100లు మొదటిసారి 19 వ తేదీన మనియార్డరు చేశారు. రెండవసారి ఆడపడుచుకు మరొకఉత్తరాన్ని శ్రీ వీరభద్రరావు భార్య వ్రాసింది. తాము ఇంకా కష్టాలలోఉన్నామనీ, వెంటనే డబ్బు పంపవలసిందిగా అందులో ఆమె ఆడపడుచును కోరింది. ఇదే ఆఖరి పుత్తరం అని కూడా అందులో ఆమె వ్రాసింది. రెండవ ఉత్తరం చదివి శ్రీ వీరభద్రరావు సోదరుడు మరో రు. 100 లు ఎం. వో. పంపారు. అది 25 వ తేదీన వచ్చింది. ఈ లోగా జీవితం మీద విరక్తి వచ్చి తినడానికితిండిలేక తీవ్ర దారిద్ర్యబాధను తట్టుకోలేక 23 వ తేదీ రాత్రి తెల్లవారితే 24వ తేదీ అనగా కృష్ణానదిలో మూకుమ్మడిగా దూకి వీరభద్రరావు కుటుంబం యావత్తు దుర్మరణం పొందింది. 24 వ తేదీని వారి శవాలు బయటపడినవి. కృష్ణాజిల్లా పోలీసులు దర్యాప్తు జరిపి ఈ విషయాలు కనుగొన్నారు. పిల్లలందరినీ నదిలో స్నానంచేద్దాము రండని తీసుకువెళ్లి తల్లిదండ్రులు వారిని నీళ్లలో ముంచివేసి ఉండవచ్చుననీ, తర్వాత వారు మునిగిపోయి ఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు.



SISTA'S-RR-2056 Tel



రేపే మ్యాటినితో విడుదల! విశాఖపట్నం-శ్రీ కృష్ణా పిక్చర్‌ప్యాలెస్

గుంటూరుజిల్లా జై ఆంధ్ర యూత్ ఫ్రంట్ మహాసభల సన్నాహాలు

గుంటూరు, మే 31: గుంటూరు జిల్లా జై ఆంధ్రా యూత్ ఫ్రంట్ మహాసభలు కొండయ్యసంతులు హాలులో జూన్ 17వ తేదీ ఉదయం జరుగును. ఈ మహాసభలకు జై ఆంధ్ర ఫ్రంట్ నాయకులు శ్రీ తెన్నేటి, లచ్చన్న, జూపూడి, నడింపల్లి, సుంకర, తుమ్మల, కానూరగిరి, జై ఆంధ్ర యూత్ ఫ్రంట్ అధ్యక్షులు శ్రీ జాఫర్ షరీఫ్, కార్యదర్శి శ్రీ రాడి కొండ నాగేశ్వరరావు జై ఆంధ్ర మహిళా మండలి నాయకురాండ్రు శ్రీమతి జూపూడి హైమవతి, డాక్టర్ లలితా చంద్రమౌళి తదితర పెద్దలందరూ పాల్గొనెదరు. మహాసభను దిగ్విజయము చేయవలసినదిగా ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర యువతీ యువకులను తదితర పెద్దలను గుంటూరు జిల్లా జై ఆంధ్ర యూత్ ఫ్రంట్ కార్యదర్శి శ్రీ కె. సూర్‌సింగ్ కోరుతున్నారు.













Printed and Published by MADA BHUPATI VENKATASWAMI on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2. Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★ Regd. No. H-6

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు శాలి.9759

సంపుటి : 38 సంచిక : 143 విజయవాడ 2-6-1973 శనివారం 6 పేజీలు 16 పైసలు

ఆంధ్రప్రభ చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజంట్లుగల ప్రదేశాలలో

	ఏజంట్లద్వారా రు. పై.	పోస్టుద్వారా రు. పై.
ఒక్క నెలకు	4—88	—
3 నెలలకు	14—50	16—80
6 నెలలకు	29—00	33—60
సంవత్సరానికి	58—00	67—20

ఈ రేటు చందా అడ్వాన్సుగా చెల్లించినవారికిమాత్రమే వర్తించును.

కేరళ చరిత్రకు దర్పణం పట్టె ప్రాచీన అవశేషాలు

కొచ్చిన్, జూన్ 1 : కేరళ ప్రాచీన చరిత్రకు దర్పణం పట్టే రెండు పురాతన వస్తువులను శ్రీ వి. వి. కె. వాలత్ యిటీవల కనుగొన్నారు.

వీటిలో మొదటిది : ఎర్నాకులంజిల్లాలో ఆనమాడు గ్రామంలో దొరికిన జైన విగ్రహం.

ఇది 10వ శతాబ్దికి చెందినది. అకాలంలో కేరళ బ్రాహ్మణులు జైనులను, బౌద్ధులను సమాకట్టుకుడినా హత్యచేశారనే అంశానికి యిది సాక్ష్యాధారము'' అని శ్రీ వాలత్ అభిప్రాయ పడుతున్నారు.

రెండవది : 2 వేల సంవత్సరాలనాటి శిల్పం. దీనిని నాడుకల్లు అని వ్యవహరిస్తున్నారు. ఇది కేరళలో సంగంకాలం నాటి సాంస్కృతిక స్థితిగతులకు దర్పణం పడుతున్నది.

'ప్రజల అభ్యున్నతికి అంకితమైన మహామనీషి'

శ్రీ కుమారమంగళం స్మృతికి ప్రధాని, రాష్ట్రపతి ప్రభృతుల శ్రద్ధాంజలి

విమాన దుర్ఘటనపై రాజధానిలో విషాదచ్ఛాయలు

న్యూఢిల్లీ, జూన్ 1

గొప్ప పరిపాలనా దక్షుడు, మహామేధావి శ్రీ మోహన్ కుమారమంగళం నిన్న రాత్రి జరిగిన ఘోర విమాన ప్రమాదంలో దుర్మరణం చెందడంతో నేడు రాజధాని అంతటా విషాదఛాయలు అలము కున్నాయి. ''కార్యసాధనకు అంకితమైన గొప్ప ప్రజానాయకుణ్ణి దేశం కోల్పోయిం'దని ప్రధాని శ్రీ కుమార మంగళం స్మృతికి నివాళు లర్పించారు.

జాతీయ జీవనంలోని పలువురు అగ్రశ్రేణి ప్రముఖులు విమాన ప్రమాదంలో మరణించడం పట్ల దేశ ప్రజలు దిగ్భ్రాంతి చెందారు. శ్రీ కుమారమంగళం పట్ల గౌరవసూచకంగా దేశవ్యాప్తంగా ప్రభుత్వ భవనాలపై పతాకాలను సగం అవనతం చేశారు.

శ్రీ కుమారమంగళం ప్రజల సమస్యలకు అంకితమైన మహా మేధావి అని, ఆయన మృతితో దేశం కార్యసాధనకు అంకితమైన గొప్ప వ్యక్తిని కోల్పోయినదని పలువురు ప్రముఖులు జోహారు లర్పించారు.

కేంద్ర మంత్రివర్గం నేడు ప్రధాని నివాస గృహంలో సమావేశమై, ''శ్రీ కుమారమంగళం స్వాతంత్ర్య యోధుడు, ప్రముఖ న్యాయవాది, పరిపాలనా దక్షుడు. ఆయన మృతిపట్ల దేశం గొప్ప దేశభక్తుని కోల్పోయింది'' అని జోహారు లర్పిస్తూ ఒక సంతాప తీర్మానాన్ని ఆమోదించింది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, భారీ ఇంజనీరింగ్ శాఖా మంత్రి శ్రీ టి. ఎ. పాయ్‌లు నేడు శ్రీ కుమారమంగళం నివాసానికి వెళ్ళి అక్కడ ప్రజల దర్శనార్థమై వుంచిన శ్రీ కుమార మంగళం భౌతిక దేహంపై పుష్ప గుచ్ఛాలు వుంచి శ్రద్ధాంజలి ఘటించారు.

ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ, హెవీ ఇంజనీరింగ్ కార్పొరేషన్‌ల తరపున కూడా శ్రీ కుమారమంగళం భౌతిక దేహంపై పుష్ప గుచ్ఛాలని వుంచారు.

ఢిల్లీలో విషాదచ్ఛాయలు

న్యూఢిల్లీ, జూన్ 1: కేంద్ర మంత్రులలో మిక్కిలి ప్రతిభావంతులు, పరిపాలనా దక్షుడు శ్రీ మోహనకుమార మంగళం నిన్న రాత్రి విమాన ప్రమాదంలో దుర్మరణం చెందడంతో, ఢిల్లీలోని ప్రభుత్వ వర్గాలలోను, రాజకీయ వర్గాలలోను విషాదచ్ఛాయలు అలముకొన్నవి.

శ్రీ కుమారమంగళం కుమారునికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియచేసే నిమిత్తం నేటి తెల్లవారుజాము నుంచి ప్రజలు తండోపతండాలుగా హేస్టింగ్స్ రోడ్డులోని ఎనిమిదవ నెంబర్ గృహానికి తరలిరావడం ప్రారంభించారు. శ్రీ కుమారమంగళం గృహానికి వచ్చి ఆయన కుమారునికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియ చేసినవారిలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కూడా వున్నారు.

విమాన ప్రమాదంలో కాలిపోయి గుర్తుపట్టడానికి కూడా వీలులేకుండా వున్న శ్రీ కుమారమంగళం మృతదేహాన్ని ఆయన వద్ద వున్న పెన్ను, హియరింగ్ ఎయిడ ద్వారా ఆయన బంధువులు గుర్తుపట్ట గలిగారు.

ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిపించే నిమిత్తం శ్రీ కుమారమంగళం భౌతిక దేహాన్ని ఢిల్లీలోని ఆయన అధికార నివాసానికి తరలించారు.

శ్రీ మోహన కుమారమంగళం స్మృతిపట్ల గౌరవ సూచకంగా రాజధానిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలపైన పతాకాలను సగం అవనతం చేశారు.

కేంద్ర మంత్రివర్గంలో వున్న రెండు సంవత్సరాల స్వల్పకాలంలోనే శ్రీ మోహన కుమారమంగళం తమ ప్రతిభ, సామర్థ్యం ద్వారా ప్రభుత్వంలో ఒక విశిష్టమైన స్థానాన్ని సంపాదించుకొన గలిగారు.

దళిత వర్గాల ప్రజల సముద్ధరణకు ఉద్దేశించిన సాంఘిక — ఆర్థిక సంస్కరణల పట్ల శ్రద్ధ చూపడం ద్వారాను, ధైర్యంగా చొరవ తీసుకొని వ్యవహరించడంలోను శ్రీ కుమార మంగళం ప్రభుత్వంలోను, పార్లమెంటులోను కూడా అత్యంత కీలకమైన స్థానాన్ని సముపార్జించుకొన్నారు.

శ్రీ మోహనకుమార మంగళం విషాద మరణం పట్ల దిగ్భ్రాంతి చెందిన కేంద్ర మంత్రులు, కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యులు, వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులు, ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకులు తమ ప్రియతమ నాయకుని మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసే నిమిత్తం శ్రీ కుమారమంగళం నివాసానికి తండోపతండాలుగా తరలివస్తున్నారు.

శ్రీ మోహనకుమార మంగళం 15 రోజుల క్రితం కుటుంబ సమేతంగా రాజధాని విడిచి వెళ్ళారు. నిన్న ఢిల్లీకి ఒంటరిగా తిరిగి వస్తున్న సమయంలో మృత్యువు ఆయనను జరిగొన్నది. మరి వారంరోజులలో ఆయన పోలెండ్ పర్యటనకు బయలుదేరవలసి వుంది.

కుమారమంగళం బంధువులను రాష్ట్రపతి పరామర్శ

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు ఆసుపత్రులకు వెళ్ళి, విమాన ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వారి పరిస్థితిని అక్కడ డాక్టర్లను అడిగి తెలుసుకొన్నారు. రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి తర్వాత శ్రీ మోహనకుమార మంగళం నివాసానికి వెళ్ళి, స్వర్గీయ మంత్రి సోదరి అయిన శ్రీమతి పార్వతీ కృష్ణన్‌కు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కూడా తొలుత పాలం విమానాశ్రయం సమీపంలో విమానం కూలిపోయిన ప్రదేశాన్ని సందర్శించిన పిమ్మట, వివిధ ఆసుపత్రులకు వెళ్ళి అక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ప్రధాని తర్వాత శ్రీ మోహనకుమార మంగళం నివాసానికి వెళ్ళారు.

శ్రీ మోహన కుమారమంగళం పరిపాలనా దక్షతను, యోచనా పటిమను, సమసమాజ స్థాపనకు చిత్తశుద్ధితో అంకితమైన వ్యక్తిత్వానికి రాష్ట్రపతి, ప్రధాని, తదితర నాయకులు జోహారు లర్పించారు.

శ్రీ మోహన-కుమారమంగళం ప్రధానికి అత్యంత విశ్వాసపాత్రులైన సహచరులలో ఒకరు. ఆయన విజ్ఞతతోను, అకుంఠిత దీక్షతోను వ్యవహరించి, కాంగ్రెసు పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిర్దిష్టరూపం ఇవ్వడంలో విశేషంగా పాటుపడ్డారు.

న్యాయ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలేతో కలిసి అనేక విప్లవాత్మకమైన సంస్కరణలను శ్రీ మోహన కుమారమంగళం చేపట్టారు. ప్రాథమిక స్వత్వాలను సవరించడానికి పార్లమెంట్‌కు గల హక్కును స్పష్టం చేయడంలోను, రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలకు ప్రాధాన అర్థం కల్పించడంలోను ఆయన వహించిన పాత్ర గణనీయమైనదని చెప్పవచ్చు.

విధివైపరీత్యం

కేంద్ర ఇరిగేషన్ డిప్యూటీ మంత్రి శ్రీ బాలగోవిందవర్మ చెప్పినప్రకారం చేస్తే బహుశా శ్రీ కుమారమంగళం ప్రాణాలతో బయటపడి వుండేవారేమో. కాని విధి వైపరీత్యం ఎల్లా అంతా మరోలా జరిగింది.

విమానంలో ముందువరసలో తమ ప్రక్కనే ఖాళీగావున్న సీటులోనికి రావలసిందిగా కేంద్ర డిప్యూటీమంత్రి శ్రీ బాలగోవిందవర్మ శ్రీ మోహనకుమారమంగళంను ఆహ్వానించారు.

'మధ్య వరసలోనే నాకు సుఖంగావుంటుంది' అని శ్రీ కుమారమంగళం తమకు సమాధానమిచ్చి, మధ్యవరసలో వున్న సీటులో కూర్చువ్నారని శ్రీ వర్మ తెలియజేశారు.

శ్రీ వర్మ విమానం మొదటి వరసలో కుడిప్రక్కనవున్న సీటులో కూర్చొన్నారు. ఆయన ప్రక్కనేవున్న సీటు ఢిల్లీ వచ్చేవరకు ఖాళీగానే వున్నది.

మృతదేహాలకై గాలింపు

ఘోరమైన విమాన ప్రమాదంలో మరణించిన 48 మంది ప్రయాణికులు, సిబ్బంది మృతదేహాలు మంటలలో కాలి గుర్తుపట్టడానికి వీలులేకుండా వున్నాయి. మృతదేహాలు చెల్లా చెదరుగా పడివున్నాయి. ఈ మృతదేహాలను నేటి ఉదయం వరకు పోలీసులు, అగ్నిమాపక దళ సిబ్బంది వెలుపలకు తీస్తూనే వున్నారు.

శ్రీ మోహనకుమారమంగళం మృతదేహాన్ని ఆయనవద్ద వున్న పెన్ను, హియరింగ్ ఎయిడ్‌ల సహాయంతో గుర్తించగా, శ్రీ గుర్నాంసింగ్ మృతదేహాన్ని ఆయన చేతివేలునవున్న వుంగరం ద్వారా ఆయన బంధువులు గుర్తించ గలిగారు.

తక్కిన మృతదేహాలను ఇంతవరకు గుర్తుపట్టడం సాధ్యం కాలేదు.

శ్రీ గుర్నాంసింగ్ మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం చండీఘర్‌కు గాని లేదా లూధియానాకు గాని పంపడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ముగ్గురు అమెరికన్‌ల మృతి

మద్రాసు ఫెర్టిలైజర్ ప్రాజెక్టులో నాలుగున్నర సంవత్సరాలపాటు పనిచేసిన పిదప, అమెరికాకు తిరిగి వెడుతున్న అమెరికన్ టెక్నీ

మిగతా 3 వ పేజీలో

మృతులకు రు. లక్ష చొప్పున నష్టపరిహారం

న్యూఢిల్లీ, జూన్ 1: దేశంలోని విమాన సర్వీసులలో ప్రమాదం వాటిల్లి మరణించడం జరిగితే మామూలుగా చెల్లించే లక్షరూపాయల నష్టపరిహారం బోయింగ్ 737 విమాన ప్రమాదంలో మృతులకు కూడా ఇవ్వడం జరుగుతుందని ఇండియన్ ఎయిర్ లైన్స్ వర్గాల వారు నేడు తెలిపారు.

ప్రమాదం వల్ల ఒక వ్యక్తి మామూలుగా స్వంత వృత్తి లేదా వ్యాపారం చేసుకోడానికి పూర్తిగా నిరుపయోగుడైతే అట్టి వారికి కూడా ఈ లక్ష రూపాయల పరిహారం ఇస్తారు.

ప్రయాణికుని వయస్సు 12 ఏళ్లలోపు వుంటే రు. 50 వేలు చెల్లిస్తారు.

అంతేగాక తాత్కాలికంగా కొంతకాలం పాటు మామూలు విధులను నిర్వహించుకోలేక పోతే అట్టి వ్యక్తికి రోజుకు రు. 100 చొప్పున లేదా మొత్తం 20 వేలలోపు ఏది తక్కువ మొత్తమైతే ఆ మొత్తం చెల్లిస్తారు.

మంత్రి బాల గోవిందవర్మ పరిస్థితి మెరుగు

న్యూఢిల్లీ జూన్ 1: నిన్నరాత్రి బోయింగ్ విమాన దుర్ఘటనలో గాయాలతో బయట పడినవారిలో ఒకరైన కేంద్ర జలవిద్యుచ్ఛక్తి శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బాలగోవిందవర్మ ''బాగా కోలుకొంటున్నారని'' ఆయనకు ప్రమాద పరిస్థితి తొలగిపోయినదని సఫ్దర్ జంగ్ ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలియ జేశారు.

తక్కిన క్షతగాత్రుల పరిస్థితికూడా క్రమేపీ మెరుగౌతున్నట్లు ఆయన చెప్పారు.

మంత్రి పి. ఎ. మృతి

ఉక్కు శాఖమంత్రి పర్సనల్ అసిస్టెంట్ శ్రీ ఎస్. రామమూర్తి కూడా విమాన ప్రమాదంలో మరణించారు. ఆయన మృతదేహాన్ని నేడు ఆయన బంధువులు గుర్తించారు.

ఢిల్లీకి శ్రీ కుమారమంగళం సతీమణి, కుమారైలు రాక

న్యూఢిల్లీ జూన్ 1: శ్రీ మోహన్‌కుమార మంగళం సతీమణి శ్రీమతి కల్యాణి కుమార మంగళం ఇద్దరు కుమార్తెలు నేటి మధ్యాహ్నం మద్రాసునుంచి ఇక్కడకు చేరుకొన్నారు.

శోకసంతప్తులైన వారికి విమానాశ్రయం వద్ద శ్రీ మోహనకుమారమంగళం సోదరి శ్రీమతి పార్వతీ కృష్ణన్, సోదరుడు శ్రీ డి.పి. కుమారమంగళం, కేంద్ర మంత్రులు శ్రీ ఎల్. ఎన్. మిశ్రా, శ్రీ డి. కె. బారువాలు విషణ్ణ వదనాలతో స్వాగతం చెప్పారు.

సుప్రసిద్ధ విద్యాసంస్థ ! స్థాపితము : 6—6—1949.

శ్రీరామా రూరల్ కళాశాల (గురుకులము)

లాల్ బహదూర్ గార్డెన్స్ — చిలుమూరు

[వయా] అనంతవరం, తెనాలి ఆర్. ఎం. ఎస్., గుంటూరుజిల్లా.

పునఃప్రారంభము / పునఃప్రవేశము } 10-6-1973

ఐదవ తరగతి నుండి [ఏడవ తరగతి ప్రైవేటు పరీక్ష తర్ఫీదుతోపాటు] ఆంధ్ర మెట్రిక్ వరకు సుశిక్షణ.

మా సంస్థలో గత 24 ఏండ్ల కాలములో విద్యనభ్యసించిన విద్యార్థులు యూనివర్సిటీ ద్వారకములో గల మెరిట్ స్కాలర్‌షిప్‌లతో ఉన్నత విద్యాసంస్థలలో చేరుటయే గాక, విదేశాల కరిగి విజ్ఞానము బడసి తగు పట్టములు పొందియున్నారు. వారు వివిధ రంగాలలో ప్రవేశించి మా సంస్థకు పేరు తెచ్చుచున్నారని చెప్పుటలో అతిశయోక్తి లేదు. ఇదియే మా కృషికి నిదర్శనము. మా విజ్ఞాన ప్రబోధానికి మా ప్రయోజకత్వానికు తగు దోహదమిచ్చి తమ బిడ్డలను మా సంస్థకు పంపుచున్న యావదాంధ్రమునగల మా విద్యార్థుల తల్లిదండ్రులకు మా హృదయపూర్వక అభినందనములు.

ఇకముందు కూడా విద్యార్థుల ఆరోగ్య, శీల, విజ్ఞాన రక్షణకై పాటుబడ విశేషముగా ప్రయత్నింతుము.

లేబరేటరీ హాస్టల్ వసతులు కలవు.

నియమావళి వివరములకు : ఫోన్ నెం. 39, కొల్లూరు.

మేనేజరు, కొలసాని వెంకటసుబ్బయ్య చౌదరి, ప్రిన్సిపల్, కె. ఎం. మధుసూదనరావు ఎం. ఎ., బి. ఇడి.,

విధిహేల

మద్రాసు, జూన్ 1: ఢిల్లీ విమాన ప్రమాదంలో మరణించిన మద్రాస్‌కస్టమ్స్ కలెక్టర్ శ్రీమతి కౌశల్యనారాయణన్ నిన్న ఆ విమానం ఎక్కడం కేవలం విధివిలాసం.

లోగడ నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం శ్రీమతి నారాయణన్ మే 27నే ఢిల్లీకి వెళ్లవలసియున్నది. కాని విధి వక్రించింది. కస్టమ్స్, ఎక్సైజ్ అసిస్టెంట్ డైరెక్టర్ అయిన శ్రీ ఆర్. ఎస్. దాస్‌కు సెలవుగా ఆమె తన కార్యక్రమం మార్చుకొంది. శ్రీ ఆర్. ఎస్. దాసుతో పాటే ఆమె ఈ విమానంలో ప్రయాణించి, చివరికి ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు.

భరతనాట్యంలో అద్భుత కళాకారిణి శ్రీమతి నారాయణన్ ఇటీవలనే కస్టమ్స్ కలెక్టరుగా నియమించబడ్డారు. ఆమె జీవితంలో స్థిరపడుతుండగా అకాల మరణం పాలయినారు అని, ఆమె ఎంతో నెమ్మది, సచ్ఛీలత, సామర్థ్యంగల వ్యక్తి అని ఒక కస్టమ్స్ ఉద్యోగి చెప్పారు.

శ్రీమతి కౌసల్య నారాయణన్‌కు భర్త, ముగ్గురు పిల్లలు వున్నారు.

కుమారమంగళం స్మృతికి కాంగ్రెస్ అగ్ర నాయకుల నివాళి

న్యూఢిల్లీ, జూన్ 1: నేడిక్కడ ఆలిండియా కాంగ్రెసు కమిటీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సంతాపసభలో, శ్రీ ఎస్. మోహన కుమారమంగళం స్మృతికి కాంగ్రెస్ అగ్రనాయకులు, కేంద్రమంత్రులు, రాష్ట్ర ముఖ్యమంత్రులు నివాళు లర్పించారు.

శ్రీ కుమారమంగళంపట్ల గౌరవసూచకంగా ఎ. ఐ. సి. సి. ఆఫీసును నేడు మూసివేశారు. పార్టీ పతాకాన్ని సగం అవనతం చేశారు.

నిస్వార్థజీవి, త్యాగశీలి, పరిపాలనాదక్షుడు శ్రీ కుమారమంగళం అకాలమృతికి సంతాపాన్ని తెలిపే తీర్మానాన్ని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శంకర్‌దయాళ్‌శర్మ ప్రతిపాదించగా, ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది.

దేశనాయకుల అశ్రుతర్పణం

న్యూఢిల్లీ, జూన్ 1: గతరాత్రి ఇక్కడ సంభవించిన బోయింగ్ విమాన ప్రమాదంలో కేంద్ర ఉక్కుగనులశాఖ మంత్రి శ్రీ మోహన్ కుమార మంగళం, పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ గుర్నామ్‌సింగ్ ప్రభృతులు దుర్మరణం పొందడంపట్ల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, రాష్ట్రపతి శ్రీ వి.వి.గిరి, ఉపరాష్ట్రపతి శ్రీ జి. యస్. పాఠక్, తదితర ప్రముఖులు నేడు తీవ్ర సంతాపం వ్యక్తంచేశారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి గతరాత్రి విమాన ప్రమాదంలో ఎందరో ప్రముఖుల మరణంపట్ల దిగ్భ్రాంతి వ్యక్తంచేస్తూ, ఈ ప్రమాదంలో జాతీయ జీవనంలో ప్రముఖులైన వారు మరణించారని, వీరిలో పలువురు తనకు బాగా తెలుసునని అన్నారు.

ఈ విషాద దుర్ఘటన గురించినేను చెప్పడానికి మాటలు రావడం లేదని ఆమెఅన్నారు.

ఆస్ట్రేలియాలో భారత హైకమీషనర్‌గా నియమింపబడిన పంజాబ్ మాజీముఖ్యమంత్రి శ్రీ గుర్నామ్‌సింగ్‌మృతికి ప్రధాని సంతాపం తెలుపుతూ ఆయన తన అపార న్యాయశాస్త్రానుభవం, శక్తిసామర్థ్యాలతో ముఖ్యమంత్రిగా పంజాబ్ పాలనా వ్యవస్థలోను,రాజకీయ జీవితంలోను విశిష్ట స్థానాన్ని అలంకరించారు'' అన్నారు.

శ్రీమతి దేవకీ గోపీదాస్ తనకు పెక్కు సంవత్సరాలు సన్నిహిత వ్యక్తిగత సహచరులని, నిస్వార్థ సేవా నిరతికి, చిత్తశుద్ధికి ఆమె ప్రతిబింబమని ప్రధాని అన్నారు.

ఈ ప్రమాదంవల్ల ట్రేడ్ యూనియన్ ఉద్యమానికి తీవ్ర విఘాతం కలిగిందని, శ్రీ మోహన్ కుమార మంగళంతో పాటు శ్రీనతీశ్ లోంబా, శ్రీ బాల దండాయుధంలను కోల్పోయామని శ్రీమతి గాంధి అన్నారు.

ఈ సహచరుల కుటుంబాలకు, ఈ దుర్ఘటనలో ఆశువులు బాసిన తదితరులకు కూడా ప్రధాని సంతాపం వ్యక్తం చేశారు.

రాష్ట్రపతి దిగ్భ్రాంతి

శ్రీ మోహన్ కుమార మంగళం మృతి వార్త తనకు దిగ్భ్రాంతి కలిగించిందనిరాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి అన్నారు. ఆయన మృతితో దేశం ఒక ఉత్తమ వ్యక్తిని కోల్పోయిందని శ్రీ గిరి అన్నారు.

శ్రీ గిరి తమ సంతాప సందేశంలో ''గత రాత్రి ఘోరవిమాన ప్రమాదంలో నాకెంతో ప్రియమిత్రుడైన మోహన్‌కుమారమంగళం అతివిషాద పరిస్థితిలో మరణించారని తెలుసుకొని దిగ్భ్రాంతి చెందాను. శ్రీమోహన్ దాదాపు అర్ధ శతాబ్దిపాటు నాకెంతో సన్నిహిత పరిచయంగల స్వర్గీయ పి. సుబ్బరాయన్ పుత్రుడు'' అన్నారు.

మోహన్ జీవితం త్యాగమయమైనది. నిరుపేదలసంక్షేమం ఆయన పరమావధి. ఆ లక్ష్యంతోనే ఆయన జీవితంఅంతా పాటుపడ్డారు'' అని శ్రీ గిరి కొనియాడారు.

''సుప్రీంకోర్టులో ఎన్నికలపిటిషన్ సందర్భంగా నా తరపున వాదించిన ఆయనవాదన పటిమను నేనెన్నడూ మరువలేను. ఆయన మన జాతీయలక్ష్య పురోగతికి పెక్కు అభ్యుదయ విధానాలను ప్రారంభించారు. కాని అవి నెరవేరకమున్నుందే విధిఆయనను దూరంచేసింది.

ఆయన భార్య కల్యాణికి, తదితరకుటుంబ సభ్యులకు నా సానుభూతి తెలుపు తున్నాను'' అని రాష్ట్రపతి అన్నారు.

శ్రీ గుర్నామ్‌సింగ్ మృతికికూడారాష్ట్రపతి సంతాపం తెలుపుతూ ''శ్రీ గుర్నామ్‌సింగ్ విషాదమరణంతో దేశం ఒక దేశభక్తుని, ప్రముఖ నాయకుని కోల్పోయింది. ఆయన ఆస్ట్రేలియాలో ఇండియా హై కమిషనర్ కావలసి వుండగా అది జరగలేదు'' అన్నారు.

శ్రీ సింగ్ పరిపాలనా దక్షుడు, ప్రముఖ న్యాయ శాస్త్రవేత్త అని, పంజాబ్ ముఖ్యమంత్రిగా ఆయన ఆరాష్ట్రం అభివృద్ధికి ఎంతోపాటు బడ్డారని శ్రీ గిరి అన్నారు.

రాష్ట్రపతి, కేంద్ర పౌరవిమాన యాన శాఖమంత్రి డాక్టర్ కరణ్‌సింగ్‌కు ఒక లేఖ వ్రాస్తూ ప్రమాదంలో మరణించిన, గాయపడిన వారి కుటుంబాలకు కూడా సానుభూతి వ్యక్తం చేశారు.

ఉపరాష్ట్రపతి సంతాపం

శ్రీ మోహన్ కుమార మంగళం మృతి తనకు దిగ్భ్రాంతికలిగించిందని, అట్టివిశిష్ట వ్యక్తి మృతి దేశానికి తీరని లోటు అని ఉప రాష్ట్రపతి శ్రీ జి. యస్. పథక్‌తమ సందేశంలో అన్నారు.

ఆయన అడ్వకేట్‌గా పెక్కేండ్ల నుంచి తనకు తెలుసునని, రాజకీయ వేత్తగాఆయన విశ్వాసాలు, శక్తిసామర్థ్యాలు అచంచలమైనవని శ్రీ పథక్‌జోహార్లు ఘటించారు.

శ్రీ గుర్నామ్‌సింగ్ స్మృతికి కూడా ఉపరాష్ట్రపతి సంతాపం తెలుపుతూ ''ఆయన గొప్ప రాజకీయవేత్త, ఆయన మృతి దేశానికి తీరని నష్టం'' అన్నారు

శ్రీ కుమార మంగళం, శ్రీ గుర్నామ్‌సింగ్ లను క్రూరమైన విధి మన నుంచి దూరం చేసిందని, ఆ ఇద్దరు వ్యక్తుల మహోన్నత

మిగతా 2 వ పేజీలో

అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

న్యూఢిల్లీ, జూన్ 1 : నిన్న రాత్రి విమాన ప్రమాదంలో మరణించిన కేంద్ర ఉక్కు గనుల శాఖా మంత్రి శ్రీ మోహనకుమార మంగళం భౌతిక దేహానికి నేటి సాయంత్రం యిక్కడ పూర్తి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి.

ఉప రాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, ఆమె సహచరులు, మరి పలువురు ప్రముఖులు ఎలక్ట్రిక్ క్రెమటోరియం వద్ద జరిగిన అంత్యక్రియలకు హాజరయ్యారు.

శ్రీ కుమార మంగళం కుమారుడు శ్రీ రంగరాజన్ కర్మకాండను నిర్వహించారు.

కేంద్రమంత్రివర్గ నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 1: నిన్న రాత్రి విమాన ప్రమాదంలో మరణించిన శ్రీ మోహనకుమార మంగళం భౌతిక దేహానికి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని కేంద్ర మంత్రివర్గం నేడు నిర్ణయించింది.

శ్రీ మోహనకుమారమంగళం మృతికి కేంద్ర మంత్రివర్గం తన ప్రగాఢ సంతాపం వ్యక్తంచేస్తూ, ''శ్రీ మోహనకుమారమంగళం గొప్ప స్వాతంత్ర్య యోధుడు, సుప్రసిద్ధ న్యాయవాది, పరిపాలనా దక్షుడు, ప్రముఖ ట్రేడ్‌యూనియన్‌నాయకుడు,దేశభక్తుడు''అని ఆయన స్మృతికి జోహారు లర్పించింది.

శ్రీ మోహనకుమార మంగళం మృతదేహాన్ని నేటి మధ్యాహ్నం ఆయన నివాసానికి తీసుకొని వచ్చారు. మృతదేహాన్ని శవపేటికలో వుంచి ప్రజల దర్శనార్థం అధికార నివాసంలోని హాలులో వుంచారు.

శ్రీ కుమారమంగళం మృతదేహాన్ని తీసుకు వచ్చిన వెంటనే, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి రెండవ పర్యాయం శ్రీ కుమారమంగళం ఇంటికి వచ్చారు.

ఎలక్ట్రిక్ క్రిమటోరియంలో నేటి సాయంత్రం అంత్యక్రియలు జరుగుతాయి.

విమాన ప్రమాద కారణాలపై న్యాయ విచారణకు కమిషన్ ఏర్పాటు

దర్యాప్తులో జస్టిస్ సచార్‌కు సహాయముగా ఇద్దరు

వైమానికోద్యోగుల నియామకం: 30 వ తేదీనాటికి నివేదిక సమర్పణ

న్యూఢిల్లీ, జూన్ 1 : ఇండియన్ ఎయిర్ లైన్సుకు చెందిన బోయింగ్ 737 విమానం నిన్న రాత్రి ఢిల్లీ సమీపంలో కూలిపోవడానికి దారితీసిన పరిస్థితుల గురించి దర్యాప్తు చేసే నిమిత్తం ఢిల్లీ హైకోర్టు జడి జస్టిస్ రాజిందర్ సచార్‌తో ఒక జ్యుడిషియల్ కమిషన్‌ను ప్రభుత్వం నేడు ఏర్పాటు చేసింది.

జూన్ 30 వ తేదీకల్లా ఈ కమిషన్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తుంది.

భారత వైమానిక దళానికి చెందిన గ్రూప్ కెప్టెన్ ఏ. ఓ. రాలీ, ఎయిర్ఇండియా ఆపరేషన్స్ మేనేజర్ కెప్టెన్ డి. జోసెఫ్ దర్యాప్తులో జస్టిస్ సచార్‌కు తోడ్పడతారు.

ఎయిర్ ఇండియా ఉద్యోగుల సూచన

శ్రీ మోహనకుమార మంగళం మరి పలువురు ప్రముఖుల విషాదాంతానికి దారితీసిన విమాన ప్రమాదం దుర్ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని ఎయిర్ ఇండియా ఉద్యోగుల గిల్ నేడు గట్టిగా కోరింది.

గిల్ ప్రాంతీయ సంఘం నేడిక్కడ సమావేశమై శ్రీ కుమారమంగళం స్మృతి పట్ల దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేస్తూ ''శ్రీ కుమారమంగళం గొప్ప వక్త, ప్రముఖన్యాయవాది'' అని జోహారు లర్పించారు.

ఎం. జి. ఆర్. ప్రకటన

మద్రాస్ జూన్ 1 : భవిష్యత్తులో అట్టి సంఘటనలు పునరావృత్తం కాకుండా చేయడానికి ప్రజలలో భద్రతా భావాన్ని సృష్టించడానికి వీలుగా నిన్నటి విమాన ప్రమాదం సంఘటనపై ''సమగ్ర దర్యాప్తు జరుపవలసి'' అన్నా డి. ఎం. కె. నాయకుడు శ్రీ ఎం. జి. రామచంద్రన్ నేడొక ప్రకటనలో కోరారు.

శ్రీ మోహనకుమారమంగళం ఆకస్మిక మృతిపట్ల ఆయన తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ శ్రీ కుమారమంగళం అభివృద్ధి చెందుతున్న సోషలిస్టు సమాజంలో తీరని లోటు ఏర్పడినదని శ్రద్ధాంజలి ఘటించారు.

శ్రీ బాలదండాయుధం నిర్భీకులైన యోధులని కార్మికులకు అంకితమైన నిస్వార్థ సేవకులని ఆయన అభివర్ణించారు.

విద్రోహచర్య : ఎ. ఐ. టి. యు. సి. భావన

సోషలిస్టు దృక్పథంతో వున్న ప్రగతిశీలక నాయకులు అందరినీ హత్యగావించడానికి నిర్దిష్ట పథకంలో జరిగిన విద్రోహచర్యగా ఢిల్లీ విమాన ప్రమాద సంఘటనను ఎ. ఐ. టి. యు. సి. వర్గాలవారు వ్యాఖ్యానించారు.

ప్రమాదానికిలోనైన విమానం పైలట్లు ఇద్దరూ కూడా ప్రాణాలతో బయట పడటం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ విమాన ప్రమాదానికి అమెరికన్ సామ్రాజ్యవాదుల ఏజంట్ల కుట్ర కారణమని, ఇద్దరు పైలట్లను వెంటనే కస్టడీలోకి తీసుకోవాలని ఈ వర్గాల వారు హెచ్చరించారు.

ఈ మేరకు చేతితో వ్రాయబడిన అనేక కరపత్రాలు మద్రాసు నగరంలోని కొన్ని ట్రేడ్ యూనియన్‌లు జారీ చేశాయి.

ఎయిర్ లైన్స్ అధికారుల విస్మయం

విమాన ప్రమాదానికి వెనుక 'రాజకీయ కుట్ర'' వుండవచ్చునని సి. పి. ఐ. భయాందోళనలు వెలిబుచ్చినట్లు వచ్చిన వార్తలపట్ల మద్రాసులోని ఇండియన్ ఎయిర్ లైన్స్ అధికారులు విస్మయం ప్రకటించారు.

ఎవరు ఎప్పుడు ఈ ఆరోపణ చేసినదీ అధికారులు మిక్కిలి ఆసక్తితో పాకబు చేశారు.

విద్రోహచర్య అయితే విమానం బయలుదేరిన తర్వాత గంటలోనే కూలిపోవాలని, కాని, గమ్యస్థానం చేరుకున్న సమయంలో ఈ ప్రమాదం ఏవిధంగా సంభవించినదని వారు ప్రశ్నిస్తున్నారు.

పాక్ రేడియో కథనం

న్యూఢిల్లీ, జూన్ 1 : ఇండియన్ ఎయిర్ లైన్సు బోయింగ్ విమాన ప్రమాద వార్తను పాకిస్తాన్ రేడియో నేడు ప్రసారం చేసింది. ''విమాన ప్రమాదానికి విద్రోహచర్య కారణం కాగల అవకాశం లేకపోలేదని'' కూడా పాకిస్తాన్ రేడియో వ్యాఖ్యానించింది.

''విమానప్రమాదంపై అధికారరీత్యా ఎట్టి వార్త వెలువడనప్పటికీ విద్రోహచర్య కాగల అవకాశం లేకపోలేదని'' రేడియో ప్రకటించింది.

ప్రమాదానికి రాజకీయ కుట కారణమా?

తమిళనాడు సి. పి. ఐ. భయ సందేహాలు

మద్రాసు, జూన్ 1: ఢిల్లీ బోయింగ్ విమాన ప్రమాదం వెనుక పెద్ద రాజకీయ కుట్ర వుండవచ్చునన్న తీవ్ర భయ సందేహం లను తమిళనాడు సి. పి. ఐ. నేడు వ్యక్తం చేసింది.

పార్టీ రాష్ట్ర కమిటీ నేడిక్కడ సమావేశమై శ్రీ కుమారమంగళం, శ్రీ సతీష్ లుసుంబా, శ్రీ బాలదండాయుధంల స్మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తంచేస్తూ తీర్మానించింది.

''ఏమైనా ''రాజకీయ కుట్ర'' వున్నదేమో తెలుసుకోడానికి బోయింగ్ విమాన

మిగతా 2 వ పేజీలో

ఛల్తే - ఛల్తే



క్రొత్తగా ఎన్నికైన మన కౌన్సిలర్‌కు స్వాగతం చెప్పడానికే ఈ సభను ఏర్పాటు చేసినా వారు మళ్ళీ నాలుగు సంవత్సరాలవరకూ మనకు కన్పించరు కాబట్టి వారికి వీడ్కోలు కూడా ఇప్పుడే చెపేస్తున్నాం!



శ్రీప్రమాదీచ నామ సం॥ర
జ్యేష్ఠ శు॥ పాడ్యమి
1973 జూన్ 2 శనివారం
పాడ్యమి ఉ. 8-10
మృగశిర రా. 7-36
వర్జ్యం॥ తె 3-24 మొ 4-53 కు

ఉత్తమ ధర్మకర్తగా వ్యవహరించు

నీవు వాడుతున్నది జగజ్జనని ధనముగాని నీ సొంతధనము కాదనే సంగతి నిత్యమూ గుర్తుంచుకొని, సంపూర్ణముగ స్వార్థ రహితుడవై, ప్రతిచిన్న విషయములో కూడ కడు జాగరూకతతో ఖర్చు చేస్తూ, ఉత్తమ ధర్మకర్తవలె వ్యవహరించు. ఆమె కోసమై నీవు స్వీకరించువరకెల్ల భక్తితో ఆమె ముందరే ఉంచి ఖర్చు పెట్టు. నీ ప్రయోజనానికి గాని, మరెవ్వరి ప్రయోజనానికి గాని దాని నేనూ త్రమూ వినియోగించకు.

—శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ

1973 జూన్ 2, శనివారం

ఎంత ఘోరం!

గురువారం రాత్రి పాలం విమానాశ్రయం సమీపంలో సంభవించిన ఘోర ప్రమాదకారణాలు ఇకపై జరుగనున్న విచారణలో వెల్లడికావచ్చును. గత పన్నెండు మాసాలలోనూ పాలం విమానాశ్రయం సమీపంలో సంభవించిన ప్రమాదాలలో ఇది మూడవది. కొద్ది మాసాల క్రితం జపాన్ విమానానికి సంభవించిన ప్రమాదంలో 90 మంది మరణించారు. గురువారంనాటి ప్రమాదంలో 48 మంది ప్రయాణీకులు అక్కడికక్కడే మరణించారు. 17 మంది ప్రయాణీకులు ప్రాణాలతో బయటపడినా ప్రమాదంలో తగిలిన గాయాలకు చికిత్స పొందుతూ వున్నారు. ఇంతవరకు తెలిసినవిషయాలనుబట్టి ఈ ప్రమాదాన్ని నివారించడం సాధ్యమై వుండేదన్న అభిప్రాయం కలుగుతూ వుంది. విమానాశ్రయంలో రెండు కీలకయంత్రాలు పని చేయడంలేదు. రాడార్ పనిచేయని కారణంగా ప్రమాదం సంభవించే వరకూ విమానాశ్రయానికి విమానం గతిగమనాలు తెలిసే అవకాశం లేకుండా పోయింది. ఒక యంత్రం గత నెల 24వ తేదీ నుంచీ, మరొక యంత్రం 29వ తేదీ నుంచీ పనిచేయడంలేదని అధికారులు ప్రకటించినప్పుడు విమానాశ్రయంలోని యంత్ర పరికరాల పట్ల ఇంతటి అశ్రద్ధ, క్షంతవ్యమా అన్న ప్రశ్న ఉత్పన్నం కాక తప్పదు. ఈ యంత్రాల మరమ్మత్తునకు కావలసిన పరికరాలు విదేశాల నుంచి కావలసివున్నదనే అధికారుల సమాధానం ఎవరినీ తృప్తిపరచదు.

పాలం విమానాశ్రయంలో విమానాల రాకపోకల రద్దీ హెచ్చుగా వుంటున్న పరిస్థితులలో అన్ని యంత్రాలను సక్రమమైన స్థితిలో వుంచడం అధికారుల కనీస బాధ్యత. దేశంలో ఇటీవల విమాన ప్రమాదాలు తరుచు సంభవిస్తున్నప్పుడు అన్ని రంగాలలోనూ ప్రత్యేక జాగ్రత్త చర్యలను తీసుకోవలసి వుంది. మధుర విమాన ప్రమాదం, పాలంవద్ద జపాన్ విమానప్రమాదం నుంచి పౌరవిమానయాన శాఖ అధికారులు ఏమీ నేర్చుకున్నట్లు కన్పించదు. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ ఇటీవల వెల్లడించిన వివరాలను బట్టి భారతదేశంలో విమానయానం అంత సురక్షితం కానట్లు విశదమైనది. దూర ప్రయాణాలకై బోయింగ్ విమానాలను ప్రవేశపెట్టిన తరువాత ఈ రకం విమానాలు ఇంతవరకు ఎట్టి ప్రమాదాల్లోనూ చిక్కుకోలేదన్న విషయం అంత తృప్తినివ్వదు. ప్రమాదం విమానం నేలకు దాదాపు దిగిపోతూ వున్న సమయంలో సంభవించింది గనుక 17 మంది ప్రయాణీకులైనా ప్రాణాలతో బయటపడకలిగారు. విమానం నేలను తాకడానికి పూర్వమే మంటలు కన్పించినట్లు కొందరు తెలుపుతూ వున్నారు. మంటలు ప్రారంభమైన కొద్ది క్షణాలకే విమానం రెండుముక్కలై క్రింద పడినట్లు ప్రయాణీకులలో ఒకరు వెల్లడించారు. విమానంలోనే ఏర్పడిన సాంకేతిక లోపం ఈ ప్రమాదానికి కారణమూ అన్న ప్రశ్నకు సాంకేతిక నిపుణులు జరిపే విచారణలో గాని వెల్లడి కాదు.

ప్రమాదం గురించిన వివరాలు, మరణించిన ప్రయాణీకుల స్థితి, అక్కడి దృశ్యాలు అత్యంత భయానకంగా వున్నవి. ప్రాణంతో వున్న వారికి తక్షణం వైద్యచికిత్స చేయించడానికి అధికారులు, ప్రమాదం సంభవించిన ప్రాంతంలో వున్న పౌరులు ప్రశంసనీయంగా కృషి చేశారు. మృతిచెందినవారి కళేబరాలను గుర్తుపట్టడం కష్టంగా వున్నట్లు తొలివార్తలు తెలిపినవి. క్రమంగా శవాలన్నింటినీ గుర్తించడం సాధ్యం కావచ్చును. ప్రమాదంలో మృతిచెందినవారి కుటుంబాలకు దేశం యావత్తూ అశ్రుపూరిత నయనాలతో సానుభూతి తెలుపుతున్నది. విషాదకరమైన ఈ ప్రమాదంలో అత్యంత బాధాకరమైనది కేంద్ర మంత్రి శ్రీ మోహన్ కుమారమంగళం మృతి. బహుకాలం రాజకీయాలలోనూ, న్యాయవాద వృత్తిలోనూ జీవితం గడిపి 1971వ సంవత్సరంలో జరిగిన మధ్యంతర ఎన్నికలలో లోక్‌సభకు ఎన్నికై కేంద్ర మంత్రివర్గంలో చేరి ప్రధాన మంత్రికి విశ్వాసపాత్రుడై అంతరంగిక సలహాదారుడుగా వుంటూ అనేక విప్లవాత్మకమైన కార్యక్రమాలను ప్రారంభింప చేశారు. శ్రీ సురేంద్ర మోహన్ కుమారమంగళం విశేష ప్రతిభ, కార్యదీక్ష, సామర్థ్యం దేశానికి అవశ్యకమైన సమయంలో కొరవడినవి. నీతి, నిజాయితీగల రాజకీయ నాయకులలో ఒకడు శ్రీ మోహన్ కుమారమంగళం. మద్రాసులో కాంగ్రెసు ప్రభుత్వం, అడ్వొకేట్ జనరల్‌గా నియమించితే, ఆ రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వం పడిపోయి డి. యం. కె. ప్రభుత్వం ఏర్పడిన క్షణంలో శ్రీ మోహన్ కుమారమంగళం ఆ పదవికి రాజీనామా ఇవ్వడంలోనే వారి స్వభావము, విశ్వాసము వెల్లడి అయినవి.

శ్రీ మోహన కుమారమంగళం రాజకీయాభిప్రాయాలను గురించి, ఆర్థిక సిద్ధాంతాలను గురించి, సాంఘిక న్యాయాలను గురించీ కాంగ్రెసుపక్షంలోనే తీవ్ర విమర్శలున్నవి. అయినా వారు మంత్రిగా వున్న రెండు సంవత్సరాల కాలంలోనూ [illegible] కాలను అనుసరించి పరిపాలనా యంత్రాంగాన్ని సంస్కరించేందుకు ప్రయత్నించారు. బొగ్గుగనులు స్వాధీనం చేసుకోవాలన్న వారి నిర్ణయం సాహసోపేతమైనది. ఉక్కు మిల్లుల నిర్వహణ తీరుపై వచ్చిన విమర్శలను వారు ఎదుర్కొన్న విధం వారి ఆత్మవిశ్వాసాన్ని చాటినది. వీరి అకాల మృతివల్ల దేశంలోని అభ్యుదయ శక్తులకు తీరని నష్టం కల్గింది. వికసించిన కుసుమం ఫలరూపం దాల్చకముందే రాలిపోవడం అత్యంత విచారకరం.

విచారణకమిషన్

1 వ పేజీ తరువాయి

ప్రమాద దుర్ఘటనపై "సమగ్ర దర్యాప్తు" జరిపించాలని కమిటీ కోరింది.

దర్యాప్తుకు ఏర్పాట్లు

న్యూఢిల్లీ, జూన్ 1: ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ విమానం నిన్న కూలిపోయిన దుర్ఘటనపై దర్యాప్తు జరిపించడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి.

కేంద్ర పౌర విమానయానశాఖ ఈ విషయమై న్యాయమంత్రిత్వశాఖతో సంప్రదింపులు జరుపుతున్నది.

ప్రస్తుతం జెనీవాలో వున్న కేంద్ర మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్‌తో కూడా పౌర విమానయాన శాఖ సంప్రదింపులు జరుపుతున్నది.

ఇది ఇలా వుండగా విమాన ప్రమాదంలో మరణించినవారి బంధువులను ఢిల్లీకి విమానంలో తీసుకురావడానికి ఇండియన్ ఎయిర్‌లైన్స్ తగిన ఏర్పాట్లు గావించింది.

బోయింగ్ కంపెనీ నిపుణునిచే తనిఖీ

విమానం కూలిపోవడానికి ఏమైనా సాంకేతిక కారణాలు వున్నవో పరిశీలించే నిమిత్తం బోయింగ్ 737 విమానాలను తయారు చేసే కంపెనీకి చెందిన ఒక టెక్నికల్ ఆఫీసర్ నేడు విమానం కూలిపోయిన ప్రాంతాన్ని సందర్శించారు.

బోయింగ్ విమానాలు పెద్ద ఎత్తున ప్రమాదానికిగురైన సంఘటనలలో ఇది రెండవది 1972 డిసెంబరులో చికాగోలో ఇదేవిధమైన దుర్ఘటన జరిగినదని ఆ అధికారి చెప్పారు.

తన పరిశీలన వివరాలను ఆయన వెల్లడించలేదు. అయితే విమానం కూలిపోయిన సమయంలో చాలా తక్కువ ఎత్తులో విహరిస్తున్నదని, మరి 50 అడుగుల ఎత్తున విహరిస్తే, పైలట్ అన్ని సమస్యలను అధిగమించవచ్చునని ఆయన అన్నారు.

అగ్నిజ్వాలలకు ఆహుతైన శవాలు: విమాన ప్రమాదప్రాంతంలో బీభత్సదృశ్యం

న్యూఢిల్లీ, జూన్ 1: గతరాత్రి బోయింగ్ విమానం కూలిపోయిన ప్రాంతం అంతా, నేడు తెల్లవారేసరికల్లా—

అగ్నిజ్వాలలలో చిక్కుకుని గుర్తించడానికి కూడా వీలు లేనంతగా సజీవంగా మంటలలో మాడిపోయి భయం గొలుపుతున్న శవాలు —

దాదాపు పూర్తిగా భస్మమైన విమాన శిధిలాలు —

సగం కాలిపోయి గాలికి చెల్లా చెదరై రెపరెప ఎగురుతున్న కాగితాలు, ఉత్తరాలు, ఫైళ్ళు —

ఈ దృశ్యాలను చూడడానికి వచ్చిన వందలాది స్త్రీలు—పురుషులు, పిల్లలు—

వారు ముందుకు తోసుకురాకుండా వారిని వెనక్కు నెట్టడంతో సతమతం అవుతున్న పోలీసు సిబ్బందితో నిండిపోయింది.

సూర్యోదయం అవుతుండగానే ఇండియన్ ఎయిర్ లైన్స్ ట్రక్కు ఒకటి శవాలను శవపరీక్షకు తరలించడానికి అనేక లోహపు శవ పేటికలను తీసుకువచ్చింది.

నేటి ఉదయం 10 గంటల కల్లా 47 మంది శవాలను కనుగొన్నారు. మరొక్క శవం జాడమాత్రం తెలియలేదు. ఈ 47 శవాలు గుర్తించడానికి వీలు లేనంతగా కాలిపోయాయి.

ఈ శవాలు ఎవరివో గుర్తించాలంటే వాటి తాలూకు ఉంగరాలు— రిస్ట్‌వాచీలు, శవాలపై గల తదితర వస్తువులు తప్ప మరొక మార్గం లేకపోవడంతో అధికారులు అట్టి వాటిని సేకరించి, గుర్తులు పెట్టారు.

నేడు ఈ విమాన శిధిలాల నుంచి రెండు చేతి గడియారాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

ఆ రెండు గడియారాల ముళ్ళు సరిగ్గా 10 గంటల మూడు నిముషాలకు ఆగిపోయాయి.

అంటే అంతకు కొద్ది నిముషాలముందే విమానంలో అగ్నిజ్వాలలు రేగి వుండవచ్చు.

ప్రమాదం జరిగిన తీరు

పలువురు జాతీయ ప్రముఖులతో సహా 48 మందిని బలిగొన్న ఈ విమాన ప్రమాదం ఎలా జరిగిందో అధికార పూర్వకంగా తెలియలేదు.

అయితే ప్రమాదం సంభవించిన ప్రాంతాన్ని చూచిన పోలీసు అధికారులు, నేలమీద విమానం కూలిపోయినప్పటి గుర్తులు, ప్రత్యక్ష సాక్షులు చెప్పినదాన్ని బట్టి —

రాత్రి 10 గంటల ప్రాంతంలో — విమానాశ్రయంలో దిగడానికి కొద్ది సేపు ముందుగానే ఈ బోయింగ్ విమానాన్ని ఆకాశంలోనే అగ్నిజ్వాలలు చుట్టిముట్టి వుంటాయని, ఆ వెంటనే విమానం అగ్నిగోళం వలె మారి నేలమీద కూలిపోయి, అక్కడి కొండలు, గుట్టల ప్రాంతంలో వంద మీటర్ల దూరం దూసుకుపోయి, ఒక్కసారిగా కుడివైపుకు మలుపు తిరిగి, పది మీటర్ల లోతుగల ఒక చిన్న లోయ అంచున ఆగిపోయి, అగ్ని జ్వాలలకు బూడిదై వుంటుందని వూహిస్తున్నారు.

నేటి ఉదయం ఆ ప్రాంతంలో ఒక శవం వద్ద మంత్రులు ఉపయోగించే బ్రీఫ్ కేస్ కనుపించింది. దాన్నిండా చాలా కాగితాలున్నాయి. అక్కడకు కొద్ది దూరంలోనే పార్లమెంటు గాలరీకి వెళ్ళే పాస్ ఒకటి కనుపించింది.

మరి కొంత దూరంలో బుద్ధుని జీవిత చరిత్ర గ్రంథం ఒకటి కనుపించింది. దానిని డాక్టర్ జె. యస్. ప్రధాన్ అనే వ్యక్తికి, శ్రీలంకలోని ఒక మిత్రుడు బహూకరించినట్లు ఆ పుస్తకం మీద వ్రాసివుంది.

ఇంకా అనేక ఫైళ్ళు, ఉత్తరాల కట్టలు, పార్శిళ్ళు సగం సగం కాలిపోయి గాలికి రెప రెప ఎగురుతూ కనుపించాయి. వీటన్నిటినీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

వీటన్నిటికంటె ముఖ్యమైంది విమాన గమనాన్ని రికార్డ్ చేసే 'బ్లాక్ బాక్స్'. ఇది ఈ ప్రమాదానికి సంబంధించిన గాథను తర్వాత వెల్లడిస్తుంది.

ఈ ప్రమాదంలో సహాయకబృందాలు గత ఏడాది ఆగస్టులో ఇండియన్ ఎయిర్ లైన్స్ ఫోకర్ ఫ్రెండ్ షిప్ విమాన ప్రమాద స్థలంలో వలె అంత కష్టపడే అవసరం లేకపోయింది.

ఈసారి విమాన శిధిలాలు చాలా తక్కువ విస్తీర్ణంలో చెదిరి పడ్డాయి. విమాన భాగాలు కూడా అంతగా విడిపోలేదు.

అయితే పోలీసు సిబ్బంది మాత్రం అక్కడకు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి వచ్చిన వందలాది స్త్రీలు, పురుషులు, పిల్లలు ముందుకు తోసుకురాకుండా వెనక్కు నెట్టడానికి నానా ఇబ్బంది పడవలసి వచ్చింది.

కొందరు జనం ఎత్తయిన ప్రాంతాల నిలబడి చూస్తుంటే, మరి కొందరు ప్రమాద ప్రాంతం చుట్టూ వేసిన తాటి వలయాన్ని తోసుకు రాసాగారు.

వీటికి తోడు కార్లు, స్కూటర్లు, టాక్సీలు ఆ ప్రాంతం అంతా నిండిపోయాయి.

ఆత్మీయుల తహతహ

ఇదిలా వుండగా గతరాత్రి ఢిల్లీ విమానాశ్రయంలోని దేశ, విదేశీ విమానాలలో వచ్చే తమ ఆత్మీయులకు స్వాగతం ఇవ్వ వచ్చిన అనేకమంది ఏదో విమానానికి ప్రమాదం సంభవించిందన్న లీలగా వార్త వినగానే, తమ వారికే ప్రమాదం వాటిల్లిందో నన్న భయంతో తల్లడిల్లిపోయారు.

వారు అసలే విమానం కూలిపోయిందో విమానాశ్రయం అధికారులను అడిగి తెలుసుకోడానికి ఎంతో ప్రయత్నించారు.

స్త్రీలు విశ్రాంతిమందిరంలో ఏ వార్త వినవలసివస్తుందోనన్న భయాందోళనలతో క్షణాలు లెక్కపెట్టుకుంటూ గడిపితే, పురుషులు వివిధ ఎయిర్ లైన్స్ కౌంటర్ల వద్దకు అటూ ఇటూ పరుగెత్తవలసి వచ్చింది. కాని ఇండియన్ ఎయిర్ లైన్స్ అధికారులు ప్రమాదం గురించి పూర్తి వివరాలు అందనిదే ఏ విషయం చెప్పలేదు.

చివరకు మద్రాసు — ఢిల్లీ బోయింగ్ విమానం కూలిపోయినట్లు తెలియగానే అనేకమంది విమానాశ్రయం నుంచి ప్రమాద స్థలానికి పరుగులెత్తారు.

వారిలో కొందరు సరి అయిన మార్గం లేని ప్రమాద స్థలానికి రెండు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్ళారు.

ఆస్పత్రులలోవారి పరిస్థితి

ఇదిలా వుండగా గతరాత్రి విమాన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మూడు ఆస్పత్రులలో చేర్చబడిన 17 మందిలో పలువురికి ఎట్టి ప్రమాదం లేదని తెలిసింది.

మిలిటరీ ఆస్పత్రిలో చేర్చబడిన నలుగురు క్రమంగా కోలుకుంటున్నారు. అయితే వారిని 24 గంటల పాటు జాగ్రత్తగా కనిపెట్టి వుండాలని వారికి చికిత్స చేస్తున్న డాక్టర్ తెలిపారు.

సప్దర్ జంగ్ ఆస్పత్రిలో చేర్చిన 11 మందిలో ఒకరి పరిస్థితి ప్రమాదకరంగా వున్నా, పరిస్థితి మెరుగు కాగల సూచనలు గోచరిస్తున్నాయి.

ఆలిండియా మెడికల్ ఇన్‌స్టిట్యూట్‌లో చేర్చబడిన ఇద్దరి పరిస్థితి తీవ్రంగానే వున్నా, నిలకడగా వుంది.

కేంద్ర డిప్యూటీ మంత్రి శ్రీ బాలగోవింద వర్మను, ప్రమాదానికి గురియైన బోయింగ్ విమానం కమాండర్ కెప్టెన్ నాయర్‌ను కూడా సప్దర్ జంగ్ ఆస్పత్రిలోనే చేర్చారు. శ్రీ వర్మ తలకు గాయాలు తగలగా, కెప్టెన్ నాయర్ ముక్కు ఎముక విరిగి, కొన్ని గాయాలైనవి.

మరొక పైలట్ కెప్టెన్ బి. యస్. రెడ్డి మిలిటరీ ఆస్పత్రిలో కోలుకుంటున్నారు.

దేశనాయకుల సంతాపం

1 వ పేజీ తరువాయి

జీవితం మధ్యలోనే ముగిసింది" అని శ్రీ పఠక్ అన్నారు.

పరిపాలనలో కొత్త ఒరవడిపెట్టిన వ్యక్తి

ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్ తన సందేశంలో "శ్రీ మోహన్ కుమారమంగళం దుర్మరణంతో, పరిపాలనా వ్యవస్థలో కొత్త ఒరవడిని ప్రవేశపెట్టిన ఒక ప్రజ్ఞావంతుడిని మనం కోల్పోయాము" అన్నారు.

ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యుదయవాదులలో ప్రముఖులని, ఆయన మృతితో దేశం ఒక గొప్ప రాజకీయ వేత్తను, పరిపాలనదక్షుడిని, మేధావిని కోల్పోయిందని శ్రీ చవాన్ సంతాపం వెలిబుచ్చారు.

సోదరతుల్యుడు

న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే గద్గద స్వరంతో మాట్లాడుతూ "శ్రీ మోహన్ కుమారమంగళం మృతితో ఒక సహచరుడినేకాక సోదరుడిని" కోల్పోయానని అన్నారు.

మోహన్‌తో నేను గత మూడేళ్ళుగా పని చేస్తున్నాను. ఆయన వలె అకుంఠిత దీక్షతో దేనికైనా కృషి చేసేవారు ఇంతవరకూ నాకు కనుపించలేదు. ఆయన వంటి అత్యంత సన్నిహితుడిని కోల్పోయిన నేను ఏమీ చెప్పలేను" అని శ్రీ గోఖలే అన్నారు.

శ్రీధార్ విచారం

ప్రణాళికామంత్రి శ్రీ డి. పి. ధార్ తన దుఃఖాన్ని వ్యక్తం చేయడానికి మాటలు చాలడం లేదన్నారు.

మోహన్ మృతితో దేశ భవిష్యత్తులో కొంత భాగాన్ని, మన ఆశలలో కొన్నింటిని కోల్పోయాము. ఆయన మృతి తీరనిలోటు" అని శ్రీ ధార్ అన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి సంతాపం

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఒకసంతాపసందేశంలో శ్రీమోహన్ కుమార మంగళం గొప్ప రాజకీయవేత్త, పరిపాలనా దక్షు"డని అట్టి విశిష్ట వ్యక్తి జీవితం మధ్యలోనే ఆకస్మికంగా ముగియడం విచారకరమని అన్నారు.

శ్రీ కామరాజ్ విచారం

మద్రాస్, జూన్ 1: దిన దిన ప్రవర్ధమానమవుతున్న శ్రీ మోహన్ కుమార మంగళం జీవితం విమాన ప్రమాదంతో అంతం కావడం పట్ల పాత కాంగ్రెస్ నాయకుడు శ్రీ కామరాజ నేడిక్కడ విచారం వ్యక్తంచేశారు. ఆయన మృతి తమిళనాడుకు తీరని నష్టమని శ్రీ కామరాజ అన్నారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ బాలదండాయుధం కూడా విమాన ప్రమాదంలో మరణించడంపట్ల శ్రీ కామరాజ విచారం వ్యక్తం చేస్తూ, ఈ రెండు కుటుంబాల వారికి తమ సంతాపం తెలియ చేశారు.

తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ వి. రామయ్య కూడా శ్రీ మోహన్ కుమార మంగళం మృతితో దేశం ఒక గొప్ప రాజనీతి కోవిదుడిని కోల్పోయిందని విచారం వెలిబుచ్చారు.

కరుణానిధి జన్మదినోత్సవం వాయిదా

ఢిల్లీవద్ద విమాన ప్రమాదంలో శ్రీమోహన్ కుమార మంగళం, శ్రీ కె. బాలదండాయుధం (యం.పి.) పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ గుర్నామ్ సింగ్‌లు మరణించినందున, తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి 50వ జన్మదినోత్సవ వేడుకలను వాయిదా వేసినట్లు నేడిక్కడ డి. ఎం. కె. పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది.

శ్రీ మారికర్ విచారం

మద్రాసు, జూన్ 1: ఢిల్లీవద్ద విమాన ప్రమాదంలో శ్రీ మోహన్‌కుమారమంగళం మృతి వార్తను పుదుచ్చేరి ముఖ్యమంత్రి శ్రీ ఫరూక్ మారికర్‌కు టెలిఫోన్‌లో తెలుపగా, ఆయన దిగ్భ్రాంతి చెందారు.

తుది పల్కులు

న్యూఢిల్లీ, జూన్ 1: విమాన ప్రమాదంలో మరణించడానికి ముందు ఉక్కు శాఖ మంత్రి శ్రీ కుమారమంగళం తమ ఆఖరి ప్రసంగంలో సమాజంలో బలహీనవర్గాలవారికి సహాయం చేయడంలో జాతీయం చేసిన బ్యాంకులు అనుకొన్న స్థాయిని చేరుకోలేదని అన్నారు.

మద్రాసులో బోయింగ్ విమానం ఎక్కే ముందు శ్రీ మోహనకుమారమంగళం చిన్నతరహా వ్యాపారులకు చెక్కులు ఇస్తూ, జాతీయ బ్యాంకులు ఇంకా ఉత్తమంగా సేవచేసివుండవలసిందని అన్నారు.

"ఇంకా చాలా చేయవలసి వున్నది. జాతీయ బ్యాంకులు పరిమితంగా మాత్రమే సేవ చేసాయి. జాతీయకరణ పిమ్మట కూడా, చిన్న వ్యాపారులు సెక్యూరిటీ గ్యారంటీ ఇవ్వాలన్న షరతుకు బ్యాంకులు స్వస్తి చెప్పలేదని" శ్రీ కుమారమంగళం అన్నారు.

గిరిజన నక్సలైట్లు అజ్ఞాతవాసం వదిలితే ప్రభుత్వ సానుభూతి

వారిపై ఉన్న కేసులను పరిశీలించగలమని పత్రికావిలేఖరుల గోష్ఠిలో శ్రీ శరీన్ ప్రకటన

విశాఖపట్నం, జూన్ 1: నక్సలైట్లుగా మారిన గిరిజనులు, తమ అజ్ఞాత వాసాన్ని విడిచి బయట పడినట్లయితే వారిమీద పెట్టిన కేసులను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని గవర్నర్ సలహాదారు శ్రీ శరీన్ నేడిక్కడ పత్రికావిలేఖరుల గోష్టిలో ప్రకటించారు.

విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో నాలుగు రోజులపాటు ఆయన పర్యటించారు.

అజ్ఞాతవాసం నుండి, బయటపడవలసిందిగా ప్రభుత్వం నక్సలైట్ గిరిజనులను ఒత్తిడి చేయదని—వారు గనుక బయటికివస్తే సానుభూతితో వారిపట్ల ప్రభుత్వం వ్యవహరిస్తుందని శ్రీ శరీన్ అన్నారు. బయటపడిన అట్టి వారికి న్యాయ సహాయం కూడా చేకూర్చుతుందని ఆయన చెప్పారు.

హరిజనులు, గిరిజనులు, ఇతర బలహీన వర్గాల అభివృద్ధికి ఈ రెండు జిల్లాలలోనూ జరిగిన కృషిని, ఉద్యోగావకాశాలను పరిశీలించడానికి తాను పర్యటించానని శ్రీ శరీన్ అన్నారు.

1973—74లో ఉద్యోగ కల్పన పథకాలకు గత ఏడాది కంటె ఏడెనిమిదిరెట్లు అధికంగా పెట్టుబడి పెట్టడం జరుగుతుందని, ఈ పథకాల పట్ల శ్రద్ధ చూపించడం, అవి యింతవరకు పని చేసిన తీరుని బట్టి అనుభవాలను గ్రహించడం అవసరమని ఆయన అన్నారు.

శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరులు, కృష్ణా జిల్లాల కలెక్టర్ల సమావేశం స్వయం ఉపాధి పథకాలను గురించి చర్చించిందని, బ్యాంకుల ప్రతినిధులు, ఇతర ఆర్థిక సంస్థల ప్రతినిధులు ఎక్కువగా ఆ సమావేశంలో పాల్గొన్నారని, వారి సహకారం చాలా లభిస్తున్నదని శ్రీ శరీన్ చెప్పారు.

ఉపాధికల్పన పథకాలు

పై సమావేశంలో జిల్లా కేంద్రాలలోనే గాక, జిల్లా అంతటికీ, గిరిజన ప్రాంతాలతో సహా ఉపాధికల్పన పథకాలను విస్తరింపచేయాలని నిర్ణయం తీసుకొన్నదని, గిరిజన ప్రాంతాలలో అదనపు పథకాలు అవసరమని వెంటనే ఫలితాల నిచ్చే పాడిపరిశ్రమ వంటి పథకాలకు ప్రాధాన్యత యివ్వాలని శ్రీ శరీన్ చెప్పారు. జిల్లా స్థాయిలోనే బ్యాంకులు త్వరగా అప్పులు నివ్వడానికి అధికారం యివ్వాలని, వారు ప్రతి విషయం హైదరాబాదుకు వ్రాసి తెలుసుకోవడం వల్ల ఆలస్యం అవుతున్నదని, విధానానికి సంబంధించిన ప్రధానవిషయాలు తప్ప తక్కినవి హైదరాబాద్ కు వారు వ్రాయవక్కరలేదని ఆయన అన్నారు.

తర్వాత శ్రీ శరీన్ రాష్ట్రంలో అమలు జరిగిన వివిధ ఉపాధి కల్పనా పథకాలనుగురించి పేర్కొన్నారు.

విశాఖపట్నం జిల్లాకు జూన్ నెలలో, మే నెలలో యిచ్చిన దానికన్న 50 శాతం బియ్యం యివ్వగలమని శ్రీ శరీన్ ప్రకటించారు.

విశాఖలో స్వయం ఉపాధి కల్పన పథకం ప్రారంభం

శ్రీ శరీన్ మహారాణిపేట స్టేట్ బ్యాంక్ బ్రాంచిలో జరిగిన ఒక సభలో విశాఖపట్నం జిల్లాలో స్వయం ఉపాధికల్పన పథకాన్ని ప్రారంభించారు. రు. 5 లక్షల వరకు 67 మంది పారిశ్రామికులకు ఉపాధిని కల్పించేందుకు పంచి పెట్టారు. ఈ పథకాన్ని ప్రత్యేక ఉపాధి పథకం అని పిలిస్తే బావుంటుందని శ్రీ శరీన్ అన్నారు. (మ. వి.)

బొంబాయిలో రైళ్ళు ఢీకొని 15మంది మృతి

బొంబాయి, జూన్ 1: ఉత్తర బొంబాయిలోని మలాడ్, గోర్‌గావ్ స్టేషనుల మధ్య నిన్న రాత్రి సుమారు 10—30 గంటలకు రెండు రైళ్ల ఢీకొన్న ఫలితంగా 15మంది మరణించినట్లు, 100 మందికి పైగా ప్రయాణీకులకు గాయాలు తగిలినట్లు పశ్చిమ రైల్వే ప్రతినిధి ఒకరు నేడు తెలియ జేశారు.

గాయపడిన వారిలో 56 మందిని వివిధ ఆస్పత్రులలో చేర్పించినట్లు, మరో 46 మందికి చికిత్స చేసి పంపించి వేసినట్లు ఆయన తెలిపారు.

సహాయక సిబ్బంది ఎనిమిది దేహాలను ప్రమాదం జరిగిన ప్రదేశం నుండి ఆస్పత్రికి తీసుకు వెళ్ళారు. అక్కడికి చేరుకొనే టప్పటికి ఆరుగురు మరణించారు. మరొక వ్యక్తి ఆస్పత్రిలో మరణించారు.

ప్రమాదంలో మరణించిన వారికి పరిహారం క్రింద రు. 500 లను, గాయపడిన వారికి రు. 400 లను ఇవ్వడానికి రైల్వే వారు నిర్ణయించు కొన్నట్లు వెల్లడించారు.

రైలు ప్రమాద కారణంగా ప్రక్కసెక్షన్‌లో చిక్కుకు పోయిన రైళ్ళు నేటి ఉదయం తిరిగి పునరుద్ధరించ బడ్డాయి. ఈ రైళ్ళను లోకల్ లైన్లకు బదులు మెయిన్ లైన్లలో నడుపుతున్నారు.

రైల్వే సిబ్బంది సహాయంతో అగ్నిమాపక దళాలు, ప్రమాదం జరిగిన ప్రాంతంలో నివసించే ప్రజలు నిన్నరాత్రి సహాయ కార్యక్రమాలను ప్రారంభించారు.

రైల్వే వైద్య సహాయక బృందం ఆ ప్రాంతానికి రాకముందే వందలాది ప్రజలు ఆ ప్రదేశానికి వచ్చి గాయపడిన వారిని ఆస్పత్రులకు తీసుకు వెళ్ళారు.

సహాయ కార్యక్రమాలను నిర్వహించడానికి పశ్చిమ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ ఎ. కె. గుప్త, నగర పోలీసు కమీషనర్ శ్రీ ఎం. జి. ముగ్వే కూడా ప్రమాదం జరిగిన ప్రదేశానికి వెళ్ళారు.

ప్రమాదం జరిగిన ప్రదేశానికి రైల్వే మెడికల్ వ్యాన్ ఆలస్యంగా వచ్చినదని అనేక మంది విమర్శించారు. మెడికల్ వ్యాన్ మూడు గంటలు ఆలస్యంగా ఎందుకువచ్చినదని కొంత మంది శ్రీ గుప్తని ప్రశ్నించారు.

ఈ ప్రమాదంపై రైల్వే రక్షణ శాఖ కమీషనర్ శ్రీ జి. ఎస్. సాండోర్ వచ్చేసోమవారంనుండి విచారణ జరుపుతారని రైల్వే ప్రతినిధి చెప్పారు.

లేఖలు:

ఎలక్ట్రిక్ బిల్లుల చెల్లింపు సమస్య

అర్యా, ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు వారు గత అయిదు మాసాల బిల్లులు ఒకేసారి కట్టమని డిమాండు నోటీసులు యివ్వడం దరిమిలా అదే బిల్లులు మూడు వాయిదాలలో చెల్లించవచ్చునని తెలియజేయడం జరిగింది. అయితే ఆంధ్రోద్యమం పేరుతో కరెంటు సప్లయి సరిగా లేకపోవడం మీటర్ల రీడింగులో కరెంటు ఖర్చు అయినట్లు లేకపోయినా బిల్లులు మినిమమ్ ఛార్జీ కట్టమని పంపడం జరుగుతుంది. గత 20 రోజుల నుండి నిడదవోలు డివిజన్‌లో నిడదవోలు సూపర్‌వైజరు కంట్రోలులో వున్న గ్రామాలకు ఒక్క రోజు కూడా సాయంత్రం లైట్లు వెలగలేదు. అయినా బిల్లులు మాత్రం కట్టమని పంపుతున్నారు. లైటింగ్ సౌకర్యం కొరకు విద్యుత్ సర్వీసు తీసుకున్నవారి వద్ద నుండి లైట్లు వెలగక పోయినా కనీస చార్జీలు వసూలు చేయడం ఏవిధంగా సరియైనదో ప్రభుత్వం ఆలోచించాలి. మీటర్లలో విద్యుత్ ఖర్చు లేనపుడు బిల్లులు ఏ ప్రాతిపదిక మీద వసూలు చేస్తున్నారో కూడా తెలియడం లేదు. కనీసం సాయంత్రం 7 గంటల నుండి 10 గంటల వరకైనా కరెంటు సప్లయి చేసి బిల్లులు వసూలు చేయడం కనీస ధర్మం. పై అధికార్లు ఈ విషయాన్ని ఆలోచిస్తారని ఆశిస్తున్నాను.

కందుల వెంకట్రావు,
మల్లవరం, కొవ్వూరు తాలూకా.

ఎయిడెడు పాఠశాలల స్వాధీనం

అర్యా, మన రాష్ట్ర ప్రభుత్వము యిటీవలనే ప్రభుత్వ సహాయం పొందుతున్న ప్రైవేట్ హైస్కూల్సునిటినీ స్వాధీనపరచుకొంటున్నట్లు ప్రకటించింది. ఇది చాలా మంచి పకరమయిన అభ్యుదయ చర్య. ఎంతమంది ఈ నిర్ణయానికానందిస్తున్నారు. ఇదే విధంగా ప్రభుత్వము మరొకటి మంచి చర్యను త్వరలో చేపట్టాలని ఆకాంక్షిస్తున్నాము. మన రాష్ట్రంలో మొత్తంమీద హైస్కూళ్ళు కాలేజీలలో ఎక్కువ భాగం ప్రైవేట్ మేనేజిమెంటులోనే వున్నాయి. అట్టి విద్యాసంస్థలలో ఏవో కొన్ని తప్ప మిగతావన్నీ సక్రమ నిర్వహణలో లేవు. "ఉపాధ్యాయులకు నెలనెలా సరిగా జీతాలందక పోవటం, కొన్ని చోట్ల పూర్తిగా జీతాలివ్వక పోవటం నెలల తరబడి జీతాలు బకాయిలుండటం, సర్వీసు నిబంధనలు సరిగా అమలు జరపకపోవటం" వంటి ఎన్నో యిబ్బందులు వాటిలో పనిచేసే ఉద్యోగులనుభవిస్తున్నారు. ఎయిడెడ్ స్కూళ్లకు, కాలేజీలకు పూర్తి ఖర్చులు ప్రభుత్వమే యిప్పుడు భరిస్తున్నది కళ్లుక వాటిని స్వాధీనం చేసుకున్నందు వలన అదనంగా ప్రభుత్వానికి వ్యయభారమేమీ తగులదు. ఈ చర్య వల్ల ఉద్యోగులకు భద్రత కలిగి ఒకరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడి బ్రతుకవలసిన దుస్థితి తొలగిపోతుంది. ప్రభుత్వం వారికి గూడ ఎయిడెడ్ విద్యాసంస్థలలోని అక్రమాలు తెలియనివి కావు. ఎవరి ఒత్తిడులకు లొంగక ప్రభుత్వం త్వరలోనే, ప్రభుత్వ సహాయం పొందుతున్న స్కూళ్ళను, కాలేజీలను స్వాధీనంచేసుకుని అభ్యుదయ మార్గంలో మరొకఅడుగు వేయాలని కోరుచున్నాము. గవర్నర్ సలహాదారు శ్రీ శరీన్ గారి హయాంలోనే ఈ నిర్ణయం జరిగితే బాగుంటుంది. విద్యాసంస్థలు కొందరు, పలుకుబడి గల వారి జేబుసంస్థలు కారాదు."

కె. సింగరాచార్యులు,
భక్తలాపురం.

గిడిజాలలో దొరికిన శివలింగంపై ప్రభుత్వ దర్యాప్తునకు విజ్ఞప్తి

అర్యా, సొంత్యాం అవల నీలకుంభీల వద్ద బస్సు దిగి సుమారు 3 మైళ్ళు పోయిన గిడిజాల అను గ్రామము కనుపించును. ఈ గ్రామమునకు అవల ఒక కోనేరు కలదు. ఆ కోనేరు సమీపమున గల గెడ్డలో కొన్ని వందల సంవత్సరముల క్రితము తయారు కాబడిన ఒక శివలింగము సుమారు 4 అడుగుల వ్యాసం గల పల్లముతో బయల్పడినది. ఇందు కొన్ని రాతివస్తువులు, బొమ్మలు కూడా బయల్పడినవి.

ఆ పరిసరములలో పూర్వపు తెలుగురాజుల కాలములో దేవాలయములు వెలసియుండవచ్చును. ఆ కోనేరులో దేవేరులు జలకములాడి శివపూజలు జరిపియుండవచ్చును. ఇచట త్రవ్వకములు జరిగించిన చరిత్ర సత్యములు కొన్ని బయల్పడగలవు. గ్రామ పంచాయితీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు మున్నగు వారు అచట శివాలయమును ప్రజల సహకారముతో నిర్మించుచున్నారు.

ఆంధ్రయూనివర్శిటీ అధ్యాపక బృందము, పెక్కుమంది పెద్దలు కూడా ఆ ప్రదేశమును తిలకించినారు. అనేకమంది కానుకలనొసగి శివాలయము పూర్తి చేయు యత్నములో నున్నారు. అది బయల్పడిన ఉదంతము, గాథలుగా చెప్పుకొనుచున్నారు. ఒక పశువుల కాపరి శివలింగ ఉపరితలమును కనుగొని గాదె క్రింద రాయికై దానిని త్రవ్వి తీయ యత్నించగా దాని అధోభాగము కానరాకపోగా పూర్తిగా త్రవ్వ యత్నించి విఫలుడై అది శివలింగమని తెలుసుకొని భీతిజెంది గ్రామ పెద్దలకు విన్నవించగా పెక్కురు దానిని తిలకించి దేవాలయ నిర్మాణమునకు పూనుకొనిరి.

ప్రభుత్వము వారు ఈ ప్రదేశమును పరిశీలింపచేసి ఆ ప్రాంతంలో పూర్వపు తెలుగు రాజుల కాలములో గల చరిత్ర సత్యములను బయల్పరచి సామాన్య ప్రజానీకము చేయలేని కార్యక్రమములకు పట్టి పూర్వపు చరిత్ర వాస్తవిక విషయములను వెల్లడి చేయగలరని యిందుకు ప్రభుత్వం వారు పూనుకొనగలరని నమ్ముచున్నాను.

ఎస్. పద్మనాభస్వామి,
విశాఖపట్నం.

బేయర్ సంస్థ కొత్త మేనేజింగ్ డైరెక్టరు

బొంబాయి, జూన్ 1: బేయర్ (ఇండియా) లిమిటెడ్ కొత్త మేనేజింగ్ డైరెక్టరుగా నేటినుండి శ్రీ డి. డబ్ల్యు. ఆర్. వాన్ డ్రిగాల్‌స్కీ నియమింపబడ్డారు.

గృహబలం

3-6-73 ఆదివారం

శ్రీ ప్రమాదీచ జ్యేష్ఠ శుద్ధ విదియ ఉదయం 5—40 తదియ తెల్లవారు జామున 3—5 కు, అర్ధ సాయంకాలం 5—55 కు, రంభాతృతీయ, వర్ష సూచన, ఈ రోజు వర్జ్య—దుర్ముహూర్తములు గమనించి ప్రయాణములు, నూతన వృత్తి స్వీకారము చేయవచ్చును.

మేషం: కుటుంబ సమస్యలను గూర్చి, శత్రు రోగ ఋణాలలో కొన్నింటిని గూర్చి ఆలోచిస్తారు. అయినా వృత్తి ఉద్యోగాలలో ఆర్థిక ప్రోత్సాహం, విలాస జీవనంసంభవం.

వృషభం: త్రిప్పట, శ్రమగల కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆరోగ్యం కొంత లోపిస్తుంది. వృత్తి ఉద్యోగాలలో ప్రయాస వున్నా ఆర్థికంగా గుప్త మార్గాల ప్రోత్సాహ సంభవం.

మిథునం: అనుకూలమయిన రోజు. విందులకు విలాసాలకు శుభ కార్యాలకు ధనవ్యయం చేసినా, వృత్తి వ్యాపారాలు లాభసాటిగా వుండటంవల్ల ధనలోపం రాదు. కుటుంబంలో సుఖ శాంతులు లభిస్తాయి.

కర్కాటకం: వ్యయ ప్రయాసలున్నా మీ కార్యక్రమాలు ఫలిస్తాయి. వృత్తి ఉద్యోగాలు శ్రమకంగా వున్నా ప్రోత్సాహం వుంటుంది. ప్రయాణాలుంటాయి.

సింహం: మీ పరిస్థితి గతంకంటె మెరుగుపడే సూచనలుంటాయి. వృత్తి ఉద్యోగాలు యోగదాయకంగా వుంటాయి. తీరని కోరికలతో, విలాసాలతో కాలం గడుపుతారు.

కన్య: బంధు మిత్రులతో, సాహిత్య కళారంగాలలో ఆసక్తితో, సుఖ శాంతులతో కాలం గడుపుతారు. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా వుంటాయి. ప్రయత్నాలు నెరవేరుతాయి.

తుల: బరువు బాధ్యతలు గల కార్యక్రమాలు కూడా ఒక దారికి వస్తాయి. విరోధమైదిన వ్యవహారాలు విజయవంతమయ్యే సూచనలు గోచరిస్తాయి. వృత్తి ఉద్యోగాలలో గతంలో ప్రతిష్టంభన తొలగిపోతుంది.

వృశ్చికం: కుటుంబ సంబంధమయిన సమస్యలు భారంగా వున్నా, ప్రయాణాలొంతరులు, వృత్తిలో ప్రయాస ఉన్నా గుప్త మార్గాల ధనాదాయం సంభవం.

ధనుస్సు: నీరసం, విశ్రాంతివంటి ఆరోగ్య బాధలుంటాయి. అయినా మీరు విందులు విలాసాలలో మునిగిపోతారు. తీరని కోరికలతో వ్యధచెందుతారు. వృత్తిలో బాధ్యత అధికం లాభం స్వల్పం.

మకరం: త్రిప్పట, శ్రమగల కార్యాలు చిరాకు కలిగిస్తాయి. వృత్తి ఉద్యోగాలలో ప్రత్యర్థుల పోటితో వుంటాయి. ప్రయాణ తొందరలుంటాయి. ప్రయత్నాలు కొన్ని నెరవేరుతాయి.

కుంభం: మీ కార్యాలు కొన్ని నెరవేరే సూచనలున్నాయి. వృత్తి ఉద్యోగాలలో పోటీ వున్నా ప్రోత్సాహం వుంటుంది. నూతన వస్తువులు కొంటారు. శుభ వార్తలు వింటారు.

మీనం: మీరు తలచిన పనులు బాధ్యతగలవయినా పలుకుబడివల్ల సాధ్యమవుతాయి. వృత్తి ఉద్యోగ రంగంలో పోటీ ఎక్కువగా వున్నా ప్రోత్సాహం సంభవం.

గూఢచారి కారిగిన్ — విలియమ్సన్, ఆర్చి గుడ్విన్



ఢిల్లీవద్ద ఘోర విమానప్రమాదంలో మోహన్ కుమార్ మంగళం మృతి

న్యూఢిల్లీ, జూన్ 1 :

నిన్న రాత్రి దక్షిణ ఢిల్లీలోని వసంతవిహార్ ప్రాంతంలో మద్రాసు నుంచి వస్తున్న ఇండియన్ ఎయిర్‌లైన్స్ బోయింగ్ 737 విమానం ఒకటి పతనమై కేంద్ర ఉక్కు, గనుల వ్యవహారాల మంత్రి శ్రీ ఎస్. మోహన్ కుమారమంగళం మరణించారు. ఆయనతోపాటు ఈ దుర్ఘటనలో మొత్తం 48 మంది ప్రయాణీకులు మరణించారు. చనిపోయిన వారిలో పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ గుర్నామ్ సింగ్, పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. బాలదండాయుధన్ [సి. పి. ఐ.] కార్మిక నాయకుడు, ఎ. ఐ. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ సతీష్ లూంబా కూడా ఉన్నారు. ఇదే విమానంలో ప్రయాణం చేసిన కేంద్ర ఇరిగేషన్ వ్యవహారాల డిప్యూటీమంత్రి శ్రీ బాలగోవిందవర్మ తీవ్రమైన గాయాలతో బ్రతికిబయటపడ్డారు.

దక్షిణ ఢిల్లీలోని వసంత్‌విహార్ ప్రాంతములో ఇంతటి ఘోర విమాన ప్రమాదం సంభవించడంగత 18 నెలల్లో ఇదిమూడవసారి.

ప్రయాణీకులు 58 మంది, సిబ్బంది సిబ్బందితో కలిపి మొత్తం 65 మందిలోను 17 గురు మాత్రమే మృత్యుముఖంనుంచి తప్పించుకో గలిగారు. ప్రమాదం నుండి బయట పడిన వారిలో కేంద్ర డిప్యూటీ మంత్రి శ్రీ బాలగోవిందవర్మ తమిళనాడుకు చెందిన లోక్‌సభ సభ్యురాలు శ్రీమతి వి జయలక్ష్మి, మళయాళీదిన పత్రిక 'మాతృభూమి' ఢిల్లీ విలేఖరి శ్రీ వి. కె. మాధవన్, విమానం కెప్టెన్ జి.పి. బి.నాయర్. , కో పైలెట్ శ్రీ బి. ఎన్. రెడ్డి ఉన్నారు.

దిండిగల్ ఉప ఎన్నిక సందర్భంగా శ్రీకుమారమంగళం ఇటీవల తమిళనాడు వెళ్ళి, మద్రాసులో కొంతకాలం విశ్రాంతి పొంది ఢిల్లీకి తిరిగివస్తుండగా మృత్యువు ఆయనను బలి గొన్నది.

ఇండో-పోలిష్ సంయుక్త కమిషన్ సమావేశంలో పాల్గొనడానికై శ్రీ కుమారమంగళం వచ్చే వారంపోలెండ్‌కు వెళ్ళవలసి ఉన్నది కూడా.

ఈ విమానం ప్రతిరోజువలెనే నిన్న కూడా మద్రాసు నుంచి సుమారు రాత్రి గం. 7.15 లకుబయల్దేరింది. ఇదిరాత్రి గం.9—50లకు పాలం విమానాశ్రయంలో దిగవలసి వుంది. అయితే, ఇక కొద్ది నిముషాలలో ఢిల్లీ విమానాశ్రయంలో దిగబోతుండగా విమానానికి, విమానాశ్రయానికి సంబంధాలు తెగిపోయాయని, విమానాశ్రయం అధికారులు చెప్పారు.

విమానంలో మంటలు బయలుదేరి ఒక అగ్నిగోళం వలె భూమిపై పడిపోయిందని వసంత విహార్‌కు చెందిన కొందరు ప్రత్యక్ష సాక్షులు చెప్పారు.

ఈ దుర్ఘటన జరిగిన దాదాపు రెండున్నర గంటలవరకు కేంద్ర మంత్రి శ్రీ కుమారమంగళంమృతినీ తెలియలేదు. అయితే, అప్పటికి ఆస్పత్రికి చేర్చబడిన వారిలో ఆయన లేక పోవడంతో ఆందోళన అధికమైంది.

ఆయనతో పాటు మద్రాసు నుండి ప్రయాణం చేసివచ్చిన మంత్రి శ్రీ బాలగోవిందవర్మను సఫ్దర్‌జంగ్ ఆస్పత్రిలో ప్రవేశపెట్టారు. విమాన శిథిలాలనుండి నిన్నరాత్రి 1—30 ల వరకు సజీవంగా వున్న ఏడుగురిని బయటకు తీశారు. వీరిలో ముగ్గురి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్లు తెలియవచ్చింది.

ఈ విమానంలో 58 మంది మాత్రమే ప్రయాణీకులు, ఏడుగురు వైమానికసిబ్బంది ఉన్నట్లు మద్రాసులోని ఇండియన్ ఎయిర్ లైన్స్ నుండి అందిన తొలివార్తలు తెలియజేశాయి.

ప్రమాదం జరిగిన చాలా సేపటివరకు ఈ దుస్సంఘటనలో ఎంతమంది చిక్కుకున్నదీ, ఎంతమంది బ్రతికి బయట పడిందీ తెలియలేదు.

గాయాలతో నలుగురిని ఆల్ ఇండియా మెడికల్ ఇన్‌స్టిట్యూట్‌కు తీసుకువచ్చినట్లు అక్కడ డ్యూటీలో వున్న ఒక మెడికల్ ఆఫీసరు తెలియజేశారు.

శ్రీ కుమారమంగళం ఢిల్లీకి వస్తూ ఉండడంవల్ల ఆయనకార్యదర్శి, విమానంలో వస్తున్న ప్రయాణీకుల బంధువులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ గుర్నామ్ సింగ్ బంధువులు విమానాశ్రయానికి వచ్చారు.

విమానం పూర్తిగా దగ్ధమైపోయిందని వసంతవిహార్ ప్రాంతాన్ని చూసివచ్చిన ఒక విలేఖరి తెలియజేశారు.

మద్రాసు కస్టమ్సు కలెక్టరు శ్రీమతి కౌసల్యానారాయణన్, కస్టమ్స్ ఇన్‌స్పెక్షన్ డైరెక్టర్ శ్రీ ఎం. సి. దాస్ విమానంలో ఉన్నారు.

కెప్టెన్ బి. ఎస్. రెడ్డిని శ్రీ జనార్దన్ అనే మరొకరిని అపస్మారక స్థితిలో ఆస్పత్రికి తీసుకువచ్చారు.

ఈ విమానం ప్రతిరోజు మధ్యాహ్నం ఢిల్లీ నుండి మద్రాసు వచ్చి, త్రివేండ్రం వెళుతుంది. అక్కడనుండి తిరిగివచ్చి సాయంత్రం గం. 6—40 లకు ఢిల్లీకి బయలుదేరి వెళ్తుంది. అయితే ఇది ఈరోజు రాత్రి గం. 7—35 లకు బయలుదేరింది.

ఈ ప్రమాదంలో సజీవంగా ఉన్నవారిని కంటోన్మెంటులోని వివిధ ఆస్పత్రులకు తరలించారు.

ప్రత్యక్షసాక్షి కథనం

శ్రీ భగవాన్ స్వరూప్ అనే ప్రత్యక్ష సాక్షి ఒకరు, యు. ఎన్. ఐ. విలేఖరితో మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన కొద్ది నిముషాలకే తాను ఆ ప్రాంతానికి చేరుకున్నాననీ, విమానం గగనమార్గంలో ఉండగానే అగ్నిజ్వాలలు చెలరేగి మరికొన్ని క్షణాలలోనే కిందపడి పోయిందని చెప్పారు. ప్రమాదంలో చిక్కుకున్నవారిని బయటకు లాగడంలో శ్రీ స్వరూప్‌కు కూడా గాయపడ్డారు.

లేనిది కావడం వల్ల అగ్నిమాపక యంత్రాలు ఇంకా మరికొంత ఆలస్యంగా వచ్చాయి.

గత 12 నెలల్లో ఢిల్లీలో జరిగిన విమాన ప్రమాదాలలో ఇది మూడవది. ఇండియన్ ఎయిర్‌లైన్ బోయింగ్ విమానాల సర్వీసు

ప్రారంభించిన తరువాత ఎప్పుడూ ప్రమాదం సంభవించ లేదు.

మొత్తం 14 అగ్నిమాపక యంత్రాలు రంగంలోకి దుమికాయి. పౌర విమానయాన, ఇండియన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన పలువురు ఉన్నతాధికారులు హుటాహుటిని వెళ్లారు. మొత్తం 17 అంబులెన్సులను తరలించారు. అనేకమంది డాక్టర్లు, నర్సులు కూడా వెళ్లారు. ప్రమాదం జరిగిన ప్రాంతం ఢిల్లీ విమానాశ్రయానికి సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో వుంది. ఆ ప్రాంత మంతా కొండరాళ్లతో నిండి ఉంటుంది.

విమానం మంటలలో క్రింద పడిపోతున్నప్పుడు దిక్కులు పిక్కటిల్లే అంతటి పెద్ద ధ్వని వచ్చింది. పతన మవుతున్న విమానం భాగాలు సుమారు 500 గజాల వరకు ప్రాంతం అంతటా చెల్లాచెదరుగా పడిపోయాయి. ప్రమాదస్థలం దగ్గర పల్లంగా కాలిపోయిఉన్న ఒక మృతదేహం ఎవరిదో అధికారులు నిన్నరాత్రి గుర్తించలేక పోయారు.

శ్రీ మాధవన్‌కుట్టి కథనం

విమానం భూమిమీద పడడానికి ముందు రెండు ముక్కలుగా చీలిపోయిందని మళయాళ పత్రిక ఢిల్లీ విలేఖరి శ్రీవి. కె. మాధవన్‌కుట్టి చెప్పారు.

ప్రయాణీకులలో ఆయన కూడా వున్నారు. ఆయన యింకా యిలా తెలియ చేశారు.

విమానం మీనంబాకం విమానాశ్రయం నుంచి ఆలస్యంగా బయల్దేరింది. ప్రయాణం అంతా ఎంతో ఆహ్లాదంగానే జరిగింది. ఎయిర్‌హోస్టెస్‌లు ముగ్గురు ఎంతో ఆదరించారు. విమానం ఢిల్లీ చేరుకోగానే విమానం పాలం విమానాశ్రయంలో దిగనున్నట్లు ప్రకటించారు. సీటు బెల్టులను బిగించుకోవలసిందిగా హెచ్చరించారు కూడా. తరువాత కొంతసేపటికి విమానంలోమంటలు బయల్దేరి పెద్ద ధ్వనితో క్రింద పడిపోయింది.''

విమానం పతనమవుతుండగా ఈ ప్రయాణీకులందరూ కిటికీల గుండా బయట పడిపోయారని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. మరణించిన వారిలో పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ గుర్నామ్‌సింగ్, ఎ.ఐ.టి.యు.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ సతీష్‌లూంబా కూడా వున్నారు. శ్రీ కుమారమంగళం దిండిగల్ ఉపఎన్నిక ప్రచారం కోసమై మే 15వ తేదీన ఢిల్లీలో బయల్దేరారు. ఎన్నిక పూర్తయిన తర్వాత 20వ తేదీన కొడైకెనాల్ వెళ్లారు. ఆయన జూన్ 6వ తేదీన పోలాండుకు బయల్దేరి వెళ్లవలసి వుంది.

విమానంలోని ప్రయాణీకుల వివరాలు

మద్రాసు నుండి బయలుదేరినప్పుడు విమానంలోని ప్రయాణీకులలో కొందరి పేర్లు యివి:

శ్రీ బాలగోవిందవర్మ, కె.కె. బన్వారి, వి.ఎస్. భటా, ఆర్. భారువా (ఎం.పి), సతీష్‌బాబు, టి.ఎం. మాకన్, సర్దార్ గురుదేవ్‌సింగ్ గ్రేవల్, జి. జగదీశన్, భీమ్‌సేన్ ప్రధాన్, కె. బాలదండాయుధమ్ (ఎం.పి), జి. నటరాజన్, బి.డి.పి. రావు, పి.డబ్ల్యు. చావ్, ఎం.సి. దాస్, కె.ఎస్. రామస్వామి, ఎల్.సి. రాజగోపాలన్, శ్రీమతి కౌసల్యా నారాయణ్, ఎన్.ఎస్. రామస్వామి, వి. జార్జిజాన్, ఆర్.కె. మెహ్రా, బి. లార్సన్, శ్రీమతి దేవకీ గోపీదాసు, మోహన్ కుమార మంగళం, ఎస్. రామమూర్తి, గరీబ్, కెంబెట్టి, వి. బాలకృష్ణన్, సుజాకీ, యుతేఫాక్, మాస్టర్ ఎ.ఎస్. అగర్వాల్, కె. సెల్వరాజు, హెచ్.ఎస్. వైబర్, బి.డి. ఆథల్యే, డాక్టరీ డి. కుమార్, జడే బురేజోర్, శ్రీమతి కె.ఎం. సాఠె, టి.వి. భట్టాచారీ, ఆర్.కె. కేజీవాలే, వి.ఎం. జనార్దనం, వి. మాధవన్ కుట్టి, ఎస్. సంపత్‌కుమార్, శ్రీమతి వి. జయలక్ష్మి (ఎం.పి) కె.కె. కిసెల్, ఆర్.కె. నాయర్, కె.ఎం. ఉన్నికృష్ణన్, ఎ.కె. దేవరాజన్, కె.ఆర్. రెడ్డి, కె.ఎం. రెడ్డి, ఎం.ఎస్. జగన్నాని, వాసీహెరానంద్, ఆర్.కె. ఖన్నా, ఎం.బి. స్టెర్లింగ్, శ్రీమతి స్టెర్లింగ్, కుమారి జె.ఎం. స్టెర్లింగ్, కుమారి ఎ.సి. స్టెర్లింగ్స్, కుమారి మెక్డొనాల్డ్, మాస్టర్ ఎ. స్టెర్లింగ్.

బ్రతికినవారి పేర్లు

విమానంలోని ప్రయాణీకులలో మొత్తం 17 మంది ప్రమాదంనుండి బ్రతికి బయట పడ్డారు. బ్రతికిన వారిలో విమానం చీఫ్ పైలెట్, కో పైలెట్ కూడా ఉన్నారు.

బ్రతికిన వారిపేర్లు ఇవి: కెప్టెన్ జి. పి. బి. నాయర్ (కమాండర్), కెప్టెన్ బి. ఎన్. రెడ్డి, (కోపైలెట్), శ్రీ బి.ఎల్. భేరా (ఎం.పి.) మాధవన్‌కుట్టి, శ్రీమతి జయలక్ష్మి (ఎం.పి.) మూ సుజాకీ, శ్రీ ఎం. బి. స్టెర్లింగ్, స్టెర్లింగ్, బ్రిగేడియర్ బి. డి. పి. రావు, శ్రీ బాలగోవిందవర్మ (ఉపమంత్రి), శ్రీ ఏకసాహ, శ్రీ ఆర్. ఆర్. ఖన్నా, శీలాశ్రేష్, శ్రీ భీమ్‌సేన్, జార్జి జాన్, శ్రీ ఎ. ఎ. సుకాన్, శ్రీ జనార్దన్.

జీవిత సంగ్రహం

న్యూఢిల్లీ, జూన్ 1 : శ్రీ సురేంద్ర మోహన్ కుమార మంగళం 1916 లో జన్మించారు. ఆయన తండ్రి శ్రీ పి. సుబ్బరాయన్ తమిళనాడు రాజకీయాలలో కొంత కాలం ప్రముఖ పాత్రనిర్వహించారు. శ్రీ సుబ్బరాయన్ కేంద్ర మంత్రిగాను, బొంబాయి గవర్నర్ గాను కూడా పనిచేశారు.

1916 లో జన్మించిన శ్రీ మోహన్ కుమార మంగళం కార్మికనాయకుడు గాను, న్యాయవాది గాను, జర్నలిస్టుగాను, రాజకీయ నాయకుడుగాను కూడా గొప్ప పేరు సంపాదించారు. ఆయన ఈటన్‌లోను, కేంబ్రిడ్జి లోను విద్యాభ్యాసం చేశారు. 1939 లో బారిస్టర్ పట్టా స్వీకరించారు. ఆ తర్వాత రెండు సంవత్సరాలకు మద్రాసు హైకోర్టులో న్యాయవాదిగా నమోదు అయినారు.

శ్రీ మోహన్ కుమార మంగళం స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ పాత్రవహించారు. బ్రిటిష్ ప్రభుత్వాన్ని కూలద్రోయుటానికి కుట్ర చేశారన్న ఆరోపణపై ఆయన కొంత కాలం జైలు శిక్ష ననుభవించారు.

1943—48 మధ్యకాలంలో శ్రీ మోహన కుమార మంగళం బొంబాయికి చెందిన వారపత్రిక పీపుల్స్ వార్ సంపాదకీయ బృందంలో సభ్యుడుగా పనిచేశారు. 1951 లో మద్రాసు హైకోర్టులో ప్రాక్టీసు చేశారు. అప్పట్లో ఆయన కమ్యూనిస్టు పార్టీలో ప్రముఖ సభ్యుడుగా ఉండేవారు. న్యాయవాదిగా ప్రాక్టీసు ప్రారంభించిన తర్వాత శ్రీ మోహన కుమార మంగళం ముఖ్యంగా కార్మిక శాసనాలపట్ల, కార్మిక సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపారు. కార్మికుల తరఫున అనేక కేసులలో ఆయన ఫీజు కూడా తీసుకోకుండా వాదించేవారు. 1966 వరకు ఆయన కమ్యూనిస్టు పార్టీలో సభ్యుడుగా ఉన్నారు.

1966 లో శ్రీ మోహన కుమార మంగళం మద్రాసు అడ్వొకేట్ జనరల్ పదవిని స్వీకరించారు. అయితే 1967 ఎన్నికలలో డి. ఎం. కె. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆపదవికి ఆయన రాజీనామా సమర్పించారు.

1971 లో లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలు జరిగిన అనంతరం శ్రీ మోహన కుమార మంగళం కేంద్రంలో మంత్రిగా నియమితులైనారు.

శ్రీ మోహన కుమార మంగళం కుటుంబ సభ్యులందరూ వివిధ రంగాలలో ప్రముఖులుగా పేరు గడించిన వారే. ఆయన తండ్రి శ్రీ సుబ్బరాయన్ మద్రాసు ముఖ్యమంత్రి గాను, కేంద్ర మంత్రిగాను కూడా పనిచేశారు. ఆయన సోదరుడు జనరల్ కుమార మంగళం భారత సైనిక దళాల ప్రధానాధికారిగా పనిచేశారు. ఆయన భార్య శ్రీమతి కల్యాణి కూడా తమిళనాడు రాజకీయాలలో ప్రముఖ పాత్ర వహించారు.

ఇంగ్లండులో విద్యాభ్యాసం చేస్తున్న రోజుల లోనే శ్రీ మోహన కుమార మంగళంకు రాజకీయాలలో ప్రవేశం ఉన్నది. ఆయన కొంత కాలం బ్రిటిష్ లేబర్ పార్టీలో సభ్యుడుగా ఉన్నారు. ఆ తర్వాత క్రమంగా ఆయన కమ్యూనిస్టు పార్టీవైపు ఆకర్షితులైనారు. స్పెయిన్‌లో అంతర్యుద్ధం జరుగుతున్న రోజులలో శ్రీ మోహన కుమార మంగళం, బ్రిటిష్ విద్యార్థి ప్రతినిధివర్గం సభ్యుడుగా స్పెయిన్‌లో పర్యటించారు.

కేంబ్రిడ్జి విద్యార్థి సంఘానికి ఒక సంవత్సరం పాటు ఆయన అధ్యక్షుడుగా పనిచేశారు. యూరప్‌లోని భారతీయ విద్యార్థి సంఘాల సమాఖ్యకు ఆయన మొట్టమొదటి కార్యదర్శి.

శ్రీ మోహన కుమార మంగళం సునిశితమైన వాదనా పటిమ, వాగ్ధాటిగల వారు. రాజ్యాంగ సవరణ చట్టాలపై గాని, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకంలోగాని, పార్లమెంటులో ప్రభుత్వవిధానాన్ని సమర్థిస్తూ ఆయన చేసిన ప్రసంగాలు, ఆయన న్యాయశాస్త్ర పాండిత్యానికి, ప్రతిభ గల భాషణకు తార్కాణాలు.

చైతన్యస్ఫూర్తి, సామర్థ్యం గల పరిపాలనా దక్షుడు

కుమారమంగళం మృతిపట్ల గవర్నర్ ప్రభృతుల సంతాపం

హైదరాబాద్, జూన్ 1: ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఖండూభాయ్‌దేశాయ్, మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, అసెంబ్లీ స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి, శాసన మండలి ఛైర్మన్ శ్రీ టి.రామస్వామి, ప్రాంతీయ కమిటీ ఛైర్మన్ శ్రీ కె. రాజమల్లు, ఇంకా అనేక మంది మాజీ మంత్రులు, ఇతర ప్రముఖ నాయకులు గతరాత్రి ఢిల్లీలో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో కేంద్రమంత్రి శ్రీ మోహన్‌కుమారమంగళం, ఇతరులు మరణించడంపట్ల దిగ్భ్రాంతి, విచారం వెలిబుచ్చారు. విమాన ప్రమాదంలో మృతిచెందిన వారిపట్ల గౌరవసూచకంగా హైదరాబాద్‌లోని ప్రభుత్వ భవనాలపై పతాకాలను అవనతం చేశారు.

శ్రీ కుమారమంగళం దేశ భక్తుల కుటుంబానికి చెందిన ఆదర్శవ్యక్తి అని, చైతన్యవంతమయిన జీవితం సాగిస్తూ ప్రగతి భావాలుకల వ్యక్తి అని గవర్నర్ తమ సంతాపంలో పేర్కొన్నారు.

పేద ప్రజల సముద్ధరణకై నిరంతరాయంగా కృషిచేశారని; కార్మిక తరగతి, బలహీనవర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చడానికి ఆయన పోరాటం సాగించారని శ్రీ ఖండూభాయ్‌దేశాయ్ అన్నారు. శ్రీ కుమార మంగళం ప్రముఖ న్యాయశాస్త్ర నిపుణులలో ధ్రువతార వంటి వారని, వ్యక్తిగా ఆయన తన కలుపుగోరు తనం, హృదయ విశాలతో అనేక మందిచే ఆకర్షింప బడ్డారని శ్రీ దేశాయ్ అన్నారు.

దేశానికి ఇంకా ఎంతో సేవ చేయవలసి వున్న తరుణంలో విలువయిన ఆయన జీవితం ఇలా హఠాత్తుగా ముగియడం మరీవిచారకరంగా వున్నదని, జాతి ఒక ఉత్తమ వ్యక్తిని కోల్పోయిందని గవర్నర్ అన్నారు.

శ్రీమతి కుమారమంగళంకు, కుటుంబంలోని ఇతర సభ్యులకు గవర్నర్ తమసానుభూతి అంద చేశారు. ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు కూడా ఆయన సానుభూతి, సంతాపం అందచేశారు.

శ్రీ పి. రంగారెడ్డి సంతాపం

కేంద్రమంత్రి అయిన కొద్ది కాలంలో తాను సమర్థవంతమైన పరిపాలనా దక్షుడిగా శ్రీ కుమార మంగళం నిరూపించుకున్నారు. ఆయన చైతన్య స్ఫూర్తి, ప్రగతిశీల భావాలుగల విశ్రాంతి ఎరుగని నాయకుడని, ఆయన మృతి దేశానికి తీరని లోటు అని స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి అన్నారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లా - గిద్దలూరులో ఉంటున్న శ్రీ రంగారెడ్డి ఈ విషాద సంఘటన మరీదారుణమైనదని, ఈ ప్రమాదంలో అగ్రశ్రేణి నాయకులు, అనేక మంది బహుముఖ ప్రజ్ఞావంతులు, ఎం. పి. లు మరణించడం దురదృష్టకరం అని శ్రీ రెడ్డి అన్నారు. మృతుల శోక సంతప్త కుటుంబ కుటుంబాలకు ఆయన తమ సానుభూతి తెలిపారు.

శ్రీ కుమార మంగళం మరణ వార్త నమ్మశక్యంగా లేదని శాసన మండలి ఛైర్మన్ శ్రీ టి. రామస్వామి అన్నారు. ఉక్కుశాఖ మంత్రిగా ఆయన సేవలు ఇంకా దేశానికి అవసరమైన సమయంలో ఆయన హఠాత్తుగా మరణించారని అన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన తమ తీవ్ర సంతాపం అంద చేశారు.

శ్రీ పి. వి. సంతాపం

మాజీముఖ్యమంత్రి, కాంగ్రెస్ శాసనసభా పార్టీ నాయకుడు శ్రీ పి. వి. నరసింహారావు పెక్కుమంది అమూల్య ప్రాణాలు కోల్పోయిన భయంకర దుర్ఘటనకు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సామర్థ్యం, నిజాయితీ, తాను నమ్మిన సిద్ధాంతాలపట్ల స్థిరాభిప్రాయం కలిగిన మూర్తీభవించిన వ్యక్తి శ్రీ మోహన్ కుమార మంగళం. ఆయన నిర్వహించే ప్రతిపనిలోను ఆయన వ్యక్తిత్వం విస్ఫూర్తిద్యోతకం అవుతుందని, దేశ భవిష్యత్తును తీర్చి దిద్దగల సేవలు ఇంకా ఆయన చేయవలసిన తరుణంలో ఆయన మృతి చెందడం దురదృష్టకరం అని శ్రీ పి. వి. అన్నారు.

''మొత్తం దేశ ప్రజలంతా ఆయన మృతికి కంటనీరు పెడుతున్నారు'' అని శ్రీ నరసింహారావు అన్నారు. ఆయన కుటుంబానికి, ఇతర మృతుల కుటుంబాలకు శ్రీ నరసింహారావు తమ సంతాపం అందచేశారు.

ఇంకా శ్రీ పి. నరసారెడ్డి, శ్రీ కె. విజయభాస్కరరెడ్డి, శ్రీ ఆర్. వారపరెడ్డి, శ్రీ ఎం. వి. కృష్ణారావు, పార్లమెంటు సభ్యులు శ్రీ ఎం. శ్రీనివాసరెడ్డి, శ్రీ రామగోపాలరెడ్డి సంతాపం తెలిపారు.

విమాన ప్రమాదంలో శ్రీమతి దేవకీ గోపీదాస్ మృతి

కేరళ రాజకీయరంగంలో ప్రముఖ మహిళామణి

కొట్టాయం జూన్ 1: గతరాత్రి ఢిల్లీ వద్ద జరిగిన విమాన ప్రమాదంలో మరణించిన అల్ప సంఖ్యాక భాషా వ్యవహారాల కమిషనర్ దేవకీ గోపీదాస్ కేరళ రాజకీయ రంగంలో ప్రముఖస్థానంలో గల మహిళామణి.

1962 నుండి 68 వరకు శ్రీమతి గోపీదాస్ రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యురాలుగా వున్నారు. 1971 లో ఆమె మైనారిటీ భాషా కమిషనర్ అయ్యారు. ఆమెకు ఏ గురు పిల్లలువున్నారు.

కేంద్ర కుటుంబ నియంత్రణ బోర్డు సంఘ జాతీయస్థాయి కమిటీలు, బోర్డులతో ఆమెకు సన్నిహిత సంబంధం వుండేది.

మహామనీషి: ప్రధాని ప్రభృతుల శ్రద్ధాంజలి

1 వ పేజీ తరువాయి

షియాన్ శ్రీ స్టెర్లింగ్ భార్య, ఇద్దరు కుమార్తెలు కూడా నిన్న విమాన ప్రమాదంలో దుర్మరణం చెందినవారిలో వున్నారు.

శ్రీ స్టెర్లింగ్, ఆయన కుమారుడు — ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు.

శ్రీ స్టెర్లింగ్ మద్రాసు ఫెర్టిలైజర్స్ సంస్థలో ఆపరేటింగ్ సూపరింటెండెంట్‌గా పని చేశారు. అమెరికాకు చెందిన అమోకో ఆయిల్ కంపెనీ తరపున మద్రాసులో పనిచేయడానికి ఆయన వచ్చారు.

స్వదేశానికి తిరిగి వెళుతున్న సమయంలో ఈ దుర్ఘటన సంభవించింది.

విమానం కూలిపోతున్న సమయంలో శ్రీ స్టెర్లింగ్ కుమారుడు శ్రీ స్టెర్లింగ్‌ను ఎమర్జెన్సీ మార్గంగుండా విమానం బయటకు త్రోసి, తాను కూడా సురక్షితంగా దూకినట్లు తెలుస్తున్నది.

క్షతగాత్రుల పరిస్థితి

విమాన ప్రమాదంలో గాయపడి, సఫ్దర్ జంగ్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పబడిన 11 మంది ప్రయాణీకులలో పదిమందికి 'ప్రమాద పరిస్థితి తొలగిపోయినట్లు డాక్టర్లు ప్రకటించారు.

ప్రయాణీకులలో ఒకరైన శ్రీ జార్జ్ పరిస్థితి విషమంగా వున్నదని, అయితే ఆయన పరిస్థితి మెరుగుపడే అవకాశం లేకపోలేదని వారు తెలియజేశారు.

సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో మొత్తం 12 మందిని చేర్చగా, వారిలో ఒకరైన బ్రిగేడియర్ బి. డి. పి. రావును మిలటరీ ఆసుపత్రికి తరలించారు.

ప్రమాద పరిస్థితి తొలగినట్లు డాక్టర్లు ప్రకటించిన 10 మంది ప్రయాణీకులలో శ్రీమతి గోవిందవర్మ కూడా వున్నారు.

ముగ్గురు ప్రయాణీకులకు మాత్రమే శరీరం కాలినదని తక్కినవారికి ఎముకలు విరిగాయని ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలియజేశారు.

పాలం విమానాశ్రయంలో కీలకయంత్రాలు పనిచేయని స్థితి

పాలం విమానాశ్రయంలోని రెండు కీలక యంత్రాలు — ''ఇన్‌స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్'' గాని, ''సర్వేలెన్స్ రాడార్'' గాని గురువారం రాత్రి ఈ విమానం కూలిపోయిన సమయంలో పనిచేయడం లేదని, విమానాశ్రయం అధికారులు చెప్పారు.

ఇన్‌స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్ ఏరియల్ ఒకటి మే 29 న తెగిపోయినందున, ఆయంత్రం నిరుపయోగమయింది. దాని విడిభాగాలు విదేశాలనుంచి తెప్పించవలసివుంది.

అదేవిధంగా ''సర్వేలెన్స్'' రాడార్ కూడా మే 24 న కేబుల్ తెగిపోయిన కారణంగా చెడిపోయింది. 160 కిలోమీటర్ల దూరం వరకు వున్న విమానాల చలనాన్ని రాడార్ గుర్తించ గలదు.

ఈ రెండు యంత్రాలు పనిచేయడం లేదని అన్ని విమానాల సంస్థలకు ఇదివరకే తెలియజేయడం జరిగింది.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ బోయింగ్ విమానం కూలిపోవడానికి, కొంచెం ముందుగా ఢిల్లీలో పెనుతుఫాను వాతావరణం హెచ్చరికను పంపినట్లు విమానాశ్రయం అధికారులు తెలియచేశారు.

ప్రత్యక్షసాక్షి కథనం

ఇండియన్ ఎయిర్‌లైన్స్‌బోయింగ్ విమాన ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వారిలో ఒకరైన ఎయిర్ లైన్స్ అధికారి శ్రీ వి. ఎస్. జనార్దన్ నేటి ఉదయం పత్రికల వారితో మాట్లాడుతూ తమ విమానం ఢిల్లీ విమానాశ్రయం సమీపంలో వుండగా విమానం దేనినో ఢీకొన్నదని, దాని ప్రభావం వల్ల విమానం విపరీతంగా వూగిసలాడినదని, కిటికీ అద్దాలు తుత్తునియ లయ్యాయని వెల్లడించారు. విరిగిపోయిన కిటికీలనుంచి బయటకుదూకడానికి ప్రయాణీకులు యత్నించినట్లుకూడా ఆయన చెప్పారు.

ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విమానం కెప్టెన్ నాయర్ పరిస్థితి మెరుగైనదని, ఆయనకు ప్రమాద పరిస్థితి తొలగిపోయినదని డాక్టర్లు చెప్పారు.

ఢిల్లీ విమానాశ్రయాన్ని సమీపిస్తున్న సమయంలో తమ విమానం గాలిదుమారంలో చిక్కుకున్నదని, ఆకస్మికంగా విమానం నేల కొరిగినదని అంతకుమించి ఏమి జరిగిందో తనకు తెలియదని కెప్టెన్ నాయర్ పత్రికల వారికి తెలియచేశారు.

ఎవరికీ ఇన్సూరెన్సు పాలసీ లేని స్థితి

గురువారంనాడు విమానం ఢిల్లీకి బయలుదేరడానికి పూర్వం, బోయింగ్ విమాన ప్రయాణీకులలో ఒక్కరు కూడా మద్రాసు విమానాశ్రయంలో ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోలేదని నేడు తెలియవచ్చింది.

గురువారం సాయంత్రం ఇదే బోయింగ్ విమానాన్ని ఢిల్లీ బయలుదేరడానికి పూర్వం మద్రాసు — త్రివేండ్రంల సర్వీసుకు వినియోగించడం జరిగింది. ఇంజనీరింగ్ కారణాలవల్ల, విమానాన్ని మద్రాసు వద్ద గంటసేపు నిలిపి వేశారు. గంట ఆలస్యంగా మాత్రమే త్రివేండ్రంకు విమానం బయలుదేరి వెళ్లిందని తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ సమస్యపై శ్రీ దీక్షిత్, చవన్‌లతో ప్రధాని చర్చలు

జూన్‌లోనే శ్రీమతి ఇందిరాగాంధి తన ప్రతిపాదనలు వెల్లడించే అవకాశం

న్యూఢిల్లీ, జూన్ 1 : ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఆంధ్రప్రదేశ్‌లోని ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై హోంమంత్రి శ్రీ దీక్షిత్ తోను, ఆర్థికమంత్రి శ్రీ చవన్‌తోను చర్చలు జరిపారు.

హోంశాఖ సహాయమంత్రి శ్రీ కె. సి. పంత్ హోంశాఖలోని ఉన్నతాధికారులు కూడా ఈ చర్చలకు హాజరైనారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం పూర్తిగా ప్రశాంత పరిస్థితులు ఏర్పడి ఉన్నందున, ఆ రాష్ట్ర భవిష్యత్తుపై వివిధ ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించవలసిన సమయం ఆసన్నం అయిందని ఈ వర్గాలలో కేంద్ర నాయకులు స్థూలంగా ఒక ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ సమస్య పరిష్కారానికి ప్రధాని తన ప్రతిపాదనలను వచ్చే నెలలో వెల్లడించగలరని తెలుస్తున్నది. ఈ లోపుగా ఆమె వివిధ నాయకులతో సన్నిహితంగా సంప్రదింపులు జరుపుతారు.

రాష్ట్రంలోని పరిస్థితిపై కేంద్ర మంత్రి శ్రీ రఘురామయ్య, ఫైనాన్స్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి సమర్పించిన నివేదికలను నిన్నటి సమావేశంలో ప్రధాని ప్రభృతులు పరిశీలించినట్లు తెలుస్తున్నది.

సమైక్యతా వాదులయిన రాష్ట్ర నాయకులు కూడా, తమ విభేదాలకు స్వస్తి చెప్పి సమస్యను శీఘ్రంగా పరిష్కరించవలసిన ఆవశ్యకతను గుర్తించినట్లు తెలుస్తున్నది. ఈ లక్ష్యంతోనే వీరు తమ కృషిని కొనసాగిస్తున్నారు.

ప్రతిష్టంభన పరిష్కారానికి కృషి జరుగుతున్న ప్రస్తుత తరుణంలో రాష్ట్ర నాయకత్వం కొరకు పోటీ ప్రారంభం అయితే సమస్య పరిష్కారానికి అనవసరంగా మరికొన్ని చిక్కులు, అవరోధాలు ఎదురవుతాయని కేంద్ర నాయకులు భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

నటరాజ్ విగ్రహాన్ని తిరిగి సంపాదించడానికి ఇండియా ప్రయత్నాలు

తమిళనాడు పోలీసు అధికారి వివరణ

మద్రాసు, జూన్ 1 : అమెరికాలో ప్రస్తుతం సంచలనాత్మకమైన కళా చిత్రాల అభిమాని వద్దగల — 10 లక్షల డాలర్ల విలువగల నటరాజ విగ్రహాన్ని తిరిగి సంపాదించేందుకు తమ పలుకుబడిని వినియోగించవలసిందిగా అంతర్జాతీయ పోలీసు దళానికి విజ్ఞప్తి చేయడం జరిగిందని పోలీసు 'ఇన్‌స్పెక్టర్ జనరల్' అంతర్జాతీయసంస్థ కార్యనిర్వాహక సభ్యుడు అయిన శ్రీ ఎఫ్. వి. అరుల్ నిన్న చెప్పారు.

పారిస్‌లో జరుగుతున్న అంతర్జాతీయ సంస్థ సమావేశానికి హాజరు కావడానికి శ్రీ అరుల్ రేపు బయలుదేరి వెళ్తున్నారు.

ఈ అపూర్వకళాఖండమైన నటరాజ విగ్రహాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి అమెరికా ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపేందుకు తమ ప్రభుత్వం కేంద్రాన్ని కోరగలదని ఆయన అన్నారు. కాని ఈ విగ్రహాన్ని తిరిగి ఇచ్చివేయడానికి అమెరికన్ యాజమానుడు కొన్ని షరతులు పెట్టాడని ఆయన అన్నారు. ఆయనంటి అందమైన విగ్రహాలు తిరిగి సంపాదించడంలో అమెరికా లోగడ రెండు సార్లు ఇండియాకు తోడ్పడింది.

హోమా ట్రాన్స్‌ఫార్మరు మరియు ఆటోమేటిక్ వోల్టేజ్ స్టెబిలైజరు

HOMA హోమా



ఆటోమేటిక్ వోల్టేజ్ స్టెబిలైజర్

హోమా ఇండస్ట్రీస్

Dattaram-HI-4

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు: మెసర్స్ బెల్లి సన్స్, 148, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

అస్సాం పునర్విభజనకు ప్రధాని విముఖత

న్యూఢిల్లీ, జూన్ 1 : అస్సాంలోని మైదాన ప్రాంతాలను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని కొన్ని రాజకీయ పక్షాలు చేస్తున్న ప్రతిపాదనను తానువ్యతిరేకిస్తున్నానని, యీ రాష్ట్రంలోని వివిధ తెగలమధ్య గల సాంస్కృతిక వైవిధ్యం సమైక్య రాష్ట్రంలోనే వర్ధిల్లగలదని తాను అభిప్రాయపడుతున్నందువల్ల అస్సాంను పునర్విభజించే ప్రసక్తి లేదని, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్నిక్కడ విస్పష్టంగా ప్రకటించారు.

అస్సాంలోని మైదాన ప్రాంత గిరిజన ప్రతినిధి బృందంతో ఆమె కొంతసేపు సంభాషణలు జరిపారు.

30 మంది ప్రతినిధులు గల యీ బృందం గిరిజనుల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రధానికి వినతి పత్రం సమర్పించారు.

విజయవాడలో జూన్ 5 న జై ఆంధ్ర ఫ్రంట్ సమావేశం

విశాఖపట్నం, జూన్ 1 : జై ఆంధ్ర ఫ్రంటు స్టీరింగ్ కమిటీ సమావేశం భవిష్యత్ కార్యక్రమం నిర్ణయించడానికి జూన్ 5 సాయంత్రం 5 గంటలకు విజయవాడ ఏలూరు రోడ్డులోని కార్యాలయంలో జరుగుతుందని జై ఆంధ్ర ఫ్రంటు అధ్యక్షుడు శ్రీ టి. విశ్వనాథం నేడు ఇక్కడ ప్రకటించారు.

శిక్షణ తరగతుల వాయిదా

విజయవాడ, జూన్ 1: ఎండలు ఎక్కువగా వున్నందున జై ఆంధ్ర ఫ్రంట్ ఆధ్వర్యాన జూన్ 2 నుండి జరుగవలసిన శిక్షణ తరగతులను వాయిదా వేసినట్లు ఫ్రంట్ కార్యదర్శి శ్రీ తుమ్మల చౌదరి ప్రకటించారు.

'రాజీనామా ఆలోచన లేదు'

త్రిపాఠీ స్పష్టీకరణ

లక్నో, జూన్ 1: యు. పి. ముఖ్యమంత్రి పదవికి తాను రాజీనామా చేయబోవడం లేదని శ్రీ కమలాపతి త్రిపాఠి నిన్న స్పష్టం చేశారు. నిన్నిక్కడ విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలన్న ఆలోచన లేదని, అసలు రాజీనామాకు కారణాలు కూడా లేవని స్పష్టం చేశారు.

ఇటీవల ఉత్తర ప్రదేశ్‌లో ప్రాంతీయ పోలీసు దళాల తిరుగుబాటు సందర్భంగా జరిగిన అల్లర్ల దృష్ట్యా ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తారా అని విలేఖరులు ప్రశ్నించారు. పోలీసుల వ్యవహారాన్ని అతి సమర్థవంతంగా ప్రభుత్వం పరిష్కరించ గలిగిందని శ్రీ త్రిపాఠి అన్నారు.

ప్రజాభిమాన

భోజనలో పెద్దపేరు

లక్జి మిత్ర ఇంగువ

ఆహారం రుచిలో

మొదటి పేరు

లాల్‌జీ గోధా అండ్ కో.,

సౌకార్ పేట. మద్రాసు-1.

RAE

జంట నగరాల జనాభా ఎంత?

హైదరాబాద్, జూన్ 1 : జనాభా లెక్కల ప్రకారం జంటనగరాలలో 18 లక్షల మేరకు జనాభా వున్నారు. కాని సివిల్ సప్లయిలశాఖ జారీచేసిన రేషన్ కార్డుల ప్రకారం జనాభా 32 లక్షలు.

మైసూరు అసెంబ్లీ నుండి ప్రతిపక్షాల వాకౌట్

బెంగుళూరు, జూన్ 1 : మైసూరు భూసంస్కరణల (సవరణ) బిల్లును ఆమోదించినందుకు నిరసనగా నిన్న మైసూరు శాసనసభనుండి సి. పి. ఐ., ఆర్. పి. ఐ., సోషలిస్టు పార్టీకి చెందిన ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు. భూములను కేవలం తమ వినియోగం కొరకు అట్టిపెట్టుకొనే హక్కును ధర్మాదాయ, దేవాదాయ సంస్థలకు కల్పిస్తూ ఈ సవరణ చేశారు.

సభ్యులు బయటకు వెళ్తూ నల్లని వస్త్రాలు వూపారు.

వనస్పతి ధర హెచ్చింపు

న్యూఢిల్లీ, జూన్ 1 : దేశవ్యాప్తంగా అన్ని మండలాలలోను వనస్పతి రేటును కిలోకు 75 పైసల వరకును పెంచడానికి కేంద్రం అనుమతి ఇచ్చింది. నేటి నుండి కొత్త ధర అమలులోనికి వస్తుంది.

వనస్పతి తయారు చేయడానికి ఉపయోగించే నూనె ధరలు బాగా పెరిగిపోయినందున ధర పెంచవలసి వచ్చిందని కేంద్ర ప్రభుత్వం ప్రకటనలో తెలియజేసింది.

స్వర్గీయ సంజీవయ్య తల్లి మరణం

హైదరాబాద్, జూన్ 1 : కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్గీయ డి. సంజీవయ్య తల్లి శ్రీమతి మునెక్కమ్మ (95) నేటి ఉదయం ఆమె స్వగ్రామమైన పెద్దపాడులో మృతిచెందారు. ఆమె కొద్దికాలంపాటు అస్వస్థులుగా వున్నారు.

మొదటి బహుమతి రు.1,00,000

ఒక్కొక్క సిరీస్‌కు

రు. 9,00,000 విలువగల

4842 నగదు బహుమతులు

3684 కన్సొలేషన్ బహుమతులు



మీ అదృష్టానికి రహదారి

మైసూరు స్టేట్ లాటరీ

డ్రా తేదీ 10-6-73

53వ డ్రా (3 సిరీస్)

సోల్ సెల్లింగ్ ఏజెంట్లు: మైసూర్ సేల్స్ ఇంటర్నేషనల్ లిడ్.

లాటరీ డివిజన్, 36. కన్నింగ్‌హామ్ రోడ్డు, బెంగుళూరు-52. ఫోన్ 26713

బ్రాంచీలు: బొంబాయి, మద్రాస్, న్యూ ఢిల్లీ

కావలెను

ఉద్యోగం	ఉద్యోగాల సంఖ్య రిజర్వేషన్లు	జీతం స్కేలు అలవెన్సులు
1. సూపరింటెండెంట్ ఫర్ ప్రొడక్షన్ కంట్రోల్ డిపార్టుమెంటు.	1 ఉద్యోగం	రు. 1150 50—1500 డి.ఎ రు. 180 — హెచ్. ఆర్. ఎ. రు. 100—
2. అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఫర్ ప్రొడక్షన్ డిపార్టుమెంట్.	3 ఉద్యోగాలు	రు. 750—40—1150 50—1350. డి.ఎ., రు. 180, హెచ్. ఆర్. ఎ., రు 75 —
3. అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఫర్ ప్రొడక్షన్ ప్లానింగ్ అండ్ కంట్రోల్ డిపార్టుమెంట్	1 ఉద్యోగం	రు. 750—40—1150—50—1350. డి. ఎ., రు. 180 — హెచ్. ఆర్. ఎ., రు. 75 —
4. సెక్యూరిటీ ఆఫీసరు	1 ఉద్యోగం	రు. 750—40—1150—50—1350— డి.ఎ., రు. 180 — హెచ్ ఆర్. ఎ., రు. 75 —
5. స్టోర్ ఆఫీసర్.	1 ఉద్యోగం	రు. 550—30—790—40—950— డి.ఎ., 180 — హెచ్. ఆర్. ఎ., 55—
6. అక్కౌంట్స్ ఆఫీసరు (కాస్టింగ్)	2 ఉద్యోగాలు	రు. 550—30—790—40—950— డి.ఎ., రు. 180 — హెచ్. ఆర్. ఎ., రు. 55 —
7. చీఫ్ సూపర్వైజర్ ఫర్ క్వాలిటి కంట్రోల్ డిపార్టుమెంట్	2 ఉద్యోగాలు షె.కు 1 షె.జా. 1	రు. 550—30—790—40—950—డి. ఎ. రు. 180 — హెచ్. ఆర్. ఎ., రు. 55 —
8. సూపర్వైజర్ ఫర్ వెండర్ డెవలప్మెంట్ డిపార్టు—	1 ఉద్యోగం	రు. 400—25—550—30—700—డి.ఎ., రు. 180 —, హెచ్. ఆర్. ఎ., రు. 40 —
9. సూపర్వైజర్ ఫర్ మెథడ్స్ డిపార్టుమెంట్	1 ఉద్యోగం	రు. 400—25—550—30—700—డి.ఎ., రు. 180— హెచ్. ఆర్. ఎ., రు. 40 —
10. సూపర్వైజర్ ఫర్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటు.	1 ఉద్యోగం	రు. 400—25—550—30—700— డి.ఎ., రు. 180— హెచ్. ఆర్. ఎ., రు. 40 —

అర్హతలు మరియు అనుభవం :

1. ఉద్యోగం 1 : బి.ఇ. (మెకానికల్/ఎలెక్ట్రికల్/ఎలెక్ట్రానిక్స్) అయి ప్రసిద్ధిచెందిన ఇంజినీరింగ్ పరిశ్రమ ప్రొడక్షన్ ప్లానింగ్ కంట్రోలు డిపార్టుమెంట్లో బాధ్యతగల ఉద్యోగాలలో కనీసం 8 సం.రాల అనుభవం కలిగివుండాలి. ముఖ్యంగా ప్లానింగ్, ప్రొడక్షన్ శాఖల మధ్య సమన్వయం సాధించడంలో మంచి అనుభవం వుండాలి.

2. ఉద్యోగం 2: బి.ఇ. (మెకానికల్) అయి అయిదేళ్ళ అనుభవం కలిగివుండాలి. ఇంజినీరింగ్ పరిశ్రమలో ప్రెసిషన్ మెషిన్ల వర్కింగ్ విషయంలోను అసోసియేటెడ్ మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్లోను విశేష పరిజ్ఞానం వుండాలి. మెట్రోలాజికల్ ఇన్స్ట్రుమెంటు గేజీలో తనిఖీ విధానాలతోను, ప్రయోగంతోనూ పరిచయం కలిగివుండవలెను. టూల్స్, జిగ్స్ ఫిక్చర్స్ కటింగ్ తెలిసివుండవలెను. కార్మికులచే పనిచేయించడంలో మంచి అనుభవంవుండవలెను.

3. ఉద్యోగం 3: మెకానికల్/ఎలెక్ట్రికల్/ఎలెక్ట్రానిక్స్ ఇంజినీరింగ్లలో గ్రాడ్యుయేట్లై ఒక ఇంజినీరింగ్ పరిశ్రమ ప్లానింగ్ డిపార్టుమెంట్లో కనీసం 5 సంవత్సరాల అనుభవం కలిగివుండవలెను. ప్రొడక్షన్ ప్లానులు తయారుచెయ్యడానికి, సంబంధించిన విధులతోను, ప్రొడక్షన్ యాక్టివిటీస్ ప్రాసెసింగ్తోను పరిచయం కలిగివుండాలి. పెర్ట్, సి పి ఎం/మరియు లాబ్ టెక్నిక్లు తప్పక తెలిసి వుండాలి.

4. ఉద్యోగం 4: ఒక రికగ్నైజుడు యూనివర్సిటి గ్రాడ్యుయేట్లై వుండాలి. భారీ పారిశ్రామిక సంస్థలలో గాని, సాయుధ బలాలలోగాని, పారిశ్రామిక భద్రత, ఇంటెలిజెన్స్ విభాగాల్లో, ఫైర్ డిపార్టుమెంట్లలో 10 సంవత్సరాల అనుభవం కలిగివుండాలి. మాజీ సైనిక సిబ్బందిలో మేజరు హోదాకు తక్కువ వారు, లోగడ అసిస్టెంట్ సెక్యూరిటి ఆఫీసర్ ఉద్యోగానికి దరఖాస్తు చేసినవారు దరఖాస్తు చెయ్యనక్కరలేదు.

5. ఉద్యోగం 5 : గ్రాడ్యుయేట్లై — ముఖ్యంగా ఇంజినీరింగ్లో గ్రాడుయేట్లై భారీ ఇంజినీరింగ్ పరిశ్రమసంస్థ స్టోర్స్ డిపార్టుమెంటులో మెటీరియల్ మేనేజిమెంట్ ఇన్వెంటరీ కంట్రోలు వంటి వాటిలో కనీసం 8 సం.రాల అనుభవం కలిగివుండాలి. సూపర్వైజరీ హోదాలో కనీసం 3 సం. రాలు పనిచేసివుండాలి. దిగుమతి, వాణిజ్య కంట్రోలు ప్రొసీజర్లు, కస్టమ్స్ ఫార్మాలిటీస్ వగైరా క్షుణ్ణంగా తెలిసివుండాలి. మెటీరియల్ మేనేజిమెంట్కు సంబంధించిన ఆధునిక టెక్నిక్లు తెలిసివుండాలి.

6. ఉద్యోగం 6: రికగ్నైజుడు యూనివర్సిటి గ్రాడుయేట్లై వుండాలి. ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అండ్ వర్క్స్ అక్కౌంటెంట్ ఆఫ్ ఇండియా లేక ఇంగ్లండ్ల —అసోసియేట్ మెంబరై వుండాలి. ఒక పెద్ద మాన్యుఫేక్చరింగ్, ఇండస్ట్రియల్ సంస్థలో కాస్ట్ అక్కౌంట్స్ డిపార్టుమెంటులో బాధ్యతగల పరిధిలో కనీసం 5 సం.రాల అనుభవం వుండాలి. డిపార్టుమెంటల్ బడ్జెట్లు సహా బడ్జెట్లు తయారుచేయుట, ఆపరేషనల్ స్టేటిమెంట్స్, కాస్ట్ కంట్రోల్ రిపోర్టులు తయారుచేయుట. వేరియన్స్లు గురించి మేనేజిమెంట్కు తెలియజేయుట తెలిసి ఉండవలెను.

7. ఉద్యోగం 7: ఎలెక్ట్రానిక్స్ టెలి కమ్యూనికేషన్ ఇంజినీరింగ్లో గ్రాడ్యుయేట్లై వుండవలెను. ప్రభుత్వ లేదా ఆధునిక లైట్ ఇంజినీరింగ్ పరిశ్రమలో ఎలెక్ట్రానిక్స్ ఉత్పత్తుల ప్రొడక్షన్, ఇన్స్పెక్షన్లలో రెండు సం. రాల అనుభవం కలిగివుండాలి. ప్రెసిషన్ ఎలెక్ట్రానిక్/ఎలెక్ట్రికల్ మెజరింగ్ఇన్స్ట్రుమెంట్స్, మెయింటినెన్సు, సర్వీసింగ్ ఎలెక్ట్రానిక్స్ సర్క్యూట్ల డిజైన్ డెవలప్మెంట్లు తెలిసివుండడం అభిలషణీయం.

8. ఉద్యోగం 8: ముఖ్యంగా మెకానికల్ ఇంజినీరింగ్లో గ్రాడ్యుయేట్లై వుండాలి. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్స్కు కనీసం 2 సం.రాలు ఇతర గ్రాడ్యుయేట్లకు 4 సం.రాలు లైట్ ఇంజినీరింగ్ పరిశ్రమలో — కాస్టింగ్స్, ఫోర్జింగ్స్లో సెమీ ఫినిష్డ్ కాంపొనెంట్స్, వెండర్స్ లొకేటింగ్ల ఎవాల్యుయేటింగ్లవంటి సబ్కాంట్రాక్టింగ్ పనులలో అనుభవం వుండాలి. స్ట్రాటజి ప్రొసీజర్లు, ఫాలో అండ్ యాక్షన్ తీసుకోవడం క్షుణ్ణంగా తెలిసి వుండాలి.

9. ఉద్యోగం 9 : ఎలెక్ట్రానిక్స్/టెలికమ్యూనికేషన్ ఇంజినీరింగ్లో బి. ఇ., ఎల్. సి. అయివుండాలి. పేరుపొందిన ఎలెక్ట్రానిక్ ఇంజినీరింగ్ సంస్థలో ఎలెక్ట్రానిక్ ఎక్విప్మెంట్ ఉత్పత్తి రంగంలో డిగ్రీ హోల్డరులైతే 2 సం.రాలు, డిప్లొమా హోల్డరులైతే 4 సం. రాలు అనుభవం కలిగి వుండాలి. వేర్వేరు రకాల సెమి కండక్టర్లు ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్స్ వగైరా ఉపయోగించే కంట్రోల్ ఎక్విప్మెంట్స్ ప్రాసెస్ తెలిసివుండాలి.

10. ఉద్యోగం 10: బి.ఇ., మెకానికల్/ఎల్.ఎం.ఇ. అయివుండాలి. ఒక ఇంజినీరింగ్ పరిశ్రమ ఇండస్ట్రియల్ డిపార్టుమెంట్లో డిగ్రీహోల్డరులకు 2సం.రాలు, డిప్లొమా హోల్డరులకు 4 సం.రాలు అనుభవంవుండాలి. సింథటిక్ డేటా డెవలపు చెయ్యగలిగి వుండాలి. ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్లో తాజా టెక్నిక్లు, తెలిసివుండాలి. ఇ. డి. పి. పరిజ్ఞానం అభిలషణీయం.

వయస్సు: వరుసనెంబర్లు 1 నుంచి 7 వరకు ఉద్యోగాలకు 45 సం.రాలు మించరాదు. వరుస నెం. 8 నుంచి 10 వరకు 40సం. మించరాదు. (షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతుల అభ్యర్థులకు 5 సం. రాల మేరకు మాజీ సైనిక సిబ్బందికి కంపెనీ రూల్సు ప్రకారం సడలించబడును.)

గమనిక: 1 వరుస నెంబర్లలోని 6, 5, 8 ఉద్యోగాలు షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతుల అభ్యర్థులకు వరుసగా రిజర్వుచేయబడి, తద్విధంగా ప్రకటించబడినవి. అయితే లగిన షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డ్ జాతుల అభ్యర్థులు లభించని పక్షంలో ఈ ఉద్యోగాలు అన్రిజర్వుడుగానే భావించబడగలవు. తగు షెడ్యూల్డు కులాల, జాతుల అభ్యర్థులు లభించనిపక్షంలో ఇతర అభ్యర్థులు ఆలోచించబడగలరు. 2 జీతం, డియర్నెస్ అలవెన్సు, హౌసురెంట్ అలవెన్సులుగాక ఈ ఉద్యోగాలకు ఇతర ఫ్రింజి బెనిఫిట్లు కూడా వున్నవి 3 అసాధారణ అర్హతా ప్రమాణాలుకల అభ్యర్థులకు హెచ్చు ప్రారంభ జీతం ఇవ్వడం విషయం ఆలోచించగలబడగలదు. 4 ప్రభుత్వ శాఖలు/ ప్రభుత్వ రంగంలోని సంస్థలలో పని చేస్తున్నవారు డిపార్టుమెంటు ద్వారానే దరఖాస్తు చెయ్యాలి. 5 అసాధారణమైన అర్హతలుకల అభ్యర్థులవిషయంలో అనుభవం సడలించబడగలదు. 6 షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతుల అభ్యర్థులకు కంపెనీరూల్సు ప్రకారం అనుభవం సడలించబడవచ్చు. 7 ఇంటర్వ్యూకు పిలిపించబడిన అభ్యర్థులకు రైల్వే/ట్రాన్సుపోర్టు క్యాష్రసీదు చూపిస్తే అతితక్కువ దారిలో రాకపోకల చార్జీ ఇవ్వబడును. 8 సెలెక్షన్ గురించి ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

దరఖాస్తులో: 1 పూర్తి పేరు, 2 తండ్రిపేరు, 3 చిరునామా ఏ ప్రస్తుతం, బి పెర్మనెంట్, 4 పుట్టినతేదీ,చోటు, 5 విద్యార్హతలు, 6 ట్రెయినింగ్, 7 అనుభవం, 8 ప్రస్తుత హోదా, 9 తీసుకొంటున్న జీతం, దఖలాగా చివరి పేస్లిప్, 10 కోరుతున్న జీతం 11 షెడ్యూల్డు కులం/షెడ్యూల్డు జాతి లేదా మాజీ సైనిక సిబ్బంది వగైరాల వివరం, యిటీవలి పాస్పోర్టు సైజు ఫోటోగ్రాఫ్, గెజిటెడ్ ఆఫీసరుచే ధ్రువీకరింపబడిన యోగ్యతాపత్రాల నకళ్ళు. వరుస నెం. 1 వ ఉద్యోగానికి రు. 10— 2 నుంచి 4 ఉద్యోగాలకు రు. 7—50కు, వరుస నెం 5 నుంచి 10 ఉద్యోగాలకు రు. 6— లకు షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు జాతులకు (వరుసగా రు. 2—50, 3—00, రు.1—50 లకు క్రాస్చేసిన పోస్టల్ ఆర్డరుతో యీ ప్రకటన పడిన 10 రోజులలోపుగా క్రింది చిరునామాకు అందజేయవలెను.

Bharat Dynamics Ltd.
(A Government of India Enterprise)
Chandrayangutta Lines Hyderabad-500005

ధర్మపురి ఎలెక్ట్రిసిటి సిస్టమ్స్
తమిళనాడు ఎలెక్ట్రిసిటీ బోర్డు, ధర్మపురి
హెచ్చరిక

తమిళనాడు ఎలెక్ట్రిసిటి బోర్డుకు రావలసియున్న డబ్బు వసూలుచేయు పనికి ఉపయోగించుటకుగాను జి. అండ్ ఎం, షూలగిరి (టి. ఎన్. ఇ. బి.) సెక్షను సూపర్వైజరుకు ఇవ్వబడియున్న వాడబడని రసీదు ఫారములు నెం. 2737 నుంచి 2800 కలిగియున్న పర్మనెంట్ రసీదు పుస్తకము 12—5—1973 తేదీ నుంచి కనుబడుటలేదు.

ఈ రసీదు ఎం. లు, 2737 నుంచి 2800, రద్దుచేయబడినవి గ పరిగణించబడుచున్నవి. గనుక టి. ఎన్. ఇ. బి. కి ఇవ్వవలసియున్న ఏ మొత్తమును గాని ఈ తెల్పిన నంబరు రసీదుల పరముగ చెల్లించవద్దని ప్రజలకు ఇందుమూలముగ హెచ్చరిక చేయుడమైనది. ఈ హెచ్చరిక చేసిన మీదట కూడా సదరు రసీదుల మీద ఏ చెల్లుబడిగాని చేయబడినచో అట్టి చెల్లుబడులకు తమిళనాడు ఎలెక్ట్రిసిటి బోర్డు, ధర్మపురి ఎలెక్ట్రిసిటి సిస్టమ్ జవాబుదారి కాజాలదు.

ప్రజలను, సదరు రసీదులు చూచిన యెడల, వారు ఆ విషయమును షూలగిరి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్కు గాని, సెక్షన్ ఆఫీసరుకు, షూలగిరికిగాని అసిస్టెంట్ ఇంజినీర్, జి. అండ్ ఎం. హొసూరుకుగాని తెలియబరచవలసినదిగా కోరడమైనది.

ధర్మపురి,
22—5—73.

సూపరింటెండింగ్ ఇంజనీర్,
ధర్మపురి ఎలెక్ట్రిసిటి సిస్టమ్స్,
ధర్మపురి.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు
పేపరు సప్లయికి టెండరు నోటీసు

పేపరు సప్లయికి దిగువ సంతకం చేసిన వారి ఆఫీసుకు 5—6—1973 తేదీ మధ్యాహ్నం 3 గంటల లోపుగాగాని, యింకా అంతకు ముందు గాని చేరునట్లు పంపవలసినదిగా సీలువేసిన టెండర్లు ఆహ్వానించబడుతున్నవి. అవి అదేరోజున సాయంత్రం 4—00 గంటలకు హాజరైన టెండరుదారుల లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును. గడువు తేదీకి పిమ్మట అందిన టెండర్లు అంగీకరించబడవు. పోస్టులో జరిగే ఆలస్యాలు పరిగణించబడవు.

సీలువేసిన కవరుపై ''పేపరు సప్లయికి టెండరు'' అని వ్రాయవలెను. టెండరు విలువలో 1% ఎర్నెస్టు మనీ క్రింది పేరు ఆక్సౌంట్స్ ఎక్స్పెండిచర్, ఆఫీసు ఆఫ్ది సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ ఖమ్మం పేర స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్ ఖమ్మంపై డిమాండు డ్రాఫ్టు తీసుకుని పంపవలెను. డిమాండు డ్రాఫ్టు నెంబరు తేదీ సీలువేయబడిన కవరుపై వ్రాయవలెను. టెండర్లు పెట్టదలచిన వారు రు. 5—15 పై. ఏవ్ అక్కౌంటెంట్ ఎక్స్పెండిచర్ ఆపరేషన్, ఖమ్మం పేర టెండరు స్పెసిఫికేషన్ ఛీదుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ఖమ్మం మీద డిమాండు డ్రాఫ్టు తీసుకుని లేదా మనియార్డరు ద్వారా లేదా దిగువ సంతకం చేసిన వారి ఆఫీసు కౌంటర్ వద్ద రొక్కం చెల్లించి లిఖితపూర్వకంగా దిగువ సంతకందారుకు టెండరు స్పెసిఫికేషన్ల కోసం దరఖాస్తు చెయ్యవలెను. టెండరు స్పెసిఫికేషన్లు 4—6—1973 మధ్యాహ్నం 3—00 గంటల వరకు మాత్రమే విక్రయించబడును.

ప్రతి టెండరు దారు నిర్ణీత ఫారంలో తగు అధికారిచే 1972—73 అస్సెస్మెంటు సంవత్సరానికి జారీచెయ్యబడిన ఇన్కంటాక్సు, సేల్సుటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్లను సర్టిఫైడ్ కాపీలను జతపరచవలెను. ఒకపూర్తి సైజు శాంపిల్ షీటు కాగితం, ప్రతిరకానికి ప్రతి దానిపైన టెండరుదారు సంతకం పూర్తి చిరునామా వ్రాసి టెండరుతో పాటు పంపవలెను.

ఏ టెండరునైనా లేక అన్ని టెండర్లను పాక్షికంగాగాని పూర్తిగాగాని ఏ కారణాలూ తెలుపకనే తిరస్కరించే అధికారం దిగువ సంతకందారుకు కలదు.

బి. వి. దీక్షిత్,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
ఆపరేషన్ సర్కిల్, ఖమ్మం. 507 001

తంతి : operation
ఫోన్: ఆఫీసు 666 రెసి 415

ప్రకటన
శ్రీకాకుళం మ్యునిసిపాలిటి
(వాహనముల రేట్లు)

కౌన్సిలు వారి తీర్మానము నెం. 12/385 తే. 29—11—72ది ప్రకారము 1965 ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము సెక్షను 103 ప్రకింద వాహనములపై పన్ను తే. 1—4—73వ నుండి శ్రీకాకుళం మునిసిపాలిటీలో ఈ క్రింద వివరింపబడిన విధముగా సంవత్సర పద్ధతిపై విధింపబడును. సదరు పన్ను విధింపుపై ఈ ప్రచురణ గావింపబడిన 30 దినములలోగా సెక్షను 81(2) ప్రకారము ఆక్షేపణలు ఈ క్రింది కార్య నిర్వాహణాధ్యక్షునికి అందజేయవలయును. తరువాత వచ్చినవి విచారించబడవు.

వ.నెం.	పన్ను విధించుటకు నిర్ణయింపబడిన వాహనములు.	ప్రస్తుతపు పన్ను సం.నకు	తే. 1—4—73ది నుండి పన్నువిధింపు రేటు.
1.	స్ప్రింగులతో నాలుగు చక్రముల వాహనములు లేక యితర పరికరములతో స్ప్రింగు మాదిరి పని చేసే ఒకటి లేక ఎక్కువ జంతువులు లాగు ప్రతి ఒక దానికి.	రు. 30—	ప్రైవేటు రు.30 టాక్సీ రు. 50
2.	స్ప్రింగులతో రెండు చక్రముల వాహనము లేక యితర పరికరములతో స్ప్రింగు మాదిరి పనిచేసే ఒకటి లేక ఎక్కువ జంతువులు లాగు ప్రతి ఒక దానికి.	రు. 10—	ప్రైవేటు రు.10 టాక్సీ రు. 15
3.	ప్రతి ఒక సైకిల్ రిక్షా,	రు. 12—	టాక్సీ రు. 25
4.	ప్రతి ఒక బైసికిలు	రు. 4 —	టాక్సీ రు. 8
5.	స్ప్రింగులతో యితర వాహనములు లేక యితర పరికరములతో స్ప్రింగు మాదిరి పనిచేసేది.	రు. 6—	ప్రైవేటు రు.6 టాక్సీ రు. 8—

[సం] ఎం. గోవిందరాజు,
కమిషనరు అండ్ స్పెషల్ ఆఫీసర్.

బీహార్ ముఖ్యమంత్రి ఉద్వాసనకు అసమ్మతి వర్గీయుల తీవ్రయత్నాలు
రాష్ట్ర నాయకత్వం మార్పునకై ప్రధానికి త్వరలో విజ్ఞప్తి

పాట్నా, జూన్ 1: బీహార్లో పునర్వ్యవస్థీకరింపబడిన శ్రీ కేదార్పాండే మంత్రివర్గంలోకి గత సోమవారం ఉద్వాసనచెప్పిన మంత్రులలో కొందరిని చేర్చుకున్నా అసమ్మతి వర్గీయులు మాత్రం రాజ్యాంగ విరుద్ధ చర్యలకు ముఖ్యమంత్రి శ్రీ పాండేకు ఉద్వాసన చెప్పే ప్రయత్నాలను మాత్రం విరమించ లేదు.

ఈ అసమ్మతివర్గీయులు మొన్న ఇక్కడ రెండుసార్లు సమావేశమయ్యారు. ఈ సమావేశాలకు కొందరు మంత్రులు కూడా హాజరయ్యారు.

పార్టీ నాయకత్వంలో మార్పును కోరుతూ అధిష్టానవర్గానికి సమర్పించనున్న మెమొరాండంపై ఇంతవరకు 65 మంది శాసనసభ్యులు చేసినట్లు శాసనసభ్యుడు శ్రీ వీరేంద్రకుమార్ పాండే తెలిపారు. ఒకటి, రెండు రోజులలో ఈ సంతకాల సంఖ్య 140కి పెరగవచ్చు. రాష్ట్రంలో 180 మంది కాంగ్రెస్ శాసన సభ్యులున్నారు.

ముఖ్యమంత్రి తన కొత్త మంత్రివర్గంలోకి లోగడ ఉద్వాసన చెప్పిన దాదాపు అందరు మంత్రులను తిరిగి చేర్చుకున్నందున ఆయన శాసన సభాపార్టీ నాయకునిగా కొనసాగడం నైతికంగా సమర్థనీయం కాదని శ్రీ వీరేంద్రకుమార్ పాండే తెలిపారు.

ముఖ్యమంత్రిపై అవినీతి ఆరోపణలు కూడా గల ఈ మెమొరాండంను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి నివేదించగలమని, అధిష్టానవర్గం రాష్ట్ర నాయకత్వాన్ని మార్చకుంటే తీవ్రపరిణామాలు తలెత్త గలవని ఆయన అన్నారు.

6గురు బీహార్ కాంగ్రెస్ ఎం. ఎల్. ఎలు అసమ్మతివర్గంలో చేరిక

పాట్నా, జూన్ 1: మొన్న రాష్ట్ర మంత్రి వర్గంనుండి ఉద్వాసన చెప్పబడిన 6 గురు బీహార్ కాంగ్రెస్ శాసనసభ్యులు నిన్న పార్టీ లోని అసమ్మతి వర్గంలో చేరారు. పార్టీ నాయకత్వంనుండి శ్రీ కేదార్పాండేను తొలగించడానికి సమైక్య కృషి చేయడానికి వారు పని చేశారు. ఈవర్గం నిన్న ఉదయం సమావేశమైనది.

ముఖ్యమంత్రి శ్రీ కేదార్ పాండే పార్టీ ప్రతిష్టకు, పరిపాలనా సమర్థతకు కళంకం తెచ్చారని ఒక అసమ్మతి వర్గీయుడు శ్రీ వందని జా అన్నారు.

యు. పి. మంత్రివర్గంలో మార్పు ఉండవట

లక్నో, జూన్ 1: ఉత్తర ప్రదేశ్ మంత్రివర్గంలో ప్రస్తుతానికి ఏట్టి మార్పులకు అవకాశం లేదని ముఖ్యమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి సూచించినట్లు తెలుస్తున్నది.

పి. ఎ. సి. దళాల తిరుగుబాటు, రాష్ట్రములో తదితర పరిణామాల గురించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితోను, ఇతర కేంద్ర నాయకులతోను ఒకటి, రెండు రోజులలో చర్చలు జరుపనున్న శ్రీ త్రిపాఠి మొన్న మంత్రివర్గ సభ్యులతో ఇష్టాగోష్టి చర్చల పిమ్మట విలేఖరులతో మాట్లాడుతూ మంత్రివర్గాన్ని మార్చే ఉద్దేశం లేదని, అయితే పాలనా వ్యవస్థలోనే పెద్ద మార్పులు చేయదలచినానని చెప్పారు.

శ్రీ గీతా ఫైనాన్స్ కార్పొరేషన్
(రిజిష్టర్డు) జమ్మలమడుగు
17 వ ''డ్రా'' ఫలితములు

నెం. 885 (సుంకు శంకరయ్యగుప్త అండ్ బదర్సు— తాడిపత్రి) రు. 750—నెం. 1004 (శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి బి.సి.ఎస్.ఆర్. హరి, జమ్మలమడుగు) రు. 500 —నెం. 759 (షేక్ మహమ్మద్ ఖాశింసాహెబ్, నంద్యాల) రు. 400 —

కె. తిరుమల కొండయ్య,
జమ్మలమడుగు, డాక్టర్ ఎం.పి. మునిరెడ్డి
26.5.73. మేనేజింగ్ పార్ట్నర్స్.

ఎం. ఎస్. రామయ్య కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్, బెంగుళూరు-54.
అడ్మిషన్లు

బి. ఇ. డిగ్రీ (పది సెమిస్టర్ల)కు దారితీయగల బి. ఇ., మొదటి సెమిస్టర్లో అడ్మిషన్కు పీజిక్సు, కెమిస్ట్రీ లెక్కలు ఆప్షనల్ సబ్జెక్టులుగాను, భాషలలో ఒకటిగా ఇంగ్లీషుతోను పియూనివర్సిటీ పరీక్ష గాని, బెంగుళూరు యూనివర్సిటిచే గుర్తించ బడిన తత్సమానమైన పరీక్ష పెట్టబడ్డమైన సంస్థ నుంచయినా గాని ప్యాసైన అభ్యర్థులనుంచి స్వీకరించబడును.

దిగువ సంతకం చేసినవారి ఆఫీసుహోదా పేర రు. 15 — మనియార్డరుద్వారాగాని, పోస్టల్ ఆర్డరుద్వారాగాని చెల్లిస్తే, ప్రాస్పెక్టసు అడ్మిషన్ ఫారాలు పోస్టుద్వారా పంపబడును.

కాలేజీ కాంపస్లో హాస్టలు వసతి కలదు. దరఖాస్తులు స్వీకరించడానికి తుది తేదీ 15—6—1973.

ప్రిన్సిపాల్.

మహారాష్ట్రలో దుర్భిక్ష ప్రాంతాలలో రైతుల ఆందోళన
మార్క్సిస్టుపార్టీ పిలుపు

బొంబాయి, జూన్ 1: మహారాష్ట్రలో దుర్భర దుర్భిక్ష పరిస్థితులను రూపుమాపి, అన్నార్తులైన ప్రజల ఆకలిమంటలు చల్లార్చడానికి జూన్ 15 లోగా రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోడంలో విఫలమైతే, క్షామ పీడితులయిన రైతులంతా శాసనోల్లంఘన జరుపుతూ, అరెస్టులకు కూడా వెనుదీయకుండా ఆందోళన జరపాలని మార్క్సిస్టుపార్టీ రాష్ట్ర కమిటీ సెక్రటేరియట్ పిలుపు నిచ్చింది. వర్షాలు రానున్న ఈ సమయంలో, క్షామనివారణ కార్యక్రమాలనిలిచిపోతే కరువు ప్రాంతాలలో మూక ఉమ్మడి ఆకలిచావులు సంభవిస్తాయని వేతనాలు లేక, ఆహార కొరత వలన ప్రజలు మలమల మాడిపోతారని కార్యదర్శి శ్రీ కొల్హాట్కర్ అన్నారు.

పేద రైతులవద్ద విత్తనాలు గాని, వ్యవసాయ పనిముట్లుగాని లేవని, ఇందువేత, క్షామ పరిస్థితులు ఇకపైన కూడా కొనసాగ గలవని ఆయన అన్నారు.

ఈ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే జూన్ 15 పిమ్మట పోరాటం ప్రారంభించడానికి మార్క్సిస్టుపార్టీ శాఖలన్నీ సంసిద్ధంగా వుండాలని సెక్రటేరియట్ ఆదేశించింది.

'మిస్ ఆసియా'గా బొంబాయి యువతి

మనీలా, జూన్ 1: నిన్న ఇక్కడ జరిగిన అందాల పోటీలో భారత దేశానికి చెందిన 'తారా అనీ ఫొన్సెకా' 1973 'మిస్ ఆసియా'గా ఎన్నికైంది. ఆమెకు 20 వేల పేసోలు (సుమారు 2,800 అమెరికన్ డాలర్లు), మరొక 1000 ఆస్ట్రేలియన్ డాలర్లు నగదు బహుమతి లభిస్తాయి.

మనీలా లోని రైజల్ స్మారక భవనంలో జరిగిన ఈ ఉత్సవానికి సుమారు పదివేల మంది హాజరయ్యారు. ఈ పోటీలో ఇజ్రేల్కు చెందిన నెహామా ఫాన్కు ద్వితీయ స్థానం, ఇండోనేసియాకు చెందిన విల్లీహొలాటి పొందోరోకు తృతీయ స్థానం, దక్షిణ కొరియాకు చెందిన చుంగ్కున్ఉక్కు చతుర్థ స్థానం, ఆస్ట్రేలియాకు చెందిన డెబోరాకు పంచమ స్థానం లభించాయి.

తారాఅనీఫొన్సెకా బొంబాయిలోని ఒక అడ్వర్టయిజింగ్ సంస్థలో పనిచేస్తున్నది.

ఈతకై వెళ్లిన ముగ్గురు అన్నదమ్ముల మృతి

భోపాల్, జూన్ 1: నగరశివార్లలోని భోపాల్ సరస్సులో నిన్న సాయంత్రం ముగ్గురు అన్నదమ్ములు ఈతకొట్టడానికి వెళ్ళి మునిగి పోయారు.

ముగ్గురిలో ఒకడు మునిగి పోతూండగా అతనిని రక్షించడానికి వెళ్ళిన ఇద్దరు కూడా మునిగి పోయారు.

దాల్మియా సిమెంట్ (భారత్) లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు : దాల్మియాపురం

కంపెనీ రాబోయే వార్షిక జనరల్ సమావేశంలో రిటైరింగ్ ఆడిటర్లు మెసర్స్ వి. శంకర్ అయ్యర్ అండ్ కో స్థానే మెసర్స్ ఎస్. ఎస్. కొఠారీ అండ్ కో చార్టర్డ్ అక్కౌంటెంట్స్ 12, భగత్సింగ్ మార్గ్, న్యూఢిల్లీ వారిని కంపెనీ ఆడిటర్లుగా నియమించాలని సూచిస్తూ తాము ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు ఇద్దరు సభ్యులనుంచి కంపెనీకి అందిన స్పెషల్ నోటీసు.

రాబోయే కంపెనీ వార్షిక జనరల్ సమావేశంలో మెంబర్ల పరిశీలనకు యీ క్రింది తీర్మానాన్ని తాము ప్రవేశపెట్టదలచినామని ఇద్దరు సభ్యులనుంచి 22—5—1973 తేదీగల ఒక స్పెషల్ నోటీసు కంపెనీకి 23—5—1973 తేదీన అందినట్లు మెంబరందరికీ యిందుమూలంగా తెలుపడమైనది.

''కంపెనీ సభ్యులు తరువాతి వార్షిక జనరల్ సమావేశం జరిగేవరకు రిటైరింగ్ ఆడిటర్లు మెసర్స్ వి. శంకర్ అయ్యర్ అండ్ కో, చార్టర్డ్ అకౌంటెంట్స్ స్థానే మెసర్స్ ఎస్.ఎస్. కొఠారి అండ్ కో., చార్టర్డ్ అక్కౌంటెంట్స్, 12, భగత్సింగ్ మార్గ్, న్యూఢిల్లీవారిని రు. 15,000/— ప్రతిఫలం, ట్రావెలింగ్, ఇతర ఖర్చులపైన కంపెనీ అక్కౌంట్సు తమ ఆఫీసర్లచేతను, ఉద్యోగుల చేతను ఆడిట్ చేయించడం నిమిత్తం యిందుమూలంగా నియమించినట్లు తీర్మానించడమైనది.''

పై తీర్మానాన్ని గురించి మీకు యిందుమూలంగా నోటీసు యివ్వడమైనది. రాబోయే వార్షిక జనరల్ సమావేశం 25—6—1973 తేదీ ఉదయం 11.00 గంటలకు దాల్మియాపురం (తిరుచినాపల్లి జిల్లా, తమిళనాడు) ఆడిటోరియంలో జరగడానికి నిర్ణయమైనది. ఈ విషయంకూడా చర్చించబడుతుంది. రిటైరింగ్ ఆడిటర్లకు మెంబర్ల నుంచి అందిన నోటీసు సంగతి తెలియ చేయబడింది.

న్యూఢిల్లీ, (ఎస్. ఎస్. మిట్టల్)
28—5—73. సెక్రటరీ.

ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక చదవండి

సంగ్రహ ప్రకటనలు

ఏజంట్లు కావలెను

మాతివాసీలు, దుప్పట్లకు కమీషన్ పద్ధతిపై ఏజెంట్లు కావలెను. ఇంగ్లీషులో వ్రాయండి.
MUTHUKUMAR TEXTILES, Bavani (Tamil Nadu)

ప్రకటన

ఇంటి పేరు మార్పు

అయినహోళి గోపాల కృష్ణమాచార్యులు—సన్ ఆఫ్ ఏ. అప్పలాచార్యులు, వయస్సు 31 సం. ఎస్ వి. ఇ. ఎస్ తెలుగు ఆర్ట్స్ కాలేజీ, విద్యానగర్, హైదరాబాద్లో లెక్చరర్గా పనిచేస్తూ 1—9—625,8 విద్యానగర్, హైదరాబాద్ సిటి, హైదరాబాద్ తాలూకా, హైదరాబాద్ జిల్లాలో నివసిస్తున్న నేను యిప్పుడున్న నాపేరును నాదత్తతను పురస్కరించుకుని 11—5—1973 తేదీ గల నెం. 481 జి.ఒ.ఎం.ఎస్. (హోం పోలీస్ ఏ శాఖవారు జారీచేసినది) ప్రకారం చలం చర్ల గోపాలకృష్ణమాచార్యులు సన్ ఆఫ్ రంగాచార్యులుగా మార్చు కొనదలచినానని యిందుమూలముగా ప్రజలకు తెలియ జేస్తున్నాను.

ఆగ్నేయ రైల్వే
డెలివరీ యివ్వబడని, క్లెయిం చెయ్యబడని కన్సైన్మెంట్ల వేలం

మూడు/ఆరుమాసాలుగా రైల్వే అధీనంలో పడివున్న బుక్ చెయ్యబడిన, బుక్ చెయ్యబడని కన్సైన్మెంట్ల వాటికివ్వవలసిన జరూయిలనన్నిటిని చెల్లించి, ఈతేదీ నుండి 15 రోజులలోపుగా రైల్వే ఆవరణనుంచి గొనిపోబడని పక్షంలో అవి విజయనగరంస్టేషన్ ఆవరణలో 28—6—73 తేదీని బహిరంగ వేలంద్వారా విక్రయించబడును. అమ్మకం అవసరమైతే మరుసటి వర్కింగ్ రోజున కూడా కొనసాగించబడును.

అమ్మబడే వస్తువుల వివరాలు గుడ్స్ సూపర్వైజర్/స్టేషన్ మాస్టరులనుంచి పొందవచ్చును. కన్సైన్మెంట్లు విజయనగరం గుడ్స్షెడ్ వద్ద వేలానికి ముందు రోజు ఉదయం 8—00 గంటలకు, 18 00 గంటలకు మధ్య చూడవచ్చును. ఏకన్సైన్మెంట్లనైనా ఏదుట్టరలోనైనా ఏకారణమూ తెలుపకనే ఏనోటీసు యివ్వకనే ఉపసంహరించుకునే అధికారం రైల్వేకు కలదు.

డివిజనల్ కమ్మర్షియల్ సూపరింటెండెంట్/ వాల్తేరు.

విశాఖపట్టణం పోర్టు ట్రస్టు
టెండరు నోటీసు

''రు. 84037 — అంచనా వేయబడిన ఖర్చుపై తాటిచెట్లపాలెం వద్ద పోర్టు హవుసింగ్ కాలనీకి క్లబ్ కమ్ థియేటర్ నిర్మాణం'' పనికి అనుభవం కల కంట్రాక్టరుల నుంచి నిర్ణీత ఫారంలో సీలువేయబడిన టెండర్లు ఆహ్వానించబడుతున్నవి. చీఫ్ ఇంజనీర్, విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ వారిచే 18—6—1973 తేదీ మధ్యాహ్నం 3.00 గంటలవరకు స్వీకరించబడును. టెండర్లు మధ్యాహ్నం 3—05 గంటలకు పిమ్మట అదేరోజున హాజరుకాగోరిన టెండరుదారుల సమక్షంలో తెరువబడును.

2. టెండరు ఫారాలు, స్పెసిఫికేషన్లు పొందడానికి టెండరు ఫారాల సెట్టు 1 కి రు 10— (పది రూపాయలుమాత్రం) రొక్కం ఫైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అక్కౌంట్స్ ఆఫీసరు విశాఖపట్నం పోర్టు ట్రస్టు (రెవెన్యూ ఎర్నింగ్ సెక్షన్) కు ఆఫీసు పనిచేసే ఏరోజున అయినా చెల్లించవలెను. ఫైనాన్షియల్ అడ్వైజర్ అండ్ చీఫ్ అక్కౌంట్స్ ఆఫీసరునుంచి తీసుకున్న నగదు రసీదును టెండరు ఫారాలు నగైరాలకోసం చీఫ్ ఇంజనీర్, విశాఖపట్నం పోర్టు ట్రస్టుకు పంపే దరఖాస్తుకు జతపరచవలెను. దరఖాస్తు ఫారంలో (1) ఏపనికోసం సొమ్ము డిపాజిట్ చెయ్యబడినది, (2) టెండరు పంపదలచిన కంట్రాక్టరుపేరు, (3) అతని చిరునామా స్పష్టంగా వ్రాయవలెను.

3. టెండరు ఫారాల ఖరీదు మనియార్డరు ద్వారా పంపితే, మనియార్డరు కూపనులో ఏపనికి టెండరుఫారాలు కావలసినదీ స్పష్టంగా వ్రాయవలెను. వివరాలు స్పష్టంగా వ్రాయకపోతే టెండరు ఫారాలు జారీకాకపోవచ్చు. దీనికి పోర్టుట్రస్టు బాధ్యత వహింపజాలదు.

4. టెండర్లు పెట్టదలచినవారు రు. 85,000 — లకు తక్కువ ఖర్చుకానటువంటి పనులు గత మూడేళ్ళలోను చేసివున్న దాఖలాలు సమకూర్చవలెను. ఈవివరాలు టెండరు ఫారాలకోసం పంపే దరఖాస్తులోనే తెలుపవలెను. అలా చెయ్యకపోతే టెండరు ఫారాలు జారీకావు. చెల్లించిన సొమ్ము వాపసు యివ్వబడదు.

5. పై విషయాలు అలా వుండగా ఏ పార్టీకైనా ఏకారణమూ తెలుపకనే టెండరు ఫారాలను జారీచేయకుండా వుండే అధికారం చీఫ్ ఇంజినీరుకు కలదు.

చీఫ్ ఇంజనీర్,

ఎడ్యుకేషనల్

ప్రైవేటుగా మెట్రిక్, హెచ్. ఎస్. సి, ఇంటర్మీడియేట్, బి. ఏ., బి. కాం. ఎం. ఏ. ఎం.కాం. ప్యాసు కండి. విద్యా వివరాలతో 1 రూ. స్టాంపులు పంపండి.
GEMINI TUTORIALS, HUBLI-21.

పుస్తకములు

''అమునాతన కుటీరపరిశ్రమలు'' తెలుగు పుస్తకము. అనేక లాభదాయకమైన 'కుటీర పరిశ్రమల' వివరములు. వ్రాసినారు. దీపికలవారలుండి ప్రతినెల వేలకు వేలు సంపాదించుచున్నారు. దీనియందు 224 పుటలు గలవు. వెల రు. 10. చేతిపనుల 464 పుటల వెల రు. 16. తపాలాఖర్చు 3.00.
Cottage Industry (NP-21) P.B. No. 1262 Anguri Bagh Market, Delhi-6.

వైద్యము

ఉబ్బసము — మూర్ఛలకు బదులిక.

ఉబ్బసము — యిస్నోఫిలియ మూర్ఛ హిస్టీరియా, ఫిట్సు, కడుపు నొప్పులు, పరిణామ శూల, రక్తపోటు, చర్మవ్యాధులకు బదులికా చికిత్సకు.

2—6—73 తెనాలి రాఘవ క్లినిక్ టి. బి. రోడ్డుకు రావలెను.

డా. ఎ. నరసింహారావు, నెల్లూరు—2.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు
టెండరు ఎక్స్టెన్షన్ నోటీసు

ఆంధ్రప్రభ (విజయవాడ ఎడిషన్)లో 19—5—1973, 21—5—73 (బెంగుళూరుఎడిషన్) ప్రచురించబడి స్పెసిఫికేషన్ నెం. డిం/ఎం 1/73—74 మరియు డిం/ఎం/2/73—74ం సందర్భంగా టెండరు స్పెసిఫికేషన్ల అమ్మకానికి తుది తేదీ 4.6.1973 వరకు టెండర్లు స్వీకరించడానికి తుది తేదీ 5.6.1973కు పొడిగించబడ్డాయి. ఒరిజనల్ టెండరు నోటీసుకు సంబంధించిన ఇతర షరతులలో మార్పు లేదు.

కె ఆదిశేషారెడ్డి,
మదనపల్లె, డివిజనల్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్ నెం: 194 (ఆపరేషన్) మదనపల్లె

ఆఫీస్ ఆఫ్ ది డిస్ట్రిక్టు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ (జనరల్) అనంతపూర్
టెండరు నోటీసు

అనంతపురం జిల్లాలోని గవర్నమెంటు హాస్టళ్ళకు పాత్రలు (Utensils) సప్లయికి 15.6.1973 మధ్యాహ్నం 2.00 గంటల వరకు సీలువేయబడిన టెండర్లు ఆహ్వానించబడుతున్నవి. టెండరు డిపాజిట్ క్రింది డిస్ట్రిక్టు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ (జనరల్) అనంతపూర్ పేర రు. 1,000 — లకు చలానా గాని బ్యాంకు డ్రాఫ్టు గాని పంపవలెను. సీలువేయబడిన టెండర్లు దిగువ సంతకందారుచే గాని, ఆయన నామినీచే గాని ఆదే రోజు సాయంత్రం 4.00 గంటలకు తెరువబడును. టెండరు ఫారం, టెండరు షరతులు ఇతర వివరాలు డిస్ట్రిక్టు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ (జనరల్) అనంతపూర్ వారి నుంచి ఆఫీసు పనిచేసే ఏరోజున అయినా రు. 2.00 చెల్లించి పొందవచ్చును.

వి. సూర్యనారాయణ,
డిస్ట్రిక్టు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, (జనరల్)
అనంతపూర్.

అమ్మకపు నోటీసు

కర్నూలు ఫారెస్టు డివిజను (ఆం.ప్ర.) లో 73—74 వ సంవత్సరమునకు తుం. యమ్.పి. (చిల్లర అడవి ఫలసాయము) మరియు తంగేడు చెక్క 1973—75 వ సంవత్సరమునకు కౌలు అమ్మకము 22—6—'73 తేదీ శుక్రవారము ఉదయము 11 గం.నుండి జిల్లా అటవీశాఖాధికారి ఆఫీసు బి/ఇ—9, బి. క్యాంపు, కర్నూలు (ఆం.ప్ర.) లో వేలము వేయబడును. వేలములో పాల్గొనదలచువారు నిర్ణీత ఫారములోవున్న సాల్వెన్సీ సర్టిఫికెట్తో వచ్చి పాల్గొనవచ్చును. యితర వివరములు కావలసినవారు ఆఫీసు పనివేయు వేళలలో జిల్లా అటవీ శాఖాధికారిని సంప్రతింపవచ్చును.

(సం) ఎస్. ఎ. రెడ్డి,
జిల్లా అటవీశాఖాధికారి, కర్నూలు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

డిపార్టుమెంట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రెయినింగ్
(క్రాఫ్ట్స్‌మెన్ ట్రెయినింగ్ స్కీమ్)

ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్స్‌లో అడ్మిషన్లు

రాష్ట్రంలోని ఈ క్రింది ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్లలో దిగువ వివరించబడిన ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ వృత్తులలో 1973 ఆగస్టునుంచి ప్రారంభం కాగల సెషన్సులో అడ్మిషన్‌కు దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి.

ఇంజనీరింగ్ ట్రేడ్స్
(2 సం. రాల కోర్సులు)

1. డ్రాఫ్ట్స్‌మెన్ (సివిల్)
2. డ్రాఫ్ట్స్‌మెన్ (మెకానికల్)
3. ఫిట్టర్.
4. ఎలెక్ట్రీషియన్.
5. ఎలెక్ట్రో ప్లేటర్.
6. మెషినిస్టు (కాంపోజిట్).
7. టర్నర్.
8. వైర్మెన్.
9. మెకానిక్ (రేడియో అండ్ టెలివిజన్).
10. మెకానిక్ (ఇన్‌స్ట్రుమెంట్).
11. ఎలెక్ట్రానిక్స్.
12. మెషినిస్టు (గ్రైండర్).

ఒక సంవత్సరం కోర్సులు

13. మిల్‌రైట్.
14. మెకానిక్ (రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్).
15. మెకానిక్ (మోటార్).
16. మెకానిక్ (ట్రాక్టర్)
17. మెకానిక్ (డీసెల్).
18. వెల్డర్ (గ్యాస్ అండ్ ఎలెక్ట్రిక్).
19. మౌల్డర్.
20. ప్లంబర్.
21. షీట్ మెటల్ వర్కర్.
22. బ్లాక్‌స్మిత్.
23. కార్పెంటర్.

నాన్ ఇంజనీరింగ్ కోర్సులు

24. కంపోజిటర్ (హాండ్).
25. లెటర్ ప్రెస్ మెషిన్‌మాన్ (ప్లేట్ అండ్ సిలిండర్).
26. బుక్ బైండర్.
27. కటింగ్ అండ్ టైలరింగ్.
28. స్టెనోగ్రఫీ (ఇంగ్లీషు), (ఫుల్‌టైము అండ్ పార్టుటైము)
29. కేన్ విల్లో అండ్ బాంబూ వర్క్స్.
30. హాండ్ వీవింగ్ ఆఫ్ ఉలెన్ ఫాబ్రిక్సు.
31. హాండ్ వీవింగ్ ఆఫ్ ఫ్యాన్సీ ఫర్నిషింగ్ ఫాబ్రిక్సు.
32. మాన్యుఫ్యాక్చర్ ఆఫ్ ఫుట్‌వేర్ అండ్ అదర్ లెదర్ గుడ్సు.

ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్లు.	ట్రెయినింగ్ యిచ్చే వృత్తుల సీరియల్ నెంబరు.
1. హైదరాబాద్ (మల్లేపల్లి)	5, 10, 11, 14, 15, 16, 17, 18, 19, 21, 22, , 23, 24, 25, 26, 27, 28, 29, 30, 31.
2. హైదరాబాద్. (పాతబస్తీ)	15, 16, 18, 19, 20, 21, 23, 27, 29, 32.
3. సికిందరాబాద్.	9, 12, 13, 18, 28.
4. వరంగల్	9, 15, 16, 18, 19, 21, 22, 23.
5 నిజామాబాద్	15, 16, 18, 22, 23, 27,
6. పెద్దపల్లి	9, 15, 16, 18, 23.
7. కొత్తగూడెం	16, 18, 19, 20.
8. [illegible]	9, 16, 18, 23.
9. సంగారెడ్డి	9, 16, 18, 23.
10. మహబూబ్‌నగర్	9, 15, 16, 18.
11. భోన్‌గిర	18 మాత్రమే.
12. మంచిర్యాల	16, 18, 23, 27.
13. బొబ్బిలి	2, 3, 4, 6, 7, 8, 9, 18.
14. విశాఖపట్టణం.	2, 3, 4, 6, 7, 8, 11, 12, 13, 14, 16, 18, 20, 21, 22, 23, 24, 25.
15. ఏలూరు.	3, 4, 7, 8, 9, 15, 18, 19, 21.
16. తెనాలి.	2, 3, 4, 7, 9, 15, 16, 18, 19,
17. కాకినాడ.	1, 3, 4, 6, 7, 8, 9, 10, 15, 18, 21, 23, 27.
18. విజయవాడ.	1, 2, 3, 4, 6, 7, 8, 9, 15, 16, 17, 18, 27.
19. డోన్.	3, 4, 6, 7, 8, 9, 15, 18, 23.
20. అనంతపూర్.	2, 3, 4, 6, 7, 8, 15, 16, 18.
21. శ్రీశైలం.	3, 6, 7, 15, 16, 18.
22 నెల్లూరు.	1, 3, 4, 6, 7, 15, 16, 18.
23. వెంకటగిరి.	2, 3, 6, 7, 8, 18.
24 చిత్తూరు.	3, 4, 6, 7, 8, 9, 15, 16, 18, 21.
25. కడప.	4, 6, 7, 15, 16, 18.

కోర్సుల కాలపరిమితి :
వరుస నెం. 1 నుంచి 12 వరకుగల కోర్సుల కాలపరిమితి రెండు సంవత్సరాలు. ఇతర కోర్సులు ఒక సం. రం.

అర్హతలు :
వరుస నెంబర్లు 3,6,7,8,12,15 నుంచి 23, మరియు 25 నుంచి 27, 29 నుంచి 32 వరకు గల వృత్తులలో ట్రెయినింగ్‌కు అడ్మిషన్ కోరే అభ్యర్థులు మెట్రిక్యులేషన్‌కు దిగువ రెండు తరగతులవరకు చదివి వుండాలి లేదా 8వ స్టాండర్డ్ ప్యాసై వుండాలి. అంటే 10వ క్లాసు న్యూపాట్రన్‌కు రెండు తరగతులు దిగువది లేదా తత్సమానమైనది ప్యాసై వుండాలి. ఏమైనప్పటికీ మెట్రిక్యులేషన్, ఎస్. ఎస్. ఎల్. సి. లేదా 10వ క్లాసు (న్యూ పాట్రన్) లేదా సైన్సు ఒక సబ్జక్టుగా తత్సమానమైనది ప్యాసైనవారికి వరుస నెంబరులోని 3,6,7, 12 ట్రేడ్సుకు ప్రాధాన్య మీయాబడును.

2. వరుస నెంబరులోని 1,2,4,5, 9, 10,11,13,14 వృత్తులకు అభ్యర్థులు మెట్రిక్యులేషన్, లేదా హెచ్. ఎస్. సి. లేదా ఎస్. ఎస్. ఎల్. సి. లేదా 10వ క్లాసు (న్యూ పాట్రన్) లేదా తత్సమానమైనది.—సైన్సు, మేథమెటిక్స్, ఎలెక్టివ్ సబ్జక్టులుగా ప్యాసై వుండవలెను.

3. వరుస నెంబరులోని 24 కంపోజిటర్ హాండ్ వృత్తికి అభ్యర్థి మెట్రిక్యులేషన్‌వరకు లేదా తత్సమానమైనది చదివి వుండవలెను. ఇంగ్లీషులోను, ప్రాంతీయ భాషలోను పరిజ్ఞానం కలిగి వుండవలెను.

4. వరుస నెంబరు 28 లో స్టెనోగ్రఫీ (ఇంగ్లీష్) కు అభ్యర్థి మెట్రిక్యులేషన్ లేదా తత్సమానమైనది ప్యాసై, ఇంగ్లీషులో మంచి మార్కులు తెచ్చుకొని వుండవలెను.

5. స్టెనోగ్రఫీలో పార్ట్‌టైం కోర్సు (ఇంగ్లీషు) అభ్యర్థులు టైపు రైటింగ్‌లో నిమిషానికి 25 మాటల స్పీడు, షార్టుహ్యాండులో బ్యాక్‌గ్రౌండ్ నాలెడ్జి కలిగి వుండవలెను. ఈ అర్హతలు కలిగి, ఆఫీసులలో పనిచేస్తున్న వారుకూడా అడ్మిషన్‌కు అర్హులు.

6. స్టెనోగ్రఫీ ట్రేడ్‌లో ఎస్. ఎస్. ఎల్. సి. లేదా హెచ్. ఎస్. సి. లేదా తత్సమానమైన పరీక్షలో ఇంగ్లీషులో 40% అంతకుమించి మార్కులు తెచ్చుకొన్న అభ్యర్థులు మాత్రమే ఇంటర్వ్యూకు పిలిపించడానికి అర్హులు.

7. కనీసపు అర్హతగా నిర్ణయించబడిన వాటికంటే అదనపు అర్హతలు కలిగివున్న వారికి ప్రోత్సాహం యివ్వబడును.

8. అభ్యర్థులు క్వాలిఫైయింగ్ పరీక్షలో తెచ్చుకున్న మార్కుల కాపీని ఒక గెజెటెడ్ ఆఫీసరుచే ధ్రువీకరింపజేసి అప్లికేషను జతపరచవలెను.

మెట్రిక్యులేషన్ లేదా 10వ క్లాసు (న్యూపాట్రన్) క్రింద రెండు తరగతులు అర్హతగా నియమించబడిన ట్రేడ్స్ విషయంలో 10వ, 8వ క్లాసు పరీక్షలలో తెచ్చుకొన్న మార్కులు వరుసగా తమతోకూడా తెచ్చుకోవలెను. ప్రిపరేటరీ అర్హతలలో పాసై మెట్రిక్ కోర్సు, ప్రీమెట్రిక్ కోర్సులకు దరఖాస్తు చేసే అభ్యర్థులు కనీసపు క్వాలిఫయింగ్ పరీక్ష— మెట్రిక్యులేషన్ లేదా తత్సమానమైనదానిలో మరియు ప్యాసైన 9వ క్లాసు లేదా 8వ క్లాసు పరీక్షలలో తెచ్చుకున్న మార్కులను అదే దరఖాస్తు ఫారంలో తెలుపవలెను. మల్టీపర్పస్ అభ్యర్థులవిషయంలో 11వ క్లాసులో ప్యాసు మెట్రిక్యులేషన్‌తో సమానంగా భావించబడును.

9. అభ్యర్థులు తన లేదా ఆమెయొక్క ప్యాసుపోర్టు సైజు ఫోటోను సక్రమంగా ఒక గెజెటెడ్ ఆఫీసరుచే ధ్రువపరిపించి దరఖాస్తుకు జతపరచి పంపవలెను.

గమనిక : ప్యాసుపోర్టు సైజు ఫోటోగాని, మార్కుల సర్టిఫికెట్ కాపీగాని జతపరచబడని దరఖాస్తులు ఏ కారణాలు తెలుపకనే తిరస్కరించబడును.

వయస్సు: 1—8—1973 నాటికి 15 సంవత్సరాలకు 25 సంవత్సరాలకు మధ్య వుండవలెను. పై వయఃపరిమితి సడలించబడవచ్చు.

1. షెడ్యూల్డు కులాలు, షెడ్యూలు జాతుల విషయంలో 28 సం. రాల వరకు, మాజీ సైనిక సిబ్బందికి 45 సం. రాలు.

రిజర్వేషనులు:
షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులు, వెనుకబడిన తరగతులు, మాజీసైనిక సిబ్బంది స్త్రీ అభ్యర్థినులు, తూర్పుపాకిస్తాన్, సింహళం, బర్మాలనుంచి కొత్తగా వలసవచ్చిన వారికి నిబంధనల ప్రకారం సీట్లు రిజర్వేషన్ చెయ్యబడును.

ట్రెయినింగ్ ఉచితం : అర్హులైన ట్రెయినీలు షెడ్యూల్డు కులాలు, జాతులవారికి నెలకు రు. 45— వంతున, ఇతరులకు నెలకు రు, 25— వంతున స్టయిఫెండ్లు యివ్వబడును. ఇవి మంజూరైన సీట్లలో 33 1/3% మందికే పరిమితం చేయబడ్డాయి. డిపార్ట్‌మెంటల్ స్టయిఫెండ్సుగాక మొత్తం ట్రెయినీల సంఖ్యలో సమర్థతనుబట్టి 4% మందికి నెలకు రు. 15 —వంతున మెరిట్ స్కాలర్‌షిప్ లివ్వబడును.

సెలెక్షన్ విధానం :
ఇందుకోసం ఏర్పడ్డ అడ్‌హాక్ కమిటీ ద్వారా సెలెక్షన్ జరుగగలదు. వీరికి అభిరుచి పరీక్ష జరుగగలదు. ఈ పరీక్షకు ఇంటర్వ్యూకు అభ్యరులు సెలెక్షన్‌కు ముందు అభ్యర్థులు ఎప్పుడవసరమైతే అప్పుడు తమ ఖర్చులపైనే ఇంటర్వ్యూకు రావలెను.

దరఖాస్తు ఫారాలు అభ్యర్థి అడ్మిషన్ కోరే ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్సునుంచి స్వయంగాగాని, స్వంత అడ్రసు వ్రాసి స్టాంపు అంటించిన కవరు పంపిగాని పొందవచ్చు. డైరెక్టర్ వద్దనుంచి పంపే అభ్యర్థనలు పరిశీలించబడవు.

పూర్తి చెయ్యబడిన దరఖాస్తు ఫారాలు ప్యాస్‌పోర్టుసైజు ఫోటోను అవసరమైన సర్టిఫికెట్లు ధృవీకరించబడిన కాపీలను జతపరచి ఆయా ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ల ప్రిన్సిపాల్సుకు సరాసరిగా క్రింద నిర్దేశించబడిన గడువు తేదీలోపుగా పంపవలెను. డైరెక్టరేట్‌కు సరాసరిగా పంపిన దరఖాస్తులు తిరస్కరించబడును.

పూర్తి చెయ్యబడిన దరఖాస్తులు ఆయా ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్లకు అందుటకు తుది తేదీ 7—7—1973.

(సం) నరసింగ్‌రాజు,
డైరెక్టర్,
ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రెయినింగ్,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

బ్యాంక్ రేటు హెచ్చింపువలన ధరలు ఇంకా పెరిగే ప్రమాదం

భారత వాణిజ్య, పారిశ్రామిక సమాఖ్య హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 1: బ్యాంక్ రేటును ఆరు నుండి ఏడు శాతానికి హెచ్చించిన ఫలితంగా దేశంలో ధరలు తగ్గటానికి బదులు పెరిగే ప్రమాదం ఉన్నదని భారత వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్య నిన్న హెచ్చరించింది.

ప్రభుత్వ రంగం పరిశ్రమలకు అవసరమైన ఋణాలనువాణిజ్య బ్యాంకులుఅందిజేస్తున్నంత కాలం బ్యాంక్ వడ్డీరేటు హెచ్చింపు వలన ద్రవ్యోల్బణం తగ్గే అవకాశం ఏమాత్రం లేదని సమాఖ్య నిన్న ప్రకటనలో తెలియజేసింది. బ్యాంక్ రేటుహెచ్చింపు వలన ఉత్పత్తి వ్యయం అధికం అయి, ఫలితంగా ధరలు పెరిగే అవకాశం ఉన్నదని సమాఖ్య ఉద్ఘాటించింది.

బ్యాంకు వడ్డీరేటు హెచ్చింపు వలన అభివృద్ధి చెందిన దేశాలలోలభించే ఫలితాలు ప్రస్తుత పరిస్థితులలో మనదేశంలో లభించజాలవని సమాఖ్య వివరించింది.

ప్రస్తుత ద్రవ్యోల్బణ పరిస్థితులకు ప్రధాన కారణంభారీఎత్తున అదనపు కరెన్సీ నోట్లు చెలామణిలోకి రావటమేనని సమాఖ్య స్పష్టం చేసింది. గత సంవత్సరం మే నుండి ఈ మే 4వ తేదీ వరకు సుమారు రు.1400 కోట్ల మేరకు కరెన్సీనోట్లు అదనంగాచెలామణిలోకి వచ్చాయి. ఈ మొత్తంలో అత్యధిక భాగం ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలే వినియోగించుకున్నాయి.

ఉత్పత్తి హెచ్చింపునకు అవరోధాలను తొలగించటం, నిధుల పొదుపునకు అవకాశాలు కల్పించటం, అనవసర వ్యయాలనుతగ్గించటం మొదలైన చర్యలను, ప్రభుత్వం, పారిశ్రామిక క్షేత్రాలు కూడా తక్షణమే గైకొనాలని సమాఖ్య సూచించింది.

నూజివీడు కళాశాల సిబ్బంది సమ్మె

ప్రభుత్వ తోడ్పాటుకై శ్రీ శ్రీ రామమూర్తి విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 1: త్వరితగతిని గ్రాంట్లను విడుదల చేసి నూజివీడు కాలేజీ టీచర్ల సమ్మె పరిష్కారానికి ప్రభుత్వము తోడ్పడాలని విజ్ఞప్తి చేస్తూ ప్రదేశ్ టీచర్స్ యూనియన్ ప్రధానకార్యదర్శి శ్రీ పి. శ్రీరామమూర్తి నిన్నొక ప్రకటన చేశారు.

"అయిదు నెలల పాత బకాయి జీతాల చెల్లింపులకు, టీచర్ల నుండి వసూలు చేసిన మొత్తాలను వారి ప్రావిడెంటు ఫండు ఎకౌంట్లకు జమ కట్టేదానికి, ఫిజికల్ డైరెక్టర్ల జీతాల పెంపుదల బకాయీలను వారికి చెల్లించే దానికి, 67—68 సంవత్సరానికి కొందరు టీచర్లకు రావలసిన యు. జి. సి. బకాయీల కొరకు నూజివీడు కాలేజీ టీచర్లు మే 14వ ప్రారంభించిన 'పెన్ డవున్ (స్ట్రయికు)' నేటికి 18 రోజులు నిండినది. జిల్లా డి. ఇ. ఒ. గారు, కలెక్టరుగార్ల పరిష్కార ప్రయత్నాలు ఫలించలేదు. విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ సంగమేశ్వరరావు (హైదరాబాద్) నుండి నూజివీడు వచ్చి విచారణ జరిపి వెళ్లినారు. నూజివీడు కాలేజీ టీచర్ల సంఘ కార్యదర్శి శ్రీ నరసింహమూర్తి విజయవాడకు వచ్చి అచట మకాం చేసియున్న ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలరు, రిజిస్ట్రారులకు తమ విషయం నివేదించి వెళ్లారు. ఆ సందర్భంలో అనుబంధ కళాశాలల ఉపాధ్యాయ సంఘ నాయకులు శ్రీ వి. వి. కృష్ణారావు అచట ఉండి సమ్మె పరిష్కార ఆవశ్యకతను బలపరచారు. విద్యా సంవత్సరం నష్టం కాకుండా టీచర్ల సమస్యలు పరిష్కరించవలసి యున్నది. ఆంధ్ర యూనివర్సిటీ, విద్యాశాఖ కలసి ఒక సంయుక్త విచారణసంఘాన్ని ఏర్పాటుచేసి నూజివీడు కాలేజీకి ప్రభుత్వం యిచ్చిన గ్రాంట్ల వినియోగం పైన, టీచర్ల సమస్యలపైన ప్రభుత్వం ఈ కాలేజీని తీసుకొనుట పైన విచారణ జరిపి నిర్ణయాలు చేయాలని కూడా కోరుచున్నాను.

బందరు మహిళా కళాశాలవార్షికోత్సవం

మచిలీపట్నం, జూన్ 1: లేడీ ఆంప్తిల్ ప్రభుత్వ మహిళల జూనియర్ కళాశాల వార్షికోత్సవం జిల్లా కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ అధ్యక్షతన జరిగింది.

జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి కె. ఎం. సుగుణ రు. 54 వేలతో కళాశాల పాలకవర్గం నిర్మించిన రజతోత్సవ మందిరం ఆడిటోరియంకు ప్రారంభోత్సవం చేశారు. తమ వృత్తికి న్యాయం చేకూర్చ వలసిందిగా ఆమె ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు.

శాసనమండలి సభ్యుడు శ్రీ కె. కోటేశ్వర రావు మాట్లాడుతూ ఈ కళాశాలను డిగ్రీ కళాశాలగా మార్చాలని కోరారు. డి. ఇ. ఒ. కలెక్టరుచేస్తున్న సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

కలెక్టరు తన ప్రసంగంలో మంచినీటి సమస్యను తీర్చడానికి ఒవర్ హెడ్ టాంకునిర్మించడానికి సహాయం చేయగలమని రజతోత్సవ మందిరంపై మరొక అంతస్తు పెద్దపెద్దను నిర్మిస్తే వసతి సౌకర్యం పెరుగుతుందని ఆయన అన్నారు. కళాశాలకు తన సహకారం వుండగలదని కలెక్టరు అన్నారు.

ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. జనార్దనరావు నివేదికలో హైస్కూలు, కళాశాలల్లో 1160 మంది విద్యార్థినులు వున్నారని చెప్పారు.

శ్రీమతిలక్ష్మీవేణుగోపాల్ బహుమతులనుపంచి విద్యార్థినులకు వీడ్కోలు ఉపన్యాసం చేశారు. శ్రీ శ్రీధరన్, శ్రీమతి శోభనాదేవి ప్రసంగించారు. కుమారి పి.హెచ్. ప్రసూన విద్యార్థిని సంఘం నివేదిక చదివారు. శ్రీమతి జి. నాగరత్నమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

మృతి

భీమవరం, వ్! భీమవరం వాస్తవ్యులు శ్రీ పాలూరి శ్రీరామమూర్తి గారు (81) ఈ నెల 20వ తేదీన స్వర్గస్థులైనారు. వీరికి భార్య, ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలు వున్నారు.

వివిధశాఖలలో వ్యయకర్తన చర్యలకు ఆర్థికశాఖ సూచన

న్యూఢిల్లీ, జూన్ 1: ఆర్థిక రంగంలో ప్రభుత్వం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితి దృష్ట్యా, తక్షణ ఫలితాలనివ్వని పథకాలను ఇంకా ప్రారంభించని పథకాలను త్వరపడి, చేపట్టవలదని ఆర్థిక శాఖ వివిధ శాఖలకు సూచించింది.

బడ్జెటులో లోటును సాధ్యమైనంత తక్కువ స్థాయిలో ఉంచటానికై, ప్రభుత్వ వ్యయాలను వీలైనంత తగ్గించటం అవసరమని ఆర్థికశాఖ స్పష్టం చేసింది.

దేశంలో ధరల పెరుగుదల, అత్యావసర సరుకుల కొరత, ప్రభుత్వానికి ఆందోళన కలిగిస్తున్నాయి. ద్రవ్యోల్బణాన్ని అరికట్టటానికై ప్రభుత్వం త్వరలోనే మరికొన్నిచర్యలు గైకొనే అవకాశం ఉన్నది.

1973—74 బడ్జెటులో లోటు రు.85 కోట్లు మాత్రమే ఉండగలదని ఆర్థికమంత్రి అంచనావేశారు. అయితే పేకమిషన్ సిఫారసులను ప్రభుత్వం ఆమోదించినట్లయితే ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రభుత్వానికి సుమారు రు. 150 కోట్ల మేరకు అదనపు వ్యయం తప్పదు.

ఈ పరిస్థితులలో వివిధరంగాలలో వ్యయం తగ్గించటం అత్యావసరమని ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. యార్డి వివిధశాఖల కార్యదర్శులకు వ్రాసిన లేఖలో స్పష్టం చేశారు. వివిధ శాఖలు తమ వ్యయాల అంచనాలపై పునఃపరిశీలన జరపాలని కూడా ఆయన సూచించారు.

ఈ పరిస్థితిలో ప్రభుత్వం గైకొనే వ్యయ కర్తన చర్యల ఫలితంగా, ఇప్పటికే నిర్మాణంలో ఉన్న పథకాలు మందకొడిగా కొనసాగటం, కొత్త పథకాలు వాయిదా పడటం తప్పదని తెలుస్తున్నది.

గుంటూరుజిల్లా నూలు పంపిణీ సలహా సంఘం

గుంటూరు, జూన్ 1: గుంటూరుజిల్లాలో కంట్రోలు నూలును పంపిణీ చేయడానికి జిల్లా స్థాయి సంఘం ఈ దిగువ సభ్యులతో జిల్లా కలెక్టరు శ్రీ కె. జయభారతరెడ్డి ఏర్పాటు చేశారు.

అధికారసభ్యులు జిల్లా కలెక్టరు చైర్మన్, జిల్లా రెవిన్యూ ఆఫీసరు, జిల్లా సహకార అధికారి చేనేత పరిశ్రమ అసిస్టెంటు డైరెక్టరు అనధికార సభ్యులు శ్రీయుతులు యెడం చెన్నయ్య వై. వెంకటరావు (శాసన సభ్యులు) వనిడెం వీవర్సు కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు, మంగళగిరి వీవర్సు కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు, గుంటూరు వీవర్సు కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు, గోలి గోపాలరావు మాస్టర్ వీవర్సు మంగళగిరి, తెనాలి మాస్టర్ వీవర్సు అధ్యక్షుడు శ్రీ కె. రాఘవయ్య, ఇనుకపల్లి శ్రీరామనాథం, సీతారామయ్య మంగళగిరి, శ్రీ జగన్నాథరావు, రేపల్లె, శ్రీ డి. రంగారావు (ఎం. ఎల్. ఏ) పొన్నూరు.

కృష్ణనగర్ జూన్, 1: నక్సలైట్లుగా చెప్పబడుతున్న నలుగురిని ఆంతరంగిక భద్రతా చట్టంక్రింద నిన్న నిర్బంధించి బెర్హంపూర్ సెంట్రల్ జైలుకు పంపించారు.

శ్రీ వేంకటేశ్వరరావు కుటుంబానికి సహాయనిధి

అనకాపల్లి, జూన్ 1: ఆంధ్ర యూనివర్సిటీ స్టేజి డైరెక్టరు శ్రీ కె. వేంకటేశ్వర రావు కుటుంబానికి సహాయంగా "నిధి"ని బహూకరించాలని, శ్రీ గ్రంధి రంగారావు మొన్న సూచించారు. శ్రీ వేంకటేశ్వరరావు స్మారక సభకు ఆయన అధ్యక్షతవహించారు. పిసి డైరెక్టరు శ్రీ కె. బాబూరావు వేంకటేశ్వర రావు ప్రశంసా నిధిని ప్రారంభించాలని అందుకు తాను మద్రాసులో తోడ్పడగలనని వాగ్దానం చేశారు. రు. 50 వేలు కనీసం శ్రీ వేంకటేశ్వరరావును ఎరిగినవారు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు సాంబశివరావు, పి. నారాయణమూర్తి, పట్నాయక్, పి. అప్పల నాయుడు, డి. వి. కృష్ణారావు, డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, లక్ష్మణరావు ప్రభృతులు ప్రసంగించారు.

యువజన సంక్షేమానికి రు. 50 లక్షలతో వివిధ పథకాలు

హైదరాబాద్, జూన్ 1: రాష్ట్రంలో యువజన సంక్షేమానికి రు 50 లక్షల పథకాన్ని త్వరలో ప్రారంభిస్తారని, యీ పథకంలో భాగంగానే హైదరాబాద్‌లో రు.25 లక్షల వ్యయంతో యువజన కేంద్రాన్ని నిర్మిస్తారని, యూత్‌సర్వీసెస్ డైరెక్టర్ శ్రీ ఆర్. పార్థసారథి మొన్న యిక్కడ పత్రికావిలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు.

హైదరాబాదులో నిర్మించే కేంద్రంలో నిరుద్యోగులయిన విద్యావంతులతో బాట విద్యార్థి ప్రతినిధులకుకూడా శిక్షణయిస్తారు.

రాష్ట్రంలోని మిగిలిన యువజన కేంద్రాలకు యిది కేంద్ర కార్యాలయంగా ఉంటుంది.

ఇక్కడ బాలికాంశాల గురించి చర్చలు నిర్వహిస్తారు. యువజనులలోని సృజనాత్మక శక్తిని ప్రోత్సహించే నిమిత్తం యిక్కడ యువజనోత్సవాలు నిర్వహిస్తారు. అంతేకాక రాష్ట్ర రాజధానికి వచ్చే విద్యార్థులకు, విద్యేతర యువజనులకు యిక్కడ వసతి కలిగిస్తారు.

అంతర్జాతీయ యువజన కేంద్రం

ఇది యిలా ఉండగా హైదరాబాద్‌లోనే హాస్టల్ వసతులుగల అంతర్జాతీయ యువజన కేంద్రాన్ని రూ 6 లక్షలలో నిర్మిస్తారు. ఇందుకు రు. 2 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం యిస్తుంది. మిగిలిన ఆర్థిక వనరులనురోటరీ, లయన్స్ క్లబ్బుల వంటి స్వచ్ఛంద సంస్థల నుండి సమకూర్చుతారు.

నగరాలలోని మురికిపేటలలో నివసిస్తున్న పేద ప్రజల అభివృద్ధికి, శిశు సంక్షేమానికి కొన్ని కేంద్రాలను ఏర్పాటు చేయాలని కేంద్రం చేసిన సూచన మేరకు ఒక్కొక్క కేంద్రానికి రు. 25 వేల వ్యయంతో మురికివాడలలో పౌష్టికాహార కార్యక్రమాలను, ప్రయోజన విద్యాబోధనను నిర్వహించే యువజన క్లబ్బులను ప్రారంభిస్తారు. వీటికయే వ్యయంలో కొంత భాగాన్ని ఆయా మున్సిపాలిటీలు భరిస్తాయి.

రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో గల పట్టణాలలో అవకాశాలు ఉన్నచోట క్రీడా స్థలాలను ఏర్పాటు చేయాలని, యిందు నిమిత్తం ప్రతి జిల్లాకు రు. 50 వేలు యివ్వాలని—నిర్ణయించారు. అంతేకాక ప్రైవేటు విద్యార్థులక్లబ్బులకు ఆర్థిక సహాయం చేయుడానికి కూడా ప్రభుత్వం నిశ్చయించింది'' అని శ్రీ పార్థసారథి వివరించారు.

అనుబంధ కళాశాల అధ్యాపకుల సంఘం సమావేశం

విజయవాడ, జూన్ 1: ఆంధ్ర అనుబంధ కళాశాలల అధ్యాపకుల సంఘం కేంద్రమండలి సమావేశం జూన్ 3వ తేదీ ఉ. 10 గం. లకు విజయవాడ హోటల్ దుర్గాభవన్‌లో జరుగుతుందని ఆ సంఘం కార్యదర్శి శ్రీ వై. రాజగోపాలరావు ప్రకటించారు. నూజివీడు చిలకలూరిపేట, విడుద్రోలు కళాశాల అధ్యాపకులు ఎదుర్కొంటున్న క్లిష్టపరిస్థితిని గూర్చి చర్చిస్తారు. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. జె. వినాశ్వరరావు, అధ్యక్షుడు శ్రీ బి. పి. రామేశంల అనుమతిలో ఈ సమావేశం ఏర్పాటుచేయడమైనదని ఆయన తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

ఈ క్రింద పేర్కొనబడిన సటుముల సప్లయికి సీలువేయబడిన టెండర్లు పర్చేజింగ్ ఆఫీసర్ (2), ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. ముషీరాబాద్, హైదరాబాద్—500020కి ప్రతి దానికి ఎదుట సూచింపబడిన తేదీని గాని, అంతకుముందు గాని చేరునట్లు పంపవలసినదిగా ఆహ్వానించబడుతున్నవి.

1. టెండరు నోటీసు నెం. పిపిఓ2/49a/పిఆర్/2/73—74. పరిమితి గడువు తేదీ
50% ఉక్కు, 50% తగరంలో సోల్డర్ స్టిక్స్. 2600 కేజీలు. 27—6—1973
2. టెండరు నోటీసు నెం. పిపిఓ 2/బిబియు/పిఆర్./13/73—74
ఎం. ఎస్. ట్యూబింగ్, ఇ. ఆర్. డబ్ల్యులు.
వేర్వేరు సైజులలో (టెండరు ఫారంతో జత పరచబడిన జాబితా ప్రకారం) 28—6—1973

పూర్తి వివరాలు కల ఖాళీ టెండరు ఫారాలు (ప్రతి దానికు రు. 5 అయిదు రూపాయలు మాత్రం రొఖ్ఖంగాని, మనియార్డరుగాని) పోస్టల్ఆర్డర్లు అంగీకరించబడవు.) చెల్లించి పర్చేజి ఆఫీసర్ (2) ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. ముషీరాబాద్, హైదరాబాద్—500020 నుంచి పొందవచ్చును.

టెండరుదారులు ఎర్నెస్టు మనీ క్రింద రు. 1,000 — (వెయ్యి రూపాయలుమాత్రం (వాపసు చెయ్యబడుతుంది) రొఖ్ఖంగాని, చీఫ్ అక్కౌంట్సు ఆఫీసర్, ముషీరాబాద్—500020 పేర తీసుకున్న డిమాండు డ్రాఫ్టుగాని (చెక్కులు అంగీకరించబడవు) ప్రతి టెండరుతోను జతపరచవలెను. అలా పంపని టెండరునిరాకరించబడును.

టెండర్లకు ప్రతి దానికి ఎదురుగా చూపబడిన తేదీ ముగింపు టైము మధ్యాహ్నం 2—30 గం. తెరుచు టైము మధ్యాహ్నం 3—00 గం. పై పనికి సంబంధించిన లావాదేవీలలోను మా నోటీసు నెంబరును ఉదహరించ వలెను.

ముషీరాబాద్,
హైదరాబాద్—500020. జనరల్ మేనేజరు.

గొప్ప శబ్దాన్ని ప్రేమించేవారికి ప్రత్యేక కానుక....
...క్రొత్త మర్ఫీ మిన్నీ
(2-బ్యాండ్ల పాకెట్ ట్రాన్సిస్టర్)



రూపాయలు 150/-
ఎక్సైజ్ డ్యూటీతో సహా, ఇతర పన్నులు అదనం.
మర్ఫీ
Simoes/MU/36 Tel.

మామూలు పౌడర్లు చెమటకాయలను ఎదిరించి పోరాడలేవు

"మీకు కావలసినది జాన్సన్స్ ప్రిక్లీ హీట్ పౌడరు. అది చెమటకాయల వలన కలుగు మంట మరియు దురదను పోగొడుతుంది —తక్షణము."

ఎండా కాలములో చెమటకాయల వలన మంట మరియు దురద కలిగితే మీ నమ్మకమైన నివారణయగు జాన్సన్స్ ప్రిక్లీ హీట్ పౌడరును జల్లుకోండి. దానిని స్నానము తరువాత మరియు నిద్రకుపోయే ముందు మీ ఒంటినిండా ఉదారంగా జల్లుకోండి. అది చల్లగా, సౌఖ్యముగా ఉంటుంది, మీ బాధను పోగొడుతుంది—తక్షణము. జాన్సన్స్ ప్రిక్లీ హీట్ పౌడరు మాత్రమే పరీక్షింపబడిన ఓషధులతో సాటిలేని విధముగా తయారు చేయబడి, 3 విధములుగా పనిచేస్తుంది:
• చెమటను పీలుస్తుంది, చర్మ రంధ్రములు మూసుకొని పోవుటను అడ్డుతుంది. • సూక్ష్మ క్రిములు చేరకుండా చేస్తుంది.

• సౌఖ్యమును మరియు చల్లదనమును కలిగిస్తుంది, తక్షణము ఉపశమనమును కలిగిస్తుంది. రోజూ రెండుసార్లు జాన్సన్స్ ప్రిక్లీ హీట్ పౌడరును జల్లుకోండి. చెమటకాయలను పోగొట్టుకోండి, వాటిని రాకుండా చేసుకోండి.



జాన్సన్స్ ప్రిక్లీ హీట్ సబ్బును కూడ వాడండి—చర్మ రంధ్రములను శుభ్రపరచుటకు మరియు అంటు రోగములను రానీయకుండా ఉండేలా ప్రత్యేకముగా తయారు చేయబడినది.

Johnson & Johnson

• ట్రేడ్ మార్కు
Johnson & Johnson ఆఫ్ ఇండియా 1978

రేపే మ్యాట్నీతో ప్రారంభం!
బాపట్ల - మారుతిరామ్ థియేటర్‌లో
రికార్డు కలెక్షన్స్ సృష్టించిన సెక్సు చిత్రం!
ఎ కేండిడేట్ ఫర్
ఎ కిల్లింగ్ (కలర్)
పెద్దలకు మాత్రమే
SUVARNA

క్రీడాలోకం:

టర్నర్ ఘనత

లండన్, జూన్ 1: న్యూజీలాండ్ ఓపెనర్ గ్లెన్ టర్నర్ విన్సు వార్సెస్టర్‌షైర్ కౌంటీతో పోటీలో 110 పరుగులు చేయగా, మే నెలలో 1000 పరుగులు చేసిన బహు కొద్ది ప్రముఖులలో ఒకడుగా ఘనత పొందాడు.

ఇంతకుముందు 7 గురు క్రికెటర్లు మాత్రమే ఈ ఘనత పొందారు. వారి పేర్లు: గ్రేస్ (1895), హామండ్ (1927), హాల్ సు (1928), బ్రాడ్‌మన్ (1930 –1938— 2 సార్లు), డబ్ల్యు. జె. ఎడ్రిచ్ (1938)

ఈ సంవత్సరం వర్షాధారముకూడ బాగా వుంది. ఇట్టి పరిస్థితిలో టర్నర్ ఫీటు చెప్ప తగ్గది. భారతదేశ పర్యటన చేసినప్పుడు, టర్నర్ కూడా న్యూజీలాండ్ క్రికెట్ జట్టులో వున్నాడు. క్రిందటి వెస్టిండీస్ పర్యటనలో, టర్నర్ 2 డబుల్ సెంచరీలు 95,50 చేశాడు. 1971 "విజడన్" చే ఆ సంవత్సరం 5 గురు మేటి క్రికెటర్లలో ఒకడుగా ప్రశంసింప బడ్డాడు.

ఈ పర్యటన ప్రారంభంలో సోబర్సు టర్నర్ గూర్చి వ్రాసిన మాటలు స్మరణకు తీసుకోవాల్సి వుంది. "వెస్టిండీసులో ఓపెనరుగా టర్నర్, బంతికోసం వేచియుండి, స్ట్రోకులు ఆడకర్లే సావకాశం వుంది. వికెట్లు అటు వంటివి. కాని ఇంగ్లండులో, టర్నర్ బంతి పైకి వెళ్లి దానిని కొట్టగల్గితేనే విజయవంతుడు కాగలడు. అతనిదగ్గర దానికి తగ్గ ప్రజ్ఞ వుంది. ఆట విధానంలోనే టర్నర్ మార్పు తెచ్చుకో వాలి."

సరిగా, సోబర్సు హితవాక్యములు టర్నర్ తూ, చా తప్పకుండా పాటించాడు. అదే నేటి అతని అపూర్వ ఘనతకు దోహద మయింది.



3 వ వారం
నేడే మ్యాట్నీతో ప్రారంభం!
పురజనుల కోరిక పై
విజయవాడ -
శ్రీనివాస మహల్ లో











అనంతపూర్ - శ్రీకంఠం, చల్లపల్లి - లక్ష్మీ టాకీసులలో కూడా నేడే విడుదల

Printed and Published by NADA BESUSHI KRISHNASWAMI on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

'ANDHRA PRABHA', VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE
ఉదయం
THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★ Regd. No. H-6

ఆరోగ్యమే మహాభాగ్యము
అట్టిదానిని ఆయుర్వేదౌషధములు సేవించుటవలన పొందవచ్చును.
ఆయుర్వేదౌషధములు
శాస్త్రీయముగా తయారుచేయు సంస్థ.
వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము
చింతలూరు. ఆలమూరు పోస్టు. తూర్పుగోదావరిజిల్లా.
ఆంధ్రదేశమందంతటను బ్రాంచీలు, ఏజన్సీలు కలవు.

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి : 38 సంచిక : 144 విజయవాడ 3-6-1973 ఆదివారం 12 పేజీలు 18 పైసలు

ఏజంట్లు కావలెను
నా ద్రాక్షా సా మెడికల్‌గా తయారుచేయబడినది. (ఆల్కహాల్ 65%) మరియు ..., అగ్నిమాంద్య రోగం, ... ఆయుర్వేద ఔషధములు. ఉచిత శాంపుల్ కొరకు వ్రాయుడు.
ఏజన్సీ వివరములకు:
ప్రొద్దుటూరు, 24-5-73 | శ్రీకృష్ణా ఆయుర్వేద ఫార్మసీ,

ఇండియా-బాంగ్లాదేశ్‌ల ప్రతిపాదనకు పాకిస్తాన్ తిరస్కృతి?

పాక్ మంత్రుల ప్రకటనపై వ్యాఖ్యకు శ్రీ స్వరణ్ సింగ్ నిరాకరణ

న్యూఢిల్లీ, జూన్ 2

ఇండియా-బాంగ్లాదేశ్‌లు సంయుక్తంగా చేసిన ప్రతిపాదనను తిరస్కరిస్తున్నట్లు పాకిస్తాన్ మంత్రులు ప్రకటించినప్పటికీ, పాకిస్తాన్ ప్రభుత్వం నుంచి అధికారరీత్యా సమాచారం అందినప్పుడు మాత్రమే తాము దానిని పరిగణనలోనికి తీసుకొనగలమని విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు స్పష్టంచేశారు.

'పాకిస్తాన్ మంత్రులు వారి పార్లమెంటులో ఎట్టి ప్రకటనలు చేసినా, అది వారి ప్రజలకోసమే అయివుంటుంది. పాకిస్తాన్ ప్రభుత్వం నుంచి అధికార రీత్యా సమాచారం అందినప్పుడు మాత్రమే, ఇండో—బాంగ్లాదేశ్ సంయుక్త ప్రతిపాదనను పాకిస్తాన్ తిరస్కరించినట్లు నేను భావిస్తాను'' అని ఆయన అన్నారు.

ఇండో — బాంగ్లాదేశ్‌ల ప్రతిపాదన పాకిస్తాన్‌కు ఆమోదయోగ్యం కాదని ఇద్దరు పాకిస్తానీ మంత్రులు చేసినట్లు చెప్పబడుతున్న ప్రకటనల విషయమై వ్యాఖ్యానిస్తూ శ్రీ స్వర్ణసింగ్ పై విధంగా అన్నారు.

ఇద్దరు పాకిస్తానీ మంత్రులు — శ్రీ పీర్జాదా, శ్రీ ఖుర్షిద్ హసన్ మీర్‌లు — పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీలో మాట్లాడుతూ, యుద్ధ ఖైదీల సమస్యను, బాంగ్లాదేశ్ గుర్తింపుతో జోడించిన కారణంగా ఇండియా — బాంగ్లాదేశ్‌లు సంయుక్తంగా చేసిన ప్రతిపాదన పాకిస్తాన్‌కు ఆమోదయోగ్యం కాదని ప్రకటించినట్లు తెలుస్తున్నది.

పాకిస్తానీ మంత్రుల ప్రకటన పూర్తిపాఠం చూడకుండా, ఎట్టి వ్యాఖ్యా చేయడానికి శ్రీ స్వర్ణసింగ్ నిరాకరించారు.

''ఈవిషయంలో పాకిస్తాన్ ప్రభుత్వం అందజేసే సమాచారాన్ని మాత్రమే ఇండియా అధికార రీత్యా పరిగణనలోకి తీసుకొనగలదు'' అని ఆయన స్పష్టం చేశారు.

మూడు పశ్చిమ ఆసియా దేశాలలోను, రెండు తూర్పు యూరోప్ దేశాలలోను పర్యటించి తిరిగి వచ్చిన వెంటనే, పాకిస్తాన్ మంత్రుల ప్రకటన గురించి పత్రికలవారు వారి దృష్టికి తేగా శ్రీ స్వర్ణసింగ్ ఈవిధంగా అన్నారు.

''నేను అసలు ఆ ప్రకటనను చూడలేదు. పాకిస్తాన్ అసెంబ్లీలో చేయబడినట్లు చెప్పబడుతున్న పాకిస్తానీ మంత్రుల ప్రకటనలపై వ్యాఖ్యానించాలని మీరు నన్ను అడుగుతున్నారు. ఆ ప్రకటన పూర్తిపాఠం చూడనిదే, పత్రికా వార్తల ప్రాతిపదికగా నేను ఎట్టి వ్యాఖ్య చేయబోను.''

'అంతర్జాతీయ కోర్టుకు అధికారం లేనేలేదు'

ప్రేగ్, జూన్ 2: యుద్ధ నేరాలపై విచారణ జరిపించే నిమిత్తం బాంగ్లాదేశ్‌కు అప్పగించ తలపెట్టియున్న 95 మంది పాకిస్తానీ

మిగతా 2 వ పేజీలో

ఢిల్లీలో రాత్రివేళల్లో విమానాలు దిగరాదని నిషేధం విధించలేదు

అధికారప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 2: ఢిల్లీ విమానాశ్రయంలో రాత్రి వేళలందు విమానాలు దిగరాదని ఆంక్షలు విధిస్తూ ఎట్టి ఆదేశాలను జారీచేయలేదని పౌరవిమానయాన శాఖకు చెందిన సీనియర్ అధికారి ఒకరు నేడు స్పష్టం చేశారు.

విమానాలు రాత్రి వేళలందు దిగడానికి తోడ్పడే రెండు కీలక యంత్రాలు— ఇన్‌స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్స్ (ఐ. ఎల్. ఎస్) సర్వేలెన్స్ రాడార్‌లో 'లోపాల' కారణంగా నిన్నరాత్రి నుంచి ఢిల్లీ విమానాశ్రయంలో రాత్రులందు విమానాలు దిగరాదని ఆంక్షం విధించినట్లు చెప్పడం ''సమర్థనీయంకాదని' ఆయన అన్నారు.

ఐ. ఎల్. ఎస్. రాడార్ యంత్రాలు చెడిపోయిన విషయం వాస్తవమేనని రాడార్ కొద్దిరోజుల్లో బాగుపడగలదని ఐ. ఎల్. ఎస్. కేంద్రం విభాగాలు దిగుమతి చేసుకోవడంలో వున్నందున ఇప్పట్లో పనిచేయజాలదని అధికారి అంగీకరించారు.

ఐ. ఎల్. ఎస్. రాడార్ యంత్రాలు లేని విమానాశ్రయాలు దేశంలో అనేకం వున్నాయని అంటూ విమాన ప్రయాణాలు సజావుగానే కొనసాగుతున్నవని కూడా ఆయన తెలియజేశారు.

మైసూరులో మరొక మంత్రిపై దుమారం: కౌన్సిల్‌లో వాగ్యుద్ధం

బెంగుళూరు, జూన్ 2: వ్యవసాయ మంత్రి శ్రీ కె. హెచ్. పాటిల్ తన అధికారాన్ని దుర్వినియోగం చేసినట్లు ప్రభుత్వరంగ సంస్థల కమిటీ తన నివేదికలో ''ఆరోపణ'' చేసిన దృష్ట్యా, దానిపై వెంటనే చర్చ జరిపించాలని కోరుతూ జనసంఘ్ సభ్యుడు శ్రీ ఏ. కె. సుబ్బయ్య తెచ్చిన వాయిదా తీర్మానానికి మైసూరు శాసనమండలి చైర్మన్ శ్రీ ఎస్. డి. గావోంకర్ నేడు అనుమతి నిరాకరించారు.

రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్ తీరుతెన్నులపై ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ తన నివేదికను నిన్న శాసనమండలికి సమర్పించింది. వ్యవసాయ మంత్రి శ్రీ కె. హెచ్. పాటిల్‌కు సంబంధించిన గడగ్ కోఆపరేటివ్ టెక్స్‌టైల్ మిల్స్‌కు సహాయం చేయడంకోసం, వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్ అనేక అవకతవకలకు పాల్పడినదని కమిటీ తన నివేదికలో పేర్కొన్నది.

మంత్రి వత్తిడి చేసిన కారణంగానే, వ్యవసాయ కార్పొరేషన్ అధికారులు ఆవిధంగా వ్యవహరించినట్లు కమిటీ తన నివేదికలో స్పష్టం చేసింది.

శ్రీ ఏ. కె. సుబ్బయ్య మాట్లాడుతూ, నేడు పత్రికలలో ప్రచురింపబడిన కమిటీ నివేదిక, ప్రభుత్వం పనిచేస్తున్న తీరుపై ప్రజలలో 'సందేహాల'ను సృష్టించినది అన్నారు.

మంత్రి శ్రీ పాటిల్ అధికారంలో కొనసాగితే ఇంకా ఏమి జరుగగలదోనని ప్రజలు భయపడుతున్న దృష్ట్యా, శ్రీ పాటిల్ వెంటనే రాజీనామా చేయాలని కూడా ఆయన గట్టిగా కోరారు.

వెంటనే కాంగ్రెసు సభ్యుడు శ్రీ హెచ్. ఐ. రెడ్డి మాట్లాడుతూ, నివేదిక విషయమై అభ్యంతరం తెలుపుతూ ప్రభుత్వరంగ సంస్థల కమిటీ సభ్యులొకరు లేఖ పంపారని, అందువల్ల అసలు కమిటీ నివేదికను సభలో చర్చించవచ్చునా? అని అడిగారు.

నివేదికను సభకు సమర్పించిన దృష్ట్యా, అది సభవారి ఆస్తిగా మారినదని, ఏ సభ్యుడైనా దానిపై మాట్లాడవచ్చునని సభాధ్యక్షుడు రూలింగ్ ఇచ్చారు.

కమిటీ సభ్యుడొకరు నివేదికను సవాల్ చేసిన దృష్ట్యా, దానిని పరిశీలించడం అవసర

మిగతా 2 వ పేజీలో

గీత, ఉపనిషత్తులపై టర్కీ ప్రభుత్వ నిషేధం తొలగింపు

న్యూఢిల్లీ, జూన్ 2: ఉపనిషత్తులు, భగవద్గీత, డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ వ్రాసిన 'హిందూ వే ఆఫ్ లైఫ్' అను ఆంగ్ల గ్రంథంపై విధించిన నిషేధాన్ని టర్కీ ప్రభుత్వం తొలగించినట్లు నేడిక్కడకు అందిన వర్తమానం వల్ల తెలిసింది.

లోగడ ఈ ఆధ్యాత్మిక గ్రంథాలపై టర్కీ ప్రభుత్వం నిషేధం విధించింది. భారత ప్రభుత్వం టర్కీ ప్రభుత్వంతో ఈ విషయమై చర్చలు జరిపిన ఫలితంగా ఈ నిషేధాన్ని తొలగించారు.

'ఏ దేశానికి స్థావరం కల్పించే తలంపులేదు'

ప్రధాని ఇందిరాగాంధి స్పష్టీకరణ: ఆసియాలో వాస్తవ పరిస్థితిని చైనా గుర్తించగలదని ఆశాభావం

న్యూఢిల్లీ, జూన్ 2: 'చైనాను ఇన్నేళ్లుగా 'విస్మరించి' కొన్ని దేశాలు గొప్పతప్పిదం చేశాయి. ''మరింత సహేతుకమైన వైఖరి'' అంతకు పూర్వమే గైకొని వుంటే చాలా సమస్యలు తీవ్రస్థాయికి చేరివుండేవికావు' అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఆస్ట్రేలియా బ్రాడ్‌కాస్టింగ్ కమిషన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు.

చైనాతో ఇండియాకు గల ప్రస్తుతసంబంధాల విషయమై ప్రశ్నించగా, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సమాధానమిస్తూ, ''మేము ఎన్నడూ దౌత్య సంబంధాలను తెగ త్రెంపుకోలేదు. మేము చైనాతో సంబంధాలను అభివృద్ధి చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాము. తాము కూడా స్నేహ సంబంధాలను ఆకాంక్షిస్తున్నట్లు చైనా నాయకులు అప్పుడప్పుడు ప్రకటించడం జరుగుతున్నది. కాని అనేక సందర్భాలలో, అనేక సమస్యల విషయంలో చైనా ఇండియా పట్ల తీవ్రవ్యతిరేక వైఖరిని అవలంభించింది. ఆసియాలోని వాస్తవ పరిస్థితిని చైనా గుర్తించ గలదని ఇండియా కూడా ఆశిస్తున్నది'' అని అన్నారు.

''ఈ ప్రాంతంలోని దాదాపు అన్ని దేశాలు ఒకేవిధమైన సమస్యలను ఎదుర్కొంటున్నాయి. కర్కశ ధోరణిని అనుసరించడం వల్లగాని, ఉద్రిక్తతను సృష్టించడం ద్వారాగాని దేనిని పరిష్కరించడం సాధ్యంకాదని బుజువవుతుంది'' అని ప్రధాని అన్నారు.

చైనాతో ప్రత్యేక సంబంధాన్ని ఆస్ట్రేలియా కోరుకుంటున్నదా? అని ప్రశ్నించగా, 'లేదు' అని ప్రధాని సమాధానమిచ్చారు.

(మిగతా 2వ పేజీలో)

బీహార్ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో అపార్థాలు, అపోహల పరిష్కారం

కాంగ్రెస్ అధ్యక్షునితో ఉన్నతస్థాయి చర్చల పర్యవసానం

న్యూఢిల్లీ, జూన్ 2: ఇటీవలి బీహార్ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ సమయంలో ఏర్పడిన అపోహలు, గందరగోళం అంతా నిన్న రాత్రి కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్ అధ్యక్షతన మూడుగంటల పాటు జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో సమసి పోయినట్లు తెలుస్తున్నది.

ఈ సమావేశంలో కేంద్ర హోంమంత్రి శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్, రైల్వే మంత్రి శ్రీ ఎల్.ఎన్. మిశ్రా, బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కేదార్‌పాండే పాల్గొన్నారు.

రాష్ట్ర శాసనసభా పార్టీలో అసమ్మతి వర్గీయుల ప్రభావాల వల్ల ఉత్పన్నమయ్యే ఎట్టి పరిస్థితులనైనా ఎదుర్కొనడానికి వీలుగా, పెద్దల సలహాల వల్ల సంతృప్తి చెంది శ్రీ పాండే ఈరోజు ఉదయం పాట్నాకు బయలు దేరి వెళ్లారు.

మొదట అధిష్ఠాన వర్గం 'మంత్రివర్గంలో అసమ్మతీయులు, అవిశ్వాసపరులైన వారిని తొలగించి పార్టీలో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం లభించే విధంగా మంత్రివర్గంలో మార్పులు చేయవలసిందిగా ముఖ్యమంత్రికి సలహా యిచ్చినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. అయితే డాక్టర్ రామ్‌రాజ్‌సింగ్, శ్రీ రాధానందన్‌ఝా వంటి వారికి మంత్రివర్గంలో స్థానం ఇవ్వకుండా శ్రీ పాండే చేసిన మార్పులు అధిష్ఠాన వర్గం సూచనకు అనుగుణంగా లేవు.

అందువల్ల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ హోంమంత్రి శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్‌లు వారిద్దరిని మంత్రివర్గంలోకి తిరిగి చేర్చుకోవలసిందిగా శ్రీ పాండేను ఆదేశించారు. రైల్వే

మిగతా 2 వ పేజీలో



శ్రీప్రమాదీచ నామ సం॥ర
జ్యేష్ఠ శు॥ విదియ
1973 జూన్ 3 ఆదివారం
విదియ ఉ. 5-38, తదియ తె. 5-27
ఆర్ద్ర సా. 5-47
వర్జ్యం: తె. 5-00 ము

ధనికుల ఆడంబరం చూచి భ్రమించకు

ధనవంతులయిన కారణమున మనుష్యులను మన్నన చేయు పద్ధతి కూడదు. ధనవంతుల ఆడంబరమునకు, లేక ప్రాబల్యమునకు నీ మెప్పుతనము ప్రకటించరాదు. జగజ్జనని కోసమే, నీ వెవ్వరినైన అడుగు సందర్భము లో ఆమెయే తనకు చెందిన దానిలో అత్యల్పాంశమునకు నీ ద్వారా అడిగించుచున్నదని గుర్తుంచుకో. అడుగ బడిన ధావి ఆనుకూల ప్రతికూల వైఖరులను బట్టి అతని యోగ్యతా విశేషం నిర్ణీతమవుతుంది.

— శ్రీ అరవిందడు.

ఆంధ్రపత్రిక

1973 జూన్ 3 ఆదివారం

ఆంధ్ర సమైక్యతా వాదుల కర్తవ్యం

ఆంధ్రప్రాంత ప్రజలు ఏ పరిష్కారాన్ని అయినా అంగీకరించే స్థితిలో వున్నారని భావించేవారికి పరిస్థితులు అర్థంకాలేదని చెప్పాలి. మూడు మాసాలుగా ఆంధ్ర ప్రాంతంలో ఏవిధమైన ఆందోళనా లేదు కాబట్టి సామాన్య ప్రజలకు ఉద్యమంలో ఆసక్తి పూర్తిగా తగ్గిపోయిందని అభిప్రాయపడి, నాయకులు ఏదో ఒక సమాధానాన్ని కుదుర్చుకుని అదే పరిష్కారంగా ప్రకటించడానికి ప్రయత్నిస్తున్నారు. అయిదు మాసాలు తీవ్రంగా ఆందోళన సాగించిన తరువాత ఫలితం కన్పించక పోవడంతో ప్రజలకు నిస్పృహ కలగడం సహజమే. తిరిగి ఉద్యమం ప్రారంభించడానికి వారు ఉత్సాహంతో ముందుకు రాకపోవచ్చును. క్రిందటి సంవత్సరం ఉద్యమంలో పాల్గొన్న వివిధ పక్షాలు సమైక్యంగా పోరాటం సాగించలేకపోవచ్చును. ప్రత్యేక రాష్ట్రంకొరకు సాగిన ఆందోళనలో ప్రముఖ పాత్ర వహించిన కాంగ్రెస్ వాదులు కర్తవ్యం తెలియక, కార్యక్రమాన్ని రూపొందించుకోలేక ప్రస్తుతం అజ్ఞాతవాసం చేస్తున్నట్లు వుండవచ్చును. వీరిలో కొందరు అభిప్రాయాలను మార్చుకుని సమైక్యతావాదులలో చేరిపోయి వుండవచ్చును, "జై ఆంధ్ర ఫ్రంటు" అనే ప్రత్యేక పార్టీని స్థాపించి ఉద్యమాన్ని నిర్వహించ దలచిన కాంగ్రెసేతరులు ప్రజల విశ్వాసాన్ని పొందలేకనో, ఆందోళనను తీవ్రతరం చేయడానికి అనుకూలమైన పరిస్థితులను కల్పింపగల సాధన సంపత్తిని సమకూర్చుకోలేకనో అస్త్రసన్యాసం చేసినవారివలె కాలం గడుపుతూ వుండవచ్చును. అంత మాత్రాన ఆంధ్రప్రాంత ప్రజలు వారి కోరికలను వదులుకుని, కర్మసిద్ధాంతానికి బద్ధులై పోయినారని కేంద్ర ప్రభుత్వం భావింపరాదు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడకపోయినా సమైక్యాంధ్రప్రదేశ్‌లో గౌరవప్రదంగా సమానావకాశాలను సమాన హక్కులను అనుభవించుతూ జీవించడానికి వీలు కల్పించే పరిష్కారాన్ని మాత్రమే ఆంధ్ర ప్రాంత ప్రజలు అంగీకరింపవచ్చును. ప్రధానమంత్రి నవంబరు 27వతేదీన ప్రకటించినపంచసూత్ర పథకంలో కొద్ది మార్పులుచేసి, రాజధానీ నగరంలో మాత్రం విచక్షణను తొలగించే పరిష్కారం అమలుజరపడానికి ప్రయత్నించితే ప్రత్యేక రాష్ట్ర ఆందోళన తిరిగి ప్రారంభం కాక తప్పదు.

క్రిందటి సంవత్సరం ఉద్యమాన్ని ప్రారంభించిన విద్యార్థులు చదువులు పూర్తి చేసుకోవడంలో నిమగ్నులై వున్నారు. ప్రభుత్వోద్యోగులు పరిష్కార సాధనకు జరుగుచున్న ప్రయత్నాలు పర్యవసానం కొరకు ఎదురు చూస్తున్నారు. విద్యార్థులకు మరొక నెలలో పరీక్షలు పూర్తికానున్నవి. ఆ తరువాత వారు తిరిగి ఆందోళనను ప్రారంభించే అవకాశం లేకపోలేదు. రెండుమాసాల క్రితం సమ్మెను విరమించి తరగతులకు హాజరు కావాలని తీర్మానించినప్పుడే పరీక్షల అనంతరం అవసరమైతే తిరిగి ఉద్యమంలో చేరగలమని విద్యార్థులు స్పష్టం చేశారు. ప్రభుత్వోద్యోగులుకూడా సంతృప్తికరమైన పరిష్కారం లభించని పక్షంలో తిరిగి సమ్మె చేయవలసి వుంటుందని ప్రకటించారు. క్రిందటి సంవత్సరం ఉద్యమాన్ని ప్రారంభించిన విద్యార్థులకు, ప్రభుత్వోద్యోగులకు సమ్మతంగాని పరిష్కారాన్ని అమలు జరపడానికి ప్రయత్నించితే క్రిందటి సంవత్సరం జరిగిన ఆందోళన కంటే తీవ్రమైన ఆందోళన ప్రారంభమయ్యే ప్రమాదం వుంది. రెండు మాసాలు ఏ విషయమూ పట్టించుకోవక ఆంధ్ర సమస్యను అడుగున వేసిన కేంద్ర ప్రభుత్వం తిరిగి సమస్యాపరిష్కార ప్రయత్నాలలో ఆసక్తి చూపుతూవుంది ఈ వారం ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఆంధ్ర వ్యవహారాలతో ప్రమేయంవున్న కేంద్ర మంత్రులతో దీర్ఘంగా చర్చలు జరపడంబట్టి ఆంధ్ర ప్రదేశ్‌లో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించాలని కేంద్ర ప్రభుత్వం అభిప్రాయ పడుతున్నట్లు కన్పిస్తున్నది. ప్రధాన మంత్రిగాని, అధిష్ఠానవర్గం గావి పరిష్కార పథకాన్ని ప్రతిపాదించే శక్తి లేకపోయినా పరిష్కారం కొరకు ప్రయత్నిస్తున్న ఆంధ్ర, తెలంగాణా నాయకులకు కావలసినసహకారాన్ని వ్వవలసి వుంటుంది. ఈ అవసరాన్ని ప్రధాన మంత్రి గుర్తించినట్లు కన్పిస్తుంది.

ఆంధ్ర ప్రాంతానికి చెందిన సమైక్యతావాదులు స్వతంత్రంగా వ్యవహరించి ఆంధ్ర ప్రాంత ప్రజల కోరికలను అవగాహన చేసుకుని తెలంగాణా నాయకులతో సంప్రతింపులను ప్రారంభించితే శీఘ్రంగానే పరిష్కారం లభించవచ్చును. వాస్తవానికి ఇప్పటివరకూ పరిష్కారం కుదరకపోవడానికి ఆంధ్ర ప్రాంతానికి చెందిన సమైక్యతావాదుల అనైక్యత, అపనమ్మకతే కారణం. తెలంగాణా నాయకులు వ్యక్తిగానూ, సమిష్టిగానూ కొన్ని ప్రతిపాదనలను వెలడించినప్పటికి ఆంధ్ర ప్రాంతానికి చెందిన సమైక్యతా వాదులు ఆ ప్రతిపాదనలను పరిశీలించేందుకైనా ప్రయత్నించలేదు. కొందరు ఇంకా ప్రధాన మంత్రి పంచసూత్ర పథకానికి సవరణలను గురించి ఆలోచన చేస్తున్నారు. తెలంగాణా ప్రాంతీయ సంఘ అధ్యక్షుడు కొందరు మాజీ మంత్రులు ఆంధ్ర ప్రాంత కోరికలను కొంతవరకే అయినా తీర్చగల ప్రతిపాదనలు చేయగా, ఆ ప్రతిపాదనల కంటే హీనంగా వున్న మాజీ ముఖ్య మంత్రివర్గం ప్రతిపాదనలపట్ల ఆసక్తి చూపడం ఆశ్చర్యంగా వుంది. ఇప్పటికైనా ఆంధ్రప్రాంతానికి చెందిన సమైక్యతా వాదులు ఏకమై శ్రీ రాజమలు ప్రభృతుల ప్రతిపాదనల పరిశీలనకు పూనుకోవలసి వుంటుంది. తెలంగాణావారికి ఏ విషయం లోనూ అన్యాయం జరగని, ఆంధ్రప్రాంతంవారి ఆత్మగౌరవానికి భంగం కలగని ఆంధ్ర ప్రాంతవారి న్యాయమైన కోరికలన్నిటిని మన్నింపగల పరిష్కారం షరతులులేని సమైక్యాంధ్రప్రదేశ్ పరిధిలో సాధ్యమౌతున్న సమయంలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన సమైక్యతా వాదులు అంతకు భిన్నమైన పరిష్కారాన్ని సమర్థించితే ఆంధ్ర ప్రాంతానికి తీరని ద్రోహం చేసినవారౌతారు వీరిని ప్రజలు క్షమింపరు. ఆంధ్ర సమైక్యతావాదులు సమావేశమై స్పష్టమైన విధానాన్ని నిర్ణయించుకోవలసిన సమయం వచ్చింది.

ప్రధాని స్పష్టీకరణ

1 వ పేజీ తరువాయి

నాలుగు రోజుల పర్యటనకై రేపు ఇక్కడకు రానున్న ఆస్ట్రేలియా ప్రధానమంత్రి శ్రీ విట్లామ్ ఈ సంవత్సరాంతంలో చైనా కూడా సందర్శించే అవకాశమున్న దృష్ట్యా శ్రీమతి ఇందిరాగాంధిని పైనిధంగా ప్రశ్నించటం జరిగింది.

హిందూ మహాసముద్ర ప్రాంతంలో రష్యా ఎట్టి "దుష్టతలంపు"లు లేవని ప్రధాని స్పష్టం చేశారు.

"భారత ప్రభుత్వ రంగానికి విశేషంగా ఆర్థిక సహాయం సమకూర్చిన సోవియట్ యూనియన్‌తో ఇండియాకు సన్నిహితసంబంధాలు వున్నాయి. ఒడంబడిక రూపంలో రష్యాతో స్నేహ సంబంధాలు మరింతగా అభివృద్ధి చెందాయి. అది ఆ ఒడంబడిక సైనిక సంధి ఎంత మాత్రమూ కాదు. ఇతర దేశాలతో ఇండియా స్నేహ సంబంధాలకు ఈ ఒడంబడిక ఎంతమాత్రమూ అడ్డు రాదు" అని ప్రధాని ఉద్ఘాటించారు.

బెంగాల్‌లో శిలా యుగంనాటి అవశేషాలు

కలకత్తా, జూన్ 2: పశ్చిమ బెంగాల్‌లో సుసూనియా అనుచోట నాటికాల (తవ్వకాలలో శిలాయుగంనాటి మానవులు ఉపయోగించిన పనిముట్లు) శిలావశేషాలు బహిర్గతమైనట్లు పురావస్తుశాస్త్రజ్ఞుల బృందం వెల్లడించింది.

శిలాయుగంనాటి చేతి గొడ్డళ్లు, కోడి గుడ్డు ఆకారంలోగల శిలాయుధాలు, పనిముట్లు, గుజ్జాలు, తుప్పుపోతులు, పింపోలు మున్నగు వెన్నెముకల ఫాసిలు శిలావశేషాలు కూడా తవ్వకాలలో కనిపించాయి.

సుసూనియాలో వెలుగులోకి వచ్చిన ఈ పురావస్తుజాలం లక్ష సంవత్సరాలకు పూర్వం మనిషి జీవించిన విధానం, అతని పరిసరాల సాక్షీభూతంగా నిలిచాయని బెంగాల్ పురావస్తు విభాగం అధికారి శ్రీ పి. సి. దాస్‌గుప్తా చెప్పారు.

రాష్ట్రంలో మానవ నాగరికత తొలి చరిత్రను తిరిగి వ్రాయడానికి ప్రాచీన వస్తుజాలం దొరుకుతాయనే ఆశతో పురాతత్వ నిపుణులు త్రవ్వకాలు సాగిస్తున్నారు.

జిల్లాలో దారకేశ్వర్ నదీ ఒడ్డున లభించిన రాగిముక్కలు, పలకాలు, నిక్షేపాలుబట్టి, అక్కడ పూర్వం ఏదో ఒక సంస్కృతి సాగినట్లు తెలుస్తున్నది.

నవ్య శిలాయుగంనాటి పరిశోధనలు జరపగా ఆహారరంగంలో విప్లవం సాధించడమే గాక ఆనాటి ప్రజలు తూపాలను ఉన్నతం, జంతువులను మచ్చిక చేసుకోవడం కూడా జరిగిందని తేలినట్లు చెప్పారు.

ఒక విధంగా, ఒక శిలాశేషం బట్టి సుందరవనాల తొలి చరిత్ర వెలుగులోకి వచ్చింది.

అలాగే బర్ద్వాన్ జిల్లాలో త్రవ్వకాలు సాగించగా—బెంగాల్‌లో 3 వేల సంవత్సరాలకు పూర్వం రాగియుగపు నాగరికత విలసిల్లిందని రూఢిగా తెలియవచ్చింది.

బీహార్ అసెంబ్లీ ఉపఎన్నికలో నేడే పోలింగ్

పాట్నా, జూన్ 2: శ్రీ హీ నియోజకవర్గం నుండి బీహార్ అసెంబ్లీకి రేపు జరగనున్న ఉప ఎన్నికలో ప్రస్తుతం రంగంలో కాంగ్రెసు అభ్యర్థితో సహా మొత్తం 13మంది అభ్యర్థులు వున్నారు.

మాజీ మంత్రి శ్రీ ఏ. క్యు. అన్సారీ మృతి వల్ల ఈ ఉపఎన్నిక జరుగుతున్నది.

కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ అన్సారీ కుమారుడు శ్రీ కె. ఏ. అన్సారీ పోటీ చేస్తున్నారు.

వేసవి సెలవులకు విజయవాడ పాఠశాలల మూసివేత

ప్రభుత్వ ఆకస్మిక నిర్ణయం: కొన్ని పరీక్షలు వ్రాసిన విద్యార్థుల అయోమయ స్థితి

(ఆం॥ ప॥ పతి ప్రతినిధి)

విజయవాడ, జూన్ 2: విజయవాడలోని పాఠశాలలను రాష్ట్ర ప్రభుత ఉత్తర్వు మేరకు నేటినుండి మూసివేసి వేసవి సెలవులను ప్రకటించారు. కొన్ని పాఠశాలల్లో గత మూడు వారాలుగా రోజులుగా వార్షిక పరీక్షలు జరుగుతున్నవి. విద్యార్థులు ఆ పరీక్షలు చదవని వాటిని వ్రాయడం కూడా జరిగింది. అయితే ఇంతలో హఠాత్తుగా రాష్ట్ర ప్రభుత్వం నుండి పాఠశాలలను మూసివేసి జూన్ 1 నుండి సెలవులు ప్రకటించ వలసినదిగా ఆదేశాలు వచ్చినవి.

అయినా వేసవికాలంఅంతా అయిపోయింది. విద్యార్థులు ఈ రెండు నెలలు తీవ్రమైన ఎండలలో వడగాడ్పులకు గురిఅవుతూ తరగతులకు హాజరై పరీక్షలు కూడా దాదాపుసగం పూర్తి చేసినతరుణంలో—మరో వైపువర్షాకాలం ప్రారంభంకానుండగా హఠాత్తుగా పాఠశాలలను మూసివేయమని ప్రభుత్వం కోరడం పాఠశాల నిర్వాహకులకు, అధ్యాపకులకు—విద్యార్థులకు గాని, తల్లి తండ్రులకు గాని సంతృప్తి కలిగించలేదు.

జూన్ 9వ తేదీలోగా 10వ తరగతిలోపు విద్యార్థులకు వార్షికపరీక్షలు అన్నింటినీ పూర్తి చేసి సెలవులు యివ్వాలని వివిధ పాఠశాలల పాలకవర్గాలు నిర్ణయించుకున్నవి. అయితే తల్లి విద్యాశాఖాధికారి ఈదితరుణం నుండి ఒత్తిడి రావడంతో పాఠశాల నిర్వాహకులు పరీక్షలను రద్దుచేసి వాటిని తప్పనిసరిగా మూసివేయవలసి వచ్చింది. పదవ తరగతి విద్యార్థులు మాత్రం జూన్ 26వరకు పాఠశాలలకు హాజరవుతారు.

పాఠశాలల వేసవి సెలవు అనంతరం తిరిగి పరీక్షలు జరపాలని ప్రభుత్వ ఆదేశం. ఈ సెలవులలో విద్యార్థులు చదవు పుతారాని గావి ఇంతవరకు చదివింది అంతా వారు గుర్తుంచు కుంటారని కాని తాము అనుకోవడం లేదని ఒక విద్యార్థి తండ్రి ఆవేదనతో అన్నాడు. లోగడ జూన్ 9 నుండి జూలై మధ్యభాగం వరకు వేసవి సెలవులుంటాయని ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఆ తేదీలకు ఎందుకు మార్చేసి చేశారో అర్థంకాదు. పిల్లలకు పరీక్షలుఅయిపోతే వారు సెలవులు ఆనందంగా గడపడానికీ, ఉపాధ్యాయులు ఈ సెలవులలో మూల్యాంకనం తదితరాలు దిద్దియుండడానికి వీలుగా ఉండేది. ఈ పాఠశాలలను జూలై 6న తిరిగి తెరుస్తారు జూలై 9 నుండి 14 వరకువారి పరీక్షలు జరుగుతవి.

డి. ఎం. కె. సభ్యుని రాజీనామా

కోయంబత్తూర్, జూన్ 2: కోయంబత్తూర్‌జిల్లా డి. ఎం. కె.సంఘంసభ్యుడు శ్రీ సి. అరంగనాయకంపార్టీకి రాజీనామాచేసి, అన్నా డి.ఎం.కె. పార్టీలో చేరడానికి నిర్ణయించుకున్నట్లు వేదిక్కడ ప్రకటించారు.

దిండిగల్ ఉప ఎన్నికలోడి. ఎం.కె.వైఖరి వల్ల ప్రజలలోప్రాయాల కారణంగా తాను పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

పారిశ్రామికవేత్త ముంధ్రాకు నాలుగేళ్ల కఠిన జైలు శిక్ష

కలకత్తా, జూన్ 2: ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీ హరిదాస్ ముంధ్రాకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏ. ఎన్. బెనర్జీ నాలుగు సంవత్సరాల కఠిన జైలు శిక్షను విధిస్తూ తీర్పు చెప్పారు.

శ్రీ ముంధ్రా నాటాల సర్టిఫికేట్లను ఫోర్జరీచేసి, వాటిని జీవితభీమా కార్పొరేషన్‌కు విక్రయించారన్న ఆరోపణపై హైకోర్టు విచారణ జరిపి పైవిధంగా తీర్పునిచ్చింది.

ఈ కేసులో తక్కిన వింధితులను విడుదల చేశారు.

మెసర్స్ రిచర్డ్‌సన్, క్రూడాస్ లిమిటెడ్ కంపెనీకి చెందిన వేయివాటాల విలువ వున్న 32 ఫోర్జరీ సర్టిఫికెట్లను కార్పొరేషన్‌కు శ్రీ ముంధ్రా విక్రయించినట్లు ఆయనపై అభియోగం దేబడింది.

ప్రభుత్వ రంగంలో 35 సంస్థలకు 71-72లో 118.61 కోట్ల నష్టం

58 సంస్థలకు రు 99.65 కోట్ల లాభాలు

న్యూఢిల్లీ, జూన్ 2: ప్రభుత్వ రంగంలోని 35 పారిశ్రామిక సంస్థలకు 1971—72 లో రు. 118.61 కోట్ల మేరకు నష్టం వాటిల్లినట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది.

ప్రభుత్వ రంగంలోగల మొత్తం 93 సంస్థలలో 58 సంస్థలు రు. 99.65 కోట్ల లాభాలు ఆర్జించాయి.

84 సంస్థలు నడుస్తున్న సంస్థలుగా, 9 సంస్థలు అభివృద్ధి దశలోని సంస్థలుగా వర్గీకరింపబడినవి. ఈ 9 సంస్థలు ఆరంభ దశలో కేంద్రం నుంచి ఆర్థిక సహాయంతో నిర్ణీత అభివృద్ధి కార్యక్రమాలకు నిర్ణయిం పబడినవి.

రు. 700 కోట్లతో పాడి పశుపోషణ పథకం

ప్రొఫెసర్ షేర్‌సింగ్ వివరణ

జలంధర్, జూన్ 2: ఐదవ పంచవర్ష ప్రణాళికలో చేపడానికై రు. 700 కోట్లు వ్యయం కాగల పాడి, పశు పోషణ పథకం ఒక దానిని రూపొందించినట్లు ఆహార శాఖ స్టేట్ మంత్రి ప్రొఫెసర్ షేర్‌సింగ్ నేడిక్కడ తెలిపారు.

లక్నో, కాన్పూరు, అమృత్‌సర్, జలంధర్ నగరాలలో పాడి పరిశ్రమ కేంద్రాలు నెలకొల్పబడగలవని కూడా ఆయన విలేఖరులకు చెప్పారు.

ఆవు పెంపకం అభివృద్ధికి న్యూజిలాండ్, ఆస్ట్రేలియా నుంచి మేలురకం గిత్తలను దిగుమతిచేసుకోనున్నట్లు శ్రీ షేర్‌సింగ్ తెలిపారు.

పశ్చిమబెంగాల్ కాంగ్రెస్ శాసనసభ్యుని మృతి

దుండగుల దాడి ఫలితం

కలకత్తా, జూన్ 2: గత వారం 24 పరగణాల జిల్లాలోని సైఫూటాలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు దాడిలో తీవ్రంగా గాయపడిన కాంగ్రెస్ శాసన సభ్యుడు శ్రీ చండీపాద మిత్రా నేటి ఉదయం ఇక్కడ మరణించారు.

పార్టీలో ముఠా తగాదాలకు గురి అయిన శ్రీ మిత్రా బొనగాన్ ఆస్పత్రిలో చేర్చారు. కాని మరణించే వరకూ ఆయనకు స్పృహ రాలేదు.

శ్రీ మిత్రా (42) కు భార్య, కుమారుడు, కుమార్తె వున్నారు.

చోరీఅయిన సరుకుల స్వాధీనం: ఒకని అరెస్టు

విజయవాడ, జూన్ 2: సి. భక్తసింగ్ అను సతనిని 2వ టవున్ డిటెక్టివ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ షేక్ మహ్మద్ మహబూబ్ మే 20వ తేదీని అరెస్టుచేసి అతనివద్దనుండి బంగారు నగలు, పాత్రలను స్వాధీన పర్చుకున్నారు. వాటి విలువ రు 1047లు. అయినవి అడిషనల్ జ్యుడిషియల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు శ్రీ సత్యనారాయణ విచారణ చేస్తున్నారు.

మైసూరులో మరొక మంత్రిపై దుమారం

1 వ పేజీ తరువాయి

మని మంత్రి శ్రీ కె. హెచ్. పాటిల్ సూచించారు.

మంత్రి శ్రీ పాటిల్ చేసిన వ్యాఖ్యలకు శ్రీ హెగ్డే, మరికొందరు ప్రతిపక్ష సభ్యులుతీవ్ర అభ్యంతరం చెప్పారు. ప్రభుత్వరంగ సంస్థల కమిటీ చైర్మన్‌పై మంత్రి "నిందలు" మోపుతున్నారని వారు అన్నారు.

ఈ దశలో అధికార పక్ష సభ్యులకు, ప్రతిపక్ష సభ్యులకు మధ్య తీవ్ర స్థాయిలో వాగ్యుద్ధం చెలరేగింది.

కమిటీ చైర్మన్‌కు వ్రాసినట్లు చెప్పబడుతున్న లేఖను శ్రీ రెడ్డి చదవడానికి ఉపక్రమించగా, ప్రతిపక్షంనుంచి తీవ్ర అభ్యంతరం వచ్చింది.

చైర్మన్ తుదకు శ్రీ రెడ్డి చదివిన లేఖలోని కొంతభాగాన్ని రికార్డులనుంచి తొలగించారు.

నివేదికను నిన్నసే సభకు సమర్పించి నందున ఈ సమస్యను లేవనెత్తడానికి, చర్చించడానికి సభ్యులకు ముందు ముందు ఎక్కువ అవకాశాలు రాగలవని, అందువల్ల ప్రస్తుతానికి ఈ వాయిదా తీర్మానానికి అనుమతి చేయడంలేదని సభాధ్యక్షుడు ప్రకటించారు.

ఇండియా, బాంగ్లాల ప్రతిపాదనకు పాక్ తిరస్కృతి

1 వ పేజీ తరువాయి

యుద్ధ ఖైదీల సమస్యపై విచారణ జరిపే అధికారం హేగ్‌లో అంతర్జాతీయ న్యాయస్థానానికి వున్నట్లు ఇండియా గుర్తించడం లేదని భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నిన్న ఫ్రాంక్‌ఫర్ట్ విమానాశ్రయంలో స్వదేశానికి బయలుదేరే ముందు పత్రికా గోష్ఠిలో స్పష్టం చేశారు.

"పాకిస్తాన్ అంతర్జాతీయ న్యాయస్థానానికి వెళ్లడం సిమ్లా ఒడంబడిక లక్ష్యానికి విరుద్ధంగా వున్నట్లు ఇండియా పరిగణిస్తున్నది.

అన్ని సమస్యలను ఇతరుల ప్రమేయం లేకుండా పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సిమ్లా ఒడంబడిక నిర్దేశిస్తున్నది" అని శ్రీ స్వర్ణసింగ్ వివరించారు.

విదేశీ పర్యటన అనుభవాలపై వివరణ

ఉపఖండంలో సుస్థిర శాంతి సాధనకు ఇండియా, బాంగ్లాదేశ్‌లు చేస్తున్న కృషిని తాను పర్యటన జరిపిన దేశాల ప్రభుత్వాలు, నాయకులు కూడా "పూర్తిగా ప్రశంసించారని" శ్రీ స్వర్ణసింగ్ తెలియజేశారు.

ఢిల్లీ విమానాశ్రయంలో పత్రికలవారితో శ్రీ స్వర్ణసింగ్ మాట్లాడుతూ, ఇండియా—పాకిస్తాన్ యుద్ధంవల్ల ఉత్పన్నమైన మానవతా సమస్యలపట్ల ఇండో—బాంగ్లాదేశ్‌లు సమష్టిగా చేసిన ప్రతిపాదన పట్ల తాను పర్యటించిన అన్ని దేశాల నాయకులు, ప్రభుత్వాలు హర్షామోదాలు వ్యక్తం చేసినట్లు ఆయన చెప్పారు.

కీలకమైన అంతర్జాతీయ సమస్యలపై ద్వైపాక్షిక సంబంధాల సమస్యపై తూర్పు జర్మనీ, చెకొస్లవాకియా, ఇరాక్, సిరియా, కువాయిట్ నాయకులు ఇండియా అభిప్రాయంతో పూర్తిగా ఏకీభవించినట్లు శ్రీ స్వర్ణసింగ్ తెలియజేశారు.

ఇండియాతో ఆర్థిక, సాంకేతిక సంబంధాలను మరింతగా అభివృద్ధి చేసుకోడం కోసం సిరియా ప్రభుత్వం మిక్కిలి ఆసక్తితో వున్నట్లు శ్రీ స్వర్ణసింగ్ చెప్పారు.

ఇండియా, చెకొస్లవాకియాల సంయుక్త ప్రకటన

ప్రేగ్, జూన్ 2:— బాంగ్లాదేశ్‌కు ఐక్య రాజ్య సమితిలో న్యాయంగా రావలసిన స్థానం త్వరలో లభించగలదన్నఆశాభావాన్నిఇండియా, చెకొస్లవేకియా ప్రభుత్వాలు నిన్న సంయుక్త ప్రకటనలో వెలిబుచ్చాయి.

భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ మూడు రోజుల పర్యటన ముగిసిన సందర్భంగా వెలువరించిన సంయుక్త ప్రకటనలో పై అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం జరిగింది.

రాజకీయ వాస్తవాలు గుర్తింపు ప్రాతిపదికగానే ఆసియా భారత ఉపఖండంలో ప్రశాంత పరిస్థితిని పునరుద్ధరించడం సాధ్యమవు నన్న అభిప్రాయంతో రెండు దేశాలు ఏకీభవించాయి.

1972 జూలై రెండవ తేదీన ఇండియా పాకిస్తాన్‌ల మధ్య సిమ్లాలో జరిగిన ఒడంబడికకు రెండు ప్రభుత్వాలు విశేష ప్రాముఖ్యమిస్తున్నట్లుసంయుక్తప్రకటనలోవివరించారు.

ఇండియా, చెకొస్లవేకియాల ఆర్థిక సంబంధాలలో పురోగతి పట్ల రెండు దేశాలు సంతృప్తిని వ్యక్తంచేశాయి.

అంతర్జాతీయ కోర్టులో సోమవారం విచారణ

హేగ్, జూన్ 2: 195 మంది యుద్ధ ఖైదీలను బాంగ్లాదేశ్‌కు అప్పగించకుండా ఇండియాను నివారించాలనిపాకిస్తాన్ ప్రభుత్వం చేసిన అభ్యర్థనపై, సోమవారంనాడు పరిశీలించడం జరగగలదని అంతర్జాతీయన్యాయస్థానం నేడు ప్రకటించింది.

చేనేత పారిశ్రామికులకు నూలు పర్మిట్లు

అనకాపల్లి, జూన్ 2: రహదారి రంగంలో లేని చేనేత పారిశ్రామికులకు, అనకాపల్లి, యలమంచిలి, నర్సీపట్నం, చోడవరం తాలూకాలలో నూలు పర్మిట్లను చేనేత సహకార సంఘ రిజిస్ట్రారు మంజూరు చేస్తున్నారు. ఇంతవరకు 1500 పారిశ్రామికులకు పర్మిట్లు ఇచ్చారు. రెండవ విడతలో మరొక 2000ల మందికి పర్మిట్లు ఈవారంలో ఇస్తారు.

సేకరణ ధర పెంచకపోతే బియ్యం అమ్మకాల నిలిపివేత

కేంద్ర ప్రభుత్వానికి వ్యవసాయదారుల సమాఖ్య హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 2 : 1973—74 సంవత్సరానికి బియ్యం ఖరీఫ్ పంట ప్రొక్యూర్‌మెంట్ ధరలను ప్రభుత్వం పెంచని పక్షంలో, దక్షిణాదివిగల వరి పండించే రాష్ట్రాలలో బియ్యాన్ని ప్రభుత్వానికి విక్రయించకుండా నిలిపివేస్తూ ఆందోళన ప్రారంభించగలమని అఖిలభారత వ్యవసాయదారుల సమాఖ్య హెచ్చరించింది.

నాట్లువేసే కాలంకుముందే సేకరణ ధరలను ప్రకటించే విధానాన్ని ప్రభుత్వం అనుసరించడం లేదని సమాఖ్య అధ్యక్షుడు శ్రీ భానుప్రతాప్ సింగ్ హెచ్చరించారు. "ఇప్పుడు వరినాట్లు వేస్తున్నారు. కాని రానున్న సీజన్‌కు ధాన్యం, బియ్యం ప్రొక్యూర్‌మెంట్ ధరలను ప్రభుత్వం ప్రకటించలేదు" అని ఆయన అన్నారు.

1967—68 లో సగటు నాణ్యంగల 3వ గ్రేడ్ బియ్యం సేకరణ ధర క్వింటాలుకు రు. 90 లుగా నిర్ణయించారు. అప్పటినుండి అన్ని ఆహార ధాన్యాల ధరలు 50 శాతం పెరిగాయి. పైగా ఎకరంలో బియ్యం ఉత్పత్తి అధికం కాలేదు.

రానున్న సీజన్‌కు ప్రొక్యూర్‌మెంట్ ధరలను నిర్ణయించడంలో ఈ అంశాలను పరిశీలించకపోతే, సమాఖ్య తన ఆందోళనను (ప్రభుత్వానికి విక్రయాల నిలుపుదల) దక్షిణాది బియ్యం ఉత్పత్తి చేసే రాష్ట్రాలకు విస్తరింప చేస్తుందని ఆయన హెచ్చరించారు.

1973—74 ఖరీఫ్ సీజన్‌కు ప్రొక్యూర్‌మెంట్‌ధరలను, లక్ష్యాలను నిర్ణయించడంపై తన సిఫార్సులను ప్రస్తుత వ్యవసాయ కమిషన్ ఖరారు చేస్తున్నది.

ఆహార ధాన్యాలను అధికంగా దిగుమతి చేసుకోగలమని ప్రభుత్వం చేసిన బెదిరింపులు తమ ఉత్పత్తిని రైతులు వదులుకోవడానికి ప్రేరేపించలేదని శ్రీ భాను ప్రతాప్ అన్నారు.

తమ గోధుమలను ప్రభుత్వ ఏజెన్సీలకు విక్రయించే రైతులకు అత్యవసర వస్తువులు సప్లయి చేయాలని ప్రభుత్వం ఇటీవల తలపెట్టిన చర్య కూడా ఫలిచేయలేదు.

1968—69 స్థాయిలో గాక, ప్రస్తుత ధరల స్థాయిలో వాటిని సప్లయి చేయడమే ఇందుకు కారణం.

ఈవిధంగా సప్లయిలను ఆహార ధాన్యాల విడుదలతో ముడిపెట్టే పద్ధతి విచక్షణతో కూడినదేగాక, రాజ్యాంగ విరుద్ధం అని ఆయన అన్నారు.

వాస్తవ దోరణిలో ప్రొక్యూర్‌మెంట్ ధరలను నిర్ణయించకపోతే, ధాన్య సేకరణ కృషి జయప్రదం కాదని శ్రీ సింగ్ అన్నారు

ప్రేగ్, జూన్ 2: విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ఆహ్వానిన్ని పురస్కరించుకుని భారతదేశంలో అధికార స్థాయిలో పర్యటించడానికి చెకోస్లవేకియా విదేశాంగ మంత్రి శ్రీ బొహూస్లావ్ చ్నూపెక్ అంగీకరించినట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఇరాన్‌లో అమెరికన్ సైనిక సలహాదారుని వధ

ఇద్దరు టెర్రరిస్టుల చర్య

టెహరాన్, జూన్ 2: ఇరాన్ మిలిటరీ కేంద్ర కార్యాలయంలోని అమెరికన్ సైనిక సలహాదారుడు కల్నల్ లూయిస్ హాకిన్స్‌ను ఇద్దరు ఇరానియన్ టెర్రరిస్టులు నేడు కాల్చిచంపినట్లు అధికారవర్గాలవారు తెలిపారు.

కల్నల్‌హాకిన్స్ టెహరాన్ ఈశాన్య ప్రాంతంలోని మినా ఎవిన్యూవద్ద నేటి ఉదయం 6—30 గంటలకు ఇంటి నుంచి బయలుదేరిన సిమ్మట ఆయనను కాల్చి చంపారు.

గతఏడాది జూన్ 21నుంచి ఇరాన్‌లో పని చేస్తున్న కల్నల్ హాకిన్స్‌ను మోటార్ సైకిల్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు కాల్చి చంపి, వెంటనే పారిపోయినట్లు ఇరాన్ వార్తాసంస్థ కూడా తెలిపింది.

బీహారులో పరిస్థితి సర్దుబాటు

1 వ పేజీ తరువాయి

మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా విజ్ఞప్తిని పురస్కరించుకుని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శర్మ కూడా శ్రీ మిశ్రాకు అనుకూలంగా ఈ వ్యవహారంలో జోక్యం కలిగించుకున్నారు.

ఈ పరిణామాలను బట్టి బీహార్ వ్యవహారాలలో శ్రీ మిశ్రాను అలక్ష్యం చేసే వీలు లేదని ధృవపడినట్లు రాజధానిలో రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఒకవేళ అందుకు ముఖ్యమంత్రి ఎట్టి ప్రయత్నం చేసినా అందుకు కేంద్రం మద్దతు లభించదని కూడా తేలిపోయింది.

బీహార్ పి.సి.సి.లోను, రాష్ట్ర శాసనసభా పార్టీలోని శ్రీ మిశ్రాకు గల పలుకుబడిని గురించి అధిష్ఠానవర్గానికి పూర్తిగా తెలుసు.

హోంమంత్రి శ్రీ దీక్షిత్, మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకు ముఖ్యమంత్రికి అనుమతి యిచ్చినా— శ్రీ మిశ్రా అన్ని వ్యవహారాలను తనకు వివరించినపుడు ఆ లోటుపాట్లను సవరించవలసిందిగా ముఖ్యమంత్రిని కోరినట్లు శ్రీ పాండే వర్గానికి స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది.

అంతే మంత్రివర్గంలో ఎట్టి మార్పులైనా శ్రీ మిశ్రా వర్గాన్ని బలహీనపరిచేవిగా వుండరాదన్నది శ్రీ దీక్షిత్ ఉద్దేశమని పరిశీలకులు భావిస్తున్నారు.

వారం వారం: ఆకాశవాణి

[మే 20 వ తేదీ ఆదివారం నుంచి మే 26వ తేదీ వరకు]

ఈవారం నేను విన్న కార్యక్రమాలు ముఖ్యంగా రెండు నాటకాలు, రెండు ప్రసంగాలు, వాటిని గురించి కొంచెం ప్రస్తావిస్తాను.

మొదటి నాటికలు: 22 వ తేదీ బుధవారం రాత్రి 8 గంటలకు హైదరాబాద్ నుంచి ప్రసారమయిన "శ్యామ". యిది ఒక జపన్ కథ ఆధారంగాచేసుకుని వ్రాసిన నాటిక. యితివృత్తం చక్కనిదే. ఒకానొక నాట్యాచార్యుని వలచిన ఒక పురుషుని శిక్ష నుంచి రక్షించడంకోసం, తన ప్రేమను కోరి తన ఆదేశాన్ని దేనినైనా శిరసావహించి చేయు సంసిద్ధురాలై ఉన్న యువక ప్రేమికుణ్ణి బలి చేస్తుంది. యీవిషయం తెలియని ఆ నాట్యకత్తె వలచిన పురుషుడు మొదట చాలా కృతజ్ఞత తెలిపినా, నిజం తెలిసిన తర్వాత ఆమె అమానుష కృత్యానికి చకితుడై ఆమె ప్రేమనునిరాకరిస్తాడు. కామం నిచేత ఎంత ఘాతుక కృత్యాన్ని చేయించింది" అని నిందిస్తాడు. అభిమాని అయిన ఆమె ఆత్మహత్య చేసుకుంటుంది. అతడు తరువాత విచారిస్తాడు. యీనాటికలోని ముఖ్యపాత్రం మానవత, తద్భిన్నంగా చేసిన ఆమె కార్యానికి జుగుప్స. అయితే నాటికలో, రచనలో గాని, నిర్వహణలోగాని యీభావం ప్రస్ఫుటంకాలేదు. ఒక వేళ అయినా యింకా హృద్యంగా, కళాత్మకంగా నిరూపింపబడలేదు. యింకా శక్తివంతంగా చేయడానికి అవకాశం ఉంది. నాటకం 30 నిమిషాల ఎరివి.కి నిర్ణయించగా, 20 నిమిషాలలోనే పూర్తయింది. ఆసమయం పూర్తిగా వినియోగించుకొని యితివృత్తానికి యింక కొంచెం మెరుగులు దిద్ది నాటికకు గురుత్వాన్ని రక్తినీ చేకూర్చి ఉండవచ్చు.నాటికా రచన రేడియో కార్యకర్తలదే అయినప్పుడు నాటికయొక్క నిడివి ముందే తెలిసి ఉండి ఉండలిసినప్పుడు 20 నిమిషాల వ్యవధిలో అయిపోయే నాటికను 30 నిమిషాలకని ప్రకటించడం కొంచెం ఆశ్చర్యమే.

యిక రెండవ నాటకం గురువారం రాత్రి 9—30 గంటలకు ప్రసారమయిన అఖిల భారత నాటకం "దీపశిఖ". హిందీ మూలానికి తెలుగు అనువాదం. అనువాదం చక్కగా ఉంది. సంభాషణలు సహజత్వం ఉట్టిపడుతూ చక్కగా నడిచాయి రచనలో. అంతకు మిక్కిలి వాచకంలో, ప్రత్యేకంగా ముఖ్య పాత్రధారులు, శ్రీమతులు శారదా శ్రీనివాసన్, శ్యామంతకమణి, శ్రీ మురళీకృష్ణ, చాలా చక్కని స్థాయిని అందుకున్నారు. నాటకం చాలా చక్కగా, ఆసక్తిదాయకంగా నడిచింది. అయితే కొంచెం విమర్శనాత్మకదృష్టితో చూస్తే అసలు నాటికా సంవిధానంలోనే ఒక ప్రబల అసహజత్వదోషం ఉంది. నాటిక యితివృత్తం యిది. ఒక నాటక సమాజం "దీపశిఖ" అనే ఒక సాంఘిక నాటికను ప్రదర్శించే సన్నాహంలో ఉంటుంది. ఆ నాటకం యితివృత్తం హిందూ ముస్లిమ్ మతసామరస్యం, మతాంతరవివాహం. ఆఖరిక్షణాన అందులోని ముఖ్య పాత్రధారులు ప్రదర్శనకు రాని సందర్భంలో నాటికకు హాజరుకావడం ఆ నాటికను ఆపివేయవలసి వస్తుంది. అట్టి ఆదినులో ఆనాటికను తిలకించడానికి వచ్చిన ఒక విద్యార్థి బృందం ఆనాటికను తామే ప్రదర్శింపబూనుతారు. అంతవరకు బాగానేఉంది. అతరువాత నాటకం అంతరాయం లేకుండా ప్రదర్శింపబడితే బాధలేదు. కాని ఆనాటకం జరుగుతూ ఉన్నంతసేపూ, ఆప్రేక్షకుల వాచకంతో పాటు, యీ కొత్త పాత్రధారులు తమ వ్యక్తిగత అభిప్రాయాలకు అనుగుణమైన సంభాషణలను చొప్పించడం, ఆసంభాషణలు హాస్యకల్పనలేవని రచయిత మధ్యన వాదిస్తూ ఉండడం వగైరాలను యీనాటికలో చొప్పించి మనిషనాటికా రచయిత అసహాయత్వానికి లోనైనట్లు.

ఈ ఘర్షణలు రంగస్థలంమీదనే జరుగుతూఉన్నప్పుడు ప్రేక్షకులు పూరుకున్నారా? నాటక ఆభాస కాలేదా? అంతకంటే నాటకంసాగుతూ, మధ్య మధ్య తెరదించినప్పుడో రంగాంతరాల్లోనో యీ ఘర్షణలను పెట్టిఉంటే యింతకంటే సహజంగా ఉండేది అంటే నాటికలో సంభాషణా చాతుర్యమెదెబ్బతినేది. యిది నాటికలోని పెద్దలోపం. కాని వినడానికి చాలా యింపైన నాటిక. పరిశీలనాదృష్టితో వినేవంతవరకు, బాగానే నడిచిందనిపిస్తుంది. సంభాషణం స్వాభావిక వాచకంవల్ల నాటిక రక్తి కట్టింది.

ఇక ప్రసంగాల విషయం. మొదటిది 22వ తేదీన రాత్రి 8—30 గంటలకు "వికాస తరంగిణి" శీర్షికను హైదరాబాద్ నుంచి ప్రసారమయిన ప్రసంగం, రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి. చాలా విజ్ఞానాత్మకమయిన ప్రసంగమే అందులో సందేహంలేదు. కాని అంకెల పుట్ట. అందులోనూ యిచ్చిన ప్రతి అంకెకూ అంకెతోపాటు శాతంకూడా యిస్తూ, యీ ప్రసంగాన్ని మరీ అంకెలపుట్టగా మార్చారు వక్త. ఉదాహరణకు, మహరాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న యిన్ని మెగావాట్లతో యిన్ని మెగావాట్లు అని పూరుకోక అంటే యింతశాతం అంటూ యింకో అంకెను తగిలిస్తూ వచ్చారు. ఈసంవత్సరంవిద్యుదీకరణకు చేపట్టినగ్రామాల సంఖ్యతోపాటు శాతంకూడా చెప్పడం అవసరం లేదు. ఆశాత నిర్వచనం గణాంక విభాగానికి అవసరమైతే కావచ్చును గాని శ్రోతలకు కాదు. యింకొక విషయం ఒకవేళ నిష్పత్తి చెప్పడం అవసరమైనాకూడా, అతి సరిగా 23:36 శాతం అని చెప్పనవసరంలేదు. సుమారు నాల్గవవంతు అని చెపితే అసత్యదోషం రాదు. లేదా "నూరింట యిరవైమూడుకు పైబడి" అని చెప్పినా తప్పులేదు. సుమారుగా పరిమాణం తెలియడంకావచ్చును గాని శ్రోతకు అతి నిశితంగా రెండవ డెసిమల్‌స్థానంవరకూ చెప్పనవసరంలేదు. ఇట్టి మెళుకువలే ప్రసంగాలకు రక్తినీ ఆసక్తినీ తెచ్చేవి. ప్రాసంగికులు 'విద్యుదీకరణ'ను "విద్యీకరణ" అన్నట్టు ఉచ్చరించడం యింకొకలోపం. అట్టి సంయుక్తాక్షర భరితమైన పదాలు పలకడం కష్టమైనప్పుడు ఆపదాలను మానెయ్యడం ఉత్తమం. యీవిమయంలో జాగ్రత్త రిహార్సులలో తీసుకోవాలి. కొందరికి వారు ఎంతటి పండితులు అయినప్పటికీ, కొన్ని కొన్ని మాటలు ఉచ్చరించినప్పుడు తొట్రుపాటు రావడం జరుగుతుంది. అటువంటి తమసమయాలలో వాటిని రిహార్సులలో గుర్తించి వాటిని మార్చివేయడం ఉత్తమం. రేడియో ప్రసంగాల రిహార్సులలో అసలు రిహార్సులంటూ ఉంటే గుర్తించవలసిన విషయాలు.

ఇక రెండవ ప్రసంగం. శుక్రవారం రాత్రి 'భారత భారతి' శీర్షికను విజయవాడ నుంచి ప్రసారమయిన ప్రసంగం. "కన్నడ వేమన, సర్వజ్ఞుడు" చక్కని ప్రసంగం. తెలుగున వేమనకు ఈడయిన కన్నడవేమన ఈ సర్వజ్ఞుని, అతని కవితనుగురించి శ్రీ జయవంది హనుమచ్ఛాస్త్రిగారు సోదాహరణంగా ప్రసంగించారు. ఈ యిద్దరిలో వేమనల భావాలలోను, ఉపనామాలలోను చివరకు వారి కవితలలోనూ చాలాసామ్యం కవిపిస్తుంది. చక్కని విజ్ఞానాత్మకమయిన ప్రసంగం.

—కౌండిన్య

సౌరశక్తితో పనిచేసే సిగరెట్ లైటర్

న్యూఢిల్లీ, జూన్ 2: ఇంధనం అవసరం లేకుండా సూర్యకాంతినుండి జనించినశక్తితో వెలిగే కొత్తరకం సిగరెట్‌లైటర్‌ను జర్మనీలో తయారు చేశారు.

దీనిపేరు 'సోలార్ ట్రానిక్'ఈ పరికరంలో ప్రత్యేకమైన చిన్న సౌర బ్యాటరీలు వుంటాయి. ఇవి సూర్యకాంతిని విద్యుచ్ఛక్తిగా మారుస్తాయి, చిన్న డక్కు పెటికలో ఈ సౌరశక్తి నిల్వ చేయబడుతుంది. పూర్తిగా చార్జి అయిన పిమ్మట ఈ లైటరును 1500 సార్లు ఉపయోగించవచ్చును.

విద్యుచ్ఛక్తి అయిపోగానే దానిని తిరిగి ఎండలోకాస్సేపు వుంచితే మళ్లీ పనిచేస్తూ వుంటుంది.

సభలు — సమావేశాలు

పాలు—పాలపదార్థముల రాష్ట్ర వినియోగదారుల సంఘం కార్యవర్గ సమావేశం 3 వ తేదీ ఆదివారము ఉదయం 9 గంటలకు గవర్నర్‌పేట, రాజగోపాలాచారి వీధిలోని శ్రీ శివకోటి లక్ష్మీ నరసింహం ఇంట్లో జరుగును.

గ్రహబలం

4-6-73 సోమవారం

శ్రీ ప్రమాదీచ జ్యేష్ఠ శుద్ధ చవితి. రాత్రి 12—40కు, పునర్వసు సాయంకాలం 4—15కు, వర్ష సూచన. ఈ రోజు సర్వ కార్యములు విడుచుట మంచిది.

మేషం: అనుకూలమయిన రోజు. విద్యా, వైజ్ఞానిక వ్యాసంగం, బంధుమిత్ర సమాగమం, స్థిరరాస్తి విషయాలలో అభివృద్ధి, సజ్జన సాంగత్యం, శుభపుణ్య కార్యాలలో ప్రవేశం సంభవం.

వృషభం: మీ ఆలోచనలు ఫలిస్తాయి. వృత్తి ఉద్యోగాలు యోగదాయకంగా వుంటాయి శుభపుణ్య కార్యాలోచనలు సాగిస్తారు. ఆధ్యాత్మిక రంగంలో ఆసక్తి వుంటుంది. కార్యసాధన సంభవం.

మిథునం: కుటుంబ సమస్యలున్నా భోజన సౌఖ్యం వుంటుంది. వృత్తి ఉద్యోగాలలో అధికారాధిక్యత వున్నా గుప్తమార్గాల ధనాదాయం వుంటుంది. శుభపుణ్య కార్యాలకై ప్రయాణాలుంటాయి.

కర్కాటకం: ధైర్యబలం వల్ల మీ కార్యక్రమాలు సాగిస్తాయి. వృత్తి ఉద్యోగాలు పోటీనా వున్నా ప్రోత్సాహకరంగా వుంటాయి. ఆధ్యాత్మిక విషయాలలో ఆసక్తి వుంటుంది.

సింహం: శుభపుణ్య కార్యాలకు అధిక వ్యయం చేస్తారు. సంతానవర్గం వారి విమర్శ లుంటాయి. శత్రువులున్నా లొంగి వుంటారు. ప్రయాణ సూచనలున్నాయి.

కన్య: యోగసంతమయిన రోజు. వృత్తి వ్యాపారాలు అదృష్ట దాయకంగా వుంటాయి. ప్రయత్నాలు ఫలిస్తాయి. శుభవార్తలు వింటారు. దైవదర్శనం, కుటుంబ సౌఖ్యం సంభవం.

తుల: శత్రురోగ ఋణాల ప్రభావం అధికంగా వుంటుంది. వృత్తి వ్యాపారాలలో పోటీ వున్నా ప్రోత్సాహం వుంటుంది. తలచిన పనులు శీఘ్రంగా నెరవేరుతాయి.

వృశ్చికం: అదృష్టసంతమయిన రోజు. ఆకస్మిక ధనాదాయం వచ్చే అవకాశాలున్నాయి. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా వుంటాయి. ధర్మ కార్యాలపై ఆసక్తి, కార్యసిద్ధి సంభవం.

ధనుస్సు: కుటుంబ సంబంధమయిన బాధ్యత లుంటాయి. ఆదిరమయిన ఆహార విహారా లుంటాయి. మాట పలుకుబడి వల్ల కొన్ని కార్యాలు సాధిస్తారు. ప్రయాణ లొందరలుంటాయి.

మకరం: పలుకుబడి వల్ల కార్యాలు సాధిస్తారు. శుభపుణ్య కార్యాలకై ధనవ్యయం చేస్తారు. వృత్తిలో కొంత ప్రోత్సాహం వుంటుంది. ఆధ్యాత్మిక వ్యాసంగంతో కాలం గడుపుతారు.

కుంభం: కుటుంబంలో శత్రురోగ ఋణాలలో కొన్ని సమస్యలుంటాయి. వృత్తి వ్యాపారాలలో శ్రమ వుంటుంది. త్రిప్పటగల కార్యక్రమాలు, ప్రయాణాలు సంభవం.

మీనం: మీ పలుకుబడి వల్ల కార్యసాధన చేస్తారు. వృత్తి ఉద్యోగాలు యోగదాయకంగా వుంటాయి. సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు వృద్ధి పొందుతాయి.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ బోయింగ్ విమానం గురువారం రాత్రి ఢిల్లీవద్ద కూలిపోయి ధ్వంసమైనప్పటి దృశ్యం. పై చిత్రంలో ఎయిర్ లైన్స్ అధికారులు మృతదేహాలకై విమాన శిథిలాలను అన్వేషిస్తున్నారు. క్రింది చిత్రంలో విమానంలో కొంత భాగం అగ్నిజ్వాలలకు పూర్తిగా బూడిద కుప్పగా మారిపోవడాన్ని గమనింపవచ్చు.



విమానయాన భద్రతకై ప్రత్యేక విభాగం ఏర్పాటు

కమర్షియల్ పైలట్స్ సంఘ కార్యదర్శి సూచన

హైదరాబాద్, జూన్ 2: రైల్వే భద్రతా బోర్డు, గనుల భద్రతా బోర్డుల పద్ధతిలో, సర్వస్వతంత్రమైన విమానభద్రతా విభాగాన్ని నెలకొల్పాలని ఇండియన్ కమర్షియల్ పైలట్ అసోసియేషన్ సూచించింది.

ఇక్కడ గత మార్చిలో జరిగిన అవ్రో విమానం దుర్ఘటనపై దర్యాప్తు సందర్భంగా పైలట్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి కెప్టెన్ ఆర్. ఆర్. రావు ఇక్కడకు వచ్చారు. సర్వస్వతంత్రమైన విమాన భద్రతా విభాగాన్ని ఏర్పాటు చేయాలని లోక్‌సభ అంచనాల సంఘం 1962లోను, ఆ తర్వాత 1967లోను సిఫారసు చేసినట్లు కెప్టెన్ రావు వివరించారు:

ఢిల్లీ వద్ద బోయింగ్ విమాన ప్రమాదంలో ప్రయాణికులు అధిక సంఖ్యలో మరణించడం వల్ల, ఆయన తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

విమాన ప్రమాదాలపై దర్యాప్తుకు లోగడ అనేక కమిషన్లను నియమించడం, అవి నివేదికలు సమర్పించడం జరిగిందని, అయితే ఆ నివేదికలను పౌరవిమానయానశాఖ డైరెక్టర్ జనరల్, ఇండియన్ ఎయిర్‌లైన్స్‌సంస్థ కూడా త్రోసిపుచ్చడం జరిగిందని కెప్టెన్ రావు విమర్శించారు.

పౌరవిమానయానశాఖ డైరెక్టర్ జనరల్ సర్వస్వతంత్రంగా వ్యవహరించడం లేదని, కేవలం ఇండియన్ ఎయిర్‌లైన్స్ విభాగంగా మాత్రమే వ్యవహరించడం శోచనీయమని ఆయన అన్నారు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్‌ను, పౌరవిమానయాన శాఖ డైరెక్టర్ జనరల్‌ఆఫీసునూ ఒకే మంత్రిత్వశాఖ క్రింద [illegible] సూచించారు.

సమగ్ర దర్యాప్తుకై రాష్ట్ర సి. పి. ఐ. సూచన

హైదరాబాద్, జూన్ 2: ఇండియన్ ఎయిర్ లైన్స్ పనిచేస్తున్న తీరుతెన్నులపై ''సమగ్ర'' దర్యాప్తు జరిపించాలని సి. పి. ఐ. ఆంధ్రప్రదేశ్ శాఖ విస్పష్టంగా కోరింది.

''విమాన ప్రమాదాలు ఇటీవల హెచ్చడం ఆందోళన కలిగిస్తున్న దృష్ట్యా, ఇండియన్ ఎయిర్ లైన్స్ పనిచేస్తున్న తీరుపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి. ఇండియన్ ఎయిర్ లైన్స్ దగ్గర వున్న విమానాలు, వాటి నిర్వహణ, ముఖ్యంగా వాటి గురించి కూడా దర్యాప్తు జరపాలి'' అని కోరుతూ ఒక తీర్మానాన్ని రాష్ట్ర సి. పి. ఐ. ఆమోదించింది.

విశాఖ విద్యార్థుల భావన

విశాఖపట్నం, జూన్ 2: నిన్న ఢిల్లీ సమీపంలో జరిగిన విమాన ప్రమాదం గురించి సమగ్ర దర్యాప్తు జరిపించాలని ఆలిండియా విద్యార్థుల ఫెడరేషన్ ఆంధ్ర యూనివర్సిటీ విభాగం కోరింది.

వారు నిన్న యిక్కడ శ్రీ ఏ. నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశమై, ఢిల్లీ విమానప్రమాదానికి వెనుక 'సామ్రాజ్యవాద శక్తుల అదృశ్య హస్తం'' వుండవచ్చునన్న భయ సందేహాలను వ్యక్తం చేశారు.

68 సం॥ లుగా దేశ ప్రఖ్యాతి గాంచిన
నారసింహలేహ్యం (రిజిష్టర్డు ట్రేడ్‌మార్కు)
పాలామిశ్రీ, నపేదామిశ్రీ, రజితము, కుంకుమపువ్వు, మొ. అనేక వస్తు సముదాయము. అన్నివిధములైన నరముల బలహీనతలను పోగొట్టి ధాతుపుష్టి, నరములకు నటుత్వము, మిక్కిలి బలము కలిగించుటలో అత్యుత్తమ మయినది. 220 గ్రా. డబ్బా రూ. 5—50. పోస్టేజి అదనము.
పి. శివ అండ్ కో. [illegible] ప్రకాశంజిల్లా
పెద్ద క్యాటలాగు, వైద్య సలహా ఉచితము. ఏజన్సీలు యివ్వబడును.
జంట నగరములకు ఏజంట్లు: వసంత మెడికల్ స్టోర్సు, 4-4-293, కోటి బ్యాంకు రోడ్. హైదరాబాద్.



BAHCO
[illegible] ఇండస్ట్రియల్ ఎంటర్‌ప్రైజెస్
స్టాకిస్టు:
అసోసియేటెడ్ ఇంజనీర్సు, కాన్వెంటుస్ట్రీటు, విజయవాడ 1
శ్రీదేవి ట్రేడర్సు, ట్రంకురోడ్, గుంటూరు.
ప్రసాద్ బ్రదర్సు, ప్రకాశంరోడ్, విజయవాడ-2.

విమాన ప్రయాణాలను సురక్షితం చేయడానికి సత్వర చర్యలు

ఢిల్లీకి తిరిగి రాగానే డాకర్ కరణ్‌సింగు ప్రకటన
కుమారమంగళం మృతికి కేంద్రమంత్రి విచారం

న్యూఢిల్లీ, జూన్ 2: విమాన ప్రయాణాలను సురక్షితం చేయడానికి అవసరమైన సౌకర్యాలను పటిష్ఠం చేసి—పెంపొందించడానికై సీనియర్ అధికారులతో అత్యవసర సంప్రదింపులు జరిపి, అవసరమైన చర్యలు గైకొనగలనని కేంద్ర పౌరవిమాన యానశాఖ మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ నేడిక్కడ తెలిపారు.

గురువారం రాత్రి విమాన ప్రమాదంవార్త వినగానే డాక్టర్ కరణ్‌సింగ్ స్విట్జర్లాండ్‌లో తమ పర్యటనను విరమించుకొని నేటి ఉదయం ఇక్కడకు తిరిగి వచ్చారు.

ఆయన ఢిల్లీ విమానాశ్రయంలో విలేఖరులతో మాట్లాడుతూ బెర్నిలో వుండగా ఈ విమాన ప్రమాదంగురించి తెలిసి దిగ్భ్రాంతి చెంది, ''స్వదేశానికి తిరిగి రావడానికి మొదటి విమానాన్ని అందుకున్నానని'' చెప్పారు.

ప్రమాదంలో శ్రీ మోహన్ కుమారమంగళం, సర్దార్ గుర్నామ్‌సింగ్‌లు మరణించడంపట్ల ఆయన తీవ్రవిచారం వెలిబుచ్చారు.

డాక్టర్ కరణ్‌సింగ్ టూరిజం సమావేశంలో పాల్గొనడానికై జెనీవావెళ్ళి, మధ్యలో విమాన ప్రమాదవార్త విని తిరిగి వచ్చారు. సోమవారం ప్రారంభమయ్యే సమావేశంలో పాల్గొనడానికి ఆయన రేపు సాయంత్రం తిరిగి జెనీవాకు వెళతారు.

ఈ లోపల ఆయన విమాన ప్రమాద స్థలాన్ని ఆస్పత్రులలో చికిత్సపొందుతున్న వారిని చూస్తారు.

కేంద్ర పౌరవిమాన యానశాఖ స్టేట్ మంత్రి డాక్టర్ (శ్రీమతి) సరోజినీ మహిషి కూడా దక్షిణభారతావని పర్యటనకు స్వస్తి చెప్పి గతరాత్రి ఇక్కడకు తిరిగివచ్చారు. ఆమె నేటి ఉదయమే ప్రమాదస్థలాన్ని, వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందుతున్న వారిని చూసి వచ్చారు.

పార్లమెంటు వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్య కూడా సోవియట్ యూనియన్ పర్యటనను మధ్యలో విరమించుకొని నేటి ఉదయం ఇక్కడకు తిరిగి వచ్చారు.

మృత్యుజ్వాలలలో ఆహుతైన

ఎయిర్ హోస్టెస్‌ల విషాదగాథ

మద్రాసు, జూన్ 2: ఢిల్లీ వద్ద మొన్న రాత్రి జరిగిన దారుణ విమాన ప్రమాదంలో ఎన్నో అమూల్యమైన నిండు జీవితాలు తృటి కాలంలో అంతరించిపోయాయి. ఈ ప్రమాదంలో విమానంలో చిరునవ్వుతో అందరిని పలకరించి, సేవచేసే ముగ్గురు ఎయిర్ హోస్టెస్‌లు మరణించడం మరీ విషాదకరం. ఈ దుర్ఘటనల వెనుక యాదృచ్ఛికంగా జరిగిన కొన్ని సంఘటనలు ఇప్పుడే తెలియవస్తున్నాయి.

23 సంవత్సరాల వయస్సుగల కుమారి లిండా మోరియన్ మోరిస్ విమానంలో బయలుదేరే ముందు ప్రతిరోజూ తన తల్లిని కౌగిలించుకొని, ముద్దు పెట్టుకోవడం అలవాటు. దుర్గతికి లోనైన గురువారంనాటి బోయింగ్ విమానంలో బయలుదేరే ముందు ఆమె తల్లిని బంగారు ఉంగరం అడిగింది. తల్లి 'ఎందుకా' అవ్వట్లు ఆశ్చర్య పోయింది. విమాన ప్రమాదం జరిగిన పిమ్మట ఆ ఉంగరం సహాయంతోనే కుమారి మోరిస్ మృతదేహాన్ని గుర్తించ గలిగారు. అతి క్రూరమయిన మృత్యుక్షణాలలో విధి ఒకప్పుడు ముందుగా ఇలా యాదృచ్ఛిక సంఘటనలకు దారి తీస్తుంటుందేమో!

కుమారి లిండా మోరియన్ మోరిస్‌ను చివరిసారిగా వీక్షించడానికి కాబోలు ఇండియన్ ఎయిర్‌లైన్స్‌లో స్టివర్డ్‌గా పని చేస్తున్న ఆమె తండ్రి, ఆమె సోదరుడు ఢిల్లీకి వెళ్లారు. కాని మృత్యువు తరుము కొచ్చిన ఆనాడు ఉంగరాన్ని కుమార్తెకు ఇచ్చిన ఆమె తల్లి మాత్రం దుఃఖ పరితప్త హృదయంతో మద్రాసులోనే వుండి పోయింది. కుమార్తె వియోగంతో ఆమె కన్నులు కన్నీటి సముద్రాలుగా మారిపోయాయి.

2 నెలల క్రితం ఆస్ట్రేలియాలో ఉద్యోగాలు చేస్తున్న తన సోదరుడు, సోదరిని చూడడానికి కుమారి మోరిస్ వెళ్లింది. అక్కడ స్థిరపడి పోవడానికై మళ్లీ వెళ్లాలని ఆమె అనుకొంది కాని ఆమె కలలు ఫలించలేదు. ఇంతలో మృత్యువు ముంచుకొని వచ్చింది.

గుర్రపు స్వారీలో నిపుణుడయిన ఒక జాకీని కుమారి మోరిస్ ప్రేమించింది. అతనిని వివాహమాడాలని అనుకొంది. కాని గత సంవత్సరం మద్రాసు గుర్రాల పోటీలో జరిగిన ప్రమాదంలో అతను మరణించడంతో వివాహం ఆగిపోయింది. కొంత కాలంక్రితం ఈ పెళ్లి జరగవలసియున్నది. ఆమె సెయింట్ డామినిక్స్ గర్ల్స్ హైస్కూలులో విద్యాభ్యాసం చేశారు. సెయింట్ థామస్ మౌంట్‌లో పోర్టర్స్ రోడ్‌లో గల యింటిలో ఆమె తన తల్లి దండ్రులతో ఉంటున్నది.

గత మూడేళ్లుగా ఆమె ఎయిర్ హోస్టెస్ ఉద్యోగం చేస్తున్నది.

''ఆమె చాలా మంచి యువతి, చాలా అందమైనది. అందరికి ఎంతో సహాయకారిగా మెలిగేది'' అని ఒక బంధువు అన్నారు.

కుమారి విల్లీ పసలా

మృత్యు జ్వాలల్లో మండిపోయిన మరొక సౌందర్య కుసుమం కుమారి విల్లీ పసలా. ఆమె వయస్సు 25 సంవత్సరాలు. శాంథోమ్‌లో ఆమె ఏకాకిగా వుంటున్నది. మొదట ఆమె త్యాగరాయనగర్‌లో వుండేది. ఆమెకు ఎక్కువమంది మిత్రులు లేరని, ఎక్కువగా సాంఘిక కార్యకలాపాలలో పాల్గొనేది కాదని ఆమెకు ఒంటరితనం అలవాటుయుండని ఎవరి ప్రమేయం లేకుండా ఉండేదని ఇరుగు పొరుగు వాళ్ళు చెప్పారు.

స్వగ్రామంలో నివసించే తల్లి దండ్రులకు ఆమె ఉద్యోగం చేస్తూ ఆర్థికంగా చేదోడు వాదోడుగా వుంటున్నది. ఆమె తండ్రి చిన్న భూస్వామి. ఆమె విశ్రాంతి దొరికినప్పుడు ఏవో కొద్ది సినిమాలకు వెళ్లేది. ఆమె తన దుస్తుల్ని తనే ఇస్త్రీ చేసుకొనేదని, ఆమె సాధువుగా వుండేదని ఆమె యింటి ప్రక్కనే వున్న శ్రీ నాయుడు చెప్పారు. సాధ్యమైనప్పుడల్లా ఆమె ఇరుగుపొరుగు వారితో పిచ్చాపాటీ మాట్లాడుతుండేది.

'ఆమె చనిపోయిందంటే నేను నమ్మలేకున్నాను. ఆమె యింకా కళ్ల ఎదుట వున్నట్లే వుంది. సాధారణంగా ఆమె రెండు మూడు రోజుల వరకు విమానంలో వెళ్లి తిరిగి వచ్చేది కాదు. ఇప్పుడు కూడా అలాగే విమానంలో వెళ్లిందని, తిరిగి తప్పక వస్తుందని అనుకొంటున్నాను ... ఎంత దారుణం!' అని శ్రీ నాయుడు వాపోయారు.

కుమారి విల్లీ పసలా తంజావూరు జిల్లాలోని మండలకొట్టాయ్ గ్రామానికి చెందినది. ఆమె తూత్తుకుడి స్కూలులో చదువుకొంది. బరోడాలోని శాయాజీరావు యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించింది.

షకీలా సుల్తాన్

చనిపోయిన ముగ్గురు విమానసేవికలలో వయస్సులో పెద్దదైన షకీలాసుల్తాన్ విశాఖపట్నానికి చెందినది. 1968 లో ఆమె ఇండియన్ ఎయిర్‌లైన్స్‌లో చేరింది. విమానంలో ఆమెకు 3704 గంటల ఉద్యోగ అనుభవం ఉంది. లిండామోరిస్ ఎయిర్ హోస్టెస్‌లలో కెల్లా చిన్నది.

కొత్తగూడెంలో సంతాపసభ

కొత్తగూడెం, జూన్ 2: ఇక్కడ సింగరేణి కాలరీస్ డిప్యూటీ జనరల్ మేనేజరు శ్రీ ఎం. కె. వి. సుబ్బయ్య అధ్యక్షతను జరిగిన సభలో కేంద్ర మంత్రి శ్రీ కుమారమంగళం మరణానికి సంతాపం వెల్లడించారు. శ్రీ కె. సుదర్శన్ ప్రభృతులు ప్రసంగించారు.

సెక్సు హాస్పిటల్*

దురభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించలేనివారు వెంటనే సంప్రదించండి!
డా॥ A. పూర్ణచంద్రరావు
(సెక్సుస్పెషలిస్టు) N.D.F.N.F.U.(CEYLON) R.A.M.P.
గవర్నరుపేట, మ్యూజియంరోడ్, విజయవాడ-2 (A.P.)

నటరాజ్ రేడియోస్
(మోడరన్ ఎలెక్ట్రానిక్ ప్రొడక్ట్సు వారి ఉత్పత్తి)
ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి పట్టణంలోను డీలర్లు కావలెను. సంప్రదించండి.
మెసర్స్ పూర్ణిమ
సోల్ డిస్ట్రిబ్యూటర్సు,
5—3—548, అబిడ్‌రోడ్,
హైదరాబాద్-1

సురాజ్‌మల్స్
నాణ్యమైన వజ్రాలు
గ్యారంటీయైన
22 క్యారట్
బంగారు నగలు
313, నేతాజీ రోడ్,
మద్రాసు-1.

GUESS WHO IS READING SCREEN

STARS READ SCREEN
SHATRUGHNA SINHA
SCREEN
SCREEN—THE SUPERSTAR AMONG FILM NEWSPAPERS—
READ BY OVER ONE MILLION* FILM ENTHUSIASTS EVERY WEEK
Advertise in screen—Contact the
Advertisement Manager,
Indian Express Newspapers (Bombay) Private Limited
Express Towers, Nariman Point, Bombay-1 Phone No 294838
*NATIONAL READERSHIP SURVEY

బిఎస్‌సి లైట్‌ఫుట్
నిరుపాధికమైన నడక సుఖానికై

బిమల్
సైజులు: 5—10
బాదల్
సైజులు: 5—10

బిఎస్‌సి లైట్‌ఫుట్ నడిచేందుకై చేయ బడ్డాయి. రెండు రంగులు గల పాదపైభాగం, సుందరమైన పట్టీలు, పల్చని చర్మపు దిగువ భాగం. మీ పాదాలకు అద్వితీయమైన తేలికైన సుఖాన్నిచ్చేందుకై బిఎస్‌సి వారిచే అందంగా అమర్చ బడ్డాయి.
బిఎస్‌సి దుకాణాల్లో మాత్రం లభ్యం.
BSC
Manufactured by
BATA INDIA LIMITED
తయారు చేసిన వారు: బాటా ఇండియా లిమిటెడ్
బిఎస్‌సి జోళ్ళు మీ ఉత్తమమైన కానుకలు
BSC 7569

సంగ్రహ ప్రకటనలు

కావలెను

గుమాస్తాలు, ఎకౌంటెంట్లు కావలెను. శిక్షణ పొందిన వారు కూడ అర్హులు. కావలసిన జీతం వయస్సు, అనుభవం తెలుపండి. విజయవాడ వారికి ప్రాధాన్యం. బాక్సు నెం. 3173, ఆంధ్రప్రభ, విజయవాడ—3.

3 సం.ల లో కాపుకువచ్చు హైబ్రిడ్ కొబ్బరి మొక్కలకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. Asian Agri-Hortic Traders 19/2, Ramaswamy Street, Madras-17.

క్రొత్త నటీనటులు కావలెను.

అంతా క్రొత్త నటీనటులతో ఈస్ట్‌మన్ కలరులో, పూర్తి అవుట్‌డోర్ గుంటూరు జిల్లాలో నిర్మించబడు తెలుగు సాంఘిక చిత్రంలో హీరో, హీరోయిన్ మరియు సహాయ పాత్రలు నటించుటకు అందము, అభినయం, వచనాసక్తి గల యువతీ యువకులు కావలెను. ఉత్సాహవంతులు తమ అర్హతలు తెలియచేస్తూ ది. 20.6.73 తేదీ లోపు దరఖాస్తులు పంపుకోవచ్చును. వివరములకు:
చిత్రాలగుట్టపల్లి, [illegible] పోస్టు, గుంటూరు—1. ఫోన్: 20419.

ఏజంట్లు కావలెను

1974 బొమ్మల క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు. 160 డిజైన్లు. 35% కమీషన్. ఉచిత వివరాలకు వ్రాయండి.
LION OFFSET WORKS, P.B. No. 183, Civakasi.

వైద్యము

జొన్నపురం, అల్లకుబలరసాయనం. వేసవిలో కూడ సుకుమారులకు చక్కని టానిక్. ప్రైవేటుయా మెడిసిన్ బజారులకు పంపిచి. జొన్నపురం ఫార్మసీ, జొన్నపురం (వయా) లంపాటీపేట.

మూలవ్యాధి మరియు భగందరము

సకల మూలవ్యాధులకు మరియు ఫిస్టులాలకు మా ఆయుర్వేద ఔషధములు శీఘ్రమైనవి. వివరములకు: వాగ్ ప్రెస్, పార్కు 46, ఈస్ట్ పార్కు రోడ్, 17వ క్రాస్, బెంగుళూరు—560055.

శీఘ్రస్ఖలనం, పిల్లకాయ వాపు, బుడ్డ వాతలో గుణం ప్రత్యేకంగా పైపూతతో నయమగును. రూ. 13.50 Kaviraj R. N. Chakravorthy 24, Nabendra Ghosh Road Calcutta-25

నత్తియుందా? డా. సూరత్కర్ "అంటి స్టామర్ పెట్టి" వాడి చక్కగా మాట్లాడండి. అనేకులు లాభపడిరి. RAMAKANT Bros. 480 Shanwarapeth Poona-30 ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

క్షయ గొప్పలు (ఆపరేషన్ లేకుండ) పురుషుల నరముల బలహీనత, సుఖవ్యాధులు స్త్రీల వ్యాధులకు గ్యారంటీ చికిత్స.
రవీంద్ర నర్సింగ్ హోం, (రిజిష్టర్డు) చీరాల, ఒంగోలు జిల్లా, ఫోన్: 259.

ప్రకటన

రూ. 500 — సంపాదించండి. పెట్టుబడి అక్కర్లేదు. వివరములకు: M/s. PREET TEXTILES, LUDHIANA-1.

పుస్తకములు

"ఆధునాతన కుటీరపరిశ్రమలు" తెలుగు పుస్తకము. అనేక లాభదాయకమైన 'కుటీర పరిశ్రమల' వివరములు వ్రాసినారు. దీనివలన చాలామంది ప్రతినెలా వేలకు వేలు సంపాదించుచున్నారు. దీనియందు 224 పుటలు గలవు. వెల రు. 10. చేతిపనులు 464 పుటలు వెల రు. 16. తపాలాఖర్చు 3.00 Cottage Industry (NP-22) P.B. No. 1262 Anguri Bagh Market Delhi-6.

ఆఫీస్ ఆఫ్ ది డిస్ట్రిక్టు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ (జనరల్) అనంతపూర్

టెండరు నోటీసు

అనంతపురం జిల్లాలోని గవర్నమెంటు హాస్టల్సుకు పాత్రలు (Utensils) సప్లయికి 15.6.1973 మధ్యాహ్నం 2.00 గంటల వరకు సీలువేయబడిన టెండర్లు ఆహ్వానించబడుతున్నవి. టెండరు డిపాజిట్ క్రింద డిస్ట్రిక్టు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ (జనరల్) అనంతపూర్ పేర రు. 1,000 — లకు చలానా గాని బ్యాంకు డ్రాఫ్టు గాని చెల్లవలెను. సీలువేయబడిన టెండర్లు దిగువ సంతకం దారుచే గాని, ఆయన నామినీచే గాని అదే రోజు సాయంత్రం 4.00 గంటలకు తెరువబడును. టెండరు ఫారం; టెండరు షరతులు ఇతర వివరాలు డిస్ట్రిక్టు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ (జనరల్) అనంతపూర్ వారి నుంచి ఆఫీసు పనివేళల్లో రు. 2.00 చెల్లించి పొందవచ్చును.

బి. సూర్యనారాయణ,
డిస్ట్రిక్టు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, (జనరల్)
అనంతపూర్.

కనబడుటలేదు

వల్లభనేని వెంకట కుటుంబరావు వయస్సు 32 ఎరుపురంగు ఎత్తు 5'.9". తెల్లలాగు తెల్లచొక్కా. క్రాపు. మతి స్థిమితము లేనివాడుగా తిరుగుతుంటాడు.. తెలిసిన వారు తగు విధముగా సత్కరించబడును.

వల్లభనేని సీతయ్య,
పెయ్యేరు (వయా) ముదినేపల్లి, కృష్ణాజిల్లా.

వివాహ ప్రకటన

శ్రీ వీరశైవ, జంగమదేవర్లకు పెండ్లి సంబంధములు కుదిర్చి ఉచితముగా చేయబడును. ఫోటోలో వివరములు తెలుపవలయును. డా. దేవర, తెనాలి, ఫోన్: 551 మరియు మద్రాసు—17.

ఎడ్యుకేషనల్

హోమియోపతి పోస్టు ద్వారా నేర్పబడును. ఎం. డి. హెచ్. ఉన్నత డిగ్రి యివ్వబడును. చక్కటి జీవనాధారం. ఉచిత వివరములకు:
Premier Homeopathic College, 184, Sector 19-A, Chandigarh.

10వ తరగతి విద్యార్థులు పరీక్షల వ్యవధి తక్కువని విచారించకండి. ఎన్నో సంవత్సరాల అనుభవంతో తయారుచేసిన సెలక్టెడ్ ప్రశ్నావళులను తెప్పించుకొని విజయం పొందండి. సెట్టు 1 కి 4—25 పైసలు. యం. ఒ. చేయండి. కాపీలు పుస్తకంతో పాటు పంపబడును.
SANTHI TUTORIAL COLLEGE, Velagaletivari St., Vijayawada-1.

RADIO SERVICING COURSE

గవర్నమెంట్ ఎ.ఎస్.సి. మరియు లండన్ డిప్లమా పరీక్ష నిమిత్తం కోర్సులలో అడ్మిషనులు లభించును. పి. యు. సి. కి సెలెక్టు కాని ఎస్. ఎస్. ఎల్. సి. లు ఒక సంవత్సరం వృధాకాకుండా మా కోర్సులలో చేరవచ్చును. రైల్వేలు, తంతి తపాలాశాఖ, భారత్ ఎలెక్ట్రానిక్స్, హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, పరిశ్రమలలో ఉద్యోగములకు మంచిఅవకాశములు. V. S. Rajagopalan's Radio Institute (గవర్నమెంటు పరిగణించినది. స్థాపితము: 1938) స్మిత్‌లేన్, మద్రాస్—2, స్పెన్సర్ వద్ద— ఐ. ఒ. బి. ఎదుట) ప్రాస్పెక్టస్‌కు రు. 0—50 ఎం. ఒ. చేయండి. ఫోన్: 86113.

శాంతి బాల విద్యాలయం. వెలగలేటివారి వీధి, విజయవాడ—1.

జూన్ 7 నుండి ప్రారంభం. సర్వ తీవరియు ప్రైమరీతరగతులకుఇంగ్లీషుఅండ్‌తెలుగుమీడియంలో విద్యాబోధన. ఆరోగ్యవంతమైన హాస్టలు, రిక్షా సౌకర్యం కలదు. 3సం.ల పైబడిన పిల్లలు అర్హులు.అడ్మిషన్లు జరుగుచున్నవి.

బాదరబందీ లేని స్త్రీ అభ్యర్థినుల నుండి హాస్టల్‌లో వార్డెన్‌గా పనిచేయుటకు దరఖాస్తులుకోరబడుచున్నవి. (ఫోన్: 76910)

సెయింట్ ఫ్రాన్సిస్ స్కూలు, శాంతినగర్, విజయవాడ—10 (సుభా గార్డెన్స్)
తెలుగు మీడియం— నర్సరీ నుండి6వ క్లాసు వరకు

2 జూలై నుండి తరగతులు ప్రారంభం. ఇంగ్లీషు మీడియం—నర్సరి అండ్ 1వ క్లాస్. జూన్ 18 నుండి తరగతులు ప్రారంభం. అనుభవం గల ఉపాధ్యాయులచే సమర్థవంతమైన బోధన.

గమనిక: ఇంగ్లీషు మీడియం సెక్షనులో పనిచేయుటకు ఆంగ్లో ఇండియన్లు నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(రోడ్స్ అండ్ బిల్డింగ్స్ డిపార్టుమెంటు)

ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి., (ఆర్ అండ్ బి) ఎస్. ఇ. సర్కిల్, గుంటూరు—4.
ఆర్. సి. నెం. 306—డి 1—70—1 తేది 24—5—73.

9—5—73 తేదీగల టెండరు నోటీస్ నెం. 5/73—74కు 1 వ సవరణ.

పై టెండరు నోటీసులో ఈ క్రింది మార్పులకు ఉత్తర్వు చేయబడినది.

1 పని వివరం ఈవిధంగా మార్చబడింది: ఇందుపల్లి వానేపల్లిగూడెం రోడ్డులో మై. 21 (మై 12/4) వద్ద [illegible] బ్రిడ్జి డెకింగ్ [illegible] అప్రోచ్‌లు వేయుట.
2. టెండరు షెడ్యూలు ఖరీదు అమ్మకం పన్ను సహా రు. 103.00
3. టెండరుతోపాటు చెల్లించవలసిన సెక్యూరిటీ రు. 8000 —
4. పని పూర్తిచేయుటకు అనుమతించబడిన వ్యవధి 9 నెలలు
5. పనికి టెండరు పెట్టే అర్హత గల కంట్రాక్టర్ల క్లాసు—క్లాసు 3 ఆపైన ఇతర షరతులలో మార్పు లేదు.

(సం) జి. పి. వెంకటేశ్వరరావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు
పి. డబ్ల్యు. డి. (ఆర్ అండ్ బి) ఎస్. ఇ. సర్కిల్, గుంటూరు.4.

పోరంకి- హరిజనులకు నివేశన స్థలాలు, సైకిలు రిక్షాలు

విజయవాడ, జూన్ 2: విజయవాడ తాలూకా కంకిపాడు సమితిలోని పోరంకి గ్రామ హరిజన వాడలోని హరిజనులకు నిన్న జరిగిన హరిజన దినోత్సవం సందర్భంగా 8? నివేశన స్థలాల పట్టాలను కృష్ణా జిల్లా కలెక్టరు శ్రీ కె.ఆర్. వేణుగోపాల్ మొన్న పంపిణీ చేశారు. హరిజన వాడలో రు.3000 ప్రభుత్వ సహాయంతో నిర్మాణ వస్తువులు, బియ్యం సరఫరాకు ఏర్పాటు చేసిన షాపును ఆయన ప్రారంభించారు. హరిజనుల జీవనోపాధికి తోడ్పడే నిమిత్తం అయిదు సైకిల్ రిక్షాలను (గూడ్సుబండ్లు) ఆయన బహూకరించారు. ఒక్కొకటి రు. 670లు ఖరీదు అయ్యే ఈ సైకిల్ రిక్షాలకు సిండికేటు బ్యాంకు ఋణసదుపాయం కల్పించింది.

సభకు శ్రీ అప్పొట్ల జోసెఫ్ అధ్యక్షత వహిస్తూ హరిజనుల అభివృద్ధికి తోడ్పడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. హరిజనులకు ఇళ్లస్థలాలు పంపిణీ చేయాలని కోరారు. శ్రీ అక్కినేని భాస్కరరావు (ఎం.ఎల్.ఎ) హరిజన దిన ప్రాముఖ్యాన్ని వివరించారు. శ్రీ పిడికిటి మాధవరావు (సమితి అధ్యక్షులు) హరిజన సంక్షేమ కార్యక్రమాలు చాలా జరగవలసి యున్నదన్నారు.

సిండికేటు బ్యాంకు ఏజెంటు శ్రీ జి.ఎస్. ఏలియా బీదవారికి సహాయం చేయుటకు సిండికేటు బ్యాంకు ఎల్లప్పుడు సిద్ధమేనన్నారు.

పోరంకి గ్రామ సర్పంచ్ శ్రీ [illegible] సంగయ్య స్వాగతం పలుకుతూ రు. 10,000 తో పోరంకి గ్రామానికి నీటి సదుపాయాన్ని కల్పించాలని కోరారు. శ్రీ ఎస్. బెనర్జీ కృతజ్ఞతలు అందజేశారు. పంచాయితీ సభ్యురాలు శ్రీమతి శాంతమ్మ కూడా సభలో పాల్గొన్నారు.

కళ్ళేపల్లి శ్రీ వేణుగోపాల్ మాట్లాడుతూ వర్ణాంతరం ప్రారంభమయిన తర్వాత హరిజనులకు గౌరవం ఏర్పడినదని చెప్పారు. ఇంతవరకు కృష్ణాజిల్లాలో రు. 10 లక్షలు విధులు [illegible] రు. 20 లక్షలకు పెంచి హరిజన సంక్షేమ కార్యక్రమాలు మరింత విస్తృతి పై నిర్వహించదలచినామన్నారు.



కంకిపాడు పంచాయితీ సమితిలోని పోరంకి హరిజనవాడలో సైకిల్ రిక్షాలను జిల్లా కలెక్టర్ పంపిణీ చేసినప్పటి చిత్రం

విజయవాడ గాంధీనగరంలో అక్రమ ఆక్రమణల తొలగింపు

విజయవాడ, జూన్ 2: విజయవాడ గాంధీనగరం అలంకార్ సెంటర్‌లో బిల్డింగ్ రూల్సుకు వ్యతిరేకంగా నిర్మించిన షోరూములను, అక్రమంగా నెలకొల్పిన ఆక్రమణలను టవున్ ప్లానింగ్ శాఖ సిబ్బంది నిన్న ఉదయం తొలగించారు. వాటిలో అనేక కిళ్ళీ దుకాణాలు, హోటళ్ల షాపులు, పుస్తకాల షాపులకు చెందిన షోకేసులు ఉన్నవి. హనుమాన్ పేట అచ్యుతరామారావువీధి, శంకరమఠం సమీపాన గల అక్రమ ఆక్రమణలను కూడా వారు తొలగించారు. మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు శ్రీ జి. పి. రావు ఆదేశంపై టవున్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ పి. ఎల్. రాజారావు పర్యవేక్షణలో పోలీసువారి సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది.

నోటీసు

1956 కంపెనీచట్టంప్రకారం మరియు బాలాజీ ఆయిల్ ఎక్స్‌ట్రాక్టర్సు ప్రయివేటు లిమిటెడ్ సంబంధించి.

యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారు పై చట్టం సెక్షను 560 క్రింద పై కంపెనీ పేరును రిజిష్టర్లనుండి తొలగించుటకు చర్య తీసుకొనదలంచినారు. మెంబరికైన అభ్యంతరమున్న యెడల తమ అభ్యంతరము యీనోటీసు తేదీ లగాయతు 15 రోజుల లోగా రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, ఆంధ్రప్రదేశ్, సుల్తాన్‌మంజిల్, హైదర్‌గూడ, హైదరాబాద్ వారికి తెలియజేయవలెను.

బాపట్ల, యం. క్రిష్ణంరాజు,
26—5—73. చైర్మన్.

సంగ్రహ ప్రకటనలు

వ్యాపారము

సీలింగ్/వాల్ పానెలింగ్/ఎకౌస్టిక్ బోర్డులు, నార మరియు గుడ్డ ముక్కలు సినిమాహాలులకు, ఆడిటోరియంలకు, ఫ్యాక్టరీలకు హోటళ్ళకు మావద్ద లభిస్తున్నవి. సాంకేతికసలహాకు సీల్డు వర్కు కంట్రాక్టుకు కూడా మమ్ము సంప్రదించండి.
INSULATION TECHNICS, (Sound and Thermal Insulations) 502, Poonamalie High Road, Madras-84. Phone: 666892

ప్రకటన

విజయవాడకిండర్ గార్టెన్ స్కూల్ ఇంగ్లీషు మీడియం విజయా టాకీస్ విజయవాడ— 2 వెనుక క్రొత్త భవనంలోకి మార్చబడింది. 14—6—1973 వ పున ప్రారంభం. క్రొత్త అడ్మిషన్లు క్రింది తరగతులకు 7—6—1973 నుంచి తీసుకొనబడును.

లోయర్ కిండర్ గార్టెన్,
అప్పర్ కిండర్ గార్టెన్
1, 2, 3 తరగతులు.

నాగరిక సమాజంలో నేటికీ హరిజనులపై అత్యాచారాలు

విజయవాడ, జూన్ 2: భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 25 సంవత్సరాలయినా వెనుకబడిన తరగతులవారు, హరిజనులు, గిరిజనుల జీవన స్థితిగతులలో గణనీయమైన మార్పులు రాలేదు. వారిపై అగ్రవర్ణాలకు చెందిన హిందువులు నేటికీ ఆఘాయిత్యాలు, అత్యాచారాలు జరుపుతూనే ఉన్నారని 'జిల్లా ఉపతాసిల్దారు ఒకరుమొన్న ఇక్కడ సంజీవయ్య వర్ధంతి సభలో అన్నారు.

కృష్ణాజిల్లా పరిసర జిల్లాలకు చెందిన ఒక గ్రామానికి హరిజనుడు సర్పంచ్‌గా ఉన్నాడు. అతడు తన కుమార్తె వివాహం చేయ దలిచాడు. మరి 48 గంటలలో వివాహం జరుగుతుందనగా హరిజనసర్పంచ్ కుటుంబానికి సంబంధించిన స్త్రీలు గ్రామంలోని చెరువు నుండి వివాహపు అవసరాల నిమిత్తం నీళ్ళు తీసుకురావడానికి వెళ్ళారు. చెరువు దగ్గర సవర్ణహిందువులు సర్పంచ్ కుటుంబసభ్యులను చెరువునీళ్ళు తీసుకోనివ్వలేదు. హరిజనస్త్రీలు ఇంటికి తిరిగి వచ్చి సర్పంచ్‌తో జరిగిన విషయాన్ని చెప్పారు.

రెండవసారి హరిజన స్త్రీలతోపాటు హరిజన గూడెంలోనున్న పురుషులు, యువకులు చెరువుకు వెళ్ళారు. ఆ చెరువులో నుండి నీరు త్రాగే హక్కు తమకు కూడా ఉందని వారన్నారు. సవర్ణ హిందువులు కూడా కర్రలు కత్తులతో హరిజనులపై దాడి చేయడానికి చెరువు దగ్గరకు వచ్చారు. మొత్తం మీద హరిజన స్త్రీలు ఎలాగో చెరువులో నుండి నీరు తోడుకున్నారు. దానితో ఆగ్రహించిన అగ్రవర్ణాలవారు ఈ వివాహం ఎలా జరుగుతుందో చూస్తామని చెప్పి వారిపై కక్ష తీర్చుకోడానికి సన్నద్ధులయ్యారు.

సర్పంచ్ కుమార్తె వివాహం అయిపోయిన తర్వాత వారంతా భోజనాలు చేస్తుండగా 100మంది సవర్ణ హిందువులు హరిజనులపై దాడి జరిపి సర్పంచ్‌ని కర్రలతో, మారణాయుధాలతో కొట్టి చంపి వేశారు. వివాహవేదిక యావత్తూ [illegible] తయారయింది. ఇది 200సంవత్సరాల క్రితం జరిగింది కాదని, మానవుడు చదువుకుని అన్ని విషయాలను గూర్చి తెలుసుకొని బ్రతుకుతున్న నాగరిక ప్రపంచంలో ఇటీవలే జరిగిందని, ఇటువంటి దారుణకృత్యాలు ఎన్నో ఉన్నవని ఆ అధికారి పేర్కొన్నారు.

వివిధ ప్రాంతాలలో హరిజన దినోత్సవాలు

మంగళగిరి, జూన్ 2: మంగళగిరి సమితిలోని కురగల్లు గ్రామంలో హరిజన దినోత్సవం సందర్భంగా శ్రీ డి. సంజీవయ్య వర్ధంతి సభ జరిగింది. సభకు శ్రీ గుజ్జుల గంగాధరరెడ్డి అధ్యక్షత వహించారు.

సంజీవయ్య ఆదర్శాలను ప్రతి హరిజన, గిరిజన యువకుడూ పాటించి అగ్రస్థానానికి వెళ్ళడానికి ప్రయత్నించాలని శ్రీ రెడ్డి కోరారు. సి. ఆర్. ఒ. శ్రీ ఎం. రాఘవయ్య, డబ్ల్యు. పి. డబ్ల్యు. శ్రీమతి ఆర్. [illegible], వి. పి. ఒ. శ్రీమతి వి. సుగుణ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. శ్రీ గంగాధరరెడ్డి బహుమతులు అందజేశారు. బీద పిల్లలకు దాతలు అందజేసిన పలకలు ఇచ్చారు.

వెంకటాచలం

వెంకటాచలం సమితిలోని కొండ్లపూడి గ్రామంలో హరిజన దినోత్సవం జరిగింది. స్త్రీ శిశుసంక్షేమ విస్తరణాధికారిణి కుమారి కె. జయలక్ష్మి హరిజనవాడలోని మహిళల సహకారంతో పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. ఆటలపోటీలు ఏర్పాటుచేసి బహుమతులు ఇచ్చారు. బి. డి. ఒ. శ్రీ యస్. యానాదయ్య అధ్యక్షతన సభ జరిగింది. విద్యా విస్తరణ అధికారి శ్రీ పి. అర్జునయ్య, పి. ఆర్. ఒ. శ్రీ యం. రమణయ్య ప్రభృతులు ప్రసంగించారు. సర్పంచ్ శ్రీ ఇ. సుబ్బయ్య బహుమతులు పంచారు.

వక్కలగడ్డ

మొవ్వ పంచాయితీ సమితిలోని వక్కలగడ్డ గ్రామంలో సర్పంచ్ శ్రీ ఆర్. వెంకటేశ్వరరావు అధ్యక్షతన హరిజనదినోత్సవం జరిగింది. బి. డి. ఒ. శ్రీ ఎస్. దశరథరామయ్య, శ్రీ ఎం. రామసుబ్బయ్య, శ్రీ జి. నాగయ్య ప్రభృతులు ప్రసంగించారు. బహుమతులు ఇచ్చారు.

బూర్జువా పాలననుండి ప్రజలను విముక్తిచేయడమే మాపార్టీధ్యేయం

పార్వతీపురం కుట్రకేసులో కానూసన్యాల్ వాఙ్మూలం

విశాఖపట్నం, జూన్ 2: పార్వతీపురం నక్సలైట్ల కుట్రకేసు విచారణ జరుపుతున్న ప్రత్యేక మేజిస్ట్రేటు శ్రీ కృష్ణంరాజు మే 30, 31 తేదీలలో 19 మంది ముద్దాయిలను విచారించారు. వీరితో కలిపి మొత్తం 54 మంది ముద్దాయిలను మేజిస్ట్రేటు విచారించారు. ఈ కేసులో మొత్తం 103 ముద్దాయిలు వున్నారు. 42 మంది బెయిలుమీద వున్నారు.

మే 30న విచారణ జరిగిన ఐదుగురిలో మార్క్సిస్టు — లెనినిస్టు — కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకుడు కానూ సన్యాల్ (పశ్చిమ బెంగాల్) ఎ. బి. కె. ప్రసాద్‌లు వున్నారు. మొన్న విచారించిన చౌదరి తేజేశ్వరరావు — శ్రీమతి రామసీత డి. గోవిందరావులు వున్నారు.

తాను భారతకమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు —లెనినిస్టు) లో వున్నాననీ ప్రతి పౌరుడు ఏపార్టీలోనైనా చేరే హక్కును కలిగివున్నాడనీ — ప్రాసిక్యూషన్ ఆరోపించిన ఏ కుట్ర కథాపాలలోనూ నేను పాల్గొనలేదనీ ఎట్టి నేరం చేయలేదనీ శ్రీ కానూసన్యాల్ కోర్టులో చేసిన ప్రకటనలో పేర్కొన్నాడు. బూర్జువా పరిపాలన నుండి ప్రజలకువిముక్తి కలిగించడమే తమపార్టీ విధానమని మాకు మార్క్సిజం, లెనినిజం, మావోలు మార్గదర్శకాలని ఆయన అన్నారు.

శ్రీ సన్యాల్ కోరికపై ఇతర ముద్దాయిలు సన్యాల్ ప్రకటనను బలపరుస్తూ జిందాబాద్ అని నినాదాలు చేశారు.

చౌదరి తేజేశ్వరరావు కూడా తనకు నేరం సంగతి తెలియదని నిరాకరించారు.

రాజోలు తాలూకా నిరుద్యోగుల సమావేశం

రాజోలు, జూన్ 2: రాజోలు తాలూకాలో ఉపాధ్యాయ అర్హత కలిగి, నిరుద్యోగులుగా వున్న వారందరూ మే 27 వ తేదీన స్థానిక ఉన్నత పాఠశాల భవనంలో సమావేశమై తమకు వృత్తి కల్పించుటకు సత్వర చర్య గైకొనవలసిందని ప్రభుత్వమును కోరుతూ తీర్మానించారు. ఈ తాలూకాలో ప్రత్యేకించి బి. ఇడి లు [illegible] నిరుద్యోగులుగా వున్నట్లు తీర్మానంలో పేర్కొన్నారు.

ప్రస్తుత బి. ఇడి నిరుద్యోగుల సమస్య పరిష్కరించుటకు జిల్లాపరిషత్‌లు కోరిన మేరకు ఉపాధ్యాయ స్థానములను మంజూరు చేయునని, ఒక సెక్షన్‌లో వుండవలసిన విద్యార్థులసంఖ్య 55 నుండి 35 కి తగ్గిస్తూ ఉత్తర్వు చేయవలసిందని ప్రభుత్వమునకు విన్నవించారు.

ఇదివరకటి హైయ్యర్ సెకండరీస్కూల్స్‌లో ఇంటర్ మీడియట్ కోర్సు పునరుద్ధరించవలెనని, 8 వ తరగతి విద్యార్థులకు బి.ఇడి. ఉపాధ్యాయులు మాత్రమే విద్యాబోధన జరిపించాలని, 55 ఏళ్ళు వయస్సు వచ్చిన ఉపాధ్యాయులను నిర్బంధ పదవీ విరమణ చేసేటట్లు అసందిగ్ధ ఉత్తర్వు జారీకావాలని కోరారు. ఇంకా హైకోర్టులో దాఖలైన రిట్‌లపై యివ్వబడిన స్టే ఆర్డర్ల విచారణకు తేవాలని విజ్ఞప్తిచేశారు. హైకోర్టు ఉత్తర్వులు, తెలంగాణా నుండి తిరోగమించి వచ్చిన ఉపాధ్యాయుల సర్దుబాటుల వలన తూర్పు గోదావరిజిల్లాలో నిరుద్యోగుల సంఖ్య హెచ్చు ఐనదన్నారు. (సు. వి.)

స్కైలాబ్ లోని సాధనాలతో ప్రకృతి వనరుల పరిశోధన

రోదసీకేంద్రం, జూన్ 2: స్కైలాబ్ లోని వ్యోమగాములు ముగ్గురు శాస్త్రీయ పరికరాలతో భూమండలాన్ని, ఆకాశంలోని గ్రహనక్షత్రాది గోళాలను మొన్న పరిశోధించారు. భూమండలంలోని ప్రకృతివనరులను గూర్చి, సూర్యమండలంలో కుత కుతమండే ఉపరితలం గురించితెలుసుకొ దానికి ఈ ప్రయోగాలు దోహదం చేస్తాయి.

వ్యోమగాములు చార్లెస్ కాన్రాడ్, పాల్ వీట్స్‌లతో సెన్సార్ల బ్యాటరీని ఉపయోగించి, పంటలు, భూసారం, ఖనిజ నిక్షేపాలను ఇంకా అన్వేషించవలసి యున్నది.

మూడవ వ్యోమగామి శ్రీ జోసెఫ్‌కెర్విన్ టెలిస్కోప్ కెమెరాలతో ఈ ప్రయోగాలు నిర్వహిస్తారు. భూమిపై గల టెలిస్కోపులతో ఈ వివరాలు తెలుసుకోవడం అసాధ్యం.

స్కైలాబ్ ఒరిగన్, బ్రెజిల్, కెనడా, ఉటాహ, అరిజోనా, న్యూమెక్సికో, టెక్సాస్, మెక్సికో, సెంట్రల్ అమెరికాల మీదుగా వెళ్లినప్పుడు 25 ప్రాంతాలపైకి ప్రకృతి వనరుల అన్వేషించే సెన్సార్లను ప్రసరింపచేశారు.

భూవనరులు, సూర్యమండలం గూర్చి రోజంతా జయప్రదంగా ప్రయోగాలు నిర్వహించిన పిమ్మట, స్కైలాబ్‌లో వ్యోమగాములకు తిరిగి మొన్న విద్యుచ్ఛక్తి సమస్య ఎదురైనది.

అపోలో టెలిస్కోపు సాధనానికి, మరో 6 టెలిస్కోపులకు విద్యుచ్ఛక్తి సప్లయి చేసే రెగ్యులేటర్ పరికరాలు వాటంతట అవేసంబంధాలు కల్పోయాయని భూతలకేంద్రం అధికారులు తెలిపారు. 'ప్రస్తుతానికి ఆందోళన ఏదీ లేదు. కాని అక్కడ ఏం జరుగుతున్నదో మేము తెలుసుకోవలసి యున్నది' అని ఒక ప్రతినిధి అన్నారు. కొద్ది గంటలలోనే ఈ లోపం సవరించబడుతుందని అధికారులు వూహిస్తున్నారు. అమెరికా, దక్షిణ అమెరికాలలోని వనరులను పరిశోధించేప్రయోగము పిమ్మట, ఈ రెగ్యులేటర్లు చెడిపోయాయి.

మొన్న ఉదయం అల్పాహారం తీసుకొన్న పిమ్మట, శ్రీ కెర్విన్ వ్యోమగాముల శరీరం నుండి రక్తం శాంపిల్సు రెండవసారి తీశారు. భూమికి తిరిగి వచ్చిన పిమ్మట ఈ రక్తాన్ని గూర్చి శాస్త్రజ్ఞులు విశ్లేషణ జరుపుతారు.

శ్రీ వీట్స్ గిరగిరా తిరిగే కుర్చీలో కూర్చుని, రోదసిలో భారరహిత స్థితిలో కదలిక వల్ల కలిగే రుగ్మతను గూర్చి డాక్టర్లు అవగాహన చేసుకోడానికి ఉద్దేశించిన ప్రయోగాన్ని నిర్వహించారు. కుర్చీని మెల్లమెల్లగా ఒక వృత్తాకారంలో త్రిప్పారు. తక్కువ వేగంలో కదలికను కనుగొనడంలో మనిషి శక్తిని గూర్చి తెలుసుకోవడం ఈ ప్రయోగంలో మరొక లక్ష్యం.

పూర్వం మనుష్యులు లేకుండా పరిభ్రమించిన ఉపగ్రహాలు పంపిన చాయా చిత్రాల వివరాలు కన్నా వ్యోమగాములు పంపిన టెలివిజన్ చిత్రాలు మరింత స్పష్టంగా వున్నాయని నిపుణులు చెప్పారు.

వివాహం

ఆంధ్రప్రదేశ్ రజక సేవాసంఘం అధ్యక్షుడు శ్రీ మల్లంపల్లి దుర్గారావు జ్యేష్ఠ కుమారుడు చి. సాంబశివరావుకి, శ్రీ ఒగిరాల నారాయణరావు పుత్రిక చి. సౌ. సామ్రాజ్యలక్ష్మికి విజయవాడ దుర్గాఅగ్రహారంలో మే 24 వ తేదీన వివాహం జరిగింది.

సంపర్కంలేకుండానే ఫలదీకరణ జరిగే వృక్షసంతతి!

న్యూఢిల్లీ, జూన్ 2. పరాగ, పరపరాగ సంపర్కాల నిమిత్తం లేకుండా తమంతట తామంగానే ఫలదీకరణంచెందే మొక్కలను, ఎత్తు ఎంతో ఎదుగకపోయినా పెద్దపెద్ద ఫలాలను ఇవ్వగల వృక్షసంతతిని రూపొందించడం, అనావృష్టి, వరదలు వంటి ప్రకృతి విలయాలు సంభవిస్తున్నప్పుడు పంటలను తెగుళ్లనుండి సమర్థంగా కాపాడటం వీటిని ఆధునిక వ్యవసాయ విజ్ఞానశాస్త్రం సాధించగలదని భారత వ్యవసాయ పరిశోధనా విషయాల సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం. ఎస్. స్వామినాథన్ అభిప్రాయపడుతున్నారు.

ఈ పరిశోధనా సంస్థ ప్రచురించే పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ వ్యవసాయ రంగంలో వివిధ రకాల వృక్షజాతులను సస్యజాతులను రూపొందించుకుంటూ బృహత్తరమైన అభివృద్ధిని సాధించుకుంటూ పోతే జనాభా విపరీతంగా పెరగడం వల్ల ఉత్పన్నమయ్యే విపరిణామాలను సులభంగా ఎదుర్కొనే అవకాశం ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

జాతి లక్షణాల రీత్యా ఎంతో దూరపు సంబంధాలు గల వృక్షజాతులను కలిపి, ఆహారపు విలువ ఎక్కువగా ఉండే పంటలను పండించే వీలున్నదని ఆదేవిధంగా ఇప్పుడు వున్న ఎక్కువ దిగుబడి వంగడాలనుపూర్తిగా అంజనంతగా అభివృద్ధి పరచి ఎన్నో ఫలితాలు జనాలు సాధించవచ్చునని కూడా డాక్టర్ స్వామినాథన్ తన వ్యాసంలో పేర్కొన్నారు.

భద్రతామండలిఅధ్యక్షుడుగా జాకోబ్‌మాలిక్

ఐక్యరాజ్యసమితి, జూన్ 1: ఐక్యరాజ్య సమితికి రష్యా రాయబారి అయిన జాకోబ్ మాలిక్ ఒక నెల రోజులపాటుసమితిభద్రతా మండలి అధ్యక్షునిగా వ్యవహరించనున్నారు. సూడాన్‌కు రాయబారి రహమతుల్లాఅబ్దుల్లా స్థానే ఆయన ఈ పదవికి ఎన్నికయ్యారు.

రావల్పిండికి టిక్కాఖాన్ తిరిగి రాక

న్యూఢిల్లీ, జూన్ 1: పాకిస్తాన్ సైనికదళాల ప్రధానాధికారియైన జనరల్ టిక్కాఖాన్ 8 రోజులపాటు ఇరాన్‌లో పర్యటించి నేడు రావల్పిండికి తిరిగివచ్చారు.

ఐర్లండు అధ్యక్షునిగా శ్రీ చైల్డర్స్ ఎన్నిక

డబ్లిన్, జూన్ 1: ఐర్లండ్ రిపబ్లిక్ అధ్యక్షుడుగా ప్రొటెస్టెంట్ శ్రీ ఎర్స్కైన్ చైల్డర్స్ నేడు ఎన్నికయ్యారు పాలనాజాతీయ ఫ్రంట్‌కు చెందిన శ్రీ టామ్ ఓ హిగ్గిన్స్ ఈ ఎన్నికలో ఓడిపోయారు.

సుమిత్రా దేశాయ్ ఫోటోలు లభ్యం: గుజరాత్ యువతి ఆచూకీ దర్యాప్తు బాధ్యత సి. ఐ. డి. లకు అప్పగింత

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

బెంగుళూరు, జూన్ 2: మైసూరు మంత్రివర్గంలో హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఆర్. డి. కిట్టూర్ రాజీనామాకు కారకురాలైన కుమారి సుమిత్రా దేశాయ్ ఆచూకీని తెలుసుకొనే బాధ్యతను ఇప్పుడు రాష్ట్ర సి. ఐ. డి. విభాగానికి అప్పగించినట్లు తెలిసింది.

సుమిత్రా దేశాయ్ ఫోటోలు కూడా పోలీసులకు లభించడంతో, ఆమె ఆచూకీని తెలుసుకోవడానికి మొన్న వాటిని [illegible] కూడా పంపించారు. [illegible] ఆ ఫోటోలను [illegible] తెలిసింది. ఈ ఫోటోలు [illegible].

సుమిత్రా దేశాయ్ కారణంగా రాజీనామా చేసిన శ్రీ కిట్టూర్‌కు, ఆంధ్రప్రభ ప్రతినిధి ఆమె ఫోటో ఒకదానిని చూపగా ఆయన ఈ విషయంపై దర్యాప్తు జరుగుతున్న కారణంగా ఎట్టి వ్యాఖ్యానం చేయలేదు.

సుమిత్రా దేశాయ్ ఫోటోలను [illegible] పోలీసులు పంపించారు.

ఆమె మే 24 వ బెంగుళూరు వదిలి పోయిందని పోలీసులు భావిస్తున్నారు. ఆమె కర్ణాటక ఎక్స్‌ప్రెస్‌లో ఇక్కడి నుంచి బయలుదేరి బీదార్ వెళ్ళినట్లు కూడా తెలిసింది. అయినా ఆమెను గురించి ఇదమిత్థమైన సమాచారం ఏదీ పోలీసులకు ఇంతవరకూ అంతు చిక్కలేదు.

సుమిత్రాదేశాయ్ భద్రతకై కుటుంబ సభ్యుల విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

సూరత్, జూన్ 1: సుమిత్రా దేశాయ్ ఆచూకీ తెలియక ఆందోళన చెందుతున్న ఆమె కుటుంబ సభ్యులు మైసూరు ముఖ్యమంత్రికి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి ఒక టెలిగ్రాం పంపుతూ సుమిత్రా దేశాయ్‌కి ఎట్టి హాని కలుగకుండ చూడవలసిందిగా కోరారు.

ఇటీవలే పెళ్ళి చేసుకుని హనీమూన్‌కు వెళ్లిన అన్నగారైన సుమన్ భాయ్ దేశాయ్ కూడా చెల్లెలిని వెదకడానికి బొంబాయి వెళ్లాడు.

సుమిత్రా దేశాయ్ కుటుంబం ఉధ్నా రైల్వే స్టేషన్‌కు మూడు మైళ్ళ దూరంలోగల [illegible] గ్రామంలో వుంటున్నది. వారికక్కడ 20 ఎకరాల వ్యవసాయ క్షేత్రం కూడా వుంది.

ఈ విలేఖరి మొదట ఆ గ్రామానికి వెళ్ళి సుమిత్రా దేశాయ్ తల్లి భికిబెన్‌ను, కొత్తగా పెళ్ళయిన సుమన్ భాయ్ భార్య శ్రీమతి సుధాబెన్‌ను కలుసుకున్నారు.

హనీమూన్‌కు ఆటంకం

శ్రీ సుమన్ భాయ్ దేశాయ్ యం. యస్. సి. (టెక్స్టైల్) లో ఉత్తీర్ణులై ట్రాంబేలోని భాభా అణుశక్తి కేంద్రంలో సైంటిఫిక్ ఆఫీసర్‌గా వుంటున్నారు. ఆయన తనతోనే పనిచేస్తున్న సుధాబెన్‌ను మే 7 వ తేదీనే పెళ్ళి చేసుకొని, తమ [illegible] వాతావరణంలో హాయిగా హనీమూన్ గడపడానికి వచ్చారు. కాని సుమిత్రా దేశాయ్ వ్యవహారం వల్ల హనీమూన్ సుఖం నశించి, ఆయన చెల్లెలిని వెదకడానికి బొంబాయికి వెళ్ళాడు.

మైసూరు ముఖ్యమంత్రికి టెలిగ్రాం

ఆయన బొంబాయి వెళ్ళే ముందు మైసూరు ముఖ్యమంత్రికి, ప్రధాన కార్యదర్శికి ఒక టెలిగ్రాం ఇచ్చారు.

ఆయన అందులో "మా సోదరి సుమిత్రా దేశాయ్ గురించి పత్రికలలో చదివి ఎంతో బాధపడ్డాము. క్షణకాలం పాటు నేను వార్తను నమ్మలేకపోయాము. ఎందుకంటే ఆమె అటువంటి వ్యవహారాలన్నిటికీ అతీతంగా వుంటుంది. ఆమెను గురించి విరుద్ధ వార్తలు వస్తున్నందువల్ల ఆమె ఆచూకీ తెలియడంలేదు. ఆమె క్షేమంగా వుండడం మాకు ముఖ్యం. అందువల్ల ఈ వ్యవహారంలో ఆమెను ఏవిధంగాను బాధించకుండా చూడవలసిందిగా కోరుతున్నాము. ఆమె ఆచూకీ తెలియగానే దయచేసి తెలుపండి'.

శ్రీ మొరార్జీదేశాయ్‌కి సన్నిహిత కుటుంబం

సుమిత్రా దేశాయ్ తండ్రి స్వర్గీయ సుమన్ భాయ్ రఘునాథ్‌జీ దేశాయ్ అసలు [illegible] గ్రామానికి చెందినవారు. ఆయన పిల్లలు అక్కడే విద్యాభ్యాసం చేశారు. కుమారుడైన సుమన్ భాయ్ వయస్సు ఇప్పుడు 46 ఏళ్ళు కాగా, కుమార్తె సుమిత్రా దేశాయ్ వయస్సు 38 ఏండ్లు.

శ్రీ రఘునాథ్‌జీ మొదట సాంఘిక సేవకునిగా వుండి తర్వాత కాంగ్రెసులో చేరడంతో ఆయన కుటుంబంతో శ్రీ మొరార్జీ దేశాయ్‌కి గుజరాత మహారాష్ట్రలలో కాంగ్రెస్ నాయకులకు సన్నిహిత పరిచయం వుంది.

పెళ్లి సమస్యపై వివాదం

సుమిత్రా దేశాయ్ అసలు ఇంటినుంచి వెళ్లిపోవడానికి కారణం పెళ్ళి సమస్యపై అన్నా చెల్లెళ్ళ వివాదమని వారి తల్లి భికిబెన్ అన్నారు.

సుమన్ భాయ్ ముందు చెల్లెలు పెళ్ళి కావాలని అదీగాక తనకు ఉన్నత విద్యాభ్యాసంకోసం ఇంగ్లాండు వెళ్ళాలని అంటే సుమిత్రా దేశాయ్ ముందు అన్నగారి పెళ్ళి కావాలని పట్టుపట్టిందట. వారి కుటుంబం అభ్యుదయ భావాలతో కూడింది గనుక పెళ్ళికి ఏ కులం అన్న ప్రసక్తి లేదట.

రెండేళ్ళ క్రితం ఈ తగాదా కారణంగా సుమిత్రా దేశాయ్ ఇంటిని వదిలి వచ్చి అధికికి అన్నగారి నుంచి, తల్లినుంచి ఆర్థిక సహాయాన్ని కూడా తిరస్కరించిందట.

Bharat Heavy Plate and Vessels Limited

(భారత ప్రభుత్వ సంస్థ)

బి. హెచ్. పి. వి. [పోస్టు] విశాఖపట్నం—530012 (ఎ. పి.)

No. C4/CT-10/ Dt: 24-5-1973

టెండరు నోటీసు

చిల్లర పనులకు వలయు కార్మికులను సప్లయి చెయ్యడానికి పేరు, అనుభవం కల కంట్రాక్టరుల నుంచి సీలువేయబడిన టెండర్లు ఆహ్వానించబడుతున్నవి. టెండరు ఫారములు సెట్టు 1కి రు. 5— వంతున కంపెనీ కాష్ కౌంటర్ వద్ద చెల్లించి, లేదా కంపెనీ పేర డిమాండు డ్రాఫ్ట్ చెల్లించి దిగువ సంతకందారు నుండి పొందవచ్చును.

టెండర్లు స్వీకరించడానికి తుది తేదీ 20—6—1973.

మెటీరియల్స్ మేనేజర్.

రూపవాణి

జయప్రద ఆర్టుపిక్చర్స్ 'గాంధీ పుట్టినదేశం'

అఖండ గోపాలన్ని ఆకట్టి ఐంచుకొన్న కుటుంబకథ కారణంగా — విశాలాంధ్ర అంతటా శతదినోత్సవాలు జరుపుకుని అఖండ విజయం సాధించిన చిత్రం. పట్టణ పౌరులేకాక ప్రతి పల్లెలోని, ప్రతి యింటివారు చూసి ఇది తమ కథగా భావించి, ఆనందించిన అత్యుత్తమ చిత్రం ''పండంటికాపురం'' అట్టి ఉత్తమ కథను వ్రాసిన ప్రముఖ నటులు డా. ప్రభాకరరెడ్డి నిర్మిస్తున్న సందేశాత్మక చిత్రం ప్రతివాని కథగా ''గాంధీ పుట్టినదేశం'' చిత్రంగా శరవేగంగా నిర్మాణమవుతోంది.

జయప్రద ఆర్టుపిక్చర్స్‌వారి ఈ తొలి చిత్రానికి ప్రతిభావంతుడైన వర్ధమాన దర్శకులు లక్ష్మీదీపక్ దర్శకత్వం వహిస్తున్నారు.

ఛాయాగ్రాహకులు సింహా —'పండంటి కాపురం' చిత్రానికి పనిచేసిన సాంకేతిక వర్గమే ఈ చిత్రానికి పనిచేయడం మరో విశేషం.

గతనెల ఆరంభంలో విజయవాడ ప్రాంతంలో అవుట్‌డోర్ సన్నివేశాల దృశ్యీకరణతో ఈ చిత్రం షూటింగ్ ఆరంభమైంది.

తిరిగి ఏప్రిల్ 29 నుంచి మే 5 వరకు విక్రమ్ స్టూడియోలో ఇన్‌డోర్ షూటింగ్ జరిపారు. కె. వి. నాగేశ్వరరావు, ప్రమీల, లత, జయంతి, త్యాగరాజు, ఆనందమోహన్, రమణారెడ్డి మొదలుగువారు పాల్గొన్న కొన్ని ప్రధాన సన్నివేశాలను సెల్యులాయిడ్‌పై చిత్రించారు.

వాహిని స్టూడియోస్‌లో మే 10 నుండి నెలాఖరువరకు నిర్విరామంగా షూటింగ్ జరిగింది. డా. ప్రభాకరరెడ్డి, షావుకారు జానకి, లత, జయంతి, ప్రమీల, కృష్ణంరాజు, నూతనపటేంద్రరావు, గోపాలరావు, త్యాగరాజు, ఆనందమోహన్ ఋషేంద్ర, నిర్మల, పద్మనాభం, మొదలుగువారు పాల్గొన్న కోర్టు సెట్‌పై చిత్రీకరణ జరిగింది. పెద్ద సంఖ్యలో జూనియర్ ఆర్టిస్టులు పాల్గొనడం మరో విశేషం.

రికార్డింగ్ అయిన 4 పాటలలో ఒక పాట చిత్రీకరణ జరగగా ఇప్పటికి 10 రీళ్ల చిత్రం అయింది. జూన్‌లో జరుగు షెడ్యూలుతో ఈ చిత్రం షూటింగ్ పూర్తవుతుంది.

ముగ్గురు హీరోయిన్లతో ఉద్వేగభరితంగా సాగే, కథ సంవిధానంతో ప్రేక్షకుల్ని ఆకట్టుకొని, సామాజ్యాది — ...స్థలాల పంపిణీ, ప్రాంతాల్లో సంచలనాన్ని రేకెత్తించే ఈ నవరసభరిత చిత్రంలో—

జయంతి: డా. ప్రభాకరరెడ్డి,
లత: కృష్ణంరాజు,
ప్రమీల: కె. వి. నాగేశ్వరరావు,
త్యాగరాజు: ప్రధాన తారాగణం
నిర్మల, రమాప్రభ, రావుగోపాలరావు, పద్మనాభం, రాజబాబు, రమణారెడ్డి, ఆనందమోహన్ పొట్టిప్రసాద్, రావికొండలరావు మొదలుగువారు, సహాతారాగణం. ప్రముఖనటి షావుకారు జానకి ఈ చిత్రంలో అతిథినటి.

సాంకేతిక వర్గం:— మాటలు: మద్దిపట్ల సూరి, పాటలు: దాశరథి, సి. నారాయణరెడ్డి, శ్రీశ్రీ, గోపి—సంగీతం: కోడండపాణి నాయుడు, ఎ. ఆర్. కె. మూర్తి, కళ: అనంతరావ్: కూరు ఎ. మార్తాండ్, ఎడిటింగ్: కృష్ణమూర్తి, ప్రొడక్షన్ మేనేజర్: వెంకన్నబాబు, అసోసియేట్ డైరెక్టర్ : గాదిరాజు కేశవరావు. నిర్మాత: డా. ప్రభాకరరెడ్డి ప్రేక్స్, దర్శకత్వం: లక్ష్మీదీపక్, విడుదల పూర్ణా పిక్చర్స్.


'దోచోర్' లో ధర్మేంద్ర, తనూజ


'గాంధీపుట్టినదేశం' షూటింగ్‌లో కోర్టు సెట్‌పై నటుడు, నిర్మాత, ప్రభాకరరెడ్డి దర్శకుడు లక్ష్మీదీపక్, నటుడు కృష్ణంరాజు

దోచోర్ జూన్ 8 విడుదల

నగరంలో దొంగతనాలు జోరుగా జరుగుతున్నాయి. ఆదొంగ ఏదో ఒక్క వస్తువు మాత్రమే ఎత్తుకుపోతున్నారు. పోలీసు స్పెషల్ స్క్వాడ్ వెతుకుతున్నారు. పోలీసులు టోనీ అనే గజదొంగ అనుమానించారు. ఆదొంగను టోనీ పట్టుకొన్నాడు. ఇంతకీ చిన్న అమ్మాయి తన గుప్పిట్లో పెట్టుకొన్నాడు. కాని పారిపోయాడు. ఒక పెద్ద దోపిడి దొంగతనం కలిసి చేద్దామనుకున్నారు అమ్మాయి. అల్లు దోచుకు పారిపోతూండే ఒక లేడికు ఆ అమ్మాయి చిక్కుకుంటుంది. అంతకుమా రేటారు. దొ అంటున్నాడు టోనీ — సాహసించి దూకాడు ఏం జరిగింది? అదే మనూజ, ధర్మేంద్ర, కె. ఎల్. సింగ్, సుజన్, శోభన్ నటుర్త్ మున్నగువారితో విశ్వనాథ్ దర్శకత్వంలో నిర్మాత ఖోస్లా ఈస్ట్‌మన్‌కలర్‌లో నిర్మించిన ప్రకయందిల్లర్ దోచోర్' కథాంశం. సంగీతం ఆర్. డి. బర్మన్. శ్రీ విజయలక్ష్మీ ఫిలింస్ ద్వారా ఆంధ్రలో జూన్ 8న విడుదల.

బిజిలీ

ఒకే పోలికగల కవలలు బిజిలీ రాధ అను అక్కాచెల్లెళ్ళ కథ. రాధ వినయసంపన్న అయితే బిజిలీ రౌడీరాణిగా తయారైంది. ఇద్దరు స్వభావ విరుద్ధపడిన న భిన్నించిన విచిత్ర సంఘటనలు వివరించే బోల్పూబంగ్లా నుంచి వారి నేపాధ్య హిందీచిత్రం 'బిజిలీ'

ప్రేమాలత, ధీరజ్, రామ్‌మోహన్, రాజన్ హక్సార్, ఇందిర, మాస్టర్ సత్యజిత్, మెహమూద్ జూనియర్, ఫ్యామల్ నటించిన ఈ చిత్రానికి దర్శకుడు రామ్‌కుమార్, సంగీతం ఉషాఖన్నా. ఆంధ్రలో విడుదల శ్రీ గిరీష్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా.

ప్రసన్నలక్ష్మీ పిక్చర్స్

ప్రసన్న లక్ష్మీ పిక్చర్స్ పేరుతో వి. వెంకటరత్నం ఒక సాంఘిక చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఈచిత్రంలో కృష్ణ, చంద్రకళ, కృష్ణంరాజు, ఎస్.వి. రంగారావు, సూర్యకాంతం, రమాప్రభ, లీలారాణి మున్నగువారు నటిస్తున్నారు.

కథ:ఎస్.కల్యాణసుందర్,జగన్నాథ్. మాటలు: బొల్లిముంత శివరామకృష్ణ, సంగీతం:కె.వి. మహదేవన్, కళ: బి. చలం, ఎడిటింగ్: ఎన్. మహేష్.

స్క్రీన్‌ప్లే, దర్శకత్వం పి. చంద్రశేఖర రెడ్డి.

అనామిక (పేరులేనిపిల్ల)

రజత్‌గన్ చలనచిత్ర నిర్మాత, దర్శకుడు నాసిర్‌హుస్సేన్ సహోదరుడు రజతోత్సవ చిత్రం 'కారవాన్' నిర్మాత తహీర్ హుసేన్ సమర్పించు రెండవ చిత్రం 'అనామిక' హిందీ ఎంచరంగుల చిత్రంలో జయభాదురి, సంజీవకుమార్, ఇఫ్తికార్, అస్రాని, హంగల్, అచలాసచ్‌దేవ్, హెలెన్—మొదలైన నటీనటులతో బాక్సాఫీసు ఫార్ములా సస్పెన్సు, థ్రిల్లింగ్, వినోదభరితంగా ఆర్. డి. బర్మన్ ప్రత్యేకంగా సమకూర్చిన మ్యూజికల్ హిట్‌సాంగ్సు మేళవించి నిర్మించిన అనామిక' చిత్రం ఈ నెల 25 వ తారీఖున బొంబాయి జమున థియేటరులోను మరి 25 థియేటర్లలోను బ్రహ్మాండమైన విడుదలచేయుచునా రు.ఈచిత్రాని ఆంధ్రలో హిందీచిత్ర ఎంపిణీదారులు రామకృష్ణ ఫిలిమ్స్ వారు జూన్‌లో విడుదలచేయుడానికి సన్నాహాలు చేస్తున్నారు.

'జగమేమాయ' లో రాజబాబు, మురళీమోహన్, సునందిని

బందరులో సినీనటులకు సన్మానం

బందరుకు ప్రముఖ సినీనటులు శ్రీయుతులు ఎన్. టి. రామారావు, జగ్గయ్య—కృష్ణ, టి. ఎల్. కాంతారావు, శ్రీమతి విజయనిర్మల యింకా యితర సాంకేతిక నిపుణులు.దర్శకుడు శ్రీ వి. రామచంద్రరావు షణ్ముఖయా మూవీస్ వారి 'దేవుడు చేసిన మనుషులు'' వర్ణచిత్రం అవుట్‌డోర్ షూటింగుకు విచ్చేసినసందర్భంలో వారి గౌరవార్థం, బృందావన్ టాకీస్ అధిపతులు శ్రీతటవర్తి రాజా శ్రీ తటవర్తి సత్యనారాయణమూర్తులు టీపార్టీ ఏర్పాటు చేశారు.వారిద్దరూ సినీనటులందరినీ, విజయా డిస్ట్రిబ్యూటర్స్ అధినేత శ్రీ నారపాటి చినకన్నయ్యను పూలమాలాలంకృతులను చేసి.

అనంతరం, శ్రీ ఎన్. టి. ఆర్. ప్రసంగిస్తూ, కళలకు నిలయమైన బందరులో కీ. శే. డాక్టరు పట్టాభి సీతారామయ్య, ముట్నూరి కృష్ణారావు వంటి మహామహులు ఎంతో కీర్తి నార్జించారనీ యిక్కడ ప్రజల అప్యాయత, సహకారం మరువలేమని అన్నారు. ఈ చలన చిత్ర షూటింగులో తాము పొందిన అనుభూతి మరచిపోలేమని అన్నారు. శ్రీ జగ్గయ్య మాట్లాడుతూ బందరు ప్రజలనుంచి లభించిన సహకారానికి కృతజ్ఞత చెప్పారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమంలో బందరు ప్రథమ అగ్రస్థానం వహించినందుకు, బందరు ప్రశస్త్యమునకు నిదర్శనమని అన్నారు. ఈ 6 రోజుల అనుభూతి మరువలేనిదన్నారు.

శ్రీ కృష్ణ, శ్రీ కాంతారావు, శ్రీమతి విజయనిర్మల కూడా ప్రసంగిస్తూ ప్రజలకు కృతజ్ఞతలు చెప్పారు.

సభ ప్రారంభంలో అతిథులకు శ్రీ పి. వి. నారాయణరాజు స్వాగతం చెప్పి, నటులకు పరిచయం చేశారు. శ్రీ జి. వి. గున్నయ్య చెట్టి వందన సమర్పణ చేశారు.

టి. రామారావు పూజ కావించారు.

ఈ చిత్రానికి ఆత్రేయ పాటలు, మాటలు వ్రాయడంతోపాటు ఒక ప్రధాన పాత్ర కూడా ధరించడం విశేషం. చంద్రకళ, శోభన్‌బాబు నాయకీనాయకులు. దర్శకత్వం కె.ఎస్. ప్రకాశరావు, ఈస్ట్‌మన్‌కలర్‌లో నిర్మిస్తున్న ఈ చిత్రానికి కె. ఎస్. ప్రసాద్ ఛాయా గ్రహణం పెండ్యాల సంగీతం సమకూరుస్తున్నారు.

చిత్రంలో ఇంకా లక్ష్మి, రావి కొండలరావు, రావుగోపాలరావు, సూర్యకాంతం, శ్రీరంజని, నిర్మల, పుష్పకుమారి, రాజబాబు మున్నగువారు నటిస్తున్నారు. విజయాద్వారా విడుదల కానున్న చిత్రం ఇది.


మద్రాసులో కళాసాగర్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సంస్థ అధ్యక్షులు డా సి. ముద్దుకృష్ణారెడ్డి, డా బెజవాడ గోపాలరెడ్డి, మద్రాసు కార్పొరేషన్ కమిషనర్ జె వి. ఎస్. రావు పాల్గొన్నప్పటి చిత్రం

మాఁ కీ - మనుగడ

(7వ పేజీ తరువాయి)

అపర్ణ శ్రీనివాస్ వైపు వింతగా, ఆశ్చర్యంగా చూసింది. అతను చాలా పెద్దవాడిలా ఎంత ఎదిగిపోయినట్లు కనిపించాడు.

అపర్ణ కళ్ళు తుడుచుకుని స్థిరంగా కూర్చొంది.

నేను అనవసరంగా మీకందరికీ భారంగా తయారయ్యాను. నేను వెళ్లిపోవటమే మంచిది. కాని ఎక్కడికి? ఎక్కడికి వెళ్లను? ఎవరున్నారు?''

అలా కృంగిపోతున్న అపర్ణను చూస్తే శ్రీనివాస్‌కి చాలా జాలి వేసింది. తనలో తానే నొచ్చుకున్నాడు.

మీరు బాధపడకండి అపర్ణా. మును పెప్పుడో భద్రయ్య గారు ఈ ఫూరికి జరికి అసిస్టెంటు కావాలని చెప్పినట్లు గుర్తు. ఆయనతో చెప్పి ప్రయత్నం చేస్తాను. మీరు ఎక్కడికీ వెళ్ళనవసరం లేదు.

అపర్ణ కళ్ళతోనే కృతజ్ఞత చూపించింది శ్రీనివాస్ యింటికి తిరిగి వచ్చేసరికి లోపల నుండి కబుర్లు వినవస్తున్నాయి. రమణమ్మ ఏమిటో చెపుతున్నది.

అప్పయ్యా, వీడి వరస ఏం బాగాలేదు. ఏదో కాస్త పెద్దవాడయ్యాడు అన్నీ వాడే చూసుకుంటాడని విదిలేశాను. పాపయ్య కూతురు పాలేసేకి వెళుతుంటే చీర కొనిపెట్టాడు. ఆ ప్రసాదం కాస్తా పోయాను. వాడి భార్యకు కూడా చాటుగా డబ్బు పంపుతున్నాడే నా. జీతగాడికి రోగమొస్తే ఖర్చు రాయకుండా ఎంతపడితే అంత యిచ్చేశాడు. వీడి వరస నాకేం అర్థంకావటం లేదు. కొంచ గుండనుదోటట్టుంది.''

పిల్లకాకికేం తెలుసు వుండేలు దెబ్బని ఏదో కుర్రచేష్టలు. నేన్నాడా అంతా నేను చూసుకుంటాను. భయపడాల్సిన పనేమీ లేదు

శ్రీనివాస్ లోపలికి అడుగు పెట్టగానే ముందు పొడుగ్గా చుట్ట కాలుతూ కనిపించింది. అతనికెందుకో భయం వేసింది. ఈమూరెడుముట్టు అపశకునంలాగాకనిపించింది.

అయితే శీనూ, అన్నం తినకుండా ఎక్కడ తిరుగుతున్నావోయ్. పాపం నీ అమ్మ నీకోసం ఎదురు చూస్తుంటేనూ.''

అంతలా దీర్ఘాలు తీసి ఆయన మాట్లాడుతుంటే శ్రీనివాస్‌కి చిరాకు వేసింది. ఏదో అర్థంకానట్టు యింకేదో మాట్లాడకుండా ... ఏదో పోయినట్టు ... వానిపించింది. వాని ఏగురూ పెద్దమ్మ కనిపించే సరికి ప్రయత్నం విరమించుకున్నాడు.

ఇప్పుడేమిన వుళ్లీ ఎందుకొచ్చింది.పట్టుమని మాట్లాడకుండా ఎంత నిగ్రహించుకుందామనుకున్నా శ్రీనివాస్‌కి చిరాకు ఆగటంలేదు. అన్నం ముద్దనీ, వినుగునీ కలిపి మింగేస్తున్నాడు.

రమణమ్మకు మాత్రం మహా సంతోషంగా వుంది. ఒరేయ్, శేషయ్య మావ వచ్చాడా. మహా బాధ లేదనుకో. అన్నీ చూసుకుంటాడు. నీ మెతకదనం చూసి ప్రతి అడ్డగాడిదా డబ్బు ఎగ్గొట్టే వాడే. మన డబ్బు తినుకుని మళ్లీ మనకివ్వటానికి ప్రాణం ఒప్పదుగదరా వాళ్లకు. మహా ఋష్టుడు చూడు శేషయ్య ఎలా వసూలు చేస్తాడో.''

ఆయనిక్కడే కూర్చుంటే వాళ్ళిల్లేమవుతుందమ్మా. అయినా ఆయనకు మనింట్లో వుండాల్సిన అవసరమేమిటి?''

ఈ ఇల్లు మాత్రం ఆయనది కాదా? వియ్యాల వాళ్ళ పిల్లని యిస్తున్నప్పుడు ఆయనకామాత్రం బాధ్యత వుండదూ?''

శ్రీనివాస్ నోటిలోముద్ద గొంతులో జారిపోయింది.

పెద్దమ్మా, నన్నడక్కుండా ఏమాట యిచ్చేశావు?'' —నువ్వు మాట నన్నుటే వచ్చిరట్లా? మీ అమ్మ పోయినప్పుడు యింతవాడిని తీసుకొచ్చాను. శాయమ్మెప్పుడిన సంబంధం కలపాలని అప్పుడే వ్రూాట తీసుకున్నది. మీ పెదనాన్న కూడా ఒప్పుకున్నారు.శాయమ్మ కూతురు పుట్టినప్పటి నుంచీ అనుకున్నదే. ఆడపిల్ల కన్నవాళ్ళు యింతెన్నాళ్లో పూహ కుంటారు? ఇప్పుడు ఏకొచ్చిన ఆటంకం ఏం మాత్రం ఏముందిరా?''

ఎంచెప్పేదాదు శ్రీనివాస్? అతనికే అర్థం కాని బాధ. ఈ శేషయ్యని, శాయమ్మనీ చూస్తే అతనికేమీ రుచించటం లేదు. వాళ్ళు తనని లొంగదీసుకోవాలని చూస్తున్నారనే భావం అతన్ని రెచ్చగొడుతున్నది. డబ్బు ఎరగా చూపి వంచిస్తున్నారనే వూహ అతనికి ఏహ్యంగా కనిపిస్తున్నది. ఇది అన్యాయమైన నేరం. మనిషిని పాచికగా వాడుకుంటున్నారు. వీళ్లందరికీ ఎదురు తిరిగి ఎదైనా చేయగలిగితే?

(సశేషం)

ఇల్లాలు ఓంప్రథమంగా ఎంచుకొనేవి...

...తమిళనాడు రాఫిల్ టిక్కెట్లు

మొదటి బహుమతి : రు. 1,00,000 (ఒక్కొక్క సిరీస్‌కు)

మొదటి బహుమతి, రెండవ బహుమతి గెలుపు నంబర్లకు ముందు, వెనుక నంబర్లకు కన్సొలేషన్ బహుమతులు మరియు ఆకర్షణీయమైన అనేక ఇతర బహుమతులు.

56 వ డ్రా తేదీ 12-6-73

టిక్కెట్టు ఖరీదు రు. 1 మాత్రమే.

డైరెక్టర్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్‌పబ్లిక్‌రిలేషన్స్, తమిళనాడు ప్రభుత్వం, మద్రాసు—9 చే జారీ చేయబడినది.
ఉన్నత ప్రత్యుత్తరాలన్నీ డైరెక్టర్ ఆఫ్ రఫిల్, తమిళనాడు, మద్రాసు—2 తోనే జరుపవలెను

ప్రైవేటుగా జారీ చేయుటకు లోబడి



'ధనమా? దైవమా' లో చంద్రమోహన్, వెనిరాడై నిర్మల

నిర్ఖటిక జలం

కావలసినవి :

సున్నం లేదా ఇప్సంసాల్ట్సు, నీరు, సబ్బు, వైనిగార్.

చేయవలసినపని:

కొళాయిలో నీరు కనుక ఖటికజలం కానట్లయితే దానిలో కొంచెం సున్నం కాని ఇప్సంసాల్టు కాని వేసి, ఆ నీటిని ఖటిక జలంగా చేయండి. ఆ నీటిలో చేతులు కడుక్కుంటే, నురుగు రావడం ఉండదు. దానిని బట్టే అది ఖటికజలం అని తెలుసుకోవచ్చు.

తరవాత ఒక చెంచాడు వైనిగార్‌ను ఆనీటిలో వేయండి. అప్పుడు మళ్లీ ఆనీటితో చేతులు కడుక్కొని చూడండి. అంతకు ముందు నీటికి, ఈ నీటికీగల తేడా ఏమిటో మీకు స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పుడు ఆ నీరు నిర్ఖటిక జలం.

విజ్ఞానవీధి

ఎందుచేత ?

ఖటిక జలంలో లోహసంబంధమైన ఆయువులు సోడియం లేదా పొటాసియం సాల్టులలోని కొవ్వు సంబంధమైన విరుద్ధ ఆమ్లములుగూడా ఇందులో చేరి ఉంటాయి. సబ్బు నురుగునకు కారణభూతమైనవి ఇవె.

వైనిగార్‌లోని సేంకామ్లము ధనాత్మకమైన లోహ ఆయువులు కలిసి లోహ సంబంధమైన లవణములు ఏర్పడతాయి. ఇవన్నీకూడా నీటిలో కరిగేవే.

ఒక చెంచాడు వైనిగార్ సరిపోకపోతే, మరి కొంచెం కూడా వేయవచ్చు. త్రాగే నీటిలో కొంచెం వైనిగార్ వేసినందువల్ల హాని ఏమీ లేదు. అయితే త్రాగేనీరు నిర్ఖటిక జలం కావలసిన పనిలేదు.

—బాబ్ బ్రౌన్

బాలవిహారం

సుభాషిత రత్నావళి

వ్యాఖ్యాత : శ్రీ రెంటాల

లోభశ్చే దగుణేన కిం పిశునతా యద్యస్తి కిం పాతకైః సత్యంచేత్తప సాచకిం శుచిమనో యద్యస్తి తీర్థేనకిం సౌజన్యం యదికిం బలేన మహిమా యద్యస్తి కిం మండనైః సద్విద్యా యది కిం ధనైరపయశో యద్యస్తి కిం మృత్యునా.

లోభ గుణం కంటె చెడ్డ గుణం మరొకటి లేదు. కొండెములు చెప్పడం కంటె పాపం మరొకటి లేదు. సత్యం చెప్పడం కంటె గొప్ప తపస్సు లేదు. నిర్మలమైన మనస్సు కంటె మోక్షం ఇచ్చే పుణ్య తీర్థం లేదు. మంచితనం కంటె ఎటువంటి కార్యాలు నిర్వహించే బలం వేరే లేదు. గొప్పతనానికి మించిన వేరే అలంకారం లేదు. మంచి విద్య కంటె మించిన ధనం లేదు. అపకీర్తి కంటె ఘోరమైన మరణం లేదు.

వాల్యం ప్రియాసు కిత్యాతి ప్రతి ఉంచా ఉంచు; కునా కై గుణం బాధే నిర్మ్లబుబా మునేర్వమతిరా దైన్యం ప్రియాలాపినీ తేజస్వి న్యవలిప్తతా ముఖరతా వక్తృత్వ శక్తిస్థిరే, తతో నాను గుణో భవేత్సు గుణినాం యో దుర్జనై ర్నాంకితః.

దుర్జను లున్నారే — వారు సజ్జనులలో మంచి గుణాలను కూడా చెడ్డ గుణాలుగా పరిగణిస్తారు. అది ఎలాగంటే, సిగ్గుపడేవాళ్ళే చూచి జడుడని చెప్తారు. వ్రతాలు, నియమాలు ఆచరించేవాళ్ళే చూచి దాంభికుడని ప్రచారం చేస్తారు. పవిత్రమైనా లేక సజ్జనుడైనా సరే, మొండి వాడా నిర్మలంగా సందేహాన్ని చూచి ఇతరు కేవలం వేషధారి అని వర్ణిస్తారు. శూరుణి దయలేనివాడని పేర్కొంటారు. ఆత్మ స్వరూపాన్ని మననం చేసుకుంటూ మౌనంగా ఉండేవాణి బుద్ధి లేనివాడని అంటారు. ప్రియమైన మాటలు మాట్లాడే వాళ్ళే, దీనుడని చెప్తారు. తేజస్సు కలవాణ్ణి గర్విష్ఠి అంటారు. వక్తృత్వంలో యుక్తి గలవాణ్ణి వాచాలుడని పరిగణిస్తారు.

ఈవిధంగా చెడ్డవారు, మంచివారిలోని గుణాన్ని కూడా మెచ్చుకోక దోగ, ప్రతిదాన్ని నిందిస్తారు. ఇది వారి స్వభావం.

కోడెనాగు

'నాగరహావు' అను కన్నడ చిత్రం ఆధారంగా ఎం. ఎస్.రెడ్డి తెలుగులో 'కోడెనాగు' అను తెలుగు చిత్రం నిర్మిస్తున్నారు.

మార్చి 14న మూడు పాటలు ప్రసాద్ స్టూడియోలో రికార్డుచేశారు. సప్మశ్రీ ఎస్.

'సంసారకుటుంబం' లో విజయలలిత

ఆంధ్రప్రభ
కళాసాహిత్యవిజ్ఞానవేదిక

భారతీయ సంస్కృతి - విశ్వ విశాల దర్శనము

ఆచార్య
శ్రీ యస్వీ జోగారావు

తరతరాల ఒక జాతియొక్క వైజ్ఞానికమైన నైతికమైన సాంఘికమైన వికాసానిగాని, ప్రగతినిగాని నిరూపించునట్టి సమయములు సంప్రదాయముల సమాహార స్వరూపమే సంస్కృతి అని చెప్పవచ్చు.

"ఒక జనాసికము యొక్కగాని, దేశము యొక్కగాని సంస్కృతి అనగా ఆజాతి సాధించదలచుకున్న ఆదర్శము, లేక ఒక జాతి యొక్క ప్రవర్తన పటిష్ఠత కోసము ఏర్పడి అనుస్యూతముగా ప్రాజ్ఞులచే అనుసరింపబడి పదిమందిచే ఆమోదింపబడిన యొక ప్రమాణము'' అని పరిణత ప్రజ్ఞాదైన శ్రీ రాజాజీ యొక్క వక్కణ.

ఒక విశ్వతోముఖ సంస్కృతి సాధనా ప్రయత్నములో మూడూరనాడు భారతదేశము. ఒకనాడు ప్రపంచములో ఏదేశమూ కన్ను తెరవని కాలములో సార్వకాలికమైన సార్వజనీనమైన సంస్కృతి స్వరూపమును సంభావించినది భారతజాతి. యథాశక్తి ఆచరించినది. ప్రపంచముకులు సాగించినది. మరియొకరికి మార్గదర్శకమైనది. కాని కాలము కర్మము కాకిపోయి బ్రతికి చెడిన జాతి ఆయిపోయినది భారతజాతి. అపుడు మరి. కాలము ప్రతికూలమై మనచేతలు చేతములు విపరీత భావ పరీతములైనవి కాని భారతీయ ధర్మమింకను కాలధర్మము పొందలేదు. భారతీయ సంస్కృతి కింకను కాలదోషము పట్టలేదు.

"ఈశావాస్యమిదం సర్వమ్'' అన్నది మన బ్రహ్మ భావన.

"సర్వ భూతస్థ మాత్మానం
సర్వ భూతాని చాత్మని
ఈక్షతే యోగ యుక్తాత్మా
సర్వత్ర సమదర్శనః'' (భగవద్గీత)

అన్నది మన ఆదర్శము. "సర్వే జనాః సుఖినో భవంతు'' అన్నది మన ఆశయము. "మహాజనో యేన గతః స పంథాః'' అన్నది మన సంస్కృతి.

మన సంస్కృతి సర్వస్వమునకు మూల కందములు వేదములు, వేదశిఖలైన ఉపనిషత్తులు; సర్వోపనిషత్సార భూత భగవద్గీత, సత్యధర్మ జ్ఞాన ఘంటాపథములైన రామాయణ, భారత, భాగవతాది మహాకావ్యేతిహాస పురాణములు, తత్త్వాన్వేషణ పరాయణములైన దర్శనములు. ఇవి యీనాటివి కావు—అతి సనాతనములు. ఆనాటికే పరిమితములుకావు—సార్వకాలిక సంభావనా పరిణతములు. భారతీయ సంస్కృతికి మాత్రమే కొలమానములు కావు—సర్వమానవ సమానైకతానములు. ఆయా గ్రంథములు అన్నిటా వాని అంతరస్థాయులను అంటిపెట్టుకుని యున్న వేదాంతమె విశ్వ విశాలమైన మన సంస్కృతిలోని ఆంతర్యము.

బుద్ధికి బృహస్పతి యైన మన రాజాజీ మహాశయుడు తమ 'హిందూఇజమ్' అనే గ్రంథములో—

'Hinduism'
"Is it possible at this stage of human history to build a religious fabric around the scientific truth as it has evolved and is still evolving?"

అని వారే ఆశంకించుకుని

"Vedanta is the answer. It is not necessary to build a new religion. In India, we have a religion and a philosophy attached to it, as old as civilization itself which is remarkably consistant with science as well as politics..... All culture in India has been rooted in Vedanta.... Vedanta is undoubtedly a living philosophy of life in India, a part of the mental structure of our people. The people of India get it not from a study of books but from tradition

అని చక్కగా సమాధానము చెప్పిరి. అసలు పాశ్చాత్య ప్రపంచమునకు సంస్కృతి భిక్ష పెట్టిన గ్రీకు రోమన్ సాహిత్యములలోను, తాత్త్విక దృక్పథములలోను మనవేదాంత వాసనలున్నవని దాని విశ్వజనీన లక్షణమును గూడ ఉగ్గడించిరి.

"Vedanta has a contribution to make to enduring civilization"

అని చివరికి తీర్మానించిరి. నిజము నిరూపింపగా మన వేదాంతము విశ్వరహస్యము గురించి చేయబడిన సిద్ధాంత ప్రతిపాదనముగా గాక అనత్యపదార్థ పరమార్థమును అవగాహనచేయు కొనవలెనను విశ్వమానవ పరమాశయ సిద్ధి కోసము జరిగిన ప్రయత్నముగాను, ఒకజీవిత కళావిన్యాసముగాను గోచరించునని Theos Bernard మున్నగు పాశ్చాత్య తత్త్వవేత్తలు గూడా గుర్తించిరి.

ప్రాక్తన భారతీయ సంస్కృతి నిక్షేపమైన సంస్కృత వాఙ్మయ ప్రాశస్త్యము గురించి Max Muller పండితుడు తన "Heritage of India" అను గ్రంథములో—

"That literature opens to us a chapter in what has been called the education of the Human race, to which we can find no parallel anywhere else".

అని సెలవిచ్చెను. అట్టిది దాని ప్రాశస్త్యము. వర్తమానజాతిని ప్రబోధింప సమర్థమైనది. నాస్యలో దర్శనీయమైనది. ఆ సాహిత్యములో ఉపనిషచ్ఛాఖ సర్వోత్కృష్టమైనది. దాని సందేశమును ప్రగ్రహించి పాశ్చాత్య ప్రపంచమునకు చాటి చెప్పిన ప్రసిద్ధ జర్మను తత్త్వవేత్తయగు Schopenhauer:

"In the whole world, there is no study so beneficial and so elevating as that of the Upanishads. It has been the solace of my life; it will be the solace of my death".

అని తన్మాత్రప్రయముగ సంభావించెను.

ఆ ఉపనిషద్వాణిలో విశ్వ విశాలమైన బ్రహ్మభావన ఏవిధముగా ప్రతిష్ఠితమైనదో చూడుడు:—

1. "యతో వా ఇమాని భూతాని జాయంతే
యేన జాతాని జీవంతి
యత్ప్రయం త్యభిసంవిశంతి
తద్విజిజ్ఞాసస్వ తద్బ్రహ్మేతి''
—తైత్తిరీయోపనిషత్తు

ఎవనినుండి సర్వభూతములు సంభవించుచున్నవో ఎవనివలన జీవించుచున్నవో, ఎవనియందు లీనమగుచున్నవో అతనిని బ్రహ్మముగా గుర్తింపుము.

2. నిత్యోనిత్యానాం చేతన శ్చేతనానాం
ఏకోబహూనాం యోవిదధాతి కామాన్
తమాత్మస్థం యే—ను పశ్యంతి ధీరాః
తేషాం శాంతిః శాశ్వతీ నేతరేషామ్''
—కఠోపనిషత్తు.

అనిత్య వస్తువులలో నిత్యమును, చేతనములలో చైతన్యకారణము నగువాని కోరికలను తీర్చునట్టి యద్వితీయమును హృదయస్థమై యున్నదియునగు బ్రహ్మ పదార్థమును ఎరుగగలవారికే శాశ్వతమైన శాంతి కలుగును. ఇతరులకు కలుగదు.

3. ఏకోవశీ సర్వభూతాంతరాత్మా
ఏకం రూపం బహుధా యః కరోతి
తమాత్మస్థం యేను పశ్యంతి ధీరాః
తేషాం సుఖం శాశ్వతం నేతరేషామ్''
—కఠోపనిషత్తు

ఎవడు అద్వితీయుడై, సర్వవిశ్వుడై సర్వ ప్రాణి హృదయవర్తియై తన ఏకైక రూపమును కనేకత్వము నాపాదించుచున్నాడో అట్టిదైన ఆ పరబ్రహ్మమూర్తిని సందర్శించువారిదే శాశ్వతానందముగాని యితరులదికాదు.

4. యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసాసహ
ఆనందం బ్రహ్మణో విద్వాన్ నబిభేతి
కుతశ్చన —తైత్తిరీయోపనిషత్తు

దేనిని పొందజాలక మనసుతోపాటు వాక్కులు కూడా మరలిపోవునో అనగా ఏది అవాఙ్మానస గోచరమైనదో ఆ ఆనంద రూపము అయిన పరబ్రహ్మ పదార్థమును తెలుసుకొన్నవాని కెట్టి భయము నుండదు.

5. నా—యమాత్మా ప్రవచనేన లభ్యో
న మేధయా న బహునా శ్రుతేన
యమేవైష వృణుతే తేన లభ్యః
తస్యైష ఆత్మా వివృణుతే తనూంస్వామ్''
—కఠోపనిషత్తు.

ఆత్మపదార్థము ప్రవచనమువలన గాని, బుద్ధి వలనగాని, పాండిత్యము వలనగాని సిద్ధించదు. ఎవడు దానిని పొందవలెనని కోరుకొనునో వానికి దానంతట అదే తన స్వరూపము నావిష్కరించు కొనును.

ఈఉపనిషదుక్తులందు గర్భితమైన బ్రహ్మ భావన విశ్వజనీనమైనదనుట స్పష్టము. నామరూప రహితము, దేశకాలాద్యనవచ్ఛిన్నము అవాఙ్మానస గోచరము నైనది భారతాత్మ భావించిన పరతత్త్వము. అది సర్వభూతాంతరాత్మ. జీవుడే దేవుడన్నంతవరకు సాగినది భావన.

"సర్వంఖల్విదం బ్రహ్మ'' "అహం బ్రహ్మాస్మి'' "తత్త్వమసి'', "అయమాత్మా బ్రహ్మ'' అనగా ఈవిశ్వమంతయు బ్రహ్మమే. నేను బ్రహ్మపదార్థముకనే, నీవును అదే, ఈఆత్మ బ్రహ్మమే అనునవి మన వాఙ్మయమునందలి మహావాక్యములు. అద్వైత తత్త్వ కీలకములు. ఈ అద్వైత దర్శనమును మించినవిశ్వవిశాలదర్శనము మరియుండబోదు. విశ్వజనీనమైన మానవుని ఆది భౌతిక భావనకు పరమావధి సామ్యవాదముకాగా విశ్వజనీనమైన మానవుని ఆధ్యాత్మిక భావనకు పరమావధి అద్వైతము. ఏనాటికైనా నీవి సంగమస్థానమునందే మానవుని మనుగడ చరితార్థము కాగలదని నా విశ్వాసము.

భగవద్గీత యందును:—

"యోమాం పశ్యతి సర్వత్ర
సర్వంచ మయి పశ్యతి
తస్యాహం న ప్రణశ్యామి
సచమే న ప్రణశ్యతి '' 6—30
యే యథామాం ప్రపద్యన్తే
తాంస్తథైవ భజామ్యహం
మమవర్త్మానువర్తంతే
మనుష్యాః పార్థ సర్వశః 4—11
యేప్యన్య దేవతాభక్తాః
యజన్తే శ్రద్ధయాన్వితాః
తేపి మామేవ కౌంతేయ
యజన్త్యవిధి పూర్వకమ్'' 9—23

అను వాక్యములందు అద్వైత భావనయు, ఏకేశ్వరత్వము కంఠోక్తిగా ఉగ్గడింపబడినవి. భాగవతత్త్వము గురించి యింత సువిశాలమైన భావన మరి యేమతమునందు నే వాఙ్మయమునందు నున్నదో అన్వేషించవలయును.

బ్రహ్మభావన తరువాత భారతీయ సంస్కృతికి అనగా మానవ జీవిత సార్థకతకు మూలస్తంభములు పురుషార్థములు — ధర్మార్థకామమోక్షములు. వానిగురించి మన వారి వైఖరియెట్టిదో యించుక పరిశీలింతము.

"ధారణాద్ధర్మ మిత్యాహుః
ధర్మో ధారయతి ప్రజాః
యత్ స్యాద్ధారణ సంయుక్తం
సధర్మ ఇతి నిశ్చయః''

"ధర్మ తత్త్వజ్ఞులు ధర్మశాస్త్రంబని'' వరించు మహాభారతములోనిదీ నిర్వచనము. ధరించునది కాబట్టి దానికి ధర్మమని పేరు. ధర్మము ప్రజలను ధరించుచున్నది. అనగా వారి స్థితిశీల గతిని కల్పించుచున్నది. ఏది ధర్మము? ఏదికాదు? అని నిర్ణయము చేయుటకేమి ప్రమాణమను ప్రశ్న వచ్చునపుడు తర్కము నప్రతిష్ఠితమగా అన్నచో తార్కికను తలచుకొన్నచో బమ్మిని తిమ్మి, తిమ్మిని బమ్మి చేయగలడు. వాదకోవిదులు వారు తరుచు ద్విజిహ్వులు. వారి పలుకులలో యాథార్థ్యము తేలదు. అందుచేత ఆ విషయములో తర్కము అప్రతిష్ఠమైనది. స్మృతి వాక్యములన్నచో అవియు పరస్పర వ్యాహతములు గలిగి సర్వతః పరమ ప్రామాణికములు గావు. మహర్షులుకూడా అన్ని సందర్భములందును ఏకాభిప్రాయము గారు. వారి మధ్యను మతభేదములున్నవి. అందుచేత మహాజనులు ఏమార్గమున పయనింతురో అదే ధర్మమార్గమని యొక మహాభాగుడన్నాడు. భగవద్గీత కూడా ఈవిషయమై ఘంటాపథముగా యిట్లు చెప్పుచున్నది.

"యద్యదాచరతి శ్రేష్ఠః
తత్తదేవేతరో జనః
స యత్ప్రమాణం కురుతే
లోకస్తదను వర్తతే''

సంఘములో శ్రేష్ఠజను లేవిధముగా నడుచుకొందురో ఇతరులట్లే నడుచుకొందురు. ఆశ్రేష్ఠజనులు దేనిని తమ నడవడికి ప్రమాణముగా చేసికొందురో దానినే లోకమంతయు అనుసరించును. ఆ శ్రేష్ఠ జనులకే ధర్మసందేహము వచ్చినపుడు దానికేది ప్రమాణమను విషయమై కాళిదాసమహాకవి తన అభిజ్ఞాన శాకుంతలములో కణ్వాశ్రమములో మునికన్యా వేషధ్యములో యున్న శకుంతలను జూచి హృదయ స్పందనము పొందిన దుష్యంతుని స్వగతముగా ఆ ధీరోదాత్తుని ఆత్మ ప్రత్యయ నిరూపకముగా ఇట్లు వక్కాణించెను:

"సతాంహి సందేహ పదేషు వస్తుషు
ప్రమాణమంతః కరణ ప్రవృత్తయః'' అని

అనగా సందేహాస్పదములైన సందర్భములందు సజ్జనులకు తమ అంతఃకరణ ప్రవృత్తులే ప్రమాణము. హృదయ మున్నమైన ఉత్తమ సంస్కారమున్నచోట, చిత్తశుద్ధి చిరంజీవిగా నున్నచోట మనసు మనసిని వంచించదు. మనస్సెన్నమైన మానవుని వ్యక్తిత్వమునుగూర్చిన యీసంవిధ భావన భారతాత్మయందు విశ్వవీణాశుభ శ్రుతులను విన్పించుచున్నది. సమాజములోని సామాన్య మానవుని నడవడికి ఒడ్డుకలు దిద్దుటకు అనునిత్యము పరిశ్రమించునట్టి జాతియొక్క సంస్కృతికి ప్రగతి యుండును.

ఈక్రింది పంక్తులలో భారతజాతిహృదయ మేవిధముగా ఉద్ఘోషించినదో చూడుడు:

"ఆహార నిద్రా భయ మైథునాని
సామాన్య మేతత్పశుభిర్నరాణాం
జ్ఞానంహి తేషామధికో విశేషో
జ్ఞానేన హీనాః పశుభిస్సమానాః''
—హితోపదేశము.

ఆహార నిద్రాభయ మైథునము లన్నవి పశువులకున్నట్లే మానవునకు నున్నవి. అయితే పశువునుండి మానవుని పార్థక్యమును నిరూపించు విశేషమేమనగా జ్ఞానము. అందుచేత జ్ఞానములేనినాడు మానవుడు పశుతుల్యుడన్న మాట. అందుకే—

"ప్రత్యహం ప్రత్యవేక్షేత
నరశ్చరిత మాత్మనః
కింను మే పశుభిస్తుల్యం
కింను సత్పురుషైరివ''

అన్నారు పెద్దలు. అనుదినము మానవుడు తన నడవడిని తాను సమీక్షించుకోవలెను. ఏమని? నేను పశువువలె ప్రవర్తించుచున్నానా? లేక సత్పురుషునివలె ప్రవర్తించుచున్నానా? అని. అయితే ఎవడు సత్పురుషుడు?

"యథాచిత్తం తథావాక్య
యథావాక్య తథాక్రియాః
చిత్తే వాచి క్రియాయాంచ
సాధూనా మేకరూపతా''

అనగా త్రికరణములందును సామరస్యము కలిగి యుండుట సత్పురుషత్వ ప్రాప్తికి ప్రథమ సోపానము.

"విద్యా వినయ సంపన్నే
బ్రాహ్మణే గవి హస్తిని
శునిచైవ శ్వపాకేచ
పండితాః సమదర్శినః''
—భగవద్గీత - 52—18

సృష్టిలోని సర్వవస్తువులందును సమదర్శనముగలవాడే అనగా ప్రతి ప్రాణియందును భగవదంశను గుర్తించువాడే ప్రాజ్ఞుడని తాత్పర్యము. ఈసమదర్శనము చరమ సోపానము. అది యలవడినినాడు వాడు పూర్ణ సత్పురుషుడు. అట్టిపూర్ణ సత్పురుషుల యునికిచే పునీతమై లోకమంతా ఏకకుటుంబము కాగలదు. జగమంతా భగవంతుని కల్యాణ మండపము కాగలదు.

(మిగతా 6వ పేజీలో)



నజరానా
రాజమండ్రిలో 8 వ అఖిలభారత చిత్రకళా ప్రదర్శనలో ఉత్తమమైనదిగా ఎన్నుకోబడిన చిత్రం.
చిత్రకారుడు శ్రీ ఎం. రాజాజీ



బావివద్ద ప్రమదలు
రాజమండ్రిలో 8 వ అఖిలభారత చిత్రకళా ప్రదర్శనలో ఉత్తమమైనదిగా ఎన్నుకోబడిన కళాచిత్రం.
ఈ చిత్రాన్ని [illegible]

నన్నయ భట్టారకుని ప్రత్యేకత

శ్రీ జి. సుబ్రహ్మణ్యశాస్త్రి

అశేషాంధ్ర ప్రజావాహినికి కవితా విలసిత కావ్యామృత భిక్ష పెట్టిన ఆదికావ్య కవి నన్నయ భట్టారకుడు. ఇది జగద్విదిత సత్య విషయము. ఆయనగారు రాజరాజ నరేంద్రుల వారి కోరికపై వ్యాసభారతాంధ్రీకరణమునకు గడంగి, నారాయణభట్టు గారి సాయమున శ్రీమదాంధ్ర మహాభారతమును రచింప మొదలిడినాడు.

ఆ యాంధ్ర భారతానువాదమున కవి తనకుగల స్వతంత్ర శైలి యేమో వివరించుచూ,

"సారమతిం గవీంద్రులు ప్రసన్న కథాకలితార్థ యుక్తిలో
నారసి మేలునా నితరు
లక్షర రమ్యతనాదరింప, నా
నారుచిరార్థ సూక్తినిధి
నన్నయభట్టు తెనుంగునన్ మహా
భారత సంహితా రచన బంధురు డయ్యె
జగద్ధితంబుగాన్''

అని వ్రాసి కున్నాడు.

ఆ వ్రాసిన్న యీతని "ప్రసన్న కథా కలితార్థ యుక్తి'', "అక్షర రమ్యత'' "నానా రుచిరార్థ సూక్తి నిధిత్వముల'' గురించి మహామహులు కళాప్రపూర్ణ విశ్వనాథ, డా: దివాకర్ల వెంకటావధానీత్యాదులు లెందరో యెన్నో విధముల సోపపత్తికముగా నిరూపించినారు. అంతేకాక, నన్నయ చెప్పుకొనని యింకా కొన్ని ప్రత్యేకతలను, అనగా 'పద ప్రయోగ నైపుణ్యము' బహుశః యిది 'అక్షర రమ్యత' కును, "నానా రుచిరార్థ ముకు'' సమానమే యుండునా మరొక కొత్త రీతిలో వివరించినారు కొందరు. మొన్న నీ నడుమనే శ్రీ టి. నాగసిద్ధారెడ్డిగారు "నన్నయ పదశైలి'' నిగురించి మెత్తని క్రొత్త రీతిని వివరించినారు.

మరి యువి కాకనన్నయ 'కవిత'లోని ప్రత్యేక శైలి మరొకటి కలదా? ఉన్నచో పదెట్టిది? దానిలోని పంథా యెంతవరకు తరువాతి కవి వర్గమున కాదర్శ ప్రాయమైనదని వివరించుటయే ప్రస్తుత వ్యాస పరమార్థము.

ఆంధ్ర భాష అజంతమగుట యొక పురాకృత సుకృతము. అక్షర రమ్యత అందువలననే కలుగుచున్నదనుటలో నతిశయోక్తి లేదనవచ్చును. భాషా జననమేకాలమున నైన దైనను కవితా రచన మొదట శాసనము నధివసించి పిమ్మట లక్షణములకు గురియై, తదుపరి యే నన్నయ, నారాయణ భట్టద్వయ కరావలంబిత కవితగా రూపొందినదని చారిత్రక సత్యము.

శాసన పద్య రచనమైనను అనూహితముగా సంభవించిన చందము కాదనవచ్చును. అంతకు క్రితమే సంస్కృత, ప్రాకృత భాషా పండితులైన పెద్దల ముఖతః ఛందో విషయముల నెరింగిన యువకులు స్వతంత్రతా భావ సముల్లసితులు గావైన తమ వ్యవహారమున నున్న యాంధ్రా భాషా సారస్వతమునకు ప్రయత్నమొనరించి యుందురు. నాటి యార్యుల సమ్మతి యగునేమో యను భయమున పామర జనకుల కవి యెరిగించి తమ చాతుర్యమును, వైలక్షణ్యమును ప్రకటించుకొని యుందురు. ఆ చందములు—ప్రాయశః దాసపద-గీతరీతులై శ్రవణానందకర సంగీతరస తరంగితములై యలరారగా, తద్విధమే కొంతకాలమునకు ఆర్య వ్యవహారమునకు సన్నిహితమై శాసనముల చందమై, జనానందకర కావ్య సందోహమునకు రసనిష్యంది శబ్ద బృందమై యలరారు సందియుండవచ్చుననుటలో యే విప్రతిపత్తియు నుండదు.

వీలనవ, యొక్కమారుగా నన్నయ భారత రచనమునకు తగినంత ఆంధ్రభాషా చందము బుట్టించెననుట పొసగదు. అటనట పద్యరచన ముండియే యుండును. అవియే శాసనములు. శాసనములలోనైన యతి, ప్రాసాదిక విషయ సంజ్ఞలములై నపద్యములు కల్పింపవనిన, నవియు నొక్కచరి యా విధమున జన్మించి యుండవు. నాటికియొద్ది యేనొక భాషాలక్షణ గ్రంథమో, వ్యాకరణ లక్షణమో— యనునుగ్రమముగా నైన బుట్టియుండ వచ్చునను ననుమానము "సంస్కారితాంధ్ర భాషాశ్వ వ్యాకరణ''మైన "ఆంధ్ర శబ్ద చింతామణి'' లోని నన్నయ భట్టారకుల వాక్యమే కల్పించుచున్నది.

నన్నయ తన 'ఆంధ్ర శబ్ద చింతామణి' లోని హలంత పరిచ్ఛేదమున 23వ సూత్రములో క్రియా పదముల— నామములం కారలోపమును వివరించుచూ

"కవి భల్లకైః క్రియాణాం నామ్నాం
చోల్లోప ఇష్యతే
హ్యేషు ప్రథమైక వచనవాక్తే వివృతవు
నాన్తాదయో పి
కథ్యన్తే'' ఆం. శ. చి. హ—23 వసూ

అనేది సూత్రమును రచించినాడు.

అనగా 'కవిభల్లటు'' లను పురాతన లాక్షణికులు ఆకరు తెనుగున క్రియాపద—నామంబుల మధ్య 'ఉ' కారమునకు లోపము నంగీకరించిరి యని తాత్పర్యము. వాని కుదాహరణములుగా "కల్లాపి—విల్లాపి'' గారోక్కన్న చూడ ర్జనులు వత్తురు ములు'' ఇత్యాది పదముల క్రోడీకరించినాడు. దీనిని బట్టి నన్నయ కన్న ముందుగనే 'కవిభల్లట' నామమున నొక వ్యాకరణ పండితుడు తెనుగునకొక వ్యాకరణమును రచించిన సూచనము— నన్నయనాటికే 'కల్లు' 'విల్లు'—జనులు, మునులు, గోరు, ఇత్యాది నామములు, 'చూడరు, వత్తురు' ఇత్యాది వ్యాకరణసాధిత క్రియా పదములు జన వ్యవహారమున బాగుగా నలిగి యుండెనని యూహింప నలగుచున్నది.

కావుననన్నయ భట్టారకుల భారతకావ్య రచనాకాలమునాటికి శాసనముల కెక్కడ స్ఫురత్పద్యరచనము, జనవ్యవహారమున ఆంధ్రభాషా ప్రాచుర్యము, పామర జానపదుల నోట తెలుగు తేనె పాటలు బహుళ వ్యాప్తి నంది యుండెననియు—వాని నన్నింటిని సంస్కరించియే నన్నయ 'ఆంధ్ర శబ్దచింతామణి' రచన మొనర్చి పిమ్మట భారత రచనమునకు బూనెననియు చెప్పుట సమంజసము. అంతియు కాక, 'ఆంధ్ర శబ్దచింతామణి' లోని సంజ్ఞాపరిచ్ఛేదమందలి 40వ సూత్రము. "ఇంద్రాద్యా అపిచగణాః'' అనునది పరికించిన భట్టారకులకు 'ఛందోను శాసనము' నైతము రచించి యుండె యని తోచును. సంస్కృతము నుంచి వృత్తములను, అప్పటికే ఛందోగ్రాహియైన కన్నడ కవితా లక్షణమునుండి 'ప్రాస'మును అరువుతెచ్చికొని యుండినను నాటికే 'తరువోజ, ద్విపద, గీతాదులు శాసనముల కెక్కి యుండినను, నాటికొక 'నియమ సూచిక' (నోట్స్ ఆన్ ప్రిన్సిపల్స్) నేటి 'సమాధాన సూచిక' (ప్రిన్సిపల్స్ ఆఫ్ వాల్యుయేషన్) వ్రాసికొనకుండిన రచనముందుకుసాగి యుండునా? ఎందుకు సాగరాదనిన నిక 'చింతామణి' యుక్కరయు లేకుండెడిది కదా? మరి యిది యున్నదనిన నిట్టిదియు నుండి యుండియే తీరును. ఆటువంటి దొకటి బయటపడి నన్నయ 'శబ్దశాసన' గౌరవమునే కాక ప్రథమాంధ్ర ఛందోనుశాసనుడును అగుగాక.

ఇంత విస్తృతకథాసంపత్తమైన భారతమునకు చంపూ రచన కాకరమైనది. జానపదగేయ ఫణితియే ప్రథమములునది, చిట్టచివరకు లేదినది. కావుననేనన్నయ భట్టారకుడు, యెంత ఛందో రచనాసాగరసంచారిత నావికుడైన ఆ గేయ సంగీత మాధుర్యమును మరువలేదు మరువక తనకుకల్గిన యా యించుక రచనా పరిధిలోనేనేసైని చెప్పిన 'అక్షర రమ్యత'లో శబ్ద సంగీతము'నునింపి యా ప్రత్యేకతకునూ తరువాతి కవులందరకునూ మార్గదర్శకుడై నాడనుటలో సందేహ మానంతయును లేదు. కావ్యకవులనుండి దక్షిణాంధ్ర ప్రబంధ కవుల వరకూ పెద్దనముల తమతమ సంగీత సాహిత్య శక్తులనపూర్ణముగా ప్రదర్శింప చేర్చికొనిరని వాటి 'అ—ఆ'లను యీ ప్రథమాచార్యుడు నేర్పినవే. నీ ఎవ్వరూ తడుమని నన్నయ ప్రత్యేకత యిదిరో.

చూడుడు, ఉదంకుడు నాగలోకమున కేగి నా రాజులందరిని ప్రస్తుతించు ఘట్టమున పరుస పద్యములవలె నాలుగు పద్యముల నొకశైలిని రచించినాడు బహుశః యీరీతియే తరువాతి శతక కవులకు శరణ్య మార్గమై యుండవచ్చునుకూడ. అందు ప్రథమ పద్యము—

బహువన పాదపాద్రికుల
పర్వత పూర్ణ సరస్సరస్వతీ
సహితమహా మహీభర మజస్ర సహస్రఫణ
ఫాలిఁదాల్చెడు
మహాతరమూర్తికిన్ జలధి
శాయికి బాయక శయ్యయైనయ
య్యహిపతి దుష్కృతాంతకు డ
నంతుడు మాకు ప్రసన్నుడయ్యెడిన్

అను ప్రార్థనమున అక్షర రమ్యతలో కాక—రాగ యుక్తమగుపోకళ్ళు, గమకములు, ఆరోహణావరోహణ క్రమమునననుసరించి పామరజనము నైతము తల యూపునట్లున్నది.

అట్లే ఆదిపర్వ, ద్వితీయాశ్వాసమున, గరుడు డమృత రక్షకులతో యుద్ధము చేయు ఘట్టమును వర్ణించుచు నటనట రచించిన కందములు రసస్యందనములై డెందముల కానందమునుమొందింపుచున్నవి. బహుశః యీ కందముల నడకకు తిక్కన సోమయాజి యొక ప్రత్యేకత పులికి పుచ్చికొనిన వాడే య్యైనను, సంగీతానుసారియైన యాగము కముల నన్నయ కందమున వశే యుండవనుట నిరాక్షేపక విషయము చూడుడు.

ఆదితేయులు "పరశు కులిశ కుంతప్రాస బాణాసి ముఖ్య నైనతేయుని తాకినారు. తాకిన వారిని చెదరగొట్టిన వాడైనాడు గరుడుడు. అపుడొక పీన పద్యరచన చేసినాడు నన్నయ. పీనమున పాదచతుష్టయమున పారిన దేవతా కష్టములనభివర్ణించుచూ, పై యెత్తు గీతిలో నిజముగా నన్నయ, కాందిశీకులైన తరుణమున మండగల యా యావేగమునకములు అట్లే పుంచినాడు. అదే సంగీత సరణి. ఆ పూపునే సంగీతమున 'తూగు' అంటారు.

"భీతి—వంది యమర నిక్కాజొందిరాది
త్యులా
శ్వసులు పుత్తరమున కొనర జరచి
రవల వరుణ పవన ధనదయమాసురుల్
పీక దరిగి కాంది శీకులయిరి

అను పద్యమున కలదు. అంతియుకాక, దాని వెన్వెంటనే కల

'తురగ రేణు ప్రకర
ప్రలిహా ప్రరుజాశ్వస్వంత పదనఖలము శ
క్నల గులిశ నిశాత నఖా
వలి పక్షీంద్రుడు వచ్చి వందర లాడెన్''

అనేటి కందమున గల పదబంధన'' రాగ సంబంధమై యలరుటలోనే నన్నయ ప్రత్యేకత.

నన్నయ భట్టారకుల కందరచనమున నొక విలక్షణత కలదు. విలక్షణత అంటే యేమిటి? ప్రతి కందమును రాగరస బంధురముగా నడపుట. అదే నన్నయ ప్రత్యేకత. దానికినాద్యుడు ఆయనే. ఆయన వద్ద ఆవిద్య ఒక హాలిక్కి సోమన పోతనలే నేర్చుకున్నారు. మరొకరికి రాలేదా విద్య. మరి యా విలక్షణత కల కందముల జూడండి. జరత్కారు చరితమున నొక్క కందమును పరికింపుడు.

కడు నుగ్రము దలకిందుగ
బడి వ్రేలుట యిదియునొక తపంబొకొ వాకే
ర్పడ జెప్పు డీ తపంబె
వ్వడుగోరి సనపుడును నయ్యుగ్రము ఖీ విపుల్''
ఆ. ద్వి. 142 ప.

పై కందమును, మాత్రాఛందమునగా విభజించి మెట్లు కూర్చి గేయముగ్గా పాడు కొను వీలుకలదన, నన్నయ కందముల నింత కన్న వైలక్షణ్యము కావలెనా?

జనమేజయుడు సర్పసత్ర మొనరింపుచుండ నాగములులేకముల విలవిల లాడుచు నార్తరావములొసర్చుచు యాగకుండమున బడుచుండె నారవమునాకర్శించి నన్నయ యిట్లుచూచుడు.

"ఆడడ బడియెడు రవమును
గడికాలకి రవము గాలి పలుతిరగుంపుకు
స్పెడు రవమును దిగ్వలయము
గడుకొని ప్రమోయించె మరగ కాయోద్భమ్మ
ఆ. ద్వి. 216.

ఇది పోతనగారి "అడిగెదనని కడువడి జను నను కందమున కాకరమ్మే యుండెనేమో. ఇట్లనేక మను నన్నయ కందములు రాగరస బంధుర మగుటే.

జనమేజయుని సర్పయాగమును మాన్ప నెంచి వచ్చిన ఆస్తీక మహామునివరో. యాగశాలలో ప్రవేశించిన యస్తీకముని విధి యేమి? యాగమును మాన్పుట, నాగుల ప్రాణహరణము నిల్పుట. మరి వాడు, తన యాగసంకల్ప ప్రకటన మొనర్చి "ఆపవయ్యా దాసా!'' అనగలడా! అని నంత మాత్రాన రాజవుసా.

కాంతమునుని లక్షణము వృథాహంకార ప్రకటనము కాదు కదా? సానునయమున రాజును మెత్తబడగొట్టవలె. తన సాకునార్య గరిరవ మునే నచటే ఋత్త్విజులను సమ్మోహపరచి తన మాట కూతనా నోపర్చు కొనన అందుకే సభాంతర సంతతినే పరికించి, గంభీరసుకుమార కందమును సవరించెనో.

"వితత మఖ ప్రయోగ
విధి విత్తము లత్త మధియుతుల్ జన
మృత సుమహా తపోధి
మ లనుగ్రహ నిగ్రహశక్తియుక్తులై
క్రతువున ఋత్విజుల్ కమల
గర్భ సమానులు పూర్వదిక్పతి
క్రతువున యాజకోత్తముల
కంటె ప్రసిద్ధులు సర్వవిద్యలన్

అంటూ మనోహర రాగాలాపన చేసిన్నారు. కావుననే "సద్యుత్వంలు ప్రియంబున — నిట్టి స్తుతవ కిద్దయిచ్చిన ఘనంబుగ పక్షయుంబుగు'' నన్నారు.

మరి యింతకు పూర్వమా ముని యాగమున లేదా? రాజునూ, వంశమునూ, యాగమును పొగడిన పద్యములు కలవు కదా? అవినీ అవుటక మిక్కడే పనిచేసింది నన్నయకు. ఒక రాజాను కదిలించుట కన్న ఒక ముని నదన్యద్యి [illegible] దము నలా అలా కదిలించుట యుత్తమము, వారిపై వినరవలసిన గానరహరిని యుఱంతి పదముల కూర్పుతో వదలినాడు.

అదొకఆరోహణావరోహణ క్రమమునొక్కయీ యా పద్యవనముల నున్నట్లు మిగిలిన పద్యము లేదు. అదే నన్నయ ప్రత్యేకత.

[సశేషం]

వైద్య విజ్ఞాన వీచికలు!

ఎలర్జీ అంటే ఏమిటి?

కొందరికి ఉన్నట్లు ఉండి హఠాత్తుగా పడిశం పట్టి వెంటవెంటనే గుక్క తిప్పుకోకుండా తుమ్ములొస్తాయి. కొందరికి పొగగాలి పడదు. కొంతమందికి కొన్ని ఆహార పదార్థాలు పడవు. పసుపు ముట్టుకుంటే కొందరికి చర్మం దురదపెట్టి వాస్తుంది. అదే విధంగా చింతపండు తింటే పడవనా రుంటారు. నాకు పడదండీ చేస్తుంది, ఇది చేస్తుంది అనేవారిని మనం తరచు చూస్తుంటాం. దానికి మని కారణ మేమిటి? శరీర రసాయనిక ధర్మంలో ఏ లోపంవల్ల [illegible] వస్తుంది అని పరిశోధకులు తెలుసుకుంటున్నారు. పువ్వుల వాసనకి కొందరికి నొప్పి వస్తుంది. అలాగే కొన్ని పదార్థాల తాకిడికి ఒంటిమీద దురదలు కలుగుతాయి.

శరీర ధర్మం

ప్రకృతి ఒక్కొక్కరి శరీర తత్వాన్ని అనుసరించి ఉంటుంది. కొంత వంశపారంపర్యంగా కూడా సంక్రమిస్తుంది. దురదలు కలిగినప్పుడు "హిస్టమిన్'' అనే ఒక రసాయనిక ప్రాసకం మన శరీరంలో స్రవిస్తుంది. అది గోకినకొద్దీ ఎక్కువై విపరీతమై దురదలు, దద్దులు, శరీరంపొంగి బిగ్గరలిగుసుటవంటి ప్రమాదానికి దారితీస్తుంటుంది. అలాగే కొన్ని మందులు, ముఖ్యంగా పెన్సిలిన్ వంటివి కూడా ఇంజక్షను ఇచ్చినప్పుడు శరీరం వాచుట, దురదలు మొదలగుట వంటివి కలిగి, ఒక్కొక్కసారి ప్రాణాపాయం కూడా సంభవించడం మనం తరచు చూస్తుంటాము. అందుకే పెన్సిలిన్ వంటివి కొన్ని నేక్షనులు, మందు, కొద్దిపాటి డోసులో పరీక్ష చేసి, శరీర తత్వానికి పడుతుందా లేదా అని చూచి మరీ ప్రయోగించాలి. ఇంజక్షనులు మరీ ప్రమాదకరంగా వుంటాయి కొందరికి పడక. దురదల ఎలర్జీవంటి వాటికి "యాంటీ హిస్టమిన్'' వంటి మందులు వాడతారు. అవి "ఎవిల్'' "ఫొనొప్టాల్'' "పెరిటాన్'' వంటి మందులు దురదలను తగ్గిస్తాయి. కాబట్టి వంటికి పడక ఎలర్జీ కలిగించేవాటిని మనం తీసుకోవడం తగ్గించాలి. పువ్వులు ఎక్కువగా పూసే కాలంలో పువ్వులలోని పుప్పొడి గాలికి కొట్టుకువచ్చి మనం పీల్చే గాలితో కలిసి, ముక్కుతిత్తులలోనికి పోయి ఎలర్జీ కలుగజేసి, తుమ్ము కలుగజేస్తాయి. అలాగే, దుమ్ముకణములు మనం పీలిస్తే కూడా ఎలర్జీ కలుగుతుంది కనుక, ముక్కుకి గుడ్డ అడ్డంగాపెట్టుకుని, నాటినుండి తప్పించుకోవచ్చును. అలాగే ఆహార పదార్థాల విషయంలో జాగ్రత్త తీసుకోవలెను. ఈ ఎలర్జీ నుండి తప్పించుకోటానికి అన్ని పదార్థాలకీ అలవాటు పడే పరిశోధనను "Decentralization'' అని అంటారు. కాని, అది ప్రస్తుతం అందరికీ అందుబాటులో లేదు.

—సుశీలా మహంతి

నేటి రైతాంగం

గ్రామ వనాలు

శ్రీ గుమ్మలూరు సత్యనారాయణ

మన దేశం అసలు గ్రామాల జాడతి. గ్రామాల వాతావరణంబట్టి వచ్చిన జీవిత విధానమే మన సంస్కృతిగా గణనకు వచ్చింది. కొన్నివేల సంవత్సరాల గాలివానలకు తట్టుకొని తన స్వభావం నిలబెట్టుకొనిన గ్రామ వాతావరణం ఇన్నాళ్ళకు ఏదో పాసనల సంపర్కమువల్ల వంకరపుయి వంకరభాషలోపడి ఎటో పోతూనది. ఏమి రానున్నదో ఇప్పట్లో వూహింపడను మాత్రము కష్టము. మనకు దేశస్వాతంత్ర్యము వచ్చిన తర్వాత ఈఅవనాగ్ర గతిక్షీణతరమయినది. బాపూజీ కన్నమౌనాలత జారలుచాచి పరుగులెత్తుతూన్నది. జీవిత సంఘర్షణలు ఎక్కువయి బతుకులో ప్రతి నిమిషము ఒక యుగంగా మారింది. ఈ పాతిక సంవత్సరాలలో ఆధునిక తరంగాల తాకిడికి తారుమారైన వాటిలో ముఖ్యంగా గ్రామాలే అలసటి వచ్చింది.

గ్రామాలు సాధ్యమైనంతవరకు స్వయం సమృద్ధముగా స్వయం పోషకముగా ఉండాలని, ఏటిస్వమయిన ఆర్థిక వ్యవస్థకు గ్రామాలే పునాదికావాలని, తగు సిద్ధాంతాలను వారి ప్రాగల్భ్య సమరములో పొందుపరిచి, పోరాడిన బాపూజీ వారి అనుచరులు ఈనాడు మనలో లేరు. నిరుడాటి తెప్పను తగలబెట్టినట్లు ఆసిద్ధాంతాలయితే మన దాస్య విముక్తిని ధిగవనూ వాటినే ఇప్పుడు విస్మరించాము. కాలజన్మలెత్తిన పాత సిద్ధాంతాలు ఇకమనకు పనికిరావు అన్నాము. కొత్త ఆలోచనలకు అందరూ పెద్దలే ఒకరు వేసిన ముగ్గు వింకొకరు చెరుపుతువారు. చివరకు ఎక్కడవేసిన గొంగళి అక్కడయినా ఉంటె బాగుండును, కాని నాలు మూలాల చిరుగు పట్టింది.

పంచవర్ష ప్రణాళికా రచనలలో గ్రామమే ప్రధానాంశముగా ఉండి, దేశ ప్రగతికి పునాదిగా వ్యవహరించాలని పెద్ద పెద్ద మొత్తాలలో పథకాలు మంజూరు చేశారు. కాని అవి మహానగరాలతో మొదలుపెట్టి క్రమముగా గ్రామాలపైన పర్యవసానము ప్రారంభించాయి. సముద్రపు పోటులో నదిలోనికి ఎగదన్నిన నీరు ఉప్పగా ఉంతక తీపిగా ఉంట్లుందా? గ్రామ వాయుకల్పము విర్ణించాల. తగు శిక్షణకు అవకాశమిప్పాలి అన్నారు. దానితో సంస్కారశుద్ధిలోపించినవిహాయక్రోణితయారయి, యాదవ కుల మువలము మాదిరి బల్లె వల్లెకు వాదవాదక స్థిరపడ్డారు. అయినా వారి అస్థిర ప్రవర్తన వలన ఒకనాటి మన గ్రామాలు ఈనాడు సంగ్రామ వాటికలుగా మారినవంటే ఆశ్చర్య పడనక్కరలేదు. ఎవరిని ఏమని అంటాము. కడుపు చించుకుంటే కాళ్ళపై పడుతుంది. ఐదే బాధ. ఉమ్మడిగా కొన్ని పనులు జరిగితేగాని, గ్రామానికి సంపద చేకూరదు. అటువంటి ఉమ్మడిపనుల ఆలోచనలేదు, ఉన్నాపరిమితమై పోయినది. అయినా ఆచరించమని పైనుండి ఆజ్ఞలువస్తే వాటివల్ల ఈనాయకులకు వారి గ్రామాలలో ఎంతవరకు ఉపయోగం ఉంటుందో అంతవరకు నడిపించి ఆంతతో ఏదో సాకుచెప్పి పథక నిర్వహణములకు తిలోదకాలిస్తారు. అటువంటి అవస్థలలో చిక్కుకున్నదే గ్రామవనాల ఆలోచన కూడా.

మూల ప్రయోజనము విస్మరించాము. పౌరులు, పాలకులు సమష్టి శ్రేయస్సు కొరకు నిర్వహించ వలసిన ప్రాచీన ధర్మాలలో, చెట్లనునాటి పెంచి, ప్రోత్సహించుట ఒకటి. దేశవ్యాప్తమైన ఉద్యమరూప మివ్వాలని ఇరవై సంవత్సరాలపూర్వము వృక్షారోపణ ప్రక్రియలతో వనమహోత్సవ మనే పేరిట ఒక జాతీయోత్సవముగా జరపాలని ప్రభుత్వం మాదేశించింది. అది వెలిగిన రోజులు లేక పోలేదు కాని ఈనాడు మాత్రం ఒక వన్నులాట వండుగగా తయారయింది. వచ్చిన చిక్కేమంటే ఈ ఉద్యమాన్ని నడిపిస్తే ఏదో పదవులు వస్తాయని ఆశించిన వారికి ఆశాభంగమయింది. నాకులాభంలేనిపని నేనెందుకు చేయాలి? అనే వారెక్కువమంది. నిజమే నష్టపడమని ఎవ్వరూ చెప్పరు. కాని ఒకరు ఆశించేలాభం, తన ఒక్కరికే అంతా ఉండాలా, లేక పలుగురితో బాటు తనకుకూడా ఉండాలా అని ఆలోచించే వారుంటే గ్రామాలలో ఇటు వంటి ఉమ్మడిలాభంగలపనులు దిగజారిపోవు.

ఇప్పుడు రైతాంగాన్ని ఎక్కువగా కనపడకుండా బాధిస్తూ ఉన్నది వన సంపదలోపమే. అది గ్రహించుటమేలు. నీటియొద్దడి ఏటేటా ఏఏ రీతం. పశుగ్రాసం ఏనాడో విండుకుంది. ఇక దేనందిన వాతావరణము భరింపరాని విపరీతాలలో ఉనుది. గేదెలకు వంటకొరకు పుల్లపుడక తెచ్చుకుందామంటే ఎక్కడకు పోగలము—అనేప్రశ్న ముందుగా ఎదురవుతుంది. ఒకనాడుండిన చెట్లనుకొట్టివేసి, పుంతలను పోరంబోకులను పచ్చింగా వేరేవిధంగా వాడుకలోనికి తీసుకొనిరావడము జరిగింది. వాతావరణవైపరీత్యాలకు ప్రతి గ్రామానికి రక్షణావరణలుగా మండిన చెట్ల గుంపులు పోయాయి. ఈ దుస్థితి వలన గ్రామకంఠంచుట్టూ ఉన్న వ్యవసాయం ఎంతనష్టపోతూన్నదో రైతాంగానికి ఎవరూ ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. కాని, జరిగిన లోటుకి సర్దుబాటుచేయగల చెట్లగుంపులను ఉరిచుట్టూ, ఎండ్లచుట్టూ నాటి, గ్రామవనాలను పెంచుటలో ఆత్యావసరము ఉన్నదని మాత్రం హెచ్చరిక చేయవలసి వచ్చింది. కనీసము ఈ ఉమ్మడిలాభం కొరకైనా, గ్రామాలలో ఐక్యకార్యాచరణ వస్తుందా?

తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలకు జరిగిన ఎడ్ల పరుగు పోటీలలో తూర్పు గోదావరిజిల్లా మండపేట వాస్తవ్యులు శ్రీ బి. వి. ఎస్. చౌదరిగారి ఎడ్లు ప్రథమ శ్రేణితో గెలుపొందిన దృశ్యం

భారతీయ సంస్కృతి-

(5 వ పేజీతరువాయి)

"అయం నిజః పరోవేతి
గణనా లఘుచేతసాం
ఉదారచరితానాంతు
వసుధైక కుటుంబకమ్"
—హితోపదేశము.

వీడు నావాడనీ, వీడు పరాయివాడనీ అనుకొను వారు అల్పులు. లోకమంతటిని ఏకబీజముగా చూచువారుదార చరితులు. ఈవిధముగ భగవంతుడు విశ్వరూపుడని భావించి ప్రకృతి ప్రత్యణువున భగవదంశను గుర్తించి అందుచే లోకమంతటిని ఏకబీజముగా చూడవలెనని ఆవశ్యకతను నుద్ఘాటించి సమదర్శన స్వరూపమును, సంస్కార ప్రవాహమును నిరూపించి వసుధైక కుటుంబ వినాదమును హృదయముతో సందర్శించిన భారతీయ సంస్కృతి భారత జాతికి మాత్రమే పరిమితమైనది కాదు. అది విశ్వమానవ సమాజ సమాకాంక్షను చేసినట్టిదని వేరే చెప్పవలెనా?

కడను పురుషార్థములు గురించియు, సత్యాహింసల, భూతదయ విద్యాజ్ఞానశీలాదులగు మానవుని బహిరంతర వ్యక్తిత్వమును పాలించు బహువిషయముల గురించియు భారతీయ కోవిదులు చేసిన భావనలు చెప్పిన పలుకులను. ఉర్వీ సర్వస్వమునకును ఉత్తమోపదేశములు, బంధుర సందేశములు, అనితరసాధ్య రమణీయములైన ఆదేశనులు.

"నారు ధనమూలః మిదం జగత్" అని అర్థ ప్రాధాన్యము నుద్ఘాటించినా, "అర్థానాముర్జనే దుఃఖం అర్జితానాంచ రక్షణే నాశే దుఃఖం వ్యయే దుఃఖం ధిగర్థా దుఃఖభాజనమ్" మనుస్మృతిని అర్జనము, రక్షణము, నాశము వ్యయములలో సంతాపమును కలిగించు దాని లక్షణము, "పరోక్షే తైవశవుచానామర్థ శవుచం పరం స్మృతమ్" అని ధనసంపాదనాది కృషిలో పాటించవలసిన పవిత్రతను గుర్తించినారు. అంతేకాదు అర్థార్జనమెంత అభినివేశముతో చేతుమా ధర్మాచరణ మంతకన్న అభినివేశములో చేయవలెను. శాశ్వత బ్రహ్మకల్పముగా జీవింతుమన్నట్లుగా అర్థార్జన చేయవలెననియు, అయితే అప్పుడే మృత్యువుచే గౌర గౌర ఈడ్చుకొని పోబడుచున్నట్లు ధర్మాచరణము చేయవలెననియు భారతీయులు చెప్పుచున్నది. అనగా అర్థార్జనమునకు ఫలము ధర్మాచరణమే యని తెలుపుచున్నది అట్టిచో ధనార్జనము ధర్మసహకృతముగా సాగవలెనని వేరే చెప్పవలసిన పనిలేదు.

ఇక కామ పురుషార్థము గురించి ఒక్క చక్కనిమాట:

"నజాతుః కామః కామానాం
ఉపభోగేన శామ్యతి
హవిషా కృష్ణవర్త్మేవ
భూయఏవాభివర్ధతే"
—మనుస్మృతి

ఆజ్యము పోసిన కొలది అగ్ని ప్రజ్వరిల్లినట్లు అనుభవించినకొలది కామము అంతకంతకు అధికమేయగును గాని ఉపశమింపదని -దాని స్వభావ జీవలక్షణమును కనుగొన్నారు.

చతుర్థ పురుషార్థము గురించి వారేమని భావించిరో చూతము:—

"వేదాంత సిద్ధాంత నిరుక్తి రేషా
బ్రహ్మైవ జీవః సకలం జగచ్చ
అఖండ రూపస్థితి రేవమోక్షో
బ్రహ్మాద్వితీయే శ్రుతయః ప్రమాణమ్"

అనగా జీవుడును సచరాచర జగత్తును కేవల బ్రహ్మస్వరూపములే అనియు, వేదప్రమాణము ప్రకారము ఏకైకమైన ఆ పరబ్రహ్మ రూపస్థితియే మోక్షమనియు భావము.

"మోక్షకారణ సామగ్ర్యాం
భక్తిరేవ గరీయసీ
స్వస్వరూపాను సంధానం
భక్తి రిత్యభిధీయతే"

అనగా మోక్షలబ్ధికి గల కారణము లన్నిటిలోను భక్తియే అగ్రగణ్యమైనదనియు స్వస్వరూపానుసంధానమే భక్తియనియు భావము. భక్తితత్త్వ విశ్వరూపసమును ప్రదర్శించినది భాగవతము.

మనవారి సత్యాసత్యయు బుద్ధియెట్టి గమనింపుడు:

'సత్యమేకేశ్వరో లోకే
సత్యేధర్మః ప్రతిష్ఠితః
సత్యమూలాని సర్వాణి
సత్యాన్నాస్తి పరంపదమ్"
—రామాయణము.

అనగా లోకములో సత్యమే ప్రత్యక్ష దైవీభావము, సత్యమునందేధర్మము ప్రతిష్ఠితమై యున్నది. జగత్సర్వము సత్యమూలకమే. సత్యముకంటే ఉత్తమ పదము మరిలేదు. సత్యముయొక్క సర్వోత్కృష్టతను స్థాపించ కొరకు ఒక హరిశ్చంద్రుడే అవతరించినాడీ దేశములో. అట్టి సన్నివేశము ప్రపంచములో ఎచ్చటను ఏనాటియమందును ఎఱుగతో సదవిష్యతి.

"అహింసా పరమో ధర్మః", అని, శాంతి తుల్యం తపోనాస్తి" అనియు మన ఉమ్మడి మనుగడ, కత్యంతావశ్యకములైన అహింసా— శాంత్యాదికము గురించి యిటువంటి అర్థవంతములైన ఆభాడికములకు లెక్కయేలేదు.

సర్వధర్మ వ్యవస్థకును అధిష్ఠాన ప్రాయమైనది భూతదయ.

తస్మాత్ జీవదయాతుల్యో
నక్వాపి జగతీతలే
తస్మాత్ సర్వ ప్రయత్నేన
కార్యాజీవదయాన్వభిః"

అనగా భూతదయకు సమమైన ధర్మము లోకములోలేదు. అందుచేత విశ్వప్రయత్నము చేసి అయినా భూతదయను ప్రకటించవలెను. ఆదినుండి భారతీయ సంస్కృతి ప్రాణస్వరూపులలో పరోపకారమొకటి

"పరోపకారాయ ఫలన్తి వృక్షాః
పరోపకారాయ వహన్తి నద్యః
పరోపకారాయ చరన్తి గావః
పరోపకారార్థ మిదం శరీరమ్".
—భర్తృహరి నీతి శతకము.

అన్నారు పెద్దలు. అంతేకాదీ సూక్తిని చిత్తగింపుడు:

"యస్మిన్ జీవతి జీవన్తి
బహవస్తు సజీవతు
కాకోఽపి కిం నకురుతే
చంచ్వా స్వోదర పూరణమ్"
—విక్రమార్క చరిత్రము.

అనగా ఎవడు జీవించుటవల్ల పదిమందికి వాడు నిజముగా జీవించుచున్నట్లు బ్రతుకు తెరువేర్పడు చున్నదో బ్రతుకంటే పొట్ట పోసుకొనుటయే, అయితే కాకి చేయుచున్న పనియు అదేకదా.

ఉపకృతి సాహసికతయా
క్షమపి గణయన్తి నో గుణినః
జనయతి హి ప్రకాశం
దీపశిఖా స్వాంగదాహేన".

అనగా గుణవంతులు తమకు వినాశము దాపురించినను కాతరు చేయక తమ ఉపకార పారీణతను సాహసముతో ప్రదర్శింతురు—దీపము తాను కాలిపోవుచు ఇతరులకు వెలుగు నిచ్చునట్లు. అసలు పరోపకార పరాయణతయే సర్వసంస్కృతి మూలమంత్రములకును బీజాక్షరము వంటిదందురు. కడచన్న శిబి ప్రభృతుల కథలు కట్టుకథలనుకొన్నను భారతీయ చరిత్ర పరోపకారయుతః పరీవాహబహుళమైనది.

అయితే భారతీయులు కర్మ సిద్ధాంత ప్రవణులు, అన్నిటికి దైవముపై భారమువేసి కాళ్ళుజాచి కూర్చుందురు. కార్యశూరులుకారు. పురుషకార హీనులు అను నొక అభాండము మనవెత్తిని పడియున్నది. కాని భారతీయ ధర్మదేవత గుండెకాయ భగవద్గీత ఎందుకు పుట్టినట్లు? పురుషకార ప్రబోధముకొరకు. అప్రసన్నానము చేసిన అర్జునుని చేత మహాభారతము చేయించినది. రామాయణములో జగదేక మహాకవి వాల్మీకి ఏమన్నాడు?

విక్లబో వీర్యహీనో యః
స దైవ మనువర్తతే
వీరాః సంభావితాత్మానో
న దైవం పర్యుపాసతే
దైవం పురుషకారేణ
యోసమర్థః ప్రబాధితుం

సదైవేన విసన్నాహః 'పురుష సోఽవసీదతి' అనగా అసమర్థుడై సదా దైవముపై భారము వేయును. కాని వీరుడు వేయ్యడు. ఎవడు తన పురుషకారముతో దైవమును లొంగదీసుకొలేడో వాడు విపత్తుల పాలవుతున్నాడు. హితోపదేశకర్త కూడా ఈవిషయమై ఇలా చక్కగా సెలవిచ్చినాడు.

"ఉద్యోగినం పురుషసింహ ముపైతి లక్ష్మీః
దైవేన దేయమితి కాపురుషా వదన్తి
దైవం నిహత్య కురు పౌరుషమాత్మశక్త్యా
యత్నే కృతేయది న సిద్ధ్యతి కోఽత్రదోషః'
—హితోపదేశము.

పురుషకారమునకు ప్రాధాన్యము కల్పించు ప్రబోధ మింతకంటె ఇంకేమి కావలెను?

సంస్కృతుల దాంపేయమునకు శాసోపనము శీలము. దాని విషయమునను దేశాచార విషయమునను మనవారి దెంత విశిష్టాత్మక సందర్భమైన దృష్టియో పరికింపుడు:—

"కింకులేన విశాలేన శీలమేవాత్ర కారణం
కృమయః కింనజాయన్తే కుసుమేషు సుగంధిషు"
—విక్రమార్క చరిత్రము.

వ్యక్తికి విలువనిచ్చునది శీలమే కాని కులము కాదు. మంచి తావిగల పువ్వులలోనూ క్రిములు పురుగులు పుట్టుటలేదా? అందుచేత పుట్టిన కులము గొప్పతనము కొలుత ప్రబలముకాదు.

"యస్మిన్ దేశే య ఆచారః
న్యాయదృష్టః సుకల్పితః
స తస్మిన్నేవ కర్తవ్యః
దేశాచారః స్మృతో భృగో!''
—దేవలస్మృతి.

ధర్మానురుద్ధముగా విధేశమున ఏది ఆచారమై యున్నదో అదే అక్కడ అనుసరింపదగినది.

ఇలా ఏవిషయము పట్టి చూచినా భారతీయుల భావన, దర్శనము విశ్వనిశాలమైనవిగానే తోచును. అందులో అయదార్థమైనది, తర్కసహము కానిది, తాత్కాలికమైనది, పరిమిత ప్రయోజనాత్మకమైనది లేనే లేదని చెప్పను.

అసలు మన వాఙ్మయములో, అటు వైదిక శాఖలో గాని, ఇటు లౌకిక శాఖలలోగాని ఎక్కడ ఏకృతిని పట్టి చూచినా ఉత్తమ సంస్కృతి సహకృతమైన ఉపదేశ పౌరభము గుబాళించుచునే యున్నది. మన వాఙ్మయ ప్రయోజనాలలో ఉపదేశమునకొక విశిష్టస్థానమున్నది. వేదశాస్త్రములలో ప్రభుసమ్మితముగాను పురాణాలలో సుహృత్సమ్మితముగా కావ్యనాటకాదులలో కాంతా సమ్మితముగా ఉపదేశము సాగవలసినదేం ఇదంతా ఎందుకు? సామాన్య మానవుని సంస్కృతి మహితుని చేయుటకే.

[సశేషం]

స్వీకారం

శ్రీ భక్తి పారిజాతాలు

పుటలు: 70, వెల: రు. 1, రచన: కుమారి కూచిబొట్ల కృష్ణవేణి, ప్రకాశకులు: శ్రీరామకృష్ణ అండ్ బ్రదర్స్, శ్రీరామ దూతాశ్రమము, విలసపిల్లి, అమలాపురం తాలూకా, తూ.గో.జిల్లా.

శ్రీ చంద్రశేఖర శతకము

పుటలు: 28, వెల: అమూల్యము గ్రంథకర్త: అఖండం శీతారామశాస్త్రి, ప్రకాశకులు: ఏ.సీతారామశాస్త్రి 39, జానకిరాంపిళ్లె వీధి, వెస్ట్‌మాంబళం, మద్రాస్—33.

కడుపుకోత

పుటలు: 14, వెల.50పై., రచయిత: ప్రచురణ కర్త: బడాలరామయ్య ఆంధ్రోపన్యాసకులు, 11వ క్రాసు, జయనగరం, మైసూరు—9.

అభిప్రాయాలు అనుభవాలు

పుటలు: 144, వెల: రు 5, రచయిత: లింగం వీరభద్రయ్యచౌదరి, ప్రచురణ: త్రివేణి పబ్లిషర్సు, మచిలీపట్నం, మద్రాస్1.

రిఫ్లెక్షన్స్ ఆన్ ది వెస్ట్

పుటలు: 62, వెల:2—50, రచయిత: యల్. టి.వి. చౌదరి, పోల్ డిస్ట్రిబ్యూటర్స్: త్రివేణి పబ్లిషర్సు, మచిలీపట్నం, మద్రాస్—1.

కొత్త స్వర్గం

పుటలు: 56, ప్రచురణ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి నిజామాబాద్.

పుస్తకపరిచయం

శ్రీ చైతన్య మహాప్రభువు

అనువాదకుడు: విద్వాన్ వేంటూరి భక్తవత్సలం, క్రౌన్ 1/8 289 పుటలు, ప్రతులకు: శ్రీ గౌడీయ మఠము, గుంటూరు. రూ. 6—00.

పరాత్పరుడగు భగవంతుడు అనంత మాధుర్యమూర్తియగు శ్రీకృష్ణుడే. ఆకాశంలోని నమస్త ప్రాకృత గోళాలకు అవ్వలగల 'విరజానది' అనే సముద్రపు అవలిగట్టున అప్రాకృత భువనాలున్నాయి. వాటిలో గోలోకం, దానిచుట్టూ బ్రహ్మలోకం ఉన్నాయి. గోలోకం యొక్క క్రిందిభాగం పేరు 'పరవ్యోమం'. శ్రీమన్నారాయణ నామధారియై భగవానుడు దాని ఏలికగా ఉన్నాడు. గోలోకపు పై సగం యొక్క పేరు 'కృష్ణలోకం' దానిలో బృందావనం, ద్వారక, మధుర అని మూడు భాగాలున్నాయి. శ్రీకృష్ణుని వైభవ విలాసాలు ద్వారకలోనూ, మధురలోనూ ప్రకాశిస్తూ ఉంటాయి. వాటికి తన్మయులైనవారు ఆ రెండుచోట్ల నివసిస్తూ ఉంటారు. 'బృందావనం' అనే భాగంలో ప్రేమకే ప్రాధాన్యం ఈ ప్రేమ ప్రాకృతమైనది కాదు. అప్రాకృతం. ద్వారకలోని ప్రేమ నియమబద్ధము. శ్రీకృష్ణుని భార్యల ప్రేమ దీనికి ఉదాహరణము. బృందావనంలోని ప్రేమకు గోపికల ప్రేమ ఉదాహరణము. వారిలో రాధిక ప్రేమ ఉత్తమోత్తమము. ఆమెది కోరికలులేని, ఫలితం ఆశించని మహా ప్రేమ. అలా భగవంతుని ప్రేమించే వారు నిత్యానంద నిమగ్నులై బృందావనంలో నివసిస్తారు. ఈ ప్రేమ తత్త్వాన్ని భూమిమీద ఎవరు అలవరచుకుంటారో వారు బృందావనవాసులు కాగలుగుతారు.

చైతన్యుడు ప్రవచించిన ఈ తత్త్వాన్ని గురించి, ఆ మహాభక్తుని జీవితాన్ని గురించి చదువరులకు తెలిపే ఈ గ్రంథాన్ని ఇంగ్లీషులో డాక్టర్ సచ్చిదానందదాసుశాస్త్రిగారు లండన్‌లోని ఇండియా ఆఫీసు గ్రంథాలయంలోనూ, బ్రిటిష్ మ్యూజియం గ్రంథాలయంలోనూ, లభించిన సుప్రసిద్ధానేక గ్రంథాలు ఆధారంగా రచించారు. బ్రిటిష్ మ్యూజియం గ్రంథాలయ ప్రాచ్యభాషా సర్వవేక్షకుడు డాక్టర్ బార్నెట్ యొక్క సంహితలు, సంప్రదింపులలో తెలిసిన అంశాలూ గ్రహించారు. ఇట్టి విశిష్ట గ్రంథపు ఈ తెలుగు అనువాదం సులభ గ్రాహ్యమైన చక్కని శైలిలో సాగింది.

క్రీ. శ. 1456 ఫిబ్రవరి 18 వ వంగదేశంలోని నదియా గ్రామంలో జన్మించి, నవద్వీపము నందలి ప్రసిద్ధ విద్యాపీఠములో అభ్యసించి, వ్యాకరణంలో మహాపాత్యాన్ని పాండిత్యాన్ని సంపాదించి, ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన 'నిమాయి', 'గౌరాంగుడు' అనే పేర్లు కలిగిన శ్రీకృష్ణచైతన్యుడు శచీదేవి, జగన్నాథ మిశ్రుడు, అనే దంపతుల సుపుత్రుడు, 'ఈశ్వరపురి' అనే గురువర్యుడు ఇతనికి గోపాల దశాక్షరీ మంత్రాన్ని ప్రసాదించాడు. అప్పటి నుంచీ చైతన్యుడు భక్తావేశంతో పొంగిపోతూ "కృష్ణా! ప్రియా! ఎక్కడకు వెళ్ళావయ్యా! వల్లభా! నా హృదయాన్ని హరించి నన్ను త్యజించావే" అని ఆక్రోశిస్తూ, దొర్లుతూ క్షణం నవ్వుతూ, క్షణం విలపిస్తూ, తనను తాను మరచిపోయేవాడు. ఆనాటి భారతీయ విద్యావంతులు దేవుడికీ, తమకూ భేదంలేదనీ, తామే దేవుడని భావిస్తూ వుండేవారు. హిందువులు మహమ్మదీయులుగా మారేవారు. రాజులు మహమ్మదీయులు కావడంచేత, హిందువులకు బాధలు కలిగేవి. ఈ స్థితిలో కృష్ణభక్తి ఒక్కటే శరణం అని చైతన్యుడికి అవగాహన అయింది. చైతన్యుని సౌందర్యం, నృత్యగరిమ, గాన మధురిమ అమోఘము. ఈ శక్తులను తన కార్యక్రమంలో వినియోగించి, బ్రాహ్మణులయెడ భక్తిగౌరవాలు కలిగి, వారి పాదజలము కూడ సేవించి, విష్ణుభక్తుల సేవ, వారి పాదధూళిశిరస్సునధరించడమూచేసి, నీటి వల్ల అపారమైన స్వీయ వివేక,పాండిత్యాలవల్లా హిందువులనూ, మహమ్మదీయులనూ వశం అను చేసుకున్నాడు. ఈ విధంగా హిందూమతం ఆ ప్రాంతాలలో నిలుపబడ గలిగింది. జగత్తు సత్యం అని, మిథ్య కాదనీ, ఈశ్వరుడు, జీవుడు, వేరు వేరని, భగవంతుని శక్తి వల్ల జీవులూ, ప్రకృతి ఏర్పడి యనమాదిఆధారపడి నడుస్తున్నాయని, ఆయనను శరణు పొందడమూ, ఆయన ప్రేమపూర్ణమైన మహాధ్యానంతో సేవించడమూ మానవులకు పరమకర్తవ్యమని, ఆయన బోధించాడు. వర్ణ, వర్గ విభేదం లేని సంఘజీవనం కోరుతున్న నేటి కాలంలో చైతన్యుని జీవితకథ ఆయన బోధనలూ, ప్రజాహృదయార్హాలు.

—శ్రీ దేవమళ్ల రామచంద్రరావు

సాహిత్యోపన్యాసములు

తిరుపతి వెంకట కవులను గూర్చి వారి జయంతి సందర్భంలో పలువురు ఇచ్చిన ఉపన్యాసాల సంపుటిందిది. డెమ్మీ 108 పేజీలు వెల: రు. 1—50 ప్రచురణ, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, కళాభవన్, హైదరాబాద్.

తిరుపతి శాస్త్రి వెంకటశాస్త్రులు వారలను గూర్చి వారివారి కుమారులు వెంకటావధాని, దుర్గేశ్వరశాస్త్రిగార్లు ఇచ్చిన ఉపన్యాసములు సాక్షాత్పరిచయంతో ఇచ్చినవి గావున స్వభావోక్తి సుందరములుగా చరిత్ర సత్యములుగానున్నవి. ఇందు వారుదహరించిన చాటువుల మనోహరములు.

పింగళి లక్ష్మీకాంతంగారు తిరుపతి వెంకటకవుల నాటకాలను గూర్చి ప్రసంగించారు. కాని అందులో అవిషయం ఏమంచుమించు లేవట్లే. శ్రీనాథుని అనువాద పద్ధతిని గూర్చి ఎక్కువగా ఉంది. ఎందుకో!

శ్రీ సర్వ శేషయ్యగారు ఆ జంటకవుల కృతులను గూర్చి చేసిన ప్రసంగం లక్ష్య లక్షణ సమన్వయ విశేషాలు విలువగల విషయాలు.

శ్రీ దివాకర్ల వెంకటావధాని గారు వారి అవధానములు చాటువులమీద చేసిన ఉపన్యాసంలో వారి హాస్య చమత్కృతి యుక్తి ప్రయుక్తులు ఆశుపద్యరత్నాలు అందినూ మధురంగా ఉంది.

ఇక శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు వారి కావ్యాలను గూర్చి ప్రసంగించారు. పారాయణము: వారి కావ్యములు యుందుకంటె వారి చాటువులు అవధానాలు హేళనలు చమత్కారాలు ఆక్షేపణలు ప్రతి స్పర్ధల పెదిరింపులలోని గడుసుదనం సభలలో స్థాపించి ప్రతిభావైభవం వెచ్చుకొన్నారు. వారికా విషయాలలో గల గౌరవ రాశికావ్యములందు లేదనా రు. అంటూ వారి కావ్యాలను గూర్చి మాట్లాడ వలసిన దని అడుగుటమే మాకుండు దయాలేక పోవుట ఆ పరిశీలన మడియొవ్వరిచేతనైనా చేయించవలెను. నేను దానికి తగను. నా కావ్యదృష్టికి వారి కావ్యదృష్టికంటె భిన్నమైన దేమోనని నాభావము. అని ముగించారు.

శ్రీ సత్యనారాయణగారి ధోరణిలో గురువులేకారు పరమేశ్వరుడు కూడా ఒక్కప్పుడు ఆగడు. అనేకంలో బయలుపడిన ఆయన భావాలు వారు మెచ్చుకొన్న తక్కిన సుగుణాలకు మంచి ప్రతిష్ఠమ బలాన్ని చేకూరునట్లుంటాయి. ఈ వ్యంగ్య పర్యాద శ్రీ సత్యనారాయణ గారు ఆ గురువుల దగ్గర నేర్చుకొన్నపాఠమే. వారి పాఠంవారికి అప్పగించారు. ఇదీ బాగానేఉంది. ఇది వినోదకరమైన గ్రంథం.

—క. వెం. సి. దీక్షితులు

గ్రహస్థితి

రవి, శనులు వృషభంలో బుధ, శుక్ర, [illegible]. మిథునంలో రాహువు, ధనుస్సులో కేతు, మకరంలో కుజుడు, కర్కాటకంలో చంద్రుడు, మిథున, కర్కాటక, సింహ రాశులలో.

ఈ వారము వేరుశనగపప్పు, నూనెధరలు, పసుపు హెచ్చు తగ్గులుగా వుంటవి.

తారాబలం-చంద్రబలం

జూన్ 3 వ తేదీ మొదలు జూన్ 9 వ తేదీ వరకు

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1పా)

ఈ వారము శుక్ర, కుజ, కేతువులు అనుకూలురు. మీరు ఈవారము కొంచెం శ్రమ తీసుకొని ప్రయత్నిస్తేగాని ఫలితం కనపడదు. ఆలోచిస్తూ కూర్చుంటే వున్న కాలం కాస్తా గడచిపోతుంది. ధైర్య సాహసాలతో కొంచెం ప్రయత్నించి చూడండి. పనులు నెమ్మదిగా అనుకూలమవుతవి. వృత్తి వుద్యోగ వ్యవహారాల్లో సమస్యలు మబ్బువలె విడిపోవచ్చును వృత్తి ఆదాయం మాత్రం లభ్యమవుతుంది మధ్యమధ్య ఖర్చులు పెరిగి ఋణాలు కూడా చేస్తారు. ఉద్యోగులు అధికారవర్గంతో మంచిగా వుంటూ వ్యవహరించాలి. సంభాషణలలో జాగ్రత్తగా మాట్లాడుతూ వుండండి. వ్యాపారస్తులు ఆశించినదానిలో సగంభాగం వస్తుంది. వినుగురల ప్రయాణాలున్నా లాభిస్తుంది. హోర్సుతో కాలం గడపండి. స్పెక్యులేషన్ సామాన్యం.

వృషభం

(కృత్తిక2,3,4పా, రోహిణి, మృగశిర1,2పా)

ఈ వారము గురు, బుధ, శుక్రులు అనుకూలురు గ్రహబలం క్రితం వారం కంటె బాగుంది. చాలాకాలం నుండి ఆశించి పొందని పనులు యిప్పుడుపొందగలరు. మనస్సుకు ప్రశాంతి ఏర్పడుతుంది. ఆదాయమందు మంచి అభివృద్ధి కనబడుతుంది. బంధుమిత్రుల వలన సహకార లాభములున్నా విందువినోదాలతో ఇంటా బయటా సుఖంగా కాలక్షేపం చేయగలరు. సంఘంలో మాట మంచి మర్యాద మన్ననలు గౌరవాలు బాగానే వుంటవి. వ్యాపార ఉద్యోగులకు పరిస్థితులు బాగా అనుకూలంగా వుండి ఆదాయం బాగా ఆర్జించగలరు. మీ గ్రహస్థితి మీకు ఉపాధమైన వాటిని కూడా సాధ్యమయ్యేటట్లు చేస్తుంది. లాభసాటిప్రయాణాలు విరివిగా చేస్తారు. ఆరోగ్యం పట్లశ్రద్ధ చాలా అవసరం. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

మిథునం

(మృగశిర 3,4పా, ఆర్ద్ర పునర్వసు 1, 2, 3)

ఈ వారము శుక్రుడు మాత్రము అనుకూలము. మీరు ఈ వారం ఎంత నిగ్రహించుకుందామనుకున్నా శక్తికి మించిన కార్యభారం ఖర్చులు ఒకవిధంగా మిమ్ములను క్రుంగదీస్తూ వుంటవి. వ్యాపార వ్యవహారాల్లో కూడా క్రమపద్ధతి నిదానంగా కనుపించవచ్చు. ఏ సమయంలో ఏమి జరుగుతుందోనని ఎప్పటికప్పుడు ఎదురు చూడవలసి వస్తుంది. మొత్తం మీద విశ్రాంతి చాలా తక్కువ. కుటుంబ విషయాల్లో కూడా రోజో రూపంగా చికాకులు వుంటూనే వుంటవి. యిప్పుడులు మధ్యమధ్య కొంత అశాంతికి దోహదమిస్తవి. ఎదురు చూస్తున్న ఆదాయం చేతికందడం చాలా కష్టం. బంధుమిత్రుల సహకారాలు అర్థిస్తూ వుండండి. పనులు నెమ్మది మీద కొంత శ్రమతో నూ ఖర్చుతో నూ పూర్తికాగల అవకాశాలున్నాయి. స్పెక్యులేషన్ లాభించదు.

కర్కాటకం

(పునర్వసు 4పా, పుష్యమి, ఆశ్లేష)

ఈ వారము గురు, శుక్ర, రవి, శని, రాహువులు అనుకూలురు. ఈ వారం మీకు సాధ్యం కాని పని అంటూ వుండదు. వృత్తులలో ఆశించిన ఫలితాలు లభిస్తవి. శత్రుకోటి మీ దృక్పథం నుండితప్పుకు పోతారు. వ్యవహార రాజకీయాలన్నీ కలిసివచ్చి రాజీమార్గములు ఏర్పడతాయి. వ్యాపార ఉద్యోగులకు, ఆదాయాలలో మంచి అభివృద్ధి కనపడుతుంది. సంఘంలో పేరు ప్రతిష్ఠలు క్రమంగా పెరుగుతవి. వారం మధ్యలో వృత్తులలో గాని శుభసంబంధమైన విషయాల్లో గాని ప్రయాణాలు చేస్తారు. విందువినోదాలతో హాయిగా కాలక్షేపం చేయగలరు. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా)

ఈ వారం బుధ, శుక్ర, రవి శని కేతువులు అనుకూలురు. గ్రహానుకూలతమిశ్రమ ఫలితాలిస్తవి. మీ వృత్తి ఉద్యోగ వ్యవహారాలు యథాతథంగా సాగిపోతూ వుంటవి. వ్యవహారాల్లో రాజీమార్గాలకు అంకురార్పణ ఏర్పడుతుంది. రాజీ చేసుకోవటం మీకే మంచిదని గుర్తించండి. బంధుమిత్రుల తాకిడి ఒక ప్రక్క భారంగా వున్నా చేతిలో సైసా లేకున్నా దైవానుగ్రహం వల్ల ఏదో విధంగా పనుయాలికి సైకం చేకూరుతూ సంతోషంత కాలక్షేపం చేయగలరు. ప్రయాణాల్లో శ్రమ బాగా వున్నా లాభిస్తవి. అనవసరమైన వాగ్వివాదాలకు తావివ్వకండి. హోర్సుతో మాట్లాడుతూ వ్యవహరించండి. ఆదాయాలు గత వారం కంటె కొంత మెరుగ్గా వుంటవి. స్పెక్యులేషన్ సామాన్యం.

కన్య

(ఉత్తర 2, 3 3 పా, హస్త 1, 2 పా)

ఈ వారము గురు, బుధ, కుజులు అనుకూలురు. ఎక్కువ శ్రమ లేకనే ఫలితాలు తేలిగ్గా సాధించగలరు. వ్యాపార వ్యవహారాల్లో క్రమపద్ధతి నిదానంగా కనుపిస్తుంది. వ్యవహారాల్లో విజయ అవకాశాలు కనుపిస్తవి. ఉద్యోగ వ్యాపారాల్లో ఆదాయాలు కూడా బాగుంటవి. సంఘంలో మాట మంచి మన్ననలు గౌరవాలు బాగా లభిస్తవి. ఎదురు చూస్తున్న ఆదాయాం చేతికంది వున్న అవసరాలు గడచిపోతూ వుంటవి. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కనుపిస్తవి. లాభ ప్రయాణాలుంటవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

తుల

(చిత్త 3,4పా, స్వాతి, విశాఖ, 1,2,3పా)

ఈ వారము శుక్ర, రాహువులు మాత్రం అనుకూలురు. ఈ వారం మీకు అన్నీ చిల్లర సమస్యలు ఎదురవుతవి. వీటివల్ల కష్టనష్టాలేవీ రావు. కాని మనశ్శాంతి చాలా తక్కువగా వుంటుంది. మీ పరిస్థితిని అర్థం చేసుకొనకుండా మీ సహాయం కొరకు మీ చుట్టూ తిరిగేవారుంటారు. ఇతరుల మాట కాదనలేని స్థితిలో కార్యభారం, ఖర్చులు ఆకస్మికంగా పెరుగుతవి. ప్రస్తుతం వృత్తిలో చెప్పుకోదగిన లాభనష్టాలేవీ వుండక పోవచ్చును. వ్యవహార విషయాల్లో రాజీమార్గాన పోవటం మీకే మంచిది. పందాలకు పట్టుదలలకు యిది సమయంకాదు. కొంచెం శ్రమ, ఖర్చుతో మీ పనులు నెమ్మది మీద అనుకూలం కావచ్చు ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. కుటుంబంలో ఆరోగ్యాలు కూడా అంతగా తృప్తినివ్వవు. తగాదాలకు దూరంగా వుంటూ వుండండి. స్పెక్యులేషన్ లాభించదు.

వృశ్చికం

(విశాఖ 4పా, అనూరాధ, జేష్ఠ)

ఈవారం బుధ, శుక్రులు అనుకూలురు మీ వృత్తులలోనూ ఇతర వ్యవహార వ్యాపార ఉద్యోగాల్లోనూ కొంచెం చికాకు వుంటూ వుంటవి. మరి కుటుంబంలో ఆరోగ్యాలు కూడా అంతంతమాత్రం గానే వుంటవి. బంధుమిత్రుల తాకిడికి ఖర్చు బాగా పెరగటం చేబదుళ్ళు విరివిగా చేయటం వలన కొంత అశాంతికి గురికావడతారు. మైత్రి సంబంధించిన రుగ్మతలు కూడా వుంటవి. మీ మాటపై యితరులకే గాక మీకే నమ్మకం లేనట్లుంటుంది వృత్తులలో సైతం సరిగా వుండదు. ఆర్థిక ఇబ్బందులు హెచ్చవుతవి. వాక్‌శూరులైన నలుగురిలో తేలిక పడకుండా బయటపడటం చాలా మంచిది. పరులతో జాగ్రత్తగా మాట్లాడుతూ వుండండి. ప్రయాణాలు ఎక్కువగా లాభించవు. స్పెక్యులేషన్ లాభించదు.

ధనుస్సు

(మూల పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పా)

ఈ వారము గురు, రవి, శని, కుజులు అనుకూలురు. ఇంతకు ముందు మిమ్ములను నిరుత్సాహపరచిన ఉద్యోగ వ్యాపార వ్యవహారాలు ఈ సమయంలో బాగా అనుకూలిస్తవి. అయితే మీరనుసరించే విధానాలలో క్రమపద్ధతి, కట్టుబాట్లు చాలా అవసరం. ఉద్యోగులు అధికార వర్గం ఆదరణలు బాగా సంపాదించుకొనగలుగుతారు. ప్రమోషన్లు గాని, ఇంక్రిమెంట్లు గాని వుండగలవు. మీకు రావలసిన సైకం సకాలంలో చేతికంది అవసరములు గడచిపోతూ వుంటవి. సంఘంలో మాట మంచి మన్నన గౌరవాలు బాగానే వుంటవి. ఆదరించే బంధుమిత్రులు వచ్చి సహాయాలు కూడా చేస్తారు. శుభకార్య ప్రస్తావనలుంటాయి. ప్రయాణాలు లాభిస్తవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

మకరం

(ఉత్తరాషాఢ234పా, శ్రవణం ధనిష్ట 1, 2పా)

ఈ వారము బుధ, కేతువులు అనుకూలురు. మీ వృత్తి ఉద్యోగాల్లో క్రమశిక్షణతో బాగా మెలగవలసి వుంటుంది. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాల్లో అభిప్రాయ భేదాలు చిన్నచిన్న నష్టాలు వచ్చే సూచనలున్నాయి. జాగ్రత్తగా వ్యవహరించుకుంటూ పోవాలి. తగాదాలు రాకుండా జాగ్రత్త పడాలి. గృహ వాతావరణంలో కూడా కొంత అశాంతి వుంటూ వుంటుంది. ఉద్యోగులు అధికార వర్గంతో మంచిగా వుంటూ పోవాలి. అనుకున్న పనులు జరగటం చాలా కష్టం. కుటుంబంలో మధ్యమధ్య అనారోగ్యాలు ఆదుర్దా భయసందేహాలు వుంటూ వుంటవి. ఖర్చు పెరిగి ఋణాలు కూడా చేయవలసి వస్తుంది. ఆర్థిక ఇబ్బందులు హెచ్చవుతవి. అనవసర తగాదాలు ఏర్పడవచ్చు. హోర్సుతో వ్యవహరిస్తూ కాలం గడపండి. ప్రయాణాలు లాభించవు. స్పెక్యులేషన్ లాభించదు.

కుంభం

(ధనిష్ట 34పా, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పా)

ఈ వారము శుక్ర—రాహువులు మాత్రం అనుకూలురు. మీ శక్తిని బట్టి అవకాశాన్ని బట్టి నడుచుకోవటం చాలా మంచిది. ఎవరో సహాయం చేయగలరన్న నమ్మకంతో భారమైన పనులకు పూనుకొనకండి. డబ్బు వినియోగించదలచిన పనులలో ముందు వెనుకలు యోచించకొని జాగ్రత్తగా వ్యవహరించుకుంటూ పోవాలి వ్యాపార, ఉద్యోగాల్లో ప్రత్యక్షంగా జరిగే అపకారాలేవీ లేకపోయినా ఆలోచనలకు అనుమానాలకు కారణాలేర్పడతాయి అర్మేయులని అనుకున్న వారే వ్యతిరేకులై వ్యవహరిస్తూ వుంటారు. మీ పనులు మీ ప్రయత్నాలు గుంభనతో చేసుకుంటూ పోవాలి. ప్రయాణాల్లో శ్రమ బాగా వున్నా లాభిస్తాయి. స్పెక్యులేషన్ సామాన్యం.

మీనం

(పూర్వాభాద్ర 4పా, ఉత్తరాభాద్ర రేవతి)

ఈ వారము గురు, శుక్ర, బుధ, రవి, శనులు అనుకూలురు. లోగడ పరిష్కారం కాని సమస్యలు యిప్పుడు ఒకదారికి వచ్చి తేలిగ్గా పూర్తి అవుతవి. మనస్సుకు విశ్రాంతి ఏర్పడుతుంది. దైవదర్శనం, తీర్థయాత్రలు చేసే అవకాశాలున్నాయి. బంధుమిత్రులతో విందు వినోదాలతో సుఖంగా కాలక్షేపం చేస్తారు ఇంటాబయటా సుఖసంతోష వాతావరణం వుంటుంది. సంఘంలో మాట మంచి మర్యాద మన్ననలు బాగా పొందగలరు. వ్యాపార ఉద్యోగాల్లో అదనపు రాబడికి మంచి అవకాశాలున్నాయి. దూరప్రయాణాల వల్ల లాభిస్తుంది. రాజకీయ సాంఘిక కార్యక్రమాలలో పాల్గొంటారు. గౌరవాలు బాగా లభిస్తవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

—శ్రీ యలంరాజు గోపాలకృష్ణమూర్తి

ప్రప్రథమపు దాహపు వలపు

నేడు విరిసిన స్నేహపు వలపు పిపాస తీర్చవలసిన కాలం—నేటి కాలపు పానీయం మజా పొందవలసిన సమయం. నిజంగా నేటి కాలపు పానీయం—లిమ్కా! కొంచెం కారం, తీపి, పులుపు మరియు మజా నిచ్చే నిమ్మ వాసన, ఆరోగ్యంలో తాజాదనం తెచ్చే విటమిన్ సి తో. గుర్తుంచుకోండి. లిమ్కా కాక్‌టెయిల్ మరియు పంచ్‌లో కలుపుటకు అత్యుత్తమమైనది.



ASP/B/L-49

Limca is the registered trademark of Bisleri (India) Pvt. Ltd.

మనిషి-మనుగడా

శ్రీమతి వాసిరెడ్డి కాశీరత్నం

[గత ఆదివారం తరువాయి]

ఇవన్నీ చెప్పి రమణమ్మ కొడుకు ఏమి చెప్తాడో విందామని ఎదురు చూస్తూ కూర్చుంది. శ్రీనివాసు కెందుకో చలాభయం వేసింది. ఈ బెడద ఎలా తప్పుతుందిరా భగవంతుడా అనుకున్నాడు.

"ఇప్పుడు పెళ్ళికి తొందర ఏమిటమ్మా. నాకేమంత వయస్సు మించి పోయిందని కొత్తగా ట్రాక్టరు కొన్నాంగదా తోటలో పంపు సెట్టు పెడదామనుకుంటున్నాను. ఈ పనులతోటే నాకు వూపిరి తిరగ కుండా వుంటే మళ్ళీ ఈ గుదిబండ ఎందుకమ్మా."

"ఔరేయ్ ఇటుచూసి చెప్పు కోడలువస్తే ఈ పనులన్నీ చెయ్యవద్దని అడ్డం పడ్తుందిరా? సిరిరా మోకాలు ఒడ్డుతా నంటావేమిరా నువ్వేం. చిన్న పిల్లననుకుంటున్నావా? పెళ్లి జరిగితే ఈ పాటికి ఇద్దరు పిల్లలు పుట్టేవాళ్ళు నాకు మాత్రం ఎవరున్నారురా? బిక్కు బిక్కు మంటూ ఒక్కదాన్ని ఇంట్లో మీ పెదనాన్న పోయాక ఇల్లు బావురు మంటున్నది. నాబాధ నీకేం తెలుసురా.?"

రమణమ్మ చివరి అస్త్రం ప్రయోగించింది. శ్రీనివాసు గటుక్కున తింటున్న పెరుగన్నంలో గ్లాసెడు నీళ్ళు వంపేసిలేచి పోయాడు.

అతను విసురుగా గుమ్మందాటి వెళ్లుతుంటే యిటకారువున్న మగవాళ్ళిద్దరూ గబుక్కున లేచినిలబడి మొహా మొహాలు చూసుకున్నారు.

ఎటుపోతున్నది తెలియకుండానే నడిచి బజార్లో కొచ్చాడు శ్రీనివాసు. అక్కడ అతనికి ముందుగా కనిపించింది చలమయ్య.

"ఔరేయి శీనూ, రాఘవాపురం శాయమ్మొచ్చిందటగా. అప్పో మాలావు నోటి జోరులే. శాయమ్మ పేరు చెపితే పిట్టలు కూడా నీళ్ళు తాగవు. ఆనిడ మొగుణ్ణి చూశావా? మూరెడు చుట్టగాడు. బట్టతల మోకాలో ముడి పెట్టేరకం. ఇంతకీ ఏమయ్యినట్టు? కోటలో పాగా వేశాడం టావా?

"నాకు డొంక తిరుగుడు మాటలు అర్ధంకావు. చెప్పేదేదో సూటిగా చెప్పండి."

నిప్పులు తొక్కుతున్నట్లు కనిపించడు శ్రీనివాసు. ఆ విసురెందుకుకో అర్ధం కాక పోయినా అంతలోనే ఏదో వూహించుకుని సంతోషించాడు చలమయ్య.

"ఒరేయి, నాకు తెలియదురా నీ సంగతి? వాళ్ళు డబ్బుతో కొట్టెయ్యాలను కుంటున్నారురా నిన్ను. నువ్వా లొంగేది? వాళ్ళతరంగాదు. రమణమ్మకూ మాత్రం బుద్ధి వుండక్కర్లా. చిన్నప్పటి నుండి సరళను నీ కిద్దామని అనుకుంటున్నదేగా. ఇప్పుడు శాయమ్మ డబ్బు చూసి నువ్మళ్ళి కాదంటుందా?"

"ఎందుకు కాదంటుంది? పేకాట ఆడి నీళ్ళ గుల్లచేశావా? మా ఇల్లు కూడాగుల్ల చెయ్యి నాయనా అంటుంది.

ఈ అనుకోని విసురుకు చలమయ్య నోరు తెరిచాడు.

"పోరేయి, నువ్వేనా .... మన్నే నా అంట .... చర ఎరా నడిచి వెళ్ళి పోయాడు శ్రీనివాసు. అతని కాళ్ళు ఎటు లాక్కువెళితే అటు వెళ్ళాడు. చాలా దూరం నడిచి తానున్న పరిసరాలు చూసుకున్నాడు. అప్పుడే కొత్తగా కడుతున్న గోడలు కనిపించాయి. అప్పుడు కాని. గూడెం దాకా వచ్చావని అర్ధం కాలేదతనికి.

గూడెం చాలా సందడిగా వుంది. ఆడవాళ్ళూ, మగాళ్ళంతా కూలి పని నుండి తిరిగి వచ్చి వంట చేసుకుంటున్నారు. ఆ గోడల దగ్గరకు వెళ్ళగానే శ్రీనివాసుకి ముందుగా పాపడి భార్య కనిపించింది ఆ పడుతున్న ఇంటి ముందే కూర్చుని చంటివాడికి పాలిస్తున్నది.

ఆకాశమంత జిరీ పువ్వుల చీర కట్టుకున్న సుందరాంగిలా వుంది. తెల్లటి వెన్నెల్లో పాపడి భార్య నల్లగా మెరిసి పోతున్నది. దాని వొళ్ళో పడుకుని గుటు గుటా పాలు తాగుతున్న చంటివాడు. మనిషి అలికిడి విని గబుక్కున తలెత్తి చూశాడు. వాడి లేత బుగ్గలమీద తెల్లగా పాలుకారి పోయాయి.

ఆ దృశ్యం మనోహరంగా వుందనుకున్నాడు శ్రీనివాసు. ఎవరో అద్భుత శిల్పమూర్తిని ఉలితో దిద్దినట్లుగా వున్నది. ఆ పసివాడి మొహంలో చిందులాడు తున్న అమాయకత్వం మరీ మనోహరంగా వున్నది.

శ్రీనివాసుని చూసి పాపడి భార్య లచ్చి సిగ్గుపడిపోయింది. పాలుకారుతున్న పసివాడి బుగ్గలు తుడిచి పమిట సరిగ్గా వేసుకుంది. ఆ దృశ్యాన్ని పరికిస్తున్న శ్రీనివాసు కూడా సిగ్గు పడిపోయాడూ.

అసలే వెళ్ళప్పుడు గూడాని కెందుకు వచ్చినట్లు? శ్రీనివాస్ సమస్యను లచ్చితీర్చింది.

"ఈళ్ళయ్యను పిలవ మంటావాబాబూ? మా వోడ్. సినదొరగా రొచ్చి నరా"

పాపడిని కేకేసి మళ్ళీ శ్రీనివాసు వైపు తిరిగింది లచ్చి.

"అమాసకు ముందే ఇల్లు కట్టటం అయిపోదా బాబూ."

"వానలు పడకుండా వుండాలి మరి."

పరధ్యానంగా జవాబిచ్చాడు శ్రీనివాసు.

"ఏందే, సినబాబుతో నీ పిచ్చి వాగుడంతా వాగుతుండావా?'

పాపడు సుట్ట ముక్క దూరంగా విసిరి పారేసి వచ్చాడు.

"హే యబ్బ పిచ్చి వాగుడంట. మనే మాలావు తెలివికలోడివి. సినబాబు గోర్వా ఈడు డామా ఏసిన కాడినుండి తెగాడిపోతున్నడంగి. పట్టు పగ్గాలు లేవు."

లచ్చి మాటల్లో మొగుడి మీద మురిపెం వున్నది. ఏయ్ డావా మాట ఎత్తినా వంటె వంటరేగిపోద్ది. పాపడంటే మజా కనుకుంటున్నావా?"

పాపడి కోపం చూసి లచ్చి నవ్వుకుంటూ గుడిసెలోకి పోయింది.

బాబూ, ఏంది రాత్రి పూటొచ్చారు? ఎవరన్నా ట్రాక్టరు కావాలన్నారా? ఎవరిపొలం దున్నమంటారు?"

ఏమిటి జవాబు చెప్పటం? అతనెందుకొచ్చాడో శ్రీనివాస్ కే తెలియదు.

అన్నం తిన్నావురా పాపడూ?"

పాపడు చిత్రంగా శ్రీనివాస్ వైపు చూశాడు.

అట్టా పోదాంపదండిబాబూ." శ్రీనివాసును తీసుకుని ఎలిమెంటరీ స్కూలువైపు బయలు దేరాడు పాపడు.

వెన్నెలలో ఎలిమెంటరీస్కూలు మొండి గోడలు కనిపిస్తున్నాయి. పైకప్పు లేకపోవటంవలన వానకు తడిసి ఎండకు ఎండి గోడలు జీర్ణమైపోయాయి. పక్కనే చాలీచాలని తాటాకుల గుడిసెలో బడి నడుస్తున్నది.

ఒకప్పుడు మాలపిల్లలతో కలిసి మాపిల్లలు చదవటానికి వీల్లేదని రైతులు భీష్మించుకున్నారు. కాలం గడుస్తుంటే కొత్త పద్ధతుల కనుగుణంగా గ్రామస్థులూ మారారు. ఇప్పుడు బడిలో కులం తేడా లేదు. అందరూ కలిసి చదువుకుంటున్నారు. కాని ఇప్పుడు స్కూలే సరిగా లేదు. ఎప్పుడో కట్టిన స్కూలు, పడిపోతే మళ్ళీ గోడలు లేపారు. చాలా రోజులనుండీ ఆ గోడలమీద కప్పు లేవలేదు.

భద్రయ్యగారిని శానా అడిగిన వుండి గవర్నమెంటు డబ్బు అంతే వుందట. మళ్ళీ డబ్బు వస్తే కాని పై కప్పు పడదంట."

ఇంత గ్రామానికి స్కూలు కట్టడం ఆపాలా? తలాకాస్త రైతులు చందాలు వేసుకుని కట్టవచ్చు. పాపడూ—నాలుగు రోజులు పోయాక నాకు గుర్తు చెయ్యి. భద్రయ్యగారితో మాట్లాడతాను."

అట్టనేలెండి. అయితే బాబూ మాట్టా లుండాలా?"

ముక్కులోకి దింపాడు పాపడు. పూ' అని మొండి గోడలవైపు చూస్తూ వూరుకున్నాడు శ్రీనివాసు.

పాపడు దగ్గరగా వచ్చి రహస్యం చెపుతున్నట్లు అన్నాడు.

ఆ మూరెడు చుట్టాయన లేడుండీ. అబ్బో: ఆయన ఆపులిస్తే పేసులు లెక్కపెడతాడు. గొడ్ల సావిట్లోకి వచ్చి మెల్లిగా నా దగ్గర జేరాడు. నేనా ఈళ్ళసేతికో కొచ్చేది? మీ అయ్యగారి పొలమెంత? ఎన్ని గాళ్ళ ఎగసాయం? పాడిగొడ్లెన్ని? మీ బాబుగారెట్లాంటోడు? ఏంచదివాడు? ఇయన్నీ అడుగుతున్నాడు.

నేనాయన బుట్టలో పడతాను? పాలేరుముండా కొడుకుని నాకేం తెలుస్తుందండీ? ఆయన్నీ గొప్పోళ్ల యినయాలని అక్కండ కుండ పోక్కుపొందకుండసెప్పిన. లోకముడుచుకున్నాడు."

వో ఫూల్, ఆయన్ని మరీ బెదరగొట్టేశావన్నమాట."

శ్రీనివాస్ నవ్వుతుంటే పాపడు పొంగిపోయాడు.

కాకపోతే, మా శీనుబాబంటే మజాకనుకుంటన్నారా? ఈళ్ళు సెప్పంగానే వోప్పేసుకుంటారేంది? మనకిట్టం కావాద్దా."

వోరేయి, నీనోరసలే దూలంటె వూరికే వాక్కు."

అన్నా— పెదవి దాటనిస్తా నాబాబూ మనరయితే రేపు భద్రయ్యగారిచేతోకి రమ్మన్నారు. ఆరి పొలం దున్నమంటారా?"

వెళ్ళు కాని ఇప్పుడే డబ్బివ్వమనిరొక్కించకు. పెద్ద మనిషి బావుండదు."

మీ రిట్టాగేఅంటారు. అడగలేదుకదాని ఆళ్ళిత పట్టాన డబ్బివ్వరు బాబూ, పేదోరు గారడన్నా సెప్పారా?"

ఏమిటా అది?"

ఆ దాబు వుద్యోగానికి పెట్టుకున్నారంట దొరికితే ఎళ్ళిపోతారంట. ఆయమ్మ పురుడు మాత్రం ఇక్కడే పోసుకుంటారంటబాబూ. ఆ తరువాతే ఎల్లిపోతారంట. ఆ లెన్నైనా మనకేం పరవాలేదండి. సేను ట్రాక్టరు నడపటంనాగా నేర్చుకున్నాను."

అందాల బొమ్మిల్లే అపర్ణ తల్లి కాబోతున్నదా? ఎంత విచిత్రం?

"బాబూ"

అది పాపడికేక. పశువులపాకలో కొత్తగా పుట్టిన ఆవుదూడకు గిట్టలు గిల్లుతున్నాడు. శ్రీనివాసు. పాపడి కేకవిని అదిరిపడ్డాడు పూరికే పిల్చినట్లుగా లేదు అది ఆర్తనాదంలాగా వినిపించింది. ఏదో అశుభం జరిగి వుంటుందని పించింది శ్రీనివాస్ కి. లేకపోతే

జరిగిన కథ

[సెలవులకు ఢిల్లీనుండి స్వగ్రామం వచ్చిన సరళకు శ్రీనివాస్ మంచితనం ఆకర్షణీయంగా వుంది వ్యవసాయంలో పడిన శ్రీనివాస్ కు రైల్లో కనిపించిన ప్రసాద్, అపర్ణలు అత్యంత మిత్రులవుతారు. ప్రసాద్ ట్రాక్టర్ డ్రైవర్గా ఆ గ్రామంలో వుంటాడు. ఒకనాడు ఆ గ్రామంలో నాటకం వేయబోతుండగా శ్రీనివాస్ కు ఎవరో రాయి విసిరితే దెబ్బ తగులుతుంది అతనికి ప్రసాద్, అపర్ణలు చికిత్స చేస్తారు. ఆ సమయంలో ప్రసాద్ అపర్ణ జీవితం గురించి శ్రీనివాస్ కు తెలియజేస్తాడు. శ్రీనివాస్ కు పిల్ల నిద్దామని రాఘవాపురం నుండి వాళ్ళ శాయమ్మత్త ఒకనాడు వస్తుంది.

పాపడు అలా కేకలెయ్యడు.

శ్రీనివాస్ గుండెలు గుబగుబలాడాయి. పావిట్లోనుండి బయటికి పరిగెత్తి చూశాడు. శ్రీనివాస్ ని చూడగానే ముందుకొస్తున్న పాపడు కుప్పలు కూలిపోయాడు. వాడి వొళ్ళంతా వొణుకుతున్నది. తలగుడ్డ మొహాన కప్పుకుని విలపిస్తున్నాడు.

"పాపడూ, ఏంజరిగిందో త్వరగా చెప్పు."

పాపడికి మాటసరిగా రావటంలేదు.

"నన్నుసంపెయ్యండిబాబూ, సంపెయ్యండి. గోరకలి జరిపోవాది. నా నోటితో నేనెట్ట సెప్పేది? ఆ యమ్మ కన్యాయం జరిగింది బాబూ. నే నేంజేసేది?"

"ఆ యమ్మెవరురా? నువ్వేంచేశావు? అసలు సంగతిచెప్పు. తరువాత ఏడుదువుగాని."

"ప్రసాదుబాబుగారు . . ."

"వూ, ప్రసాదుగారు . . ."

"ట్రాక్టరు కిందపడి . . ."

"ట్రాక్టరుకింద పడేశావా ప్రసాదుని? ఒరి దుర్మార్గుడా? ఏంతపనిచేశావురా? ఆయనకు బాగా దెబ్బలు తగిలాయా?"

"నేననలు చూడలేదుబాబూ. ఇక్కడికి పరుగెత్తుకొచ్చాను. జనమంతా మూగారు. పాతప్పేమీలేదు బాబూ. నేనసలు ట్రాక్టరు మీద కూర్చోవద్దన్నాను. నేను వద్దంటుంటే ఎనకమాలగా ఎక్కేశారు. కాసుకోలేకపోయాదొరా. మలుపు తిరిగేటప్పుడు ట్రాక్టరుపక్క కొరిగింది. అప్పుడే పడిపోయారు. నా కసలు దిక్కు తోచలేదు. ఎర్రోడిలాగా పరుగెత్తుకొచ్చాను."

శ్రీనివాస్, పాపడూ ఇద్దరూ పూరి బయటకు పరిగెత్తారు.

జనాన్నితోసుకుంటూ లోపలకు దూరాడు శ్రీనివాసు. అక్కడిదృశ్యంచూసి అలాగే బొమ్మలా నిలిచిపోయాడు.

వెల్లకిలా పడివున్నాడు ప్రసాదు. అతనికి వంటిమీద స్పృహలేదు. శరీరం ముట్టుకుని చూడ టానికి కూడా భయంవేసింది శ్రీనివాస్ కి.

ఎక్కడా రక్తపుబొట్టు చిందలేదు. మరి దెబ్బ ఎక్కడ తగిలింది?

శ్రీనివాస్ ధైర్యంతెచ్చుకుని ప్రసాదు చేయినట్టుకునిచూశాడు. చల్లగా షన్నీళ్ళ ముద్దలావుంది చేయి.

ప్రాణంపోయిందా? శ్రీనివాస్ భయంతో కొట్టుమిట్టాడి పోయాడు.

శవానికి కళ్ళుతెరుచుకునివున్నాయి. ఎవరినో ఏదో ప్రశ్నిస్తున్నట్లుగావున్నాయి ఆకళ్ళు. శ్రీనివాస్ గుండెలు రుల్లుమన్నాయి. తెరచిన కళ్ళు అలా చూస్తుంటే ఎంతటి వారికైనా గుండెలు అవిసిపోగలవు.

ఆ కళ్ళు మూసెయ్యండి. ప్రాణాలెప్పుడో ఎగిరిపోయింది."

ఎవరో అతని వెనకనుండి అన్నారు. శ్రీనివాస్ గిర్రున వెనక్కితిరిగిచూశాడు. ఆయన జాలిగా శవంవైపు చూస్తున్నాడు.

వణుకుతున్న చేతులతో శ్రీనివాస్ ఆ కళ్ళు మూసేశాడు.

ఆ కళ్ళల్లో ఎన్నోకలలుండేవి భవిష్యత్తు కోసం బంగారుబాటలు వెతుకుతున్న కళ్ళవి. శాశ్వతంగా మూసుకుపోయాయి.

ట్రాక్టరు ప్రసాదు గుండెలమీదుగా పోయి గుండె అప్పడంలాగా అణిగిపోయింది.

దూరంగా పాపడు నిలబడివున్నాడు. వాడి పెదవులు దుఃఖంతో అదురుతున్నాయి. అవిరామంగా కన్నులనుండి నీళ్ళుకారిపోతున్నాయి.

అనురసంధ్యచుట్టూ చీకట్లు ముసురుకు వస్తున్నాయి. ఎక్కడో ఒక నక్షత్రం బిక్కు బిక్కుమంటూ మెరిగింది. రాకాసి మృత్యువుతో పోరాడలేక అలసిపోయినట్లుగా చీకటి తెరలలో మిణుకుమిణుకు మంటున్నది నక్షత్రం.

ఆకాశంలో రెక్కలు టపటపలాడిస్తూ పక్షులు గూళ్ళకు చేరుకుంటున్నాయి

ఆ పక్షులన్నీకలిసి రోదిస్తున్నాయి. ఆ రోదనంతా ఒక ప్రశ్నలాగా వినిపిస్తున్నది శ్రీనివాస్ కి.

"ఎందుకు? ఎందుకు? ఎందుకు?"

• • •

మృత్యువు క్రూరమైనది. మనిషిని కొప్పలనుండి విడదీసి లాక్కుపోతుంది. కొడుకో కూతురో కలిగితే ఆ బిడ్డను చూడాలని మురిసిపోతున్న ప్రసాద్ కోరికలు అగ్నిలో పడి దగ్ధమయ్యాయి.

ఎర్రగా పైకిలేస్తున్న ఆ మంటలు అపర్ణ గుండెలలో లేస్తున్న జ్వాలల్లాగా వున్నాయి.

రమణమ్మ పొయిలో మంటపెడుతున్నది. ఎర్రగా మంటలు పైకిలేస్తుంటే శ్మశానంలో మంటలను గుర్తుకు తెస్తున్నాయి. మొన్నటిదాకా సజీవంగా వున్న ప్రసాదు కాలి పిడికెడు బూడిదై పోయాడు.

మంటలవైపే చూస్తూ ఆలోచిస్తున్న శ్రీనివాస్ వులికిపడ్డాడు. పాపడు భార్య లచ్చి ఏదో చెపుతున్నది. దానికళ్లనిండా నీళ్ళు.

సినబాబూ, మాలోడు కాయిలా పడిండు. ఒకటే జరవుండి. ఏందో పరాకు మాటలు మాట్లాడతన్నడు. నాకేందో బయ్యంగుండండి. ఇట్ట పారొచ్చిన. కాసినినూకలియ్యండమ్మగారూ గంజన్నా కాసిపోస్తాను."

"ట్రాక్టరు వద్దురా అంటే నామాట విన్నారా? వాడు మాత్రం పాపడికి వంటిమీద గుడ్డనిరిచిందే. ఆ ట్రాక్టరు బలిగొరింది. పాపం మధ్యన ఆ పిల్ల అన్యాయమైపోయింది. దిక్కా మొక్కా? ఎవరున్నారు?"

రమణమ్మ సాధిస్తుంటే లచ్చి కళ్ళవెంట నీళ్ళు జలజలా కారిపోయాయి. అది వొంగు మొహాన కప్పుకుని కూర్చుంది.

రమణమ్మ నూకలకోసం లోపలకు వెళ్ళగానే శ్రీనివాస్ 10రూ.లు తీసి లచ్చిచేతిలో పెట్టాడు.

"వాడికేదైనా మందుయిప్పించు. సాయంకాలం నేను వచ్చి చూస్తానులే. వాడు భయపడిపోయాడు.

'బాబూ, ఒకటే కలవరింతలు. కేకలు బెడతన్నాడు. ఇనలేక వచ్చిపోతన్నాను."

లచ్చి నూకలు కొంగులో పోయించుకుని వెళ్ళిపోయింది. దిగులుగా చావడివైపు నడిచాడు

చావడికి ఒకవైపున పెద్ద రాక్షసుడిలాగా నిలబడివున్నది ట్రాక్టరు. లేగదూడ దాని చుట్టూ గంతులు వేస్తున్నది. ఎందుకో ట్రాక్టరు ప్రక్కన లేగదూడను చూస్తుంటే శ్రీనివాస్ కి భయంవేసింది. అది అకారణమైన భయమే కావచ్చును. దానిని చెవి పట్టుకుని ఇవతలకు లాక్కొచ్చాడు. దూడ మళ్ళీ అతని చుట్టూ గంతులు వేస్తూ ఆడుకుంటున్నది.

దూడతలను తన ఒళ్ళోకి తీసుకున్నాడు శ్రీనివాసు.

అమ్మదగ్గర గమ్మపాలు తాగి అవి అరిగేదాకా ఆడుకునే బుజ్జాయికి సమస్యలు లేవు. మనుష్యులకన్నీ సమస్యలే.

చిన్నటిదాకా బుజాలమీద చేతులు వేసుకు తిరిగిన మిత్రుడిపుడు లేడు. పాపడికి జ్వరం వచ్చి ట్రాక్టరు పని ఆగిపోయింది. మంచి తరుణంలో పొలం పని ఆగిపోవటం ఎంత చిరాకో అది రైతుకే అర్ధమవుతుంది. మరోవైపు రాఘవాపురం సంబంధం చేసుకోమని రమణమ్మ శతపోరుతున్నది.

ఎంత ప్రయత్నంచేసినా ఎలిమెంటరీ స్కూలుపై కప్పులేవలేదు. గ్రాంటు డబ్బు సగం భద్రయ్య తినేశాడని ఎదుటి పార్టీవాళ్ళ అనుమానం. ఆ మాట భద్రయ్య గారిని అడగటానికి వీల్లేదు.

కరవమంటే కప్పకుకోపం. విడవమంటే పాముకుకోపం.

ఈ సమస్యలన్నీ ఇలా వుంచి అపర్ణనేం చెయ్యాలి? పుట్టబోయే బిడ్డలకు ఏమిటి? తనచుట్టూ తిరుగుతున్న దూడను కట్టేసి లోపలకు వెళ్ళాడు శ్రీనివాసు.

• • •

"సరళా, ఆ గులాబీ పూలన్నీ ఇలా రేకులు తెంపి పోస్తున్నావు. నీకు ప్రాణం ఎలా ఒప్పుతున్నదే?"

పైబెర్తు మీదనుండి ఎర్రని గులాబీ రేకులు క్రిందకు రాలి పడిపోతున్నాయి. మెత్తని రేకులు అలావాళ్ళ కిందపడిపోతుంటే శ్యామల గిలగిలలాడిపోయింది.

రమణి శ్యామల వీపుమీద గట్టిగా చరిచింది.

"నువ్వెందుకే తెగబాధ పడిపోతావు? ఇపుడా బెర్తుమీద అది సుఖంగా పడుకోవాలి. ఆ పూలందుకు అడ్డం వస్తాయని రేకలు విప్పిపోస్తున్నది. సరళ సంగతి నాకు బాగా తెలుసు."

బెర్తుమీద పండుకున్న సరళ హాయిగా నవ్వింది.

"రమణి, నువ్వు చెప్పింది నాకు నచ్చింది. లేకపోతే ఏమిటి బాధ? ఆ గులాబీలు పెట్టుకోవటం ఎందుకు? అవి నలుగుతాయని బాధపడటం ఎందుకు? తీసేస్తే పీడాపోలా?"

"రేపు కట్టుకున్న వాడైనా సరే వాడు నచ్చకపోతే ఏయేట్లోనో విసిరేసి చేతులు దులిపేసుకుంటుంది.

శ్యామల అక్కసుగా అన్నది.

"పోవే, అన్నీ అమ్మమ్మ కబుర్లు. నా జీవితం నాకు నచ్చినట్లు కాక మరోలా వుంటే నేను ఒప్పుకోను. కన్నవాడో కట్టుకున్నవాడో ఎవరడ్డంవచ్చినా వూరుకోను. ఎవరేం చెప్పినా గంగిరెద్దులా తల వూపటానికి నేను దత్తుపోయిన శ్రీనివాసుని కాదు."

"ఎవరా శ్రీనివాసు? ఏమాకథ?"

దిగ్గునలేచి నిల్చున్నారు. సరళ స్నేహితులు. చెట్టుదిగి రాని భేతాళుని విక్రమార్కుడు ప్రశ్నించినట్లు ప్రశ్నించారు. నాగుతున్న రైలులో హాయిగా నిద్రపోతోరున్న సరళను పట్టి కిందకు దించారు. అలా ఒకచెయ్యి పట్టుకుని సీటులో కూలేశారు.

"అవతలుడు చెప్పు, శ్రీనివాసెవరు? మీ పక్కింటి అబ్బాయేనా? ఎర్రగా పొడుగ్గా వుంటాడు. ఒకసారి హాస్టల్ కి వచ్చాడు. అతనేనా? చెప్పకపోయావో నీ బుర్ర బద్దలవుతుంది."

అబ్బ— కాస్త ఒక్కనాట నోరు జారినందుకు నాపని పట్టారేకదే."

సరళ విసుక్కున్నా వాళ్ళు వొప్పుకోలేదు.

"సరే. ఆ శ్రీనివాసే, వినండి. పట్టి పిరికివాడు. స్వతంత్రతించి ఏదీ చెయ్యలేడు. పసిపిల్లవాడిలాగా వాళ్ళ పెద్దమ్మ ఆర్డరు కావాలి."

"మరి నీకుడబ్బుసాయంచేసి దేవరో? అతనిదగ్గరతీసుకునేకదూ కాలేజీకి వచ్చావు. నీకసలు కృతజ్ఞత లేదే సరళా."

శ్యామల వో విసురు విసిరింది.

"అఫ్ కోర్స్. నాకు డబ్బు సాయంచేసిన మాట నిజమే. కాని అదికూడా చాటుగొచ్చాడు. ఇచ్చాడు. వాళ్ళ పెద్దమ్మకు తెలిస్తే అతని పని పడుతుంది."

పాపం, అంత రిస్క్ తీసుకుని నీకు డబ్బిచ్చాడు. అందుకైనా అతన్ని మెచ్చుకోవాలి. చాలా మంచివాడు లావున్నాడు."

"వ్యవహారం చూస్తే మీరంతా కలిసి అతన్ని ప్రేమించేటట్లున్నారు. అప్పుడులేం వుడకవు: వాళ్ళ పెద్దమ్మ ఓ బంగారు పిచ్చుకను ఎట్టి అతనికిచ్చి పెళ్ళిచేస్తుంది. అసలిప్పుడు శ్రీనివాస్ పెద్ద చిక్కులో ఎద్దాడు. లేకపోతే ఈపాటికి పెళ్ళి కావలసిందీదిటె"

"ఏం జరిగింది?" అందరూ ఏకకంటంతో అడిగారు.

"వాళ్ళు కొత్తగా ట్రాక్టరు కొన్నారు. దానికో డ్రైవరు వచ్చాడు. అతను కాస్త ఆ ట్రాక్టరు కింద పడిచచ్చిపోయాడట. మా అమ్మ ఉత్తరం రాసింది. అప్పుడతని భార్య గర్భవతి. ఆమె కెవరూ లేరు. ఆమె నెవరు పోషిస్తారు? డబ్బు ఖర్చు విషయంలో శ్రీనివాస్ పెద్దమ్మ ఎంతమాత్రం ఒప్పుకోదు. ఈ మధ్యనే చనిపోయిన తని భార్య ప్రసవించితే మా అమ్మ పురుడు పోసిందిదట. అసలామె ఎవరో, ఏ వూరో ఏంతెలియదు. ఇంక అపుడు శ్రీనివాస్ కి పెళ్ళి కూడా జరిగితే నుడిగుండంలో ఇరుక్కుంటాడు."

"పాపం" రమణి జాలిగా నిట్టూర్చింది.

"ఇంతకూ ఈ శ్రీనివాసుడు నీకు దక్కడన్నమాట. ఎ పిటీ యూ సరళా"

"ఛట్, నోరుముయ్యి. ఇప్పుడు చేసుకుంటానని ఎవరు కాళ్ళావేళ్ళా పడుతున్నారు? నేసినలు పెళ్ళి చేసుకోను."

"కొయ్యి కోతలు. శ్రీనివాసుడు లాంటివాడు దొరకాలేకాని ఏ అమ్మాయి వదిలిపెడుతుంది? ఒక్కసారి చూడగానే నేను 'ఇంప్రెస్' అయ్యాను."

"నువ్వు కాస్త ట్రైచేస్తావేమిటే శ్యామలా" అందరూ శ్యామలను చూసి నవ్వేసరికి శ్యామల మూతి ముడుచుకుంది.

మళ్ళీ సరళే చెప్పింది.

"శ్రీనివాస్ అందంగానే వుంటాడు. కాని వాళ్ళ పెద్దమ్మ అతన్ని చదువుకోనివ్వలేదు. చదువు లేకపోయినా తెలివితేటలు ఎక్కువగానేవున్నాయి. ఏమైనా వాళ్ళ పెద్దమ్మ అనుమతిస్తేకాని అతను ఏ అమ్మాయికీ తాళి కట్టడు.'

"అబ్బ పెళ్ళిగోడవ ఇంక చాలించండే బాబూ. చెసుకున్ననాడు చూద్దాం. సరళా బి. ఎస్. సి. అయిం తర్వాత నువ్వేం చెస్తావే? ఇంకా చదువుతావా?"

సంభాషణ మార్చి అడిగింది శ్యామల.

ముందు పరీక్ష పాసుకానివ్వు. తర్వాత చూద్దాం."

"యూనివర్సిటీ, నువ్వుదాస్తే దాగుతుందా? తుందా? నీకు తప్పకుండా క్లాసు వస్తుందని రమణమూర్తి మాస్టారు చెప్పారు."

విమల చెప్పి పొడిచింది.

"నాకింకా చాలా సంగతులు తెలుసు." బాటనీ పిచ్చి" గారు వర్మిషనిస్తే చెపుతాను."

వూరించింది శ్యామల.

"కానియ్, నేను అపితే ఆగేటట్లున్నదా వ్యవహారం?"

తాను చాలా అసహాయ స్థితిలో వున్నట్లు ఫోజుపెట్టి కూర్చుంది సరళ.

"రమణమూర్తి మాస్టరుగారు "హించి వన్ని మార్కులు సరళకు వస్తే ఢిల్లీ యూనివర్శిటీలో తప్పక సీటు దొర్కుకుతుందట. బహుశ త్వరలోనే సరళ ఢిల్లీ వెళ్ళవచ్చును"

"అయితే సరళ జనటిక్స్' చదువుతుందన్నమాట" రమణి అందుకున్నది.

"అరెరే, నా స్టేషన్ వచ్చేసిందిరా"

కిటికీ లోనుండి చూస్తున్న సరళ గబుక్కున లేచి నిల్చున్నది.

"అసలు మా వూరినుండి బండి స్టేషనుకు వచ్చిందో లేదో లేకపోతే రెండుకాళ్ళకీ పని చెప్పాలి." తసరళ అనుమానంగా బయటికి చూసింది.

"ఇంటికి ఆ బండి కూడా శ్రీనివాసే పంపాలేమో." శ్యామల తక్కిన వాళ్ళవైపు చూసి కన్నుగీటి నవ్వింది.

"అఫ్ కోర్స్. అంతేననుకో. దానికైనా వాళ్ళపెద్దమ్మ పర్మిషనకావాలి."

మళ్ళీఅంతా ఒక్కసారి కిలకిలా నవ్వారు.

• • •

పాపడు జ్వరంవల్ల నీరసపడిపోయాడు. వాడుకోలుకునేసరికి చాలారోజులు పట్టింది. శ్రీనివాసు వేరేమనిషినిపెట్టి పనిచేయించాడు. కాని పని మునుపటిలాగా సాగలేదు. పొలమంతా తిరుగుతూ అలసిపోయాడు. పాపడు వచ్చినరోజు అతనికి ప్రాణంకుదుట పడింది. పొలంనుండి కాస్త త్వరగానే ఇంటికి తిరిగి వచ్చాడు. దారిలోనే అపర్ణ ఇల్లు కనిపించింది. అడుగులు ఆ వైపుకే దారితీశాయి. ఇన్నాళ్ళూ అపర్ణను చూడాలంటే అతనికి భయం. అపర్ణ దుఃఖం తానుచూడ లేననుకున్నాడు. పెద్దమ్మకు తెలియకుండా డబ్బు పంపించాడు. సరళ తల్లి తులిశమ్మను అపర్ణకు సహాయంగా పంపాడు. ప్రసాదు చనిపోయింతరువాత అపర్ణను ప్రత్యేకంగా చూడటం ఇదే మొదటిసారి.

శ్రీనివాస్ లోపలికి అడుగు పెట్టగానే అక్కడే కాసేపునిలచిపోయాడు. వరండాలో చాపమీద కూర్చుని వున్నది అపర్ణ. ఆమె వొడిలో బాబు కాళ్ళూచేతులూ కదిలిస్తూ ఆడుకుంటున్నాడు.

అపర్ణ పచ్చిబాలింతరాలు. ఆమెపైన అంతులేనిదుఃఖం. ఫేనవి తాకిడికి చిక్కిపోయిన నదీజలంలా వుందామె. చెంపలలో నునుపుదనం తగ్గిపోయింది. కన్నులు మరింత వెడద అయ్యాయి. ముక్కుమరీ సన్నబడి పోయింది. అయినా అద్భుతమైన అందం ఏదో ఆమెను పరివేష్టించివున్నది. జారుముడి వేసుకుని తెల్లటిచీర కట్టుకున్నది. ఏ దేవకన్యో శాపవశాత్తూ భువినుండి దివికి దిగివచ్చినట్లుగా వుంది.

మాతృత్వం ఇంతమనోహరంగా వుంటుందా? మునుపొకసారి పాపడి భార్యనుకూడా ఇలాంటి తన్మయత్వంలోనే చూశాడు.

అంతస్తులూ, కులాలూ వేరైనా మాతృత్వం ప్రతిస్త్రీకి ఒక్కటే. అలాగే ఆమెనుచూస్తూ నిలబడిపోయాడు శ్రీనివాసు.

చాలాసేపటికికాని అపర్ణ శ్రీనివాస్ వైపు చూడలేదు. అపర్ణ ఏవో గతస్మృతులతో తల్లీనమైవున్నది.

ఒక్కసారి తలఎత్తి శ్రీనివాస్ ని చూసిన అపర్ణ గాభరా పడిపోయింది. అతన్ని కూర్చోమని చెప్పటంకూడా మరిచిపోయింది. శ్రీనివాసే అక్కడొక మట్టాలవుంటే లాక్కుని కూర్చున్నాడు.

మీకు ఆరోగ్యం బాగుంటున్నదా?" ఎలాగో గొంతుసెకరించుకుని అడిగాడు శ్రీనివాసు.

బాగున్నది. బాబుని చూడండి."

అతను అడక్కుండానే అపర్ణ బాబును శ్రీనివాస్ చేతులో పెట్టింది. ఈ అనుకోని విపత్తుకు శ్రీనివాస్ గాభరా పడిపోయాడు. ఎర్రటి నిసుగుచేతుల్లో కదులుతుంటే అతనికి భయంవేసింది. కిందపడేసా నేమో ననుకున్నాడు. కాసేపున్న తరువాత అతని భయంతీరింది. చంటిబిడ్డ శరీరం గులాబీ పువులా మెత్తగా వున్నది. ఆ స్పర్శ అతనికేదో మధురమైన హాయి నందించింది.

నక్షత్రాలలాగా మెరుస్తున్న ఆ కళ్ళు అవును. అవేకళ్ళు. తల్లిలాగే పసివాడికళ్ళు కూడా నీలంగా మెరుస్తున్నాయి. బుల్లినోరు ముద్దుగా వున్నది.

అలా చంటివాడిని వొళ్ళోపెట్టుకున్న శ్రీనివాస్ ని చూడగానే అపర్ణకళ్ళలో నీళ్ళు తిరిగాయి. ఆమెకు ప్రసాదుగుర్తుకొచ్చాడేమో.

శ్రీనివాస్ చిత్రంగా చూశాడు అపర్ణ వైపు ఆమె తన భవిష్యత్తును గురించి ఆలోచిస్తున్నట్లే కనపడలేదు. నెలటిన్నీ తలచుకుంటూ గతంలో బ్రతుకుతున్నట్టుమె.

ఆమెకేదైనా వోదార్పుగా చెబుదా మనుకున్నాడు. కాని ఎలా మాట్లాడాలో అతనికి అర్ధంకాలేదు.

శ్రీనివాసు మాట్లాడ నవసరం లేకుండానే అపర్ణ మాట్లాడింది.

శ్రీనివాసరావుగారూ, నాకేదైనా పని చూపెట్టగలరా?"

పనా? ఈ పల్లెటూల్లోనా?"

ఆశ్చర్యంగా చూశాడు శ్రీనివాస్.

పల్లెటూల్లో వుద్యోగాలుండవు. సంగతి నాకూతెలుసు. కాని నేను పిల్లలకు చదువుచెప్పగలను. అలాంటి పనేదైనా వుంటే చూడండి. మీరుమాత్రం నాకుడబ్బు పంపవద్దు."

అభిమానంగా పలికింది అపర్ణ.

అపర్ణగారూ, మీవరకైతే తెలియదుకానీ పిల్లవాళ్ళకెవరికైనా పుత్తరం రాశారా?"

వుహూ" కంటనీరు కనపడకుండా మొహం మరోవైపుకు తిప్పుకున్నది అపర్ణ. ఆమె కళ్లల్లో నీళ్ళు చూడగానే కరిగిపోయాడు శ్రీనివాసు.

అపర్ణ గారూ, మీ మనస్సుకు కష్టం కలిగించాలని కాదు. కాని మీ బాబు భవిష్యత్తు గురించి ఆలోచించారా? ఏ ఆధారం లేకుండా అతన్ని మీరెలా పెంచుతారు? ఇలాంటి స్థితిలో మీకు మీవాళ్ల అండ ఎంతైనా అవసరం."

[మిగతా 8 వ పేజీలో]

సుజాతకు 'ఉత్తమ విద్యార్థి' పతకము!
'హార్లిక్స్' ఆమెను చురుకుగా, హుషారుగా ఉంచుతుంది.



రోగనిరోధక శక్తిని కలిగిస్తుంది, రోజుల తరబడి ఆరోగ్యమునకు రక్షణనిస్తుంది.

"సుజాత ఆదర్శప్రాయమైన విద్యార్థిని. ఎల్లప్పుడూ ఎంతో చురుకుగా, హుషారుగా ఉంటుంది!' అంటారు ఆమె టీచరు.

ఆమె అలా ఉండడానికి సుజాతయొక్క తల్లి ఆరోగ్య భీమా అనదగు మీగడగల 'హార్లిక్స్'ను ఆమెకు ప్రతి రోజు తప్పకుండా యిస్తుంది. బలమును, రోగనిరోధక శక్తిని కలిగించుటలో సహాయపడుటకు 'హార్లిక్స్'లో జీవాధారమైన మాంసకృత్తులు మరియు పోషణసారములు ఉన్నాయి. అందువలననే అది అదనపు శక్తిని యిస్తుంది.

దాదాపు 100 ఏళ్లాయి తల్లులు 'హార్లిక్స్'ను నమ్ముకొన్నారు మరియు డాక్టర్లు దానిని సిఫార్సు చేస్తున్నారు. ఒక్క భారతదేశములోనే కాదు—ప్రపంచమంతటా.

అవును, సుచిత్ర ఆమె కుటుంబమును ఆరోగ్యముగా, శక్తి ఉత్సాహములతో ఉంచుటకు 'హార్లిక్స్'ను నమ్ముకొంటుంది. మీరూ అలాగే చేయగలరు.

"'హార్లిక్స్' కుటుంబములో అందరికీ పుష్టిని చేకూర్చడానికి ప్రధాన సాధనం.

దాని సహజమైన మాంసకృత్తులు, పిండిపదార్థములు, ఖనిజములు మరియు విటమిన్ల సాటిలేని మిశ్రమము ఎక్కువ ఆరోగ్య లాభములను కలిగిస్తుంది మరియు జబ్బుచేయకుండా రోగనిరోధక శక్తిని చేకూరుస్తుంది. అది ప్రత్యేకముగా తయారుచేయబడినది కనుక జీర్ణశక్తి దెబ్బతిన్నవారు కూడ దానిని సులభముగా అరిగించుకోగలరు. నాకు తెలిసిన మంచి ఆరోగ్యమైన కుటుంబములు ఆరోగ్యముగా, శక్తి ఉత్సాహములతో ఉండుటకు 'హార్లిక్స్'ను నమ్ముకొంటాయి."

'హార్లిక్స్' రిజిస్టరుచేయబడిన ట్రేడ్ మార్కు

'హార్లిక్స్'— మంచి పుష్టికరమైనది

రూపవాణి

జయప్రద ఆర్టుపిక్చర్స్ 'గాంధీ పుట్టినదేశం'

అదాం గోపాలాన్ని ఆకట్టి ఇంటిస్మైన కుటుంబకథ కారణంగా — విశాలాంధ్ర అంతటా శతదినోత్సవాలు జరుపుకుని అఖండ విజయంపొందిన చిత్రం. పల్లెల పొరుగేరాక ప్రతి పల్లెలోని, ప్రతి యింటివారు చూసి ఇది తమ కథగా భావించి, ఆనందించిన అత్యుత్తమ చిత్రం "పండంటిసంసారం" అట్టి అత్యుత్తమ కథను వ్రాసిన ప్రముఖ నటులు డా. ప్రభాకరరెడ్డి నిర్మిస్తున్న సందేశాత్మక చిత్రం ప్రతివాని కథగా "గాంధీ పుట్టినదేశం" చిత్రంగా శరవేగంగా నిర్మాణమవుతోంది.

జయప్రద ఆర్టు పిక్చర్స్ వారి ఈ తొలి చిత్రానికి ప్రతిభావంతుడైన దర్శకులు లక్ష్మీదీపక్ నేతృత్వం వహిస్తున్నారు.

ఛాయాగ్రాహకులు విజయ్ — పండంటి కాపురం' చిత్రానికి పనిచేసిన సాంకేతిక వర్గమే ఈ చిత్రానికి పనిచేయడం మరో విశేషం.

గతనెల ఆరంభంలో విజయవాడ ప్రాంతంలో అవుట్‌డోర్ సన్నివేశాల దృశ్యీకరణతో ఈ చిత్రం షూటింగ్ ఆరంభమైంది.

తిరిగి ఏప్రిల్ 29 నుంచి మే 5 వరకు విక్రమ్ స్టూడియోలో ఇన్‌డోర్ షూటింగ్ జరిపారు. కె. వి. నాగేశ్వరరావు, ప్రమీల, లత, జయంతి, త్యాగరాజు, ఆనందమోహన్, ప్రభాకరరెడ్డి మొదలుగువారు పాల్గొన్న కొన్ని ప్రధాన సన్నివేశాలను సెల్యులాయిడ్‌పై ఎక్కించారు.

వాహిని స్టూడియోస్‌లో మే 10 నుండి నెలాఖరువరకు నిర్విరామంగా షూటింగ్ జరిగిందిది. డా. ప్రభాకరరెడ్డి, షావుకారు జానకి, లత, జయంతి, ప్రమీల, కృష్ణంరాజు, నూతనపటేల్ లత, రావు గోపాలరావు—త్యాగరాజు, ఆనందమోహన్ ఆనంద్ దర్శకత్వం, వర్ధనాళం, మొదలుగువారు పాల్గొన్న కోర్టు సెట్‌పై చిత్రీకరణ జరిగింది. పెద్ద సంఖ్యలో జూనియర్ ఆర్టిస్టులు పాల్గొనడం మరో విశేషం.

రికార్డింగ్ అయిన 4 పాటల్లో ఒక పాట చిత్రీకరణ జరగగా ఇప్పటికి 10 రీళ్ల చిత్రం అయింది. జూన్‌లో జరుగు షెడ్యూలుతో ఈ చిత్రం షూటింగ్ పూర్తవుతుంది.

ముగ్గురు హీరోయిన్లతో ఉపేంపలువు తిరిగే, ప్రేమ కథా సంవిధానంతో ప్రేక్షకుల్ని ఆకట్టుకొని, సాహిత్య—సొగసు పరిస్థితుల సంపద, పాత్రధారుల్లో సంచలనాన్ని రేకెత్తించే ఈ నవరసభరిత చిత్రంలో—

జయంతి: డా. ప్రభాకరరెడ్డి, లత: కృష్ణంరాజు, ప్రమీల: కె. వి. నాగేశ్వరరావు, త్యాగరాజు: ప్రధాన తారాగణం నిర్మల, రమాప్రభ, రావుగోపాలరావు, వర్ధనాళం, రాజబాబు, రమణారెడ్డి, ఆనందమోహన్, పొట్టిప్రసాద్, గాదికొండలరావు మొదలుగువారు,

'దోచోర్' లో ధర్మేంద్ర, తనూజ



'గాంధీ పుట్టినదేశం' షూటింగ్‌లో కోర్టుసెట్‌పై నటులు, నిర్మాత, ప్రభాకరరెడ్డి దర్శకుడు లక్ష్మీదీపక్, నటుడు కృష్ణంరాజు

దోచోర్ జూన్ 8 విడుదల

నగరంలో దొంగతనాలు జోరుగా జరుగుతున్నాయి. ఆదొంగ నిపో ఒక్క సన్ని పువూ తమే సేసుకుపోతున్నారు. పోలీసా న్యస్త్రీక్ వూర్కు వెతుకుతున్నారు. పోలీసులు టోనీ అనే గజదొంగ నఘటానించారు. ఆదొంగను టోనీ పట్టుకొన్నాడు. అంతకీ చిన్న అమ్మాయి తన గుప్పిట్లో పెట్టుకొన్నాడు. కాని పారిపోయాడు. ఒక పెద్ద దోపిడీ కలిసి చేద్దామనుకున్నారు అమ్మాయి. ఇంట్లో దోచుకు పారిపోతాం అంటే ఒక తేరకు ఆ అమ్మాయి చౌక్కా తగులుకుంది. అంతకూ రేవారు. రా అంటున్నాడు టోనీ — సాహసించి దూకాడు ఏం జరిగింది? అదే తనూజ, ధర్మేంద్ర, కె. ఎల్. సింగ్, సజన్, శోభన్ వసుర్థ ముఖ్యగుపాత్రల విశ్వనాథ్ దర్శకత్వంలో నిర్మాత ఖోస్లా ఈస్ట్ మన్‌కలర్‌లో నిర్మించిన ప్రయంధిల్లర్ 'దోచోర్' కథాంశం. సంగీతం ఆర్. డి. బర్మన్, శ్రీ విజయలక్ష్మీ పిక్చర్స్ ద్వారా ఆంధ్రలో జూన్ 8న విడుదల.

బిజిలీ

ఒకే పోలిక గల కవలలు బిజిలీ రాధ అక్కాచెల్లెళ్ళు. రాధ వినయసంపన్న అయితే బిజిలీ రౌడీరాణిగా తయారైంది. ఇద్దరు స్వభావ విభేదాల ఆధారంగా మలచబడిన విచిత్ర పరిణామాలను వివరించే బోల్ పొయింట్‌లో వారి సేవాదర్ హిందీ చిత్రం 'బిజిలీ'

స్నేహలత, ధీరజ్, రామ్‌మోహన్, రాజన్ హక్సార్, ఇందిర, మాస్టర్ సత్యజిత్, నిహమురాద్ జూనియర్, షేక్, నటించిన ఈ చిత్రానికి దర్శకుడు రామ్‌కుమార్, సంగీతం ఉషాఖన్నా. ఆంధ్రలో విడుదల శ్రీ గిరీష్ ఎంటర్‌ప్రైజెస్.

ప్రసన్నలక్ష్మి పిక్చర్స్

ప్రసన్న లక్ష్మి పిక్చర్స్ పేరుతో ఎ. వెంకటరత్నం ఒక సాంఘిక చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఈచిత్రంలో కృష్ణ, చంద్రకళ, కృష్ణంరాజు, ఎస్.వి. రంగారావు, సూర్యకాంతం, రమాప్రభ, రేలారాణి ముఖ్యగు వారు నటిస్తున్నారు. కథ:ఎస్.కల్యాణసుందర్‌జగన్నాథ్, మాటలు: సహకారాగణం. ప్రముఖనటి షావుకారు జానకి ఈ చిత్రంలో నటిస్తున్నారు.

సాంకేతిక వర్గం:— మాటలు: మద్దిపట్ల సూరి, పాటలు: దాశరథి, సి. నారాయణరెడ్డి, శ్రీశ్రీ, గోపి—సంగీతం: కోదండపాణి నాయు: ఎ. ఆర్. కె. మూర్తి, కళ: అనంతరామ్: కూర్పు ఎ. మార్తాండ్, పోరాటాలు: పసుమర్తి కృష్ణమూర్తి ప్రొడక్షన్ మేనేజర్: వెంకప్పబాబు, అసోసియేట్ డైరెక్టర్: గాదిరాజు కేశవరావు. నిర్మాత: డా. ప్రభాకరరెడ్డి స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: లక్ష్మీదీపక్, విడుదల పూర్ణా పిక్చర్స్.

అనామిక (పేరులేనిపిల్ల)

రజతగన చలనచిత్ర నిర్మాత, దర్శకుడు నాసిర్‌హుసేన్ సహోదరుడు రజతోత్సవ చిత్రం 'కారవాన్' నిర్మాత తాహీర్ హుసేన్ సమర్పించు రెండవ చిత్రం 'అనామిక' హిందీ ఎంచరంగుల చిత్రంలో జయభాదురి, సంజీవకుమార్, ఇఫ్తెకార్, అస్రాని, హంగల్, అచలాసచ్‌దేవ్, హెలెన్—మొదలైన నటీనటులతో బాక్సు ఆఫీసు ఫార్ములా సస్పెన్సు, థ్రిల్లింగ్, వినోదభరితంగా ఆర్. డి. బర్మన్ ప్రత్యేకంగా సమకూర్చిన మ్యూజికల్ హిట్‌సాంగ్సు మేళవించి నిర్మించిన అనామిక' చిత్రంను ఈ నెల 25 వ తారీఖున బొంబాయి జమున థియేటర్లలోను మరి 25 థియేటర్లలోను బ్రహ్మాండమైన విడుదలచేయుచునా రు.ఈచిత్రాని ఆంధ్రలో హిందీచిత్ర ఎంపిణీదారులు రామకృష్ణ ఫిలిమ్స్ వారు జూన్‌లో విడుదలచేయుడానికి సన్నాహాలు చేస్తున్నారు.



మద్రాసులో కళాసాగర్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సంస్థ అధ్యక్షులు డా సి. ముద్దుకృష్ణారెడ్డి, డా బెజవాడ గోపాలరెడ్డి, మద్రాసు కార్పొరేషన్ కమిషనర్ జె వి. ఎస్. రావు పాల్గొన్నప్పటి చిత్రం

బొల్లిముంత శివరామకృష్ణ, సంగీతం:కె.వి. మహదేవన్, కళ: బి. చలం, ఎడిటింగ్: ఎస్. మహేష్. స్క్రీన్‌ప్లే, దర్శకత్వం పి. చంద్రశేఖరరెడ్డి.

'ధనమా? దైవమా' లో చంద్రమోహన్, వెనిరాడై నిర్మల

'జగమే మాయ' లో రాజబాబు, మురళీమోహన్, సునందిని

బందరులో సినీనటులకు సన్మానం

బందరుకు ప్రముఖ సినీనటులు శ్రీయుతులు ఎన్. టి. రామారావు, జగ్గయ్య—కృష్ణ, టి. ఎల్. కాంతారావు, శ్రీమతి విజయనిర్మల ముంకా యుతర సాంకేతిక నిపుణులు.దర్శకుడు శ్రీ వి. రామచంద్రరావు షణ్ముఖయా మూవీస్ వారి 'దేవుడు చేసిన మనుషులు" వర్ణచిత్రం అవుట్‌డోర్ షూటింగుకు విచ్చేసినసందర్భంలో వారి గౌరవార్థం, బృందావన్ టాకీస్ టి. రామారావు పూజ కావించారు.

ఈ చిత్రానికి ఆత్రేయ పాటలు, మాటలు వ్రాయుటతోపాటు ఒక ప్రధాన పాత్ర కూడా ధరించడం విశేషం. చంద్రకళ, శోభన్‌బాబు నాయకీనాయకులు. దర్శకత్వం కె.ఎస్. ప్రకాశరావు, ఈస్ట్‌మన్‌కలర్‌లో నిర్మిస్తున్న ఈ చిత్రానికి కె. ఎస్. ప్రసాద్ ఛాయా గ్రహణం పెండ్యాల సంగీతం సమకూరుస్తున్నారు.

చిత్రంలో ఇంకా లక్ష్మి, రాని కొండలరావు, రావుగోపాలరావు, సూర్యకాంతం, శ్రీరంజని, నిర్మలం, పుష్పకుమారి, రాజబాబు ముఖ్యగువారు నటిస్తున్నారు. విజయాద్వారా విడుదల కానున్న చిత్రం ఇది.

అధిపతులు శ్రీతటవర్తి రాజా శ్రీ తటవర్తి సత్యనారాయణమూర్తులు ఏర్పాటు చేశారు.వారిద్దరూ సినీనటులందరినీ, విజయా డిస్ట్రిబ్యూటర్స్ అధినేత శ్రీ గారపాటి చినకనకయ్యను పూలమాలాలంకృతులను చేసి.

అనంతరం, శ్రీ ఎన్. టి. ఆర్. ప్రసంగిస్తూ, కళలకు నిలయమైన బందరులో కీ. శే. డాక్టరు పట్టాభి సీతారామయ్య, ముట్నూరి కృష్ణారావు వంటి మహనీయులు ఎంతో కీర్తి నార్జించారనీ యిక్కడ ప్రజల అప్యాయత, సహకారం మరువలేనిని అన్నారు. ఈ చలన చిత్రషూటింగులో తాము పొందిన అనుభూతి మరచిపోలేనని అన్నారు. శ్రీ జగ్గయ్య మాట్లాడుతూ బందరు ప్రజలనుంచి లభించిన సహకారానికి కృతజ్ఞత చెప్పారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమంలో బందరు ప్రధమ అగ్రస్థానం వహించినందుకు, బందరు ప్రశస్త్యమునకు నిదర్శనమని అన్నారు. ఈ 6 రోజుల అనుభూతి మరువురానిదన్నారు.

శ్రీ కృష్ణ, శ్రీ కాంతారావు, శ్రీమతి విజయనిర్మల కూడా ప్రసంగిస్తూ ప్రజలకు కృతజ్ఞతలు చెప్పారు.

సభ ప్రారంభంలో అతిథులకు శ్రీ పి. వి. నారాయణరాజు స్వాగతం చెప్పి, నటులకు పరిచయం చేశారు. శ్రీ జి. వి. గున్నయ్య చెట్టి వందన సమర్పణ చేశారు.

మః:షీ- మనుగడ

(7వ పేజీ తరువాయి)

అపర్ణ శ్రీనివాస్ వైపు వింతగా, ఆశ్చర్యంగా చూసింది. అతను చాలా పెద్దవాడిగా ఎంత ఎదిగిపోయినట్లు కనిపించాడు.

అపర్ణ కళ్ళు తుడుచుకుని స్థిరంగా కూర్చొంది.

నేను అనవసరంగా మీకందరికీ భారంగా తయారయ్యాను. నేను వెళ్ళిపోవటమే మంచిది. కాని ఎక్కడికి? ఎక్కడికి వెళ్లను? ఎవరున్నారు?"

అలా కృంగిపోతున్న అపర్ణను చూస్తే శ్రీనివాస్‌కి చాలా జాలి వేసింది. తనలో తానే నొచ్చుకున్నాడు.

మీరు బాధపడకండి అపర్ణా. మును పెప్పుడో భద్రయ్య గారు ఈ పూరి లైబ్రరీకి అసిస్టెంటు కావాలని చెప్పినట్టు గుర్తు. ఆయనతో చెప్పి ప్రయత్నం చేస్తాను. మీరు ఎక్కడికీ వెళ్ళనవసరం లేదు.

అపర్ణ కళ్ళతోనే కృతజ్ఞత చూపించింది శ్రీనివాస్ యింటికి తిరిగి వచ్చేసరికి లోపల నుండి కబుర్లు వినవస్తున్నాయి. రమణమ్మ ఏమిటో చెపుతున్నది.

అప్పయ్యా, వీడి వరస ఏం బాగా లేదు. ఏదో కాస్త పెద్దవాడయ్యాడు అన్నీ వాడే చూసుకుంటాడని వదిలేశాను. పరుపయ్య కూతురు కాలేజికి వెళుతుంటే ఫీజు కట్టాడు. ఆ ప్రసాదం కాస్త పోయాడు. వాడి భార్యకు కూడా చాటుగా డబ్బు పంపుతున్నాడేమో. జీతగాడికి రోగమొస్తే ఖర్చు రాయకుండా ఎంతపడితే అంత యిచ్చేశాడు. వీడి వరస నాకేం అర్థంకావటం లేదు. కొంప గుండమునేటట్టుంది."

పిల్లకాకికేం తెలుసు వుండేలు దెబ్బని ఏదో కుర్రచేష్టలు. నేనొచ్చాగా అంతా నేను చూసుకుంటాను. భయపడాల్సిన పనేమీ లేదు

శ్రీనివాస్ లోపలికి అడుగు పెట్టగానే ముందు పొడుగ్గా చుట్ట కాలుతూ కనిపించింది. అతనికెందుకో భయం వేసింది. ఈమూరెడుమట్ట అపశకునంలాగా కనిపించింది.

అయితే శీనూ, అన్నం తినకుండా ఎక్కడ తిరుగుతున్నావోయ్. పాపం నీ అమ్మ నీకోసం ఎదురు చూస్తుంటేనూ."

అంతలా దీర్ఘాలు తీసి ఆయన మాట్లాడుతంటే శ్రీనివాస్‌కి చిరాకు వేసింది. ఏదో సర్దినా కొంపు యుంటేవీ మాట్లాడకుండా అదంతా అభిమానించినట్టు నటించింది. వాని ఎగురుగా పెద్దమ్మ కనిపించే సరికి ప్రయత్నం విరమించుకున్నాడు.

ఇన్నాపీయన మళ్లీ ఎందుకొచ్చినట్టు: మాట్లాడకుండా ఎంత నిగ్రహించుకుందామనుకున్నా శ్రీనివాస్‌కి చిరాకు అగటం లేదు. అన్నం ముద్దనీ, విసుగునీ కలిపి మింగేస్తున్నాడు.

రమణమ్మకు మాత్రం మహా సంతోషంగా వుంది. ఒరేయ్, శేషయ్య మామ వచ్చాడు. ఇహ బాధ లేదనుకో. అన్నీ చూసుకుంటాడు. నీ వెతకదనం చూసి ప్రతి అడ్డగాడిదా డబ్బు ఎగ్గొట్టే వాడే. మన డబ్బు తినుకుని మళ్లీ మొగక్కేసాటానికి ప్రాణం ఇవ్వదుగదరా వాళ్లకు. ఇహ యిప్పుడు చూడు శేషయ్య ఎలా వసూలు చేస్తాడో."

ఆయనిక్కడే కూర్చుంటే వాళ్లిల్లేమవుతుందమ్మా. అయినా ఆయనకు మనింట్లో వుండాల్సిన అవసరమేమిటి?"

ఈ ఇంట్లో మాత్రం ఆయనది కాదా? నిన్నటి దాకా వాళ్ళ పిల్లని యిస్తున్నప్పుడు ఆయనకామాత్రం బాధ్యత వుండదూ?"

శ్రీనివాస్‌కి గొంతుకడ్డపళ్లెం లో జారిపోయింది.

"చెప్పమ్మా, నన్నడక్కుండా ఏమాట యిచ్చావ్?" "ఇప్పుడు మాట ఇవ్వటమేమిట్రా? మీ అమ్మ పోయినప్పుడు యింతవాడిని తీసికొచ్చాను. శాయమ్మొదిన నెలంతం కలవాలని అప్పుడే మాట తీసుకున్నది. మీ పెదనాన్న కూడా ఒప్పుకున్నారు.శాయమ్మ కూతురు పుట్టినప్పటి నుంచీ అనుకున్నదే. ఆడపిల్ల కనొళ్ళు యింతెన్నాళ్లు వూరు కుంటారు? ఇప్పుడు పీకొచ్చిన ఆటంకం మాత్రం ఏముందిరా?"

ఎంచెపుతాడు శ్రీనివాస్? అతనికే అర్థం కాని బాధ. ఈ శేషయ్యని, శాయమ్మని చూస్తే అతనికేమీ రుచించటం లేదు. వాళ్ళు తనని లొంగదీసుకోవాలని చూస్తున్నారనే భావం అతన్ని రెచ్చగొడుతున్నది. డబ్బు ఎరగా చూపి వంచిస్తున్నారనే వూహ అతనికి ఏహ్యంగా కనిపిస్తున్నది. ఇది అన్యాయమైన బేరం. నన్ని షిని పావికగా వాడుకుంటున్నారు. వీళ్ళందరికీ ఎదురు తిరిగి ఎదైనా చేయగలిగితే?

(సశేషం)

ఇల్లాలు ఓంప్రథమంగా ఎంచుకొనేవి...

...తమిళనాడు రాఫిల్ టిక్కెట్లు

మొదటి బహుమతి : రు. 1,00,000 (ఒక్కొక్క సిరీస్‌కు)

మొదటి బహుమతి, రెండవ బహుమతి గెలుపు నంబర్లకు ముందు, వెనుక నంబర్లకు కన్సొలేషన్ బహుమతులు మరియు ఆకర్షణీయమైన అనేక ఇతర బహుమతులు.

56 వ డ్రా తేదీ 12-6-73

టిక్కెట్టు ఖరీదు రు. 1 మాత్రమే.

డైరెక్టర్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్, తమిళనాడు ప్రభుత్వం, మద్రాసు—9 చే జారీ చేయబడినది.

ఉన్నత ప్రత్యేకతలన్నీ డైరెక్టర్ ఆఫ్ రాఫిల్, తమిళనాడు, మద్రాసు—2 వారే జరుపబడును

జై హిందీ జారీ చేయుటకు లోబడి



నిక్షటిక జలం

విజ్ఞానవీధి

కావలసినవి :

సున్నం లేదా ఇప్సంసాల్ట్సు,నీరు, సబ్బు, వైన్‌గార్.

చేయవలసినపని:

కొళాయిలో నీరు కనుక ఖటికజలం కానట్లయితే దానిలో కొంచెం సున్నం కాని ఇప్సంసాల్ట్సు కాని వేసి, ఆ నీటిని ఖటిక జలంగా చేయండి. ఆ నీటిలో చేతులు కడుక్కుంటే, నురుగు రావడం ఉండదు. దానిని బట్టి అది ఖటికజలం అని తెలుసుకోవచ్చు.

తరవాత ఒక చెంచాడు వైన్‌గార్‌ను ఆనీటిలో వేయండి. అప్పుడు మళ్లీ ఆనీటితో చేతులు కడుక్కొని చూడండి. అంతకు ముందు నీటికి. ఈ నీటికీగల తేడా ఏమిటో మీకు స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పుడు ఆ నీరు నిర్ఖటిక జలం.

ఎందుచేత ?

ఖటిక జలంలో లోహసంబంధమైన ఆయుములు సోడియం లేదా పొటాషియం సాల్ట్సులోని కొవ్వు సంబంధమైన విరుద్ధ ఆమ్లములుగూడా ఇందులో చేరి ఉంటాయి. సబ్బు నురుగునకు కారణభూతమైనవి ఇవి.

వైన్‌గార్‌లోని సెంకామ్లము ధనాత్మకమైన లోహ ఆయుములు కలిసి లోహ సంబంధమైన లవణములు ఏర్పడతాయి. ఇవన్నీకూడా నీటిలో కరిగేవి.

ఒక చెంచాడు వైన్‌గార్ సరిపోకపోతే, మరి కొంచెం కూడా వేయవచ్చు. త్రాగే నీటిలో కొంచెం వైన్‌గార్ వేసినందువల్ల హాని ఏమీ లేదు. అయితే త్రాగేనీరు నిర్ఖటిక జలం కావలసిన పనిలేదు.

—బాబ్ బ్రౌన్

బాలవిహారం

సుభాషిత రత్నావళి

వ్యాఖ్యాత : శ్రీ రెంటాల

లోభశ్చే దగుణేన కిం పిశునతా యద్యస్తి కిం పాతకైః సత్యంచేత్తపసాచ కిం శుచిమనో యద్యస్తి తీర్థేనకిం సౌజన్యం యదికిం బలేన మహిమా యద్యస్తి కిం మండనైః సద్విద్యా యది కిం ధనైరపయశో యద్యస్తి కిం మృత్యునా.

లోభ గుణం కంటె చెడ్డ గుణం మరొకటి లేదు. కొండెములు చెప్పడం కంటె పాపం మరొకటి లేదు. సత్యం చెప్పడం కంటె గొప్ప తపస్సు లేదు. నిర్మలమైన మనస్సు కంటె మోక్షం ఇచ్చే పుణ్య తీర్థం లేదు.

మంచితనం కంటె ఎనస్త కార్యాలు నిర్వహించే బలం వేరే లేదు. గొప్పతనానికి మించిన వేరే అలంకారం లేదు. మంచి విద్య కంటె విలువైన ధనం లేదు. అపకీర్తి కంటె ఘోరమైన మరణం లేదు.

జాడ్యం హ్రీమతి గణ్యతే వ్రతరుచౌ దంభః శుచౌ కైతవం శూరే నిర్ఘృణతా మునేర్విమతితా దైన్యం ప్రియాలాపిని తేజస్విన్యవలిప్తతా ముఖరతా వక్తర్యశక్తిః స్థిరే, తత్కోనామ గుణోభవేత్స గుణినాం యో దుర్జనైర్నాంకితః.

దుర్జను లున్నారే — వారు సజ్జనులలో మంచి గుణాలను కూడా చెడ్డ గుణాలుగా వర్ణిస్తారు. అది ఎలాగంటే, సిగ్గుపడే వాళ్లు ఏమీ జడులని చెప్తారు. వ్రతాలు, నియమాలు అనుష్ఠించే వాళ్లను చూసి డాంబికులని ప్రచారం చేస్తారు. స్వచ్ఛంగా లేక మోసంగానే లోపం, మెలుపు కూడా నిర్మలంగా ఉండేవాళ్లను చూసి ఇదంతా వేషం వేషధారి అని వర్ణిస్తారు. శూరుని దయలేనివాడని పేర్కొంటారు. ఆర్థ్ర స్వభావమున్న మనసంవేసుకుంటూ మౌనంగా ఉండేవాని బుద్ధిలేని వాడని అంటారు. ప్రియమైన మాటలు మాట్లాడే వాళ్ళు, దీనుడని చెప్తారు. తేజస్సు కలవాళ్లే గర్విష్ఠులంటారు. వక్తృత్వంలో యుక్తి గలవారిని వదరుబోతు అని, స్థిరంగా ఉండేవాళ్లని అశక్తులని అంటారు.

ఈవిధంగా చెడ్డవారు, మంచివారిలోని సుగుణాన్ని కూడా మెచ్చుకోక దోషంగా, ప్రతిదాన్ని నిందిస్తారు. ఇది వారి స్వభావం.

కోడెనాగు

'నాగరహావు' అను కన్నడ చిత్రం ఆధారంగా ఎం. ఎస్.రెడ్డి తెలుగులో 'కోడెనాగు' అను తెలుగు చిత్రం నిర్మిస్తున్నారు.

మార్చి 14న మూడు పాటలు ప్రసాద్ స్టూడియోలో రికార్డు చేశారు. పద్మశ్రీ ఎస్.



'పెండుకుటుంబం' లో విజయలలిత

శ్రీ శివాజీ ప్రకటన ఆధార రహితం

ఆంధ్ర మెడికల్ కళాశాల పి. జి సంఘం అధ్యక్షుని ప్రకటన

విశాఖపట్నం, జూన్ 2: ఆంధ్ర మెడికల్ కళాశాల పోస్టు గ్రాడ్యుయేట్ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. గోపాలరావు మొన్న ఒక ప్రకటనలో ఇచ్చింపచేసిన "స్టైపెండ్" పై గుంటూరు మెడికల్ కళాశాలలో చివరి సంవత్సరం విద్యార్థి శ్రీ వై. శివాజీ చేసిన ప్రకటనకు ఆధారంలేదని తీవ్రంగా విమర్శించారు.

ఆంధ్ర మెడికల్ కళాశాల పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులకు 1972 అక్టోబరు నుండి రు 200 లు, 1972 ఏప్రిల్ నుండి రు. 250 చొప్పున స్టైపెండు ఇస్తున్నారని డాక్టర్ గోపాలరావు పేర్కొన్నారు.

శుభాకాంక్షలు

అమెరికా నుండి జయప్రదంగా ఇండియాకు తిరిగివస్తున్న శ్రీ సత్యనారాయణ గారికి తదితర టీసటవర్గమునకు యిదే మా శుభాకాంక్షలు. ఇట్లు,

శ్రీ సత్యనారాయణ ఫాన్సీ అసోసియేషన్, తెనాలి.

దీర రోగులకు ఉత్తమ వైద్యము



అవసరం కాలమందు అనంతప్రీ, ఉక్కసము, నపుంసకత్వము ఉబ్బసము, కుష్టు, గర్మి, చర్మవ్యాధులు, కడుపు నొప్పి, వెన్నుడు పోట్లు ద్వారా కూడా చికిత్స చేయబడును.

డాక్టర్ వి. కుమారస్వామిదేవర, టి. బి. రోడ్, తెనాలి, ఫోన్: 551, బ్రాంచి 9—డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు—17.

బంగారు నగల విషయంలో మా పేరు మాకు శ్రీరామరక్ష
వికాస్ జ్యూయలర్స్ 1893 నుండి
412, నేతాజీ రోడ్డు, మద్రాసు-1 ఫోన్: 31406

ఉదర వ్యాధులకు సదారోగ్యానికి అగ్నిరాజ్

డాక్టర్ ఆయుర్వేదాలయ (సి బిటి పెడ (ఆధ. నిక ఆయుర్వేదిక్ పంప్స్)11, కృపానాద్ లేన్, కలకత్తా—5.
ప్రతి చోట స్టాకిస్టులు కావలెను.
(ఇంగ్లీషులోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరపవలెను)

Kinjal
ప్రత్యేక పోత పనుల నిర్వహణకు తగిన యంత్ర పరికరాలు అమర్చబడినది.



ఐ.ఎస్. స్పెసిఫికేషన్లకు తగిన ఎలెక్ట్రికల్ భాగాలు: డి.జి.ఎస్. అండ్ రేటు కాంట్రాక్టు పైవున్నది.
JAIHIND TRADING CORPORATION DELHI-6 PHONE: 275561

ఉబ్బసం మందు



సర్వ ఉబ్బస రోగులకు హైదరాబాద్ చేపమందు మృగశిర కార్తె రోజులలో 7—6—73 ఉ. 3.53 నుండి రాత్రి 9 వరకు క్రింద కనపడిన సెంటర్లలో డా. ఎస్. కె. వల్లిగారు మందు ఇచ్చెదరు.
1. విజయవాడ: హోటల్ నవయుగ, ఆర్. టి. సి. బస్సుస్టాండు ఎదుట.
2. విశాఖపట్నం: హోటల్ ఆనంద్, ఎల్లమ్మతోట.
3. రాజమండ్రి: శాంతినివాస్, మెయిన్ రోడ్.
4. గుడివాడ: శ్రీ వసంత మహల్, తాజమహల్ రోడ్.
5. గుంటూరు: న్యూ శాంతి భవన్, రైల్వే స్టేషన్ రోడ్.
6. నరసరావుపేట: శ్రీనివాస లాడ్జి, తాలూకా ఆఫీసు యెదుట.
7. చీరాల: అశోకా లాడ్జి, రైల్వే స్టేషన్ ఎదుట.
8. గుంతకల్: మహేంద్ర లాడ్జి, క్లాక్ టవర్ వద్ద.
9. మద్రాసు: టూరిస్టు హోం, ఎగ్మూర్ రైల్వే స్టేషన్ ఎదుట.
డా. ఎస్. కె. వల్లి, పొరుమామిళ్ల, కడప (జిల్లా)

గ్రీస్ రిపబ్లిక్ అవతరణ

రాచరిక పాలనకు పూర్తిగా స్వస్థి

ఏథెన్సు, జూన్ 2: గ్రీస్‌ను "అధ్యక్ష పాలనా" విధానంలో రిపబ్లిక్‌గా ప్రధాని జార్జి పపడోపౌలస్ నిన్న ప్రకటించి, తానే అధ్యక్ష పదవిని స్వీకరించారు.

దీనితో గ్రీస్‌లో రాచరిక వ్యవస్థ పరిపాలన పూర్తిగా రద్దు అయింది.

పపడోపౌలస్ ప్రభుత్వాన్ని కూలద్రోసి గ్రీస్‌లో తిరిగి రాజు కాన్‌స్టాంటైన్ పరిపాలననుపునరుద్ధరించటానికై యుటేనల జరిగిన కుట్రను ప్రభుత్వం భగ్నం చేసింది.

నిక్సన్, పాంపిడో శిఖరాగ్ర చర్చలు సమాప్తం

రెక్‌జావిక్, జూన్ 2: అమెరికా అధ్యక్షుడు శ్రీ నిక్సన్ ఫ్రాన్సు అధ్యక్షుడు శ్రీ జార్జి పాంపిడో ఇక్కడ రెండు రోజులపాటు జరిపిన శిఖరాగ్ర చర్చలు ముగిసినవి. ప్రస్తుత కాలానికి అనుగుణంగా అట్లాంటిక్ దేశాల మధ్య సంబంధాలను పటిష్ఠం చేసుకోవడానికి సమైక్యంగా కృషి చేయాలని ఈ శిఖరాగ్ర చర్చలలో అమెరికా, ఫ్రాన్సు అధ్యక్షులు నిర్ణయించారు.

అన్నీ సవ్యంగా కొనసాగితే ఉత్తర అమెరికా పశ్చిమ యూరప్ దేశాలకు చెందిన ప్రభుత్వాధినేతలతో ఒక శిఖరాగ్ర సభ జరుపాలని కూడా వీరు యిరువురు ఒక అంగీకారానికి వచ్చారు.

కాంబోడియాలో అమెరికా బాంబుల దాడిక నిధుల నిలిపివేత

వాషింగ్టన్, జూన్ 1: కాంబోడియాలో అమెరికా బాంబుదాడులు జరుపడానికి ఇవ్వనిధులను నిలిపివేయాలని చేసిన ప్రతిపాదననునేడు అమెరికా సెనెట్ ఆమోదించింది.

పాకిస్తాన్‌కు అంతర్యుద్ధ ప్రమాదం

గఫార్‌ఖాన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 1: బెలూచి ప్రజలకు, ఫక్తూన్ ప్రజల మధ్య వైషమ్యం సృష్టించడానికి ప్రస్తుతం జరుగుతున్న ప్రయత్నాలను అణచివేయకపోతే పాకిస్తాన్‌లో అంతర్యుద్ధం తప్పదని ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ హెచ్చరించారని కరాచీ నుంచి వెలువడే డాన్ పత్రిక నిన్న ప్రకటించింది.

బెలూచి, ఫక్తూన్ ప్రజల మధ్య విద్వేషాన్ని రగిల్చి, పాకిస్తాన్‌ను విచ్ఛిన్నం చేయడానికి కొందరుస్వార్థపరులు,విచ్ఛిన్నకరశక్తులు తీవ్రంగా కృషి చేస్తున్నారని ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ అన్నారు. శ్రీ ఖాన్ క్రిందటి వారం వాయువ్య సరిహద్దు రాష్ట్రంలోని దక్షిణ జిల్లాలలో ఏడు రోజులు పర్యటించారు.

ప్రధాని న్యూయార్క్ సందర్శించే అవకాశం

న్యూఢిల్లీ, జూన్ 2: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కెనడాలో పర్యటించేసమయంలో న్యూయార్క్‌కు వెళ్లే అవకాశం వున్నదని, ఇది కేవలం అంతరంగికమైన పర్యటన మాత్రమేనని తెలియ వచ్చింది.

అస్వస్థతలో వున్న తమ వృద్ధ అధ్యాపకుని చూసేందుకు ప్రధాని న్యూయార్క్ వెళ్ల వచ్చును. ప్రధాని బెల్‌గ్రేడుకు జూన్14న బయలు దేరతారు.

షిల్లాంగులో భూకంపం

షిల్లాంగ్, జూన్ 2: ఈశాన్య ప్రాంతంలో నేటిపుదయం తీవ్రమైన భూకంపం వచ్చింది. షిల్లాంగులో ఇంటి తలుపులు, కిటికీలు తీవ్రంగ అటు ఇటు వూగాయి. ప్రజలు భయభ్రాంతులతో ఇండ్లనుండి బయటకు పరుగు తీశారు. భూకంపం 20 సెకెండ్లపాటు వుంది. ప్రాణ, ఆస్తినష్టం సంభవించినట్లు వార్తలేవీ అందలేదు.

సర్కస్ బాలికపై పులి అఘాయిత్యం

బెంగుళూరు, జూన్ 2: ఇక్కడ ఒక సర్కస్ డేరాలో నిన్న సాయంత్రం రింగులో పులులతో ఫీట్ చేస్తుండగా ఒక బాలిక తలపై ఒక పులి తీవ్రంగా గాయపరచిన సంఘటన ఒకటి తెలియ వచ్చింది. సర్కస్ ప్రారంభమునుయిన మొదటి రాత్రి నాలుగు పులుల్ని ఇనుప బోనులోకి వదిలారు. అందులో ఒక పులి హఠాత్తుగా విజృంభించి బాలికపై వెనుక వైపు నుండి దూకి, నేలపైకి ఈడ్చుకొని వెళ్లింది. ఇదంతా చూస్తున్న ప్రేక్షకులు భయ, విభ్రాంతులతో పెద్దగా కేకలు వేశారు. అసలు ఫీట్‌లో పులి తన పాదాన్ని బాలిక భుజంపై వుంచాలి. కాని అది బాలిక తలపై పాదాన్ని వుంచింది. రింగ్ మాస్టర్ దానిని కొరడాతో బెదిరించగా, అది హఠాత్తుగా వెనుదిరిగి బాలిక తలపై పెద్ద గాయం చేసింది. ఆ బాలిక బాధతో పెద్దగా మూర్ఛిల్లింది. తల నుండి రక్తం ప్రవహిస్తుండగా ఆమెను ఆసుపత్రిలోచేర్చారు. రింగ్ మాస్టర్, తదితరులు ఆ పులిని కొరడాతో కొట్టి లొంగదీసి, దానిని బోను లోకి పంపించారు.



డాక్టర్ చెన్నారెడ్డి, నాయకత్వాన ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్ ఫోరమ్ సభ్యులు గురువారంనాడు గవర్నర్‌కు వినతిపత్రం సమర్పించడానికై ఊరేగింపుగా వెళ్లినదృశ్యం

జూలై 1న జై తెలంగాణా, జై ఆంధ్ర మహాసభ

హైదరాబాద్‌లో ఏర్పాటు, ఆహ్వానసంఘం నియామకానికి ప్రజాసమితి సన్నాహాలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 1: తెలంగాణా ప్రజాసమితి నియమించిన సమన్వయ సంఘం నేడు శ్రీ బి. సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన సమావేశమై జూలై 1వ తేదీన హైదరాబాద్‌లో జరిగే జై ఆంధ్ర—జై తెలంగాణా మహాసభకు ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానించింది. ఈ ఆహ్వాన సంఘానికి కన్వీనర్‌గా శ్రీ పీ.లీల్‌సింగ్ ఎక్సలేని,జాయింట్ కన్వీనర్‌గా శ్రీ ఎ. నరేంద్రను, సమన్వయ సంఘం నేడు నియమించింది.

ఆహ్వాన సంఘం సభ్యుల ఎన్నిక జూన్ 6వ తేదీన జరుగుతుంది.

తెలంగాణా రక్షణలను రద్దు చేయుటానికి ప్రయత్నిస్తున్న సమైక్యతా వాదుల ప్రయత్నానికి నిరసనగా జూన్ 17న హైదరాబాద్ సికింద్రాబాద్ నగరాలలోను, తెలంగాణాలోని అన్ని జిల్లాల కేంద్ర పట్టణాలలోను సభలు, ప్రదర్శనలు జరపాలని సమన్వయ సంఘం నేడు నిశ్చయించింది. తెలంగాణా ప్రాంతానికి గల ప్రత్యేక రక్షణల రద్దుకు, హైదరాబాద్ నగరాన్ని స్వేచ్ఛామండలంగా చేయటానికి జరుగుతున్న ప్రయత్నాలను ఖండిస్తూ సమన్వయ సంఘం ఒక తీర్మానం ఆమోదించింది.

రాష్ట్ర విభజన కోరుతున్న కాంగ్రెస్ వాదులు, రాష్ట్ర విభజన జరిగే వరకు ప్రభుత్వంలో ఏ పదవులనూ అంగీకరించరాదని సమన్వయ సంఘం విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర శాసనసభను తక్షణమే రద్దు చేసి తిరిగి ఎన్నికలు జరపాలని కేంద్ర ప్రభుత్వానికి ఈ సంఘం విజ్ఞప్తి చేసింది.

తెలంగాణా ప్రాంతం అంతటినీ తక్షణమే "కరువుప్రాంతం"గా ప్రకటించి, చౌకదుకాణాలను, సహాయ కేంద్రాలను, సహాయ కార్యక్రమాలను ప్రారంభించాలని, గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించాలని, అన్ని గ్రామాలలో మంచినీటి సౌకర్యాలు కల్పించాలని మరో తీర్మానంలో సమన్వయ సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

విశాఖజిల్లాలో 211 లఘుపరిశ్రమల స్థాపనకు దరఖాస్తులు

విశాఖపట్నం, జూన్ 1: విశాఖపట్నం జిల్లాలో సుమారు రు. 1,40,90,900 వ్యయంతో 211 లఘు పరిశ్రమలు స్థాపించడానికై దరఖాస్తులు 1972—73 లో సమోదయినట్లు మే31న వెలువడిన ప్రకటన వల్ల తెలుస్తున్నది.

ఈ పరిశ్రమలను నెలకొల్పినట్లయితే సుమారు 2,719 మందికి ఉపాధి లభిస్తుంది.

అయితే యింతవరకు సుమారు రు. 36,21,400లు పెట్టుబడి అవసరమయే 56 లఘు పరిశ్రమల స్థాపనకు ఆర్థిక సహాయం అందజేశారు.

రెండెడ్ల బండితో తిరుమల ఎక్స్‌ప్రెస్ ఢీకొని ఒకని మృతి

విజయవాడ, జూన్ 2: విజయవాడ—మద్రాసు సెక్షనులో నిడుబ్రోలు సమీపాన గల మోదుకూరు స్టేషనుకు చెందిన కాపలాలేని లెవిల్ క్రాసింగ్ వద్ద నిన్న తెల్లవారు జామున 4 గం. లకు తిరుమల నుండి విజయవాడ వస్తున్న తిరుమల ఎక్స్‌ప్రెస్ ఒక రెండెడ్ల బండిని ఢీకొనగా ఆ ప్రమాదంలో బండిని తోలుతున్న వ్యక్తి మృతి చెందాడు. రెండుఎడ్లు కూడా చనిపోయినవి.

ఈ ప్రమాదంలో ఎడ్లు అక్కడికక్కడే దుర్మరణం చెందినవి. గాయపడిన బండివానిని తెనాలిలాలాగా హెడ్ క్వార్టర్సు ఆసుపత్రికి తీసుకువెళ్లగా అతను అక్కడ మృతిచెందాడు. ఈ కారణంగా తిరుమల ఎక్స్‌ప్రెస్ విజయవాడకు 45 నిముషాలు ఆలస్యంగా చేరింది.

విజయవాడ దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ ఈ ప్రమాదంలో మృతి చెందిన బండివానికి రు.300లు సగదు సహాయాన్ని మంజూరు చేశారు.

కొట్లాటలో ఆరుగురి మృతి

బిలాస్‌పూర్, జూన్ 1: ఇక్కడకు సుమారు అయిదు కిలోమీటర్ల దూరంలో గల కోణి గ్రామంవద్ద నిన్న జరిగిన కొట్లాటలో ఆరుగురు మరణించారు. నలుగురు అక్కడికక్కడే మరణించారు. మిగిలిన ఇద్దరు ఆస్పత్రిలో మరణించారు.

గౌహతి, జూన్ 1: అస్సాం ప్రభుత్వం నేడు గోధుమ టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకుంది. సరసమైన ధరలకు గోధుమని ప్రజలకు సప్లయి చేయగలమని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

లారీల బ్లాక్‌మార్కెట్ అరికట్టడానికి చర్యలు

గుంటూరు జూన్ 2: రాష్ట్రంలో లారీ టైర్ల బ్లాక్‌మార్కెట్టును అరికట్టడానికి అగినచర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు లారీ యజమానుల సంఘానికి హామీ యిచ్చారు. రాష్ట్రప్రభుత్వ అడిషనల్ చీఫ్ సెక్రటరీ శ్రీ ఎస్. ఎ. ఖాదర్ బుధవారం రాష్ట్ర ప్రభుత్వ అధికారులతోను లారీ యజమానులసంఘ ప్రతినిధులతోను లారీటైర్ల దొంగ వ్యాపారం, డీసిల్ ఆయిల్ కొరతను గురించి చర్చలు జరిపారు.

ఈ సమావేశానికి హోం శాఖ జాయింటు సెక్రటరీ శ్రీ దిల్‌సుఖ్‌రాం, ట్రాన్సుపోర్టు కమిషనరు శ్రీ గురుదాసు రాష్ట్ర ట్రాన్సుపోర్టు అథారిటీ కార్యదర్శి శ్రీ జి. వి. కృష్ణారావు, ఆంధ్రప్రదేశ్ లారీ యజమానుల సంఘ అధ్యక్షుడు శ్రీ వై. బి. రాజేంద్రప్రసాద్, రాష్ట్ర మోటార్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ రామబ్రహ్మం హాజరైనారు. వీరుకాక, టైర్ల ఉత్పత్తి ఫ్యాక్టరీ జిల్లా అధికారులు, ఆయిల్ కంపెనీ జిల్లా అధికారులు చర్చలలో పాల్గొన్నారు.

రాష్ట్రానికిచ్చే టైర్లలో 80 శాతం లారీ యజమానుల సంఘం ఆధ్వర్యాన జిల్లాలలో లారీల వారికి సప్లయి చేయాలని, మిగతా 20 శాతం ట్రాన్సుపోర్టు కమిషనరు యాజమాన్యాన అవసరమైనవారికి ఇవ్వడానికి టైర్ల ఉత్పత్తిదారుల, అధికారులు అంగీకరించారు. ఇంతకు ముందు నూరు శాతం టైర్లు లారీయజమానులకుఇస్తున్న జిల్లాల్లో పాత పద్ధతికొనసాగేటట్లు అంగీకరించారు.

రైల్వే అయిలు టాంకుల కొరతవల్ల డీసెల్ అయిలు, పెట్రోలు కొరత ఏర్పడినదని రాష్ట్ర అధికారులు, రైల్వే అధికారుల ద్వారా ఆయిల్ టాంకులు ఇంకొక 110శాతం ఎక్కువ ఇప్పించగలిగితే తగినంత పెట్రోలు, డీసెల్ సప్లయి చేయగలమని ఆయిల్ కంపెనీ జిల్లా మేనేజర్లు తెలియజేశారు.

కొన్నిచోట్లదారులలోని డీలర్లు డీసెల్ ఆయిల్, పెట్రోలు బ్లాక్ మార్కెట్టులో అమ్ముతున్నారని, దీని అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ కంపెనీ యజమానులు చర్యలు తీసుకోవాలని శ్రీ వై.బి.రాజేంద్రప్రసాద్ కోరారు.

లారీటైర్లు నిత్యావసర వస్తువుల చట్టం క్రింద చేర్చి తగిన చర్యలు తీసుకుని కంట్రోలు ధరలకు అమ్మేటట్లు చూడాలని శ్రీ రాజేంద్రప్రసాద్ కోరారు.

కృష్ణనగర్ జూన్ 2: నక్సలైట్లుగా చెప్ప బడుతున్న నలుగురిని అంతరంగిక భద్రతా చట్టం క్రింద మొన్న నిర్బంధించి కృష్ణనగర్ సెంట్రల్ జైలుకు పంపించారు.

షెడ్యూల్డ్ జాతుల రైతులకు ఉచితంగా విత్తనాలు, ఎరువులు

కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ వేణుగోపాల్ చే పంపిణీ

విజయవాడ,జూన్ 2: ఖరీఫ్ పంటకాలంలో రైతులకు అవసరమైన అధిక రాలుబడి వరి వంగడాలను 20 శాతం మేరకు డిపార్టుమెంటు ద్వారా సరఫరా చేయగలమని జిల్లా కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ తెలిపారు. ప్రతి బ్లాకులో అయిదారు గ్రామాలలో ఎరువులు, మందుల సరఫరాకు గాను డిపోలు ఏర్పాటు చేశామని రైతులు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఈ సదుపాయాన్ని పొందవచ్చునని ఆయనన్నారు. స్థానిక మార్కెట్‌లో గ్రోమోర్ కాంప్లెక్స్ ఎరువులు కాకుండా 100 కె.జి. ల వరకు అమోనియం సల్ఫేటును రైతులకు ఋణంగా సరఫరా చేయగలమని ఆయన చెప్పారు. హరిజనులకు అదనంగా స్ప్రేయర్లు, డస్టరులను ఏర్పాటుచేశారు. హరిజనులకు ఇరిగేషన్ సదుపాయాలను అధికం చెప్పారు.

మెట్ట ప్రాంతాలలోని రైతులు ఆలస్యంగా వర్షాలు పడినా, కావేరి (110 రోజులు పచ్చేవి) వర్షాలు ముందుగా పడితే జయ, ఐ.ఇ.టి. 1991. (135 రోజులలో వచ్చేవి) రకాలను వేయడం ఉత్తమమని ఆయన సలహా యిచ్చారు. కంచికచర్ల సమితి కార్యాలయంలో రైతులసభలో ఈవిషయాలు ఆయనతెలిపారు. వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ షరీఫ్ శ్రీ శ్రీనివాసరావు (అసిస్టెంట్ డైరెక్టరు) లతో ఆయన నందిగామ, చిల్లకల్లు బ్లాకులను సందర్శించి ఖరీఫ్ ఏర్పాటు పరిశీలించారు.

సహకార వ్యవసాయ సంఘం

చన్నరావుపాలెం, అల్లూరు గ్రామాలలో బలహీనవర్గాల ఉపయోగార్థం ఏర్పాటు చేసిన సహకార వ్యవసాయ సంఘానికి రు. 2 లక్షలు మంజూరు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. బుల్డోజర్లు, ట్రాక్టర్లు, రిగ్గుల సహాయంతో భూమిని చదును చేయడం జరుగుతున్నదని 360 ఎకరాల భూమిని 20పచిన్న రైతులు వ్యవసాయ కూలీలు సాగుచేసుకుంటారని చెప్పారు. కంచికచర్లలో షెడ్యూల్డ్ తరగతుల వారికి 192 నివేశన స్థలాల పట్టాలను ఆయన అందజేశారు. శ్రీ వసంత వాగేశ్వరరావు (ఎం. ఎల్. ఎ) అధ్యక్షత వహించారు. షెడ్యూల్డ్ తరగతుల రైతులకు విత్తనాలు ఎరువులు ఉచితంగా సరఫరా చేయగలమని చెప్పారు. 12 మంది రైతులకు అధికరాలుబడి వంగడాలను ఆయన బహూకరించారు.

హరిజనులకు చౌక డిపోలు

కంచికచర్ల ప్రాంతంలోని పేదలకు 34 రిక్షాలను మంజూరు చేశారు. వాటిలో అయిదింటిని ఆయన స్వయంగా అందజేశారు. కృష్ణా జిల్లాలో 30 చౌకబియ్యం డిపోలను హరిజనులకు, షెడ్యూల్డ్ తరగతులవారికి ఇవ్వదలచామని ఒక్కొక్క షాపునకు రు.3000 మంజూరుచేస్తే వాటిలో కంట్రోల్ వస్త్రాలు బియ్యం, తదితర నిత్యావసర వస్తువులను విక్రయించవచ్చు. శ్రీయుతులు వి. నరసింహారావు (సర్పంచి కంచికచర్ల) షరీఫ్ (డిప్యూటీ డైరెక్టరు, వ్యవసాయం) ఎల్. నారాయణ రెడ్డి (సహకార అధికారి) ఎం. ఎస్. రెడ్డి (సాంఘిక సంక్షేమ శాఖాధికారి) ప్రసంగించారు. శ్రీ చింతా వెంకటేశ్వరరావు (కంచికచర్ల సమితి అధ్యక్షుడు) స్వాగతం పలికారు.

కర్నూలు జిల్లాలో ఖరీఫ్‌పంటకు నీరు

కర్నూలు, జూన్ 1: తుంగభద్ర దిగువ కాల్వ ఆయకట్టు క్రింద ఉన్న భూములకు ఈ ఖరీఫ్‌పంట కాలంలో జూన్ 15 నుండి నవంబర్ 15 వరకు నీటిని యివ్వడానికి నిర్ణయించినట్లుగా వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఎస్. వి. రాఘవరావు తెలియ చేశారు.

రబీపంట కాలంలో తగినంత నీరు యివ్వడానికి, ఖరీఫ్‌పంట కాలాన్ని తగ్గించేందుకు ఈవిధమైన నిర్ణయంగైకొన్నట్లుగా ఆయన చెప్పారు. కర్నూలు జిల్లాలోని ఈ ఆయకట్టు ప్రాంతం రైతులు స్వల్పకాలంలో హెచ్చు దిగుబడినిచ్చే ఐ. ఇ. టి. 1991, ఐ. ఆర్. 20, జయ, హంస మొదలైన రకాలను వాడాలని ఆయన అన్నారు.

యువజన సంక్షేమ పథకాలకు రు. 5 లక్షలు

హైదరాబాద్, జూన్2: 1973—74లో యువజన సంక్షేమ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం రు. 5 లక్షలు కేటాయించింది. యువజన సంక్షేమానికై రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను, అమలు జరుపనున్నది. వీటిలో ముఖ్యంగా ఆహార ధాన్యాల అధికోత్పత్తికై గ్రామీణ ప్రాంతాలలో బంజరు భూములను యువకులకు మంజూరు చేసే పథకం ఒకటి. ఈ పథకం క్రింద యువకులకు వ్యవసాయ పద్ధతులలో శిక్షణ యివ్వడమే కాక ఆర్థిక సహాయం కూడా ప్రభుత్వం అందజేస్తుంది.

ఈ యువజన సంక్షేమ పథకాలకు అయ్యే వ్యయంలో సగభాగాన్ని కేంద్రం భరిస్తుంది.

నూలు సరఫరాలో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం

చేనేత కాంగ్రెస్ కార్యవర్గం విమర్శ

విజయవాడ, జూన్ 2: ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెసు కార్యవర్గ సమావేశం నిన్న ఇక్కడ శ్రీ ఎస్. ఎల్లమందయ్య అధ్యక్షతను జరిగింది. ఎక్కువమంది చేనేత కార్మికులకు నూలు సరఫరా కానందున నిరుద్యోగ పరిస్థితులు ఏర్పడినవని కంట్రోలు పద్ధతిలో నూలు పంపిణీ విధానం విఫలమైనదని అనేక మిల్లులు తమ నూలును మార్కెట్‌లో బహిరంగంగా విక్రయిస్తున్నవనీ, అయితే ఎక్కువ మంది కార్మికులకు ఏప్రిల్, మే నెలలలో రావలసిన నూలు కోటాలే రాలేదని సమావేశం పేర్కొన్నది.

దేశంలో నూలుకొరత తీవ్రంగా వుండగా, బంగ్లాదేశ్‌లోని చేత కార్మికులకు నూలు సరఫరా చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం గైకొన్నందుకు సమావేశం తీవ్రంగా విమర్శించింది. నేంటనే అటువంటి ఎగుమతులలాం నిలిపివేసి మేలిరకం నూలును దిగుమతిచేసుకో వలె కోరింది.

ఆంధ్రప్రదేశ్‌కు చేతి మగ్గాలు, మరమగ్గాలకు కలిపి 62 లక్షల కేజీల నూలు మాత్రమే లభించినదనీ, తమిళనాడుకు 89 లక్షల కేజీలు, మహారాష్ట్రకు, ఉత్తరప్రదేశ్‌కు వరుసగా 145 లక్షల కేజీలు 85 లక్షల కేజీల నూలు లభించినదని సమావేశం తెలియజేసింది. రాష్ట్ర ప్రభుత్వం తన ప్రతినిధులను పంపి రాష్ట్రానికి న్యాయంగా రావలసిన కోటాలు సక్రమంగా వచ్చేటట్లు చూడాలని కోరింది.

ఈ నెలాదిలో బాంగ్లాదేశ్‌కు ఎగుమతిచేయ దలచిన రు. 15 కోట్ల విలువగల బట్టలలో చీరెలు లుంగీలు, నూలు బట్టలు మొదలగు చేనేత వస్త్రాలకు ఎక్కువ ప్రాధాన్యమివ్వవలసిందిగా కమిటీ కేంద్రప్రభుత్వాన్ని కోరింది.

శ్రీయుతులు ప్రగడ కోటయ్య, (ప్రధాన కార్యదర్శి, చేనేత కాంగ్రెసు) టి. రామకృష్ణారావు (ఆంధ్ర ఆప్కో నీడర్సు సహకార సంఘ అధ్యక్షుడు), అక్కల కోటయ్య (ఎం.ఎల్.సి.) టి. కోటవీరయ్య ప్రభృతులు హాజరయ్యారు.

గుజరాత్ కాంగ్రెస్ శాసనసభా పార్టీలో తీవ్ర సంక్షోభం

మంత్రివర్గం నుంచి అసమ్మతివర్గీయులను తొలగించడానికి ముఖ్యమంత్రి యోచన

అహమ్మదాబాద్, జూన్ 2: గుజరాత్ కాంగ్రెస్ శాసనసభాపార్టీలో అసమ్మతివర్గీయులందరిపై క్రమశిక్షణా చర్యకు అధికార పక్షం తీర్మానించడం తిరుగుబాటుదారులు ముఖ్యమంత్రి శ్రీ ఘనశ్యామ్ ఓఝాపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి పార్టీ అధిష్ఠానవర్గం అనుమతిని కోరడంతో రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభా పార్టీలో సంక్షోభం మరింత ప్రబలం అవుతున్నది.

కేంద్ర హోంమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత నిన్ను ప్రాంత సమావేశంలో పాల్గొనడానికి జూన్ 4న వాసాజికివచ్చినపుడు ఈ ఉభయ పక్షాలవారు ఆయనను కలుసుకొని తమ వాదనలను వినిపించవచ్చు. ఆ సమావేశానికి గుజరాత్ తరపున శ్రీ ఓఝా వ్యవసాయమంత్రి శ్రీ రతోభాయ్ అదాని, ప్రముఖ అసమ్మతి వర్గ నాయకుడు ఆర్థిక మంత్రి అయిన శ్రీ కాంతిలాల్‌ఘియాలు హాజరవుతారు.

రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పార్టీలో మూడు నెలలుగా ఏర్పడిన సంక్షోభాన్ని నివారించడానికి అసమ్మతి వర్గీయులపై క్రమశిక్షణ చర్యలు గైకొనవలసిందిగా శ్రీ ఓఝా వర్గీయులు గత కొన్ని రోజులుగా ఆయనను ఒత్తిడి చేస్తున్నారు. శ్రీ ఓఝాసావాజీలో శ్రీ దీక్షితను సంప్రదించిన పిమ్మట మంత్రివర్గం నుంచి అసమ్మతివర్గం మంత్రులను తొలగించే విషయాన్ని పరిశీలిస్తున్నారు.

అసమ్మతి వర్గీయులపై తగు చర్యకు అధిష్ఠాన వర్గం లోగడే పార్టీ నాయకత్వానికి అధికారం ఇచ్చింది.

విమానం కూలిపోయి 23 మంది మృతి

రియోడి జెనీరో, జూన్ 2: బ్రెజిల్‌కు చెందిన జెట్ విమానం ఒకటి నేడు సావ్ లూయిజ్ విమానాశ్రయంవద్ద దిగుతూ కూలిపోయిన ఫలితంగా 23 మంది మరణించారు. ప్రమాదానికిసంబంధించిన మిగిలినవివరాలు తెలియలేదు.

విమానాల రాకపోకలపై బర్మా, ఇండియాల ఒప్పందం

న్యూఢిల్లీ, జూన్ 1: ఇండియా, బర్మాల మధ్య విమానాల రాకపోకలకు ఉభయ దేశాలు రంగూన్‌లో ఒక ఒప్పందం కుదురు కున్నట్లు నేడు తెలియవచ్చింది.

మరణం

డాక్టర్ బెండపూడి పేరరాజు

విశాఖపట్నం

ప్రియతములైన మా తండ్రిగారు 70 సం. ల వయస్సులో 27—5—73 ఆదివారం అర్ధరాత్రి 12—00 గంటలకు కాలధర్మం చెందారు. కర్మ 1973 జూన్ 5, 6, 7 తేదీలలో జరుగును.

డాక్టర్ బి. శరభలింగమ్, బి. మల్లికార్జునరావు, వి సీతారత్నం, ఆర్. కనకమ్మ. (కుమారులు, కుమార్తెలు)

ప్రకటన

ఇందుమూలముగా ప్రజలకు తెలియబరచున దేమన, మా విశాఖపట్నం బ్రాంచికి చెందిన 711 నం. పుస్తకములో 71070 నుంచి 71100 వరకు నంబర్లు గల 31 చలాన్లను, 87 నం. పుస్తకములో 8679 నుంచి 8700 వరకు నంబర్లుగల 22 చలాన్లను పోయినవి. ఈ చలాన్లను కలిగియున్నవారు ఎవరు గాని వీటిని మా కంపెనీ పేర దుర్వినియోగపరచునెడల మా కంపెనీ జవాబుదారీ కాదు. కనుక తెలుసుకొనవలెను.

బ్రాంచి మానేజర్,
సుదర్శన్ చిట్స్ (ఇండియా) లిమిటెడ్,
23/35/3, శివాలయం మెయిన్‌రోడ్డు
విశాఖపట్నం—1 (ఆం. ప్ర.)



ఉత్తమమైన ఫలితాలకు ఎల్లప్పుడూ బెంగాల్ 'కాళీఘాట్' దంత చూర్ణము వాడండి!
ఇది చిగుళ్ళకు బలమిచ్చి దంతాలను తెల్ల బరుస్తుంది.
ఉత్పత్తిదార్లు
యూనివర్సల్ కెమికల్ ఇండస్ట్రీస్,
28, వెంకటాచల ముదలి వీధి, మద్రాసు-7.

జుత్తు పోషణకు సాటలేనిది హిమానీ హిమసార్
ఆయుర్వేద విధానంతో తయారుచేయబడిన తలనూనె
గత 50 సంవత్సరాలుగా ప్రసిద్ధిగాంచినది
హిమానీ ప్రైవేట్ లి. కలకత్తా-2
Progressive/HIMANI-19
కె. కృష్ణమూర్తి అండ్ కం, బ్రాహ్మణ వీధి, విజయవాడ-1

VVD కొబ్బరి నూనె
అధికరమైన, పుష్టికరమైన ఆహారమును తయారు చేయుటకు అనువైనది. జుట్టు ఒత్తుగా, మెత్తగా నిడుగుటకు తోడ్పడును. శుద్ధమైనది. ఆరోగ్యకరమైనది. అనేక సంవత్సరములుగ పేరుపొందినది. వివిధమైన ప్యాకింగులలో లభిస్తున్నది.
తయారుచేసినవారు:
V.V. ధనుష్కోడి నాడార్ అండ్ సన్స్ తూత్తుకుడి.

కాం(గెస్ వర్కింగ్ కమిటీ సంతాపం

న్యూఢిల్లీ, జూన్ 1 : కాం(గెసు వర్కింగ్ కమిటీ నేడిక్కడ సమావేశమై కేం(దమం(త్రి (శ్రీ కుమారమంగళం మృతిపట్ల (ప్రగాఢ సంతాపం వ్యక్తంచేస్తూ ఒక తీర్మానం ఆమోదించింది. దేశంలో సోషలిస్టు సమాజ నిర్మాణానికి ఆయన చేసిన సేవలను పార్టీ, భారత జాతి ఎన్నటికీ విస్మరించజాలవని వర్కింగ్ కమిటి ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

నిన్న రా(త్రి సంభవించిన విమాన (ప్రమాదంలో (శ్రీ కుమార మంగళంతో పాటు మరణించిన పంజాబు మాజీ ముఖ్యమం(త్రి (శ్రీ గుర్నాంసింగ్, పార్లమెంటు సభ్యుడు (శ్రీ దండాయుధం, ఎ.ఐ.టి.యు.సి. నాయకుడు (శ్రీ సతీష్‌లూంబా, (శ్రీమతి దేవికా గోపీదాస్ ల మృతిపట్ల కూడా వర్కింగ్ కమిటి ఈ తీర్మానంలో సంతాపం వ్యక్తం చేసింది.

కాం(గెస్ అధ్యక్షుడు (శ్రీ ఎస్. డి. శర్మ సంతాపం

న్యూఢిల్లీ, జూన్ 2: కాం(గెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకరదయాల్ శర్మ (శ్రీ కుమార మంగళం మృతితో దేశం దళిత వర్గాల పెన్నిధిని, సోషలిజం స్థాపనకు పోరాడిన ఒక వ్యక్తిని కోల్పోయిందని అన్నారు. కృత నిశ్చయం, విజ్ఞత, స్థిర అభి(ప్రాయాలు గల ఒక వ్యక్తిని దేశం కోల్పోయిందని ఆయన అన్నారు.

బొంబాయి పి. సి. సి. అధ్యక్షుని విచారం

బొంబాయి,జూన్ 2: బొంబాయి(పదేశ్ కాం(గెస్ కమిటీఅధ్యక్షుడు (శ్రీరజనీపటేల్ (శ్రీమోహన్ కుమారమంగళం విషాద మరణం దేశానికి తీరని లోటని అన్నారు.ఆయన మరణవార్త నమ్మశక్యం కావడం లేదని (శ్రీ పటేల్ అన్నారు.

రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ సంతాపం

మ(దాసు, జూన్ 2: మొన్న జరిగిన విమాన(ప్రమాదంపై ఉన్నతస్థాయీదర్యాప్తు జరిపించాలని రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ (శ్రీ జి. మురహరి సూచించారు.

(శ్రీ మురహరి నిన్నిక్కడ ఒక (ప్రకటన చేస్తూ "(శ్రీ మోహన కుమారమంగళం ఆటువంటి విషాద పరిస్థితుల్లో మరణించడం మిక్కిలి దురదృష్టకరం"అనిఅన్నారు.

కేం(బిడ్జిలో

1930--40 మధ్య కేం(బిడ్జిలో తనకు,(శ్రీ కుమారమంగళంకు గల స్నేహాన్ని (శ్రీ పటేల్ గుర్తుచేస్తూ, కేం(బిడ్జి యూనియన్‌కు మొదటి భారతీయుడు అధ్యక్షుడైన మనత (శ్రీ కుమారమంగళందేనని అన్నారు.

(శ్రీ కుమార మంగళం ఇండియన్‌మజ్లిస్ అధ్యక్షుడని, 1937లో (బిటన్‌లో నెలకొల్పిన భారతీయ విద్యార్థుల ఫెడరేషన్‌కు మొదటి అధ్యక్షుడని కూడా (శ్రీ రజనీ పటేల్ తెలిపారు.

రేపల్లె, జూన్ 2: రేపల్లె రైలుపేటలో మే 28 న ఒకపూరిల్లు దగ్ధమైంది. ఇక్కడ ఎండలు, వడగాడ్పులు తీ(వంగా ఉన్నాయి.

ఆం(ధ(ప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు
పేపరు సప్లయికి టెండరు నోటీసు

పేపరు సప్లయికి దిగువ సంతకం చేసిన వారి ఆఫీసుకు 5—6—1973 తేదీ మధ్యాహ్నం 3గంటల లోపుగాగాని, యింకా అంతకు ముందు గాని చేరునట్లు పంపవలసినదిగా సీలువేసిన టెండర్లు ఆహ్వానించబడుతున్నవి. అవి అదేరోజున సాయం(తం 4—00 గంటలకు హాజరైన టెండరుదారుల లేదా వారి (ప్రతినిధుల సమక్షంలో తెరువబడును. గడువు తేదీకి పిమ్మట అందిన టెండర్లు అంగీకరించబడవు పోస్టులో జరిగే ఆలస్యాలు పరిగణించబడవు.

సీలువేసిన కవరుపై "పేపరు సప్లయికి టెండరు" అని (వాయవలెను. టెండరు విలువలో 1% ఎర్నెస్టుమనీ (కింద పేయు అక్కౌంట్స్ ఎక్స్పెండిచర్, ఆఫీసు ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ ఖమ్మం పేర స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్ ఖమ్మంపై డిమాండు (డాఫ్టు తీసుకుని పంపవలెను. డిమాండు (డాఫ్టు నెంబరు తేదీ సీలువేయబడిన కవరుపై (వాయవలెను. టెండర్లు పెట్టదలచిన వారు రు. 5—15 పై. పేప్ అక్కౌంటెంట్ ఎక్స్పెండిచర్ ఆపరేషన్, ఖమ్మం పేర టెండరు స్పెసిఫికేషన్ ఖరీదును స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ఖమ్మం మీద డిమాండు (డాఫ్టు తీసుకుని లేదా మనియార్డరు ద్వారా లేదా దిగువ సంతకం చేసిన వారి ఆఫీసు కౌంటర్ వద్ద రొక్కం చెల్లించి లిఖితపూర్వకంగా దిగువ సంతకందారుకు టెండరు స్పెసిఫికేషన్ల కోసం దరఖాస్తు చెయ్యవలెను. టెండరు స్పెసిఫికేషన్లు 4—6—1973 మధ్యాహ్నం 3—00 గంటల వరకు మా(తమే వి(కయించబడును.

(ప్రతి టెండరు దారు నిర్ణీత ఫారంలో తగు అధికారిచే 1972—73 అస్సెస్మెంటు సంవత్సరానికి జారీచెయ్యబడిన ఇన్‌కంటాక్సు, సేల్సుటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్లను సర్టిఫైడ్ కాపీలను జతపరచవలెను. ఒకపూర్తి సైజు శాంపిల్ షీటు కాగితం, (ప్రతిదానికి (ప్రతి దానిపైన టెండరుదారు సంతకం పూర్తి చిరునామా (వాసి టెండరుతో పాటు పంపవలెను.

ఏ టెండరునైనా లేక అన్ని టెండర్లను పాక్షికంగాగాని పూర్తిగాగాని ఏ కారణాలూ తెలుపకనే తిరస్కరించే అధికారం దిగువ సంతకందారుకు కలదు.

బి. వి. దీక్షిత్,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
ఆపరేషన్ సర్కిల్, ఖమ్మం. 507 001

తంతి : operation
ఫోన్: ఆఫీసు 666 రెసి 415

ఎన్నటికీ తీరని లోటు

మోహన్ కుమారమంగళం మృతికి పలువురు (ప్రముఖుల సంతాపం

లక్నో, జూన్ 2: విమాన (ప్రమాదంలో కేం(దమం(త్రి (శ్రీ మోహన్ కుమార మంగళం విషాదమరణంపట్ల ఉత్తర(పదేశ్ ముఖ్యమం(త్రి (శ్రీ కమలాపతి (తిపాఠి తీ(వ విచారం వెలిబుచ్చారు.

(శ్రీ (తిపాఠి ఒక (ప్రకటనలో (శ్రీమోహన్ కుమారమంగళం దేశానికి ఇంకాఎంతో అమూల్యమైన సేవ చేయ వలసి వుందని, ఆయన మృతిపట్ల ఏర్పడిన లోటు ఎన్నటికీ తీరనిదని అన్నారు.

సోషలిజంకు అంకితమైన వ్యక్తి

భోపాల్, జూన్ 2: మధ్య(పదేశ్ ముఖ్యమం(త్రి (శ్రీ పి.సి. సేథీకూడా (శ్రీ మోహన్ కుమార్ మంగళం మృతి వార్తవిని దిగ్భ్రాంతి చెందారు.

(శ్రీ సేథీ ఒక సందేశంలో (శ్రీ కుమార మంగళం మృతితో సోషలిజంకు అంకితమైన ఒక గొప్పవ్యక్తిని దేశం కోల్పోయింది. ఇది తీరనినష్టం" అన్నారు.

గుజరాత్ గవర్నర్ విచారం

అహమ్మదాబాద్, జూన్ 3: (శ్రీ కుమార మంగళంమరణవార్తనను నిశ్చేష్టుడనుచేసిందని గుజరాత్ గవర్నర్ (శ్రీ కె.కె. విశ్వనాథన్ అన్నారు.

ఆయన తమ సంతాప సందేశంలో (శ్రీ కుమార మంగళం గొప్ప పార్లమెంటేరియన్, జర్నలిస్టు, వాదనాపటిమగలవ్యక్తి, ఆయన మృతితో దేశం ఒక గొప్ప దేశభక్తుని కోల్పోయింది" అన్నారు.

మేఘాలయ ముఖ్యమం(త్రి సంతాపం

షిల్లాంగ్, జూన్ 2: మేఘాలయ ముఖ్యమం(త్రి కెప్టెన్ విలియమ్సన్‌సంగ్మా నేడు తమిళనాడు గవర్నర్‌కు ఒక సందేశంపంపుతూ, "(శ్రీమోహన్ కుమారమంగళం మన జాతీయ జీవనాన్ని(పదీప్తం చేయుడానికి, సాంఘిక న్యాయంకోసం జీవితాన్నిఅంకితంచేసిన వ్యక్తి" అని కొనియాడారు.

(శ్రీ కుమారమంగళం కుటుంబానికి తమ సంతాపం తెలుపవలసినదిగా ఆయన గవర్నర్‌ను కోరారు.

(శ్రీ ఎల్. యన్. మి(శా విచారం

రైల్వే మం(త్రి (శ్రీ యల్. యన్.మి(శా కూడా, (శ్రీ కుమారమంగళంమృతిపట్లతీ(వ విచారం వెలిబుచ్చుతూ మోహన్ అకాల మరణంతో నేనొక వ్యక్తిగత మి(తుని కోల్పోయాను. దేశం ఒక పరిపాలనాదక్షుడిని, అభ్యుదయవాదిని, గొప్పరాజకీయవేత్తను కోల్పోయింది. నిజాని కిది దేశానికి చాలా దుర్దినం అన్నారు.

(శ్రీ ఖాడిల్కర్ విచారం

(శ్రీ మోహన్ కుమారమంగళం ఆకస్మిక మృతితో (ప్రభుత్వంలోను, దేశ (ప్రజా జీవితంలోని అత్యంత (ప్రతిభావంతుడైన గొప్ప వ్యక్తిని కోల్పోయామని కేం(ద ఆరోగ్యశాఖ మం(త్రి (శ్రీ ఆర్.కె. ఖాదిల్కర్ నిన్నపూనాలో విచారం వెలిబుచ్చారు.

సాంఘిక ఆర్థిక విధానాలను రూపొందించడంలో (శ్రీ మోహన్ విశిష్టసేవ చిరస్మరణీయమని ఆయన అన్నారు.

అఖిలభారత (ట్రేడ్ యూనియన్‌కాం(గెస్ (ప్రధాన కార్యదర్శి (శ్రీ సతీష్ లోంబా మృతికి కూడా ఆయన విచారం వెలిబుచ్చారు. (శ్రీ లోంబా (ట్రేడ్ యూనియన్ రంగంలో కార్మికవర్గం ఐకమత్యతకోసం పాటుబడిన వ్యక్తిఅని ఆయన శ్లాఘించారు.

'ఇకనైనా (ప్రభుత్వానికి కనువిప్పు కావాలి'

కొచ్చిన్, జూన్ 2: ఢిల్లీవద్ద మొన్నరా(త్రి విమాన (ప్రమాదంలో (శ్రీ మోహన్ కుమార మంగళం, మరి 47 మంది మరణించిన విషాద సంఘటనపట్ల లోక్‌సభలో (ప్రతిపక్ష నాయకుడు (శ్రీ ఎ.కె. గోపాలన్ మార్క్సిస్టు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.

ఆయన ఒక (ప్రకటనచేస్తూ (ప్రభుత్వం కనీసం ఈ విమాన (ప్రమాదంతోనైన కళ్ళు తెరచి,ఈ విమానాలలో గల లోపాలను సమ(గంగా పరిశోధించి, నివారణ చర్యలు గైకొని, భవిష్యత్తులో ఇట్టి దుర్ఘటనలవల్ల (ప్రజల (ప్రాణాలు బలికాకుండా చూడాలి" అన్నారు.

(శ్రీ మోహన్ కుమార మంగళం మృతికి సంతాప సూచకంగానిన్న కొచ్చిన్‌లోని(ప్రభుత్వ సె(క్రెటేరియెట్ తదితర (ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ పతాకాలను సగానికిదించారు.

(శ్రీ పాయ్ సంతాపం

కేం(ద భారీ పరి(శమలమం(త్రి (శ్రీ టి.ఎ. పాయ్,(శ్రీ మోహన్ కుమారమంగళం(ప్రముఖ పార్లమెంటేరియన్, అచంచల ధైర్య సాహసాలు, విశ్వాసాలు మూర్తీభవించిన వ్యక్తి అని పటియాలాలో అభివర్ణించారు.

రాష్ట్రాలలో (ప్రగాఢసంతాపం

మ(దాసు, జూన్2: గతరా(త్రి విమాన (ప్రమాదంలో మరణించిన కేం(ద మం(త్రి (శ్రీ మోహన్‌కుమారమంగళం మృతికి గౌరవ చిహ్నంగా తమిళనాడులో నిన్న సెలవు దినంగా రాష్ట్ర (ప్రభుత్వం (ప్రకటించింది.

(శ్రీ కుమారమంగళం మృతితో దేశం (క్రియాశీలకమైన రాజకీయ వేత్తను కోల్పోయిందని తమిళనాడు ముఖ్యమం(త్రి(శ్రీ ఎం. కరుణానిధి అన్నారు. (శ్రీ కె. బాలదండాయుధం, (శ్రీ గుర్నాంసింగ్ మరణాలతో విమాన (ప్రమాదం మరింత దారుణంగా మారిందని ఆయన అన్నారు.

మ(దాసు హైకోర్టులో వేసవి సెలవులలో హాజరు కావలసిన జడ్జీల సమావేశం వాయిదా పడింది. హైకోర్టు రిజి(స్ట్రార్ ఆఫీసును మూసివేశారు.

జూన్ 3వ జరగవలసిన (శ్రీ కరుణానిధి జన్మదిన ఉత్సవాలు అన్ని వాయిదా పడ్డాయి.

పుదుచ్చేరిలో సంతాపాలు

పుదుచ్చేరి, జూన్ 2: (శ్రీ మోహన్ కుమారమంగళం మృతికి గౌరవ చిహ్నంగా నిన్న సెలవు దినంగా పుదుచ్చేరి (ప్రభుత్వం (ప్రకటించింది. (ప్రభుత్వ భవనాల అన్నింటిపైన జాతీయపతాకాలు అవనతంచేశారు. (శ్రీ కుమారమంగళంకు (శద్ధాంజలిఘటించేందుకు నిన్న పట్టణంలో హర్తాల్‌జరిపారు. (శ్రీ కుమారమంగళం పుదుచ్చేరి లోక్‌సభ నియోజకవర్గం నుండి ఎన్నికైనారు.ఆయన మృతికి ముఖ్యమం(త్రి (శ్రీ ఫరూక్ మారికర్ తమ (ప్రగాఢ సంతాపం వెలిబుచ్చారు.

కోయంబత్తూరులో హర్తాళ్

కోయంబత్తూర్‌లో (శ్రీ మోహనకుమార మంగళం, (శ్రీ కె.బాలదండాయుధన్, (శ్రీసతీష్ లూంబా మృతిపట్ల సంతాప సూచకంగా నిన్న హర్తాల్ జరిపారు. వాణిజ్య సంస్థలను మూసివేశారు.

మైసూరు అసెంబ్లీ వాయిదా

(శ్రీ మోహన్ కుమారమంగళం మృతికి సంతాప సూచకంగా ఒక నిముషం మౌనం పాటించిన పిమ్మట మైసూరు అసెంబ్లీని నిరవధికంగా వాయిదా వేశారు. అసెంబ్లీలో నిన్న ఎట్టి కార్య(క్రమాలు జరుగ లేదు.

బొంబాయిలో పతాకాలు అవనతం

బొంబాయిలోని (ప్రభుత్వ భవనాలపై పతాకాలను అవనతం చేశారు.

గోవాలో కూడా అన్ని (ప్రభుత్వ భవనాలపై పతాకాలను అవనతం చేశారు. ఇదే విధంగా పంజాబ్, హర్యానాలలో, చండీఘర్‌లోను (ప్రభుత్వ భవనాలపై పతాకాలను అవనతం చేశారు.

(శ్రీ తెన్నేటి (ప్రభృతుల సంతాపం

విశాఖపట్నం, జూన్ 2: (శ్రీ మోహన్ కుమార్‌మంగళం మృతి అందరికీ దిగ్భ్రాంతిని కలిగించిందని, ముఖ్యంగా (ప్రధానిమం(త్రికి తీరని నష్టమని జై ఆం(ధ (ఫ్రంట్ అధ్యక్షవర్గం సభ్యుడు (శ్రీ తెన్నేటి విశ్వనాథం నిన్నయిక్కడ ఒక సంతాప (ప్రకటనలో పేర్కొన్నారు. తాను (శ్రీ కుమార్ మంగళాన్ని విద్యార్థిగా ఎరుగుదుమని, ఆయన గొప్ప న్యాయవాది, (ప్రతిభావంతుడని (ప్రశంసించారు.

మాజీ మం(త్రి (శ్రీ లుకలాపు లక్ష్మణదాసు తన సంతాపం తెలియ చేస్తూ, దేశం పరిపాలనా దక్షుడైన ఒక గొప్ప మం(త్రిని పోగొట్టుకున్నదని అన్నారు.

మహారాణిపేట స్టేట్ బ్యాంక్ శాఖ సిబ్బంది నేడు సమావేశమై (శ్రీ ఆర్.ఎల్.లూంబా, (శ్రీ మోహన్ కుమార మంగళం మృతులకు సంతాపం (ప్రకటించింది. (మా. వి.)

(శ్రీ లూంబా అంత్య(క్రియలు

న్యూఢిల్లీ, జూన్ 2:మొన్న రా(త్రి విమాన (ప్రమాదంలో మరణించిన (ప్రముఖ కార్మిక నాయకుడు (శ్రీ సతీష్‌లూంబా మృత దేహానికి నిన్న ఢిల్లీలోని ఎల(క్ట్రిక్ (క్రిమెటోరియంలో అంత్య(క్రియలు జరిగినాయి.

అంతకుముందు వేలాది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు (శ్రీ లూంబా మృతదేహాన్ని వూరేగింపుగా (క్రిమెటోరియం వద్దకు తీసుకు వెళ్లారు.

మ(దాసులో సంతాప సభ

విమాన (ప్రమాదంలో మరణించిన (శ్రీ మోహన్ కుమార్ మంగళం, పార్లమెంటు సభ్యుడు (శ్రీ బాలదండాయుధం, కార్మిక నాయకుడు (శ్రీ సతీష్ లూంబాకు నిన్న మ(దాసులో వివిధపార్టీల నాయకులు, కార్మిక నాయకులు (శద్ధాంజలి ఘటించారు. ఇందుకొరకు (ప్రత్యేకంగా ఏర్పాటైన సంతాప సభలో పలువురు వక్తలు (ప్రసంగిస్తూ, ఈ ముగ్గురు నాయకులకు జోహారు అర్పించారు.

ఈ విమాన (ప్రమాదంపై అనేక సందేహాలకు అవకాశం ఉన్నదని, ఈ (ప్రమాదానికి కారణంపై (ప్రభుత్వంసమ(గంగా దర్యాప్తు జరిపించటం అవసరమనీ, అన్నా డి. ఎం. కె. నాయకుడు (శ్రీ ఎం. జి. రామచం(ద్రన్, కమ్యూనిస్టు పార్టీ నాయకుడు (శ్రీ కళ్యాణ సుందరం, ఈ సభలో (ప్రసంగిస్తూ కేం(ద (ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

(శ్రీ మోహన్ కుమార్ మంగళం మరణించిన సంతమా(త్రాన ఆయన ఆశయాలు, ఆదర్శాలు నశించజాలవని ఈ నాయకులు ఉద్ఘాటిస్తూ, వారి ఆశయాల సాధనకే (ప్రజలు కృషి చేయాలని ఉద్బోధించారు.

గుర్నాంసింగ్‌కు పంజాబ్ మం(త్రివర్గం జోహార్లు

చండీఘర్, జూన్ 1 : పంజాబు ముఖ్యమం(త్రి (శ్రీ జెయిల్‌సింగ్‌అధ్యక్షతన పంజాబు మం(త్రివర్గం నేడు అత్యవసర సమావేశం జరిపి విమాన (ప్రమాదంలో (శ్రీ మోహన్ కుమార మంగళం, (శ్రీ గుర్నాంసింగ్, (శ్రీమతి దేవికా గోపీదాస్, (శ్రీ సతీష్ లోంబా, ఎం. పి. (శ్రీ కె. బాలదండాయుధన్‌లు మరణించడం పట్ల తమ (ప్రగాఢ సంతాపం వెలిబుచ్చింది.

నాయకులకు మం(త్రివర్గం జోహార్లు అర్పించి, రెండు నిముషాలు మౌనం పాటించింది.

(శ్రీ జైల్‌సింగ్ తమ సంతాప సందేశంలో (శ్రీ కుమారమంగళం అకాలంగా మరణించడం దురదృష్టకరమని, ఆయన గొప్ప నాయకుడని అన్నారు. న్యాయశా(స్త్ర నిపుణుడు, రాజనీతిజ్ఞుడు, సోషలిస్టు శక్తులు ఆయన అండదండలలో బలం పుంజుకుంటున్నాయని (శ్రీ జెయిల్ సింగ్ అన్నారు.

గుర్నాంసింగ్ మరణం వల్ల (ప్రజా జీవనంలో శూన్యం ఏర్పడిందని,ఆయన అన్నారు. సంత్ ఆకాలీదళ్ కార్యదర్శి (శ్రీ సూర్‌జిత్ సింగ్ బర్నాలా (శ్రీ గుర్నాంసింగ్ మృతికి సంతాపం వెలిబుచ్చారు.

పంజాబు మాజీ ముఖ్యమం(త్రి (శ్రీ గుర్నాంసింగ్ అంత్య(క్రియలు జూన్ 2 వ తేదీ మధ్యాహ్నం ఆయన స్వ(గామం గరంగ్బాల్‌లో జరుగుతాయి.

జూన్ 4వ (ప్రధాని (శ్రీమతి ఇందిరాగాంధికి ఆ(స్ట్రేలియా (ప్రధాని గోగ్‌విట్లాంకు మధ్య చర్చలకు ఏర్పాట్లు, సన్నాహాలకై (శ్రీ గుర్నాంసింగ్ కాన్‌బెర్రా నుండి న్యూఢిల్లీ వస్తుండగా ఈ దుర్ఘటనలో మరణించారు.

(శ్రీ కుమారమంగళం, (శ్రీ గుర్నాంసింగ్ మృతి పట్ల గౌరవ సూచకంగా నేడు పంజాబులోని (ప్రభుత్వ కార్యాలయాలన్నీ మూసివేశారు.

విదేశాంగశాఖ సంతాపం

ఆ(స్ట్రేలియాలో భారత హైకమిషనర్‌గా నియమితులైన పంజాబు మాజీముఖ్యమం(త్రి (శ్రీ గుర్నాంసింగ్ మృతిపట్ల భారత విదేశాంగ శాఖ (ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసింది.

విదేశాంగశాఖ కార్యదర్శి కార్యాలయంనుండి నేడు విడుదల అయిన ఒక సంతాప సందేశంలో (శ్రీ గుర్నాంసింగ్ మృతితో దేశం ఒక సమర్థుడు, స్వార్థం ఎరుగని (ప్రజాసేవకుణ్ణి కోల్పోయిందని విదేశాంగ మం(త్రిత్వశాఖ పేర్కొన్నది.

విమాన (ప్రమాదంలో టైమ్స్ ఆఫ్ ఇండియా విలేఖరి మృతి

న్యూఢిల్లీ, జూన్ 1: గతరా(త్రి ఢిల్లీలో జరిగిన విమానం (ప్రమాదంలో 'టైమ్స్ ఆఫ్ ఇండియా' ప(త్రికా విలేఖరి (శ్రీ కె. ఎన్. రామస్వామి (47) మరణించారు. మ(దాసులో ఆయన కుటుంబంతో వి(శాంతిగా గడిపి ఢిల్లీకి తిరిగివస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. నేటి మధ్యాహ్నంవరకు (శ్రీ రామస్వామి మృతదేహాన్ని గుర్తించలేకపోయారు.

1949 లో (శ్రీ రామస్వామి జర్నలిస్టుగా (స్టేట్స్‌మన్ ఆఫ్ ఇండియాలో చేరారు. 1953 లో టైమ్స్ ఆఫ్ ఇండియాలో చేరారు. ఆయనకు భార్య, ఒక కుమార్తె, ముగ్గురు కొడుకులు ఉన్నారు.

సమసమాజ స్థాపనకు దీక్ష పూనిన వ్యక్తి

న్యూఢిల్లీ, జూన్ 2 విషాద పరిస్థితులలో (శ్రీ మోహన్ కుమార మంగళం మృతితో దేశంలో నిరాశా మేఘాలు అలముకున్నవని రక్షణమం(త్రి (శ్రీ జగ్‌జీవన్‌రాం విచారం వెలిబుచ్చారు.

'దేశభక్తి కరుడు కట్టిన ఒక మహావ్యక్తిని సమసమాజ స్థాపనకు దీక్షపూనిన వ్యక్తిని ఏది మధ్యలోనే కబళించింది'' అని (శ్రీ జగ్జీవన్ రాం అన్నారు.

'వామపక్ష, (ప్రజాస్వామ్య శక్తులకు తీవ్రవిఘాతం'

న్యూఢిల్లీ జూన్ 2: ''మోహన్‌కుమార మంగళం ఇంటిని తలచుకోవాలంటేనే భయం వేస్తున్నది''!

స్వర్గీయ మోహన్ కుమార మంగళం అధికార నివాసమైన హేస్టింగ్స్ రోడ్డులోని 8వ నెంబరు గృహం గురించి ఈ మాటలు అన్నది ఎవరో కాదు—

ఆ ఇంటికి ఎదురుగా వున్న భవనంలో వుంటున్న విదేశాంగ మం(త్రి (శ్రీ స్వరణ్‌సింగ్!

(శ్రీ స్వరణ్‌సింగ్ తమ విదేశీ పర్యటనను ముగించుకొని కేం(ద్ర పౌర విమానయాన శాఖ మం(త్రి డాక్టర్ కరణ్‌సింగ్‌తోపాటు ఒకే విమానంలో నేటి ఉదయమే ఇక్కడకు తిరిగి వచ్చారు.

విమాన (ప్రమాదంలో (శ్రీ మోహనకుమార మంగళం మరణంపట్ల కేం(ద్ర మం(త్రులిద్దరు తమ వి(భాంతిని వ్యక్తం చేశారు.

(శ్రీ మోహన్‌కుమారమంగళం అధికార నివాసానికి ఎదురుగానే మరోక భవనంలో వుంటున్న (శ్రీ స్వరణ్‌సింగ్ "మోహన్ లేని ఇంటిని తలచుకోవాలంటేనే భయంవేస్తోంది" అని వాపోయారు.

పంజాబ్ మాజీ ముఖ్యమం(త్రి (శ్రీ గుర్నామ్‌సింగ్ మృతికి కూడా (శ్రీ స్వరణ్‌సింగ్ విచారం వెలిబుచ్చుతూ, "ఆయన విశిష్ట(ప్రజానాయకుడు, (ప్రముఖ న్యాయశా(స్త్రకోవిదుడు" అన్నారు.

"రేపు ఢిల్లీకి రానున్న ఆ(స్ట్రేలియా (ప్రధానితో జరిగే చర్చలలో పాల్గొనడానికి ఢిల్లీ వస్తుండగా (శ్రీ గుర్నామ్‌సింగ్ మరణించడం విచారకరం" అని (శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

((శ్రీ గుర్నామ్‌సింగ్ ఆ(స్ట్రేలియాలో ఇండియా హైకమిషనర్‌గా నియమితులయారు.)

(ప్రముఖ కార్మిక నాయకుడు (శ్రీ సతీష్ లుంబామృతిపట్ల కూడా (శ్రీ స్వరణ్‌సింగ్ విచారం వ్యక్తం చేస్తూ (శ్రీ లుంబాను విద్యార్థి దశనుంచీ తానెరిగున్నానని చెప్పారు.

వర్ణనాతీతమైన నష్టం

(ప్రధాని (శ్రీమతి ఇందిరాగాంధీ గతరా(త్రి ఢిల్లీ టెలివిజన్ కార్య(క్రమంలో మాట్లాడుతూ (శ్రీ మోహన్‌కుమారమంగళం మృతి వల్ల పార్టీకి, దేశానికి వాటిల్లిన నష్టం వర్ణనాతీతమని, ఆ లోటును పూరించడం కష్టసాధ్యమని అన్నారు.

(శ్రీ మోహన్ కుమారమంగళంకు అంకితం చేసిన ఈ (ప్రత్యేక కార్య(క్రమంలో (ప్రణాళికా మం(త్రి (శ్రీ డి. పి. ధార్ కూడా మాట్లాడుతూ (శ్రీ కుమారమంగళం దేశ చరి(త్రలో సుస్థిరస్థానాన్ని సంపాదించారని, ఆయన దేశంలో సోషలిజం సాధనకు అంకితమైన మహావ్యక్తి అని అభివర్ణించారు.

వామపక్ష, (ప్రజాస్వామ్య శక్తులకు విఘాతం

కమ్యూనిస్టుపార్టీ (ప్రధాన కార్యదర్శి (శ్రీ సి. రాజేశ్వరరావు నిన్న ఒక (ప్రకటన చేస్తూ "(శ్రీ మోహన్‌కుమారమంగళం మృతి వామపక్ష, (ప్రజాస్వామ్య శక్తులకు తీ(వ విఘాత" మని అభివర్ణించారు.

"(శ్రీ కుమారమంగళం న్యాయవాదిగా కార్మికవర్గానికి, కమ్యూనిస్టుపార్టీకి అమూల్యమైన సేవచేశారు. కాం(గెస్‌లో చేరి, కేం(ద మం(త్రి అయినపిమ్మట ఆయన శక్తిసామర్థ్య గల వ్యక్తిగా పేరొందారు. ఆయన ఇండియాలో పురోగతిని, సోషలిజంను కాంక్షిస్తూ సోవియెట్‌యూనియన్‌పట్ల, అభ్యుదయవిధానాలపట్ల (ప్రత్యేక (శద్ధాశక్తులు చూపారు" అని (శ్రీ రాజేశ్వరరావు ఆ (ప్రకటనలోఅన్నారు.

గురువారం విమాన (ప్రమాదంలో తమ పార్టీ (ప్రముఖసభ్యులైన (శ్రీ కె. బాలదండాయుధం(యం. పి.), (ట్రేడ్ యూనియన్ నాయకుడు (శ్రీ సతీష్ లుంబాల మృతికికూడా కమ్యూనిస్టు పార్టీ తీ(వ విచారం వెలిబుచ్చింది.

భారతీయ జనసంఘ్ అధ్యక్షుడు (శ్రీ యల్. కె. అద్వాని కూడా ఒక సంతాప సందేశంలో (శ్రీ కుమారమంగళం మృతితో దేశం ఒక (ప్రముఖ (ప్రజ్ఞానిధిని మేధావిని పార్లమెంట్ ఒక (ప్రముఖ వక్తను కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు.

హైదరాబాద్‌లో రెండు నిముషాల మౌనం

హైదరాబాద్, జూన్ 2 : గురువారం రా(త్రి ఢిల్లీలో సంభవించిన విమాన(ప్రమాదంలో మృతులపట్ల గౌరవసూచనగా గత మార్చి 15వ ఇక్కడ జరిగిన ఆ(వ్రో విమాన (ప్రమాదం గురించి దర్యాప్తు చేసిన సంఘం నిన్న ఉదయం విచారణను (ప్రారంభించడానికి ముందు రెండు నిముషాలు మౌనంపాటించింది.

బాంగ్లాదేశ్ నాయకుల సంతాపం

ఢాకా జూన్ 2: గురువారం ఢిల్లీ వద్ద విమాన (ప్రమాదంలో కేం(దమం(త్రి (శ్రీ మోహానకుమారమంగళం ఇంకా పలువురు మృతి చెందినందుకు తీ(వవిచారం వ్యక్తం చేస్తూ బాంగ్లాదేశ్ (ప్రెసిడెంట్ (శ్రీ అబూ సయీద్ చౌధురి నిన్న రా(ష్ట్రపతి (శ్రీ వి. వి. గిరికి ఒక సందేశం పంపారు.

ఆయన ఈ దుర్ఘటనపట్ల మృతుల కుటుంబాలకు భారత (ప్రభుత్వానికి (ప్రజలకు బాంగ్లాదేశ్ (ప్రభుత్వం, (ప్రజల తరఫున సానుభూతి వ్యక్తం చేశారు.

(ప్రధాని షేక్ ముజిబుర్ రెహమాన్ కూడా ఈ దుర్ఘటనపట్ల దిగ్భ్రాంతిని వ్యక్తంచేస్తూ (ప్రధాని (శ్రీమతి ఇందిరాగాంధికి ఒక సందేశం పంపారు.

'ఈ (ప్రమాదంలో ఎన్నో అమూల్య వ్యక్తులు మరణించడం ఎంతో దురదృష్టకర'మని ఆయన అంటూ మృతులకుటుంబాలకు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

"న్యాయస్థానాలలో నియామకాలు"

మరణానంతరం (శ్రీ కుమార మంగళం (గంథం (ప్రచురణ

న్యూఢిల్లీ, జూన్ 2: కేం(దమం(త్రి స్వర్గీయ (శ్రీ మోహన్ కుమార మంగళం రచించిన "న్యాయస్థానాలలో నియామకాలు" అన్న పుస్తకాన్ని ఆయన మరణానంతరం నిన్న (ప్రచురించారు.

ఈ (గంథాన్ని నిన్న ఆవిష్కరించవలసివున్నది. 1973, ఏ(ప్రిల్ నెలలో జస్టిస్ (శ్రీ ఎ. ఎన్. రేను (ప్రధాన న్యాయమూర్తిగా భారత(ప్రభుత్వం ఎందుకు నియమించ వలసి వచ్చినదో కారణాలు ఈ చిన్నపొత్తంలో ఆయన వివరించారు.

ఈ నియామకాన్నిజడ్జీలు నిశితంగా విమర్శించిన దృష్ట్యా(ప్రభుత్వ నిర్ణయాన్ని విశదీకరిస్తూ, సమర్థిస్తూ (శ్రీ మోహన్ కుమార మంగళం ఈ(గంథం (వాశారు.

"జస్టిస్ రేను నియమించడంలో (ప్రభుత్వాన్ని (పేరేపించిన కారణాలను, అంతటి ఉన్నతపదవిలోజరిగే నియామకాలకు అనువర్తించే (ప్రాథమిక నియమాలను అవగాహన చేసుకోక పోవడమే ఈ (ప్రాతికూల్యానికి (ప్రధాన హేతువు అని (గంథం తొలిపలుకులలో (శ్రీ కుమార మంగళం (వాశారు.

కుమార మంగళం కుటుంబానికి (శ్రీ సు(బహ్మణ్యం సంతాపం

న్యూ ఢిల్లీ, జూన్ 2: కేం(ద పారి(శామిక అభివృద్ధి మం(త్రి (శ్రీ సి. సు(బహ్మణ్యం తమ సోవియెట్ యూనియన్ పర్యటనను మధ్యలో విరమించుకొని నేడిక్కడకు తిరిగి వచ్చారు.

(శ్రీ సు(బహ్మణ్యం విమానా(శయం నుంచి నేరుగా స్వర్గీయ మోహన్‌కుమార మంగళం నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులకు తన (ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

తర్వాత ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇరిగేషన్ శాఖ డిప్యూటి మం(త్రి (శ్రీ బాలగోవిందవర్మను, పార్లమెంట్ సభ్యురాలు (శ్రీమతి జయలక్ష్మి ని పరామర్శించారు.

హైదరాబాద్ కమ్యూనిస్టు వర్గాల సంతాపం

(ఆం(ధ(ప్రభ (ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 2: మొన్న రా(త్రి ఢిల్లీలో జరిగిన ఘోరమైన విమాన (ప్రమాదంలో కేం(ద మం(త్రి (శ్రీ మోహన కుమార మంగళం, కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యుడు (శ్రీ బాలదండాయుధం, ఎ. ఐ. టి. యు. సి. కార్యదర్శి (శ్రీ సతీష్ లోంబా, పంజాబ్ మాజీ ముఖ్యమం(త్రి (శ్రీ గుర్నామ్‌సింగ్ మరణించినట్లు హైదరాబాద్‌లో వార్తలు అంతటా వ్యాపించటంతో నగర కమ్యూనిస్టు వర్గాలలో విషాదచ్ఛాయలు ఆవరించాయి.

నగర కమ్యూనిస్టు కార్యాలయాలపై పతాకాన్ని అవనతం చేశారు. (శ్రీ బాలదండాయుధం మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ రా(ష్ట్ర సి.పి.ఐ. కార్యదర్శి (శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, కమ్యూనిస్టు పార్టీ తమిళనాడు విభాగానికి ఒక సందేశం పంపారు. రా(ష్ట్రానికి చెందిన ఎ.ఐ.టి.యు.సి. నాయకులు నేడు సంతాప సందేశాలు పంపారు.

కమ్యూనిస్టు పార్టీ నగర సమితి ఆధ్వర్యంలో జరిగిన సంతాప సభలో (శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, (శ్రీ వై. వి. కృష్ణారావు, (శ్రీ కపర్దే (శిరాంభొట్ల కృష్ణమూర్తి, (శ్రీ అన్నాక్‌రావు (ప్రసంగించారు.

(శ్రీ మోహన్ కుమారమంగళంకు జోహార్లు

సత్తెనపల్లి, జూన్ 2: (శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య ఇలా (వాయుచున్నారు.

భారతదేశంలో ఉన్నత మేధావి వర్గానికి చెంది సోషలిస్టు సమాజస్థాపనకు అంకితమై పురోగమిస్తున్న (శ్రీ మోహన కుమార మంగళం అకాలపాతంవల్ల విమాన (ప్రమాదంలో మరణించడం దేశానికి అభ్యుదయ ఉద్యమాలను అనులు జరిపే ఆలోచనలో ఈనాటి కేం(ద(ప్రభుత్వానికితీరనిలోటు. వారికి వారితోపాటు గతించిన పలువురు పెద్దలు అందులో నాకు సన్నిహితుడు (శ్రీ బాలదండాయుధంకు నా జోహారులు.

విమాన (ప్రమాదంపై న్యాయ విచారణకు హర్షం

గౌహతి, జూన్ 2: ఢిల్లీ వద్ద గురువారం జరిగిన బోయింగ్ విమాన (ప్రమాదం గురించి న్యాయవిచారణకు ఆదేశించడం పట్ల భారత కమ్యూనిస్టుపార్టీ అస్సాం శాఖ నేడు హర్షం వెలిబుచ్చారు.

పార్టీ కార్యవర్గం నిన్న ఇక్కడ సమావేశమై ఈ విమాన (ప్రమాదంలో అ(గనాయకులు మరణించడం దేశంలోని వామపక్ష, (ప్రజాస్వామ్య శక్తులకు తీరని నష్టమని తీర్మానించినట్లు పార్టీ (ప్రధాన కార్యదర్శి (శ్రీ ఫణిబోరా నేడు విలేఖరులకు తెలిపారు.

విమాన (ప్రమాదంలో (ప్రసిద్ధి వైద్యుడు (శ్రీగణేష్ నటరాజను మృతి

న్యూఢిల్లీ, జూన్ 2: ఢిల్లీ సమీపంలో జరిగిన ఇండియన్ ఎయిర్‌లైన్స్ బోయింగ్ విమాన (ప్రమాదంలో సు(పసిద్ధ వైద్యుడు (శ్రీ గణేష్‌నటరాజన్ మరణించారు.

ఢిల్లీలో (ప్రభుత్వం నడుపుతున్న అనేక ఆసుప(త్రులలో (శ్రీ గణేష్‌నటరాజన్ పనిచేస్తున్నారు. ఆయన వయస్సు 40 ఏళ్లు. నాలుగు (ప్రైవేట్ డిస్పెన్సరీలను కూడా ఆయన నడుపుతున్నారు.

ఆయనకు భార్యా, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

కొట్టాయం, జూన్ 2: కేరళపట్ల కేం(ద (ప్రభుత్వ అలక్ష్య వైఖరికి నిరసనగాను, 12 ఔన్సుల రేషన్‌ను కోరుతూ సుమారు1,000 మంది కేరళ కాం(గెసు కార్యకర్తలు—పార్టీ అధ్యక్షుడు (శ్రీ కె. ఎమ్ జార్జి నాయకత్వాన కలెక్టర్ కార్యాలయం ఎదుట నేడు సత్యా(గహం జరిపారు.

అడ్మిషన్లు తీసుకొనబడుతున్నవి
నర్సరీ నుంచి మె(ట్రిక్ వరకు
(ఇంగ్లీషు మరియు తెలుగు మీడియం)
మగ పిల్లలకు ఆడ పిల్లలకు హాస్టలు వసతి కలదు
(శ్రీ బాలగురుకుల్
(స్థాపితము : 1960)
5, కమలాబాయ్ వీధి, త్యాగరాయనగర్, మ(దాసు - 17.
ఫోన్: 440610

A.K.
COMPOUNDED ASAFOETIDA IN POWDER FORM
ఏ. కె.
కాంపౌండెడ్
ఇంగువ
చూర్ణం రూపంలో
★ పలచంగా కరిగిపోతుంది.
★ చితకకొట్టవలసిన అవసరం లేదు.
★ మీ పదార్థాలకు ఈ పొడిని చేర్చితే చాలు.
అన్ని (ప్రముఖ స్టోర్స్ వద్దను లేదా (కిందివారి నుంచి
లాల్‌జీ గోధా అండ్ కో,
సౌకార్‌పేట : : మ(దాసు-1.
RAS

SWC సదరన్ వేర్ హౌస్ కంపెని,
38/3 మౌంట్ రోడ్,
మ(దాసు - 600006
టెలిఫోన్: 88353/4 టెలెక్స్: 567 తంతి: "EXPLODET"
దిగువ వాటికి డీలర్లు :
యు—ఫోమ్ అండ్ ఫైబర్ ఫామ్ పరుపులు, దిండ్లు, వగైరా.
"ఇన్సు ఫామ్": (Expanded Polyestyrene) సమశీతోష్ణ గదులకు ఉపయోగపడు పలకలు.
వావిన్: పి. యు. సి. పైపులు మరియు ఫిట్టింగులు.
"వికాన్": వ్యవసాయ పనిముట్లు.
"పాలీన్": ప్లాస్టిక్ కార్ బాడీస్.
కట్లర్, హామర్, మోటారు స్టార్టర్లు. యన్ జి ఇ ఎఫ్ మోటార్లు, స్లైవుడ్ (ప్రొడక్ట్సు) వారి తలుపులు, పలకలు వగైరా.
ఆం(ధాలో (బాంచీలు :
3465, రా(ష్ట్రపతి రోడ్, సికిం(దాబాద్—3
Telephone: 72157
Telegram: "EXPLODET"
11—1—32, బాబా రాజేం(ద (ప్రసాద్ రోడ్, విజయవాడ—1.
Telephone: 76139
Telegram: "EXPLODET"
దిగువచోట్ల కూడ (బాంచీలు కలవు :
బెంగుళూరు — కోయంబత్తూరు — మధురై — కాలికట్ — ఎర్నాకులం.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ
బొంబాయి, ఢిల్లీ, కాన్పూర్, ఖరగ్‌పూర్, మ(దాసు
డైరెక్టు అడ్మిషన్ నోటీసు (సెషన్ : 1973-74)

ఈ(కింది కోర్సులలో మొదటి సంవత్సరానికి సీట్లు పరిమితంగా వేర్వేరు యూనివర్సిటీలు/బోర్డులచే నిర్వహించబడిన పరీక్షలలో రాంక్ పొందిన వారికి రిజర్వు చెయ్యబడినవి.

(1) ఏరోనాటికల్, అ(గికల్చరల్, కెమికల్ సివిల్, ఎల(క్ట్రికల్ ఎల(క్ట్రానిక్సు, ఎల(క్ట్రికల్ కమ్యూనికేషన్స్, మెకానికల్ మెటలర్జికల్, మైనింగ్ ఇంజినీరింగ్, టెక్స్టైల్ టెక్నాలజీ, ఆర్కిటెక్చర్ మరియు నేవల్ ఆర్కిటెక్చర్‌లలో 5సం.రాల డి(గీ కోర్సు.

(2) కెమి(స్ట్రీ, మాథమెటిక్స్, ఫిజిక్స్,అప్లయిడ్ జియాలజీ మరియు ఎక్స్‌ప్లొరేషన్ జియోఫిజిక్స్‌లలో 3 సం.రాల, 5సం.రాల ఇంటెగ్రేటెడ్ బి.ఎస్‌సి (ఆనర్స్) ఎం.ఎస్‌సి. కోర్సులు మాథమెటిక్స్, ఫిజిక్సు, కెమి(స్ట్రీలలో (పీయూనివర్సిటి పరీక్షలో మొదటి పదిరాంకులలోను పొజిషన్ పొందిన అభ్యర్థులు లేదా ఇండియాలో ఒకయూనివర్సిటి/బోర్డు నిర్వహించే ఇంటర్మీడియేట్ తత్సమానమైనదిగా రికగ్నైజు చెయ్యబడిన ఏ యితర పరీక్షలోనైనా మొదటి పది రాంకులలోను ఒక పొజిషన్ పొందిన అభ్యర్థులు మా(తమే ఈ కేటగిరీలో అడ్మిషన్‌కు దరఖాస్తు చెయ్యడానికి అర్హులు.

(1971—72 పరీక్షకు హాజరై 30—6—1972 నాటికి తమ రాంక్ (ప్రకటించబడనందున దరఖాస్తు చెయ్యలేక పోయిన అభ్యర్థులు కూడా 1973—74 సీజన్‌లో రాంక్స్ హోల్డర్సుగా అడ్మిషన్‌కు అర్హులు)

తే. 1—10—1973 నాటికి అభ్యర్థుల వయస్సు 21 సంవత్సరాలు మించి వుండరాదు. నిర్వాసితులకు, కొత్తగా వలస వచ్చిన వారికి 3సం.రాల మేరకు సడలించబడుతుంది. షెడ్యూల్డు కులాల/జాతుల అభ్యర్థులకు వయస్సు పరిమితి లేదు.

దరఖాస్తు ఫారాలు జారీచేయుటకు తుది తేదీ: 23—6—1973

పూర్తిచేసిన దరఖాస్తు ఫారాలు స్వీకరించుటకు తుది తేదీ: 7—7—1973

సవివరమైన ఆదేశాలు, దరఖాస్తు ఫారాలు స్వయంగాగాని, స్వంత చిరునామా (వాసి 50 పైసల స్టాంపులంటించిన 28×13 సెం.మీ. సైజు కవరు పంపి గాని ఈ (కింది చిరునామాకు పంపి పొందవచ్చును.

1. అడ్మిషన్స్ ఆఫీసు, ఐ. ఐ. టి. మ(దాసు-600036

davp-766/5/73

ఏ1 1156 66

వి. విశాఖపట్నం మునిసిపాలిటీ
ప్రకటన

పురపాలక సంఘ నియమాలో నోబుల్ రోడ్డు మార్కెట్టులోగల ఖాళీ స్థలంలో ఎల్.ఐ.సి. హౌసింగ్ స్కీము క్రింద నిర్మించిన 10 గృహములు (5 బ్లాకులు) ప్రభుత్వము వారి ఉత్తర్వు జి.ఓ.ఎమ్.ఎస్.నెం. 2017, తే.ది.3-9-58 న జారీ చేసిన షరతుల మేరకు అద్దె కొనుగోలు పద్ధతి క్రింద అమ్ముటకు తే.దీ.20-6-73 సా. 4-00 గం.ల వరకు పురపాలక సంఘ కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసర్ గారికి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తుదారు సదరు గృహము అలాట్ మెంటు చేసిన ఒక నెలలోగా 20 శాతము ఖరీదు ముందుగా చెల్లించవలెను. మిగతా మొత్తం 30 సమాన వార్షిక వాయిదాలలో లేక నెలసరి వాయిదాల మొత్తం చెల్లించవలెను. దరఖాస్తు ఫారములు పురపాలక సంఘ కార్యాలయములో రు. 2-00 చెల్లించి పొందవచ్చును. ప్రతి దరఖాస్తుదారు డిపాజిట్టు క్రింద రు. 100 లు పురపాలక సంఘ ట్రెజరీలో చెల్లించి, దరఖాస్తు ఫారముతో పాటు డిపాజిట్టు రశీదును జతపరచి దాఖలు చేయవలెను. డిపాజిట్టు లేని దరఖాస్తులు అంగీకరించబడవు. సదరు డిపాజిట్టు రుసుము, దరఖాస్తు అంగీకరించబడని యెడల తిరిగి వాపసు చేయబడును. దరఖాస్తు అంగీకరించిన యెడల సదరు డిపాజిట్టు మిగతా చెల్లించవలసిన 20 శాతము మొత్తములో అడ్జస్టు చేయబడును. వివరములు పురపాలక సంఘ కార్యాలయములో తెలుసుకొనవచ్చును.

క్రమసం.	ఒక్కొక్క గృహము ఖరీదు	డిపాజిట్టు చేయవలసిన 20 శాతంమొత్తం	వార్షిక వాయిదా	నెలసరి వాయిదా
	రు.	రు.	రు.	రు.
1. వుడ్‌పెట్నం ఫిల్లి, కిడి అండ్ సోఫ వర్కషాపుల వారి స్థలమువద్ద నుండి 1 నెం.నుండి 8 నెంబరు వరకు	10,331.74	2,066.35	484.43	40.37
9వ నెంబరు గృహము	10,287.30	3,057.44	486.70	40.56
10వ నెంబరు గృహము	11,333.78	3,364.76	536.06	44.67

(సం.) యం. భాస్కరరావు,
కమీషనరు అండ్ స్పెషల్ ఆఫీసర్

ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక చదవండి

MADHYA PRADESH STATE LOTTERY

ఫలితం

ఈ క్రిందివి 27-5-1973 ఆదివారంనాడు ఖరగాన్‌వద్ద జరిగిన మధ్యప్రదేశ్ స్టేట్ లాటరీ 46 వ డ్రా ఫలితాలు.

మొదటి బహుమతి (ఒకటి)
రు. 1,00,000 రొఖ్ఖం లేదా భోపాల్ ఆకారాలలో ఒక్కటైన 3 గదుల ఇల్లు — ఖరీదులు ఒక బంగారపు కారు.
క్యు 0284792

కన్సొలేషన్ బహుమతులు
ఒక్కొక్కటిరు. 500 —
క్యు 0284791 క్యు 0284793
ఆర్ 0284792 ఎస్ 0284792
టి 0284792

రెండవ బహుమతి (ఒకటి)
రు. 30,000 రొఖ్ఖం లేదా ఒక ట్రాక్టరు. ఆర్. 0230049

కన్సొలేషన్ బహుమతులు
ఒక్కొక్కటి రు. 500 —
ఆర్ 0230048 ఆర్ 0230050
క్యు 0230049 ఎస్ 0230049
టి 0230049

మూడవ బహుమతి (రెండు)
ఒక్కొక్కటి రు. 6,000 — రొఖ్ఖం లేదా ఒక్కొక్కరికి ఒక జావా మోటారు సైకిలు.
ఆర్. 0120214 టి. 0144499

నాలుగవ బహుమతి (నాలుగు)
ఒక్కొక్కటి రు. 1,000 —
క్యు 0134876 ఆర్ 0180664
ఎస్ 0295494 టి 0127797

అయిదవ బహుమతి (4)
ఒక్కొక్కటి రు. 500 —
క్యు 0277397 ఆర్ 0268688
ఎస్ 0235565 టి 0106985

ఆరవ బహుమతి (80)
ఒక్కొక్కటి రు. 250 —.
(క్యు, ఆర్ ఎస్. టి. సిరీస్‌లో చివరి నాలు గంకెలు ఈ క్రింది కాంబినేషన్ గల అన్ని టిక్కెట్లు)
క్యు 8466, ఆర్. 8087, ఎస్. 9526 టి. 1152

ఏడవ బహుమతి (80)
ఒక్కొక్కటి రు 100 —
(క్యు, ఆర్, ఎస్, టి సిరీస్‌లో చివరి నాలు గంకెలు ఈ క్రింది కాంబినేషన్‌గల అన్ని టిక్కెట్లు)
క్యు 8392, ఆర్ 2633, ఎస్ 1267 టి 443,

ఎనిమిదవ బహుమతి (1600)
(1600, ఒక్కొక్కటి రు 50 —
(క్యు, ఆర్, ఎస్, టి, సిరీస్ చివర మూడు అంకెలు ఈ క్రింది కాంబినేషన్‌గల అన్ని టిక్కెట్లు)
క్యు 5 [illegible] 718, ఆర్ 304, ఆర్. 6 8 ఎస్ 050 ఎస్ 6 5 టి. 262, టి. 650

8—5—1973 న జరిగిన వీక్లీ డ్రా ఫలితం

మొదటి బహుమతి నాలుగు రు. 5000 క్యు 02 3 73, ఆర్. 0233196 ఎస్ 0186283. టి. 0 85695
రెండవ బహుమతి నాలుగు రు. 1,000 క్యు. 0220398, ఆర్ 0 80938 ఎస్ 0 19922, టి. 0207150
మూడవ బహుమతి : ఒక్కొక్కటి రు. 500 — క్యు. 0133771, ఆర్. 0105771 క్యు. 0172757 ఆర్ 0182707 ఎస్. 0162325 టి. 0183511 ఎస్. 0215955 టి. 0223084

22—5—1973 న జరిగిన రెండవ వీక్లీ డ్రా ఫలితం.

మొదటి బహుమతి: రు. 5000 — క్యు. 0 87577 ఆర్ 015440 ఎస్. 0202775 టి. 0198021
రెండవ బహుమతి నాలుగు ఒక్కొక్కటి రు. 1,000 — క్యు. 0124091 ఆర్ 0244721 ఎస్ 0247757 టి 0109756,
మూడవ బహుమతి ఎనిమిది ఒక్కొక్కటి రు. 500 — క్యు 0297217 ఆర్ 0172311 క్యు 026696, ఆర్ 0 52337 ఎస్ 0 91364, టి. 0269348 ఎస్ 025 383, టి. 0261607

మధ్యప్రదేశ్ గెజెట్‌లో ప్రచురించబడిన ఫలితాలే డ్రా అధికార ఫలిత ప్రకటనగా భావించబడును.

ఎం. పి. స్టేట్ లాటరీ 46 వ డ్రాలో అత్యధిక సంఖ్యలో టిక్కెట్లు అమ్మిన ఏజంట్లు:

1. మెసర్స్ లక్ష్మీచంద్ ఖురానా, 3 ఖరీద్ మార్కెట్ డిస్ట్రీ-6. ఒక అంబాసిడర్ కారు. 2. ఎం. పి. రాఫిల్ ఎంటర్‌ప్రైజెస్, జవహర్ మార్కెట్, జబల్పూర్, 1000 — 3. మెసర్స్ వీరా ఏజన్సీ, 169 ఏ ఎం. జి. రోడ్, కలకత్తా—1, 150 — 4. శ్రీ ఎస్. పి. సొంధాలియా సి—1, మునిసిపల్ కార్పొరేషన్ రోడ్, హవురా 150 5 లాటరీ సెంటర్, మాలవీయ చౌక్, జబల్పూర్, రు. 150 — 6. శ్రీమతి ఎస్. పాల్; 13/1, ఎం. జి. రోడ్, కలకత్తా—9 రు. 150

ఇతర ప్రముఖ ఏజెంట్లు

1. మెసర్స్ పటేల్ ఏజన్సీ చంద్రవిహార్ గెస్టుహౌస్, అహమ్మదాబాద్, 2. శ్రీ బి. సి. థక్కర్, అవుట్‌సైడ్ కలుపూర్‌గేట్, అహమ్మదాబాద్, 3. కళ్యాణ్ ఏజన్సీ, కేంగర్ స్ట్రీట్, కలకత్తా, 4. శ్రీ పి. ఎస్. కర్మాకర్, అర్మేనియన్ వీధి, కలకత్తా 5. లక్ష్మీ లాటరీ సెంటర్, ఫిరోజాబాద్, భోపాల్ 6. శివప్రసాద్‌కుమార్ ధువా, 30 గలీ బదరుద్దీన్, కాశిమ్‌జాన్ స్ట్రీట్, ఢిల్లీ, 7. విఠల్ లాటరీ ఏజన్సీ, రైల్వేపుర, అహమ్మదాబాద్. 8. రంగ్‌వాలా స్టోర్స్ ప్రతాప్‌గంజ్ మెయిన్‌రోడ్, బరోడా—9, లాటరీ హిట్ సెంటర్, హొస్మి పెటి సూరత్, 10. అంబికా ఏజన్సీ, ధంధ్రా ఉత్తరా, సుకేంద్రనగర్, 11. లక్ష్మీపతి లాటరీ సెంటర్, గిన్నెస్ మార్కెట్— జాంనగర్, 12. శ్రీ కంజీభాయ్ గటియా బజార్, పోర్‌బందర్. 13. శ్రీ ఎస్. కె. గుర్నాని గాంధీరోడ్, పోర్బందర్, 14. లకీ లాటరీ సెల్స్, జి.పి.ఓ. దగ్గర జోధ్‌పూర్ 15. గుజరాత్ లాటరీ సెంటర్ జి. పి. ఓ. దగ్గర, అజ్మీర్, 16. లకీ ఏజన్సీ, కల్యాణ్‌జీ ద్వారా, అహమ్మదాబాద్, 17. శ్రీ మంజిత్‌సింగ్ హిరాలా ధన వాలా రోడ్ ధార్, 19. శ్రీ ఎస్ బి. షా రతనీవాలా 4 ఛటీపురా రోడ్, ఇండోర్, 20. వినోద్ కుమార్ అగర్వాల్, ఓల్డ్ ఢిల్లీ, బండ్యా, 21. శ్రీ జైన్ లక్ష్మీచంద్ జైన్, బజాజ్, సా. ర్, 22. శ్రీ బల్వంత్‌సింగ్, న్యూ ఇండియా లాటరీ ఏజన్సీ, మెడ్రాస్ సినిమా ఎదుట, అమీనాబాద, లక్నో, 23. మెసర్స్ అరోరా లాటరీ ఎంపోరియం, చౌక్, వారణాసి, 24 స్టేట్ లాటరీ సెంటర్, అజ్మీర్, 25 శ్రీ బద్రి ప్రసాద్ గోయల్ అండ్ కో, 67/6 హాలనంజి, కాన్పూర్, 26. శ్రీ సత్యదేవ్ బస్ షెడ్ నెం. 11, మహాసింగ్ షేస్ అజ్మీర్‌రోడ్, న్యూఢిల్లీ—1, 27. మెసర్స్ చిమన్‌లాల్ ప్రేమ్‌చంద్ ఎంటర్‌ప్రైజెస్, జబల్పూర్, 28. శ్రీ కె. ఎల్. వోరా లాటరీ ఏజంట్, జబల్పూర్, 29. మెసర్స్ లాటరీ బ్రదర్స్, వీర్ సావర్కార్ మార్గ్, ఇండోర్.

[ఎస్. పి. సింగ్ డైరెక్టర్,]
ఎం. పి. స్టేట్ లాటరీస్.

AN INTRODUCTION TO RICHES
SEE WHAT WE OFFER IN PRIZES IN 47th DRAW
FIRST PRIZE Rs. 1,00,000
SECOND PRIZE Rs. 30,000
WEEKLY DRAWS (2)
FIRST PRIZE (4) Rs. 5,000 EACH
AND MANY OTHER ATTRACTIVE PRIZES

శ్రీ గౌరీ నాట్యమండలి రజతోత్సవాలు
అక్టోబర్‌లో నాటక పోటీలు

అనకాపల్లి, జూన్ 2: అనకాపల్లిలోని శ్రీ గౌరీ నాట్యమండలి రజతోత్సవాలు ఈ సంవత్సరం అక్టోబరులో పెద్ద ఎత్తున జరపడానికి ఏర్పాట్లు చేయబడుతున్నాయి.

ఈ సందర్భంలో రాష్ట్ర స్థాయిలో సాంఘిక నాటక పోటీలు నిర్వహించడానికి నిర్ణయించబడినది. ప్రవేశాం ధ్రులు కూడా ఈ పోటీలో పాల్గొనవచ్చును.

ఉత్తమ ప్రదర్శనకు రు. 1,116 లు ద్వితీయ ఉత్తమ ప్రదర్శనకు రు. 558లు నగదు బహుమతి ఇవ్వబడుతుంది. ప్రాథమిక పరిశీలనలో ప్రదర్శనార్హత పొందిన ప్రతి నాటకానికి రు. 200 లు ప్రోత్సాహక బహుమతినిస్తారు. ఉత్తమ నటుడు, నటి, హాస్య నటుడు, విలన్, దర్శకుడు, రంగాలంకరణ, సంగీతం—వీటిలో ద్వితీయ స్థానం పొందిన అన్నిటికి కూడా శాశ్వత రజితషీల్డు లేక వెండికప్పులు బహూకరించబడతాయని కూడా కార్యదర్శి శ్రీ ఆళ్ళ సీతా అప్పారావు ఒక ప్రకటనలో తెలియజేశారు (ప. వి.)

రాజమండ్రి రాజ్యలక్ష్మీ స్త్రీల కళాశాల వార్షికోత్సవం

రాజమండ్రి, జూన్ 2: స్థానిక శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి స్త్రీల కళాశాల వార్షికోత్సవం, క్రీడాదినోత్సవం మే 30 న జరిగాయి. సభకు మొదటి అడిషనల్ జిల్లా జడ్జి శ్రీ ఆర్. వి. కె విశ్వేశ్వరరావు అధ్యక్షత వహించి మాట్లాడారు.

కళాశాల ప్రిన్సిపాల్ కుమారి కె. రుక్మిణి స్వాగతం పలికి, నివేదిక సమర్పించారు. కళాశాల కమిటీ అధ్యక్షుడు శ్రీ కొవ్విడి లింగరాజు, కార్యదర్శి శ్రీమతి అడ్డేపల్లి వివేకానంద దేవి మాట్లాడారు. వివిధ పోటీలలో గెలిచిన వారికి శ్రీమతి కమలా విశ్వేశ్వరరావు బహుమతి ప్రదానం చేశారు. (ప. వి.)

రేపల్లె, జూన్ : జర్మనీలో పరిశోధన చేయడానికి భారత ప్రభుత్వం పంపుతున్న సల్లూరు వాస్తవ్యులు డాక్టర్ ఓ. సాంబశివరావుకి మే 29 న ఇక్కడ పలువురు ప్రముఖులు వీడ్కోలు ఇచ్చారు.

అగ్ని ప్రమాదంలో ఆరుగురి మృతి: 200 ఇళ్ళు దగ్ధం
ప్రకాశంజిల్లా సీతారాంపురం గ్రామంలో దుస్సంఘటన

వెలిగండ్ల, జూన్ 2: ప్రకాశం జిల్లా కనిగిరి తాలూకా దొడ్డిచింతల శివారు సీతారాంపురంలో మే 30 వ తేదీన సంభవించిన ఘోర అగ్ని ప్రమాదంలో నలుగురు పిల్లలతో సహా ఆరుగురు దుర్మరణం చెందారు. తొమ్మిది పశువులు కూడా మరణించాయి. 79 నివాస గృహాలు, పశువుల కొట్టాలు, ధాన్యపుకొట్లు మొత్తం 200 ఇండ్లు పూర్తిగా దగ్ధమైనాయి. ఆహారధాన్యాలు, గడ్డివాములు తగులబడ్డాయి. దాదాపు రు. 2 లక్షలు నష్టం సంభవించినట్లు అంచనా వేయబడింది.

రెవిన్యూ అధికారులు ఆ గ్రామాన్ని సందర్శించి అగ్ని బాధితులకు సహాయ ఏర్పాట్లు చేశారు.

కొత్తగూడెంలో వడదెబ్బకు ఇద్దరి మృతి

హైదరాబాద్, జూన్ 1 : కొత్తగూడెం పరిసర ప్రాంతాలలో మే30న వడదెబ్బతగిలి 16 ఏళ్ళ లోపు వయస్సుగల మరో ఇద్దరు పిల్లలు మరణించారు. దీనితో ఈ వేసవిలో మొత్తం మరణించినవారి సంఖ్య 15 కు పెరిగింది.

కొత్తగూడెంలో బూడిదగడ్డ ప్రాంతంలో 15 ఏండ్ల బాలుడు, సమీపంలో చంద్రుగొండలో 5 ఏళ్ల బాలుడు వడదెబ్బకు మరణించారు. గత కొద్దిరోజులుగా ఇక్కడ తీవ్ర వడగాడ్పులు వీస్తున్నాయి.

రేడియో

సోమవారం జూన్ 4
శక 1895 జ్యేష్ఠ 14

హైదరాబాద్ ఎ. 405.4 మీ

ఉదయం 6—00 వందేమాతరం, 6—04 మంగళధ్వని కార్యక్రమ వివరణ 6—10 భక్తిరంజని 6—45 వాద్యగోష్ఠి 7—04 కార్యక్రమవివరణ 7—15 సంస్కృత పరిచయం 7—40 ప్రాంతీయ వార్తలు 7—45 చిత్రగీతము 8—20 జె. విజయలక్ష్మి మధ్యాహ్నం, 12—05 జె. విజయలక్ష్మి 12 40 కార్మికుల కార్యక్రమము 1—10 చిత్రగీతము 1—30 వి. ఎస్. అనంతరావు పిట, సాయంత్రం 5—30 విజయవాడపరి 5—55 మృదు సంపాదం 6—04 ప్రాంతీయ వార్తలు 6—25 ప్రసార విశేషాలు 6—30 గ్రామసీమలు 6—55 సేద్య సమాచారం 7—00 అనగ అనగ 7—15 ఇల్లూ వాకిలి 7—45 మీరు కోరిన పాటలు 8—15 రాగానుభవం 8—45 జె. విజయలక్ష్మి 9—15 సాహిత్యంలో నవసమాజం ప్రసంగం 9 30 లలిత సంగీతం 9—45 శ్రవ్యరూపం 10 00 వి. ఎస్. అనంతరావు వీణ 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ 451.1 మీ

ఉదయం: 5—55 వందేమాతరం శుభోదయం ప్రసార విశేషాలు 6—04 భక్తిరంజని 7—04 ప్రసార విశేషాలు 7—15 సంస్కృత పరిచయం 7—30 వార్తావ్యాఖ్య, 7—45 ప్రాంతీయ వార్తలు, 7—45 సంగీత శిక్షణ, 8—20 హైదరాబాద్‌నుంచి మధ్యాహ్నం: 11—45 చిత్రతరంగిణి, 12 05 వాద్యబృందం, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 పసిడి పంటలు, 1—20 చిత్రతరంగిణి 1—30 కలాటి రాయ్ అలీ హుస్సేన్: సితార్ షహనాయ్ సాయంత్రం: 5—30 వి. విజయలక్ష్మి 5—55 సుగమసంగీతం 6—00 ప్రాంతీయ వార్తలు 6—10 స్థానిక ప్రకటనలు 6 20 చిత్రతరంగిణి 6—30 జానపదపాట 6 45 కబుర్లు 6—55 సేద్య సమాచారం 7 00 వనమాలి 7—15 పల్లెసీమలు 8 25 యువవాణి 9—15 ప్రత్యేక సమీక్ష 9—30 పాటలో సుగం సంగీత 9—45 గమనం 10—00 వి. విజయలక్ష్మి 10 30 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416 7 మీ.

ఉదయం: 5—55 వందేమాతరం మంగళధ్వని 6—04 కురయుడం 6—35 సంగీతామృతం ము సి రి సుబ్రహ్మణ్యం చిత్తూర్ సుబ్రహ్మణ్య పిళ్ళై 7—00 తమిళంలో: ఇళై సాడల్ 7—25 సంగీత మంజరి, అరియక్కుడి రామానుజ అయ్యంగార్, 7—45 ఎస్. ఎల్. జ్ఞానసరస్వతి, 9—04 చిత్రగానం, మధ్యాహ్నం: 12—04 చిత్రగానం, 12—50 మెల్లిసై, ఎస్. ఎస్. దండపాణి, 1—04 సామాన్లు, టి. ఎం. సౌందరరాజన్, 1—30 పి. జి. కదిర్‌వేలు; నాదస్వరం, 2—10 వాద్యగోష్ఠి, 2—30 పి.జి. కదిర్‌వేలు: నాదస్వరం, 6—05 చిత్రగానం, 7—00 చిత్రగానం, 8—55 మెల్లిసై, తంగరా శ్రీనివాసన్, 9—15 ఎస్. కేశి: వేణువు, 10—30 చిత్రగానం, 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—05 తె. వా., 7—45 జానపద గేయాలు, మధ్యాహ్నం: 12 00 తె.వా., 1—00 కార్యక్రమ వివరణ, సాయంత్రం: 4—13 కార్యక్రమ వివరణ, ఆటల సమీక్ష, 6—10 సంక్షిప్త వార్తలు: నాటిక, 7 04 కార్యక్రమ వివరణ, 7—05 తె. వా., 8 25 గీతమాలిక, 11—00 ప్రసార సమాప్తి.

డ్రైవర్‌ను బెదిరించి టాక్సీ అపహరణ

రేపల్లె, జూన్ 2: రేపల్లెలో ఇద్దరు వ్యక్తులు మే 30 తేదీరాత్రి నాగ్గిరాలకు ఒక టాక్సీని కుదుర్చుకొని, ఆర్. టి.సి. బస్సుస్టాండు వద్ద వారి తాలూకు మరో ముగ్గురిని ఎక్కించుకొని దుగ్గిరాలకు బయలుదేరి, దోనేపూడి వద్దకు టాక్సీరాగానే, డ్రైవరును ఆ ఐదుగురిలోని ఒకరు కత్తి చూపి పొడవబోగా అతడు తప్పించుకునిపోయి దగ్గరలో గల కొల్లూరు పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదు చేశాడు. కొల్లూరు పోలీసులు ఈ విషయం భట్టిప్రోలు పోలీసు స్టేషన్‌కు తెలియపర్చగా వారు దర్యాప్తు జరుపుతున్నారు. ఆ టాక్సీని కారులోనివారు తోలుకుపోయినారు.

బస్సు సైకిలును ఢీకొనగా ఒకరి మృతి

రేపల్లె, జూన్ 2: బొబ్బర్లంకనుంచి వస్తున్న ఒక బస్సు కోటపద్దకు వస్తూ మార్గంలో ఒక సైకిల్‌ను ఢీకొనగా, ఆ సైకిలుపై వెడుతున్న శ్రీ ఆత్మకూరు బసవయ్య (45)మే 31 వ తేదీన అక్కడికక్కడే మరణించాడు.

ఆ బస్సు అక్కడ ఆగకుండా వెడుతూ మరికొంత దూరంలో ఒక బావిగోడకు ఢీకొనగా ఆగోడ కూలిపోయింది. బస్సు డ్రైవరు పరారైనాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అఖిలభారత సినీ ఉద్యోగుల సంఘం సభలు
మద్రాసులో 8 న ప్రారంభం

మద్రాసు, జూన్ 2 : కేంద్ర సమాచార శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ మూడు రోజులపాటు ఇక్కడ జరిగే అఖిల భారత సినీ ఉద్యోగుల మహాసభకు జూన్ 8 వ తేదీన ప్రారంభోత్సవం చేస్తారు.

అఖిల భారత సినీ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ మనోహరకృష్ణ ఈ మహాసభలకు అధ్యక్షత వహిస్తారు.

చలనచిత్ర పరిశ్రమ ఉద్యోగులకు సంబంధించిన పెక్కు విషయాలను ఈ మహాసభలో చర్చిస్తారు.

శ్రీ రాజరాజేశ్వరీ అమ్మవారి ప్రతిష్ఠ

రేపల్లె, జూన్ 2: రేపల్లె రైలుపేటలోని శ్రీ శంకరమఠంలో అపరంజితో రు. 30 వేలకు పైగా అయిన ఖర్చుతో శ్రీ శిష్ట్లా రామబ్రహ్మశర్మ నిర్మించిన దేవాలయంలో శృంగేరి పీఠాధిపతుల ఆజ్ఞాను సారంగా శ్రీ రాజరాజేశ్వరీ లలితా త్రిపుర సుందరీ అమ్మవారి ప్రతిష్ఠాపన శ్రీ జగద్గురు మార్గదర్శకత్వంలో ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమాలను పదిరోజులపాటు శ్రీ ఇంద్రగంటి సుబ్రహ్మణ్యశాస్త్రి ఆధ్వర్యంలో 20 మంది పండితులు నిర్వహించారు. మే 23 న పూర్ణాహుతి, అమ్మవారి కళ్యాణం. శ్రీ శంకర విగ్రహానికి ఏకాదశి రుద్రాభిషేకం, అన్నదానం, బుధ పండితులకు సన్మానాలు వగైరా శ్రీ శర్మ జరిపారు. (ప. వి.)

లారీ సైకిల్ రిక్షాను ఢీకొని ఇద్దరికి గాయాలు

హైదరాబాద్ జూన్ 2: ధోరాచలం రైల్వే స్టేషన్ దిబిలీ క్రాసింగ్ వద్ద ఈ రోజు ఒక సైకిల్ రిక్షాను ఒకలారీ ఢీకొనగా రిక్షాలోని ఇద్దరికి గాయాలు తగిలాయి. లారీ రిక్షాను ఢీకొనడంతో రిక్షా ఒకమూడు పైలు క్రిందపడి పూర్తిగా ధ్వంసమైనది.

గాయపడిన వారువురిలో ఒక వ్యక్తిని అప్పరాజుపేట కర్మాగారంలోని రాసుకల్లాడ చితుకు ధోరాచలం ప్రభుత్వ ఆస్పత్రికి పంపి చేర్పించారు.

శ్రీకాకుళం గిరిజన అభివృద్ధి కార్యాలయంలో దొంగతనం

శ్రీకాకుళం, జూన్ 2: ఇక్కడ కలెక్టరేట్ లోని గిరిజన అభివృద్ధి ఏజన్సీ కార్యాలయంలో రు. 4340 ల నగదును, ఆ సొమ్మువున్న ఇనుపపెట్టెతో సహా మే 29 వ తేదీ రాత్రి దొంగిలింపబడింది. పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ నరసింహరాజు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ప్రసాదరావులు దర్యాప్తు జరిపి గిరిజన అభివృద్ధి ఏజన్సీ జవాను ఎం. రామారావు వద్ద నుండి మొత్తం సొమ్మును, ఇనుప పెట్టెను స్వాధీనం చేసుకున్నారు. నిందితుని తీసుకొందుకు పంపారు.

మహారాష్ట్రలో కరువు నివారణకు పెర్షన్ చే రు 2,50 లక్షలు విరాళం

బొంబాయి, జూన్ 2: మహారాష్ట్ర కరువు నివారణ నిధికి రు. 2,50,000 లు పెక్కును పెర్షియన్ గల్ఫ్ సంస్థ తరఫున మేనేజింగ్ డైరెక్టరు శ్రీ జి. టి. వార్ధన్ ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్‌కు ఇటీవల అందజేశారు.

బిల్లులు లేకుండా వేరుసెనగ రవాణా
రు. 30 వేలు సేల్స్‌టాక్స్ వసూలు

గుంటూరు, జూన్ 1 : బిల్లులు లేకుండా వేరుశనగ కాయలు దొంగతనంగా రవాణా చేసినందుకు నరసారావుపేట ప్రాంతంలో కమర్షియల్ టాక్సు అధికారులు దాడి జరిపి, రు. 30 వేలకు టాక్సు వసూలు చేశారు.

హైదరాబాదులో స్పెషల్ డిప్యూటి కమిషనర్ ఆఫ్ కమర్షియల్ టాక్సు అధికారి యిచ్చిన సమాచారం మీద గుంటూరులోని కమర్షియల్ టాక్సు డిప్యూటి కమిషనర్ గత మూడు రోజులుగా నరసరావు డివిజన్‌లో అనేక షాపులపై దాడిచేసి షుమారు రు. 10 లక్షల వేరుశనగకాయలు వే బిల్లులు లేకుండా రవాణా చేసినట్లు కనుగొన్నారు.

వర్తకులు దొంగ వే బిల్లులు సృష్టించి మారుపేర్లతో సరుకును ఇతర ప్రాంతాలకు రవాణా చేశారు.

విశాఖజిల్లా స్వతంత్ర పార్టీ తీర్మానం

విశాఖపట్నం, జూన్ 1: జిల్లా స్వతంత్ర పార్టీ కార్యవర్గం తూర్పుగోదావరి జిల్లావలె విశాఖపట్నం జిల్లాతోపాటుగా ఒక ఆహార మండలంగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

అనకాపల్లిలో జరిగిన ఈ సమావేశం అధికారులు స్వాధీనంచేసుకున్న, సేకరించిన ఆహారధాన్యాలను జిల్లా అధికారుల స్వాధీనంలోనే వుంచాలని కూడా తీర్మానించింది.

శుభవార్త
★
డాక్టర్లకు సాధ్యంగాక వదలి వేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును. లావు పాటివారు సన్నగను, బల హీనులు బలవంతులుగను చేయబడుదురు. మధుమేహము, రక్తపు పోటు, ఉబ్బసం, కేన్సర్ సంతానము లేనివారు కూడా శ్రీ యోగిగారి కాయకల్ప చికిత్స వల్ల సంపూర్ణ ఫలము బడయగలరు. ఈ చికిత్సవలన దేహములోని వ్యాధులు తొలగిపోవుటయేగాక, నూతన యౌవనము కలుగును. వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు రు. 2 లు ఎం. ఓ. పంపవలయును.
శ్రీ యోగాశ్రమము
పెదవాల్తేరు పోస్టు,
విశాఖపట్టణము-3.

వివరించేద ఒక మాటలో.
ఉత్తేజం.
మరొక నామమున అందురు దీనిని :
ధమ్‌ఫేబ్!

స్త్రీగా, మీకు కావలసిన బట్టలు అందంగా డిజైను చేయబడినట్లు ఉత్తేజం కలిగించే బట్టు, అత్యంత ఆకర్షణీయమైన రంగులలో, మృదువుగా, నాణ్యమైన నేత గలిగి ఉండాలని కోరుకుంటారు
ధమ్‌ఫేబ్‌లో ఇవన్నీ వున్నాయి!
ధమ్‌ఫేబ్‌లో వాయిల్స్, నైలెక్స్ జార్జెట్స్ 80 20 షర్టింగ్స్, నైలాన్ సాటిన్స్ మరియు మనోహరమైన నైలాన్ డ్రెస్ మెటీరియల్స్ లభ్యమగును. ధమ్‌ఫేబ్ ఉత్తేజం గల్గిస్తుంది. మీరు దానిని ధరించినప్పుడు, చాలా అందంగా వుంటారు.
ధమ్‌ఫేబ్
ధమన్‌వాలా సిల్క్ మిల్స్
హెడ్ ఆఫీసు మరియు మిల్స్ యుర్న రోడ్, సూరత్-2.
బ్రాంచి ఆఫీసు: 241, యం. గాంధీ మార్గ్, బొంబాయి-2.
Ratan Batra/DSM/Tel/01
సౌత్ ఇండియాకు ఏజంట్లు:
మెసర్స్: మా జెహరీలాల్ మోహన్‌లాల్ అండ్ కంపెనీ, సూరత్.

A CAREER IN ENGINEERING

Now is the time to map out a useful and profitable career for yourself. Be a technocrat. Be your own boss. Only candidates with the *right technical background and training* are eligible for the liberal financial assistance and loans offered by various State Governments and the Centre.

HETC is one of the best equipped institutions of its kind in the country. Excellent facilities are available for full-time collegiate training and correspondence courses. The courses offered are shown in the adjoining column.

FACILITIES: Well-equipped machine shop, fitting, carpentry, welding and fabrication shops. Diesel and petrol engines and vehicles. Various kinds of air-conditioning and refrigeration equipment, testing equipment, etc. Latest audio visual methods.

HOSTEL: Own hostel. Ample sports and recreation facilities.

POSTAL TUITION: Except for course (3) postal tuition is offered for all the other courses. Books are also supplied with study materials on the basis of satisfaction or refund guarantee.

Candidates from all over India and over 12 foreign countries are on our rolls. Both boys and girls are eligible for admission.

Courses
1. A.M.I.E. (India): Recognised as equivalent to B.E. Branches: Civil, Mechanical, Electrical, Electronics & Chemical
2. Automobile Diploma course: Dip. Tech. A.M.I.M.I. (Lond), A.M.I.B.T. (India)
3. Aircraft Maintenance Engineering: A.M.E. Licence in A, C & X categories. HETC is a Government of India approved Aviation Training Centre. Candidates who complete this course have excellent employment prospects in national and international airlines as engineers and technicians. Facilities offered for practicals on various kinds of aircraft, engines, including latest jet engines.
4. A.M.Ae.S.I. (India): Recognised as equivalent to B.E. in Aeronautics. Branches of specialisation: (i) Aircraft Maintenance (ii) Design (iii) Navigation (iv) Communication.
5. Grad I.T.E. (India): Recognised as equivalent to B.E. in Electronics.
6. Diploma course in Air-conditioning & Refrigeration: Min. qualification for admission is a pass in S.S.L.C. or equivalent. But candidates with higher qualification will be preferred for courses (1), (3), (4) and (5); those with lower qualification may be considered for courses (2) and (6) if the candidate has a good working knowledge of English.
7. D. Com. (I.M.C.)

For detailed prospectus and forms, send Rs. 2/- by M.O./P.O
డైరెక్టర్, హిందుస్థాన్ ఇంజనీరింగ్ ట్రైనింగ్ సెంటర్, మద్రాసు-600016
DIRECTOR
HINDUSTAN ENGINEERING TRAINING CENTRE
(Approved by the Government of India)
Cantt. St. Thomas Mount, Madras-600016
Phone: 801389 Grams: ELLFIVE

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE
THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★ Regd. No. H-6

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి : 38 సంచిక : 145 విజయవాడ 4-6-1973 సోమవారం 6 పేజీలు 16 పైసలు

Rose Brand GENUINE CHICORY

పెరింబవిలాస్ చికోరి ఇండస్ట్రీస్ వారి
రోజ్‌బ్రాండ్ చికోరి
మురుగన్ కంబైన్స్
జగన్నాథంవీధి, విజయవాడ-1. ఫోన్ నెం: 6562
PERINBA VILAS CHICORY INDUSTRIES KURICHI, MELAPALAIYAM, TIRUNELVELI-5.

చక్రాలు లేని వాహనాలు

హిడిల్‌బర్గ్ (జర్మనీ), జూన్ 3: రవాణా రద్దీ, వాతావరణ కాలుష్యం సమస్యల్లో సతమతమవుతున్న మహానగరాలకు విముక్తి కల్గించటానికిగాను హిడిల్‌బర్గ్, పశ్చిమ జర్మనీలోని అపూర్వమైన నవీన భావింపబడే ప్రయోగం నిర్వహించబడుతున్నది.

ఈ కొత్త ప్రయోగాన్ని అనుసరించి పట్టణాల్లో చక్రాలుగల మోటారు వాహనాలు, ట్రామ్ కార్లకు బదులు చక్రాలులేని కాబిన్ వాహనాలను ప్రవేశ పెడతారు. రైలు పట్టాలమీద సృష్టించబడే విద్యుత్ అయస్కాంత క్షేత్రాల సహాయంతో నడిచే ఈ కాబిన్ పెట్టెలను ఒకదాని కొకటి జతచేసి నడపవచ్చు. అయితే ఈ కొత్తమార్గాన్ని రోడ్డు ప్రక్కన నిర్మించటమా లేక ప్రత్యేకంగా వంతెనలను నిర్మించి వాటి ఆధారంగా ఎత్తుగా రైలుపట్టాలను వేలాడదీయటమా లేక భూగర్భములో నిర్మించటమా అనే విషయమై నిపుణులు ఇంకా ఒకఅంగీకారానికి రాలేదు.

పశ్చిమ సరిహద్దులలో పాకిస్తాన్ సైనిక దళాల సంచలనం

రక్షణమంత్రి ధ్రువీకరణ: పరిస్థితిని జాగరూకతతో గమనిస్తున్నట్లు హామీ

యుద్ధఖైదీల సమస్యపై పాక్ మంత్రుల ప్రకటనపట్ల శ్రీ జగ్‌జీవన్‌రామ్ మౌనం

చండీగఢ్, జూన్ 3:

పశ్చిమ సరిహద్దులలో పాకిస్తాని సైనిక దళాల సంచలనం ఇటీవల హెచ్చుగా వున్న విషయం వాస్తవమేనని రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడు ధ్రువీకరించారు. ఎటువంటి అత్యయికస్థితినైనా ఎదుర్కొనడానికి భారత రక్షణదళాలు సర్వసన్నద్ధంగా వున్నట్లు ఆయన ప్రకటించారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడిక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ— "సరిహద్దులలో పాకిస్తానీ సైన్యాల సంచలనం ఎక్కువగావున్న మాట నిజమే. అయితే భీతావహం చెందవలసిన పనిలేదు. తాజా పరిస్థితి గురించి ప్రభుత్వానికి పూర్తిగా తెలుసు. పరిస్థితిని ప్రభుత్వము జాగరూకతతో గమనిస్తున్నది" అని వివరించారు.

"చైనా ఇటీవల అత్యంత అధునాతనమైన టి యు. 16 రకం బాంబర్ విమానాలను పాకిస్తాన్‌కు సప్లయి చేసినందువల్ల, ఇండియా రక్షణకు తీవ్రమైన ప్రమాదం వాటిల్లినదా? ఉపఖండంలో ఉద్రిక్తతను సృష్టించినదా?" అని పత్రికల వారు ప్రశ్నించగా, "ఎటువంటి అవాంతర పరిస్థితినైనా ఎదుర్కొనడానికి ఇండియా సర్వసన్నద్ధంగా వున్నది. దురాక్రమణకు యత్నిస్తే, ఇండియా గట్టిగా బుద్ధి చెబుతుంది" అని శ్రీ జగ్‌జీవన్‌రామ్ సమాధాన మిచ్చారు.

ఇండియా—బాంగ్లాదేశ్‌ల సంయుక్త ప్రతిపాదన పాకిస్తాన్‌కు ఆమోదయోగ్యం కాదంటూ ఇద్దరు పాకిస్తాన్ మంత్రులు చేసినట్లు చెప్పబడుతున్న ప్రకటనలపై వ్యాఖ్యానించడానికి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నిరాకరించారు.

పాకిస్తాన్ ప్రభుత్వం నుంచి అధికార రీత్యా వర్తమానం రాగలదని ఎదురు చూస్తున్నామని, అందువల్ల పాకిస్తాన్ మంత్రులు వారి పార్లమెంటులో చేసిన ప్రకటనలను పరిగణనలోనికి తీసుకోబోమని మాత్రమే ఆయన చెప్పారు.

మంత్రి ప్రశ్నలకు రక్షణ మంత్రి సమాధాన మిస్తూ, తమ "ఆంతరంగిక సమస్య"ల కారణంగానే, ఇండో—బాంగ్లాదేశ్‌ల ప్రతిపాదనపై పాకిస్తాన్ సమాధానం పంపడంలో జాప్యం చేస్తున్నదని అన్నారు.

యుద్ధఖైదీల సమస్యను పాకిస్తాన్ ప్రభుత్వం అంతర్జాతీయ న్యాయస్థానానికి నివేదించిన విషయమై శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రస్తావించి, "సిమ్లా ఒడంబడిక లక్ష్యానికి అది ఎంతమాత్రమూ అనుగుణం కాదు" అని స్పష్టం చేశారు.

వీరజవానులకు రక్షణమంత్రి ప్రశంస

చండీగఢ్, జూన్ 3: 1971 ఇండో—పాకిస్తాన్ యుద్ధంలో భారత రక్షణ దళాలకు చెందినసైనిక— నౌకా, వైమానికదళాల జవానులు వహించిన వీరోచితమైన పాత్రను రక్షణ మంత్రి ప్రశంసించారు.

ఇక్కడ వైమానికస్థావరంవద్ద వైమానిక సిబ్బంది సమావేశంలో శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రసంగిస్తూ, మనదేశంపై దుష్టతలంపు కలిగిన ఎవరికైనా గట్టిగా బుద్ధి చెప్పగల శక్తిసామర్థ్యాలు భారత రక్షణ దళాలకువున్నవని ప్రశంసించారు.

ఆహారకొరత, ధరల పెరుగుదల సమస్యలను దేశంఎదుర్కొంటున్నప్పటికీ, ప్రస్తుతం 'ప్రభుత్వ పరిశీలనలో వున్న మూడవ పేకమిషన్ సిఫారసులను, సాయుధ దళాల సిబ్బంది విషయంలో మిక్కిలి సానుభూతితో పరిశీలించగలమని' శ్రీ జగ్‌జీవన్‌రామ్ హామీనిచ్చారు.

రక్షణ దళాల సిబ్బంది ఉద్యోగ పరిస్థితులను మెరుగు పరచడానికి శాయశక్తులా కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

"1971 డిసెంబర్ యుద్ధంలో త్రివిధ సైనిక దళాలు సమైక్యంగా పనిచేశాయి. సాధించిన ఘన విజయం వల్ల ఇండియాకు ప్రపంచంలో విశిష్టమైన స్థానం లభించింది. ఇండియా శక్తి, సంపత్తిని, అందరూ గుర్తించారు. ఇది అందరూ గర్వించవలసిన విషయం" అని రక్షణ మంత్రి చెప్పారు.

తొలుత రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఇక్కడకు రాగానే, విమానాశ్రయం వద్ద ఆయనకు పంజాబ్ ముఖ్యమంత్రి జ్ఞానీ జైల్‌సింగ్, మరికొందరు రాష్ట్ర మంత్రులు స్వాగతం చెప్పారు.

ఛత్తే - ఛత్తే

ఆయన "బ్లాక్ జాక్ సిస్టరం" గురించి మాట్లాడినప్పుడు అతను కేంద్రం, రాష్ట్రం, ఆహార సమస్య అన్నీ ఆలోచించి వుంటాడు.

స్టేట్ బ్యాంకు వడ్డీ రేటు హెచ్చింపు

బొంబాయి, జూన్ 3: స్టేట్ బ్యాంకు ఒక అడ్వాన్సు రేటును ఎనిమిదిన్నరశాతం నుంచి తొమ్మిది శాతానికి హెచ్చించింది. ఈ కొత్తరేట్లు జూన్ 1వ తేదీనుంచి అమలు లోనికి వస్తాయి.

బ్యాంకురేటును రిజర్వు బ్యాంకు ఆరుశాతం నుంచి ఏడు శాతానికి హెచ్చించిన దృష్ట్యా బ్యాంకు కేంద్రబోర్డు నిన్న ఇక్కడ సమావేశమై ఈ మేరకు నిర్ణయం గైకొన్నది.

ఇంటిఅద్దె అలవెన్సు హెచ్చింపుపై ఉద్యోగులసంఘంహర్షామోదాలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 3: రాష్ట్ర ఎన్. జి. ఓ. సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. బి. రామకృష్ణారావు నేడొక ప్రకటనలో కేంద్రం రేట్ల ప్రకారం ఇంటిఅద్దె అలవెన్సు చెల్లించవలెనన్న కోర్కెను ఎట్టకేలకు ప్రభుత్వం అంగీకరించడం పట్ల హర్షామోదాలు వ్యక్తం చేశారు. అయితే, ఉద్యోగుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వ వైఖరిపట్ల ఆయన తన వైరాగ్యాన్ని వ్యక్తం చేశారు.

జంటనగరాలలోను, విశాఖపట్నంలోను, పనిచేస్తున్న ఉద్యోగులకు కేంద్రరేట్ల ప్రకారం సిటీ అలవెన్సుచెల్లించాలన్నకోర్కె దీర్ఘకాలం అపరిష్కృతంగా వున్నది. ఇప్పటికీ కూడా దానిని ప్రభుత్వంఅంగీకరించకపోవడంవిచారకరం. సిటీ అలవెన్సు చెల్లింపువల్ల అదనపు వ్యయం ప్రభుత్వానికి రు. 50 లక్షల కంటే ఎక్కువ వుండబోదు. ఈ కోర్కెను కూడా ప్రభుత్వం త్వరలో ఆమోదించగలదని ఆశిస్తున్నాము" అని శ్రీ రామకృష్ణారావు పేర్కొన్నారు.

తెలంగాణా ఎన్.జి.ఓ. నాయకుని హర్షం

కేంద్ర రేట్లతో సమానంగా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు ఇంటిఅద్దె అలవెన్సు హెచ్చించడానికి రాష్ట్ర ప్రభుత్వం గైకొన్న నిర్ణయం పట్ల తెలంగాణా ఎన్. జి. ఓ. అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ కె. రామకృష్ణారెడ్డి నేడిక్కడ హర్షం వెలిబుచ్చారు.

కడప, కరీంనగర్, ఖమ్మంల విషయంలో మాదిరిగానే జనాభాకు సంబంధించిన నిబంధనలను సడలించి జిల్లా కేంద్ర పట్టణాలైన నల్గొండ, సంగారెడ్డి, ఆదిలాబాద్‌లలో పనిచేస్తున్న ప్రభుత్వోద్యోగుల అందరికీ కేంద్రం రేట్లను సమానంగా ఇంటిఅద్దె అలవెన్సును ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జీవనవ్యయం కొన్ని జిల్లా కేంద్రాలలో దాదాపు సమంగా వుండగా అన్ని తాలూకా కేంద్రాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇంటి అద్దె అలవెన్సుగా పెద్ద మొత్తాన్ని ఇచ్చే విషయాన్ని కూడా పరిశీలించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీ రామకృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.

వరంగల్లులోని ప్రభుత్వోద్యోగులకు ఇంటి అద్దె అలవెన్సు గురించి ఎట్టి ప్రస్తావన లేక

మిగతా 2 వ పేజీలో

GTI

హెప్వర్స్ ఆటోమోటివ్ గ్లాస్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, హైదరాబాద్ వారు, వారిచే తయారు చేయబడు మెషిన్‌మేడ్ (ప్రెస్మేడ్ పేరు) గ్లాసులకు ఈ క్రింది జిల్లాలకు సోల్ స్టాకిస్టులుగా నియమించబడినామని తెలుపుటకు సంతసించుచున్నాము.

(1) తూర్పుగోదావరి జిల్లా
(2) పశ్చిమ గోదావరి జిల్లా
(3) కృష్ణా జిల్లా
(4) గుంటూరు జిల్లా
(5) ప్రకాశం జిల్లా

పై ఏరియాలో వ్యాపారస్తులు వారి వారి అవసరములకు మమ్ము సంప్రతించ కోరుచున్నాము.

SATISH TRADERS, Mochi Street, Rajahmundry-1 (A.P.).
VASU AGENCIES, K.V.R Swamy Road, Rajahmundry-1 (A.P.).

త్వరలో విజయవాడ బ్రాంచి ప్రారంభించుచున్నామని తెలుపుటకు సంతసించుచున్నాము.

విచారణ లేకుండా ఉద్యోగిని బర్తరఫ్ చేసే విశేషాధికారాలు

యు. పి. ప్రభుత్వం స్వీకారం: త్రిపాఠి నాయకత్వం మార్పుపై ఢిల్లీలో ప్రత్యర్థివర్గాల సమాలోచనలు

లక్నో, జూన్ 3: విచారణ జరపకుండానే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులలో ఎవరినైనా బర్తరఫ్ చేసే ప్రత్యేకాధికారాలను ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం స్వీకరించింది.

పాత సర్వీసు రూల్స్‌లో కొన్ని క్లాజులో రాష్ట్ర ప్రభుత్వం నిన్న ఒక నోటిఫికేషన్ జారీ చేసింది.

విచారణ జరపకుండా ఉద్యోగిని తొలగించే విశేషాధికారాన్ని రాష్ట్ర గవర్నర్ మాత్రమే వినియోగించవచ్చు.

రాష్ట్ర సాయుధ పోలీసు దళంలో ఒక వర్గం ఇటీవల తిరుగు బాటు జరిపిన దృష్ట్యా ఈ చర్య అవసరమైనట్లు హోం సెక్రటరీ తెలియ జేశారు.

కాంగ్రెస్ అధ్యక్షునితో ప్రత్యర్థి వర్గాల సమాలోచనలు

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేటర్లకు చెందిన రెండువర్గాలవారు శ్రీశాలి గ్రామ్ జైస్వాల్, శ్రీ సుబేదార్‌సింగ్‌ల నాయకత్వంలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శంకర్ దయాళ్ శర్మను నిన్న ఇక్కడ వేర్వేరుగా కలుసుకుని రాష్ట్రంలోని రాజకీయపరిస్థితిపై సమాలోచనలు జరిపారు.

శ్రీ జైస్వాల్ అతని సహచరులు హోంమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌ను కూడా కలుసుకుని చర్చలు జరిపారు.

రాష్ట్రంలో పార్టీ ప్రతిష్ఠను ప్రభుత్వ ప్రతిష్ఠను ఇనుమడింప జేయడానికి సాధ్యమైనన్ని అన్ని చర్యలు గైకొనాలని శ్రీ జైస్వాల్ కేంద్ర నాయకత్వానికి సూచించగా శ్రీ సుబేదార్‌సింగ్ అతని సహచరులు మాత్రం రాష్ట్ర నాయకత్వాన్ని మార్చడమే ఏకైక పరిష్కార మార్గమని స్పష్టం చేశారు.

సాధ్యమైతే నాయకత్వాన్ని మార్పు చేయాలని లేనిపక్షంలో శ్రీ త్రిపాఠి తన మంత్రివర్గంలోని అవినీతిపరులైన మంత్రులకు ఉద్వాసన చెప్పి మంత్రివర్గాన్ని పునర్నిర్మించాలని తాము సూచించినట్లు శ్రీ జైస్వాల్ పత్రికల వారికి వెల్లడించారు.

తాను రాజీనామా చేయ బోవడం లేదని మంత్రివర్గంలో ప్రస్తుతం మార్పులు చేసే యోచన కూడా లేదని శ్రీ కమలాపతి త్రిపాఠి ప్రకటించినప్పటికీ శ్రీ త్రిపాఠి నేడిక్కడకు వచ్చిన తర్వాత రాష్ట్రంలో పరిస్థితిని సమగ్రంగా సమీక్షించి, అవసరమైన అన్ని చర్యలను కేంద్ర నాయకత్వంగైకొన వచ్చునని తెలుస్తున్నది.

రాష్ట్ర సమస్యలను అధిగమించడానికి వీలుగా పరిపాలనా యంత్రాంగాన్ని దానితో పాటు రాజకీయ వ్యవస్థను పటిష్ఠం గావించాలని కేంద్ర నాయకత్వం భావిస్తున్నది. అయితే కేంద్ర నాయకత్వం ఈ లక్ష్యాన్ని ఏ విధంగా నెరవేర్చనున్నదీ సూచనప్రాయంగా నైనా తెలియడం లేదు.

అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది ఆరంభంలో జరుగనున్న దృష్ట్యా ఈ విషయంలోస్పష్టంగా నిర్ణయాన్ని గైకొనడం దుర్లభంగావున్నది.

ప్రధానితో శ్రీ త్రిపాఠి చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 3 : ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి నేడిక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకుని రాష్ట్రంలో పి. ఎ. సి. దళాలలో ఒక వర్గం తిరుగుబాటువల్ల ఏర్పడిన పరిస్థితి గురించి వివరించారు.

కొందరు అసమ్మతి పార్టీయులు ముఖ్యమంత్రిపై చేసిన వ్యతిరేక ప్రచారం దృష్ట్యా నేటి ఈ సమావేశానికి ఎంతో ప్రాముఖ్యత వున్నట్లు రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

అల్పసంఖ్యాక వర్గాలకు న్యాయం చేకూర్చడానికి ప్రత్యేక యంత్రాంగం

న్యాయశాస్త్ర సహాయక సంఘం నివేదిక సిఫార్సులు

న్యూఢిల్లీ, జూన్ 3: కార్మికవర్గం, రైతులు, షెడ్యూలు కులాలు— జాతులు, సాయుధ దళాలలో సైనికులు, ఇతర అల్పసంఖ్యాక వర్గాలకు కోర్టువ్యవహారాలలోన్యాయ సహాయం అంద జేయ డానికి ఒక ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని లా కమిషన్ సభ్యుడు జస్టిస్ శ్రీ వి. ఆర్. కృష్ణ అయ్యర్ నాయకత్వంలో గల న్యాయసహాయక సంఘం సిఫార్సు చేసింది.

శ్రీ అయ్యర్ నాయకత్వంలో గల ఈ కమిటీ తన నివేదికను నేడిక్కడ కేంద్రన్యాయశాఖమంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలేకు సమర్పించింది.

మహిళలకు, పిల్లలకు, దూరాన పర్వత ప్రాంతాలలోను, దీవులలోను వుండే ప్రజల ప్రత్యేక సమస్యలదృష్ట్యా ఒక ప్రత్యేక న్యాయ సలహా విభాగాన్ని ఏర్పాటు చేయాలని కూడా ఈ కమిటీ తన నివేదికలో పేర్కొన్నది.

కోర్టు వ్యవహారాలలో పేదలకు న్యాయ సహాయాన్ని అందజేసే పద్ధతిని సూక్ష్మీకరించడానికి ఈ కమిటీ పెక్కు కొత్త సూచనలు చేసింది. దేశంలో సాంఘిక పరిస్థితులు, దారిద్ర్యం, వెనుకబడిన తనాలను ప్రధానంగా దృష్టిలో పుంచుకొని ఈ కమిటీ తన నివేదికను రూపొందించింది.

పేదలు, వెనుకబడిన తరగతుల ప్రజల పట్ల న్యాయవాద వృత్తి తన బాధ్యతను గుర్తెరిగి, దాన్ని ఆచరణలో పెట్టేట్లు చూడడానికి చర్యలు గైకొనాలని కమిటీ సూచించింది.

కోర్టు లావాదేవీలలో చిక్కుకొనక ముందే తగు న్యాయ సహాయాన్ని అందజేయడం అవసరమని ఈ కమిటీ అభిప్రాయ పడింది.

ఈ నివేదికలో సిఫార్సులు సివిల్, క్రిమినల్, పాలనా విధానాలకు ఇబ్బంది కలిగించవచ్చు. న్యాయశాస్త్ర విద్య, పరిశోధన, విద్యార్థుల న్యాయ సహాయ విభాగాలు, మున్నగు వాటి గురించి ఈ నివేదికలో సిఫార్సులు చేయ బడినవి.

న్యాయ సహాయ కార్యక్రమంలో న్యాయవాదులు, జడ్జీలు, సాంఘిక సేవకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఈ కమిటీ సూచించింది.

జాతీయ న్యాయ సహాయ సంస్థ మొదలు కొని రాష్ట్ర న్యాయసహాయ బోర్డులు, స్థానిక న్యాయ సహాయ సంఘాలవరకు ప్రత్యేక యంత్రాంగంలో బెంచిబార్, సాంఘిక సంక్షేమ సంస్థలు, స్వచ్ఛంద సంస్థల వంటి వాటికిప్రాతినిధ్యం వుంచాలనిఈ కమిటీఅన్నది.

ఈ సిఫార్సులన్నీ దశల వారీగా అమలు జరుగుతాయి. మొదటి దశలో న్యాయ సహాయ కార్యక్రమాన్ని రు. 4కోట్ల పెట్టుబడితో అమలు జరుపుతారు.

ఈ కమిటీ తన నివేదికను స్వాతంత్ర్య రజతోత్సవాల దృష్ట్యా జాతిపిత గాంధీజీకంకితం చేసింది.

తెలంగాణా విద్యార్థి నాయకులు పుల్లారెడ్డి, శ్రీధర రెడ్డికి కత్తిపోట్లు

హైదరాబాద్, జూన్ 3. తెలంగాణా విద్యార్థి నాయకులు శ్రీ ఎస్. శ్రీధరరెడ్డి, శ్రీ బి. పుల్లారెడ్డిలను నిన్నరాత్రి ప్రత్యర్థి వర్గానికి చెందిన ఆరుగురు వ్యక్తులు కత్తితో పొడిచారు.

విద్యార్థి నాయకులిద్దరు నారాయణగూడా ప్రాంతంలోని హోటల్‌వద్ద కిళ్లీకొట్టుసమీపంలో నిలబడి వుండగా, ఆరుగురు వ్యక్తులు అంబాసిడర్ కారులో వచ్చి, ఆకస్మికంగావారిపై దాడిచేసినట్లు తెలుస్తున్నది.

కత్తిపోట్లు తగిలిన శ్రీ శ్రీధరరెడ్డి, శ్రీ పుల్లారెడ్డిలను ఉస్మానియాజనరల్‌ఆసుపత్రిలో చేర్చారు. పోలీసులు ఈ కేసు గురించిదర్యాప్తు చేస్తున్నారు.

హైదరాబాద్‌లో పరీక్ష హాలునుండి విద్యార్థుల వాకౌట్

సమాధానపత్రాల దగ్ధం

హైదరాబాద్ జూన్ 3 : చంచల్‌గూడా జూనియర్ కాలేజీఇంటర్మీడియట్ విద్యార్థులు నిన్న పరీక్షహాలు నుండి సమాధానపత్రాలతో సాటు వాకౌట్ చేశారని, కాలేజీ ఆసెంబ్లీ హాలులో వాటిని తగులపెట్టారని పోలీసులకు అందిన ఒక ఫిర్యాదు మూలంగా తెలిసింది. నిన్న విద్యార్థులు ఫిజిక్సు పరీక్ష వ్రాయ వలసి వున్నది.

కొంతమంది విద్యార్థులు నిన్న పెద్దయెత్తున కాపీ చేయడం ప్రారంభించారని, కాలేజీ ప్రిన్సిపాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కాలేజీ వద్దకు వచ్చేసరికి విద్యార్థులు హాలునుండి బయటకు వచ్చి, సమాధానపత్రాలను తగులపెట్టడం చూచారు. ప్రిన్సిపాల్‌ను బదిలీ చేయాలని కోరుతూ అప్పటి పరీక్షా పరీక్షలకు హాజరు కాని విద్యార్థులు కోరుతూ ఇళ్లకు వెళ్లిపోయారు.

విజయనగరం కళాశాల వద్ద ఘర్షణ

లేబరేటరీకి నష్టం; ఆరుగురు విద్యార్థులకు గాయాలు

విజయనగరం, జూన్ 3 : విజయనగరం మహారాజా హైస్కూలు ఉపాధ్యాయుడు ఒకరిని కళాశాల విద్యార్థిని ఒకర్ని కొట్టి క్షమాపణ చెప్పడానికి నిరాకరించగా, జూన్ 2వ తేదీన ఇక్కడ ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది.

మహారాజా హైస్కూలు విద్యార్థులు కొందరు కోపోద్రేకంతో కళాశాల కెమిస్ట్రీ లాబరేటరీపై దాడిచేసి రు. 5 వేలు విలువగల గాజు పరికరాలను, ధ్వంసం చేశారు. 5 గురు విద్యార్థులుగాయపడ్డారు. ప్రిన్సిపాల్ శ్రీ వి. లింగమూర్తి నిన్నటి సంఘటనలు విచారకరమైనవనీ, సిబ్బంది, విద్యార్థులు జరిగిన విషయం మరచిపోయి కోర్సులు ఈ నెలాఖరులోగా పూర్తి చేయడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఐదవ ప్రణాళికకు వనరుల సమీకరణ

పరిశీలక బృందం తాత్కాలిక నివేదిక కొద్దిరోజులలో ప్లానింగ్ కమిషన్‌కు సమర్పణ

న్యూఢిల్లీ జూన్ 3: ఐదవ ప్రణాళికకు అవసరమైన ఆర్థిక వనరులను తిరిగి అంచనా వేసేనిమిత్తం ఏర్పాటు చేయబడిన వనరుల పరిశీలక బృందం ఈ నెల మధ్యలో తన తాత్కాలిక నివేదికను ప్లానింగ్ కమిషన్‌కు సమర్పించగలదని తెలుస్తున్నది.

సెప్టెంబర్ నెలాఖరు కల్లా సిద్ధం కానున్న ముసాయిదా ప్రణాళికలో ఈ పరిశీలక బృందం సిఫారసులను చేర్చడానికి ప్లానింగ్ కమిషన్‌కు దీనివల్ల అవకాశమేర్పడుతుంది.

ఐదవ ప్రణాళిక 'సూచన పత్రంలో' నిర్దేశింప బడిన లక్ష్యాలు వనరులను తిరిగి అంచనా వేయడానికి ప్రాతిపదిక కాగలవని ప్లానింగ్ కమిషన్ వర్గాలవారు వెల్లడించారు. సూచన పత్రంలో నిర్దేశింపబడిన మొత్తం పెట్టుబడి రు. 51165 కోట్లకు పెంచడం జరుగగలదని వారు ఆశిస్తున్నప్పటికీ పెంపుదల కేవలం నామమాత్రం కానున్నట్లు ధరలు ఇతర ఖర్చుల పెరుగుదలకు అనుగుణంగా ఇది వుండబోవచ్చునన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు.

ఆర్థిక వనరులపై అనవసర భారం మోపకుండా లేదా లక్ష్యాలను మార్పు చేయకుండా విభిన్న కార్యక్రమాలను సర్దుబాటు చేయడానికి అనేక ప్రత్యామ్నాయ మార్గాలున్నట్లు ప్లానింగ్ కమిషన్ వర్గాలవారు తెలియజేశారు.

ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ చక్రవర్తి అధ్యక్షతన పనిచేస్తున్న 21 మంది సభ్యులు గల ఈ పరిశీలక బృందాన్ని, సూచనపత్రంలో సమర్పించిన అంచనాలను కొత్తగా సమీక్షించే నిమిత్తం గత ఏప్రిల్‌లో ఏర్పాటు చేయడం జరిగింది.

1972-73 కాలంలో ధరల పెరుగుదలను గురించి 1973-74 బడ్జెట్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన అదనపు వనరుల సమీకరణకార్యక్రమాన్ని గురించి మూడవ పేకమిషన్ సిఫారసులను గురించి దృష్టిలో వుంచుకొని ఈ పరిశీలక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ పరిశీలక బృందంలో క్యాబినెట్ సెక్రటరీ (శ్రీ బి. డి. పాండే (వైస్-చైర్మన్) ఆర్థిక వాణిజ్య బ్యాంకింగ్ ప్రభుత్వ వ్యవహారాల కార్యదర్శులు సభ్యులుగా వున్నారు.

ఐదవ ప్రణాళికా కాలంలో అదనపు వనరుల సమీకరణకు గల అవకాశాల గురించి పరిశీలక బృందం ప్రస్తుతం తీవ్రంగా పరిశోధిస్తున్నది.

అదనపు వనరులసమీకరణకు తగు ఏర్పాటు సూచించే విషయంలో అనవసరపుతల తొలగింపు స్వయం సమృద్ధిసాధన ఆవశ్యకతలను పరిశీలక బృందం పరిగణనలోనికి తీసుకొంటుంది.

కేంద్ర మంత్రివర్గంలో త్వరలో మార్పులు

న్యూఢిల్లీ, జూన్ 3: ఉక్కు,గనుల శాఖ మంత్రి శ్రీ మోహన్ కుమారమంగళం మరణించిన కారణంగా, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కేంద్ర మంత్రివర్గంలో కొద్దిపాటి మార్పులు చేయవచ్చునని రాజకీయ వర్గాలవారు తెలియజేశారు.

శ్రీమతి ఇందిరాగాంధి జూన్ 14వ తేదీన విదేశ పర్యటనకు బయలుదేరవలసి వుంది. అందువల్ల కేంద్రమంత్రివర్గంలోమార్పులపై వచ్చే వారారంభంలో ప్రధాని నిర్ణయించవచ్చునని తెలుస్తున్నది.

అయితే ఉక్కు మంత్రిత్వశాఖను తాత్కాలిక ఏర్పాటు గురించి, జూన్ నెలాఖరులోగా విదేశాలనుంచి తిరిగివచ్చిన పిదప, మంత్రివర్గంలో మార్పులు ప్రకటించే అవకాశం లేకపోలేదని రాజధానిలో వదంతులు వినవస్తున్నవి.

పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ టి. ఏ. పాయ్, శ్రీ పి. ఎన్. హక్సర్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థశంకర్‌రే ప్రభృతులు నిన్న ఉదయం ప్రధానిని కలుసుకున్నారు.

న్యూయార్క్ హార్బర్‌లో ప్రమాదం: ఏడుగురి మృతి

రెండునౌకలుఢీకొన్నఫలితం

న్యూయార్క్, జూన్ 3: ఒక అమెరికన్ కంటైనర్ నౌక, ఒక బెల్జియం టాంకర్ నిన్న పెందలకడ న్యూయార్క్ హార్బర్‌లో ఢీకొనడంతో బ్రహ్మాండమైన అగ్నిజ్వాలలు చెలరేగి — కనీసం ఏడుగురు మరణించారు. 38 మంది గాయపడ్డారు.

మరణించినవారిలో అమెరికన్ నౌకకెప్టెన్ కూడా వున్నారు. ఈ రెండు నౌకలకుచెందిన ఇద్దరు సిబ్బంది జాడ తెలియ లేదు.

ఈ ప్రమాదం భారతకాలమానంప్రకారం నిన్న ఉదయం 10—12 గంటలకుజరిగింది.

ఆచార్య రంగా ఢిల్లీ ప్రయాణం

నిడుబ్రోలు, జూన్ 3: ఆచార్య రంగా రేపు ఢిల్లీ వెడుతున్నారు.

ఆయన ప్రధాన మంత్రికి పంపిన టెలిగ్రాంలో శ్రీ మోహన్ కుమారమంగళం మృతికి తన సంతాపం తెలియజేశారు.

కరాచీపత్రిక సంపాదకుని అరెస్టు

కరాచీ, జూన్ 3: పాకిస్తాన్ సైన్యంపై సంపాదకీయం వ్రాసినందుకు కరాచీ ప్రతిపక్ష దిన పత్రిక దజరత్ సంపాదకుడు శ్రీ మహమ్మద సలాహుద్దీన్‌ను గత అర్ధరాత్రి అరెస్టు చేశారు. అనంతరం పత్రిక ప్రచురణకర్త శ్రీ షరపుద్దీన్ ఖుగియోమా కూడా అరెస్టుచేశారు. పాకిస్తాన్ రక్షణ నిబంధనల క్రింద వారిని అరెస్టు చేసినట్లు అధికారులు చెప్పారు.

రెండు నెలల క్రితం శ్రీ సలాహుద్దీన్ నిర్బంధంలోకి తీసుకొని తిరిగి విడుదలచేశారు.

ఆసుపత్రుల అభివృద్ధికి రోగులపై సెస్సు

విశాఖపట్నం, జూన్ 3 : ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు ఒక్కొక్కరికి 25 పైసల చొప్పునఒకరకమైన ఆరోగ్య సెస్సును విధించాలని, ఒ. పి. టిక్కెట్ పైన ఆ విలువ మేరకు సీలు లేక స్టాంపు రూపంలో ఈ సెస్సు విధించాలని వైద్య, ఆరోగ్య సర్వీసుల డైరక్టర్ ఒక ప్రతిపాదన చేశారు.

ఆపరేషన్ల వార్డులలో రోగులనుండి చార్జి తీసుకోవాలని కూడా ఆయన ప్రతిపాదించారు. ప్రభుత్వానికి తాను చేసిన ఈ ప్రతిపాదనలను ఆమోదించినట్లయితే ఒక ఆసుపత్రిలో వసూలు అయిన మొత్తాన్ని ఆ ఆసుపత్రి అభివృద్ధికి వ్యయం చేయవచ్చునని డైరెక్టర్ శ్రీ రమేష్ పాయ్ పత్రికా విలేఖరులతో నేడుచెప్పారు. తాను చెల్లించిన డబ్బు ఆసుపత్రిఅభివృద్ధికి వ్యయం అవుతున్నదన్న తృప్తి రోగికివుంటుంది. ఆరోగ్య సెస్సు ప్రతిపాదనకు కేంద్రం ఆమోదం తెలిపిందని, ఈమాత్రం సెస్సును మామూలు రోగి చెల్లించలేడని తాను అనుకోవడం లేదని శ్రీ పాయ్ అన్నారు.

జనరల్ వార్డులలోని రోగు లందరికీ ఉచితంగా చికిత్స చేయాలన్న తెలంగాణాలోని పద్ధతిని ఆంధ్ర ప్రాంతానికి విస్తరింపచేసే విషయం పరిశీలనలో వుంది.

ప్రస్తుతం తెలంగాణాలో ప్రభుత్వ ఆసుపత్రులలో సంపన్నులతోపాటు అంతా ఉచితంగా చికిత్స పొందుతుండగా, ఆంధ్ర ప్రాంతంలో రు. 100 లు, అంతకన్నా ఎక్కువ జీతం వచ్చేవారి వద్ద ఆసుపత్రులలో ఫీజు తీసుకుంటున్నారని ఆయన అన్నారు.

నిజానికి రు. 100 లకు తక్కువ జీతం ఎవరికీ రాదు. అందుచేతఉచిత వైద్యచికిత్సపై కొంతమంది ప్రజలు తమ జీతం గూర్చి అబద్ధం చెప్పి ప్రభుత్వాన్ని వంచిస్తున్నారని శ్రీ పాయ్ చెప్పారు.

మంగోలియావద్దభూకంపం

న్యూఢిల్లీ, జూన్ 3 : మంగోలియాకు సమీప ప్రాంతంలో ఢిల్లీకి 1790 కి. మీ. దూరంలో నేటి ఉదయం 5.31 గంటలకు ఒక మాదిరి తీవ్రతర భూకంపం సంభవించినట్లు ఢిల్లీలోని పరిశోధనా కేంద్రంలో రికార్డు అయింది.

ఢిల్లీకి ఆస్ట్రేలియా ప్రధాని రాక

న్యూఢిల్లీ జూన్ 3: ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ ఎడ్వర్డ్ విట్లామ్ ఆయన భార్య శ్రీమతి మార్గరెట్ భారత దేశంలో నాలుగురోజుల పర్యటనకై నేటి సాయంత్రం ఇక్కడకు వచ్చినప్పుడు వారికి ఘన స్వాగతం ఇచ్చారు.

వారికి విమానాశ్రయంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, హోంమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత, విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, తదితర కేంద్రమంత్రులుస్వాగతం ఇచ్చారు.

ఇండియాలో ఆస్ట్రేలియా హై కమిషనర్ సర్ పాట్రిక్‌షా, చైనీస్ చార్జి డి ఎఫైర్స్, ఇతర దౌత్య ప్రతినిధులు కూడా విమానాశ్రయానికి వచ్చారు.

విమానాశ్రయంలో ఎట్టి స్వాగతోపన్యాసాలు జరగలేదు.



కాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషత్తు ప్రభుత్వానికి అప్పగింత

ప్రాతప్రతుల గ్రంథాలయంగా అభివృద్ధి చేయగలమని రాష్ట్ర పురావస్తుశాఖ అధికారి ప్రకటన

(మన విలేఖరి)

కాకినాడ, జూన్ 3 : అనేక విలువైన తాళపత్రగ్రంథాలు శిథిల గ్రంథాలుగల ఆంధ్ర సాహిత్య పరిషత్తును రాష్ట్ర ప్రభుత్వ పురావస్తు ప్రదర్శనశాలల శాఖ జూన్ 2వ తేదీన జరిగిన ప్రత్యేక సభలో స్వాధీనం చేసుకున్నది. ఈ పరిషత్తును 62 సంవత్సరాల క్రిందట స్థాపించారు.

జిల్లా కలెక్టరు సయ్యద్ హైదర్ రజా అధ్యక్షత వహించారు. సాహిత్య పరిషత్ అధ్యక్షుడు శ్రీ టంటం భాస్కరరావు స్వాగతం చెప్పి, ప్రభుత్వం గ్రంథాలను, ప్రాతప్రతులు, రికార్డులను ఇక్కడనుండి తరలించకుండా వుండడానికి అంగీకరించినదని అన్నారు.

పరిషత్ కార్యదర్శి శ్రీ చిరువోలు వెంకట రామమూర్తి ఆ స్వాగతోపన్యాసాన్ని చదివారు. అంతులో పరిషత్తు అభివృద్ధికి పిఠాపురం, బొబ్బిలి, వెంకటగిరి మహారాజులు జయంతి రామయ్య పంతులు ప్రభృతులు చేసిన సహాయాన్ని వివరించారు.

అధ్యక్షుని నివేదిక

ఈ సంస్థ పిఠాపురం మహారాజా వారు ఇచ్చిన ఆర్థిక సహాయంతో కొన్ని లక్షలు వ్యయం చేసి నిఘంటువులను ప్రచురించింది. వరసగా శ్రీ భాస్కరరావు తన నివేదికలో వివరించారు. మొదట నాలుగు సంపుటాలను ప్రచురించారు. తర్వాత శ్రీ గిడుగు సీతాపతి మరి కొంతమంది కలిసి 3 సంపుటాలు ప్రచురించారు. కాంగ్రెసు ప్రభుత్వం ఇందుకు సహాయం చేసింది. డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ చివరి 3 సంపుటాలను ఆవిష్కరించారు. డాక్టర్ దివాకర్ల వేంకటావధాని ఇటీవల 3 లక్షలకు సంబంధించిన "అర్థాల పని పూర్తి చేశారు. పరిశోధనలు జరిపే విద్యార్థులకు సహాయ మివ్వడంలో పండితులను నియమించాలనీ, అందుకు ప్రభుత్వం సహాయం చేయగలదనీ, ఆదర్శమైన మ్యూజియం, పరిశోధనా సంస్థగా ఈ పరిషత్తు రూపొందగలదని ఆయన తన నివేదికలో ఆశించారు.

జిల్లా కలెక్టరు శ్రీ రజా తన ప్రసంగంలో పరిషత్తును ప్రాచీనక దశలగి పోషించి అభివృద్ధి పరచిన పెద్దలకు జోహార్లు అర్పించారు. విలువైన సాహిత్యాన్ని ఆధునికమూ, శాస్త్రీయమూ అయిన పద్ధతులను కాపాడవలసిన అవసరం కలదని అన్నారు. పురావస్తు శాఖ డైరెక్టరు పరిషత్తు స్వాధీనం చేసుకోవడంలో చూపిన శ్రద్ధను ఆయన శ్లాఘించారు.

పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ డి.వి. నారాయణమూర్తి ఈ సంస్థను ప్రాతప్రతుల గ్రంథాలయం మ్యూజియంలగా అభివృద్ధి చేస్తామని అన్నారు. స్థానిక పండితులకు తగిన ప్రతిఫలం ఇచ్చి వారి సహకారం పొందగలమని అన్నారు.

అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ ఆర్. నారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటి అద్దె అలవెన్సు హెచ్చింపు

1 వ పేజీ తరువాయి

పోషణకు విచారకరమని ఆయన అన్నారు. వరంగల్లులో ఈ ఉద్యోగులకు విశాఖపట్నంలో ఉద్యోగులకు ఇస్తున్న దానిక సమంగా ఇంటిఅద్దె అలవెన్సు చెల్లించడం అవసరమని ఆయన కోరారు.

ఆంధ్ర గెజిటెడు ఆఫీసర్ల సంఘ నాయకుని వ్యాఖ్య

ఇదీ ఇలా ఉండగా, ఆంధ్ర గెజిటెడ్ ఆఫీసర్ల అసోసియేషన్ హైదరాబాద్ కమిటీ కార్యదర్శి శ్రీ పి. సత్యనారాయణ నేడొక ప్రకటనచేస్తూ, ఇంటిఅద్దె అలవెన్సు హెచ్చింపు నిర్ణయం నెలకు రు. 500 ల వరకు జీతం పొందే వారికే మాత్రమే వర్తింపచడం పట్ల విచారం వ్యక్తం చేశారు.

అంతకన్నా నెలకు రు. 500 ల జీతం మించిన ఉద్యోగులకు కూడా ఇంటిఅద్దె అలవెన్సు హెచ్చింపు నిర్ణయాన్ని వర్తింపచేయవలసిందిగా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ సమస్యపై త్వరలో ఒక ప్రతినిధి వర్గాన్ని తాము చీఫ్ సెక్రటరీ వద్దకుపంపనున్నట్లు శ్రీ సత్యనారాయణ వెల్లడించారు.

హైదరాబాద్, సికింద్రాబాద్‌లకు సిటీ అలవెన్సు విషయమై ఎట్టి ప్రస్తావన లేకపోవడం పట్ల కూడా ఆయన తన అసంతృప్తిని వ్యక్తం చేశారు.

జులై 9 న జూనియర్ కాలేజీలు పునః ప్రారంభం

హైదరాబాద్, జూన్ 3 : వేసవి తెలవుల పిమ్మట రాష్ట్రంలోని జూనియర్ కాలేజీలు అన్నీ జులై 9 న తిరిగి తెరుస్తారని ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి శ్రీ ఎ. సత్యనారాయణ పంపిన సమాచారం వల్ల తెలుస్తున్నది.

ఆంధ్రప్రాంతంలో జూనియర్ కాలేజీలకు వేసవి సెలవులు జూన్ 9 న ప్రారంభమవుతాయి. తెలంగాణాలో జూనియర్ కాలేజీలు జూన్ 18న తెరుచుకోవలసి వున్నది. కాని, వేసవి సెలవుల్ని జులై 8 వరకు పొడిగించారు.

జూనియర్ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ చేసిన విజ్ఞప్తుల దృష్ట్యా, ఈ ఉత్తర్వులు జారీ అయినట్లు అసోసియేషన్ కార్యదర్శి శ్రీ టి. లోకేశ్వరరావు తెలియజేశారు.

హైదరాబాద్‌లో ఇక్బాల్ శత జయంతి ఉత్సవాలు

హైదరాబాద్, జూన్ 3: జమియా నిజామియా వైస్ చాన్స్‌లర్ మౌలానా సయ్యద్ అబ్దుల్ వహాబ్ బుఖారి మహాకవి, మేధావి, తత్వవేత్త అయిన శ్రీ మహమ్మద్ ఇక్బాల్‌కు జోహార్లు అర్పిస్తూ, ఇక్బాల్ గొప్ప జాతీయ వాది అని, అంతర్జాతీయ దృక్పథంగల వ్యక్తి అని అన్నారు. దేశ విభజన ప్రతిపాదనకు ఆయన వ్యతిరేకి. భాషలు, దేశం, కుటుంబం, స్నేహితుల పట్ల ప్రతి వ్యక్తి విధేయులుగా వుండాలని ఆంగ్ల రచయిత రస్కిన్ అన్నారు. అని ఇక్బాల్‌కు ఈ గుణాలు అన్నీ వున్నాయని శ్రీ బుఖారి అన్నారు.

ఇక్బాల్ రచనలు అన్నీ కులాలవారికి ఒకేలా స్ఫూర్తినిచ్చేవిధంగా వ్రాశారు. ఆయన స్మృతి చిహ్నంగా పాతబస్తీలో ఒక హాస్టలు, సాంస్కృతికంగా మందిరాన్ని నిర్మించనున్నారు. రు. 3 లక్షలతో 'కిషన్‌ప్రసాద్ హాలు' కూడా నిర్మించనున్నారు. హైదరాబాద్‌లో ఈనెలలో ఇక్బాల్ శతజయంతికి సంబంధించి అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అంజుమన్ ఖాదరియ ఆధ్వర్యాన ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

మచిలీపట్నంలో భారీవర్షం

మచిలీపట్నం, జూన్ 3: మచిలీపట్నంలో నేటి తెల్లవారుజామున ఉరుములతో భారీ వర్షం కురిసింది.

47.7 మిల్లీమీటర్ల వర్షపాతం రికార్డు అయినట్లు బందరు తాలూకా కార్యాలయ వర్గాల వారు తెలియజేశారు.

అమెరికా, రష్యాల పరస్పర వాణిజ్య సహకారం

వాషింగ్టన్, జూన్ 3: రెండు దేశాలమధ్య 800 కోట్ల డాలర్లమేరకు వ్యాపారం జరగడానికి సంబంధించిన ఒడంబడికపై అమెరికా సోవియట్ యూనియన్‌ల మధ్య అంగీకారం కుదిరింది.

20 సంవత్సరాలకు ఉద్దేశించిన ఈ ఒడంబడిక క్రింద సోవియట్ యూనియన్‌లో ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణానికి, ఆక్సిడెంటల్ పెట్రోలియమ్ కార్పొరేషన్ సాంకేతిక సహాయం చేకూర్చుతుంది. తర్వాత ఆ ఫ్యాక్టరీ నుండి సాలీనా 20 కోట్ల డాలర్ల విలువగల రసాయనాలను కొనుగోలు చేస్తుంది.

రెండు దేశాలమధ్య ఇంత పెద్ద ఎత్తున వాణిజ్య ఒప్పందం జరగడం ఇదే ప్రథమం.

ప్రజలకు స్వయం నిర్ణయాధికారానికై గ్రీక్ రాజు వాదన

ఏథెన్స్, జూన్ 3: గ్రీస్‌లో రాచరిక వ్యవస్థ తొలగిపోయి, రిపబ్లిక్‌గా అవిర్భవించినట్లు ప్రకటించి, రిపబ్లికన్ సైనికులు, నావికులు, వైమానికులు ఇప్పుడు తమ దుస్తులపై వున్న పూర్వపు రాచరిక చిహ్నాలను తొలగించి, వాటిస్థానే రిపబ్లిక్ వ్యవస్థకు సంబంధించిన చిహ్నాలను ధరిస్తున్నారు.

రాజధానిలోను, గ్రీస్ వ్యాప్తంగా కూడా ప్రజలు సహజంగా ఉన్నారనీ, రిపబ్లిక్ పట్ల తమ పూర్తి విధేయతను ప్రకటిస్తున్నారు.

అయితే రోమ్‌లో తలదాచుకొన్న రాజు కాన్‌స్టంటైన్ మాత్రం తనకు ఇష్టం వచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకునే అధికారం గ్రీస్ ప్రజలకు వుండాలని కోరుతున్నారు.

ప్రజలకు వారి ఇష్టంవచ్చిన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకునే అధికారాన్ని ఏథెన్స్ పాలకులు ఇవ్వకపోతే, తాను ఒక సైనికుగా ఏథెన్స్ పాలకవర్గంపై పోరాటం సాగించగలనని ఆయన హెచ్చరించారు.

'సోషలిజం లక్ష్యసాధన చర్యలను విజయవంతం చేయండి'

దేశ ప్రజలకు శ్రీ శంకర్‌దయాళ్‌శర్మ, శ్రీ చంద్రజిత్ యాదవ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 3 : ఆహార ధాన్యాల హోల్‌సేల్ వాణిజ్యం స్వాధీనాన్ని, సోషలిజ లక్ష్య సాధనకు తలపెట్టిన తదితర చర్యలను విజయవంతం చేయవలసిందిగా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్‌శర్మ, ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ నేడు దేశప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నజాబ్ నాటి లోక్‌సభ ఏర్పాటు చేసిన ఒక సదస్సులో డాక్టర్ శర్మ ప్రసంగిస్తూ రైతులకు— ప్రభుత్వానికి మధ్య ప్రతిఘటన సృష్టించ యత్నిస్తున్న స్వార్థపరుల ప్రచారాన్ని నమ్మవలదని ప్రజలను కోరారు. ఆహార ధాన్యాల హోల్‌సేల్ వ్యాపారం స్వాధీనం వల్ల ప్రధానంగా నష్టపోయేది అక్రమ నిల్వదారులు, బ్లాక్‌మార్కెట్ వ్యాపారులు గనుక వారు ప్రభుత్వ చర్యను వ్యతిరేకించడం సహజమని, ఆయన అన్నారు

ఈ ఏడాది వనస్పతి, చక్కెర, తదితర నిత్యావసర వస్తువులు ఏ ఎక్కువగానే ఉత్పత్తి అయినా, అవి సరఫరా కాకుండా దొంగ నిల్వదారులు వాటిని దాచివేశారని, ప్రభుత్వ యత్నాన్ని భగ్నం చేసే వారి ప్రయత్నాలను ప్రజలే వమ్ము చేస్తే, ప్రభుత్వ చర్యవల్ల ప్రయోజనం పొందగలరని శ్రీ శర్మ అభిభాషించారు.

ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తలపెట్టే చర్యలు విఫలమైతే 'రక్తపాతవిప్లవం' సంభవించగలదన్న విషయాన్ని అన్ని వర్గాల నాయకులు ప్రజలు తెలియ చెప్పాలని, అయితే అట్టి రక్తపాతం జరగరాదనే కాంగ్రెస్ ప్రభుత్వం కోరుతున్నదని శ్రీ శర్మ అన్నారు.

శ్రీ చంద్రజిత్ యాదవ్ ఈ సదస్సును ప్రారంభిస్తూ అసమానతలను రూపుమాపినపుడే ప్రజలకు సంక్షేమంచేకూరుతుందని సోషలిజం ఆశయం కూడా అదేనని వక్కాణించారు

కాంగ్రెస్ పార్టీ శాంతియుత విప్లవసాధనకు కృషి చేస్తున్నది. ఉత్పత్తిని సమానంగా పంపిణీ చేయాలి. సోషలిస్టు సమాజంలో సంపద్వృద్ధిని కూడబెట్టడానికి, దొంగ నిల్వలకు తావులేదు అని శ్రీ యాదవ్ అన్నారు.

ఢిల్లీ ఏస్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ శ్రీ రాధారమణ కూడా ప్రసంగిస్తూ ఈ విషయంలో ఢిల్లీ ప్రజలు దేశ ప్రజలందరికీ మార్గదర్శకంగా వుండగలరన్నారు.

కేంద్రప్రభుత్వంపై కమ్యూనిస్టుల ప్రాబల్యం

శ్రీ మురార్జీ హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 3: దేశంలోని ప్రస్తుత అధ్వాన్న పరిస్థితికి కేంద్రమంత్రివర్గమే పూర్తి బాధ్యత వహించాలని పాతకాంగ్రెస్ నాయకుడు మొరార్జీ దేశాయ్ నిప్పు విమర్శించారు.

యువజన సంక్షేమ, అభివృద్ధి మండలి ఆధ్వర్యంలో జరిగిన బహిరంగసభలో శ్రీ మొరార్జీదేశాయ్ ప్రసంగిస్తూ, 'అగ్రనాయకత్వమే అవినీతి చర్యలకు పాల్పడుతుంటే ప్రజలకు ఏమైనా మేలు సమకూర గలదని ఏవిధంగా భావించగలం?' అనిఅన్నారు. సొంత పక్షంపై, ప్రభుత్వంపై కమ్యూనిస్టుల పలుకుబడి విపరీతంగా వున్నదన్న దృష్ట్యా, దేశంలో ప్రజాస్వామ్యం మనుగడ విషయమై ప్రజలు భయ సందేహాలు చెందుతున్నారని శ్రీమొరార్జీ దేశాయ్ అన్నారు.

ఇండియాలో ప్రజాస్వామ్య వ్యవస్థ తీరుతెన్నులు

శ్రీ నరోత్తమరెడ్డి విమర్శ

హైదరాబాద్, జూన్ 3: దేశ సమస్యల్ని తీర్చిదిద్ది, మార్గదర్శకత్వం వహించే నాయకుల్ని ఓటర్లు ఎన్నుకోవడం అవసరం అని, దీనిపైనే ప్రజాస్వామ్యం ఆధారపడి వుంటుందని, ఇండియాలో ప్రజాస్వామ్య వ్యవస్థ సంతృప్తికరంగా పనిచేయడం లేదని ఉస్మానియా యూనివర్సిటీ వైస్—చాన్సలర్ శ్రీ ఎన్. నరోత్తమరెడ్డి చెప్పారు.

జూన్1న శ్రీ నరోత్తమరెడ్డి ఉస్మానియా యూనివర్సిటీలో రాజకీయ శాస్త్ర వేసవి శిబిరాన్ని ప్రారంభించారు.

మంచి నాయకులను ఓటర్లు ఎన్నుకోనే విధంగా వారికి ఎంతో జ్ఞానం కల్పించాలని ఆయన సాంఘిక శాస్త్రజ్ఞులను కోరారు.

నిర్ణయాలు తీసుకొనడానికి సంబంధించిన విధానంలో ప్రజలు క్రియాశీలక పాత్ర వహించడానికి వారిని మేలుకొల్పడానికిసాంఘిక, రాజకీయ శాస్త్రజ్ఞులు కృషిచేయాలని అన్నారు. శ్రీ జి. రాంరెడ్డి (రాజకీయశాస్త్ర విభాగం అధిపతి) స్వాగతం చెప్పారు. శ్రీ టి. ఎ. వి. శర్మ మాట్లాడారు.

శ్రీకాకుళం మహిళా కళాశాల వార్షికోత్సవం

శ్రీకాకుళం, జూన్ 3: స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాల ఐదవ వార్షికోత్సవం నిన్న విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీమతి శారదాబాయ్ వెంకటస్వామి అధ్యక్షతన జరిగింది.

జిల్లా పోలీసు అధికారి సతీమణి శ్రీమతి వేదాంతి ప్రభాకరరావు బహుమతులు పంచారు. ప్రిన్సిపాల్ స్వాగతంచెప్పారు. విద్యార్థినులు వినోద కార్యక్రమాలు ప్రదర్శించారు.

ముందుగానే పుటబోయే శిశువు సెక్స్ నిర్ధారణ

ఢిల్లీ సైంటిస్టుల పరిశోధన

న్యూఢిల్లీ, జూన్ 3: అత్యంత ఆధునిక శాస్త్రీయ పద్ధతిని వుపయోగించి, జన్మించబోయే శిశువు ఆడా, మగా తెలుసుకోవడానికి వైద్యశాస్త్ర పరిశోధనల సంస్థ వైద్యులు కృషిచేస్తున్నట్లు ఆ సంస్థ సైంటిస్టు ఒకరు నేడు వెల్లడించారు. ఈ పద్ధతివల్ల జననానికిముందు శిశువు లోపాలను కూడా తెలుసుకోవచ్చును.

స్త్రీ గర్భంలో గల శిశువు శరీరం చుట్టూ ప్రవహించే 'అమినియోటిక్ ద్రవం' కొన్ని ప్రమాణంలో బయటకుతీసి పరీక్షచేస్తే చాలు— ఆపిండం ఆడో, మగో, సాధారణ శిశువుగా జన్మిస్తుందో, లేదో ముందుగా చెప్పవచ్చును. తల్లి గర్భంలోకి ఒక సూదిని గ్రుచ్చి ఈ ద్రవాన్ని వెలుపలకు తీయవచ్చును. 'అమినియో సెంటిసెస్' అనే ఈ పరీక్షను గర్భం దాల్చిన పిమ్మట 14 నుండి 18 వారాల మధ్యకాలంలో జరుపుతారు.

మానసికంగా దుర్బలులయిన కుటుంబ చరిత్రగలవారు, వంశ పారంపర్య లోపాలు గలవారు, అంతకుముందే అంగవైకల్యంతో పిల్లలు జన్మించిన స్త్రీలు బాగా వయస్సు ముదిరిన పిమ్మట గర్భందాల్చే వారిపై మాత్రమే ఈపరీక్షలు జరుపుతారు.

తల్లిగర్భంనుండి తీసిన అమినియోటిక్ ద్రవంలోని కణాలలో ఉండే దారం వంటి క్రోమోసోములు అత్యంత శక్తివంతమైన మైక్రోస్కోపులో ఫోటో తీసి, పిండం సెక్సును కనుగొంటారు అని లండనులో శిక్షణ పొందిన శ్రీ కిరణ్, కుచేలియా చెప్పారు.

సాధారణ మానవ శరీరంలో సెక్సును నిర్ధారించే క్రోమోసోముల జంట తోపాటు మొత్తం 46 క్రోమోసోములు వుంటాయి. రెండు క్రోమోసోములు ఒకే విధంగా (X X) వుంటే, పిండం ఆడశిశువు అవుతుంది.. అవి రెండు భిన్నంగావుంటే (X X), పిండం మగ శిశువు అవుతుందని సైంటిస్టు చెప్పారు. శిశువు క్రోమోసోముల ప్రమాణం, స్వరూపం బట్టి శిశువులోని లోపాలు ముందుగా చెప్పగల్గుతారు.

రోజుకు లక్షరొట్టెలు తయారుచేసే ఫ్యాక్టరీ

కొచ్చిన్‌లో కొత్తవిభాగం ఏర్పాటు

కొచ్చిన్, జూన్ 3: ప్రభుత్వ రంగంలోని మాడరన్ బేకరీస్ సంస్థకు చెందిన కొచ్చిన్ ఫ్యాక్టరీలో రు. 25 లక్షల వ్యయంతో రోజుకు లక్ష రొట్టెలను, బన్నులు తయారుచేసే ఆధునిక ప్లాంటును నెలకొల్పనున్నట్లు ఈ సంస్థ డైరక్టర్ శ్రీ మాలిక్ మొహమ్మద్ ముషీర్ అహ్మది ఖాన్ నేడిక్కడ ఒక పత్రికా ప్రతినిధుల సమావేశంలో తెలియజేశారు.

ఈ కర్మాగారం నిర్మాణ కార్యక్రమాన్ని ఈ సంవత్సరం ప్రారంభిస్తారని వచ్చే సంవత్సరం చివరిలో రొట్టెల ఉత్పత్తి జరుగుతుందని ఆయన అన్నారు.

పుష్టికరమైన బిస్కట్లను తయారుచేయడానికి గాను త్రివేండ్రంలోను, ఉత్తరాదిలోని ఒక ప్రాంతంలోను రెండు బిస్కట్ ఫ్యాక్టరీలనుకూడా నెలకొల్పనున్నారని శ్రీఖాన్ విలేఖరులకు తెలిపారు.

చండీఘర్— రాంచి— కాశ్మీర్‌లలోని బ్రెడ్ యూనిట్లలోను, బొంబాయి, కలకత్తాలలో బన్ యూనిట్లలోను వచ్చే డిసెంబర్ నుండి ఉత్పత్తి ప్రారంభమవుతుందని, ఇండోర్, భువనేశ్వర్‌లలోని బ్రెడ్ యూనిట్లలో వచ్చే సంవత్సరం ఉత్పత్తి ప్రారంభమవుతుందని ఆయన చెప్పారు.

ఢిల్లీలోని బ్రెడ్ ఫ్యాక్టరీ ఈ సంవత్సరం ఆఖరునుండి ఉత్పత్తి రెట్టింపు చేయబడుతుందని కూడా ఆయన విలేఖరులకు తెలియజేశారు.

1972—73లో మాడరన్ బేకరీస్‌కు చెందిన తొమ్మిది యూనిట్లు నుండి రు. 65 నుండి రు. 70 లక్షల వరకు లాభం వచ్చినదని,ఆరు యూనిట్లలో పని చేసే ఉద్యోగులకు 20 శాతం బోనసు చెల్లించ బడుతుందని బెంగుళూరు, అహ్మదాబాద్ యూనిట్లు కూడా లాభాలు గడించాయని శ్రీఖాన్‌అన్నారు.

క్రూడ్‌ఆయిల్ ధర హెచ్చింపునకు నిర్ణయం

జెనీవా, జూన్ 3 : క్రూడ్ ఆయిల్ ధరను నిన్నటినుండి 11.9 శాతం హెచ్చించడానికై ప్రపంచంలో నూనె ఎగుమతి చేసే ప్రధాన దేశాలు పాశ్చాత్య దేశాలకు చెందిన నూనె కంపెనీలు నిన్న ఒక ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రకటించారు.

లేఖలు :

నర్సరావుపేటలో విద్యుచ్ఛక్తి వినియోగదార్ల ఇక్కట్లు

ఆర్యా, విద్యుచ్ఛక్తి లోటువల్ల ఏర్పడిన పరిస్థితులను అవకాశముగా తీసుకుని స్థానిక విద్యుచ్ఛక్తి సిబ్బంది సామాన్య మధ్య తరగతి కరెంటు వినియోగదారులను విపరీతముగా అవమానములకు, యిబ్బందులకు గురిచేస్తున్నారు. 4 గం. తర్వాత ఏ లైటు వెలుగుచున్నట్లు వ్యాపారస్థులపై ఆరోపించి ఫ్యూజులు లాగివేయుట, వారు అడిగినంత ముడుపు చెల్లిస్తే తిరిగి ఫ్యూజ్ పెట్టటం ఒక విధానముగా పెట్టుకున్నారు. కరెంటు ఏ వేళలో యిస్తారో, ఎప్పుడు ఆపుతారో, ఒకనిర్దుష్టమైన విధానమంటూ లేదు. ప్రతి అరగంటకు ఆపు చేస్తారు. తిరిగి 15 ని. వ్యవధిలో యివ్వటము, ఒక్కొక్కప్పుడు గంటల తరబడి రాకపోవటము జరుగటం పరిపాటి అయినది. పట్టణంలో కొన్ని భాగాలలో మాత్రం యీ విధానం కొనసాగుచున్నది. కరెంటు సరఫరా అవరోధం ఏర్పడినప్పుడు వినియోగదారులుచేసే కంప్లయింటును ఖాతరు చేయుటయనేది ఎప్పుడూ జరుగదు. పట్టణములో కరెంటుస్థంభాలపై నుండి మంటలు విరజిమ్ముచూ ప్రజలనుభయభ్రాంతుల చేయుటం, టాప్స్ పార్కులుతగలబడి అగ్ని జ్వాలలు లేవటం ఎప్పుడూ జరుగుతూనే యున్నవి. బియ్యం మిల్లులకు మాత్రం మిల్లు యజమానులకు విద్యుచ్ఛక్తి సిబ్బందికి గల సంబంధాల వల్ల ఏవో సేవలు ఏర్పడిన సందర్భములలో తప్ప లేదు నిరవధికముగా గం. 24 లు కరెంటు సరఫరా జరుగుచునే యుంటున్నది. కరెంటు వినియోగదారులయిన గృహస్తులు, హోటలు యజమానులు, విద్యుచ్ఛక్తి సిబ్బంది ప్రవర్తన వల్ల అనుభవించుచున్న కష్టాలు వర్ణనాతీతం. ఎక్కువ భాగం యిండ్లకు వచ్చి కరెంటు రీడింగు తీసుకొనుట అసలేలేదు. ప్రతినెల డోరు లాకు అని వ్రాసిచేసి మినిమం వసూలు చేస్తారు. ఏ 6 నెలలకో 10 నెలలకో ఒకసారి గత వాడకపు బిల్లు మొత్తం ఒక బిల్లుగా చేర్చటం యింతమొత్తాన్ని ఒక్కసారి కట్టలేక వినియోగదారులు అవస్థపడటము, అందువల్ల ఫ్యూజులు లాగటము, పెనాల్టీలు వసూలు చేయుటము, అలవాటు క్రింద మారిపోయినది. యీ విషయములు స్థానిక అధికారులకు ఎన్ని మార్లు విజ్ఞప్తి చేసినను ఫలితము లేనందువల్ల పై అధికారులు వెంటనే జోక్యము కలుగ జేసుకుని సక్రమమైన విచారణ జరిపితగిన చర్యలు తీసుకుని కరెంటు వినిమయ దారుల కష్టాలను తప్పించవలెనని విజ్ఞప్తి చేయుచున్నాము.

కొప్పురావూరి సత్యనారాయణ,
గంధయుక్త కార్యదర్శి,
నర్సరావుపేట తాలూకా విద్యుచ్ఛక్తి వినియోగ దారుల సంఘం, నర్సరావుపేట.

షాపుల గుమాస్తాలకు రక్షణ సౌకర్యాలు లేని చట్టం

ఆర్యా, ప్రస్తుతం అధికధరలవల్ల అతి స్వల్ప వేతనములతో కుటుంబపోషణ జరుగక దుకాణ గుమాస్తాలు చాలా దుర్భరజీవితమును గడుపుచున్నారు. ఈ మధ్య గవర్నమెంటు వారు గుమాస్తాల జీవిత సమస్యలను గుర్తించక కంటితుడుపు విధానముగా నిర్ణయించిన కనీస వేతనములనుకూడ ? యజమానులనుండి పొందక నిరుత్సాహముతో మానవ జీవితమును కోల్పోవుచున్నారు. భారతదేశములో అతిస్వల్ప వేతనములకు గురిఅయిన వారు యీ దుకాణ సిబ్బంది మాత్రమే. లోగా షాపు అండ్ ఎస్టాబ్లిష్‌మెంటు చట్టంలోని సెక్షను 40 (ఇ) ప్రకారము ఆరుమాసముల కాలపరిమితిపుండి గ్రాట్యూటీ లభించు సౌకర్యము యుండెను. అట్టిది యీమధ్య హైదరాబాదు హైకోర్టు తీర్పువల్ల అది భారతరాజ్యాంగములోని 14 వ ఆర్టికల్సును వ్యతిరేకించు నటువంటిదని దానిని కాలపరిమితి నిర్ణయించకుండా యున్నందున ఉన్న రక్షణకు ఉద్వాసన కలిగినది. మరియు యితర సంస్థలు, పరిశ్రమలు కంపినీలు కార్మికులకు యిచ్చేవిధానముగా దుకాణ సిబ్బందికి ప్రావిడెంటుఫండు చట్టం సౌకర్యముకూడ కలిగింట లేదు. గవర్నమెంటు ఉద్యోగులకు ఉన్న రక్షణ నిధులలో గుమాస్తాలకు ఏటువంటి రక్షణ నిధి సౌకర్యములులేని ఈ ఆంధ్రప్రదేశ్ షాపు అండ్ ఎస్టాబ్లిష్‌మెంటు చట్టాన్ని గవర్నమెంటువారు ఎందుకు నిర్ణయించినారో తెలియకున్నది. గవర్నమెంటుకూ— దుకాణ ములవ్యాపారములవల్లనే ఇన్‌కంటాక్సు, సేల్సుటాక్సుద్వారా ఆదాయమును కలిగించు చున్నటువంటి దుకాణ సిబ్బందికి ఎట్టిరక్షణలు కల్పించక పోవడము శోచనీయమైన విషయము. కనుక ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారు దుకాణ గుమాస్తాల దుర్భర జీవితమును దృష్టియందుంచుకొని కనీస వేతనముల చట్టమును సవరించి గ్రాట్యూటీ లోగా చట్టాన్ని అమలు చేయుంచవలయునని ఇతర రక్షణ నిధులను కలుగజేస్తూ చట్టాన్ని సవరించి దుర్భర జీవితములను గడుపుతున్న దుకాణ గుమాస్తాలకు మేలు చేయగలరని కోరుతున్నాము.

కొత్తపూరి సూర్యనారాయణ,
వరంగల్ జిల్లాలవర్తక గుమాస్తాల సంఘ కార్యవర్గసభ్యుడు.

ఆంధ్ర రచయితల, కవుల సర్వసమగ్ర నిఘంటువు

ఆర్యా, ఆంధ్ర రచయితల, కవుల సమాచారాన్ని తెలియచేసే సర్వసమగ్ర నిఘంటువు ఈనాటి వరకు తెలుగునాట తయారు చేయబడలేదు. నేను ఈ పనికి పూనుకుని ప్రణాళిక సిద్ధం చేసుకుని పని సాగిస్తున్నాను. నన్నయ కంటే ముందు నుంచి ప్రారంభించి నేటి వరకూ గల ప్రతి రచయితను ఈ నిఘంటువులో చేర్చడం జరుగుతుంది. ఇంతవరకు దాదాపు రెండువేల మంది వివరాలు లభించాయి.

రచయితలు, కవులు తమ జననం తేదీని, జీవిత విశేషాలను, రచనల వివరాలతో క్లుప్తంగా వ్రాసి ఈ దిగువ చిరునామాకు పంప ప్రార్థన.

చిరునామా: మాపేపల్లి సత్యనారాయణ, ఎం.ఏ. (లిట్), సంపాదకుడు, ఆంధ్ర రచయితల, కవుల సర్వసమగ్ర నిఘంటువు, నలిని ప్రచురణలు, విజయనగరం—1

మాపేపల్లి సత్యనారాయణ,
విజయనగరం.

విజయవాడ నుండి తిరుమలకు దేవస్థానం బస్సు

ఆర్యా, విజయవాడనుండి నేరుగా తిరుమలకు తిరుపతి దేవస్థానంవారు బస్సు సర్వీసును ఏర్పాటుచేసిన ప్రజలకు చాల అనుకూలముగా ఉండును. ప్రస్తుతము విజయవాడ నుండి తిరుపతికి వెళ్ళు దేవస్థానము బస్సును తిరుమలవరకు పయనించునట్లుగా దేవస్థానము వారు ఏర్పాటు చేసిన యాత్రికులకు ఎంతో సౌకర్యము కలుగచేసిన వా రగుదురు.

బస్సులోని ప్రయాణికుల సీట్ల సంఖ్యను కనీసము 50 మంది కూర్చునుటకు వీలుగా యుండునట్లు చేయగోరుతాను.

మాచవరం రాజకుమారి,
విజయవాడ.

పెదమద్దూరు లిఫ్టు ఇరిగేషన్ పథకం

జిల్లా కలెక్టరుచే శంకుస్థాపన

గుంటూరు, జూన్ 3: కృష్ణానదిపై రు. 2.70లక్షలఖర్చుతో నిర్మించనున్న పెదమద్దూరు లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి జిల్లా కలెక్టరు శ్రీ కె. జయభారతరెడ్డి నిన్న శంకుస్థాపనచేశారు. ప్రభుత్వం రు. 1.25లక్షలు మంజూరు చేసింది. మిగిలిన ఖర్చు రైతులు భరిస్తారు.

పెదమద్దూరు, అమరావతి, వైకుంఠపురం గ్రామాలలోని వెయ్యి ఎకరాలకు ఈ పథకం ద్వారా నీరు సరఫరా అవుతుంది.

జనాభా వ్యవహారాల అంతర్జాతీయ కమిటీ సమావేశాలు

4 న హైదరాబాద్‌లో ప్రారంభం

హైదరాబాద్ జూన్ 3 : జాతీయ జనాభా వ్యవహారాల అంతర్జాతీయ కమిటీ రెండవ సమావేశం జూన్ 4 నుండి 6 వరకు తేదీ వరకు యిక్కడ జరుగుతాయి. ఈ కమిటీ తొలి సమావేశంగత మార్చినెలలో కైరోలో జరిగింది.

ఈజిప్టు, ఇండోనేషియా అమెరికా ఇరాక్ వంటి దేశాలనుండి సుమారు 8 మంది ప్రతినిధులు యీ సమావేశానికి హాజరవుతారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను విజయవంతంగా అమలు పర్చడానికి సమగ్ర పథకాన్ని రూపొందించడానికి యీ కమిటీ ఏర్పాటయింది.

శ్రీప్రమాదీచ నామ సం॥ర జ్యేష్ఠ శు॥ చవితి

1973 జూన్ 4 సోమవారం

చవితి రా. 12-32
పున సా. 4-08
శేషవర్జ్యం: 6-28 ఉ
వర్జ్యం: రా. 11-41ము 1-11వరకు

దేశస్వాతంత్ర్యానికి ముప్పు తెచ్చే శక్తుల అణచివేత

రాజకీయహత్యలను ప్రభుత్వం సహించబోదని బాంగ్లాదేశ్ పార్లమెంట్‌లో షేక్ ముజిబ్ హెచ్చరిక

ఢాకా, జూన్ 3: బాంగ్లాదేశ్ స్వాతంత్ర్యానికి ముప్పు కలిగించడానికి విదేశీయుల సహాయంతో కుట్ర పన్నుతున్న శక్తులను ప్రభుత్వం ప్రజలసహకారంతో అణచివేయగలదని బాంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రెహమాన్ నేడిక్కడ జాతీయ పరిషత్ (పార్లమెంటు) లో హెచ్చరించారు.

సంగ్లాదేశ్ బడ్జెట్ సమావేశాలు నేడు ప్రారంభమైనవి. షేక్ ముజిబ్ ఈ సమావేశంలో ప్రసంగిస్తూ గత బుధవారంనాడు ఫరీద్‌పూర్ జిల్లాలోని గ్రామంలో కొందరు దుండగులచే సంగ్లాదేశ్ సభ్యుడు శ్రీ నూరుల్‌హక్ హతించబడడాన్ని దృష్టిలో వుంచుకొని పై విధంగా హెచ్చరించారు.

దేశంలో అక్కడక్కడ రహస్య హత్యలు జరుగుతున్నాయని షేక్ ముజిబ్ అంటూ, ఈ హత్యల ద్వారా తమ ప్రయోజనాలు సిద్ధింపగలవని దుండగులు భావిస్తే వారు అజ్ఞానంలో మగ్గుతున్నారనకతప్పదని, ఈ హత్యలకు బాధ్యులైన వారిని హెచ్చరించారు.

దేశంకోసం, ప్రజలకోసం అవామీలీగ్ కార్యకర్తలు, నాయకులు పడిన బాధలు చేసిన త్యాగాలు గురించి ఆయన ప్రస్తావించి "ఈ రకం హత్యాకాండకు తల ఒగ్గేదిలేదు. మేము మృత్యువునెదుర్కొనడానికైనా సిద్ధమేగాని, దేశ స్వాతంత్ర్యానికి భంగం వాటిల్లితే మాత్రం సహించబోము" అని ఉద్ఘాటించారు.

17 నెలలలో 2 వేలహత్యలు

ఢాకా, జూన్ 3: బాంగ్లాదేశ్ విమోచనానంతరం గత 17 నెలలలో దేశంలో 2 వేలకు పైగా రాజకీయ హత్యలు జరిగినట్లు నాలుగు పెద్ద రాజకీయ పార్టీలద్వారా తెలిసింది.

అయితే అధికారంలోని అవామీలీగ్ ఎక్కువ మందిని 1,500 మందిని కోల్పోయింది.

అవామీలీగ్‌కు చెందిన కార్యకర్తలు, నాయకులు దుండగుల దాడులకు గురిఅయ్యారు. మౌలానా భషానీ నాయకత్వంలోని నేషనల్ అవామీ పార్టీకి చెందిన పదిమంది కార్యకర్తలు కూడా ఈ దాడులకు గురిఅయ్యారు. శ్రీ ముజఫర్ అహమ్మద్ నాయకత్వంలోని అవామీ పార్టీలో కనీసం 25—30 మంది పార్టీ కార్యకర్తలు హతింపబడ్డారు. మిగతా పార్టీల నష్టాలు తెలియలేదు.

వై.ఎం.సి.ఎ. జాతీయమండలి ఉపాధ్యక్షునిగా శ్రీ డి.ఎ.షా

హైదరాబాద్, జూన్ 3: హైదరాబాద్, సికింద్రాబాద్ వై. ఎం. సి. ఎ. అధ్యక్షుడు శ్రీ డి. ఎ. షా భారతదేశంలో వై. ఎం. సి. ఎ. జాతీయ మండలి ఉపాధ్యక్షునిగా ఎన్నికైనారు. జాతీయ మండలి జాతీయ పెర్సనల్ కమిటీ చైర్మన్‌గా కూడా ఆయన నియమింప బడ్డారు.

శ్రీలంక తమిళ ప్రాంతాలలో ఇప్పటికీ కల్లోల పరిస్థితి

కొలంబో, జూన్ 3: శ్రీ లంకకు ఉత్తర తీరం సమీపంలోవున్న చిన్నదీవికెట్సిలో ఒక నాటుపడవ నుంచి 4800 డిటోనేటర్లను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు.

ఉత్తరమండలం పోలీసు డి. ఐ.జి.,ఐ.జి. వ్యాన్ డిస్ట్రిక్ట్ నిన్న ఈసంఘటన జరిగిన వెంటనే విమానంలో జాఫ్నాకు పయలుదేరి వెళ్ళారు.

తమిళప్రజలు అధికంగా నివసించే జిల్లాలలో జాఫ్నా ముఖ్యమైనది.

ఆ రాష్ట్రంలో ప్రజలున్న దుష్ప్రవర్తనను, ఈ డిటోనేటర్లకు ఏమైనా సంబంధమున్నదీ లేనిదీ వెల్లడించలేదు.

వాతావరణాన్ని ముందుగా తెలియజేసే మండూక విన్యాసాలు

అహోప్రపంచం

వాతావరణంలో సంభవించబోయే మార్పుల్ని కప్ప ముందుగానే పసిగట్టగలదన్న విషయం మీకు తెలుసా వాతావరణంలో అతి స్వల్ప మార్పుల్ని కూడా పసిగట్టగల అతి సున్నితమైన అవయవాలు కప్పలో వున్నాయి. ఆ విషయాన్ని స్వయంగా మనం గమనించవచ్చు కూడా. ఒక గాజు సీసాలో సగం వరకూ నీళ్లు పోసి ఒక చిన్న చెక్క నిచ్చెన సీసాలో ఏటవాలుగా పెట్టండి. తరువాత ఓ కప్పని పట్టుకొని ఆ సీసాలో వేయండి. ఆ సీసా మూతని గాజు గుడ్డతో కట్టండి. అసలు ప్రయోగం యిప్పటి నుంచే.ఒక వేళ ఆ కప్ప నిచ్చెన మీదకు ఎగ్రబాకితే వాతావరణం సరిగా వుండదని అర్థం. నిచ్చెన మీద నుంచి కిందకి దూకితే వాతావరణంలో మార్పు రాబోతున్న దన్న మాట. అలాకాక నీటి ఉపరితలం మీద తేలియాడితే వాతావరణం పొడిగానూ, వెచ్చగానూ వుంటుందన్న మాట. వాతావరణం పొడిగా వుంటే కప్ప చర్మం త్వరగా కళ్ళబారిపోతుంది. అందుచేతనే వాతావరణం పొడిగా వుండేటట్లుగా వుంటే కప్ప నీళ్లలోనే వుండిపోతుంది.

అపూర్వ వార్తాహరుడు

సోవియట్ యూనియన్‌లో ఓ సబ్‌మెరీన్ లేబరేటరీ బృందం సముద్ర గర్భంలో పరిశోధనలు జరుపుతూఉందిట. ఈ బృందంలో 20 మంది వున్నారు. వీరితోబాటు ఓ డాల్ఫిన్ కూడా వున్నది. ఎంతో శిక్షణ యివ్వబడిన ఈ డాల్ఫిన్ సముద్రం మీద పడవలో వున్న వారికి, సముద్ర గర్భంలో జలాంతర్గామిలో వున్న వీరికి మధ్య వార్తాహరుడిలా పని చేస్తోందట. 60 మీటర్ల పైనలోతు వున్న సముద్రంలో అట్టడుగుకు వెళ్ళడానికి డాల్ఫిన్‌కు ఒక నిమిషం పట్టిందట. పడవలో వున్న వారు జలాంతర్గామిలో వున్న వారికి

చిల్లరబెడదకు కొత్తచిట్కా

ఇటలీలో ఈ మధ్య చిల్లర నాణాల కొరత కొంత ఏర్పడింది. ఇది అన్ని చోట్లావున్నదే. ఇది చూసిన ఓ ప్రచురణ కర్తకు బ్రహ్మాండమైన ఆలోచన తట్టింది. సర్వసాధారణంగా వార్తాపత్రిక ఖరీదు 90 లైర్లు ఉంటుంది. అంతా 100 లైర్ల నోటు యిస్తారు. పత్రికలు అమ్మే కుర్రవాళ్ల దగ్గర 100లైర్ల నోటుకు చిల్లరవుండదు. అందుచేత ఈ ప్రచురణకర్త ఏంచేశాడంటే వో 4 పేజీల అనుబంధం ఒకటి ప్రచురించి దానికి 'న్యూస్ స్టాండ్ ఛేంజ్' అని పేరు పెట్టాడు. దీని ఖరీదు 10 లైర్లు. ఈ నాలుగు పేజీల అనుబంధంలో జోకులు, కార్టూన్లు, జాతకాలు, వ్యక్తిగత ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఇంకా ఎన్నో వుంటాయి. పేపరు కుర్రవాళ్లు పదిలైర్లకు బదులు 'న్యూస్ స్టాండ్ ఛేంజ్' ఇస్తున్నారట. ఈ పత్రిక సర్క్యులేషన్ అప్పుడే 1,50,000 ప్రతులకు పెరిగిపోయింది.

ఫోర్జరీ పెద్దమనిషి

మాంట్రియల్ (కెనడా)లోని ఒకకోర్టులో ఈ మధ్య దొంగ ఫోర్జరీలు చేసే ఒక వ్యక్తి కేసు విచారణకు వచ్చింది. అప్పుడు జడ్జి అడిగారట "ఏమయ్యా! ఎన్ని ఫోర్జరీలు చేశావ్?" అని. దానికి "అయ్యా! సమాజంలో తిరిగి పెద్ద మనిషిగా చెలామణీ కావడానికి తగినన్ని అని సమాధానం ఇచ్చాడట ఆ ముద్దాయి.

ఆడ తాగుబోతులు

బ్రిటన్‌లో త్రాగే ఆడవారి సంఖ్య అంతకంతకూ పెరిగిపోతూఉందని ఏ. పి. న్యూస్ రిపోర్టులుతెలియ జేస్తున్నాయి. కొన్ని సంవత్సరాల క్రితం ప్రతి తొమ్మిది మంది తాగుబోతుల్లో ఒక స్త్రీ వుండేవిట. ప్రస్తుతం వీరి సంఖ్య రెట్టింపుకి పెరిగిందట.

అధ్వాన్నమైన ఆరోగ్య వ్యవస్థ

టెక్సాస్‌కు చెందిన సామ్‌హ్యూస్టన్ జాన్సన్ అనే ఆసామికి 1957లో ప్రమాదవశాత్తూ కాలు విరిగింది. ఈయనకు ఆసుపత్రిలో చికిత్స చాలా దీర్ఘకాలం పాటు జరిగిందట. దానితో బిల్లు చాలా ఎక్కువైంది. అంతపెద్ద బిల్లు చెల్లించుకోలేక తాను దివాళా తీసినట్లు ప్రకటించాడట. ఈయన ఎవరో సాధారణ వ్యక్తి అయితే పెద్దగా ఎవరూ పట్టించుకోకపోయేవారే. ఈయన స్వయాన అమెరికా మాజీ అధ్యక్షుడు లిండన్ జాన్సన్ తమ్ముడు. దేశంలో పౌర ఆరోగ్య వ్యవస్థ ఎంత అధ్వాన్నంగా వుందో తన కేసు ఉదాహరణ అని పేర్కొన్నారు.

గూఢచారి కారిగిన్ — విలియమ్సన్, ఆర్చి గుడ్విన్



మద్రాసుకు మృతదేహాల గొనిరాక

మద్రాసు, జూన్ 3: గురువారం రాత్రి ఢిల్లీ వద్ద జరిగిన విమాన ప్రమాదంలో మరణించిన వారిలో ముగ్గురి శవాలను నిన్న మధ్యాహ్నం మామూలు బోయింగ్ సర్వీసు విమానంలో ఇక్కడకు తీసుకువచ్చారు.

ఈ మృతులలో ఒకటి డాక్టర్ సి. డబ్ల్యు. వాకో, మరొకటి శ్రీమతి దేశ్ గోస్ దాన్ వి. మహాదేవం ఎం.ఐ.సి. విన్ లిండా మారొన్‌చి.

ఈ శవాలను ఇక్కడకు తెచ్చినపుడు వాటి తాలూకు బంధువులు ఆనేకమంది విమానాశ్రయానికి వచ్చారు.

డాక్టర్ వాకో భౌతికకాయంకోసం వచ్చిన వారిలో మద్రాసు బిషప్ డాక్టర్ లెస్లీ న్యూబి గిన్ కూడా వున్నారు.

ఈ శవాలపై మద్రాసులోని ఇండియన్ ఎయిర్‌లైన్స్ కమర్షియల్ మేనేజర్ శ్రీ వి. ఆర్. చక్రవర్తి పుష్పగుచ్ఛాలుంచారు.

ఇన్సూరెన్సు కౌంటర్ వద్ద రద్దీ

ఇదిలావుండగా ఢిల్లీ వద్ద విమాన ప్రమాదం జరగడంతో ఇక్కడి మీనంబాకం విమానాశ్రయంలోని ఇన్సూరెన్స్ కౌంటర్‌వద్ద నిన్న మొన్న రద్దీ ఎక్కువై, దాదాపు లొక్కిస లాట పరిస్థితి ఏర్పడింది.

గురువారం బోయింగ్ విమాన ప్రమాదానికి గురిఅయిన ప్రయాణీకు లెవరికీ ఇన్సూరెన్స్ లేదు. అయితే ఆ రోజునకొందరికి ఇన్సూరెన్స్ పాలసీలు అమ్మినట్లు కౌంటర్‌లో ఉద్యోగి తెలిపారు.

విమానాశ్రయాలవద్ద భద్రతా చర్యలు

పరిశీలనకు ఉన్నతాధికారసంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 3: నాలుగు అంతర్జాతీయ విమానాశ్రయాలవద్ద విమానాలు దిగడానికి ప్రస్తుతం ఉన్న ఏర్పాట్లను వెంటనే పునఃపరిశీలించడానికి, విమాన ప్రయాణాలను సురక్షితం చేయడానికి ఒక ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటుచేశారు.

పౌరవిమానయానశాఖ కార్యదర్శి దీనికి అధ్యక్షుడుగా ఉంటారు.

విమానాలు సురక్షితంగా దిగడానికి ప్రస్తుతంఉన్న ఏర్పాట్లను ఇంకా పటిష్ఠం చేయడానికి, విమానాశ్రయాలలో భద్రతకు ఇంకా గట్టిచర్యలు తీసుకోవడానికి ఈ సంఘం స్పష్టమైన సిఫార్సులు చేస్తుంది.

పౌరవిమానయాన శాఖ మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ నిన్న జెనీవా నుంచి తిరిగిరాగానే ఆశాఖకు సంబంధించిన ఉన్నతాధికారుల సమావేశం ఏర్పాటుచేశారు. ఉన్నతస్థాయి సంఘాన్ని నియమించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

గురువారంరాత్రి ఢిల్లీవద్ద జరిగిన బోయింగ్ విమాన ప్రమాదాన్ని గురించి ఈ సమావేశం చర్చించింది. పైలట్లకు శిక్షణ, లైసెన్సింగ్ పద్ధతులను పునః సమీక్షించాలని కూడా సమావేశం నిర్ణయించింది.

ఈ కమిటీ జూలై 1 నాటికి తన నివేదిక సమర్పిస్తుంది. బోయింగ్ విమాన ప్రమాదానికి గల కారణాలనుగురించి న్యాయవిచారణ జరపడానికి ఉత్తర్వుచేశారు కనుక ఆ న్యాయ విచారణ ఫలితాలుకూడా అప్పటికి ప్రభుత్వానికి అందగలవు.

విమాన ప్రయాణాల భద్రతకు సౌకర్యాలు మెరుగుపరచడానికి పటిష్ఠంచేయడానికి అవసరమైన సదంతా తామ చేస్తామని మొదట తక్షణం తన సీనియర్ అధికారులతో సంప్రతింపులు జరుపుతానని డాక్టర్ కరణ్‌సింగ్ నిన్న ఉదయం ఇక్కడికి తిరిగిరాగానే విలేఖరులతో మాట్లాడుతూ తెలియజేశారు.

ఇప్పుడు నియమించిన ఉన్నతాధికార సంఘంలో ఇంకా అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు అథారిటీ అధ్యక్షుడు శ్రీ బి. ఇద్రానీ పౌర విమానయాన శాఖ డైరెక్టర్ శ్రీ ఎస్. రామామృతం, ఇండియన్ ఎయిర్‌లైన్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఏ. ఎ. హుస్సేన్, ఎయిర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. కె. ఉన్ని, అబ్జర్వేటరీల డైరెక్టర్ జనరల్ డాక్టర్ పి. కోటేశ్వరరావు సభ్యులుగా ఉంటారు. శ్రీ పి. కె. రామచంద్రన్ కార్యదర్శిగా పని చేస్తారు.

శ్రీమతి జయలక్ష్మి పరిస్థితి మెరుగు

న్యూఢిల్లీ, జూన్ 3: గురువారం రాత్రి జరిగిన విమాన ప్రమాదంలో గాయపడిన పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి వి.జయలక్ష్మి యిక్కడ ఆస్పత్రిలో కోలుకుంటున్నారు.

కమ్యూనిస్టు ఎం.పి. శ్రీ బాలదండాయుధం భౌతిక కాయాన్ని యింతవరకు గుర్తించడం జరగలేదని ఇండియన్ ఎయిర్‌లైన్స్ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

హైదరాబాదులో పోలీసు దాడులు: 112 మంది అరెస్టు

హైదరాబాద్, జూన్ 3: హైదరాబాద్ సిటీ పోలీస్ మొన్న రాత్రి యిక్కడ వివిధ ప్రాంతాలలో ఆకస్మిక దాడులు జరిపి అశ్లీలంగాను అసభ్యంగాను ప్రవర్తించిన కొందరిని అరెస్టు చేశారు.

ఒకే రాత్రి యింత పెద్ద ఎత్తున దాడులు చేయడం ఈ నగరంలో ఇదే ప్రథమం.

గోరి గుడాలోని ఆంధ్రా క్లబ్‌పై దాడి చేసి 37 మందిని జయంతి రిక్రియేషన్ హోస్టెల్ లో 25 మందిని అరెస్టు చేశారు.

ఈ రెండు చోట్ల రు. 4 416 లు దొరికాయి.

అబిడ్ సర్కిల్ మహబూబ్‌కి మెహంకిపద్ద 50 మంది వ్యభిచారిణులను కూడా అరెస్టు చేశారు.

పబ్లిక్ వర్క్సు శాఖకు డిజైన్ల సంస్థ ఏర్పాటు

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు గవర్నర్ సలహాదారు శ్రీ శరీన్ ప్రకటన

హైదరాబాద్, జూన్ 3: పబ్లిక్ వర్క్సు శాఖ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో నైపుణ్యాన్ని పెంపొందింపచేయడానికి దోహదం చేసేనిమిత్తం ఒక సెంట్రల్ డిజైన్స్ సంస్థను నెలకొల్పడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించినట్లు కేంద్ర జల, విద్యుచ్ఛక్తి కమిషన్ వంటి సంస్థలతో సంప్రతింపులు జరపవలసిన అవసరాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ఈ డిజైన్స్ సంస్థను ఏర్పాటుచేస్తున్నట్లు గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్ నిన్న విలేఖరుల సమావేశంలో వెల్లడించారు.

ఏ అభివృద్ధి కార్యకలాపాలలోనైనా ద్యానులు, డిజైన్లు, పరిశోధనలు కీలకపాత్ర వహించగలవని, ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో ఇవి మరీ అవసరంఅని శ్రీ శరీన్ అన్నారు. కొన్ని క్లిష్టమైన కేసులలోను, ప్రత్యామ్నాయ అభిప్రాయం అభిలషణీయం అయినప్పుడు నిపుణుల సంస్థలను సంప్రతించడం తప్పనిసరి అవుతుందని ఆయన అంగీకరించారు.

ఆనకట్టలు, పెద్ద ప్రాజెక్టులు నాగార్జునసాగర్, పోచంపాడువంటి ముఖ్యమయిన ప్రాజెక్టుల కాలువలలో ముఖ్యమైన నిర్మాణాల డిజైన్లకు ఈ కేంద్ర సంస్థ పరిశీలిస్తుంది.

మీడియం ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ అజమాయిషీలో ఈ కేంద్ర డిజైన్ల సంస్థ పని చేస్తుంది. ఈ పదవిని మీడియం ఇరిగేషన్, డిజైన్స్ చీఫ్ ఇంజనీర్‌గా మార్చారు. అదనంగా చీఫ్ ఇంజనీర్‌పదవిని సృష్టించడం లేదు అని శ్రీ శరీన్ చెప్పారు.

నమ్మకమైన ట్రాన్సిస్టరు

రు. 113

టెలిరాడ్ ఆర్‌టి 212

అది మీకు స్టీరోఫోనిక్ సౌండు, మల్టిఫోనిక్ ఫైడిలిటీ, అమ్ని డైరెక్షనల్ మ్యూజిక్ 60 వాట్లుల మ్యూజిక్ పవరు, క్వాడ్రాఫోనిక్ సౌండు యివ్వడు మరియు దానిలో ఎలిప్టికల్ స్పీకర్లు, 2 ఊఫర్స్ మరియు ఒక ట్వీటర్ లేవు కాని...!!

ఒక మంచి 1½ బ్యాండ్ల ట్రాన్సిస్టరు యివ్వగలిగేవి ప్రతిది యిస్తుంది!... పూర్తి మీడియమ్ వేవ్ మరియు సులభముగా ట్యూన్ చేసుకొనుటకు ఎక్కువ స్పేసును ఇచ్చే షార్ట్ వేవ్ 25 మీటర్ బ్యాండు పూర్తిగా స్ప్రెడ్ చేయబడినది, 3 పెద్ద బాటరీల మీద మాత్రమే పనిచేస్తుంది.

*ఎక్సైజు డ్యూటీ రు. 12 అదనము, స్థానిక పన్నులు అదనము.

TELEVISION RADIO

1వ. రకపు రేడియోలు 2వ. రకపు ధరలలో

తమిళనాడు, కేరళ మరియు ఆంధ్రప్రదేశ్‌లకు డిస్ట్రిబ్యూటర్లు:
అపోసియేటెడ్ మార్కెటింగ్ ఏజన్సీస్
మద్రాసు—2. భారత్ బిల్డింగ్, 2/18, అన్నారోడ్డు.
కొచ్చిన్—16. యం. జి. రోడ్, ఎర్నాకుళం.
హైదరాబాద్—1. 5—9—201/2, చిరాగ్ అలీ లేన్.

రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి రు. 1.2 కోట్లతో పథకం

స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యక్రమాలపై శ్రీ ఎం. ఆర్. కృష్ణ వివరణ

హైదరాబాద్, జూన్ 3: రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికిగాను రు. 1.2 కోట్లతో అయిదు సంవత్సరాల పథకం ఒకదానిని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్సు కౌన్సిల్ రూపొందించినట్లు కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. కృష్ణ నిన్న ఇక్కడ విలేఖరులకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో స్టేడియంలు, ఈత కొలనులు నిర్మించడం, క్రీడాస్థలాలు సేకరించడం, ప్రాంతీయ కోచింగ్ శిబిరాలు నిర్వహించడం మున్నగునవి చేరి ఉంటాయని ఆయన అన్నారు. వార్షిక ప్రణాళిక శేషించిన 9 నెలల కాలంలో క్రీడల అభివృద్ధికి రు 25 లక్షలు వెచ్చించ దలచినట్లు ఆయన చెప్పారు. క్రీడలలో మనకు ప్రతిభకు కొరతలేదని, అయితే తగు ప్రోత్సాహం ఇవ్వవలసి ఉన్నదని శ్రీ కృష్ణ అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రు. 7 లక్షలు సరిపోవని,అందుచేత గ్రామీణ ప్రాంతాలలోను, గిరిజన ప్రాంతాలలోను క్రీడల అభివృద్ధికిగాను కౌన్సిల్ సుమారు రు. 20 లక్షలు సమకూర్చు కొనవలసి ఉన్నదని ఆయన వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలలో ఒక ఈతకొలను నిర్మించ దలచినట్లు కూడా ఆయన వెల్లడించారు.

రాష్ట్రంలో ప్రతిభగల వారిని ప్రోత్సహించడం ఇప్పటికే ప్రారంభింపబడని 14 సంవత్సరాలలోపుగల 6గురు బాలురను ఎన్నిక చేసి క్రీడల జాతీయసంస్థలో శిక్షణ పొందడానికిగాను ఢిల్లీ పంపామని, వీరు శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలకు చెందిన వారని శ్రీ శ్రీకృష్ణ తెలియజేశారు.

జిల్లాలలో శిక్షణ అవసరాలు తీర్చడానికిగాను సంచార శిక్షణ కేంద్రాలు ప్రవేశపెట్ట దలచినట్లుకూడా ఆయన చెప్పారు. ప్రతి శిక్షణకేంద్రం వాల్గ్నెల్లల వ్యవహారాలు చూస్తుందని అన్నారు.

జంటనగరాలలో బహుళంగా అవకాశాలు, సౌకర్యాలు ఉండడం దృష్ట్యా క్రీడల రెండవ జాతీయసంస్థను హైదరాబాద్‌లో నెలకొల్పవలసినదిగా కౌన్సిల్ భారత ప్రభుత్వాన్ని అర్థించినదని శ్రీకృష్ణ చెప్పారు.

రోడ్లు, భవనాల శాఖ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శుల రాజీనామా

విజయవాడ, జూన్ 3: ఆంధ్రప్రదేశ్ రోడ్లు, భవనాల ఉద్యోగుల యూనియన్ టి అండ్ ఎం డివిజన్ బ్రాంచికి అధ్యక్ష, కార్యదర్శులుగా నున్న శ్రీ వి.వి.సుబ్బరాజు, శ్రీ కె. గోపాలకృష్ణమూర్తి ఆ పదవులకు రాజీనామా యిచ్చారు. బయట వ్యక్తుల స్థానే ఉద్యోగులకు ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలలో ప్రాధాన్యమివ్వాలని ప్రదేశ్ యూనియన్ విర్ణయం గైకొన్నమీదట పై నాయకులు ఈ చర్య తీసుకున్నారు.

కనుపించుటలేదు

అన్నమరెడ్డి రాజారావు ది 12.5.73 తేదీనుంచి యిల్లు విడిచి వెళ్ళి యిప్పటికి రానందున మా భార్య, పిల్లలు చాలాదుఃఖముతోబాధపడుచున్నారు. నీవు ఎక్కడవున్నది తెలుపుతూ వెంటనే యింటికి రావలెను.

కనిపించిన వారు మాకు తెలియపర్చిన లేక వప్పగించిన తగిన బహుమతి యివ్వబడును.

కొత్తపల్లి శ్రీరాములు, విడదవోలు.

HIGH FASHION BEGINS WITH T.I.T. 'terene' blended suiting & shirting

రండి, టి. ఐ. టి 'టెరీన్' సూటింగులో స్టయిలుగా ఉండండి.

టెక్నలాజికల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్స్‌టైల్స్, బిర్లా కాలనీ, భివాని.

ఏజెంటు: మెస్సర్స్. ప్రదీప్ ఏజన్సీస్, 21—2—13, పతేర్‌గట్టి, హైదరాబాద్.

డీలర్సు: మెస్సర్స్. రాధీ టెక్స్‌టైల్స్, 21—2—13, పతేర్‌గట్టి హైదరాబాద్.
మెస్సర్స్. ఏ. వి. నాగభూషణం, టొబాకో బజార్, సికింద్రాబాద్—2.
మెస్సర్స్. రాందయాల్ సోగీరాం, టొబాకోబజార్, సికింద్రాబాద్—2.
మెస్సర్స్. ఎస్. ఆర్. సింధ్వీ, మెస్సర్స్ ఏ. వినోద్‌కుమార్, హైదరాబాద్.

శ్రీశైలం ప్రాజెక్టు త్వరితగతి పూర్తి చేయడానికి చర్యలు

హైదరాబాద్, జూన్ 3: రాష్ట్రంలో తాండవ, శ్రీశైలం వంటి ప్రాజెక్టు పనులు ఆర్థిక సహాయాల కొరత వలన మందకొడిగా సాగుతున్నాయని, శ్రీశైలం జలవిద్యుత్ కేంద్రాన్ని శీఘ్రగతిలో ప్రారంభించడానికి, శ్రీశైలం ప్రాజెక్టును రెండేండ్లలో అమలు జరపడానికి రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తున్నదని గవర్నరు సలహాదారు శ్రీ శరీన్ నిన్నిక్కడ పత్రికాగోష్ఠిలో ప్రకటించారు.

తాండవప్రాజెక్టు పనికూడా ఆర్థిక దుస్థితి వల్ల నత్తనడకన నడుస్తున్నదని, అయితే 1974 జూన్ నాటికి దిగువసీలేరులో మొదటి యూనిట్ పని పూర్తి అవుతుందని డిశంబరు నాటికి రెండవయూనిట్ పూర్తి అవుతుందని, ఆయన వివరించారు.

ప్రభుత్వ సహాయంతో నడుస్తున్న హాస్టళ్ల దుస్థితిని తొలగించడానికి వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని,ఆయన వివరించారు.

హాస్టల్స్ ద్వారా లాభార్జనలు జరిపే యాజమాన్యాలను ప్రాసిక్యూట్ చేయడం జరుగుతుందని శ్రీ శరీన్ వివరించారు.

కేంద్రఉద్యోగులకుమాదిరిగా ఇంటిఅద్దెఅలవెన్సు లెక్కింపు

కేంద్ర ఉద్యోగులకు యింటిఅద్దె లెక్కింపు విషయంలో అవలంబిస్తున్న పద్ధతినే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా వర్తింపజేస్తారని, యూనడుపాయం రు.500లు వరకు వేతనం తీసుకొంటున్నవారికి, ఇంటి అద్దె అలవెన్సువంటి సదుపాయాలు లభించని అన్ని రకాల ఉద్యోగులకు వర్తిస్తుందని, శ్రీ శరీన్ ప్రకటించారు.

ఇందుకై సాలీనా రు. 25 లక్షలను అదనంగా వెచ్చించవలసి వుంటుంది.

ప్రస్తుతం కరువుభత్యంలో కొంత భాగం ప్రాతిపదికగా ఇంటి అద్దె అలవెన్సును లెక్కిస్తున్నారు. రు. 90 లు వేతనంగల ఉద్యోగికి మొత్తం కరువుభత్యంలో రు. 35 లు ప్రాతిపదికగా ఇంటి అద్దె అలవెన్సును లెక్కిస్తున్నారు. ఇదే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగికైతే రు. 47 లు ప్రాతిపదికగా తీసుకొంటుంది.

క్రింది తరగతి ఉద్యోగులకు కొంత మేలు చేకూర్చే నిమిత్తం అది అధికవ్యయానికి సహించి రాష్ట్ర ప్రభుత్వం యీ పథకాన్ని చేపట్టింది అని శ్రీ శరీన్ వివరించారు.

సూర్యాపేట కల్తీ మద్యం దుస్సంఘటనతో సంబంధంగలదన్న ఆరోపణపై సుమారు 13 మందిని యింతవరకు అరెస్టు చేశారని ఆయన అన్నారు.

రాష్ట్ర లఘు పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ వ్యవహారాలపై వచ్చిన ఆరోపణలను గురించి ప్రభుత్వంపరిశీలిస్తున్నదని, రాష్ట్ర గవర్నరుసలహాదారు శ్రీ వి. కె. రావు తెలిపారు.

శ్రీ శరీన్ ఢిల్లీ పయనం

హైదరాబాద్, జూన్ 3: రాష్ట్ర గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్ నిన్న సాయంత్రం ఇక్కడనుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్ళారు.

ఆయన జూన్ 5న ఇక్కడికి తిరిగివస్తారు.

కేంద్రంనుంచి 350 టన్నుల పాలపొడి

హైదరాబాద్, జూన్ 3: రాష్ట్రంలోని పాల ప్రాజెక్టుకు 350టన్నుల పాలపొడి సరఫరా చేయడానికి భారత ప్రభుత్వం అంగీకరించింది.

మామూలుగా పాలకొరత సంభవించే జూన్, జూలై, ఆగస్టు నెలలో అవసరాలు తీర్చడానికిగాను ఈ పాలపొడి సద్వినియోగం చేయదలచినట్లు ఈ పాలపొడి సద్వినియోగంచేస్తున్నారు.

స్వర్గీయ సంజీవయ్యతల్లి మృతికి ప్రధాని సంతాపం

హైదరాబాద్, జూన్ 3: కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్గీయ దామోదరం సంజీవయ్య తల్లి శ్రీమతి సుంకులమ్మమరణానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విచారం వ్యక్తం చేశారు.

95 ఏండ్ల వృద్ధురాలైన శ్రీమతి సుంకులమ్మ కొద్దిఅస్వస్థతపిమ్మట మే 31వ తేదీన స్వగ్రామమైన కర్నూలు జిల్లాలోని పెదపాడులో మరణించారు.

ప్రధాని శ్రీమతి గాంధి నిన్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఉన్నతాధికార సంఘ సభ్యుడు శ్రీ ఎ. చక్రపాణికి ఒక సందేశం పంపుతూ శ్రీమతి సుంకులమ్మ కుటుంబానికి తమవిచారం వ్యక్తం చేయవలసినదిగా కోరారు.



కార్పొరేషన్ బ్యాంకువారి కొత్త సేవింగ్సు బ్యాంకు నిబంధనలు చిన్న ఖాతాదారులకు సహాయపడతాయి

ఇన్నేళ్ళపాటు ప్రతినెలా ఆరవ తేదీ నివరిరోజు మధ్యా విల్వవున్న కనీస మొత్తాలకు మాత్రమే వడ్డీ చెల్లింపబడుతుండేది. దినభత్యం, నెలజీతాలు పొందే ఉద్యోగస్తుల, చిన్న ఖాతాదారులు ఎక్కువ వడ్డీ సంపాదించేందుకు వీలుగా, కార్పొరేషన్ బ్యాంకు ఈ నిబంధనలను సులభతరం చేసింది. ఇప్పుడు ప్రతినెలా పదిహేనవ తేదీ నివరి రోజుల మధ్య ఉన్న కనీసపు నెలసరి నిల్వలకు వడ్డీ చెల్లించడమవుతుంది.

ESTD. 1906

—సహవాసమే సంప్రదాయం

కార్పొరేషన్ బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: ఉడుపి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: మంగళూరు-1

mas/CBL/258 Tel.

ఆసియా-పసిఫిక్ దేశాల మధ్య పరస్పర సహకారం

ఆస్ట్రేలియా ప్రధాని ఉద్ఘాటన: అగ్రరాజ్యాల వైషమ్యాలతో ప్రమేయం తగదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూన్ 3: ఆసియా—పసిఫిక్ ప్రాంతంలో వున్న రాజ్యాలు, అగ్రరాజ్యాలు వైషమ్యాలతో ఎటువంటి సంబంధం లేకుండా తమ భవితవ్యాన్ని తామే స్వేచ్ఛగా స్వయంగా తీర్చిదిద్దుకోవడానికి వీలైన వాతావరణం ఎంతైనా అవసరమని ఆస్ట్రేలియా ప్రధాని భావిస్తున్నాడని ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ విట్‌లామ్ నిన్నిక్కడ అన్నారు. ఈ ప్రాంతంలోని దేశాలు సహనుగాహానతో. పరస్పరం సహకరించుకోవాలనికూడాఆయనఉద్ఘాటించారు

మన దేశంలో మూడు రోజుల అధికార పర్యటన సందర్భంగా ఆకాశవాణికి ఇంటర్వ్యూ యిస్తూ, ఈ లక్ష్యాన్ని దృష్టిలో వుంచుకొని ఆస్ట్రేలియా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకున్నదని ప్రాంతీయ సహకారాన్ని పెంపొందించడానికి తన ప్రభుత్వం సర్వవిధాలా కృషి చేస్తున్నదని కూడా ఆయన తెలియజేశారు.

ఆసియా—పసిఫిక్ రాజ్యాల మధ్య సంఘీభావం పెంపొంది, చివరకు విస్తృత ప్రాతిపదికపై ఈ దేశాలతో ఒక ప్రాతినిధ్య వ్యవస్థ ఆవతరించగలదనే తాను ఆశిస్తున్నానని పేర్కొంటూ, ఈ వ్యవస్థ స్వరూపానికి సంబంధించి ఆస్ట్రేలియాకు ప్రస్తుతానికి ఎటువంటి వూహలు లేవని శ్రీ విట్‌లామ్ అన్నారు.

ఈ ప్రాంతంలోని దేశాలు సహనశీలంగా తమంత తాముగా పరస్పర చర్చల ద్వారా క్రమంగా ఒక అభిప్రాయానికి వచ్చే వరకు వేచివుండడం ఎంతైనా అవసరమని కూడా ఆస్ట్రేలియా ప్రధాని అన్నారు.

మీ పాపకు ఆరోగ్యమునివ్వండి
మీ పాప మీకు సంతోషమునిచ్చును

సరికొత్త



MITL-1742 TE

చిన్ను గ్రైప్ వాటర్

చిన్ను గ్రైప్‌వాటర్‌తో మీ పాప ఆరోగ్యంగా మరియు సంతోషంగా పెరిగేటట్లు చూడండి.

చిన్ను గ్రైప్‌వాటరు కడుపునొప్పి, వాయువు, పైత్యము మరియు పళ్లు వచ్చేటప్పుడు కల్గే ఇతర బాధలు నివారిస్తుంది. ఆకలివేసి, జీర్ణశక్తి అభివృద్ధి అయి పాప బాగా నిద్రపోయేటట్లు చేస్తుంది.

మీరు ఇంతకన్నా మంచి గ్రైప్‌వాటర్‌ను కొనగలరా!

ముద్దుపాపల తల్లులకుగాను

MITL వారిచే తయారు చేయబడినది.

* బహుమతి ఖాళీ చిన్ను సీసాను పాపకు పాలు పట్టేందుకు ఉపయోగించుకోవచ్చు.

మీరు రుచిచూడలేదా

Parry's®

కొఫీ టాఫీ
కొఫీ క్రీస్పీస్

ఎల్లప్పుడూ అవి జిహ్వకు అమోఘమైన వస్తువనిపిస్తాయి!

ఉత్తమమైన మిఠాయి సరుకుల ఉత్పత్తిదార్లు ప్యారీస్ కన్ఫెక్షనరీ లిమిటెడ్, మద్రాసు

RDS/PC-185/TE

సంగ్రహ ప్రకటనలు

ఏజంట్లు కావలెను

"ప్రభ" (సచిత్రవారపత్రిక) — ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, సండే స్టాండర్డ్, ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక, స్క్రీన్ లను యీ క్రింది చోట్ల తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు ఏజంట్లు కావలెను.

1. కామరోల్ (నిజామాబాద్ జిల్లా)
2. కంకటపాలెం (గుంటూరు జిల్లా)

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రప్రభ (పి) లిమిటెడ్,
గాంధీనగర్, విజయవాడ.

హైక్వాలిటీ షర్టింగులకు, సూటింగులకు తీరిక వేళలో ఆర్డర్లు బుక్ చేసి నెలకు రు. 500—లేదా అంతకు పైన ఆర్జించండి.
SAROJ TEXTILE MILLS, LUDHIANA

FINANCIAL

ఋణాలు కట్టడము, షేర్లు ... వ్యాపారములు, మిల్లులు, స్వొంత రీలు, ... అభివృద్ధి నిమిత్తము ... రహస్య ... పెట్టుబడి లభించగలదు.
వివరములకు: SHAH & COMPANY 1?? C. P. Tank Road, Bombay-4
ఉత్తరములు ఇంగ్లీషులోనే వ్రాయవలెను.
ఫోన్ నెం. 339092

టెండరు నోటీసు

ఆంధ్ర ఫిషర్‌మెన్ సెంట్రల్ కో ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్, కాకినాడ.

ఏలూరు మున్సిపల్ చేపల బజారువద్దవున్న సొసైటి ఐస్ తయారు చేయు ప్లాంట్/వాక్—ఇన్—కూలరు రెండు సంవత్సరములకు లీజుకు యివ్వబడును. కావలసిన వారు టెండరు ఫారంతో సహా రు. 100— వంద రూపాయలు ఎర్నెస్టు డిపాజిట్టు పంపించవలెను. టెండర్లు 22.6.1973 తేదీ సాయంకాలం 3గంటల వరకు ఈ క్రింద సంతకము చేసిన వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. అవి ఆరోజున 3.30గంటలకు తెరవబడును. ఇతర వివరములు ఈ దిగువ సంతకం చేసిన వారికి వ్రాసి పొందవచ్చును.

(టి. విశ్వేశ్వర రావు)
డిప్యూటి కలెక్టరు/మేనేజింగ్ డైరెక్టర్

గుంతకల్లు మునిసిపాలిటీ

ఈ దిగువ కనబరచిన పనికిగాను సీలు చేసిన టెండర్లు 14—6—73 వ తేది సాయంత్రము 4 గంటలవరకు మునిసిపల్ కమిషనరుగారిచేగాని లేక వారి అధికారము పొందినవారిచేగాని తీసుకోబడి అదే రోజు సాయంత్రము 4—30 గంటలకు హాజరు అయిన టెండరుదార్లు లేక వారి అనుమతి పొందిన ఏజంట్లు ఎదుట తెరవబడును.

పనిపేరు.

1. తిమ్మాపురములోని హెడ్‌వాటరువర్క్సు బావిని లోతు చెయుట.
ఎస్టిమేటు మొత్తం రు. 95,000—
ధరావత్తు మొత్తం రు. 4750—
టెండరుషెడ్యూలు ధర రు. 10—
పని పూర్తిచేయు కాలం 30.6.73

ధరావత్తుసొమ్ము పురపాలక ఖజానాలో చెల్లించి చలాను టెండరు షెడ్యూలుకుజత పరచవలెయును.

పై టెండరు షెడ్యూలు మరియు యితర వివరములు పొందగోరువారు ఆఫీసు పని చేయు కాలమున తేది 10—6—73 నుండి తేది 14—6—73 వరకు కాలము వెంబరు అయిదువందు సవిహోదుపరచిన మొత్తం మునిసిపల్ ట్రజరీవందు కట్టి మునిసిపల్ ఇంజనీరు వారి ఆఫీసువందు పొంద వచ్చును. సదరు మొత్తము ఎట్టి పరిస్థితుల లోను వాపసు చేయబడదు.

I. L. NARASIMHAN,
గుంతకల్లు, Commissioner and
తేది 29.5.73. Special Officer.

Roc. No. 80/73, dated 23-5-1973.

1973 వ సంవత్సరము జూన్ నెల 12వ తేదీ మంగళవారము సాయంత్రము 3—30 గంటలవరకు చిత్తూరుజిల్లా పుంగనూరు తాలూకా, సదుము గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారిచేగాని వారివలన అధికారము పొందినవారిచే గాని ఈ క్రింద కనిన వస్తువుల సప్లయిచేయుటకు సీల్డుటెండర్లు తీసుకొనబడి అదేరోజు సాయంత్రము 4 గంటలకు హాజరైన టెండరుదార్లసమక్షములో తెరువబడును.

వరుస నెం. వస్తువుల వివరము.

1. 80 Watts మెర్క్యురి డూములైట్లు 5 (Complete sets) సప్లయి చేయుట
కట్టవలసిన డిపాజిట్టు రు. 25—
2. 4 అడుగుల ట్యూబ్ లైట్లు 12 (Complete sets) సప్లయి చేయుట.
కట్టవలసిన డిపాజిట్టు రు. 25—
3. మీటింగు హాలులో వేయుటకు సీలింగ్ ఫ్యాన్ సప్లయి చేయుట.
కట్టవలసిన డిపాజిట్టు రు. 25—

మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలములో ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

E. RAMI REDDY,
Gram Panchayat, Sodam,
Punganur (Tq.).

పుస్తకములు

"అనుభవజ్ఞుల కుటీరపరిశ్రమలు" తెలుగు పుస్తకము. ఆనేక లాభదాయకమైన 'కుటీర పరిశ్రమల' వివరములు వ్రాసినారు. దీనివలన చాలామంది ప్రతినెలా వేలకు వేలు సంపాదించుచున్నారు. దీనియందు 224 పుటలు గలవు. వెల రు. 10. చేతిపనులు 464 పుటలు వెల రు. 16. తపాలాఖర్చు 3.00
Cottage Industry (NP-23) P.B. No. 1262, Anguri Bagh Market, Delhi-6.

టెండరు నోటీసు

కొవ్వూరు తాలూకా దేవరపల్లి గ్రామ పంచాయితీ

దేవరపల్లి గ్రామ పంచాయితీ తాలూకు యీ క్రింది పనిని చేయుటకు కంట్రాక్టర్ల నుండి సీల్డు టెండరు పిలువబడినది. సదరు టెండర్లు ది 9—6—1973 తేదీ ఉదయం 10 గం. ల నుండి సాయంత్రం గం. ల వరకు మాత్రమే యీ క్రింది సంతకము చేసినవారిచే గాని, లేక వారి అనుమతి పొందిన మరియొకరిచేగాని స్వీకరించబడును. టెండరు దరఖాస్తుతో ధరావత్తుగాచెల్లించిన రశీదు జతపరచవలెను. టెండరు షరతులు, తదితరవిషయములున్నూ పంచాయితీ కార్యాలయము పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

పని వివరములు.
పంచాయితీ కార్యాలయ భవన నిర్మాణం
ఎస్టిమేటు మొత్తం రు. 13,500
ధరావత్తు చెల్లించవలసిన
మొత్తం రు. 675—

ముళ్ళపూడి వెంకటకృష్ణారావు.
SARPANCH,
Gram Panchayat,
DEVARAPALLI, W.G. Dt.

ది అనకాపల్లి కోఆపరేటివ్ మార్కెటింగు సొసైటి లిమిటెడ్,
నెం.ఎం. 33, గాంధీమార్కెట్, అనకాపల్లి

పై సంఘము యొక్క ప్రస్తుతము వాడుకలో యున్న "ఎపిని 2756—1962 హెరాల్డ్. విలీస్. జీపును" "ఉన్నది వున్నట్లే వున్న చోటనే" అను పద్ధతిపై అమ్ముటకు గాను సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. టెండరుధారులు తమ టెండర్లను తే. 16.6.1973దీ సా.6గం.ల లోపున రు. 1000 —లు ధరావత్తును జతపర్చి దాఖలు చేయవలయును. ఈ టెండర్లు తే17.6.73 దీ ఆదివారము ఉ.10.30 గం.ల నుండి తెరువబడును. ఇతర షరతులు మరియు వివరములు కావలసిన వారు పర్సన్—ఇన్—చార్జి నుండి గాని, సంఘ కార్యదర్శి నుండి గాని పొందవచ్చును.

జీపును తనిఖీ చేసుకొనగోరు వారికి అనకాపల్లి బస్సుస్టాండు దగ్గర యున్న సంఘ గోదాముల ఆవరణలో అన్ని పని దినములలో ఉ. 9గం.ల నుండి సా. 5గం.లు వరకు సదరు జీపు లభించును.

(సం) ఎన్. రామన్,
పర్సన్—ఇన్—చార్జి.

గుంటూరు జిల్లా, నర్సరావుపేట తాలూకా (1) చిరుమామిళ్ల గ్రామములో వేంచేసి యున్న శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం తాల్కు, (2) తూబాడు గ్రామములో వేంచేసి యున్న శ్రీ చెన్నకేశవ మరియు శ్రీఅంజనేయ స్వామి దేవస్థానం తాల్కు, శ్రీ ఉమామహేశ్వరస్వామి వారి దేవస్థానం తాల్కు ఈ దిగువ ఉదహరించిన పనులకు సీల్డు టెండర్లు రిజిష్టరు కంట్రాక్టర్ల వద్ద నుండి దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే ది. 10.6.73 తేది ఉదయం 8గం.నుండి సాయంత్రము 4గం. వరకు చిలకలూరిపేట వారి ఆఫీసులో తీసుకొనబడును. అంటుటయు వారి పనులకు రేట్లు ఉవ్వవలెను. టెండరు షెడ్యూలు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారి ఆఫీసులో రెండు రోజులు ముందుగా రు. 1లు చెల్లించి తీసుకొనవలెను ప్రతి టెండరుదారు ప్రతి పనికి ఎస్టిమేటు ఆమోదించిన మొత్తమునకు 5 శాతం హెచ్చ టెండరుతో పాటు డిపాజిట్టు చెల్లించవలెను. టెండర్లు మరుసటి రోజున ది.11.6.73న గుంటూరు దేవాదాయ ధర్మాదాయముల అసిస్టెంటు కమీషనరు వారి అఫీసులో వారి సమక్షమున మధ్యాహ్నము 12 గంటలకు తెరువబడును. ఆమోదించిన టెండరుదారు డిపాజిట్టు వుంచుకొని మిగిలిన వారి డిపాజిటు తిరిగి యివ్వబడును.

(1) శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానము, చిరుమామిళ్ల.
1. ముఖమండపము కట్టుట. ఎస్టిమేటు శాంక్షను రు 7,400

(2) శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం—తూబాడు.
1. తూర్పు,దక్షిణము గోడలుకట్టుట ఎస్టిమేటుశాంక్షను రు. 2,020
2. ఉత్తరము, పడమరగోడలుకట్టుట ఎస్టిమేటు శాంక్షను రు 3,150
3. ధ్వజస్తంభము వేయుట. ఎస్టిమేటు శాంక్షను రు 3,800

(3) శ్రీ చన్నకేశవ మరియు అంజనేయస్వామి దేవస్థానం—తూబాడు.
1. దేవాలయము రిపేరు చేయుట ఎస్టిమేటు శాంక్షను రు 1,550
2. తూర్పు, దక్షిణము గోడలు కట్టు ఎస్టిమేటుశాంక్షను రు. 6,200

చిలకలూరిపేట, ఆర్. ముత్యాలరావు,
26—5—73 కార్యనిర్వాహకాధికారి

విశాఖ, శ్రీకాకుళం జిల్లాల అభివృద్ధికి సత్వర చర్యలు

శ్రీ శరీన్‌కు సమర్పించిన వందలాది వినతి పత్రాలలో అభ్యర్థన

విశాఖపట్టణం, జూన్ 3 : గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్ ఈ ప్రాంతంలో నాలుగు రోజుల పాటు పర్యటించిన సందర్భంలో, వెనుక బడిన జిల్లాలైన విశాఖపట్టణం, శ్రీకాకుళంల అభివృద్ధికై ప్రభుత్వం చురుకుగా సత్వర చర్యలు గైకొనాలని కోరుతూ వందలాది వినతిపత్రాలు ఆయనకు సమర్పించబడినవి.

మాజీ మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణ రాజు నాయకత్వాన 15 మంది శాసనసభ్యులు శ్రీ శరీన్‌కు సమర్పించిన వినతి పత్రంలో జిల్లాను క్షామ ప్రాంతంగా ప్రకటించాలని, భూమిశిస్తు, ధాన్యసేకరణ వసూళ్ళు నిలిపివేయాలని, తక్కావీఋణాలు ఉదారంగా ఇవ్వాలని కోరారు.

చెరువుల మరమ్మత్తులకు ప్రత్యేక గ్రాంట్లకై విజ్ఞప్తి చేశారు. తాండవ రిజర్వాయర్ ప్రాజెక్టును, ఇతర అన్ని ప్రాజెక్టుల ఆనకట్టల నిర్మాణాన్ని శీఘ్రంగా పూర్తి చేయాలనీ, శారద, బొడ్డేరు నదులపై రైవాడ, కోనం రిజర్వాయర్ ప్రాజెక్టులను మంజూరు చేయాలనీ, చెరుకు, వరి పంటలకు అధికంగా ఎరువుల సరఫరా చేయాలనీ, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలను కూడా చేర్చి బియ్యం మండలాన్ని విస్తరింప జేయాలనీ, 500 జనాభా వుండే ప్రతి గ్రామానికి ఒక చౌక డిపో ఏర్పాటు చేయాలనీ తాలూకా కేంద్రాలలోనూ పరిసరాలలోను, లఘు పరిశ్రమలు ప్రారంభించాలనీ, భావుల త్రవ్వకానికి రిగ్‌లు కేటాయించాలనీ కోరారు.

ఉక్కు ఫ్యాక్టరీ స్థల సేకరణకు నష్ట పరిహారం సందర్భంలో 1966 నాటి రేట్లు గాక, 1972 నాటి రేట్లు వర్తింప జేయాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. ఆర్. ఏ. ఎస్. అప్పలనాయుడు, పెందుర్తి సమితి అధ్యక్షుడు శ్రీ పి. అప్పలనరసింహం సమర్పించిన వినతి పత్రంలో కోరారు.

శ్రీ ఎస్. సుబ్బారావు, శ్రీ ఎస్. పైడితల్లి నాయుడు ప్రభృతి 18 మంది మాజీ మునిసిపల్ కౌన్సిలర్లు సమర్పించిన వినతిపత్రంలో ప్రస్తుత కౌన్సిల్ కాలపరిమితి జూన్ 30తో ముగియ గానే సమర్థవంతుడైన ఒక ఐ. ఎ. ఎస్. ఆఫీసరును స్పెషల్ ఆఫీసరుగా నియమించాలనీ, టవున్ ప్లానింగ్ ట్రస్టును, అభివృద్ధి స్థానిక సంస్థగా హోదా పెంచి దానికి ఐ. ఏ. ఎస్. ఆఫీసర్‌ను అధ్యక్షునిగా నియమించాలనీ కోరారు.

విశాఖపట్టణంను 'బి' తరగతి నగరంగా స్థాయి పెంచాలని శ్రీ పి. ఎస్. జాకోబ్ కేంద్ర ప్రభుత్వ రంగంలోని పనివారి యూనియన్‌ల సమన్వయ సంఘం తరఫున కోరారు.

నెహ్రూనగర్ కాలనీ

శ్రీ శరీన్‌చే శంకుస్థాపన

విశాఖపట్నం, జూన్ 2: విశాఖపట్నం సర్క్యూట్‌హౌస్ రోడ్డుపై రేడ్యాం గార్డెన్స్‌లో బలహీన వర్గాలవారికి గృహాలు నిర్మించడానికి వుద్దేశించిన రు 42 లక్షల నెహ్రూ నగర్ కాలనీకి బుధవారంనాడు గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్ శంకుస్థాపన చేశారు. ఈ నెహ్రూనగర్ స్కీము గృహనిర్మాణానికేగాక, విద్యావంతులయిన వారికి నిర్మాణం పనులలో ఉపాధికూడా కల్పిస్తుందని ఆయన అన్నారు.

మాజీ గృహనిర్మాణాల మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాస్ అధ్యక్షత వహించారు.

ఈ నెహ్రూ నగర్‌లో 372 చౌక గృహాలు వుంటాయి. 32 షాపులు— 8 ఆఫీసులు, 44 అల్పాదాయవర్గాల ఇళ్లు వుంటాయి.

అమలులో జాప్యాలు తొలగించడానికి పరిపాలన సంస్కరణలు చేపట్టాలని శ్రీ లక్ష్మణదాస్ శ్రీ శరీన్‌కు విజ్ఞప్తి చేశారు.

ఇళ్ళ పునర్నిర్మాణానికి రు. ఇరవైకోట్లు పథకం

విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో ఇళ్ళను అగ్నినిరోధక సామగ్రితో తిరిగి నిర్మించడానికి రు 20 కోట్ల పథకం ఒకటి ప్రతిపాదనలో వున్నట్లు ఆయన అన్నారు.

కలెక్టర్ శ్రీ ఎస్. ఎస్. ఆచంట అతిథులకు స్వాగతం చెప్పారు.

నిధులు నా...

విశాఖపట్నం, జూన్ 2: నిధుల కొరత వల్ల కొన్ని కార్యక్రమాలు నిలిచిపోతే, నిధులుండి కూడా విశాఖజిల్లా టి. బి. సెంటర్ పని గత మూడేండ్లుగా ఏమాత్రం జరుగ లేదు. ఇందుకు కేంద్రం రు. 1.10 లక్షలు మంజూరు చేసింది.

ఈ సెంటర్‌ను కె. జి. ఆస్పత్రిలో నిర్మించాలా ? లేక టి. బి. హాస్పిటల్‌లో ఏర్పాటు చేయాలా ? అనే మీమాంసలో పడి యింత జాప్యం చేశారు.

మూడు ఏండ్ల మథనం అనంతరం యీ సెంటర్‌ను కె. జి. ఆసుపత్రిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించినందువల్ల యిక త్వరలోనే యిది ప్రారంభం కాగలదు. (స. వి.)

విద్యావంతులైన నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలు

విశాఖపట్నం, జూన్ 3: కోస్తాజిల్లాలలో గల విద్యావంతులలో నిరుద్యోగ సంఖ్యలో అధిక శాతం అనగా 9.2 విశాఖపట్నం జిల్లాలోనే స్వయం ఉపాధి పథకం క్రింద రిజిష్టర్ చేసుకున్నారు.

రాష్ట్ర పరిశ్రమలశాఖ డైరెక్టర్ నరేంద్ర లూథర్ స్వయంఉపాధి పథకం వివరాలను గురించి పత్రికా విలేఖరులకు తెలియచేస్తూ విశాఖపట్నంజిల్లాలో 2,300 మంది శ్రీకాకుళంజిల్లాలో 800, తూర్పు గోదావరి జిల్లాలో 1200 మంది— పశ్చిమగోదావరి జిల్లాలో 900 మంది, కృష్ణాజిల్లాలో 1650 మంది విద్యావంతులైన నిరుద్యోగులు రిజిస్టరు చేసుకున్నట్లుగా ఆయన వివరించారు.

రాయలసీమ—గుంటూరు, నెల్లూరు, ప్రకాశంజిల్లాల కలెక్టర్ల ప్రాంతీయ సమావేశం తిరుపతిలో జూన్ 9వ తేదీన స్వయం ఉపాధి పథకాలగూర్చి చర్చించడానికి జరుగుతుందని శ్రీ లూథర్ చెప్పారు. (స. వి.)

ఆమదాలవలసలో పశుగ్రాసం ఫ్యాక్టరీ

శ్రీకాకుళం, జూన్ 1 : రు. 6.52 లక్షలతో నిర్మిస్తున్న పశువుల దాణా మిశ్రమ కర్మాగారానికి ఆమదాలవలస పారిశ్రామిక ఎస్టేటులో గవర్నరు సలహాదారు శ్రీ శరీన్ శంకుస్థాపన చేశారు. సహకార రైతుల అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి శ్రీ కె. ఎస్. శర్మ ప్రాజెక్టు వివరాలను తెలియజేస్తూ ప్రతి రోజ 20 టన్నుల పశుగ్రాసం ఉత్పత్తి అవుతుందని చెప్పారు.

సమితి అధ్యక్షుడు శ్రీ బి. వి. నరసింగరావు స్వాగతం చెప్పారు.

శ్రీ శరీన్ సీతంపేట గిరిజన బ్లాకులో ఉన్నత పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం చేశారు. గిరిజన స్కౌట్లు, గైడ్లు విన్యాసాలు చేశారు.

అంతకు ముందు శ్రీ శరీన్ ఘాట్‌రోడ్డును, కొన్ని గిరిజన గృహవాడలను జిల్లాకలెక్టరు సహాయంతో సందర్శించారు.

గిరిజన సహకార డిపోను శ్రీ శరీన్ సందర్శించారు. మేనేజింగ్ డైరెక్టరు శ్రీ పి. వి. రావు డిపో కార్యక్రమాలను వివరించారు.

శ్రీ శరీన్ గిరిజన మహిళా బ్రహ్మ ఆమ్లా పారిశ్రామిక సహకారసంస్థను ప్రారంభించారు.

బలహీన వర్గాల అభివృద్ధి చెందదే మనం దేశంలో అభివృద్ధిని సాధించలేమని శ్రీ శరీన్ గిరిజన అభివృద్ధి కార్యక్రమాలపై ఒక పత్రాన్ని విడుదలచేస్తూ అన్నారు.

జిల్లా కలెక్టరు శ్రీ కె. పురుషోత్తమ నాయుడు గిరిజన అభివృద్ధి సంస్థ ప్రథమ వార్షికోత్సవానికి అధ్యక్షత వహించారు.

శ్రీ శరీన్ అటు తర్వాత భారతీయ ఆదివాసి ఆశ్రమ భవనానికి శ్రీకాకుళంలో ప్రారంభోత్సవం చేశారు. జిల్లా మహిళా సంక్షేమ శాఖాధికారిణి కుమారి సి. సరోజినీదేవి స్వాగతం చెప్పారు. (స. వి.)

సంగ్రహ ప్రకటనలు

జ్యోతిష్యము

5 సం. లలో మీ అదృష్టము

తెలుసుకొనే వారు, కార్డుపై పండుపేరు— మీమూరు వయస్సు, కార్డు వ్రాసే టైం, పూర్తి పేరు, అడ్రసు వ్రాయండి. కేరళ జ్యోతిష్యశాస్త్ర రీత్యా విద్య, వుద్యోగము, వ్యాపారం, స్త్రీసుఖము, లాటరీ, అదృష్టము మొదలగు వగైరావివరములు వ్రాసి రు.3—50కు వి.పి. చేయబడును. వంశపారంపర్యంగా ప్రఖ్యాతిగాంచిన పండిట్ ఖాన్ జ్యోతిష్యాలయం, గిరిరోడ్డు, బాలాజీరావుపేట, తెనాలి—2 (ఏ.పి)

కావలెను

గీతా విజ్ఞానాంధ్ర కళాశాల, వల్లగొండ

ప్రిన్సిపాల్	1	700—1100
లెక్చరరు	1	300— 600

యోగ్యతలు: యం. ఏ., లేక యం. ఓ. యల్. (తెలుగు లేక సంస్కృతము) ప్రథమ లేక ద్వితీయ శ్రేణి.వయస్సు,అనుభవము మొదలైన వివరములతో దరఖాస్తులు ది 14.6.73 లోపుగా చేరవలెను. అభ్యర్థులు తమ స్వంత ఖర్చుపై ఇంటర్వ్యూకు రావలసివుండును.

టి. యస్. గుప్త,
కరస్పాండెంట్.

మహాత్మా గాంధీజీ హరిజన హైస్కూల్ నందిగామ, కృష్ణాజిల్లా.

అనుభవము, అర్హతలు గల అభ్యర్థుల నుండి హెడ్‌మాస్టరుగా పనిచేయుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తు కాపీ కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారిణి గారికి పంపవలెను. దరఖాస్తు పంపుటకు ఆఖరి తేదీ 7—6—1973. అభ్యర్థులు స్వంత ఖర్చుపై ది. 9—6—73 ఉ. 10 గం. ఇంటర్వ్యూకు హాజరు కావలెను.

వేములవాడ వెంకట కేశవరావు,
సెక్రటరీ అండ్ కరస్పాండెంట్.

వాటర్‌ప్రూఫ్ టార్పాలిన్లు స్కూటర్లకు, ఆటోరిక్షాలకు, ట్రాక్టర్లు వగైరాలకు కవర్లు, హార్స్‌ప్రొటెక్షన్ కాలర్లు, రెడీమేడ్ దుస్తులు, ఫోటోగ్రాఫిక్ కెమికల్సు, ఉత్పత్తిచేసే ఒక పెద్ద సంస్థ ప్రతి తాలూకా నుంచి అన్ని జిల్లాలనుంచి నెలకు రు. 250 జీతం—150 టి. ఎ. పైన అమ్మకం ప్రోత్సాహించే ప్రతిఫలం సాలుసరి ఇంక్రిమెంటులలో సేల్స్ రిప్రజెంటేటివ్‌ల ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నది. స్వదస్తూరితో రు. 1—35 పైసల పోస్టేజి స్టాంపులంటించిన స్వంత అడ్రసుగల కవరును పెర్సనల్ మేనేజరు పోస్టుబాక్సు నెం. 6954 బొంబాయి—27 కు వ్రాయండి.

రాజమండ్రిలో పోలీసుల అతిధిగృహం

ఇన్‌స్పెక్టర్ జనరల్‌చే ప్రారంభోత్సవం

రాజమండ్రి, జూన్ 2: ఆంధ్రప్రదేశ్ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ బి. ఎ. కల్యాణరావు ఇక్కడ పోలీసు ఆఫీసర్ల గృహానికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ ఏడాది తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలోని పోలీసు సిబ్బందికి 602 గృహాలు నిర్మిస్తున్నట్లుగా శ్రీ కల్యాణరావు చెప్పారు.

ఇంత వరకూ రాష్ట్రంలో 19 శాతం మాత్రమే పోలీసులకు గృహ నిర్మాణసౌకర్యం కలుగచేయుడం జరిగిందని ఆయన అన్నారు. మన ప్రక్క రాష్ట్రంలో ఈ శాతం 60 వరకు వుందని ఆయన అన్నారు.

వాల్తేరు డి. ఐ. జి. శ్రీ ఎం. మహేంద్ర రెడ్డి అధ్యక్షత వహించారు. ఆయనతూర్పుగోదావరిజిల్లా ఎస్. పి. గా పూర్వం పని చేసిన శ్రీ కె. రామచంద్రారెడ్డి ఈ విషయములో తీసుకున్న శ్రద్ధను ప్రశంసించారు.

జిల్లా ఎస్. పి. శ్రీ జి. హనుమంత నాయుడు స్వాగతం చెప్పారు. డి. ఎస్. పి. శ్రీ వి. రామచంద్రయ్య కృతజ్ఞతలుతెలిపారు.

ప్రాజెక్టు నిర్మాణంలో అవిరళకృషి జరిపిన శ్రీ అడుసుమిల్లి సూర్యనారాయణ ప్రభృతులకు ఐ. జి. లు బహుమతులు పంచి పెట్టారు.

నాగపూర్, జూన్ 3: వడదెబ్బ తగిలిన 16 మందిని మొన్న ఇక్కడి వివిధఆస్పత్రులలో చేర్పించగా, వారిలో ఇద్దరు మరణించారు.

'మందార మంజరి' గ్రంథావిష్కరణం

కాకినాడ, జూన్ 2: శ్రీ ఎస్. ఎ. పద్మనాభశాస్త్రి రచించిన మందార మంజరి కావ్యాన్ని మే 29 వ తేదీన స్థానిక పి. ఆర్. ప్రభుత్వ కళాశాలలో జరిగిన సభలో డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఆవిష్కరించారు. విద్యాశాఖాధికారి శ్రీ జి. రామకృష్ణయ్య కావ్య ప్రశంసచేశారు. రచయిత శ్రీ పద్మనాభశాస్త్రి— శ్రీ కంభంపాటి తారకం స్వాగతం చెప్పారు. శ్రీ డి. అప్పారావు వందన సమర్పణ చేశారు. (స వి.)

రేపల్లెలో శ్రీ వీరాంజనేయ స్వామి ఉత్సవాలు

రేపల్లె, జూన్ 3: రేపల్లె రైలు పేటలోని శ్రీ వీరాంజనేయస్వామి వారి 16వ వార్షికోత్సవాలు మే 27 నుండి వారంరోజులు జరిగాయి. నిత్యం సహస్రనామార్చనలు, మల్లెపూల పూజలు హరికథా కాలక్షేపాలు నిర్వహింపబడ్డాయి. భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. (స. వి.)

సంతాపం

రేపల్లె, జూన్ 3: రేపల్లె తాలూకా ఎన్. జి. ఓ. ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. రాజారావు మృతికి మే 27 న తాలూకాఫీసు ఆవరణలో సంతాప సభ జరిగింది. శ్రీ ఎం. నాగేంద్రం అధ్యక్షత వహించారు. శ్రీ వై. హనుమంతరావు, , శ్రీజకరయ్య, శ్రీ కే. సీతారామయ్య ప్రభృతులు శ్రీ రాజారావు గుణగణాలను ప్రస్తుతించారు. సంతాప తీర్మానం చేసి, మౌనం పాటించారు.

శ్రేష్ఠమైన రైస్‌హల్లర్లు, పిండిమరలు, డికెంటిగేటర్లు, కాఫీగ్రైండర్లు మరియు పొల్లార్లు, రోటరీ మరియు పింటో ఆయిలు మిల్లులు, మెకానికల్ పోర్జింగ్ హామర్లు, డికార్టికేటర్లు మరియు డికార్టికేటర్ షీట్లు సేమ్యా మరియు మిక్షింగ్ యంత్రములు; కాస్ట్ ఐరన్ అండ్ రాట్ ఐరన్ పుల్లీలు, కౌంటర్‌షాఫ్టింగ్ బాల్ బేరింగ్స్ మరియు బ్లాకులు, రింగ్ ఆయిల్ బేరింగులు మరియు బ్లాకులు, 8' x 3' x 22 G.P.S. షీట్లు, రబ్బర్, కాటన్ మరియు ప్యాన్ బ్రాండ్ 100% శుద్ధమైన హెయిర్ బెల్టింగులు వగైరా, వగైరాలకు దయచేసి వ్రాయండి.

నవీన్ చంద్ర అండ్ కం.,
18, లింగిచెట్టి వీధి,
మద్రాసు-1.
(ఫోను : 24595)

తూర్పు గోదావరి జిల్లా పరిషత్తు, కాకినాడ

కొటేషనులు

1973—74 సం. నకు అనగా ది. 1—4—73 నుండి 31—12—73 వరకు తూర్పు గోదావరి జిల్లా పరిషత్తునకు పంచాయితీ సమితులకు గ్రామ పంచాయితీలకు అవసరమైన పుస్తకములు, ఫారములు ప్రింటించేయుటకు సీలు చేసిన కొటేషనులు సదరు జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ నుండి పరిషత్తు ఆఫీసులో ది 25—6—1973 తేదీ సాయంకాలము గం. 5—00ల వరకు దాఖలు చేసుకొనబడును. సదరు కొటేషనులు కొటేషనుదారుల సమక్షంలో తెరువబడును.

యిందుకు సంబంధించిన సమాచారములు ఆఫీసు పనిచేయు కాలములో జిల్లా పరిషత్తు ఆఫీసు నుండి పొందవచ్చును.

[సం] ఎం. సెబాస్టియన్‌రాజు,
కాకినాడ—4, సెక్రటరీ,
30—5—1973. జిల్లాపరిషత్తు, కాకినాడ.

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటి, ఆంధ్రప్రదేశ్

కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ అండ్ ఆర్కిటెక్చర్

సైఫాబాద్, హైదరాబాద—500028.

1973—74 సం. రానికి తమిళనాడు—మైసూరు రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీలలో రెసిప్రోకల్ సీట్సుకు అడ్మిషన్ నోటిఫికేషన్.

నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాస్తవ్యులైన అభ్యర్థులకు తమిళనాడు, మైసూర్—రాష్ట్రాలలోని ఇంజనీరింగ్ కాలేజీలలో రెసిప్రోకల్ పద్ధతిని ఎనిమిది సీట్లు (తమిళనాడులో 5, మైసూరు రాష్ట్రంలో 3) రిజర్వు చెయ్యబడినవి.

2. తమిళనాడు రాష్ట్రంలోని రెసిప్రోకల్ సీట్లకు అడ్మిషన్ కోరే అభ్యర్థులు యీ క్రింది అర్హతలు కలిగివుండవలెను.

(1) ఒక్క ప్రయత్నంలోనే పి. యు. సి. హెచ్. ఎస్. సి. (మల్టీపర్పస్) లేదా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటర్మీడియట్ స్టడీస్ బోర్డు నిర్వహించే రెండు సం. రాల ఇంటర్మీడియట్ పరీక్ష గాని లేదా యీ క్రింది మార్కులశాతంతో తత్సమానమైనదిగా గుర్తించబడిన ఏపరీక్ష అయినా ప్యాసు అయివుండాలి.

1. మాథమెటిక్స్‌లో కనీసం 50 శాతం.
2. ఫిజిక్సు కెమిస్ట్రీలు కలిపి కనీసంలో సగటున 50 శాతం అయితే 1, 2 లలో మొత్తం గరిష్ట మార్కులు 200 లోను 110 కి తక్కువ కాకుండా వచ్చి వుండాలి.

(2) మైసూరు రాష్ట్రంలోని రెసిప్రోకల్ సీట్లకు అడ్మిషన్ కోరే అభ్యర్థులు పి. యు. సి. హెచ్. ఎస్. సి. మల్టీపర్పస్ పరీక్ష ఆంధ్రప్రదేశ్ బోర్డు ఆఫ్, ఇంటర్మీడియేట్ స్టడీస్ నిర్వహించే 2 సం. రాల ఇంటర్మీడియెట్ పరీక్ష లేదా తత్సమానమైన పరీక్షలో ఒక్క ప్రయత్నంలోనే 50శాతానికి తక్కువ కాకుండా మార్కులు తెచ్చుకొని వుండాలి.

3. దరఖాస్తు ఫారాలు ఇతర వివరాలు ఆయా డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ డైరెక్టర్స్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు అంటే తమిళనాడు రాష్ట్రంలో రెసిప్రోకల్ సీట్లకు డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, తమిళనాడు స్టేట్, గిండీ, మద్రాసు—25 కు, మైసూర్ రాష్ట్రంలో రెసిప్రోకల్ సీట్లకు డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, మైసూర్ స్టేట్, బెంగుళూరుకు రు. 1 —కు డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ మద్రాసు లేదా బెంగుళూరుకు సందర్భానుసారంగా క్రాస్ చేసిన పోస్టల్ ఆర్డరును అభ్యర్థనకు జతపరచి 0—90 పైసల పోస్టేజి స్టాంపు అంటించిన 22 సెం.మీ. X10 సెం.మీ. కవరుపంపి పొందవచ్చును.

సక్రమంగా పూర్తిచెయ్యబడిన దరఖాస్తులు తమతాలూకా తహసిల్దారు నుంచితీసు నేటివిటి సర్టిఫికేట్‌తోను— క్వాలిఫయింగ్ పరీక్షలో వచ్చిన మార్కుల మెమోరాండం ధ్రువీకరించబడిన కాపీతో పాటు రిజిస్ట్రార్, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటి, ఆంధ్రప్రదేశ్ కాలేజి ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ అండ్ ఆర్కిటెక్చర్, సైఫాబాద్ హైదరాబాద్— 500028 కి 30—6—1973 న గాని అంతకుముందుగాని చేరునట్లు పంపవలెను.

రిజిస్ట్రార్

నమ్మకమైన ట్రాన్సిస్టరు



రు.145*

టెలిరాడ్ ఆర్‌టి 220

టెలిరాడ్ ఆర్‌టి 220 చేసే వాగ్దానములు. పూర్తి మీడియమ్ వేవ్ మరియు షార్ట్ వేవ్ (16 నుండి 60 మీ. వరకు) స్టేషనులను యిస్తుంది, స్పష్టమైన పెద్ద ధ్వని: శక్తివంతమైన 100 మి.మీ. స్పీకరు, ఒక హై—లో టోన్ స్విచ్, ఫైన్ ట్యూనింగ్, పై ఏరియల్‌కు మరియు బ్యాటరీ ఎలిమినేటర్‌కు ప్రత్యేకమైన సాకెట్ ఏర్పాటు కలదు. అది 4 పెద్ద బ్యాటరీలమీద పనిచేస్తుంది. అది యిచ్చిన వాగ్దానములను అన్నిటిని నిలబెట్టుకొంటుందని మీరే చూస్తారు! నమ్మకమంటే అలా ఉండాలి.

మెటలైజ్డ్ నాల్గుగల డీలక్స్ మోడలు : రు. 155*

*ఎక్సైజు డ్యూటీ రు. 12 అదనము. స్థానిక పన్నులు అదనము.

TELEVISION RADIO

1వ. రకపు రేడియోలు 2వ. రకపు ధరలలో

తమిళనాడు, కేరళ మరియు ఆంధ్రప్రదేశ్‌లకు డిస్ట్రిబ్యూటరు:
అసోసియేటెడ్ మార్కెటింగ్ ఏజన్సీస్
మద్రాసు—2. భారత్ బిల్డింగ్, 2/18, అన్నారోడ్డు.
కొచ్చిన్—16. యం. జి రోడ్, ఎర్నాకులం.
హైదరాబాద్—1. 5—9—201/2, చిరాగ్ అలీ లేన్.

Shilpi TR 4/73 TEL

ఆంధ్రప్రభ

సచిత్ర వారపత్రిక చదవండి

తమిళనాడు ప్రభుత్వం

డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ మద్రాసు - 600025.

రీజినల్ స్కూల్ ఆఫ్ ప్రింటింగ్, అడయార్, మద్రాసు - 600020.

నోటిఫికేషన్

(1) రీజనల్ స్కూల్ ఆఫ్ ప్రింటింగ్, మద్రాసు—600020 వద్ద ప్రింటింగ్ మరియు తత్సంబంధమైన టెక్నాలజీలో డిప్లొమా సర్టిఫికేట్ కోర్సులలో అడ్మిషన్‌కు తమిళనాడు, కేరళ, మైసూరు, ఆంధ్రలకు చెందిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి.

(2) (ఏ) దరఖాస్తు ఫారాలు, ప్రాస్పెక్టసు ప్రిన్సిపాల్, రీజనల్ స్కూల్ ఆఫ్ ప్రింటింగ్, మద్రాసు—600020 నుంచి స్వంత అడ్రసు వ్రాసి 50పైసల స్టాంపు అంటించిన 22 సెం.మీ.×9.5 సెం.మీ. సైజ కవరుతో పాటురు.1—లకు "ప్రిన్సిపాల్, రీజనల్ స్కూల్ ఆఫ్ ప్రింటింగ్, మద్రాసు" పేర క్రాస్‌చేసిన పోస్టల్ ఆర్డరు జతపరచి పంపి అభ్యర్థనపై పొందవచ్చును.

(బి) ఇతర రాష్ట్రాల అభ్యర్థులు తమ రాష్ట్రాలలోని డైరెక్టరు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు మాత్రమే పంపవలయును.

(3) బోధించు కోర్సులు :

1. డిప్లొమా కోర్సులు :
1. లెటర్‌ప్రెస్ గ్రూపు — 3 సం.రాలు ఫుల్‌టైము
2. లెటర్‌ప్రెస్ గ్రూపు — 5 సం.రాలు పార్టుటైము
3. లిథోగ్రాఫిక్ గ్రూపు — 3 సం.రాలు ఫుల్‌టైము

2 సర్టిఫికెట్ కోర్సులు :
ప్రతిదీ 3 సం.రాలు పార్టుటైము
1. హాండ్ కంపోజిషన్
2. లైనో మరియు ఇంటర్‌టైపు
3 లెటర్‌ప్రెస్ ప్రింటింగ్
4 బైండింగ్ అండ్ ప్యాకింగ్
5 లిథోగ్రాఫిక్ ప్రింటింగ్
6. లిథోగ్రాఫిక్ ప్లేట్‌మేకింగ్ అండ్ ఆర్టువర్కు
7. ఫోటో ఎంగ్రేవింగ్ అండ్ కెమెరా ఆపరేషన్

గమనిక : ఒకసారి ఒక్క కోర్సు మాత్రమే తీసుకోవలెను.

(4) అడ్మిషన్‌కు అర్హతలు :

ఏ డిప్లొమా కోర్సులు :

యూనివర్శిటి ప్రవేశ కోర్సులో అడ్మిషన్‌కు అర్హత నిచ్చే ఎస్.ఎస్.ఎల్.సి ప్యాసు లేదా తమిళనాడు, బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్‌చే దానికి సమమైన అర్హతగా గుర్తించబడిన ఏయితర అర్హతలైనా.

పై అర్హతలు గాక పార్ట్‌టైం కోర్సు దరఖాస్తుదారు ఒక ముద్రణాలయంలో నిజమైన అప్రెంటిస్ అయినాగాని, లేదా ఉద్యోగి అయినాగాని వుండవలెను.

గమనిక: కేరళ రాష్ట్రానికి గాని, ఏయితర రాష్ట్రానికైనా గాని చెందిన అభ్యర్థి 10సం.రాల గడువు ఎస్.ఎస్.ఎల్.సి. కోర్సు ప్యాసై వుంటే దీనికి అర్హులు కారు. అటువంటి అభ్యర్థి ప్రీయూనివర్శిటి కోర్సు లేదా తత్సమానమైన పరీక్ష ప్యాసై వుండవలెను.

బి. సర్టిఫికెట్ కోర్సులు :

ప్రింటింగ్ పరిశ్రమలో ఆయా శాఖలలో అప్రెంటిసులుగా గాని, జూనియర్ వర్క్‌మెన్‌గాగాని పనిచేస్తున్నవారు పార్టుటైమ్ సర్టిఫికేట్ కోర్సులు చదువవచ్చు. అడ్మిషన్‌కు కనీసపు విద్యార్హత 8వ పాఠం లేదా 8వ స్టాండర్డు, లేదా తత్సమానమైనదానిలో ప్యాసు. అభ్యర్థులు ఇంగ్లీషులో ఉపన్యాసాలు అర్థం చేసుకొనడానికి తగిన పరిజ్ఞానం కలిగివుండాలి.

డిప్లొమా మరియు సర్టిఫికెట్ కోర్సులు రెంటికీ వయసు పరిమితి విధించబడలేదు.

తమిళనాడుకు చెందిన అభ్యర్థులనుంచి దరఖాస్తులు ప్రిన్సిపాల్,రీజనల్ స్కూల్ ఆఫ్ ప్రింటింగ్, అడయార్, మద్రాసు—600020కి చేరవలసిన కడపటి తేదీ 25—6—1973.

ఇతర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు డైరెక్టరు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు 25—6—1973న గాని, అంతకు ముందు గాని తమ దరఖాస్తులు అందజేస్తే వారు అడ్మిషన్‌కు అభ్యర్థుల నెన్నుకొని వారి దరఖాస్తులను ప్రిన్సిపాల్, రీజనల్ స్కూల్ ఆఫ్ ప్రింటింగ్, మద్రాసు—600020కి అందజేస్తారు.

డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్.
మద్రాసు—600025

సికిందరాబాద్‌లో రైల్వే విద్యుత్ పరికరాల తనిఖీ విభాగం

హైదరాబాద్, జూన్ 3: సికిందరాబాద్‌లోని దక్షిణ మధ్యరైల్వే మెకానికల్ వర్క్స్ షాపులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ టెస్టింగ్ లేబొరేటరీని జనరల్ మేనేజరు శ్రీ పి. ఎస్. కౌల్ నిన్న ప్రారంభోత్సవం చేశారు.

రైల్వేలలో ఉపయోగించే వివిధ రకాల విద్యుత్ పరికరాల నాణ్యతను పరిశీలించడానికి రు. 1.8 లక్షల వ్యయంతో దీనిని ఏర్పాటు చేశారు.

ఈ విభాగంలోనే ఏర్పాటు చేసిన డిపోయింట్ లింక్ సిస్టమ్‌ను అల్లాగుడా మెకానికల్ వర్క్ షాపులో రు. 38 వేలతో నిర్మించారు.

తెలంగాణాలో అనావృష్టి పరిస్థితి; ప్రధానికి చెన్నారెడ్డి లేఖ

హైదరాబాద్, జూన్ 3: తెలంగాణా ప్రాంతంలో ఏర్పడి ఉన్న తీవ్ర కరువు—కాటక పరిస్థితులను గురించి ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్ ఫోరమ్ అధ్యక్షుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి ఒక లేఖ వ్రాశారు.

తక్షణమే, భారీ ఎత్తున సహాయ కార్యక్రమాలు చేపట్టవలసినదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించవలసినదిగా ఈ లేఖలో ఆయన ప్రధాన మంత్రిని కోరారు.

ఈ సందర్భంలో డాక్టర్ చెన్నారెడ్డి తాను గవర్నర్‌కు సమర్పించిన మెమోరాండం ప్రతిని ప్రధానమంత్రికి పంపించారు.

రాజమండ్రి పేపరు మిల్లులో లే ఆఫ్ రద్దు

రాజమండ్రి, జూన్ 3: స్వల్పంగా బొగ్గు లభించిన కారణంగా— రాజమండ్రి పేపరు మిల్లు పనివారు 4 వేలమంది మే 29న ప్రకటించిన "లే ఆఫ్"ను రద్దు చేసినట్లుగా పేపరు మిల్లు కార్యదర్శి శ్రీ మహేశ్వరి నేడు పత్రికా విలేఖరులకు తెలియ జేశారు.

రైల్వేలు వ్యాగన్లు, కాలరీలు బొగ్గు సరఫరా చేయక పోతే తిరిగి "లే ఆఫ్"ను ప్రకటించ వలసివస్తుందని ఆయన అన్నారు.

బస్సు ప్రమాదంలో 10 మందికి గాయాలు

నెల్లూరు, జూన్ 3: ఇక్కడకు రెండు మైళ్ల దూరంలో, ఇందుకూరుపేట నుండి వచ్చే ప్రయాణీకుల బస్సు నిన్న ఒక చెట్టుకు ఢీకొనడంవల్ల 10 మంది గాయపడ్డారు. వారిలో డ్రైవరు పరిస్థితి ప్రమాదకరంగా వున్నదని తెలిసింది.

కాకినాడ పోస్టల్ డివిజన్ ప్రారంభం

కాకినాడ, జూన్ 3: కాకినాడ పోస్టల్ డివిజన్‌కు ఆంధ్రసర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ ఎస్.జి.కె. రెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

కాకినాడ పట్టణం దినదినాభివృద్ధి చెందుతున్నదృష్ట్యా ప్రజల అవసరాలను తీర్చడానికి కొత్త డివిజన్ ఉపయోగపడగలదని ఆశాభావాన్ని పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. ఎస్. సంజీవరావు తన స్వాగత ప్రసంగంలో వ్యక్తంచేశారు.

మెయిలు కాకినాడ మీదుగా వెళ్లనందున పోస్టలు అధికార్లు మోటారు మెయిలు సర్వీసును ఏర్పాటు చేయాలని— రాత్రి పూట పోస్టలు సర్వీసు, ఆటో టెలిఫోన్ సర్వీసు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

శాసనసభ్యురాలు శ్రీమతి గాదె కమలాదేవి అధ్యక్షత వహించారు.

పట్టణంలో ఎక్కువగా సబ్‌పోస్టు ఆఫీసులు అవసరమని ఆమె అన్నారు.

శ్రీ రెడ్డి మాట్లాడుతూ రాత్రిపూట పోస్టలుసర్వీసు ప్రారంభించ గలమనిఅన్నారు.

ఈ డివిజన్ క్రింద కాకినాడ, పిఠాపురం, పెద్దాపురం, తుని, యెల్లవరం, ప్రత్తిపాడు తాలూకాలు వుంటాయి. 226 బ్రాంచిపోస్టు ఆఫీసులు పనిచేస్తాయి.

భీమవరంలో

భీమవరం, జూన్ 3: ఆంధ్ర సర్కిల్ పోస్టు మాస్టర్ జనరల్ శ్రీ ఎస్. జి.కె. మే 31న భీమవరం పోస్టల్ డివిజన్‌కు ప్రారంభోత్సవంచేశారు. భీమవరం, నర్సాపురం, తణుకు తాలూకాలు ఈ డివిజన్ క్రింద ఉంటాయి.

శ్రీరెడ్డి ఈ సందర్భంలో మాట్లాడుతూ తంతి తపాలాశాఖసిబ్బంది ముఖ్యంగా లైన్ మెన్‌లను బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తున్నట్లుగాలేదని—వారు విశ్వాస పాత్రతతో పని చేయాలని అన్నారు.

సీనియర్ సూపరింటెండెంటు శ్రీమూర్తి ముఖ్య అతిథికి తదితరులకు స్వాగతంచెప్పారు. శాసనసభ్యుడు శ్రీ విజయ నరసింహరాజు అధ్యక్షత వహించారు.

మునిసిపల్ ఛైర్మన్ శ్రీ ఈటపర్తి నరసింహారావు, శాసనమండలి సభ్యుడు శ్రీ నారాయణస్వామి ప్రభృతులు ప్రసంగించారు. సర్కిల్ క్రీడలు, సంక్షేమనిధినిమిత్తం శ్రీ రెడ్డికి ఈ సందర్భంలో రు. 1271-ల చెక్కును బహూకరించారు. (మ. వి.)

యువజనోత్సవాలు

హైదరాబాద్ జూన్ 2: రాష్ట్రంలో నలుమూలలా యువజనోత్సవాలను నిర్వహించడానికై 125 మంది సభ్యులతో 'యువజనోత్సవ సంఘం' ఒకటి యిక్కడ నిన్న ఏర్పాటయింది.

యువజన సమాఖ్యల ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ప్రసాదరెడ్డి యీ కమిటీ కన్వీనర్.

రాష్ట్ర యువజనోత్సవాలు జూన్ 26 నుండి జూలై ... వరకు హైదరాబాద్‌లో జరుగుతాయి.

విజయనగరంలో దొంగల బెడద

ప్రజల భయాందోళనలు: విద్యుద్దీపాలు సరిగా లేవని ప్రముఖుల విమర్శ

విజయనగరం జూన్ 3: ఇటీవల విజయనగరంలో దొంగల బెడద చాలా హెచ్చుగా వున్నది. పట్టణంలో కల్లా అగ్రశ్రేణి అధికారులు వ్యాపారస్తులు నివసించే కొత్త అగ్రహారంలో జరుగుతున్న దొంగతనాల తీరు చూస్తూవుంటే ప్రజలలో విపరీతమైన భయాందోళనలు కలుగుతున్నవి.

ఇదే ప్రాంతంలో 1వ తేదీ రాత్రి కొందరు దుండగులు ప్రముఖ భూస్వామి శ్రీ పసుమర్తి వెంకటరెడ్డి ఇంటిపై కర్రలు రాళ్లతో దాడిచేసి పడక గదిలో ప్రవేశించి నగదు విలువలైన బంగారు నగలు దోచుకొని పరారీ అయి పోయారు. ఒక్క వారంరోజులలో యీ ప్రాంతంలో భారీ ఎత్తున జరిగిన దొంగతనాలలో ఇది నాల్గవదని తెలుస్తున్నది.

అంతకుముందు ప్రముఖ వ్యాపారస్తులు శ్రీ పలుకూరి జగన్నాథం శ్రీ బలభద్రుని రాజా మహిళా న్యాయవాది శ్రీమతి జానకీబాయి ఇండ్లపై దొంగల ముఠా యధేచ్ఛమైన దాడులు జరిపి చలాకరకు నగదు నగలు దోచుకొని పరారీ అయిపోయారు.

ఇది యిలాగ వుండగా కొత్తఅగ్రహారంలో నెం. 3 టవును పోలీసు స్టేషను ఎత్తివేసిన నాటినుంచి యీ ప్రాంతంలో దొంగతనాలు నేరాల సంఖ్య విపరీతంగా పెరిగిపోతున్న దృష్ట్యా వెంటనే యిక్కడ తిరిగి పోలీసు స్టేషను నెలకొల్పాలని పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలుకు స్థానిక న్యాయవాది మాజీ మునిసిపల్ కౌన్సిలరు శ్రీ పసుమర్తి వెంకట సుబ్బారావు వ్రాశారు.

వీధులలో విద్యుత్తు దీపాలు కేవలం పేరుకు మాత్రమేనని ఏ స్థంభానికి ట్యూబ్‌లైట్లు లేవని యిందు విషయమై ఎన్నిమార్లు ఎలక్ట్రిసిటీ అధికారులకు తెలియ చేసినను వారి నిర్లక్ష్య వైఖరి చాలా వరకూ దొంగలు చీకటిలో పరారీ అగుటకు వుపకరిస్తున్నదని శ్రీ సుబ్బారావు మా ప్రతినిధితో అన్నారు.

సికింద్రాబాద్‌లో గజదొంగ అరెస్టు

హైదరాబాదు, జూన్ 3: త్రిమూల్‌గెరీ, బోలారం ప్రాంతాలలో బంగారం, బట్టలు రేడియోలు, అపహరించాడన్న ఆరోపణపై సెల్వరాజ్ అనే గజదొంగను సికింద్రాబాద పోలీసులు నిన్న యిక్కడ పట్టుకున్నారు.

ఢిల్లీ మ్యూజియం అపహరణ కేసుతో సంబంధంగల యాదగిరి అనే మాజీ నేరస్థుడికి యీతనికి సంబంధంవుంది.

సెల్వరాజ్ దగ్గర విజయవాడ, మద్రాసులలో అపహరించబడిన రు. 5 వేలు విలువ చేసే వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

రు. 2.36 కోట్ల విలువజేసే వస్తువుల స్వాధీనం

న్యూఢిల్లీ, జూన్ 3:— రు.2.36 కోట్లు విలువచేసే వస్తువులను కస్టమ్సు అధికారులు 1973 ఫిబ్రవరిలో స్వాధీనం చేసుకున్నారు. ఈ మొత్తంలో రు. 1.84 కోటల విలువచేసే విదేశీ వస్తువులు, రు. 6 లక్షల విలువచేసే బంగారం, రు. 20 లక్షలు ఖరీదు చేసే గడియారాలు, రు. 75 లక్షలు విలువ వస్త్రాలు, ఇతర వస్తువులు ఉన్నవి.

జగ్గారంవద్ద అగ్నిప్రమాదంలో రు. 1 లక్ష ఆస్తి నష్టం

ఒక ముదుసలి మరణం

కొత్తగూడెం జూన్ 3: [illegible] దగ్గరగల జగ్గారంలో మే 30న సంభవించిన అగ్ని ప్రమాదంలో 82 [illegible] భస్మం అయినాయి. ఆహార ధాన్యాలు, [illegible] బ్యారన్లు, ఒక ఎద్దు, బండి, గడ్డివాములు, ఆయిలు ఇంజను, [illegible] కూడా [illegible] బడినాయి.

60 సంవత్సరాల వయస్సుగల [illegible] తీవ్ర గాయాలవల్ల మరణించాడు. [illegible] ఒక లక్ష రూపాయలు వుంటుందని అంచనా. ఫైరు ఆఫీసరు శ్రీ ఎన్. వెంకయ్య ఆధ్వర్యాన అగ్నిమాపక దళం వచ్చి మంటలను అదుపు లోనికి తెచ్చారు. నీటికోసం అనేకసార్లు అగ్నిమాపక యంత్రాగాన్ని [illegible] తీసుకెళ్లాల్సి వచ్చింది. భద్రాచలం [illegible] ఇతరఅధికార్లుఆ ప్రాంతానికివెళ్లారు.

క్రొత్త త్రివిధోపయుక్తమైన డెట్

క్రొత్త డెట్ హెచ్చు తెల్లని పౌడరు—దుస్తులను తెల్లగా ఉతుకుటకు మేలు రకపు తెలుపుచేసే పదార్థము కలది

క్రొత్త డెట్‌కు అదనముగా శుభ్రపరచే శక్తి ఉంది అంటివున్న మట్టిని కూడ వదిలించి, రంగు బట్టలను అత్యంత ప్రకాశవంతముగా చేస్తుంది.

క్రొత్త డెట్‌లో సమృద్ధిగా నురుగు వచ్చే పదార్థముంది అది బట్టలకు ఎంతో నిరపాయమైనది, చేతులకు ఎంతో మృదువుగా ఉంటుంది!

క్రొత్త సైజులు డెట్ 200, 400, 600, 800, 1000 ప్యాకెట్టులు మరియు డెట్ సంచీ



ఇంకొక నాణ్యమైన డెట్ తయారు



డెట్ బిళ్ల

సబ్బు కంటే 1½ రెట్లు ఎక్కువ బట్టలను ఉతుకుతుంది, పూర్వము ఎప్పటి కంటె అతి తెల్లగా—మంచి నీళ్ల లేక ఉప్పు నీళ్లతో.

Shilpi HPMA 42/72 Tel

తక్కువ ధరకు మధురమైన ధ్వనిగల ట్రాన్సిస్టర్



టెలిరాడ్ ఆర్‌టి 321

టెలిరాడ్ ఆర్ టి 321, 3-బ్యాండ్ల రేడియోలలో ప్రత్యేకముగా కనిపిస్తుంది. దానికి మామూలుగా ఖరీదైన సెట్లకే ప్రత్యేకముగా ఉండే విశేషాంశములు ఉన్నాయి. దాని 4 ఏర్పాటులను చూడండి. టేప్ రికార్డరుకు ఒక సాకెట్ ఏర్పాటు. రికార్డ్ ప్లేయర్‌కు ఒక సాకెట్ ఏర్పాటు. ఇంకో రెండు సాకెట్లు బ్యాటరీ ఎలిమినేటర్‌కు, పై ఏరియల్ పెట్టుకొందుకు ఉన్నాయి. లేక శక్తివంతమైన 100 మి.మీ. స్పీకరును చూడండి, అంతా 750 ఎమ్‌డబ్ల్యు ఆవుట్‌పుట్. హై-లో టోన్ స్విచ్. బ్యాటరీలకు ప్రత్యేకముగా కంపార్ట్‌మెంట్. చక్కని ట్యూనింగ్...దానిలో దాదాపు అన్నీ ఉన్నాయి! ఖరీదు? చాలా తక్కువ! దాని ఏర్పాట్లన్నీ చూస్తే చాల తక్కువే!

ఎక్సైజు డ్యూటీ రు. 21/- అదనము. స్థానిక పన్నులు అదనము.

TELEVISION RADIO

1వ. రకపు రేడియోలు 2వ. రకపు ధరలలో

తమిళనాడు, కేరళ మరియు ఆంధ్రప్రదేశ్‌లకు డిస్ట్రిబ్యూటర్లు: అసోసియేటెడ్ మార్కెటింగ్ ఏజన్సీస్
మద్రాసు—2. భారత్ బిల్డింగ్స్, 2/18, అన్నా రోడ్డు.
కొచ్చిన్—16. యం. జి. రోడ్, ఎర్నాకుళం.
హైదరాబాద్—1. 5—9—201/2, చిరాగ్ ఆలీ లేన్.

Shilpi TR 5/73 Tel

స్వాగతం

విజయవాడలోని సుందరం మోటార్సు బ్రాంచికి దయచేయండి.

ఈ రోజు ప్రారంభించబడుతున్నది. జయప్రదంగా సాగేందుకు ప్రార్థనలు జరిగినవి- శుభాశీస్సులు అర్థించబడినవి.

సుందరం మోటార్సువారి తాజా బ్రాంచి తయారైంది. మీకు సర్వవిధముల సహాయపడేందుకు మేము సిద్ధంగా ఉన్నాము. అన్ని రకముల మోటారు బండ్లకు అవసరమయ్యే స్పేరు పార్టులు నిఖరంగాను, విస్తృతంగాను, తయారుగాను ఉన్నవి. లభ్యమవుతవి. మా ఖాతాదారు మా వద్దకు రావడానికి శ్రమపడరాదని మా లక్ష్యం. వారి చేరువకు మేము వెళ్లాలని మా ఆశయం-ఈ ఆశయ సాధనలో ఒక భాగం విజయవాడలో ఈ బ్రాంచి ప్రారంభించడం. కనుక తప్పకుండా దయచేయండి. మీకు మా హృదయపూర్వక స్వాగతం.



మీరు టివియస్‌ను విశ్వసించగలరు

సుందరం మోటార్సు TVS

(ప్రొప్రయిటర్లు: టి.వి. సుందరం అయ్యంగార్ అండ్ సన్స్, ప్రైవేట్ లిమిటెడ్, మధుర)
మద్రాసు-బెంగుళూరు-మైసూరు-సికింద్రాబాదు-విశాఖపట్నం.

స్వ్యాటియంటోటు: విజయవాడ

SAA/SH/1028

క్రీడాలోకం

థామస్ కప్పు:

హర్టానోపై ప్రి గెలుపు

జకార్తా, జూన్ 3: ఇక్కడ జరుగుతున్న థామస్ కప్పు షటిల్ ఫైనలులో, ఇండోనేషియా — డెన్మార్క్‌పై 3—1 తో మొదటి రోజున ఆధిక్యం సాధించింది.

ప్రపంచ మేటి రూడీ హార్టానో, స్వెన్ (డెనార్క్)పై 12—15, 5—15, 15—17 తో ఓటమి చెందాడు. వీరిద్దరు ప్రపంచ షటిల్‌లో ప్రథమ, ద్వితీయ స్థానములు ఆక్రమించినవారు. కాగా, అంచనాల మేర ఈ పోటీ ఉన్నత స్థాయిన సాగిన తర్వాత, ప్రి కొద్దిలో గెల్చాడు. హర్టానో సహజ ధోరణిలో ఆడతాడు. ఈ పోటీమిదలా, వెటరన్ ముల్జాడి, హనసన్‌ను 15—6, 10—15, 15—10 తో ఓడించి, స్కోరు సమం చేశాడు.

అంచనాల మేర, ఇండోనేషియన్ ప్రపంచ అగ్రశ్రేణి జతచంద్ర (క్రిస్టియన్ డేన్స్) వాచర్ పాటర్సన్‌లను 15—3 15—6తో వోడించగా రెండవ జత హార్టార్ కున్ కున్ డెనిష్ ప్రతినిధులు ప్రి చార్సన్‌ను 15—7 15—6 తో సులభంగా వోడించారు.

నైజామ్ గోల్డుకప్పు ఫుట్ బాల్

హైదరాబాద్, జూన్ 3: ఇక్కడ షాఫ్రా మహల్ స్టేడియంలో జరిగిన నైజామ్ గోల్డు కప్పు ఫుట్‌బాల్ మొదటి సెమీ ఫైనలులో ఆర్. ఎ. సి. టకనిర్ స్థానిక హైదరాబాద్ సెటీపోర్సుపై 3—0 గోల్సుతో ఆధిక్యం సాధించింది. ఈ పరిస్థితి నుంచి సెటీపోర్సు రెండవ లెగ్ పోటీలో కోలుకొనుట దరిదాపు అసాధ్యమనే తోస్తుంది.

ఫ్రెంచి టెన్నిస్

పారిస్, జూన్ 3: ఇక్కడ జరుగుతున్న ఫ్రెంచ్ టెన్నిస్ చాంపియన్ షిప్సులో అమెరికన్ ప్రముఖ వనిత 18 సం. ల క్రిస్ ఎవర్ట్ సాంకాయిసెడురెను 6—1 6—0తో బహు సులభంగా వోడించి ఫైనలు చేరింది. రెండవ సెమీఫైనలులకి ఆస్ట్రేలియన్ మార్గరెట్ కోర్టు గూలాగాంగ్ మధ్య జరుగుతుంది.

పురుషుల సింగిల్సులో నస్టాసె గొర్మన్ ఒకర్ టెయిలర్ సెల్లిగ పెనాలా కోడ్స్ బెర్టాల క్వార్టరు ఫైనలు చేరారు.

రేడియో

మంగళవారం జూన్ 5

శక 1895 జ్యేష్ఠ 15

హైదరాబాద్ ఎ. 405.4 మీ

ఉదయం. 6—00 వందేమాతరం, 6—04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ, 6—10 భక్తిరంజని, 6—45 వాద్య గోష్ఠి, 7—04కార్యక్రమవివరణ, 7—15 జయలక్ష్మి సంతానం, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 సంకీర్తనం, 8—20 విజయవాడవలె, మధ్యాహ్నము: 12—05 టి. ఎస్. కృష్ణన్: వయొలిన్, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 చిత్రసీమ, 1—30 వనితావాణి, సాయంత్రము: 5—30 జయలక్ష్మి సంతానం, 5—55 సుఖసంసారం, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—25 ప్రసార విశేషాలు, 6—30 గ్రామసీమలు, 6—55 సేద్య సమాచారం, 7.00 అనగ అనగ కథానిక, 7—15 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7—40 రైతులకు సూచనలు, 7—45 చిత్రసీమ, 8—00 నాటిక, (విజయవాడనుండి రిలే) 8—20 వికాసతరంగి, 8—45 లలిత సంగీతం, 9—15 గీతభారతి, 9—45 క్షేత్రాల మహాక్షేత్రము రూపకం, 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 5—55 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, 6—04 భక్తిరంజని, 7—04 ప్రసారవిశేషాలు, 7—15 జితేంద్ర అభిషేకం, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 సంగీత శిక్షణ 8—20 శిష్టు వర్మశాస్త్రి: వయొలిన్, మధ్యాహ్నము: 11—45 చిత్రతరంగిణి, 12—05 శిష్టు సర్వశాస్త్రి: వయొలిన్, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 పసిడిపంటలు, 1—20 చిత్రతరంగిణి, 1—30 వనితావాణి, 2—10 చిత్రతరంగిణి, సాయంత్రము: 5—30 హైదరాబాదీ వలె, 5—55 సుఖసంసారం, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 స్థానిక ప్రకటనలు, 6—20 లలిత సంగీతం, 6—30 పురాణ కాలక్షేపం, 6—45 కబుర్లు, 6—55 సేద్య సమాచారం, 7—00 రసమాధురి, 7—15 పంట పేరులు, 7—45 యువభారతి, 8—00 మిసాల పక్షులు నాటిక, 8—30 యువభారతి 9—45 లలిత సంగీతం, సి. సుబ్బరాజు, 10—00 టి. ఆర్. మహాలింగం:వేణువు, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ,

ఉదయం: 5—55 వందేమాతరం, మంగళధ్వని, 6—04కురళముదం, 6—10 తురిప్పాడల్‌గళ్, 6—35 సంగీతామృతం, టి. ఎన్. కృష్ణన్: వయొలిన్, 7—00 తమిళమన తల్లైపాడల్‌గళ్, 7—25 మెల్లిశై, మల్లిక్, 7—45 జయాకృష్ణన్: గాత్రం, 9—04 చిత్రగానం, మధ్యాహ్నము: 12—04 ఎస్. ఎస్. నటరాజన్: గాత్రం, 12—50 మెల్లిశై: సి. రామచంద్రశర్మ, 1—30 చిత్రగానం, 2—10 వాద్యగోష్ఠి, 2—30 ఎస్. ఎస్. నటరాజన్: గాత్రం, 3—04 కాంచీపురం పుణ్యకోటి ముదలియార్, సాయంత్రము: 5—04 ఎల్. చెల్లా, 6—04చిత్రగానం, 6—15 వాద్యగోష్ఠి,7—00చిత్రగానం, 10—30 హిందుస్థానీ సంగీతం, 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం: 6—05 వందేమాతరం, మంగళధ్వని, 7—05 తె. వా., 7—45 ఇళ్ళైక్కోలం టి. ఎ. చిదంబరనాథన్, మధ్యాహ్నము: 12—30 తె. వా., సాయంత్రము: 4—13 కార్యక్రమ వివరణ, ఆటల సమీక్ష, 6—30 మారుతున్న ఆర్థిక రంగము, విద్యుత్‌సమస్య: ప్రసంగం,7—04 కార్యక్రమ వివరణ, 7—05 తె. వా., 9—45 వాద్య సంగీతం, 11—00 ప్రసార సమాప్తి.

కలకత్తాలో కల్తీ సిమెంట్ ఫ్యాక్టరీ

యజమాని అరెస్టు

కలకత్తా, జూన్ 3: మధ్యకలకత్తాలో కల్తీ సిమెంటు తయారుచేసే ఒక ఫ్యాక్టరీని నిన్న కనుగొన్నట్లు పోలీసు అధికారులు వెల్లడించారు.

ఫ్యాక్టరీలోని 22 బస్తాల మంచి సిమెంటును, 10 బస్తాల మట్టిని—7బస్తాల కల్తీ సిమెంటును స్వాధీనం చేసుకొని, ఫ్యాక్టరీ యజమానిని అరెస్టు చేశారు.

మైసూరులో 3 నెలల్లో 293 మంది మృతి

రోడ్డు ప్రమాదాలలో

బెంగుళూరు, జూన్ 2: మైసూరులో ఈ ఏడాది మొదటి మూడు నెలల్లోనూ జరిగిన 1603 రోడ్డు ప్రమాదాలలో 293 మంది మరణించినట్లు నేడు శాసన మండలిలో రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. హుచ మాస్తిగౌడ చెప్పారు.

గత ఏడాది 5872 రోడ్డు ప్రమాదాలలో 1225 మంది మరణించారు. ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ దళాలను నియోగించినట్లు శ్రీ గౌడ చెప్పారు.

వివాహం

మూవికొండ వాస్తవ్యులు శ్రీ మాని కొండ ముత్యేశ్వరరావు కుమార్తె చి. కనక దుర్గా ప్రసాదరావుకు, శ్రీ బాసంసెట్టి మలి కార్జునరావు కుమార్తె చి.సౌ. విజయలక్ష్మికి మే 25 వ తేది గన్నవరంలో వివాహం జరిగింది.

దుర్గాపూర్ ఉక్కు ఫ్యాక్టరీకి మేనెలలో రు. 4.58 కోట్ల నష్టం

విద్యుత్ సరఫరాలో కోతఫలితంగా ఉత్పత్తి తగ్గుదల

దుర్గాపూర్, జూన్ 3: దుర్గాపూర్ ఉక్కు కర్మాగారానికి, గిల్లాయ్ ఉక్కు కర్మాగారానికి విద్యుచ్ఛక్తి సరఫరాలో కోత కారణంగా మే నెలలో రు. 4.58 కోట్ల నష్టం వాటిల్లినట్లు కర్మాగారం జనరల్ మేనేజర్ నిన్న ఇక్కడ తెలిపారు.

ఉత్పత్తి తగ్గిపోవడమేగాక, ఉక్కు నిల్వలు పేరుకు పోవడంవల్ల, మరికొన్ని సమస్యలు తలఎత్తినవని. ఇప్పటికే స్టాక్ యార్డులో రు. 5 కోట్ల విలువచేసే లక్ష టన్నుల ఉక్కు పేరుకుపోయిందని, విద్యుచ్ఛక్తి కొరత వల్ల రోలింగ్ మిల్లులు ఆపుచేయడంతో ఉక్కు నిల్వలు అలాగే వున్నవని జనరల్ మేనేజర్ చెప్పారు.

విద్యుత్ సరఫరా పరిస్థితి మెరుగుకాకపోతే పేరుకు పోయిన ఉక్కును నిల్వచేయడం అధికారులకు కష్టమై— వాటిని తక్కువ ధరకు వేలం— 'టిస్కో'లకు విక్రయించవలసి వుంటుందని, అందువల్ల దుర్గాపూర్ కర్మాగారం ఆర్థిక పరిస్థితి దెబ్బతింటుందని జనరల్ మేనేజర్ తెలిపారు.

విద్యుచ్ఛక్తి కోతవల్ల ఎల్లాయ్ ఉక్కు కర్మాగారంలో విద్యుత్‌తో నడిచే ఉక్కు కరిగించే విభాగాలకు నష్టం వాటిల్లిందని అక్కడ 50 టన్నుల శక్తిగల ఒక ఫర్నేస్‌ను మూసివేయవలసి వచ్చిందని, మిగిలిన రెండు ఫర్నేసులలో పని తక్కువగా జరుగుతున్నదని ఆయన తెలిపారు.

విద్యుత్ కొరత కారణంగా అధిక విలువగల ఉక్కును కరిగించడం అసాధ్యమవుతున్నదని జనరల్ మేనేజర్ చెప్పారు.



ధూతపాపేశ్వర్ లిమిటెడ్, పన్‌వేల్, బొంబాయి

నేడే ప్రారంభం (4—6—1973)
మా 136 వ బ్రాంచి
'కామ్‌దార్ ఎస్టేట్'
5—8—56, 57
నాంపల్లి స్టేషన్ రోడ్
హైదరాబాద్-500001 వద్ద
ఇంకా అనేకమందికి సేవ చెయ్యడంకోసం కర్నాటక బ్యాంకు మరొక బ్రాంచి ప్రారంభించడానికి సంతసిస్తున్నది.
మీ అక్కౌంట్ కొత్త బ్రాంచిలో ప్రారంభించి 'లకీ డిపాజిటర్ల స్కీము' క్రింద ఒక బహుమతి గెలవండి.
" అభ్యుదయ కాష్ సర్టిఫికేట్ " లలో పెట్టుబడి పెట్టండి. గరిష్ట వడ్డీరేటు కిట్టే అపూర్వమైన పథకం. ఫిక్సెడ్ డిపాజిట్లపై 7½% వరకు వడ్డీ.
చిరునవ్వుతో సేవ
కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: మంగుళూర్-3.









హిండాలియం షోరూం
నవీనపాత్ర సామానుల అంగడి ప్రారంభోత్సవము
4—6—73 సోమవారం ఉదయం 6—30 గంటలకు
అశోక్ ఏజెన్సీస్
బజారువీధి, చిత్తూరులో ప్రారంభోత్సవము జరుగును.
శ్రీ వి. రఘునాథరెడ్డి (అధ్యక్షులు, జనతాబజారు, చిత్తూరు) గారిచే హిండాలియం షోరూం ప్రారంభించబడును.
హిండాలియం పాత్రలు నాణ్యతకు, మన్నికకు, వంటకు, వాడ్పుకు, చాలా శ్రేష్ఠమైనవి. ధర చౌక.
అందరు విచ్చేయ ప్రార్థన.
M/s. ASHOK AGENCIES,
11-1-73, Bazaar Street, CHITTOOR (A.P.).
Distributors for Nellore & Chittoor Districts.
Applications are invited for DEALERSHIP.



GC-7259-1

Printed and Published by MADA BHUSHI KRISHNASWAMI on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2. Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

శ్రీదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

★ ★

Regd. No. H-6

సాధన అప్లా
ఆదర్శమైన & సువాసనగల
ఆయుర్వేదిక్
హేర్ ఆయిల్
సాధన ఔషధాలయ - ఢాకా
17/A, ...

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి : 38 సంచిక : 146 విజయవాడ 5-6-1973 మంగళవారం 6 పేజీలు 16 పైసలు

సాముద్రిక యంత్రం

న్యూఢిల్లీ, జూన్ 4: అరచేతిలోని రేఖలను చదివే యంత్రాన్ని అమెరికాలోని కాలిఫోర్నియాకు చెందిన స్టాండర్డు సంస్థ శాస్త్రజ్ఞులు రూపొందించారు. ఈ యంత్రానికి 'ఐడెంటిమేట్ 2000' అని నామకరణం చేశారు. చేయిని అందించగానే అరచేతి పరిమాణం నిలువురేఖలు, అడ్డగీతలు గురించి అరచేతి ఆకారం గురించి యంత్రం వివరిస్తుంది. అయితే హస్త సాముద్రికులవలె రేఖలను ఆధారం చేసుకుని జోస్యం చెప్ప లేదు. ఇదొక్క ల్లోపం మినహా మిగిలిన వివరాలను అన్నిటిని యంత్రం తెలియజేస్తుంది. కాని నిమిషంలోనే అరచేతికి సంబంధించిన సమాచారాన్ని యంత్రం తెలియజేస్తుంది. కాబట్టి నేర పరిశోధకులకు కొంతవరకు యంత్రం ఉపకరిస్తుంది.

రాష్ట్రానికి కేరళనుంచి రోజుకు లక్ష యూనిట్ల విద్యుచ్ఛక్తి

బియ్యం ఇచ్చే ప్రాతిపదికగా సప్లయి చేయడానికి అంగీకారం

ఛత్తే - ఛత్తే



రకాసాయి విలువ 3రి పైసలే కాబట్టి 200రూపాయల విలువ చేసే ఈ వస్తువు ఖరీదు 70రూపాయలు మాత్రమే అవుతుంది

(ఆంధ్రప్రభ ప్రతినిధి) త్రివేంద్రం, జూన్ 4: ఆంధ్రప్రదేశ్‌కు ప్రతిరోజూ లక్ష యూనిట్ల మేరకు విద్యుచ్ఛక్తిని సప్లయి చేయడానికి కేరళ అంగీకరించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇందుకు ప్రతిగా కేరళకు బియ్యాన్ని సప్లయి చేయగలదని నేడిక్కడ అధికారరీత్యా తెలియవచ్చింది.

తాము ఇస్తున్న విద్యుచ్ఛక్తికి ప్రతిగా ఆంధ్రనుంచి ప్రతినెలా 1500 టన్నుల బియ్యం సప్లయి చేయాలని కేరళ ప్రభుత్వం అభ్యర్థించింది. కనీసం పదివేల టన్నులమేర కైనా బియ్యం సప్లయిచేయడం జరగగలదని కేరళ భావిస్తున్నది.

కేరళ రాష్ట్రం ఇప్పుడు తమిళనాడుకు ప్రతిరోజూ ఐదు లక్షల యూనిట్లు, పుదుచ్చేరికి 50 వేల యూనిట్లమేరకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తున్నది. ఇంతేకాకుండా, ఇప్పుడు తమిళనాడుకు మరి రెండు లక్షల యూనిట్లు, పుదుచ్చేరికి 50వేల యూనిట్లు విద్యుచ్ఛక్తిని అదనంగా సప్లయి చేయడానికి కేరళ అంగీకరించింది.

తమకు లభిస్తున్నవిద్యుచ్ఛక్తికి బదులుగా, తమిళనాడు 15000 టన్నులు, పుదుచ్చేరి రెండువేల టన్నుల మేరకు బియ్యాన్ని కేరళకు సరఫరా చేస్తున్నవి.

కేరళలో ఆహారధాన్యాల విషయంలో ప్రస్తుతం ఏర్పడిన గడ్డు స్థితిని అధిగమించ డానికి దీనివల్ల చాలావరకు సాధ్యమయింది.

స్వేచ్ఛావిపణిలో బియ్యం కొనుగోలు

తమిళనాడు, ఆంధ్రప్రదేశ్— పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి స్వేచ్ఛా విపణిలో బియ్యం కొనుగోలు చేయడానికి కేరళ రాష్ట్ర మార్కెటింగ్ ఫెడరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నివ్వనున్నట్లు తెలుస్తున్నది.

ఈ పొరుగు రాష్ట్రాల నుంచి బియ్యం సప్లయికోసం జరిగిన ఏర్పాట్ల క్రింద, ఆ రాష్ట్రాలలో బియ్యాన్ని సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ కొనుగోలు చేస్తుంది. రాష్ట్ర ఆహారశాఖ మంత్రి శ్రీ పాల్ డి. మణి అధ్యక్షత సన నిన్న ఇక్కడ జరిగిన సమావేశంలో దీనికి సంబంధించిన వివరాలకు తుదిరూపు మిచ్చారు.

హైదరాబాదు— జూన్ 4: సైఫాబాద్ పోలీస్ డివిజన్ ప్రత్యేక బృందం రిక్షాలో ఎగుమతి అవుతున్న 50 లీటర్ల లిక్కరును నేడిక్కడ స్వాధీనంచేసుకున్నారు. ఈ సందర్భంగా యిద్దరిని అరెస్టు చేశారు.

ఇండియా, జపాన్‌లమధ్య సంబంధాల అభివృద్ధికి కృషి

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీ తనాకాలఅభిభాషణ

టోకియో, జూన్ 4: ప్రపంచ పరిస్థితులు మారుతున్న దృష్ట్యా ఇండియా జపాన్‌ల మధ్యసంబంధాలు పటిష్టం కావడం అత్యంతావశ్యకమని ఇండియా— జపాన్‌ల ప్రధాన మంత్రులు నేడు ఉద్ఘాటించారు.

ఆర్థికాభివృద్ధికై పరస్పర పరిశీలనకై ఇండియా జపాన్‌ల కమిటీల సంయుక్త సమావేశానికి ఈ ఉభయదేశాల నాయకులు సందేశాలు పంపుతూ ప్రపంచంలో మారుతున్న పరిస్థితులను దృష్టిలో వుంచుకోవలసిందిగా తమతమ నిపుణులను కోరారు.

మూడు రోజులపాటు జరిగే ఈ సంయుక్త సమావేశం నేడిక్కడ ప్రారంభమైంది.

జపాన్ ప్రధాని శ్రీ కె. తనాకా తమ సందేశంలో "నూతన పరిస్థితుల కనుగుణంగా ఇండియా జపాన్‌ల మధ్యస్నేహ, సుహృద్భావాలను మరింత పటిష్టం చేయడానికి సాధ్యమైనన్ని ఎక్కువ రంగాలలో వివిధస్థాయిలలో సంబంధాల ద్వారా పరస్పర ప్రయోజనకరంగా సహకరించుకునే మార్గాలను అన్వేషించా"లని కోరారు.

ఉభయదేశాలమధ్య సంబంధాల గురించి కూలంకషంగా చర్చలు జరుపవలసిందిగా ఈ రెండుదేశాల నిపుణులను ఆయన కోరారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తమ సందేశంలో ఆసియాలోను, ప్రపంచంలో పెద్దమార్పులు సంభవించాయని అన్నారు.

ఈ పరిస్థితులను ఆసరాగా తీసుకొని ఉభయదేశాలు పరస్పర ప్రయోజనాల కోసం సహకరించుకోవాలని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో భారతీయ సంఘానికి శ్రీ బలిరామ్‌భగత్, జపాన్ సంఘానికి ప్రొఫెసర్ ఇకిరో నకయామాలు నాయకత్వం వహిస్తున్నారు.

పన్నుల వ్యవస్థలో సమగ్ర మార్పుల ఆవశ్యకత

ఉన్నతాధికార సంఘం ఏర్పాటుకై బెంగుళూరు సదస్సు సూచన

బెంగుళూరు, జూన్ 4: ప్రభుత్వఆదాయ, వ్యయాలను పరిశీలించి, పన్నుల వ్యవస్థలో మార్పులను సూచించే నిమిత్తం నిపుణులతో కూడిన ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేయాలని'పన్నులవిధానంపై ఇక్కడ చార్టర్డ్ అక్కౌంటెంట్ సంస్థ నిర్వహించిన అఖిల భారత సదస్సు సూచించింది.

రెండు రోజులపాటు జరిగిన ఈ సదస్సు విన్నటితో ముగిసింది.

1973 పన్నుల విధింపు చట్టాల(సవరణ బిల్లును సమగ్రంగా పరిశీలించిన పిమ్మట, ప్రభుత్వం అనుసరిస్తున్న పన్నుల విధానం ఆర్థిక ప్రగతిని గాని, సాంఘిక న్యాయాన్ని సాధించడంలో విఫలమైనదని సదస్సు అభిప్రాయాన్ని సదస్సు వ్యక్తం చేసింది.

అందువల్ల ఉన్నతాధికార సంఘం సిఫారసులు సమగ్రంగాను, శాశ్వతంగాను అమల జరపడానికి వీలుగా, ఉన్నతాధికార సంఘం పరిశీలనాంశాలనువిస్తృతం గావించాలని సదస్సు గట్టిగా కోరింది.

"ప్రస్తుతం అమలులోవున్న పన్నుల వ్యవస్థ అత్యంత లోపభూయిష్టంగావున్నది.

పన్నులరేట్లు అధికంగావుండడంతో పన్నుల ఎగవేత, ధనం ప్రభుత్వానికి లెక్క తెలియకుండా దాయడం వంటి తప్పుడు చర్యలకు పాల్పడడం జరుగుతున్నది.

దానివల్ల ప్రభుత్వ ఆదాయం తగ్గడమే కాకుండా, దేశంలో, శాసనాలపట్ల అగౌరవంగా వ్యవహరించే ధోరణి ప్రబలుతున్నది అన్న అభిప్రాయాన్ని సదస్సు వెలిబుచ్చింది.

పన్నులరేట్లు అధికంగా వున్న కారణంగా వినియోగదారులు అధిక ధరలను చెల్లించ వలసి వస్తున్నదని, ఫలితంగా ద్రవ్యోల్బణధోరణులు ప్రబలుతున్నవనిసదస్సు ప్రకటించింది.

ప్రత్యేకప్రోత్సాహంఇవ్వదగిన' అగ్ర ప్రాధాన్యంగల పరిశ్రమల జాబితాను తిరిగి రూపొందించి, వాటి అభివృద్ధికోసం పన్నులరాయితీలను కల్పించడం అవసరమని కూడా సదస్సు సూచించింది.

వ్యవసాయేతర ఆదాయాలపై చెల్లించ వలసిన పన్నులరేట్లను నిర్ణయించడం కోసం వ్యవసాయాదాయాన్ని పరిగణనలోనికి తీసుకొంటూ 1973 ఫైనాన్స్ యాక్టు ద్వారా ప్రభుత్వం గైకొన్న చర్యపట్ల సదస్సు హర్షం ప్రకటించింది.

ఆంధ్రులకు సమానహక్కులు: 35మంది తెలంగాణా శాసనసభ్యుల సుముఖత

ప్రత్యేక రాష్ట్రవాదులు కోరికలను వివరిస్తే పరిశీలించగలమని శ్రీ రాజారాం ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 4: తెలంగాణా ప్రాంతానికి చెందిన 35 మంది కాంగ్రెస్ శాసనసభ్యులు లోగడ రాష్ట్ర సమైక్యత పరిరక్షణకై లోగడ తాము ప్రతిపాదించిన సూత్రాన్నీ పునరుద్ధరించారు. వీరు నిన్న షమ్‌షాబాద్ ద్రాక్షతోటల వద్ద సమావేశమై ఈ నిర్ణయం గైకొన్నారు. మాజీమంత్రి శ్రీ జి. రాజారామ్ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

హైదరాబాద్‌లో ఆంధ్ర ప్రాంతీయులకు విద్య, ఉద్యోగసౌకర్యాలు, కల్పించి తద్వారా వారికి రాజధానిలో సమాన హక్కులు కల్పించడానికి తామసుముఖంగానే ఉన్నట్లు శ్రీ రాజారామ్ తెలియజేశారు. ఆంధ్రప్రాంతానికి చెందిన ప్రత్యేక వాదులు తమ కోర్కెలను కష్టనష్టాలను తెలియచేస్తే తెలంగాణా సమైక్యవాదులు వాటిని పరిశీలించి, తదనుగుణంగా వ్యవహరిస్తారని కూడా శ్రీ రాజారామ్ ప్రకటించారు. అంతేకాక షరతులు లేని సమైక్యరాష్ట్ర వివాదం రాష్ట్ర విభజనకే దారితీయగలదని కూడా ఆయన స్పష్టీకరించారు.

శ్రీ రాజారామ్ అభిప్రాయాలను ఈ సమావేశానికి హాజరైన శాసనసభ్యులందరూ ఏకగ్రీవంగా బలపరిచారు. వీరందరూ శ్రీ పి.వి. నరసింహారావువర్గంవారే. అయితే శ్రీ నరసింహారావు ఈ సమావేశానికి హాజరుకాలేదు.

కాగా ఇలా ఉండగా, ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు చెందిన ప్రత్యేకావకాశాల సమన్వయ సంఘాలసభ్యులు నేడిక్కడ లాంఛనప్రాయంగా సమావేశమై, సమాలోచనలు జరిపారు. ఈ సమన్వయ సంఘాల సంయుక్త సమావేశం రేపు జరుగవలసి ఉంది.

కాంగ్రెస్ అధ్యక్షుడు త్వరలోనే రాష్ట్రానికి వచ్చే సూచన

హైదరాబాద, జూన్ 4: కాంగ్రెస్‌పార్టీకి సంబంధించిన వ్యవహారాలపై సమాలోచనలు జరిపే నిమిత్తం కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాళ్‌శర్మ త్వరలో ఆంధ్రప్రదేశ్‌కు రావచ్చు.

సిటీ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ ఎ. రంగ సత్యనారాయణకు ఒక లేఖ వ్రాస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో పార్టీవ్యవహారాలను అధిష్టానవర్గం పరిశీలిస్తున్నదనీ తాను రాష్ట్రానికి వచ్చినప్పుడు, అన్ని సమస్యలపైన చర్చించి పరిష్కార మార్గాలు కనుగొనే అవకాశం ఉంటుందనీ డాక్టర్ శర్మ వ్రాశారు.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి కనీసం వెంటనే ఒక అడ్‌హాక్ కమిటినైనా ఏర్పాటు చేయవలసిందిగా సూచిస్తూ శ్రీ సత్యనారాయణ వ్రాసిన లేఖకు సమాధానమిస్తూ డాక్టర్ శర్మ పైవిధంగా తెలియచేశారు.

విద్యార్థినాయకులపై అత్యాచారం: ఏడుగురి అరెస్టు

హైదరాబాదు, జూన్ 4: ఉస్మానియా విద్యార్థి నాయకులు శ్రీ ఎం. శ్రీధరరెడ్డి, శ్రీ బి. పుల్లారెడ్డిలపై అత్యాచారంచేశారన్న ఆరోపణపై శ్రీ రాజకుమార్ రెడ్డితో బాటు మరి ఆరుగురిని, హిమాయత్‌నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నేడిక్కడ అరెస్టు చేశారు.

పై విద్యార్థి నాయకులిద్దరిపైనా నారాయణగూడా వద్ద నిన్న అత్యాచారం జరిపిన విషయం పాఠకులకు తెలుసును.

తనపై దాడి చేసినవారిలో నిజాం కాలేజీ విద్యార్థిబృందంకూడా ఉందని, శ్రీ శ్రీధర రెడ్డి చెప్పారు.

పాక్ సైనిక అధికారుల చిత్రహింస!

వారిపైబహిరంగవిచారణకు మహిళల అభ్యర్థన

రావల్పిండి, జూన్ 4: ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కుట్ర పన్నినట్లు ఆరోపించబడిన పాకిస్తాన్ సైన్యాధికారులను బహిరంగంగా సివిల్ కోర్టులో విచారించాలని, ఆ అధికారుల భార్యలు, కుమార్తెలు కోరారు.

ఈ అధికారులనుండి అప్పుడు వాఙ్మూలాల కోసం వారిని హింసిస్తున్నట్లు ఈ మహిళలు విలేఖరుల సమావేశంలో తెలిపారు.

గత ఏడాది రిటైర్ అయిన ఒక కల్నల్ భార్య బేగమ్ అలీమ్ అఫ్రిది ఈ సైన్యాధికారుల భార్యలు, కుమార్తెల తరుపున మాట్లాడుతూ దేశం ఈ అధికారులకు చేయగలిగినమేలు బహిరంగ విచారణను జరిపించడమేనన్నారు.

78-79 నాటికి ప్రైవేటు బస్ సర్వీసుల స్వాధీనం

పూర్తికాగలదని రాష్ట్ర రోడ్డురవాణాసంస్థ జనరల్ మేనేజర్ ప్రకటన

హైదరాబాద, జూన్ 4. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో ప్రైవేటు బస్సుసర్వీసుల స్వాధీనం 1978—79 నాటికి పూర్తవుతుందని రాష్ట్రరోడ్డు రవాణాసంస్థ జనరల్ మేనేజర్ శ్రీ అజిత్‌సింగ్ నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు.

కార్పొరేషన్ బస్సులు ఇప్పుడు తెలంగాణా ప్రాంతం అంతటా, ఆంధ్రలో పలుప్రాంతాల లోను నడుస్తున్నాయి.

బస్సు 'చాసిస్'ల సరఫరాలో ఆలస్యం అవుతుండడంవల్లనే ప్రైవేటు బస్‌రూట్లను జాతీయంచకూడాఆలస్యమతున్నదనీ, రాష్ట్రంలో మిగిలి ఉన్న రూట్లు అన్నింటిని స్వాధీనం చేసుకోడానికి వెంటనే రెండువేల బస్సులు కావాలనీ అయితే అప్పుడు నెలకు 50 మంచి 60 మాత్రమే చాసిస్‌లు సరఫరా అవుతున్నాయనీ శ్రీ అజిత్‌సింగ్ చెప్పారు.

అన్ని మార్గాలను జాతీయంచేయడానికి అవసరమైన నవరులను గురించి ప్రస్తావిస్తూ, కార్పొరేషన్ స్వయంగా రు 44 కోట్లు పెట్టుబడి పెడుతూ, పారిశ్రామికాభివృద్ధి బ్యాంకువంటి సంస్థలద్వారా రు 11 కోట్లు సేకరిస్తుందని ఆయన వివరించారు.

శ్రీ అజిత్‌సింగ్ ఇటీవలే కార్పొరేషన్ జనరల్ మేనేజర్‌గా పదవీబాధ్యతలను స్వీకరించారు.

కొత్త మార్గాలను స్వాధీనంచేసుకున్నే సందర్భంలో దూరపురూట్లకే ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందనీ, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఏడు అంతర్రాష్ట్ర బస్సు సర్వీసులను ప్రారంభించ దలచిందనీ, ఈ విషయంపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాల అనుమతికై రోడ్డు రవాణాసంస్థ నిరీక్షిస్తున్నదనీ శ్రీ అజిత్‌సింగ్ చెప్పారు.

టికెట్లులేని ప్రయాణాలు నిరోధించడానికి వచ్చే వారంనుంచి రెండు సంచార న్యాయస్థానాలు పనిచేస్తాయని నేడు శ్రీ అజిత్‌సింగ్ ఈ సమావేశంలో చెప్పారు.

భారత, ఆస్ట్రేలియా ప్రధానుల చర్చలు

ఆసియా, పసిఫిక్ సమస్యల పరిశీలన

న్యూఢిల్లీ, జూన్ 4: ఆస్ట్రేలియా ప్రధాని విట్లమ్‌తో ప్రధాని ఇందిరాగాంధి నేడు అనేక జాతీయ,అంతర్జాతీయ సమస్యలపై సంభాషణలు సాగించారు. సమావేశం అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ ఉభయుల మధ్య సుహృద్భావ వాతావరణంలో చర్చలు కొనసాగిన వని, 'రాజకీయ ఆర్థిక సమస్యలపై పరిశీలన జరిగిందని శ్రీమతి ఇందిరా గాంధి పేర్కొన్నారు.

అన్ని సమస్యలను స్థూలంగా చర్చించడం జరిగిందని, వివరాల జోలికి పోలేదనితెలియవచ్చింది. ఆగ్నేయాసియా, దక్షిణఆసియా దేశాలలో ఇటీవల వచ్చిన పరిణామాలపైన, హిందూ మహాసముద్రం గురించి సమాలోచనలు కొనసాగినవని అనధికార రీత్యా తెలిసింది.

పసిఫిక్ మహాసముద్రంలో ఫ్రాన్సు తలపెట్టిన అణ్వస్త్ర పరీక్షలపై ఇండియా వైఖరివిషయంతో ఆస్ట్రేలియా ప్రధాని తెలుసుకొనడానికి ప్రయత్నిస్తారని అంతకుముందు తెలిసింది. ఫ్రెంచి అణ్వస్త్ర పరీక్షలను ఆస్ట్రేలియా వ్యతిరేకించడమేకాక, పరీక్షలను నిలిపివేయాలని కోరుతూ అంతర్జాతీయ న్యాయస్థానానికి ఆస్ట్రేలియా ఫిర్యాదు చేసింది. ఈ సమస్యపై ఇందిరాగాంధి, విట్లం చర్చల వివరాలు తెలియడం లేదు.

చైనా ప్రభుత్వం విధానంపై రెండు దేశాల విధానాలను గురించి, పరస్పరం అభిప్రాయాలను చర్చలలో తెలియ జేసుకొన్నారు. ఈ సంవత్సరాంతంలోగా చైనాను తాను సందర్శించనున్నందున ఇండియాపై ఖరితెలుసుకోవడానికి విట్లమ్ ఆసక్తిని వ్యక్తంచేశారు.

ఆసియా, పసిఫిక్‌రాజ్యాల ఫోరమ్‌ను ఏర్పాటు చేయాలన్న ఆస్ట్రేలియా ప్రతిపాదన చర్చలలో ప్రస్తావనకు రావచ్చు. ఈ సమస్యపై ఇండియా చర్చించగలదని ఇటీవల ఆస్ట్రేలియా రేడియో కేంద్రానికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని ఇందిరాగాంధిస్పష్టం చేశారు.

ఉభయ ప్రధానుల మధ్య జరిగిన చర్చలో ఉభయ దేశాల మధ్య వాణిజ్యాభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను గురించి కూడా ప్రస్తావించినట్లు తెలుస్తున్నది. మొత్తం 45 నిమిషాలపాటు సలహాదారులు ఎవరూ లేకుండా ఉభయ ప్రధానులు చర్చించారు. తరువాత చర్చలలో ఇండియా తరఫున విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, వాణిజ్యమంత్రి శ్రీ చటోపాధ్యాయ, విదేశాంగశాఖ కార్యదర్శి కేవల్ సింగ్ ప్రభృతులు పాల్గొన్నారు.

ఆస్ట్రేలియా తరఫున సర్ జాన్ క్రాఫర్డ్, ఢిల్లీలోని ఆస్ట్రేలియా హైకమీషనర్ పాల్గొన్నారు.

అస్సాం రాష్ట్ర బడ్జెట్

గౌహతి, జూన్ 4: 1973—74 సంవత్సరానికి అస్సాం రాష్ట్ర బడ్జెట్‌ను శాసనసభలో నేడు ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో 95.64 లక్షల లోటు ఉండగలదని అంచనా వేశారు.

ఉస్మానియా సెనేట్‌కు శ్రీ మూర్తిరాజు ప్రభృతుల ఎన్నిక

హైదరాబాదు, జూన్ 4: ఉస్మానియా విశ్వవిద్యాలయం సెనేట్ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ నియోజకవర్గంనుండి శ్రీయుతులు సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు, సంయాద్‌హసన్, ఎస్. జైపాల్ రెడ్డి, పి. గోవర్ధనరెడ్డి, ఎం. నారాయణ రెడ్డి, సిహెచ్. సత్యనారాయణరావు, జి. భూపతి, సంయాద్ రహ్మత్‌ఆలీ, ఎస్. లక్ష్మీనారాయణ నేడు ఎన్నికయారు.

లెజిస్లేచర్‌పార్టీ నాయకుడు శ్రీ పి. వి. నరసింహారావు యీ ఎన్నికలకు నిలబెట్టిన ఏడుగురు అభ్యర్థులలో యిద్దరు ఓడిపోయారు.

సిరిలో నలుగురు ఆంధ్రప్రాంతానికి చెందిన సమైక్యతావాదులుకాగా ముగ్గురు ప్రత్యేక తెలంగాణ కాంగ్రెస్ ఫోరమ్ సభ్యులు. ఈ ఏడుగురికి వోటుచేయవలసినదిగా శ్రీ నరసింహారావు ఎం. ఎల్. ఏలను ఆదేశించి నప్పటికి వ్యతిరేకంగానే వోటుచేయడం వలన యిద్దరు ఓడిపోయారు.

సెనేట్‌కు 9 స్థానాలకు నేడు వోటింగ్ జరిగింది. వీటిలో రెండుస్థానాలకు ఇండిపెండెంట్లు ఎన్నికయారు.

ఈ ఎన్నికల ఫలితాలనుబట్టి శ్రీ నరసింహారావు ప్రయత్నాలు అంతగా ఫలించ లేదనట్లు అర్థమవుతున్నది.

(శ్రీయుతులు ఎస్. జైపాల్‌రెడ్డి, మూర్తి

మిగతా 3 వ పేజీలో

బియ్యం టోకు వాణిజ్యం స్వాధీనానికి చర్యలు

నిర్ణయాన్ని వాయిదావేస్తే ప్రజలు సహించరని ప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం హెచ్చరిక

హైదరాబాదు, జూన్ 4: ప్రభుత్వం లోగడ ప్రకటించినట్లు నవంబర్ నుంచి బియ్యం హోల్‌సేల్ వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోడానికి వీలుగా ఇప్పటినుంచే తగుచర్యలు గైకొనాలని భారత కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ కార్యవర్గం ప్రభుత్వాన్నికోరింది.

ప్రదేశ్ కార్యవర్గం మే 31 ఇక్కడ సమావేశమై ఈ మేరకు ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఆ తీర్మానాన్ని నేడు పత్రికలకు విడుదల చేశారు.

ఆగినన్ని బియ్యం నిల్వలు సమకూరేవరకూ ప్రభుత్వం బియ్యం హోల్‌సేల్ వాణ్యాన్ని స్వాధీనం చేసుకోకపోవచ్చునని గట్టి వదంతులు వ్యాపిస్తున్నాయని ఆ తీర్మానంలో అంటూ ఏదో నెపంతో బియ్యం హోల్‌సేల్ వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోడాన్ని వాయిదావేస్తే ప్రజలు సహించరని హెచ్చరించారు.

రైతులకు ధాన్యానికి సరి అయిన ధరను నిర్ణయించి, ఎరువులు మొదలైన నిత్యావసర వస్తువులను సరిఅయిన ధరలకు లభింప చేస్తే రైతులనుంచి సహకారం లభించగలదని కూడా ఆ తీర్మానంలో అన్నారు.

ధాన్యం సేకరణ, పంపిణీలను పర్యవేక్షించడానికి వివిధ స్థాయిలలో ప్రజా సంఘాలను ఏర్పాటు చేయాలని ఆ సంఘాలలో ప్రభుత్వ నిర్ణయానికి కట్టుబడిన రాజకీయ పార్టీలు ప్రజా సంస్థల ప్రతినిధులను నియమించాలని కూడా ఆ తీర్మానంలో కోరారు.

1972-73 లో కూడా $8\frac{1}{3}$ శాతం కనీస బోనస్

పరిశ్రమల యజమానులకు కార్మికశాఖ సలహా

న్యూఢిల్లీ, జూన్ 4: ఉద్యోగులకు 1972వ సంవత్సరానికి కూడా 8 1/3 శాతంకనీస బోనస్‌ను చెల్లించవలసిందనికేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ, దేశంలోగల పరిశ్రమల యజమానుల సంస్థలకు సూచించింది.

కార్మికశాఖ, యజమానులకు ఒక సర్క్యులర్ జారీ చేస్తూ బోనస్ సమస్యపై, బోనస్ సమీక్షా సంఘం తుది నివేదిక సమర్పణలో జాప్యం దృష్ట్యా ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయించినట్లు తెలిపింది.

ఎంప్లాయర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, అఖిలభారత యజమానుల సంస్థ, అఖిలభారత ఉత్పత్తి దారుల సంస్థకు కార్మికశాఖ లేఖ వ్రాస్తూ ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు జరుపవలసిందని కోరింది.

ఈ సర్క్యులర్ ప్రతులను భారతజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్, హింద్ మజ్దూర్ సభల ప్రధాన కార్యదర్శులకుకూడా పంపారు.

బాంగ్‌కాక్, జూన్ 4: బాంగ్‌కాక్‌కు 320 కిలోమీటర్ల దూరంలో ఒక రహదారివద్ద బస్సు ప్రమాదం ఫలితంగా 18 మంది మరణించారు.

విమాన ప్రమాదంలో మరణించిన 27 మందికి ఆత్మీయుల ఆక్రందనల మధ్య అంత్యక్రియలు

న్యూఢిల్లీ, జూన్4: గురువారం రాత్రి ఢిల్లీ వద్ద ఇండియన్ ఎయిర్‌లైన్స్ బోయింగ్‌విమానప్రమాదంలో మరణించిన 27 మంది గుర్తు తెలియని శవాలకునేడు ఇక్కడ అతి హృదయ విదారక దృశ్యాల మధ్య అంత్య క్రియలు జరిపారు.

వీరి శవాలకు లాలాలజపతిరాయ్ రోడ్డు లోని శ్మశానంలో దహన క్రియలు జరిపారు. అన్నిమతాల వారి ఆచారాలకు అనుగుణంగా ఈ అంత్యక్రియల కార్యక్రమం గంటన్నర సేపు జరిగింది.

మరణించినవారి ఆత్మీయులు బంధువులు, తమవారి శవాలను కూడా గుర్తించలేని దైన్యస్థితిలో శోకసంతప్తహృదయాలతో ఈ అంత్యక్రియలకు హాజరై కన్నీరు మున్నీరుగా విలపించారు.

అంత్యక్రియలకు ముందు ఇద్దరురోమన్ కేథలిక్ మతాధికారులు, ఒక ప్రొటెస్టెంట్ పాదర్, ఒక పార్శీ పురోహితుడు, ఒక హిందూ పురోహితుడు మరణించిన వారి ఆత్మశాంతిపై ఆయా మతాలు పవిత్ర గ్రంథ భాగాలను పఠించారు.

అంత్యక్రియలకు ప్రారంభ సూచనగా అన్ని శవపేటికలపైన పూలమాలలు వేశారు.

ఈ ప్రమాదంలో మరణించిన శ్రీయుం. యున్. జగ్‌త్యాని భార్య శ్రీమతి సుందరి జగ్‌త్యాని కనీసం ఆ చివరి క్షణంలోనైనా కన్న కొడుకునుగుర్తించడానికి ఒక శవపేటిక నుంచి మరొక పేటిక వద్దకు పిచ్చిగా రోదిస్తూ పరుగెత్తింది.

చివరకు ఆమె అంతరాత్మ ప్రేరేపించినట్లు ఒక శవపేటిక ఎద్ద నిల్చుని దానిపై జలం ప్రోక్షించి తన కోర్కెను తీర్చుకున్నది.

ఆ తంతు ముగియ గానే ఆమె గర్భశోకం తెంచుకుంది. చిన్నకుమారుడు శ్రీ ఆర్. ఎస్. జగ్‌త్యాల్ ఆమెను ఓదార్చ యత్నించాడు.

అలాగే మృతులలో మరొకరైన సుప్రీం కోర్టు అడ్వకేట్ శ్రీ యున్. వి. పత్రాచారి భార్య శ్రీమతి పత్రాచారి తన్మశవాన్ని పైతం గుర్తించలేని తన దైన్యస్థితిలో నిశ్చేతనురాలై ఆకాశం వంక శూన్యదృక్కులు సారిస్తూ నిలబడిపోయింది.

ఆమె ఏమీ అనలేక తుదకు "ఇక ఆ భగవంతుడే మాకు దిక్కు" అని గుడ్లనీరు కుక్కుకున్నది.

ఆమెకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు.

ఆరంభంలో ఈ శవ పేటికలను మూడు సెంటర్లో అమర్చారు. స్నేహితులు బంధువులు, ఆత్మీయులు, మిత్రులు వాటిపై పుష్ప గుచ్ఛాలుంచారు.

కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ

(మిగతా 2వ పేజీలో)

భగవాన్!
నాగుండెల నిండా నిన్ను నిలుపుకొన్నందుకే నాగుండెలు చీల్చావు.
మనసారా నమ్మి కొల్చినందుకే రెక్కల్ని విరిచావు. కంటి వెలుగుగా
నిన్ను నిలుపుకొన్నందుకు నా కళ్ళు పొడిచావు. ఇంటివెలుగుగా
నిన్ను ఆరాధించినందుకు నా వెలుగునే ఆర్పేశావు.
అందుకే, యిక నీమీద ఆధారపడను. నా వాళ్ళను బ్రతికించు
కుంటాను. రెండు చేతులతో సంపాదిస్తాను.
సర్వ సుఖాలూ అనుభవిస్తాను
—డాక్టర్ రామచంద్రరావు.

శ్రీప్రమాదీచ నామ సం॥ర
జ్యేష్ఠ శు॥ పంచమి
1973 జూన్ 5 మంగళవారం
పంచమి రా. 10-25
పుష్య సా. 2-42
వర్జ్యం: రా. 2-56 ను 4-28 వరకు

ధనాశక్తినుండివిముక్తి

సన్యాసికి ధనమునకు దూరముగా వైదొలగి చనకయే ధనాశక్తినుండి పూర్తిగా నీవు విముక్తి పొందగలుగుదువేని, ఈశ్వర కార్యమునకై ధనమునాకర్షించగల అధికారసంపత్తి అధికముగా నీలో విస్తరిల్లుతుంది. 'సమతా బుద్ధి, నిష్కామకత, సర్వస్వమునూ జగజ్జననికే సంపూర్ణముగా నివేదించుకొను ప్రవృత్తి—ఇదియే యీవిముక్తి నీకు కలుగుటను తెలియజేయు ముఖ్య లక్షణము.

—శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ

1973 జూన్ 5, మంగళవారం

భారత - చైనా సంబంధాలు

పరిహద్దు వివాదంతో సంబంధం లేకుండా చైనాతో మామూలు సంబంధాలను నెలకొల్పుకోవాలని భారత ప్రభుత్వం 1971వ సంవత్సరంలో బాంగ్లాదేశ్ యుద్ధం ప్రారంభం కాకపూర్వంనుంచి ప్రయత్నిస్తూవున్నా పికింగ్ నాయకులు తగినంత ఆసక్తి చూపకపోవడంవల్ల పరిస్థితులలో మార్పు రాలేదు. పాకిస్తాన్ 1971వ సంవత్సరంలో సాగించిన యుద్ధం కారణంగా, బాంగ్లాదేశ్ వ్యవహారంలో చైనా అననుకూలవైఖరి ఫలితంగా భారత ప్రభుత్వం అంతకుముందు ప్రారంభించిన ప్రయత్నాలు ఫలోన్ముఖం కాలేదు మూడు యుద్ధాలు సాగించిన పాకిస్తాన్‌తోనే తిరిగి మైత్రీసంబంధాలను నెలకొల్పుకోవాలని భారత ప్రభుత్వం ప్రయత్నిస్తున్నప్పుడు 1962వ సంవత్సరంలో దురాక్రమణ జరిపి కొంత మా భాగాన్ని ఆక్రమించుకున్న చైనాతో మామూలు సంబంధాలను నెలకొల్పుకునేందుకు భారత ప్రభుత్వం ప్రయత్నింపక పోవడమనే ప్రశ్న ఏర్పడదు. చైనాతోగాని, పాకిస్తాన్‌తోగాని భారతదేశం శాశ్వతసంబంధాలను తెంపుకోలేదు. 1971వ సంవత్సరం యుద్ధం ప్రారంభించి పాకిస్తాన్ ప్రభుత్వమే ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నది. దాకాపు అదేవిధంగా చైనాకూడా పికింగ్‌లోని భారతీయ దౌత్య సిబ్బందిని అత్యాచారాలకు గురిచేసి చైనాలో వుండేందుకు వీలుగాని పరిస్థితులను కల్పించింది. అయినా భారత ప్రభుత్వం న్యూఢిల్లీలోని చైనా దౌత్యసిబ్బందిపట్ల ఎట్టి వివక్షనూ చూపలేదు. భారతదేశంతో పూర్వపు సంబంధాలను పునరుద్ధరించుకునేందుకు చైనా ఎప్పుడు ప్రతిపాదనలు చేసినా భారత ప్రభుత్వం అందుకు అనుగుణంగానే వ్యవహరించుతూ వచ్చింది.

క్రిందటి పది సంవత్సరాలలో కంటే ఇప్పుడు పికింగ్ ప్రభుత్వం కొంత చిత్తశుద్ధితో ప్రతిపాదనలు చేస్తున్న సూచనలు కన్పించినందున భారత ప్రభుత్వం పాకిస్తాన్, బాంగ్లాదేశ్ పట్ల పికింగ్ ఏ విధానాన్ని అనుసరించినా, శీఘ్రంగా మామూలు పరిస్థితులను నెలకొల్పుకోవడం రెండు దేశాలకూ శ్రేయస్కరం అన్న భావంతో వ్యవహరిస్తున్నది. ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఆస్ట్రేలియా బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ విలేఖరితో జరిపిన గోష్ఠిలో ఈ విషయాన్నే స్పష్టంగా వివరించారు. 1948వ సంవత్సరంలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడినప్పుడు ప్రపంచరాజ్యాలు అనేకం చైనాలో వచ్చిన మార్పును అంగీకరించడానికి నిరాకరిస్తూవున్న సందర్భంలో భారత ప్రభుత్వం చొరవచేసి ఐక్యరాజ్య సమితిలో పికింగ్ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం కల్పించేందుకు తీవ్రంగా ప్రయత్నించింది అప్పట్లో ఆ నావక్షంగా ఐక్యరాజ్యసమితిలో వాదించిన సోవియట్ యూనియన్, భారతదేశంలతోనే దురదృష్టవశాత్తూ చైనా తగాదాకు దిగింది. పికింగ్ ప్రభుత్వం ఈ రెండు దేశాలతో పెంచుకున్న వివాదాల పరిష్కారానికి అంగీకరించితే ఆసియాలోనే గాక ప్రపంచంలో సుస్థిర శాంతిస్థాపన కృషి ఫలప్రదం కావడానికి ఎక్కువ అవకాశాలున్నవి. చైనా నాయకులకు సోవియట్ నాయకులతో ఏర్పడిన సిద్ధాంత సంబంధమైన విభేదాల నడుమ బాటుకు కూడా వెనుకటికంటే ఇప్పుడు ఎక్కువ అనుకూలమైన పరిస్థితులున్నవి. మావో ప్రభుత్వులుకూడా వారి సిద్ధాంతాలను కొంత సడలిస్తున్నందున చైనా, సోవియట్ యూనియన్ సరిహద్దువివాదం పరిష్కారమైతే మాస్కో, పికింగ్ నాయకులు పూర్వపు మైత్రిని తిరిగి ఏర్పర్చుకోవచ్చును.

ఆసియాలోనూ, యూరప్‌లోనూ ఎస్తున్న మార్పులను పికింగ్ ప్రభుత్వం గుర్తించకపోవడంవల్ల చైనాకే ఎక్కువ నష్టం వుండవచ్చు. హెల్సింకిలో జరిగే యూరప్ రక్షణ సభలో పూర్తి అంగీకారం అన్నివిషయాలమీదా కుదరకపోయినా, మున్ముందు అంగీకారం కుదరడానికి కావలసిన ప్రాతిపదిక రూపొందవచ్చును. సోవియట్ యూనియన్ ప్రతిపాదనలను గురించి పశ్చిమరాజ్యాలకు ఎన్ని సందేహాలున్నా, హెల్సింకి సమావేశం ఆ కారణంగా విఫలం కాదు. బ్రెజ్నేవ్ పశ్చిమ జర్మనీ పర్యటన ఫలితంగా పశ్చిమరాజ్యాలకు కలిగే కొన్ని సందేహాలు నివృత్తి కావచ్చును. యూరప్ రక్షణపై స్థూలంగా అంగీకారం కుదిరినా సోవియట్ యూనియన్ ఆ పద్ధతిలోనే ఆసియా రక్షణసభను జరిపించేందుకు ప్రయత్నింపవచ్చును. బ్రెజ్నేవ్ ప్రతిపాదనలను ఆధారం చేసుకుని ఈ సమావేశం ఏర్పాటు కాకపోయినా యూరప్ రక్షణసభ పద్ధతిలోనే ఈ సమావేశం జరగవచ్చును. సోవియట్ యూనియన్ అధ్యక్షుడు ఇటీవల ఆఫ్ఘనిస్తాన్ పర్యటన సందర్భంలో ఈ సమస్యను కాబూల్ ప్రభుత్వంతో చర్చించడం జరిగింది ఆసియాలోని ఇతర రాజ్యాలు కొన్ని ఇదివరకే బ్రెజ్నేవ్ ప్రతిపాదనలతో అసక్తి చూపినవి. చైనా పాల్గొనని పక్షంలో ఈ సమావేశంవల్ల ఎటి ప్రయోజనం వుండదు. కాని చైనా ఈ అవకాశాన్ని వినియోగించుకొననిపక్షంలో అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందాల ప్రయోజనం పరిమితంగానే వుంటుంది. ఈపరిస్థితులలో పికింగ్ నాయకులు భారత ప్రధానమంత్రి వెల్లడించిన అభిప్రాయాలను పురస్కరించుకుని న్యూఢిల్లీతో మామూలు సంబంధాలను నెలకొల్పుకోకలిగితే ఆ తరువాత సోవియట్ యూనియన్‌తో వ్యవహరించడం సులభమౌతుంది.

ఆసియా రక్షణ ఒప్పందం కుదుర్చుకునే వ్యవహారంలో చైనా, భారతదేశాలు ప్రముఖపాత్రను వహింపవలసి వుంటుంది. భారతదేశం సోవియట్ యూనియన్‌తో 1971వ సంవత్సరంలో కుదుర్చుకున్న ఒప్పందం గురించి శ్రీమతి ఇందిరాగాంధి ఆస్ట్రేలియా బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషను విలేఖరికి వివరించిన విషయాలను పికింగ్ నాయకులు పరిశీలించితే భారత ప్రభుత్వ వైఖరి చైనాకు వ్యతిరేకం కాదని స్పష్టం కాగలదు. పికింగ్ నాయకులు సిద్ధంగావుంటే సరిహద్దు వివాదంపై సమాధానం కుదుర్చుకునేందుకు కూడా భారతదేశానికి అభ్యంతరం లేదు. ఇక చొరవచేయవలసింది పికింగ్ నాయకులేనని ప్రధాని సూచనగా స్పష్టం చేసిందని వారు గ్రహించాలి.

రామన్నపేట సమితిలో కమ్యూనిటీ బావులు రు 76 వేల ఖర్చుతో త్రవ్వించాలని సమితి నిర్ణయం

రామన్నపేట, జూన్ 4: నల్గొండ జిల్లాలోని రామన్నపేట పంచాయతీసమితి సర్వసభ్య సమావేశం సమితి అధ్యక్షుడు శ్రీ జి. అనంతరెడ్డి అధ్యక్షతన జరిగింది.

రామన్నపేట మున్సిపల్ మాజీ ఛైర్మన్ శ్రీ కొంపల్లి కనకయ్య మృతికి సమావేశం ప్రారంభంలో సంతాపం తెలియజేశారు.

1972—73 వార్షిక సంవత్సర లెక్కలను, గ్రామ పంచాయతీ బడ్జెట్లను, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను, ఖరీఫ్‌పంట కార్యక్రమాన్ని ఆమోదించారు.

19 గ్రామాలలో సమాజ వ్యవసాయ బావులను త్రవ్వించడానికి నిర్ణయించారు. ఈ గ్రామాల పేర్లను సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థకు పంపారు. ప్రతి బావికి రు. 4 వేలు ఖర్చు అవుతుంది.

కొవ్వూరు, జూన్ 4: స్థానిక శ్రీ నటరాజ కళానికేతన్ రాష్ట్ర స్థాయిలో సెప్టెంబరు 9 నుండి 11 వ తేదీవరకూ నాటికల పోటీలు నిర్వహించాలని నిర్ణయించినది. శ్రీ ఉప్పల నరసింహమూర్తి అధ్యక్షత వహించారు. జూలై 15 లోగా ఎంట్రీలను పోటీలలో పాల్గొనేవారు పంపాలి. (మ.వి)



వూరిన మనుగడకు అవసరమైన గృహాల కొరత మరొక ముఖ్య ఫిలిప్పీన్స్‌లో ఒకచోట

పరిసరాల పరిరక్షణ దినోత్సవం:

భారతదేశ సమస్యలు

శ్రీ సి. సుబ్రహ్మణ్యం
(కేంద్ర పారిశ్రామికాభివృద్ధి మంత్రి)

మంచినీటి కొరత ప్రస్తుత ప్రధానసమస్య. ప్రపంచ వ్యాపితంగా ఎక్కడైనా ఇదేసమస్య. కంకత్తాలోని ఒక ప్రదేశంలోని చిత్రం

అనుదినమూ అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో మానవ మనుగడకు అవశ్యకమైన వాతావరణ పరిసరాల పరిరక్షణను గురించి ప్రతిసారా ఆలోచించవలసిన పరిస్థితి వచ్చింది. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన అనేక దేశాలు వాతావరణ కాలుష్యాన్నుండి తమను రక్షించుకునే ప్రయత్నాలు ప్రారంభించాయి. స్టాక్‌హోంలో ఏనాడి క్రితం జరిగిన ప్రపంచ సమావేశం ఈ విషయం చర్చించి అనుసరించదగ్గ మార్గాలను సూచించింది. మన ప్రధాన మంత్రి ఈ విషయంలో అత్యంత శ్రద్ధాసక్తులు కనబర్చి ప్రపంచంలోని అధికసంఖ్యాకులు పారిశ్రామిక వాతావరణం ద్వారా వచ్చే కాలుష్యం నుండి రక్షించబడాలని కోరటం జరిగింది. అడవుల నిర్మూలన, నేలలోని సత్వ మార్పులు, అడవి జంతువుల నష్టం, గ్రామీణ ప్రాంతాల దుస్థితి మొదలైనవన్నీ పరిసరాల పతనావస్థకు చిహ్నాలుగా ఉన్నాయి. గాలి, నీరు కూడా కాలుష్యానికి గురి అయినాయి. వ్యాధులు, ఆకలి బాధలు మొదలైనవి దారిద్ర్యానికి చిహ్నాలుగా నిల్చి ఉన్నాయి. ఈ విశాల పరిస్థితుల్లో ఆరోగ్యకరమైన పరిసరాల ద్వారా మంచినీటిని సరఫరా చేయటం ద్వారా, అడవులను పునరుద్ధరించటం ద్వారా, ప్రకృతిని సద్వినియోగ పర్చుకోవటం ద్వారా మానవాభ్యుదయానికి దోహదం చేయవచ్చు. పారిశ్రామికంగానూ, నగరపాలక సంస్థలద్వారానూ ఏర్పడే కాలుష్యాన్ని నిర్మూలించే కృషి తీవ్రతరం చేయాలి.

స్టాక్ హోం సమావేశం ఈ విషయంలో ప్రాథమిక కృషికి దోహదం చేసింది. అంతర్జాతీయంగానూ, వ్యక్తిగతంగానూ, అందరి సహకారంతోనూ ఈ కృషి జయప్రదంకావల్సి ఉంటుంది.

జీవన ప్రమాణాన్ని పెంపుచేయటానికి ఆరోగ్యకరమైన పరిసరాలు అవసరమనేది అందరూ అంగీకరించిన విషయమే. జీవన ప్రమాణాభివృద్ధి అనేక యితర విషయాలమీద ఆధారపడిన బృహత్తర సమస్య అయినప్పటికీ పరిసరాల ప్రభావం కూడా ఆయుర్వృద్ధికి దోహదకారి అవుతుంది. శరీరకంగా కూడా మానవుడు అభివృద్ధి సాధించిన పక్షంలో పరిసరాల ప్రభావం కూడా అతనికి మరింత దోహదకారి కాగలుగుతుంది.

స్వల్పకాలిక ఆర్థిక ప్రయోజనాలను కాక దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో పెట్టుకోవటం, వ్యక్తిగత లాభాపేక్షలను కాక సాంఘిక పరమైన ప్రయోజనాలను గుర్తించటం చేయాలి. డి. డి. టి., సి. సి. సి. వంటి రసాయనాల వినియోగం విషయంలో జాగ్రత్త తీసుకోవాలి. భవిష్యత్తులో మనుగడ కోసం మానవజాతి శతాధికంగా పాటు పడాలి. అరికంగా అభివృద్ధి సాధించాలని మానవుడుఎంతో తాపత్రయ పడుతున్నాడు. మానవశక్తితో పాటుగా, అగరం, రాగి, సీసం వంటి లోహాలను సక్రమంగా వినియోగ పర్చుకోవాలి. ప్రకృతి ప్రసాదించిన మానవ, ఆర్థిక వనరులను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలి.

భారత ప్రభుత్వం పరిసరాల పరిరక్షణ విషయంలో అత్యంత జాగరూకత కలిగిఉంది.

దినదినాభివృద్ధి చెందుతున్న జనాభాతో పాటుగా పారిశ్రామిక రంగాభివృద్ధి, సాంకేతిక విషయకంగా జరుగుతున్న అభివృద్ధి ఒక పక్క పరిసరాల పరిరక్షణ దృష్ట్యా ఆందోళన కలిగిస్తున్నా, ప్రభుత్వం వీటి విషయమై శ్రద్ధ వహించేందుకై ఒక జాతీయ స్థాయి సంఘాన్ని నియమించింది.

ఈ సంఘం పారిశ్రామిక— సాంకేతికం రంగాలలో అభివృద్ధి కృషికి దోహదం కలిగిస్తూ మరొక ప్రక్క మానవజీవన స్థాయి పెంపుదల కృషితోపాటు ప్రణాళికలను, కార్యక్రమాలను సమీక్షించటం, ప్రభుత్వానికి సలహాలివ్వటం, ఆర్థిక సంబంధమైన పరిసరాలకు సంబంధించిన అనేక సమస్యలను సమన్వయ పర్చుట్వం ద్వారా పరిష్కరించటం, సాంఘిక, ఆర్థికరంగాలలో ప్రణాళికా బద్ధంగా కృషి చేయటం నిర్వహిస్తుంది.

ఈ సంఘం 1972 లో స్వర్గీయ పీతాంబర్‌పంత్ అధ్యక్షతన స్థాపించబడింది.

ఈ సంఘానికి ఛైర్మన్‌గా శ్రీ పీతాంబర్ పంత్ అనన్యమైన కృషిచేశారు. అంతర్జాతీయ రంగంలో కూడా ఆయన విశేషంగా ప్రశంస పొందిన వ్యక్తి. ఆయ నాయకత్వంలో మొదటి సంవత్సరం ఈ సంఘం పరిసరాల అభివృద్ధి కృషికి విశేషంగా పాటుబడింది. జలకాలుష్యం కంట్రోలు బిల్లును ఈ సంఘం సవివర్శకంగా పరిశీలించటం జరిగింది. వాతావరణకాలుష్యానికి సంబంధించి పరిశీలనకు ఉపసంఘాలు కూడా నియమించబడ్డాయి. గాలికి సంబంధించిన అన్ని విషయాలను యివి పరిశీలిస్తాయి.

పారిశ్రామిక కాలుష్యానికి సంబంధించి ఈ సంఘం 1951 వ పారిశ్రామిక చట్టానికి కొన్ని సవరణలు సూచించింది. ఈ సవరణల ప్రకారం పారిశ్రామిక వేత్త తన పరిశ్రమ విడుదల చేసే కాలుష్యాన్ని యే విధంగా అరికట్టేదీ తెలియ చేయవలసి ఉంటుంది. 'లెటర్ ఆఫ్ ఇండెంట్'లో ఈ విధంగా కొన్ని షరతులు విధించటం జరుగుతుంది. ఖనిజ వనరుల విషయంలో కూడా యిదే విధంగా ఈ సంఘం కొన్ని సూచనలు చేసింది.

నీటి పారుదల విధానాల్లోనూ, పన్యమృగ సంరక్షణ విషయంలోనూ ఎంత ముఖ్యమైన సూచనలు చేయ బడ్డాయి. "ప్రాజెక్టు టైగర్'' అనే వ్యవసాయమంత్రిత్వశాఖవారి క్రొత్త పథకం జాగరూకతతో చూడబడుతున్నది. వ్యవసాయరంగం వినియోగిస్తున్న క్రిమిసంహారక మందులు మానవ ఆరోగ్య పరిస్థితిమీద కలిగిస్తున్న ప్రభావాన్ని కూడా ఈ సంఘం పరిశీలించికొన్ని సూచనలుచేసింది.

పరిసరాల పరిరక్షణ జాతీయ స్థాయిలో మాత్రమే జరిగేదనికాదు. మహారాష్ట్ర ప్రభుత్వం కాలుష్యాన్ని అరికట్టేందుకు తీవ్ర చర్యలు తీసుకున్నది. పారిశ్రామికనగరాల్లో ఈ చర్య క్రమబద్ధంగా సాగుతున్నది. నీటి కాలుష్య నివారణ బోర్డు స్థాపించబడి నీటి పరీక్ష, పరిశోధన జరుపబడుతున్నది. ఈ పరిశోధనా కేంద్రంలో నూనె కాలుష్యం, సముద్ర జలకాలుష్యం మొదలైనవి పరిశీలించబడతాయి. వాతావరణ కాలుష్యం నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక నిపుణ విభాగాన్ని స్థాపించింది. రాష్ట్ర ప్రభుత్వం పరిసరాల పరిరక్షణ సమస్యలను పరిష్కరించేందుకు శాస్త్రవేత్తలు—న్యాయ నిపుణులు గల ఒక ప్రత్యేకశాఖను నియమించింది. బొంబాయి పురపాలక సంఘం ఈ విషయంలో ఎంత ముందంజ వేసింది. గ్రేటర్ బొంబాయి ప్రాంతంలో వాతావరణ కాలుష్యాన్ని నివారించే అనేక చర్యలు తీసుకున్నది. వాహనాల వల్లయేర్పడుతున్నవాతావరణకాలుష్యాన్నినిర్మూలించేందుకు ట్రాఫిక్‌విధానంలోకొన్నిమార్పులు తెచ్చారు. గృహనిర్మాణం, మురుగు పారుదల మంచినీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, వార్తాప్రసార విధానాలు మొదలైన వాటితో బాటుగా మానవ క్రియాశీలక శక్తిని సక్రమంగా వాడుకునే కృషి కూడా అవసరం. జాతీయస్థాయిలో వీటిని పరిష్కరించటమే గాక స్థానికంగా కూడా ప్రజలు పూనుకొని కృషి చెయాలి.



పరిసరాల కాలుష్యం కూడా ముఖ్యమైన సమస్యే. ఇది కొలంబియాలోని దృశ్యం.

చైనాచే భారీఎత్తున యంత్రసామగ్రి దిగుమతి

పెకింగ్, జూన్ 4: ఆర్థికంగాస్వయం సమృద్ధిని సాధించాలని, ఋణభారంలేని వాణిజ్యాన్ని నిర్వహించాలన్న తన పూర్వపు సిద్ధాంతాలకు చైనా ప్రస్తుతం తిలోదకా లిస్తున్నది.

దిగుమతుల ప్రాతిపదికగా గల పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమాన్ని చైనా చడీచప్పుడులేకుండా చేపట్టబోతున్నది.

మొత్తం ఫ్యాక్టరీవ్యవస్థలకుఋణంపై కమ్యూనిస్టేతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే కార్యక్రమాన్ని చేపడుతున్న దృష్ట్యా, రానున్న సంవత్సరాలలో చైనా విదేశ సంబంధాలు, అంతరంగిక రాజకీయాలపై దాని ప్రభావం బాగా వుండగలదు.

సింథటిక్ టెక్స్‌టైల్స్, రసాయనిక ఎరువులు, పెట్రోలియం ఉత్పత్తులు, మున్నగు వాటిని ఉత్పత్తి చేయుటం కోసం విదేశాల నుంచి భారీ ఎత్తున యంత్రాలను దిగుమతి చేసుకొనడానికి సంబంధించిన లావాదేవీలను చైనా అధికారులు పూర్తి చేశారు.

ఈ యంత్రాల కొనుగోలు ముఖ్యంగా జపాన్ నుంచి జరుగుతుంది. ఐదు సంవత్సరాల గడువులో అప్పు చెల్లించే ప్రాతిపదికగా యంత్రాలను దిగుమతి చేసుకొనడానికి చైనా సంకల్పించింది.

ఇప్పటి నుంచి పారిశ్రామికాభివృద్ధిపై చైనా తన దృష్టినంతటినీ కేంద్రీకరిస్తుంది.

కొత్త పెట్రోల్—కెమికల్ ఫ్యాక్టరీల కోసం, విదేశాల నుంచి పరికరాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకొనడానికి సంబంధించి చైనా అధికారులు ఇప్పుడు సంభాషణలు జరుపుతున్నారు.

ఆర్థిక విధానంలో చైనా ఆకస్మికంగా తలపెట్టిన మార్పులను జాగరూకతతో గమనిస్తున్న పశ్చిమ దేశాలు, చైనాలో వాణిజ్యంతోపాటు, రాజకీయాలలో కూడా ముఖ్యమైన పరిణామాలు సంభవించగలవని అభిప్రాయపడుతున్నాయి.

స్వదేశంలో ఉత్పత్తిని శీఘ్రగతినిపెంచి, దిగుమతి చేసుకునే వస్తువులపై ఆధారపడడం తగ్గించడం కోసమే చైనా ఈ నూతన కార్యక్రమాన్ని చేపట్టినట్లు పశ్చిమ దేశాలు భావిస్తున్నాయి.

పెట్రో — కెమికల్ ఫ్యాక్టరీలు ఐదారు సంవత్సరాలలో పూర్తిగా పని చేయడం ప్రారంభిస్తే, నూలు వస్త్రాల స్థానే, సింథటిక్ వస్త్రాలు సహజంగా ప్రచారంలోనికి వస్తాయి. అప్పుడు ప్రత్తిని పండించే భూములలోకొన్నింటిని ఆహార ధాన్యాల ఉత్పత్తికి కేటాయించ వచ్చు. అంతేకాకుండా ఎరువుల ఫ్యాక్టరీల నుంచి ఎరువులు ఉత్పత్తి వాడకంతో దిగుమతి అవసరాలు తగ్గిపోతాయి.

ఈ నూతన కర్మాగారాలు విమాన రవాణా వ్యవస్థను విస్తరించడానికి అవసరమైన ఇంధనాన్ని ఉత్పత్తి చేస్తాయి.

యంత్రాల కొనుగోలు ఖరీదుపై సంభాషణలు ఇదివరకే పూర్తి అయ్యాయి.

విదేశీ ప్రభుత్వాలతో సంబంధాలను పెంపొందించుకొనడానికి దౌత్యరంగంలో చైనా ఇటీవల కొంతకాలం కృషిచేస్తున్న విషయం అందరికీ తెలిసిందే.

గృహనిర్మాణ వ్యయంపై గరిష్ఠ పరిమితికి సూచన

కొచిన్, జూన్ 4 : గృహాల నిర్మాణం ఖర్చులపై గరిష్ట పరిమితి విధించడానికి ఒక శాసనం తయారు చేయాలని కేరళ సహకారమంత్రి శ్రీ ఎన్. కె. బాలకృష్ణన్‌నేడు సూచన చేశారు.

సహకార గృహ నిర్మాణంపై సదస్సును శ్రీ బాలకృష్ణన్ ప్రారంభిస్తూ, నిర్మాణ వ్యయం తగ్గించడానికి స్థానికంగా లభించే నిర్మాణ వస్తుసామగ్రిని వినియోగించాలని విజ్ఞప్తి చేశారు.

గట్టిగాను, చౌకగాను ఇళ్ళు నిర్మించడంపై పరిశోధన జరపాలని ఆయన అన్నారు.

గృహబలం

6 6-73 బుధవారం

శ్రీప్రమాదీచ జ్యేష్ఠ శుద్ధ షష్టి రాత్రి 8—4లకు, ఆశ్లేష పగలు 1—44కు, అరణ్యగౌరీవ్రతం, ఈ రోజు రాత్రి 8—48 తరువాత పర్వమును గమనించి ప్రయాణములు చేయవచ్చును.

మేషం: అనుకూలమయిన రోజు. వృత్తి ఉద్యోగాలు యోగదాయకంగా వుంటాయి. సాహసంతో కూడిన కార్యాలకు మిత్రసహాయం లభిస్తుంది. సంఘంలో కీర్తి ప్రతిష్టలు వృద్ధి పొందుతాయి.

వృషభం: కుటుంబ సమస్యలున్నా, బంధుమిత్రులతో అభిప్రాయ భేదాలున్నా ఆర్థిక విషయాలలో ప్రోత్సాహం వుంటుంది. ప్రసంగాలలో యుక్తి వున్నా పొరపాట్లు దొర్లనీయకండి.

మిథునం: మీ కార్యక్రమాలకు ఉదయం ఆటంకాలున్నా మధ్యాహ్నం యుక్తిగా వాటిని ఒక దారికి తీసుకొని వస్తారు. విలాస జీవనం గడుపుతారు. బంధుమిత్రులతో, విందులలో పాల్గొంటారు.

కర్కాటకం: నూతన వస్తువులకు, విలాసాలకు అధిక వ్యయం చేస్తారు. ప్రయాణాలలో జాగ్రత్త చూపండి. సాహస కార్యాలలో పాల్గొనవద్దు. ఆశ్లేషవారికి జాగ్రత్త సూచన.

సింహం: ఉదయం ఆశలు—నిరాశలయినా మధ్యాహ్నం కొంత వృత్తిలో ప్రోత్సాహం లభిస్తుంది. ప్రయత్నాలు కూడా నెరవేరుతాయి. శుభ వార్తలు వింటారు.

కన్య: అధికారులతో అభిప్రాయ భేదాలకు లోనవుతారు. కాని వృత్తి ఉద్యోగరంగాలలో ఆర్థికప్రోత్సాహం లభిస్తుంది. సంఘంలో పలుకుబడి, వృద్ధి పొందే కార్యక్రమాలు ఫలిస్తాయి. ఈ రాశిలో కొందరికి ఆకస్మిక అదృష్టం కలిసివస్తుంది.

తుల: మీ ఆలోచనలు ఉదయం కలిసి రాక పోయినా క్రమంగా మీకు మధ్యాహ్నం అనుకూల పరిస్థితు లేర్పడతాయి. విందు విలాసాలు అనుభవిస్తారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

వృశ్చికం: ఆరోగ్యం విషయంలో నిలకడ వుండదు. ప్రయాణాలు ఆకస్మికంగా వాయిదాపడేలక్షణాలున్నాయి. వృత్తి వుద్యోగాలు భారంగా వున్నా గుప్తమార్గాల కొంత ధనాదాయం వుంటుంది.

ధనుస్సు: యుక్తి ప్రయుక్తులతో ఆటంకాల తరువాత కార్యసాధన చేయగలరు. బంధుమిత్రులతో గోష్ఠి, ఎందులు, విలాసాలు, ప్రయాణాలు సంభవం.

మకరం: శత్రు రోగ ఋణాల ప్రభావం—అందులో జ్ఞాతులతో వైరభావం వుండవచ్చు. ఆర్థిక విషయాలలో కటకట సంభవం. అయినా వృత్తిలో కొంత లాభం సంభవం.

కుంభం: మీ ఆలోచనలతో మీరు మోసపోకండి. వృత్తి ఉద్యోగాలలో అధికమయిన బాధ్యతలుంటాయి. మధ్యాహ్నం కొన్ని ప్రయత్నాలు ఫలిస్తాయి.

మీనం: బంధు మిత్రుల కార్యాలలో పాల్గొంటారు. వారి భారం కొంత కష్టం కలిగించవచ్చు. గృహ సమస్యలతో సతమతమవుతారు.

ఆక్రందనల మధ్య అంత్యక్రియలు

1 వ పేజీ తరువాయి

హెచ్. ఎన్. బహుగుణ, పౌరవిమానయాన శాఖ కార్యదర్శి శ్రీ యశ్. సెహ్గల్ కూడా వాటిపై పుష్పగుచ్ఛాలు పేశారు.

ఈ అంత్యక్రియలకు పౌరవిమానయానశాఖ స్టేట్ మంత్రి డాక్టర్ సరోజినీ మహిషి, ఆ శాఖ డైరెక్టర్ జనరల్ శ్రీఆర్.రామామృతంకూడా హాజరయ్యారు.

ప్రమాదంలో మరణించిన 48 మంది శవాలను గత మూడు రోజులుగా సఫ్దర్ జంగ్ ఆస్పత్రిలో భద్రం చేశారు. 21 మంది శవాలను వారి ఆత్మీయులు బంధువులు గుర్తించారు.

మిగతా గుర్తు తెలియని 27 మంది శవాలకు నేడు అంత్యక్రియలు జరిగాయి. వారిపేర్లు ఇవి: మిస్ లిల్లీ హిరుద్యస్వామి, మిస్ షకీలా భూషణ్, శ్రీ బెర్నార్డ్ ఆథోంని, శ్రీ శేఖరన్ (పీరంతా విమాన సిబ్బంది).

శ్రీ జి. జగదీశన్(మదురై పోలీసు ఆఫీసర్), శ్రీ యం.బాలదండాయుధం)యం. పి.), శ్రీ కె. యస్. రామస్వామి (టైమ్స్ ఆవ్ ఇండియా విలేఖరి), శ్రీమతి కౌసల్య నారాయణన్—డాక్టర్ జి.నటరాజన్(కార్డియాలజిస్ట్), శ్రీ వి. బాలకృష్ణన్, శ్రీ కె. సెల్వరాజ్, శ్రీ యస్. వి. పద్మాచారి, శ్రీ యస్. సంపత్ కుమార్, శ్రీ ఆర్. కె. నాయర్, శ్రీ సి. యం. ఉన్నికృష్ణన్, శ్రీ ఎ. కె. దేవరాజన్, శ్రీ విజు యస్.భట్ (హోంశాఖ డిప్యూటీకార్యదర్శి), శ్రీహెచ్. యస్. రిచ్చికర్, శ్రీ బి. జి. అత్తల్య (ఇండియన్ ఎయిర్‌లైన్స్), శ్రీ జె. ఆర్. దాదిబుర్జోర్, శ్రీ యం. యస్. జగిత్యాని, శ్రీ పసి హీరానంద్, శ్రీమతి స్టెర్లింగ్, మిస్ జె. యం.స్టెర్లింగ్, మిస్. ఎ. పి. స్టెర్లింగ్—డాక్టర్ ఎ. యస్. అగర్వాల్, శ్రీ డబ్ల్యు. యస్. రాజగోపాలన్.

'కాంగ్రెస్ ప్రభుత్వం రాజీనామా చేయాలి'

సమాజ్‌వాది యువజనసభ డిమాండ్

హైదరాబాద్, జూన్ 4: దిండిగల్ ఉపయెన్నికలో ఘోరపరాజయం పొందిన కాంగ్రెస్ కేంద్ర నాయకత్వానికి రాజీనామా చేయాలని సమాజ్‌వాది యువజనసభ జాతీయ కమిటి డిమాండ్ చేసింది.

ఈ సభ జాతీయ సమావేశాలను హైదరాబాదలో ఆగష్టు 7, 8 తేదీలలో నిర్ణయించాలని నిర్ణయించారు.

సమాజ్‌వాది యువజన సభను సోషలిస్టు పార్టీలో విభజనవాదులు తమముతా ప్రయోజనాలకై వినియోగించుకోవాలని చేస్తున్న ప్రయత్నాలను యీ సభ తీవ్రంగా ఖండించింది.

సోషలిస్టు యువజన చైతన్యాన్ని తప్పుదారి పట్టకుండా చూచుకోవాల్సిన బాధ్యత యువజన సభపై ఉందని అభిప్రాయపడ్డారు.

ఈ సభకు శ్రీ కేశవరావుజాదవ్ అధ్యక్షత వహించారు.

గూఢచారి కారిగిన్ — విలియమ్సన్, ఆర్చి గుడ్విన్



జూన్ 11 నుండి ఆంధ్ర అనుబంధ కళాశాలల అధ్యాపకుల నిరవధిక సమ్మె

వివిధ సమస్యలను తక్షణ పరిష్కారానికై ఆందోళన

విజయవాడ, జూన్ 4 : జీతాలు సక్రమంగా చెల్లించాలని, సర్వీసు స్థితిగతులు మెరుగుపరచాలని, జీతాలను ప్రభుత్వమే నేరుగా చెల్లించాలని, డిస్మిస్ చేసిన సిబ్బందిని తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని గ్రాంటుల బకాయిలను విడుదల చేయాలని, కోరుతూ ఆంధ్ర అనుబంధకళాశాలల అధ్యాపకులు జూన్ 11వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేయడానికి నిన్న ఇక్కడ నిర్ణయం గైకొన్నారు. అధ్యాపకుల సంఘ కేంద్ర మండలి నిన్నిక్కడ సమావేశమై ఈ మేరకు ఆంధ్రప్రాంతంలోని అనుబంధ కళాశాలల అధ్యాపకులందరినీ సమ్మె చేయవలసిందిగా ఆదేశించింది.

అనేక కళాశాలల మేనేజిమెంటులు జీతాలను సక్రమంగా చెల్లించడం లేదని, నూజివీడు ధర్మ అప్పారావు కళాశాల అధ్యాపకులకు 8 నెలలుగా జీతాలు రావడంలేదని సమావేశం తెలియజేసింది.

ఎట్టి కారణాలు లేకుండా ఉద్యోగం నుండి తొలగిస్తామని ఎయిడెడ్ కళాశాలల అధ్యాపకులను తరచు భయపెట్టడం జరుగుతున్నదనీ, నిడుబ్రోలు పి. బి. ఎన్., చిలకలూరిపేట సి. ఆర్. కళాశాలల్లో సిబ్బందిని యింతవరకు ఖాయం చేయలేదని, సమావేశం తెలియజేసింది.

ఉపాధ్యాయులకు ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని ఈ కోర్కెపై 1971 లో తమ సంఘం సమ్మె చేసినదని, అందుకు సమ్మతిస్తూ ప్రభుత్వం హామీ యిచ్చినా దానిని అమలు జరుపలేదని, ఈ సంఘం ప్రకటించింది. నిడుబ్రోలు పి. బి. ఎన్. కళాశాల ప్రిన్సిపాల్ తో సహా పనినుండి తొలగించిన సిబ్బందిని తిరిగి పనిలోచేర్చుకోవాలనిసంఘం విజ్ఞప్తి చేసింది. అనుబంధ కళాశాలలకు రావలసిన గ్రాంటుల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. కొత్తగా ప్రారంభించిన కళాశాలలకు గ్రాంటులు మంజూరు చేయాలనీ, చట్టవిరుద్ధంగా నడిచే మేనేజిమెంటుల విషయంలో కళాశాలలను ప్రభుత్వం స్వాధీనపరచుకుంటూ ప్రభుత్వం ఆర్డినెన్సు జారీ చేయాలని, ట్రిపుల్ బెనిఫిట్ స్కీమును మంజూరు చేయాలనీ, యు. జి. సి., డి. ఎ. బకాయిలను విడుదల చేయాలని కోరారు.

నూజివీడు కళాశాల సిబ్బంది సమ్మె కొనసాగింపు

నూజివీడు డి. ఎ. ఆర్. కళాశాల సిబ్బంది మే 14 నుండి 8 నెలల జీతాల బకాయిలను చెల్లించాలనికోరుతూ చేస్తున్నసమ్మె నిన్నటికి నాల్గవ వారంలో ప్రవేశించింది. సమ్మె విరమించవలసిందిగా ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని కళాశాల పాలకవర్గం త్రోసిపుచ్చింది. కళాశాల అధ్యాపకుల కోర్కెల పరిష్కారానికై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావలసినదిగా కళాశాల అధ్యాపకులు నూజివీడు ప్రజలను కోరారు.

ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలకు చెందిన 45 కళాశాలల్లో దాదాపు 2000 మంది ఉపాధ్యాయులు ఉన్నారు.

కంచి స్వామితో ప్రధాని సమావేశం

ఢిల్లీ, జూన్ 4 : ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నిన్న కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ జయేంద్ర సరస్వతిని కలుసుకొని 15 నిముషాలపాటు సమావేశం జరిపారు.

శ్రీమతి గాంధీ ఉదయం స్వామివద్దకు ఆలయం చేరుకోగా ఆలయ నిర్మాణ కమిటీ చేర్మన్ శ్రీ ఆర్. వెంకటరామన్ స్వాగతం చెప్పారు.

న్యూఢిల్లీ, జూన్ 4 : నేడు టోంగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆదేశపు రాజుకు, ప్రధానికి రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సందేశాలు పంపారు.

ఉగాండా భారతీయులకు ప్రత్యేక సహాయ పథకం

వ్యవసాయేతర వృత్తులలో స్థిరపడేవారికి ఋణాలు, గ్రాంట్లు

న్యూఢిల్లీ, జూన్ 4: ఉగాండానుంచి బహిష్కృతులై వచ్చిన వారు వ్యవసాయేతర వృత్తులను చేపట్టగోరేవారి పునరావాసానికి ఆర్థిక సహాయ పథకం ఒక దానిని కేంద్రం రూపొందించింది.

ఈ పథకాన్ని ఉగాండానుంచి వచ్చిన భారతీయ పౌరులు, ఇండియా పాసుపోర్టులుండి 1972 ఆగస్టు 2 వ ఉగాండా ప్రెసిడెంట్ డిక్రీవల్ల తిరిగి వచ్చిన వారికి వర్తింపచేస్తారు.

ఈ పథకం క్రింద ఉగాండా భారతీయులు చిన్నవా వృత్తినిగాని, వ్యాపారాన్నిగాని చేపట్టదలిస్తే ఒక్కొక్క కుటుంబానికి రు. 5 వేల వ్యాపార ఋణాలు ఇస్తారు. గృహ వసతికై పట్టణ ప్రాంతంలో స్థలం కొనుగోలు, గృహ నిర్మాణానికి కుటుంబానికి రు.4,100 చొప్పున ఇవ్వ నిర్ణయించారు. గ్రామీణ ప్రాంతాలలో రు. 2,050 ఇస్తారు.

ఇదిగాక వ్యాపార నిర్వహణకు అవసరమైన భవన నిర్మాణానికి పట్టణ ప్రాంతంలో రు.500లు గ్రామీణ ప్రాంతాలలో రు.200లు ఋణం ఇస్తారు.

తమతోపాటు రు. 10 వేల విలువగల ఆస్తులు తెచ్చినవారికి మాత్రం వ్యాపారం, గృహ వసతులలో కొన్ని మినహాయింపులుంటాయి.

ఇట్టివారికి ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిలలో ప్రాముఖ్యత, ప్రభుత్వ సర్వీసులలో నియామకానికి వయోపరిమితి సడలింపు, వారి పిల్లల విద్యాభ్యాసానికి పాఠశాలలు, కళాశాలలో స్టైఫెండ్లు, వృత్తకాలకు గ్రాంట్లువంటి సౌకర్యాలు లభిస్తాయి. అర్హులైనవారికి ఈ సౌకర్యాలు ప్రస్తుతం వారుంటున్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రభుత్వాలద్వారా అందుతాయి.

ఇంతవరకు ఉగాండా నుంచి 10 వేల మంది ఇండియాకు వచ్చారు. వీరిలో ఐదువేల మందికిపైగా ఇండియా పాస్ పోర్టులు, మూడువేల మందికిపైగా బ్రిటిష్ పాస్ పోర్టులు, 800—900 మందికి ఉగాండా పాసిపోర్టు లున్నాయి.

మిగతా వారి జాతీయత నిర్ణయం కాక పోయినా మన హైకమిషన్, తాత్కాలిక సర్టిఫికెట్లు ఇచ్చింది.

ఈ 10 వేల మందిలో ప్రస్తుతం 5 వేలమంది గుజరాతులోను, మహారాష్ట్రలో 2 వేలమంది, పంజాబ్‌లో 800 మంది, గోవాలో 800 మంది, మిగతా 1200మంది ఇతర రాష్ట్రాలలో వున్నారు.

వీరు ఇండియాకు రాగానే సత్వర సహాయం కోసం ప్రభుత్వం ఇంత వరకు రు. 3 లక్షలు ఖర్చు చేసింది.

అమితాబ్ తో జయభాదురి వివాహం

బొంబాయి, జూన్ 4 : ప్రముఖ చలన చిత్ర నటుడు అమితాబ్ బచ్చన్, నటి జయభాదురిల వివాహం మలబార్ హిల్‌లోని ఒక ప్రముఖుని బంగళాలో ఎటువంటి ఆడంబరాలు లేకుండా నిన్నిక్కడ జరిగింది.

గత కొలది రోజులుగా వీరి వివాహ వార్తలు నెలకొని ఇక్కడ చలనచిత్ర రంగంలో గుసగుసలు సాగుతున్నాయి.

ప్రత్యేక ఆహ్వానితుల సమక్షంలో శాస్త్రీయంగా జరిగిన యీ మహోత్సవానికి ప్రధాని కుమారుడు శ్రీ సంజయ్ గాంధి, ప్రముఖ చలనచిత్ర నిర్మాత ఎస్. పి. సిప్పి, దర్శకుడు హృషికేష్ ముఖర్జీ, సంగీత దర్శకుడు ఆర్. డి. బర్మన్, పాటల రచయిత గుల్జార్, ఆయన పత్ని నటి రాఖీ హాజరయ్యారు.

ఈ నవ వధూవరులు హనీమూన్‌కు నిన్న లండన్‌కు బయలుదేరి వెళతారని తెలుస్తున్నది.

జయభాదురి అమితాబ్‌బచ్చన్‌తో కూడా పూనా ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో తర్ఫీదు పొంది అశేష రసజ్ఞ ప్రేక్షకుల హృదయాలలో చెరగని ముద్ర వేసిన నటులే.

గాయత్రీ పీఠాధిపతి నిర్యాణం

మచిలీపట్నం, జూన్ 4: గాయత్రీ పీఠాధిపతి శ్రీ విద్యాశంకర భారతీస్వామి ఖమ్మంలో నిన్న సాయంత్రం హృద్రోగంతో పరమపదించారు.

శ్రీ భారతీస్వామి 1953 లో గాయత్రీ పీఠాన్ని, సాంగవేద పాఠశాలను నెలకొల్పారు.

పూర్వాశ్రమంలో ఆయనపేరు శ్రీ రాళ్లబండి సీతారామశాస్త్రి. న్యాయవాద వృత్తిలో వుండేవారు. ఆయన భౌతిక కాయాన్ని అంత్యక్రియల నిమిత్తం నేడు యిక్కడకు తీసుకువస్తారు. (స. వి.)

రోదసిలో జలక్రీడలు

రోదసీకేంద్రం, జూన్ 4: భూమండల కక్ష్యలో పరిభ్రమిస్తున్న స్కైలాబ్ వ్యోమగాములు మొన్న విశ్రాంతి తీసుకొన్నారని, వారు తిరిగి శాస్త్రీయ పరిశోధనలు కొనసాగిస్తున్నారని, వచ్చే మంగళవారంనాడు వారు స్కైలాబ్ పైనగల సోలార్ ఫలకాలను మరమ్మత్తు చేయడానికి రోదసిలో పాదసంచారం చేయవచ్చునని రోదసీసంస్థ అధికారి ఒకరు నిన్న చెప్పారు. ఈ సౌరశక్తి ఫలకాలను వారు బాగుచేస్తే స్కైలాబ్‌కు రెండింతలు విద్యుచ్ఛక్తి సప్లయి అయి, 28 రోజుల కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగించగలదు.

నేడిక్కడ రోదసీ పరిశోధనా శాలలో 8 రోజులపాటు కష్టపడి పరిశోధనలు జరిపి అలిసిపోయిన వ్యోమగాములు కాన్రాడ్ కెర్విన్ వీట్జ్ మొన్న తొలిసారిగా రోదసిలో జలక్రీడలలో పాల్గొన్నారు. శనివారంనాడు కమాండర్ కాన్రాడ్ 43 వ జన్మదినోత్సవం కూడా జరుపుకొన్నారు.

నిర్ణీత కార్యక్రమం ప్రకారం వారు సూర్యమండలం నక్షత్రాలపై పరిశోధన ఇంకా ఎక్కువ వైద్యప్రయోగాలు, భూవనరుల పరిశీలన జరుపవలసివున్నది.

10 రోజులపాటు సూర్యుని వేడికి గురైన స్కైలాబ్‌లో బ్యాటరీలు బాగా క్షీణించాయి. ఈకారణంగా స్కైలాబ్—2 వ్యోమగాముల జట్టును మరొక నౌకలో పరిశోధనశాలకు ప్రయాణించడం ఆగస్టు 8 నుండి 27 వరకు వాయిదా వేసినట్లు 'నాసా' సంస్థ ప్రకటించింది. స్కైలాబ్—3 ప్రయోగం నవంబరులో జరగవలసి యున్నది. కాని ఆప్రయోగం ఇంకా ముందుగానే జరగవచ్చును. ఈ రెండు జట్లు రోదసిలో 56 రోజుల చొప్పున పరిశోధనలు గావిస్తారు.

ఫిజీలో ప్రధాని పర్యటన వాయిదా

సువా, ఫిజీ,జూన్ 4: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈ నెలాఖరులో జరగవలసి యున్న ఫిజీలో తమ పర్యటనను వాయిదా వేసుకొన్నట్లు నేడిక్కడ అధికారరీత్యా ప్రకటించారు.

త్వరలో యు.పి ప్రభుత్వంలో పెద్ద ఎత్తున మార్పులు

మంత్రివర్గాన్ని కూడా పునర్వ్యవస్థీకరించనున్నట్లు ప్రధానితో చర్చల అనంతరం శ్రీ త్రిపాఠీ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 4: ఉత్తర ప్రదేశ్ సాయుధ పోలీసులలో ఒక వర్గం తిరుగుబాటు చేసిన ఫలితంగా ఉత్పన్నమైన పరిస్థితిని ఎదుర్కొనడానికై రాష్ట్ర మంత్రివర్గాన్ని, వివిధ స్థాయిలలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని పునర్వ్యవస్థీకరించనున్నట్లు యు. పి. ముఖ్యమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ నిన్న ఇక్కడ ప్రకటించారు.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధితో సుమారు 75 నిమిషాలసేపు చర్చలు జరిపిన అనంతరం విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ శ్రీ త్రిపాఠి ఈవిషయం ప్రకటించారు. శ్రీమతి గాంధితో చర్చలలో శ్రీ త్రిపాఠి రాష్ట్రంలో తాజా పరిస్థితిని గురించి నివేదించారు.

కేంద్ర నాయకులతో సంప్రతించిన తరువాతనే రాష్ట్రంలో పునర్వ్యవస్థీకరణ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని ఆయన చెప్పారు. అయితే, మంత్రి వర్గం పునర్వ్యవస్థీకరణకుసంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడానికి ఆయన సమ్మతించలేదు.

శ్రీ త్రిపాఠి ఆకస్మికంగా ఇక్కడకు రావడం మంత్రి వర్గాన్ని పునర్వ్యవస్థీకరించను న్నట్లు ప్రకటనచేయడం చాలా ముఖ్యమైన పరిణామాలని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

రాష్ట్ర మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించే ప్రసక్తిలేదని ఆయన ఇటీవలనే బాహాటంగా ప్రకటించారు.

రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాలని కొందరు కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు చేస్తున్న సూచనపై వ్యాఖ్యానించవలసిందిగా కోరగా, 'అది చాలా ఉన్నతస్థాయిలో పరిశీలించవలసిన విషయం విలేఖరుల గోష్ఠిలో చర్చించవలసింది కాదు'' అని శ్రీత్రిపాఠీ సమాధానమిచ్చారు.

రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా, ఏదిసముచితమైనదో రాష్ట్ర నాయకులు, అధిష్ఠానవర్గం నిర్ణయించగలదనికూడా ఆయనఅన్నారు. రాష్ట్రంలో తలఎత్తిన పరిస్థితికి ఏ ఒకరూ బాధ్యులుకారనీ, వాస్తవానికి దీని బాధ్యత ఎవరో ఒకరిదే అనే నిర్ణయానికిరావలసివస్తే, ఆబాధ్యత ముఖ్యమంత్రిగా తనదే అవుతుందని కూడా శ్రీ త్రిపాఠి అన్నారు. ఏదిఏమైనా పరిస్థితిని ఎదుర్కొనడంలో రాష్ట్ర ప్రజలు ప్రభుత్వానికి అన్ని విధాలా సహకరించాలని, సైనిక దళాలకు, సాయుధపోలీసులకు మధ్య ఘర్షణలు జరిగిన ప్రాంతాలలోని ప్రజలలో ఎంతమాత్రం ఆందోళన కలిగించలేదని, సైన్యం కూడా ఎంతో ఓర్పు వహించిందని ఆయన చెప్పారు.

శ్రీ కమలాపతి త్రిపాఠి నిన్నరాత్రి లక్నోకు బయలుదేరి వెళ్లేముందు ప్రధానిని కలుసుకుని రెండవ పర్యాయం చర్చలు జరిపారు. అయితే ఈ చర్చల వివరాలు వెల్లడించడానికి ఆయన నిరాకరించారు.

'పేదరికం, అన్యాయాలకు తావులేని సభారత నిర్మాణమే నా లక్ష్యం'

ఉన్నతమైన ఈ ఆశయం పరిపూర్తిగావించే సామర్థ్యం లేనట్లు భావించిన మరుక్షణం పదవీత్యాగం చేయగలనని ప్రధాని ప్రకటన

న్యూయార్క్, జూన్ 4: దేశం నుంచి పేదరికం, అన్యాయాలను తొలగించి యేవిధమైన విదేశ ప్రభావం దేశంపై లేకుండా చేయాలన్న ఉత్తమ లక్ష్యం కోసం తాను కృషిచేస్తున్నానని, ఆశించిన ఈ లక్ష్యాన్ని నెరవేర్చడం మరియేమాత్రం సాధ్యం కాదని తాను భావించిన మరుక్షణమే పదవి నుంచి నిష్క్రమించగలనని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటించారు.

ఇటాలియన్ జర్నలిస్టు ఒరియానా ఫాలసీకు 1971 డిసెంబరులో ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈ వ్యాఖ్యలు చేశారు. ఇంటర్వ్యూలోని కొంత భాగాన్ని అమెరికన్ మాసపత్రిక ''మెకాల్స్'' ఇప్పుడు ప్రచురించింది.

ప్రధాని వ్యక్తం చేసిన అభిప్రాయం ద్వారా ఆమెవ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే ప్రయత్నంగా ఈ ఇంటర్వ్యూ ప్రచురించబడింది.

తను కుటుంబ జీవితం గురించిన అనేక ప్రశ్నలకు ప్రధాని సమాధానమిచ్చారు. జవహర్‌లాల్ నెహ్రూ కుమార్తెగా, శ్రీ ఫిరోజ్ గాంధి సతీమణిగా, రాజీవ్, సంజీవ్‌ల తల్లిగా, తనకు సంబంధించిన అనేక ప్రశ్నలకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సమాధానమిచ్చారు.

రాజకీయాలకు సంబంధించి కొద్ది ప్రశ్నలను మాత్రమే అడగడం జరిగింది.

చాలామంది భావిస్తున్నట్లుగా, ఇండియాకు 20 సంవత్సరాలపాటు ప్రధాని కాగల అవకాశం విషయమై మీఅభిప్రాయం యేమిటని ప్రశ్నించగా, ''ప్రధానిగా పదవిలో ఎంతకాలం వుంటానో నాకే తెలియదు. అసలు ప్రధాని పదవిని అంటి పెట్టుకొని వుండాలన్న తలంపు నాకు లేదు. అయితే నేను అభిలషిస్తున్నదల్లా సామర్థ్యం వున్నంతకాలందేశానికి ఉత్తమమైన సేవచేయడం. లక్ష్యాన్ని సాధించే సామర్థ్యం నాలో కొరవడినట్లు అభిప్రాయం కలిగిన మరుక్షణమే పదవినుంచి వైదొలగుతాను'' అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి స్పష్టంచేశారు.

''ప్రస్తుతానికి నేను అలసిపోయినట్లుగా నేను భావించడం లేదు. నిజానికి పనివుంటే ఎవరికీ అలసట వుండదు. విసుగుదల వల్ల మాత్రమే ఎవరికైనా అలసట కలుగుతుంది. కాని యేదీకూడా శాశ్వతంగా వుండదు. అందువల్ల భవిష్యత్తులో నాకు యేమిజరుగుతుందో ఎవరూ చెప్పజాలరు'' అని కూడా శ్రీమతి ఇందిరాగాంధి ఉద్ఘాటించారు.

''ప్రధానిగా పదవిలో వుండడం నాకు ఇష్టమే. అయితే నా జీవితంలో అలంకరించిన ఇతర పదవుల కంటే మిన్నగా మాత్రం ప్రధాని పదవిని పరిగణించడం లేదు. నాకు పెద్ద కోర్కెలు యేమీ లేవు. అందువల్ల, గౌరవాల కోసం నేను ప్రాకులాడను. నేను ఒక రాజకీయ వేత్తను. పేదరికం, అన్యాయం లేని ఇతర దేశాల ప్రభావం లేని దేశంగా ఇండియాను తయారు చేయాలని నేను అభిలషిస్తున్నాను'' అని ప్రధాని ఉద్ఘాటించారు.

హిమాలయాలలోని నదీ జలాల సద్వినియోగం

నేపాల్ ప్రధాని బిస్తా ఉద్ఘాటన: గండక్ ప్రాజెక్టు తూర్పు కాలవకు ప్రారంభం

ఇన్‌దార్వా, జూన్4 : హిమాలయ పర్వత ప్రాంతాలలోని నదీజలాల సద్వినియోగానికి దూరదృష్టితో తగిన చర్యలు గైకొనటం అవసరమని ఇందువలన నేపాల్‌కు కూడా ప్రయోజనాలు లభించగలవని నేపాల్ ప్రధాని శ్రీ కీర్తినిధి బిస్తా నిన్న అన్నారు.

గండక్ ప్రాజెక్టు తూర్పు కాలువను శ్రీ బిస్తా నిన్న ప్రారంభిస్తూ, ఈ బహుళార్థసాధక ప్రాజెక్టు నిర్మాణంలో భారతదేశం సహకరించినందుకు హర్షం వెల్లడించారు. 84 మైళ్ల పొడవుగల ఈ కాలువ నేపాల్‌లో అతి పొడవైన కాలువ. గండక్‌నదీజలాలు నేపాలుకు, భారత దేశానికి కూడా ప్రయోజనకరంగా వినియోగించుకొనడంలో నేపాల్, భారతదేశంతో పూర్తిగా సహకరించగలదని శ్రీ బిస్తా హామీ ఇచ్చారు.

భారతదేశం, నేపాల్‌ల మధ్య పురాతనకాలం నుండి వున్న మత, సాంస్కృతిక సంబంధాలు ఇకముందు ఉభయ దేశాలమధ్య ఆర్థిక సంబంధాల పటిష్టం కావడానికి తోడ్పడగలవన్న ఆశాభావాన్ని నేపాల్ ప్రధాని వెల్లడించారు.

కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ప్రసంగిస్తూ, ఇండియా, నేపాల్‌ల సహకారానికి ఈ కాలువ శాశ్వత చిహ్నంగా ఉండగలదని ఉద్ఘాటించారు. హిమాలయ పర్వత సానువులలో అనేక ప్రాజెక్టులను నిర్మించడం అవసరమని డాక్టర్ రావు అన్నారు.

గండక్ ప్రాజెక్టు పశ్చిమ కాలువ హెడ్ రెగ్యులేటర్ల నిర్మాణాన్ని బీహార్ ప్రభుత్వం త్వరలో ప్రారంభించనున్నదని డాక్టర్ రావు తెలియజేశారు. ఈ కాలువ క్రింద భారత దేశంలో 16 వేల హెక్టార్లు సాగు అవుతాయి.

నేపాల్ ఇరిగేషన్ మంత్రి శ్రీ బాస్నెట్, బీహారు ముఖ్యమంత్రి శ్రీ కేదార్ పాండే కూడా ప్రసంగించారు.

సింధ్‌లో పలువురు జర్నలిస్టుల అరెస్టు

న్యూఢిల్లీ, జూన్ 4: పాకిస్తాన్‌లోని సింధ్ రాష్ట్రంలో అనేకమంది జర్నలిస్టులను అరెస్టు చేసినట్లు బి. బి. సి. ప్రకటించింది.

వీరిలో కరాచీనుంచి వెలువడే ఉర్దూ పత్రిక 'జస్సరత్' ఎడిటర్, ప్రింటర్ కూడా వున్నారు. వీరిని రక్షణ నిబంధనల క్రింద అరెస్టు చేసినట్లు ఇస్లామాబాద్ లోని బి.బి.సి. విలేఖరి తెలిపారు.

మితవాద పక్షమైన జమైత్ ఇస్లామి పత్రిక 'జస్సరత్' ఎడిటర్, ప్రింటర్, పబ్లిషర్‌లను మొదట గత మార్చిలో అరెస్టు చేశారు. అయితే వారి నిర్బంధాన్ని కోర్టులో సవాలు చేయగా వారిని విడుదలచేశారు.

ఇటీవల అరెస్టయిన వారిలో వీరితోపాటు ఇద్దరు ప్రముఖ సింధి జర్నలిస్టులు కూడా వున్నారు.

ఈజర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని పాకిస్తాన్ జర్నలిస్టుల యూనియన్ సింధ్ ప్రభుత్వాన్ని కోరింది.

ఇటీవల అనేకమంది ప్రతిపక్ష నాయకులను కూడా అరెస్టు చేసినట్లు బి. బి. సి. తెలిపింది.

పారిస్‌లో రష్యన్ విమానం పతనం: 15 మంది మృతి

పారిస్, జూన్ 4: పారిస్ వైమానిక విన్యాస ప్రదర్శనల సందర్భంగా నిన్న గగన మార్గంలో విన్యాసాలు జరుపుతున్న సోవియెట్ టియు—144 "సూపర్ సానిక్" విమానం ఒకటి పేలిపోయి కింద పడిపోయింది.

సుమారు మూడు లక్షల మంది ప్రేక్షకుల ముందు, ఈ విమానం అత్యద్భుతమైనఅనేక ప్రదర్శనలు ఇచ్చింది. సోవియెట్ విమానం ప్రధానమైన రన్‌వేదాటి త్రుటి కాలంలోనే గగన మార్గంలోకి దూసుకుపోయి, తిరిగి ఆకస్మికంగా మొనదేరిన ముందు భాగం భూమికి సూటిగావచ్చిమరుక్షణంలోనే భూమినిఢీకొన్నది ప్రేక్షకులు ఉన్న ప్రాంతానికి సుమారు ఏడు మైళ్ళ దూరంలో ఈ విమానం పడిపోవడానికి ముందు ఒక పెద్ద వెలుగు, తెల్లటి పొగ కనిపించాయి.

1960లో సోవియెట్, ఆంగ్లో—ఫ్రెంచి వారి కన్నైమానిక ప్రదర్శనలు ప్రారంభమైన ప్పటినుంచి పౌర విమానం ఈ విధంగా కూలిపోవడం ఇదే మొదటిసారి. నేటి ప్రదర్శన సంబంధంగా ధ్వంసమైన సోవియెట్ టియు-144 విమానం 140 మంది ప్రయాణికులతో శబ్దం కంటె రెండురెట్లు ఎక్కువ వేగంతో ప్రయాణం చేయగలదు. ఈ విమానంలో వైమానిక సిబ్బంది మాత్రమే ఉన్నారు

ఈ దుర్ఘటనలో 15మంది మరణించినట్లు మొత్తం 25 మంది గాయపడినట్లు తొలి వార్తలను బట్టి తెలుస్తున్నది.

శ్రీహరికోట కేంద్రం నుండి రాకెట్ ప్రయోగం

మద్రాసు, జూన్ 4 : భారతీయ రోదసీ పరిశోధన సంస్థ కార్యక్రమంలో భాగంగా మొన్నరాత్రి ఒక రాకెట్‌ను శ్రీహరికోటకేంద్రం లో జయప్రదంగా పరీక్షించారు. ఈ రాకెట్ పలు అంచెలు కలది. రాకెట్‌లోని పరికరాలు పేలోడ్ యంత్రాలు సంతృప్తికరంగా పని చేశాయని శ్రీహరికోట కేంద్రం డైరెక్టర్ శ్రీ వై. జనార్దనరావు చెప్పారు.

ఈ రాకెట్‌ను విక్రం సారాభాయి రోదసీ కేంద్రంలో తయారు చేశారు.

టి. టి. కె. ఆరోగ్య పరిస్థితి స్వల్పంగా మెరుగు

మద్రాసు, జూన్ 4: మద్రాసులోని ఒక ప్రైవేటు నర్సింగ్‌హోమ్‌లో చికిత్స పొందుతున్న మాజీ ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఆరోగ్యపరిస్థితి కొద్దిగా మెరుగుపుతున్నట్లు నేటిరాత్రి యిక్కడ వైద్య ప్రకటన వెలువడింది.

ఆయన పరిస్థితి అంతగా సంతృప్తికరంగా లేదని నిన్న ప్రకటించారు. అయితే ఆయన నేటి ఉదయం నుండి కొంత కోలుకొంటున్నారు.

శ్రీ వి. బి. రాజు ఆరోగ్యం మెరుగు

హైదరాబాద్, జూన్ 4 : ఉస్మానియా ఆసుపత్రిలో ఉదరకోశ సంబంధమైన రుగ్మతకు చికిత్సపొందుతున్న పార్లమెంటు సభ్యుడు శ్రీ వి. బి. రాజు ఆరోగ్య పరిస్థితి క్రమంగా మెరుగుపడుతున్నది. ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్ ఫోరమ్ అధ్యక్షుడు శ్రీ ఎం. చెన్నారెడ్డి ఆయనను పరామర్శించారు.

శ్రీ రాజును ఒక వారంలో ఆసుపత్రినుండి విడుదల చెయగలరని తెలుస్తున్నది.

శ్రీ అంజయ్యకు వీడ్కోలు

ఇండో — సోవియెట్ సాంస్కృతిక సంఘం ప్రతినిధిగా మాస్కో వెడుతున్న మాజీ కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్యకు నిన్న యిక్కడ శాంతి—సంఘీభావ సంఘం ఘనంగా వీడ్కోలు యిచ్చింది.

గోదావరిలో మునిగి బాలుని మృతి

కొవ్వూరు, జూన్ 4: ఇక్కడకు ఐదు మైళ్ళదూరంలో గల కుమారదేవం గ్రామం వద్ద గోదావరి నదిలో పదమూడు సంవత్సరాల వయస్సుగల బాలుడు కురసాల కృష్ణజనార్దనం ప్రమాదవశాత్తూ మునిగి మరణించాడు. అతని శవం మరుసటి రోజున గోదావరిలో కన్పించగా పోలీసులు శవాన్ని నేడు ఇక్కడకు శవపరీక్షకు తీసుకువచ్చారు.

శ్రీ మూర్తిరాజు ప్రభృతుల ఎన్నిక

1 వ పేజీ తరువాయి

రాజు, గోవర్ధనరెడ్డి, సంగాధరపావన్ [illegible] లెక్కింపులో ఎన్నికయారు.

రెండవ లెక్కింపులో శ్రీ [illegible] నారాయణరెడ్డి, పి. హెచ్. సత్యనారాయణ మూర్తి ఎన్నికయారు.

సమైక్యతా వాదులలో సంవాద్ రజ్మాత్ అలీ, ఎన్. లక్ష్మీనారాయణలకు [illegible] వచ్చాయి.

మారుమూల పరిస్థితులలో [illegible] ఎన్నికల గురించి అంతగా [illegible] కాదుకాని ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న రాజకీయ అనిశ్చిత పరిస్థితి [illegible] ఎన్నికలలో వేర్పాటువాదులు, సమైక్యవాదులు కూడా పాల్గొనడం వలను పరిశీలకులు [illegible] ఈ ఎన్నికలు కొంతఆసక్తిని కల్గించాయి.

అయితే సమైక్యవాదులకన్న, వేర్పాటువాదులు ఎన్నికలలో ఉత్సాహంతో వ్యవహరించినట్లు తెలుస్తున్నది.

రైలునుంచి పడినవ్యక్తి మృతి

కొవ్వూరు, జూన్ 4 : మొన్నరాత్రి పసివేదుల రైల్వే స్టేషనులో రైలునుండి ప్లాట్‌ఫారంకు, రైలుకు మధ్య చిక్కుకు పోయి తీవ్రంగా గాయపడిన శ్రీ వాకనరపు లక్ష్మణరావు (38) నిన్న తెల్లవారుజామున స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించారు. పసివేదుల రైల్వేస్టేషన్ ఇక్కడకు మూడు కిలోమీటర్ల దూరంలో వుంది.

సక్రమంగా బ్రష్‌తో పళ్లను ఇగుళ్లను రోజూ తోముకుంటే పళ్ల ఇగుళ్ల బాధలను దంతక్షయమును నిలుపును

దంతవైద్యులు అంటున్నారు, ఇగుళ్లను గట్టిగాను ఆరోగ్యవంతంగాను వుంచుకొనుటకు ఉత్తమ విధానం వాటిని సక్రమంగా రోజూ తోముకొనుచుండుటయే మరియు దంతక్షయమును నిలుపుటకు దంతక్షయ కారక ఆహార అణువులన్నిటినీ నిర్మూలించే నిమిత్తం ప్రతి రాత్రి ఉదయమున ప్రతి భోజనానంతరం పళ్లను సక్రమంగా తోముకొను చుండవలెను.

మీ బిడ్డకు, ఒక దంతవైద్యునిచే ప్రత్యేకముగా సూత్రీకరించబడిన ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టుతో నియమానుసారం పళ్ళు తోముకోవటం మరియు ఫోర్‌హాన్స్ డబుల్-యాక్షన్ జూనియర్ టూత్‌బ్రష్‌తో ఇగుళ్ళను తోముకోవటం నేర్పండి.

ఫోర్‌హాన్స్ దంత సంరక్షణ ఎంత చిన్న ప్రాయంలో నేర్పితే అంత ఉత్తమం.



ఉచితం! ''దంతములు, ఇగుళ్ళను గురించి శిశువులకు సలహా'' అను వివరణాత్మకమైన చిన్న రంగుల పుస్తకమునకు ఈ కూపనుతో 25 పైసల తపాలా బిళ్లలను (తపాలా ఖర్చులకు) మానర్స్ డెంటల్ అడ్వయిజరీ బ్యూరో, పోస్ట్ బ్యాగ్ నం. 10031, బొంబాయి-1కి పంపండి.

పేరు .... వయస్సు .... Z-4"

చిరునామా ....

* కావలసిన భాషను సూచించండి ...

ఫోర్‌హాన్స్
దంతవైద్యునిచే సృష్టించబడిన టూత్‌పేస్టు

MAA F-203 TL

అత్యుత్తమమైన దానితో అంటించండి
ఫెవికోల్®





ఫెవికోల్ ఎడ్హెసివ్‌లు ఎంతో రమణీయంగా వస్తువులను కలిపి జతచేస్తాయి. వెంటనే అంటిస్తాయి. పరిశుభ్రము. వాడకానికి తేలిక, సరాసరి వాడవచ్చును మరియు బహుళ ప్రయోజనం గలవి. ఫెవికోల్ ఎడ్హెసివ్‌లు ప్రత్యేక అవసరాలను తీర్చుటకు వివిధ గ్రేడ్‌లలో దొరుకును. ఇవి ఇళ్లలో, ఆఫీసులలో మరియు పరిశ్రమలలో విస్తారంగా ఉపయోగింప బడుతున్నాయి.

ఎడ్హెసివ్‌ల విషయంలో, అత్యధిక ప్రజలు ఫెవికోల్ నే ఎదువక్షి వాడుతున్నారు.

FE FEVICOL PIDILITE

పరేఖ్ ఏజన్సీస్. పో. బా. నం. 11084, బొంబాయి-20
అహమదాబాదు-కలకత్తా-ఢిల్లీ-మద్రాసు-కాన్పూరు.

తయారు చేయువారు:
పిడిలైట్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-20.

OBM-6704 A/R. TL

ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ

క్యాంప్ ఆఫీసు: "ఏరువాక" హైదరాబాద్-500004

అడ్వర్‌టైజ్‌మెంటు నెం. 8

తేది : 30—5—1973

1972-73 విద్యా సంవత్సరానికి ఫస్ట్ ఇయర్ ఎం. ఎస్‌సి. [అగ్రికల్చర్] డిగ్రీ కోర్సులో అడ్మిషన్లు

రాజేంద్రనగర్‌లోని అగ్రికల్చర్ కాలేజిలో ఎం. ఎస్‌సి. (అగ్రికల్చర్) కోర్సు మొదటి సంవత్సరానికి అడ్మిషన్‌కు నిర్ణీతఫారంలో దరఖాస్తులు ఆహ్వానించ బడుతున్నవి. ఈ యూనివర్సిటీలో బి. ఎస్‌సి. (అగ్రికల్చర్) డిగ్రీ కోర్సు లేక తత్సమానమైనదిగా గుర్తించ బడిన ఏ పరీక్షనైనగాని, కనీసం 2 వ డివిజన్‌తో (ఇంటర్నల్ అసెస్‌మెంట్ సిస్టం క్రింద పూర్తి చేసిన వారి విషయంలో 2.50 ఒ. జి. పి. ఏ.) ఈ కోర్సుకు దరఖాస్తు చెయ్యడానికి అర్హులు.

అయిదు సంవత్సరాల రెగ్యులర్ సర్వీసుగల ఉద్యోగులకు ఎం. ఎస్‌సి. (అగ్రికల్చర్) కోర్సులో రిజర్వేషనులు చెయ్యబడినవి.

దరఖాస్తుఫారాలు, ప్రాస్పెక్టసు స్వయంగాగాని, మనియార్డరుద్వారాగాని రు 2 — చెల్లించి రిజిస్ట్రార్, ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ కాంప్ ఆఫీసు, 'ఏరువాక' హెచ్. నెం. 6—3—576, హైదరాబాద్—500004 నుంచి పొందవచ్చును.

సక్రమంగా పూర్తి చెయ్యబడిన దరఖాస్తుఫారాలు రిజిస్ట్రార్‌కు 23—6—1973న గాని, అంతకుముందుగాని చేరవలెను. గడువుతేదీకి పిమ్మట అందిన దరఖాస్తులుగమనించబడవు.

జి ప్రభాకర రెడ్డి.
రిజిస్ట్రార్

సంగ్రహ ప్రకటనలు

ఎడ్యుకేషనల్

పోస్టల్ పరీక్షల ద్వారా హోమియోపతిక్, బయోకెమిక్ డిప్లొమోలు పొందండి. ఫ్రీ ప్రాస్పెక్టస్. **Old Indian Medical College, Barnala (Pb.).**

హిందీ టెస్టు పేపర్స్

పదవ తరగతి పబ్లిక్‌లో తక్కువ శ్రమతో ఎక్కువ మార్కులు సంపాదించుడు. 10 కీ క్లెల్సు, వాన్‌డీటెల్సు టెస్టు పేపర్సు సెట్ రు. 2.50. 10 'ఏ' పార్టు సాకెట్ 50పై. 10 ఎస్.డి. ఏ' పార్ట్ 75పై. 10 ఎస్.డి. 50పై. 9,10 వ్యాకరణము 50పై. (సంస్కృతం) రఘువంశం 1 2,3 విడిపర్లలు తెలుగు టీకాతాత్పర్యములు 80పై. పోస్టేజీ 10పై. కలిపి ఎం ఒ. చేయండి. ఎస్.బి. ఒకేధర కల రెండు పుస్తకములు కొన్నచో అదే వెల కల ఒక పుస్తకం ఫ్రీ.
—చంద్ర ఎంటర్ ప్రైజస్,
12 ఆర్. ఎస్. మాడవీధి, తిరుపతి ఎ పి

బి. ఏ., బి. కామ్., ఎం. ఏ.,ఎం కామ్, (మధురై, మద్రాస్, కర్ణాటక, వెంకటేశ్వర యూనివర్సిటీలు) మరియు డి కామ్. (ప్రయివేటుగా చదవండి. వివరాలకు రు. 2/—లు పంపండి.

National College of Commerce, 5, South Masi Street, Madurai-1

అన్నపూర్ణాదేవి మహిళా సంఘము.
కోరుకొల్లు, భీమవరం తాలూకా

18—30 సంవత్సరములు వయస్సుగల అనాథాపేదలు, పరిత్యక్తలు అయిన స్త్రీలకు కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థవారి సహాయముతో 2 సం. రముల భాషాప్రవీణ ఎం ట్రెన్సు కోర్సులో ఉచిత విద్యా భోజన సౌకర్యములు కల్పింపబడును. దరఖాస్తులు ది 12—6—73 లోగా పంపవలెను.

భాషాప్రవీణలో చేరదలచిన స్త్రీలకు ఉచిత విద్యా భోజన సౌకర్యములు కూడా స్త్రీల సంస్కృత కళాశాలలో కల్పింపబడును. దరఖాస్తులు వెంటనే పంపవలెను.
కోరుకొల్లు, మంతెన లీలావతమ్మ,
4—6—73. అధ్యక్షులు.

గవర్నమెంట్ రికగ్నైజ్‌డు బిజినెస్ మేనేజిమెంట్, మార్కెటింగ్, మెటలర్జీ, ఎయిర్ హోటికల్ ఎస్టిమేషన్, గుల్డ్రైట్, పవర్, హైడ్రోలిక్స్, మెన్సరేషన్, సర్వేయింగ్, సబ్ జెక్టులలో ఒక సంవత్సరము ట్రెయినింగ్ పొందుటకు S.S.L.C., H.S.C., Matric, Intermediate, P.U.C. చదివిన అభ్యర్థిని అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. మెరిట్ స్కాలర్ షిప్పులు గలవు. హిరాక్కాపురం, విజయవాడ, వంద్యాల, ఆదోని, తిరుపతి, డోర్నకల్, భువనగిరి, కరీమ్‌నగర్, నల్గొండ, గూడూరు, సెంటర్లలో ట్రెయినింగ్ యివ్వబడును. ఈ ట్రెయినింగ్ పొందినవారు బిజినెస్ మేనేజర్సు, మార్కెటింగ్ సూపర్ వైజర్సు సర్వేయింగ్ అసిస్టెంట్స్, మెటలర్జీ, హీట్స్ కంట్రోలర్సు, ఎస్టిమేటింగ్ అసిస్టెంట్స్, టెక్నీషియన్సు గను నెల 1 కి రూ. 240 వ ల జీతముపై యుద్యోగము పొందెదరు. సైన్సు, లెక్కలలో వచ్చిన మార్కులను బట్టి అభ్యర్థులు ఎన్నుకొనబడుదురు. అప్లికేషను వివరములు 0—40 పయిసాపై వలు కవరు పంపి పొందవచ్చును.
ప్రిన్సిపాల్,
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బిజినెస్ మేనేజిమెంట్, మార్కెటింగ్ కరస్పాండెన్సు కోర్సు,
ఆర్యాపురం, రాజమండ్రి—1.

ఏజంట్లు కావలెను

మా తివాసీలకు ఆర్డర్లు సేకరించుటకు రిటైరయినవారుమరియు పార్టు టైముచేయగోరు వారు కావలెను. శ్రీ అంబికా ఇండస్ట్రియల్స్, భవాని పోస్టు, (తమిళనాడు) కు వ్రాయండి.

పుస్తకములు

తెలుగు, ఇంగ్లీషు స్వయంశిక్షణ, ఇంగ్లీష్ నుండి సులభంగా చదువను వ్రాయను, మాట్లాడను నేర్చుకొనవచ్చును. వెల రు. 6.00
మహాగారడీ జాలవిద్యం రు. 6.00
కుట్టుపని ప్రబోధిని రు. 5.50
కొక్కోకం అసలు ప్రాచీన కళాశాస్త్రం బొమ్మలతో రు 3—50 పోస్టు ఖర్చులతో సహా.
Meena & Co, P B No 297, Madras-1

"అధునాతన కుటీరపరిశ్రమలు" తెలుగు పుస్తకము. అనేక లాభదాయకమైన 'కుటీర పరిశ్రమల' వివరములు వ్రాసినారు. దీనివలన చాలామంది ప్రతినెల వేలకు వేలు సంపాదించుచున్నారు. దినియందు 224 పుటలు గలవు. వెల రు. 10 చేతివనులు 464 పుటల వె రు. 16. తపాలాఖర్చు 3.00
Cottage Industry (NP-24), P.B. No. 1262 Anguri Bagh Market, Delhi-6.

ఆంధ్రప్రదేశ్
భూసంస్కరణల (సీలింగ్) చట్టము

1973 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణం (ల్యాండు సీలింగ్) చట్టం రాష్ట్రపతి ఆమోదము పొందినది. సరళమైన తెలుగులో వ్రాయబడినది. ఏదీ ఎకరాల పల్లంగాని, 25 ఎకరాల మెరకభూమిగాని ఉన్నవారందరు డిక్లరేషన్ దాఖలుచెయ్యాలి లేదా జైలుశిక్ష. అందుచే ప్రతి ఒక్కరు తెలుసుకోండి, కాపీ వెల అయిదు రూపాయలు మాత్రమే ఏ పి చార్జి అదనము కావలసినవారు గ్రంథకర్తకు క్రింది అడ్రసుకు వ్రాయండి.
వడ్లమాని వెంకటరమణ, బి.ఏ., బి.ఎల్., అడ్వకేట్, ఫ్రేజరుపేట, కాకినాడ—1.

టెండరు నోటీసు

గురజాల గ్రామ పంచాయతీ ఆఫీసు,
పల్నాడు తాలూకా, గుంటూరు జిల్లా.
ఆర్. ఒ. సి. నెం. 44—45/73 ఎ1
తేదీ 30—5—73.

గురజాల గ్రామ పంచాయతికి ఈ క్రింద కనబరచిన సామానులు 1973—74 వ సంవత్సరమునకు సీలువేసిన టెండర్లు పిలవడమైనది. సీలువేయబడిన టెండర్లను గురజాల పంచాయతీ ఆఫీసులో శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారికేగాని, వారి అనుమతి పొందినవారికేగాని ది 11—6—73 తేదీ సాయంత్రము గం. 4—00 లకు తీసుకొనబడి అదే తేదీ సాయంత్రం గం. 4—30 ని. లకు అప్పటికి హాజరయిన టెండరుదారుల సమక్షమున తెరువబడును. టెండరు డిపాజిట్టు చెల్లించని టెండర్లు పరిశీలింపబడవు. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు కాలములో వచ్చి తెలుసుకొనవచ్చును.

1. విద్యుత్ లైట్లకు బల్బులు సప్లయి చేయుట.
   ధరావత్తు రు. 25.00
2. 1973—74 సంవత్సరమునకు పంచాయితీ ఆఫీసునకు కావలసిన స్టేషనరీ సామానులు సప్లయి చేయుటకు.
   ధరావత్తు రు. 25—00
3. 1973—74 సంవత్సరమునకు కావలసిన పబ్లిక్ హెల్తు సామానులు సప్లయి చేయుట.
   ధరావత్తు రు. 25—00
4. 1973—74 వ సంవత్సరమునకు ప్రజారోగ్య సిబ్బందికి దుస్తులు సప్లయి చేయుట.
   ధరావత్తు రు. 25—00
5. 1973—74 సంవత్సరమునకు ప్రజారోగ్య సిబ్బందికి చెప్పులు సప్లయి చేయుటకు.
   ధరావత్తు రు. 25—00

జె. నరసయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
గ్రామ పంచాయితీ, గురజాల.

ఏజంట్లు కావలెను

మా ప్రచురణలన్నీ — ఆంధ్రప్రభ దినపత్రిక, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, సండే స్టాండర్డ్, ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక, స్క్రీన్ లను యీ క్రింది చోట్ల తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు ఏజంట్లుకావలెను.
1. కొమరోల్ (విజామాబాద్ జిల్లా)
2. కంకటపాలెం (గుంటూరు జిల్లా)

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రప్రభ (ప్రై) లిమిటెడ్,
గాంధీనగర్, విజయవాడ.

నోటిఫికేషన్

ఈ క్రింది ప్రమాణాలకు అనుగుణంగా పాలిథీన్‌బాగ్స్ సప్లయికి దిగువ సంతకం చేసిన వారికి 15—6—1973 తేదీ సాయంత్రము 5—00 గంటలకు లేదా అంతకు ముందుగా చేరునట్లు సీలువేసిన కొటేషన్లు ఆహ్వానించబడుతున్నవి.

1. 0.23 మీ×0.13 మీ(9"×5") ×150 గాజి— నంచి అడుగుభాగంలో అడుగు కుట్టుకు 1.25 సెం. మీ ఎగువను రెండు వైపుల రెండు జతల రంధ్రములు పంచ్ చేయువలెను.
2. సప్లయి చేయవలసిన పరిమితి సుమారుగా మూడు లక్షల నెంబర్లు.
3. ఈ ఆఫీసునుంచి సర్కు ఆర్డరు అందిన తేదీనుంచి ఒక నెలలోపుగా మొత్తం సప్లయి పూర్తి చెయ్యవలెను.
4. 1000 నెంబర్లకు 150 గాజికి బరువుకు కలిపి కొటేషన్ తెలుపవలెను. గాజి మరియు వాణ్యత ఐ. ఎస్. ఐ. స్టాండర్డ్సుకు అనుగుణంగా వుండవలెను.
5. పాలిథిన్ సంచీల గాజి (gauge) వాణ్యత, ఇతర వివరాలు తృప్తికరంగా వున్న మీదటనే డెలివరీ అంగీకరించబడును.
6. తెలియజేసిన రేట్ ఈ ఆఫీసునుంచి సర్కు ఆర్డర్ అందిన తేదీనుండి 5 నెలలపాటు (లేదా) మొత్తం స్టాకుఅంతా డెలివరీ యిచ్చేవరకు, యిందులో ఏది ఆలస్యంగా జరిగితే అంతవరకు అమలున వుండవలెను.
7. సప్లయిదారు పాలిథిన్ సంచులకు నంబరు వేయించి, జిల్లా ఫారెస్టు ఆఫీసర్, చిత్తూరు ఈస్ట్ డివిజన్ వారి సమక్షంలోగాని, చిత్తూరులోని ఆయన డిప్యూటీ సమక్షంలోగాని డెలివరీ ఇవ్వవలెను.
8. 'రేటు 1000 నెంబర్లకు యింతఅని జిల్లా ఫారెస్టు ఆఫీసర్, చిత్తూరు ఈస్ట్ డివిజన్, చిత్తూరుకు చేర (ఎఫ్. ఒ. ఆర్.) తెలుపవలెను.
9. పేమెంటు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియ చిత్తూరుపై క్రాస్‌చేసిన చెక్కుద్వారా అకౌంట్ పేయీగా చెయ్యబడును.
10. అన్ని షరతులు నెరవేరితేనే గాని సరుకు అంగీకరించబడదు. తిరస్కరించబడిన సరుకు సప్లయిదారుల ఖర్చు మీదనే తిరిగి రవాణా చేసుకోవలెను.
11. పూర్తిస్టాకు అందిన తర్వాత మాత్రమే సొమ్ము చెల్లించబడుతుంది.
12. ఆర్. ఆర్. డైరెక్టుగా ఈ ఆఫీసుకు (లేదా) జిల్లా ఫారెస్టు ఆఫీసర్‌చే అధికారం పొందిన వారికి పంపవలెను.
13. ఆర్డరు విలువలో 6 1/4% సెక్యూరిటీ డిపాజిట్‌గా పోస్టు ఆఫీస్ సేవింగ్స్ బ్యాంకు అకౌంటులో వేసి, జిల్లా ఫారెస్టు ఆఫీసర్, చిత్తూరు ఈస్ట్ డివిజన్ పేర ఆర్డరు అందిన వెంటనే తాకట్టు పెట్టడంద్వారా చెల్లించవలెను. లావా దేవీ పూర్తికాగానే ఆర్డరు విడుదల చెయ్యబడును.

ఇతర వివరాలు ఈ ఆఫీసు నుంచి పొందవచ్చును.

(సం) డి.ఎస్ గంగాఖేడ్కర్,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు,
చిత్తూరు ఈస్ట్ డివిజన్, చిత్తూరు.

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

ట్రాక్స్ సీటర్లు: **AEW TOKYO** కావలసిన వారు అర్దేపల్లి అండ్ కంపెని, 23, ఎర్రబాలుచెట్టి వీధి, మద్రాసు—600001, ఫోన్: 23509 గ్రామ్స్: "SATSADAN" సంప్రతించండి.

ప్రారంభంలోసొమ్ముచెల్లించవలసిన అవసరం లేకుండాను ఇతర వాయిదా పద్ధతులలోను 'మోడీ' మిషన్లులభించగలవు.వెల్డింగ్ ట్రాన్స్‌ఫార్మర్లు, లేతులు, ప్రింటింగ్, బాండ్‌సాలు అతిప్రశస్తమైనవి—కారు చౌక దక్షిణాదిని వేలాదిరా మెషిన్లు పనిచేస్తున్నాయి !! అయిదేళ్ల గ్యారంటీ. తక్షణం డెలివరీ. 'మోడీ' 68/జి పోర్ట్ ఎస్‌ప్లనేడ్, మద్రాసు—1.

ప్రకటన

నా క్లయింటు కర్నూలు జిల్లా నంద్యాల తాలూకా నంద్యాల గ్రామం శ్రీ టి. యస్. సుబ్రహ్మణ్యాచారి యిందువమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, తన కుమారుడు శ్రీ శ్రీ టి. యస్. ఈశ్వరాచారి సుమారు సంవత్సరం క్రితం ఇంటినుంచి వెళ్లిపోయినప్పటినుంచి అతని వ్యవహారానికీ, నాక్లయింటుకు యెటువంటి సంబంధ బాంధవ్యములునూ లేవు. అంతేకాక నా క్లయింట్ సంతకముతో నాక్లయింట్ పరిచయస్తులు, తదితరులకు ముందుగానే వగదు యివ్వవలసి వచ్చునట్లుగా లేఖలువ్రాసి, అతర్వాత వారిదగ్గర నుంచి నగదు వసూలు చేసుకుని పోవుచున్నారు. ఆలేఖలు నాక్లయింట్ వ్రాసినవి కావని యావన్మందికి తెలియచేయుచున్నాడు. మరియు అవిధంగా యెవరైనా యిక్కపైగాని ఇంతకుముందుగాని నాక్లయింట్ కుమారునికి డబ్బులిచ్చినచో అందుకు బాధ్యులు వారేనని కష్టనష్టముల పాలవుదురని తెలియజేయుచున్నాడు. అందుకు నా క్లయింట్ ఎలాంటి జవాబుదారుగా వుండడని ఇందుమూలముగా వెల్లడియుచేయడమైనది.

B. C. RAMASUBBA REDDY,
Advocate, Nandyal.
31-5-73.

అమూల్యములైన రత్నాలు
మేము అమ్మే
ప్రతి వజ్రానికి మాది పూచీ
ఏకాంబి జ్యూయలర్సు 1893 నుండి
112, నేతాజీ రోడ్డు, మద్రాసు-1
ఫోన్: 31408

ఉబ్బసం మందు



సర్వ ఉబ్బసరోగులకు హైదరాబాద్ చేపమందు మృగశిర కార్తి రోజులలో 7—6—73 ఉ. 3.53 నుండి రాత్రి 9 వరకు క్రింద కనపరచిన సెంటర్లలో డా. ఎస్. కె. వల్లిగారు మందు ఇచ్చెదరు.
1. విజయవాడ: హోటల్ వవయుగ, ఆర్. టి. సి. బస్సుస్టాండు ఎదుట.
2. విశాఖపట్నం: హోటల్ ఆనంద్, ఎల్లమ్మతోట.
3. రాజమండ్రి:శాంతినివాస్,మైన్‌రోడ్.
4. గుడివాడ: శ్రీ వసంత మహల్, తాజమహల్ రోడ్.
5. గుంటూరు: న్యూ శాంతి భవన్, రైల్వే స్టేషన్ రోడ్డ.
6. నరసరావుపేట: శ్రీనివాస లాడ్జి, తాలూకా ఆఫీసు యెదుట.
7. మాచర్ల: అశోకా లాడ్జి, రైల్వే స్టేషన్ ఎదుట.
8. గుంతకల్: మహేంద్ర లాడ్జి, క్రౌన్ టాకీసు వద్ద.
9. మద్రాసు: టూరిస్టు హోం, ఎగ్మూర్ రైల్వే స్టేషన్ ఎదుట.

డా. ఎస్. కె. వల్లి,
పోరుమామిళ్ల, కడప (జిల్లా)

పబ్లిక్ ఎప్పాయింట్‌మెంట్స్
సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు

అనంతపూర్ జిల్లా

అనంతపూర్ జిల్లాలోని గవర్నమెంట్ హాస్టల్సులో వార్డెన్/మేట్రన్ ఉద్యోగాలకు స్కేల్ రు. 96—6—144—8—200 పైన రూల్సుప్రకారం అనుమతించబడే మామూలు అలవెన్సులతో దిగువ సంతకం చేసినవారు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. బి. ఇడి., అభ్యర్థులు కూడా ఈఉద్యోగాలకు దరకాస్తు చెయ్యవచ్చును. ఖాళీలు షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులు, డినోటిఫైడ్ జాతులకుమాత్రమే రిజర్వు చెయ్యబడినవి. దరఖాస్తులు దిగువ సంతకందారుకు 15—6—73 న గాని అంతకుముందు గాని చేరవలెను. అభ్యర్థులు ఇంటరర్వ్యూకు, రిటెన్‌టెస్టుకు తమ స్వంత ఖర్చులపైనే అనంతపూరుకు రావడానికి సిద్ధపడవలెను.

బి. సూర్యనారాయణ,
డిస్ట్రిక్టు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ (జనరల్) అనంతపూర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు.
ఆఫీస్ ఆఫ్ ది
డిస్ట్రిక్టు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్,
(జనరల్) నల్గొండ.

ఆర్. సి. నెం. ఎస్. 4/120/72.73
తేది. 27—5—1973.

టెండరు నోటీసు

నల్గొండ జిల్లాలోని గవర్నమెంట్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్సుకు (నల్గొండలో 6, సూర్యాపేటలో 4, భోనగిరిలో 3, చలకుర్తి దేవరకొండ, మిర్యాలగూడ, ఆలేయూర్, కోదాడలలో ఒకటి) ఆహార ధాన్యాల సప్లయికి సీలువేయబడిన టెండర్లు డిస్ట్రిక్టు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ (జనరల్) నల్గొండ వారిచే 21—6—1973 తేదీ మధ్యాహ్నం 3.00 గంటలవరకు స్వీకరించబడి అదేరోజున దిగువ సంతకం చేసినవారిచేగాని వారి అధికారంపొందిన ఆఫీసర్‌చే గాని టెండరుదారుల లేదా వారి అధికారం పొందిన ఏజంట్ల సమక్షంలో తెరువబడును. టెండరు దారులు తమ ఇన్‌కం టాక్సు సర్టిఫికెట్లు, సేల్సుటాక్సు సర్టిఫికెట్లు, సాల్వెన్సీ సర్టిఫికెట్లు కూడా కోరబడిన విధంగా టెండరుకు జతపరచవలెను. టెండరుదారు రెగ్యులర్ ఫుడ్ గ్రెయిన్ లైసెన్సు హోల్డరై వుండవలెను.

దిగువ సంతకందారు అతి తక్కువ టెండరును గాని, ఏటెండరునైనా గాని ఆమోదించుటకు బద్ధులుకారు. ఏ టెండరునైనా లేక అన్ని టెండర్లను ఏకారణము తెలుపకనే తిరస్కరించుటకు ఆయనకు అధికారం కలదు. టెండర్లు పెట్టదలచినవారు రు, 1— చెల్లించి 21—6—1973 తేదీ మధ్యాహ్నం 12—00 గంటలలోపుగాని అంతకు ముందుగాని పొందవచ్చు. బియ్యం శాంపిల్సు సీలువేసిన సీసాలలో టెండరుతోపాటు పంపవలెను.

డిస్ట్రిక్టు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ (జనరల్) నల్గొండవారి ఇండెంట్ ప్రకారం హాస్టల్స్ వద్ద సప్లయిలు అందచేయవలెను.

డిస్ట్రిక్టు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్
(జనరల్) నల్గొండ.

73-74 లో విత్తనాల ఉత్పత్తికి కొత్త కార్యక్రమం

న్యూఢిల్లీ, జూన్ 4: జాతీయ విత్తనాల సంస్థ 1973—74 సంవత్సరానికి, విదేశాల నుండి విత్తనాల దిగుమతికి స్వస్తిచెప్పడానికి సంబంధించి ఒక కొత్త విత్తనాల ఉత్పత్తి కార్యక్రమాన్ని రూపొందించింది.ఈ కార్యక్రమం వల్ల, నూనె గింజలతో సహా వివిధ రకాల విత్తనాలను దిగుమతి చేసుకోవలసిన దుస్థితి పైదాలగడంతో పాటు, కొన్ని లక్షల రూపాయల విదేశీ మారక ద్రవ్యం మిగులుతుంది.వచ్చే ఏడాది. అనావృష్టి రాష్ట్రాలకు సమృద్ధిగా అవసరమైనంతగా విత్తనాలు సమకూర్చడానికి కూడా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుంది.

దేశంలో, మెట్ట ప్రాంతాలకు అనావృష్టికి గురి అయ్యే ప్రాంతాలను, నీటి పారుదల సక్రమంగా ఉండే ప్రాంతాలకు అవసరమయ్యే వివిధ రకాల విత్తనాలను తయారు చేయడానికి గాను, ఐదవ ప్రణాళిక కాలంలో, వివిధ రాష్ట్రాలలో కొన్ని ప్రత్యేక కేంద్రాలను నెలకొల్ప డానికి కూడా జాతీయ విత్తనాల సంస్థ ఒక పథకాన్ని రూపొందించింది.ఈ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎ. జె. ఎస్. సోధి నేడిక్కడ ఈ విషయాలు ప్రకటించారు.

పశ్చిమ బెంగాల్‌లో శాంతిభద్రతల రక్షణ, జిల్లా అధికారులకు ఉత్తర్వులు

కలకత్తా, జూన్ 4: కాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ చండీపాద మిత్రా వ్యాప్తి కారణంగా, శాంతిభద్రతల పరిస్థితిని అదుపులో పెట్టడానికి పశ్చిమ బెంగాలులోని అన్ని జిల్లా అధికారులను అప్రమత్తతతో ఉండవలసినదిగా హెచ్చరించినట్లు అడిషనల్ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఆర్. ఎన్.చటర్జీ నిన్న విలేఖరులకు తెలియజేశారు.

24 పరగణాలకు చెందిన ఉత్తర ప్రాంతంలోని అన్ని ముఖ్య ప్రదేశాలలో పోలీసు దళాలను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అరుణ మొయిత్రా దర్యాప్తు జరిపి ఒక పి. సి. సి. సభ్యునితో సహా పార్టీకి చెందిన అయిదుగురిని సస్పెండ్ చేశారు.

శ్రీ చండీపాద మిత్రాను గత వారం కొంత మంది దుండగులు ఇనుప కడ్డీలతో కొట్టి తీవ్రంగా గాయపరచారు. ఆయన నిన్న ఉదయం మరణించారు.

ఈ సంఘటనతో సంబంధంఉన్న 10 మందిని అరెస్టు చేశారు.

త్వరలో ఇజ్రేల్ ప్రధాని గోల్డామైర్ నిష్క్రమణ ?

టెల్ అవీవ్, జూన్ 4 : ఇజ్రేల్‌లో నాల్గింట మూడు వంతుల మంది ప్రజలు, శ్రీమతి గోల్డా మైర్ ప్రధానిగా కొనసాగాలని కోరుతున్నా ఆమె త్వరలో పదవీ విరమణ చేయవచ్చు.

వృద్ధాప్యం మీద పడుతున్నందున తాను ప్రధాని పదవిని ఇక నిర్వహించలేనని శ్రీమతి గోల్డామైర్ ప్రెసిడెంట్ జల్మన్ షజర్ (83) కు చెప్పారట.

అక్టోబరులో జనరల్ ఎన్నికలలో లేబర్ పార్టీకి విజయం సిద్ధించే వరకూ ఆమె పదవిలో ఉండవచ్చునని ఇంతకు ముందు పరకూ అనుకున్నారు.

కాని, 75 సంవత్సరాల వృద్ధురాలైన గోల్డామైర్ తన కుమార్తె తన కుటుంబంలో స్థిరపడగోరుతున్నారు. ఆమె తన జ్ఞాపకాలను గ్రంథంగా వ్రాయాలను కుంటున్నారు.

శ్రీమతి గోల్డామైర్ నిష్క్రమిస్తే ప్రధాని పదవికి డిప్యూటీప్రధాని ఇగల్ ఎల్లాన్, రక్షణ మంత్రి మోషేదాయన్‌లు పోటీ పడవచ్చు. కానీ, ఆర్థికమంత్రి సిన్హాస్ గప్పిర్ మాత్రం అందరికీ రాజీ అభ్యర్థి కావచ్చు.

రాడార్ కిరణాలతో చంద్ర నిక్షేపాల అన్వేషణ
అపోలో—17 వ్యోమనౌక అద్భుత ప్రక్రియ

న్యూఢిల్లీ, జూన్ 4 : అపోలో—17 వ్యోమగాములు చంద్రమండల ఉపరితలంపై అవతరించకుండానే చంద్రగర్భ నిక్షిప్త నిక్షేపాలను గూర్చి అమూల్యమైన సమాచారాన్ని సేకరించారు. ఇది ఎలా సాధ్యపడింది?

చంద్రుని చుట్టు 114 కి. మీ ఎత్తున పరిభ్రమిస్తూ, వ్యోమగాములు రాడార్ సంకేత కిరణాలను చంద్రగర్భంలోకి ప్రసరింపచేశారు. లోహ నిక్షేపాలకై ఉపరితలాంతర్గత జల నిధులకై అన్వేషించడానికి చంద్రతలంలో 1.2 కి. మీ. లోతున ఈ రాడార్ కిరణాలు చొచ్చుకు వెళ్లాయి.

ఈ రాడార్ పరికరం పేరు లూనార్ సౌండర్ అంటే చంద్రగర్భ అన్వేషణ సాధనం. చంద్రుని గూర్చిన సమాచారం ఫోటో మాదిరిగా సంకేతాలుగా వ్యోమగాములు సేకరించారు. గుడ్ ఇయర్ ఎయిరోస్పేస్ కార్పొరేషన్‌వారు అపోలో 17 లో ప్రత్యేకంగా నిర్మించిన సాధనంలో ఈ సమాచారాన్ని పొందుపరిచారు. ఈ సాధనాన్ని భూగర్భంలోని ఖనిజ నిక్షేపాలకై ఉపయోగించే పద్ధతిని రోదసి నిపుణులు పరిశీలిస్తున్నారు.

ఏప్రిల్ నెలలో 2 వేల మందికి ఉపాధి కల్పన

హైదరాబాదు, జూన్ 4: ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజిలలో 1973 ఏప్రిల్ నెలలో 47,712 మంది విద్యావంతులు నమోదయినారు. వీరిలో 2,291 మందికి ఉపాధి కల్పించడంజరిగింది. ఇంకా 4,02,678మంది అభ్యర్థులకు ఉద్యోగావకాశాలు కల్పించవలసి ఉంది.

శ్రీ శ్రీరాం ఫైనాన్స్ కార్పొరేషన్
(రిజిష్టర్డు) ప్రొద్దుటూరు.
13 వ "డ్రా" ఫలితములు
మొదటి బహుమతి నెం.493 (బి.గురివిరెడ్డి పి. ఓబులరెడ్డి అండ్‌కో, ప్రొద్దుటూరు) రు. 2,116—00 లు రెండవ బహుమతి నెం. 1432 (పి. వెంకయ్యసెట్టి) రు. 1,116—00 లు మూడవ బహుమతినెం. 1146 (టి. అనూరాధ) రు. 516.00లు కన్సొలేషన్ బహుమతులు నెం.492,494, 1431, 1433, 1145, 1147, (ఒక్కొక్కరికి రు. 150 లు)
ప్రొద్దుటూరు, బి. నరసింహులు,
29.5.73. మేనేజింగ్ పార్టనర్.

రూ. 15/-లలోనే రేడియో



మా నావల్టిక్స్ క్రింద పీ కు ట్రాన్సిస్టర్‌లో ఏనివేసే పాకెట్ ట్రాన్సిస్టర్ పొంది వచ్చును. పార్సిలు ఇంటికే తయారు చేయబడినవి. వార్తలు, సంగీతం వినండి. ప్రపంచంలో ఎక్కడైనా స్టేషనులు. పోస్టేజి రు 3 — వి.పి.పి. పార్సిల్‌కు వ్రాయండి. ఆమోదించబడిన పోలే ధర తిరిగి చెల్లించబడుతుంది.
BUNTY RADIOS (B-12)
DURGIANA, AMRITSAR.

క్రైస్తవ సన్యాసినిగా మారిన ఫ్రెంచి నర్తకి

పారిస్, జూన్ 4 : ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పారిస్ ఒపెరా బ్యాలెట్ నర్తకి మిరిల్లె నిగ్రే (24) తన నర్తకి జీవితానికి స్వస్తిచెప్పి క్రైస్తవ సన్యాసినిగా మారడానికి నిశ్చయించుకుంది.

విమోజెన్ లోని కార్మలైట్ కాన్వెంటులో ప్రవేశించడానికి ఇల్లును వదలి పెట్టేముందు ఆమె తన ఆఖరి కార్యక్రమంలో వచ్చిన 25 వేల పౌండ్లను తన తండ్రికి యిచ్చివేసింది.

'ఆమెకు మతం పట్ల ఎక్కువ నమ్మకం ఉంది. ప్రజలు ఆమెను ప్రశంసిస్తుంటే ఆమె చాలా బాధ పడేది. తన వైపు వారు ఎక్కువగాచూడకుండా వుండడానికి ఆమె తలను వంచుకుంటుండేది. అని ఒక మిత్రుడు అన్నారు.

పట్టణాలలో వెనుకబడిన ప్రాంతాలలో అరవింద కేంద్రాలు
రాష్ట్రానికి కేంద్రం ప్రతిపాదన

హైదరాబాద్, జూన్ 4: పట్టణాలలో మురికిపేటల ప్రాంతాలలో రెండు అరవింద కేంద్రాలను నెలకొల్పాలని కేంద్రప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు ఇటీవల అధికార పూర్వకంగా తెల్పింది.

కళలు, చేతి వృత్తులలో యువజనులకు పూర్తి టైముగాగాని, పార్టుటైముగా గాని ఈ కేంద్రాలలో శిక్షణ ఇస్తారు. ఈ శిక్షణకుగాను కేంద్రం రు. 62వేలు సమకూరుస్తుంది. మిగిలినది రాష్ట్రప్రభుత్వం కొంత భరించగా ప్రజలనుండి విరాళాలుగా కొంత మొత్తం సేకరిస్తారు.

జనతా బజార్‌లో
షాపింగ్ చేసి
ఆనందించండి
janata bazzar
నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాద్.
అందరికీ ఒకే సరసమైన ధర.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రజాపనులశాఖ నీటి పారుదల విభాగము
టెండరు నోటీసు నెం. 453 ఎం/తే. 20—5—73

ఈ దిగువ నుదహరించిన పనులకు సీలువేసిన టెండర్లు గవర్నమెంటు ఆర్డరు నెం. యమ్. ఎస్. 1077 తేది 10—7—67 ప్రకారము రిజిష్టరు కాబడిన క్లాసు 111 మరియు ఆపై కంట్రాక్టరులు మరియు గుర్తింపబడిన సంస్థల నుండి ఈ కార్యాలయము నుండి పొందిన నిర్ణీత ఫారములలో కోరబడుచున్నవి.

సీలువేసిన టెండర్లు సూపరింటెండింగు ఇంజనీరు పి. డబ్ల్యు. డి. వాల్తేరు సర్కిలు, విశాఖపట్నం— 2 వారి కార్యాలయమునకు తే. 6—7—73 దీ సాయంకాలము గం. 3—00 ల లోపుగా అందునట్లుగా పంపించవలెను. టెండర్లు అదేరోజున సాయంకాలము గం. 4—00 ని లకు హాజరైన టెండరుదారులు లేక వారి ఏజంట్లు సమక్షమున తెరువబడును.

టెండరు పత్రము ఖరీదు ప్రభుత్వ ఖజానాలో పి. డబ్ల్యు. డి. 3 అదర్ రెమిటెన్స్ హెడ్‌లో మేహాద్రిగెడ్డ రిజర్వాయరు డివిజను నెం. 1 ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మహారాణిపేట, విశాఖపట్నం — 2 వారి ఖాతాకు జమ పడునట్లుగా చలాను ద్వారా చెల్లించవలెను. సదరు చలానాను టెండరు పత్రముల కొరకైన దరఖాస్తునకు తప్పనిసరిగా జతపర్చవలెను. టెండరు పత్రముల కొరకు ఖరీదు మనియార్డరు డిమాండు డ్రాఫ్టులు రూపములలో అంగీకరించబడదు. టెండరు పత్రముల కొరకు దరఖాస్తులు తే. 21—6—1973 దీ దాటి చేరిన సాధారణముగా అంగీకరించబడవు.

టెండరు పత్రముల ఖరీదు ఒకసారి చెల్లించినచో ఎట్టి పరిస్థితులలోను వాపసు యివ్వబడదు. టెండరు పత్రములు పోస్టు ద్వారా పంపబడవు. టెండరుదారులు స్వయముగా వాటిని మాకార్యాలయము నుండి అందుకొనుటకు తగు ఏర్పాట్లు చేసుకొనవలెను.

క్లాస్ 111 మరియు ఆపై కంట్రాక్టర్లుగా నమోదు అయినట్లు ఋజువులను టెండరు పత్రముల కొరకు పెట్టు దరఖాస్తునకు జతచేయవలెను. లేదా కనీసము టెండరు పత్రములు పొందుకాలము నందైనను హాజరు పరచవలెను. లేని యెడల టెండరు పత్రములు యివ్వబడవు. తే 2—7—73 దీ తరువాత టెండరు పత్రములు యివ్వబడవు.

ధరావతు సొమ్ములో 10,000 — లు మాత్రము తప్పనిసరిగా డిమాండ్ డ్రాఫ్టు రూపములోగాని ట్రెజరీ చలానా రూపములోగాని ఉండవలెను మిగిలిన ధరావతు సొమ్ము బ్యాంకు గ్యారంటీ రూపములో ఉండవచ్చును. ధరావతు సొమ్ము చలానా "రెవిన్యూ డిపాజిట్" హెడ్డులో మేహాద్రిగెడ్డ రిజర్వాయర్ డివిజను నెం. 1. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి ఖాతాకు జమపడునట్లుగా జమచేయవలెను. ధరావతు సొమ్మునకు చలానా లేక డిమాండు డ్రాఫ్టు జతపర్చని టెండర్లు తిరస్కరించబడును.

ఏఒక్క టెండరుగాని లేక అన్ని టెండర్లుగాని ఏ కారణము తెలియపర్చకుండగనే తిరస్కరించుటకు సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి వాల్తేరు సర్కిలు, విశాఖపట్నం— 2 వారికి సర్వ హక్కులు గలవు.

నెం.	పనిపేరు	ధరావతు సొమ్ము రు.	కంట్రాక్ట్ ఫారము	పనిస్పూర్తిన పరిచిన తేదీనుండి పూర్తి చేయు గడువు	టెండరు ఫారముఖరీదు అమ్మకం పన్నుసహా రూ.పై	టెండర ధారకు లకు దరఖాస్తులు పంపు ఆఖరుతేదీ	టెండర ఫారము అమ్మబడు తేదీ
	పనిపేరు : విశాఖపట్నం. జిల్లా గోపాలపట్నం గ్రామము వద్ద మేహాద్రిగెడ్డ రిజర్వాయరు నిర్మించుట. ఉపపని: —						
1.	మట్టికట్టడము 0 088 కి.మీ. నుండి 0.183 కి. మీ) వరకు (మై 0—0—292 నుండి మైలు 0—0—605 వరకు) నిర్మించుటకు.	7700	లంసం	18 నెలలు	15.45	21—6—73	28—6—73 నుండి 2—4—73 వరకు
2.	మట్టికట్టడము 0.267 కి. మీ. నుండి 0—4— కి. మీ (మై 0—1—220 నుండి 0—2—00 వరకు)	10650	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
3.	మట్టికట్టడము (—) 0.048 కి. మీ. నుండి 0.2 కి. మీ వరకు (మై (—) 0.0.160 నుండి (—) 0—1—00 వరకు)	9450	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
4.	మట్టికట్టడము 0—183 కి. మీ. నుండి 0—267 కి. మీ. వరకు మై 0—0—605 నుండి0 — 22 వరకు.	11300	డిటో	డిటో	డిటో	డిటో	డిటో

(సం) పి. వి. రావు,
సూపరింటెండింగు ఇంజనీరు పి. డబ్ల్యు డి.
వాల్తేరు సర్కిలు, విశాఖపట్నం—2

ఆంధ్రదేశములోని క్రైస్తవ బోధకులారా సంఘ పెద్దలారా మతశాఖలు అనునవి స్థాపింపబడక పూర్వము (Denominations) క్రీస్తుప్రభు స్థాపించిన ఒకే ఒక సంఘమును గూర్చి మీరు తెలిసికొన గోరుచున్నారా?

మాకు వ్రాయండి.

టి. జ్ఞానానందము
చర్చిస్క్వేర్, కాకినాడ-2.
తూ. గో. జిల్లా

మహాశయులారా! హాయిగా నడవండి!

యొక్క హెచ్చు వర్ణపు నాణ్యతను అందుకోండి

శ్రీపతి హోసియరీ మిల్స్ ప్రవేట్ లిమిటెడ్, కలకత్తా-12

రైల్వే రక్షకదళం పటిష్ఠతకు చర్యలు

నేరాలను అరికట్టడానికి రైల్వే బోర్డు పథకం

న్యూఢిల్లీ— జూన్ 4: రైల్వేలలో నేరాలను అరికట్టి, భద్రతాయుతమైన ప్రయాణాలు చేయడానికి అనువుగా రైల్వే రక్షక దళాన్ని పునర్నిర్మించే పథకాలను రైల్వే బోర్డు తయారు చేసింది.

ప్రస్తుత సాంఘిక పరిస్థితులలో పెరిగిన బాధ్యతల దృష్ట్యా రైల్వే రక్షక దళం పునర్వ్యవస్థీకరణ అవశ్యకమైంది.

ఈ పథకం క్రింద రైల్వే రక్షక దళంలో క్రమశిక్షణను, సమర్థతను, పెంపుచేస్తారు.

అంతేకాక, రైళ్లలో నేరాలను అరికట్టడానికి రాష్ట్ర పోలీసులతో యీ దళం సహకారాన్ని సమన్వయ పరచడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు.

ఇందునిమిత్తం అధికారులకు, రక్షకులకు శిక్షణను ఇచ్చే నిమిత్తం ప్రాంతీయ పాఠశాలలలోను, లక్నోలోని సెంట్రల్ ట్రైనింగ్ కాలేజీలోను తగు పథకాలు అమలు పరుస్తారు.

రైల్వే రక్షక దళానికి స్వతంత్ర ప్రతిపత్తి గల నేర పరిశోధక, విచారణ, రక్షణ విభాగాలు వుంటాయి.

అంతేకాక యీ విభాగంలో మిన్నరీ అధికార్లకు చోటు కల్పిస్తారు. ఈ చర్యల వలన రైల్వేలలో నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చునని రైల్వే బోర్డు విశ్వసిస్తోంది.

ఈ పునర్వ్యవస్థీకరణ పథకం క్రింద యీ విభాగంలో ఇనస్పెక్టర్లు, సబ్ యినస్పెక్టరు స్థాయిలో కొత్త ఉద్యోగాలు సమకూర్చారు. అయితే ఈ ఉద్యోగాలలో పైవారికన్నా ముందు సర్వీసులలోని వారికే ప్రాధాన్య మిస్తారు.

హుకుంపేటలో హరిజన కాలనీ ప్రారంభోత్సవం

కొయ్యలగూడెం, జూన్ 4: హుకుంపేటలో నిర్మింపబడిన గోవిందరాజన్ హరిజనకాలనీకి జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్ ప్రారంభోత్సవం జరిపారు.

సర్పంచ్ శ్రీ హెచ్. వి. ఎస్. పార్థసారథి స్వాగతం చెప్పారు.

శ్రీ హెచ్. వి. ఎస్. శివరామశాస్త్రి అధ్యక్షత వహించారు. హుకుంపేట ఆసుపత్రికి రెండు ఎకరాల భూమిని పశు వైద్య విభాగానికి కలిపి మొత్తం రు. 20 వేలు విరాళాన్ని శ్రీ శివరామ శాస్త్రి వాగ్దానం చేశారు.

ఈ కాలనీలో 46 ఇండ్లు రు. 82,000 వ్యయంతో నిర్మింపబడినవి. మంచి నీటిబావి, రోడ్డు నిర్మాణానికి మరో రు. 10,000 లు వ్యయమైనవి.

తిరుమలాపురంలో జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్, పంచాయితీ భవనానికి మహిళా మండలి భవనానికి ప్రారంభోత్సవం జరిపారు.

శాసన సభ్యుడు శ్రీ ఎస్. వెంకట్రావు అధ్యక్షత వహించారు.

సర్పంచ్ శ్రీ కె. వీర్రాజు స్వాగతంచెప్పారు.

హైదరాబాద్‌లో తోళ్లవస్తువుల పరిశ్రమ

ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు శ్రీ వి. కె. రావు ప్రకటన

హైదరాబాద్, జూన్ 4 : హైదరాబాదులో తోళ్ల వస్తువుల పరిశ్రమను నెలకొల్పడానికి ప్రభుత్వం యోచిస్తున్నదని, ఈ మేరకు ఒక నివేదికను తయారు చేస్తున్నట్లు గవర్నరుసలహాదారు శ్రీ వి. కె. రావు ఇటీవల చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామీణ బోర్డు స్కీము క్రింద 266 మంది చెప్పుల వ్యాపారులకు ఆర్థిక సహాయంగా చెక్కులను శ్రీ వి. కె. రావు పంచిపెట్టారు.

బోర్డుచైర్మన్ శ్రీ రామచంద్రరావు అధ్యక్షత వహించారు.

1973—74 లో తోళ్ల పరిశ్రమ అభివృద్ధికి రు. 12 లక్షలు కేటాయించినట్లు శ్రీ వి. కె. రావు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులకు లోబడి ఖాదీబోర్డు గ్రాంటును ప్రభుత్వం హెచ్చిస్తుందని ఆయన అన్నారు.

మురికి పేటల అభివృద్ధి పథకానికి కేంద్రం రు. 1.80 కోట్లు మంజూరుచేసిందని ఇందులో నాల్గవ వంతు విడుదల చేశారని మునిసిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ సి. ఎస్. శాస్త్రి చెప్పారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి రు. 1.5 కోట్లు విలువగల స్కీములు తయారు చేస్తున్నారు.

అభివృద్ధి కార్యకలాపాలకు 1973—74 సంవత్సరానికి ఖాదీ కమిషన్ రు. 70 లక్షల స్కీమును ఆమోదిస్తున్నట్లు శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

శ్రీ ఎం. ఎ. షుకూర్, శ్రీ బి. ఎం. రాజా శ్రీ సూర్యారావు ప్రభృతులు ప్రసంగించారు

పులివాతపడ్డ సర్కస్ యువతి మృతి

బెంగుళూరు, జూన్ 4: ఇక్కడ సర్కస్ కంపెనీ ప్రదర్శనలో పులి అఘాయిత్యానికి గురైన 20 ఏళ్ళ సర్కస్ బాలిక గాయాలతో మెంటల్ ఆసుపత్రిలో మొన్న మరణించింది. సర్కస్ తొలిరోజున పులితో ఫీట్ జరుపుతుండగా హఠాత్తుగా పులి విజృంభించి ఆబాలిక తలపై గాయం చేసింది. తల నుండి తీవ్రంగా రక్తం కారుతుండగా ఆ బాలికను ఆసుపత్రిలో చేర్చారు. అమె పరిస్థితి విషమించి ప్రాణాలు కోల్పోయింది.

'జగ్ సేవక్' నౌక సముద్రంలోనుంచి వెలికి తీయడానికి ప్రయత్నం

విశాఖపట్నం జూన్ 4 : 1965 లో విశాఖపట్నం రేవు ముఖద్వారం వద్ద యాంత్రిక లోపం వల్లనూ— గాలి సరిగ్గ లేకపోవడం వల్లనూ, మేటవేసిన 'జగ్ సేవక్' అనే సరుకుల వోడను ఈ ఏడాది బయటకు తీస్తారు. 800 ల టన్నుల 'జగ్ సేవక్'వోడ గ్రేట్ ఈస్టర్న్ షిప్పింగ్ కంపెనీకి చెందినది. దా. పొడుగు 500 అడుగులు. అవుటర్ హార్బరు ప్రాజెక్టును అమలు చేయడం లోనూ, చానల్ లోపూడిక తీయడానికి ఈ వోడ కూడా వుంటే ఎంతో అడ్డంకిగా వుంటుంది.

ఈ వోడ అవశేషాల విలువ రు. 5 లేక. 6 లక్షల వరకూ వుంటుందని పోర్టు ట్రస్టు అధికారి ఒకరు చెప్పారు.

గత 8 సంవత్సరాలుగా ఈ వోడను బయటకు తీయడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి ప్రపంచం అంతా టెండర్లు పిలిచారు. శిథిలాలను వెలికి తీయడంలో అంతర్జాతీయంగా పేరొందిన ఒక డచ్చి సంస్థ రు. 55 లక్షలకు ఈ పనికి అంగీకరించినది. అక్టోబరు నెలలో ఈ కార్యక్రమం ప్రారంభిస్తారు.

విశాఖ కార్మిక విద్యా కేంద్రం ఆధ్వర్యాన గోష్ఠి

విశాఖపట్నం, జూన్ 4: స్థానిక ప్రభుత్వ కార్మిక విద్యా కేంద్ర ఆధ్వర్యాన "పరిశ్రమలలో క్రమ శిక్షణ" అనే విషయంపై జరిగిన గోష్ఠికి లేబరు బోర్డుడిప్యూటీచైర్మన్ శ్రీ అరవిండ్ దాక్టన్ అధ్యక్షత వహించారు.

ప్రాంతీయ మేనేజరు శ్రీ ఎస్. ఎస్. ద్వివేదీ మాట్లాడుతూ, "కార్మికుల విద్యా ప్రాధాన్యత ఇంతవరకు సాధించిన అభివృద్ధిని గూర్చి వివరించారు.

డిప్యూటీ లేబరు కమిషనర్ శ్రీ కె. సత్యమూర్తి, ప్రాంతీయ అసిస్టెంటు లేబరు కమిషనర్ శ్రీ ఎస్. పట్టాభిరామయ్య ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ టి. ధనుంజయరావు ప్రభృతుల ప్రసంగించారు.

• • •

ట్రెజరీలు, అక్కౌంట్లశాఖ డైరెక్టరు శ్రీ ఎస్. అరుణాచలం ఇటీవల ఇక్కడకు వచ్చారు.

• • •

విశాఖపట్నం జిల్లా గ్రంథాలయ సంస్థ సభ్యుడుగా ఇందుకూరినరసింహరాజా (పెదఇండేపల్లి సర్పంచ్) ఎన్నికైనారు.

శ్రీ కరుణానిధి 50వ జన్మదినోత్సవం

మద్రాసు, జూన్ 4: తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నిన్న తమ జన్మ దినోత్సవం జరుపుకొన్నారు. గవర్నరు శ్రీ కె.కె. షా, మంత్రివర్గ సహచరులు ముఖ్యమంత్రివద్దకు వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి జన్మదినసందర్భంగా చేతితో లాగే రిక్షాలస్థానే సైకిల్ రిక్షాల స్కీమును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. రాష్ట్రం 2000 మంది రిక్షా వారికి ఉచితంగా సైకిల్ రిక్షాలు సప్లయి చేస్తారు.

ఇంతకుముందు ముఖ్యమంత్రి 2 జన్మదినోత్సవాలలో ఇట్టి స్కీములు ప్రారంభించారు.

న్యూఢిల్లీ, జూన్ 4 : గత వారంలో లోకో రన్నింగ్ స్టాఫ్ సమ్మెసందర్భంగా అరెస్టయిన రైల్వే పనివారి నందరినీ బెయిల్‌పై విడుదల చేయవలసినదని రైల్వే అధికారులు రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసినట్లు ఉత్తర రైల్వే ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

మూలశంకకు త్వరగా నమ్మకమైన హెడన్‌సా విరేచనముతో చికిత్సను పొందండి -శస్త్రచికిత్స అవసరముండదు!

సహించలేని బాధ ఉందా? తీవ్రంగా దురద వుందా? మంటతో నెత్తురు వడుతుందా? అమోఘమైన చికిత్స, ఎంత మాత్రము కాలయాపన చేయవద్దు! ఉపేక్షిస్తే తీవ్రమైన పరిస్థితులకు దారి తీసి—శస్త్రచికిత్స తప్పనిసరి ఔతుంది. సకాలంలో హెడెన్‌సాతో ఉపశమనాన్ని పొందండి. ఇది నమ్మకమైన ఔషధము మూలశంక విరేచనము. 108 దేశాలలో వైద్యులందరూ శిఫారసు చేస్తున్నారు. హెడెన్‌సా శీఘ్రంగా గుణాన్నిచ్చి బాధను దురదను శమింపజేస్తుంది—విరేచనము ఎంతమాత్రము కష్టమనిపించదు. హెడెన్‌సాలో ఉండే అమోఘమైన మందులు సామర్థ్యంగా గుదాన్ని కలిగించి రక్త శంకలను ముకుళింపజేసి ఆరోగ్యకరమైన టిస్యూ రంధ్రాల ప్రవృద్ధికి సహకరిస్తుంది. గమనించండి. మూలశంకలకు సకాలంలో హెడెన్‌సా చికిత్స చేసుకుంటే మున్ముందు శస్త్రచికిత్స అవసర ముండదు!

హెడెన్‌సాలో మత్తును కల్గించే మందులు ఏమియు లేవు.

హెడన్‌సా మూలశంకకు


Bensons-2144 R TEL

సంక్షిప్త టెండరు నోటీసు
కెండూ (తెండూ) ఆకుల అమ్మకానికి

ఒరిస్సాలోని 81 యూనిట్లలో 1973 సం. రంలో ఉత్పత్తి చెయ్యబడిన కెండూ (తెండూ) ఆకుల అమ్మకానికి సాదా కాగితంపై సీలువేసిన టెండర్లు ఆహ్వానించబడుతున్నవి. టెండర్లు 14—6—1973 మధ్యాహ్నం 12 గంటలవరకు స్వీకరించబడి అదేరోజున మధ్యాహ్నం 1 గంటకు టెండరుదారుల లేదా వారి అధికారం పొందిన ప్రతినిధుల సమక్షంలో తెరువబడును. టెండరుదారు కవరుపై "కెండూ ఆకులకు టెండరు" అని వ్రాసి—కవరులను మేనేజింగ్ డైరెక్టర్, ది ఒరిస్సా ఫారెస్టు కార్పొరేషన్ లిమిటెడ్, రాజాబగిచా, కటక్—9 కి పంపవలెను.

ఇతర వివరాలకు, షరతులకు నిబంధనలకు దయవుంచి దిగువసంతకం చేసినవారికి వ్రాయండి.

ఎస్. కె. మహంతి,
మేనేజింగ్ డైరెక్టర్,
ది ఒరిస్సా ఫారెస్ట్ కార్పొరేషన్,

OFC-73/51

మీ పాపాయికి నులి నొప్పి నివారించే సహజ సిద్ధమయిన మార్గం ఒకటే ఒకటుంది.
హమ్‌దర్ద్ గ్రైప్ వాటర్
ఎందుకంటే హమ్‌దర్ద్ గ్రైప్‌వాటర్‌లో ఇమిడి ఉన్న 5 సహజ సిద్ధ ఓషధులు కోమలమయిన మీ పాపాయి పొట్టలో మృదువుగా. నిస్సందేహంగా పనిచేస్తాయి. నులి. కడుపులో వాయువు. నొప్పి. విరేచనాలనుండి పూర్తిగా ఉపశమనం కలిగిస్తాయి.

నాకు ఎంతో ఇష్టం—పిల్ల బిగుసుతనం, చొక్కా వదులుతనం, లాగూ బిగువు ...మరి మజా నిచ్చే గోల్డ్ స్పాట్

ASP/PB/G-15 GOLD SPOT is the registered trademark of Parle Bottling Co. Pvt. Ltd.

సింగర్ వినూత్న సదవకాశం

ఒక మెరిట్ కుట్టు మిషన్ మీ ఇంటికి తీసుకెళ్లండి
కేవలం రూ. 15/- ఎడ్వాన్స్ మాత్రమే ఇచ్చి
మిగతాది సులభమైన వాయిదాల పద్ధతి మీద చెల్లించవచ్చు
నేడే మీ దగ్గరి సింగర్ షాపుకి గాని లేదా అధికారయుక్తమైన సింగర్ విక్రేతదారుని వద్దకు గాని దయ చేయండి.



సింగర్ వారి మెరిట్ కుట్టు మిషన్
*సింగర్ కంపెనీ వారి ట్రేడ్ మార్కు.

national S/108

సింగర్ షాపులు: 4/201సి మెయిన్‌రోడ్, రాజమండ్రి ☆ ఏలూరురోడ్డు, విజయవాడ ★ మెయిన్‌రోడ్, విశాఖపట్నం సింగర్ డీలర్లు: డి. సోమరావు అండ్ కో., 50, ఎం.జి. రోడ్, సికింద్రాబాద్ ★ స్వస్తిక్ కమ్మర్షియల్ కార్పొరేషన్, 3561/3, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్ ★ గులాంమహమ్మద్ ఫరూకి అండ్ సన్స్, సుల్తాన్‌బజార్, కోఠీ, హైదరాబాద్ ★ అబ్దుల్ రహమాన్ అండ్ సన్స్, ఎస్.వి.ఎస్. రోడ్, వరంగల్ ★ కిసాన్ ఇంజనీరింగ్ కో., ఏలూరు ★ కృష్ణా ఎలెక్ట్రిక్ స్టోర్సు స్టేషన్ రోడ్, నిజామాబాద్ ★ వాహిని జనరల్ ట్రేడర్స్, పోస్టుబాక్సు నం. 22, గుంతకల్ ★ రామానుజ ఎంటర్ ప్రైజెస్, పార్కురోడ్, విజయవాడ.

















ఒకే ఒక

'విటమినెట్స్' ఫోర్టె

ట్రేడ్ మార్కు 'రోష్'

ప్రతి రోజు వేసుకొంటే మీకు ముఖ్యముగా కావలసిన విటమిన్లు మరియు ఖనిజములను రోజూ సమకూరుస్తుంది.

మిగల్చండి! మిగల్చండి! మిగల్చండి!

50 పైసలు తగ్గింపు



ప్రతి 50 గ్రాముల రికరీ సీసా మీద

చిక్కగా, సంపన్నంగా, సంతృప్తినిచ్చే రుచిగల, మీ అభిమాన కాఫీ రికరీ ఇన్‌స్టంట్ సేవించి ఆనందించండి. ఆంధ్ర ప్రదేశ్‌లో నిల్వలున్నంత వరకే ఈ అవకాశం.

కొత్తది! అధికస్ట్రాంగ్ రికరీ ఇన్‌స్టంట్

ప్రత్యేక రుచిలో ప్రత్యేక కాఫీ

(BOES-71)-ACL.-TEL.

కెల్వినేటర్ కొంటే మీరు పెట్టే డబ్బుకు మించిన విలువ సమకూరినట్టే



మీకు మీరే రుజువుచేసుకోండి—ఇతర రకాలతో పోల్చి చూడండి. కెల్వినేటర్ ఎంత విశాలమైనదో పనిచేస్తున్నా ఎంత నిశ్శబ్దంగా వుంటుందో...నూటికి నూరు పాళ్ల సమర్థవంతమైనది.

రిఫ్రిజిరేటర్‌ను కొనే ముందు కెల్వినేటర్ ఎంత ఉపయోగకరమో తెలుసుకోండి. వివరాలకు నేడే వ్రాయండి.

286, 165, 135 మరియు 65 లీటర్ల పరిమాణములలో దొరుకుతుంది.

మేలిరకాన్ని మాత్రమే కోరేవారికి

కెల్వినేటర్ Kelvinator

స్పెన్సర్ & కంపెనీ లిమిటెడ్
153, మౌంట్ రోడ్, మద్రాసు-600002

ఆంధ్ర రాష్ట్రమందలి బ్రాంచీలు

స్పెన్సర్ & కం. లిమిటెడ్. 22.2.35 గ్రాండ్ ట్రంక్ రోడ్డు, గుంటూరు-3 @ స్పెన్సర్ & కం. లిమిటెడ్. రాజగోపాలాచారి స్ట్రీట్, విజయవాడ @ స్పెన్సర్ & కం. లిమిటెడ్. 69, సరోజినీ దేవి రోడ్డు, సికిందరాబాద్ @ స్పెన్సర్ & కం. లిమిటెడ్. బీచ్ రోడ్డు విశాఖపట్టణం

ఆంధ్ర రాష్ట్రమునందు కెల్వినేటర్ రెఫ్రిజిరేటర్లకు అధికారము పొందిన డీలర్లు

మోహన్ ఎంటర్‌ప్రైజెస్, ఏలూరు రోడ్డు, విజయవాడ @ శ్రీరామా కార్పొరేషన్, 19.14.18 సిరిపురం, రాజమండ్రి @ వరంగల్లు రేడియో హౌస్, 8/806/1 జె. పి. నారాయణ్ రోడ్డు, వరంగల్లు @ గుడ్‌ఇయర్ & కం, మెయిన్ రోడ్డు, గుంటూరు @ యూనిక్ ఏజెన్సీస్, 17.1.6 పద్మ బిల్డింగ్స్ మహారాణిపేట, విశాఖపట్నం @ చంద్రమోహన్ & కం, సిటిజన్స్ హౌస్, ట్రంక్ రోడ్డు, కడప @ శ్రీరామ కార్పొరేషన్, కర్నూలు @ తిరుమల ఎంటర్‌ప్రైజెస్, ట్రంక్ రోడ్డు, ఒంగోలు.

OBM-8449 TG

ఫ్రెంచ్ టెన్నిస్ :

ఎవర్ట్‌పై కోర్టు గెలుపు

పారిస్, జూన్ 4: ఇక్కడ జరుగుతున్న ఫ్రెంచి టెన్నిస్ చాంపియన్‌షిప్స్‌లో, మార్గరెట్ కోర్టు (ఆస్ట్రేలియా) అమెరికన్ వనిత క్రిస్ ఎవర్ట్‌ను 6-7, 7-6, 6-4 లో ఓడించి గ్రాండ్ స్లామ్ సాధనలో మరో మెట్టు పైకి వెళ్ళింది.

ప్రపంచ అగ్రశ్రేణులతో రాణిస్తున్న వీరి మధ్య పోటీ 2½ గంటల సేపు హోరాహోరీగా సాగిన తర్వాత చిన్న వయసు క్రీడాకారిణైన ఎవర్ట్ తలఒగ్గక తప్పలేదు.

పురుషుల సింగిల్స్ సెమీ ఫైనలులో ఎడ్రియా పెనాటో (ఇటలీ) టామ్ ఓకర్‌ను 6-3, 6-4, 3-6, 6-4 తో ఓడించుటలో చక్కటి వాలీయింగ్ ప్రతిభ చూపాడు. పిల్లిక్, బెంగ్ట్సన్ సిసిను 6-3 6-4, 3-6, 6-4 తో ఓడించి ఫైనల్‌తో ఆడే అర్హత సాధించాడు.

ప్రిపై ముల్జాది గెలుపు:

ఇండోనేషియా విజయం

జకార్తా, జూన్ 4: ఇక్కడ జరిగిన థామస్ కప్ ఛాలెంజ్ పోటీలో డెన్మార్కును 8-1 తో ఓడించి ఇండోనేషియా మరోసారి కప్పు గెల్చుకొంది. మున్నహర్తాన్ పై గెల్చిన స్వెన్ ప్రి పై ముల్జాది గెల్వటం విశేషం.

సింగిల్ పోటీలలో అంచనాల మేర ఇండోనేషియన్లు గెల్చినా మొత్తం పోటీపై అనుకొన్నదానికన్నా వారు సులభంగా గెల్చారు.

ఇండో జి.డి. ఆర్ క్లబ్ గెలుపు

కాకినాడ, జూన్ 4: ఇక్కడ జరిగిన తూర్పు గోదావరిజిల్లా ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఫైనలులో ఇండో జి.డి. ఆర్. ఫుట్‌బాల్‌క్లబ్ దేవతా రామమోహనరావు మెమోరియల్ క్లబ్ రాజమండ్రిని ఓడించింది.

రేడియో

బుధవారం జూన్ 6
శక 1895 జ్యేష్ఠ 16

హైదరాబాద్ ఎ. 405.4 మీ

ఉదయం: 6-00 వందేమాతరం, 6-04 మంగళధ్వని, కార్యక్రమవివరణ, 6-10 భక్తిరంజని, 6-45 వాద్యగోష్ఠి, 7-04 కార్యక్రమవివరణ, 7-15 చిట్టిబాబు:వీణ, 7-40 ప్రాంతీయ వార్తలు, 7-45 మనక్కాల్ వరదరాజన్, 8-20 కె.శాంత, 12-05 కె. శాంత, 12-40 కార్మికుల కార్యక్రమము, 1-10 చిత్రసీమ, 1-30 మహిళా సమాజం, సాయంత్రం: 5-30 విజయవాడవాణి, 5-55 సుఖసంసారం, 6-05 ప్రాంతీయవార్తలు, 6-25 ప్రసార విశేషాలు, 6-30 గ్రామసీమలు, 6-55 వైద్యసమాచారం, 7-00 అనగ, అనగ, కథానిక, 7-10 ఇల్లాలిముచ్చట్లు, 7-45 వార్తావాహిని, 7-45 వార్తావాహిని, 8-00 చిత్రసీమ, 8-15 చిత్రగించవలెను, 8-30 లలితసంగీతం, 8-45 మధుర స్మృతులు నాన్న రూపకం, 9-15 ఎస్.ఎస్. శ్రీనివాసన్ వేణువు, 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 5-55 వందేమాతరం, శుభోదయం, ప్రసారవిశేషాలు, 6-04 భక్తిరంజని, 6-55 ప్రభోదగేయాలు, 7-04 ప్రసారవిశేషాలు, 7-15 లయ విన్యాసం, 7-30 వార్తావాణి, 7-40 ప్రాంతీయ వార్తలు, 8-20 హైదరాబాద్‌వాణి, మధ్యాహ్నం: 11-45 చిత్ర తరంగిణి, 12-05 కె. వి. బ్రహ్మానందం, 12-40 కార్మికుల కార్యక్రమము, 1-10 పసిడి పంటలు, 1-20 చిత్ర తరంగిణి, 1-30 మహిళాసమాజం, 2-10 కల్పలత, సాయంత్రం: 5-30 కె.వి. బ్రహ్మానందం, 5-55 సుఖసంసారం, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 స్థానిక ప్రకటనలు, 6-20 చిత్రతరంగిణి, 6-30 జానపద గేయాలు, 6-45 కబుర్లు, 6-55 వైద్యసమాచారం, 7-00 రసమాధురి, 7-15 పంటసీమలు, 7-45 వార్తావాహిని 9-15 హైదరాబాద్‌వాణి, 10-30 ప్రసారసమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ.

ఉదయం 5-55 వందేమాతరం, మంగళధ్వని, 6-04 కురళమందం, 6-10 తంది ప్పొడల్‌గళ్, 6-35 సంగీతామృతం ఎస్. రమణి వేణువు, 7-00 తమిళ్ మనం, ఇశై పాడల్‌గళ్, 7-25 సంగీతమంజరి శూలమంగళం సిస్టర్స్, 7-45 మధురై టి. ఎన్. శేషగోపాలన్, 9-04 చిత్రగానం, మధ్యాహ్నం: 12-04 ఎస్. లలిత వీణ, 12-50 యు. ఆర్. జీవరత్నం, 1-30 అంబుజం కృష్ణమూర్తి, 2-30 అంబుజం కృష్ణమూర్తి, 3-04 ఎస్. లలిత వీణ, సాయంత్రం: 5-04 టి.డి. శంకర్‌అయ్యర్ వయొలిన్, 6-05 చిత్రగానం, 6-15 వాద్యగోష్ఠి, 7-00 చిత్రగానం, 8-30 టి. డి. శంకర్ అయ్యర్ వయొలిన్, 9-45 హిందూస్తానీ సంగీతం, 11-04 ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం 6-55 వందేమాతరం, మంగళధ్వని, 7-05 తె. వా., 7-45 రవీంద్ర సంగీత్. మధ్యాహ్నం: 12-30 తె. వా., 1-00 కార్యక్రమ వివరణ, సాయంత్రం: 4-03 కార్యక్రమ వివరణ, 6-30 బిరువు తక్కువ:బ్రతుకు సుఖం వాటిక, 7-04 కార్యక్రమ వివరణ, 7-05 తె. వా., 7-15 ఇళయభారతం, 8-15 ఇప్పికై ఇంజిక్కుడి పెర్సి కన్నుపిళ్లై: ఎ. పి. కందస్వామి: వాదిద్యరం, 11-00 ప్రసార సమాప్తి.

అర్చకులకు సహకార సంస్థలద్వారా ఋణ సదుపాయం

కృష్ణాజిల్లా ఆదిసేవా సంఘం విజ్ఞప్తి

మచిలీపట్నం, జూన్ 4: జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన సహకార సంస్థల ద్వారా అర్చకులకు ఋణసదుపాయాలు కలిగించాలని కోరుతూ కృష్ణాజిల్లా ఆదిసేవాసంఘం 2వ యొక్కడ సమావేశంపై తీర్మానించింది.

ఈ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఆర్. సుబ్బారావు సభకు అధ్యక్షత వహించారు.

సంఘం వాణీ అధ్యక్షుడు శ్రీ వి. లక్ష్మీ నారాయణ ప్రసంగిస్తూ "అర్చకుల పట్ల ప్రభుత్వం సవతితల్లి ప్రేమ ప్రదర్శిస్తున్నదని, దేవాదాయ, ధర్మాదాయ శాఖలో అర్చకుల దుస్థితికి బాధ్యత వహించవలసి ఉంటుందని అన్నారు.

దేవాదాయభూములపై అర్చకులకు ఋణ సదుపాయం కలిగించి ప్రభుత్వం వారివద్ద నుండి ప్రైవేటు పెన్ను, భూమిశిస్తు వసూలు చేస్తున్నది అని ఆయన విమర్శించారు.

ఈ సంఘం కార్యాలయాన్ని ప్రారంభించడానికి త్వరలో కలెక్టరును ఆహ్వానించాలని నిర్ణయించారు.

సుప్రీం పాప్యులారిటీ పోటీ

ఎంట్రీ ఫీ లేదు - మీరు బహుమతి గెలుచుకోవాలి

3	14	15	2
9	8	5	12
6	11	10	7
16	1	4	13

మొదటి బహుమతి: ఒక టెలివిజన్ సెట్టు లేదా 3000 రొఖం. రెండవబహుమతి: ఒక టేప్ రికార్డర్ లేదా రు. 450 రొఖం, మూడవ బహుమతి: తోషిబా డీలక్స్ మేడ్ యూఎస్ జపాన్ 3 బ్యాండ్లు ఆల్‌వరల్డ్ ట్రాన్సిస్టరు రు. 275—ఖరీదుచేసేదీ సగంధరకు, నాలుగవ బహుమతి రు. 250 వెలగల టోషిబా డీలక్స్ మేడ్ యూఎస్ జపాన్ 3బ్యాండ్ ఆల్వరల్డ్ ట్రాన్సిస్టర్ మూడింట రెండువంతుల (2/3) ధరకు.

'6 నుంచి 3' వరకుగల అంకెలు ఖాళీచతురంలో ఒక అంకె ఒకేసారి వాడుతూ నిలువు, అడ్డం, మూలాల ఎటుకూడినా 94 వచ్చునట్లు వేయాలి.

ఆఖరుపోస్టింగ్ తేదీ 20—6—73. ఫలితం: 23—6—73.

(1) మొదటి బహుమతి అఫీషియల్ సొల్యూషన్‌తో సమంగా వున్న ఎంట్రీ కివ్వబడును. (2) రెండవ బహుమతి పై అడ్డు మూడుకుపరసలు సమంగావున్న ఎంట్రీల కివ్వబడును. (3) మూడవ కన్సొలేషన్ బహుమతులు రిజల్టు ఏవరుసతోనైనా ఏ అంకెతోనైనా ఎక్కడైనా సమంగావున్న ఎంట్రీ కివ్వబడును. (4) నాలుగవ బహుమతి ప్రమోటర్‌కు తృప్తి కలిగించే ఎంట్రీల కివ్వబడును. (5) రిజల్టు ప్రకటించగానే తాముగెలుచుకొన్న బహుమతికి పోస్టేజి ప్యాకింగ్ లైసెన్సు ఫీ వగైరా చెల్లింపవలసినదిగా తెలియజేయబడును. (6) రిజల్టుకోసం 40 పైసల స్టాంపు పంపండి. (7) ఒక కుటుంబం ఒక్క ఎంట్రీ మాత్రమే పంపగలదు. (8) ప్రమోటర్లదే తుది చట్టబద్ధమైన నిర్ణయం. అదే ఈ పోటీకి ముఖ్యమైన షరతు.

DIRECTOR — CONTEST DEPARTMENT.
SWASTIKA INDIA (AP-94), P.O. Box No. 1564, DELHI-6.



మొదట సెంచురీ మార్క్ కోసం చూడండి

సెంచురీ

గొడుగు గుడ్డ, మంచి గొడుగులను తయారు చేస్తుంది.

* అతి శ్రేష్ఠమైన అల్లిక
* సొగసైన నిబ్బు పనితనము
* ఎనిలిన్ బ్లాక్, వెలిసిపోని రంగు
* నీరు చొరని దని గ్యారంటీ
* ఎండకి మరియు వానకి సరైన రక్షణ నిస్తుంది

ది సెంచురీ స్పిన్నింగ్ అండ్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్ బొంబాయి-400 025

Printed and Published by MADA BHUSHI KRISHNASWAMI on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE
ఉదయం
THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★
Regd. No. H-6

ఆంధ్రప్రభ చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజంట్లుగల ప్రదేశాలలో

	ఏజంట్లద్వారా రు. పై.	పోస్టుద్వారా రు. పై.
ఒక్క నెలకు	4—88	—
3 నెలలకు	14—50	16—80
6 నెలలకు	29—00	33—60
సంవత్సరానికి	58—00	67—20

ఈ రేటు చందా అడ్వాన్సుగా చెల్లించినవారికిమాత్రమే వర్తించును.

ఆంధ్రప్రభ
ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు 804978
సంపుటి : 38 సంచిక : 147 విజయవాడ 6-6-1973 బుధవారం 8 పేజీలు 16 పైసలు

కొత్తరకం లేసర్ సాధనం

న్యూఢిల్లీ జూన్ 5: సోవియెట్ శాస్త్రజ్ఞులు కొత్త రకం లేసర్ సాధనాన్ని ఆవిష్కరించారు. ఏ రంగు కిరణాలనయినా యీ సాధనం ఉత్పత్తి చేస్తుంది. అన్నిటికంటే విచిత్రం ఏమంటే ఒకేసారి ఒకే రంగు కిరణాలనే కాక, ఏకకాలంలో అనేక రంగుల కిరణాలను ఈ సాధనం ఉత్పత్తి చేయగలదు. విజ్ఞానశాస్త్ర పరిశోధనలకు యీ లేసర్ సాధనం చాలా ప్రయోజనకరమని సోవియెట్ శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

త్వరలో ప్రజాప్రభుత్వ పునరుద్ధరణకు అధిష్ఠానవర్గం విముఖత

రాష్ట్రపతిపాలన పొడిగించే సూచన: శ్రీ శరీన్‌తో ప్రధాని దీర్ఘ సమాలోచనలు

పార్టీ నాయకత్వానికి ప్రారంభమైన పోటీపట్ల కేంద్రం ఆందోళన

[ఆంధ్రప్రభ ప్రతినిధి] న్యూఢిల్లీ, జూన్ 5: ఆంధ్రప్రదేశ్‌లోని తాజా పరిస్థితిపై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి రాష్ట్ర గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్‌తో సుదీర్ఘ సమాలోచనలు జరిపారు. రాష్ట్రంలో పరిస్థితి గణనీయంగా మెరుగుపడినట్లు శ్రీ శరీన్ నివేదించినప్పటికీ, రాష్ట్రపతి పాలనను మరి ఆరు నెలలు పొడిగించాలని కేంద్రం అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది.

రాష్ట్రపతి పాలనలో గడువు జులై 17వ తేదీతో ముగియనున్నది. రాష్ట్రపతి పాలనకు ఆంధ్రప్రదేశ్‌లో మరికొంతకాలం పొడిగించాలని కేంద్రప్రభుత్వం యోచిస్తున్న దృష్ట్యే నిన్న ప్రధానికి శరీన్‌కు మధ్య జరిగిన చర్చలకు విశేష ప్రాముఖ్యమున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ పరిస్థితి విషయమై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి గత వారంలో కేంద్ర మంత్రివర్గంలోని సీనియర్ సహచరులతోను, తర్వాత మాజీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డితోను సమగ్రంగా చర్చించడం జరిగింది.

ఏదిఏమైనప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలనను మరి ఆరు నెలలు పొడిగించడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖంగా వున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

రాష్ట్రపతి పాలనను పొడిగించాలని యోచించడానికి ముఖ్యమైన కారణాలలో ఒకటి — ముల్కీ రూల్సు సమస్య ఇంకా పరిష్కారం కాకుండా ఉండటమేనని పరిశీలకులు భావిస్తున్నారు.

అంతే కాకుండా మరొక కారణం కూడా వున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలనను నెలకొల్పడానికి ఎట్టి ప్రయత్నం జరిగినా దానివల్ల కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలో వర్గ కలహాలు పునః ప్రారంభం కాగలవన్న భయం సందేహాలు ఏర్పడడం.

లెజిస్లేచర్ పార్టీ నాయకునిగా శ్రీ పి. వి. నరసింహారావు స్థానే కొత్తవారిని ఎన్నిక చేయించడం కోసం వివిధ వర్గాల నాయకులు ఇప్పటికే ఎత్తుకు పై ఎత్తులు వేయడం ప్రారంభించారు.

శ్రీ పి. వి. నరసింహారావు తెలంగాణాకు చెందిన వ్యక్తి. గత జనవరిలో ప్రత్యేకరాష్ట్ర ఆందోళన తీవ్రంగా వున్నప్పుడు ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో శ్రీ నరసింహారావు అనుకూలపాలై వున్నపుడు ఆయనను రాజీనామా చేయవలసిందిగా కేంద్ర నాయకత్వం కోరడం జరిగింది.

లెజిస్లేచర్ పార్టీ నాయకత్వానికి ఈ దశలో ఎవరిని ఎన్నుకోవలసి ఉంటుందో అనే విషయంలో కాంగ్రెసు అధిష్టానవర్గం ఇదమిద్ధంగా ఒక అభిప్రాయానికి రాలేదు. అయితే నాయకత్వ బాధ్యతను స్వీకరించగల వ్యక్తి ఉభయప్రాంతాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండాలని కేంద్రం భావిస్తున్నది.

ఈలోగా రాష్ట్రంలో కలతలకు మూలకారణమైన ప్రాంతీయ అసమానతలు, ఎంతవరకు వున్నవో తెలుసుకోవడానికి కేంద్ర ప్రభుత్వనిపుణుల చేత అనేక పరిశీలనలను జరిపించడం ప్రారంభించింది. ఈ పరిశీలన ఫలితాలు ముల్కీ రూల్సు సంక్షోభానికి పరిష్కారం కనుగొనడానికి ఉపకరించవచ్చు.

ఏది ఏమైనప్పటికీ మొత్తం ఆంధ్ర సమస్య ఇప్పటికీ అనిశ్చితంగానే వున్నది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి యుగోస్లావియా కెనడా పర్యటనల నుండి తిరిగి వచ్చిన వెంటనే ఆంధ్ర సమస్యపై చర్చలను ప్రారంభించవచ్చునని తెలుస్తున్నది.

ఛత్తే - ఛత్తే

ఈ పెరుగుదల కేవలం ఋతు సంబంధమైనదే. వర్షాకాలం వల్ల అప్పుడు, ఆ తరువాత శీతాకాలం వల్ల, ఇప్పుడు వేసవివల్ల ఈ పెరుగుదల కన్పిస్తున్నది.

విజయవాడలో మంగళవారం ఉష్ణోగ్రత 102 2



భారత, ఆస్ట్రేలియా ప్రధానులు శ్రీమతి ఇందిరాగాంధి, విట్లమ్ తమ సలహాదారులతో సోమవారంనాడు ఢిల్లీలో సంభాషణలు సాగించినప్పటి చిత్రం

'ఉభయ ప్రాంతాల ప్రగతికి రాష్ట్ర విభజన అనివార్యం'

త్వరలో ఆంధ్ర తెలంగాణా ప్రజాప్రతినిధుల సంయుక్తసమావేశం హైదరాబాద్‌సభ తీర్మానం

హైదరాబాద్, జూన్ 5: ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతున్న ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సంఘం, ప్రత్యేక తెలంగాణాకై కృషి చేస్తున్న కాంగ్రెస్ పోరాట సమన్వయ సంఘాల తొలి సంయుక్త సమావేశం నేడిక్కడ జరిగింది.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో ప్రత్యేకవాదులైన శాసనసభ్యుల, పార్లమెంటు సభ్యుల, జిల్లాపరిషత్ అధ్యక్షుల సంయుక్త సమావేశాన్ని సాధ్యమైనంత త్వరలో ఏర్పాటు చేయడానికి, ఈ రెండు సమన్వయ సంఘాల కన్వీనర్లకూ అధికారం ఇస్తూ ఈ సమావేశం తీర్మానించింది.

ఉభయ ప్రాంతాలలోనూ శాంతి ప్రగతి ఏర్పడడానికి రాష్ట్ర విభజన అనివార్యంగా కనిపిస్తున్నదని కూడా ఈ సమావేశం పునరుద్ఘాటించింది.

ఈ మేరకు సంయుక్త సమావేశం ఆమోదించిన తీర్మానాన్ని ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సంఘం కన్వీనర్ శ్రీ పి. బసిరెడ్డి నేడు ఇక్కడ విడుదల చేశారు.

రాష్ట్రం విభజించాలన్న గట్టి కోర్కెను, శాసనసభ్యులు, జిల్లా పరిషత్ అధ్యక్షులు, జిల్లా పరిషత్ సభ్యులు, పంచాయతీ సమితి సభ్యులతో సహా అత్యధిక మెజారిటీ ప్రజాప్రతినిధులు ఎదుటేదే వ్యక్తం చేయడం జరిగిందని తీర్మానం పేర్కొన్నది.

నేటి సాయంత్రం ఇక్కడ జరిగిన సంయుక్త సమావేశానికి శ్రీ పి. బసిరెడ్డి అధ్యక్షత వహించారు. రెండు సంఘాలలోని 16 మంది సభ్యులకు గాను 11 మంది సభ్యులే సమావేశానికి హాజరైనారు.

ఏ ప్రాంతంలోను రెండవ ప్రాంతం ప్రజల ప్రయోజనాలను పూర్తిగా పరిరక్షించడం జరుగుతుందని తీర్మానం తెలియజేసింది. రాష్ట్ర విభజనవల్ల ఉభయ ప్రాంతాల తెలుగు ప్రజల మధ్య తరతరాలుగా పెనవేసుకుని ఉన్న సహజమైన సంబంధ బాంధవ్యాలు ఏ విధంగానూ బలహీనం కాబోవని కూడా తీర్మానం తెలియజేసింది.

ప్రస్తుత అనిశ్చిత స్థితి ఫలితంగా, రాష్ట్రంలో తీవ్ర అవాంఛనీయ, కరువుకాటక పరిస్థితులు ఏర్పడి ఉన్న సమయంలో ప్రజాప్రతినిధులు ప్రజలకు సేవచేసే అవకాశం లేకుండా పోవడం నిరాకరణమని కూడా తీర్మానం పేర్కొన్నది.

"1969—70 లో తెలంగాణాలో తలెత్తిన ఆందోళన ఏమి, 1972—73లో ఆంధ్రలో చెలరేగిన అలజడి ఏమి వేరే రెండు రాష్ట్రాలు కావాలన్న అత్యధిక సంఖ్యాక ప్రజల అభిమతానికి ప్రబలనిదర్శనాలుగా ఉన్నది. ఉభయ ప్రాంతాల శాంతి, అభ్యున్నతికి రాష్ట్ర విభజన

మిగతా 3 వ పేజీలో

ఢిల్లీకి శ్రీ రాజమల్లు పయనం

హైదరాబాద్, జూన్ 5: రాష్ట్రంలో రాజకీయ పరిస్థితిని గురించి కేంద్ర నాయకులతో చర్చించే నిమిత్తం తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రాజమల్లు నేడిక్కడ నుంచి విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

ప్రస్తుత సంక్షోభంపై ప్రధాని ఇందిరాగాంధితోను, కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్ శర్మతోను, హోంమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌తోనూ శ్రీ రాజమల్లు చర్చలు జరుపగలరని తెలుస్తున్నది.

రాష్ట్ర సమైక్యతకు అవరోధంగా వున్న అంశాలన్నింటినీ తొలగించాలని శ్రీ రాజమల్లుతోపాటు మరి ఏడుగురు తెలంగాణా మాజీ మంత్రులు ప్రకటన చేసిన విషయం పాఠకులకు విదితమే. ఇందుకు ప్రాంతీయసంఘాన్ని రద్దుచేసి, దానిస్థానంలో చట్టబద్ధమైన అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయడానికి, ముల్కీ నిబంధనలను రద్దు చేయడానికి వారు తమ సుముఖతను వ్యక్తం చేశారు.

తమ ప్రతిపాదనపట్ల అధికసంఖ్యాకులు సుముఖత వ్యక్తం చేసినట్లు శ్రీ రాజమల్లు కేంద్ర నాయకులకు వివరించవచ్చు. ఈ ప్రతిపాదనకు అనుకూలంగా, సమస్య పరిష్కారానికి చొరవతీసుకోవాలని కూడా కేంద్ర నాయకులను ఆయన కోరవచ్చు.

దేవస్థానంలో చోరీ

కనిగిరి, జూన్ 5: ప్రకాశంజిల్లా, కనిగిరి పట్టణంలోని షిర్డీ సాయిబాబా దేవాలయంలో మే 12వ తేదీన దొంగతనం జరిగింది. సుమారు వెయ్యి రూపాయలు విలువగల దేవాలయ సామగ్రి అపహరింపబడింది. దేవస్థానం అధ్యక్షుడు శ్రీ మాకినేని కొండయ్య కనిగిరి పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదుచేశారు.

వాణిజ్య సహకారం విస్తరణకై ఇండియా, ఆస్ట్రేలియాల సమష్టి కృషి

సంయుక్తబృందం ఏర్పాటు ప్రతిపాదనపై శ్రీ విట్లాం హర్షం: త్వరలోనే రెండు దేశాల నిపుణుల సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 5: ఇండియా — ఆస్ట్రేలియాల వాణిజ్యం, ఆర్థిక సహకారం విస్తరణకు తోడ్పడే నిమిత్తం ఒక సంయుక్త బృందాన్ని ఏర్పాటుచేసే అవకాశాలు కానవస్తున్నవి. ప్లానింగ్ మంత్రి శ్రీ డి. పి. ధార్ నేడు ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి శ్రీ విట్లామ్‌ను కలుసుకుని ఈ విషయమై చర్చలు జరిపారు.

ప్రాంతీయాభివృద్ధిలో ఇతోధిక సహకారానికి, రెండు దేశాల ప్రధానులు వెలిబుచ్చిన లక్ష్యాల సాధనకు సంయుక్త బృందం ఏర్పాటు మిక్కిలి దోహదం చేయగలదని శ్రీ ధార్ చెప్పినట్లు తెలుస్తున్నది.

శ్రీ ధార్ చేసిన ప్రతిపాదనల పట్ల ఆస్ట్రేలియా ప్రధానమంత్రి శ్రీ విట్లామ్ హర్షం వెలిబుచ్చారని, తమ ప్రభుత్వం ఈ ప్రతిపాదనను అంగీకరించగలదని చెప్పారని తెలుస్తున్నది.

సంయుక్త బృందం ఏర్పాటు ప్రతిపాదన విషయమై రెండు దేశాలకు చెందిన నిపుణులు తిరిగి చర్చించడం అవసరమని ఆస్ట్రేలియా ప్రధానమంత్రి శ్రీ విట్లాం, శ్రీ డి. పి. ధార్‌లు అంగీకరించారు.

శ్రీ విట్లామ్‌తో శ్రీ ధార్ జరిపిన చర్చలు ముఖ్యంగా ఆర్థిక వ్యవహారాలపై కేంద్రీకృతమైనట్లు తెలుస్తున్నది.

ఐదవ ప్రణాళిక లక్ష్యాలను శ్రీ ధార్ వివరించి, ప్రణాళిక లక్ష్యాల పరిపూర్తికి ఆస్ట్రేలియా అందజేసే ఎట్టి సహాయాన్నయినా స్వీకరించడానికి ఇండియా సంసిద్ధంగా వున్నదని వివరించారు.

భూగర్భ జలాల సర్వే, కొన్ని గనుల అభివృద్ధి, మెట్ట ప్రాంతాల పరిశోధన మున్నగు వాటికి ఆస్ట్రేలియా సహాయం అందజేసే యుక్తంగా వుండగలదని శ్రీ డి. పి. ధార్ సూచించారు.

ఆస్ట్రేలియాలో లభ్యమయ్యే సహజ వాయువు వంటి చవకగా లభించే ముడిసామగ్రి ప్రాతిపదికగా సమష్టి ప్రాజెక్టును నెలకొల్పడం ద్వారా, ఇండియాలో ఎరువుల కొరతను అధిగమించడానికి ఆస్ట్రేలియా తోడ్పడవచ్చునని కూడా శ్రీ ధార్ సూచించారు.

ఆర్థిక రంగంలో వివిధ విభాగాలపై ప్రభుత్వానికి ఎక్కువగా ఆజ్మాయిషీ వుండేవిధంగా తమ ప్రభుత్వం సైకొంటున్న చర్యల గురించి [illegible]

గొర్రెల పెంపకం, పశువుల పెంపకం, సాంకేతిక సహాయ కార్యక్రమాలకు సంబంధించి ఇండియా — ఆస్ట్రేలియాల మధ్య ప్రస్తుతం అమలులో వున్న సహకారం గురించి కూడా వారు సమీక్షించారు.

శ్రీ విట్లామ్‌తో స్వర్ణసింగ్ చర్చలు

విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నేటి ఉదయం ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ విట్లామ్‌ను కలుసుకొని ఆయనతో గంటసేపు సమాలోచనలు జరిపారు. విదేశాంగ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్, విదేశాంగశాఖలో అడిషనల్ సెక్రటరీ శ్రీ ఎస్. ఏ. రహ్మాన్‌లు కూడా ఈ చర్చలలో పాల్గొన్నారు.

అంతకు ముందుగా ఆస్ట్రేలియా ప్రధానమంత్రి శ్రీ విట్లామ్ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకొని, 20 నిమిషాలసేపు చర్చలు జరిపారు.

వర్ధమానదేశాల ఆర్థిక అభ్యున్నతికి తోడ్పాటు

సంపన్న దేశాలకు ప్రధాని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 5: వర్ధమాన దేశాలకు ఆర్థిక స్వయం సమృద్ధి సాధన కృషిలో తోడ్పడే నిమిత్తం, వర్ధమాన దేశాలనుంచి వచ్చే ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలను "విస్తృతం" గావించ వలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సంపన్న దేశాలకు విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం మన దేశంలో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి శ్రీ విట్లామ్ గౌరవార్థం నిన్న రాత్రి ఏర్పాటుచేసిన విందులో ప్రధాని ప్రసంగిస్తూ పైవిధంగా కోరారు.

శ్రీ విట్లామ్ తమకు లభించిన అఖండ స్వాగతానికి సమాధానమిస్తూ ఇండియా, ఆస్ట్రేలియాల దృక్పథం దాదాపు అనేక విషయాలలో ఒకటిగానే వున్నట్లు చెప్పారు. రెండు దేశాల మధ్య స్నేహసంబంధాలు మరింతగా అభివృద్ధి గావించవలసిన ఆవశ్యకత గురించి శ్రీ విట్లామ్ ఉద్ఘాటించారు.

అన్నివిధాలా ఉన్నతమైన జాతి కనుకనే ఆస్ట్రేలియాతో సన్నిహిత సంబంధాల కోసం ఇండియా ఆశిస్తున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

శ్రీ విట్లామ్ మాట్లాడుతూ, తాను ఆస్ట్రేలియా ప్రధాన మంత్రిగా పదవీ బాధ్యతలను స్వీకరించిన వెంటనే, ఇండియా అనుసరిస్తున్న విధానాలనే అనుసరించడానికి దాదాపు ప్రయత్నించినట్లు చెప్పారు.

"అయితే ఇది ఆస్ట్రేలియా కేవలం ఇండియాను అనుసరించడానికి సంబంధించిన సమస్య కాదు. ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న విస్తృత సమస్యలపై మన దృక్పథాల సాన్నిహిత్యాన్ని ఇది సూచిస్తున్నది" అని ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఉద్ఘాటించారు.

భారత ఉపఖండంలో సంభవించిన పరిణామాలపట్ల ఆస్ట్రేలియా ప్రజలు అనుసరించిన వైఖరిని ఇండియా మిక్కిలి ప్రశంసించినట్లు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వివరించారు.

బాంగ్లాదేశ్ యుద్ధానికి పూర్వం, ఇండియాలో తలదాచుకొన్న లక్షలాదిమంది శరణార్థులకు ఆస్ట్రేలియా ఉదారంగా సహాయం అందజేయడం పట్ల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తమ కృతజ్ఞత తెలియజేశారు.

యుద్ధఖైదీల సమస్యపై హేగ్ కోర్టు విచారణ ప్రారంభం

ఇండియాచే అంతర్జాతీయ న్యాయస్థానం బహిష్కరణ

దిహేగ్, జూన్ 5: యుద్ధ ఖైదీల వ్యవహారంపై పాకిస్తాన్ ఫిర్యాదును పురస్కరించుకొని అంతర్జాతీయ న్యాయస్థానం విచారణను ప్రారంభించింది. భారత కాలం ప్రకారం నిన్న రాత్రి 7—30 గంటలకు విచారణ ప్రారంభమయినప్పటికీ భారతదేశం తరఫున ఎవరూ హాజరుకాలేదు.

యుద్ధ ఖైదీల వ్యవహారంపై అంతర్జాతీయ న్యాయస్థానానికి విచారించే అధికారం లేదని భారత ప్రభుత్వం ఇంతకు ముందే స్పష్టం చేసింది.

భారతదేశంలోకి 92 వేలమంది పాక్ యుద్ధ ఖైదీలు నిర్బంధంలో ఉన్నారని, యుద్ధ నేరాలపై విచారణ నిమిత్తం వీరిలో 195 మందిని బాంగ్లాదేశ్‌కు తరలించ నున్నారని పాకిస్తాన్ అంతర్జాతీయ న్యాయస్థానానికి ఫిర్యాదు చేసింది.

అంతరాతీయ న్యాయస్థానం 41వ నిబంధన క్రింద పాకిస్తాన్ ఫిర్యాదు చేసింది. తమ యుద్ధ ఖైదీలకు రక్షణ కల్పిస్తూ వెంటనే తాత్కాలిక ఉత్తర్వులను జారీచేయాలని కూడా పాకిస్తాన్ కోరింది. 41వ నిబంధన క్రింద అంతర్జాతీయ న్యాయస్థానం అవసరమని భావించిన పక్షంలో తాత్కాలిక ఉత్తర్వులను జారీచేయవచ్చు.

పాకిస్తాన్ అటార్నీ జనరల్ యాహ్యా బఖ్తార్ తన దేశం తరఫున ఫిర్యాదును వినిపిస్తూ, యుద్ధఖైదీల నిర్బంధం సమయంలో ప్రస్తుతం బాంగ్లాదేశ్ అని వ్యవహరించ బడుతున్న ప్రాంతం పాకిస్తాన్‌లో అంతర్భాగమని, అందుచేత జెనీవా ఒప్పందం 6వ నిబంధన అనుసరించి, యుద్ధఖైదీలనేరాలను విచారించే హక్కు పాకిస్తాన్‌కు మాత్రమే కలదని స్పష్టం చేశారు. నేరాలు చేసినట్లు ఆరోపించబడిన వారందరు పాకిస్తాన్ పౌరులు కావడంవల్ల వీరిపై విచారణ జరిపే అధికారం పాకిస్తాన్‌కు మాత్రమే కలదని స్పష్టం చేశారు.

యుద్ధ నేరాలకు కారకు లయినవారిని జెనీవా ఒప్పందం క్రింద విచారించే అధికారం ఏదేశానికి కలదన్నది ప్రధానాంశమని యాహ్యా బఖ్తార్ అన్నారు.

భారత, పాకిస్తాన్ దేశాలు రెండు జెనీవా ఒప్పందంపై సంతకాలు చేసినవని ఆయన అన్నారు. న్యాయస్థానం విచారణకు హాజరు కాకుండా భారతదేశం నిర్ణయించడం ప్రస్తావించి, అంతర్జాతీయ న్యాయస్థానాన్ని అవమానించడమేనని వాస్తవానికి అంతర్జాతీయ న్యాయస్థానం నిర్ణయించవలసిన దానిని ముందుగానే ఇండియా నిర్ణయించినట్లు అవుతుందని బఖ్తార్ వాదించారు.

పాకిస్తాన్ యుద్ధ ఖైదీలు అమానుష పరిస్థితులలో ఉన్నారని, ఇంతవరకు 40 మంది సైనికులు వధించారని, 80 మందికి గాయాలు తగిలినవని రహస్య శిబిరాలలో వీరిని నిర్బంధించి, మానసిక ప్రక్షాళనకు ప్రయత్నిస్తున్నారని బఖ్తార్ ఆరోపించారు.

విజయవాడ ఆర్. టి. సి. బస్సు స్టాండ్ వద్ద కార్మికుల కొట్లాట

8 మందికి గాయాలు : బస్సుల రాకపోకలకు అంతరాయం

విజయవాడ, జూన్ 5: ప్రైవేటుటాక్సీ డ్రైవర్లు, ఆర్. టి. సి. కార్మికులకు మధ్య నేటి ఉదయం కొట్లాట జరగడంతో ఆర్. టి. సి. డిపో నుండి బస్సులరాకపోకలకు రెండు గంటల సేపు అంతరాయం కలిగింది.

ఆర్. టి. సి. బస్సు స్టాండు వద్ద యీ కొట్లాట జరిగింది.

ప్రైవేటు టాక్సీ డ్రైవర్లు దౌర్జన్యంగా జరిపిన ఈ కొట్లాటలకు: నిరసనగా ఆర్. టి. సి. కార్మికులు రెండు గంటల సేపు 'టూల్స్ డవున్' సమ్మె చేశారు.

ఉభయ వర్గాలకు చెందిన యెనిమిది మందికి స్వల్ప గాయాలు తగలగా వీరిని ఆసుపత్రిలో చేర్చారు.

ఈ సంఘటనల అనంతరం హెడ్ కానిస్టేబుల్ రూమ్ వద్ద గల ఒక గది నుండి పోలీసులు 5 బరిసెలను, 20 కర్రలను, ఒక గొడ్డలిని స్వాధీనం చేసుకున్నారు.

ఆర్. టి. సి. బస్సు డ్రైవర్ ఒకరు 'బస్ స్టాండు లోనికి వచ్చి, ప్రయాణీకుల కొరకై లోపల' కానా సింగ్ చేయవద్దని ప్రైవేట్

మిగతా 3 వ పేజీలో

ఉక్కు, గనులశాఖ ప్రస్తుతానికి ప్రధానిచే నిర్వహణ

న్యూఢిల్లీ, జూన్ 5: కేంద్ర ఉక్కు, గనుల మంత్రిత్వ శాఖను ప్రస్తుతానికి తన అధీనంలోనే ఉంచుకోవాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది.

ఈ శాఖను వెంటనే పారిశ్రామికాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యానికి గాని లేదా భారీపరిశ్రమల మంత్రి శ్రీ టి. ఏ. పాయ్‌కి గాని అప్పగించవచ్చునన్న ఊహాగానాలు ఇప్పుడు ప్రధానమంత్రి నిర్ణయంతో, నిరాధారాలని తేలినవి.

కేంద్ర మంత్రివర్గంలో మార్పులుచేసే సంభవమున్న ఊహాగానాలు కూడా ఈ నిర్ణయంతో సమసిపోగలవని భావించవచ్చు.

శ్రీమతి ఇందిరాగాంధి తన విదేశ పర్యటనను ముగించుకుని వచ్చిన తరవాత కేంద్ర ఉక్కు, గనుల శాఖ శాశ్వతం ఏ వ్యక్తికి అప్పగించాలో ఆలోచించవచ్చు. అంతవరకూ ఈ శాఖను ఆమె నిర్వహిస్తారు.

జూన్ 14న శ్రీమతి ఇందిరాగాంధి యుగోస్లావియా, కెనడాలలో పర్యటించడానికి వెళ్తున్నారు. ఆమె జూన్ 26 నాటికి ఢిల్లీకి తిరిగి రావచ్చు.

శ్రీ మోహన్‌కుమారమంగళం విమాన ప్రమాదంలో మరణించినది మొదలు ఈ శాఖ వ్యవహారాలను డిప్యూటీ మంత్రులు శ్రీ సుబోధ్‌హన్స్‌డా, శ్రీ సుఖదేవ్ ప్రసాద్ చూస్తున్నారు.

శ్రీ గోల్వాల్కర్ మృతి

నాగపూర్, జూన్ 5: ఆర్. ఎస్. ఎస్. నాయకుడు శ్రీ ఎం. ఎస్. గోల్వాల్కర్ (గురూజీ) నేటి రాత్రి 9 గంటల 5 నిమిషాలకు ఇక్కడ పరమపదించారు.

ఆయన వయస్సు 67 సంవత్సరాలు.

8న శ్రీ శరీన్ తిరుపతి పయనం

హైదరాబాద్, జూన్ 5: ఆంధ్రప్రదేశ్ గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్ జూన్ 8న విమానంలో తిరుపతికి వెడతారు. జూన్ 10న ఆయన ఇక్కడికి తిరిగివస్తారు.

నక్రేకల్ వద్ద 60 బస్తాల బియ్యం స్వాధీనం

నక్రేకల్, జూన్ 5: నక్రేకల్ పోలీస్ సబ్—ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. బాలనరసింహారెడ్డి తన సిబ్బందితో దాడిచేసి, లారీలో గడ్డిమోపుల క్రింద పెట్టి అక్రమ రవాణా చేస్తున్న 60 బస్తాల బియ్యాన్ని, జొవర్‌ను మొన్న స్వాధీనం చేసుకొన్నారు.

ఈ బస్తాలన్నింటిని నక్రేకల్ తాసిల్దార్‌కు అప్పగించారు.

బియ్యాన్ని, జొవర్‌ను రెండు లారీలతో ఖమ్మం నుండి హైదరాబాద్ జిల్లాకు అక్రమ రవాణా చేస్తున్నారు.



శ్రీప్రమాదీచ నామ సం॥ర
జ్యేష్ఠ శు॥ షష్ఠి
1973 జూన్ 6 బుధవారం
షష్ఠి రా. 8-40
ఆశ్లేష ప 1-36
వర్జ్యం: రా. 1-16 మొ 2-49 వరకు

నిరుపేదగ జీవించ వలసివస్తే

ప్రకృతినుండి సంపూర్ణసామగ్రి పొందలేని 'ఆదర్శ' సాధకుడు నిరుపేదగా జీవించుటకు నిరాశపడుచున్నచో అట్టి నిరుపేద గ్రామీణ జీవించగలడు. ఏ బాధ అతని ఏమాత్రమూ బాధించలేదు. అతని ధనముపైబడిన దివ్యచైతన్య శేలనమునకు దాని వ్యక్తీకరణమునకు అట్టి అంతరాయమును కలుగజేయు.

—శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ

1973 జూన్ 6, బుధవారం

ఆహార ధాన్యం టోకు వ్యాపారం సర్వ్రహణ

ప్రయివేటు రంగంలో పరిస్థితులు విషమించితే ప్రభుత్వం జోక్యం కల్పించుకుని సక్రమంగా సాగని పరిశ్రమలను, న్యాయంగా నడవని వ్యాపారాన్ని జాతీయం చేయడం జరుగుతూ వుంది. జాతీయం చేయడంతో పరిస్థితులు చక్కబడకపోయినా క్రమంగా ప్రభుత్వ యాజమాన్యం క్రింద పారిశ్రామిక, వాణిజ్య సంస్థలు ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్పు చెందగలవన్న ఆశ ఒకటి ఏర్పడింది. ప్రభుత్వ పరంగా వుంటున్న పరిశ్రమలు ఎక్కువభాగం నష్టంతోనే నడుస్తున్నవి. నిర్వహణలో కూడా ఎన్నో లోపాలుంటున్నవి. పబ్లిక్ రంగంలోని పరిశ్రమలను నిర్వహిస్తున్నవారి విధులు, బాధ్యతలు గురించి ప్రధానమంత్రి అనేక పర్యాయములు హెచ్చరికలు చేసినా నిర్వహణ తీరులో పెద్ద మార్పేమీ రాలేదు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పాతిక సంవత్సరాలకు కూడా ప్రభుత్వ వ్యవహారాలే సక్రమంగా సాగనప్పుడు, ప్రభుత్వ యంత్రాంగాన్ని విస్తరించే అనుభవంలేని వ్యాపారాల నిర్వహణకు పూనుకుంటే ప్రభుత్వంలోని అవినీతి, లంచగొండితనం, అసమర్థత ఇతర రంగాలకుకూడా వ్యాపించడం మించి ప్రజలకు ఎట్టి ప్రయోజనమూ కలగడంలేదు. ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజాసేవాసాధనగా మలచడం పాతిక సంవత్సరాలు అవిచ్ఛిన్నంగా అధికారంలో వున్న వారికి సాధ్యం కాలేదు. ఆశ్రితపక్షపాతం, అవినీతి, లంచగొండితనం, దుర్వ్యాపారం ప్రభుత్వంలో ప్రబలినంతగా మరే రంగంలోనూ ప్రబలలేదు. అయితే ప్రభుత్వపరంగా, ప్రభుత్వ రంగంలో ఏది జరిగినా అది సవ్యమైనదీ, సక్రమమైనదీ, ఆరోపణలకు అతీతమైనదీ అన్న వాదం విశేషవ్యాప్తిలో వుంది.

దేశంలో ఆహారధాన్యం ధర విపరీతంగా పెరిగిపోవడానికీ, కృత్రిమకొరత ఏర్పడ్డానికీ టోకు వ్యాపారస్తులు కారకులని ప్రభుత్వం అభిప్రాయపడింది. ధరలను అదుపులో వుంచి ఉత్పత్తిదారులకు న్యాయమైన ధర లభింపచేయడానికి వినియోగదారులకు సరసమైన ధరకు ఆహారధాన్యం అందచేయడానికి ప్రభుత్వమే ఆహారధాన్యం టోకు వ్యాపారాన్ని నిర్వహించాలని నిర్ణయించి ఆ ప్రకారం గోధుమ వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ప్రభుత్వం ఈ బాధ్యతను స్వీకరించిన తరువాత వినియోగదారుల పరిస్థితి మరింత అధ్వాన్నమైనట్లు వివిధ ప్రాంతాల ప్రజల అనుభవం స్పష్టం చేస్తున్నది. క్రిందటివారం ఆఖరుకు ప్రభుత్వం 30 లక్షల టన్నుల గోధుమనుమాత్రమే సేకరించకలిగింది. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయశాఖామంత్రి శ్రీ ఎ. పి. షిండే క్రిందటివారం న్యూఢిల్లీలో పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వ విధానం విజయవంతమైనదని చెప్పలేకపోయినారు. గోధుమ సేకరణ తృప్తికరంగా వున్నదని వాదించలేకపోయినారు. కొందరు స్వార్థపరులు ప్రభుత్వాన్ని అపహాస్యం పాలు చేయడానికి ధాన్యం ఇవ్వవద్దని రైతులకు సలహా ఇచ్చినట్లు ప్రధానమంత్రి ఆరోపించారు. క్రిందటి సంవత్సరం గోధుమ పండించే రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆహారశాఖా మంత్రులు సేకరణ ధరలను పెంచవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరినప్పుడు ఆ కోరికను మన్నించి వుంటే రైతులు ఎవరు ఏ సలహా లిచ్చినా పండించిన ధాన్యాన్ని, స్వంత అవసరాలు తీరిన తరువాత ఇచ్ఛికంగా ప్రభుత్వానికి విక్రయించివుండేవారు. వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్ సిఫార్సులు అందిన తరువాత ధరలను పెంచడంపై నిర్ణయం తీసుకోనున్నట్లు శ్రీ షిండే ప్రకటించారు. ఈ సందర్భంలోనే బియ్యం టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకునే విషయాన్ని ప్రభుత్వం పునరాలోచన చేయనున్నట్లు సూచించారు.

ప్రభుత్వ యంత్రాంగాన్ని పటిష్ఠం చేయక భరింపగల బాధ్యతలకంటే ఎక్కువ భారాన్ని, బాధ్యతలను స్వీకరించినందువల్ల పరిస్థితులు పూర్తిగా విషమించి అరాచక పరిస్థితులు ఏర్పడే ప్రమాదం వుంది. బియ్యం వ్యాపారాన్ని కూడా స్వాధీనం చేసుకోవచ్చును కాని పంట అంచనాలు, అవసరాల అంచనాలు, దిగుమతి అవకాశాలు సక్రమంగా గమనించనిదే ఈ వ్యాపారాన్ని కూడా స్వాధీనం చేసుకుంటే మిగులు రాష్ట్రాలు కూడా తరుగు రాష్ట్రాలుగా మారిపోవచ్చును. ధాన్యం అక్రమ రవాణా, దొంగ వ్యాపారం ప్రబలడానికి ఎక్కువ అవకాశం వుంటుంది. దుర్భిక్ష ప్రాంతాలలో పరిస్థితులను మెరుగుపరచడం ఇప్పటికి ప్రభుత్వానికి సాధ్యం గాలేదు. మహారాష్ట్రలోని అనేక ప్రధాన పట్టణాలలో ఆహార ధాన్యాల సరఫరా పరిస్థితి చాలా అసంతృప్తికరంగా వుంటున్నది. దేశం అంతటా ఆహారధాన్యం సప్లయిపద్ధతులు ఆందోళనకరంగా వుంటున్నా ప్రభుత్వం ప్రజల కనీసావసరాలనైనా తీర్చలేకుండా వుంటున్నది. ప్రభుత్వం బియ్యం వ్యాపారాన్ని స్వాధీనం చేసుకునే ముందు ఆ వ్యాపారం నిర్వహణకు సరియైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయవలసి వుంటుంది.

మిగులు రాష్ట్రంగా వుంటున్న ఆంధ్రప్రదేశ్‌లో ధాన్యం సేకరణ తృప్తికరంగా వుంటున్నా, బియ్యం ధరలు మాత్రం విపరీతంగా పెరిగిపోతున్నవి. చౌక డిపోలకై అన్ని ప్రాంతాలలోనూ ప్రజలు ఆందోళన చేస్తున్నారు. ప్రభుత్వం ఆహార ధాన్యం టోకువ్యాపారాన్ని స్వాధీనం చేసుకున్న తరువాత పంపకం ఏర్పాట్లను ముందుగా పూర్తిచేయని పక్షంలో చిల్లర వ్యాపారస్తులు ధరలను పెంచడానికి ప్రయత్నించవచ్చును. గోధుమ వ్యాపార నిర్వహణలో పొందిన కొద్దిపాటి అనుభవం దృష్ట్యా ప్రభుత్వం బియ్యం వ్యాపారం నిర్వహణలో పొరపాట్లు జరగకుండా జాగ్రత్తపడని పక్షంలో దక్షిణాదిన కూడా కరువు ఏర్పడకతప్పదు.

'పరిసరాలు, కాలుష్యాలపై ఆంధ్ర యూనివర్సిటీలో ఇన్‌స్టిట్యూట్ నెలకొల్పాలి'

యూనివర్సిటీ పరిశోధనా విభాగం విజ్ఞప్తి

విశాఖపట్నం జూన్ 5: పరిసరాలు కాలుష్య సమస్యలను పరిశీలించడానికి ఆంధ్ర యూనివర్సిటీ నియమించిన పరిశోధక విభాగం, దాని కన్వీనర్ ప్రొఫెసర్ బి. సుందర రామారావు అధ్యక్షతన సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేకంగా పరిసరాల పరిశీలక సంఘాన్ని ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు.

ఈ సంఘంలో శాస్త్రజ్ఞులు, పరిశ్రమలు గాక ఉద్యోగ సంఘాల ప్రతినిధులు కూడా వుంటారు. ఈ సంఘం పారిశ్రామికీకరణం మూలంగా ఉత్పన్నమయ్యే కాలుష్యంకు సంబంధించిన సమస్యలను గూర్చి ప్రజలలో ప్రచారం చేస్తుంది.

ఆంధ్ర యూనివర్సిటీలో పరిసరాల అధ్యయనంపై ఒక ఇన్‌స్టిట్యూట్‌ను ఏర్పాటు చేయవలసిందిగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌ను భారత ప్రభుత్వాన్ని కోరింది.

జూన్ 5 వ తేదీని ప్రపంచ పరిసరాల రక్షణ దినంగా పాటించవలసిందని ఈ సమావేశం అన్ని ఉద్యోగ సంఘాలను కోరింది.

ఖమ్మం, భద్రాచలంలలో యువజన మహాసభలు

భద్రాచలం, జూన్ 5: ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయితీ అధికార్ల సంఘం (పి. డి. ఓ.) ఖమ్మంలోనూ, భద్రాచలంలోనూ ఈ నెల 24, 27 తేదీలలో యువజన సభలను జరుపుతున్నారని రాష్ట్రసంఘం ప్రధానకార్యదర్శి శ్రీ ఎం. అనంతరాములు ప్రకటించారు.

అభివృద్ధిపథంలో, భారత పర్వతారోహణ సంస్థలు

శ్రీ హెచ్. సి. శరీన్
(అధ్యక్షుడు, ఇండియన్ మౌంటనీరింగ్ ఫౌండేషన్)

మన పాత విశ్వాసాలలో, సాహిత్యంలో పర్వతాలకు అత్యంత ప్రముఖ స్థానం ఉన్నప్పటికీ క్రీడాపరంగా పర్వతారోహణ మన దేశంలో యింకా అభివృద్ధి చెందలేదనే చెప్పాలి. మహర్షులకు, ఋషీశ్వరులకు నిలయాలుగా పర్వతాలు భాసించటం వల్ల యాత్రా స్థలాలుగా కూడా అవి పేరు పొందాయి. 15 ఏళ్లకు పూర్వం క్రమబద్ధమైన పర్వతారోహణ అనేది లేదనే చెప్పాలి.

ఇటీవల పర్వతారోహణ పట్ల దేశంలో ఆసక్తి కనబడుతోంది. హిమాలయాల ఎడల మనకుగల సన్నిహిత భౌగోళిక సంబంధం, మన వారసత్వంగా నెలవుకున్న పర్వతాలపట్ల ప్రేమానురాగాలు యిందుకు కారణాలు. పశ్చిమ దేశాలలో పర్వతాలను అధిరోహించే బృహత్తర ప్రయత్నాలు చూచిన భారత యువకులు ప్రభావితులైనారు. టెన్సింగ్ నార్కే 1953 లో ఎవరెస్టును జయించిన తర్వాత యిది మరింత వృద్ధి చెందింది. సెలవుకాలంలో విశ్రాంతిగా గడపటానికి ఒక సాహసిక యాత్రగా పర్వతారోహణ ఎంచుకోవటం జరుగుతోంది. పర్వతారోహణ క్రీడకు అవసరమైన శాస్త్రీయ శిక్షణకూడా లభించటం ప్రారంభమైంది.

మన దేశంలో పర్వతారోహణ శిక్షణ కేంద్రాలు పలుచోట్ల స్థాపించబడ్డాయి. డార్జిలింగ్‌లోని హిమాలయన్ మౌంటనీరింగ్ ఇన్‌స్టిట్యూట్ సర్వ సమర్థంగా నిర్వహించబడుతోంది. దీనిలో పర్వతారోహణకు చక్కని శిక్షణ లభిస్తోంది. హిమాలయ పర్వతాలు భారత దేశ రక్షణకు పెట్టని కోటలని భారత యువకులు భావించినందువల్ల కూడా పర్వతారోహణ పట్ల ఆసక్తి మరింత అధికమయింది.

మన ప్రాచీన మత ప్రముఖులు హిమాలయ పర్వతాలపైన ఎన్నో పవిత్ర దేవాలయాలను స్థాపించారు. యూరప్‌లోని అత్యున్నత పర్వతాల కన్నా ఎత్తైన పర్వత శిఖరాగ్రాల మీద యివి స్థాపించబడ్డాయి. అనేకమంది వీటి సందర్శనకు వెళ్లి తిరిగి రాలేక సాధనా స్థలాలుగా వీటిని భావించుకుని అక్కడే ఉండిపోవటం జరిగింది. గర్వాల్‌లోని 'స్వర్గరోహిణి', దేవిస్తాన్, గోసాయింస్తాన్, నందకోట మొదలైన ప్రదేశాలు భగవంతుని క్రీడాస్థలాలుగా సంభావించబడుతున్నాయి. కాంచనగంగా శిఖరం, చోవా, చొసేర్ ఉగ్మా శిఖరాలు పవిత్ర స్థలాలుగా ఎంచబడుతూ అభిర్కించబడ్డాయి. 1942 లో హిమాన్ స్వరన్, జార్ హార్వర్లు కత్వాన మొదటిసారిగా పర్వతారోహణకు ప్రయత్నాలు జరిగాయి. అయితే 1951 లో త్రిశూల్ (23—360) అధిరోహించటం జరిగింది. గురుదయాళ్ సింగ్ నాయకత్వాన ఒక భారత బృందం ఈ శిఖరాగ్రాన్ని చేరుకుంది.

డార్జిలింగ్‌లోని హిమాలయన్ పర్వతారోహక సంస్థ ఎవరెస్టు విజయానంతరం స్థాపించబడింది. అప్పటి ప్రధాని శ్రీ నెహ్రూ, శ్రీ బి. సి. రాయ్ టెన్సింగ్ గౌరవార్థం దీన్ని నెలకొల్పటానికి పూనుకున్నారు. ఇప్పుడు ప్రపంచంలోని అత్యుత్తమ పర్వతారోహక శిక్షణాసంస్థల్లో యిది ఒకటిగా రూపొందింది. షెర్పా బోధకులు గణనీయమైన సేవచేసి దీని ప్రఖ్యాతిని యినుమడింపజేస్తున్నారు. కేవలం 400 రూపాయల రుసుముతో యిక్కడ యువకులకు—యువతులకు చక్కని శిక్షణ యివ్వబడుతోంది. సిక్కిం మొదలైన ప్రదేశాలలో బహిరంగశిక్షణ యిస్తున్నారు. దీనిలో నవంగ్ గొంబు వంటి వారు శిక్షకులుగా ఉన్నారు. ప్రాథమిక శిక్షణలో 20 వేల అడుగుల నుండి 18 వేల అడుగుల వరకు అధిరోహించేపద్ధతులు నేర్పుతారు. దీని ప్రథమ ఆచార్యుడు శ్రీ నందూ జయాల్ స్మారకార్థం "జయా స్మారక నిధి" సేకరించబడింది. పర్వతారోహణకు వినియోగించే పరికరాలు కొంటారు. కె. యఫ్. బున్షా నాయకత్వాన ఒక బృందం గణనీయమైన విజయాలు సాధించింది. ఇండియన్ మౌంటనీరింగ్ ఫెడరేషన్ ఎవరెస్టు శిఖరారోహణ తర్వాత అన్నపూర్ణ, నీలకంఠ, నందాదేవి శిఖరారోహణ ప్రయత్నాలను విజయవంతంగా జరిపింది.

ఈ ప్రయత్నాలలో భారతదేశంలో ఉత్పత్తి చేయబడిన పరికరాలనే వినియోగించాలని నిశ్చయించారు. అదే ప్రకారం 1960 లో ఎవరెస్టు శిఖరాన్ని 80 శాతం మేరకు భారతదేశ పరికరాల వినియోగం ద్వారానే అధిరోహించారు. భారత రక్షణ సంస్థల్లో ఉత్పత్తి చేయబడిన ఈ వస్తువులు హిమాలయ విజేతలకు సహాయపడ్డాయి. 1962 లో జరిగిన పోరాటంలో హిమాలయాల రక్షణకు వీటినే వినియోగించారు.

బ్రిగేడియర్ గ్యాన్‌సింగ్, మేజర్ జాన్ డయాస్‌ల నాయకత్వాన, తదితర మరికొందరి నాయకత్వాన జరిగిన ప్రయత్నాలన్నీ విఫలమైనప్పటికీ కమాండర్ యం. యస్. కోహ్లీ నాయకత్వాన 1965 లో తొమ్మండుగురు శిఖరారోహణ చేసి విజయసాధకులై నిలిచారు. అనంతరం మరికొన్ని బృందాలు శిఖరారోహణ చేశాయి.

1965 ఎవరెస్టు శిఖరారోహణ అనంతరం ఫెడరేషన్ చిన్న శిఖరాల యాత్రలపైన దృష్టి మరల్చింది. దాదాపు 80 యాత్రలు జరిపింది. వీనిలో బాలికలు 10 యాత్రల్లో పాల్గొన్నారు. 1968 లో భారత జపాన్ బాలికా శిఖరారోహణ బృందాన్ని నెలకొల్పింది. అనంతరం భారత బ్రిటిష్ బృందం కూడా ఏర్పడింది. డార్జిలింగ్‌లోని శిఖరారోహణ సంస్థ అడుగుజాడల్లో ఉత్తర కాశీలో నెహ్రూ ఇన్‌స్టిట్యూట్, మనాలిలో మరొక సంస్థ స్థాపించబడ్డాయి. వీటికితోడు అనేక చిన్న క్లబ్బులు, సంస్థలుకూడా శిక్షణ యిస్తున్నాయి.

తే, మల్హోత్ర, ఐర్విన్, పాండూజయాల్, జాన్ డయాస్, నవంగ్ లెహరింగ్, హరీశ్చంద్ర దయాళ్, వినోద్ కుమార్, హర్ష బహుగుణ, అంగ్‌కామి మొదలైన ప్రఖ్యాత పర్వతారోహకులు హిమాలయ పర్వత సానువుల్లో మంచు కుప్పల క్రింద సమాధి పొందినా కూడా భారత యువ లోకాన్ని ఉత్తేజపరుస్తున్నారు. "భగవంతుడు షెర్పాలను సృష్టించకపోయిన పక్షంలో ఎవరెస్టు జయించబడేది కాదు". షెర్పా సేవాభావాలకు, శరీర పుష్టివానికి, ధైర్య సాహసాలకు ప్రతీకలైన షెర్పాలు శిఖరారోహణకు చోదకులుగా పేరుపొందారు. టెన్సింగ్, గొంబే, ద్వారాయా, అంగ్‌ఛర్కె, నవంగ్ గొంబు, టెన్సింగ్ నార్కే వంటి వారు పర్వతారోహణ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తారు. వీరిలో అనేకమంది షెర్పాలు తమ జీవితాన్ని లెక్కచేయకుండా సహయాత్రికులను కాపాడటం మరచిపోలేని చారిత్రక సత్యం. అనేక తనిస్వార్థజీయ గాథలు వీరి వెనుక ఎల్లి ముందుతరాలకు ఉత్తేజాన్ని కలిగిస్తాయి.

3 ఏళ్ల అంగ్ తార్కే కంట్రాక్టర్‌గా విజయవంతమైన వ్యక్తి అయినప్పటికి శిఖరారోహణ పట్ల గాఢాభిమానం కలిగి వ్యాపారాన్ని విడిచిపెట్టి వచ్చి 27,150 అడుగుల ఎత్తుకు సరుకులుమోస్తున్నాడు. ఇటువంటి కథలు అనేకం. టెన్సింగ్, అతని మేనల్లుడు నవంగ్ గొంబు చిరస్మరణీయ వ్యక్తులు. సోనమ్ గ్యాట్సో ప్రతి శిఖరారోహణ జట్టుకు ప్రోత్సాహమిచ్చే మరొక మహా వ్యక్తి. హరి అహ్లూవాలియా శిఖరారోహణ కోసం పరితపించి కృతార్థుడైన మరో వ్యక్తి. "వచ్చేసారి పాయిందేవుని కరుణతో మరింత విజయాన్ని పొందగల" మని చెప్పిన బ్రిగేడియర్ గ్యాన్‌సింగ్ మాటలు స్మరణీయాలు. "మనం గట్టి దెబ్బతిన్నప్పటికీ మరొకసారి వచ్చి తీరుతాము" అన్న జాన్ డయాస్ మాటలు నేటి భారత పర్వతారోహకులకు స్ఫూర్తిని కలిగిస్తాయనటంలో సందేహం లేదు.

జంటనగరాలలో ఇంటర్ ప్రశ్నపత్రాల అమ్మకం

కాపీలు కొటడం మానివేసి అర్ధరాత్రివరకూ విద్యార్థుల అన్వేషణ

హైదరాబాద్, జూన్ 5: పరీక్షలలో పెద్దయెత్తున కాపీలు జరుగడం విద్యార్థుల మాటల్లో చెప్పాలంటే సామాన్యమైపోయింది. ఐతే ఈ ఏడాది జంట నగరాలలో ఇంటర్ విద్యార్థులు మరొక కొత్త పద్ధతికి అలవాటు పడుతున్నారు.

ఆ కొత్త పద్ధతి ఏమంటే చివరి నిమిషం దాకా ప్రయత్నించే కన్నా అర్ధరాత్రి వరకూ మర్నాటి పరీక్ష ప్రశ్నపత్రాలకోసం తిరగటం, ముందుగా వాటిని తెలుసుకోవడం. ఎవరో కొందరు ప్రశ్నపత్రాలను అమ్ముతారు. విద్యార్థులు పరిచయస్తుల ద్వారా వాటిని సంపాదిస్తారు. ప్రతి పేపరు రు. 50 కి అమ్ముతున్నారు. పేపరు కొన్నవారు తిరిగి ఆ సొమ్ము సంపాదించడానికి గాని, లేక స్నేహితులు, బంధువులు అయిన పరీక్షార్థులకు పంపిణీ చేస్తారు. బజార్లో అమ్మేపేపర్లు అసలు పేపర్లు కావడం ఆశ్చర్యం. ఒక విద్యార్థి తనకు ఫిజిక్స్, కెమిస్ట్రీ ప్రశ్నపత్రాలు చూపించి, మర్నాడు పరీక్షలో అవే ప్రశ్నలు తనకు వచ్చాయనీ, చెప్పాడు.

కాపీలు కొట్టడం విరివిగా జరిగినప్పటివలెనే ఈ ప్రశ్నపత్రాలను గురించి కూడా అది "బహిరంగ రహస్యం" అయినా అధికార్లకు ఇది తెలిసినట్లుగా లేదు. ఎవరూ మాట్లాడడం లేదు.

చంచల్‌గూడా జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రిన్సిపాలును బదిలీ చేయాలనీ, పరీక్షలను బహిష్కరిస్తామనీ బెదిరించారు. ప్రిన్సిపాలు కాపీలు నిరాటంకంగా జరుగడాన్ని పట్టించుకోనందుకు పోలీసుల సహాయం అడిగాడు. విద్యార్థులు ఆన్సర్ పుస్తకాలు తగులబెట్టారు. విద్యాశాఖ అధికార్లు, కళాశాలల అధికార్లు, చాకచక్యంగా వ్యవహరించి విద్యార్థులు పరీక్షకు హాజరయ్యేటట్లు చేశారు. పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. శ్రీ విజయ రామారావు (డి. సి. పి.) ని ఆ కళాశాలవద్ద బందోబస్తు చూడమని కోరారు. ఫిజిక్సులో ఆ కళాశాల విద్యార్థులకు తిరిగి పరీక్షలు జరుపడానికి అధికార్లు నిర్ణయించారు.

రాయలసీమ మైనారిటీల సమాఖ్య

గుంటూరు జూన్ 5: రాయలసీమ ప్రాంతీయ అఖిల భారత మైనారిటీ బలహీన వర్గాల సమాఖ్య మహాసభ జూన్ 24 న కర్నూలులో జరుగుతుందని సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ పి. శివయ్య ప్రకటించారు.

ఈ సభకు సమాఖ్య అధ్యక్షుడు శ్రీ సయ్యద్ అన్వర్ హుస్సేన్ అధ్యక్షత వహిస్తారు.

కేంద్ర మంత్రులు శ్రీయుతులు కె. సి. పంత్, బాలగోవిందవర్మ, షానవాజ్‌ఖాన్ కిసక్కు, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. ఆర్. కృష్ణ ఈ సభలో పాల్గొంటారు.

ఆహ్వాన సంఘ సమావేశం జూన్ 6 న కర్నూలులో సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. నాగప్ప అధ్యక్షతన జరుగుతుంది.

అంచనాల మించి 1972-73 బడ్జెట్ లోటు పెరుగుదల

ఒక్క ఏడాదిలో 850 కోట్లమేరకు లోటు

న్యూఢిల్లీ, జూన్ 5: 1972—73 లో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లోటు 850 కోట్ల రూపాయలకు పెరిగింది. 73—74 బడ్జెట్టులో 72—73సంవత్సరానికి అంచనా వేసిన లోటు 550 కోట్లు కాగా, 300 కోట్లు అదనంగా లోటు ఎక్కువ కావడం విశేషం.

73—72 లో కూడా అంతకు మునుపు ఎప్పుడూ లేనంతగా 710 కోట్లవరకు లోటు ఏర్పడింది. ఇటీవలి కాలంలో కేంద్ర ప్రభుత్వం భారీ యెత్తున లోటు ఆర్థిక విధానాన్ని అనుసరించడం ఇదే మొదటిసారి.

బ్యాంకు వడ్డీరేటును ఆరు శాతంనుండి ఏడు శాతంవరకు పెంచడంతో ప్రభుత్వ ప్రయత్నంపై తగిన కంట్రోలు అవసరమని గతవారం రిజర్వు బ్యాంకు గవర్నర్ శ్రీ ఎస్. జగన్నాథన్ హెచ్చరించారు. ఇదే సమయంలో తమ తమ శాఖల క్రిందగల పథకాలను పునఃపరిశీలన చేయవలసిందని వివిధమంత్రిత్వ శాఖలకు ఆర్థికశాఖ హెచ్చరిస్తూ లేఖ వ్రాసింది. వెంటనే సత్ఫలితాలను యిచ్చే పథకాలకు ప్రాధాన్యం యివ్వాలని ఆర్థికశాఖ సూచించింది.

వూహించని విధంగా ఆహార ధాన్యాలను ఎగుమతి చేసుకోవలసి వచ్చినందున తదితర వెంపకాల రొమడి తగ్గించినా 1972—73 లో బడ్జెట్‌లోటు ఎక్కువయింది. 72—73 లో భారీయెత్తున పన్నులను విధించి, ప్రజలనుండి ఎక్కువగా రుణసేకరణకు ప్రయత్నించినప్పటికీ బడ్జెట్‌లో మొదటి అంచనా వేసిన 251 కోట్ల లోటు మించి సవరించిన బడ్జెట్టులో 550 కోట్లకు పెరిగి, తరువాత మొత్తం లోటు 850 కోట్లకు చేరుకున్నది.

1973 మే నెల నాటికి ప్రజలవద్ద కరెన్సీ సప్లయి గతసంవత్సరంతో పోల్చితే 16 శాతం పెరిగింది. టోకు ధరల సూచిక 20 శాతం పెరిగింది. 1972 అక్టోబరు తరువాత, 1000 కోట్ల మేరకు పరపతి సౌకర్యాలు పెరిగినవి.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో లోటు 85 కోట్ల వరకు ఉన్నప్పటికీ చివరకు అంచనాలు తలక్రిందులు అయ్యే ప్రమాదం లేకపోలేదు. మూడవ పే కమిషన్ సిఫార్సులవల్ల ప్రభుత్వానికి అదనంగా 145 కోట్లు ఖర్చు కావడం వల్ల లోటు పెరిగే ప్రమాదం ఉన్నది.

తూర్పుప్రాంతంలో భారీ విద్యుత్ కేంద్రం నిర్మాణానికి స్థలపరిశీలన

ఆరుగురు నిపుణులతో కమిటీ ఏర్పాటు

భువనేశ్వర్, జూన్ 5: తూర్పు మండలం ప్రాంతంలో ప్రభుత్వం తలపెట్టిన భారీ థర్మల్ కేంద్రానికి అనువైన స్థలాన్ని ఎన్నిక చేసేనిమిత్తం కేంద్ర ప్రభుత్వం ఆరుగురు నిపుణులతో కమిటీని నియమించింది. ఈ థర్మల్ కేంద్రానికి నాలుగు స్థలాలు సరిఅయినవని ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో ఒకదానిని కేంద్రం ఎన్నిక చేయవలసి వుంటుంది.

ఒరిస్సా విద్యుచ్ఛక్తి కొరతపై ఏర్పాటు చేసిన గోష్ఠిలో ప్రసంగిస్తూ అయిదవ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి కొరత రాష్ట్రంలో ఉండదని అప్పటికి బలిమెల హైడ్రో ఎలక్ట్రిక్ కేంద్రం నిర్మాణం పూర్తికాగలదని ఒరిస్సా విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ ఎన్. ఆర్. గోహ తెలియజేశారు.

బాపూజీ పట్ల విట్లమ్ భక్తిప్రపత్తులు

న్యూఢిల్లీ, జూన్ 5: ప్రస్తుతం భారతదేశంలో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని విట్లమ్ మహాత్మాగాంధీపట్ల భక్తిప్రపత్తులుగల రాజకీయవేత్త. రాజఘాట్‌వద్ద గాంధీజీ సమాధిపై పుష్పాంజలి ఘటించిన తరువాత గాంధీ స్మారకనిధి కార్యదర్శితో విట్లమ్ ఈ విషయం చెప్పారు.

రాజఘాట్ సమాధి కుడ్యాలపై లిఖించిన బాపూజీ సూక్తులను 25 నిమిషాలపాటు విట్లమ్ చదువుతూ అక్కడ గడిపారు. ఆస్ట్రేలియానుంచి తెచ్చిన ఒక వృక్షం మొక్కను సమాధి ప్రాంగణంలో నాటారు. 'ప్రజాసేవకు అంకితమైన ప్రతివ్యక్తి భావోద్దీపితుడుకావడానికి ఇక్కడకు రావడం అవసరం'' అని రాజఘాట్ విజిటర్స్ పుస్తకంలో విట్లమ్ వ్రాశారు.

గోకినేపల్లి విజ్ఞాన నిలయం వార్షికోత్సవం

గోకినేపల్లి జూన్ 5: ఖమ్మం జిల్లా గోకినేపల్లిలోని విజ్ఞాన నిలయం 15 వ వార్షికోత్సవం మే 31 న జరిగింది. గ్రంథాలయ అధ్యక్షుడు శ్రీ చావా సత్యనారాయణరావు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. కవితా సమ్మేళనానికి శ్రీ రావెళ్ల వెంకట్రామారావు అధ్యక్షత వహించారు. రచయితలు తాలత శ్రీ తాసీ ధర్మారావు, నటుడు శ్రీ కె. వెంకటేశ్వరరావు మృతులకు సంతాపం ప్రకటించారు. కవితా గోష్ఠిలో శ్రీయుతులు ... వెంకటేశ్వర్లు, ఎస్. చంద్రశేఖర శాస్త్రి, పల్లకొండ రంగాచార్యులు, రావెళ్ల వెంకట్రామారావు స్వీయ రచనలు చదివారు.

సభకు శ్రీ ఎ. ఎస్. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. శ్రీ సిహెచ్. సత్యనారాయణ స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ వచ్చా సత్యనారాయణరావు నివేదిక సమర్పించారు. శ్రీయుతులు అడుసుమిల్లి పూర్ణచంద్రరావు, చావా వెంకట కోటయ్య, ఆర్. వెంకటేశ్వరరావు, ఎస్. హరిప్రసాద్ యాదవ్ మాట్లాడారు. శ్రీ చి. విశ్వనాథం వందన సమర్పణ చేశారు. (మ. వి.)

ఢిల్లీ విమాన ప్రమాదం దృష్ట్యా కరణ్‌సింగ్ రాజీనామా చేయాలి

శ్రీ మధుదండావతే ఉద్ఘాటన

కోజికోడ్ జూన్ 5: ఇటీవల ఢిల్లీవద్ద ఘోరమైన విమాన ప్రమాదం జరిగిన దృష్ట్యా కేంద్ర పౌర విమాన యాన విషయాల మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ రాజీనామా చేయాలని, ఈ ప్రమాదంపై సమగ్రంగా దర్యాప్తు జరిపించాలనీ సోషలిస్టు నాయకుడు శ్రీ మధు దండావతే (ఎమ్ పి) నిన్న ఉద్ఘాటించారు. సోషలిస్టుపార్టీ రాష్ట్ర మహాసభ సందర్భంగా ప్రతినిధుల సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

శ్రీకాకుళంజిల్లాలో నూలు పంపిణీలో అవకతవకలు

సుమారు 2 లక్షల మంది పారిశ్రామికులు పనిలేని స్థితి

శ్రీకాకుళం, జూన్ 5: శ్రీకాకుళం జిల్లాలో నూలు పంపిణీ చేయడంలో జరిగిన అవకతవకలవల్ల, ఎందరో చేనేత కార్మికులు ఉపాధి సౌకర్యాలు కోల్పోయారు. సుమారు 2 లక్షల మంది చేనేత పారిశ్రామికులు పనిపాటలు లేక అలమటించవలసి వస్తున్నది. శ్రీకాకుళం జిల్లా స్వతంత్ర కాంగ్రెసు కార్యదర్శి కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు డైరెక్టరు శ్రీ వి. వి. పార్వతీశం ఈ నూలు కొరతకు కారణాలను పరిశీలించడానికి తత్ఫలితంగా చేనేత పారిశ్రామికులలో ఏర్పడిన నిరాశ—నిస్పృహలు తొలగించుటలో కృషి చెయ్యడానికి ఇటీవల జిల్లాలో పర్యటించారు.

ఆయన పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ ఈ జిల్లాలో చేనేత పనివారికి గొప్ప అన్యాయం జరిగిందని, ప్రభుత్వం మగ్గాలు సరిగా లెక్కించడం జరుగలేదని, 25 వేల మగ్గాలు ఉండవలసినచోట 20వేలు మాత్రమే వున్నాయని, దీనికి కారణం దూరంగా వున్న మూల గ్రామాలకు వెళ్లి సరిగా లెక్కలు చూడకపోవడమేనని, కొన్నిచోట్ల చేనేత కార్మికులు తిండిలేక వల వల వాడిపోతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. నూలు సరఫరా ప్రభుత్వం లెక్కలను బట్టి జరుగుచున్నది కాబట్టి ప్రభుత్వం తిరిగి మగ్గాలను లెక్కించడం సరిగా జరుపాలని శ్రీ పార్వతీశం చెప్పారు.

చేనేత పారిశ్రామికులలో సగం మంది 40 వ కౌంట్, ముప్పయి శాతం 20 వ కౌంట్ మిగిలినవారు 60—80 కౌంట్ల నూలు వాడతారు. కాని, ప్రభుత్వం సరఫరా చేసేది 10—20 కౌంట్ల నూలు మాత్రమే ఇస్తుంది. గత మార్చి నెలలో 40 వ నెంబరు నూలు సప్లయి చేసింది. అదీ చాలినంతగా లేదు. ఈ ప్రాథమికమైన పంపిణీ వల్ల నూటికి 40 మంది మాత్రమే లాభం పొందారు. మిగతా వారికి నూలు అందలేదు. నూలు అందేటట్లు చూడటం ప్రభుత్వ కర్తవ్యమని ఆయన చెప్పారు.

ఈ చేనేత పనివారికి మగ్గాల నేత తప్ప వంశపారంపర్యంగా సాధారణంగా ఇంకొక పని అలవాటు ఉండదు. చేతకాదు. అందుచేత నూలుపంపిణీ అందరికీ అందకపోవడం వల్ల చాలామంది తిండిలేక పస్తులు ఉంటున్నారు. దీనికి ప్రభుత్వమే బాధ్యతవహించవలసి వుంటుందని, కార్యక్రమాలలో విధానాలలో ఆచరణ యోగ్యములైన పథకాలు లేనందువలన వాస్తవికతకు దూరంగా ఉన్నందువలన చేనేత పారిశ్రామికులచుట్టూ ప్రభుత్వం అగ్నిగుండం సృష్టించినదని చెప్పక తప్పదని శ్రీ పార్వతీశం ఆరోపించారు. ఇప్పుడైనా సహృదయంతో ఆలోచిస్తే— ఈ పరిస్థితిని తప్పించవచ్చునని, వారికి ఉపాధి కల్పన ఎక్కువ చేయవచ్చునని సంఘంలో చేనేత పారిశ్రామికులు బలహీన వర్గానికి చెందినవారని చెప్పనక్కరలేదని ఆయన అన్నారు.

ఫిబ్రవరి నెలలో నూలుకు కంట్రోలు పెడతామన్నారు. మరి నూలు దొరకడం లేదు. కంట్రోలు లేదు, నూలు అసలే లేదు. అందువల్ల ఒక్కసూరున్నవృత్తులుఆగిపోయినవి. అధమం పది కేజీల బియ్యం పనిలేని చేనేత కార్మికునకు ఉచితంగా యివ్వాలి. చేనేత పారిశ్రామిక కేంద్రాలలో చౌక బియ్యండిపోలు నెలకొల్పాలని ఆయన చెప్పారు.

ఈ జిల్లాలో రెండువేల చేనేత పారిశ్రామికుల యిండ్లలో విద్యుచ్ఛక్తి సప్లయి వుంది. పని లేనందువల్ల కరెంటు బిల్లులు కట్టలేక పోతున్నారు. ప్రభుత్వం వారిపై దయతలచి నవంబరు నుండి మార్చి వరకు నాలుగు మాసాల కరెంటు బిల్లులు చెల్లించి వాయిదాల పద్ధతిని వారినుండి రాబట్టుకోవడం ధర్మమని ఆయన అన్నారు.

1964 లో వంశధారా స్పిన్నింగ్ మిల్లు అన్న పేరుతో ఒక సొసైటీ రిజిస్టరు చేయబడింది. నరసన్నపేటలో ఈ మిల్లు స్థాపించడానికి ప్రయత్నాలు జరిగాయి. పారిశ్రామిక అధికారులతో మాటలాడగా కేంద్ర ప్రభుత్వం నుండి ఆమోదం వచ్చిన వెంటనే ఈ నూలు మిల్లు సహకార రంగ పద్ధతిలో ప్రారంభించవచ్చునని చెప్పారు. కాబట్టి ప్రభుత్వం ఇట్టి మిల్లు స్థాపనకు కృషిచేసి వెనుకబడిన జిల్లాకు సహాయం చేయాలని శ్రీ పార్వతీశం ప్రభుత్వాన్ని అర్థించారు.

నేతన్లకు అప్పులు మంజూరు చేయడానికి ప్రభుత్వంనిర్ణయించడం సంతోషింపతగ్గ విషయమని, గ్రామాలలో వృత్తులు లేక నూడిపోతున్న చేనేత పారిశ్రామికులకు రైతులు కొద్దిగానో, గొప్పగానో సహకారం అందజేస్తున్నందుకు ధన్యవాదాలు అర్పిస్తున్నానని శ్రీ పార్వతీశం అన్నారు.

రాష్ట్రవిభజనను వెంటనే ప్రకటించాలి

ప్రధానికి విశాఖ జై ఆంధ్ర ఫ్రంట్ విజ్ఞప్తి

విశాఖపట్టణం, జూన్ 5: విశాఖపట్టణం జై ఆంధ్రఫ్రంట్ నిన్న ఇక్కడ సమావేశమై వెంటనే రాష్ట్ర విభజనకు ప్రకటించి దేశంలో శాంతిని విస్తరింపజేయాలని ప్రధాన మంత్రిని కోరుతూ తీర్మానించారు.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించుకునేందుకు తీవ్రస్థాయిలో పోరాటం జరపడానికి సంసిద్ధం కావలసిందిగా ప్రజలకు ... జై ఆంధ్రఫ్రంట్ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాధం అధ్యక్షత వహించారు.

ప్రత్యేక రాష్ట్రవాదులపై కేసులన్నిటినీ ఉపసంహరించ కోవలసిందిగా ఆదేశించవలసిందిని రాష్ట్రపతిని కోరారు.

జై ఆంధ్రఫ్రంట్ పట్టణ విభాగం అధ్యక్షుడు శ్రీ ఎన్. అప్పారావు స్వాగతం చెబుతూ పరిస్థితిని వివరించారు.

మున్సిపాలిటీలఆదాయం పెరగడానికి మార్కెట్ల నిర్మాణం

పాలకొల్లులో టౌన్‌ప్లానింగ్ డైరెక్టరు సూచన

పాలకొల్లు, జూన్ 5: మున్సిపాలిటీలతో మార్కెట్లు నిర్మించి వాటి ఆదాయం అభివృద్ధి చేయాలని కౌన్సిలర్లకు టవున్ ప్లానింగ్ డైరెక్టరు శ్రీ జి. వెంకట రమణారెడ్డి సలహా ఇచ్చారు. తమ భవనాల నిబంధనలను అనుసరించి అందంగా నిర్మించాలని పౌరులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

పాలకొల్లు మార్కెట్ యార్డును శ్రీ వెంకట రమణారెడ్డి పరిశీలించారు. ఆయనతో జరిగిన చర్చలలో మున్సిపల్ చైర్మన్ శ్రీ కె. రాము నరసింహులు, మాజీ చైర్మన్ శ్రీ చోడిసెట్టి సూర్యారావు, కమిషనర్ శ్రీ ఎ. సుబ్బారావు, నర్సాపురం మున్సిపల్ చైర్మన్ శ్రీ సి. హెచ్. లక్ష్మణరావు పాల్గొన్నారు.

నూతన పుస్తక ప్రచురణ సంస్థ 'సాహితీరంజని' ఏర్పాటు

సికింద్రాబాద్, జూన్ 5: నూతన పుస్తక ప్రచురణ సంస్థ 'సాహితీ రంజని' ప్రథమ సమావేశం శ్రీ ముందరపు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మే 29 న యిక్కడ జరిగింది. రచయిత శ్రీ వి. ఎస్. చెన్నూరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కన్వీనర్ శ్రీ కూచిమంచి సంగమేశ్వరరావు స్వాగతం చెప్పారు.

'సాహితీ రంజని' స్థాపనావశ్యకతను గురించి రచయిత శ్రీ క్రాంతినాద్ మాట్లాడుతూ అభ్యుదయ దృక్పథంతో యువ రచయితలకు ప్రత్యేకించి పుస్తక ప్రచురణ వీలయినపై తోడ్పడే సంస్థలు చాలా తక్కువగా ఉన్నాయని, అలాంటి లోటును తీర్చడానికే 'సాహితీ రంజని' ఏర్పాటుచేయబడిందనీ అన్నారు. రచయిత శ్రీ కొత్వాల్ భాగ్య అషాడం కూడా సంస్థ ఉద్దేశ్యాన్ని వివరించారు. శ్రీ కూచిమంచి సంగమేశ్వరరావు, శ్రీ ఎస్. చంద్రశేఖరరావు, శ్రీ ముందరపు వెంకటేశ్వరరావు, శ్రీ వి. ఎస్. చెన్నూరి సంస్థ అభివృద్ధిని కోరుతూ మాట్లాడారు.

శ్రీ కొత్వాల్ భాగ్య ఆషాడం చేసిన సాహితీ సేవకు అభినందన పత్రాన్ని, బహూకరిస్తూ ముఖ్య అతిథి శ్రీ వి. ఎస్. చెన్నూరి సాహితీ రంజని తరఫున సమర్పించారు. శ్రీ భాగ్య అషాడం గారికి నగరంలోని హ్యూమానిస్టు యూత్ అసోసియేషన్ పక్షాన శ్రీ సత్యనారాయణ కూడా అభినందనపత్రం సమర్పించారు. శ్రీ కొత్వాల్ కృతజ్ఞత తెలిపారు.

ఈ సందర్భంగా కవి సమ్మేళనం జరిగింది. శ్రీయుతులు క్రాంతినాద్, కొత్వాల్ భాగ్య అషాడం, కూచిమంచి సంగమేశ్వరరావు తమ రచనలను వినిపించారు.

శ్రీ కె. సంగమేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

గూఢచారి కారిగన్ — విలియమ్సన్, ఆర్చి గుడ్విన్



యుద్ధఖైదీల సమస్యపై పాకిస్తాన్ లొంగబోదట

ఇద్దరు పాక్ మంత్రుల దురుసు ప్రకటనలు: ఇండియానుసమర్థిస్తున్నట్లుప్రతిపక్షాలపైవిసురు

న్యూఢిల్లీ, జూన్ 5: సిమ్లా ఒడంబడిక అమలుకు అంతరాయం వాటిల్లిన విషయం గురించి పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ నేడు చర్చించినట్లు పాకిస్తాన్ రేడియో తెలియచేసింది.

కీలకమైన యుద్ధ ఖైదీల సమస్య కారణం గానే, సిమ్లా ఒడంబడిక అమలులో ప్రతిష్టంభన ఏర్పడినట్లు విదేశాంగమంత్రి శ్రీ అజీజ్ అహ్మద్ చెప్పినట్లు పాకిస్తాన్‌రేడియో వివరించింది.

"పాకిస్తాన్ యుద్ధ ఖైదీల విడుదలకు సంబంధించిన షరతులను గురించి చర్చించే నిమిత్తం ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య శిఖరాగ్ర స్థాయిలోను, ప్రతినిధుల స్థాయిలోను యింకా సమావేశాలు జరగాలని సిమ్లా ఒడంబడిక నిర్ణయించింది. యుద్ధ ఖైదీల విడుదల సమస్య అపరిష్కృతంగా వున్న కారణం గానే ఈ సిమ్లా ఒడంబడిక అమలుకావడం లేదు'' అని పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ అజీజ్ అహమ్మద్ చెప్పారు.

ప్రశ్నోత్తరాల సమయంలో అనేక అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, "రెండు దేశాల కమ్యూనికేషన్ల పునరుద్ధరణకు విమానాల పునరుద్ధరణకు చర్యలు గైకొనవలసివుంది. అయితే ఈసమస్యలన్నింటినీ ప్రతినిధులస్థాయి సమావేశంలో పరిష్కరించుకోవలసివుంది. అయితే అన్నింటికన్నా ముఖ్యమైనది యుద్ధఖైదీల విడుదల సమస్య. అంతా దీనిపై ఆధారపడి వున్నది'' అని ఆయన పునరుద్ఘాటించారు.

ఇది ఇలా వుండగా, యుద్ధఖైదీల సమస్యపై ఏప్రిల్ 17వ తేదీన ప్రతిపక్షాలు ఒక వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించగా ఇండో—బాంగ్లా దేశాల ప్రతిపాదనను తిరస్కరిస్తున్నట్లు ఇద్దరు మంత్రులు ప్రకటించినట్లు బి. బి. సి. తెలియజేసింది.

బాంగ్లాదేశ్‌నుంచి పాకిస్తాన్‌కు రావాలని అభిలషించే బీహారీలను తాము స్వీకరించబోమని ప్రెసిడెంట్ భుట్టో చేసినట్లు చెప్పబడుతున్న ప్రకటనపై చర్చ జరిపించాలని ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టినట్లు బి. బి. సి. రేడియో వెల్లడించింది.

పాకిస్తాన్ రావాలని అభిలషించే బీహారీలందరిని స్వీకరించవలసిందిగా పాకిస్తాన్ ప్రభుత్వానికి ప్రతిపక్షం విజ్ఞప్తి చేసినట్లు కూడా బి. బి. సి. రేడియో వెల్లడించింది.

వెంటనే ఇద్దరు పాకిస్తాన్ మంత్రులు ఒక ప్రకటనచేస్తూ ఎట్టి పరిస్థితులలో కూడా ఇండో—బాంగ్లాదేశ్‌ల ప్రతిపాదనను పాకిస్తాన్ అంగీకరించబోదు అని'' స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది. ఇండియా వాదనను ప్రతిపక్షాలు బలపరుస్తున్నట్లు కూడావారు ఆరోపణ చేయడం జరిగింది.

"ఇండియా— బాంగ్లాదేశ్‌ల ఆదేశాలను పాకిస్తాన్ శిరసావహించబోదు'' అని మరొక మంత్రి శ్రీ ఖుర్షిద్ హసన్ కూడా ప్రకటించారు.

న్యాయశాఖ మంత్రి శ్రీ అబ్దుల్ హఫీజ్ పీర్జాదా మాట్లాడుతూ "ఇండియా చేసిన ప్రతిపాదన వెనుక నిగూఢ రహస్యం వున్నది. ఇండో—బాంగ్లాదేశ్‌ల ప్రతిపాదనను, ఆమోదించడమంటే బాంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించినట్లు కాగలదు. ఈవిషయాన్ని ప్రతిపక్షాలు గుర్తుంచుకోవాలి'' అని హెచ్చరిక చేశారు.

శ్రీకాకుళం జిల్లాలోని అనుదాలవలస గాంధీ దీనబంధు హరిజన హాస్టల్‌ను హఠాత్తుగా గవర్నర్ సలహాదారుడు శ్రీ శరీన్ తనిఖీ చేసినప్పటి దృశ్యం

వడుపువృత్తి యువతులతో లార్డ్ లాంబ్టన్ ఫోటోలు!

లండన్, జూన్ 4: వడుపువృత్తి యువతులతో సంబంధంగలదన్న 'సెక్స్ దుమారాన్ని' పురస్కరించుకొని సదరు రోజుల క్రిందట బ్రిటిష్ ప్రభుత్వం నుంచి రాజీనామా చేసిన లార్డ్ లాంబ్టన్ ఇద్దరు యువతులతో పడుకొని వుండగా ఫొటో తీసినట్లు ఆదివారం పత్రిక ఒకటి స్వయంగా ఒప్పుకున్నది!

ఈ పత్రిక వెల్లడించిన ఈ విషయం గురించి తాను తన న్యాయవాదిని సంప్రదిస్తున్నట్లు కూడా లార్డ్ లాంబ్టన్ విస్తు తెలిపారు.

విస్తృతం ప్రచారంగల 'న్యూస్ ఆఫ్ ది వరల్డ్' అనే పత్రిక తనసంపాదకీయంలో ఈ వ్యవహారం గురించి వ్రాస్తూ ఈ సెక్స్ దుమారంలో లార్డ్ లాంబ్టన్‌కు ప్రమేయం గలదన్న విషయాన్ని బలపరచడానికి తమ ఫొటోగ్రాఫర్లలో ఒకరు మాజీ వైమానికదళ శాఖ మంత్రి ఫోటోలు తీశారని అంగీకరించింది.

లార్డ్ లాంబ్టన్ తమ లండన్ గృహంలో ఈ విషయం గురించి విలేఖరులతో మాట్లాడుతూ "ఇదంతా నాకు చాలా ఆశ్చర్యంగా, వింతగావుంది'' అన్నారు.

"ఈ పత్రికలో వ్యాసం గురించి నేను నా లాయర్లతో సంప్రదిస్తున్నాను'' అని అన్నారు.

దక్షిణవియత్నాంలో తిరిగి భీకరపోరాటం ప్రజ్వలన

కమ్యూనిస్టుదళాలకు విశేషనష్టం వాటిల్లినట్లు సైగాన్ సైనికవర్గాల ప్రకటన

సైగాన్, జూన్ 5: దక్షిణ వియత్నామ్‌లో తిరిగి పెద్దఎత్తున పోరాటం ప్రజ్వరిల్లినట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

జనవరి 28 న కాల్పుల విరమణ జరిగిన తర్వాత తమపై దాడికి దిగిన కమ్యూనిస్టులతో దక్షిణ వియత్నాం సేనలు యుద్ధం చేయడం ఇదే ప్రథమం.

సైగాన్‌కు వాయువ్యంగా వంద కిలో మీటర్ల దూరంలోవున్న ఫియురే సమీపంలో జరిగిన భీషణ పోరాటంలో 59 మంది కమ్యూనిస్టు సైనికులు, 26మంది ప్రభుత్వ సైనికులు మరణించినట్లు లెఫ్టినెంట్ కల్నల్ లీ ట్రంగ్‌హిన్ తెలియచేశారు.

ప్రభుత్వ సైనికులు మరణించినవారు కాకుండా మరి 10 మంది తీవ్రంగా గాయపడినట్లు కర్నల్ హిన్ వెల్లడించారు.

కమ్యూనిస్టు సైనికులకు చెందిన రెండు ఆయుధాలు పట్టుబడినట్లు ఆయన చెప్పారు.

మరి ఎనిమిదిమంది ప్రభుత్వ సైనికుల జాడ తెలియడంలేదని, ప్రభుత్వ దళాలు మొత్తం 34 ఆయుధాలను కోల్పోవడం జరిగిందని సైనికవర్గాలవారు వెల్లడించారు.

24 గంటల తర్వాత ఈ ప్రాంతానికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో హఠాత్తమే వున్న మరొకచోట పోరాటం చెలరేగింది. ఈ పోరాటంలో 43మంది కమ్యూనిస్టు సైనికులు మరణించగా— ఇద్దరు ప్రభుత్వ సైనికులు గాయపడ్డారు.

కమ్యూనిస్టులకు చెందిన 20 ఆయుధాలు— 82 ఎమ్. ఎమ్. మోర్టార్లను ఉపయోగించే 100 తూటాలు పట్టుబడినట్లు కర్నల్‌హిన్ తెలియచేశారు.

ఆదివారంనాడు జరిగిన పోరాటం మిక్కిలి తీవ్రస్థాయిలో జరిగినదని— దాదాపు 10 మంది కమ్యూనిస్టు సైనికులు మరణించారని కూడా ప్రభుత్వ సైనిక వర్గాలవారు వెల్లడించారు. కమ్యూనిస్టులకు మాత్రమే విశేషనష్టం సంభవించినదని ఆయన చెప్పారు.

ఆర్.టి.సి. కార్మికుల కొట్లాట

1 వ పేజీ తరువాయి

టాక్సీవారిని హెచ్చరించడంతో యిరువర్గాలవారు కొట్లాటకు దిగారు.

వాగ్యుద్ధంగా ప్రారంభమయిన యీ రగడ క్రమంగా కొట్లాటగా పరిణమించింది. ఇరుపక్షాలవారు బస్సుస్టాండు బయట ముష్టియుద్ధానికి దిగారు. తరువాత కర్రలతో వాళ్లతో యథేచ్ఛగా కొట్లాడుకున్నారు.

ఇక్కడ ప్రతిరోజు ప్రైవేటుటాక్సీల వలన ఆర్. టి. సి. కి యిబ్బందులు కలుగుతున్నాయని, అధికార వర్గాలు తెలిపింది.

ప్రైవేటు టాక్సీలు, ఊరేగింపు బస్సులవారు ఆర్. టి. సి. కౌంటర్ల వద్దనే క్యాన్వాసింగ్ చేయడం జరుగుతుండి. ఈ విషయమై పెక్కుసార్లు అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. దాని ఫలితం లేకపోయింది. ఈ అంశంపై పెట్టిన పిటిషనులు మాత్రం ఆఫీసు ఫైళ్ళలో పేరుకు పోయాయి. అని ఒక ఆర్. టి. సి. ప్రతినిధి చెప్పారు.

నేటి యీ సంఘటనకు యీ ఒక్క విషయమే కారణమని, గత పది ఏళ్ళుగా యిక్కడ ప్రైవేటు వర్గాలకు రెండింటికీ గల పోటీ కూడా కారణం అని తెలుస్తున్నది. 1960 నుండి యీ యిరు పక్షాల మధ్య సంఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి.

ఇది యిలా వుండగా ఆర్. టి. సి. బస్సు స్టాండులోనికి వచ్చి యీ విధంగా ప్రైవేటు టాక్సీలవారు క్యాన్వాసింగ్ చేయడంవలన ఆర్. టి. సి. రెవిన్యూలో ఎంత నష్టం వస్తున్నది.

ఈ సంఘర్షణల అనంతరం ఉదయం పది గంటల నుండి ఆర్. టి. సి. బస్సుల రాకపోకలు తిరిగి పునరుద్ధరించబడడానికి పోలీసులు జోక్యం కలిగించుకున్నారు.

ఉభయ పక్షాల నాయకులతో సంప్రదించి, వారిని సమాధాన పరిచిన అనంతరం బస్సుల రాకపోకలు పునరుద్ధరించారు.

సికిందరాబాద్‌లో వర్ణాంతర వివాహం

హైదరాబాద్, జూన్ 5 మాజీ మంత్రి స్వర్గీయ అరిగె రామస్వామి మనుమరాలు చి. సౌ. అరుణాదేవిని శ్రీ పి. చినమునియప్ప కుమారుడు శ్రీ పి. మునియప్పకు ఆదివారం నాడు సికిందరాబాద్‌లో వర్ణాంతర వివాహం జరిగింది.

ఈ వివాహ మహోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వ న్యాయ కార్యదర్శి శ్రీ జె. వీరాస్వామి అధ్యక్షత వహించారు.

వివాహ కార్యక్రమాలను ప్రముఖ సర్వోదయ నాయకుడు శ్రీ గోరా నిర్వహించారు.

వధువు తండ్రి శ్రీ అరిగె భాస్కరరావుకు 25 సంవత్సరాల క్రితం శ్రీ గోరాయే వర్ణాంతర వివాహం జరిపారు. అప్పుడు హరి కుమార్తెకు కూడా వర్ణాంతర వివాహం జరిపారు.

ఆంధ్రప్రదేశ్ కుల నిర్మూలన సంఘం కార్యదర్శి శ్రీ డి. వి. రామారావు అభినందన పత్రం చదువగా, శ్రీ ఐ. బాపురెడ్డి కవితా గానం చేశారు.

ప్రత్యేక తెలంగాణా కాంగ్రెసుఫోరం అధ్యక్షుడు శ్రీ ఎం. చెన్నారెడ్డి వంటి ప్రముఖ రాజకీయ నాయకులతో పాటు, వర్ణాంతర వివాహాలు చేసుకున్న పలువురు దంపతులు యీ వివాహానికి హాజరయ్యారు.

వధువు తండ్రి శ్రీ అరిగె భాస్కరరావు ధన్యవాదం తెలిపారు. అంబేద్కర్ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ వేణుగోపాల్ వందన సమర్పణ చేశారు.

లక్నో, జూన్ 5: నిన్న బిహార్ (?) నగరంలో పోలీసు రాష్ట్రీయ (?) ... సమూహం దాడిచేసిన సంఘటనలో సిటీ మాజిస్ట్రేట్‌సహా 12 మంది వ్యక్తులు గాయపడ్డారు.

'బీహార్ నాయకత్వంలో ప్రస్తుతంమార్పుప్రసక్తిలేదు'

ముఖ్యమంత్రి శ్రీ పాండేతో చర్చల పిమ్మట కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శర్మ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 5: బీహార్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వంలో ప్రస్తుతానికి ఎట్టిమార్పు తలపెట్టలేదని కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ నేటి సాయంత్రం ఇక్కడ తెలియ జేశారు.

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కేదార్‌పాండేతో 40నిమిషాలసేపు సంభాషణలు జరిపినపిమ్మట డాక్టర్ శర్మ ఈ ప్రకటన చేశారు.

నాయకత్వం నుండి శ్రీ పాండేను తొలగించడానికి కొందరు శాసన సభ్యులు సంతకాల ఉద్యమాన్ని ప్రారంభించడాన్ని కూడా డాక్టర్ శర్మ తీవ్రంగా వ్యతిరేకించారు.

పార్టీసభ్యులు కష్టనిష్ఠూరాలను గురించి, సమస్యలను గురించి వారితో చర్చించడానికి అధిష్టానవర్గం ఎప్పుడూ ఇష్టపడుతున్నదని ఆయన అన్నారు.

దీనికి ముందు శ్రీ పాండే ప్రధానిమంత్రిని కూడా కలుసుకోడం జరిగింది.

ప్రధానితో యు. పి. అసమ్మతి వర్గీయుల చర్చలు

ఇది ఇలా ఉండగా పలువురు ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ నాయకులు నేడు ఇక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీనికలుసుకుని, రాష్ట్రంలో తిరుగుబాటువలన ఉత్పన్నమైన పరిస్థితిని గురించి వివరించారు.

వీరిలో ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ అజీజ్ ఇమామ్ కూడా ఉన్నారు.

శ్రీ తిలోక్‌సింగ్, కేంద్ర మాజీమంత్రి శ్రీ ఎ. పి. జైన్ కూడా ప్రధానిని కలుసుకున్నారు.

దీనికి ముందు శ్రీ డి. పి. బోరాత సహా పలువురు శాసన సభ్యులుప్రధాన మంత్రిని కలుసుకుని సంభాషణలు జరిపారు.

పార్టీ ప్రతిష్ఠను కాపాడడానికి గాను రాష్ట్ర శాసన సభ పార్టీ నాయకత్వంలో వెంటనే మార్పు తేవాలని వీరు ప్రధాన మంత్రిని గట్టిగా కోరినట్లు తెలుస్తున్నది.

ఈ తిరుగుబాటు ఏకగ్రీవంగా ఒక్కసారిగా వచ్చినదికాదని,వ్యవహారాలు అధ్వాన్నంగా తయారు కావడానికి జనసంఘం, ఆర్. ఎస్. ఎస్. ప్రముఖపాత్ర వహించినవని అసమ్మతి వర్గీయులు ప్రధానమంత్రికి వివరించినట్లు తెలుస్తున్నది.

కొందరు రాజకీయ వాదులైన ఉపాధ్యాయులు, జనసంఘంలో సంబంధాలవల్ల మీరట్, ఎటావా, అలహాబాద్ యూనివర్సిటీలలో ఆర్. ఎస్. ఎస్.శాఖలు ఏర్పాటు చేయడానికి తోడ్పడ్డారని కూడా వీరు ఆరోపించారు.

కిరసనాయిలు డబ్బాకు నిప్పంటుకొని ఇద్దరు స్త్రీల మృతి

హైదరాబాద్, జూన్ 5. వరంగల్ జిల్లాలోని బంగారుపల్లి గ్రామంలో గతవారం ఒక గుడిసెలో కిరసనాయిలు డబ్బాకు నిప్పంటుకున్నప్పుడు ఇద్దరు స్త్రీలు మరణించారు. 50 సంవత్సరాల స్త్రీ, ఒక లాంతరులో కిరసనాయిలుపోస్తున్నప్పుడుడబ్బాకు నిప్పు అంటుకున్నది.

బీహార్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం

పాట్నా, జూన్ 5: దేహ్రీ నియోజకవర్గం నుండి బీహార్ శాసనసభకు జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి ఖాలిద్ అన్వార్ అన్సారీ గెలుపొందారు. ఆయనతో 12 మంది అభ్యర్థులు పోటీచేశారు. బీహార్ మాజీ మంత్రి అబ్దుల్ ఖాయుమ్ అన్సార్ మృతి ఫలితంగా ఈ ఉప ఎన్నిక జరపవలసి వచ్చింది.

కాంగ్రెస్ అభ్యర్థితో పోటీచేసి ఓడిపోయిన వారిలో సమీప అభ్యర్థి సోషలిస్టు పార్టీకి చెందిన బాసవాన్ సిన్హాకంటె శ్రీ అన్సారీకి 4004 ఓట్లు ఎక్కువ వచ్చాయి. ఈ ఉప ఎన్నిక అందరి దృష్టిని ఆకర్షించింది. మిగిలిన 11 మంది అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు.

శ్రీ అన్సారీకి 20684 ఓట్లు శ్రీ బాసవాన్ సిన్హాకు 16680 ఓట్లు లభించాయి.

ఇటీవల బాంకా లోక్‌సభ ఉప ఎన్నికలో కాంగ్రెసుకు ఘోరపరాజయం సంభవించింది. తరువాత ఈ ఉప ఎన్నికలో కాంగ్రెసుకు విజయం లభించడం గమనార్హం. ఈసారి ఎన్నికలో కూడా తమ అభ్యర్థిని గెలిపించడానికి సోషలిస్టు నాయకులు శ్రీ లిమాయే, శ్రీ ఫెర్నాండెజ్ తీవ్రంగా కృషి చేశారు.

రాష్ట్ర విభజన అనివార్యం

1 వ పేజీ తరువాయి

అనివార్యం ఇటీవల ఆందోళన సందర్భంగా ఉభయ ప్రాంతాల ప్రజలు చూపిన సహనానికి, సహకారానికి, పరస్పర సోదర భావానికి మేము ఎంతో ఆనందిస్తున్నాము. తెలంగాణాలో ఆంధ్రులు, ఆంధ్రలో తెలంగాణ ప్రజల ప్రయోజనాలకు పూర్తిగా రక్షణ లభించగలదని ఉభయ ప్రాంతాల ప్రజలు పరస్పర సుహృద్భావంతో మెలగగలరని మేము దృఢంగా విశ్వసిస్తున్నాము'' అని తీర్మానం వివరించింది.

సత్వరం లక్ష్య సాధనకుగాను తమతమ ప్రాంతాలలో క్రియాత్మకమైన కార్యక్రమాలు రూపొందించడానికి గాను ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సంఘం, తెలంగాణా కాంగ్రెస్ ఫోరం యేర్పాటు చేసిన ఏ కమిటీలు రెండూ ఎంతో ఉత్సాహంగా పని చేస్తున్నందుకు ఈ సమావేశం సంతృప్తిని వ్యక్తం చేసింది.

ఈ రెండు కమిటీల కార్యక్రమాలు సమన్వయ సంఘాల సంయుక్త సమావేశంలో సమన్వయపరిచి, ఆవిధంగా తమమొత్తం కార్యక్రమాన్ని మరింత శక్తివంతంగా కొనసాగించాలని సమావేశం అభిప్రాయ పడింది.

విద్యుచ్ఛక్తి బోర్డు సిబ్బందికి కేంద్ర ప్రభుత్వ వేతనాలు

చైర్మన్‌కు తెలంగాణా ప్రతినిధివర్గం విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 5: విద్యుచ్ఛక్తి బోర్డు తెలంగాణా సిబ్బంది సంఘం ప్రతినిధివర్గం ప్రధానకార్యదర్శి శ్రీ కె. గంగాధర్ నాయకత్వాన రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డు చైర్మన్ శ్రీ కె. వి. శ్రీనివాసరావును కలుసుకుని విన్నపత్రం సమర్పించినది. అందులో 12 కోర్కెలను పేర్కొన్నది.

కేంద్ర ప్రభుత్వ జీతాల నిర్ణయ సంఘం సిఫారసులను ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డులోని రాష్ట్ర సిబ్బందికి వర్తింపచేయాలని కోరారు. తాత్కాలిక సహాయంగా ప్రతి ఉద్యోగికి రు. 50 లు, విద్యుచ్ఛక్తి బోర్డులో పని చేసేవారికి స్పెషల్‌గా విద్యుచ్ఛక్తి సరఫరా, నేరుగా ఉద్యోగాలలో నియామకాలు ఆపడం మొదలైన కోర్కెలనువారు పేర్కొన్నారు.

హైదరాబాద్ సిటీ సర్కిల్‌ను రెండుగా చేయాలని కోరారు. జూన్ 30వ తేదీలోగా కోర్కెలను పరిష్కరించాలని, లేకపోతే భవిష్యత్తులో అనుసరించదగిన కార్యక్రమాన్ని గూర్చి ఆలోచించడానికి తిరిగి కార్యవర్గం సమావేశమై నిర్ణయం గైకొనగలదని చైర్మన్‌కు ప్రతినిధి వర్గం తెలియ జేసింది.

చౌటపల్లి దోపిడీతో సంబంధంగల ముఠా గుర్తింపు

హైదరాబాద్, జూన్ 5: చౌటుపల్లి వద్ద ఆర్. టి. సి. బస్సుపై దాడిచేసిన దోపిడీ సంఘటనతో సంబంధంగల ముఠాను నల్గొండ జిల్లా పోలీసులు కను గొన్నారు.

గతవారం యీ దుర్ఘటన జరిగిన సంగతి పాఠకులకు తెలుసును.

బస్సులో ప్రయాణీకుల వద్ద గల సొమ్మును దోపిడీ చేసినవారిలో 5గురిని పోలీసులు గుర్తించారు.

ఉస్మానియా విద్యార్థి నాయకులపై అఘాయిత్యం

మేజస్ట్రేట్ ముందు ఏడుగురి హాజరు

హైదరాబాద్, జూన్ 5: ఉస్మానియా విద్యార్థి నాయకులు ఎం. శ్రీధరరెడ్డి, బి. పుల్లారెడ్డిలపై హత్యా ప్రయత్నం చేశారన్న ఆరోపణపై ఏడుగురిని హుమాయున్‌నగర్ పోలీసులు నేడు సిటీ మేజిస్ట్రేట్ వద్ద హాజరు పరచారు.

వీరిని రిమాండులో వుంచుతూ మేజిస్ట్రేటు ఉత్తర్వులు యిచ్చారు.

హైదరాబాద్, జూన్ 5: సైఫాబాద్ పోలీస్ డివిజన్ ప్రత్యేక బృందం రిక్షాలో సరఫరా (?) అవుతున్న 50 లీటర్ల లిక్కరును నేడిక్కడ స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా యిద్దరిని అరెస్టు చేశారు.

7-6-1973

గ్రహబలం

7-6-73 గురువారం

శ్రీ ప్రమాదీచ జ్యేష్ఠ శుద్ధ సప్తమి రాత్రి 7—30 కు మఖ పగలు 1—00 అగస్త్యోదయము. వర్ష సూచన. మృగశిర కార్తె తెల్లవారుజామున 3—50 కు ప్రవేశం ఫలితం మేఘాడంబరము —ఖండ వృష్టి. ఈరోజ వర్జ్యం—దుర్ముహూర్తములు గమనించి ప్రయాణములు నూతన వృత్తి స్వీకారము, అద్దె ఇండ్లు మారుట నూతన వస్త్రాభరణధారణము చేయవచ్చును.

మేషం: తీవ్రాలోచనలు సాగించి పట్టుదలగా కార్యాలు సాధిస్తారు. కుటుంబ సమస్యలున్నా భోజనసౌఖ్యం వుంటుంది. సహచరుల సహకారంవల్ల వృత్తి విషయాలు సంతృప్తికరంగా వుంటాయి.

వృషభం: యుక్తిగా మాట్లాడి కార్యాలు సాధిస్తారు. వృత్తి ఉద్యోగాలు సంతృప్తికరంగా వుంటాయి. కుటుంబ సౌఖ్యం లభిస్తుంది. సంఘంలో పలుకుబడి టుంది. ఆకస్మిక ధనాదాయం కొందరికి కలుగవచ్చు.

మిథునం: మీ మంచితనం, తెలివి తేటలు ఉపయోగపడే సమయంలో మాటతప్పడం వంటి పనులు చేసి మోసగాళ్ళ తరగతిలో చేరిపోతే ప్రమాదం వాటిల్లవచ్చు కనుక జాగ్రత్త మంచిది. విలాసాలలో తేలిపోతారు. బంధుమిత్రులను కలుస్తారు.

కర్కాటకం: ప్రయాణ తొందరలుంటాయి. నూతన వస్తువులకు అధిక వ్యయం చేస్తారు. వృత్తి ఉద్యోగాలలో శ్రమకు గురవుతారు. ఫలితం శూన్యం.

సింహం: అనుకూలమయిన రోజు. శుభ వార్తా శ్రవణం, యత్నకార్యసిద్ధి, వృత్తి ఉద్యోగాభివృద్ధి కుటుంబ సౌఖ్యం, మాట పలుకుబడి సంభవం.

కన్య: వ్యయ ప్రయాసలున్నా కార్యాలు సాధిస్తారు. వృత్తి ఉద్యోగాలలో శ్రమానంతరం మంచి ఫలితం పొందవచ్చు. సాంఘిక సామాజిక కార్యక్రమాలలో పాల్గొని కీర్తి ప్రతిష్ఠలార్జిస్తారు.

తుల: శత్రు రోగ ఋణాది ప్రభావం అదుపులో వుంటుంది. వృత్తి ఉద్యోగాలు లాభసాటిగా వుంటాయి. మీ ఆశలు— ఆశయాలు ఫలిస్తాయి. విలాసజీవనం గడుపుతారు.

వృశ్చికం: శ్రమ, త్రిప్పట గల కార్యక్రమాలలో పాల్గొంటారు. వృత్తి ఉద్యోగాలలో అదనపు బాధ్యతలు ఆరోగ్యాన్ని కృంగదీయవచ్చు. జాగ్రత్త అవసరం.

ధనుస్సు: కళత్రారోగ్యం విషయంలో కొంత లోపం వుంటుంది. అయినా ప్రత్యక్షమయిన హాని వుండదు. విలాసాలలో మునిగి తేలుతారు. వృత్తిలో పోటీవున్నా ప్రోత్సాహం వుంటుంది.

మకరం: వ్యవహారాలున్నా - శత్రువులు పొంచివున్నా, వృత్తి వ్యాపారాలలో పోటీ వున్నా, ఆరోగ్యం బాగులేకపోయినా దైవ రక్షణవల్ల హాని వుండదు. ప్రయాణాలలో జాగ్రత్త మంచిది.

కుంభం: మీ ఆలోచనలు బరువుగా వుంటాయి. కాని పట్టుదలలో కొన్ని కార్యాలు సాధిస్తారు. సంతానవర్గం వారి సమస్యలుంటాయి. వృత్తిలో కొంత ప్రోత్సాహం వుంటుంది.

మీనం: సాహిత్య కళారంగాలలో మీకృషి సాగుతుంది. బంధుమిత్రుల సమస్యలున్నా వారిని పరిష్కరిస్తారు. వృత్తి ఉద్యోగాలలో ఖ్యాతి లభించును. ఫలితం మధ్యమం.

లెబనాన్ విమానాలపై సిరియా నిషేధం

బీరూట్, జూన్ 5: సిరియా ఆదివారం సాయంత్రం తన గగనపరిధిని లెబనాన్ వాణిజ్య విమానాల ప్రయాణాలకు మూసివేసినట్లు డమాస్కస్‌లో అనధికారవర్గాలవారు వెల్లడించారు.

పర్షియన్ సింధుశాఖ దేశంలో లెబనాన్ వాణిజ్యాన్ని మరింత దెబ్బతీయడానికే సిరియా ఈ చర్యగైకొన్నట్లు భావిస్తున్నారు.

ఇక్కడ గతనెలలో పాలస్తీనా గెరిల్లాలకు, సైన్యానికి మధ్య పోరాటం ప్రారంభమైన దరిమిలా, లెబనాన్‌తో తన సరిహద్దును సిరియా మూసివేసిన నాటినుంచి సౌదీ అరేబియా, పర్షియన్ సింధుశాఖ -దేశాలతో లెబనాన్‌కు గల భూమార్గంమూసివేయబడింది.

రామగుండంవద్ద రు. 16 6 కోట్ల ఎరువుల ఫ్యాక్టరీ

కంప్రెసర్ హౌస్ నిర్మాణం పూర్తి

హైదరాబాద్, జూన్ 5 : కరీంనగర్ జిల్లాలోని రామగుండం వద్ద ప్రాంతంలోకెల్లా పెద్దదైన బొగ్గుగనులపై ఆధారపడి పని చేసే ఎరువులను ఉత్పత్తిచేసే బృహత్ యూరియా ఎరువుల కర్మాగారాన్ని నెలకొల్పుతున్నారు. దానికి రు. 16.6 కోట్ల ఖర్చు కాగలదు. రోజూ 15వేల టన్నుల యూరియా ఎరువులు ఉత్పత్తి కాగలవు.

ఈ యూరియా కర్మాగారంలో బొగ్గు పులుసు వాయువు కంప్రెసర్ హౌస్, ప్రెషర్ పంపుచే, సింథసిస్ సెక్షన్ల కంట్రోలు గది భారత ఎరువుల కార్పొరేషన్ ప్రణాళికా అభివృద్ధి విభాగం రూపొందించినది.

కంప్రెసర్ హౌస్‌ను రెండు పెద్ద కంప్రెసర్ మెషిన్ ఫౌండేషన్లపై నిర్మించారు.

ప్రాజెక్టు నిర్మాణం శాఖ సూపరింటెండెంటు శ్రీ కె. పి. తివారీ మొదటి బకెట్ కాంక్రీటు సిమెంటునుపోసి ఒక కంప్రెసర్ హౌస్ పునాదుల కాంక్రీటు పనికి ప్రారంభోత్సవం చేశారు.

600 మంది కార్మికులు రాత్రింబవళ్ళు పనిచేసి జూన్ 2 న పని పూర్తి చేశారు. ఈ ఫౌండేషన్ నిర్మాణవ్యయం రు. 2.5 లక్షలు అవుతుంది. ఈ బృహత్ కర్మాగార నిర్మాణాన్ని భారత ప్రభుత్వ సంస్థ అయిన జాతీయ భవన నిర్మాణ కార్పొరేషన్‌కు అప్పగించారు.

సూర్యాపేట వెంకటేశ్వర కాలేజీలో బి. ఇడి. కోర్సులు

సూర్యాపేట, జూన్ 5 : నల్గొండ జిల్లా సూర్యాపేటలోని శ్రీ వేంకటేశ్వరకాలేజీలో 1973 జూన్ నెల నుండి బి. యిడి. తెలుగు పండిట్ ట్రైనింగ్ కోర్సులను ప్రారంభించడానికి అన్ని విధాలా కృషి జరుగుతుందని, యీ కళాశాల ప్రిన్సిపాల్ నేడొక పత్రికా ప్రకటనలో తెలియ జేశారు.

"సర్వేపార్టీ" పద్ధతి రద్దు చేయాలి

గవర్నరు సలహాదారుకు సిబ్బంది సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 5: "సర్వేపార్టీ" పద్ధతివల్ల చాలా నష్టం కలుగుతున్నదని సూచిస్తూ దానిని రద్దు చేయాలని రాష్ట్ర గవర్నరు సలహాదారు శ్రీ వి. కె. రావు వద్దకు ఆంధ్రప్రదేశ్ సర్వే ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. పట్టాభిరామయ్య నాయకత్వాన వెళ్లిన ఒక ప్రతినిధి వర్గం విజ్ఞప్తి చేసింది.

సర్వేపార్టీ పద్ధతి అటు సిబ్బందికి, పన్నులు చెల్లించేవారికీ అందరికీ నష్టం కల్గిస్తున్నదని ఆరోయ (?) భారవర్గం అందజేసిన విజ్ఞప్తిపత్రంలో వివరించారు. ప్రతి జిల్లా ప్రాతిపదికగా "టౌన్‌సర్వేపార్టీ"ను పునఃప్రారంభించి, పెద్ద పట్టణం చేయాలని వారు ప్రత్యామ్నాయంగా సూచించారు.

గుంటూరులో 53 లక్షల ఆస్తిపన్ను బకాయిలు

ఆగస్టు నెలాఖరుకు వసూలు కావాలని కమిషనర్‌కు, మున్సిపల్ డైరెక్టర్ ఆదేశం

గుంటూరు, జూన్ 5 : గుంటూరు పట్టణంలో ఇంటిపన్ను బకాయిలు రు. 53లక్షలు బకాయిలు వున్నవని, ఈ మొత్తం ఆగస్టు నెలాఖరుకు వసూలు చేయాలని పురపాలక సంఘాల డైరెక్టరు శ్రీ ఎ. శ్రీనివాసాచారి నిన్న మునిసిపల్ కమిషనరును ఆదేశించారు.

శ్రీ శ్రీనివాసాచారి పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఈ మొత్తం వసూలు కాగానే అనేక అభివృద్ధి పథకాలు పట్టణ అభివృద్ధికి చేపట్టాలని ఆయన సూచించారు.

పట్టణ డ్రైనేజి మొదటి దశ పథకం 63 లక్షలతో త్వరలో పూర్తి కాగలదని (?) ఆయన అన్నారు.

గుడివాడ పురపాలక సంఘం వారు పూర్తి శాతం ఇండ్ల పన్నులు వసూలు చేసినందుకు అభినందిస్తూ, మిగతా పురపాలక సంఘాల వారి అసలు సిబ్బందిని ఉత్సాహపరిచి గుడివాడ మాదిరి ఘనత చేయాలని డైరెక్టరు సూచించారు.

పట్టణంలో అక్రమంగా రోడ్ల ప్రక్కన కట్టిన కట్టడాలు వెంటనే తీసివేయాలని, పట్టణాన్ని సుందర నగరంగా రూపొందించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన కోరారు.

గుంటూరులో పారిశుధ్యం చాలా అధ్వాన్నంగా వున్నదని, హెల్త్ ఆఫీసరు వెంటనే చర్యలు తీసుకొని పారిశుధ్యం అభివృద్ధికి కృషి చేయాలని డైరెక్టరు ఆదేశించారు.

బస్తర్ - భద్రాచలం రోడ్డు నిర్మాణానికి జనసంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 5 బస్తర్ — భద్రాచలం గిరిజన ప్రాంతాల మధ్య రవాణా సౌకర్యాలను అభివృద్ధిపరిచే నిమిత్తం రోడ్డును నిర్మించాలని, జనసంఘం ప్రాంతీయ సంఘటన కార్యదర్శి శ్రీ కె.ఎన్. భట్టాచార్య (?) ప్రభుత్వాన్ని కోరారు.

కేవలం రాష్ట్రాల సరిహద్దులు కారణంగా వేరుపడిన యీ ప్రాంతాల గిరిజనుల మధ్య కొంత సాంస్కృతిక ఏకత ఉందని, అందువలన యీ రోడ్డును నిర్మించడం ద్వారా భావసమైక్యతకు దోహదం కలుగుతుందని, ఆయన అభిప్రాయపడ్డారు.

మధ్యప్రదేశ్ జనసంఘం సంఘటనా కార్యదర్శి శ్రీ ఎం.ఎస్. గాడ్రే కూడా శ్రీ భట్టాచార్యతో వచ్చారు.

సర్వే విభాగం చైర్మన్ ఆత్మ హత్య

భద్రాచలం, జూన్ 5 : భద్రాచలంలోని సర్వేవిభాగం చైర్మన్ శ్రీ బి. రాములు (45) తన నివాసగృహంలో ఉరిపోసుకొని మరణించినట్లు నిన్న పోలీసులు కనుగొన్నారు. దర్యాప్తు జరుగుతోంది.



కావలెను

వరుస నెం.	ఉద్యోగం పేరు.	ఉద్యోగాల సంఖ్య మరియు రిజర్వేషనులు	జీతం స్కేలు, అలవెన్సులు.
1.	2.	3.	4.
1.	మాస్టర్ టెక్నీషియన్ (ఫిట్టర్/మిల్లర్/రేడియో మెకానిక్)	10 (షెడ్యూల్డు కులాలు 1, షెడ్యూల్డు జాతులు 1 మాజీ సైనిక సిబ్బంది 2, ఇతరులు 6).	రు.225.15 405.20. 445.ఐబి.20.485 (డిఏ రు. 160/హెచ్ ఆర్ఏ రు. 20—)
2.	మాస్టర్ టెక్నీషియన్ (వెల్డర్)	1	—డిటో—
3.	మాస్టర్ టెక్నీషియన్ (ఎలక్ట్రీషియన్)	1 (షెడ్యూల్డు కులాలు 1	—డిటో—
4.	మాస్టర్ టెక్నీషియన్ (లేబరేటరీ)	1	—డిటో—
5	సీనియర్ ప్లానర్	8 (షెడ్యూల్డు కులాలు 2, షెడ్యూల్డు జాతులు 2, మాజీ సైనిక సిబ్బంది 1 ఇతరులు—3)	—డిటో—
6.	పర్చుకస్టడీ అసిస్టెంటి	3 (షెడ్యూల్డు కులాలు 1)	—డిటో—
7.	అసిస్టెంట (సివిల్ ఇంజనీరింగ్)	1 (షెడ్యూల్డు కులాలు 1)	—డిటో—
8.	అసిస్టెంట (ఎలక్ట్రికల్)	1. (మాజీ సైనిక సిబ్బంది 1)	—డిటో—
9.	సీనియర్ ఇన్‌స్పెక్టర్ (అసెంబ్లీ)	1	—డిటో—
10.	సీనియర్ ఇన్‌స్పెక్టర్ (అసెంబ్లీ)	2 (షెడ్యూల్డు కులాలు 1) షెడ్యూల్డు జాతులు 1)	—డిటో—
11.	సీనియర్ ఇన్‌స్పెక్టర్ (కాంపోజిట్ ప్రొడక్షన్)	3 (మాజీసైనిక సిబ్బంది 1 ఇతరులు 2)	—డిటో—
12.	సీనియర్ ఇన్‌స్పెక్టర్ (కాంపోజిట్ ప్రొడక్షన్)	6 మాజీసైనిక సిబ్బంది 2 షెడ్యూల్డు కులాలు 1, ఇతరులు 3)	—డిటో—
13.	సీనియర్ ఇన్‌స్పెక్టర్ (స్టాండర్డ్సు)	1 (షెడ్యూల్డు కులాలు 1)	—డిటకి—
14.	సీనియర్ సెక్యూరిటి ఇన్‌స్పెక్టర్	1 (మాజీసైనిక సిబ్బంది 1)	—డిటో—
15.	హైస్కిల్డు టెక్నీషియన్ (ఫిట్టర్/మిల్లర్/గ్రైండర్)	4 (షెడ్యూల్డుకులాలు 1 మాజీసైనిక సిబ్బంది 1—ఇతరులు 2)	రు. 190.12.310.15 340 (డిఏ రు.160 హెచ్ఆర్ఏ రు.20—
16.	హైస్కిల్డు టెక్నీషియన్ (వెల్డర్)	1	డిటో
17.	హైస్కిల్డు టెక్నీషియన్ (ఎలక్ట్రీషియన్)	1	—డిటో—
18.	హైస్కిల్డు టెక్నీషియన్ (లేబరేటరి)	1 (మాజీసైనిక సిబ్బంది 1)	—డిటో—
19.	ప్లానర్ 'ఏ'	8 (షెడ్యూల్డు కులాలు 1, షె. జా—1; మాజీ సైనిక సిబ్బంది 1 ఇతరులు—5)	—డిటో—
20.	ఇన్‌స్పెక్టర్ 'ఏ' (స్టాండర్డ్సు)	2	—డిటో—
21.	ఇన్‌స్పెక్టర్ 'ఏ' (కాంపోజిట్ ప్రొడక్షన్)	9 (షె. కు. 2, షె జా 1, మాజీ సై. సిబ్బంది 1, ఇతరులు 5)	—డిటో—
22.	ఇన్‌స్పెక్టర్ 'ఏ' (అసెంబ్లీ)	1 (మాజీసైనిక సిబ్బంది 1)	—డిటో—
23.	హైస్కిల్డు టెక్నీషియన్ (ఎలక్ట్రానిక్స్)	1	—డిటో—
24.	సెక్యూరిటి ఇన్‌స్పెక్టర్	1 (మాజీసైనిక సిబ్బంది 1)	—డిటో—
25.	టర్నర్ 'ఏ'/ఫిట్టర్ 'ఏ'/ మిల్లర్ 'ఏ'/గ్రైండర్ 'ఏ'/ ఎలక్ట్రీషియన్ 'ఏ'	82 (షె. కు. 19, షె. జా 10 మాజీ సైనిక సిబ్బంది 22 ఇతరులు 31)	రు.160.8.184.9.265 ఐబి.10.285. (డి. ఏ రు. 135 — హెచ్ఆర్ఏ రు. 15 —
26.	ప్లానర్ 'బి'	2	—డిటో—
27.	హీట్ ట్రీట్‌మెంట్ ఆపరేటర్ 'ఏ'	1	—డిటో—
28.	వెల్డర్ 'ఏ'	2	—డిటో—
29.	పెయింటర్ 'ఏ'	2 (మాజీ సై. సిబ్బంది 1, ఇతరులు 1)	—డిటో—
30.	లేబరేటరి టెక్నీషియన్ 'ఏ'	1	—డిటో—
31.	ఇన్‌స్పెక్టర్ 'బి' (కాంపోజిట్ ప్రొడక్షన్)	8 (షె. కు. 1, షె. జా. 1, మాజీ సైనిక సిబ్బంది 2 ఇతరులు 4)	—డిటో—
32.	ఎలక్ట్రీషియన్ 'బి'/ ఫిట్టర్ 'బి'/ రేడియో మెకానిక్ 'బి'/గ్రైండర్ 'బి' టర్నర్ 'బి'	42 (షె. కు. 11, షె. జా. 5, మా.సై.సి.7 ఇతరులు 19)	రు. 115.5.130.6.172 ఐబి.6.190 (డి.ఏ. రు.115— హెచ్ఆర్ఏ రు. 10 —
33.	హీట్ ట్రీట్‌మెంట్ ఆపరేటర్ 'బి'	2 (షె. కులాలు 1, ఇతరులు 1)	—డిటో—
34.	వెల్డర్ 'బి'	1 (మాజీ సైనిక సిబ్బంది 1)	—డిటో—
35.	లేబరేటరి టెక్నీషియన్ 'బి'	1	—డిటో—
34.	డ్రెస్సర్ కమ్ కాంపౌండర్	1	—డిటో—

అర్హతలు మరియు అనుభవం :

ఉద్యోగాలు 1 నుంచి 15 వరకు ఐటిఐ/లేదా నేషనల్ అప్రెంటిస్‌షిప్ సర్టిఫికేట్. పెద్ద పారిశ్రామిక సంస్థలోఆయా ట్రేడ్సులో వరుసగా 5/4 సం. రాల అనుభవం కలిగివుండాలి.

ఉద్యోగాలు 2, 16, 28, 34 ఐటిఐ లేదా నేషనల్ అప్రెంటిస్‌షిప్ సర్టిఫికేట్. ఆయా ట్రేడ్స్ (వృత్తులు)లలో వరుసగా 5/4/2/1 సం. రాల అనుభవం కలిగి లేబులు— వెల్డింగ్ వగైరా ప్రెసిషన్ ఇన్‌స్ట్రుమెంట్సు ఎరెక్షన్, కమిషనింగ్‌లు బాగా తెలిసివుండవలెను.

ఉద్యోగాలు 3, 17 ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో ఐటిఐ లేదా నేషనల్ అప్రెంటిస్‌షిప్ సర్టిఫికేట్ లేదా డిప్లొమాహోల్డర్. ఎలక్ట్రికల్ ఇన్‌స్టలేషన్, మెషిన్‌టూల్స్ మెయింటెనెన్సు, ట్రాన్స్‌ఫార్మర్, స్విచ్‌గేర్ స్టేషన్ల రంగంలోని పేరుపొందిన ఇంజనీరింగ్ పారిశ్రామిక సంస్థలో ఐటిఐలకు వరుసగా 5/4 సం. రాలు డిప్లొమా హోల్డరులకు 2/1 సం. రం అనుభవం కలిగివుండాలి. ఎలక్ట్రికల్‌గాగాని ఎలక్ట్రానిక్‌గాగాని కంట్రోలు చెయ్యబడే మెషిన్‌టూల్సు సర్క్యూట్ డయాగ్రంలను చదివి ఎనలైజు చేసుకోగల పరిజ్ఞానం ఉండవలెను. మోటార్ల రివైండింగ్ వగైరాలలో కూడా అనుభవంకల అభ్యర్థులకు ప్రాధాన్యం.

ఉద్యోగం 4: కెమిస్ట్రీ మెయిన్‌గా బి. ఎస్‌సి. అన్నిరకాల ఉక్కు, అల్యూమినియం జింక్, మాగ్నీషియం అల్లాయిస్ వగైరాసహా ఫెర్రస్ అండ నన్ ఫెర్రస్ మెటీరియల్స్ క్వాలిటేటివ్ ఎనలసిస్‌లో 2 సం. రాల అనుభవం వుండవలెను. ఎలక్ట్రోప్లేటెడ్, అనోడిక్ కోటింగ్స్‌పై టెస్టింగ్‌లో అనుభవం అభిలషణీయం.

ఉద్యోగాలు 5, 19: ఎల్ఎంఇ అయి ఒక పెద్ద పారిశ్రామిక సంస్థ ప్రొడక్షన్, ప్లానింగ్ కంట్రోలు డిపార్టుమెంటులో వరుసగా 2/1 సం. రాల అనుభవంకలిగిఉండవలెను. పెర్ట్ సిపిఎం/ఎల్ఒబి ల వంటి టెక్నిక్స్ తెలిసి వుండవలెను.

ఉద్యోగం 6: ఎల్ఎంఇ అయివుండాలి. ప్రసిద్ధ ఇంజనీరింగ్ పారిశ్రామిక సంస్థ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటులో 2 సం. రాల అనుభవం కలిగివుండాలి. సింథటిక్ డేటా డెవలప్‌మెంటుకు వీలుగా షాప్‌ఫ్లోర్‌లోనే పరిశీలనలు జరిపి, అభివృద్ధి విధానలను సూచించ గలిగివుండాలి.

ఉద్యోగం 7: ఎల్‌సిఇ అయి వుండాలి. 2 ఏళ్లఅనుభవం వుండాలి. బిల్డింగులు— రోడ్లు ఆర్. సి. సి. నిర్మాణం, ఎస్టిమేషన్సు తెలిసివుండాలి. సర్వేయింగ్ తెలిసివుండాలి. నిర్మాణంలో కనీసం ఒక సం. రం పనిచేసి వుండాలి.

ఉద్యోగం 8: ఎల్ఇఇ అయివుండాలి. 2 ఏళ్ల అనుభవం వుండాలి. ఎస్టిమేటింగ్, ఇన్‌స్టలేషన్, ట్రాన్స్‌ఫార్మర్ ఒసిబిఎస్— బస్బర్, స్విచ్‌గేర్, ఇబటి కేబుల్ల వగైరాలలో పరిచయం కలిగివుండాలి. హెచ్‌విమెషినరీపవర్ వైరింగ్, మెయింటెనెన్సు, బిల్డింగుల ఇంటర్నల్ ఎక్స్‌టర్నల్ ఎలక్ట్రిఫికేషన్ సహా తెలిసివుండాలి. ఒక పేరుపొందిన సంస్థలో కనీసం ఒక సం. రమైనా పనిచేసి వుండాలి.

ఉద్యోగం 9: ఎల్ఎంఇ/ఎల్‌సిఇ/ఎల్ఇఇ అయివుండాలి. కాంపోనెంట్ల ఎన్విరన్‌మెంటల్ టెస్టింగ్, సబ్ ఎసెంబ్లీలు, ఎక్విప్‌మెంటులో 2 సం. రాల అనుభవం వుండాలి. క్లయిమాటిక్ చేంబర్స్ మెయింటెనెన్సు, సర్వీసింగ్‌లు తెలిసివుండడం అభిలషణీయం.

ఉద్యోగం 10: ఎల్ఎంఇ/ఎల్‌సిఇ/ఎల్ఇసిఇ అయివుండాలి. ఒకపెద్ద సంస్థలో ఎలక్ట్రానిక్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రో మెకానికల్ సబ్ అసెంబ్లీస్, ఎక్విప్‌మెంటు తనిఖీలో 2సం రాల అనుభవంకలిగి వుండాలి.

ఉద్యోగం 11: ఎల్ఎంఇ/ఫిజిక్స్ మెయిన్‌గా బి. ఎస్‌సి అయివుండాలి. యూనివర్సల్ మెజరింగ్ మెషిన్ ప్రొఫైల్ ప్రొజెక్టర్, టూల్‌మేకర్స్ మైక్రోస్కోప్ వగైరా వంటి వేర్వేరు ప్రిసిషన్ ఇన్‌స్ట్రుమెంట్స్ ఉపయోగించడంలోను, మెయింటెనెన్సులోను 2 సంవత్సరాల అనుభవం వుండాలి. ప్రిసిషన్ మెకానికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ మరామత్తు చెయ్యడం తెలిసి వుండడం అభిలషణీయం.

ఉద్యోగం 12: ఎల్ఎంఇ/ఫిజిక్స్ మెయిన్‌గా బి. ఎస్‌సి. పేరుపొందిన లైట్ ఇంజనీరింగ్ పారిశ్రామిక సంస్థలో ప్రిసిషన్ మెకానికల్ కాంపోనెంట్స్ తనిఖీలో 2 సం. రాల అనుభవం కలిగివుండాలి. వేర్వేరురకాల మెజరింగ్ ఇన్‌స్ట్రుమెంట్స్‌తో పరిచయం కలిగి వుండాలి. కాస్టింగ్స్— ఫార్జింగ్స్, ఫాసెనర్స్, స్ప్రింగ్స్ వగైరావంటి ఇన్‌కమింగ్ మెకానికల్ స్టోర్స్ తనిఖీ పద్ధతులు తెలిసివుండడం అభిలషణీయం.

ఉద్యోగం 13: ఎల్‌సిఇ/ఎల్ఇఇ/ఫిజిక్స్ మెయిన్‌గా బి. ఎస్‌సి. అయివుండాలి. ఇన్‌కమింగ్ ఎలక్ట్రిక్ ఎలక్ట్రానిక్ స్టోర్స్ ఇన్‌స్పెక్షన్‌లో 2 సం. రాల అనుభవంకలిగి వుండాలి. వేర్వేరు ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్ స్టాండర్డ్సు తెలిసివుండాలి.

ఉద్యోగం 14: ఒక రికగ్నయిజుడు యూనివర్సిటి గ్రాడ్యుయేటై, ఒక పెద్ద పారిశ్రామిక సంస్థలోగాని— సాయుధబలాలలోగాని ఇండస్ట్రియల్ సెక్యూరిటి, ఇంటెలిజెన్స్, విజిలెన్సు ఫైర్ ఫైటింగ్ డిపార్టుమెంట్లలో 5 సం. రాల అనుభవం కలిగి వుండాలి. జె. సి. ఒ. కు తక్కువహోదా గల మాజీ సైనిక సిబ్బందిలోనివారు దరఖాస్తు చెయ్యనక్కరలేదు.

ఉద్యోగం 18: ఎల్ఎంఇ/ఫిజిక్స్ మెయిన్‌గా బి.ఎస్‌సి. ఒక సుస్థిర పరిశ్రమలో మెకానికల్ టెస్టు లేబరేటరీలో ఒక సంవత్సరం అనుభవంతో, యూనివర్సల్ టెస్టింగ్‌మెషిన్, ఎక్స్‌టెన్సోమీటర్— ఇంపాక్టు టెస్టర్— హార్డ్‌నెస్ టెస్టర్ వగైరా వంటి వేర్వేరు మెకానికల్ టెస్టు ఎక్విప్‌మెంట్సు (పరికరాలు) ఫెర్రస్— నాన్ ఫెర్రస్, రబ్బర్— ప్లాస్టిక్ మెటీరియల్ ఎవాల్యుయేట్ చెయ్యడం నిమిత్తం తెలిసివుండాలి.

ఉద్యోగం 20: ఎల్ఇఇ/ఎల్ఇసిఇ/ఫిజిక్స్ మెయిన్‌గా బి. ఎస్‌సి., సోఫిస్టికేటెడ్ ఎలక్ట్రానిక్ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంటు టెస్టింగ్‌లో 1 సం. రం అనుభవం వుండాలి. స్టాండర్డ్ అండ్ సబ్ స్టాండర్డ్ ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంట్సుకు సంబంధించిన కాలిబ్రేషన్, మాటింగ్‌లు తెలిసి వుండాలి.

ఉద్యోగం 21: ఎల్ఎంఇ/ఫిజిక్స్ మెయిన్‌గా బి. ఎస్‌సి. అయివుండాలి. పేరుపొందిన లైట్ ఇంజనీరింగ్ పారిశ్రామిక సంస్థలో ప్రెసిషన్ మెకానికల్ కాంపోనెంట్స్ తనిఖీ (ఇన్‌స్పెక్షన్)లో ఒక సం. రం అనుభవం కలిగివుండాలి. వేర్వేరురకాల మెజరింగ్ ఇన్‌స్ట్రుమెంట్స్‌తో పరిచయం వుండాలి. కాస్టింగ్స్, ఫార్జింగ్స్, ఫాసెనర్స్, స్ప్రింగ్స్ వగైరావంటి ఇన్‌కమింగ్ మెకానికల్ స్టోర్సు ఇన్‌స్పెక్షన్ తెలిసివుండాలి.

ఉద్యోగం 22: ఎల్ఎంఇ/ఎల్ఇఇ అయి కాంపోనెంట్స్, సబ్ ఎసెంబ్లీస్, మరియు ఎక్విప్‌మెంట్ ఎన్విరన్మెంటల్ టెస్టింగ్‌లో ఒక సం. రం అనుభవం కలిగివుండాలి.

ఉద్యోగం 23: ఎల్ఇసిఇ/ఎల్ఇఇ లేదా ఐటిఐ (ఎలక్ట్రానిక్స్ ఎలక్ట్రికల్) ఎల్ఇసిఇ (ఎల్ఇఇ) లైతే ఒక ఏడాది అనుభవం, ఐటిఐ అయితే 4 ఏళ్ల అనుభవం, సెమి కండక్టరు ప్రింటెడ్ సర్క్యూట్ల పరిజ్ఞానం అభిలషణీయం.

ఉద్యోగం 24: ఇంటర్మీడియెట్‌లేదాతత్సమానమైనది. గ్రాడ్యుయేట్సుకు ప్రాధాన్యం. ఇండస్ట్రియల్ సెక్యూరిటి, విజిలెన్సు, ఇంటెలిజెన్సులలో ఒక పారిశ్రామిక సంస్థలోగాని సాయుధ బలాలలోగాని 4 సం. రాల అనుభవం.

ఉద్యోగం 25: ఐటిఐ/నేషనల్ అప్రెంటిస్‌షిప్ సర్టిఫికేట్ ఆయా వృత్తులలో ఒక పెద్ద పారిశ్రామిక ఇంజనీరింగ్ సంస్థలో 2 ఏళ్ల అనుభవం.

ఉద్యోగం 26: ఎల్ఎంఇ ఒక పేరుపొందిన ఇంజనీరింగ్ పరిశ్రమ ప్రొడక్షన్ ప్లానింగ్ కంట్రోల్ డిపార్టుమెంటులో కొంత అనుభవం వేర్వేరు శాఖల మధ్య సమన్వయం సాధించ గలిగివుండాలి.

ఉద్యోగాలు 27, 33: ఐటిఐ లేదా నేషనల్ అప్రెంటిస్‌షిప్ వరుసగా 2/1 సం. రాల అనుభవం. సుప్రసిద్ధ పరిశ్రమకు చెందిన హీట్ ట్రీట్‌మెంట్ షాపులో అయినా పనిచేసి వుండాలి. టూల్ మరియు స్టీల్స్, ఇతర ఫెర్రస్, నన్‌ఫెర్రస్ మెటీరియల్స్ హీట్ ట్రీట్‌మెంట్ ప్రాసెస్ క్షుణ్ణంగా తెలిసివుండాలి.

ఉద్యోగం 29: స్ప్రే పెయింటింగ్‌లోను తత్సంబంధమైన ఇతర పనులలో 4 సం. రాల అనుభవం వుండాలి.

ఉద్యోగం 30: రేడియో మెకానిక్‌గా ఐటిఐ/నేషనల్ అప్రెంటిస్‌షిప్ లేబరేటరీలో టెస్టింగ్, సెమికండక్టర్ సర్క్యూట్, ప్రింటెడ్ సర్క్యూట్‌ల తయారీలో 2 సం. రాల అనుభవం అభిలషణీయం.

ఉద్యోగం 31: ఎల్ఎంఇ లేదా ఐటిఐ/నేషనల్ అప్రెంటిస్‌షిప్. ఐటిఐ/నేషనల్ అప్రెంటిస్‌షిప్ హోల్డర్లకు లైట్ ఇంజనీరింగ్ పరిశ్రమలో ఉత్పత్తి చెయ్యబడిన మెకానికల్ కాంపోనెంట్స్ తనిఖీలో 2 సం. రాల అనుభవం. యూనివర్సల్ మెజరింగ్‌మెషీన్, ప్రొఫైల్ ప్రొజెక్టర్ వగైరావంటి ప్రిసిషన్ మెజరింగ్ ఇన్‌స్ట్రుమెంట్స్ ప్రయోగం తెలిసి వుండాలి. కొంత అనుభవంకల డిప్లొమా హోల్డరులకు ప్రాధాన్యం.

ఉద్యోగం 32: ఐటిఐ/నేషనల్ అప్రెంటిస్‌షిప్ అయివుండాలి. ఒకప్రసిద్ధ లైట్ ఇంజనీరింగ్ పరిశ్రమలో ఆయా ట్రేడ్స్‌లో ఒక సంవత్సరం అనుభవం వుండాలి.

ఉద్యోగం 35: ఎలక్ట్రానిక్స్/రేడియో మెకానిక్/ఐటిఐగా లేదా నేషనల్ అప్రెంటిస్‌షిప్. ప్రింటెడ్ సర్క్యూట్ల సోల్డరింగ్‌లో ఒక సం.రం అనుభవం. ప్రింటెడ్ సర్క్యూట్స్ తయారుచెయ్యడంలో అనుభవం అభిలషణీయం.

ఉద్యోగం 36: మిడిల్‌స్కూల్ లేదా హైయ్యర్ జనరల్ ఎడ్యుకేషన్. నర్సింగ్, ఫస్ట్ ఎయిడ్‌లలో రికగ్నయిజుడు సర్టిఫికేట్లు కలిగివుండాలి. ఒక సం. రం అనుభవం వుండాలి. ఫార్మసీలో డిప్లొమా సర్టిఫికేట్ కలిగివున్న అభ్యర్థులకు ప్రాధాన్యం.

వయస్సు: 35 సం. రాలు మించరాదు. (షెడ్యూల్డుకులాలు/జాతుల అభ్యర్థులక్కు 5 సం. రాలవేరకు, మాజీ సైనిక సిబ్బందికి రూల్సు ప్రకారం సడలించబడగలదు)

నోట్: జీతం, డిఏ, హెచ్ఆర్ఏలుగాక, ఉద్యోగాలకు ఇతర ఫింజ్ బెనిఫిట్లుకూడా వున్నాయి. 2. అసాధారణమైన అర్హతలు, అనుభవంకల అభ్యర్థులకు హెచ్చు ప్రారంభ జీతం యివ్వడం విషయం యోచించబడగలదు. 3. ప్రభుత్వ శాఖలు ప్రభుత్వరంగంలోని సంస్థలలో పనిచేస్తున్న వారు డిపార్టుమెంట్లుద్వారా దరఖాస్తు చెయ్యవలెను. 4. షెడ్యూల్డుకులాలు, షెడ్యూలుజాతుల అభ్యర్థులవిషయంలోను, అసాధారణమైన సందర్భాలలోను కంపెనీ రూల్సు ప్రకారం అనుభవం నిబంధన సడలించబడగలదు. 5. వరుస నెంబర్లు 1 నుంచి 31 ఉద్యోగాలకు ఇంటర్వ్యూకు పిలిపించబడిన అభ్యర్థులకు రైల్వే ట్రాన్స్‌పోర్టు రెండ్రుండోనీదుచూపిస్తే అతితక్కువదూరంలో కంపెనీ రూల్సు ప్రకారం రాకపోకలచార్జీలివ్వబడును. 6సెలెక్షన్‌విషయంలోఉత్తర ప్రత్యుత్తరాలేమీ జరపబడవు.

1. పూర్తిపేరు, 2. తండ్రిపేరు, 3. చిరునామా, (ఎ) ప్రస్తుతం (బి) పెర్మనెంట్, 4. పుట్టినతేదీ, 5. విద్యార్హతలు, 6. ట్రెయినింగ్, 7. అనుభవం, 8. ప్రస్తుతంచేస్తున్న ఉద్యోగం, 9. తీసుకొన్న జీతం, అలవెన్సులు (చివరి పే/పేస్లిప్ వంటి దాఖలా) 10. కోరుతున్నజీతం, 11. షెడ్యూల్డుకులం/జాతి/మాజీసైనికసిబ్బంది వగైరా.

పైవిధంగా వ్రాయబడిన దరఖాస్తును, ఇటీవల తీయించుకొన్న పాస్‌పోర్టుసైజు ఫోటో గెజిటెడ్ ఆఫీసర్‌చే ధృవీకరించబడిన యోగ్యతాపత్రాల కాపీలు, వరుస నెం. 1 నుం 14 వరకుగల ఉద్యోగాలకు రు 4 లకు, వరుస నెం 15 నుంచి 31 వరకుగల ఉద్యోగాలకు రు 2— వరుస నెం 32 నుంచి 36 వరకుగల ఉద్యోగాలకు రు 1 —లకు, క్రాస్‌చేసిన పోస్టల్ ఆర్డరు (షెడ్యూల్డుకులాలు/జాతుల అభ్యర్థులకైతే వరుసగా రు 1—ల 50 పై.ల 50—0 పై) జతపరచి, కవరు పైభాగంలో ఏ ఉద్యోగానికి దరఖాస్తు చేసినదీ వ్రాసి యీ ప్రకటన ప్రచురించబడిన తేదీనుండి పది రోజులలో క్రింది చిరునామాకు పంపవలెను.

Bharat Dynamics Ltd.
(A Government of India Enterprise)
Chandrayangutta Lines Hyderabad-500005

ప్రకటన నెం 6/73. తేది 31—5—1973.

అప్పు లభించును

రు. 10,000కు తక్కువగాని ఋణాలు, యింకా అంతకు మించిన ఏ పెద్ద మొత్తాలైనా స్థిరాస్తులు, పరిశ్రమలు, విలువైన సెక్యూరిటీ పై సరసమైన వడ్డీ, దీర్ఘకాలిక సులభ వాయిదాలపై తిరిగి చెల్లింపు పద్ధతిని ఏర్పాటు చెయ్యబడును. సత్వర నిర్ణయాలు, శీఘ్ర పరిష్కారాలు. మీ ప్రతిపాదన వివరాలు ఇంగ్లీషులో వ్రాయండి.

స్వస్తిక్ ఫైనాన్స్ కార్పొరేషన్
శాంతినివాస్, సెకండ్ ఫ్లోర్ ప్రార్థనసమాజ్
292/302, వి. పి. రోడ్డు,
బొంబాయి - 4.
టెలిఫోన్: 381131

టెండరు నోటీసు

ఖమ్మం రైల్వే గుడ్స్‌షెడ్ నుంచి జిల్లా పరిషత్తు గోడవున్‌కు జిల్లా పరిషత్ గోడవున్ నుంచి ఖమ్మం జిల్లాలోని అన్ని పంచాయతీ హెడ్‌క్వార్టర్సుకు 1973—74 లో మిడ్ డే మీల్స్ (మధ్యాహ్న భోజనం) పదార్థాల రవాణాకు సీలువేయబడిన టెండర్లు ఆహ్వానించబడుతున్నవి.

టెండర్లు సెక్రటరీ జిల్లాపరిషత్, ఖమ్మం వారికి 11—6—73 తేదీ మధ్యాహ్నం 3—00 గంటల లోపుగా గాని ఇంకా అంతకుముందే గాని చేరవలెను. అవి అదే రోజున సాయంత్రం 4—00 గంటలకు టెండర్లు పెట్టదలచినవారి, లేదా వారి అధికారం పొందిన ఏజంట్ల సమక్షంలో తెరువబడును. టెండరు ఫారాలు 1—6—73 నుంచి జిల్లాపరిషత్ ఆఫీసునుంచి ఆఫీసు పనిచేసే ఏ రోజున అయినా పొందవచ్చును.

(సం) ఎస్. అచ్చయ్యశాస్త్రి,
సెక్రటరీ,
జిల్లా పరిషత్, ఖమ్మం.

బలార్షా గవర్నమెంటు టింబరు డిపో, అమ్మకాలు

సెంట్రల్ రైల్వేలోని బలార్షావద్ద వున్న గవర్నమెంటు కలపడిపోవద్ద క్రింద చూపబడిన విధంగా గుంగ్రని కలప దూలాలు, రంపంతో కోయబడిన కలపలాటు ఎఫ్.ఒ.ఆర్. పద్ధతిని 13th June, 73 to 16th June, 73 వరకు ప్రతిరోజ ఉదయం 9 గం. లకు ప్రారంభించి బహిరంగ వేలములో అమ్మబడునని యిందు మూలముగా అందరికి తెలియజేయడమైనది.

గుంగ్రని కలప దూలాలు, రంపంతో కోయబడిన లాట్లలో దేనిని ముందుగా అమ్మకానికి పెట్టేది డిపార్టుమెంట్ నిర్ణయించగలదు. అయితే రంపంతో కోయబడిన కలపలాట్ల అమ్మకం 13—6—73 మ. 2—00 గంటలకు విక్రయించబడగలదని కూడా ఇందుమూలంగా తెలియచేయడమైనది.

ఉత్పత్తి రకం.	మ. మీ. లలో సుమారుగా మొత్తం పరిమితి
1. ప్లైవుడ్ 2 'ఏ' 3. టేకు గ్రేడ్—1 4. టేకు గ్రేడ్—2 5. టేకు గడలు.	7000—000
6. వాణిజ్యకాల దూలాలు రంపంతో కోయబడిన కలప (సైజు)	2000—000
1. టేకుజాసై 4'కుపై 2. టేకుసైజు 4'కుదిగువ	1060—000
3. మారుజాతి సైజు	500—000
4. మారుజాతి సీజను కలప.	50—000
5. ఘారుజాతిసైజు (టేడ్.150	—00

పాటదారులు కొనదలచిన కలప ఖరీదు రు. 10000 మించని పద్ధతిలో రూ. 500 —, రూ. 10000 మించిన రు. 3,000 రొక్కంగాని డిమాండు డ్రాఫ్ట్ రూపంలోగాని రెవిన్యూ డిపాజిట్ల పద్దు క్రింద ప్రభుత్వ ట్రెజరీ చలాను రూపంలోగాని డిపాజిట్టు చెయ్యవలెను.

ఇతర వివరాలు అమ్మకం షరతులు దిగువ సంతకం చేసినవారినుండి పొందవచ్చును.

వి. ఆర్. దేశ్‌పాండే,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
ఇంటిగ్రేటెడ్ యూనిట్, బలార్షా.
DOP-107/73

టెండరు నోటీసు

గుంటూరు రైల్వే గూడ్సుషెడ్డు నుండి గుంటూరు జిల్లాపరిషత్ కార్యాలయము గోడవున్‌కు, జిల్లా పరిషత్ గోడవును నుండి గుంటూరు జిల్లాలో నున్న పంచాయతీ సమితి గోడవున్లకు లారీలలో "కేర్‌ఫుడ్" పదార్థములు రవాణా చేయుటకు ఎత్తుడు, దింపుడు చార్జీలతో సహా సీల్డు టెండర్లు ట్రాన్స్‌పోర్టు కంపెనీల నుంచి కోరడమైనది. ఆహార పదార్థములను నెంకొకసారి లేదా తక్కువ వ్యవధులలో కార్యాలయము కోరిన ప్రకారము 1973 జూలై మాసము నుండి డి. 30.6.1974 వరకు రవాణా చేయవలసి యున్నది. ఒక్కొక్క కిలోమీటరునకు టన్నుకు మధ్యాహ్న భోజన పదార్థముల రవాణాకు రేటును తెలుపవలయును.

ధరావత్తుగా రు. 500.00 (అక్షరాల ఐదువందల రూపాయలు) గుంటూరు జిల్లా పరిషత్ సామాన్య నిధులకు జమకట్టి, సదరు చలానాను జతపరచి సీలువేసిన టెండర్లు దిగువ సంతకందారునకు 20.6.73 సాయంత్రము గం.4.00ల లోగా చేరవలయును. అదేరోజు సాయంత్రం గం.4.00 లకు కార్యదర్శి గారి సముఖమున తెరువబడును. అలస్యముగా చేరిన టెండర్లు నిరాకరింపబడును.

కంట్రాక్టు షరతు నిబంధనలు యితర వివరములు కార్యాలయము పనిచేయువేళల గుంటూరు జిల్లా పరిషత్ కార్యదర్శి గారి వద్ద నుండి పొందవచ్చును.

డి. పి. హెచ్. వెంకటపతిరాజు, బి ఏ
కార్యదర్శి,
జిల్లా పరిషత్ కార్యాలయము,
గుంటూరు—4

భారత ప్రభుత్వము

డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్
ఇంజనీరింగ్ డిపార్టుమెంటు
6వ అంతస్తు, శాస్త్రిభవన్,
35, హాడోస్ రోడ, మద్రాసు—6.

Tender Notice
No. CED/PE/15/73-74, dt. 31-5-1973

శ్రీహరికోట (వయా) సూళ్లూరుపేట, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్ద యీటు వంటి భారీపనుల నిర్వహణంలో అనుభవం కల కంట్రాక్టరుల నుంచి భారత రాష్ట్రపతి తరపున సీలువేయబడిన టెండర్లు ఆహ్వానించబడుతున్నవి.

1. శ్రీహరికోట దీవిలోని ఎస్ టి ఇ. ఎక్స్ (STEX) బిల్డింగులకు ఉక్కు తలుపులు కిటికీలు దించుటకు వీలగు (loured ventilators) వెంటిలేటర్లు సప్లయి.
సుమారుగా ఖరీదు రు. 1,75,000
ఎర్నెస్టుమనీధరావతు రు. 4,375
టెండరు డాక్యుమెంట్లఖరీదు: రు.25+ అమ్మకం పన్ను.

గమనిక: టెండరు దారు తమ యిష్టాన్ని బట్టి పనిలోని ఏ ఒక భాగానికైనా గాని లేదా రెండు భాగాలకు గాని రేటు తెలుపవచ్చు. ప్రతి భాగానికి వేర్వేరు టెండరు దారులకు గాని, రెండు భాగాలను గాని ఒకే టెండరు దారుకు గాని యిచ్చే అధికారం డిపార్టుమెంటుకు కలదు.

పైన పేర్కొనబడిన ఖరీదు చెల్లించి సంతకందారు ఆఫీసు నుంచి మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, శ్రీహరికోట, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి ఆఫీసు నుంచి ఆఫీసు పనిచేసే ఏ రోజున అయినా 6.6.1973 నుంచి 2.7.1973 వరకు ఉదయం 10 గం. నుంచి సాయంత్రం 4.00 గం. ల లోపుగా వరతులు టెండరు ఫారాలు పొందవచ్చును. టెండర్లు పెట్టదలచిన వారు పైన వివరించబడినటువంటి భారీ పనుల నిర్వహణకు తగిన సాంకేతిక సమర్థత, సిబ్బంది వున్నట్లు దాఖలాను టెండరు డాక్యుమెంట్లు కోసే దరఖాస్తులోనే చూపవలెను.

టెండర్లు కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్—సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, 6వ అంతస్తు, శాస్త్రిభవన్, 35, హాడోస్‌రోడ్, మద్రాసు—6 వారిచే 3.7.1973 తేది మధ్యాహ్నం2.30 గం.ల వరకు స్వీకరించబడి, అదే రోజున ఆయన చేతనే ఆఫీసులో మధ్యాహ్నం 3.00 గంటల నుంచి హాజరు కాగోరిన టెండరు దారుల లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

టెండరు డాక్యుమెంట్లలో నిర్ణయించబడిన విధంగా ఎర్నెస్టుమనీ టెండర్లతో పాటు పంపవలెను. ఎర్నెస్టుమనీజతపరచబడని టెండర్లు తిరస్కరించబడగలవు.

ఇన్‌స్ట్రక్షన్ ఇంజనీర్.

సంగ్రహ ప్రకటనలు

EDUCATIONAL

ACCOUNT TEST (ANDHRA PRADESH) — Guides for Parts: I, II, Executive Officers & P.W.D. Officers Tests available. Apply: Account Test Institute. 12/1-B, Police Commissioner's Office Road, Egmore, Madras-600008.

వైద్యము

అనెలకు మందు

కాళ్ళలో అనెలు : వేళ్ళు పాతుకుని పాదాలు నేలపై పెట్టి నడువలేక అనెలకు ఎన్నియో మందులువాడి నిరాశ చెందినవారు బహిర్లేపన తైలంవాడినఅనెలు తిరిగి రాకుండా శాశ్వతంగా మానును.వెలబుడ్డి పోస్టు ఖర్చులతో రు.6.75.
Meena & Co., P.B. No. 297, Madras-1

పుస్తకములు

వెల్డింగ్ గైడ్ — 6 రు, ఎలెక్ట్రికల్ గైడ్ రు.8, స్టీమ్ ఇంజన్ డ్రైవింగ్— 6రు, ఆయిల్ ఇంజన్ డ్రైవింగ్ రు. 6, మెకానిక్ గైడ్ — 6 రు, తెలుగు పుస్తకములు.
కోట కృష్ణమూర్తి— చింతగుంటపాలెం, మచిలీపట్నం (పి.ఒ.) కృష్ణాజిల్లా (ఎ.పి.)

"అధునాతన కుటీరపరిశ్రమలు" తెలుగు పుస్తకము. అనేక లాభదాయకమైన 'కుటీర పరిశ్రమల' వివరములు వ్రాసినారు. దీనివలవ వాలామంది ప్రతినెల వేలకు వేలు సంపాదించుచున్నారు. దీనియందు 224 పుటలు. గలవు. వెల రు. 10. చేతిపనులు 464 పుటలు వెల రు. 16. తపాలాఖర్చు 3.00
Cottage Industry (NP-25), P.B. No. 1262, Anguri Bagh Market, Delhi-6.

వైద్యము

కడుపు నొప్పులు (ఆపరేషన్ లేకుండు పురుషుల సరములబలహీనత, సుఖవ్యాధుల) స్త్రీల వ్యాధులకు గ్యారంటీ చికిత్స.
రవీంద్ర నర్సింగ్‌హోం, (రిజిష్టర్డు) చీరాల, ఒంగోలు జిల్లా, ఫోన్: 259.

ప్రకటన

గుడివాడ సబుకోర్టు ఫైలు ఒ. ఎస్. నెం. 23/59 రు దావాలో కోర్టువారి పుత్తరువుల ప్రకారం పామర్రు గ్రామంలోని శ్రీ కోటేశ్వర సినిమాహాలును ది. 26—6—73 నుండి ది 25—6—74 వరకు లన్నింగు చేసుకునే హక్కు ది. 19—6—73 తేదీ సాయంత్రం 3 గంటలకు గుడివాడ సబుకోర్టులో కోర్టువారి యెదుట శిరీసిరుగారి వలన బహిరంగముగా వేలము వెయ బడును. పాట షరతులు వగైరా యితరములు యీ దిగువ సంతకము చేసినవారి వద్ద పాటకాల ముందు గాని, అంతకు పూర్వము గాని తెలుసుకొనవచ్చును. ఇట్లు

గుడివాడ 22—5—74 ఉప్పలపాట వీరభద్రరావు బి. కాం. ఎల్. ఎల్. బి., అడ్వకేట్ అండ్ రిసీవరు గుడివాడ సబు కోర్టు ఒ. ఎస్. 23/59

టెండరు నోటీసు

పంచాయతీ సమితి — ఈపూరు

గుంటూరు జిల్లాలోని ఈపూరు పంచాయతీ సమితికి 10 కుట్టుమెషిన్లు సప్లయి చేయుటకు పేరు పొందిన ఫరంలనుండి దిగువ సంతకందారుచే సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు స్వీకరించుటకు ఆఖరు తేదీ. 11—6—73 అయియున్నది. కవర్లపైన కుట్టు మిషను సప్లయి చేయుటకు టెండర్లు అని వ్రాయవలయును. దిగువ సంతకందారు ఎట్టి కారణములు తెలుపకనే టెండర్లు నిరాకరించవచ్చును. మెషినులు ఈపూరు పంచాయతి సమితి ఆఫీసుకు సప్లయి చేయవలయును.

(సం.) జె. కోటేశ్వరరావు, బి. యస్‌.సి., (అగ్రికల్చర్) బి. డి. ఒ.

గ్రామ పంచాయతీ ఆఫీసు, ముమ్మిడివరం.

తూర్పు గోదావరి జిల్లా ముమ్మిడివరం గ్రామ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని మాతుల మరామ్మత్తుకు రూ. 4200, మట్టిరోడ్డు పోయుట రూ. 6400 —, మెటలురోడ్డు పోయుట రూ. 4300 —, గ్రావెలురోడ్డు పోయుట రూ. 3800 — చేయుటకు డయిపులకు రు.5000.00 కు సీలువేయబడిన టెండర్లు పంచాయితీ రిజిష్టర్డు కంట్రాక్టర్లనుండి 8—6—73తేదీ శుక్రవారం 3 గంటలకు తీసుకొనబడి అదే రోజు 3—30 గంటలకు హాజరైన టెండరు దార్ల సమక్షమున తెరువబడును. డిపాజిట్టు లేని టెండర్లు అంగీకరించబడవు. ఆఫీసుపని చేయు కాలములో మిగతా వివరములు తెలుసుకొనవచ్చును.

(సం.) ఎస్. రామచంద్రరావు, బి.ఎ., కార్యనిర్వాహణాధికారి.

స్క్రీన్ చదవండి
సుప్రసిద్ధమైన
ఫిలిం వార పత్రిక

ఏజంట్లు కావలెను

అన్నిరకముల ఆఫీసు కవర్లు, విజిటింగ్ కార్డులకు, ఆకర్షణీయమైన కమీషన్ పద్ధతిపై ఆర్డర్లు సంపాదించుటకు అనుభవజ్ఞులైన ఏజెంట్లు కావలెను.
పాండి ఎన్వలప్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, పాండిచేరి—1

1974 బొమ్మల కాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు. 160 డిజైన్లు. 35% కమీషన్. ఉచిత వివరాలకు వ్రాయండి.
LION OFFSET WORKS, P.B. No. 183, Civakasi.

పాలసీ పోయినది

లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మచిలీపట్నం, డివిజనల్ ఆఫీసు,

శ్రీ నీలి విష్ణుమూర్తి, వందోలు గ్రామం, బాపట్ల తాలూకా, గుంటూరు జిల్లా వారి జీవితంపై ఈ డివిజనల్ ఆఫీసుచే జారీచెయ్యబడిన 12973167 నెంబరు పాలసీ పోయినట్లు నోటీసు ఇవ్వబడినందున ఈ తేదీ నుంచి మాకు ఒక నెల రోజుల లోపుగా ఏ ఆక్షేపణ అందని పక్షంలో డూప్లికేటు పాలసీ జారీచెయ్యబడును.

మచిలీపట్నం, (సం) ఎస్.టి.రాజా,
18—5—73 సీనియర్ డివిజనల్ మేనేజర్

టెండరు నోటీసు

గుంతకల్లు మునిసిపాలిటీ

గుంతకల్లు మున్సిపాలిటీకి ఈ క్రింది కనపరచిన సామానులు సర్వీసులు 1973—74 సంవత్సరము సప్లయి చేయుటకు తిరిగి సీలు వేసిన టెండర్లు పిలువబడ్డాయి. సీలువేసిన టెండర్లు గుంతకల్లు మున్సిపల్ ఆఫీసులో కమీషనరుగాని, వారి అనుమతిపొందిన వారిచే గాని తేదీ 21—6—73 సాయంకాలము 4—00 గంటలవరకు తీసుకొనబడి అదే దినం సాయంకాలం 4—30 గంటలకు అప్పటికి హాజరుగానున్న టెండరుదారుల యెదుట సదరు టెండర్లు తెరువబడును.

టెండరు డిపాజిట్టు కట్టని టెండర్లు వాళీ చేయబడును. ఒక్కొక్క టెండరు షెడ్యూలు ఖరీదు రు. 1.04పై. లొప్పున మున్సిపల్ ట్రెజరీలో చెల్లించి పొందవచ్చును. డిపాజిట్టు మున్సిపల్ ట్రెజరీలోచెల్లించవలెను. 1965 వ సం. ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టం క్రింద జారీచేయబడిన యావత్తు రూల్స్ ఈ టెండర్లకు వర్తించును. మరియు నిర్ణయింపబడిన షరతులకు లోబడి టెండరు దార్లు టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

1. పబ్లిక్‌హెల్తుకుసంబంధించిన సామానులు
1. కన్సర్వెన్సీ సామానులు డిపాజిట్టు రు. 100—
2. టీకాల సామానులు డిపాజిట్టు రు. 50—
3. నైట్‌పాయిలు డమ్ములు డిపాజిట్టు రు. 100—
4. కొబ్బరినూనె— మరియు 501 బార్ సబ్బులు. డిపాజిట్టు రు. 200—
5. ట్రాక్టరుకు కావలసిన మానేను ఇతరములు. డిపాజిట్టు రు. 75—
6. పుక్‌కాంపెల్స్ తీయుటకు సామానులు డిపాజిట్టు రు. 25—
7. సల్ఫైజికార్బు డమ్ములు డిపాజిట్టు రు. 50—
8. అవాధతవములుతీసికొనిపోవుటకు బండి డిపాజిట్టు రు. 5—
9. మలేరియల్ ఆయిల్ డిపాజిట్టు రు. 5—
10. గుల్లసున్నము డిపాజిట్టు రు. 2—
11. మైలబండ్లకు కట్టుటకు బాడుగకు ఎద్దులు సప్లయి చేయుట. డిపాజిట్టు రు. 100—
12. పెటర్నటీ సెంటరులో గుడ్డలు ఉతుకుటకు. డిపాజిట్టు రు. 5—
2. జనరల్ సెక్షన్—
1. స్టేషనరీ మరియు టైపురైటింగ్ సామానులు. డిపాజిట్టు రు. 300—
2. డూప్లికేటింగు సామానులు (గిస్టెట్నర్ లేక కోరన్ కంపెనీ) డిపాజిట్టు రు. 150—
3. ప్రింటింగ్ మరియు బైండింగ్ పనులు చేయుట. డిపాజిట్టు రు. 25—
4. జంతువాహనములకు బిల్లలు డిపాజిట్టు రు. 5—
3. ఇంజనీరింగ్ సెక్షన్
1. వీధివిద్యుద్దీపములకు బల్బులుట్యూబులు డిపాజిట్టు రు. 300—
2. వాటర్‌వర్క్సు సామానులు డిపాజిట్టు రు. 300—
3. ఇంజనీరింగ్ సామానులు డిపాజిట్టు రు. 200—
4. ట్రాక్టరు టైర్లు, ట్యూబులు: సైజు— 11.4—28, 600—16 11.2—28, 400—19 7.50—16, 5.00—19 డిపాజిట్టు రు. 500—

గుంతకల్లు, (సం) బి.ఎల్. నరసింహం,
26—5—73 కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసర్.

శ్రీ బాలమురళికి ఆగస్టు 22 న గండ పెండేరము

రాజమండ్రి సభ నిర్ణయం

రాజమండ్రి, జూన్ 5: విజయశంకర సంగీత కళాశాల ఆధ్వర్యాన, శ్రీ మేడపాటి సత్యనారాయణరెడ్డి అధ్యక్షతను 3న ఇక్కడ జరిగిన పుర ప్రముఖుల సమావేశంలో సుప్రసిద్ధ కర్నాటక సంగీత గాయకుడు పద్మశ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణను, విజయ శంకర సంగీత కళాశాల ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో ఆగస్టు 22 వ తేదీన "గండ పెండేరం"తో సత్కరించడానికి నిర్ణయించారు. ఈ సత్కారసభకు అనాడు సుప్రసిద్ధ కర్నాటక సంగీత గాయకుడు శ్రీ చెంబై వైద్యనాథ భాగవతార్ అధ్యక్షత వహిస్తారు. 'ఆంధ్రప్రభ' మాజీ సంపాదకులు శ్రీ నీలంరాజు వెంకట శేషయ్య ప్రారంభోత్సవం జరుపుతారు. శ్రీ మేడపాటి సత్యనారాయణరెడ్డి అధ్యక్షుడుగా, శ్రీ నాళ్ళి కేదారేశ్వరుడు కార్యదర్శిగా, శ్రీ వారా శ్రీరాములు కోశాధికారిగా ఒక ఆహ్వాన సంఘం ఏర్పాటుచేయబడింది.

నేటి సభలో 'గండపెండెరము'నకు శ్రీ సంగీత హనుమంతరావు ఒక సావరిన్ బంగారం వాగ్దానంచేశారు. శ్రీ రామిన ఆదినారాయణ రు. 116 లు విరాళం ప్రకటించారు. శ్రీ జోస్యుల సూర్యనారాయణ తన విరాళం రు. 500 లకు చెక్కును అందించారు.

శ్రీయుతులు బుగ్గాపానయ్యశాస్త్రి, నాళ్ళి కేదారేశ్వరుడు, ఎం. ఎస్. బాలసుబ్రహ్మణ్య శర్మ, మద్దూరి శివరామకృష్ణయ్య, వి. ఎల్. ఎస్. వెంకట్రామయ్యలు ప్రసంగించారు.

ఆంధ్ర యూనివర్సిటీలో శాండ్‌విక్ కోర్సులు

వచ్చేఏడాదినుండి ప్రారంభిస్తున్నట్లు వైస్‌ఛాన్సలర్ శ్రీ ఎల్. బుల్లయ్య ప్రకటన

విశాఖపట్టణం, జూన్ 5: వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఆంధ్ర యూనివర్శిటి ఇంజనీరింగ్- కాలేజీలో శాండ్‌విక్ కోర్సులు ప్రారంభించబడతాయనివైస్‌చాన్సలర్ శ్రీ ఎల్. బుల్లయ్య 4 న ఇక్కడ అన్నారు.

యూనివర్సిటి గ్రాంట్స్ కమిషన్ సహాయ పాదనపై ఆంధ్రయూనివర్శిటి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌శాఖ ఇక్కడ గాంధీభవనంలో విద్యుచ్ఛక్తి, కంట్రోల్ సిబ్బందిలో, కంప్యూటర్ వినియోగంపై జాతీయ స్థాయిని ఏర్పాటు చేసిన వేసవి ఇన్‌స్టిట్యూట్‌కు ఆయన ప్రారంభోత్సవం జరిపారు.

నాలుగు వారాలపాటు నిర్వహింప బడే ఈ ఇన్‌స్టిట్యూట్‌కు వివిధ రాష్ట్రాల నుంచి ఇరవైమంది పాల్గొంటున్నారు.

ఇంజనీరింగ్ పట్టభద్రుల సంఖ్య గత 25 సంవత్సరాలలో తీవ్రంగా పెరిగినందుకు, వారిలో నిరుద్యోగం ప్రబలం కాగా ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రయోగాత్మక శిక్షణ ఆవశ్యకత గుర్తింపబడిందని, పరిశ్రమల అవసరాల కనుగుణంగా ఇంజనీరింగ్ విద్యను రూపొందించుకోవలసి వున్నదనీ అన్నారు. వచ్చే సంవత్సరం నుంచి ప్రారంభించనున్న శాండ్ ఏక్‌కోర్సులు ఇంజనీరింగ్, టెక్నాలజికల్ విద్యలో ఈ ప్రయోజనాన్ని సాధించగలవని ఆయన అన్నారు. ఈ కోర్సులలో శిక్షణ పొందిన వారికి పరిశ్రమలలో అప్రెంటిస్ శిక్షణ అవసరముండదని అన్నారు. ఇంజనీర్లలో నిరుద్యోగం కూడా చాలా వరకు పరిష్కారంకాగలదన్నారు.

ప్రొఫెసర్ ఎం. ఎస్. రాజు అధ్యక్షత వహించారు.

ప్రొఫెసర్లు కె. కృష్ణమాచార్యులు, ఎల్. బి. కె. శాస్త్రి, డాక్టర్ వి. రామమూర్తి ప్రసంగించారు.

విజయనగరం కాలేజి ఆవరణలో ఇంకా ఉద్రిక్త స్థితి

విజయనగరం, జూన్ 5: ఇక్కడ మహారాజా కాలేజి ఆవరణలో ఉద్రిక్త స్థితి కొనసాగుతుండగా కాలేజి, హైస్కూలు నిరవధికంగా మూసివేయడం కొనసాగుతున్నది. విద్యార్థులు, అధ్యాపకుల మధ్య సుహృద్భావం కల్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి. పోలీసులు 113 సెక్షన్ క్రింద కేసు రిజిస్టరు చేసుకుని కాలేజి ఆవరణలో కాపలా కాస్తున్నారు.

క్షామ నివారణ కార్యక్రమాలలో యువకులకు శిక్షణ

విశాఖలో జూన్ 18 నుండి పునశ్చరణ తరగతులు

విశాఖపట్నం, జూన్ 5: క్షామ నివారణ కార్యక్రమాలలో యువకులు పాల్గొనేందుకు ప్రభుత్వం తలపెట్టిన ఉద్యమం సందర్భంగా శిబిర నిర్వాహకులకు విద్యుక్తాధికారులకు, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్లకు జూన్ 18 వ తేదీ నుండి ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పది రోజుల పాటు పునశ్చరణ తరగతులు నిర్వహిస్తారు.

ఈ ఉద్యమం రాష్ట్ర సమన్వయాధికారి శ్రీ లవణం ఇక్కడకు వచ్చి వైస్-చాన్సలర్ శ్రీ ఎల్. బుల్లయ్య, రిజిస్ట్రారు శ్రీ ఎం. గోపాలకృష్ణారెడ్డి, డాక్టర్ కె. రంగరావు, డాక్టర్ ఆయ్యన్న సింహాద్రి ప్రభృతులతో ఈ సందర్భంగా చర్చలు జరిపారు.

ఈ పునశ్చరణ తరగతులలో, సుమారు 100 మంది పాల్గొనవచ్చునని శ్రీ లవణం చెప్పారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం 15 శిబిరాలు, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం 10 శిబిరాలు నిర్వహిస్తుంది.

శ్రీ లవణం తిరుపతి వెళ్ళి అక్కడ అధికార్లతో చర్చించారు.

మృతి

గిద్దలూరు, జూన్ 5: గిద్దలూరు జి ఆంధ్ర విద్యార్థినాయకులలో ఒకరైన శ్రీ టి. చంద్రశేఖర్ మే 26 న అకాలమరణం చెందారు. పలువురు సంతాపం ప్రకటించారు.

సత్యవరంలో రెవిన్యూ అధికార్ల దురుసు ప్రవర్తన

మేజిస్ట్రేటుచే జరిమానా, జైలుశిక్షలు విధింపు

నరసన్నపేట, జూన్ 5: నరసన్నపేట తాలూకా సత్యవరం గ్రామంలో లెవీధాన్యం వసూలుచేసే పొకుతో తన భర్త ఇంటికి, లేనప్పుడు అక్రమంగా ఇంట్లో ప్రవేశించి ధాన్యం ఇవ్వకపోతే వడకాడిక సీలువేసానని, అప్పన తీసుకుపోతాననీ చెప్పూటి తహసిల్దారు రెవిన్యూ ఇన్‌స్పెక్టరు సత్యవరం గ్రామ వ సభపను ఇరువురు గ్రామ పేదకులపై శ్రీమతి మగళ్ళ పద్మావతమ్మ అనే మహిళ స్వామిక న్యాయస్థాను జ్యుడిషియల్ మేజిస్ట్రేటుకోర్టులో ఒక ప్రైవేట్లుకంప్లెయింటును దాఖలుచేశారు.

జ్యుడిషియల్‌మేజిస్ట్రేటు శ్రీ డి.సీతారామారావు మే 10 వ కేసు విచారించి, మే 17 న తీర్పు ఇచ్చారు.

శ్రీమతి పద్మావతమ్మ వడకగదికి సీలువేసి, దుప్పలను విప్పపోయారని కూడ ఫిర్యాదు చేశారు.

మేజిస్ట్రేటు, ఒకటినుండి ఐదవముద్దాయి వరకు రు. 25 లు జరిమానా, అది చెల్లించకపోతే ఒకనెల జైలు శిక్ష విధించారు.

మరొక సెక్షన్ క్రింద రు. 50 లు జరిమానా అది చెల్లించకపోతే 15 రోజులు జైలు విధించారు. ఒకటనుండి మూడు వరకూగల ముద్దాయిలక ఐ. పి. సి. 380 సెక్షన్ క్రింద 3 నెలల శిక్ష, రు. 100 లు జరిమానా విధించారు. 4, 5 ముద్దాయిలను ఐ. పి. సి. 380 సెక్షన్ నేరం చెయలేదని 258 (1) సి. ఆర్. పి. సి. క్రింద వదిలి వేశారు.

లారీ ఢీకొని బాలుని మృతి

హైదరాబాద్, జూన్ 5: పన్నెండు సంవత్సరాల వయస్సుగల సయ్యద్ అక్బర్ అహ్మద్ అనే బాలుని శిక్షాల-సుమారు రోడ్డుపై నేటి ఉదయం ఒక లారీ ఢీకొట్టడంతో అతడు అక్కడికక్కడే మరణించాడు.

ఈ ప్రమాదంపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

శ్రీకాకుళంజిల్లాలో బెస్తల గ్రామానికి రోడ్డు మంజూరు

శ్రీకాకుళం, జూన్ 5 ఇక్కడకు 30 కిలోమీటర్ల దూరంలోగల ధర్మవరం వారిపేట గ్రామంలో మత్స్యపారిశ్రామికుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాకలెక్టరు శ్రీ కె. పురుషోత్తంనాయుడు, శ్రీకాకుళం నుండి పంచివేలంపేరుకు రోడ్డును అభివృద్ధి చేయడానికి రు 1 లక్ష మంజూరు అయినదని చెప్పారు. జిల్లాకలెక్టరు రెండు పంచీనీటిబావులను కూడా ఆ గ్రామానికి మంజూరుచేశారు.

శ్రీమతి కోమలమ్మ పురుషోత్తంనాయుడు నైలాను నూలు, నైలాన్‌త్రాళ్ళు, మొదలైన వాటికి 159 మత్స్యపారిశ్రామిక యువతులకు బహూకరించారు. వారికి ప్రతి ఒకరికి కొత్తవలల నిమిత్తం, పాతవలలు మరమ్మతుల నిమిత్తం రు 400 లు ఇచ్చారు.

సెయింట్ జార్జెస్-స్థాపించిన ప్రసిద్ధ కుటుంబంనుంచి ఆవిర్భవించిన బంగారు గులాబీ.

ది గాబ్రియల్ కో-ఎడ్యుకేషనల్ అకాడమి

(డే కమ్ రెసిడన్షియల్ స్కూలు స్విమింగ్‌పూల్‌తో)

సువిశాలమైన స్థలం - వసతి

ఇండియాలోని ఆంగ్లో ఇండియన్ ఎడ్యుకేషన్ ఇంటర్ స్టేట్ బోర్డుకు అనుబంధించ బడినది

ఐ ఎస్ సి కి తయారుచేయుటకు నర్సరి, కిండర్‌గార్టెన్

అడ్మిషన్లు తీసుకొనబడుతున్నవి.

ఉదయం 9 గం మధ్యాహ్నం 1 గం ల మధ్య సంప్రదించండి.

బ్లూమూన్ హోటల్, బేగంపేట, హైదరాబాద్-16. (ఏ పి.)కి

ప్రక్కనే వున్నది

హకీంపేట వద్ద జూన్ రెండవ తేదీన పైలట్ కోర్సులో శిక్షణ పొందినవారి ప్రదర్శనను తిలకిస్తున్న వైమానికదళం ఉపాధ్యక్షుడు ఎయిర్ మార్షల్ శ్రీ వి. మాక్స్

గోదావరి జలాలలో వెంకటేశ్వరరావు అస్థికల నిమజ్జనం

రాజమండ్రి, జూన్ 5: ఆంధ్ర యూనివర్శిటీ స్టేజి డైరెక్టర్, ప్రసిద్ధ రంగస్థల నటుడు కే. శే. కె. వెంకటేశ్వరరావు అస్థికలను జూన్ 3 వ తేదీ సాయంత్రం వృద్ధుడైన ఆయన తండ్రి శ్రీ కె. ప్రకాశరావు ఇక్కడ మార్కండేయఘాట్‌వద్ద పవిత్ర గోదావరీ నదీజలాలలో నిమజ్జనంచేశారు. స్థానిక కళాకారులైన శ్రీయుతులు రవణం శ్రీరాములు, పి.-బి. వీరాచార్యులు, ముమ్మిడి కృష్ణమూర్తి, దాకారపు వెంకట సుబ్బారావు ప్రభృతులు అనేకమంది కళాకారులు అస్థి నిమజ్జన సమయంలో హాజరై తమ శ్రద్ధాంజలి ఘటించారు.

అస్థినిమజ్జనానికి ముందు విశాఖపట్నం నుండి తండ్రి తీసుకువచ్చిన కుమారుని అస్థికల పాత్రను మార్కండేయఘాట్‌వరకు పూరేగింపుతో తీసుకువెళ్ళారు.— (మ. వి)

మనోవికాసినీ సమితి సంతాపం

చీరాల, జూన్ 4: ప్రసిద్ధ రంగస్థల నటులు శ్రీ కె.వెంకటేశ్వరరావు, శ్రీ అద్దంకి శ్రీరామమూర్తి, రచయిత శ్రీ తాపీ ధర్మారావు మృతులకు సంతాపం తెలియచేస్తూ గత గురువారం వేటపాలెంలో మనోవికాసినీ సమితి ఆధ్వర్యాన సమావేశం జరిగింది. శ్రీ ఎ. రామమూర్తి అధ్యక్షత వహించారు. సంతాప తీర్మానాలు చేయబడ్డాయి.

బందరుకళాకారులసంతాపం

బందరులోని కళాకారులు మే 25న ఎల్.ఐ.సి. ఎంప్లాయీస్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ హాలులో శ్రీ సనకా గోవిందరావు అధ్యక్షతన సమావేశమై నటుడు, దర్శకుడు శ్రీ కె. వెంకటేశ్వరరావు మృతికి సంతాపం తెలిపినారు. పలువురు నటులు, రచయితలు హాజరయ్యారు. శ్రీయుతులు ఆదివిష్ణు, పి. ఎస్. నారాయణ, సి. వేణుబాబు, లంక సుందరరామయ్య, ఎం.ఎస్.ఆర్. శాస్త్రి, పి.ఎల్. నరసింహం, ఐ. వి. కోనేశ్వరశాస్త్రి మున్నగు వారు శ్రీ కె. వెంకటేశ్వరరావు నటన, దర్శకత్వ విశేషాలను గురించి తమకు గల పరిచయం గురించి చెప్పారు. సభ వారు శ్రీ వెంకటేశ్వరరావు కుటుంబానికి సానుభూతి తెలుపుతూ గౌరీఎంటర్ ప్రైజెస్ వారు (మద్రాసు), శ్రీ వెంకటేశ్వరరావు నటించిన 'కన్నవయసు' సినిమా విడుదల రోజున ఒక ఆటకు వచ్చిన మొత్తాన్ని ఆయన కుటుంబానికి విరాళంగా యివ్వాలని కోరుతూ తీర్మానించారు.

పట్టణంలో పలువ్రదేశాలు కమిషన్ సందర్శన

కడప, జూన్ 4: కడపలో మార్చి 19న జరిగిన పోలీసు కాల్పులపై దర్యాప్తు జరుపుతున్న ఏకసభ్య కమిషన్ న్యాయమూర్తి శ్రీ కె. మాధవరెడ్డి, ఈ సంఘటన జరిగిన ప్రదేశాన్ని, దాని పరిసరాలను సందర్శించారు.

కమిషన్‌వెంట రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల తరఫున ప్రత్యేక న్యాయవాది శ్రీ టి చంద్రశేఖరరెడ్డి, కడపజిల్లా ఎన్. జి. ఓ.ల తరఫు ప్రధాన న్యాయవాది శ్రీ కె. సీతారామయ్య, మాజీ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు తరఫు న్యాయవాది శ్రీ ఎస్.సి.గంగిరెడ్డి, కడపజిల్లా ఎన్. జి. ఓ.లతరపు అదనపు న్యాయవాది శ్రీ ఎస్. నాగరాజశాస్త్రి, ఆర్.పి డిప్యూటి ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ అబారియో, సి. ఆర్.సి. కమాండెంట్ శ్రీ. ఎన్. శాక్సేనా, కడపజిల్లా ఎన్. జి. ఓ.ల అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ కె. రామమూర్తి కూడా వున్నారు.

కమిషన్ కడపపట్టణంలో కాల్పి రోడ్లను, వీధులను, సందులను, జిల్లా కలెక్టరు బంగళాను, జిల్లా పోలీసు కార్యాలయాన్ని, టవున్ నెం. 1 పోలీసుస్టేషన్, పాత కడపజిల్లా ఎన్. జి. ఓ.ల హోంను, ఈ సంఘటన జరిగిన సమయంలో సైన్య శిబిరం వున్న మరియు స్థలం సందర్శించారు.

సి. ఆర్.పి. ఏ స్థానాలనుంచి కాల్పులు జరిపిందో అట్టి కొన్ని ప్రదేశాలను, లాటీ చార్జీ ప్రారంభించిన ప్రదేశాన్ని కూడా కమిషన్ సందర్శించారు

'స్వల్పవిషయాలపై ఆందోళన తగదు'

నర్సరావుపేట సభలో శ్రీ శంకరగిరి హితవు

నరసరావుపేట, జూన్ 5: పార్లమెంటు సభ్యులు శ్రీ పరాహగిరి శంకరగిరి మే 30 వ తేదీన యిక్కడకువచ్చిన సందర్భంలో స్థానిక మున్సిపల్ హైస్కూలు ఆవరణలో పెద్దబహిరంగసభ జరిగింది. సభకు జిల్లా కాంగ్రెసు నాయకులు శ్రీ అనిసెట్టి కృష్ణారావు (అధ్యక్షుడు) అధ్యక్షత వహించారు.

శ్రీ శంకరగిరి సభలో ప్రసంగిస్తూ స్వాతంత్ర్యం వచ్చి 25 సంవత్సరాలుగడిచినా సామాన్యుని స్థితి మెరుగుపడలేదని, గ్రామీణ ప్రాంతాల పరిస్థితి మరింత శోచనీయంగా వున్నదని, రాజ్యాంగం ఆదేశించిన ప్రాథమిక సౌకర్యాలుకూడా ప్రజలకుసమకూర్చలేకపోయామని, దేశం కొంతమేరకు అభివృద్ధి సాధించినా సామాన్య ప్రజలకు ఆ లాభాలు దక్కలేదని అన్నారు. ప్రజలు అతి స్వల్పవిషయాలపై ఆందోళనకు దిగడం తగదని, విశాల దృక్పథంతో వ్యవహరించాలని కోరారు.

ప్రారంభంలో శ్రీశంకరగిరికిఆహ్వానసంఘం తరఫున పట్టణ వెనుకబడిన తరగతుల కాంగ్రెస్, నాయీ బ్రాహ్మణసంఘం కామగుల సంఘం, భవన నిర్మాణ పనివారల సంఘం, జోస్యలగడ్డ గ్రామ వెనుకబడిన తరగతుల కాంగ్రెస్‌సంఘం, తదితర అనేక సంఘాల తరపున పూలమాలలు వేసి స్వాగతమర్పించారు. శ్రీగిన్నెమునేని రింగయ్య శ్రీ గిరిని వేదికపైకి ఆహ్వానించారు.

జిల్లా కాంగ్రెసు నాయకులు శ్రీ ఎస్. వి. రావు స్థానిక న్యాయవాది శ్రీ కె. సూర్యనారాయణరెడ్డి, షేక్ ఖాదరువలి, శ్రీ మహమ్మదాలి ప్రభృతులు ప్రసంగించారు.

ఆహ్వానసంఘంతరపున డాక్టర్ కె. కరుణాకరరెడ్డి స్వాగతపత్రం చదివారు. శ్రీ షేక్ కాశిం సాహెబు వందన సమర్పణతో సభ విజయవంతంగా ముగిసింది.

ఉదయం శ్రీ శంకరగిరి బార్ అసోసియేషన్ సభలో ప్రసంగించారు. సెక్రటరి, అయ్యప్పకొండ సంయుక్త సమావేశంలోను, వర్తకసంఘం సమావేశంలో కూడా ప్రసంగించారు.

శ్రీ శంకరగిరి గౌరవార్థం శ్రీ అనిసెట్టి కృష్ణారావు విందు చేశారు.

భీమలాపురంలో ఆంధ్ర బ్యాంకు శాఖ

(మన విలేఖరి)

విశాఖపట్నం, జూన్ 5: ఇక్కడకు 10 మైళ్ళ దూరంలో గల భీమలాపురం గ్రామంలో ఆంధ్రా బ్యాంకు శాఖకు శ్రీ చల్లా శివశంకరం ప్రారంభోత్సవంచేశారు. పాకొల్లు ఏజెంటు శ్రీ కె. రామచంద్రమూర్తి స్వాగతం చెప్పారు. ప్రాంతీయ మేనేజరు శ్రీ ఆర్. సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

స్థానిక శాఖ ఏజెంటు శ్రీ పి. బాలకృష్ణరావు కృతజ్ఞతలు తెలిపారు.

విశాఖపట్నంలో కరోనరీకేర్ యూనిట్

విశాఖపట్నం, జూన్ 5: కింగ్‌జార్జి ఆస్పత్రిలో జూన్ 1 తేదీన గవర్నర్ గారు జలాలాబాదు శ్రీ హెచ్.సి.శరీన్ ప్రారంభించిన "ఇన్‌టెన్సివ్ కరోనరీ కేర్‌యూనిట్"ను కార్డియాలజిస్టు నిర్వహిస్తారని రాష్ట్ర ప్రభుత్వ మెడికల్, హెల్త్ సర్వీసుల డైరెక్టరు నిన్న ప్రకటించారు. హృద్రోగులకు చికిత్స చేయడానికి ఈ యూనిట్ ప్రయోగ పడుతుంది. ఉస్మానియా ఆస్పత్రిలో కూడా ఒక యూనిట్‌ను నెలకొల్పారు. ఒక వ్యక్తికి గుండెపోటు రాగానే ముందుగా కార్డియాలజిస్టు వద్దకు తీసుకువెడతారు.

విశాఖ ట్రేడుయూనియన్‌ల సంతాపం

విశాఖపట్నం, జూన్ 5: ఇక్కడ వివిధ ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులు రాష్ట్ర ఎలక్ట్రికల్ ఎంప్లాయీస్ యూనియన్ వ్యవస్థాపకుడు శ్రీ కె గురుమూర్తి అధ్యక్షతను సమావేశమై, నినాదప్రమాదంలో శ్రీ వసంత రాంబాబు శ్రీ బి వెంకటాయుడు, శ్రీ మోహనకుమార మంగళం మరణంపై సంతాపం వెల్లడించారు.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి పనివారి యూనియన్ మొన్న సమావేశమై వారి మరణానికి సంతాపం వెల్లడించింది కార్యదర్శి శ్రీ నయిన్ హబిబుల్లా అధ్యక్షత వహించారు.

ఉదయగిరి తాలూకా జై ఆంధ్ర ఫ్రంట్

ఉదయగిరి, జూన్ 4:—

ఉదయగిరి తాలూకా ప్రత్యేక రాష్ట్రోద్యమం కార్యకర్తలు, శాసన మండలి సభ్యులు శ్రీ వై. పి. రంగారెడ్డి అధ్యక్షతన సమావేశమై తాలూకా 'జైఆంధ్ర ఫ్రంట్' కార్యనిర్వాహక వర్గమునకు ఏకగ్రీవముగా ఈ క్రింది వారిని ఎన్నుకొన్నారు.

అధ్యక్ష వర్గం: శ్రీయుతులు మాలింగి నారాయణ, గజ్జలపల్లి వెంకటసుబ్బారెడ్డి, చెల్లూరు సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు చంద్ర వెంకటస్వామి చౌదరి వెగ్గవరపు నారాయణ, పూరంశెట్టి నారాయణ, కార్యదర్శులు: సయ్యద్ ఖాదర్‌వలీ, శ్రీ బసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, కొండూరు నూర్య నారాయణరాజు, కోశాధికారి శ్రీ కొసంటి లింగయ్య.

నీటికొరతవల్ల వన్యమృగాల పాట్లు

కొత్తగూడెం, జూన్ 5: కొత్తగూడెం సమీపంలో నీటికొరత, వనసంపదల గణనీయంగా అడవులలో నివసించే జంతువులు బాధ పడుతున్నవి.

నీటికోసం బయలుదేరిన అడవి పందులు నంది సుమారు ఇక్కడకు 50 వరకు సమీపంలోని గర్జ గ్రామంలో ప్రాంతానికి వచ్చి అంతరించిపోయినట్లు తెలుస్తున్నాయి.

అభివృద్ధి ఆశించే ప్రతి రైతూ

గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0

మాత్రమే వాడేందుకు యిష్టపడతాడు. ఎందుచేత?

అతను పండించే అన్ని పైర్లనుండి గ్రోమోర్ ఎరువులతో అధిక దిగుబడి పొందడమే!



గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0లో నత్రజని, భాస్వరామ్లము ఎక్కువగా వున్నాయి. అంటే 100 కిలోల ఎరువులో మొత్తం 56 కిలోల పోషక పదార్థాలున్నాయి. అందుచేత ఎకరా భూమిలో వేయవలసిన గ్రోమోర్ ఎరువుల మోతాదు మామూలు ఎరువులకంటే తక్కువ.

గ్రోమోర్ 28-28-0 వరి, గోధుమ, చెఱకు, నూనె గింజలు, చిరు ధాన్యాలు, మిరప, కూరగాయలు మరియు అన్ని పైరులకు వేయుటకు అనువైన, పోషక పదార్థాలు ఎక్కువ నిష్పత్తిలో లభింపజేయు కాంప్లెక్సు ఎరువు. ఇంతెందుకు — గ్రోమోర్ 28-28-0 వేసి ప్రతి పైరు నుంచి ఎక్కువ పంట దిగుబడి పొందవచ్చు.

దీనిలోని నత్రజని అమోనియా రూపంలో లభిస్తుంది కాబట్టి పైరుకు కావలసిన నత్రజని వృథాపోకుండా పైరు తీసుకుంటుంది. భాస్వరామ్లం నీటిలో కరుగుట వలన తొందరగా, తేలికగా మొక్కలు గ్రహింప గలవు. ఈ విధంగా ముఖ్యమైన రెండు పోషక పదార్థాలు వృథాకాకుండా సకాలంలో లభించడంతో మీ పైరు ధృఢమైన వ్రేళ్లతో ఏపుగా పెరుగుతుంది.

గ్రోమోర్ యూరియా అమోనియం-ఫాస్ఫేట్ 28-28-0 చిన్న చిన్న గుళ్లుగా వుంటుంది. అందుచేత పొలం అంతటా సమానంగా చల్లి మంచి ఫలితం పొందవచ్చు.



మామూలు రసాయన ఎరువులు వాడితే ఏమి జరుగుతుందో చూడండి: నీటిలోని నత్రజనిలో కొంత భాగం మురుగు నీటిలో కొట్టుకొని పోయి వృథా అవుతుంది. భాస్వరామ్లము, నీటిలో కరిగే స్వభావము తక్కువై, పైరుకు తగినంత లభించదు. కనుక మీ పైర్లకు పూర్తి పోషణ అందక దిగుబడులు తగ్గుతాయి.



గ్రోమోర్ ఎరువులు వేసినపుడు ఫలితం చూడండి: గ్రోమోర్‌లోని నత్రజని అమోనియా రూపంలో లభిస్తుంది కాబట్టి, భూమిలో నిల్వయుండి, పైరు పెరుగుతున్నంత కాలం లభిస్తుంది. భాస్వరామ్లము పూర్తిగా నీటిలో కరుగుతుంది కాబట్టి పైరుకు కావలసిన విధంగా సకాలంలో లభిస్తుంది. దీని వలన పైరుకు పూర్తి పోషణ కల్గుతుంది.



సజ్జ



చెఱకు



వ్యవసాయ విషయములలో ఉచిత సంప్రదింపులకు, మట్టి పరీక్ష వివరాలకు యీ క్రింది చిరునామాకు వ్రాసి తెలుసుకోండి:

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-500 003

coromandel gromor

చేనుకు చేవ, రైతుకు రొక్కం-గ్రోమోర్

AIYARS-CF. 416 TL

మా ప్రత్యేక కార్యక్రమం ప్రతి శుక్రవారం రాత్రి 7.45 గంటలకు వివిధ భారతి నుండి వినండి!

ఈ రోజే వేయించండి, జీవిత పర్యంతం హాయిగా సుఖించండి!

G.E.C.
ది జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్
G.E.C. రిజిష్టర్ ట్రేడ్ మార్కు అనుమతింపబడిన ఉపయోగదారు— ది జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

వేయించుటకు విశేష అవకాశం జూన్ 30, 1973 వరకు విదేశములకు పే దీలరుకు సంప్రదించండి

GEFC-13 TEL

హిందుస్తాన్ లివర్ లిమిటెడ్

మెంబర్లకు రిజిష్టర్ మూసివేత నోటీసు

1956 సం.రపు కంపెనీల చట్టం 154 సెక్షన్ ప్రకారం కంపెనీ మెంబర్ల రిజిస్టరు, షేర్ ట్రాన్స్‌ఫర్ పుస్తకాలు 22.6.1973 నుంచి 29.6.1973 వరకు (రెండు రోజులు సహా) మూసివేయబడును.

బోర్డు అనుమతిని

ఎస్. హెచ్. గుర్వాని,

హిందుస్తాన్ లివర్‌హవున్, సెక్రటరీ.
165—166, బాక్‌బే రిక్లమేషన్,
బొంబాయి 400 020
1—6—1973

కంపెనీ నోటీసు

1932 సం. రపు ఇండియన్ పార్టనర్‌షిప్ యాక్టు సెక్షన్ 45, సెక్షన్ 72 ల క్రింద యివ్వబడిన

పబ్లిక్ నోటీసు

కృష్ణా జిల్లా గుడివాడలో వ్యాపారం గలిగి నేను ఒక భాగస్వామిగా వున్న "మెసర్స్ శ్రీ ఉదయ లక్ష్మి టింబరు డిపో" అను ఫరం 12.3.73 నుంచి రద్దుచెయ్యబడినది. ఈ ఫరం తరపున మిగిలిన ఫరం భాగస్వాములెవరైనా 12.3.1973 తరువాత చేసే పనులకు నేను ఏవిధంగాను బాధ్యుడను కాను. వాటితో నాకెంతమాత్రం సంబంధం లేదు. అటువంటి పని లేక పనులతో సంబంధం కలవారు తమ స్వంత బాధ్యతపైన అలా చేసినవారు కాగలరు.

పగడాల వెంకటకృష్ణారావు,
సన్‌ఆఫ్ చింతయ్య 5వ వార్డు,
గుడివాడ, కృష్ణాజిల్లా.

పబ్లిక్ ఎప్పాయింట్‌మెంట్స్

సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు

అనంతపూర్ జిల్లా

అనంతపూర్ జిల్లాలోని గవర్నమెంట్ హాస్టల్సులో వార్డెన్/మేట్రన్ ఉద్యోగాలకు స్కేల్‌ఆఫ్‌పే రు. 96—6—144—8—200 పైన రూల్సు ప్రకారం అనుమతించబడే మామూలు అలవెన్సులతో దిగువ సంతకం చేసినవారు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. బి. ఇడి., అభ్యర్థులు కూడా ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చెయ్యవచ్చును. ఖాళీలు, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులు, డినోటిఫైడ్ జాతులకుమాత్రమే రిజర్వు చెయ్యబడినవి. దరఖాస్తులు దిగువ సంతకందారుకు 15—6—73 న గాని అంతకుముందు గాని చేరవలెను. అభ్యర్థులు ఇంటర్వ్యూకు, రిటెన్‌టెస్టుకు తమ స్వంత ఖర్చులపైనే అనంతపూరుకు రావడానికి సిద్ధపడవలెను.

బి. సూర్యనారాయణ.
డిస్ట్రిక్టు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ (జనరల్) అనంతపూర్.

ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక చదవండి



ఉస్మానియా ఆస్పత్రికి అనుబంధంగా "హృద్రోగాల పరీక్షా విభాగానికి" ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ బి. ఆర్. జె. శాస్త్రి మే 26 వ తేదీన ప్రారంభోత్సవం జరిపిన నాటి చిత్రం

నిక్సన్ రాజీనామా చేస్తే అమెరికా ప్రెసిడెంట్ ఎవరు?

న్యూయార్క్, జూన్ 4 : వాటర్ గేట్ సంక్షోభం వల్ల ప్రెసిడెంట్ నిక్సన్ గాని, ప్రెసిడెంట్ స్పిరో ఆగ్న్యూ గాని రాజీనామా చేస్తే అమెరికా ప్రెసిడెంట్ పదవి ఎవరికి లభిస్తుంది?

వా రిద్దరూ వైదొలగితే ప్రెసిడెంట్ పదవికి వేచియున్నవారిలో మూడవ అభ్యర్థి శ్రీ కార్ల్ ఆల్బర్ట్. శ్రీ ఆల్బర్ట్ (65) అంతగా ప్రచారంలోకిరాని రాజకీయనేత అయినా ఆయన ప్రతినిధుల సభ స్పీకర్. అందువల్ల ఈ పదవికి, మూడవ అభ్యర్థి అయినారు.

శ్రీ ఆల్బర్ట్, ఒక్లహోమా రాష్ట్రానికి చెందినవారు. ఆయనకు 1931లో రోడ్స్ స్కాలర్‌షిప్ లభించి ఆక్స్‌ఫర్డ్‌కు వెళ్ళారు. సెంట్ పీటర్స్‌లో విద్యార్థిగా న్యాయ శాస్త్రంలో డిగ్రీలను, సివిల్ లాలో డిగ్రీలను పొందారు.

శ్రీ ఆల్బర్ట్ విశ్వవిద్యాలయంలో జాతీయ అంతర్ కళాశాలల వక్తృత్వ పోటీలో ఛాంపియన్ షిప్పును గెలుచుకున్నారు.

బాంగ్లాదేశ్‌లో 2000 రాజకీయ హత్యలు

ఢాకా, జూన్ 5: గత మూడు రోజుల్లోను ఢాకా, ఛిట్టగాంగ్ జిల్లాలలో ఇద్దరు అవామీ లీగ్ కార్యకర్తలు హత్యకావించబడినట్లు అధికార వర్గాలు తెలియజేశాయి. హత్యకు గురి అయిన వారిపేర్లు అబ్దుల్ రెహమాన్, అబ్దుల్ బాటిన్ పాటిల్.

బంగ్లాదేశ్ విముక్తి పొందిన తరువాత ఏడాదిలోనే రెండువేల రాజకీయ హత్యలు జరిగాయి.

అవామీలీగ్ కుచెందిన కార్యకర్తలు 1500 మంది హత్య కావింపబడినట్లు అంచనా.

విమానాన్ని మళ్ళించి 24 వేల మైళ్ళు నడిపించిన సాయుధ యువకులు

బ్యూనోస్ ఏరిస్ జూన్ 5: కంపెనీకి చెందిన ఒక విమానాన్ని యిద్దరు సాయుధులైన యువకులు బ్యూనోస్ ఏరిస్‌కు మళ్ళించారు. అంటే ఆ విమానం బ్యూనోస్ ఏరిస్ విమానాశ్రయంలో దిగిన సమయానికి ఆ యువకులు యిద్దరు విమానంలో కనిపించలేదు. వా రిద్దరూ కూడా అంతకుముందే 'రెసిస్టెన్సియా' లోనే దిగి పారిపోయారు.

ఈ విమానం బ్యూనోస్ ఏరిస్ చేరుకోగానే సాంకేతిక సిబ్బంది విమానంలోని బ్యాటరీలను 'చార్జి' చేయడానికి జనరేటర్లను తగిలించారు. మళ్ళింపుదారులు విమానాన్ని యింకా మరికొన్నిచోట్లకు తీసుకుపోగలరని విమానాశ్రయానికి వచ్చిన విలేకరులు భావించారు. అయితే వైమానిక సిబ్బంది కూడా విమానంలో నుంచి బయటకు వచ్చినప్పుడు గాని మళ్ళింపుదారులు అంతకుముందే తప్పించుకు పారిపోయినట్లు తెలియలేదు.

పోలీసులు, అర్జెంటీనా ప్రభుత్వం దీనిపై ఎటువంటి వ్యాఖ్య చేయలేదు.

విమానం కమాండర్ కెప్టెన్ హ్యూగో మోలినా విలేకరులతో మాట్లాడుతూ "విమానాన్ని రెసిస్టెన్సియాకు తీసుకు వెళ్ల వలసిందిగా మళ్లింపుదారులు వున్నా ఆదేశించారు. అంతేకాక నేను ఆవిధంగా చేయకపోతే స్టీవార్డెస్‌ను చంపివేయగలమని కూడా బెదిరించారు. వారు ఎక్కడికి పారిపోయిందీ నాకు తెలియదు" అని చెప్పారు.

సాయుధులైన ఆ యువకులు విమానాన్ని 3రోజులపాటు 24వేల మైళ్ళు నడిపించారు.

అలబాక అగ్ని ప్రమాదంలో 63 కుటుంబాల ఆహుతి

భద్రాచలం, జూన్ 4: భద్రాచలానికి 80 కిలోమీటర్ల దూరంలో గల అలబాక వద్ద బుధవారంనాడు జరిగిన అగ్నిప్రమాదంలో 63 కుటుంబాలు ఆహుతి అయాయి.

ఈ దుర్ఘటనలో గ్రామంలోపాటు గడ్డివాములు, ధాన్యం పూర్తిగా నాశనమయాయి.

ఇందువల్ల సుమారు రు. 2 లక్షల ఆస్తి నష్టమయింది.

శ్రీ ఎస్. ఆర్. ఆర్. కృష్ణంరాజు అగ్ని బాధితులకు ధాన్యాలు వీరలు విరాళంగా యిచ్చారు.

ఢిల్లీ సుబ్రహ్మణ స్వామి ఆలయంలో కుంభాభిషేకం

వందలాది యాత్రికుల రాక

న్యూఢిల్లీ, జూన్ 4 : న్యూఢిల్లీ వద్ద గల సుబ్రహ్మణ్యం ఆలయం ఉత్తర స్వామి సందర్శించడానికి వందలాది యాత్రికులు వచ్చారు. జూన్ 7వ తేదీన జరుగనున్న కుంభాభిషేకానికి ముందుగా ఇక్కడ కొన్ని ఉత్సవాలు ప్రారంభమైనాయి.

స్కైలాబ్-1 కార్యక్రమం 10 రోజులు పొడిగించే సూచన

హ్యూస్టన్, జూన్ 4 : రోదసీలో మరమ్మతులు చేయవలసియున్న స్కైలాబ్ కమాండర్ చార్లెస్ కాన్రాడ్ రోదసీలో అత్యధిక కాలంగడిపి పాత రికార్డులను అధిగమించి కొత్త ప్రమాణం నెలకొల్పారు. శాస్త్రీయ అన్వేషణలను పూర్తి చేసుకోవడానికి స్కైలాబ్—1 కార్యక్రమాన్ని మరొక 10 రోజులపాటు పొడిగించే సూచన కనిపిస్తున్నది.

జెమిని, అపోలో వ్యోమగామి జేమ్సు లోవెల్ 1970 లో స్థాపించిన రికార్డులు కాన్రాడ నిన్న 10—47 నిమిషాలకు అధిగమించారు. అపోలోసునుంచి ప్రయోగించినప్పటినుండి ఇంత వరకు కాన్రాడ 208 గంటల 17 నిమిషాలు రోదసిలో గడిపారు. రెండు జెమినీ ప్లైట్లలో ఆయన 26 గంటల 13 నిమిషాలు, అపోలో 12 లో 244 గంటల 36 నిమిషాలు గడిపారు.

ప్రస్తుతం పైన వున్న వ్యోమగాములు మరమ్మత్తు చెయులేకపోతే వారి యాత్రా కార్యక్రమాన్ని మరో 10 రోజులపాటు పొడిగించే అవకాశం వున్నట్లు 'నాసా' అధికారులు ఒకరు నిన్న అన్నారు.

రక్షణశాఖ భవనంలో పట్టుబడిన వ్యక్తి

మూగవానివలె నటిస్తున్నాడట

న్యూఢిల్లీ, జూన్ 5: రక్షణ మంత్రిత్వ శాఖ భవనంలో మే 23న అనుమానాస్పద పరిస్థితులలో అరెస్టయిన గుర్తు తెలియని వ్యక్తి మూగవానివలె నటిస్తున్నట్లు తెలిసింది.

ఇంతవరకూ వూరు, పేరు తెలియని ఇతని వైద్య పరీక్షానంతరం నివేదికతో పాటు నిన్న అడిషనల్ చీఫ్ జుడిషియల్ మేజిస్ట్రేట్ శ్రీ కె. బి. ఆండ్లే ముందు హాజరు పరిచారు. ఆ వ్యక్తి మాట్లాడలేక పోవడానికి అవయవాలలో ఎట్టి లోపం లేదని వైద్య పరీక్ష నివేదికలో చెప్పారు.

అతనిని జూన్ 5వ వరకు జుడిషియల్ కస్టడీలో వుంచి, అతని మానసిక పరిస్థితిని సఫ్దర్‌జంగ్ ఆస్పత్రి స్పెషలిస్టు డాక్టర్ ఎ. కె. చటర్జీ పరిశీలించాలని కోర్టు ఆదేశించింది. ఇర్విన్ ఆస్పత్రి డాక్టర్ ఆయనను ఇంతకు ముందు పరీక్షించి మానసిక వ్యాధుల నిపుణునిచేత పరీక్ష చేయించడం మంచిదని సూచించారు.

ఇండియా, రష్యాల సంబంధాల అభివృద్ధికి సేవచేసిన వ్యక్తి

మోహన్ కుమారమంగళంకు రష్యా ప్రధాని జోహార్లు

న్యూఢిల్లీ, జూన్ 4: స్వర్గీయ మోహన్ కుమారమంగళం మృతికి సంతాపం తెలుపుతూ సోవియెట్ ప్రధాని శ్రీ అలెగ్సీ కోసిగిన్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి ఒక సందేశం పంపారు.

ఇండియా రష్యాల సంబంధాలను పటిష్టం చేయడానికి, ఇండియా ఆర్థికాభివృద్ధికి శ్రీ మోహన్‌కుమార మంగళం మహత్తరమైన సేవ చేశారని సోవియెట్ ప్రధాని జోహార్లు ఘటించారు.

శ్రీ కుమారమంగళం కుటుంబానికి తమ సంతాపం తెలుపవలసిందిగా ఆయన ప్రధానిని కోరారు.

అంతర్జాతీయ కార్మికసంస్థ ప్రత్యేక కమిటీ అధ్యక్షుడుగా శ్రీ పి. కె. బెనర్జీ ఎన్నిక

న్యూఢిల్లీ, జూన్4: అంతర్జాతీయకార్మిక సంస్థ సమావేశంలో ఆఫ్రికాలోని పలస రాజ్యాల ప్రతినిధులు పాల్గొనే విషయంపై ఆఫ్రికా నాయకులతో చర్చలు జరపడానికి సంబంధించి అంతర్జాతీయ కార్మికసంస్థ ప్రత్యేక కమిటీ అధ్యక్షుడుగా శ్రీ పి. కె. బెనర్జీ ఎన్నికైనారు. ఆయన జెనీవాలో భారత రాయబారిగా వుంటున్నారు.

జెనీవాలో జరగనున్న అంతర్జాతీయ కార్మిక సమావేశంలో పాల్గొనడానికి వచ్చే ఆఫ్రికా దౌత్యవేత్తల సంప్రదింపులను ఈ కమిటీ కలుసుకోనున్నట్లు ఇక్కడికి సమాచారం అందింది.

ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్న డి. యం. కె.

పాతకాంగ్రెస్ ప్రత్యామ్నాయపార్టీగా ఏర్పడగలదని తమిళనాడు పి. సి. సి. కార్యవర్గం ఆశాభావం

మద్రాసు, జూన్ 5: ఇటీవల లోక్‌సభకు దిండిగల్ నియోజకవర్గం నుంచి జరిగిన ఉప ఎన్నికలో డి. యం. కె. అభ్యర్థి ఓటమినిబట్టి చూస్తే అధికారంలోని డి. యం. కె. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినట్లు తమిళనాడు పాత కాంగ్రెస్ కమిటి కార్యవర్గం నిన్న అభిప్రాయపడింది.

ఈ ఎన్నికలో తమపార్టీ అభ్యర్థి ఓటమి అనుకోనిదైనా నిరాశచెంద నవసరంలేదని కూడా కార్యవర్గం ఒక తీర్మానంలో అభిప్రాయపడింది.

పార్టీ ఆశయాలు, విధానాలు, కార్యక్రమాలు సుస్పష్టంగా వున్నాయని, తీవ్రంగా కృషి చేస్తే ప్రజల అండదండలను సంపాదించ వచ్చునని దిండిగల్ ఉప ఎన్నిక ఫలితంవల్ల తేలిందని ఆ తీర్మానంలో అన్నారు.

శ్రీ పి. రామచంద్రన్ విలేకరులతో మాట్లాడుతూ దిండిగల్‌లో పార్టీ సాధించిన ఫలితాన్ని గురించి స్వేచ్ఛగా, నిర్మొహమాటంగా చర్చలు జరిగాయని అన్నారు. అధికారంలోని పార్టీ అవకతవకలు, అక్రమాలను పాత కాంగ్రెస్ బయట పెట్టినందునే—రాష్ట్రంలో డి.ఎం.కె. వ్యతిరేకత ప్రబలిందని కార్యవర్గం అభిప్రాయపడినట్లు ఆయన చెప్పారు.

కొంత వ్యవధి ఇస్తే పార్టీ రాష్ట్రంలో అధికారంలోని డి. యం. కె. కు నిజమైన ప్రత్యామ్నాయ పార్టీగా రూపొందగలదనే విశ్వాసాన్ని కొందరు సభ్యులు వ్యక్తం చేసినట్లు శ్రీ రామచంద్రన్ చెప్పారు.

ఇప్పటి తాత్కాలిక పరాజయాన్ని కృత నిశ్చయంతో కృషి చేస్తే అధిగమించ వచ్చునని కూడా వారు అభిప్రాయ పడ్డారు.

రెండు రోజులు జరిగిన కార్యవర్గ సమావేశంలో శ్రీ కామరాజనాడార్ మాట్లాడుతూ ఎన్నికలలో పార్టీ ఓడిపోయినా, పార్టీని గ్రామ, బ్లాక్ స్థాయిలలో పటిష్టం చేయాలని ఉద్బోధించినట్లు శ్రీ రామచంద్రన్ తెలిపారు.

డి. యం. కె. అవకతవకల గురించి అన్ని స్థాయిలలో ముమ్ముందు కూడా బయట పెడుతుండాలని, పాతకాంగ్రెస్ చక్కని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలదని ప్రజలు విశ్వసించగలరనే ఆశాభావాన్ని కూడా శ్రీ కామరాజ వ్యక్తం చేశారు.

డి. ఎం. కె. ప్రభుత్వానికి హెచ్చరిక

కార్యవర్గం మరొక తీర్మానంలో వచ్చే ఆగస్టులోగా మద్యపాన విక్రయ శాలలను మూసివేయకుంటే పాతకాంగ్రెస్ ప్రత్యక్ష చర్యకు దిగగలదని డి. యం. కె. ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

డి. యం. కె. ప్రభుత్వం రాష్ట్రంలో మద్యనిషేధాన్ని రద్దుచేయడం వల్ల నిరుపేదలు చెప్పరాని బాధలకు గురి అవుతూ, వారి జీవన పరిస్థితులు నానాటికి దిగజారుతున్నవని ఆతీర్మానంలో అన్నారు.

వచ్చే ఆగస్టు 30 లోగా రాష్ట్రంలో తిరిగి మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టకుంటే పాత కాంగ్రెస్ ప్రత్యక్ష చర్యకు దిగగలదని ఆ తీర్మానంలో హెచ్చరించారు.

బొంబాయిలో తిరిగి రైల్వే ప్రమాదం

రెండురైళ్ళు ఢీకొని 47 మందికి గాయాలు

బొంబాయి, జూన్ 4: సెంట్రల్ రైల్వే లోని రెండు సబర్బన్ రైళ్ళు నేటి మధ్యాహ్నం ఉత్తర బొంబాయిలోని విక్రోలివద్ద ఢీకొని 47 మంది గాయపడ్డారు.

సిటీ సబర్బన్ రైల్వే ప్రమాదానికి గురికావడం గత ఐదు రోజులలో ఇది రెండవసారి. గురువారం రాత్రి మలడ్‌వద్ద సంభవించిన రైలు ప్రమాదంలో 15 మంది మరణించారు.

పారిస్‌లో విమాన ప్రమాదంపై సోవియెట్ యూనియన్ మౌనం

మాస్కో, జూన్ 4: పారిస్ విమాన ప్రదర్శనలో నిన్న సోవియెట్ టి. యు. 144 విమానం కూలిపోయిన వార్తను సోవియెట్ యూనియన్ నిన్నటి వార్తలలో ప్రకటించలేదు..

సోవియెట్ వైమానిక అధికారులకు దిగ్భ్రాంతి గొలిపే ఈ వార్తను, ప్రమాదం జరిగిన నాలుగు గంటలతర్వాత కూడా ప్రకటించలేదు.

టాస్ వార్తా సంస్థ పారిస్‌లో విమాన ప్రదర్శన ముగిసిందని, ఇందులో 24 దేశాలు పాల్గొన్నాయని తెలిపిందిగాని, విమానప్రమాదం గురించి వెల్లడించలేదు.

ఇటీవల అనేక సోవియెట్ రోదసీ కార్యక్రమాలు విఫల మవుతున్న దృష్ట్యా, ఈ విమాన ప్రమాదం సోవియెట్ ప్రజలకు, సోవియెట్ వైమానిక రోదసీ సాంకేతిక పరిజ్ఞానానికి కూడా పెద్దనష్టం కాగలదు.

క్రిస్టియన్ అసోసియేషన్

విజయవాడ, జూన్ 4: విజయవాడ క్రిస్టియన్ అసోసియేషన్ సమావేశం శ్రీ బి. కృపానంద అధ్యక్షతను జరిగింది. డాక్టర్ ఎన్. ఐజక్ (గుంటూరు), శ్రీ బి.లాజరస్ (కోశాధికారి సి. ఎస్. ఐ) ప్రసంగించారు. శ్రీ ఆర్. కిష్టన్ (ప్రధాన కార్యదర్శి) నివేదిక సమర్పించారు. శ్రీ సి. సుందరసింగ్ (కోశాధికారి) వందన సమర్పణ చేశారు.

ఆవ్రో విమాన ప్రమాద సంఘటనపై సాక్షుల విచారణ పూర్తి

హైదరాబాద్, జూన్ 5 : మే 15న ఇక్కడ జరిగిన ఆవ్రో విమాన ప్రమాదం విచారణ జరుపుతున్న ఏకసభ్య కమిషన్ జస్టిస్ అల్లాడి కుప్పుస్వామి మొన్నటితో సాక్షుల విచారణను ముగించారు.

జూన్ ఏడవ తేదీన అన్ని పక్షాల వాదనలను కోర్టు వింటుంది.

కోర్టు ఇంతవరకు 17 సార్లు సమావేశమై, విచారణ జరిపించింది. 58 సాక్షులను కోర్టు విచారించింది.

రిజర్వుబ్యాంక్ నిర్ణయం వలన దుష్ఫలితాలు

అడిగా హెచ్చరిక

హైదరాబాద్, జూన్ 5: వాణిజ్యబ్యాంకులు రిజర్వు బ్యాంకువద్ద విధిగా డిపాజిట్ చేయవలసిన రిజర్వు నిధుల మొత్తాన్ని హెచ్చించటంవలన బ్యాంకులలోని కొంతమొత్తం నిధులను స్తంభింపచేసినట్లే కాగలదని కర్నాటక్ బ్యాంక్ డైరెక్టరుల మండలి అధ్యక్షుడు శ్రీ కె. ఎస్. ఎన్. అడిగా హెచ్చరించారు. రిజర్వుబ్యాంక్ తీసుకొన్న ఈనిర్ణయం వలన దేశంలోని బ్యాంకులు సుమారు రు. 170 కోట్లమేరకు నిధులను అదనంగా రిజర్వు బ్యాంక్‌వద్ద వృధాగా నిల్వ ఉంచవలసి వస్తుందని శ్రీ అడిగా నిన్న హైదరాబాద్‌లో పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ అన్నారు. ఈ చర్య ఫలితంగా బ్యాంకులు ఋణాలు మంజూరు చేయగల మొత్తాలు తగ్గిపోగలవని చిన్నకారు రైతులు, చిల్లరవర్తకులు ఇక ఋణ వ్యాపారుల దయా దాక్షిణ్యాలపై ఆధారపడవలసివస్తుందని, ఆయన అన్నారు.

దేశంలో హరిత విప్లవం సంభవించినప్పటికీ, గ్రామీణ ప్రాంతాలలో నిధుల పొదుపు తేలించినమేరకు జరగలేదని శ్రీ అడిగా అన్నారు.

కర్నాటక బ్యాంక్ ముఖ్యంగా పట్టణ ప్రాంతాలకంటే గ్రామీణ ప్రాంతాలపైనే ఎక్కువ దృష్టిని కేంద్రీకరించి చిన్నరైతులకు కార్మికులకు ఎక్కువగా తోడ్పడుతున్నదని శ్రీ అడిగా వివరించారు.

రు. 50 వేలు విలువచేసే నగల అపహరణ

హైదరాబాద్, జూన్ 5 : హుజూర్‌నగర్ తాలూకా మల్లారెడ్డి వాస్తవ్యులు నక్కెంటి పుల్లమ్మ యింటిలో గత ఆదివారం దొంగలు పడి రు. 50 వేలు విలువచేసే బంగారం, వెండి నగలను, విలువయినబట్టలను అపహరించుకు పోయారు.

శ్రీమతి పుల్లమ్మ కుమార్తె, అల్లుడు, మరి ముగ్గురు నౌకర్లు యింటిలో గాఢనిద్రలో ఉండగా దొంగలు బహుశాగత్తి సెకడు గుమ్మంలోంచి లోపల ప్రవేశించి, యీ దొంగతనం చేశారు.

రాజధానిలో మురికివాడల నివాసుల సమస్యలు

చర్చలకై 10వ తేదీన సమావేశం

హైదరాబాద్, జూన్ 5 : హైదరాబాద్, సికిందరాబాద నగరాలలోని గుడిసెలలో నివసించే హరిజనులు, మురికి వాడలలోను నివసించే మొదలైనవారి పరిస్థితులను మెరుగుపరచడానికి తగిన చర్యలపై పరిశీలన జరుపడానికై జూన్ 10 వ తేదీన వివిధ పార్టీలు, సంఘసేవా సంస్థల ప్రతినిధులతో ఒక సమావేశం జరుపాలని జంటనగరాల గుడిసెల నివాసుల సంఘం కార్యవర్గం నిన్న నిశ్చయించింది. కార్యవర్గ సమావేశానికి సంఘంఅధ్యక్షుడు శ్రీ సి. ఫి. ఆడమ్సు అధ్యక్షత వహించారు.

పరీక్షతప్పిన మెరింగ్ ఇంజనీరింగ్ అభ్యర్థులకు మినహాయింపు సౌకర్యం

హైదరాబాద్, జూన్ 5: ఇంజనీరింగ్ డిప్లొమా విద్యార్థులలో, పాత నిబంధనల క్రింద పరీక్షలలో తప్పిన మెరైనింగ్ ఇంజనీరింగ్ డిప్లొమా అభ్యర్థులు. కొత్త నిబంధనల క్రింద ప్రైవేట్ అభ్యర్థులవలె పరీక్షలకు హాజరు కావడానికి అనుమతించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. సాంకేతిక విద్యా డైరెక్టర్ సిఫార్సుపై ఈ చర్యలైకొన్నట్లు గవర్నరు సెలవిచ్చారు. శ్రీ శరీన్ మొన్న వెల్లడించారు.

కొత్తగూడెం క్రిందగల ప్రాక్టికల్ ట్రెయినింగ్ స్కీము నుండి, సెషనల్ రికార్డులు సమర్పించకుండా నెగ్గి వున్నవారు వుండి అర్హత విద్యార్థులకు మినహాయింపు యివ్వబడుతారు.

రొఖం ఇతర బహుమతులు

గొప్ప పొవ్యులారిటీ పోటీలో గెలవండి

ఎంట్రీ ఫీ లేదు. మీరు బహుమతి గెలిచి పెరారి పీరెం చెయ్యారి?

4 నాలుగు నుంచి 19 పందొమ్మిది వరకు గల అంకెలను ఖాళీ గళ్ళలో ఒక అంకె ఒకేసారి వాడుతూ నిలువు, అడ్డం, ఏ మూల ఎటునుకూడినా 46 నలభై ఆరు వచ్చేటట్లు వేయాలి.

ఎంట్రెన్సు ఫీ: ఎంట్రెన్సు ఫీ లేదు. ఇది పొప్యులారిటి పోటీ మాత్రమే.

మొదటి బహుమతి 5000 రొఖం. 2వ బహుమతి (200 లేదా అంతకు మించి) నేషనల్ ఎకో 3 బ్యాండ్ ఆల్‌వరల్డు హై-ఫి జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్ ఖరీదు రు. 250— 3వ బహుమతి: (300 లేదా అంతకు మించి) 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ నేషనల్ ట్రాన్సిస్టర్లు ఖరీదు రు. 250— 4వ బహుమతి: 10 కట్ గ్లాస్ పీసులు

ఆఖరు పోస్టింగ్ తేదీ: 19—6—73 రిజల్ట్సు: 22—6—73.

మొత్తం 42 వమూనా మాదిరి.

16	5	4	17
10	11	14	7
13	8	9	12
3	18	15	6

పోటీ నిబంధనలు: (1) ఎంట్రీ పంపడానికి సాదా కాగితం వాడండి. (2) ఈపోటీ మా ట్రాన్సిస్టర్ల అమ్మకం అభివృద్ధికై నిర్వహించబడుతుంది. (3) ఒక కుటుంబం నుంచి ఒక్క ఎంట్రీ మించి అంగీకరించబడదు. (4) దిద్దుబాట్లు, తుడుపులు అంగీకరించబడవు. (5) ప్రమోటర్లదే తుదినిర్ణయం అదే చట్టబద్ధమైనది. అదే ఈ పోటీకి ముఖ్య షరతు కూడా (6) సరైనదని అఫీషియల్ సొల్యూషన్‌కు బట్టి నిర్ణయించబడును. 3వ లేదా 2వ బహుమతులకు రొఖం యివ్వబడదు. (7) మొదటి బహుమతి (1) వా అఫీషియల్ సీల్డు సొల్యూషన్ 'ఏ'తో సమంగా వున్న ఎంట్రీ కివ్వబడుతుంది. (8) రెండవ బహుమతి 200 లేదా అంతకు మించి అఫీషియల్ సొల్యూషన్ 'బి'తో సమంగా వున్న ఎంట్రీలకివ్వబడును. (9) మూడవ బహుమతి: 300 లేదా అంతకు మించిన అఫీషియల్ ఫలితం "ఏ" "బి" లలో ఏ వరుసలోనైనా ఏ అంకెలోనైనా సమంగా వున్న ఎంట్రీలకివ్వబడును. (10) నాలుగవ బహుమతి: 10 మందికి నీటుగా, క్లీనుగా ఎంట్రీలు పంపినవారి కివ్వబడును. (11) విజేతలు తాము గెలుచున్న బహుమతులకు పోస్టేజి, ప్యాకింగు, లైసెన్సు రుసుములు చెల్లించవలెను. అవి ఎంత చెల్లించవలసినదీ ముందుగా తెలియజేయబడును. '12. 2, 3 బహుమతులు గెలుచుకొన్న వారు ఇతర ఖర్చులతోపాటు ట్రాన్సిస్టర్ ఖరీదు రు. 135— చెల్లిస్తూ మా నిబంధనలకు కట్టుబడి వుండవలెను. '13 రిజల్ట్సు ఎక్స్‌ప్రెస్ డెలివరీలో పొందడానికి 45 పైసలు పోస్టేజ్ స్టాంపులు పంపండి. '14, మీ అడ్రసు ఇంగ్లీషు లేదా హిందీలో వ్రాయండి. '15. ముమ్ముందు రిఫరెన్సు కోసం రూల్సు కాపీ మీ దగ్గర వుంచుకోండి. '16 ఒకటి మించి రైటు ఎంట్రీలు 1(వ బహుమతి) వస్తే బహుమతి సమంగా పంచబడుతుంది (17) ఆఖరు పోస్టింగ్ తేదీ మార్పే అధికారం ప్రమోటర్లకు కలదు.

Manager — Advtg. Department,
LILY SALES (27),
POST BOX 1846, DELHI-6.



లింటాస్ RIN. 6. 3-255 TE
హిందుస్థాన్ లివర్ వారి శ్రేష్ఠ ఉత్పత్తి

వరంగల్‌లో లారీ స్టాండ్‌కు ప్రారంభోత్సవం

వరంగల్, జూన్ 5: గ్రెయిన్ మార్కెట్ ప్రాంతంలో లారీ స్టాండుకు జిల్లా పోలీసు అధికారి శ్రీ ఎం. వి. భాస్కరరావు ప్రారంభోత్సవం చేశారు. లారీ యజమానుల సంఘం అక్కడ ఒక క్యాంటీను, విశ్రాంతిగది, మరుగుదొడ్లు ఏర్పాటు చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు. కార్మికులకు ఎక్కువ సౌకర్యాలు కల్పించ చేయాలని ఆయన కోరారు.

ఆర్. టి. ఒ. శ్రీ కె. వి. నాగేశ్వరరావు రవాణా పరిశ్రమ ప్రభుత్వానికి ఆదాయం తెచ్చే శాఖలలో ప్రధానమైనదని అన్నారు. ఐతే రోడ్ల అభివృద్ధికి తక్కువ సొమ్ము ఖర్చు చేస్తున్నదని అన్నారు.

లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు శ్రీ పి. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. శ్రీ రాధాకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

నర్సుల స్థితిగతులను మెరుగుపరచాలని విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 5: నర్సులకు బస్సులలో ప్రయాణం చేయడానికి, పాస్‌లు యివ్వాలని, యూనిఫారమ్, చాకలి, యితర అలవెన్సులు పెంపు చేయాలని కోరుతూ తెలంగాణా నర్సుల సంఘం ప్రతినిధులు యిక్కడ గవర్నరు సలహాదారు శ్రీ వి.కె. రావుకు వినతి పత్రం సమర్పించారు.

శ్రీమతి ఎఫ్. డేవిడ్, శ్రీ డి. భాస్కరరావు యీ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు.

వివిధ ఆసుపత్రులలో పనిచేస్తున్న నర్సుల స్థితిగతులను మెరుగు పరచాలి, 254 మంది నర్సులకు సెలెక్షన్ గ్రేడ్ యివ్వాలని, శిక్షణ పొందుతున్న నర్సులపై స్టైపెండ్‌ను పెంచాలని, వేతనాలను పునః సవరించాలని, ఆంధ్రోద్యమంలో సమ్మె చేసిన ఉద్యోగులకు యిస్తున్న విధంగా నర్సులకుకూడా రు. 50 లు గ్రాంటు యివ్వాలని, ఈనర్సులు కోరుతున్నారు.

శ్రీకాకుళం జిల్లాలో చట్టగాత్రి గ్రామంలోని హరిజనులకు పాడి పశువులను గవర్నర్ సలహాదారుడు శ్రీ హెచ్. సి. శరీన్ మే 31 న పంపిణీ చేసినప్పటి చిత్రం

ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ సిబ్బంది తీర్మానాలు

మచిలీపట్నం, జూన్ 5: ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీని కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పూర్తి హోదాగల భారత ప్రభుత్వ సంస్థగా త్వరలో రూపొందించడంవల్ల అతి ప్రధానమైన పరిశ్రమకు స్థిరత్వం ఏర్పడగలదని ఇటీవల జరిగిన ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ ఎంప్లాయీస్ యూనియన్ విజ్ఞప్తి చేసింది.

ఇంజనీరింగ్ పరిశ్రమలకు వేతనాల సంఘం చేసిన సిఫారసులను అనుసరించి సిబ్బందికి జీతాలు లభించు జరపాలని కూడా విజ్ఞప్తి చేసింది.



లిస్టర్ మరియు కిర్లోస్కర్ స్పేర్లలో స్పెషలిస్టు

అడికో స్పేర్స్ (ఇండియా)

రాజకోట—2 (గుజరాత్)

అప్పు లభించును

రు. 25,000– అంతకుమించి భూస్థితి, మిల్లులు, ఫ్యాక్టరీ, వ్యాపారం, షాపులు నగలు, ఇతరాసెక్యూరిటీలమీద దీర్ఘకాలికంగాను, తక్కువ వ్యవధికి అప్పు లభించును. మామూలు వడ్డీ, సులభ వాయిదాలు. ఉదయం 11 గం.కు మధ్యాహ్నం 2 గం.ల మధ్య సంప్రదించండి. లేదా ఇంగ్లీషులో వ్రాయండి.

C. G. Bhatt (Banker)
6-3 'Parag', 27 Paddar Road
Bombay-26. Phone: 382016



అశోక్ తన కేబినెట్‌ల ఫినిషింగ్‌లో అత్యంత శ్రద్ధ తీసుకుంటాడు

అతను అజాక్స్ గరుకు కాగితం మాత్రమే ఉపయోగిస్తాడు.

మేలురకాన్ని వాంఛించే అతనిలాంటి వడ్రంగి పనివారెప్పుడూ అజాక్స్ గరుకు కాగితంనే యిష్టపడతారు. ఎందుకంటే అజాక్స్ మంచి ఫినిష్‌ని యిస్తుంది. చాలాకాలం మన్నుతుంది.

అజాక్స్ గరుకుకాగితం నాణ్యతలో A-1

కార్బొరండమ్ యూనివర్సల్ లిమిటెడ్

మద్రాసు బొంబాయి కలకత్తా న్యూ ఢిల్లీ

సేవా నిరతిగల పరిశ్రమకి కావలసిన ప్రాథమిక పరికరాల సరఫరాదారులు

OBM 2387 TEL

అనకాపల్లి అభివృద్ధికి స్థానిక ప్రముఖుల సూచనలు

అనకాపల్లి, జూన్ 2: అనకాపల్లి సైకు యువజన సంఘం శ్రీ ధరాల మెమోరియల్ హాలులో మే 30న స్థానిక డైమండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆలోచనా సదస్సు జరిగింది. ఈ సదస్సులో శ్రీ చిన్నేటి విశ్వనాథం సమీకరణోపన్యాసమిస్తూ యిటువంటి సదస్సును ఏర్పాటు చేయడం యిదే మొదటి సారి యని, దీనికి ప్రచారమిస్తే ప్రతిపట్టణంలోనూ యిటు వంటివి ఏర్పాటవుతాయని చెప్పారు.

'సమాజానికి మనం చేయవలసిన సేవ' అనే పేరు క్రింద ఏర్పాటు చేయబడిన ఈ సదస్సులో స్థానిక ప్రభుత్వ ఆఫీసర్లనందరిని పిలిచి, స్థానిక సేవాసంస్థల ప్రతినిధులచే స్థానిక సమస్యలను చర్చించి, పట్టణాభివృద్ధికి కావలసిన పథకాలను ఆలోచించడమే ఈ సదస్సు ముఖ్య ధ్యేయం.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ వై. సూరిబాబు "ఆరోగ్యము" గురించి మాట్లాడుతూ కల్తీ ఆహార పదార్థముల అమ్మకమునపై చర్య తీసుకుని నగరపారిశుద్ధ్యముపై శ్రద్ధ చూపాలన్నారు. మునిసిపల్ హెల్త్ ఆఫీసరు డాక్టర్ జి. సి. అప్పలనాయుడు ప్రధాన అతిథిగా పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ అధ్యక్షుడు శ్రీ కె. రాము నాయుడు మాట్లాడుతూ, విద్యావిధానము చక్కగా ఉండాలంటే విద్యా సంస్థల యజమానులు, విద్యార్థి, ఉపాధ్యాయుల సంబంధాన్ని పటిష్టం చేయాలన్నారు. స్థానిక హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీ బి. వి. అప్పలనరసింహం ప్రధాన అతిథిగా ఉన్నారు.

ప్రేమ సమాజము అధ్యక్షుడు శ్రీ గంధి రంగారావు "పట్టణాభివృద్ధి" గురించిఉపన్యసిస్తూ నగరంలో భిక్షాటన వృత్తిని రూపుమాపుడానికి వారికై ప్రత్యేక జీవనోపాధి కేంద్రాలను ఏర్పాటు చెయాలన్నారు. సేవా సంస్థల ప్రతినిధులను పురపాలక సంఘములలో సభ్యులుగా నామినేట్ చేయాలన్నారు. బెల్లం మార్కెట్టును పూరికి దూరంగా తరలించి, షాప్‌మెంట్లను ఖాళీ చేయించాలని సూచించారు. తక్కువవరబడిగల ఉద్యోగుల సౌకర్యార్థం ప్రభుత్వం వారు ప్రత్యేక గృహ నిర్మాణపథకాన్ని చేపట్టాలని అభ్యర్థించారు. పరిశ్రమలకు కూడా ప్రాధాన్యత యిచ్చి అభివృద్ధి పరచవలసిన అవసరాన్ని ఉద్ఘాటించారు. మునిసిపల్ యింజనీరు శ్రీ ఎ. సుబ్రహ్మణ్యం ప్రధాన అతిథిగా హాజరయ్యారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి మేనేజర్ టి. మల్లికార్జునరావు కూడా వచ్చారు.

రోటరాక్ట్ చైర్మన్ కె. సత్యనారాయణ "యువతరము" గురించి చెప్తూ, యువకులను ఖాళీగా ఉండనీయకుండా ఏదో ఒక పనిని వారికి కల్పించాలని, రాజకీయనాయకుల నుండి మాత్రం దూరంగా ఉంచాలని అంటూ, డైమండ్స్ యూత్‌క్లబ్‌ను స్థాపించవలసిన అవసరాన్ని చెప్పారు. తాలూకా తహసీల్దారు శ్రీ ఎ. సూర్యనారాయణ ప్రధాన అతిథిగా వచ్చారు.

జేసీస్ అధ్యక్షుడు ఎస్. పైడిశెట్టి "వ్యవసాయము" గురించి మాట్లాడుతూ, ఎరువుల సరఫరాను నీటి పారుదల సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలన్నారు. చెరుకు రిసెర్చ్ స్టేషన్ సూపరింటెండెంటు శ్రీ రామకృష్ణశాస్త్రి ప్రధాన అతిథిగా వచ్చారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బి. అప్పలనాయుడు "సాంఘిక దురాచారము" లను గురించి మాట్లాడుతూ అవినీతి నిర్మూలనను సూచించారు. డిప్యూటి పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి. ఎస్. రామశర్మ ప్రధాన అతిథిగా విచ్చేశారు.

డైమండ్స్ క్లబ్ తరఫున క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ బి. హెచ్. వి. విశ్వనాథం బెల్లం పరిశ్రమను కోపరేటివ్ పద్ధతిమీద నెలకొల్పాలని సూచించారు. రంగుకోసం కలపబడుతున్న ప్రమాద పదార్థాల కల్తీ నిరోధించ బడాలన్నారు. మాల్‌న్యూట్రిషన్‌నుండి పిల్లల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. ఆడపిల్లలకు జూనియర్ కాలేజి అవసరాన్ని వివరించారు. ట్రంక్ రోడ్డును వెడల్పుచేసి, దానికి చుట్టూ ఒక రింగ్ రోడ్‌ను బైపాస్ రోడ్డుగా ఏర్పాటు చేయాలన్నారు. యువకులు రాజకీయ విషయాల్లో ప్రజల అభిప్రాయాలను సేకరించి ప్రజాప్రతినిధులకు అందజేసి సహకరించాలని సూచించారు. రైతులకు, వ్యవసాయముపై అభిరుచి గల యువకులకు చెరుకు రిసెర్చి స్టేషన్‌కు అనుబంధంగా ఒక ట్రయినింగు కాలేజీని స్థాపించవలని కోరారు. లాటరీలను, బ్రాకెట్లను గట్టిగా విశేధిస్తూ ప్రోత్సాహకులను శిక్షించాలన్నారు.

పలువురి అభిప్రాయ ప్రకటనల అనంతరం శ్రీ చిన్నేటి విశ్వనాథం సమీక్షిస్తూ అన్నిటి కంటె పెద్ద సమస్య అధిక ధరలని, పెద్దవారి నుండి చిన్నవారి వరకూ అలవాటుపోయిన అవినీతి ఒక్కటే దీనికి ముఖ్య కారణమని అన్నారు. యిది ఉత్కృష్ట పరీక్షా వేదిక అని ఉద్ఘాటించారు. లాంతరుకు వున్న మసిని తుడిస్తే మంచి వెలుతురు వస్తుంది. అవినీతికి అలవాటు పడ్డ వాడు, అలవాటు చేసినవాడు కూడా యీ వేదికకు అనర్హులే! మనం నీతిగా ఉంటే సమాజం నీతివంతమవుతుంది. నీతివంతులైన ప్రజాప్రతినిధుల్ని ఎన్నుకోవాలని కోరారు.

రైల్వే టికెట్ రిజర్వేషన్‌కి అయిదు రూపాయలు లంచమిచ్చి అవినీతి పెరిగిపోతున్నదని ఉపన్యాసమివ్వడం నీతికాదు. పని జరిగినా జరగకపోయినా లంచాలను యివ్వ వద్దని పట్టుదల పెట్టుకొమ్మని ఆదేశించారు.

క్లబ్ తరపున ఉపాధ్యక్షుడు డాక్టర్ బి. జి. వి. నరసింహారావు సదస్సు ప్రారంభంలో స్వాగతం పలికారు. శ్రీ ఎస్. సుబ్బారావు ముఖ్య అతిథిని పరిచయం చేశారు. శ్రీ బుద్ధ సత్యనారాయణ ఉపన్యాసకులను, ప్రధాన ఆలోచకులను పరిచయం చేశారు. సెక్రెటరీ ఆఫీసర్స్ బెస్ట్‌లో కృతజ్ఞతలు తెలిపిన శ్రీ ఎస్. సుబ్బారావును శ్రీ ఎస్. నారాయణమూర్తి సత్కరించారు. శ్రీ ఎస్. ఎమ్. ఆర్. శేఖర్ క్లబ్ ఆశయములను వివరించారు. క్లబ్ కార్యదర్శి శ్రీ దాడి వీరభద్రరావు వందన సమర్పణ చేశారు. (ఎ. వి.)

ఆకివీడు సమితిలో కొత్త పాఠశాలల భవనాలకు నిధులు మంజూరు

ఆకివీడు, జూన్ 5: ఆకివీడు పంచాయితీ సమితి ఒకటి, మూడు, నాలుగు, అయిదు స్థాయీసంఘాల సమావేశంసమితి అధ్యక్షుడు శ్రీ పి. వి. ఎల్. తిమ్మరాజా అధ్యక్షతన జరిగింది. 1973–74 సంవత్సరం వివిధ శాఖల క్రింద అన్ని కార్యక్రమాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

సమితి గ్రామాలలోని రైతులకు కూరగాయల విత్తనాలు ఉచితంగా సరఫరా చేయడానికై రు. 500 మంజూరు చేశారు. 50 శాతం సబ్సిడీపై హరిజన కుటుంబాలకు కొబ్బరిమొక్కలు సరఫరాచేయడానికి మొత్తం కార్యక్రమంలో వెయ్యిరూపాయలు మంజూరు చేశారు.

కోలమూరు, ఉప్పులూరు, కుప్పనపూడి, ఎల్. ఆర్. పి. అగ్రహారం, బాలాయపాలెం, అజ్జమూరు, ఉండి, క్షత్రియపురం, పెదకాపవరం, సీతారామపురం, గొల్లకోడేరు, గాంధీనగరం, గంగవరం గ్రామాలలో సూతన పాఠశాలభవనాలనిర్మాణాలకు రు.1,35,000 లు ఖర్చు చేయడానికి, అఖర్చును సమితి నిధుల నుండి, ప్రజల విరాళాల ద్వారా, జిల్లా సంస్థ నిధుల నుండి భరించడానికి ఏకగ్రీవంగా తీర్మానించారు.

సమితిలోని 26 గ్రామాలలో పాఠశాలల భవనాలకు రు. 86,500 లు ఖర్చుపెట్టి మరమ్మతులు చేయడానికి ఆమోదించారు. కోలమూరు, పాందువ్వ గ్రామాలలో మహిళా మండలులకు పౌష్టికాహార కార్యక్రమం క్రింద వంట పాత్రలు కొనడానికి వెయ్యిరూపాయలు మంజూరు చేశారు. యండగండి హరిజన కాలనీలో పాయిఖానా దొడ్డి నిర్మాణానికి రు. 5 వేలు ఖర్చు చేయడానికి ఆమోదించారు.

వెలివర్రు రోడ్డులో పాడైపోయిన కల్వర్టుకు ప్రత్యేక మరమ్మతులు చేయడానికి రు. 8 వేలు మంజూరు చేశారు.

హరిజన కుటుంబాలకు నగదు బహూకరణ

ఆకివీడు సమితిలోనియండగండి గ్రామంలో నర్సాపురం రెవిన్యూడివిజనల్ ఆఫీసర్ శ్రీ పి. పాపయ్య 97 హరిజన కుటుంబాల వారికి ఒక్కొక్కరికి రు. 100 ల చొప్పున నగదు బహూకరించారు. సభకు సమితి అధ్యక్షుడు శ్రీ పి. వి. ఎల్. తిమ్మరాజు అధ్యక్షత వహించారు. బి. డి. ఒ. శ్రీ కె. జె. రంగప్ప వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

రేడియో

గురువారం జూన్ 7
శక 1895 జ్యేష్ఠ 17

హైదరాబాద్ ఎ. 405.4 మీ

ఉదయం : 6–00 వందేమాతరం, 6–04 మంగళధ్వని— కార్యక్రమ వివరణ 6–10 భక్తిరంజని, 6–45 వాద్యగోష్ఠి 7–04కార్యక్రమవివరణ7–15సంస్కృత పరిచయం, 7–30 క్షేత్రజ్ఞ పదాలు, 7–40 ప్రాంతీయ వార్తలు, 7–45 సంగీత శిక్షణ— 8–20 విజయవాడవలె, మధ్యాహ్నము : 12–05 నేతి శ్రీరామశర్మ, 12–40 కార్మికులకార్యక్రమము,1–10 చిత్రసీమ,1–30నేతి శ్రీరామశర్మ, సాయంత్రము :5–30 డి.వి. మల్హాన్‌కర్,5–55 సుఖసంసారం, 6–05 ప్రాంతీయ వార్తలు 6–25 ప్రసార విశేషాలు, 6–30 బాల విహార్, 6–55 సేద్యసమాచారం, 7–00 అనగ అనగకథలు, 7–15 ఇల్లూ వాకిలీ: 7–45 చిత్రసీమ— 8–00విశ్వసాహితి జపాన్ సాహిత్యం : ప్రసంగం— 8–15 లలిత సంగీతం, 8–30 లబ్ధప్రతిష్ఠ: జనాబా లలితకట్టు దట్ట ఒకటిగా నుండాలి — ప్రసంగం, 8–45 జానపద గేయాలు 9–30 అఖిల భారత ప్రాంతీయ లలిత సంగీతం (ఢిల్లీ నుండి రిలే), 10–30 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం : 5–55 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, 6–04 భక్తిరంజని, 7–04 ప్రసార విశేషాలు, 7–15 సంస్కృత పరిచయం, 7–30 వాద్యబృందం, 7–40ప్రాంతీయవార్తలు, 7–45 సంకీర్తశిక్షణ, 8–20 డి. చెంగల్వరాయలు : నాదస్వరం, మధ్యాహ్నము 11–45 చిత్రతరంగిణి, 12–05 చిత్తూర్ కె. ఎల్. రంగనాయకి, 12–40 కార్మికుల కార్యక్రమం, 1–10 ఎనిడి పంటలు, 1–30 డి. చెంగల్వరాయలు: నాదస్వరం, 2–10 చిత్తూర్ కె. ఎల్. రంగనాయకి, సాయంత్రము : 5–30 హైదరాబాద్ వలె, 5–55 సుఖసంసారం, 6–05 ప్రాంతీయ వార్తలు, 6–15 స్థానిక ప్రకటనలు, 6–20 చిత్రతరంగిణి 6–30 గ్రామలక్ష్మి, 6–45 కబుర్లు, 6–55 సేద్య సమాచారం, 7–00 రస మాధురి, 7–15 సంటసీమలు, 7–45 యువభారతి 8–00 యువవేదిక, 8–25 యువభారతి, 9–30 అఖిలభారత ప్రాంతీయ సంగీతం ఢిల్లీనుండి రిలే 10–30 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ,

ఉదయం : 5–55 వందేమాతరం, మంగళగానం, 6–04 కురళకుదం, 6–10 తుదిప్పాన్‌ళ్, 6–35 సంగీతామృతం : ఎం. ఎల్. వసంతకుమారి, 7–00 తిరుకోసం : ఇస్లైపావలె, 7–25 సంగీత మంజరి, 7–45 ఎ. నారాయణ అయ్యర్ : గోటువాద్యం, 9–04 చిత్రగానం, మధ్యాహ్నము : 12–00 కార్యక్రమ వివరణ, 12–04 టి. పి. కైలాసం, 12–50 పెల్లిసై, పి. లీల, 1–04 చిత్రగానం, 1–30 కమలా వెంకటేశన్, 2–10 వాద్యగోష్ఠి, 2–30 కమలా వెంకటేశన్, 3–04 టి. పి. కైలాసం, సాయంత్రము : 5–04 టి. ఎస్. వేంబు అయ్యర్ 6–05 చిత్రగానం, 6–15 వాద్యగోష్ఠి, 7–00 చిత్రగానం, 7–30 వ్యవసాయదారులకు, 8–04 బి. వసంత : వీణ, 9–30 అఖిల భారత ప్రాంతీయ లలిత సంగీతం (ఢిల్లీ నుండి రిలే), 10–30 ఇన్నిసై, ఎ. కె. సి. నటరాజన్ : క్లారినెట్, 11–04 ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం 6–55 వందేమాతరం, మంగళధ్వని, 7–05 తె. వా, 7–45 భక్తిగేయాలు, మధ్యాహ్నము : 12–30 తె. వా., 1–00 కార్యక్రమ వివరణ, సాయంత్రము : 4–13 కార్యక్రమ వివరణ, ఆటల సమీక్ష, 6–30 మహిళా మండలి, 7–04 కార్యక్రమ వివరణ, 7–05 తె. వా.— 8–25 అంజలి, 11–00 ప్రసార సమాప్తి.

ఆంధ్రప్రదేశ్, వెల్లూరు, మద్రాసుల పిలుపు

కవిరాజ్ పండిట్

దుర్గాదత్ శర్మ

వైద్య వాచస్పతిని ఈ క్రిందిచోట్ల సంప్రదించండి.

కాకినాడ : జూన్ 6, ఉదయం 8.00 గం. నుంచి సాయంత్రం 6.00 గం. ఉడిపీ లాడ్జి, తిలక్ వీధి, ఫోన్: 368
తుని: జూన్ 7, ఉదయం 8.00 నుంచి సాయంత్రం6.00 టి.బి. (ట్రావెలర్స్ బంగళా)
విశాఖపట్నం : జూన్ 8, ఉదయం 8.00 గం. నుంచి మధ్యాహ్నం 1.00 సాయంత్రం 4.00 గం.నుంచి రాత్రి7.00 గం హోటల్ ఆటిడాబా గార్డెన్స్, ఫోన్:3175
రాజమండ్రి: జూన్ 9, ఉదయం 8.00 గం. నుంచి సాయంత్రం 6.00 గం. వరకు హోటల్ అప్సర, ఫోన్: 827.
భీమవరం: జూన్ 10, ఉదయం 8 00 గం.నుంచి సాయంత్రం 6.00 గం. శంకర్ కేఫ్— తాలూకాఫీసు రోడ్డు, ఫోన్: 418
విజయవాడ: జూన్ 11, ఉదయం 8.00 గం. నుంచి మధ్యాహ్నం 1.00 గం. సాయంత్రం 4.00 గం. నుంచి రాత్రి 7 00 గం. వెల్‌కమ్ హోటల్, సువర్ణ బిల్డింగ్స్, గాంధీనగర్, ఫోన్: 2386.
తెనాలి: జూన్ 12, ఉదయం 8.00 గం. నుంచి సాయంత్రం 6.00 గం. రత్నం లాడ్జింగ్, గాంధీచౌక్ దగ్గర, ఫోన్: 286.
గుంటూరు: జూన్ 13, ఉదయం 8.00 గం. నుంచి సాయంత్రం 6.00 గం. ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్‌రోడ్డు. ఫోన్: 181
ఒంగోలు: జూన్ 14, ఉదయం 8 00 గం. నుంచి సాయంత్రం 5.00 గం. హోటల్ అభిలాష్, జి.టి. రోడ్డు, ఫోన్: 171
నెల్లూరు: జూన్ 15, ఉదయం 8.00 గం నుంచి సాయంత్రం 5.00 గం. శ్రీ కోమల లాడ్జి, జొన్నలగడ్డవారి వీధి, ట్రంకురోడ్డు, ఫోన్: 376
తిరుపతి: జూన్ 16, ఉదయం 8 00 గం నుంచి సాయంత్రం 5.00 గం. బాలాజీ లాడ్జి, ఫోన్ : 304
మదనపల్లె: జూన్ 17, ఉదయం 8.00 గం. నుండి సాయంత్రం 5.00 గం. జ్యోతి లాడ్జి, సి టి ఎం రోడ్డు, ఫోన్: 80
కదిరి : జూన్ 18, ఉదయం 8.00 గం. నుంచి సాయంత్రం 5.00 గం. వరకు జైరామ్‌విలాస్, పోస్టాఫీసు రోడ్డు.
అనంతపూర్: జూన్ 19, ఉదయం 8.00 గం.నుంచి సాయంత్రం 5.00 గం. హోటల్ ఆరామ్, బోర్డింగ్ అండ్ లాడ్జింగు, న్యూటవున్, ఫోన్: 218
కర్నూలు: జూన్ 20, ఉదయం 8.00 గం. నుండి సాయంత్రం 5.00 గం. ఉడలాండ్స్ హోటల్, ఫోన్: 220.
కడప: జూన్ 21, ఉదయం 8.00 గం. నుంచి సాయంత్రం 5.00 హోటల్ ప్రతాప్, రైల్వేస్టేషన్ రోడ్డు, ఫోన్: 711
వెల్లూరు: జూన్ 22, ఉదయం 8.00 గం. నుంచి సాయంత్రం 5.00 గం. ఎబీస్ మాన్షన్, గాంధీరోడ్, ఫోన్: 1103
మద్రాసు : జూన్ 23, 24. ఉదయం 8.00 గం.నుంచి మధ్యాహ్నం 1.00 గం. సాయంత్రం 4.00 గం. నుంచి రాత్రి 7 గం. ఉడ్‌లాండ్స్ హోటల్, ఎడ్వర్డ్ ఇలియట్స్ రోడ్డు, మైలాపూర్, ఫోన్: 83111.

ఒక్క నిమిషం కూడా ఆలస్యం కానివ్వకుండా వీరు విమానంలో ప్రయాణం చేస్తారు. పై షెడ్యూలు గమనించి ఈ క్రింది జబ్బులపై వారి మేటి సలహా పొందండి.

గుండె జబ్బు	మతి చాంచల్యం	ఫిస్టులా
నరముల బలహీనత	హిస్టీరియా	ఆస్త్మా
జీర్ణ వ్యాధులు	చక్కెర వ్యాధి	మొలలు
రక్తము విరుగుట	లుకోడెర్మా	విసపడిశం (సైనస్)

మరియు ఇతర గాబరాపెట్టు వ్యాధులకు

KALPA PHARMACY
Navratna Chowk, JULLUNDUR CITY, (Punjab)

KP-NP-12A



దీని 3 విశిష్ట లక్షణాలు:
1. ఇది చిక్కగాలేనందువల్ల సరిసమానంగా వ్యాపిస్తుంది. కనుక దృఢంగా అతుకుతుంది.
2. ఇది బాగా వ్యాపిస్తుంది, త్వరగా గట్టి పడుతుంది, కనుక కాలం ఎంతో ఆదా అవుతుంది.
3. ఏ నిర్దిష్టమైన జాగానైనా సరే అతికేందుకు ఇతర గోదు పదార్థాలకన్నా మొవికాల్ ఎంతో తక్కువగా అవసరమవుతుంది. దీనితో నీరు కలిపే పనిలేనందువల్ల దృఢంగా అతుకుతుంది.

మొవికాల్ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఫార్బ్‌వర్క్స్ హెక్స్‌ట్ ఎ.జి., పశ్చిమ జర్మనీవారిచే పరీక్షించబడి, ఆమోదించబడినది. ఇకముందు అతికే పదార్థం కావాలంటే మొవికాల్ కావాలనే అడగండి!

¼, ½, 1, 5, 25, 50, 100 మరియు 200 కిలోల ప్యాకింగులలో లభిస్తుంది.

మొవికాల్ స్థిరముగా అతుకును!



®మొవికాల్

మొవికాల్ తయారుచేయువారు: హెక్స్‌ట్ డైస్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ రమన్ హౌస్, బాక్‌బే రిక్లమేషన్, బొంబాయి-400 020

బ్రాంచీలు : అహమ్మదాబాద్ బొంబాయి • కలకత్తా • ఢిల్లీ • మద్రాసు

® మొవికాల్ ఫార్బ్‌వర్క్స్ హెక్స్‌ట్ ఎ.జి., పశ్చిమ జర్మనీవారి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్

® రిజిస్టర్డ్ యూసర్స్ : హెక్స్‌ట్ డైస్ అండ్ కెమికల్స్ లిమిటెడ్

హెక్స్‌ట్ — ప్రగతి పథంలో ఎల్లప్పుడూ ఒక అడుగు ముందే

AIYARS-HDC.201 TL



ఆకర్షవంతమైన యీ ఓరియంట్ పంకాల డిజైన్ అధునాతన ఆఫీసులకు. తదితర సంస్థలకు. నూత్న శోభను చేకూర్చేలా చేయబడ్డాయి. వాటిలో రకరకాలున్నాయి- సీలింగ్, టేబిల్, డెస్క్, స్టాండ్, ఆల్ వర్సన్ మరియు ఎగ్జాస్ట్ పంకాలు— మీ ప్రత్యేక అవసరాలకు తగిన వున్నాయి.

భారత దేశంలో ఎంతో అనుభవజ్ఞులగు పంకాల ఉత్పత్తి దార్లు తీర్చి దిద్ది తయారు చేసిన యీ ఓరియంట్ పంకాలు నాణ్యతలో సాటిలేనివని దేశ విదేశాలలో కూడా పేరు పొందాయి.

పంకాలన్నింటికీ గ్యారంటీ 2 సంవత్సరాలు.

బ్రహ్మాండంగా అమ్ముడవుతూ పేరు తెచ్చిన రకాలు

ప్రపంచ ప్రఖ్యాతి ఆర్జించినది

ఓరియంట్ జనరల్ ఇండస్ట్రీస్ లిమి. 6, హేర్ వీధి నెం. కలకత్తా-64
ఫ్యాక్టరీలు : కలకత్తా & ఫరీదాబాద్

CC-O-4/73

డిస్ట్రిబ్యూటర్లు : ఆంధ్రప్రదేశ్ కు, తెలంగాణా ఏరియా కు; హిందుస్తాన్ డీలర్స్ లిమిటెడ్., 4-3-339 సుల్తాన్ బజార్, హైదరాబాద్, ఫోన్ : 43458 మరియు ఆంధ్ర ఏరియాకు బ్రాంచీలు : రామ్‌గోపాల్ వీధి, విజయవాడ-1. ఫోన్ : 75691.





రాజమండ్రిలో మామిడిపండ్ల ఎగుమతికి వ్యాగన్ల కొరత

పండ్లవర్తకసంఘం కార్యదర్శి విమర్శ

రాజమండ్రి, జూన్ 5: విజయవాడ రైల్వే డివిజనల్ అధికారులు ఇక్కడ నుండి మామిడిపండ్లు ఎగుమతి చేసుకోవడానికి వ్యాగన్ల కేటాయింపు విషయంలో ప్రదర్శిస్తున్న వైఖరికి ఆంధ్ర పండ్ల వర్తక సంఘం కార్యదర్శి శ్రీ ఎన్. సుబ్బారావు నిన్న ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ ఏడాది ఇక్కడ మామిడికాయ విస్తారంగా కాసినదని, రాజమండ్రి నుండి 1542 వ్యాగన్లు ఇచ్చినా అందులో మామిడి పండ్లకు ఏప్రిల్ 1 నుండి మే చివరివరకు 644 వాగన్లు మాత్రమే కేటాయించారని తెలియచేశారు.

మే 31 వ తేదీన మామిడి పండ్లకు ఒక వ్యాగను మాత్రమే ఇచ్చారు. ఆరోజున 100 వ్యాగన్ల పండ్ల ఎగుమతి కావలసి వుంది. రు. 20 లక్షలు రోడ్డు ! నావ్వ పోర్టుకు ఆదాయం లభించినదని శ్రీ సుబ్బారావు అన్నారు. రైల్వే అధికార్లు నిర్లక్ష్యంగా వున్నారని, ఇతే ప్రైవేటు లారీ సప్లయి కంపెనీలు మాత్రం డెలివరీ గ్యారంటీ ఇస్తు ప్రవాసకుల్లు చూపుతున్నారని ఆయన వివరించారు. ఇప్పుడైనా రైల్వే అధికార్లు సానుభూతితో వ్యవహరించి సీజను చివరి దశలో తోడ్పడవలసిందిగా శ్రీ సుబ్బారావు విజ్ఞప్తి చేశారు.

కవి సమ్రాట్ విశ్వనాథకు సత్కారం

ఒంగోలు, జూన్ 5: గత ఆదివారం సాయంత్రం స్థానిక లయన్స్ క్లబ్ వారు కవి సమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారిని సత్కరించి శాలువా, పర్సు బహూకరించారు. డాక్టర్ జె. వీరాస్వామి ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ విశ్వనాథ తన రామాయణ కల్పవృక్ష కావ్యంనుండి కొన్ని ఘట్టాలు పఠించారు. సంగీత కచేరీ చేసిన శ్రీ ధూళిపాళ రామమూర్తికి శ్రీ విశ్వనాథ తన శాలువను, పర్సును బహూకరించారు. శ్రీ సి. హెచ్. రాజేంద్ర బాబు వందన సమర్పణ చేశారు.

తొలుత, అనాటి ఉదయం క్లబ్‌వారు కవితా గోష్ఠిని ఏర్పాటు చేశారు. శ్రీయుతులు ఎం. వి. ఎస్. శర్మ, ధారా రామనాథశాస్త్రి, వానిలాల రామమూర్తి, నాగభైరవ కోటేశ్వరరావు, ఈమని దయానంద తమ రచనలు చదివారు. వీరికి ఒక్కొక్కరికి శాలువా, పర్సు బహూకరించబడింది. శ్రీ డి. వి. పద్మనాభరావు అధ్యక్షత వహించారు. శ్రీ కె. ఆర్. ఎస్. శర్మ వందన సమర్పణ చేశారు.

శ్రీ ఎం. వి. ఎస్. శర్మ కవులను పరిచయం చేశారు. (మా. వి.)

కొణిజేడు పాఠశాల భవన ప్రారంభోత్సవం

ఒంగోలు, జూన్ 5: కొణిజేడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల భవనానికి జిల్లా కలెక్టరు శ్రీ టి. ఆర్. ప్రసాద్ ప్రారంభోత్సవం చేశారు. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు అధ్యక్షత వహించారు. సర్పంచ్ శ్రీ బి. వెంకటేశ్వరరెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు. శాసనసభ్యుడు శ్రీ అంపాటి కోటయ్య, జిల్లా విద్యాశాఖాధికారి ప్రభృతులు ప్రసంగించారు. తాటిపర్తి పెద వెంకారెడ్డి వందన సమర్పణ చేశారు.

ఏలూరు మున్సిపల్ దుకాణాల నిర్మాణం

ఏలూరు, జూన్ 5: రు. 1 53 లక్షల ఖర్చుతో నిర్మించనున్న మున్సిపల్ దుకాణాలకు టవున్‌ప్లానింగ్ శాఖ డైరెక్టరు శ్రీ జె. వెంకటసుబ్బారెడ్డి శంకుస్థాపనచేశారు. ఇటువంటి పథకాలు పట్టణాన్ని ముందరంగా వుంచడానికి, ఆదాయం వృద్ధి చేయడానికి ఉపయోగపడగలవని శ్రీ వెంకటసుబ్బారెడ్డి అన్నారు. పట్టణంలోని అనారోగ్య పరిస్థితులపట్ల శ్రీ వెంకటసుబ్బారెడ్డి ఆందోళన ప్రకటించారు.

జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్ అధ్యక్షత వహించారు. ఏలూరును అందమైన పట్టణంగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. మంచినీటి రిజర్వాయరుకు కొత్తస్థలాన్ని చూడాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ శ్రీ కె.సుబ్రహ్మణ్యం స్వాగతం చెప్పారు.

గాంధీ మున్సిపల్ హైస్కూలు వారి కోత్సవం జిల్లా ప్రజాసంబంధం శాఖ అధికారి శ్రీరావుల సూర్యనారాయణ అధ్యక్షత క్రింద జరిగింది. హెడ్మాస్టరు శ్రీ ఎస్. రామశర్మ స్వాగతం చెప్పారు. వినోద ప్రదర్శనలు జరిగాయి.

హైదరాబాద్, జూన్ 6: స్వర్గీయ సంజీవయ్య తల్లి శ్రీమతి సుంకులమ్మ మృతిపట్ల రాష్ట్ర గవర్నరు శ్రీ ఖండూభాయ్ దేశాయ్ నిన్న ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

దుఃఖసాగరంలో మునిగినవారి కుటుంబ సభ్యులకు నా సానుభూతి అని ఆయన శ్రీమతి కృష్ణవేణి సంజీవయ్యకు పంపిన సందేశంలో పేర్కొన్నారు.

నేడే మ్యాట్నీతో ప్రారంభం!
విజయవాడ - శ్రీ మారుతీలో
లోఫర్
దర్శకత్వం: A భీమ్‌సింగ్ ఈస్ట్‌మన్ కలర్
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
కిక్కిరిసిన ప్రేక్షకులతో నడుస్తోంది!
గుంటూరు-శ్రీ విజయలక్ష్మిలో
SUVARNA

ఆంధ్రప్రదేశ్‌లో...
జూన్ 8 విడుదల!
మ్యాట్నీతో ప్రారంభం!
విజయ సురేష్ కంబైన్స్
వసంత మాళిగై
ప్రేమనగర్ (తమిళం) ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత: డి.రామానాయుడు
దర్శకత్వం: కె.యస్.ప్రకాశరావు
ప్రదర్శనలు ఒకేవారం మాత్రమే!
NVKR







లోక్‌సత్త చదవండి.
అనన్య సామాన్యమైన ప్రచారంకల
మరారి దినపత్రిక



Printed and Published by MADA BHUSHI KRISHNASWAMI on behalf of Andhra Prabha (Pvt.) Ltd, and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★ Regd. No. H-6

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు శకం ౧౮౯౫

సంపుటి : 38 సంచిక : 148 విజయవాడ 7-6-1973 గురువారం 6 పేజీలు 16 పైసలు

నదీప్రవాహం మళ్లింపు

న్యూఢిల్లీ, జూన్ 6: మాస్కో నగరానికి మంచినీటి సరఫరాను పెంచే నిమిత్తం వొల్గా నదీప్రవాహమార్గాన్ని మార్చడానికి సోవియట్ ఇంజనీర్లు ఒక పథకాన్ని సిద్ధంచేశారు. ప్రస్తుతం సోవియట్ రాజధానిలో మంచినీటి కొరత వున్నది. 1975 నాటికి యిది తీవ్రం కావచ్చు. వొల్గా నీటిని 18 మైళ్ల దూరం నుండి పెద్ద కాలువల ద్వారా మాస్కో సమీపంలోని నదికి మరలిస్తారు. ఈ పథకం పూర్తి చేయడానికి అధునాతనం నిర్మాణ పద్ధతులను అనుసరిస్తారు.

శ్రీ పి. వి. పథకంపై ఆంధ్రప్రాంతం సమైక్యతావాదులలో విభేదాలు

షరతులు లేని సమైక్యరాష్ట్రంకొరకు శ్రీ రాజమల్లు చేసిన ప్రతిపాదనలకు కొందరు మాజీ మంత్రుల సమర్థన

[ఆంధ్రప్రభ ప్రతినిధి] హైదరాబాద్, జూన్ 6: ఆంధ్రప్రదేశ్ సమైక్యతా పరిరక్షణకై శ్రీ పి. వి. నరసింహారావు రూపొందించిన కొన్ని షరతులతో కూడిన పథకంపై ఆంధ్రప్రాంతం సమైక్యతావాదులలో తీవ్ర భేదాభిప్రాయాలు తలఎత్తినట్లు తెలియ వచ్చింది. శ్రీ ఆనం వెంకటరెడ్డి నివాసగృహంలో నేడు జరిగిన సమావేశంలో ఈ విభేదాలు స్పష్టం అయినాయి.

ఎట్టి షరతులు లేని సమైక్య రాష్ట్రం కావాలన్న శ్రీ రాజమల్లు ప్రతిపాదనను కొందరు మాజీ మంత్రులు ఈ సమావేశంలో గట్టిగా బలపరిచినట్లు తెలుస్తున్నది.

యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రీ వైలార్ రవి (ఎం. పి.) నేడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులను కలుసుకొని రాష్ట్రం లోని రాజకీయ పరిస్థితిపై వారితో చర్చలు జరిపారు. శ్రీ రవి నిన్న హైదరాబాద్‌కు వచ్చారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, తెలంగాణా కాంగ్రెస్ ఫోరం నాయకుడు, శ్రీ ఎం. చెన్నారెడ్డి, మాజీమంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి మొదలైన నాయకులను కూడా శ్రీ రవి కలుసుకున్నారు.

రాష్ట్ర సమస్య పరిష్కారానికి తెలంగాణా లోని ఒకవర్గంవారు ఇటీవల రూపొందించిన కొత్త పథకంపై సంతకాల ఉద్యమం ఒకటి హైదరాబాద్‌లో ప్రారంభం అయింది. ఇప్పటికి 40 మంది శాసనసభ్యులు ఈ పథకాన్ని సమర్థిస్తూ సంతకాలు చేసినట్లు తెలుస్తున్నది.

ఈ కొత్త పథకం ప్రకారం ప్రభుత్వ సర్వీసులను, విద్యావ్యవహారాలను తెలంగాణా ప్రాంతీయసంఘం అజమాయిషీ నుండి తొలగిస్తారు. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో ఇంకా అనేక శాసనాలను సమన్వయం చేయవలసి ఉన్నందున ఈ కార్యక్రమం కొరకు మాత్రమే ప్రాంతీయ సంఘాన్ని మరి కొంతకాలంపాటు కొనసాగిస్తారు.

హైదరాబాద్‌లో మరొక యూనివర్సిటీని నెలకొల్పి దానిలో అన్ని ప్రాంతాలవారికి సమాన అవకాశాలు కల్పిస్తారు. ఈ యూనివర్సిటీ నిర్వహణకు అయ్యేవ్యయాన్ని ఆంధ్రప్రాంతం నిధులనుండి భరించవలసి ఉంటుంది. ఉస్మానియా యూనివర్సిటీలో తెలంగాణా వారికి మాత్రమే ప్రవేశం లభిస్తుంది.

ఈ పథకం ప్రకారం సర్వీసులను ప్రాంతీయకరణ చేయవలసి ఉంటుంది.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత 16 సంవత్సరాలపాటు అవిచ్ఛిన్నంగా ఆంధ్రప్రాంతానికి చెందిన నాయకుడే ముఖ్యమంత్రిగా ఉన్నందున, మరి పది సంవత్సరాలపాటు తెలంగాణా నాయకుడే ముఖ్యమంత్రిగా ఉండాలని కూడా ఈ కొత్త పథకంలో ప్రతిపాదించారు.

ఇది ఇలా ఉండగా, రాష్ట్ర సమైక్యత కొరకై శ్రీ పి. వి. నరసింహారావు ప్రతిపాదించిన పథకంపై ఆంధ్రప్రాంతంలోని సమైక్యతా వాదులలో భేదాభిప్రాయాలు ఏర్పడినట్లు తెలుస్తున్నది. శ్రీ ఆనం వెంకటరెడ్డి నివాసగృహంలో నేడు జరిగిన సమావేశంలో ఈ భేదాభిప్రాయాలు స్పష్టం అయినాయి.

శ్రీ కోదాటి రాజమల్లు సూచించిన "షరతులు లేని సమైక్యరాష్ట్రం" ప్రతిపాదనను పూర్తిగా సమర్థించటం అవసరమని ఈ సమావేశంలో కొందరు మాజీ మంత్రులు వాదించారు.

షరతులులేని సమైక్యరాష్ట్రానికి తాము సిద్ధంగా ఉన్నట్లు తెలంగాణాలోని కొందరు నాయకులు బాహాటంగా ప్రకటించగా, అందుకు ఆమోదించకుండా, షరతులతోకూడిన శ్రీ పి. వి. నరసింహారావు పథకాన్ని సమర్థించటం సహేతుకం, సమంజసం, కాదని ఈ మాజీ మంత్రులు భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

ప్రధాని పూర్వం ప్రకటించిన పంచసూత్ర పథకంలో స్వల్పమైన మార్పులుచేసి, అదే కొత్త పథకంగా చూపటానికి ప్రయత్నిస్తున్న శ్రీ పి. వి. వైఖరి పట్ల, ఆయన అనుచరులలో పలువురు అసంతృప్తి వెల్లడిస్తున్నారు.

ఛలే - ఛలే

నేను మళ్లీ మీ పార్టీలో చేరడానికిరాలేదు. నా టోపీ కూడా నాతోపాటే పార్టీ ఫిరాయించి వుండిపోయింది కనుక ఆ టోపీ పట్టుకు పోవడానికి వచ్చాను.

విజయవాడలో
బుధవారం
ఉష్ణోగ్రత 103.3

జూన్ 17 న ప్రత్యేక రాష్ట్ర దినోత్సవం

జై ఆంధ్ర ఫ్రంట్ ఆధ్వర్యాన ఊరేగింపులు, సభలు

విజయవాడ, జూన్ 6: జై ఆంధ్ర ఫ్రంట్ సారథ్యసంఘం నిన్న రాత్రి ఇక్కడ సమావేశమై దిగువ నిర్ణయాలు చేసింది. ఆంధ్ర, తెలంగాణా ప్రత్యేకవాదులు హైదరాబాద్‌లో జరిపే సదస్సుకు ఈ దిగువ ప్రతినిధులను పంపాలని ఫ్రంట్ తీర్మానించింది.

జిల్లా కేంద్ర జై ఆంధ్ర కమిటీల సారథ్య సంఘం సభ్యులు 2. పట్టణ కమిటీల సారథ్యసంఘం సభ్యులు. 3. స్త్రీలు, విద్యార్థులు, యువకులు, సాంస్కృతిక సంఘాలకుచెందిన ప్రత్యేక ఆహ్వానితులు, ప్రతినిధులు జూన్ 30 సాయంత్రం గాని హైదరాబాద్ చేరుకొని సుల్తాన్ బజారులోని తెలంగాణా ప్రజాసమితి కార్యాలయాన్ని సంప్రదించాలి.

జూన్ 17వ తేదీన ప్రత్యేక రాష్ట్ర దినోత్సవంగా పాటించాలి. ఆ రోజున ప్రదర్శనలు, ఊరేగింపులు నిర్వహించాలని జై ఆంధ్రఫ్రంట్ తెలంగాణా ప్రజాసమితి, తెలంగాణా పంచాయితీ సమితిలతోకలసిఇదివరకే నిర్ణయం తీసుకొన్నది. ఆరోజున జిల్లా పట్టణ స్థానిక స్థాయిలో ప్రత్యేక రాష్ట్రంకోసం పోరాడుతున్న అన్ని వర్గాల ప్రజలతోపాటు లేదా వారి సహకారంతో ఊరేగింపులు, సభలుజరపాలి. ఇందునిమిత్తం ఆయా ప్రాంతాల సారథ్యసంఘాలు ఏర్పాటు గావించాలి. ఆరోజున పతాకావిష్కరణలు, బహిరంగసభలు జరిపి ప్రత్యేక రాష్ట్ర వాదనను బలపరచాలి. ఆంధ్ర ఉద్యమానికి సంబంధించిన అన్ని కేసులు ఉపసంహరించాలని ప్రతి 1000 మందికి ఒక పోలీసు చొప్పున పెంచే కొల్పాలని కోరాలి.

ప్రత్యేక ఆంధ్ర ఉద్యమంలో నష్టపోయిన పోలీసులకు ఆర్థిక సహాయం అందజేయాలి.

జై ఆంధ్రఫ్రంట్‌నాయకులు, శ్రీ సుంకర సత్యనారాయణ బి.సి. కొండయ్య శ్రీ బి.రత్న సభాపతి జూలై 17 18 19 తేదీలలో నెల్లూరుజిల్లా, జూలై 22న కడప, 23,24న చిత్తూరుజిల్లాలలోనూ, శ్రీ కొమ్మినేనిశ్రీనివాసరావు జూలై 10న గుంటూరు, 17న బందరు 23, 24లలో చిత్తూరు జిల్లాలో శ్రీ తుమ్మల చౌదరి 17 నుండి 23 వరకు తూర్పు గోదావరిజిల్లా, శ్రీకాకుళం వైజాగ్‌జిల్లాలలో పర్యటిస్తారు.

కాంగ్రెస్‌వాదుల సమన్వయ సంఘం నిర్ణయానికి శ్రీ తెన్నేటి హర్షం

విశాఖపట్నం, జూన్ 6: ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన ప్రత్యేక రాష్ట్ర వాదులైన కాంగ్రెసు వాదుల సమన్వయ సంఘం రాష్ట్ర విభజనను కోరుతూ నిర్ణయించడాన్ని హర్షిస్తూ, జై ఆంధ్ర ఫ్రంట్ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడొక ప్రకటన చేశారు.

ఈ విషయమంతా కాంగ్రెసు వ్యవహా...

మిగతా 3 వ పేజీలో

వరంగల్ జిల్లాలో నక్సలైట్ కార్యకలాపాలు తగ్గుముఖం

వరంగల్, జూన్ 6: వరంగల్ జిల్లాలో నక్సలైట్ కార్యకలాపాలు తగ్గుముఖం పట్టినట్లు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ భాస్కరరావు నేడు ఇక్కడ తెలియజేశారు.

నిర్దిష్టమైన ఒక పథకం ప్రకారం ఎప్పటికప్పుడు గాలింపుచర్యలు కొనసాగుతున్నట్లు ఆయన చెప్పారు. 1972 లో ఉగ్రవాదులకు, పోలీసులకు మధ్య 18 సార్లు సంఘర్షణలు జరిగి 15 మంది చనిపోయారు. 12 మందిని అరెస్టుచేయడం జరిగింది. బోలెడంత మందుగుండు సామగ్రితోపాటు 10ఆయుధాలు పట్టుబడ్డాయి. జిల్లాలో ఉగ్రవాదులు ఎడు హత్యలు సాగించినట్లు, నాలుగుచోట్ల బందిపోట్లు, రెండు చోట్ల దోపిడీలు సాగించినట్టు ఆయన చెప్పారు.

ఈయేడాది గత ఐదు నెలల్లోను ఉగ్రవాద దళాలతో నాలుగుసార్లు సంఘర్షణలు జరిగాయని ఈ సంఘర్షణలలో ఒక ఉగ్రవాది చనిపోయినట్టు ఇద్దరు అరెస్టుచేయబడ్డారని ఆయన చెప్పారు.

గ్రామీణ ప్రాంతాలలో ఎస్.పి. పోలీసులకు సైకిళ్ళు కొనుక్కొనే నిమిత్తం ఋణాలు ఇవ్వబడతాయని శ్రీ భాస్కరరావు చెప్పారు. పోలీసు కుటుంబ పథకం క్రింద అద్దెకొనుగోలు పద్ధతిపై కుట్టుమిషనులు సప్లయిచేసినట్టు ఆయన చెప్పారు.

కేంద్ర భూమి తనఖా బ్యాంకు సిబ్బంది రిలే నిరాహార దీక్షలు

హైదరాబాద్, జూన్ 6. తమ కోర్కెలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర సహకార కేంద్ర భూమితనఖా బ్యాంకు సిబ్బందికి చెందిన నలుగురు నేడు బ్యాంకు కార్యాలయం ఎదురుగా రిలే నిరాహారదీక్ష జరిపారు. సిబ్బంది శ్రీయుతులు డి. ఆదినారాయణ, వై. సి. జయచంద్రారెడ్డి, కె. అప్పారావు, ఎస్. రుక్మయ్య. నేటికి మూడురోజులుగా ఈ రిలే నిరాహారదీక్షలు జరుగుతున్నాయి.

వెనుకబడిన ప్రాంతాల, వర్గాల అభ్యున్నతికి చర్యలు

రాష్ట్రంలో ప్రస్తుత సంక్షోభానికి ఎట్టి పరిష్కారమైనా దీనికి అనుగుణంగా ఉండాలని శ్రీ అనగాని సూచన

హైదరాబాద్, జూన్ 6: వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, వెనుకబడిన తరగతుల సముద్ధరణ కాంగ్రెసు ఆర్థిక కార్యక్రమాలలోని ఈ రెండు లక్ష్యాలకు శాశ్వత పరిష్కారాన్ని రూపొందించడంకోసం కాంగ్రెసు లెజిస్లేటర్లంతా సమిష్టిగా ఒక అవగాహనకు రాగలరన్న ప్రగాఢ విశ్వాసాన్ని రాష్ట్ర సమైక్యతా వాదులలో ఒకరైన మాజీ ఆర్థిక మంత్రి శ్రీ అనగాని భగవంతరావు నేడు పునరుద్ఘాటించారు.

"కొద్ది కాలికమైన లక్ష్యాలపై ఒక శాశ్వత పరిష్కారాన్ని రూపొందించే విషయంలో కాంగ్రెసు లెజిస్లేటర్లు సమిష్టిగా ఒక అవగాహనకు రాగలరని నేను ప్రగాఢంగా విశ్వసిస్తున్నాను. కేవలం 'అతుకుల బొంత' పరిష్కారాన్ని, సమస్యను పునర్విభజన సమంతమైన శాశ్వతమైన పరిష్కారం కాగలదని నేను భావించడంలేదు" అని శ్రీ భగవంతరావు నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

సమస్య తక్షణ పరిష్కారానికై విభిన్నమైన అభిప్రాయాలను వివిధ నాయకులు వ్యక్తం చేశారు. వివిధ రీతులలో సమస్య పరిష్కారానికి ప్రతిపాదనలు వస్తున్నాయి. అయితే ఈ చర్చల ఫలితంగా వెలువడే ఏవిధమైన పరిష్కారమైనా కాంగ్రెసు ఆర్థిక కార్యక్రమంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, వెనుకబడిన తరగతుల సముద్ధరణ లక్ష్యాలను పరిపూర్తి చేసేదిగా వుండడం అవసరం. ఏది ఏమైనప్పటికీ — తాత్కాలిక నిర్ణయాలు, అడ్డంకులు మన ముఖ్య లక్ష్యానికి అవరోధం కాకూడదు" అని శ్రీ భగవంతరావు ఉద్బోధించారు.

"సమస్యకు పరిష్కారాన్ని కనుగొనడంలో, ప్రజల ప్రయోజనాలను మనం విస్మరించరాదు. మన పరిష్కార విజయం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, వెనుకబడిన తరగతుల సమున్నతికి మనం గైకొనే చర్యలపై ఆధారపడి వుంటుంది" అని శ్రీ భగవంతరావు వివరించారు.

పరిపాలన సమర్థవంతంగా జరగడానికి, పార్టీ సమర్థవంతంగా పనిచేయడానికి వీలుగా రాష్ట్రంలో పరిస్థితిని నిష్పక్షికంగా, ఆవేశకావేశాలకు అతీతంగా పరిశీలించడం కాంగ్రెసు లెజిస్లేటర్ల ప్రస్తుత కర్తవ్యం" అని ఆయన సూచించారు.

లండన్‌లో బంగారం ధర పెరుగుదల

లండన్, జూన్ 6: లండన్ మార్కెట్‌లో బంగారం ధర నిన్న ఉదయంపూర్వం ఎన్నడూ లేనంతగా పెరిగిపోయింది. నిన్న ఉదయం ఔన్సు బంగారంధర 130డాలర్లకుపెరిగింది. అయితే సాయంత్రానికి 116 డాలర్లకు తగ్గింది.

యూరపులోని అన్ని దేశాలలో డాలర్ విలువ పడిపోవటంతో, పారిశ్రామికులు తమ వద్దగల డాలర్లను బంగారంలోకి, ఇతర కరెన్సీలలోకి మార్చుకోవటం ప్రారంభించిన ఫలితంగా నిన్న యూరపులో ద్రవ్య చలామణి రంగంలో పూర్తిగా గందరగోళ పరిస్థితులు ఏర్పడినాయి.

హిందూ మహాసముద్రప్రాంతం శాంతిమండలంగా ఏర్పాటు

ఇండియా, ఆస్ట్రేలియాల పునరుద్ఘాటన: ఉద్రిక్తత సడలింపునకై ఇండో-బాంగ్లాదేశాల సంయుక్త ప్రతిపాదన పట్ల శ్రీ విట్లాం హర్షం

న్యూఢిల్లీ, జూన్ 6: హిందూ మహాసముద్రంలో శాంతిమండలం సృష్టించాలన్న తమకృతనిశ్చయాన్ని ఇండియా, ఆస్ట్రేలియాలు నేడు పునరుద్ఘాటించాయి. ఆగ్నేయాసియాలోని ఇతర దేశాలతో ద్వైపాక్షిక సహకారానికి ఉభయ దేశాలు అంగీకరించాయి.

అంతేకాకుండా ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు, వైషమ్యాలు తొలగించడానికి కృషి చేయడానికి కూడా రెండు దేశాలు సమ్మతించడం జరిగింది.

రెండు దేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య సంబంధాలను గణనీయంగా విస్తృతపరచడానికి కృషి చేయాలని, ఇందుకు ఉమ్మడి ప్రాజెక్టులను వెలకొల్పే అవకాశాలను పరిశీలించాలని కూడా ఇండియా, ఆస్ట్రేలియాలు అంగీకరించాయి.

ఆస్ట్రేలియా ప్రధాని మంత్రి శ్రీ విట్లాం మన దేశంలో నాలుగు రోజుల పర్యటన పూర్తి అయిన సందర్భంగా నేడు విడుదల చేయబడిన సంయుక్త ప్రకటనలో ఈవిషయాలను పొందుపరచడం జరిగింది.

అంతర్జాతీయ సమస్యలపై, రాజకీయ సమస్యలపై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీ విట్లాంల అభిప్రాయాలలో ఏకీభావం వ్యక్తమైనట్లు సంయుక్త ప్రకటన వివరించింది.

"అన్ని పరిసరాలలోను" అణ్వస్త్రాల పరీక్షకు తాము పూర్తిగా అభ్యంతరాన్ని యిద్దరు నాయకులు వ్యక్తం చేశారు.

వియత్నాం యుద్ధాన్ని అంతమొందించి ఇండోచైనా లోని అన్ని దేశాలతో సుస్థిర శాంతి స్థాపన నిమిత్తం, పారిస్ ఒడంబడికను "ఖచ్చితంగా అమలు" చేయడం అవసరమని రెండు దేశాల నాయకులు సూచించారు.

ఉపఖండంలో యిటీవల సంభవించిన పరిణామాల గురించి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి వివరించగా, యుద్ధ ఖైదీల సమస్యపై ఇండియా—బాంగ్లాదేశ్‌లు సంయుక్తంగా చేసిన ప్రతిపాదన "సమస్య పరిష్కారానికి దోహదం చేసే" చర్యగా శ్రీ విట్లాం హర్షం ప్రకటించారు.

సమస్యలకు సంబంధించిన తీవ్రతను గుర్తించి త్వరలోనే ప్రశాంతి పునరుద్ధరణకు చర్యలు గైకొనడం జరగగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

అంతర్జాతీయ సహకారానికి చెందిన వాతావరణంలో సాంఘిక, ఆర్థిక, పురోగతి సాధనకై గైకొంటున్న చర్యల పట్ల శ్రీ విట్లాం సంతృప్తిని వ్యక్తం చేశారు.

హిందూమహాసముద్రం సమస్యపై ఐక్యరాజ్యసమితి అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు పట్ల, ఈ ప్రతిపాదనకు వివిధ దేశాల నుంచి లభిస్తున్న సమర్థన పట్ల ప్రధాని ఇందిరాగాంధీ, శ్రీ విట్లాంలు తమ సంతృప్తిని వ్యక్తం చేశారు.

పశ్చిమాసియాలో "తీవ్రపరిస్థితి" ఉత్పన్నం కావడం పట్ల, వర్ధమాన దేశాలకు, సంపన్న దేశాలకు మధ్య అగాధం పెచ్చు పెరగడం పట్ల వారు తీవ్ర ఆందోళన ప్రకటించారు.

అంతర్జాతీయ అభివృద్ధికి సంబంధించిన వ్యూహం క్రింద, సంపన్న దేశాలు తమమీద గల బాధ్యతలను, తమ వాగ్దానాలను నెరవేర్చగలరన్న ఆశాభావాన్ని రెండు దేశాల నాయకులు వెలిబుచ్చారు.

ఇండియా, ఆస్ట్రేలియాల మధ్య అన్ని రంగాలలో సహకారాన్ని మరింతగా విస్తృతం గావించాలన్న తమ అభిలాషను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీ విట్లాంలు పునరుద్ఘాటించారు.

ఇండియా ఆర్థికాభివృద్ధిలో సాధ్యమైనంతగా ఆస్ట్రేలియా తోడ్పడగలదని ప్రధాన మంత్రి శ్రీ విట్లాం హామీనిచ్చారు.

పశ్చిమబెంగాల్‌లో ఛాత్ర పరిషత్ రద్దుకు యత్నాలు

రాష్ట్రకాంగ్రెస్‌లో ఒకవర్గంవారిచే సంతకాల ఉద్యమం ప్రారంభం

కలకత్తా, జూన్ 6: పశ్చిమ బెంగాల్‌లో ఛాత్ర పరిషత్‌కు, యువ కాంగ్రెస్‌కు గుర్తింపును రద్దుచేయాలని కోరుతూ రాష్ట్ర కాంగ్రెసులో ఒక వర్గంవారు సంతకాల సేకరణ ఉద్యమం ప్రారంభించారు. పశ్చిమ బెంగాల్‌లో ఈ రెండు సంస్థలు కాంగ్రెసుకు అనుబంధ సంస్థలుగా ఉన్నాయి.

రాష్ట్ర కాంగ్రెసులో ముఠా తత్వాలను నిర్మూలించడానికి ముఖ్యమంత్రి సిద్ధార్థ శంకర్‌రే తీవ్రంగా కృషిచేస్తున్న ఈ తరుణంలో సంతకాల ఉద్యమం ఫలితంగా ముఖ్యమంత్రి కృషికి అవరోధాలు ఏర్పడగలవని పరిశీలకులు భావిస్తున్నారు.

ఛాత్ర పరిషత్‌ను, యువ కాంగ్రెసును రద్దు చేయాలని ముగ్గురు సీనియర్ మంత్రులు శ్రీతరుణ్‌కాంతి ఘోష్, శ్రీ అబ్దుస్ సత్తార్, శ్రీ జైనల్ అబెదీన్ మంత్రివర్గ సమావేశంలో కోరినట్లు తెలుస్తున్నది. కానీ ఈ సూచనను కొందరు మంత్రులు వ్యతిరేకించారు.

పశ్చిమ బెంగాల్‌లో ఛాత్ర పరిషత్‌కు యువ కాంగ్రెసుకు—యువతరంలోనూ విశేషమైన పలుకుబడి ఉంది. ఈ రెండు సంస్థలలో కలిపి 1.84 లక్షలమంది సభ్యులు ఉన్నారు. రాష్ట్రంలో కాంగ్రెసు తిరిగి అధికారంలోకి రావడానికి ఈ రెండు సంస్థలు చాల వరకు తోడ్పడ్డాయి.

అయితే, ఈ సంస్థలలో ఇటీవల సంఘవిద్రోహ శక్తులు చోటు సంపాదించి అరాచక చర్యలను పోరెపెస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

అయితే, యింతమాత్రాన కాంగ్రెస్ పార్టీ ఈరెండు సంస్థలకు గుర్తింపును రద్దు చేసినట్లయితే ఈ సంస్థలలోని అత్యధిక సంఖ్యాకులు కాంగ్రెసుకు, కాంగ్రెసు ప్రభుత్వానికి కూడా వ్యతిరేకులుగా మారిపోయే ప్రమాదం ఉన్నదని పరిశీలకులు భావిస్తున్నారు.

అందువల్ల ఈ సంస్థలను పూర్తిగా రద్దు చేసే బదులు వాటినుండి సంఘ విద్రోహశక్తులను తొలగించడం సముచితమని పార్టీలో కొన్ని వర్గాలవారు సూచిస్తున్నారు. ఈ విషయంలో పోలీసులు తయారు చేసిన జాబితా ప్రకారం కనీసం 400 మందిపై చర్యలు గైకొనవలసి ఉంటుంది. అయితే కేవలం పోలీసుల నివేదికలపై మాత్రమే ఆధారపడి ఎవరిపైనైనా చర్యలు తీసుకోవడం వాంఛనీయం కాదని యువ కాంగ్రెసు నాయకులు వాదిస్తున్నారు.

రాష్ట్రంలో సిమెంటు నిల్వల స్వాధీనానికి ప్రభుత్వ నిర్ణయం

స్వేచ్ఛావిపణిలో విక్రయాన్ని క్రమబద్ధం చేయడానికి చర్య

హైదరాబాద్, జూన్ 6: సిమెంటు విక్రయాన్ని క్రమబద్ధం చేసేనిమిత్తం రాష్ట్రంలోని డీలర్ల వద్దగల సిమెంటు నిల్వలను స్వాధీనంచేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఆంధ్రప్రదేశ్ సిమెంటు (లైసెన్సింగు, రెగ్యులేషన్) చట్టాన్ని తీసుకొనివచ్చిన తర్వాత ప్రభుత్వం తీసుకొన్న ఈ నిర్ణయంవల్ల రాష్ట్రంలో సిమెంటును స్వేచ్ఛగా విక్రయించడంపై ఆంక్షలు విధించినట్లయింది. బస్తా 1 కి రు. 11—83 లు ధరకు విక్రయించ వలసివుండగా, ఇప్పుడు స్వేచ్ఛావిపణిలో సిమెంటు బస్తా రు 20—రు 22 ల మధ్య విక్రయింప బడుతున్నది.

జిల్లాలలోని డీలర్లవద్దగల సిమెంటు నిల్వలను "కాగితంపైన" స్వాధీనంచేసుకొనవలసిందిగా జిల్లాల కలెక్టర్లను పెరిగాముల ద్వారా ఆదేశించినట్లు రాష్ట్ర సిమెంటు కంట్రోలర్, పరిశ్రమల అదనపు డైరెక్టరు శ్రీ జి. కుమారస్వామిరెడ్డి నేడు యు. ఎన్. ఐ విలేఖరికి తెలియచేశారు. ఇప్పటి స్టాకిస్టులు లైసెన్సు పొందిన వారుగా పరిగణింపబడతారు. జిల్లాలకలెక్టర్లు జారీచేసే పర్మిట్ల ప్రాతిపదికగా సిమెంటు నిల్వలను విడుదల చెయ్యడం జరుగుతుంది.

తమ స్టాకిస్టులపేర్లను ఉత్పత్తి వివరాలను తెలియచేయవలసిందిగా రాష్ట్రంలోని సిమెంటు కంపెనీలకును కోరినట్లు ఆయన వెల్లడించారు. 1973 లో రాష్ట్రానికి 9.27 లక్షల టన్నుల సిమెంటును కేటాయించడం జరిగింది. ఈ మొత్తంలో రాష్ట్రంలోని ఆరు ఫ్యాక్టరీలనుంచి లక్ష టన్నులు అందుతాయి.

పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులతోసహా ప్రభుత్వ రేటుకంట్రాక్టు పార్టీలకు వచ్చే మూడునెలలకు ప్రభుత్వం 97 వేల టన్నుల సిమెంటును కేటాయించింది.

ఇప్పటి ఉత్తర్వు ప్రకారం 5టన్నులకు పైగా సిమెంటు నిల్వలు కలిగివున్న స్టాకిస్టులు ఒక వారంలో తమవద్దగలనిల్వలగురించిపర్మిట్ జారీచేసే అధికారికి తెలియచేయాల్సి వున్నదని శ్రీ రెడ్డి తెలిపారు.

నిల్వలను తనిఖీ చేయడానికి పోలీసులకు, నిఘావిభాగానికి పౌరసరఫరాల అధికారులకు అధికారమిచ్చారు. ప్రభుత్వ ఉత్తర్వుల అనుమతి పొందిన స్టాకిస్టు సరఫరాచేసే సిమెంటు అనుమతించిన ప్రదేశాన్ని దాటించడం నిషేధింపబడింది—అని శ్రీ రెడ్డి తెలిపారు.

పారిస్‌లో వియత్నాం శాంతి చర్చలు తిరిగి ప్రారంభం

పారిస్, జూన్ 6: వియత్నాం శాంతి పరిష్కారాన్ని పటిష్ఠవంతంగా చేయడం కోసం అమెరికా ప్రెసిడెంట్ అంతరంగిక సలహాదారు డాక్టర్ హెన్రీకిసింగర్‌కు హనోయ్ ప్రతినిధి లీడక్‌థోలకు మధ్య నేడిక్కడ రహస్య సంభాషణలు తిరిగి ప్రారంభమయ్యాయి.

ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీకి చెందిన ఒక భవనంలో వారుభేటీఅయినారు. అమెరికన్ ప్రతినిధులు ఈ భవనంవద్దకు రాగానే వారికి శ్రీ థోలె చిరునవ్వుతో స్వాగతం చెప్పారు.

యు. పి. నాయకత్వం మార్పుపట్ల ఆశాభావం

లక్నో, జూన్ 6: ఉత్తరప్రదేశ్ నాయకత్వంలో మార్పురాగలదన్న ఆశాభావాన్ని అసమ్మతి వర్గాల సభ్యుడు శ్రీ సుబేదార్‌సింగ్ వ్యక్తంచేశారు. ఢిల్లీనుండి రాగానే విలేఖరులతో మాట్లాడుతూ ప్రధాని ఇందిరాగాంధితోను ఇతర కేంద్రనాయకులతోను చర్చలఅనంతరం శ్రీ కమలాపతి త్రిపాఠీ ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నవిధానంపట్ల కేంద్రం అసంతృప్తి చెందుతున్నట్లు తాను అభిప్రాయపడుతున్నానని ఆయన అన్నారు.

పార్టీ కార్యక్రమాన్ని విధానాన్ని యు.పి. ప్రభుత్వం సక్రమంగా అమలుజరపలేదని కేంద్రం భావిస్తున్నట్లు శ్రీ సుబేదార్‌సింగ్ తెలియచేశారు.

కల్నల్ డి.యస్. రాజు కాలధర్మం

రాజమండ్రి, జూన్ 6: కేంద్ర ప్రభుత్వ మాజీ ఉపమంత్రి కల్నల్ (డాక్టర్) డి. ఎస్. రాజు (70) నేటి తెల్లవారు జామున విశాఖపట్నంలోని సెయింట్ జోసెఫ్ నర్సింగ్ హోంలో మరణించారు. ఆయన మృతదేహాన్ని ఇక్కడకు 3 మైళ్ల దూరంలోగల ఆయన స్వగ్రామం బొమ్మూరుకు నేడు 9 గంటలకు అంత్యక్రియల నిమిత్తం తీసుకువచ్చారు. ఆయనకు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు కలరు. ఆయన రాజమండ్రి నియోజకవర్గంనుండి 3 సార్లు 1957, 62, 67 సంవత్సరాలలో జరిగిన జనరల్ ఎన్నికలలో లోక్‌సభకు గెలుపొందారు.

ఆంధ్రప్రదేశ్ సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడుగా కొంతకాలం వున్నారు. 1969 లో ఆయన లోక్‌సభలో సంస్థా కాంగ్రెసు పార్టీ ఉపనాయకుడుగా వున్నారు. కోరుకొండలో సైనిక స్కూలు, కాకినాడలో మెడికల్ కళాశాలలు స్థాపించడానికి ఆయన కృషి ప్రధాన కారణం. ఆయన నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు సన్నిహితుడు. అజాద్ హింద్ ఫౌజ్ సభ్యుడు. (యు. ఎ.)



అంత్యక్రియలు శ్రీయుతులు దాసరి సుబ్బారావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ శ్రీ ఎ.సి.వై. రెడ్డి, డి. తిరుపతిరాజు, టి. వి. ఎల్. ఎన్. రాజు కూడా హాజరయారు.

శ్రీ రాజు మృతికి పలువురు సంతాపం ప్రకటించారు. (యు. ఎ).

అంత్యక్రియలు

రాజమండ్రి, జూన్ 6: విశాఖపట్నం నుండి యిక్కడకు గొనివచ్చిన మాజీ రక్షణ శాఖ ఉపమంత్రి డాక్టర్ కల్నల్ డి. ఎస్. రాజు భౌతిక కాయానికి బొమ్మూరులోని ఆయన స్వగృహంలో వారి తండ్రి అంత్యక్రియలు జరిగిన స్థలానికి చెరువులోనే నేడిక్కడ అంత్యక్రియలు జరిగాయి.

డాక్టర్ రాజు ఏకైక కుమారుడు డాక్టర్ రామచంద్రరాజు చితికి నిప్పంటించారు.

ఆయన కుటుంబ సభ్యులతోబాటు, మాజీ ఎం. పి. శ్రీ దాట్ల బలరామరాజు, రాష్ట్ర జనసంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. వి. ఎన్. రాజు, రంగరాయ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సుందరశివరావు, సమాచారశాఖ గౌరవకులం వ్యవస్థాపకులు శ్రీ తమ్మిరెడ్డి బుల్లయ్య, పట్నాల వైద్యప్రముఖులు శ్రీ పోతుకూచి రామమూర్తి ప్రభృతులు యీ అంత్యక్రియలకు హాజరయారు.

శ్రీ విశ్వనాథం సంతాపం

లోక్‌సభలో పూర్వం కల్నల్ రాజు సహచరుడైన శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడొక ప్రకటన చేస్తూ డాక్టర్ రాజు పెద్దమనిషిఅని— ప్రఖ్యాత వైద్యుడని ప్రశంసించారు. డాక్టర్ రాజు మృతి తనకు వ్యక్తిగతంగా నష్టం అన్నారు.

శ్రీమతి లక్ష్మీకాంతమ్మ విచారం

పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ కల్నల్ రాజు మృతి రాష్ట్రానికి, దేశానికి గొప్ప నష్టం అన్నారు.

ప్రేలుడు ప్రమాదంలో ఒకని మృతి

శ్రీనగర్, జూన్,6: పూంచ్ సెక్టర్‌లోని ఒక సరిహద్దు గ్రామంలో జరిగిన ఒక ప్రేలుడు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించినట్లు ఇక్కడికి సమాచారం అందినది. జూన్ 4 న ఇద్దరు వ్యక్తులు ఒక ప్రాంతంలో వాడిన తుపాకీ గుండ్లను పోగుచేస్తుండగా ఈ ప్రమాదం జరిగినది.

శ్రీప్రమాదీచ నామ సం॥ర
జ్యేష్ఠ శు॥ సప్తమి
1973 జూన్ 7 గురువారం
సప్తమి రా. 7-21
మఖ ప 12-54
వర్జ్యం: రా. 8-50 ను10-35 వరకు

సంపన్నుడుగ జీవించ వలసివస్తే

ధనాసక్తి నుండి సంపూర్ణముగ విముక్తి పొందవేర్చిన ఆదర్శ సాధకుడు సంపన్నుడుగ జీవించుట కుద్దేశింపబడువేని, సంపన్నుడుగనే జీవించుచు, క్షణమాత్రమైనను ఎట్టి కోరికకూ వశుడు కాకుండ నెన్నుకునిరాగలడు. ధనము నందుగాని— తాను ఉపయోగించు వస్తువుల యొడగాని తగులముసందతి డెంత మాత్రమూ చిక్కుకొనడు, ఈశ్వరేచ్ఛ, ఈశ్వరానందము — ఇదే అతనికి కావలసినవి.
— శ్రీ అరవిందుడు.

ఆంధ్రపత్రిక
1973 జూన్ 7, గురువారం

పరిసరాల పారిశుధ్య పరిరక్షణావశ్యకత

ప్రపంచదేశాలు అన్నీ జూన్ 5వ తేదీని పరిసరాల పారిశుధ్య పరిరక్షణ దినంగా పరిగణించినా, వాతావరణం కలుషితం కాకుండా పట్టణాలలోనూ, పారిశ్రామిక వాడలలోనూ తీసుకోవలసిన చర్యల విషయమై శ్రద్ధ వహించినట్లు కన్పించదు. ఇంటిని శుభ్రపరచి, చెత్త చెదారాన్ని వీధుల్లో వేయడం, వీధులను శుభ్రపరచి ఊరిలోని కుప్పనంతా పొలిమేరల్లో వేయడం బహుకాలంగా జరుగుతూ వుంది. ఊళ్ళోని మురుగంతా పొలిమేరల్లో చేరడంవల్ల గాలి, నీరు కలుషితమై వాడలను పరిశుభ్రంగా వుంచినందున కలుగవలసిన ప్రయోజనాలు కలగడం లేదు. పాశ్చాత్యదేశాల్లో పారిశ్రామిక విప్లవం ప్రారంభమైనప్పుడే మానవాళి ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడింది. పరిశ్రమల స్థాపన కొరకు ప్రకృతి సంపదను వినియోగించడంవల్లనూ, జనాభా పెరుగుదలనుబట్టి ఆవాసాలను పెంచడానికి అరణ్యాలను నిర్మూలించడంవల్లనూ ఆరోగ్యప్రదమైన జీవనం గడపడానికి అవకాశాలు పరిమితమైపోయినవి. దాదాపు మూడు శతాబ్దాలు అన్నీ అనుభవించినమీదటగాని యాంత్రిక నాగరికతతో వచ్చిన అనర్థాలు అవగాహన కాలేదు.

జనాభా పెరుగుదల కారణంగా సమాజావసరాలు పెరిగి వస్తూత్పత్తిని వృద్ధిచేసుకోవలసిన అవసరం ఏర్పడింది. అధికోత్పత్తి సాధనకు యంత్రాలను ఉపయోగించక తప్పలేదు. బ్రిటన్‌లో రస్కిన్ ప్రభృతులు, రమణీయమైన వనాలను నిర్మూలించి పరిశ్రమలను నెలకొల్పి పొగగొట్టాలను అమర్చడం ప్రారంభమైనప్పుడే ఎంతో ఆందోళన చెందారు. ఈ పారిశ్రామిక విప్లవంవల్ల ముమ్ముందు ఏర్పడే ప్రమాదాలను, యాంత్రిక నాగరకతవల్ల కలుగనున్న హానిని వారు ఎన్నడో గమనించారు. విచక్షణారహితంగా పారిశ్రామికవాడలను స్థాపించరాదని హెచ్చరించారు. గాంధీజీ ఆ హెచ్చరికలను పాటించే భారతదేశంలో భారీ పరిశ్రమల స్థాపనను వ్యతిరేకించారు. ఉత్పత్తికి వీలైనంత తక్కువగా యంత్రాలను ఉపయోగించాలని సలహా ఇస్తూవచ్చారు. గ్రామీణ పరిశ్రమలకు వారు అధిక ప్రాధాన్యమిచ్చారు. అందువల్ల ప్రజలలో నిర్వాసితత తగ్గడమే గాక, పారిశ్రామికవాడలలో జనసమ్మర్దం ఏర్పడే అవకాశం వుండదని, వాతావరణం కలుషితం కాదని మహాత్మాజీ ఉద్ఘాటించారు. భారతదేశంకూడా పాశ్చాత్యదేశాలను అనుకరించక తప్పలేదు.

పారిశ్రామికీకరణకు ప్రాధాన్యం ఇవ్వడంతో "శుచి, శుభ్రం" పాటిస్తూ వేల సంవత్సరాల్నుంచి వస్తున్న భారతీయ సంప్రదాయానికి స్వస్తిచెప్పడం జరిగింది. ప్రజలపై పాశ్చాత్య నాగరకత ప్రభావం ఎక్కువైంది. వీటన్నింటి ఫలితంగానే జలవాతావరణంలో విపరీతమైన మార్పులు వచ్చినవి. అనేక ప్రాంతాలు తరచు దుర్భిక్షానికి గురి అవుతున్నవి. ప్రజలు పీల్చేగాలి త్రాగేనీరు కలుషితమై, వ్యాధిగ్రస్తులవుతున్నారు. వివిధ పరిశ్రమలలో నిర్బంధిత వ్యర్థపదార్థాలను వదలివేయడానికి చోటు లేక ప్రజావాసాలలోనే వుండిపోయి మానవాళి మనుగడకే ముప్పుతెస్తున్నవి. ఈ ప్రమాదాలకు తోడు కొన్ని దేశాలు అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిర్వహించడంవల్ల పంచభూతాలూ విషపూరితమైపోయినవి. వాయువునుగాని, నీరునుగాని, భూమినిగాని మాలిన్యంనుంచి రక్షించడం సాధ్యం కావడంలేదు. కలుషితమైన వాతావరణంలో జీవించేవారి మనోభావాలు అందుకు భిన్నంగా వుండగలవని ఆశించడం ఎలా? ఈ పరిణామాలను నివారించడం జరిగే పనికాదు. గనుక మలినమైపోయిన, కలుషితమై పోయిన వాతావరణాన్ని నిర్మలం చేయడానికి మార్గాలను అన్వేషింపవలసి వుంటుంది.

వాతావరణ కాలుష్య నిరోధక చర్యలను గురించి ప్రతి దేశమూ తీవ్రంగా ఆలోచన చేయవలసిన సమయం వచ్చింది. శాస్త్రవిజ్ఞాన రంగంలో సాధించిన అపూర్వ విజయాలు, అసాధారణ అభివృద్ధి మానవాభ్యుదయానికి గాక మానవాళి వినాశనానికి దారితీస్తున్నది. ఆధునిక మానవుడు అడుగుపెట్టిన ప్రాంతం 'అపవిత్రం' కావడంవల్ల కాంతియుత సుఖజీవనానికి అనుకూలమైన ప్రదేశమే లేకుండా పోయింది. అంతరిక్షంలో సాగిస్తున్న ప్రయోగాలవల్ల నైతేనేమి, చంద్రమండలానికి మానవులను పంపి పరిశోధనలు జరుపుతూ వున్నందువల్ల నైతేనేమి ఇతర గ్రహాలనుంచి ఆవిర్భవించే కిరణాలు కన్పించని పరిశోధనకందని ఏ విషక్రిములను వాతావరణంలో ప్రవేశపెడుతున్నవో తెలియదు. ఐక్యరాజ్యసమితి వాతావరణ కాలుష్య నివారణ పథకాలకు ప్రపంచ రాజ్యాలన్నీ అగ్రతర ప్రాధాన్యమివ్వగలందులకు చర్యలు తీసుకోవలసిన సమయం వచ్చింది. ప్రథమ చర్యగా ఐక్యరాజ్యసమితి సభ్యత్వంగల దేశాలు అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిర్వహింపరాదన్న ఆంక్షను అమలుచేయవలసి వుంటుంది. ప్రతిదేశమూ పరిసరాల పారిశుధ్య పరిరక్షణకు వైద్య, ప్రజారోగ్య ప్రణాళికలో ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడం అవసరం. 'శుచి శుభ్రం' దైవత్వానికి క్రింది మెట్టు మాత్రమే అన్న నానుడిని మననం చేసుకుని అయినా మానవ పరిసరాలను పరిశుభ్రం చేస్తే మానవాళి ఆ పరిసరాలచే ప్రభావితమై ఆరోగ్యప్రదమైన ప్రపంచస్థాపనకు కృషి చేయవచ్చు.

శ్రీ గోల్వాల్కర్

శ్రీ యం. యస్. గోల్వాల్కర్ ఆకస్మిక మృతివలన హిందూధర్మ పునరుద్ధరణకు ప్రారంభమైన ఉద్యమానికి తీరని నష్టం వాటిల్లినది. డాక్టర్ బి. యస్. మూంజీ, పండిత మాలవీయా, వీరసావర్కర్ వలె శ్రీ గోల్వాల్కర్ హిందూధర్మ ప్రతిష్ఠాపన జీవితాశయంగా పెట్టుకుని మూడు దశాబ్దాలు విరామమెరుగక కృషిచేశారు.

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం మత సంస్థ అనీ, అభ్యుదయ నిరోధక శక్తి అనీ, తీవ్రమైన విమర్శలకు, ఆరోపణలకు గురి అవుతూ వచ్చింది. ఆర్. ఎస్. ఎస్ సిద్ధాంతాలతోనూ, కార్యవిధానాలతోనూ అంగీకరింపనివారుకూడా ఈ తరం యువకులలో క్రమశిక్షణను ప్రోత్సహించడంలో ఆ సంస్థ వహించిన పాత్రను గుర్తింపవలసి వుంటుంది. శ్రీ గోల్వాల్కర్ రాజకీయ, ఆర్థిక, సాంఘిక అభిప్రాయాలు అధిక సంఖ్యాకుల భావాలను ప్రతిబింబించకపోయినా, ఆ ధోరణిని అనుసరించినవారు దేశంలో ఎందరో వున్నారు.

హిందూ సమాజంలోని ఒక వర్గాన్ని శ్రీ గోల్వాల్కర్ ఉత్తేజపరచి, లక్ష్యసాధనకు ఎంతటి త్యాగం చేయడానికైనా యువతీ యువకులను తయారుచేయకలిగారు. ఈ విషయాన్ని వారి ప్రత్యర్థులు కూడా కాదనలేరు. విప్లవయోధుడైన వీరసావర్కర్ చివరిదశలో హిందూమహాసభ వేదికను అంగీకరించవలసిన పరిస్థితులను కల్పించిన శక్తులే శ్రీ గోల్వాల్కర్‌ను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం నిర్వహణకు నెట్టియుండవచ్చును. ఆర్. ఎస్. ఎస్. కలాపాలపై బహిరంగ విచారణకు వారు సంసిద్ధులైనారు. దురదృష్టవశాత్తూ దేశంలోని వివిధ మతసంస్థలు, సంఘాల కార్యకలాపాలపై బహిరంగ విచారణ జరిపించడానికి కేంద్ర ప్రభుత్వం ఇంతవరకూ పూనుకోలేదు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘంపై వస్తున్న ఆరోపణల పరిశీలనకిది సందర్భం కాదు. కీర్తిశేషులైన శ్రీ గోల్వాల్కర్ లక్షలాది హిందూ యువతీ యువకులను తప్పుదారిన నడిపించారనే విమర్శల విచారణకిది సమయం కాదు.

శ్రీ గోల్వాల్కర్ ఒక ఆదర్శం ఒక ఆశయం, ఒక లక్ష్యం ఏర్పర్చుకుని, వాటిని సాధించడానికి సలిపిన పోరాటం గమనింపతగినది. ఆ ఉద్యమానికి వారు అంకితమైన విధం అందరికీ అనుసరణీయం. భారతీయులను ఏ విధంగా వారు సంఘటితపరచకలిగారో ఇతర రాజకీయ పక్షాల నాయకులు ప్రత్యేకం గమనింపవలసి వుంటుంది.

ఒక ఆదర్శానికి లక్షలాది యువతీ యువకులు అంకితం కావడం సాధారణమైన విషయం గాదు. స్వాతంత్ర్యానికి ముందు జాతీయోద్యమంలో యువతీయువకులను నిరుపమానమైన త్యాగాలకు ప్రోత్సహించినట్లు ఇటీవలి కాలంలో ఈ ఆర్. ఎస్. ఎస్. సిద్ధాంతం ఎందరినో ఆకర్షించింది. శ్రీ గోల్వాల్కర్ వలెనే ఇతరులు కూడా జీవితాన్ని ఒక ఆదర్శానికి అంకితం చేసివుంటే యువతీ యువకులను, దేశంలోని అపారమైన అంగబలాన్ని నిర్మాణాత్మక కార్యక్రమాలకు సంఘటితపరచివుంటే దేశం ఈనాడీ స్థితిలో వుండేదిగాదు. శ్రీ గోల్వాల్కర్ పరిమిత ప్రయోజనాలను మాత్రమే ఆశించి, ఒకవిధమైన పాక్షిక దృక్పథంతో జాతీయ సమస్యలను పరిశీలించియుండకపోతే, జాతీయ ఉద్యమాల్లో చేరి వారి శక్తియుక్తులను నవసమాజ నిర్మాణానికి వినియోగించివుంటే చరిత్రగతి మరోవిధంగా వుండేదేమో! ఏమైనా వారి అభిప్రాయాలు, విశ్వాసాలు వారివి. జీవితాంతం పోరాడుతూనేవున్నారు. వారి జీవితంనుంచి ఇతరములను గ్రహించడం వాంఛనీయమా అన్న విషయంపై అభిప్రాయభేదాలున్నా, ఒక ఆదర్శానికి అంకితం కావడం, అందుకు ప్రజాశక్తిని సంఘటిత పరచడం వరకైనా శ్రీ గోల్వాల్కర్ అనుభవాలనుంచి కొన్ని విషయాలను గ్రహింపవచ్చును. నాయకుని కోల్పోయిన ఈ సమయంలోనూ ఇకముందూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం కార్యకర్తలు ఎక్కువ నిగ్రహంతోనూ, బాధ్యతతోనూ వ్యవహరింపవలసి వుంటుంది.

శ్రీ అద్వానీకి విష ప్రయోగం చేయటానికి ప్రయత్నం

ఉజ్జయిని పోలీసులచే ఒక యువకుని అరెస్టు

ఉజ్జయిని, జూన్ 6: జనసంఘం అధ్యక్షుడైన శ్రీ ఎల్. కె. అద్వానీకి విషప్రయోగం చేయటానికి ప్రయత్నించారు అన్న ఆరోపణపై మొన్నరాత్రి ఒక యువకుని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఈ యువకునివద్ద గల రెండు చిన్న పొట్లాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు

తన పేరు వీరసింగ్ అని ఈ యువకుడు పోలీసులకు తెలిపాడు.

స్థానిక జనసంఘం నాయకుడు శ్రీ శ్యామలాల్ గౌడ్ చేసిన ఫిర్యాదును పురస్కరించుకుని ఈయువకుని పోలీసులు అరెస్టుచేశారు.

శ్రీ శ్యామలాల్‌గౌడ్ తన గృహంలో శ్రీ అద్వానీకి మొన్నరాత్రి విందు ఏర్పాటుచేశారు. ఆవిందుకు వీరసింగ్ కూడా హాజరై శ్రీ అద్వానీ ప్రక్కనే కూర్చున్నాడు. తాను మధ్యప్రదేశ్ శాసనసభ సభ్యుడననీ శ్రీ అద్వానీ వెంట పర్యటిస్తున్నాననీ అతడు అక్కడివారితో చెప్పారు. అంతట శ్రీ శ్యామ్‌లాల్ గౌడ్ ఈ వ్యక్తినిగురించి శ్రీ అద్వానీని ప్రశ్నించగా అసలు అతడు ఎవరో తనకు తెలియనే తెలియదని శ్రీ అద్వానీ చెప్పారు. శ్రీ గౌడ్ వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు వచ్చి వీరసింగ్‌ను అరెస్టు చేశారు. అతనిని సోదా చేయగా అతని జేబులలో రెండు పొట్లాలు కన్పించినాయి. ఈ పొట్లాలను రసాయనిక పరీక్షకు పంపారు.

శ్రీమతి మంతెన లీలావతమ్మ విజ్ఞప్తి

కొరుకొల్లు, జూన్ 4: భీమవరంతాలూకా కొరుకొల్లు గ్రామంలో హరిజన్ ఎలిమెంటరీ స్కూలు 1 నుండి 5 వరకు తరగతులతోనూ, హైస్కూలు 6 నుండి 10 వ తరగతి వరకూ, భాషాప్రవీణ కోర్సుతో సర్దార్ దండు నారాయణరాజు ధర్మసంస వారిచే నిర్వహింపబడు కస్తూర్బా గాంధి సంస్కృత మహిళా కళాశాలయు కలవని, ఈసంస్థలలో అర్హతగల బాలబాలికలకు ఉచిత భోజన విద్యా వసతులు గలవని అన్నపూర్ణాదేవి మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి మంతెన లీలావతమ్మ తెలియచేస్తున్నారు.

70 లక్షల టన్నుల ధాన్య సేకరణకు వర్తకుల సంసిద్ధత

అయితే ప్రభుత్వం ప్రొక్యూర్‌మెంట్ ధరను హెచ్చించటం అవసరమని శ్రీ రతన్‌సే సూచన

బొంబాయి, జూన్ 6 : ధాన్యం సేకరణ ధరను ప్రస్తుతం ఉన్న రు. 76 నుండి కనీసం రు. 85 కైనా హెచ్చించినట్లయితే సుమారు 70 లక్షల టన్నుల ధాన్యం సేకరించి ప్రభుత్వానికి అప్పగించడానికి ధాన్యాల వర్తకులు సిద్ధంగా ఉన్నట్లు వర్తకుల సంఘం వారు కుడు శ్రీ దేవ్‌జీ రతన్‌సే కేంద్ర మంత్రి శ్రీ టి. ఎ. పాయ్‌కి సూచించినట్లు తెలుస్తున్నది.

ఆహార ధాన్యాల సేకరణ కార్యక్రమంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి శ్రీ పాయ్ ప్రస్తుతం కృషి చేస్తున్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఆహార ధాన్యాల పంపిణీ బాధ్యతను కూడా స్వీకరించటానికి వర్తకులు సిద్ధంగా ఉన్నట్లు శ్రీ రతన్‌సే శ్రీ పాయ్‌కి సూచించారు.

ధాన్యం సేకరణకు ప్రభుత్వం నిర్ణయించిన ధర క్వింటాల్‌కు రు. 76. ఈ ధర రైతులకు ఏమాత్రం గిట్టుబాటు కాదనీ, కనీసం క్వింటాల్‌కు రు. 85గా నిర్ణయిస్తే రైతులు తమ ధాన్యాన్ని సులభంగానే ప్రభుత్వానికి విక్రయించగలరనీ శ్రీ రతన్‌సే శ్రీ పాయ్‌కి వివరించారు.

ఈ రాబీ సీజన్‌లో కనీసం 30 లక్షల టన్నుల మేరకు ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయినట్లు వాణిజ్య వర్గాల వారు అంచనా వేస్తున్నారు. ఈ మొత్తంలో కనీసం 10 లక్షల టన్నులైనా మార్కెట్‌కు రావలసిందే.

ముతక ధాన్యాల రవాణాపై నిషేధం విధించే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగించినట్లయితే కొరత రాష్ట్రాలలో ఆహార పరిస్థితి ముందు ముందు అతి విషమం కాగలదని శ్రీ రతన్‌సే హెచ్చరించారు.

మాంట్రియల్, జూన్ 6: గత ఫిబ్రవరిలో సినాయ్ ఎడారిలో లిబియా విమానంపై ఇజ్రేల్ జరిపిన దాడిని అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ తీవ్రంగా ఖండించింది.

మీ సందేహాలకు... సమాధానాలు

శ్రీ గిరి
(సాముద్రిక శాస్త్రవేత్త)

శ్రీ ఇ. యస్. యస్. యం. (కాకినాడ) :— ఏ పరిస్థితుల్లోనూ కోర్టుకు ఎక్కవద్దని నా సలహా. మీ కేసు ఎంత బలంగా ఉన్నప్పటికీ, మీ న్యాయవాదులు ఎంత గట్టిగా సలహా యిచ్చినప్పటికీ కోర్టులో మీకు వ్యతిరేకం జరుగుతుంది. కోర్టు బయట మీరు వ్యవహారాలను పరిష్కరించుకుంటే మంచిది. మీ ఆస్తిని అమ్మటం జరగదు. వచ్చే రెండేళ్ళలో ప్రస్తుత ఆర్థిక ఒత్తిడి తగ్గి కొంతవరకు బయట పడతారు.

శ్రీ కె. యం. ఆర్. (రాజమండ్రి) :— చివికిపోవటం జరగకపోవచ్చు. 1974 తొలి మాసాల్లో పునరాలోచన తథ్యం. పిల్లల కోసం కోర్టుకు పోవటం మంచిదికాదు. ఇది మీకు యితరులు చేసిన బోధలవల్లనే జరుగుతుంది. దీనివల్ల వైషమ్యాలు ఎక్కువవుతాయి. ఆమె మిమ్మల్ని కలుసుకోవటం, మీరిద్దరూ సంసార జీవితాన్ని గడపటం జరుగుతుంది. అంతవరకూ మీరు ఏమీ చేయకుండా ఓర్పుతో ఉండండి.

కుమారి యస్. బి. (నిడదవోలు) :— మీ ప్రస్తుత ప్రయత్నం ఆదర్శప్రాయమైనది. అది శాశ్వత బంధంగా రూపొందుతుంది. 1974 వేసంగిలో వివాహ మయ్యే సూచన లున్నాయి. తొందరపడకుండా ఓర్పు వహించి ఉండండి. ఈ మధ్యకాలంలో కొన్ని కష్టనష్టాలు సంభవించినా, విమర్శలు ఎదురైనా సహించండి. మీకు శుభప్రదమైన వివాహ జీవితం లభిస్తుంది.

శ్రీ యస్. యస్. ఆర్. (విశాఖపట్నం) :— మీరు 1975 అక్టోబర్ నుండి రాజకీయాల్లో పాత్ర వహిస్తారు. మీకు ఎన్నికల్లో విజయం కొంత కష్టం కనుక మీరు నామినేట్ చేయించుకునే అవకాశం ఉంటుంది. మీరు వయసుతో బాటు క్రమేపీ ప్రజాహిత సంస్థల్లో ఉన్నత స్థానాలలంకరించటం, ప్రజల్లో పలుకుబడి పొందటం జరుగుతుంది. 1976 తొలి మాసాల్లో మీరు ఉద్యోగం నుండి రాజీనామా చేస్తారు.

శ్రీ కె. ఏ. ఆర్. (గద్వాల్) :— మీ భార్య ఆరోగ్యపరిస్థితి ఈఏడు ఆగస్టు నుండి క్రమేపీ అభివృద్ధి చెందుతుంది. వచ్చే ఏడు ఏప్రిల్‌నుండి ఆమె మామూలు పనులన్నీ చేసుకునే స్థితికి వస్తుంది. 1974 సెప్టెంబర్ నుండి మీ జీవితం అన్నివిధాలా అభివృద్ధి పొందుతుంది.

శ్రీ కె. యస్. బి. (వలపర్ల) :— 1975 జులై వరకు మీ గృహ జీవితం ఒడిదుడుకులతో లోనై ఉంటుంది. ఈ విషయంలో మీరు దురదృష్టవంతులే. 1975 వేసవి మాసాల్లో మీరు తృతీయ వివాహం చేసుకోవచ్చు. అప్పటినుండి దుష్ట బాధలు తొలగి చక్కని సంసార జీవితాన్ని గడుపుతారు.

శ్రీ సి. హెచ్. ఆర్. కె. యం. (అనులాపురం):— ప్రస్తుత కాలం మీకు లాభదాయకం కాదు. మీ ఆలోచనలు సక్రమంగా లేవు. మీ నిర్ణయాలు తప్పు దారిలో ఉన్నాయి. మీ కోర్టు వ్యవహారాల్లో పూర్తి విజయం పొందలేరు. పైగా ఒడుదుడుకులు కొన్ని వస్తాయి. మీరు ఆర్థికంగా నష్టపడే సూచనలు ఉన్నాయి.

శ్రీ బి. పి. ఆర్. (కాకినాడ) :— 1974 ఫిబ్రవరి వరకు మీ ఆర్థిక వ్యవహారాలు ఒడిదుడుకులుగా ఉంటాయి. ఈ సంధి సమయంలో కొంత క్లిష్టమైన పరిస్థితులు ఎదురవుతాయి. ధైర్య స్థైర్యాలతో మీరు వీటిని ఎదుర్కొని నిలుస్తారు. మీ జీవితంలోని చివరి భాగం ఆర్థికంగా బాగుంటుంది.

శ్రీ యం. (మాచర్ల) :— స్వతంత్ర వృత్తిద్వారా మీరు తప్పక పైకి రాగలరు. మీరు ఉద్యోగం చేయరు. మీరు క్రొత్తగా పెట్టబోయే వ్యాపారం బాగా సాగుతుంది. మీ 36 వ ఏటినుండి జీవితం బాగా ఉంటుంది. ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయండి. కష్టాలు రావు.

శ్రీమతి వి. కె. కె., —నందిగామ:
మీ 32 వ ఏట వివాహమయ్యే సూచన లున్నాయి. ఈలోగా చదువు సాగించి విద్యార్హతలు పొందుతారు. మీ వైవాహిక జీవితం అత్యంత సుఖప్రదంగా గడుస్తుంది. ఇద్దరు పిల్లలు కలుగవచ్చు.

శ్రీమతి యం. వి. కె. ఎల్. అనులాపురం :— మీ ఆరోగ్య విషయంలో ఆదుర్దా చెందవలసిన పనిలేదు. ఈ సెప్టెంబర్ నుండి మీ ఆరోగ్యం చక్క బడుతుంది. మీ అనారోగ్యం మానసికమైనది. శారీరకమైనది కాదు. మీరు ఏదైనా పనిలో లీనమైపోతే అనారోగ్యం ఉండదు. మీ ఆశలన్నీ ఫలిస్తాయి.

శ్రీ యం. ఎస్. యస్. విశాఖపట్నం :— తిరిగి అదేచోట రావటం జరగకపోవచ్చు. మరో ఆరునెలల్లో మీరు మరో సంస్థలో మంచి ఉద్యోగాన్ని సంపాదిస్తారు. అయితే యిక్కడ కూడా అదే పరిస్థితి ఎదురవుతుంది. మీరు రెండేళ్ళ తర్వాత మళ్ళీ ఉద్యోగాన్ని పోగొట్టుకుంటారు. చివరికి ఒక స్వతంత్ర వృత్తిలో మీరు స్థిరపడతారు.

శ్రీమతి పి. వి. యల్. విజయవాడ :— మీ జీవితం తొలిభాగంలో కొంత కష్టసాధ్యమైన త్రోవలో పయనించవలసి ఉంటుంది. మీ 30 వ ఏటివరకు యిలా జరుగుతుంది. మీరు జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కోవాలి. 1980 తొలిమాసాల్లో మీ జీవితంలో గణనీయమైన మార్పువచ్చి అదృష్టాన్ని తెస్తుంది. గడచిన దానికి చింతించి ప్రయోజనం లేదు.

శ్రీ ఆర్. సి. కర్నూలు :— వచ్చే రెండు మాసాల్లో ఆర్థికంగానూ, వృత్తిపరంగానూ మీరు ఎన్నో కష్టాలను ఎదుర్కొంటారు. ఈ సంవత్సరం ఆగస్టు రెండవ వారంలో మీరు అత్యంత క్లిష్ట పరిస్థితుల మధ్య సతమతమైపోతారు. న్యాయస్థానాల, చట్టాల ఒత్తిడికి లోనవుతారు. మీరు యిదివరలో చేసిన తప్పులకు ఫలితం అనుభవిస్తారు. 1979 లో మళ్ళీ వృత్తిని ప్రారంభిస్తారు ప్రస్తుత పరిస్థితి నుండి ఎవరూ మిమ్మల్ని రక్షించలేరు.

శ్రీ వి. ఆర్. ఆర్. రాజమండ్రి :— మీ ఆస్తి వ్యవహారాల్లో విజయం లభించదు. జాగ్రత్తగా ఉండండి. కోర్టు వ్యవహారాల్లో చిక్కుకుని నష్టపోయే ప్రమాదం ఉంది. దీనివల్ల ఆర్థికంగా ఎంతో నష్టం రావచ్చు. మీ గౌరవ మర్యాదలను కాపాడుకునేందుకు గాను ఆర్థిక సంబంధమైన మీ ఆలోచనలను కొంతవరకు మార్చుకొని జాగ్రత్తగా నడవండి.

పాఠకులు తెలియచేయవలసిన వివరాలు :—
పేరు.
పుట్టిన తేదీ.
ప్రశ్న.
అడ్రసు.

ఈ వివరాలతోపాటు తెల్లటి కాగితంపై సిరాతో తీసిన కుడి అరచేతి ముద్ర కూడా పంపాలి.

పంపవలసిన చిరునామా :
శ్రీ గిరి, హస్త సాముద్రిక శాస్త్రవేత్త, 1—4—1011, గోల్కొండ క్రాస్‌రోడ్స్, హైదరాబాద్—48.

పశ్చిమ బెంగాల్ నుంచి ఆంధ్రకు ఎరువుల దొంగరవాణా

కలకత్తా, జూన్ 6: పశ్చిమ బెంగాల్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు ఎరువులు దొంగరవాణా చేయబడుతున్న విషయమై దర్యాప్తు సాగించడంకోసం పశ్చిమ బెంగాల్ పోలీసు అధికారుల బృందం త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌కు బయలుదేరనున్నట్లు తెలియజేశారు.

మే మొదటి రెండు వారాలలో సుమారు రు. 4 లక్షల విలువగల అమ్మోనియా సల్ఫేట్ పశ్చిమ బెంగాల్‌నుంచి ఇతర ప్రాంతాలకు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు దొంగరవాణా చేయబడునట్లు రైల్వే డాక్యుమెంట్లు విదితం చేస్తున్నవని అధికారి చెప్పారు. అంతర రాష్ట్రీయ దొంగ రవాణాదారుల ముఠా ఇదంతా చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

పశ్చిమ బెంగాల్‌నుంచి రవాణాచేయబడినట్లు చెప్పబడుతున్న మూడు వ్యాగన్ల ఎరువులను, ఇటీవల విజయనగరంలో కనుగొన్నట్లు ఆంధ్రప్రదేశ్ పోలీసులు, పశ్చిమబెంగాల్ అధికారులకు తెలియజేశారు.

మిడ్నపూర్ జిల్లా ఖర్గపూర్ పట్టణంలో ఈ అంతర్ రాష్ట్రీయ దొంగరవాణాదారుల ముఠాకు చెందిన 15 మంది వ్యక్తులను పశ్చిమ బెంగాల్ పోలీసులు అరెస్టుచేశారు.

బాపట్లలో బస్ కమ్యూనిటీ సెంటర్

రు. 30 వేల ఖర్చుతో లయన్సుక్లబ్ నిర్మాణం

బాపట్ల, జూన్ 6 : స్థానిక లయన్సు క్లబ్బుచే రూ.30,000 ఖర్చుతో నిర్మించబడిన "బస్ కమ్యూనిటి సెంటరును నిన్న మునిసిపల్ కమిషనర్ శ్రీ పి.బాలకృష్ణారావు ప్రారంభించారు.

బస్సు సెంటరుకు ప్రధాన దాత అయిన శ్రీ వరాలసెట్టి శ్రీరాములు పూజా కార్యక్రమం జరిపారు.

ఈ సందర్భములోసమావేశమైనలయన్స్ క్లబ్బు మూడవ చార్టరు సమావేశానికి క్లబ్బు అధ్యక్షులు శ్రీ బండారువల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

లయన్సు డిస్ట్రిక్టు చేర్మన్ శ్రీ కె. శేషగిరిరావు భవన నిర్మాణానికి విరాళా లిచ్చిన దాతలకు మెమెంటోలు యిచ్చారు.

లయన్స్‌క్లబ్బుకార్యక్రమాలజిల్లా చేర్మన్ శ్రీ జాగర్లమూడి శివరామప్రసాద్ మాట్లాడుతూ క్లబ్ అధ్యక్షు లయిన శ్రీ బండారువల్లి వెంకటేశ్వరరావు కృషిని కొనియాడారు.

క్లబ్బు కార్యదర్శి శ్రీ సి హెచ్. వి. సుబ్బరామశర్మ క్లబ్ కార్యక్రమాలపై నివేదికను సమర్పించారు.

ఉదయం క్లబ్బువారిచే బీదలకు అన్నదానం చేయబడింది.

యలమంచిలిలో భారీవర్షం

యలమంచిలి, జూన్ 6 : యలమంచిలి లోను, చుట్టుప్రక్కలా ఉరుములతోను,మెరుపులతోను, ఈదురు గాలులతోకూడిన భారీ వర్షము పడినది. ప్రస్తుతము నీరు లేక ఎండిపోవుచున్న చెరకు మొదలగు మెట్టపైరులకు ఇది చాలా ఉపయోగకరముగా నుండుటచే రైతులు సంతోషిస్తున్నారు. వర్షాభావమువలన త్రాగుటకు నీరు, పశువులకు, ప్రజలకు కొన్ని ప్రాంతములలో లేనందున ఈ వర్షము చాలా ఉపయోగకరముగా వుంది.

బాంగ్లా అధికారులకు భారతప్రభుత్వం శిక్షణ

శ్రీ కమారుజ్జమాన్‌కు శ్రీ చవన్ హామీ; తేయాకుపంట అభివృద్ధికికూడా తోడ్పాటు

న్యూఢిల్లీ, జూన్ 6: బంగ్లాదేశ్ అధికారులకు భీమా వాణిజ్యం, ప్రభుత్వరంగంలో బ్యాంకింగ్ వాణిజ్యం, స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ నిర్వహణ, మొదలైన రంగాలలో శిక్షణ నివ్వటానికి భారత ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు ఆర్థికమంత్రి శ్రీ చవన్ నేడు బంగ్లాదేశ్ వాణిజ్య వ్యవహారాలమంత్రి శ్రీ కమరుజ్జమాన్ తెలియజేశారు.

శ్రీ చవన్ శ్రీ కమారుజ్జమాన్‌తో నేడు దాదాపు 45 నిమిషాలసేపు చర్చలు జరిపారు. ఉభయ దేశాలకు సంబంధించిన ఆర్థిక సమస్యలపై వీరు చర్చలు జరిపినట్లు అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

కొన్ని ప్రత్యేక రంగాలలో బాంగ్లాదేశ్ అధికారులకు భారత ప్రభుత్వం శిక్షణ నివ్వాలని శ్రీ కమారుజమాన్ కోరినట్లు తెలుస్తున్నది. ఈవిషయంలో భారత ప్రభుత్వం పూర్తిగా సహకరించగలదని శ్రీ చవన్ హామీ ఇచ్చారు.

జనపనార, నార ఉత్పత్తుల మార్కెటింగ్‌పై ఉభయదేశాల సహకారానికి అవకాశాలను పరిశీలించటానికి నియమించిన సంయుక్త బృందం ఇప్పటికే రెండు పర్యాయాలు సమావేశమయింది. తిరిగి జూలైలో సమావేశమై తన నివేదికను సిఫారసులను రూపొందించ గలదని తెలుస్తున్నది.

బాంగ్లాదేశ్‌లో తేయాకు ఉత్పత్తిని అధికం చేయటానికి భారత తేయాకుబోర్డు తోడ్పడగలదని కూడా శ్రీ చవన్ శ్రీ కమారుజ్జమాన్‌కు హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది

బాంగ్లాదేశ్‌లో భారతీయ వస్త్రాలధరలు అధికంగా ఉంటున్నవిషయం కూడా నేటి సమావేశంలో చర్చకు వచ్చింది ఈవస్త్రాలపై బాంగ్లా ప్రభుత్వం విధిస్తున్న వివిధ సుంకాల ఫలితంగానే ధరలు పెరిగిపోయినాయని శ్రీ కమరుజ్జమాన్ శ్రీ చవన్‌కు వివరించారు. ఈవస్త్రాల ధరల పెరుగుదలకు భారత ప్రభుత్వం బాధ్యత లేనేలేదని బాంగ్లా ప్రజలకు తమ ప్రభుత్వం స్పష్టం చేయగలదని ఆయన హామీఇచ్చారు.

భారతదేశం బాంగ్లాదేశ్‌కు అవసరమైన దానికంటే అధికసంఖ్యలో కరెన్సీనోట్లు ముద్రించినట్లు ప్రచారం ఆయన వార్తలను బాంగ్లా ప్రభుత్వం ఖండించినందుకు శ్రీ చవన్ శ్రీ కమారుజ్జమాన్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు.

బాంగ్లాదేశ్‌లో ఆరుగురి హత్య

ఢాకా, జూన్ 6: నక్సలైట్లు అన్న అనుమానంతో ఆరుగురిని కొందరు గ్రామీణులు కొట్టి చంపివేసినట్లు తెలియవచ్చింది. సిరాజ్‌గంజ్ అను గ్రామంలో ఈ సంఘటన జరిగింది. చనిపోయిన వారు ఈ ప్రాంతంలో జరిగిన అనేక రాజకీయ హత్యలకు కారకులని భావిస్తున్నారు.

విమాన ప్రమాదంలో 11మంది మృతి

టెపిక్ (మెక్సికో), జూన్ 6: మెక్సికో పర్వత ప్రాంతంలోకి నిన్న జరిగిన విమాన ప్రమాదంలో 16 మంది మరణించారు. ఈ ప్రమాదంనుండి ఒకరుమాత్రమే బ్రతికి బయట పడ్డారు. కాని అతనికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

కుంభాభిషేకం

హైదరాబాద్ జూన్ 6: సికిందరాబాద్‌లోని కాకుకోటి నగర్‌లో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవాలయం సూరగిరిలోని శ్రీ శివపార్వతి, నవగ్రహ దేవాలయాల అష్టబంధన మహాకుంభాభిషేకం ఉత్సవాలు జూన్ 7వ తేదీన జరుగును.

గృహబలం

8-6-73 శుక్రవారం

శ్రీ ప్రమాదీచ జ్యేష్ఠ శుద్ధ అష్టమి సాయంకాలం 6—37, పుబ్బ పగలు 12.47 కు, వర్ష సూచన. ఈరోజ సర్వకార్యములు విడుచుట మంచిది.

మేషం: ముఖ్య కార్యక్రమాలు ఉదయం పూర్తి చేయండి. నెరవేరుతాయి. వృత్తి ఉద్యోగాలలో ప్రత్యర్థుల పోటీవున్నా ప్రోత్సాహం వుంటుంది. ఆరోగ్య సమస్యలు అధికంగా వుండి చికాకు కలిగిస్తాయి.

వృషభం: కుటుంబ — ఆర్థిక —ఆరోగ్య సమస్యలుంటాయి. మీ కార్యక్రమాలలో పరస్పర విరుద్ధ ప్రవర్తన వుండవచ్చు. సుఖశాంతులకై తీవ్రయత్నం హెచ్చుగా వుంటుంది. వృత్తిలో పూర్తి పలుకని పరిస్థితి ఏర్పడుతుంది.

మిథునం: పట్టుదలతో ఉదయం కొన్ని కార్యాలు పూర్తిచేస్తారు. వ్యయ ప్రయాసలు అధికంగా వుంటాయి. మధ్యాహ్నం వ్యవహార సంబంధమయిన జెడద ప్రమాదాలు సంభవం.

కర్కాటకం: తలచిన పనులు క్రమంగా నెరవేరుతాయి. ఖర్చు అధికంగావుంటాయి. వృత్తి వ్యాపారాలలో మధ్యాహ్నం కొంత ప్రోత్సాహం లభిస్తుంది

సింహం: ఉదయమే మీకు కాలం అనుకూలంగా వుంటుంది. వృత్తిలో కూడా మీ ఆశలు నెరవేరుతాయి. మధ్యాహ్నం సంఘంలో వ్యతిరేకత సంభవం. ఉత్తర వారికి శ్రమాధిక్యత.

కన్య: మీ కోరికలు ఉదయం కొన్ని నెరవేరుతాయి. వృత్తి వ్యవహారాలు అనుకూలంగా వుంటాయి. మధ్యాహ్నం శత్రురోగ రుణాలున్నా అదుపుచేయగలరు. ఉత్తరవారికి ఆందోళన హెచ్చు.

తుల: ముఖ్య కార్యక్రమాలు ఉదయం పూర్తిచేయడం మంచిది. అవి అనుకూలిస్తాయి. వృత్తి వ్యాపారాలు కొంత ప్రోత్సాహకరంగా వుంటాయి. మధ్యాహ్నం అనేకరకాల ప్రమాదావకాశాలు—ప్రయాణ సంభవం. జాగ్రత్త మంచిది.

వృశ్చికం: ఆరోగ్యం ముఖ్యంగా పాడుచేసుకోవలసిన కాలం. ప్రయాణాలలో కూడా మెలకువ చూపండి. వృత్తి ఉద్యోగాలలో క్షణం తీరిక వుండదు. అధికారులతో స్పర్థలు స్థిరాస్థి వ్యవహారాలు ఉండవచ్చు.

ధనుస్సు: శత్రురోగ ఋణాల ప్రభావం అదుపులో వుంటుంది. వ్యవహారాలు విజయవంతంగా వుంటాయి. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా వుంటాయి.

మకరం: శత్రు రోగ ఋణాలలో కొన్ని మీ ఆలోచనలుపాడుచేస్తాయి. ప్రయాణాలలో ప్రమాదావకాశాలున్నాయి. వృత్తి ఉద్యోగాలు సంతృప్తికరంగా వుండవు. జాగ్రత్త మంచిది.

కుంభం: ఏకార్యం సాధించాలన్నా ఉదయమే కొంత ప్రోత్సాహం వుంటుంది. మధ్యాహ్నం సుఖ—శాంతులు లోపిస్తాయి. కుటుంబ ఆర్థిక ఆరోగ్య సమస్యలు వేధిస్తాయి.

మీనం. బంధుమిత్రులతో సాహిత్య కళారంగాలలో ఆసక్తితో కాలం గడుపుతారు. వృత్తిలో ప్రోత్సాహం వుంటుంది. ముఖ్య కార్యాలు పూర్తిచేయండి.

'నాపై విశ్వాసంలేని మంత్రులు రాజీనామా చేయడం మంచిది'

సంతకాల సేకరణలో పాల్గొంటున్నవారికి బీహార్ ముఖ్యమంత్రి హెచ్చరిక

పాట్నా, జూన్ 6: శాసనసభ కాంగ్రెస్ పార్టీ సభ్యుల సంతకాల సేకరణ ఉద్యమంలో పాల్గొంటున్న మంత్రులు వెంటనే రాజీనామా చేయవలసిందని బీహార్‌ముఖ్యమంత్రి శ్రీ కేదారపాండే నేడు సలహా యిచ్చారు. నానాయకత్వంలో విశ్వాసంలేనివారు మంత్రివర్గంనుండి వైదొలగడం మంచిది. ప్రజాస్వామ్య సాంప్రదాయాలదృష్ట్యా రాజకీయ నైతికవిలువలనుబట్టి చూసినా మంత్రివర్గంనుండి నిష్క్రమించడం మంచిది'' అని అన్నారు శ్రీ పాండే.

తిరిగి మంత్రివర్గాన్ని పునర్నిర్మాణంచేసే ప్రసక్తిలేదని సంతకాల సేకరణ ఉద్యమంలో పాల్గొనే మంత్రులను తానై తొలగించబోనని ముఖ్యమంత్రి శ్రీ పాండే అన్నారు.

సంతకాలసేకరణలో పాల్గొంటున్న మంత్రులపేర్లను తాను బయటపెట్టడంలేదని అయితే వీరిని గురించి ప్రధాని ఇందిరాగాంధీ, కాంగ్రెస్ అధ్యక్షునకు వివరించానని, అందుచేత వారిపై చర్యతీసుకోవలసిన బాధ్యత అధిష్ఠానవర్గానిదేనని శ్రీ పాండే స్పష్టం చేశారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తనకు వ్యతిరేకంగా సంతకాల ఉద్యమం సాగిస్తున్నవారిపట్ల అధిష్ఠానవర్గం తీవ్రమైన ఖరి అవలంబిస్తున్నదని పేర్కొన్నారు. బీహార్‌లో రాజకీయ సుస్థిరతఉన్నదనితానుముఖ్యమంత్రిగా కొనసాగగలనని శ్రీ పాండే అన్నారు.

ప్రతిపక్షాల సవాల్‌ను కూడా ఆత్మవిశ్వాసంతో తాను ఎదుర్కొనగలనని శ్రీ పాండే అన్నారు.

గూఢచారి కారిగన్ — విలియమ్సన్, ఆర్చి గుడ్విన్



నూతన పారిశ్రామిక సంబంధాల బిల్లు ప్రతిపాదనలో జాప్యం

సత్వర చర్యలకై ఐ. ఎన్. టి. యు. సి. అభ్యర్ధన: 8 1/3 శాతం బోనస్‌కై ఆర్డినెన్సు జారీచేయాలని సూచన

బొంబాయి, జూన్ 6 : కనీస బోనస్ 8 1/3 శాతంచెల్లించాలనినిర్దేశిస్తూ వెంటనే ఒక ఆర్డినెన్సును జారీచేయాలని భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు నిన్న కేంద్ర ప్రభుత్వానికి గట్టిగా విజ్ఞప్తి చేసింది.

ఐ. ఎన్. టి. యు. సి. వర్కింగ్ కమిటీ నిన్న ఈమేరకు ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఆవిధంగా ఆర్డినెన్సు జారీచేయడం వల్ల, బోనస్ విషయమై అనవసర వివాదాలు తలయెత్తకుండా చేయవచ్చునని ఆ తీర్మానంలో వివరించారు.

8.33 శాతం కనీస బోనస్‌కు మించిన మొత్తాన్ని ప్రొవిడెంట్ ఫండులో జమ చేయాలని నిర్దేశిస్తున్న నిబంధనను బోనస్ చట్టంనుంచి తొలగించవలసిందిగా వర్కింగ్ కమిటీ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

నూతన పారిశ్రామిక సంబంధాల శాసనం చేయడంలో జరుగుతున్న 'అసాధారణ' జాప్యం పట్ల పూర్తి తీర్మానంలో వర్కింగ్‌కమిటీవిచారం వెలిబుచ్చింది.

నూతన శాసనం సోషలిస్టు దృక్పథంతో ఉండగలదని లోగడ కార్మిక మంత్రి చేసిన హామీని ప్రతిపాదికగా, నూతన పారిశ్రామిక సంబంధాల శాసనం వుండాలని, ఈ విషయంలో మరి ఏమాత్రం జాప్యం తగదని కూడా వర్కింగ్ కమిటీ విజ్ఞప్తి చేసింది.

తొలుత ఉక్కు— గనుల మంత్రి శ్రీ కుమారమంగళం— ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీ సతీష్ లూంబా, సర్దార్ గుర్బాంసింగ్‌ల మృతికి సంతాపం వెలిబుచ్చుతూ ఒక తీర్మానాన్ని వర్కింగ్ కమిటీ ఆమోదించింది.

వర్కింగ్ కమిటీ సమావేశానికి మొత్తం 29 మంది సభ్యులలో 18 మంది హాజరయ్యారు.

ప్రత్యేక ఆహ్వానితులుగా కర్మిక శాఖ డిప్యూటీమంత్రి శ్రీ జి. వెంకటస్వామి శ్రీజి. ఎల్. నందా— మహారాష్ట్ర కార్మికమంత్రి శ్రీ ఎన్. ఎమ్. టిడ్కె, రాష్ట్రీయ మిల్ మజ్దూర్ సంఘ అధ్యక్షుడు శ్రీ రజ్జీసన్యా ప్రభృతులు హాజరయ్యారు.

ఇటీవల ధరలు విపరీతంగా పెరగడంవల్ల వర్కింగ్ కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది.

సబ్సిడీతో నడిచే చవక దుకాణాలను పరిశ్రమల యజమానులు విధిగా నెలకొల్పాలని నిర్దేశిస్తూ శాసనం చేయకపోవడం పట్ల కమిటీ విచారం వెలిబుచ్చింది.

ఆహారధాన్యాలటోకు వాణిజ్యాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం పట్ల వర్కింగ్‌కమిటీ తన హర్షామోదాలను వ్యక్తం చేసింది.

తరాత శ్రీ వెంకట సామిత్ పాలు, పలువురు ట్రేడ్ యూనియన్ నాయకులు ఒక బహిరంగసభలో ప్రకటించారు.

మహారాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టిడ్కె మాట్లాడుతూ, ప్రతి కార్మికునికి విధిగా గ్రాట్యుటీ, బోనస్ లభించేటట్లు చేయడానికి శాసనం చేయడం, కేంద్రానికి సాధ్యంకాక పోతే, శాసనం చేయడానికి తమ రాష్ట్ర ప్రభుత్వానికి అనుమతి నివాలని కోరారు.

పార్వతీపురం కుట్ర కేసులో 77 మంది ముద్దాయిల విచారణ

విశాఖపట్నం, జూన్ 6 : పార్వతీపురం నక్సలైట్ కుట్ర కేసులో మరో 11 మంది ముద్దాయిలు మొన్న స్పెషల్ మేజిస్ట్రేట్ ముందు కృష్ణంరాజు కోర్టులో విచారణ చేయబడ్డారు.

వీరితో కలిసి ఇంతవరకు 77 మంది ముద్దాయిలు విచారించబడ్డారు. 16 మంది ముద్దాయిలు కోర్టునుంచి బహిష్కరించబడ్డారు. కాగా మాజీ పార్లమెంటు సభ్యుడు కొల్లా వెంకయ్యతో సహా ఇంకా పదిమంది మాత్రం విచారింపబడవలసి వున్నది.

మొన్న విచారింపబడిన వారందరూ తాము నిర్దోషులమన్నారు.

కొంచరు ముద్దాయిల తరపున వాదించడానికి వచ్చిన హైదరాబాదు అడ్వొకేట్లు శ్రీ వెంకటేశ్వరరావు, శ్రీ ఆర్. సుబ్బారావు, విజయవాడ అడ్వొకేట్ శ్రీ కె. రామమోహనరావు మొన్న కోర్టు హాలులో మేజిస్ట్రేట్ అనుమతితో ముద్దాయిలు కనూ సన్యాల్, నాగభూషణం పట్నాయక్, చౌదరి తేజేశ్వరరావు, కొల్లా వెంకయ్య ప్రభృతులతో చర్చించారు. ఇంతకుముందే ముద్దాయిల తరపునవాదిస్తున్న అడ్వొకేట్‌లు శ్రీ గంగాధరరెడ్డి, శ్రీ పి. ఎల్. నాయుడు కూడా హాజరయ్యారు.

గోల్వాల్కర్ మృతికి రాష్ట్రపతి ప్రధాని ప్రభృతుల సంతాపం

న్యూఢిల్లీ, జూన్ 6: ఆర్. ఎస్. ఎస్. నాయకుడు శ్రీ గోల్వాల్కర్ మృతిపట్ల రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు ప్రగాఢ సంతాపం వెల్లడించారు.

"శ్రీ గోల్వాల్కర్ తానునమ్మిన మార్గంలో దేశానికి సేవచేయడానికి నిర్విరామంగా కృషి చేశారు. ఆయన గొప్ప సంఘటన దక్షులు" అని రాష్ట్రపతి తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.

శ్రీ గోల్వాల్కర్ మృతిపట్ల రక్షణ మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ కూడా సంతాపం వెల్లడిస్తూ "శ్రీ గోల్వాల్కర్ తానునమ్మిన సిద్ధాంతాల కొరకు ఎన్నిబాధలకైనా వెనుదీయని మహానాయకుడు" అని పేర్కొన్నారు.

ప్రధాని సంతాపం

న్యూఢిల్లీ, జూన్ 6 : రాష్ట్రీయ స్వయంసేవక సంఘం నాయకుడు శ్రీ గోల్వాల్కర్ మృతి పట్ల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు ప్రగాఢ సంతాపం వెల్లడించారు.

"శ్రీ గోల్వాల్కర్ భావాలతో చాలామంది ఏకీభవించజాలనప్పటికీ, తన వ్యక్తిత్వం, విశ్వాసాల ద్వారా మన జాతీయ జీవనంలో ఆయన ఒక ఉన్నత స్థానం ఆక్రమించారు" అని ప్రధాని అన్నారు.

శ్రీ వి. పి. నాయక్ ప్రభృతుల సంతాపం

బొంబాయి, జూన్ 6: ఆర్. ఎస్. ఎస్. నాయకుడు గురుగోల్వాల్కర్ మృతికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ నిన్న తమ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. శ్రీ నాయక్—ఇటీవలనే గురూజీని కలుసుకున్నారు. తమ అభిప్రాయాలు భిన్నమైనవి అయినా తాము మంచి స్నేహితులమని ఆయన అన్నారు.

తాను నమ్మిన సిద్ధాంతాల కోసం జీవితం అంతా ధార పోసిన ఒక గొప్ప దేశభక్తుని భారతదేశం కోల్పోయిందని స్వతంత్రపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ మధుమెహతా తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.

శ్రీ గోల్వాల్కర్ మృతివార్త తనను విషాదంలో ముంచి వేసిందని బొంబాయి పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ రజనీపటేల్ తెలియజేశారు.

కొచ్చిన్ నుంచి జనసంఘం కార్యదర్శి శ్రీ పి. పరమేశ్వరన్ ఒక సంతాప సందేశం పంపుతూ, శ్రీ గోల్వాల్కర్‌మృతి వలన దేశం మంతటా గల జాతీయ వాదులు, హిందువులకు ఆశాజ్యోతి అయిన ఒక మహావ్యక్తిని కోలుపోయారనిఅభివర్ణించారు. లక్షలాదిస్వయంసేవకులకు గురూజీ ప్రియతముడైన నాయకుడు, మార్గదర్శి అని ఆయన పేర్కొన్నారు.

శ్రీ అద్వానీ జోహార్లు

శ్రీ గురూజీ మరణం అతి విషాదకరమైన సంఘటన అని జనసంఘం అధ్యక్షుడు శ్రీ ఎల్.కె. అద్వానీ నిన్న అన్నారు. "శ్రీ గురూజీ ఆధునిక యుగంలో వివేకానందుని వంటి వారు. భారత దేశాన్ని అత్యున్నతమైన దేశంగా తీర్చిదిద్దడానికే ఆయన తన జీవితాన్ని అంకితం చేశారు. దేశభక్తి, స్వార్థత్యాగం, మూర్తీభవించిన మహామనీషి గురూజీ" అని శ్రీ అద్వానీ శ్రీ గోల్వాల్కర్‌కు జోహార్లు అర్పించారు.

శ్రీ గురూజీ మరణంతో "ఆధునిక వశిష్ఠ మహర్షి" అస్తమించారని తమిళనాడు జనసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ హెచ్.బి.దాస్ అన్నారు. శ్రీ గురూజీ మృతి వలన ఏర్పడిన లోటు తీర్చజాలదని శ్రీ దాస్ అన్నారు.

ఆర్.ఎస్.ఎస్. దక్షిణ ప్రాంతీయ సంచాలక్ శ్రీ యాదవరావుజోషి, మంగుళూరు ఆర్.ఎస్.ఎస్. నాయకుడు శ్రీ ఎం.ఎ. నరసింహాచార్ కూడా గురూజీ అస్తమయం పట్ల దిగ్భ్రాంతిని వెల్లడిస్తూ ఆయనకు జోహారు లర్పించారు.

సోషలిస్టుపార్టీ కార్యదర్శి జోహార్లు

శ్రీ గోల్వాల్కర్ మరణం పట్ల సోషలిస్టు పార్టీ నేడు సంతాపం ప్రకటించింది. శ్రీ గురూజీ "స్వార్థత్యాగం, అత్యున్నత శీల సంపద" గల నాయకుడని సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ సురేంద్రమోహన్ తన సానుభూతి సందేశంలో పేర్కొన్నారు.

గొప్ప దేశభక్తుడు శ్రీ గురూజీ

శ్రీ చలసాని నరేంద్ర సంతాపం

విజయవాడ, జూన్ 6: విద్యార్థి పరిషత్ ప్రాంత కార్యవర్గ సభ్యుడు శ్రీ చలసాని నరేంద్ర ఇలా సంతాపం ప్రకటించారు:

రాష్ట్రీయ స్వయంసేవక్‌సంఘ సర్‌సంఘచాలక్ పరమపూజనీయ శ్రీ గురూజీ ఆకస్మిక మరణం నన్ను దిగ్భ్రాంతిని గావించినది. జాతీయ సంఘటనకు తీవ్రనష్టశీలమౌతూ భారతీయులకు మార్గదర్శకత్వాన్ని వహించిన శ్రీ గురూజీ మరణం యావత్ జాతిని శోకసముద్రంలో ముంచివేసింది. ముఖ్యంగా జాతీయవాదులకు ఆయన మరణము పెద్ద లోటు. ఒక్క ప్రగాఢ దేశభక్తుని కోల్పోయినది. వారు లేని జాతి పూరింపశక్యం కాదు. వారిని మార్గదర్శకంగా జాతీయ సంఘటనకు పాటుబడి వారి ఆత్మకు శాంతి కల్గింపవలసిన బాధ్యత భారతీయులదే

మృతి

ఏలూరు, జూన్ 5: పశ్చిమ గోదావరి జిల్లా ఉంగుటూరు వాస్తవ్యులు, ప్రముఖ సంస్కృత పండితులు శ్రీ వాజపేయాజుల శ్రీనివాస శాస్త్రి (70) మే 28 న తేదీన బ్రహ్మకపాలం యాత్ర నుండి తిరిగివస్తూ నఫాన్ కోటలో మృతిచెందారు. ఆయనకు అయిదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కలరు.

మరో 24 కాలేజీలకు జాతీయ సేవాపథకం విస్తరణ

సలహా సంఘం నిర్ణయం

విశాఖపట్నం, జూన్ 6: 1973—74 విద్యా సంవత్సరంనుంచి జాతీయ సేవాపథకాన్ని మరో 24 కళాశాలలకు విస్తరింపచేయడానికి ఆంధ్ర యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ శ్రీ ఎల్. బల్లయ్య అధ్యక్షతన జరిగిన జాతీయ సేవాపథకం సలహా సంఘం నిర్ణయించింది.

ప్రస్తుతం 16 కళాశాలలోమాత్రం అమలుజరుగుతున్నది. ప్రతి కళాశాలలోను 100 మంది విద్యార్థులు ఈపథకంక్రింద వుంటారు.

వచ్చే విద్యాసంవత్సరంనుంచి ఒక మహిళా కళాశాలలోకూడా జాతీయ సేవాపథకం ప్రవేశ పెట్టడానికి నిర్ణయించారు. ఇంతవరకు ఈపథకం మహిళా కళాశాలలలో ప్రవేశ పెట్టబడలేదు.

1974 వేసవిలో అక్షరాస్యతో ఉద్యమం నిర్వహించేటానికి, ఆగస్టులో రామన్నపేలవులలో యువకులు జిల్లాకు రెండు క్షామ నివారణ శిబిరాలు నిర్వహింపచేయుడానికి, ఈ శిబిరాల నిర్వహణకు జాతీయ సేవాపథకం అమలు జరుగుతున్నకాలేజీలనుంచి వాలంటరును ఎన్నిక చేయడానికి కూడా నిర్ణయించారు.

తాడేపల్లిగూడెంలో విద్యార్థుల నిరుత్సాహం

తాడేపల్లిగూడెం, జూన్ 6 : పరీక్షలు వ్రాయడానికి సిద్ధం అయిన వేలాదిమంది ఎలిమెంటరీపాఠశాలల విద్యార్థులు, మొన్న పాఠశాలలకు వెళ్లేటప్పటికి సెలవులు ప్రకటించినందున నిరుత్సాహపడ్డారు. కొన్ని పాఠశాలలలో ఒకటిరెండుపరీక్షలుపూర్తి అయినాయి.

19 వ రోజు

విజయవంతముగా నడుస్తోంది

విజయవాడ, శ్రీనివాస మహల్ లో



త్వరలో!

గుంటూరు — శ్రీ విజయలక్ష్మి

గుడివాడ — భాస్కర్ పిక్చర్ ప్యాలెస్

పెండ్లి ముందు పెండ్లి తరువాత



బలహీనత మరియు అనేక విధ ముసుగుసాధారణమైనమందు లవుతీను కొను టవలన జబ్బు నయము గాక నిసుగు చెందిన యెడల వెంటనే 22 సంవత్సరాల అనుభవంతో ప్రఖ్యాతిగాంచిన

డా॥ రాయ్

గవర్నమెంటు రిజిష్టర్డు

సెక్సు స్పెషలిష్టును సంప్రదించి తమ జీవితమును సుఖవంతం చేసుకొనుడు.

వరుసగ బలహీనత మందువల్లనే కాక విద్యుచ్ఛక్తి యంత్రములు వలన కూడా బాగు చేయబడును. దీనివలన అతి త్వరలో విశ్రాంతి పొందగలరు.

(ఆంధ్రప్రదేశ్‌లో 1950న స్థాపించబడినది)

సంప్రదించు వేళలు:

ఉదయం గం.8.00నుండి మ.1.00సాయంత్రం గం.4—00 నుండి రా.9.30 వరకు

రాయ్ మెడికల్ హాల్

గాంధినగర్, అలంకార్‌టాకీస్ ఎదుట

విజయవాడ-3 ఫోన్: 74658

విశాఖలో 7 గురు చిల్లర వర్తకుల అరెస్టు

విశాఖపట్నం, జూన్ 5 : స్థానిక సర్దార్ పటేల్ మార్కెట్‌లో ఫుడ్ కార్పొరేషన్ బియ్యాన్ని అమ్ముతున్నారనే నేరారోపణపై ఏడుగురు చిల్లర వర్తకులను నేడు సివిల్ సప్లయిస్ సిబ్బంది పట్టుకుని పోలీసులకు అప్పగించారు.

ఈ వర్తకులు నుండి 13.64 క్వింటాలుల కార్పొరేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా సప్లయి ఆఫీసర్ శ్రీ వట్టాభిరామయ్య తెలియ చేశారు. (ము. ని.)

కరీంనగర్‌లో హమాలీల సమ్మె

కరీంనగర్, జూన్ 4: కరీంనగర్ పట్టణ మార్కెట్ కమిటీ, ఇతర వ్యాపారస్తులకు, హమాలీలకు నిజామాబాద్ రేట్లు యివ్వడానికి మే 10 వ తేదీన జరిగిన ఒప్పందం అమలు జరగనందున మే 23 వ తేదీన సమ్మె నోటీసు యిచ్చి మే 25 వ తేదీనుండి ఆడితి హమాలీలు మున్సిపల్ కౌన్సిలర్, జిల్లా సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ డి. ఆంజనేయులు నాయకత్వాన సుమారు 300 మంది సమ్మె ప్రారంభించారు. ప్రభుత్వం వెంటనే జోక్యం కలిగించుకుని హమాలీలకు న్యాయమైన రేట్లు యిచ్చే ఏర్పాట్లు చేయాలని యిక్కడ మే 26 న జరిగిన సభ తీర్మానించింది.

ఇండియా బ్లాక్ మేకర్స్

రామారావు వీధి, గాంధినగరం

విజయవాడ-3. ఫోన్ 72295

ఖాతాదారు లందరికీ అందుబాటులో వుండేందుకు మా కార్యాలయాన్ని పై విలాసానికి మార్చినాము నేటినుంచి మామూలుగా పని ప్రారంభిస్తున్నాము. ఈ మార్పు కాలంలో ఖాతాదారులకు కలిగిన అసౌకర్యానికి విచారిస్తున్నాము ఇకనుంచి యథాప్రకారం వారికి తృప్తికరంగా పనిసాగగలదని సంతోష పూర్వకంగా తెలియజేస్తున్నాము —

రాష్ట్ర సమైక్యతా పరిరక్షణకే పలువురు శాసనసభ్యుల సుముఖత

జులై 17 లోగా ముల్కీ సమస్యకు పరిష్కారం సాధించాలని సూచన

న్యూఢిల్లీ, జూన్ 6: ఎటువంటి షరతులు, నిర్బంధాలులేని సమైక్య రాష్ట్రాన్ని నిలుపుకోవాలన్న అభిప్రాయం, ఇప్పుడు అటు సమైక్యతా వాదులు, ఇటు వేర్పాటు వాదులు అయిన కాంగ్రెస్ శాసన సభ్యులలోని అత్యధిక సంఖ్యాకులలో బలపడుతున్నట్లు తెలుస్తున్నది.

చాలా కాలంగా రాష్ట్రాన్ని గందర గోళపరుస్తున్న ముల్కీ సమస్యకు సత్వర పరిష్కారం ముఖ్యంగా జులై 17 తో ప్రస్తుత రాష్ట్రపతి పాలన గడువు ముగియనున్నందున, అంతకుముందే ముల్కీ సమస్య పరిష్కారం కావాలని వీరు కోరుతున్నారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్యల అంచనాలను బట్టి ఈ విషయం తేటతెల్లమవుతున్నదని బావిస్తున్నారు. వీరిరువురూ కూడా ప్రధానమంత్రిని, వేర్వేరుగా కలుసుకుని తమ అభిప్రాయాలు తెలియజేశారు.

కాగా సీనియర్ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వెంకటసుబ్బయ్య నేడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకర దయాళ్ శర్మను కలుసుకుని, సమస్యకు సత్వర పరిష్కారం కనుక్కోవలసిన ఆవశ్యకతను గురించి చెప్పినట్లు తెలుస్తున్నది.

తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ రాజమల్లు అధిష్టాన వర్గాన్ని కలుసుకునే నిమిత్తం నేడు ఇక్కడికి వచ్చారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు కూడా ఒకటి, రెండు రోజులలో ఢిల్లీకి రాగలరని భావిస్తున్నారు.

పాఠ్య పుస్తకాల ప్రచురణపై పరిశీలన సంఘం

హైదరాబాద్, జూన్ 6: జాతీయంచేసిన పాఠ్యపుస్తకాల ముద్రణ ప్రచురణ, పంపిణీ మొదలైన కార్యక్రమాలపై సమగ్రమైన పరిశీలన జరపడానికై ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది. పరిశ్రమలశాఖ కార్యదర్శి శ్రీ ఎన్. ఆర్. రామమూర్తి సంఘానికి అధ్యక్షుడుగా వ్యవహరిస్తారు.

ఆర్థికశాఖ కార్యదర్శి (లేక ఆయన నియమించిన మరొకరు) విద్యాశాఖ డైరెక్టర్, శాసనసమండలి సభ్యుడు శ్రీ వి. పి. రాఘవాచారి, శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య ఈ సంఘంలోని ఇతర సభ్యులు.

సంఘం కార్యదర్శిగా టెక్స్ట్‌బుక్ ప్రెస్ డైరెక్టర్ వ్యవహరిస్తారు.

రాష్ట్రయువజనకాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, జూన్ 6: ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ కార్యవర్గం హైదరాబాద్‌లోని గాంధిభవన్‌లో జూన్ 14 వ తేదీన సమావేశం అవుతుంది.

సమావేశానికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వసంత నాగేశ్వరరావు అధ్యక్షత వహిస్తారు.

నెల్లూరులో ఒక హోటల్‌పై విద్యార్థుల దాడి

నెల్లూరు, జూన్ 6: ఇక్కడగల ఒక హోటల్‌లో కాషియర్ ఒక విద్యార్థి ఇచ్చినకరెన్సీ నోటును, అదినలిగిపోయినదనే కారణంగా నిరాకరించినందున ఉభయుల మధ్య వాగ్వాదం పెరిగి తుదకు సోడా బుడ్లు, రాళ్ళతో విద్యార్థులుఆహోటలుపై దాడిచేసే స్థితికివచ్చింది.

ఈ సందర్భంలో ఇరువురు పోలీసుకానిస్టేబుల్సుతో సహా 12 మంది గాయపడ్డారు. విద్యార్థులు, ఆహోటలు ఇతర బాంబిలపై కూడా దాడిచేశారని తెలియ జేయ బడింది.

సచివాలయ సాంస్కృతిక సంఘం

హైదరాబాద్. జూన్ 6 : సచివాలయంలో పనిచేసే తెలుగు, హిందీ, ఉరుదు, ఇంగ్లీషు రచయితలు కవులు, కళాకారులు, గాయకుల సాంఘిక కార్యకర్తలు సచివాలయ, సాంఘిక, సాంస్కృతిక సంఘం ఏర్పాటు చేశారు. ఈ సంఘానికి శ్రీ ఎం. విశ్వనాథం అధ్యక్షుడు శ్రీ పి. గోపాల్ ఉపాధ్యక్షుడు శ్రీ ఖాదిర్ జలీల్ కార్యదర్శి, శ్రీ ఆర్. డి. ఇన్నా కోశాధికారి ఎన్నికైనారు.

గోకుల్‌నగరు శ్రీకృష్ణలైబ్రరీ నూతన కార్యవర్గం

హైదరాబాద్, జూన్ 6: గోకుల్‌నగర్ శ్రీ కృష్ణలైబ్రరీ సర్వసభ్య సమావేశంలో, 1973—74కు ఈ క్రిందివారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

శ్రీ ఎస్.కె. మూర్తి అధ్యక్షుడు, శ్రీ ముప్పస్వామి ఉపాధ్యక్షుడు, శ్రీ బి. రాజ లింగం ప్రధాన కార్యదర్శి, శ్రీ శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి, శ్రీ జె. రామారావు ఆర్గనైజింగ్ కార్యదర్శి, శ్రీ జి. మూసిరెడ్డి కోశాధికారి.

నిజామాబాద్‌లో ఎరువులకొరత

హైదరాబాద్, జూన్ 6 : నిజామాబాద్ జిల్లాలో వరి విత్తనాలు, ఖరీఫ్ పంటకు ఎరువులు కొరత విషయమై నిన్న పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. రామగోపాలరెడ్డి, శాసన సభ్యుడు శ్రీ ఎం. నారాయణరెడ్డి, ఏర్పరు పలహాదారు శ్రీ వి. కె. రావుకు తెలియజేశారు. 6 వేల టన్నుల వరి వంగడాలు కావాలని వారు కోరారు.

అనంతపురంలో వర్షాలు

గుడిసె కూలి ఇద్దరి మృతి

అనంతపురం జూన్ 6: గత ఆదివారం నాడు ఇక్కడ భారీవర్షాలకు ఒక గుడిసె కూలి ఒకస్త్రీ పదహారేండ్ల వయస్సుగల ఆమె కుమారుడు చనిపోయారు. జిల్లాలో బాగా వర్షాలు కురిసినట్లు ఇక్కడికి చేరిన వార్తలు వెల్లడిస్తున్నవి.

మద్రాసు-హైద్రాబాద్ ఆవ్రో విమాన సర్వీసు రద్దు

మద్రాసు, జూన్ 6 మద్రాసు—హైదరాబాద్‌ల మధ్య ఆవ్రో విమాన సర్వీసును నేటి నుండి రద్దు చేసినట్లు ఇండియన్ ఎయిర్ లైన్స్ సంస్థ ప్రకటించింది.

మద్రాసు —కోయంబత్తూరు, మద్రాసు కొచ్చిన్ సర్వీసుల స్థానంలో మద్రాసు కోయంబత్తూరు — కొచ్చిన్‌లకు ఒకే — సర్వీసును నిర్వహిస్తున్నట్లుకూడా ఎయిర్‌లైన్స్ సంస్థ ప్రకటించింది.

ఆవ్రో విమానాలు తాత్కాలికంగా కొరతగా ఉన్నందున ఈ సర్వీసులను రద్దుచేయవలసి వచ్చినట్లు ఎయిర్ లైన్స్ సంస్థ వాణిజ్య వ్యవహారాల మేనేజర్ శ్రీ వి. ఆర్. చక్రవర్తి తెలియ జేశారు. బహుశా మరొక మూడు మాసాల వరకు ఇదే పరిస్థితి కొనసాగవచ్చునని ఆయన అన్నారు.

ఏలూరులో విద్యావేత్త శ్రీ సుబ్రహ్మణ్యంకు సన్మానం

ఏలూరు, జూన్ 6: విద్యారంగంలో శాసన మండలి సభ్యుడు శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం చేసినవిశేషకృషిని మొన్న ఇక్కడ జరిగినసన్మాన సభలో ఎలుపురు ప్రముఖులు ప్రశంసించారు.

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ అల్లూరి బాపినీడు అధ్యక్షతవహించారు. జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ కళా వెంకటరావు, పశ్చిమ గోదావరిజిల్లా సెకండరీ స్కూళ్ల ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు శ్రీ వెంకటప్పయ్య జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి కె. సుబ్రహ్మణ్యేశ్వరం, శ్రీ సుబ్రహ్మణ్యం గత 40ఏండ్లుగా ఉపాధ్యాయుల అభివృద్ధికి,విద్యాభివృద్ధికి చేసిన సేవను వివరించారు. సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయుల సంఘం రు. 6వేల పర్సును బహూకరించారు.

శ్రీ బాపినీడు ఆనకు శ్రీ సుబ్రహ్మణ్యం ఎట్లాగల గౌరవభావానికి నిదర్శనగా రు1000లు ఇచ్చారు. శ్రీ సుబ్రహ్మణ్యం ఉచిత రీతిగ జవాబు చెప్పారు. (ము.వి.)

నందిగూడెం గ్రామంలో దోపిడి

రు. 36 వేల నగదు, నగలు అపహరణ

హైదరాబాద్ జూన్ 6: మునగాల పరగణాలోని నందిగూడెం గ్రామంలో శ్రీ చర్ల నారాయణ ఇంటిపై సాయుధ బందిపోట్లు కొందరు దాడిజరిపి రు. 36 వేల విలువగల నగదు బంగారు ఆభరణాలు ఎత్తుకుపోయారు. శ్రీ నారాయణను ఆయన భార్యను బందిపోట్లు కొట్టి హింసించారు.

పోలీసుదర్యాప్తు జరుగుతున్నది. స్థానికంగా పలుకుబడి గల ఒక వ్యక్తి 17 గురు గుండాలను చేరదీసి ఈ దోపిడికి పురికొల్పినట్లు అనుకుంటున్నారు. శ్రీ చర్లనారాయణకి ఈ వ్యక్తి పెద్దమొత్తంలో అప్పు ఇవ్వడానికి నిరాకరించినందున దానికి ప్రతీకారంగా ఈ పన్నకు పాల్పడినట్లు తెలుస్తున్నది.

విజయవాడలో ఎనమండుగురి అరెస్టు

ఆర్.టి.సి. బస్సు స్టాండు కొట్లాట సందర్భంగా

విజయవాడ జూన్ 6: నిన్న ఉదయం ఇక్కడ ఆర్. టి. సి. బస్సుస్టాండు సమీపాన జరిగిన కొట్లాటసందర్భంగా విజయవాడ 3 వ టవునుపోలీసు సబిన్స్‌పెక్టరు శ్రీ ఎన్. శేషగిరిరావు నేడు ఎనమండుగురు టాక్సీ డ్రైవరులను అరెస్టు చేశారు. అరెస్టయిన వారిపేర్లు : ఎం. వెంకటేశ్వరరావు జి. వెంకటేశ్వరరావు బి. మాణిక్యాలరావు పి. కోటేశ్వరరావు వై. కోటేశ్వరరావు కె. వెంకటరత్నం షేక్ బాజీ ఎం. సీతయ్య.

12న శ్రీ శరీన్ తిరిగి ఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్ జూన్ 6: గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్ జూన్ 12 వ తేదీన తిరిగి ఢిల్లీ వెళుతున్నారు. ఈ నెలలో ఆయన ఢిల్లీ వెళ్లడం ఇది రెండవసారి. 15 వ ఆయన తిరిగివస్తారు.

శ్రీ గోల్వాల్కర్ జీవిత సంగ్రహం

ఆర్. ఎస్. ఎస్. సంస్థాపకుడు శ్రీ కేశవ బలిరామ్ హెడ్గేవార్(డాక్టర్జీ) 1940లో పరమపదించినప్పటి నుండి శ్రీ గురూజీ సంఘసర్‌సంఘ చాలక్ బాధ్యతలతో జాతీయ సంఘటన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఆయన 1906 ఫిబ్రవరి 19న నాగ పూర్ సమీపంలోని రాంటెక్‌లో జన్మించారు. ఆయన నాగ పూర్, బెనారస్‌లలో విద్యాభ్యాసం చేసి 1930లో ఎం. ఎస్. సి. పట్టం పొంది కాశీ హిందూ విశ్వవిద్యాలయంలో జూవాలజీ అధ్యాపకుడుగా చేరారు. అక్కడ రెండు సంవత్సరాలుపనిచేసి విద్యార్థు లందరిచేత 'గురూజీ' అభిమానంగా పిలువ బడ్డారు. ఆయన అసలు పేరు మాధవసదాశివరావు గోల్వాల్కర్.

1932లో ఆయన తిరిగి నాగ పూర్ వచ్చి లా కాలేజీలో చేరారు.

1934లో ఆయనకు డాక్టర్జీతో పరిచయం అయింది. అయితే ఆయన 1936లో రామకృష్ణమఠ శ్రమంలో స్వామి అఖండానంద సహచర్యంలో సన్యాసాశ్రమం స్వీకరించారు.

అక్కడ వుండగానే డాక్టర్జీ ఆరోగ్యం క్షీణిస్తున్నట్లు తెలిసి ఆయన 1939లో తిరిగి నాగ పూర్ వచ్చారు. డాక్టర్జీ మరణానంతరం 1940లోఆయన సర్‌సంఘ చాలక్ అయారు.

'రైట్ కంపార్ట్‌మెంట్' యే ఆనవల్లుగా భావించి ఆయన దేశ పర్యటన చేస్తూ జాతీయ సంఘటనకుకార్యక్రమంలో నిమగ్నులయారు.

1948 జనవరి30న తేదీన మహాత్మా గాంధి హత్య తో సంబంధం ఉందన్న ఆరోపణపై ఆర్. ఎస్. ఎస్. ను నిషేధిస్తూ, ఫిబ్రవరి 1వ తేదీన గురూజీని ప్రభుత్వం అరెస్టు చేసింది.

ఆగస్టు 6వ తేదీన ఆయనను విడుదల చేస్తూ, నాగ పూర్‌లోనే ఆయన ఉండాలని ఆంక్షలు విధించడం జరిగింది.

అయితే గాంధిజీహత్యతో సంఘానికిఏలాంటి సంబంధం లేదని ఆయన అప్పటి హోంశాఖ మంత్రి పటేల్‌తో సు, ప్రధాని నెహ్రూ తోను తీవ్రంగా ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపారు.

కాని ఆయనను నవంబరు 12వ తిరిగి అరెస్టుచేసి నాగ్ పూర్ జైలులో ఉంచారు. 1948 డిశంబరు 9వ తేదీన గురూజీ ఆర్. ఎస్. ఎస్. పై నిషేధాన్ని తొలగించాలంటూ దేశవ్యాపిత ఉద్యమం నిర్వహించారు. అప్పుడు సుమారు 65 వేల మంది స్వయంసేవకులు అరెస్టయ్యారు.

అనంతరం జులై 12వ తేదీన ఆర్. ఎస్. ఎస్. పై నిషేధం తొలగించబడింది.

అప్పటి నుండి ఆయన నిర్విరామంగా సంఘటనా కార్యక్రమంలో నిమగ్నులయారు. 1970లో తొలిసారిగా ఆయనకు క్యాన్సర్‌కు చికిత్స చేశారు.

అయితే అప్పటి నుండి ఆనారోగ్యంగా ఉన్నప్పటికీ ఆయన ఆరోగ్య పరిస్థితి యీ ఏడాది ప్రారంభం నుండి అంతసంతృప్తికరంగా లేదు. ఆయన నాగ పూర్‌లోనే చికిత్స పొందుతూ నేడు అంతిమ శ్వాస తీసుకున్నారు.

శ్రీ గోల్వాల్కర్ ఆర్. ఎస్. ఎస్. సిద్ధాంత ప్రాతిపదికపై 'ఉయ్ ఆండ్ అవర్ నేషన్ హుడ్ డిఫైండ్' అనే పుస్తకం వ్రాశారు.

విద్యాశాఖలో 4వ తరగతి ఉద్యోగుల వేతనాల హెచ్చింపునకు విజ్ఞప్తి

గవర్నరుకు మెమొరాండం

హైదరాబాద్, జూన్ 6: విద్యాశాఖలోని నాల్గవతరగతి ఉద్యోగులు చాలాకాలంగా ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను పరిష్కరించవలసిందిగా కోరుతూ ఆ ఉద్యోగుల అసోసియేషన్‌కు ప్రాతినిధ్యం వహించిన శ్రీ మొహమద్ గౌస్, శ్రీ రామలింగంలు నేడు గవర్నరుకు ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

విద్యాశాఖలో నాల్గవతరగతికి చెందినతాత్కాలిక ఉద్యోగులకు చెల్లించే మొత్తం చాలా తక్కువగా (రు 20 లు) వున్నదని, నాల్గవ తరగతి పర్మనెంటు ఉద్యోగుల వేతనాలను హెచ్చించాలని వీరు తమ విజ్ఞాపన పత్రంలో కోరారు.

శ్రీ తెన్నేటి హర్షం

1 వ పేజీ తరువాయి

రంగా పరిగణించక ఇతర ప్రత్యేక రాష్ట్రవాదులతో కూడా కలిసి వారు కృషిచేయాలని ఆయన అన్నారు.

రాష్ట్ర విభజనను ప్రకటించే బదులు ఒక సంవత్సరం పాటు ఈ సమస్యను అపరిష్కృతంగా వుంచడానికి యోచిస్తున్నట్లు ఢిల్లీ నుంచి వస్తున్న వార్తల వల్ల ఆయన విచారాన్ని వ్యక్తం చేశారు. దీనివల్ల ప్రధాన మంత్రికే గాక, అందరికీ సమస్య మరింత ప్రబలం కాగలదని ఆయన అన్నారు. ఆంధ్ర ప్రత్యేక రాష్ట్రవాదులు ఆమెకు ఏమాత్రం విశ్రాంతి నివ్వక పోవచ్చును. రాష్ట్ర విభజన వాయిదా వేయాలన్నది సద్భావంతో కూడిన సలహా కాదు. ప్రధానమంత్రి ప్రజాభిప్రాయాన్ని అనుసరించాలి అని ఆయన అన్నారు.

తల నొప్పా?



బలియమైన మరియు విశ్వసనీయమైన అనాసిన్ సత్వర నివారణ కల్గిస్తుంది



"నేను తలనొప్పికి ఎల్లప్పుడూ అనాసిన్ తీసుకుంటాను" అని అంటున్నారు శ్రీ పరమశివం, బొంబాయిలోని ఒక షిప్పింగ్ ఆఫీసరు.

బలీయమైనది : అనాసిన్‌లో ప్రపంచమంతటా ఎక్కువ మంది డాక్టర్లు సిఫారసు చేసే బాధా నివారక పదార్థాలు భాగా ఉన్నాయి. అనాసిన్ నొప్పినుండి సత్వర నివారణ కల్గిస్తుంది.

విశ్వసనీయమైనది : శ్రీ పరమశివం లాంటి లక్షలాది ప్రజలు అనాసిన్‌నే నమ్ముతున్నారు. అది డాక్టరు ఇచ్చే మందుల మిశ్రమం వలె ఎంతో విశ్వసనీయమైనది.

జలుబు మరియు ఫ్లూ వల్ల కలుగు నొప్పులకు, తలనొప్పి, నడుం నొప్పి తదితరాలు నొప్పులకు మరియు పంటి నొప్పికి బాగా పని చేస్తుంది.

బలీయమైన మరియు విశ్వసనీయమైన అనాసిన్

భారతదేశంలో ఎక్కువ జనప్రియమైన నొప్పినివారిణి

Regd. User of TM: Geoffrey Manners & Co. Ltd.

నిన్న రాత్రి మిమ్మల్ని దోమలు కుట్టాయా?

నేడే రిలాక్స్ క్రీమ్ కొనండి

ఇవాళ రాత్రి దోమల్ని పారద్రోలండి



ఆహ్లాదకర సువాసన గల రిలాక్స్ మేలు రకపు దోమల-వ్యతిరేక క్రీమ్. ఎంత సున్నితమైనది మరియు మృదువుగా ఉంటే, మీరు పాప యొక్క లేత చర్మమునకు కూడా దానిని వాడవచ్చును.

బయటికి అగుపడు శరీర భాగములపై రాత్రిపూట రిలాక్స్ రాయండి. రాత్రి అంతా అది మీకు నిరాటంకంగా నిద్ర కలిగిస్తుంది.

రిలాక్స్ చర్మముపై తేలికగా మాయమయ్యే తెల్లని క్రీమ్. బట్టలపై మరకలు పడవు; చర్మముపై జిడ్డుగా వుండదు.



పరిమళ భరితం రిలాక్స్ దోమలను పారద్రోలుతుంది!

ASP/TE-R-4A

ఒక టాటా ప్రొడక్ట్ తయారీ

బొగ్గు సక్రమ పంపిణీకి చర్యలు

కలకత్తా, జూన్ 6: పెద్ద నగరాలలో బొగ్గు సరఫరా బాధ్యతను ఉక్కు,గనుల మంత్రిత్వ శాఖ త్వరలోనే స్వయంగా స్వీకరించగలదని బొగ్గుగనుల సంస్థ కస్టోడియన్ శ్రీ జి. జి. కుమారమంగళం నిన్నరాత్రి ఇక్కడ వెల్లడించారు.

పెద్ద ఎత్తున బొగ్గును విల్చేయడం కోసం హవురాలోను— కలకత్తాలోని రేవు ప్రాంతాలలోను రెండు డిపోలను ఈ సంస్థ నెలకొల్పగలదని ఆయన పత్రికల వారికి చెప్పారు.

ప్రభుత్వకృషిఫలితంగా, బొగ్గుధరలు త్వరలోనే తగ్గుముఖం పట్టగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

గిరిజన యువకుల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వ పథకాలు

హైదరాబాద్, జూన్ 6: గిరిజన యువజనుల సంక్షేమానికై ఈ ఆర్థిక సంవత్సరంలో అమలు జరుపుతున్న వివిధ పథకాలలో భాగంగా వీరికి గ్రామాధికారుల ఉద్యోగాలకు, మోటారు డ్రైవింగుకు, ఎలక్ట్రానిక్, స్కూటర్లలో శిక్షణ యిస్తున్నారు.

గిరిజన ప్రాంతాల సర్వే, ఆవాస సౌకర్యాలు వంటి కార్యక్రమాలను అమలు పరచడానికి ఈ ప్రాంతాలలో గ్రామాధికారులను నియమించవలసిన అవసరం ఏర్పడింది. ఇందువల్ల ప్రస్తుత పథకం క్రింద 180 మంది గిరిజన యువకులకు గ్రామాధికారి శిక్షణ యివ్వడం జరిగింది.

గిరిజన సంక్షేమం డైరెక్టరు శ్రీ కపిలా మనోహరరావు ఈ విషయాలను ఇక్కడ వెల్లడించారు.

ఇదేవిధంగా 74 మంది గిరిజన యువకులకు డ్రైవింగ్ శిక్షణ యిచ్చి, వీరిలో 60 మందిని ప్రభుత్వ విభాగాలలో డ్రైవర్లుగా నియమించారు.

అంతేకాక ఎలక్ట్రానిక్సు కార్పొరేషన్ 26 మంది బాలురకు, శిక్షణ యిచ్చి వీరిలో 18 మందికి ఉపాధి కల్పించింది.

నాగరిక ప్రపంచానికి అజ్ఞాతంగా బ్రతుకుతున్న గిరిజన యువకులలో క్రీడలు వంటి వాటిలో ఆసక్తి పెంపొందింపజేసే నిమిత్తం సుమారు 4500 మందికి స్కౌటు శిక్షణ యిచ్చారు.

గిరిజన బాలికలకు నాట్యంలో శిక్షణ

ఇది యిలా వుండగా గిరిజన బాలికలకు నృత్యం, సంగీతం, చిత్రలేఖనంలలో శిక్షణ యిచ్చే పథకం ఒకటి వుంది. ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లాలో ఒకటి, ఆదిలాబాద్ జిల్లాలో మరొకటి ఈ శిక్షణా కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఏటిని చిల్డ్రన్స్ ఆర్టిస్ట్రీక్ పర్యవేక్షిస్తుంది.

ఈ కేంద్రాలలో శిక్షణ పొంది, ప్రావీణ్యం గల ఇరవైఆరు మంది బాలికలను ఎన్నుకొన్నారు.

ప్రాథమిక శిక్షణలో ఉత్తములుగా వచ్చిన బాలికలకు ఈ లలిత కళలలో ఉన్నత విద్య గరిపే నిమిత్తం యింకొక రెండు విభాగాలు ఏర్పాటు చేస్తారు— అని శ్రీ కపిలా మనోహరరావు వివరించారు.

కాకినాడ ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు అవకాశాలు

పరిశీలనకై అధికారబృందం ఏర్పాటు

హైదరాబాద్, జూన్ 6: అయిదవ ప్రణాళికా కాలంలో కాకినాడలో ఎరువుల కర్మాగారాన్ని నెలకొల్పడానికి తగు అవకాశాలు ఉన్నదీ లేనిదీ వివరాలు సేకరించడానికై యిద్దరు అధికారులబృందాన్ని కేంద్రప్రభుత్వం నియమించింది.

ఈ బృందం యీ ఎరువుల కర్మాగారానికి సంబంధించి ఒక నివేదిక రూపొందిస్తుంది.

ఈ బృందంలోని అధికారులు యిద్దరూ గత మూడురోజులుగా హైదరాబాద్‌లో మకాంచేసి పరిశ్రమల విభాగం, విద్యుచ్ఛక్తి బోర్డు అధికారులతో చర్చలు జరిపారు.

ఈ అధికారు లిద్దరూ ప్రభుత్వ రంగ సంస్థ అయిన తిరువాన్కూర్ ఫెర్టిలైజర్స్, కెమికల్స్ సంస్థకు చెందినవారు.

వీరిద్దరూ కాకినాడలో ఎరువుల ఫ్యాక్టరీని నిర్మించదలపెట్టిన ప్రాంతాన్ని, విశాఖ ట్యాన్సి కూడా సందర్శిస్తారు.

రాష్ట్ర గవర్నరు సలహాదారు శ్రీ కరిన్ యిటీవల ఢిల్లీ వెళ్ళినప్పుడు ఎరువుల కర్మాగారం స్థాపనకు కాకినాడ అనువుగా ఉంటుందని కేంద్రానికి తెలియజేశారు. ఈ మేరకు ఇటీవల పార్లమెంటులో ఒక ప్రకటన కూడా వెలువడింది.

కేంద్ర మంత్రులతో ప్రణాళికా సంఘం చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 6: ఆరవ పంచవర్ష ప్రణాళికలో చేర్చదగిన ప్రభుత్వ రంగం పరిశ్రమలపై, ప్రణాళికా సంఘం సభ్యులు కొందరు కేంద్ర మంత్రులతో చర్చలు ప్రారంభించనున్నారు. వచ్చే గురువారంనుంచి ఈ చర్చలు ఒక వారం రోజులపాటు జరిగే సూచనలు ఉన్నాయి.

సంగ్రహ ప్రకటనలు

వైద్యము

ఉబ్బసానికి చేపమందు

మృగశిర తే 7ది రాత్రి 10 గం. నుండి చేపమందు సేవించి ఉబ్బసాన్ని నిర్మూలించుకొనండి. సర్వారావుపేట శ్రీనివాస హోమియో డిస్పెన్సరి తెనాలి టి. బి. రోడ్డులోని రావూస్ క్లినిక్ నెల్లూరు లక్ష్మీపురం నా స్వంత ఆసుపత్రిలోను యివ్వబడును. డా. అన్నలరావు, నెల్లూరు—2.

అమ్మకము

ప్రారంభంలోపావుమ్మచెల్లించనగత్యం లేకుండాను ఇతర వాయిదా పద్ధతులలోను 'మోడీ' మిషన్లు లభించగలవు. వెల్డింగ్ ట్రాన్స్‌ఫార్మర్లు, లేతులు, ప్రింటింగ్, బాండ్‌సాలు అతి చౌకగా, పైనవి—కారు చౌక దక్షిణాదిని వేలాదిగా మెషిన్లు పనిచేస్తున్నాయి !! ఆయిదేళ్ల గ్యారంటీ. తక్షణం డెలివరి. 'మోడి' 68/జి పోస్టు ఆఫీసుస్ట్రీట్, మద్రాసు—1.

టెండరు నోటీసు

పంచాయతీ కార్యాలయం, గొల్లపూడి.

విజయవాడ తాలూకా గొల్లపూడి గ్రామ పంచాయతీ తాలూకు యీ దిగువ నుదహరించిన పనిచేయుటకు, ఆర్ సి. సి. పైపులు సప్లైచేయుటకు సీల్డు టెండర్లు 14—6—1973 తేదిన సాయంత్రం గం 3 వరకు గొల్లపూడి గ్రామపంచాయితీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచేగాని వారి అనుమతి పొందినవారిచేగాని తీసుకొనబడి అదే [illegible] హాజరైన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. టెండరు డిపాజిట్టు చెల్లించి టెండరుకు రశీదు జతపర్చవలెను ఇతరవిషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

క. నెం. పనిపేరు.

1. కోతరువేట్ ట్యాంకునుండి పొట్టి శ్రీరాములు రోడ్డువరకు 3'' వాటరు పైపులైను అడ్డముగావేసి దేవినేని వారి బజారుకుపోవు పైపులైనుకు కలుపుట.
   ఎస్టిమేటు మొత్తం రు 4400—
   ధరావతు మొత్తం రు 220—
2. గొల్లపూడి పంచాయతీకి కావలసిన ఆర్. సి. సి. పైపులు. 2000—00 విలువగలవి.
   ధరావతు మొత్తం రు. 100 లు (1' డ. మీ. 1½ డ. మీగలవి)
3. పంచాయతీ ఆఫీసుభవన ఆవరణయందు 3/4''గల మంచినీటి పంపునువేయుట
   ఎస్టిమేటు మొత్తం రు. 120—
   ధరావతు మొత్తం రు. 6—
4. పంచాయతీకిట్యూబులైట్లు 2'×40 వోల్టులు. 50 నెంబర్లు.
   ధరావతు మొత్తం రు. 25—

M. VENKATESWARA RAO,
Executive Officer,
Gram Panchayat,
Gollapudi, Krishna Dt.

వైలవరం గ్రామపంచాయితీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే యీ దిగువ సామానులు సప్లయిచేయుటకు సీల్డు టెండర్లు 20—6—73 తేదీ బుధవారము సాయంత్రము 4—00 గంటలవరకు సదరు గ్రామ పంచాయతీ కార్యాలయములో తీసుకొనబడి, ఆదినమే సాయంత్రము 4—30 గంటలకు హాజరయిన టెండరుదారుల సమక్షమున తెరువబడును. ప్రతి టెండరుదారు యీ దిగువ నీయబడిన విధముగా డిపాజిట్టు చెల్లించి రశీదును టెండరుతో దాఖలు చేసుకోవలెను. షరతులు వగైరా యితర వివరములు ఆఫీసు పనిచేసేకాలములో తెలుసుకొనవచ్చును.

వివరము.

1. 1973—74 సం. నకు స్టేషనరీ సామానులు సప్లయిచేయుట. డిపాజిట్టు రు. 25—00
2. 1973—74 సం. నకు పబ్లిక్ హెల్త్ ఆర్టికల్సు సప్లయిచేయుట. డిపాజిట్టు రు. 10—00
3. 1973—74 సం. నకు ట్యూబులైట్లు, మరియు స్ట్రీట్ బల్బులు స్టార్టర్లు మరియుచోక్కు సప్లయి చేయుట.

కృష్ణాజిల్లా, (సం) పి. వెంకిరెడ్డి,
వైలవరం, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
ది 2—6—73. వైలవరం.

అద్దెకు

విజయవాడ గవర్నరుపేటలో కాంగ్రెసు ఆఫీసు-ఎదురుగానున్న షట్టర్లలో అమర్చబడిన దాబా కొట్టు అద్దెకు ఇవ్వబడును. ఏషియాటిక్ (పేపర్సు) ఫోను: 76365 లేక — 74575 వద్ద సంప్రదించండి.

జ్యోతిష్యము

ఏదైనా మూడు ప్రశ్నలుమన్నా, మీపేరు, తండ్రిపేరు, షుమారు వయస్సు, కార్డుపై వ్రాసి పంపండి. రాబోవు 12మాసములలో జరుగబోవు మీ జీవితంలోని ముఖ్య విషయములు, మీ ప్రశ్నలకు, జవాబులు, సలహాలు వ్రాసి వి.పి.ద్వారా పంపగలము. చార్జి రు. 2—00లు. వంశపారంపర్యంగా ప్రఖ్యాతిగాంచిన ఎస్. ఎ. షరీఫ్, జ్యోతిష్యులు, నర్సరావుపేట, గుంటూరు జిల్లా.

ఏజంట్లు కావలెను

హైక్వాలిటీ షర్టింగులకు, సూటింగులకు తీరిక వేళలో ఆర్డర్లు బుక్ చేసి నెలకు రు. 500—లేదా అంతకు పైన ఆర్జించండి.
SAROJ TEXTILE MILLS, LUDHIANA

మా తినాసీలకు ఆర్డర్లు సేకరించుటకు రిటైర్డు అయినవారుమరియు పార్టుటైము చేయగోరువారు కావలెను. శ్రీ అంబికా ఇండస్ట్రీయల్స్, భవాని పోస్టు, (తమిళనాడు) కు వ్రాయండి.

పుస్తకములు

20 అనుభవ వర్తక రహస్యములు, [illegible], హేర్ ఆయిల్, సిరా, పౌడరు, సెంటు, [illegible] అగరు వత్తులు, [illegible] రు. 5—50. [illegible] చేయు విధానము [illegible] రు 3.25 ప్రాచీన కొక్కోకము (బొమ్మలతో) [illegible] కుట్టుపని స్వబోధిని (పటములతో) రు.5.00
KASTURI AGENCY. No 34 P.K.G Street. 1st Lane. Madras-1.

FINANCIAL

భూముల కొనుగోలు, షాపులు థియేటర నిర్మాణములు, మిల్లులు, ఫ్యాక్టరీలు, ప్లాంటేషన్ల అభివృద్ధి [illegible] పెట్టుబడి లభించగలదు.
వివరములకు: SHAH & COMPANY
107 C. P. Tank Road. Bombay-4
ఉత్తరములు ఇంగ్లీషులోనే వ్రాయవలెను. ఫోన్ నెం. 339092

టెండరు నోటీసు

పంచాయతీ సమితి అడ్డతీగల. తూర్పుగోదావరి జిల్లా.

యెల్లవరం తాలూకా అడ్డతీగల పంచాయితి కోళ్ళఫారమునకు ప్రతినెల 15 వ తేదీలోపున, 56 కేజీలు చేపలపొడి, 200 కేజీల వేరుశనగ పిండి — 200 కేజీలు తవుడు, 320 కేజీలు గంటిపిండి లేక జొన్నపిండి, లేక ఛోళ్ళపిండి మరియు 24కేజీలు మినరల్ మిక్చరు (I.C.I.) (కోళ్ళ మినరల్ మిక్చరు) అడ్డతీగల సమితి ఆఫీసునకు సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు ఫారము రూ. 5— లు (ఐదు రూపాయలు) చలాను అడ్డతీగల పంచాయితీ సమితి ఎ. ఎస్. పి. నిధులకు జమకట్టి మరియు 0—15 పైసలు సేల్సుటాక్సు ఖాతాకు జమకట్టిన చలాను దఖలు చేసి సమితి ఆఫీసునుంచి 12—6—73 సాయంకాలం 2 గంటలలోపున పొందవచ్చును.

టెండరు అడ్డతీగల పంచాయితీసమితి కార్యాలయములో 15—6—73 తేదీ సాయంకాలము 3 గంటలలోపున బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరువారి కార్యాలయములో దాఖలుచేయవలయును.

సదరు సీల్డు టెండర్లు ది 15—6—73 తేదీసాయంకాలము 4 గంటలకు బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరువారిచేగాని, వారి అనుమతి పొందిన వారిచేగాని అప్పుడు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు ఫారములు అమ్ముటకు ఆఖరుతేదీ 12—6—73. టెండరు దాఖలుచేయు ఆసామీలు రూ. 100—00 లు (అక్షరాల ఒక వంద రూపాయలు) ఎ. ఎస్. పి.నిధుల క్రింద డిపాజిట్టు సమితి ఆఫీసునుకట్టి రసీదు టెండరుకు జతపర్చవలెను.

బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు,
పంచాయతీసమితి,
అడ్డతీగల.

రేడియో

శుక్రవారం జూన్ 8
శక 1895 జ్యేష్ఠ 18

హైదరాబాద్ ఎ. 495.4 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, 6—04 మంగళధ్వని కార్యక్రమవివరణ, 6—10 భక్తిరంజని, 6—45 వార్త గోష్టి, 7—04 కార్యక్రమవివరణ, 7—25 సంకీర్తనం, 7—40 ప్రాంతీయవార్తలు, 7—45 సంగీతశిక్షణ, 8—25 అమ్మల సత్యవతి, వయొలిన్, మధ్యాహ్నం: 12—05 గానసుధ: తెంబె వైద్యనాథ భాగవతార్, 12—[illegible] శ్రామికులకార్యక్రమము, 1—0 చిత్రసీమ, 1—30 తరుణీమండలి, సాయంత్రము: 5—30 విజయవాడనలె, 5—55 సుభసంసారం, 6—05 ప్రాంతీయవార్తలు, 6—25 ప్రసారవిశేషాలు, 6—30 మందార మాల, 6—55 సేద్యసమాచారం, 7—00 [illegible] కథానిక, 7—15 [illegible] 7—40 రైతులకు [illegible] 7—45 రాజగోపాలరావు రాజీనామా, 8—15 అమ్మల సత్యవతి: వయొలిన్, 9—15 భారత భారతి, 9—30 విజయవాడనలె, 10—30 ప్రసారసమాప్తి.

విజయవాడ 457.1 మీ

ఉదయం: 5—55 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, 6—04 శక్తిరంజని 7—04 ప్రసారవిశేషాలు, 7—25 వేణువు:గోటువాద్యం—నిలయవిద్వాంసులు, 7—40 ప్రాంతీయవార్తలు, 7—45 సంగీతశిక్షణ, 8—25 హైదరాబాదనలె, మధ్యాహ్నం: 11—45 చిత్రతరంగిణి, 12—05 కొమండూరు కృష్ణమాచారి: వయొలిన్, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 పసిడిపంటలు, 1—20 చిత్రతరంగిణి, 1—30 తరుణీమండలి, 2—10 చిత్రతరంగిణి, సాయంత్రం 5—30 కోమండూరుకృష్ణమాచారి: వయొలిన్, 5—55 సుభసంసారం, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 స్థానిక ప్రకటనలు, 6—20 చిత్రతరంగిణి, 6—30 పద్య పఠనం— 6—55 కబుర్లు, 6—55 సేద్య సమాచారం— 7—00 రసమాధురి, 7—15 వంటపీసులు, 7—45 యువభారతి, 8—00 నడుస్తున్న చరిత్ర— 8—15 ఉభయ కుశలోపరి, 8—30 యువభారతి, 9—15 భారత భారతి, 9—30 కీచకవధ, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ,

ఉదయం: 5—55 వందేమాతరం, మంగళగానం, 6—04 కురళ అముదం, 6—10 తుదిప్పాదల్, 6—35 గాంధి అంజలి 7—25 మెల్లిసై, 7—45 శీలాపతి గోపాలకృష్ణన్, 9—04 చిత్రగానం, మ: 12—04 కె.సి. సుబ్రహ్మణ్యం, 12—50 మెల్లిసై: బి. కె. సుమిత్ర 1—30 కె.ఎల్. కామకోటి: నాదస్వరం 2—10 వాద్యగోష్ఠి, 2—30 కె.సి. సుబ్రహ్మణ్యం— 3—04 ఎన్. భువనేశ్వరి, సా: 5—04 కె.ఎల్. కామకోటి: నాదస్వరం, 6—05 చిత్రగానం, 6—15 వాద్యగోష్ఠి, 7—00 చిత్రగానం, 9—15 ఇన్నిశై:, 10—30 హిందూస్థానీసంగీతం, 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం: 6—55 వందేమాతరం మంగళధ్వని, 7—05 తె.వా., 7—45 సంగీతమంజరి బెంగుళూర్ రమణి అమ్మాళ్, మ: 12—30 తె.వా., సా: 4—13 కార్యక్రమ వివరణ, 6—30 పద్యపఠనం గానలహరి, 7—04 కార్యక్రమ వివరణ, 7—05 తె.వా., 8—15 ఎన్. భువనేశ్వరి, 11—00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

అగ్రికల్చరల్ మార్కెట్ కమిటి, కర్నూలు

టెండరు నోటీసు

సహాయ్యాదు కాబడిన కాంట్రాక్టరుల నుండి సీలువేసిన టెండర్లు ఈ క్రింద కనబరచిన పనుల నిమిత్తము తేదీ 15-6-73 సాయంత్రము 3 గంటలవరకు పై చెప్పబడిన ఆఫీసు సం[illegible] చేర్మనుగారు లేక వారిచే అధికారముపొందిన వారిచే తీసికొనబడును. ఆదేరోజు సాయంకాలము 4 గంటలకు కాంట్రాక్టరులు లేక వారి అధికారము పొందినవారి యెదుట టెండరు షరతులకు లోబడి తెరువబడును. టెండరు షెడ్యూళ్ళు, వాటినిబంధనలు పొందగోరువారు రు. 6— కమిటి ఆఫీసునందు చెల్లించి, పనివేళలందు తేదీ 14—6—73 వరకు పొందవచ్చును. టెండరు డిపాజిట్టు కట్టదలచినవారు నగదురూపముగా కమిటి ఆఫీసునందుగాని, కర్నూలు స్టేట్ బ్యాంకునందు "అగ్రికల్చరల్ మార్కెట్ కమిటి. ఫండ్" పేరిట చెల్లించి, రసీదుగాని, చలానాగాని జతపరచి టెండరు వేయవలెను.

పనిపేరు.	కంట్రాక్టు మొత్తము	పని పూర్తి చేయవలసిన కాలము	ఎర్నెస్టుమనీ డిపాజిట్టు	కంట్రాక్టు ప్రభావము
1. డోన్‌మార్కెట్టు యార్డుచుట్టు ఛార్జ్‌డపైర్ ఫెన్సింగ్ నిర్మించుట (ఆర్.సి.సి. పోల్సుతో సహా)	8,100	2 నెలలు	405	క2
2. డోన్‌మార్కెట్టు యార్డులో 2జర్ సి.సి. ప్లాట్‌ఫారంలు నిర్మించుట	6,000	2 నెలలు	300	క2
3. డోన్‌మార్కెట్టు యార్డులోగేట్ స్తంభములను నిర్మించుట	2,150	1 నెల	108	క2
4. డోన్‌మార్కెట్టు యార్డునకు రెండు అదనపు ద్వారములను తెచ్చి బిగించుట	1,900	నెల	100	క2

(సం.) బి. జి. యల్లయ్య,
చేర్మన్,
అగ్రికల్చరల్ మార్కెట్ కమిటి, కర్నూలు—2.

ఆఫీస్ ఆఫ్ ది హౌసింగ్ ఇంజనీర్:
ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డ్, 'గృహకల్ప'
ముఖరంజాహి రోడ్, హైదరాబాద్.

టెండరు నోటీసు

కాంట్రాక్టు తరహా కె1 [లంప్సమ్] టెండరు నెం. 4/హౌ.ఇ./73

ఈ క్రింది పనులకు, అనుభవంకలిగి తగుర్హతకు చెందిన రిజిస్టర్డ్ కాంట్రాక్టరులనుంచి, ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డుకు చెందిన ఫారంలనుంచి విడివిడి ఫారాలలో సీలువేయబడిన టెండర్లు దిగువ సంతకందారుచే 26-6-1973 తేదీ మధ్యాహ్నం 3-00 గంటలవరకు స్వీకరించబడి, ఆదేరోజున సాయంత్రం 4-00 గంటలకు ఆసమయంలో హాజరుకాగల కాంట్రాక్టరుల సమక్షంలో తెరువబడును.

వరుస నెం.	పనివివరము	టెండరు డాక్యుమెంట్లకు దరఖాస్తుచేసే ఆఖరుతేదీ	కంట్రాక్టు మొత్తం లక్షలలో	ఇ.ఎం.డి మొత్తం రూపాయలలో	టెండరు షెడ్యూలు ఖరీదు	పూర్తి చేయు గడువు
1.	2.	3.	4.	5.	6.	7.
1.	గ్రూప్ నెం 1 యూసఫ్‌గుడ వద్ద 30 'ఏ' టైపు ఇళ్ల నిర్మాణం.	15.6.'73	5.30	13,250	21.20	9 నెలలు
2.	గ్రూప్ నెం 3 యూసఫ్‌గుడా వద్ద 43 'బి' టైపు ఇళ్ల నిర్మాణం.	15.6.'73	5.12	12,800	21.20	9 నెలలు
3.	గ్రూప్ నెం 6 సైదాబాద వద్ద తక్కువ ఖరీదులో 66 ఇళ్ల నిర్మాణం.	15.6.'73	2.37	5,925	21.20	9 నెలలు

1. టెండరు డాక్యుమెంట్లకోసం దరఖాస్తులు రాతమూలంగాగాని, మనిఆర్డరుద్వారాగాని వాటి ఖరీదుతోపాటు 15—6—1973 వరకు స్వీకరించబడును. కాంట్రాక్టరులు కోరేటక్కంలో టెండరు డాక్యుమెంట్లు పోస్టలు చార్జీల క్రింద వాటిఖరీదుతోపాటు అదనంగా రు 5— పంపితే పోస్టుద్వారా పంపబడును.
2. టెండరు షెడ్యూల్సు 18—6—1973 నుండి 23—6—1973 వరకు సప్లయిచెయ్యబడును.
3. ఇతరవివరాలేమైనా కావలెనంటే ఆఫీసు పనిచేసేరోజులలో, ఆఫీసు వేళలలో దిగువ సంతకందారు ఆఫీసునుంచి తెలుసుకోవచ్చును.
4. ఎర్నెస్టుమనీ హైదరాబాద్ వనికి రీజనల్ హౌసింగ్ ఇంజనీర్ నెం. 1 పేరను, యూసుఫ్ గుడా వనికి రీజనల్ హౌసింగ్ ఇంజనీర్ నెం.2 పేరను, కాల్ డిపాజిట్ రసీదురూపంలో గాని డిమాండు డ్రాఫ్టుగాగాని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ఏ బ్రాంచిలోనైనా డిపాజిట్ చెయ్యవలెను.
5. టెండరుతోపాటు యీ క్రింది సమాచారం పంపవలెను.
6. గత మూడేళ్ళలోను వేర్వేరు డిపార్టుమెంట్లలో చేసిన పనులజాబితా, ఇప్పుడు చేతిలో వున్న పనులజాబితా అందుకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లచే సర్టిఫై చేయించి పంపవలెను.
7. ఏ టెండరునైనాగాని లేక అన్ని టెండర్లను ఏ కారణాలు తెలుపకనే తిరస్కరించే అధికారం బోర్డు కుకలదు.

బి. వెంకటరత్నం,
హౌసింగ్ ఇంజనీర్.

సైనిక స్కూల్, కోరుకొండ

విశాఖపట్నంజిల్లా (ఏ. పి),

గుర్రాలు, పశువుల వేలం

స్వారీచేసేగుర్రాలు, శాడిలరీ పాడి ఆవులు, గేదెలు డెయిరీ ఎక్విప్‌మెంటు స్కూలు కాంపస్‌లో 13—6—73 న మధ్యాహ్నం 1 గంటకు వేలం వేయబడును. వివరాలకు ప్రిన్సిపాల్‌ను సంప్రదించండి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(అటవీ శాఖ)

సామిల్లు డివిజన్ రాజమండ్రి.

సామిల్లు డివిజన్ కలపవేలం నోటీసు నిబంధనలననుసరించి రాజమండ్రి ప్రభుత్వ కలప డిపోల విక్రయించబడిన సుమారు 900 ఘ.మీ. టేకు మరియు మారుజాతి కలప లాట్లవారీగా తేదీ 20—6—1973 న ఉదయం 8—30 గంటలకు జిల్లా ఫారెస్టు ఆఫీసర్, సామిల్లు డివిజను, రాజమండ్రి వారిచే గాని, వారి అనుమతి పొందిన మరొకరిచేగాని బహిరంగముగా వేలము వేయబడును.

2) వేలంలో పాడదలచినవారు పాటకు పూర్వం రూ. 300— లు ధరావతు కట్టవలెను. ఒక లాటుకు హెచ్చు పాటదారుడు అయినచో, మరియొక లాటు పాడదలచిన, ప్రతీ లాటుకు రూ. 300— లు ధరావతు కట్టవలెను. హెచ్చు పాటదారుడు ఆ వేలంలో పాట ముగింపు అయిన వెంటనే ధరావతుగా పాట మొత్తంలో 1/10 వంతు సొమ్ము చెల్లించవలెను. పాట సొమ్ము ధరావతుకు మించినచో మిగిలిన సొమ్ము పాట ముగింపు అయిన వెంటనే వాసను చేయబడును. పాట మొత్తంపైన 3¼% అమ్మకపు పన్ను చెల్లించవలెను. ఇతర షరతులకు జిల్లా ఫారెస్టు ఆఫీసరు, సామిల్లు డివిజను, రాజమండ్రి లేక రేంజి ఆఫీసర్, ప్రభుత్వ కలపడిపో, రాజమండ్రిలో గాని తెలుసుకొనవచ్చును.

(సం) కె. సుబ్బారావు,
జిల్లా అటవీ శాఖాధికారి,
సామిల్లు డివిజన్, రాజమండ్రి.

3—6—73 న జరిగిన మినీ డ్రా ఫలితం

ప్రతీ సీరీస్‌లోను యీ క్రింది ఎంబర్లకు ఒక్కొక్క దానికి రు. 100— బహుమతి వందు.

495724	509638	438239	415217	562704
592616	451690	553945	533552	422510
415601	403256	448566	478238	593849
558121	449827	437996	456688	418438

మెయిన్ డ్రా హోషియార్‌పూర్‌లో ది 25—6—73 న జరుపబడును

ముద్రణ తప్పులకు డైరెక్టరేట్ బాధ్యత వహించదు.

డైరెక్టర్,
పంజాబ్ స్టేట్ లాటరీస్
అమర్ బిల్డింగ్, సెక్టర్—17,
చండీఘర్.

స్క్రీన్ చదవండి
సుప్రసిద్ధమైన
ఫిలిం వార పత్రిక

కావలెను

పూర్తిగా అవుట్‌డోర్సులోనే నిర్మించబడనున్న ఒక న్యూవేవ్ తెలుగు చిత్రంలో నటించుటకు, తెలివితేటలు, రూపసంపద యువతీయువకులు కావలెను. వివరాలకు 10 రోజులలోపుగా స్వంత అడ్రసు వ్రాసిన 20 పైసల స్టాంపు అంటించిన కవరును పోస్ట్‌బాగ్ నెం. 1, హైదరాబాద్ 500044 కు పంపండి.

రూ. 15/-లలోనే రేడియో



[illegible] క్రింద [illegible] ఫ్యాక్టరీ పెట్టెలతో కలిపోతే పాకెట్ ట్రాన్సిస్టర్ పొంద వచ్చును. పార్శిల్ జపాన్‌లో తయారు చేయబడినవి. [illegible] స్టాకుగా, [illegible] రు 3 — వి.పి.పి. పార్శిల్‌కు వ్రాయండి. [illegible]
BUNTY RADIOS (B-12)
DURGIANA, AMRITSAR.





పాప్యులర్ పాప్యులారిటీ పోటీ

ఎంట్రీఫీలేదు. మీరు బహుమతి గెలుపొందగలరు

—	—	—	—
—	—	—	—
—	—	—	—
—	—	—	—

మొదటి బహుమతి: ఒక వెస్పా స్కూటర్ లేక ఆల్విన్ రిఫ్రిజిరేటర్. 2వ బహుమతి: ఒక టేపు రికార్డర్, లేక ఆటోమేటిక్ కెమేరా లేక రేడియోగ్రాం, మూడవ బహుమతి: (100) టోషిబా జపాన్ మోడల్- 3బ్యాండు ఆల్ వరల్డు ట్రాన్సిస్టర్లు ఖరీదు రు. 275 4వ బహుమతి: 10 టోషిబా జూనియర్ జపాన్ మోడల్ 3బ్యాండు ఆల్ వరల్డు ట్రాన్సిస్టర్ ఖరీదు రు 250

మీరు చేయవలసినది ?

12 (పన్నెండు) నుంచి 27 (ఇరవై ఏడు) వరకు గల అంకెలను నిలువుగా అడ్డముగా, అటుఇటూగా, ఎటుకూడినా మొత్తం 78 (డెబ్బై ఎనిమిది) వచ్చునట్లు ఒక అంకెను ఒకసారే వుపయోగించి పై ఖాళీ గడులను పూరించవలెను.

ఎంట్రెన్స్ ఫీజు: ఎంట్రీ ఫీజు లేదు. ఇది ప్రచారం పోటీ మాత్రమే.

ఆఖరి పోస్టింగ్ తేదీ 25—6—73. ఫలితం తేదీ: 27—6—73

నమూనా కొరకు 74 మొత్తం గల నమూనా 11 నుంచి 26 వరకు అంకెలతో

20	21	18	15
17	16	19	22
11	14	25	24
26	23	11	13

పోటీ నిబంధనలు: 1 సాదా కాగితం ఉపయోగించాలి. 2 సవరణలు దిద్దుబాట్లు గల ఎంట్రీలు అంగీకరించబడవు. 3 ప్రవేశార్థుల నిర్ణయము న్యాయనిర్ణయులదే మరియు చట్టబద్ధముగా న్యాయమైనది. ఈ పోటీ విషయములో ఒక ముఖ్యమైన షరతు. 4 ఎంట్రీలు రైటు మా ఆఫీషియల్ సీలు సొల్యూషన్‌తో పరిపోల్చి ఖచ్చితంగా చూడబడును. నగదుగా బహుమతి ఇవ్వబడును. 5. మొదటి బహుమతి: 1 ఆఫీషియల్ సొల్యూషన్‌తో సక్రమముగా వున్నట్లు కనుగొనబడిన దానికి ఇవ్వబడును. 6. రెండవ బహుమతి: 1 పైన అడ్డముగావున్న మూడు వరుసలలో సరిగా వున్నదానికి ఇవ్వబడును 7. మూడవ బహుమతి: 100 మా ఆఫీషియల్ సొల్యూషన్‌లో ఏ వరుసనైనా, ఎక్కడైనా సమానంగా వున్నదానికి ఇవ్వబడును. 8. నాల్గవ బహుమతి డ్రాలో ప్రవేశార్థులకు సంతృప్తి నిచ్చిన 10 ఎంట్రీలకు ఇవ్వబడును. 9. గెలుపొందిన వారు సరదు బహుమతులు పొందుటకు పోస్టేజి, ప్యాకింగ్, లైసెన్సు ఫీజు, చెల్లించవలయును. 10. 3వ మరియు 4వ బహుమతి గెలుపొందినవారు కూడ పై చెప్పిన ఖర్చులతో కూడా ట్రాన్సిస్టర్ ఖరీదులో సగం చెల్లించాలి. మరియు మా నిబంధనలకు షరతులకు లోబడి వుండాలి. (11) రిజల్టు ప్రకటించగానే లైసెన్సు వగైరా చెల్లించవలసినదిగా విజేతలకు తెలుపబడును. 12. ఫలితములు పొందుటకు 45 పైసల స్టాంపులు పంపాలి. 13. ఒక కుటుంబం ఒక ఎంట్రీనే పంపాలి. 14. కటింగ్ లేక నిబంధనల కాపీ భవిష్యత్తులో ఉపయోగార్థము ఉంచుకొండి.

Director—Contest Department:
PANASONIC INDIA (AP-78)
P.O. BOX NO. 1137, DELHI-6.





ఫ్రెంచి టెన్నిస్‌లో నస్టాసె విజయం

పారిస్ జూన్ 6: ఇక్కడ జరిగిన ఫ్రెంచ్ టెన్నిస్ చాంపియన్‌షిప్పు ఫైనలులో నస్టాసె (రుమేనియా) పిలిక్ (యుగోస్లేవియా)ను 6—4 6—4 6—2 3 మూడుసెట్లలో ఓడించాడు.

ప్రథమ సీడ్ స్థానస్థిత హోదాను తర్వాత నస్టాసె విజయం అనుకొన్నదే. కాని దానిని అతడు అవలీలగా సాధించటంలో తన గొప్పతనం మరొకసారి బుజువు చేశాడు.

సెమీఫైనలులో నస్టాసె అమెరికన్ జిమ్‌కన్నర్ గోర్మన్‌ను 3 సెట్లలో ఓడించగా 2వ సెమీ ఫైనలులో పిలిక్, ఇటాలియన్ చాంపియన్ పనట్టాను 3 సెట్లలో సులభంగా ఓడించాడు.

పురుషుల డబుల్సులో న్యూకాంబ్, టామ్‌ఒక్కర్ గెల్చారు.

ఆర్. సి. చే నైజామ్ గోల్డుకప్పు కైవశం

హైదరాబాద్, జూన్ 6: ఇక్కడ గోషామహల్ స్టేడియంలో జరిగిన నైజామ్ గోల్డు కప్పు ఫైనలులో, ఆర్.ఎ.సి. ఒకసేర్, శ్రాసా స్పోర్ట్సుక్లబ్, గోవాను 1—0 గోలుతో ఓడించి గోల్డుకప్పు గెల్చుకుంది.

విజేత జట్టు కెప్టెన్ సుగనసింగ్ గొప్పగా ఆడి తన జట్టుకు విజయం చేకూర్చాడు. ప్రత్యర్థులు ఎంత కాపు కాచినా, సుగనసింగ్, కనుగప్పి, పలుమార్లు గోలు చేసే అవకాశములు కల్పించాడు. ఒకతూరి తనకు తానే గోలు చేయగల్గాడు. విరామం తర్వాత గోవా జట్టు విశ్వ ప్రయత్నం చేసి, ఒత్తిడి తెచ్చినా ఆట రక్తి కట్టిందేకాని గోలు మాత్రం సాధ్యం కాలేదు.

ఆంధ్రగవర్నరు సలహాదారు శ్రీ హెచ్.సి. శరీన్ ముఖ్య అతిథిగా విచ్చేసి బహుమతీ ప్రదానం చేశారు.

చేబ్రోలులో కేరమ్స్ పోటీలు

చేబ్రోలు, జూన్ 6: స్థానిక యువజన విజ్ఞాన కళాసమితి వారిచే గుంటూరు జిల్లా చేబ్రోలులో జూన్ 15, 16, 17 తేదీలలో కారమ్స్ సింగిల్స్ పోటీలు నిర్వహించబడును. ఎంట్రీలు జూన్ 10వతేదీ నాటికి అందేలాగున కార్యదర్శి శ్రీ బోడేపూడి భద్రేశ్వరరావు పేరిట పంపవచ్చు. వెండికప్పులు బహుమతులుగా యివ్వబడును.

ఏథెన్స్, జూన్ 6: గ్రీసు ప్రభుత్వం నలుగురు ఉన్నత సైనికాధికారులను పదవుల నుంచి పదవీ విరమణ చేయాలని ఉత్తర్వు జారీ చేసింది. గ్రీసు సైన్యానికి నిజంగా విధేయులైన ఉన్నతాధికారులు లేకుండా పోయారని పరిశీలకులు భావిస్తున్నారు.

విజయనగరం మహారాజా కళాశాలలో మామూలు పరిస్థితి

శ్రీ పి.వి.జి. రాజు జోక్యం చేసుకున్న ఫలితంగా

విజయనగరం, జూన్ 5: విజయనగరం మహారాజా కళాశాలలో గత పలుగు రోజులుగా ఉత్పన్నమైన కల్లోల పరిస్థితిని సర్దుబాటు చేసే నిమిత్తం మాన్సాస్ కమిటీ చైర్మన్, పార్లమెంటుసభ్యుడు శ్రీ పి. వి. జి. రాజు నేడు జోక్యం చేసుకుని, కళాశాల, ఉన్నత పాఠశాలల విద్యార్థుల, అధ్యాపక సిబ్బంది సంయుక్త సమావేశం జరిపి, విద్యార్థులు, అధ్యాపకులు పరస్పరం సదవగాహనతో మెలగాలని విజ్ఞప్తి చేశారు.

నేడు కళాశాల, ఉన్నత పాఠశాలా రెండూ మామూలుగా పని చేశాయి. ఈ విద్యా సంస్థల ఆవరణల నుండి పోలీసు కాపలా ఉపసంహరించ బడింది. మామూలు పరిస్థితి ఏర్పడటానికి ప్రిన్సిపాల్ శ్రీ వి. ఎం. లింగమూర్తి చేసిన కృషికి విద్యార్థుల తల్లి దండ్రులు అభినందనలు తెలియ చేశారు. (ము.వి.)

శ్రీకాకుళం జిల్లాలో ట్యూబెక్టమీ శిబిరాలు

శ్రీకాకుళం, జూన్ 6: శ్రీకాకుళం జిల్లాలో వచ్చే మూడునెలల్లోనూ వరుసగా అనేక ట్యూబెక్టమీ శిబిరాలను నిర్వహించనున్నట్లు జిల్లా ఆరోగ్య వైద్యశాఖ అధికారి డాక్టర్ గౌస్, మెడికల్ ఆఫీసర్ల సమావేశంలో ప్రకటించారు.

రాజాం, [illegible], పలాస, శ్రీకాకుళంలలో నిర్వహిస్తారు. ప్రతిశిబిరంలో 550 ట్యూబెక్టమీ శస్త్ర చికిత్సలు చేస్తారు.

పరిసరాల పరిరక్షణలో శాస్త్రీయ సాంకేతిక విజ్ఞానం వినియోగం

ఆంధ్ర యూనివర్సిటీలో జరిగిన ప్రథమ ప్రపంచదినోత్సవ తీర్మానాలు

విశాఖపట్నం, జూన్ 6: ఆర్థిక, సాంఘిక అభివృద్ధి సందర్భంగా పరిసరాలు కలుషితం కాకుండా శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించాలని ఆంధ్ర యూనివర్శిటీ, భారతీయ వాతావరణ సంస్థ తదితర సేవాసంఘాల సంయుక్త ఆధ్వర్యాన ఇక్కడ యూనివర్శిటీ అసెంబ్లీ హాలులో ప్రథమ ప్రపంచ పరిసరాల రక్షణ దినం సందర్భంలో జరిగిన సమావేశంలో తీర్మానించారు.

ప్రస్తుత తరాలకు, భవిష్యత్తు తరాలవారి శ్రేయస్సు దృష్ట్యా భూమిపైగల సహజ వనరులు గాలి, నీరు, భూమి, నల్లపుష్పజాతుల వృక్ష సంపదను సక్రమ ప్రణాళిక పద్ధతితో పరిరక్షించాలని కోరుతూ మరో తీర్మానం చేశారు.

పరిసరాల పరిరక్షణ విషయంలో విద్యా బోధన ముఖ్యంగా యువతరాల వారికి అవసరమని ఈ సమావేశం అభిప్రాయపడింది.

ఆర్థిక, సాంఘిక అభివృద్ధి ప్రణాళికల సందర్భంలో పరిసరాల పరిరక్షణ కూడా పరిశీలించాలని కోరారు.

పరిసరాల పరిరక్షణకై ప్రణాళిక, నిర్వహణ విధానాలను తగిన జాతీయ సంస్థలకు అప్పగించాలని కోరారు.

శ్రీ డి. కె. పట్నాయక్ ప్రతిపాదించిన తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడినవి.

"పేదరికం నిర్మూలించబడితేనే గాని పరిసరాలు అభివృద్ధి చెందజాలవని ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ, ఆంధ్ర యూనివర్శిటీ వైస్ చాన్సలర్ శ్రీ ఎల్. బుల్లయ్య అన్నారు. కాలుష్యాల సమస్యలను గూర్చి యూనివర్శిటీ రెండు సంవత్సరాల క్రితమే గుర్తించింది, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్‌కు, ఈ సందర్భంలో కొన్ని కోర్సులు ప్రవేశపెట్టాలని ప్రతిపాదనలను పంపామని ఆయన అన్నారు.

ఐక్యరాజ్య సమితి విద్యా సాంఘిక, సాంస్కృతిక సంస్థ నిపుణుల సహాయంతో ఈ ప్రతిపాదనలు రూపొందించామనీ, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్, యూనివర్శిటీ పథకాలను పరిశీలించేందుకు ఒక నిపుణుల బృందాన్ని పంపగలదని భావిస్తున్నామనీ ఆయన అన్నారు.

ఈ కోర్సులు ఏర్పాటు చేసే సందర్భంలో యునెస్కో వంటి అంతర్జాతీయ సంస్థల సహాయాన్ని యూనివర్శిటీ కోరనున్నట్లు ఆయన తెలియ జేశారు. పోస్టు గ్రాడ్యుయేట్, గ్రాడ్యుయేట్ స్థాయిలలోను, అధ్యాపకులకు రెండు సంవత్సరాల కోర్సులను అధ్యాపక శిక్షణ కళాశాలలో ఏర్పాటు చేయుడంద్వారాను, వృత్తిలోని వారికి మూడు నుంచి ఆరునెలల వరకు సంగ్రహ కోర్సులను ప్రారంభించా లన్నారు.

వైస్ చాన్సలర్ ప్రథమ ప్రపంచ పరిరక్షణ దినం" అనే కరపత్రాన్ని కూడా ఆవిష్కరించారు.

యూనివర్శిటీ సైన్సు కాలేజి ప్రిన్సిపాల్, కన్వీనర్ అయిన ప్రొఫెసర్ బి. సుందర రామారావు స్వాగతం చెపుతూ యూనివర్శిటీ ఒక గ్రామాన్ని తీసుకొని అక్కడ పరిసరాల పరిరక్షణ సందర్భంగా ఇతరులకు ఆదర్శప్రాయం కాగల పద్ధతులను అనుసరించాలన్నారు.

ప్రొఫెసర్లు టి. శివాజీ, వి. పి. సుబ్రహ్మణ్యం, కె. హనుమంతరావు, డాక్టర్ ఎస్. శ్రీనివాసులురెడ్డి, శ్రీ కె. ఎస్. దత్తు వివిధ అంశాలపై పత్రాలు సమర్పించారు.

డాక్టర్ ఏ. ఆర్. సుబ్రహ్మణియన్ ఎం. ఎస్. సి. స్థాయిలో హైడ్రాలిక్స్ కోర్సు ప్రవేశ పెట్టాలనీ, వ్యవసాయ యూనివర్శిటీ వ్యవసాయ వాతావరణంపై కోర్సు ప్రవేశ పెట్టాలనీ సూచించారు.

రాష్ట్రంలో భూమి తనఖా బ్యాంకుల సిబ్బంది సమ్మె

హైదరాబాద్, జూన్ 6: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భూమి తనఖా బ్యాంకు, రాష్ట్రంలో దాని వివిధ బ్రాంచీల పనివారు నిన్న ప్రారంభించిన నిరవధిక సమ్మెను నేడు కూడా కొనసాగిస్తున్నారు. పాలకవర్గం అక్రమ నియామకాలు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసనగా'' వారు సమ్మెచేస్తున్నారు.

హాంకాంగ్, జూన్ 6: కమ్యూనిస్టు చైనా మొదటిసారి దక్షిణ వియత్నామ్‌లో వియత్కాంగ్ విప్లవకారుల ఆధీనంలో వున్న ప్రాంతానికి రాయబారిని నియమించింది.

పోర్టు బ్లెయిర్‌లో ప్రముఖ నక్సలైట్ల అరెస్టు

విజయనగరం పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ల చాకచక్యం: ఎస్. పి. ప్రశంస

విజయనగరం, జూన్ 6: 1968 వ సంవత్సరం నుండి పరారీలో నున్న ప్రముఖ నక్సలైట్ నాయకుడు శ్రీ కొర్రాయి చంద్రయ్య, శ్రీ జుత్తు శ్రీరాములు, స్పెషల్ డ్యూటీలో నున్న విజయనగరం పోలీసు సబ్‌యిన్‌స్పెక్టర్లు శ్రీ ఎస్. మీర్ మహమ్మద్, శ్రీ పి. సత్యనారాయణ అతి చాకచక్యంతో పోర్టు బ్లెయిర్‌లో (అండమానుదీవులు) అరెస్టుచేసి సోమవారంనాడు పలాసా కోర్టుకు గట్టి బందోబస్తుతో తీసుకునిరాగా, వారిని రిమాండుకు పంపారు.

గత ఆరు సంవత్సరాల నుండి పరారీలో నున్న ఈ నక్సలైట్ నాయకులకు మొట్టమొదటిసారిగా 1968 వ సంవత్సరంలో శ్రీకాకుళం జిల్లా గరుడభద్ర గ్రామంలో జరిగిన లూటి కేసుతో సంబంధం వున్నదన్నారు, పోలీసులు వీరికోసం చాలాకాలంనుంచి గాలిస్తున్నట్లు తెలుస్తున్నది.

శ్రీకాకుళం పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఆర్. ప్రభాకరరావు, స్పెషల్ డ్యూటీ సబ్‌యిన్‌స్పెక్టర్లు శ్రీ మీర్ మహమ్మద్, శ్రీ సత్యనారాయణలకృషిని, కార్యదీక్షను ప్రశంసించారు.

రాజమండ్రిలో వ్యాయామశాల నిర్మాణ సన్నాహం

రాజమండ్రి, జూన్ 6: శ్రీ కొత్త సూర్యనారాయణ చైర్మన్‌గా, శ్రీయుతులు మేడూరి సత్యనారాయణ, శ్రీ తేజ కుమార్‌లు అధ్యక్షులుగా, శ్రీ మహమ్మదీ రొబ్బానీ కార్యదర్శిగా నేడు రాజమండ్రి బాడీబిల్డింగ్ జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ స్థాపించబడింది. దానవాయిపేటలో ఆచటి యువజనుల ఉపయోగార్థం పార్కు సమీపంలో ఒకవ్యాయామ కళాశాల నిర్మించాలని నిర్ణయించబడింది.

వివాహం

విజయవాడ 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' సంపాదకవర్గ సభ్యుడు శ్రీ విక్టర్‌కు ఏలూరు వాస్తవ్యులు రెవరెండ్ పి. ఎస్. ఎ. ప్రసాదరావు కుమార్తె చి. సౌ. భానుమతికి జూన్ 5వ తేదీన విజయవాడలో వివాహం జరిగింది.



ఆంధ్రా బ్యాంక్

నేడే ప్రారంభం

బ్రాంచీలు

1. గుళ్లపల్లి (గుంటూరు జిల్లా)
2. శ్రీకాకుళం (కృష్ణా జిల్లా)
3. వెటరినరీ కాలేజీ
తిరుపతి [తుమ్మల గుంట] చిత్తూరు జిల్లా.

త్వరలోనే ప్రారంభం

అదిలాబాద్ (అదిలాబాద్ జిల్లా)
పైలర్ (చిత్తూరు జిల్లా)
ద్రాక్షారామ (తూర్పు గోదావరి జిల్లా)
గన్నవరం (కృష్ణాజిల్లా)
రాజంపేట (కడప జిల్లా)
సనత్‌నగర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ [హైదరాబాద్ సిటీ]

ఎం. వి. సుబ్బారావు, జనరల్ మేనేజర్
కె. గోపాలరావు, ఛైర్మన్

ఆర్థిక సమస్యల నుంచి ఆందోళనపడుతున్నారా?
అయితే ప్రయత్నించండి



రు. 5,00,000
6262 బహుమతులలో
1వ బహుమతి
రు. 1 లక్ష మరియు గేజెల్ కారు,
ఇంకా గేజెల్ కారు, ఎయిర్ కండిషనర్, రిఫ్రిజిరేటర్లు మరియు 6254 ఆకర్షణీయమైన ఇతర బహుమతులు.
ప్రతి వెయ్యి టిక్కెట్లకు 4 బహుమతులు.
ఇప్పటికే 47043 మంది విజేతలకు రు 2.41 కోట్లు పంచబడ్డాయి.

హెచ్. కె. జైన్, ఐ.ఎ.ఎస్., డైరెక్టర్ హర్యానా స్టేట్ లాటరీస్, చండీఘర్.

60 ఏళ్ల వయోవృద్ధుని హృదయము
16 ఏళ్ల యువకుని గుండెవలె కొట్టుకుంటుందా?

ఏ స్పార్క్ ప్లగ్ కూడా కలకాలం పనిచేయదు 15,000 కి మీ 160 మిలియన్ స్పార్క్‌ల తరువాత కూడా మైకో ప్లగ్ స్పార్క్ ఇస్తుంది అయితే అది ముందున్నంత శక్తివంతంగా వుండదు శక్తి తగ్గిపోయిందని, ఎక్కువ పెట్రోలు ఖర్చు అయిందని లేకపోతే స్టార్టింగ్‌లో అవరోధాలు, అంత రాయాలు వున్నాయని నిందమోపవద్దు

ప్రతి 15,000 కి మీ తరువాత పూర్తిగా ప్లగ్ సెట్‌ను బదలాయించండి మీరు నమ్మకంగా అసలైన మైకో స్పార్క్ ప్లగులు మాత్రమే కొనుక్కోవాలని అట్టపెట్టెలలో నాల్గేసి చొప్పున పెట్టాము మీ కారు పేరు చెప్పి ప్లగులు తెప్పించుకోవచ్చు! మైకో డీలర్లు లేక ప్రసిద్ధిపొందిన స్టాకిస్టులవద్ద మాత్రమే కొనండి.

రెండు స్ట్రోకుల ఇంజనులో ప్రతి 7,500 కి మీ! తరువాత ప్లగ్‌ను బదలాయించండి.

పాత ప్లగ్‌లను పిండిగా కొట్టండి:
ఉపయోగించి పారవేసిన ప్లగ్‌లను సుత్తిలో కొట్టివేయండి, ఇన్సులేటర్‌లను పిండిగా కొట్టండి, వాటిని తిరిగి మీకు క్రొత్తవిగా అమ్మకుండా మాత్రం గమనించండి.



మోటార్ ఇండస్ట్రీస్ కంపెనీ లిమిటెడ్
బెంగళూరు

MICO
LICENCE BOSCH

మైకో-ప్రగతి చక్రాలను తిరిగించే సాధని

MICO 6572



ఆంధ్రప్రదేశ్‌లో అప్రూవుడ్ రిటైల్ షాప్స్

ఫెయిర్ (ఫైన్ క్లాత్ స్టోర్సు), అబిడ్ రోడ్డు, హైదరాబాద్.
సుధ, మెయిన్‌బజార్, విజయవాడ
భాస్కర్, 99, గాంధిరోడ్, తిరుపతి
సుజాత, స్టేషన్‌రోడ్డు, కొత్తగూడెం
ఫెయిర్ (ఫైన్ క్లాత్ స్టోర్స్), 66, మహాత్మగాంధిరోడ్, సికింద్రాబాద్
తొండెపు (బదర్సు), ట్రంకు రోడ్డు, నెల్లూరు
హిరావత్ టెక్స్‌టైల్స్, మెయిన్‌రోడ్డు, విశాఖపట్నం
అన్నవరపు (బదర్స్), బోస్‌రోడ్డు, తెనాలి.
త్రిభవన్, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్
బాబు టెక్స్‌టైల్స్, మెయిన్ రోడ్డు, మచిలీపట్టణం.
వెంకటేష్ వస్త్రాలయ, సుబాష్ రోడ్డు, కాకినాడ
తొండెపు (బదర్స్), బీసెంట్ రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ.
వెంకటేశ్వర టెక్స్‌టైల్స్, పిర్కురోడ్డు, గుంటూరు
శ్రీ పద్మ టెక్స్‌టైల్స్, మెయిన్‌రోడ్డు, రాజమండ్రి

జ్యోతిమహల్ సినిమా లైసెన్సు సస్పెన్షన్

వెంకటగిరి, జూన్ 6: సినిమాటోగ్రాఫ్ చట్టం ముఖ్య నిబంధనలు పాటించనందున నెల్లూరు జిల్లా రెవిన్యూ ఆఫీసరు శ్రీ... స్థానిక జ్యోతి మహల్ సినిమా హాలు లైసెన్సు సస్పెండు చేసిన కారణంగా జూన్ నుండి సినిమాహాలు మూయబడింది.

రైస్ మిల్లర్ల ఆందోళన

వెంకటగిరి, జూన్ 6: చిన్న చిన్న రైతులు కొంచెం ధాన్యం మిల్లులలో పెర పట్టించుకోవాలంటే గ్రామాధికార్ల సర్టిఫికేట్లు అవసరం అని స్థానిక తహసీల్దారు రైసుమిల్లర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఉండే ఎలక్ట్రిసిటీ కొరతతోపాటు ఈ ఆంక్షలలో అసలు మిల్లులకు వడ్లు రావడం లేదని రైసు మిల్లర్లు ఆందోళన పడుతున్నారు.

పోలీసు స్టేషనుపై గుంపు దాడిచేయగా సబ్ఇన్స్పెక్టరుకు గాయాలు

అమృతసర్, జూన్ 5: ఇక్కడకు 13 కిలోమీటర్ల దూరంలో వున్న మజీతా పోలీసు స్టేషన్పై రాళ్లు రువ్వుతున్న గుంపు దాడి చేసిన సందర్భంలో ఒక పోలీసు సబిన్స్పెక్టరుకు తీవ్రంగా గాయాలు తగిలాయి.

పరిస్థితిని అదుపులోకి రావడంకోసం పోలీసులు తొలుత లాఠీచార్జీ చేసి, తర్వాత గాలిలోనికి కాల్పులు జరిపారు. ఈ సందర్భంగా మొత్తం ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు.

చోరీ కేసు సందర్భంగా ముగ్గురు హరిజన బాలికలను అరెస్టు చేసిన విషయమై ఆగ్రహం చెందిన గుంపు పోలీసు స్టేషనుపై దాడిచేసినట్లు తెలుస్తున్నది.

నర్సరావుపేటలో శివలక్ష్మి సిస్టర్సు నృత్య ప్రదర్శన

నర్సరావుపేట, జూన్ 5: నవ్య కళాభారతి, నర్సరావుపేట అధ్వర్యాన రచయిత్రి శ్రీమతి బీనాదేవికి సన్మానము జరిగిన సందర్భమున కుమారి గద్దం శివలక్ష్మి సోదరీ మణుల నృత్య ప్రదర్శన జరిగినది. పూజా నృత్యం, గోపికా కృష్ణ — జావళి — వాసిన్ — అర్ధగంట భామాకలాపం. మొదలగు నృత్యాంశములతో రెండున్నరగంటలసేపు నృత్యప్రదర్శన జరిగినది.

జకార్తా, జూన్ 6: గత ఏప్రిల్ నుండి తుపాను ఫలితంగా బలి, సుంబా దీవులలో 1500 మంది మరణించినట్లు ఇండోనేసియా ప్రభుత్వం ప్రకటించింది. తుపానుల వల్ల గ్రామాలలో అపార నష్టం సంభవించింది.

వివాహ తేదీ మార్పు

మా కుమార్తె చి. సౌ. సుధారాణి — చి. శింగయ్య చౌదరికి తే. 14.6.73 న అప్పాపురంలో జరుగవలసిన వివాహమును, కొన్ని అనివార్య కారణములవల్ల ఇప్పుడు తే. 9.6.73 న తిరుపతిలో స్వామివారి సన్నిధిన జరుపుటకు నిర్ణయించడమైనది. మా బంధు, మిత్రులు గమనించి తప్పక హాజరయి వధూవరులను ఆశీర్వదించ కోరుతున్నాము.

శ్రీమతి అండ్ శ్రీ శింగమనేని నారాయణస్వామి బి.ఇ., అసిస్టెంట్ ఇంజనీర్, PWD విజయవాడ సర్కిల్, విజయవాడ.







ప్రదర్శనలు ఒకవారం మాత్రమే!

శ్రీ లక్ష్మి పిక్చర్ ప్యాలెస్	గుంటూరు
ప్రభాత్ టాకీస్	విశాఖపట్టణం
స్వామి టాకీస్	రాజమండ్రి
వెంకటేశ్వర టాకీస్	కాకినాడ
రాధికా థియేటర్	మచిలీపట్టణం
ఎన్. సి. ఎస్. థియేటర్	విజయనగరం
శ్రీ కేసరి పిక్చర్ ప్యాలెస్	ఏలూరు
కాంతి థియేటర్	హైదరాబాద్
అంజలి థియేటర్	సికింద్రాబాద్

3 వ వారం

దీనబంధూ వింటివా పసివాని గుండెల పిలుపును- తాను విలవిల లాడిన- తన తల్లి దండ్రుల తలచెను ... నిను తనివి తీరగ కొలిచెను



డి వి యస్ ప్రొడక్షన్స్

ధనమా? దైవమా?

దర్శకత్వం సి యస్ రావు B.A.(L) నిర్మాత డి.వి.యస్.రాజు

ఆంధ్ర విజయ-సీడెడ్ జయలక్ష్మి, నైజాం ఉషా పిక్చర్స్
మైసూరు గోకుల్ పిక్చర్స్
తూ గో జిల్లా వైజాగ్ శ్రీకాకుళం జిల్లాలకు ... ఎంటర్ప్రైసెస్

2 వ వారం



కన్నబిడ్డల సుఖం కోసం
తన సర్వస్వం
త్యాగం చేసిన
ఒక స్త్రీ కరుణామయ గాథ!

గౌరీశంకర్ పిక్చర్స్

తల్లీ కొడుకులు

స్క్రీన్ప్లే-దర్శకత్వం: పి. చంద్రశేఖర రెడ్డి
నిర్మాతలు: గుమ్మడి వీరయ్య, రామినేని కోటేశ్వరరావు

ఆంధ్ర: తారకరామ



నైజాం: శ్రీ తారకరామ, సీడెడ్: నవభారత్. తూర్పుగోదావరి: భాస్కర్ పిక్చర్స్, తారకరామ ద్వారా నైజాం శ్రీకాకుళం: శ్రీలక్ష్మీనరసింహా పిక్చర్స్ తారకరామ ద్వారా.

తణుకు - శ్రీ వెంకటేశ్వర టాకీస్లో నేటినుండి ఉదయం ఆటతో ప్రారంభం!

Printed and Published by MADA BHUSHI KRISHNASWAMI on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA. VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★ Regd. No. H-6

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి : 38 సంచిక : 149 విజయవాడ 8-6-1973 శుక్రవారం 8 పేజీలు 16 పైసలు

1980 నాటికి నూనె కొరత

హారోగేట్, జూన్ 7: 1980 నాటికి ప్రపంచ వ్యాప్తంగా నూనె కొరత ఏర్పడగలదని అప్పటికి పరిశ్రమలకు అవసరమైన ప్రత్యామ్నాయ ఇంధనాన్ని రూపొందించని పక్షంలో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొనవలసి వుంటుందని బ్రిటిష్ పెట్రోలియం సంస్థ ప్రకటించింది. ప్రతి ఏడాదికి నూనె అవసరాలు ఆరు నుండి ఏడు శాతంవరకు పెరుగుతున్నవని రానున్న రెండు దశాబ్దాల లోపు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నూనె ఉత్పత్తులు పెరిగే అవకాశం లేదని బ్రిటిష్ పెట్రోలియం సంస్థకు చెందిన శాస్త్రజ్ఞులు డాక్టర్ హార్కెన్, డాక్టర్ న్యూలండ్ ప్రకటించారు.

బొగ్గు మొదలైన ఇంధనాలను సక్రమంగా వినియోగించే పద్ధతులతో పాటు, ప్రత్యామ్నాయ ఇంధనాలను రూపొందించడం ద్వారా ఆర్థికాభివృద్ధికి కొనసాగించవచ్చునని వీరు అన్నారు. రానున్న పది సంవత్సరాలవరకు అమెరికా, పశ్చిమ యూరోపు జపాన్ దేశాలకు నూనె దిగుమతులు తప్పని సరిగా అవసరమని అన్నారు.

రాష్ట్ర సమస్యపై చర్చలకై త్వరలో ప్రముఖనాయకుని రాక

ఛత్తే - ఛత్తే

కొన్నిసందర్భాలలో నేను ప్రధానమంత్రితో ఏకీభవిస్తాను. మన ప్రజల జీవన ప్రమాణం వాస్తవంగా హెచ్చింది.

ప్రధాని విదేశ పర్యటన అనంతరం విస్తృతస్థాయిలో సంప్రతింపులు

ఆంధ్రప్రాంతంలోని సమైక్యవాదులు తమ వైఖరిని నేడే స్పష్టంచేసే సూచన

హైదరాబాద్, జూన్ 7: ముల్కీ నిబంధనల సమస్యపై రాష్ట్రంలో ఏర్పడిన ప్రతిష్టంభనను పరిష్కరించటానికై బహుశా ఈ నెలాఖరులోగా కేంద్ర నాయకులొకరు హైదరాబాద్‌కు వచ్చి, రాష్ట్ర నాయకులతో సంప్రదింపులు జరపగలరని విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఈ సంప్రదింపుల అనంతరం కేంద్ర నాయకులు విస్తృతస్థాయిలో సమగ్రంగా చర్చలు జరిపే అవకాశం ఉన్నది.

ఉత్తర ప్రదేశ్‌లో ఇటీవల సంభవించిన సాయుధ పోలీసు దళాల తిరుగుబాటు మొదలైన పరిణామాల ఫలితంగా, ఆ రాష్ట్రంలో త్వరలో ఎన్నికలు జరిగే అవకాశాలు దాదాపు నష్టప్రాయం అయినాయి. అందు వలన కేంద్ర నాయకులు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ సమస్య పట్ల ఎక్కువ శ్రద్ధ చూపటానికి అవకాశం లభించగలదని అభిజ్ఞవర్గాలవారు తెలియజేశారు.

ఈ నెలాఖరులోగానే కేంద్ర నాయకులొకరు హైదరాబాద్‌కు వచ్చి రాష్ట్ర నాయకులతో సంప్రదింపులు జరపగలరని, ఆ తరువాత ప్రధాని విదేశ పర్యటన ముగించుకొని ఢిల్లీకి తిరిగి వచ్చిన అనంతరం, ఆంధ్రప్రదేశ్ సమస్యపై ఉన్నతస్థాయిలో చర్చలు కొనసాగగలవని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఆంధ్రప్రాంతంలోని కొందరు సమైక్యతావాదులు గత రెండు రోజులుగా హైదరాబాద్‌లో సమావేశమై, తమలో తాము సంప్రదింపులు జరుపుకొంటున్నారు. వీరు తిరిగి రేపు కూడా సమావేశమై తమ వైఖరిని స్పష్టంగా ప్రకటించగలరని తెలుస్తున్నది.

రాష్ట్ర సమైక్యతరక్షణకై తెలంగాణాకు చెందిన శ్రీ కె. రాజమల్లు వర్గంవారు చేసిన ప్రతిపాదనలను, శ్రీ రాజారాం వర్గంవారి ప్రతిపాదనలను, ఆంధ్రప్రాంతంలోని సమైక్యతావాదులు గత రెండు రోజులుగా పరిశీలిస్తున్నారు. సమైక్యతకు అవరోధంగా ఉన్న ముల్కీ నిబంధనలను, తెలంగాణాకు ప్రాంతీయ సంఘాన్ని, ప్రత్యేక బడ్జెట్ మొదలైన వాటి న్నింటినీ రద్దు చేసి, షరతులులేని సమైక్య 'ఆంధ్రప్రదేశ్' ఏర్పాటుకు తాము సిద్ధంగా ఉన్నట్లు శ్రీ రాజమల్లు వర్గంవారు ప్రకటించగా, హైదరాబాద్ నగరాన్ని ముల్కీ నిబంధనల పరిధినుండి మినహాయించి, ప్రాంతీయ సంఘం అజమాయిషీ నుండి విద్య, సర్వీసుల వ్యవహారాలను తొలగించాలని శ్రీ రాజారాం వర్గంవారు ప్రతిపాదించారు.

అయితే షరతులు లేని సమైక్య రాష్ట్రం తప్ప మరే ఇతర ప్రతిపాదననూ ఆంధ్రప్రాంతం ప్రజలు ఎంతమాత్రం ఆమోదించజాలరని ఆంధ్రప్రాంతంలోని సమైక్యతావాదులలో అధిక సంఖ్యాకులు గ్రహించారు.

అయితే రాష్ట్రంలోని సమైక్యతావాదులు వివిధ రకాలుగా విభిన్నమైన ప్రతిపాదనలను సూచించే కంటె అందరూ సమైక్యంగా వ్యవహరించి, ఒకేపథకాన్ని రూపొందించటం అవసరమని కొందరు శాసన సభ్యులు వాదిస్తున్నారు.

కాని తెలంగాణా ప్రాంతంలోని సమైక్యతావాదులు రెండు భిన్నమైన ప్రతిపాదనలను బాహాటంగా ప్రకటించిన దృష్ట్యా—[illegible]పై తమ వైఖరిని స్పష్టం చేయటం అత్యవసర

(మిగతా 2వ పేజీలో)

శ్రీ చొక్కారావు ఢిల్లీకి పయనం

హైదరాబాద్, జూన్ 7: రాష్ట్ర రాజకీయ సంక్షోభంపై ప్రధానితోను, ఇతర కేంద్ర నాయకులతోను చర్చలు జరిపే నిమిత్తం [illegible]మంత్రి, ప్రముఖ తెలంగాణా నాయకుడు శ్రీ జె. చొక్కారావు నేటిరాత్రి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

తెలంగాణా ప్రాంతంలో ఆహార క్లిష్టస్థితిని గురించి కూడా ప్రధానితో చర్చించగలనని శ్రీ చొక్కారావు అన్నారు.

ఇండియా, జపాన్‌ల సంబంధాలు

ఆర్థిక సహకార సంఘం సూచన

టోక్యో, జూన్ 7: ఇండియా, జపాన్‌లు తమ సంబంధాలను మరింతగా అభివృద్ధి చేసుకొనటం అవసరమని, ఉభయ దేశాల మధ్య ఆర్థిక సహకారానికి అవకాశాల పరిశీలనసంఘం నిన్న సూచించింది. గత మూడు రోజులుగా టోక్యోలో జరుగుతున్న ఈ సంఘం సమావేశం నిన్న ముగిసింది.

మారుతున్న పరిస్థితులలో ప్రభుత్వాధికారుల పాత్ర

పాలనాయంత్రాంగం సామాజిక పరిణామాలకు అవరోధంకారాదని శ్రీ శరీన్ హెచ్చరిక

హైదరాబాద్, జూన్ 7: దేశంలో సంభవిస్తున్న నూతన పరిణామాలను ప్రభుత్వాధికారులు గుర్తించటం అవసరమని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల సమస్యల పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని గవర్నర్ సలహాదారైన శ్రీ శరీన్ నేడు ఉద్ఘాటించారు. పరిపాలనా వ్యవహారాలలో ఆధునిక విధానాలను కూడా అధికారులు గ్రహించటం అవసరమని శ్రీ శరీన్ నేడు భారతీయ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ వ్యవహారాల మండలి వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

మండలి అధ్యక్షుడు డాక్టర్ అపరేశ్వర్ అవస్థి సమావేశానికి అధ్యక్షత వహించారు. మొత్తం 12 విశ్వవిద్యాలయాల నుండి, 6 అధ్యయన సంస్థల నుండి ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరైనారు.

అన్ని స్థాయిలలో సత్వరాభివృద్ధిని సాధించటానికై పరిపాలనా యంత్రాంగంలో అధికారాల వికేంద్రీకరణ అత్యవసరమని శ్రీ శరీన్ అన్నారు. విధానాలను నిర్ణయించే అధికారం, బాధ్యత ఉన్నత స్థాయి అధికారులకే అప్పగించినప్పటికీ, ఆ విధానాలను అమలు జరపటంలో క్రింది అధికారులకు తగినంత స్వేచ్ఛ అవసరమని శ్రీ శరీన్ సూచించారు.

ప్రభుత్వ యంత్రాంగంలోని ఉద్యోగులలో శక్తిసామర్థ్యాలను ప్రోత్సహించి, పెంపొందించటం అవసరమని శ్రీ శరీన్ అన్నారు. సమర్థులైన ఉద్యోగులకు ప్రోత్సాహంతో బాటు, అసమర్థులైన వారికి తగిన శిక్షలు కూడా విధించాలని ఆయన సూచించారు. అయితే ప్రస్తుత విధానంలో ఈ రెండూ సాధ్యం కావని, ప్రస్తుత ప్రభుత్వ యంత్రాంగం, విధానం కూడా ఉద్యోగులలో ఉత్సాహాన్ని, చొరవను అణచివేస్తున్నాయని, యిందువలన సమర్థులైన వారు కూడా దెబ్బ తింటున్నారని శ్రీ శరీన్ వివరించారు.

శాసనసభ్యులు ప్రజల ప్రయోజనాలను పరిరక్షించే వారని శ్రీ శరీన్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో, ప్రభుత్వాధికారులందరూ శాసనసభల అజమాయిషీ క్రిందనే పనిచేయవలసి వుంటుందని ఆయన ఉద్ఘాటించారు.

సామాజిక పరిణామాలకు, అభివృద్ధికి, ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పాటుకి ప్రభుత్వ యంత్రాంగం ఒక అవరోధంగా వుండరాదని శ్రీ శరీన్ హెచ్చరించారు.

మండలి ఉపాధ్యక్షుడు డాక్టర్ [illegible] ప్రసంగిస్తూ, నేటి మేధావి వర్గం వారు గ్రామీణ ప్రాంతాలలోని ప్రజాజీవితం నుండి పూర్తిగా దూరమైపోయినవారని విమర్శించారు. ప్రభుత్వ యంత్రాంగంలో మార్పులు తేవటానికి శ్రీమతి ఇందిరాగాంధి కృషి చేయటం పట్ల ఆయన హర్షం ప్రకటిస్తూ, మేధావి వర్గం ఈ కృషిని సమర్థించాలని విజ్ఞప్తి చేశారు.

తొలుత ప్రతినిధులకు ఉస్మానియా యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ శ్రీ నరోత్తమరెడ్డి స్వాగతం చెపుతూ, ఉస్మానియాలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ శాఖ అభివృద్ధిని వివరించారు.

బలూచిస్తాన్‌లో సైనిక స్థావరాల నిర్మాణం

పాక్ ప్రభుత్వానికి ఇరాన్ సైనికాధికారులు తోడ్పడుతున్నట్లు మాజీముఖ్యమంత్రి ఆరోపణ

కరాచి, జూన్ 7: పాక్ ప్రభుత్వం బలూచిస్తాన్‌లో సైనిక స్థావరాలను నిర్మించటానికి ఇరాన్ తోడ్పడుతున్నదని బలూచిస్తాన్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ అవామీ పార్టీ నాయకుడు అయిన సర్దార్ అతావుల్లాఖాన్ మెంగల్ నిన్న ఆరోపించారు.

బలూచిస్తాన్‌లో సైనిక స్థావరాల కొరకు ఇరాన్ సైనికాధికారులు కొన్ని ప్రాంతాలను ఇప్పటికే సర్వేజరిపారని కూడా సర్దార్ మెంగల్ నిన్న ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ తెలియజేశారు.

ఇరాన్ రాజా షా పాక్ వ్యవహారాలలో ప్రత్యక్షంగా సైనిక జోక్యం కలిగించుకుంటున్నారని సర్దార్ మెంగల్ ఆరోపించారు.

పాక్ అధ్యక్షుడు భుట్టో గత మాసంలో ఐదు రోజులపాటు ఇరాన్‌లో పర్యటించి రాజా షాతో సంప్రదింపులు జరిపారు. తమ ఉభయ దేశాల [illegible] అనంతరం ప్రెసిడెంట్ భుట్టో ప్రకటించారు. అయితే ఈ లక్ష్య విధానాలను ఆయన వెల్లడించలేదు.

బలూచిస్తాన్‌లో ఇరాన్ ప్రత్యక్షంగా సైనిక జోక్యం కలిగించుకొనటాన్ని తాము సహించజాలమని సర్దార్ మెంగల్ హెచ్చరించారు.

హైదరాబాద్‌లో ఆర్. టి. సి. సిబ్బంది నిరసన ప్రదర్శన

హైదరాబాద్, జూన్ 7: తమకున్న సమస్యలను ప్రజల దృష్టికి తేవడానికి గాను రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ ఉద్యోగులు నేడు లంచ్ విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు జరిపారు.

కార్మికులలోని చీలికలు తొలగడానికి [illegible] కోరవచ్చని ఈ సందర్భంగా జరిగిన ఒక సభలో కార్మిక నాయకులు ఉద్బోధించారు.

ముడిసరకుల, విడిభాగాల దిగుమతికి అదనపు సౌకర్యం

న్యూఢిల్లీ, జూన్ 7: 1973—74 సంవత్సరం దిగుమతి విధానాన్ని ముడి సరుకులు, విడిభాగాల దిగుమతికి వీలుగా సడలించారు. ముఖ్యంగా లఘుపరిశ్రమలకు అవసరమైన విడి భాగాలు, ముడి సరుకుల దిగుమతికి ప్రభుత్వం అదనపు సౌకర్యం కలిగిస్తున్నది. ప్రభుత్వ వైఖరిని వివరిస్తూ దిగుమతి కంట్రోలర్ నేడొక ప్రకటన చేశారు.

1973 ఏప్రిల్ నుండి 1974 మార్చి వరకు లఘుపరిశ్రమలకు అవసరమైన లోహం దిగుమతి కోటాలను 25 శాతం పెంచారు. ధరల పెరుగుదల దృష్ట్యా ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నది.

వెనుకటి కోటాలను పూర్తిగా వినియోగించని సందర్భాలు వున్నప్పుడు 1973—74 సంవత్సరంలోగల కోటాలలో వాటిని కలిపివేస్తారు. అయితే, రూపాయి చెల్లింపు సౌకర్యం గల దేశాలనుండి దిగుమతి అయ్యేవాటికి మాత్రం ఈ సౌకర్యం కల్పించారు.

ప్రత్యేక రాష్ట్రంలో మాత్రమే సమస్యలకు పరిష్కారం

తెలంగాణా ఎన్. జి. ఓ.ల నాయకుని ఉద్ఘాటన

హైదరాబాద్, జూన్ 7: ఆంధ్రప్రదేశ్‌లోని ప్రస్తుత ప్రతిష్టంభనను పరిష్కరించటానికి ముందుగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కేంద్రం కృషిచేయనున్నట్లు ఇటీవల వెలువడిన వార్తలను తెలంగాణా ఉద్యోగులు ఎంతమాత్రం విశ్వసించజాలరని తెలంగాణా ఎన్.జి.వో.ల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రామకృష్ణారెడ్డి నేడు ప్రకటించారు. సమైక్య రాష్ట్రంలో, తెలంగాణా ఉద్యోగుల ప్రయోజనాలకు ఎంతమాత్రం రక్షణ లభించదని గత 16 సంవత్సరాల చరిత్ర రుజువు చేస్తున్నదని, తెలంగాణా ఉద్యోగులకు అనుకూలంగా వ్యాఖ్యానాలు చెప్పిన తీర్పులను కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు జరపటం లేదని శ్రీ రామకృష్ణారెడ్డి నేడొక ప్రకటనలో స్పష్టం చేశారు.

ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరించనున్నట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించటం, చివరకు ఆ విషయమై [illegible] అయిందని ఆయన విమర్శించారు. తెలంగాణా ఉద్యోగులకు జరిగిన అన్యాయాలను రాష్ట్ర ప్రభుత్వం యింతవరకు చక్కదిద్దలేదని కూడాఆయన విమర్శించారు.

కేవలం కాలయాపన కొరకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణా ఉద్యోగులకు అనేక హామీలను యిస్తున్నాయని, కాని ఈ హామీలను తాము ఇకమీదట ఎంతమాత్రం విశ్వసించబోమని శ్రీరామకృష్ణారెడ్డి అన్నారు.

ప్రత్యేక రాష్ట్రంలో మాత్రమే తెలంగాణా ఉద్యోగుల సమస్యలు, ప్రజల సమస్యలు పరిష్కారం కాగలవని శ్రీ రామకృష్ణారెడ్డి పునరుద్ఘాటించారు.

వాషింగ్టన్, సైగాన్‌ల మధ్య తీవ్ర విభేదాలు

దక్షిణవియత్నాం తీవ్ర వైఖరి ఫలితంగా పారిస్ చర్చలు వాయిదా

సైగాన్, జూన్ 7: అనుక్షణం ఒడిదుడుకులకు లోనవుతున్న పారిస్ శాంతి ఒప్పందం అమలు జరిపే పద్ధతులు గురించి అమెరికా, దక్షిణ వియత్నాం ప్రభుత్వాలమధ్య హఠాత్తుగా తీవ్ర విభేదాలు పొడసూపాయి. పారిస్‌లో తిరిగి ఉత్తర వియత్నాం, అమెరికాల మధ్య ప్రారంభమైన సంభాషణలలో హనోయ్‌కు అనుకూలంగా కిసింగర్ మరికొన్ని షరతులకు అంగీకరిస్తాడేమోనన్న భయంతో సైగాన్ కొన్ని పేచీలను సృష్టించింది.

పారిస్‌లో తిరిగి మరొక అనుబంధ ఒప్పందం కుదుర్చుకుంటే అందుకు తాము ఎంత మాత్రం అంగీకరించబోమని సైగాన్ ప్రభుత్వం నేడు స్పష్టం చేసింది. దక్షిణ వియత్నాం ప్రభుత్వం తీవ్రవైఖరి ఫలితంగా, పారిస్‌లో నేడు జరుగవలసిన సమావేశం హఠాత్తుగా వాయిదా పడింది.

సైగాన్ లోని అమెరికన్ ఉద్యోగులు హడావుడిగా ప్రెసిడెంట్ ఎన్‌గోయెన్ వాన్ థియూతోను, విదేశాంగమంత్రి ట్రాన్‌వాన్ లమ్‌తోను సంభాషణలు కొనసాగించారు. తమ మధ్య విభేదాలు తొలగించడానికి వీరు ప్రయత్నించారు.

దక్షిణ వియత్నాం వైఖరి ఫలితంగా పారిస్ చర్చలకు కిసింగర్ హాజరు కాలేదు. వెంటనే పంజాయిషీ ప్రత్యేక చర్చలకు కొంత సిద్ధం కావడానికి కొంత వ్యవధి అవసరమని అమెరికన్ ప్రతినిధివర్గంవారు తెలియజేశారు. సమావేశానికి అవసరమైన పత్రాన్ని ఒకదానిని రూపొందించడానికి వ్యవధి అవసరమని వీరు అన్నారు.

జనవరి 17 న కుదుర్చుకున్న శాంతి ఒప్పందం పటిష్టంగా అమలు జరపడానికి తీసుకోవలసిన చర్యలను నిర్దేశిస్తూ అనుబంధ పత్రాన్ని తయారు చేస్తున్నదీ లేనిదీ కిసింగర్ తెలియజేయలేదు.

సైగాన్ ప్రభుత్వం మాత్రం అమెరికాతో తమకుగల విభేదాలను గురించి వెల్లడించలేదు. అయితే, దక్షిణ వియత్నాంలోని తాత్కాలిక విప్లవప్రభుత్వం గుర్తింపు విషయంలోనే ఈవిభేదాలు ఏర్పడినట్లు తెలియవచ్చింది.

ప్రెసిడెంట్ థియూ నేడు జాతీయ భద్రతా మండలికి రెండుపర్యాయాలు సమావేశ పరిచారు. మధ్యాహ్నం విలేఖరులతో మాట్లాడుతూ, పారిస్‌లో మరొక ఒప్పందంపై సంతకాలకు దక్షిణ వియత్నాం సిద్ధపడవచ్చునన్న వార్తలను ప్రభుత్వ ప్రతినిధి ఖండించారు. పారిస్ శాంతి ఒప్పందం అమలు జరిపే పద్ధతులు గురించి మాత్రమే తిరిగి చర్చలు ప్రారంభమయినవని, మరొక ఒప్పందం కోసం చర్చలు సాగించడం లేదని వివరించారు.

మెకాంగ్ ప్రాంతంలో పోరాటం కొనసాగింపు

మెకాంగ్ డెల్టా ప్రాంతంలో కమ్యూనిస్టు దళాలు నాలుగవ రోజున కూడా దాడులు సాగించినట్లు దక్షిణ వియత్నాం సైనికాధికారులు ప్రకటించారు. బిన్‌దిన్ రాష్ట్రంలో రెండుచోట్ల పోరాటం కొనసాగుతున్నట్లు తెలియవచ్చింది. [illegible] రాష్ట్రాలలో పోరాటాన్ని విస్తృతం చెయ్యడానికి కమ్యూనిస్టు దళాలు పథకం వేసుకున్నట్లు పట్టుబడిన రహస్య పత్రాల ద్వారా తెలియవచ్చినట్లు సైగాన్ సైనిక వర్గాలవారు వెల్లడించారు.

టేనిన్ రాష్ట్రంలో హోయ్‌వాల్ పట్టణం వద్ద జరిగిన పోరాటంలో 23 మంది కమ్యూనిస్టు సైనికులను హతమార్చినట్లు సైగాన్ ప్రకటించింది. కమ్యూనిస్టు సైనికులు భారీఫిరంగులను, రాకెట్ ఆయుధాలను విచ్చలవిడిగా ప్రయోగిస్తున్నట్లు వార్తలు అందినవి.

ప్రముఖ విద్యార్థి నక్సలైట్ అరెస్టు

హైదరాబాద్, జూన్ 7: ప్రముఖ నక్సలైట్ నాయకుడు, వరంగల్ కళాశాల బి. ఎ. విద్యార్థి అయిన మల్లికార్జునశర్మ పుంజ్ యాదగిరి అను అతన్ని హుజూర్‌నగర్ తాలూకా గరిడేపల్లి పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. సీతారామయ్య వాకచక్యంతో పట్టుకున్నారు.

హత్యలు, దోపిడీలు మొదలైనవాటితో సంబంధం కలదని ఇతనికోసం పోలీసులు కొంతకాలంగా గాలిస్తున్నారు.

ఇతనిదగ్గర నాటుబాంబులు, సల్ఫర్, పొటాష్, కొన్ని గాజు ముక్కలు పోలీసులకు దొరికాయి.

ఈ విద్యార్థి నక్సలైటు పార్టీ కార్యక్రమాలను నిర్వహించడానికై పాలకీడ్ గ్రామంలో దాగి ఉన్నాడని, 1971 నవంబరు 20 న కొండపోల్ పోలీసు పటేల్ నూకల వీరారెడ్డి హత్యకు ఇతనే బాధ్యుడని తెలుస్తున్నది.

రాష్ట్ర నక్సలైట్ నాయకుడు కె. జి. సత్యమూర్తి ఆదేశంపై ఇతను ఈ హత్య జరిపినట్లు తెలుస్తున్నది. 1970 లో హైదరాబాద్ నక్సలైట్ కుట్ర కేసులతోను, జనగాంలో దొమ్మీ కేసుతోను ఇతనికి సంబంధం కలదని విశ్వసిస్తున్నారు.

హైదరాబాద్ జైలునుంచి చికిత్సకోసం గాంధి ఆస్పత్రికి తీసుకుని వెడుతుండగా ఇతను జుడిషియల్ కస్టడీనుండి తప్పించుకున్నాడు.

ఈ విద్యార్థి నక్సలైటును పట్టుకుంటే బహుమతి ఇస్తామని కూడా ప్రభుత్వం ప్రకటించింది.

గ్రాట్యుయిటీ చట్టంలో సవరణ అవసరం

ఐ. ఎన్. టి. యు. సి. కార్యవర్గం సూచన

బొంబాయి, జూన్ 7: ఐదు సంవత్సరాల సర్వీసు ఉన్న ఉద్యోగులందరికీ గ్రాట్యుయిటీ చెల్లింపునకు అవకాశం కల్పిస్తూ, గ్రాట్యుయిటీ చట్టాన్ని సవరించాలని ఐ. ఎన్. టి. యు. సి. కార్యవర్గం నిన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

పాట్నాకు ఎ.ఐ.సి.సి. కార్యదర్శి ఆగమనం

శ్రీ పాండే ప్రత్యర్థులఘన స్వాగతం: బీహార్ అంతటా ధరల పెరుగుదలకు నిరసనగా బంద్

పాట్నా, జూన్ 7: కేదార్‌పాండే నాయకత్వంపట్ల అసంతృప్తి చెందిన బీహార్ కాంగ్రెసు శాసనసభ్యులు పార్టీప్రముఖులు నేడు పాట్నా విమానాశ్రయంలో ఢిల్లీ నుంచి వచ్చిన ప్రధాన కార్యదర్శి శ్రీమతి చంద్రశేఖర్‌కు ఎ. ఐ. సి. సి. స్వాగతం చెప్పారు. మంత్రివర్గం పునర్నిర్మాణం అనంతరం బీహార్‌లో ఏర్పడిన అనిశ్చిత పరిస్థితిని పరిశీలించే నిమిత్తం శ్రీమతి చంద్రశేఖర్ ఇక్కడకు వచ్చారు.

శ్రీ పాండేపట్ల అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ శాసనసభ కాంగ్రెసు పార్టీలో అత్యధిక సంఖ్యాకులు తమను బలపరుస్తున్నారని నిరూపించడానికి అధిక సంఖ్యలో పాట్నా విమానాశ్రయంవద్దకు అసమ్మతి వర్గీయులు వెళ్లారు.

ఢిల్లీలో శ్రీ పాండే కేంద్ర నాయకులతో చర్చలుసాగించినఅనంతరం పరిస్థితిని స్వయంగా పరిశీలించే నిమిత్తం శ్రీమతి చంద్రశేఖర్ పాట్నాకు రాగానే విలేఖరులతో మాట్లాడుతూ కాంగ్రెసు శాసనసభ్యులమధ్య విభేదాలు పరిష్కరించడానికి అవసరమైనంతకాలం బీహారులో ఉండగలనని తెలియజేశారు. అసమ్మతివర్గం నాయకులలో ప్రముఖులు అయిన శ్రీ రామ లఖన్ యాదవ్ కూడా శ్రీమతి చంద్రశేఖర్‌తో పాటు ఆదే విమానంలో ఢిల్లీనుండి వచ్చారు.

బీహారు అంతటా బంద్

ధరల పెరుగుదలకు నిరసనగా ప్రతిపక్షాల పిలుపు నందుకుని ప్రశాంతంగా నేడు బంద్ జరిగింది. కొన్ని చెదురు మదురు సంఘటనలు మినహా అన్నిచోట్ల పరిస్థితి ప్రశాంతంగా వున్నది.

బీహారు అంతటా అన్ని ముఖ్య కేంద్రాలలో దుకాణాలు, వాణిజ్య సంస్థలు మూసివేశారు. పాట్నా నగర వీధులలో సిటీ బస్సులు తిరుగ లేదు. ఇతర వాహనాల రాకపోకలు నిలిచిపోయినవి. ప్రభుత్వ కార్యాలయాలకు చాలా తక్కువ మంది హాజరయ్యారు.

పాట్నాలో కొన్ని రాజకీయ పక్షాల కార్యకర్తల మధ్య స్వల్పంగా ఘర్షణ జరిగింది. బంకిపూర్ బస్సుడిపో వద్ద ఒక బస్సు గాజు తలుపులను బద్దలు కొట్టారు.

ప్రాణరక్షణకై ప్రధానికి బీహార్ శాసనసభ్యుని లేఖ

పాట్నా, జూన్ 7: బీహార్ ముఖ్యమంత్రి శ్రీ పాండేకు వ్యతిరేకంగా సాగుతున్న సంతకాల ఉద్యమంలో బెదిరింపులకు భయపడిపోయిన శాసనసభ్యుడు శ్రీ విశ్వనాద్ రుషిదేవు తనకు రక్షణ కావాలని ప్రధానమంత్రికి లేఖ వ్రాశారు. అసమ్మతి వర్గీయులనుండి తన ప్రాణానికి ముప్పు ఏర్పడిందని ఆయన అన్నారు.

హరిజన కాంగ్రెసు శాసనసభ్యుడు శ్రీ రామనారాయణరాము సమక్షంలో కొందరు అసమ్మతి వర్గీయులు కలిసి సంతకాల జాబితా నుండి పేరు ఉపసంహరిస్తే అంతు తేలుస్తాం అని తనను బెదిరించారని శ్రీ విశ్వనాద్ రుషిదేవు వ్రాశారు. గత ఏప్రిల్ ఎన్నికలలో శ్రీ భోలాపాశ్వాన్‌శాస్త్రి రాజీనామా ఫలితంగా ఏర్పడిన ఖాళీ స్థానానికి శ్రీ రుషిదేవ్ ఎన్నికైనారు.

పాకిస్తాన్‌లో ప్రతిపక్ష సభ్యులపై పీపుల్స్‌పార్టీ కార్యకర్తల దాడి

కరాచి, జూన్ 7: పాక్ జాతీయ అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యుడైన చౌదరి జహూర్ ఇలాహి, మరి నలుగురు ప్రతిపక్ష సభ్యులతో కలసి నిన్న వజీరాబాద్ పర్యటనకు వచ్చిన సందర్భంలో పీపుల్సు పార్టీ కార్యకర్తలు, రైల్వే స్టేషన్‌లోనే వారిపై దాడిజరిపి తీవ్రంగా గాయపరచినట్లు ప్రతిపక్షాల నాయకులు నిన్న ప్రకటించారు.

పీపుల్సు పార్టీ కార్యకర్తలు జహూర్ ఇలాహి ప్రభృతులపై బాంబులు విసిరినట్లు వీరు తెలియజేశారు.

కలకత్తా, జూన్ 7: జూన్‌నెల కోటా బియ్యం కేంద్రంనుండి తమ రాష్ట్రానికి అందలేదని బెంగాల్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలియజేశారు. కొన్ని జిల్లాలలో బియ్యం సరఫరా జరగడం లేదని మొత్తం రేషనింగ్ వ్యవస్థ దెబ్బతినవచ్చునని ఆయన అన్నారు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ పటిష్ఠతకు చర్యలు

నేరుగా కేంద్రం అజమాయిషీకి నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 7: ఇండియన్ ఎయిర్ లైన్సును కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ అజమాయిషీలోకి తీసుకుంటారు. ఇక మీదట ఇండియన్ ఎయిర్‌లైన్స్ నిర్వహణ కార్యక్రమాలు అన్నీ నేరుగా పౌరవిమానయాన మంత్రిత్వశాఖ బాధ్యతక్రింద ఉంటాయి.

ఎయిర్‌లైన్సును, దేశంలోని ప్రధాన విమానాశ్రయాలను మరింత పటిష్ఠంచేసి ప్రయాణికులకు భద్రత ఉండేటట్లు చూడాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నది. ఇటీవలఢిల్లీవద్ద బోయింగ్ విమానం దారుణమైన ప్రమాదానికిలోను కావడం కూడా ఈ చర్యకు కారణం.

విమానాశ్రయాలపై తెహగిల్ బృందము, ఇటీవల విమాన ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్న కమిషన్, నివేదికలు అందజేసిన పిదపమాత్రమే మంత్రిత్వశాఖ కొన్ని దీర్ఘ కాలికచర్యలను తీసుకుంటుంది.

పౌర విమానయానశాఖలో కొన్ని విభాగాలను పునర్వ్యవస్థీకరించే కార్యక్రమం ఇప్పటికే ప్రారంభించబడింది. అయితే, ఇటీవలి ప్రమాదంపై వివిధ నివేదికలు అందేవరకూ ప్రస్తుతం పదవులలో ఉన్న వ్యక్తులను మార్చడం జరుగకపోవచ్చు. ఎందుచేతనంటే ఈ ప్రమాదం విషయంలో ఏ ఒక్క వ్యక్తిమీద నేరారోపణ చేయుడానికి అవకాశంలేదు. ఈదశలో ఏ అధికారిని పదవినుంచి తొలగించినా, అయినే ఇందుకు బాధ్యులన్న అభిప్రాయం కలగడం సహజం.

వాతావరణం సరిగాలేని కారణంగా విమానం దిగేప్పుడు పని చేయవలసిన సాధనాలు సవ్యంగా పనిచేయలేదని ఇటీవల ప్రమాదంపై జరిగిన ప్రాథమిక పరిశీలనవల్ల తెలుస్తున్నది.

పైలెట్ శిక్షణ కార్యక్రమాన్ని కూడా మంత్రిత్వశాఖ పునర్వ్యవస్థీకరించవలసి ఉన్నది.



శ్రీప్రమాదీచ నామ సం॥ర
జ్యేష్ఠ శు॥ అష్టమి
1973 జూన్ 8 శుక్రవారం
అష్టమి సా. 6-30
పుబ్బ ప. 12-40
వర్జ్యం: రా. 7-57 మొ 9-34 వరకు

ధనశక్తిని ఈశ్వరాయత్త మొనర్చే ప్రయత్నం

అభిమానవ సృష్టియందు ధనశక్తిని తిరిగి ఈశ్వరాయత్తము గావించి, జగన్మాత ఆన స్పజనాత్మక దివ్య సంకల్పమున నిర్ణయించిన రీతిగా అద్దానిని సత్య సుందర సేవ శక్యా విష్కార సన్నాహములకు సృష్ట్యైక్యా వినియోగింపజేయవలసి యున్నది. ఇందుకు తొలుదొల్తగా జరుగవలసిన పని జగజ్జనని కొరకు ధనశక్తిని తిరుగ జయించే ప్రయత్నం.

— శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ

1973 జూన్ 8, శుక్రవారం

పరిష్కార ప్రతిపాదనల పరిశీలన-1

ఆంధ్రప్రాంతానికి చెందిన సమైక్యతావాదులు కొందరైనా ప్రజల అభిమతాన్ని గ్రహించి, మాజీ ముఖ్యమంత్రి గీసిన గీటు దాటి స్వతంత్రంగా వ్యవహరింప వలసిన సమయం వచ్చినదని తెలుసుకుని శ్రీ రాజమల్లు ప్రభృతుల ప్రతిపాదనలపట్ల హర్షం ప్రకటింప సాహసించినందులకు వారిని అభినందింపవలసివున్నది. సమైక్యాంధ్ర ప్రదేశ్ పరిధిలో అన్ని ప్రాంతాల ప్రజలకు సంతృప్తికరమైన పరిష్కారం ఇంతవరకు లభింపకపోవడానికి ఆంధ్రప్రాంతపు సమైక్యతావాదుల ప్రవర్తన కారణమని అనేకపర్యాయములు స్పష్టంచేయడం జరిగింది. ముల్కీ నిబంధనలు రద్దుకావాలనీ, తెలంగాణా కొరకు ఏర్పాటైన ప్రాంతీయ సంఘం రద్దుకావాలనీ, తెలంగాణాకు సంబంధించిన ఆదాయ వ్యయ లెక్కలను విడిగా చూపించేసే పద్ధతికి స్వస్తిచెప్పాలనీ, సమైక్యాంధ్రప్రదేశ్ పరిధిలో సమస్యల పరిష్కారాన్ని కోరుతూవున్న ఆంధ్రప్రాంత ప్రజలు చేసిన సూచనలపై సమైక్యతావాదులుగ వున్న శాసనసభ కాంగ్రెసు పక్షంలోని ఆంధ్ర సభ్యులు ఇంతవరకు వారి అభిప్రాయాలను విస్పష్టంగా ప్రకటింపలేకపోయినారు. క్రిందటి సంవత్సరం నవంబరు మాసంలో న్యూఢిల్లీలో ఆంధ్ర, తెలంగాణా మంత్రుల చర్చలలో ఆంధ్ర మంత్రులు చేసిన రాజీ ప్రతిపాదనలను బహిరంగంగా సమర్థించే సాహసం ఈ సమైక్యతావాదులకు లేకపోయింది. అప్పట్లో ఆంధ్రప్రాంత మంత్రులు హిరణ్యాక్షవరాలు ఏమీ కోరలేదు. రాజధానీ నగరంలో తెలంగాణా ప్రాంతంవారికి వున్న హక్కులు అన్నీ ఆంధ్ర ప్రాంతంవారికి వుండాలనీ, ముల్కీ నిబంధనలు 1974వ సంవత్సరం మార్చి ఆఖరు తరువాత వుండరాదనీ, ఈ నిబంధనలు తహశిల్దారు ఉద్యోగం వరకు మాత్రమే వర్తించాలనీ ఆంధ్ర మంత్రులు రాజీ పథకంగా సూచించారు. ఆ ప్రతిపాదనలకు తుదివరకు ఆంధ్ర మంత్రులు, ఆంధ్ర ప్రాంతానికి చెందిన శాసనసభ సభ్యులు కట్టుబడి వుంటే ఆంధ్రలో ఆందోళన ప్రారంభమై వుండేదిగాదు. ఆ ప్రతిపాదనలకు వారు గట్టిగా నిలబడనందుననే పరిస్థితులు ఆంధ్ర ప్రాంతంవారికి పూర్తిగా వ్యతిరేకం కావడం, విభజనతప్ప మరొక పరిష్కారమార్గం లేదనే అభిప్రాయం ప్రబలడం జరిగింది.

ఆనాటి ప్రతిపాదనలను తీసుకుని మాజీ ముఖ్యమంత్రి నవంబరు 27న ప్రధానమంత్రి ప్రకటించిన పంచసూత్ర పథకంతో మేళవించి రూపొందించిన ప్రతిపాదనలను అంగీకరించడానికి ఆంధ్రప్రాంతానికి చెందిన సమైక్యతావాదులు కొందరు సిద్ధపడ్డం ఆశ్చర్యంగా వుంది. సమైక్యాంధ్రప్రదేశ్‌లో విశ్వాసం కలిగి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి కలిసివుండటం అవసరమని గుర్తించిన తెలంగాణా నాయకులు కొందరు రాష్ట్ర సమైక్యతను పటిష్ఠం చేయగల వ్యవస్థ అన్నింటినీ తొలగించివేయక తప్పదన్న నిర్ణయానికి వచ్చి అదను సూచనగా రూపొందించిన ప్రతిపాదనలు సాధ్యమైనంతవరకు ఆంధ్రప్రాంతానికి చెందిన సమైక్యతావాదులు కొందరు ఆంధ్రప్రాంత ప్రజలు అంగీకరింపజాలని, ఇదివరకే తిరస్కరించిన మాజీ ముఖ్యమంత్రి ప్రతిపాదనలను ఎట్లా సమర్థిస్తున్నారో తెలియదు. మాజీ ముఖ్యమంత్రి వారికి వారుగా ఇప్పటి వరకు వారి ప్రతిపాదనలని ఏపీ ప్రకటింపకపోయినా వారు రూపొందించిన రాజీపథకమేనని కొన్ని ప్రతిపాదనలు కొంతకాలంగా ప్రచారమౌతున్నవి. ఈ ప్రతిపాదనలను ప్రత్యేక రాష్ట్రవాదులు విచారించేందుకు కూడా అంగీకరింపరు సరికదా సమైక్యాంధ్రప్రదేశ్ పరిధిలోనే సమస్యలకు పరిష్కారం కుదరాలని కోరుచున్న వారు పరిశీలించడానికి కూడా సమ్మతింపరు.

క్రిందటి సంవత్సరం నవంబరులో ఆంధ్రప్రాంత మంత్రులు రాజధానీ నగరాన్ని స్వేచ్ఛామండలంగా ప్రకటించాలని కోరినారు గనుక, అప్పట్లో తిరస్కరించిన ఆ కోరికను ఇప్పుడు మాజీ ముఖ్యమంత్రి అంగీకరిస్తారట. అయితే ఆ అంగీకరించడం కూడా బేషరతుగా మాత్రం కాదు. రాజధానీనగరంలో ఆంధ్రప్రాంతంవారికి కల్గించే విద్యాసౌకర్యాలకు అయ్యే ఖర్చు ఆంధ్రప్రాంతం భరించాలనీ, రాజధాని ఆదాయం 35 కోట్ల రూపాయిలలో ఖర్చులు 31 కోట్ల రూపాయిలు పోను మిగతా నాలుగుకోట్ల రూపాయిలు, కేంద్రం మరొక 16 కోట్ల రూపాయిలు కలిపి మొత్తం 20 కోట్ల రూపాయిలను తెలంగాణా ప్రాంతం అభివృద్ధికి పది సంవత్సరాల పాటు వినియోగించాలని మాజీ ముఖ్యమంత్రి ప్రతిపాదనలలో ప్రధానాంశం. అంటే రాజధానీ నగరంలో ఆంధ్రప్రాంతం వారికి విద్యాసౌకర్యాలు కల్పించినందుకు, ఆ సౌకర్యాల ఖర్చు ఆంధ్రప్రాంతంగాని, కేంద్ర ప్రభుత్వంగాని భరించుతూ, తెలంగాణా ప్రాంతం అభివృద్ధికి 200 కోట్ల రూపాయిలు కేటాయించాలట. రాజధానీ నగరం ఆదాయంతో గాని, రాజధానీ నగరంలో ఆంధ్ర ప్రాంతంవారి విద్యాసౌకర్యాల వ్యవహారంతోగాని ముడిపెట్టక కేవలం తెలంగాణా అభివృద్ధికి పది సంవత్సరాలమీద 200 కోట్ల రూపాయిలను కేటాయించాలని మాజీ ముఖ్యమంత్రి వారి అనుయాయులు కోరివుంటే ఎవరికీ అభ్యంతరం వుండదు. ఆ విధంగానే ఆంధ్రప్రాంతంలో వెనుకపడిన రాయలసీమ, తదితర మెట్టప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను కోరడానికి అవకాశం వుంది. మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణా అభిమానం మంచిదికాదు, తెలంగాణా తత్వంనుంచి ఇప్పటికీ విముక్తి పొందలేదని ఈ ప్రతిపాదనవల్ల స్పష్టమౌతున్నది. ప్రాంతీయాభిమానం నేరమేమీ కాదుగాని ప్రాంతీయతత్వం మాత్రం అత్యంత హానికరం.

ముల్కీ నిబంధనల విషయంలో మాజీ ముఖ్యమంత్రి ప్రధాని పంచసూత్ర పథకం ప్రకారం జిల్లాలలో 1980 వరకు వుండాలని అభిప్రాయపడుతున్నట్లు కన్పిస్తున్నది. రాజధానీనగరం విషయంలో ఒకప్పుడు ఆంధ్రప్రాంత మంత్రులు వెల్లడించిన కోరికను ఇప్పుడు మన్నించదలచిన మాజీ ముఖ్యమంత్రి ఈ ముల్కీ నిబంధనలను 1974వ సంవత్సరం మార్చి ఆఖరు తర్వాత వుండరాదన్న ఆంధ్ర మంత్రుల ప్రతిపాదనను ఇప్పటికీ అంగీకరింపలేకుండా వున్నారు. గడువు విషయంలోనేగాక తహశిల్దారు ఉద్యోగం వరకు మాత్రమే ఈ నిబంధనలు వర్తించాలన్న ప్రతిపాదనను కూడా మాజీ ముఖ్యమంత్రి అంగీకరించడంలేదు జూనియర్ ఇంజనీర్ల, సివిలు అసిస్టెంటు సర్జన ఉద్యోగాలకు వర్తించాలనే మాజీ ముఖ్యమంత్రి అభిప్రాయం. శ్రీ రాజమల్లు ప్రభృతుల ప్రతిపాదనలు ముల్కీ నిబంధనలకు ఇప్పటికిప్పుడే స్వస్తిచెప్తూ ఉద్యోగుల ఎన్నిక తహశిల్దారు స్థాయివరకు జిల్లాలు ప్రాతిపదికగా జరగాలని సూచిస్తున్నప్పుడు ఆంధ్రప్రాంత సమైక్యతావాదులు ఆంధ్రప్రాంతం వారు తిరస్కరించివేసిన మాజీ ముఖ్యమంత్రి ప్రతిపాదనను ఎలా అంగీకరింపగలరు?

ఆ విధంగానే తెలంగాణా ప్రాంతీయ సంఘాన్ని పూర్తిగా రద్దుచేసి రాష్ట్రం అంతటికీ వెనుకపడిన ప్రాంతాల అభివృద్ధిబోర్డును ఏర్పాటుచేయాలన్న ప్రతిపాదన అను కూలని నిద్ర, ఉద్యోగ విష...

షరతులులేని సమైక్యరాష్ట్రం అందరికీ ప్రయోజనకరం

అమలాపురం సమైక్యవాదుల సమావేశంలో మాజీమంత్రి శ్రీ ఆర్. రామలింగరాజు ప్రసంగం

అమలాపురం, జూన్ 7: అమలాపురం తాలూకా రాష్ట్ర సమైక్యతావాదు సంఘం ఆధ్వర్యాన ఇటుక్కడ ప్రప్రథమంగా జరిగిన సమైక్య వాదుల సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ మాజీ మంత్రి శ్రీ ఆర్. రామలింగరాజు— రాష్ట్ర విభజనవలన అనేక నూతన మైన జటిల సమస్యలు ఉత్పన్నం కాగలవని, అది ఆంధ్రుల శ్రేయస్సుకు భంగకరమనీ అన్నారు.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రంలో ఉపాధి కల్పన స్కోపతు చాలా స్వల్పంకాగలదనీ, గోదావరి జలాల పంపిణీవంటి నదీ వివాదాలు ఉత్పన్న కాగలవనీ, నూతన రాజధాని నిర్మాణంలో ధరించవలసిన ఉత్పత్తి సాధనం కాని భారీ వ్యయం వలన రాష్ట్ర ఆర్థిక స్థితి తీవ్రంగా దెబ్బతినగలదనీ కూడా శ్రీ రాజు అన్నారు. పేద వర్గాలవు, వెనుకబడిన వర్గాలకు ఏలాంటి ప్రయోజనం కలుగదని కూడా ప్రత్యేక రాష్ట్రంలో వారి సమస్యలు యథాతథంగా వుండగలవని అన్నారు. కావున ఏలాంటి షరతులులేని సమైక్య రాష్ట్రం అందరికీ ప్రయోజనకరమని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని మూడు ప్రాంతాలైన ఆంధ్ర— రాయలసీమ, తెలంగాణాలలో విభిన్నమైన వనరులున్నందున సమైక్యరాష్ట్రంలో శీఘ్రంగా ఆర్థికాభివృద్ధి పొందడానికి అధిక అవకాశమంటుందని శ్రీ రాజు అన్నారు. సమైక్య రాష్ట్రంలో తనకు విశ్వాసమున్నదనీ, అది పర్యవసానమైనట్లు చేయడంలో విశ్రమించకుండా కృషి చేయగలమనీ ఆయన అన్నారు. బాగా యోచించుకొని సమైక్యరాష్ట్రాన్ని బలపరచవలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

స్థానిక న్యాయవాది శ్రీ అల్లాడ భాస్కర్రావు అధ్యక్షత వహిస్తూ, షరతులులేని సమైక్య రాష్ట్రానికి వాతావరణం ఇప్పుడు సుముఖంగా వున్నదనీ కాగా ప్రజలు ఈ విషయమై యోచించాలనీ అన్నారు.

తూర్పు గోదావరి జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ ఎం. సూర్యనారాయణ, హరిజన శాసన సభ్యుడు శ్రీ ఎం. వి. ఎస్. ప్రసాదరావు, శ్రీ సి. హెచ్. చంగల్రావు, డాక్టర్ కె. సూర్యనారాయణ, శ్రీ డి. వాగేశ్వరరావు, తాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ ఆర్. కొండలరావు, ప్రాథమికోపాధ్యాయుల ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు శ్రీ సి. హెచ్. వాగేశ్వరరావు ప్రభృతులు కూడా ప్రసంగించారు.

కమిటీ కన్వీనర్ శ్రీ కె. నాగభూషణం స్వాగతం చెప్పారు.

శ్రీ మహ్మద్ షరీఫ్ సమైక్య రాష్ట్రంపై పద్యాలు చదివారు.

శ్రీ ఎ. భాస్కరరావు వందన సమర్పణ చేశారు.

ఈ సమావేశం సి. ఆర్. పి., పోలీసు బందోబస్తుతో జరిగింది.

సన్యాల్ వ్యవహారం: విస్తృతమైన బెంచ్ పరిశీలనకు ఉత్తర్వు

న్యూఢిల్లీ, జూన్ 5: వకృశైట్ వాదుకుడు శ్రీ కనూ సన్యాల్ నిర్బంధం, ఆయనను పశ్చిమ బెంగాల్‌నుండి ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ చేయడం — ఈ వ్యవహారం యావత్తూ ప్రధాన న్యాయమూర్తి ముందు ఉంచి, విస్తృతమైన బెంచ్‌విచారణ జరపాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎ. కె. ముఖర్జీ నేడు ఆదేశించారు.

తనను ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ చేస్తూ డార్జిలింగ్ జిల్లా మేజిస్ట్రేట్ ఇచ్చినఉత్తరువు శ్రీ కనూ సన్యాల్ సవాల్ చేశారు.

దీనికి ముందు శ్రీ సన్యాల్ న్యాయవాది శ్రీ ఆర్. కె. గార్గ్, ఈ వ్యవహారం చాలా ముఖ్యమైనదని, మరింత విస్తృతమైన బెంచ్ విచారణజరపాలనివాదించారు. ఆంతరంగికభద్రతా చట్టంలోని 17వ సెక్షన్ సొట్టివేశారు కనుక 1700 మంది డిటెన్యూలను విడుదల చేయవలసి వున్నదని, అయితే ఇంతవరకూ ఎవరినీవిడుదల చేయడం జరగలేదని ఆయన అన్నారు.

శ్రీ సన్యాల్‌ను అక్రమంగా నిర్బంధించారని, పశ్చిమ బెంగాల్‌లో నిర్బంధంలో ఉంచాలని, పశ్చిమ బెంగాల్ నుంచి ఆయన్ను ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ చేయడంకూడాచట్టవిరుద్ధమని శ్రీ సన్యాల్ న్యాయవాది వాదించారు.

ప్రజాసామ్య పరిరక్షణకు కృషి

ఇబ్రహీంపట్నం, జూన్ 6: యు. పి.లో ఇటీవల జరిగిన సంఘటనలు, ముగ్గురు సీనియర్ న్యాయమూర్తులను త్రోసిరాజని ఒకరిని ప్రధాన న్యాయమూర్తిగా నియమించడం, ఆంధ్ర ప్రజల ప్రత్యేక రాష్ట్ర వాంఛను అణచడానికి సి. ఆర్. పి. సైనిక దళాలను వినియోగించడం మొదలైన సంఘటనలద్వారా దేశంలో ప్రజాస్వామ్యం కొన ఊపిరిలో ఉన్నదని అందుచేత అందరు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించవలసిన అవసరం గలదని ఇబ్రహీంపట్నం అభ్యుదయసంఘం గౌరవాధ్యక్షులు శ్రీ తుమ్మూరుశివరామకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు.

సకల సామాజికరంగాలలో పెరుగుతున్న ప్రజాస్వామ్య వ్యతిరేక ఫాసిస్టు చర్యలను ఎదుర్కోవలసి ఉంటుందని ఆయన అన్నారు.

శ్రీ కర్పూరీ ఠాకూర్ ఆరోగ్య పరిస్థితి

పాట్నా, జూన్ 6: అధిక ధరలను అరికట్టాలని, నిరుద్యోగులకు ఉపాధికల్పించాలని కోరుతూ ఎం. ఎల్. ఎ. శ్రీ నారాయణ్ పై లాఠీచార్జి జరిగిన దాడి గురించి దర్యాప్తు జరపడానికి శాసనసభ్యులతో కమిటీని నియమించాలని కోరుతూ గత 12 రోజులుగాయిక్కడ నిరాహారదీక్ష చేస్తున్న ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ కర్పూరీఠాకూర్ పరిస్థితి బాగా క్షీణించింది.

ఆయనను పరీక్షించిన ప్రభుత్వవైద్యుడు శ్రీ ఒ. పి. ఠాకూర్ "శ్రీ ఠాకూర్ 12 కె. జీ.ల బరువుతగ్గారని, విరేచనాలు, మూత్రకోశ సంబంధమైన రుగ్మత పెరిగాయని, నేడిక్కడ ప్రకటించారు.

హిందూస్థాన్ లీవర్ ఎగుమతుల అభివృద్ధి

బొంబాయి, జూన్ 5: హిందూస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి అమ్మకాలు 1971 లో రు. 134 కోట్లు కాగా 1972 లో రు. 140 కోట్లు అయినాయి. పన్నుచెల్లించిన లాభాలు 1971 లో రు. 2.75 కోట్లు అయియుండగా 1972 లో 3.25 అయినాయి. ఈకంపెనీ సరుకుల ధరలను, ప్రత్యేకించి సబ్బుల ధరలను, అదుపులో వుంచింది.

ఎగుమతులు బాగా పెరిగాయి అనగా, 1971 లో రు. 5.52 కోట్లు ఉండినవి. 1972 లో రు. 8.82 కోట్లు అయినాయి.

కంపెనీ డైరెక్టర్లు షేరు 1 కి పెన్ని విన హోయింపుకు బోనస్, 90 పైసలు ఫైనల్ డివిడెండు సిఫారసు చేయ నిర్ణయించారు. దీనితో 1972 కు షేరు 1 కి మొత్తం డివిడెండు రు. 1.60 అవుతుంది.

ఇడిక్కి ప్రాజెక్టుపై కేంద్రం సూచన

తిరువేంద్రం, జూన్ 7: ఇడిక్కి ప్రాజెక్టును కేంద్రానికి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం చేసిన సూచనను కేరళ ప్రభుత్వం తిరస్కరించింది.

ఈ సూచనను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించజాలదని కేరళ విద్యుచ్ఛక్తి వ్యవహారాల మంత్రి శ్రీ ఎం.ఎన్. గోవిందన్‌నాయర్ నేడు పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ తెలియజేశారు.

శ్రీ సి. పి. శ్రీవాస్తవ

నౌకా వ్యవహారాల సలహా మండలి అధ్యక్షుడుగాఎన్నిక

లండన్, జూన్ 7: భారత షిప్పింగ్ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ సి. పి. శ్రీవాస్తవ నిన్న అంతర్జాతీయ నౌకా వ్యవహారాలసలహా మండలి అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

నౌకల నిర్మాణం, ప్రయాణం, భద్రత, నావికులకు శిక్షణ, మొదలైన అంశాలలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను ఈ మండలి నిర్ణయిస్తుంది.

వర్ధమాన దేశాలకు చెందిన ప్రతినిధి ఒకరు ఈ మండలికి అధ్యక్షుడుగా ఎన్నిక కావటం ఇదే మొదటి పర్యాయం.

దేవరకొండలో డిగ్రీ కళాశాలకై విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 7: నల్గొండ జిల్లా దేవరకొండకు చెందిన ప్రముఖ పౌరుల ప్రతినిధి వర్గం ఒకటి నేడు గవర్నర్ సలహాదార్లు శ్రీ ఖలీద్, శ్రీ వి. కె. రావులను కలుసుకుని, దేవరకొండలో ఒక డిగ్రీ కళాశాల ప్రారంభించవలసినదిగా కోరుతూ మెమోరాండం సమర్పించారు.

దేవరకొండ తాలూకాకు 4 వేల క్వింటాలుల జొన్నలు పంపే ఏర్పాటు చేయుమని, తక్కావి బుణాల రేటును హెచ్చించుమని ప్రతినిధి వర్గం కోరింది.

ఈ ప్రతినిధివర్గంలో దేవరకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఎం. కొండలరావు, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎం. రంగారెడ్డి, భూమి తనఖా బ్యాంకు డైరెక్టర్ శ్రీ పి. ఇంద్రసేనారెడ్డి ఉన్నారు.

ఆగస్టులోగా తమిళనాడులో తిరిగి మద్యనిషేధం: పాతకాంగ్రెసు హెచ్చరిక

మద్రాసు, జూన్ 5: తమిళనాడులో ఉన్న సారా దుకాణాలన్నింటినీ, డి. ఎమ్. కె. ప్రభుత్వం వచ్చే ఆగస్టులో మూసివేయకపోతే ప్రత్యక్ష చర్యకు దిగడం తథ్యమని తమిళనాడు పాత కాంగ్రెస్ కార్యవర్గం నేడు హెచ్చరించింది.

రెండురోజుల పాటు సమాలోచనలు జరిపిన అనంతరం నేడు ఒక తీర్మానం ఆమోదిస్తూ, డి. ఎమ్. కె. ప్రభుత్వం మద్య నిషేధాన్ని తొలగించడంవల్ల, రాష్ట్రంలో పేద ప్రజల స్థితిగతులు క్రమంగాక్షీణిస్తున్నవని కార్యవర్గం పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 30 లోగా మద్య నిషేధాన్ని తిరిగి ప్రవేశపెట్టకపోతే, పాత కాంగ్రెస్ ప్రత్యక్ష చర్య ప్రారంభించగలదని కూడా ఈ తీర్మానంలో స్పష్టం చేశారు.

కళాశాల అధ్యాపకుల వేతనాలచెల్లింపునకు విజ్ఞప్తి

గుడివాడ, జూన్ 7: అయిదు నెలల ఉద్యమం తర్వాత కళాశాలలు తిరిగి తెరువబడి, విద్యా కార్యక్రమాలు మెల్లిగా సాగుతున్నాయని విద్యార్థులు, ఉపాధ్యాయులు కలసి ఎండలు కూడా లెక్కచేయకుండా విద్యా సంవత్సరం రద్దుకాకూడదన్న ఉద్దేశ్యంతో కృషి చేశారని, ఈ తరుణంలో అనుబంధ కళాశాలల ఉపాధ్యాయులు జూన్ 11 వ తేదీ నుండి సమ్మె చేస్తారన్న విషయం చాలా విచారించతగిందని శాసన సభ్యుడు శ్రీ కటారి సత్యనారాయణరావు ఒక ప్రకటనలో అన్నారు.

ఉపాధ్యాయులు తమ వేతనాలను సక్రమంగా చెల్లించమని కోరుతున్నారని, యిందులో అన్యాయం ఏమీ లేదని ఆయన అన్నారు. అయిదు నెలల తరబడిగా జీతాలు లేకుండా వారు జీవించడం కష్టమని, అందుచేత ప్రభుత్వం వారి న్యాయమైన కోర్కెలను తీర్చి, వారు సమ్మె చేయకుండా చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కళాశాలలు ప్రభుత్వం తీసుకోలేకపోయినా, మానవతా దృక్పథంతో సమస్యకాకుండా, ఉపాధ్యాయుల వేతనాలు చెల్లించి, విద్యార్థుల భవిష్యత్తు చెడకుండా చూడటం ప్రభుత్వ కర్తవ్యమని శ్రీ సత్యనారాయణరావు అన్నారు. (న్యూస్)

ఆస్ట్రేలియాలో కూడా ధరల పెరుగుదల సమస్య కలదట

విట్లామ్ సతీమణి వివరణ

న్యూఢిల్లీ, జూన్ 6: ఆస్ట్రేలియా ఎదుర్కొంటున్న సమస్యలు దాదాపు ఇండియాను పోలినవని ప్రధాని విట్లామ్ సతీమణి నేడిక్కడ తెలియజేశారు.

ఇండియాలో వలెనే ఆస్ట్రేలియాలో నిత్యజీవితావసర సరకులధరలు పెరుగుతున్నవని, తమదేశంలో గృహవసతికొరత, అదాయాలలో వ్యత్యాసాలు, నిరుద్యోగ సమస్య కలవని, అన్నారు.

ఢిల్లీ టెలివిజన్ ఇంటర్వ్యూలో ప్రసంగిస్తూ, ధరలపెరుగుదలను ప్రజలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారని విట్లామ్ సతీమణి పేర్కొన్నారు.

అధికధరలకు సరకులను కొనడానికి స్త్రీలు వ్యతిరేకిస్తున్నారని, తమ ఇళ్లలో సౌకర్యాలకు ఇబ్బంది లేకుండానే స్త్రీలు క్రమశిక్షణతో వ్యవహరిస్తూ ధరలపెరుగుదలను నిరోధించగలుగుతున్నారని వివరించారు.

ఇటీవల జరిగిన జనరల్ ఎన్నికలలో ఆర్థిక పరిస్థితిపైనే ప్రధానంగా పోటీజరిగి తన భర్త ఎన్నికయ్యారని ఆమె పేర్కొన్నారు.

తమదేశంలో జనాభా తక్కువగా ఉన్నప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా విపరీతంగా జనాభా పెరుగుదలను గుర్తించిన ఆస్ట్రేలియా యువకులు జనాభా పెరుగుదలను నిరోధించాలన్న వాదనతో ఏకీభవిస్తున్నారని వివరించారు.

సమీపంలోని ఆసియా దేశాల పరిస్థితిని స్వయంగా తెలుసుకొనే నిమిత్తం ఆస్ట్రేలియా సెకండరీ పాఠశాలల బాల బాలికలు ఆసియా దేశాలను దర్శిస్తున్నారని, వీరిలో చాలామంది భారతదేశాన్ని దర్శించి ఉంటారని విట్లామ్ సతీమణి అన్నారు.

యూరోపియన్ భాషలకంటె ఆసియా భాషల అధ్యయనానికి ప్రాధాన్యం యివ్వాలన్న సూచనను ప్రస్తావించి ఈ విషయంలో కొంతసర్దుబాటు అవసరమని, భారతీయ భాషలలో హిందీని తమ దేశంలో బోధించడం జరుగుతున్నదని అన్నారు.

త్వరలో చర్చలకై సాయకుని రాక

1 వ పేజీ తరువాయి

మని ఆంధ్రప్రాంతంలోని సమైక్యతావాదులలో అధిక సంఖ్యాకులు భావిస్తున్నారు.

శ్రీ పి. వి. కృషిపై తులసీదాసు వివరణ

రాష్ట్ర సమస్య పరిష్కారానికి మాజీముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఒక పథకాన్ని రూపొందించినట్లు పత్రికలలో వచ్చిన వార్తను కాంగ్రెస్ శాసనసభ్యపక్షం కార్యదర్శి శ్రీ మజ్జి తులసీదాసు నేడొక ప్రకటనలో ఖండించారు.

శ్రీ పి. వి. నరసింహారావు వివిధ వర్గాల భావాలను, ధోరణులను, వివిధ ప్రతిపాదనలను శ్రద్ధగా గమనిస్తూ, రాష్ట్రంలోని ఉభయ ప్రాంతాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంత వరకు శాసన సభ్యులందరిలో ఏకాభిప్రాయం సాధించటానికే కృషిచేస్తున్నారని శ్రీ తులసీదాసు వివరించారు.

అయితే కొందరు సమైక్యతావాదులు పత్రికలలో చేస్తున్న ప్రకటనలు, ప్రతిపాదనల వలన ప్రాంతీయ తత్వాలు తిరిగి ప్రజ్వరిల్లే ప్రమాదం ఉన్నదని ఆయన విమర్శిస్తూ, పత్రికలలో పథకాలను ప్రకటించే బదులు పేరు, అందరికీ ఆమోదకరమైన పథకంకోరకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో నెలకొని యున్న అనిశ్చిత పరిస్థితిని తొలగించి రాష్ట్ర సమైక్యతను పరిరక్షించేటందుకు అను నయంవ విధంగా ఉభయ ప్రాంతాల సమైక్యవాదుల మధ్య సామరస్య సాధనకు కృషి జరుగుతోంది.

శాశ్వత ప్రాతిపదికపై ప్రజలలో మరల అశాంతి తెచ్చి గొట్టని విధంగా ఈ సమస్య పరిష్కారం ఉండాలని ఆంధ్రప్రాంత సమైక్యతా వాదుల అభిప్రాయ పడుతున్నారు.

ఆంధ్ర, తెలంగాణాప్రాంతాల ప్రజలకు రాజధానిలో విద్యా సౌకర్యాలు ఉద్యోగావకాశాలు కనీసం సంకల్పించ జాలాలనే అభిప్రాయం తోనే వారు ఉన్నారు.

ప్రత్యేక రక్షణలు అమలులో ఉన్నతెలంగాణా ప్రాంతాలలో నీటికాలపరిమితిని తగ్గించాలని కూడా వీరు కోరుతున్నారు.

ప్రస్తుత సంక్షోభానికి కారణమైన ఈ సమస్యను పరిష్కరించడంలో 'సమావాన కాలాలు' సృష్టించబడవిదే పరిష్కారంప్రస్తు యోజనం అవుతుందని వీరు ధృడంగా భావిస్తున్నారు.

ఆంధ్ర తెలంగాణా ప్రాంత సమైక్యతా వాదులు యీ అంశాలపై తిరిగి చర్చలు జరపడానికి ఢిల్లీకి త్వరలోనే వెళ్లే అవకాశాలున్నాయి.

ఢిల్లీలో సుబ్రహ్మణ్యస్వామి కుంభాభిషేకం

న్యూఢిల్లీ, జూన్ 7: కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకరాచార్య సమక్షంలో నేడిక్కడ శ్రీ స్వామినాథ స్వామికి మహాకుంభాభిషేకం జరిగింది.

దక్షిణ ఢిల్లీలోని రామకృష్ణపురంలో ఒక చిన్న కొండ గుట్టపై వేంచేసి ఉన్న ఈ స్వామివారికి కుంభాభిషేకం అత్యంత వైభవంగా జరిగినసందర్భంలో వేలాది భక్తులు ఈ ఉత్సవాన్ని తిలకించారు. ఉత్సవానికి హాజరైన ప్రముఖులలో కేంద్ర హోంమంత్రి శ్రీ ఉమా శంకర్ దీక్షిత్, రక్షణమంత్రి శ్రీ జగజీవన్‌రామ్, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు, మద్రాసు గవర్నర్ శ్రీ కె. కె. షా, మద్రాసు మాజీ ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం, యు. పి. ముఖ్యమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ మున్నగు వారున్నారు.

'హరహరోహర' అను నినదాలు మిన్నుముట్టినవి. భక్తులు జట్లు జట్లుగా కూర్చుని సుబ్రహ్మణ్యస్వామి భక్తి గీతాలు ఆలపించారు బాజా సంచాకూడా కాల్చారు.

దీనికి ముందు శ్రీ శంకరాచార్య అధ్యక్షంలో పూరేగింపు జరిగింది. తమిళ నాడునుంచి పండితులు, అర్చకులు పవిత్ర నదీజలాలు గల కలశాలను శిరస్సుపై ఉంచుకుని కొండ గుట్టపైగల స్వామి సన్నిధికివెళ్లారు. దక్షిణాది విద్వాంసులు నాదస్వర సంగీతం వినిపించారు.

ఈ స్వామి ఆలయం చోళ శిల్ప రీతిలో నిర్మించబడింది. సుమారు 13 ఏండ్ల క్రితం స్వామి ఒక భక్తుడుకి కలలో కనిపించి ఇక్కడ ఆలయం నిర్మించమని ఆదేశించాడట. ఈ నిర్మాణం సంగతి శంకరాచార్యకు తెలుపగా ఆయన ఆశీస్సులు అందజేశారు. మహాబలిపురం శిల్పాచార్యుడు శ్రీ వి. గణపతి స్థపతి ఈ ఆలయ నిర్మాణం పర్యవేక్షించారు. ఈ ఆలయంలో పల్లవ, చోళ, పాండ్య, హోయసలపురాతన శిల్పరీతులు ద్యోతకమవుతాయి. గర్భగృహాం ముఖ మండపం, మహామండపం — ఇవన్నీ శాస్త్ర సమ్మతంగా నిర్మించారు.

తమిళనాడులోని తామ్రపర్ణి నదీగర్భంలో నుంచి తెచ్చిన శిలపై ప్రధాన దైవమగు సుబ్రహ్మణ్యస్వామిని చెక్కారు. మహాబలిపురంలో ఈ విగ్రహ నిర్మాణం జరిగింది.

గర్భ గృహానికి జోతిర్మట్ శంకరాచార్య శ్రీ స్వామి కృష్ణ బోధాశ్రమ్ 1970 ఏప్రిల్ 26 న శంకుస్థాపన చేశారు. స్వామి విగ్రహం క్రింద స్వర్ణయంత్రాన్ని కంచి స్వామి ప్రతిష్ఠించారు.

హైదరాబాద్ నుండి బొంబాయికి టెలివిజన్ సెట్ల రవాణా

హైదరాబాద్, జూన్ 6: హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో ఉత్పత్తి చేయబడుతున్న టెలివిజన్ సెట్లను దక్షిణ మధ్యరైల్వే వారు బొంబాయికి రవాణా చేయడం ప్రారంభించారు. 'కంటైనర్ ఫ్రైట్ సర్వీసు' ద్వారా టెలివిజన్ సెట్లను రవాణా చేస్తున్నారు.

సికింద్రాబాద్, షాలిమార్ (హౌరా), మద్రాసుల మధ్యకూడా కంటైనర్ సర్వీసును ప్రారంభించడానికి ఇక్కడి దక్షిణ మధ్యరైల్వే వారు తగిన చర్యలను తీసుకుంటున్నారు.

గ్రహబలం

9-6-73 శనివారం

శ్రీ ప్రమాదీచ జ్యేష్ఠశుద్ధ నవమీ సాయంకాలం 6—15 కు, ఉత్తర పగలు 1—0కు, ఈరోజు సాయంకాలం 6—15 తరువాత వర్జ్యమును గమనించి ప్రయాణములు చెయ్యవచ్చును.

మేషం: కుటుంబ ఆర్థిక సమస్యలు బంధుమిత్రుల బాధ్యతలు చికాకు కలిగించినా మీ ప్రయత్నాలు మధ్యాహ్నం నెరవేరుతాయి. వృత్తిలో సాధారణ స్థితి సంభవం.

వృషభం: వృత్తి ఉద్యోగాలలో క్షణం తీరిక వుండదు. అనేక సమస్యలతో మీ ఆలోచనలు తీవ్రరూపం దాలుస్తాయి. కోపతాపాలు నిద్రాభంగం, చిరాకు, అధిక వ్యయం సంభవం. రోహిణి వారికిజాగ్రత్త సూచన.

మిథునం: తిప్పట క్రమంగల వ్యవహారాల కుటుంబంలో ఆరోగ్య సమస్యలు ప్రమాదకర ప్రయాణాలు వృత్తి ఉద్యోగాలలో తొందరలు సంభవం. ఓర్పు మంచిది.

కర్కాటకం: అనుకూలమయిన రోజు. వృత్తి ఉద్యోగాలు లాభసాటిగా వుంటాయి. వ్యవహారాలు విజయవంతంగా వుంటాయి. ప్రయత్నాలు నెరవేరుతాయి. సంఘంలో కీర్తి ప్రతిష్ఠలుంటాయి.

సింహం: ఇంట బయట సమస్యలతో సతమత మవుతారు. వృత్తి ఉద్యోగాలలో పోటీ తీవ్రంగా వుంటుంది. ప్రయత్నాలు వాయిదా వేయండి.

కన్య: ఆలోచన తక్కువ, ఆవేశం ఎక్కువగా ఉండవచ్చు. కనుక ఓర్పుగా నేర్పు చూపి కార్యక్రమాలు సాగించండి. వృత్తి వ్యాపారాలలో బాధ్యత అధికంగా వుంటాయి. హస్తవారికి జాగ్రత్త సూచన.

తుల: వెనుక నుయ్యి ముందు గొయ్యి అన్నట్లు మీపరిస్థితి వుంటుంది. అనేక రకాల ప్రమాదాలు పొంచివుంటాయి. వ్యవహారాల బెడద వుంటుంది. వృత్తిలో స్థానచలన సూచనలున్నాయి. జాగ్రత్త మంచిది.

వృశ్చికం: గృహ సమస్యలు స్థిరాస్తి వ్యవహారాలు వేధిస్తాయి. వృత్తి ఉద్యోగాలలో బరువు బాధ్యతలు పీడిస్తాయి. ఆర్థిక విషయాలలో కొంత ప్రోత్సాహం వుంటుంది.

ధనుస్సు: ఉదయం ముఖ్య వ్యవహారాలు పూర్తి చేయండి. మధ్యాహ్నం వృత్తి ఉద్యోగాలలో బరువుబాధ్యతలు తొందర కార్యక్రమాలు సంభవం. సంఘంలో నిరంకుశులనే ప్రతీతికి గురవుతారు. జాగ్రత్త సూచన.

మకరం: ఆందోళన, నిద్రాభంగం, కుటుంబ బాధ్యతలు, చికాకు, కోపతాపాలు సంభవం. ఓర్పుగా కాలం గడపడం మంచిది. శ్రవణం వారికి మెలకువ మంచిది.

కుంభం: స్థిరాస్థి విషయాలలో సంతృప్తి వుండదు. సుఖ శాంతులు లేని వృత్తి ఉద్యోగాలు నిరుత్సాహిస్తారు. ప్రయాణాలలో ప్రమాదావకాశా లున్నాయి. జాగ్రత్త సూచన.

మీనం: ముఖ్య వ్యవహారాలు వెంటనే పూర్తి చేయండి. వాయిదా వేయవద్దు. అన్ని విధాలా అనుకూలమయ్యే రోజు. వృత్తిలో లాభం సంభవం.

కాకినాడలో ఎరువుల ఫ్యాక్టరీకి స్థల పరిశీలన

అధికారులతో నిపుణుల బృందం చర్చలు

కాకినాడ, జూన్ 7: కాకినాడలో నెల కొల్పనున్న ఎరువుల ఫ్యాక్టరీకి స్థల పరిశీలనకై కొచ్చిన్ లోని ఎరువుల ఇంజనీరింగ్ డిజైన్ల సంస్థకు చెందిన శ్రీమణి, శ్రీ రామ స్వామిలు రాష్ట్ర టవున్ ప్లానింగ్ డైరెక్టరు శ్రీ జి. వెంకటరమణారెడ్డితో కలిసి నిన్న ఇక్కడకు స్థల పరిశీలన జరిపారు. వారివెంట మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు శ్రీ డి. శ్రీనివాసరావు, టవున్ ప్లానింగ్ ఆఫీసరు శ్రీ జి. జనార్దనరావు, పరిశ్రమల డిప్యూటీ డైరెక్టరు శ్రీ కె. నరసింహారావు వున్నారు. రమణయ్యపేట కాలువ, ఎ. ఆర్. ఫ్రూడ్ లైట్ హౌసు మధ్య ప్రాంతంలోని 700 ఎకరాల స్థలంలో ఈ ఎరువుల ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి ఉద్దేశించారు. హోప్ ఐలెండ్ సమీపంలో సముద్రం లోతు చేయడానికి కూడా నిర్ణయించారు. మునిసిపాలిటీ ప్రస్తుతానికి లక్ష్మన్నరి గాలన్ల నీటిని సరఫరా చేయడానికి అంగీకరించింది.

సర్పవరం రైల్వేస్టేషన్‌తో కలుపుతూ రైలు మార్గం నిర్మించడానికి నిర్ణయించారు. రాష్ట్ర పోర్టు ఆఫీసర్ కెప్టెన్ ఎం. సత్యానందం, తదితర అధికారులతోనూకూడా చర్చలు జరిపారు. సంవత్సరానికి దాదాపు 30 లక్షల టన్నులు ఎగుమతి అవసరాల దృష్ట్యా అభివృద్ధి విషయమై చర్చించేందుకు కెప్టెన్ సత్యానందం నిన్న సాయంత్రం హైదరాబాద్ వెళ్లారు.

గూఢచారి కొరిగిన్

విలియమ్సన్, ఆర్చి గుడ్విన్

యూనివర్సిటీ విద్యలో అడ్మిషన్ల క్రమబద్ధం

హెచ్చు ఉపాధి సౌకర్యాలకుగాను 5వ ప్రణాళికలో కేంద్ర విద్యాశాఖ పథకం

న్యూఢిల్లీ, జూన్ 7: విద్యావంతులైన యువకులకు మరింత విస్తృతంగా ఉద్యోగావకాశాలు లభింప జేయడానికిగాను అయిదవ ప్రణాళికా కాలంలో యూనివర్సిటీ విద్యకు అడ్మిషన్లను క్రమబద్ధం చేయాలని సంకల్పించబడింది.

దేశంలో మొట్టమొదటిసారి ఈ చర్య తీసుకుంటున్నారు.

అన్ని దశలలోనూ విద్యా ప్రమాణాలను కచ్చితంగా మెరుగు పరచడానికి కూడా అయిదవ ప్రణాళికా కాలంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు.

కేంద్ర విద్యా వ్యవహారాల సలహాసంఘ స్థాయీ సంఘం పరిశీలనార్థం కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ ఒక పత్రాన్ని తయారు చేసింది. దీని ప్రకారం అయిదవ ప్రణాళికలో విద్యా ప్రమాణాలను మెరుగు పరచడానికిగాను రు. 200 కోట్లు కేటాయిస్తారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తరవాత విద్యాభివృద్ధికి ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమం రూపొందించడం ఇదే మొదటిసారి.

జాతీయ అభివృద్ధి మండలి ఆమోదించిన అయిదవ ప్రణాళిక సూచీ ప్రతంలో, విద్య, సాంస్కృతిక వ్యవహారాలకు రు. 2,200 కోట్లు పెట్టుబడి ప్రతిపాదించబడింది.

కేంద్ర విద్యా వ్యవహారాల సలహాబోర్డు అయిదవ ప్రణాళికకు రు. 3,200 కోట్లు పెట్టుబడి అవసరమని సూచించింది. దాని ప్రకారం చూస్తే ఈ మొత్తం చాలా తక్కువ. అయినా, ఇంతకు ముందు ప్రణాళికలన్నింటిలోనూ విద్య, సాంస్కృతిక వ్యవహారాలకు ఈ సారి పెట్టుబడి చాలా పెద్ద మొత్తమేనని చెప్పవచ్చు.

సరియైన పథకాన్ని రూపొందించుకుని, దాన్ని అమలుపరచడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తే, ఈ పెట్టుబడితో గణనీయమైన ఫలితాలను తప్పక సాధించవచ్చునని విద్యా మంత్రిత్వ శాఖ భావిస్తున్నది.

చెక్కు చెదరని స్థితిలో స్కైలాబ్ వ్యోమ యాత్రికులు

హూస్టన్, జూన్ 7: 13 రోజులలో స్కైలాబ్‌లో భూ ప్రదక్షిణ సాగిస్తున్న అమెరికన్ రోదసీ యాత్రికుల ఆరోగ్యం చెక్కుచెదరలేదని అమెరికన్ వైద్యులు ప్రకటించారు. రోదసీ యాత్రికుల ఆరోగ్యం గురించి వివరాలను సేకరించిన అనంతరం స్కైలాబ్‌లో వీరు తమ పరిశోధనా కార్యక్రమాలను నిరాటంకంగా కొనసాగించే స్థితిలో ఉన్నారని ప్రకటించారు.

స్కైలాబ్ విశాలమైన గదులతో కూడి ఉన్నందున రోదసీ యాత్రికులు వ్యాయామం చేయడానికి అవకాశం ఉన్నది. ముగ్గురు రోదసీ యాత్రికులు మొత్తం 28 రోజులు స్కైలాబ్‌లో గడపవలసి ఉంటుంది. సుదీర్ఘ రోదసీ యానం వల్ల మానవుని శరీరంలో ఏమైనా మార్పులు రాగలవా అన్న అంశం కూడా స్కైలాబ్ పరిశోధనా కార్యక్రమంలో ఒక భాగం.

న్యూఢిల్లీ, జూన్ 7: భారతదేశంలో నాలుగు రోజుల పర్యటన పిదప ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ విట్లామ్ నిన్న స్వదేశానికి బయలుదేరి వెళ్లారు.

శ్రీ గురూజీ అంత్యక్రియలు

30 వేల మంది బాష్పాంజలి

నాగపూర్, జూన్ 6: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సర్‌సంఘచాలక్ శ్రీ గోల్వాల్కర్ భౌతికకాయానికి సుమారు 30 వేల మంది హితుల, మిత్రుల, స్వయంసేవకుల బాష్పాంజలుల మధ్య నిన్న ఇక్కడ అంత్యక్రియలు జరిగాయి.

సంఘవ్యవస్థాపకులు శ్రీ హెడ్గేవార్ సమాధి వద్ద రేషిమ్‌బాగ్ మైదానంలో ఆయన చితికి గోల్వాల్కర్ బంధువు శ్రీ వాసుదేవరావు గోల్వాల్కర్ నిప్పుపెట్టారు.

రాష్ట్రపురుష అర్చనలో ప్రతిక్షణాన్ని అర్పించిన తమ నాయకుని భౌతికకాయం అగ్నిదగ్ధమవుతుండగానందాలది ఆర్. ఎస్. ఎస్ కార్యకర్తలు, అక్కడ గుమి కూడిన 30 వేలమంది ప్రజలు 'ధ్వజ'లోకి వచ్చి శ్రద్ధాంజలి ఘటించారు.

నీరదండ్లా తొలుత కేంద్ర కార్యాలయం నుండి పూరేగింపుగా ఇక్కడకు వచ్చారు.

ఆర్. ఎస్. ఎస్. నూతన సర్ సంఘచాలక్ శ్రీ ఎం. డి. దేవరస్, స్వర్గీయ గురూజీ అంతరంగిక కార్యదర్శి డాక్టర్ ఆబాజీ థత్తే, శ్రీయుతులు అటల్ బిహారీ వాజ్‌పేయ్, భాబూరావు భిడే, ఎల్. కె. అద్వాని, కేశవచంద్ర, సుందర సింగ్ భండారి, నానాజీదేశ్‌ముఖ్ ప్రభృతులతో బాటు వివిధరాష్ట్రాలనుండి స్వయం సేవకులు, కార్యకర్తలు ఈ అంత్యక్రియకు హాజరయారు.

"తను ముందుగానే తన శ్రాద్ధకర్మను నిర్వర్తించుకొన్నందువల్ల ఏవిధ సంబంధమైన ఆచారాలనూ పాటించవలదని" శ్రీ గోల్వాల్కర్ తొలుత ప్రకటించారు.

డి. ఎస్. రాజు మృతికి రాష్ట్రపతి, గవర్నర్ల సంతాపం

హైదరాబాద్, జూన్ 7: డాక్టర్ డి. ఎస్. రాజు మృతి వలన ఆంధ్ర ఒక గొప్ప పుత్రరత్నాన్ని కోల్పోయిందని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి రాష్ట్ర గవర్నరుకు పంపిన ఒక సందేశంలో పేర్కొన్నారు.

డాక్టర్ రాజు గొప్ప దేశభక్తుడని, స్వాతంత్ర్య యోధుడని, మంచి పార్లమెంటరీ వేత్త అని ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ ఖండూభాయ్ దేశాయ్ తన సంతాప సందేశంలో తెలియజేశారు. ప్రజలకోసం, ముఖ్యంగా కార్మిక తరగతి ప్రజలకోసం ఆయన ఎంతో కృషి చేశారని, ఒక ఉత్తమ సాంఘిక సేవకుని రాష్ట్రం కోల్పోయినదని గవర్నర్ పేర్కొన్నారు.

శ్రీ కొండా లక్ష్మణ్ సంతాపం

డాక్టర్ రాజు మృతితో గొప్ప దేశభక్తుని, స్వాతంత్ర్య యోధుని, కోల్పోయామని, జాతి కోసం ఆయన చేసిన త్యాగాలు మహత్తరమైనవని శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఒక సందేశంలో పేర్కొన్నారు.

జై ఆంధ్ర, జై తెలంగాణా మహాసభకు ఏర్పాటు

సమన్వయ సంఘం సమీక్ష

హైదరాబాద్, జూన్ 7: ప్రత్యేక తెలంగాణా సమన్వయ సంఘం, తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ బి. సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన నిన్న ఇక్కడ సమావేశమై, జూలై 1న హైదరాబాద్‌లో జరిగే జై ఆంధ్ర, జై తెలంగాణా మహాసభ జరపడానికి, ఆహ్వాన సంఘంలో సభ్యులను చేర్చుకోవడంపై ఇంతవరకు జరిగిన ప్రగతినిగురించి సమీక్షించింది.

ఉభయ ప్రాంతాలలోనూ కాంగ్రెస్ పేర, వేలుపులగల ప్రత్యేకవాదుల పాత్ర సామరస్య పూర్వకంగా వుండాలి కాని పరస్పరవిరుద్ధంగా ఉండకూడదని సమన్వయసంఘం అభిప్రాయపడింది.

జూన్ 5న కాంగ్రెస్ ప్రత్యేకవాదుల సమావేశమై జరిపిన చర్చలు జాగ్రత్తగా పరిశీలించి చూడగా, పార్టీపాత్ర ప్రజల అభిమతాలకు, ఆకాంక్షలకు అనుగుణంగాలేదని, కొందరు కేంద్ర నాయకుల ప్రోత్సాహ, ప్రోద్బలంతో సమైక్యతావాదులు ప్రస్తుతము వ్యవహరిస్తున్నారని సమన్వయ సంఘం పేర్కొన్నది.

ముఖ్యంగా ఆంధ్ర కాంగ్రెస్ ప్రత్యేకవాదులు, ప్రభుత్వంలోని సమైక్యతావాదులతో చర్చలు, సంప్రదింపులు జరగటానికి ఏ మాత్రం అనుమతించినా దానివల్ల తెలంగాణాలో మళ్ళీ ఆంధ్ర ప్రత్యేక ఉద్యమం తలయెత్తగలదని సమన్వయ సంఘం హెచ్చరించింది.

తెలంగాణా నాయకులు ఇటీవల తెలంగాణా ప్రయోజనాలను పూర్తిగా నాశనం చేయడానికి చేసే ప్రయత్నాలు తెలంగాణా ప్రజల వాస్తవ అభిమతాలకు ఏ మాత్రం ప్రాతినిధ్యం వహించవు గనుక వారు చేసే ప్రతిపాదనలు ప్రత్యేక తెలంగాణా సమన్వయ సంఘం ఆమోదించబోదని ఎంత మాత్రం భావించరాదని సమన్వయ సంఘం స్పష్టం చేసింది.

భారత దేశ పునర్నిర్మాణానికి ఎంతో కృషిచేసి, తనువు చాలించిన గొప్ప ఆర్గనైజర్ శ్రీ గోల్వాల్కర్‌కు ఈ సంఘం శ్రద్ధాంజలి సమర్పించింది.

జూన్ 10న తంతి తపాలా ఉద్యోగుల ప్రదర్శన

విజయవాడ, జూన్ 7: ఆంధ్ర సర్కిల్ తంతి తపాలా ఉద్యోగుల సదస్సు సందర్భంగా జూన్ 10వ తేదీన సా. 4 గం. లకు ఊరేగింపు బయలుదేరుతుంది. అనంతరం బహిరంగసభ జరుగుతుంది. నాయకులు శ్రీయుతులు ఎ. ఎస్. రాజన్, కె. ఎల్. బోస్, ఎల్. జి. ప్రసాద్, ఎస్. కె. అయ్యర్, ఎ. రామమూర్తి, ప్రభృతులు ప్రసంగిస్తారు.

అధ్యాపకుల సమ్మె వాయిదాకు విద్యార్థి నాయకుల విజ్ఞప్తి

విశాఖపట్నం, జూన్ 7: యూనివర్సిటీ పరీక్షలకు తయారవుతున్న విద్యార్థులకు అనుబంధ కళాశాలల అధ్యాపకుల సమ్మె బెదిరింపు ఆందోళన కలిగిస్తున్నదని, విద్యార్థులకు విద్యా సంవత్సరం నష్టం కలగకుండా చేయడానికి సమ్మెను వాయిదా వేయాలని, విద్యార్థులలో ఆందోళన కలిగించి బాధలకు గురి చేయరాదని యూనివర్సిటీ సైన్సు కాలేజీ విద్యార్థి యూనియన్ అధ్యక్షుడు శ్రీ కె. భువనేశ్వరరావు, యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థి యూనియన్ కార్యదర్శి శ్రీ కె. హరిబాబు ఒక సంయుక్త ప్రకటనలో అన్నారు. అధ్యాపకుల కోరికలు న్యాయమైనవే అయినప్పటికీ, అవి 1973 ఏప్రిల్ అనంతరం పరిష్కరించవలసి ఉన్నవని, విద్యార్థులకు, వారి యజమానులకు అధ్యాపకులు సహాయం చేయాలని అన్నారు. ప్రభుత్వం నుంచి శాంతియుతంగా పరిష్కారం పొందాలని, అధ్యాపకులు పరీక్షల సమయంలో ఆందోళన విరమించాలని వారు కోరారు.

ప్రధానికి కామకోటి స్వామి ఆశీస్సులు

న్యూఢిల్లీ, జూన్ 7: ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ జయేంద్ర సరస్వతి స్వామిని నిన్న ఇక్కడ దర్శించి దేశ శాంతి సుభిక్షాలనర్థిస్తూ వారి ఆశీస్సులు పొందారు.

ఆయన స్థానిక శ్రీ స్వామినాథస్వామి దేవాలయంలో మకాంచేశారు.

ప్రధాని ఆయన చెంతకూర్చొని కొంతసేపు మౌనంగా ప్రార్థన చేశారు.

ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పథక్ కూడా శ్రీ శంకరాచార్యను దర్శించారు.

ఇది యిలా ఉండగా కంచికామకోటి పీఠాధీశ్వరులు పూరీగోవర్ధన పీఠాధీశ్వరులు జగద్గురు శంకరాచార్య శ్రీ నిరంజన దేవతీర్థజీ జోషి మఠోపీఠాధిపతి నిన్న సమావేశాలు జరిపి గోహత్యా నిషేధం గురించి చర్చించారు.

భీమవరం బస్సు డిపోవద్ద 12 ఇళ్లు దగ్ధం

భీమవరం జూన్ 7: భీమవరం ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. బస్సు డిపోవద్ద నేడు జరిగిన అగ్ని ప్రమాదంలో 12 ఇళ్లు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రు. 50 వేల విలువగల ఆస్తి నష్టమైనట్లు అంచనా. తెలుస్తున్నది.

అగ్నిమాపక యంత్రాలు వచ్చి మంటలను ఆర్పుతున్నాయి. (ప. వి.)

ముల్కీరూల్స్ పూర్తిగా రద్దు చేసి రాష్ట్ర ప్రజలందరికీ రక్షణలు

ఉద్యోగ సదుపాయాలకై పాలకమండలాలు నెలకొల్పాలని ప్రధానికి శ్రీ రాజమల్లు సూచన

న్యూఢిల్లీ, జూన్ 7. తెలంగాణా ప్రాంతీయసంఘం అధ్యక్షుడు శ్రీ కె. రాజమల్లు నిన్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలిసి ఆంధ్రప్రదేశ్ సమస్యను గురించి చర్చలు జరిపారు.

తెలంగాణాలోను, ఆంధ్ర ప్రాంతంలోను ప్రజాభిప్రాయం రాను రాను షరతులులేని సమైక్యరాష్ట్రం వైపే మొగ్గు చూపుతున్నదని ప్రధానికి ఆయన వివరించినట్లు తెలుస్తున్నది. శాసనమండలి సభ్యుడు శ్రీ పాంచజన్యం కూడా శ్రీ రాజమల్లు వెంట ఉన్నారు.

ముల్కీరూల్సును పూర్తిగా రద్దు చేసి, ఉపాధికల్పన, ఆర్థికాభివృద్ధి విషయాలలో స్థానిక ప్రజల ప్రయోజనాలను కాపాడ్డానికి డివిజనల్ కమిషనర్ ఆధిపత్యం క్రింద, యు.పి., రాజస్థాన్, మహారాష్ట్ర, మైసూరులలో మాదిరి పరిపాలక మండలాలను ఏర్పాటు చేయడంద్వారా మొత్తం రాష్ట్రం ప్రజలందరికి రక్షణ కల్పించాలని శ్రీ రాజమల్లు ప్రధానికిసూచించినట్లు తెలుస్తున్నది.

ప్రస్తుతం రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ అజమాయిషీలో ఉన్న ఉద్యోగాలలో 80 శాతం ఉద్యోగాలను ఈ కమిషనర్ల ఆధీనంలో ఉంచాలని, ఆయా ప్రాంతాలలోని స్థానిక ప్రజలకు తగు ఉపాధి సౌకర్యాలు కల్పించడానికి ఇది అవకాశం ఇస్తుందని శ్రీ రాజమల్లు ప్రధానికి సూచించారు.

విద్యా సదుపాయాలు

ఉభయ ప్రాంతాల వారికి విద్యా సదుపాయాలు కల్పించడానికి వీలుగా హైదరాబాద్‌లో మరొక కేంద్ర యూనివర్సిటీని స్థాపించి, విద్యార్థుల ప్రతిభనుబట్టి, ఉభయ ప్రాంతాల వారికి అందులో ప్రవేశావకాశాలు కల్పించాలని శ్రీ రాజమల్లు ప్రధానిని కోరారు. ఇదిగాక, రాష్ట్రప్రభుత్వం వరంగల్లులో మరొక కొత్త యూనివర్సిటీని నెలకొల్పాలని కూడా శ్రీ రాజమల్లు సూచించారు.

శ్రీ రాజమల్లు, శ్రీ పాంచజన్యం కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చవాన్‌ను, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రఘురామయ్యను కూడా కలిసికొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిని కూడా వారు కలిసికొన్నారు.

రాష్ట్రవిభజనే పరిష్కారమార్గం

జై ఆంధ్ర ఫ్రంట్ పునరుద్ఘాటన

విజయవాడ, జూన్ 7: రాష్ట్ర విభజన తప్ప మరి ఇతర పరిష్కారం కుదిర్చినా ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల ప్రజల శ్రేయస్సుకు ఎంతమాత్రం అది దోహదం చేయజాలదని జై ఆంధ్ర ఫ్రంట్ సౌహార్ద్ర సంఘం కేంద్రప్రభుత్వానికి ఒక హెచ్చరికచేసింది.

సౌహార్ద్ర సంఘం నిన్నరాత్రి ఇక్కడ సమావేశమై, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల ప్రజల అభీష్టాలను ఎంతమాత్రం ఖాతరు చేయకుండా ఎవరి స్వప్రయోజనాల కోసం వారు ప్రణాళికలు యోచిస్తున్నారనీ ఈకుతంత్రాలకు ఎంతమాత్రలొంగిపోకుండ రాష్ట్ర ప్రజలు విభజన వాదాన్ని మరింత బలపర్చాలని సమావేశం విజ్ఞప్తిచేసింది.

సమావేశం తీర్మానాలను నిన్న ఉదయం పత్రికలవారికి విడుదలచేశారు. హైదరాబాదులోని కొందరు కాంగ్రెస్‌నాయకులు సమైక్యత పేరుతో రెండు ప్రాంతాల ప్రజల రాష్ట్ర విభజనకోసం యొనర్చిన త్యాగాలను ఎంతమాత్రంగుర్తించుకోకుండా సమస్యను ఎరిమ్కరించడానికి యత్నిస్తున్నారని కూడా సౌహార్ద్ర సంఘం ప్రకటించింది.

రాష్ట్ర సమైక్యతకొరకు వివిధ వర్గాలవారు చేస్తున్న ప్రతిపాదనలకు ఎంతమాత్రం మాత్రం మద్దతు నివ్వకుండా ప్రత్యేక రాష్ట్రవాదులైన కాంగ్రెస్ శాసనసభ్యులు అనుసరిస్తున్న వైఖరిపట్ల సమావేశం హర్షం ప్రకటించింది, రాష్ట్ర విభజనకోసం ఇదే విధానాన్ని ఇకముందుకూడా బలపర్చవలసినదిగా వారికి సమావేశం విజ్ఞప్తిచేసింది.

శ్రీ జాగూడి యజ్ఞనారాయణ సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు జి. సి. కొండయ్య, సుంకర సత్యనారాయణ, బి. రత్నసభాపతి, కొమరగిరి కృష్ణమోహనరావు— డాక్టర్ బి. నాగేశ్వరరావు, తుమ్మల చౌదరి, ఎం. వి. రామమూర్తి ప్రభృతుల సమావేశంలో పాల్గొన్నారు.

జిల్లాలస్థాయిలో యువజనోత్సవాలు

హైదరాబాద్, జూన్ 7: రాష్ట్ర యువజనోత్సవాలలో భాగంగా తాలూకా, జిల్లాస్థాయిలలో కూడా ఉత్సవాలు జరపడానికి చురుకుగా సన్నాహాలు జరుగుతున్నట్లు జిల్లా ఉత్సవ సంఘాలనుండి ఇక్కడ అందిన సమాచారం వల్ల తెలియ వచ్చింది.

కృష్ణాజిల్లా ఉత్సవాలు జూన్ 15, 16, 17 లలో నడకుదురులో జరుగుతాయి.

ప్రకాశంజిల్లా ఉత్సవాలు జూన్ 10,11, 12 లలో కందుకూరులోను, వరంగల్ జిల్లా ఉత్సవాలు జూన్ 15, 16 లలో జనగాంలోను జరుగుతాయి. ఆయా జిల్లా సన్నాహక సంఘాలు చురుకుగా భారీఎత్తున ఏర్పాట్లుచేస్తున్నవి.















సంగ్రహ ప్రకటనలు

వైద్యము

క్షయను రొమ్మునొప్పి (ఆపరేషన్ లేకుండా) పురుషులకు వచ్చు మూత్రవ్యాధులు, నరముల బలహీనత, సంఖ్యావ్యాధుల) స్త్రీల వ్యాధులకు గ్యారంటీ చికిత్స.

కవిరాజ వర్కింగ్ హోమ్, (కొత్తపట్నం వడ్డి) చీరాల, ఒంగోలు జిల్లా, ఫోన్: 259.

ఎడ్యుకేషనల్

హోమియోపతి

హోమియోపతి వైద్య విధానములో నెలలలో సమగ్రమైన వ్యాసంగల టెస్ట్ పోస్టల్ ట్యూషన్ ఇవ్వబడును. ప్రాస్పెక్టస్ కొరకు వ్రాయండి.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి.

27—1—24 ఏలూరు రోడ్డు,
సుబ్బరాయపేట, విజయవాడ—2

టెండరు నోటీసు

ఆదోని మునిసిపాలిటి

1973—74 సం. రానికి స్టేషనరీ సప్లయి పెట్టుటకు ... 25 6 1973 తేదీ సా. 4 గం. ల వరకు స్వీకరించబడును.

ఆసక్తిగల టెండరుదారులు రూ. 100— ఎర్నెస్టు మనీ డిపాజిట్టు చెల్లించవలెను.

పూర్తి వివరాలకు మునిసిపల్ కమీషనర్, ఆదోని మునిసిపాలిటీ ఆఫీసువారికి దరఖాస్తు చేయండి.

కమీషనరు,
ఆదోని మునిసిపాలిటీ.

చిత్తూరు జిల్లా పుత్తూరు తాలూకా, పుత్తూరు పంచాయతి సమితిలోని పాదిరేడు గ్రామపంచాయతి ఆఫీసు భవనము కట్టుటకు కంట్రాక్టు పనుల టెండర్లు దిగువ సంతకము చేసినవారిచే గాని వారి అనుమతి పొందిన వారిచేగాని 30.6.73వ తేదీ సాయంత్రం 4గం.లోపల తీసికొనబడును. టెండరు పెట్టుకొనువారు ధరావత్తు కట్టి పంచాయితి నిబంధనలకు లోబడి పంపుకొనవలయును. ఇతర విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

ప్రెసిడెంటు: పాదిరేడు
తేదీ: 2.6.73 తెంగిపునాయుడు.

పలమనేరు పంచాయితి సమితికి సంబంధించిన రూరలు కమ్యూనిటీ వర్కుషాపు మిషనులు మరియు పనిముట్లు అమ్మివేయబడును. పదరు విక్రయములు పనిముట్లు కొనదలచిన వారు పలమనేరు సమితి సాధారణ నిధికి చెల్లించిన రూ. 2000 —ల చలానుతో కూడ 25.6.73 తేదీ 3 గంటలలోపల పీలువేయబడిన టెండర్లు పలమనేరు బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసర్ వారికి పంపుకొనవలసినదిగా కోరడమైనది. కవరుపై వర్కుషాపు పరికరముల కొరకు టెండరు అని వ్రాసి యుండవలెను.

టెండరు షరతులు పైన్ని సమితి కార్యాలయము పనిచేయు కాలమందు వేరులో తెలుసుకొనవచ్చును. టెండరు షెడ్యూల్సు 11.6.73 నుండి 23.6.73 లోపల రూ. 5.20 (అసలు 5.00 సేల్సుటాక్సు 0.20) చెల్లించి పొందవచ్చును.

(Sd) V. SANKARAN,
Block Development Officer,
Palamaner.

ప్రకటన

ఫారం నెం. 3755
భారత జీవిత భీమా సంస్థ
(1956 జీవితభీమా సంస్థ చట్టముచే స్థాపించబడినది)
మద్రాసు డివిజనల్ కార్యాలయము

భారత జీవితభీమా సంస్థచే శ్రీ పి ఆర్. రాజారెడ్డి గారి జీవితముపై ఇవ్వబడిన పాలసీ నెం. 43229118రు దారిపోయిన విషయము నోటీసు ప్రకటించడమైనది.

ఈ తేదీ మొదలు 1 నెలలోపల ఏటువంటి అభ్యంతరములు రానిచో డూప్లికేటి పాలసీ ఇవ్వబడును.

ఏ ఎం. శ్రీనివాసన్,
సీనియర్ డివిజనల్ మేనేజర్
తేదీ: 5.6.1973

అనంతపురంజిల్లా, గుత్తి తాలూకా, ధోయాపురము గ్రామం కాకర్ల సుబ్బన్న కుమారుడు రంగప్ప, ఇతని భార్య కాకర్ల నారాయణమ్మ వీరి దత్తపుత్రుడు రోశన్న హిందూజాయింటు కుటుంబీకులం. 13—11—1942 న రోశన్నను వీరు దత్తుకు తీసుకున్నారు. ఆ దినమే రిజిస్టరు పత్రములద్వారా కాకర్ల నారాయణమ్మ తన ఆస్తిని అనగా తన పుట్టింటివారివల్ల తనకు సంక్రమించియుండు యావత్తు స్థిర చరాస్తులకు తన దత్తపుత్రుడు మా కక్షిదారుడైన రోశన్నకు సర్వహక్కులు కలిగించినది.

కాకర్ల రంగప్ప గతించినాడు. పుత్రుడుగా చేయవలసిన విధులన్నియు రోశన్న నిర్వహించినాడు. నారాయణమ్మకు 75 సం॥లు.పైబడి వృద్ధాప్యము, కనుచూపు సరిగాలేదు. మతిస్థిమితములేదు ఎవరైన ఆమెనుంచి ఆస్తిపై ఎలాంటి హక్కును వ్రాయించుకొన్నన్న, ప్రామిసరినోట్లు వగైరా వ్రాయించుకొన్నను చెల్లనవియు,అప్పులు చేయుట కుటుంబమునకు క్షేమంతము అవసరము లేదనియు అందరికి తెలియజేయుటమైనది

Anantapur, 30-5-'73. P. BUGGANNA, Advocate.

అమ్మకం

ప్రెస్ అమ్మబడును

మంచి కండిషన్‌లోనున్న డాట్‌సన్ (అమెరికా) ట్రెడిల్ (క్రౌన్ సైజు) అన్ని హంగులు కలిగియున్నది. వలయువారు ఈ దిగువ అడ్రస్ వార్ని సంప్రతించగోరుచున్నాము.

వెంకటాపన పవర్ ప్రెస్, గుంటూరురోడ్, అనకాపల్లి, (విశాఖ జిల్లా)

నోటీసు

ఇన్ ది హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.
ఏ. ఎస్. నెం. 6 ఆఫ్ 1968
ఎగినెస్ట్
ఎ. ఏ. నెం. 223 ఆఫ్ 1955
ఇన్
ఒ. యస్. నెం. 53 ఆఫ్ 1944
రాజమండ్రి సబ్ కోర్టు ఫైలులో

బిట్వీన్:
1. సుంకవిల్లి సూరన్న మరియుఇతరులు— అప్పీలుదారులు.

ఎదిరి

1. గొల్లపల్లి సత్తిరాజు, ఇతరులు —రెస్పాండెంట్స్ (శ్రీగున్నం నారయ్యకు, పండలపాక (ఏయా) అనపర్తి, తూర్పు గోదావరి జిల్లా.

పై అప్పీలుదారు రాజమండ్రి సబ్‌కోర్టు ఫైలులోని ఒ. ఎస్. నెం. 53 ఆఫ్ 1944 లోని ... నెం. 223 ఆఫ్ 1955 లోని అర్డరుకు వ్యతిరేకంగా ఈకోర్టులో పై అప్పీలుదారు అప్పీలు దాఖలు చేసియున్నాడని గమనించవలెను. ఇది మీకు తెలియజేయుటకోసమే.

పి. రామచంద్రా రెడ్డి,
అడ్వకేట్ జనరల్ ఏ. పి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీశాఖ, అనంతపురం డివిజన్

నోటిఫికేషన్

మూడు టన్నుల ముండ్ల కంచె తీగలు సప్లయి చేయుటకు ఈ క్రింది సంతకము చేసిన వారి చే సీలువేయబడిన కొటేషన్లు కోరబడుచున్నవి.

వివరములు

Galvanised Iron Barbed Wire 12 x 14 Gauge — 2 Ply — with Barbs of 7.5cm to 10.00cm (3" to 4") apart having 4 Points of 14 Gauge Barbs.

2) ఈ కొటేషనులు 15.6.73 తేదీ సాయంత్రము 2గం.లకుగాని అంతకుముందు గాని చేరవలయును.

3) సప్లయి చేయుటకు ఉత్తర్వు ముట్టిన 15 రోజులలోగా ఈ కంచెను కళ్యాణదుర్గము (అనంతపురంజిల్లా) చేర్చవలెను.

4) ఒక కిలోగ్రాము తూకము గల కంచె తీగను కళ్యాణదుర్గంచేర్చుటకు రేటు యివ్వవలెను.

5) ఒక కిలోగ్రాము తూకము గల కంచె యొక్క పొడవు, ఒక తీగ చుట్ట ఎన్ని కిలోగ్రాములుండునో కూడా తెలుపవలయును.

6) సీల్డు కొటేషన్లు జిల్లా ఫారెస్టు ఆఫీసరు వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని జిల్లా ఫారెస్టు ఆఫీసు నందు అదేరోజు సాయంకాలం 3గం.లకు తెరువబడును. పదరు కాలమునందు కొటేషన్లు యిచ్చిన వారు హాజరు కావచ్చును.

ఎస్. జయరాం,
జిల్లా ఫారెస్టు ఆఫీసర్,
అనంతపురం.

టెండరు నోటీసు నం. 4/73

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ ఆఫీసు, జడ్.పి.నెల్లూరుజిల్లా

1—6—1973

విషయము : వేర్వేరు డయామీటర్ల జి.ఐ. పైపులు స్పెషల్సు సప్లయి— కొటేషన్లకు అహ్వానం.

వేర్వేరు డయామీటర్ల (వ్యాసం) జి.ఐ. పైపులు, స్పెషల్సు సప్లయికి సీలువేసిన కొటేషన్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జడ్.పి. నెల్లూరు వారిచే తమ ఆఫీసులో 15.6.73 తేదీ సాయంత్రం 4.00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు 4.15 గంటలకు టెండరుదారుల లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడతాయి. దరఖాస్తులు 13.6.1973 తేదీ సాయంత్రం 5గంటల వరకు స్వీకరించబడతాయి.

2) టెండరు డాక్యుమెంట్లు టెండర్లు పెట్టదలచిన వారికి 14.6.1973 తేదీ ఆఫీసు పనిచేసే వేళలలో లిఖితపూర్వకమైన అభ్యర్థనపై షెడ్యూలు ఖరీదు "నెల్లూరు జిల్లాపరిషత్ జనరల్ ఫండ్స్"కు రు.10లు జమకట్టి తీసుకున్న చలానాను "12—ఏ జనరల్ సేల్స్‌టాక్సు" పద్దుకు 0.30 పైసలు జమకట్టిన చలానాను జతపరచి పొందవచ్చును. ఈ మొత్తాలు ఏ పరిస్థితులలోను వాపసు యివ్వబడవు.

(సం) టి. రామచంద్రరావు,
ఇ.ఇ.జడ్.పి. నెల్లూరు.

హిందుస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్

విశాఖపట్నం-530005.

(భారత ప్రభుత్వ సంస్థ)

కేటరింగ్ కాంట్రాక్టరులనుంచి. పబ్లిక్ కు శాకాహారభోజనం (సుమారు 1000 మధ్యాహ్న భోజనాలు, 500 రాత్రి భోజనాలు) తమ ఉద్యోగులకు సప్లయి చేయుటానికి సీలువేయుబడిన కొటేషన్లు ఆహ్వానించబడుతున్నవి. సప్లయి చెయ్యదలచి కాంట్రాక్టరులు ఇతర వివరాలకోసం చీఫ్ పెర్సనల్ ఆఫీసర్ హిందుస్తాన్ షిప్ యార్డ్ లిమిటెడ్, విశాఖపట్నం— 530005 కు 15—6—1943 లోపుగా దరఖాస్తు చేయువచ్చు.

విజయా ఫైనాన్స్ కార్పొరేషన్

ప్రొద్దుటూరు

18 వ "డ్రా" ఫలితములు

నెం. 882(వేర్ల వెంకటేశ్వర్లు, ప్రొద్దుటూరు), 1033 (కె.ఎన్. సుశీలారాణి సేలం,) 1462 (ఎం. తుకారాంరావు, ప్రొద్దుటూరు) 718) కస్తూరప్ప, పెద్దపుల్లయ్య, కడప), 133 (ఆర్. ఎస్. శీలాకుమారి, ప్రొద్దుటూరు)

ప్రొద్దుటూరు, 1—5—73. సి. ఎస్ ఆర్ గుప్త, మేనేజింగ్ పార్టనరు.

సంగ్రహ ప్రకటనలు

సవరణ

పేరు మార్పు

26—3—73 ఆంధ్రప్రభ 5 వ పుట 1 వ కాలంలో పేరుమార్పు శీర్షిక క్రింద ప్రచురింపబడిన ప్రకటనలో ఎలవర్తి రామిరెడ్డి అను పేరును యలవర్తి రామిరెడ్డిగా చదువుకొనవలెను

పల్లి రామన్న.

మా ఆంధ్రప్రభ దినపత్రికలో ది. 24.5.73న పెనుగొండ సబ్‌రిజిస్ట్రార్ గారిచే అత్యం వెంకయు గారి కుమార్తె కామరాజు గారి విల్లునామా గురించి చేసిన ప్రకటన పదరు కామరాజు గారి చనిపోయిన తేది 7.4.1973గా ప్రకటించబడింది. అట్లు గాక పదరు తేది 27.4.73గాసవరించి చదువుకోవలెను.

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక చదవండి

CENTRAL WAREHOUSING CORPORATION

భారత ప్రభుత్వ సంస్థ సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ స్టొరేజీ గోడవున్స్ నిర్మాణానికి సుమారు మూడు ఎకరాల భూమిని విజయవాడ టవున్‌లోనే గాని లేదా విజయవాడ — హైదరాబాద్ రోడ్‌లో భవానీపురం విజయవాడల మధ్యగాని విజయవాడ—మంగళగిరి రోడ్డులోగాని కొనగోరుతున్నది. భూమిపై ఏవిధమైన తనఖా వగైరాలు వుండరాదు. భూమి యజమానులు తాము కోరుతున్న కనీసం రేటు, భూమి స్కెచ్, సర్వే నెంబరు, పరిహద్దులు వివరిస్తూ తమ ఆఫర్లను రీజినల్ డైరెక్టర్, సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ — రాజభవన్ రోడ్, హైదరాబాద్—500004కు 25—6—1973న గాని అంతకు ముందుగాని పంపవచ్చు.

పి. నరసింగరావు,
రీజినల్ డైరెక్టర్.

శ్రీ సింహాచలం దేవస్థానము

టెండరు నోటీసు నెం. 1 [ఎ] [బి] [సి]/73

Rc. No. E1/1594/73-74, dated 1-6-73.

దిగువ సంతకముదారునిచే పి. డబ్ల్యు. డి. మరియు ఒడ్. పి మొదలైన సంస్థలలో అనుభవమున్న కంట్రాక్టర్లనుండి దిగువ చూపిన పనులుచేయుటకుగాను రేటు టెండర్లు కోరబడుచున్నవి. పదరు టెండర్లు తే 25—6—73 దీ మధ్యాహ్నము గం 3, ని 30 లకు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కార్యాలయమునకు చేరవలయును. అదేరోజు పదరు టెండర్లు సా. గం. 4, ని 30 తెరువబడును. టెండరుదార్లు హాజరు అవదలచినచో, టెండరు తెరచుకాలములో హాజరుకావచ్చును.

టెండరు ఫారములు వాటిఖరీదు శ్రీ దేవస్థానం ట్రెజరీలో జమకట్టి చలాను చూపినచో పదరు టెండరు ఫారములు సప్లై చేయబడును. టెండరు ధరావతు సొమ్ము శ్రీ దేవస్థానం ట్రెజరీలో నగదురూపములో చెల్లించవచ్చును. ట్రెజరీచలాను జతపర్చి టెండరు పెట్టవలయును. ఎట్టిపరిస్థితులలో టెండరు ఫారములు పోస్టుద్వారా పంపబడవు. ఇందువిషయమై ఎట్టి వివరములు కావలసినను స్వయంగా శ్రీ దేవస్థానం నిర్వహణాధికారి వారినుండి తెలుసు కొనవచ్చును.

వ. నెం.	పనిపేరు.	ఎస్టిమేటు మొత్తం	ధరావత్తు సొమ్ము	టెండరు ఫారం ఖరీదు	పనిపూర్తి చేయు కాలము.
		రూ.	రూ.	రూ.	
1.	కొండ దిగువ ఉద్యాన వనములో మండపమునకు ఎదురుగా 20 గదులు సత్రం కట్టుట ఉత్తరభాగం బ్లాకు.	3,60,000	18,000	5	9 నెలలు
2.	—డిటో— —డిటో— దక్షిణ భాగం బ్లాకు.	3,60,000	18,000	5	9 నెలలు
3.	కొండదిగువ వరాహ పుష్కరిణీ మరామ్మతుచేయుట.	83,000	4,150	3	6 నెలలు
4.	కొండదిగువ సంతబయులులో మయ్యి త్రవ్వుట.	9000	450	2	4 నెలలు

[సం] కె. సూర్యారావు,
కార్యనిర్వహణాధికారి.

రిపేరు వసతులులేని త్రివేండ్రం విమానాశ్రయం

త్రివేండ్రం, జూన్ 7: ఢిల్లీనుండి యిక్కడకు వచ్చిన బోయింగ్ విమానం విన్న విమానాశ్రయంలో దిగుతుండగా చక్రం టైరు పేలిపోయింది. ఇందువల్ల యెవరికి యేలాంటి ప్రమాదం జరగలేదు.

ఇందువల్ల ఆ విమానంలో ప్రయాణిస్తున్న 60 మంది ప్రయాణీకులకు కొంత యిబ్బంది కలిగింది.

అయితే యీ విమానాన్ని బాగు చేయటానికి మద్రాసు నుండి మెకానిక్ తగినిన పరికరాలతో రావల్సి వచ్చింది.

రేపు ఉదయం యికరాడనుండి మద్రాసుకు విమాన సౌకర్యం లేనందువల్ల ఇక్కడ చిక్కుపడి పోయిన ప్రయాణీకులకై ప్రత్యేక విమానాన్ని ఏర్పాటు చేయువలసి ఉంది.

విమానం చక్రానికి టైరు వేయవలసి వస్తే మద్రాసు నుండి పరికరాలు, టైరు తెచ్చుకోవలసిన పరిస్థితిలో యీ విమానాశ్రయం ఉందని, ఒక ప్రతినిధి అందోళన వెలిబుచ్చారు.

వి. కె. రావు వద్దకు ఆంధ్ర ప్రాంత నర్సుల సంఘం ప్రతినిధుల రాయబారం

కాకినాడ, జూన్ 7 :ఆంధ్ర ప్రాంతం నర్సుల సంఘానికి చెందిన 9మంది ప్రతినిధుల శ్రీ ఆర్. వి. స్వామినాయుకత్వాన గవర్నరు సలహాదారు శ్రీ వి. కె. రావు ను 4 వ తేదీన యిక్కడ కలుసుకొనినర్సులకు సెలక్షన్ గ్రేడ్ పోస్టు ఏర్పాటు చేయాలని, రేషన్, దోభి, యూనిఫార్మ్ ఎలవెన్సులు పెంచాలని కోరుతు విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రతినిధులు ఆరోగ్య సర్వీసుల కార్యదర్శి శ్రీ ఆర్. కె. శాస్త్రిని కూడా కలుసుకొనినర్సుల డిమాండ్ల గురించి తెలిపారు.

వీరు కోరికల గురించి పరిశీలించి, తగు చర్యలు గైకొనగలవని శ్రీ వి. కె. రావు వీరికి హామీ యిచ్చారు.

శివరామకృష్ణ క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ

విజయవాడ, జూన్ 7 : విజయవాడ సత్యనారాయణపురం రైల్వేస్టేషన్‌కు ఎదురుగానున్న శ్రీ శివరామ కృష్ణ క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చినది. ఈ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ ప్రమాదీచ నామ సంవత్సర శ్రావణ మాసములో అనగా 1973 ఆగస్టు నెలలో జరుగుతుందని ఆలయ నిర్మాత శ్రీ బాలాజీ స్వామి వారు తెలియజేశారు.

సితామర్హి (బీహార్), జూన్ 7 ఆర్ ఎస్. ఎస్. అధినేత గోల్వాల్కర్ ... సూచకంగా బీహార్‌లో ... జరిగింది. కొన్ని ప్రాంతాలలో బంద్‌లు సంతాప సమావేశాలు జరిగినట్లు వార్తలు వస్తున్నాయి.

పాప్యులర్ పాప్యులారిటీ పోటీ

ఎంట్రీఫీ లేదు. మీరు బహుమతి గెలుపొందగలరు

—	—	—	—
—	—	—	—
—	—	—	—

మొదటి బహుమతి : ఒక వెస్పా స్కూటర్ లేక ఆల్విన్ రిఫ్రిజిరేటర్. 2 వ బహుమతి : ఒక టేపు రికార్డర్, లేక ఆటోమేటిక్ కెమేరా లేక రేడియోగ్రాం, మూడవ బహుమతి :(100) టోయో జపాన్ మోడల్ 3 బ్యాండు ఆల్ వరల్డు ట్రాన్సిస్టర్లు ఖరీదు రు. 275 4 వ బహుమతి : 10 టోయో జూనియర్ జపాన్ మోడల్ 3బ్యాండ్ ఆల్ వరల్డు ట్రాన్సిస్టర్ ఖరీదు రు 250.

మీరు చేయవలసినది ?

13 (పదమూడు) నుంచి 28 (ఇరవై ఎనిమిది) వరకుగల అంకెలను నిలువుగా అడ్డముగా అయిమూలగా, ఎటుకూడినా మొత్తం 82 (ఎనభై రెండు) వచ్చునట్లు ఒక అంకెను ఉపయోగించి పై ఖాళీ గడులను పూరించవలయును.

ఎంట్రెన్స్ ఫీజు: ఎంట్రీ ఫీజు లేదు. ఇది ప్రజాదరణ పోటీ మాత్రమే.
ఆఖరి పోస్టింగ్ తేదీ 28—6—73. ఫలితం తేదీ: 30—6—73

సహాయము కొరకు 78 మొత్తం గల నమూనా 12 నుంచి 27 వరకు అంకెలతో

21	22	19	16
18	17	20	23
12	15	26	25
27	24	13	14

పోటీ నిబంధనలు : 1 సాదా కాగితం ఉపయోగించాలి. 2 సవరణలు దిద్దుబాట్లు గల ఎంట్రీలు అంగీకరించబడవు. 3 ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది మరియు చట్టబద్ధముగా న్యాయమైనది. ఈ పోటీ విషయములో ఒక ముఖ్యమైన షరతు. 4 ఎంట్రీల రైటు వా ఆఫీషియల్ సీలు సొల్యూషన్‌తో సరిపోల్చి ఇచ్చితంగా చూడబడును. నగదుగా బహుమతి ఇవ్వబడును. 5. మొదటి బహుమతి: 1 ఆఫీషియల్ సొల్యూషన్‌తో సక్రమముగా వున్నట్లు కనుగొనబడిన దానికి ఇవ్వబడును. 6. రెండవ బహుమతి: 1 పైన అడ్డముగావున్న మూడు వరుసలలో సమంగా వున్నదానికి ఇవ్వబడును. 7. మూడవ బహుమతి: 100 మా ఆఫీషియల్ సొల్యూషన్‌తో ఏవరుసతోనైనా, ఎక్కడైనా సమానంగా వున్నదానికి ఇవ్వబడును. 8. నాల్గవ బహుమతి డ్రాలో ప్రమోటర్లకు సంతృప్తి నిచ్చిన 10 ఎంట్రెంట్స్‌కు ఇవ్వబడును. 9. గెలుపొందిన వారు సదరు బహుమతులు పొందుటకు పోస్టేజి, ప్యాకింగ్, లైసెన్సు ఫీజు, చెల్లించవలయును. 10. 3వ మరియు 4వ బహుమతి గెలుపొందిన వారు కూడా పై తెల్పిన ఖర్చులతో కూడా ట్రాన్సిస్టర్ ఖరీదులో సగం చెల్లించాలి. మరియు పై నిబంధనలకు షరతులకు లోబడి వుండాలి. (11) రిజల్టు ప్రకటించగానే లైసెన్సు వగైరా చెల్లించవలసినదిగా విజేతలకు లెటరువ్రాయబడును. 12 ఫలితములు పొందుటకు 45 పైసల స్టాంపులు పంపాలి. 13. ఒక కుటుంబం ఒక ఎంట్రీనే పంపగలరు. 14. కటింగ్ లేక నిబంధనల కాపీ భవిష్యత్తులో ఉపయోగార్థము ఉంచుకొండి.

Director—Contest Department:
MUSIC & SOUND (AP—82)
P.O. Box No. 1576, Delhi-6

ది ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

(రామగుండం డివిజన్)

[భారత ప్రభుత్వంచే నిర్వహించబడుచున్నది]

పత్రికా ప్రకటన నెం. 36

భారతీయ పౌరులనుంచి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి

సీనియర్ టెక్నీషియన్ ట్రెయినీలు

అర్హతలు : బి. ఎస్‌సి.—(ఆనర్స్, ఫిజిక్సు, కెమిస్ట్రీ మరియు మాథమేటిక్స్) బి. ఎస్‌సి.,(ఫిజిక్సు, కెమిస్ట్రీ, మరియు మాథమెటిక్స్ 50% ఆపైన మార్కులతో) లేదా రికగ్నయిజు చెయ్యబడిన 3 సం. రాల డిప్లొమా — మెట్రిక్యులేషన్‌కు పిమ్మట మెకానికల్ /ఎలక్ట్రికల్ /ఇన్‌స్ట్రుమెంటేషన్‌లో 50% అంతకుమించిన మార్కులతో

వయస్సు : 1—1—1973 నాటికి 24 సం.రాలు మించరాదు. షెడ్యూల్డు కులాలు/జాతుల అభ్యర్థులకు 3 సం. రాల వరకు సడలింపు.

ట్రెయినింగ్ వ్యవధి: మామూలుగా రెండు సంవత్సరాలు.

స్టైపెండ్ : మొదటి సం. రం. నెలకు రు. 200 — (కన్సాలిడేటెడ్) రెండవ సంవత్సరం నెలకు రు. 250 — (కన్సాలిడేటెడ్)

ట్రెయినింగ్ కాలంలో ట్రెయినీలకు ఉచిత హాస్టలు వసతి, ఉచిత వైద్యసహాయం ట్రెయినింగ్ కేంద్రంలో లభించినమేరకు సమకూర్చబడును.

ట్రెయినింగ్ జయప్రదంగా ముగిసిన పిదప ట్రెయినీలు సీనియర్ టెక్నీషియన్ (రు. 320—470) + మామూలు అలవెన్సులు, రూల్సుప్రకారం కంట్రిబ్యూటరీ ప్రావిడెంట్‌ఫండ్, గ్రాట్యుయిటీ వగైరాలు పొందడానికి అర్హులు కాగలరు.

జనరల్ :

ఎన్నికైన అభ్యర్థులు రు. 7,500 —లకు ఏడువేల అయిదు వందల రూపాయలు ట్రెయినింగ్ పూర్తిచేసి, ఒక రిగ్యులర్ ఉద్యోగంలో నియమించబడిన పిదపకనీసం అయిదు సంవత్సరాలు పనిచేయడానికి అంగీకరిస్తూ బాండ్ వ్రాసి యివ్వవలెను.

పైవుచేసిన దరకాస్తులు (ఎ) దరఖాస్తు చేసినఉద్యోగం, (బి)పూర్తి పేరు, (సి) తండ్రి పేరు—(డి)వయస్సు,పుట్టిన తేదీ,(ఇ)అర్హతలు—విద్యా—వృత్తి విషయకంగా(ఎఫ్.)ప్రస్తుత చిరునామా— (జి) దగ్గరలోని రైల్వేస్టేషన్,(హెచ్.) శాశ్వత నివాసం చిరునామా, (ఐ) ఇంత వరకు చేసిన ఉద్యోగాలు, ప్రతి ఉద్యోగంలోను తీసుకున్న జీవితం వివరిస్తు ధ్రువపరచబడిన సర్టిఫికెట్ల కాపీలు పాస్‌పోర్టుసైజు పోటో— రిజిస్టరు కవరులో పంపుతూ "సీనియర్ టెక్నీషియన్ ట్రెయినీ"కు దరకాస్తు అని పైన వ్రాసి రు. 5—లకు క్రాస్డ్ పోస్టల్‌ఆర్డరు (షెడ్యూల్డు కులాల/జాతుల అంశం తో రు. 1—25) వారికు ఇవ్వబడదు. ఫైనాన్స్ మేనేజర్, ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ రామగుండండివిజను, బంజారాహిల్స్, హైదరాబాద్—34 పేర తీసుకున్నది జతపరచి, సీనియర్ పెర్సనల్ ఆఫీసర్ ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, రామగుండం డివిజన్, "షెహీల్‌హాల్" నెం. 8—2—546; రోడ్డు నెం 7, బంజారా హిల్స్, హైదరాబాద్—500034 కు ది. 25—6—1973 న గాని అంతకుముందుగాని చేరునట్టు పంపవలెను.

అర్హత వున్నంతమాత్రాన ఇంటర్వ్యూకు పిలిపించబడాలనే హక్కు అభ్యర్థికి వుండదు. ఈవిషయంలో కార్పొరేషన్‌దే తుదినిర్ణయం. అందిన దరకాస్తులనుంచి తక్కువమైన అర్హతలుకల అభ్యర్థులను మాత్రమే పిలిపించే అధికారం కార్పొరేషన్‌కు కలదు.

అభ్యర్థులు లిఖితపూర్వకమైన పరీక్ష (టెస్టు) కు హాజరు కావలిసి వుంటుంది. అలా హాజరయ్యేవారికి ప్రయాణపుఅలవెన్సు ఏమీ యివ్వబడదు. ఇంటర్వ్యూకు పిలిపించబడే వారికి రూల్సుప్రకారం అతి తక్కువ దారిలో ట్రావెలింగ్ అలవెన్సు యివ్వబడును. కార్పొరేషన్ మెడికల్ ఆఫీసరుచే వైద్యపరీక్షకు లోబడే అభ్యర్థుల ఎన్నిక జరుగుతుంది. సెలెక్షన్ విషయంలో మేనేజిమెంటుదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరాలను మేనేజిమెంటు జరుపదు.

ఉద్యోగాలలో 14% షెడ్యూల్డుకులాలు, 5% షెడ్యూల్డు జాతులు, 17 1/2 శాతం యుద్ధంలో మృతి చెందినవారిపై ఆధారపడివున్న వారికి రిజర్వు చెయ్యబడినవి. రిజర్వుడు వేకెన్సీకి దరకాస్తు చేసే అభ్యర్థులు దరకాస్తు ఫారం పై భాగంలో "రిజర్వుడు వేకెన్సీ కోసం" అని వ్రాయాలి.

కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వసంస్థలలో పనిచేస్తున్న అభ్యర్థులు డిపార్టుమెంటుద్వారానే దరఖాస్తులు పంపాలి.

గమనిక:— (1) అసంపూర్తి దరకాస్తులు ఆదేశించిన విధంగా పంపబడని దరకాస్తులు, ఆలస్యంగా అందినవి, పోస్టల్ ఆర్డర్లు జతపరచబడనివి పరిశీలించబడవు.

(2) షెడ్యూల్డు కులాల/షెడ్యూల్డు జాతుల అభ్యర్థులు బి. ఎస్‌సి / డిప్లొమా పరీక్షలలో తెచ్చుకొన్న మార్కుల విషయంలో తగువిధంగా సడలింపు అనుమతించబడగలదు.

ఋతుక్రమం ఆలస్యమైతే ?

విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన "దేవిపిల్సు" వాడండి



"దేవి పిల్సు ముఖ్యంగా ఆలస్యమైన,క్రమముగాకాక పోయిన,బాధతోకూడిన,లేక ఆగిపోయినబహిష్టుకుదేవిపిల్సు బాగుగ గుణమిచ్చును

1 ఋతుక్రమంలో ... 2 ... గాను పనిచేయును.. ...

FULL COURSE 28 TABLETS Rs ...
HALF COURSE 14 TABLETS Rs 6.00

ప్రతిచోటదొరకును

SEENU & Co., MADRAS-81

పెద్ద కెమిస్టులు, డ్రగిస్టు లందరివద్దను లభించును.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

టెండరు నోటీసు

ఈ క్రింది పనులకు సీలువేయబడిన టెండర్లు 18-6—73 తేదీ మధ్యాహ్నం 3—00 గంటల వరకు ఆహ్వానించబడుతున్నవి. అవి ఆదే రోజు సాయంత్రం 4—00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును.

వ.నెం.	పనివివరము	సుమారుగా పనివిలువ	ఎర్నెస్టుమనీ ధరావత్తు
	1. ఈ క్రింద పేర్కొన్న సెంటర్లలో ప్రతి సెంటరుకు ఎదురుగా పేర్కొనబడిన విధంగా 24', 27' నిడివిగల ఆర్.సి.సి. పోల్సు ఉత్పత్తికి ఎం.ఎస్. గ్రిల్సు ఫాబ్రికేషన్		
1.	తాడిపత్రి సబ్—స్టేషన్ (27'—0'' నిడివి గ్రిల్సు మాత్రం)	రు. 15,000—	రు. 375—
2.	గుంతకల్ సబ్—స్టేషన్ (24'—0 మరియు 27'—0 నిడివి గ్రిల్సు)	రు. 8000—	రు. 200—
3.	కళ్యాణ్‌దుర్గ్ సబ్—స్టేషన్ (27'—0 నిడివి గ్రిల్సు మాత్రం)	రు. 9000—	రు. 225—

2. ఆర్‌సి. పోల్సు ఉత్పత్తికి నిలుగా ½'' సైజు హార్డు బ్రోకెన్ గ్రానైట్ మెటల్ సప్లయి.

	క్వారీనుంచి	చోటుకు			
4.	ముచ్చుకోట	తాడిపత్రి	ఎస్.ఎస్.	రు. 10,000—	రు. 250—
5.	కొనకొండ్ల	గుంతకల్	ఎస్.ఎస్	రు. 6000—	రు. 150—
6.	హొరంపల్లి	కళ్యాణ్‌దుర్గ్	ఎస్.ఎస్	రు. 9000—	రు. 225—

3. ఆర్.సి.సి. పోల్సు ఉత్పత్తికి పరిశుభ్రమైనది. ఇసుక సప్లయి.

	నుంచి	కు			
7.	పామిడి దగ్గర పున్న పెన్నానది	గుంతకల్	ఎస్.ఎస్	రు. 2000—	రు. 50—
8.	గుండ్లపల్లి	కళ్యాణ్‌దుర్గ్	ఎస్.ఎస్	రు. 2000—	రు. 50—

టెండరుషెడ్యూల్సు ప్రతి పనికి రు. 5—15 వంతున డివిజనల్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్ ఆపరేషన్ గుత్తి (ఎక్కౌంట్ పేయీ ఎండార్సుమెంటు లేకుండా) పేర క్రాస్‌చేసిన డిమాండు డ్రాఫ్ట్ స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా, గుత్తి వద్ద సొమ్ము చెల్లించబడే విధంగా తీసుకొని 11—6—73 నుంచి 16—6—73 వరకు ఆఫీసు పనిచేసే ఏరోజున అయినా దిగువ సంతకం చేసిన వారి ఆఫీసు నుండి పొందవచ్చును. టెండరుషెడ్యూలు ఖరీదు నగదుగా గాని, మనియార్డరు, చెక్కు, పోస్టల్ ఆర్డరుగాగాని అంగీకరించబడదు. పోస్టులో ఆలస్యం మూలంగాగాని పబ్లిక్ సెలవులు వగైరా వల్ల గాని టెండరుషెడ్యూల్సు అందడంలో ఆలస్యం జరిగితే బోర్డు బాధ్యత వహించదు. ఏక టెండరునైనా గాని లేక అన్ని టెండర్లను గాని ఏ కారణము తెలుపకనే అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు డివిజనల్ ఇంజనీర్, ఆపరేషన్, ఏపిఎస్ఇ. బోర్డు అధికారం అట్టే పెట్టుకొన్నారు. టెండరు స్పెసిఫికేషన్ల ఖరీదు క్రింద చెల్లించిన సొమ్ము ఏ పరిస్థితిలోను వాపసు యివ్వబడదు.

చోటు: గుత్తి
ఫోన్: 44

వి. ఎస్. ఎస్. మూర్తి,
డివిజనల్ ఇంజనీర్ (ఒ) గుత్తి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు ప్రాజెక్టు విభాగము
నాగార్జున సాగర్ ప్రాజెక్టు కుడి కాలువ

టెండరు నోటీసు నెం. 2/73—74

1. ఈ దిగువ సుదహరించిన పనులకు గాను సీలువేసిన టెండర్లు, నాగార్జునసాగర్ కాలువల సూపరింటెండింగ్ యింజనీరు వారిచే కారెంపూడి, గుంటూరు జిల్లా,ఆంధ్రప్రదేశ్ వారి ఆఫీసు నందు తేది. 3—7—73న సాయంత్రం గం.4—00 వరకు తీసుకొనబడి, అదే రోజున సాయంత్రం గం.4—30లకు తెరువబడును.

వ.నెం.	పనిపేరు	ఎర్నెస్టుమనీ డిపాజిట్ రు.	ఒకటెండరు ఫారం ఖరీదు రు.	కంట్రాక్ట్ కాలపరిమితి	అర్హులైన రిజిస్టర్డు కంట్రాక్టర్లు
1.	నాగార్జునసాగర్ కుడి కాలువపై కి.మి. 94.448 (మైలు 58/5+330)వద్ద ఇన్‌లెట్ మరియు అవుట్‌లెట్ వకు డైవర్షన్ కానల్ త్రవ్వుట.	11,050	31—00	9నెలలు	1,2,3 తరగతులు

2) చేసిన పని విలువ నుండి 7½ శాతము అదనపు సెక్యూరిటి డిపాజిట్‌గ బిల్లుల నుండి పట్టుకొనబడును.

3) టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు తేది. 20—6—73 లోపున ఈ ఆఫీసుకు గాని, కెనాల్సు డివిజన్ వెకరికిల్లు గాని చేరులాగున పంపవలయును.

4) టెండరు ఫారములు తేది. 25—6—73 నుండి 29—6—73 వరకు పై ఆఫీసులలో పనిచేయు దినములలో ఉదయము గం.10—30ని. నుండి సాయంత్రము గం. 5—00ల వరకు యివ్వబడును.

5) కాంట్రాక్టు ఫారము:— లంప్‌సమ్

6) టెండరు ఫారముల ఖరీదును పేఅండ్ అకౌంట్సు ఆఫీసరు లింగంగుంట్లవారి పేరియే గవర్నమెంటు బ్యాంకులోనైననూ స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా, నర్సరావుపేట నందు చెల్లింపబడునట్లు క్రాస్డు డిమాండ్ డ్రాఫ్టును కొని, సదరు డ్రాఫ్టును టెండరు ఫారముల దరఖాస్తుతో జతపర్చి పంపవలయును. ఈసొమ్ము ఎట్టి పరిస్థితులలోను తిరిగి యివ్వబడదు.

7) టెండరుషెడ్యూలు కొనదలచినవారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నందు మొదటి లేక రెండవ లేక మూడవ తరగతి క్రింద రిజిస్టరు చేయించుకొన్న వారై యుండవలయును. వారి రిజిస్ట్రేషను పత్రముల నకళ్లను టెండరు ఫారముల దరఖాస్తుతో జతపర్చి పంపవలెను.

గమనిక:— నాగార్జునసాగర్ చీఫ్ యింజనీరు (కాలువల) వారి వద్ద రు.50,000 సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించిన వారు పైన పేర్కొనబడిన ఎర్నెస్టుమనీ డిపాజిట్‌లో 2/5వ వంతు మాత్రమే చెల్లించిన చాలును. చేసిన పని విలువలో 3½శాతము చొప్పున అదనపు సెక్యూరిటీ డిపాజిట్ కొరకు బిల్లుల నుండి పట్టుకొనబడును.

కె. వీరాస్వామి,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
నాగార్జునసాగర్ కాలువల సర్కిల్,
కారెంపూడి, పల్నాడు తాలూకా
గుంటూరు జిల్లా.

కారెంపూడి,
ది. 1—6—73

రేడియో

శనివారం జూన్ 9
శక 1895 జ్యేష్ఠ 19

హైదరాబాద్ ఎ. 405.4 మీ

ఉదయం: 6-00 వందేమాతరం, 6-04 మంగళధ్వని, కార్యక్రమవివరణ, 6-10 భక్తిరంజని, శ్రీవెంకటేశ్వర సుప్రభాతం, 6-45 విద్యాగోష్ఠి, 7-04 కార్యక్రమవివరణ, 7-15 సి హెచ్. భాస్కర్, 7-40 ప్రాంతీయ వార్తలు, 7-45 చిత్రసీమ, 8-20 విజయవాడ వలె, మధ్యాహ్నం 12-40 ధార్మికుల కార్యక్రమము, (విజయవాడనుండి రిలే, 1-10 పల్లావి టి.ఎస్.పట్టాభిరామయ్యరు: వ్యాధులు, 1-30 సి హెచ్.భాస్కర్, 2-10 చిత్రసీమ, 2-30 బాలానందం, సాయంత్రం: 5-30 లలితసంగీతం, 5-55 సుభాషితం, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రసారవిశేషాలు, 6-30 గ్రామసీమలు, 6-55 సంస్కృతవార్తలు, 7-00 అనగ అనగ కథానిక, 7-15 ఇల్లు వాకిలి, 7-45 వార్తావాహిని, 8-00 మీరు కోరిన పాటలు, 8-45 వాద్యబృందం 9-15 నాటిక, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము, 11-04 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 5-55 వందేమాతరం, శుభోదయం, ప్రసారవిశేషాలు, 6-04 భక్తిరంజని, శ్రీవెంకటేశ్వరసుప్రభాతం, అన్నమాచార్య కీర్తనలు, 7-04 సమాచార విశేషాలు, 7-15 పాటవెల్లి, 7-40 ప్రా.వా. 8-20 పద్మావతి పరవాహంస వీణ, మధ్యాహ్నం 11-45 చిత్రతరంగిణి, 12-40 కార్మికుల కార్యక్రమము, 1-10 పసిడిపంటలు, 1-20 చిత్రతరంగిణి, 1-30 హైదరాబాద్ వలె, 2-10 శ్రీ. పద్మావతి పరవహంస వీణ, సాయంత్రం 5-30 హైదరాబాద్ వలె, 5-55 సుభాషితం, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 స్థానిక ప్రకటనలు, 6-20 లలితసంగీతం, 6-45 పిల్లలు, 6-55 సంస్కృతవార్తలు, 7-00 రసమాధురి, 7-15 పంటసీమలు, 7-45 వార్తావాహిని, 8-00 యువభారతి, 8-30 లలితసంగీతం: పి.లీలక్ష్మి. 9-15 కత్తిగడ్డ—నాటిక 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము, 11-04 సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ,

ఉదయం: 5-55 వందేమాతరం, మంగళధ్వని, 6-04 ఖురాన్ పఠనం, 6-40 తుడిప్పాడల్ కళ్, 6-35 సంగీతామృతం, 7-00 తమిళ్ వసం: ఇశై పాడల్ గళ్, 7-25 వాద్య సంగీతం, 7-45 కల్యాణ స్వామినాథన్: వీణ, 9-04 చిత్రగానం, మ: 12-04 డి. కృష్ణమూర్తి, 12-50 గీతమంజరి, 1-04 ఎస్.డి. శ్రీధరన్: వయొలిన్, 1-30 చిత్రగానం, 2-10 వ్యాగోష్ఠి, 2-30 ఎస్. డి. శ్రీధరన్: వయొలిన్, 3-04 డి. కృష్ణమూర్తి: గాత్రం, 3-30 పద్మా నారాయణస్వామి: గాత్రం, 4-45 పద్మా నారాయణస్వామి: గాత్రం, సా: 5-04 టి. విశ్వనాథన్ గాత్రం, 6-05 చిత్రగానం, 6-15 వాద్యగోష్ఠి, 7-00 చిత్రగానం, 8-15, వెల్లికై, 8-40 ఇప్పవై పి. సుశీల 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం, 10-04 ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం: 6-55 వందేమాతరం మంగళధ్వని, 7-05 తె.వా., 7-45 హిందూస్థానీ సంగీతం, మ: 12-30 తె. వా., సా: 4-13 కార్యక్రమ వివరణ, ఆటల సమీక్ష, 6-30 రసమయం, 7-04 కార్యక్రమ వివరణ, 7-05 తె.వా., 8-25 వాద్యసంగీతం, 11-00 ప్రసార సమాప్తి.

విద్యార్థులలో స్వావలంబన పెంపుదలకు కృషి

సేవా కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వ యోచన

హైదరాబాద్, జూన్ 6: విద్యార్థులకు వ్యక్తిగతంగా ఉపకరించి జాతీయపరంగా అక్కరకు వచ్చే వివిధ సేవా కార్యక్రమాలు, నిర్వహించే 'నాలెక్ ధన్'లను నెలకొల్పాలన్న ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం శీఘ్రంగా యోచిస్తున్నది.

ఈ కేంద్రాలలో విద్యావంతులు విద్యావిహీనులకు సేవచేసే అంశాలపై శిక్షణనిస్తారు.

ఈ విషయాలగురించి ప్రస్తావించి అధికార ప్రతినిధి ఒకరు "ప్రభుత్వం-రెండు ప్రాంతాలను ఎన్నికచేసి నాలెక్ ధన్‌లను నిర్మిస్తుందని ఒక్కొక్కదానికి రు. 5 లక్షలు వ్యయమవుతుందని, వీటి పాలనా బాధ్యతలను విద్యార్థుల సహకార సంస్థల మేనేజింగ్ కమిటీకి అప్పగిస్తారని" చెప్పారు.

ప్రతిభవనంలోను వెయ్యిమంది విద్యార్థులకు శిక్షణ గరపడానికి అవసరమైన పెద్ద హాలు ఉంటుంది. దీనినే అవసరమైనప్పుడు ఆడిటోరియమ్‌గా కూడా ఉపయోగించవచ్చును.

పది-ఎకరాల నివేశన స్థలంలో నిర్మించబడే నాలెక్ ధన్‌లో లైబ్రరీ, పఠన మందిరం, కఫేటేరియా, జిమ్నాసియం కూడా ఉంటాయి.

వీటిలోనే విద్యార్థుల సహకారస్టోర్సులలో వీరికి ఉపయుక్తమయే పుస్తకాలు, ఇతర వస్తువులు అమ్మే ఏర్పాట్లు చేస్తారు. ఇక్కడే 'బ్లడ్‌బాంక్'లు కూడా నిర్వహిస్తారు.

అంతేకాక ఫోటోగ్రఫీ బుక్ బైండింగ్, కరస్పాండెన్స్‌వంటి కార్యకలాపాలు నిర్వహించడానికి సహకారం అందజేస్తారు.

ఇందుకు ప్రత్యామ్నాయంగా, యువిద్యార్థులు నిరక్షరాస్యతా నిర్మూలనా కార్యక్రమాలు చేపట్టాలి. పరిసర గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి.

ఈ నాలెక్ ధన్‌ల నిర్మాణానికి అవసరమయే వ్యయంలో 75 శాతం ధనాన్ని కేంద్రం ఇస్తుంది. 25 శాతం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చవలసి ఉంది. ఇకపోతే ఈ భవనంలో ఆధునిక భాషా బోధనకు అవసరమయే వ్యయంలో 75 శాతాన్ని కేంద్రం భరిస్తుంది. మిగిలిన 25 శాతం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వంకాని, విద్యార్థుల సహకార సంస్థలు విరాళాల ద్వారాకాని సమకూర్చాలి.

నాలెక్‌ధనం నిర్మాణానికి అవసరమైన 10 ఎకరాల నివేశనస్థలాన్ని సిటీలో సాంకేతిక శిక్షణ ఇచ్చేటందుకు అవసరమైన వర్క్‌షాపు పరికరాలను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది.

ఇక్కడి వర్క్‌షాపులలో శిక్షణ ఇచ్చే నిమిత్తం పాలిటెక్నిక్ కాలేజీల అధ్యాపకులను పార్ట్ టైమ్ అధ్యాపకులుగా నియమిస్తారు.

ఇందుకై సిలబస్ కూడా తయారు చేస్తారు.

సోషల్‌వర్క్ స్కూలు కాని, యూనివర్సిటీలలోని సోషల్‌వర్క్ డిపార్టుమెంటులుకాని యీ కేంద్రాల నిర్వహణపూర్తి బాధ్యతను స్వీకరిస్తాయి'' అని ఆ అధికార ప్రతినిధి వివరించారు.

రాష్ట్రాన్ని వెంటనే విభజించాలని

శ్రీ సుబ్బరాజు విజ్ఞప్తి

విశాఖపట్టణం, జూన్ 5: ప్రధాని మంత్రి వంటి ప్రముఖ వ్యక్తి - పార్లమెంటు బిల్లును లోక్‌సభ ప్రతిపాదన మధ్య, పార్లమెంటులో ఆమోదించబోయే సందర్భం, ఆ పార్లమెంటులోనే తిరిగి దానికి సవరణ బిల్లు ప్రతిపాదించడానికి అనేక సిగ్గు పడుతున్నారనీ, రాష్ట్ర సమస్యా పరిష్కారంలో జాప్యానికి ఇదే కారణమనీ, ప్రత్యేకరాష్ట్ర ఉద్యమ ప్రముఖ నాయకులలో ఒకరు, శాసనసభ్యుడు శ్రీ ఎం. వి. ఎస్. సుబ్బరాజు నేడు ఇక్కడ అన్నారు.

దేశం విషయంలోకంటె జాతికి స్వాతంత్ర్యం సముపార్జించిన కాంగ్రెసు పార్టీ విషయం కంటె, ప్రధాని ఆమె స్వీయ ప్రతిష్ఠ విషయం ఎక్కువగా పరిగణిస్తున్నట్లు కన్పిస్తున్నట్లు ఆయన ఆరోపించారు.

ఆయన ఇక్కడ ప్రత్యేకాంధ్ర ఉద్యమ నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ బుర్రా సూర్యనారాయణ శాస్త్రితో చర్చించారు.

రాష్ట్ర సమస్యను ముందుగా పరిష్కరించి, ఆ తరవాత ప్రభుత్వం ఏర్పాటు చేసే విషయం యోచించాలని ఆయన అన్నారు.

హైదరాబాద్ కార్పొరేషన్‌కు విస్తృతాధికారాలు

దళితవర్గాలసమితి విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 5: జంట నగరాలలో దళిత వర్గాలకు ఇళ్లస్థలాల కొరకై ప్రైవేటు భూములను స్వాధీనం చేసుకొనడానికి హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కువిస్తృతమైన అధికారాలను ఇవ్వాలని నగర దళిత వర్గాల సమితి ప్రతినిధులు మొన్న గవర్నరు సలహాదారైన శ్రీ శరీన్‌కు విజ్ఞప్తి చేశారు.

ప్రైవేటు భూములను స్వాధీనంచేసుకునే విషయంలో కొన్ని న్యాయశాస్త్ర సంబంధమైన చిక్కులవల్ల ఆశించినంత చురుకుగా పనులు జరగటంలేదని, అందువలన మురికివాడలనిర్మూలన కొరకు కేటాయించిన నిధులు వ్యయం కాకుండా నిల్వ ఉండిపోయినాయని ఈ సమితి ప్రతినిధులు శ్రీ శరీన్‌కు సమర్పించిన ఒక వినతిపత్రంలో వివరించారు.

జంట నగరాలలో ఒక్క హరిజనులకు మాత్రమే కాలనీలు నిర్మించే ప్రతిపాదనను వీరు విమర్శించారు. కులం ప్రసక్తి లేకుండా దళిత వర్గాలవా రందరికీ కాలనీలు నిర్మించాలనీ వాటిలో హరిజనులకు కూడా నివాసం కల్పించవచ్చుననీ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

సామాన్య ప్రజలకు

శ్రీ బి. ఎస్. మూర్తి విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 5: సామాన్య ప్రజలంతా సమైక్యంగా వుండి దారిద్ర్య నిర్మూలనకు ప్రధానమంత్రి జరుపుతున్న కృషిలో సహకరించవలసినదిగా, కేంద్ర ప్రభుత్వ మాజీ ఉపమంత్రి శ్రీ బి.ఎస్. మూర్తి ఇక్కడ అద్దె నివాసుల సంఘం, గుడిసె నివాసుల సంఘం సభ్యుల సమావేశంలో విజ్ఞప్తి చేశారు.

పాతపట్నం తాలూకాలో 22.5 లక్షలతో క్లస్టర్ పథకం

గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ పరిశీలనలో వుందని అధికారి వెల్లడి

శ్రీకాకుళం, జూన్ 6: అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజికి చెందిన శ్రీ ఎన్. ఆర్. కె. మూర్తి నాయకత్వాన ఇక్కడకు వచ్చిన ఒక పరిశీలక బృందం పాతపట్నం తాలూకాలో "క్లస్టర్ పథకం (కేంద్రీ విద్యుచ్ఛక్తి సౌకర్యం పొందిన 10 గ్రామాలు సందర్శించి అక్కడ జరిగిన అభివృద్ధికి సంతృప్తి ప్రకటించారు. ఇంకా అదనపు నిధులను విడుదల చేయాలని కోరుతూ వచ్చింది.

జొన్నవలస, పా. కొండ, తాలూకాలలోని 111 గ్రామాలకు రు. 69 లక్షలు వెచ్చించబడి ఈ వ్యయములో క్లస్టర్ పథకం అమలుజరుగుతున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ. సింహగిరి చెప్పారు. 1972-73 సంవత్సరంలో 22 గ్రామాలకు విద్యుచ్ఛక్తిని ఇచ్చారు.

వర్తమాన సంవత్సరంలో ఇంకా ఎక్కువ గ్రామాలలో క్లస్టర్ పథకం అమలు జరుపడానికి ప్రతిపాదనలు పంపారు.

పాతపట్నం తాలూకాలో రు. 22.5 లక్షల ఖర్చుతో 85 గ్రామాలలో మరొక క్లస్టర్ పథకం గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ పరిశీలనలో ఉంది.

ఈ బృందం సభ్యులు కలెక్టరు శ్రీ కె. పురుషోత్తం నాయుడుతో చర్చలు జరిపారు. క్లస్టర్ పథకం త్వరగా అమలు చెయ్యడంలో వివిధశాఖలఅధికార్లు సహకరించగలరని కలెక్టర్ వాగ్దానం చేశారు.

ఈ బృందంలో శ్రీయుతులు ఎస్. వి.ఆర్. రావు, (గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్, ఢిల్లీ), ఆర్. కె. ప్రసాద్ (అసిస్టెంటు ప్రాజెక్టు ఆఫీసరు) ఆర్.వెంకటేశ్ (విద్యుచ్ఛక్తి బోర్డు ఎ. ఇ.) వున్నారు.

విశాఖపట్నం, జూన్ 6: రొడేషియా శ్వేత జాత్యహంకారుల దురాక్రమణ నుండి జాంబియా ఆత్మరక్షణ చేసుకోగలదని ప్రెసిడెంట్ కౌండా ప్రకటించారు.

విశాఖ సూపర్‌బజార్ మే నెల అమ్మకాలు

విశాఖపట్నం జూన్ 6: విశాఖపట్నం సూపర్‌బజారులో మే నెల అమ్మకాలు రు. 20 లక్షలు దాటినట్లుగా మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎస్. శ్రీనివాసులు విన్న ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

విశాఖపట్నం ఆంగ్లో ఇండియన్ల సంఘం

విశాఖపట్నం జూన్ 6: విశాఖపట్నం ఆంగ్లో ఇండియన్‌ల సంఘం సర్వసభ్య సమావేశంలో శ్రీ ఇ. కె. పెరియూరా అధ్యక్షుడుగా శ్రీ ఎ. జె. ఆరిల్ రాష్ట్ర కౌన్సిలర్‌గా శ్రీ పి. ఎల్. డిన్ కార్యదర్శిగా శ్రీ టి. ఎ. జాన్స్ కోశాధికారిగా ఎన్నికైనారు.

తూర్పు గోదావరి జిల్లా ఏజన్సీ ఉపాధ్యాయ మహాసభలు

చోడవరం, జూన్ 6: తూర్పు గోదావరి జిల్లా, ఆడ్డతీగల, రాజవమ్మంగి, మారేడుమిల్లి, రంపచోడవరం, ఏజన్సీ సమితి ఉపాధ్యాయ శాఖల సంయుక్త మహాసభ 1973 జూన్ 3 వ తేదీన అత్యంత ఉత్సాహపూరితవాతావరణంలో జరిగింది.

జాతీయ పతాకం మారేడుమిల్లి సమితి అధ్యక్షులు శ్రీ ముర్ల సన్యాసిరెడ్డి ఆవిష్కరించారు. ఉపాధ్యాయ పతాక శ్రీ పార్వతీపతి ఆచార్యులు ఎగురవేశారు.

ప్రతినిధుల సభను శ్రీ వి. బి. ముత్యాలరావు రావు అధ్యక్షత వహించారు.

ఏజన్సీఉపాధ్యాయులమహాసభకు శ్రీ ఎం. సత్యనారాయణరాజు (జిల్లా పరిషత్ సెక్రటరీ) అధ్యక్షత వహించారు. శ్రీ జి. రామకృష్ణయ్య (జిల్లా విద్యాశాఖాధికారి) సభను ప్రారంభించారు. ముందుగా త్వరలో పదవీ విరమణ చేయనున్న జి. రామకృష్ణయ్యకు సన్మానము జరిగినది. శ్రీ ఎం. సత్యనారాయణరాజు జిల్లా పరిషత్ సెక్రటరీ, సమావేశపు ప్రాముఖ్యత వివరించారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ జి. రామకృష్ణయ్య సభను ప్రారంభిస్తూ, వారి అనుభవాలను తెలుపుతూ సన్మానానికి కృతజ్ఞతలు ఉపాధ్యాయుల సమస్యలు అనేకం ఉంటాయని, మీ జిల్లా సంఘం వాటిని ప్రతివారం మా దృష్టికి తెస్తున్నారని, చాలా పరిష్కరిస్తున్నామని కొన్ని హైదరాబాద్ పోయి పరిష్కరించాలని మీరంతా ఐక్యంగా నిలబడి సాధించుకోవాలని చెప్పిరి.

శ్రీ ముచ్చా సన్యాసిరెడ్డి (మారేడుమిల్లి సమితి అధ్యక్షులు) ఇట్టి సభలు చాల ప్రయోజనకరము అనిరి. శ్రీ పి. ఆంజనేయులు శ్రీ నరసింహం దొర (చోడవరం సమితి అధ్యక్షులు) శ్రీ ఎం. ప్రసాద్ (మారేడుమిల్లి) శ్రీ వెంకటస్వామి, శ్రీ ముత్యాలరావు (జిల్లా ప్రధాన కార్యదర్శి), అధ్యక్షులు, శ్రీ జనార్దనరావు (మారేడుమిల్లి) ప్రభృతులు మాట్లాడిరి. శ్రీ వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేసిరి.

హాస్టళ్ళ స్వాధీనాన్ని ప్రజలు బలపర్చాలి

శ్రీ మాదాల జానకిరాం విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 6: ప్రైవేటు హాస్టళ్లను ప్రభుత్వం జూలై 15వ తారీఖు నుండి స్వాధీనం చేసుకోవటం ఎంతయినా హర్షించదగిన విషయమని, పేద హరిజన విద్యార్థులకు ఇచ్చే గ్రాంట్లను స్వాహా చేస్తూ ఒక రకమైన రాజకీయ సర్దార్లను తయారు చేసి, ఎప్పటికప్పుడు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూ సమాజానికి ముఖ్యంగా బడుగు వర్గాల బాలుర ప్రగతికి గొడ్డలిపెట్టుగా తయారయిన హాస్టళ్ల మేనేజర్ల ఆటలు ఈ నిర్ణయంతో కట్టుడిపోగలవని, ఈ నిర్ణయం తీసుకున్న తర్వాత మేనేజర్లు కొన్ని చోట్ల వెతుకులాట పెరుగులు తీస్తున్నారని ఆంధ్ర సేవా వ్యవస్థాపకుడు శ్రీ మాదాల జానకిరాం ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ పెరుగులలో ఒక భాగమే నేడు 27వ తారీఖున విజయవాడలో సమావేశమైన హాస్టళ్ల మేనేజర్ల సభయని, ఈ సభకు సమైక్యతా వాద శాసనసభ్యుడు శ్రీ మంగళగిరి నానాదాసు ఆధ్వర్యం వహించడం గమనించవలసిన విషయమని శ్రీ జానకిరాం అన్నారు.

నిరుద్యోగ సమస్య పరిష్కారానికి హెచ్చు లఘుపరిశ్రమల ఏర్పాటు

రాష్ట్ర గవర్నరు శ్రీ దేశాయ్ ఉద్బోధ

హైదరాబాద్, జూన్ 6, అంతకంతకు పెరిగిపోతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి భారీ పరిశ్రమలుకాక, లఘుపరిశ్రమలు, గ్రామీణపరిశ్రమలే తోడ్పడగలవని రాష్ట్ర గవర్నరు శ్రీ ఖండూభాయ్ దేశాయ్ అన్నారు. "టూల్‌డిజైన్" కేంద్ర సంస్థ నూతన భవనాలకు నేటి సాయంత్రం ఆయన ప్రారంభోత్సవం జరిపారు.

దారిద్ర్యం, నిరుద్యోగం అన్నవి కేవలం వెనుకబడిన, అభివృద్ధి చెందని దేశాల సమస్యలు మాత్రమేకావని, ప్రపంచంలో అన్నిచోట్లా ఈసమస్యలు కలవని గవర్నరు అన్నారు. మనదేశంలో ప్రణాళికలు అమలు జరగడానికి ముందు 80 లక్షల మంది నిరుద్యోగులుండేవారు. నాలుగు ప్రణాళికలు అమలు జరిగిన తర్వాత ఇప్పుడు ఆసంఖ్య 220 లక్షలకు పెరిగింది. దారిద్ర్యాన్ని, నిరుద్యోగాన్ని పరిష్కరించడానికి లఘుపరిశ్రమలను, గ్రామీణ పరిశ్రమలను నెలకొల్పడమే పరిష్కారమార్గం అని గవర్నరు ఉద్బోధించారు.

టూల్‌డిజైన్ కేంద్ర సంస్థను 1969లో ఐక్యరాజ్యసమితి (ఎ.ఎన్.డి.పి.), సంస్థ ఆధ్వర్యాన ప్రారంభింపడం జరిగింది. వివిధ పరికరాల డిజైన్లను రూపొందించేవారు గ్రామాలలోని వృత్తి పనివారికి సహాయ పడాలని గవర్నరు ఉద్బోధించారు.

లఘుపరిశ్రమలఅభివృద్ధి కమిషనర్ శ్రీ కె. ఎల్. నంజప్ప మాట్లాడుతూ, ఈసంస్థను నెలకొల్పడానికి రు 8 లక్షలు ఖరీదుచేసే 9 ఎకరాల స్థలాన్ని బహుమానంగా ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు.

ఇటువంటి సంస్థలను కలకత్తాలోనూ, లూధియానాలోనూ కూడా ఏర్పాటుచేయనున్నట్లు, ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ నిపుణులు శ్రీ జాన్‌నిక్ డియార్మిడ్, శ్రీ ఎ. డ. గ్రేంజర్‌లు సంస్థ లక్ష్యాల గురించి, సంస్థ చేస్తున్న కృషి గురించి వివరించారు.

మాస్కో, జూన్ 6: సోవియట్ యూనియన్ విన్న కాస్మోస్ 562 ఉపగ్రహాన్ని జయప్రదంగా ప్రయోగించినట్లు టాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

విశాఖకు మూడు నెలలలో స్టేడియం

జిల్లా కలెక్టరు ప్రకటన

విశాఖపట్నం, జూన్ 6: విశాఖపట్టణంలో మూడు నెలలలో స్టేడియం నిర్మాణం పూర్తికాగలదని కలెక్టరు శ్రీ ఎస్ ఎస్ ఆచంట గత రాత్రి ఇక్కడ అన్నారు.

రాష్ట్ర స్పోర్ట్సు కౌన్సిల్ సభ్యుడువైస్ అడ్మిరల్ ఆర్. డి. కతారి గౌరవార్థం జరిగిన సభకు అధ్యక్షత వహిస్తూ, శ్రీ ఆచంట గత సంవత్సరంలో స్టేడియం నిర్మాణంలో ఎంత గానో అభివృద్ధి సాధించబడిందన్నారు.

అటలను గ్రామాలకు విస్తరింపచేయడం స్పోర్ట్సు కౌన్సిల్ ఆశయాలలో ఒకటని, వైస్ అడ్మిరల్ కతారి ప్రసంగిస్తూ అన్నారు. విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో క్రీడా కార్యకలాపాలను పర్యవేక్షించే బాధ్యత గల ఆయన తరచు పల్లెలకొస్సి పెంచుకొంచి, జిల్లా సంఘానికి తోడ్పడగల మన్నారు.

స్టేడియంపని యందులో మున్సిపాలిటి చేయవలసిం దంతా చేస్తుందని మున్సిపల్ వైస్ చేర్మన్ శ్రీ ఎస్. అప్పారావు అన్నారు.

గత రెండు సంవత్సరాలుగా ఆటస్థలాలు లేక ఫుట్‌బాల్ కార్యక్రమాలన్నీ దెబ్బతిన్నవని జిల్లా ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. సోమయాజులు అన్నారు.

జిల్లా స్పోర్ట్సు కౌన్సిల్ కార్యదర్శి శ్రీ ఆర్. ఎ. కేశవరావు నివేదిక సమర్పించారు. మిసెస్ ఎ. వి. ఎన్. కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ దివాకర్ల రామమూర్తి కూడా ప్రసంగించారు.

వాలీబాల్ మ్యాచ్ ఏర్పాటు చేయబడింది.

కోయంబత్తూర్, జూన్ 6 ఇక్కడి గోబిపాళెంలో కలుషిత ఆహారాన్ని భుజించిన ఒకే కుటుంబానికి చెందిన నలుగురు సభ్యులను స్థానిక వైద్య కళాశాల ఆస్పత్రిలో చేర్పించారు.

వారందరు కోలుకుంటున్నట్లు ఆస్పత్రిలో తెలియజేశారు.

చలనచిత్ర సమస్యల గుర్తింపునకు సినిమా బంద్'

నిర్మాతలు, ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్ల నిర్ణయం

బొంబాయి, జూన్ 6: ఒకరి చిత్ర నిర్మాతలు, ఎగ్జిబిటర్లు—డిస్ట్రిబ్యూటర్లు వేదిక సమావేశమై, చలనచిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తింపు చేయడానికి దేశవ్యాప్తంగా 'సినిమా బంద్'ను నిర్వహించాలని నిర్ణయించారు.

బంద్ నిర్వహించాలని సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు భారత చలనచిత్ర నిర్మాతల - అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ శ్రీరామ్ బోహరా తెలియజేశారు.

బంద్ ఒకరోజు మాత్రమే జరగాలని కొందరు, వారం రోజులపాటు కొనసాగాలని మరికొందరు— నిరవధిక బంద్ జరగాలని ఇంకా కొందరు చెప్పినందువల్ల బంద్ తేదీని ఇంకా నిర్ణయించలేదు.

జూన్ 13న జరుగనున్న చిత్ర నిర్మాతలు, ఎగ్జిబిటర్లు— పంపిణీదారుల సమావేశంలో ఈ విషయంపై తేదీ నిర్ణయింపబడుతుందని అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ బోహరా చెప్పారు.

విజయనగరం జిల్లా ఏర్పాటు ప్రతిపాదన

శ్రీ పరశురామ నాయుడు సమర్థన

హైదరాబాద్ జూన్ 6: విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలోని కొన్ని ప్రాంతాలలో ప్రత్యేకంగా విజయనగరం జిల్లాను ఏర్పాటు చేయాలని పంచాయితీమంత్రి శ్రీ కొట్టం శ్రీరామమూర్తి ఇటీవల చేసిన సూచనను శాసనసభ్యుడు శ్రీ పెనుమత్స పరశురామనాయుడు నేడు సమర్థించారు. విజయనగరం జిల్లా ఏర్పాటు ప్రతిపాదనను శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం కూడా సూత్రప్రాయంగా ఆమోదించిందని ఆయన అన్నారు.

పార్వతీపురం, బొబ్బిలి, సాలూరుతాలూకాలను విజయనగరం జిల్లాలో చేర్చాలని శ్రీ పరశురామనాయుడు సూచించారు.

కలకత్తా, జూన్ 7: అసన్‌సోల్ వద్ద 30 కోట్ల రూపాయల ఖర్చుతో 120 మెగావాట్ల విద్యుత్ కేంద్ర నిర్మాణానికి బెంగాల్ ప్రభుత్వం తలపెట్టింది. ప్రాజెక్టు ఉన్నతాధికారుల నియామకం జరిగిందని విద్యుచ్ఛక్తి మంత్రి తెలియజేశారు.

నల్లులా?
శక్తివంతమైన
క్రొత్త టిక్-20
మామూలు స్ప్రేలు, వేడి నీళ్ళు, వెల్లవేయటం, ఎండ వేయటం వల్ల చావని నల్లులను హతమార్చుతుంది

నకిలీ మందులనుండి జాగ్రత్త పడండి
టాటా ఫైసన్ చిహ్నానికై చూడండి
ASP/TF/T-10

చీరాలలో జూన్ 10 వ తేదీన తెరవబడుచున్నది.

GWALIOR SUITING
MILLS RETAIL DEPOT
AT
శ్రీ శ్రీనివాస
నేరేళ్ళ బిల్డింగ్స్
చీరాల [ఆం.ప్ర.]
NPS GR 339

FLATTERINGLY BEAUTIFUL SHADES
TEXTURES AND INNUMERABLE DESIGNS OF
GWALIOR SUITING
Gwalior Shirting
TO SELECT FROM

COME, HAVE A LOOK AT OUR TASTEFULLY DECORATED SHOWROOM

The Gwalior Rayon Silk Mfg. (Wvg.) Co. Ltd., Birlanagar, Gwalior

మా ఖటావ్ వాయిల్స్ ఖాతాదారులకు-
ఖటావ్ వాయిల్స్ ద్వారా ఒక ముఖ్యమైన వార్తా ప్రకటన

ఈ చిహ్నము
విశ్వసనీయత యొక్క పారంపర్యతకు
మరియు గ్యారంటీల కలయిక.

THE KHATAU MAKANJI SPG. & WVG. CO. LTD.



మీ అభీష్టముపై 'ఖటావ్ వాయిల్స్' ముద్రను చూడండి. మాచే తయారు చేయబడిన అన్ని ఫాబ్రిక్స్ మీద, ప్రతి మీటరు బట్ట మీద కూడ చూడండి. దిగుమతి చేయబడిన అత్యుత్తమ ప్రత్తిచేతను మరియు ఇతర శ్రేష్ఠమైన పరికరములతోను తయారు చేయబడి విశిష్టమైన ఉత్పత్తిని మీకు ఇస్తుంది.

చవకబారు రకపు బట్టల పై వుండె నకిలీ ప్రింటులను చూచి మోసపోకండి

నకిలీ బట్టల నుండి రక్షణ పొందుటకై దయచేసి ఖటావ్ వాయిల్స్ యొక్క ముద్రను చూడండి.

మా విలువైన ఖాతాదారుల అభీష్టముపై ప్రకటించ బడినది.

ది ఖటావ్ మకాన్‌జీ స్పిన్నింగ్ & వీవింగ్ కంపెనీ లిమిటెడ్
ప్రధాన కార్యాలయము: లక్ష్మీ బిల్డింగ్, బల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి-400001
మిల్: సెయిన్స్ రోడ్డు, సైకల్లా, బొంబాయి-400027
హోల్‌సేల్ షాప్: ముల్జి జెఠా మార్కెట్, బొంబాయి 400002

KMS-28/PREM ASSOCIATES/TAL

చిత్ర సమీక్ష

'కన్నెవయసు'లో రోజారమణి

కన్నెవయసు

లాడ్జింగ్, బోర్డింగ్ రూపంలో ఉన్న 'జపాన్ మేడ'లో రకరకాల మనుషులు ఉంటుంటారు. వాచ్‌మన్ సీతయ్య కూతురు శాంతి చిన్నపిల్ల. అందరికీ పనిపిల్లగా ఉంది. ఎప్పుడూ కిలకిలా నవ్వుతూ నిర్మలంగా పువ్వులా ఉండే ఆపిల్లను యువకుడు రాము ప్రేమించాడు. అతను విద్యార్థి అయినా కవి. [illegible] అతని స్నేహితుడు రాజా. కలవారిబిడ్డ. అతని సహాయంవల్లనే పేదవాడైన రాము చదువుకుంటున్నాడు.

శాంతి రజస్వల అయింది. తండ్రి సీతయ్య కూతురుకుత్వరలోనే పెళ్ళి చేయాలనుకున్నాడు. ముక్కుబడి చెల్లించడం కోసం ప్రభ కట్టు పని కోటప్పకొండకు వెళ్ళాడు.

అతను తిరిగి వచ్చేసరికి శాంతి ఈ లోకంలో లేదు. ఆమె శవం బావిలో కనిపించింది. ఆమె గర్భవతి అని ఎవరో గొంతుపిసికి బావిలో పడేశారని తేలింది. అనుమానంపై ప్రసాద్ అనే మాస్టర్‌ను అరెస్టు చేశారు.

కాని శాంతి శీలాన్ని చెరిచిందెవరు? ఆమెను హత్య చేసింది ఎవరు? ఈ ఘోర కృత్యానికి కారణం ఏమిటి? చిత్రంలో ఆసక్తికరమైన ప్రశ్నలు ఇవి. వీటికి సమాధానమే చిత్రం పతాకభాగం.

ఎస్. భావనారాయణ నిర్వాహణలో ఒ. ఎస్. ఆర్. ఆంజనేయులు దర్శకత్వంలో ఎస్. వి. నరసింహారావు నిర్మించిన చిత్రం ఇది.

మలయాళంలో 'చంపకం' ఆధారంగా నిర్మించబడిన ఈ కొత్త తరహా చిత్రంలో ముఖ్య పాత్రధారులలో చాలామంది కొత్త నటీనటులు కనిపిస్తారు.

శాంతిగా రోజారమణి చక్కగా నటించింది. తయ్యగా శీర్షిక [illegible] కె. వెంకటేశ్వరరావు 'ఫ్లాష్‌బ్యాక్' చెప్పడంలోను, భంగిమలలోను తన ప్రత్యేక పద్ధతిని నిలుపుకున్నాడు. ఈ పాత్ర [illegible] నటనలో జీవించి [illegible] నిజజీవితంలాగా [illegible]డు. అతని భార్య దుర్గగా నిర్మల చక్కని నటన ప్రదర్శించింది.

కవిరాముగా లక్ష్మీకాంత్, అతని స్నేహితుడు రాజాగా ప్రసాద్ కొత్తవాళ్ళైనా, అనుభవజ్ఞుల పాత వారిలా చక్కగా నటించారు. సాధన చేస్తే వీరంతా ముందు ముందు ఇంకా అభివృద్ధిలోకి రాగలరని ఆశించవచ్చు. తక్కిన పాత్రధారులలో సాక్షి రంగారావు, గోకిన రామారావు, కె. కె. శర్మ, శ్రీరాములు రెడ్డి ముదలగువారు కనిపిస్తారు.

గుమ్మడి, అల్లు రామలింగయ్య, శ్రీరంజని అతిథి నటులుగా పాల్గొన్నారు.

పాత్రలు, సన్నివేశాలు, వాస్తవికతకు దగ్గరగా ఉన్నాయి. [illegible] కొత్తవారితో కొత్త తరహా చిత్రాన్ని సమర్పించిన నిర్మాతలు అభినందనీయులు. పాటలు [illegible] దాశరథి— కొసరాజు, సంగీతం: సత్యం, సమకూర్చారు. సత్యనారాయణ ఛాయాగ్రహణం ఆకర్షణీయంగా ఉంది.

—రెంటాల

తల్లీ కొడుకులు

రైలు ప్రమాదంలో శాంతమ్మ భర్త చనిపోయాడు. కూతురు లక్ష్మి జాడ తెలియలేదు. పెద్దకొడుకు శేఖర్‌ను, ప్రమాదంలో మూగవాడైన చిన్న కొడుకు శంకర్‌ను అష్టకష్టాలు పడి పెంచి పెద్ద చేసింది.

శేఖర్ పట్నంలో పెద్ద చదువు చదివి చివరకు పోలీసు ఆఫీసర్ అయినాడు. [illegible] ఆ తల్లి, తమ్ముడు రెక్కలు ముక్కలు చేసుకున్నారు. ఆ కుటుంబానికి సన్నిహితుడైన గోవిందయ్యకూడా వారి కెంతో సహాయపడ్డాడు. తన కూతురు గౌరిని శేఖర్‌కు ఇవ్వాలని అతని ఆశ.

అయితే, శేఖర్ శ్రీమంతుడైన రంగారావు కూతురు లతను ప్రేమించాడు. రంగారావు మొదట ఒప్పుకోకపోయినా చివరకు కూతుర్ని శేఖర్‌కు ఇచ్చి పెళ్ళిచేశాడు.

ఉద్యోగరీత్యా శేఖర్ మరో పట్నంలో కాపురం పెట్టాడు. అతని మేనత్త, ఆమె భర్త అప్పారావు ఆ ఇంట్లో తిష్ట వేశారు. శాంతమ్మ, శంకర్ కూడా అక్కడే ఉన్నారు.

కాని అప్పారావు, అతని భార్య కుతంత్రాలవల్ల లత, శేఖర్‌ల మధ్య విభేదాలు వచ్చాయి. ఒక సందర్భంలో పరిచయమైన మాధవయ్య కూతురు రాధను, తన చెల్లెలుగా చూసుకుంటున్నాడు శేఖర్. ఆమెను తన స్నేహితుడు మోహన్ కిచ్చి పెళ్ళి జరిపించాడు.

అయితే, అప్పారావు, మేనత్త లతమనస్సు విరిచారు. రాధ— శేఖర్‌లకు అక్రమ సంబంధం అంటగట్టారు. లత భర్తను అవమానించింది. తన హోదాకుతగినవారు కాదని అత్తగారిని, మరిదిని కూడా నీచంగా చూచింది. చివరకు శేఖర్, కన్నతల్లికి, తమ్ముడికి దూరం కావలసి వచ్చింది. లతకూడా తిరిగి పుట్టింటికి వెళ్ళిపోయింది.

ఈ పరిస్థితిలో శేఖర్ ఏం చేశాడు? అసలు రాధ ఎవరు? చిన్ననాడు తప్పిపోయిన లక్ష్మి ఏమైంది? ఆ రాధ భర్తను శేఖర్ ఎందుకు అరెస్టు చేయాల్సి వచ్చింది? రంగారావు నిజస్వరూపం ఏమిటి? పుట్టింటికి వెళ్ళిన లతకు ఎలా జ్ఞానోదయం అయింది? వేరైపోయిన తల్లీ కొడుకులు మరల కలుసుకున్నారా?

ఈ ప్రశ్నలకు 'తల్లీ కొడుకులు' చిత్రం పూర్తిగా చూస్తే సమాధానం కనిపిస్తుంది.

గౌరీ శంకర్ పిక్చర్స్ పేరుతో గుమ్మడి వీరయ్య, దామినేని కోటేశ్వరరావు పి. చంద్రశేఖరరెడ్డి దర్శకత్వంలో నిర్మించిన ఈచిత్రములో లతగా కాంచన, శేఖర్‌గా కృష్ణ బాగా నటించారు. తల్లి శాంతమ్మ పాత్రలో అంజలీదేవి చక్కని నటన ప్రదర్శించింది. మూగవాడైన శంకర్‌గా చంద్రమోహన్ ఈ చిత్రంలో [illegible] నటించి ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొంటాడు. రంగారావుగా ధూళిపాళ, రాధగా లీలారాణి. ఆమె తండ్రి మాధవయ్యగా ఎడిద నాగేశ్వరరావు, గోవిందయ్యగా ముక్కామల, రాధ భర్తగా కృష్ణంరాజు, తమపాత్రలకు న్యాయం చేకూర్చారు.

అల్లు రామలింగయ్య, రమాప్రభల సన్నివేశాలు ప్రేక్షకులను ఆకర్షిస్తాయి. పాటలు పినిసెట్టి, సంగీతం జి.కె. వెంకటేష్. ఈ చిత్రాన్ని తారకరామా ఫిలింస్‌వారు విడుదల చేశారు.

మిలాప్

రాజా, రుక్మిణి ప్రేమించుకున్నారు. కాని వారి కులాలు వేరు కావడంవల్ల పెళ్ళి చేసుకోలేకపోయారు. ఆమెను మరొక యువకుడు పెళ్ళాడాడు. రాజా భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడు.

రుక్మిణి [illegible] కుమార్తె రాణిగా [illegible]. రాజా ఒక నాగుపాముగా మరల జన్మ ఎత్తాడు.

రాణి, శ్రీమంతుడైన యువకుడు రవి ప్రేమించుకున్నారు. అయితే, నాగుపాము వారిని వెంటాడుతున్నది. రాణి, రవి ప్రేమ ఫలించిందా అన్నదే చిత్రంలో ప్రధానాంశం.

'మిస్టిసిజం'తో కూడిన ఒక విచిత్రమైన కథ ఇది. కథ, కథనం హృద్యంగా ఉన్నాయి. రవిగా, రాజాగా శత్రుఘ్న సిన్హా గొప్పగా నటించాడు. అలాగే రుక్మిణిగా, రాణిగా అందాలతార రీనా రాయ్ నటించింది. విలన్‌గా డానీ డెంజొంగ్పా [illegible] సవిత, జడ్జిగా మదన్‌మోహన్ కృష్ణ నటించారు. ముఖ్యంగా [illegible] ఈ చిత్రానికి ప్రాణం పోసింది. [illegible] సంగీతం హాయిగావుంది. [illegible] దర్శకత్వంలో కుమార్, నిర్మించిన ఈస్ట్‌మన్ కలర్ చిత్రం ఇది.

ఫ్లాష్ బ్యాక్ కథ చెప్పించడంలోనేమి, ప్రతి సన్నివేశాన్ని రసవత్తరంగా రక్తికట్టించడంలో నేమి దర్శకుని ప్రతిభ వ్యక్తమవుతుంది.

విచిత్రానుభూతిని కలిగించే ఈ చిత్రాన్ని రామకృష్ణా ఫిలింస్ వారు విడుదల చేశారు.

'మిలాప్'లో శత్రుఘ్నసిన్హా, డానీ డెంజొంగ్పా

బిజిలీ

రాధ, బిజిలీ (స్నేహలత) ఒకే పోలికగల కవలలు, అక్కచెల్లెళ్ళు. చిన్ననాడే విడిపోయారు. రాధ వినయ సౌజన్యమూర్తి. బిజిలీ రవుడీ రాణి లాంటిది. వారి తండ్రి చనిపోయాడు. బిజిలీ చనిపోయిందనుకుని ఆస్తి రాధపేర వ్రాశాడు.

రాధ సవతితల్లి శ్యామ ఎస్టేట్ మేనేజర్ ధరమ్‌సింగ్ (రాజసేన్ హక్సర్)తో కలిసి కుట్ర చేసింది. ఆస్తి సవతితల్లి పేర రాసియివ్వమని అతడు వేధించాడు.

బిజిలి, రాధ వకీలు అశోక్‌ను ప్రేమించింది. అశోక్ ఆమె రాధ అనే భావించాడు. బాదలేతో పెళ్ళికి ఇష్టంలేక ఆమె పారిపోయింది. బిజిలీ, రాధలు స్థానాలు మారారు. బిజిలీ సేఠ్‌సింగ్‌కు బుద్ధి చెప్పింది. సేఠ్‌సింగ్ రాధను హత్య చేయించాడు. బిజిలీ, అశోక్‌లు అరెస్టు అయినారు. తాము నిర్దోషులమని వారు ఎలా నిరూపించుకున్నారు? అదే తెరమీద చూడాలి.

బోహ్రా ఇంటర్నేషనల్ వారు గేవాకలర్‌లో నిర్మించిన యీ చిత్రంలో బిజిలీ, రాధ పాత్రలను స్నేహలత నిర్వహించింది. అశోక్‌గా దీపక్ హుషారుగా నటించాడు. రాజన్ హక్సర్ విలన్‌గా నటించాడు. మధుమతి, ఫర్యాల్‌ల నృత్యాలు బాగున్నాయి. మహమూద్ జూనియర్ కూడా వున్నారు. దర్శకుడు రాం కుమార్. సంగీతం ఉషా ఖన్నా. గిరీష్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా విడుదలైంది.


అత్మిలి అన్నం రత్నయ్య నాటక కళాపరిషత్ పోటీలో బందరు ఎల్.ఐ.సి. ఎంప్లాయీస్ ఫైన్‌ఆర్ట్స్ అసోసియేషన్‌వారు 'కథ కంచికి' నాటిక ప్రదర్శించి బహుమతు లందుకున్నారు

అనోఖీ అదా

రేఖ, జితేంద్ర, వినోద్‌ఖన్నా మెహమూద్, పద్మాఖన్నా, నజీర్‌హుస్సేన్, కన్హయ్యలాల్, మన్‌మోహన్‌కృష్ణ, సంతానా, [illegible] ప్రభృతి, జీవన్ ముదలగువారితో, దర్శక నిర్మాత కుందన్ కుమార్ [illegible] ఫిలింస్ బ్యానర్ క్రింద ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన హిందీచిత్రం 'అనోఖీ అదా'.

లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీతం సమకూర్చిన ఈ చిత్రాన్ని ఆంధ్రలో [illegible] ఫిలింస్ ఎక్స్ఛేంజి విడుదల చేస్తున్నారు.

అనోఖా దాన్
జూన్ 15 విడుదల

ఉత్తర బెంగాల్‌లోని చిన్న గ్రామంలో ఘనశ్యాం తార బాల్య స్నేహితులు. చదువు కోసం పట్నంవెళ్ళి తిరిగివచ్చిన పిదప ఇద్దరి మధ్య ఆప్యాయం ప్రేమగా మారింది. తార తండ్రి [illegible] అంటే జగదీష్‌రాయ్‌కి కిట్టదు. [illegible] అపవాదులు ప్రచారంచేశాడు. ఘనశ్యాం [illegible] చంపివేశాడు. గతిలేక విధిలేక తను పెళ్ళాడిన [illegible] బాదల్‌ను తార చంపింది. అండమాన్‌కు పంపబడ్డ ఘనశ్యాం అక్కడికే వెళ్లిన తార కలుసుకోండా? వారు నవజీవన మార్గంలో పయనించారా?

ధర్మేంద్ర, బెంగాలీతార [illegible], దిలీప్‌కుమార్, అభిభట్టాచార్య ముదలగువార నటించిన ఈ చిత్రానికి జగన్నాథ్ చటర్జీ దర్శకుడు, సలిల్‌చౌదరి సంగీత దర్శకుడు. ఎస్. ఎస్. ఫిలింస్ ద్వారా విడుదల కానున్న చిత్రమిది.

ఆన్సో

పిచ్చి ఆసుపత్రి నుంచి పారిపోయిన సునీల్‌ను డాక్టర్ రేఖ నర్సింగ్ హోమ్‌కు తీసుకు వచ్చారు. [illegible] మనసు డాక్టర్ [illegible] చిత్ర [illegible]. రేఖనే నిశ్చేయ అంతా [illegible] ఆమె [illegible] అయితే ఆమె [illegible] ఎవరు? [illegible] ఎందుకో [illegible] నారు. బేబీ కింగ్ ప్రొడక్షన్స్‌వారు సంజీవ్‌కుమార్, రీనా [illegible], పద్మాఖన్నా, కామినీ కౌశల్, మన్‌మోహన్, బిందు ముదలగు వారితో ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన హిందీచిత్రం కథాంశం యిది.

రవి టాండన్ దర్శకుడు. లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీత దర్శకులు.

వెరైటీ పిక్చర్స్ ఈ చిత్రాన్ని ఆంధ్రలో విడుదల చేస్తున్నారు.

లోకం మారాలి

[illegible], విజయలలిత, జానకి, రవిచంద్రన్, జయశంకర్, నగేష్ ఇంకా తదితరులతో వి. ఎస్. ప్రొడక్షన్స్‌వారు ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన సంచలనాత్మక తెలుగు చిత్రం 'లోకం మారాలి' ఈనెల 9 వ తేదీని విజయవాడలోను, తదితర కేంద్రాలలోను శ్రీ కల్యాణి పిక్చర్స్ ద్వారా విడుదలవుతుంది.

కె. బాలచందర్ డైరెక్టు చేసిన ఈ చిత్రానికి ఎం. ఎస్. విశ్వనాథం— [illegible] సంగీత దర్శకులు. నిర్మాత: కోమల.

రేష్మా ఔర్ షేరా

వహీదారెహమాన్, సునీల్‌దత్, రాఖీ, జయంత్, వినోద్‌ఖన్నా, బేబీగుడ్డీ, పద్మాఖన్నా, అమ్రీష్‌పురి, దులారి, అమితాబ్ బచ్చన్ ముదలగువారితో దర్శక నిర్మాత సునీల్‌దత్ అజంతా ఆర్ట్స్ బ్యానర్ క్రింద నిర్మించిన ఈస్ట్‌మన్ కలర్ హిందీచిత్రం 'రేష్మా ఔర్ షేరా' రెండు రాజపుత్ర తెగలమధ్య ఎల్లతరబడి కొనసాగుతున్న వైరాన్ని రేష్మా, షేరాలు ఎలా తుడవబెట్టించడానికి పూనుకొన్నది వివరిస్తుంది. ఈ చిత్రానికి జైదేవ్ సంగీత దర్శకుడు. [illegible] పిక్చర్స్ తరఫున మూర్తి ఫిలింస్ వారు ఆంధ్రలో ఈ చిత్రాన్ని విజయవాడ లీలామహల్‌లోను ఇతర కేంద్రాల్లోను ఈ నెల 9 న విడుదలచేస్తున్నారు.

ఫాగున్

పుస్తకాలు రాయడం తప్ప మరే సంపద లేని అల్లుడు గోపాల్ అంటే [illegible] దాన్లకు చిరాకు. అవమానాలు భరించలేక అతడు అత్తవారి ఇంటినుంచి వెళ్లిపోయాడు. శాంత కూతురును కన్నది. సంతోష్ డాక్టర్ సుమన్‌ను పెళ్ళిచేసుకొంది. తల్లి ఒంటరిగా వుండలేక కూతురి దగ్గరకే వెళ్ళి వారిదాంపత్య జీవితంలో జోక్యం పెట్టుకోసాగింది. జోక్యం పెట్టుకోగా వారి జీవితాలు విచ్ఛిన్నమయ్యే ప్రమాదం ఏర్పడింది.

అది ఎలా తప్పిందన్నదే [illegible] ఫిలింస్‌వారు వహీదారెహమాన్ ధర్మేంద్ర, జయబాధురి, విజయ్ అరోరా, ఓంప్రకాష్, జగదీప్ [illegible] ముదలగువారితో ఈస్ట్‌మన్‌కలర్‌లో నిర్మించిన హిందీ చిత్రం 'ఫాగున్' కథాంశం.

దర్శకుడు రాజేంద్రసింగ్‌బేడి. సంగీతం ఎస్. డి. బర్మన్, ఆంధ్రలో శ్రీ పద్మావతి ఫిలింస్ ద్వారా విడుదలవుతుంది.



చీరాలలో సుబ్బులక్ష్మిచే అపూర్వ వీణాగానం

చీరాల శ్రీ సరస్వతి సంగీతసభ వారి ఆధ్వర్యాన మే 31 తేదిన కుమారి మేడూరి సుబ్బలక్ష్మి వీణకచేరి జరిగింది. సభ అధ్యక్షుడు శ్రీ చీరాల వెంకట్రావు, చిరంజీవి సుబ్బలక్ష్మిని శ్రోతలకు పరిచయం చేశారు.

కుమారి సుబ్బలక్ష్మి [illegible] కచేరి జరిపి, మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్, ప్రసిద్ధ సంగీత విద్వాంసులు శ్రీ బా. మురళీకృష్ణ మొదలగు పెద్దల నుండి ప్రశంస నందుకుంది. ప్రసిద్ధ వైణికులు శ్రీ మేడూరి నరసింహారావు ఆమె తండ్రి. ఆయనే ఆమెకు గురువుగారు.

కుమారి సుబ్బలక్ష్మి కచేరి దర్బారువర్ణంతో ప్రారంభం అయింది. కళ్యాణిరాగంతో మంగళాంతమైంది. ఈ కచేరి శ్రోతలను ఆనందపు ముగ్ధులను చేసింది. వాతాపిగణపతిం అను గణపతి ప్రార్థనలోని నెరవులు, స్వరకల్పన ఎంత సున్నితంగాను, లయవిన్యాసంతో కూడి సభికులను ఆశ్చర్యచకితులను గావించినది. "[illegible]" రాగాలాపనలో ఈ బాలిక ప్రదర్శించిన మనోధర్మం ఉదాత్తమై రసజ్ఞుల మెప్పును పొందినది.

దీక్షితర్ గమకాలు ఈమె అతి సునాయాసంగా పలుకరించినది. జంట స్వరాలలో ఆమె వివిధ గతులలో చూపిన స్వరకల్పన విద్వాంసుల ప్రత్యేక ప్రశంసలకు పాత్రమైంది. [illegible] కన్నడ రాగంలో త్యాగరాజస్వామి వారి కీర్తన [illegible] అపూర్వమైన [illegible] కల్పితములైన సంగతులతో గల [illegible] ఒక ప్రత్యేకత. ధర్మావతి రాగంలో [illegible] కీర్తనలోని స్వరకల్పన చల్లని వెన్నెల జల్లులు కురిపించినది. కళ్యాణి రాగం తానం పల్లవి [illegible] సుందర లలితంగా [illegible] ఆకర్షించినది. మృదంగంపై వీణను అనుసరించుటలో శ్రీ కొప్పిడి సీతారాం కృతకృత్యులైనాడు.

శ్రీ పేరాల లక్ష్మణరావు కళాకారిణిని ప్రశంసించారు.

GUESS WHO IS READING SCREEN

STARS READ SCREEN — SANJEEV KUMAR

SCREEN

SCREEN—THE SUPERSTAR AMONG FILM NEWSPAPERS—
READ BY OVER ONE MILLION* FILM ENTHUSIASTS EVERY WEEK

Advertise in screen—Contact the
Advertisement Manager,
Indian Express Newspapers (Bombay) Private Limited
Express Towers, Nariman Point, Bombay-1. Phone No. 294838

*NATIONAL READERSHIP SURVEY.

12 వ వారం

"అయ్యా అయ్యా ఎందుకు గాయ్యా"
"నాకొకపీడర మీతాతయ్యా
చావగొట్టి పాతెయ్యాడానికేఈగొయ్యా"
"బాబూ బాబూ నీకెందుకురా ఆగొయ్యా"
"మీ అయ్యకు చేసే ఈ మర్యాద
రేపు నీకు చెయ్యాలి కదయ్యా"

ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్

తాత - మనవడు

నిర్మాత కె. రాఘవ
కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం దాసరి నారాయణరావు
సంగీతం రమేష్‌నాయుడు

ఆంధ్ర. తారకరామ
సీడెడ్ నవభారత్
నైజాం. శ్రీతారకరామ
మైసూరు. విశాల్ మూవీస్

THARAKARAMA

Rama Rao Arts

పాతిక ఏళ్ల కాలము...





8వ జూన్ 1948 నేను అరేబియా సముద్రము మీద నక్షత్రములను చూచేను మరియు పురాతనమైన స్ఫింక్స్ దగ్గరకు చేరే సరికి అరుణోదయము అయింది నేను ఆల్ప్స్ తెల్లని పర్వత శ్రేణి మీద నుండి విమానములో వెళ్లి పాత లండన్ నగరములో దిగేను.

నేను 40 సీట్లుగల ఘనమైన లాక్‌హీడ్ కన్‌స్టలేషన్‌లో హోరుమని సాంతా క్రుజ్ విమానాశ్రయములో దిగినపుడు నాకు ఆశ్చర్యముతో ఉక్కిరిబిక్కిరి అయింది ఎందుకంటె, యిప్పుడు నేను ఒక అంతర్జాతీయ ఎయిర్‌లైనుగా లెక్కకు వచ్చేను.

విమాన ప్రయాణము ప్రారంభించిన మొట్టమొదటి రోజున కరాచీలోని డ్రిగ్ రోడ్ నుండి పుస్‌మాత్ బయలుదేరి అప్పుడే పదహారు ఏళ్ల దీర్ఘకాలము అయింది నేను పుట్టినది 1932 సంవత్సరములో

8వ జూన్ 1948 నేను మనస్సులో పాడుకొంటూ పెదవులతో దేవుని పేరు జపిస్తూ కెయిరో మరియు జెనీవాల మీదుగా లండన్‌కు మొట్టమొదటి విమాన ప్రయాణము ప్రారంభించేను 25 ఏళ్ల అంత దీర్ఘ కాలము మన జాతీయ పతాకమును దూర దేశములకు ప్రపంచమంతటా ఎగిరించేను గాలిలో ఎంతో ఎత్తుగా ఆగిందనే మాట లేకుండా

నాకు జ్ఞాపక చిహ్నములుగా లభించిన వాటిలో మొదటి విమాన ప్రయాణపు కవర్లను మీరు యీ పేజీలో చూడగలరు

నా ప్రభుత్వమునకు ప్రజలకు, దేశ దేశముల యాత్రికులకు, ట్రావెల్ ఏజంట్లకు కార్యదక్షులైన ఉద్యోగులకు మరియు స్నేహితులకు, మెచ్చుకొనే వారికి నా హృదయపూర్వక వందనములను సమర్పిస్తున్నాను మీ సహాయమునకు మరియు అభిమానమునకు కృతజ్ఞతలను అర్పిస్తున్నాను

ఎయిర్-ఇండియా మీ జాతీయ ఎయిర్‌లైను దేశమునకు మీ అందరి అభిమానమునకు ఎల్లప్పుడూ యోగ్యముగా ఉండాలని కోరుకొంటున్నాను

కృతజ్ఞతాపూర్వకముగా

ఎయిర్-ఇండియా





Printed and Published by MADA BHUSHI KRISHNASWAMI on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA. VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★ Regd. No. H-6



ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి : 38 సంచిక : 150 విజయవాడ 9-6-1973 శనివారం 8 పేజీలు 16 పైసలు

గూడ్సు రైలును నడిపిన మరమనిషి

మాస్కో, జూన్ 8 : ఒకటిన్నర కిలో మీటర్ పొడవు, 9000 టన్నుల బరువుగల ఒక గూడ్సురైలు రెండు ఎలక్ట్రిక్ ఇంజన్ల సహాయంతో సోవియట్ శాస్త్రజ్ఞులు రూపొందించిన ఒక మరమనిషి (రాబట్) నడిపాడు. గూడ్సు రైలు మామూలుగా, ఎలాంటి చిక్కులు లేకుండా బయలుదేరి నిర్ణీత ప్రాంతాన్ని చేరుకున్నది.

మామూలు డ్రైవర్ వలె ఈ మరమనిషి కూడా మెలకువతో రైలును నడపగలిగాడని, దారిలో రైలునడకలోని మార్పులను, యంత్రాలలో గాలిఒత్తిడి, బ్రేకులను తనిఖీ చేయగలిగాడని సోవియట్ వార్తాసంస్థ తెలియజేసింది.

ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టే అన్నివిధాలైన నిర్బంధాల రద్దు

రాష్ట్రసమైక్యతకు అవసరమని 8 మంది మాజీమంత్రులతో సహా 21 మంది ఆంధ్ర శాసనసభ్యుల ప్రకటన

జూలై మొదటివారంలో హైదరాబాద్‌కు కేంద్రమంత్రులు శ్రీ దీక్షిత్, పంత్‌ల రాక

హైదరాబాద్, జూన్ 8: ఆంధ్రప్రదేశ్‌లో తరచు ప్రాంతీయతత్వాలకు, వైషమ్యాలకు కారణాలైన అన్నిరకాల నిర్బంధాలను, సమైక్యతకు అవరోధంగా ఉన్న అన్ని చీకాకులను రద్దుచేయటం అవసరమని ఆంధ్రప్రాంతంలోని సమైక్యతావాదులైన 21 మంది శాసనసభ్యులు నేడు స్పష్టంగా ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికై రాష్ట్ర సమైక్యతను పరిరక్షించటం ముఖ్యమని కూడా వీరు ఉద్ఘాటించారు.

కేంద్ర హోంమంత్రి శ్రీ దీక్షిత్, సహాయమంత్రి శ్రీ కె. సి. పంత్, జూలై నెల మొదటి వారంలో హైదరాబాద్‌కువచ్చి రాష్ట్ర సమైక్యతావాదులతోను, వేర్పాటువాదులతోను కూడా చర్చలు జరపగలరని తెలుస్తున్నది.

ఆంధ్ర ప్రాంతంలోని సమైక్యతావాదులైన కాంగ్రెస్ శాసనసభ్యులు గత మూడు రోజులుగా హైదరాబాద్‌లో సమావేశమై సమాలోచనలు జరిపిన అనంతరం 21 మంది శాసనసభ్యులు తమ వైఖరిని వివరిస్తూ నేడొక సంయుక్త ప్రకటనను జారీ చేశారు. "సమైక్య రాష్ట్రం" పట్లనే తమకు పూర్తి విశ్వాసం ఉన్నదని వీరు ఈ ప్రకటనలో ఉద్ఘాటించారు. ఈ ప్రకటనపై సంతకాలు చేసిన వారిలో 8 మంది మాజీ మంత్రులు కూడా ఉన్నారు.

"రాష్ట్రంలో తరచుగా ప్రాంతీయ తత్వాలు, వైషమ్యాలు తల ఎత్తటానికి కారణమైన అన్ని నిర్బంధాలను; చికాకులను తొలగించటం అవసరం" అని వీరు తమ సంయుక్త ప్రకటనలో స్పష్టం చేశారు.

"రాష్ట్రం నేడు ఎదుర్కొంటున్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించటానికై ఉభయ ప్రాంతాలలోని రాష్ట్ర సమైక్యతావాదులు, వేర్పాటు వాదులు కూడా ముందుకు వచ్చి కృషి చేయాలి" అని ఈ 21 మంది శాసనసభ్యులు విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రకటనపై మాజీ మంత్రులు శ్రీ ఉసగాని భగవంతరావు, శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, శ్రీ అనం వెంకటరెడ్డి, శ్రీమతి బి. జయప్రద, శ్రీ జి. సోమశేఖర్, శ్రీ సి. సి. దాస్, శ్రీ అమరనాథ్‌రెడ్డి, శ్రీ ఎం. వి. కృష్ణారావు, శాసనసభ్యులు శ్రీ ఎం. తులసీదాస్, శ్రీ కోన ప్రభాకరరావు, శ్రీ ఎం. ఎం. రత్నం, శ్రీ హబీబుల్లా, శ్రీ ఎం. నాసర్‌బేగ్, శ్రీమతి టి. ఇ. ఎస్. ఆనందబాయి, శ్రీమతి బి. కళావతి, శ్రీ ఇ. అయ్యపురెడ్డి, డాక్టర్ ఎం. ఆర్. డిన్, శ్రీ అసిఫ్ పాషా, శ్రీ కె. రామమోహన్, శ్రీ కె. సోమేశ్వరరావు, శ్రీ పి. శేషావతారం, సంతకాలు చేశారు.

శ్రీ చెన్నారెడ్డికి శ్రీ దీక్షిత్ లేఖ

రాష్ట్రంలో పూర్తిగా ప్రశాంత పరిస్థితులు ఏర్పడిన తర్వాతనే, రాష్ట్ర సమస్యకు "సుస్థిరమైన, అన్నివర్గాలకు ఆమోదకరమైన" పరిష్కారం సాధించటం అవసరమని కేంద్ర హోం మంత్రి శ్రీ దీక్షిత్ ఇటీవల తెలంగాణా కాంగ్రెస్ ఫోరమ్ అధ్యక్షుడైన శ్రీ చెన్నారెడ్డికి వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

జూలైలో శ్రీ దీక్షిత్ శ్రీ పంత్‌ల రాక

కేంద్ర హోమ్ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ జూలై మొదటి వారంలో హైదరాబాద్‌కు వచ్చి రాష్ట్ర సమస్య పరిష్కారానికై సమైక్యతా వాదులతోను, వేర్పాటు వాదుల

మిగతా 2 వ పేజీలో

భలే - భలే

మీన అమ్మాయి యీ సంబంధాన్ని కాదనే అవసరం యిక లేదు — రాజేష్ ఖన్నాకు పెళ్ళి అయింది !

దక్షిణ వియత్నాంలో భీషణ పోరాటం

సైగాన్, జూన్ 8: దక్షిణ వియత్నాంలోని డెల్టా ప్రాంతంలో ప్రభుత్వ సైనికులపై సైగాన్ సైనికాధికారులు నేడు ప్రకటించారు. ఈ పోరాటం దృష్ట్యా సైనిక దళాలలోని అనేక పటాలాలను "సంసిద్ధంగా" ఉండవలసినదిగా హెచ్చరించినట్లు అధికారులు తెలియజేశారు.

సైబీరియానుంచి అమెరికాకు సహజవాయువు సరఫరా

1000 కోట్ల డాలర్లు వ్యయమయ్యే ప్రాజెక్టుపై రష్యా, అమెరికన్ కంపెనీల మధ్య ఒప్పందం

మాస్కో, జూన్ 8: సైబీరియా నుంచి అమెరికా పశ్చిమ తీరానికి సహజవాయువును తరలించే టందుకు వెయ్యికోట్ల డాలర్ల ఖర్చుతో ఒక ప్రాజెక్టును అభివృద్ధి పరచడానికి సోవియట్ యూనియన్, రెండు అమెరికన్ కంపెనీలు నేడు ఒక ఒప్పందంపై సంతకాలు చేశాయి.

అమెరికన్ కంపెనీకి చెందిన శ్రీ ఆర్మండ్ హామర్ ఈ ఒప్పందాన్ని గురించి విలేఖరుల సమావేశంలో వెల్లడించారు.

ఈ ప్రాజెక్టు అమలుకు ఉభయ దేశాల ప్రభుత్వాలు అంగీకరించవలసి వున్నది.

మైసూరు రాజకీయాలలో కల్లోలం సృష్టించి, ఒక మంత్రి రాజీనామాకు కారణ భూతురాలైన కుమారి సుమిత్రాదేశాయ్

విజయవాడలో స్త్రీ హత్య

విజయవాడ, జూన్ 8 . ఇక్కడ కొత్తపేటలో నిన్న రాత్రి 9—30 గంటల ప్రాంతంలో ఈలేపు పాపాయమ్మ (35) అనువామె కత్తిపోట్లకు గురై మరణించింది. ఆమె మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చిరు. నేటి ఉదయం శవ పరీక్ష జరిగింది.

పాపాయమ్మ పని చేసుకుని బ్రతుకుతున్నదనీ, ఆమెకు భర్త ఉన్నాడనీ, పోలీసులు తెలిపారు. కొద్ది సంవత్సరాలుగా పాపాయమ్మ ఒక వ్యక్తితో అక్రమ సంబంధం కలిగి యున్నదనీ, ఇటీవల ఆ వ్యక్తి పిలిచినప్పటికీ ఆమె వెళ్ళనందున మరో వ్యక్తితో ఆమె అక్రమ సంబంధం కలిగి యుండటం చూచి మొదటి వ్యక్తి ఆమెను నిన్న రాత్రి ఒక కొట్టు గదిలోకి పిలిచి కత్తితో పొడిచినట్లు పోలీసులు అందజేసిన సమాచారాన్ని బట్టి తెలిసింది. హంతకుడు తర్వాత తనను తాను హత్య చేసుకుందామని ప్రయత్నించాడని, ప్రాణం ఒప్పక కత్తితో శరీరం మీద గీతలు పెట్టుకున్నాడనీ పోలీసులు చెప్పారు. హంతకుని పోలీసులు అరెస్టు చేశారు. అతను ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. లైంగిక సంబంధమైన అసూయే ఈ హత్యకు కారణమని చెప్పబడింది.

సి. సి. ఎస్. ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. కృష్ణమూర్తి, 2 వ టవున్ పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. ఏరిభద్రరావు, డి. ఎస్. పి. శ్రీ షేక్ మహమ్మద్ మహబూబ్, సి. సి. ఎస్. సబిన్స్పెక్టర్ శ్రీ కె. శ్రీనివాసరావులు రూరల్ డి. ఎస్. పి. శ్రీ కె. సిహెచ్. వెంకటరెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నారు.

పెట్రోలియం ఉత్పత్తుల ధరల హెచ్చింపువలన గృహిణులకు ఇబ్బంది

వంటలకు వినియోగించే గ్యాస్ ఖరీదు పెరుగుదల : నూనెశుద్ధి కర్మాగారాలకు అదనంగా రు. 50 కోట్ల లాభం

న్యూఢిల్లీ, జూన్ 8: పెట్రోలియం ఉత్పత్తుల ధరలను హెచ్చించాలని ప్రభుత్వంగైకొన్న నిర్ణయం వలన మనదేశంలోనినూనెశుద్ధి పెట్రోలియం కంపెనీలకు ఏడాదికి సుమారు రు. 50 కోట్ల మేరకు లాభాలు వస్తాయి.

వంటలకు ఖాల్‌గ్యాస్ మొదలైన గ్యాస్‌లు వినియోగించేవారు ఎక్కువగా నష్టపోతారు. జూన్ 11వతేదీ నుండి గ్యాస్‌ధర సిలిండర్‌కు 71 పైసల చొప్పునపెరుగుతుంది.

మోటార్ గాసోలిన్ ధరలు కూడా పెరుగుతాయి. మామూలుగా వినియోగించే మోటారు స్పిరిట్ ధర ఇప్పటికంటె లీటర్‌కు 2.88పైసలుపెరుగుతుంది. వాణిజ్యమైన మోటార్ స్పిరిట్ (ఆక్టేన్ అధికంగా కలది.) ధర లీటర్‌కు 3.5 పైసలుపెరుగుతుంది.

ప్రభుత్వ నిర్ణయంవలన పెట్రోలియం ఉత్పత్తుల ధరలు ఇప్పటికంటె 16 శాతం పెరుగుతాయి.

కిరోసిన్ ధరను హెచ్చించరాదన్న నిర్ణయంవలన రిఫైనరీలకు నష్టం ఏమీ ఉండదు.

'రాజకీయాలనుండి విరమించటం లేదు'

శ్రీ సి. బి. గుప్త స్పష్టీకరణ

లక్నో, జూన్ 8 : రాజకీయాల నుండి తాను విరమించుకోనున్నట్లు ప్రచారం అయిన వదంతులను యు. పి. పాత కాంగ్రెస్ నాయకుడు శ్రీ సి. బి. గుప్త నేడు ఖండించారు.

ఉత్తర ప్రదేశ్ శాసనసభకు త్వరలో జరగనున్న ఎన్నికలలో తాను పోటీచేసే విషయం, తన పార్టీ పార్లమెంటరీ బోర్డు నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని శ్రీ గుప్త చెప్పారు.

ఇండియా, పాకిస్తాన్‌ల పౌర విమాన ప్రయాణాల సమస్య

ఇస్లామాబాద్, జూన్ 8: ఇండియా, పాకిస్తాన్‌లకు చెందిన పౌర విమానాలు ఈ దేశాల గగనతలాలపై ప్రయాణించే సమస్యను ఇండియాతో చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని పాకిస్తాన్ కోరుతున్నట్లు రావల్పిండిలో అధికార ప్రతినిధి ఒకరు నిన్న తెలియజేశారు. పాక్ పౌర విమానాల ప్రయాణాలపై ఇండియా విధించిన నిషేధంపై పాకిస్తాన్ చేసిన ఫిర్యాదు విచారణను వాయిదా వేయ వలసినదిగా పాక్ ప్రభుత్వం అంతర్జాతీయ పౌరవిమాన సంస్థను కోరినట్లు కూడా ఈ ప్రతినిధి తెలియజేశారు.

నిమజ్జనం

జబల్‌పూర్, జూన్ 8 రాష్ట్రీయ స్వయం సేవక్‌సంఘ నాయకుడు స్వర్గీయ శ్రీ గోల్వాల్కర్ అస్థికలను నేటి ఉదయం ఇక్కడ నర్మదా జలాలలో నిమజ్జనం చేశారు.

బెలూచిస్తాన్‌కు త్వరలో పాక్ పార్లమెంటరీ ప్రతినిధివర్గం

ప్రతిపక్షాల పట్టుదలకు భుట్టో ప్రభుత్వం సమ్మతి

న్యూఢిల్లీ, జూన్ 8: అల్లకల్లోలంగా వున్న బెలూచిస్తాన్‌కు అన్ని పక్షాలతోకూడిన ఒక పార్లమెంటరీ ప్రతినిధివర్గాన్ని పంపడానికి పాకిస్తాన్‌లోని ప్రతిపక్షాలు భుట్టో ప్రభుత్వం చేత ఒప్పించ గలిగాయి.

ప్రతిపక్షాల కోర్కెను పాక్ ప్రభుత్వం జాతీయ అసెంబ్లీలో నేడొక తీర్మానంద్వారా అంగీకరించింది. ఈ తీర్మానాన్ని పాక్ న్యాయశాఖ మంత్రి శ్రీ అబ్దుల్ హఫీజ్ పీర్జాదా ప్రతిపాదించారు. ప్రతిపక్షాలు గతంలో అసెంబ్లీలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. శ్రీ పీర్జాదా ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. బెలూచిస్తాన్‌కు వెళ్ళే ప్రతినిధివర్గంలోని తొమ్మిది మంది సభ్యుల పేర్లను కూడా ఈ తీర్మానం పేర్కొన్నది. ఈ ప్రతినిధివర్గంలో బర్తరఫ్ కాబడిన నేషనల్ అవామీపార్టీ గవర్నరు శ్రీ గౌస్‌బక్షి బిజెంజో కూడా వున్నారు.

ఈ ప్రతినిధివర్గం రెండు వారాలలో బెలూచిస్తాన్‌లోని పరిస్థితిగురించి అసెంబ్లీకి తెలియ జేయవలసి వుంటుందని పాకిస్తాన్ రేడియో ప్రకటించింది. బెలూచిస్తాన్‌లో అరాచకం ఏర్పడిందని పేర్కొని అక్కడికి సైన్యాన్ని తరలించడం జరిగింది. ఈ ప్రతినిధివర్గం బెలూచిస్తాన్‌కు ఎప్పుడు బయలుదేరి వెళ్ళేది పాక్ రేడియో తెలియ జేయలేదు.

ఆమోదయోగ్యమైన పరిష్కారం కుదిరేవరకు నాయకత్వ సమస్య లేదు

ఉభయప్రాంతనాయకులకు కేంద్రం స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూన్ 8: ఆంధ్రప్రదేశ్ పరిస్థితికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ వైఖరిలో ఎట్టి మార్పు లేదు. అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం సాధించేవరకు రాష్ట్రపతి పాలన కొనసాగాలి. ఈ లోగా నాయకత్వం విషయమై ఎట్టి సంప్రతింపులు వుండరాదన్నదే కేంద్ర ప్రభుత్వ అభిమతం.

ఈ వైఖరి గురించి కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర, తెలంగాణా ఉభయ ప్రాంతాలకు చెందిన నాయకులకు స్పష్టం చేయడం కూడా జరిగింది.

రాష్ట్ర సమైక్యతను పరిరక్షించడానికి కృషిచేస్తున్నవారు పాకులాడే నాయకత్వం కోసం ఎవరూ పోటీ పడరాదని కేంద్రప్రభుత్వ పదేపదే స్పష్టం చేసింది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఇంతవరకు సమైక్యతావాదులను, ప్రత్యేకవాదినాయకులను కూడా కలుసుకొని చర్చించడం జరిగింది. ప్రధాని వారి అభిప్రాయాలను శ్రద్ధగా విన్నారు కాని, వారికి ఏ విషయం కూడా చెప్పలేదు

అయితే, రెండవ దశ చర్చలలో మాత్రం, సమైక్యరాష్ట్ర పరిధిలో తమకంతటాము ఒక పరిష్కారానికి వస్తే యుక్తంగా వుండగలదని, అందుకు సర్కారుకోసం ప్రయత్నం చాలని సమైక్యతావాదులకు సూచించడం జరిగింది.

కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె రఘురామయ్య ఇటీవల హైదరాబాద్ సందర్శించడంలో అంతర్యం, కేవలం ఉభయ ప్రాంతాలనాయకులను కలుసుకొనడమేగాకుండా ప్రస్తుత పరిస్థితి గురించి స్వయంగా తెలుసుకోవాలని అభిలషించడమే.

సమస్య పరిష్కారం విషయంలో తొందర పాటు తగదని ప్రారంభం నుంచి కూడా శ్రీ రఘురామయ్య పదేపదే విజ్ఞప్తి చేస్తున్న దృష్ట్యా, రాష్ట్ర పరిస్థితిపై ఆయన సమర్పించే నివేదికలను, కాంగ్రెసు అధిష్ఠానవర్గం తప్పక ప్రాముఖ్యం ఇవ్వగలదనడంలో ఎట్టి సందేహం లేదు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం చైర్మన్ శ్రీ రాజనర్సింగ్ ఒక పథకాన్ని రూపొందించి, దానిని ప్రధానిచేత, ఇతరుల చేత అంగీకరింపచేయ డానికి ప్రయత్నించారు. అయితేఆయన అనుసరిస్తున్న విధానంలో వున్న సందేహమల్లా ఒక్కటే—ఆయనను ఆ పథకం అమలు చేయమని ఆదేశిస్తే, ఎంతవరకు చేయగలుగుతారనేదే సమస్య. మరొక మాటలో చెప్పాలంటే డాక్టర్ చెన్నారెడ్డి వంటి వ్యక్తులను ఆయన కలుపు రాగలరా అనేదే చిక్కిరి సందేహాస్పదంగా వున్నది. సైగా మాజీముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావుముఖ్యరాష్ట్ర రద్దు సమస్యపై శ్రీ రాజనర్సింగ్‌తో విభేది స్తున్నారు కూడా.

జంటనగరాలలో ఆంధ్రులకు విద్యాసౌకర్యాలు

రెండు డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదన

హైదరాబాద్, జూన్ 8: ఆంధ్రప్రాంతంవిద్యార్థులకు ఇతోధికంగా విద్యా సౌకర్యాలు కల్పించే నిమిత్తం జంటనగరాలలో కేంద్రం ఆధ్వర్యాన రెండు కళాశాలలు నెలకొల్పాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచించింది.

ఒకటి సికింద్రాబాద్‌లోను, ఒకటి హైదరాబాద్‌లోను రెండు కళాశాలలు ప్రారంభించాలని ప్రతిపాదించబడింది. ఇదివరకే రాష్ట్ర రాజధానిలో 6 జూనియర్ కళాశాలలు ఉంటాయి. వీటికి రు 6 లక్షలు మొదలురు 7 లక్షల వరకు డబ్బుఇస్తారు. ఈ కళాశాలలన్నింటిలోనూ ఆడపిల్లలకు కూడా విద్యాబోధన ఉంటుంది

ఇంజనీరింగ్, వైద్య వృత్తి కళాశాలలలో ఆంధ్ర విద్యార్థులను చేర్చుకోడానికి గాను ప్రస్తుతం ఉన్నసీట్ల సంఖ్య పెంచే నిమిత్తం కొన్ని పథకాలను కూడా కేంద్రానికి పంపినట్లుఅధికారవర్గాలవారు వెల్లడించారు.

ఈ పథకాలకు కేంద్రం ఆమోదంకోసం రాష్ట్ర ప్రభుత్వం నిరీక్షిస్తున్నదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

అడ్మిషన్లకుగాను ముల్కీ సర్టిఫికెట్లు చూపమని అడిగే పనిలేకుండా రాష్ట్ర రాజధానిలో కేంద్ర యూనివర్సిటీ స్థాపించితే బాగుంటుందని కూడా రాష్ట్ర ప్రభుత్వం ఒకప్పుడు ఆలోచించింది.

అయితే, గతవిద్యాసంవత్సరంలో సుమారు 50 మంది ఆంధ్రవిద్యార్థులు సాంకేతిక నగర కళాశాలల్లో అడ్మిషన్లకోసం ప్రభుత్వ సహాయాన్ని అర్థించడం జరిగింది. వాస్తవ స్థితి ఇలా ఉండడం దృష్ట్యా ఈ ప్రతిపాదన అనవసరమని ప్రభుత్వం గ్రహించింది. ఈ విద్యార్థులకు కొన్ని ప్రైవేటు కళాశాలలలో సీట్లు సమకూర్చడం జరిగిందని అధికారులు తెలియజేశారు.

మనీలా, జూన్ 8 : మనీలాకు 240 మైళ్ళ దూరంలోని నంగులయాన్ వద్దలో ఒక ప్రయాణీకుల బస్సు పడిపోయినందున కనీసం 15 మంది ప్రయాణీకులు అయివుండవచ్చునని మరణించి ఉంటారని అధికార వర్గాలవారు తెలియజేశారు.

అమెరికా వ్యోమయాత్రికులచే సౌరఫలకం మరమ్మతు కార్యక్రమం ముగింపు

హ్యూస్టన్, జూన్ 8 : స్కైలాబ్ నుండి అమెరికన్ వ్యోమ యాత్రికులు పెను ఒకటిలో బయటకు వచ్చి నాలుగు గంటలపాటు రోదసీలో విహరించారు. సౌర ఫలకాన్ని మరమ్మత్తు చేయడం ద్వారా మనుపు పెనుగా చేయని అత్యంత సాహసోపేతమైన కార్యక్రమాన్ని నిర్వహించ గలిగారు. 270 మైళ్ళ ఎత్తున వినువీధిలో స్కైలాబ్ వెలుపలకు వచ్చి సౌరఫలకాన్ని మరమ్మత్తు చేయడం వల్ల అంతరిక్ష పరిశోధనశాలకు అవసరమైన విద్యుత్తు లను వసతేయడం ప్రారంభించాయి.

మే 14వ ప్రయోగించిన స్కైలాబ్‌కు అమర్చిన 30 అడుగుల సౌరఫలకం చెడిపోయినందున 260 కోట్ల డాలర్ల వ్యయంతో రూపొందించిన స్కైలాబ్ పరిశోధన కార్యక్రమం విఫలం కాగలదేమో నని భయ సందేహాలు ఏర్పడినవి.

వ్యోమయాత్రికులు మరమ్మత్తు కార్యక్రమంలో ఉండగా స్కైలాబ్ పసిఫిక్ సముద్రంపై పయనించింది. వ్యోమ యాత్రికులు మొదట స్కైలాబ్ వెలుపలకు రాగానే మొదట చీకటిగా వుంది. ఒక అరగంటసేపు వేచివున్న తరువాత తిరిగి సూర్యుని వెలుతురు వచ్చిన అనంతరం మరమ్మత్తు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

వ్యోమ యాత్రికులు పరిశోధనలు నిర్వహించడమే కాక, మరమ్మత్తు కార్యక్రమాన్ని నిర్వహించడం ఇదే మొదటి సారి. స్కైలాబ్ నుండి బయటకు వచ్చిన తరువాత కాన్రాడ్, కెర్విన్, స్కైలాబ్ నుండి దూరంగా విడిపోకుండా ఏర్పాట్లు చేసుకున్నారు. నూనమూలు ఇంజనీర్ల వలె వీరు రోదసీలో అతి సునాయాసంగా మరమ్మత్తు పూర్తి చేశారు.

బయటకు రాగానే స్కైలాబ్ లో దీపాలు తొలగించారు. ప్యానెల్లు తీసివేశారు. మరమ్మత్తు కార్యక్రమానికి అవసరమైన బోల్టులను బయట వెలిగించే నిమిత్తం ఈ పని చేశారు.

వ్యోమ యాత్రికులు రెండు వారాలుగా అనేక ఇబ్బందులకు గురి అయ్యారు. వారి కనీసావసరాలకు తగినంత మేరకు సూర్యశక్తి విద్యుచ్ఛక్తి సరఫరా అయేది. మరమ్మత్తు కార్యక్రమం పూర్తికాని పక్షంలో స్కైలాబ్ పరిశోధన కార్యక్రమం దాదాపు విఫలమయి ఉండేది.

మధ్యప్రదేశ్‌లో పాఠ్య పుస్తకాల జాతీయంపై రిట్ పిటిషన్

న్యూఢిల్లీ, జూన్ 8: మధ్యప్రదేశ్‌లో పాఠ్యపుస్తకాల ప్రచురణను జాతీయం చేయటానికి ప్రభుత్వం గైకొంటున్న చర్యలను సవాలు చేస్తూ, జబల్‌పూర్‌కు చెందిన పుస్తక ప్రచురణసంస్థ "నర్మద ప్రింటింగ్ వర్క్స్" సుప్రీంకోర్టులో రిట్‌పిటిషన్ దాఖలు చేశారు. న్యాయమూర్తి శ్రీ ఎ. కె. ముఖర్జీ ఈ పిటిషన్ విచారణకు ఆమోదిస్తూ, మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసు జారీ చేయాలని ఆదేశించారు.

హైస్కూళ్లలో కొన్ని పాఠ్య పుస్తకాలను నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం క్రిందటి మే 23 వ తేదీన జారీ చేసిన ఉత్తరువును అమలు జరపరాదని కూడా న్యాయమూర్తి ఆదేశించారు.

ధనశక్తిపై విజయానికి ఉత్తమాధికారులు

ధనశక్తిని జగన్మాతకొరకు తిరిగి జయించే ప్రయత్నమును ఉత్తమాధికారులై తేజరిల్లగలవారు అహంకారము నుండి సంపూర్ణముగా విముక్తులై, ఎట్టి విజ్ఞానములున్ను, సంకోచములు లేకుండా పరాశక్తికి తమను దానము అర్పించుకొని శక్తిమంతములైన నిపుణతగల కరణములుగా రూపొందగలవారు మాత్రమే. ఇందుకు గావలసిన పనిముట్లు, ముఖ్యంగా ప్రకృతిసంపద వారియందు అవశ్యముగ అమరియుండవలెను.

— శ్రీ అరవిందుడు

ఆంధ్రప్రభ

1973 జూన్ 9, శనివారం

పరిష్కారప్రతిపాదనల పరిశీలన-2

మూడు మాసాలక్రితం మాజీ మంత్రి శ్రీ బుకలాపు లక్ష్మణదాసు, శాసనసభసభ్యుడు శ్రీ కాజ రామనాథం ఆంధ్రప్రదేశ్ సమైక్యత సంరక్షణకు తెలంగాణా నాయకులు ఎంతవరకు ఆంధ్ర ప్రాంతంవారి కోరికలను అంగీకరింపగలరో స్పష్టంగా ప్రకటించడం అవసరమని సూచించిన తరువాత ప్రథమంగా ప్రాంతీయసంఘం అధ్యక్షుడు శ్రీ కోదాటి రాజమల్లు ఖచ్చితమైన ప్రతిపాదనలు చేశారు. ముల్కీ నిబంధనలు, ప్రాంతీయసంఘం, ప్రత్యేక లెక్కల పద్ధతితోసహా రాష్ట్ర సమైక్యతకు భంగం కల్గించేవి అన్నీ తొలగాలని శ్రీ రాజమల్లు ప్రకటించగా తెలంగాణా నాయకులు కొందరు తీవ్రంగా ఆక్షేపించారు. తెలంగాణావారి హక్కులను అమ్మివేస్తున్నారని ఆరోపించారు. ఈ విధంగా ప్రారంభమైన తర్జనభర్జనలనుంచి ఎన్నో ప్రతిపాదనలు బయటపడినవి. మాజీ మంత్రి శ్రీ అక్కిరాజు వాసుదేవరావు శ్రీ రాజమల్లు సూచనలను నిర్నిబంధంగా సమర్థిస్తూ రాష్ట్ర సమైక్యతకు తీవ్రప్రతిబంధకంగా వుంటున్న మాజీ ముఖ్యమంత్రి కాంగ్రెసుపార్టీ నాయకత్వంనుంచి తక్షణం తప్పుకోవాలని హెచ్చరిక చేయడంతో పరిష్కార ప్రతిపాదనలను రూపొందించడంలో వ్యక్తిగత ఆపేక్షలకు ప్రాధాన్యం ఏర్పడింది. పరిష్కార ప్రయత్నాలు నాయకత్వం సమస్యతో ముడిపడిపోయినవి. ఈ పరిస్థితులలో ఆంధ్రప్రాంతానికి చెందిన సమైక్యతావాదులు పరిష్కార ప్రయత్నాలకు గాక నాయకత్వ వ్యవహారానికి ప్రధానస్థానమిచ్చి కాంగ్రెసుపక్ష ప్రస్తుత నాయకుని ఆధ్వర్యంలో రూపొందే పరిష్కార పథకాన్ని సమర్థిస్తూ రావడంవల్ల ఇతర తెలంగాణా నాయకులు సాహసించి అభ్యుదయకరమైన పరిష్కారంసూచింపలేకపోయినారు.

అయినా, మాజీ పరిశ్రమలమంత్రి శ్రీ జలగం వెంగళరావు, శ్రీ రాజమల్లు, సూర్యాపేట ప్రకటనలోని సందిగ్ధాన్ని తొలగించి కొంతవరకు స్పష్టమైన ప్రతిపాదనలు చేసినా ఆంధ్రప్రాంత సమైక్యతావాదుల వైఖరిలో మార్పు రాలేదు. శ్రీ వెంగళరావు ముల్కీ నిబంధనలు, ప్రాంతీయ సంఘం రద్దు అయినందున తెలంగాణా ప్రాంతానికి నష్టం ఏమీ వుండదని నిరూపించినా కొందరు తెలంగాణా నాయకులు ఆ ప్రతిపాదనలను వ్యతిరేకించారు. ఈ విధంగానే కార్మికశాఖ మాజీ మంత్రి శ్రీ టి. అంజయ్య త్రిసూత్ర పంచసూత్ర పథకాలను ప్రతిపాదించినప్పటికీ పరిస్థితులలో మార్పు రాలేదు. ఈ దశలో తెలంగాణా, ఆంధ్రప్రాంత సమైక్యతావాదులు 38 మంది పైగా అటు అందక, ఇటు పొందక వుండే ఒక సుదీర్ఘ ప్రకటన చేశారు. ఇవన్నీ కూడా అసలు సమస్యలను ఎదుగున వేయడానికి, నిజాయితీగా పరిష్కారానికి జరిగే ప్రయత్నాలకు ప్రతిబంధకాలు కల్పించడానికి మాత్రమే తోడ్పడినవి.

ఇప్పటివరకు వెలువడిన పరిష్కార పథకాలలో పరిశీలనార్హమైనవి తెలంగాణా మాజీమంత్రులు కొందరు సంయుక్తంగా వెల్లడించిన ప్రతిపాదనలే. క్రిందటివారం తెలంగాణానాయకులు కొందరు ఇందుకు భిన్నమైన సూచనలు చేస్తూ పరతులు లేని సమైక్యాంధ్రప్రదేశ్ ప్రతిపాదన తెలంగాణాలో దార్ఢ్య చర్యలను ప్రోత్సహింపగలదని హెచ్చరించారు. అయితే వీరి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు ఆంధ్రప్రాంతంలో పెరిగి ఉద్యమం సన్నద్ధమౌటానికి అవసరమైన పరిస్థితులను కల్పిస్తున్నవి.

తెలంగాణా మాజీ మంత్రుల ప్రతిపాదనలు ఆంధ్రప్రాంత ప్రజల కోరికలను కొంతవరకు తీర్చకలిగినా తెలంగాణాకు మాత్రం ఏమాత్రం నష్టాన్ని కల్గించడంలేదు. న్యాయమూర్తి ఓబుల రెడ్డి ముల్కీ అంటే ఎవరు అన్న ప్రశ్నపై ఇచ్చిన తీర్పును మరొక న్యాయస్థానం కాదనేవరకూ ముల్కీ నిబంధనలవల్ల తెలంగాణా ప్రాంతీయులకు నష్టమేగాని లాభం కలగదు. కనుక తెలంగాణా జిల్లాల్లో 1980 వరకూ ముల్కీ నిబంధనలు అమలులో వుండాలని సూచిస్తున్న తెలంగాణా నాయకులు తెలంగాణా ప్రాంతీయులకు గల ఉద్యోగావకాశాలను పరిమితం చేస్తున్నారు. అంతకంటే జిల్లాల్లో ఉద్యోగుల ఎన్నిక జిల్లా ప్రాతిపదికగా జరగాలన్న ప్రతిపాదన తెలంగాణా ప్రాంతీయులకే అన్ని ఉద్యోగాలను లభింపచేసి ఎక్కువ ప్రయోజనాన్ని సమకూరుస్తున్నది. అట్లాగే ఇప్పటి ప్రాంతీయసంఘాన్ని రద్దు చేసి రాష్ట్రంలోని వెనుకపడిన ప్రాంతాల అభివృద్ధికై ఒకే చట్టబద్ధమైన బోర్డును నియమించాలన్న ప్రతిపాదన తెలంగాణాలో వెనుకపడిన ప్రాంతాలకు ఎక్కువ సహాయం లభించడానికి తోడ్పడుతుంది. తెలంగాణా మాజీ మంత్రుల ప్రతిపాదనలకు ప్రత్యామ్నాయంగా వెలువడిన ప్రతిపాదనల ప్రకారం ప్రస్తుత ప్రాంతీయసంఘానికి విద్య, ఉద్యోగ విషయాలపై అజ్మాయిషీ అధికారం రద్దు అవుతూ మొత్తం తెలంగాణా అభివృద్ధికి ఈ సంఘం బాధ్యత వహించడంవల్ల తెలంగాణాలోని వెనుకపడిన ప్రాంతాలపట్ల ప్రత్యేకశ్రద్ధ వహించడానికి అవకాశం లేకుండా పోతుంది. అభివృద్ధి కార్యక్రమాలపై ప్రాంతీయ సంఘానికి అధికారం వుండినప్పటికీనీ చెప్పుకోతగ్గ అభివృద్ధి జరగలేదనీ, నిధులు వృధా అయినవనీ తెలంగాణా నాయకులే అంగీకరించారు. మాజీ మంత్రుల ప్రతిపాదనవల్ల మరొక ప్రయోజనం కూడా వుంటున్నది. వెనుకపడిన ప్రాంతాల అభివృద్ధి బోర్డునకు చట్టబద్ధమైన అధికారాలు ప్రతిపత్తి ఏర్పడనున్నందున ఆ సంస్థ నిర్వహణలో రాజకీయాలు ప్రవేశించే అవకాశం అంతగా వుండదు. ఇప్పటి ప్రాంతీయ సంఘానికి చట్టబద్ధమైన అధికారాలు లభించే సూచనలు లేవు. ఇందుకై దాదాపు అయిదు సంవత్సరాలుగా ఆందోళన సాగినా ప్రయోజనం లేకుండా పోయింది.

ఇక తెలంగాణా ప్రాంతంవారికి విద్యాసౌకర్యాలను కల్పించేందుకు వరంగల్లులో ప్రత్యేక విశ్వవిద్యాలయం ఏర్పాటుకావడంవల్ల, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉమ్మడి విశ్వవిద్యాలయంగా మార్పు చెందినా తెలంగాణాకు రెండు విశ్వవిద్యాలయాలు ఏర్పడినట్లవుతుంది. తెలంగాణా జిల్లాలలో ఒకటి రెండు వైద్య, ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు కాగలవు. తెలంగాణా ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినా ఈ పనులు ఇంతలో జరిగే అవకాశం లేదు. ఇటీవలి ఆందోళన ఫలితంగా రాజధానీనగర ప్రాధాన్యం తగ్గి రెండు ప్రాంతాల జిల్లాలకు ప్రాధాన్యం హెచ్చి సామాన్యంగా జరగని అనేక ప్రజోపయోగ కార్యక్రమాలు అమలుజరగవలసిన అవసరం ఏర్పడింది.

ఆస్ట్రేలియా ప్రధాని భారతదేశ సందర్శన

ఆస్ట్రేలియా, భారతదేశాల సంబంధాలు వుండవలసినంత సన్నిహితంగా, దృఢంగా లేవని ఈ వారం భారతదేశసందర్శనకువచ్చిన ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఎడ్వర్డ్ గా విట్లామ్ భారత ప్రధానమంత్రి సోమవారం ఇచ్చిన విందులో వెల్లడించినఅభిప్రాయాలనుభారత ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో గమనించవలసి వుంది. గతంలో ఆస్ట్రేలియా ప్రభుత్వం అనుసరించిన శ్వేత ఆస్ట్రేలియా విధానం ఈ రెండు దేశాల స్నేహసంబంధాలు వృద్ధికావడానికి అవరోధమై వుండవచ్చును. భారతదేశానికి సంబంధించిన అనేక వ్యవహారాల్లో వెనుకటి ఆస్ట్రేలియాప్రభుత్వం స్వతంత్రంగా వ్యవహరించడానికిబదులు బ్రిటన్, అమెరికాలను అనుసరించి యుండటంవల్ల కూడా భారత, ఆస్ట్రేలియా సంబంధాలు వుండవలసినంత సన్నిహితంగా లేవు. సోమవారంనాటి విందులో ఆస్ట్రేలియా ప్రధానమంత్రి తమ ప్రభుత్వ విధానాలను అనంతర్గంగా వివరించిన తరువాత ఈ రెండు దేశాలు ఆసియా వ్యవహారాలలోనే గాక అంతర్జాతీయ వ్యవహారాలన్నింటిలో పరస్పరం సంప్రతింపులు జరుపుతుంటూ, సహకరించుకుంటూ వివిధ సమస్యల పరిష్కారానికి కృషిచేయవచ్చును. వ్యవసాయ, పశుపోషణ రంగాలలో ఆస్ట్రేలియా సాధించిన ప్రగతినుంచి భారతదేశం ఎంతో ప్రయోజనాన్ని పొందగలదు. పారిశ్రామిక రంగంలోనూ ఆస్ట్రేలియా అనుభవంనుంచి భారతదేశం ఎంతో గ్రహింపవచ్చును.

కొలంబో పథకంక్రింద వెనుకపడిన దేశాల అభివృద్ధికి జరుగుచున్న కృషిలో ఆస్ట్రేలియా, భారతదేశాలు ఇతర రాజ్యాలతో కలిసి ప్రముఖపాత్ర వహిస్తున్నవి. ఆస్ట్రేలియా శ్వేత దేశమైనప్పటికీనీ ఆ దేశం అపేక్షలు, ఆదర్శాలు, ఆశయాలు భారతదేశం అపేక్షలకు, ఆదర్శాలకు విరుద్ధమైనవి కావు. కామన్వెల్తు రాజ్యాలలో భారత, ఆస్ట్రేలియా దేశాలంత సన్నిహితంగా వుండగల దేశాలు ఆసియా, ఆఫ్రికా ఖండాలలో లేవు. బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, కెనడాలు ఒకప్పుడు ఎంతో సన్నిహితంగా వుండి అంతర్జాతీయ వ్యవహారాల్లో ఇంచుమించు ఒకే విధానాన్ని అనుసరించుతూ వచ్చినవి. ఇటీవల కెనడా, ఆస్ట్రేలియాలు స్వప్రయోజనాల దృష్ట్యా, ప్రాంతీయావసరాలకు అనుగుణంగా స్వతంత్ర విధానాలను అనుసరించడంతో కామన్వెల్తులో ఒకప్పుడున్న శ్వేత రాజ్యాల ప్రాబల్యం తగ్గింది. దూరప్రాచ్యంలో ఆస్ట్రేలియా, భారత దేశాలు కలిసి వ్యవహరించడానికి పరిస్థితులు అనుకూలమైనవి; అవకాశాలు ఎక్కువైనవి.

విట్లామ్ పర్యటన సమాప్తమైన సందర్భంగా వెలువడిన సంయుక్త ప్రకటన భారత, ఆస్ట్రేలియాలను మరింత సన్నిహితం చేసినది. హిందూ మహాసముద్ర ప్రాంతాన్ని శాంతిమండలంగా వుంచాలనే విషయంలో ఆస్ట్రేలియా ప్రధానమంత్రి భారత ప్రధానమంత్రి అభిప్రాయాలతో పూర్తిగా ఏకీభవించారు. అనేక అంతర్జాతీయ సమస్యలపై రెండు దేశాల దృక్పథంలో, ధోరణిలో పేర్కొన తగ్గంత తేడాలే కన్పించలేదు. ప్రధానమంత్రుల సంయుక్త ప్రకటనను పరిశీలించితే లాంఛనంగా జరిగిందికాదనీ, ఉభయులూ ఒకరి భావాలనొకరు అవగాహన చేసుకున్న అనంతరం అనేక విషయాల్లో ఏకీభావం వున్నట్టు గ్రహించారని స్పష్టమౌతుంది. ప్రధానమంత్రులు ప్రాంతీయ సహకారంవల్ల కలిగే ప్రయోజనాలను గుర్తించి అట్టి సహకారాన్ని వృద్ధిచేసుకోవాలన్న నిర్ణయానికిరావడం ఈ దేశాల భవిష్యత్సంబంధాలకు శుభ సూచన.

ఐక్యరాజ్యసమితిలోనూ, భద్రతామండలిలోనూ ఈ రెండు దేశాల ప్రతినిధులు పరస్పర సంప్రతింపులు జరుపుతుంటూ వ్యవహరించడంవల్ల రెండు దేశాలకూ ప్రయోజనం వుంది. ఆసియాలోనూ, దూరప్రాచ్యదేశాలలోనూ అగ్రరాజ్యాలు అనుసరిస్తున్న క్రొత్త విధానాల దృష్ట్యా భారతదేశం ఆస్ట్రేలియాతోనేగాక ఈ ప్రాంతంలోని ఇతర దేశాలతో కూడా సన్నిహిత సంబంధాలను నెలకొల్పుకోవలసి వుంటుంది. జపాన్‌తో సోవియట్ యూనియన్, చైనా, అమెరికాలు వ్యవహరిస్తున్న పద్ధతులను పరిశీలించితే అగ్రరాజ్యాలమధ్య సాగుతూవున్న ప్రచ్ఛన్న యుద్ధరంగం యూరప్ నుంచి ఆసియాకు మారినట్లు కన్పిస్తుంది. ఈ పరిణామాలను గమనించి భారత, ఆస్ట్రేలియాదేశాలు ప్రాంతీయ సహకార పథకంలో ఇతర రాజ్యాలను చేర్చేందుకు ప్రయత్నింపవలసివుంటుంది. ఆస్ట్రేలియా ప్రధాని పర్యటన ప్రాచ్య ఖండ చరిత్రలో క్రొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందని చెప్పవచ్చును. ప్రాచ్య దేశాలమధ్య ప్రాంతీయ సహకారానికి ఈ పర్యటన దోహదం చేయగలదు. రిచర్డ్ కేసీ బెంగాలు గవర్నర్‌గా వున్న రోజుల్నుంచీ ఆస్ట్రేలియా, భారత దేశాలు సన్నిహితమౌతూవచ్చినా విట్లామ్ ఆస్ట్రేలియా ప్రధానమంత్రి పదవిని స్వీకరించిన తరువాత ఈ సంబంధాలలో రెండుదేశాలకూ లాభదాయకమైన మార్పు వచ్చింది. ఆసియా శాంతికిది తోడ్పడగలదు.

ప్రత్యక్ష పన్నుల చట్టాల సవరణ బిల్లు

శ్రీ యస్. సారంగపాణి

దేశంలో ప్రత్యక్ష పన్నులకు సంబంధించి సంతకర్మ్య పన్నుల ఎగవేత, పన్నులు ఎదకుండా తప్పించుకోవడము, పన్నుల బకాయిలు విపరీతంగా పేరుకుపోవడం కేంద్ర ప్రభుత్వానికి ఒక పెద్ద సమస్యగా తయారగుటచే ఈ విషయాలు కూలంకషంగా విచారించుటకు గాను ఒక కమిటీని నియమించుటకు 1970 మార్చి 2 వ తారీఖున భారత ప్రభుత్వం ఒక తీర్మానం ఆమోదించింది. అందుకు అనుగుణంగా సుప్రీంకోర్టు రిటైర్డు చీఫ్ జస్టిస్ కె. యన్. వాంచూ అధ్యక్షతను ఆయిదుగురు సభ్యులు గల కమిటీని నియమించింది. ఈ కమిటీవారు పైన వివరించిన ప్రత్యక్ష పన్నుల గురించి ప్రజాబాహుళ్యం నుండి, పన్నులు కట్టే వ్యక్తులు, వ్యవస్థలు, సంస్థలు, ఇతరవాణిజ్య ప్రతినిధి సంఘాలనుండి సూచనలుకోరుతూ 1970 మే నెల 15 వ తారీఖున ఒక ప్రశ్నావళిని జారీ చేసింది. అందుకు సమాధానంగా అనేక సూచనలు ఆ కమిటీవారి విజ్ఞాపనల మూలంగా సమర్పించ బడినవి. ఆ కమిటీవారు ఆ విజ్ఞాపనలను సాకల్యంగా పరిశీలించి, దేశంలోని కొన్ని ముఖ్యమైన పట్టణాలను సందర్శించి, పన్నుల విషయాల్లో నిపుణులను, నిష్ణాతులను సంప్రదించి, 1970 డిసెంబరు మాసంలో ప్రభుత్వానికి కొన్ని చిక్కుటి సూచనలతో తమతాత్కాలికనివేదికను సమర్పించింది. ఈ నివేదికను ప్రభుత్వం బహిరంగ పరచలేదు. కాని, అందులోని కొన్ని, ప్రభుత్వానికి అనుగుణ్యంగా ఉన్న సూచనలను, 1971 టాక్సేషన్ లాస్ సవరణ బిల్లులోను, 1972 పైనాన్సు యాక్టులోను చేర్చి చట్టాలు చేసింది.

వాంచూ కమిటీవారు పన్నులకు సంబంధించిన పై విషయాల్లో మన దేశంలోనే కాక, ఇతర దేశాల్లో ఆ విషయాలను ఆ ప్రభుత్వాలు ఎలా ఎదుర్కొంటున్నాయో కూడా విచారించి, కూలంకషమైన, సమగ్రమైన తమ తుది నివేదికను మన దేశ, కాల మాన పరిస్థితులకు అనుగుణ్యంగా వుండే నిర్మాణాత్మకమైన సూచనలతో 1971 వ సంవత్సరం డిసెంబరు నెల్లో భారత ప్రభుత్వానికి సమర్పించారు.

ఇది పన్నుల విషయాల్లో హైకోర్టు, సుప్రీంకోర్టులో అనేక పన్నుల కేసుల అప్పీళ్లలో తీర్పునిచ్చినటువంటి అనుభవజ్ఞుడైన రిటైర్డు న్యాయమూర్తి అధ్యక్షతను ఏర్పడిన కమిటీ వారిచే ప్రభుత్వానికి సమర్పించబడిన కూలంకషమైన నివేదిక. లోగడ పన్నుల విషయాల్లో విచారించుటకు ప్రభుత్వంచే ఏర్పరుపబడ్డ కమిటీల నివేదికలకన్నా ఇది చాలా విస్తృతంగా ఉంది. ఇది ఆరు అధ్యాయాలుగా తొమ్మిది అనుబంధాలలో విభజించబడింది.

ఈ నివేదికలో

1. పన్నుల ఎగవేత — నల్లధనం
2. పన్నులు తప్పించుకోవడం
3. పన్నుల బకాయిలు,
4. పన్నులనిర్ధారణలో జాప్యం, అప్పీలు
5. పన్నుల పరిపాలనవ్యవస్థ.

అను విషయాలపై సమగ్రంగా, సుదీర్ఘంగా నిర్మొహమాటంగా, నిర్భయంగా, చర్చించడం జరిగింది. ఇందులో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేవి, ఇబ్బంది కలిగించేవి, కఠిన సత్యాలు అనేకం ఉన్నవి. ఈనివేదికను అన్ని ప్రాంతీయ భాషల్లోకి అనువదించి ప్రభుత్వం ప్రజాబాహుళ్యానికి అందజేస్తే బాగుండేది. ఈమధ్య చివరకు ఢిల్లీలో వున్న ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ చాంబర్స్ ఆఫ్ కామర్సు అండ్ ఇండస్ట్రీస్‌వారు గాని, ఇతర రాష్ట్ర రాజధానీ నగరాల్లో వుండే వర్తక, వాణిజ్య ప్రతినిధి సంస్థలుగాని చేయక పోవడం. దేశంలో ప్రత్యక్ష పన్నులు కట్టేవారి దురదృష్టం అనుకోవాలి. మన దేశంలో పన్నులు కట్టేవారిలో ఉన్న ఈ నిర్లిప్తతే వారి దుర్భాగ్య స్థితికి మూలకారణం.

వాంచూ కమిటీవారు తమ నివేదికలో దేశంలోని పరిశ్రమల అన్నింటినీ జాతీయం చేయడం ద్వారా దేశ సంపద పెంపొందింపవచ్చునని ప్రభుత్వం భావించడం, వర్తక వాణిజ్య పరిశ్రమల వర్గాలను సంఘ శత్రువులుగా భావించడం, ప్రభుత్వ పన్నుల విధానం, నేడు దేశంలోని ఆర్థిక వ్యవస్థ దుస్థితికి పన్నులు కట్టేవారి సంకుచిత దృక్పథానికి మూలకారణములన్నీ, మంచికి, చెడుకు, దొరకు, దొంగకు, సరైన తారతమ్యాన్ని నిర్ణయించి, సకాలంలో సరైన నిర్ణయాలన్ను తీసుకోకుండా తాత్సారం చేస్తున్నంతవరకూ విషయాల్ని రాజకీయ దృక్పథంలో చూడకుండా ఉండనంతవరకూ ఈ దేశంలో పన్నులు కట్టేవారి దృక్పథం మారదనిన్నీ నిర్మొహమాటంగా పేర్కొంది. పన్నులు కట్టేవార్ని తగు కారణాలుంటే తప్ప సామాన్యంగా నమ్మటం, వారి సహాయ సంపత్తులలో దేశ సంపత్తిని పెంపొందించడం తప్ప దేశ ఆర్థిక దుస్థితిని అధిగమించడానికి వేరే మార్గాంతరం లేదని కూడా ఆ కమిటీ సూచించింది.

అది కాక మన దేశంలో పన్నుల రేట్లు విపరీతంగా ఉన్నవి. ఉదాహరణకు ఒక వ్యక్తి సాలుసరి ఆదాయం ఒక లక్ష రూపాయలు అయితే, ఆ వ్యక్తి రు. 59,800 ఆదాయం పన్ను చెల్లించాలి. రెండు లక్షలు ఆదాయం వుంటే రు. 1,51,800 ఆదాయపు పన్ను చెల్లించాలి. అదే మాదిరి లక్షలు ఆదాయం వుంటే రు. 2,49,550 లు ఆదాయం పన్నుక్రింద ప్రభుత్వానికి పోతుంది. ఈ విధంగా పన్నులు విపరీతంగా ఉండబట్టే పన్నులుఎగవేయడం, తప్పించుకోవడం జరుగుచున్నది కాబట్టి ఈ విపరీతమైన పన్నురేట్లను తగ్గించడం ద్వారా సంపాదించేవారిలో ఉత్సాహం ఇనుమడింపజేసి వారిచ్చి అనుసరించుచున్న ఎగవేతలు పద్ధతులను తగ్గింపచేయవచ్చునని ఆ కమిటీ సూచించింది.

కాని, ప్రభుత్వానికి ఈ సూచన రుచించక దీన్ని మినహాగా ఇతర సూచనలు తమ విధానాలకు అనుగుణ్యంగా వున్నవాటిని తీసుకుని వాటికి కొన్ని మార్పులు, చేర్పులతో ఒక బిల్లును తయారుచేసి టాక్సేషన్ లాస్ అమెండుమెంటు బిల్లు 1973 (బిల్లు నెంబరు 34 ఆఫ్ 1973) అను పేరుతో 9-5-73 న లోకసభలో ప్రవేశపెట్టి, ఆ బిల్లును 30 మంది సభ్యులుగల సెలక్టు కమిటీకి పంపుతూ తీర్మానించింది.

ఈ సెలక్టు కమిటీవారు సదరు బిల్లుపై తగు సూచనలతో విజ్ఞప్తులు పంపవలసినదిగా పన్నులు కట్టేవార్ని, అందుకు సంబంధించిన ఇతర సంస్థల వారిని కోరుతూ వార్తా పత్రికలలో వార్త రూపంగా ప్రకటించారు. ఈ విషయం మే 18, 19తేదీల పత్రికల్లో వచ్చింది. ఈ సెలక్టు కమిటీకి పంపే విజ్ఞాపనలు 20-6-73 లోపున 75 కాపీల చొప్పున లోక్‌సభ సెక్రటేరియట్ పార్లమెంటు హౌసు, న్యూఢిల్లీకి పంపాలి.

పై బిల్లులో ప్రత్యక్ష పన్నుల చట్టాల్లో ప్రభుత్వం చేయ నుద్దేశించిన తీవ్రమైన, కఠినమైన మార్పులు అనేకం ఉన్నవి. సాధారణ వ్యాపారస్థులు వృత్తుల్లవారు ఇతర సంపాదనపరులు, తెలుసుకొనదగిన కార్యక్రమాలు జరుపుకుంటూ ప్రభుత్వం పై బిల్లులో తలపెట్టిన లా విషయాల్ని అనుసరించడం కష్టసాధ్యమైన విషయం. దైనందిన విషయాల్లో జరిగే సాధారణ పొరపాట్లను కూడా శిక్షింపదగ్గ నేరంగాఎంచడానికి ఆస్కారమిచ్చే సెలక్షన్లు ఈ బిల్లులో ఉన్నవి. అవి విషయాలపై వివరంగా ఇక్కడ చర్చించడానికి తావులేదు. అందుచే ఉదాహరణకు కొన్ని విషయాలు పన్నులు కట్టేవార్ని ఎన్ని ఇబ్బందులకు గురిచేస్తాయో తెలుసుకోవడం అవసరం.

ఒక వ్యక్తి లెక్క పుస్తకాలనుగాని, ఇతర డాక్యుమెంట్లనుగాని డబ్బు, లేక బంగారం, లేక నగలు గాని దాచడానికి ప్రయత్నిస్తున్నాడని అనుమానిస్తే ఆ వ్యక్తిని అతను ఇంట్లోకి వెళ్లేటప్పుడుగాని, కారు, లేకవిమానం మొదలగు వాహనాలు ఎక్కేటప్పుడు గాని, అంటే ఎక్కడ దొరికితే అక్కడ అతని జేబులో సహా అన్నీ తనిఖీ చేయుడానికి అధికార్లకు అధికారం ఇవ్వడం — ఒక యజమానిగాని, అతని సిబ్బంది గాని—వారివ్యాపార సంస్థలలోనే గాక ఇతరత్రా ఉన్నప్పుడు కూడా అంటే గోడవున్లలో గాని, లేక వ్యాపారి ఇంటి వద్ద లెక్కపుస్తకాలు, అందుకు సంబంధించిన కాగితాలు ఉంటే అక్కడ కాని, అధికార్లు ప్రవేశించి, తనిఖీ జరుపుటకు, తమకు కావలసినసంజాయిషీలు కోరి తీసుకొనుటకు, అధికార్లకు అధికారం సంక్రమింపచేయడం, — ఏ వ్యక్తి గాని, కుటుంబం గాని, సంస్థ గాని, ఏ కార్యమైనా — అంటే వివాహంగాని, విందుగాని, ముఖ్యంగా జరుపుతే అందుకు చిన ఖర్చు చెప్పుకోతగ్గ మొత్తం అయి వుండవచ్చునని తోస్తే, అట్టి కార్యం జరిగిన వెంటనే ఆ ఇచ్చిన వ్యక్తి నుండి అందుకు తగ్గ వివరాలు సంజాయిషీలు కోరే అధికారం అధికారులకు సంక్రమింపచేయడం ఇత్యాదివి.

ఇవే వడ్డీలు, పెనాల్టీలు, ప్రాసిక్యూషన్లు పన్నులు కట్టేవారు సకాలంలో తమకు కావలసిన రిటర్నులు, వర్తారా సారాలను ఆఫీసులనుండి తామే తెచ్చుకుని— వాటినితగు వివరాలతో నింపి సకాలంలో ఆఫీసులో దాఖలు చేయాలి. తమంతట తాముగానే కట్టవలసిన పన్నుల మొత్తాలు తెలుసుకుని సకాలంలో కట్టాలి. ఆలస్యమైతే నెలకు నూటికిరూపాయి వడ్డీతో సహా కట్టాలి. ఇదికాక పెనాల్టీ కూడా కట్టాలి. అన్ని బాధ్యతలూ పన్ను కట్టేవారివే — హక్కులు మట్టుకు శూన్యం.

కావాలని పన్నులు ఎగవేసినా, లెక్కలు సరిగా వ్రాయకపోయినా, రిటర్నులు దాఖలు చేయకపోయినా, తప్పుడు స్టేటుమెంట్లు సంజాయిషీలు ఇచ్చినా, వడ్డీలు, పెనాల్టీలు కాక, జైలు శిక్షలు మొదలగు కటినమైన నిబంధనలన్నీ పై బిల్లులో చేర్చారు.

కావున పన్నుల చెల్లింపుదారులు పై బిల్లులోని అంశాన్ని క్షుణ్ణంగా తెలుసుకుని— సూచనలను తాము స్వయముగాకానీ, తమ సంఘము ద్వారాకానీ—పైన తెల్పిన సెలక్షన్ కమిటీ వారికి 20-6-73 లోపున అందేటట్లు పంపాలి. నిర్ణయించిన గడువు చాల దనుకుంటే వెంటనే తెలిగ్రాముల ద్వారా ఇంకొక నెల దినములు గడువు ఇవ్వవలసిందిగా కమిటీవార్ని కోరాలి.

ఇప్పుడు మన కేసుని అశ్రద్ధచేసి, నిర్లక్ష్యం చేస్తే బిల్లు చట్టరూపందాల్చి అమలులోకి వచ్చినప్పుడు అన్ని విధాలా బాధపడాల్సి వస్తుంది.

పామిడి గ్రామమున్సబ్‌గా హరిజన మహిళ నియామకం

అనంతపురం, జూన్ 8 : అనంతపురం జిల్లా, గుత్తి తాలూకా పామిడి గ్రామానికి చెందిన హరిజన మహిళ శ్రీమతి బి. ఎన్. వెంకటలక్ష్మమ్మను పామిడి గ్రామ మునసబుగా అనంతపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ అచ్చన్న నియమించారు.

ఆంధ్ర శాసన సభ్యుల ప్రకటన

1 వ పేజీ తరువాయి

తోను కూడా చర్చలు జరపగలరని తెలుస్తున్నది.

దక్షిత్ మండల సమావేశం జూలై 2,3 తేదీలలో హైదరాబాద్‌లో జరుగుతుంది. ఈ సమావేశానికి శ్రీ దీక్షిత్, శ్రీ పంత్ హాజరు అవుతారు. ఈ సందర్భంలోనే వారు రాష్ట్ర నాయకులతో చర్చలు జరిపే అవకాశాలు ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ సమస్యపై ప్రస్తుతం కేంద్రంలో మంత్రుల స్థాయిలో సమాలోచనలు జరుగుతున్నందున కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకర్‌దయాళశర్మ ఈదశలో ఈ వ్యవహారంలో జోక్యం కలిగించుకొనబోరని, ఆయన రాష్ట్ర నాయకులతో చర్చలు జరిపే అవకాశం లేదని, విశ్వసనీయంగా తెలుస్తున్నది.

వేర్పాటువాదుల కంటె ప్రస్తుతం తెలంగాణా ప్రాంతంలోని సమైక్యతావాదులేకేంద్ర నాయకులకు ప్రధాన సమస్యగా పరిణమించినట్లు పరిశీలకులు భావిస్తున్నారు. వీరిలో రెండు ఏర్పాలు ఏర్పడి, రెండు విభిన్న పథకాలను ప్రకటించడం జరిగింది. ఈ పరిస్థితిలో ఆంధ్రప్రాంతంలోని సమైక్యతావాదులు 21 మంది వేరు తమ వైఖరిని స్పష్టంగా ప్రకటించడంవల్ల రాజకీయ వర్గాలవారు హర్షం వెల్లడిస్తున్నారు.

పొన్నూరు సమితి ఉపాధ్యాయుల ఫెడరేషన్ కార్యవర్గం ఎన్నికలు

పొన్నూరు, జూన్ 8 పొన్నూరు పంచాయతీ సమితి ఉపాధ్యాయుల ఫెడరేషన్ జనరల్ కౌన్సిల్ సమావేశం శ్రీ కుమారస్వామి అధ్యక్షతను 3వ తేదీన జరిగింది. మొదట కేంద్ర మంత్రి శ్రీ కుమార మంగళం అకాల మరణానికి సంతాపం తెలుపుతూ ఒక నిముషం మౌనం పాటించారు. కార్యదర్శి నివేదిక సమర్పణ అనంతరం 1973వ సంవత్సరానికి ఈ క్రింది వారిని నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

శ్రీ ఏ. వి. రామారావు (అధ్యక్షుడు) శ్రీ ఎల్. వి. సూర్యనారాయణ (ప్రధాన కార్యదర్శి), కార్యదర్శులు శ్రీ బి. ఎ. సూర్యనారాయణ, కె. రాజారావు, వై.వి. సుబ్బారావు, కార్యవర్గ సభ్యులుగా చాలమంది ఎన్నికయ్యారు.

శ్రీప్రమాదీచ నామ సం॥ర
జ్యేష్ఠ శు॥ నవమి
1973 జూన్ 9 శనివారం
నవమి సా. 6-08
ఉత్తర న. 12-54
వర్జ్యం: రా. 8-34మొ10-34 వరకు

శాంతిస్థాపన చర్యలపై సైగాన్, వియత్కాంగ్ ప్రతినిధుల చర్చలు విఫలం

సైగాన్, జూన్ 8: వియత్నాం శాంతి ఒప్పందం అమలుకు తీసికోవలసిన చర్యలపై సైగాన్ ప్రభుత్వం, వియత్నాం ప్రతినిధుల చర్చలు తిరిగి విఫల మయినాయి. శాంతి ఒప్పందంపై సంతకాలు జరిగిన అనంతరం గత రెండు నెలల్లో ఎన్నడూ లేనంతగా తిరిగి అనేకచోట్ల సంఘర్షణలు ప్రారంభం అయినట్లు సైనికాధికారులు ప్రకటించారు.

పారిస్‌లో మరొకవైపు అమెరికా, ఉత్తర వియత్నాం ప్రతినిధులమధ్య సమాలోచనలకు ప్రయత్నాలు సాగుతున్నాం నిన్నటిరోజున జరగవలసిన చర్చలు సైగాన్ తీవ్ర వైఖరి ఫలితంగా వాయిదా పడినవి.

వియత్నాంలో పోరాటం విరమణ జరగాలని కోరుతూ ప్రకటనపై సంతకాలకు సిద్ధమేనని అయితే మరొక ఒప్పందానికి తాము వ్యతిరేకులమని సైగాన్ ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది.

కమ్యూనిస్టు దళాలతో అవసరమయితే తీవ్ర పోరాటానికి సైగాన్ ప్రభుత్వం తన సైనిక దళాలను సంసిద్ధం చేసింది. పారిస్ సంభాషణల సందర్భంగా అమెరికాతో ఎప్పటి కప్పుడు సంభాషణలు సాగిస్తున్నట్లు కూడా సైగాన్ ప్రకటించింది. పారిస్‌లో కిసింగర్, ఉత్తర వియత్నాం ప్రతినిధి ఏదైనా ఒప్పందం కుదుర్చుకొన్న పక్షంలో దానిపై సంతకం చేయబోమని సైగాన్ స్పష్టం చేసింది.

వియత్నాం శాంతి ఒప్పందం అమలుకు ఏర్పాటుచేసిన పర్యవేక్షక సంఘం కార్యకలాపాలలో కెనడా పాల్గొనడం చేసినందున మరొక సమావేశానికి స్థానం కల్పించే విషయం చాల కష్టమని దక్షిణ వియత్నాం విదేశాంగ మంత్రి ట్రాన్‌వాన్‌లామ్ స్పష్టం చేశారు. పర్యవేక్షక సంఘంలో చేరడానికి జపాన్ నిరాకరించింది. నిష్పక్షపాతంతో వ్యవహరించడంతో పాటు, శాంతిస్థాపన పర్యవేక్షణ కార్యకలాపాలలో అనుభవం గల దేశం అవసరమని ఆయన అన్నారు.

నక్కలవాగుపై లిఫ్టు ఇరిగేషన్ పథకంప్రారంభం

విజయపురి, జూన్ 8 : గుంటూరు జిల్లా మాచర్లకు ఏడుమైళ్ల దూరంలో ఉన్న తాళ్లపల్లివద్ద ఉన్న నక్కలవాగుపై రు. 75 వేల వ్యయంతో నిర్మించిన లిఫ్టు ఇరిగేషన్ పథకానికి కలెక్టర్ శ్రీ కె. జయభారతరెడ్డి జూన్ 4 న ప్రారంభోత్సవం చేశారు. పలువురు అధికారులు, అనధికారులు హాజరయ్యారు. ఈ పథకానికి అయిన ఖర్చులో ప్రభుత్వం కరువు నివారణ పథకం క్రింద రు. 40 వేలు, మంజూరు చేసింది. మిగిలిన రు. 35 వేలు స్థానిక రైతులు విరాళంగా యిచ్చారు. ఈ పథకం క్రింద 150 ఎకరాలు సాగుబడిలోనికి వచ్చింది.

రాష్ట్ర గిరిజన సంక్షేమ పథకం క్రింద, మాచర్ల పంచాయతీ సమితివారు చెంచు కులానికి చెందిన శ్రీ భూమని వెంకటేశ్వర్లుకు రు. 700 లు ఖరీదుచేసే సైకిల్ రిక్షాను, ముగ్గురు లంబాడీలకు, ఒక ఎరుకుల కులస్థునికి రు. 400 చొప్పున వ్యవసాయం చేసుకోవడానికి ఎద్దులు కొనుగోలు నిమిత్తం జిల్లా కలెక్టర్ శ్రీ జయభారతరెడ్డి ద్వారా ఈనెల 4 న బహూకరించారు.

కలెక్టర్ శ్రీశైలం రోడ్డు ప్రక్కన మాచర్లలో ఒక లక్ష రూపాయలతో నిర్మించిన పజ్జార ఆనీని సందర్శించారు.

శ్రీ సంజీవయ్య వర్థంతి

మాచర్లలో స్వర్గీయ డి. సంజీవయ్య ప్రథమ వర్ధంతి సభ సమితి అధ్యక్షుడు శ్రీ నల్లపాటి కోటయ్య అధ్యక్షతన జరిగింది. యువజనులకు ఆటల పోటీలు, కోలాటం, భజన మున్నగునవి పోటీలు నిర్వహించి బహుమతి ప్రదానం చేశారు. శ్రీ కె. వానరయ్య సభను ప్రారంభించారు. శ్రీ శ్రీరామ్మూర్తి శ్రీ జాడాలు సంజీవయ్య సేవలను ప్రస్తుతించారు. తొలుత సంజీవయ్య చిత్రపటాన్ని పూరేగించారు. (మ. వి.)

గ్రహబలం

10-6-73 ఆదివారం

శ్రీ ప్రమాదీచ జ్యేష్ఠ శుద్ధ దశమి పాయం కాలం 6-25కు, హస్త పగలు 1-45కు, వర్జ్య సూచన, గంగాభగవతి వ్రతం, ఈ రోజు వర్జ్య — దుర్ముహూర్తములను గమనించి, ప్రయాణములు, నూతన వృత్తి స్వీకారము, అద్దెఇండ్లు మారుట, అధికారుల సందర్శనము, ఋతు శాంతి, వ్యవసాయపు పనులు, గ్రంథపఠనం, పుణ్యాలు ముడుచుట, నూతన ఆపుషధారంభము, ఆరోగ్య స్నానము చేయవచ్చును.

మేషం: అనుకూలమయిన రోజు. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. ప్రయత్నాలు — ప్రయాణాలు ఫలిస్తాయి. డబ్బు కూడబెట్టే ప్రణాళికలు వేస్తారు. ఈ రాశివారికి గత ఏడు సంపత్సరాలనుండి బాధించిన శని ఈ నాటితో తొలగిపోతున్నాడు పురోగమించండి.

వృషభం : తీవ్రాలోచనలు — ఆందోళన— నిద్రాభంగం — కోపతాపాలు అధికం కావచ్చు. వృత్తి ఉద్యోగాలలో విసుగుకలుగుతుంది. గత ఐదు సంవత్సరాలనుండి ఉన్న ఏలినాటి శని ప్రభావం ఇంకా రెండున్నర సం. ల మీకు కుటుంబ ఆర్థిక ఆరోగ్య సమస్యలను కలిగిస్తూంటుంది. అయితే కొన్ని సమయాలలో ఆకస్మికంగా దైవబలం వల్ల సమస్యలు పరిష్కారమయి కొంత శాంతి లభిస్తుంటుంది. జూలై లోగా వృత్తిలో అభివృద్ధి సంభవం.

మిథునం : ఈ రోజు కుటుంబ ఆర్థిక, ఆరోగ్య సమస్యలు, బంధు మిత్రులతో స్పర్థలు, వృత్తి ఉద్యోగాలలో పోటీవున్నా, కొంత ఆర్థిక ప్రోత్సాహం వుంటుంది. ఈ రోజు ఏలినాటి శని రెండవఖండం ప్రారంభమవుతుంది. దీని ప్రభావంవల్ల రెండున్నర సం. లు ఆరోగ్యలోపం, స్థిరాస్థి వ్యవహారాలు, ప్రతి పనికి ఆటంకాలు, నీచులతో కలహాలు, ప్రమాదవకాశాలు ఉన్నాయి. జాగ్రత్త సూచన. గ్రహశాంతి అవసరం.

కర్కాటకం : మీ కార్యక్రమాలు ఉదయం పూర్తి చేయడం మంచిది. సునాయాసంగా నెరవేరుతాయి. వృత్తి ఉద్యోగాలు కూడా ప్రోత్సాహకరంగావుంటాయి. ఇంతకాలం అనుకూలంగావున్న గ్రహబలం క్రమంగా తగ్గిపోతున్నది. ఈ వటినుండి ఏడు న్నర సం. లు పడేదే ఏలినాటిశని ప్రారంభమవుతున్నది. దీని ఫలితం క్రూరంగా వుంటుంది. రాజకీయ, కోర్టు వ్యవహారాలు, ప్రమాదాలు, కుటుంబ ఆరోగ్య, ఆర్థిక సమస్యలు. బంధువులకు చెందిన చెడువార్తలు వృత్తిలో అభివృద్ధికి ఆటంకాలు సంభవం. శని దేవుడికి శాంతి చేయడం మంచిది.

సింహం : మీనోరు పూరుకోడు. అందువల్ల కలహాలు ఏర్పడే వీలున్నది. మౌనంగా కార్యాలు సాధించండి. కుటుంబ సమస్య చిక్కు కలిగిస్తాయి. ఏడాటి నుండో బాధిస్తున్న శని దేవుడు ఈ నాటి నుండి మీకు లాభ స్థానంలోనికి వస్తున్నాడు. అయినా తక్కిన గ్రహాల అనుకూలత లేనందున ఈ శని మార్పు ఫలితం స్వల్పంగా కొంత కాలం ఉంటుంది. జూలై లో మాత్రం మీ శ్రమ ఫలితాలు ఆకస్మిక ఆదాయం సంభవం.

కన్య : ఆవేశంతో— ఆందోళనతో— సాధించేదేమిటి? కోపతాపాలు తగ్గించి నేర్పుచూపి కొంత ప్రయోజనం మధ్యాహ్నం పొందవచ్చు వుంటుంది. ఈనాటి నుండి మీ రాశిలో ప్రవేశించే శని రానున్న రెండు సంవత్సరాల పైకాలం వరకు వృత్తి వ్యాపారాలలో పోటీని, అధికారులతో స్పర్థలను ప్రసాదిస్తాడు. రానున్న ఏడు మాసాలపైకాలం వరకు అన్ని విధాల జాగ్రత్త చూపడం మంచిది. శనితైలాభిషేకం చేయడంవల్ల శాంతి ఏర్పడుతుంది.

తుల : ప్రయాణాలలో ప్రమాదాలున్నాయి. త్రిప్పట, శ్రమగల వ్యవహారాలుంటాయి. వృత్తి ఉద్యోగాలలో శ్రమకు గురిపుతారు. జాగ్రత్త మంచిది. ఈ నాటి నుండిఅష్టమ శని ప్రభావం తొలిగినా రానున్న ఎనిమిది మాసాల కాలంవరకు ఇంకా కుటుంబ ఆర్థిక ఆరోగ్య సమస్యలుం. స్త్రీలాభిల వ్యవహారాలు — నీచజనులతో అభిప్రాయభేదాలు సంభవం శని దేవునికి జపతప శాంతి అవసరం.

వృశ్చికం : శత్రు రోగ ఋణాల ప్రభావం అధికంగా వుంటుంది. ఇచ్చిన ఋణాలు వసూలవుతాయి. వ్యవహారాలు విజయవంతంగా వుంటాయి. ఈనాటి నుండి అష్టమ శని దోషం రెండున్నర సంవత్సరాలు వేధిస్తుంది. విష్ణు శ్రమ చోరాది బాధలు, త్రిప్పట, అనవసర ఖర్చులు, బంధు మృత వార్తలు, స్థిరాస్థి వ్యవహారాలు, స్థానచలన సూచనలు, ప్రమాదావకాశాలు విశ్రాంతితో ఎడబాటు శాంతి లోపసంభవం. శనికి దానం — తైలాభిషేకం మంచిది.

ధనుస్సు : వృత్తి ఉద్యోగాలలో తొందరలు, బరువు బాధ్యతలు గల కార్యక్రమాలూ సంభవం. ఖర్చులధికం. ఈనాటి నుండి శని సప్తమంలో ప్రవేశంవల్ల సుమారు రెండున్నర సంవత్సరాల కాలం ప్రతి-పని ఆలస్యం ఉత్సాహంలేని వృత్తి ఉద్యోగాల నిర్వహణ, కళత్రారోగ్యలోపం కుటుంబ ఆర్థిక సమస్యలు సహచరులతో అభిప్రాయభేదాలు సంభవం. జాగ్రత్త సూచన.

మకరం : పట్టుదలతో కార్యాలు సాధిస్తారు. వృత్తి ఉద్యోగాలు యోగదాయకం వుంటాయి. ఈనాటినుండి మిథునరాశి శని ప్రవేశం వల్ల రానున్న రెండున్నర సంవత్సరాలు వృత్తి ఉద్యోగాభివృద్ధి యత్న కార్యసిద్ధి శత్రు పరాజయం వ్యవహార విజయం కీర్తి ప్రతిష్ఠల వ్యాప్తి సంభవం. అయితే ఏడెనిమిది మాసాలు కొంత మిశ్రమంగా వుండవచ్చు.

కుంభం : ప్రయాణాలలో పలురకాల ప్రమాదావకాశాలున్నాయి. జాగ్రత్త అవసరం. త్రిప్పట శ్రమగల వృత్తి ఉద్యోగాలు వ్యవహారాలు నిర్వహిస్తారు. ఈనాటినుండి, రెండున్నర సంవత్సరాల కాలంలో మిథున శని ప్రభావం వల్ల ఆందోళన, సమయంలో ఆలస్యం, సంతానవర్గం వారి సమస్య పట్ల అభిప్రాయభేదాలు, అధిక వ్యయం, వృత్తి ఉద్యోగాలలో నిరుత్సాహం, జీవితంపై విరక్తి సంభవం. శనికిగ్రహశాంతి మంచిది.

మీనం : ఆందోళన మాని ఎప్పటిదిలగా, హాయిగా పనులు సాధించండి. కళత్ర మూలక సమస్యలు కొన్ని ఉంటాయి. ఇంతకాలం అనుకూలించిన గ్రహాలు ఇప్పుడు వ్యతిరేక వాతావరణం స్పష్టిస్తాయి. ఈనాటినుండి అర్ధాష్టమశని దోషంవల్ల, బంధు మిత్రులతో స్పర్థలు, స్థిరాస్తి వ్యవహారాలు, వృత్తి ఉద్యోగాలలో అనయోగం, విరాళ, నిష్ఫలాలు, రానున్న రెండున్నర సంవత్సరాలలో ఉండవచ్చు. గ్రహశాంతి మంచిది.

గూఢచారి కారిగన్

విలియమ్సన్, ఆర్చి గుడ్విన్

బీహార్ సభ్యులతో శ్రీమతి చంద్రశేఖర్ చర్చలు

పాట్నా, జూన్ 8: బీహార్ మంత్రివర్గంలో ఇటీవల జరిగిన మార్పులను పురస్కరించుకుని ముఖ్యమంత్రి శ్రీ కేదార్‌పాండేను పదవినుంచి తొలగించడానికై ప్రత్యర్థివర్గీయులు ప్రారంభించిన సంతకాల ఉద్యమం ఫలితంగా, ఉత్పన్నమైన పరిస్థితిని అవగాహన చేసుకునేటందుకు, కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశంపై ఇక్కడికి వచ్చిన ఎ. ఐ. సి. సి. కార్యదర్శి శ్రీమతిచంద్రశేఖర్ నిన్న బీహార్ కాంగ్రెస్‌శాసన సభ్యులతో చర్చలు ప్రారంభించారు.

పరిస్థితినిబట్టి పాట్నాలో అవసరమైనన్ని రోజులు ఉండగలనని శ్రీమతి చంద్రశేఖర్ విమానాశ్రయం వద్ద విలేఖరులకు మొదట్లో చెప్పినప్పటికీ, బహుశా రేపే ఆమె తన కార్యక్రమాన్ని ముగించుకుని, మరునాడు ఢిల్లీకి తిరిగివెళ్లవచ్చునని బీహార్ కాంగ్రెస్‌వర్గాల వారు అన్నారు.

శ్రీమతి చంద్రశేఖర్ నిన్నరాత్రి 8గంటల వరకు 48 మంది పార్టీ సభ్యులను విడివిడిగా కలిసి కొన్నారు.

అయితే వీరిలో 8మంది మాత్రమే మంత్రివర్గ పక్షానికి చెందినవారని ప్రత్యర్థివర్గీయులు చెపుతున్నారు.

తమ వర్గానికి ఇంత బలం ఉన్నట్టు అసమ్మతి వర్గీయులు చెపుతున్నప్పటికీ, శ్రీ పాండేపై ఆరోపణలకు సంబంధించిన మెమొరాండమ్‌ను శ్రీమతి శేఖర్‌కు సమర్పించడానికి వారెందుకు వెనుకాడుతున్నారో అంతుపట్టడం లేదు. అసలు మెమొరాండం సమర్పించేదీ లేనిదీ కూడా వారికే నమ్మకం ఉన్నట్టు కనిపించడం లేదు.

శ్రీమతి చంద్రశేఖర్ చర్చలు కొనసాగిస్తారు. శ్రీమతి చంద్రశేఖర్‌ను కలిసికోవాలని, ప్రత్యర్థి వర్గానికిచెందిన వారిలో ఇంతవరకు 106మంది శాసన సభ్యులు నోటీసు ఇచ్చినట్టు తెలుస్తున్నది.

పార్టీనాయకత్వంలో మార్పు మాట అసంభవమనువే మంత్రివర్గ పక్షానికి చెందిన శాసన సభ్యులు విశ్వాసం ప్రకటిస్తున్నారు. ఉదాహరణకు గుజరాత్‌లో 70 శాతంమంది శాసన సభ్యులు ముఖ్యమంత్రిని వ్యతిరేకిస్తున్నప్పటికీ నాయకత్వంలో మార్పుకు హైకమాండ్ అనుమతి ఇవ్వక పోవడాన్ని ఈ సందర్భంలో వారు ప్రత్యేకించి పేర్కొంటున్నారు.

ఒక వేళ నాయకత్వంలో మార్పు అవసరమని భావించినప్పటికీ జూన్ 18న ప్రారంభం కానున్న రాష్ట్ర శాసన సభ బడ్జెట్ సమావేశం ముగిసిన తరువాతగాని అది జరుగక పోవచ్చునని పరిశీలకులు అంటున్నారు.

పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే ధోరణిలో 'అసమ్మతి వర్గీయులు' తమ బలాబలాలను బహిరంగంగా ప్రకటించడాన్ని శ్రీమతి చంద్రశేఖర్ తీవ్రంగా విమర్శించినట్టు తెలుస్తున్నది.

అసమ్మతి వర్గీయులలో ప్రముఖుడైన శ్రీ బాలేశ్వరరామ్, 120మంది శాసనసభ్యులు, 25 మంది శాసన మండలి సభ్యులు శ్రీపాండేకు వ్యతిరేకంగా సంతకాలు చేసినట్టు మొన్న ప్రకటించినప్పటికీ, శ్రీమతి చంద్రశేఖర్‌ను కలిసికొన్న తర్వాత నేడు ఆయన ఏ విషయం చెప్పడానికి నిరాకరించారు.

బెంగాల్ కాంగ్రెస్‌లో విభేదాలకు స్వస్తి

ముఖ్యమంత్రి సిద్ధార్థశంకర్‌రే వెల్లడి

కలకత్తా, జూన్ 8: పశ్చిమ బెంగాల్ కాంగ్రెసులోని వివిధ స్థాయిలలో గత అయిదు రోజులుగా విస్తృతంగా జరిగిన చర్చల ఫలితంగా "ఆరోపణలు, విభేదాలను అన్నిపూర్తిగా సమసిపోయినట్లు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్‌రే వెల్లడించారు.

కాంగ్రెసులో ఎటువంటి కలహాలు అంతం కావాలని పార్టీలోని అన్ని వర్గాలవారు అంగీకరించారు. భవిష్యత్తులో వివిధ ఫ్రంట్ సంస్థల మధ్య విభేదాలు తలెత్తకుండా నిరోధించి, పార్టీ సక్రమంగా పని చేయడానికి గాను ప్రవర్తన నియమావళిని రూపొందించడం జరిగింది.

పి. సి. సి. కార్యవర్గ సమావేశంలో నేడు ఈ ఒప్పందాన్ని ప్రవర్తన నియమావళిని ఆమోదించిన వెంటనే శ్రీ రే ఢిల్లీకి బయలు దేరి వెళ్లారు. ఆయన ప్రధానికి రాష్ట్రములోజరిగిన చర్చల వివరాలు తెలియచేస్తారు.

పార్టీ నుండి సంఘ వ్యతిరేక శక్తులను ఏరివేయాలని, యువజన కాంగ్రెసు సభ్యుల నందరినీ పరిశీలించాలని, ఆ సంస్థకు తాజాగా ఎన్నికలు జరిపించాలని ఛాత్ర పరిషత లోని రెండు వర్గాలవారి మధ్య రాజీ కుదర్చాలని, ఈ ఒప్పందం నిర్దేశిస్తున్నది.

పార్టీ కార్యకర్త లెవరూ బహిరంగంగా పార్టీ నాయకు లెవరినీ విమర్శించరాదని ప్రవర్తన నియమావళిని నిర్దేశిస్తున్నది.

ఇక మీదట పి. సి. సి. యువజన కాంగ్రెస్, ఛాత్ర పరిషత్‌లను జాగ్రత్తగా గమనించవచ్చు. పి. సి. సి., డి. సి. సి. స్థాయిలో ఒక సమన్వయ సంఘం ద్వారా యువజన కాంగ్రెసు కార్యక్రమాన్ని క్రమబద్ధం చేయడం జరుగుతుంది. విద్యార్థులు కానివారు ఛాత్ర పరిషత కార్యకలాపాలలో పాల్గొనడానికి వీలు లేదు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రయోజనాల విషయంలో సమస్య తలెత్తినట్లయితే ఛాత్ర పరిషత పి. సి. సి. నాయకత్వాన్నిగాని, పి. సి. సి. లోని ఉపాధ్యాయుల విభాగాన్నిగాని సంప్రదించాలి. గతరాత్రి ముఖ్యమంత్రి పార్టీలోని ముఖ్య నాయకులతో చర్చలు జరిపిన సందర్భంలో "సమైక్యతా ఒప్పందంపై" సంతకాలు జరిగాయి.

రాష్ట్ర విభజనకు ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి కార్యవర్గం మద్దతు

హైదరాబాద్, జూన్ 8: ఆంధ్రకాంగ్రెస్ కార్యాచరణ సమితి (జంటనగరాలు) కార్యవర్గం నిన్న ఇక్కడ సమావేశమై, రాష్ట్రాన్ని ఆంధ్ర, తెలంగాణాలుగా విభజించాలన్న వేర్పాటువాదుల సమన్వయ సంఘం చేసిన నిర్ణయాన్ని ఆమోదిస్తూ తీర్మానించింది. సమావేశానికి మాజీ ఎం. ఎల్. ఎ. శ్రీ ఇ. బలరామిరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి గల కారణాలను వివరించే ఒక మెమొరాండాన్ని ప్రధాన మంత్రికి సమర్పించాలని కూడా కార్యవర్గం నిర్ణయించినట్లు సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ చేరి సుబ్బారావు ఒక ప్రకటనలో తెలియ చేశారు. కార్యవర్గంలోని ముగ్గురు సభ్యులాండ్రు ఈ మెమొరాండాన్ని సమర్పిస్తారు అని ఆయన అన్నారు.

వచ్చే నెలలో హైదరాబాద్‌లో ఆంధ్ర కార్యాచరణ సమితి (జంటనగరాలు) సభాసమావేశాలు భారీ ఎత్తున జరపడానికి కార్యవర్గం నిర్ణయించింది.

రాష్ట్ర సమస్యకు చేరువలోనే పరిష్కారం

శ్రీ పరశురామానాయుడు ప్రకటన

హైదరాబాద్, జూన్ 8: రాష్ట్రం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సంక్షోభానికి పరిష్కారం సమీపంలోనే కలదని, ఈ సమస్యను స్నేహపూర్వకమైన సంప్రదింపులద్వారా పరిష్కరించుకోవచ్చునని శాసనసభ్యుడు, అసెంబ్లీలోని ప్రోగ్రెసివ్ డెమొక్రాట్ పక్షం నాయకుడు శ్రీ సిహెచ్.పరశురామానాయుడు నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

సమైక్యవాదులు, వేర్పాటువాద నాయకులు చేసిన ప్రకటనలను జాగ్రత్తగా పరిశీలించినట్లయితే, వారి మధ్యగల విభేదాలు సన్నగిల్లుతున్నట్లు కన్పిస్తున్నది.

హైదరాబాద్‌లో ఒక కేంద్ర యూనివర్సిటీని నెలకొల్పి తెలుగువారికి అందరికీ సమానావకాశాలు కలుగజేసినట్లయితే ఆంధ్రులకు హైదరాబాదులో తమ పిల్లల విద్యా సౌకర్యాలు గురించినమ్మకంకలుగుతుంది. జిల్లాలలో తాలూకాల స్థాయివరకు ఉద్యోగాలను ప్రాంతీయీకరణ చేసినట్లయితే ఉద్యోగులకు అది సంతృప్తి కలిగించగలదు. ఉభయ వర్గాలవారూ ప్రత్యేక బడ్జెట్ గురించి అంగీకారం తెలిపారు. ఉభయ వర్గాలవారి మధ్య గల విభేదాలను తొలగించి కేంద్రం ఈ సమస్యను పరిష్కరించడానికి తరుణం ఆసన్నమైంది.

రఘురామయ్య పర్యటన కార్యక్రమం

న్యూఢిల్లీ, జూన్ 8: పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ కె. రఘురామయ్య జూన్ 15 నుంచి కృష్ణ, గుంటూరు, ఒంగోలు జిల్లాలలో పర్యటనకై వెడుతున్నారు.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా పదవి స్వీకరించిన తరవాతఆయన ఈ జిల్లాలలో పర్యటించడం ఇదే మొదటిసారి.

ఆయన జూన్ 15న హైదరాబాద్ మీదుగా విజయవాడ చేరుకుంటారు. పర్యటన పూర్తి చేసుకుని జూన్ 24 కు తిరిగి న్యూఢిల్లీకి వస్తారు.

సహకార భూమి తనఖా బ్యాంకు సిబ్బంది సమ్మె కొనసాగింపు

హైదరాబాద్, జూన్ 8: ఆంధ్రప్రదేశ్ కేంద్రసహకార భూమితనఖా బ్యాంకు సిబ్బంది సమ్మె ప్రారంభమై నేటికి అయిదు రోజులయింది. హైదరాబాద్‌లోను, రాష్ట్రంలోని ఈ బ్యాంకు శాఖలన్నింటిలోను సమ్మె కొనసాగుతున్నది. రెండు రోజులుగా రిలేనిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. రోజుకు నలుగురు వంతున నిరాహారదీక్షలో పాల్గొంటున్నారు.

రైల్వే మజ్దూర్ యూనియన్ నిరాహార దీక్ష సమాప్తి

హైదరాబాద్, జూన్ 8: అసిస్టెంట్ ఇంజనీర్ల సెలక్షన్‌కై ఇటీవల జరిగిన వ్రాత పరీక్షలలో అభ్యర్థులు ముందుగా లీకైనట్లు ఆరోపించబడిన అక్రమాలు, అవకతవకలకు నిరసనగా దక్షిణమధ్యరైల్వే మజ్దూర్ యూనియన్ ఆదేశంపై రైల్వే ఉద్యోగులు మూడు రోజులపాటు సాగించిన నిరాహారదీక్ష నిన్న విరమించారు.

దీనికి ముందు యూనియన్ ప్రతినిధులు జనరల్ మేనేజర్‌ను, సిబ్బంది వ్యవహారాలకు సంబంధించిన ప్రధానఅధికారిని కలిసికొని, సమాలోచనలు జరిపారు.

జూన్ 11న శ్రీ బొజ్జం నరసింహులు వజ్రోత్సవం

హైదరాబాద్, జూన్ 8: ప్రముఖ సంఘ సేవకుడు, కాంగ్రెసు నాయకుడు శ్రీ బొజ్జం నరసింహులు వజ్రోత్సవం జూన్ 11న గాంధీ భవన్‌లో జరుగుతుందని వజ్రోత్సవ చైర్మన్, శాసనసభ్యుడు శ్రీ కె.వి. కేశవులు నేడు ఒక ప్రకటనలో తెలియచేశారు. మైసూరుముఖ్యమంత్రి శ్రీ దేవరాజఅరస్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారని, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాలరావుఎక్బోటే గౌరవ సభ్యులకు, వెనుకబడిన తరగతులకు చెందిన ఉత్తమ కళాకారులకు మెమెంటోలను ఇస్తారని, ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్ ఫోరమ్ అధ్యక్షుడు డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి సావనీర్‌ను విడుదల చేస్తారని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

తులాభారం కార్యక్రమంలో శ్రీ బొజ్జం నరసింహులును "వెండినాణాలతో" తూచి వాటిని ధర్మకార్యాలకు విరాళంగా ఇస్తారు.

విదేశీ ఋణాల చెల్లింపులో రాయితీలు

పారిస్‌లో జరిగే సహాయకబృందం దేశాల సమావేశంలో ఇండియా విజ్ఞప్తి చేసే సూచన

న్యూఢిల్లీ, జూన్ 8: వచ్చేవారంలో పారిస్‌లో జరగనున్న భారత సహాయకబృందం దేశాల సమావేశానికి హాజరుకానున్న భారత ప్రతినిధివర్గానికి ఆర్థికశాఖకార్యదర్శి శ్రీ ఎం. జి. కౌల్ నాయకత్వం వహిస్తారు. భారత ప్రభుత్వానికి ప్రధాన ఆర్థిక సలహాదారు శ్రీ మన్‌మోహన్‌సింగ్, ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ప్రాష్ ఈ ప్రతినిధివర్గంలోని ఇతర సభ్యులు. వీరు వచ్చే సోమవారంనాడే పారిస్‌కు బయలుదేర నున్నారు.

భారత సహాయక బృందం దేశాల సమావేశం జూన్ 14, 15తేదీలలో జరుగుతుంది. ఋణాలను తిరిగి చెల్లించటంలో గతసంవత్సరంకంటె ఈసంవత్సరం మరికొన్ని రాయితీలను ఇవ్వాలని ఈ సమావేశంలో భారత ప్రతినిధివర్గం కోరగలదని తెలుస్తున్నది.

గత సంవత్సరంలో ఋణాలను తిరిగిచెల్లించే విషయంలో భారత సహాయక బృందం దేశాలు 16.1 కోట్ల డాలర్ల మేరకు రాయితీలను ప్రకటించినాయి. అయితే ఈ సంవత్సరంలో తిరిగి చెల్లించవలసిన ఋణాలమొత్తం రు. 69 కోట్ల డాలర్ల వరకు ఉన్నది.

ఋణాలచెల్లింపు విషయంలో భారతదేశానికి సంవత్సరానికి 20 కోట్ల డాలర్ల మేరకు రాయితీలు ఇవ్వాలని ప్రపంచ బ్యాంక్‌కు చెందిన నిపుణుడు డాక్టర్ పీటర్స్ కూంబ్స్ సిఫారసు చేశారు.

ఈ సంవత్సరంలో భారతదేశానికి మొత్తం 120 కోట్ల డాలర్ల మేరకు ఋణాలను మంజూరు చేయాలని ప్రపంచ బ్యాంక్ సిఫారసు చేసినట్లు తెలుస్తున్నది.

ఆసియన్లకు ఆస్ట్రేలియా పౌరసత్వం

సిడ్నీ, జూన్ 8: ఆస్ట్రేలియాకు వలస వచ్చిన వారికి ఆస్ట్రేలియా పౌరసత్వం లభించే విషయంలో ప్రస్తుతం యూరోపియన్లకు ఉన్న సౌకర్యాలే ఇక ముందు ఆసియన్లకు కూడా వర్తింపచేయనున్నట్లు ఆస్ట్రేలియా వలస వ్యవహారాల మంత్రి ఆల్బర్ట్ గ్రాస్‌బీ నిన్న ప్రకటించారు.

ప్రస్తుత నిబంధనల ప్రకారం ఆస్ట్రేలియాకు వలస వచ్చిన యూరోపియన్లు మూడు సంవత్సరాలనివాసం అనంతరం ఆస్ట్రేలియా పౌరసత్వం పొందటానికి అర్హులు. అయితే ఆసియన్లు మాత్రం ఐదు సంవత్సరాల పాటు ఆస్ట్రేలియాలో నివాసం వున్న తర్వాత నే వారికి ఈ అర్హత లభిస్తుంది.

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ సెనెట్ ఎన్నిక ఫలితాలు

తిరుపతి, జూన్ 8: శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ సెనెట్‌కు శ్రీ ఎం. బలరామిరెడ్డి అత్యధిక వోట్లు పొంది ఐదవపర్యాయం తిరిగి ఎన్నుకోబడ్డారు. సెనెట్‌కు ఎన్నుకోబడిన ఇతర సభ్యులు శ్రీయుతులు టి. వేణుగోపాల రెడ్డి, పి. ఎల్. ఎన్. రెడ్డి, జి. వి. శేషపాణి, కె. రామచంద్రనాయుడు, టి. శ్రీరామిరెడ్డి, వి. ఈశ్వరరెడ్డి, సి. ఎం. విజయ శంకరం, మరో 8 స్థానాలకు ఇంకా వోట్లు లెక్కింపబడుతున్నవి.

శ్రీ వెంకటేశ్వరస్వామి మేనెల ఆదాయం

తిరుపతి, జూన్ 8: ఈ సంవత్సరం మేనెలలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి దాదాపు రు. 47.24 లక్షలు ఆదాయం వచ్చింది.

సభలు - సమావేశాలు

గుడివాడ కవిరాజు సాహిత్య విహారం వార్షిక మహాసభ, కవిరాజు వర్ధంతి జూన్ 13వ తేదీ సా. గం. 4-00 లకు కవిరాజు కళాభవనంలో డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షతన జరుగుతాయి. శ్రీయుతులు ఎస్. టి. రామారావు కొండవీటి వెంకటకవి, తుమ్మల సీతారామమూర్తి చౌదరి, కొత్త సత్యనారాయణ చౌదరి, శ్రీమతి కె. ఎం. సుగుణ, ప్రభృతులు పాల్గొంటారు. శ్రీ కైకాల సత్యనారాయణకు సన్మానం, డాక్టర్ తిప్పు వేని వెంకటేశ్వరరావు గ్రంథవిష్కరణం జరుగుతాయి.

• • •

కృష్ణాజిల్లా సర్ధరిగాం, తాలూకా చెన్నారావు పాలెంలో జూన్ 9వ తేదీ ఉదయం సహకార వ్యవసాయ కేంద్రానికి కృషి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పి. కోటేశ్వరరావు ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీ ఎన్. నారాయణ (డి. ఆర్. ఒ.) సభకు అధ్యక్షత వహిస్తారు: కలెక్టర్ శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ పాల్గొంటారు.

రాష్ట్ర అసెంబ్లీని రద్దుచేయడం ఉత్తమం

స్వతంత్రపార్టీ అధ్యక్షుని సూచన

విజయవాడ, జూన్ 8: ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీవెంకట అప్పనారాయణ ఇలా తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్‌లోని తాజా పరిస్థితిపై గవర్నరు సలహాదారు శ్రీ హెచ్.సి. శరిన్ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధితో సుదీర్ఘమైన సంప్రదింపులు జరిపినట్లు తత్ఫలితంగా ప్రజా ప్రభుత్వ పునరుద్ధరణకు అధిష్టాన వర్గం విముఖతతో వున్నట్లు పార్టీ నాయకత్వాన ప్రారంభమైన పోటీవల్ల కేంద్రం ఆందోళన చెందుతున్నట్లు, అందువలన, రాష్ట్రపతి పరిపాలనపొడిగించ నుద్దేశిస్తున్నట్లు తెలుస్తున్నది, ఇది మున్ముందుగా ఊహించిన, తప్పనిసరియైన అనివార్య పరిణామము.

గత రెండు మాసాలుగా ఢిల్లీ, హైదరాబాదులో ఉభయప్రాంతాలకు చెందిన, సమైక్యతావాద కాంగ్రెసువాదులు సాగించినచర్చలు విఫలమైనట్లు తిరిగి ప్రభుత్వాన్ని పునరుద్ధరించటంలో కృతకృత్యులు కాని విషయం స్పష్టం. దీనినిబట్టి అసెంబ్లీలో అధిక సంఖ్యాకులుగా, ప్రజలలో బహుళ సంఖ్యాకులుగాను సమైక్యతను కోరడం లేదని బుజువగుతున్నది. అంతేగాక యీనాసమైక్యతావాదులవే కాంగ్రెసువాదులు: తాము నిజంగా సమైక్యతను నమ్మి వ్యవహరించటంలేదని, కేవలం ముఖ్యమంత్రిత్వంకోసం మంత్రి పదవులకోసం, ప్రధానమంత్రి అండతో ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా తమ స్వార్థ రాజకీయాలకోసం కృషి చేస్తున్నారనేది నిర్వివాదాంశము.

ఇట్టి పరిస్థితులలో కేంద్రం ఇంకా కాలయాపనచేసి మీన మేషాలు లెక్కపెట్టకుండా అసెంబ్లీని రద్దు చేయడం ఉత్తమం. రాష్ట్రపతిపాలన పొడిగిస్తూ వెంటనే అసెంబ్లీకి ఎన్నికలు జరిపించడం వాంఛనీయం. ప్రజాభిప్రాయం నిజంగా తెలుసుకోవాలని ప్రధానమంత్రికిగాని కేంద్రానికిగాని వుంటే అసెంబ్లీకి తిరిగి ఎన్నికలు జరిపించటంఒక్కటే ఏకైక పరిష్కారమార్గం. ప్రత్యేక ఆంధ్ర సోదరులు కూడా అసెంబ్లీరద్దు కొరకు తిరిగి ఎన్నికలు జరిపించడానికి కృషి చేయ వలసి కోరుతున్నాను.

ముస్లిమ్‌లీగ్ నూతనాధ్యక్షుడు

మద్రాసు, జూన్ 8: భారత ముస్లిమ్‌లీగ్ నూతనాధ్యక్షునిగా శ్రీ అబ్రహీమ్ సులేమాన్ సెయిట్ (ఎమ్. పి.) నిన్న ఎన్నికైనారు.

శ్రీ తంగిల్ మృతి కారణంగా ఈ ఎన్నిక జరిగినది. కేరళవాణి విద్యామంత్రి సి.హెచ్. శ్రీ మహమ్మద్ కోయా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు.



రైల్వే ప్రయాణీకులకు భీమా సౌకర్యం యోచన

న్యూఢిల్లీ, జూన్ 8: విమాన ప్రమాదాలలో మరణించిన వారి కుటుంబాలకు వలె, రైలు ప్రమాదాలలో చనిపోయిన వారికి, గాయపడిన నష్టపరిహారం యిచ్చే విషయమై కేంద్రం పరిశీలిస్తున్నది. అయితే ఇన్సూరెన్సు ఏర్పాట్లు ఉన్నప్పుడే నష్టపరిహారం సాధ్యం కాగలదని భావిస్తున్నారు.

ప్రస్తుతం విమాన ప్రమాదాలలో మరణించిన వారికి చాల ఎక్కువ నష్టపరిహారం యిస్తున్నారు.చనిపోయినవారివద్ద వారలయితే లక్షరూపాయలు, పిల్లలయితే 53 వేల వరకు పరిహారం చెల్లిస్తున్నారు. రైల్వే ప్రమాదాలలో చనిపోయిన వారికి పరిహారం చాల స్వల్పం. ప్రస్తుతం రైలు ప్రమాదాలలో చనిపోయిన వారికి మొదట 500 రూపాయలు చెల్లించి తరువాత విచారణ.పిమ్మట పరిహారం నిర్ణయిస్తున్నారు.

విచిత్రమేమంటే చనిపోయినవారి ఆర్థిక స్థితిని ప్రాతిపదికగా తీసికొని పరిహారం నిర్ణయించ బడుతున్నది. రైలు ప్రమాదాలలో చనిపోయిన వారికి మొత్తంమీద 1000 రూపాయలు మించి పరిహారం చెల్లించడంలేదు.

విమాన ప్రమాదాలలో శాశ్వతంగా వికలాంగు లయిన వారికి కూడా లక్ష రూపాయల పరిహారంగా చెల్లిస్తున్నారు. గాయపడిన వారికి చికిత్సపూర్తి అయ్యేవరకు రోజుకు 100 రూపాయలు చెల్లిస్తున్నారు. లేదా 20 వేల మొత్తం — ఏది తక్కువయితే దానిని చెల్లిస్తారు. విమాన ప్రమాదాలలో పరిహారాన్ని సాధారణంగా ఇన్సూరెన్సు కంపెనీలు భరిస్తున్నాయి.

ప్రతి విమానం టికెట్‌లోను కొంతభాగాన్ని ఇన్సూరెన్సుకు కేటాయిస్తారు. ఇంతవరకు రైల్వే శాఖవారే పరిహారాన్ని స్వయంగా చెల్లిస్తున్నారు.

ఢిల్లీవిమానాశ్రయంలో రాకపోకలకు అంతరాయం

న్యూఢిల్లీ, జూన్ 7: రాజధానిలో నిన్న ధూళి దుమారం వచ్చిన కారణంగా ఢిల్లీ విమానాశ్రయానికి రావలసిన విమానాలు ఇతర ప్రాంతాలకు మరలించడం జరిగింది. ఢిల్లీనుండి బయలు దేరవలసిన పాలను విమానాలు కూడా ఈ కారణంగా బయలు దేరలేదు.

శ్రీ గోల్వాల్కర్ మృతికి హైదరాబాద్ జనసంఘం ప్రగాఢ సంతాపం

హైదరాబాద్, జూన్ 8: భారతీయ జనసంఘం హైదరాబాద్ నగర కమిటి నిన్న ఇక్కడ సమావేశమై గురూజీ శ్రీ గోల్వాల్కర్ మృతికి ప్రగాఢసంతాపం ప్రకటించింది. శ్రీ చగన్‌లాల్ విజయవర్గీయ సమావేశానికి అధ్యక్షత వహించారు.

బోయింగ్ విమానంపై పిడుగుపాటు

బొంబాయి, జూన్ 8: ఎయిర్ ఇండియా బోయింగ్—707 విమానం ఒకటిమొన్న బొంబాయి నుండి కలకత్తాకు బయలు దేరిన కొద్ది సేపట్లోనే దీనిపై పిడుగు పడింది. అయితే విమానానికి ఎలాంటి ప్రమాదం సంభవించ లేదు. స్వల్పంగా చెడిపోయిన యీ విమానం ఒక గంట తర్వాత బొంబాయికి తిరిగివచ్చింది.

ఈవిమానంమొన్న సాయంత్రంఇక్కడ నుండి బయల్దేరి 300 మీటర్లఎత్తున ప్రయాణిస్తుండగా పిడుగు పడడంతో లోపలి ప్రయాణీకులందరూ తమతమ స్థానాలలోంచి క్రిందకు జారిపోయారు. వారిలో భయోత్పాతం కలిగింది. కొంత సేపటికి వారు కోలుకున్నారు.

విమానం రెక్కల రక్షణకవచం, వాతావరణ హెచ్చరిక చేసే రాడార్ ఏంటెన్నా మాత్రం కొద్దిగా పాడయాయి.

145 మంది ప్రయాణీకులున్న యీ విమానం శాంతాక్రజ్ విమానాశ్రయంలో సురక్షితంగా దిగింది.

ఇందులోని ప్రయాణీకులకు వేరేవిమానంలో ప్రయాణపు ఏర్పాటు చేశారు.

జూన్ 9న తిరుపతిలో కలెక్టర్ల సమావేశం

తిరుపతి, జూన్ 8: నిరుద్యోగులైన విద్యావంతులకు ఉపాధి కల్పించే ప్రత్యేక పథకంపై రాయలసీమ, నెల్లూరు, ఒంగోలు,గుంటూరు జిల్లాల కలెక్టర్లు రేపు ఇక్కడ చర్చిస్తారు. గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. శరిన్ ఈ సమావేశంలో ప్రసంగిస్తారు. ఆయన ఈ పథకంక్రింద సాంకేతికులకు మంజూరు పత్రాలు ప్రదానం చేస్తారు. జాతీయం చేయబడిన బ్యాంకుల ప్రతినిధులు తదితరులు ఈ సమావేశంలో పాల్గొంటారు.

న్యూఢిల్లీ, జూన్ 8: నెదర్లాండ్స్ నూతన రాయబారి శ్రీ ఎన్వాన్స్ నేటి ఉదయం రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి శ్రీ గిరికి తమ అధికార నియామక పత్రాలను సమర్పించారు.

చెరకు ధర క్వింటాలుకు రు. 8

గత సంవత్సరం రేటునే కొనసాగించాలని కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 8: గత సంవత్సరం మాదిరిగానే యీ యేడు కూడా చెరకు ధరను కొనసాగించడానికి, కేంద్ర మంత్రి మండలి యిక్కడ నిర్ణయించింది.

ఈ ప్రకారం క్వింటాల్ చెరకు ధరరు.8లు. అక్టోబర్‌తో చెరకు పంటకు రానున్న కారణంచేత రైతులకు ధర గురించి ముందే తెలియ జేయాలని కూడా మంత్రి మండలి భావించింది.

వ్యవసాయ ధరల కమిషన్ సిఫార్సుల మేరకు చెరకు ధరను గతసంవత్సరం నిర్ణయించడం జరిగింది.

జూలై నెలకు 2 లక్షల టన్నుల చక్కెర

కేంద్ర ప్రభుత్వం జూలై నెలలో కోటాగా 2.9 లక్షల టన్నుల పంచదారను విడుదల చేయవలసినదిగా ఆదేశించింది.

ఇందులో 2 లక్షల టన్నుల చక్కెర లెవీ గానూ 0.9 లక్షల టన్నుల చక్కెర స్వేచ్ఛా విపణిలో విక్రయానికి కేటాయించారు.

కర్పూరీ ఠాకూర్ చే నిరాహారదీక్ష విరమణ

పాట్నా, జూన్ 8: ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ కర్పూరీఠాకూర్ 14 రోజులుగా సాగిస్తున్న నిరాహార దీక్షను నేడు విరమించారు.

ఏప్రిల్ 15న సోషలిస్టు కార్మికనాయకుడు శ్రీ సూరజ్ నారాయణసింగ్‌పై అత్యాచారం జరిపి, హత్య చేసినందుకు నిరసనగా ఆయన నిరాహారదీక్షను పూను కున్నారు.

'తిరుగుబాటు'లో పాల్గొన్న సాయుధ పోలీసు దళాల రద్దు: యు. పి. ప్రభుత్వ నిర్ణయం

కొత్త సిబ్బందితో పి. ఎ. సి. పునర్నిర్మాణానికి చర్యలు

లక్నో, జూన్ 7: ఉత్తర ప్రదేశ్‌లో యిటీవల తిరుగుబాటు జరిపిన ప్రాంతీయ సాయుధపోలీసు బెటాలియనులను పూర్తిగా రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ మేరకు యు. పి. ప్రభుత్వం కేంద్రముతో చర్చలు జరిపింది.

తిరుగు బాటులో పాల్గొన్న పి. ఎ. సి. పోలీసు లందర్నీ తొలగించి, కొత్త దళాలను ఏర్పాటు చేస్తారని, అధికార ప్రతినిధిచెప్పారు.

నూతనంగా ఏర్పాటయే బెటాలియనులు కొత్త ప్రాంతాలకు తరలించబడ్తాయి.

కాన్పూర్, రామ్‌నగర్, లక్నో నగరాలలో మాత్రమే యీ తిరుగు బాటు జరిగి, సాయుధ పోలీసులకు సైన్యానికి మధ్య సంఘర్షణలు జరిగినప్పటికీ, ప్రాంతీయ సాయుధ పోలీసు బెటాలియనులలో ఏబదవవంతు దళాలకు, ముఖ్యంగా మధ్య, తూర్పు యు. పి. ప్రాంతాల దళాలకు యీ తిరుగు బాటుతో సంబంధం ఉంది.

యు. పి. ప్రభుత్వం 'తిరుగు బాటు'తో ప్రమేయం ఉన్న అన్ని బెటాలియనుల కమాండెంట్లను వెంటనే బదిలీ చేయవలసినదిగా, ఉత్తర్వులు యివ్వడం జరిగింది.

ఇది యిలా ఉండగా పి. ఎ. సి. తో బాటు పోలీసు విభాగాన్ని కూడా పునర్నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం తలపోస్తున్నది.

పి. ఎ. సి. ని పూర్తిగా పునర్నిర్మించడంతో బాటు, యీ విభాగంలో సర్వీసు పరిస్థితులను మెరుగు పరిచే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది.

అసాధారణ పరిస్థితులలో తన ఉద్యోగులపై ఎలాంటి విచారణ లేకుండా చర్య గైకొనడానికి అనువయిన అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వము కొత్తగా ఏర్పరచినసర్వీసు నిబంధనల చట్టం 311 (11) కి ఆర్డినెన్స్ క్రింద యిది వరకే హస్తగతం చేసుకొంది.

ప్రశాంత పరిస్థితి పునరుద్ధరణ

రాష్ట్రంలో శాంతి భద్రతలను సత్వరం పునరుద్ధరించి, పి. ఎ. సి. ని పునర్నిర్మించవలసినదిగా కేంద్రం యిచ్చిన సలహామేరకు ఇది యిలా ఉండగా పోలీసు తిరుగుబాటు అనంతరం రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితి క్రమంగా నెలకొంటున్నది.

పి. ఎ. సి. దళాలను నిరాయుధులను చేయు దానికై నియమించిన సైనికదళాల లో చాలా భాగం ఉపసంహరించ బడ్డాయి. మిగిలినవ దళాలను ఒక వారం లోపుగా ఉపసంహరిస్తారు.

అయితే తిరుగు బాటును అణచి వేయడానికి నియమించబడిన సి. ఆర్. పి., సరిహద్దు భద్రతా దళాలు మాత్రం పి. ఎ. సి. పునర్నిర్మాణం అయేవరకు ఉపసంహరించబడవు.

ఈ తిరుగు బాటు సందర్భంగా 1032 మందిని అరెస్టు చేశారు. వీరిలో 851 మంది పి. ఎ. సి. పోలీసులు, 13 మంది సివిల్ పోలీసులు, 29 మంది నేరపరిశోధనా విభాగంవారు, 11 మంది అగ్నిమాపకబృందం, 11మంది పౌరులు వున్నారు.

ఇది యిలా ఉండగా భారత జాతీయులపై కీన్యా, ఉగాండా, జాంబియా మున్నగు తూర్పు ఆఫ్రికా దేశాలలో ప్రభుత్వ ఉద్యోగాలలో పుండి, తిరిగి ఇక్కడ ఉద్యోగాలలో చేరగోరినవారికి ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నది.



చెఱకు అత్యుత్తమంగా పండేందుకు తగిన భూమి, మంచి విత్తనం మరియు రసాయనిక ఎరువులతో సరిపోదు, ఉత్తమ శ్రేణికి చెందిన అణు పోషక పదార్థం కూడా అవసరం. అదే బహార్ స్ప్రే—చెఱకు ఫార్ములా!

చెఱకు ఫార్ములా చెఱకు పోషణ కోసం ఒక సంతులిత సమ్మిశ్రణం. దానివలనే మొక్కకు సంపూర్ణ ఆహారం లభిస్తుంది. ఈ స్ప్రే వలన మొక్కలకు కేవలం భూసారం మరియు ఎరువుల వలన చేకూరగల పోషణ లభించుటయే గాక, లోపించిన పోషణ పదార్థాలు కూడా లభిస్తాయి, మొక్కలకు శక్తి కూడా లభిస్తుంది. వాటి ప్రెస్టు దృఢంగాను, చెఱకులు బాగుగ ఎదిగి, తీపిదనం పెరిగి రసవంతంగా తయారవుతాయి—దిగుబడి చాలా అధికంగా లభిస్తుంది.

బహార్ స్ప్రే వాడండి
శ్రమకు పూర్తి ఫలితం పొందండి!

ది ఎగ్రికల్చరల్ యాక్సెసరీస్ కంపెనీ
డి 3, ఆకాశ్ దీప్, క్రెసెంట్ రోడ్, బొంబాయి-8 మహారాష్ట్ర

ASP/AA/B-2 Tel

ఆంధ్రప్రదేశ్‌లో డిస్ట్రిబ్యూటర్లు:
1. [illegible] 2. [illegible], 383, [illegible] 3. [illegible] 4. [illegible] 5. [illegible] 6. [illegible], ఖమ్మం.

సంగ్రహ ప్రకటనలు

ఆహ్వానము

శ్రీ భావనారాయణస్వామి సంస్కృత కళాశాల పూర్వవిద్యార్థి సంఘము, పొన్నూరు.

పై సంఘ వార్షికోత్సవము ది 17.6.73 ఆదివారం సా.గం. 3—30 లకు కళాశాలలో జరుగును. పూర్వవిద్యార్థులందరు ఆహ్వానించబడుచున్నారు. ది 13—6—73 లోగా తమ చిరునామాలను, సాహితీ వివరములను తెలుపగోరుచున్నాము.

(సం) కె. పి. యస్. కృష్ణభగవాన్, ప్రిన్సిపాల్.

ఏజంట్లు కావలెను

మా 1974 కేలండర్లు, అన్ని రకముల శైలీల్సుకు ఆర్డర్లు సేకరించుటకు ఏజెంట్లు కావలెను. చక్కని కమీషన్.

PARASAKTHI PICTURE MART, SIVAKASI. (Tamil Nadu).

పాలసీ పోయినది

లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మచిలీపట్నం డివిజనల్ ఆఫీసు

లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారిచే శ్రీ పైడాల వేణుగోపాలరావు గారి జీవితంపై జారీచేయబడిన ఇన్స్యూరెన్స్ పాలిసీ 12926901 నం. పట్టా పోయి పట్టుగా ఫోటీసు ఇచ్చియున్నారు. సదరు పట్టాను గురించి వేటి నుండి నెలరోజులు లోగా ఏట్టి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియపర్చని యెడల పట్టాదారుకు నరేంద్ర్ వాల్యూ చెల్లించబడును.

స్థలం: మచిలీపట్నం (సం) ఎన్.టి. రాజు, తే.31.5.73 సీనియర్ డివిజనల్ మేనేజర్.

ప్రకటన

శ్రీ కాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానం యొక్క మోటారు వ్యాన్ ఎ పి సి 4678 నెంబరు గల 1968 వ సంవత్సరం మోడలు స్టాండర్డు—20 కారును ది 28—6—73 తేదీన ఉ. 11 గంటలకు సదరు దేవస్థానం ఆఫీసునొద్ద బహిరంగముగా వేలం వేయబడును. ఈ వేలంలో పాల్గొన దలచినవారు రు. 2000— లు ధరావతు చెల్లించి వేలములో పాల్గొన వచ్చును. సదరు వేలమునకు సంబంధించిన షరత్తులు వేలము కాలములో తెలుపబడును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, శ్రీ కాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానం, శ్రీకాళహస్తి.

పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు మున్సిపల్ ఇన్స్ కాపురస్తులు బోసు లక్ష్మయ్యగారి కుమారుడు అప్పలస్వామి ఏలూరు సహకార ఇండస్ట్రియల్ బ్యాంకు లిమిటెడ్ నెం. ఇ. 975 ఏలూరుకు తూర్పు పేటలోని పేటయొక్క ప్లాను దాఖలా నెంబరు 443,444/1 గల చ.గ.200—2—3 స్థలము ఇంటిలోని పెంకుటిల్లు యితర కట్టడముల హామీపై రు. 5000 లు లు అప్పు దరఖాస్తు చేసి యున్నారు.

సదరు బోసు అప్పలస్వామి గారికి బ్యాంకు వించి అప్పు బట్వాడా చేయుటలో ఆక్షేపణలు యున్నచో ఆట్టివి బ్యాంకు కార్యదర్శి గార్కి యీనెల 25—6—1973 తేదిలోపు గా తెలియపరచవలెను. ఒకవేళ దస్తావేజులు పోయినట్లు తెలిసియున్నందున ఈ ప్రకటన చేయుడమైనది.

ఏలూరు, 5.6.73 (సం) ఉప్పు రామారావు, గౌరవ కార్యదర్శి

ఏలూరు సహకార యిండస్ట్రియల్ బ్యాంకు లిమిటెడ్ నెం. ఇ. 975 ఏలూరు.

విజయవాడ టవున్ రామగోపాల్ వీధిలోని డోరు నెం 11—42—19గల బిల్డింగున్నూ విజయవాడ మెయిన్ రోడ్డులోని 265—43/4 చ.గ.ల విస్తీర్ణము గల స్థలములోని బిల్డింగులు తెలుగుంట్ల లేటు బాలకృష్ణ రావుగారి కుమారుడు సుందర సత్యనారాయణ రావు గారికి చెందినవై యుండగా సదరు ఆస్తులను తాలూచిగా, బినామీగా మాపకు, ప్రతిఫలముగా సదరు సుందర సత్యనారాయణ రావుగారు అన్యాక్రాంతము చేయు సుద్యుక్తులుగా ఉన్నందున నా క్లయింటు అయిన తెలుగుంట్ల వెంకటేశ్వరరావు గారు సదరు సుందర సత్యనారాయణరావు పై న విజయవాడ సబుకోర్టులో ఒ.ఎస్. 263 / 1970 రును రు. 51,392—74 పై కు దావాను దాఖలా చేసి సదరు సత్యనారాయణరావుగారి తాలూకు పై రెండు ఆస్తులు జడ్జిమెంటుకు ముందుగనే జప్తు చేయించి యున్నారు. సదరు జప్తు కోర్టువారిచేత ఖాయపరచబడినది. దరిమిలా డిక్రీని కూడ పొంది యున్నాడు. ఇట్టి స్థితిలో ప్రజలను మోసపుచ్చి సదరు ఆస్తిని తాలూచిగా అన్యాక్రాంతము చేయుటకు సదరు సుందర సత్యనారాయణరావు ప్రబల యత్నములు చేయుచున్నట్లు తెలియ వచ్చినది. ఇట్టి అన్యాక్రాంతములు చెల్లనేరవనియూ, ఆ క్రీత్యా అన్యాక్రాంతం పొందు వారికి యెట్టి హక్కులు సిద్ధించనేరవనియూ, నా క్లయింటును యేతన్మాత్రము బందించ వేరవని యు, యెల్లరికిని యిందు మూలముగ తెలియజేయడ మైనది.

డి. ఆర్. యస్. పూర్ణచంద్రరావు, ప్లీడర్.

నోటీసు

మున్సిపల్ ఆఫీసు, మదనపల్లె తేదీ: 4—6—1973 Roc. No. 5400/E1/65.

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుడమేమనగా పురపాలక సంఘము, మదనపల్లెనారు సి.టి.యం. రోడ్డులో పవర్ హౌసుకు ఎదురుగా తూర్పుభాగమున ల్యాండ్ ఆక్విజిషను మరియు డెవలప్మెంట్ స్కీము క్రింద భూమిని కొని యింటి నివేశములకు ప్లాట్లుగా విభజించి 99 సం.లకు గుత్తకు యిచ్చు పద్ధతిపై అమ్మకమునకు సిద్ధము చేసియున్నారు. సదరు ప్లాట్లలో సి.టి.యం. రోడ్డు అనుసరించిగల నెం. 1,2,3,22,23 37, 38, 49 మొత్తము 8ప్లాట్లను బహిరంగ పద్ధతిలోను మిగిలిన 42ప్లాట్లు పంపిణీ రూల్సు ననుసరించి దరఖాస్తుదారులకు ప్లాట్లను యిచ్చెదరు. గాన సదరు ప్లాట్లు కావలసినవారు 20—6—1973తేదీలోపల ప్రత్యేకమైన దరఖాస్తు ఫారములలో దరఖాస్తులు పంపుకొనవలయును. సదరు దరఖాస్తు ఫారము తదితర వివరములు రు. 3 పురపాలక సంఘ ఖజానాలో చెల్లించి, లేదా మున్సిపల్ కమీషనరు, మదనపల్లె వారి పేర మణియార్డరు ద్వారా పంపి పొందవచ్చును. బహిరంగ టెండరు పద్ధతిలో యిచ్చు ప్లాట్లకు దరఖాస్తుతో సహా ధరావత్తు ఈ క్రింద తెలిపిన మొత్తములను పురపాలక సంఘ ఖజానాలో చెల్లించవలయును. సదరు రసీదు దరఖాస్తుకు జతపరచవలెను.

1వ ప్లాటు	—	రు. 1515 00
2వ ప్లాటు	—	రు. 2264 00
3వ ప్లాటు	—	రు. 2354 00
22వ ప్లాటు	—	రు. 1034.00
23వ ప్లాటు	—	రు. 827 00
37వ ప్లాటు	—	రు. 1052 00
38వ ప్లాటు	—	రు. 826.00
49వ ప్లాటు	—	రు. 1140.00

మిగతా 42 ప్లాట్లు సుమారు 180 చ.గ నుండి 300 చ.గ. వరకు విస్తీర్ణము కలిగి యుండును. వీటి వెల అందాజాగా రు.1,800 వుండును. 300 చ.గ. మరి తక్కువ విస్తీర్ణము గల ప్లాటులకు రు.100, అందులకు పైబడి విస్తీర్ణముగల వాటికి రు. 300 ధరావత్తుగా మున్సిపల్ ఖజానాలో చెల్లించి రసీదు దరఖాస్తుకు జతపరచి పంపవలెను.

బహిరంగ టెండరు పద్ధతిలో అమ్మకము చేయుప్లాట్లకు 23—6—73 తేదీ సా. 3.00గంటలవరకు పురపాలక సంఘ కార్యాలయములో టెండర్లు స్వీకరించబడును. తర్వాత బహిరంగంగా వేలం వేయబడును.

ఇంటి ప్లాట్లు కావలసినవారందరు ఈ అమ్మకంలో పాల్గొనవలయునని కోరడమైనది. గమనిక: 18—6—73వరకు మాత్రము దరఖాస్తు ఫారములు యివ్వబడును.

(సం) ఎన్.ఎస్. క్రిష్ణమూర్తి నాయుడు, కమీషనరు.

దక్షిణ రైల్వే

గుంతకల్ డివిజను

అనుబంధం 'ఎ'

Tender Notice No. 3/1973.

ఈ క్రింది పనులకు డివిజనల్ సూపరింటెండెంట్/ఏక్స్/దక్షిణ రైల్వే, గుంతకల్ వారిచే సీలువేయబడిన టెండర్లను 25—6—73 తేదీ మధ్యాహ్నం 3—00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 3—30 గంటలకు తెరువబడును.

పని వివరము:

1—4—1973 నుంచి 31—3—74 వరకు యీ క్రింది సెక్షన్లలో పేరుకోగల ½''పై జల్లెడపు బొగ్గునుసి (Cinder Ashes) ను కొని, తొలగించుట

వరుస నెం. 1
సెక్షన్ నెం. 3
హద్దులు: రేణిగుంట స్టేషన్ హద్దులు.
ఎర్నెస్టు మని రు. 3,000—
వరుస నెం. 2, సెక్షన్ 4
హద్దులు: రేణిగుంట (గాక) నందలూరు (గాక) ఎర్నెస్టు మని: రు. 1,000—
వరుస నెం. 3, సెక్షన్ 5
హద్దులు: నందలూరు స్టేషన్ హద్దులు.
ఎర్నెస్టు మని రు. 1 000—

(2) టెండరు ఫారాల ఖరీదు: రు. 5— (వాపసు యివ్వబడదు) డివిజనల్ పే మాస్టర్, దక్షిణ రైల్వే, గుంతకల్‌కు లేదా దక్షిణ రైల్వేలోని ఏ స్టేషన్ మాస్టరుకైనా చెల్లించి తీసుకొన్న రసీదును టెండరు ఫారాలు సప్లయి చెయ్యవలసినదిగా కోరుతూ పంపే అభ్యర్థనకు జతపరచవలెను. ఫారాలను పోస్టుతో తెప్పించుకొనగోరేవారు అవి రిజిస్టర్డు పోస్టు ద్వారా మాత్రమే పంపబడగలవు గనుక రిజిస్ట్రేషన్ చార్జీల క్రింద అదనంగా రు. 2— పంపవలెను.

(3) టెండరు ఫారాలు 23—6—73 తేదీ మధ్యాహ్నం 3—00 గంటల వరకు మాత్రమే జారీ చెయ్యబడును.

(4) డివిజనల్ పేమాస్టర్/దక్షిణ రైల్వే/గుంతకల్ వద్ద ఎర్నెస్ట్ మని డిపాజిట్ చెయ్యవలసిన తేదీ — ... 23—6—1973 మధ్యాహ్నం 3—00 గంటలు.

డివిజనల్ సూపరింటెండెంటు
గుంతకల్ (డబ్ల్యు)

Pub-4/1/G/103

ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక చదవండి

కావలెను

విశ్వభారతి విద్యానికేతన్

బి.ఇడి. టీచర్లు, సెకండరీ గ్రేడ్ టీచర్లు కావలయును.

ఎస్.బి:— అభ్యర్థి స్వయంగా వచ్చి మాట్లాడవలయును. (ప్రిన్సిపాల్ పి. శ్రీమన్నారాయణ, గుడివాడ, కృష్ణాజిల్లా.

టెండరు నోటీసు

నందిగామ (గ్రామ పంచాయతీ కార్యాలయము) ఆర్.ఒసి. నెం. ఎ 1—305/73 ది. 5—6—73

నందిగామ గ్రామ పంచాయతీ యేరియాలో 8 వీధులలో వాటరు సప్లయి పైపులైను విస్తృత పరచుటకు ది 19—6—73 తేదీ మంగళవారం సాయంత్రం 4—00 గంటల వరకు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే గాని వారి అనుమతి పొందినవారిచే గాని టెండర్లు తీసుకొనబడి అదేరోజు సాయంత్రం 4—30 గం. లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. డిపాజిటు ఎస్టిమేటు సొమ్ములో 100 కి రు. 5 వంతున చెల్లించవలెను. డిపాజిటు చెల్లించని టెండర్లు నిరాకరించబడును. టెండరు షరతులు, యితర వివరములు ఆఫీసు పనిచేయు వేళ యందు తెలుసుకొన వచ్చును.

8 పనులకు ఎస్టిమేటు సొమ్ము రు. 24,600—

(సం.) బి. వరదరాజులు, ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

మున్సిపల్ ఆఫీసు, ఖమ్మం
Roc. No. B1/73, dated 5-6-73.

ఈ క్రింది వివరించబడిన కెమికల్సు 1973—74 సంవత్సరమునకు సప్లయి కొరకు సీలువేయబడిన టెండర్లు ది22—6—73 సాయంకాలము 4 గంటల వరకు తీసుకొనబడి ఆదేరోజు సాయంకాలము 4—30 గంటలకు తెరువబడును. ప్రతి టెండరు దారుడు సదరు సప్లయి కెదురుగా చూపబడిన ధరావతు మొత్తము మున్సిపల్ ఆఫీసులో చెల్లించి ఆట్టి రసీదును టెండరు తోట జతపర్చవలెను. డిపాజిట్టు కట్టని టెండరు నిరాకరించబడును. మిగిలిన వివరములు మున్సిపల్ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొన వచ్చును.

సప్లయి వివరము

1. బ్లీచింగ్ పౌడరు క్లోరినేషనుకు 50 కే.జి.ల డమ్ములో లేక 133 కె. జి. ల డ్రమ్ములో పరిమితి సుమారు 5 మెట్రిక్ టన్నులు ధరావతు 250—00
2. పట్టిక ఆలం. 14 to 18% AL 03 2 - మరియు 0.01 to 0.7% Fe 203 పరిమితి సుమారు 53 (యాభై మెట్రిక్‌టన్నులు.) ధరావతు 500—00

షరా:—

1. తెలిపిన రేట్లపై ఎక్కువ ఉన్నయెడల ఎంత ఎక్కువ యివ్వవలయునో తెలుపవలయును.
2. కెమికల్సు జహీర్‌పుర రిజర్వాయర్ వద్ద మరియు దానవాయి గూడెం, వాటరు సప్లయి వద్ద సప్లయి చేయవలయును. రవాణా ఖర్చులు సప్లయిదారుడు భరించవలెను.
3. కెమికల్సు స్టాండర్డు స్పెసిఫికేషనుకు ఉండవలెను.
4. దిగువ సంతకం చేసినవారికి ఏ టెండరు కైనను, అన్నిగాని ఏ కారణములు వివరించకుండానె తిరస్కరించే అంగీకారం కలదు.
5. టెండర్లు సాదా కాగితముపై పూర్తిచేసి టెండరు షరతులకు ఒప్పుకొని టెండరు యిచ్చుచున్నట్లుగ తెలుపవలయును.
6. పరిమితి వరకు కావలసిన కెమికల్సు తెల్పిన రేట్లకే ఆర్డరు యిచ్చిన వారము రోజులలో సప్లయి చేయవలయును.

(సం) హఫీజ్ మహమ్మదు ఖాన్ కమీషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు. ఖమ్మం.

కొత్తపట్నం గ్రామపంచాయతీ సమితి ఒంగోలు తాలూకా, ప్రకాశం జిల్లా ఆర్. ఒ. సి. నెం. 17/73 తేది. 2.6.73

కొత్తపట్నం గ్రామ పంచాయతీకి ఈ క్రింద కనబరచిన సామాగ్రులు 1973—74 వ సంవత్సరము సీలువేసిన టెండర్లు పిలువబడమైనది. సీలువేసిన టెండర్లు కొత్తపట్నం పంచాయతీ ఆఫీసులో (శ్రీ)ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచేగాని, లేక వారి అనుమతి పొందినవారిచే గాని 15—6—73 తేది సాయంత్రము గం. 4—00 లకు తీసుకొనబడును. అదే తేది సాయంత్రము గం. 4—30 ని. లకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు డిపాజిట్టు చెల్లించని టెండర్లు పరిశీలింపబడవు. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు కాలములో వచ్చి తెలుసుకొన వచ్చును.

1. విద్యుత్ లైట్లకు బల్బులు సప్లయి చేయుట. ధరావత్తు రూ. 25—
2. 1973—74 సంవత్సరమునకు పంచాయితీ ఆఫీసుకు కావలసిన స్టేషనరీ సమానులు సప్లయి చేయుట. ధరావత్తు రూ. 5—
3. 1973—74 సంవత్సరమునకు ప్రజారోగ్య సిబ్బందికి దుస్తులు మరియు చెప్పులు సప్లయి చేయుట. ధరావత్తు రూ. 5—

(సం) డి. డేవిడ్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు. కొత్తపట్నం గ్రామ పంచాయితీ.

టి. టి. దేవస్థానముల విద్యా సంస్థలు: నాదస్వరం స్కూలు, తిరుపతి

ఎస్. వి. నాదస్వరం స్కూలు, తిరుపతిలో నాదస్వరం టీచర్ ఉద్యోగానికి దరఖాస్తులు ఆహ్వానించ బడుతున్నవి.

[ఎ] అర్హతలు:

దరఖాస్తుదారు కనీసపు విద్యార్హతగా ఎనిమిదవ స్టాండర్డు వరకు చదివి తెలుగు చదువుట వ్రాయుట తెలిసియుండాలి.

ఏ గవర్నమెంటు లేదా యూనివర్శిటీ మంచయునా నాదస్వరం ఫైనల్ సర్టిఫికేట్, సంగీతంలో డిప్లొమా లేదా ... పరీక్ష ప్యాసై 5 సం. రాలకు తక్కువ లేని బోధనానుభవం కలిగి వుండాలి. సంగీత రంగంలో కనీసం 15 సం. రాలుగా సంప్రదాయానుగతంగా నాదస్వర విద్వాంసులై, కనీసం 5 సం. రాలకు తక్కువ కాని బోధనానుభవంతో ఆలిండియా రేడియో నాదస్వరం కచేరీలు చేస్తున్నవారు కూడా దరఖాస్తు చెయ్యవచ్చు.

[బి] వయస్సు:

దరఖాస్తుదారు వయస్సు 30 సం. రాల లోపు వుండవలెను. ఈ విద్యలో నిపుణులైన వారు ఏ యితే పరిమితి మించి వున్నప్పటికీ దరఖాస్తు చెయ్యవచ్చు.

జీతం స్కేలు: 130—8—210—10—240.

దరఖాస్తులు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, టి.టి. దేవస్థానములు, తిరుపతివారి ఆఫీసుకు 30—6—73 తేదీని గాని అంతకు ముందు గాని తమ విద్యార్హతలకు, అనుభవానికి, జన్మ తేదీ వగైరా వివరాలకు సంబంధించిన యోగ్యతా పత్రాల నకళ్లతో పాటు చేరవలెను.

[సం] ఎం. రామస్వామి రెడ్డి, ఛరా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

పశువుల వేలం నోటీసు

సిద్దరాంపురం ప్రభుత్వ పశువు ఫారమునకు చెందిన ముర్రాజాతి గేదెలు, పెయ్యదూడలు, పోతు దూడలు మరియు హాల్లికారు జాతి పోతుదూడ సుమారు 17 పశువులు 16.6.73 తారీఖున 11 గంటల నుండి సిద్దరాంపురం ప్రభుత్వ పశువుల ఫారం రెడ్డిపల్లి యూనిట్ వద్ద (అనంతపురం—తాడిపత్రి రోడ్డు) ఆఖరుణములో బహిరంగముగ వేలము వేయబడును.

వేలములో పాల్గొను వారు ధరావత్తు రు. 100 —లు ముందుగా చెల్లించవలెను. వేలములో గెలుపొందని వారికి ధరావత్తు మొత్తము వేలము ముగిసిన వెంటనే వాపసు చేయబడును. గెలుపొందిన వారు పశువుల విలువ, సేల్సుటాక్సు 3%తో సహా మొత్తము పూర్తిగా చెల్లించిన వెంటనే వారు పాడిన పశువులను తోలుకుని పోవలెను. అట్లు కాని యెడల ధరావత్తు మొత్తము ప్రభుత్వ పరము అగును.

వేలము ఏ కారణము తెలుపకనే ఆపుచేయుటకు గాని, రద్దుచేయుటకు గాని ఫారం సూపరింటెండెంట్ వారికి పూర్తి అధికారము కలదు.

పూర్తి వివరములు సూపరింటెండెంట్, క్యాటిల్ కమ్ డైరీ ఫారము, సిద్దరాంపురం వారి నుండి తెలుసుకొనవచ్చును.

ఇట్లు,
[సం] మహమ్మద్ యూసఫ్, సూపరింటెండెంట్, క్యాటిల్ కమ్ డైరీ ఫారము, సిద్దరాంపురం, రెడ్డిపల్లి యూనిట్.

సంగ్రహ ప్రకటనలు

ఎడ్యుకేషనల్

బి. ఏ., బి. కామ్., ఎం. ఏ.,ఎం. కామ్., (మధురై, మద్రాస్, కర్ణాటక, వెంకటేశ్వర యూనివర్సిటీలు) మరియు డి.కామ్. ప్రయివేటుగా చదవండి. వివరాలకు రు. 2/—లు పంపండి.

National College of Commerce, 5, South Masi Street, Madurai-1

టెండరు నోటీసు

నడకుదురు (గ్రామ పంచాయతీకో (దివి తాలూకా, కృష్ణాజిల్లా) యీ దిగువ పని చేయుటకు సీలువేయబడిన టెండర్లు "సర్పంచ్, (గ్రామపంచాయతీ, నడకుదురు" అను పేరుతో పంచాయతీ ఆఫీసుకు ది 20.6.73 తేది 5 గం. లు లోపుగా దాఖలు చేయుటగాని లేక పోస్టుద్వారాగాని పంపవలెను. టెండరు దాఖలు చెయ్యగోరువారు పంచాయితీలో రిజిస్టరు కంట్రాక్టరు కాకపోయిన యెడల రిజిస్ట్రేషన్ ఫీజు రు. 25— లు చెల్లించి కంట్రాక్టరుగా రిజిస్టరు చేసికొని టెండరు దాఖలు చేయవలెను. సదరు రిజిస్ట్రేషన్ ఫీజు తిర్గి వాపసు చేయబడదు. టెండరుదారు టెండరు ధరావత్తు సొమ్ము పంచాయితీ ఆఫీసులో చెల్లించి రసీదు టెండరుతో దాఖలు చేయవలెను. టెండరు ఫారము రు. 2— లు చొప్పున పంచాయితీ ఆఫీసులో చెల్లించి టెండరు ఫారము పొందవలెను.

1. నడకుదురు గ్రామములో పంచాయితీ స్థలములో పంచాయితీ ఆఫీసు భవనము నిర్మించుట రు. 20,000—

టెండరు డిపాజిట్టు రు. 1,000—

మాకెంపాటి శ్రీరాములు. సర్పంచ్, (గ్రామ పంచాయితీ, నడకుదురు.

'సమైక్యతాసాధనకై కేంద్ర నాయకుల ప్రయత్నాలు విఫలం కాక తప్పదు'

ఢిల్లీలో ఆచార్యరంగా ప్రకటన: రాజమల్లు పథకంపట్ల ప్రధాని ప్రభృతుల హర్షం

క్రొత్తఢిల్లీ, జూన్ 8: రాష్ట్ర విభజన జరగాలన్న ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల ప్రజల కోర్కెను విఫలంచేసే నిమిత్తం ఉభయ ప్రాంతాలలోని సమైక్యవాదులను ఏకం చేయ డానికి కొందరు కేంద్ర నాయకులు సాగిస్తున్న ప్రయత్నాలు విఫలం కాకతప్పదని ఆచార్య రంగా వేడిక్కడ హెచ్చరించారు.

ఆచార్య రంగా నిన్న, నేడు, ప్రధాని ఇందిరా గాంధిని, హోం మంత్రి దీక్షిత్, ఇతర కేంద్ర నాయకులను కలుసుకుని రాష్ట్ర పరిస్థితిని గురించి చర్చించారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ రాజమల్లు, రాష్ట్ర విభజన వివాదానికై రూపొందించిన ప్రతిపాదనలకు ఆంధ్ర ప్రాంతం ప్రజలు పూర్తి వ్యతిరేకులని ముఖ్యమంత్రి పదవిని చేపట్టాలన్న కాంక్షతో నే ఈ ప్రతిపాదనను చేయడం జరిగిందని శ్రీ రంగా విమర్శించారు. వ్యవసాయ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్, హోం శాఖ సహాయ మంత్రి కె. సి. పంత్‌ను కూడా శ్రీ రంగా కలుసుకున్నారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ రాజమల్లు నిన్న ప్రధానమంత్రినే కాక, హోం మంత్రి దీక్షిత్‌ను కూడా కలుసుకున్నారు.

ఎట్టి షరతులు లేని సమైక్యరాష్ట్రం కావాలని శ్రీ రాజమల్లు రూపొందించిన పథకం పట్ల కేంద్రనాయకులు హర్షం వ్యక్తం చేసినట్లు తెలుస్తున్నది. ఇదే సమయంలో పార్టీ నాయకుని ఎన్నిక విషయంలో ఉభయ ప్రాంతాల శాసనసభ్యుల మధ్య ఏకాభిప్రాయం ఏర్పడినా ఇదా అని కేంద్ర నాయకులు అడిగినట్లు తెలుస్తున్నది.

వీలైనంత త్వరలో ప్రజా ప్రభుత్వం నెలకొల్పాలన్న ఆతురతతో కేంద్ర నాయకులు ఉన్నట్లు తెలుస్తున్నది.

శ్రీ రాజమల్లు పథకంలోని కొన్ని అంశాలపై ప్రధాని ఇందిరాగాంధి కొన్ని వివరాలను కోరినట్లు తెలుస్తున్నది. ఈ పథకం పట్ల ఆంధ్ర, తెలంగాణా శాసనసభ్యుల వైఖరిని కూడా కేంద్ర నాయకులకు శ్రీ రాజమల్లు వివరించారు.

ఆంధ్రప్రాంతం ప్రజలలో ఏర్పడిన భయసందేహాలను తొలగించడమేకాక,తెలంగాణా ప్రజలకు తగిన రక్షణలు సమకూర్చడమే తన పథకం లక్ష్యమని శ్రీ రాజమల్లు చెప్పినట్లు తెలుస్తున్నది.

ఉభయ ప్రాంతాల ప్రజలకు తన పథకం ఆమోదయోగ్యం కాగలదన్న విశ్వాసాన్ని శ్రీ రాజమల్లు వ్యక్తం చేశారు. సాధ్యమైనంత త్వరలో ఆంధ్రప్రదేశ్ సమస్యను పరిష్కరించాలన్న సూచనతో శ్రీమతి ఇందిరాగాంధి ఇతర కేంద్ర నాయకులు ఏకీభవించినట్లు తెలుస్తున్నది.

శ్రీ వై.రామబ్రహ్మంకు సన్మానం

భీమవరం, జూన్ 8: పశ్చిమ గోదావరి జిల్లా లారీ యజమానుల సంఘం 3 వ తేదీన వాణిజ్యమండలి కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ మోటార్ యూనియను కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వై. రామబ్రహ్మంను ఘనంగా సన్మానించారు.

పట్టణ సంఘం అధ్యక్షుడు శ్రీ నగావేపల్లి సుబ్బారావు సభికులకు స్వాగతం చెప్పగా జిల్లా సంఘం కార్యదర్శి శ్రీ దోసి సత్యనారాయణ ముఖ్య అతిథుల ను పరిచయంచేశారు. శ్రీ ఎస్. ధర్మారావు సన్మాన పత్రంచదివారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎం. వి. భాస్కరరావ్ జిల్లా సంఘం తరపున ఒక రజత పతకాన్ని బహూకరించారు. ప్రమాదాల నివారణకు, రహదారి రద్దీ తగ్గించుటకు, పోలీసులు, లారీ యజమానుల మధ్య పరస్పర సహకారం అవసరమని ఆయన నొక్కి వక్కాణించారు. భీమాల, ఏలూరు, తాడేపల్లిగూడెం, పాలకొల్లు, రాజమండ్రి, నిడదవోలు సంఘాలనుండి వచ్చిన ప్రతినిధులు సన్మానకర్తకు నూతన వస్త్రాలు పూలమాలలను బహూకరించి సత్కరించారు. రాష్ట్ర సంఘం కార్యదర్శి శ్రీ పి. కేశవరావుతో సహా చాలామంది శ్రీ రామబ్రహ్మం సంఘానికి చేసిన విస్తార సేవలను శ్లాఘించారు.

సభకు అధ్యక్షత వహించిన పట్టణ వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ మావేపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ శ్రీ రామబ్రహ్మం గారికి ఈ పర్యాయము శాసనమండలి సభ్యత్వము రాగలదని ఏక్కాణించారు.

శ్రీ రామబ్రహ్మం తనకు చేసిన సన్మానానికి కృతజ్ఞత తెలియపరుస్తూ ఈ సంఘాన్ని యింకా పటిష్టముచేయవలసిన ఆవశ్యకతను వివరించారు. స్వర్గీయ పట్టాభి సీతారామయ్య, శ్రీ ఎన్. జి. రంగా వారి కుల ప్రేరణ వల్ల ఈ సంస్థ సేవకు అంకితమయ్యానని చెప్పారు. యూరప్ దేశాలలోని ట్రాన్సుపోర్టు సర్వీసు అనుభవాలను ఆయన వివరించారు. పోలీసు, మునిసిపాలిటీ, ప్రభుత్వము లారీ యజమానులకు పరస్పర సహకారము లేనిదే ట్రాన్సుపోర్టు సర్వీసు విజయవంతం కాజాలదని ఆయన వివరించారు.

శ్రీ దోసి సత్యనారాయణమూర్తి వందన సమర్పణ చేశారు.

గణపవరం కళాశాల వార్షికోత్సవం

గణపవరం, జూన్ 8: గణపవరంలోని శ్రీ చింతలపాటి బాపిరాజు జూనియర్ కళాశాల శ్రీ సిహెచ్. వి. పి. మూర్తిరాజు కళాశాల వార్షికోత్సవం మే 29 వ తేదీన జరిగింది. మాజీ మంత్రి శ్రీ సిహెచ్. వి. పి. మూర్తిరాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు. గణపవరం సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ జె. వెంకట్రామయ్య సభకు అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ శ్రీ వి. సీతారామరాజు, శ్రీ ఎస్. సుబ్బారావు నివేదికలు సమర్పించారు.

విద్యార్థులు సత్ప్రవర్తనతో, సన్మార్గంలో నడవాలని,విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకోవాలని, నేటి క్లిష్ట పరిస్థితులలో దేశ భవిష్యత్తు, అంతా విద్యార్థుల భుజస్కంధాలపై ఉన్నదని, మాజీ మంత్రి శ్రీ మూర్తిరాజు అన్నారు. శ్రీయుతులు వి. శ్రీనివాసరావు, డి. ఆర్. పట్నాయక్, పి. భగవాన్ రాజు మాట్లాడారు. ప్రజలుచెక్కులురూపంగా రు. 20 వేలను విరాళంగా ప్రిన్సిపాల్‌కు బహూకరించారు.

వివిధ పోటీలలో గెలిచినవారికి శ్రీ నంద్యాల సూర్యనారాయణరాజు బహుమతులందజేశారు. విద్యార్థులు 'స్వప్నదేవులు' నాటకం ప్రదర్శించారు. ఏకపాత్రాభినయం, విచిత్ర వేషాలు, విద్యార్థులు ప్రదర్శించారు. శ్రీ ఎ. సిద్ధయ్య నాయుడు వందన సమర్పణ చేశారు.

చోరీ నేరస్థులకు జైలు శిక్షలు

విజయవాడ, జూన్ 4: విజయవాడలోని వ్యవసాయశాఖగిడ్డంగినుండి రు: 8,481.88 లు విలువగల మందులు, మందులు చల్లే పరికరాలు, పున్నమ్మతోటలో రు. 200 ల విలువ గల ట్రాన్సిస్టర్‌ను చోరీచేసినందుకు మూడవ అడిషనల్ జ్యుడిషియల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటు శ్రీ ఎం. రామచంద్రారెడ్డి ఎన్. కనకారావు అనువతనికి ఏడాది జైలుశిక్ష విధించారు.

రు. 1200 విలువైన బంగారపుగొలుసు, చెవి దుద్దులు, రిస్టువాచీ గల ఒక హ్యాండ్ బాగును రు. 200 మరొక రిను వాచీని దొంగిలించినందుకు మహమ్మద్ హనీఫ్ అను వతనికి మేజస్ట్రేటు నాలుగు నెలల కఠిన ఖైదు శిక్షను విధించారు.

శ్రీ కె. కృష్ణమూర్తి, (సి.సి. ఎస్. ఇన్స్పెక్టర్) పర్యవేక్షణలో శ్రీ ఎం. సుబ్బారావు (డి. ఎస్. ఐ.) 4 వ టవును) ఈ కేసులో నేరస్థులను అరెస్టుచేసి చార్జిషీటు దాఖలు చేశారు.

భట్ల పెనుమర్రు హత్యకేసులో నలుగురికి యావజ్జీవ శిక్షలు

మచిలీపట్నం, జూన్ 8: భట్లపెనుమర్రుకు చెందిన శ్రీ అంగిడాల సుబ్బారావును 1972 ఏప్రిల్ 22 వ తేదీన హత్య చేశారనే నేరారోపణపై ముద్దాయిలు కె. వెంకటేశ్వర్లు అనే బోరయ్య, జి. వెంకట్రామయ్య, ఏ. వెంకట్రామయ్య, పి. బ్రహ్మయ్య అను నలుగురికి యావజ్జీవ కారాగారవాస శిక్ష విధిస్తూ జిల్లా అడిషనల్ సెషన్సు జడ్జి శ్రీ బషీరుద్దీన్ అహ్మద్ తీర్పు చెప్పారు.

1972 ఏప్రిల్ 22 వ తేదీ రాత్రి గం. 10 లకు శ్రీ అంగిడాల సుబ్బారావును ప్రత్తి చేసుకు నీరు పెట్టడంలో తోడ్పడవలసిందిగా పై నలుగురు పిలిచి ఆతనిని హత్య చేశారనీ, ఆతని శవం ఏప్రిల్ 24 న ఆ గ్రామం పొలిమేరలలో కన్పించిందని ప్రాసిక్యూషన్ కేసులో పేర్కొన్నారు.

చల్లపల్లి పోలీసు సర్కిల్ యిన్స్పెక్టరు శ్రీ వి.వి. కృష్ణారావు కేసు దర్యాప్తు జరిపారు.

ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ సిహెచ్. నాగేశ్వరరావు, ముద్దాయిల తరపున శ్రీ కె. మద్ది రామయ్య వాదించారు.

శ్రీ గోల్వాల్కర్ మృతికి సంతాపం

గిద్దలూరు,జూన్ 8: గిద్దలూరురాష్ట్రీయ స్వయంసేవక సంఘం శాఖ జూన్ 6 న సమావేశమై తమ నాయకుడు శ్రీ గోల్వాల్కర్ మృతికి శ్రద్ధాంజలి ఘటించారు. తరువాత జరిగిన సంతాప సభలో శ్రీయుతులు ఎన్. కొండయ్య, సి హెచ్. బాలకృష్ణమూర్తి, జి. వి. రమణ ప్రభృతులు శ్రీ గోల్వాల్కర్ జీవిత విశేషాలను, సేవా పరత్వాన్ని గురించి చెప్పారు.

సూరారం అగ్నిబాధితులకు సహాయం

కొత్తగూడెం, జూన్ 8: కొత్తగూడెం తాలూకా సూరారం గ్రామంలో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో బాధితులైన 50 కుటుంబాలకు రు.500లు నగదు సహాయం, కుటుంబానికి రు.30ల కలప మంజూరు చేయబడినట్లు డిప్యూటీ తాసిల్దారు శ్రీ టి. రామబ్రహ్మం తెలియచేశారు.

రాజమండ్రిలో కారల్ మార్క్స జయంతి సభ

రాజమండ్రి, జూన్ 8: స్థానిక పీపుల్స్ కల్చరల్ సెంటర్ ఆధ్వర్యమున జూన్ 3 తేదీ ఉదయం జిల్లా లేబర్ యూనియన్ కార్యాలయములో శాస్త్రీయ సోషలిస్టు సిద్ధాంతవేత్త శ్రీ కారల్‌మార్క్స 155 వ జయంత్యుత్సవము జరిగింది. సభకు శ్రీ ఎ. వి. రమణయ్య అధ్యక్షత వహించారు.

సభా ప్రారంభంలో విమాన ప్రమాదంలో మరణించిన శ్రీ కుమారమంగళం, శ్రీ సతీష్ లంబా శ్రీ బాలదండాయుధమ్, శ్రీ గుర్నాం సింగ్ తదితర ప్రముఖులకు శ్రద్ధాంజలి ఘటించారు.

శ్రీ కొట్నాను లక్ష్మణస్వామి (కార్యదర్శి) స్వాగతం పలికారు. డాక్టర్ సత్యనారాయణ రావు సభ ప్రారంభం గావించారు. ప్రపంచ కార్మిక ప్రజల అభ్యున్నతి కోసం మార్క్స మహోన్నయుడు గావించినకృషిని ప్రస్తుతిస్తూ సర్వశ్రీ ఎ. వి. రమణయ్య, డా. కె నారాయణరావు, గార్లపాటి వెంకట్రామరాజు, బి. వి శాస్త్రి, వరదా బ్రహ్మానందం ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ కొట్నాను కృష్ణస్వామి వందన సమర్పణ చేశారు.

అమెరికన్ ఆయుధాల రవాణాపై ఆంక్షలు

సాధ్యంకాదని సిస్కో ఒప్పుకోలు

వాషింగ్టన్, జూన్ 8: అమెరికా ఒక దేశానికి అందజేసిన ఆయుధాలను ఆ దేశం మరొక దేశానికి రవాణా చేయకుండా అరికట్టట సాధ్యం కాదని అమెరికా విదేశాంగశాఖ సహాయ కార్యదర్శి జోసెఫ్ సిస్కో నిన్న అంగీకరించారు.

సౌదీ అరేబియాకు విమానాల సరఫరాపై సెనేట్ ఉప సంఘం ముందు జోసెఫ్ సిస్కో సాక్ష్యమిస్తూ, సౌదీ అరేబియా ఈ విమానాలను ఈజిప్టుకు బదిలీ చేయకుండా నిరోధించటం సాధ్యం కాదని అన్నారు. సౌదీ అరేబియా ఈ విమానాలను మరొక దేశానికి అందజేయబోదన్న హామీ ఏమీ లేదని కూడా ఆయన స్పష్టం చేశారు.

కావలెను

"నైల్ పాలిష్ యితర కాస్మొటిక్ వస్తువులను కమిషన్ పద్ధతిపై విక్రయించుటకు జిల్లాల వారీగాను, పట్టణాలవారీగాను స్టాకిస్టులు లేక సేల్స్‌మెన్ కావలెను. వివరాలకు: పో.బా. నెం. 11, కేరాఫ్ ఎం.కె. పటిపూసిటి, 1304, తిలక్‌చౌక్, బెల్గాం 590002.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయము, జిల్లాపరిషత్, కృష్ణా, చిలకలపూడి.

టెండరు నోటీసు. నెం 3/73-74 తేదీ 16-5-73

సీలువేయబడిన టెండర్లు నిర్ణయించబడిన ఫారములలో ఈ క్రింద సుదహరించిన పనులకు ఎగ్జిక్యూటివ్ యింజనీరు, జిల్లా పరిషత్, కృష్ణా, చిలకలపూడి వారిచే ది. 15—6—73 సాయంత్రము 4—00 గం.ల వరకు వారి ఆఫీసులో తీసుకొనబడును. అదే రోజు సాయంత్రము గం. 4—15ని.లకు టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. టెండరు ఫారములకు దరఖాస్తులు ఎగ్జిక్యూటివ్ యింజనీరు, జిల్లాపరిషత్, కృష్ణా, చిలకలపూడి వారిచే ది. 5—6—73 నుండి ది. 14—6—73 వరకు ఆఫీసు పనిచేయు వేళలలో తీసుకొనబడును. ఆ పనికి నిర్ణయించబడిన టెండరు ఫారము ఖరీదు ట్రెజరి లేక స్టేట్ బ్యాంకులో "కృష్ణా జిల్లాపరిషత్ జనరల్ ఫండు" కు కట్టినట్టి సేల్సుటాక్సు 12—ఎ.జనరల్ సేల్సుటాక్సుకునూ చెల్లించిన వేరువేరు చలానులను దరఖాస్తుకు జతపరచవలెను. ఫారములు ది. 14—6—73న ఆఫీసు పనిచేయు వేళలలో యివ్వబడును.

మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు స్వయముగా తెలుసుకొనవలెను.

వరుస క్రమం	పనియొక్క పేరు	ప్రథమ ధరావతు	కంట్రాక్ట్ పద్ధతి	పనిపూర్తి చేయుటకు నిర్ణయించిన కాలం	ఒక్కొక టెండరు షెడ్యూలు ఖరీదు	అమ్మకపు పన్ను
		రు			రు	రు
1.	పెదతుమ్మిడి గ్రామంలో జిల్లాపరిషత్ హైస్కూల్ భవన నిర్మాణము.	1500	ఎల్.ఎస్.	6 నెలలు	15.00	0.45
2.	పామర్రు గ్రామంలో జిల్లాపరిషత్ హైస్కూల్ భవన నిర్మాణము.	1500	డిటో	డిటో	15.00	0.45

[సం] సి. హెచ్. కేశవరావు, ఎగ్జిక్యూటివ్ యింజనీరు, జిల్లాపరిషత్, కృష్ణా, చిలకలపూడి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు, భవనముల శాఖ

జాతీయ రహదార్ల విభాగము

చీఫ్ ఇంజనీరు వారి కార్యాలయము

హైదరాబాద్— 500004
29—5—73.

చిట్ టెండరు నోటీసు 5/73

ఈ క్రింద తెలుపబడిన పనికి సీలువేసిన టెండర్లు ఒకటి, రెండు,మూడు తరగతుల లో రిజిష్టరయిన కాంట్రాక్టరులవద్ద నుండి పేరుపొందిన ఫరములు వద్ద నుండి మరియు చీఫ్ యింజనీరు వారి అనుమతి పొందాదిన వారివద్ద నుండియు జాతీయ రహదార్ల, చీఫ్ ఇంజనీరు వారిచే వారి ఆఫీసులో ది. 12—7—73 తేదీ మధ్యాహ్నము గం. 3—00ల వరకు తీసికొనబడును. అదే రోజు మధ్యాహ్నం గం. 3—30.కు టెండర్లు తెరువబడును.

వ.నెం.	పని పేరు	ధరావత్తు సొమ్ము	ధరావత్తు ఏవరి కాతాకు కట్టవలసినది.	టెండరు ఫారముల ఖరీదు టాక్సుతో సహా	పనిపూర్తి చేయు కాలము
		రు.		రు	
1.	మద్రాసు— కలకత్తా రోడ్డులో సింహపురం వద్ద కి.మీ. 108 500 నుండి 111.000లో బైపాస్ వేయుట.	12,500	ఎగ్జిక్యూటివ్ యింజనీరు, (ఆర్అండ్‌బి) నాగావళి బ్రిడ్జి డివిజన్, శ్రీకాకుళం.	51.50	12నెలలు

టెండరు ఫారముల కొరకు దరఖాస్తు చీఫ్ ఇంజనీరు (ఆర్అండ్‌బి) జాతీయ రహదారులు వారికి టెండరు ఫారముల ఖరీదు "పి.డబ్ల్యు—3 ఒ.ఆర్" కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్అండ్‌బి) నాగావళి బ్రిడ్జి డివిజన్, శ్రీకాకుళంవారి ఖాతాకు చెల్లించిన చలానా జతపరచి మరియు కాంట్రాక్టరుగా రిజిష్ట్రరయిన ధ్రువపత్రము యొక్క నకలు జతపరచి ది. 30—6—73 తేదీ మధ్యాహ్నం గం. 5—00 లోపల పంపవలయును.

టెండరు ఫారములు ది. 4—7—73 నుండి 6—7—73 వరకు చీఫ్ ఇంజనీరు వారి ఆఫీసు పనిచేయు సమయములో యివ్వబడును. టెండరు ఫారముల ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

ఏ యొక్క టెండరుగాని, లేక అన్ని టెండర్లుగాని తిరస్కరించుటకు చీఫ్ ఇంజనీరు వారు అధికారము కలిగియున్నారు.

టి. అచ్యుతరామయ్య,
చీఫ్ ఇంజనీరు (ఆర్అండ్‌బి)
జాతీయ రహదారులు.

జులైనుంచి మామూలుగా కిరోసిన్ సరఫరా

ఉత్పత్తిని పెంచుకోవడంతోపాటు రష్యా, కువాయిట్‌లనుండి దిగుమతికి చర్యలు

న్యూఢిల్లీ, జూన్ 8 : దేశంలో కిరసనాయిల్ ఉత్పత్తి పెంచుకోవడం, సంవత్సరం పొడవునా అవసరాలు తీర్చుకోవడానికి లభ్యంగా దిగుమతి చేసుకోవడం — ఫలితంగా వచ్చేనెల నుంచి దేశంలో కిరోసిన్ సప్లయి మామూలుగ ఉండగలదని భావిస్తున్నారు.

ఈ ఏడాది దేశంలో కిరోసిన్ ఉత్పత్తి 3.17 మిలియన్ టన్నులు ఉంటుందని పెట్రోలియం రసాయనిక మంత్రిత్వశాఖ అంచనా. క్రితం సంవత్సరం ఈ ఉత్పత్తి 2.81 మిలియన్ టన్నులు.

కాగా, ఈ ఏడాది కిరోసిన్ వినియోగం 3.8 మిలియన్ టన్నుల దాకా వుంటుందని భావిస్తున్నారు.

దేశంలో ఉత్పత్తికీ, వినియోగానికీ మధ్య అంతరం ఏర్పడింది. ముఖ్యంగా సోవియట్ యూనియన్, కువాయిట్‌ల నుండి 9,30,000 టన్నులు దిగుమతి చేసుకోవడం ద్వారా దీనిని భర్తీ చేస్తారు.

సోవియట్ 6.3 లక్షల టన్నులు, కువాయిట్ 1.5 లక్షల టన్నులు ఇరాన్, సవూదీ అరేబియా, జపాన్, సింగపూర్‌లు మొత్తం 38 లక్షల టన్నులు సరఫరా చేస్తాయి.

క్రిందటి సంవత్సరం 8 లక్షల టన్నుల కిరోసిన్ దిగుమతి చేసుకోవడం జరిగింది.

దేశంలోని రిఫైనరీలు ఈ నెల నుంచి హెచ్చుగా కిరోసిన్ ఉత్పత్తి చేయగలుగుతాయి. కిరోసిన్ ఉత్పత్తిపై విధించిన 25 శాతం కోతను 10 శాతానికి తగ్గించడం దీనికి కారణం.

డీసెల్ నూనె ఉత్పత్తిని పెంచే నిమిత్తం గత ఏప్రిల్‌లో ఈ కోత విధించారు. ప్రస్తుతమున్న 10 శాతం కోత కూడా జూలై 1 నుండి ఉపసంహరించబడవచ్చునని పెట్రోలియం మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

ప్రస్తుత నెలలో మొత్తం 3,02,500 టన్నుల కిరోసిన్ లభ్యమవుతుంది. ఇందులో దిగుమతి చేసుకునే 94,000 టన్నుల కిరోసిన్ కూడా చేరి వుంటుంది.

దేశంలోని రిఫైనరీలు జూలై నెలలో 2.31 లక్షల టన్నులు కిరోసిన్ ఉత్పత్తి చేయగలవని భావిస్తున్నారు.



రాజమండ్రిలో ఇటీవల నిర్మించిన పోలీస్ ఆఫీసర్స్ విశ్రాంతి గృహం



పోలీస్ ఆఫీసర్స్ విశ్రాంతి గృహానికి పోలీసు ఇన్స్‌పెక్టర్ జనరల్ శ్రీ కల్యాణ రావు ప్రారంభోత్సవం చేస్తున్నప్పటి దృశ్యం

ప్రకాశం నాటక కళా పరిషత్ నాటిక పోటీలు

కరవది, జూన్ 8: ప్రకాశం జిల్లా కరవదిలో మే 31 వ తేదీ నుండి నాలుగు రోజుల పాటు ప్రకాశం నాటక కళా పరిషత్ ఆధ్వర్యాన ద్వితీయ నాటక పోటీలు జరిగాయి. 14 నాటక సమాజాలు పాల్గొన్నాయి. ప్రారంభోత్సవ సభకు శ్రీ ఇ. ఎన్. బ్రహ్మాచారి అధ్యక్షత వహించారు. శ్రీ ధారా రామనాథశాస్త్రి ప్రదర్శనను ప్రారంభించారు. శ్రీ బి. వి. రామారావు స్వాగతం పలికారు.

బహుమతి ప్రదానోత్సవ సభకు శ్రీ కె. ఎస్. టి. శాయి అధ్యక్షత వహించారు. శ్రీ జవ్వాది రామారావు విజేతలకు బహుమతులు పంచిపెట్టారు. న్యాయ నిర్ణేతలుగా శ్రీ ఇ. ఎన్. బ్రహ్మాచారి, శ్రీ బి. వి. రామారావులు వ్యవహరించారు.

ఫలితాలు: ఉత్తమ ప్రదర్శన: వంశీ నాటక సమాజ్, ఒంగోలువారి 'పూలి' రు. 316ల నగదు బహుమతి ఒక రోలింగ్ షీల్డు, ఒక శాశ్వత రజతపాత్ర, ఉత్తమ ద్వితీయ ప్రదర్శన: అజంతా ఆర్ట్సు అసోసియేషన్, చీరాలవారి 'కళ్ళు' రు. 216 నగదు బహుమతి, ఒక రోలింగ్ షీల్డు, ఒక రజత పాత్ర, ఉత్తమ దర్శకత్వం: 'పూలి' దర్శకుడు శ్రీ సి. హెచ్. గురుమూర్తి, జవ్వాది బహూకరించిన షీల్డు బహుమతి, ఉత్తమ నటీనటులు: 'గరీబీహటావో'లో జాల్నిపాత్రధారి శ్రీ టి. కృష్ణ, 'పూలి' లో అప్పలస్వామి పాత్రధారి శ్రీ ఆకుల హనుమంతరావు, 'పూలి' లో చెంచులు పాత్రధారి శ్రీ టి ప్రభాకర్, 'కళ్ళు' లో సీతాలు పాత్రధారిణి కుమారి విజయ, 'స్వయంకృతం' లో ధర్మసింగ్ పాత్రధారి శ్రీ సి. ఎస్. మూర్తి.

పరిషత్ అధ్యక్షుడు శ్రీ సి. వెంకట సుబ్బయ్య దాతలకు, పాల్గొన్న కళాకారులకు కృతజ్ఞతలు చెప్పారు. శ్రీ స్వభసం వెంకటరావు వందన సమర్పణ చేశారు.

ధరల పరిస్థితిపై త్వరలో ప్రత్యేక సంఘం నివేదిక

న్యూఢిల్లీ, జూన్ 8 : ధరలు విపరీతంగా పెరిగిపోవడాన్ని గురించి దేశమంతటా అత్యవసర వస్తువులకు తీవ్ర కొరత ఏర్పడటం గురించి ప్లానింగ్ కమిషన్, వివిధ మంత్రిత్వ శాఖలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సంఘం సమగ్రంగా పరిశీలించడంలో ఇప్పటికే నిమగ్నమై ఉన్నది.

ఈ ప్రత్యేకసంఘం నిన్న మరల సమావేశమై, నిత్యావసర వస్తువులు న్యాయమైన ధరలకు అందేటట్లు చేయడానికి గైకొనదగు చర్యలను గురించి ఆలోచించింది. ఈ ప్రత్యేక సంఘానికి అధ్యక్షుడుగా వున్న శ్రీ మోహన్ ధారియా ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఉప సంఘాలు ఏర్పాటు అయి ఒక్కొక్క నిత్యావసర వస్తువు ఉత్పత్తి ఎంత ఉన్నదీ, దాని అవసరం ఎంత ఉన్నదీ అదనంగా ఎంత వరకు కావలసినదీ, అంచనా వేసే బాధ్యత ఒక్కొక్క ఉపసంఘం స్వీకరించింది. అయితే ఈ ఉపసంఘాల పని ఇంకా పూర్తి కాలేదు.

వివిధ మంత్రిత్వ శాఖల అధికార్లతో కూడిన ప్రత్యేక సంఘం నెలాఖరుకు తన సిఫారసులను రూపొందించవచ్చు.

నిన్నటి సమావేశం చర్చలలో అత్యవసర వస్తువులను గురించే కాక, పాదరక్షలు, పిల్లల పాఠ్య గ్రంథాలు, సైకిల్ టైర్లు మున్నగు వస్తువులను గురించి కూడా ప్రస్తావనకు వచ్చినది.

అత్యవసర వస్తువుల నిల్వలు పంపిణీలపై ప్రభుత్వం పటిష్టమైన అజమాయిషీ సాధించడానికి ప్రత్యేక సంఘం ముఖ్యంగా ఉన్నది.

నడకుదురులో యువజనోత్సవాలు

చల్లపల్లి జూన్ 8 జూలై — ఆగస్టు మాసాలలో బెర్లిన్‌లో జరుగనున్న 10 వ ప్రపంచ యువజనోత్సవాలకు సంఘీభావంగా కృష్ణా జిల్లాస్థాయిలో యువజనోత్సవాలు ఈనెల 15, 16, 17 తేదీలలో దివితాలూకా 'నడకుదురు' సెంటరులో జరుపుటకు గతంలో జరిగిన విద్యార్థి ఫెడరేషన్, యువజన సమాఖ్యల సమావేశం నిర్ణయించినది.

కార్యక్రమ నిర్వాహకులు డా. డి. శివప్రసాదరావు అధ్యక్షులుగాను, శ్రీ పరుచూరి శ్రీనివాసరావు కార్యదర్శిగాను, మం 36 మంది కార్యవర్గ సభ్యులతో ఆహ్వానసంఘం ఎన్నుకోబడినది. యువజనోత్సవాల సందర్భముగా యువతీ యువకులకు ఆటల, పాటలు, వ్యాస రచన, వక్తృత్వ పోటీలు, నాటికలు, ఏకపాత్రాభినయ పోటీలు నిర్వహించబడుతాయి.

ఇతర వివరములకు పి. శ్రీనివాసరావు, కార్యదర్శి, ఆహ్వానసంఘం, కపిలేశ్వరపురం, చల్లపల్లి ఫోన్ నెం. 95 లేక కార్యదర్శి కృష్ణా జిల్లా యువజన సంఘ కార్యాలయం అరండల్‌పేట, విజయవాడ—2 (ఫోన్ నెం. 77866) లో సంప్రదించ వలయును.

పి గన్నవరం సమితి బడ్జెట్ ఆమోదం

రాజోలు, జూన్ 8: పి. గన్నవరం పంచాయతీ సమితి బడ్జెట్ సమావేశం శ్రీ పోల్నాటి వెంకట సత్యనారాయణమూర్తి అధ్యక్షతన నిన్న గన్నవరంలో జరిగింది. బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ కంటం శేషగిరిరావు ప్రతిపాదించిన ప్రకారం 1972—1973 సవరణ బడ్జెట్, 1973—74 సం. రం అంచనాల బడ్జెటును ఏకగ్రీవంగా ఆమోదించారు.

బడ్జెట్ అంచనాలలో రు. 61,800లు వైద్య—ప్రజారోగ్యములకు రు. 24600లు రహదార్లకు, రు. 17,500, వ్యవసాయమునకు రు. 35,500 లు, పశుపోషణకు రు. 26,600 లు స్త్రీ, బాలల సంక్షేమమునకు కేటాయించారు. శ్రీయుతులు నీతిపూడి గణపతిరావు, ఎమ్.ఎల్.ఏ.లు శ్రీరామమూర్తి, కడలివెంకన్న ప్రభృతులు చర్చలలో పాల్గొన్నారు.

ప్రస్తుత ఆంధ్ర ప్రక్షోభ విషయమై ఆంధ్రరాష్ట్ర విభజన జరగవలసిందేనని, ప్రత్యేకాంధ్ర తప్పితే మరే యితర పరిష్కారమైనా అంగీకారయోగ్యం కాదని ప్రభుత్వ ముందు కోరుతూ యేకగ్రీవంగా తీర్మానించారు.

ప్రధాని వైఖరిపై విమర్శ

రాజోలు, జూన్ 8: ప్రజా స్వామ్య, సోషలిజములకు వ్యతిరేకంగా ప్రధాని ఇందిరాగాంధి వైఖరిని విమర్శిస్తూ రాజోలు తాలూకా నాగుల్లంకలో జరిగిన బహిరంగసభలో పలువురు వక్తలు ప్రసంగించారు. సభ సోషలిస్టు పార్టీ ఆధ్వర్యమున జరిగింది. శ్రీ అల్లూరి విశ్వేశ్వరరావు అధ్యక్షత వహించారు.

వ్యవసాయ కార్మిక నాయకుడు శ్రీ భూపతి నారాయణమూర్తి సభ ప్రారంభోపన్యాసంలో ప్రస్తుత ప్రభుత్వ ఆర్థిక విధానం లోని అవకతవకలు, దుర్భర ఎన్నడూ లేనంత క్లిష్టమైన ఆహార సమస్యలవల్ల సామాన్యమానవుని యిక్కట్లను విపులపరిచారు. రాష్ట్ర సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ కాతా జనార్దనరావు ప్రసంగిస్తూ ప్రభుత్వ నిరంకుశ చర్యలను ఎదుర్కొనుటకు సోషలిస్టు భావాలుకల పక్షాలు సుసంఘటితంగా కృషి జరపాలన్నారు. విద్యార్థి శ్రీ బాపన్న, కళాకారుడు శ్రీ పరిపూర్ణరావు మొదలగు వారు ప్రసంగించారు. (మ. వి.)

నిడదవోలు లయన్స్‌క్లబ్

నిడదవోలు, జూన్ 8 : నిడదవోలు లయన్స్ క్లబ్బు ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ టి. వి. శ్రీనివాసన్ "ఇండియా సంస్కృతి, సాంప్రదాయం" అను విషయముపై ప్రసంగిస్తూ పురాతన కాలమునుండి వివిధ ప్రాంతాలలో వున్న సంస్కృతి సాంప్రదాయాలను వివరించారు. సభకు డాక్టర్ ఐ. రాజారావు అధ్యక్షత వహించారు. లయన్సు డిప్యూటి డిస్ట్రిక్టు గవర్నరు శ్రీ కె. రామారావు ముఖ్య అతిథిని సభకు పరిచయం చేశారు. కార్యదర్శి శ్రీ జి. సీతారామాంజనేయులు వందన సమర్పణ చేశారు.

భూమి తగాదాపై అమరాయ వలసలో కొట్లాట: ముగ్గురి మృతి

మరో 19 మందికి గాయాలు

విశాఖపట్నం, జూన్ 8 : గజపతినగరం తాలూకా, అమరాయ వలస గ్రామంలో నిన్న భూమి తగాదాలో రెండు వర్గాల మధ్య జరిగిన కొట్లాటలో ముగ్గురు మరణించగా, మరో 19 మంది గాయపడ్డారు. వారిలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారని నేడు యిక్కడకు చేరిన అధికార సమాచారం వెల్లడి చేస్తున్నది.

ఒకపొరంబోకు భూమిపై పట్టాదార్లకు, రైతులకు మధ్య దీర్ఘ కాలంగా వున్నటువంటి వివాదం వలన ఈ కొట్లాట జరిగింది. ఈ భూమిని కొంతమంది పట్టాదారులకిచ్చి, ఆ తరువాత వాటిని రద్దు చేశారు. 1966 నుండి సివిల్, క్రిమినల్ వ్యాజ్యాలు జరుగుతూ వున్నవని పోలీసు వర్గాలవారు తెలియజేశారు.

పట్టాదార్ల బృందం, రైతుల బృందం పొలంలో సంఘర్షణకు దిగగా ఒక బృందంలోని ముగ్గురు మరణించగా, నలుగురు గాయపడ్డారు. మరో బృందం లోనివారు 15 మంది గాయపడ్డారు. వారిలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన వానిని గత రాత్రి యిక్కడ కె. జి. ఆసుపత్రిలో చేర్చారు.

స్థానిక సబ్ ఇనస్పెక్టర్ గత రాత్రి ఆ గ్రామానికి వెళ్లి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. విజయనగరం సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు, అడిషనల్ పోలీసు సూపరింటెండెంటు విజయ నగరం డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ కూడా ఆ ప్రదేశానికి వెళ్లారు. జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఎన్. అచంట జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ప్రభాకర రావులు నేడు ఆ గ్రామాన్ని సందర్శించారు. సాయుధ రిజర్వు పోలీసు దళాన్ని ఆ గ్రామంలో ఏర్పాటు చేశారు.

ఆ తాలూకాలోనే దట్టి అనే మరో గ్రామములో కూడా ఇలాంటి పరిస్థితియే ఏర్పడగల ప్రమాదం కన్పించగా, ముందు జాగ్రత్తకై తగు చర్యలు గైకొని అక్కడ పోలీసుదళం ఏర్పాటు చేయబడిందని జిల్లాకలెక్టరు అన్నారు.

అవనిగడ్డ పోలీసు కాల్పులపై జూన్ 12న మేజిస్ట్రేట్ దర్యాప్తు

మచిలీపట్నం, జూన్ 8 : అవనిగడ్డలో గత మార్చి 12 వ తేదీన జరిగిన పోలీసు కాల్పులపై బందరు సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు శ్రీ ఎం. కొండరామిరెడ్డి జూన్ 12 వ తేదీ ఉదయం గం. 10 లకు అవనిగడ్డ తాలూకా ఆఫీసులో మేజిస్ట్రీరియల్ దర్యాప్తు జరుపుతారు.

పాలకొల్లులో రెండవ రిజర్వాయర్ ప్రారంభం

పాలకొల్లు, జూన్ 8: మున్సిపల్ డైరెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి జూన్ 7 వ తేదీన పాలకొల్లులో మునిసిపల్ వాటర్ వర్క్సులో రు. 5 లక్షల వ్యయంతో నిర్మించిన రెండవ రిజర్వాయరుకు ప్రారంభోత్సవం చేశారు.

పెరుగుతున్న జనాభా సౌకర్యార్థం రహదార్లలో ఉన్న ఆక్రమణలను తొలగించడానికి తోడ్పడవలసిందిగా ప్రజలకు, మున్సిపల్ కౌన్సిలర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు.

కుళాయి పన్ను చాలా తక్కువగా ఉన్నదనీ, దాన్ని పెంచడానికి కృషి చేయవలసిందిగా మున్సిపల్ కమిషనర్లకు శ్రీ శ్రీనివాసాచారి సూచించారు. పురపాల సంఘాలలోగల విద్యా సంస్థలు ప్రభుత్వానికి బదిలీ చేయడమనే విషయం ఆలోచనలో గలదని ఆయన చెప్పారు. ఆరోగ్య సిబ్బంది పారిశుద్ధ్యం విషయంలో శ్రద్ధ వహించాలని ఆయన చెప్పారు.

సభకు మున్సిపల్ ఛైర్మన్ శ్రీ నరిసెంకల రామ నరసింహారావు అధ్యక్షత వహించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎ. సుబ్బారావు నివేదిక సమర్పించారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ శ్రీ కూరాళ్ల సత్యనారాయణ సన్మాన పత్రం సమర్పించారు. సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ వి. వి. ఆర్. శంకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ బి. వి. నారాయణరావు సాంకేతిక వివరాలను వివరించారు.

శ్రీయుతులు ఎ. పి. గోపాలం, చోడిసెట్టి సూర్యారావు, బొండాడ వెంకట్రాజుగుప్త, పి. ఎస్. రామచంద్రరావు, ఆర్. నాగేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు. శ్రీవాన లాతయ్య వందన సమర్పణ చేశారు. (మ. వి.)

నూజివీడులో రైతుల సమావేశం

నూజివీడు, జూన్ 7 : నూజివీడు పంచాయతీ సమితి కార్యాలయంలో జూన్ 4 వ తేదీన జరిగిన రైతుల సమావేశంలో ఖరీఫ్ కాలంలో అధిక దిగుబడి వరిసాగు ద్వారా అధికోత్పత్తిని సాధించడానికి గల మార్గాలను జిల్లా కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ వివరించారు. సకాలంలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సరఫరా అయ్యేటట్లు చూడగలమని ఆయన చెప్పారు.

నూజివీడుకు సమీపంలోని బాపు నగర్‌లో హరిజనులకు నిర్మించిన 32 గృహాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంలో ప్రభుత్వ సహాయం పొందిన చౌక బియ్యం డిపోను ఆయన ప్రారంభించారు.

ధరల పెరుగుదలకు నిరసనగా ఇండోర్‌లో బంద్

ఇండోర్, జూన్ 8 ఇండోర్ బంద్ సందర్భంగా నేడిక్కడ మామూలు ప్రజా జీవనానికి అంతరాయం కలిగింది.

కిందటి బుధవారంనాటి బంద్ పూర్తిగా జరిగింది. షాపులు, ఇతర వ్యాపార సంస్థలు మూసివేశారు.

అయితే, నేటి బంద్‌వల్ల సిటీబస్ సర్వీసులకు మాత్రం అంతరాయం కలుగలేదు. ఆటో రిక్షాలు తిరుగలేదు.

ఈ రోజు బంద్ కమ్యూనిస్టు పార్టీ స్థానిక శాఖ నిర్వహించింది. ధరల పెరుగుదలకు నిరసనగా ఈ బంద్ జరిపారు.

ముందు జాగ్రత్త కోసం సుమారు 200 మందిని నిర్బంధంలోకి తీసుకున్నారు. వీరిలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ హోమీదాజీ కూడా ఉన్నారు. కీలక ప్రాంతాలలోను, మిల్లుల ఎదుట గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నగరంలోను, పరిసర ప్రదేశాలలోను 144 వ సెక్షన్ ఆజ్ఞలు జారీచేశారు.

హరిజన కాలనీకి శంకుస్థాపన

హైదరాబాద్, జూన్ 8: శ్రీకాకుళం జిల్లా పాలకొండ తాలూకాలోని పెలికిన వలసలో హరిజన కాలనీకి ఆదివారం శంకుస్థాపన జరిగినట్లు శాసనసభ్యుడు శ్రీ కొత్తపల్లి నరసయ్య నేడిక్కడ తెలిపారు.

ఈ కాలనీ నిర్మాణానికి జిల్లా కలెక్టరు రు. 20 వేలు మంజూరు చేశారు. ఆ గ్రామములో ఇంతకు ముందు కొన్ని సంఘ విద్రోహశక్తులు కొంతమంది హరిజనుల ఇళ్లను తగుల పెట్టినట్లు తెలుస్తున్నది.

భీమవరం రోటరీక్లబ్ కార్యవర్గం

భీమవరం, జూన్ 8 : భీమవరం రోటరీ క్లబ్ కార్యనిర్వాహకవర్గానికి ఈ క్రింది వారు ఎన్నుకోబడ్డారు.

అధ్యక్షులు : డాక్టర్ బి. కృష్ణారావు, ఉపాధ్యక్షుడు : శ్రీ ఎం. నాగేశ్వరరావు, కార్యదర్శి : శ్రీ ఎ. వి. రంగనాథాచారి, సంయుక్త కార్యదర్శి : శ్రీ ఎస్. ఎస్. వి. సత్యనారాయణ రాజు, కోశాధికారి : శ్రీ బి. వి. సుబ్బారావు, శ్రీయుతులు పి. వి. కేశవరావు, ఎం. వెంకట్రావు, వి. వెట్నాభిరామయ్య, కె. ఎస్. అప్పారావు. డైరెక్టర్లు : శ్రీ బి. నారిరాజు, సార్జెంట్ ఎట్ ఆర్మ్స్ : శ్రీ ఆర్. పి. రంగారావు, (బులెటిన్ ఎడిటర్) (మ. వి.)

ఫ్లిట్ మోస్‌ఫ్రీ
దోమ కాటును దూరమునరించే క్రీమ్!



- వాడుక సులభం: దీన్ని వస్త్రరహిత శరీరంపై పూయండి.
- నాజూకు చర్మంపైన కూడా నిర్భయంగా పూయవచ్చును.
- మనోహర సువాసితం.
- దీర్ఘకాలం గుణకారి.

దోమలగును దీనివల్ల అనుమర్థం కరువ లేక నిలిచి పోవును దూరం

మోస్‌ఫ్రీ
రాత్రంతా దోమల రహితం.
CMEF-35-101 Tel

చర్మ వ్యాధులు - అతిమూత్ర వ్యాధి



అన్ని రకాల చర్మ వ్యాధులకు—ఎక్జిమా, చర్మం చిట్లుట, రశికారుట, సోరియసిస్, స్పర్శజ్ఞానం లేకపోవుట— సిద్ధౌషధముల శాశ్వతనివారణ నిస్తుంది.

అతిమూత్రవ్యాధి: దీర్ఘకాలంగా ఈ వ్యాధితో బాధపడువారు మా మందులను వాడి,స్వస్థత పొంద వచ్చును. మూడు నెలలలో శాశ్వత నివారణ పొందవచ్చును. మా చీఫ్ ఫిజీషియను ఈ క్రింది కేంద్రములలో కలుసుకొని మందులు తీసుకో వచ్చును. 30 దినముల కోర్సు ఔషధము రు. 75/— సంప్రదించు వేళలు:ప్రతిదినం ఉ. 9నుండి మ. 12అండ్ మ. 2 నుండి సా. 5వరకు.

10, 11 జూన్ —హైదరాబాద్ షాజ్ మహల్ హోటల్, కింగ్‌కోటి రోడ్.
12 జూన్— విజయవాడ—మోడరన్ కేఫ్, గవర్నరుపేట.
13 జూన్—మచిలీపట్నం, ఇంద్ర భవన్.
14 జూన్—తాడేపల్లిగూడెం — శాంతి నివాస్ హోటల్.
15 జూన్ — కాకినాడ—ఉడిపి లాడ్జి
16 జూన్ — రాజమండ్రి — శాంతి నివాస్ లాడ్జి.
17 జూన్ — విశాఖపట్టణం — హోటల్ పూట్.
19 జూన్ — గుంటూరు — ఉడిపి శ్రీకృష్ణ భవన్.
20 జూన్ — ఏలూరు — జీవన్ లాడ్జి.
21 జూన్ — ఒంగోలు — హోటల్ అభిలాష.
22 జూన్ —నెల్లూరు — కోమలలాడ్జి
23 జూన్ —తిరుపతి — హోటల్ భీమాస్

ANANDA VAIDYASALAI,
PALANI (Tamil Nadu)

అడ్మిషను తీసుకోన బడుతున్నవి
నర్సరీ నుంచి మెట్రిక్ వరకు
(ఇంగ్లీషు మరియు తెలుగు మీడియం)
మగపిల్లలకు ఆడపిల్లలకు హాస్టలు వసతి కలదు
శ్రీ బాలగురుకుల్
5, కమలాబాయ్ వీధి, త్యాగరాయనగర్, మద్రాసు-17.
ఫోన్: 440610

అప్పు లభించును
రు. 10,000/—కు తక్కువ కాకుండా ఇంకా పెద్ద మొత్తాలకు ఎంత సొమ్మయినా మీరా స్థిరాస్తులు, పరిశ్రమలు, విలువైన సెక్యూరిటీలపై తగుమాత్రం వడ్డీతో, దీర్ఘకాలిక సులభవాయిదాలపై తీర్చే పద్ధతిని ఋణాలు ఏర్పాటు చెయ్యబడును. శీఘ్ర పరిష్కారం సత్వర నిర్ణయాలు మీ ప్రతిపాదన ఇంగ్లీషులో వ్రాయండి.
పరుల్ ట్రేడర్స్.
14/ఎ, రూప్‌నగర్ హౌసింగ్ సొసైటి సెకెండ్ ఫ్లోర్, ఎస్. వి. రోడ్, కండివాలి (వెస్ట్) బొంబాయి 67.

ఇప్పుడు
ట్రక్కుల ద్వారా ప్రతి రోజూ పార్సెల్ సర్వీస్
ప్రముఖ కంపెనీలయొక్క ప్రముఖ సరకు-రవాణా సంస్థ
పటేల్ రోడ్‌వేస్ ప్రై. లి.
నం. 11-22-21, రాజా రంగయ్యప్పారావు వీధి, విజయవాడ-1 (ఆం. ప్ర.)
ఫోన్ 77183 • గ్రామ్స్ : JETLINES
27-18-43, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, గవర్నర్ పేట, విజయవాడ-2 (ఆం. ప్ర.)
ఫోన్ : 75676
టెలెక్స్ VIJ-047-227

మీ బ్లేడు ఇక్కడుంది
ఎన్సర్
సోర్డ్‌షార్ప్
స్టెయిన్‌లెస్ స్టీల్

మృదువుగా క్షౌరం చేసుకోవడం కూడ ఒక సామాన్యమైన సొగసే. ఈ బ్లేడు రేజర్‌లో అమర్చండి. మీ గడ్డంపై నెమ్మదిగా గీయండి. మీ అందరికీ అభేదము తెలుసు.

మీరు 'ఎన్సర్ సోర్డ్‌షార్ప్'ను క్రితం ఎప్పుడూ వాడి ఉండలేదు. సహజమే. ఇది నేటి క్రొత్త బ్లేడు

అన్ని బ్లేడులు ఒకే విధంగా ఉంటాయ్... కాని ఎన్సర్‌కు అంచు ఉన్నది



విక్రేత : డిస్కౌంట్ సేల్స్ ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి : 509, ప్రసాద్ ఛాంబర్స్, 5వ అంతస్తు, ఒపేరా హౌస్, బొంబాయి-400 004
మద్రాసు : 7-ఎ, లిటిల్ వారెన్ ఎవెన్యూ, మైలాపూర్, మద్రాసు-4
TT/2610A. TEL.

Hoechst thinks ahead

హెక్స్ట్ ముందు ఆలోచన చేస్తుంది

హెక్స్ట్ గ్రూపులో ఇప్పటికి ఒక శతాబ్దంపైగా ప్రపంచ విస్తృత పరిశోధన ఎల్లప్పుడూ ఒక సాంప్రదాయంగా ఉంది. వారి మొత్తం అమ్మకంలో సాలీనా హెక్స్ట్ 12 మరియు 14 శాతం వరకు ఫార్మస్యూటికల్ పరిశోధనపై ఖర్చుపెడతారు, అందుకే వారు నాయకులు అందుపలననే వారు అత్యున్నత ప్రమాణాలను నాణ్యత స్వచ్ఛత మరియు సురక్షితం దృష్ట్యా మందుల తయారీలో సాధించ గలిగారు.

బొంబాయిలోని రూ. 90 లక్షల హెక్స్ట్ సెంటర్ ఫార్ బేసిక్ రిసెర్చి వద్ద, అంకితమైన భారతీయ విజ్ఞాన వేత్తలు విర్విరామంగా కెమిస్ట్రీ, మైక్రో బయాలజీ మరియు ఫార్మకాలజీ రంగాలలో క్రొత్త తరహా పరిశోధన చేస్తున్నారు వారు ఎంతో సున్నితమైన సాధనములతో ప్రపంచ వ్యాప్తమైన హెక్స్ట్ గ్రూపు వారి విశేషానుభవ సహాయంతో పని చేస్తున్నారు.

గడచిన అయిదు సంవత్సరాలలో హెక్స్ట్ ఫార్మస్యూటికల్స్ భారతదేశంలో పరిశోధన మరియు అభివృద్ధి నిమిత్తం రూ. 250 లక్షలను ఖర్చు చేసారు రానున్న కొద్ది సంవత్సరాలలో ఈ ఖర్చు సాలీనా రూ. 75 లక్షల మేరలో ఉండగలదు.

అవును. నిజంగానే హెక్స్ట్ ముందు ఆలోచన చేస్తారు

బేసిక్ పరిశోధన మరియు ఫార్మస్యూటికల్స్ బేసిక్ తయారీలో దేశము స్వయం సమృద్ధంగా తయారగుటకు వారు వారి శక్త్యానుసారం దోహద పడుతున్నారు.



HOECHST PHARMACEUTICALS LIMITED
అహమ్మదాబాదు • బొంబాయి • కలకత్తా • న్యూ ఢిల్లీ • మద్రాసు • గౌహతి

ప్రెసిడెంట్ నిక్సన్‌తో డీన్ చర్చలపై అధికార పత్రాలు

వెల్లడించటానికి వైట్ హౌస్ సమ్మతి

వాషింగ్టన్, జూన్ 8: వైట్‌హౌస్ మాజీ సలహాదారైన జాన్ డీన్‌తో ఈ సంవత్సరారంభంలో తాను జరిపిన సమావేశాలను చర్చల వివరాలను, నమోదు చేసిన అధికార పత్రాలను, వాటర్‌గేట్ వ్యవహారంపై దర్యాప్తు జరుపుతున్న సెనేట్ ఉప సంఘానికి అందజేయటానికి ప్రెసిడెంట్ నిక్సన్ మొన్న అంగీకరించారు.

వాటర్‌గేట్ వ్యవహారాన్ని కప్పిపుచ్చే విషయమై తాను ప్రెసిడెంట్ నిక్సన్‌తో కనీసం 35 పర్యాయాలు చర్చలు జరిపినట్లు జాన్ డీన్ చెప్పిన మాటలు పూర్తిగా అసత్యాలని ఈ అధికార పత్రాలు నిరూపించగలవని వైట్‌హౌస్ ప్రకటించింది.

అయితే ఈ అధికార పత్రాలు జాన్‌డీన్‌తో ప్రెసిడెంట్ నిక్సన్ జరిపిన చర్చల వివరాలను వెల్లడిస్తాయా, లేక కేవలం ఈ చర్చలు జరిపిన తేదీలు మాత్రమే ఈ పత్రాలలో నమోదు అయి ఉన్నాయా అన్న విషయం సందేహాస్పదంగానే ఉన్నది.

అరబ్ దేశాలతో సంప్రదింపులకు ఇజ్రేల్ సంసిద్ధత

ఐక్యరాజ్యసమితి జూన్ 7: 1967 లో జరిగిన యుద్ధంలో ఆక్రమించుకున్న అరబ్ భూభాగాలనుండి ఇజ్రేల్ తక్షణమే వైదొలగాలనిక్కై భద్రతా మండలి తగిన చర్యలు గైకొనాలని తాను మొన్న మండలి సమావేశంలో విజ్ఞప్తి చేసింది. అయితే ఇజ్రేల్‌తో ప్రత్యక్షంగా శాంతి సంప్రదింపులు జరుపవలసినదిగా అరబ్ దేశాలను భద్రతామండలి ఆదేశించాలని ఇజ్రేల్ కోరింది.

మధ్య ప్రాచ్య పరిస్థితి పరిశీలనకై ఈ జాప్ను విజ్ఞప్తిని పురస్కరించుకొని భద్రతా మండలి మొన్న సమావేశం అయింది.

ముందుగా ఎటువంటి షరతులు లేకుండా అరబ్ దేశాలు ఇజ్రేల్‌తో శాంతి కొరకు సంప్రదింపులు ప్రారంభించాలని ఇజ్రేల్ ప్రతినిధి యోసెఫ్ టకోవా విజ్ఞప్తి చేశారు.

రోం, జూన్ 8: రోం నగరానికి 30 కిలో మీటర్ల దూరంలో విలాస్ రైలుకు చెందిన అయిదు భోగీలు పట్టాలు తప్పినందున నలుగురు మరణించారు. 12 మందికి గాయాలు తగిలాయి

మీ డిపాజిట్లపై ఇంకా ఎక్కువ వడ్డీ రేట్లు!

1973 ఏప్రిల్ 1వ తేదీనుంచి డిపాజిట్లపైన వడ్డీ రేట్లు

	ఒక ఏడాదికి పాతరేటు నూటికి %	ఒక ఏడాదికి క్రొత్తరేటు నూటికి %
15 రోజులను చి 45 రోజుల వరకు	2	$2\frac{3}{4}$
46 రోజులను చి 90 రోజుల వరకు	3	$3\frac{1}{4}$
91 రోజులు ఆ తరువైన కాని 6 నెలలకు లోపు	$4\frac{1}{4}$	$4\frac{3}{4}$
6 నెలలకు ఆ తరువైన కాని 9 నెలలకు లోపు	$4\frac{3}{4}$	—
6 నెలలు ఆ తరువైన కాని ఒక ఏడాది లోపు	—	$5\frac{1}{4}$
9 నెలలకు అంతకుపైన కాని ఒక ఏడాదికి లోపు	$5\frac{1}{4}$	—
ఒక ఏడాది అంతకుపైన కాని రెండేళ్లలోపు	6	6
రెండేళ్లు ఆ తరువైన కాని 3 ఏళ్లవరకు 3 ఏళ్లకు	$6\frac{1}{2}$	—
రెండేళ్లకు ఆ తరువైన కాని అయిదేళ్లవరకు అయిదేళ్లకు	—	7
మూడేళ్లకుపైన కాని అయిదేళ్లవరకు అయిదేళ్లకు	7	—
అయిదేళ్లకు పైన	$7\frac{1}{4}$	$7\frac{1}{4}$

సిండికేట్ బ్యాంక్

ప్రధాన కార్యాలయం: మణిపాల్ (మైసూరు స్టేట్)

SB/19 Tel

ఇరిగేషన్ ప్రాజెక్టుల వ్యయం రెట్టింపు

అమలులో జాప్యం జరిగిన ఫలితం

న్యూఢిల్లీ, జూన్ 8: ప్రణాళికా కాలంలో చేపట్టిన వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టుల వ్యయం ఇప్పుడు రెట్టింపు అయింది.

ప్రాజెక్టుల అమలు జరగడంలో జాప్యం, నిర్మాణ వ్యయం పెరగడం ప్రధానంగా ఇందుకు కారణం.

వివిధ ప్రణాళికల కాలంలో చేపట్టిన ఇరిగేషన్ ప్రాజెక్టులకు గాను రు. 1971 కోట్లు మంజూరు చేయగా ఆ వ్యయం ఇప్పుడు రు. 3810 కోట్లకు పైగా పెరిగిందని అధికార అంచనాలు తెలియజేశాయి.

ఇరిగేషన్ అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ప్రణాళికలతో ముడిపెట్టినందువల్ల, నీటి నిర్మాణానికి దీర్ఘకాలం పట్టుతున్నదని ఈ అంచనాలు పేర్కొన్నాయి.

10, 15 ఏండ్లుగా నిర్మాణం పూర్తి కాకుండా ఉన్న ప్రధానమైన ప్రాజెక్టులలో నాగార్జునసాగర్, గండక్, కోసి, మహానంది, రాజస్థాన్ కాలువ చేరి ఉన్నాయి.

రు. 30 కోట్ల వరకు వ్యయంగల ప్రాజెక్టులు 5 ఏండ్లలోగాను, అంతకు పైన వ్యయంగల ప్రాజెక్టులు పదేండ్లలో గాను పూర్తి కావాలని కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ కోరుతున్నది.

నిర్మాణపు పని సత్వరం పూర్తి చేయడానికి గాను కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టుల క్రింద రాష్ట్రాలకు కేంద్రం కొంత సహాయం అందజేయాలని కూడా మంత్రిత్వ శాఖ అభిలషిస్తున్నది.

దేశంలో మొత్తం 56 మిలియన్ హెక్టార్లకు గాను ఇంతవరకూ 18 మిలియన్ హెక్టార్లకు మాత్రమే నీటిపారుదల సౌకర్యాలు లభిస్తున్నాయి.

ప్రాజెక్టుల వ్యయం పెరగడం వల్ల నాల్గవ ప్రణాళికలో అదనంగా 4.03 మిలియన్ హెక్టార్లు ఇరిగేషన్‌లోకి రాగలదని అంచనా వేశారు. అసలు అనుకున్న లక్ష్యం 4.8 మిలియన్ హెక్టార్లు. అనగా ఇంకా సుమారు 0.77 మిలియన్ హెక్టార్లు అనుకున్న దానికంటె తక్కువ.

రు. 2250 కోట్ల పెట్టుబడిగల అయిదవ ప్రణాళికలో అదనంగా 6.5 మిలియన్ హెక్టార్లు నీటిపారుదలక్రిందికి తేవాలని మంత్రిత్వశాఖ ప్రతిపాదించింది.

నీటిపారుదల సౌకర్యాలను ఉపయోగించుకోడంలో దేశం గొప్ప ప్రగతి సాధించినదని అధికార వర్గాలవారు అంటున్నారు.

కౌలాలంపూర్, జూన్ 8: మలేసియా స్పీకర్ [illegible] సారథ్యాన పార్లమెంటు ప్రతినిధి బృందం ఒకటి సోవియట్ యూనియన్‌కు బయలుదేరింది.

నిత్యావసర వస్తువుల పంపిణీకి ప్రత్యేక కార్పొరేషన్

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ నిర్ణయం

కలకత్తా, జూన్ 7: నిత్యావసరవస్తువుల పంపిణీని, విక్రయాన్ని నిర్వహించేటందుకు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయ డానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రస్తుతం తొలిపెట్టుబడి రు. 15 లక్షలతో యీ కార్పొరేషన్ పని ప్రారంభిస్తుంది. అసలు యిందులో రు. 2 కోట్లు పెట్టాలనుకున్నారు.

ఇది యిలా ఉండగా యిటీవల ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న బర్ద్వాన్‌లోని అహ్మద్‌పూర్ చక్కెరమిల్లుల పాలనా వ్యవహారాలు నిర్వహించేటందుకు చక్కెర పరిశ్రమాభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కూడా రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది అని — పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సి.సిద్ధార్థ శంకర్‌రే విలేకరులకు చెప్పారు.

శ్రీ గోల్వాల్కర్ మృతికి కంచిస్వామివారి సంతాపం

న్యూఢిల్లీ, జూన్ 8: శ్రీ గోల్వాల్కర్ ఒక మహాయోగి, పుణ్యపురుషుడు అని కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకరాచార్య స్వామి జయేంద్ర సరస్వతి తమ సంతాప సందేశంలో అభివర్ణించారు.

శ్రీ గోల్వాల్కర్ తమ జీవితంలో తుది క్షణం వరకు హిందూ మతం, హిందూ సంస్కృతికోసం, జాతికోసం ఎనలేని సేవ చేశారని జగద్గురువు అన్నారు.

వినోబాభావే జోహార్లు

శ్రీగోల్వాల్కర్ పట్ల తమకెంతో గౌరవం కలదని ఆచార్య వినోబాభావే తెలియజేశారు.

శ్రీ గోల్వాల్కర్‌కు సంకుచితమైన కుల తత్వాలు ఎన్నటికీ లేవని, విశాలమైన జాతీయ దృక్పథం కలవారని, ఆధ్యాత్మిక తత్వంపట్ల ఆయనకు ప్రగాఢ విశ్వాసం కలదని, అయితే ఇస్లాం, క్రైస్తవ మతస్థుల ఇతర మతాలపట్ల కూడా ఆయనకు ఎంతో గౌరవం కలదని పేర్కొంటూ ఆచార్య భావే జోహారులు అర్పించారు.

పశ్చిమ బెంగాల్‌లో పాలక యంత్రాంగం పటిష్టతకు చర్యలు

కలకత్తా, జూన్ 8 పరిపాలనా యంత్రాంగాన్ని పటిష్టం చేయడానికై పశ్చిమ బెంగాల్ మంత్రివర్గం నిన్న కొన్ని నిర్ణయాలు గైకొన్నది.

ఈ పథకంలో ఒక భాగంగా డివిజనల్ కమిషనర్లకు శాంతి, భద్రతల అజమాయిషీ వ్యవహారం అప్పగిస్తారు. జిల్లాలలో ఆహారం, సహాయ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు ఇకకూడా వీరి ఆధీనంలో ఉంటాయి. ఇప్పటి వరకూ ఈ వ్యవహారాలు జిల్లా మేజిస్ట్రేట్‌లు చూస్తున్నారు.

ప్రతి జిల్లాకు ఇంజనీర్లతో సహా సీనియర్ అధికారులతో ఒక సమన్వయ సంఘం ఉంటుంది. ఈ కమిటీలు కనీసం నెలకొకసారి సమావేశమై, అభివృద్ధి ప్రాజెక్టుల ప్రగతిని గురించి సమీక్షిస్తాయి.

కొన్ని అత్యావసర వస్తువుల పంపిణీ వ్యవహారం చూడడానికి రు. 2 కోట్ల మూలధనంతో ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినారు. రాష్ట్రంలో చక్కెర పరిశ్రమ అభివృద్ధికి మరొక కార్పొరేషన్‌ను నెలకొల్పవలెనని కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

పశ్చిమ బెంగాల్ చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కార్పొరేషన్ ఏర్పాటు

కలకత్తా, జూన్ 8: పశ్చిమ బెంగాల్‌లో గత కొద్ది సంవత్సరాలుగా దుర్భర స్థితిలో ఉన్న చలన చిత్ర పరిశ్రమను అభివృద్ధి చేసే దృష్ట్యా, దానికి తగిన చర్యలను తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక ఫిలిం అభివృద్ధి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది.

అనేక స్టూడియోలు మూసివేయడంలో, కళాకారులు, సాంకేతిక నిపుణులు అనేక ఇబ్బందులకు గురి అయ్యారు. రాష్ట్రంలో చిత్ర నిర్మాణాల సంఖ్య కూడా తగ్గినట్లు తెలుస్తున్నది.

ఈ కార్పొరేషన్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి ఛైర్మన్ ప్రముఖ దర్శక, నిర్మాతలు, శ్రీ బి. ఎన్. సర్కార్, శ్రీ సత్యజిత్‌రాయ్, శ్రీ అసిత్ చౌదరి, శ్రీ తపన్ సిన్హా, శ్రీ మృణాల్ సేన్, నటులు, శ్రీ ఉత్తమ కుమార్, శ్రీమతి కనన్‌దేవి, శ్రీ అస్పల్ దత్తా కూడా ఈ కార్పొరేషనలో ఉన్నారు.

శ్రీ కాళహస్తిసమితి అధ్యక్ష పదవికి పోటీ

శ్రీ కాళహస్తి, జూన్ 8: శ్రీ కాళహస్తి పంచాయతీ సమితి అధ్యక్ష పదవికి జరిగే ఎన్నికలలో పూడిసర్పంచ్ శ్రీచెరుకు కృష్ణమనాయుడు, కంపకాలు సర్పంచ్ శ్రీ భీమా రామిరెడ్డి పోటీ చేస్తున్నారు.

శ్రీ టి. వి. నారాయణరెడ్డి అకాల మరణం వల్ల సమితి అధ్యక్షస్థానంకు ఖాళీ యేర్పడింది.

'ప్రెసిడెంట్ పదవికి భుట్టో రాజీనామా చేయడం మంచిది'

పాకిస్తాన్ ప్రతిపక్షాల ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 8: ప్రెసిడెంట్ భుట్టో తక్షణమే తన పదవికి రాజీనామా సమర్పించి, అధ్యక్ష పదవి బాధ్యతలను ఉపాధ్యక్షుడైన నూరుల్ అమీన్‌కు అప్పగించాలని పాకిస్తాన్‌లో ప్రతిపక్షమైన యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ కోరింది. ఈ ఫ్రంట్‌లో మొత్తం 9 ప్రతిపక్షాలకు సభ్యత్వం ఉన్నది.

అధ్యక్ష పదవిలో భుట్టో కొనసాగటం పాకిస్తాన్‌కు ప్రమాదకరమని, ఆయన అనుసరిస్తున్న విధానాలు పాకిస్తాన్ విచ్ఛిన్నానికే దారితీస్తున్నాయని, ఫ్రంట్ నిన్న ఒక ప్రకటనలో హెచ్చరించింది.

రెండు రోజులపాటు రావల్పిండిలో జరిగిన యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ సమావేశాలు నిన్న ముగిసినాయి. అనంతరం ఫ్రంట్ ఒక ప్రకటన జారీ చేస్తూ, ప్రెసిడెంట్ భుట్టో నియంతృత్వ విధానాలను అనుసరిస్తున్నారని, రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘిస్తూన్నారని, నిరంతరం విమర్శించింది.

ప్రెసిడెంట్ భుట్టో తన స్వప్రయోజనాల కొరకే పాక్ యుద్ధ ఖైదీలను ఇండియాలో ఇంకా నిర్బంధంలో ఉంచటానికి కృషి చేస్తున్నారని ఫ్రంట్ ఆరోపించింది.

సినిమా టికెట్టుపై కొట్లాటలో ముగ్గురిమృతి

కలకత్తా, జూన్ 8: హూగ్లీ జిల్లాలోని మహేష్‌లో నిన్నరాత్రి సినిమా టికెట్టుపై రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ముగ్గురు వ్యక్తులు మరణించారు.

ఘర్షణ జరిగిన ప్రాంతంలో ఉదయం 11 గం.ల నుండి మరునాటి ఉదయం వరకు కర్ఫ్యూ విధించారు. ఆ ప్రాంతానికి రాష్ట్ర పోలీసులను కూడా తరలించారు.

ఈ ఘర్షణ మరింత పెద్దది కాకుండా తగిన చర్యలను తీసుకోవటానికి పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ రంజిత్ గుప్త ఆ ప్రాంతానికి వెళ్ళారు.

ఎర్నాకుళం, మద్రాసునుండి బొంబాయికి ప్రత్యేక రైలు

హైదరాబాద్, జూన్ 8: ఎర్నాకుళం, మద్రాసు నుండి— రాయచూర్, పూనాల మీదుగా బొంబాయి వి. టి. కి ఒక ప్రత్యేక రైలును రైల్వేవారు నడుపనున్నారు. ఈ రైలు జూన్ 8వ తేదీ సాయంత్రం 6 గంటలకు రాయచూర్ చేరుకుంటుంది. జూన్ 9వ ఉదయం 10—05కు పూనావచ్చి, అక్కడి నుండి బొంబాయికి వెడుతుంది.

ఈ ప్రత్యేక రైలు కృష్ణ— యాద్‌గిర్ వాడి, షాహాబాద్— గుల్బర్గా, షోలాపూర్, కుర్దువాడి, దవుండ్ స్టేషన్‌లలో ఆగుతుంది.

ఆలీఘర్ యూనివర్సిటీ బిల్లు సమస్యపై యు పి. లో ముస్లింలీగు పోటీ

మద్రాసు, జూన్ 8: ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా అసెంబ్లీ ఎన్నికలలో ఆలీఘర్ ముస్లిం యూనివర్సిటీ బిల్లు సమస్యపై ముస్లింలీగ్ పోటీ చేయనున్నది.

ఈ పార్టీ కార్యవర్గం గురువారంనాడు మద్రాసులో సమావేశమై యీ అంశంతోబాటు, పాండిచ్చేరి అసెంబ్లీ ఎన్నికలలోను, యితర రాష్ట్రాలలో జరిగే ఉప ఎన్నికలలోను పాల్గొనే విషయాలపై నిర్ణయాలు చేస్తుంది.

ఆలీఘర్ ముస్లిం యూనివర్సిటీ బిల్లుపై పునఃపరిశీలించవలసిన విషయంలో ముస్లింలీగుకు మద్దతు నిచ్చిన జనసంఘం, పాత కాంగ్రెసు, సి. పి. ఐ., ఎస్. ఎస్. పి. లతో ఎన్నికల పొత్తు అవకాశాల గురించి పరిశీలించే నిమిత్తం ఒక పని ఉప సంఘమును నియమించే అధికారాన్ని పార్టీ అధ్యక్షునికు యివ్వాలని, వర్కింగ్ కమిటీ తలపోస్తున్నది.

శ్రీ కుమారమంగళం మృతికి పోలెండ్ ఉపప్రధాని సంతాపం

న్యూఢిల్లీ, జూన్ 8: మాలవి అధ్యక్షుడు శ్రీ హెచ్. కముజుబాండా గురువారం రాత్రి న్యూఢిల్లీ విమాన ప్రమాదంలో శ్రీ మోహన కుమార మంగళం మృతికి సంతాపం ప్రకటిస్తూ, రాష్ట్రపతి శ్రీ వి.వి.గిరికి సందేశం పంపారు.

ఇదేవిధంగా పోలెండ్ డిప్యూటీ ప్రధాని శ్రీ జాన్ మెట్రిడాకూడా శ్రీ కుమారమంగళం మృతికి సంతాపం ప్రకటిస్తూ పోలెండ్‌లో భారత రాయబారికి సందేశం పంపారు.

పోలెండ్—భారత్ ఆర్థిక సంబంధాల రూపకల్పనలో శ్రీ కుమార మంగళం అద్వితీయమైన పాత్ర వహించారని, ఆయన పేర్కొన్నారు.

అక్రమ రవాణా వస్తువుల స్వాధీనం

కలకత్తా, జూన్ 7: కలకత్తా కస్టమ్స్ అధికారులు 1973 ఏప్రిల్‌లో రు. 4.7 లక్షల విలువ చేసే వస్తువులను అక్రమంగా రవాణా చేస్తున్న సందర్భంలో స్వాధీనం చేసుకున్నారు.

వాటిలో రు. 2,27,564 ల విలువైన విదేశీ మారక ద్రవ్యం బంగారం, గడియారాలు ఉన్నాయి.

హైదరాబాద్‌లో మిశ్రమ లోహాల కర్మాగారం

రక్షణశాఖచే ఏర్పాటు

బెంగుళూరు, జూన్ 8: రక్షణమంత్రిత్వ శాఖ త్వరలో హైదరాబాద్‌లో 'స్పెషల్ మెటల్స్' మరో మిశ్రమ లోహాల కర్మాగారాన్ని నెలకొల్పుతుంది.

ఈ కొత్త కర్మాగారం రక్షణశాఖ అధ్వర్యంలో నడుపబడుతున్న తొమ్మిదవ సంస్థ.

దీనివల్ల ఎలక్ట్రానిక్స్, రాకెట్స్, మిస్సైల్స్ ఏరోనాటికల్ రంగాలకు అవసరమైన అతిముఖ్యమైన ముడి పదార్థాలు లభిస్తాయి.

1300 లీటర్ల మద్యం దొంగ రవాణా

కారు డ్రైవరుతోసహా ముగ్గురి అరెస్టు

హైదరాబాద్, జూన్ 8: నిన్న తెల్లవారు జామున చింతల్‌బస్తీ ప్రాంతంలో 1300 లీటర్ల మద్యాన్ని దొంగతనంగా రవాణా చేస్తున్న ఒక కారును పోలీసులు పట్టుకున్నారు.

13 రబ్బర్ ట్యూబ్‌లలో ఈ మద్యాన్ని ఎక్కించి తీసుకు వెళుతుండగా, పోలీసులు దాడి జరిపి కారును స్వాధీనం చేసుకొన్నారు.

డ్రైవర్‌తో సహా ముగ్గురిని అరెస్టు చేయడం జరిగింది.

దక్షిణ మధ్యరైల్వే అసిస్టెంట్ ఇంజనీర్ల ఎన్నికలో అక్రమాలు

మజ్దూర్ యూనియన్ నాయకుల నిరాహార దీక్ష

హైదరాబాద్, జూన్ 8: దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు నలుగురు - యీ రైల్వేలో అసిస్టెంటు యింజనీర్ల ఎన్నికలో జరిగిన అక్రమాలకు నిరసనగా నేడిక్కడ నిరాహారదీక్ష చేశారు.

ప్రస్తుతం అవలంబిస్తున్న అభ్యర్థుల ఎన్నిక విధానాలను పూర్తిగా రద్దు చేయాలని కూడా వారు కోరుతున్నారు.

అసిస్టెంటు ఇంజనీర్ల ఎన్నికకు జరిగిన పరీక్షలలో మూకుమ్మడిగా కాపీలు జరిగాయని, మార్కులు అక్రమంగా వేయడం జరిగిందని, వీరిక్కడ వెలువరించిన ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఎన్ని అభ్యంతరాలు తెలిపినప్పటికీ రైల్వే పాలనాధికారులు 'ఉత్తీర్ణులైనట్లు చెప్పబడుతున్న అభ్యర్థులనే యీ ఉద్యోగాలకు ఇంటర్వ్యూ చేశారు—అని యీ యూనియన్ పేర్కొన్నది.

ఇది యిలా ఉండగా యీ ఉద్యోగాల నియామకంలో జరుగుతున్న అక్రమాలకు నిరసనగా రైల్వే ఎడ్మినిస్ట్రేటివ్ విభాగంలోకొందరు కూడా యీ ఆందోళనలో పాల్గొన నిశ్చయించారు.

తయారైంది ప్రపంచమంతటిలో అన్నిటి కంటె ప్రియమైన మీ బిడ్డ కోసం

మీ కోమలమైన బిడ్డ వలెనే కోమలమైనది తయారైంది.

ఇప్పుడు మీ బిడ్డ కోసం గ్లాక్సోవారి మరియొక ఉత్తమ ఉత్పత్తి గ్లాక్సో బేబీ పౌడర్ మీ బిడ్డ కోమల చర్మానికి అతి కోమలంగా తయారు చేయబడి ది మరియు మీరు సర్వదా నమ్మకంగా వాడుచున్న గ్లాక్సో బేబీ ఫుడ్ ఓస్టర్ మిల్క్, ఫారెక్స్ లందున్న శ్రేష్ఠ సుగుణ ఈ పౌడర్‌లో గలదు

మీకు తెలియును గ్లాక్సో ఏమి చేసినా మీ బిడ్డ శ్రేయస్సుకే

గ్లాక్సో బేబీ పౌడర్

100 గ్రా మరియు 400 గ్రా డబ్బాలలో

CMG

ఉచిత బహుమానం

మీరు ఫిలిప్స్ ఫిలెటినా కొన్నప్పుడు

ఫిలిప్స్ ఫిలెటినా 2-బ్యాండ్స్, రు.177/-

ఎక్సైజుతో సహా. ఇతర పన్నులు అదనం. "యౌవన సోయగానికి దీటైన రూపురేఖలు". దిద్దగల్గిన మా 2-బ్యాండ్ ఫిలెటినా సిలోన్, బి.బి.సి., వివిధ భారతి వంటి మీ అభిమాన స్టేషన్ల నుండి మీకు మనోరంజకమైన కార్యక్రమాలను వినిపిస్తుంది. ఇప్పుడు, ఇది మీకోసం అత్యంత ఉపయోగకరమైన ఒక గృహోపకరణాన్ని బహుమానంగా కూడా తెస్తోంది, అదీ కేవలం ఉచితంగా! మీ కుటుంబము యొక్క ఆనందము కొరకు నేడే కొనండి, ఫిలెటినా.

ఫిలిప్స్

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్ PHILIPS

త్వరపడండి! సరకు ఉన్నంతవరకే ఈ సదవకాశం.

CMPR-265-254 TEL

గుంటూరు జిల్లాలో ట్రక్కు టైర్ల పంపిణీ

లారీ యజమానుల ప్రతినిధులతో ట్రాన్స్‌పోర్టు కమీషనర్ చర్చలు

గుంటూరు, జూన్ 8 ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌పోర్టు కమీషనర్ శ్రీ గురుదాస్, ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్లు, టైర్ల ఉత్పత్తి సంస్థల ప్రతినిధులతో గుంటూరుజిల్లాలో ట్రక్కు టైర్ల పంపిణీ గురించి 6న యిక్కడ చర్చలు జరిపారు.

డిప్యూటీ ట్రాన్సుపోర్టు కమీషనర్ శ్రీ వి. భానుమూర్తి, ఆర్.టి.ఏ. శ్రీ రాధా కృష్ణమూర్తి కూడా యీ చర్చలలో పాల్గొన్నారు.

టైర్ల వ్యాపారులు, ఉత్పత్తి సంస్థల ప్రతినిధులు 80 శాతం టైర్లను లారీ యజమానుల సంఘానికి జిల్లాలో పంపిణీకై యిస్తామని, మిగిలిన 20 శాతం టైర్లను అవసరమైన వ్యక్తులకు తమ యిష్టం వచ్చినట్లు విక్రయిస్తామని, ట్రాన్స్‌పోర్టు కమీషనర్‌కు సూచించారు.

కాని లారీ ఆపరేటర్లు యీ సూచనను తిరస్కరించారు.

లోగడ ఫిబ్రవరి 15వ తేదీన ట్రాన్స్‌పోర్టు కమీషనర్ ఆఫీసువద్ద చర్చలలో కుదిరిన ఒప్పందం ప్రకారం పూర్తి శాతం టైర్లను మోటార్ ఆపరేటర్ అసోసియేషన్‌ద్వారా పంపిణీ చేయుడానికి అధికారులు, ఉత్పత్తిసంస్థల ప్రతినిధులు అంగీకరించాలని వారు పట్టుపట్టారు.

అలాకాని పక్షంలో మోటారు వాహనాల పన్ను చెల్లించకుండా రాకపోకలను నిలిపి వేయ గలమని వారు హెచ్చరించారు.

అయితే ప్రస్తుతం యీ ఒప్పందాన్ని పురస్కరించుకొని లారీ యజమానుల సంఘంద్వారా 80శాతం టైర్ల పంపిణీగురించి పరిశీలించవలసినదిగా కమీషనర్ వారికి హితవు చెప్పారు.

ట్రక్కు టైర్ల ధరలను అదుపులో పెట్టే నిమిత్తం వాటిని నిత్యావసర వస్తువుల చట్టం పరిధికి తీసుకు రావాలని, ఆపరేటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు.

భారతీయ విద్యాభవన్

ఆంధ్రదేశంలో ప్రప్రథమంగా నిర్మాణమవుతున్న భారతీయ విద్యాభవన్ నిర్మాణం పనులు యిక్కడ దాదాపు పూర్తి కావచ్చాయి. ఒకటి రెండు మాసాలలో దీనిని ప్రారంభిస్తారు.

జిల్లాపరిషత్ ఆవరణలో రు.12,000తో నిర్మితమైన యీ కేంద్రంలో జర్నలిజం, ఎం. బి. ఏ., రష్యన్, సంస్కృతం కోర్సులు ... నుండి ప్రారంభించాలని ...

ఈ కేంద్రం ఉపాధ్యక్షుడు, ట్రాన్స్‌పోర్టు డిప్యూటీ కమీషనర్ శ్రీ వి. భానుమూర్తి ఈ భవనం మొదటి అంతస్తునిర్మాణానికి దాతలు విరాళాలు యివ్వాలని విజ్ఞప్తిచేశారు.

పాత కాంగ్రెస్ పి.సి.సి. ప్రధానకార్యదర్శి శ్రీ బి.సుబ్బారెడ్డి డాక్టర్‌కర్నల్ రాజా మృతికి 7న ఇక్కడ సంతాపం ప్రకటించారు. (స.వి.)

దొంగిలించబడిన 20 టన్నుల ఇనుము విశాఖలో స్వాధీనం

విశాఖపట్నం, జూన్ 8 పోలీసులు ఇక్కడ కొబ్బరితోటపై దాడిచేసి, పోర్టులోను, రైల్వేలోను దొంగిలింపబడిన ఇనుప విడిభాగాలు, రద్దు ఇనుము దాదాపు రు. 20,000 లు విలువజేసే 20 టన్నుల సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

దొంగిలించబడిన ఇనుప విడిభాగాలు, రద్దు ఇనుముతో అక్రమ వ్యాపారం జరుపుతూ విజయవాడ, ఇతర ప్రదేశాలలోని రీరోలింగ్ మిల్స్‌కు వాటిని విక్రయిస్తూ వుండగా అవి వాటిని కరిగించి వివిధ విడిభాగాలనుతయారు చేస్తున్నట్లు డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎం. ఎస్.నాయుడు తెలియజేశారు.

కేంద్ర రక్షకదళం కోరికపై తన పర్యవేక్షణలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వెంకటరావు, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రామారావు ఈ దాడిజరిపి సరుకు స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు.

శ్రీశైల క్షేత్రంలో శాశ్వత అన్నదాన క్రతువు ప్రారంభం

మార్కాపురం, జూన్ 8: శ్రీశైల మహా క్షేత్రంలో త్రిపురవ్యక్షప్పాయిలో శాశ్వత అన్నదాన క్రతువునకు ధర్మకర్తల సంఘాధ్యక్షుడు శ్రీ కె. సి. తిమ్మారెడ్డి యిటీవల ప్రారంభోత్సవం చేశారు. ఇతర ధర్మకర్తలు కూడా ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. సుమారు 100 మంది సాధువులకు, పేదలకు అన్నదానంచేశారు.

ధర్మకర్తల సంఘం సమావేశం

శ్రీశైల క్షేత్రం ధర్మకర్తల సంఘం సమావేశాలు ఇటీవల జరిగాయి. 27 అంశాలను చర్చించి నిర్ణయించారు. సమావేశానికు సంఘం అధ్యక్షుడు శ్రీ కె. సి. తిమ్మారెడ్డి అధ్యక్షతవహించారు. సభ్యులు శ్రీ కపిలవాయి కాశీ రామహరావు, శ్రీ మర్యాద గోపాలరెడ్డి, శ్రీ శృంగారపు వెంకట రమణయ్య, శ్రీ కొసిని వెంకటరత్నం, శ్రీ ఎల్. హెంబాల్, శ్రీ బత్తుల వెంకటేశ్వరరావు హాజరయ్యారు.

శ్రీశైల క్షేత్రంలో నున్న ఉన్నత పాఠశాలలోని పేద విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించవలసిందిగా కలెక్టరును కోరుతూ తీర్మానించారు.

శ్రీ మల్లికార్జున స్వామికి సహస్ర ఘటాభిషేకం

దేశంలో ఏర్పడిన దుర్భర క్షామ పరిస్థితుల నివారణకై శ్రీశైలదేవస్థానంవారు మే 30 వ తేదీన లక్ష బిల్వార్చనలు, 31 వ తేదీన సహస్ర ఘటాభిషేకం శాస్త్రోక్తంగా జరిపించారు.

శ్రీశైల దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ కె. శేషారావు దేశంలో ఉన్న కాటకం, అనావృష్టి పరిస్థితులు ఉపశమింపే వరకు ప్రతి సోమవారం శ్రీ మల్లికార్జునస్వామి వారికి సహస్ర ఘటాభిషేకాలు జరిపించాలని ఒక నిర్ణయం చేయనున్నట్లు తెలియచేశారు.

దేవస్థానం ఆదాయం

శ్రీశైల మల్లికార్జునస్వామివారి దేవస్థానానికి ఏప్రిల్ నెలలో రు. 3,66,040—21 లు ఆదాయం రాగా, రు. 2,73,754—52 లు ఖర్చు అయినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి తెలియచేశారు. (స. వి.)

డాక్టర్ రాజు మృతికి శ్రీ రామస్వామి సంతాపం

హైదరాబాద్, జూన్ 8: డాక్టర్ సి. ఎస్. రాజా ఆకస్మికమృతిపట్ల రాష్ట్రశాసనమండలి అధ్యక్షుడు శ్రీ తోట రామస్వామి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

డాక్టర్ రాజా తనకు అత్యంత సన్నిహితుడు, మిత్రుడుఅని కాకినాడలో రంగరాయ వైద్య కళాశాల ప్రారంభించడానికి ఆయనే కారకులని శ్రీ రామస్వామి అన్నారు. డాక్టర్ రాజా గొప్ప జీవ కుడని, ఆయన మృతివలన రాష్ట్రం ఒక గొప్ప వ్యక్తిని, కోలుపోయిందని అన్నారు. శ్రీ రాజా కుటుంబానికి శ్రీ రామస్వామి తమ సానుభూతిని అందచేశారు.

శ్రీ సుందరరావు జోహారు

స్వాతంత్ర్య యోధుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వి. ఎల్. సుందరరావు ఒక ప్రకటనచేస్తూ డాక్టర్‌రాజా మృతితో దేశం ఒక మహాదేశభక్తుని కోల్పోయిందని జోహార్లు అర్పించారు.

నేతాజీకి స్వంత వైద్యులుగా డాక్టర్‌రాజా భారత జాతీయ సైన్యానికి చేసిన సేవ మరువరానిదని, డాక్టర్‌రాజా దేవిలోటు భర్తీకాదని ఆయన పేర్కొన్నారు.

డాకర్ గాలి బాల సుందరరావు షష్ఠిపూర్తి

మద్రాసు జూన్8: నిస్వార్థవైద్య సేవ చేస్తున్న డాక్టర్ గాలి బాల సుందరరావుషష్ఠిపూర్తి వేడుకను మద్రాసు మధుర కళానికేతన్ వారు మే 3వ తేదీన యిక్కడ జరిపారు. సినీ నటుడు చంద్రమోహన్ స్వాగతం పలికారు.

మద్రాసు ఫిలిం ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ శ్రీ రాజారాందాసు సభకు అధ్యక్షత వహించారు.

రాష్ట్రపతి శ్రీ వి.వి.గిరి ఒక సందేశం పంపుతూ డాక్టర్ గారి బాల సుందరరావు గారు ప్రజోపయోగ కరమైన సేవ చేయడానికి, యింకా యిలాంటి పుట్టినరోజువేడుకలు చాలా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాం అని పేర్కొన్నారు.

శ్రీ రాజారాందాసు డాక్టర్‌గారి రంగస్థలసేవకు, మధుర కళానికేతన్ అందరికీ ఆదర్శప్రాయమైనదని ప్రస్తుతించారు. శ్రీ యార్లగడ్డ వెంకన్నచౌదరి డాక్టర్‌గారికి శుభాకాంక్షలందచేశారు. శ్రీ జి. ఆర్. రావు, శ్రీ బాల సుందరరావుగారు వైద్యసేవలోను, రంగస్థల సేవలోను గొప్పగా నిర్వహిస్తున్నారని చెప్పారు.

శ్రీయుతులు సుబ్రహ్మణ్యం చౌదరి సిద్ధిరంగారావు, కె. ఎస్.నటరాజ్, గోపాలకృష్ణ, కె.కె. శర్మ, శ్రీమతి సవిలక్ష్మి కుమారి విజయభాను— సుశీల విజయలక్ష్మి, విశాలాక్షి, అన్నపూర్ణ, సీత ప్రభృతులు డాక్టర్ గాలి బాల సుందరరావుగారికి పెట్టుకున్న నిత్యాభక్తిని కొనియాడుతూ శుభాకాంక్షలందచేశారు. శ్రీ వీరభద్రరావు వందన సమర్పణ చేశారు.

తాడేపల్లిగూడెంలో టౌన్ ప్లానింగ్ డైరెక్టర్

తాడేపల్లిగూడెం, జూన్ 8 : టవున్ ప్లానింగ్ డైరెక్టరు శ్రీ జి. వి. రమణారెడ్డి ఇటీవల ఇక్కడకు వచ్చారు. మున్సిపాలిటీకి ఆదాయం వచ్చేవిధంగా దుకాణాలు నిర్మించాలని ఆయన సూచించారు. శాసన సభ్యుడు శ్రీ ఈలి ఆంజనేయులుతో కలసి ఆయన అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలించారు. పాలిటెక్నిక్ డైరెక్టరు సంతృప్తి ప్రకటించారు.

కాకినాడ సాంస్కృతిక ఫెడరేషన్ కార్యవర్గం

కాకినాడ, జూన్ 8: కాకినాడ సాంస్కృతిక ఫెడరేషన్ సర్వసభ్య సమావేశంలో ఈ క్రింది వారితో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. డాక్టర్ డి. సుందరరావు (అధ్యక్షుడు) శ్రీ ఎస్. జానకిరామశాస్త్రి, శ్రీ కె. కె. నాయుడు (ఉపాధ్యక్షులు), శ్రీ కె. జగన్నాథం (కార్యదర్శి), శ్రీ వై. సూర్యనారాయణ, ... (సహాయకార్యదర్శులు) శ్రీ డి. వి. నారాయణరావు (కోశాధికారి)

విశాఖ కేంద్రోద్యోగుల వార్షిక నాటిక పోటీలు

కలకత్తా, జూన్ 6 : వాల్తేరులోని కేంద్రోద్యోగుల సంక్షేమ సమన్వయ సంఘ వార్షిక నాటిక పోటీలు స్థానిక జింఖానా క్లబ్ ఆవరణలో ఇటీవల నాలుగు రోజులపాటు జరిగాయి. ఆగ్నేయరైల్వే ఎలక్ట్రిఫికేషన్ ఇంజనీర్ ఇన్ ఛీఫ్ శ్రీ ఎ. బి. జార్జి ఈ పోటీలకు ప్రారంభోత్సవం జరిపారు. సంఘ కార్యదర్శి ఆలిండియా రేడియోస్టేషన్ ఇంజనీర్ శ్రీ కె. ఎల్. రావు ఆహూతులకుస్వాగతం చెప్పారు.

ఎస్. ఎస్. పి. రిక్రియేషన్ క్లబ్బు ప్రదర్శించిన ''ప్రగతిలో కన్నీరు'' ఉత్తమ ప్రదర్శనగాను, రైల్వే ఎలక్ట్రిఫికేషన్ క్లబ్బువారి 'కింకర్తవ్యం' ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగాను, ఎన్నిక అయ్యాయి. కింకర్తవ్యంలో రాజశేఖరం పాత్రధారి శ్రీ బి. ఎస్. రావు ఉత్తమ నటుడు, ఉత్తమ దర్శకుడు బహుమతులను గెలుచుకొన్నారు. అదే నాటికలో రత్నం పాత్రధారిణి కుమారి విజయలక్ష్మి ఉత్తమ నటిగా ఎన్నుకోబడింది. ''వయసు ఆరాటం — మనసు పోరాటం''లో నటించిన శ్రీ ఎ. వి. ఎల్. నరసింహం ఉత్తమ సహాయ నటుడుగాను, ''నాటకాల రాయుడు''లో నటించిన శ్రీ ఎం. రామారావు ఉత్తమ హాస్యనటుడుగా ఎన్నుకోబడ్డారు.

ఆదిరోజు జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభకు ఇన్‌కంటాక్సుశాఖ అసిస్టెంటు కమీషనర్ శ్రీ డి. ఎస్. రాజు అధ్యక్షత వహించగా, ఆయన సతీమణి శ్రీమతి రాజు విజేతలకు బహుమతులు పంచిపెట్టారు.

రాజమండ్రిలో అనాధ పాఠశాల వార్షికోత్సవం

రాజమండ్రి, జూన్ 8: రాజమండ్రి ప్రకాశంనగర్‌లో బిసప్ కె. విజయరత్నం నడుపుతున్న గాడ్స్ ఆర్ఫనేజ్ రెసిడెన్షియల్ పాఠశాల 15వ వార్షికోత్సవ సభకు జూన్ 6న మాజీ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు అధ్యక్షత వహించి నిరక్షరాస్యతను నిర్మూలించడంలో ... కృషిని ప్రశంసించారు. సాంఘిక సేవాసంస్థలు మరింత శ్రద్ధవహిస్తే నిరక్షరాస్యత ప్రజలలో నిర్మూలమవుతుందని ఆయన అన్నారు. అనాథలకు బిసప్ కె. విజయరత్నం చేస్తున్న సేవలను శ్రీ సుబ్బారావు ప్రశంసించారు. శ్రీ విజయరత్నం స్వాగతంపలికారు. శ్రీమతి క్లింజి అనాథలకు వస్త్రాలు పంచిపెట్టారు. (స. వి.)

మునగోడు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం శంకుస్థాపన

త్యాళ్లూరు, జూన్ 8 : గుంటూరు జిల్లా త్యాళ్లూరు పంచాయతీ సమితిలోని మునగోడు లిఫ్టు ఇరిగేషన్ పథకానికి జూన్ 1 వ తేదీన జిల్లా కలెక్టర్ శ్రీ కె. జయభారత రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగసభకు: జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీ కాసు వెంగళరెడ్డి అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షుడు శ్రీ నూతలపాటి హనుమంతరావు ప్రారంభోపన్యాసం గావించారు. బి.డి. వో. శ్రీ టి. ఉపేంద్రరావు వందన సమర్పణ చేశారు.

ఈ పథకానికి అంచనా ఖర్చు రు. 1,60,000 లు. ఇందులో రు. 70 వేలు కరువు నిధులనుండి ప్రభుత్వం భరిస్తుంది. మిగిలిన రు. 90 వేలు రైతులు విరాళాలుగా చెల్లిస్తారు. మొదటి దఫా విరాళంగా రైతులు రు. 50 వేలు చెల్లించారు.

నూతలపాటివారిపాలెం రోడ్డుకు ప్రారంభోత్సవం

త్యాళ్లూరు, జూన్ 8 : గుంటూరు జిల్లా త్యాళ్లూరు పంచాయతీ సమితికి చెందిన అత్తలూరు శివారు నూతలపాటివారిపాలెం గ్రామ అప్రోచ్ రోడ్డుకు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ ఎస్. అనంతయ్య జూన్ 2 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. కరువు నిధులనుండి చేపట్టబడిన ఈ రోడ్డు నిర్మాణానికి రు. 13,500 లు ఖర్చు అయింది.

వీడ్కోలు

శ్రీ ఎస్. అనంతయ్య పదవీ విరమణచేసి వెడుతున్న సందర్భంగా త్యాళ్లూరు సమితి తరఫున త్యాళ్లూరులో వీడ్కోలు సభ జరిగింది. అబ్బూరు సర్పంచ్ శ్రీ మానుకొండ నరసింహారావు అధ్యక్షత వహించారు. శ్రీ నూతలపాటి హనుమంతరావు, శ్రీ టి. ఉపేంద్రరావు, శ్రీ కృష్ణమూర్తి, శ్రీ కె. నరసింహారావు, శ్రీ కె. రామారావు శ్రీ అనంతయ్య గుణగణాలను గురించి మాట్లాడారు. శ్రీ అనంతయ్య కృతజ్ఞత తెలిపారు. శ్రీ కె. నరసింహారావు వందన సమర్పణ చేశారు.

గ్రామీణ ప్రజల వికాసానికై 50 సంచార గ్రంథాలయాలు

లైబ్రరీల అభివృద్ధికి రు.50లక్షలు కేటాయింపు

హైదరాబాద్,జూన్8 జంట నగరాలలోని పౌరులలో గ్రంథ పఠనాసక్తిని పెంపొందింప జేసే నిమిత్తం, వారికి వివిధ రకాల పుస్తకాలు అందు బాటులో వుండేటట్లు చేయ డానికి రు. 1 లక్ష వ్యయంతో సంచారగ్రంథాలయాన్ని త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు, గ్రంథాలయ వ్యవహారాల డైరెక్టర్ శ్రీ కె. వి. వి. సుబ్బరాజు తెలియజేశారు.

మూడువేల పుస్తకాలను ఒక 'వాన్'లో వుంచి, ప్రతిరోజు ఒకటి, రెండు పేట్ల నిలుపు చేస్తారు. తద్వారా ఆ ప్రాంతంలో ప్రజలకు వివిధ గ్రంథాలు, పత్రికలు చదువుకొనే అవకాశం లభిస్తుంది.

జంటనగరాల సంచార గ్రంథాలయం యీ నెలాఖరుకు ప్రారంభం కాగలదని, శ్రీ రాజు చెప్పారు.

ఇలాంటి సంచార గ్రంథాలయం ఏలూరులో ప్రారంభింపబడి, సుమారు 40—50 గ్రామాల ప్రజలకు పుస్తక పఠన సౌకర్యాన్ని కల్పించింది.

లైబ్రరీలకు రు. 50 లక్షలు

ఇది యిలా వుండగా రాష్ట్ర ప్రభుత్వం గ్రంథాలయాల ప్రస్తుత వసతులను, సౌకర్యాలను పెంపుచేయడానికి, కొత్త లైబ్రరీలు నెలకొల్పడానికి రు. 50 లక్షలు కేటాయించింది.

ఈ ఆర్థిక సంవత్సరంలోనే సుమారు 5 వేల కొత్త పుస్తకాలను సమకూర్చుకొందుకు ...దే. ప్రచురణలను సేకరించడానికి రు.1లక్షను కేటాయించింది.

కొత్తగా 500 లైబ్రరీలు

వచ్చే ప్రణాళికాకాలంలో సుమారు 200 బ్రాంచిలైబ్రరీలను, 300 గ్రామ గ్రంథాలయాలను నెలకొల్పాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం మన రాష్ట్రంలో 600 బ్రాంచి లైబ్రరీలు ఉన్నాయి.

వీటిని క్రమంగా రెట్టింపు చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు.

ఇంతేకాక గ్రామీణప్రాంతాల ప్రజలలో పుస్తక పఠనాసక్తిని అభివృద్ధి పరిచేటందుకై సుమారు 50 సంచార గ్రంథాలయాలను ప్రారంభించాలని లైబ్రరీ డైరెక్టరేట్ పథకాన్ని తయారు చేసింది.

ప్రస్తుతం ప్రభుత్వ సహాయంతో 2వేల లైబ్రరీలు నడుస్తున్నాయని, వీటిలో1200 లైబ్రరీలను డైరెక్టరేట్ గుర్తించిందని, శ్రీ రాజు చెప్పారు.

తాడేపల్లిగూడెంలో తక్కువ వేతనాలవారి కాలనీకి శంకుస్థాపన

మంచినీటి పథకానికి రు. 5 లక్షలు లభ్యం

తాడేపల్లిగూడెం, జూన్8: తక్కువ వేతనాలవారికి రు.97,800లు వ్యయంతో నిర్మింపనున్న కాలనీకి 8వ వార్డులో శంకుస్థాపన చేస్తూ, మునిసిపల్ పరిపాలనాశాఖ డైరెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి, మంచినీటిసరఫరాపథకం పూర్తి చేయడానికి ప్రయత్నిస్తామని అంటూ, ఈ సంవత్సరం ఈ పథకానికి రు. 5లక్షలు మంజూరు చేయబడుతుందన్నారు. పన్నుల వసూళ్ళు జరగాలనీ, ఆక్రమణ తొలగించాలనీ, పట్టణపారిశుద్ధ్యం కాపాడాలని ఆయనఅన్నారు. పిల్లలకు ఆటస్థలం అవసరమని, మునిసిపాలిటీ కోరే చోటులో దాని నిర్మాణానికి ఋణం ఇవ్వబడగలదని ఆయన అన్నారు.

శ్రీ పి. ఎస్. రాజేశ్వరన్ స్వాగతంచెప్పారు. మాజీ మునిసిపల్ ఛైర్మన్ డాక్టర్ కె. వెంకటరావు అధ్యక్షతవహించారు.

శ్రీ ఉండ్రాజు సత్యనారాయణ, శాసన సభ్యుడు శ్రీ ఈలి ఆంజనేయులు కూడా ప్రసంగించారు.

ఆ తరువాత శ్రీ శ్రీనివాసాచారి, 11వ వార్డులో నిర్మింపబడిన సభల మండిరానికి ప్రారంభోత్సవం జరిపారు.

శాసనసభ్యుడు శ్రీ ఈలి ఆంజనేయులు అధ్యక్షత వహించారు. మంచినీటి సరఫరా పథకం ప్రస్తుతం పూర్తి చేయడానికి మరో రు. 16 లక్షలుఅవసరమవుతుందనిఆయన అన్నారు. రు. 43 లక్షల వ్యయంతో ఇంతవరకు రు. 10 5 లక్షలు వ్యయం చేయబడినవన్నారు.

శ్రీ నేడు వరసింహారావు కూడా ప్రసంగించారు.

లలితకళల అభివృద్ధికి జాతీయ ప్రణాళిక

శ్రీ కె. సి. భాటియా వివరణ

విజయవాడ, జూన్ 4: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యిచ్చిన గ్రాంటులు ఎంతవరకు సద్వినియోగ పడినవో పరిశీలించి, లలిత కళల అకాడమీలు మరింత అభివృద్ధిని సాధించడానికి తోడ్పడేనిమిత్తం న్యూఢిల్లీలోని లలిత కళా అకాడమీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ కె. సి. భాటియా, ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్నారు.

ఆయన సిద్ధిపేట, గుంటూరు, విజయవాడ, విజయనగరం, రాజమండ్రి, వెల్లటూరు భీమవరం, విశాఖపట్నం మొదలగు ప్రాంతాలను సందర్శిస్తున్నారు. ఆయా ప్రాంతాలలో నున్న ఆర్ట్ అకాడమీలు ఏవిధంగా పని చేస్తున్నది ఆయన తెలుసుకుని వాటి అభివృద్ధికి కేంద్ర లలిత కళ అకాడమీ ఎంతవరకు సహాయ పడగలిగేది పరిశీలిస్తారు.

శ్రీ భాటియా రాక సందర్భంగా ఇక్కడ మొగల్రాజపురం మధునర్సరీ కుటీర్‌లో ఆంధ్ర అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ ఆధ్వర్యాన కళాకారులు, కళాభిమానుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చిత్ర కళ ప్రదర్శనను కూడా నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

సభకు శ్రీ సి. పట్నాయక్ (గుంటూరు) అధ్యక్షత వహించారు. శ్రీ సోలమన్ పి. రాజు స్వాగతం పలికారు. శ్రీ తుర్లపాటికుటుంబరావు మాట్లాడుతూ, లలిత కళలలో వెనుక బడిన దేశం ఏనాడు ప్రగతిని సాధించలేదన్నారు. ఏటా రు 54 కోట్లు వినోదపు పన్నురూపంలో ప్రభుత్వానికి వస్తున్నదని అయితే లలిత కళలపై దేశ వ్యాప్తంగా ఖర్చు చేస్తున్నది 2.14 కోట్లు మాత్రమేనని ఆయన అన్నారు. జపాన్ లలిత కళలపై ఏటా రు. 9 కోట్లు ఖర్చు చేస్తున్నదన్నారు. శ్రీ ఎస్. వి. ఎల్. నరసింహం విజయవాడలో ఆర్టుగాలరీని ఏర్పాటు చేయాలని కోరారు. శ్రీ ఎం. ఎస్. మూర్తి (కార్యదర్శి) నివేదిక సమర్పించారు. శ్రీ కె. సరసన్ఫ్యర్ (గ్రాఫిక్స్, సెరామిక్), బతిక్ వంటి లలిత కళల అభివృద్ధికి వర్కుషాపులను ఏర్పాటు చేయాలని ప్రజలు కళాకారులను ప్రోత్సహించాలని సూచించారు.

శ్రీ భాటియా సమాధానమిస్తూ, లలిత కళ అకాడమీకి నిధులు ఎక్కువ చేయవలసినదిగా కేంద్రాన్ని తాము కోరగలమని తెలిపారు. ఆంధ్ర కళాకారులకు కళలయందు అమిత ఆసక్తి చూపుతున్నందుకు ఆయన హర్షం ప్రకటించారు. వివిధ అకాడెమీలను పరిశీలించి అవి ఎదుర్కొంటున్న సమస్యలను అవగాహన చేసుకొని కళలకు సంబంధించిన ఒక జాతీయ ప్రణాళికను తయారు చేయదలిచామని శ్రీ భాటియా చెప్పారు.

కళాఖండాలను హోటళ్ళు, రెస్టారెంటులు ఆసుపత్రులు, గృహాలలో, షాపులు మొదలగు వాటిని అద్దె పద్ధతిపై ఇచ్చేందుకు ఒక లైబ్రరీని తయారు చేయాలని ఆయన సూచించారు. ఈ పద్ధతివల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ కళా ఖండాలను ప్రదర్శించడానికి వీలవుతుందన్నారు. మధురాఘవ్యేస్టులో ఆర్టిస్టుల స్టూడియోను ఏర్పాటు చేయవలసినదిగా ఆయన అకాడమీకి సూచించారు. విజయవాడ గుంటూరు మధ్య ఒక లలిత కళల కళాశాలను నెలకొల్పాలని ఆర్ట్‌నుగూర్చి బోధనాంశంగా చేర్చాలని అధ్యక్షులు సూచించారు. శ్రీనాయుడు వందన సమర్పణ గావించారు.

వివాహాలు

చీరాల, జూన్ 8: స్థానిక న్యాయవాది జనాబ్ బి. యస్. మహమ్మదు గారి జ్యేష్ఠ పుత్రిక నూర్ చష్మి కుర్షీద్‌బేగంను జగ్గయ్యపేట వాస్తవ్యులు జనాబ్ సయ్యద్ దాదాసాహెబ్ కుమారుడు డాక్టర్ జైనుల్లాబ్దీన్‌కున్నూ, జ్యేష్ఠ కుమార్తె యింతియాజాన్ షరీఫ్‌కు సౌదాగర్ ఉస్మానలీబేగ్ జ్యేష్ఠ కుమార్తె పర్వీన్‌బేగంకున్నూ యిచ్చి మే 27 తేదీన యిచ్చట వివాహములు జరిగాయి.

• • •

విజయవాడ, జూన్ 8: సీతానగరం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్త మట్టా నాగేశ్వరరావు జ్యేష్ఠపుత్రుడు చి: కృష్ణమోహన్ గుంటూరు వాస్తవ్యులు రామిసెట్టి సుబ్బారావు తృతీయ పుత్రిక చి: సౌ: నాంచారితో వివాహం పూర్ణానందంపేటలో మే27న జరిగింది.

వీకంసీస్
బంగారు నగలు
అమూల్యములైన రత్నాలు
చక్కని వెండి సామగ్రి
నమ్మకంగా దొరికే చోటు—
వీకంసీ జ్యూయలర్స్ 1898 నుండి
142, తేలిక్ రోడ్డు, మద్రాసు-1
ఫోన్: 31408

''వసతి కావలెను''
విజయవాడలో ముఖ్యంగా గవర్నర్‌పేట, గాంధీనగర్ లేదా హనుమాన్‌పేటలో ఒక ప్రసిద్ధ సంస్థకు తమ ఆఫీసులకు, స్టోర్సుకు (సుమారు 1000 చదరపు గజాలు) స్వతంత్రమైన వసతి కావలెను.
వివరాలకు:
బాక్సు నెం. 3174
ఆంధ్రప్రభ, విజయవాడ-3 కు వ్రాయండి.

మామూలు పౌడర్లు చెమటకాయలను ఎదిరించి పోరాడలేవు
"మీకు కావలసినది జాన్సన్స్ ప్రిక్లీ హీట్ పౌడరు. అది చెమటకాయల వలన కలుగు మంట మరియు దురదను పోగొడుతుంది —తక్షణము."
వేసవి కాలములో చెమటకాయల వలన మంట మరియు దురద కలిగితే మీ నమ్మకమైన నివారణయగు జాన్సన్స్ ప్రిక్లీ హీట్ పౌడరును జల్లుకోండి. దానిని స్నానము తరువాత మరియు నిదుకోబోయే ముందు మీ ఒంటినిండా ఒత్తుగా జల్లుకోండి. అది చల్లగా, సౌఖ్యముగా ఉంటుంది, మీ బాధను పోగొడుతుంది—తక్షణము. జాన్సన్స్ ప్రిక్లీ హీట్ పౌడరు మాత్రమే పరీక్షింపబడిన ఓషధులతో సాటిలేని విధముగా తయారు చేయబడి, 3 విధములుగా పనిచేస్తుంది: • చెమటను పీలుస్తుంది, చర్మ రంధ్రములు మూసుకొని పోవుటను అడ్డుతుంది. • సూక్ష్మ క్రిములు చేరకుండా చేస్తుంది
• సౌఖ్యమును మరియు చల్లదనమును కలిగిస్తుంది, రక్షణము ఉపశమనమును కలిగిస్తుంది రోజూ రెండుసార్లు జాన్సన్స్ ప్రిక్లీ హీట్ పౌడరును జల్లుకోండి చెమటకాయలను పోగొట్టుకోండి, వాటిని రాకుండా చేసుకోండి


జాన్సన్స్ ప్రిక్లీ హీట్ సబ్బును కూడా వాడండి—చర్మ రంధ్రములను శుభ్రపరచుటకు మరియు అంటు రోగములను రానీయకుండా ఉండేలా ప్రత్యేకముగా తయారు చేయబడినది
Johnson & Johnson

బిఎస్‌సి లైట్‌ఫుట్
నిరర్హ్యాభీష్టమైన నడక సుఖానికై

టిమలో సైజులు 5—10
బాదల్ సైజులు 5—10

బిఎస్‌సి లైట్‌ఫుట్ నడిచేందుకై చేయ బడ్డాయి, రెండు రంగులు గల పాదపైభాగం, సుందరమైన పట్టీలు, పల్చని చర్మపు దిగువ భాగం, మీ పాదాలకు అద్వితీయమైన తేలికైన సుఖాన్నిచ్చేందుకై బిఎస్‌సి వారిచే అందంగా అమర్చ బడ్డాయి
బిఎస్‌సి దుకాణాల్లో మాత్రం లభ్యం.
BSC Manufactured by BATA INDIA LIMITED
తయారుచేసిన వారు: బాటా ఇండియా లిమిటెడ్
బిఎస్‌సి
BSG 7560





నేడే చూడండి!
దక్షిణ భారతదేశంలో... రజతోత్సవం జరుపుకున్న
విజయ & సురేష్ కంబైన్స్
వసంత మాళిగై
ప్రేమనగర్ (తమిళం) ఈస్ట్‌మన్‌కలర్
నిర్మాత: డి. రామానాయుడు
దర్శకత్వం: కె. యస్. ప్రకాశరావు



4 వ వారం
విజయవాడ ... శ్రీ మారుతీ
3 వ వారం
గుంటూరు ... శ్రీ విజయలక్ష్మి
లోఫర్
దర్శకత్వం: ఎ. భీమ్‌సింగ్ ఈస్ట్‌మన్ కలర్
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
సీడెడ్: జయశ్రీ ఫిలింస్ రిలీజ్.



ప్రప్రథమంగా ఆంధ్రాలో
విడుదల చేయబడుచున్న
పూర్తి సెక్స్ చిత్రం!
విజయవాడ - శేష్‌మహల్
[ఎ. సి.] లో
9-6-73 నుండి మ్యాట్నీతో
రోజూ 3 ఆటలు, ఆదివారం 4 ఆటలు



కిస్! కిస్!
(సినిమాస్కోప్ కలర్)
పెద్దలకు మాత్రమే
ఈ చిత్రముతో లారెల్ అండ్ హార్డీ రీళ్ళు కూడా చూపబడును.
SUVARNA



నేడే చూడండి!
కర్నూలు — వెరైటీ
కడప — వెంకటేశ్వర



సీడెడ్; శ్రీ బాలాజీ పిక్చర్సు, గుంతకల్లు.

త్వరలో విడుదల!
అనామిక (కలర్)
జంగిల్ మే మంగళ్ (కలర్)
సీడెడ్ రిలీజర్సు:
శ్రీ తిరుమల పిక్చర్సు, మచిలీపట్టణం.

దివితాలూకా గ్రామాలకు సత్వరమే విద్యుత్ సరఫరా

విద్యుచ్ఛక్తిబోర్డు అధికారులతో మాజీ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు చర్చలు

హైదరాబాద్, జూన్ 8 : కృష్ణాజిల్లా, దివి తాలూకా గ్రామాలకు విద్యుచ్ఛక్తిని సరఫరా కార్యక్రమాల గురించి రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు మొన్న రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు శ్రీ శ్రీనివాసరావు, చీఫ్ ఇంజనీరు శ్రీ మోహన్ రావులతో చర్చించారు.

విద్యుచ్ఛక్తి బోర్డు దాదాపు రు. 4 లక్షల వ్యయంతో దివి తాలూకాలోని సీతలలంక, కొత్తపాలెం, విశ్వనాథపల్లి, పాలెపాలెంలలో 117 వ్యవసాయ పంపు సెట్లకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసే పథకాన్ని ఆమోదించింది. వ్యవసాయదారులుకూడా విద్యుచ్ఛక్తి ఏక్షణంలోనైనా అందవచ్చునని భావించి పంపుసెట్లను కొనుగోలు చేశారు. అయితే ఈ పథకం అసలు కార్యక్రమం ఇప్పుడు నిలిచిపోయింది. ఈ కార్యక్రమాన్ని వెంటనే పూర్తి చేయాలని శ్రీ కృష్ణారావు బోర్డు అధ్యక్షుడు, చీఫ్ ఇంజనీర్లకు విజ్ఞప్తి చేశారు.

దివి తాలూకాలోని కొడూరు గ్రామానికి విద్యుచ్ఛక్తి సౌకర్యాన్ని కల్పించే పథకాన్ని 1971–72 లోనే మంజూరు చేయడం జరిగింది కాని, ఆ పథకానికి అవసరమైన మొత్తాన్ని కేటాయించలేదని, కనుక ఈ కేటాయింపు వెంటనే జరగాలని కూడా శ్రీ కృష్ణారావు కోరారు. అవనిగడ్డలో ఒక సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని కూడా ఆయన కోరారు.

సెంట్ పీటర్స్ చర్చి నూతన భవన శంకుస్థాపన

విజయవాడ, జూన్ 8: ఇక్కడ రామానగరంలో సెంట్‌పీటర్స్ లూథరన్ చర్చి తూర్పు పారిష్ భవనానికి గుంటూరు ఆంధ్ర ఇవాంజెలికల్ లూథరన్‌చర్చి అధ్యక్షులు రెవ ఎస్ డబ్ల్యు. స్కివిటెట్ హెన్సర్ శంకుస్థాపన గావిస్తూ, ప్రతి ఒక్కరూ తాము సంపాదించే ధనంలో కొంతమొత్తాన్ని దైవానికి ఇవ్వాలని, ఎవరికాళ్ళపై వారు ఆధారపడి జీవించడం నేర్చుకోవాలని అన్నారు.

కోశాధికారి శ్రీ ఎం. ప్రకాశరావు మాట్లాడుతూ లక్షరూపాయలు ఖరీదు చేయు చర్చి భవనాన్ని పూర్తిచేయడానికి తోడ్పడవలసినదిగా అందరికి విజ్ఞప్తి చేశారు. రెవ. చుక్క ప్రకాశం, రెవ. కె. అబ్రహాం, రెవ. బి. కాంతయ్య, డాక్టర్ ఎస్. ఇజాక్ (ఆంధ్ర క్రిష్టియన్ కాలేజి ప్రిన్సిపాల్, ప్రసంగించారు.

గుంటూరు తూర్పు సైనాడ్ అధ్యక్షుడు రెవ. కి. జార్జి అధ్యక్షత వహించారు. తొలుత కె. నీలాంబరం ప్రార్థన జరిపారు. నూతన చర్చి నిర్మాణ సంఘ కార్యదర్శి శ్రీ బి. ఎస్. బంగారయ్య పారిష్ చరిత్రను వివరించారు. శ్రీ కె. బి. దేవసహాయం (కోశాధికారి, నివేదిక చదివారు.

రైలు మార్గానికి గండ్లు
కాచిగూడా నుంచి వెళ్ళే ప్యాసింజరుకు ఆటంకం

హైదరాబాద్, జూన్ 8: దక్షిణ మధ్య రైల్వేలోని పూర్ణా—, హింగోళి సెక్షన్‌లో సిర్లి, చోండీ స్టేషన్ల మధ్య రైలుమార్గానికి గండ్లు పడిన కారణంగా మొన్న కాచిగూడా నుంచి హరిద్వారాకు బయలుదేరివెళ్ళిన ప్యాసింజర్‌ను పూర్ణానర్ద నిన్న మధ్యాహ్నం 2—25 గంటలకు నిలిపివేశారు. హరిద్వార్ పూర్ణా ప్యాసింజర్ కూడా హింగోళి వద్ద నిలిపివేయబడినది.

కాచిగూడా నుంచి నేడు వెళ్ళే ప్యాసింజర్ కూడా పూర్ణావరకు మాత్రమే నడుపుతారు.

పాల్ఘాట్, జూన్ 8 విషాహారం తిన్న ఫలితంగా ఒకే కుటుంబానికి చెందిన అయిదుగురు కరీంగ్రా అను గ్రామంలో మరణించారు. వీరంతా ఒక జింక మాంసాన్ని భుజించారట.

జూలైలో ఏలూరులో శ్రీ రమణజయంతి ఉత్సవం

గుడివాడ, జూన్ 8: శ్రీ రమణ భక్త మండలి ఆటీసం యిక్కడ శ్రీ మరిపి పింహాచలం అధ్యక్షతన సమావేశమై అరుణాచల క్షేత్రం వైభవాన్ని వ్యాప్తి చేయుటానికి 'అరుణాచలం' అనే పక్ష పత్రికను ప్రచురించాలని, ఆంధ్రప్రదేశ్ తృతీయ శ్రీ రమణ జయంతి ఉత్సవం జూలై మాసంలో ఏలూరులో జరపడానికి తీర్మానించారు.

జనరేటింగ్ సెట్లు
రెడీ స్టాకునుంచి లభించును. జనరేటింగ్ సెట్ — సింగిల్ ఫేజ్ 1 కెడబ్ల్యు—2 కెడబ్ల్యు 3 కెడబ్ల్యు మరియు 5 కెడబ్ల్యు, త్రీ ఫేజ్ 6 కెడబ్ల్యు—8 కెడబ్ల్యు 10 కెడబ్ల్యు—15 కెడబ్ల్యు—20 కెడబ్ల్యు—32 కెడబ్ల్యు—50 కెడబ్ల్యు—మరియు 60 కెడబ్ల్యు.
ఇవికూడా లభించును. ఒక ఎస్ఎల్ఎస్/మేరియర్లీ 85 కెవిఏ స్లోస్పీడ్ సెకండ్‌హాండ్ జనరేటింగ్ సెట్. లోడ్ ట్రయల్ సంభవం.
సంప్రదించండి: నేషనల్ ఇంజనీరింగ్ ఇన్‌స్ట్రుమెంట్ కంపెనీ, 19, కామర్స్‌హౌస్, రోప్‌వాక్ స్ట్రీట్, ఫోర్ట్, బొంబాయి—1.
ఫోన్ నెం: 255317/250739, తంతి: AMPMETERS

రేడియో

ఆదివారం జూన్ 10
శక 1895 జ్యేష్ఠ 20

హైదరాబాద్ ఎ. 405.4 మీ.

ఉదయం: 6—00 వందేమాతరం, 6—04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ, 6—10 భక్తిరంజని, 6—45 వాద్య గోష్ఠి, 7—04 కార్యక్రమ వివరణ, 7—15 అపరవాణి, 7—30 లలిత సంగీతం, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 చిత్రసీమ, 8—20 స్తుతిమాల, 8—30 ఆకెళ్ళ సుబ్రహ్మణ్య శర్మ: వయొలిన్, 9—30 నగరవాణి, 9—50 లలిత సంగీతం, మ: 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 చిత్రసీమ, 1—30 రంగవల్లి, 2—10 బాలవినోదం, 3—05 నాటిక, సా: 5—30 రాయప్రోలు జానకీదేవి, 5—55 సుఖసంసారం, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—25 ప్రసార విశేషాలు, 6—30 గ్రామసీమలు, 6—55 సేద్యసమాచారం, 7—00 అనగనగ కథానిక: 7—15 పల్లెవాకిలి, 7—40 చిత్రసీమ, 8—00 పుస్తక పరిచయం, ప్రసంగం, 8—10 ఈ మాసపు పాట, 8—10 చిత్రసీమ, 8—30 సమస్యా పూరణం, 8—45 లలిత సంగీతం, 9—15 లయవిన్యాసం, 9—30 జానపద గేయాలు, 9—45 రాగం, తానం, పల్లవి, (విజయవాడ నుండి రిలే), 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ.

ఉదయం: 5—55 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, 6—04 భక్తిరంజని, 7—04 ప్రసార విశేషాలు, 7—15 అపరవాణి, 7—30 సుబద్ధ సంగీతం, 7—40 ప్రాంతీయ వార్తలు, 8—20 బొమ్మరిల్లు, మ: 11—45 కల్పలత, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 పసిడిపంటలు, 1—20 చిత్రతరంగిణి, 1—30 రంగవల్లి, 2—10 మహమ్మద్ ఖాసిం సాహెబ్: క్లారినెట్, డి. పాండురంగ రాజు: నయొలిన్ కె. సీతారాం: మృదంగం, 3—05 నర్తనశాల: నాటిక, సా: 5—30 హైదరాబాద్‌పఠె, 5—55 సుఖసంసారం, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 స్థానిక ప్రకటనలు, 6—20 భజనావళి, 6—50 కబుర్లు, 6—55 సేద్య సమాచారం, 7—00 రసమాధురి, 7—15 పంటసీమలు, 7—45 యువభారతి, 8—30 సరసవినోదిని సమస్యాపూరణం, 9—45 రాగం, తానం, పల్లవి, ఎస్. సి. హెచ్. కృష్ణమాచార్యులు: నయొలిన్, జె. సింహాచల శాస్త్రి: మృదంగం, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ.

ఉదయం: 5—55 వందేమాతరం మంగళధ్వని, 6—04 కురళ్ అముదం, 6—10 తుడిప్పాడల్‌గళ్, 6—35 సంగీతామృతం: నామగిరి పేట్టై కృష్ణన్: నాదస్వరం, 7—25 వాద్యసంగీతం, 7—45 ఎ. సుందరేశన్: గాత్రం, 9—30 రాజలక్ష్మి నరసింహన్, 10—04 బి. జ్ఞానం బాల్: నయొలిన్, మధ్యాహ్నం: 12—50 మెల్లిశై: ఎ.పి. కోమల, సా: 5—04 పొంగం జె. సుంగళం, 6—05 చిత్రగానం, 7—00 చిత్రగానం, 8—04 ఇన్నిశై: ఎస్. కేశ: వేణువు, 8—15 పొంగం జె. సుంగళం, 9—15 నారాయణంఎస్. రాజం, 10—30 హిందూస్థానీసంగీతం, 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ.

ఉదయం: 6—55 వందేమాతరం మంగళధ్వని, 7—05 తె. వా., 7—45 సంగీత సుంజరి: ఎమ్. ఓ. రామనాథన్, 8—20 ఆటవిడుపు, మ: 12—30 తె. వా., 1—30 మూరుకాకుల్లో నాటిక, సా: 4—13 కార్యక్రమ వివరణ, 6—30 రాజలక్ష్మి నరసింహన్, 7—05 తె. వా., 11—00 ప్రసార సమాప్తి.



నేటినుండి విజయవాడ - శ్రీనివాసమహల్‌లో

Printed and Published by MADA BHUSHI KRISHNASWAMI on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3, Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★ **Regd. No. H-6**

ఆరోగ్యమే మహాభాగ్యము
అట్టిదానిని ఆయుర్వేదౌషధములు సేవించుటవలన పొందవచ్చును.
ఆయుర్వేదౌషధములు
శాస్త్రీయముగా తయారుచేయు సంస్థ.
వెంకటేశ్వర ఆయుర్వేద నిలయము
చింతలూరు. అలమూరు పోస్టు. తూర్పుగోదావరిజిల్లా.
ఆంధ్రదేశమందంతటను బ్రాంచీలు, ఏజన్సీలు కలవు.

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు 804982

సంపుటి : 38 సంచిక : 151 విజయవాడ 10-6-1973 ఆదివారం 12 పేజీలు 18 పైసలు

మరొక నటరాజ విగ్రహం తరలింపునకు విఫల యత్నం

కలకత్తా, జూన్ 9: [illegible] న్యూయార్క్‌లో గుర్తించబడిన శివపురం నటరాజ విగ్రహాన్ని పోలిన మరొక నటరాజ విగ్రహాన్ని విదేశాలకు అనుమతి కాకుండా కలకత్తాలో కస్టమ్స్ అధికారులు నిన్న స్వాధీనం చేసుకున్నారు. ఒక మోటారు ఎత్తుగల యీ అపురూప విగ్రహం రు. 10 లక్షల విలువ చేస్తుందట. దీనిని అమెరికా పంపాలని పార్శిల్‌లో యిక్కడికి తెచ్చారు. కస్టమ్స్ అధికారులకు యీ పార్శిల్‌పై అనుమానం వచ్చి, విప్పి చూశారు. దీనిని దక్షిణాదిలోని ఏదో దేవాలయంనుండి అపహరించివుంటారని భావిస్తున్నారు. ఈ విగ్రహం చోరీతో సంబంధం ఉన్నట్లు ఆరోపణ యింత వరకు ఒకరిని అరెస్టు చేశారు.

ఆంధ్రప్రదేశ్ అయిదవ ప్రణాళిక పెట్టుబడి రు. 960 కోట్లు

కేంద్రప్రభుత్వం నిర్ణయించే సూచన; విద్యుచ్ఛక్తి పథకాలకు అదనంగా నిధులు కేటాయించే అవకాశం

హైదరాబాద్, జూన్ 9:

ఆంధ్రప్రదేశ్ ఐదవ పంచవర్ష ప్రణాళిక పెట్టుబడి మొత్తం రు. 960 కోట్లుగా కేంద్రం నిర్ణయించగలదని తెలుస్తున్నది. ఈ మొత్తంకాక విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పథకాలకు అదనంగా నిధులను కేటాయిస్తారు.

రాష్ట్ర నాలుగవ పంచవర్ష ప్రణాళిక పెట్టుబడి మొత్తం రు. 480 కోట్లు మాత్రమే. అంటే నాలుగవ ప్రణాళిక పెట్టుబడికంటె ఐదవ ప్రణాళిక పెట్టుబడి దాదాపు రెట్టింపు ఉంటుంది.

ఐదవ ప్రణాళిక పథకాలకు కేంద్రం వచ్చే సెప్టెంబర్ నాటికి తుది రూపం ఇవ్వగలదని అధికార ప్రతినిధి ఒకరు నేడు తెలియజేశారు.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పథకాలను కేంద్ర ప్రభుత్వ రంగంలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు ఈ అధికారి వెల్లడించారు. దేశంలో విద్యుచ్ఛక్తి అవసరాలు నానాటికీ పెరిగిపోతున్న దృష్ట్యా, విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని ప్రతి ప్రణాళికలోనూ అంతకు ముందుకంటె రెట్టింపు చేయవలసి వస్తున్నదని ఈ అధికారి వివరించారు.

ఐదవ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పథకాల కొరకు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకంగా రు. 35 [illegible] కోట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసినట్లు ఈ అధికార ప్రతినిధి తెలియజేశారు. ఐదవ ప్రణాళికలో రాష్ట్రానికి, అన్ని పథకాలకు కలిపి మొత్తం పెట్టుబడిని రు. 1500 కోట్లుగా నిర్ణయించాలని కూడా రాష్ట్రం కేంద్రాన్ని కోరినట్లు ఆయన వెల్లడించారు.

వ్యవసాయోత్పత్తులైన ఆహార ధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు, చెరకు, ప్రత్తి మొదలైన వాటి అవసరాలు విశేషంగా పెరిగే అవకాశాల దృష్ట్యా ఐదవ ప్రణాళికలో వీటి ఉత్పత్తుల హెచ్చింపునకు అధిక ప్రాధాన్యం ఇస్తారు.

అయితే ఐదవ ప్రణాళికలో అదనంగా సాగులోకి తెచ్చే భూములు తక్కువగా ఉండే సూచనల్పష్ట్యా, ప్రస్తుతం సాగు అవుతున్న వ్యవసాయ భూములలోనే ఉత్పత్తిని అధికం చేయుటానికి ప్రత్యేక కృషి చేయవలసి ఉంటుందని ఈ అధికార ప్రతినిధి వివరించారు. [illegible] ప్రస్తుతం సాగులో ఉన్న భూములకే ఇరిగేషన్ వసతులను పటిష్టం

(మిగతా 2 వ పేజీలో)

రష్యా చే 8 ఉపగ్రహాల ప్రయోగం

మాస్కో, జూన్ 9: సోవియట్ రష్యా ఒకే రాకెట్‌తో ఎనిమిది ఉపగ్రహాలను నిన్న భూకక్ష్యలో ప్రవేశపెట్టినట్లు, టాస్ వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

రోదసీ అన్వేషణకు విక్షేపించిన యీ ఉపగ్రహాలు కాస్మాస్—564 నుండి కాస్మాస్—571 అనే పేర్లతో ఉంటాయి.

భూమికి 1,507 కిలోమీటర్లు, 1392 కిలోమీటర్ల మధ్య యెత్తులో యీ ఉపగ్రహాలు పరిభ్రమిస్తూ, ప్రతి 114.5 నిముషాలకొకసారి భూప్రదక్షిణ చేస్తూంటాయి.

ఎనిమిది ఉపగ్రహాలు అనుకొన్న ప్రకారం కక్ష్యలో పరిభ్రమిస్తూ, శాస్త్రీయ పరిశోధనలు నిర్వహిస్తున్నాయి.

విజయవాడలో శనివారం ఉష్ణోగ్రత 103.8

నిత్యావసర వస్తువుల పంపిణీపై పాక్షిక కంట్రోలు

బలహీనవర్గాలకు సరసమైన ధరలకు అందచేసే నిమిత్తం ప్రభుత్వ యోచన

న్యూఢిల్లీ, జూన్ 9: ప్రస్తుతం చక్కెరపై వున్నట్లుగానే, నిత్యావసర వస్తువులన్నింటి పంపిణీపైన పాక్షిక కంట్రోలును విధించటం జరుగవచ్చు. సమాజంలోని బలహీనవర్గాలవారికి కంట్రోలు ధరలకు నిత్యావసర వస్తువులను అందచేసేటందుకు ప్రస్తుతం రూపొందిస్తున్న ఒక విధానంలో ఈ పాక్షిక కంట్రోలు ప్రధాన మైనట్టిదిగా వుండగల సూచనలు కనిపిస్తున్నాయి.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి సూచనపై కేంద్ర ప్రణాళికాశాఖ ఏర్పాటు చేసిన వివిధ మంత్రిత్వ శాఖలకు చెందిన బృందం ఈ విధానాన్ని రూపొందిస్తున్నది. ఈ బృందానికి శ్రీ మోహన్‌ధారియా అధ్యక్షునిగా ఉన్నారు. ఈ బృందంలో అత్యావసర వస్తువుల ఉత్పత్తి, పంపిణీలకు సంబంధించిన శాఖలకు చెందిన ఉన్నతాధికారులువున్నారు. ఈ బృందం ఈ నెలాఖరులోగా తన నివేదికను రూపొందించ గలదని భావిస్తున్నారు.

ఈ పాక్షిక కంట్రోలు క్రింద నిత్యావసర వస్తువుల మొత్తం ఉత్పత్తిలో కొంతభాగాన్ని చౌకధరలకు ప్రజలకు అందచేయడానికి ప్రభుత్వం తీసుకొంటుంది. ప్రభుత్వ సంస్థల ద్వారాగాని, ప్రస్తుతం వున్న చిల్లర వర్తకుల ద్వారాగాని ఈ వస్తువుల పంపిణీ జరుగుతుంది. ఉత్పత్తిదారులు మిగిలిన వస్తువులను బహిరంగ విపణిలో విక్రయించుకొన వచ్చు. [illegible]

ప్రభుత్వం నిత్యావసర వస్తువులను ఎంత మొత్తాలలో స్వాధీనం చేసుకొనేది, ఆయా వస్తువుల ప్రాధాన్యతపై ఆధారపడి ఉంటుంది అయితే ఈ విధానంయొక్క లక్ష్యం దృష్ట్యా చాలా నిత్యావసర వస్తువులను 70 శాతానికి పైగానే ప్రభుత్వం పంపిణీకి స్వాధీనం చేసుకొనవచ్చు. ప్రస్తుతం చక్కెర విషయంలో తీసుకొంటున్నది.

వనస్పతి, నెయ్యి వంటి మరి కొన్ని అత్యవసరమైన వస్తువుల విషయంలో వాటి వాణిజ్యాన్ని పూర్తిగా ప్రభుత్వం చేపట్టే అవకాశం లేక పోలేదని ఈ బృందంలోని వారి ఆలోచనవల్ల తెలుస్తున్నది.

ఆందోళన విరమణకు రైల్వేగార్డుల నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 9: రేపటినుండి నిబంధనల ప్రకారం పని అనే ఆందోళన చేయాలని లోగడ ప్రకటించిన రైల్వే గార్డులు తమ ప్రతిపాదనను నేడు విరమించారు.

రైల్వే గార్డుల సంఘంతో సంప్రదింపులు జరపడానికి అనువయిన వాతావరణాన్ని ఏర్పరచే నిమిత్తం తమ ప్రయత్నాన్ని [illegible], రైల్వేబోర్డ్ చైర్మన్ విజ్ఞప్తి [illegible] గార్డుల సంఘం ఈ నిర్ణయం తీసుకొన్నది.

రాష్ట్రనాయకులతో చర్చలకై రేపే హైదరాబాద్‌కు శ్రీ కె. సి. పంత్ రాక

న్యూఢిల్లీ, జూన్ 9: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ రేపు హైదరాబాద్‌కు వచ్చి ఆంధ్రప్రదేశ్ సమస్యపై రాష్ట్ర సమైక్యతా వాదులతోను, వేర్పాటు వాదులతోను చర్చలు జరపగలరని తెలుస్తున్నది. ఆయన హైదరాబాద్‌లో రెండు రోజుల పాటు చర్చలు జరిపే అవకాశం వున్నది.

ఆ తర్వాత శ్రీ పంత్ తన చర్చల వివరాలను ప్రధానికి, ఇతర కేంద్ర నాయకులకు నివేదిస్తారు.

శ్రీ చెన్నారెడ్డి ఆశాభావం

రాష్ట్రంలోని వాస్తవ పరిస్థితులను శ్రీ పంత్ గ్రహించి, తగిన నిష్పక్షపాత వ్యవహరించినట్లయితే ఆయన హైదరాబాద్ పర్యటన ప్రయోజన కరంకాగలదని తెలంగాణా ప్రజా సమితి [illegible] అధ్యక్షుడు శ్రీ చెన్నారెడ్డి నేడు అన్నారు.

శ్రీ పంత్ తనతో సంప్రదించదలచు కున్నట్లయితే తాను ఆయనను కలుసుకొనగలనని శ్రీ చెన్నారెడ్డి నేడు ఒక పత్రికా ప్రతినిధుతో ప్రసంగిస్తూ చెప్పారు.

రాష్ట్ర సమైక్యతను పరిరక్షించాలన్న దృష్టితోనే శ్రీ పంత్ హైదరాబాద్‌కు వస్తున్నారన్న వాదనను శ్రీ చెన్నారెడ్డి తిరస్కరించారు. "రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితులు [illegible] అందరికీ ఆమోదయోగ్యమైన ఒక పరిష్కారంకొరకు [illegible] నాయకులు కృషి చేయుటం అవసరం" అని హోంమంత్రి శ్రీ దీక్షిత్ [illegible] వారి వాదనలను పరిశీలించటానికి సిద్ధంగా లేక ప్రాసి [illegible] ఈ సందర్భంలో శ్రీ చెన్నారెడ్డి ప్రస్తావించారు.

రాష్ట్ర సమస్యపై కేంద్ర నాయకులు ఇప్పటికే ఒక నిర్ణయం [illegible] అన్న వార్తల [illegible] ఉన్నట్లు అనుకుంటున్నారని శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

"పరిస్థితిని ఒక సంవత్సరం తర్వాత పునః

మిగతా 2 వ పేజీలో



శ్రీప్రమాదీచ నామ సం॥ర
జ్యేష్ఠ శు॥ దశమి
1973 జూన్ 10 ఆదివారం
దశమి సా. 6-15
హస్త ప 1-38
వర్జ్యం:రా 10-03 మొ 11-44 వరకు

పరాత్పరుని చిచ్ఛక్తియే శ్రీమాత

పరాత్పరుని చిచ్ఛక్తియే శ్రీమాత. తాను సృష్టించిన సమస్త సృష్టికినీ అతీతురాలై ఆమె విలసిల్లుతూ వుంటుంది. ఒక్కతెయే అయినా ఆమె మూర్తివిశేషములు అనేకం. ఆ మూర్తివిశేషములు, శక్తులు, విభూతుల ద్వారముననే ఆమె తన జగత్కార్యము నంతనూ నిర్వహిస్తూ వుంటుంది.

—శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ
1973 జూన్ 10 ఆదివారం

భుట్టో భవిష్యత్తు

పాకిస్తాన్ అధ్యక్షుడు జుల్ఫికర్ అలీ భుట్టో పదవిని నిలుపుకునేందుకు ఎంత తీవ్రంగా ప్రయత్నిస్తున్నారో, పదవిని వదులుకొనక తప్పనిసరి అంత దగ్గరపడుచున్నది. అధికారాన్ని ఉపాధ్యక్షుడు నురుల్ అమీన్‌కు అప్పగించి అధ్యక్ష పదవినుంచి తప్పుకోవలసిందని భుట్టోను హెచ్చరిస్తూ ప్రతిపక్షాల నాయకులు గురువారం హాతి చేసిన ప్రకటననుబట్టి పాకిస్తాన్‌లో భుట్టోకు వ్యతిరేకత క్రమంగా పెరుగుతూవున్నట్లు స్పష్టమవుతున్నది. అధ్యక్షపదవిని స్వీకరించి 18 మాసాలైనా పాకిస్తాన్ ఎదుర్కొంటున్న సమస్యలలో ఏ ఒక్క సమస్యనూ భుట్టో పరిష్కరింపలేకపోయినారు. దేశంలో నిత్యజీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయినవి. ఏ ప్రాంతంలోనూ శాంతి భద్రతల స్థితి తృప్తికరంగా లేదు. బెలూచిస్తాన్‌లో ప్రజ్వరిల్లిన తిరుగుబాటు ఇతర రాష్ట్రాలకు విస్తరించే ప్రమాదం కన్పిస్తున్నది. కనుకనే భుట్టో ఇంతవరకూ అనుసరించిన విధానాలనే ఇకముందు కూడా అనుసరించితే పాకిస్తాన్ విచ్ఛిన్నం కాక తప్పదని ప్రతిపక్షాల నాయకులు హెచ్చరించారు. భుట్టో ఐచ్ఛికంగా అధికారాన్ని వదులుకోవడం జరగదు. ప్రస్తుతవిధానాలను ఆయనమార్చుకునే అవకాశమూ లేదు. అధికారంలో వుండేందుకే భుట్టో ఈ విధానాలను అనుసరిస్తున్నారు.

బాంగ్లాదేశ్ యుద్ధ నేరస్తుల విచారణను ప్రారంభించితే 1971వ సంవత్సరంలో జరిగిన సంఘటనలన్నింటికీ భుట్టో కారకుడని వెల్లడి అవుతుంది. అప్పుడు పాకిస్తాన్ అధ్యక్షుడుగా వున్న జనరల్ యాహ్యాఖాన్‌ను భుట్టో కావాలనే తప్పుదారి పట్టించి బాంగ్లాదేశ్‌లో పెద్దఎత్తున సైనికచర్యలను ప్రారంభింపచేశారు. తూర్పు పాకిస్తాన్ విడిపోతేగాని తనకు ప్రధానమంత్రి పదవి లభింపదనే నిర్ణయానికివచ్చి బాంగ్లాదేశ్ అవతరణకు పరోక్షంగా దోహదం చేశారు. యుద్ధనేరస్తుల విచారణలో 1971వ సంవత్సరం డిసెంబరు సంఘటనలకు సంబంధించిన యథార్థవిషయాలు వెల్లడి అయితే భుట్టోపై సైన్యం తిరుగుబాటుచేసే ప్రమాదం వుంది. ప్రస్తుత పాకిస్తాన్ సర్వసేనాని జనరల్ టిక్కాఖాన్, అధ్యక్షుడు భుట్టో తప్ప పాకిస్తాన్‌లో మరెవ్వరూ కూడా యుద్ధనేరస్తుల విచారణపట్ల ఆందోళన చెందడంలేదు. యుద్ధనేరస్తుల విచారణ వ్యవహారాన్ని జాతీయ సమస్యగా చేసి పాకిస్తాన్‌లో భారత బాంగ్లాదేశ్‌లకు వ్యతిరేకంగా ఆందోళనను సాగించాలని భుట్టో ఎంత ప్రయత్నించినా లాభంలేకపోయింది.

భారతదేశంలో వున్న యుద్ధఖైదీల విడుదలకు పరిస్థితులు పూర్తిగా అనుకూలమేనప్పటికీ భుట్టో భారత, బాంగ్లాదేశ్ ప్రభుత్వాల సంయుక్త ప్రకటనను తిరస్కరించి, పాకిస్తాన్‌లోని బెంగాలీలందరినీ విచక్షణారహితంగా నిర్బంధించి సమస్యను క్లిష్టం చేశారు. అధ్యక్షపదవిని స్వీకరించి ఇప్పుడు యుద్ధఖైదీల విడుదలకు శీఘ్రతర ప్రాధాన్య మివ్వనున్నట్లు ప్రకటించిన భుట్టో ఇప్పుడు ఆ విషయమే విచారించడంలేదు. 90 మంది యుద్ధనేరస్తుల విచారణను నివారించడానికి 90 వేలకు పైగా వున్న యుద్ధఖైదీల భవిష్యత్తును బలిఇవ్వడానికి భుట్టో సిద్ధమైనారు. కాని ఈ సమస్యలు కారణంగానే ఆయన అధ్యక్షపదవి నుంచి వైదొలగవలసి వస్తుంది. ఆ ప్రమాదం ఏర్పడినప్పుడు భుట్టో భారతదేశంపై భారీఎత్తున సైనిక చర్యలను ప్రారంభించినా ఆశ్చర్యం లేదు. పాకిస్తాన్‌లో భుట్టోనుమించిన అవకాశవాది లేడు. 1965వ సంవత్సరంలో ఫీల్డుమార్షల్ అయూబ్‌ఖాన్‌చేత భారతదేశంపై యుద్ధం చేయించినట్లు భుట్టో చెప్పుకున్నారు. ఫీల్డు మార్షల్ అయూబ్‌ఖాన్‌ను అప్రతిష్ఠపాలు చేయడమే భుట్టో లక్ష్యమని గ్రహించడానికి క్రొత్త వివరాలు తెలియవలసిన అవసరం లేదు. తాష్కెంట్ ఒప్పందాన్ని భగ్నం చేసిన ఘనత భుట్టోకే దక్కింది.

ఆ విధంగానే 1971వ సంవత్సరంలో జనరల్ యాహ్యాఖాన్‌ను బాంగ్లాదేశ్ పై యుద్ధానికి ప్రోత్సహించారు. యుద్ధానంతరం ఆయన నుంచి అధికారాన్ని పొందారు. ఇప్పుడు బాంగ్లాదేశ్‌ను స్వతంత్ర రాజ్యంగా గుర్తించడం అవసరమని ప్రకటనలు చేస్తున్నారు. తన అభిప్రాయం ప్రకారం బాంగ్లాదేశ్‌ను గుర్తించలేకపోవడానికి ఎవరు ప్రతిబంధకంగా వుంటున్నారో భుట్టో ఇంతవరకూ చెప్పలేదు. దాదాపు సంవత్సరంగా బాంగ్లాదేశ్‌ను గుర్తించడం అవసరమని భుట్టో ప్రకటనలు చేస్తూనే వున్నారు. బహిరంగసభలలో ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అయినా ఇంతవరకూ బాంగ్లాదేశ్‌ను గుర్తించనేలేదు. సిమ్లా ఒప్పందాన్ని కుదుర్చుకుని సంవత్సరంపైగా అయినప్పటికీనీ ఆ ఒప్పందాన్ని అమలుజరిపేందుకు భుట్టో చర్యలేమీ తీసుకోలేదు సరిగదా ఆ ఒప్పందానికి పూర్తిగా విరుద్ధంగా వ్యవహరించేస్తున్నారు.

ఒకప్పుడు భారత ప్రభుత్వం భుట్టో పాకిస్తాన్ అధ్యక్షుడుగా స్థిరపడేందుకు సహాయం చేయదలచింది. ఆవిధంగా సహాయం చేయడం కూడా జరిగింది. అయినా భుట్టో వైఖరిలో మార్పు రాలేదు. "వెయ్యి సంవత్సరాల యుద్ధం" ఆలోచనను ఆయన వదులుకోలేదని గమనించి భారత ప్రభుత్వం భుట్టోతో వ్యవహారం చేయవలసి వుంది. యుద్ధఖైదీల సమస్యపైనా, యుద్ధనేరస్తుల విచారణపైనా ఆయన అనుసరిస్తున్న విధానాలు కొంత వ్యవధిని పొందడానికి మాత్రమేనని గ్రహించవలసి వుంటుంది. పాకిస్తాన్ అధ్యక్షపదవి నుంచి వైదొలగవలసిన సమయం వస్తే భుట్టో పాకిస్తాన్‌ను విచ్ఛిన్నం చేయడానికి కూడా సందేహింపడు. తన భవిష్యత్తుపై తన దేశభవిష్యత్తు ఆధారపడి వుండాలని ఆయన అభిప్రాయం.

చక్కెర ఉత్పత్తి గత ఏడాదికన్న 7 లక్షల టన్నుల పెరుగుదల

న్యూఢిల్లీ, జూన్ 9: గత నెల 31వ తేదీ వరకు దేశంలో మొత్తం 37,62,000 టన్నుల చక్కెర ఉత్పత్తి అయింది. గత యేడాది యిదే కాలంలో 3,033,000 టన్నుల చక్కెర మాత్రమేఉత్పత్తి అయింది. అంటే గత యేడాది కన్న ఈ ఏడాది చక్కెర ఉత్పత్తి దాదాపు 7,29,000 టన్నుల మేరకు పెరిగిందన్న మాట.

గత నెల 31వ తేదీ నాటికి ఫ్యాక్టరీల వద్ద 1991,000 టన్నుల చక్కెర నిల్వలు వున్నాయి. గత ఏడాది ఈ నిల్వలు 1733000 టన్నుల మేరకు మాత్రమే వున్నాయి. ఈ నెల 7వ తేదీ నాటికి దేశంలో 13 చక్కెర ఫ్యాక్టరీలు ఉత్పత్తి చేస్తున్నాయి. గత ఏడాది వీటి సంఖ్య 8 మాత్రమే.

సహకార రంగంలో చౌక దుకాణాలు

హైదరాబాద్, జూన్ 9: జంటనగరాలలో రేషనింగ్ వస్తువులను సహకారరంగంద్వారా కూడా పంపిణీ చేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

కనుక వినియోగ సహకార సంఘాలకు అనుబంధంగా చవుక దుకాణాలు ఏర్పాటు చేయాలని సంకల్పించుకున్నారు.

ప్రస్తుతం పనిచేస్తున్న, పనిచేయకుండా ఉన్న సహకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు ఈ సందర్భంలో తనను సంప్రదించవలసినదిగా సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ (సిటీ సర్కిల్) కోరుతున్నారు.

న్యూఢిల్లీ, జూన్ 9: గృహనిర్మాణం, పట్టణాభివృద్ధి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వినోద్ పరేక్ ప్రభుత్వ వాణిజ్య సంస్థ అధ్యక్ష పదవిని నిన్న చేపట్టారు. కేంద్ర గృహ నిర్మాణాలశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ పి. ప్రభాకరరావు తన ప్రస్తుత పదవీబాధ్యతలకు తోడుగా గృహ నిర్మాణం కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు పదవీబాధ్యతలను కూడా నిర్వహిస్తున్నారు.

1972 ఆఖరువరకు 113 చిత్రాలకు రు. 2 కోట్ల 35 లక్షల ఋణసహాయం

ఫిలిం ఫైనాన్స్ కార్పొరేషన్ మంజూరు చేసినట్లు అధికార ప్రతినిధి ప్రకటన

కలకత్తా, జూన్ 9. 1972 డిసెంబరు వరకూ దేశంలోని అన్ని భాషలలోనూ నిర్మిస్తున్న 88 కథా చిత్రాలకు, 25 డాక్యుమెంటరీలకు — మొత్తం 113 చిత్రాలకు ఫిలిం ఫైనాన్స్ కార్పొరేషన్ రు 2,34,81,196 ల మేరకు ఋణాలుమంజూరుచేసినట్లు అధికార ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ తెలియజేశారు.

మూడు డాక్యుమెంటరీలతోసహా 46 హిందీ చిత్రాలకు రు. 1,47,31,567 లు, 13 బెంగాలీ కథాచిత్రాలకు రు 03,05,218 లు కార్పొరేషన్ నుండి ఋణాలుగా అందినవి.

9 డాక్యుమెంటరీలతోసహా 15 గుజరాతీ చిత్రాలకు రు 7,61,326 లు, 11 మరాఠీ చిత్రాలకు రు. 15,45 070 లు 3 కన్నడ చిత్రాలకు రు. 609902 లు ఇచ్చారు. రెండు తమిళచిత్రాలకు, ఒక పంజాబీ చిత్రానికి, నాలుగు మళయాళ చిత్రాలకు, 5 ఒరియా చిత్రాలకు కార్పొరేషన్ రు. 21,57,398 లు మంజూరు చేసింది. ఇంగ్లీషులో 13 డాక్యుమెంటరీలు నిర్మించడానికి రు. 36 1 715 లు ఋణం ఇచ్చారు.

బెంగాలీ చిత్రాలకు అఖిల భారత మార్కెట్ కల్పించే ఉద్దేశ్యంతో బెంగాలీ చిత్రాలను హిందీలోకి అనువదించడానికి ఋణాలు మంజూరు చెయ్యాలని కార్పొరేషన్ సంకల్పించుకున్నట్లు ప్రతినిధి తెలియజేశారు.

ఒర్లంజో, జూన్ 9: ప్లాండా లోని బెలిజెస్ ప్రొవిన్షన్ కూలిపోయినందున ఇద్దరు మరణించారు. ముగ్గురికి గాయాలు తగిలాయి.

తెలంగాణాలోని సమైక్యతా వాదులలో ఐకమత్యం అవసరం

శ్రీ ఇస్మాయిల్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జూన్ 9 తెలంగాణా ప్రాంతంలోని సమైక్యతా వాదులందరూ ఐకమత్యంగా వ్యవహరించి, ఒక పథకాన్ని రూపొందించినట్లయితే రాష్ట్ర సమస్యకు పరిష్కారం సుగమంగా సాధ్యం కాగలదని పి.సి.సి. మాజీ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ నిన్న అన్నారు. శ్రీ ఇస్మాయిల్ నిన్న ప్రధానిని, ఇతర కేంద్ర నాయకులను కలుసుకున్నారు.

తెలంగాణాలోని సమైక్యతావాదులు విభేదాలను విస్మరించి ఒక పథకాన్ని రూపొందించటంలో తోడ్పడటానికై కేంద్ర నాయకుడొకరు త్వరలోనే హైదరాబాద్‌కు రాగలరని శ్రీ ఇస్మాయిల్ తెలియజేశారు.

అందరికీ ఆమోదకరమైన పథకం ఒకదానిని తెలంగాణాలోని సమైక్యవాదులు రూపొందించగలిగినట్లయితే రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యాను, దేశ ప్రయోజనాల దృష్ట్యాను రాష్ట్ర సమైక్యతకు అంగీకరించవలసినదిగా వేర్పాటు వాదులకు నచ్చచెప్పటం సులభమేనని శ్రీ ఇస్మాయిల్ అన్నారు.

అయిదవ ప్రణాళికలో రాష్ట్రం పెట్టుబడి

1 వ పేజీ తరువాయి

చేయటం, మెట్ట భూముల సాగులో నూతన విధానాలను అనుసరించటం మొదలైన చర్యలకు ప్రాముఖ్యం ఇవ్వవలసి ఉంటుంది. దుర్భిక్ష పరిస్థితులలో కూడా దెబ్బతినని నూతన రకం విత్తనాలను రూపొందించే కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యం ఇస్తారు.

భూ కమతాలపై గరిష్ట పరిమితి విధింపు, మిగులు భూముల పంపిణీ, మొదలైన కార్యక్రమాలను అమలు జరిపిన ఫలితంగా, సన్నకారు రైతులకు సహాయం అందజేయవలసిన దృష్ట్యా రుణ సౌకర్యాలు, విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు మొదలైనవి సుభిక్షంగా అందజేయటానికి కూడా ప్రభుత్వం చర్యలు గైకొంటుందని ఈ అధికారి తెలియజేశారు.

సన్నకారు రైతులకు ట్రాక్టర్లు, మోటార్లు, నాగళ్లు మొదలైనవి సకాలంలో అందజేయటానికై వ్యవసాయ పరిశ్రమల సంస్థ కొన్ని ప్రాంతాల ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసే అవకాశం ఉన్నదని ఈ అధికారి సూచించారు. ఇది కాకగొట్టపు బావులు, మొదలైనవి నిర్మించి, ఇరిగేషన్ వనరుల అభివృద్ధికి కూడా వ్యవసాయ పరిశ్రమల సంస్థ కృషి చేయవలసి ఉంటుందని ఆయన అన్నారు.

ఐదవ ప్రణాళికలో ఇరిగేషన్, వ్యవసాయ శాఖల కార్యక్రమాలకు ఇతోధికమైన సమన్వయం జరుగుతుందని ఈ అధికార ప్రతినిధి వివరించారు.

ఐదవ ప్రణాళికలో రాష్ట్రంలో పాల సరఫరాకై రాష్ట్రమంతటికీ ఒకే 'పాల గ్రిడ్' ఏర్పాటుచేసే ప్రతిపాదన ఉన్నదని ఈ అధికారి వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ప్రభుత్వం సరఫరాచేసే పాలకు ఒకే ధరను నిర్ణయించటం కూడా జరుగుతుందని ఆయన తెలియజేశారు.

అస్సాం, బెంగాల్ సరిహద్దు జిల్లాలలో నక్సలైట్ గాలింపుకు చర్యలు

జల్పాయిగురి, జూన్ 9: అస్సాం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల సరిహద్దు జిల్లాలలో నక్సలైట్ల కార్యకలాపాలను అణచివేసే నిమిత్తం ఉభయరాష్ట్రాల పోలీసులు సంయుక్తంగా గాలింపు చర్యలు జరుపనున్నట్లు జల్పాయిగురి డి. ఐ. జి. శ్రీ రమేష్‌భట్టాచార్య నిన్న ఇక్కడ తెలిపారు.

హైదరాబాద్, జూన్ 9: ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు ఎగ్జిక్యూటివ్ కమిటీ శ్రీ వసంత నాగేశ్వరరావు (ఎం.ఎల్.ఏ.) అధ్యక్షతన జూన్ 14 న యిక్కడ సమావేశ మవుతుంది.

శ్రీ కె. సి. పంత్ రేపే రాక

1 వ పేజీ తరువాయి

పరిశీలించ గలరన్న" స్పష్టమైన అంగీకారం మీదనే పూర్వం తెలంగాణా ప్రజాసమితి కాంగ్రెసులో విలీనం అయిందని శ్రీ చెన్నారెడ్డి పునరుద్ఘాటించారు. అందువలననే కేంద్రనాయకులు ఇప్పటికైనా ఈ సూచనను అంగీకరించి, ఒక సంవత్సరం తర్వాత ప్రజాభిప్రాయం గ్రహించటానికి చర్యలు తీసుకొనటానికి అంగీకరించాల ఆయన విజ్ఞప్తి చేశారు.

ఇందుకు కేంద్రనాయకులు అంగీకరించినట్లయితే రాష్ట్రంలో తక్షణమే సమైక్యతావాదులు, వేర్పాటువాదుల ప్రతినిధులతో మంత్రివర్గం ఏర్పాటుచేయవచ్చునని శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

శ్రీ రాజమల్లు సూచించిన పథకానికి తాను పెద్దగా విలువ నివ్వటంలేదని శ్రీ చెన్నారెడ్డి అన్నారు. అయితే ఈ పథకం తెలంగాణా ప్రయోజనాలకు పూర్తిగావిరుద్ధమని ఆయన విమర్శించారు.

ఆంధ్రవేర్పాటువాదుల వైఖరి

హైదరాబాద్‌కు శ్రీ పంత్ రాకవలన ప్రయోజనం ఏమీ ఉండదని ఆంధ్రప్రాంతంలోని వేర్పాటువాదులు భావిస్తున్నట్లు తెలుస్తున్నది. "రాష్ట్ర విభజనపై మా వైఖరి స్పష్టంగానే ప్రకటించాము. అయితే ఈ విషయంలో శ్రీ పంత్ చెప్పదలచినది ఏమయినా ఉంటే వినటానికి మేముసిద్ధమే" అని వేర్పాటువాదుల ప్రతినిధి ఒకరు చెప్పారు.

రాష్ట్ర సమస్యపై తాజాపరిణామాలను శ్రీ బి. వి. సుబ్బారెడ్డికి వివరించటానికై శ్రీ పి. బసిరెడ్డి కోయిలకుంట్లకు బయలుదేరి వెడుతున్నారు.

రాజమల్లు పథకంపై తెలంగాణా ఉపాధ్యాయులనాయకుని విమర్శ

హైదరాబాద్, జూన్ 9: తెలంగాణా ప్రాంతీయసంఘం అధ్యక్షుడు శ్రీ రాజమల్లు ప్రకటించిన పంచసూత్ర పథకాన్ని రాష్ట్ర ఉపాధ్యాయుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎ. శ్యామసుందరరావు తీవ్రంగా ఖండిస్తూ నిన్న ఒక ప్రకటన చేశారు.

ఈ పథకం తెలంగాణా ప్రజలశ్రేయస్సును పూర్తిగా తాకట్టు పెట్టేటట్లుగా వున్నదని ఆయన అన్నారు.

తెలంగాణా ప్రాంత ప్రజలశ్రేయస్సును పరిరక్షించ వలసిన ప్రాంతీయ సంఘాధ్యక్షుడే తన రాజకీయ లక్ష్యాలకోసం ప్రజలశ్రేయస్సును తాకట్టుపెట్టడానికి సిద్ధపడినట్లుగా కన్పిస్తున్నదని శ్రీ రావు విమర్శించారు.

ప్రధాని పథకాన్ని లోగడ ఆమోదించిన కొంతమంది మాజీ ఆంధ్ర మంత్రులు ఇప్పుడు తెలంగాణా సర్వీసులకుగల రక్షణ లన్నింటినీ తొలగించాలని కోరుతున్నారని, ఇది వారి "దురుద్దేశ్యాన్ని" తెలియచేస్తున్నదని ఆయన విమర్శించారు.

తెలంగాణా సర్వీసుల సమస్యలు ప్రత్యేక రాష్ట్రంలోనే పరిష్కారం కాగలవని శ్రీ రావు పునరుద్ఘాటించారు.

రాజమల్లు రాజీనామాకై విద్యార్థి నాయకుని విజ్ఞప్తి

శ్రీ రాజమల్లు పథకాన్ని తిరస్కరించవలసిందిగా ఆయన తెలంగాణా నాయకులకు, కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ రాజమల్లు పథకం ప్రాంతీయ సంఘం ఏకగ్రీవంగా చేసిన నిర్ణయానికి వ్యతిరేకం వున్నందున శ్రీ రాజమల్లు ఆ సంఘం అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని జంటనగరాల విద్యార్థి కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ టాకూర్ హృదయనాథ్ సింగ్ ఒక ప్రకటనలో కోరారు.

శ్రీ రాజమల్లు చేసిన ప్రతిపాదన ప్రాంతీయ సంఘం తీర్మానానికి వ్యతిరేకంగా వున్నందున ఆ సంఘం తరఫున మాట్లాడేహక్కు ఆయనకు ఎక్కడిదని నలుగురువిద్యార్థినాయకులు శ్రీయుతులు జి. నిరంజన్, రాజాహుస్సేన్ ఆజాద్, మధుసూదనరెడ్డి, నందకిశోర్‌సింగ్‌లు ఒక సంయుక్త ప్రకటనలో ప్రశ్నించారు.

రాజమల్లు పథకం ఆమోదయోగ్యం కాదు

శ్రీ శీతల్ సింగ్ లక్సారీ ప్రకటన

హైదరాబాద్, జూన్ 9: ఆంధ్రప్రదేశ్ రసంక్షోభం పరిష్కారానికి తెలంగాణాగా ప్రాంతీయసంఘం అధ్యక్షుడు శ్రీ కె. రాజమల్లు పథకంకాని, మరియే యితర సమైక్యతా వాదుల పథకంకాని ఆమోదయోగ్యం కాదని, రాష్ట్ర విభజన ఒక్కటే యీ సమస్యకు పరిష్కారమని, తెలంగాణా ప్రజాసమితి పట్టణ విభాగం అధ్యక్షుడు శ్రీ శీతల్ లక్సారీ నేడిక్కడ స్పష్టం చేశారు.

రాష్ట్ర ప్రజలలో ఎలాంటి విశ్వాసములేని నాయకులను పరిష్కారం కనుగొన వలసినదని కేంద్రం ప్రోత్సహించడం హాస్యాస్పదంగా ఉంది అని ఆయన వివరించారు.

తమ అస్పష్ట వైఖరిలో తప్పుదారి పట్టిస్తున్న సమైక్య వాదుల పట్ల జాగరూకతతో వ్యవహరించి రాష్ట్ర విభజనకు త్వరలో నిర్ణయం గైకొనాలని ఆయన కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

హృదయనాథ్‌సింగ్ విమర్శ

హైదరాబాద్ జూన్ 9: తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రాజమల్లు తాను సూచించిన పథకంలో తెలంగాణా రక్షణలకు తిలోదకాలు ఇచ్చారని, తెలంగాణాలో మెజారిటీ ప్రాంతపు ప్రజలు స్వేచ్ఛగా వ్యవహరించడానికి అవకాశం కల్పించారని జంటనగరాల కార్యాచరణ సంఘం తాలూకు శ్రీ టాకూర్ హృదయనాథ్‌సింగ్ ఒక ప్రకటనలో విమర్శించారు.

ఇది రాజకీయ అవకాశ వాదమని అభివర్ణిస్తూ ఆయన, తెలంగాణా ప్రజలపట్ల తనకుగల బాధ్యతను శ్రీ రాజమల్లు గుర్తించాలని, ఇటువంటి దోరణులకు స్వస్తి చెప్పాలని హెచ్చరించారు.

శ్రీ రాజమల్లు పథకాన్ని ఆమోదించవలదనీ, వేర్పాటు వినా తెలంగాణా ప్రజలకు ఏదీసంతృప్తి కలిగించదని బద్రూకా కాలేజి విద్యార్థి కార్యాచరణ సంఘం అధ్యక్షులు శ్రీయుతులు ఆర్. నాగరాజన్, రాజాహుస్సేన్ అజాద్, మధుసూదనరెడ్డి, ఎస్. టి. కళాశాల అధ్యక్షుడు శ్రీ నందకిశోర్‌సింగ్ ఒక సంయుక్త ప్రకటనలో కేంద్రప్రభుత్వాన్ని హెచ్చరించారు.

శ్రీ రాజమల్లు పథకానికి సమర్థన

గుంటూరు, జూన్ 9: ఆంధ్రప్రదేశ్ సమైక్యంగా వుండి, ఎలాంటి షరతులులేని సమైక్యరాష్ట్రంగా వుండాలని, తెలంగాణా ప్రాంతీయ కమిటీని రద్దు చేసి, అభివృద్ధి బోర్డులను నియమించాలని, హైద్రాబాద్‌లో విద్యాబోధన విషయంలో కొన్ని నిర్మాణాత్మకమైన సూచనలు చేసిన తెలంగాణా ప్రాంతీయ కమిటీ చైర్మన్ శ్రీ కె. రాజమల్లు, మరి కొందరు మాజీమంత్రులు చూపిన పథకం అన్ని ప్రాంతాల ప్రజలకు చాలా ఉపయుక్తమైనదని, ఈ పథకం వల్ల యిరుప్రాంతాల ప్రజలలో ఉన్న అపోహలు తొలగిపోగలవని, యిది సరియైన, సమంజసమైన పథకమని, ఈ విషయంలో ముందు కొచ్చిన శ్రీ రాజమల్లు గారిని అభినందిస్తున్నానని, ఈ మేరలో కేంద్ర ప్రభుత్వం సత్వర చర్యలు గైకొనాలని ఆంధ్రప్రదేశ్ హరిజన, హరిజనక్రైస్తవ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దావల ప్రసాదరావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని పక్షాలు ఈ పథకాన్ని అంగీకరించాలని, ఈ పథకం బలహీనవర్గాల ప్రజల అభ్యున్నతికి ఎంతో దోహదకారి కాగలదని ఆయన అన్నారు.

జూన్ 30న అపురూప సూర్యగ్రహణం

వాషింగ్టన్ జూన్ 9 ఒక్క ఉత్తర అమెరికాలో తప్ప యించుమించు ప్రపంచ ప్రజ లందరినీ ఆకర్షించే అపురూప సంపూర్ణ సూర్యగ్రహణం జూన్ 30 వ తేదీన ఏర్పడుతుంది. ఈ సూర్యగ్రహణ కాలవ్యవధి 7 నిమిషాలు.

ఇలాంటి సంపూర్ణ సూర్యగ్రహణం మరః 177 సంవత్సరాల వరకు తిరిగి రాదని శాస్త్రవేత్తలు ప్రకటించారు.

ఆఫ్రికా ఖండంలో ఈ గ్రహణం పూర్తిగా కనుపిస్తుంది. మిగిలిన దేశాలలో పాక్షికంగా కనిపిస్తుంది.

ఈ గ్రహణం ఆర్జీరియా మాలీ దేశాలలో 7 నిమిషాలకన్నాఎక్కువ సేపే కనిపించవచ్చును. కొన్ని దేశాలలో 63 నిమిషాల సేపు కనిపిస్తుంది.

ఉత్తర బ్రెజిల్ అట్లాంటిక్ ఆఫ్రికాల మీదుగా చంద్రుడు పరిభ్రమిస్తున్నప్పుడు యీ గ్రహణం ఆరంభమై హిందూ మహాసముద్రంలో ఆఖరవుతుంది.

గ్రహణాల గురించి అధ్యయనం ప్రారంభమైన పిదప యింతవరకు వచ్చిన సుదీర్ఘ అపురూప సూర్యగ్రహణాలు మూడింటిలో యిది ఒకటి. సాధారణంగా అత్యంత దీర్ఘములైన సూర్యగ్రహణాలుసైతం కొద్ది సేపు వుంటాయి.

అమెరికా లోని సుమారు 200 కు పైగా విశ్వవిద్యాలయాలు, పారిశ్రామిక సంస్థలు జూన్ 30 వ తేదీన వచ్చే యీ అపూర్వ గ్రహణం గురించి సమగ్ర పరిశీలనలు జరుపడానికి అప్పుడే కృషి ప్రారంభించాయి.

భూతల కేంద్రాలు, జెట్ విమానాలు వైజ్ఞానిక పరిశీలనలు జరిపే నౌకలు, అవసరమైతే రాకెట్లు ప్రయోగించి యీ గ్రహణం గురించి ఫోటోలు తీస్తారు.

అణుశక్తి కమిషన్ శాస్త్రవేత్త డాక్టర్ డోనాల్డ్ హెచ్. లైబెన్ గర్డ్ వంటి ప్రముఖులు యీ గ్రహణం గురించి అధ్యయనం చేస్తారు. 3 మంది ఫ్రెంచి, బ్రిటిష్ శాస్త్రవేత్తలు కూడా ఆయనతో యీ పరిశీలనలలో పాల్గొంటారు.

వారం వారం: ఆకాశవాణి

[మే 27 వ తేదీ ఆదివారం నుంచి జూను 2వ తేదీ వరకు]

ఈ మధ్య, ఈమధ్యనే కాదు, చాలాకాలంగా రేడియోవారికి సారస్వతప్రియత్వం, పునః ప్రసార ప్రియత్వం ఎక్కువవుతూ వస్తున్నాయి. అందుచేత కార్యక్రమ సమీక్ష వ్రాయడానికి కొంచెం యిబ్బంది కలుగుతూ ఉంటుంది. సారస్వత కార్యక్రమాలు యీ వారం మట్టుకే తీసుకున్నా, సోమవారం, "ధ్వని" సంచికా కార్యక్రమం, బుధవారం నాటకమే అయినా అదికూడా సారస్వత సంబంధమైనదే. "వాణీ నా రాణి" అయితే యిది పునః ప్రసారం కూడా. యిది ప్రసారం అయిందని అనుకుంటాను. ఎందుచేతనంటే నేను వినలేదు కాబట్టి, యీమధ్య కార్యక్రమాలలో మార్పులు తరచుగా వస్తున్నాయి. ప్రచురిత కార్యక్రమం అయినా ప్రసారమయిందని వింటేనే తప్ప. గురువారం "తెలుగు సాహిత్యంపై అరవిందుల ప్రభావం" మళ్లీ శనివారం "స్వాతంత్ర్యసిద్ధి తరువాతి తెలుగు సాహిత్యం — ఒక పర్యావలోకనం" ఆంగ్లంలో ప్రసంగం. యివి హైదరాబాద్ నుంచి విజయవాడనుంచి యింకెన్నో ! యిన్ని అవసరం లేదేమో అనిపిస్తుంది. "ధ్వని" సంచికా కార్యక్రమం, "రసమయి సాహిత్య కార్యక్రమం" ప్రత్యేకంగా ఉన్నతర్వాత యితర ప్రసంగాల సమయంలో కూడా సాహిత్య ప్రధానమయిన కార్యక్రమాలను ఏర్పరచడం అవసరమా? అని రేడియోవారు ఆలోచించాలి.

యిక పునఃప్రసారాల సంగతి యిదివరకు ఎన్నోసార్లు ముచ్చటించాను. ప్రసంగాలు, చాలా చక్కనివి, విషయ ప్రాధాన్యమూ, వాచక విశిష్టతా ఉండేనే తప్ప పునఃప్రసారం చేయడంలో అర్థం లేదు. ఒకవేళ ఆ విషయం అంత చక్కనిదీ, ముఖ్యమైనదీ అయితే, ఆ విషయాన్ని గురించి వేరొకరు మాట్లాడితే యింకొక దృక్పథం కాని, వివరణ వైవిధ్యంగాని శ్రోతలకు అందజేయవచ్చు. ఆ విధంగానే ఆ ప్రసంగికుల వాచకంలో ఒక రేడియో అనుకూల ప్రత్యేకత ఏదయినా వుంటే, వారిచేతనే యింకొక విషయాన్ని గురించి మాట్లాడించవచ్చు. అంతేగాని, ఆ ప్రసంగంయొక్క రికార్డింగు ఉందిగదా అని దాన్ని ప్రసారం చేయడం అర్థంలేని పని. అలాగే నాటికల విషయంలో కూడా.

యింకొక విషయం : ప్రచురించిన కార్యక్రమం ప్రసారం చేయలేక పోవడానికి తగినంత ప్రబలకారణం ఉండాలి. కాని, యీ మధ్య వస్తూవున్న మార్పులు అంత సహేతుకాలుగా తోచడం లేదు. ప్రచురించిన నాటికను మార్చడానికి అవసరం కలుగకూడదు సాధారణంగా. ఎందుచేతనంటే ఆ నాటిక చేతులో ఉంటేనే గాని దానిని షెడ్యూలుచేసి ఉండరుగా. యింకొక విషయం. పునఃప్రసార నాటికల విషయంలో రేడియోవారి దృష్టి యింక కొంచెం వెనుకకు సారించడం ఎంతయినా అవసరం. అతి సమీపంలోనే ప్రసారమయిన నాటికలు మాత్రమే తిరిగి తిరిగి ప్రసారమవుతున్నవి. మొదటి ప్రసారపు జ్ఞాపకాలు యింకా శ్రోతల మనస్సులనుంచి చెరగకపూర్వమే ఆ నాటికయొక్క రికార్డును యథాతథంగా ప్రసారం చేయడం ఏమంత వాంఛనీయం కాదు. అవాంఛనీయం అని చెప్పవచ్చు.

ఈ వారం యిన్ని అవాంతరాలూ జరిగాయి హైదరాబాదు కేంద్రంనుంచి. ఆదివారం మధ్యాహ్నం ప్రచురించిన నాటిక (రూపకం కాబోలు) "త్రివేణి" ప్రసారం కాలేదు. అందుకు బదులుగా చెరుకుమిల్లి భాస్కరరావు వ్రాసిన రెండు నాటికలు పునఃప్రసారాలు ప్రసారిత మయాయి. రెండు నాటికలూ ఒకరివే అవడం అవసరమా? యిక ప్రసారంలో కూడా కొన్ని పొరపాట్లు జరిగాయి. కార్యక్రమంలో రెండో, మూడో అంతరాయాలు !

యిక సోమవారం రాత్రి ప్రసారమయిన ధ్వని సంచిక కూడా యిదివర కొకసారి ప్రసారితమే అని నా అనుమానం. కాకుంటే సంతోషమే. మంగళవారం ప్రసారమయిన నాటిక "జట్కావాలా" యీమధ్యనే ప్రసారమయిన నాటిక.

బుధవారం ప్రసారమయిన అంటూ ప్రచురించిన "వాణీ నా రాణి" కూడా యిదివర కొకసారి ప్రసారమయినదనే నా జ్ఞాపకం.

క్రొత్తగా హైదరాబాదు కేంద్ర నిర్వహణ బాధ్యత స్వీకరించిన క్రొత్త డైరెక్టరు గారయినా తమ పూర్వానుభవాన్ని గుర్తుచేసుకుని యీ లోపాలను సవరిస్తారని ఆశిద్దాము.

యిక కార్యక్రమాలను గురించి రెండు ముక్కలు వ్రాసి ముగిస్తాను. యింతకు ముందు వివరించిన పునఃప్రసారాలను వదలితే యీవారం నేను విన్న కార్యక్రమాలలో క్రొత్తవి నాలుగే నాలుగు కార్యక్రమాలు. 29 వ తేదీ రాత్రి 8—30 కు ప్రసారం అయిన "పోచంపాడు ప్రాజెక్టు"ను గురించి ప్రసంగం. అందుకు కొంచెం పూర్వం ముందుగా వార్తలో ప్రచురించకుండానే 7—45 కు హైదరాబాదు నుంచి ప్రసారమయిన గోష్ఠి, "ఆంధ్రదేశంలోని సంఘ సంస్కర్తలు" అనేది. ఆనాడే 8—45 కు హైదరాబాద్ నుంచే ప్రసారమయిన ఒక పరిచయ కార్యక్రమం, తుదిని శనివారం రాత్రి ప్రసారమయిన నాటిక "కథా వస్తువు".

ఇందులో పోచంపాడు ప్రాజెక్టును గురించిన ప్రసంగం విజ్ఞానాత్మకం. బాగానే ఉందని చెప్పవచ్చు ప్రత్యేకత ఏమీ లేకపోయినా. గోష్ఠిలో కందుకూరి వీరేశలింగం పంతులు గారిని గురించి శ్రీ మాలకొండయ్యగారు, రఘుపతి వెంకటరత్నం నాయుడు గారిని గురించి శ్రీ రమణగారూ మాట్లాడారు. వారి జీవిత లక్ష్యాలను గురించీ, జీవిత విశేషాలను గురించి కొన్ని వివరాలు చెప్పారు. ఈ గోష్ఠిని నిర్వహించిన శ్రీ రామానుజరావుగారు తెలంగాణా వారిని గురించి చెప్పక పోవడమేమి, అన్నట్లుగా సురవరం ప్రతాపరెడ్డి గారిని గురించి కొన్ని విషయాలు చెప్పారు. ముగ్గురి ప్రసంగాలూ విడివిడిగా బాగానేవున్నా, వాటి అనుసంధానం ఏమీ కనుపించలేదు. గోష్ఠికి ఉండవలసిన ముఖ్యగుణం లోపించింది. ఇది నిర్వహణ లోపం.

ఇక 8—45 కు ప్రసారమయిన పరిచయ కార్యక్రమం. త్వరలోనే అమెరికా, న్యూయార్క్ మహానగరంలో నిర్మించబోయే "గణపతి" ఆలయాన్ని గురించిన విశేషాలపై శ్రీ వాసుదేవరావుగారితో పరిచయం. అమెరికాలో ఒక హిందూ ఆలయాన్ని నిర్మించ పూనుకోవడం ముదావహం. అయితే, యిది గణపతి ఆలయంగా ఎందుకు నిర్ణయించారో విశదం కాలేదు. తక్కిన దేవుళ్లకు లేని ప్రాధాన్యం గణపతికే దక్కింది. చిత్రమే. ఇది గణపతి స్థాపనతో ఆరంభమయి, యితర దేవతా ప్రతిష్ఠలకు నాంది అయితే సహేతుకమే.

శనివారంనాటి నాటిక బాగుంది. ఏ రచయితయినా ఒక కథగాని, నవలగాని వ్రాసినప్పుడు తానుతన పరిసరాలు, పరిచిత వ్యక్తులు అందులో ప్రతిఫలించడం అనివార్యం అయినా ఒకప్పుడు మానసిక శాస్త్రరీత్యా అది సహజం అని ఒప్పుకున్నా, దానిని గుప్తంగా ఉంచగలగడంలోనే వుంది కళ, రచయిత ప్రతిభ. ఆరంభదశలలో యీ దోషాన్ని, దోషమే అయితే, రచయితలు అధిగమించలేరు. "ఇది కథావస్తువు యొక్క కథా వస్తువు. పాత్రధారులు బాగానే చేశారుకాని, యింక కొంచెం పరిశ్రమించివుంటే నిర్వాహకులు నిశితంగా ఆలోచించి పాత్రధారులకు శిక్షణ యిచ్చి వుంటే, యింకా సహజంగా, స్వాభావికంగా తయారయ్యేది నాటిక. అయినా ఫరవాలేదు. బాగానే వుంది మొత్తానికి.

—కౌండిన్య

రాజధానిలో ఆంధ్రులకు ప్రత్యేక కళాశాలలు

ఆంధ్రసేన నాయకులవిమర్శ

విజయవాడ, జూన్ 9: "ఆంధ్ర విద్యార్థుల కోసం జంటనగరాలలో రెండు డిగ్రీ కళాశాలలు, మరియు ఆరు జూనియర్ కళాశాలలు తెరుస్తున్నారన్న ప్రకటన చూసి ఆశ్చర్యపోయాము. ఒక ప్రక్క ఆంధ్ర, తెలంగాణా సమైక్యతావాదులు షరతులులేని సమైక్య రాష్ట్రం అంటూ అందరినీ ఒప్పించే ఆర్భాటాలు చేస్తూ మరో ప్రక్క ఆంధ్ర విద్యార్థులకోసం ప్రత్యేకంగా కళాశాలలను స్థాపిస్తూ మనడంలో ఉద్దేశ్యమేమిటి? తెలంగాణా విద్యార్థులతోపాటు ఆంధ్ర విద్యార్థులు ఇప్పుడున్న కాలేజీలలో చదవడానికి అర్హులు కారా? వారికోసం వేరే కాలేజీలు అవసరమా?"

"ఆంధ్రుల డబ్బుతో జంటనగరాలలో కాలేజీలు పెట్టడమంటే అద్దెయింట్లో వున్నప్పుడు ప్రత్యేక సౌకర్యంకోసం డబ్బు వసూలు చేసినట్లే వుండగలదు. కాని, తమ స్వంత రాజధానిలో తమకోసం చేసిన సౌకర్యంలాగా కనపడదు. ఈ విద్యాకేంద్ర స్థాపన సమైక్యత కోరుతూనే వేర్పాటును ప్రోత్సహించినట్లు కాగలదు. అందుకు ఆంధ్రులు త్వరగా మేలుకొని ఆలోచించకపోగా, వారిలో వేరువాటికే తీవ్రమవుతున్న ప్రత్యేక రాష్ట్ర వాంఛ బలపడగలదు" అని ఆంధ్రసేన నాయకులు శ్రీ మద్దాల జానకిరాం, శ్రీ సుంకర మురళీధరరావు, శ్రీ పాలప సూర్యభాస్కరరావు ప్రకటించారు.

చీమలకు శస్త్రచికిత్స చేసే చీమలు

మాస్కో, జూన్ 9: ప్రాచీన గ్రీకు చరిత్రకారుడు తన రచనల్లో ఒకఆసక్తికరమైన సాంప్రదాయం గురించి వ్రాశాడు. అది పురవీధిలో చికిత్స. దీని ప్రకారం రోగిని పూరి మధ్య ప్రాంతానికి తీసుకువచ్చి అక్కడ వుంచుతారట. రోగికి ఎటువంటి చికిత్సచేస్తే బాగుంటుందో దారిన పోయేవాళ్లు చెప్పడమే కాక, సహాయంకూడా చేసేవారట. ఇటువంటి గ్రీక్ ఆచారం యిప్పటికీపాటించబడుతొందని, సోవియట్ శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అమెజాన్ చీమలు, మరొక చీమకు శస్త్రచికిత్స చేసి దాని పొట్టలోని కంతిలాంటి పదార్థాన్ని తీసివేశాయట. ప్రాచీన గ్రీకు వాసులవలే, ఈ చీమలు కూడా ఆ రోగి చీమను బయటకు తీసుకువచ్చి ఒకచోట వుంచి రెండు మూడు చీమలు శస్త్రచికిత్స చేస్తూంటే మిగతా చీమలు అవసరమైతే సహాయం చేయడానికి చుట్టూరా మూగివున్నట్లు శాస్త్రజ్ఞులుగమనించారు. అపరేషన్‌గంటపట్టిందట.

అహో ప్రపంచం

తిమింగలాల విచిత్ర గమనం

తిమింగలాలు సముద్రంలో ఒకచోటనుంచి మరోచోటికి వలసపోతూవుంటాయి. ఎక్కడికి వలసపోయినా ఏదో ఒక టైంలో ఒక ప్రత్యేక ప్రాంతానికి ఎప్పుడూ చేరుకుంటాయని శాస్త్రజ్ఞులు కనిపెట్టారు. సముద్రంలో ఎక్కడవున్నా సరే ఈ ఫలానా ప్రాంతానికి దారి తప్పకుండా చేరుకోవడం మాత్రం శాస్త్రజ్ఞుల్ని ఆశ్చర్య పరుస్తోంది. ఇలా ప్రతి ఏటా, ఒక తరం తరువాత మరోతరం, తిమింగలాలు ఏడాదిలో ఒకసారి ఖచ్చితంగా అక్కడికే వచ్చి కొంతకాలంవుండి వెళ్లిపోతున్నాయట. సముద్రంలో ఈ తిమింగలాలు ఏమైనా గుర్తులు పెట్టుకున్నాయేమో అని వెతికితే ఏమీ కనపడలేదట శాస్త్రజ్ఞులకి. తమ తండ్రులు, తాతలు, ముత్తాతలు విశ్రాంతి తీసుకునే ప్రాంతానికి తిమింగలాల పిల్లలు, మనుమలు, మునిమనుమలు ఎలా వెళ్లగలుగుతున్నాయో శాస్త్రజ్ఞులకు అంతుచిక్కడం లేదట.

తోకతో కూడా చూసేచేప

ఆఫ్రికాలో ఒకరకం విచిత్రచేప వుంది. దీనిపేరుజిమ్నార్క్. ఇదితోకతోకూడాచూస్తుంది. ఇది పేటిలో ముందుకు ఎంత వేగంగా కదులుతుందో అంతే వేగంగా వెనక్కి కదులుతుందట. ఈ చేప తోక దగ్గర ఏదైనా వస్తువు వుంచితే అది తక్షణ జాగ్రత్తగా పరిశీలిస్తుందట. దీనినిబట్టి ఈ చేప తోకతో కూడా చూస్తుందని శాస్త్రజ్ఞులు నిర్ధారణకు వచ్చారు. ఈ చేప తోకలో ఒక విద్యుత్ అవయవం వుందని దీని సహాయంతో నీళ్లలోని వివిధ వస్తువుల్ని గమనిస్తుందనికనిపెట్టారు.

జిమ్నార్క్‌వంటి విచిత్రమైన చేపలు.ఇంకా ఎన్నివున్నాయి.ఇంకోరకమైనచిన్నచేపవుందట. ఇది ఎక్కువగా దక్షిణ అమెరికా నదుల్లో కనిపిస్తుంది. ఇది తన శరీరంలోని విద్యుత్ తరంగాల సహాయంతో చూడగలదట. తరువాత ఈల్ అనే చేప ఒకటి వుంది. ఇది తన శరీరంలోని విద్యుత్ సహాయంతో చూడటమేకాక, శత్రువులబారినుండి తనను తాను కాపాడుకుంటుందట.

గురక తెచ్చిన తంటా

పశ్చిమ జర్మనీలో ఓ ఆసామి వున్నాడు. ఆయనకు గురకపెట్టే జబ్బువుంది. ఆయన గురకపెట్టి నిద్రపోతూంటే దరిదాపుల్లో ఎవరూ ఉండలేరట. ఈయన భార్య రాత్రుళ్లు నిద్రపోలేక చూసి చూసి ఇక భరించలేక వదిలేసిందట. ఈయన గురక శబ్దానికి చుట్టు ప్రక్కలవాళ్లకి నిద్రపట్టక ఈయన మీదికు అస్తమానమూపోట్లాటకురావడంతో ఈయన అనేక ఇళ్లు మార్చాడు. అదికూడా లాభం లేకపోయేటప్పటికి ఇంటి బయట కారులో నిద్రపోవడం ప్రారంభించాడట. అప్పటికి ఆయన గురక భరించలేక పొరుగువాళ్లు పోలీసు కంప్లయింటు ఇచ్చారట. పోలీసులు ఈయన మీద న్యూసెన్సు కేసు పెట్టి లాకప్‌లో పడేశారట. జైలు నాలుగు గోడలమధ్య హాయిగా నిద్రపోగలిగాడట. జైలు గోడలు చాలా దూరంగా వుండడంతో ఈయనగారిగురక ఇరుగుపొరుగు ఎవరికీ వినిపించలేదట.

240 సంవత్సరాల కారాగారం

న్యూయార్క్‌లోని డేనియల్ మూర్ అనే ఒక బ్యాంక్ మాజీ జనరల్ మేనేజర్ ప్రస్తుతం జైలు వూచలు లెక్కపెడుతున్నాడట. 8 బ్యాంకుల్ని మోసంచేసి 10 వేల మిలియన్ డాలర్లు అపహరించిన నేరానికి ఆయనపై కోర్టులో కేసు విచారణ జరుగుతోందట. అమెరికా న్యాయ శాస్త్రం ప్రకారం ఆయనకు 240 సంవత్సరాల జైలుశిక్ష విధించవచ్చుట.

స్వానుభవం

ఫ్రాన్స్‌లో అస్కార్ డియారిన్ అన్న ఆసామికి ప్రముఖ క్రైమ్ నవలారచయితగా పేరు వుంది. ఈయన తన నవలలో రాసే అద్భుత సంఘటనలు ఈయన బుర్రలోంచి పుట్టినవికావనీ, వీటిలో ఈయన పాత్రకూడా వుందని బయటపడింది. ఈయన ఈ మధ్య ఒక బ్యాంక్ దొంగతనంపై నవల రాశాడు. ఆ దొంగతనంలో ఈయన 120,000 ఫ్రాంకులు సంపాదించాడు. ఈయన తన నవల వ్రాత ప్రతిని అలా ప్రచురణ కర్తకు ఇవ్వడం, ఈయనను పోలీసులు వచ్చి అరెస్ట్‌చేయడం ఒకేసారి జరిగాయి.

పైపు కాల్చడంలో రికార్డు

ఇంగ్లండ్‌లోని నాటింగ్‌హాంషైర్‌లో ఈ మధ్య పైపుకాల్చడంలో పోటీలు జరిగాయి. బాబ్‌ఫవుల్స్ అనేఆయన తిరిగి బ్రిటన్‌లోఉత్తమ పైపు స్మోకర్‌గా బిరుదు సంపాదించుకున్నాడు. ఈయన రెండు గంటల, ఒక నిముషం 16 సెకన్లపాటు నిరవధికంగా గుప్పు గుప్పుమని పైపు కాల్చాడట.

ఇంతకన్నా చండాలమైన పోటీ మరొకటి వుండదని స్మోకింగ్ వ్యతిరేక సంఘం అధ్యక్షుడు వ్యాఖ్యానించాడట.

పంటల భీమా పథకానికి అత్యంత ప్రాముఖ్యం

అవసరమని ఆర్థికమంత్రి శ్రీ చవన్ సూచన

బొంబాయి, జూన్ 9: ప్రభుత్వ రంగంలోని సాధారణ భీమా సంస్థ ''పంటలభీమా'' పథకానికి అత్యధిక ప్రాముఖ్యం ఇవ్వటం అవసరమని ఆర్థిక మంత్రి శ్రీ చవన్ నేడు సూచించారు. ''మన దేశంలో వ్యవసాయ వ్యవస్థ పూర్తిగా వర్షాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉన్నది. అతి ముఖ్యమైన వ్యవసాయ రంగానికి కొంత సుస్థిరత కల్పించి, వ్యవసాయదారునికి తగినంత ఆదాయం లభించేటట్లు చేయటానికై, పంటల భీమా పథకంను రైతులు ఆదరించే విషయం పరిశీలించటం అవసరం'' అని శ్రీ చవన్ నేడు ''సాధారణ భీమా వాణిజ్యం జాతీయ కరణ''పై ఒక సదస్సును ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు.

బొంబాయి ప్రదేశ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రజనీ పటేల్ సదస్సుకు అధ్యక్షత వహించారు.

సాధారణభీమా వాణిజ్యంలోని ఉద్యోగులు, అధికారులు, ఈ వాణిజ్యంలో పూర్తిగా నూతన విధానాలను అనుసరించాలని శ్రీ చవన్ సూచించారు.

జాతీయకరణ కార్యక్రమం అన్నది ఒక నిర్ణీత లక్ష్యం చేరుకొనటానికి సాధనమని శ్రీ చవన్ వివరిస్తూ, ప్రభుత్వ రంగంలోని సాధారణ భీమా వాణిజ్య సంస్థ ఉద్యోగులు సామాజికలక్ష్యాలసాధనకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

సాధారణ భీమా వాణిజ్యం జాతీయకరణ వలన నూతన ప్రయోజనాలు లభించగలవని ప్రజలలో పొడమాచిన ఆశలను సఫలీకృతం చేయవలసి ఉన్నదని శ్రీ చవన్ హెచ్చరించారు.

పారిశ్రామిక సంస్థల మేనేజిమెంటులో ఉద్యోగులు కూడా పాల్గొనాలన్న సూత్రానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, అయితే ఈ విషయంలో ఎదురవుతున్న కొన్ని ఇబ్బందులను ముందుగా పరిష్కరించవలసి ఉన్నదని శ్రీ చవన్ వివరించారు.

సదస్సుకు అధ్యక్షత వహించిన శ్రీ రజనీ పటేల్ ప్రసంగిస్తూ, దేశంలో కార్మిక సంఘాల ''నిర్మాణాత్మక వైఖరి'' నవలంబించటం అత్యవసరమని అన్నారు. కార్మిక సంఘాలు అధిక వేతనాలు, ఎక్కువ బోనస్ మొదలైనవాటి కొరకు ఉద్యమాలు నిర్వహించటమే తప్ప, కార్మికుల బాధ్యతలు, విధులు, ఉత్పత్తి హెచ్చింపు, మొదలైన వాటిపట్ల శ్రద్ధ చూపటం లేదని శ్రీ పటేల్ విమర్శించారు

నెహ్రూ వర్థంతి సందర్భంగా కలకత్తా యువజన బృందం ఇటీవల తీన్‌మూర్తి భవన్‌లో బృందగాన కార్యక్రమం సమర్పించినప్పటి చిత్రం

గుండ్లకమ్మ అక్విడెక్టు

హెచ్చు నిధులకై శ్రీ శరీన్‌కు శ్రీ ఆరేటి కోటయ్య విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 9: ప్రకాశం జిల్లా సంతనూతలపాడు శాసనసభ్యుడు శ్రీ ఆరేటి కోటయ్య గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్.సి. శరీన్‌కు సమర్పించిన ఒక విజ్ఞాపన పత్రంలో ఈవిధంగా పేర్కొన్నారు.

నిధుల కొరత నెపంతో నాగార్జునసాగరు కుడి కాలువ, ఒంగోలు — గుంటూరు జిల్లాల సోమతును తగ్గించే ప్రయత్నం మాని గుండ్లకమ్మ అక్విడక్టుకు ఎక్కువ నిధులు కేటాయించాలి.

వేలాది సన్నకారు రైతుల, బీదల బంజర్ల భూములు సాగుకు ఆశాజ్యోతియే గాక, అనేక గ్రామాల మంచినీటి ఎద్దడిని బాపే ముస్సి ఆనకట్ట పథకాన్ని వెంటనే చేపట్టాలి.

వెనుకబడిన మెట్ట ప్రాంతముగు ప్రకాశం జిల్లాను కరువుప్రాంతముగా ప్రకటించి, రైతులకు శిస్తు రిమిషను, కూలీలకు కరువు పనులు విరివిగా కల్పించాలి.

అధిక ఆహారోత్పత్తికి రైతాంగమునకు రసాయనిక ఎరువులు విరివిగా అందించాలి.

అధిక ధరల, ఆకలి బాధలకు గురియగు బీదలకు గ్రామ, గ్రామీన చవుక డిపోలు తెరవాలి.

చేనేత, చర్మకార, కుమ్మరి, కమ్మరి, మేదర — వడ్రంగి — వడ్డియరాజు — పల్లెకారు లాదిగల చేతివృత్తులవారికి జాతీయ బ్యాంకులు — సహకార సంఘముల పరంగా ఋణాలు మంజూరు చేయాలి.

రిజన — గిరిజన — క్రైస్తవ — వెనుకబడిన తరగతుల విద్యార్థుల భోజన ఉపకార వేతనములు పెంచుతూ నూతనంగా ఈ ఏడు ప్రభుత్వమే స్వయంగా నడుపనున్న సాంఘిక, సంక్షేమ వసతి గృహములకు, దళిత వర్గములవారిని ఉద్యోగములలో నియమించాలి.

'విద్యార్థులలో అసంతృప్తియే దౌర్జన్య ప్రవృత్తికి హేతువు'

హైదరాబాద్ సభలో యూనివర్సిటీ ప్రతినిధుల అభిప్రాయం

హైదరాబాద్, జూన్ 9: విశ్వ విద్యాలయ విద్యార్థుల కోరికల పట్ల పాలకవర్గం అవలంబించే నిర్లక్ష్య వైఖరి ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా తమకు న్యాయంచేకూరదనేఅసంతృప్తి, పరీక్షల విధానాలు, విద్యావిధానంలో అనేక లోపాలు, విశ్వ విద్యాలయాల ఎన్నికలలో రాజకీయ నాయకుల జోక్యం వంటి వివిధ అంశాలు వల్ల యూనివర్సిటి విద్యార్థులలో దౌర్జన్య ప్రవృత్తి, హింసా కాండ ఎడ సుముఖత పెరుగుతుంది. అని దేశంలోని వివిధ విశ్వ విద్యాలయాలవిద్యార్థి ప్రతినిధులు అభిప్రాయ పడ్డారు.

స్టేట్ కాలక్టర్ యూత్ ఫోర్స్ స్థానిక కాచిగూడాలగిని గవర్నమెంటు జూనియర్ కళాశాలలో నిర్వహించిన, 'పరస్పరఅభిప్రాయ ప్రకటన' అనే కార్యక్రమంలో నిన్న యిక్కడ విద్యార్థులు పై అభిప్రాయాని వ్యక్తంచేశారు.

ఈ కార్యక్రమానికి దేశంలోని వివిధ యూనివర్సిటీల నుండి పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులు హాజరయారు.

'విశ్వవిద్యాలయ ఆవరణలో దౌర్జన్యం' అనే అంశంపై యీ అభిప్రాయ ప్రకటన గోష్ఠి ఏర్పాటు చేశారు.

యూనివర్సిటి విద్యార్థులలో కొద్దిమంది పూర్వాచార సమాజ ధృక్పథం, అదర్శం కొరవడి, సరైన నిర్దేశకత్వం లోపించటువల్ల హింసా ప్రవృత్తికి పాల్పడుతున్నారని; యీ ప్రతినిధులు అభిప్రాయ పడ్డారు.

యువజన సర్వీసుల డైరెక్టర్ శ్రీ పార్థసారధి మోడరేటర్‌గా వ్యవహరించారు.

ఆయన ప్రసంగిస్తూ ''యూనివర్సిటి విద్యా విధానంలోని లోపాలవల్ల విద్యార్థులలో అసంతృప్తి ప్రబలుతందని, అందుచే వారు స్వయం ఉపాధి కల్పనయెడ విశ్వాసాన్ని పెంపు చేసుకోవాలని, విద్యార్థిదశలోనే ఉన్నత ప్రమాణాలు సాధించాలని'' హితవు చెప్పారు.

ఢిల్లీ యూనివర్సిటి ప్రతినిధి శ్రీ ఆనంద్ స్వరూప్ ఇన్నా చర్చను ప్రారంభిస్తూ ''ప్రతి విద్యార్థి కుటుంబంలోను నెలకొని ఉన్న ఆర్థిక దుస్థితులు వారిలో అసంతృప్తికి కారణముతునా యని, అల అసంతృప్తిని వారు దౌర్జన్య కాండలో ప్రకటిస్తున్నారని'', అన్నారు.

మద్రాసు విశ్వ విద్యాలయం ప్రతినిధి కుమారి కె. రాధిక ''సత్ఫలితాలు యివ్వలేని నేతృత్వంలేని విద్యార్థుల అపరిపక్వ ఆవేశాలే దౌర్జన్యాలకు హేతువు'' అన్నారు.

ఇంకా సిలాని ప్రతినిధి శ్రీ వి.సుబ్రహ్మణ్యం విక్రమ్ యూనివర్సిటి ప్రతినిధి శ్రీ సురేష్, సాగర్ యూనివర్సిటి విద్యార్థి శ్రీ ఎస్. వి. ప్రసాద్ ప్రసంగించారు.

యూత్‌ఫోర్స్ ఎగ్జిక్యూటివ్ మెంబరు శ్రీ పి. వి. రామకృష్ణారావు తొలుత స్వాగతం చెప్పారు.

ఈ కార్యక్రమం కన్వీనర్ శ్రీ ఎం. కృష్ణబాబు ప్రతినిధులను పరిచయం చేశారు.

17లోపు కౌంట్ల నూలుపై కంట్రోలు రద్దుకు యోచన

న్యూఢిల్లీ, జూన్ 9: పదిహేడునంబర్లు, అంతకంటే తక్కువ నంబర్లు గల నూలుపై కంట్రోలు రద్దు చేయాలని భారతప్రభుత్వం యోచిస్తున్నది.

జూన్ 10న ఇక్కడ జరగనున్న రాష్ట్ర మంత్రుల సమావేశంలో ఈ విషయమై తుదినిర్ణయం తీసుకొనవచ్చు.

తమిళనాడు పరిశ్రమల మంత్రి శ్రీ కె. మాధవన్ నిన్న డిప్యూటి వాణిజ్యమంత్రి శ్రీ ఎ. సి. జార్జిని కలుసుకొని ఈ ప్రతిపాదన పట్ల తీవ్ర అభ్యంతరం తెలిపినట్లు కానవస్తున్నది.

బీహార్ నాయకులతో శ్రీమతి చంద్రశేఖర్ చర్చలు సమాప్తి

ముఖ్యమంత్రి మార్పును కోరుతూ పలువురు సంతకాలతో అసమ్మతివర్గీయుల మెమోరాండం

పాట్నా, జూన్ 9: శ్రీ కేదార్‌పాండేను బీహార్ ముఖ్యమంత్రి పదవి నుండి తొలగించడానికై, అసమ్మతి వర్గీయులు ప్రయత్నాల ఫలితంగా బీహార్ కాంగ్రెసులో ఉత్పన్నమైన సంక్షోభాన్ని గురించిచ్చయింగా అంచనా వేసే నిమిత్తం మూడురోజుల క్రితం యిక్కడకు వచ్చిన అఖిలభారత కాంగ్రెసు కమిటి ప్రధాన కార్యదర్శి శ్రీమతి ఎం. చంద్రశేఖర్ నేటితో తమ చర్చలు ముగించారు.

తిరిగి ఢిల్లీకి బయలుదేరే ముందు శ్రీమతి చంద్రశేఖర్, యిక్కడ విలేఖరులతో మాట్లాడుతూ తనను కలుసుకోదలచిన వారందరినీ తాను కలుసుకున్నానని చెప్పారు.

''ఈ సంక్షోభాన్ని గురించి నా అభిప్రాయం నేను ఏర్పరచుకున్నాను. నా అభిప్రాయాన్ని ఢిల్లీ వెళ్లగానే పార్టీ అధిష్టానవర్గానికి తెలియజేస్తాను''— అన్నారామె.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆమె తన నివేదికను నేడు గాని రేపు గాని కాంగ్రెసు అధ్యక్షునికీ, ప్రధాన మంత్రికి సమర్పించ గలనని చెప్పారు.

శ్రీమతి చంద్రశేఖర్ పాట్నాలో 52 గంటల పాటు వున్నారు. 235 మంది కాంగ్రెసు శాసనసభ్యులలో 181 మంది, కౌన్సిల్‌లో 157 మందిలోను 54 మంది ఆమెను కలుసుకుని చర్చలు జరిపారు.

వీరుకాక అయిదుగురు శాసనసభ్యులు నాయకత్వం మార్పును గురించి తమ అభిప్రాయానుమోదమూలంగాఆమెకు తెలియజేశారు

నాయకత్వాన్ని మార్చాలని గట్టిగా కోరుతూ 105 మంది అసెంబ్లీ సభ్యులు, 24 మంది కౌన్సిల్ సభ్యులు సంతకాలు చేసిన ఒక మెమొరాండాన్ని అసమ్మతి వర్గీయులు శ్రీమతి చంద్రశేఖర్‌కు అందజేశారు. అయితే నాయకత్వం మార్పునకు అనుకూలంగా వున్నట్లు చెప్పబడుతున్న మంత్రులు మాత్రం ఈ మెమోరాండంపై సంతకాలు చేయలేదు

ముఖ్యమంత్రి 42 రకాల లోపాలు చేశారని పేర్కొంటూ అసమ్మతి వర్గీయులు ''ఒక నేరారోపణ పత్రాన్ని'' కూడా శ్రీమతి చంద్రశేఖర్‌కు సమర్పించారు.

శ్రీ కేదార్‌పాండే మంత్రివర్గంపై వచ్చిన ఆరోపణలను ఋజువుపరిచే పత్రాలు, ఫోటో గ్రాపులు గల 30 సీలుచేసిన కవర్లు కూడా శ్రీమతి చంద్రశేఖర్‌కు అందజేయబడినట్లు తెలుస్తున్నది.

నేడు శ్రీమతి చంద్రశేఖర్‌ను కలుసుకున్నవారిలో పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ వేద్యాకర్ కపిల్, పార్టీ ప్రధాన కార్యదర్శులు నలుగురు, ఆర్థిక మంత్రి శ్రీ దరోగారాయ్, ఇరిగేషన్ మంత్రి శ్రీ జగన్నాథ్‌మిశ్రా, శ్రీ రామ్‌లఖన్‌సింగ్ యాదవ్ ఉన్నారు.

శ్రీ కవి వేరుగా ఒక గంటసేపు శ్రీమతి చంద్రశేఖర్‌తో సంభాషణలు జరిపారు. నలుగురు ప్రధాన కార్యదర్శులు శ్రీయుతులు విశేశ్వర ప్రసాద్‌సింగ్, కామేశ్వర్‌సింగ్, రామసంద్ యాదవ్, శివచంద్ర ఝా — వీరంతా కలిసి ఆమెతో చర్చలు జరిపారు.

పార్టీలో తమకు మెజారిటీ ఉన్నదనడానికి స్పష్టమైన ఋజువులను పాండే వ్యతిరేక వర్గం అందజేసినదని అసమ్మతి వర్గీయుల ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

గ్రహబలం

11-6-73 సోమవారం

శ్రీ ప్రమాదీచ జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి, రాత్రి 7—00 కు, చిత్త పగలు: 2—55 కు, వర్జ సూచన, నిజ నైకాదశి, అందరికి ఉపవాస దినము, ఈ రోజు రాత్రి గం. 7 లో వుగ వర్జ దుర్ముహూర్తములను గమనించి ప్రయాణములు నూతన వృత్తి స్వీకారము, అద్దెయిండ్లు మారుట పుష్పాలు ముడుచుట, వ్యవసాయపు పనులు, గ్రంథ ప్రచురణ చేయవచ్చును.

మేషం : ప్రయాణాలలో జాగ్రత్త చూపండి. ప్రమాదాలకు అవకాశ ముంది. త్రిప్పట, శ్రమ గల కార్యాలలో పాల్గొంటారు. మధ్యాహ్నం వృత్తి ఉద్యోగాలలో కొంత అనుకూలత సంభవం.

వృషభం : అనుకూలమయిన రోజు. ఉద్యోగాలు లాభసాటిగా వుంటాయి. మీ ఆశలు ఆశయాలు ఫలిస్తాయి. సంఘ కార్యాలలో శ్రద్ధ చూపుతారు. ఖర్చులు అదుపు చేయాలని భావిస్తారు.

మిథునం : బరువు, బాధ్యత గల కార్యక్రమాలు అధికంగా వుంటాయి. వృత్తి ఉద్యోగాలలో వూపిరి సలుపని పరిస్థితి వున్నా, ఆర్థిక ప్రోత్సాహం వుంటుంది. వ్యాపార రంగంలో పోటీ ఎక్కువ, నిలకడ తక్కువ.

కర్కాటకం : వృత్తి ఉద్యోగాలలో అధిక భారం మీ ఓర్పును పరీక్షస్తుంది. ఆందోళన, అశాంతి అధికంగా వుంటాయి. మధ్యాహ్నం మీ కార్యక్రమాలు కొన్ని విజయం పొందుతాయి.

సింహం : త్రిప్పట, శ్రమ ఎక్కువగా గల కార్యాలు ఉదయం నిర్వహించినా, మధ్యాహ్నం మీ కోరికలు కొన్ని నెరవేరుతాయి. వృత్తి ఉద్యోగాలు లాభసాటిగా వుంటాయి.

కన్య : కళత్రమూలక మయిన సమస్యలు,కొన్ని వేధిస్తాయి. పట్టుదలలు, కోప తాపాలు విడిచి కార్యక్రమాలు సాగించండి. బంధుమిత్రుల సమస్య లుంటాయి. చిత్త వారికి ఓర్పు మంచిది.

తుల : అనుకూలమయిన రోజు. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. శత్రు రోగ ఋణాల ప్రభావం అదుపులో వుంటుంది. వ్యవహారా లున్నా విజయవంతంగా వుంటాయి. కార్యసిద్ధి సంభవం.

వృశ్చికం మీ ఆలోచనలలో తీవ్రత హెచ్చుగా వుంటుంది. శత్రు, రోగ, ఋణాలను గూర్చిన ప్రభావం ఆందోళన కలిగిసుంది. నిద్రాభంగం ఆలసట సంభవం. అనూరాధ వారికి జాగ్రత్త సూచన.

ధనుస్సు బంధు మిత్రులను గూర్చి శ్రమకు లోనవుతారు. సుఖశాంతులు లోపిస్తాయి. మధ్యాహ్నం వృత్తి వ్యవహారాలలో కొంత ప్రోత్సాహం సంభవం.

మకరం : యోగవంతమయిన రోజు. వృత్తి వుద్యోగాలు లాభసాటిగా వుంటాయి. మీ ఆశలు, ఆశయాలు నెరవేరుతాయి. శత్రు వశీకరణం, వ్యవహార విజయం, ఋణ విమోచన సంభవం.

కుంభం : కుటుంబ ఆర్థికపరిస్థితులు చింతాప్రేరకంగా వుండవచ్చు. మిత్రుల్లో పొట్లాటలు ఏర్పడవచ్చు. మధ్యాహ్నం వృత్తి విషయంలో కొంత ప్రోత్సాహం సంభవం.

మీనం : వ్యయ ప్రయాసలున్నా కార్యాలు నిర్వహించి ఫలితం పొందుతారు. శ్రమాధిక్యత వున్నా వృత్తి ఉద్యోగాలలో తగిన ప్రోత్సాహం వుంటుంది. కుటుంబ సమస్యలుంటాయి.

ప్రధాని రాంచి ప్రయాణానికి అంతరాయం

పాట్నా, జూన్ 9: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రయాణం చేస్తున్న ఐ. ఎ. ఎఫ్. విమానం వాతావరణం అనుకూలంగా లేనందువల్ల, వర్షం పడడంవల్ల నేడు రాంచి విమానాశ్రయంలో దిగ లేక పోయారు.

ప్రధాని రాంచిలో మధ్యాహ్నం గం. 2.45 లకు దిగవలసి ఉంది. కాని వాతావరణ ప్రాతికూల్యం వల్ల విమానం ఢిల్లీకి తిరిగివచ్చింది.

ఆమె రాంచిలో అఖిలభారత ఆదివాసి వికాస పరిషత్‌లో ప్రసంగించవలసి ఉంది.

మైసూరుమంత్రి వ్యాఖ్యలపై కౌన్సిల్‌లో ఆగ్రహావేశాలు

సభాకార్యక్రమాలు స్తంభన

బెంగుళూరు, జూన్ 9: శాసనసభకు చెందిన ప్రభుత్వ రంగ సంస్థల కమిటీపై వ్యవసాయ మంత్రి శ్రీ కె. హెచ్. పాటిల్ మొన్న అవమానకరమైన, బాధాకరమైన, అగౌరవకరమైన వ్యాఖ్యలు చేసిన దృష్ట్యా, సభా కార్యక్రమాలలో సభ్యులు పాల్గొనజాలరని వాదిస్తూ మైసూరు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లోని ప్రతిపక్ష సభ్యులు నిన్న సభా కార్యక్రమాలను దాదాపు రెండు గంటల సేపు స్తంభింప జేయగలిగారు.

శ్రీ పాటిల్‌పైన, శ్రీ హెచ్. టి. జెడ్డి (కాంగ్రెసు) పైన సభా హక్కుల తీర్మానం ప్రతిపాదనకు అనుమతి నివ్వవలసిందిగా ప్రతిపక్ష సభ్యులు సభాధ్యక్షునికి విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ రంగ సంస్థల కమిటి సమర్పించిన నివేదిక కేవలం ''చిత్తు కాగితమని దానికి నిలువలేదని'' శ్రీ పాటిల్ మొన్న సభలో ప్రకటించడం, మొత్తం సభనే అవమానించడం కంటే మరేమీకాదని ప్రతిపక్ష సభ్యులు గట్టిగా వాదించారు. మంత్రి వ్యాఖ్యల దృష్ట్యా ఇకనుంచి శాసన సభకు చెందిన ఏ కమిటీ కూడా గౌరవప్రపత్తులతో పనిచేయడం దుర్లభమని కూడా ప్రతిపక్ష సభ్యులు స్పష్టం చేశారు.

చైర్మన్ శ్రీ ఎస్. డి. గోవాంకర్ తొలుత సభను పదిహేను నిమిషాలసేపు వాయిదా వేసి తర్వాత రెండు గంటలసేపు దానిని పొడిగించారు. సభా కార్యక్రమాల నిర్వహణలో తనకు తోడ్పడవలసిందిగా సభ్యు లందరికి ఆయన విజ్ఞప్తి చేశారు.

''దేశంలోని లెజిస్లేచర్ చరిత్రలోనే ప్రప్రథమంగా అత్యంత క్లిష్టమైన సమస్యలు ఏర్పడినాయి. ఈవిషయంలో తొందరపాటులో వ్యవహరించడం సాధ్యం కాదు. సముచితం కాజాలదు కూడా. అంటే దీని అర్థం సభాకార్యక్రమాలను నిరవధికంగా వాయిదా వేయుమని కాదు'' అని శ్రీ గోవాంకర్ వ్యాఖ్యానించారు.

సభా కార్యక్రమాలు సామాన్యంగా జరగడానికి అనుమతించాలని ఈలోగా ఈ సమస్యపై సాధ్యమైనంత త్వరగా తన రూలింగ్ నివ్వగలనని సభ్యులకు ఆయన పదేపదే విజ్ఞప్తి చేశారు.

కమిటీ నివేదిక పరిశీలనకు సంబంధించిన తీర్మానంపై చర్చ ముగిసే సమయంలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ రామకృష్ణ హెగ్డే ప్రసంగించ వచ్చునని ఆయన తన అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయవచ్చునని చైర్మన్ సూచించారు.

తీర్మానంపై చర్చకు ముఖ్యమంత్రి నేడు సమాధానం ఇవ్వవలసి వుంది.

వ్యవసాయ మంత్రి శ్రీ పాటిల్ నిన్న చర్చలో జోక్యం చేసుకొని గడగ్‌కోపరేటివ్ టెక్స్‌టైల్ మిల్లుకు రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్‌కు మధ్య జరిగిన లావాదేవీలకు సంబంధించి ప్రభుత్వ సంస్థల కమిటి నివేదికలో తనపై చేసిన నిందారోపణలను ఖండించారు.

వ్యవసాయ మంత్రి చేసిన వ్యాఖ్యలకు, ప్రభుత్వ సంస్థల కమిటి సభ్యులు మిక్కిలి వ్యథ చెందారని, అందువల్ల తాము ప్రతిపాదించ దలచిన హక్కుల తీర్మానంపై నిర్ణయాన్ని ప్రకటిస్తేనే తప్ప, సభా కార్యక్రమాలు జరగడానికి వీలులేదని శ్రీ రామకృష్ణ హెగ్డే గట్టిగా వాదించారు.

కమిటి సభ్యులలో ఒకరైన శ్రీ సత్యనారాయణరాజు మాట్లాడుతూ, వ్యవసాయ మంత్రి తన వ్యాఖ్యల ద్వారా కమిటి సభ్యులను అవమానపరచారని, వారి చిత్తశుద్ధిని శంకించారని, అందువల్ల సభా కార్యక్రమాలను నిర్వహించడంలో అర్థం లేదని అన్నారు.

రెండు గంటలపాటు సాగిన వాదోపవాదాలు జరిగినప్పుడు, కాంగ్రెసు, ప్రతిపక్ష సభ్యులు ఆగ్రహావేశాల పరస్పరం నిందారోపణలు చేసుకొన్నారు. అనేక పాయింట్ ఆఫ్ ఆర్డర్లను లేవనెత్తడం జరిగింది.

కుమారమంగళం ఫైల్స్ గల్లంతు: విమాన ప్రమాదంలో దొరికిన 'బ్రీఫ్‌కేస్' అపహరణ?

న్యూ ఢిల్లీ, జూన్ 8: స్వర్గీయ కుమారమంగళంకు సంబంధించిన కొన్ని ఫైల్సు గల్లంతు అయిన ఉదంతం, నేడు పరాకాష్ఠ దశకు చేరింది. మంత్రికి సంబంధించిన బ్రీఫ్ కేసును ఆయన ప్రైవేట్ సెక్రటరీకి అందజేసినట్లు పోలీసులు చెప్పడం, కాని బ్రీఫ్‌కేసు తనకు అందలేదని ప్రయివేట్ సెక్రటరీ స్పష్టం చేయడంతో 'ఫైల్స్ గల్లంతు' వ్యవహారంపై ప్రజలలో ఏర్పడిన అనుమానాలు మరింత బలపడ్డాయి.

అయితే ఎవరైనా మంత్రికి సంబంధించిన బ్రీఫ్‌కేసును ఎందుకు అపహరించి వుంటారు? దానిలో ఆంతర్యమేమిటి? అనే ప్రశ్నలు పలువురిలో బయలుదేరాయి.

విమాన ప్రమాద వార్త వినగానే శ్రీ కుమారమంగళం ప్రయివేట్ సెక్రటరీ హుటాహుటిని ప్రమాద స్థలానికి చేరారు.

సాయంత్రం కొంత పని వున్నదని, అందువల్ల ఎక్కడకు వెళ్ల వలదని శ్రీ కుమారమంగళం తన పర్సనల్ సెక్రటరీని ఆదేశించారు. శ్రీ కుమారమంగళం కాంగ్రెసులో ప్రవేశించడంలోగల ఆంతర్యాన్ని వివరిస్తూ శ్రీ పి. బి. సూరానీ వ్రాసిన వ్యాసం ప్రచురింప బడిన అక్టోబర్ 31 వ తేదీ 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రికకూడా తేవలసిందిగా శ్రీ కుమార మంగళం ఆదేశించారు. పార్టీలో వుంటూనే పార్టీ అధికారాన్ని హస్తగతం చేసుకోడానే వ్యూహంగా ఆ వ్యాసంలో ఆరోపించినట్లు చెప్పబడుతున్నది.

తన వైఖరిని విశదం చేయడంకోసం ఒక వ్యాసాన్ని తన ప్రయివేట్ సెక్రటరీకి డిక్టేట్ చేయాలని శ్రీ కుమారమంగళం తలచారు.

తమిళనాడులో వుండగా శ్రీ కుమారమంగళం బొగ్గుగనుల జాతీయకరణపై తన పేపర్‌కు తుదిరూపమిస్తున్నారు.

ఏదో డబ్బుకోసం ఆశపడి బ్రీఫ్‌కేసును ఎవరో దొంగిలించి వుంటారని శ్రీ కుమారమంగళం కుటుంబానికి సన్నిహితులైన వర్గాలవారు చెబుతున్నారు. అయితే బ్రీఫ్ కేసులో మంత్రివర్గానికిసంబంధించినకొన్ని కీలకపత్రాలు వున్నందున, అది ఇప్పటికే అనేక చేతులు మారి వుండే అవకాశం లేకపోలేదు.

శ్రీ కుమారమంగళం ఒక ముఖ్యమైన ఫైలును ప్లాస్టిక్ కవర్‌లో పెట్టినట్లు తెలుస్తున్నది. దక్షిణాదిలో విశ్రాంతి తీసుకొంటూ, ఆయన ఆ ఫైలును పరిశీలించినట్లు తెలుస్తున్నది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నియామకానికి సంబంధించి సీనియారిటీని నిర్లక్ష్యం చేయడాన్ని సమర్థిస్తూ, లోగడ వ్రాసిన పుస్తకానికి రెండవ భాగాన్ని కూడా ఆయన వ్రాయడం జరిగింది. పోలీసులు ఆ బ్రీఫ్ కేసును తీసుకొని వెళ్లినట్లు మంత్రి ప్రయివేట్ సెక్రటరీకి బాగా జ్ఞాపకం వున్నది. బ్రీఫ్‌కేసు వెలుపల భాగాన ''మోహనకుమారమంగళం'' అనే పేరుకూడా వున్నట్లు ఫోటోలలో వున్నదని ఆయన చెబుతున్నారు. ప్రమాదస్థలాన్ని, ప్రమాదం వివరాలను టెలివిజన్‌లో చిత్రీకరించిన దృష్ట్యా, టెలివిజన్ చిత్రాలను తిరిగి పరిశీలిస్తే ఈవిషయం నిర్ధారణ కాగలదని కూడా ప్రయివేట్ సెక్రటరీ చెబుతున్నారు.

అందువల్ల బ్రీఫ్‌కేసు విమాన ప్రమాదంలో ధ్వంసమై యుండ వచ్చునన్న వాదన సరికాదని ఆయన భావిస్తున్నారు.

శ్రీ కుమారమంగళంకు తన స్యూట్ కేసును, బ్రీఫ్‌కేసును స్వయంగా తానే తీసుకువెళ్లే అలవాటువున్నది. ప్రయివేట్ సెక్రటరీ ఎప్పుడైనా వాటిని తానే తీసుకొని వస్తానంటే, శ్రీ కుమారమంగళం కేకలు వేసేవారట. పైగా శ్రీ కుమారమంగళం తన బ్రీఫ్‌కేసును ఎవరినీ ముట్టుకొన నిచ్చేవారు కూడా కాదట. అందువల్లనే విమాన ప్రమాదంలో, విమానంలోని అగ్నిజ్వాలా వరకు దగ్ధమైనా, బ్రీఫ్‌కేసు మాత్రం శ్రీ కుమారమంగళం భౌతిక కాయం దగ్గర చెక్కు చెదరకుండా పడివున్నది.

ఇది ఇలా వుండగా బోయింగ్ విమాన శకలాలలో దొరికిన స్వర్గీయ కుమారమంగళంకు చెందిన సామాగ్రిని వెంటనే తమకు అప్పగించ వలసిందిగా ఉక్కు, గనుల మంత్రిత్వశాఖ ఢిల్లీ పోలీసులను కోరింది.

మంత్రికి సంబంధించిన 'బ్రీఫ్ కేసు' పోలీసులవద్ద వున్నట్లైతే వెంటనే అందజేయవలసిందిగా ఉక్కు, గనుల మంత్రిత్వ శాఖ కోరింది.

సుప్రసిద్ధ విద్యాసంస్థ స్థాపితం: 6—6—1949

శ్రీ రామా రూరల్ కళాశాల [గురుకులము]

లాల్‌బహదూర్ గార్డెన్సు - చిలుమూరు

(వయా) అనంతవరం, తెనాలి ఆర్. ఎం. ఎస్. గుంటూరుజిల్లా.

పునఃప్రారంభము / ప్రవేశము } **10—6—1973**

ఐదవ తరగతి నుండి (7వ తరగతి ప్రభుత్వ పరీక్ష తర్ఫీదుతో పాటు) ఆంధ్ర మెట్రిక్ వరకు సుశిక్షణ

మా సంస్థ సామాన్య గ్రామీణమయిన వాతావరణ సంస్థయ్యే నగరాలైన హైదరాబాద్, సికింద్రాబాద్‌లో గల పట్టణాలైన నిజామాబాద్, వరంగల్, మధిర, కృష్ణగిరి, రాజమండ్రి, పాలకొల్లు, ఏలూరు, విజయవాడ, గుంటూరు, నర్సరావుపేట, తెనాలి, బాపట్ల, ఒంగోలు, రేపల్లె, నెల్లూరు, కర్నూలు, అనంతపురంలతోను, ఆత్ ప్రాంతమందును గల తల్లిదండ్రుల నాకర్షించినది. తమ బిడ్డలను పంపి తల్లి దండ్రులు తగు ప్రయోజనాన్ని పొందుచున్నారు. మరియు ప్రవాసాంధ్ర విద్యార్థుల చదువులకు తగు నవకాశ మిచ్చుచున్నది గత సంవత్సరం జరిగిన [illegible] లోనుగాక, సక్రమ పద్ధతులలో నడచిన యొక సంస్థయని మన్ననలందినది. మా సంస్థ విజ్ఞానవంతులు మా సంస్థలోని విశేషాన్ని, వివరాలను గమనించి బిడ్డల విజ్ఞానాభివృద్ధికి దోహదమిత్తురుగాక.

లేబరేటరీ, హాస్టల్ వసతులు కలవు.

నియమావళి వివరములకు ఫోన్ నెం. 39, కొల్లూరు

మేనేజరు, కొలసాని వెంకటసుబ్బయ్య చౌదరి.

ప్రిన్సిపాల్, కె. ఎం. మధుసూదనరావు. M A B Ed.

SUVARNA

ట్రేడ్‌మార్క్ హెచ్చరిక నోటీసు

దిగువ వివరించబడిన ట్రేడ్‌మార్కులు, 1958 సం. రపు ట్రేడ్ అండ్ మర్చండైజ్ మార్క్సు యాక్టు క్రింద సక్రమంగా రిజిస్టరైనట్లు దీనికి సంబంధించిన వారికందరికీ యిందుమూలంగా తెలియచేయడమైనది

మెసర్స్ పి. సి. ఏ. అండ్ కో., పెరిదేపి.

ప్రకాశం జిల్లా (ఆంధ్రప్రదేశ్)

ట్రేడ్‌మార్క్	రిజిస్టర్ నెం.
1. నారసింహలేహ్యం, క్లాసు 5	237329 బి; సరుకు: ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ మరియు మైసూరు రాష్ట్రాలలో అమ్మకానికి నిర్దేశించబడిన ఆయుర్వేదీయ అవుషధం టానిక్కు
2. ప్రతాప కస్తూరి మాత్రలు, క్లాసు 5	237330; ఆయుర్వేద అవుషధం.

పై ట్రేడ్‌మార్కులనుగాని, ఇతరులను వంచించడానికి అవకాశమిచ్చేవిధంగా పోలిన ట్రేడ్‌మార్కులనుగాని పైనపేర్కొన్న అవుషధాల విషయంలో ఎవరైనా ఉపయోగించ కూడదు. మా క్లయింట్లకు చట్టరీత్యా 1958 సం పు. ట్రేడ్ అండ్ మర్చండైజ్ మార్క్సు చట్టం సెక్షన్ 28తో కలిపి చదివిన సెక్షన్ 29 నిర్వచనంప్రకారం చట్టరీత్యాకల ప్రత్యేక హక్కులను భంగపుచ్చడమే కాగలదు కనుక సదరు చట్టం నిబంధనల ప్రకారం వాటిని ఉపయోగించినవారిపై తగిన రీతిని సివిల్ క్రిమినల్ చర్యలు జరుపబడును.

కామత్ అండ్ కామత్

పేటెంట్ అండ్ ట్రేడ్‌మార్క్ అటర్నీస్,

106, అర్మీనియన్ స్ట్రీట్, మద్రాస్—1.

SUVARNA

లోక్‌సత్త చదవండి.

అనన్య సామాన్యమైన ప్రచారంగల

మరాఠీ దిన పత్రిక

విజయవాడలో త్వరలో ప్రారంభం!

శ్రీ జయా ఇన్‌వెస్టుమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు అబిడ్స్ సెంటరు, హైదరాబాద్.

వారు తమ బ్రాంచిని ఏలూరు రోడ్డు, విజయాటాకీసు దగ్గర ప్రారంభిస్తున్నామని సంతోషపూర్వకముగా తెలియచేస్తున్నారు.

ఈ క్రింది గ్రూపులు ప్రారంభింపబడును.

చీటి విలువ	నెలసరి చందా	వాయిదాల సంఖ్య (నెలలు)	సభ్యులు
రు. 20,000	రు 500	40	40
రు. 10,000	రు. 250	40	40
రు. 5,000	రు 125	40	40
రు. 2,000	రు 50	40	40

పై సంస్థకు విజయవాడలో పనిచేయుటకు బిజినెస్ మేనేజర్లు, డెవలప్‌మెంటు ఆఫీసర్లు, ఏజంట్లు కావలయును. ది. 10—6—73న ఉదయం గం 10 00 నుండి 2 00 గం లోపల గాని, తరువాత రోజులలో ఆఫీసు పనిచేయు వేళలలో (ఉదయం 8 నుండి 12 గం, సాయంత్రం 3 నుండి 6) విజయవాడ ఆఫీసు వద్ద ఇంటర్వ్యూకు రావలసినదిగా కోరుచున్నారు.

టి. పి. జె. స్వామి,

మేనేజింగ్ డైరెక్టర్.



సంగ్రహ ప్రకటనలు

వైద్యము

జోసోపురత్నం, ఆ భక రసాయనం. వేసవిలో కూడ పసుపు పిల్లలకు చక్కని టానిక్. సైజోరియా మెడిసిన్స్ బాధలకు మంచిది. జోసోపురం ఫార్మసీ, జోసోపురం (వయా) అంజాజీపేట.

మూలాలవు మరియు భగంధరము

స్త్రీల రహస్యవ్యాధులకు మరియు ఫిస్టులాలకు మా శ్రేయోదేశ అవుషధములు, శీఘ్ర్రమైనవి. విడివోటకు: వాగా హైల్ ఫార్మసీ, 46, ఉమ్మ పార్క్ రోడ్, 17వ క్రాసు, బెంగుళూరు—560055.

ఉరుబ్బిణము పిచ్చకాయ వావు, బుడ్డ వాతరోగము (ప్రత్యేకంగా లోపలి మందులతోను పైపూతలతో నయమగును. రు. 13. 50 Kaviraj R. N. Chakravorthy 24. Debendra Ghosh Road Calcutta-25

నత్తియుందా? డా. సూరల్‌కర్ "అంటి స్టామర్ పెట్టు" వాడి చక్కగా మాట్లాడండి అనేకులు లాభపడారు RAMAKANT Bros. 480 Shanwarapeth Poona-30 ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

కడుపు (వ్రణములు) (ఆపరేషన్ లేకుండు పురుషుల వరుసుల బలహీనత సుఖవ్యాధులు) (స్త్రీల వ్యాధులకు గ్యారంటీ చికిత్స).

లక్ష్మీంద్ర పుష్యంగ్ హోం, (బజా ప్పర్సు) చీరాల, ఒంగోలు జిల్లా, ఫోన్: 259.

వశీకరణకల్పం (నరములకు బలము, పురుషుల్లో కోల్పోయిన శక్తిని యివ్వనము తిరిగి (వ్రస్థింపును సీసారు. 10. కేటలాగు ప్రీ. చరక ఆశ్రమం, ఎ.ఎస్.పురం, విజయవాడ.11

పుస్తకములు

"సంస్కృత పాఠాలు" స్వయంకృషితో చదివి 6 నెలల్లో సంస్కృతము నేర్చుకోండి. తెలుగు లిపి : 8 భాగాలు : ఒక్కొక్క భాగము రు. 1—25 సంస్కృతభాషా సేవామండలి మహబూబాబాద్ పోష్టు, వరంగల్ జిల్లా.

టైప్‌రైటింగ్ స్పీడు, ట్రిక్కుల పుస్తకములు, డిబ్బసులు వగైరా అమ్మబడును. వివరములకు. 20పై. పంపండి. ది మోడరన్ హైస్పీడ్ ఇన్‌స్టిట్యూట్, విజయవాడ—1.

ఇండియన్ రెమిడీస్
బాహ్మణవీధి, విజయవాడ.1

మా వద్ద డా. వై. సూర్యనారాయణరావు గారిచే రచింపబడిన ఆధునిక చికిత్స 3 భాగములు, ఆధునిక శారీర విజ్ఞానము, అలోపతీయ ద్రవ్య విజ్ఞానము, గృహవైద్యము, ఆయుర్వేద విజ్ఞానము, వైద్య విద్యార్థి దొరకును. మా "వినాక్" జనరల్ టానిక్ రక్తవృద్ధికి, బలవృద్ధికి మంచిది. వ్రాయండి.

విద్వాన్ పాఠ్యగ్రంథములు నోట్సుతో: దొరుకునుపొండవియును.

ప్రథమాశ్వాసము 2—50. రఘువంశము 10, 11, 12 సర్గలు 4—00.
వాల్మీకి రామాయణము 5—00
విజయసారథి ప్రచురణలు 7/121 రాముల వారి సన్నిధివీధి, తిరుపతి.

ఎడ్యుకేషనల్

ACCOUNT TEST (ANDHRA PRAdesh) — Guides for Parts: I, II, Executive Officers & P.W.D. Officers Tests available. Apply: Account Test Institute, 12/1-B, Police Commissioner's Office Road, Egmore, Madras-600008.

హోమియోపతి పోస్టు ద్వారా నేర్పబడును. ఎం. డి. హెచ్. ఉన్నత డిగ్రి యివ్వబడును. చక్కటి జీవనావకాశం. ఉచిత వివరములకు:
Premier Homeopathic College, 184, Sector 19-A, Chandigarh.

హోమియోపతి

హోమియోపతి వైద్య విధానవుపై తెలుగులో సమగ్రవంతమైన పోస్టల్ ట్యూషన్ ఇవ్వబడును. ప్రాస్పెక్టస్ కొరకు వ్రాయండి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ,
27—1—24 ఏలూరు రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ—2.

అక్కౌంటెంట్ కండి. నెలకు రు. 20 చొప్పున 6 మాసాల పోస్టల్ ట్యూషన్ బాచిలర్ ఆఫ్ అక్కౌంట్స్ డిప్లొమా (బి. ఎ. సి. ఓ. డి.) ప్రాస్పెక్టస్ను, మొదటిపాఠం ఉచితం సెంట్రల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్, 7/14 దర్యాగంజ్, ఢిల్లీ—6, దయవుంచి ఇంగ్లీషులోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరపండి.

బాలానంద కేంద్రము, గుంటూరు.
(యాజమాన్యమున గల పాఠశాలలు)
(బ్రాడీపేట, అరండల్‌పేట, పట్టాభిపురం, చంద్రమౌళినగర్, పాతగుంటూరులలో) పునఃప్రారంభం 11.6.1973

విద్యతో బాటు సంగీతము, నాట్యము నేర్పబడును. హాస్టల్ సౌకర్యము గలదు. 6వ తరగతి ప్రారంభించబడుచున్నది.

విజ్ఞానము, విజ్ఞానము అయిన హోమియో పతి డిప్లొమా కోర్సు ఇంగ్లీషు, హిందీ మరియు తెలుగు భాషలలో నేర్పబడును. ఉచిత ప్రాస్పెక్టస్ కై వ్రాయండి. డైరెక్టర్ ఆంధ్ర హోమియోపతిక్ కాలేజీ, మచిలీపట్నం, ...—3.

అమ్మకం

ట్రాక్సి మీటర్లు: AEW TOKYO కావలసిన వారు అద్దేపల్లి అండ్ కంపెనీ, 23, ఎర్రబాలుచెట్టివీధి, మద్రాసు—600001, ఫోన్: 23509 (గ్రామ్స్: "SATSADAN" సంప్రదించండి.

విజయవాడలో రాహుల్ టాకీస్, పూర్వశిపిసనాల మధ్య 1,200 చ.గ. ఖాళీస్థలం అమ్మబడును.
వెంకటేశ్వర టాకీస్, ఏలూరును సంప్రదించండి. ఫోన్: 155.

80 ఎకరాల భూమి, రేణిగుంటలో తిరుపతి—రేణిగుంట రోడ్డు మీద, రేణిగుంట రైల్వే స్టేషనుకు మైలు దూరంలో ఇండ్ల జాగాలకు గాను యిదివరకే తయారు చేయబడిన లేఅవుట్ కలిగియున్నది. బాక్సు నం. 3. 75 కేరాఫ్. ఆంధ్రప్రభ, విజయవాడ.3 కు వ్రాయండి.

జ్యోతిష్యము

మలయాళ హస్త సాముద్రికశాస్త్ర కొన్నిరాష్ట్ర బహుమతులుపొందిన, శ్రీమహాదేవి ఉపాసకులు కిషన్‌స్వామిజీ వున్నారు. బృందావన్‌లాడ్జి, విజయవాడ 2. 30 6.73 వరకు.

కావలెను

రేడియోలు, ట్రాన్సిస్టర్లు రిపేరింగ్ మెకానిక్కు నుండి అప్లికేషన్లు కోరబడుచున్నవి.
శ్రీ సత్యనెంకట శ్రీనివాసా రేడియో అండ్ ఎలక్ట్రికల్స్, ఆచంట, ప.గో. జిల్లా.

"జట్" ప్రతిజిల్లా, టవునులో ఏజెన్సీ కావలెను. వివరములకు:
JAI TRADING CORPORATION, P.B. No. 442, MADRAS-5.

ఒక ఫిలిం డిస్ట్రిబ్యూటింగ్ సంస్థకు అసిస్టెంటుగా పనిచేయుటకు అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరబడుచున్నవి. వివరాలు:
1. "చార్టు ప్రోగ్రామింగ్" నిర్వహణ అక్కౌంటుల్లో అనుభవం వున్నవారు.
2. అనుభవం కల స్టెనోగ్రాఫర్లు
బాక్సు నెంబరు 3176 కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—3 కు ధరఖాస్తులు పంపండి.

ఏజంట్లు కావలెను

1974 బొమ్మల కాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు. 160 డిజైన్లు. 35% కమీషన్. ఉచిత వివరాలకు వ్రాయండి.
LION OFFSET WORKS, P.B. No. 183, Civakasi.

1974 నూ బొమ్మల కాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. బహు పెద్ద అల్బం. 45% కమీషను. ఉచిత వివరములకు:
PUSHPAM PROCESS, P.B. No. 123, SIVAKASI-626163.

ప్రకటన

క్రిమినల్ లాయర్లు, నేరపరిశోధక, అవినీతి నిరోధక సంస్థలు మరియు ఇతరులు తమ క్రిమినల్ కేసులలో సాంకేతిక, శాస్త్రీయ పరమైన సలహాలకై ఆధునాతన పద్ధతులలో నేరశాస్త్ర పరిశోధనలలో తర్ఫీదు పొందినవివుణుని సంప్రతించండి. చిరునామా:
KARRA KAMESWARA RAO, B.Sc., LL.B., A.I.C (Forensic) (Calcutta) M.I.A.F.S. A-6, Malakpet, Hyderabad-500036.

కొటేషను నోటీసు

ROC. No. 3773/72-G: Dt. 19-5-73
మ్యునిసిపల్ ఆఫీసు, శ్రీకాకుళం

ఈదిగువ తెల్పిన పై జాలుంగల ఇనుప కడ్డీలను (M.S. Rounds) సప్లయి చేయుటకుగాను సీలువేసిన కొటేషన్లు తేదీ 22—6—73 దీ శుక్రవారము సాయంత్రము గం. 4—00 ల వరకు పురపాలక సంఘ కార్యాలయమునందు మ్యునిసిపల్ కమీషనరువారిచే గాని, వారి అధికారము పొందిన వారిచేగాని తీసుకొనబడును.

కొటేషను షెడ్యూలును ఆఫీసు పని చేయు వేళలలో పురపాలకసంఘ ఖజానాలో రూ 2—04 లు చెల్లించి తే 21.6.73దీ సాయంత్రము గం. 4—00 లోగా మున్సిపల్ ఇంజనీరువారి కార్యాలయమునుండి పొందవచ్చును.

వ. నెం.	కావలసిన ఇనుప కడ్డీలు వ్యాసము.	
1.	6 m.m.	1138 lbs
2.	10 m.m.	28783 "
3.	12 m.m.	53120 "
4.	18 m.m.	1076 "
5.	20 m.m.	4632 "
6.	22 m.m.	563 "
7.	24 m.m.	928 "
8.	25 m.m.	3178 "
		97,608 lbs or 43.57 Tonnes.

ఎస్టిమేటు మొత్తము రు 79428 సరఫరా చేయవలసిన గడువు. మూడు నెలలు.

(సం.) ఎం. గోవిందరాజు,
కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.

టెండరు నోటీసు

ఆఫీసు ఆఫ్ ది విశాఖపట్నం కోఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సు లిమిటెడ్, నెం.బి.1351 (సూపర్‌బజార్) విశాఖపట్నం

ఈ క్రింది పనికి మేనేజింగ్ డైరెక్టర్, సూపర్‌బజార్, విశాఖపట్నంచే సీలువేయబడిన టెండర్లు 25.6.1973 తేదీ సాయంత్రం 4.00 గంటల వరకు ఆహ్వానించబడుతున్నవి. అవి అదేరోజున సాయంత్రం 4.30 గంటలకు తెరువబడును.

"ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఆవరణలో దాల్ మిల్లు (పప్పుల ఫ్యాక్టరీ) స్థాపనకు కొరుగేటెడ్ గాల్వనైజుడు ఐరన్ షీట్లు కప్పు గల భవనం నిర్మాణం" రు. 41,000—
ఎర్నెస్టుమనీ ధరావత్తు: రు. 1,000—

టెండరు ఫారాలు సూపర్‌బజార్, అకౌంట్స్ ఆఫీసర్‌కు ఈ పని పేరున రు. 5—చెల్లించి తీసుకొన్న నగదు రసీదు చూపి మేనేజింగ్ డైరెక్టర్, సూపర్‌బజార్ వారి నుంచి 15.6.1973 నుండి 25.6.1973వరకు బజారు పనిచేసే అన్ని రోజులలోను టెండరు ఫారాలు పొందవచ్చు.

సూపర్‌బజారుచే సూపర్‌బజార్ గోడవున్ వద్ద సిమెంటు ఉచితంగా సప్లయి చేయబడుతుంది ఖాళీ గోనెసంచులు తిరిగి యిచ్చి వేయ్యాలి.

మేనేజింగ్ డైరెక్టర్.

నెం. 255/73 తేది: 6.6.1973
టెండరు నోటీసు
వరంగల్ జిల్లా: మహబూబాబాద్ తాలూకా మహబూబాబాద్ గ్రామ పంచాయితి

మహబూబాబాద్ గ్రామ పంచాయితీకి ఈ క్రింది చూపబడిన సామానులు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు 20.6.73 బుధవారం సాయంత్రం 4 గంటల వరకు వరంగల్ జిల్లా మహబూబాబాద్ తాలూకా మహబూబాబాద్ గ్రామ పంచాయితీ కార్యనిర్వహణాధికారిగారిచే గాని లేక వారి వలన అధికారము పొందిన వారిచే కాని కోరబడుచున్నవి. అదేరోజు సాయంత్రం గం. 5లకు హాజరైన టెండరుదారుల సమక్షములో తెరువబడును.

వ.నెం. వస్తువుల వివరములు:
1. ఆలం (నీటిలో కల్పునటిక) ఒక మెట్రిక్ టన్ను.
2. బ్లీచింగ్ పౌడరు 500 కిలోలు.
3. పినాయిలు 25 లీటర్లు

ఎ. దేవేందర్‌రావు,
కార్యనిర్వహణాధికారి, గ్రామపంచాయితీ, మహబూబాబాద్, వరంగల్ జిల్లా

నెం. 256/73 తేది: 6.6.1973
వరంగల్ జిల్లా: మహబూబాబాద్ తాలూకా మహబూబాబాద్ గ్రామ పంచాయితి

మహబూబాబాద్ గ్రామ పంచాయితీ తాలూకు ఈ క్రింది పనులు చేయుటకు కంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు పిలువటమైనది. సదరు టెండర్లు ది. 20.6.73 తేది బుధవారము మధ్యాహ్నం 12గం.ల నుండి సాయంత్రం 5గంటల వరకుమాత్రమే ఈ క్రింద సంతకము చేసిన వారిచే గాని లేక వారి అనుమతి పొందిన మరియొకరిచే గాని స్వీకరించబడును. టెండరు దరఖాస్తుతో ధరావత్తుగా చెల్లించిన రసీదు జతపరచవలయును. టెండరు షరతులు తదితర వివరములున్నూ పంచాయితి కార్యాలయము పనిచేయు వేళలందు తెల్సుకొనవచ్చును.

పని వివరములు :

1. పంచాయితి ట్రావెలర్సు బంగ్లా ముందు (3) మూడు గదులు నిర్మించుట.
ఎస్టిమేటు రు 11,000
ధరావత్తు రు. 550
2. పంచాయితి బందెల దొడ్డిలో షెడ్డు నిర్మాణము మరియు మరమ్మత్తులు చేయుట.
ఎస్టిమేటు రు. 5000
ధరావత్తు రు. 250

ఎ. దేవేందర్‌రావు,
కార్యనిర్వహణాధికారి, గ్రామ పంచాయితి, మహబూబాబాద్, వరంగల్ జిల్లా.

నెల్లూరు జిల్లా, ఆత్మకూరు గ్రామ పంచాయితీకి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే తే. 20.6.73ది ఉదయం 11 గంటల వరకు ఈ దిగువ పేర్కొన్న వస్తువులు సప్లయి చేయుటకు సీలుటెండర్లు కోరబడుచున్నవి. దాఖలు కాబడిన టెండర్లు అదేరోజు ఉదయం 11.30 గంటలకు తెరువబడును. సదరు వస్తువులకు ఎదురుగా చూపబడిన డిపాజిట్టు చెల్లించి రశీదు టెండరుతో దాఖలు చేయవలయును. టెండరు షరతులు మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలిసికొనవచ్చును.

1. 1973—74 సంవత్సరమునకు ప్రజారోగ్య సిబ్బందికి, మినిషియల్ సిబ్బందికి కాకి యూనిఫారము దుస్తులు సప్లయి చేయుట.
చెల్లించవలసిన డిపాజిట్టు రు. 50—
2. 1973—74 సంవత్సరమునకు ప్రజారోగ్య సిబ్బందికి మినిషియల్ సిబ్బందికి పాదరక్షలు చేయుటకు కొటేషన్లు.
చెల్లించవలసిన డిపాజిట్టు రు. —
3. 1973—74 సంవత్సరమునకు లైటింగ్ ఆర్టికల్సు సప్లయి చేయుటకు (40 డబ్బాల్స్ బల్బులు, ఇత్తడి హోల్డర్లు 2'' ట్యూబ్‌లైట్లు, చోక్సు, స్టార్టర్లు)
చెల్లించవలసిన డిపాజిట్టు రు. 50—

ఎన్.బి: ఆయిట్టమము 3 నకు ఎలక్ట్రికల్ ఆథరైజుడు లీలర్సు మాత్రమే టెండరు దాఖల చేయువలయును.

ఆత్మకూరు, (సం)పి.రాధాకృష్ణమూర్తి.బి.వి.
7—6—73 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ది ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
(రామగుండం డివిజను)
(భారత ప్రభుత్వ సంస్థ)

పత్రికా ప్రకటన నెం. 38

గోదావరిఖనివద్ద రామగుండం ప్రాజెక్టుకు ఈ క్రింది ఉద్యోగాలకు భారతీయ పౌరుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి.

1. స్టెనో అసిస్టెంటు :
జీతం స్కేలు: రు. 210—10—270—15—450 (కనీసం స్కేలు మీద మమారుగా కిట్టే మొత్తం వేతనం రు. 458—)
స్పెసిఫికేషన్స్: (గ్రాడ్యుయేట్ రెండేళ్ల అనుభవంతో. స్టెనోగ్రఫీలో నిమిషానికి 100 మాటలు, టైపింగులో 50 మాటల స్పీడు కలిగి వుండాలి. డ్రాఫ్టింగ్, ఫైలింగ్, కరస్పాండెన్సు బాగా తెలిసి వుండాలి.
వయస్సు: 35 సం.రాల లోపు

ఉద్యోగాలలో 25% షెడ్యూల్డ్ కులాలు/షెడ్యూల్డు జాతులకు 17½ శాతం మాజీ సైనిక సిబ్బందికి రిజర్వు చెయ్యబడినవి. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులు, మాజీ సైనిక సిబ్బంది విషయంలో తగు అర్హతలు కల అభ్యర్థులు లభించని పక్షంలో సమర్థులైన యితర అభ్యర్థులచే ఈ ఉద్యోగాలు భర్తీ చెయ్యబడగలవు. ఇతర విషయాలు సమంగా వుండగా తమ పేర్లు ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజీలలో నమోదుచేయించు కొన్న వారికి, రక్షణ సిబ్బందిపై ఆధారపడి వున్నవారికి ప్రాధాన్య మీయబడును.

అర్హతానుభవాలు, సమర్థత కల వారికి హెచ్చు ప్రారంభ జీతం యివ్వడం విషయమై యోచించబడగలదు. ఈ ఉద్యోగాలకు జీతం గాక కంట్రిబ్యూటరీ ప్రావిడెంట్ ఫండ, రిటైర్మెంటు గ్రాట్యుయిటీ, ఫామిలీ పెన్షన్ స్కీము, తనకు కుటుంబానికి ఉచిత వైద్య సహాయం, సెలవు ప్రయాణ సౌకర్యాలు, యాజమాన్యంచే సమయానుగుణంగా మంజూరు చెయ్యబడే యితర అలవెన్సులు కలవు.

ఈ వివరాలతో స్వయంగా వ్రాసిన దరఖాస్తులు (ఏ) దరఖాస్తు చేసిన ఉద్యోగం (బి) పూర్తి పేరు (సి) తండ్రిపేరు (డి) వయస్సు, పుట్టిన తేదీ (ఇ) షెడ్యూల్డు కులాలు/జాతులు (ఎఫ్) విద్యార్హతలు, స్పెషల్ అర్హతలు (జి) ప్రస్తుత చిరునామా (హెచ్) దగ్గరి రైలు స్టేషను (ఐ) శాశ్వత చిరునామా (జె) ఇంతవరకు చేసిన ఉద్యోగాలు (ప్రతి ఉద్యోగానికి తీసుకున్న జీతం, సర్టిఫికెట్లు, యోగ్యతాపత్రాల నకళ్లు, ఫైనాన్సు మేనేజరు, ది ఎఫ్.సి.ఐ. లిమిటెడ్, (రామగుండం డివిజన్) హైదరాబాద్—34 పేర రు. 5—లకు క్రాస్ చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు (షెడ్యూల్డు కులాలు/జాతుల అభ్యర్థులైతే రు 1.25) వాపసు యివ్వబడదు, జతపరచినవి దీ సీవియర్ పెర్సనల్ ఆఫీసర్, ది ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (రామగుండం డివిజన్) 'షీష్‌మహల్' రోడ్ నెం.7 బంజారాహిల్స్, హైదరాబాద్—34 ఆంధ్రప్రదేశ్‌కు 6—7—1973న గాని అంతకు ముందుగాని చేరవలెను.

గవర్నమెంటు/సెమీ గవర్నమెంటు లేదా ప్రభుత్వ రంగంలోని సంస్థలలో పనిచేస్తున్న అభ్యర్థులు డిపార్టుమెంటు ద్వారానే దరఖాస్తు చెయ్యవలెను. సాధారణంగా వారు ట్రాన్సుఫర్ లేదా ఫారిన్ సర్వీస్ టెరమ్స్‌పై తీసుకొనబడరు. అర్హత వున్నంత మాత్రాన ఇంటర్వ్యూకు పిలిపించబడాలనే అధికారం దరఖాస్తులకు వుండదు.

పై ఉద్యోగానికి పిలిపించబడిన వారికి అతి తక్కువ దారిలో లెక్కవేసి రాకపోకల చార్జి యివ్వబడును.

గడువు తేదీకి పిమ్మట అందిన దరఖాస్తులు, పోస్టల్‌ఆర్డరు జతపరచబడని దరఖాస్తులు వివరాలు అసంపూర్తిగా వున్న దరఖాస్తులు తిరస్కరించబడగలవు. ఇసిఐలు/ఎస్‌టిలు దరఖాస్తు రుసుము చెల్లించనక్కర లేదు.

సెలెక్షన్ విషయంలో మేనేజిమెంటుదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరాలు జరపబడవు. ఏ రూపంలో కాన్వాసింగ్ జరిగినా అది పై ఉద్యోగానికి అభ్యర్థుని అనర్హుని చెయ్యగలదు.

సంగ్రహ ప్రకటనలు
FINANCIAL

భూమి కట్టడము, షాపులు థియేటరు గొడౌనములు, మిల్లులు, ఫ్యాక్టరీలు, స్థలం కొనుట వగైరాలకు అభివృద్ధి నిమిత్తం ఋణం కైదాలో రూపాయలనుంచి లక్షల రూపాయలవరకు పెట్టుబడి లభించగలదు. వివరములకు: SHAH & COMPANY 107 C. P. Tank Road, Bombay-4 ఉత్తరములు ఇంగ్లీషులోనే వ్రాయవలెను) ఫోన్ నెం. 339092

లాటరి

ది. 10—6—1973 న జరుగవలసిన 53వ డా మైసూరు స్టేట్ లాటరీ 17.6.1973న జరుగును. మా వద్ద ఎల్లప్పుడూ హోల్‌సేల్ గాను, రిటెయిల్ గాను అన్ని స్టేట్‌లాటరి టిక్కట్లు దొరుకును.
వనదుర్గా ఏజన్సీ
హోటల్ దుర్గాభవన్ బిల్డింగ్స్,
విజయవాడ—2

ఈ ఏడాది 20 లక్షల టన్నుల గోధుమ దిగుమతి

విదేశాలనుండి ఆహారధాన్యాలను సహాయంగా స్వీకరించరాదని ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 9 : వచ్చే నవంబర్, డిసెంబర్ లోగా ప్రభుత్వం విదేశాలనుండి మొత్తం 20 లక్షల టన్నుల మేరకు గోధుమను దిగుమతి చేసుకొన గలదని తెలుస్తున్నది.

కేంద్ర మంత్రివర్గ ఆర్థిక వ్యవహారాల ఉపసంఘం రాజకీయ వ్యవహారాల ఉపసంఘం, నిన్న సంయుక్తంగా సమావేశమై ఖరీఫు పంట మార్కెట్టులోకివచ్చేలోగా ప్రజలకు అవసరం కాగల ఆహార ధాన్యాలను గురించి పరిశీలన జరిపినాయి. వచ్చే నవంబరు నాటికి ఖరీఫుపంట మార్కెట్టులోకి రాగలదు. ఆలోగా సుమారు 20 లక్షల టన్నుల గోధుమ దిగుమతి చేసుకుంటే అవసరాలకు సరిపోగలదని ఈ సమావేశంలో కేంద్రమంత్రులు అభిప్రాయపడినట్లు తెలుస్తున్నది.

రాబీ సీజనులో సుమారు 80 లక్షల టన్నుల గోధుమను సేకరించాలని ప్రభుత్వం గోధుమ వాణిజ్యం స్వాధీనం సందర్భంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకున్నది. అయితే, ప్రస్తుత అంచనాల ప్రకారం 60 లక్షల టన్నులకు మించి సేకరించడం సాధ్యం కాకపోవచ్చునని ప్రభుత్వ వర్గాలవారు భావిస్తున్నారు.

నిన్న జరిగిన కేంద్ర మంత్రివర్గం ఉపసంఘాల సంయుక్త సమావేశానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అధ్యక్షత వహించారు. ఆహార ధాన్యాల పరిస్థితి నే కాక, దేశంలో ధరల పరిస్థితి విదేశీమారకపు నిధుల నిల్వల పరిస్థితి మొదలైన అంశాలపై కూడా నిన్నటి సమావేశంలో పరిశీలన జరిగింది.

ధరల పెరుగుదలపై నిన్నటి సమావేశంలో పలువురు మంత్రులు ఆందోళన వెల్లడించినట్లు తెలుస్తున్నది. ఈ ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్‌లోని లోటును సాధ్యమైనంత తక్కువగా ఉంచడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని మంత్రులు సూచించారు.

ఈ సంవత్సరం బడ్జెటులో లోటు రు. 850 కోట్ల వరకు ఉండవచ్చునని ప్రస్తుత అంచనాల వలన తేలుతున్నది. బడ్జెట్ ప్రతిపాదనలను రూపొందించినవాటి అంచనాలకంటే ఇది రు. 300 కోట్లు ఎక్కువ.

డిశెంబరులోగా విదేశాలనుండి 20 లక్షల టన్నుల గోధుమను ఖరీదు చేయవలసి ఉన్న దృష్ట్యా, ఇందుకు అవసరమైన విదేశీ మారకపు నిధుల కొరకై ఈ మారకపు నిధులను పొదుపు చేయడం అవసరమని నిన్నటి సమావేశంలో నిర్ణయించారు. విదేశాలనుండి ఆహార ధాన్యాలను ఖరీదు చేయడమే కాని, సహాయంగా స్వీకరించే ప్రసక్తి లేదని ప్రభుత్వం నిర్ణయించుకున్నది.

ఈ సంవత్సరంలో వర్షాలు మామూలుగా పడినట్లయితే పంటల పరిస్థితి మెరుగుపడ గలదని ఫలితంగా ధరలు కొంతవరకు తగ్గగలవని ప్రభుత్వం ఆశిస్తున్నది.

వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్ సిఫారసులపై నిన్న మంత్రివర్గ ఉపసంఘాల సమావేశంలో చర్చ జరగ లేదు. ఈ సిఫారసులపై ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రుల అభిప్రాయాలను తెలుసుకోవాలని కేంద్రం భావిస్తున్నది. ఇందుకొరకు వచ్చే వారంలో ముఖ్యమంత్రుల సమావేశం జరుగుతుంది.



దక్షిణ మధ్య రైల్వే

లాస్ట్ ప్రాపర్టీ ఆఫీసులలో పడివున్న కన్‌సైన్‌మెంట్లు ప్రతి స్టేషన్ ఎదుట సూచించబడిన తేదీలలో ఉదయం 10.00 గంటలకు వేలంద్వారా అమ్మబడును.

విజయవాడ తారాపేట	25—6—73, 26—6—73
,, పార్సిల్ ఆఫీసు	27—6—73, 28—6—73
రాజమండ్రి గుడ్స్ అండ్ పార్సెల్స్	29—6—73

షరతులకు వివరాలకు దయచేసి ఆయా స్టేషన్ సూపరింటెండెంట్లను, మాస్టర్లను సంప్రదించండి.

డివిజనల్ సూపరింటెండెంట్
(కమర్షియల్ బ్రాంచి) విజయవాడ.

పశువుల వేలము

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయము

ఆల్ ఇండియా కో ఆర్డినేటెడ్ రీసెర్చి ప్రాజక్టు ఆన్ కాటిల్.
లాంఫారం — గుంటూరు—2.

ది. 17—6—1973 తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు లాం పశువుల ఫారం గుంటూరు—2 ఆవరణలో ప్రాజెక్టుకు చెందిన ఒంగోలు జాతిని సుమారు 6 ఆవులు, 9 పెయ్యదూడలు, 6 కోడె దూడలు, (1 సం లోపు) వేలం వేయబడును.

ఈ వేలంలో పాల్గొనదలచిన వారు ముందుగా రు.100 — లు ధరావత్తు కట్టి పాటలో పాల్గొనవచ్చును. ధరావత్తు సొమ్ము వేలం అయిపోయిన పిదప వేలంలో నెగ్గిన వారికి వాపసుయివ్వబడును. వేలంలో నెగ్గిన వారు సదరు వేలం సొమ్మును పూర్తిగా చెల్లించి మరుసటిరోజు లోపుసతీసుకొని వెళ్ళవలయును. వేలమునకుసంబంధించిన తదితర నిబంధనలు ఖాయపరచుట యందు లాం పశువుల ఫారం సైంటిస్టువారిదే తుది నిర్ణయం మిగతా వివరములు ఆఫీసు పనిచేయు సమయములో తెలుసు కొనవలయును.

ఇట్లు,
కె. నరసయ్యనాయుడు,
సైంటిస్టు ఇన్‌చార్జి.

తమిళనాడు ఫారెస్టు డిపార్టుమెంటు శాండల్ వుడ్ సేల్స్

తమిళనాడు అటవీ శాఖకు చెందిన అర్ధ సంవత్సర శాండల్‌వుడ్ (చందన చెక్క) అమ్మకాలు 4—7—1973 తేదీని బుధవారం నాడుఉత్తర ఆర్కాట్‌జిల్లాలోని తిరుపాత్తూర్ లోను (500 టన్నులు) 6—7—1973 శుక్రవారంనాడు కోయంబత్తూరుజిల్లాలోని సత్యమంగళంలోను (200 టన్నులు) జరుగును.

వివరాలకు దయవుంచి జిల్లా ఫారెస్టు ఆఫీసర్, తిరుపాత్తూర్ డివిజన్, తిరుపాత్తూర్ ఉత్తర ఆర్కాట్‌జిల్లా నుంచి జిల్లా ఫారెస్టు ఆఫీసర్, కోయంబత్తూర్ నార్త్ డివిజన్, ఈరోడ్— 3 (కోయంబత్తూర్ జిల్లా) నుంచి పొందవచ్చును.

జి. జె. రాజాసింగ్,
కన్సర్‌వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్,
సేలం సర్కిల్, సేలం—7.

రెండువర్గాల బొగ్గుగని కార్మికుల ఘర్షణ

ధన్‌బాద్, జూన్ 9 : ఇక్కడికి దాదాపు 35 కిలోమీటర్ల దూరంలోగల కుసుండా బొగ్గుగని వద్ద మార్క్సిస్టు పార్టీ నాయకత్వాన గల కొంతమంది పనివారిని చెదరగొట్టడానికి పోలీసులు భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ సెక్యూరిటీ గార్డులు 25 వరుసలు కాల్పులు జరిపినట్లు నిన్న ఇక్కడికి ఆలస్యంగా అందిన సమాచారం ప్రకారం తెలియవచ్చింది.

ఆత్మరక్షణకోసం ఈ కాల్పులు జరిగినట్లు అధికార వర్గాల ద్వారా తెలియ వచ్చింది. గుంపులు దాడి జరిపిన ఫలితంగా ఎనిమిదిమంది పోలీసు సిబ్బంది, ఏడుగురు సెక్యూరిటీ గార్డులకు గాయాలు తగిలాయి.

మార్క్సిస్టు పార్టీకి చెందిన ఒక వ్యక్తి చందాలు వసూలు చేయడానికి బొగ్గుగని దగ్గరకు వెళ్లినప్పుడు అసలుతగాదా ప్రారంభమైంది. ఐ. ఎన్. టి. యు.సి. కి చెందిన కార్మికులు ఆ వ్యక్తిపై దౌర్జన్యం జరిపినట్లు తెలియ వచ్చింది. ఆ తరువాత మార్క్సిస్టు పార్టీకి చెందిన కార్మికులు ఒక ఊరేగింపు జరిపి కొంతమంది ఐ. ఎన్. టి. యు. సి. కార్మికులపై దౌర్జన్యం జరిపి, వారి యూనియన్ కార్యాలయంపై దాడిజరిపి చిందర వందర చేశారు. పోలీసు సిబ్బంది, సెక్యూరిటీ గార్డులు ఈ సందర్భంగా కలుగజేసుకోగా వారిపై కూడా దాడి జరిగింది. ఆ ప్రాంతానికి వెళ్లిన అదనపు పోలీసు సూపరింటెండెంటు అక్కడ వెయ్యి మందికి పైగా వ్యక్తులు విల్లంబులు, ఇతర మారణాయుధాలనుకలిగివున్నట్లు కనుగొన్నారు.

సంజీవయ్య స్మారక పాఠశాలకు సలం

హైదరాబాద్, జూన్ 9 హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సికిందరాబాద్ లాల్ గూడాలో ప్రాథమిక పాఠశాలను నిర్మించే నిమిత్తం 800 చదరపు గజాల విశేషన స్థలాన్ని దామోదరం సంజీవయ్య మెమోరియల్ ఎడ్యుకేషన్ సొసైటికి 'లీజ్' గా యిచ్చింది.

ఈ పథకానికి రు. 3 లక్షలు వ్యయ మవుతుంది.

ఈ భవనం శంకుస్థాపన కార్యక్రమాన్ని గురువారం కార్మిక శాఖ కేంద్రమంత్రి శ్రీ జి. వెంకటస్వామి నిర్వహించారు.

సివిల్‌బోర్డు స్పెషల్ ఆఫీసరు శ్రీ పి. ఎస్. శాస్త్రి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు ఎస్. రామకృష్ణయ్య, (డి. ఇ. ఒ.) ఎం. బి. రాజ్ఞ, అబ్దుల్ ముక్తార్ మాజీ మంత్రి ఎం. ఆర్. క్రిష్ణారావు (ఫళ్ళు త్తులు ప్రసంగించారు.

శ్రీ వెంకటస్వామి ప్రసంగిస్తూ, పాఠశాల నిర్మాణానికి సాంఘిక సంక్షేమ నిర్వాగం నిజాం చారిటబుల్ ట్రస్టు ఆర్థిక సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సొసైటి ప్రధాన కార్యదర్శి శ్రీ జె. వాల్మీక్ వందన సమర్పణ చేశారు.

సూరజ్‌మల్స్ నాణ్యమైన వజ్రాలు గ్యారంటీయైన 22 క్యారట్ బంగారు నగలు
313, నేతాజీ రోడ్. మద్రాసు-1.

ఉదర వ్యాధులకు సదారోగ్యానికి అగ్నిరాజ్
డాకా ఆవుషధాలయ (ప్రై లిమిటెడ్ (ఆధునిక ఆయుర్వేదిక్ సంస్థ) 11, కృపానాద్ లేన్, కలకత్తా—5.
ప్రతి చోట స్టాకిస్టులు కావలెను.
(ఇంగ్లీషులోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపవలెను)

వాయిదాలపై ట్రాన్సిస్టర్
ఇప్పుడు ప్రసిద్ధమైన 1973 మోడల్ 5 సం. రాల గ్యారంటీ, వాటర్‌ప్రూవు ఆల్‌వరల్డ్ తోషిబా, ట్రాన్సిస్టరు. మంచి కాబినెట్‌లో రంగుదీపం అమర్చబడినది నెలకు రు 5/- లకే లభిను ంది ధర రు 165 కు తగ్గించబడింది. కొనేవారు పేరు, చిరునామా ఇంగ్లీషులో స్పష్టంగా రాసి పంపాలి రేడియో పార్సిల్‌ద్వారా పంపబడుతుంది
VIJAY SALES (APV) Arjun Nagar, New Delhi-16





మీ ప్రత్తి పంట అధిక దిగుబడిని పొందుటకు ప్లెనోఫిక్స్ అవసరము.
పిచికారి చేయబడిన "ప్లెనోఫిక్స్" ఉపయోగించుట వలన పూత మరియు గుడ్డలు రాలిపోకుండ ఉండును క్రమపరచి దిగుబడిని అధికము చేయవచ్చును అనేక సంవత్సరాల నుండి ప్రత్తి పంటకు "ప్లెనోఫిక్స్" ఉపయోగించడం జరుగుచున్నది అనుకూల, తృప్తికరమైన ఫలితాలనిస్తుంది. అసలైన ఉత్పత్తిని మీరు ఉపయోగిస్తున్నది లేనిది మీరు గట్టి నమ్మకముంచాలి నకిలీ వాటిని గురించి జాగ్రత్త మీ పంటయే మీకు అమూల్యం
M&B May&Baker
మే & బేకర్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి కలకత్తా గౌహతి • ఇండోర్ లక్నో మద్రాసు న్యూ ఢిల్లీ • పాట్నా
"ప్లెనోఫిక్స్" బ్రాండు ఎన్ ఏ ఏ యొక్క ఉత్పాదన • రిజిష్టర్డు ట్రేడ్ మార్కు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు ప్రాజెక్టు విభాగము
నాగార్జున సాగర్ ప్రాజెక్టు కుడి కాలువ

టెండరు నోటీసు నెం. 2/73—74

1. ఈ దిగువ నుదహరించిన పనులకు గాను సీలువేసిన టెండర్లు, నాగార్జునసాగర్ కాలువల సూపరింటెండింగ్ యింజనీరు వారిచే కారెంపూడి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి ఆఫీసు నందు తేది 3—7—73న సాయంత్రం గం 4—00 వరకు తీసుకొనబడి, అదే రోజున సాయంత్రం గం 4—30లకు తెరువబడును.

వ.నెం.	పనిపేరు	ఎర్నెస్టుమనీ డిపాజిట్ రు.	ఒకటెండరు ఫారం ఖరీదు రు.	కంట్రాక్ట్ కాలపరిమితి	అర్హులైన రిజిష్టర్డు కంట్రాక్టర్లు
1.	నాగార్జునసాగర్ కుడి కాలువపై కి.మీ 94.448 (మైలు 58/5+330)వద్ద ఇన్‌లెట్ మరియు అవుట్‌లెట్ నకు డైవర్షన్ ఛానల్ త్రవ్వుట.	11,050	31—00	9నెలలు	1,2,3 తరగతులు

2) చేసిన పని విలువ నుండి 7½ శాతము అదనపు సెక్యూరిటీ డిపాజిట్‌గ బిల్లుల నుండి పట్టుకొనబడును.

3) టెండరు ఫారముల కొరకు ధరఖాస్తులు తేది 20—6—73 లోపున ఈ ఆఫీసునకు గాని, కెనాల్సు డివిజన్ నెకరికల్లు గాని చేరులాగున పంపవలయును.

4) టెండరు ఫారములు తేది. 25—6—73 నుండి 29—6—73 వరకు పై ఆఫీసులలో పనిచేయు దినములలో ఉదయము గం.10—30ని. నుండి సాయంత్రము గం. 5—00ల వరకు యివ్వబడును.

5) కంట్రాక్టు ఫారము:— లంప్‌సమ్

6) టెండరు ఫారముల ఖరీదును పేఅండ్ అకౌంట్సు ఆఫీసరు లింగంగుంట్లవారి పేరయే గవర్నమెంటు బ్యాంకులోనైననూ స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా, నర్సరావుపేట నందు చెల్లింపబడునట్లు క్రాస్డు డిమాండ్ డ్రాఫ్టును కొని, సదరు డ్రాఫ్టును టెండరు ఫారముల ధరఖాస్తులో జతపర్చి పంపవలయును. ఈసొమ్ము ఎట్టి పరిస్థితులలోను తిరిగి యివ్వబడదు

7) టెండరుషెడ్యూలు కొనదలచినవారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నందు మొదటి లేక రెండవ లేక మూడవ తరగతి క్రింద రిజిష్టరు చేయించుకొన్న వారై యుండవలయును. వారి రిజిస్ట్రేషను పత్రముల నకళ్లను టెండరు ఫారముల ధరఖాస్తులో జతపర్చి పంపవలెను.

గమనిక:— నాగార్జునసాగర్ చీఫ్ యింజనీరు (కాలువల) వారి వద్ద రు.50,000 సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించిన వారు పైన పేర్కొనబడిన ఎర్నెస్టుమనీ డిపాజిట్‌లో 2/5న వంతు మాత్రమే చెల్లించిన చాలును చేసిన పని విలువలో 3½శాతము చొప్పున అదనపు సెక్యూరిటీ డిపాజిట్ కొరకు బిల్లుల నుండి పట్టుకొనబడును.

కె. వీరాస్వామి,
సూపరింటెండింగ్ ఇంజనీర్సు,
నాగార్జునసాగర్ కాలువల సర్కిల్,
కారెంపూడి, పల్నాడు తాలూకా
గుంటూరు జిల్లా.

కారెంపూడి,
ది. 1—6—73

ఆంధ్రప్రభ

కళా సాహిత్య విజ్ఞాన వేదిక

భారతీయ సంస్కృతి - విశ్వవిశాల దర్శనము - 2

ఆచార్య
శ్రీ యస్వీ జోగారావు

భారతీయ గురుకుల స్నాతకోపన్యాసము చూచినచో విద్యా వ్యాసంగమును పూర్తి చేసి జీవిత రంగంలో ప్రవేశించబోవు శిష్యుని నడవడికి గురువు పెట్టిన యొరవడి యతని వ్యక్తిత్వమునకు కళాయి పెట్టినట్లున్నది.

భారతమును పరిశీలించితిమేని అదొక ధర్మ నిక్షేపము. వేదాంతనిధి. అందు మానవుని ధర్మాచరణమునకు గల ఆవశ్యకత చక్కగా విశదీకరింపబడినది.

"ఒరులేయవి యొనరించిన
నరవర! అప్రియము తన మనంబున
కగు నా యొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మ పథముల
కెల్లన్"

తిక్కన గుర్తించినట్లు భారత ధర్మమార్గము "ధర్మాద్వైతస్థితి". ధర్మాచరణ మేదో పుణ్యము కొరకుని కాక ధర్మము కొరకే ధర్మాచరణము. అప్పుడే దాని స్థితికి స్థిర ప్రకృతి. ధర్మము వేరు ధర్మి వేరు కాదనుటయే ధర్మాద్వైతస్థితి. అంతేకాక ధర్మ స్వరూపుడు, ధర్మ స్వభావుడు, ధర్మము కొరకు బతుకంతా మోడు గట్టినవాడు, తుదకు ధర్మము తోడురాగా బొందితో స్వర్గమునకు అనగా ఉన్నస్థితినుండి ఉన్నత స్థితి వైపు చరించుతుడైన మహోదాత్తపురుషుడుగా పురోగమించిన వాడు, ధర్మదేవత యొక్క అంశాంశావతారముగా ప్రభవించి తదద్వైత తాదాత్మ్యము పొందిన వాడు అయిన ధర్మజుడు ధర్మరాజు కదా భారత నాయకుడు. నాయకు డనగా సర్వకావ్య ప్రయోజనమును వెనువెంట వేసుకొని కథ నెడపట్టి నడిపించువాడు కదా! అందుచేత "ధర్మతత్వజ్ఞులు ధర్మశాస్త్రంబని" సంభావించు భారత ప్రయోజనమునకును నాయకుడైన ధర్మజునకు నభేదము. అదే ధర్మాద్వైతము "యతో ధర్మస్తతో జయః" అన్నది భారత సందేశము. ధర్మము, ధర్మవిగ్రహుడు భగవంతుడును ధర్మజుని పక్షమున నున్నారు. అందుచే ధర్మజునికే జయము కలిగినది. "ధర్మోరక్షతి రక్షితః" అన్నది విశ్వాసము. ధర్మ ధర్మరక్ష అతని యువజ్జీవితదీక్ష. అందుకే ధర్మ మతనిని రక్షించినది. అతని స్వర్గారోహణ వ్యవసాయమున సహధర్మచారిణియు సహోదరులును అతనిని మధ్యే మార్గముననే వీడినను ధర్మదేవత శ్వానము శునక రూపమున చివరంట వెంబడించినది. అనగా ఈ ప్రపంచమును వీడిపోవు నప్పుడు మనవెంటవచ్చునది మన బంధువులును సంపదయును గాదు, మొక్కటే, అని తాత్పర్యము. ఆ ధర్మము ధర్మ ధర్మజుని విశ్వాసమునకు వ్యాసికెక్కిన జంతువు రూపమున అనుసరించిన దనగా మనము ధర్మము నెంత నమ్ముకొన్న అది మనల నంత విశ్వాసమైన శాశ్వతముగా అంటిపెట్టుకొని యుండునని ధ్వని.

రామాయణములోని ప్రధాన రహస్యము గురించి నాకు తోచిన నకాటు వానరసేన రాక్షససేనను నిగ్రహించినది. వానరులు అల్పమానుషులు గదా— రాక్షసులు అమానుషులు గదా, మరి యెలా నిగ్రహించ గలిగిరి? అనగా రాముని ఆశ్రయించి రాముడు మానుషాకృతి తో నున్న అతిమానుషశక్తి

అనగా ఎంతటి లఘు సారులును ఉదాత్త చరితుల నాశ్రయించినచో ఎంతటి అధర్మాకృతియైన ప్రబల శక్తిని గూడ ప్రతిఘటించి లబ్ధవిజయులు కాగలరని.

భవభూతి తన ఉత్తర రామచరితమున శ్రీరామ చంద్రుని అత్యున్నత సంస్కృతి సంపన్నుడైన ఆదర్శమహా వ్యక్తిగా చిత్రించెను. అతని రాముని చూపులో సీతామహాదేవి యెట్టి దనగా:—

"యంగేహే లక్ష్మీ—రియ మమృతవర్తి
ర్నయనయో:
అసావస్యా స్పర్శో వపుషి బహుల శ్చందనరసః
అయం కంఠే బాహుః శిశిర మసృణో
మౌక్తిక సరః
కిమస్యా న ప్రేయో యది పర మసహ్యస్తు
విరహః"

సీతలోని ప్రత్యణువూ ప్రాణమున్నైనది శ్రీరామచంద్రునకు. ఆమె విషయమున ఆయనకు వచ్చినదల్లా ఆనందమే మాత్రమే. ఆ దాంపత్య సంస్కృతి పరమరమణీయముగా నిరూపించినాడు మహాకవి. కాళిదాసుని లోపాముద్రాదుల దాంపత్యము గూడ మధురాతి మధురముగా చిత్రింపబడినది. అలా సీతను ప్రేమించిన భవభూతి పాత్ర శ్రీరామ చంద్రు

"స్నేహం దయాంచ సౌఖ్యంచ యది
వా జానకీ మపి
ఆరాధనాయ లోకస్య ముంచతో నాస్తి
మే వ్యథా".

అని యన్నాడొకచో. లోకమును సేవించుట కవసరమగుచో స్నేహమును, దయను, స్వసౌఖ్యమును, కడకు అర్ధాంగ లక్ష్మియైన సీతామహాదేవిని సైతము విడనాడుట కాయన వెనుదీయడట!

రఘువంశములో మహాకవి కాళిదాసు, సూర్యవంశ సుక్షత్రియ ప్రభువుల గుణశీలములను గూడ చెక్కిన ప్రతిమసుందర ప్రాణకళ ప్రతిష్ఠింపగల మహాశిల్పివలె చిత్రించెను. భట్ట బాణుడు కాదంబరి మహాకావ్యమును పరపగా కపింజలుడు, పుండరీకుడు — మహాశ్వేత, కాదంబరి — చంద్రాపీడుడు — పత్రలేఖ అను పాత్రములందును స్నేహాత్మముగా ఒక పరమ పవిత్రమైన స్నేహ సూత్రము నుంచి ప్రపంచమున వింకే మహాకవియు వీయని యొకమధురాతి మధుర మహత్తర సౌహార్ద సందేశము నందించినాడు. ఆ కావ్యము నందే శుకనాసోపదేశమున మనుజుల శీలవర్తనమునకు చిత్రికలు పట్టినాడు. ఈ విధముగ లోకోత్తర చరిత్రములగు పాత్రములను సృజించి చిత్రించి మన మహాకావ్యము మన మనుగడలకు, నడవడలకు వొజ్జబంతులు దిద్దిరి. "యద్యదాచరతి శ్రేష్ఠః తత్తదేవేతరో జనః" అను గీతా వాక్యమే వాక్యమే మన సంస్కృతి వికాసమునకు పరమ ప్రమాణము గదా!

"Those who have evolved, who have realized their latent possibilities, who are reborn, serve as examples and guides to others."

అను శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ పండితుని వాక్యమిట్టి శ్రేష్ఠజనుల స్వరూపమును నిరూపించుచున్నది. మన శ్రీరాముడు ధర్మజ భీష్మ దుష్యంతాది ధీరోదాత్త మహానాయకు లందరు నిట్టివారేకదా.

సర్వ సంస్కృతికి నాలవాలము మతము. సర్వమతములకు నాలవాలము మనుభవము.

"Religion is fulfilment of man's life, an experience in which every aspect of his being is raised to its highest extent." అని Religion and Culture అనే గ్రంథములో రాధాకృష్ణపండితుని ఒక్కణ ఈ లక్షణము మనమతమునకు సరిగా సరిపోవుచున్నది.

Prof. Arnold Toynbee సిందూ మతమునిట్లు శ్లాఘించినాడు.

"This catholic-minded Indian religious spirit is the way of salvation for all religions in an age in which we have to lear nto live as a single family if we are not to destroy ourselves."

(The Observer, 24 : 10 : 54)

ఆనాటి మన భగవద్గీతలోను, అశోకుని ధర్మ విన్నపలలోను, అక్బరు, కృష్ణదేవరాయలు మొదలగు మన ప్రభువుల దృక్పథములలోను, "A friendly study of the world's religions is a scared duty" అని సెలవిచ్చిన గాంధిమహాత్ముని పలుకులలోను "we are the heirs of the heritage of the whole humanity and not merely of our nation or religion" అని వక్కాణించిన రాధాకృష్ణ పండితుని వాక్కులలోను మనకు కనిపించునదొక్కటే. సర్వమత సౌమనస్యమే, సర్వ భావ సామరస్యమే. సంస్కృతి కీలకమైన యీ సమరస భావధార నానుండి నేటి దనుక భారతీయ రక్తమున ప్రవహించుచునే యున్నది. ప్రపంచమున వివిధ కాలములందు పలుమతములు తమ స్థితి గతులకు ప్రతిస్పర్ధి వ్యాప్తికి పరమతములతో కత్తులు దూసినవి, కయ్యము చేసినవి. ఆ కదన రంగములో అనేక సంస్కృతి ప్రళయములే ప్రగర్భించినవి. మన జాతి, మన మతము వివిధజాతి మతాలతో సాత్త్వలు కలిపినదే గాని కత్తులు దూయలేదు. అందుచేత అనేక పరజాతిమతాల్లు మన దేశములో చోటు చేసుకొన్నవి గాని మన మత మొక్క పరిపీడనము ప్రాకలేదు. మన ప్రభు ఒక్క పరభూమిని ఆక్రమింపలేదు. అది మన వినయము. అది మన సంతుష్టి, సంస్కృతి. అదే చిత్రము! మతమునకు సంస్కృతికి మంచి యను బంధమున్ననూ, మనసంస్కృతి, పరభావములు సాగుచేసినది కాని మన మతముగడప దాటలేదు. మత బీజము నాటిసగాని మొలకెత్తదు. సంస్కృతి సుమములు వెదజల్లిన జాలును పలుపులు గుబాళించును.

కథల యందును, కావ్యములందును, ఒకదేశములందును, ఉపన్యాసము లందును గాదు మన సంస్కృతి విరిసియున్నది. బహిరంతర ములు, ఇంటను బయటను, వ్యక్తియందును సమాజమునందును, తరతరాలనుండి వరవరాల లో ప్రవహించుచున్న నిరంతర సంపదియది. రెండు వేల యేండ్లకు పూర్వము మనపై దండెత్తి వచ్చిన అలెగ్జాండరు క్షేత్ర యాత్ర లను కీర్తించిన గ్రీకు చరిత్ర కారుడొకడు హిందువుల గురించి యిట్లు వాక్రుచ్చినాడట:

"Hindus are remarkable for integrity, so reasonable as seldom to have recourse to lawsuits, and so honest as to require neither locks to their doors nor writings to bind their arguments; they are in the highest degree truthful." — Will Durant's "Our Oriental Heritage."

అవును మరి! వాడు మన వారి సత్యనిష్ఠయు, ఆత్మవిశ్వాసము, అన్యనిరంభము నట్టివి.

"విమల యశోవిధి! పురుషువృత్త మేరుం
గుణు నుండు జావె వే
ధనములును బంచభూతములు ధర్మువు
సంధ్యలు నంతరాత్మయున్
యముడును జంద్రసూర్యులు సహాజమును
రాత్రియు న మ్మహాపదా
ర్థము లివి యుండంగా నరుడు దక్కొన
నేర్చునే తన్ను ప్రచ్ఛలన్"

అను భావము "నిత్య సత్యవతము" డైన మహా మహాపురుషుడి. నన్నయ్యది. భారత ద్రష్ట వ్యాస భగవానుని ది కూడా. అసలు భారత కవుల దను మాట యే మన భారత ప్రజలది. ఇప్పటికిని అక్కడక్కడ నగరములందు లేదు గాని మారు మూల జనపదము లందు ఇండ్లకు తాళములు లేకపోవుట, ఇచ్చిన అప్పులకు రసీదులు తీక "సూర్య చంద్రు"లని యుండుటయు కద్దు. ఎటులైన "జానపదులకంటె నాగరులు" వినే కులు గదా!

మానవుని బహిరంతర్మార్గములను వికసింప చేయు మహోన్నతమైన సంవిధ భావ సంస్థల యందొకట ఆధిభౌతిక జీవితాధ్యమును వెలిగించుపట్టి అనేక విద్యలందును, విజ్ఞాన శాఖలందును గూడ సుదూరగాములు భారతీయులు. ప్రాచీన ఋషివాటికలు గురుకులము లందును,

తక్షశిల (క్రీ.పూ. 1000—క్రీ.శ. 500), నాలంద (క్రీ.శ. 425—1205), వలభి (క్రీ.శ. 600—1200), విక్రమశిల (క్రీ.శ. 800—1203) మున్నగు ప్రాచీన విశ్వవిద్యాలయము లందు మహావేత్తల చేత చతుర్వేదములు, షడంగములు, షడ్దర్శనములు అష్టాదశ శిల్పములు, చతుష్షష్టి కళలు బోధింపబడుచుండెడివి. ఆ విద్యలందు ఛందో వ్యాకరణములు, గణిత జ్యోతిషములు, గీత నృత్యములు, వ్యవసాయ వాణిజ్యములు—పాకశాస్త్రము, వంచాణము, యుద్ధతంత్రము, వైద్యము, రసవాదము మున్నగున వెన్నియో గలవు. అందనేకములైన వ్యూహాలు, సిద్ధాంతములు అన్యదేశీయుల నావికంటె అగ్రేసరములైనవి, వారి కనుకార్యములు నైనవి.

ఈ విశ్వవిద్యాలయము లందు వివిధ దేశాగతులైన విద్యార్థులు గూడ వ్యాసంగము చేయుచుండెడివారు. హ్యూయన్త్సాంగు నలందా విద్యార్థి. అశోకుని బౌద్ధమత ప్రచారము ఫలితముగా బౌద్ధమతము తో పాటు భారతీయ సంస్కృతి బర్మా, సిలోన్, థాయ్ లాండు, కంబోడియా, చంపా, బలి—జావా, మలేసియా, చైనా, జపాన్, కొరియా దేశములకు వ్యాపించినది. ఇత్సింగు, ఫాహియాన్, హ్యూయన్త్సాంగు మున్నగు చైనా యాత్రికులు సరేసరి—యిచ్చటికి వచ్చి మన విద్యల నేర్చుకొని మన గ్రంథము లనేకము తీసుకొనిపోయిరి. ఆయా దేశము లందినాటికిని అంగ్కోర్, బోరోబుదూర్ మొ లగు పలుతావుల శివాలయములు, బౌద్ధ స్తూపముల రూపమున శిథిలావశేషములే గాక మనుషుల మనసులలో, మనుగడలలో మన సంస్కృతి పరిమళించియున్నది. రెనేగ్రౌసెట్ అనునాయన తన సివిలిజేషన్ ఆఫ్ ది ఈస్ట్ అను గ్రంథమున తూర్పు ఇరాన్, సెరెండియా, టిబెట్, మంగోలియా, మంచూరియా, చైనా,

(మిగతా 6వ పేజీలో)

నన్నయ భట్టారకుని ప్రత్యేకత

(గత ఆదివారం తరవాయి)

శ్రీ జి. సుబ్రహ్మణ్యశాస్త్రి

గంగలా పారే సెలయేటి శబ్దాలలో, మాటిమాటికీ కాగియాగి యుర్రిమెడి యురుములలో వీచే గాలికి కదలే కొమ్మల రొదరొదలో సంగీత మాధుర్యాలను చవి చూడగల తాదాత్మ్యశక్తి కలవారాంధ్రులు. ఆ శబ్దాలే నన్నయభట్టు సైతం పద్యాల్లో నింపి మన కొక యపురూప భూతి కల్గిస్తాడు.

దేవయాని నూతిలో బడినది. యయాతి పిపాసా సక్తుడై నూతికడకు వచ్చి, దేవయానిని చూచినాడు. ఆమెను పైకి తీయుచు తన కుడిచేతిని నూతిలోకి మాతగా నావాతి కందించినాడు. అనగా పాణిగ్రహణము జరుగబోతున్నది. ఒక చంద్రవంశ సుక్షత్రియ రాచసింగమునకు అఖిల సురాచార్య శుక్ర శ్రోత్రియ ముద్దుకూతురునకు. అటు క్షత్రియ తేజము, ఇటు బ్రాహ్మ్యము. రెండుగ్రుబలకలయిక. ప్రకృతి సెలయేళ్ళు పడినడిగా, ప్రభంజనము ఝంఝా మరుత్తుగా వారి యొక్క శబ్ద కల్లోలమును మధుర సంగీత రసధ్వని తరంగములై యిరువుర హృదయాలలో ప్రవహించియుండవచ్చును. అందుకే నన్నయ.

"జలధి విలోల వీచి వి
లసత్కల కాంచి నవం చితావనీ
తలవహన క్షమంబయిన
దక్షిణ హస్తమునం దదున్నవు
జ్జ్వలదురు ఘర్మవారికణ
క్రమ కరాబ్జము పట్టి నూతిలో
వెలువడ గొవరిం దిగిచె
విశ్రుతకీర్తి యయాతి ప్రీతి చేన్"
ఆ. తృ. 144 ప.

అనే మధుర శబ్ద భరిత పద్యరచనను చేసినాడు.

అట్లే యించుక ముందుకు పోవ, దేవయాని దాసియైన జనవమేతయై పుష్పాపచయాది కేళికేగిన సమయమునసే, యయాతి పునరాగమన వర్ణనమున నొక సీసము. మొన్న నీమధ్యనే రేడియోలో, పద్య ఛందోకీర్తనలో నిచ్చిన యుదాహరణ సీసమువలెనే యిదియును, కీర్తనా లక్షణమునకు పరితూగియున్నది.

"అంగవాజినుల యుత్తుంగ సంగతకుచ
కుంకుమ చందన పంకములయు
వారిన ధమ్మిల్ల భారావకరితది
వ్యామోది నవపుష్ప దామములయు
వారివనముఖన కర్పూర తాంబూలాది
వాసనా సురభి నిశ్వాసములయు,
వారిన పరిధాన చారుధూపములయు
విలసిత సౌరభావలుల దాల్చి
యునిలు డనుదూత వోయి వొడ్డానియు
దెప్పె
దేవయాని పాలికి మృగతృష్ణ జేసి
కానసంబుః వ గ్రమున్నరు వానిసీరు
వలె ప్రశాంతుడైన యయాతిసంత"
ఆ. తృ. 156 ప.

అందు ప్రాసమును పాటించి, పదక పలవరించి పద్యమును నడిపిన నన్నయ తీరే యీ సన్ని వేశమునకు తగిన ప్రత్యేకతను తెచ్చి పెట్టినది.

నన్నయ రచన పోనుపోను, యీశబ్ద సంగీత పొంగత్యమున మిక్కిలి పదునెక్కినది. అప్పటికి కొంతకాలము గడచి పోపుటయే, వ్యావహారికముగ గూడ దేశమున వాంధ్రభాష గీతములు జనసామాన్యమున వాసికెక్కియుండి మీసుల కెక్కియుండుటయు సంభవించి యుండును. రాజరాజ నరేంద్ర ప్రసాదిత దివ్యసౌకర్య విలసత్ప్రాసాదాంతర డోలికాసముల్లసితులై యున్నయు, నారాయణభట్టు లిర్వురు వా సంజవేళల, చల్లగాలుల, నానాటి జన వ్యవహార భాషను గురించి పామీస్య ప్రాంత భాషా పరిణామముల గురించి చర్చించియుందురు. తన స్వరాష్ట్ర జనవాగ్వృత ప్రసారిత జానపద సంగీతసరణి శ్రవణానందకరమై నన్నయ నూతొల నూపియుండ, నదీ 'అనియు మహాగ్ర్యా వ్యంజి' కావున, నాభాషను కావ్యమున కెక్కించక పోయినను, కనీసమూ సంగీత శైలియైన పద్యముల కెక్కించవలెనని ప్రాకులాడినాడు. అది నెరవేరినది! ఎట్లు?

దుష్యంతుడు మృగవ్య వినోదుడై మున్యాశ్రమ ప్రాంతమునకు వచ్చినాడు. ఆశ్రమ ప్రాంతము పరమ రమణీయమై యున్నది. నన్నయ్యకు నొక సందుదొరికినది. శుకపికశారికా స్వన సంగీతము పద్యముల నింపి వదలినాడు.

"విచిత్రసర్పి తలిర్చిన
క్రొవ్వుల నిమ్మగుతావుల జొంపములం
బూచిన మంచి యశోకములన్
సురపొన్నల బొన్నల నేడగులం
గాచి తెనంగుగ బండిన యా
సహకారములం గడిశీ తరులం
జూచుచు తీయుల కింపెసగన్
వినుచున్ శుక కోకిల సుస్వరముల్"

రమణీయ దృశ్య వర్ణనముల పట్ల నన్నయ యున్నకొలఁ వృత్తముల సైతము ప్రత్యేకతనే చూపినాడు. పైది మానిని వృత్తము శ్రవణా నందకర కోకిల స్వరముల వినిపింప శ్రవణపేయ వృత్తముచే ఇక్కడేయింకొక నైచిత్రిని మనకు ప్రదర్శించినాడు నన్నయ. పై 'మానినీ వృత్తము లోని మొదటి 'భగణము' లోని ప్రథమగురువును రెండు లఘువులుగా మార్చిన యది 'కవిరాజ విరాజిత' మై యలరారును: పిడక యదియే. కాని వృత్తమున క్రొత్తదనము నన్నయ సంగీతాసక్తి విసుగు కల్గించనిదై యుడు గడున నూత్న సోయగమువహించి మనల నాశ్చర్యానందసాగరముల మునిచినైతను.

దుష్యంతుడు ముందుకేగినాడు. ఏగి ఏగి యేమి చూచినాడు. అతడేను చూచెనో గాని మనకు సంగీతమే:

"వనితని ముందట వాజ్యహవిర్గ్రుత
సౌరభ ధూమ లతాతతులం
జెనగిన ప్రాకుల కొమ్మల మీదన
నేతల తాంతము లై పను బా
యుని మధుప ప్రకరంబుల ఝాంఝ
నాదము దంత నెరంగెడిసో
[illegible]
[illegible]"

తలంచినాడు దుష్యంతుడు, మనకు మాత్రమా పద్యము సంగీతామామే యైన దనిన నతిశయము కాదు.

ఇక వన్నిటికన్న యీ మధుర సంగీతానందము నెల్లి నిలిపిన ఘట్టము వసంత వర్ణనము. అది వసంతవేళ. చివురుల మేసిన మెసగు కోకిల కుహూరావముల యాలాపనము సకల జగత్తు నిండి డిండిముల మధురానుభూతి కలుగు మనోజ్ఞ సమయము. అట్టి సమయమును వర్ణించుటలో నన్నయ రేపిన వృత్తములు, అందలి వర్ణములు, పదము సర్వమును సంగీత రసస్ఫోరకములే యగుట కమనార్హములే కాక నన్నయ హృదయము సైతము సంగీతానుబంధి యనుట విదితము కాక మానదు.

ఈ వసంత వర్ణనమునకెన్ను కొనిన వృత్తము లుద్ధరమాలా జాతిపైన 'లయగ్రాహి' వృత్తములు. ద్విత్వమకారమును, బిందుపూర్వక దకారమును, ద్విార ల కారములుమూ యనుప్రాసముగా సందించి వానిని 'లయ' బద్ధముగా సంగీత శబ్దసుందరముగా కూర్చిన నన్నయ నేర్పు చూడుడు.

"కమ్మని లతాంతముల కుమ్మొనసి
మధుపమ్ముల సుగీత నినదమ్ము లెనగెంజా
తమ్ముల లసత్కిసలయమ్ముల సుగంధి
ముకుళమ్ముల...
కోకిల కులమ్ముల రవమ్ము
మధురమ్మగుచు విన్పడ వనమ్ము నుమనోభా
రమ్ముల నవారిత వికాసముల నంచిత
యమ్ములును గింశుక వనమ్ములును నొప్పెన్"

పై వృత్తము నడకే మధుర సంగీతమయమై వినువారలకిది యొకమహా సంకీర్తనాచార్యుని కీర్తనమై స్ఫురించును. దాని వెన్వెంట యున్న దానిలోని వర్ణ ప్రసారణము మరియు కర్ణపేయము: చూడుడు.

"చందన తమాల తరులందు నగరు ద్రుమములందు
గదళీవనములందు లవలీనా
కందిత తరుషండముల యందు ననిమీలద
రవింద
సరసీవనములందు వనరాజీ
కందళిత పుష్పమకరంద రసముండగు
లచుందనుపు
సౌరభము నొందీ జనచిత్తా
నందముగా బ్రోషితుల డెందములలందు
రగ మంద
మలయానిల మమందగతివీచెన్"

పై పద్యమునగల మరొక సంగీత విశేష మేమన, ప్రథమ ద్వితీయ, తృతీయ పాదము నడక— ...ఒకదానిపొకట సంబంధమున్నదే... చరమునురీతినా నడిచి, మరల చతుర్థపాదము ప్రథమపాద వంగనిని యుండునట్లుగా నా పదము కూర్చిన నన్నయ భట్టారకుడు [illegible]

మిగతా 6వ పేజీలో

నాట్యావధాన ప్రక్రియ
శ్రీ ధారా రామనాథశాస్త్రి

శ్రీ మహతీశంకర్

అవధానాలు ధారణశక్తికి పరీక్షాస్థానాలు. అవధానాలు బహుముఖ పాండితికి ప్రత్యక్ష నిదర్శనాలు. అవధానాలు సమయస్ఫూర్తికి సముజ్జ్వల సంకేతాలు. లోకంలో ప్రాచీనకాలం నుంచీ రకరకాలైన అవధానాలు ప్రచారంలో వున్నవి. అష్టావధానం — శతావధానం — సహస్రావధానం—ఇవన్నీ కవితామార్గంలో సాగిన అవధాన రీతులు. 'నేత్రావధానం' అని మరొకటి ఇటీవల వినిపిస్తున్నది. కాగా ఇటీవలి కాలంలో ప్రబల ప్రచారంలో వుండి రసజ్ఞుల మన్ననలు పొంది ఒక విశిష్ట కళా ప్రక్రియగా రూపొందిన మరొక అవధాన ప్రక్రియ "నాట్యావధానం". ఈ నాట్యావధాన ప్రక్రియకు శ్రీకారం చుట్టిన శిల్పి శ్రీ ధారా రామనాథశాస్త్రి. శ్రీకారం చుట్టటమేకాక దాని కొక మనోజ్ఞ రూపకల్పన చేసి మన రాష్ట్రంలోనే కాక రాష్ట్రేతర ప్రాంతాలలో ఢిల్లీ— బొంబాయి— కలకత్తా —భిలాయ్ వంటి మహానగరాలలో ప్రదర్శన లిచ్చి విస్తృత ప్రచారంలోనికి తీసుకొనివచ్చి, పండితులతోపాటు పామరులను కూడా రస పరవశుల్ని చేస్తున్న ధీమంతుడు శ్రీ రామనాథశాస్త్రి.

నాట్యావధాన స్వరూపం

రామనాథశాస్త్రిగారి నాట్యావధానాన్ని అయిదారు పర్యాయాలు చూశాను. కార్యక్రమం సుమారు రెండు— మూడు గంటలు సడుస్తుంది. ప్రదర్శన మరొక అయిదారు నిమిషాలలో ప్రారంభమవుతుందనగా —వచ్చిన ప్రేక్షకులలో నిర్ణయింపబడిన పృచ్ఛకుల దగ్గర నుంచి రసవత్ సన్నివేశాలను సేకరించి అవధానిగారి కివ్వడం జరుగుతుంది. ఆ సన్నివేశాలను నిర్దిష్ట కాలానుగుణంగా సభారంజకత్వాన్ని దృష్టిలో పెట్టుకొని ఒకదాని తర్వాత మరొకటి రంగస్థలం మీద ప్రదర్శిస్తారు. సన్నివేశానుకూలంగా ఆయా పాత్రల స్వరూప స్వభావాలు స్ఫురించేటట్లు స్వల్పంగా 'ఆహార్యం' (వేషం) వుంటుంది. సాధారణంగా రెండు మూడు పౌరాణికాలూ— ఒకటి రెండు చారిత్రకాలూ—ఒక సాంఘికమూ వుంటవి. అన్నగారికి అనుచరులుగా శ్రీ రాధాకృష్ణమూర్తి, శ్రీ సత్యనారాయణ శర్మ పాల్గొని నాట్యావధానానికి నిండుతనం కల్గిస్తుంటారు. ఆశీర్వచన ప్రక్రియా పూర్వకమైన నాందీ ప్రవచనంతో ప్రారంభమై సంప్రదాయ బద్ధంగా మంగళాత్మకమై 'స్వస్తి ప్రజాభ్యాం' శ్లోకంతో ప్రదర్శన అంతమవుతుంది.

పేరుకు ఇది కూడా 'అవధానం' అయినా —ఇతరమైన అవధానాలకూ నాట్యావధానానికి ఎంతో తేడా కన్పిస్తుంది. గగనగంగా వేగంతో ఆశువు చెప్పి అష్టావధాని సదస్యులను విభ్రాంతుల్ని చేయవచ్చు, అసదృశమైన తన ధారణశక్తితో విస్మయమాహుల్ని చేయ వచ్చు, అప్రస్తుత ప్రసంగార్యంశాలతో సదస్యస్ఫూర్తిని ప్రకటించి ఆనందింప చేయవచ్చు. ఇక శతావధానాదుల్లో తెలుగుతో— ధారణశక్తితో అవధాని విజయ భేరీ మోగించవచ్చు. కాగా నాట్యావధానంలో పృచ్ఛకుల అభిప్రాయానుసారం ముందు సన్నివేశం కల్పించుకోవాలి— ఆ సన్నివేశోచితమైన గద్యను వాగ్రూపంలో ఆశువుగా పలుకుతుండాలి— అదే సమయంలో పాత్రల హావభావాలను ప్రత్యక్షంగా అభినయించాలి— అవసరమైతే అష్టావధానిలాగా ఆశువుగా పద్యం చెప్పాలి. రససిద్ధి ప్రధానంగా ఈ సర్వకార్యకలాపమూ జరగాలి. రచన— ప్రదర్శన ఏకకాలంలో పరిస్ఫుటమయ్యే ఈ ప్రక్రియ నిర్వహణ నాట్యకళ, కవితాకళ వశం చేసుకున్న ప్రజ్ఞావంతుడికే సాధ్యమవుతుంది. శ్రీ రామనాథ శాస్త్రి నిత్య సాహిత్య వ్రతుడు, ఇక నాట్యకళారాధనం ఆయనకు అనువంశికంగా అబ్బిన సంపద. అందువల్లనే ఆయన నాట్యావధానం, నాట్యకళాభినివేశాన్ని సంగీతాంశమూ సరసంగా సంతరింపుకొని కవితా విభూతితో సహృదయులకు అమందానందం అందిస్తుంది. మొత్తం మీద వివిధ కళల సమాహార స్వరూపం 'నాట్యావధానం'. ఇదే దీని విశిష్టత.

డిండిమభట్టారకుడు

నేను చూసిన నాట్యావధానాల్లో ఒకటి రెండు సన్నివేశాలను మనవి చేస్తాను. డిండిమభట్టారకుణ్ణి పరాజితుణ్ణి చేసి ప్రౌఢ దేవరాయల ఆస్థానంలో కనకాభిషేకం అందుకున్న కవినాథుడు శ్రీనాథుడు. శ్రీనాథుడి కనకాభిషేక సమయంలో డిండిముడి మనోభావ పరంపరను ప్రదర్శించమని మా భావనారాయణకళాశాలలో అడిగారు. సాధారణంగా పరాభవాగ్నితో దహించుకు పోతున్న డిండిముణ్ణి ద్వేషంతో శ్రీనాథుడు పరిహాసంచేస్తున్నట్లుగానో— కాకపోతే — పరాభవఖిన్నుడై మానసిక వ్యథ అనుభవిస్తున్నట్లు గానో చిత్రిస్తారని అనుకున్నాం. శ్రీ రామనాథశాస్త్రి డిండిమభట్టుగా రంగస్థలంమీద ప్రవేశించారు. ధీరగంభీరమైన గమనం. ఆముఖంలో ద్వేషంలేదు—క్రోధం లేదు—అమాయలేదు. అవమానరేఖలేదు— ఒక్క గంభీరముద్రతప్ప ఒక్కొక్క మహాకవి వాలుక మీద వాగ్దేవి ఒక్కొక్క రకంగా లాస్యం చేస్తుంటుందని గద్య ఆరంభించారు. సంస్కృతాంధ్ర కవుల కవితా ప్రతిభను ప్రస్తుతిస్తూ శ్లోకాలూ పద్యాలూ కొన్ని చదివారు. చివరకు వాఙ్మయ ప్రపంచంలో ప్రతి కవీ తనకు శారదామూర్తిగా గోచరిస్తే డంటూ శ్రీనాథుణ్ణి సాక్షాత్తు సరస్వతీ స్వరూపంగా సంభావిస్తూ సువర్ణాక్షతలతో ఆ మహాకవిని ఆశీర్వదిస్తాడు డిండిమభట్టారకుడు. సభలో కరతాళధ్వనులు మిన్నుముట్టాయి. ఆనాడు రామనాథశాస్త్రి రస వాగ్రంగంపై సరస్వతీదేవి నాట్యం చేసినట్లనిపించింది. అదొక అద్భుతమైన అనుభూతి.

మరొక సన్నివేశం. భారత పాకిస్తాన్ దేశాలమధ్య యుద్ధం జరుగుతున్న రోజులు. సైనికుడుగా తన కుమారుడు మరణించినట్లు ముందొక టెలిగ్రాం వచ్చింది. మరొక పది నిమిషాల్లో తన కుమారుడు మరణించలేదనీ, అదే పేరుగల మరొక సైనికుడు మరణించగా పొరపాటున ఆ టెలిగ్రాం పంపారనీ, అరి భయంకరుడై తన కుమారుడు పాక్ ద్రోహుల్ని చీల్చి చెండాడుతున్నాడనీ ఇంకొక టెలిగ్రాం వచ్చింది. అప్పుడు ఆతండ్రి మనస్థితి వర్ణించమని అడిగాం. కుమారుడి మరణవార్త వినగానే ఆతండ్రి పొందిన దురంత దుఃఖాన్నీ— అనంతరం మృతుడు తనకుమారుడు కాదని తెలియగానే ఆతండ్రి హృదయంలో ఉప్పొంగిన సంతోషోద్వేగాలనూ వ్యక్తం చేయడంలో శ్రీ రామనాథశాస్త్రి ఎంతో ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకుల మనసులను దోచుకున్నారు. కరుణ వీర రసాలను అభినయించటంలో ఆయన నేర్పు అమోఘంగా గోచరించింది.

ఇక హాస్యరస ఘట్టాలను కల్పన చేయడం శ్రీ శాస్త్రిగారికి 'మంచినీళ్ళ ప్రాయం.' ఉదాహరణకు 'పేరిగాడి సింహాసనం' ప్రతాపరుద్రీయం చదివిన రసజ్ఞులకు పేరిగాని పాత్ర చిరపరిచయం. పేరిగాడుగా శ్రీ రామనాథ శాస్త్రి మంత్రిగా శ్రీ రాధాకృష్ణమూర్తి, రంగస్థలంపై సాక్షాత్కరించారు. జానెడు చుట్ట నోట్లో పెట్టుకొని రెండు కాళ్ళూ కుర్చీలో పెట్టి గొంతు కూర్చొని — 'ఏమోయ్ మంతిరీ — నేను ఇన్నోరాజా యున్నన్నా.' అంటూ అజ్ఞానంలేని పేరిగాడి చేష్టలూ మాటలనూ చమత్కారంగా ప్రదర్శించి ప్రేక్షకుల్ని కడుపుబ్బ నవ్వించారు. ఇలా ఎటువంటి సన్నివేశాల నైనా ఔచిత్యానికి భంగం లేకుండా యథోచిత పాత్రపోషణా సామర్థ్యంతో ప్రదర్శింపగల దిట్ట శ్రీ రామనాథశాస్త్రి.

నాట్యము మహార్థమూ

నాట్యము నానా భావోప సంపన్నమూ నానావస్థాంత రాత్మకమూ. లోకవృత్తానుకరణం ద్వారా హితోపదేశం చేయడం నాట్యపరమార్థం. భరతముని నాట్య వేదంలో ప్రవచించినట్లు:

"న తచ్ఛ్రుతం న తచ్ఛిల్పం న సా విద్యా
న సా కళా
న స యోగో న తత్కర్మ నాట్యేస్మిన్
యన్న దృశ్యతే"

నాట్యంలో హృదయ గోచరం కాని దేదనూ లేదు. నాట్యంలో శాస్త్రమున్నది. శిల్పమున్నది. విద్య వున్నది. కళ వున్నది. యోగమున్నది. కర్మమున్నది — సర్వమున్నది.

"దద్యేతి హాసాన మాఖ్యాన పరికల్పనం
వినోదకరణం లోకే నాట్య మే తద్భవిష్యతి"
"శ్రుతి స్మృతి సదా చార పరిశేషార్థ కల్పనం
వినోద జననం లోకే నాట్య మే తద్భవిష్యతి"

మిగతా 6 వ పేజీలో

వైద్య విజ్ఞాన వీచికలు—2

ఆవలింతలు, తుమ్ములు ఎందుకు వస్తాయి?

మనం సర్వసాధారణంగా, అలసట, నీరసం, నిద్రపోవడం వంటివి కారణాలుగా అనుకుంటాము. కాని, శరీరశాస్త్రరీత్యా, తెలుసుకోవాలంటే, మనరక్తంలో, ప్రాణవాయువు, బొగ్గుపులుసు వాయువు తగినంత నిష్పత్తిలో లేకపోవుట, బొగ్గుపులుసు వాయువు కాస్త ఎక్కువ పరిమాణంలో ఉండుట ఊపిరితిత్తులకు, తగినంత ప్రాణవాయువు సరఫరా అవక పోవుట వంటివి కారణాలు. పైగా, బొగ్గుపులుసు వాయువు ఎక్కువైతే, శరీరంలోని క్షార గుణం ఎక్కువై అలసట, ఆవలింతలు, నిద్రమత్తుతనం, విశ్రాంతి వంటివి కలుగుతాయని వైద్య శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు. ఆవలింతప్పుడు, అందుకే నోటితో పీల్చబడిన గాలిలో, ఎక్కువ ప్రాణవాయువు, ఊపిరితిత్తులకు సరఫరా అయి, మనం కాస్త హాయిని, పొందుతాము. కావలసినంత ప్రాణవాయువు సరఫరా కొరకు, ప్రకృతి సిద్ధంగా ఆవలింతలు వస్తాయి అన్న మాట.

తుమ్ములు, మన ముక్కుపుటలలో ఉన్న—శ్లేష్మసంబంధమైన పదార్థాలు యొక్క కొనలు ఒత్తిడికి గురి అగుట వలన, మనం ముక్కు చేతితో నలుపుట వలన, ఉత్తేజపడి, తుమ్ములు అధికంగా కలుగుతాయి. తుమ్ములు కలుగుట ఒక విధమైన ఎలర్జీ దశ. అంతేకాక, వాతావరణం చేయిగానీ, చల్లగాను ఉంటే కూడా, తుమ్ములు కలుగుతాయి. కంటిలోని నరాలు ఉత్తేజం కలిగినా, తుమ్ములు కలుగుతాయి, ముఖం భాగాలలో ఒక్కొక్క చోట గోకితే విచిత్రంగా తుమ్ములు కలగడం మనలో స్వయంగా చాలా మందికి అనుభవమే.

—సుశీలా మహంతి

పుస్తక పరిచయం

ఆంధ్ర రస గంగాధరము
శ్రీ శర్వాణీ వ్యాఖ్యాసహితము

ఇది ప్రథమాననము మాత్రము. గ్రంథ కర్త న్యాయ శిరోమణి శ్రీమాన్ వేదాల తిరువేంగళాచార్యులు. ప్రచురణ ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి, కళాభవన్, సైఫాబాదు, హైదరాబాదు—4. మూల్యము 6.

అనువాద ప్రక్రియ కత్తిమీద సాము వంటిది. మూల గ్రంథమందలి ప్రౌఢిమ నుల భార్థ సమర్థకత అనువాదమందు సంపాదించుట కష్టసాధ్యము. ప్రకృత గ్రంథ కర్తలు శ్రీమాన్ తిరువేంగళాచార్యులవారు. అనువాద రీతియందు సిద్ధహస్తులు. వీరు రచించిన 'ఆంధ్ర ధ్వన్యాలోకము' సాహిత్య రసికులకు సుపరిచితమే. ప్రకృత గ్రంథము కూడ ఆ కోవకు చెందినది.

సంస్కృతాలంకార శాస్త్రమున అత్యంత రచనా సారళ్యము. సిద్ధాంత పటుత్వముగల గ్రంథములలో పండితరాజ జగన్నాథుడు రచించిన రసగంగాధరము మిక్కిలి పన్నెక్కెనది. మూలమును యథాతథముగ తెలుగు పలుకుబడిలోనికి తెచ్చుటయే కాక గ్రంథకర్త 'శ్రీ శర్వాణి' అను పేర నొక వ్యాఖ్యనుగూడ సంతరించిమూల గ్రంథ నిగూఢాశయములను స్పష్టపరచినారు. శాస్త్ర గ్రంథ మింత చక్కగ లలితముగ తెలుగు నుడికారముతో వ్రాయుట అపూర్వము. "రమణీయార్థ ప్రతిపాదక శబ్దః కావ్యమ్" అను కావ్య లక్షణమందలి రమణీయ పదమునకు జూపిన సార్థక్యము— కావ్యలక్షణ పరిష్కార విషయముగ చమత్కారజనక విషయార్థ ప్రతిపాదక శబ్దత్వమ్. ఇత్యాదిగా జూపిన లక్షణ చతుష్టయము యొక్క నిగూఢాశయమును వీరు బాగుగ విశద మొనర్చినారు. ప్రాచీనుల లక్షణమందలి యసంగతత్వమును జగన్నాథ మత రీత్యా ప్రతిపాదించుచు సందర్భోచితముగ స్వవ్యాఖ్యానమున మమ్మట ప్రకాశకారుడగు నాగేశభట్టు ఒనర్చిన ప్రాచీనలక్షణ సమర్థనమును ఖండించిన పద్ధతి, చూపిన యుక్తులు సరసములుగ నున్నవి. ప్రాచీనుల కావ్యలక్షణమున గుణాలంకారాది నివేశన మసంగతమని తెల్పుచు అదానాత వజ్రాల త్యగ్ని రుచైః, ప్రాజ్యప్రోద్యన్నుల్లసత్యేష ధూమః'' అనుదానిని కావ్యమనవేని? అట శబ్దాలంకారా మున్నదిగదా. అదేది లేకున్ననూ "అస్తమేతి గభస్తిమాన్" అను దానిని కావ్యమందురేల? కావున గుణాదుల కిట నైయత్యము లేదు. నిజానకు గుణత్వము అలంకారత్వము మొదలగున దంతయు నియతి లేదే అనియతములకు నియమితైకాండ మగు లక్షణములో చోటి యుతగునా? ఇత్యాదిగా గుణాలంకారాదుల కనియతత్వమును యుక్తి సహముగా బదర్శించిరి.

ఇట్లే శబ్దార్థములయందు దావ్యాదోద్బోధకత్వము అవిశేషముగ నున్నందున శబ్దార్థములు రెండును కావ్యమనవలెనను నాగేశుని వచనమును ఖండించుచు, శబ్దము అర్థద్వారమున ఆస్వాదోద్బోధక మనియు, అర్థము స్వతంత్రముగా ఆస్వాదోద్బోధక మనియు సప్రమాణముగ నిరూపించి యున్నారు. ఈ సందర్భమునసే రమణీయార్థ ప్రతిపాదక శబ్దః కావ్యమను జగన్నాథుని కావ్యలక్షణమును నన్నయభట్టారకుని 'సారమతిన్ గవీంద్రులు' అను పద్యములోగల ప్రసన్నార్థ యుక్తి అక్షర రమ్యత అను పదములతో సమన్వయమొనర్చినారు. (చూ. పుట 28) ఈ సందర్భమునందే మహామహోపాధ్యాయ గంగాధర శాస్త్రిగారి యుక్తులను కావ్యలక్షణమును గూడ సయుక్తికముగ ఖండించిరి. అట్లే సరళా వ్యాఖ్యాకారులగు మధురానాథ శాస్త్రిగారు జగన్నాథుని లక్ష్యలక్షణములపై చూపిన యాక్షేపణములకు యథోచిత సమాధాన మొసంగిరి.

ఇట్లే రస నిరూపణ విషయముమూలము యనువాదము మూలమును సక్రమించక మూల గ్రంథాశయమును స్పష్ట మొనర్చుచున్నది. ధ్వనినాయకాది మతములందలి యసారస్యము శ్రీ శర్వాణీ వ్యాఖ్యయందు సూచనామాత్రముగ చెప్పబడినది. ఈ సందర్భమున వ్యాఖ్య కన్న మూల గ్రంథానువాదమే సొగసుగా నున్నది.

అన్నియు జీర్ణమై ఒకవిధమైన ఘుమఘుమత్వ స్వాతంత్ర్యమూ ఏర్పడడమే నిరంకుశత్వం అంటే అలాటి నిరంకుశులే అగాధ సారస్వత సౌందర్య క్షీరసాగరలో స్వేచ్ఛా విహారము చేయగలుగుదురు. మల్లినాథాదులు ఆకోవకు చెందినవారు. శ్రీమాన్ తిరువేంగళాచార్యులవారు తదనుయాయులు. కావుననే వీరికవయా యందుమును సంతరించుకొన్నది

వీరి అనువాద నైపుణ్యమునకు కొన్ని ఉదాహరణములు.

'సురస్రోతస్విన్యా: ...' అను శ్లోకమునకు వీరు చేసిన యనువాద మిది ,గంగానది యసుకతిన్నెపై గూరుచుండి, కనులు లోపల జొచునట్లు ముద్రవైచికొని, యాజెంటనే విషయముల బారద్రోలి, లోని చీకటిని దూలగొట్టి క్రొక్కారు మొగులు సొగసుతో మధుర మధురమగు నొకచిజ్జ్యోతియ్యదె దేపుడు మునుగుదు:నో'' అని. 'మూలకర్త అద్వైతి. కావున అత్మస్వరూప లాదాత్మ్య

మిగతా 6 వ పేజీలో

నేటి రైతాంగం

ముందు వెనుకలు

శ్రీ గుమ్మలూరు సత్యనారాయణ

ఈమధ్య ఎక్కువ పంట నిచ్చగల సంకర వరికాలు అత్యి సామర్థ్యాలు కలిగియున్నప్పటికీ, పంటకాలానికి ఏదో ఒక వారం వర్షాలకు చిక్కుకోనిపోగా, పంట నష్టపోవడము చూస్తున్నాము. ఋతుపవనాల కాలగతి తాను వక్రగతి పట్టి, వెనుకటి ప్రాంతీయ ఋతుపవనం ఆధారంగా వరిపంట ముందు వెనకలలో పెద్ద వర్షాలు వస్తాయో చెప్పలేకపోతున్నాము. అదిగాక ఒక సంకర వరిరకం కన్న రోజులలో పంట కోతకు వస్తుండటానికి కూడ విత్తులు ఉపలేకపోతున్నాము. ప్రాంతీయ భేదాన్ని బట్టి ఒకవారం అటో యిటో అవుతూన్నది. ఈ పరిస్థితులలో చేయగలిగిన దేమంటే వారి వారి మాగాణి భూములకు అనువైన వరి రకాలను ఎన్నుకొని, వాటిలో రెండు మూడు వారాల వ్యవధిలో ముందు వెనుకలలో కోతకు వచ్చే వాటిని విత్తులుంచుకొని సాగు చేయడము మేలు. ఈ పద్ధతివలన వరి పంట కాలానికి అనుకోకుండా వచ్చి, పంటలను పాడుజేసే వర్షాల బాధనుండి కొంత పంటలనయినా కాపాడుకొన వచ్చును అనే సూచనను వింటున్నాము. మంచిదే. ఏ పంట కోత కాలానికి, ఇన్నాళ్ళు కాచి చివరకు నష్టపాలు చేయకుండా, సాధ్యమైనంత వరకు అకాల వర్ష ప్రమాదమునుండి కాపాడే ప్రయత్నము అన్నివిధాలా శ్రేయస్కరమే. అకాల వర్షాలు వచ్చి పంటను పాడుచేయని అనుకూల వాతావరణము ఉంటే మరీ మంచిది. పంట కోతకాలంలో కూలీ ఖర్చులు విపరీతంగా ఉంటాయి. కూలీలు దొరకరు. ఒక గ్రామంలో దొరికే కూలీల సంఖ్యతో తన వరి పంట రకాలను తాపీగా కోసి, పంటను ఒబ్బిడి చేసుకొనడానికి వీలు ఉంటుంది.

చెరుకు తోటల పెంపకములో కూడ వీలయినంతవరకు ''ముందు వెనుకల'' తోట కొట్టుచున్నారు. ముఖ్యంగా ఒక పంచదార మిల్లుకి చెరుకు సరఫరాచేసే ప్రాంతంలో ముందుగాను, ఆలస్యంగాను నరికే రకాలను పెంచడము అవసరము. ఈ పద్ధతిని ఆధారం చేసుకొని పంచదార మిల్లు ఎక్కువ రోజులు పని చేయడము జరుగుతుంది. పంచదార మిల్లులకు 'ముందు వెనుకల' చెరుకు తోటల పెంపకము అతి ప్రధాన మయిన వ్యవసాయ క్రమము.

ఈ వరి రకాలలో ఈ ముందు వెనుకల తీరు పెంపకము కూడ ఉపయోగించగలదు. ఆశించిన ఉపయోగాలను ఎక్కువ చేయుటకి మరికొన్ని ప్రక్రియలను కూడ రైతాంగం గమనించడము మేలు. అయితే ఇందులో కొంతవరకు గ్రామంలోని రైతాంగంలో ఎక్కువ సహకారం, ఒక పద్ధతిపై నడిపించే వరిరకాల అవసరం ఉండాలి. ఇటువంటి ఎన్నో విషయాలలో ఒక గ్రామంలోని రైతాంగం సాధ్యమైనంత పరస్పర సహకారంతో ఒక పద్ధతి నేర్పాటు చేసుకొని సాగు చేయడము ఈనాడు అవసరమని హెచ్చరిక చేయడము జరిగింది. మన రాజకీయాలలో కాకపోయినా ప్రధాన జీవనాధారమైన వ్యవసాయ విధానంలో నయినా పరస్పర శ్రేయస్సు గోరి నడవడము ముఖ్య కర్తవ్యము కదా.

ముందు వెనుకలుగా కోతకు వచ్చే వరి రకాలకు ఏ ఒక్కరో ఇద్దరో పండిస్తూ ఉంటే, వచ్చే అనర్థాలను వేరే వివరించ నక్కర్లేదు. ఈరకమైన ఈతిబాధలు ప్రతి గ్రామంలోనూ రైతులకు బాగా తెలుసును. చెదురు మదురుగా ఉండే వరిపంట చేలను కాపాడుకొనడము కష్టము. పంట ముందుగా కొన్నిరోజులు చేలకు నీరు రాకుండా కట్టివేస్తారు. అటువంటి రకాలలో సాగులోనున్న ఒక భూభాగం మధ్య దిష్టిబొమ్మగా ఒక చిన్నపొలంలో ఆలస్యంగా పండే రకంతో వరి చేను ఉంటే ఆ చిన్నచేనుకి పిటికట్టు రాదు. రానివ్వరు. అప్పుడు పంటభూమిభాన బడిన వరి చేనుకి నష్టమేకదా! అయితే ఈ పరిస్థితులలో ఏమి చెయ్యాలి ?

సాధ్యమైనంత వరకు ఒకరకంతో— అంటే ముందుగానో ఆలస్యంగానో — వరి పండించే విస్తీర్ణం ఎంత ఎక్కువ ఉంటే అంతమంచిది. పూసిలోని నలుగురు రైతులు కలిసి ఒక పైపు — వారివారికి ఆ భాగంలో పొలం ఉంటేనే — ఒకేరకం వేసినందువలన సదుపాయం ఎక్కువ. ఏ పంట కాలపు క్రింద ఎవరెవరికి పొలాలున్నాయో — ఆ రైతులలో సఖ్య భావమున్న రైతులు కలసి మాట్లాడుకొని — వీలయునంత మేరకు ఒక భాగంలో ముందుగానూ, ఇంకొక భాగంలో ఆలస్యంగానూ పండే సంకర వరిరకాలను పండించే ఏర్పాట్లు చేసుకుంటే ఎంత ఆనందం ! ఇది జరిగే పనేనా. పూహ ప్రపంచంలోని సూక్తి మాత్రమే అంటారా — దాని నెవరూ ఏమీ చెయ్యలేరు. 'ఉద్ధరేదాత్మ నాత్మానాం' అన్నట్లు తమను తాము ఉద్ధరించుకొను యత్నమే కర్తవ్యము. అదే మన భవిష్యత్తుకి ముందు వెనుకల ఆలోచన —

నన్నయ భట్టారకుని ప్రత్యేకత

(5 వ పేజీ తరువాయి)

అంతేకాదు రసాభ్యుచిత సంగీత పదబంధము అను పద్యమందిరము నిర్మించి నన్నయ సంగీత కళా రహస్య నిధియగు తిమ్మనామాత్యునికి కూడ మార్గ దర్శకుడైనాడనిన యాశ్చర్యము కాదు కదా. లక్కయింటి నుండి బయటపడ్డ పాండు కుమారులుండి వటవృక్షచ్ఛాయలో విశ్రమించియుండగా, నీరున్నదేమోయని వృక్షమునెక్కి పక్షులను జూచిన భీముని కంట బడినపొక తటాకము. ఎట్లున్నదో సరసము:

''ప్రవినాదాపాది ప్రయ: ప్రపూర్ణ వింధియో పద్మాకరంబలచుద
తమ్ములోపాద సుగంధ సారుతము నికస్ మున్నెరింగించెన
ప్రమాణం బిచ్చు సరోవరం బినిజజన్ రాజీవరాజీవస
తృసుధాళి ప్రజచక్రవాక చకోరాంస క్రౌంచ నాదంబులన్

పెలంగుచున్నది'' అనగా అప్పక్షి విహంగ సంగీత కలకూజితంబులు నిండారి యున్నదని ఆద్యానుతే పద్యము మల్లసిల్ల ననికూడ ఆ పద్యములోని మూడవ పాదములోని 'యెత్తుగడ' భట్టుమూర్తి గారి

రాజత్కాంబోజ కాంభోజేవేంద విభించి కారవ
సుధాపూరంబు తోరంబుగాన్'' అనే పాదములలోనూ నంది తిమ్మనగారి

''బాలపల్లవ గ్రాస కషాయకంఠకలకంఠ వధూకల కాకలీధ్వనిన్'' అనే పాదాల్లోనూ ప్రతిబింబించిందన్న సంగతి చెప్పనవసరము లేదుకదా.

''ప్రబంధ యుగమంటూ యేర్పడిన పిదపనే ఆయా అష్టాదశవర్ణనలూ, వాటెయులంకారవ్యేచ్చితాలూ యేర్పడినాయి. వీటికి 'నన్నెచోడుడే' ఆద్యుడూ, కాదు 'ప్రబంధ పరమేశ్వరుడే' కాదు 'నాచనసోముడే' యంటూ వితర్కంతో పడ్డారు మనవారు. కాని అటువంటి సుందర తర వర్ణనలకైనసూ, ఆద్యుడు నన్నయ్యయే. అందరికీ యీ మార్గము కూడ చూపి తానే మార్గ దర్శకుడనిపించుకొనినాడు. ఋతు వర్ణన సూర్యాస్తమయ, కుమారజనన, మృగయా, ఆశ్రమ, వివాహ, యుద్ధ, విద్యాది వర్ణనలు చేసిన నన్నయ్య, ప్రబంధయుగమున ముఖ్య వర్ణ్య వస్తువైన నగరము, అన్నివాస భవనాదిక వర్ణనలపైతము తానే ప్రథమముగ వర్ణించి తన ప్రత్యేకత విల్పుపోసినాడు. చూడుడు.

విశ్వకర్మ యింద్రునానతి నింద్ర ప్రస్థ పురమును నిర్మించెను. అందలి మేడలు, వాటి ప్రకాశము,

''ఇమ్ముగ విశ్వకర్మ రచియించిన కాంచన హార్మ్యతుంగశృంగ
గమ్ముల రశ్మిరేఖలు ప్రకాశములై కడు బర్వి తత్పవి
వమ్మున బాసుచున్న మనపంక్తుల యందు విరమ్మతి ప్రజా
సమ్ముల గేహసీయుము నవారతమున్ విలసిల్లు'' చుండెనట,

అంతేకాదు, యా భవనములో?

''అలఘుతరంబులై తుహిన హారి సుధారుచి నిందులోదిలా
కుల శశికాంతవేది పృథుకుంభ గళమ్ముల విస్తరంబులన్
విలసిత జాహ్నవీ విమలవీచి విలోల అనల్ప శాకలం
జోలువగు దత్పురీ భవనములో హిమశైలము జోలి''

యున్నవట, ఇందలి పదసముదాయము వర్ణనశైలి అతరువాతి నిరువందల యేండ్లకు దయించిన ఆంధ్ర కవితాపితామహుని ప్రబంధములోని వరుణాద్వీపవర్ణనము తటాకం దలముననే — వర్ణనం

చుంబిత'' ముత్యైన ధర్మ్యహర్మ్యాల కాలం బనమ్మె నడనిన,

పింగళిపారి ''విమానమానహారిశిఖరో గృహ భాగభోగ భాగనుర
భుజగ సంగరమణిమణికిరణ కల్పన నేర్చిన పారుపాలచే''

వలిసిన భవనములకు వాలాలమ్మే నడిచిన నన్నయ నేర్పు కొంచెమా? అంతేకాదు. ఈ క్రింది పద్యములను పరికించండి. నన్నెచోడ, భాస్కర, సోమాది కవులకి వర్ణనా కర్ణనవులబడినట్లు తోచదేమో చూతము. వారికినీ నన్నయయే గురువు: అదే యింద్ర ప్రస్థ వర్ణనమునే,

''పరిఘజలంబులందమల పంకరుహోత్పల కైరవాదిసుల
దరకుసుమంబులన్ నుసదింబున సజ్జ్వల తారకానిరం
తరకుసుమంబులన్ వెలయుదుత్పురవప్రము పాదపీఠికా
శిరముల కొప్పు పర్వనలు చేసిన పుప్పర యుప్పితంబుగన్.''

యునిన పరిఘాజలవర్ణనమును భాస్కరుడు తన రామాయణమున నించుక మార్పుతో యును సడించినాడు. ఇక నీపద్యము జూడుడు. ఇది యెందరో పరంపరానుగత కవీంద్ర దిగ్గజేంద్రుండుల కెల్లయు వేల్పుటావు యైనదను కరణమునకు.

''సరళ తమాల తాల హరిచందన చంపక నారికేళకే
సరకదళీ లవంగ పనస క్రముకార్జున కేతకీలతా
గరు ఘనసార సాల సహకార మహీరుహ రాజరాజిసుందర
వన నందనావళుల దత్పుర బాహ్యము లొప్పుచూగాన్

ఈ పై పద్యమెందరు శబ్దాచార్యులగు కవుల కీర్తికి మార్గదర్శకముగా గాలేదు.

'బాలరసాలసాల నవపల్లవ కోమల'' మునని మాలార హింతాలతాళతమాలరసాల సాలకీసల సాల
సాలయుతమున'' అని,

మలయ చకచక తారక అలిత వకుళ ముకుళ సురభిళ సంపన్న సైకతాళి
గురుతనైరంధ్ర సైరంధ్రీగురుపలాగ భసిత పావన మప్పురి బాహ్యవనము'' అని,

ఆనగరంబు వెల్పడి నముద్యత్తుగ్గ పున్నాగ రంభాకంకేళి
రసాలసాల కదంబ విటప వ్యాళివధూళి''

కములని యెందరాంధ్ర కవులు నన్నయ సంగీత సుస్వరములను అతిశయము మీర ననుకరించ లేదు?

అంతియేల? విజయవిలాస రచనముకు ముందొక్క పరి చేమకూరయు నీ నన్నయ భారతమును విశాలాంతరీక్షణ మున పరికించియే యుండును. ఏలనన,

భ్రాజిత శాతకుంభ గృహపంక్తుల బుష్పితవల్లి వెల్లితో
ర్వీ జనావృతాన్ విమలవిద్రుమ వజ్రవిచిత్ర వేదికా
రాజి కరంబు రవ్యమగు శైవతకాచల కంద రంబునన్
రాజకుశైక సుందరు మరందరనందిను మంచి లీలతోన్''
క్వణదణుకింకిణీ కలిత కాంచన కాంచి కలాపమున్
రణన్మణికల నూపురంబులు''

ఇత్యాది నన్నయభట్టారక విరచిత సుభద్రాకళ్యాణ సందర్భ పద్యములే చేమకూరవాని ఘంటమున ముంటాశతంబులై ప్రతిధ్వనించినవి.

ఇట్లే యెన్నేని కలవు. ఏది యేమైనను కావ్య, ప్రబంధాది కవుల కందరకునూ, కబ్బ రచితనంగీత మాధుర్యము నందింపగలశక్తి కినీ ఆదికవి యొక్క ప్రత్యేకత, యొన్నడో ప్రబంధ సాహిత్యమున నూడకెత్తగల నగరాది వర్ణనములకు కావలసిన యెత్తుగడల మున్నే రచించిన యాద్యకీర్తికిని ప్రతినాచార్యుడైన నన్నయ భట్టారకుడచిరకాల స్మరణీయుడు.

అయితే యొకటి లోపము. ఛందోబంధ ముక్తైన శాసనమున మొదట కన్పించిన దేశీయ జాతియగు తరువోజ' అను నన్నయయు వాడినను, వాటిలో నీ సంగీత కదంబకముల కూర్పునకు కారణమేమో తెలియదు. ఏమైనను ఆయన సంగీత మకరంద మాధుర్యమునకు

'శారద రాత్రులుజ్జ్వల లసత్తర తారక హార పంక్తులన్
జారుతరంబులయ్యె'' నన్నదొక్క పద్యము చాలును.

ఆయనకీర్తి యీ శతాబ్దాలు వచ్చు చున్నంత వరకునూ అజరామరమే.

ఆంధ్రరస గంగాధరం

5 వ పేజీ తరువాయి

మును పర్యాలించినారు. సామ్యాప సాలోక్యాది ముక్తుల్లోకి హానిని విశిష్టాద్వైతి అయిన ఆచార్యులుగారు 'ఆయన కవిత్వంలో తన పైత్యం'' అన్నట్లు ఆనాసన చాయామాత్రమైనా స్ఫురింపకుండ చక్కగా తెలిగించినారు. ఇది వారి పాండితికే కాదు సహృదయులకు ఒక ప్రబల నిరూపకము. కాని వీరిలో కొన్నియెడల కొంచెము నోటాడుకు మించిన రజ: ప్రవృత్తి కనిపిస్తుంది. అది వారి నెరిగిననారికి తెలియును. ఆ స్వభావం ఈ రచనలో కూడా ఉంది.

''మననతరితీర్ణ విద్యార్ణవో
జగన్నాథ పండిత నగేంద్ర:,
రసగంగాధర నామ్నీం
కురుతే కుతుకేన కావ్య మీమాంసామ్''

అనుచోట ఈయన సొంత వ్యాఖ్య యిట్లున్నది. ఇక్కడ పరోక్ష వృత్తిలో ప్రథమ పురుషతో చెప్పటలో విశేష మేమనగా తాను శ్రమ లేకుండనే రచించు చుంటినని ద్యోతన మొనర్చుట'' అని.

''కురుతే'' అన్నచోట పరోక్ష వృత్తి లేదు. అది వర్తమాన మయిన లట్టులో నున్నది. అవయుని ప్రథమ పురుషలో చెప్పటలో తాను శ్రమలేకుండ రచించుచుంటి నను భావము ద్యోతనము ఎన్నటికి కాదు. కుతుకేన— కుతూహలము (వేడుకతో) అన్న పదమునకు ఆ స్వారస్యమున్నది. ఆచార్యులుగా రిక్కడ ఒకటి అనబోయి ఇంకొకటి అన్నారు. పైగా ఇందులకు ఉపబలకముగా :—

''వ్యాతేనే కిరణావళీ ముదయన:'' అను చోట 'గూడ' యిట్టి విశేషమే ద్యోతితము'' అన్నారు.

అక్కడకూడ ప్రథమ పురుష ప్రయుక్తి అవసరం లేనేలేదు. అక్కడ ''వ్యాతేనే'' అన్న క్రియాపదం అనద్యతన పరోక్షమును బట్టి సరదు ప్రయోగింప బడింది. అందులో ఆత్మనే పదంలో నున్నది. ఉదయనుడు తాను ప్రాసన్ను తనకిది పరోక్షం' అనే అర్థంలో లిట్టు వాడడం జాగులేదని భట్టోజీ దీక్షితులు ఆక్షేపించినారు. ఆ ఆక్షేపణకు ప్రత్యుత్తరంలో ''కురుతే'' ''కరోతి'' అని చెప్పిన రసగంగాధర ప్రయోగమునకు ఏమీ సంబంధంలేదు. ఆ సంబంధంలేని విషయాన్ని బట్టుకొని ఆచార్యులుగారు,

తీవిని గుర్తింపలేని వ్యాకృతిమూఢుడు అక్షర కోష్టగారడైన భట్టోజీ దీక్షితుడు దాని వాక్షేపించినాడు. 'ఆ భ్రాంతిని అవివేక ప్రసంగమునకు లెక్కేమి'' అని వైయాకరణ వరపు ప్రామాణికుడైన మహానుభావుని మీద విరుచుకు పడినారు.

నేను చేసున్నాను అనడం కంటె, ఇతడు (తాను) కావ్యమీమాంసను చేస్తున్నాడు అనుటలో వీడు ఫలానా నమస్కరిస్తున్నాడు అన్నట్లువలె 'అహం' (నేను) అన్న అహంభావం స్ఫురించదు. అది కవియొక్క నిరహంకారతను సౌజన్యమును వ్యంజిత మొనర్చును'' అంటే ఇక్కడ జగన్నాథుని యెడల, అక్కడ ఉదయముని యెడల ఒక ఉదాత్తతను సంపాదించినట్లు అయేది. అది గమనింపకపోగా ఈయన వృథా శిష్ట దూషణం చేశారు.

ఇట్టివికొన్ని తప్ప ప్రమాదాలూ వదిలితే వేదాలవారి యీ రచన ఆంధ్ర భారతి కొక అమూల్యమైన ముంగర ముత్తియ మనుట వేదాక్షరమే.

—కల్లూరి వేంకట
సుబ్రహ్మణ్య దీక్షితులు

భారతీయ సంస్కృతి

[5వ పేజీ తరువాయి]

జపాన్, ఇండోచైనా, మలయా, ఇండొనేసియా దేశములలో

"India lef tthe indelible impress of her high culture, not only upon religion, but also upon art and literature, in a word, all the higher things of Spirit."

అని వ్రాసెను. నెహ్రూ మహాశయుడు తన లో చెప్పినట్లు చంపా, అంగ్‌కోర్, సిరివిజయ, మజపహిత్ అను తావుల గొప్ప సంస్కృత విద్యాకేంద్రము లుండెడివి. ఆయా తావుల ప్రభువులకు భారతీయ సంస్కృత నామములున్నవి. నేటికిని థాయ్‌లాండు, మలయాలలో ఏష్యము రాష్ట్రములలోను ప్రభుత్వోద్యోగులకు సంస్కృత బిరుదము లున్నవి. ఇండొనేసియా ప్రాచీన సాహిత్యము లలో భారతీయేతిహాసములు మిక్కిలిగా నున్నవి. జావా బలిద్వీపములవృత్యాతశ భారతీయ ప్రభావము గలది. బలిద్వీపమున భారతీయ సంస్కృతి నేటిదనుక నిల్చియున్నది. ఫిలిప్పైన్సుకు లేఖనకర్మను మన దేశము నుండియే నేర్చుకొన్నది. కాంబోడియా మన నుండి వర్ణసమామ్నాయమును, సంస్కృత పదజాలమును గ్రహించినది. వారి న్యాయశాస్త్రము మనుస్మృతి నుండి రూపొందినది. ఆయా ద్వీపములలో జవుద్ధ హిందూ దేవాలయములు నెలసినవి. ఆ ఆలయములందు జవుద్ధ హిందూ దేవతల గాథ లద్భుతముగా చిత్రితములైనవి. అందు భారతీయ శిల్పచిత్ర కళా శోభలుట్టి పడుచున్నవి. ఈ విషయమై నెహ్రూ సిల్వైన్ లెవి అను రచయిత వ్రాసిన పంక్తుల నిట్లుదహరించెను:

"India has left indelible imprints on one-fourth of the human race in the course of a long succession of centuries She has the right to reclaim in universal history the rank that ignorance has refused her for a long time and to hold her place amongst the great nations summarising and symbolising the Spirit of Humanity."

ఇది యంతయు భారతీయ సంస్కృతి యొక్క పూర్వ దిగ్విజయము.

మన దేశపు సంస్కృతి నపేక్షించి ప్రాచ్య దేశముల వారును, సంపద నపేక్షించి అప్రాచ్యులను అనగా పాశ్చాత్య దేశముల వారును ఎగబడిరి. అలెగ్జాండరు దండయాత్రతో పాశ్చాత్యులకు భారతదేశము తెరచిన యిల్లయినది. ప్రధానముగా క్షేత్రయాత్రలకని, వర్తక వాణిజ్యములకని పరంపరగా వచ్చిన గ్రీకులు, అరబ్బులు, పర్షియనులు, మహమ్మదీయులు తరువాతి ఆంగ్లేయాదులైన ఐరోపీయులు మన సంపదలతో పాటు సంస్కృతిని గూడ కొంత మోసుకొని పోయిరి. కొంది సందర్భాలు: 0, 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9— ఈ అంకెలకు అరబిక్ అంకెలని పొరపాటున పేరు వచ్చినది. వారి ద్వారా ప్రాచుర్యమునకు వచ్చియుండుట వల్ల. కాని క్రీ.పూ. 256 నాటి అశోకుని శిలాశాసనములలో వీని విని యోగమున్నది. తదుపరి వేలు సంవత్సరములకు గాని వాని ప్రశక్తి అరబ్బుల గ్రంథములలో రాలేదు. ప్రాచీన కాలమున ఆర్యభటుడు, బ్రహ్మగుప్తుడు అను మన గణితశాస్త్ర కారులకు తెలిసిన దశాంశ పద్ధతిని బౌద్ధ భిక్షువుల వలన చైనా తెలుసుకొన్నది. క్రీ.శ. 850లో మహమ్మద్ ఇబన్ మూసా బాగ్దాదులో ప్రవేశపెట్టెను. బీజగణితమున తొలుత హిందువులును, గ్రీకులును స్వతంత్రముగ కృషి చేసిరి. కాని అరబ్బుల ద్వారా పాశ్చాత్యుల కది భారతీయ ప్రసాదమే గాని గ్రీసు ప్రసాదము కాదని తెలియుచున్నది. హైందవులరసవాదవిద్యగూడ పారశీకుల నుండి అరబ్బులకు వారి నుండి పడమటి సీమలకును ప్రాకినది. భారత వైద్యము (హిప్పొక్రటీస్) ను ఇంగ్లండులో ప్రవేశపెట్టిన బ్రెయిడ్, ఎస్డెయిల్, ఇలియట్సన్‌లకు ఆ మూహల అనుభవము భారతదేశ సంబంధము వల్లనే వచ్చినవి. క్రీ.శ. 8వ శతాబ్దిలో పర్షియనులు అరబ్బులను సుశ్రుత చరక సంహితలను తమ తమ భాషలలో కనువదించుకొనిరి. వారి ద్వారా మన వైద్య పద్ధతి యూరప్‌లో ప్రవేశించినది. ఇంకను అనేక వైజ్ఞానికవిషయములు పశ్చిమ విద్వత్తులకు దెలియని అతి ప్రాచీన కాలమున భారతీయులకు కరతలామలకములై యుండినవి. (ఆయా విశేషములకు (లెగ్ డ్యు దాంట్) అను గ్రంథము చూడదగును. ఆధునిక యుగమున గూడ పాశ్చాత్య దేశములందు వివేకానందుడు, రవీంద్రనాథ టాగూరు, గాంధి మహాత్ముడు, పండిత నెహ్రూ, అరవిందుడు, సర్వేపల్లి రాధాకృష్ణ, సి.వి. రామన్, మున్నగు వారివలన 'హరేకృష్ణ' ఉద్యమ ప్రవర్తకుడు భక్తి వేదాంత స్వామి ప్రభుపాదుడు పాశ్చాత్య ప్రపంచమున భారతీయ సంస్కృతి ప్రతిష్ఠ లినుమడించినవి, విశ్వమానవ సంస్కృతికి దోహదము జరిగినది. అందులకు మేక్స్‌ముల్లర్, సర్ విలియమ్ జోన్సు, అనిబిసెంటు ప్రముఖ పాశ్చాత్యులు చేసిన కృషియు అవశ్యము ప్రశంసనీయము. అందునను గాంధిమహాత్ముని నాయకత్వమున భారతదేశము జడిపిన స్వాతంత్ర్యోద్యమ మనేక పరదేశములకు కనువిప్పు కలిగించి వాని పారతంత్ర్య దాస్య విమోచనమునకు మార్గదర్శకమైన విషయము చరిత్రలో చిరస్మరణీయము. ఇదంతా మన సంస్కృతి చేసిన చేయుచున్న పశ్చిమ దిగ్విజయము. ఇంతటితో అయిపోలేదు. అతి పురాతన కాలమున పడమటి భూఖండమైన అమెరికాలో భారతీయ సంస్కృతి వారసత్వ మెట్టి వాంకములు వేసినదో భిక్షు చమన్‌లాల్‌గారు విశేష పరిశోధనచేసి తమ (హిందూ అమెరికా) అను గ్రంథమున నిరూపించినారు. ఆధునిక యుగమునను అమెరికాలో సుప్రసిద్ధులగు ఎమర్సన్, థోరో, వాల్ట్ విట్‌మన్ మొదలగు మహాకవుల దృక్పథము హిందూ వేదాంతముచే ప్రభావితమైనవి. (చూడుడు: ఎమర్సన్ వ్రాసిన (ది బ్రాహ్మన్) విట్మన్ వ్రాసిన (పాసేజ్ టు ఇండియా) అను కవితా ఖండములు).

ఇంత విశేషముగా భారతీయ సంస్కృతి ప్రాచీనకాలము నుండి ప్రపంచవ్యాప్తమైన ప్రతిష్ఠ నార్జించినదనగా ఆ ప్రతిష్ఠయే దాని విశ్వవిశాలత్వమును చెప్పక చెప్పుచున్నది. పరమ పవిత్ర విశ్వ విశాల భావనా శబలితమైన భారతీయ సంస్కృతికి దేశకాలముల పొలిమేరలు లేవు. కాని యింత ధర్మఘోష వినిపించిన యీ భారత వర్షములో ఇంత సంస్కృతి ప్రతిష్ఠ మసిభవించిన యీ ఆర్య వర్షములో ఈనాడు ఇంత స్వధర్మచ్యుతి, సంస్కృతి దుర్గతి కనిపించుచున్నది. దానికి ప్రధాన కారణములు ప్రకృతి సిద్ధమైన మన సంపదకు కన్నుకుట్టిన పాశ్చాత్యులు చేసిన దండయాత్రలు, దపుర్జన్య పరంపరలు, పారతంత్ర్య ప్రాబల్యములు, మన వేదమాయల మాత్సర్య ద్రోహములు, మన చెలాకాయల భావదాస్యములు. వేదపు పుట్టిల్లు, ధర్మము వట్టిల్లు నయిన యీ మన దేశములో గల అనాచారములు అత్యాచారములు, దురాచారములు, అక్రమములు, అన్యాయములు, అనేకము మనకు పరజాతి వైర ప్రసాదములే. అయితే పాశ్చాత్యుల సంపర్కము వలన మన నాగరికత బహుముఖముగ వికసించకపోలేదు. కాని దాని వలన మనకు జరిగిన మేలుకన్న కీడు యెక్కువ. ఈ నాడవశ్యము వారినుండి మనము నేర్చుకోవలిసిన దెంతయో యున్నది. కాని మన మనముమవారి చెడును దిగుమతి చేసుకొన్న దెక్కువ. మంచిని అనుసరించినది తక్కువ. ఆ నాగరికత యంతయు వారి కెక్కడినుండి వచ్చినదని మనకు తక్కువగు చేమి కర్మమో? అనగా ఆధ్యాత్మికముపై మన కున్న చూపు అధి భౌతికముపై లేదు. బుద్ధిబలముపై నున్న చూపు భుజబలముపై లేదు. సంస్కృతిపై నున్న చూపు నాగరికతపై, ఆదర్శముపై నున్న ఆశవాస్తవికతపై లేదు. మన గతమంత మహిమోపేతముగుటచే భూత కాలముపై నున్న చూపు భవిష్యత్తుపై లేదు. పరిణామముగా నడుచుచున్న వర్తమానము పరిగి పోవుచున్నది. కాని మహర్షుల ధర్మబోధలు, ఋత్విజుల మంగళసూత్రములు, మహాకవుల రసాభిషేకములు పునీత మొనర్చిన పుణ్యభూమి కనుకనే యింకను గతకాల ఘన ఘనావశేషములు వర్తమాన సుక్షేత్రములందు పరిఢవించుచున్నవి. సంస్కృతి సస్యములు పండుచున్నవి. ఇట్టి జాతి కనుకనే యింతటి గట్టి పిండము కనుకనే తామాక్రమించిన అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండు మున్నగు దేశములలో తత్తత్సనాతన జాతులు ఉసురులు పోసుకొని వానిని నామరూపాలులేకుండా నాశనము చేసిన పాశ్చాత్యుల ఎదుట్టుకల క్రింద నలిగిపోక పూపిరి నిలుపుకొన్నది భారతజాతి. ఈ జాతికిని ఈ సంస్కృతికిని ఏనాటికిని క్షతిలేదు.

పంచభూత సంచయము నతిలంఘనము చేసి కొని గ్రహాంతర యానములను ఘంటాపథము చేసుకొన్న వైజ్ఞానిక యుగము ప్రగల్భించుచున్న ఈ నాడి ప్రపంచమున ప్రాచీన భారతీయ సంస్కృతి నైతికమునకు పునర్వికాస వేళ కలిగింపవలెననొక ప్రశ్న వచ్చును. కాని శాంతి మన శాంతి పాఠము, చేత కత్తి సాము చేయుచున్న యీ కాలమున ఎందరు రామచంద్రులు ఎందరు ధర్మరాజు లెన్ని భాగవతము లెన్ని భగవద్గీతలుద్భవించిన యీ ప్రపంచము పురోగ్యము కవలేరును? లోకము లేక మగుచున్న యీ కాలమున తన్నత్వమున ఏకత్వమును, బిందువున బ్రహ్మాండమును దర్శించిన భారతీయ సంస్కృతియే భద్రదము. సామ్యవాదమునకు జయము! అద్వైతమునకు జయము!

నాట్యావధాన ప్రక్రియ

(5వ పేజీ తరువాయి)

వేదములు, విద్యలు, ఇతిహాసములు ఆఖ్యానములు నాట్యమున వరికల్పితములగును. నాట్యమున్ట్లు నిర్మించి విశ్వమునకు వినోదము కూర్చునది కాగలదు. వేదములు స్మృతులు సదాచారములు ఇంకను వరిశిష్టములగు విశేషముల నన్నిటిని నాట్యము నిజవింపజేయును. ఇట్టి ఈ నాట్యము ఈ లోకమున వినోద మాధానింపగలదు.''

(శ్రీ జమ్ములమడక మాధవరాయ శర్మ — నాట్యవేదము)

కామసేవములకు కామాన్నీ— దుర్వినీతులకు నిగ్రహాన్నీ జితేంద్రియులకు శమదమాదులనూ శూరుల కుత్సాహాన్నీ అపండితులకు విజ్ఞానాన్నీ విద్వాంసులకు వైదగ్ధ్యాన్నీ ప్రభువులకు విలాసాన్నీ దు:ఖ బాధితులకు స్థైర్యాన్నీ కల్గిస్తుంది నాట్యం. ఈవిధంగా నాట్యం సర్వధాతైన ప్రేక్షకులకు యుక్తమంగా శ్రేయస్సును అపాదిస్తుంది. ఇట్టి పరమోత్కృష్ట కళా పరమార్థాన్ని ''నాట్యావధాన ప్రక్రియ'' ద్వారా మనకు సన్నిహితం చేస్తున్న శ్రీ ధారా రామనాథశాస్త్రి సోదరులు అభినందనీయులు. ఈ అవధాన ప్రక్రియను నిత్య నూతనంగా ప్రతిభా సముపేతంగా సదా తీర్చిదిద్దే శక్తి సామర్ధ్యాలను మహా నటుడు పరమశివుడు ఈ కళారాధకులకు అనుగ్రహించుగాక .

స్వీకారం

వడ్లపల్లి శీతారామయ్య
స్మారక సంచిక

పుటలు:48, వెల:తెలియదు. సంపాదకులు: కావూరివెంకయ్య, వలయువారు: కావూరివెంకయ్య, గురజాలపొలు, గుంటూరు జిల్లా.

తారాబలం-చంద్రబలం

జూన్ 10వ తేదీ మొదలు జూన్ 16వ తేదీ వరకు

గ్రహస్థితి

గ్రహస్థితి:— వారం చివర వరకు రవి వృషభంలో— బుధశుక్ర శని కేతువులు— మిథునంలో— రాహువు— ధనుస్సులోగురువు మకరంలో, కుజుడు— మీనంలో, చంద్రుడు—కన్యతులా వృశ్చిక ధనుస్సురాసులలో. ఈ వారము వేరుశనగ పప్పు నూనెధరలు హెచ్చు తగ్గులుగా వుంటవి.

మేషం

(అశ్వని భరణి కృత్తిక 1పా.)

ఈ వారము శుక్రశని కేతువులు వారం మధ్యనుండి రవిన్నీ అనుకూలురు. గ్రహానుకూలత తక్కువయినా నష్టమేమీ వుండదు. ప్రయత్నించే పనులు కొంత నిదానంగా నెరవేరుతూ వుంటవి. శ్రమతో కూడిన ప్రయాణాలు లాభిస్తవి. వ్యాపార ఉద్యోగాల్లో ఆదాయం గతం కంటే మేలుగానే వుంటుంది. కాని ఖర్చుకూడా తగ్గట్టు పెరుగుతుంది. కుటుంబంలో వారి ఆరోగ్యాలు మధ్య మధ్య బాధిస్తూ వుంటవి. కొంత చికాకు అశాంతి వుంటుంది. సంఘంలో గౌరవ మర్యాదలు కుంటుపడకుండా జాగ్రత్తగా వ్యవహరించు కుంటూ పోవాలి. తగాదా వ్యవహారాలకు దూరంగా వుంటం మంచిది. ఇతరులకు హామీ లుండొద్దు ప్రమాదాలొస్తవి. స్పెక్యులేషన్ సామాన్యం.

వృషభం

(కృత్తిక 2,3,4పా. రోహిణి మృగశిర1,2పా.

ఈ వారము గురు బుధ శుక్ర కుజులు అనుకూలురు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలకి సంబంధించిన సమస్యలన్నీ క్రమంగా తేలికగా పరిష్కరమయి శాంతి బాగా ఏర్పడుతుంది. ఇంటా బయటా మంచి ఉత్సాహంతో ఉంటారు మీ పలుకుబడి పల్లో సంఘంలో ఘనత బాగా ఉంటుంది. రాజకీయ కొత్త వ్యవహార కార్యక్రమాల్లో కొంత మెళకువ చూపటంవల్ల జయం లాభం పొందగలరు. చేస్తున్న నూతన వ్యవహారాల్లో అభివృద్ధి బాగా కనపడుతుంది. ఉద్యోగులకు వేళారు ముందుకు వస్తారు. ఉద్యోగులకు ప్రమోషను ఇంక్రిమెంట్లు వుంటవి. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు వస్తవి. లాభ ప్రయాణాలు చేస్తారు. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

మిథునం

(మృగశిర 3,4పా ఆర్ద్ర పునర్వసు1,2,3పా.)

ఈ వారము శుక్రుడు మాత్రం అనుకూలుడు. గ్రహానుకూలత తక్కువయినా వారాంతం వరకు మిత్ర శని ఫలితాలే సూచిస్తవి. ధన సంబంధించిన చికాకులు ఇంటి ఖర్చు బాగా పెరగటం మాట విలువ కొలిని పరిస్థితి అతి క్లిష్టపు వేళకు భోజన సౌఖ్యం లేకుండుట శరీర అసౌఖ్యం మొదలన్నీ వవి వుంటవి. ంత అశాంతి వున్నవ లక్ష్యం పనులూనిరికి చేబడుతుళ్ళు పుట్టి అను కున్న పనులన్నీ కొంత శ్రమతో సాగిపోతూ వుంటవి. మీ ధైర్య విశ్వాసాలే మిమ్ముల్ను ముందుకు నడిపిస్తవి. ఏలినాటి శని ప్రభావం ఈ రోజునుండి తను స్థానం మీద పడుతుంది కాబట్టి ముఖ్యంగా ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడు కుంటూ వుండాలి. వ్యాపార ఉద్యోగాల్లో ఆదాయాలు మామూలు స్థితిలోనే నడుస్తూ వుంటాయి. ఉద్యోగులు అధికార వర్గంతో మంచిగా వుంటూ వుండాలి. ప్రయాణాలు లాభించవు. స్పెక్యులేషన్ లాభించదు

కర్కాటకం

(పునర్వసు 4పా. పుష్యమి ఆశ్లేష)

ఈ వారము గురుశుక్ర రాహువులు వారం మధ్య వరకు రవిన్నీ అనుకూలురు శుభాధిక్యతను బాగా అనుభవించగలరు. మీరు చేపట్టిన శుభ పుణ్యకార్యాలు నెరవేరేకాలం. బంధుమిత్రుల సహాయ సంపదలు పొందటం బాగా వుంటుంది. మీకు దైవ సహాయం బాగా వుంది. వ్యవహారాల్లో అనుకూలతలు ఉద్యోగులకు ప్రమోషన్లు ఇంక్రిమెంట్లు స్థాన మార్పులతో వుంటవి. ఆర్థిక పరిస్థితి బాగున్నందువల్ల మనశ్శాంతి కల్గి ఇతరులకు కూడా ఉపకారాలు చేసి మెప్పు కూడా పొందగలరు. సంఘ కార్యక్రమాల్లో పాల్గొంటారు. గౌరవింపబడతారు. విందు వినోదాలతో కుటుంబ సుఖ సంతోషాలతో హాయిగా కాలక్షేపం చేయగలరు. లాభ ప్రయాణాలు చేస్తారు. ఏలినాటి శని ఈ రోజునుండి ప్రారంభమగుసుకి ఆరోగ్యాలు జాగ్రత్తగా కాపాడుకొనాలి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

సింహం

మఖ పుబ్బ ఉత్తర 1 పా

ఈ వారము రవి బుధ శుక్ర శని కేతువులు అనుకూలురు. గ్రహానుకూలత బాగానే వుంది. ప్రయత్నించే పనులు నిదానంగా నెరవేరుతవి. వాయిదా పడినవ్యవహారాలు రాజీమార్గమునకు దారితీయవచ్చు. శ్రమతో కూడిన ప్రయత్నాలు, ప్రయాణాలు ఫలిస్తవి. విందు వినోదాలతో కుటుంబం సుఖంగా కాలక్షేపం చేయ గలరు. వ్యాపార ఉద్యోగాల్లో ఆదాయాలు కొంతవరకు బాగుంటవి. కుటుంబంలో ఆరోగ్యాలు మధ్య మధ్య కొంత చికాకు కలిగిస్తవి. సంఘంలోగి గౌరవమర్యాదల కేమీ లోటుం వుండదు. తగాదావ్యవహారాలకు దూరంగా వుండాలి. వాగ్వివాదాలకు తావివ్వకండి. స్పెక్యులేషన్ సామాన్యం.

కన్య

(ఉత్తర 2 3 4 పా హస్త చిత్త 1, 2 పా(

ఈ వారము గురు బుధ శనులు వారం మధ్య నుండి రవిన్నీ అనుకూలం. ఈ వారం డబ్బును గురించి ఇబ్బందిఅంటూ ఏమీ ఉండదు. నుముదూనికి ఏదో విధంగా సర్దుబాటవుతూ వుంటుంది. వ్యాపారాలలో గడకన్న సంతృప్తికరంగా వుంటవి. శుభ కార్యాలోచనలు కొంత వరకు అనుకూలంగా సాగుతవి. ఉద్యోగాల్లో కూడా కొంతమంచి మార్పు రావడానికి అవకాశముంది. శ్రమతో కూడిన ప్రయాణాలున్నా లాభిస్తవి. బంధుమిత్రుల తాకిడి ఎక్కువగానే వుంటుంది. ఆరోగ్యాదులు మధ్య మధ్య ఏమీ బాగుండవు. పెట్టు బడులు పెట్టి వ్యాపారాలు సాగించుచున్న వాటిలో లాభాలు బాగానే వుంటవి. భాగస్వాముల వల్ల వ్యాపారాల్లో లాభముంటుంది. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

తుల

(చిత్త 3,4పా, స్వాతి, విశాఖ, 1,2,3పా)

ఈవారము శుక్ర కుజ రాహువులు అనుకూలురు. గ్రహానుకూలత చాలా తక్కువ. నూతన ప్రయత్నాలు సాగించవలసిన కాలం కాదు. సాధారణంగా వృత్తి వుద్యోగాల్లో ఆటంకాలున్నా వాటిని తొలగించుకొని ముందుకు పోవటానికి మాత్రం కృషిచేయండి. కొంతవరకు అనుకూలిస్తుంది. ముఖ్యంగా పిల్లల ఆరోగ్యాలపట్ల కొంచెం శ్రద్ధ చూపండి. ఊహాయత్నించిన ఖర్చులు బుణాలు చేయటం, ఆర్థిక ఒత్తిడులు మొదలగు వాటివల్ల ంత అశాంతి ఏర్పడుతుంది. ఆత్మశక్తిగల వారగుటచేత గంభీరంగా ఉండగలుగుతారు. వ్యాపారాల్లో నష్టస్థితి రాకుండా గమనించుకుంటూ వెళ్ళండి. జాయింటు వ్యాపారాల్లో భాగస్వాములతో పేచీలు రాకుండా గమనించుకుంటూ పోవాలి. ప్రయాణాలు లాభిస్తవి. స్పెక్యులేషన్ సామాన్యం.

వృశ్చికం

(విశాఖ 4పా, అనూరాధ, జేష్ఠ)

ఈవారము బుధ శుక్రులు మాత్రం అనుకూలురు. గ్రహానుకూలత తక్కువైనా ఇంగారు పడవలసిన పనిలేదు. కొంతవరకు జాగ్రత్తగా వ్యవహరించుకుంటూ పోవలసిన కాలం. వ్యాపార వ్యవహారాల్లో మీకు మాటపట్టింపులు వివాదాలు వచ్చే సూచనలున్నాయి. జాగ్రత్తగా వ్యవహరించుకుంటూ రాజీమార్గాన వెళ్ళటం మీకేమంచిది. అత్యాశలకు మాత్రం పోకండి. ఉన్నదాంతో తృప్తిపొందండి. కొందరు మిమ్ముల్ను ప్రలోభపెట్టి చిక్కుల్లోకి లాగి ఒడిలిపెట్టేస్థితి కనబడుతుంది. ఉద్యోగంలో కూడా మార్పు వచ్చే కాలం. అధికార వర్గం అనుకూలంగా ఉండండి. తగాదా వ్యవహారాల్లోకి తలదూర్చకండి. కుటుంబంలో ఖర్చు బాగా పెరగటం బుణాలు కూడా పుట్టకపోవటం ఆర్థిక వత్తిడులు మొదలగు వాటివల్ల మనశ్శాంతి లోపిస్తుంది. ఆరోగ్యాలు జాగ్రత్తగా చూచుకొనండి. ఓర్పు నట్టండి. స్పెక్యులేషన్ సామాన్యం.

ధనుస్సు

(మూల పూర్వాషాడ, ఉత్తరాషాడ 1పా.)

ఈవారము గురువు వారం మధ్యవరకు రవిన్నీ అనుకూలురు. ఆర్థిక పరిస్థితి బాగానే ఉంటుంది. నూతన వ్యాపార ప్రయత్నాలు నిదానంగా తో కలిసి వస్తాయి. తత్సంబంధం నివసిస్తున్నాల్లో మార్పులు చేర్పులు తలపెట్టినా కొంత శ్రమతో అందివస్తుంది. సాంఘిక రాజకీయాల్లో పాల్గొంటారు. గౌరవ మర్యాదలు బాగానే ఉంటవి. కుటుంబంలో ఆరోగ్యాలు జాగ్రత్తగా చూచుకోవాలి. ఉన్నతాధికారవర్గంతో మంచిగా ఉంటూపోవాలి. పేరు ప్రతిష్టలు గౌరవమర్యాదలుతో సుఖంగానే కాలక్షేపం చేయగలరు. లాభప్రయాణాలుంటవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

మకరం

(ఉత్తరాషాడ 234పా, శ్రవణం ధనిష్ట 1, 2పా)

ఈవారము బుధ రవి కుజ శని కేతువులు అనుకూలురు. వరుల కార్యక్రమాలు భాధ్యతలుపైన పెట్టుకొంటంవల్ల స్వంత పనులు కూడా చూచుకొనటానికి వీలుండదు. వ్యవహారవిషయాల్లో పట్టుదలలు తగ్గించుకొని రాజీమార్గంగా పోవటం చలామంచిది. వ్యాపార ఉద్యోగుల ఆదాయాలు గతంలోకంటె మెరుగ్గాఉంటవి. ఖర్చు కూడా తగ్గట్టు పెరుగుతుంది. బంధుమిత్రుల పట్ల సహనంతోఉండటంపే మంచిది. అధికారవర్గంతో కూడా కీచులాటలు లేకుండా మంచిగా పోతే లాభిస్తుంది. ప్రయాణాలు శ్రమతో కూడివస్తవి. స్పెక్యులేషన్ సామాన్యం.

కుంభం

(శనిష్ఠ 34పా, శతభిషం,పూర్వాభాద్ర 1,2,3.పా)

ఈవారము శుక్ర రాహువులు అనుకూలురు. మీ గౌరవమర్యాదలకేమీలోపంరాదు. ఉద్యోగంలో హోదా పెరిగే కాలానికి ఏదో ఏకరు అడ్డం వస్తారు. కొంతకాలం పడుతుంది. ఓరిక పట్టండి. ఆదాయమునందు అభివృద్ధి గతవారం వలెనే వుంటుంది. జాయింటు వ్యాపారాలు చేసేవారు ముందు వెనుకలు జాగ్రత్తగా చూచుకొని నడుస్తూ వుండాలి. శుభ బాగా వున్నా ప్రయాణాలు లాభిస్తవి. వ్యాపార వ్యవహారాలలో పోటీలు పట్టుదలలు పనికిరావు. రాజీ మార్గంగా పోవటం మంచిది. కుటుంబంతో ఆరోగ్యాలు కూడా అంత తృప్తి నివ్వవు. ఖర్చుల తాకిడీ తట్టుకొనలేకపోవటం వల్ల కొంత అశాంతి వుంటుంది. సాంఘిక కార్యక్రమాలలో పాల్గొంటారు. స్పెక్యులేషన్ సామాన్యం.

మీనం

(పూర్వాభాద్ర 4పా, ఉత్తరాభాద్ర రేవతి

ఈ వారము గురు బుధ శుక్రులు వారం మధ్యవరకు రవిన్నీ అనుకూలురు. ఈ వారము మీ ఆర్థిక పరిస్థితులు బాగానే వుంటవి. అనుకున్న పనులు కూడా నిదానంగా పూర్తి అవుతూ వుంటాయి. ఇంటా బయటా మంచి ఉత్సాహంతో ఉండ గలుగుతారు. మాట మంచి పలుకుబడి సంఘంలో ఘనత బాగా వుంటుంది. రాజకీయ రంగాల్లో పాల్గొంటారు గౌరవింప బడతారు. వృత్తులు లేనివారు వృత్తులు చేపట్టే కాలం నిరుద్యోగులకు అన్నీ సంతృప్తికరంగానే పోతూ వుంటవి. లాభ ప్రయాణాలు చేస్తారు. వ్యాపార ఉద్యోగాల్లో ఆదాయాలు బాగానే వుంటవి. విందు వినోదాలతో కుటుంబ సుఖ సంతోషాలతో సుఖంగా కాలక్షేపం చేయగలరు. స్పెక్యులేషన్ లాభిస్తుంది

—శ్రీ యలంరాజు
గోపాలకృష్ణమూర్తి

దాహపు త్రయం పరివారం

నేటి ప్రజానీక రూపొందించండి—నేటి పానీయంతో దాహం తీర్చుకోండి. నిజంగా నేటి కాలపు పానీయం—లిమ్కా! కొంచెం కారం, తీపి, పులుపు మరియు మజా నిచ్చే నిమ్మ వాసన. ఆరోగ్యంలో శాదాదనం తెచ్చే విటమిన్ సి తో గుర్తుంచుకోండి, లిమ్కా కాక్‌టెయిల్ మరియు పంచ్‌లో కలుపుటకు అత్యుత్తమమైనది.

లిమ్కా

నిమ్మ కాయ నీరులా మజా నిచ్చేది పానీయము



Limca is the registered trademark of Bisleri (India) Pvt. Ltd.

మనిషీ - మనుగడా

శ్రీమతి వాసిరెడ్డి కాశీరత్నం

(గత సంచిక తరువాయి)

జరిగిన కథ

[సరళ సెలవులకు ఢిల్లీనుండి స్వగ్రామం వస్తుంది. ఆమెకు చిన్ననాటి అనుభవాలు గుర్తుకువస్తాయి. శ్రీనివాస్ మంచితనం, చురుకుతనం ఆమెను ఆకట్టుకుంటాయి. శ్రీనివాస్‌కు రైల్లో తారసపడిన ప్రసాద్ ట్రాక్టర్ డ్రైవర్‌గా ఆ గ్రామం రావటం జరుగుతుంది. నాటకం వేసేనాటి రాత్రి రాతిదెబ్బతిన్న శ్రీనివాస్‌కు ప్రసాద్ అపర్ణలు సపర్యలు చేస్తారు. అప్పుడు అపర్ణజీవితం గురించి శ్రీనివాస్ తెలుసుకుంటాడు. శ్రీనివాస్‌కు పిల్లనివ్వటానికి కాయమ్మత్త వస్తుంది. ప్రసాద్ ట్రాక్టర్ క్రిందపడి దుర్మరణం పాలౌతాడు. అపర్ణగుండెల్లో అగ్నిజ్వాలలు రేగుతాయి. ఆమె ఒక కుమారుణ్ణి ప్రసవిస్తుంది. శ్రీనివాస్ ఆమెకు ఆవూరి లైబ్రరీలో అసిస్టెంట్ ఉద్యోగం యిప్పిస్తానని చెపుతాడు. కాయమ్మగారి సంబంధం అతనికి యిష్టం వుండదు.]

సముద్రపు సిరిలాగా సూర్యుడు పడమటింట చిటపటలాడిపోతున్నాడు. వేడిగాడ్పులు ఈ చెవినుండి ఆ చెవికి విసురుతున్నాయి. చేటలలో నిప్పులు చెరిగిపోస్తున్నాడు సూర్యుడు. ఉదయం నుండీ తోట దగ్గరే వుండి తిరిగి వచ్చాడు శ్రీనివాసు. నూతి పళ్ళెం కూడా కాల్చిన పెనంలాగా కాలిపోతున్నది. బకెట్ బావిలో వేసి నీళ్ళు తోడుతున్నాడు. అది కిందపెట్టి దోసిలితో నీళ్ళు మొహాన పోసుకున్నాడు. కాస్త చల్లగా, హాయిగా అనిపించింది. రెండవసారి దోసిలితో నీళ్ళు తీసుకుని పైకి లేచేసరికి ఎదురుగా సరళ నిల్చుని వున్నది.

''అరెరే, ఎప్పుడొచ్చావు సరళా? నాకు కనబడనే లేదే! పరీక్ష బాగా రాశావా?''

''హు, నీకు మేము గుర్తుండేటట్లున్నావా? నువు ఇదివరకటి మనిషివి కావు.''

''సరళా, ఏమిటిలా రుసరుసలాడిపోతున్నావు. ఏమయిందే? మళ్ళీ మామయ్య పేకాటలో డబ్బు పెట్టేశాడా? ఇంక పేకాటకు పోకుండా మామయ్యకు గట్టిగా చెప్పాలి''

శ్రీనివాస్ వైపు అసహ్యంగా చూసింది సరళ.

''మా నాన్న పేకాట ఆడతాడు. డబ్బు పోగొడతాడు. నీ దగ్గర అప్పు కూడా తీసుకుంటాడు. కాని నీలాగా తడిగుడ్డతో గొంతులు కొయ్యడు. మేం చాలా మామూలు మనుషులం. మీ అంత తెలివి కలవాళ్ళం కాదు.''

''సరళా'' గట్టిగా అరిచాడు శ్రీనివాస్. మొహం మీద కారుతున్న నీళ్ళు కూడా తుడుచుకోవటం మరిచి పోయాడు.

''ఎందుకు కేకలు పెడతావు? నువు మా వాళ్ళకు కావలసినపుడల్లా డబ్బిచ్చిన మాట నిజమే. మేమది నీకెగ్గొట్టాలని అనుకోలేదు. కాని అవన్నీ లెక్కలు వ్రాసి వుంచి మా పొలం తాకట్టు పెట్టించుకుంటావా? అంత మోసమా? ఇంత దగా చేస్తావా? నువు గోముఖ వ్యాఘ్రానివి. నువు......నువు......

సరళకు మాటలు రావటం లేదు. కోపంతో, ఆయాసంతో వూగిపోతున్నది.

ఇంత వరకూ ఆశ్చర్యంగా సరళ మాటలు వింటున్న శ్రీనివాస్‌కి కోపం రెచ్చిపోయింది.

''ఏమిటి నీ పిచ్చి వాగుడు? భూమి తాకట్టు పెట్టించుకున్నానని ఎవరు చెప్పారు? నేనా పని చేస్తానని ఎలా అనుకున్నావు?''

''నువు అనుకోవు. చేయించుతావు. ఆ శేషయ్యకు కాగితాలిచ్చి లెక్కలు చూపించావు. ఆయన మా నాన్న గొంతుమీద కూర్చున్నాడు. డబ్బిస్తావా, పొలం తాకట్టు పెడతావా అంటున్నాడు. నీకేపని స్వంతంగా చెయ్యటానికి ధైర్యం చాలక శేషయ్యను మా మీదకు తోలావు. నువు పిరికి వాడివి. పిరికి వాడెప్పుడూ చాటుగా గోతులుతీస్తాడు. ఛీ! పిరికివాళ్ళంటే నా కసహ్యం.''

''సరళా'' అసహనంగా అరిచాడు శ్రీనివాసు.

''నువు ముందిక్కడనుండి వెళ్ళు. [illegible] వెళ్ళిక్కడ్నుండి.''

సరళ విసవిసా నడిచి వెళ్ళిపోయింది. శ్రీనివాసు హతబుద్ధిలా అక్కడే నిల్చున్నాడు. అతని మెదడు పనిచేయటం మానేసింది.

క్రిందికి వంగి మళ్ళీ బకెట్‌తో నీళ్ళు మొహం మీద పోసుకున్నాడు.

కుక్కపిల్ల తోకాడిస్తూ వచ్చి అతనికాళ్ళు నాకుతున్నది. రోజూ దాని తో కాసేపు ఆడుకునేవాడు. ఇవాళ కాళ్ళు లాక్కుని గబగబ లోపలకు నడిచాడు.

బీరువా తాళం తీసి ఆదుర్దాగా వెతికాడు. ఎక్కడా కాగితాలు లేవు. పెత్తండ్రిపోయిన తరువాత ఇంటి వ్యవహారమంతా తనే చూస్తున్నాడు. డబ్బిచ్చినా తీసుకున్నా లెక్క రాయటం అలవాటయింది. చలమయ్య కిచ్చిన డబ్బుకూడా లెక్క రాశాడు. ఆ కాగితాలన్నీ శేషయ్య హస్తగతం చేసుకున్నాడన్నమాట.

ఆ బీరువా అలాగే తెరిచి వుంచి వంటింటి వైపు నడిచాడు శ్రీనివాసు.

రవణమ్మ తీరికగా పొయ్యిదగ్గర కూర్చుని శేషయ్య కోసం పిండివంట తయారు చేస్తున్నది. అగ్నిలో గుగ్గిలం వేసినట్లనిపించింది శ్రీనివాస్‌కి. అడుగుల చప్పుడు విని తిరిగి చూసింది రవణమ్మ.

''వోరేయ్, ఆ పీట వాల్చుకు కూర్చో. ఎప్పుడన్నం తిన్నావో ఏమో నీ ఆకలి నీకు తెలియదు గదరా.''

రవణమ్మ మంచినీళ్ళు అందించి ప్లేటులో ఫలహారం సర్ది ఇచ్చింది. ఆ గ్లాసెడు నీళ్ళూ తాగి కాస్త చల్లబడ్డాడు శ్రీనివాసు. రవణమ్మ వంట అద్భుతంగా చేస్తుంది. దగ్గర కూర్చుని ఆప్యాయంగా అడిగి పెడుతుంది. కాని డబ్బు దగ్గరికి వచ్చే సరికి పీసరంత కూడా వదలని మనిషి. శ్రీనివాసు కోట్లకు పడగెత్తాలి. అది ఆమె ధ్యేయం.

''పెద్దమ్మా, బీరువా తాళం ఎవరు తీశారు? శేషయ్యగారికి నువు తాళం చెవులు అప్పగించావా?''

సాధ్యమైనంత వరకూ కంఠాన్ని మృదువుగా మార్చుకుని అడిగాడు.

''అప్పుడే బీరువాతీసి వెతుక్కున్నావన్న మాట. కాగితాలన్నీ తీసి నేనే చూడమన్నానురా. నువు సరిగా పట్టించుకోవు. రావలసిన బాకీలన్నీ వసూలు చేసుకోవద్దూరా. వట్టి కాగితాలు దాచుకుని ఏం చేస్తావు? నాలిక గీసుకోనా?''

''అందుకని చలమయ్య మామ పొలం తాకట్టు పెట్టించుకో మన్నావా?''

మళ్ళీ అతని కంఠంలో కోపం పెరిగింది. రవణమ్మ వెంటనే జవాబివ్వలేదు. తీరికగా పొయ్యిముందు కూర్చుని అడిగుడ్డలో డికాక్షన్ పోసి పిండింది. అందులో పాలు కలిపి ఆ గ్లాసు తెచ్చి అతనిముందు పెట్టింది.

''నువు శేషయ్యకు చెప్పావా పెద్దమ్మా?'' మళ్ళీ రెట్టించాడు శ్రీనివాసు.

''ఒరేయ్, నువు కాస్త మర్యాద నేర్చుకో. ఆయన్ని శేషయ్య మామా అనలేవు. అయితే ఆ చలపతి నీ దగ్గర రమారమి పెట్టుకున్నాడన్నమాట. నేను పేరుచెప్పి ఎవరి పొలమూ తాకట్టు పెట్టుకోమని చెప్పలేదు. కాగితాలన్నీ తీసి చూసి అందరిదగ్గరా డబ్బు వసూలు చేస్తున్నాడు. చలమయ్య దగ్గర డబ్బు లేదేమో పొలం తాకట్టు పెట్టాడు. ఆయనంత గింజ కొనటానికి మనం ఇచ్చిన డబ్బేగా. కాస్త వాళ్ళ దగ్గర పెట్టుకుని పేకాటకి లేకపోకుండా వుంటాడు. మధ్య నువు బాధపడటం దేనికిరా''

''మనకి చెడ్డపేరు వస్తుందమ్మా. మార్వాడీల లాగా తాకట్టు పెట్టుకుంటున్నామని నవ్వుతారు.''

''నవ్విన నాపచేనే పండుతుందని వినలా! ఒకళ్ళ నవ్వులతో మనకి పనేమిటిరా? మన జాగ్రత్తలో మనం వుండాలి. సరైన కట్టుదిట్టం లేకపోతే ఎవడూ డబ్బివ్వడు. పూర్వకాలపు రోజులురా ఇవి వటలమీద నిలబడి వుండటానికి?''

శ్రీనివాస్‌కి ఏం చెప్పటానికీ తోచలేదు. తానే ఏదైనా వుపాయం ఆలోచించా అనుకున్నాడు.

♦ ♦ ♦

''సరళా చూశావా రవణమ్మ గడుసుతనం? మనం బీదవాళ్ళ మనేగా ఈవిడ మిడిసిపాటు? మనకే నాలుగు డబ్బులు చేతులో ఆడితే ఇలాంటి పన్లు చేస్తేదా?''

మంచంమీద చతికిలపడి తులశమ్మ కళ్ళ నీళ్ళు పెట్టుకున్నది.

''ఏమయిందమ్మా?'' సరళ ఆదుర్దాగా తల్లివైపు చూసింది. చెప్పుల్లో కాళ్ళు పెట్టబోతున్న చలమయ్య టక్కున ఆగిపోయాడు.

''పేకాట కప్పుడే వేళయింది? బయలు దేరావు? బుద్ధులు ఘటములేరుతుంటే రాతలు గాడిదలు కాస్తాయని వూరికే అన్నారా? మీరు సరైన మనిషయితే పిల్ల ఇలా వుండాల్సిన ఖర్మేమిటి?

''ఉరుము మురిమి మంగలంమీద పడిందని రవణమ్మ ఏదో అనటమేమిటి? నువు నామీద విరుచుకు పడటమేమిటి? సామెత చెప్పినట్లే వుంది మరి.''

''ఏమను కొంటాను? నా తల రాతకేడుస్తాను?'' ఇద్దరి మాటలూ వింటూ సరళ విసిగిపోయింది.

''అబ్బ, అసలు సంగతేమిటో చెప్పకుండా ఈ గందరగోళ మేమిటమ్మా?''

''అది కాదే సరళా, చిన్నప్పటినుండీ నిన్ను శ్రీనివాస్ కిద్దా మనుకున్నాను. ఇప్పుడు మీనాటి ఎత్తుకపోగా ఎక్కడో రాఘవాపురం కాయమ్మ కూతుర్ని చూసిరావటానికి వేసు కూడా వెళ్ళాలట. ఎంత సజబుగా వుందో చూడవే.''

''హోస్ ఇంతేకదా, నే నేమిటో అనుకున్నాను. దానికంత గొడవెందుకమ్మా? పోయిచూసిరా. నీదే పోయిందీ?''

''అట్లా బుద్ధిచెప్పు మీ అమ్మకు. ఏమిటో వూరికే యిను బాధ పడుతున్నది. శ్రీనివాసా కేడేనా? ఇహ ఈ దేశంలో కుర్రాళ్ళే లేరా? వాళ్ళ పద్దు మొగ్రో అంటుంటే ఆ సంబంధమే కావాలంటావేమిటి? అందులో ఆ శేషయ్య అప్పుడే పెత్తనం చేలా యిస్తుంటే?''

చలమయ్య మాటలు వింటుంటే తులశమ్మకు కోపం నసాళాని కంటింది.

''మీ వల్లనే దాని పెళ్ళి కాకుండా ఆగిపోయింది. దానికి చదువోద్దంటే వింటారా? ఈ పాటు చదువు లేకపోయినా దాని పెళ్ళి జరిగేది. ఎంత లక్షణమైన కుర్రవాడు? మళ్ళీ ఏడు లోకాలు గాలిస్తే మాత్రం అలాంటివాడు దొరుకుతాడా?'

''హోయబ్బ, దొరకడు. నే నెప్పుడో కదిలించి చూశాను. అసలు వాడికి ఇష్టంలేదు. వాడి దృష్టంతా పెద్ద కట్నంమీద వుంటే మన్నేదో పాకులాడతా వేమిటి?''

''నువ్వెందు కడిగావు నాన్నా? వాళ్ళను బ్రతిమాలటానికి మనమేమన్నా బిచ్చగాళ్ళమా? ఇంకెప్పుడలా చెయ్యకు.''

సరళ కంఠంలో కోపమూ, రోషమూ ధ్వనించాయి.

''చూశావా? నా బిడ్డ తెలివి నీకుందా? అది రాజా బిడ్డ. ఇంతకంటే మంచి సంబంధం క్షణాలమీద చూసి తేనూ? వద్దన్నవాళ్ళ నెందుకు బ్రతిమాలాలి?''

తండ్రి మాటలు విని సరళ పులిక్కిపడింది. తండ్రి ఇంకా చదువుకో మంటాడని ఆశ పెట్టుకున్నది సరళ. వ్యవహారం ఇలా తిరిగే సరికి ఆమెకు భయంవేసింది.

''నేను పెళ్ళి చేసుకోను నాన్నా? ఇంకా చదువుతాను. నాకు ఢిల్లీ యూనివర్శిటీల్లో సీటు దొరుకుతుంది. పెళ్ళికి నువ్వు మాటివ్వద్దు.''

కూతురి మాటలు వింటుంటే తులశమ్మకు వంటికి కారం రాసుకున్నట్లుగావుంది.

''విన్నారా దాని మాటలు? అది చదువో, చదువో అంటుంది. మీరు పోయి పేకాటలో కూర్చుంటారు. ఇప్పటికే రెండెకరాలు తాకట్టులో వుంది. తక్కినదికూడా అయిపోతే తలా ఒక చిప్పా తీసుకుని వీధులవెంట అడుక్కు తినవచ్చు.''

''నీ నోరుముయ్యి. నీ నోటికి హద్దూ పద్దూ లేదు. చిన్నపిల్ల అది ఏదో అంటే దాని కింత రభస చేయాలా? దానికి నచ్చజెప్పే తెలివేదినీకు? కాదంటే అన్నిటికీ పేకాట అడ్డంపెట్టుకుని నా మీద విరుచుకు పడతావు. ఎక్కడకు పోతాయి మీ వంశం బుద్ధులు?''

''అదిగో అదే వద్దన్నాను. మా వంశం మాటెందుకు? నే నంటే పడాలి. వాళ్ళెందుకు పడతారు?''

ఈ పోట్లాట ఇలా ఎంతసేపైనా సాగవచ్చును. సరళకు భయంవేసింది.

''అమ్మా, ఇవాళ వంటచెయ్యవా ఏమిటి? చీకటి పడబోతున్నది. నాన్నా — నువ్విప్పుడే బయటికి వెళ్ళకు. ఢిల్లీ యూనివర్శిటీనుండి అప్లికేషను ఫారాలు వచ్చాయి. ఆ విషయం మాట్లాడాలి. అక్కడనాకు సీటు దొరికితే ఏ స్కాలర్ షిప్పో వస్తుంది. మీరు నాకు డబ్బు పంపవలసిన అవసరం లేదు.''

''చూద్దాంలేవమ్మా, మొన్న చంద్రయ్యేదో సంబంధం వున్నదని చెప్పాడు. చదువు కంటేవిటమ్మా? నేను సంబంధం చూడలేనను కుంటున్నది మీ అమ్మ. చదువుకున్న వాణ్ణి తీసుకొచ్చి లక్షణంగా వివాహం చెయ్యకపోతే నా పేరు చలమయ్యేకాదు.''

సరళ ఏదో చెప్ప బోతూండగానే చలమయ్య గబగబా బయటికి వెళ్ళిపోయాడు.

ఈ దేశంలో వివాహం వ్యక్తిగత విషయం కాదు. అదొక సాంఘికవ్యవస్థ. సాంప్రదాయం, సంఘం— కులం, డబ్బులన్నీ మనిషికి సంకెళ్ళు వేస్తాయి. ఈ సంకెళ్ళు ఆభరణాలే అనుకునే భ్రమ ఏర్పడుతుంది. ఈ సంకెళ్ళ బరువుకు నలిగిపోతూ వుంటాడు. కాని వాటిని ఎలా విడిపించుకోవాలో అతనికి అర్థం కాదు. ఎప్పుడో అదృష్టం బావుంటే చిన్న చిన్న సుఖాలు లభించవచ్చు. వాటితోనే తృప్తి పడి కాలం వెళ్ళదీస్తాడు మనిషి.

మూరెడు చుట్ట నోట్లో పెట్టుకుని ఇంటిచుట్టూ వూస్తూ తిరిగే శేషయ్యంటే శ్రీనివాస్‌కి చాలా చిరాకుగా వుంది. అంతా తనదేనన్నట్లు పెత్తనం చెలాయిస్తూ తిరిగే శేషయ్యను మెడపట్టి గెంటుదామని వున్నది. శేషయ్య నీడకూడా భరించలేకపోతున్నాడతను.

కాని ఈ శేషయ్యను తప్పించుకోలేనని మనసులో అతనికి తెలుసు. రాహువు లాగా మింగబోతున్న శేషయ్యనీడను అతను తప్పించుకోలేడు.

రవణమ్మ రణరంగంలో అజేయంగా నిలిచింది. [illegible] శ్రీనివాస్ [illegible] చేశాడు.

''ఒరేయ్, ఎవరికోసంరా ఆయన తిప్పలు పడేది? మీ పెంపకాన్నేమంటే ఇక్కడ వుంటే సవరించుకోవాల్సిన బాధ ఆయన కెందుకు? పాపం చిన్నప్పటినుండీ ఆ పిల్లను నీకివ్వాలని వాళ్ళు ఆశపెట్టుకున్నారు. నువు కాదనటానికి పిల్లేమన్నా కుంటిదా గుడ్డిదా? డబ్బుకూడా మనం కోరినంత ఇస్తున్నారు. ఇంకా నీ కెందుకిష్టంలేదో చెప్పరా.''

ఇలాంటి ప్రశ్నకు ఎక్కడైనా జవాబు వుంటుందా? వుండదు.

శ్రీనివాస్‌కి మనసంతా అల్లకల్లోలంగా వున్నది. అతను మనసునేలాగైనా సమాధాన పరచాలని చూస్తున్నాడు. మనసు సరిగా లేనపుడు అపర్ణ దగ్గర అతనికేదో శాంతి దొరుకుతుంది.

అతను వెళ్ళే సరికి అపర్ణ బాబుతో ఆడుకుంటున్నది. బాబు చూడ ముచ్చటగా వున్నాడు. క్రిందనే దొగాడుతూ తల్లిని అందుకోవాలని ప్రయత్నం చేస్తున్నాడు. అపర్ణ దూర దూరంగా జరుగుతూ వాడి కందకుండా వుండాలని ప్రయత్నం చేస్తున్నది. తల్లి అలా పరుగెత్తుతుంటే వాడు కిలకిలా నవ్వుతున్నాడు. ప్రసాదు చనిపోయిన తరువాత ఆమె నవ్వటం ఇప్పుడే చూస్తున్నాడు శ్రీనివాస్. చాలా సేపు అలా అందకుండా తప్పించుకున్న అపర్ణ బాబు అలసిపోయిన తరువాత వాడికి దొరికిపోయింది.

తల్లిని అందుకుని ఆమె కుచ్చెళ్ళు పట్టుకుని పైకి లేచాడు బాబు. వాడి మొహంలో విజయగర్వం తొణికిసలాడుతున్నది.

వెనకనుండి ఇదంతా గమనిస్తున్న శ్రీనివాస్ చప్పట్లు కొట్టాడు.

''బాబు గెలిచాడు మీరు వోడిపోయారు.''

అపర్ణ వెనక్కి తిరిగి చూసింది. ఇంత సేపూ శ్రీనివాస్‌ని గమనించ నందుకు సిగ్గు పడిపోయింది. క్రిందికి వంగి బాబును పైకి తీసుకున్నది. అలా బాబును ఎత్తుకుని నిలచిన అపర్ణ స్త్రీత్వాన్ని, మాతృత్వాన్ని పులకింపచేస్తున్నట్లుగా వుంది.

అపర్ణ మానసికంగా చాలా ఎదిగిపోయినట్లు కనిపించింది అతనికి. తన మనసులో వున్న గందరగోళమంతా అపర్ణకు విప్పి చూపించ గలిగితే? ఏం చెపుతుందామె? పెద్ద వాళ్ళమాట విని లక్షణంగా పెళ్ళి చేసుకోమంటుందా? తనకు పరిష్కారంకాని సమస్య తన కన్నా చిన్నది. అపర్ణ పరిష్కరించ గలుగునా? అసలు ఆమెను సలహా అడగటం భావ్యమా?

శ్రీనివాస్ సంకోచంతో ఏమీ అడగలేక పోయాడు. అపర్ణే అతన్ని పలకరించింది.

''ఇవ్వాళ మీరు చాలా అలసి పోయినట్లు కనిపిస్తున్నారు. ఆరోగ్యం బాగాలేదా?''

శ్రీనివాస్ నీరసంగా నవ్వాడు. ఆ నవ్వులో వుత్సాహం లేదు.

''అపర్ణా, నే నొక ప్రశ్న అడుగుతాను— జవాబు చెప్పగలవా?''

అపర్ణ ఆశ్చర్యంగా అతనివైపు చూసింది. మళ్ళీ శ్రీనివాస్ అన్నాడు.

''అపర్ణా, మనిషి జీవితంలో వివాహం అవసరమా?''

ఒక్క క్షణం అపర్ణ ఏం మాట్లాడ లేకపోయింది. బాబును వళ్ళో కూర్చో పెట్టుకుని నెమ్మదిగా తల చేతితో దువ్వింది. చెక్కిళ్ళు నిమిరింది.

మనిషికి వివాహం అవసరమే. కాని వివాహం అతని మెడకు గుది బండ కాకూడదు. అతను బాధతో, విరక్తితో నలిగిపోకూడదు. ఈ వివాహం ఎందుకు చేసుకున్నానా అని పశ్చాత్తాప పడగూడదు. నిజానికి నా వివాహం గురించి నేనెప్పుడూ పశ్చాత్తాపపడలేదు. సామా నేనూ బంధువులెవ్వరూ లేనిచోట మాకు మేమే ఆత్మీయులమై, మమతలే కల్పించుకుని బ్రతికాం.''

శ్రీనివాస్ చాలా విచిత్రంగా అపర్ణవైపు చూశాడు. అపర్ణ మనస్సులో ఇన్ని వూహాలు దాచుకున్నదా? అతనికి ఆశ్చర్యంగా వున్నది. తల్లీ, తండ్రీ నిర్లక్ష్యంగా చూసిన అపర్ణ, ప్రేమనంతా దాచుకుని ప్రసాదుకందించింది. ఈటెల్లిత లాగా కొద్దికాలమైనా అతని జీవితంలో వెలుగు నింపింది. ప్రసాదే దురదృష్టవంతుడు.

శ్రీనివాస్ తన గురించి చెపుదామనుకున్నాడు. కాని చెప్పలేక పోయాడు. అతని మనసులో అసంతృప్తిగా వుంది. బాధగా వుంది.

అపర్ణే మళ్ళీ అడిగింది.

''ప్రశ్నలన్నీ మీరే అడుగుతున్నారు కాని అసలు విషయం చెప్పలేదు. పెద్దమ్మగారు మీ పెళ్ళి నిశ్చయం చేస్తున్నారటకదా?''

''ఎవరు చెప్పారు మీకు'' శ్రీనివాస్ వులిక్కిపడ్డాడు.

''మీరు దాస్తే దాగుతుందా? నాకు సరళ చెప్పింది.''

''సరళ ఇక్కడికి వచ్చిందా? ఇంకా ఏం చెప్పింది?'' అపర్ణ నవ్వింది.

''ఎందుకలా గాబరా పడుతున్నారు? సరళ ఇక్కడికి రోజూ వస్తుంది. మీ వివాహ విషయం చెపుతూనే వున్నది.''

''ఏం చెప్పింది? [illegible] కుంటున్నానని చెప్పిందా?''

వంకరంగా అడిగాడు శ్రీనివాసు. ఈసారి అపర్ణ ఫక్కున నవ్వింది.

''గుమ్మడికాయల దొంగ లెవరంటే భుజాలు తడుముకున్నట్లుగా వుంది మీపద్ధతి. కట్నం అందరూ తీసుకుంటున్నారు. మీరు సిగ్గుపడవలసిందేమున్నది?''

''ఇక్కడ కట్నం విషయం సమస్య కాదు. ఇది నా చిన్న వయస్సులోనే నిశ్చయం చేసుకున్న వివాహమట. ఇందులో యిష్టాయిష్టాలతో పనిలేదు.'' ఈ సారి అపర్ణ అనునయిస్తున్నట్లు చెప్పింది.

''శ్రీనివాసరావుగారూ, జీవితంలో అన్నీ అందరికీ అందవు. మనకు లభించిన దానితో మనం సంతృప్తిపడటంకంటే మార్గం లేదు.'

అపర్ణా, సలహాలు ఇతరులకేనా? మనకు వర్తించవా?''

నిష్ఠూరంగా వుంది ప్రశ్న.

అపర్ణ జాలిగా నవ్వింది.

మనకూ వర్తిస్తాయి. కాని అందరికీ ఒకేరకమైన పరిస్థితులు వుంటాయా? ప్రసాద్ బ్రతికింది చాలా కొద్దికాలం. కాని జీవితానికంతా సరిపోయేటంత అందమైన జ్ఞాపకాలున్నాయి నాకు. ఆ జ్ఞాపకాలను దాచుకుని నా బాబును పెంచుకుంటాను.''

శ్రీనివాస్ చిత్రంగా చూస్తున్నాడు. అపర్ణ అతనికి అర్థంకానంత ఎత్తుకు ఎదిగిపోయింది. ఆ చక్కని మోములో కనిపిస్తున్న గాంభీర్యమూ, నిశ్చలతా అతన్ని వుక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

శ్రీనివాసు మాట మార్చి అడిగాడు.

భద్రయ్యగారు మీ కేమైనా కబురు పంపారా?''

అపర్ణ బాబును క్రిందకు దింపి లోపల నుండి కవరు ఒకటి తెచ్చి ఇచ్చింది.

''ఇది నిన్ననే వచ్చింది. మీకు చెప్పటం మరిచి పోయాను. సోమవారంనాడు లైబ్రరీ డ్యూటీలో చేరమని ఆర్డర్సు వచ్చాయి. శ్రీ భద్రయ్యగారు నేను చెప్పగానే వొప్పుకుని ఆర్డర్సు పంపించారు. ఆయనకు నేనంటే ఎంతో అభిమానం.''

మీరంటే ఎవరికభిమానం వుండదు? మీకు మంచి మనసున్నది. ఇతరులకు చెయ్యాలనే ఆకాంక్ష వున్నది''

అలా అపర్ణ ప్రశంసిస్తుంటే శ్రీనివాస్ సిగ్గుపడి పోయాడు.

డ్యూటీ విషయంలో మీకేదైనా తెలియని విషయం వుంటే భద్రయ్యగారిని అడిగి తెలుసుకోండి. శ్రీనివాసు లేచి వస్తుంటే బాబు ''టాటా'' చెపుతున్నాడు. అపర్ణ నేర్పించిందేమో.

వెనక్కి తిరిగి బాబు బుగ్గమీద చిటికె వేసి మళ్ళీ బయలు దేరాడు.

♦ ♦ ♦

బస్తీలో పని వుండి వెళ్ళిన శ్రీనివాసు ఆ రోజే తిరిగి వచ్చాడు. పొలానికి కావలసిన మందు కట్టలు కొనితెచ్చాడు. అవి వరండాలో పడి వున్నాయి. వాటి విలువ వర్షమే లేదు. స్నానంచేసి, భోజనానికి రాగానే అపర్ణ దగ్గరనుండి కబురు వచ్చింది. అతని కోసం వచ్చిన కుర్రవాడు చాలా ఆదుర్దాగా కనిపించాడు.

బాబుకు జబ్బుగా వుంది. మిమ్మల్ని త్వరగా రమ్మన్నారు.''

శ్రీనివాస్ మరేమీ ప్రశ్నించకుండానే అపర్ణ ఇంటికి వెళ్ళాడు. అతను వెళ్ళే సరికి బాబు మంచం మీద జీవం లేకుండా పడి వున్నాడు. అపర్ణ బాబు మంచం దగ్గరే కదలకుండా కూర్చున్నది.

బాబుకు ఏమయింది? జబ్బు చేస్తే ఇప్పటి దాకా ఎందుకూరుకున్నారు? మందేమీ ఇవ్వలేదా?''

ప్రశ్నల వర్షం కురిపించాడు శ్రీనివాసు. అపర్ణ శ్రీనివాస్‌వైపు తలఎత్తి చూడలేదు. ఆమె చూపులన్నీ బాబుమీదే వున్నాయి.

ఏదో ఇంట్లోనే వైద్యం చేశాను. విరోచనాలే కదా తగ్గిపోతాయనుకున్నాను. నిన్నటిండి వాంతులవుతున్నాయి. బాబు మన తెలివి తో వుండటం లేదు. ఇహ డాక్టరుకు చూపించేతల లాభం లేదు.

అపర్ణ కళ్ళ నీళ్ళు బయట పడకుండా వుండటానికి ప్రయత్నం చేస్తున్నది. అపర్ణను ఆ స్థితిలో చూస్తుంటే అతనికిగుండె లెవరో పిండుతున్నట్లుగా వున్నది.

''నే నిప్పుడే వెళ్ళి పాలేరుచేత బండి కట్టించి తీసుకొస్తాను. మీరు రడీగా వుండండి. బాబుకు కావలసిన బట్టలవీ తీసుకోండి. నా దగ్గర ఫ్లాస్కున్నది. అందులో కాసిని వేడినీళ్ళు పోసివుంచితే ఎందుకయినా వుంటవి.

నిమిషాలమీద బండి కట్టించుకొచ్చాడు శ్రీనివాసు. అపర్ణ బాబును పదిలంగా పట్టుకుని బండి ఎక్కింది.

మధ్యాహ్నపు ఎండ తీక్షణంగా వున్నది. గాడ్పులు మొదలయ్యాయి. నిప్పుగాలి తోలుతున్నది. పసిబిడ్డ ఈ ఎండకు తట్టుకో గలడా? శ్రీనివాస్‌కి ఎండచూస్తుంటే భయం వేసింది.

పాపడిని పిలిచి తడిగుడ్డలు తెమ్మన్నాడు. ఆ గుడ్డలు బండి బండికి అటూ, ఇటూ కట్టాడు. చల్లటినీళ్ళ బిందె ఒకటి తొట్టెలో పెట్టించాడు.

ఆ మధ్యాహ్నపు ఎండలో ఎడ్లను పరిగెత్తించాడు పాపడు. అవి ఎండకు రొప్పుతూ పరుగులు తీశాయి.

బండిలో అపర్ణను కూర్చోబెట్టి శ్రీనివాస్ బయట పాపడి దగ్గర కూర్చున్నాడు.

ఎవ్వరూ ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు. ఎద్దుల మెడలో గంటలు మాత్రం మోగుతున్నాయి. క్షణాలు యుగాల్లా నడుస్తున్నాయి.

''పాపడూ, పైన మబ్బులు పడుతున్నాయి వానవస్తుందో ఏమిటో. బండి కాస్త త్వరగా పోనివ్వరా.''

ఆకాశంవంక చూస్తూ శ్రీనివాస్ భయపడ్డాడు.

''బాబూ, మనం సగం దూరమన్నా రాలేదు వానవస్తే ఎలాపోతాం?''

వాళ్ళు మాట్లాడుకుంటూ వుండగానే ''టప్'' మని వాన చినుకు ఒకటి రాలి పాపడి చేతిమీద పడింది.

''బాబూ, చినుకులు'' పాపడు అరిచాడు. వాడు అలా అంటూ వుండగానే మరో నాలుగు చినుకులు టపటపా ఎద్దుల మీదా రాలాయి.

''పాపడూ, బండి వెనకి తిప్పు. తోట దగ్గరికి వెళదాం. అక్కడి గుడిసెలో కాసేపు కూర్చుని వానతగ్గాక బయలు దేరదాం.''

శ్రీనివాస్ బండి వెనక్కి తిప్పించాడు. వాన జల్లులు పాపడినీ, శ్రీనివాసునీ తడిపేస్తున్నాయి. తోట దగ్గర పడుతున్నది. హఠాత్తుగా లోపలున్న అపర్ణ కెవ్వున కేకపెట్టింది.

శ్రీనివాసు బండికి కట్టిన తడి గుడ్డల లాగిపారేసి లోపలికి చూశాడు.

అపర్ణ బిడ్డను పట్టుకుని గజగజా వణికి పోతున్నది.

''ఏమిటి? ఏమయింది? త్వరగాచెప్పండి.'' శ్రీనివాస్ ఆదుర్దాగా అరిగాడు.

అపర్ణ ఏంమాట్లాడలేక పోయింది. బిడ్డను చూపించింది. శ్రీనివాస్ బిడ్డను చేతుల్లోకి తీసుకున్నాడు.

పసిబిడ్డ శరీరం చల్లగా, మంచుముద్దలా వున్నది. అతని గుండెలు కొట్టుకున్నాయి.

పాపడూ, త్వరగా ఎడ్లను విప్పు. ఇవిగో తాళం చెవులు. గబుక్కున గేటు తాళం తియ్యి.

తాళం తియ్యగానే వాళ్ళు ముగ్గురూ గుడిసె లోకి పరుగు తీశారు.

క్షణంలో ఆకాశం ఫెళఫెళ లాడిపోయింది. మెరుపులు తీక్షణంగా మెరుస్తూ ఆకాశంలో పరుగులు తీస్తున్నాయి.

గుడిసెలోకెళ్ళి చాపపరిచాడు పాపడు. అపర్ణ వాళ్ళవెంట యాంత్రికంగా నడిచింది. చాపమీద కూర్చోమంటే కూర్చుంది. బిడ్డను అలాగే పట్టుకుని నిల్చున్నాడు శ్రీనివాసు. ఆ బిడ్డను అపర్ణ కివ్వటానికి అతనికి ధైర్యం చాలలేదు. దిక్కు తోచని పాపడు అపర్ణవంక అలాగే చూస్తూ నిల్చున్నాడు.

చేష్టలుడిగి చాపమీద కూర్చున్న అపర్ణ కొద్దిగా కదిలింది. శ్రీనివాసూ, పాపడూ ఆమె వైపు ఆదుర్దాగా చూస్తున్నారు.

అపర్ణ కాళ్ళూ చేతులూ స్వాధీనం తప్పి వెలితిరిగి పోతున్నాయి. రక్తమంతా మొహం మీదికి చిమ్మింది. కిందికి ఒరిగిపోయి గిలగిలా కొట్టుకుంటున్నది.

శ్రీనివాస్ గబుక్కున శవాన్ని కిందపడుకో బెట్టి అపర్ణవైపుకి వచ్చాడు. ఒక్క క్షణం అతనికేం చెయ్యాలో తోచలేదు. అపర్ణ చేతులు పట్టుకు రాశాడు. అంతవర్షంలోనూ అరిచేతుల్లో చెమటలు పోస్తున్నాయి. నీళ్ళా మంచుముద్దల్లాగా వున్నాయి.

పాపడు కాస్త దూరంగా నిలబడి భయంగా చూస్తున్నాడు.

పాపడూ, గుడిసెలో కాస్త నూనె వుందేమో చూడు. త్వరగా తీసుకురా.

నూనె లేదు బాబూ, బండికి వెయ్యటానికని ఆముదంవుంటానూ. తెమ్మంటారా?

ఏదో ఒకటి త్వరగా తీసుకురా. కబుర్లు చెప్పకు.

పాపడు గాభరాగా పరిగెత్తాడు.

'ముందు ఆముదం కాస్త నా చేతిలో వెయ్యి. నువ్వు అటువైపు కూర్చుని కాళ్ళకు రాసిరుద్దు. నేను చేతులకు రాస్తాను.

పాపడు తెల్లపోయి చూశాడు.

''బాబూ, నేనా? అయ్యమ్మగారు ముట్టుకోనా?

[illegible] వెధవా, అవతల ప్రాణం [illegible] ఆలోచిస్తున్నావా? వూ, కానీయ్ త్వరగా.

పాపడు భయపడుతూనే కాళ్ళు రుద్దుతున్నాడు. 5 నిమిషాలు గడిచే సరికి అపర్ణ కళ్ళు తెరిచింది. పాపడి చేతిలో వున్న కాళ్ళు గబుక్కున లాక్కుంది. తలవైపుకూర్చున్న శ్రీనివాస్ ఆమె వైపు ఆదుర్దాగా చూస్తున్నాడు.

అపర్ణ పైకి లేచి కూర్చుంది. ఆమె కళ్ళు ఆర్తంగా వెతికాయి. ఒకమూల బాబు శవం మీద తుండు కప్పి వున్నది.

అలా చూస్తూ వుండగానే అపర్ణ కళ్ళు పెద్దవై పోయాయి. రెండు చేతులుగుండెల మీద పెట్టుకున్నది.

''బాబూ'' గట్టిగా కేకవేసి శవం మీద పడి పోయింది. ఆ శవాన్ని చేతుల్లోకి తీసుకుని వెక్కి వెక్కి ఏడుస్తున్నది.

శ్రీనివాస్ నిట్టూర్చాడు. పాపడు విభ్రాంతుడై నిలబడి పోయాడు.

బిడ్డను తడిమి తడిమి చూస్తూ కన్నీరు కారుస్తున్నది అపర్ణ. బయట వర్షప్రవాహోరూ, ఆమె రోదన ధ్వనీ రెండూ కలిసిపోయాయి.

గుడిసె అక్కడక్కడా తడుస్తున్నది. వర్షపు జల్లులు వాటిలిగుండా లోపలికి కొట్టి కొంత భాగం తడిపేసింది.

శ్రీనివాస్ బయటికి వెళ్ళి చూశాడు. వర్షం కొంచెం తగ్గింది. కాని గాలి ఇంకా విసురుగానే వున్నది. లోపలికి వచ్చి పాపడివైపు పాలోచనగా చూశాడు.

పాపడూ, ప్రొద్దుకూక వస్తున్నది. వర్షం కూడా కాస్త తగ్గింది. గునపం పారా పట్టుకురా.

''బాబూ'' పాపడి కళ్ళల్లో గిర్రున నీళ్ళు తిరిగాయి.

అపర్ణ దిగ్గున లేచి నిల్చున్నది.

''ఏం చేస్తారు నాబాబుని? వద్దు, వద్దు, నా బాబుని తీసుకెళ్ళవద్దు.'

మతి భ్రమించిన దానిలాగా అరుస్తున్నది అపర్ణ. శ్రీనివాసు ఆమెవైపు జాలిగాచూశాడు. మళ్ళీ అనునయంగా చెప్పాడు.

అపర్ణా, ప్రొద్దుకూకుతున్నది. మనం వూళ్ళోకి వెళ్ళాలి. ఎక్కడైనా ఈ పని చేయ వలసిందే. తోటలో పెదనాన్న సమాధివున్నది. దాని ప్రక్కనే బాబు భద్రంగా వుంటాడు. ప్రాణం లేని కట్టెను ఇంటికి తీసుకెళ్ళి చేసేదేమున్నది?''

శ్రీనివాసు గొంతు జీరపోయింది. మొహం చూడ లేకపోతున్నాడు.

అపర్ణ వంగి బిడ్డను పైకి తీసింది. బుగ్గల మీద ఒక్కసారి ముద్దు పెట్టుకున్నది.

''తీసుకెళ్ళండి'' బిడ్డను శ్రీనివాస్ చేతుల్లో పెట్టింది.

శ్రీనివాస్ శవాన్ని తీసుకుని బయటికి నడిచాడు. పాపడి చేతుల్లో గునపం, పారా వున్నాయి.

''ఆగండి''

గది మధ్యలో నిలబడి వాళ్ళు వెళ్ళిపోవటం చూస్తున్న అపర్ణ కేక పెట్టింది. నడుస్తున్న శ్రీనివాస్ వెనక్కి తిరిగి చూశాడు.

''నేను కూడా వస్తాను'' అపర్ణ దృఢంగా అన్నది.

తోట నుండి తిరిగి వచ్చిన తరువాత శ్రీనివాస్ మనస్సుకి విశ్రాంతి లేదు. అతని శరీరం అంతకన్నా అలసి పోయింది. కళ్ళు భగ్గున మండి పోతున్నాయి. వర్షంలో తడవటం వలన వళ్ళు వెచ్చ బడింది. ఆ రాత్రి స్పృహ లేకుండా మంచం మీద వాలిపోయాడు.

కలత నిద్రలో అతని కెన్నోకలలు. భయంకరంగా జుట్టు విరియ బోసుకుని ఉగ్రరూపంతో అతనివైపు చూస్తున్న స్త్రీ కనిపించింది. అతను ఆశ్చర్యంగా చూస్తున్నాడు. ఎవరామె?

[సశేషం]





రూపవాణి



'అనోఖీ అదా'లో జితేంద్ర, రేఖ

హిందీలో సంపూర్ణ రామాయణం

తెలుగులో విజయవంతమైన సంపూర్ణ రామాయణం హిందీలోకి డబ్ చేసి విడుదల చేశారు. హిందీపాటలు త్రిపాఠి వ్రాయగా సంభాషణలు ... రచించారు.

— బాపూదర్శకత్వం నెరపిన ఈ చిత్రం ఇప్పుడు హిందీ ప్రేక్షకులను కూడా విశేషంగా ఆకర్షిస్తున్నది.

శభాష్ పాపన్న హిందీ అనువాదం

తెలుగులో జగ్గయ్య సమర్పించిన కలర్ చిత్రం 'శభాష్ పాపన్న' ఇప్పుడు హిందీలోకి 'శభాష్‌రాకా' అనుపేరుతో డబ్ చేశారు. ఇప్పటికే పూర్తి అయి విడుదలకు సిద్ధంగా ఉన్నది.

ఈ చిత్రంలో జగ్గయ్య ద్విపాత్రాభినయం చేశారు. హిందీ సంభాషణలు రాజా జోషి రచించారు.

పసివాని పగ

యంగ్ టక్కి నిర్మించిన 'పసివాని పగ' చిత్రం పూర్తి అయింది. ఈ కౌబాయ్ తరహా చిత్రంలో మాస్టర్ ప్రభాకర్ నటన పెద్ద నటుల అభినయ ప్రాదుర్భావాన్నే మించిందంటున్నారు. విజయలలిత, విజయచంద్రల పాత్రల రూపకల్పన కొత్తరకం ఫైటింగ్ సన్నివేశాలు, గుర్రాలమీద జరిగిన పోరాటాలు, కాంతా కనకాలను తాకని మహా నిష్ఠాగరిష్ఠుడైన భక్తుడుగా ప్రభాకరరెడ్డి అభినయం, ఈ చిత్రంలో హైలైట్సుగా భావించబడుతున్నాయి.

త్యాగరాజు, రామదాసులు తమ ప్రత్యేక శైలిలో చేసిన యాక్షన్ మాట చెప్పనే అక్కర లేదు. హాస్యం స్వల్పం ఉన్నాయి.

కె. ఎస్. కుటుంబరావు దర్శకుడుగా, పుహళేంది సంగీత సారథిగా, తుది మెరుగులు దిద్దుకుంటున్న యీ చిత్రాన్ని ఆంధ్రలో నిర్మాతా ఫిలిమ్సు డిస్ట్రిబ్యూటర్సు అతి త్వరలో విడుదల చేస్తున్నారు.

'సోమవార వ్రతమహత్మ్యం'లో కాంతారావు, దేవిక

శ్రీ ఉమా ప్రొడక్షన్స్ కనిపించేదేవుడు!

కాలం తాచుపామై కాటందుకుంటె యెంతటి వాళ్ల కయినా తలవంచక తప్పదు. నేసే నెయ్యకుండ బతికిన పార్వతి అమ్మలు శంకర్ మరణంతో అనాధలయిపోయారు. పూలమ్మిన వూళ్లోనే కట్టెలమ్ము వలసిన స్థితి ఏర్పడింది. శంకర్ బతికి వున్న రోజుల్లో ఆయన మంచితనాన్ని అనుభవించిన రిక్షావాలా అబ్బి వారిస్థితి చూసి నీరుకారిపోయాడు.

"ఏమిటమ్మా యీ ఘోరం? ఏమిటమ్మా యీ అన్యాయం? నేను చూస్తున్నది కల, నిజమా?" అన్నాడు.

"జరిగిన దంతా కల, జరుగుతున్నదే నిజం" అంది బరువుగా శంకర్ భార్య పార్వతి.

"ఏమిటమ్మా, మనిషి సరే ... మంచి — చెడూ, న్యాయం — అన్యాయం తెలియదంటారు. దేవుడికైనా తెలియకుండా పోయిందా, మిమ్మల్ని స్థితిలోనా చూడాలి? మహారాణిగా బతికిన మీరు ..." అంటూ కళ్లు తుడుచుకుంటూ ... "ఎలా పోయారమ్మా, ఆ పుణ్యాత్ముడికి ఏం ఆపద వచ్చింది?" అన్నాడు.

"ఆయన మంచితనమే, ఆయన్ని ముంచేసింది ... మమ్మల్ని స్థితికి తీసుకువచ్చింది పదిలక్షలు అప్పుచేసి, స్నేహితుడితో కలిసి, ఏవో కాంట్రాక్టు తీసుకున్నారు — ఆ స్నేహితుడు తుదకు మోసం చేశాడు — ఆ ద్రోహానికి తట్టుకోలేక ఆయన గుండె ఆగిపోయింది — చేసిన అప్పు — వున్న ఆస్తిని — మింగేసింది ... విధి నా పసుపు, కుంకుమను తుడిచివేసింది." అంటూ ఆవురుమంది పార్వతి.

"అంతేనమ్మా ... అంతే ... భగవంతుడు ఎప్పుడూ మంచివాళ్లకే అన్యాయం చేస్తాడు ..." అంటూ చెమర్చిన కళ్లు తుడుచుకున్నాడు అబ్బి.

హృదయాన్ని కదిలించే యీ సన్నివేశం శ్రీ ఉమా ప్రొడక్షన్స్ వారి "కనిపించేదేవుడు" లోనిది. నటసమ్రాట్ పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు, గంభీరమైన పేదే ఒక ఉదాత్తమైన పాత్రలో జీవిస్తున్న యీ చిత్రానికి ప్రముఖ దర్శకులు తాతినేని రామారావు మెరుగులు దిద్దుతున్నారు. ఉదాత్తమైన పాత్రలను, సజీవమైన సంఘటనలను అపూర్వంగా చిత్రించే యీ చిత్రంలో పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు, యస్వీ. రంగారావు, గుమ్మడి, నాగభూషణం, జగ్గయ్య, రాజబాబు, ... మంజుల, లత, ... మొదలైనవారు ముఖ్య పాత్రలు ధరిస్తున్న యీ చిత్రానికి ... సంభాషణలు : ఆచార్య ఆత్రేయ, సంగీతం : కె. వి. మహదేవన్, ఛాయాగ్రహణం: ఎస్. వెంకటరత్నం, కూర్పు కృష్ణస్వామి, ఆర్టు జి. వి. సుబ్బారావు నిర్మాత ఎస్. ఎస్. భట్, విడుదల అన్నపూర్ణా ఫిలింస్.

టాక్సీడ్రైవర్

భార్యలక్ష్మి వుండగా వినక రాయ్‌సాహెబ్ ఒక జారిణి ఇంటికి తరుచువెళ్లడాన్ని అవమానంగా భావించి గర్భవతిగావున్న ఆమె వెళ్లిపోయింది. ఆమెకన్నబిడ్డ అశోక్‌గా పెరిగాడు. టాక్సీడ్రైవర్ అశోక్ బిందు అనే పేద యువతిని ప్రేమించాడు.

రాయ్‌సాహెబ్ స్వార్థపరుడైన తన మేనేజర్ కమలేను కుమారునిలా చూసుకోసాగాడు. అతడు టాక్సీడ్రైవర్ చేసిన ఉపకారానికి రాయ్‌సాహెబ్ యిమ్మన్న బహుమతి సందజేయడానికి అతని ఇంటికివెళ్లి లక్ష్మిని గుర్తించిన తర్వాత సంభవించిన పరిణామాలను వివరిస్తుందీచిత్రం.

అనుపమ, అశోక్‌కుమార్, విశాల్ ఆనంద్ హెలెన్, నిరుపారాయ్, టున్‌టున్, జయశ్రీటి. ఫర్యాల్ మున్నగువారు నటించిన ఈ చిత్రానికి దర్శకుడు మహముద్‌హుసేన్. సంగీతం ఓ. పి. నయ్యార్.

ఆంధ్రలో త్వరలోనే శ్రీ బాలాజీ పిక్చర్స్ ద్వారా విడుదల కానున్న చిత్ర మిది.

'ఫాగూన్'లో జయబాదురి, విజయ్అరోరా

రవీంద్ర ఆర్టు పిక్చర్స్ 'డాక్టర్ బాబు'

కొన్ని సమయాల్లో మనం చేసిన మంచి కూడా ఇతరులకు చెడ్డగా తోచవచ్చు. ఆదర్శాల కోసం కట్టుబడ్డ డాక్టర్ శేఖర్ విషయంలో కూడా యిది నిజమైంది. తండ్రి అభిప్రాయానికి వ్యతిరేకంగా పదిమందికీ ఒక పల్లెలో సేవచేద్దామని నిశ్చయించుకున్నాడు. తండ్రి ఆగ్రహానికి గురి అయ్యాడు. తల్లికి జబ్బుగా వుంటే చూద్దామని వచ్చిన శేఖర్ని నిందవేసి తండ్రి యింక ఎప్పటికీ ఆవూరు వదిలి వెళ్లనంటేనే తల్లిని చూడటానికి వీలవుతుంది. అనవంలో బాధపడిపోయాడు.

"నాన్నగారూ, ఏమిటిది!" అన్నాడు బాధగా ఎరిక్ష శేఖర్ "నీకు మేము కావాలో నీ ప్రజలు కావాలో తేల్చుకో" అన్నాడు సనాల్ చేస్తున్నట్టుగా.

"క్షమించండి నాన్నగారూ, తల్లిదండ్రులను ప్రేమించాను — గనకనే ప్రజల్ని ప్రేమించ కలుగుతున్నా — దిక్కులేని వాళ్లను ప్రేమించలేని వాళ్లు — తమ కన్నవాళ్లను ప్రేమించామని చెప్పినా అది కన్నవాళ్లకే అవమానం నాన్నగారూ" అన్నాడు సాత్వికంగా.

"దిక్కులేని వాళ్లకోసం కన్న తల్లిదండ్రుల్ని దిక్కులేని వాళ్లుగా చెయ్యటం కూడా కన్నబిడ్డల కనవాసం శేఖర్" అన్నాడు డిప్యూటి యిన్‌స్పెక్టర్ జనరల్ హోదాలో తండ్రి.

"నా తల్లిదండ్రులు ఎప్పుడూ దిక్కులేని వాళ్లు కారు నాన్నగారూ, ప్రజలకు సేవ చేయడానికి ఒక బిడ్డను ప్రసాదించిన దేవతలు అన్నాడు ఆవేశంగా."

"అవును దేవతలే — కని పెంచి పెద్ద చేసిన బిడ్డ — అందుకు ప్రతిఫలంగా మా దిక్కు, మమ్మల్ని చూసుకోమని గుండెలమీద కాంతో తంతూంటే తట్టుకోగలిగిన వాళ్లు — మామూలు తల్లిదండ్రులు ఎందు కవుతారు? చచ్చి స్వర్గానికి వెళ్లిన దేవతలౌతారు" అన్నాడు. మరిచిపోయి బాధగా ... అంతలోనే నిగ్రహించుకుని — "ఇక నాతో మాట్లాడకు శేఖర్, నాకళ్లె దుట ఒక్క క్షణం వుండకు — పో" అన్నాడు.

"వెడతాను నాన్నగారూ — కానీ ఒక్కమాట, మా అమ్మను ప్రత్యక్షంగా చూడలేక పోయినా, మానాన్న కన్నీళ్లల్లో తొంగి చూస్తున్న అమ్మను కళ్లారా చూసి వెళ్లానని చెప్పండి నాన్నగారూ, వస్తా" అంటూ వెనుదిరిగాడు శేఖర్.



'స్నేహబంధం'లో రావు గోపాలరావు, జమున, కృష్ణ

హృదయాన్ని కదిలించే యీ సన్నివేశం యువ దర్శకులు లెనిన్‌బాబు దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత తమ్మారెడ్డి కృష్ణమూర్తి, రవీంద్రఆర్టుపిక్చర్స్ పతాకంక్రింద నిర్మించిన "డాక్టర్ బాబు" లోనిది

శోభన్‌బాబు, జయలలిత, విజయలలిత, జి. వరలక్ష్మి, లీలారాణి, యస్. వి. రంగారావు, గుమ్మడి, రాజబాబు, రాజనాల, అల్లు రామలింగయ్య, ముక్కామల, గోకిన రామారావు, కె. కె. శర్మ, జగ్గారావు, కాశీనాథ్ తాతా, మొదలైనవారు ముఖ్యపాత్రలు ధరిస్తున్న యీ చిత్రానికి ... సంభాషణలు : మోదుకూరి జాన్సన్, సంగీతం : టి. చలపతిరావు, కెమెరా: కన్నప్ప, ఎడిటింగ్ : అక్కినేని సంజీవి, నృత్యాలు : చిన్ని — సంపత్, కళ : మూరన్న, విడుదల : లక్ష్మీ ఫిలింస్.

ఫల్గుణా కంబైన్స్ రాముడే దేవుడు

మానవుడు అనుకున్నవి సాధించినా — సాధించలేక పోయినాపుట్టిన ప్రతి మనిషి చచ్చే వరకూ ఆశాపాశం వదలడు. కాని ... చని పోయిన తరువాత కూడా ... బ్రతికే అదృష్టం కొందరికే వుంటుంది. ఆ కొందరిలో మన ఫల్గుణవారి రాముడు ఒకడు. చిన్ననాటనే పెద్ద ఆశయం పెట్టుకున్నాడు. రాముడే దేవుడని నమ్మాడు రాముడికి గుడి కట్టించాలని నిశ్చయించుకున్నాడు దానికోసం వూరూరు కాలి నడకన వెళ్లాడు. ఒక చల్లని మనసుతో చెలిమి కలిపాడు. ఆమెకు చేదోడు వాదోడుగా నిలిచాడు. వారు ఎన్నో ఆశలు పెంచుకున్నారు.

మంచినీ మమతను పెంచుకున్నారు. ఎన్నెన్నో కలలు కన్నారు. అంతులేని కథలెన్నో అల్లుకున్నారు. ఐతే మనిషి తలంచేది ఒకటయితే ... జరిగేది మరొకటి. అలాగే వారు బ్రతుకుబాటలో ప్రతి సంఘటన ... హృదయమైన సంఘటనలను అడుగడుగునా పేర్చి — అపూర్వంగా రూపొందించ బడిన — "రాముడే — దేవుడు" ఫల్గుణా కంబైన్స్ వారి ప్రత్యేక కానుక.

చలం, ఫటశ్రీ, నాయకా నాయికలుగా నటిస్తున్న యీ చిత్రంలో విశ్వనట చక్రవర్తి ... ఇంకా జగ్గయ్య, నాగేష్, రమణారెడ్డి, సాక్షి రంగారావు, రామదాసు, కె.వి. చలం, బాలకృష్ణ, విజయలలిత, జ్యోతిలక్ష్మి, మాలతి, మొదలైనవారు ముఖ్య భూమికలను నిర్వహించారు.

సాంకేతిక నిపుణులు కథ జి. వి. జి., మాటలు : రాజశ్రీ, కెమెరా : మధు, సంగీతం సత్యం, ఎడిటింగ్ : యస్. యస్. ప్రకాశం, ఆర్ట్ : చలం, దర్శకత్వం : బి. వి. ప్రసాద్ నిర్మాత : పి.ఏకామేశ్వరరావు విడుదల : లక్ష్మీ ఫిలింస్.

గద్దార్

రాత్రి 2 గంటలు. భయంకర నిస్తబ్దత ప్రపంచాన్ని ఆవరించుకొనివుంది. ఏడుగురు నీడల్లా ఒక భవనందగ్గర నిలబడ్డారు. కాస్సేపు ఆగారు. నాయకుడు బి. కె. చెవిలో గుసగుసలాడగానే సంపత్ గోడమీదుగా లోపలకుదూకాడు. మోహన్‌బాబు గేటు దగ్గర కాపలావాళ్ల నోరుమూశాడు. జానీ ఎలెక్ట్రిక్ స్తంభంనెక్కి ఫ్యూజు తీసేశాడు. భవనం కటిక చీకటితో నిండిపోయింది. బి. కె. ప్రొఫెసర్, కన్హయ్య లోపలకువెళ్లారు. ప్రొఫెసర్ ఇనప్పెట్టె తెరిచాడు. 40 లక్షలు తీసుకొని పారిపోయారు. పోలీసులు తరిమారు. బి. కె. తుపాకి దెబ్బతిన్నాడు. కన్హయ్య డబ్బుసంచితో పారిపోయాడు. అన్నప్రకారం తిరిగిరాలేదు. ద్రోహిలోసం వారు వెదకసాగారు. రాజా అనే గజదొంగకు వాటా ఇస్తామన్నారు. కన్హయ్య స్నేహితురాలు సర్కసని కలుసుకొన్నారు. అతడు ఎక్కడో కొండల్లో మారుమూలదాగున్నాడు. వీళ్లందర్నీ మోసే పొడరిపోయి డబ్బుదాచిన గుహను గురించి చెప్పాడు. ముగ్గురు అక్కడకు వెళ్లారు. మంచుతుఫానులో వారు ఆ గుహను చేరుకొన్నారా? ఆ డబ్బు తీసుకొన్నారా? రాజుకు వాటా యిచ్చారా?

ఆదే హర్మేష్ మల్‌హోత్ర దర్శకత్వం వహించి నిర్మించిన 'గద్దార్' కలర్ చిత్రం కథాంశం. వినోద్‌ఖన్నా, యోగితాబాలి, ప్రాణ్, మదన్‌పురి, అన్వర్‌హుసేన్, మన్‌మోహన్, ఇఫ్తేకార్, పద్మాఖన్నాలు నటించారు. లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీత దర్శకులు. పవరంగ్ మూవీస్‌ద్వారా ఆంధ్రలోవిడుదలౌతున్న గొప్ప క్రయం ...

మే 17న మద్రాసు అబ్బాట్స్‌బరీలో నిర్మాత శ్రీ డి. వి. ఎస్. రాజు ద్వితీయ పుత్రిక చి॥ సౌ॥ రమాదేవికి, చి॥ లక్ష్మీనరసరాజుతో వివాహం జరిగింది

తమిళంలో పండంటికాపురం

తెలుగులోమన విజయంపొందిన పండంటి కాపురం తిరిగి తమిళంలో నిర్మించబడి విడుదల అయింది. తమిళ చిత్రంపేరు 'అన్బు సహోదరర్‌గళ్'.

ఎస్.వి. రంగారావు, జమున, మేజర్ సౌందరరాజన్, దేవిక, ఎ.వి. ఎం. రాజన్, ప్రమీల, జై శంకర్, నిర్మల, మనోరమ, వి. ఎస్. రాఘవన్, వి. కె. రామస్వామి మున్నగువారు నటించారు. సంగీతం మహాదేవన్. ఫొటోగ్రఫీ వి. రామమూర్తి. తెలుగుచిత్రానికి దర్శకుడైన లక్ష్మీదీపక్ ఈ చిత్రానికి కూడా దర్శకత్వం వహించారు.

విచిత్ర వివాహం

భరణి పిక్చర్స్ పేరుతో పి. భానుమతి నిర్మిస్తున్న తెలుగుచిత్రం 'విచిత్ర వివాహం' దాదాపు పూర్తికావచ్చింది.

ఇంకా ఒకపాట చిత్రీకరణ జరిగితే చిత్రం పూర్తి అవుతుంది. ఈపాట దాశరథి వ్రాయగా భానుమతి పాడింది. ప్రస్తుతం వేసవి సందర్భంగా కొడైకెనాల్‌లో విశ్రాంతి తీసుకుంటున్న భానుమతి తిరిగిరాగానే దీని చిత్రీకరణ పూర్తి చేస్తారు.

చిత్రంలో భానుమతితోపాటు ప్రమీల, చంద్రమోహన్, పద్మనాభం, రాజనాల, గుమ్మడి మున్నగువారు నటిస్తున్నారు. మాటలు: సముద్రాల జూనియర్. ఫొటోగ్రఫీ లక్ష్మణ్ గోరే.

ఈ చిత్రానికి శ్రీమతి భానుమతి దర్శకత్వంతోపాటు సంగీత దర్శకత్వం కూడా నిర్వహిస్తున్నారు.



'విశాలి'లో నాగయ్య, మాస్టర్ ఆదినారాయణ



ప్రతిబంధక రేఖలు-2

విజ్ఞానవీధి

కావలసినవి :

రెండుగాజుముక్కలు, ఒక కాకితంముక్క, రబ్బరుబాండ్— ఫ్లోరసెంట్ లైటు.

చేయవలసినపని:

బొమ్మలో చూపినట్లుగా గాజుముక్కల మధ్య కాగితాన్ని అమర్చిపెట్టండి ఫ్లోరసెంట్ లైటు దానిమీద ప్రతిఫలించేటట్లు వాటిని పట్టుకోండి. అప్పుడు ప్రతిబంధక రేఖలు కనిపిస్తాయి.

గాజు ముక్కలు సమతలానికి లాగినప్పుడు ఆరేఖలు కదలకుండా కనిపిస్తాయి.

ఎందుచేత ?

విజానికి గాజుముక్కల నాలుగు ఉపరితలాలనుండి లైటు నాలుగు పరావర్తనములు చెందడం జరుగుతుంది. లోపలి రెండు ఉపరితలాలు, అత్యంత సన్నిహితంగా ఉన్నందున పరావర్తకాంతి తరంగాలు, ఒకదానికై ఒకటి పడలాయి.

ఈ ప్రయోగంలో తూరవయిత నాలుగంగుళాలు, ఆరున్నర అంగుళాలు గల గాజు ముక్కలను ఉపయోగించాడు.

-బాబ్ బ్రౌన్

బాలవిహారం

సుభాషిత రత్నావళి

వ్యాఖ్యాత : శ్రీ రెంటాల

ఋతామృతాభ్యాం జీవేత్తు మృతేన ప్రమృతేనవా,

సత్యా నృతాభ్యామపివా నశ్వవృత్త్యా కదాచన.

ఋతముఞ్ఛ శిలంజ్ఞేయ మమృతంస్యాదయాచితమ్,

మృతంతుయాచితం భైక్షం ప్రమృతం కర్షణంస్మృతమ్.

సత్యానృతంతు వాణిజ్యంతేన చైవాపి జీవ్యతే,

సేవా శ్వవృత్తిర్వ చాఖ్యాతా తస్మాత్తాం పరివర్జయేత్.

ఇళ్ళలో రోళ్ళ దగ్గర పడి ఉండే గింజలు ఏరుకుని తిని జీవించడాన్ని ఉంఛవృత్తి అంటారు.

పొలాల్లోని ఎన్నులు తెచ్చుకుని వాటితో జీవనం గడుపుకోడాన్ని శిలం అనిచెపుతారు. ఈ రెంటికీ ఋతమనిపేరు.

ఒకరిని యాచించకుండా యాదృచ్ఛికంగా లభించిన ద్రవ్యంతో జీవించడాన్ని అమృతం అంటారు. ఒకరిని యాచించగా వచ్చిన ద్రవ్యంతో బ్రతకడం మృతమనిపేరు. కృషితో జీవించడాన్ని ప్రమృతమని చెప్తుతారు, వర్తకంచేసి జీవించడాన్ని సత్యానృతమని అంటారు. ఒకరివద్ద కొలువుచేసి జీవించడాన్ని శ్వవృత్తి అని చెపుతారు.

పైన చెప్పిన ఈ జీవనోపాధులలో వరుసగా ఒక వృత్తికంటే ఒకటి హీనమైనదని అనగా అన్నిటిలోకీ ఒకరివద్ద కొలువుచేసి జీవించడం హీనమైనది. బ్రాహ్మణుడు ఈ వృత్తులలో దేనివల్లనైన జీవించవచ్చు. ఇవికాక ఇతర వృత్తులతో జీవించరాదు.

ఇది పూర్వకాలంలో చెప్పినమాట. ఈ కాలంలో కుల, మత వివక్షణలేదు. ఎవరు ఏ వృత్తితో నైనా జీవించవచ్చు. అలాజీవిస్తున్నారు కూడా.

హీనజాతి స్త్రియం మోహా

దుద్వహంత్ ద్విజాతయః,

కులాన్యేవనయంత్యాశు

ససంతానాని శూద్రతామ్.

బ్రాహ్మణుడు హీనజాతి స్త్రీని మోహం వలన వివాహమాడినట్లయితే, వారికి గలిగే సంతానంతో కూడి, వారికులములు శూద్రత్వాని పొందుతున్నాయి.

ఇదికూడా ఏనాడో చెప్పిన సూక్తి. ఈ కాలంలో వర్ణాంతరవివాహాలు జరుగుతున్నాయి. వాటి పరిణామాలు, పర్యవసానాలు ఎలా ఉన్నప్పటికీ లోకం వాటిని ఆక్షేపణ లేకుండా ఆమోదిస్తున్నది.

మునీంజీ

పలన్‌పూర్ రాయ్‌బహదూర్ మేనల్లుడు రమేష్ మునింజీ ఇంట్లో లక్ష రూపాయలున్నట్లు తెలుసుకొని హత్యచేస్తాడు. డబ్బు కనిపించదు మామనే చంపబోతాడు. ఆయన ఆస్తి అంతా మునింజీ కూతురు ఉషా పేర రాస్తాడు. ఉషను వివాహమాడి ఆస్తి అంతా కాజేయాలనుకొంటు అనే జీవితంలో రాజేష్ ప్రవేశించి రమేష్ ప్రయత్నాలను తుదికంటా ఎలానారించి ఉషను కాపాడిందీ వివరిస్తుంది జాగర్ ప్రొడక్షన్స్‌వారి ఈస్ట్మన్ కలర్ హిందీ చిత్రం 'మునీంజీ.'

యోగితాబాలి, అనిల్‌ధవన్, రమేష్ దేవ్, జయశ్రీ టి., రంజన్, మెహమూద్ జూనియర్ మున్నగువారు నటించినయీ చిత్రానికి జగుల్‌కిషోర్ దర్శకుడు. సంగీతం ఉషాఖన్నా. త్వరలోనే ఆంధ్రలో ఎస్. ఎస్. ఫిలింస్ ద్వారా విడుదలకానున్న చిత్రమిది.

ప్రభాత్

జీవనానికి మార్గంలేకనో, అసమర్థత వల్లనో, భార్యనే జారత్వానికిదింపి జీవితం గడపబూనిన భర్త కథయిది. గ్రామీణ యువతి సీత తన భర్త దుశ్చర్యం నెలా ఎదిరించి నదీ జీవితాంబరంలో అరుణోదయాన్ని కాంచుకున్నదీ వివరించే ఈ చిత్రాన్ని రామ్ దయాళ్ ఈస్ట్మన్‌కలర్‌లో నిర్మించారు.

న్యూఫేస్ జయ కౌసల్య, జహీదా, రూపేష్‌కుమార్, కమల్‌కపూర్, సంగీతా ఠాకూర్, బల్‌దేవ్‌ఖోస్లా మున్నగువారు నటించిన ఈ చిత్రానికి దర్శకుడు సికిందర్ ఖన్నా సంగీతం మదన్‌మోహన్. ఆంధ్రలో వెరైటి పిక్చర్స్‌ద్వారా త్వరలోనే విడుదల.



రాష్ట్రంలో కొత్తగా రెండు ఎరువుల ఫ్యాక్టరీలు
శ్రీ భగవాన్‌దాస్ వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 9: ఐదవ ప్రణాళికా కాలంలో 12 ఎరువుల ఫ్యాక్టరీలను నెలకొల్పాలన్న ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో వున్నదృష్ట్యా వాటిలో రెండు ఎరువుల ఫ్యాక్టరీలను రాష్ట్రంలో నెలకొల్పేటట్లు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరి శ్రీ ఎన్. భగవాన్‌దాస్ మొన్న సాయంత్రం ఇక్కడ జూబిలీహాలులో జరిగిన ఒక సమావేశంలో వెల్లడించారు.

గోవా ఎరువుల ఫ్యాక్టరీకి చెందిన జై కిసాన్ ఎరువుల ఉత్పత్తికి సంబంధించిన మొదటి సరుకు విడుదల సందర్భంగా ఈ సమావేశం జరిగింది.

దేశంలో ఎరువుల పరిస్థితి గురించి శ్రీ భగవాన్‌దాస్ వివరించారు.

జేరీ ఆగ్రో కెమికల్స్ లిమిటెడ్ గోవా రీజినల్ సేల్స్ మేనేజర్ శ్రీ ఎన్. చంద్రశేఖర్ స్వాగతం చెప్పారు. ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తి పరిమాణం ప్రస్తుతం 2.5 లక్షల టన్నులని ఆయన వెల్లడించారు.

కాకినాడ సమీపంలో ఫ్యాక్టరీ స్థాపనకు చర్యలు

కాకినాడ, జూన్ 9: కొత్తగా ఏర్పాటు చేయ సంకల్పించిన ఎరువుల ఫ్యాక్టరీని రమణయ్యపేట, క్యాకు సాలపాడి లైట్ హవుస్‌కు మధ్య సముద్ర తీరం సమీపంలో నెలకొల్పుతారు.

తిరువాన్కూర్ ఫర్టిలైజర్స్, కెమికల్స్‌కు చెందిన ఇద్దరు నిపుణులు నిన్న ఈ ప్రదేశాన్ని సందర్శించారు. టవున్‌ప్లానింగ్ డైరెక్టర్ శ్రీ వెంకటరమణరెడ్డి కూడా నిపుణులతో పాటు ఈ ప్రాంతాన్ని సందర్శించారు.

700 ఎకరాల స్థలంలో ఈ ఫ్యాక్టరీని నెలకొల్పుతారు.

ఆగస్టు 9 నుండి దేశవ్యాప్తంగా సమాజ్‌వాది యువజన ఉద్యమం

హైదరాబాద్, జూన్ 9: దేశంలో నానాటికి పెరిగిపోతున్న నిరుద్యోగసమస్య, కాలదోషం పట్టినవిద్యా విధానం, ప్రాథమిక హక్కులపై కాంగ్రెసు దాడికి వ్యతిరేకంగా సమాజ్ వాది యువజనసభ దేశవ్యాప్తంగా ఆగస్టు 9 నుండి ఒక ఆందోళనను ప్రారంభిస్తున్నట్లు సమాజ్‌వాది యువజనసభ ఆంధ్రప్రదేశ్ విభాగం కన్వీనర్ శ్రీ పి. ముత్యాల్‌రావు నిన్నిక్కడ ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఆగస్టు 7న ఇక్కడసమావేశం మవుతున్న జాతీయ కమిటీలో ఈ విషయాలపై చర్చలు జరుపుతారని, ఉద్యమంలో పాల్గొన వలసిందిగా అన్నియువజన సంస్థల సహాయాన్ని సమాజ్‌వాది యువజనసభ కోరుతుందని ఆయన అన్నారు.

రాష్ట్రంలో గోధుమ ఉత్పత్తి తగుదల

హైదరాబాద్, జూన్ 9. ఆంధ్రప్రదేశ్‌లో ఈ సంవత్సరం గోధుమ ఉత్పత్తి 42 శాతం తగ్గిపోగలదని తుది నివేదికను బట్టి తెలుస్తున్నది.

క్రిందటి సంవత్సరం గోధుమ ఉత్పత్తి 10800 టన్నులు కాగా, ఈ ఏడాది ఉత్పత్తి 6,300 టన్నులు మాత్రమే ఉండగలదని అంచనా.

గోధుమపంట వేసే విస్తీర్ణం తగ్గిపోవడం, వేసిన పంట అయినా మామూలు దిగుబడిరాక పోవడం ఉత్పత్తి తగ్గడానికి కారణమని చెప్తున్నారు.

1972—73లో రాష్ట్రంలో16600 హెక్టార్లలో మాత్రమే గోధుమ పంటవేశారు. గత సంవత్సరంలో 20900 హెక్టార్లలో ఈ పంట వేయడం జరిగింది. అంటే 20 శాతం తగ్గిపోయిందని నివేదిక పేర్కొన్నది.

రాష్ట్ర విభజన ఒక్కటే పరిష్కార మార్గం
శ్రీనివాసులురెడ్డి ప్రకటన

హైదరాబాద్, జూన్ 9. రాష్ట్ర అసెంబ్లీలో సోషలిస్టు డెమొక్రాటిక్ ఫ్రంట్ నాయకుడు శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి నేడొక ప్రకటనచేస్తూ, ఆంధ్ర ప్రాంతానికి ప్రభుత్వం ఇప్పటికే అనేక అన్యాయాలు చేసిందని, రాష్ట్రాన్ని ఎంతత్వరగా విభజిస్తే ఉభయ ప్రాంతాలకు అంతమంచిదని పేర్కొన్నారు.

స్నేహపూర్వకంగా విడిపోవడం ఒక్కటే పరిష్కార మార్గమని ఆయన అన్నారు. హైదరాబాద్‌ను రెండవరాజధానిగా చేస్తే ఆంధ్రులకు తృప్తి కలుగదని, సమైక్యతను కోరే కాంగ్రెస్‌వాదులు కేవలం ముఖ్యమంత్రి పదవికై ప్రాకు లాడడంలో మాత్రమే ఆసక్తి కలిగి ఉన్నారని శ్రీ శ్రీనివాసులురెడ్డి తన ప్రకటనలో తెలియజేశారు.

నల్లగొండజిల్లాలో సహాయ కార్యక్రమాలకై విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 8 నల్గొండ జిల్లాకు చెందిన నిరుద్యోగ వ్యవసాయ కార్మికుల సంఘం తరఫున గవర్నరు సలహాదారుడు శ్రీ వి. కె. రావును నిన్న కలుసుకుని, మెమోరాండం సమర్పించారు. నల్లగొండ జిల్లాలో భారీపరిశ్రమలను స్థాపించి ఉపాధి సౌకర్యాలను కల్పించాలని, ప్రస్తుతం తీవ్ర అనావృష్టికి గురిఅయిన నల్లగొండ జిల్లాలో వెంటనే సహాయ కార్యక్రమాలు ప్రారంభించాలని మెమోరాండంలో కోరారు.

ఇండియాకు రు.124 కోట్ల మేరకు రెండు ఋణాలు
ప్రపంచబ్యాంక్, అంతర్జాతీయ అభివృద్ధి సంస్థలచే మంజూరు

న్యూఢిల్లీ, జూన్ 9: భారత దేశంలో పారిశ్రామికాభివృద్ధికై ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ కలసి మొత్తం రు. 124 కోట్ల మేరకు రెండు ఋణాలను మంజూరు చేయనున్నాయి.

మన దేశంలోని పారిశ్రామిక ఆర్థిక సహాయం, పెట్టుబడుల సంస్థకు ప్రపంచబ్యాంక్ రు. 51 కోట్ల మేరకు ఋణం మంజూరు చేయటానికి అంగీకరించింది. ప్రపంచబ్యాంక్ ఈ సంస్థకు ఇంతకు పూర్వం తొమ్మిది ఋణాలు మంజూరు చేసి ది. ఈ పదవఋణంతో కలిపి మొత్తం రు. 245 కోట్లు మంజూరు చేసినట్లు అవుతుంది.

భారతదేశంలో కీలక రంగంలోని పరిశ్రమల అభివృద్ధికై అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ రు. 73 కోట్లు ఋణం మంజూరు చేయనున్నది.

ప్రపంచ బ్యాంక్ మంజూరు చేసిన ఋణం తిరిగి చెల్లించటానికి భారత ప్రభుత్వం హామీ ఉంటుంది. ఈ ఋణం మొత్తం 15 సంవత్సరాలలోగా తీర్చవలసి ఉంటుంది. ఈ మొత్తంపై 7.25 శాతం వడ్డీ ఉంటుంది.

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ మంజూరు చేసిన ఋణం పై వడ్డీ ఉండదు. ఈ ఋణాన్ని 50 సంవత్సరాలలో తిరిగి చెల్లించవలసి ఉంటుంది.

రాజమండ్రిలో జిల్లా ప్రెస్ వర్కర్సు యూనియన్ సమావేశం

రాజమండ్రి, జూన్ 8 : జిల్లా ప్రెస్ వర్కర్సు యూనియన్ సర్వసభ్య సమావేశము జూన్ 2వ తేదీన శ్రీ పొట్టి శ్రీరాములు లైబ్రరీలో శ్రీలంక పెద అప్పారావు అధ్యక్షతను జరిగింది.

సమావేశం ప్రారంభంలో విమాన ప్రమాదంలో మరణించిన సర్వశ్రీ కుమారమంగళం, సతీష్‌లూంబా, బాలదండాయుధన్, గుర్నాంసింగ్ ప్రభృతులకు జోహార్లు అర్పించారు. కార్యదర్శి శ్రీ చెల్లంగి సుబ్బారావు "ప్రెస్ వర్కర్స్ జీతాలు పెంపుదల గురించి మాస్టర్ ప్రింటర్సు అసోసియేషన్ ప్రతినిధులతోయూనియన్ ప్రతినిధులజరిపిన సంప్రదింపుల వివరాలను వివరించారు. శ్రీ కొట్టప్పు లక్ష్మణస్వామి ఆంధ్రప్రదేశ్ ప్రెస్‌యూనియన్ కాంగ్రెస్ 5 వ మహాసభ గావించిన నిర్ణయాలను వివరించారు. యూనియన్ కార్యక్రమాల గురించి శ్రీయుతులు లంక పెద అప్పారావు, మదబా కృష్ణమూర్తి, ఎ. కొండలరావు, పి. నరసింహం మాట్లాడారు.

ఈ క్రింది తీర్మానములు ఏకగ్రీవంగా ఆమోదించారు.

"విమాన ప్రమాదంలో మరణించిన కేంద్ర ఉక్కుగనుల శాఖా మంత్రి శ్రీ మోహనకుమార మంగళం, ఎ. ఐ. టి. యు. సి. కార్యదర్శి శ్రీ సతీష్‌లూంబా పార్లమెంటు సభ్యుడు శ్రీ దండాయుధన్, పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్ తదితర ప్రముఖుల మృతికి ఈ సమావేశం గాఢ సంతాపం అతియజేస్తూ జోహార్లు అర్పిస్తున్నది."

కల్నల్ రాజు మృతికి సంతాపం

తణుకు, జూన్ 9: కేంద్ర మాజీ ఉపమంత్రి డాక్టర్ డి. ఎస్. రాజు పార్లమెంటు సభ్యుడుగా, పరిపాలనా దక్షుడుగా, నిస్వార్థ సేవాతత్పరుడుగా పేరు పొందారని, ఆయన ఆకస్మిక మృతి దిగ్భ్రాంతిని కలిగించిందని శ్రీ యర్రమిల్లి నరసింహారావు ఒక సంతాప ప్రకటనలో అన్నారు. నేతాజీ సహచరుడుగా రాజకీయాలలో ప్రవేశించి, ఆ మహానాయకుని అడుగుజాడలలో తుదివరకూ నడచుకున్న కల్నల్ రాజుకు ఆయన జోహార్లర్పించారు.

శ్రీ మామిడి అప్పారావు సంతాపం

శ్రీ డి.ఎస్.రాజా మృతికి గుంటూరునుంచి స్వాతంత్ర్య సమర యోధుడు, తామ్రపత్ర గ్రహీత శ్రీ మామిడిఅప్పారావు సంతాపం ప్రకటిస్తూ, శ్రీ రాజా అజాత శత్రువులని, నీతి నిజాయితీలుగల నాయకులని, సంపూర్ణవ్యక్తిత్వరి, శీలగుణ సంపదలుగల మనిషియని, వారి మరణం దేశానికి ఎంతో తీరని లోటు యని అన్నారు.

రేపల్లెలో శ్రీరామ నామ ఏకాహం

రేపల్లె, జూన్ 9 : రేపల్లె రైలుపేటలో శ్రీ పాలడుగు సుబ్బారావు, వారి శ్రీమతి సీతారావమ్మ వార్షికంగా జరుపుతున్న 16వ శ్రీరామనామ ఏకాహం జూన్ 6 న జరిపారు. శ్రీ రఘువీరదాసు అఖండ భజన చేశారు. శ్రీ కుందర్తి వెంకట వరసయ్య మాట్లాడారు. అన్నదానం జరిగింది.

వీడ్కోలు

రేపల్లె మున్సిపాలిటీలో శానిటరీ ఇనస్పెక్టరుగా పనిచేసి పదవీ విరమణ చేసిన శ్రీ అంకరాజ మధుసూదనరావుకు వీడ్కోలు ఇస్తూ సభ జరిగింది. కమిషనర్ శ్రీ వై. సుబ్రహ్మణ్యం సభకు అధ్యక్షతవహించారు. డాక్టర్ ఆర్. కె. అయ్యంగార్, శ్రీ ఎస్. ఆర్. రామమోహనరావు, శ్రీ అబ్దుల్ ఖయ్యూమ్ ప్రభృతులు శ్రీ మధుసూదనరావు గుణగణాలను ప్రస్తుతించారు. శ్రీ మధుసూదనరావు కృతజ్ఞతలు చెప్పారు. శ్రీ పి. కృష్ణమూర్తి వందనసమర్పణ చేశారు. (మా. వి.)

విజయనగరంలో జిల్లా సహకార వాదుల సభ

విజయనగరం, జూన్ 9: సమాజంలో వెనుకబడిన బలహీనవర్గాల ఆర్థికసమస్యలను పరిష్కరించి, వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడగల వ్యవస్థ ఒక్క సహకార రంగమేనని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారసంఘాల రిజిస్ట్రార్ శ్రీ కె. ఎం. అహ్మద్ గత బుధవారం యిక్కడ జరిగిన జిల్లా సహకార వాదుల సభలో ఉద్ఘాటించారు. సభకు సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ పి. ఎల్. ఎన్. రాజు అధ్యక్షత వహించారు. విజయనగరం సహకార సెంట్రల్ బ్యాంకు చేస్తున్న సేవలను శ్రీ అహమ్మద్ ప్రస్తుతించారు. శ్రీ పి. ఎల్. ఎన్. రాజా కార్యదర్శి శ్రీ ఎస్.రామరాజు, శ్రీ ఎం. వి. ఎస్. వీరభద్రేశ్వరరావుల కార్యదీక్ష, పరిపాలనా దక్షతలను ఆయన కొనియాడారు.

అంతకు ముందు శ్రీ ఎస్. రామరాజు సహకార అర్బన్ బ్యాంకు చేస్తున్న కార్యకలాపాలను రిజిస్ట్రార్‌కు వివరించారు.

పండ్లు, కూరగాయలు విక్రయించేవారి సహకార సంస్థకు సెంట్రల్‌బ్యాంకు మంజూరు చేసిన ఋణాన్ని ప్రథమదశగా 20 మంది సభ్యులకు రు. 2 వేలు రిజిస్ట్రార్ శ్రీ అహ్మద్ బట్వాడా చేశారు. రజక సహకార సంఘానికి నేతపనివారికి, రిక్షాలు లాగేవారికి, టీ దుకాణాల వారికి, ట్రంకు పెట్టెలు తయారు చేసే వారికి, బ్యాండు పార్టీ వారికి, జోళ్లు కుట్టే వారికి రిజిస్ట్రార్ స్వయంగా ఋణాలను అందచేశారు.

అర్బన్ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ పి. గోపాలం సహకారవాదుల ఇబ్బందులను వివరిస్తూ ఒక వినతిపత్రాన్ని రిజిస్ట్రార్‌కు సమర్పించారు.

తర్వాత రిజిస్ట్రార్ శ్రీ అహ్మద్, శ్రీ డి. ఎల్. వెంకటపతిరాజు, శ్రీ కె. శ్రీరామమూర్తి, శ్రీ పి. ఎల్. ఎన్. రాజు, శ్రీ ఎస్. శ్రీరామరాజు, శ్రీ పి. గోపాలం, శ్రీ పి. మాధవనర్మ, శ్రీ పి. విశ్వనాథ రాజులతోఉన్నతస్థాయిసమాలోచనలు జరిపారు.

భీమునిపట్నం జాలర్ల సంఘం విజ్ఞప్తి

భీమునిపట్నాన్ని రిజిస్ట్రార్ శ్రీ కె. ఎం. అహ్మద్ సందర్శించిన సందర్భంలో భీమునిపట్నం జాలర్ల సహకారసంఘం తరఫున సంఘాధ్యక్షుడు శ్రీ ఎం. నారాయణరావు విశాఖపట్నం సూపర్‌బజారు ద్వారా తమ సంఘ సభ్యులు సేకరించిన చేపలను విక్రయించే సౌకర్యాన్ని కల్పించాలని, యిందువల్ల సంఘ సభ్యునికి కొనుగోలుదారునికి మధ్యగల 'దళారులను' నిర్మూలించ వీలుగలదని అభ్యర్థించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ పి. ఎల్. ఎన్. రాజు అధ్యక్షతవహించారు. 40 మంది జాలర్ల అగ్నిబాధితులకు రు. 500ల వంతున వలలు కొనుక్కునేందుకు సెంట్రల్ బ్యాంకు మంజూరుచేసిన ఋణాలను శ్రీ అహ్మద్ స్వయంగా అందచేశారు. జాలర్లు తిరిగి నిర్మించుకుంటున్న యిళ్లకు అవసరమైన సిమెంటు, సిమెంటు రేకులను సరసమైన ధరలకు అందచెయ్యాలని కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. శ్రీ ఎస్. రామరాజు స్వాగతం చెప్పారు. శ్రీ అహ్మద్ వేములవలస, చిప్పాడ, గుడివాడ, మున్నగు ప్రాంతాలను సందర్శించారు. శ్రీ పి. ఎల్. ఎన్. రాజు, శ్రీ ఎస్. రామరాజు మాట్లాడారు. శ్రీ ఎం. వి. ఎస్. వీరభద్రేశ్వరరావు వందన సమర్పణ చేశారు. (మా. వి.)

బయ్యవరంలో హరిజన కాలనీ ప్రారంభం

యలమంచిలి, జూన్ 9: కశింకోట సమితిలోని బయ్యవరం గ్రామంలో హరిజనులకు కట్టబడిన 'అనంతనగర్' సహకార హవుసింగ్ కాలనీకి జూన్ 6 న కలెక్టర్ శ్రీ ఎస్. ఎస్. ఆచంట ప్రారంభోత్సవం చేశారు. ఈకాలనీని అప్పటిజిల్లాపరిషత్తు అధ్యక్షుడు, ప్రస్తుత కేంద్ర మంత్రి అయిన శ్రీ అనంత పాయ్ పేరిట నిర్మించారు. ఈ కాలనీలో 31 ఇళ్లు ఉన్నాయి.

సభకు బయ్యవరం సర్పంచ్ శ్రీ జి. అప్పలనాయుడు అధ్యక్షత వహించారు. శ్రీ కె. గోవింద రావు మాట్లాడారు. కశింకోట విస్తృత సహకార పరపతి సంఘం కాలనీలోని 26 మంది హరిజనులైన సైకిల్ రిక్షా డ్రైవర్లకు కొత్త రిక్షాలు కొనుక్కోవేందుకు ఋణాలు మంజూరు చేసింది.ఈ సందర్భంలో బయ్యవరం కాలనీ రిక్షా డ్రైవర్ల కో ఆపరేటివ్ సొసైటిని స్థాపించారు. కలెక్టర్‌కు వివిధ విషయాలపై విజ్ఞప్తి పత్రాలను సమర్పించారు. కలెక్టర్ ప్రభుత్వ కార్యక్రమాలను వివరించారు. (మా. వి.)

పెదప్రోలులో హరిజన దినోత్సవం

పెదప్రోలు జూన్ 6

అవనిగడ్డ సమితిలోని పెదప్రోలు గ్రామంలో హరిజన దినోత్సవం సందర్భంగా జరిగిన సభకు పెదప్రోలు సర్పంచ్ శ్రీ మండవ జగన్మోహనరావు అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షుడు శ్రీ మండలి వెంకటస్వామి సమితిలో హరిజన అభివృద్ధికి కార్యక్రమాలు వివరించారు. బి.డి.ఓ. శ్రీ యన్. నాగభూషణరావు డాక్టర్ యన్. రామమోహనరావు, బి. అర్జునరావు, శ్రీమతి ఎస్. విమల, శ్రీమతి కె. సుశీల, శ్రీ నోవాబత్తిని సూర్యనారాయణ, [illegible]

భీమవరంలో మున్సిపల్ వర్కర్ల సమ్మె

భీమవరం, జూన్ 9: శానిటరీ ఇనస్పెక్టర్లను బదిలీ చేయాలని, తమపై పెట్టిన కేసులను ఉపసంహరించాలని, అలవెన్సు, సబ్బులను దుస్తులను యివ్వాలని కోరుతూ గత నాలుగ్గు రోజుల నుండి 171 మంది భీమవరం మున్సిపల్ వర్కర్స్ సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మెలో పారిశుద్ధ్య పనివారు, పూడ్చే వారు, డ్రైయిన్ క్లీనర్లు, మలేరియా మజ్దూర్‌లు ఉన్నారు.

మున్సిపల్ వర్కర్లు సమర్పించిన విజ్ఞప్తి పత్రానికి మున్సిపల్ అధికారులు సమాధాన మివ్వక, సరియైన నోటీసు యివ్వకుండా వర్కర్ల సమ్మె ప్రారంభించారని అన్నారు.

ఈ సమ్మెవల్ల అన్ని రోడ్లు, మార్కెట్లు, చెత్తా చెదారంతో నిండిపోయాయి. ఈ అనారోగ్య పరిస్థితుల వల్ల అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం గలదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. (మా. వి.)

బొబ్బిలి సమితి కార్యాలయ నూతన భవనానికి ప్రారంభోత్సవం

శ్రీకాకుళం, జూన్ 9 జిల్లా కలెక్టరు శ్రీ కె. పురుషోత్తంనాయుడు రు. 50,000 వ్యయంలో నిర్మింపబడిన బొబ్బిలి పంచాయతీ సమితి కార్యాలయ నూతన భవనానికి 7 న ప్రారంభోత్సవం జరిపారు. శాసనసభ్యుడు శ్రీ సి. వి. కె. కృష్ణారావు అధ్యక్షత వహించారు.

కలెక్టరు ప్రసంగిస్తూ పెరిగిపోతున్న ధరలు అరికట్టడంలోను అనావృష్టి సహాయ కార్యక్రమాలు తుఫాను, బాధితుల సహాయ కార్యక్రమాలు అమలు జరుపడములోను, సహకరించ వలసినదిగా విజ్ఞప్తి చేస్తూ బొబ్బిలిలో పారిశ్రామికవాడ నెలకొల్పేందుకు హామీ యిచ్చారు.

మాజీ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు బొబ్బిలి మున్సిపల్ చేర్మన్ శ్రీ సి. వెంకటరావు, శ్రీ సి. అచ్యుతరావులు ప్రసంగిస్తూ, బొబ్బిలికి మంచినీటి సరఫరా పథకం ఆవశ్యకతను పేర్కొన్నారు.

సమితి అధ్యక్షుడు శ్రీ జి.శివరాంనాయుడు స్వాగతం చెప్పారు.

ఆ తరువాత కలెక్టరు మోటుపల్లి గ్రామములో 68 హరిజన కుటుంబాలకు నివేశన స్థలాలకు పట్టాలు ప్రదానం జరిపారు.

తెర్లపల్లిలో కలెక్టరు పశువైద్యశాల సిబ్బందికి నిర్మింపబడిన గృహాలను ప్రారంభోత్సవం జరిపారు.శివుడు వలసకు చెందిన47హరిజన కుటుంబాలకు తురురాడ గ్రామంలో నివేశన స్థలాలకు పట్టాలు ప్రదానం చేశారు.

అగ్నిప్రమాదం

సాలూరు తాలూకా కొండరావేరు గ్రామములో మే 31 న సంభవించిన అగ్నిప్రమాదంలో 84 ఇళ్లు సమితి ఎలిమెంటరీ పాఠశాల వున్న షెడ్లు దగ్ధమైనాయి.

అగ్నిబాధితులకు కలెక్టరు రు. 7500 ల నగదు సహాయం మంజూరు చేశారు.

సింహాచలంలో రు. 7.20 లక్షల సత్రానికి శంకుస్థాపన
యాత్రికులకు సౌకర్యాలు పెంపొందింప జేయాలని పలువురి విజ్ఞప్తి

విశాఖపట్టణం, జూన్ 9: జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. ఎస్. ఆచంట, సింహాచలంలో రు. 7.20 లక్షల వ్యయంతో నిర్మింపనున్న దేవస్థానం సత్రానికి శంకుస్థాపన చేశారు. ఈ సత్రంలో 40 గదులుండి, పైన అంతస్తు వేయడానికి కూడా అవకాశం వుంటుంది.

యాత్రికుల సౌకర్యాలు అభివృద్ధి పరచడానికి రెండు మూడు నెలల్లో తాము తగు చర్యలు గైకొనలేక పోయే యెడల సింహాచలం దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యులు రాజీనామా చేయ గలరని ధర్మకర్తలలో ఒకరైన శ్రీరామమూర్తిరాజు ప్రసంగిస్తూ అన్నారు.

శ్రీ రాజా, శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ స్వాగతం చెప్పారు.

శ్రీ ఎస్. టి. పి. అప్పలాచార్యులు ప్రసంగిస్తూ, సింహాచలంలో యాత్రికులకు తగినన్ని సౌకర్యాలు లేవన్నారు.

అవసరమైనన్ని సత్రాలు కూడా లేవని, నిధులకు, భూమికి కొదువ లేక పోయినా సౌకర్యాలు వృద్ధి చెందలేదని శ్రీ సత్యనారాయణ అన్నారు. ఈ సంవత్సరం రు. 17.5 లక్షల కార్యక్రమాలు అమలు జరుపడానికి నిర్ణయింపబడిందన్నారు. సౌకర్యాలు పెంపొందివుంటే ఆంధ్రప్రదేశ్ దేవాలయాలలో తిరుపతి తరువాత ద్వితీయ స్థానాన్ని అలంకరించివుండేదన్నారు. రు. 3 లక్షలతో కళ్యాణమంటపం నిర్మింప బడుతుందన్నారు. రు. 83,000 లతో పుష్కరిణికి మరమ్మత్తులు చేయబడతవన్నారు.

సింహాచలంకు రు. 1 లక్ష మంచినీటి సరఫరా పథకాన్ని మంజూరు చేయాలని శ్రీ అప్పలాచార్యులు కలెక్టరును కోరారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ సాగి సీతారామరాజు అధ్యక్షతవహించారు. సింహాచలంలో జిల్లాపరిషత్తు కళ్యాణమంటపానికి రెండు సంవత్సరాల క్రితమే శంకు స్థాపన జరిగినప్పటికీ, దానికి భూమిని ఎకరం రు. 2000 వంతున ఇప్పుడు ఇవ్వబడినందున ఇంతవరకు దానిపై ఏమీ పని జరగలేదనిఆయనఅన్నారు. గోపాలపట్నంలో పరిషత్తు సత్రం పరిస్థితి బాగా లేదని చెబుతూ దాని విషయంలో తాను చర్య గైకొనవలసిందిగా ఆయన కలెక్టరును కోరారు.

సింహాచలంకు భీమునిపట్నం,విజయనగరం శ్రీకాకుళం లేక హోసిప్తాల నుంచి వచ్చేవారికి లోయ గుండా దగ్గర మార్గం నిర్మిస్తూ మాలెను రోడ్లు వేయబడుతున్నదని కలెక్టరు అన్నారు.

కళ్యాణమంటపం, రవీంద్ర భారతిగా వినియోగ పడేందుకు వీలుగా విశాఖపట్టణంలో ఒక భవనం నిర్మించవలసిందిగా కలెక్టరు దేవస్థానానికి విజ్ఞప్తి చేశారు.

సింహాచలం మంచినీటి పథకానికి తోడ్పడగల మన్నారు.

శాసన సభ్యుడు శ్రీ కె. ఎస్. పద్మనాభ రాజు కూడా ప్రసంగించారు.

విద్యాబోధన ద్వారా దేశంలో గిరిజన ప్రాంతాల అభివృద్ధి
అయిదవ ప్రణాళికలో తీవ్రకృషి; కేంద్ర ఉన్నతస్థాయి సంఘం సిఫారులు

న్యూఢిల్లీ, జూన్ 9: ఏకాకిగా ఉంటున్న గిరిజన ప్రాంతాల ప్రజలను విద్యాబోధనద్వారా తక్కిన ప్రపంచ ప్రజలతో కలిసిపోయేటట్లు చేయడానికిగాను అయిదవప్రణాళికలో తీవ్రమైన కృషి చేయాలని ఒక ఉన్నతస్థాయి సంఘం సిఫార్సుచేసింది.

కేంద్ర విద్యా వ్యవహారాల సలహా మండలి ఏర్పాటు చేసిన ఈ ఉన్నతస్థాయి సంఘం గిరిజన ప్రాంతాలలో విద్యా సమస్యలనుగురించి పరిశీలించింది.

ఎంతోకాలంగా వెనుకబడిఉన్న ప్రాంతాలలో విద్యాభివృద్ధికిగాను ప్రణాళికలో అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఈసంఘం సూచించింది. దేశంలోని తక్కిన ప్రాంతాలలో గల విద్యా సంస్థలతో సన్నిహిత సంబంధాలు ఏర్పడాలని పేర్కొంటూ ఇందుకుగాను ఉపాధ్యాయుల విద్యార్థుల పరస్పర మార్పిడికి సంబంధించిన ఒక కార్యక్రమాన్ని కూడా సూచించింది. దీని వల్లజాతీయ సమైక్యత పెంపొందగలదని తెలియజేసింది.

కేంద్ర విద్యా వ్యవహారాల సలహామండలి స్థాయీ సంఘం వచ్చేవారం సమావేశమైనప్పుడు ఈ సంఘం చేసిన సిఫార్సులను గురించి పరిశీలిస్తుంది.

గిరిజన ప్రాంతాలలో ప్రాథమిక విద్య సమస్యను ప్రత్యేక చర్యలద్వారా పరిష్కరించాలని ఆశ్రమ పాఠశాలలు, సంచార పాఠశాలల ఏర్పాటు చేయాలని ఆధునిక విద్యాప్రక్రియలను అమలు పరచాలని ఉన్నతస్థాయి సంఘం తెలియజేసింది.

పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుల,విద్యావంతులైన ఇతరుల సేవలను వినియోగించు కొనవచ్చు కనుక వయోజన విద్యలాంటి కార్యక్రమాలుఈ ప్రాంతాలకు బాగా ఉపయుక్తం కాగలవని వివరించింది.

స్థానిక వాతావరణం అభివృద్ధి అవసరాలు పిటికి అనుగుణంగా సెకండరీ విద్య ఉండాలని,క్రీడలు, వ్యాయామ విద్య మున్నగు వాటి అభివృద్ధికి తగు చర్యలు గైకొనవలెనని,ఉన్నత విద్యా సదుపాయాలపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉన్నతస్థాయి సంఘం సూచించింది.

6,600 క్వింటాల్స్ ఆహార ధాన్యాల పటివేత

హైదరాబాద్, జూన్ 9: సివిల్ సప్లయిస్‌శాఖ నిఘా విభాగంవారు 1973 మేనెలలో జరిపిన దాడులలో రు.7,40,000ల విలువగల 6,600 క్వింటాల్స్‌పైగా ఆహార ధాన్యాలు, ఇతర అత్యవసర సరుకులు పట్టుకున్నారు.

ఈ దాడులలో 11 మంది దొంగవ్యాపారులను అరెస్టు చేసినట్లు, కేసులు పెట్టినట్లు నిఘా విభాగం పోలీసు సూపరింటెండెంట్ నిన్న తెలియజేశారు. ఈ దాడులలో 32 లారీలు, ఇతర వాహనాలను కూడా పట్టుకున్నారు. సీటి విలువ రు. 16 లక్షలు ఉంటుంది.

హైదరాబాద్‌నగరంలో ఒక టోకు వ్యాపారస్తుని అక్రమ గిడ్డంగులనుంచి 522 క్వింటాల్స్‌చక్కెర, 111 క్వింటాల్స్ గోధుమ పిండి పట్టుకున్నారు. ఈ సందర్భంలో ఇద్దరిని అరెస్టుచేశారు.

నేదునూరి గంగాధరం పేరిట గ్రంథాలయం నిర్మాణానికి కృషి

రాజమండ్రి, జూన్ 9 : జానపద వాఙ్మయోద్ధారక స్వర్గీయ నేదునూరి గంగాధరం జీవితాంతం వరకు నివసించిన గృహమున్న స్థలాన్ని 1962 లో అప్పటి మ్యునిసిపల్ కౌన్సిల్ ఆయనకు మంజూరుచేస్తూ తీర్మానించినప్పటికీ, ఇప్పటివరకూ పట్టా యివ్వక పోవడం పట్ల తీవ్ర నిరసన తెలియజేస్తూ వెంటనే ఆ పట్టాను యివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఇటీవల యిక్కడ జరిగిన పౌరసభ తీర్మానించింది. సభకు శ్రీ రవణం శ్రీరాములు అధ్యక్షత వహించారు.

పైన పేర్కొన్న స్థలంలో స్వర్గీయ గంగాధరం పేరిట గ్రంథాలయాన్ని నిర్మించాలని నిర్ణయిస్తూ అందుకు కృషి చేయుడానికి శ్రీయుతులు జి. ఎస్. బాలాజీదాసు, రవణం శ్రీరాములు, చాముకూర శ్రీనివాసరావు, తులసి గంగాధర రామారావు, సోతాబత్తుని వెంకట్రావులతో ఒక ఉపసంఘాన్ని నియమిస్తూ తీర్మానించారు. పలువురు మాట్లాడారు.

భద్రాచలం దేవస్థానం ఆదాయం

భద్రాచలం, జూన్ 9 : భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి దేవస్థానానికి మే నెలలో రు.77,976—11లుఆదాయంవచ్చినట్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ పి. నాగిరెడ్డి తెలియజేశారు.

1969లో వచ్చిన భూకంపానికి దెబ్బతిన్న పర్ణశాలదేవాలయంరు.11—20లక్షల వ్యయంతో పునరుద్ధరింప బడుతున్నదని, ఇది కుంభాభిషేకం నాటికి సిద్ధమవుతుందని, కుంభాభిషేకం జరుపడానికి తిదండి నారాయణస్వామిని ఆహ్వానించ దలిచామని శ్రీ నాగిరెడ్డి చెప్పారు.

మైసూరు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవి
భట్ నియామకానికి సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ హర్షం

న్యూఢిల్లీ, జూన్ 9: శ్రీ గోవిందభట్‌ను మైసూరు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించడాన్ని సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ కార్యాచరణ సంఘం హర్షించింది.

న్యాయమూర్తి భట్ హైకోర్టులోని సీనియర్ జడ్జిమాత్రమే కాక, సమర్థుడని, స్వతంత్రంగా వ్యవహరించ గలవాడన్న ఖ్యాతి చెందినట్టి వారని యిక్కడ విడుదలచేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇస్తాంబుల్, జూన్ 9 : టర్కీలో పత్రికా స్వాతంత్ర్యాన్ని పునరుద్ధరించడానికి జరుగుతున్న చర్చల పట్ల అంతర్జాతీయ ప్రెస్ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులు హర్షం వెలిబుచ్చారు.

వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి ఆవశ్యకత: స్వామినాథన్ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 9: హెచ్చుగా ఉపాధి సౌకర్యాలు కలుగ చేయడానికి, ప్రజలు ఆదాయాన్ని పెంచడానికి, ఆహారంలో స్వయం సమృద్ధిని సాధించడానికి దేశంలో వ్యవసాయ అభివృద్ధిని, వ్యవసాయ పరిశ్రమల పెరుగుదలతో ముడిపెట్ట వలసి ఉన్నదని భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం. ఎస్. స్వామినాథన్ అన్నారు.

సోవియట్ జర్నలిస్టుకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో డాక్టర్ స్వామినాథన్ ఈ విషయం చెప్పారు.

వ్యవసాయ పరిశ్రమలు హెచ్చు ఉపాధి సౌకర్యాలు కల్పించడమేకాక, గ్రామీణ ప్రాంతాలలో కొనుగోలు శక్తిని కూడా పెంచగలవని ఆయన అన్నారు. వ్యవసాయం, పరిశ్రమలు ఇవి రెండూ ఒకదానితో ఒకటిముడిపడి, సమైక్యఅభివృద్ధి కార్యక్రమం ద్వారాదీనిని సాధించు కోవలసిఉన్నదని ఆయన తెలియజేశారు.

ఈ విధమైన కృషి చేయడంలో రష్యన్ వ్యవసాయశాస్త్రజ్ఞులు అగ్రగాములుగా ఉండి గణనీయమైన అభివృద్ధి సాధించినందుకు వారిని శ్రీ స్వామినాథన్ ప్రశంసించారు.

చీరాలలో నేడే తెరవబడుచున్నది.





...రోగములకు ఉత్తమ వైద్యము

అవసర కాలమందు అనంత్రుప్తి, ఉక్కినప్పుము, నపుంసకత్వము ఇబ్బనము, కుష్టు, ...ల్మి, చర్మవ్యాధులు, కడుపు నొప్పి, చెవుడు పోస్టు ద్వారా కూడా ... చేయబడును.

డాక్టర్ పి. కుమారస్వామిదేవర, ... రోడ్, తెనాలి, ఫోన్: 551, ...డ్, శివాజీస్ట్రీట్, మద్రాసు—17.

శంకర్ దయాళ్ శర్మ విదేశీ పర్యటన

న్యూఢిల్లీ, జూన్ 9 : కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ ఈ నెల 26 నుండి రష్యా, హంగరి, లండన్‌లను సందర్శించ నున్నారు. శ్రీ శర్మతోపాటు ఆయన సతీమణి శ్రీమతి విమల శర్మ ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఇక్బల్‌సింగ్‌లు కూడా వెళుతున్నారు. డాక్టర్ శర్మ రష్యన్ నాయకులు శ్రీ బ్రెజ్నేవ్, శ్రీ కోసిగిన్, శ్రీ పోడ్గోర్నిలతో సంభాషణలు జరుపుతారు.





ఝండూ ఫార్మసుటికల్ వర్క్సు లిమిటెడ్
గోఖలే రోడ్ సౌత్, దాదర్, బొంబాయి 400 025

3-2-840, కాచిగూడా, వి.ఎస్. రోడ్, హైదరాబాద్.

'చల్లా సిస్టర్సు'చే భరతనాట్య ప్రదర్శన

గుడివాడ, జూన్ 8: ఈ భరతనాట్య ప్రదర్శనలో బేబీ జయలలిత ఇంత చిరుత ప్రాయంలో పెద్దలకు అసాధ్యమైన నారాయణ తీర్థ తరంగం అభినయం, వర్ణంలో భావ ప్రదర్శన ఆ పాప ఉజ్వల భవిష్యత్తుకు స్వర్ణ సోపానాలు నిర్మించే తీరులో నున్నవి.

'ఇంతటి చిన్న వయస్సులో ఎంతో ఆవాకర్షణీయంగా, అయ బద్ధంగా అభినయించిన చిరంజీవిని నేను కనలేదు' అన్నారు కృష్ణా జిల్లా జడ్జి శ్రీ సేతు మాధవరావు జూన్ 3 న గుడివాడ కవిరాజ కళామందిరంలో సేవాది శ్రేష్ఠకుల సముక్షంలో, చల్లా సిస్టర్సు కుమారి శ్రీ లక్ష్మి, బేబి జయలలిత,ల బృందం ప్రదర్శించిన భరతనాట్య ప్రదర్శనకు అధ్యక్షత వహిస్తూ శ్రీ సేతు మాధవరావు 'భామాకలాపం' అభినయంలో కుమారి శ్రీ లక్ష్మి ముక్కు తీసి' పార్యుని పారిజాతాపహరణ నాయిక సత్యభామను తలపుకు తెచ్చింది. ఆ సత్యభామను మున్ముమ్మార్తులా తన అభినయంలో ప్రకాశింప చేసింది కుమారి శ్రీ లక్ష్మి అన్నారు.

'నాదేశం' సంపాదకులు శ్రీ శీలానంద్ కుమార్తెలైన కుమారి శ్రీ లక్ష్మి, బేబి జయలలిత నృత్య ప్రదర్శన సందర్భంలో వివా జడ్జి ఉభయ పాత్రలు బహూకృతి చేయించారు.

ప్రముఖ కవి శ్రీ కాకాని నరసింహారావు చిరంజీవుల నాశీర్వదిస్తూ ప్రసంగించారు.

నాట్యాని కనుపుగా సేవద్యగానం సల్పిన కుమారి వి. జయలక్ష్మి గానం కర్ణపేయం కాగా, ఎం. వరదాచారి మృదంగ వాద్యమై ... ఈ చిరంజీవుల గురువుగా శ్రీ చింతా ... కృష్ణమూర్తి, నట్టువాంగం, శ్రీ అంబటిపూడి శ్రీరామమూర్తి ఫిడేలు నృత్య ప్రదర్శనకెంతో శోభను చేకూర్చినాయి.

ప్రదర్శన మధ్యలో నాట్య కళానిధి శ్రీ వందపాటి రామలింగేశ్వరరావు కుమారులు, శ్రీ యం. వి. రామారావు, కుమారి రాజ్యలక్ష్మిల కచేరి జనరంజకంగా సాగింది.

బిమల్

ఆర్నిక హెయిర్ ఆయిల్



బిమల్ హోమియో హాల్ (పి) లిడ్.

128, ఎ జె బోస్ రోడ్, కలకత్తా-14

వ్యవసాయ వ్యయానికి తగినట్లుగా ధాన్యం సేకరణ ధరల మార్పు

త్వరలో తాను రైతుల ఉద్యమం ప్రారంభింపదలచినటు శ్రీ తిమ్మారెడ్డి ప్రకటన

హైదరాబాద్, జూన్ 9: ధాన్యం సేకరణ ధరలను ఉత్పత్తి వ్యయంత (వ్యవసాయ ఖర్చులత) మంది పెట్టాలని కోరుతూ త్వరలోనే తాను ఆంధ్రలో రైతుల ఉద్యమం ప్రారంభించాలని నిర్ణయించుకున్నట్లు నాజీమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నిన్న ఇక్కడ తెలియజేశారు.

విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ శ్రీ తిమ్మారెడ్డి, భారత ప్రభుత్వం ఇకనైనా జాగుచేయకుండా ధాన్యం ధరల నిర్ణయ సంఘాన్ని పునరిర్మించే పనిని చేపట్టాలని ఆ సంఘంలో రైతుల ప్రతినిధులను కూడా చేర్చుకోవాలని అన్నారు. ప్రస్తుతం వ్యయసాయ ఖర్చులు పెరగడాన్ని దృష్టిలో ఉంచుకుని సేకరణ ధరలను కూడా సవరించాలని ఆయన కోరారు.

ధాన్యం సేకరణలో అధికారులు రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని శ్రీ తిమ్మారెడ్డి విమర్శించారు. ఆంధ్రలోని వివిధ జిల్లాలలో తాను పర్యటించదలచానని, రైతుల సభలు ఏర్పాటు చేసి త్వరలోనే వారితో ఉద్యమం ప్రారంభించదలచానని ఆయన చెప్పారు.

... ఇరిగేషన్‌కు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు ... శ్రీ తిమ్మారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీని వల్ల కృష్ణా, గోదావరి, తుంగభద్ర నదుల క్రింద లక్షలాది ఎకరాలు సాగుచేసి, రెండవ పంట పండించవచ్చునని తెలియ చేశారు.

దేశంలో ఆహార కొరత ఏర్పడిన ఈ సంవత్సరం అనధికార సాగు చేసిన వారిపై చర్య తీసుకోవటాన్ని ఆయన విమర్శించారు. గత ఏడాది నాగార్జున సాగర్ క్రింద ఇలా సాగుచేసుకున్న లక్షమందిపై చర్య తీసుకున్నారని ఆయన అన్నారు. రెండు మూడేండ్లుగా గండ్లు పడి ఉన్న చెరువులను మరమ్మతు చేయక పోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు.

ఆంధ్రలో ఎం. డి., ఎం. ఎస్. లాంటి పోస్టు గ్రాడ్యుయేట్ స్థాయిలో కొన్ని ఫాకల్టీలలో వైద్య కళాశాలల్లో సీట్ల సంఖ్య పెంచాలని కూడా శ్రీ తిమ్మారెడ్డి కోరారు. తెలంగాణాలో ఈ కోర్సులకు ఆంధ్రలో కంటె హెచ్చుసీట్లు ఉన్నవనిఆయన తెలియజేశారు.

అలీఘర్ యూనివర్శిటీ చట్టాన్ని మార్చితేనే యు. పి. ఎన్నికలలో కాంగ్రెస్‌తో పొత్తు

ముస్లింలీగ్ జాతీయ కార్యవర్గం స్పష్టీకరణ

మద్రాసు, జూన్ 9: అలీఘర్ ముస్లిం యూనివర్శిటి చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తగువిధంగా సవరిస్తే తప్ప సమీపకాలంలో ఉత్తరప్రదేశ్‌లో రానున్న ఎన్నికలలో కాంగ్రెసుతో పొత్తు కుదుర్చుకోవడం జరగదని ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ జాతీయ కార్యవర్గం నిన్న స్పష్టంగా ప్రకటించింది.

1971లో పార్లమెంటుకు జరిగిన మధ్యంతర ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రణాళికలో వాగ్దానాలు చేసినప్పటికీ, ముస్లిం మైనారిటీ తన యందు వుంచిన నమ్మకాన్ని కాంగ్రెసు వమ్ముచేయడం విచారకరమని కార్యవర్గం ఒక తీర్మానంలో పేర్కొన్నది.

ప్రస్తుత చట్టాన్ని వెంటనే ఉపసంహరించి ముస్లిం "కోర్కెలు, ఆశయాలు" కూడే పుండే విధంగా ఒక క్రొత్త బిల్లును ప్రవేశ పెట్టాలని కార్యవర్గం కోరింది. విద్యార్థుల న్యాయసమ్మతమైన కోర్కెలను ఆమోదించి, యూనివర్శిటిని పునఃప్రారంభించాలని ఆ తీర్మానం కేంద్రాన్ని కోరింది.

ముస్లింలకు ఉద్యోగాలలోనూ, వృత్తి విద్య కళాశాలలు, సాంకేతిక సంస్థలలోనూ రిజర్వేషన్లు కల్పించడానికి ముస్లింల విద్య, ఆర్థిక విషయాలలో వెనుకబడిన తనాన్ని గుర్తించి పరిశీలించేటందుకు కమిషన్నను ఏర్పాటు చేయాలని కూడా మరొక తీర్మానం కేంద్రం రాష్ట్రాలను కోరడం జరిగింది. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వోద్యోగాలలోనూ, ప్రభుత్వ ప్రమేయం గల ఇతర సంస్థలలోను ముస్లింలకు తగినంత ప్రాతినిధ్యం లేదని మరొక తీర్మానం ద్వారా కార్యవర్గం ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చింది.

మద్యపాన నిషేధానికి సంబంధించి అఖిల భారత స్థాయిలో ఒక విధానాన్ని రూపొందించి దానిని సమర్థవంతంగా అమలు జరపడానికి చర్యలు గైకొనాలని మరొక తీర్మానం కేంద్రాన్ని కోరింది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ విధానాన్ని అనుసరించాలని ఆ తీర్మానం విజ్ఞప్తి చేసింది.

రేడియో కార్యక్రమాల స్థాయి పెంపుదలకు జాతీయ అవార్డులు

శ్రీ ధర్మవీర్‌సిన్హా ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 9: రేడియో, టెలివిజన్ కార్యక్రమాలలో సృజనాత్మక స్థాయిని పెంపు చేసి, కార్యక్రమాలను మెరుగుపరచేనిమిత్తం ఉత్తమ ప్రసారాలకు జాతీయ బహుమతుల పథకాన్ని ప్రవేశపెట్ట దానికి కేంద్రం అంగీకరించిందని రేడియో, సమాచారశాఖ సహాయ మంత్రి శ్రీ ధర్మవీర్‌సిన్హా నేడిక్కడ రేడియో స్టేషన్ డైరెక్టర్‌ల సమావేశంలో వెల్లడించారు.

అజాంజాహీ మిల్సు పనివారికి బోనస్ సమస్య

డాక్టర్ గౌర్ లేఖ

హైదరాబాద్, జూన్ 9: అజాంజాహి మిల్సు పనివారికి చట్టబద్ధమైన కనీసపు బోనస్ చెల్లించే విషయంలో మేనేజిమెంట్ అనుసరిస్తున్న వైఖరికి నిరసన తెలుపుతూ మిల్సు ప్రధాన కార్యనిర్వహణాధికారికి మిల్సు హెడ్ ఆఫీసు యూనియన్ అధ్యక్షుడు డాక్టర్ రాజ బహదూర్‌గౌర్ ఒక లేఖ వ్రాశారు.

కనీసపు బోనస్ పొందడానికి పనివారులర్హులని, దీని నెవరూ నిరాకరించజాలరని, దీనికోసం యూనియన్ పోరాడి తీరుతుందని ఆయన తన లేఖలో స్పష్టం చేశారు.

నూజివీడు కళాశాల అధ్యాపకుల సమ్మె విరమణ

నూజివీడు, జూన్ 9: నూజివీడు ధర్మ అప్పారావు కళాశాల అధ్యాపకులు తమ సమస్యలను సానుభూతితో పరిశీలించగలనని గవర్నర్ సలహాదారు శ్రీ శరీన్ యిచ్చిన హామీని పురస్కరించుకునిగత 25 రోజులుగా తాము చేస్తున్న సమ్మెను జూన్ 8 న విరమించారు.

ఈ సమస్యలపై శ్రీ శరీన్‌తో హైదరాబాద్‌లో సంప్రదింపులు జరిపిన ఆంధ్ర అనుబంధ కళాశాలల అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. జె. మాణిక్యారావు, నూజివీడు కళాశాల అధ్యాపక సంఘం కార్యదర్శి శ్రీ సి. వి. ఎల్. నరసింహమూర్తికి ఫోన్ ద్వారా శ్రీ శరీన్ యిచ్చిన హామీని అందచేసి, సమ్మె విరమించవలసిందిగా అధ్యాపకులకు సలహా యిచ్చారు.

తమకు రావలసిన ఆరునెలల జీతాల బకాయిలు చెల్లింపబడేటట్లు, ఇతర సమస్యలు పరిష్కారం పొందేటట్లు, కాలేజీని త్వరలోనే ప్రభుత్వం స్వాధీనం చేసుకునేటట్లు చూడటానికి తమ వాగ్దానానికి అనుగుణంగా వెంటనే తగు చర్యలను శ్రీ శరీన్ తీసుకుంటారని కళాశాల అధ్యాపకులు ఆశిస్తున్నారని శ్రీ నరసింహమూర్తి అన్నారు.

హైదరాబాద్, జూన్ 9: ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ ఖండూభాయి దేశాయి జూన్ 14, 15, 16 తేదీలలో తిరుపతి పర్యటిస్తారు. ఆయన 17వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

మధ్యప్రదేశ్‌లో మంచినీటికి నోచుకోని 6 వేల గ్రామాలు

రేవా, జూన్ 9 : మధ్యప్రదేశంలోని వింధ్య ప్రాంతంలో కనీసం 6 వేల గ్రామాలు మంచినీటి సౌకర్యానికి నోచుకోలేదు. ఆయా గ్రామాల ప్రజల మంచినీటికోసం ముఖ్యంగా వేసవి కాలం నాలుగునెలలూ ఈ గ్రామాలనుండి కనీసం రెండు కిలోమీటర్ల దూరంవెళ్లాలి!

ఈ గ్రామాలు రేవా, సత్నా, సిద్ధీ, షహ్‌డోల్, పన్నా, ఛతర్‌పూర్, టికంఘర్ జిల్లాలలో ఉన్నాయి. తరతరాలుగా ఈ గ్రామాల మంచినీటి కొరతకులోనై ఉన్నాయి. ఈ ప్రాంతమంతా శిలామయమైన ప్రదేశం కావడమే ఇందుకు ముఖ్య కారణం.

ఇక్కడి ప్రజలు ఎక్కువమంది కొండ జాతులకు చెందినవారు. పంటలు కూడా సరిగాపండ. ఈ గ్రామాలన్నీ 'క్లిష్ట సమస్యలతో నిండిన' గ్రామాలుగా అధికారులు ప్రకటించారు.

వర్షాకాలం అయిపోయేసరికి ఈ గ్రామాలలో బావులు పూర్తిగా ఎండిపోతాయి. బావులు త్రవ్వడం చాలాఖర్చుతో కూడినవి. ప్రజలు పేదవారు.

పంచాయితీలు గల కొన్ని గ్రామాలలో బావులు త్రవ్వడానికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకున్నది. అయినా, నీటి వద్దడి పోలేదు. ఈ నీటికొరత నానాటికీ తీవ్రమవుతున్నది.

పంచాయితీలకు డబ్బులేదు. శిక్షితులైన సిబ్బందిలేదు. మంచినీటి పథకాలు ఇక్క అమలుపరచాలంటే కనీసం రు. 70 కోట్లుకావాలి. నాల్గవ ప్రణాళికలో రు. 19 కోట్లుమాత్రమే కేటాయించారు.

బావులు త్రవ్వాలంటే తగినంతగా నిధులు తక్షణం మంజూరుకావాలి. ఇది జరగడంలేదు.

యు. ఎన్. ఐ. విలేఖరి ఒకరు ఇటీవల ఈ ప్రాంతాలను సందర్శించి, నీటి ఎద్దడికి సంబంధించిన వివరాలు సేకరించారు.

హాస్టళ్ళతనిఖీ అధికారులపై చర్యలు

శ్రీ తిమ్మారెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 9: అక్రమాలకు ఆలవాలమై, సరిగా పనిచేయని హరిజన హాస్టళ్ళకు గ్రాంట్లు మంజూరు చేయడానికి సిఫార్సులు చేసిన సాంఘిక సంక్షేమ విభాగం తనిఖీ అధికారులను అరెస్టు చేసి, తగుశిక్షలు విధించాలని మాజీమంత్రి శ్రీ పి.తిమ్మారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆయన నిన్న ఇక్కడ పత్రికాగోష్ఠిలో ప్రసంగించారు.

ఈ హాస్టళ్ళను స్వాధీనంచేసుకొనే ముందు పై అధికారులపై చర్యలు తీసుకొని వుండవలసినదని, ఆయన అభిప్రాయపడ్డారు.

అంతే అన్ని హాస్టళ్ళు చెడ్డ మేమనుకోవడం సబబుకాదని, కొన్ని హాస్టళ్ళలో యాజమాన్యం ప్రభుత్వ సహాయంకన్న హెచ్చుగానే వెచ్చించి, హాస్టళ్ళలో వసతులను అభివృద్ధి చేసిన సన్నివేశాలున్నాయని శ్రీ తిమ్మారెడ్డి స్పష్టం చేశారు.

జనరల్ ఫ్రాంకో పదవీ విరమణ

మాడ్రిడ్, జూన్ 9: స్పెయిన్ నియంత జనరల్ ఫ్రాంకో ప్రధాని పదవిని నిన్న త్యజించారు. ఫ్రాంకో వయస్సు 80 సంవత్సరాలు. అడ్మిరల్ బ్లాంకో నూతన ప్రధానిగా పదవిని స్వీకరిస్తారు.

1936లో స్పెయిన్ అంతర్యుద్ధం అనంతరం ప్రధాన పదవిని పొటు, ప్రభుత్వాధినేత పదవిని కూడా ఫ్రాంకో నిర్వహించారు.

ఫ్రాంకో ఇకముందుకూడా ప్రభుత్వాధినేతగా వ్యవహరిస్తారు.

గుజ్రాల్ చే టి. టి. కె. పరామర్శ

మద్రాసు, జూన్ 9 : కేంద్ర సమాచార మంత్రి శ్రీ గుజ్రాల్ వర్సింగ్ హోంలో చికిత్స పొందుతున్న శ్రీ టి. టి. కృష్ణమాచారిని కలుసుకుని పరామర్శించారు. ... నిముషాలు నర్సింగ్‌హోంలో శ్రీ గుజ్రాల్ గడిపి శ్రీ కృష్ణమాచారి ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు.

విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్ పనులకు హెచ్చు కేటాయింపులు

అధికార ప్రతినిధి వివరణ

హైదరాబాద్, జూన్ 9: 1973—74లో ముగిసిపోయిన పన్నుల క్రింద, ఎస్టాబ్లిష్‌మెంటు ఖర్చుల క్రింద విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్‌కు గాను మొత్తం రు. 87.59 కోట్లలో రాష్ట్ర ప్రభుత్వం రు. 52.5 కోట్లు కేటాయించింది.

ఇందులో విద్యుచ్ఛక్తికి రు.36.3 కోట్లు, ఇరిగేషన్‌కు రు. 16.2 కోట్లు కేటాయించడం జరిగింది.

1973—74లో అన్ని శాఖలకూ ప్రభుత్వం కేటాయించిన మొత్తం గత సంవత్సరం కేటాయింపుల కంటె రు. 7 కోట్లు ఎక్కువ అని అధికార ప్రతినిధి ఒకరు నిన్న యిక్కడ తెలియజేశారు.

విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్ తర్వాత ఈ సంవత్సరంలో వ్యవసాయ, సమాజాభివృద్ధి కార్యక్రమాలకు గాను కొన్ని కొత్త పథకాలు చేపట్టడానికి, పాత పథకాలు కొనసాగించడానికి ప్రభుత్వం రు. 12.8 కోట్లు కేటాయించింది.

1971—72 తో పోల్చి చూస్తే, గత రెండేండ్లలోనూ ఆర్థిక లోటు వల్ల ప్రణాళికా కేటాయింపులు తక్కువగా వున్నాయి.

పరిశ్రమలు, గనులకు సంబంధించిన పనులకు, ఎస్టాబ్లిష్‌మెంటుఖర్చులకు ప్రభుత్వం రు. 2.44కోట్లు; రవాణా, కమ్యూనికేషన్లకు రు. 3.34 కోట్లు కేటాయించింది.

ప్రణాళికా కేటాయింపులో వైద్య, ఆరోగ్య సర్వీసుల వాటా రు. 1.32 కోట్లు. విద్యాశాఖకు రు. 3.91 కోట్లు యిచ్చారు.

విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్‌కు తప్ప మరే శాఖకు కేటాయింపులు పెంచలేదని అధికార ప్రతినిధి అన్నారు.

శ్రీనివాసన్‌చే తడిమళ్ళ ఫ్యాక్టరీ సందర్శన

విజయవాడ, జూన్ 9: విడదవోలు సమీపానగలతడిమళ్ళలో మోడరన్ రూఫింగ్ ఫ్యాక్టరీని విజయవాడ దక్షిణ మధ్యరైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ టి. వి. శ్రీనివాసన్ ఇటీవల సందర్శించి చౌకలో ఆస్బెస్టాస్ రూఫింగు షీటులను ఫ్యాక్టరీ ఉత్పత్తి చేస్తున్నందుకు హర్షం ప్రకటించారు. కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. రామారావు స్వాగతం పలికారు. విడదవోలు లయన్స్‌క్లబ్ సమావేశంలో శ్రీ శ్రీనివాసన్ భారతీయ సంస్కృతివారసత్వంఅనునిపయంపై ప్రసంగించారు. డాక్టర్ని.రాజారావుసభకుఅధ్యక్షతవహించారు. కార్యదర్శి శ్రీ సీతారామారావు వందన సమర్పణగావించారు.

వివాహాలు

విజయవాడ, జూన్ 9 సుప్రసిద్ధ చలనచిత్ర దర్శకుడు శ్రీ తాతినేని ప్రకాశరావు పుత్రుడు వి. లక్ష్మి వీర ప్రసాదుకు, ఇందుపల్లి గ్రామ వాస్తవ్యులు శ్రీ చిలకపాటి రంగారావు చతుర్థ పుత్రిక చి. సౌ. జ్ఞాన స్వరూపకు బుధవారం తెల్లవారు జామున ఇక్కడ శైనుమిల్లెరుల హాలులో వివాహం జరిగింది. చలనచిత్ర పరిశ్రమకు చెందిన అనేకమంది ప్రముఖులు, ఇతరులు ఈ వివాహానికి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

కావలి, జూన్ 9: కావలి ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికల విలేఖరి శ్రీ పాకం కృష్ణయ్య కుమారుడు చి. చంద్రకుమారుకు, అల్లూరు వాస్తవ్యులు శ్రీ చెరుకూరు యతిరాజులు కుమార్తె చి.సౌ. వసంతకు మే 27 న అల్లూరులో వివాహం జరిగింది.

ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఎడ్వర్డ్ విట్లాం సతీమణి న్యూఢిల్లీ కేంద్ర గృహ పరిశ్రమల సంస్థను సందర్శించినపుడు వీణను ధరిస్తున్న దృశ్యం

ప్రత్యేకాంధ్ర వినా మరే రాజీ పథకం ఆంధ్రులు అంగీకరించరు

శ్రీ జాగర్లమూడి శ్రీ శివాజీ విమర్శ

గుంటూరు, జూన్ 9: పంచసూత్ర పథకం స్థానే మరో రాజీ పథకాన్ని రూపొందించుకుని తిరిగి త్వరలో పదవులను అధిష్ఠించాలనే ప్రయత్నంలో రాష్ట్రపతి పాలన సాగించకుండా చేయుడానికి, జరుగుతున్న ప్రయత్నాలను ఖండిస్తూ ఆంధ్రులు ప్రత్యేక రాష్ట్రం వినా మరే పథకానికి అంగీకరించరని రాష్ట్ర ఆంధ్ర ప్రజా పరిషత్ కోశాధికారి శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి (ఎం. పి) కార్యదర్శి శ్రీ యలమంచిలి శివాజీ ఒక సంయుక్త ప్రకటనలో అన్నారు.

కల్నల్ డి. ఎస్. రాజు మృతికి సంతాపం

కాకినాడ, జూన్ 9: డాక్టర్ కల్నల్ డి. ఎస్. రాజు మరణంవల్ల గోదావరి జిల్లా చిత్తశుద్ధి కల్గిన ఒక దేశభక్తుల్ని, ధీరోదాత్తుడైన ఒక పార్లమెంట్‌సభ్యుల్ని కోల్పోవడమే గాక, సమర్థత, సహనం సమానంగా ఉన్న ప్రతిభావంతుడైన వైద్యుని కోల్పోయిందన్ని తూర్పు గోదావరి జిల్లా సోషలిస్టు కార్యాచరణ సంఘం కన్వీనర్ డాక్టర్ శంకర్ పెట్టి కొండలరావు ఒక సంతాప ప్రకటనలో పేర్కొన్నారు. (మ. వి.)

వడదెబ్బకు పసిపిల్ల మృతి

ద్వారకాతిరుమల, జూన్ 9: పశ్చిమగోదావరి జిల్లా లాడేపల్లిగూడెం తాలూకా వీరంపాలెం గ్రామస్థుడు శ్రీ తిరునగరి తిరువెంగళరావు కుమార్తె రాణి (1 సం) జూన్ 2 వ తేదీన వడదెబ్బతగిలి చనిపోయింది.

ఢాకా, జూన్ 9 : బంగ్లాదేశ్ ఉత్తర ప్రాంతంలోని పాబ్నా జైలునుండి ఏడుగురు ఖైదీలు తప్పించుకుని పారిపోయారు. అక్రమంగా ఆయుధ సామగ్రి ఉన్నందుకు వీరిని అరెస్టు చేయడం జరిగింది.



జై కిసాన్ తో చేయుడు సేద్యం
ఒక రూపాయకు నాలుగు తథ్యం

మీకు కావలసిన రసాయనిక ఎరువులను మీ సమీపంలో జువారి డీలరు వద్ద నుంచి తెచ్చుకోండి. మెరిసే పసుపు పచ్చని రంగుతో అతని దుకాణం జై కిసాన్ చిహ్నం కలిగివుంటుంది.

జువారి అగ్రోకెమికల్స్ లిమిటెడ్, గోవా వారి రసాయనిక ఎరువులు

ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు:
బెంగుళూరు, ఢిల్లీ, హుబ్లి, నాగపూరు,
పూనా, సికింద్రాబాదు.

కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చి
(ఇండియన్ లాంగ్వేజెస్ యూనిట్)

విజ్ఞాన వినోద పుస్తకమాల

4–8 సం.రాల వయస్సులోని పిల్లలతో ముఖ్యమైన విజ్ఞాన, సాంకేతిక శాస్త్ర విషయాలలో అభిరుచి రేకెత్తించడానికి విశేషంగా ఉపకరించే పుస్తకాలు ఈ క్రింది సబ్జెక్టులపై లభించును. రంగులలో బొమ్మలతో సులభమైన పద్య రూపంలో ముద్రించబడినవి. ఒక్కొక్కటి రు. 1.50

మిరకిల్ ఆఫ్ వాటర్ (నీటి మహాత్మ్యం,
మిరకిల్ ఆఫ్ ఎలెక్ట్రిసిటీ (వింతలు గొలిపే విద్యుచ్ఛక్తి)
మిరకిల్ ఆఫ్ మాగ్నెట్ (అయస్కాంతం గమ్మత్తు)

మీ కాపీకి నేడే పి.ఒ./డ్రాఫ్ట్/చెక్కు సెక్రటరీ సిఎస్ఐఆర్, న్యూఢిల్లీ పేర తీసుకొని ది ఎడిటర్, ఇండియన్ లాంగ్వేజెస్ యూనిట్ (సిఎస్ఐఆర్) పిఐడి. బిల్డింగ్, హిల్ సైడ్ రోడ్ న్యూఢిల్లీ–110012కు ఆర్డరు పంపండి.
(డీలర్లకు, బుక్‌సెల్లర్లకు ధారాళమైన షరతులు)

హర్యానా స్టేట్ లాటరీస్

9–6–1973 తేదీని జరిగిన మిని డ్రా ఫలితం.
1వ బహుమతి (1) రు. 1,000 (అన్ని సీరీస్‌కు ఉమ్మడి) డి 915129
2వ బహుమతి (5) ఒక్కొకటి రు 500 (ప్రతి సీరీస్‌లోను ఒకటి)
ఏ–834371 బి–885785 సి–883764 డి–708914 ఇ–877850
3వ బహుమతి (100) ఒక్కొకటి ఏ బి సి డి ఇ అన్ని సిరీస్‌కు వర్తించును
870798 797379 730907, 809260, 747161, 906045, 825285, 717684 825575, 891578, 820641, 715305, 766634, 820872, 716013, 732936,
4వ బహుమతి (20) ఒక్కొకటి 50 ఏ బి సి డి ఇ అన్ని సిరీస్‌కు వర్తించును
796700 944179, 927745, 925671
అమ్మకం అన్ని ట్రెజరీలు కొంపు ఆఫీసులలోను 18–6–73న ముగియవచ్చు ఇప్పటికే 47043 మందికి రు 2.41కోట్లు పంచబడ్డాయి. అదృష్టంలో మీకు నమ్మకం ఉంటే హర్యానా స్టేట్ లాటరీస్ ప్రయత్నించండి.
హెచ్.కె. జైన్, ఐ.ఏ.ఎస్. డైరెక్టర్, హర్యానా స్టేట్ లాటరీస్, చండీఘర్.

కావలెను:
డిస్ట్రిబ్యూటర్లు,
సబ్ డిస్ట్రిబ్యూటర్లు
హై క్వాలిటీ డ్రై బ్యాటరీలు (లీక్ సీలు)
ట్రాన్సిస్టర్లకు, టార్చిలకు జాపనీస్ సహ
కారంతో ఉత్పత్తి చెయ బడుతున్నవి
నిత్యజీవితావసర వస్తువుల అమ్మకంలో అనుభవం కలిగి
పెట్టుబడి పెట్టగలవారు బ్యాంకు రిఫరెన్సులతో
పోస్టు బాక్సు నెం. 1550
సికిందరాబాద్‌కు వ్రాయవచ్చు
TRUPIX

ట్రేడ్‌మార్కు
హెచ్చరిక నోటీసు



పైన చూపించబడిన ట్రేడ్‌మార్కును ఇండియా మొత్తంమీద అమ్మకము మరియు వ్యాపార సంబంధపు మార్కుల చట్టం నిబంధనలు 1958 రిజిస్టరులో పార్ట్ 'ఎ' ఎరువుల అనుబంధం వరుస నం. 277815 క్రింద ఒకటో రకపు ఎరువులు చిహ్నం మద్రాసు ఫెర్టిలైజర్స్ లిమిటెడ్. మణలి. మద్రాసు-68 వారి తరఫున నమోదు చేయబడి వారి సంపూర్ణ హక్కుగా రిజిస్టరు చేయబడిందని యిందు మూలంగా ప్రకటించడమైనది.

ఈ ట్రేడ్‌మార్కు రిజిస్ట్రేషను ఖచ్చితమైనది. దని వినియోగ హక్కులకు పరిమితులకు నిబంధనలకు మేమే సంపూర్ణ హక్కుదారులము.

పై ట్రేడ్‌మార్కునుగాని మరియు/లేక ట్రేడ్‌మార్కు నకిలీలనుగాని పైన వుదహరించిన తయారీలకు సంబంధించి ఇండియన్ యూనియన్‌లో ఎవరైనప్పటికి ఒకరుగాని, వుమ్మడిగాగాని, లేక ఒక వ్యాపార సంస్థగాగాని మా సంపూర్ణ హక్కయిన ఈ పై ట్రేడ్‌మార్కును అన్యులు నకిలీగా దుర్వినియోగపరచుకున్నందుకు గాను చట్టపూర్వంగా తగిన చర్యలు తీసుకోగలవారమని యిందు పూర్వంగా తెలియపరచడమైనదిగా ప్రకటించుచున్నాము.

మద్రాసు ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
మణలి, మద్రాసు-600068

క్రీడాలోకం

న్యూజీలాండ్‌పై ఇంగ్లండ్ ఆధిక్యం

నాటింగ్‌హామ్, జూన్ 9: ఇక్కడ ఇంగ్లండ్, న్యూజీలాండ్ మధ్య జరుగుతున్న మొదటి క్రికెట్ టెస్టులో, 2వ రోజు ఆట ఆఖరుకు, ఇంగ్లండ్, న్యూజీలాండ్‌పై మొదటి ఇన్నింగ్సు మీద 153 పరుగుల ఆధిక్యం సాధించింది.

మొదటిరోజున ఇంగ్లండ్ 9 వికెట్లకు 191 పరుగులు చేసిన తర్వాత, వాట్(49) గిఫర్డ్ (25 నాట్అవుట్) ఆఖరి వికెట్టుకు 59 పరుగుల రికార్డుస్టాండ్‌తో ఇంగ్లండ్ స్కోరు పెంచారు. న్యూజీలాండ్ మీడియం బవులర్ టేలర్ మొదట్లో, మధ్యలో హాడ్లీ చెరి 4 వికెట్లు తీసుకొని ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌పై దెబ్బతీశారు. మొదటి సారిగా టెస్టులలో జతగా వచ్చిన జె య్ టర్, ఎమిస్ మొదటి వికెట్టు పార్ట్నర్‌షిప్ లో 92 పరుగులు చేసిన తర్వాత పై కథ జరిగింది.

విన్న రెండవ రోజున ఆటలో ఇంగ్లండ్ ఫాస్టు బవులర్లు మొదట్లో రాణించకపోయినా, గ్రే., పార్కర్ (2) టర్నర్ (11) వికెట్లు తీసుకొన్న తర్వాత, మధ్యలో ఆర్నాల్డ్, చివరలో స్నో విజృంభించగా, న్యూజీ 97 పరుగులకు ముగిసి, ఇంగ్లండ్ పెద్ద ఆధిక్యం పొందింది.

ఇంగ్లండ్ 2వ ఇన్నింగ్సులో మరొకసారి, ఈ తఫా టేలర్ లో సహా 4 వికెట్లు త్వరగా పడినవి. తర్వాత, ఎమిస్, గ్రే. 50 పరుగులు విడిపడకుండా చేయగా, ఇంగ్లండ్ 4 వికెట్లు నష్టానికి 72 పరుగులు చేసింది.

స్కోరు: ఇంగ్లండ్: 250 (వయాట్ 51 ఎమిస్ 42, రూపి 28, నాట 49, గిఫర్డ్ 25 నాట్ అవుట్, హాడ్లీ, టేలర్ చెరి 4 వికెట్లు), 72—4 వికెట్లకు న్యూజీలాండ్: 97 ఆర్నాల్డ్ 2, స్నో 3, గ్రే (4 వికెట్లు)

విజయవాడలో చిన్నకారు ప్రమాదం: అయిదుగురికి గాయాలు

విజయవాడ., జూన్ 9: ఇక్కడరింగు రోడ్డు సమీపాన 5వ తెల్లవారుజామున 5—30 గంటలకు కాకినాడ నుండివచ్చిన టాక్సీ ఒకటి స్థానికంగా ఉన్నఒకరోడ్డు రోలరును ఢీకొనగా ఈ ప్రమాదంలో మొత్తం అయిదుగురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఒక యువతి కూడా ఉన్నది. వీరందరిని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. వీరు ఇక్కడ కోలుకొంటున్నారు.

నేటి సాయంత్రం ఇక్కడ పాత బస్తీలో కిరోసిన్ స్టవు మీద వంట చేస్తున్న 23 సంవత్సరాలు వయస్సు గల ఒక యువతికి ప్రమాదవశాత్తు నిప్పంటుకొని శరీరం కాలి తీవ్రమైన గాయాలు ఏర్పడినవి. ఆమెను ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ ఆమె కోలుకొంటున్నది.

రేడియో

సోమవారం జూన్ 11
శక 1895 జ్యేష్ఠ 21

హైదరాబాద్ ఎ. 405.4 మీ

ఉ. 6—00 వందేమాతరం, 6–04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ, 6—10 భక్తిరంజని, 6—45 వాద్యగోష్ఠి, 7—04 కార్యక్రమ వివరణ, 7— 15 సంస్కృత పరిచయం, 7—40 ప్రాంతీయ వార్తలు, 8—20 మందా బలరామశర్మ : వేణువు, ఎస్. వెంకటరమణ : మృదంగం, మధ్యాహ్నము : 12—05 శమవి శంకర శాస్త్రి : వీణ, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 చిత్రసీమ, 1—30 వసంత్ కృష్ణారావు, సాయంత్రము : 5.30 విజయవాడ వలె, 5—55 సుఖ సంసారం, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—25, ప్రసార ..., 6—30 గ్రామసీమలు 7—55 సేద్యసమాచారం, 7—00 అనగ అనగ, 7—15 ఇల్లా వాకిలీ, 7—45 మీరు కోరిన పాటలు, 8—15 వసంత కృష్ణారావు, 9—15 సమైక్య భారతి, 9—45 రసరంజని (విజయవాడ నుండి రిలే) 10—00 మందా బలరామశర్మ, 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం : 6—55 వందేమాతరం, శుభోదయం, 6—04 భక్తిరంజని, 6.45 పొలం పనులు, 7—04 కార్యక్రమ విశేషాలు, 7—15 సంస్కృత పరిచయం, 7—37 వార్తావ్యాఖ్య, 7—40 ప్రాంతీయ వార్తలు, 8—20 హైదరాబాద్‌రిలే, 12—0 వాద్య బృందం, 12—40 కార్మికుల కార్యక్రమము 1—10 పసిడి పంటలు, 1—20 చిత్రతరంగిణి, 1—30 ఆలీ అక్బర్‌ఖాన్ సరోద్, సాయంత్రము 5—30 ముంగనూరి సుబ్బలక్ష్మి, 5—55 సుఖ సంసారం, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 స్థానిక ప్రకటనలు, 6—20 చిత్రతరంగిణి, 6—30 బాలవిహార్, 6—45 కబుర్లు, 6—55 సేద్య సమాచారం, 7—00 రసమాధురి, 7—15 వంటసీమలు, 7—45 యువభారతి 8—25 యువభారతి, 9—15 న్యాయస్థానాలు, న్యాయ నిర్ణయములో విలంబలమును చర్చ, 9—30 ప్రాదేశిక సుగమ సంగీత్, 9—45 రసరంజని, 10—00 ముంగనూరి సుబ్బలక్ష్మి, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ.

ఉదయం 5—55 వందేమాతరం, మంగళగానం, 6—04 కుంభయుదుం, 6.10 తుదిప్పాడల్‌గల్, 6—35 సంగీతామృతం, ఎం. బాలమురళీకృష్ణ, 7—00 తమిళ్‌మణం ఇసైపాడల్‌గల్, 7—15 సంగీతమంజరి, కె. ఎన్. నారాయణస్వామి, వి. కె. నారాయణ మీనన్ వీణ, 7—45 ప్రేమాహరిహరన్ 9—04 చిత్రగానం, మధ్యాహ్నము 12—04 చిత్రగానం, 12—50 మెల్లిసై ఆర్. భారతి, 1—04 పాసురాల్, కె. బి. సుందరాంబాళ్, 1—30 నాదస్వరం ఇ. మునుస్వామి నాదస్వరం, 2—10 వాద్యగోష్ఠి, 2—30 పి. వెంకటేశన్ గాత్రం, 3—04 పి. వెంకటేశన్ గాత్రం, సాయంత్రము 5—04 నాదస్వరం ఇ. మునుస్వామి నాదస్వరం, 6—05 చిత్రగానం, 6—15 వాద్యగోష్ఠి, 7—00 చిత్రగానం, 8—55 మెల్లిసై సొన్నమ్మాళ్, 9—15 కె. ఆర్. గణపతి వేణువు, 10—30 చిత్రగానం, 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 11.32మీ

ఉదయం 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—05 తె. వా., 7—45 జానపద గేయాలు, మధ్యాహ్నము 12—30 తె. వా., 1—00 కార్యక్రమ వివరణ, సాయంత్రము 4—13 కార్యక్రమ వివరణ, 6—30 లలితసంగీతం, కథానిక రచన కె. రామలక్ష్మి, సినిమా సంగీతం, 7—04 కార్యక్రమ వివరణ, 7—05 తె. వా., 8—25 గీతమాలిక, 11—00 ప్రసార సమాప్తి.

రాష్ట్రంలో ఉల్లిపంట ఉత్పత్తి తగ్గుదల

విజయవాడ జూన్ 9: 1971—72 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లో 15 400 హెక్టారులలో ఉల్లిపాయలను పండించగా 1972—73 సంవత్సరంలో 13 400 ఎకరాలలో మాత్రమే రైతులు ఉల్లి వేశారు. అంటే 13 శాతం తగ్గుదల కనిపించిందన్నమాట.

రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాలలో ఉల్లిపాయలను పండిస్తున్నారు కర్నూలు, అనంతపురం, కడప, హైదరాబాద్, మెదక్ జిల్లాలలో ఈ పంట విస్తారంగా ఉన్నది. ఈ జిల్లాలనుండి మొత్తం పంటలో 71 శాతం ఉత్పత్తి అవుతున్నది. ఖరీఫు రాబీ పంట కాలములలో మైనరు ఇరిగేషన్ చెరువుల క్రింద ఉల్లిని పండిస్తున్నారు. జూన్, జులై, అక్టోబరు, డిసెంబరు నెలలలో దీనిని ఎక్కువగా వేస్తారు.

కృష్ణా, చిత్తూరు, నల్గొండ, వరంగల్ జిల్లాలలో గత ఏడాది వలె ఈ ఏడాది కూడా రైతులు ఉల్లిని పండిస్తున్నట్లు తెలుస్తున్నది. గత ఏడాది వర్షాలు కురవనందువల్ల చెరువులు ఎండిపోయి నీరులేక ఈ ఏడాది తక్కువ విస్తీర్ణంలో రైతులు ఉల్లి వేశారు. గత ఏడాది రాష్ట్రంలోని రైతులు 85 300 టన్నుల ఉల్లిపాయలు ఉత్పత్తి చేశారు. ఈ ఏడాది 66 900 టన్నుల పంట రావచ్చునని భావిస్తున్నారు. పంట దిగుబడి 22 శాతం తగ్గింది ఈ కారణంగా మార్కెట్‌లో ఉల్లిపాయల ధర కిలో 90 పైసలు రూపాయి అయినది. మొన్నటివరకు కిలో 40 పైసలు మాత్రమే ఉండేది.

మంగళగిరిసమితి రైతులకు రు. 2.5 లక్షలు

మంగళగిరి, జూన్ 9: విత్తనాలు క్రిమి నాశక అవుపథాలు కొనడానికి సమితి నిధులను వినియోగించుకోవడానికి జిల్లా కలెక్టరు అనుమతి ఇచ్చినట్లుగా ఇక్కడకు వచ్చిన వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు తెలియజేశారు.

వ్యవసాయశాఖ డైరెక్టరు విలేజిడెవలప్‌మెంట్ ఆఫీసరుకు రు. 1000లు, వ్యవసాయవిస్తరణ శాఖ అధికారికి రు. 000లు మేరకు మంజూరు చేసినట్లు తెలుస్తున్నది.

రైతుకు సమితి రు. 1125లు మంజూ చేస్తుంది. రైతులు అధికదిగుబడినిచ్చే వరి వంగడాలు వేస్తే ఋణం ఇచ్చే సందర్భంలో ప్రాధాన్యత చూపుతారు.

"విత్తనాల ప్రదర్శన క్షేత్రాలు —విత్తనాల అభివృద్ధి కేంద్రాలు మంజూలుచేశారు. అక్కడ విత్తనాలను తిరిగి ప్రభుత్వం కొనుగోలుచేస్తుంది. మంగళగిరి సమితి బి.డి.వో. శ్రీ వి. మరియదాను స్థానిక సమస్యలను అసిస్టెంటు డైరెక్టర్లకు వివరించారు.

శ్రీ రామిరెడ్డి (ఎ.ఇ.ఒ.) శ్రీ ఎం. రామయ్య (ఏ. ఆర్. ఒ.) ప్రసంగించారు.

ఈ సమావేశానికి వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు శ్రీయుతులు ఏ. వెంకటేశ్వర రావు, కె.నాగభూషణం, ఎం. కృష్ణారావు, సి. సీతాపతిరావు ప్రభృతులు హాజరైనారు. ప్రస్తుతం రు. 250 లక్షలు రైతులకు ఋణాలుగా ఇస్తారు. 200 బస్తాల విత్తనాలు పంపిణీ సిద్ధంగా వున్నాయి.

తెలుగుపండితునికి సన్మానం

పొన్నెకల్లు, జూన్ 9 గుంటూరు జిల్లా పొన్నెకల్లులోని శ్రీ డి. వి. కె. రామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న శ్రీ కోడూరు వెంకటాచార్యులు పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా వీడ్కోలు సభజరిగింది. ఆ సభలో శ్రీ వెంకటాచార్యులు వారికి ఉపాధ్యాయులు వరాలు వస్త్రాలు బహూకరించి పండిత సన్మానం చేశారు.

దంతములను రక్షించుటకు:
1431
పయోరియా పండ్లపొడి
స్థాపకులు:
N.దొరైసామి ముదలియార్
ఇండియన్ డెంటల్ వర్క్సు,
మద్రాసు-1.

ఇప్పుడు
ట్రక్కుల ద్వారా
ప్రతి రోజూ
పార్సెల్ సర్వీస్
ప్రముఖ కంపెనీలయొక్క
ప్రముఖ సరకు-రవాణా సంస్థ
పటేల్ రోడ్‌వేస్ ప్రై. లి.
నం. 11-22-21,
రాజా రంగయ్యప్పారావు వీధి
విజయవాడ-1 (ఆం.ప్ర.)
ఫోన్ : 77188 · గ్రామ్సు · JETLINES
27-18-43, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్,
గవర్నర్ పేట, విజయవాడ-2 (ఆం.ప్ర.)
ఫోన్ : 75676
టెలెక్సు VIJ-047-227
PVJ-TL

అడ్మిషను తీసుకొన
బడుతున్నవి
నర్సరీ నుంచి మెట్రిక్
వరకు
(ఇంగ్లీషు మరియు తెలుగు
మీడియం)
మగపిల్లలకు ఆడపిల్లలకు హాస్టలు వసతి కలదు
శ్రీ బాలగురుకుల్
5, కమలాబాయ్ వీధి,
త్యాగరాయనగర్,
మద్రాసు-17
ఫోన్: 440610

ప్రతిసారి 50 పైసలు ఆదా చేసుకోండి

చూడండి, ఈ రీతిగా 50 పైసలు ఆదా చేసుకోండి! క్రొత్త ఆరోగ్యానుకూల రిఫిల్ ప్యాక్‌లో ఫారెక్సు కొనండి మరియు అందలి ఫారెక్సును నంచి సహా పరిశుభ్రమైన ఫారెక్సు డబ్బాలో గాని లేక పరిశుభ్రమైన ఏ ఇతర డబ్బాలోనైనా నింపండి.

గ్లాక్సో వారి ఫారెక్స్
సంపూర్ణ పెరుగుదల కోసం బిడ్డయొక్క మొట్టమొదటి గట్టి ఆహారం
CMGF-31-203 TEL

ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ వారి కొత్త ద్వివిధ ప్రయోజన పథకం గురించి మీరు విన్నారా?



ఈ కొత్త ద్వివిధప్రయోజన పథకం మీ సిబ్బందిలో ఎక్కువ మంది సాంకేతిక పట్టభద్రులను చేర్చుకోటానికి మీకు వీలు కలిగించటమేకాక, కార్పొరేషన్ నుంచి తీసుకునే ఋణాల మీద తక్కువ వడ్డీ చెల్లించటానికి అవకాశం ఉంటుంది.

మీ సంస్థలో, ఇద్దరు, లేక ఇంకా ఎక్కువ మంది నిరుద్యోగ పట్టభద్రులైన ఇంజనీర్లకు ఉపాధి కల్పించినట్టయితే, కార్పొరేషన్ నుంచి తీసుకున్న ఋణాల మీద, ఆ ఋణాలు చెల్లించవలసిన కాలంలో మొదటి రెండు సంవత్సరాలలోను 2% శాతం తక్కువ వడ్డీ చెల్లిస్తారు. ఇలా తక్కువయిన వడ్డీ మొత్తం ఋణం తిరిగి చెల్లించవలసిన మిగతా కాలంలో సమాన వాయిదాలలో వసూలు చేయబడుతుంది.

నిరుద్యోగులైఉన్న ఇద్దరు పట్టభద్ర ఇంజనీర్లకు మీరు ఉపాధికల్పించిన పక్షంలో, 5 లక్షల రూపాయల ఋణాల వరకూ, వడ్డీరేటుపైన ½% శాతం తగ్గింపు కూడా లభిస్తుంది.

5 లక్షలు మొదలు, 10 లక్షల రూపాయల వరకూ ఋణాల విషయంలో, కూడా, నలుగురు నిరుద్యోగ పట్టభద్రులను తీసుకునే పక్షంలో, వడ్డీ మీద ఇటువంటి తగ్గింపే ఉంటుంది. అయితే, ఇద్దరుగానీ ముగ్గురుగానీ పట్టభద్ర ఇంజనీర్లకు ఉపాధి కల్పించినట్టయితే, ¼% శాతం తగ్గింపు మాత్రమే వర్తిస్తుంది. 10 లక్షల రూ॥కు మించిన ఋణాల విషయంలో, అయిదుగురు, లేక అంతకన్న ఎక్కువ మంది పట్టభద్ర ఇంజనీర్లకు ఉపాధులిచ్చే పక్షంలో, వడ్డీ రేటుపైన ½% తగ్గింపు ఉంటుంది.

పట్టభద్ర ఇంజనీరు, మీకు ఇప్పుడు రెండు విధాల ప్రయోజన కారికాగలడు. అతను వృత్తి పరమైన సామర్థ్యాన్ని తన పనిలో ప్రదర్శించడమేకాక, వడ్డీ రూపంలో చెప్పుకో తగినంత మొత్తాన్ని మీకు పొదుపు చేయగలడు

ఈ పథకం గురించి ఇంకా ఎక్కువ వివరాలకు మాకు వ్రాయండి

APSFINC
ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్
చిరాగ్ అలీ లేన్–హైదరాబాదు–500001
బ్రాంచీలు : 30-15-67 దాబా గార్డెన్స్ విశాఖపట్నం–530004
543, బాలాజీ కాలనీ, తిరుపతి–515502
Kiran-APSFC-6





పెండ్లి ముందు పెండ్లి తరువాత

బలహీనత వారి యం అనేక విధములుగా సాధారణమై పోయింది. అనుకీను కొను టవలన జబ్బు వయము గాక నిపుణు చెందిన వైద్యుల వెంటనే 22 సంవత్సరాల అనుభవంతో ప్రఖ్యాతిగాంచిన

డా॥ రాయ్

గవర్నమెంటు రిజిష్టర్డు సెక్సు స్పెషలిస్టును సంప్రదించి తమ జీవితమును సుఖవంతం చేసుకొనుడు.

నరముల బలహీనత మందువల్లనే కాక విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడా బాగు చేయబడును. దీనివలన అతి త్వరలో విశ్రాంతి పొందగలరు.

(ఆంధ్రప్రదేశ్‌లో 1950వ సం॥ స్థాపించబడినది)

సంప్రదించు వేళలు:

ఉదయం గం.8.00నుండి మ.1.00సాయంత్రం గం.4-00 నుండి రా.9.30 వరకు

రాయ్ మెడికల్ హాల్

గాంధీనగర్, అలంకార్ టాకీస్ ఎదుట

విజయవాడ-3 ఫోన్: 74658

స్క్రీన్ చదవండి
సుప్రసిద్ధమైన
ఫిలిం వార పత్రిక





లిటిల్ ఫవర్ స్కూల్

ముదినేపల్లి [పి.ఒ.], గుడివాడతాలూకా, కృష్ణాజిల్లా.

తమ బిడ్డలకు ఉజ్వలమైన భవిష్యత్తు కోరే తల్లిదండ్రులకు చక్కని అవకాశము.

మా పాఠశాలలో 5 సంవత్సరములు నిండిన బాలబాలికలకు అక్షరాభ్యాసము నుండి మెట్రిక్యులేషన్ (10వ తరగతి) వరకు ఉత్తమమైన శిక్షణ ఇవ్వబడును. నర్సరీ నుండి 5వ తరగతివరకు తెలుగు మీడియం లోను, 6వ తరగతినుండి మెట్రిక్యులేషన్ వరకు ఇంగ్లీషు మీడియంలోను బోధించబడును. 6వ తరగతినుండి మా పాఠశాలలో ఇంగ్లీషు మీడియం దృష్ట్యా మొదటి 5 క్లాసులలోనూ ఇంగ్లీష్ భాషకు ప్రాధాన్యత నిచ్చుచున్నాము. ఇంటర్మీడియట్లో తెలుగు మీడియం దృష్ట్యా 6వ తరగతి నుండి మెట్రిక్యులేషన్ వరకు తెలుగు భాషాధ్యయనము ప్రత్యేకముగా నుండునట్లు చేయుచున్నాము. ఈ పద్ధతి ప్రకారము మా విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో గాని, ప్రొఫెషనల్ కళాశాలలో గాని, యూనివర్సిటీ స్థాయి విద్యలో గాని ఏవిధమైన అధైర్యమును చెందక పూర్తి మనోనిశ్చయముతో ముందుకు సాగిపోవుదురనుట తథ్యము.

విద్యార్థిని పూర్తి మనిషిగా తయారు చేయుటకు వ్యాసరచన, డిబేట్సు, క్రీడ్ కార్యక్రమములు వారమునకొకమారును, వ్యాయామమును ప్రతిదినము ఏర్పాటు చేయుదురు.

5 నుండి 15 సంవత్సరముల బాలబాలికలు మా స్కూలు హాస్టలు నందు చేర్చుకొనబడుదురు.

వేసవి శలవుల అనంతరము మా స్కూలు జూన్ 11వ తేదీ నుండి పునః ప్రారంభము. అడ్మిషన్లు జరుగుచున్నవి.

ఉచిత ప్రాస్పెక్టస్‌కై వెంటనే జాబు వ్రాయుండి.

బి. ఎన్. ఎస్. ఎస్. ప్రసాదరావు బి.ఎ.బి.ఇడి.
ప్రిన్సిపాల్.

చిత్రంపై

వ్యాస రచన పోటీలు!

బహుమతులు!!

★ శ్రీ గౌరీ ఎంటర్ ప్రైసెస్ వారి కన్నెవయసు చిత్రం గురించి ప్రేక్షకుల అభిప్రాయం కోరుతున్నాం.

1. చిత్రంలోని యువనటుల గురించి....
2. రోజారమణి నటన గురించి....
3. చిత్రంలోని సాంకేతిక విలువలుగురించి....

ఒక్కొక్క అంశంపై పది, పదిహేను వాక్యాలను మించకుండా మీ అభిప్రాయాలు వ్రాసి యీ క్రింది అడ్రసుకు పంపాలి. ఉత్తమ అభిప్రాయాలకు బహుమతు లివ్వబడతాయి.

పోటీ ముగింపు తేదీ: 20—6—1973

శ్రీ గౌరీ ఎంటర్ ప్రైసెస్,

23/ఏ ముర్గేశన్ మొదలియార్‌వీధి, టి. నగర్, మద్రాస్ 17.

తెలంగాణా ఉద్యోగుల సంయుక్త మండలి

హైదరాబాద్, జూన్ 9: తెలంగాణా నాన్ — గెజిటెడ్ ఆఫీసర్లు, 4 వ తరగతి ఉద్యోగులు, యితర శ్రేణి యూనియన్ల శ్రీ హిమ్మత్ అలీఖాన్ అధ్యక్షతన నేడిక్కడ సమావేశమై శ్రీ మహమ్మద్ గౌస్ అధ్యక్షుడుగా, శ్రీ నాగరాజ ప్రసాది ప్రధాన కార్యదర్శిగా తెలంగాణా ఉద్యోగుల సంయుక్త మండలిని నిర్మాటు చేసుకొనాలని నిర్ణయించారు.

నేడు 4 ఆటలు

విజయవాడ - శ్రీ వెంకటేశ్వర (ఏ. సి.)

వైజాగ్ - శ్రీ సరస్వతి

గుంటూరు - లిటిల్ కృష్ణా



జూన్ 15 విడుదల!

DILIP KUMAR • DHARMENDRA
PRANOTI • ABHI

VAZIRANI MOVIES **ANOKHA MILAN**

అనోఖా మిలన్

దిలీప్‌కుమార్, ధర్మేంద్ర, అభిభట్టాచార్య.

సంగీతం: సలీల్ చౌదరి

ఎస్.ఎస్. ఫిలింస్ రిలీజ్.

SUVARNA

నేడే చూడండి!

దక్షిణ భారత దేశంలో... రజతోత్సవం జరుపుకున్న

విజయ సురేష్ కంబైన్స్

వసంత మాళిగై

ప్రేమనగర్ (తమిళం) ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత: డి. రామానాయుడు

దర్శకత్వం: కే. యస్. ప్రకాశరావు

NVKR నవయుగ

నేడు 4 ఆటలు

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో నడుస్తూంది!

విజయవాడ - శేష్‌మహల్ [ఏ. సి.] లో

కిస్! కిస్! (A)

(సినిమాస్కోప్ కలర్)

మూర్తి పిక్చర్స్ రిలీజ్.

లారెల్ అండ్ హార్డీ రీళ్ళు కూడా ఈ చిత్రముతో చూపబడును.

SUVARNA

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో నడుస్తూంది!

నేడే చూడండి!

కాకినాడ, పేలస్ టాకీస్

రాజమండ్రి, లక్ష్మీ టాకీస్

తెనాలి, వెంకటామయ్యాటాకీస్



Printed and Published by MADA BHUSHI KRISHNASWAMI on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2. Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA. VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★ Regd. No. H-5

ఆంధ్రప్రభ చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజంట్లుగల ప్రదేశాలలో

	ఏజంట్లద్వారా రూ. పై.	పోస్టుద్వారా రూ. పై.
ఒక్క నెల!	4—88	—
3 నెలలకు	14—50	16—80
6 నెలలకు	29—00	33—60
సంవత్సరానికి	58—00	67—20

ఈ రేటు చందా అడ్వాన్సుగా చెల్లించినవారికిమాత్రమే వర్తించును.

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు శాం౪౯౮౩

సంపుటి : 38 సంచిక : 152 విజయవాడ 11-6-1973 సోమవారం 6 పేజీలు 16 పైసలు

సంతాన నిరోధానికి టీకాల మందు

న్యూఢిల్లీ, జూన్ 10: మ్యూనిచ్ విశ్వవిద్యాలయం సర్జికల్ హాస్పిటల్ శాస్త్రవేత్త డాక్టర్ హాన్స్ ఫిట్జ్ సంతాన నిరోధ వాక్సిన్‌ను కని గొన్నారు. శస్త్రచికిత్సలవలన గర్భనిరోధ మాత్రల వాడకం వలన స్త్రీ, పురుషులలోవస్తున్న రకరకాల రుగ్మతల వంటివి యీ వాక్సిన్‌వలన రావు. అంతేకదీనిని పురుషులకుమాత్రమే యివ్వాలి. ఈ టీకాలు వేయించుకున్న పురుషుల వీర్యకణాలు గ్రుడ్డుతోడి సంయోగశక్తిని కోల్పోతాయి. తద్వారా గర్భనిరోధం సాధ్యమవుతుంది. జీవరసాయనాలపై వివిధపరిశోధనలు జరిపి ఆయన యీ టీకామందు తయారుచేశారు.

సమైక్యతావాదులలో ఏకాభిప్రాయసాధనకు శ్రీ కె. సి. పంత్ కృషి

రాష్ట్ర విభజనపై మాత్రమే చర్చలకు వేర్పాటువాదులు అంగీకరించే సూచన; నేడే కేంద్రమంత్రి హైదరాబాద్ రాక

[ఆంధ్రప్రభ ప్రతినిధి] హైదరాబాద్, జూన్ 10:

కేంద్ర హోమ్ శాఖ సహాయమంత్రి శ్రీ కె. సి. పంత్ నుండి తమకు ఆహ్వానం అందితేనే తాము ఆయనను కలుసుకొని చర్చలు జరపాలని, తమంతతాముగా ఆయనను కలుసుకొనే ప్రసక్తిలేదని ఆంధ్ర, తెలంగాణా ప్రాంతానికి చెందిన వేర్పాటు వాదులు నిశ్చయించారు. రాష్ట్ర సమస్యపై చర్చలకై శ్రీ పంత్ రేపే హైదరాబాద్‌కు రానున్నారు.

వేర్పాటు వాదులు శ్రీ పంత్‌ను కలుసుకొన్నప్పటికీ, రాష్ట్ర విభజనపైనే తమ వాదనను పునరుద్ఘాటించగలరని, ఇతర అంశాలపై వీరు చర్చలు జరపబోరని, విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్ ఫోరం తరఫున శ్రీ చెన్నారెడ్డి ఒక్కరే శ్రీ పంత్‌ను కలుసుకుంటారు.

సమైక్యతా వాదులైన కాంగ్రెస్ శాసన సభ్యులేకాక, వివిధ రాజకీయ సంస్థల ప్రతినిధులతోను, మేధావివర్గాల ప్రతినిధులతో కూడా శ్రీ పంత్ చర్చలు జరపగలరని తెలుస్తున్నది.

తెలంగాణా ప్రాంతానికి చెందిన సమైక్య వాదులలో రెండు వర్గాలవారు ప్రతిపాదించిన రెండు విభిన్నపథకాలపై సమైక్యతావాదుల అభిప్రాయాలను సేకరించటమే శ్రీ పంత్ హైదరాబాద్ పర్యటన యొక్క ప్రధాన లక్ష్యమని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది. ఒకవర్గం వారు షరతులులేని సమైక్య రాష్ట్రం కొరకు సంసిద్ధతను వ్యక్తం చేస్తుండగా, మరొక వర్గంవారు కొన్ని షరతులతో మరొక పథకాన్ని ప్రతిపాదించినందున, కాంగ్రెస్ శాసన సభ్యులలో ఎంతమందివి పథకాన్ని సమర్థిస్తున్నారో తెలుసుకొనడానికి కూడా శ్రీ పంత్ ప్రయత్నించగలరు.

ముందుగా సమైక్యతా వాదులలో ఒక ఏకాభిప్రాయాన్ని సాధించడానికి కూడా శ్రీ పంత్ కృషి చేసే అవకాశం ఉన్నది. ఆ తర్వాత వీరందరి ఆమోదం పొందిన పథకాన్ని వేర్పాటు వాదుల ముందు ఉంచి, వారితోచర్చలు జరపగలరని తెలుస్తున్నది.

రాష్ట్రంలోని ప్రతిష్టంభన పరిష్కారానికై శ్రీ పంత్ ప్రత్యేకంగా హైదరాబాద్‌కు రావటం పట్ల రాజకీయ వర్గాలవారు హర్షం వెల్లడిస్తున్నారు. అయితే సమస్య పరిష్కారం మాత్రం సులభంగా సాధ్యంకాదని వీరు గుర్తించారు.

తెలంగాణా శాసన సభ్యులలో ప్రస్తుతం మూడు విభిన్న వర్గాలు ఉన్నాయి. శ్రీ చెన్నారెడ్డి నాయకత్వాన (తెలంగాణా కాంగ్రెస్ ఫోరం) గల వర్గానికే ప్రస్తుతం మెజారిటీ ఉన్నది. వీరు వేర్పాటు వాదులు. ఇక పోతేకొన్ని షరతులతోసమైక్యతను కోరుతున్న వర్గం ఒకటి, ఏ షరతులూ లేకుండా సమైక్యతకు సిద్ధంగా ఉన్న వర్గం ఒకటి ఉన్నాయి.

రాష్ట్ర రాజకీయాలలోని తాజా పరిణామాలను శ్రీ బి. వి. సుబారెడ్డికి వివరించడానికై ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సంఘం కార్యదర్శి శ్రీ కృష్ణమూర్తి నాయుడు, శ్రీ సాగి సూర్యనారాయణరాజు, శ్రీ ఎం.ఆర్. అప్పారావు నేడు కోయలకుంట్లకు బయలు దేరి వెళ్లారు.

హైదరాబాద్ నుండి బయలుదేరే ముందు శ్రీ కృష్ణమూర్తి నాయుడు పత్రికా ప్రతినిధులతోప్రసంగిస్తూ, శ్రీ పంత్ హైదరాబాద్‌కు రానున్నట్లు పత్రికా వార్తలు తప్ప తనకు వేరే సమాచారం అందలేదని, ఏమయినప్పటికీ శ్రీ పంత్ తనను ఆహ్వానించినట్లయితే తాను ఆయనను కలుసుకొని తమ వైఖరిని వివరించగలననీ, చెప్పారు.

ఆంధ్ర, తెలంగాణా కాంగ్రెస్ వేర్పాటు వాదులు జూన్ 5వ తేదీన సమావేశమై ఆమోదించినతీర్మానాన్ని తాను పూర్తిగ సమర్థిస్తున్నానని శ్రీ కృష్ణమూర్తి నాయుడు స్పష్టం చేశారు.

ఛత్రే - ఛత్రే

పి. సి. సి. కొత్తగా పుల్స్ ప్రజల్ని ఫూల్స్‌ని చేయవలసిన అవసరం ఏమిటి? గత 25 ఏళ్ళుగా వాళ్ళను ఫూల్స్‌ని ఎలాగూ చేశావు గదా

'విభజన వినా మార్గాంతరం లేదు'

ప్రధాన సమస్యను పరిష్కరించకుండా ప్రజాప్రభుత్వ స్థాపనయత్నంతగదని తెలంగాణావిద్యార్థుల హెచ్చరిక

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 10: ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు సంబంధించిన ప్రధానసమస్యనుపరిష్కరించకుండా, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే నిమిత్తం వేర్పాటు వాద శాసనసభ్యులను కూడగట్టుకోడానికి కుట్ర జరిగినట్లయితే,అది ఆందోళనకు దారి తీయగలదని తెలంగాణా విద్యార్థి ఫ్రంట్ నేడిక్కడ హెచ్చరించింది.

దేశీయాంగ శాఖ స్టేట్ మంత్రి శ్రీ కె సి. పంత్ ఇక్కడికి రానున్న సందర్భంగా ఫ్రంట్ ఇక్కడ సమావేశమై రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిని సమీక్షించింది. సమావేశానికి ఫ్రంట్ అధ్యక్షుడు శ్రీ ఆలీరజాఅధ్యక్షత వహించారు.

రాష్ట్ర ప్రజల అభీష్టాలను మన్నించి రాష్ట్రాన్ని రెండు తెలుగు రాష్ట్రాలు — ఆంధ్ర, తెలంగాణాగా విభజించవలసిన అవసరం కలదని శ్రీ పంత్‌కు నచ్చ చెప్పడానికి ఒక ప్రతినిధి వర్గాన్ని పంపాలని కూడా ఫ్రంట్ నిర్ణయించింది.సమైక్యవాదుల ఉద్దేశాల గురించి తెలంగాణా ప్రాంతంలోని యువజనులను హెచ్చరిస్తూ ఫ్రంట్ తీర్మానించింది.

షరతులులేని సమైక్య రాష్ట్రం కావాలన్న కోర్కెను త్రోసిపుచ్చ వలసిందిగా ఫ్రంట్ ఆంధ్ర కాంగ్రెస్ వేర్పాటు వాదులకు విజ్ఞప్తి చేసింది.

విభజనకాక మరొక పరిష్కారమైతే ఉభయ ప్రాంతాలకు అది హానికరమని ఫ్రంట్ స్పష్టం చేసింది.

షరతులులేని సమైక్య రాష్ట్రానికి సంబంధించి శ్రీ రాజమల్లు, శ్రీ పి. వి. నరసింహారావు ప్రతిపాదనలను చేసినందుకు ఫ్రంట్ వారిని విమర్శించింది.

వివిధ విద్యా సంస్థలకు చెందిన 100 మందికి పైగా విద్యార్థులు ఈ సమావేశానికి హాజరైనారు.

ఉదయపూర్‌లో విద్యార్థుల ఘర్షణ: బాష్పవాయుప్రయోగం

జైపూర్, జూన్ 10: ఉదయపూర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అధికారుల నిర్లక్ష్యం వల్ల మృతిచెందాడనే ఆరోపణతో ఆగ్రహోదగ్రులయిన యీ యూనివర్సిటీ విద్యార్థులు ఉదయపూర్ ఆసుపత్రివద్దకు దాడికిరాగా, వైద్యకళాశాల విద్యార్థులు వారిని విరోధించడంతో జగిగిన సంఘర్షణలో వారిని చెదరగొట్టడానికి పోలీసులు నిన్న 8 సార్లు భాష్పవాయువు ప్రయోగించారు.

ఈవిద్యార్థులు పరస్పరం రాళ్ళు రువ్వుకున్నారు. వారిలో 18 మంది వైద్యవిద్యార్థులను 11 మంది వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులతోబాటు మొత్తం 33 మందిని అరెస్టు చేశారు.

ఈయూనివర్సిటీ విద్యార్థి ఒడ్డు ప్రమాదంలో గాయపడగా అతనిని కొన్నిరోజుల క్రితం ఉదయ్‌పూర్ ఆస్పత్రిలో చేర్చారు.

వైద్య కళాశాల విద్యార్థులు, వైద్యుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా రెప్పు ఉదయ్‌పూర్ బంద్ జరపాలనిజనసంఘ్‌ఇలుప్లనుయిచ్చింది

44 మంది అలీఘర్ యూనివర్సిటీ విద్యార్థుల అరెస్టు

న్యూఢిల్లీ, జూన్ 10: అలీఘర్ ముస్లిం యూనివర్సిటీకి చెందిన 44 మంది విద్యార్థులను నిన్న ఇక్కడ ప్రధాని నివాసం ఎదుట కస్టడీలోకి తీసుకొన్నారు.

తమ యూనివర్సిటీ చట్టాన్ని సవరించాలని యూనివర్సిటీని వెంటనే పునఃప్రారంభించాలని కోరుతూ వీరు ప్రధాని నివాసం ఎదుట ప్రదర్శనలు జరిపిన సందర్భంలో ఈ అరెస్టులు జరిగాయి.

బ్యూనాస్ ఏరిస్, జూన్ 10 : బ్యూనాస్ ఏరిస్ పరిసరాలలో ఒక రైలు బస్సుతో ఢీకొన్న ఫలితంగా 13 మంది అక్కడి కక్కడే మరణించారు. 30 మందికి గాయాలు తగిలాయి. ఈ ప్రమాదం శనివారం జరిగింది.

హరిజనుని ఉరితీసిన ఉదంతం

గుల్బర్గా, జూన్ 10: గుల్బర్గాకు 30 కి. మీ. దూరంలోని జెవర్గి గ్రామంలో రాగిపాత్రలు, ధాన్యము అపహరించాడన్న ఆరోపణపై సిద్దప్ప భైరప్ప భట్నార్ అనే హరిజనుణ్ణి ముగ్గురుకలిసి బలవంతంగా ఉరితీశారని, నేడిక్కడకు అధికార వార్తలు అందాయి.

ఈ హరిజనుని వీరు చిత్రహింసలు పెట్టి హత్యచేశారు. వీరు యితడి భార్యను ఒక చెట్టుకుకట్టి దారుణంగా హింసించారు.

ఈ ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు.

జంటనగరాలకు కృష్ణానదీ జలాలు

హైదరాబాద్, జూన్ 10 :హైదరాబాద్,సికింద్రాబాద్ జంటనగరాలకు మంచి నీటి సప్లయి నిమిత్తం కృష్ణా నదీజలాలను తీసుకొని రావాలని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా యోచిస్తున్నది.

శ్రీశైలం, నాగార్జునసాగర్‌ల నుంచి జంటనగరాలకు కృష్ణానదీజలాలనురప్పించే ప్రతిపాదనపై ప్రభుత్వం త్వరలోనే పరిశీలక కార్యక్రమాన్ని చేపట్టగలదని, పరిశీలన పూర్తికావడానికి దాదాపు సంవత్సరం పట్టవచ్చునని పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీ కృష్ణారావు వెల్లడించారు.

రాష్ట్ర వ్యాప్తంగా నీటి సరఫరా కేంద్రాల నిర్మాణం, నిర్వహణ బాధ్యతను పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్‌శాఖకు అప్పగించాలని కూడా ప్రభుత్వం యోచిస్తున్నదని ఆయన చెప్పారు.

నీటిసరఫరా కేంద్రాలనిర్వహణ ప్రస్తుతం అన్నిపట్టణాలలో మునిసిపాలిటీలఆధీనంలో వుండగా జంటనగరాలలో మాత్రం పబ్లిక్ వర్క్స్‌శాఖ అజమాయిషీలో వున్నది.

నేడిక్కడ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్‌ఇంజనీర్స్‌లో జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అసోసియేషన్ రూపొందించిన పత్రికలను ఆవిష్కరిస్తు శ్రీ కృష్ణారావు పై విషయాలను తెలియజేశారు.

ప్రజారోగ్య సమస్యపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించవలసిందిగా పబ్లిక్‌హెల్త్ ఇంజనీర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ ఏడాది వర్షాలు తక్కువగా వుండటం దృష్ట్యా రానున్న వేసవిలో మంచి నీటి కొరత ఏర్పడే ప్రమాదమున్నదని పబ్లిక్‌హెల్త్ ఇంజనీర్లు ఈ విషయాన్ని గుర్తించి మునిసిపాలిటీలలోని రిజర్వాయర్లలో సమృద్ధిగా నీరు నిల్వచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రానున్న వేసవి సీజన్‌లో త్రాగడానికి నీరు సమృద్ధిగా లభ్యం చేసే నిమిత్తం భూగర్భజల సంపదను వెలికి తీయడానికి సకాలంలో చర్య గైకొనాలని కూడా శ్రీ కృష్ణారావు అన్నారు.

తొలుత అసోసియేషన్ ప్రెసిడెంటు శ్రీ వి. మాధవరావు తన అసోసియేషన్‌కు సంబంధించిన సమస్యలపై మునిసిపల్ సెక్రటరీకి ఉద్దేశించబడిన ఒక మెమొరాండాన్ని సెక్రటరీ రానందున పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్‌శాఖ చీఫ్ ఇంజనీర్‌కు సమర్పించారు. ప్రధానకార్యదర్శి శ్రీ ఎస్. రాజేశ్వరరావు నివేదిక సమర్పించారు.

ఈ ఏడాది అధ్యక్ష ప్రధానకార్యదర్శులుగా శ్రీ వి. మాధవరావు శ్రీ ఎస్.రాజేశ్వరరావులను సర్వసభ్య సమావేశం తిరిగి ఎన్నిక చేసింది.

నెల్లూరులో నాటు బాంబు ప్రేలుడు : ఇద్దరికి గాయాలు

నెల్లూరు జూన్ 10 ఇక్కడ రామమూర్తి నగర్‌లో నిన్న ఒక ఇంటి వరండాకు వున్న తాటాకు కప్పును తొలగిస్తున్న సమయంలో నాటు బాంబు ప్రేలుడు సంభవించింది. కొత్త కప్పును వేసే నిమిత్తం ఇంటి యజమాని అద్దెకున్న వ్యక్తి వరండాకప్పుకు వున్న తాటాకును తొలగిస్తున్న సమయంలో ఈ ప్రేలుడు సంభవించింది. ప్రేలుడుప్రమాదంలో ఈ ఇద్దరూ కూడా తీవ్రంగా గాయపడగా వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పూర్తి భారత్ బంద్

భువనేశ్వర్, జూన్ 10 : సోషలిస్టు సంత త్వరగా "పూర్తి భారత్ బంద్" నిర్వహించవలసిందిగా అఖిలభారత సంయుక్త సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాబోరే వేడొక ప్రకటనలో అన్ని ప్రతిపక్ష పార్టీలకు, నాయకులకు విజ్ఞప్తి చేశారు.

సమస్య పరిష్కారంలో జాప్యానికి రాష్ట్ర నాయకులదే బాధ్యత

ఆమోదకరమైన పథకాన్ని రూపొందించటంలో కేంద్రం తోడ్పడగలదని రాజమల్లు స్పష్టీకరణ

హైదరాబాద్, జూన్ 10: ఆంధ్రప్రదేశ్‌లో ప్రజా ప్రతినిధుల పరిపాలనను పునరుద్ధరించటానికై రాష్ట్ర నాయకులవలెనే కేంద్ర నాయకులు కూడా చాలా ఆతురతగా ఉన్నట్లు తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ కోదాటి రాజమల్లు నేడు ఉద్ఘాటించారు. శ్రీ రాజమల్లు ఢిల్లీలో ప్రధానితోను, ఇతర కేంద్ర నాయకులతోను చర్చలు జరిపి నేడే హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు.

రాష్ట్ర సమస్యకు సంతృప్తికరమైన పరిష్కారం కనుగొనటంలో కాంగ్రెస్ శాసన సభ్యులు విఫలులైన ఫలితంగానే ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన విధించవలసివచ్చిందని శ్రీ రాజమల్లు స్పష్టం చేశారు.

సమస్యను సరైన దృక్పథంలో పరిశీలించి పరిష్కరించటంలో రాష్ట్ర నాయకులకు తోడ్పడటానికి కేంద్రం సిద్ధంగా ఉన్నదని శ్రీ రాజమల్లు అన్నారు. "అంతే మన రాష్ట్రాన్ని మనమే పరిపాలించుకొనగలమని నిరూపించవలసిన బాధ్యత ప్రధానంగా మనపైనే ఉన్నది" అని ఆయన ఉద్ఘాటించారు.

"రాష్ట్ర సమస్యకు పరిష్కారం కనుగొనటంలో జాప్యం జరిగితే అది మనలోపాన్ని మాత్రమే సూచిస్తుందికాని ఈ విషయంలో కేంద్ర నాయకుల తప్పు ఏమీ లేదు" అని కూడా ఆయన స్పష్టం చేశారు.

తాజాపరిణామాలను, పలువురు కాంగ్రెస్ వారు వెల్లడిస్తున్న అభిప్రాయాలను బట్టి చూస్తే, క్రమంగా అధిక సంఖ్యాకులు అనుకూల పరిస్థితిని గుర్తిస్తున్నట్లు తెలుస్తున్నదని శ్రీ రాజమల్లు అన్నారు.

సమైక్యతాభావానికి ఏ మాత్రం అవరోధాలు ఉన్నప్పటికీ అవి ప్రజల దృష్టిని తప్పు దోవలలోకి మరలిస్తాయి. కనుక ఈ అవరోధాలను, అనుమానాలను తొలగించినట్లయితే మన రాష్ట్రం కూడా ఇతర రాష్ట్రాల వలె అభివృద్ధి చెందటానికి అవకాశం లభిస్తుంది" అని శ్రీ రాజమల్లు పునరుద్ఘాటించారు.

తాహేమేస్త్రీ పనివారు అనేకులు ఇటీవలనే తన వద్దకు వచ్చి, రాష్ట్రంలో గృహనిర్మాణ కార్యక్రమాలను స్తంభింప జేసిన ఫలితంగా తాము జీవనోపాధి లేక నిస్పృహలు ఉండవలసి వస్తున్నదని తమ గోడు వినిపించారని శ్రీ రాజమల్లు వెల్లడిస్తూ, "మన రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితి ఈ విధంగా ఉన్నది. ఈ పరిస్థితిని చక్కదిద్దాలి" అని అన్నారు.

"ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల ప్రజలకు భాష, సంస్కృతి, ఒకటే" నని ఇటీవల ఉభయ ప్రాంతాల వేర్పాటు వాదులు తమ తీర్మానంలో పేర్కొన్న అంశాన్ని శ్రీ రాజమల్లు ప్రస్తావించి, ఈ విషయంలో వేర్పాటు వాదుల పరస్పర సుహృద్భావానికి హర్షం వెల్లడించారు.

"ఉభయ ప్రాంతాల మధ్య విభేదాలు పరిష్కరించజాలనివి కావు" అని ఆయన ఉద్ఘాటించారు.

శ్రీ రాజమల్లు ఢిల్లీ నుండి తిరిగి వచ్చిన వెంటనే పలువురు కాంగ్రెస్‌శాసనసభ్యులను, మాజీ మంత్రులను కలుసుకొని తన ఢిల్లీ చర్చలను గురించి వారికి వివరించారు.

ఇండియాకు నేపాల్ విమానం మళ్లింపు : దుండగుల పరారీ

ముగ్గురు సాయుధ వ్యక్తులకోసం బీహార్, బెంగాల్, యు.పి.లలో భారీఎత్తున గాలింపు చర్యలు

పాట్నా, జూన్ 10: రాయల్ నేపాల్ ఎయిర్ లైన్స్‌కు చెందిన ఒక విమానాన్ని ముగ్గురు సాయుధ దుండగులు నేడు బలవంతంగా దారి మళ్లించి బీహార్‌లోని పోర్బెస్‌గంజి వద్ద దింపి, విమానంలో గల రు. 30 లక్షలతో సమీపంలోని అడవులలోకి పారిపోవడంతో ఆ ముగ్గురి కోసం బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లలోని పోలీసులు దళంలో ఇంతకు ముందెన్నడూ కనీవినీ ఎరుగనంతటి భారీ ఎత్తున గాలింపు ప్రారంభించారు.

ఇక్కడకు అందిన అధికార వార్తల ప్రకారం నేపాల్‌లోని బిరాట్ నగర్‌నుంచి నేటి ఉదయం ఖాట్మండుకు బయలుదేరిన ఆవిమానంలో ఈ ముగ్గురు సాయుధ దుండగులు ఎక్కారని, విమానం బయలుదేరిన కొద్ది నిమిషాల వారు విమానం పైలెట్‌ను, ప్రయాణికులను తమ 'గన్'లతో బెదిరించి విమానాన్ని బలవంతంగా పోర్బెస్‌గంజి వద్ద దింపారని తెలుస్తున్నది.

విమానం పోర్బెస్‌గంజి వద్ద దిగగా ఆముగ్గురు విమానంలోగల రు. 30 లక్షలున్న కరెన్సీ పెట్టెను తీసుకుని, అక్కడనేనిపున్న జీపులో సమీపంలోని అడవులలోకి పారిపోయారు. ఆ జీపులో వారు ముగ్గురు కూడా వున్నారు.

ఆపెట్టెలో ధనం ఇండియా కరెన్సీ అయినా అది నేపాల్ ప్రభుత్వానికి చెందినది.

నేరే కృత్యానికి పాల్పడిన వారి పేర్లు యం. పి. ధుంగుర్, బి. భండారి, పి.ఆర్. సుబేది అని తెలిసింది. వీరిదేశీయులో ఖచ్చితంగా తెలియలేదు గాని పేర్లనుబట్టి నేపాలీవారని తెలుస్తున్నది.

ఈ సంఘటనపై నేపాల్ ప్రభుత్వం విజ్ఞప్తిని పురస్కరించుకుని భారతీయ అధికారులు ఆ దుండగులకోసం భారీ ఎత్తున గాలింపు చర్యలు ప్రారంభించారు.

ఈసందర్భంగా పశ్చిమ బెంగాల్‌లో ముఖ్యంగా బెంగాల్, బీహార్ సరిహద్దుల లోని పోలీసుస్టేషన్‌లకు తగు హెచ్చరికలు చేశారు.

పాక్ సెనేట్ఎన్నికలు

న్యూఢిల్లీ, జూన్ 10: పాకిస్తాన్ అధ్యక్షుడు, పీపుల్స్ పార్టీ ఛైర్మన్ శ్రీ జడ్. ఎ. భుట్టో వచ్చే నెలలో సెనేట్‌కు జరుగనున్న ఎన్నికలకు అభ్యర్థులను నిర్ణయించేందుకై 14నుండి సభ్యులతో పార్లమెంటరీ బోర్డును ఏర్పాటు చేసినట్లు పాక్ రేడియో ప్రకటించింది.

ఆంధ్ర కళాశాలల అధ్యాపకుల సమ్మె వాయిదా

శ్రీ శరీన్‌తో జరిగే చర్చల దృష్ట్యా

విజయవాడ, జూన్ 10 ఆంధ్ర అనుబంధ కళాశాలల అధ్యాపకుల సంఘం ప్రతినిధులు, గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్‌ల మధ్య ఈ నెల 15వ తేదీన జరుగనున్న చర్చలను దృష్టిలో ఉంచుకొని ఆంధ్ర అనుబంధ కళాశాలల అధ్యాపకుల సంఘం కేంద్ర మండలి నేడిక్కడ సమావేశమై లోగడ గైకొన్న నిర్ణయం ప్రకారం జూన్ 11నుండి జరుప దలచిన నిరవధిక సమ్మెను వాయిదా వేసింది. ఆంధ్ర, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయాలకు చెందిన అధ్యాపకులు జీతాల చెల్లింపు తదితర సమస్యల పరిష్కారానికై జూన్ 11నుండి సమ్మె జరపాలన్న లోగడ నిర్ణయించుకున్నారు

ఉత్తరప్రదేశ్ పరిస్థితిపై రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం వాయిదా

రాష్ట్రపతిపాలన విధింపు ప్రతిపాదనపై 12 వ తేదీ సమావేశంలో తిరిగి పరిశీలన : ముఖ్యమంత్రి శ్రీ త్రిపాఠీ వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 10: రాష్ట్రంలో ప్రెసిడెంట్ పాలన విధించే ప్రతిపాదనపై 14 మంది సభ్యులు గల ఉత్తర ప్రదేశ్ మంత్రివర్గం జూన్ 12వ తేదీన లక్నోలో సమావేశమై తుది నిర్ణయం గైకొనవచ్చు.

నేడిక్కడ రాష్ట్ర మంత్రివర్గం మూడు న్నర గంటల సేపు సమావేశమైన అనంతరం ఈ మేరకు సూచనలు కానవచ్చాయి. ఉత్తర ప్రదేశ్ చీఫ్ సెక్రటరీ శ్రీ సతీష్ చంద్ర, న్యాయ సలహాదారుకూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

రాష్ట్ర మంత్రివర్గం నిన్న అర్ధరాత్రి జరిపిన చర్చల సారాంశం గురించి, వివరించే నిమిత్తం శ్రీ కమలాపతి త్రిపాఠి నేటి ఉదయం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకొన్న తర్వాత, రాష్ట్ర మంత్రివర్గం తిరిగి సమావేశ మయింది.

ముఖ్యమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి తర్వాత పత్రికల వారితో మాట్లాడుతూ, నేడు రాష్ట్ర మంత్రివర్గం గైకొన్న ప్రధాన నిర్ణయం జూన్ 12వ తేదీన లక్నోలో సమావేశం కావడమేనని చెప్పారు.

అయితే రాష్ట్రంలోని సాయుధ పోలీసు దళంలో ఒక వర్గం జరిపిన తిరుగుబాటువల్ల ఉత్పన్నమైన పరిస్థితిని అధిగమించడానికి గైకొనవలసిన వివిధ ప్రత్యామ్నాయ చర్యల గురించి మంత్రివర్గం సమాలోచనలు సాగించినట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఈ ప్రత్యామ్నాయ మార్గాలలో రాష్ట్రపతి పాలన విధించడం కూడా ఒకటని కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి రేపు లక్నోకు బయలుదేరి వెళుతున్నారు. 13వ తేదీన ఢిల్లీకి తిరిగి వస్తారు.

రాష్ట్ర గవర్నర్ శ్రీ అక్బర్ అలీఖాన్‌ను మీరు లక్నోలో కలుసుకొన బోతున్నారా? అని పత్రికలవారు ప్రశ్నించగా "అవసరమైన పక్షంలో నేను తప్పకుండా గవర్నర్‌ను కలుసుకొంటాను" అని శ్రీ త్రిపాఠి సమాధానం యిచ్చారు.

గవర్నర్ ప్రస్తుతం నైనిటాల్‌లోవున్నారు గదా? అని ఒక విలేఖరి ముఖ్యమంత్రి శ్రీ త్రిపాఠి దృష్టికి తేగా, గవర్నర్ స్వయంగా లక్నో

మిగతా 3 వ పేజీలో

భారత దేశము యొక్క పెద్ద ఫ్యాన్ ఉత్పత్తిదారులు
ఇప్పుడు మీకు సమర్పిస్తున్నారు.
ఉషా
డిప్లొమాట్
దాని తరగతిలోని ఏ ఇతర ఫ్యాన్ కన్నాకూడా ధర రు. 30/- తక్కువ



మీరు పెట్టే ఖర్చు తక్కువ...పొందే ఫలితం ఎక్కువ
★ ఆధారపడ దగినది
★ అందమైన షైపు
★ గాలి బాగా ఇస్తుంది, పసందైన చల్లదనం
★ ఎక్కువగా పనిచేసే అధిక-శక్తి కలిగిన మోటర్
చల్లదనానికి చౌక బేరం
ఉషా నే కొనుక్కోండి—దాన్ని మించిన పంకా లేదు.
CHAITRA-USHA 786

ఆఫ్ఘనిస్థాన్‌లో ఉపరాష్ట్రపతి శ్రీ పాఠక్

బౌద్ధారామం సందర్శన

బామ్యాన్, (ఆఫ్ఘనిస్థాన్), జూన్ 10 ప్రపంచంలోకెల్లా అత్యున్నతమైన బుద్ధ ప్రతిమగల బామ్యాన్‌ను సందర్శించే నిమిత్తం నిన్న ఇక్కడకు వచ్చిన ఉప రాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పఠక్‌కు ఘన స్వాగతం లభించింది.

ఈ బుద్ధ ప్రతిమను పునరుద్ధరించే నిమిత్తం జరుగుతున్న కార్యక్రమంలో భారతీయ శిల్పులు గత నాలుగేళ్లుగా ఇక్కడ పని చేస్తున్నారు.

బామ్యాన్ గవర్నరు శ్రీ అబ్దుల్ హమీదుముబారిజ్ తదితర ప్రముఖులు శ్రీ పఠక్‌కు స్వాగతం చెప్పారు.

ఉభయ దేశాల మధ్య సాంస్కృతిక వివిధ రంగాలలో సన్నిహిత సంబంధాలు పటిష్ట పరచడానికి భారత్ ఎప్పుడూ సంసిద్ధంగా ఉందని, శ్రీ పఠక్ యీ సందర్భంగా ఉద్ఘాటించారు.

అత్యంత ప్రాచీనమైన యీ బుద్ధ ప్రతిమను పదిలపరచడం చాలా కష్టమైన పని అని, అయితే భారతీయ శిల్పులు, పురాతత్వశాస్త్రవేత్తల అవిరళ కృషివలన నాలుగేళ్లలో 38 మీటర్ల ఎత్తుగల చిన్న బుద్ధుని ప్రతిమను పునరుద్ధరించారని, 53 మీటర్ల ఎత్తు పెద్ద ప్రతిమను పునరుద్ధరించే పని ఉభయ దేశాల ప్రభుత్వాల మధ్య సహకార ఒప్పందం పునరుద్ధరింపబడిన పిదప ప్రారంభమవుతుందని, ఇక్కడ పురాతత్వ శాఖ ప్రధాన ఇంజనీర్ శ్రీ ఆర్. సేన్ గుప్తా విలేఖరులకు చెప్పారు.

ఆఫ్ఘనిస్థాన్‌కు పురాతత్వ శాస్త్రవేత్తల బృందం

ఇది ఇలా ఉండగా కాబూల్‌కి 60 కి. మీ. దూరంలోని బాగ్రామ్ వద్ద పురాతత్వ పరిశోధనలు జరపడానికై భారత శాస్త్రవేత్తల బృందం త్వరలో ఆఫ్ఘనిస్థాన్ పర్యటించే అవకాశాలు కానవస్తున్నాయి.

ఈ ప్రాంతంలో చారిత్రిక ప్రాముఖ్యం గల దంత వస్తువులు అధికంగా లభించగలవని ఆశిస్తున్నారు.

ఈ దంతపు వస్తువులకై అన్వేషణ ఉభయ దేశాల మధ్య ఒక ఒప్పందం కుదిరిన పిదప ప్రారంభమవుతుంది.

బాగ్రామ్ ప్రాంతంలో బయలు పడిన దంతపు వస్తు విశేషాలు మన దేశంలోని మధుర, అమరావతిలలోని దంతపు కళాఖండాలను పోలి ఉన్నాయని, పురాతత్వ శాస్త్ర వేత్తలు ప్రకటించారు.

మౌంట్ వెర్నాన్, జూన్ 10: న్యూయార్క్ నుండి వచ్చిన ప్యాసింజరు రైలును మరొక రైలు ఢీకొనడం వల్ల ఇద్దరు మరణించారు. కనీసం 50 మందికి గాయాలు తగిలాయి.

ధాన్యాల వాణిజ్య స్వాధీనం నిర్ణయంలో మార్పు ఉండదు

శ్రీ చవన్ స్పష్టీకరణ; అవసరమైతే కొన్ని సర్దుబాట్లకుమాత్రం అవకాశం ఉన్నట్లు సూచన

బొంబాయి, జూన్ 10: ఆహార ధాన్యాల టోకు వాణిజ్యాన్ని స్వాధీనం చేసుకోవాలన్న నిర్ణయం అమలు జరపకుండా ప్రభుత్వం వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని ఆర్థిక మంత్రి శ్రీ చవన్ నిన్న స్పష్టంచేశారు. అయితే ఈ నిర్ణయాన్ని అమలు జరపటంలో అవసరమైతే ప్రభుత్వం కొన్ని సర్దుబాట్లు చేయటానికి సుముఖంగానే ఉన్నదని శ్రీ చవన్ నిన్న బొంబాయిలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ సూచించారు.

"ఆహార ధాన్యాల టోకు వాణిజ్యం స్వాధీనం చేసుకోవాలన్నది మన ప్రాథమిక సిద్ధాంతానికి సంబంధించిన నిర్ణయం ఈ నిర్ణయాన్ని ఏ పరిస్థితులలోనూ ప్రభుత్వం మార్చుకోబోదు" అని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు.

పెద్ద రైతులు కొందరు స్వప్రయోజనపరుల ప్రచారానికి లొంగిపోరాదని శ్రీ చవన్ విజ్ఞప్తి చేశారు. వీరు తమ వద్దగల మిగులు ధాన్యాన్ని ప్రభుత్వానికి విక్రయించక పోయినట్లయితే దేశంలో లక్షలాది ప్రజలు పస్తులుండవలసిన ప్రమాదం ఉన్నదని గుర్తించాలని కూడాఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్నిగురించికాంగ్రెస్‌కార్యకర్తలు రైతులకు వివరించి, ఈనిర్ణయాన్ని అమలు జరపటంలో ప్రభుత్వానికి తోడ్పడాలని శ్రీ చవన్ ఉద్బోధించారు.

దేశంలో అత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి పోయిన మాట నిజమేనని శ్రీ చవన్ అంగీకరించారు. అంతే వ్యవసాయ రంగంలో ఉత్పత్తి తగ్గిపోటమే ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని ఆయన అన్నారు. ధరల పెరుగుదలను నిరోధించాలంటే ఉత్పత్తిని హెచ్చించటం ఒకటే మార్గమని ఆయన అన్నారు.

ధరలను తగ్గించటానికై సక్రమమైన పంపిణీ యంత్రాంగం కూడా అవసరమని శ్రీ చవన్ అన్నారు.

రైతులకు ఎరువులు, విత్తనాలు మొదలైనవి సక్రమంగా లభించేటట్లు చూడటానికి గ్రామీణ ప్రాంతాలలో నిఘా సంఘాలను ఏర్పాటు చేయాలని శ్రీ చవన్ సూచించారు.

ప్రభుత్వం గైకొన్న సిద్ధాంతపరమైన నిర్ణయాలను కేవలం ప్రభుత్వం మాత్రమే అమలుజరప జాలదని, ఈ కార్యక్రమంలో ప్రజల సహకారం కూడా అవసరమని శ్రీ చవన్ వివరించారు. ఇందుకొరకు ప్రజల సహకారం సాధించవలసిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉన్నదని ఆయన అన్నారు.

వినియోగ దారునికే నష్టదాయకం

విజయవాడగోష్ఠిలో వివరణ

విజయవాడ, జూన్ 10: ఆహార ధాన్యాల టోకు వర్తకాన్ని జాతీయం చేసినందువలన ధరలు మరింత పెరిగి చివరకు సామాన్య మానవుడే వివరీతంగా నష్టపోవలసి వస్తుందని నేటి ఉదయం ఇక్కడ జూనియర్ చాంబర్ ఆధ్వర్యాన జరిగిన గోష్ఠిలో పలువురు అభిప్రాయం వెలిబుచ్చారు.

శ్రీ కొల్లిపర వరాహనరసింహాచార్యులు (రైస్ మిల్లర్లు) గోష్ఠిని ప్రారంభిస్తూ ఇది రాజకీయ ఎత్తుగడయని, దీనివలన రైతుకు కూడా పెద్దగా లాభం కలుగదని అన్నారు. ఉత్తరాది రాష్ట్రాలలో గోధుమ టోకువ్యాపార స్వాధీనం చేసుకున్న తర్వాత గోధుమల ధర మూడింతలు పెరిగినదని, ప్రభుత్వం దుబారా ఖర్చులు చేయుడంవల్ల నిర్వహణ వ్యయం అధికమై చివరకు వినియోగదారులు నీటున్నింటినీ భరించవలసి వస్తున్నదని ఆయన పేర్కొన్నారు. ధరల పెరుగుదలకు ప్రభుత్వ విధానాలే కారణమన్నారు. ఆహార ధాన్యాల వ్యాపారంపై గుత్తాధిపత్యం వహిస్తున్న భారత ఆహార వాణిజ్య కార్పొరేషన్ ఆహార ధాన్యాల ధరలు పెరుగుతున్నప్పటికీ ఎందుకు వాటిని అదుపులోకి తీసుకురాలేక పోయినదని ఆయన ప్రశ్నించారు.

శ్రీ ఆర్. వి. రాఘవరావు (వినియోగదారుల) మాట్లాడుతూ, జనాభా పెరుగుదలను బాగా అరికట్టాలని దేశంలో ఆహారోత్పత్తి మరింత అధికం చేయాలని, ఈ రెండు చేయని నాడు ఎవరు ఆహారధాన్యాల వాణిజ్యాన్ని నిర్వహించినా ప్రయోజనం ఉండదన్నారు. శ్రీ పి. వెంకటేశ్వరరావు (ఉద్యోగి) సహకార వ్యవస్థ ద్వారా మిల్లులను, విక్రయసంఘాలు ప్రభుత్వం చాలా కాలంగా నిర్వహిస్తున్నదనీ అయితే వాటివల్ల ప్రజలకు కలిగిన మేలు స్వల్పమని, నష్టం ఎక్కువని అన్నారు.

శ్రీ పొట్టి సత్యనారాయణ (రిటైల్ బియ్యం వర్తకుడు) ఆహారోత్పత్తి వెనుకటి కన్నా నాలుగింతలు పెరిగినా ప్రభుత్వం విధించే కంట్రోళ్లవల్ల ధరలు అధికమవుతున్నాయని అన్నారు. ఆహార కార్పొరేషన్ రు. 82 లకు ఆంధ్రలో బియ్యం కొని రు. 125 లకు కేరళకు విక్రయిస్తున్నదనీ గోధుమల వాణిజ్యం ప్రభుత్వ చేపట్టిన తర్వాత బొంబాయిలో గోధుమల ధర రు. 1—50 నుండి రు. 5 లకు, బియ్యం ధర రు. 2.50 నుండి రు. 8 లకు పెరిగినదన్నారు. ఈ నిర్ణయంవల్ల 30 లక్షల మంది నిరుద్యోగులుగా తయారౌతున్నారన్నారు. శ్రీ బి. వి. సూర్యనారాయణమూర్తి వ్యవహర్తగావ్యవహరించారు. చాంబర్ అధ్యక్షుడు శ్రీ ఆర్. డి. షా అధ్యక్షత వహించారు.

పంచాయితీరాజ్ కమిషనర్ శ్రీ పి. ఎల్. శివరామ్, (ఐ. ఎ. ఎస్.) ఈ నెల 7 న నెల్లూరు జిల్లా పరిషత్ మీటింగు హాలులో పరిషత్ సభ్యులు, జిల్లా అధికారులను ఉద్దేశించి ప్రసంగిస్తున్నప్పటి చిత్రం. నెల్లూరుజిల్లా కలెక్టరు శ్రీ ఒబయ్యను, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీగోపాలకృష్ణారెడ్డిని కూడా పై చిత్రంలో చూడవచ్చు.

ప్రత్యేకాంధ్ర సమస్యపై కేంద్రం జాప్యానికి విశాఖ సభ నిరసన

విశాఖపట్నం, జూన్ 10: ప్రత్యేకాంధ్ర సమస్యను పరిష్కరించడంలో కేంద్రప్రభుత్వం చేస్తున్న వివరీతమైన జాప్యానికి జిల్లాపరిషత్ హాలులో నేటి ఉదయం జరిగిన శాసనసభ్యులు, సమితుల అధ్యక్షులు, ఇతర కాంగ్రెసువాదులు పాల్గొన్న సమావేశం తీవ్రంగా ఆందోళన ప్రకటించింది.

జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ సాగి సీతారామరాజు సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ తీర్మానాలను ప్రవేశ పెట్టారు. ఆ తీర్మానాలను సమావేశంవారు ఏకగ్రీవంగా ఆమోదించారు.

ప్రత్యేకాంధ్రపై ఈ సమావేశం ఆమోదించిన తీర్మానంలో సమైక్యవాదులు చేస్తున్న పరస్పర విరుద్ధమైన ప్రకటనలు రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించడానికి ఏ విధంగానూ దోహదం చేయ జాలవని పేర్కొన్నది.

రాష్ట్రంలో ఇప్పుడు ప్రశాంత పరిస్థితి ఏర్పడిఉన్నదని, ఈ అవకాశాన్ని తీసుకుని ఈ సమస్యను కేంద్రం వెంటనే పరిష్కరించాలని తీర్మానం కోరింది.

ఆంధ్ర కేంద్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి ప్రత్యేకాంధ్రసాధనకు జరుపుతున్న కృషిని పూర్తిగా బలపరుస్తూ ఈ సమావేశం మరొక తీర్మానం చేసింది.

ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో పాల్గొన్నవారిపై కేసులను ఉపసంహరించాలని నిర్ణయం గైకొన్న సెల్లిసర్లకు చెందిన శ్రీ శేషగిరిరావు, మరి ముగ్గురు పైన కేసులు ఇంతవరకు ఉపసంహరింపలేదని, వాటిని వెంటనే ఉపసంహరించాలని తీర్మానించారు.

మరొక తీర్మానంలో ఆంధ్ర కాంగ్రెసు కేంద్ర కార్యాచరణసమితి, తెలంగాణాకాంగ్రెసు పోరం నాయకులు సమైక్యంగా ఒక కార్యక్రమాన్ని రూపొందించి ప్రత్యేక రాష్ట్ర ధ్యేయాన్ని సాధించాలని తీర్మానించింది.

వాటిపుడి రిజర్వాయర్ నీటిని విజయనగరం, ఎస్. కోట, భీమునిపట్నం తాలూకాల భూములకు సరఫరా చేయాలని, గోదావరీ నదీ జలాలను ఈ జిల్లాలకు మళ్లించాలని తీర్మానించారు.

విశాఖపట్నం జిల్లాలో ఏర్పడిన తీవ్ర అనావృష్టి పరిస్థితుల్లో ఈ సమావేశం తీవ్ర ఆందోళన వ్యక్త పర్చింది. వెంటనే ఈ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరింది.

విశాఖ జిల్లాలో ఏర్పడిన తీవ్ర ఆహారకొరత దృష్ట్యా ప్రభుత్వం తూర్పు గోదావరిజిల్లా ఆహారమండలంలో విశాఖ, శ్రీకాకుళం జిల్లాలను చేర్చాలని కోరుతూ సమావేశం తీర్మానించింది.

విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి, భీమునిపట్నంల చుట్టు ప్రక్కల స్థలాలను అమ్మడంపై ప్రభుత్వం విధించిన నిషేధపు ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సమావేశం తీర్మానించింది.

విశాఖపట్నం జిల్లాకు వెంటనే రసాయనిక ఎరువులను సరఫరా చేయాలని కూడా ఈ సమావేశం తీర్మానించింది.

ఇంకా మరికొన్ని తీర్మానాలు కూడా చేయబడ్డాయి. (మ.-వి.)

విశ్వవిద్యాలయ, కళాశాల ఉపాధ్యాయులకు ఒకేవిధమైన వేతనాలు

ప్రొఫెసర్ అమియాదాస్ గుప్త విజ్ఞప్తి

కలకత్తా, జూన్ 10: దేశంలోని కళాశాల, విశ్వ విద్యాలయ ఉపాధ్యాయులకు ఒకే విధమైన వేతనాలను (రు.550—రు.1,800) చెల్లించాలని విశ్వ విద్యాలయ, కళాశాల ఉపాధ్యాయుల అసోసియేషన్ అఖిలభారత సమాఖ్య కోరుతున్నది. సమాఖ్య అసిస్టెంటు సెక్రటరీ ప్రొఫెసర్ అమియాదాస్‌గుప్తా నిన్న ఇక్కడ ఒక విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు.

ఒకే విధమైన వేతనాల స్కేలును యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్ చేసిన సిఫారసులను కేంద్ర ప్రభుత్వం త్రోసిపుచ్చినదని ఆయన అన్నారు. కళాశాలలు, విశ్వ విద్యాలయాలలో డిమాన్‌స్ట్రేటర్ల ఉద్యోగాలను తొలగించాలని కూడా కమిషన్ సిఫారసు చేసింది. ఈ సిఫారసును ప్రభుత్వం అంగీకరిస్తే వేలాది డిమాన్‌స్ట్రేటర్లు నిరుద్యోగులవుతారని శ్రీ దాస్ గుప్త చెప్పారు.

జులై మొదటి వారంలో సమాఖ్య ఢిల్లీలో సమావేశ మవుతున్నదని అంతకు ముందే కమిషన్ సిఫారసులపై ఒక నిర్ణయం తీసుకో వలసిందిగా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తిచేశారు.

కేరళలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన

పాతకాంగ్రెస్ నిర్ణయం; ఆహార రంగంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైనదని విమర్శ

కొచ్చిన్, జూన్ 10: దేశానికి మున్నెన్నడూ కనివిని ఎరుగని విధంగా రాజకీయ, ఆర్థిక రంగాలలో సంక్షోభం ఎదురైనదని, ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడిందని కేరళ పి. సి. సి. (పా. కాం) పేర్కొన్నది.

పి. సి. సి. సర్వసభ్య సమావేశం రాజకీయ పరిస్థితిపై నిన్న ఒక తీర్మానంచేస్తూ, ప్రజాస్వామిక సూత్రాలను బుద్ధిపూర్వకంగా కాలరాచి వేయడం జరుగుతున్నదని, రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక స్వాతంత్ర్యాన్ని మన్నించడం జరగడంలేదని విమర్శించింది. ఈ తీర్మానాన్ని ప్రదేశ్ కార్యదర్శి శ్రీ ఎ. కృష్ణన్ నాయర్ నేడు విడుదలచేశారు.

క్షామం, ఆకలిచావులు సంభవిస్తున్నప్పటికీ వాటిగురించి వార్తలు ప్రచురించడానికి పత్రికలకు స్వేచ్ఛలేదు.

కేరళలో ప్రజలు దారిద్ర్యంలోనూ, ఆకలితోనూ బాధపడుతూండగా, పొరుగు రాష్ట్రాలనుండి ఆహారధాన్యాలను సరఫరా చేయడానికి దాలపై సంతకాలు చేయడం "క్రూర రాజకీయ వంచన" అని ఆ తీర్మానం విమర్శించినది.

ఆహారకొరత విషయంలోనూ, ధరల పెరుగుదల, నిరుద్యోగం, అవినీతి, చీకటి బజారు. అక్రమనిల్వల విషయాలలో కేరళ ప్రథమస్థానంలో వున్నదని, అధికారంలో వున్న పార్టీకు అవినీతి, బంధుప్రీతికి పాల్పడడం తప్ప రాష్ట్రంలో మరేదీ లేదని ఆ తీర్మానం ఆరోపించింది.

ఈ తీవ్రపరిస్థితి నుంచి రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు విమోచన కలిగించేటందుకు "ఆందోళన మార్గం" వినా మార్గాంతరం లేదని పాత కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం అభిప్రాయ పడింది. ఈ ఆందోళనను ఏవిధంగా సాగించాలో నిర్ణయించేటందుకు పాత కాంగ్రెస్ పి. సి. సి. అధ్యక్షులు త్రిచూర్‌లో ఈ నెల 21 న సమావేశం కానున్నట్లు శ్రీ నాయర్ విలేఖరులకు తెలిపారు.

శ్రీకాకుళంలో విద్యాశాఖ ఉద్యోగికి సన్మానం

శ్రీకాకుళం, జూన్ 10: పాఠశాల గెజిటెడ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. సూర్యనారాయణమూర్తి ఉద్యోగ విరమణ సందర్భంగా శాసనమండలి సభ్యుడు శ్రీ ఎస్. టి. పి. కూర్మాచార్యులు అధ్యక్షతన శ్రీకాకుళం తాలూకా ఉపాధ్యాయుల గిల్డుసభ్యులు సన్మానం చేశారు.

రు. 300 లు పర్సును బహూకరించారు. శ్రీ సూర్యనారాయణమూర్తి కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ ఎ. ఎస్. ఆర్. వి. రమణమూర్తి అభినందనలతో సభ ముగిసింది. (మ. వి)

పే కమిషన్ సిఫార్సులపై విమర్శ

గుంటూరు, జూన్ 10: తంతి తపాలా శాఖ సిబ్బంది సంఘం జాతీయ సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎ. ప్రేమనాథన్ నిన్న ఇక్కడ తంతి తపాలా శాఖ సిబ్బంది ప్రాంతీయ సమావేశం ప్రారంభిస్తూ పే కమిషన్ సిఫారసులను విమర్శించారు. సిబ్బంది సమర్పించిన విజ్ఞప్తి ప్రాతిపదికగా ప్రభుత్వం చర్చలు ప్రారంభించాలని ఆయన అన్నారు.

కో—ఆర్డినేషన్ కమిటీ కార్యదర్శి శ్రీ ఎం. సుబ్బారావు అధ్యక్షత వహించారు.

సుమారు 400 మంది ప్రతినిధులు గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాలనుండి హాజరైనారు.

శ్రీశైలం ప్రాజెక్టును బహుళార్థ ప్రాజెక్టుగా రూపొందించాలి

రాయలసీమలో కరువు నివారణకు శ్రీ ఎన్. వెంకటసుబ్బయ్య సూచన

కర్నూలు, జూన్ 10: కర్నూలు జిల్లాలోని శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టును బహుళార్థ సాధక ప్రాజెక్టుగా రూపొందించి తరచుగా కరువు వచ్చే ప్రాంతాలలోని భూమిని సేద్య యోగ్యంగా చేయడానికి వీలు కల్పించాలని రాయలసీమ అభివృద్ధిబోర్డు చైర్మన్ శ్రీ ఎన్. వెంకటసుబ్బయ్య సూచించారు.

నిన్న యిక్కడ పత్రిక విలేఖరులతో ఆయన మాట్లాడుతూ కృష్ణాజలాలను పెన్నార్ పరీవాహక ప్రాంతానికి మళ్లించడం ద్వారా 3 లక్షల హెక్టార్లు భూమిని అదనంగా సేద్యం చేయడానికి శ్రీ ఖోస్లా సిఫార్సుల ప్రకారంవీలు కలుగుతుందని అన్నారు.

రాయలసీమలో తరచుగా వచ్చే కరువు కాటకాలను నివారించడానికి ఇది ఒక్కటే పెద్ద ప్రాజెక్టు అని శ్రీ సుబ్బయ్య అన్నారు.

రాయలసీమ వెనుకబడిన ప్రాంతమేగాక, శతాబ్దిగా కరువు కాటకాలను గురి అవుతున్న ప్రాంతమనిఆయన అన్నారు.

రాష్ట్రంలోని వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధికి సహాయకోట్ల రూపాయలత ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

మోహనకుమార మంగళం శ్రాద్ధకర్మలు

న్యూఢిల్లీ, జూన్ 10: ఇటీవల విమాన ప్రమాదంలో మరణించిన ఉక్కు గనుల కేంద్రమంత్రి శ్రీ మోహనకుమార మంగళం 'శ్రాద్ధకర్మ' నేడిక్కడ జరిగింది.

ఈ కార్యక్రమానికి ఆయన బంధువులు మిత్రులు హాజరయారు.

ఆయన గృహంలో శ్రీ కుమారమంగళం నిలువెత్తు చిత్రపటాన్ని ఒక వేదికపై అలంకరించారు. బ్రహ్మసమాజ సంప్రదాయానుసారం యీ శ్రాద్ధకర్మ జరిగింది.

రాష్ట్రపతి శ్రీ గిరి, ప్రధాని ఇందిరా గాంధి, ఇతర కేంద్ర మంత్రులు, అధికారులు, దౌత్య ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తొలుత వేదగానం, తదుపరి ఉపనిషత్తు పఠనం, ఆపిమ్మట తిరుక్కురళ్, బైబిల్, ఖురాన్, పఠనం జరిగాయి.

ప్రధాని శ్రీమతి గాంధి ప్రతాప్ మజుందార్ రచనలనుండి కొన్నిభాగాలు చదివారు.

సవరణ

ఆంధ్రప్రభ 10వ తేదీ సంచికలోని 9వ పేజీలోగల 4వ కాలంలో 'సింహాచలంలోసత్రానికి శంకుస్థాపన' అన్న వార్తలో శ్రీ సాగిసీతారామరాజు ప్రసంగంలో కళ్యాణమంటపానికి భూమిని ఎకరం రు. 2 నెల సంతున అని ఉన్న చోట రు. 100ల సంతున అని చదువుకో వలసిందిగా కోరుతున్నాం.

—ఎడిటర్.

ఇంతేసంగతులు

ఆచార్య దేవోభవ!

'ఇంట్లో బియ్యం నిండుకున్నాయండి' తగ్గుస్వరంతో భార్య తలుపుచాటునుంచి అంది.

ఇలా ఎవరైనా కథ మొదలెడితే నాకు గొప్ప చిరాకు. ఇలాంటివి వినీవినీ చదివీచదివీ ప్రాణం విసుగెత్తింది. గుమాస్తాల భార్యలు నెలకు నాలుగుసార్లు ఈ డైలాగువాడ్తారు. ఇహ ప్యూన్లు, కూలివాళ్లు, రిక్షావాళ్లు ఇత్యాది జాతుల భార్యలు కాపురానికి రావటానికి ముందే—అంటే అప్పగింతల సమయానే ఈ డైలాగు రెండు రోజులకోసారి ఎలా వాడాలో వాళ్లవాళ్ల అమ్మలూ, అమ్మమ్మలూ చెప్పి పంపుతారు. ఇది మన దేశాచారం. ఇది మన సంప్రదాయం. అంతవరకూ అలవాటయిన విషయమే. 'ఇంట్లో బియ్యం నిండుకున్నాయండి' అని గొణుకుంటున్న ఆ ఇల్లాలు ఒ కళాశాల లెక్చరరుగారి భార్య. ఇక ముందు ముందు ఒ ఆఫీసరుగారి భార్య, ఒ ప్రొఫెసర్ గారి కళత్రం బియ్యంలేనో, నెయ్యి అయిపోయిందనో తలవాచ్చుకుంటే మనమేం ఆశ్చర్య పోనక్కర లేదు.

లెక్చరరుగారిభార్య ఏపరిస్థితుల్లో ఆమాటన్నది అన్న విషయం అతి ముఖ్యమైంది. ఎందుకంటే ఆమెతండ్రి కాస్తో కూస్తో కలవాడే. ఘనంగా పెళ్లిచేసి నగలూ పట్టాలోనే కాపురానికి పంపాడు. ఐదారొందలు తెచ్చుకునే లెక్చరరు అల్లుణ్ణి చూసి సంతోషించాడు. కాని ఈనాడు ఆ ఇల్లాలి మెళ్లో నగలులేవు. ముఖంలో కళలేదు. వెండి కంచాలు, వెండి చెంబులు ఏనాడో మార్వాడీ దగ్గరకెళ్లాయి. పట్టుచీరలు తాకట్టులో ఉన్నాయి. చిరిగి పోయిన తల్లిచీర రెండుగా చింపి ఆడపిల్లలు ఓణీలు వేసుకొంటున్నారు. మూన్నెల్లుగా జీతంకట్టకపోతే పిల్లాడిపేరు కొట్టేశారు స్కూల్లో. రెన్నెల్లుగా ఇంటి యజమాని ఇల్లుఖాళీ చేయమంటున్నాడు. పాలవాడు పాలు పోయటం మానేసి పాతబాకీకోసం పొద్దునా సాయంత్రం తిరుగుతున్నాడు. అన్నింటికి మించి ఆమె బంగారు మాంగల్యం మాయమయి దానిస్థానే పసుపుకొమ్ము చీరచెంగు చాటున దాక్కుంది. ఇదీ ఈనాటి లెక్చరరు గారి భార్యస్థితి.

ఆటు లెక్చరరుగార్ని చూడండి. ఆయన కళాశాలలో ఉన్నతవిద్య బోధిస్తారు. సమదృష్టితో సమాజంలో అడుగుపెట్టబోయే యువతరాన్ని తీర్చిదిద్దుతారు. నవనవలాడే నవయువకుల మేధస్సుకు పదునుపెడ్తారు. సాంఘిక బాధ్యతలు నేర్పి ఈ దేశ భవిష్యత్తు వినేతల్లో ఉంది అని అప్పగిస్తారు. అంతటి గురుతర బాధ్యతను వహించే ఆ ఆచార్యుడికి ఎనిమిది నెలలుగా జీతాలులేవు. ఆ కళాశాలాధ్యాపకుడి ముఖంలో కళలేదు. గుడ్డలు లాండ్రీకి వెయ్యటం మానేసి ఇంట్లోనే చేసుకుంటున్నాడు. ఫిజిక్స్ లెక్చరర్ ప్రిపేర్ రవుతుంటే తన మాసినచొక్కా, చిరిగిన పాంటు జ్ఞాపకం వస్తున్నాయి. ఇంటి నుంచి కాలేజికి రూటు మార్చేశాడు. అప్పులవాళ్లని తప్పుకుంటూ సందుగొందుల్లో వెళ్తున్నాడు. ఏకటి ఏడైతేగాని వీధి ముఖం చూడ్డంలేదు. ఇంట్లో చీకటితప్ప వెలుగులేదు.

కళాశాలాధ్యాపకుడు ఈనాడు ఈస్థాయి నందుకున్నాడుగాని అతని సహచరులైన ఎలిమెంటరీ ఉపాధ్యాయులు, హైస్కూలు ఉపాధ్యాయులు ఏనాడో ఈస్థాయి అందుకున్నారు. అర్ధాకలితో బతకటం అలవాటయిపోయిన ఆ జనం 'మీరుకూడా మాతో కలవండోయ్' అని చాలారోజులుగా అడుగుతున్నారు. ఇంత కాలానికి అది సిద్ధించింది. సామూహికంగా తరతమ భేదంలేకుండా దరిద్రాన్ని సమానంగా పంచుకుని అనుభవిస్తున్న ఉపాధ్యాయలోకం వర్ధిల్లాలి. మీ దరిద్రానికి చిహ్నంగా ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం జరిపి మీకుజేజేలు పలుకుతున్నాం కనుక మీరు జీతాలకోసం ఆందోళన చెయ్యవద్దని మనవి చేస్తున్నాం.

'గత ఎనిమిది నెలలుగా జీతాలులేవు మొర్రో'

'ఈ దేశంలో పది నెలలుగా కొంతమందికి జీతాల్లేవు' అని సమాధానం

'అర్ధాకలిత ఉన్నాం దేవుడా?'

'ఈ దేశంలో రెండురోజులకోసారి తినే వాళ్లు అనేకమంది ఉన్నారు' అనిసమాధానం.

'కట్టుబట్టల్లేవు నాయనా'

'గోచిపాతకట్టుకున్నవాళ్లనిచూడునాయనా' అనిసమాధానం.

అంచేత మీకంటె లేనివాళ్లు చాలామంది ఉన్నారు. వాళ్లకంటె మీరుమెరుగ్గా ఆరోగ్యంగా ఉన్నారు. సంతోషించండి. మీకు కాయకష్టం చేయటం చేతకాదు. రిక్షా తొక్కటంచేతకాదు. కూలిమోయటం అసలే రాదు. నేర్చుకోండి. తప్పులేదు.

మరి మేం పాఠాలు చెప్పినందుకు జీతాలు? మేనేజిమెంటు నడగండి. మేనేజిమెంటు ప్రభుత్వాన్ని అడగమంటుంది. ప్రభుత్వం తిరిగి మేనేజిమెంటు నడగమంటుంది. మేనేజిమెంటు వచ్చిన డబ్బులో కార్లుకొంటుంది. వసూ పోవాగ్రి కొంటుంది. వాటిల్లో ఉన్న సదుపాయం జీతా లివ్వటంలో లేదు. మీకు ఉద్యోగాలిచ్చి మా పెద్దలపేర కాలేజి నెలకొల్పి ప్రజలకు విద్యాదాన సదుపాయం చేసినందుకు సంతోషించక జీతాలడగటం తప్పునాయనా? కడుపు కాల్చుకుంటూ పాఠాలుచెప్ప లేమంటారా దానికి మేమేంచెయ్యలేం. . . .

అల్లదిగో కెమిస్ట్రీ లెక్చరరుగారు కిళ్లీబడ్డీ పెట్టుకున్నారు. సిగరెట్లమ్ముతూ పాఠాలు చెప్తున్నారు. తెలుగు లెక్చరరుగారు మిర్చిబజ్జీలు అమ్ముతూ కళాపూర్ణోదయం బోధిస్తున్నారు. మాథమాటిక్స్ లెక్చరర్ గారు ఉప్మా సర్వ్‌చేస్తూ లెక్కలపాఠాలు చెప్తున్నారు. పేవ్‌మెంటుమీద తలుపటకా అమ్ముతూ ఇంగ్లీషు లెక్చరరుగారు మిల్టన్‌ని వ్యాఖ్యానిస్తున్నారు.

ఆహా విద్య వీధుల్లో ఎంత అద్భుతంగా వ్యాపించింది!

షేక్ జాన్సన్‌శాస్త్రి

శ్రీప్రమాదీచ నామ సంగిర
జ్యేష్ఠ శు॥ ఏకాదశి
1973 జూన్11 సోమవారం
ఏకాదశి సా. 6-50
చిత్త ప. 2-49
వర్జ్యం:రా. 12-29 మొ 2-14 వరకు

లేఖలు:

షరతులు లేని సమైక్యరాష్ట్రానికి ప్రధానమంత్రి అనుకూలతలేదా?

ఆర్యా,

కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర నాయకులకు "ఆంధ్రప్రదేశ్ సమస్య పరిష్కారం పట్ల ఎలాటి అభిప్రాయం లేదు. సాధారణంగా అన్ని విషయాలు, అన్ని పద్ధతులు పరిశీలించగలము, ఆ పద్ధతు లేవీ రాష్ట్ర రాజకీయ నాయకులనుండే రావాలి" అని పదే పదే చెబుతున్నారు. దానిని ఆసరాగా తీసుకుని రాష్ట్ర రాజకీయ నాయకులు రంగంలోకి దిగగలిగారు. ఉద్యమంలో స్తబ్దత అవరిస్తూనే ఏప్రియల్ మొదటి వారంలో శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు రంగంలోకి దిగి, హైదరాబాదులో మకాంవేసి తమ సహచరులతో మంతనాలు ఆరంభించారు. ఆ సమయంలోనే నేను, నా సహచరులు, ఆంధ్ర సేన తరఫున శ్రీ రెడ్డిగారిని కలుసుకోవడం జరిగింది. అప్పుడు వారు మాకు "నా స్వార్థం కోసం ఎట్టి పరిస్థితులలోను ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా మసులుకునేటంతటి అల్ప రాజకీయ వాదిని కాను" అని చెప్పారు. కానీ, వారే ఢిల్లీ వెళ్లిన తర్వాత ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ఏప్రిల్ 16 న హిందూ పత్రిక సమాచారం ప్రకారం షరతులులేని సమైక్య రాష్ట్రం వుంటే, ప్రజలు ఒప్పుకుంటారు అని ప్రధానమంత్రికి విన్నవించారు. ఆ అభిప్రాయాన్ని కొమ్మారెడ్డి సూర్యనారాయణ గారు మొదలగు కొంతమంది పార్లమెంటు సభ్యులు బలపరిచారు. తర్వాత తెలంగాణాకు సంబంధించి శ్రీ రాజమల్లు, శ్రీ వెంగళరావు, చివరకు శ్రీ పి. వి. నరసింహారావుగారలు తమ తమ స్వంత పత్రికాలలో, షరతులులేని సమైక్య రాష్ట్రానికి కొన్నిరోజులలో తాము సంసిద్ధుల మేనని చెప్పారు. అప్పుడే ప్రధానమంత్రి "షరతులులేని సమైక్యరాష్ట్రమంటే తెలంగాణా ప్రజలు ఒప్పుకుంటారా ?" అని అనుమానం వెలిబుచ్చారు. అప్పటినుండి మరలా పి. వి. గారు తిరుక్కున్నారు. కొన్ని షరతులతో సమైక్యరాష్ట్రం కావా లంటున్నారు.

ఇవన్నీ చూస్తుంటే నాకు అనిపించేది ఏమిటంటే, నిజంగా ప్రధానమంత్రి రాష్ట్ర రాజకీయ నాయకులను నమ్ముతారా? సమస్య పరిష్కార మార్గాన్వేషణ వీరిపై వదిలి పెడుతారా? సమైక్యతావాద నాయకులు సూచించబోయే మార్గము, అది ఏకాభిప్రాయమైనా ప్రధానమంత్రి ఒప్పుకుంటారా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఆమె నిర్బంధ సమైక్య రాష్ట్రాన్ని తెలంగాణా ప్రజలు ఒప్పుకోకపోవచ్చు అని చెప్పటం చూస్తే, తర్వాత హోంశాఖామాత్యులు శ్రీ దీక్షిత్‌గారు చెప్పిన మాటలు చూస్తే ఆమెకు వేరేఆలోచన వున్నట్లు తెలుస్తుంది. బ్రహ్మానందరెడ్డిగారు చెప్పే షరతులులేని సమైక్య రాష్ట్రానికి ఆమె అంగీకారము, ప్రోద్బలమూ వుంటే, శ్రీ పి. వి. నరసింహారావుగారు ఎలా ఎదురు చెప్పగలరు? ఏది ఏమైనా కొన్ని షరతులంటే దారి అని ఎలా పట్టుబట్టగలరు? అందుచేత ప్రధానమంత్రి శ్రీ రెడ్డిగారు చెప్పే షరతులు లేని సమైక్య రాష్ట్రవాదాన్ని ఒప్పుకోరు అనిపిస్తుంది.

రాష్ట్ర రాజకీయ నాయకులు, ప్రత్యేకవాదులు, సమైక్యతావాదులు ఇరువురు కూడా రాష్ట్రపతి పాలన వల్ల ప్రజలకు, ప్రజాప్రతినిధుల సేవ లేకుండా పోయినందువల్ల పరిస్థితి అధ్వాన్నంగా అయిందని, అందుచేత వెంటనే రాష్ట్రపతి పాలన తొలగించి, ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ఎంత గోల చేస్తున్నా, ప్రవేస్సురాలు కాక, రాష్ట్రపతి పాలన పొడిగించే ఉద్దేశం చూపడం, రాష్ట్ర రాజకీయ నాయకులకు ఆశనిపాత మయింది. ఇందులో ఒక్క విషయం ప్రతి ఒక్కరూ గమనించాలి. రాష్ట్రపతి పాలనకు ప్రజలు వ్యతిరేకులు కారు. పదవిలేకుండా పోయిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు మాత్రమే వ్యతిరేకత కనబరుస్తున్నారు.

పై విషయాలన్నీ గమనించి రాష్ట్ర రాజకీయ నాయకులు కొంతమందికిచేసే ఆర్భాటాలు, తీసే పరుగులూ చూస్తే, ప్రధాన మంత్రి షరతులులేని సమైక్య రాష్ట్రానికి అనుకూలత కనబరచుటలేదని, ప్రస్తుత రాష్ట్ర నాయకత్వంపై విశ్వాసం లేదని,

ఈ సమస్య మరల మరల తలెత్తకుండా శాశ్వత పరిష్కారమార్గంఅమలుపరచగలదనితోస్తుంది. ఆ పరిష్కారమార్గమే రాష్ట్ర విభజన కావాలని ఆశిస్తున్నాను. అప్పుడే ఈ సమస్య మరలా తలెత్తకుండా పోతుంది. సమస్యకు ఎవ్వరే పరిష్కారమార్గం చూపినా రాష్ట్ర విభజన వినా మరేపద్ధతికి ఆంధ్రప్రజ అంగీకరించదని మనవి చేసుకుంటున్నాను.

మాదాల జానకిరాం,
వ్యవస్థాపకుడు ఆంధ్రసేన.
నుంకర మురళీధరరావు,
కృష్ణాజిల్లా ఆంధ్రసేన
అధ్యక్షులు.

కేంద్ర, రాష్ట్ర నాయకుల చొరవ అవసరం

ఆర్యా, సమైక్యాంధ్ర ప్రదేశ్‌లో గౌరవప్రదంగా సమానావకాశాలను, సమాన హక్కులను అనుభవించుచూ, జీవించడానికి వీలు కల్పించే పరిష్కారాన్ని మాత్రమే ఆంధ్ర ప్రజలు అంగీకరింపవచ్చును. ప్రధానమంత్రి నవంబరు 27 నతేదీన ప్రకటించిన, పంచసూత్ర పథకంలో కొద్ది మార్పులుచేసి రాజధానీనగరంలో మాత్రం విచక్షణను తొలగించే పరిష్కారం అమలు జరపయత్నించితే ప్రత్యేకరాష్ట్ర ఆందోళన తిరిగి ప్రారంభంకాకతప్పదు. అంటూ తాము ది. 3—6—'73 "ఆంధ్ర సమైక్యతావాదుల కర్తవ్యం" అన్న సంపాదకీయంలో చేసిన విశ్లేషణాత్మకమైన హెచ్చరిక ఏకమొత్తం ఆంధ్రప్రాంత ప్రజల అభీష్టాన్ని యథాతథంగా నిర్ద్వంద్వంగా ప్రకటిస్తున్నది. అయితే, మీరే తమ సంపాదకీయాంతరంలో అన్నసిధంగా కేంద్రం ప్రస్తుత తరుణంలో ఆంధ్ర సమస్య విషయమై చొరవతో పని చేసి, పరిశీలన జరిపి, పరిష్కారాన్వేషణకు పూనుకునే సంకల్పంతో వ్యవహరిస్తున్నప్పటికి తానై మరొక ప్రతిపాదనను తెచ్చి ఆంధ్రప్రాంత ప్రజానీకంనుండి మరోసారి వైమనస్యాన్ని పొందగల సాహసానికి దిగే స్థితిలోమాత్రం లేదు.

మరి అలాంటి స్థితిలో, అటు కేంద్రం పరిశీలనా విషయమై చొరవ— పరిష్కారం విషయమై ఆసక్తి చూపటం వరకే తన దోరణిని పరిమితం చేసుకొని అందుకు అనువైన పరిష్కారాన్ని, మార్గాంతర పథకాన్ని ప్రతిపాదించే సాహసం చేయటానికి సిద్ధపడకుండా వుంటున్న సంక్లిష్ట సమయంలో మీరు తమ సంపాదకీయాంతంలో పేర్కొన్నట్లుగా "తెలంగాణావారికి ఏవిషయంలోనూ అన్యాయం జరగని, ఆంధ్రప్రాంతం వారి ఆత్మగౌరవానికి భంగకరంగానిఆంధ్ర ప్రాంతంవారి న్యాయమైన కోర్కెల నన్నింటిని మన్నించగల పరిష్కారం షరతులులేని సమైక్యాంధ్రప్రదేశ్ పరిధిలో సాధ్యమవుతున్న సమయంలో — ఆంధ్ర ప్రాంతానికి చెందిన సమైక్యతావాదులు అందుకు భిన్నమైన పరిష్కారాన్ని సమర్థించితే ఆంధ్రప్రాంతానికి తీరనిద్రోహం చేసినవారే అవుతారు. వీరిని ప్రజలు క్షమించరు. అయితే ఇంతటి వివరంగా తాము చేసిన హెచ్చరికలు తీ కుహనా సమైక్యతావాదులు కేవలంగా పెడచెవిని పెట్టగల స్పష్టమైన సూచనలు సాక్షాత్తుగా కనిపిస్తున్నమాట కదనలేం.

కేంద్రం తానై ఏలాంటి చొరవ తీసుకోకపోవటంమాట అలాగుంచి, తనకు తానుగా ప్రతిపాదనలను చేయజాలని స్థితిలో ఆంధ్ర రాజకీయరంగంలోపరస్పరవిరుద్ధ వికృత పరిస్థితులెంతకాలం యిలా [illegible] యున్న మవులిక రాజకీయ విశేషాన్నిగూర్చి సమూల పరిశీలనమైనా జరపకపోగా, పోనీ కనీసం కేంద్రం తానై స్వతంత్రించి ప్రతిపాదనలు చేయు సాహసింపజాలని స్థితిఅనరాగా ఆంధ్రనాయకత్వం నానాటికీ "అమ్మ పెట్టా పెట్టదు, అడుక్కు తిననివ్వదు" దోరణిలో ఆంధ్రులను మిగిల్చివేసి, అనివార్యంగా రాజకీయ అస్థిరత్వంతో ముడిపడి నడుస్తున్న ఆర్థిక సామాజికాది ప్రగతి కార్యాల సమస్యల్ని ఎప్పటికప్పుడు 'రెడ్డొచ్చె మొదలిడు' చేయిస్తూంటూ అభ్యున్నతి పథాన్ని అధ్వాన్నం చేసుకోవటానికి, అపురూపమూ, అమూల్యమూ అయిన జాతి భవిష్యత్తు మొత్తాన్నే ఎప్పటికప్పుడు ఇలా మూలా బలిపీఠాలకు బలిచేస్తూ రావటానికి ఎంతవరకు ఆంధ్రులకు శక్తిస్తోమతలు చాలినన్నిగావుంటున్నాయి అన్నది ఆలోచన చేయుట. ఆంధ్రుల అసహాయస్థితిని గమనించగల ప్రతి ఆంధ్ర మేధావి కర్తవ్యంకాదా

అనలేనమయ్యొ మొత్తాన్నినరి కొత్తదృష్టితో తొ పరిశీలించి, యావత్తు విషయానికీ మరో క్రొత్తరూపునంతరించి,పరిష్కారమార్గంలో జరిగే ఆలోచనలనే పూర్తిగా మాతృవక్కలో సాగించుట నేడు ఎంతైనా అవసరం.

అయితే అందుకు తగిన ఉద్యమ సమాఖ్య భావబలం, కార్యనిర్వహణా కౌశలం — ప్రజా సంకేమ సాహూ సంపత్తి పూర్తిగా ఎర నెలకొల్పి ఒకానొక వ్యూహం అట కేంద్రం వుండిగాని ఇటు ప్రాంత నాయకత్వంనుండి గాని అంకురించ పోనికి తీవాటంటి మేధావి వర్గాలవారి మోహరింపు, పాలింపు సావకాశాన్ని స్థాయుని మాత్రం ఈ క్షణంలో ఆశిస్తున్నాను.

ఆందుకే ఇంతటి విశ్లేషణాత్మకంగా తాము చూపిన ఎంట వివరాల, చేసిన విచక్షణల సమన్వయపంచకుండాఉండలేక పోతున్నాను.

—[illegible]
విజయవాడ.

గూఢచారి కారిగిన్ విలియమ్సన్, ఆర్చి గుడ్విన్



చిల్లర నాణాల కొరత నివారణకు తీవ్ర కృషి

న్యూఢిల్లీ, జూన్ 10 : ప్రభుత్వ టంకశాలలు అహోరాత్రాలు పనిచేస్తున్నప్పటికీ దేశంలో ఏర్పడిన చిల్లర నాణాల కొరత ఇంకాతీరలేదు. ఈ సమస్య యిప్పట్లో పూర్తిగా పరిష్కారం అయ్యేటట్లుగా కన్పించడం లేదు.

చిల్లర నాణాముల కొరత కొన్ని ప్రాంతాలకే పరిమితమై వున్నదని, ఆ ప్రాంతాలకు నాణాలను తరలిస్తే సమస్య పరిష్కారం కాగలదని చిల్లర నాణాల ఉత్పత్తి, పంపిణీ విషయాలను నిర్వహించే అధికారులుభావించారు. అయితే ఈ నాణాల కొరత సమస్య తిరిగి అదే ప్రాంతంలోగాని, మరొక క్రొత్త ప్రాంతములో గాని తలెత్తుతున్నది.

1973—74 లో రు. 37 కోట్ల విలువగల చిన్న నాణాలను జారీ చేయాలని అంచనా. అయితే గత ఏడాది వేసుకున్న అంచనాలను, చివరకు జారీ చేసిన నాణాల సంఖ్యను బట్టి చూస్తే టంకశాలలు ఈ లక్ష్యాన్ని పెరుకోనటం ఇబ్బందిగానే కన్పిస్తున్నది.

గత ఏడాది రు. 28.25 కోట్ల విలువగల 2,230 మిలియన్ల చిల్లర నాణాలు అవసరమై వుండగా, రు. 27.59 కోట్ల విలువ మేరకు 100 మిలియన్ నాణాలను టంకశాలలు ఉత్పత్తి చేశాయి.

బొంబాయి, అలీపూర్, హైదరాబాద్ల లోని టంకశాలలు చిల్లర నాణాల కొరత తీర్చడానికి 1971—72 నుంచి తమ ఉత్పత్తిని హెచ్చించాయి. 1969—70 లో 386 మిలియన్లనాణాలుతయారు కాగా, 1970—71 లో 577 మిలియన్ల నాణాలు 1971—72 లో 631 మిలియన్ల నాణాలు, 1972—73 లో 2,100 మిలియన్ల చిల్లర నాణాలు తయారైనాయి. నాణాలను అధికంగా ఉత్పత్తి చేయుడానికి నాణాలను కరిగించకుండా నిరోధించడానికి, ఆ నాణాల తయారీలో ఉపయోగించే లోహంలో మార్పులు చేశారు.

ప్రస్తుతం రోజుకు దాదాపు 7.5 మిలియన్ల నాణాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఈ ఏడాది అదనంగా యంత్రాలను తీసుకువచ్చి ఈ ఉత్పత్తిని 8 లేక 8.5 మిలియన్ నాణాలను పెంచనున్నారు. దీనికోసం ప్రభుత్వం ఈఏడాది రు. 1.53 కోట్లు మొత్తము వెచ్చించాలని సంకల్పించింది. (గత ఏడాది రు. 10.69 కోట్లు వెచ్చించడం జరిగింది)



న్యూఢిల్లీ రామకృష్ణపురంలో నిర్మించిన ఉత్తర స్వామి మలై దేవాలయ శిఖరంపై జూన్ 7న తేదీన కంచికామకోటి పీఠాధిపతి శంకరాచార్య శ్రీ జయేంద్ర సరస్వతిస్వామికి కుంభాభిషేకం చేస్తున్నప్పటి చిత్రం.

ధాన్యం సేకరణ ధర క్వింటాల్ కు రు. 63 గా నిర్ణయించాలని సిఫారసు

ఖరీఫ్ సీజన్ పై వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్ సూచనలు; నివేదికపై ముఖ్యమంత్రులతో చర్చల తర్వాత కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 10 : 1973—74 ఖరీఫ్ సీజనులో మేలురకం ధాన్యం సేకరణ ధరను దేశమంతటా క్వింటాల్ కు రు. 63 గా నిర్ణయించాలని వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్ సిఫారసు చేసింది. జొన్న, మొక్కజొన్నల సేకరణ ధరను క్వింటాల్ కు రు. 63 గాను, సజ్జల ధరను రు. 65 గాను, రాగుల ధరను రు. 62 గాను, నిర్ణయించాలని కూడా కమిషన్ సిఫారసు చేసింది.

వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్ తన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. జూన్ 14 న జరుగనున్న ముఖ్యమంత్రుల సమావేశంలో ఈ సిఫారసులపై చర్చలు జరిగిన అనంతరం ఈ నివేదికపై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొంటుంది.

గత సంవత్సరం ఖరీఫ్ సీజనులో మేలురకం ధాన్యం సేకరణ ధర క్వింటాలుకు రు. 51 నుండి రు. 56—25 వరకు ఉంది. సజ్జ మొక్కజొన్నల ధర రు. 55 ఉన్నది. వీటితో పోల్చిచూసినట్లయితే ఈసంవత్సరం కమిషన్ సిఫారసు చేసిన ధరలు చాలా ఎక్కువే.

ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ లో కాయధాన్యాల సేకరణకు,వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్ ఒక లక్ష్యాన్ని సూచించలేదు. నర్సే ఖరీఫ్ సీజను నుండే బియ్యం టోకు వాణిజ్యాన్ని కూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడానికి నిర్ణయం జరిగిన దృష్ట్యా, సేకరణకు వేరే లక్ష్యాన్ని నిర్ణయించుకొనడం అవసరమని కమిషన్ భావించినట్లు తెలుస్తున్నది.

అయితే, గత సంవత్సరం ఖరీఫ్ సీజనులో ప్రభుత్వం సేకరించిన ధాన్యం కంటే ఈ ఖరీఫ్ సీజనులో మొత్తం రెట్టింపు ధాన్యాన్ని సేకరించడం అవసరం కాగలదని కమిషన్ భావిస్తున్నది.

ముతకధాన్యాల ధరలు

ముతకధాన్యాలధరలను స్థిరీకరించడం అవసరమని, అయితే, ప్రస్తుతపు అధిక ధరల దృష్ట్యా ఈ స్థిరీకరణ అసాధ్యం అవుతున్నదని, కమిషన్ తన నివేదికలో పేర్కొన్నది. ముతక ధాన్యాలధరల స్థిరీకరణజరిగినట్లయితే—గోధుమ ధరలకు, ఇతర ధాన్యాల ధరలకు ప్రస్తుతం ఉన్న వ్యత్యాసం తగ్గిపోయే అవకాశం ఉన్నదని కమిషన్ భావిస్తున్నది. అందువలన ముతక ధాన్యాల ఉత్పత్తి జరిగే భూములకు పటిష్టమైన ఇరిగేషన్ వసతులను కల్పించడం ద్వారా వీటి ఉత్పత్తిని అధికంచేసి, ధరల స్థిరీకరణకు చర్యలు తీసుకోవాలని కమిషన్ ప్రభుత్వానికి సూచించింది.

ధాన్యం సేకరణ ధరను మార్కెట్ ధరకంటేతక్కువగా నిర్ణయించినట్లయితే రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వానికి విక్రయించడానికి బదులుగా చిన్న చిన్న మిల్లర్లకే విక్రయించే ప్రమాదం ఉన్నదని కమిషన్ హెచ్చరించింది.

ధాన్యం సేకరణ ధరలు ఒక్కొక్క రాష్ట్రములో ఒక్కొక్క విధంగా నిర్ణయించే విధానాన్ని పంజాబు, హర్యానా ప్రభుత్వాలు విశితంగా విమర్శించినాయి. ఈ రెండు రాష్ట్రాలలోకూడా వరిఎక్కువగా పండుతున్న దృష్ట్యా ఈ రాష్ట్ర ప్రభుత్వాల వాదనను కూడా వ్యవసాయోత్పత్తుల ధరలకమిషన్ ముఖ్యంగా పరిగణించి, చివరకు దేశమంతటా ధాన్యం సేకరణకు ఒకే ధరలను నిర్ణయించాలని సిఫారసు చేసింది.

దేశంలో ఆహార ధాన్యాల నిల్వలు ఈ సంవత్సరం తక్కువగా ఉన్నందున ముఖ్యంగా పంపిణీ యంత్రాంగాన్ని పటిష్టం చేయడం అత్యవసరమని కమిషన్ సూచించింది.

ఖరీఫ్ సీజనులో ఆశించిన మేరకు 6.7 కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి పెరిగినప్పటికీ పంపిణీ యంత్రాంగం పటిష్టంగా లేకపోయినట్లయితే ఆహార రంగంలో చిక్కులను ఎదుర్కొనవలసి వస్తుందని కమిషన్ హెచ్చరించింది.

6 చోట్ల విద్యుదుత్పత్తి కేంద్రాలు

5 వ ప్రణాళికలో ఏర్పాటు

మదురై, జూన్ 10: దేశంలోని ఆరు ముఖ్య ప్రాంతాలలో వేయి మెగావాట్ల శక్తిగల విద్యుదుత్పత్తి కేంద్రాలను అయిదవ ప్రణాళికా కాలంలో నెలకొల్పే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తున్నదని, అయితే యీ ప్రాంతాలను ఎన్నికచేసే కమిటీ తన నివేదికను యింకా పూర్తి చేయలేదని తమిళనాడు విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ ఒ. పి. రామన్ నేడిక్కడ విలేఖరులకు తెలియజేశారు.

తమిళనాడు ప్రభుత్వం రాష్ట్రంలో ఏడు చిన్న తరహా విద్యుత్ కేంద్రాలను నెలకొల్పాలని కోరూ, కేంద్రానికి ప్రతిపాదనలు చేసింది. ఈ విషయమై యింకా వివరాలను అందజేయవలసినదిగా కేంద్రం కోరింది అని ఆయన వివరించారు

జలవిద్యుత్ కేంద్రాలుగల ప్రాంతాలలో వర్షాలు పడుతున్నందువల్ల వచ్చే వేలనాటికి రాష్ట్రంలో విద్యుత్ఉత్పత్తి పరిస్థితి మెరుగు కాగలదని, అప్పుడు విద్యుత్ సరఫరాకోతలపై అంక్షలు తొలగించే అవకాశం ఉంటుందని శ్రీ రామన్ స్పష్టీకరించారు.

అధీనరేఖ ఆవలివైపున రజాకార్ల రహస్య స్థావరాలు

పాకిస్తాన్ కొత్తవ్యూహం: పారామిలిటరీ దళాలకోసం కీలకరంగాలనుంచి సైన్యాల ఉపసంహరణ

శ్రీనగర్, జూన్ 10: జమ్మూ, కాశ్మీర్ లో అధీనరేఖకు ఆవలివైపు వున్న కీలకమైన రంగాల పొడవునా పారా మిలిటరీ దళాలకు స్థానం కల్పించే నిమిత్తం పాకిస్తాన్ సైన్యం ఇప్పుడు సరిహద్దుప్రాంతాలను ఖాళీ చేస్తున్నట్లు తెలుస్తున్నది. సరిహద్దు పొడవునా కీలకమైన రంగాలలో ప్రస్తుతం పారా మిలిటరీ దళాలను పాకిస్తాన్ మోహరిస్తున్నది.

ఆక్రమిత కాశ్మీర్ నుంచి తిరిగివచ్చిన కొన్ని కుటుంబాలవారు ఈ సమాచారాన్ని, ప్రస్తుతం బారాముల్లా జిల్లాలోవియూరి రంగంలో పర్యటిస్తున్న రాష్ట్రమంత్రి శ్రీ మస్త్ మహమ్మద్ సయ్యద్ వెంట వున్న పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

అధీన రేఖకు ఆవల ఇండియావైపు ఆశ్రయం పొందే నిమిత్తం ఆక్రమిత కాశ్మీర్ నుంచి ఇటీవలే తప్పించుకొని పోయిన 17 కుటుంబాలలోని కొందరు ఈ విషయాన్ని విలేఖరులకు వెల్లడించడం జరిగింది.

గత రెండు నెలలుగా అనేక కుటుంబాలవారు ఆక్రమిత కాశ్మీర్ నుంచి సరిహద్దును దాటి వచ్చి, యూరీ, తోరోగినా, కేరన్ రంగాలలో నివాసం ఏర్పరచుకొన్నారు.

వారిలో అధిక సంఖ్యాకులు 1965, ఆ తర్వాత 1971 యుద్ధ కాలంలో ఆక్రమిత కాశ్మీర్ కు పారిపోయిన వారేనని తెలుస్తున్నది.

ఆక్రమిత కాశ్మీర్ నుంచి పారిపోయి వచ్చినవారు చెప్పిన సమాచారం నిజమేనని పత్రికా విలేఖరులకు ధ్రువపడింది. పాకిస్తాన్ అగ్రశ్రేణి పొడవునా అనే వద్ద తిలో నిర్మించిన అనేక కుటీరాలను విలేఖరులు స్వయంగా తిలకించారు.

కొండలలో వివిధ ఎత్తులలో ఒకదానికి మరొక దానికి మధ్య 50 మీటర్లదూరం వుంచి, ఈ కుటీరాలను నిర్మించినట్లు కానవస్తున్నది. "ఆ ప్రాంతంలో నివసించే "గుజ్జార్" తెగవారి గుడిసెల మాదిరి ఈ కుటీరాలు మామూలుగా కనిపిస్తాయి. కాని జాగరూకతతోపరిశీలిస్తే ఈ కుటీరాలకు కిటికీలు, తలుపులు వుంటాయి. గుజ్జార్ల ఇండ్లకు, వీనికి ఇదొక్కటి మాత్రమే తేడా. వివిధ దిక్కులకు తుపాకులను సారించే నిమిత్తం ప్రత్యేకంగా ఈ కిటికీలకు, తలుపులను నిర్మించారు. ఇతరులకు ఇది సాధారణ'గుజ్జార్'ల గుడిసెలుగా కన్పించేటట్లు చేయుడానికి పాకిస్తాన్ సైన్యాధికారులు అనేకరకాల ఏర్పాట్లు చేసినట్లు కూడా ఈ పరిశీలనలో విదితమవుతున్నది.

ఢిల్లీ, ఢాకాల సంయుక్త ప్రతిపాదనలపట్ల పలుదేశాల ఆసక్తి

శ్రీ సిద్దికీ వెల్లడి

ఢాకా, జూన్ 10 : భారత ఉపఖండంలోని సమస్యల పరిష్కారానికై ఇండియా—బాంగ్లాదేశ్ల సంయుక్త ప్రతిపాదనలపట్ల అనేకదేశాలు ఆసక్తి చూపుతున్నట్లు బాంగ్లాదేశ్ ప్రధానికి ప్రత్యేక దూతగా ఇటీవల పాశ్చాత్య దేశాలలో పర్యటించి వచ్చిన శ్రీ ఎస్. ఆర్. సిద్దికీ నిన్న తెలియజేశారు. శ్రీ సిద్దికీ నెలరోజులపాటుపాశ్చాత్యదేశాలలో పర్యటించిన అనంతరం నిన్ననే తిరిగి ఢాకాకు చేరుకున్నారు.

"ఉపఖండంలోని సమస్యల పరిష్కారానికి ఇండియా, బాంగ్లాదేశ్ల సంయుక్త ప్రతిపాదనలే వాస్తవిక పరిస్థితికి అనుగుణమైన చర్యలను సూచిస్తున్నట్లు పలు దేశాలు భావిస్తున్నాయి అని శ్రీ సిద్దికీ అన్నారు.

పాక్ యుద్ధ ఖైదీలపై విచారణ జరిపే అధికారం బాంగ్లాదేశ్ కు ఉన్నదని పలుదేశాలు అంగీకరించినా యని కూడా శ్రీ సిద్దికీ తెలియజేశారు. ఉపఖండంలోని సమస్యల పరిష్కారానికి తాను సిద్ధమైనంతగా తోడ్పడ గలనని అమెరికా అధ్యక్షుడు నిక్సన్ హామీయిచ్చినట్లు శ్రీ సిద్దికీ వెల్లడించారు. ఆయన న్యూయార్కులో ఐక్యరాజ్య సమితి కార్యదర్శి వాల్డ్ హైమ్ ను కూడా కలుసుకున్నారు.

జూలై 1న వరంగల్లులో బలహీనవర్గాల సమాఖ్య ప్రాంతీయ మహాసభ

హైదరాబాద్, జూన్ 10: అఖిల భారత అల్పసంఖ్యాకవర్గాల, బలహీన వర్గాలసమాఖ్య 3 వ ప్రాంతీయ మహాసభ జూలై 1 వ తేదీన వరంగల్లులో జరుగుతుంది.

మాజీ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి ఈ మహాసభకు అధ్యక్షత వహిస్తారు.

సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రామస్వామి అధ్యక్షతన ఆహ్వానసంఘం ఏర్పాటయింది.

యు. పి. పరిస్థితిపై నిర్ణయం వాయిదా

1 వ పేజీ తరువాయి

కావచ్చునని లేదా తమ మంత్రివర్గ సహచరులలో ఎవరో ఒకరు నైనిటాల్ వెళ్లి, ఆయనను కలుసుకోవచ్చునని శ్రీ కమలాపతి త్రిపాఠి అన్నారు.

నిర్ణయం వాయిదా వడడానికి కారణమేమిటని ప్రశ్నించగా, "నిర్దిష్ట కారణం ఏమీ లేదు. కాని సమస్య చాలా క్లిష్టమైనది. అన్ని దృక్కోణాలనుంచి సమస్యను పరిశీలించడం జరుగుతున్నది" అని ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు.

మొత్తం వ్యవహారం గురించి చర్చించడానికి అవసరమైతే, కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని తాను ఏర్పాటు చేసే అవకాశం లేకపోలేదని శ్రీ త్రిపాఠి తెలియజేశారు.

హైద్రాబాద్ లో హిందుస్తాన్ ఏరోనాటిక్స్ సిబ్బంది ప్రదర్శనలు

హైదరాబాద్, జూన్ 10. హైదరాబాద్ డివిజన్ హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఉద్యోగులు వెంటనే తాత్కాలిక సహాయాన్ని చెల్లించాలని, ఇతర కోర్కెలను పరిష్కరించాలని, కోరుతూ నిన్న నేడు ఫ్యాక్టరీ మెయిన్ గేటు ముందు ప్రదర్శనలు జరిపారు.

అఖిలభారత హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ట్రేడ్ యూనియన్ల సమన్వయ సంఘం ఆదేశం ప్రకారం జూన్ 30న లాంచనంగా సమ్మె జరిపే విషయన్ని యూనియన్ తర్వాత నిర్ణయించగలదని, కార్మికుల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. మోహన్ రావు తెలిపారు.

తమ యూనియన్ గత ఫిబ్రవరి 21 వ యాజమాన్యానికి కోర్కెల పత్రాన్ని సమర్పించినా ఇంతవరకూ దానిపై ప్రాథమిక చర్చలు కూడా ప్రారంభంకాలేదని ఆయన చెప్పారు.

నవలా రచయిత జాన్ గ్రీసీ మృతి

శాలిస్బరీ, జూన్ 10: ప్రఖ్యాత డిటెక్టివ్ నవలా రచయిత జాన్ గ్రీసీ నిన్న మరణించారు. ఆయన వయస్సు 64సంవత్సరాలు. జాన్ క్రీసీ మొత్తం 560 పుస్తకాలు వ్రాశారు, వీటిలో అధిక భాగం డిటెక్టివ్ నవలలు.

గృహబలం

12-6-73 మంగళవారం

శ్రీ ప్రమాదీచ జ్యేష్ఠ బహుళ ద్వాదశి రాత్రి 8—0 కు, స్వాతి సాయంకాలం 4—30 కు, రామలక్ష్మణ ద్వాదశి, కూర్మజయంతి, ఈరోజు రాత్రి గం.8—00 తరువాత వర్జ్యం, దుర్ముహూర్తములు గమనించి ప్రయాణములు చేయవచ్చును.

మేషం : వృత్తి ఉద్యోగాలు లాభసాటిగా వుంటాయి. ముఖ్య వ్యవహారాలు ఈ రోజు పూర్తి చేయుట మంచిది. భౌతిక జీవితంపై ఆసక్తి చూపుతారు. ప్రయత్నాలు నెరవేరుతాయి.

వృషభం : త్రిప్పట — శ్రమ గల కార్యాలు కూడా కొన్ని నెరవేరుతాయి. వృత్తి ఉద్యోగాలలో గుప్తమార్గాల ధనాదాయం వుంటుంది. ప్రయాణావసరా లుంటాయి. ముఖ్య కార్యాలు రేపు పుదయం లోపుగ పూర్తి చేయుండి.

మిథునం : బాధ్యతకల కార్యాలు కూడా పట్టుదలగా సాధిస్తారు. వృత్తి ఉద్యోగాలలో శ్రమానంతరం ఫలితం పొందుతారు. విలాసాలు, విందులు అనుభవిస్తారు.

కర్కాటకం : అనుకూలమయిన రోజు. వృత్తి ఉద్యోగాలలో బాధ్యతలు నెరవేర్చి ఫలితం పొందుతారు. వ్యవహారా లున్నా హాని వుండదు. శత్రువులున్నా లొంగి వుంటారు.

సింహం : వృత్తి ఉద్యోగ రంగాలలో ప్రత్యర్థుల పోటీని తట్టుకుంటారు. తగిన విధంగా ఆర్థిక లాభం వుంటుంది. ఒకసమాల వైరాగ్యం దాగివున్నా విలాసాలలో మునిగిపోతారు.

కన్య : బంధుమిత్రుల బాధ్యత లుంటాయి. అయినా హితువారితో ఐక్యమై పోతారు. సాహిత్య, కళా రంగాలలో మీ కృషి రాణిస్తుంది. వృత్తిలో కొంత ప్రోత్సాహం సంభవం.

తుల: అనుకూలమయిన రోజు. శత్రు,రోగ, రుణాల ప్రభావం అదుపులో వుంటుంది. వ్యవహారాలు విజయవంతంగా వుంటాయి. వృత్తి ఉద్యోగాలు అభివృద్ధిదాయకంగా వుంటాయి.

వృశ్చికం : కుటుంబ ఆరోగ్య సమస్యలలో సతమతమవుతారు. వృత్తి పుద్యోగాలు శ్రమకరంగా వుంటాయి. వ్యయ ప్రయాసలు గల కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రయాణ సూచన లున్నాయి.

ధనుస్సు : నీరసం, వళ్లు నొప్పులు వుంటాయి. కాని అంతమాత్రం చేత మీ కార్యక్రమాలు ఆగవు. పట్టుదలతో వాటిని నిర్వహిస్తారు.వృత్తిలో ఫలితం వుంటుంది.

మకరం : వ్యయ ప్రయాస లున్నా ప్రయత్నాలు నెరవేరుతాయి. నూతన వస్తువులకు, విలాసాలకు అధిక వ్యయం చేస్తారు. వృత్తిలో గుప్తమార్గాల ధనాదాయం వుంటుంది.

కుంభం : అనుకూలమయిన రోజు. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. శుభవార్తలు వింటారు చేసిన ప్రయత్నాలు నెరవేరుతాయి.

మీనం : వృత్తి ఉద్యోగాలలో శ్రమానంతర ఫలితం వుంటుంది. వ్యయ ప్రయాస లున్నా కార్యక్రమాలు అనుకూలిస్తాయి. ప్రయాణ సూచన లున్నాయి.

కృష్ణాడెల్టా భూములకు నీరు విడుదల

విజయవాడ, జూన్ 10: కృష్ణాడెల్టా క్రిందనున్న 11 లక్షల ఎకరాలకు నేటి మధ్యాహ్నం ఇక్కడ కృష్ణాబరాజ్ నుండి నీటిని విడుదలచేశారు. ఏప్రిల్ మొదటి వారంలో కాలువలను మరమ్మత్తుల నిమిత్తం కట్టివేశారు. బందరుకాలువ, రైవస్ కాలువ, ఏలూరు కాలువలు తిరిగి చాలారోజుల తర్వాత కృష్ణానదీ జలాలతోనిండి ముమ్మరంగా ప్రవహిస్తూ కనిపించినవి. వర్షాలు కూడా మొదలు కావడంతో కాలువలలోకి నీరువదలి పెట్టడంతో విజయవాడలో వాతావరణం కాస్త చల్లబడినదనే చెప్పాలి.

ఒరిస్సా మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ ఆధిక్యం

18 పట్టణాలలో పూర్తి మెజారిటీ

భువనేశ్వర్, జూన్ 10: రాష్ట్రంలో ఇంతవరకు ఎన్నికల ఫలితాలు ప్రకటించబడిన 30 మునిసిపాలిటీలలో కాంగ్రెసు పార్టీకి 18 మునిసిపాలిటీలలో పూర్తి మెజారిటీ లభించినట్లు ఉత్కళ్ ప్రదేశ్ కాంగ్రెసు నేడు ప్రకటించింది.

వినితోపాటు జాజ్పూ, బాలాసోర్, డెంకానల్, బారిపదా మునిసిపాలిటీలలో కాంగ్రెసు బలపరిచిన అభ్యర్థులు అభ్యర్థులు గెలుపొందినట్లు యు. పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ కన్హూచరణ్ లెంకా తెలియజేశారు.

శ్రీ బిజూపట్నాయక్ నాయకత్వంలోని ప్రగతి పార్టీ "అభివృద్ధి నిరోధక రాజకీయాలను" ఒరిస్సా ప్రజలు తిరస్కరించినట్లు మునిసిపల్ ఎన్నికల ఫలితాలు ఋజువుచేసినట్లు ఆయన పేర్కొన్నారు.

కరాచీ దినపత్రిక ఎడిటర్ అరెస్టు

కరాచీ, జూన్ 10 : ప్రతిపక్ష [illegible] కరాచీ దినపత్రిక "జసారత్" [illegible] యాక్టింగ్ ప్రింటర్ కు పాకిస్తాన్ రక్షణ [illegible] నల క్రింద నిన్న ఉదయం అరెస్టు చేశారు.

ముజిబ్ యుగోస్లావియా పర్యటన

ఢాకా, జూన్ 10 : బాంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రెహమాన్ ఒట్టావాలో జరిగే కామన్వెల్తు దేశాల ప్రధాన మంత్రుల సమావేశంలో పాల్గొన్నఅనంతరం యుగోస్లావియా కు పర్యటించనున్నట్లు ఇక్కడ అధికార ప్రతినిధి తెలిపారు.

అవసరాల ప్రాతిపదికగా రాష్ట్రాలకు నూలు పంపిణీ

ముఖ్యమంత్రుల సమావేశంలో శ్రీ చటోపాధ్యాయ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 10: వివిధ రాష్ట్రాలలో నూలు వినియోగం అవసరాల ప్రాతిపదికపై జూలై—సెప్టెంబరు క్వార్టరుకు నూలు కోటాను కేటాయిస్తారని, వాణిజ్యశాఖమంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయ నేడిక్కడ ప్రకటించారు.

20 రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో ఆయన యీవిషయం చెప్పారు. శ్రీ చటోపాధ్యాయ యీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు,

నూలు కంట్రోల్ పథకం తీరుతెన్నుల గురించి యీసమావేశంలో చర్చించారు.

శ్రీ చటోపాధ్యాయ ప్రసంగిస్తూ, "సమాజంలో బలహీనవర్గాలుగా ఉన్న చేనేతకార్మికులకు, మరమగ్గాల కార్మికులకు లాభం చేకూర్చి, ధరలను అదుపు చేయుడానికి నూలుకంట్రోల్ విధించడం జరిగింది"—అని స్పష్టంచేశారు.

అయితే యీపథకాన్ని అమలు పరచడంలో ఎదురవుతున్న వివిధ సమస్యలను అధిగమించడానికి పరిస్థితులను సమగ్రంగా అధ్యయనంచేసి, వాస్తవాలను గుర్తించవలసిన అవసరం ఉంది—అని ఆయన వివరించారు.

వ్యాపారులవద్ద దొక్కున నూలు నిలువ వుండిపోయి, విద్యుత్ కొరత నూలు ఉత్పత్తి తగ్గి ధరలు పెరిగిపోతున్న ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వంనూలుపంపిణీ కంట్రోల్ విధించింది— అని శ్రీ చటోపాధ్యాయఅన్నారు.

మూడు నెలలుగా అమలులోవున్న యీ కంట్రోల్ గురించి, వివిధ రాష్ట్రాలలో నూలు వినియోగం, పంపిణీ యంత్రాంగం, చేనేత కార్మికులకు కలిగించిన మంచి సదుపాయాలు గురించి యీ సమావేశం చర్చించింది.

ప్రణాళికాసంఘం సభ్యుడు ప్రొఫెసర్ సుఖమయ్ చక్రవర్తి వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ బి.బి. లాల్ రభితరం సీనియర్ అధికారులు కూడా యీ సమావేశంలో పాల్గొన్నారు.

దుర్భిక్ష ప్రాంతాలలో రైతులనుండి బాకీల వసూళ్ల విరమణ

ప్రభుత్వానికి శ్రీమతి జయప్రద విజ్ఞప్తి

హైదరాబాద్ జూన్ 10: గుంటూరు జిల్లాలో దుర్భిక్షానికి గురిఅయిన ప్రాంతాలలోని రైతుల నుండి తక్కావి రుణాలను, ఇతర బాకీలను వసూలు చేయుడం తక్షణమే విరమించాలని మాజీ మంత్రి శ్రీమతి జయప్రద ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రైతుల నుండి అధికారులు నిర్బంధంగా బాకీలను వసూలు చేస్తున్నట్లు వినుకొండ నియోజకవర్గంలోని పలువురు రైతులు తనకు తెలియజేశారని శ్రీమతి జయప్రద ప్రభుత్వానికి సమర్పించిన ఒక వినతిపత్రంలో పేర్కొన్నారు.

వినుకొండ వంటి దుర్భిక్ష ప్రాంతాలలో రైతుల నుండి నిర్బంధంగా బాకీలను వసూలు చేయుడం ప్రభుత్వం పూర్వం ఇచ్చిన హామీలకు విరుద్ధమని ఆమె అన్నారు.

రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయంలో పక్షులపై పరిశోధన

హైదరాబాద్, జూన్ 10: వ్యవసాయ రంగంలో పక్షుల గురించి పరిశోధనలు జరిపే కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వ విద్యాలయాన్ని భారత వ్యవసాయ పరిశోధన మండలి స్వీకరించనున్నది.

బ్రిటన్ కు చెందినప్రఖ్యాత పక్షుల డాక్టర్ డూన్ వేగన్, డాక్టర్ పీటర్ వార్డ్ లు యిక్కడ అధికారులతో చర్చలు జరిపి పక్షుల గురించి అధ్యయనం చేయుడానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అనువైనదని అభిప్రాయ పడ్డారు.

భారత వ్యవసాయ పరిశోధన మండలి ప్రతినిధి డాక్టర్ శిబారన్ బ్రిటిష్ హైకమీషన్ ప్రతినిధి కుమారి కూపర్ వారివెంట రాజేంద్ర నగర్ లో వ్యవసాయ విశ్వ విద్యాలయాన్ని సందర్శించారు.

ఆందోళన విరమణకు రైల్వేగార్డుల నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 10:రేపటినుండి నిబంధనల ప్రకారం పని అనే ఆందోళన చేయాలని లోగడ ప్రకటించిన రైల్వే గార్డులు తమ ప్రతిపాదనను నేడు విరమించారు.

రైల్వే గార్డుల సంఘంతో సంప్రదింపులు జరపడానికి అనువయిన వాతావరణాన్ని ఏర్పరిచే నిమిత్తం తమ ప్రయత్నాన్ని విరమించాలని, రైల్వేబోర్డ్ ఛైర్మన్ విజ్ఞప్తి చేసిన పిదప గార్డుల సంఘం ఈ నిర్ణయం తీసుకొన్నది.

ఇరాన్ షాతో పాక్ విదేశాంగ మంత్రి చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 10: పాకిస్తాన్ విదేశాంగ, రక్షణ వ్యవహారాల శాఖ స్టేట్ మంత్రి శ్రీ అజీజ్ అహమ్మద్ నేడు టెహరాన్ లో ఇరాన్ షాను కలుసుకున్నట్లు రేడియో పాకిస్తాన్ ప్రకటించింది.

వారి చర్చల వివరాలు తెలియరాలేదు.

సెంటో కూటమి దేశాల మంత్రుల సమావేశంలో పాల్గొనడానికి శ్రీ అజీజ్ అహమ్మద్ టెహరాన్ వెళ్లారు. అమెరికా, బ్రిటన్, ఇరాన్, టర్కీ, పాకిస్తాన్ లు సెంటో కూటమి దేశాలు.

లెబనాన్ లో కర్ఫ్యూ ఉపసంహరణ

బీరూట్, జూన్ 10: మిలిటరీ అధికారులు దేశవ్యాప్తంగా కర్ఫ్యూను ఉపసంహరించినట్లు [illegible] ప్రకటించింది.

లెబనాన్ సైనిక దళాలకు, పాలస్తీనా ప్రతిఘటనోద్యమ దళాలకు [illegible] సంఘర్షణల ఫలితంగా గత మేనెలారంభంలో ఈ కర్ఫ్యూ విధించబడింది.

నందపాల్ శిఖరారోహణ

న్యూఢిల్లీ, జూన్ 10: ఇండో— టిబెట్ యన్ సరిహద్దు పోలీసు దళానికి చెందిన 10మంది సభ్యులుగల పర్వతారోహక బృందం హిమాలయాలలోని 6207 మీటర్ల ఎత్తుగల నందపాల్ శిఖరాన్ని అధిరోహించినట్లు నేడిక్కడకు సమాచారం అందింది.

ఉత్తరప్రదేశ్ లోని పితోర్ ఘర్ జిల్లాలో త్రిశూలి శిఖరానికి తూర్పునగల నందపాల్ శిఖరాన్ని అతికష్టంమీద ఎక్కవలసివచ్చినట్లు, బృందం అపూర్వ ధైర్యసాహసాలతో ఈ విజయాన్ని సాధించిందని సరిహద్దు పోలీసుదళం అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ యం. పి. మెర్వాని తెలిపారు.

నాంఫెన్, బాటంబాంగ్ లపై కమ్యూనిస్టు దళాల దాడులు

విమానాశ్రయాలపై రాకెట్ల ప్రయోగం

నాంఫెన్, జూన్ 10: కంబోడియాలో కమ్యూనిస్టు దళాలు నేడు వివిధ నగరాలపై రాకెట్లతో భారీఎత్తున దాడులు జరిపినాయి.

నాంఫెన్ సమీపంలోని సైనిక విమానాశ్రయంపై నేటి ఉదయం కమ్యూనిస్టు దళాలు మొత్తం 12 రాకెట్లు ప్రయోగించినాయి. ఈ దాడి ఫలితంగా విమానాశ్రయంలో ఆరుగురు మరణించారని, కనీసం 18 మంది గాయపడ్డారని విమానాశ్రయం అధికారి ఒకరు తెలియజేశారు.

కంబోడియాలో రెండవ పెద్దనగరం అయిన బాటంబాంగ్ పై కూడా కమ్యూనిస్టు దళాలు నేటి ఉదయం రాకెట్లతో దాడి జరిపినాయి.

ఈ నగరంవద్దగల విమానాశ్రయంపై కమ్యూనిస్టులు మొత్తం 50 రాకెట్లు ప్రయోగించినట్లు నాంఫెన్ కు అందిన వార్తల వలన తెలుస్తున్నది. ఈ దాడి ఫలితంగా ముగ్గురుమరణించారు. 16 మంది గాయపడ్డారు. బాటంబాంగ్ నగరంపై కమ్యూనిస్టు దళాలు దాడి జరపటం ఇదే మొదటిసారి.

బాటంబాంగ్ విమానాశ్రయంనుండి పౌర విమాన సర్వీసులన్నిటినీ రద్దుచేశారు.

వియత్నాంపై పారిస్ చర్చలు

తిరిగి మంగళవారంనాడు ప్రారంభం

పారిస్, జూన్ 10 : వియత్నాం శాంతి ఒప్పందంపై ఉత్తర వియత్నాం ప్రతినిధి లిడక్ థో తో చర్చలకై తాను తిరిగి మంగళవారంనాడు పారిస్ కు రానున్నట్లు డాక్టర్ కిసింజర్ నిన్న తెలియజేశారు. లిడక్ థో తో నిన్న జరిపిన చర్చలు విఫలం అయిన తర్వాత ఆయన నిన్ననే వాషింగ్టన్ కు బయలుదేరి వెళ్లారు.

దక్షిణ వియత్నాం అంతటా పోరాటం

పర్యవేక్షక బృందం సభ్యుల సంచలనంపై ఆంక్షలు

సైగాన్, జూన్10: దక్షిణ వియత్నాం అంతటా భీకర పోరాటం చెలరేగినట్లువార్తలందిన దృష్ట్యా, తమతమ నివాసాలనుంచి బయటకు రావలదని కాల్పుల విరమణ పర్యవేక్షక బృందంలోని కూడా సభ్యులను హెచ్చరిక చేసినట్లు తెలుస్తున్నది.

పోరాటం చెలరేగిన దృష్ట్యా బయట తిరిగితే ప్రాణాలకు భద్రత లేని కారణంగా సాధ్యమైనంతవరకు నివాసాలకు అంటిపెట్టుకొని వుండవలసిందిగా అంతర్జాతీయ పర్యవేక్షక సంఘంలోని 240 మంది కెనడాసభ్యులకు చెప్పినట్లు సీనియర్ అధికారులు వెల్లడించారు.

ఇరాన్, బ్రిటన్ల చర్చలలో ఇండో-పాక్ సంబంధాలపై ప్రస్తావన

న్యూఢిల్లీ, జూన్ 10: బ్రిటిష్ విదేశాంగ మంత్రి అలెక్ డగ్లస్ హోమ్ కు, ఇరాన్ షాకు మధ్య నిన్న టెహరాన్ లో జరిగిన సమావేశంలో ఇండో — పాకిస్తాన్ సంబంధాలను గురించి చర్చించినట్లు బి. బి. సి. రేడియో వెల్లడించింది.

ఇండియా, బాంగ్లాదేశ్ లకు, పాకిస్తాన్ కు మధ్య ప్రతిష్టంభన కొనసాగడం పట్ల వారు పరస్పరం తమతమ అభిప్రాయాలను వివరించుకొన్నట్లు తెలుస్తున్నది.

పర్షియన్ సింధు శాఖలో రక్షణ పరిస్థితి గురించి కూడా వారు చర్చలు జరిపారు.

రాష్ట్రాల ప్లానింగ్ శాఖలలో ప్రత్యేక విభాగాలు

అవసరమని ప్రణాళికా సంఘం సూచన

న్యూఢిల్లీ, జూన్ 10: ఐదవ పంచవర్ష ప్రణాళికలో వివిధ రంగాలలోని పథకాలు తయారౌతోలోగా, రాష్ట్ర ప్రభుత్వ ప్లానింగ్ శాఖలలో "ఉద్యోగ వసరుల" విభాగాలను ఏర్పాటు చేసి, కార్యక్రమాలను చేపట్టటానికి సిద్ధంగా ఉంచాలని ప్రణాళికా సంఘం రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. ఈ విభాగాల నిర్వహణ కొరకై తగిన నిపుణులను నియమించటానికిసత్వరమే చర్యలు తీసుకోవాలని కూడా ప్రణాళికా సంఘం రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది.

రాష్ట్ర స్థాయిలో ప్రణాళికా పథకాలను అమలు జరపటానికి పటిష్టమైన యంత్రాంగాలు అవసరమని ప్రణాళికా సంఘం భావిస్తున్నది. ఇందుకొరకు రాష్ట్ర స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్లానింగ్ శాఖ యంత్రాంగంలో అనేకమైన మార్పులను, ప్రత్యేక విభాగాలను ప్రణాళికా సంఘం సూచించింది.

రాజ్ నారాయణ్ అరెస్టు

వారణాసి, జూన్ 10: సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ రాజనారాయణ్ నేడు తన నివాసంలో పత్రికాగోష్ఠి జరుపుతున్న సమయంలో ఆయనను పోలీసులు అరెస్టుచేశారు.

ఎస్.ఎస్. పి., ముస్లిం మజ్లిస్ లకు చెందిన విద్యార్థి కార్యకర్తలను కూడా పోలీసులు తమ కస్టడీలోకి తీసుకొన్నారు.

కోస్తా జిల్లాలలో భారీవర్షాల సూచన

హైదరాబాద్, జూన్ 10: తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో రానున్న రెండు రోజులలోను భారీ వర్షాలు పడే సూచన లున్నాయని వాతావరణ పరిశీలనా కేంద్రం నేడిక్కడ ప్రకటించింది.

తెలంగాణా, కృష్ణా, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు జిల్లాలలో మాత్రం అక్కడక్కడ వానలుపడ్డాయి.

ఉత్తరాంధ్ర కోస్తాలో ఋతుపవనాలు వీచడం ప్రారంభించాయి.

73-74 నుండి రాష్ట్ర బడ్జెట్ లో నూతన అకౌంటింగ్ పద్ధతి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్ జూన్ 10: ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ వర్గీకరణ విధానంలో 1974—75 నుండి ముఖ్యమైన మార్పులను ప్రవేశ పెడుతున్నారు. 74—75 లెక్కలలోనే కాక, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం, వెనుకటి సంవత్సరాల సవరించిన అంచనాలలో నూతన వర్గీకరణ విధానం ప్రవేశపెడతారు.

నూతన విధానం అనుసరించి ఆ యా శాఖల క్రింద జరిగిన ఖర్చులను ముందు నిర్ణయించిన పథకాల క్రింద చేర్చుతారు. ఐదవ ప్రణాళిక ప్రారంభంతోపాటు నూతన విధానం అమలులోకి వస్తుంది.

మొత్తం బడ్జెట్ అయిదురకాలుగా విభజిస్తారు. ప్రభుత్వం వ్యయాన్ని జనరల్ సర్వీసెస్, ఆర్థిక శాఖలు, సాంఘిక సంక్షేమ శాఖలు పద్దుల క్రింద విభజిస్తారు. విద్య, రైల్వే శాఖలు మొదలైన పరిపాలన శాఖల ఖర్చులను ఈ పద్దుల క్రింద చేర్చుతారు. ఈ ఖర్చులను తిరిగి ఆ యా కార్యక్రమాలు పథకాల క్రింద విభజిస్తారు. భవిష్యత్తులో వివిధ రంగాలు, కార్యక్రమాలు, పథకాల క్రింద మొత్తం ఖర్చును పెట్టుబడులను విభజిస్తారు. ఉదాహరణకు గ్రాంట్లను ఒక పద్దు క్రింద, రుణాలను మరొక పద్దు క్రింద వర్గీకరిస్తారు.

1973—74 సంవత్సరం బడ్జెట్ ను నూతన విధానం క్రింద రూపొందిస్తారు. ప్రస్తుతం ఉన్నట్లే ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల పద్దులను విడివిడిగా చూపిస్తారు. నూతన అకౌంటింగ్ విధానం గురించి జూన్ 18 నుండి 30 వరకు వివిధ డిపార్టుమెంటుల అధికారులతో చర్చలు సాగిస్తారు. గవర్నర్ సలహా దారుడు శ్రీ వి. కె. రావు నిన్న వివిధ డిపార్టుమెంటుల అధికారుల సమావేశంలో ప్రసంగిస్తారు.

నేషనల్ డిఫెన్స్ అకాడమీ ఉత్సవానికి చైనీస్ అధికారి హాజరు

పూనా, జూన్10: ఇక్కడకు సమీపంలో వున్న ఖడక్వాసలా నేషనల్ డిఫెన్స్ అకాడమీ వద్ద నేడు జరిగిన శిక్షణ ముగింపు ఉత్సవానికి ఇండియాలోని చైనా సైనిక ప్రతినిధి శ్రీ చియాంగ్ హాన్—చీ, ఆయన సతీమణి ప్రభృతులు కూడా హాజరయ్యారు.

అకాడమీ వద్ద జరిగిన ఆఫీసర్ల శిక్షణ ముగింపుఉత్సవానికి చైనీస్ అధికారులు హాజరు కావడం 1962 తర్వాత ఇదే ప్రథమం.

అకాడమీలో విజయవంతంగా శిక్షణ పూర్తిచేసిన కాడెట్లు సమర్పించిన సైనిక వందనాన్ని సైనికదళ సిబ్బంది ప్రధానాధికారి జనరల్ బేవూర్ స్వీకరించారు.

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

[illegible] రంతంలో సొంతంచెల్లింపజాలత్యం లేకుండా ఇతర వాయిదా పద్ధతులలోను 'హెూడీ' ...చగలవు. వెల్డింగ్ ట్రాన్స్‌ఫార్మర్లు, ... ప్రింటింగ్, బాండ్‌సాలు అత్యవసర ... వైతని—కాని వొక దక్షిణాదిన వేలాదిగా ... పనిచేస్తున్నాయి !! అయిదేళ్ల ... తక్షణం డెలివరీ. 'హెూడి' 68/జి ... ఆపోజిట్ స్ట్రీట్, మద్రాసు—1.

పేరు మార్పు

ఖమ్మం జిల్లా, మధిర తాలూకా కల్లూరు పోలీస్‌స్టేషన్, చంద్రుపట్లలో నెం. 1.16.2 ఇంటినివాసి శ్రీ బూరుగు అప్పయ్య కుమారుడు బూరుగు నాగులు అనబడే నేను (వయస్సు 27½ స.ము.) చంద్రుపట్ల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేయుచున్నాను. నేను నా పేరును బి.నాగేశ్వరరావుగా మార్చుకొనుచున్నానని అందరికీ తెలియజేయడమైనది. ఇట్లు, బి. నాగులు.

ప్రకటన

మీరు నిరుద్యోగులా? ఎక్కువ ఖర్చులు, విద్య, పిల్లల పెళ్ళి, ఇల్లును గురించి అలజడి చెందుతున్నారా? అయితే ఉచిత వివరాలకు వ్రాయండి "పెట్టుబడి లేకుండా తీరిక వేళలో" నెలకు రు. 400 సంపాదించుటెట్లు?

SHATI AGENCIES (A.P.
Sadar Bazar Delhi-6.

ఇందుమూలముగా అందరికీ తెలియజేయడమేమనగా, చిత్తూరు జిల్లా పుత్తూరు తాలూకా, పుత్తూరు గ్రామం లో ఆర్కోణం రోడ్డులో పెట్రోలు బంకు కాళీజాగా (కోనేరు జాగా) షుమారు యు 2—50 సెంట్లు మా కుటుంబమునకు హక్కువున్నది. సదరు జాగాను మా అన్న కోరెళ్ళ పరంధామయ్య, మానాయనమ్మ కోరెళ్ళఆదిలక్ష్మమ్మ గారలు అమ్మదలచినట్లుగా తెలియుచున్నది. సదరు జాగాలో నాకున్న పూర్తి హక్కు యున్నది నా అనుమతి లేకుండా సదరు జాగాను అమ్ముటకు మా అన్నగారికి, మా నాయనమ్మగారికి హక్కులేదు అట్లు నా అనుమతిలేకుండా ఎవ్వరేని కొనుగోలు చేసిన చెల్లనేరదు.

ఇట్లు
K. M. R S. CHANDRASEKHAR.

వేలం నోటీసు

తిరుపతి మునిసిపాలిటి

తిరుపతి మునిసిపాలిటీకి చెందిన మాయేజి పోరంబు భూములను ఒక సంవత్సర కాలము అనగా 1—7—73 నుండి 30.6.74 వరకు సాగుచేసుకొను హక్కును తేదీ—22—6—73 శుక్రవారము మధ్యాహ్నము 3 గంటలు మొదలు దరినిలా తేదీలలో కమీషనరువారిచేగాని, వారి అనుమతి పొందినవారిచే గాని మునిసిపల్ ఆఫీసునందు బహిరంగముగా వేలము వేయబడును. సదరు వేలము కౌన్సిలు వారి అంగీకారమునకు లోబడియుండును.

వేలములో సవాలు చేయువారు రూ. 1000 00 లు ధరావత్తు మొత్తమును చెల్లించి సవాలు చేయవలయును. మరియు సవాలు చేయుటకు ముందు వారు నివసించు గ్రామమునకు తాసీలుదారువారిచే యివ్వబడిన సర్టిఫికెట్టు దాఖలు చేయవలయును. మునిసిపల్ ఆవరణములో స్థిర ఆస్తి గలవారి వాటి వీధి, యింటి నెంబర్లు, సర్వే నెంబరులకొరకు మూడు రోజులు ముందుగా కమీషనరువారికి దరఖాస్తు పుంచు కోవలయును.

(సం) బి. పుల్లారెడ్డి, బి.ఎ, బి. ఇ. మునిసిపల్ ఆఫీసు, మునిసిపల్ యింజనీర్ తిరుపతి అండ్ కమిషనర్ ఇన్‌చార్జి.

టెండరు నోటీసు

కర్నూలు మ్యునిసిపాలిటి

ఈ క్రింద వివరించబడిన ఐటములు 1973—74 సం. రానికిగాను సప్లయి చేయుటకు సీలువేయబడిన టెండర్లు కర్నూలు మ్యునిసిపల్ ఆఫీసులో దిగువ సంతకం చేసిన వారికి 30—6—73 తేదీ సాయంత్రం 4 గంటలలోపుగా చేరునట్లు ఆహ్వానించబడుచున్నవి అందిన టెండర్లు అదేరోజున సాయంత్రం 4—30 గంటలకు కమీషనరుగారు, అయున అధికారం పొందిన మరొక అధికారి హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును.

టెండరు షెడ్యూలు, ఇతర వివరాలు మ్యునిసిపల్ ఆఫీసు, కర్నూలులో ఆఫీసు పని దినాలు అన్ని రోజులలోను పొందవచ్చును. టెండరు షెడ్యూల్సు కర్నూలు మ్యునిసిపల్ ఆఫీసులో రు. 2—05 లు చెల్లించి తేదీ 30—6—73 సాయంత్రం 4—00 గంటలలోపుగా తీసుకోవచ్చును. గడువు తేదీ తరువాత అందిన టెండర్లు అంగీకరించబడవు.

క్ర సం. టెండరు ఐటముల వివరాలు.

1. మ్యునిసిపల్ స్కూలు మరియు చిల్లర మల్లర పన్ను ...
టెండరు డిపాజిట్: టెండరు షెడ్యూలులో వివరించబడిన విధంగా.
2. కర్నూలు మ్యునిసిపల్ మెటర్నిటి సెంటరులో వాడబడిపోయిన వస్త్రాలు (లినెన్) వగైరా ఉతికి, ఇస్త్రీ చేయుటకు.
టెండరు డిపాజిట్టు రు. 50—

మ్యునిసిపల్ ఆఫీసు, సం. కేశవ్ ప్రసాద్, కర్నూలు కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్.

ఏజంట్లు కావలెను

మా 1974 కేలండర్లు, అన్ని రకముల లేబిల్సుకు ఆర్డర్లు సేకరించుటకు ఏజెంట్లు కావలెను. చక్కని కమీషన్.

PARASAKTHI PICTURE MART,
SIVAKASI.
(Tamil Nadu)

టెండరు నోటీసులు

గ్రామ పంచాయితీ కార్యాలయం,
మొవ్వ, ది. 5—6—73

1973—74 సం.నకు ఈదిగువ తెలిపిన సామానులు సప్లయి నిమిత్తము ది 16—6—73 వ తేదీన సాయంత్రం 4 గం. వరకు మొవ్వ గ్రామ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుచేగాని, లేక వారిచే అధికారము పొందబడిన మరియొకరిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజున గం. 4—30 లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. వివరములు ఆఫీసు పనిచేయుకాలమందు తెలుసుకొనవలయును.

సి. నెం. వస్తువుల వివరం.
1. ఆర్.సి.సి. పైపులు శాస్త్రీలు
1'0 డయా 6 అ పొడవు 50 నెం.
1'.6'' „ 25 „
2'.0'' „ 12 „
వీటికి డిపాజిట్టు రు. 300—
2. బల్బులు 40 వాట్సు ఎస్.ఇ. పైపు (న్యూ (బెంగాల్ లేక జి.ఇ.సి.) 500 డిపాజిట్టు రు. 100—
3. 40 వా. ఫిలిప్సు లేక క్రాంప్టన్ 4' పొడవు ఫ్లోరోసెంట్ దీపములు 50 డిపాజిట్టు రు. 50—
4. (ఏ) పై ట్యూబ్‌లైట్లకు చోక్సు (ఉపాధ్యాయు)
శాస్త్రీలు 25
(బి) స్టార్టర్లు 25
డిపాజిట్టు రు. 25—
5 2 అడుగులు మరియు 1'—6'' అ గొట్టపు బావులకు విడి సామానులు. డిపాజిట్టు రు. 50—

ఎస్.బి. ఆర్.సి.సి. పైపులు ప్రభుత్వం వారిచే ఆమోదించబడిన కంపెనీలనుండి మాత్రమే స్వీకరించబడును.

(సం.) డి. వి. సింహాద్రిరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
మొవ్వ గ్రామ పంచాయితీ.

ఆర్. ఒ. సి. ఎఫ్.1 నెం. 1192/72
మ్యునిసిపల్ హెల్త్ ఆఫీసు, ఏలూరు.
1—4—1972

1. 1973—74 కు పౌడర్ ఆర్టికిల్సు, కన్సర్వెన్సీ ఆర్టికిల్సు వగైరా సప్లయికి సీలు వేయబడిన టెండర్లు కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు, ఏలూరు మున్సిపాల్టీచేగాని, ఆయన ప్రతినిధిచే గాని 20—6—73 తేదీ సాయంత్రం 4—00 గంటలవరకు స్వీకరించబడును. టెండర్లు కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరుచేగాని ఆయన ప్రతినిధిచే గాని అదేరోజు సాయంత్రం 4—30 గంటలకు తెరువబడును. టెండరు ఫారాలు ది. 19—6—73 తేదీవరకు అమ్మబడును.

డిపాజిట్లు వివరాలు.
సప్లయి చేయవలసిన సామగ్రి:
1. కన్సర్వెన్సీ ఆర్టికిల్స్.
టెండరు డిపాజిటు రు. 250—
2. నైట్ సాయిల్ బిన్స్.
టెండరు డిపాజిట్ రు. 300—
3. కోకోనట్ ఆయిల్ మరియు సబ్బులు.
టెండరు డిపాజిట్టు రు. 300—
4. ఉలవలు ఇతర పశుగ్రాసం ఆర్టికిల్స్.
టెండరు డిపాజిట్ రు. 500—
5. యాంటి మైలేరియా లార్విసైడల్ ఆయిల్ ఇండియా ఆయిల్ వగైరా.
టెండరు డిపాజిట్ రు. 500—
6. వంటచెరకు.
టెండరు డిపాజిట్ రు. 100—
7. గుల్లసున్నం లేదా మామూలు సున్నం.
టెండరు డిపాజిట్ రు. 300—
8. గడ్డి—సన్ హంప్
టెండరు డిపాజిట్ రు. 500—
9. ఫుడ్ ఎడల్టరేషన్ ఆర్టికిల్స్.
టెండరు డిపాజిట్ రు. 50—
10. వాక్సినేషన్ ఆర్టికిల్స్.
టెండరు డిపాజిట్ రు. 50—
11. ఇనప వాడాల సప్లయి.
టెండరు డిపాజిట్ రు. 50—
12. కన్సర్వెన్సీ బండ్లకు ఎ. డి. వి. ఎక్విప్‌మెంటు.
టెండరు డిపాజిట్ రు. 400—
13. ఆర్. సి. సి. డస్టుబిన్సు
టెండరు డిపాజిట్ రు. 300—
14. ట్రాక్టర్ ట్రెయిలర్‌కు టైర్లు, ట్యూబులు.
టెండరు డిపాజిట్ రు. 400—
15. పినైల్ గ్రేడ్ 2
టెండరు డిపాజిట్ రు. 200—
16. స్పిరిట్.
టెండరు డిపాజిట్ రు. 50—
18. బ్లీచింగ్ పౌడరు.
టెండరు డిపాజిట్ రు. 50—
19. గమాక్సిన్ 50%
టెండరు డిపాజిట్ రు. 50—
20. నూవాన్ (ఫ్లై కంట్రోలర్)
టెండరు డిపాజిట్ రు. 50—
21. రంపపుపొట్టు.
టెండరు డిపాజిట్ రు. 25—

(సం.) కె. వి. సుబ్రహ్మణ్యం,
కమీషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు.

ఒంగ్రడుమట్టి రవాణాకు

టెండరు నోటీసు

1—6—73

పేరుపొందిన ట్రాన్సుపోర్టు కంట్రాక్టరుల నుంచి దిగువ పేర్కొనబడిన చోట్లగల కార్పొరేషన్ గని నుంచి అతి చేరువలోని రైల్ హెడ్స్‌కు ఒంగ్రడుమట్టి రవాణా చెయ్యడానికి సీలువేసినటెండర్లు ఆహ్వానించబడుతున్నవి.

1. ద్వారకా తిరుమల — పశ్చిమ గోదావరిజిల్లా రవాణా అంటే గనినుంచి ప్రాసెసింగ్ ప్లాంటు వరకు, ప్లాంట్‌నుంచి రైల్ హెడ్ వరకు తరలింపు కూడా కలిసివున్నది.

టెండరు షరతులు దిగువ సంతకం చేసిన వారినుంచి టెండరు డాక్యుమెంట్లు ఖరీదు క్రింద రు. 5— నునియార్డరుద్వారా చెల్లించి 20—6—73 తేదీ సాయంత్రం 4—00 గంటలలోపుగాని అంతకుముందు గాని పొందవచ్చును.

మేనేజింగ్ డైరెక్టర్,
ఏ. పి. మైనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్,
11—5—401/1, రెడ్‌హిల్స్,
హైదరాబాద్—500004.

ది ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

రీజినల్ ఆఫీసు:
10—2—2 ఏ.సి.గార్డ్సు
పోస్ట్‌బాక్సు నెం. 15
హైదరాబాద్-500004

టెండరు నోటీసు

రన్నింగ్ కండిషన్‌లోవున్న ఈ క్రింది వాలుగు విల్లీస్‌జీపు "ఉన్నవి ఉన్నపరిస్థితిలో" కొనడానికి కొనుగోలుదారులనుండి సీలు వేయబడిన టెండర్లు ఆహ్వానించబడుతున్నవి.

(1) డిస్ట్రిక్టు మేనేజరు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం వారి ఆఫీసులో ఒక జీపు.
(2) రీజినల్ మేనేజర్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వారి ఆఫీసులో మూడు జీపులు.

అమ్మకం షరతులు నిబంధనలతో టెండరు ఫారాలు సెట్టు 1—కి రు. 5—(అయిదు రూపాయలు మాత్రం) చెల్లించి 15.6.73 నుండి 30—6—73 వరకు ఆఫీసు పనిచేసే ఏరోజున అయినా సీనియర్ రీజినల్ మేనేజరు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్—4 వారి ఆఫీసునుంచి మరియు డిస్ట్రిక్టు మేనేజరు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం వారి ఆఫీసునుంచి పొందవచ్చును. వెహికిల్సు 30—6—73 వరకు పైన పేర్కొనబడిన ఆఫీసులవద్ద ఆఫీసు పనిచేసే ఏరోజున అయినా ఆఫీసు వేళలలో తనిఖీ చేసుకోవచ్చును.

సక్రమంగా పూర్తి చెయ్యబడిన టెండర్లు సీనియర్ రీజినల్ మేనేజర్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారికి 5—7—73 తేదీ మధ్యాహ్నం 3—00 గంటలలోపుగా అందవలెను.

అందిన టెండర్లు టెంటరుదారుల సమక్షంలో 5—7—73 తేదీ సాయంత్రం 4—00 గంటలకు ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ రీజినల్ ఆఫీసులో తెరువబడును.

BRIG G M SAYEED.
Senior Regional Manager.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సోషియల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంట్,
జిల్లాపరిషత్తు ఆఫీసు, చిత్తూరు.
ROC. G4/42/73 Dated 5-6-73

టెండరు నోటీసు

చిత్తూరు జిల్లాలోని గవర్నమెంట్ (సోషియల్ వెల్‌ఫేర్) హాస్టళ్ళకుపాత్రలు (Utensils.) సప్లయి చేయుటకుగాను సీల్డు టెండర్లు చిత్తూరుజిల్లా సోషియల్ వెల్‌ఫేర్ ఆఫీసరు, (జనరల్) గారిచే చిత్తూరు జిల్లా పరిషత్తు ఆఫీసులో 20—6—73 వ తేదీన సాయంత్రం 4—00 గంటలకు సీలువేయబడిన టెండర్లు ఆహ్వానింపబడుతున్నవి. టెండరు డిపాజిట్ క్రింద డిస్ట్రిక్టు సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసర్ (జనరల్) చిత్తూరు పేర రు. 1000 లకు చలానాగాని, బ్యాంకు డ్రాఫ్ట్‌గాని పంపవలెను. సీలువేయబడిన టెండర్లు దిగువ సంతకం చేయబడినవారిచే గాని, ఆయన అధికారంపొందిన ఆఫీసరు వారిచేగాని అదే రోజున సాయంత్రం 4—15 గంటలకు హాజరైన టెండరుదారుల లేదా వారి అధికారముపొందిన ఏజెంటువ్వార్ల సమక్షమున తెరువబడును. టెండరుదారులు టెండరుతోసహా ఇన్‌కంటాక్సు, సేల్స్‌టాక్సు, ల్యాండ్ రెవిన్యూ, లోన్సు క్లియరెన్స్ సర్టిఫికెట్లు మరియు యితర అవసరమైన సర్టిఫికెట్సు అడిగిన ప్రకారం జతపరచవలెను. తక్కువ టెండరు గాని, ఏ టెండర్లుగాని అంగీకరింపవలసిన బాధ్యత దిగువ సంతకము చేయబడినవారికి లేదు. ఎట్టి కారణములును తెలియచేయకుండగనే ఏటెండరునుగానీ అన్ని టెండర్లు గాని నిరాకరించుటకు ఆయనకు అధికారము గలదు.

టెండరు పెట్టదలచినవారు రు. 2.00లు ఖజానాలో చెల్లించి టెండరు ఫారములు డిస్ట్రిక్టు సోషియల్ వెల్‌ఫేర్ ఆఫీసర్ (జనరల్) చిత్తూరువారి నుండి 20—6—73వ తేదీలోపుగా పొందవచ్చును.

[సం] కె. సాలమన్,
చిత్తూరు, డిస్ట్రిక్టు సోషియల్ వెల్‌ఫేర్
5.6.73. ఆఫీసర్, చిత్తూరు.

డాక్టరు డి.ఎస్.రాజు మృతికి రాజమండ్రి ప్రెస్‌క్లబ్ సంతాపం

రాజమండ్రి, జూన్ 9 : కేంద్ర ఆరోగ్య రక్షణ శాఖల మాజీ ఉపమంత్రి డాక్టర్ డి. ఎస్. రాజు, ఉక్కు గనుల శాఖ మంత్రి శ్రీ ఎస్. మోహనకుమారమంగళం, పంజాబు మాజీ ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్, టైమ్సు ఆఫ్ ఇండియా ప్రత్యేక విలేఖరి శ్రీ కె. ఎస్. రామస్వామి, ఆర్. ఎస్.ఎస్. నాయకుడు శ్రీ ఎం. ఎస్ గోల్వాల్కర్ మృతులకు రాజమండ్రి ప్రెస్ క్లబ్ 6 న యిక్కడ సమావేశమై తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది. క్లబ్ అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. ఆర్. ఆంజనేయులు సమావేశానికి అధ్యక్షత వహించారు.

పాత కాంగ్రెసు కార్యకర్తలు కూడా డాక్టర్ డి. ఎస్. రాజు మృతికి సంతాపం ప్రకటించారు.

రాజమండ్రి పట్టణ ప్యాన్సీ గుడ్స్ వర్తకుల సంఘం కూడా శ్రీ గట్‌సుల్‌జైన్ అధ్యక్షతను సమావేశమై డాక్టర్ డి. ఎస్. రాజు మృతికి సంతాపం వెలిబుచ్చారు.

శ్రీ కలబరిగి రామారావు, రాజమండ్రి వాణిజ్య మండలి సభ్యులు కూడా డాక్టర్ డి. ఎస్. రాజు మృతికి సంతాపం వెలిబుచ్చారు. సంతాప తీర్మానాలు చేశారు.

చర్మ వ్యాధులు - అతిమూత్ర వ్యాధి

అన్ని రకాల చర్మ వ్యాధులకు—ఎక్జిమా, చర్మం చిట్లుట, రసికారుట, స్సొరియసిస్, స్పర్శజ్ఞానం లేకపోవుట—సిద్ధౌషధముల శాశ్వతనివారణ నిస్తుంది.

అతిమూత్రవ్యాధి: దీర్ఘకాలంగా ఈ వ్యాధితో బాధపడువారు మా మందులను వాడి,స్వస్థత పొంద వచ్చును. మూడు నెలలలో శాశ్వత నివారణ పొందవచ్చును. మా చీఫ్ ఫిజిషియను ఈ క్రింది కేంద్రములలో కలుసుకొని మందులు తీసుకో వచ్చును.30 దినముల కోర్సు ఔషధము: రు. 75/— సంప్రదించు వేళలు:ప్రతిదినం ఉ. 9నుండి మ. 12అంట్ మ. 2 నుండి సా. 5వరకు.

10, 11 జూన్—హైదరాబాద్ తాజ్ మహల్ హొటల్, కింగ్‌కోటి రోడ్.
12 జూన్— విజయవాడ—మోడరన్ కేఫ్, గవర్నరుపేట.
13 జూన్—మచిలీపట్నం, ఇంద్ర భవన్.
14 జూన్—తాడేపల్లిగూడెం — శాంతి నివాస్ హొటల్.
15 జూన్ — కాకినాడ—ఉడిపి లాడ్జి
16 జూన్ — రాజమండ్రి — శాంతి నివాస్ లాడ్జి
17 జూన్ — విశాఖపట్నం — హొటల్ పూటీ.
19 జూన్ — గుంటూరు — ఉడిపి శ్రీకృష్ణ భవన్.
20 జూన్ — తెనాలి — జీవన్ లాడ్జి.
21 జూన్ — ఒంగోలు — హొటల్ అభిలాష.
22 జూన్ —నెల్లూరు — కోమలలాడ్జి
23 జూన్ —తిరుపతి — హొటల్ భీమాస్

ANANDA
VAIDYASALAI,
PALANI (Tamil Nadu)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు
ఆఫీసు ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీరు పి. డబ్ల్యుయు. డి.
మెకానికల్ అండ్ వర్క్‌షాప్సు సర్కిల్
రెడ్‌హిల్స్ పోస్టు బాక్సు నెం. 19
ఖైరతాబాద్, హైదరాబాద్ 500004.
టెలిఫోన్: నెం. 33282

Tender Notice
No. M&W/T-5/T&P5/137/73
Dt. 30-5-73.

గుంటూరు జిల్లా సీతానగరంలో పి. డబ్ల్యుయు.డి వర్క్‌షాప్ డివిజనుకు కావలసిన సైజులలో "ప్రశస్తమైన సీజన్డ్ టేకు దూలాలు బల్లలు (Best Quality well Seasond TEAK WOOD Beams and Planks) సప్లయికి పేరుపొందిన ఫరంలనుంచి సీలువేసిన టెండర్లు ఆహ్వానించబడుతున్నవి.

సవివరమైన స్పెసిఫికేషన్‌లు షరతులు నిబంధనలు కల టెండరు షెడ్యూలు రు. 5—15 లెక్కన 18—6—73 నుంచి 5—7—73 వరకు ఆఫీసు పనిచేసే ఏ రోజున అయినా ఉదయం 11 గంటలనుండి సాయంత్రం 4 గంటలలోపుగా సూపరింటెండింగ్ ఇంజనీర్, పిడబ్ల్యుయు.డి., మెకానికల్ అండ్ వర్క్‌షాప్సు సరిల్క్, రెడ్‌హిల్స్, ఖైరతాబాద్, పి. బి. నెం. 19, హైదరాబాద్— 500004. వారి ఆఫీసునుంచి పొందవచ్చును.

టెండరు డాక్యుమెంట్లు వాటి ఖరీదు రు. 5—15 గాక అదనంగా పోస్టల్ చార్జీల క్రింద రు. 2—50అంటే రు. 7—65 మనియార్డర్ద్వారా ఆలస్యం కాకుండా బాగా ముందుగాపంపి పోస్టు ద్వారా కూడా పొందవచ్చు.

టెండర్లు తుదితేదీ13—7—73 మధ్యాహ్నం 3 గంటలవరకు స్వీకరించబడి అదే రోజున సాయంత్రం 4 గంటలకు తెరువబడును.

[సం] జి. కె. రెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.డబ్ల్యుయుడి
మెకానికల్ అండ్ వర్క్‌షాప్సు సర్కిల్
హైదరాబాద్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

APSRTC

ఫారం ఎస్. టి. యు.
స్కీము నెం. 86/73

(ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల రూల్సు 1964 యొక్క 315 వ రూలు)

సమర్థవంతమైన, యుక్తమైన, మిత వ్యయముతో కూడుకున్న జో ఆర్డినేటెడ్ రోడ్డు రవాణా సర్వీసు నిర్వహించుటకుగాను రాష్ట్ర రవాణాసంస్థ ఒకపథకము తయారు చేయు ప్రయత్నములో వున్నది గాన పబ్లిక్ ప్రయోజనములకొరకు షెడ్యూలు 1లో తెలియపరిచినట్లు ఏరియా రూటులలో రాష్ట్ర రవాణా సర్వీసు అవసరమైనందున ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌చే నడుపుటకుగాను కార్పొరేషన్ అభిప్రాయపడుతున్నది.

మరియు అందుచేత ఈ అవసరముకొరకై దిగువ పేయబడిన షెడ్యూలు 2 లో తెలియపర్చబడినట్లు రాష్ట్ర రవాణాసంస్థ ఒక పథకాన్ని సిద్ధము చేసినది. అది పబ్లిక్‌కు తెలియపర్చుటకు మోటారు వాహనముల చట్టం 1939 యొక్క 68 సి సెక్షన్ క్రింద కోరబడిన విధంగా ఇక్కడ ప్రచురించబడినది.

షెడ్యూలు 1

1.	సంకల్పించిన స్కీముకు సంబంధించిన ఏరియా లేక రూటు.	ఒంగోలు—హైదరాబాద్.

షెడ్యూలు 2

1.	రూటు (బయలుదేరు కేంద్రం మరియు టెర్మినస్ మధ్యగల ముఖ్య మైన స్టేషన్లు మరియు రూటు పొడవు)	ఒంగోలు—హైదరాబాద్ (వయా) పొదిలి, దర్శి, కుర్చేడు, వినుకొండ మరియు మాచెర్ల. (392 కి.మీ.)
2.	పట్టణ సర్వీసా లేక మొఫిసిల్ సర్వీసా అయితే ఆర్డినరీయా లేక ఎక్స్‌ప్రెస్ సర్వీసా?	స్టేజి కారేజి మొఫిసిల్ సర్వీసు ఎక్స్‌ప్రెస్ సర్వీసు.
3.	పూర్తిగా లేదా పాక్షికంగా గాని లేదా ఇతరత్ర ఇతర వ్యక్తులుగాని మినహాయింపులతో రాష్ట్ర రవాణాసంస్థ ప్రతి రూటులోను నడుపదలచిన స్టేజి క్యారేజీల సంఖ్య (ఎ) టైపు (బి) కెపాసిటీ.	ఇతర వ్యక్తులతో పూర్తి ప్రమేయం లేకుండా క్రిందినోటులో వివరించినమేరకు తన్న 2 బస్సులు నడుపడానికి ఉద్దేశించబడినది. సెలూన్. 44 నుంచి 48 సీటింగ్ కెపాసిటీ.
4.	పూర్తిగాగాని పాక్షికంగా గాని ఇతరత్ర ఇతర వ్యక్తుల మినహాయింపుతో రాష్ట్ర రవాణాసంస్థ ప్రతి రూటులోను నడుపదలచిన ట్రిప్పుల సంఖ్య	యితర వ్యక్తులతో పూర్తిగా ప్రమేయం లేకుండా. క్రింది నోటులో వివరించిన మేరకుతప్పఒక రౌండ్ ట్రిప్పు నడుపుటకు ఉద్దేశించబడింది
5.	వాహనములను నడుపుటకు ఉద్దేశించబడిన వేళలు.	టైమింగ్సు ప్రకటన జతపరచబడింది.
6.	ప్రత్యేక సందర్భాలలో సమకూర్చుడానికి వీలుగాను సర్వీసు నిర్వహణ రిజర్వులో వుంచ సంకల్పించబడిన స్టేజి కారేజిల సంఖ్య.	షెడ్యూలు సర్వీసులలో నిర్వహించుటకు కావలసిన మొత్తం వాహనాల సంఖ్యలో 12½% రిజర్వుగా వుంచబడును.
7.	వాహనాలకు హవుసింగ్ నిర్వహణ మరియు మరమ్మత్తులు చేయుదలచిన ఏర్పాట్లు.	ప్రస్తుతంవున్న మరియు నిర్మాణంఉద్దేశించబడిన ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. డిపోలు హవుసింగ్ నిర్వహణ మరియు వాహనాల మరమ్మత్తుసౌకర్యాలను సమకూరుస్తుంది.
8.	ప్రయాణీకుల సౌకర్యానికి, సౌలభ్యానికి చేయుదలచిన ఏర్పాట్లు.	ముఖ్యమైన ట్రాఫిక్ కేంద్రాలవద్ద బస్ స్టేషన్లు మరియు దారిప్రక్కన షెల్టర్లు నిర్మించాలని సంకల్పించబడిన దీనికి అదనంగా ముఖ్యప్రదేశాలలో వేసవిలో మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయుటకు సంకల్పించబడినది.
9	రూటులో సర్వీసులకు సంబంధించి టైంటేబుల్ ప్రతులను ప్రదర్శించ సంకల్పించిన స్టాండులు మరియు హాల్టులకు చేయుదలచిన ఏర్పాట్లు	బస్ స్టేషన్లు నిర్మించాలని సంకల్పించిన అన్ని ప్రధాన ట్రాఫిక్ కేంద్రాలలోను టైంటేబుల్ బోర్డులు ప్రదర్శించబడతాయి
10	ప్రయాణీకులు అదనంగా సామగ్రిని తీసుకు వెళ్ళడానికి అనుమతించాలని సంకల్పించబడినదా?	ప్రయాణీకులకు మరియు వారి వ్యక్తిగత లగేజికి అదనంగా వార్తాపత్రికలు, పార్శిళ్ళు, వ్యక్తుల వెంటరాని పార్శిళ్ళు మరియు పోస్టల్ మెయిలు సంచులు అనుమతించబడతాయి.

రాష్ట్ర రవాణాసంస్థ సమర్పించాలని అభిలషించే ఏ ఇతర సమాచారమైనా —

(సం) ఎం. ఆర్. బాజీ,
ముషీరాబాద్ హోదా జనరల్ మేనేజరు,
హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్,
9—5—1973. (రాష్ట్ర రవాణాసంస్థ)

ఈస్కీము ఇతర రాష్ట్ర రవాణా సంస్థలకు, ఉద్దేశించబడిన రూట్లలో భాగాలకు స్టేజి కారేజి పరిమిట్లు కలవారికి వర్తించదు.

స్కీము నెం. 86/73 కు అనుబంధం

ఒంగోలు నుంచి హైదరాబాద్ (వయా) పొదిలి, దర్శి, కుర్చేడు వినుకొండ మరియు మాచర్ల

		ఎక్స్‌ప్రెస్ గం. ని.
ఒంగోలు.	పోక	19—30
పొదిలి.	రాక	20—45
దర్శి	పోక	21—15
కుర్చేడు	పోక	21—50
వినుకొండ	రాక	22—30
	పోక	22—40
మాచెర్ల	రాక	00—40
	పోక	01—10
వి. పి. సౌత్.	రాక	01—40
	పోక	01—50
మల్లేపల్లి.	రాక	03—10
	పోక	03—20
హైదరాబాద్.	రాక	05—20
	పోక	21—30
మల్లేపల్లి.	రాక	23—30
	పోక	23—40
వి.పి.సౌత్.	రాక	01—00
	పోక	01—10
మాచెర్ల	రాక	01—40
	పోక	02—20
వినుకొండ	రాక	04—20
	పోక	04—30
కురిచేడు	పోక	05—00
దర్శి.	పోక	06—35
పొదిలి	పోక	07—05
ఒంగోలు.	రాక	07—20

ది ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.

(రామగుండం డివిజన్)

(భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న సంస్థ)

పత్రికా ప్రకటన నెం. 37

1. టెక్నీషియన్ గ్రేడ్ 2/3 (ఎలెక్ట్రికల్):

జీతం స్కేలు : రు.150—5—175—6—205 (కనీసం జీతం స్కేలు పై మొత్తం మీద కట్టే వేతనం సుమారుగా రు. 342—)
రు. 110—3—131—4—175—5—180 (కనీసపు స్కేలు మీద కట్టే మొత్తం వేతనం సుమారుగా రు. 272—)

స్పెసిఫికేషనులు: మెట్రిక్ + ఐ. టి. ఐ. (ట్రాన్సుఫార్మర్లు, మోటార్లు ఎల్. టి. స్విచ్‌గేర్ పానల్సు వగైరా ఎరక్షన్, టెస్టింగ్ కమిషనింగ్ లలో గ్రేడ్ 2 కు 3 సం.రాలు, గ్రేడ్ 3కు ఒకసంవత్సరం అనుభవము.

2. టెక్నీషియన్ గ్రేడ్ 2/3 (మోటార్ వైండర్):

జీతం, స్కేలు : రు. 150—5—175—6—205 (కనీసంస్కేలులో మొత్తం మీద కట్టే వేతనం సుమారుగా రు. 342—)
రు. 110—3—131—4—175—5—180— (కనీసం స్కేలులో మొత్తంమీద కట్టే వేతనం సుమారుగా రు. 272—)

స్పెసిఫికేషన్లు : మెట్రిక్ + ఐ. టి. ఐ. ఎలెక్ట్రిక్ (ట్రేడ్‌లో అన్నిరకాల మోటార్లు సింగిల్ ఫేజు, త్రీఫేజు మరియు లోటెన్షన్, హైటెన్షన్,రీవైండింగ్ ఆఫ్ రిలేకాయిల్స్, స్టార్టర్ కాయిల్స్, ట్రాన్స్‌ఫార్మర్ వైండింగ్స్ వగైరా వైండింగ్‌లో గ్రేడ్ 2కు కనీసంలో 3 సంవత్సరాల్లు, గ్రేడ్ 3 కు కనీసంలో ఒక సం. రం అనుభవముండాలి.

3. టెక్నీషియన్ గ్రేడ్ 2/3 (కేబుల్ జాయింటర్):

జీతం, స్కేలు : రు. 150—5—175—6—205 (కనీసంస్కేలులో మొత్తం మీద కట్టే వేతనం సుమారుగా రు. 342)
రు. 110—3—131—4—175—5—180 — (కనీసం స్కేలులో మొత్తం మీద కట్టే వేతనం సుమారుగా రు. 272—)

స్పెసిఫికేషన్లు : మెట్రిక్+ఐ.టి. ఐ. ఎలెక్ట్రికల్ (ట్రేడ్‌లో 33 కెవి. వరకు హైటెన్షన్ మరియు లోటెన్షన్ పేపర్ ఇన్సులేటెడ్ కేబుల్ జాయింటింగ్‌లో గ్రేడ్ 2 కు కనీసంలో 3 సం.రాలు, గ్రేడ్ 3కు కనీసంలో 1 సం.రం అనుభవం. 11కెవి.వరకు పివిసి.ఇన్సులేటెడ్‌కే బుల్స్ టెర్మినేషన్‌లో అనుభవం. భారీకెమికల్ పరిశ్రమలోగాని పెట్రో కెమికల్ కాంప్లెక్స్‌లోగాని పనిచేసిన వారికి ప్రాధాన్యం.

4. టెక్నీషియన్ గ్రేడ్ 2/3 (లైన్ మాన్)

జీతం,స్కేలు : రు 150—5—175—6—205 (కనీసంస్కేలులో మొత్తం మీద కట్టే వేతనం సుమారుగా రు. 342—)
రు110—3—131—4—175—5—180/—(కనీసంస్కేలు పై మొత్తం మీద కట్టే వేతనం సుమారుగా రు 272/—)

స్పెసిఫికేషన్లు : మెట్రిక్ + ఎలెక్ట్రికల్ (ట్రేడ్‌లో ఐ.టి.ఐ.. 33 కెవి.వరకు హైటెన్షన్ మరియు లోటెన్షన్ ఓవర్‌హెడ్ డిస్ట్రిబ్యూషన్‌పనిలో గ్రేడ్ 2కు కనీసంలో 3సంవత్సరాలు, గ్రేడ్ 3కు కనీసంలో ఒక సంవత్సరం అనుభవం వుండాలి. ఓవర్‌హెడ్‌లైన్ నార్మల్ మెయింటినెన్సు పనిక్షుణ్ణంగా తెలిసివుండాలి. భారీకెమికల్ లేదా పెట్రోలియం కాంప్లెక్సులో పనిచేసినవారికి ప్రాధాన్యం.

5. ఫైర్ డ్రైవర్ ఆపరేటర్ :

జీతం, స్కేలు : రు. 150—5—175—6—205—(కనీసంస్కేలులోమొత్తం మీద కట్టే వేతనం సుమారుగా రు. 342 —)

స్పెసిఫికేషన్లు : 8 వ స్టాండర్డు ప్యాసై వుండాలి. మెట్రిక్యులేట్‌కు ప్రాధాన్యం. ఇంగ్లీష్ హిందీ, తెలుగు చదువుట వ్రాయుట తెలిసివుండవలెను. హెవీ మోటార్ వెహికిల్ డ్రైవింగ్ లైసెన్సుకలిగి వుండవలెను. ఒక ఇండస్ట్రియల్ లేక గవర్నమెంట్ ఫైర్ బ్రిగేడ్‌లో ఫైర్ డ్రైవర్‌ఆపరేటర్‌కెపాసిటీలో కనీసం 5 సం. రాలు పనిచేసి వుండాలి.

దరకాస్తుదార్లు వేర్వేరురకాల ఫైర్‌ఇంజన్లు, ట్రెయిలర్ పంపులు, ఇతర ఫైర్ ఫైటింగ్ ఎక్విప్‌మెంట్‌హేండ్లింగ్, రిపేర్లు, ఫైర్‌ఫైటింగ్ ఎక్విప్‌మెంట్ సర్వీసింగ్‌క్లీనింగ్ తెలిసివుండాలి.

దేహదార్ఢ్య ప్రమాణములు:

కనీసం ఎత్తు		163 సెం. మీ.
„	బరువు	50 కిలోలు.
„	ఛెస్ట్	81 సెం.మీ. (నార్మల్)
„	ఛెస్ట్	86 సెం.మీ. (ఎక్స్‌పాండెడ్)

6. టైర్/ట్యూబ్ వెల్డు వల్కనైజర్ గ్రేడ్ 2.

జీతం, స్కేలు : రు. 150—5—175—6—205 (కనీసం స్కేలులో కట్టే మొత్తం వేతనం సుమారుగా రు. 342 —)

జీతం, స్కేలు : మెట్రిక్ + ఐ.టి.ఐ. మూడుసం.రాల అనుభవంతో అభ్యర్థులు పేరు పొందినసంస్థలలో ముఖ్యంగా మెటీరియల్ హాండ్లింగ్, బెల్టుల రిపేరు తాజా టెర్మినల్‌పై వల్కనైజింగ్ స్ప్లైసింగ్‌లలో అనుభవం కలిగి వుండవలెను. గుడ్ ఇయర్ డన్‌లప్ ఇండియా లిమిటెడ్ లేదా అటువంటి ఫరంలలో బెల్ట్‌రిపేర్స్‌లో స్పెషలైజుడు టెయినింగ్‌అనుభవం కల వారికి ప్రాధాన్యం.

అభ్యర్థులు టైర్లు ట్యూబుల వల్కనైజింగ్,రిట్రేడింగ్‌లలో కూడా వీలైతే ప్రసిద్ధఆటోమొబైల్ గరాజులలో పనిచేసిన అనుభవం కలిగి వుండాలి. తమునూహనాలు విధులలో ఆటువంటిరిపేర్లనుకూడా వారు చెయ్యవలసి వుంటారు.

రెండు కేటగిరీలలోను అనుభవం కలవారికి ప్రాధాన్యమీయుబడును. తగు అనుభవంకల అభ్యర్థులకు అర్హతలవిషయంలో సడలింపునివ్వబడును.

వయస్సు పరిమితి: పై ఉద్యోగాలకు 35 సం.రాల లోపు

ఉద్యోగాలలో 25% షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు జాతులకు 17½% మాజీ సైనికసిబ్బందికి రిజర్వు చెయ్యబడినవి. షెడ్యూల్డు కులాలు/జాతుల/మాజీసైనిక సిబ్బందినుండి తగు అభ్యర్థులు లభించని పక్షంలో ఈఉద్యోగాలుతగు ఇతరఅభ్యర్థులచేభర్తీ చెయ్యబడును. ఇతర షరతులు సమంగావుండగా తమపేర్లు ఎంప్లాయిమెంట ఎక్ఛేంజీలలో రిజిస్టరు చేయించుకొన్నవారికి, రక్షణసిబ్బందిపై ఆధారపడివున్నవారికిప్రాధాన్యమీయబడును.

అర్హతకల అభ్యర్థులకు హెచ్చుప్రారంభజీతంయివ్వడం విషయం ఆలోచించబడగలదు. ఈఉద్యోగాలకు జీతంగాక కంట్రిబ్యూటరీ ప్రావిడెంట్‌ఫండ్, రిటైర్మెంట్ గ్రాట్యుయిటీ, ఫామిలీ పెన్షన్‌స్కీము తనకు కుటుంబానికి ఉచిత వైద్యసహాయం, సెలవు ప్రయాణ సౌకర్యాలు మేనేజిమెంట్ సమయానుగుణంగా మంజూరుచేసే ఇతర అలవెన్సులు కలవు.

టైపు చేసిన దరకాస్తులు క్రింద వివరాలతో (ఏ) ఏఉద్యోగానికి దరకాస్తు చేసినది (బి) పూర్తిపేరు (సి) తండ్రిపేరు (డి) వయస్సు (పుట్టినతేది) (ఇ) షెడ్యూల్డుకులాల జాతులు (ఎఫ్) అర్హతలు—విద్య వృత్తి (జి) శాశ్వత చిరునామా (హెచ్) ప్రస్తుత చిరునామా (ఐ) దగ్గర రైల్వే స్టేషన్ (జె) ఇంతవరకుచేసిన ఉద్యోగాలు ప్రతిఉద్యోగానికితీసుకొన్న జీతం, సర్టిఫికెట్లు, యోగ్యతాపత్రాల ధ్రువపరచబడిన నకళ్ళు, ఫైనాన్స్ మేనేజరు ది. ఎఫ్. సి. ఐ. లిమిటెడ్ రామగుండం డివిజన్, హైదరాబాద్—34 పేర రు. 5 లకు ఒక క్రాస్‌చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు (షెడ్యూల్డు కులాలు జాతుల అభ్యర్థులకు 1—25 (మినహాయింపివ్వబడదు) జతపరిచిపిది ది సీనియర్ పెర్సన్నల్ ఆఫీసర్ ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (రామగుండం డివిజను) షీష్‌మహల్‌రోడ్, నం.7, బంజారాహిల్స్, హైదరాబాద్—34, ఆంధ్రప్రదేశ్‌కు 25—6—1973 వ గాని ఇంకా అంతకుముందుగాని చేరునట్లు పంపాలి.

ప్రభుత్వం/సెమీప్రభుత్వం/లేదా ప్రభుత్వరంగంలోని సంస్థలలో పనిచేస్తున్నవారు డిపార్టుమెంటుద్వారానే తమ దరకాస్తులు దాఖలు చెయ్యాలి. వీరినిసాధారణంగా ట్రాన్స్‌ఫర్ సారిన్‌సర్వీస్ టెరమ్స్‌పై తీసుకోరు. కేవలం అర్హతవున్నంతమాత్రాన దరకాస్తులకు ఇంటర్వ్యూలకు పిలిపించబడాలన్న హక్కు సమకూడదు.

పై ఉద్యోగాలకు పిలిపించబడిన అభ్యర్థులకు అతితక్కువదారిలో సింగిల్ థర్డ్‌క్లాస్ రాకపోకల రైలు చార్జీలివ్వబడును.

గడువు తేదీకి పిమ్మట అందిన దరకాస్తులు పోస్టల్ ఆర్డరు జతపరిచబడని దరకాస్తులు, వివరాలు అసంపూర్తిగావున్న దరకాస్తులు తిరస్కరించబడగలవు. ఇ. సి. ఒ. లు ఎస్. సి. ఓ. లు దరకాస్తు రుసుము చెల్లించనక్కరలేదు.

సెలక్షన్ విషయంలో మేనేజిమెంటుదే తుదినిర్ణయం. ఈవిషయంలో ఎట్టిఉత్తర ప్రత్యుత్తరాలు జరపబడవు. కాన్వాసింగ్ ఏరూపంలో జరిగినా అది అభ్యర్థిని పై ఉద్యోగాలకు అనర్హుని కావించగలదు.

అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఆఫీసర్ల విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 10 రాష్ట్ర అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఆఫీసర్ల సంఘం ప్రతినిధి వర్గం ఒకటి గవర్నర్ సలహాదారులను కలుసుకుని తమలో నూటికి 70 మంది గత పదేండ్లుగా 'అభ్యవసర పరిస్థితులపై' పని చేస్తున్నామని సెలవులు గాని ఇతర ఆర్థిక ప్రయోజనాలు గాని తమకు లేవని తెలియజేశారు. తమ ఉద్యోగాలను భద్రతకు తగుచర్యలు తీసుకోవాలని కూడా వారు కోరారు. ప్రస్తుతం ఉన్నగెజిటెడ్ ఖాళీలను భర్తీ చేయాలని అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఆఫీసర్ల పదవులకు ఏటేటా అభ్యర్థులను చేర్చుకోవాలని వారు కోరారు. ఈ ప్రతినిధి వర్గంలో ముగ్గురు సభ్యులున్నారు.

సంజీవయ్య మెమోరియల్ స్కూలుకు శంకుస్థాపన

హైదరాబాద్, జూన్ 10. ఇక్కడ ఉత్తర లాల్‌గూడాలో దామోదరం సంజీవయ్య మెమోరియల్ స్కూలుకు కేంద్ర కార్మిక శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ జి. వెంకటస్వామి గురువారంనాడు శంకుస్థాపన చేశారు.

హైదరాబాద్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ సి.ఎస్. శాస్త్రి సభకు అధ్యక్షత వహించారు.

ఈ స్కూలు భవనానికి రు. 2 లక్షలు వ్యయమవుతుంది. కార్పొరేషన్ 99 సంవత్సరాలకు 800 చ.గజాల స్థలాన్ని అద్దెకు మంజూరు చేసింది.

శ్రీ సంజీవయ్య సేవలను గురించి ఈ సందర్భంలో పలువురు ప్రముఖులు ప్రసంగించారు.



ఆంధ్రోద్యమకారులపై గల కేసులను రద్దు పరచాలని కోరుతూ 'జై ఆంధ్రసేన' గుంటూరుశాఖ సత్యాగ్రహం జరిపినప్పటి ఫోటో.

సూపర్ పాప్యులారిటీ పోటీ

ఎంట్రీ ఫీ లేదు - మీరు బహుమతి గెలిచితీరాలి

14	4	17	7
5	9	16	12
15	11	6	10
8	18	3	13

మొదటి బహుమతి: ఒక టెలివిజన్ సెట్టు లేదా 3000 రెండవ బహుమతి: ఒక టేపు రికార్డర్ లేదా రు. 450— రొఖ్ఖం, మూడవ బహుమతులు: పెం

ధరకు తోషిబా డీలక్సు పేడ్ యాన్ జపాన్ 3 బ్యాండ్ ఆరు వరుస ట్రాన్సిస్టర్లు ఖరీదు రు. 275— నాలుగవ బహుమతు రు. 250—ఖరీదుచేసే తోషిబా డీలక్సు పెడ్ జపాన్ 3 బ్యాండు ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ ఐదొంట రెండువందల ధరకు. 13 నుంచి 28 వరకు ఖాళీ చతురంలో అంకెలు అడ్డం నిలువు ఏమూల ఏటు కూడినా 32 వచ్చునట్లు ఒక అంకె ఒకేసారి వాడుతూ పూర్తి చెయ్యాలి.

ఆఖరు పోస్టింగ తేది: 18—6—73 ఫలితం: 24—6—73.

(1) మొదటి బహుమతి ఆఫిషియల్ సొల్యూషన్‌తో సమానంగా వున్న ఎంట్రీకివ్వబడును (2) రెండవ బహుమతుల పై మూడు అడ్డవరుసలు సరిగ్గా వున్న ఎంట్రీకివ్వబడును. (3) మూడవ కన్సొలేషన్ బహుమతులు రిజల్టులో వివరించిన ఏఅంకెతైనా ఎక్కడైనా తుంగావు ఎంట్రీకివ్వబడును. (4) నాలుగవ బహుమతి ప్రమోటర్లకు తృప్తి నిచ్చిన ఎంట్రీకివ్వబడును (5) రిజల్టు వెలువడగానే విజేతలు తాము పొందిన బహుమతికి ప్యాకింగ్, పోస్టేజి— ప్యాకింగ్ చార్జీలు ఎంత చెల్లించవలసినదీతెలుపబడును. (6) రిజల్టుకోసం 40 పైసల పోస్టల్ స్టాంపులు పంపండి. (7) ఒక కుటుంబం ఒక ఎంట్రీని మాత్రమే పంపగలరు. ప్రమోటర్లదే న్యాయబద్ధమైన తుది నిర్ణయం. అదే పోటీ ముఖ్య షరతు

Director-Contest Department Profit Circle (83)
Post Box No. 1430, Delhi-6.

శ్రీ సింహాచలం దేవస్థానము

టెండరు నోటీసు నెం. 1 [ఏ] [బి] [సి]/73

Rc. No. E1/1594/73-74, dated 1-6-73.

దిగువ సంతకముదారునిచే పి. డబ్ల్యూ. డి. మరియు ఐడ్. పి మొదలైన సంస్థలలో అనుభవమున్న కంట్రాక్టర్లనుండి దిగువ చూపిన పనులచేయుటకుగాను రేటు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు తే 25—6—73 దీ మధ్యాహ్నము గం 3, ని 30 లకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి కార్యాలయమునకు చేరవలయును. అదేరోజు సదరు టెండర్లు సా. గం. 4, ని 30 తెరువబడును. టెండరుదార్లు హాజరు అవదలచినచో, టెండరు తెరచుకాలములో హాజరుకావచ్చును.

టెండరు ఫారములు వాటిఖరీదు శ్రీ దేవస్థానం ట్రజరీలో జమకట్టి చలాను చూపినచో సదరు టెండరు ఫారములు సప్లై చేయబడును. టెండరు ధరావతు సొమ్ము శ్రీ దేవస్థానం ట్రజరీలో నగదురూపములో చెల్లించవచ్చును. ట్రజరీచలాను జతపర్చి టెండరుపెట్టవలయును. ఎట్టిపరిస్థితులలో టెండరు ఫారములు పోస్టుద్వారా పంపబడవు. ఇందువిషయమై ఎట్టి వివరములు కావలసినను స్వయంగా శ్రీ దేవస్థానం నిర్వహణాధికారి వారినుండి తెలుసు పవచ్చును.

క. నెం.	పనిపేరు.	ఎస్టిమేటు మొత్తం	ధరావతు సొమ్ము	టెండరు ఫారం ఖరీదు	పనిపూర్తి చేయు కాలము.
		రూ.	రూ.	రూ.	
1.	కొండ దిగువ ఉద్యాన వనములో మండపమునకు ఎదురుగా 20 గదులు షెడ్ కట్టుట ఉత్తరభాగం బ్లాకు.	3,60,000	18,000	5	9 నెలలు
2.	—డిటో— —డిటో— దక్షిణ భాగం బ్లాకు.	3,60,000	18,000	5	9 నెలలు
3.	కొండదిగువ వరాహ పుష్కరిణి మరామ్మత్తుచేయుట.	83,000	4,150	3	6 నెలలు
4.	కొండదిగువ పంతబయలులో మయ్యి త్రవ్వుట.	9000	450	2	4 నెలలు

[సం] కె. సూర్యారావు,
కార్యనిర్వహణాధికారి.

భారత ప్రభుత్వం

డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్, శ్రీహరికోట

శ్రీహరికోట (వయా) సూళ్ళూరుపేట, నెల్లూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్‌లో యీ క్రింది పని చెయ్యడానికి యిటువంటి భారీపనుల నిర్వహణలో అనుభవంకల కాంట్రాక్టరుల నుంచి భారత రాష్ట్రపతి తరపున సీలువేయబడిన టెండర్లు కోరబడుతున్నవి.

వరుస నెం.	పనివివరము.	సుమారుగా ఖరీదు రు.	ఎర్నెస్టు మనీ ధరావతు రు.	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రు.
1.	శ్రీహరికోట దీవివద్ద S.T.E.X కోసం షెడ్లు, కాంటీన్ బిల్డింగ్స్ నిర్మాణ సివిల్ మరియు ఇంటర్నల్ పి.హెచ్. పనులు.	70,000 —	1,875 —	5+అమ్మకం పన్ను.

షరతులు టెండరు డాక్యుమెంట్లు దిగువ సంతకంచేసినవారి ఆఫీసునుంచి మరియు రిజిక్యూటివ్ ఇంజనీర్, శ్రీహరికోట, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి ఆఫీసునుంచి 12—6—1973 నుంచి 25—6—1973 వరకు ఆఫీసు పనిచేసే ఏరోజైన అయినా ఉదయం 10.00 గం. నుంచి సాయంత్రం 4—00 గం. లోపున పైన పేర్కొనబడిన ఖరీదు చెల్లించిపొందవచ్చు. టెండర్లు పెట్టదలచినవారు యిటువంటి భారీ పనులు చేయుటానికి సాంకేతికంగాను, సిబ్బందివిరంగాను తమకు శక్తి సామర్థ్యాలున్న దాఖలాను టెండరు డాక్యుమెంట్లు కోరే దరఖాస్తుతోపాటు పంపవలెను.

టెండర్లు కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సివిల్ ఇంజినీరింగ్ డివిజన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్, 6వ అంతస్తు, శాస్త్రీభవన్, 35, హాడోస్‌రోడ్, మద్రాసు—600006 వారిచే 26—6—1973 తేదీ మధ్యాహ్నం 2—30 గంటలవరకు స్వీకరించబడి అదేరోజునయినచో తన ఆఫీసులో మధ్యాహ్నం 3—00 గంటలనుంచి హాజరుకాగోరిన టెండరు దారుల లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

టెండరు డాక్యుమెంట్సులో సూచించబడిన విధంగా ఎర్నెస్టుమనీ టెండర్లతోపాటు మకూర్చవలెను. ఎర్నెస్టుమనీ డిపాజిట్ జతపరచబడని టెండర్లు తిరస్కరించబడగలవు.

కన్‌స్ట్రక్షన్ ఇంజినీర్

శాంతి ఒప్పందం అమలుపై థియూ అనిశ్చిత వైఖరి

ఆక్రమిత ప్రాంతాలను విస్తృతపరచుకొనడానికి సైగాన్, విప్లవ ప్రభుత్వ దళాల యత్నం

సైగాన్, జూన్ 9: దక్షిణ వియత్నాం అధ్యక్షుడు శ్రీ గుయెన్ వాన్‌థియూ నేడు జాతీయ భద్రతా మండలితో సమావేశం జరిపారు. వియత్నాం శాంతి ఒప్పందాన్ని అమలులోకి తీసుకువచ్చే పత్రంపై శ్రీథియూ సంతకంచేస్తారో, లేదో ఇంకా అనిశ్చితంగానే వున్నది.

వియత్నాం శాంతి ఒప్పందంపై నేడొక సంయుక్త ప్రకటన వెలువడ గలదని అమెరికా ఆశిస్తున్నది. అయితే శ్రీ థియూకు ఇంకా కొన్ని అభ్యంతరాలు వున్నట్లు ప్రభుత్వ వర్గాలు సూచిస్తున్నాయి.

సైగాన్ ప్రభుత్వాధీనంలోగల ప్రాంతాల గురించి, తాత్కాలిక విప్లవ ప్రభుత్వాధీనంలోగల ప్రాంతాల గురించి సంయుక్త ప్రకటనలోగాని, వేరొక పత్రంలోగాని పేర్కొనడాన్ని శ్రీ థియూ వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ సమస్యను దక్షిణ వియత్నాంవారే పరిష్కరించాలిఅని ఉత్తర వియత్నాంగాని, అమెరికాగాని జోక్యం కలిగించుకొనరాదని శ్రీ థియూ ఒత్తి పలుకుతున్నారు.

ఇది ఇలా వుండగా దక్షిణ వియత్నాం నాలుగువైపులా ఉత్తర వియత్నాం, ఎన్. ఎల్. ఎఫ్. దళాలు గడచిన 24 గంటలలో 161 పర్యాయాలు కాల్పుల విరమణను అతిక్రమించాయని సైగాన్ సైనిక కార్యాలయ ప్రతినిధి తెలియచేశారు. గత ఫిబ్రవరి 26వ తేదీతర్వాత, ఇంతభారీఎత్తున కాల్పులవిరమణ ఉల్లంఘనలు జరగడం ఇదే ప్రథమం.

దక్షిణ వియత్నాం సేనలు మెకాంగ్ డెల్టా ప్రాంతంలో ఆధిపత్యం సంపాదించుకొనడానికి రెండుచోట్ల భారీఎత్తున ప్రయత్నాలు జరిపాయని ఎన్. ఎల్. ఎఫ్. పేర్కొన్నది.

పారిస్‌లో ఒక పత్రం విడుదలకాకముందే తమతమ అధీనంలోగల భూభాగాలను విస్తృత పరచుకొని, పదిలంచేసుకోవాలని సైగాన్ ప్రభుత్వం,తాత్కాలిక విప్లవ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

సమగ్రమైన ఫిలిం విధానం: శ్రీ గుజ్రాల్ వివరణ

మద్రాసు, జూన్10: ఫిలిం సెన్సార్‌షిప్ ఒకేవిధంగా ఉండేలా చేయడానికిగాను పూర్తికాలం వినియోగించే 6గురుసభ్యులుగల సెన్సార్ బోర్డును ఏర్పాటుచేయదలచినట్లు కేంద్ర సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ తెలియజేశారు.

దక్షిణ భారత ఫిలిం వాణిజ్య మండలి సభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తూ శ్రీ గుజ్రాల్, ఖోస్లాకమిటి నివేదిక ఆధారంగా సెన్సార్‌షిప్ చట్టం సవరించడానికి ఉద్దేశించిన బిల్లును అమలుపరచడంద్వారా సెన్సార్ నిబంధనలను మరింత పటిష్టం చేయడం జరుగుతుందని చెప్పారు.

ముడిఫిలిం విల్వలపై ఒక సంఘాసంఘాన్ని ఏర్పాటుచేయాలని కూడా ప్రభుత్వం నిర్ణయించినట్లు శ్రీ గుజ్రాల్ తెలియజేశారు.

మొన్న ఇక్కడ అఖిలభారత సినీ ఉద్యోగుల తొలి మహాసభను ప్రారంభిస్తూ శ్రీ గుజ్రాల్, ఒకసమగ్రమైన ఫిలిం విధానాన్ని కేంద్రం రూపొందించ దలచినదని వెల్లడించారు. తొలిచర్యగా ఇప్పుడు ఫిలింలకు సంబంధించిన ప్రతివిషయాన్ని సమాచారశాఖ చూస్తున్నదని చెప్పారు.

జూన్ 19న సాధారణ భీమా ఉద్యోగుల సమ్మె

కలకత్తా, జూన్ 10: వేతనాలు, ఉద్యోగి పరిస్థితులపై మూర్తాని కమిటీచేసిన సిఫారసులకు నిరసనగా సాధారణ భీమా ఉద్యోగులు జూన్ 19 న దేశవ్యాప్తంగా ఒకరోజుపాటు మూకుమ్మడిగా సమ్మెచేస్తారని అఖిలభారత ఇన్సూరెన్స్ ఉద్యోగుల అసోసియేషన్ నేడొక ప్రకటనలో పేర్కొన్నది.

నూలు పంపిణీకై చేనేత పారిశ్రామికుల విజ్ఞప్తి

ఏలూరు, జూన్ 9 నూలుపై కంట్రోలు విధించిన తరువాత మార్చి నెలకు తాత్కాలికంగా యిచ్చిన పర్మిట్లకు సగమవుందికైనా నూలు అందక జిల్లాలోని చేనేత పారిశ్రామికులు పడుతున్న యిబ్బందులను స్వయంగా వివరించడానికి జిల్లా చేనేత కాంగ్రెసు ఒక రాయబార వర్గం జూన్ 6 న యిక్కడ జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్‌ను కలుసుకుంది.

జూన్ 3 వ తేదీన తణుకులో జరిగిన చేనేత ప్రతినిధులు, చేనేత కాంగ్రెసు కార్యకర్తల సంయుక్త సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదింపబడిన తీర్మానాలను కలెక్టరుకు అందచేశారు. రాయబార వర్గం సభ్యులు జిల్లాలోని పరిస్థితులను వివరించారు.

కలెక్టరు వారి విన్నపాల్ని విని, జిల్లాకు మార్చి నెలకు యింకా రావలసిన నూల్లను త్వరగా పంపాలని ప్రభుత్వానికి టెలిగ్రాం యిచ్చి అవసరమైన చర్యలను తీసుకుంటానని మిగిలిన సమస్యలను కూడా సానుభూతితో పరిశీలించి చేనేతవారికి తాను చేయగలిగిన సహాయమంతా చేయగలనని చెప్పారు.

ఈ రాయబారవర్గంలో వెస్ట్ చేనేత కాంగ్రెసు అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ తాళ్లకోటి వీరయ్య శ్రీ సువుతం వీరకోటయ్య శ్రీ వార్పి రాజా వీరయ్య, శ్రీ బి. నరసింహం, శ్రీ బొమ్మన వీరభద్రుడు, శ్రీ సిద్దాని కోటివీరభద్రం, శ్రీ గుడిమెట్ల మల్లన్న, శ్రీ సప్పరపు గణపతి, శ్రీ ఎన్. స్వామి, శ్రీ చొరపల్లి వీరన్న, శ్రీ రెబ్బా వీరభద్రరావు, శ్రీ మురికి కోటేశ్వరరావు ప్రభృతులు ఉన్నారు.

అన్ని పరిశ్రమలకు జాతీయ కనీస వేతన విధానం

జగజీవన్‌రామ్ వివరణ

కాన్పూర్, జూన్ 10 అన్ని పరిశ్రమలకూ గాను ఒక జాతీయ కనీస వేతన విధానాన్ని నిర్ణయించాలని ప్రభుత్వం అభిలషిస్తున్నదనీ, అయితే ప్రస్తుతం దేశంలో ఏర్పడిన ఆర్థిక క్లిష్ట పరిస్థితివల్ల ఈ విషయంలో చర్యలు పరిమితంగా ఉన్నవని రక్షణ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నేడిక్కడ తెలియచేశారు.

సాంకేతికాభివృద్ధి సంస్థ కార్మికయూనియన్ రజతోత్సవాల సందర్భంగా ఆయన ప్రసంగించారు.

ధరల పెరుగుదల, ఇళ్ల కొరత, గోధుమ టోకు వ్యాపారం స్వాధీనం వల్ల ఉత్పన్నమైన సమస్యలు — వీటి విషయంలో ప్రభుత్వం ఎంతో ఆందోళన చెందుతున్నదని రక్షణ మంత్రి చెప్పారు.

80 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు సేకరించాలన్న లక్ష్యం నెరవేరక పోవచ్చు కనుక, 20 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించుకున్నట్లు ఆయన తెలియజేశారు.

16నుండి ఉస్మానియా పోస్టుగ్రాడ్యుయేట్ పరీక్షలు

హైదరాబాద్, జూన్ 10: ఉస్మానియా యూనివర్సిటి ఎం. ఏ., ఎం. కాం., ఎం. ఎస్‌సి., పరీక్షలు జూన్ 16 వ తేదీ నుండి ప్రారంభ మవుతాయని నేడిక్కడ ఒక ప్రకటన వెలువడింది.

ఇదే విధంగా లింగ్విస్టిక్స్‌లో డిప్లొమా పరీక్షలు జులై 2 వ తేదీనుండి మొదలవుతాయి.

సింహాచలంలో అనాసతోటల పెంపకం విజయవంతం

సన్నకారు రైతుల సమావేశంలో కలెక్టరు శ్రీ ఆచంట ప్రసంగం

విశాఖపట్నం, జూన్ 10: సన్నకారు రైతులు, వ్యవసాయ కార్మికుల అభివృద్ధి ఏజన్సీ పథకం క్రింద సింహాచలం కొండ స్లోపులపై అనాస తోటల పెంపకం కార్యక్రమం విజయవంతమైనదని జిల్లా కలెక్టరు శ్రీ ఎస్.ఎన్. ఆచంట నిన్న ఇక్కడ ఈ తోటల పెంపకందార్ల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు. ప్రారంభంలో తనకు ఈ పథకాన్ని గూర్చి అనుమానం వుండేదనీ, పెందుర్తి సమితి ప్రాజెక్టు ఆఫీసర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, స్టేట్ బ్యాంకుల సహకారంతో అది ఎంతగానో ఫలప్రదమైనదని ఆయన అన్నారు.

సింహాచలం అనాస పళ్ళకు స్థానికంగాను, కలకత్తా, హైదరాబాద్ తదితరప్రాంతాలలోను మంచి మార్కెట్ కలదు.

సింహాచలం దేవస్థానం ఈ స్లోపులను ఎకరానికి సాలుకు రు. 20ల కౌలుకు ఇచ్చింది. ఈ భూములపై 400 వ్యవసాయ కార్మిక కుటుంబాలు అనాస తోటలు పెంచుతున్నారు. గత సంవత్సరం ఇవ్వబడిన 110 ఎకరాలు గాక ఈ సంవత్సరం మరో 148 ఎకరాలు ఈ తోటల పెంపకానికి ఇవ్వబడిన వన్నారు. మొక్క వాటిన 18 నెలలకు ఫలించడం ప్రారంభించి ఆరు సంవత్సరాలపాటు ప్రతి సంవత్సరం పంటనిస్తుంది. ఎకరానికి మొదటి సంవత్సరం రు. 3000 లు వ్యయమవుతుంది. పంట కాలానికి రు. 4400 లు వ్యయమవుతుంది. పథకానికి మొత్తం రు. 15 లక్షలు వ్యయమవుతుంది.

అడవివరం సర్పంచ్ శ్రీ అప్పల నరసయ్య స్వాగతం చెప్పారు.

పెందుర్తి సమితి అధ్యక్షుడు శ్రీ అప్పలనరసింహం, జిల్లా వ్యవసాయాధికారి శ్రీ కోటేశ్వరరావు, ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ పిచ్చయ్య, వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ హాబీబుల్లా ప్రభృతులు ప్రసంగించారు.

విశాఖజిల్లా తీరప్రాంతం 100 మైళ్ళ పొడవునా, కోనసీమలో వలెను, కేరళతీర ప్రాంతంలో వలెను కొబ్బరితోట పెంపకం జరుగుతుందని కలెక్టరు పత్రికా విలేఖరులకు తెలియ జేశారు. రు. 5.7 లక్షల వ్యయంతో ఒక లక్ష మొక్కల నాటు బడుతుందన్నారు.

బలహీన వర్గాల ప్రజల శ్రేయస్సుకు సహకార రంగ కృషి

శ్రీకాకుళం, జూన్ 9: దేశాభివృద్ధికి గొప్పగా సేవచేస్తున్న బలహీన వర్గాల వారిని ఎవ్వరూ విస్మరించరాదని, వెనుకబడిన వారికి, బలహీనవర్గాల ప్రజలకు ప్రభుత్వం తనశక్తిమేరకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నదని సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ కె. ఎం. అహ్మద్ జూన్ 7 నయిక్కడ జరిగిన జిల్లాలోని వివిధ సహకార సంఘాల సభ్యుల సభలో ప్రసంగిస్తూ చెప్పారు. ఉపాధి, ఉత్పత్తి సాధక కార్యక్రమాలకు ప్రభుత్వం పది శాతం ఆర్థిక సహాయం చేయగలదని, టాక్సీ డ్రైవర్ల సహకార సంఘానికి, ఆటోరిక్షా డ్రైవర్ల సహకార సంఘానికి కూడా కార్లు, స్కూటర్లు కొన్నక్కొనటానికి ధనసహాయం చెయ్యగలదని శ్రీ అహ్మద్ చెప్పారు. నర్సన్నపేట, ఆమదాలవలస, శ్రీకాకుళంలలోని రిక్షా డ్రైవర్ల సహకార సంఘాల సభ్యులకు రు. 59,500 లను చెక్కుల ద్వారా ఆయన పంపిణీచేశారు. కోటబొమ్మాళి, శ్రీకాకుళంలలోని రజక సహకార సంఘాల సభ్యులకు రు. 8 వేలు చెక్కులద్వారా ఆయన యిచ్చారు. శ్రీకాకుళం, నరసన్నపేటలలోని క్షౌర సహకార సంఘాల సభ్యులకు ఆయన రు. 9 వేలు పంచారు.

తొలుత శ్రీ అహ్మద్ ఎచ్చెర్ల హరిజన కాలనీలోని పంపుసెట్‌కు ప్రారంభోత్సవం చేశారు. శ్రీకాకుళం ప్రభుత్వ ఉద్యోగుల సహకార భవన సంఘానికి, బలగ కాలనీ భవనానికి, సహకార హెయిర్ కటింగ్ సెలూన్‌కు శ్రీ అహ్మద్ ప్రారంభోత్సవాలు చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు కలెక్టర్ శ్రీ కె. పురుషోత్తంనాయుడు అధ్యక్షత వహించారు. శ్రీ రాయపురెడ్డి వెంకటరావు, శ్రీ బి. ఆనందరావు విజ్ఞప్తిపత్రాలు సమర్పించారు. శ్రీ ఎల్. సత్యనారాయణ నివేదిక సమర్పించారు. శ్రీ బి. జేమ్సు వందన సమర్పణ చేశారు.

సమాజ పరివర్తనకు అనుగుణంగా రేడియో కార్యక్రమాలు

శ్రీ ధర్మవీర సిన్హా ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జూన్ 10:దేశంలో ముఖ్యంగా గ్రామీణప్రాంతాలలో వస్తున్న ఆర్థిక, సాంఘిక పరివర్తనల యెడ ప్రజల దృష్టిని కేంద్రీకరింప జేసే కార్యక్రమాలు ప్రసారం చేసి, వారిలో రేడియో కార్యక్రమాలను వినాలనే ఆసక్తిని పెంపొందింప చేయాలని రేడియో, సమాచారశాఖ సహాయ మంత్రి శ్రీ ధర్మవీర సిన్హా నిన్నిక్కడ హితవుచెప్పారు.

ఆకాశవాణి వివిధ కేంద్రాల డైరెక్టర్ల సమావేశంలో ఆయన ప్రసంగించారు.

రేడియో కేంద్రాలు యింతవరకు చాలా మందకొడిగా పని చేశాయని, యిక నుండి వర్తమాన స్థితిగతులను ప్రతిబింబింపజేసే కార్యక్రమాలను చేపట్టాలని ఆయన అన్నారు.

శ్రోతలు కోరుకొంటున్న కార్యక్రమాలనే ఎక్కువగా ప్రసారం చేయాలి.

క్రమక్రమంగా మన సమాజంలో వస్తున్న పరివర్తనల ఎడ ప్రజల దృష్టిని కేంద్రీకరింప చేయడానికి ఆకాశవాణి తటస్థంగా వ్యవహరించరాదని, సమాజ పరివర్తనకు తటస్థత విపర్యయం — అని శ్రీ సిన్హా అన్నారు.

పత్రికా రంగం వలెనే రేడియో కూడా యువజనులకు అందుబాటులో లేకుండా ఉందని, యికనుండి యువజనులలో విద్రాణమైన నైపుణిని వెలికి తీయడానికి రేడియో కృషిచేయాలని శ్రీ ధర్మవీర్ సిన్హా స్పష్టం చేశారు.

కలకత్తా, జూన్9 : బెంగాల్ రాష్ట్రంలో లక్ష టన్నుల బియ్యాన్ని సేకరించవలసిదని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది ఈ నెల కోటికి క్రింద అయిదు వేల టన్నులన బెంగాల్‌కు తరలిస్తారు.



మా వద్ద మీరు కొనే వజ్రాలను జీవితాంతం నిశ్చింతగా నమ్మండి
వీకంసీ జ్యూయలర్స్ 1893 నుంచి
112, నేతాజీ రోడ్డు, మద్రాసు-1
ఫోన్: 31408

రూ. 15/-లలోనే రేడియో



మా నావకోస్పెన్, క్రింద ... వ్యాపారి పెట్టెలలో వినిచేసే పాకెట్ ట్రాన్సిస్టర్ పొందిన సమ్మానం సార్కులు ఆఫీస్‌లో ఆయుకోరు చేయబడినవి. వార్తలు, సంగీతం వినండి. ప్రపంచంలో [illegible] పోస్టేజి రు 3 — వి.పి.పి. [illegible] వ్రాయండి. [illegible] వెల వంచబడుతుంది.
BUNTY RADIOS (B-12)
DURGIANA, AMRITSAR.

ఇప్పుడు
ట్రక్కుల ద్వారా ప్రతి రోజూ పార్సెల్ సర్వీస్
ప్రముఖ కంపెనీలయొక్క ప్రముఖ సరకు రవాణా సంస్థ
పటేల్ రోడ్‌వేస్ ప్రై. లి.
నం. 11-22-21, రాజా రంగయ్యప్పారావు వీధి, విజయవాడ-1 (ఆం.ప్ర.)
ఫోన్: 77183 • గ్రామ్స్: JETLINES
27-18-43, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, గవర్నర్ పేట, విజయవాడ-2 (ఆం.ప్ర.)
ఫోన్: 75676
టెలెక్స్: VIJ-047-227
PVJ-TL

నెల్లూరు సోషల్ వెల్ఫేర్

టెండరు నోటీసు

నెల్లూరు జిల్లాలోని సోషల్ వెల్ఫేర్ గవర్నమెంట్ హాస్టల్సుకు

1. పాత్రలు 2. ఫర్నిచర్.

సప్లయి చెయ్యడానికి సీలువేయబడిన టెండర్లు దిగువ సంతకందారుకు తేదీ 22—6—1973 తేది సాయంత్రం 4—00 గంటలలోపుగా చేరునట్లు పంపవలసినదిగా ఆహ్వానించబడుతున్నవి.. పూర్తి వివరాలున్న టెండరు ఫారాలు డిస్ట్రిక్టు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ నెల్లూరు వారి ఆఫీసునుంచి ప్రతి కాపీకి రు. 2 —వంతున ఆఫీసులో ఆఫీసు పనిచేసే ఏరోజైన అయినా ఆఫీసు వేళలలో చెల్లించి లేదా మనియార్డరు ద్వారా చెల్లించి పొందవచ్చును. టెండర్లు సీలువేసి కవరుమీద ''నెల్లూరు జిల్లా లోని సోషల్ వెల్ఫేర్ గవర్నమెంట్ హాస్టల్సుకు పాత్రలు (Utensils) ఫర్నిచరు సప్లయికి టెండరు'' అని వ్రాసి గడువు తేదీ లోగా దిగువ సంతకందారుకు పంపవలెను.

టెండర్లు డిస్ట్రిక్టు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ (జనరల్) నెల్లూరు వారిచే తేదీ. 22—6—73 తేదీ సాయంత్రం 4 గంటలకు డిస్ట్రిక్టు సోషల్‌వెల్ఫేరు ఆఫీసు (జనరల్) నెల్లూరులో తెరువబడును. టెండరు ఫారం ఖరీదు తిరిగి చెల్లించబడదు.

డిస్ట్రిక్టు సోషలు వెల్ఫేర్ ఆఫీసర్ (జనరల్) ఇన్‌చార్జి నెల్లూరు.



ఈ క్రింది చోట్ల మరి రెండు బ్రాంచీలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము.

193 వ బ్రాంచి
సేలం, తమిళనాడు.
11—6—1973 సోమవారం.

194 వ బ్రాంచి
విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.
15—6—1973 శుక్రవారం.

డి విజయ బ్యాంక్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: లయిల్ హౌస్ హిల్ రోడ్, మంగళూరు.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: రేస్‌కోర్స్ రోడ్డు, బెంగుళూరు.
చేర్మన్. యం. సుందర రామ్ శెట్టి

దోమలు జీవితాన్ని దుర్భరం చేస్తాయి
మీకు కావాలి ఓడోమాస్

లక్షలాది ప్రజలు నమ్మకంతో వాడేది • పసిపాపలకు కూడా నిరపాయకరమైనది
బల్సారా
BALSARA
CHAITRA BLS 4 Tel

ఆంధ్రప్రదేశ్, వెల్లూరు, మద్రాసుల పిలుపు
కవిరాజ్ పండిట్
దుర్గాదత్ శర్మ
వైద్య వాచస్పతిని ఈ క్రిందిచోట్ల సంప్రదించండి.

విజయవాడ: జూన్ 11, ఉదయం 8.00 గం. నుంచి మధ్యాహ్నం 1.00 గం. సాయంత్రం 4.00 గం. నుంచి రాత్రి 7.00 గం. వెల్‌కమ్ హోటల్, సువాలి బిల్డింగ్స్, గాంధీనగర్, ఫోన్: 2386.
తెనాలి: జూన్ 12, ఉదయం 8.00 గం. నుంచి సాయంత్రం 6.00 గం. రత్నం లాడ్జింగ్, గాంధీచౌక్ దగ్గర, ఫోన్: 286.
గుంటూరు: జూన్ 13, ఉదయం 8.00 గం. నుంచి సాయంత్రం 6.00 గం. ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్‌రోడ్డు, ఫోన్: 181
ఒంగోలు: జూన్ 14, ఉదయం 8.00 గం. నుంచి సాయంత్రం 5.00 గం. హోటల్ అభిలాష్, జి.టి. రోడ్డు, ఫోన్: 171
నెల్లూరు: జూన్ 15, ఉదయం 8.00 గం నుంచి సాయంత్రం 5.00 గం. శ్రీ కోమల లాడ్జి, జొన్నలగడ్డవారి వీధి, ట్రంకురోడ్డు, ఫోన్: 376
తిరుపతి: జూన్ 16, ఉదయం 8.00 గం నుంచి సాయంత్రం 5.00 గం. బాలాజీ లాడ్జి, ఫోన్: 304
మదనపల్లె: జూన్ 17, ఉదయం 8.00 గం. నుండి సాయంత్రం 5.00 గం. జ్యోతి లాడ్జి, సి టి ఎం రోడ్డు, ఫోన్: 80
కదిరి: జూన్ 18, ఉదయం 8.00 గం. నుంచి సాయంత్రం 5.00 గం. పరిశు జైరామ్‌విలాస్, పోస్టాఫీసు రోడ్డు.
అనంతపూర్: జూన్ 19, ఉదయం 8.00 గం.నుంచి సాయంత్రం 5.00 గం. హోటల్ ఆరామ్, బోర్డింగ్ అండ లాడ్జింగు, మ్యాటపున్, ఫోన్: 218
కర్నూలు: జూన్ 20, ఉదయం 8.00 గం. నుండి సాయంత్రం 5.00 గం. ఉడిపాండ్స్ హోటల్, ఫోన్: 220.
కడప: జూన్ 21, ఉదయం 8.00 గం. నుంచి సాయంత్రం 5.00 హోటల్ ప్రతాప్, రైల్వేస్టేషన్ రోడ్డు, ఫోన్: 711
వెల్లూరు: జూన్ 22, ఉదయం 8.00 గం. నుంచి సాయంత్రం 5.00 గం మణిస్ మాన్షన్, గాంధీరోడ్, ఫోన్: 1103
మద్రాసు: జూన్ 23, 24. ఉదయం 8.00 గం.నుంచి మధ్యాహ్నం 1.00 గం. సాయంత్రం 4.00 గం. నుంచి రాత్రి 7 గం. ఉడ్‌లాండ్స్ హోటల్, ఎడ్వర్డ్ ఎలియట్స్ రోడ్డు, మైలాపూర్, ఫోన్: 83111.

ఒక్క నిమిషం కూడా ఆలస్యం కానివ్వకుండా వీరు విమానంలో ప్రయాణం చేస్తారు. పై షెడ్యూలు గమనించి ఈ క్రింది జబ్బులపై వారి మేటి సలహా పొందండి.

గుండె జబ్బు	మతి చాంచల్యం	ఫిస్టులా
నరముల బలహీనత	హిస్టీరియా	ఆస్త్మా
జీర్ణ వ్యాధులు	చక్కెర వ్యాధి	మొలలు
రక్తము విరుగుట	లుకోడెర్మా	విసనడిశం (ఫ్లైస్)

మరియు ఇతర గాబరాపెట్టు వ్యాధులకు

KALPA PHARMACY
Navratna Chowk, JULLUNDUR CITY. (Punjab)

KP-NP-12B

అనిపిస్తుంది పేల్చి చంపేద్దామని ఈ దోమలను అన్నింటినీ

వాటిని బేగాన్ స్ప్రేతో చంపండి. ఎందువలనంటే ఒక్క దీనిలోనే దోమల్ని ఈగల్ని చంపే 'బిటి-ప్లస్' ఉంది.

ఇతర కీటకనాశక పదార్థాల కన్నా ఎంతో అధిక ప్రభావశాలి!

బేగాన్® స్ప్రే

బాయర్ వారి బుజువైన అధిక ప్రభావంగల కీటకనాశని

BAYER

OBM 0824 TEL

విద్యావంతులైన 276 మంది యువకులకు ఆర్థిక సహాయం

స్వయం వృత్తి పథకం క్రింద పరిశ్రమలు ప్రారంభించడానికి శ్రీ శరీన్‌చే 'మంజూరుపత్రాల' పంపిణీ

మన విలేఖరి

తిరుపతి, జూన్ 10 : విద్యావంతులైన నిరుద్యోగులకు ఉపాధి కల్పించే ప్రత్యేక పథకం క్రింద రాష్ట్ర గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్ నిన్న 276 మంది యువతీ యువకులు పరిశ్రమలు నెలకొల్పుకొనడానికి, వ్యాపారం ప్రారంభించడానికి వీలుగా మంజూరు పత్రాలు పంచిపెట్టారు.

పరిశ్రమల శాఖ డైరెక్టరు శ్రీ నరేంద్ర లూథర్ స్వాగతం చెపూ, ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం రు. 100 కోట్లు మంజూరు చేసిందని చెప్పారు. ఈ మొత్తంలో రు. 6 కోట్లు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు. పరిశ్రమల శాఖ ఆమోదించిన పథకాలు అమలుకు రు. 3.5 కోట్లు వినియోగిస్తుంది. షెడ్యూల్డు తరగతులు, గిరిజనులతో సహా విద్యావంతులైన నిరుద్యోగులకు సహాయం పడటం ప్రధాన ఆశయమని శ్రీ లూథర్ అన్నారు.

కార్యక్రమం క్రింద 24,000 ల మంది విద్యావంతులైన నిరుద్యోగులకు సహాయ పడడానికి పరిశ్రమల శాఖ ప్రతిపాదించింది.

మంజూరు పత్రాలను 276 మంది యువతీ యువకులకు పంచారు.

రాయలసీమజిల్లాలు, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు జిల్లాలలోని 6,640 మంది యువకులకు ఈ పథకం వర్తింప చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిండికేట్ బ్యాంక్, ఇండియన్ బ్యాంకు తిరుపతిలో పథకం అమలు చేయడంలో పాల్గొంటున్నాయని అన్నారు.

లఘుపరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ పి. ఎస్. శాస్త్రి మాట్లాడుతూ విద్యావంతులైన యువతీయువకుల సహాయాన్ని స్వీకరించి స్వయంవృత్తి పథకం క్రింద పరిశ్రమలను నెలకొల్పాలని అన్నారు.

శ్రీ శరీన్ మాట్లాడుతూ నేడు మంజూరు పత్రాలను స్వీకరించినవా రంతా వెంటనే పరిశ్రమలు, లేదా వ్యాపారం ప్రారంభించాలని కోరారు. ఈ సంవత్సరం ఆఖరుకు మనం మంచి అభివృద్ధిని చూపాలి అన్నారు.

ఈ పథకంలో అనుభవాలను దృష్టిలో వుంచుకుని, వ్యవసాయం, వైద్యం, ఇంజనీరింగ్ పట్టభద్రులకు కూడా సహాయం తర్వాత అందచేయబడుతుందని అన్నారు.

చిన్న పరిశ్రమలు నిర్వహించే వారికి సహాయపడేందుకు త్వరలో ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ కార్పొరేషన్ నెలకొల్పనున్నామని శ్రీ శరీన్ ప్రకటించారు.

అమెరికాలో ఆంధ్రుల చిత్రకళా ప్రదర్శన

విజయవాడ, జూన్ 9: ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన సమకాలీన సంప్రదాయ చిత్రకళకు సంబంధించిన ప్రదర్శనను మొట్టమొదటిసారిగా అమెరికాలోని కెంటకీ రాష్ట్రంలో త్వరలో ఏర్పాటుచేస్తున్నారు. వర్జీనియా కెంటకీ యూనివర్సిటీలో ఆర్ట్సు డిపార్టుమెంట్ ప్రొఫెసర్‌గా వున్న అంతర్జాతీయ ప్రఖ్యాతులు నార్జించుకున్న ఆంధ్ర కళాకారుడు శ్రీ ఎస్. వి. రామారావు సహకారంతో, కెంటకీ ఆర్ట్సు కమిషన్ ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ సహాయంతో ఈ ప్రదర్శన జరుగుతుంది.

అమెరికాలో జరిగే ప్రదర్శనకు పంపే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రముఖ కళాకారులనుండి కళాఖండాలను శ్రీ రామారావు సేకరిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ చిత్రకళనుగూర్చి కెంటకీ ప్రజలను పరిచయం చేసేనిమిత్తం ఒకటి రెండుసంవత్సరాలపాటు ఈ ప్రదర్శనను నిర్వహిస్తారు. కెంటకీ రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎన్నో పోలికలు ఉన్నవని శ్రీ రామారావు తెలిపారు. ఈ ప్రదర్శన నిర్వహణకు పూర్తిసహాయసహకారాలను అందజేస్తామని ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ వారు తెలిపారు. ఈ ప్రదర్శనలో ఏర్పచిత్రాలు, రేఖాచిత్రాలు, ప్రింటులు, టెక్స్‌టైల్ మిక్స్‌డ్‌మీడియా మొదలగువాటిని ప్రదర్శిస్తారు. కెంటకీ పంపేనిమిత్తం కళాఖండాల కయ్యే ఇన్స్యూరెన్సు, షిప్పింగ్ ఖర్చులను భరించడానికి కెంటకీ ఆర్ట్సు కమిషన్ ముందుకు వచ్చింది.

శాంతిబాల విద్యాలయం ప్రారంభం

విజయవాడ, జూన్ 10 విజయవాడ శాంతి ట్యుటోరియల్ కళాశాలకు అనుబంధంగా నెలకొల్పిన శాంతి బాల విద్యాలయమునకు 7వ తేదీని సినీనటి బేబీశశి ప్రారంభోత్సవం చేస్తూ—ఈ విద్యాలయం క్రమశిక్షణ, ఉత్తమ ఆదర్శాలకు నిలయంకావాలని అన్నారు. సభకు శ్రీ నండూరి సుబ్బారావు అధ్యక్షత వహిస్తూ ఈ విద్యాలయంలో చిత్రలేఖనం సంగీతం వంటి లలితకళలను గూర్చి కూడా బోధించాలని సూచించారు.

శ్రీ దివ్వెల పిచ్చయ్య విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తయారు చేయవలసిన ఆవశ్యకతను గూర్చి వివరించారు. శ్రీయుతులు ఎ. అప్పారావు, ఎం. కోటేశ్వరరావు, టి. సత్యనారాయణమూర్తి ప్రసంగించారు. విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీ సూర్యకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం లలితసంగీతకచేరీ, సినిమా ప్రదర్శన జరిగినవి.

బాగ్దాద్, జూన్ 10: తూర్పు జర్మనీ, బల్గేరియా చెకొస్లోవేకియా దేశాల సాంస్కృతిక కేంద్రాలను మూసివేయవలసిందని ఇరాక్ ప్రభుత్వం ఉత్తర్వు చేసినట్లు తెలుస్తున్నది.

రేడియో

మంగళవారం జూన్ 12

శక 1895 జ్యేష్ఠ 22

హైదరాబాద్ ఎ. 405.4 మీ

ఉదయం : 6—01 వందేమాతరం 6—04 మంగళ ధ్వని, కార్యక్రమ వివరణ, 6—10 భక్తిరంజని, 6—40 సూక్తి ముక్తావళి, 6—45 వాద్యగోష్ఠి, 7—04 కార్యక్రమ వివరణ, 7—05 బి. రామాంజనేయులు: నాదస్వరం, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 సంకీర్తనం, 8—20 విజయవాడనుండి, మధ్యాహ్నము : 12—05 గానసుధ వేదుమూరికృష్ణమూర్తి, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—04 చిత్రసీమ, 1—30 వనితావాణి, సాయంత్రము : 5—30 బి. రామాంజనేయులు: నాదస్వరం, 6—00 సుఖ సంసారం 6—05 ప్రాంతీయ వార్తలు, 6—25 ప్రసార విశేషాలు, 6—30 గ్రామసీమలు, 6—55 సేద్య సమాచారం, 7—00 అనగ అనగా: కథానిక, పిల్లలకు, 7—15 గ్రామస్తుల రేడియోగోష్ఠి, 7—40 రైతులకు సూచనలు, 7—45 చిత్రసీమ, 8—00 విజ్ఞానం విస్తరిస్తోంది: నాటిక, 8—30 రాష్ట్రం నుండి విశేషాలు: ప్రసంగం, 8—45 లలిత సంగీతం, 9—15 గీత భారతి, 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం : 5—55 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, 6 04 భక్తిరంజని, 7—04 ప్రసార విశేషాలు, 7—15 ఎ. కె. సి. నటరాజన్ : క్లారినెట్, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—15 సంగీత శిక్షణ, 8—20 వి. సుబ్బలక్ష్మిరావు : వయొలిన్, మధ్యాహ్నము : 11—45 చిత్రతరంగిణి, 12—05 వి. సుబ్బలక్ష్మిరావు: వయొలిన్, 12—40 కార్మికుల కార్యక్రమము 1—10 పసిడి పంటలు, 1—20 చిత్రతరంగిణి, 1—00 వనితా వాణి, 2—10 చిత్రతరంగిణి, సాయంత్రము : 5—30 హైదరాబాద్ వలె, 5—55 సుఖసంసారం, 6—05 ప్రాంతీయ వార్తలు, 6 యువజన ప్రకటనలు, 6 50 లలిత సంగీతం 6 30 పురాణ కాలక్షేపం, 6—55 కబుర్లు, 6—55 సేద్య సమాచారం, 7—00 రసమాధురి, 7—15 పంటసీమలు, 7—45 యువభారతి, 8 00 నాటిక (హైదరాబాద్ నుండి రిలే), 8 30 యువభారతి, 9—45 లలిత సంగీతం, 10—00 ఎం. బాలమురళీకృష్ణ, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ.

ఉదయం : 5—55 వందేమాతరం, మంగళగానం, 6 04 కురళముదం, 6—10 తిరుప్పావై, 6—35 సంగీతామృతం : ఎస్. బాలచందర్: వీణ, 7—00 తమిళ్ మనం : ఇన్నై పాడల్ గళ్, 7—25 మెల్లిసై, 7—45 వి. సుబ్రహ్మణ్యం, 9—04 చిత్రగానం, మధ్యాహ్నము : 12—04 సావిత్రీ సత్యమూర్తి, 12—50 మెల్లిసై : టి. లీల, 1—30 చిత్రగానం, 2—10 వాద్యగోష్ఠి, 2—30 సావిత్రీ సత్యమూర్తి, 3—04 టి. కె. వెంకటాచలన్, సాయంత్రము : 5—04 సేలం ఎస్. జయలక్ష్మి, 6—05 చిత్రగానం, 6—05 వాద్యగోష్ఠి, 7—00 చిత్రగానం, 8—04 రాగం, తానం, పల్లవి, కల్లక్కాడ్ రామ నారాయణ అయ్యర్, 9—15 మెల్లిసై, రాధ, జయలక్ష్మి, 10—30 హిందూస్థానీ సంగీతం 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 11.32 మీ

ఉదయం : 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—05 తె. వా., 7—45 ఇన్నైక్కోలం, ఎ. సుబ్బయ్య, 8—20 ప్రసార సమాప్తి, మధ్యాహ్నము : 12—30 తె. వా., సాయంత్రము : 4—13 కార్యక్రమ వివరణ, 6—30 [illegible] ప్రణాళిక : ఆరోగ్యాభివృద్ధి : ప్రసంగం, 7—04 కార్యక్రమ వివరణ, 7—05 తె. వా., 11—00 ప్రసార సమాప్తి.

పి. వి. ఎస్. బీడీలు

11-6-73 నుంచి వెలసవరణ

తమ అదుపులో లేని పరిస్థితుల మూలముగ పి. వి. ఎస్. బీడీస్ ప్రైవేట్ లిమిటెడ్, మెంగుళూరు మానేజిమెంటువారు నేడు (11—6—1973) మొదలు పి. వి. ఎస్. బీడీల అమ్మకపు వెలను దిగువతెల్పినట్లు సవరింపనిశ్చయించినారు.

దక్షిణ ఇండియా

1000 బీడీలు	రు 10-20
25 బీడీల కట్ట 1 కి	25 పైసలు

ముడిసరుకుల ధరల అత్యధికమైన పెరుగుదల, ప్రభుత్వపు లెవీల పెరుగుదల మరియు కూలి పెట్టుబడుల పెరుగుదల మూలముగ ఈ సవరణ అవసరమైనది. మాననీయులైన మా ఖాతాదార్లు పరిస్థితిని గ్రహించి మాపై తమ నిరంతరాభిమానములను ఉంచగలరని విశ్వసించుచున్నాము.

పి. వి. ఎస్. బీడీస్
ప్రైవేట్ లిమిటెడ్
మెంగుళూరు.



ప్రగతి నికేతన్

Pragati Niketan

RESIDENTIAL SCHOOL
For
Upper Primary & High School Education

4 వ నంబరు పోలీసు స్టేషన్ వద్ద

సూర్యారావు పేట ఫోన్ 77971 విజయవాడ—2

పునఃప్రారంభం 11-6-73

- ★ ఇంగ్లీషు నర్సరీ, తెలుగు నర్సరీ రికగ్నైజ్డు ప్రైమరీ అండ్ అప్పర్ ప్రైమరీ—హైస్కూలు—మెట్రిక్ తరగతులకు శిక్షణ.
- ★ 7 వ తరగతి ప్యాసయిన విద్యార్థులకు 8, 9, 10 తరగతులు శిక్షణ ఇచ్చి ఎస్. ఎస్. సి. పబ్లిక్ పరీక్షకు పంపుదుము.
- ★ ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు
- ★ బాలికలకు ప్రత్యేక తరగతులు
- ★ విడిగా హాస్టల్ వసతి, లేబొరేటరీ సదుపాయములు
- ★ విద్యార్థినీ విద్యార్థులకు స్వంత ఖర్చులతో ప్రయాణ సౌకర్యములు కల్పించబడును.
- ★ ప్రైవేటుగా హాజరు కాదలచిన బాలబాలికలకు 7 వ తరగతి, 10వ తరగతి (ఎస్. ఎస్. సి.) పబ్లిక్ పరీక్షలకు, ఆంధ్రమెట్రిక్ పరీక్షకు మంచి శిక్షణ
- ★ ప్రతి తరగతిలోను పరిమిత సంఖ్యలోనూ మాత్రమే విద్యార్థులను చేర్చుకుంటాము.
- ★ విద్యతోపాటు క్రమశిక్షణ మా ప్రత్యేకత.

యలమంచిలి చంద్రశేఖర్,
M.A., B.Ed., L.S.G.D.
ప్రిన్సిపాల్—కరస్పాండెంట్.





నేడే చూడండి!
దక్షిణ భారత దేశంలో రజతోత్సవం జరుపుకున్న
విజయ & సురేష్ కంబైన్స్
వసంత మాళిగై
ప్రేమనగర్ (తమిళం) ఈస్ట్‌మన్‌కలర్
నిర్మాత: డి. రామానాయుడు
దర్శకత్వం: కె. యస్. ప్రకాశరావు
NVKR నవయుగ

స్క్రీన్ చదవండి
సుప్రసిద్ధమైన
ఫిలిం వార పత్రిక



పూర్తిగా బరువుతో నిండిన లారీ ఎంతో సురక్షితంగా ఆగింది ఫెరోడో వల్ల!

నేడు మీకు ఫెరోడో బ్రేక్ లైనింగులు ఎప్పటికన్నా చాలా అవసరం. ఇప్పటికే సమ్మర్దమైన రోడ్లపై ఎన్నో ఎక్కువ బండ్లు మరింత సమ్మర్దం కల్పించటంతో, బ్రేక్‌లు ఎంతో గట్టిగా పనిచేయాల్సిన అగత్యం ఉంది. ఈ బండ్లు ఎంతో వేగం గలవి. బరువైనవి గూడా, అధిక శక్తివంతమైన ఇంజన్లు మరియు అత్యధికమైన బరువు మోయు శక్తి గూడా కలిగియున్నాయి. వీటి సారాంశం—బ్రేక్‌లపై అధిక ఆవశ్యకత ఏర్పడింది. సాధారణమైన బ్రేక్ లైనింగ్‌లు ఎంత మాత్రమూ సురక్షితం కాదు. మీ బ్రేక్‌లో శక్తివంతంగా, పనివంతంగా మరియు ఆధారపడదగినవిగా ఉండాలి—వాటికి ఫెరోడో అవసరం.

అతి సురక్షితంగా, నిశ్చయంగా బ్రేక్‌లు వేయుటకొరకు

FERODO F3H

ఫెరోడో ఎఫ్ 3 హెచ్. నాణ్యమైన బ్రేక్ లైనింగులు



హిందుస్థాన్ ఫెరోడో లిమిటెడ్, ఘాట్‌కోపర్, బొంబాయి 400 086

టర్నర్ & న్యూఆల్ యొక్క మెంబరు, ఫెరోడో బ్రేక్ లైనింగులు మరియు టర్నర్ వారి ఎస్బెస్టాస్ ఉత్పత్తులను తయారుచేయువారు.

OBM-1368 TEL

స్టాకిస్టులు : మద్రాస్ ఆటో సర్వీస్, ప్రకాశంరోడ్, విజయవాడ మరియు మద్రాస్, బెంగుళూరు, కాలికట్, మంగుళూరులలోని ఆఫీసులు: టి. వి. సుందరం అయ్యంగార్ అండ్ సన్స్, ప్రైవేట్ లిమిటెడ్, వెస్ట్ వేలి వీధి, మదురై, కోయంబత్తూరు, పుదుక్కోట్టై, త్రివేండ్రం, తిరునల్వేలి, తిరుచిరాపల్లి, సేలం, కొచ్చిన్‌లలో (బ్రాంచీలు సుందరం మోటార్స్), 37, మౌంట్‌రోడ్, మద్రాస్—6. బెంగుళూరు, సికిందరాబాద్, విశాఖపట్నం, మైసూర్‌లలో ఆఫీసులు అప్పర్ ఇండియా ట్రేడింగ్ కం. ప్రైవేట్ లిమిటెడ్. 4/147, మౌంట్‌రోడ్, మద్రాసు—6. బ్రాంచి: బెంగుళూరు. హైదరాబాద్ ఆటో సర్వీస్. మెహబూబ్ 49 మహాత్మా గాంధీ రోడ్, సికిందరాబాద్

Printed and Published by MADA BHUSHI KRISHNASWAMI on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA. VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

★ ★

Regd. No. H-6

సాధన భాస్కర్ లవణ్

అన్ని విధములైన ఉదరవ్యాధులకు

సాధన ఔషధాలయ - ఢాకా
హైదరాబాద్. (ఏ. పి.)

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు ఫోం: 71484

సంపుటి : 38 సంచిక : 153 విజయవాడ 12-6-1973 మంగళవారం 6 పేజీలు 16 పైసలు

డబ్బుకోసమేనా మా చింత? మార్గదర్శి ఉన్నది మా చెంత!

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లి.
హైదరాబాదు • సికింద్రాబాదు • విశాఖపట్నం • విజయవాడ • గుంటూరు

రాష్ట్ర భవితవ్యంపై కాంగ్రెసువాదులతో శ్రీ పంత్ సుదీర్ఘ చర్చలు

ప్రత్యేకవాదులకు నేడే ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు సమర్పించే సూచన

ఆంధ్రప్రదేశ్ సమగ్రతకు అవరోధంగా వున్న "అంశాల" తొలగింపనకై తెలంగాణా సమైక్యతావాదుల అభ్యర్థన

హైదరాబాద్, జూన్ 11 : **ఆంధ్రప్రదేశ్‌లోని తాజా రాజకీయ పరిస్థితిని గురించి సమీక్షించి, ప్రస్తుత సంక్షోభానికి సంబంధించి ఉభయ ప్రాంతాల ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిష్కారం విషయమై సమాలోచనలు జరిపేనిమిత్తం అధిష్ఠానవర్గం ప్రత్యేక దూతగా నేడిక్కడకు వచ్చిన శ్రీ కె. సి. పంత్, వివిధ కాంగ్రెసు వాదులను వేర్వేరుగా కలుసుకుని వారి వ్యక్తిగత అభిప్రాయాలను తెలుసుకున్నారు. నేటి చర్చలలో నిర్దిష్టంగా ఎట్టి ఫలితం వెలువడలేదని తెలుస్తున్నది. శ్రీ పంత్ రేపు ప్రత్యేకవాదులకు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను సూచించవచ్చు.**

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన ప్రత్యేకవాదులను శ్రీ పంత్ రేపు కలుసుకొంటారు.

మాజీ ఆంధ్ర, తెలంగాణా మంత్రులతో సహా మొత్తం 21 మంది కాంగ్రెసునాయకులను, కేంద్ర మంత్రి శ్రీ పంత్‌ను కలుసుకొనవలసిందిగా మంత్రివెంట వున్న సిబ్బంది సందేశం పంపారు.

వారిలో చాలామంది ఒంటరిగానే శ్రీపంత్‌ను కలుసుకొన్నప్పటికీ, గ్రూపుకు ఇద్దరు చొప్పున మొత్తం మూడు గ్రూపులు శ్రీ పంత్‌ను వేర్వేరుగా కలుసుకొన్నారు.

శ్రీ కె. ప్రభాకరరెడ్డి, శ్రీ టి. హయగ్రీవాచారి ఒక గ్రూపులో వుండగా, రెండవ గ్రూపులో శ్రీ జి. రాజారామ్, శ్రీ మాణిక్‌రావులు వున్నారు. తెలంగాణా కాంగ్రెసు ఫోరంకుచెందిన ప్రత్యేక తెలంగాణా వాదులు శ్రీ జైపాల్‌రెడ్డి, శ్రీ పురుషోత్తమరెడ్డి మూడవ గ్రూపులో వున్నారు.

శ్రీ కె. సి. పంత్‌ను నేడు ప్రథమంగా మాజీ మంత్రులు శ్రీ కె. ప్రభాకరరెడ్డి, శ్రీ టి. హయగ్రీవాచారి, శ్రీ జె. వెంగళరావు, శ్రీ పి. నరసారెడ్డి, శ్రీ నూకల రామచంద్రారెడ్డి ప్రభృతులు కలుసుకొన్నారు.

శ్రీ కె. ప్రభాకరరెడ్డి, శ్రీ టి. హయగ్రీవాచారి ఇద్దరూ ఒకేపర్యాయం శ్రీ కె. సి. పంత్‌ను కలుసుకొనగా, శ్రీ జె. వెంగళరావు, శ్రీ పి. నరసారెడ్డి, శ్రీ నూకల రామచంద్రారెడ్డి వేర్వేరుగా కేంద్ర మంత్రిని కలుసుకొన్నారు.

శ్రీ ప్రభాకరరెడ్డి, శ్రీ హయగ్రీవాచారి తర్వాత పత్రికలవారితో మాట్లాడుతూ, తమ అభిప్రాయాలను గురించి స్వేచ్ఛగా శ్రీ కె. సి. పంత్‌కు తెలియ జేయడం జరిగిందని, జిల్లా స్థాయిలో సర్వీసుల వికేంద్రీకరణజరగాలని, జోనల్ కమిషనర్లను, రెండు కేంద్ర యూనివర్శిటీలను నెలకొల్పాలని తాము కోరామని అన్నారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం, ముల్కీ రూల్స్‌తో సహా సమైక్యతకు అవరోధంగావున్న అన్ని అంశాలను తొలగించాలని కోరుతూ శ్రీ కె. రాజమల్లు, మరి ఎనిమిది మంది తెలంగాణా మంత్రులు జారీ చేసిన ప్రకటనపై వీరిద్దరూ కూడా సంతకాలు చేసినవారే.

ప్రస్తుత సంక్షోభానికి పరిష్కారాన్వేషణ బాధ్యతను కేంద్రం రాష్ట్ర నాయకత్వానికే వదలివేసినప్పటికీ, పరిష్కారాన్వేషణబాధ్యత కేంద్రంపై కూడా వున్నదని తాను శ్రీ పంత్‌తో చెప్పినట్లు స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి నేడు పత్రికల వారికి వివరించారు.

శ్రీ వెంగళరావు మాట్లాడుతూ, నా వైఖరి అందరికీ సుస్పష్టమే. నేను సమైక్యతా వాదిని. సమైక్య రాష్ట్రం కొనసాగాలని నేను శ్రీ పంత్‌కు గట్టిగా విజ్ఞప్తి చేశాను'' అని తెలియ జేశారు.

ప్రస్తుత పరిస్థితిగురించి తాను శ్రీపంత్‌కు కూలంకషంగావివరించినట్లు శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి చెప్పారు.

శరీన్‌తో శ్రీపంత్ సమావేశం

శ్రీ కె. సి. పంత్ నేడిక్కడకు వచ్చినవెంటనే రాష్ట్ర గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్‌ను కలుసుకొని దాదాపు గంట సేపు ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై సమాలోచనలు జరిపారు.

శ్రీ పంత్‌ను నేడు ప్రథమంగా కలుసుకున్న వారిలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు కూడా వున్నారు. తమ సమావేశం కేవలం మర్యాద పూర్వకమైనదని శ్రీ పంత్‌ను తిరిగి రేపు సాయంత్రం కలుసుకొని చర్చలు జరపగలనని శ్రీ పి. వి. నరసింహారావు తర్వాత పత్రికల వారితో చెప్పారు.

శ్రీ పంత్ నేడు వచ్చినప్పటి నుంచి వివిధ కాంగ్రెసు నాయకులను కలుసుకుని విర్విరామంగా సమాలోచనలు జరుపుతూనేవున్నారు.

సమస్యకు సంబంధించిన విద్యాసౌకర్యాలు ఉద్యోగావకాశాలు మున్నగు అంశాలపై, ఉద్యోగుల సమస్యలపై శ్రీ పంత్‌నేటి చర్చలలో

(మిగతా 3వ పేజీలో)

రాష్ట్ర విభజనపై మాత్రమే శ్రీ పంత్‌తో చర్చలు

ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణసంఘం నాయకులకు శ్రీ బి.వి. సుబ్బారెడ్డి సలహా

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 11 : రాష్ట్ర సమస్యపై ప్రస్తుతం హైదరాబాద్‌లో చర్చలు జరుపుతున్న కేంద్ర హోంశాఖసహాయ మంత్రి శ్రీ పంత్ ఆంధ్రప్రాంతానికి చెందిన వేర్పాటు వాదులను కూడా ఆహ్వానించినట్లయితే వారు ఆయనను కలుసుకొని, రాష్ట్ర విభజనకై తమ వాదనను పునరుద్ఘాటించవలసినదిగా శ్రీ బి. వి. సుబ్బారెడ్డి సూచించినట్లు తెలుస్తున్నది. నిన్న కోయిలకుంట్లలో తనను కలుసుకున్న శ్రీ కృష్ణమూర్తి నాయుడు ప్రభృతులకు శ్రీ సుబ్బారెడ్డి ఈ విధంగా సలహా ఇచ్చారట. ఆంధ్ర కాంగ్రెస్‌వారు వేర్వేరుగా కాక ఒక బృందంగా వెళ్ళి శ్రీపంత్‌ను కలుసుకొని మే 5వ తేదీన తమ సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన తీర్మానాలను, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలోని వేర్పాటు వాదుల సమన్వయ సంఘం సమావేశంలో ఆమోదించిన తీర్మానాలను కూడా శ్రీపంత్‌కు అంద జేయాలని శ్రీ సుబ్బారెడ్డి సూచించారు.

రాష్ట్ర సమస్య పరిష్కారానికై వేర్పాటు వాదులు సుస్పష్టమైన ప్రతిపాదనలు చేయాలని శ్రీ పంత్ కోరినట్లయితే ముందుగా అసలు విషయంలో కేంద్ర నాయకుల ప్రతిపాదన లేమిటో వెల్లడించవలసినదిగా వారు శ్రీపంత్‌ను కోరాలని కూడా శ్రీ సుబ్బారెడ్డి తన సహచరులకు సలహా ఇచ్చినట్లు తెలుస్తున్నది.

వేర్పాటు వాదులకు సంతృప్తికరమైన ప్రతిపాదనలేమైనా శ్రీ పంత్ సూచించినట్లయితే అప్పుడు ఆ ప్రతిపాదనలను ఆంధ్ర కాంగ్రెసుకార్యాచరణసంఘం సర్వసభ్య సమావేశముందు ఉంచి వాటిపై పరిశీలన జరపవచ్చునని శ్రీ సుబ్బారెడ్డి సూచించినట్లు తెలుస్తున్నది. ఏమైనప్పటికీ, ప్రజలకు ఆమోదకరంగాని ఏ ప్రతిపాదనలైనా తాము అంగీకరించజాలమని శ్రీ సుబ్బారెడ్డిస్పష్టం చేశారట.

నిన్న కోయిలకుంట్లలో శ్రీ సుబ్బారెడ్డితో చర్చలు జరిపి హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన శ్రీ కృష్ణమూర్తినాయుడు, శ్రీ సాగి సూర్యనారాయణరాజు, శ్రీ ఎం. ఆర్. అప్పారావు, హైదరాబాద్‌లో శ్రీ బసిరెడ్డి ప్రభృతులను కలుసుకొని తమ చర్చల వివరాలను వారికి తెలియ జేశారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. రామగోపాలరెడ్డి సూచన

విశాఖపట్నం, జూన్ 11: ఆంధ్రప్రదేశ్ సమస్య పరిష్కారానికి వేరేమార్గం కన్పించనిచో ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకు గాను, ప్రస్తుత అసెంబ్లీని రద్దుచేసి, తిరిగి ఎన్నికలు జరిపాలని తెలంగాణాసమైక్య వాదుల నాయకుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. రామగోపాలరెడ్డి నేడు ఇక్కడ అన్నారు.

'71 యుద్ధంలో తోడ్పడినందుకు 'సెంటో' దేశాలపై పాక్ విమర్శ

టెహరాన్, జూన్ 11: ఒక్క ఇరాన్ తప్ప 'సెంటో' లోని మిగిలిన సభ్యదేశాలేవీ 1971 లో భారతదేశంతో జరిగిన యుద్ధంలో పాకిస్తాన్‌కు సహాయం చేయలేదని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి అజీజ్ అహమ్మద్ 'సెంటో' దేశాల విదేశాంగ మంత్రుల 20 వ సమావేశంలో విమర్శించినట్లు తెలియవచ్చింది. ఈ సమావేశానికి అమెరికా విదేశాంగమంత్రి శ్రీ విలియం రోజర్సు కూడా హాజరైనారు.

యుద్ధ ఖైదీలను తరలించడానికి భారత దేశం తిరస్కరించినందువల్ల భారత ఉపఖండంలో మామూలు పరిస్థితులు ఏర్పరచడానికి చేసే కృషికి ప్రస్తుతానికి అంతరాయం కలిగిందని శ్రీ అహమ్మద్ అన్నారు.

పాకిస్తాన్ చేత ఏవో కోర్కెలకు అంగీకరింప చేయడానికి భారత, బాంగ్లాదేశ్‌లు ఈ ఖైదీలను ఉపయోగించ చూస్తున్నట్లు ఆయన ఆరోపించారు.

భారత, బాంగ్లాదేశ్‌లకు వ్యతిరేకంగా తనకు మద్దతు ఇవ్వవలసిందిగా సెంటో సభ్యులను కోరాలని పాకిస్తాన్ యోచిస్తున్నట్లు తెలుస్తున్నది. బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ హోమ్ తమ ప్రారంభోపన్యాసంలో భారత, బాంగ్లాల సంయుక్త ప్రకటన ప్రయోజనకరమైన చర్చలకు దారితీయగలదని బ్రిటన్ ఆశించినట్లు తెలిపారు.

భుట్టో పీపుల్స్ పార్టీలో లుకలుకలు

ఇస్లామాబాద్, జూన్ 11: 1973—74 సంవత్సరానికి పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీకి సమర్పించిన బడ్జెట్ ను బట్టి చూస్తే పాకిస్తాన్ రాజకీయ రంగంలో కలుగుతున్న మార్పులను, తలెత్తిన అసంతృప్తిని పాక్ ప్రెసిడెంట్ శ్రీ భుట్టో తీవ్రంగా గమనిస్తున్నట్లు కన్పిస్తున్నది.

1973—74 సంవత్సరానికి సమర్పించిన బడ్జెట్‌లో ఎటువంటి క్రొత్త మార్పులు లేవు. భారీ పన్ను ప్రతిపాదనలు లేవు. రక్షణ వ్యయం కూడా గత యేడాది ఎంత వున్నదో ఈ యేడాది కూడా అంతే వున్నది. పాక్ బడ్జెట్‌లో యిది యిలా వుండడం యిదే ప్రథమం. బడ్జెట్‌లో ఏమైనా నిబంధనలు ప్రవేశపెట్టడానికి రాజకీయంగా యిది తరుణం కాదని శ్రీ భుట్టో భావిస్తున్నారనడానికి యిది సూచనగా వున్నట్లు రాజకీయ పర్యాలు అభిప్రాయపడుతున్నాయి.

అధికార పక్షమైన పాకిస్తాన్ పీపుల్స్ పార్టీలో కానవస్తున్న అసంతృప్తి సూచనలు తిరుగుబాటుకు దారితీయవచ్చునని పరిశీలకులు నిన్న తెలిపారు.

'సమస్యల పరిష్కారానికి హింసాత్మక విధానాలు ఏమాత్రం వాంఛనీయం కాదు'

విద్యార్థులకు ప్రధాని హితవు; జాతీయ సమైక్యతా సాధనకు అందరూ కృషిచేయాలని ఉద్బోధ

న్యూఢిల్లీ, జూన్ 11: సమస్యల పరిష్కారానికి దపుర్జన్యకరపంథాలు అనుసరించవలదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ప్రజలకు, ప్రత్యేకించి విద్యార్థులకు విజప్తి చేశారు.

జాతీయ సమైక్యతను అభివృద్ధి పరచడానికి విద్యావేత్తలు, విద్యార్థులతో పునర్వ్యవస్థీకరించిన కమిటీకి ప్రధాని ప్రారంభోత్సవం జరుపుతూ, సమస్యల పరిష్కారానికి హింసాయుత పద్ధతులను అవలంబించినట్లయితే అవి అసలు లక్ష్యాలనే బలహీనపరచగలవని అన్నారు.

విద్యావిధానంలో తీవ్రమైన మార్పులు అవసరమన్న వాదాన్ని ఎవరూ కాదనలేరని, అయితే, విద్యార్థులు, తలితండ్రులు, విద్యావేత్తలమధ్య అవగాహన లేనట్లయితే, ఆమార్పులను ఏ ప్రభుత్వమూ తీసుకొనిరాలేదని ప్రధాని అన్నారు.

సమైక్యతను సాధించడంలో యూనివర్శిటీలు, కళాశాలలు, రాజకీయ పక్షాలు, శాసనసభలు, పౌర సంఘాలు, ప్రచారసాధనాలు తమతమ పాత్రలను నిర్వహించ వలసి వున్నది.

సమైక్యత అనేది కేవలం ఆదర్శం మాత్రమే కాదని, అభివృద్ధికి అది అత్యవసరమని ఆమె అన్నారు. సంకుచిత దృష్టితో ఆలోచించేకొద్దీ, అభివృద్ధికి గల అవకాశాలు సన్నగిల్లుతాయి. సరైన దృక్పథాన్ని అభివృద్ధి పరచటంలో విద్యకు ప్రముఖపాత్ర వున్నది. సమైక్యతా సాధనకు ఈ కమిటి కృషి చేయాలని, ఆర్థిక, రాజకీయ కారణాలపై విభేధాలను సృష్టించడానికి ప్రయత్నించే ధోరణులపట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రధానికోరారు.

ఈ కమిటి సమావేశానికి దేశీయాంగ మంత్రి శ్రీ దీక్షిత్, సమాచారశాఖ మంత్రి శ్రీ గుజ్రాల్, విశ్వవిద్యాలయాల విరాళాల కమిషన్ అధ్యక్షుడు శ్రీ జార్జి జాకబ్, విద్యాశాఖ డైరెక్టర్లు, కార్యదర్శులు, ఉపాధ్యక్షులు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైనారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ నూరుల్ హసన్ స్వాగత వన్యాసం ఇచ్చారు.

బీహార్ థర్మల్ కేంద్రంలో విద్రోహ చర్యలు

పాట్నా, జూన్ 11 : బీహార్ ప్రభుత్వం ఇండియా రక్షణ చట్టం క్రింద రాష్ట్రంలోని విద్యుదుత్పత్తి, పంపిణీ విభాగాలలో ఆరునెలలవరకు సమ్మెలను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీచేసింది.

బీహార్ విద్యుచ్ఛక్తి బోర్డ్ కార్మికులు నిన్నరాత్రి విద్రోహ చర్యలకు పాల్పడడంతో పత్రాతు థర్మల్ కేంద్రంలో సగానికి పైగా విద్యుదుత్పత్తి పడిపోయింది — అని నేడిక్కడ అధికార ప్రతినిధి ప్రకటించారు.

ఈ థర్మల్ కేంద్రంలో 200 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేసే ఆరు యూనిట్లున్నాయి. వీటిలో నాలుగు యూనిట్లు విద్రోహ చర్యలవల్ల పనిచేయక పోవడంతో 80 మెగావాట్ల విద్యుత్తు మాత్రమే ఉత్పత్తి అయింది.

'పరిష్కారసాధన బాధ్యత రాష్ట్రప్రజలదే'

ఎవరితోనైనా చర్చలకు సిద్ధమేనని హైదరాబాద్ రాగానే శ్రీ పంత్ ప్రకటన

హైదరాబాద్, జూన్ 11 :

"రాష్ట్రంలోని పరిస్థితి గురించి స్వయంగా తెలుసుకొనడానికి, కాంగ్రెస్ వాదులను కలుసుకొని మాట్లాడడానికి నేను వచ్చాను'' అని కేంద్ర హోంశాఖ స్టేట్‌మంత్రి శ్రీ కె. సి. పంత్ నేటి ఉదయం ఇక్కడికి వచ్చిన వెంటనే విలేఖరులతో అన్నారు శ్రీ పంత్ ఇక్కడ రెండు రోజులు వుంటారు.

ఢిల్లీలో నేటిఉదయం వాతావరణంసరిగా లేక పోవడంవల్ల ఆయన విమానం ఇక్కడికి రెండుగంటలు ఆలస్యంగావచ్చింది.

బేగంపేట విమానాశ్రయంలో ఆయన ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన సమైక్యతావాదులు. శ్రీ హెచ్.సి. శరీన్, ఇతర అధికారులుకలుసుకొన్నారు. అయితే ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన వేర్పాటువాదులు మాత్రం ఆయనను కలుసుకొనలేదు.

శ్రీ పంత్ రాజ్‌భవన్‌వద్ద విలేఖరులతో మాట్లాడుతూ, "నేనిక్కడ రెండు రోజుల పాటు జరిపే చర్చలవల్ల ఏదైనా ఫలితం కలిగినట్లయితే, మంచిదే''అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ కుచెందిన అనేకమందిని తాను ఢిల్లీలో కలుసుకొన్నానని, వారితో రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న అనేక విషయాలగురించి చర్చించానని కూడా ఆయన తెలియచేశారు.

విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం చెప్పినవారిలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు, స్పీకరు శ్రీ రంగారెడ్డి, అనేకమందిఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకుచెందిన మాజీ మంత్రులు కూడావున్నారు.

శ్రీ పంత్ ఇక్కడికి రాగానే రాష్ట్ర గవర్నరును కలుసుకొని, ఆయనతో కొంతసేపు సంభాషించారు.

కాంగ్రెసేతరులను కూడా కలుసుకుంటారా అని విలేఖరులు ప్రశ్నించగా, "వారునన్ను కలుసుకొనదలిస్తే, తప్పకుండాను''—అని శ్రీ పంత్ జవాబిచ్చారు.

వారొక ప్రశ్నకు శ్రీ పంత్ సమాధానమిస్తూ, రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యకు సరిఅయిన పరిష్కారాన్ని కనుగొనడానికి తోడ్పడవలసింది ఇక్కడివారేనని స్పష్టంచేశారు.

రాష్ట్రంలోని ఉభయ ప్రాంతాలకు చెందిన వేర్పాటువాదులైన కాంగ్రెస్‌వాదుల ప్రతినిధి, తమను ఆహ్వానిస్తేగాని, శ్రీ పంత్‌ను తాము కలుసుకొనబోమని నిన్న చేసిన ప్రకటనను విలేఖరులు శ్రీ పంత్ దృష్టికి తీసుకురాగా, కొంతమంది నాయకులను చర్చలకు పిలవగలమని సూచించారు.

ఒక నిర్దిష్ట కార్యక్రమంలో తాను ఇక్కడికి రాలేదని, తనను కలుసుకొనవలసిందిగా ఎవరికీ వ్యక్తిగతంగా ఆహ్వానాలు పంపలేదని, తనను కలుసుకొనదలచినవారు వచ్చి కలుసుకొనవచ్చునని శ్రీ పంత్ స్పష్టంచేశారు.

శ్రీ పంత్‌ తర్వాత కలుసుకొన్నవారిలో శ్రీ కోన ప్రభాకరరావు (ఎం. ఎల్. ఏ.) శ్రీ కె. రాజమల్లు, శ్రీ పి. నరసారెడ్డి, శ్రీ పి.వి. నరసింహారావులు వున్నారు.

ముందుగా నిర్ణయించుకున్న ప్రకారమే తాము శ్రీ పంత్‌ను కలుసుకొన్నామని పై ముగ్గురు విలేఖరులకు తెలిపారు. కాని, శ్రీ నరసింహారావుమాత్రం విలేఖరుల ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకుండా దాటవేశారు.

సమైక్యత పేరిట తెలంగాణా శ్రేయస్సును వదులుకొనటం తగదు'

దుర్బలప్రాంతానికి గల రక్షణలను 'అవరోధాలు'గా అభివర్ణించడం విచారకరమని డాక్టర్ చెన్నారెడ్డి ప్రకటన

హైదరాబాద్ జూన్ 11: చట్ట రీత్యా రక్షణవున్నప్పటికీ అది లభించలేదని అన్యాయం జరిగిందని ప్రగాఢంగా భావిస్తున్న ఒక ప్రాంతాన్ని కేవలం సమైక్యతకు సిద్ధం కావలసిందిగా కోరటం కొంతమందికి విచిత్రంగా కన్పిస్తున్నదని, సాధారణ ప్రజలకు, ప్రత్యేకించి యువజనులకు ఆ విధంగా కోరటం వల్ల ఆగ్రహం కలుగుతున్నదని ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్‌ఫోరం అధ్యక్షుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేడిక్కడ అన్నారు.

కొంత మంది తెలంగాణా కాంగ్రెస్ వాదులు షరతులు లేని సమైక్యతా సూత్రాన్ని ప్రతిపాదించినట్లు వచ్చిన వార్తలపైన, ఆంధ్రులకు అవరోధాలుగా వున్నట్లు చెప్పబడుతున్న వాటిపైన ఆయన వ్యాఖ్యానిస్తూ, "చరిత్రలో మైనారిటీల భయ సందేహాలను పోగొట్టడానికి మెజారిటీ ప్రజలు త్యాగాలు చేసిన సంఘటనలు వున్నాయి కాని, మెజారిటీకి అన్ని విధాల స్వేచ్ఛ ప్రసాదించడానికి ఒకచిన్న ప్రాంతం తన హక్కులను వదులుకొనవలసి వచ్చే సంఘటన లేదు''ని అన్నారు.

దుర్బల ప్రాంతానికి రక్షణగా వున్నట్టివి అభివృద్ధి చెందిన ప్రజలకు అవరోధంగా'' వున్నట్లు పరిగణించడం విచారకరం'' అని శ్రీ రెడ్డి అన్నారు.

ఇదే వాదాన్ని మరి కొంచెం పొడిగించినట్లయితే, బలహీన వర్గాలకు, వెనుకబడిన తరగతులకు చేసిన సహాయం అగ్రవర్ణాలవారికి, అభివృద్ధి చెందిన కులాలు, మతాలవారికి "అవరోధం"గా పరిణమించినట్లు కన్పిస్తుంది. ఇదే విధంగా చూస్తే సాంఘిక న్యాయాన్ని కలుగ చేయ డానికి తీసుకునే చర్యలు (ఉన్నత వర్గాల నుంచి దళిత వర్గాలకు ఆదాయాలను, వనరులను తరలించడం) ఉన్నత వర్గాలకు "అవరోధాలు"గా పరిగణించవచ్చు. ప్రముఖులైన వ్యక్తులు ఇప్పుడు "అవరోధాలు" అనే పదాన్ని ఎక్కువగా ప్రయోగిస్తున్న కొద్దీ, ఆగ్రహావేశాలు అధికమవుతున్నాయి, ఇదివరకే వున్న గాయాలనుఅధికం చేస్తూన్నట్లు కనిపిస్తున్నది'' అని ఆయన అన్నారు.

"అదికాక, ఏది ఏమైనా సమైక్యతను పరిరక్షించి తీరవలసినట్లు ఒక దేశం వంటిదేమీకాదు ఆంధ్రప్రదేశ్. వాస్తవానికిఆంధ్రప్రజలు,ఆంధ్రుల సంఘీభావానికి సంబంధించి మాట్లాడేదంతా దేశంపట్ల విధేయతగా వుండాలన్న సూత్రానికి వ్యతిరేకంగా వున్నది''.

"ప్రజాభిప్రాయాన్ని పట్టించుకొనకుండా సమైక్య వాదులు రకరకాలపరిష్కారాలను, సూత్రాలను రూపొందించి రాష్ట్ర సమస్యకు అవి తాము సూచిస్తున్న పరిష్కారాలుగా పేర్కొంటున్నారు. మెజారిటీవారు ఆక్రమించ కుండా ఏర్పాటు చేసిన ప్రత్యేక బడ్జెట్, ప్రాంతీయ సంఘం, ప్రత్యేకప్రణాళిక, ఉద్యోగాలలో రిజర్వేషన్‌లు "అవరోధాలు" గా భావించి వాటిని వదలివేయాలని అనడం జరుగుతున్నది.

మైనారిటీప్రాంత ప్రజల మనస్సులలోని అపోహ ను తొలగించే నిమిత్తం ఆ ప్రాంత ప్రజల అభిప్రాయాన్ని సమీకరించడానికి ఆంధ్రప్రాంత నాయకులెవరూ కూడా ప్రయత్నించక పోవడం దురదృష్టకరం అని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

రక్షణలను వదులుకొనవల్లని ఎప్పుడైనా సమాజ పరిస్థితిని గురించి ఆలోచించవలసిందిగా ఆయన తెలంగాణాసమైక్య వాదులకు విజ్ఞప్తి చేశారు.

బాంగ్లా జైలునుంచి పరారీ అయిన నలుగురి హత్య

ఢాకా, జూన్ 11: ఈనెల 7వ ఉత్తర బాంగ్లాదేశ్‌లోనిపాబ్నాజైలునుంచి తప్పించుకుని పారిపోయిన ఏడుగురు వ్యక్తులలో నలుగురి శవాలు పాబ్నా పట్టణంలో కానవచ్చినట్లు నేడిక్కడికి అందిన వార్తలు తెలిపాయి.

ఈ శవాలపై తూటాలవల్ల ఏర్పడిన గాయాలు, కత్తిపోట్లు వున్నాయి. ఈశవాల కాళ్ళు చేతులు త్రాళ్లతో కట్టివేయబడి వున్నాయి. అనుమతి లేకుండా ఆయుధాలను కలిగి వున్నందుకు ఈ ఏడుగురిపై విచారణ జరుగుతున్నది. పారిపోయిన వారిలో ఒకరిని తిరిగి అరెస్టు చేశారు.

పిడుగుపాటువల్ల ముగ్గురి మృతి

కోజికోడ్, జూన్ 11: కోజికో, కన్ననూరు జిల్లాలలోని వివిధప్రాంతాలలో నిన్న పిడుగుపాటువల్ల ముగ్గురు మరణించినట్లు నేడిక్కడ అందిన వార్తలవల్ల తెలియవచ్చింది.

కుట్టియాడి సమీపంలోని ఒక పొలంలో ఇద్దరు అక్కచెల్లెళ్ళు పిడుగుపాటుకు మరణించారు.

ఛలే - ఛలే



మన పార్లమెంటులో జరుగుతున్న కుస్తీలతో పోలిస్తే యిది లెక్కలోకి రాదు!

జంటనగరాలలో దొంగ రేషన్ కార్డులు

43 వేలదాకా ఉన్నట్లు పౌర సరఫరా సిఫా విభాగం వెల్లడి

హైదరాబాద్ జూన్ 11: రాష్ట్ర సివిల్ సప్లయి విభాగం అధికారులు గత సెప్టెంబరు నుండి యింతవరకు జంటనగరాలలో జరిపిన దర్యాప్తులో 43 వేలమంది బోగస్ రేషన్‌దారు లున్నట్లు వెల్లడయింది.

జంట నగరాలలో సుమారు లక్ష వరకు బోగస్ కార్డులున్నాయని ఒక్కొక్కకార్డుపై సుమారు అయిదుగురికి రేషన్ లభిస్తున్నదని అనధికార వార్తల వల్ల తెలుస్తున్నది.

సివిల్ సప్లయి విభాగంలో బోగస్‌కార్డులను గుర్తించడం తోపాటు అక్రమంగా పనిచేస్తున్న సుమారు 125 చౌక దుకాణాలలో జరుగుతున్న అవకతవకల గురించి కూడా ఆరా తీసింది.

లోగడ అవకతవకలు చేసిన 31 చౌక దుకాణాలను మూయించి వేసినా యిక్కడ ప్రస్తుతం 661 చౌక డిపోలు పనిచేస్తున్నాయి.

గవర్నరు సలహాదారు శ్రీ శరీన్ నేడిక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో వివరాలు తెలిపారు.

ఇది యిలా ఉండగా సివిల్‌సప్లయిస్ సిఫా విభాగం అక్రమంగా ఆహార ధాన్యాలు రవాణా చేస్తున్న 425 మందిని అరెస్టు చేసింది. ఏప్రిల్, మే నెలలలో దాడులు జరిపి సుమారు 276 కేసులను పట్టుకున్నారు. సుమారు రు. 2 లక్షలు విలువ చేసే ఆహార ధాన్యాలను యితరవస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

ఏది పరిష్కార మార్గం?

గత 17 సంవత్సరాలనుండి వరుసగా విద్యారంగంలో వివిధ రికార్డులను నెలకొల్పి పండిత పామరుల ప్రశంసల నందుకొన్న ఏకైక విద్యాసంస్థ. క్రమ శిక్షణకు వినూత్నమైన విద్యాబోధనకు, 5 హాస్టల్సు, 90 మంది అధ్యాపకులు, పూర్తి హంగులుగల లేబొరేటరీకి పేరుబడ్డ విద్యాసంస్థ.

రవి కళాశాల

బ్రాడీపేట - గుంటూరు-2.

5 వ తరగతినుండి ఇంటర్ వరకు శిక్షణ. వెంటనే ఒక కార్డు వ్రాసి వివరాలను, మా విజయాలను తెలుసుకోండి.

అడ్మిషన్సు జూన్ 26 నుండి

ఫోన్సు: 20917, 21192

సి.వి.ఎస్. ధన్, ఎం.ఏ.
డైరెక్టర్.

శ్రీప్రమాదీచ నామ సం॥ర
జ్యేష్ఠ శు॥ ద్వాదశి
1973 జూన్ 12 మంగళవారం
ద్వాదశి రా. 7-50
స్వాతి సా 4-25
వర్జ్యం॥రా. 10-30 మొ 1-14 వరకు

మనోబుద్ధుల కందరాని గమనవేగం

శ్రీమాత చిచ్ఛక్తి విలసనమే సమస్త సృష్టియందునూ తొణికిసలాడుతూ వున్నది. అయ్యది ఏకమైయున్నూ బహుముఖం. ఎంతటి వేగవంతమైన పరిస్పందయినా, ఎంతటి విశాలమూ స్వతంత్రమూ నైన బుద్ధియైనా, ఆమె గమనవేగమును అందుకొనగల్గుట యసంభవం.

— శ్రీ అరవిందుడు

ఆంధ్రప్రభ

1973 జూన్ 12 మంగళవారం

ఆహారధాన్యం ధరలు

ధాన్య సేకరణ కార్యక్రమం విజయవంతం కావాలన్న ధరలు పెంచడం అవసరమని క్రిందటి సంవత్సరం జరిగిన రాష్ట్ర ముఖ్య మంత్రుల సమావేశంలో పలువురు సూచించినా కేంద్ర ఆహార వ్యవసాయ శాఖామంత్రి ధర పెంచ్చింపునకు సమ్మతింపకపోవడంవల్లనే ఈ సంవత్సరం ధాన్యం టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వీకరించినా సేకరణ తృప్తికరంగా లేదు. ఉత్పత్తి తగ్గిపోవడానికి అనావృష్టి కొంతవరకు కారణమైనా, నీటి వసతున్న ప్రాంతాలలో కూడా వ్యవసాయదారులు ఎక్కువ పండించడానికి ఉత్సాహం చూపలేదు, కొన్ని ప్రాంతాలలో వరి సాగు విస్తీర్ణం మామూలుకంటే తగ్గిపోయింది కూడా. ఈ పరిస్థితులకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహింపవలసి వున్నది. వ్యవసాయరంగంలో ఏర్పడిన అనిశ్చిత పరిస్థితి మరి ఏ రంగంలోనూ లేదు. విశేష పెట్టుబడితో సాగు చేసిన భూమిలో ఎంత స్వంత కమతం క్రింద వుంటుందో, ఎంత భూమి సంస్కరణల శాసనంవల్ల వదిలే పోతుందో తెలియని స్థితి తొలగనంతకాలం రైతులు వ్యవసాయ క్షేత్రాలను అధికోత్పత్తికి వీలుగా సాగుచేసే అవకాశం వుండదు. వ్యవసాయ సంస్కరణల లక్ష్యంకూడా అస్పష్టంగానే వుంటున్నది. భూములు లేని వారికి భూమిని లభింపచేయడమే సంస్కరణల లక్ష్యమైన దేశంలో వున్న మొత్తం భూమిని సమంగా వ్యవసాయంపై ఆధారపడి వుంటున్న వారందరికీ పంచవచ్చును. స్వంత కమతాలకు గరిష్ఠ పరిమితిని నిర్ణయింప వలసిన అవసరమే లేదు. అట్లాగాక అధికోత్పత్తిని సాధించడం ఈ సంస్కరణల లక్ష్యమైనప్పుడు అధికోత్పత్తి సాధనకు దోహదం చేయగల క్షేత్ర విస్తీర్ణం ఎంతో ముందు నిర్ణయించి ఆ విస్తీర్ణమే స్వంత కమతాలకు గరిష్ఠ పరిమితి అని నిర్ణయించి యుండవలసింది. ఇప్పటికి ఎకరాకునగటు ఉత్పత్తిని చూస్తే భారతదేశం ఎంతో వెనుకపడి వున్నట్లు స్పష్టమౌతుంది. ఎకరం భూమిలో ఎక్కువపంట పండడానికి అవసరమైన ఏర్పాట్లన్నీ చేసినమీదట సంస్కరణలను సంకల్పించి వుంటే పరిస్థితులు ఇంత అధ్వాన్నంగా వుండవు. భూమి అమరకపు పద్ధతులలో ఏర్పడిన లోపాలు వ్యవసాయోత్పత్తులు అధికం కాక పోవడానికి ముఖ్యకారణం.

పరిమిత క్షేత్రాల్లోనే వ్యవసాయదారులు ఎక్కువపంట పండించేందుకు ప్రభుత్వం నుంచి అవసరమైన ప్రోత్సాహంలభించడంలేదు. సకాలంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రసాయనిక ఎరువులు రైతులకు అందిన సందర్భాలు చాలా అరుదు. దేశంలో సాగవుతున్న మొత్తం భూమిలో నమ్మకమైన జలాధారం, నీటి వసతులుగల భూమి ఇప్పటికీ తక్కువగానే వుంటున్నది. ఇన్ని ఇబ్బందులున్నా వ్యవసాయదారులు అవసరమైతే అధికవడ్డీలకు అప్పులు తెచ్చికూడా ఎక్కువ పండించేందుకు శాయశక్తుల కృషి చేస్తే పంటకు న్యాయమైనధర కూడా గిట్టడంలేదు. వ్యవసాయోత్పత్తుల ధరల నిర్ణయం శాస్త్రీయ పద్ధతులలో జరిగడంలేదు. పారిశ్రామిక ఉత్పత్తుల ధరలను నిర్ణయిస్తున్నప్పుడు వినియోగదారుల కొనుగోలు శక్తిని విచారించనప్పుడు వ్యవసాయోత్పత్తుల, ముఖ్యంగా ఆహారధాన్యం ధరలను నిర్ణయింపవలసి వచ్చినప్పుడు మాత్రం వినియోగదారుల కొనుగోలు శక్తిని విచారించడం ఎంతవరకు సమంజసమో ప్రభుత్వానికే తెలియాలి. వినియోగదారుల కొనుగోలుశక్తిని బట్టి వస్తువుల ధరలను నిర్ణయించడంవల్ల ఉత్పత్తి దారులకు కలిగే నష్టానికి ప్రభుత్వం పరిహారం చెల్లించవలసి వుంటుంది. పారిశ్రామిక వస్తువుల విషయంలో కొన్ని సందర్భాలలో ధరల తేడాను ప్రభుత్వం భరిస్తున్నది గాని వ్యవసాయోత్పత్తులలో మార్గాంతరం లేనప్పుడు వినియోగదారుల సౌకర్యార్థం తక్కువ ధరలకు విక్రయించి ఆ తేడాను ప్రభుత్వం అచ్చుకుంటున్నది. ఈ పద్ధతి ఉత్పత్తిదారులకు ఏమాత్రం లాభదాయకం గాలేదు.

వస్తువుల ధరలను నిర్ణయించే సందర్భంలో వస్తూత్పత్తి ఖరీదును మదింపుచేసి ఉత్పత్తి దారులు అందుకై చేసిన అప్పులపై చెల్లింపవలసిన వడ్డీని, యంత్ర పరికరాలల్లో వాడకం వల్ల కలిగే తరుగుదలను, భవిష్యత్తులో వాటిసానే కొత్త యంత్రాలను అమర్చవలసిన అందుకు అవసరమైన పెట్టుబడిని విచారించినప్పుడు ఆహారధాన్యాల ధరల నిర్ణయంలో మాత్రం భూసారం తగ్గిపోవడాన్నిగాని, కాలక్రమేణా పశువులను మార్చవలసి రావడానికి అయ్యే ఖర్చులనుగాని, ధాన్యం నిల్వ చేయడంవల వచ్చే తరుగునుగాని, వ్యవసాయ పనులకై తెచ్చిన ఋణంపై చెల్లించే వడ్డీనిగాని, పెట్టుబడి పెట్టిన స్వంత డబ్బుకు వడ్డీనిగాని ఆలోచనకు తీసుకొనక పోవడం ఏ విధంగానూ సమర్థనీయంగాదు.

కేంద్ర ప్రభుత్వం నియమించిన వ్యవసాయధరల కమిషన్ క్రిందటి సంవత్సరం ధరలపై అన్నిరకాల ధాన్యానికీ క్వింటాలుకు పది రూపాయిలు పెంచాలని సూచించినప్పటికినీ 63 రూపాయిల ధర ప్రస్తుత ధరల సూచి దృష్ట్యా గిట్టుబాటైనదని చెప్పడం కష్టం. వ్యవసాయ సంస్కరణలు ఫలితంగా క్షేత్రాల విస్తీర్ణం తగ్గినప్పుడు వెనుకటి ఆదాయాన్ని పొందాలన్న ఆశతో రైతులు అధికోత్పత్తిని సాధించాలంటే ధరలను పెంచక తప్పదు. దేశంలో స్వంత కమతాలకు గరిష్ఠ పరిమితి నిర్ణయించే ప్రతిపాదనలకు తీవ్ర ప్రాతికూల్యం ఏర్పడ్డానికి కారణాలు ఎకరానికి ఎక్కువపంట దిగుబడికాకపోవడం. పండించిన పంటకు లాభదాయకమైనధర లభించకపోవడమే. వ్యవసాయ సంస్కరణలు విజయవంతం కావాలంటే ప్రభుత్వం ఈ రెండు విషయాల్లోనూ ప్రత్యేక శ్రద్ధ వహింప వలసివుంటుంది. అసలు వ్యవసాయ సమస్యలపట్ల ప్రభుత్వ దృక్పథంలోనే మార్పు రావలసి వుంటుంది.

వ్యవసాయ ధరల కమిషన్ ఖరీఫ్ పంటకు ధరలను సూచించినా, ప్రభుత్వం సేకరింప వలసిన ధాన్యం ఎంతో నిర్ణయింపలేక పోవడం గమనింప తగ్గది. ఈధరలు వ్యవసాయదారులకు ఎంతవరకు ప్రోత్సాహకరంగా, ఆకర్షణీయంగా వుంటవో కమిషన్ కూడా నిర్ధారణ చేయలేక పోయిందని ఇందువల్ల స్పష్టమౌతున్నది. అనేక రాష్ట్రాలలో అమలు జరిగిన వ్యవసాయ సంస్కరణల ప్రభావం ఉత్పత్తిపై, ఉత్పత్తి ఖర్చులపై ఏమేరకు వుంటున్నదో విచారణ చేయడం అవసరం. శాస్త్రీయ పద్ధతులల్లో వ్యవసాయోత్పత్తికి సంబంధించిన అన్ని విషయాలను సమగ్రంగా విచారించిన మీదట ధరలను నిర్ణయించినప్పుడే ఆ ధరలు వ్యవసాయదారులకు కనీస న్యాయాన్ని సమకూర్చ గలుగుతవి.

శ్రీ కె.సి.పంత్ దౌత్యం

ఆంధ్ర, తెలంగాణా నాయకుల ఢిల్లీ యాత్రలుతగ్గి కేంద్ర నాయకులు ఆంధ్రప్రదేశ్ సందర్శనకు రావడం సమస్యల సత్వర పరిష్కారానికేగాక, సంతృప్తికరంగా అన్ని సమస్యలు పరిష్కారం కావడానికి ఎక్కువగా ఉపకరింప వచ్చును. అయిదు మాసాలక్రితం అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి హైదరాబాద్‌ను సందర్శించిన తరువాత కాంగ్రెసు నాయకులుగాని, కేంద్ర మంత్రులుగాని రాష్ట్రానికి రాలేదు. రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టడానికి పూర్వం ఆంధ్రప్రాంతంలో నాలుగు మాసాలు తీవ్రస్థాయిలో ఆందోళనసాగితే, అనేక ప్రాంతాల కాల్పులు జరిగితే కేంద్ర మంత్రులుగాని, కాంగ్రెసు నాయకులుగాని ఆంధ్రప్రాంతాన్ని సందర్శింపలేదు. కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చవన్ అక్టోబరు ఆఖరువారంలో హైదరాబాద్‌వచ్చి ఎందరినో కలిసినా వారు అధిష్ఠానవర్గానికి ఆంధ్ర ప్రాంత ప్రజల అభిమతాన్ని నివేదింపలేక పోయినారు. కేంద్ర నాయకులకు రాష్ట్రాలలో తలెత్తే సమస్యలను అవగాహన చేసుకునేందుకు ఆయా రాష్ట్రాలను స్వయంగా సందర్శించి ప్రజా ప్రతినిధులనేగాక, ప్రభుత్వ వర్గాలనేగాక, ప్రజలను కలుసుకోవడం అవసరమని ఇప్పటికీ తెలిసినట్లు లేదు. కాంగ్రెసుపార్టీలో గాని, కాంగ్రెస్ సంఘంలోగాని స్పర్థలు ఏర్పడి నాయకత్వం మనుగడకు ప్రమాదం ఏర్పడితే అధిష్ఠానవర్గం ఒక అగ్రనాయకునిపంపి రాజీచేయడానికి ప్రయత్నించడం కాంగ్రెస్ సంప్రదాయమైంది. పార్టీ వ్యవహారంగాక ప్రజలకు సంబంధించిన సమస్యలు, అవి ఎంత తీవ్రమైనవి, క్లిష్టమైనవి అయినా, ఉత్పన్నమైతే కేంద్ర మంత్రులను గాని, అగ్రనాయకులనుగాని పంపి రాష్ట్రస్థాయిలోనే ఆయా సమస్యల పరిష్కారానికి ప్రయత్నించడం కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి అలవాటు కాలేదు.

రాష్ట్రాల నాయకులను ఢిల్లీ రప్పించుకుని అక్కడ మొదలు చివరలేని సంప్రతింపులను జరపడం అధిష్ఠానవర్గానికి సులభమైనపద్ధతి. రాష్ట్రాల నాయకులు ఢిల్లీయాత్రలు చేయడంవల్ల రాష్ట్రాలలో అధిష్ఠానవర్గం గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతవని కేంద్ర నాయకులు భావిస్తూ వుండవచ్చును. అధిష్ఠానవర్గం ప్రతిష్ఠ ఎంత పెరిగిందో అగ్రనాయకులకే అర్థంకావాలి; గాని రాష్ట్రాల్లో రాష్ట్ర కాంగ్రెసు నాయకత్వం మాత్రం అప్రతిష్ఠపాలవుతూవున్న విషయం మాత్రం కాదననడానికి వీలుగాని యదార్థం. సులభంగా పరిష్కారం కావలసిన ముల్కీనిబంధనల సమస్య రాష్ట్ర విభజన ఉద్యమ ప్రజ్వలనకు దారి తీయడానికి కారణం అధిష్ఠానవర్గం అనుసరించిన విధానాలే. న్యాయమూర్తులే కొన్ని అభియోగాల విచారణలో సాక్షులు చెప్పిన వివరాలనుబట్టి ఒక నిర్ధారణకు రాజాలక నేరం జరిగిన ప్రదేశాన్ని సందర్శిస్తున్నప్పుడు ఆందోళన జరుగుచున్న ప్రాంతంతో, ప్రజలతో సంబంధంలేక పరిష్కారాన్ని సాధింపబూనడం సాహసమే. గత నవంబరు నెలలో కేంద్రప్రభుత్వం సాహసించినందుననే అత్యధిక మెజారిటీ వున్నా రాష్ట్రంలో కాంగ్రెసు మంత్రివర్గం రాజీనామా చేయవలసిన స్థితి ఏర్పడింది.

అయిదు మాసాలుగా ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన ప్రతిష్ఠంభనను అధిష్ఠానవర్గం తొలగింపలేక పోయింది. ఈ అయిదు మాసాలలోనూ ఆంధ్ర, తెలంగాణా నాయకులు అనేక పర్యాయములు ఢిల్లీ యాత్రలు చేశారు. ప్రయోజనం లేకపోయింది. ఆనాడు తనకు తానుగా పరిష్కారాన్ని సూచించిన కేంద్ర నాయకత్వం ఇప్పుడు రాష్ట్ర నాయకులే పరిష్కారాన్ని సాధించుకోవాలని సలహాలివ్వడం వింతగా కన్పిస్తుంది. కేంద్రహోంశాఖ స్టేట్‌మంత్రి శ్రీ కె.సి. పంత్ విన్న, నేడు హైదరాబాద్‌లో సాధ్యమైనంత మందిని కలిసి పరిస్థితులను చర్చించారు. వాస్తవానికి కేంద్ర నాయకత్వం ఆంధ్రలో ఏర్పడిన ప్రతిష్ఠంభనను తొలగించాలని మనస్ఫూర్తిగా భావించితే, ప్రస్తుత పరిస్థితులు అందుకు అత్యంత అనుకూలంగా వున్నవి. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ వర్గాల మనోభావాలు స్పష్టంగా వెల్లడి అయినవి. భిన్న పరిష్కార పథకాలను సమన్వయపరచడానికి ప్రయత్నించితే ఫలితం వుండకపోదు. తెలంగాణా సమైక్యతావాదులలో, ఆంధ్రప్రాంత సమైక్యతావాదులలో ఏకాభిప్రాయం లేదని ఇదివరకే స్పష్టమైంది. అయితే సమగ్ర ఆంధ్రప్రదేశ్‌ను కోరుతూవున్న ఆంధ్రప్రాంత సమైక్యతావాదు లందరూ అయినా ఒక్క అభిప్రాయానికివస్తే శ్రీ పంత్ పని సులభమౌతుంది. క్రిందటి సంవత్సరం అక్టోబరు, నవంబరు మాసాలలో ఆంధ్రప్రాంతానికి చెందిన మంత్రులు ఐకమత్యంతో వ్యవహరించివుంటే పరిస్థితులు ఇంతగా విషమించి యుండేవి గాదు. ఆంధ్రప్రాంతానికి చెందిన సమైక్యతావాదులు ఇప్పుడైనా ఆంధ్రప్రాంత ప్రజల అభిమతాన్ని కేంద్ర మంత్రికి నివేదించడంలో ఐకమత్యంతో వ్యవహరించితే న్యాయం జరగడానికి అవకాశంవుంది. ఈ దశలోకూడా ఆంధ్ర ప్రాంత శాసనసభ సభ్యులు వర్గ అపేక్షలదృష్ట్యా వ్యవహార విధానాన్ని నిర్ణయించుకుంటే ప్రజలు సహింపరు. శ్రీ పంత్ కూడా భగ్న ధోరణులను సమన్వయపరచి, అభిప్రాయభేదాలను తగ్గించేందుకు ప్రయత్నించాలిగాని ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలవారి మధ్య విభేదాలను పెంచే ధోరణిని అనుసరింపరాదు. ఇది వరకే ఆంధ్రప్రాంతంలో శ్రీ కె. సి. పంత్ అభిమానాలను గురించి కొన్ని అనుమానాలు ప్రబలివున్నవి. వాటిని నివృత్తి చేయడానికి శ్రీ పంత్ ప్రయత్నించకపోతే వారి దౌత్యానికి ఆదిలోనే హంసపాదు పడక తప్పదు.

బేషరతుగా సమైక్య రాష్ట్రానికి తెలంగాణా విద్యార్థి సమితి వ్యతిరేకత

హైదరాబాద్, జూన్ 11: తెలంగాణా విద్యార్థి సమితి అధ్యక్షుడు శ్రీ జలీల్ పాషా "బేషరతు సమైక్య రాష్ట్రం, ముల్కీ నిబంధనలు, ప్రాంతీయ సంఘం రద్దు"ల ప్రాతిపదికపై రాష్ట్ర సమస్యను పరిష్కరించాలన్న ప్రతిపాదనను తీవ్రంగా నిరసించారు.

పంటల భీమా సూచనపై హర్షం

విశాఖపట్నం, జూన్ 11: కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవన్, పంటల భీమా పథకం సూచనపట్ల హర్షం వెలిబుచ్చారు, అది రైతుల ఆర్థిక పరిస్థితి అభివృద్ధి చెందడానికి తోడ్పడగలదని మాజీ మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు అన్నారు.

ఇండియా, ఇరాక్‌లతో రష్యా స్నేహ ఒప్పందాలపై ఇరాన్ ఆందోళన

టెహరాన్ జూన్ 11: 'సెంటో' కూటమి దేశాల మంత్రుల స్థాయి 20వ సమావేశం నేడిక్కడ ప్రారంభమైంది.

ఈ కూటమిలోని ఐదు దేశాలైన అమెరికా, బ్రిటన్, ఇరాన్, టర్కీ, పాకిస్తాన్ల విదేశాంగ మంత్రులు ఈ రెండు రోజుల సమావేశంలో పాల్గొంటున్నారు.

సమావేశం ఆరంభంలో ఇరాన్‌షా పంపిన సందేశాన్ని ప్రధాని శ్రీ అమీర్ అబ్బాస్‌హోవీదా చదివారు.

ప్రపంచం మొత్తం ఆయిల్ ఎగుమతులలో 85 శాతంపైగా పర్షియన్ గల్ఫ్ ద్వారా జరుగుతున్నందున గల్ఫ్ రక్షణకు పెక్కు కోట్ల డాలర్ల వ్యయభూయిష్ఠ ఇరాన్ ఆయుధీకరణ కార్యక్రమం గురించి ఇరాన్‌షా తమ సందేశంలో ప్రస్తావించి దేశాల ప్రాదేశిక సమగ్రతకు, సార్వభౌమాధిపత్యానికి భద్రత లేకుంటే ప్రతి దేశం జాగ్రత్తగా వుండాలన్నారు.

సోవియెట్ యూనియన్ ఇరాక్ ఇండియాలతో స్నేహ ఒప్పందాలు కుదుర్చుకోవడంపట్ల ఇరాన్ పాకిస్తాన్‌లో ఇప్పుడు ఆందోళన నెలకొంటున్నవి. ముఖ్యంగా పర్షియన్ గల్ఫ్ ప్రాంతాలకు రష్యా, చైనాల ఆయుధాలు స్వేచ్ఛగా రావడం పట్ల ఇరాన్‌కు ఎంతో ఆందోళన చెందుతున్నది. ఇప్పుడు సోవియట్ ఆయుధాల సమకూర్చుకుంటున్న పొరుగు దేశమైన ఇరాక్ పర్షియన్ గల్ఫ్‌లో కమ్యూనిస్టు ఆధిపత్యంగల దేశంగా రూపొందవచ్చు. అందువల్ల మేము పటిష్ఠంగా వుండవలసిన మార్గాంతరం లేదు అని షా ఆ సందేశంలో అన్నారు.

పంటకాలువలకు గండు కొట్టేవారికి హెచ్చరిక

చీరాల, జూన్ 11 ఒంగోలు జిల్లా కలెక్టరు శ్రీ టి. రామచంద్రప్రసాద్ తోటవారి పాలెం పంపింగ్ పథకం సందర్శించి, రు. 11లక్షలు మంజూరు చేశారు. కాలువలకు గండ్లుకొట్టే వారిపై తీవ్ర చర్యలు తీసుకొన బడగలవని ఆయన హెచ్చరించారు.

స్వర్ణ రోడ్డుకు రు. 40వేలు మంజూరు చేయగలమని వాగ్దానం చేశారు. కొమ్మమూరు కాలువకు గండ్లు కొట్టకుండా నిరోధించేందుకు కాలువ ఎడమవైపు గోడ నిర్మాణానికి రు. 20,000 మంజూరు చేయడానికి వాగ్దానం చేశారు.

నెల్లూరులో గిరిజన కాలనీకి ప్రారంభోత్సవం

నెల్లూరు, జూన్ 11: నెల్లూరు జిల్లా వెనుకబడిన కులాలు, గిరిజనుల సహకార గృహనిర్మాణ సంఘం, రాష్ట్ర ఫెడరేషన్ ద్వారా సమకూరిన ఎల్. ఐ. సి. ఋణంతో గృహం రు. 1,800 వంతున నెల్లూరులో గిరిజనులకు నిర్మించిన 20 గృహాల ఆదర్శ కాలనీకి పంచాయితీరాజ్ శాఖ కార్యదర్శి శ్రీ పి. ఎల్. శివరాం ప్రారంభోత్సవం జరిపారు. ఈ పథకం క్రింద నెల్లూరు జిల్లాకు 1972 73లో రు. 32.38 లక్షలు మంజూరు చేయబడింది. ఈ సొమ్ముతో నిర్మింప వలసివున్న 1,810 గృహాలకు గాను ఇంతవరకు 1,700 గృహాలు నిర్మింప బడినట్లును, మిగతా వాటి నిర్మాణం వివిధ దశలల్లో వున్నదనీ తెలియజేయ బడింది. ఈ ఋణం సొమ్ము గృహ యజమానులు సులభ వాయిదా పద్ధతిపై 20 సంవత్సరాలలో తిరిగి చెల్లించవలసి వున్నది. ఋణం వాయిదా మొత్తాలను సక్రమంగా తిరిగి చెల్లించాలనీ, అలా జరిగే యెడల ఈ పథకంలో నూతన సభ్యులు చేరడానికి అవకాశం కలుగుతుందని శ్రీ శివరాం అన్నారు. జిల్లా అధికారులకు, పాడి పశువులను వారికి సమకూర్చడానికి రు. 1 లక్ష లభించే పథకం అమలు జరుగగలదని, కాలనీకి మంచి నీటి సరఫరా సౌకర్యం, మురుగుకాల్వ సౌకర్యం కల్పించడానికి వెంటనే ఏర్పాట్లు చెయ్యాలన్నారు.

ఈ సౌకర్యాలు వెంటనేకలిగించ గలమని జిల్లా కలెక్టరు శ్రీ కె. వోబయ్య వాగ్దానం చేశారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎం.గోపాల కృష్ణారెడ్డి, కార్యదర్శి శ్రీ సూర్యనారాయణ ప్రభృతులు శ్రీ శివరాం వెంట వున్నారు.

నిధులు సమకూర్చుకోవాలి

పంచాయితీరాజ్ వ్యవస్థలో లోపాలున్నప్పటికీ దానిని రద్దు చేయుడమనే ప్రశ్నలేదని పంచాయితీరాజ్ కార్యదర్శి శ్రీ పి. ఎల్. శివరాం ఇక్కడ జిల్లా పరిషత్తు సభ్యులు, జిల్లా అధికారుల, బి. డి. ఓ. ల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కొరతను పేర్కొంటూ, ఆయన పంచాయితీరాజ్ సంస్థలు, తమ ఆర్థిక వనరులను పెంపొందించుకునేందుకు ప్రజలనుంచి విరాళాలను, బ్యాంకులనుంచి ఋణాలను సేకరించి ఇతర మార్గాలను కూడా యోచించాలన్నారు.

పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎం. గోపాల కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు.

జిల్లా కలెక్టర్ శ్రీ కె. వోబయ్య, అధికారులు హాజరయ్యారు.

అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరిపడానికి తగిన నిధుల అవసరాలపై వివిధ సమితుల అధ్యక్షులు ప్రసంగించారు.

నెల్లూరుజిల్లా చేనేత పారిశ్రామికులకు కలెక్టర్ హామీ

నెల్లూరు, జూన్ 11: మగ్గాలలెక్కింపు పూర్తిచేసి నూలు పంపిణీకి రేషన్‌కార్డులను చేనేత పారిశ్రామికులకు జూన్ 20 వ తేదీలోపుగా అందించిపెట్టడం పూర్తి చేయగలమని నెల్లూరు జిల్లాకలెక్టర్ శ్రీ కె. వోబయ్య ఆయనను కలుసుకున్న జిల్లా చేనేత పారిశ్రామికుల రాయబారవర్గానికి హామీయిచ్చారు.

నెల్లూరు, కోవూరుతాలూకాలలో అనేక గ్రామాలకుచెందిన 500మందిపారిశ్రామికులు పూరేగింపుగా కలెక్టర్ కార్యాలయంవద్దకు వచ్చారు.

శ్రీయుతులు ఎన్. గోపాలకృష్ణయ్య, డి. వెంకటసుబ్బయ్య, సుంకచిన్నయ్య, పి. దశరథ రామయ్య, వి. రంగయ్య, పి. సుబ్బారావులు నాయకత్వం వహించారు.

జిల్లాకలెక్టర్ నేసిల్, మే నెల కోటాలు కూడా పంపిణీ చేస్తామని, వ్యక్తిగత చేనేత పారిశ్రామికులకు నూలుపర్మిట్లు యివ్వ గలమని హామీయిచ్చారు.

ఇతరసమస్యలను పరిశీలించగలమని ఆయన అన్నారు.

జూన్ 8 వ తేదీన జరిగిన జిల్లా సమన్వయ సంఘం సమావేశానికి శ్రీ కె. వోబయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో 1973 మార్చి నెలలో నూలుకోటా సంబంధి మగ్గాలలెక్కలుగూర్చి సింహావలోకనంచేశారు. (స. వి)

తుని తాలూకా జై ఆంధ్ర ఫ్రంట్ కార్యవర్గం ఎన్నిక

తుని, జూన్ 11 జై ఆంధ్ర ఫ్రంట్ సారధ్యసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ కాళా జనార్దనరావు సమక్షంలో తుని గాంధీసత్రంలో శ్రీ నాదెళ్ల కృష్ణారాజ అధ్యక్షతన జూన్ 7 వ సమావేశమై తాలూకా జై ఆంధ్ర ఫ్రంట్ కార్యవర్గానికి ఈ క్రిందివారిని ఎన్నుకున్నారు:

అధ్యక్షులు: శ్రీయుతులు ఈరంకి వెంకటరావు, బొంగు వెంకటేశ్వరరావు, కె. వి. ఎస్. సోమయాజులు, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు చింతకాయల వెంకన్నపాత్రుడు, వంగలపూడి సూర్యారావు, పిట్టల అప్పారావు, కార్యదర్శులు: శ్రీయుతులు నాదెళ్ల నారాయణరాజు, దండెం వెంకట్రావు, చిటికెల బ్రహ్మదేవుడు, కోశాధికారి: శ్రీ మహంధాత సుందరరావు.

కార్యవర్గ సభ్యులను కోఆప్ట్ చేసుకోవడానికి పై కమిటీ వారికి అధికార మివ్వడమైంది. తునిలో ఆరోజు సాయంత్రం శ్రీ గెడ్డం సన్యాసిరావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.

'సేవాసంస్థలు ఎంతగానో కృషి చేయాల్సి వుంది'

శ్రీ బుల్లయ్య ఉద్బోధ

విశాఖపట్నం, జూన్ 11 జాతీయ అంతర్జాతీయ అవగాహన పెంపొందించడం, ఇండియాలో పేదరికం నిర్మూలించడం తక్షణ కర్తవ్యాలని ఆంధ్ర యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ శ్రీఎల్. బుల్లయ్య, యిటీవల రోటరాక్ట్ జిల్లా మహాసభను, 315 జిల్లా అసెంబ్లీని ప్రారంభిస్తూ అన్నారు.

ఈ పరిస్థితి దృష్ట్యా రోటరీక్లబ్ సేవా సంస్థలు చేయవలసిన కృషి ఎంతయినా వున్నదన్నారు.

రోటరాక్ట్ వంటి క్లబ్‌లు విశాఖపట్టణం చుట్టూగల గ్రామాలలో ఒక గ్రామాన్ని తీసుకొని దానిని ఆదర్శ ప్రాయంగా చేయాలని ఆయన సూచించారు.

సుస్థిరమైన శాంతివుంటేనేగాని సుఖంగా జీవించ జాలమన్నారు.

తాము ప్రారంభించిన ప్రాజెక్టులను పూర్తిచేయకుండా మధ్యలో విడిచిపెట్టరాదని రోటరాక్ట్‌లోని యువకులకు హితవుచెప్పారు. వారు ఆమోదించే తీర్మానాలన్నీ శ్రద్ధతో అమలు జరపాలన్నారు.

రెండు రోజులపాటు జరిగే ఈ మహాసభకు 125 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

అంతర్జాతీయ అవగాహన, అందరిపట్ల సుహృద్భావం కలిగివుంటూ అందరికీ తోడ్పడడమే రోటరాక్ట్ లక్ష్యమని జిల్లా గవర్నరు శ్రీ అరుణాచల రమణ జయంతి అన్నారు.

సభాపతి అధ్యక్షుడు శ్రీ కె. రామబ్రహ్మం స్వాగతంచెప్పారు.

జిల్లా రోటరీగవర్నరు శ్రీ జంషెడ్‌దిన్షా ఇటాలియా, కుమారి వర్ధన ప్రసంగించారు.

రోటరీగవర్నరుగా ఎన్నుకోబడిన శ్రీ వి. ఉమామహేశ్వరరావు సావనీర్ ఆవిష్కరించారు. శ్రీ టి. శివరాం సందేశాలు చదివారు. శ్రీ పి. నారాయణస్వామి అతిథులను పరిచయం చేశారు.

ఒంగోలు సమితి బడ్జెట్ ఆమోదం

ఒంగోలు, జూన్ 11: ఒంగోలు పంచాయతీసమితి ఇటీవల సమావేశమై 1973—74 బడ్జెటు ఆమోదించింది. శ్రీ పోతుల చెంచయ్య సమావేశానికి అధ్యక్షత వహించారు. (స. వి)

మచిలీపట్నం, జూన్ 11 మద్రాసులోని ఇండియన్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ వి. జి. కె. మూర్తి ఇక్కడరోటరీ క్లబ్ సమావేశంలో ఎలక్ట్రానికల్ ఇంజనీరింగ్ పై ప్రసంగించారు. డాక్టర్ ఎం. సుబ్బారావు అధ్యక్షత వహించారు.

అహో ప్రపంచం

చేతిసిరల పరిశీలనద్వారా గుండెజబ్బుల నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 10: రోగిచేతి (వెనకతట్టు) సిరలను పరిశీలించి హృదయరోగం ఉన్నదీ, లేనిదీ నిర్ణయించే సులభపద్ధతిని, లండన్ వైద్యు లిద్దరు రూపొందించారు.

అత్యంత ప్రమాద కరమైన హృదయరోగాలనుసైతం ఒక్కొక్కసారి వైద్యులు గుర్తించ లేకపోవచ్చును. లేదా రోగ నిర్ణయంలో తప్పుటడుగు వేయవచ్చును. కాని యీ కొత్తపద్ధతి వలన అలాంటి ప్రమాదాలేం వుండవు.

హృదయరోగాల ఉత్పత్తినిబట్టి చేతివెనుక తట్టులోని సిరలు సంకోచిస్తాయి. ఆరోగ్యవంతుని సిరల గుండెజబ్బున్న రోగి చేతిసిరల వెడల్పులలో వ్యత్యాసం ఉంటుంది.

అయితే యింతవరకు యీ వ్యత్యాసం గురించి అంతగా ఎవరూ పట్టించుకోలేదు.

డాక్టర్ బెయిన్ రాబిన్సన్, డాక్టర్ జోసెఫ్ కోలెర్ అనే బ్రిటిష్ వైద్యులు యీ 'సిర'స్థితి పరివర్తనలన్ని ఆధారం చేసుకొని, గుండెజబ్బులను యిదమిత్థంగా నిర్ణయించ గలిగారు.

గుండెజబ్బు వచ్చిన ఆరు మాసాలలోగా రోగి చేతిలోని సిరల పరిమాణంలో వ్యత్యాసం స్పష్టంగా కానవస్తుంది. డ

పేక మేడలు

ప్లాస్టిక్‌పూతపూసిన కార్డ్‌బోర్డ్ పదార్థంతో తేలికగా గృహాలు నిర్మించే పద్ధతిని పశ్చిమ జర్మనీలో రూపొందించారు.

ఈ పదార్థం గట్టిగా వుంటుంది. బాగా మన్నుతుంది. అంతేకాక రకరకాల వాతావరణ పీడనలకు, సముద్రపుగాలి తాకిడికి, తట్టుకొంటుంది. దీనిని చెదపురుగులు ఏం చేయలేవు.

మొత్తం గృహమంతా 2900 పౌండ్ల బరువుంటుంది. ఈ యింటికి మూడుకిటికీలు, పెద్ద ద్వారగుమ్మం, లోపల ఆధునికమైన అత్యవసర పరికరాలు వుంటాయి. దీనిని 3, 4 రోజులలో నిర్మించవచ్చును. ఒకచోటు నుండి మరొకచోటుకు దీనిని సులభంగా తీసుకుపోవచ్చును. వీటిని ఆధునాతన పేకమేడలు అనొచ్చునేమో. సామాన్య ప్రజలు వీటిని స్వల్ప వ్యయంతో నిర్మించుకొనే అవకాశం వుంది.

అల్యూమినియం ట్రాన్స్‌ఫార్మర్

న్యూఢిల్లీ, జూన్ 11 విద్యుత్‌రంగంలో అత్యంత ప్రాముఖ్యంగల ట్రాన్స్‌ఫార్మర్లలో యింతవరకూ రాగి ట్యూబులను వాడుతున్నారు. ఇందువల్ల ఖరీదు యెంత రాగి స్పర్ధ అవుతున్నది. ఈ సమస్యను అధిగమించి, చౌకగా ట్రాన్స్‌ఫార్మర్ల తయారుచేసే పరిశోధనలు జరిపి, హెవ్వీ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్, చివరకు అల్యూమినియం ట్రాన్స్‌ఫార్మర్‌ను మొట్టమొదటిసారిగా తయారుచేసింది.

ఈ సంస్థలో తయారుచేసిన 132 కె. వి. ట్రాన్స్‌ఫార్మరు రకరకాల పరీక్షలకు తట్టుకొని బాగా పనిచేసింది.

ఇకనుండి దేశీయ అల్యూమినియం ట్యూబులు గల ట్రాన్స్‌ఫార్మర్ల వాడకంలోకి వస్తాయన్నమాట. ఇందువల్ల విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుంది.

వ్రాతప్రతుల పాలిటి శ్రీరామ రక్ష

న్యూఢిల్లీ, జూన్ 11: చెదలు తిని వేసిన, చిరిగిపోయిన, రంధ్రాలుపడిన అమూల్య వ్రాతప్రతులను సురక్షితంగా బాగుచేసి, తిరిగివ్రాయగల అపూర్వ యంత్ర పరికరాన్ని జెరూసలెంలోని హిబ్రూ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు రూపొందించారు.

దీనివల్ల చేతిత వ్రాతప్రతులను పునరుద్ధరించే కష్టం తప్పుతుంది.

చెడిపోయిన వ్రాతప్రతులను ఒక శిల్కు స్క్రీన్‌పై వుంచి, యీ పరికరంతో వుంచుతారు. దీనికి ఫైబర్, నీరుకలిపి తిప్పుతారు. కొన్ని నిముషాల వ్యవధిలోనే యీ పరికరం యీ వ్రాతప్రతినిపూర్తిగా పునరుద్ధరించి, అందంగా అమర్చి, చిల్లులకు కాగితపుగుజ్జును నతికిస్తుంది. మరమ్మత్తు పూర్తి అయినాక ఎక్కువగా ఉన్న నీటిని బయటకు పంపివేస్తుంది.

బాగా తూట్లుపడి, తుత్తునియలయిన కాగితాన్ని సైతం యీ పరికరం యదాస్థితిలోనికి మలచ గలదు.

గులాబీల హరివిలు

మాస్కో, జూన్ 11: ఒకేమొక్కకు వేలకొలది గులాబీలు పూసే కొత్తరకం గులాబి అంటును రష్యాలోని నికిటిస్కి వుద్యానవన పరిశోధనావేత్తలు రూపొందించారు.

ఏకకాలంలో యిన్ని పూలువూసే గులాబి అంటుకట్టడం యిదేప్రథమం.

ఈ అంట్లు పెంచిన హెక్టారునేలలో పూసిన గులాబీలనుంచి 8 కిలోగ్రాముల గులాబితైలం తీయవచ్చునట. ఈవిధంగా యీ అంటు ఉద్యానవన శోభనుపెంచడమేకాక ఆర్థికంగా కూడా లాభదాయకంగా ఉంటుంది.

విశాఖపట్నంలో జ్యోతి నిలయానికి శంకుస్థాపన

విశాఖపట్నం, జూన్ 11: జ్ఞానపురం శత జయంతి ఉత్సవాలు నిన్నరాత్రి జరిగాయి. జ్యోతినిలయానికి రెవరెండ్ ఇగ్నేషియస్ గౌవు (విశాఖపట్నం బిషప్) శంకుస్థాపన చేశారు. హిందూస్థాన్ నౌకాస్థావరం మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. బాలకృష్ణ సెట్టి అధ్యక్షత వహించారు.

విశాఖపట్నం ప్రకాశంనగర్ ఇండ్లు కేటాయించడంలో జాప్యానికి నిరసన

విశాఖపట్నం, జూన్ 11: ఇదివరకే కేటాయించిన ఎల్. ఐ. సి. ఇండ్లను స్వాధీనం చేయడంలో జరుగుతున్న విపరీత ఆలస్యానికి తీవ్రంగా ఆందోళన ప్రకటిస్తు— ప్రకాశం నగర్ టవున్‌ప్లానింగ్ ట్రస్టు నివాసులసంఘం తీర్మానించింది. ఈసందర్భంగా జిల్లాకలెక్టరుకు ఒక విజ్ఞప్తిని అందచేశారు.

రాష్ట్ర గవర్నరు సలహాదారు శ్రీ వి. కె. రావు వద్దకు ఒక రాయబారవర్గాన్ని పంపాలని కూడా తీర్మానించారు.

గార్ల సర్పంచ్ శ్రీ గంటె రామదాసుయాదవ్ హత్య

హంతకుల దర్యాప్తుకై ప్రభుత్వానికి శాసనసభ్యుడు శ్రీ కె. రామయ్య విజ్ఞప్తి

బయ్యారంపాడు, జూన్ 11: ఖమ్మంజిల్లా ప్రముఖ కాంగ్రెస్ కార్యకర్త, గార్ల మేజర్ పంచాయితీ సర్పంచ్ శ్రీ గంటి రామదాసు యాదవ్‌ను జూన్ 7 వ తేదీ రాత్రి గం. 11లకు కొందరు దుండగులు కత్తులతో పొడిచి, హత్య చేశారని బయ్యారంపాడుశాసన సభ్యుడు శ్రీ కొమరం రామయ్య తెలియ చేస్తున్నారు.

శ్రీ రామదాసు యాదవ్ మృతిపట్ల శ్రీ రామయ్య సంతాపం వెల్లడిస్తూ ప్రభుత్వం ఈ హత్య విషయమై తగిన దర్యాప్తు జరపాలని విజ్ఞప్తి చేశారు.

హత్య జరిగిన మరునాటి సాయంత్రం శ్రీ యాదవ్ భౌతిక కాయాన్ని పూరేగింపుతో తీసుకుని వెళ్ళి అంత్యక్రియలు జరిపారని, ఈ సందర్భంలో చుట్టుపట్ల గ్రామాలకు చెందిన వేలాది ప్రజలు పాల్గొన్నారని బయ్యారం మాజీ సర్పంచ్ శ్రీ రెబ నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలియ చేశారు.

జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షుడు శ్రీ జలగం కొండలరావు, ఇల్లెందు తాలూకా భూమి తనఖా బ్యాంకు అధ్యక్షుడు శ్రీ లక్కినేని వెంకటేశ్వరరావు నాయుడు ప్రభృతులు కూడా అంత్యక్రియలకు హాజరై శ్రీ రామదాసు యాదవ్‌కు జోహార్లు అర్పించారని కూడా శ్రీ నారాయణరెడ్డి తెలియ చేశారు.

ఈ హత్య సందర్భంగాలో యింత వరకు అరెస్టులు ఏమీ జరగలేదని కూడా ఆయన తెలిపారు.

నియమబద్ధ జీవనమే నిఖిలభూతదయకు మూలం

న్యూఢిల్లీ, జూన్ 11: "మనం తినే ఆహారం మన మానసిక పరిపక్వతకు మూలం. మన అలవాట్లు మన సంస్కారాలకు పునాదివేస్తాయి. ఇందుకు మా జీవితంలో మరువరాని సంఘటన ఒకటి జరిగింది" అని కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శంకరాచార్య శ్రీ జయేంద్ర సరస్వతీస్వామి యిటీవల యిక్కడ ఉత్తర స్వామి మలై దేవాలయంలో యిష్టాగోష్టి ప్రసంగంలో తెలియజేశారు.

కంచి నుండి స్వామి పాదయాత్రచేస్తూ ఢిల్లీకి బయలుదేరారు.

మధ్యప్రదేశ్ కీకారణ్యంలో వారి యాత్ర సాగుతున్నది. ఆ ప్రాంతమంతా బందిపోటు దొంగలకు, క్రూర మృగాలకు కేంద్ర మవడంచేత ప్రభుత్వం స్వామివారి బృందానికి పోలీసు రక్షణ యిచ్చింది.

నడక సాగుతుండగా ఒక కానిస్టేబుల్ తనమీదికి ఒక మృగం రావడం కనిపెట్టి కర్రతో కొట్ట ముద్యుక్తుడయాడు.

అంత అతని సహచరు డొకడు వారించి స్వామివారితో వస్తున్న మనం యీ దుష్కృత్యాలకు పూనుకోరాదు. 'ప్రాణియోపేవే సద్భావనాతో' (పక్షు పక్ష్యాదుల యెడ కూడా దయ, దాక్షిణ్యం చూపు) అని ఆధున ఉపదేశిస్తున్నారు కద. అందుచేత అదిలించుకొని, కొట్టవద్దు— అని అడ్డుకున్నాడట.

ఆ కానిస్టేబుల్ ఆ మృగాన్ని అదిలించగా అది వెనుదిరిగి పోయింది.

ఈ ఉదంతం చెప్పి స్వామీజీ "ఆ కానిస్టేబుల్‌లో యింత భావ పరిణతి యెట్లా వచ్చిందని మేం విచారించాం. అతడు యెప్పుడూ తన యింట్లో చేసుకున్న రొట్టెనే తింగాడట. ఈ నియమమే అతనిలో ఆధ్యాత్మిక బీజం నాటిందని గుర్తించాం. ఆ సన్నివేశం మాకు చిరస్మరణీయం" అని వివరించారు.

అందుచేత ఆధునాతన వసతులు పెరిగినప్పటికీ సద్భావనలు లేని హోటల్ భోజనాల వల్ల మానవునిలో సద్భావన లుప్తమవుతున్నదని ఆయన హితవు చెప్పారు.

ఆప్యాయంగా, ఆదరంగా తన బిడ్డ అభివృద్ధి కావాలని కోరుకుంటూ మాతృమూర్తి అమృత హస్తంతో పెట్టే ఆహారం తిన్న పిల్లలలో సద్భావన అలవడుతుంది అని స్వామీజీ వివరణ యిచ్చారు.

బాంగ్లాదేశ్‌లో రెండు లాంచీలు ఢీకొనగా వందమంది దుర్మరణం

ఢాకాలో, జూన్ 11: ఢాకాజిల్లా మున్షీగంజ సమీపంలో నిన్నరాత్రి 300 ప్రయాణికులను తీసుకొని వెడుతున్న ఒక మోటార్ లాంచి నది మధ్యలో మరొక ప్యాసింజర్ లాంచితో ఢీకొని, తలక్రిందులైన సంఘటనలో దాదాపు వందమంది ప్రయాణీకులు నీటమునిగి నట్లు తెలుస్తున్నది. ఈ ప్రమాదంలో రెండవలాంచి కేమీ నష్టమువాటిల్లలేదు.

బారిసాల్ వెడుతున్న ఈ లాంచి ప్రమాదానికి లోనైన కొద్ది సెకండ్లలోనే నీటమునిపోయింది. దాదాపు రెండు వందల మంది ప్రయాణీకులు ఈదుకుని ఒడ్డు చేరారు.

ఇంతవరకు 15 శవాలు లభ్యం

ఢాకా, జూన్ 11: ధాలేశ్వరి నదిలో శుక్రవారం రాత్రి రెండు లాంచీలు ఢీకొన్న ఫలితంగా మునిగిపోయిన వారిలో 15 మంది కళేబరాలను ఆదివారంనాటికి గుర్తించారు. ఇంకా 16 మంది జాడ తెలియడం లేదు.

ఈ రెండు లాంచీలలోను మొత్తం 300 మంది ప్రయాణిస్తున్నారు— అని ఢాకా డిప్యూటీ కమిషనర్ నేడిక్కడ చెప్పారు.

హరిజన హాస్టళ్ళు ప్రభుత్వ స్వాధీనానికి హర్షం

విశాఖపట్నం, జూన్ 11: హరిజన హాస్టళ్ళను స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వం నిర్ణయించడంపై హరిజన, గిరిజన శాసన సభ్యుల అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు శ్రీ పోతుల గున్నయ్య నేడు హర్షం వెలిబుచ్చారు.

ఎగ్జిక్యూటివ్ యింజనీరువారి కార్యాలయము, జిల్లాపరిషత్, కృష్ణా, చిలకలపూడి.

టెండరు నోటీసు నెం. 3/73-74 తేది 16-5-73

సీలువేయబడిన టెండర్లు నిర్ణయించబడిన ఫారములలో ఈ క్రింద సుదహరించిన పనులకు ఎగ్జిక్యూటివ్ యింజనీరు జిల్లాపరిషత్ కృష్ణా, చిలకలపూడి వారిచే ది 15.6.73 సాయంత్రము 4-00 గం. వరకు వారి ఆఫీసులో తీసుకొనబడును. అదేరోజు సాయంత్రం గం. 4-15 ని.లకు టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. టెండరుఫారములకు దరఖాస్తులు ఎగ్జిక్యూటివ్ యింజనీరు జిల్లాపరిషత్, కృష్ణా, చిలకలపూడి వారిచే ది 8-6-73 నుండి ది 14-6-73వరకు ఆఫీసు పనిచేయు వేళలలో తీసుకొనబడును. ఆపనికి నిర్ణయించబడిన టెండరు ఫారము ఖరీదు ట్రెజరి లేక స్టేట్‌బ్యాంకిలో "కృష్ణాజిల్లా పరిషత్ జనరల్ ఫండ్సుకున్నూ సేల్సుటాక్సు 12-ఎ జనరల్ ఫండ్సుకున్నూ" చెల్లించి వేరు వేరు చలానాలను దరఖాస్తుకు జతపరచవలెను టెండరు ఫారములు ది 14.6.73న ఆఫీసు పనిచేయు వేళలలో యివ్వబడును.

మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు స్వయముగా తెలుసుకొనవలెను.

వరుస క్రమము	పనియొక్క పేరు.	ప్రథమ ధరావతు	కాంట్రాక్టు పద్దతి	పని పూర్తి చేయుటకు నిర్ణయించిన కాలం	ఒక్కొక్క టెండరు షెడ్యూల్ ఖరీదు	అమ్మకపు పన్ను
1.	పెద తుమ్మిడి గ్రామములో జిల్లా పరిషత్ హైస్కూల్ భవన నిర్మాణము.	1500	యల్.యస్.	6 నెలలు	15-00	0.45
2.	పామర్రు గ్రామములో స్కూలు భవన నిర్మాణము.	1500	-డిటో-	-డిటో-	15-00	0.45

(సం) సి. హెచ్. కేశవరావు,
ఎగ్జిక్యూటివ్ యింజనీరు
జిల్లా పరిషత్, కృష్ణా, చిలకలపూడి.

సాహిత్యాభివృద్ధికి రాజకీయ ఉద్యమాలు దోహదం చేయవు

కాకినాడ సభలో శ్రీ పాలగుమ్మి పద్మరాజు అభిభాషణ

కాకినాడ, జూన్ 11: "సాహిత్య విమర్శ చేయవలసి వచ్చినప్పుడు ఒక రచనను చదివి అది బాగున్నదా లేదా అని పర్చించి, ఒక నిర్ణయానికి రావాలిగాని, ఆ రచయితను ప్రభావితం చేసిన రాజకీయాలు ఆధారంగా ఆరచనకు విలువ కట్టకూడదు. రాజకీయోద్యమాలెప్పుడూ సాహిత్యాభివృద్ధికి దోహదం చేయవు" అని ప్రఖ్యాత రచయిత శ్రీ పాలగుమ్మి పద్మరాజు స్థానిక సాహిత్య లహరి అధ్వర్యాన ఏర్పాటైన సభలో ప్రసంగిస్తూ అన్నారు.

సాహిత్య లహరి అధ్యక్షుడు శ్రీ జానకీజాని సభకు అధ్యక్షత వహిస్తూ శ్రీ పద్మరాజు సర్వతోముఖ ప్రతిభాశాలి అనీ, మేధావి అనీ ప్రశంసించారు.

"కమిట్‌మెంట్ ఇన్ లిటరేచర్" అన్న విషయంపై ప్రసంగిస్తూ శ్రీ పద్మరాజు ఇలా అన్నారు.

ప్రతి రచయితకీ కొన్ని భావాలుంటాయి. అవి ధర్మ సంబంధమైనవి కావచ్చు., రాజకీయ సంబంధమైన కావచ్చు. ఆ భావాలు అతని రచనల్లో ప్రతి బింబిస్తాయి. ఈ దృష్టితో చూస్తే అందరూ 'కమిటెడ్' రచయితలే అవుతారు. కాని ఒక రాజకీయ దృక్పథానికి కట్టుబడి, రచనలు చేసే వారినే మనం ఆపేరుతో పిలుస్తున్నాం. ఈ భావాలు మొదట రష్యలో ప్రచారంలోకి వచ్చాయి. కమ్యూనిస్టు సిద్ధాంతాలను వ్యతిరేకించే రచనలు రాకూడదని ఒకప్పుడు లెనిన్ శాసించాడు. ఈ విషయాన్ని లెనిన్ గోర్కీకి వ్రాసిన ఉత్తరంలో స్పష్టం చేశాడు. ఈ కారణంవల్ల రష్యలో ఆకాలంలో వచ్చిన నవలల్లో వైవిధ్యం లేక అన్నీ ఒకే మూసలో పోసినట్లు తయారయ్యాయి. బీదవారూ, పీడితులూ అందరూ మంచివారనీ, ధనవంతులంతా చెడ్డవారనీ ఒక విపరీత భావం వ్యాపించింది. ఇందువల్ల సాహిత్య స్థాయి ఆదేశంలో ఇప్పట్లో పెరగలేదు."

తమ ప్రసంగాన్ని ముగిస్తూ శ్రీ పద్మరాజు "కమిట్‌మెంట్" మంచిదా, చెడ్డదా అన్న ప్రశ్న ముఖ్యంకాదని, ఒక రచన హృదయాన్ని స్పృశించేటట్లున్నదా లేదా అన్నదే పరిశీలనాంశం కావాలనీ అన్నారు.

సాహిత్యలహరి కార్యదర్శి శ్రీ రాపాక ఏకాంబరాచార్యులు వందన సమర్పణ చేశారు.

శ్రీ పాఠక్‌చే మహమ్మదు ప్రవక్త అల్లుని సమాధి సందర్శన

మజారెషరీఫ్, (ఆఫ్ఘనిస్థాన్), జూన్ 11: మహమ్మదు ప్రవక్త అల్లుడైన హజరత్ ఆలీ సమాధిఉన్న మజారెషరీఫ్ నగరాన్ని ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్ నేడిక్కడ సందర్శించారు.

ఈ నగరంలోనే 500 ఏళ్ళనాటిదని భావించబడుతున్న ఖురాన్ వ్రాత ప్రతిని కూడా ఆయన తిలకించారు.

ఆఫ్ఘనిస్థాన్‌లో చారిత్రిక ప్రాముఖ్యం గల యీ నగరం కాబూల్‌కు ఈశాన్యంగా 430 కి. మీ. దూరంలో ఉంది.

వేసవి ఉద్ధృతి పెరిగి నప్పటికీ శ్రీ పఠక్ యీ నగరంలోని అంతా సమాధిని తిలకించారు.

తివాసీలకు యీ నగరం పేరెన్నికగన్నది. అంతేకాక గొర్రె పిల్లల చర్మంతో తయారు చేసే టోపీలు చాలావిలువైనవిగా ప్రశస్తి చెందాయి.

సుమిత్రాదేశాయ్ బెంగుళూరులోనే ఉన్నదట

శ్రీ హెగ్డే ప్రకటన

బెంగుళూరు, జూన్ 11: మైసూర్ మంత్రివర్గంలో సంక్షోభాన్ని సృష్టించి, మంత్రి శ్రీ ఆర్. డి. కిట్టూర్ రాజీనామాకు కారణభూతురాలయిన కుమారి సుమిత్రా దేశాయ్ బెంగుళూర్‌లోనే రహస్యంగా ఉంటున్నదని తనకు సమాచారం అందిందని, అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రామకృష్ణ హెగ్డే నేడు శాసన మండలిలో ప్రకటించారు.

ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ సత్యనారాయణరావు నేటివిషయాన్ని శాసనమండలిలో ప్రస్తావనకుతెచ్చారు.

పోలీసులు సుమిత్ర విషయంలో సరైన శ్రద్ధతో దర్యాప్తు చేయడంలేదెందుకు? అనే అనుమానాన్ని ఆయన వెల్లడించారు.

శ్రీ హెగ్డే ప్రసంగిస్తూ "సుమిత్రా దేశాయ్ ఏప్రుపు కొరకై మహాజీమంత్రి శ్రీ కిట్టూర్ యింటిలో పోలీసులు యెందుకు దర్యాప్తు చేయలేదు" అని ప్రశ్నించారు.

సుమిత్రాదేశాయ్ పరాయమైన 8 రోజుల వరకు ఆమె ఫోటోలను పత్రికలకు పోలీసులు ఎందుకు విడుదలచేయకుండా వుంచారు?-- అని ఆయన మరొకప్రశ్న వేశారు.

ఆమె ఫోటో అంతకుముందే పోలీసులకు అందిందని ఆయన అభిప్రాయపడ్డారు.

శ్రీ సత్యనారాయణరావు "పోలీసు దర్యాప్తును అణచివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అసలు సుమిత్ర విషయంలో ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్, శ్రీ కిట్టూర్‌ల ప్రకటనలే పరస్పర విరుద్ధంగా ఉన్నాయని, మే 19 వ తేదీన అదృశ్యమయిన ఒక యువతి ఆచూకీని పోలీసులు యింతవరకు తీయలేక పోయారని, విమర్శించారు.

ఇకనయినా యీ దర్యాప్తును సి. బి. ఐ. కు అప్పగించాలని, ఆయన సూచించారు.

పాత కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్. ఆర్. బొమ్మై ప్రసంగిస్తూ "శ్రీ కిట్టూర్ యింటినుంచి కుమారి దేశాయ్‌ని బలవంతంగా తీసుకువెళ్ళారన్న వార్త ప్రచురితం కాకుండా చూడాలని పోలీసులు పత్రికలవారిపై ఒత్తిడి తీసుకువచ్చినట్లు ఆరోపించారు.

వాఘావద్ద భారత, పాక్ లసైనికాధికారుల సమావేశం

అమృతసర్, జూన్ 11: భారత సరిహద్దు భద్రతాదళ సిబ్బంది అధికారుల, పాకిస్థాన్ రేంజర్లు విన్న వాఘావద్ద ఉభయ దేశాల సరిహద్దులలో సమావేశమైనారు.

1971లో భారత, పాక్‌లమధ్య యుద్ధం జరిగిన తర్వాత ఇటువంటి సమావేశం జరగడం ఇదే ప్రథమం.

ఈసమావేశం స్నేహపూర్వక వాతావరణంలో జరిగిందని, సరిహద్దులవద్ద పశువుల అక్రమ రవాణా అక్రమ రవాణాకు సంబంధించిన సమస్యలను గురించి తాము చర్చించామని సరిహద్దు భద్రతాదళ కమాండెంట్ శ్రీజి.ఎస్. భుల్లార్ పి. టి. ఐ. విలేఖరికి తెలియచేశారు. సరిహద్దులలో నేరాలను నిరోధించే విషయమై సమీక్షించడానికి నెలకు ఒకసారైనా సమావేశం కావాలని ఉభయ పక్షాలు నిర్ణయించాయి.

బారెల్లీవద్ద హౌరా మెయిల్‌కు కొద్దిలో తప్పిన ప్రమాదం

బారెల్లి, జూన్ 11: ఒక రైల్వే ఉద్యోగి జాగ్రత్త, సమయస్ఫూర్తి వల్ల విన్న బారెల్లి హితపుర స్టేషన్‌లమధ్యగల పర్సకేరా స్టేషన్ వద్ద 6 డవున్ హౌరా మెయిల్‌కు ఘోర ప్రమాదం తప్పింది.

క్యాబిన్‌లో వున్న 'కీమెన్' ఒకరు రైలు మార్గాన్ని తనిఖీచేస్తూ అవుటర్ సిగ్నల్ సమీపంలో కొన్ని ఫిష్‌ప్లేట్లు తొలగించి వుండడం చూశారు.

మరికొద్ది నిమిషాలలో ఆ మార్గంలోకి రైలు రానున్నందున ప్రమాద పరిస్థితిని గమనించి డ్రైవరుకు ప్రమాదాన్ని హెచ్చరించడానికి అక్కడ జెండాలు పెట్టి వెంటనే స్టేషన్‌కువెళ్ళి సిగ్నల్‌ను పైకి ఎత్తించాడు. ఆతర్వాత కొద్ది సేపటికే మెయిల్ వేగంగా వచ్చి ప్రమాద హెచ్చరికను గమనించి ఆగిపోయింది.

ఫిష్‌ప్లేట్లు తొలగింపు విద్రోహచర్యేనని అధికారులు తర్వాత ధృవపరిచారు.

పే కమిషన్ సిఫార్సులపై ప్రధానికి రైల్వే ఆఫీసర్ల సమాఖ్య విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 11: రైల్వే అధికారులు ఏ వేతనాల స్కేళ్ళనైనా ఆమోదించడానికి సుముఖంగా వున్నారని, అయితే ఆ స్కేళ్ళు అఖిలభారత సర్వీసులకు, ప్రథమ శ్రేణి అధికారులకు వర్తించాలని, ప్రమోషన్లకు కూడా సమానావకాశాలువుండాలని రైల్వే అధికారుల అసోసియేషన్ సమాఖ్య ప్రధాన మంత్రికి సమర్పించిన ఒక మెమోరాండంలో పేర్కొన్నది.

తృతీయ వేతనాల కమిషన్ నివేదికపై సమాఖ్య అభిప్రాయాలతో కూడిన ఈ మెమోరాండాన్ని కేంద్ర ఆర్థికశాఖలో, వేతనాల కమిషన్ సిఫార్సులను పరిశీలిస్తున్న ప్రత్యేక విభాగానికి కూడా సమర్పించడం జరిగింది.

వేతనాల కమిషన్ నివేదికలో చాలాభాగం రైల్వే అధికారులకు న్యాయం కలిగించలేదని, ఐ. ఏ. ఎస్. అధికారులలో ప్రథమ శ్రేణి ఉద్యోగులకు అనుకూలంగా వున్నదని ఆ మెమోరాండం విమర్శించింది.

ది ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

రీజినల్ ఆఫీసు,
10-2-2 ఏ.సి.గార్డ్స్, హైదరాబాద్-4.

టెండర్లను ఆహ్వానించడానికి నోటీసు

ఈ క్రింద వివరించబడిన పనికి సిపిడబ్ల్యుడి/ఎంఇఎస్/రాష్ట్ర పిడబ్ల్యుడి/రైల్వేలకుచెందిన క్లాస్ 1 కేటగిరికి చెందిన అప్రూవుడు కాంట్రాక్టరులనుంచి సీలువేయబడిన టెండర్లు 17-7-1973 తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు స్వీకరించబడును.

వరుస నెం.	పనివివరము	పనిచేయు చోటు	ఎర్నెస్టుమనీ రు.	పూర్తిచేయు కాలపరిమితి
1.	20,000 టన్నుల కెపాసిటీ గల ఆహారధాన్యాల గోడవున్లు, అప్రోచీయారీ కట్టడాల నిర్మాణం.	కైకలూరు	62,500--	12 నెలలు

టెండరు డాక్యుమెంట్లకు దరఖాస్తులు స్వీకరించడానికి ఆఖరితేదీ 28-6-73

టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రు. 100 (నూరు రూపాయలుయేపరిస్థితిలోను వాపసు యివ్వబడదు)

28-6-1973 తేదీలోపుగా రీజినల్ ఆఫీసు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ 4 లో రొఖం చెల్లించి, లేదా సీనియర్ రీజినల్ మేనేజర్, ఎఫ్.సి.ఐ, హైదరాబాద్-4 పేర డిమాండు డ్రాఫ్టు తీసుకొని, నగదురసీదుగాని, డ్రాఫ్టుగాని టెండరుఫారం కోసం పంపేదరఖాస్తుకు జతపరచవలెను. మనియార్డర్లు అంగీకరించబడవు.

28-6-1973 కు పిమ్మట అందిన దరఖాస్తులు పరిశీలించబడవు.

పూర్తి వివరాలుకల టెండరు డాక్యుమెంట్లు దరఖాస్తుదారులకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సివిల్) ఎఫ్‌సిఐ, హైదరాబాద్‌వారి ఆఫీసులో 5-7-1973 నుంచి 10-7-73 వరకు జారీచేయబడును.

పైన పేర్కొనబడిన ఎర్నెస్టుమనీ సీనియర్ రీజినల్ మేనేజర్, ఎఫ్. సి. ఐ. హైదరాబాద్ పేర డిమాండు డ్రాఫ్టుగాగాని డిపాజిట్ ఎటకాల్ రిసీట్‌గగాని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్యారంటీగల ఏ షెడ్యూల్డు బ్యాంకి నుంచైనాగాని తీసుకున్నది ప్రతి టెండరుకు జతపరచవలెను. ఎర్నెస్టుమనీ జతపరచబడని టెండర్లు తిరస్కరించబడగలవు.

దిగువ సంతకంచేసిన వారికి అవసరమైతే పైన సూచించబడిన ఎర్నెస్టుమనీని మించని మొత్తాన్ని అడిషనల్ సెక్యూరిటీగా కోరే అధికారంకూడా వున్నది.

సీలువేయబడిన కవర్లలో టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సివిల్) ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, రీజినల్ ఆఫీసు, హైదరాబాద్‌కు 17-7-1973 తేదీ మధ్యాహ్నం 3-00 గంటలలోపుగా చేరవలెను. అవి అదేరోజున మధ్యాహ్నం 3-30 గంటలకు తెరువబడును.

టెండరును ఏకారణము తెలుపకనే తిరస్కరించుటకు లేదాఅంగీకరించుటకు దిగువ సంతకంచేసిన వారికి అధికారంకలదు.

టెండరుషెడ్యూలు క్లాసు-1 కేటగిరికి చెందిన అప్రూవుడు కంట్రాక్టరులకు తమ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ చూపినప్పుడు మాత్రమే జారీచెయ్యబడును.

సీనియర్ రీజినల్ మేనేజర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు ప్రాజెక్టు విభాగము
నాగార్జున సాగర్ ప్రాజెక్టు కుడి కాలువ

టెండరు నోటీసు నెం. 3/73-74

1. ఈ దిగువ సుదహరించిన పనులకు గాను పిలువబడిన టెండర్లు, నాగార్జునసాగర్ కాలువల సూపరింటెండింగ్ యింజనీరు వారిచే కారెంపూడి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి ఆఫీసు నందు తేది. 26-7-73న సాయంత్రం గం. 4-00 వరకు తీసుకొనబడి, అదేరోజున సాయంత్రం గం.4-30లకు తెరువబడును.

వ.నెం.	పనిపేరు	ఎర్నెస్టుమనీ డిపాజిట్ రు.	ఒకటెండరు ఫారం ఖరీదు రు.	కంట్రాక్ట్ కాలపరిమితి	అర్హులైన రిజిష్టర్డు కంట్రాక్టర్లు
1.	నాగార్జునసాగర్ కుడికాల్వ కి. మీ. 109.033 నుండి 109.755 -- (మై 67/6+0 నుండి 68/1+390) వరకు త్రవ్వుట. (ఉడిజర్ల డిప్యుకట్ లోని నార్మల్ కట్‌లో మిగిలిన పని)	8,300	31-00	9 నెలలు	1, 2 మరియు 3 వ తరగతి
2.	నాగార్జునసాగర్ కుడి కాలువ కి.మీ. 109.755 నుండి 110.865 (మైలు 68/1+390 నుండి 68/7+069) వరకు త్రవ్వుట. (ఉడిజర్ల డీప్‌కట్‌లో మిగిలిన పని)	26,100	31-00	9 నెలలు	1 మరియు 2 తరగతి
3.	నాగార్జునసాగర్ కుడికాల్వ కి. మీ. 110.865 నుండి 111.779 (మై 68/7+069 నుండి 69/3+427) వరకు త్రవ్వుట. (ఉడిజర్ల డీపు కట్‌లో మిగిలిన పని)	12,500	31-00	9 నెలలు	1,2 మరియు 3వతరగతి
4.	నాగార్జున సాగర్ కుడి కాలువ కి.మీ. 114.241 నుండి 115.247 (మై 70/7+587 నుండి 71/4+587) వరకు త్రవ్వుట. (అగ్నిగుండాల డీప్-కట్‌లో మిగిలిన పని)	23,850	31-00	9 నెలలు	1 మరియు 2వతరగతి
5.	నాగార్జున సాగర్ కుడి కాలువ కి. మీ. 115.247 నుండి 116.605 (మై 71/4+587 నుండి 72/3+587) వరకు త్రవ్వుట (అగ్నిగుండాల డీప్-కట్‌లో మిగిలిన పని)	29,810	31-00	9 నెలలు	1 మరియు 2వ తరగతి
6.	నాగార్జున సాగరు కుడి కాలువ బ్లాక్ నం. 13 లో పెరుమాళ్ళ పల్లి మేజరుపై కి. మీ. 13.020 (మై 8/0+475) వద్ద అక్విడక్టును కట్టుట.	6,700	31-00	9 నెలలు	1,2 మరియు 3 వతరగతి

2) చేసిన పని విలువ నుండి 7½ శాతము చయపరి సెక్యూరిటీ డిపాజిట్ బిల్లుల నుండి పట్టుకొనబడును.

3. టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు తేదీ 7-7-73 లోపున యీ ఆఫీసునకు గాని, 1 నుండి 5 అయిటములకు కెనాల్సు డివిజను కారెంపూడి, 6 అయిటముకు కెనాల్సు డివిజను నం. 1 వినుకొండ గాని, చేరునట్లుగా పంపవలెయును.

4) టెండరు ఫారములు తేది. 16-7-73 నుండి 21-7-73 వరకు పై ఆఫీసులలో పనిచేయు దినములలో ఉదయము గం.10-30ని. నుండి సాయంత్రము గం. 5-00ల వరకు యివ్వబడును.

5) కాంట్రాక్టు ఫారము:-- లంప్‌సమ్.

6) టెండరు ఫారముల ఖరీదును పేఅండ్ అకౌంట్సు ఆఫీసరు లింగంగుంట్లవారి పేర యే గవర్నమెంటు బ్యాంకులోనైననూ స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా, నర్సరావుపేట నందు చెల్లింపబడునట్లు క్రాస్డు డిమాండ్ డ్రాఫ్టుగా కొని, సదరు డ్రాఫ్టును టెండరు ఫారముల దరఖాస్తులో జతపర్చి పంపవలెయును. ఈసొమ్ము ఎట్టి పరిస్థితులలోను తిరిగి యివ్వబడదు.

7. టెండరుషెడ్యూలు కొనదల్చినవారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునందు, ఆయా పనులకు యెదురుగా చూపబడిన తరగతిక్రింద రిజిస్టరు చేయించుకొన్నవారై యుండవలెయును. వారి రిజిస్ట్రేషన్ పత్రముల నకళ్ళను టెండరుఫారముల దరఖాస్తులో జతపర్చి పంపవలెను.

గమనిక:-- నాగార్జునసాగర్ చీఫ్ యింజనీరు (కాలువల) వారి వద్ద రు.50,000 సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించిన వారు పైన పేర్కొనబడిన ఎర్నెస్టుమనీ డిపాజిట్‌లో 2/5వ వంతు మాత్రమే చెల్లించిన చాలును. చేసిన పని విలువలో 3½ శాతము చొప్పున అదనపు సెక్యూరిటీ డిపాజిట్ కొరకు బిల్లుల నుండి పట్టుకొనబడును.

కె. వీరాస్వామి,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
నాగార్జునసాగర్ కాలువల సర్కిల్,
కారెంపూడి, పల్నాడు తాలూకా
గుంటూరు జిల్లా.

కారెంపూడి,
ది. 4-6-73

సంగ్రహ ప్రకటనలు

ఏజంట్లు కావలెను

టెర్లీన్ పీసెస్, బనారస్ టెర్లిన్ చీరలు, ఓరియంట్ మాటింగుల అమ్మకం ఇండియాలో జరుపుటకు ఏజంట్లు కావాలి. శాంపిల్సుకు వ్రాయండి.

Banaras Saree Agency (APV)
Chhapetj Aligarh (U.P.)

కావలెను

క్యాలెండర్ ఆర్డర్లు సేకరించి 40% కమిషన్, బోనసు, కానుకలు పొందండి

SURAJ OFFSET CALENDERS
P. BOX 135 SIVAKASI.

ఎడ్యుకేషనల్

ఇంటర్, బి.ఏ., బి. కామ్, ఎం.ఏ., ఎం. కామ్ ప్రయివేటుగా కరెస్పాండెన్స్ కోర్సుల ద్వారా ప్యాసవండి. సత్ఫలితం. కాలం కూడ [illegible]. ప్రాస్పెక్టస్ ఫారాలకు నమూనా పేపరుకి రెండు రూపాయలు పంపుతూ ప్రిన్సిపాల్, ఎస్. ఎస్. పి. ఇన్‌స్టిట్యూట్, గదగ్ (మైసూర్ స్టేట్) కు వ్రాయండి. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే జరపాలి.

నోటీసు

నా క్లయింటు వి. వి. ఆర్. మోహనరావు పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి తాలూకా, చింతలపూడి గ్రామంలో రి.స.నెం. 909/3 రులో అసెస్మెంట్ నెం. 1457 రు గల పెంకుటిల్లును ఆచంట శ్రీరామకృష్ణయ్య నుండి రు. 16,000.00 లకు కొనదలచుకున్నారు. విక్రయదారు సదరు యింటి అసలు దస్తావేజులు పోయినవని తెలుపుచున్నాడు గాన సదరు పెంకుటిల్లుపై ఎవరికైనను ఎవ్విధమైన హక్కు, భుక్తములు గాని తనఖాలుగాని మరియేయితర ఆక్షేపణలు గాని వున్నయెడల సదరు విషయములను 15 రోజులలో ఈ క్రింది చిరునామాదారుకు రిజిష్టరు పోస్టుద్వారా తెలియపరచవలసినదిగా తెలియజేయడమైనది.

కార్యదర్శి:
ది ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు లి.,
3-4-447, బర్కత్‌పురా,
హైదరాబాద్-27.

K. LAKSHMINARAYANA,
Advocate.
చింతలపూడి,
ప. గోదావరి జిల్లా (ఏ.పి.)

హోమియోపతి

హోమియోపతి వైద్య విధానములో తెలుగులో సమగ్రమైనట్టి పోస్టల్ ట్యూషన్ ఇవ్వబడును. ప్రాస్పెక్టసుకొరకు వ్రాయండి.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి,
27-1-24 ఏలూరు రోడ్డు,
సూర్యారావుపేట, విజయవాడ-2.

ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సులకు అడ్మిషన్

ఈ క్రింది కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి.

1. డి. పి. ఇడి.,--అర్హత ఎస్. ఎస్. ఎల్.సి., ఆటలలో నిపుణత.
2. సి. పి. ఇడి., ఎస్. ఎస్. ఎల్. సి.-- ఆటలలో నిపుణత.

పురుషులకు స్త్రీలకు ప్రత్యేక హాస్టల్ వసతి దరఖాస్తుకు, ప్రాస్పెక్టస్‌కు రు. 2-- పంపండి.

ప్రిన్సిపాల్,
శ్రీ సత్యసాయి కాలేజీ,
కుశాల్‌నగర్, 571234, కూర్గ్,
మైసూరు.

ప్రకటన

అద్దంకి గ్రామం, అద్దంకి తాలూకా, ప్రకాశం జిల్లాలో తమ రిజిస్టర్డు ఆఫీసు కల స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్టాఫ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, రిజిస్టర్డు నెం. జె-455 అద్దంకి గ్రామం, అద్దంకి తాలూకా, ప్రకాశం జిల్లాలో నివసిస్తున్న శ్రీమతి అనంతు సుబ్బాయమ్మ, శెట్టు లక్ష్మయ్య గారి భార్య నుంచి సర్వే నెం. 984/1 కల 1యకరం 70 సెంట్ల భూమి కొనడానికి అగ్రిమెంటు చేసుకున్నారు.

సదరు ఆస్తి విషయములో ఎవరికయినా క్లెయిములున్నా, సదరు అమ్మకాన్ని ఆక్షేపించదలచినా దిగువ సంతకందారుకు ఈ ప్రచురణ తేదీ నుండి పక్షం రోజులలో లిఖితపూర్వకముగా తెలుపవలెను.

(సం) సి.ఎస్.ఎన్.మూర్తి,
సెక్రటరి, స్టేట బ్యాంకు ఆఫ్ ఇండియా స్టాఫు కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటి లి. రి.జి.నెం.జె. 445, అద్దంకి, ప్రకాశంజిల్లా.

నెల్లూరు సోషల్ వెల్‌ఫేర్

టెండరు నోటీసు

నెల్లూరు జిల్లాలోని సోషల్ వెల్ఫేర్ గవర్నమెంట్ హాస్టల్సుకు.

1. పాత్రలు 2. ఫర్నిచర్.

సప్లయి చెయ్యడానికి సీలువేయబడిన టెండర్లు దిగువ సంతకందారుకు తేది 22-6-1973 తేదీ సాయంత్రం 4-00 గంటలలోపుగా చేరునట్లు పంప వలసినదిగా ఆహ్వానించబడుతున్నవి. పూర్తి వివరాలున్న టెండరు ఫారాలు డిస్ట్రిక్టు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ నెల్లూరు వారి ఆఫీసునుంచి ప్రతి కాపీకి రు. 2--వంతున ఆఫీసులో ఆఫీసు పనిచేసే ఏరోజున అయినా ఆఫీసు వేళలలో చెల్లించి లేదా మనియార్డరు ద్వారా చెల్లించి పొందవచ్చును. టెండర్లు సీలు వేసి కవరుమీద "నెల్లూరు జిల్లా లోని సోషల్ వెల్ఫేర్ గవర్నమెంట్ హాస్టల్సుకు పాత్రలు (Utensils) ఫర్నిచరు సప్లయికి టెండరు" అని వ్రాసి గడువు తేదీ లోగా దిగువ సంతకందారుకు పంపవలెను.

టెండర్లు డిస్ట్రిక్టు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ (జనరల్) నెల్లూరు వారిచే తేది. 22-6-73 తేదీ సాయంత్రం 4 గంటలకు డిస్ట్రిక్టు సోషల్‌వెల్ఫేరు ఆఫీసు (జనరల్) నెల్లూరులో తెరువబడును. టెండరు ఫారం ఖరీదు తిరిగి చెల్లించబడదు.

డిస్ట్రిక్టు సోషలు వెల్ఫేర్ ఆఫీసర్
(జనరల్) ఇన్‌ఛార్జి నెల్లూరు.

నంద్యాల సహకార గృహ నిర్మాణ సంఘ సభ్యుడైన శ్రీ అవధానం లక్ష్మీ నరసింహ శాస్త్రి గారు 3-5-68 న చనిపోయినందున వారి వారసులైన కొమార్లు (1) లక్ష్మణమూర్తి (2) కైలాసనాథ శాస్త్రి (3) చంద్రమౌళి (4) శివాదశాస్త్రి, కొమార్తె ఐన [illegible] కలిసి వారిలో ఒకరైన లక్ష్మణమూర్తిగారిపేర చనిపోయిన తమ తండ్రి ఈ సొసైటీలో పొందిన షేరు ధనాన్ని మరియు డి--90 వ ప్లాటు కేటాయింపును ట్రాన్స్‌ఫరుచేసి సదరు ప్లాటును అందు నిర్మించబడిన యింటిని రిజిష్టరుచేసి యివ్వవలని కోరుతూ అర్జీని దాఖలు చేసియున్నారు కావున చనిపోయిన శ్రీ అవధానం లక్ష్మీనరసింహశాస్త్రి గారికి యింకా ఎవరైన వారసులున్నయెడల ఈ ప్రకటన నాటినుండి 30 దినాలలోగా ఈ సంఘమునకు తెలియజేయవలెను. లేనియెడల ఆ తర్వాత వచ్చు ఆక్షేపణలు అంగీకరించబడవని యిందుమూలమున తెల్పడమైనది.

(సం.) ఎస్. పి. నాగిరెడ్డి,
నంద్యాల పోస్టు, అధ్యక్షులు,
కర్నూలుజిల్లా, నంద్యాల సహకార గృహ నిర్మాణసంఘము, నంద్యాల.
4-6-73.

ప్రకటన

శ్రీ ఎస్.జి.వాసు కోపరేటివ్ హౌసు బిల్డింగు సొసైటీ లిమిటెడ్ నెం.రుబి1102 విశాఖపట్నం-4 యొక్క నూతన పాలకవర్గ సభ్యుల ఎన్నిక నిమిత్తము మహాజన సభ సమావేశము తే. 24.6.1973దిన జరుగవలసి యున్నది. కాని సహకార రిజిస్ట్రారు వారి 18.5.73 నాటి ఆర్.సి. నెం.రు. 21968/73-ఆర్-1 ననుసరించి సదరు ఎన్నికలను వాయిదా వేయవలసి వచ్చినదని యిందుమూలముగా సంఘ సభ్యులందరకూ తెలియపర్చడమైనది.

టి. మల్లికార్జునరావు, బి. ఏ.
విశాఖపట్నం, ఎలక్షన్ ఆఫీసరు.
5.6.73

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

ప్రకటన నెం. 1 [1973-74]

రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజీ, డేరాడూన్ (పూర్వపు సైనిక స్కూలు) కు అడ్మిషన్. హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్‌లో 1973 ఆగస్టు 22, 23 తేదీలలో పరీక్షలు.

డేరాడూన్‌లోని రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజీలో విద్యార్థుల అడ్మిషన్‌కు తరువాతి పరీక్ష సెక్రెటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాద్ వారిచే 1973 ఆగస్టు 22, 23 తేదీలలో నిర్వహించబడును. పరీక్ష లిఖితపూర్వకంగానూ-- ఓరల్‌గానుకూడా జరుగును.

దరఖాస్తులు నిర్ణీతఫారంలో (డూప్లికేట్‌లో) సాధారణంగా ఆంధ్రప్రదేశ్‌లోనే నివసించే అభ్యర్థుల సంరక్షకులనుంచి సెక్రెటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, గృహకల్ప వెనుక, హైదరాబాద్-500001 కి 15.7.73 లోపుగా అవసరమైన సర్టిఫికేట్‌లతో చేరాలి. రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజీలో అడ్మిషన్ కోరే వారి వయస్సు 1.1.1974 నాటికి 11, 12 సం. రాలమధ్య వుండాలి. వయఃపరిమితి నిబంధనలలో సడలింపు అనుమతించబడదు. షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు జాతులకు చెందిన విద్యార్థులకు రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజీలో సీటుకు రు. 1,500 కు బదులు తగ్గింపు మొత్తం రు. 750 -- రుసుము క్రింద వసూలు చెయ్యబడును.

దరఖాస్తు ఫారాలు, (రెయివింగ్ కోర్సుకు సంబంధించిన వివరాలు, మాదిరి ప్రశ్న పత్రం సహా) సెక్రెటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, గృహకల్ప వెనుక, హైదరాబాద్-500001 వారి నుంచి పరీక్షపేరు ఉదహరిస్తూ స్వంత అడ్రసు వ్రాసిన కవరు (25 సెం.మీ×10 సెం.మీ) సైజుది -- 20 పైసల పోస్టేజీ స్టాంపులంటించి, లిఖితపూర్వకమైన అభ్యర్థనతో కవరుమీద పరీక్షపేరు, ప్రకటన నెంబరు, తేదీ వ్రాసినదిపంపి పొందవచ్చును. స్వంతఅడ్రసు వ్రాసి తగినన్ని స్టాంపులు అంటించని కవరు జతపరచని అభ్యర్థనలు అంగీకరించబడవు.

హాస్టళ్ళ స్వాధీనం పట హైదరాబాద్ యువజన కాంగ్రెస్ హర్షం

హైదరాబాద్, జూన్ 11: హైదరాబాద్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. ఎస్. సత్యనారాయణ యాదవ్ "హాస్టళ్ళను స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం గైకొన్న నిర్ణయం పట్ల" నేడిక్కడ హర్షం ప్రకటించారు.

అయితే యీ హాస్టళ్ళ స్వాధీనాన్ని తమ స్వప్రయోజనాలకై నిరోధింప జూస్తున్న కొందరు శాసనసభ్యుల వైఖరిని ఆయన ఖండించారు.

బంగారం కంట్రోల్ చట్టం సవరణకు విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 11: జంటనగరాల స్వర్ణ కారసంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. గోవిందాచారి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. శ్రీనివాసాచారి "ప్రజలందరికీ స్వేచ్ఛావిపణిలో మంచి బంగారం లభ్యమవడానికి అనువుగాబంగారం కంట్రోల్ చట్టాన్ని సవరించాలని" కోరూ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి ఒక వినతి పత్రాన్ని అందచేశారు.

ఈ చర్యలవల్ల వందలాది స్వర్ణకారులకు జీవనోపాధి వసతులుమెరుగవుతాయని, వీరు వివరించారు.

వీరు యీ వినతి పత్రం ప్రతులను ప్రధానికి, రాష్ట్ర గవర్నరుకు ఆర్థిక మంత్రి శ్రీ చవాన్‌కు అందచేశారు.

వాల్తేరుడివిజనుగార్డుల ఆందోళన విరమణ

విశాఖపట్నం, జూన్ 11: సంప్రతింపులు సఫలప్రదమైనట్లు ఢిల్లీలోని అఖిల భారత గార్డ్సు కౌన్సిల్ కన్వీనర్ నుంచి వచ్చిన వర్తమానం పర్యవసానంగా వాల్తేరు డివిజన్ రైల్వేగార్డ్సు 'వర్క్ టు రూల్' ఉద్యమాన్ని ఉపసంహరించుకున్నారు.

ఈ ఉద్యమం విజయవంతమైనదనీ, డివిజన్‌లోని గార్డులందరూ పాల్గొన్నారనీ అఖిలభారత గార్డ్సు కౌన్సిల్, వాల్తేరు డివిజన్ కార్యదర్శి శ్రీ పి. భాస్కరరావు అన్నారు.

శ్రీ రామ్‌దేవ్‌రెడ్డి

హైదరాబాద్, జూన్ 11: శాసనసభ్యుడు శ్రీ రామ్‌దేవ్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మేనేజ్‌మెంట్ బోర్డ్ అధ్యక్షుడుగ తిరిగి నేడిక్కడ ఎన్నికయారు.

ఆయన యీ పదవిలో ఒక సంవత్సరం ఉంటారు.

శ్రీ రామ్‌దేవ్‌రెడ్డి పేరును శ్రీ ఎం. భోజిరెడ్డి ప్రతిపాదించగా శ్రీ పై. వెంకటరావు బలపరిచారు.

శ్రీయుతులు పి. రామచంద్రారెడ్డి, వీరప్ప ప్రభృతులు శ్రీ రెడ్డిని అభినందిస్తూ ప్రసంగించారు.

ఆంధ్రప్రదేశ్ ఫైర్ సర్వీసెస్ డిపార్టుమెంటు

విషయం: ఫైర్ సర్వీసెస్ శాఖ -- ఆంధ్ర ఏరియాలో స్టేషన్ ఆఫీసర్ల కేటగిరీలో ఖాళీలు నియామకానికై దరఖాస్తులకు ఆహ్వానం.

ఆంధ్ర యేరియాలలోని అర్హతగల అభ్యర్థుల నుండి ఆంధ్రప్రదేశ్ ఫైర్ సబార్డినేటు సర్వీస్‌లో స్టేషన్ ఆఫీసర్లుగా నియామకానికి ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజి ద్వారా దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి.

2. ఉద్యోగం షరతులు, అవసరమైన అర్హతలు, ఇతరవివరాలు ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజీలనుంచి పొందవచ్చును.

3. దరఖాస్తుఫారాలు, ఇంక అదనంగా కావలసిన సమాచారం ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజీలనుంచి, ఆగినన్ని పోస్టేజీస్టాంపులంటించిన స్వంత అడ్రసుగల కవరును అభ్యర్థనతో పంపి డిస్ట్రిక్టు ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజీలనుంచి పొందవచ్చును. స్వంతచిరునామా వ్రాయబడి, స్టాంపులు అంటించిన కవరు జతపరచకుండా పంపే అభ్యర్థనలు పరిశీలించబడవు

4. దరఖాస్తులు నిర్ణీతఫారంలో ఆయా ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజీలకు 15.6.73 తేదీనిగాని అంతకుముందుగాని చేరవలెను. ఆ తేదీతర్వాత అందిన దరఖాస్తులు గమనించబడవు.

5. ఈ క్రింది అర్హతలు నిర్ణయించబడినవి.

ఎత్తు: 5'-6'' (బూట్లు లేకుండా ఎత్తు 168 సెంమీ).

ఛాతీ: కనీసంలో 34''--పూర్తిగా గాలిపీల్చిన ఎక్స్‌పాన్షన్ 2'' (5 సెంమీ) సహా

వయస్సు: 20 సం.లు పూర్తి అయి వుండవలెను. అభ్యర్థి ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీసునుంచి ట్రాన్స్‌ఫర్ ద్వారా రిక్రూట్ అయివుంటే 30 సం. రాలు పూర్తిచేసి వుండరాదు. లేదా 1-7-1973 నాటికి 28 సం. రాలుండాలి.

నోటు: పైన నిర్ణయించబడిన వయసు పరిమితి షెడ్యూల్డు/కులాలషెడ్యూల్డు జాతుల/వెనుకబడిన తరగతుల/లేదా ఏజన్సీ ఏరియాలలో అబోరిజినల్ ల విషయంలో 5 సం. రా మేరకు పెంచబడును.

విద్యార్హతలు:

రాష్ట్రంలోని ఏ యూనివర్సిటీ నుంచైనా లేదా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ గుర్తించిన యే సంస్థ నుంచయినా బి. ఏ. లేదా బి. ఎస్‌సి లేదా బి. కామ్ ప్యాసై వుండాలి. లేదా నాగపూర్‌లోని నేషనల్ ఫైర్ సర్వీస్ కాలేజి నుంచి డిప్లొమా కనీసపు జనరల్ ఎడ్యుకేషనల్ క్వాలిఫికేషన్సు కలిగివుండాలి. లేదా ఫైర్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేటై వుండాలి. అభ్యర్థి ఒకవేళ షెడ్యూల్డుకులం లేదా షెడ్యూల్డుజాతికి చెందిన అభ్యర్థి అయివుంటే ఆతడు రాష్ట్రంలోని ఏ యూనివర్సిటీ నుంచైనా ప్రీయూనివర్సిటీ పరీక్షగాని, ఏ యూనివర్సిటీ లేదా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌చే గుర్తించబడిన తత్సమానమైన పరీక్ష ప్యాసైవుండాలి.

జీతంస్కేలు: రు. 125-8-205-9-250 పైన డియర్‌నెస్ అలవెన్సు అమలులోవున్న ఆర్డరుల ప్రకారం క్వార్టర్సుకుబదులు ఇంటిఅద్దె అలవెన్సు యివ్వబడును.

ఎన్నిక అభ్యర్థులు ఆ తర్వాత తమకు తెలియజేయబడే తేదీనాడు ఆంధ్రప్రదేశ్ ఫైర్‌సర్వీస్ స్టేట్ ట్రెయినింగ్‌స్కూలు, హైదరాబాద్‌లో చేరవలసివున్నారు.

(సం.) ఎం. ఐ. రెడ్డి,
డైరెక్టర్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్,
ఆంధ్రప్రదేశ్ : హైదరాబాద్.

'యు. పి. లో ఎన్నికలను వాయిదా వేయడం తగదు'

శ్రీ మధులిమాయే ప్రకటన

అలహాబాద్, జూన్ 11: ఉత్తరప్రదేశ్ శాసనసభకు ఎన్నికలు జరపడాన్ని ఎట్టి పరిస్థితులలోనూ వాయిదా వేయరాదని సోషలిస్టు పార్టీ నాయకుడు పార్లమెంటు సభ్యుడు శ్రీ మధులిమాయే నేడు స్పష్టం చేశారు.

ప్రస్తుత స్థితిలో రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించి, తనకు అనుకూలమైన పరిస్థితులు ఏర్పడినప్పుడు ఎన్నికలు జరపాలని కాంగ్రెస్ అభిలషిస్తున్నదని ఆయన ఆరోపించారు.

ఖరీఫ్ పంట బాగా వుండి, ఆహారధాన్యాల ధరలు తగ్గిన పక్షంలో కాంగ్రెస్ వచ్చే ఫిబ్రవరిలో ఈ ఎన్నికలు జరుపుతుంది. అవిధంగా కాక, ప్రభుత్వం ధరల పెరుగుదలను అరికట్టలేక పోయినట్లయితే, ఏదో ఒక సాకుతో ఎన్నికలను వాయిదా వేస్తుంది.

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన విధించి వతితువల్ల, యు.పి. లో విధించడానికి యత్నిస్తున్నందున ఆపార్టీ పరిపాలించలేదని స్పష్టమవుతున్నది.

ఉత్తరప్రదేశ్‌లో సాయుధ పోలీసులు ఎదురుతిరిగిన విషయంలో శాసనసభలోని అన్ని పక్షాలు కలిసి దర్యాప్తు జరపాలని శ్రీ లిమాయే కోరారు.

ఉత్తరప్రదేశ్ పోలీసు ఐ. జీ. కి, పోలీసు శాఖలోని ఇతర ఉన్నతాధికారులకుమధ్య వైరం వుండడం ఈ సంఘటనలకు ప్రధాన కారణమని శ్రీ లిమాయే అన్నారు.

బాంగ్లాదేశ్‌లో మరొక రాజకీయ హత్య

ఢాకా, జూన్ 11: అవామీలీగ్ నాయకుడు, శ్రీ అమానుల్లాను సాయుధ దుండగులు ఆదివారం రాత్రి ఆయన స్వగ్రామమైన ఫెని (నౌఖాలీ జిల్లా) లో హత్యచేశారు.

గతవారంలో కూడా యిలాంటి రాజకీయ హత్య జరగడం పాఠకులకు తెలుసును.

గ్రహబలం

13-6-73 బుధవారం

శ్రీ ప్రమాదీచ జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి రాత్రి 9—20 కు, విశాఖ సాయంకాలం 6—30 కు, ఈ రోజు వర్జ్య దుర్ముహూర్తములకు గమనించి ప్రయాణములు, నూతన వస్త్ర స్వీకారము, అద్దె ఇండ్లు మారుట, బావులు మరమ్మత్తు, వ్యవసాయపు పనులు చేయవచ్చును.

మేషం: అనుకూలమయిన రోజు. అయితే మీ కార్యక్రమాలు ఉదయం సునాయాసంగా సాగుతాయి. వృత్తిలోను ప్రోత్సాహం వుంటుంది. మధ్యాహ్నం ప్రయాణాలు, అధికమయిన ప్రయాస సంభవం.

వృషభం: యోగవంతమయిన రోజు. వృత్తి ఉద్యోగాలు లాభసాటిగా సాగుతాయి. దైవబలంవల్ల కార్యక్రమాలు సునాయసంగా ఫలిస్తాయి. ఆధ్యాత్మిక వ్యాసంగం. శుభవార్త సంభవం.

మిథునం: ప్రతిష్టగల కార్యక్రమాలుంటాయి. వ్యయ ప్రయాసలు గల వృత్తి ఉద్యోగాలు నిర్వహిస్తారు. శుభ కార్యాంకై ప్రయాణాలుండవచ్చు. అకాల మయినా భోజన సౌఖ్యం వుంటుంది.

కర్కాటకం: శుభ, పుణ్య కార్యాలలో పాల్గొంటారు. కళత్ర మూలక సమస్యలున్నా కుటుంబ సౌఖ్యం వుంటుంది. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. ముఖ్య వ్యవహారాలు ఈ రోజు పూర్తి చేయుట.

సింహం: సంతాన వర్గంవారి సమస్యలుంటాయి. ఆర్థిక సంబంధమయిన లావాదేవీలు కొన్ని నెరవేరుతాయి. ముఖ్య ప్రయత్నాలు వాయిదా వేయుండి. మఖ వారికి జాగ్రత్త సూచన.

కన్య: శుభవార్తలు వింటారు. ఆధ్యాత్మిక వ్యాసంగం, సజ్జన సహవాసం ప్రయత్న సాఫల్యం, వృత్తి ఉద్యోగాలలో ప్రోత్సాహం సంభవం.

తుల: స్థిరాస్తి వ్యవహారాలుంటాయి. బంధుమిత్రులతో స్పర్థలకు అవకాశం వుంది. విద్యా కార్యక్రమాలు మాత్రం సాగుతాయి. సుఖ—శాంతులు తక్కువ. విశాఖ వారికి శ్రమాధిక్యత

వృశ్చికం: శ్రమాధిక్యత వున్నా వృత్తి ఉద్యోగాలు లాభసాటిగానే వుంటాయి. కుటుంబములో సుఖ, శాంతులు తక్కువయినా ప్రత్యేకమయినదేమీ వుండదు. కార్యక్రమాలు దైవ బలంవల్ల సాగుతాయి.

ధనుస్సు: కుటుంబ సమస్యలుంటాయి. కాని మంచిమాటలతో కొన్ని కార్యాలు సాధిస్తారు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగావుంటాయి. భోజన సౌఖ్యం లభిస్తుంది.

మకరం: ఆరోగ్య విషయంలో సంతృప్తి వుండదు. శాంతికూడా తక్కువ. ఖర్చులు అదుపు చేయలేరు. ప్రయాణాలోచనలుంటాయి. ఆధ్యాత్మిక విషయాలలో ఆసక్తి సంభవం.

కుంభం: కుటుంబ సమస్యలు—ఆర్థిక సమస్యలు చికాకు కలిగిస్తాయి. వృత్తి ఉద్యోగాలలోస్థాన చలన సూచనలుంటాయి. పూర్వాభాద్ర వారికి శ్రమాధిక్యత.

మీనం: ప్రయాణాలు, ప్రయత్నాలు నెరవేరుతాయి. శుభవార్తలు వింటారు. వృత్తిలో ప్రోత్సాహం వుంటుంది. సంఘంలో పలుకుబడి సంభవం.

జాతీయ సమైక్యతకు భంగం కలిగించే 375 పాఠ్యగ్రంథాలు

నిపుణులసంఘం ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 11: దేశంలోని వివిధ రాష్ట్రాలలోని పాఠశాలలో, విద్యాసంస్థలలో ప్రస్తుతం ఉపయోగిస్తున్న పాఠ్యగ్రంథాలలో 375 పుస్తకాలు జాతీయ సమగ్రతకు, విద్యార్థులలో సద్భావనకు ఆఘాతం కలిగించే విధంగా వున్నాయని కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ నియమించిన పాఠశాల పాఠ్యగ్రంథాల పరిశీలన కమి ప్రకటించింది.

వీటిలో 25 పాఠ్యపుస్తకాలను పూర్తిగా తొలగించాలని, 106 పుస్తకాలలో కొన్ని భాగాలను తిరిగి వ్రాయించాలని, మిగిలిన 244 పుస్తకాలలో హెచ్చు ప్రకరణాలను పునఃసంస్కరించి పాఠ్య ప్రణాళికలలో చేర్చాలని ఈ నిపుణుల కమిటీ అభిప్రాయపడింది.

రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలు ఈ కమిటీ సిఫారసుల మేరకు చర్యల గైకొంటున్నాయి.

విద్యా మంత్రిత్వ శాఖ తొలుత 1970 జూలైలో ఈనిపుణుల కమిటీని నియమించింది. టేవల దీనిని పునర్నిర్మించడం జరిగింది.

భషానీ భుట్టోల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు

ఢాకా, జూన్ 11: పాకిస్తాన్ నిర్బంధంలో ఉన్న బెంగాలీల స్థితి గతుల గురించి అవామీ పార్టీ నాయకుడు మౌలానా అబ్దుల్ హమీద్ ఖాన్ భషాని ప్రెసిడెంటు భుట్టోతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపారు.

తమ పార్టీ కార్యాలయంలో ఏర్పాటయిన విలేఖరుల గోష్టిలో శ్రీ భషాని యీ సంగతి వెల్లడించారు.

"తమ మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు భారత విదేశాంగ శాఖ కార్యాలయం ద్వారా జరిగాయి" అని ఆయన వివరించారు.

పాకిస్తాన్‌లోవున్న బెంగాలీల వాస్తవ పరిస్థితులగురించి, తెలియ జేయవలసినదని, వారిని చిత్రహింసలపాలు చేయక స్వదేశానికి తిరిగి రావడానికి తగిన వాతావరణం కల్పించాలని కోరుతూ శ్రీ భషాని భుట్టోకు మొదటి లేఖ వ్రాశారు.

అందుకు శ్రీ భుట్టో బెంగాలీల స్థితిగతులు గురించివాస్తవ విషయాలు తెలుసుకోనే నిమిత్తం మీరు పాకిస్తాన్‌కు రండి" అని బదులు యిచ్చినట్లు భషాని చెప్పారు.

బాంగ్లాదేశ్‌ను పాక్‌ను గుర్తించాలని, తద్వారా ఉభయ దేశాలలోను చిక్కుబడి పోయిన వారు తమ తమ బంధువులను చూసుకొనే అవకాశంకలుగుతుందని, భషాని తన ప్రత్యుత్తరంలో భుట్టోను కోరారు.

ఇండియాలో తయారయిన వస్తువుల కొనుగోలును ఆయన తీవ్రంగా విరసించారు.

అట్టావా, జూన్ 11: బ్యాంకు ఆఫ్ కెనడావడ్డీ రేటును 6 1/4 శాతానికినేడు హెచ్చిస్తున్నట్లు ప్రకటించింది. ద్రవ్యోల్బణాన్ని తగ్గించే నిమిత్తం ఈ చర్య గైకొనటం జరిగింది. గత రెండు నెలల్లో వడ్డీరేటును పెంచడం యిది మూడవసారి.

రాజధానిలో పంత్ చర్చలు

1 వ పేజీ తరువాయి

వివిధ వర్గాల నాయకుల అభిప్రాయాలను తెలుసుకొన్నారు.

కేంద్రం తనకు తానుగా ఎట్టి పరిష్కారాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దబోదని, సమస్యకు పరిష్కారం విషయమై రాష్ట్ర నాయకులు ఏకాభి ప్రాయానికి రావలసి వుంటుందని శ్రీ పంత్ స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది.

నేడు జరిగిన చర్చలవివరాలు వెల్లడికానప్పటికీ, శాశ్వత పరిష్కారంకోసం, సమైక్యతకు అవరోధంగా వున్న అన్ని అంశాలను తొలగించాలని సమైక్యతావాదులలో ఒక వర్గం తెలంగాణా ప్రాంతీయ సంఘం చైర్మన్ శ్రీ రాజమల్లు నాయకత్వాన శ్రీ కె. సి. పంత్‌కు స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది. ఈ వర్గంలో తెలంగాణాకు చెందిన కొందరు మాజీ మంత్రులు కూడా వున్నారు.

ప్రాంతీయ సంఘం, ముల్కీరూల్సు— ఈ రెండింటినీ కూడా రద్దు చేయ డానికి వారు తమ అంగీకారాన్ని వ్యక్తం చేసినట్లు కానవస్తున్నది.

తెలంగాణా ప్రాంతం అభివృద్ధికి, ఎక్కువ ఉద్యోగావకాశాలను సృష్టించడానికి, పెద్ద పెద్ద మొత్తాన్ని తెలంగాణా ప్రాంతంలో ఖర్చు చేయాలని ఈనాయకులు కోరారు.

లెజిస్లేటర్ల సమాలోచనలు

ఇది ఇలా వుండగా, సమైక్యవాదులైన లెజిస్లేటర్లు, ప్రత్యేకవాద లెజిస్లేటర్లు తమలో తామే ముమ్మరంగా సమాలోచనలు జరుపుతున్నారు.

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి ప్రెసిడెంట్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డితో సంప్రతింపుల నిమిత్తం నిన్న కోయిలకుంట్ల వెళ్లిన ప్రత్యేక ఆంధ్ర నాయకులు శ్రీయుతులు కృష్ణమూర్తి నాయుడు, సూర్యనారాయణరాజు, ఎమ్. ఆర్. అప్పారావు నేటిమధ్యాహ్నము ఇక్కడకు తిరిగి వచ్చారు.

తర్వాత వారు ఇక్కడ కార్యాచరణ సమితికి చెందిన ఇతర సభ్యులతో సంప్రతింపులు జరిపారు.

వారు రేపు మధ్యాహ్నం శ్రీ కె. సి. పంత్‌ను కలుసుకొన వచ్చు.

ఆంధ్ర సమైక్య వాదుల వ్యూహం

ఆంధ్ర సమైక్యవాదులు కొందరు వేర్వేరుగా సమావేశమై, రేపు తాము శ్రీ కె. సి. పంత్‌ను సమర్పించనున్న మెమొరాండానికి తుది రూప మిచ్చారు. వీరిలో అనేకమంది మాజీ మంత్రులు కూడా వున్నారు.

ఆంధ్ర ప్రాంతానికి చెందిన 35 మందికి పైగా లెజిస్లేటర్లు ఈ మెమొరాండం పట్ల తమ అంగీకారాన్ని తెలియ చేసినట్లు కానవస్తున్నది.

ప్రాంతీయ విద్వేషాలకు కారణమైన, అన్ని ఆంక్షలను, అడ్డు గోడలను వెంటనే తొలగించాలని సూచిస్తూ వీరిలో 21 మంది కొద్ది రోజుల క్రితం ఒక సంయుక్త ప్రకటన చేయడం జరిగింది.

రాష్ట్ర సమైక్యతకు అడ్డుగా వున్న అంశాలను—ముల్కీరూల్సు, ప్రాంతీయ సంఘం, ప్రత్యేక బడ్జెట్—మున్నగు వాటిని గుర్తించి ఈ మెమోరాండంలో ఉదాహరించగలరని తెలుస్తున్నది.

మాజీ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ నేడొక పత్రికా ప్రకటన చేస్తూ, ఆంధ్రప్రదేశ్‌లోని రాజకీయసంక్షోభం పరిష్కారానికి ఒక కేంద్ర నాయకుని అధిష్టానవర్గం పంపడం పట్ల హర్షం వెలిబుచ్చారు. ఒక పరిష్కారానికి రావడానికిప్పుడు పరిస్థితులు బాగా అనుకూలంగా వున్నవని ఆయన అన్నారు.

ఉభయ ప్రాంతాల ప్రజలకు ఆమోదయోగ్యమైన, న్యాయమైన పరిష్కారాన్ని రూపొందించే కృషిలో, విభేదాలను విస్మరించి శ్రీ కె. సి. పంత్‌కు సహకరించవలసిందిగా రాష్ట్రంలో అన్ని వర్గాలకు చెందిన కాంగ్రెస్ నాయకులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ బి. పాపిరెడ్డి హర్షం

మద్రాసు, జూన్ 11: రాజ్యసభ ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ బి. పాపిరెడ్డి నేడిక్కడ ఒక ప్రకటన చేస్తూ, కేంద్రమంత్రి శ్రీ కె. సి. పంత్ హైదరాబాద్ సందర్శించినపట్ల హర్షం వ్యక్తం చేశారు. అయితే శ్రీ పంత్ నిజమైన పరిష్కారమార్గాన్ని కనగొనకపోతే, ఆయన పర్యటనవల్లఫలితం వుండబోదని శ్రీ పాపిరెడ్డి అన్నారు.

రాష్ట్ర విభజన కోసం ఉద్యమం సాగించిన సమాజంలోని అన్ని వర్గాలవారిని శ్రీ పంత్ కలుసుకొనక పోతే, ఆయన హైదరాబాద్ రావడం వల్ల ఎట్టి ప్రయోజనం చేకూరబోదని శ్రీ పాపిరెడ్డి స్పష్టం చేశారు.

ప్రజా ప్రతినిధులుగా చెలామణి అవుతున్న కొద్ది మంది స్వార్థపరులు మాటవిని పెడదారి పట్టరాదని శ్రీ పంత్‌కు ఆయన సూచించారు.

రాష్ట్ర విభజన కోసం తీవ్ర ఉద్యమం సాగించిన గుంటూరు, విజయవాడ వంటి కేంద్రాలను శ్రీ పంత్ తప్పనిసరిగా సందర్శించి, అక్కడ ప్రజల భావావేశాలను స్వయముగా తెలుసుకోనడం అవసరమని శ్రీ పాపిరెడ్డి అన్నారు.

కేవలం దీనిని కాంగ్రెసు పార్టీకి సంబంధించిన సమస్యగా భావించడానికి బదులు, విస్తృత ప్రాతిపదికపై పరిస్థితిని సమీక్షించవలసిందిగా కేంద్ర నాయకత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

మనకు రక్షణలు పరిమితంగా గాని, లేదా అపరిమితంగా గాని వుండాలా లేదా ఉభయ ప్రాంతాల ప్రజలలో అధికసంఖ్యాకులు కోరుతున్న ప్రకారం రాష్ట్రాన్ని విభజించాలా" అనేవి ప్రధాన సమస్యలని, వాటిని సమగ్రంగా పరిశీలించాలని ఆయన అన్నారు.

కమ్యూనిస్టుపార్టీ సభ్యుల ప్రతిపాదనలు

హైదరాబాద్ జూన్ 11: కమ్యూనిస్టు పార్టీకి చెందిన శాసనసభ్యులు శ్రీ వై.వి. కృష్ణారావు శ్రీ కె. ఎల్. మహేంద్ర నేడు కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ కె.సి. పంత్‌ను కలుసుకుని రాష్ట్ర సమస్య పరిష్కారానికి ఒక పథకాన్ని సూచిస్తూ ఆయనకు ఒక వినతిపత్రం సమర్పించారు.

ప్రభుత్వోద్యోగాలలో నియామకాలకు సంబంధించినంతవరకు హైదరాబాద్,సికిందరాబాద్ నగరాలను ఒక ప్రత్యేక మండలంగా ఏర్పాటుచేసి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలను వేర్వేరు మండలాలుగా విభజించి మైసూరు మహారాష్ట్రలలోవలెవాటికి కమిషనర్లను నియమించాలని శ్రీ కృష్ణారావు, శ్రీ మహేంద్ర తమ పథకంలో సూచించారు. నాన్ గజిటెడ్ ఉద్యోగాలకు జిల్లా కలెక్టర్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజీలద్వారా నియామకాలుజరపాలని మొదటి గెజిటెడ్ పదవికి కమిషనర్ నియామకాలు జరపాలని వీరుసూచించారు. సెక్రటేరియట్‌లోను వివిధశాఖాధిపతుల కార్యాలయాలలోను రెండు ప్రాంతాల జనాభా ప్రాతిపదికపై నియామకాలు జరగాలని వీరు సూచించారు.

ఉద్యోగాల విషయంలో ఇబ్బందులను, ఫిర్యాదులను పరిష్కరించటానికై శాశ్వత ప్రాతిపదికపై ఒక ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసి హైకోర్టున్యాయమూర్తి ఒకరిని ఈ ట్రిబ్యునల్ న్యాయమూర్తిగా నియమించాలని వీరు సూచించారు.

హైదరాబాద్‌లో ఈ విద్యా సంవత్సరంలోనే ఒక కేంద్ర యూనివర్సిటీని నెలకొల్పాలని వరంగల్‌లో కాకతీయ యూనివర్సిటీని నెలకొల్పాలని శ్రీ కృష్ణారావు, శ్రీ మహేంద్ర సూచించారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంతంలో సెకండరీ విద్య నభ్యసించిన వారందరికీ ఈ యూనివర్సిటీ కాలేజిలలో ప్రవేశం లభించాలని వారు సూచించారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం అజమాయిషీనుండి విద్య ఉద్యోగాల వ్యవహారాలనుతొలగించాలని క్రమంగా ప్రాంతీయ సంఘాన్నే రద్దు చేయాలని కూడా వీరు సూచించారు.

హైదరాబాద్‌లో మంచినీటి సరఫరా పరిస్థితి మెరుగు

హైదరాబాద్, జూన్ 11: వర్షాలు ప్రారంభంకానటంతో హైదరాబాద్ నగరంలో మంచినీటి సరఫరా పరిస్థితి మెరుగుపడిన దృష్ట్యా, నగరంలో నీటి సరఫరా సమయాన్ని మరికొంతసేపు పొడిగించటానికి ప్రభుత్వం నిశ్చయించింది. ఒక 15 రోజులపాటు ఈవిధంగా జరిగిన తర్వాత పరిస్థితిని ప్రభుత్వం పునః పరిశీలిస్తుంది.

ఆంధ్ర ప్రాంతంలో ప్రభుత్వ డిస్టిలరీ

నిజాం సుగర్ ఫ్యాక్టరీచే నిర్మాణం

హైదరాబాద్, జూన్ 11: ఆంధ్ర ప్రాంతంలో ప్రభుత్వ డిస్టిలరీని నిర్మించే బాధ్యతను నిజాం సుగర్ ఫ్యాక్టరీకి అప్పగించాలని ప్రభుత్వం నిశ్చయించింది.

గవర్నర్ సలహాదారు శ్రీ శరీన్ నేడు ఈ విషయం పత్రికా ప్రతినిధులకు వెల్లడిస్తూ ఒక ప్రత్యేక మండలి పర్యవేక్షణక్రింద నిజాం సుగర్ ఫ్యాక్టరీ ఈ డిస్టిలరీని నిర్మిస్తుందని తెలియజేశారు. ఈ పర్యవేక్షణ మండలిలో ఎక్సైజుశాఖ కమిషనర్ ఆర్థికశాఖ కార్యదర్శి, భవనాలు, రహదారుల శాఖ చీఫ్ ఇంజనీర్ సభ్యులుగా ఉంటారు.

రు. 50 లక్షల వ్యయంతో నిర్మించే ఈ కొత్త డిస్టిలరీ రోజుకు 4 వేల గ్యాలన్ల రెక్టిఫైడ్ స్పిరిటును ఉత్పత్తి చేయగలదు.

ఈడిస్టిలరీని కృష్ణాజిల్లాలోగాని, గోదావరి జిల్లాలోగాని నిర్మించగలరని శ్రీ శరీన్ తెలియజేశారు.

హైదరాబాద్-లక్నో మధ్య స్లీప్‌కోచ్ సర్వీసు

హైదరాబాద్, జూన్ 11: హైదరాబాద్ లక్నోల మధ్య స్లీప్—కోచ్ సర్వీసును జూలై మొదటి వారంలో ప్రారంభించనున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. ఈ స్లీప్ కోచ్‌లో మొదటి తరగతి, మూడవ తరగతి ఉంటాయి. ఈ కోచ్ సర్వీసు వారానికి ఒక రోజు మాత్రమే (హైదరాబాద్‌నుండి బుధవారం నాడు, లక్నో నుండి శనివారంనాడు) ఉంటుంది. ప్రస్తుతం బుధవారంనాడు ఉన్న మద్రాసు—లక్నోస్లీప్ కోచ్ సర్వీసును రద్దు చేస్తారు.

ప్రపంచ విపణిలో చక్కెర ధర ఇంకా పెరిగే సూచన

చైనా, రష్యాలచే అధికంగా కొనుగోలువల్ల ఏర్పడిన పరిస్థితి

న్యూఢిల్లీ,జూన్ 11: ప్రపంచం మొత్తం మీద ఈ ఏడాది చక్కెర ఉత్పత్తి అధికంగా వుంటుందని అంచనాగా వున్నప్పటికి సోవియట్ యూనియన్, చైనాలు తాము సాధారణంగా కొనుగోలుచేసే మార్కెట్లలోకాక, వెలుపలి మార్కెట్లలో కూడా భారీఎత్తున చక్కెరను కొనుగోలుచేస్తున్నందువల్ల, ప్రపంచమంతటా ప్రజలజీవనస్థాయి పెరిగిన కారణంగా తలసరి చక్కెర వినియోగం పెరిగినందువల్ల అంతర్జాతీయ మార్కెట్లలో చక్కెరధరలు ఇంకా పెరిగే సూచనలు వున్నాయి.

క్యూబాలో ఈ ఏడాది చెరకుపంట వల్ల అంతర్జాతీయంగా చక్కెర మార్కెట్లలో పరిస్థితి సడలేటట్లు కన్పించడంలేదు. రష్యా, చైనాలు, బ్రెజిల్, ఆస్ట్రేలియాల నుంచి చురుకుగా చక్కెరను కొనుగోలు చేయడాన్నిబట్టిచూస్తే, క్యూబాలో చెరకు పంట వల్ల ప్రయోజనం అంతగా వున్నట్లు కన్పించడంలేదు.

ప్రపంచ వ్యాప్తంగా చక్కెర ఉత్పత్తి 1971 లో 72.7 మిలియన్ టన్నులు వుండగా, గత ఏడాది అది 74.2 మిలియన్ టన్నులకు పెరిగింది. ఈ ఏడాది 76.3 మిలియన్ టన్నుల చక్కెర ఉత్పత్తి కావచ్చునని అంచనా. దీనివల్ల చక్కెరధరలు స్థిరంగా వుండవచ్చు.

వచ్చేవారం మైసూరు మంత్రివర్గంలో మార్పులు జరిగే సూచనలు

బెంగుళూరు, జూన్ 11: మైసూరు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్సు ప్రస్తుత రాష్ట్ర శాసన మండలి సమావేశాలు ముగిసిన వెంటనే, తన మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించవచ్చునని అభిజ్ఞవర్గాలవారు వెల్లడించారు.

తన మంత్రివర్గంలో కొత్తగా ఇద్దరు లేదా ముగ్గురికి శ్రీ అర్సు స్థానం కల్పించవచ్చు. కొందరు మంత్రుల పోర్టుఫోలియోలలో కూడా కొద్ది మార్పులు చేయ వచ్చు.

శాసన మండలి సమావేశాలు వచ్చేవారాంతంతో ముగియ నున్నాయి.

స్కైలాబ్‌నుంచి భూవనరుల అన్వేషణ

హ్యూస్టన్, జూన్ 11: సౌరఫలకం మరమ్మత్తులను దిగ్విజయంగా పరిసమాప్తి చేసిన స్కైలాబ్ వ్యోమగాములు ద్విగుణీకృతోత్సాహంతో నిన్న భూమండల వనరుల అన్వేషణకు సంబంధించిన సెక్కుశాస్త్రీయ పరిశోధనలు చేశారు.

నిర్మల నీలాకాశంలో పరిభ్రమిస్తూ వారు అమెరికా మధ్య ప్రతీచి, ఈశాన్య సరిహద్దు ప్రాంతాల అధ్యయనానికి సహాకరించే వేలాది ఛాయా చిత్రాలను తీశారు.

అత్యంత సమర్థ వంతమైన సాంకేతిక పరికరాల నుపయోగించి నీరు పట్టణాభివృద్ధి, వాతావరణ పరిరక్షణ సమస్యలగురించి సమగ్రమైన అధ్యయనం చేశారు.

వ్యోమగామి పాల్‌విట్జ్ తమ కార్యక్రమం గురించి ఉత్సాహంగా వివరిస్తూ "న్యూ ఇంగ్లండ్‌లోని పెద్దపెద్ద పర్వతాల అందమైన చిత్రాలు తీస్తున్నాం"—అని ఉత్సాహంగా అన్నారు.

స్కైలాబ్ వ్యోమగామి త్రయం వాంకోవర్, బ్రిటిష్ కొలంబియాలనుంచి బ్రెజిల్ తీరంవరకుగల సుమారు 10,400 కి. మీ. దూరంలో విన్న ఛాయాచిత్రాలు తీశారు.

సౌరమండల పరిశీలన

స్కైలాబ్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడినందున లోగడ వాయిదాపడిన సౌరమండల పరిశోధన కార్యక్రమాన్ని వ్యోమగామి కాన్రాడ్, విట్జ్ నిన్న తిరిగి ప్రారంభించారు.

బ్యాటరీ సహాయంతో పనిచేసే టెలిస్కోప్ కెమేరాలను వీరు సూర్యాభిముఖంగా మరలించారు.

ఇవి సేకరించే సమాచారంవలన వాతావరణ కాలుష్యం లేకుండా సౌరశక్తి నుండి విద్యుత్‌ను ఉత్పత్తిచేసే అవకాశాలను గురించి రూపకల్పన చేయవచ్చునని శాస్త్రవేత్తలు లోగడ ప్రకటించారు.

అనేక సౌరమండల పరిశీలనకు ఆధునాతన టెలిస్కోపులను ఉపయోగించడం ఇదే ప్రథమం.

ఇది యిలా ఉండగా స్కైలాబ్ పరిశోధనా కార్యక్రమంలోని అవాంతరాలు తొలగిపోయినట్లే భూతలకేంద్రంలో రెండవ వ్యోమగామి బృందాన్ని పంపేసన్నాహకచర్యలు ప్రారంభమయ్యాయి.

రెండవజట్టు వ్యోమగామిత్రయం జూలై 27వ తేదీన స్కైలాబ్‌కు పంపబడతారు. ఈ బృందం స్కైలాబ్‌లో 56 రోజులుంటుంది. స్కైలాబ్ మూడవజట్టు వ్యోమగాములను అక్టోబరులో పంపుతారు.

హైదరాబాద్, జూన్ 11: ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఇంజనీర్లసంఘం అధ్యక్షుడుగా శ్రీ వి. శ్రీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎన్.వి. నారాయణ ఆదివారంనాడు ఎన్నికయూరు.

మహారాష్ట్రలో విద్యుచ్ఛక్తి వినియోగంపై తీవ్ర ఆంక్షలు

సాయంత్రం ఆరున్నరకే అన్ని దుకాణాల మూసివేత: విద్యుత్ సంక్షోభందృష్ట్యా ప్రభుత్వం నిర్ణయం

బొంబాయి, జూన్ 11: పిడుగు పాటు వల్ల ట్రాంబేలోని టాటా విద్యుత్‌కేంద్రములో కొన్ని యంత్రాలు ధ్వంసమైన కారణంగా మహారాష్ట్ర తీవ్రమైన విద్యుత్ కొరతను ఎదుర్కొవలసివచ్చింది. ఆకస్మికంగా ఏర్పడిన 'విద్యుత్ సంక్షోభాన్ని' ఎదుర్కొనడానికి మహారాష్ట్ర ప్రభుత్వం నేడు కొన్ని "స్వచ్ఛంద చర్యలను" ప్రకటించింది.

కాఫీ, భోజనహోటల్స్ మినహా అన్ని దుకాణాలను సాయంత్రం 6—30గంటలకేమూసివేయడం జరుగుతుందని,ఆసుపత్రులు కోల్డ్ స్టోరేజీలు మినహా ఎక్కడా ఎయిర్‌కండిషన్లను ఉపయోగించడానికి వీలులేదని మహారాష్ట్ర విద్యుచ్ఛక్తి పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ ఎస్. ఎమ్. టిడ్కే నిన్నిక్కడ పత్రికాగోష్ఠిలో వెల్లడించారు.

విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ టిడ్కే నిన్న ఏర్పాటు చేసిన రాష్ట్ర ఎలక్ట్రిసిటీబోర్డు, టాటా విద్యుత్‌కేంద్రం, బొంబాయి ఎలక్ట్రిక్ సప్లయి సంస్థ అధికారుల సమావేశములో ఈ నిర్ణయం గైకొన్నారు.

రాష్ట్రంలోని ప్రస్తుత విద్యుత్ సంక్షోభాన్ని అధిగమించడానికి, మహారాష్ట్రకు అదనంగా విద్యుచ్ఛక్తిని సప్లయి చేయడానికి గుజరాత్, మధ్యప్రదేశ్, మైసూర్‌లు అంగీకరించాయి.

గుజరాత్ 25 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని సప్లయి చేస్తుందని, మైసూర్ 35 మెగావాట్లు, మధ్యప్రదేశ్ 30 మెగావాట్లు మేరకు విద్యుచ్ఛక్తి సరఫరాచేయడానికి అంగీకరించాయని శ్రీ టిడ్కే వెల్లడించారు.

గత రెండు రోజులుగా మూతపడివున్న నాసిక్ విద్యుత్‌కేంద్రంలోని 140 మెగావాట్ల యూనిట్ జూన్ 15నుంచి, టాటా విద్యుత్ కేంద్రం జూన్ 18వ తేదీ నుంచి తిరిగి పని చేయగలవని విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి వెల్లడించారు.

రానున్న ఏడు రోజులలో సినిమాహాళ్లు తమ ఎయిర్ కండిషన్ యంత్రాలకు వినియోగించే విద్యుచ్ఛక్తిని 50 శాతం తగ్గించవలసివుంటుందని, టూరిస్ట్ హోటల్స్ ఉదయం ఎనిమిది గంటల నుండి రాత్రి పది గంటల వరకు ఎయిర్ కండిషన్‌కు 50శాతం విద్యుచ్ఛక్తిని మాత్రమే వినియోగించాలని ఆదేశించడం జరిగిందని ఆయన తెలియజేశారు.

సాంఘిక న్యాయంకోసం దళితవర్గాల పోరాటం

శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఉద్బోధ

భుజ్ (కచ్) జూన్ 11: సమాజంలో న్యాయం సంపాదించుకోడానికి గాను హరిజనులు, దళిత వర్గాల ప్రజలు విమోచన పోరాటం సాగించాలని రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఉద్బోధించారు.

నిన్న యిక్కడ దళితవర్గాల తొలి మహాసభను ప్రారంభిస్తూ ఆయన ప్రసంగించారు. హరిజనులు, ఇతర దళితవర్గాల వారు మరింతగా త్యాగాలతో ముందుకు వస్తే తప్ప వారు తమ జీవితంలో ఏదీ సాధించుకోజాలరని ఆయన అన్నారు.

లక్షలాది హరిజనులు, యితర దళిత వర్గాల వారు కొద్దిమంది వ్యక్తుల చేత పాలింపబడుతున్నారని వారి పోరాటం హిందూమతానికన్నా పురాతనమైనదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ పేర్కొన్నారు. అస్పృశ్యులనబడే వారు దేశంలో అధికారంలోకి వస్తే తప్ప విజయమైన సోషలిజం రాదని ఆయన అన్నారు.

ఉన్నత వర్గాల వారు గతంలో హరిజనులను, దళిత వర్గాలను బలహీనపరిచే తలంపుతో, వారి మధ్య వర్గపోరాటాన్ని ప్రోత్సహించారని, వారి శత్రువులకు యింకా లొంగిపోయినట్లయితే, ఎప్పటికీ వారు ఆధిపత్యం చెలాయిస్తుంటారని రక్షణ మంత్రి అన్నారు.

హరిజనులు తాము తక్కువ వారమన్న భావం విడనాడి తమ హక్కుల కోసం న్యాయం కోసం వీరోచితంగా పోరాడాలని రక్షణ మంత్రి ఉద్బోధించారు. కొందరు మతం మార్చుకున్నంత మాత్రాన సమస్యలు పరిష్కారం కావని చెప్పారు.

అమెరికాచే ఉపగ్రహ ప్రయోగం

కేప్‌కెన్నడి,(ఫ్లారిడా), జూన్ 11: అనంత రోదసిలోనుండి అప్పుడప్పుడువినవచ్చే రేడియో సంకేతాల ఉనికిని గుర్తించే ఉపగ్రహాన్ని అమెరికా నేడు చంద్ర లక్ష్యంలో ప్రవేశ పెట్టింది.

ఈ ఉపగ్రహం పంపే సమాచారం వల్ల యీ విశ్వాంతరాళపు అనాది చరిత్ర స్పష్టమవుతుందని శాస్త్ర వేత్తలు భావిస్తున్నారు.

ఉపగ్రహాన్ని ప్రయోగించిన ఒక గంటలో యిది 32 వేల కి. మీ. దూరం ప్రయాణించింది.

అమెరికా చరిత్ర మండలి పరిశోధనలకై అద్యతన భావిలో ప్రయోగించనున్న ఉపగ్రహాలలో యిదే ఆఖరుది.

చంద్రునికి 1088 కి. మీ. దూరంలో పరిభ్రమిస్తూ యీ ఉపగ్రహం విశ్వాంతరాళం నుండి వచ్చే రేడియో సంకేతాలను రికార్డు చేస్తుంది.

22నరక్షణ ఉద్యోగుల నిరసనదినం పాటింపు

పే కమిషన్ సిఫార్సులకు నిరసన

న్యూఢిల్లీ, జూన్ 11: అఖిల భారత రక్షణ శాఖ ఉద్యోగుల సమాఖ్య "మూడవ పేకమిషన్ సిఫార్సులకు కేంద్ర ఉద్యోగులకు బోనస్ సౌకర్యం లేనందుకు వ్యతిరేకంగాను, జూన్ 22 వ నిరసనదినం' పాటించాలని, నిర్ణయించింది.

ఈ సమాఖ్య నేడిక్కడ సమావేశమైంది.

పేకమిషన్ సిఫార్సులలో కేంద్ర ఉద్యోగుల జరిగిన అన్యాయాలను సవరించని పక్షంలోను, తమ కోర్కెల విషయమై ద్వైపాక్షిక చర్చలు జరపని పక్షంలోను దేశవ్యాప్తంగా సమ్మె చేయగలమని, యీ సమాఖ్య హెచ్చరించింది.

కేరళప్రభుత్వోద్యోగుల వేతనాల సవరణ; అచ్యుతమీనన్‌వివరణ

త్రివేండ్రం, జూన్ 11: పేకమిషన్ సిఫార్సులపై కేంద్రం తన నిర్ణయం ప్రకటించిన వెంటనే కేరళ ప్రభుత్వోద్యోగుల వేతనాల స్కేళ్లను సవరించబడునట్లు కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ నేడు రాష్ట్ర అసెంబ్లీలో తెలియజేశారు.

రాష్ట్ర పంచవర్ష ప్రణాళిక పెట్టుబడి రు. 1903.6 కోట్లు వుండాలని సంకల్పించుకున్నప్పటికీ పెట్టుబడుల తుది కేటాయింపులు యింకా ప్లానింగ్ కమిషన్ నిర్ణయించవలసివున్నదని ఆయన చెప్పారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే పెట్రోలియం ఉత్పత్తుల విక్రయం

రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ, జూన్ 11: ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే పెట్రోలియం ఉత్పత్తులను రిటైలుగా విక్రయించడానికి తగుచర్యలు గైకొనవలసినదిగా, వివిధరాష్ట్రాలను,కేంద్ర పాలిత ప్రాంతాలను కేంద్రం ఆదేశించింది.

నేటినుండి అమలులోనికివచ్చిన పెట్రోలియం ఉత్పత్తుల, రసాయనాల ధరలగురించి ప్రజలకు తెలియపరచవలసినదిగా కోరుతూ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు పెట్రోలియం, రసాయనాలశాఖ ఒక లేఖనుకూడా వ్రాసింది.

రాష్ట్ర ప్రభుత్వాలు కిరసనాయిల్, లైటుడీసెల్ ఆయిల్ విక్రయానికి లైసెన్సు ఉన్న వ్యాపారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే వాటిని విక్రయించేటట్లు చూడాలని, యీలేఖలో స్పష్టంచేశారు.

ఈ ధరలపట్టికను ప్రతిడీలరువద్ద పుంచాలనికూడా ఆదేశించారు.

పునరుద్ధరించిన ధరలపట్టికలను రూపొందించి తమ తమ బ్రాంచీలకు పంపడంతో బాటు, కంపెనీలవద్ద కూడా సిద్ధం చేసుకోవాలని, ప్రభుత్వం ఆయిల్ కంపెనీలకు ఆదేశాలు యిచ్చింది.

దౌత్య సంబంధాలకై త్వరలో టోక్యో, హనోయ్‌ల చర్చలు

టోక్యో, జూన్ 11: జపాన్, ఉత్తర వియత్నాంలు పరస్పరం దౌత్య సంబంధాలను ఏర్పాటు చేసుకునే నిమిత్తం చర్చలు జరపనున్నాయని జపాన్ విదేశాంగ మంత్రినేడు వెల్లడించారు. అయితే ఈ చర్చలు ఎప్పుడు జరిగేది యింకా నిర్ణయం కాలేదు.

అమెరికా, ఉత్తర వియత్నాంలు కాల్పుల విరమణ పరిశీలనకు సంబంధించి పారిస్‌లో వచ్చేనెలలో సంభాషణలు ముగించిన తర్వాత అక్కడ ఈ చర్చలు జరుగగలవని జపాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు అన్నారు.

సహకార రంగంలో కొత్తగా 18 పంచదార ఫ్యాక్టరీలు

డైరెక్టరు వివరణ

విశాఖపట్నం, జూన్ 11: ఆంధ్రప్రదేశ్‌లో 5 వ పంచవర్ష ప్రణాళికా కాలంలో కొత్తగా 18 పంచదార ఫ్యాక్టరీలను సహకారరంగంలో ప్రారంభించాలనే ప్రతిపాదనకలదని రాష్ట్ర చక్కెరపరిశ్రమ శాఖ డైరెక్టరు శ్రీ సి. ఆర్. కె. ప్రసాద్ పత్రికా విలేఖరులకు తెలియజేశారు. వాటిలో విశాఖపట్నం జిల్లాలోని కొత్త కోట, దిరుశి, గ్రామాలలో రెండు ఫ్యాక్టరీలను నెలకొల్పుతారు. కేంద్ర ప్రభుత్వం శ్రీకాకుళం జిల్లాలోని మందసలోనూ, కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్‌లోనూ గుంటూరు జిల్లాలోని గురజాలలోనూ, చిత్తూరు జిల్లాలోని రేణిగుంటలోనూ ఫ్యాక్టరీలు నెలకొల్పడానికి అనుమతిని ఇచ్చింది. బ్యాంకులుసహాయం పడటానికి అంగీకరించాయి.

భీమడోలు ఫ్యాక్టరీ

భీమడోలులోని పంచదార ఫ్యాక్టరీ 1974 జనవరి 26 తేదీన ఉత్పత్తి ప్రారంభించగలదు.

ఆముదాలవలస, చోడవరం, అనకాపల్లి, ఏటికొప్పాక, తాండవ,పాలకొల్లు, చిత్తూరు, నిజామాబాద్‌లలో సహకార చక్కెరఫ్యాక్టరీలు పని చేస్తున్నాయి.

కొత్త పంచదార ఫ్యాక్టరీలలో ఉత్పత్తి శక్తి 12,500ల టన్నులు వుంటుంది.

సింహాచలం దేవస్థానం మేనెల ఆదాయం

విశాఖపట్నం, జూన్ 11: సింహాచలం దేవస్థానంకు గత మేనెలలో రు.3,28,665 లు మొత్తం ఆదాయం వచ్చినట్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ కె. సూర్యారావు తెలియజేస్తున్నారు.

పొరుగు రాష్ట్రాలతో బియ్యం వ్యాపారానికి కేంద్రం సమ్మతి

కేరళ ఆహారమంత్రి వెల్లడి

త్రివేండ్రం, జూన్ 11: కేరళలో ఆహార రంగంలో ఏర్పడిన క్లిష్ట స్థితిని తొలగించేటందుకు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరిలలో కేరళ రాష్ట్రం బియ్యం వ్యాపారం చేయడాన్ని కేంద్రం అనుమతించినట్లు కేరళ ఆహారశాఖ మంత్రి శ్రీ పాల్ డి. మణి నేడు రాష్ట్ర అసెంబ్లీకి తెలిపారు.

పొరుగు రాష్ట్రాల నుంచి బియ్యం రాగానే ప్రస్తుతం 3 ఔన్సులున్న బియ్యం రేషన్‌ను హెచ్చించటం జరుగుతుందని ఆయన తెలియ చేశారు.

దర్భగూడెం వద్ద బియ్యం పట్టివేత

కొయ్యలగూడెం, జూన్ 11: దర్భగూడెం సమీపంలో జూన్ 9 వ తేదీన 55 క్వింటాలుల బియ్యం అక్రమంగా ఖమ్మం జిల్లాలకు రవాణా జరుగుతుండగా పోలవరం తహసీల్దారు శ్రీ డి. భావనారావు పట్టుకుని కేసు పెట్టారు. (ఏ. పి.)

కేలి—క్లాత్ షాపులో
క్రొత్త రకములు వచ్చేయి
ఫిలామినా చీరలు
సరికొత్తవి - 100% పోలిస్టర్
చీరలు - అత్యంత మృదువైన
డిప్ - డ్రై చీరలు
మీకు ఎల్లప్పుడూ యిక్కడే ఏవో క్రొత్త రకములు దొరుకుతూనే ఉంటాయి
కేలి—క్లాత్ షాపు
విజయవాడ: కాశేశ్వరరావు రోడ్, గవర్నరుపేట.
హైదరాబాద్: 4—1—851, అబిడ్ రోడ్.
విశాఖపట్నం: నేషనల్ బిల్డింగ్, మెయిన్‌రోడ్డు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

ఫారం ఎస్. టి. యు.

స్కీము నెం. 96/73

(ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల రూల్సు 1964 యొక్క 315 వ రూలు)

సమర్థవంతమైన, యుక్తమైన, మిత వ్యయముతో కూడుకున్న కో ఆర్డినేటెడ్ రోడ్డు రవాణా సర్వీసు నిర్వహించుటకుగాను రాష్ట్ర రవాణాసంస్థ ఒకపథకము తయారు చేయు ప్రయత్నములో వున్నది గాన పబ్లిక్ ప్రయోజనములకొరకు షెడ్యూలు 1లో తెలియపరిచినట్లు ఏరియా రూట్లులలో రాష్ట్ర రవాణా సర్వీసు అవసరమైనందున ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌చే నడుపుటకుగాను కార్పొరేషన్ అభిప్రాయపడుతున్నది.

మరియు అందుచేత ఈ అవసరముకొరకై దిగువ నియుబడిన షెడ్యూలు 2 లో తెలియపర్చబడినట్లు రాష్ట్ర రవాణాసంస్థ ఒక పథకాన్ని సిద్ధము చేసినది. అది పబ్లిక్‌కు తెలియపర్చుటకు మోటారు వాహనముల చట్టం 1939 యొక్క 68 సి సెక్షన్ క్రింద కోరబడిన విధంగా ఇక్కడ ప్రచురించబడినది.

షెడ్యూలు 1

1. సంకల్పించిన స్కీముకు సంబంధించిన ఏరియా లేక రూట్లు.	విజయవాడ—శ్రీశైలం ఆలయం

షెడ్యూలు 2

1. రూటు (ఇరువురుదేరు కేంద్రం మరియు టెర్మినస్ మధ్యగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవు)	విజయవాడ—శ్రీశైలం ఆలయం వయా గుంటూరు, వినుకొండ, మార్కాపురం, దోర్నాల్, శ్రీశైలంప్రాజెక్టు (264 కి.మీ)
2. పట్టణ సర్వీసా లేక మొఫిసిల్ సర్వీసా అయితే ఆర్డినరీయా లేక ఎక్స్‌ప్రెస్ సర్వీసా?	స్టేజి కారేజి మొఫిసిల్ సర్వీసు ఎక్స్‌ప్రెస్
పూర్తిగా లేదా పాక్షికంగా గాని లేదా ఇతరత్ర ఇతర వ్యక్తులుగాని వినహాయింపులతో రాష్ట్ర రవాణాసంస్థ ప్రతి రూట్‌లోను నడపదలచిన	ఇతర వ్యక్తులతో పూర్తి ప్రమేయం లేకుండా క్రిందినోటులో వివరించినమేరకు తప్ప 2 బస్సులు నడపడానికి ఉద్దేశించబడినది
స్టేజి క్యారేజీల సంఖ్య (ఎ) టైపు (బి) కెపాసిటీ.	సెలూన్ 44 నుంచి 48 సీటింగ్ కెపాసిటీ.
4. పూర్తిగాగాని పాక్షికంగా గాని ఇతర్నత ఇతర వ్యక్తుల మినహాయింపుతో రాష్ట్ర రవాణాసంస్థ ప్రతి రూట్‌లోను నడపదలచిన ట్రిప్పుల సంఖ్య	ఇతర వ్యక్తులతో పూర్తిగా ప్రమేయం లేకుండా క్రింది నోట్‌లో వివరించిన మేరకుతప్ప రెండు రౌండ్ ట్రిప్పులు నడుపుటకు ఉద్దేశించబడింది
5. వాహనములను నడుపుటకు ఉద్దేశించబడిన వేళలు.	టైమింగ్సు ప్రకటన జతపరచబడింది.
6. ప్రత్యేక సందర్భాలలో సమకూర్చుటానికి రిలీఫుగాను సర్వీసు నిర్వహణ రిజర్వులో వుంచ సంకల్పించబడిన స్టేజి కారేజీల సంఖ్య.	షెడ్యూలు సర్వీసులలో నిర్వహించుటకు కావలిసిన మొత్తం వాహనాల సంఖ్యలో 12½% రిజర్వుగా వుంచబడును.
7. వాహనాలకు హౌసింగ్ నిర్వహణ మరియు మరమ్మత్తులు చేయుదలచిన ఏర్పాట్లు.	ప్రస్తుతంవున్న మరియు నిర్మాణంఉద్దేశించబడిన ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. డిపోలు హౌసింగ్ నిర్వహణ మరియు వాహనాల మరమ్మత్తుసౌకర్యాలను సమకూరుస్తుంది.
8. ప్రయాణీకుల సౌకర్యానికి, సౌలభ్యానికి చేయుదలచిన ఏర్పాట్లు.	ముఖ్యమైన ట్రాఫిక్ కేంద్రాలవద్ద బస్ స్టేషన్లు మరియు దారిప్రక్కన షెల్టర్లు నిర్మించాలని సంకల్పించబడినవి. దీనికి అదనంగా ముఖ్యప్రదేశాలలో వేసవిలో మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయుటకు సంకల్పించబడినది.
9 రూటులో సర్వీసులకు సంబంధించి టైంటేబుల్ ప్రతులను ప్రదర్శించ సంకల్పించిన స్టాండులు మరియు హోల్టులకు చేయుదలచిన ఏర్పాట్లు	బస్ స్టేషన్లు నిర్మించాలని సంకల్పించిన అన్ని ప్రధాన ట్రాఫిక్ కేంద్రాలలోను టైంటేబుల్ బోర్డులు ప్రదర్శించబడతాయి
10 ప్రయాణీకులు అదనంగా సామగ్రిని తీసుకు వెళ్ళడానికి అనుమతించాలని సంకల్పించబడినదా?	ప్రయాణీకులకు మరియు వారి వ్యక్తిగత లగేజికి అదనంగా వార్తాపత్రికలు, పార్శిళ్ళు, వ్యక్తుల వెంటరాని పార్శిళ్ళు, మరియు పోస్టల్, మెయిలు సంచులు అనుమతించబడతాయి.
11. రాష్ట్ర రవాణాసంస్థ సమర్పించాలని అభిలషించే ఏ ఇతర సమాచారమైనా	

(సం) ఎం. ఆర్. బాజీ,

ముషీరాబాద్ హైదరాబాద్, 9—5—1973.

హోదా జనరల్ మేనేజరు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, (రాష్ట్ర రవాణాసంస్థ)

ఈస్కీము ఇతర రాష్ట్ర రవాణా సంస్థలకు, ఉద్దేశించబడిన రూట్లలోభాగాలకు స్టేజి కారేజీ పరిమిట్లు కలవారికి వర్తించదు

స్కీము నెం. 96/73 కు అనుబంధం

విజయవాడ—శ్రీశైలం ఆలయం (వయా) గుంటూరు, నర్సరావుపేట, వినుకొండ, మార్కాపూర్, దోర్నాల, మరియు శ్రీశైలం ప్రాజెక్టు.

		ఎక్స్‌ప్రెస్ గం - ని.	ఎక్స్‌ప్రెస్ గం - ని.
విజయవాడ	పోక	12—00	22—00
గుంటూరు	రాక	12—40	22—40
	పోక	12—50	22—50
నర్సరావుపేట	రాక	13—50	23—50
	పోక	14—00	00—00
వినుకొండ	రాక	15—00	01—00
	పోక	15—05	01—05
త్రిపురాంతకం	పోక	15—45	01—45
మార్కాపూర్	రాక	16—30	02—30
	పోక	17—00	03—00
దోర్నాల్	రాక	17—45	03—45
	పోక	18—00	04—00
శ్రీశైలంప్రాజెక్టు	రాక	19—30	05—30
	పోక	19—40	05—40
శ్రీశైలం ఆలయం	రాక	20—00	06—00
	పోక	22—00	10—00
శ్రీశైలంప్రాజెక్టు	రాక	22—20	10—20
	పోక	22—30	10—30
దోర్నాల్	రాక	00—00	12—00
	పోక	00—15	12—15
మార్కాపూర్	రాక	01—00	13—00
	పోక	01—10	13—30
త్రిపురాంతకం	పోక	01—55	14—15
వినుకొండ	రాక	02—35	14—55
	పోక	03—05	15—05
నర్సరావుపేట	రాక	04—05	16—05
	పోక	04—15	16—15
గుంటూరు	రాక	05—15	17—15
	పోక	05—20	17—20
విజయవాడ	రాక	06—00	18—00

భీమ్‌సింగిలో సహకార చక్కెర ఫ్యాక్టరీకి రు.2.07కోట్లయంత్రాలు

మీరట్ సంస్థతో ఒప్పందం ధృవీకరిస్తూ కొనుగోలు సంఘం నిర్ణయం

విశాఖపట్నం, జూన్ 11: విశాఖపట్నం జిల్లా భీమ్‌సింగి వద్ద విజయరామగజపతి కో—ఆపరేటివ్ అగ్రికల్చరల్ చక్కెర కర్మాగారం నిర్మాణకార్యక్రమాన్ని మీరట్‌లోని ప్రేమ్ ఇంజనీరింగ్ వర్క్సుకు ఇవ్వాలని పూర్వం తీసుకున్న నిర్ణయం ఆమోదిస్తూ రాష్ట్ర స్థాయి చక్కెర ఫ్యాక్టరీ యంత్రాల కొనుగోలు సంఘం. జిల్లా కలెక్టరు కార్యాలయంలో సమావేశమై నిర్ణయించినది.

రాష్ట్ర చక్కెర పరిశ్రమల డైరెక్టరు శ్రీ పి. ఆర్. కె. ప్రసాద్ అధ్యక్షత వహించారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. రామగోపాల రెడ్డి, భీమ్‌సింగి చెక్కర ఫ్యాక్టరీ పాలకవర్గం చైర్మన్ శ్రీ ఎస్. ఎన్. ఆచంట అధ్యక్షత వహిం. వహించారు.

భీమ్‌సింగి ఫ్యాక్టరీని 1962 లో రిజిష్టరు చేశారు. అప్పటి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. రు. 2.07 కోట్ల వ్యయంతో ఫ్యాక్టరీ యంత్రాలను నెలకొల్పే పనిని మీరట్‌లోని ప్రేమ్ ఇంజనీరింగ్ వర్క్సుకు అప్పగించారు.

1972 ఆగస్టు నెలలో నిర్మాణ కార్యక్రమం ప్రారంభించడానికి నిర్ణయించారు. ఆముహూర్తానికి అంతావచ్చారు. కాని కాంట్రాక్టు సంస్థతో ఒప్పందంపై సంతకాలు జరగ లేదని ప్రభుత్వం హఠాత్తుగా ఆ ఉత్సవాన్ని విరమింపి వేసింది. హాజరయినవారంతా నిరుత్సాహంతో వెళ్లిపోవలసి వచ్చింది. అప్పుడు పని ప్రారంభం అయివుంటే 1974 లో చెక్కరఉత్పత్తి ప్రారంభించడానికి వీలువుండేది.

చిలంపాడు అగ్ని ప్రమాదంలో ఒకని మృతి

తాడేపల్లిగూడెం, జూన్ 11: ఇక్కడకు ఆరుమైళ్ల దూరంలో గల చిలంపాడులో సంభవించిన అగ్నిప్రమాదంలో ఏడు పెంకుటిళ్ళు, ఐదు పశువుల పాకలతో సహా 57 ఇళ్లు దగ్ధమైనాయి. ఐదు గడ్డివాములు కూడా దగ్ధమైనాయి. ఇళ్లల్లో సామానులు తెచ్చుకునే దుక్య చిక్కుపడిపోంచ తీవ్రంగా గాయపడిన యుద్దరిని ఏ.నారు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చగా ఒకరు మరణించారు, మరొకని పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

ఈ అగ్నిప్రమాదం వలన దాదాపు నంద కుటుంబాల వారు నిర్వాసులైనారు. తాడేపల్లిగూడెం నుంచి అగ్నిమాపక దళం వెళ్లి మంటలనార్పివేసింది. గ్రామ సర్పంచ్ అగ్ని బాధితులకు సహాయ చర్యలు గైకొన్నారు. శాసనసభ్యుడు శ్రీ ఈలి ఆంజనేయులు, తాసిల్దారు శ్రీ జి. బాలకృష్ణమూర్తిలు సహాయ ఏర్పాట్లు చేశారు.

రేడియో

బుధవారం జూన్ 13

శక 1895 జ్యేష్ఠ 23

హైదరాబాద్ ఎ. 405.4 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, 6 04 కార్యక్రమ వివరణ, 6—10 భక్తి రంజని, 6—45 వాద్యగోష్ఠి, 7—04 కార్యక్రమ వివరణ, 7—15 గాన సుధ మధురై ఎన్. సోమసుందరం, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 అన్నమాచార్య కీర్తనలు, 8—20 షేక్ హుస్సేన్‌సాహెబ్, క్లారినెట్, మ: 12—05 షేక్‌హుస్సేన్ సాహెబ్: క్లారినెట్, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 చిత్రసీమ 1—30 మహిళాసమాజం, సా: 5—30విజయవాడవశే, 5—55సుఖ సంసారం, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 ప్రసార విశేషాలు, 6—30 గ్రామ సీమలు, 6—00 సేద్య సమాచారం, 7—00 అనగ అనగ కథానిక, 7—10 ఇల్లూ వాకిలి, 7—45 వార్తా వాహిని, 8—00 చిత్రసీమ, 8—15 చిత్తగించవలెను, 8—30 లలితసంగీతం, 9—15 విజయవాడ వశే, 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1మీ

ఉదయం: 5—55 వందేమాతరం శుభోదయం ప్రసార విశేషాలు, 6—04 భక్తిరంజని, 7—04 ప్రసార విశేషాలు, 7—15 లయవిన్యాసం, 7—30 వార్తా వ్యాఖ్య, 7—40 ప్రాంతీయ వార్తలు, 8—20 హైదరాబాద్‌వశే, మ: 11—45 చిత్రతరంగిణి, 12—05 సాగి వెంకటేశ్వరరావు 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 పసిడి పంటలు, 1—20 చిత్ర తరంగిణి, 1—30 మహిళా సమాజం, 2—10 కల్పలత, సా: 5—30 సాగి వెంకటేశ్వరరావు, 5—55 సుఖసంసారం, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—10, స్థానిక ప్రకటనలు, 6—20 చిత్రతరంగిణి 6—45 కబుర్లు, 6—55 సేద్య సమాచారం, 7—00 రసమాధురి, 7—15 పంటసీమలు, 7—45 వార్తా వాహిని, 8—00 యువభారతి, 9—15 అయ్యగారి సోమేశ్వరరావు: వీణ, డి. రామ మోహనరావు: మృదంగం 10, 0—30 ప్రసారసమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ.

ఉదయం: 5—55 వందేమాతరం మంగళగానం, 6—04 కురళ ముదం, 6—10 తురిప్పాడల్‌గల్, 6—35 సంగీతావృతం: 7—25 సంగీత మంజరి, 7—45 టి.కె. రాధాకృష్ణన్: వేణువు, 9—04 చిత్రగానం, మ: 12—04 మధురై బి.ఎ. రామమూర్తి, 12—50 మల్లిక్షై: ఎస్ రాజేశ్వరి, 1—30 టి.సి.ల, 2—10 వాద్యగోష్ఠి, 2—30 టి. సీల, 3—04 మధురై బి.ఎ. రామమూర్తి, సా: 5—04 కె. ముత్తులక్ష్మి:వీణ, 6—05 చిత్ర గానం, 6—15 వాద్యగోష్ఠి, 7—00 చిత్రగానం, 8—30 కె.ముత్తులక్ష్మి: వీణ, 9—15 ఇళై చెల్వం, 9—45 హిందూస్థానీ సంగీతం, 11.04 ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.32మీ

ఉదయం: 5—55 వందేమాతరం, మంగళధ్వని, 7—05 తె.వా., 7—45 రవీంద్ర సంగీత్, మ: 12—30 తె.వా., 1—00 కార్యక్రమ వివరణ, సా: 4—13 కార్యక్రమ వివరణ, 6—30 అర గంట సంసారం నాటిక, 7—04 కార్యక్రమ వివరణ, 7—05 తె.వా., 7—15 ఇళయభారతం, 8—15 ఇన్నిశై మధురై మణి అయ్యర్, 11—00 ప్రసారసమాప్తి.

నల్గొండజిల్లాకు త్వరలో నాగార్జునసాగర్ ఎగువకాలువ త్రవ్వకం

కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ప్రకటన

నల్గొండ, జూన్ 11: నల్గొండ జిల్లాలో చెరువులు నింపడానికి, సేద్యపునీటి సౌకర్యానికి త్వరలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద ఒక ఎగువ కాలువ త్రవ్వేపథకం అమలు జరుపబడుతుందని కేంద్ర విద్యుచ్ఛక్తి, నీటిపారుదల శాఖా మంత్రి శ్రీ కె.ఎల్. రావు ప్రకటించారు.

దేవరకొండ తాలూకా నాంపల్లి గ్రామంలో విద్యుచ్ఛక్తి సరఫరాకు ప్రారంభోత్సవం జరుపుతూ ఆయన గత శనివారంనాడు పైవిధంగా తెలియజేశారు. గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ రు. 37.4 లక్షల వ్యయంతో విద్యుచ్ఛక్తి సరఫరా సౌకర్యం కల్పించనున్న 50 గ్రామాలలో ఇది ఒకటి. ఈ పథకం అమలు పరచడం ముగిసిన తరువాత 500 వ్యవసాయ పంపుసెట్లకు విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్పించడం మూలంగా దాదాపు 4000 హెక్టార్ల భూమి సాగులోనికి తీసుకురాబడుతుంది. ఈ పథకంతో జిల్లాలో 52 శాతం గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా కలిగించినట్లు కాగలదు.

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి అవసరాలు 700 మెగావాట్లు కాగా, ఉత్పత్తి 420 మెగావాట్లు మాత్రమే వున్నదని డాక్టర్ రావు అన్నారు. విద్యుచ్ఛక్తి ఉత్పత్తి స్థాయిని పెంచడానికి అమలు జరుపబడుతున్న పథకాలన్నిటినీ పూర్తి చేయడానికి సాధ్యమైన కృషి నంతటినీ జరపాలన్నారు.

ఆంధ్ర ఎం.బి. బి.ఎస్. పరీక్షా ఫలితాలు

WALTAIR, June 11

Following is the provisional list of registered numbers of candidates successful at the final M.B.B.S. examination held in May.

PART—I

ENT & OPTNALMOLIGN AND SOCIAL AND PREVENTIVE MEDICINE

PASSED: 1605 06 07 08 09 11 13 14 to 24 26 to 35 37 38 40 to 51 53 55 60 71 73 74 75 76 77 78-A 80 83 84 85 87 88 90 92 92 704-A 05 08 09 801 02 04 05 06 07 10 14 15 17 18 19 21 to 35 35-A 36 37 38 39 40 42 51 54 58 60 61 62 63 66 73 74 75 76 77 81 85 87 89 91 93 94 95 96 908 10 12.

2012 13 14 15 19 to 51 57 58 59 60 62 63 64 64-A 65 to 72 100 01 03 06.

PART—I

ENT & OPHTHALMOLOGY: 1610 12 25 36 56 66 67 69 70 78 89 700 10 11 12 13 14 15 813 67 68 69 70 72 78 79 80 82 83 88 97 98 99 901 02 03 04 06 07 07-A 09 11 13 15 16 17 18 18-A 19.

2055 75 77 78 78-A 79 81 82 83 84 85 86 87 88 89 90 91 93-A 94 95 97 98 102 07 to 16 18 to 26.

PREVENTIVE AND SOCIAL MEDICINE: 1639 52 54 57 58 59 61 62 63 68 81 82 91 94 94-A 95 96 97 98 703 04 06 07 15-A 16 to 28 811 20 49 55 56 61-A 65 921 23 25 26 27 31 32 32-A 33 34.

2016 17 18 52 56 61 73 74 99 127 28.

PART—II

FIRST CLASS: 1951 53 2171.

SECOND CLASS: 1674 75 83 85 87 88 729 30 to 39 41 to 62 64 65 66 67 851 54 58 60 61 63 73 74 81 85 91 95 96 935 36 to 40 42 43 44 45 46 47 49 50 52 56 57 59 60 61 62 67 69 71 72 73 74 75 76.

2057 62 64 65 68 71 129 31 to 36 38 39 41 to 70 72 to 88.

MEDICINE: 1658 60 63 64 65 66 67 69 70 76 77-A 78 78-A 79 80 81 82 84 89 94 94-A 96 97 700 01 04 04-A 10 11 12 14 15-A 16 17 18 19 20 21 40 68 to 85 87 90 91 92 93 94 846 49 72 75 78 82 83 87 94 97 99 900 08 09 12 21 23 to 29 31 61-A 77 81 to 86 88 93 to 99.

2000 01 64-A 69 77 78 78-A 79 81 85 to 91 93-A 94 95 97 98 100 01 07 to 20 27 28 37 90 91 92 93 96 97 98 99 99-A 200 01 02 03 04 05.

SURGERY: 1658 65 67 69 73 76 77-A 78 79 89 90 93 94 94-A 96 97 98 99 700 01 04 05 15-A 16 17 18 19 20 21 40 68 69 70 71 72 73 74 75 76 77 78 79 81 82 83 89 95 96 872 76 77 78 82 83 87 93-A 97 98 911 13 16 17 21 23 24 26 27 41 54 55 61-A 64 68 80-A 89 91.

2002 03 04 05 07 08 55 56 69 73 75 77 78 78-A 82 83 84 85 86 87 89 90 91 93-A 94 95 97 98 106 07 08 22 27 37 40 93 206 07.

OBSTETRICS AND GYNAECOLOGY: 1658 59 64 67 71 72 77 78 78-A 82 89 90 92 93 94-A 97 98-A 700 07 08 09 10 12 13 15-A 16 17 18 19 20 21 22 63 846 48 55 61-A 65 66 68 72 75 77 82 83 84 88 89 97 98 99 900 07-A 09 10 18 21 22 23 24 25 26 27 32 41 48 64 77 78 81 82 83 84 85 86 88 89 90 91 92.

2009 10 11 11-A 50 51 59 61 78 78-A 84 85 86 87 88 89 90 91 111 12 15 27 40 90 91 92 49 95 208 09 10 11 12 13 14 15 16 17 18.

TO BE ANNOUNCED LATER (OBSTETRICS AND GYNACOLOGY): 1768 69 70 71 72 73 74 75 76 77 78 79 81 82 83 85 86 87 88 89 97 98 99 800.

2066 82 93-A 04 95 96 97 98 100 01 02 03 09 10.

TO BE ANNOUNCED LATER: 1666 12105.

దరిశి తాలూకాలో కఱవు నివారణకు క్లస్టర్ పథకం

ప్రభుత్వం వెంటనే చేపటాలని శాసనసభ్యుడు శ్రీ రాజగోపాలరెడ్డి విజ్ఞప్తి

దరిశి, జూన్ 11: దరిశి తాలూకాలో మంచినీటి కొరత ఎక్కువగా ఉన్నదని, పశువులకు మేతలేక అల్లాడుతున్నాయని, ప్రజలు తిండిగింజలు లేక నానాబాధలు పడుతున్నారని, ప్రస్తుతం ఈ తాలూకాలో ఏర్పడిన క్షామ పరిస్థితిని ఎదుర్కొనడానికి శక్తి లేక యితర ప్రాంతాలకు యిక్కడి ప్రజలు వలస వెళ్లిపోతున్నారని ప్రకాశం జిల్లా దరిశి శాసనసభ్యుడు శ్రీ డి. రాజగోపాలరెడ్డి ఒక ప్రకటనలో వివరించారు.

ఇది ఇలా వుండగా ప్రభుత్వం వారు శిస్తు వసూళ్ళు బలవంతంగా చేస్తున్నారని, శిస్తు చెల్లించలేని రైతులను బజారుపాలు చేస్తున్నారని ఆయన పేర్కొంటూ, ప్రస్తుతం ఈ క్లిష్ట పరిస్థితులలో శిస్తు వసూళ్లను వెంటనే ఆపివేసి, శిస్తు రెమిషన్ యిచ్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ తాలూకాలోని ప్రజానీకానికి పనిపాటలు బొత్తిగా లేకుండా పోయాయని, ప్రభుత్వం ఈపరిస్థితిలో కరువుపనులు కల్పించి వారి ప్రాణాలను కాపాడాలని శ్రీ రాజగోపాలరెడ్డి కోరారు.

తాలూకాలోని చెరువులు, రోడ్లు చాలా భాగం మరమ్మతులు లేక పాడైపోయాయని, వాటన్నిటిని కరువు పనుల క్రింద తీసుకుని పూర్తిచేయడం ముఖ్యమని ఆయన అభ్యర్థించారు.

దరిశి తాలూకాను కరువు కాటకాల బారి నుండి తప్పించాలంటే గుండ్లకమ్మ నదిమీద కడుతున్న ఆక్విడక్టును వెంటనే పూర్తిచేసి, నాగార్జునసాగర్ నీటిని అందించినట్లయితే ఈ తాలూకాలో కరువు తీరిపోతుందని, కావున ఎక్కువ నిధులు కేటాయించి నాగార్జునసాగర్ కాలువలపనులు, ఆక్విడక్టు పనిని వెంటనే పూర్తిచేయాలని శ్రీ రాజగోపాలరెడ్డి విజ్ఞప్తి చేశారు.

మంచినీటి కరువువల్ల కొన్ని గ్రామాలలో వారు ఒక మైలుదూరం వెళ్లి మంచినీటిని అధికప్రయాసతో తెచ్చుకుంటున్నారని, దాదాపు తాలూకాలోని అన్ని గ్రామాలలోనూ నీటి ఎద్దడి ఏర్పడిందని, తగినన్ని బోరుపంపులు వేసి ప్రభుత్వం నీటి ఎద్దడిని తీర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈకరువు పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసిన క్లస్టర్ పథకాన్ని ప్రభుత్వం చేపట్టి పనులు ప్రారంభించినట్లయితే బీద ప్రజలకు జీవనోపాధి కలుగుతుందని, రైతుల బాధలు కూడా తీరుతాయని, ప్రభుత్వం వెంటనే ఈ పథకాన్ని చేపట్టి కరువు నివారణకు పూనుకోవాలని శ్రీ రాజగోపాలరెడ్డి అభ్యర్థించారు.

శ్రీ మండలి ప్రకటనపై శ్రీ కొమరగిరి విమర్శ

విజయవాడ, జూన్ 11: జై ఆంధ్ర ఫ్రంట్ కార్యదర్శి శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు 6న ఒక ప్రకటనలో ఇలా పేర్కొన్నారు:

"ప్రత్యేకరాష్ట్రం ఆందోళన తర్వాత ఆంధ్రలో ప్రజలు తీవ్రమైన బాధలకు గురి అయ్యారని, ఆందోళనలో పాల్గొనవలసినదిగా స్వప్రయోజన పరులు చెప్పిన మాటలువిని తాము తప్పు చేసిన ఎట్టినట్లు ప్రజలు యిప్పుడుదిద్దుకుంటున్నారు" అని మాజీ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు ఒక ప్రకటన చేయడంఆశ్చర్య కరంగా వున్నది.

వాస్తవికవిషయాలనుగ్రహించే విశాలభావం లేక, ఆంధ్రోద్యమం తారాస్థాయిన వున్న రోజులలో ఆంధ్ర ప్రాంతంలో అడుగు పెట్టే ధైర్యంలేక, యిక్కడి ప్రజలతో బహిరంగంగా ముచ్చటించే శక్తి, సామర్థ్యములు లేక, వందలాది పోలీసుల రక్షణతో ప్రసంగించే ఈ మాజీ మంత్రికి ఆంధ్ర ప్రజల మనోభీష్టం ఏ విధంగా అర్థమవుతుంది. ఆందోళన వల్ల కొరత ఏర్పడిందని, దుర్భిక్షం వచ్చిందని శ్రీ మండలి ప్రచారం చేయడంవాస్తవికతను కప్పి పుచ్చడమే. మహారాష్ట్ర, గుజరాత్, బీహార్‌లలో ఆహార కొరత ఏర్పడి లూటీలు జరగడానికి అక్కడ ఏఉద్యమం జరిగింది?గత 26 సంవత్సరముల కాంగ్రెసు దుష్పరిపాలన వల్లతీవ్ర దుర్భిక్షం ఏర్పడినది.

కల్లబొల్లి కబుర్లతో, అవాస్తవిక మైన ప్రకటనలతో అమాయక ప్రజలను మోసం చేయవద్దని శ్రీ మండలికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఒకవేదిక మీదకు వచ్చి సమైక్య రాష్ట్రంలో ఆంధ్రులకు కలిగేలాభాలను వివరించమని కోరుతున్నాను. అదే వేదిక నుంచి రాష్ట్ర విభజన వల్ల ఆంధ్రులకు కలిగే లాభాలను వివరించడానికి సిద్ధంగా వున్నాను.

జూలైలో రాళ్లపాడులో యువజన శిబిరం

ఒంగోలు, జూన్ 11: రాళ్లపాడులో జూలై 1 నుండి 25 వ తేదీవరకు ఒకయువజన శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కో ఆర్డినేటర్ శ్రీ వి. వి. శేషయ్య, కడప యువజన కో ఆర్డినేటర్ శ్రీ టి. ఎస్. వేణుగోపాల్, ఎస్. ఎస్. ఎస్. అడ్వయిజర్ శ్రీ సోలేరు రాళ్లపాడువెళ్లి శిబిరం నెలకొల్పే ప్రాంతాన్ని సందర్శించి కందుకూరు ఆర్. డి. ఒ. శ్రీ కె. వెంకటేశ్వర్లు ప్రిన్స్‌పాల్ శ్రీ బి. సుబ్రహ్మణ్యం ప్రభృతులతో చర్చించారు.

◆ ◆ ◆

కావలి జవహర్‌భారతి కళాశాలలో శ్రీ వి. వి. శేషయ్య, శ్రీ వేణుగోపాల్‌లు యువజనులకు ప్రభుత్వంచేస్తున్న సౌకర్యాలను వివరించారు.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

ఈ క్రింద ప్రతిగ్రూప్ ఎదుట సూచించబడి వున్న వ్యవధికి ఫ్యూయల్, యాష్ హాండ్లింగ్‌కు, సిండర్ (బొగ్గుపుసి) ఏరుకొనడానికి సీలువేయబడిన టెండర్లు దిగువ సంతకంచేసిన వారిచే 29-6-1973 మధ్యాహ్నం 3 గంటల వరకు ఆహ్వానించబడుచున్నవి.

గ్రూపు	కావలసిన ఎర్నెస్టుమనీ రు.	సుమారుగా కాంట్రాక్టువిలువ రు.	కాంట్రాక్టు కాలపరిమితి
ఏ) విజయవాడ ఫ్యూయల్ మరియు యాష్ హాండ్లింగ్	20,000	16,56,000	1.9.1973 నుండి 31.8.1976 వరకు
బి) తెనాలి ఫ్యూయల్ మరియు యాష్ హాండ్లింగ్		80,900	
సి) మచిలీపట్నం యాష్ హాండ్లింగ్		12,000	

షెడ్యూలులో పేర్కొనబడిన వర్క్సు ఐటములలో కొన్నిటిని, తీసివేయడానికి లేదా అగ్రిమెంటు సంతకంచేసే టైములో సూచించ బడగలనులో తేదీకి వాయిదా వెయ్యడానికి అడ్మినిస్ట్రేషనకు హక్కుకలదు. ఎర్నెస్టుమనీ 29—6—1973 తేదీమధ్యాహ్నం 12 గంటలలోపున డివిజనల్ కాషియర్ (పే) దక్షిణ మధ్యరైల్వే విజయవాడ వారివద్ద డిపాజిట్ చెయ్యవలెను.

నిర్ణీత టెండరుఫారాలు, వాటిఖరీదు రు.5 (వాపసుయివ్వబడదు) దిగువ సంతకం చేసిన వారినుంచి స్వయంగా 28—6—1973 వరకు, పోస్టుద్వారా 25—6—1973 వరకుటెండరు ఫారం ఖరీదు డివిజనల్ కాషియర్ (పే) దక్షిణ మధ్యరైల్వే విజయవాడవారికి చెల్లించి తీసుకొన్న రసీదుచూపి పొందవచ్చును.

టెండర్లతోపాటు కరెంట్ ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట, సాల్వెన్సీ సర్టిఫికెట్, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ జారీచేసిన లైసెన్సు జతపరచి పంపవలెను.

టెండర్లు 29—6—1973 తేదీ మధ్యాహ్నం 3—30 గం లకు దిగువ సంతకందారు ఆఫీసులో హాజరుకాదగు టెండరుదారుల లేదా వారిప్రతినిధుల సమక్షంలో తెరువబడును. దిగువ సంతకందారుకు ఏటెండరునైనా లేక ప్రతీటెండరును కారణం తెలుపకనే తిరస్కరించే అధికారంవున్నది.

డివిజనల్ సూపరింటెండెంట్,

దక్షిణ మధ్య రైల్వే/విజయవాడ 7—6—73.

ఇప్పుడు ట్రక్కుల ద్వారా ప్రతి రోజూ పార్సెల్ సర్వీస్

ప్రముఖ కంపెనీలయొక్క ప్రముఖ సరకు-రవాణా సంస్థ

పటేల్ రోడ్‌వేస్ ప్రై. లి.

నం. 11-22-21, శాఖా రంగయ్యప్పారావు వీధి, విజయవాడ-1 (ఆం.ప్ర.)

ఫోన్: 77163 • గ్రామ్స్: JETLINES

27-18-43, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, గవర్నర్ పేట, విజయవాడ-2 (ఆం.ప్ర.)

ఫోన్: 75676

టెలెక్స్: VIJ-047-227

PVJ-TL

మూలశంకకు త్వరగా నమ్మకమైన హెడన్‌సా విరేచనముతో చికిత్సను పొందండి -శస్త్రచికిత్స అవసరముతేదు!

Bensons-2141-TEL

ఇప్పుడు 'స్ప్రింగ్-బ్యాక్' బ్రిస్టల్స్ కల బ్రష్‌తో వాడండి



25, 51 హార్డ్‌హెడ్ జూనియర్ చైల్డ్



Dr. West's కుటుంబ బ్రష్

CM-LDS-1A/73 TEL

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సూపరింటెండింగ్ ఇంజనీరువారి కార్యాలయము, రహదార్లు మరియు భవనముల శాఖ, కడప సర్కిల్, కడప.

(గ్రాము: "సూపర్ వేన్" ఫోన్: 318.

చిట్ టెండరునోటీసు నెం. 3/డి3/73-74

తేదీ. 25—5—73.

సీలువేసిన టెండర్లు లంప్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిన రిజిస్టర్డు కాబడిన సివిల్ కాంట్రాక్టర్ల వద్దనుండి ఈదిగువ కనపరచబడిన పనులకుగాను క్రింద కనబరచిన రిజిస్టర్డు కాంట్రాక్టర్లనుండి రహదార్లు మరియు భవనముల సూపరింటెండింగ్‌ఇంజనీరు, కడపవారిచే కడపలో యున్నవారి వారి ఆఫీసులో 20—7—73 తేదీ సాయంత్రము 5—00 గంటల వరకు తీసుకొనబడును.

టెండర్లు అదేరోజు సాయంత్రము 5గంటల 30 నిమిషములకు రహదార్లు భవనముల సూపరింటెండింగ్ ఇంజనీరు వారిచేగానీ, వారిచే నియమితులైన వారిచేకానీ తెరువబడును.

ధరావతు లేకగానీ, ఆలస్యముగాగాని వచ్చిన టెండర్లు త్రోసివేయబడును. ధరావతు పైకము, సబ్‌ట్రెజరీద్వారా స్టేట్‌బ్యాంకిలో "రెవిన్యూడిపాజిట్" ఖాతాక్రింద అందుకు సంబంధించిన రహదార్లు భవనముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఖాతాకు వచ్చునట్లు కట్టిన చలానాను టెండరుకు జతపరచవలయును. ధరావత్తు, పోస్టు,చెక్కులరూపములోగాని డిపాజిట్లరూపములోగాని తక్కువ మొత్తము డిపాజిట్లుగాని టెండర్లలో జతపరచిన త్రోసివేయబడును.

టెండరర్లువారి రేట్లు అంకెలలోను, అక్షరములలోను వ్రాయవలెను. ప్రతి ఐటము మొత్తము కనపరచవలెను.

ఆదాయపు పన్నుసర్టిఫికెట్లు టెండరుకు జతపరచవలెను. టెండరు ఫారములకొరకు దరకాస్తులు 5—7—73 తేదీవరకు తీసుకొనబడును. అట్టి దరకాస్తులకు టెండరు ఫారములు రహదార్లు భవనముల సూపరింటెండింగ్ ఇంజనీర్, కడప వారి ఆఫీసులో 12.7.73 వ తేదీ నుండి 17—7—73వ తేదీ వరకు పనిచేయు కాలములో దరకాస్తుదారులు స్వయము వచ్చి పొందవచ్చును. పై కనపరచిన ఫారము ఖరీదు మొత్తము "యు" రెమిటెన్సు పి. డబ్ల్యు.డి, ఆర్ అండ్ బి.రెమిటెన్సు 3 అదర్ రెమిటెన్సు హెడ్డుకు రోడ్లు భవనము ఎగ్జిక్యూటివ్‌ఇంజనీరువారి ఖాతాకు జమకట్టిన చలానా టెండరు ఫారముల దరకాస్తుకు తప్పక జతపరచవలెను. లేనియెడల టెండరు ఫారములు ఇవ్వబడవు. ఈ మొత్తము ఏసందర్భములోనైనను వాపసు ఇవ్వబడదు. ఏకారణము చేతగాని ఒక టెండరు గాని లేక అన్ని టెండర్లు గాని త్రోసివేయుటకు రహదార్లు భవనముల సూపరింటెండింగ్ ఇంజనీరు హక్కు కలిగియుండును. టెండరు ఫారములు ఎట్టి పరిస్థితులలోను పోస్టుద్వారా పంపబడవు.

వరుస నెంబరు	పనిపేరు	ధరావత్తు సొమ్ము రు.	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఖాతాకు కట్టవలసినది	టెండరు ఫారముల ఖరీదున్న వ్యాపారపు పన్ను రు.	కాంట్రాక్టు కాలము	అర్హతగల రిజిస్టర్డ్ కంట్రాక్టరు
	నెల్లూరు బళ్ళారి బొంబాయి రోడ్డు కి.మీ. 127/5 నుండి 152/9 లో ప్రత్యేక మరమ్మత్తులు చేయుట (రెండవ పిలుపు)	6,000	కడప	20.60	9 నెలలు	1నుండి 3 తరగతులు
2.	కర్నూలు గుంటూరు రోడ్ కి.మీ. 0/0 నుండి 17/0 లో వెడల్పుచేసిన రోడ్డుపై తారురోడ్డు వేయుట — మరియు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	8,250	కర్నూలు	20.60	9నెలలు	"
3.	చిత్తూరు కర్నూలు రోడ్డు కి.మీ. 359.0 నుండి 362/0 లో అభివృద్ధి చేయుట.	10,250	కర్నూలు	20.60	నెలలు	"
4.	కడప బాలపల్లి రోడ్డులో రెడ్డిపల్లి చెంపు కట్టమీద గల రోడ్డు ఫార్మేషన్ — వెడల్పు చేయుట. (3 వ పిలుపు)	2,000	కడప	51.50	నెలలు	

(సం.) టి. శ్రీనివాస మొదలి,

సూపరింటెండింగ్ ఇంజనీరు, రహదార్లు మరియు భవనముల శాఖ, కడప సర్కిలు, కడప.

"సంతానము లేనివారికి
మహత్తర అవకాశం!
డాక్టర్ ఐ. అంకమ్మరావుగారు
17—6—'73 నుండి 19—6—'73 వరకు
అజంతా లాడ్జి, నెల్లూరులో
మకాం చేసి ఔషధము లిచ్చెదరు.
పూర్తి వివరములకు: డాక్టర్ ఐ. అంకమ్మరావు, వి. ఆర్. వి. సి. పేరాల, చీరాల (పోస్టు), ప్రకాశం జిల్లా.

14-6-73 ఉదయం ఆటతో బ్రహ్మాండమైన విడుదల
కడప – రహల్, అనంతపురం — శ్రీకంఠం
ధర్మేంద్ర, ముంతాజ్, అనిల్‌ధావన్, ఫరీదా జలాల్ నటించిన
లోఫర్ ఈస్ట్‌మన్‌కలర్

A భీమ్‌సింగ్
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్

త్వరలో...!
తిరుపతి — చిత్తూరు
సెవెన్ ఆర్ట్స్ పిక్చర్స్
రాజారాణి
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
★ ధర్మేంద్ర ★ హేమమాలిని
సీడెడ్: జయశ్రీ ఫిలిమ్స్ రోజా.

మా ఫ్యాక్టరీ బిల్డింగ్సుకు ప్రముఖ పారిశ్రామికవేత్త తణుకు వాస్తవ్యులు శ్రీ ముళ్ళపూడి తిమ్మరాజుగారు 10-6-73న ఉ. 7గం. 36 ని.లకు శంకుస్థాపన జరిపినారని తెలుపుటకెంతయో సంతోషించుచున్నాము. మా కంపెనీ డైరెక్టర్లు శ్రీ వై. నారాయణరావు చౌదరిగారు శ్రీ జి. రామారాయుడుగారు మరియు భాగస్వాములు, పేరేచర్ల గ్రామ మునసబు శ్రీ మానికొండ రమణయ్యగారు తదితర గ్రామ పెద్దలు కంపెనీ సిబ్బంది పాల్గొనిరి.

జయలక్ష్మి కాటన్ అండ్ ఆయిల్ ప్రొడక్ట్సు ప్రైవేట్ లిమిటెడ్, పేరేచర్ల-గుంటూరు.

ఫైర్‌స్టోన్ రబ్బరు ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్
కానపురం — గుంతకల్
అనంతపూర్ జిల్లా (ఏ.పి)

ఏరియా డిస్ట్రిబ్యూటర్ల నియామకం

సైకిల్ టైర్ వ్యాపారంలో మంచి అనుభవం కలిగి స్థిరపడిన వ్యాపారస్తులనుంచి మా ఉత్పత్తులు సైకిల్ మరియు రిక్షా టైర్లు, ట్యూబులకు ఈ క్రింది ఏరియాలకు డిస్ట్రిబ్యూటర్‌షిప్ తీసుకొనడానికి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి.

1 హైదరాబాద్ మరియు సికింద్రాబాద్
2 తెలంగాణా జంటనగరాలు గాక
3. రాయలసీమ (చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలుజిల్లాలు)
(4) నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాలు
(5) కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరి, వైజాగ్ మరియు శ్రీకాకుళం జిల్లాలు.

10 రోజుల లోపుగా పూర్తి వివరాలతో బిజినెస్ మేనేజరుకు దరఖాస్తు చెయ్యండి.

ఎ/బిఎర్- 51

క్రీడాలోకం

విజయ్, లాల్ విజయం

లండన్, జూన్ 11: లిసెస్టర్‌లో జరిగిన రాత్‌మన్ టెన్నిస్ భారత జేసీస్ కప్పు ప్రతినిధి విజయ్ అమృతరాజు, ఫైనల్‌లో అమెరికన్ డి. క్రాఫర్డ్‌ను 6—1, 7—6తో ఓడించి, ప్రథమ బహుమతి అందుకొన్నాడు.

స్టేబ్రిడ్జ్‌లో జరిగిన ఎంబెసి ఆహ్వాన టోర్నమెంటులో, మరొక భారత డేవిస్ కప్పర్ ప్రేమ్‌జిత్‌లాల్, ఫైనలులో కాంటెట్ (ఫ్రాన్స్)ను 3—6, 6—3, 6—3తో ఓడించి విజయ వరి ప్రథమ బహుమతి అందుకొన్నాడు.

ఈ సంవత్సరం వింబుల్డన్ టెన్నిస్ పోటీలలో, విజయ్, ఆనంద్ అమృతరాజులకు చేరుగా స్థానం ఇవ్వబడింది. లాల్, ముఖర్జీ, జె. మిశ్రా, సి. ముఖర్జీలు అర్హత పోటీలలో పాల్గొనవలసి వచ్చింది.

రావ్ (ఇండియా), వి. విజ్బన్ (ద.ఆఫ్రికా)ను 7—6, 6—1తో ఓడించి ఫైనల్ చేరాడు.

రెండవ సెమీఫైనలులో డి. క్రాఫర్డ్ (అమెరికా), ఐ. డేవిడ్సను 6—3, 4—6, 7—5తో ఓడించాడు.

ఇటాలియన్ టెన్నిస్

రోమ్, జూన్ 11: ఇక్కడ జరుగుతున్న ఇటాలియన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్పులో, స్టాన్‌స్మిత్, హెచ్. పొల్మన్‌ను 6—0, 6—4తో గెల్చి సెమీఫైనలు చేరాడు.

మహిళల విభాగములో ప్రథమ సీడ్సు క్రిస్ ఎవర్ట్, గూలాగాంగ్ సెమీఫైనల్ చేరారు.

మొదటిటెస్టులో ఇంగ్లండు గెల్చే పరిస్థితి

నాటింగ్‌హామ్, జూన్ 11: ఇక్కడ ఇంగ్లండ్, న్యూజీలాండ్ మధ్య జరుగుతున్న మొదటి క్రికెట్ టెస్టులో ఇంగ్లండ్ గెల్చే పరిస్థితి ఏర్పడింది.

ఒపెనర్ ఎమిస్ (138 నాటౌట్,) గ్రేగ్ (139) సెంచరీలు చేసిన తర్వాత, ఇల్లింగ్‌వర్త్ ఇంగ్లండ్ 2వ ఇన్నింగ్సు 8 వికెట్లకు 325 పరుగులకు ముగించాడు. ఎమిస్ ఇన్నింగ్స్ చివర వరకు అవుట్ కాని ఘనత పొందే అవకాశం ఇట్లు కోల్పోయాడు.

న్యూజీలాండ్ 2వ ఇన్నింగ్సులో టర్నర్, పార్కర్ వికెట్లు 16కు వద్ద కోల్పోయి సులభంగా ఓడే ఇబ్బందిలో పడింది. నేటి ఆట ప్రారంభమయిన కొద్ది సేపటికే హేస్టింగ్స్ వికెట్టు పోయింది.

స్కోరు:—
ఇంగ్లండ్: 250, 325 (8 వికెట్లకు ముగింపు)
న్యూజీలాండ్: 97, 82—3 వికెట్లకు

ఎవర్ట్‌పై గూలాగాంగ్ గెలుపు

రోమ్, జూన్ 11: ఇక్కడ జరుగుతున్న ఇటాలియన్ టెన్నిస్ మహిళల ఫైనలు నందు రెండవ సీడ్ గూలాగాంగ్ ఆస్ట్రేలియా ప్రథమ సీడ్ క్రిస్ ఎవర్ట్ (అమెరికా)ను 7—6, 6—0తో ఓడించింది. 2వ సెట్టులో ఎవర్ట్ అనేక వాలీయింగ్ పొరపాట్లు చేసింది. క్రిస్ ఎవర్ట్ ఇన్ని తప్పులు చేయుటం ఇదే ప్రథమం.

పురుషుల సింగిల్సులో ఒరాంటెస్, ఒక్కర్‌ను 5 సెట్లలో ఓడించి, ఫైనలులో ప్రథమ సీడ్ నాస్టాసెతో ఆడే అర్హత పొందాడు.

స్త్రీల డబుల్సులో వేడ్, మరోజోవా జతగా టోమనోవా, నవరతిలోవాలను 3—6, 6—2, 7—5తో ఓడించారు.

ఎథ్లెటిక్ ఇన్‌స్టిట్యూట్‌కు ఛాంపియన్‌షిప్

హైదరాబాద్, జూన్ 10: ఇక్కడ లాల్‌బహద్దూర్ స్టేడియంలో వైభవంగా జరిగిన రెండవ ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ క్రీడోత్సవాలలో ఎథ్లెటిక్ ఇన్‌స్టిట్యూట్ టీమ్ ఛాంపియన్‌షిప్, పి.ఎం.జి. ఆఫీసు రిక్రియేషన్ క్లబ్ రెండవ బహుమతి అందుకొన్నాయి.

హైదరాబాద్ టెలిఫోన్స్ ప్రతినిధి శ్రీ శ్రీనివాసరావుగౌడ్ ఈ ఉత్సవ మేటి క్రీడాకారుడుగా రూపొంది, బహుమతి అందుకొన్నాడు.

ఆంధ్రప్రదేశ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు శ్రీ బి. ఎస్. కళ్యాణరావు బహుమతి ప్రదానం చేశారు.

రాత్‌మన్ టెన్నిస్ ఫైనలులో విజయ్

లిసెస్టర్, జూన్ 11: ఇక్కడ జరుగుతున్న రాత్‌మన్ టెన్నిస్ పోటీలలో విజయ్ అమృత

రాజకోట దగ్గరలో బస్సు ప్రమాదం: ఇద్దరి మృతి

రాజకోట, జూన్ 11: ఇక్కడికి సుమారు 150 కిలోమీటర్ల దూరంలో 8న ఉదయం సురేంద్రనగర్ వద్ద అహమ్మదాబాద్‌కు వెళ్తున్న ఒక ప్రయాణీకుల బస్సుకు ప్రమాదం సంభవించడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు.

మరొక 12 మందికి గాయాలు తగిలాయి. వీరిలో ముగ్గురి పరిస్థితి తీవ్రంగా వున్నది.

నేడే చూడండి!
దక్షిణ భారతదేశంలో రజతోత్సవం జరుపుకున్న
విజయ & సురేష్ కంబైన్స్
వసంత మాళిగై
ప్రేమనగర్ (తమిళం) ఈస్ట్‌మన్‌కలర్
నిర్మాత: డి. రామానాయుడు
దర్శకత్వం: కె. యస్. ప్రకాశరావు
నవయుగ

అతిత్వరలో!
న్యూవేవ్ చిత్రంకాదు!
కొత్తతరహా చిత్రం!
సీరియస్ పిక్చర్ కాదు!
వినోదం వుంది!
సెక్సు లేదు!
రొమాన్సు వుంది!
అదే....



కోషిష్ కలర్
శ్రీవిజయలక్ష్మీ రిలీజ్

తప్పక చూడండి!
మీ హృదయాలలో చెరగని ముద్రవేసే సన్నివేశాలుగల చిత్రం!

సురేష్ మూవీస్
జీవనతరంగాలు
నిర్మాత: డి.రామానాయుడు
దర్శకత్వం: తాతినేని రామారావు
నవయుగ

వస్తున్నారు జాగ్రత్త!
ఇద్దరు జేమ్సు బాండ్‌లు

గోల్డ్ జింజర్
కలర్ అండ్ స్కోపు
అనుపమ రిలీజ్.



అది సహజమే...



అయితే ఆనంద్ స్టీమెట్ ఫర్నిచర్‌ను చూసి చూడగానే మీరు ముచ్చట పడతారు.

Anand STEEMET
STEEL FOLDING FURNITURE
ఉత్పత్తిదారులు:
ఆనంద్ స్టీమెట్
ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
సేల్స్ ఆఫీసు:
23, బ్రాబోర్న్‌రోడ్,
కలకత్తా—700001
ఫ్యాక్టరీ: ఇండస్ట్రియల్ ఏరియా
పాట్నా—800013

గాయ్ ఔర్ గోరి స్త్రీలను ఆకర్షించడానికి కారణం ఏమిటి?
* జయభాదురి అందాలా?
* ఆవు సాహసాలా?
* లక్ష్మీప్యారే సంగీతమా?
* శత్రుఘ్నసిన్హా నటనా?
గాయ్ ఔర్ గోరి కలర్
చిత్రం చూసి చెప్పండి!
శ్రీవిజయలక్ష్మీ రిలీజ్

కన్నెవయసు

'ఫిలింఫేర్' ఉత్తమ మళయాళ చిత్రం 'చెంపరతి' ఆధారంగా... ఉత్తమ నటి రోజారమణితో నిర్మించిన తొలి తెలుగు న్యూవేవ్ చిత్రం!

మరోసారి R.D.బర్మన్ హిట్‌సాంగ్స్ సమకూర్చిన చిత్రం! చూడండి!
రాజ్‌ఖోస్లా సమర్పించు
దో చోర్ కలర్
ధర్మేంద్ర తనూజ

శ్రీ విజయలక్ష్మి రిలీజ్

"ఎందుకు తాతా కన్నీళ్ళు? నేనున్నాగా! ఇదిగో యీ డబ్బా బాబా"
"మనుమరాలి సిగ్గు తీసి, సంపాదించిన డబ్బుతో, యీ తాత కన్నీళ్లు తుడుస్తున్నావా బాబూ?"

ధనమా? దైవమా?

వెచ్చగా నువు నిమురుతు వుంటే నవయౌవ్వన శృంగార కలువలు కలిసిన మధురాతి ఘడియలు
గౌరీశంకర్ పిక్చర్స్
తల్లీ కొడుకులు

అంధ్ర: తారకరామ

అద్దంలాంటి ఆమె జీవితం బ్రద్దలయింది!
ఆ కామాంధుని పశుత్వానికి 'ఆ అబల' బలైపోయింది!
తర్వాత ఆమె జీవితం, ఏమైంది??



శ్రీధర్ ప్రొడక్షన్స్ సమర్పించు
మీరు తప్పక చూడవలసిన చిత్రం!
లక్ష్మీ ఫిలింస్ రిలీజ్



మీకు విటమిన్లు, ఖనిజములు లభించుట లేదా?

రోజుకు ఒకే సారి కేవలము 1 'విటమినెట్స్' ఫోర్టె మాత్ర మీకు ప్రతి రోజు అత్యావశ్యకమైన పోషక పదార్థములను అందచేయును.

విటమిన్లు లభించుట లేదా? అది నిజమే. మీ ఉత్కృష్టమైన ఆహారములోనైనా విటమిన్లు మరియు ఖనిజముల కొరత వుండవచ్చును. మీకు తెలియకుండా మీకు కూడా ఆ కొరత ఏర్పడవచ్చును. ఎందుకంటే, ఎంతో ఆలస్యమయ్యే వరకు అది మీకు తెలియదు. కష్టపడి పనిచేసే మీ లాంటి వ్యక్తికి మంచి ఆరోగ్యము, శక్తి ఎంతో ముఖ్యము. సంపూర్ణ ఆరోగ్యము, శక్తి కోసం శరీరమునకు సంతులిత ఆహారము అవసరము. రోజుకు కేవలము



1 'విటమినెట్స్' ఫోర్టె మాత్ర మీకు అత్యవసర పోషక పదార్థములైన 11 విటమిన్లు మరియు 5 ఖనిజములను నిశ్చయంగా ఇస్తుంది. మీకు ప్రతి రోజు అత్యావశ్యకమైన పదార్థములు రోజుకు 15 పైసల కన్నా తక్కువ ఖరీదు అవుతాయి. ఇవన్నీ శరీరమును, ఆరోగ్యముగా, శక్తివంతముగా పెరుగుదల నిస్తాయి. మీకు సమీపమందున్న కెమిస్టు వద్ద ఈ రోజే 'విటమినెట్స్' ఫోర్టె కోసం అడగండి. 'విటమినెట్స్' ఫోర్టెతో నేడు ప్రారంభించండి.

'విటమినెట్స్' ఫోర్టె
మెరుగుపరచు, శక్తితో నిండిన, ప్రకాశవంతమైన ఎర్ర మాత్ర

RP 3902

తయారు చేసిన వారు: బాటా ఇండియా లిమిటెడ్
BSC 7571

Printed and Published by MADA BHUSHI KRISHNASWAMI on behalf of Andhra Prabha (Pvt.) Ltd, and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA. VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★ Regd. No. H-6

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు 804985

సంపుటి : 38 సంచిక : 154 విజయవాడ 13-6-1973 బుధవారం 6 పేజీలు 16 పైసలు

ఆంధ్రప్రభ చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజంట్లుగల ప్రదేశాలలో

	ఏజంట్లద్వారా రు. పై.	పోస్టుద్వారా రు. పై
ఒక్క నెలకు	4—88	—
3 నెలలకు	14—50	16—80
6 నెలలకు	29—00	33—60
సంవత్సరానికి	58—00	67—20

ఈ రేటు చందా అడ్వాన్సుగా చెల్లించినవారికిమాత్రమే వర్తించును.

బంధవిముక్తికి చిట్కా....

కాగ్లియారీ జూన్ 12: ఇటలీలో అమలులో వున్న శాసనం ప్రకారం గర్భవతులైన మహిళలకు జైలుశిక్ష విధించరాదు. ఈ నిబంధనను వినియోగించుకుని ఒక మహిళ యిప్పటికి మూడు పర్యాయాలు జైలుశిక్ష నుంచి తప్పించుకున్నది. శిశువు జన్మించిన ఆరు మాసాల వరకు నిబంధనల ప్రకారం జైలుశిక్ష విధించరాదు. మొదట ఆమెకు శిక్ష విధించినపుడు తాను గర్భవతినని నిరూపించుకుని ఆమె శిక్షనుండి తప్పించుకుంది. శిశువు జన్మించిన ఆరు మాసాలకు శిక్షను అమలుజరపటానికి అధికారులు ప్రయత్నించగా అప్పటికి ఆమె తిరిగి గర్భవతి. దానితో శిక్ష మళ్ళీ వాయిదా పడింది.

'రాష్ట్రపతి పాలన రద్దుచేసే తరుణం ఇంకా రాలేదు'

శ్రీ కె.సి. పంత్ ప్రకటన; హైదరాబాద్‌లో చర్చలు సమాప్తి; రాష్ట్ర సమస్యకు పరిష్కారం కుదరగలదని ఆశాభావం

హైదరాబాద్, జూన్ 12: ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలనను తొలగించి తిరిగి ప్రజాప్రతినిధుల ప్రభుత్వం ఏర్పాటుచేయటానికి "తగిన సమయం" ఇంకా రాలేదని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి శ్రీ కె. సి. పంత్ నేడు స్పష్టం చేశారు.

రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం సాధించటమే నేటి ప్రధమ కర్తవ్యం అని, ఈ రాజకీయ ప్రతిష్టంభనకు పరిష్కారం కనుగొనే భారాన్నికూడా ప్రజా ప్రతినిధుల ప్రభుత్వంపై వేయటానికి కేంద్రం సుముఖంగా లేదని శ్రీ పంత నేడు పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ వివరించారు.

శ్రీ పంత హైదరాబాద్‌లో గత రెండు రోజులగా వివిధ కాంగ్రెస్ నాయకులతో జరుపుతున్న చర్చలు నేడు ముగిసినాయి. ఆయన రేపు ఉదయం ఢిల్లీకి బయలు దేరి వెడుతున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రస్తుత ప్రతిష్టంభనకు పరిష్కార పథకం రాష్ట్ర నాయకులే రూపొందించు కొనవలసి ఉన్నదని, కేంద్రం ఏ ప్రతిపాదననూ సూచించబోదని శ్రీ పంత స్పష్టం చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాలవారి అభిమతాలను, ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, అందరికి ఆమోదకరమైన, శాశ్వత పరిష్కారాన్ని రాష్ట్రంలోని ఉభయప్రాంతాల నాయకులు కలిసి రూపొందించాలని శ్రీ పంత ఉద్ఘాటించారు.

హైదరాబాద్‌లో తాను జరిపిన చర్చలలో "రాష్ట్ర నాయకత్వం" సమస్య ప్రస్తావనకు రావేలేదని శ్రీ పంత స్పష్టం చేశారు.

తన కృషి విఫలమైనదా అని ప్రశ్నించగా, వివిధ అభిప్రాయాలు గల కాంగ్రెస్‌వాదులను ఒక చోట చేర్చి, ఆచరణాత్మకమైన పరిష్కారాన్ని కనుగొనడం సాధ్యమేమో పరిశీలించడానికి ప్రయత్నించానని శ్రీ పంత్ అన్నారు. ఇప్పుడు నాయకులు "ఒకరినొకరు విమర్శించుకొనకుండా ఒకరితో ఒకరు చర్చించుకుంటున్నారు అని, ఆ మేరకు తన కృషి ఫలించిందని శ్రీ పంత్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఈ సమస్యకు సంబంధించి చాలవరకు అంగీకారం కన్పిస్తున్నట్లు తాను అభిప్రాయపడుతున్నానని ఆయన తెలిపారు.

కొంతకాలం క్రితం శ్రీ పంత్ ఢిల్లీలో ఆంధ్ర కాంగ్రెస్ నాయకులను కలుసుకున్నపుడు, వారి గట్టి పట్టులో వున్నారు. అయితే ఇప్పుడు ఒకరి అభిప్రాయాలు మరొకరు తెలుసుకొనడం చేత, వారు ఈ సమస్య గురించి ఆలోచిస్తున్నారు.

ఉభయ పక్షాలలోనూ వేర్పాటు వాదులు వున్నారని, కనుక ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల ప్రజల భావాలను, శ్రేయస్సును పరిగణనలోకి తీసుకోవాలని శ్రీ పంత్ అన్నారు. పెద్ద ఉద్యమం జరిగిందని, అది ప్రజల మనస్సులలో నాటుకొని వున్నదన్న విషయాన్ని మనం విస్మరించరాదు అని ఆయన అన్నారు.

సమైక్యవాదులు, వేర్పాటు వాదులుపరస్పరం తమ అభిప్రాయాలను తెలుసుకొని, అనుమానాలను, అపనమ్మకాలను తొలగించుకొనడానికి దగ్గరకు చేరేటట్లుగా చేయడంలో తాను కృతకృత్యుడనైనానని శ్రీ పంత్ పేర్కొన్నారు.

రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యకు కేంద్రం ఏదైనా పరిష్కారాన్ని పూహించి వున్నదా అని ప్రశ్నించగా, పరిష్కారమునేది

మిగతా 3 వ పేజీలో



కేంద్ర హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్ జూన్ 11న రాజభవన్‌లో గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్‌ని కలుసుకున్నప్పటి చిత్రం. గవర్నరు సలహాదారు శ్రీ శరీన్‌ను కూడా చిత్రంలో చూడవచ్చు.

28 దేశాలలో దుర్భిక్ష ప్రమాదం

ప్రపంచ ఆహారసంస్థ హెచ్చరిక

రోం, జూన్ 12:— ఐక్యరాజ్య సమితికి చెందిన ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ 28 దేశాలను ఈ సంవత్సరం దుర్భిక్ష ప్రాంతాలుగా నిర్ణయించింది. వీటిలో లాటిన్ అమెరికా, ఆసియా, ఆఫ్రికా, పశ్చిమ ఆసియాలలో ఎక్కువభాగం కరువు కాటకాలకు లోనవటం, పశువులతోబాటు అనేక మంది మనుషులు కూడా బాధలకు గురవటం జరిగింది. జనాభా పెరుగుదలను జరిగింది. జనాభా పెరుగుదలను అరికట్టేందుకు ఐక్యరాజ్యసమితి ప్రయత్నిస్తున్న తరుణంలోనే యీ కరువు పరిస్థితికూడా తటస్థించింది. సెనెగలు మరిటానియా, అప్పర్ ఓల్టా, మాలి. నైగిర్, చాడ్, సహారా ఎడారి ప్రాంతం మొదలైనవన్నీ కరువు కాటకాలకు నిలయాలుగా ఉన్నాయని, ప్రస్తుతం ప్రపంచం అంతటా మాంసం ధరలు పెరిగిపోతున్నందువల్ల వ్యవసాయదారులు ఆహార పంటలకు బదులుగా పశువులను, గొర్రెల మందలను పెంచటం లాభదాయకంగా ఉంటుందని ఈ సంస్థ సూచించింది.

ఫల్తే - ఫల్తే

ఇకనుండి సమస్యల్ని క్రొత్తగా, వినూత్న దృష్టితో చూడదలిచాను కనుక నా టేబిలును ఈ ప్రక్కకు మార్చు!

మరికొంతకాలం బీహార్ ముఖ్యమంత్రిగా శ్రీ పాండే

శాసనసభ సమావేశం ముగిసిన తర్వాత నాయకత్వంలో మార్పు; పార్లమెంటరీబోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ జూన్ 12: వచ్చే సోమవారం నాడు ప్రారంభం కానున్న బీహార్ శాసనసభ సమావేశాలు ముగిసే వరకూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా శ్రీ కేదార్ పాండే కొనసాగాలని కాంగ్రెస్‌పార్టీ కేంద్ర పార్లమెంటరీ బోర్డు నేడు నిశ్చయించింది. బీహార్‌కు నూతన నాయకుని ఎన్నిక సమస్యను శాసనసభ సమావేశం ముగిసిన తర్వాతనే అధిష్టానవర్గం తిరిగి పరిశీలిస్తుంది.

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నేడు అత్యవసరంగా సమావేశమై బీహార్ పరిస్థితిపై పార్టీ కార్యదర్శి శ్రీమతి ఎం. చంద్రశేఖర్ సమర్పించిన నివేదికను పరిశీలించింది. బీహార్ లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీలో శ్రీ పాండేకు మెజారిటీ లేదని శ్రీమతి చంద్రశేఖర్ తన నివేదికలో తెలియజేశారు.

రాష్ట్ర నాయకత్వంలో తక్షణమే మార్పు అవసరమని ప్రత్యర్థివర్గం వారు సమర్పించిన వినతిపత్రాన్ని కూడా పార్లమెంటరీ బోర్డు పరిశీలించింది.

1973—74 బడ్జెట్‌ను బీహార్ శాసనసభ ఇంకా ఆమోదించవలసి ఉన్న దృష్ట్యా శాసనసభ సమావేశం ముగిసే వరకూ శ్రీ పాండే ముఖ్యమంత్రిగా కొనసాగటం మంచిదని బోర్డులో పలువురు సభ్యులు భావించారు. ఆ తర్వాత శ్రీ పాండేను ముఖ్యమంత్రి పదవి నుండి తొలగించక తప్పదని కూడా నిశ్చయించారు.

శాసనసభ సమావేశాలు ముగిసే లోగా అసమ్మతి వర్గంవారు బీహార్ రాజకీయాలలో త్వరపడి సంక్షోభం సృష్టించరాదని కూడా బోర్డు స్పష్టం చేసింది.

తాను ముఖ్యమంత్రి పదవిలో కొనసాగటమా లేదాఅన్న విషయమై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిర్ణయానికే తాను బద్ధుడుగా ఉండగలనని శ్రీ కేదార్ పాండే నేడు పాట్నాలో పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ స్పష్టం చేశారు. "నన్ను ప్రధాని నియమించారు. ఆమె ఎప్పుడు కోరితే అప్పుడే నేను రాజీనామా సమర్పిస్తాను" అని శ్రీ పాండే అన్నారు.

అసలు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో తనకు ఎన్నడూ మెజారిటీ లేదని కనుక అనుమస్యపై తాను నేడు రాజీనామా చేయటం అన్న ప్రశ్న లేదని శ్రీ పాండే అన్నారు.

సర్వీసుల విషయంలో రక్షణలు ఉన్నంతవరకు సమైక్యత అసాధ్యం

హైదరాబాద్, జూన్ 12: ఆంధ్ర ప్రదేశ్ అగ్రికల్చరల్ సబార్డినేట్స్ అసోసియేషన్ అడ్‌హాక్ కమిటీ చైర్మన్ శ్రీ అబుల్‌హసన్ "ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో ఈ సర్వీసుల విషయమై ప్రస్తుతం ఉన్న అవరోధాలు పరిష్కారం కాందే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడే అవకాశాలు ఎంతమాత్రం లేవని, హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ పంత్‌కు స్పష్టం చేశారు.

సర్వీసుల విషయాన్ని అపరిష్కృతంగా ఉంచినట్లయితే 1969, 1973 లలో వలెనే తిరిగి ఆందోళనలు పునరావృతమయ్యే ప్రమాదం కాలేకపోలేదని, ఆయన వివరించారు.

ఉత్తరప్రదేశ్‌లో కూడా రాష్ట్రపతి పాలన అనివార్యమయ్యే స్థితి

శ్రీ త్రిపాఠీ మంత్రివర్గం రాజీనామా; అసెంబ్లీ రద్దు; ఇతర వ్యవహారాలపై నేడే కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 12: శ్రీ కమలాపతి త్రిపాఠీ మంత్రివర్గం రాజీనామా ఇవ్వడంతో ఉత్తరప్రదేశ్ లోకూడా రాష్ట్రపతిపాలన విధించడం అవసరమైంది. గవర్నరు నివేదిక నేటి రాత్రికి కేంద్ర హోంమంత్రికి, రాష్ట్రపతికీ అందవచ్చును. ఈ రాత్రి కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల సంఘం సమావేశమై రాష్ట్రపతిపాలన విధించడానికి నిర్ణయింపవచ్చును.

నేటిరాత్రికి గాని లేక రేపు ఉదయం గాని రాష్ట్రపతి పాలన విధిస్తూ అధికార ప్రకటన వెలువడగలదని రాజకీయ వర్గాలలో తెలియవచ్చింది. ఈ సంవత్సరం జనవరిలో ఆంధ్రప్రదేశ్ శాసనసభలో అత్యధిక మెజారిటీ వున్న కాంగ్రెసు మంత్రివర్గం రాజీనామా చేయవలసి రాగా రాష్ట్రపతి పాలనవిధించడం జరిగింది.

ఆంధ్ర ప్రదేశ్ తరువాత కొద్ది వారాలకే ఒరిస్సాలో కాంగ్రెసు మంత్రివర్గం రాజీనామా ఇవ్వడం, రాష్ట్రంలోనూ రాష్ట్రపతి పాలనను విధించడం జరిగింది. ఈ సంవత్సరం రాష్ట్రపతి పాలన క్రిందికి వచ్చిన మూడవ కాంగ్రెసు రాష్ట్రం ఉత్తర ప్రదేశ్, ఎలాగూ ఈ సంవత్సరం ఆఖరున గాని 1974 వ సంవత్సరం ప్రారంభంలో గాని ఉత్తరప్రదేశ్ శాసనసభ రద్దయి ఎన్నికలు జరగవలసివుంది. ఇటీవల రాష్ట్రంలో సాయుధ పోలీసు దళాల తిరుగుబాటు కారణంగా శ్రీ త్రిపాఠి మంత్రివర్గం పరిపాలనా బాధ్యతలను నిర్వహింపలేదని అధిష్టానవర్గం అభిప్రాయపడింది. నాయకత్వంలో మార్పు తెచ్చినంత మాత్రాన పరిస్థితులు మెరుగు పడవని అగ్రనాయకులు భావించినట్లు కన్పిస్తుంది. ఎన్నికలకు ముందు రాష్ట్రపతి పాలనను విధించడం వల్ల పరిస్థితులు క్రమంగా మెరుగై కాంగ్రెసుకు అనుకూలంగాగలవని అధిష్టానవర్గం ఆశిస్తూ వుండవచ్చును.

రాష్ట్రపతి పాలన విధించనిదే ఎన్నికలను వాయిదా వేయడం సాధ్యం కాదు గనుకనూ ఇంతలో ఎన్నికలు జరపడం కాంగ్రెసుకు ప్రయోజనకరం కాదు గనుకనూ త్రిపాఠి మంత్రివర్గం చేత రాజీనామా చేయించి యుండవచ్చును. ఈలోగా అలీఘర్ విశ్వవిద్యాలయం చట్టంపై ప్రారంభమైన ఆందోళన, ధాన్యం టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వీకరించడంవల్ల ఏర్పడిన అసాధారణ పరిస్థితులు. కొంతవరకు సర్దుకో వచ్చునని కాంగ్రెస్ నాయకులు విశ్వసిస్తున్నారు.

ఉత్తర ప్రదేశ్ పరిణామాల ప్రభావం బీహార్‌పై ఎంతవరకు వుంటుందో చెప్పడం కష్టం. మరో నెలరోజులు శ్రీ కేదార్ పాండే మంత్రివర్గం కొనసాగాలని పార్లమెంటరీ బోర్డు తీర్మానించినా ఉత్తరప్రదేశ్ పరిణామాల దృష్ట్యా అసమ్మతి వర్గీయులు శ్రీ పాండే రాజీనామాకై ఆందోళనను తీవ్రతరం చేయవచ్చును. బీహార్‌కూడా మూడవ కాంగ్రెస్ రాష్ట్రాల దారిపట్టినా ఆశ్చర్యం లేదు.

గవర్నరుకు రాజీనామా సమర్పణ

లక్నో, జూన్ 12: ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి తన మంత్రివర్గం రాజీనామాను నేడు రాష్ట్ర గవర్నర్‌కు సమర్పించారు. దీనితో యు. పి. లో రాష్ట్రపతి పాలన విధింపునకు మార్గం సుగమం అయింది.

శ్రీ త్రిపాఠి మంత్రివర్గం రాజీనామాపై తాను రేపు కేంద్రానికి నివేదిక సమర్పించగలనని గవర్నర్ శ్రీ అక్బర్ అలీఖాన్ తెలియజేశారు.

మంత్రివర్గం నేడు సమావేశమై రాజీనామా సమర్పించాలని నిశ్చయించింది. మంత్రివర్గం సమావేశం దాదాపు నాలుగు గంటలసేపు జరిగింది.

సమావేశం ముగిసిన వెంటనే తాను తన రాజీనామాను గవర్నరుకు సమర్పించనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి తెలియజేశారు.

శాసనసభలో మెజారిటీ ఉన్నప్పటికీ రాజీనామా చేయవలసి వచ్చిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రులలో శ్రీ త్రిపాఠి మూడవవారు.

రాష్ట్రపతికి నివేదిక

లక్నో, జూన్ 12 ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి రాజీనామా చేయడంపై రాష్ట్ర గవర్నర్ శ్రీ అక్బర్ అలీఖాన్ నేటిరాత్రి తన నివేదికను ఒక ప్రత్యేకదూత ద్వారా రాష్ట్రపతికి పంపారు.

పంచసూత్ర పథకం అమలుకు విజ్ఞప్తి

పంత్‌కు 38 మంది తెలంగాణా కాంగ్రెస్ సమైక్యవాదుల మెమోరాండం

హైదరాబాద్, జూన్ 12: తెలంగాణాకు చెందిన 38 మంది కాంగ్రెసు శాసనసభ్యులు నేటిరాత్రి శ్రీ పంత్‌ను కలుసుకుని తెలంగాణా ప్రాంతీయ సంఘం ఏకగ్రీవంగా ఆమోదించిన 14 సూత్రాల పథకాన్ని పునరుద్ఘాటించ దలచుకున్నట్లు తెలియజేశారు.

ఈ మేరకు సమర్పించిన ఒక మెమోరాండంపై 29 మంది ఎం. ఎల్. ఏ. లు, తొమ్మిది మంది ఎం. ఎల్. సి. లు సంతకాలు చేశారు.

తెలంగాణా సమైక్యవాదుల చర్యకు శ్రీ కె. సి. పంత్ ఆశ్చర్యపోయారు. 14 సూత్రాల పథకాన్ని విడనాడవలసిందిగా ఆయన వారిని కోరారు. అయితే అందుకు ఎంత మాత్రం అంగీకరించక, ఆ పథకాన్ని గురించి పట్టుబట్టారు. వారు తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రాజమల్లు నిర్వహిస్తున్న పాత్రను విమర్శించారు.

మెమోరాండం పైన సంతకాలు చేసిన వారి పేర్లు: శ్రీయుతులు ఎం.మోహన్‌రావు, జి. రాజారాం, కె. లింగరావు, మహేంద్రనాథ్ సి. జగన్నాథరావు, టి. గోవిందసింగ్, సెహెచ్. పోచయ్య, అబూ యూసఫ్, ఎస్. ఏ. ఖ్వాద్రి నాగం కృష్ణ, పాగా పుల్లారెడ్డి, జి. ఈశ్వర్, వి. రాజేశ్వరరావు.

ఇ. ఎ. జగన్నాథం, ఎ. కాశీరాం, సి. హెచ్. శ్రీనివాసరావు, ఎన్ల గోపయ్య, ఎల్. నారాయణ, పి. ధర్మారెడ్డి, కె. నారాయణ, సంతోష చక్రవర్తి ఎవి. మధుసూదనరెడ్డి, నరసప్ప, ఎం. వెంకటయ్య కేశవరెడ్డి, వెణు మాధవ్, ఎం. శ్రీనివాసరావు, ఎస్ రాములు, ఎం. కొండలరెడ్డి, ఎస్. లక్ష్మారెడ్డి, ఎం. రామచంద్రయ్య, కె. రామయ్య, శ్రీమతులు ఎం. కమలమ్మ, ఎ. మదనమ్మ, సుమిత్రాదేవి, కనకరత్నమ్మ జె. ఎస్. రాజనుగోదేవి ప్రభృతులు వారిలో వున్నారు.

వీరు తాము సమర్పించిన మెమోరాండంలో పేర్కొన్నారు.

ముల్కీ సమస్యకు ప్రధాని పంచసూత్ర పథకం చక్కటి పరిష్కారాన్ని అందచేస్తున్నది. ఆ పథకం ఉభయ ప్రాంతాల ప్రజల మనోభావాలను, వారి అవసరాలను తీర్చడానికి ప్రయత్నిస్తున్నది. ఆ పథకం కొంతకాలం తర్వాత రాష్ట్రంలో ప్రాంతీయ పరమైన నిర్బంధాలను తొలగించగోరుతున్నది.

ప్రధాని సూచించిన పథకాన్ని అమలు పరిచి చూడడం జరగలేదు. దానిని గురించి ప్రజలకు వివరించలేదు కూడా. ప్రజలకు దానిని గురించి వివరించవలసిన తరుణం ఆసన్నమైన సమయంలో శ్రీ రాజమల్లు సూచించిన షరతులు లేని సమైక్యత ఆనబడే సూచన ఆ పథకాన్ని వెన్నుపోటు పొడిచింది. అప్పటినుంచి ఉభయ ప్రాంతాలలో అయోమయ పరిస్థితి ఏర్పడింది. తిరిగి పంచసూత్ర పథకాన్ని ఆమోదిస్తేనే ఈ అయోమయావస్థ తప్పుతుందని మెమోరాండంపై సంతకాలు చేసినవారు అభిప్రాయ పడినారు.

ప్రధాని పథకం పరిష్కార ప్రాతిపదికగా అధిష్టానవర్గం కృషి సాగించాలని, ఆ పథకాన్ని కృత నిశ్చయంతో అమలు పరచాలని కూడా వారు కోరారు. తెలంగాణా ప్రాంతీయ సంఘం సమావేశంలో ఆమోదించిన 14 సూత్రాలద్వారా వ్యక్తమయిన తెలంగాణా ప్రజల భావానుగుణంగా వ్యవహరించాలని వారు కోరారు.

నిరుపయోగం అయిన ముల్కీ నిబంధనలకు ప్రస్తుత పరిస్థితులలో ఏమాత్రం తావులేదు

శ్రీ పంత్‌కు సమర్పించిన వినతిపత్రంలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన 36 మంది శాసనసభ్యుల స్పష్టీకరణ; రాష్ట్ర సమైక్యతా పరిరక్షణకు సూచనలు

హైదరాబాద్, జూన్ 12: ఆంధ్రప్రాంతానికి చెందిన 36 మంది కాంగ్రెస్ శాసన సభ్యులు నేడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ పంత్‌ను కలుసుకొని షరతులులేని సమైక్యరాష్ట్రంకొరకు తమ ప్రతిపాదనలను వివరిస్తూ ఆయనకు ఒక వినతిపత్రం సమర్పించారు. వీరిలో శ్రీ పి. వి. నరసింహారావు మంత్రివర్గంలోని 11 మంది మాజీ మంత్రులు కూడా ఉన్నారు.

ముల్కీ నిబంధనలు రాజ్యాంగం ఆశయాలకు విరుద్ధమని, ముఖ్యంగా సామాజికన్యాయం, ఉపాధి వసరుల కల్పన విషయంలో ప్రభుత్వం ప్రస్తుతం అనుసరిస్తున్న విధానం దృష్ట్యా ప్రస్తుత పరిస్థితులలో ముల్కీ నిబంధనలకు తావు లేదని ఆంధ్ర ప్రాంతానికి చెందిన 36 మంది కాంగ్రెసు శాసన సభ్యులు నేడు శ్రీ పంత్‌కు సమర్పించిన వినతి పత్రంలో స్పష్టం చేశారు.

ముల్కీ నిబంధనల నిర్వహణం, పరిధి మొదలైనవాటిపై ఇటీవల హైకోర్టు చెప్పిన తీర్పు ఫలితంగా ఆ నిబంధనల ప్రాధమిక అవసరం, లక్ష్యం పూర్తిగా నిరుపయోగం అయిపోయినాయని కూడా వీరు తమ వినతి పత్రంలో వివరించారు.

అయితే తెలంగాణా ప్రాంతంవారికి వారి న్యాయసమ్మతమైన హక్కులను నిరాకరించటం తమ లక్ష్యం కాదని వీరు స్పష్టం చేశారు. రాష్ట్ర మంతటా జిల్లా స్థాయి ఉద్యోగాలలో స్థానికులనే నియమించే పద్ధతి ననుసరించవచ్చునని, ఈ పద్ధతి ద్వారా వెనుకబడిన ప్రాంతాల వారికి ఉద్యోగ విషయాలలో వారి ప్రయోజనాలకు భంగం కలుగదని, వీరు వివరించారు.

హైదరాబాద్‌లో సమానావకాశాలు

రాష్ట్రరాజధాని నగరంలో ఉద్యోగాలు, విద్యాసంస్థలలో ప్రవేశం విషయంలో అందరికీ సమానావకాశాలను కల్పించాలని ఈ శాసన సభ్యులు సూచించారు. ఈ ప్రతిపాదనకు క్రమంగా రాష్ట్రంలో అధిక సంఖ్యాకుల ఆమోదం లభిస్తున్నదని కూడా వీరు తెలియజేశారు. హైదరాబాద్‌లో కొత్తగా ఒక యూనివర్శిటీని నెలకొల్పాలని వీరు సూచించారు.

ప్రాంతీయ సంఘం రద్దు

తెలంగాణా ప్రాంతీయ సంఘాన్ని రద్దుచేసి దాని స్థానంలో రాష్ట్రం అంతటికీ ఒకే అభివృద్ధిబోర్డును ఏర్పాటు చేయాలని వీరు సూచించారు. రాష్ట్రంలో వెనుక బడిన ప్రాంతాలు ఎక్కడ ఉన్నప్పటికీ వాటి అభివృద్ధి విషయంలో వివక్షత చూపరాదని ఈ ప్రాంతాలుకూడాఇతరప్రాంతాలతోసమానంగ అభివృద్ధి చేయు టావికి కృషి జరగాలని ఈ వినతిపత్రంలో ఆంధ్రశాసన సభ్యులుకోరారు.

రాష్ట్రంలో ఈ వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధికి, వెనుక బడిన జలహీన వర్గాల సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం భారీ ఎత్తున ఆర్థిక సహాయం అందజేయాలని వీరు విజ్ఞప్తి చేశారు.

ఉద్యోగుల సమస్యలు

ఉద్యోగులసమస్యలను, ఫిర్యాదులను పరిశీలించి, వారికి శీఘ్రంగా న్యాయం జరిగేటట్లు చూడటానికై ప్రత్యేకంగా ఒక ట్రిబ్యునల్‌ను

మిగతా 3 వ పేజీలో

ఇటలీ ప్రధాని రాజీనామా

రోమ్, జూన్ 12: ఇటలీ ప్రధాని శ్రీ గిలియో ఆండ్రె యొట్టి నేడు రాజీనామా చేశారు. ఆయన తన రాజీనామాను ప్రెసిడెంట్‌కు సమర్పించారు.

ADMISSION NOTICE FOR
GOVT. OF INDIA & UNION STATES—
RECOGNISED DIPLOMAS & DEGREES.
BOYS & GIRLS • BY POST & IN-PERSON • EMPLOYED & UNEMPLOYED.

Admissions are going on for limited seats for the following courses :-

a) GRADUATESHIP (B. E.):- AMIE (I), Studentship, Section 'A' & 'B' in Civil, Mech., Electrical, Chemical, Metallurgical, Mining & Electronics & Communication Engineering.
b) GRADUATESHIP (B. E.):- Telecommunication (AMITE), Section 'A' & 'B' (The college is having its own up-to-date laboratory for practicals with all modern equipments.)
c) GRADUATESHIP (B. E.):- Aeronautical Engg. Part I, II & III.
d) GRADUATESHIP (B. E.):- Electronics & Radio Engg. (IERE-U.K).
e) GRADUATESHIP (B. E.):- Marine Engineering (U. K).
f) GRADUATESHIP (B. E.):- Production Engineering (U. K).
g) GRADUATESHIP (B. E.):- Naval Architect (U. K).
h) GRADUATESHIP (B. E.):- Chemical Engineering (AMII CHEM.E.), Studentship. Section 'A' & 'B'
i) GRADUATESHIP (B. E.):- Metal Engineering (I.I.M. - India).
(All the above courses are recognised by the Govt. of India and all Union States, as Equ. to B.E. or B. Tech. Degree.)
j) GRADUATESHIP:- Automobile Engineering (AMIAE), Studentship, Section 'A' & 'B'.
k) A. M. I. M. I. (India):- Diploma Standard in Automobile Engineering. (For courses (j) & (k) the College is having its own laboratory for practicals and also approved examination centre.).
l) STATE BOARD OF TECHNICAL EDUCATION A. P. DIPLOMA:- L. C. E., L. M. E., L. E. E. & L. C. R. E. (Entrance and Final Year).
m) GOVT. OF A. P. DIPLOMAS:- Civil, Mechanical & Electrical.
n) CITY & GUILDS (London):- Electrical Diploma (LEE), Radio & T. V.
o) GOVT. OF INDIA:- Radio Officer's course.
p) DIPLOMA COURSE IN REFRIGERATION & AIR-CONDITIONING.
q) GOVT OF A. P.:- Agriculture Engineering.

ADMISSION QUALIFICATIONS:-
S.S.C. or H.S.C. or P.U.C. or B.Sc. or Diploma Holders with any subjects.

STUDENTS FROM ALL OVER INDIA & ABROAD ARE ON ROLLS.
DETAILED PROSPECTUS.- Rupees Four by Money order.

THE COLLEGE OF ENGINEERS
CHIKKADPALLI, HYDERABAD-500020 (INDIA) PH: 61570

శ్రీప్రమాదీచ నామ సం॥ర
జ్యేష్ఠ శు॥ త్రయోదశి
1973 జూన్ 13 బుధవారం
త్రయోదశి రా 9-12
విశాఖ సా 6-23
వర్జ్యం:రా. 10-46 ను12-31 వరకు

శ్రీమాత త్రివిధ స్వరూపం

మనలను, ఈ సకలజగత్తును ధరణ చేయుచున్న చిచ్ఛక్తి స్వరూపిణియగు శ్రీ మాతతో ఏకత్వ సంస్పర్శను నీవు పొంద చేర్చినపుడు, మూడువిధములుగా ఆమె స్వరూపము నీకు తెలియబడుతుంది. ఒకటి—విశ్వాతీతమైన ఆమె పరాశక్తి స్వరూపము. రెండవది—విశ్వగతమైన ఆమె మహాశక్తి స్వరూపము. మూడవది —వ్యక్తిస్వోసేతమైన ఆమె భగవతి స్వరూపము.

—శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ

1973 జూన్ 13, బుధవారం

జాతీయ సమైక్యత

జాతీయ సమైక్యతా సాధనకు ఎన్ని సభలు - సమావేశాలు జరిపినా లక్ష్యం ఇంకా సిద్ధింప వలసే వున్నదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి సోమవారం న్యూఢిల్లీలో జరిగిన విద్యావేత్తల, విద్యార్థి నాయకుల సమావేశంలో వెల్లడించారు. యథార్థ పరిస్థితిని గుర్తించి, బహిరంగంగా ఆ యథార్థాన్ని వెల్లడించినందుకు ప్రధాన మంత్రిని అభినందింప వలసివున్నది. ప్రజలలో సహనశక్తిని కల్పించడానికి విద్యావేత్తలు, రాజకీయ పక్షాలు, ప్రచార సాధనాలు ప్రయత్నించాలని శ్రీమతి ఇందిరాగాంధి ఇచ్చిన సలహాను అధికారంలో వున్నవారు పాటించ కలిగితే పరిస్థితి త్వరగా మెరుగవుతుంది. ప్రభుత్వంలో వున్నవారు ప్రతికూలాభిప్రాయాలను అంగీకరింపకపోయినా అవగాహన చేసుకునేందుకైనా ప్రయత్నించితే, పరస్పర విరుద్ధ సిద్ధాంతాలను విశ్వసించు చున్నవారు సహజీవనం చేయడానికి అనుకూలమైన వాతావరణాన్ని ప్రభుత్వపక్షం కల్పించితే జాతీయ సమైక్యతను సులభంగా సాధింప వచ్చును. విమర్శలను సహింపలేనివారు, సహేతుకమైన ఆరోపణలను భరింపలేని వారు రాజ్యపాలన చేస్తున్నందువనే దేశంలో తరచు హింసాత్మక చర్యలు, రాజకీయ హత్యలు జరుగుచున్నవి. ప్రత్యర్థుల నిర్మూలనమే ధ్యేయంగా రాజకీయపక్షాలు పనిచేస్తున్నంత కాలం ప్రజలలో అసహనం ప్రబలక తప్పదు.

తమ వాదాన్ని అంగీకరింపని వారందరూ, తమ అభిప్రాయాలతో ఏకీభవింపని వారందరూ తమకు విరోధులని అధికారంలో వున్నవారు భావిస్తున్నప్పుడు సదవగాహనకు అవకాశంలేదు. రాజకీయ ప్రయోజనాలను పొందడానికి కుల, మత, వర్గ, వర్ణ స్పర్థలను, సంఘర్షణలను ప్రోత్సహించడాన్ని రాజకీయ పక్షాలు విరమింపనంత కాలం జాతీయ సమైక్యత సిద్ధించదు. స్వాతంత్ర్యం సిద్ధించడానికి పూర్వం కాంగ్రెసు నాయకత్వం భిన్న దృక్పథాలను, పరస్పర విరుద్ధ భావాలను సమన్వయపరచడానికి ప్రయత్నింపగా, స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం కాంగ్రెసు నాయకత్వం కూడా సంఘర్షణ విధానాన్ని అనుసరింప నారంభించింది. బలహీన వర్గాల సముద్ధరణపేరిట ఇటీవల సమాజంలోని కొన్ని వర్గాలపట్ల ప్రజలలో ద్వేష భావాన్ని, అసూయను కల్పించడం జరుగుతూవుంది. ఒక సిద్ధాంతంతో విశ్వాసం కలిగి, ఒక కార్య విధానానికి కట్టుబడివున్న రాజకీయ పక్షాల్లోనే సమైక్యత కన్పించనప్పుడు భిన్న సిద్ధాంతాలతో సమ్మతంగల, భిన్నమతస్థుల, భిన్న కులములవారి మధ్య సమైక్యతను సాధించడం అంత సులభంగాదు. ప్రజల ఆర్థిక సమస్యలు పరిష్కారం కాకపోవడంవల్ల సాంఘిక, రాజకీయ సమస్యలు ప్రాధాన్యం వహిస్తున్నవి

జాతీయ సమైక్యతకు ప్రబలమైన శత్రువు ప్రజల దారిద్ర్యం [illegible] కులాలు, మతాలు, రాజకీయాలుకావు. వాస్తవా [illegible] సంప్రదాయాలను [illegible] సుఖ ధర్మాలను పాలించి [illegible] సహిష్ణుత [illegible] ప్రజలలో తిరుగు

పాటు మన సత్త్వాన్ని ప్రోత్సహించడం వలనే సమాజంలో సఖ్యత, సామరస్యం, సహనం లోపించింది. నియమ నిబంధనల పట్ల ప్రజల్లో గౌరవభావాన్ని తగ్గించివేయడం వల్ల సంఘంలో అశాంతి, దేశంలో అరాచకస్థితి ఏర్పడుచున్నది. ప్రధానమంత్రి న్యూఢిల్లీ సమావేశంలో విద్యా సంస్థలు జాతీయ సమైక్యతను సాధించడానికి చేయవలసిన పనులను వివరించారుగాని, అసలు సమైక్యతకు భంగం కలిగిస్తున్న రాజకీయ పక్షాలను అదుపు చేయడానికి ప్రభుత్వం ఏమి చేయదలచిందో వెల్లడించలేదు.

కేంద్రంలోనూ, అనేక రాష్ట్రాలలోనూ అధికారంలో వున్న కాంగ్రెసు పక్షం జాతీయ సమైక్యతను సాధించడంలో ఎక్కువ బాధ్యతను వహింపవలసి వున్నది. జాతీయ సమైక్యత సిద్ధింపక పోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు కొంతవరకు కారణమని కాంగ్రెస్ నాయకత్వం గ్రహించి వర్ణ, వర్గ వైషమ్యాలను ప్రోత్సహించే విధానాలను విరమించి సామరస్యం ద్వారా సమాజంలో పరివర్తన తీసుకురావడానికి ప్రయత్నింప వలసిన అవసరం వుంది. అంతర్జాతీయ వ్యవహారాల్లో అనుసరిస్తున్న పంచశీలను దేశాంగ వ్యవహారాలలోను, జాతీయ సమస్యల పరిష్కారంలోనూ కేంద్ర ప్రభుత్వం అనుసరింప కలిగితే సంఘంలోని వివిధ వర్గాలమధ్య సఖ్యతను సామరస్యాన్ని పెంపొందింపవచ్చును. ఇరుగూ పొరుగూ అనే భావాన్ని ప్రజలలో కల్పించలేనప్పుడు సమైక్యతను సాధించడం సాధ్యంగాదు. జాతీయ సమైక్యతా సంఘం ఇంతవరకూ తీసుకున్న చర్యలు నిష్ఫలమైనవని తెలుసుకుని, సమస్యను అర్థం చేసుకుని తదనుగుణంగా పరిష్కార మార్గాలను అనుసరింప వలసి వుంటుంది.

ఢాకాలో చౌకదుకాణాల వద్ద త్రొక్కిసలాట: 50 మందికి గాయాలు

ఢాకా, జూన్ 12: ఢాకాలో వస్త్రాలను విక్రయించే చౌకదుకాణాల వద్ద నిన్న జరిగిన త్రొక్కిసలాటలో ప్రజలను చెదరగొట్టడానికి పోలీసులు ఖాళీ తూటాలతో కాల్పులు జరిపారు. కొంతమంది పోలీసులతో సహా సుమారు 50 మంది గాయపడ్డారు.

దిగుమతి చేసుకొన్న జపాన్ వస్త్రాలను విక్రయించే చౌక దుకాణాల వద్ద జరిగిన కొట్లాటలో కొంతమంది దుండగులు బాకులు కర్రలు, యితర ఆయుధాలను ఉపయోగించారు.

ఈ సంఘటనను అవకాశంగా తీసుకుని కొంతమంది దుండగులు దుకాణాల నుండి వస్త్రాలను తీసుకొని పారిపోయారు. ఈ కారణంగా దుకాణాలను వెంటనే మూసివేశారు. చౌక దుకాణాల వద్ద ఆదివారం రాత్రి నుండి ప్రజలు క్యూలలో నిలబడినట్లు తెలుస్తున్నది.

వస్త్రాల కొరతను ఎదుర్కొనడానికి ప్రభుత్వం దిగుమతి చేసి కొన్ని వస్త్రాలను చౌకదుకాణాల ద్వారా పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేసింది. బట్టల ధరలు అయిదు నుండి ఆరు రెట్ల వరకు పెరిగినట్లు తెలుస్తున్నది.

లాల్‌బాగ్‌లోని చౌకదుకాణం వద్ద రెండు వర్గాల మధ్య జరిగిన కొట్లాటలో ఇద్దరు వ్యక్తులు కత్తి పోట్లకు గురిఅయ్యారు. అనేకమందికి గాయాలు తగిలాయి.

కమలాపూర్‌లో జనసమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు నాలుగుసార్లు తుపాకి కాల్పులు జరిపారు. దుకాణా యజమానులు తమ స్వంత మనుష్యులకుమాత్రమే క్యూలలో నిలబడడానికి అవకాశం యిచ్చినట్లు అక్కడి ప్రజలు ఆరోపించారు.

సిటీబస్ డ్రైవరుకు జైలుశిక్ష

విజయవాడ జూన్ 12: స్థానిక అడిషనల్ జ్యుడిషియల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు శ్రీ డి. వి. రమణమూర్తి విన్న ఒకకేసులో తీర్పు చెప్తూ, వద్దిబోయిన తిరుపతయ్య అనే సిటీ బస్ డ్రైవరుకు ఐ. పి. సి. 304(ఎ) సెక్షన్ క్రింద ఒక ఏడాది ఐ. పి. సి. 337 సెక్షన్ క్రింద రెండు నెలలు జైలుశిక్ష విధించారు.

1972 జూలై 31 న తిరుపతయ్య నడిపిన సిటీబస్సు విద్యాధరపురంలో అన్వర్ బాషా అనే ఒక బాటసారిపైగా వెళ్ళి నందున ఆ బాటసారి అక్కడికక్కడే మరణించాడు. అక్కడగల ఒక బడ్డీదుకాణంలోకి బస్సు దూసుకుపోయింది. ముగ్గురు గాయపడ్డారు. నెంబరు 1 పోలీసుస్టేషన్ వారు ఈ కేసు దర్యాప్తు చేశారు.

ఉపాధ్యాయ పెన్షనర్ల విజ్ఞప్తి

రేపల్లె, జూన్ 12: రేపల్లె తాలూకా రిటైర్డు టీచర్ల సంఘ సమావేశం ఇక్కడ జరిగింది. 1969 లో ప్రభుత్వ పెన్షనర్లకు ఇచ్చిన అదనపు కరువుభత్యం రు. 10 ను ప్రభుత్వేతర రిటైర్డు ఉపాధ్యాయులకుకూడా ఇవ్వాలని కోరుతూ గవర్నరు సలహాదారు శ్రీ పరస్‌కు ప్రతి పెన్షనరూ విజ్ఞప్తులను పంపాలని కోరుతూ తీర్మానించారు.

ఆంధ్రప్రదేశ్ సమస్యకు శాశ్వత పరిష్కారం ఆవశ్యకత

శ్రీ పంత్‌కు పలువురి విజ్ఞప్తి: రాష్ట్ర విభజనపై వేర్పాటువాదుల వైఖరి పునరుద్ఘాటన

హైదరాబాద్, జూన్ 12: ఆంధ్రప్రదేశ్ సమస్యపై ప్రస్తుతం హైదరాబాద్‌లో రాష్ట్ర నాయకులతో చర్చలు జరుపుతున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత, రాష్ట్రంలోని ప్రతిష్టంభన తొలగింపు కృషిలో విఫలురైనట్లే కనిపిస్తున్నది.

శ్రీ పంత నేటి ఉదయం మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావుతో చర్చలు జరిపారు. ఆ తర్వాత తెలంగాణా కాంగ్రెసు ఫోరం నాయకులు శ్రీ చెన్నారెడ్డి, శ్రీ జి. చొక్కారావు శ్రీ పంతను కలుసుకున్నారు. అనంతరం శ్రీ పి. బసిరెడ్డి నాయకత్వాన 14 మంది ఆంధ్ర కాంగ్రెసు వేర్పాటు వాదులు శ్రీ పంతను కలుసుకొని రాష్ట్ర విభజన సమస్యపై తమ వాదనను పునరుద్ఘాటించారు. అనంతరం ఆంధ్ర ప్రాంతానికి చెందిన 36 మంది శాసనసభ్యులు శ్రీ పంతను కలుసుకొని రాష్ట్ర సమస్య పరిష్కారానికై తమ ప్రతిపాదనలను వివరిస్తూ ఆయనకు ఒక వినతిపత్రం సమర్పించారు. నేటి ఉదయం మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు శ్రీ పంతతో దాదాపు గంటసేపు చర్చలు జరిపారు. తమ చర్చల వివరాలను ఆయన పత్రికా ప్రతినిధులకు వెల్లడించలేదు.

సహకారానికి శ్రీ చెన్నారెడ్డి హామీ

ఆ తర్వాత ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస ఫోరం అధ్యక్షుడు శ్రీ చెన్నారెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ చొక్కారావు వేర్వేరుగా శ్రీ పంతను కలుసుకున్నారు.

"మీరు ఏ ప్రాతిపదికపై శ్రీ పంతతో చర్చలు జరిపా"రని పత్రికా ప్రతినిధులు శ్రీ చెన్నారెడ్డిని ప్రశ్నించగా "ప్రత్యేకంగా ఏదీ లేద" అని ఆయన సమాధానమిచ్చారు.

అయితే రాష్ట్రం నేడు ఎదుర్కొంటున్న రాజకీయ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధించటంలో కేంద్ర నాయకులకు తన పూర్తి సహకారం వుండగలదని శ్రీ చెన్నారెడ్డి శ్రీ పంతకు హామీయిచ్చినట్లు తెలుస్తున్నది. రాష్ట్ర సమస్యకు "అతుకుల బొంత" వంటి ఏ పరిష్కార పథకమైనా తిరిగి రాష్ట్రంలో గందరగోళ పరిస్థితికి మాత్రమే దారితీయగలదని ఆయన శ్రీ పంత్‌తో చర్చల సమయంలో హెచ్చరించారు. ఏ పథకమైనా రెండు ప్రాంతాల లోని ప్రజల ఆమోదాన్ని పొందినట్లయితేనే జయప్రదంగా అమలు జరపటం సాధ్యం అవుతుందని ఆయన స్పష్టం చేశారు.

తెలంగాణా కాంగ్రెసు సమైక్య వాదులలో "పూర్తి లొంగుబాటుదారులు" "పాక్షిక లొంగుబాటుదారులు" సూచిస్తున్న రెండు పథకాలు, తెలంగాణా ప్రజలకు ఏ మాత్రం ఆమోదకరం కాజాలదని కూడా శ్రీ చెన్నారెడ్డి శ్రీ పంత్‌కు స్పష్టం చేశారు.

రాష్ట్ర సమస్యను పరిష్కరించడానికి ముందుగా "తగినవాతావరణం" సృష్టించాలని శ్రీ చెన్నారెడ్డి ఉద్ఘాటిస్తూ ఆ విషయంలో తాము కేంద్ర నాయకులకు పూర్తిగా తోడ్పడగలమని హామీ యిచ్చారు.

రాష్ట్రంలో ఒక సంవత్సరం పాటు ఏ పరిష్కార పథకాన్నీ అమలు జరపకుండా ఆ తర్వాత ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని తాను శ్రీ పంత్‌కు సూచించినట్లు శ్రీ చెన్నారెడ్డి పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు. శ్రీ పంత్ కృషి ఫలప్రదం కావాలనే తాను ఆకాంక్షిస్తున్నట్లు శ్రీ చెన్నారెడ్డి ఉద్ఘాటిస్తూ, "అయితే అది కేవలం నామమాత్రంగా కాక, సుస్థిరమైనదిగా ఉండాలి" అని అన్నారు.

రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన వలన రాజకీయ రంగంలో సత్ఫలితాలేవీ లభించలేదని శ్రీ చెన్నారెడ్డి అన్నారు. కనీసం కొంత కాలం తర్వాత నైనా ప్రజాభిప్రాయ సేకరణకు కేంద్రం అంగీకరించినట్లయితే, ఈలోగా ప్రజా ప్రతినిధుల ప్రభుత్వం ఏర్పాటుకు తాము తగ్గగలమని, సమైక్యతావాదులు, వేర్పాటు వాదులతో సంయుక్తంగా మంత్రి వర్గం ఏర్పాటు చేయవచ్చునని శ్రీ చెన్నారెడ్డి వివరించారు.

శ్రీ పంత్‌తో తాను చెప్పదలచిన దంతా చెప్పానని, తాను తిరిగి ఆయనను కలుసుకొనటం లేదని శ్రీ చెన్నారెడ్డి చెప్పారు.

శ్రీ బసిరెడ్డి ప్రభృతుల చర్చలు

ఆంధ్ర కాంగ్రెస్ వేర్పాటు వాదులు శ్రీ బసిరెడ్డి నాయకత్వాన శ్రీ పంత్‌నుకలుసుకొని, రాష్ట్ర విభజన ఒక్కటే ప్రస్తుత సమస్యకు పరిష్కార మార్గమని పునరుద్ఘాటించారు.

అన్ని వర్గాలవారికి ఆమోదకరమైన పరిష్కార మార్గాన్ని రాష్ట్ర నాయకులే కనుగొనాలని శ్రీ పంత్ తమకు స్పష్టం చేసినట్లు శ్రీ బసిరెడ్డి పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ తెలియజేశారు. రాష్ట్రంలో ప్రజాభిప్రాయ సేకరణ విషయంగాని, ప్రజా ప్రతినిధుల ప్రభుత్వం ఏర్పాటు విషయంగాని, తాము శ్రీ పంత్‌తో చర్చించలేదని ఆయన వెల్లడించారు.

రాష్ట్ర సమస్యకు పరిష్కారంపై మీరు ఆశాభావంతో ఉన్నారా అని ఒక విలేఖరి ప్రశ్నించగా, "మేము ఎన్నడూ ఆశ లేకుండా లేము" అని శ్రీ బసిరెడ్డి అన్నారు. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలోని సమైక్యతా వాదులు ప్రతిపాదిస్తున్న వివిధ పథకాలను తాము గమనిస్తూనే ఉన్నామని శ్రీ బసిరెడ్డి అన్నారు. అయితే ఆ పథకాలతో తమకు సంబంధం లేదని, ప్రజాభిప్రాయం ప్రకారం రాష్ట్ర విభజననే తాము కోరుతున్నామని, శ్రీ బసిరెడ్డి ప్రభృతులు శ్రీ పంత్‌కు స్పష్టం చేశారు.

తెలంగాణా ప్రాంతానికి చెందిన వేర్పాటు వాదులు శ్రీ ఎస్. బి. గిరి, శ్రీ పి. సత్యనారాయణరావు (ఎం. పి. లు) శ్రీ పి. జనార్దన రెడ్డి (ఎం. ఎల్. ఎ.) కూడా నేడు శ్రీ పంత్‌ను కలుసుకుని తక్షణమే రాష్ట్ర విభజన ఒక్కటే సమస్యకు పరిష్కార మార్గమని పునరుద్ఘాటించారు. అందరికీ ఆమోదకరమైన, శాశ్వత పరిష్కార పథకం కొరకై అన్ని వర్గాల ప్రతినిధులతో ఢిల్లీలో రవుండ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలని తాము శ్రీ పంత్‌కు సూచించినట్లు శ్రీ సత్యనారాయణరావు పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

శాసనసభ్యుడు శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. ఎం. హాషిం కూడా శ్రీ పంత్‌ను కలుసుకున్నారు.

పి. సి. సి. మాజీ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్, మాజీ మంత్రులు శ్రీ సిద్దారెడ్డి, శ్రీ కె. విజయభాస్కరరెడ్డి, శ్రీ రొండా నారపరెడ్డి మొదలైన వారు కూడా శ్రీ పంత్‌ను కలుసుకున్నారు.

ఆంధ్రప్రాంతంలోని సమైక్యతా వాదులలో పూర్తిగా ఏకాభిప్రాయం ఉన్నదని ఇక రాష్ట్రంలోని సమైక్యతావాదు లందరిలో ఏకాభిప్రాయం సాధించవలసిన బాధ్యత తెలంగాణాలోని సమైక్యతా వాదులపైనే ఉన్నదని శ్రీ ఇస్మాయిల్ శ్రీ పంత్‌కు స్పష్టం చేశారు.

రాష్ట్ర సమస్యకు శాశ్వత పరిష్కారం అవసరమని శ్రీ విజయభాస్కరరెడ్డి శ్రీ పంత్‌తో ఉద్ఘాటించారు.

మాజీ మంత్రులు శ్రీ దేవానందరావు, శ్రీ పి. మహేంద్రనాద్, శ్రీ భీమరావు విన్న రాత్రి శ్రీ పంత్‌ను కలుసుకున్నారు.

పి. సి. సి. పునర్నిర్మాణం ఆవశ్యకత

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల నాయకులు శ్రీ చదలవాడ వెంకట్రావు, శ్రీ జి. నారాయణరావు గౌడ్, శ్రీ విద్యాసాగర్ విన్న శ్రీ పంత్‌ను కలుసుకొని పి. సి. సి. ని సత్వరమే పునర్నిర్మించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.

రాష్ట్రంలో సాధారణ పౌరులందరూ రాష్ట్ర సమైక్యతనే కోరుతున్నారని వీరు తమ వినతిపత్రంలో తెలియజేశారు.

ఉభయ ప్రాంతాలలోని సమైక్యతా వాదులు వేర్పాటు వాదులు సమావేశమై రాష్ట్ర సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనడానికి కృషి చేయాలని వీరు సూచించారు.

శ్రీ పంత్ విన్న, నేడు రాష్ట్రంలోని వివిధ వర్గాల నాయకు లనేకమందితో చర్చలు జరిపినప్పటికీ రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిలో ఏమాత్రం మార్పు కనిపించడం లేదు. వేర్పాటు వాదులు, సమైక్యతా వాదులు కూడా తమ పూర్వపు వైఖరినే ఆయనముందు పునరుద్ఘాటించటం జరిగింది.

రాష్ట్రంలోని వెనుకబడిన అన్ని ప్రాంతాలకు ఒకే అభివృద్ధి బోర్డు

జంటనగరాలలోని 33 మంది న్యాయవాదుల సూచన

హైదరాబాద్, జూన్ 12: ఆంధ్రప్రదేశ్ సమైక్యతను బలపరుస్తూ, దానిని పరిరక్షించడానికి కొన్ని సూచనలు చేస్తూ, కొందరు మహిళా న్యాయవాదులతో సహ 33 మంది న్యాయవాదులు నేడొక సంయుక్త ప్రకటన చేశారు. వారంతా జంట నగరాలకు చెందిన వారు.

రాష్ట్ర సమైక్యతకు పెద్ద అవరోధాలుగా వున్న వాటిలో తెలంగాణా ప్రాంతీయ సంఘం, తెలంగాణా ప్రాంతీయ బడ్జెట్, ముల్కీ నిబంధనలని ఈ న్యాయవాదులు పేర్కొన్నారు.

ప్రాంతీయ సంఘం గూర్చి వారు తమ ప్రకటనలో రాష్ట్రం అంతటాగల వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఒకే అభివృద్ధి బోర్డును ఏర్పాటుచేయాలని వారు తమ సంయుక్త ప్రకటనలో సూచించారు.

సర్వీసుల విషయం ప్రస్తావించి వారు వాంఛూ కమిటీ సిఫారసులను అమలు జరపాలని, నాన్ గెజిటెడ్ ఉద్యోగాలన్నీ జిల్లా స్థాయిలోనే భర్తీచేసి వికేంద్రీకరణ జరగాలని వారు సూచించారు.

విద్యాసంస్థలు

జంట నగరాలలో ముఖ్యమైన సమస్యను ప్రస్తావించి కావలసినన్ని విద్యా సంస్థలను నెలకొల్పాలనీ, ప్రత్యేకంగా ఒక ప్రాంతం వారికి అనిగాక అన్ని ప్రాంతాలవారికినీ "యోగ్యత" ప్రాతిపదికగా చేర్చుకోవాలనీ వారు సూచించారు.

రాష్ట్రం అంతటికూ సంబంధించిన సచివాలయం, డిపార్టుమెంటుల అధిపతుల ఎన్నికకు యోగ్యతను మాత్రమే గుర్తించాలని ప్రాంతీయ దృష్టి పనికిరాదని, పబ్లిక్ సర్వీసు కమిషన్ మాత్రమే ఈ ఎన్నికచేయాలని న్యాయవాదులు సూచించారు.

ప్రభుత్వం నిర్వహించే సంస్థల లోనూ, చట్ట బద్ధమైన కార్పొరేషన్‌లలోనూ కూడా నియామకాలు యోగ్యతను అనుసరించే వుండాలని న్యాయవాదులు తమ ప్రకటనలో పేర్కొన్నారు. రు 500లు వరకూ జీతం స్కేలుగల ఉద్యోగాలలో రాష్ట్రానికి చెందిన వారినే నియమించాలని వారు సూచించారు.

ఈ ప్రకటనపై శ్రీయుతులు సి. సీతారామయ్య, ఎస్. రామచంద్రరావు, సి. మల్లారెడ్డి, ఎస్. నరసింగరావు, వేదాంతరావు, ఎస్.ఎల్. చెన్నకేశవరావు, సి. మల్లికార్జునరావు, వి. జగన్నాధరావు, జి. భాస్కరరావు, దశరథ రామయ్య, సి. పూర్ణయ్య, డి. నాగ శేషయ్య, ఎస్. రామ మూర్తి, మహ్మద్ ముకరముద్దీన్, ఎం. శ్రీనివాసరావు, వాజిరుద్దీన్‌మాహే, రాజశేఖర్ రెడ్డి, కుమారి సి. సుశీలాదేవి, కుమారి కె. సరళాదేవి, ఇ. ఎల్లారెడ్డి, సోమయాజులు, జి.వి. సూర్యనారాయణ, ఎం. ఎస్. రావు, ఎ. లక్ష్మణరావు, బి. శ్రీనివాస మూర్తి, కె.ఎఫ్. బాబా, ఎం.బి. రామశర్మ, వై.బి. నారాయణ, ఎ.ఎం. శ్రీనివాస రంగాచారి, జె. ఈశ్వర్ పర్షాద్, ఎ. సి. లక్ష్మణాచారి సంతకాలు చేశారు.

శ్రీ పంత్‌కు వాణిజ్యవేత్తల విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 12: జంటనగరాలకు చెందిన 20 వాణిజ్యసంస్థల ప్రతినిధులు నేడు కేంద్ర హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె.సి. పంత్‌కు ఒక విజ్ఞాపన పత్రం సమర్పిస్తూ సమైక్యతావాదుల మధ్య ఐక్యభావాన్ని శీఘ్రంగా తెచ్చే కృషి చేయవలసిందని తద్వారా రాష్ట్రంలోని ప్రస్తుత క్లిష్ట పరిస్థితిని తొలగించవలసిందని కోరారు. రాష్ట్రపతి పాలన అమలులో వున్నప్పటికీ ప్రజల కష్టాలు తీరలేదని, ప్రజా ప్రభుత్వమే వీటిని పరిష్కరించగలదని అన్నారు. త్వరలో యిది జరగని పక్షంలో విషాదకర పరిణామాలు సంభవిస్తాయని హెచ్చరించారు.

హైదరాబాద్ నగరానికి స్వేచ్ఛామండలం ప్రతిపత్తి

తెలంగాణావారికి నష్టమని శ్రీ రాజలింగం ప్రకటన

హైదరాబాద్, జూన్ 12: హైదరాబాద్ నగరాన్ని స్వేచ్ఛామండలంగా ప్రకటించినట్లయితే, రాజధాని నగరంలో వచ్చే కీలకమైన ఉద్యోగాలు, ఇతర ఉద్యోగాలలో ఎక్కువ శాతం తెలంగాణా వారికి దక్కకుండా పోతాయని హైదరాబాద్ సర్వీసుల సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ ఎం.రాజలింగం నేడు యిక్కడ ప్రకటించారు.

జంటనగరాలలో ఆంధ్రులు ద్వితీయ శ్రేణి పౌరులుగా పరిగణింపబడుతున్నారనడం ఆధారం లేనట్టి ఆరోపణ అనీ, 1956 నవంబరు 1వ తేదీ నుండి ఆంధ్రులు రాష్ట్ర పరిపాలనలోనూ ఇతరత్రాను రాజధానిలో ప్రధానమైన పదవులను నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు.

భారతదేశంపైన దాడి ఆత్మహత్యా సదృశం

పాకిస్తాన్‌కు జగ్‌జీవన్‌రాం హెచ్చరిక

ఖుత్, జూన్ 12: పాకిస్తాన్ సైనిక దళాలు మరోసారి భారతదేశంపై దాడి చేసేందుకు పూనుకున్నట్లయితే వారికి తగిన విధంగా జవాబివ్వటమే కాకుండా వారి భూభాగంలోనే గుణపాఠం చెప్పటం జరుగుతుందని రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ హెచ్చరించారు. విన్న ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ఆయన సరిహద్దు ప్రాంతాలలోని ప్రజలకు పూర్తి రక్షణ యివ్వబడుతుందని, సిమ్లా ఒడంబడికను భారతదేశం తూ.చ. తప్పకుండా పాటించగా పాకిస్తాన్ అంతర్జాతీయ న్యాయస్థానానికి పోయి దీని భగ్నపరుస్తున్నదని చెప్పారు. సరిహద్దు భద్రతా దళం వారు సర్వసన్నద్ధులై వుండి ఎట్టి అవాంతర పరిస్థితినైనా ఎదుర్కోవాలని ఉద్బోధించారు.

'భారత్ టెలివిజన్' సెట్ విడుదల

న్యూఢిల్లీ, జూన్ 12: పూర్తిగా భారత దేశంలోనే తయారైన 'భారత్ టెలివిజన్' సెట్‌ను రక్షణమంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ విన్న మార్కెట్‌కు విడుదలచేశారు.

హైదరాబాద్‌లోని హిందూస్తాన్ ఏరోనాటిక్స్ సంస్థ సాంకేతిక సహకారంతో ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమల అభివృద్ధి సంస్థ ఒక ప్రైవేట్ రంగంసంస్థకలిసి సమష్టి రంగంలో ఈ టెలివిజన్ సెట్ల ఉత్పత్తి సంస్థను నెలకొల్పారు.

పోటుమెరక గ్రామంలో 65 ఇళ్ళు దగ్ధం

రేపల్లె, జూన్ 12: రేపల్లెకు పది మైళ్ల దూరంలో వున్న పోటుమెరక గ్రామంలో జూన్ 9వ తేదీన అగ్నిప్రమాదం జరిగి 65 ఇళ్లు దగ్ధమయ్యాయి.

వడ్లపూరులకు మట్టివూసి వున్నందున 25 బస్తాలధాన్యం నష్టమైంది. రు1,500 ల కరెన్సీ, 400 బళ్ళ గడ్డివాములు, రెండు ఎడ్లబళ్ళ వగైరా కాలిపోయాయి. ఈ ప్రమాదంలో ఒక లక్ష రూపాయల విలువ వరకు ఆస్తి నష్టం జరిగి వుండవచ్చునని అధికారులు అంచనా వేశారు. ఇద్దరికి ఒళ్ళు కాలింది. తెనాలి నుండి అగ్నిమాపక దళం వచ్చి మంటలను ఆర్పివేసింది.

తాలూకా అభివృద్ధి సంఘం ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి

పోటుమెరక గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇళ్ళు, ధాన్యం—కరెన్సీ పోగొట్టుకుని రైతులు, తదితర ప్రజలు చాలా కష్టాలకు లోనైనారని—వారినుండి చెల్లించవలసిన శిస్తులు, ఋణాలను వసూలు చేయడం ఆపించాలని, తాత్కాలికంగా గృహాలను నిర్మించుకోవడానికి దగ్గరలోగల హొళ్లగుంట అడవి నుండి కొంత కలప తెచ్చుకోవడానికి అనుమతి యిప్పించాలని రేపల్లె తాలూకా అభివృద్ధి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ.వి. ఎస్ ఆర్ ఆంజనేయులు ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి చేశారు. (మ.వి)

ఒలింపిక్ కమిటీ మాజీ అధ్యక్షుని వివాహం

చికాగో, జూన్ 12: అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ మాజీ అధ్యక్షుడు 85 సంవత్సరాలవృద్ధుడు శ్రీ అవెరిబ్రాండేజ్, జర్మన్ రాజవంశానికి చెందిన 37 సంవత్సరాల వేరియన్ ప్రిన్‌సెస్‌రూవ్‌ను వివాహం చేసుకోనున్నారు. మిస్ రూస్ 1972 మ్యూనిచ్ ఒలింపిక్స్‌లో హోస్టెస్‌గా పనిజేసింది.

విశాఖపట్నం అభివృద్ధికి మెట్రోపాలిటన్ కౌన్సిల్

-శ్రీ వి. శ్రీనివాసాచారి సూచన

విశాఖపట్నం, జూన్ 12: అభివృద్ధి చెందుతున్న ఇతర నగరాలవలెనే విశాఖపట్నానికి కూడా మెట్రోపాలిటన్ అభివృద్ధి మండలి ఏర్పాటు చేయవలసిన అవశ్యకతను గురించి మున్సిపల్ పరిపాలనా శాఖ డైరెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి నేడిక్కడ పత్రికా విలేఖరుల గోష్టిలో చెప్పారు.

ఆయన యిక్కడ రెండురోజులు పర్యటించిన తరువాత మాట్లాడుతూ, సమగ్రంగా విశాఖపట్నం అభివృద్ధి చెందటానికి వీలుగా తాను ఈవిషయంలో ప్రభుత్వానికి సిఫార్సు చేశానని శ్రీ శ్రీనివాసాచారి అన్నారు.

పై అవసరాలను తీర్చడానికి యిప్పుడు ఉన్న టవున్‌ప్లానింగు ట్రస్టును విస్తరింపచేయడం, పునర్నిర్మించడం ఎంతవరకు ఉపయోగపడతాయో పరిశీలించ వలసి ఉన్నదని ఆయన అన్నారు.

జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. ఎన్. ఆచంటతో కలసి శ్రీ శ్రీనివాసాచారి నెహ్రూబజార్, స్టేషన్ రోడ్డు, బస్సుస్టాండ్, స్టేడియం మైదానం మున్నగునవి చూశారు.

పట్టణంలో పరిశ్రమల వల్ల ఏర్పడే కలుషిత వాతావరణాన్ని గూర్చి ప్రస్తావిస్తూ ప్రజల ఆరోగ్య రక్షణకు ఘన, ద్రవ, వాయు రూపాలలో వచ్చే చెత్తా చెదారాన్ని తొలగించడానికి పరిశ్రమల శాఖ, పురపాలక సంఘం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, లైసెన్సులలోనే కలుషిత వాతావరణాన్ని నిరోధించడానికి వీలుగా కొన్ని నిబంధనలను పేర్కొనాలని ఆయన అన్నారు.

భూగర్భ డ్రెయినేజి పథకం ఇదివరకే మంజూరు అయినదని, ప్రజారోగ్య మున్సిపల్ అధికారులు దానిని అమలుచేయడానికి ప్రాధాన్యం యివ్వాలని ఆయన సూచించారు.

అక్రమ నిర్మాణాలను తొలగించడానికి ప్రాధాన్యం యిచ్చి పట్టణాన్ని సుందరంగా తీర్చి దిద్దడానికి శ్రద్ధ వహించాలని ఆయన చెప్పారు. గుంటూరులో వలెనే విశాఖ స్టేడియం నిర్మాణానికి రాఫిల్‌ను నడపాలని ఆయన సూచించారు.

కౌన్సిల్ పదవీకాలం

జూన్ 30 వ తేదీ నాటికి విశాఖపట్నం మున్సిపల్ కౌన్సిల్ పదవీకాలంపూర్తి అవుతున్నందున దాని భవిష్యత్తును గురించి ప్రశ్నించగా, రాష్ట్రంలో ఇంకా కొన్ని మున్సిపాల్టీల పదవీకాలం కూడా ఆనాటికి ముగియనున్నదని, ప్రభుత్వం ఆవిషయాన్ని పరిశీలిస్తున్నదని శ్రీ శ్రీనివాసాచారి అన్నారు.

మాజీ కౌన్సిలర్ శ్రీ ఎస్. సూర్యారావు, మరి కొందరు మాజీ కౌన్సిలర్లు కౌన్సిల్‌ను రద్దుచేసి, స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలని కోరారు.

ఇన్‌చార్జి మున్సిపల్ ఛైర్మన్ శ్రీ ఎన్. ఆళ్వార్‌దాసు డైరెక్టర్‌ను భూగర్భ డ్రైనేజి స్కీము త్వరగా పూర్తి అయ్యేట్లు తోడ్పడ వలసిందిగా కోరారు.

పునరావాసకల్పనకు రు. 78 లక్షలు

పునరావాస శాఖ కమిషనర్ శ్రీ శ్రీనివాసాచారి విలేఖరులతో విశాఖపట్నం జిల్లాలోని 7 వేలమంది బర్మా శరణార్థి కుటుంబాలకు యిప్పటి కప్పుడే రు. 78 లక్షలు ఖర్చు చేసినదని చెప్పారు.

బర్మా ఆంధ్ర కాందిశీకుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. అర్జునరావు, పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎం. వెంకటేశ్వర్లు కమిషనర్‌కు సమర్పించిన విజ్ఞప్తిలో వ్యాపారానికి రు. 5 వేల నగదు, యింటి వసతి, పిల్లలకు ఉచితవిద్య మున్నగునవి ఏర్పాటు చేయాలని కోరారు. (మ. వి)

రాష్ట్రంలో కొత్తరైలు మార్గాలకు విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 12: ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రయాణీకుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్.ఎస్. కృష్ణాజీ రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖండూభాయిదేశాయికి సమర్పించిన విజ్ఞప్తిలో స్వాతంత్ర్యం వచ్చాక ఆంధ్రలో ఒక్క కొత్త రైలు మార్గాన్ని కూడా నిర్మించలేదని పేర్కొన్నారు.

కాకినాడ—పిఠాపురం, ఏలూరు—గుడివాడ బందరు నుండి రేపల్లెకు పులిగెడ్డ మీదుగా మూడు రైలు మార్గాలను కేంద్రానికి సిఫారసు చేయవలసినదిగా శ్రీ కృష్ణాజీ గవర్నర్‌ను కోరారు.

ఆర్.టి.సి. అంతర్‌రాష్ట్ర సర్వీసులు ప్రారంభించి ప్రజలకు సేవ చేస్తున్నదని శ్రీ కృష్ణాజీ అన్నారు.

గ్రహబలం

14-6-73 గురువారం

శ్రీ ప్రమాదీచ జ్యేష్ఠ శుద్ధ, చతుర్దశి రాత్రి 11—20కు, అనూరాధ రాత్రి 8—45కు, రవి మిథున రాశి ప్రవేశం తెల్లవారుజామున గం.4కు, ఈరోజు ప్రయాణాదికార్యములు విడువుట మంచిది.

మేషం: వ్యయ ప్రధాన ఉన్నా ప్రతికార్య క్రమాలు ఫలిస్తాయి. శత్రువుల బలం లొంగి పోతారు. వ్యవహారాలు విజయవంతంగా వుంటాయి. వృత్తిలో ప్రోత్సాహం, ప్రయాణ సూచన సంభవం.

వృషభం: కుటుంబ ఆర్థిక సమస్య లుంటాయి. స్త్రీ సంబంధమైన అనారోగ్యం, బాధలుండవచ్చు. మీ మాటలలో పొరపాట్లు దొర్లనీయకండి. మృగశిర వారికి ఓర్పు అవసరం.

మిథునం: ఆరోగ్యం క్షీణిస్తుంది. వాత సంబంధమైన బాధలుంటాయి. బరువు బాధ్యతలు గల కార్యక్రమాలు అధికంగా వుంటాయి. వృత్తిలో పోటీవున్నా ప్రోత్సాహం సంభవం. మృగశిరవారికి ఓర్పు మంచిది.

కర్కాటకం: త్రిప్పట—శ్రమ గల దూర ప్రయాణాలు—వ్యయ ప్రయాణాలుగల వ్యవహారాలు — విసిగించే వృత్తి ఉద్యోగాలు, విఘ్నాలు, శత్రు చోరబాధలు, ప్రయాణాలలో ప్రమాదాలు సంభవం. జాగ్రత్త సూచన.

సింహం: కళత్ర మూలకమైన సమస్యలు కొన్నివుంటాయి. ప్రయత్నాలకు ఆటంకాలున్నా క్రమానంతరం వృత్తిలో ఫలితం వుంటుంది.

కన్య: వృత్తి ఉద్యోగాలలో అధికారులతో అభిప్రాయ భేదాలకు లోనవుతారు. కార్య విఘ్నాలను ఎదుర్కోనవలసి వుంటుంది. చిత్త వారికి ఓర్పు అవసరం. ముఖ్యవ్యవహారాలు వాయిదా వేయండి.

తుల: మీ ఆలోచనలు తారు మారు కావచ్చు. ఆందోళన హెచ్చుగా వుంటుంది. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. బంధు, మిత్రులతో అభిప్రాయభేదాలకు గురిఅవుతారు. మెలకువ మంచిది.

వృశ్చికం: విఘ్నాలు, శత్రు, చోరాది, భయాలు ప్రయాణాలలో ప్రమాదాలు ఏర్పడే సూచనలున్నాయి తిప్పట—శ్రమగల వ్యవహారాలు —వృత్తి ఉద్యోగాలలో బరువు బాధ్యతలు, ఆరోగ్యభంగం సంభవం. అనూరాధ వారికి ఎక్కువ జాగ్రత్త సూచన.

ధనుస్సు: కుటుంబ ఆరోగ్య ఆర్థిక సమస్యలుంటాయి. ముఖ్య వ్యవహారాలు వాయిదా వేయండి. ప్రతిపని ఆలస్యం కావచ్చు. ప్రయాణాలలో మెలకువలవహించండి.

మకరం: శత్రువులు పలాయన మంత్రం పఠిస్తారు వ్యవహారాలు విజయవంతంగా వుంటాయి. ఋణ విమోచనం కార్యసిద్ధి వృత్తి ఉద్యోగాభివృద్ధి సంభవం.

కుంభం: సంతాన వర్గంవారి సమస్యలు వేధిస్తాయి. వృత్తి ఉద్యోగాలు భారంగా వుంటాయి. ఆందోళన, విత్తభంగం, ఆరోగ్యభంగం, ఆశాభంగం సంభవం. జాగ్రత్త సూచన.

మీనం: బంధు, మిత్రుల సమస్యలు, అభిప్రాయ భేదాలు, సుఖ శాంతులకు తాపత్రయం, స్థిరాస్తి వ్యవహారాలున్నా వృత్తిలో పోటీవున్నా ఆర్థిక లోపం రాదు.

అహ్మద్‌నగర్ సమీప గ్రామంలో బాష్పవాయు ప్రయోగం

మంత్రిపై ఘెరావో చేసిన ప్రజలను చెదరగొట్టడానికి పోలీసుల యత్నం

పూనా జూన్ 12 : నిన్న అహ్మద్‌నగర్ సమీపంలో వాంబోరి గ్రామం వద్ద మహారాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ స్టేట్ మంత్రి శ్రీ డి. టి. రూపవతేను ఘెరావ్ చేసిన ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు లాటీచార్జీచేసి, బాష్పవాయువు ప్రయోగించినట్లు తెలుస్తోంది. 17 మంది పోలీసులు ఈ సందర్భంలో గాయపడ్డారు.

రాతి దెబ్బ తగిలిన ఒక పోలీస్ స్పృహ కోల్పోయాడు. మూలా డామునుంచి వంబోరి ప్రాంతంలోని 30 వేల ఎకరాల భూమికి ప్రత్యేకంగా కాలువ త్రవ్వాలని ప్రదర్శకులు కోరుతున్నారు. మంత్రి గాయపడకుండా తప్పించుకోగలిగారని అహ్మద్‌నగర్ డి. ఎస్. పి. తెలియ జేశారు. సుమారు 2500 మంది ప్రదర్శకులు రోడ్డుపై బైఠాయింపు జరిపారు. వీరిలో స్త్రీలు కూడా ఉన్నారు. దీనివల్ల ఆరుగంటలసేపు రాకపోకలకు అంతరాయం కలిగింది.

నక్సలైట్లకు మానసిక చికిత్స

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ పథకం

కలకత్తా, జూన్ 12: పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ప్రస్తుతం విచారణలోవున్న నక్సలైట్లు, సంఘ విద్రోహకర ఖయిదీలను మానసిక పరీక్ష చేయించాలని భావిస్తున్నట్లు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ రంజిత్ గుప్తా చెప్పారు. ఇక్కడ జరిగిన ఒక సెమినార్ లో మాట్లాడుతూ ఆయన కేంద్ర ప్రభుత్వం మానసిక తత్వశాస్త్ర నేత్తలు కూడిన ఒక బృందాన్ని పంపుతున్నదని, వారు నక్సలైట్లు సంఘవిద్రోహక శక్తులను పరిశీలించి వారు తిరిగి సంఘంలో చేరేటందుకు సూచనలు చేస్తారని చెప్పారు.

గూఢచారి కారిగన్ — విలియమ్సన్, ఆర్చి గుడ్విన్



'కేవలం కాంగ్రెస్‌పార్టీ సమస్యగా 'పరిగణించడం శోచనీయం'

శ్రీ పంత్ దౌత్యంపై శ్రీ తెన్నేటి విశ్వనాథం విమర్శ

విశాఖపట్నం, జూన్ 12: ఢిల్లీ నాయకులు ఆంధ్రప్రదేశ్ సమస్య పరిష్కారం బాధ్యతను 'కేవలం కాంగ్రెస్ పార్టీకి, పార్టీ నాయకులకు పరిమితం చేసినంతకాలం యీ వ్యవహారంలో వారు విజయం సాధించలేరని, జై ఆంధ్రఫ్రంటు ప్రిసీడియం మెంబరు శ్రీ తెన్నేటి విశ్వనాథం శ్రీ పంత్ హైదరాబాద్‌లో జరిపిన చర్చలపై వ్యాఖ్యానిస్తూ అన్నారు.

ప్రధాని రూపొందించే పథకానికి, హైదరాబాద్‌లో రూపొందించే పరిష్కారానికి పెద్దగా తేడా ఉండదని, ఆయన స్పష్టం చేశారు.

నిజంగా ప్రధాని ప్రజాస్వామ్యవాది అయితే ఈ 'సమస్యకు పరిష్కారం రాష్ట్ర విభజనే' అనే ధ్వనికరిస్తూ జనవరి 20న 85 మంది కాంగ్రెసు ఎం. ఎల్. ఏ. లు, జిల్లా పరిషత్తు అధ్యక్షులు, ఇండిపెండెంటు ఎం. ఎల్. ఏ. లు తమ పదవులకు రాజీనామాలు యిచ్చినప్పుడే ఆమె యీ సమస్యను ప్రజాస్వామ్యపరంగా పరిష్కరించవలసి వుంది. కాని అలా జరగలేదు.

ఆంధ్రప్రాంతంలోనే కాక, తెలంగాణాలో కూడా అత్యధిక సంఖ్యాకులు రాష్ట్ర విభజనను కోరుతున్నారు. రాష్ట్ర ప్రజల అభీష్టం యింత స్పష్టంగా ప్రతిబింబిస్తున్న ప్రస్తుత తరుణంలో కూడా శ్రీ పంత్ హైదరాబాద్‌లో ఉండి 'రాష్ట్ర సమస్యకు పరిష్కారం హైదరాబాద్‌లో రూపొందానవడం' ఆయన పాతపాటే పాడుతున్నారనడానికి నిదర్శనం—అని శ్రీ విశ్వనాథం విమర్శించారు.

రాష్ట్ర ప్రతిష్టంభనను తొలగించడానికి శ్రీ పంత్ ఎవరిని ముందుకు రమ్మంటున్నారు? అని ప్రశ్నిస్తూ ఆయన "కేంద్రం యికనైనా" శషభిషలు మాని ఉభయ ప్రాంతాల ప్రజల అభీష్టానుసారం ఆంధ్రప్రదేశ్‌ను విభజించి, ప్రాంతంలోను, ఢిల్లీలోను ప్రశాంత పరిస్థితులు పునర్వ్యవస్థీకరించడం మంచిది"—అని హితవు చెప్పారు. (స. వి.)

కె. సి. పంత్ ప్రకటన

1 వ పేజీ తరువాయి

ఇక్కడే సాధింపబడాలని, ఆ విషయంలో దోహదం చేయ డానికి మాత్రమే తాను వచ్చానని శ్రీ పంత్ స్పష్టం చేశారు.

ప్రధాని ఆతృత

మామూలు పరిస్థితి పునరుద్ధరింపబడిన తర్వాత ఈ సంక్షోభాన్ని పరిష్కరించాలని ప్రధానమంత్రి చాలా ఆతృతతో వున్నారని, ఆ కారణంగానే ఆమె తనను ఇక్కడికి పంపారని శ్రీ పంత్ తెలియ జేశారు.

తను ఇక్కడికి రావడం వల్ల, కాంగ్రెస్ నాయకులతోను చర్చలు జరిపినందువల్ల ఒక పరిష్కారం కనుగొనడానికి వీలు కలుగుతుందని ఆయన ఆశాభావంతో వున్నారు.

'ప్రజాభిప్రాయ సేకరణ ప్రసక్తి లేదు'

రాష్ట్ర సమస్యను పరిష్కరించడానికి ప్రజాభిప్రాయాన్ని సేకరించే ప్రసక్తి లేదని శ్రీ పంత్ స్పష్టం చేశారు. ప్రజాభిప్రాయం ఏమిటో తెలుసుకోడానికి అనేక పద్ధతులు, విధానాలు వున్నాయి. వాస్తవానికి ప్రజల భావాలను, శ్రేయస్సును కేంద్రం గుర్తించింది. అందుకనే అన్ని ప్రాంతాల వారికి ఆమోదకరమైన సుస్థిర పరిష్కారాన్ని కనుగొనడానికి చాలా జాగ్రత్తగా కృషి చేయడం జరుగుతున్నది. ఈ సమస్య పరిష్కార సాధనలో అన్ని వర్గాల వారు ఒక ఏకాభిప్రాయానికి రాగలరన్న ఆశాభావాన్ని శ్రీ పంత వ్యక్తపరిచారు.

ఎన్. జి. ఒ. ల నాయకులు శ్రీ శ్రీరాములు, శ్రీ షే. బి. రామకృష్ణారావు నేడు శ్రీ పంత్‌ను కలుసుకొని, రాష్ట్రోద్యోగుల సమ్మెకు సంబంధించిన సమస్యల గురించి ఆయనకు తెలియజేశారు. ప్రస్తుత పరిస్థితి అంతా అగమ్య గోచరంగా వున్నదని, శ్రీ వి. సి రాఘవాచారి (ఎం. ఎల్. సి.), శ్రీ భవానీ ప్రసాద్ (కాంగ్రెస్ నాయకుడు) అన్నారు.

రాష్ట్రం సమైక్యంగా వుండాలని శ్రీయుతులు రేహమతఅలీ (ఎం. ఎల్. ఏ.); ప్రతాపరెడ్డి, కె. ఎం. ఖాన్, ఎస్. యాదగిరికోరారు; రాష్ట్ర ఖాదీబోర్డు అధ్యక్షుడు శ్రీ కె. రామచంద్రారెడ్డి, రాష్ట్ర వ్యవసాయ యూనివర్శిటీ అధ్యక్షుడు శ్రీ రామదేవరెడ్డి, శ్రీటి. వి. రాఘవులు కూడా, శ్రీ పంత్‌ను కలుసుకొన్నారు.

గిరిజన బాలబాలికలకు లలితకళలలో శిక్షణ

ప్రయోగాత్మక పథకం అమలు: శ్రీ శరీన్ వివరణ

హైదరాబాద్, జూన్ 12: గిరిజన బాలబాలికలలో తెలివితేటలు గల వారికి కళలలో ప్రత్యేకంగా శిక్షణ యివ్వడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక ప్రత్యేక పథకాన్ని చేపట్టింది

రాష్ట్ర గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్ విలేఖరులతో మాట్లాడుతూ—గిరిజన బాలలలో గల మేధాసంపదను, సంస్కృతిని అభివృద్ధి చేయడానికి వీలుగా ప్రయోగాత్మకంగా శ్రీకాకుళం జిల్లాలో గల సీతంపేట గిరిజన అభివృద్ధి ఏజెన్సీ బ్లాకులోనూ అదిలాబాద్ జిల్లాలో గల ఉట్నూరు గిరిజన అభివృద్ధి బ్లాకు శిక్షణ యివ్వడానికి ఎన్నిక చేసినట్లుగా చెప్పారు. చిత్రలేఖ, నృత్యం, సంగీతం యిట్టి శిక్షణ తరగతులను 3 నెలలు నిర్వహించారు. 39 మంది బాలలు ప్రత్యేకమైన తెలివితేటలు గల వారుగా కనుపించారు. వారికి ఆర్నెల్లు నిర్మాతంగా శిక్షణ యిస్తారు.

ఆంధ్ర సమైక్యవాదుల ప్రతిపాదనలు

1 వ పేజీ తరువాయి

ఏర్పాటు చేయాలని వీరు సూచించారు. ఉద్యోగులలో అసంతృప్తిని తొలగించి, ప్రభుత్వం న్యాయ దృష్టిపై వారికి విశ్వాసం కల్పించటం అత్యవసరమని వీరు ఉద్ఘాటించారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు వేర్వేరు బడ్జెట్ లెక్కలను చూపే ప్రస్తుతం విధానం ప్రజలలో అపోహలకు దారితీస్తున్నందున ఈ విధానాన్ని రద్దు చేసి, అన్ని జిల్లాల అభివృద్ధి వివరాలను స్పష్టంగా చూపే నూతన విధానం అమలు జరపాలని వీరు శ్రీ పంత్‌కు సూచించారు.

రాష్ట్ర సమైక్యతపై తమ ప్రగాఢ విశ్వాసాన్ని ఈ వినతిపత్రంలో కాంగ్రెస్ శాసన సభ్యులు పునరుద్ఘాటించారు. పరస్పర విరుద్ధమైన భావాలను ప్రకటించి, పరిష్కారాన్ని మరింత క్లిష్టతరం చేయటం తమ అభిమతం కానేకాదని వీరు స్పష్టం చేస్తూ, వివిధ సమస్యలపై తమ అభిప్రాయాలను వెల్లడించటం కొరకే తాము ఈ సూచనలను చేస్తున్నట్లు వివరించారు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వంపట్ల వీరు పూర్తి విశ్వాసం ప్రకటిస్తూ, రాష్ట్ర సమైక్యతకు, న్యాయసమ్మతమైన పరిష్కారంకొరకు కేంద్ర నాయకులు జరిపే కృషిలో తమ పూర్తి సహకారం ఉండగలదని హామీ ఇచ్చారు.

రాష్ట్రంలో ఇటీవల సాగిన "అపూర్వమైన ఉద్యమం" ప్రస్తుతం తగ్గిపోయి, తిరిగి ప్రశాంత పరిస్థితులు ఏర్పడినందున, సమస్యకు తగిన పరిష్కారం కనుగొనటానికి సరి అయిన సమయం ఆసన్నం అయిందని వీరు పేర్కొన్నారు.

ఈ వినతిపత్రంపై మాజీ మంత్రులు శ్రీయుతులు అనగాని భగవంతరావు, భాట్టం శ్రీరామమూర్తి, మండలి వెంకటకృష్ణారావు, ఆసం వెంకటరెడ్డి, సిహెచ్. దేవానందరావు, పి. వి. చౌదరి, జి. సోమశేఖర్, పెద్ది నాగేశ్వరావు, శ్రీమతి ఊవనం జయప్రద, పి. రాజగోపాలరెడ్డి, లుకలాపు లక్ష్మణదాసు, శాసన సభ్యులు శ్రీ కాజ రామనాథం, శ్రీ ఇ. అయ్యపురెడ్డి, సిహెచ్. హరిబాబు, వరకాల శేషావతారం, ఎం. ఆర్. డీస్, కె. నరసయ్య, జన్ని ముత్యాలు, డి. రామారావు, అసిఫ్‌పాషా, కోన ప్రభాకరరావు, శ్రీమతి టి. ఇ. ఎస్. ఆనందబాయి డాక్టర్ బి. కళావతి, వై. చెంచు రామయ్య, కె. సోమేశ్వరరావు, ఆర్. సీతారామయ్య, కె. శ్రీహరినాయుడు, ఎం. హమ్జా, ఎం. తులసీదాస్, శాసన మండలి సభ్యులు ఎ. ఆహసూన్‌ఖాన్, టి. జయ్యర్‌దాస్, ఎస్. పి. నాగిరెడ్డి, జి. కృష్ణమోహన్, శాసన సభ్యులు శ్రీ జి. ఆంజనేయులుశర్మ, జి. వీరారెడ్డి, ఎం. నాసర్‌బేగ్ సంతకాలు చేశారు.

"షరతులు లేని సమైక్యరాష్ట్రం" ప్రతిపాదనను ముందుగా తెలంగాణా ప్రాంతంలోని సమైక్యతావాదుల చేత ఆ తర్వాత వేర్పాటువాదుల చేత ఆమోదింపజేయవలసి ఉంటుంది" అని శ్రీ పంత్ వీరికి సలహా ఇచ్చారు.

'నైతిక బలాన్ని కోల్పోయిన రాజమల్లు'

తెలంగాణా గ్రామాభివృద్ధి అధికారుల సంఘం విమర్శ

హైదరాబాద్, జూన్ 12 : తెలంగాణా గ్రామాభివృద్ధి అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. హనుమంతరెడ్డి "రాష్ట్ర సమస్య పరిష్కారానికి తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ రాజమల్లు సూచించిన పంచసూత్ర పథకాన్ని తీవ్రంగా ఖండిస్తూ నేడిక్కడ పత్రికా ప్రకటన చేశారు.

ప్రధాని అప్పట్లో సూచించిన పంచసూత్ర పథకాన్ని విమర్శించిన శ్రీ రాజమల్లుకు యిప్పుడు యీ పథకాన్ని ప్రతిపాదించడానికి నైతికబలంలేదని, ఆయన స్పష్టం చేశారు.

కొన్ని షరతులలో రాష్ట్ర సమైక్యతను కోరిన ఆంధ్ర ప్రాంత సమైక్యతావాదులు యిప్పుడు బేషరతుగా సమైక్యతను కోరడం పట్ల ఆయన ఆశ్చర్యం ప్రకటించారు.

రాష్ట్ర విభజన లక్ష్యానికి అఘాతం కల్గించే ఎలాంటి చర్యలనైనా తెలంగాణా యువజనులు, ఉద్యోగులు ప్రతిఘటించడానికి సిద్ధంగా ఉన్నారని శ్రీ హనుమంతరెడ్డి హెచ్చరించారు.

త్రిభువన్ విమానాశ్రయంలో భద్రతా చర్యలు

ఖట్మండూ, జూన్ 12: భారతదేశం జలవంతంగా విమానాల మరలింపు విషయంలో నేపాల్‌ను గత రెండు సంవత్సరాలుగా హెచ్చరించటం జరుగుతున్నది. 1971 లో భారత విమానాన్ని పాకిస్తాన్‌కు మళ్లించిన తర్వాత త్రిభువన్ విమానాశ్రయంలో మరింతహెచ్చుగా భద్రతా చర్యలు అవసరమని భారత ప్రభుత్వం నేపాల్ అధికారులకు తెలిపింది. ఇటీవల కొన్ని నెలల క్రిందట బ్లాక్ డిసెంబర్ ముఠావారి బెదిరింపుల దృష్ట్యా మరోసారి భారతదేశం నేపాల్‌ను హెచ్చరించింది. దీని ఫలితంగా త్రిభువన్ విమానాశ్రయంలో కొన్ని చెకింగ్ బూత్‌లను ఏర్పాటుచేశారు. ఆదివారం సంఘటన తర్వాత రాయల్ నేపాల్ ఎయిర్ లైన్సు వారు భద్రతాచర్యలు మరింత కఠినంగా అమలు జరుపుతున్నారు.

బిరాట్‌నగర్ బ్యాంక్ కాషియర్ అరెస్టు

ఖాట్మండూ, జూన్ 12 : రాయల్ నేపాల్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని దారి మళ్లించి రు. 30 లక్షల అపహరణకేసులో సంబంధం గల వసంతభట్టారాయ్ బంధువు శ్రీ మరాన్ భట్టారాయ్‌ని నేడు పోలీసులు అరెస్టుచేశారు.

మదన్ భ ట్టారాయ్ నేపాల్ – రాష్ట్ర బ్యాంక్ బిరాట్‌నగర్ బ్రాంచిలో కాషియర్‌గా పనిచేస్తున్నారు.

ఆదివారంనాడు నేపాల్ విమానం నుండి దొంగిలించబడిన డబ్బు ఈ బ్యాంకుకు చెందినదే.

ఈ సంఘటనతో సంబంధం ఉన్నదన్న ఆరోపణపై యీవిధంగా అరెస్టు చేయడం యిదే మొదటిసారి.

శ్రీ మదన్‌భట్టారాయ్ తన బంధువైన వసంత భట్టారాయ్ అతని మిత్రులు నాగేంద్ర దుంగేల్, దుర్గాప్రసాద్‌సుబేదిలకు బ్యాంకు నుండి రు. 30 లక్షల సొమ్ము ఖాట్మండూకు ఫలానా విమానంలో వెళ్తున్నదని, వీరు ఆ విమానాన్ని బీహార్‌కు మళ్ళించి, సొమ్ముతో పరారీ కావాలని, సూచనలు యిచ్చినారన్న ఆరోపణపై ఆయనను అరెస్టు చేశారు.

ఇది యిలా ఉండగా యీ సంఘటన అనంతరం బీహార్ పోలీసులు రకరకాల ప్రయత్నాలు చేసి, కొన్ని ఆధారాలను సేకరించి ఈ విమానం మళ్లింపు గురించి తెలిసిన వారెందరినో క్రాస్ పరీక్షలు చేస్తున్నారు.

సరిహద్దులలో పోలీసుల గాలింపు చర్యలు

పాట్నా, జూన్ 12: నేపాల్ విమానాన్ని బలవంతంగా మళ్లించిన దుండగులు స్థావరం ఏర్పాటు చేసుకోవడానికి హిమాలయ పర్వత ప్రాంతంలో బీహార్, నేపాల్ సరిహద్దు పొడుగునా పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. బినోద్ ఆర్యాల్, మనోహర్ బరాల్ అనే వ్యక్తులు ఫోర్బెస్‌గంజ్ విమానాశ్రయంలో వీరిని కలిసినట్లు పోలీసులు వెల్లడించారు. యింతవరకు అరెస్టులేవీ జరగలేదు.

యు. పి. లో పరిణామాలపై సి. బి. గుప్తా విమర్శ

లక్నో, జూన్ 12 : ఉత్తర ప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన విధించడానికి చేస్తున్న ప్రయత్నాన్ని పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ సి. బి. గుప్తా నేడు తీవ్రంగా విమర్శించారు.

ఉస్మానియా కళాశాలలు తిరిగి ప్రారంభం

హైదరాబాద్, జూన్ 12: ఉస్మానియా విశ్వవిద్యాలయ కళాశాలలను వేసవి సెలవుల అనంతరం నేడు తిరిగి ప్రారంభించారు.

ప్రతి రైల్వే మండలానికీ వేర్వేరుగా సర్వీస్ కమిషన్‌లు

న్యూఢిల్లీ, జూన్ 11: దేశంలోని ప్రతి రైల్వే మండలానికీ వేర్వేరుగా సర్వీస్ కమిషన్ లను ఏర్పాటుచేయాలని రైల్వేశాఖ నిశ్చయించింది. ప్రస్తుతం 9 మండలాలకూ కలిపి మొత్తం 4 సర్వీస్ కమిషన్లు ఉన్నాయి.

ఈ నిర్ణయాన్ని అమలు జరపడంలో తొలిచర్యగా ఈశాన్య రైల్వే మండలానికి ఒక సర్వీసు కమిషన్‌ను ఏర్పాటుచేస్తారు. ప్రస్తుతం ఉత్తర రైల్వేమండలానికీ ఈశాన్య రైల్వేమండలానికీ కలిపి ఒకే సర్వీస్ కమిషన్ ఉన్నది.

ప్రస్తుత రైల్వే సర్వీసు కమిషన్‌ల కేంద్ర కార్యాలయాలు కలకత్తా, మద్రాసు, బొంబాయి, అలహాబాద్ నగరాలలో ఉన్నాయి. మొత్తం 9 మండలాలలో వియామకాలను ఈ నాలుగు సర్వీస్‌కమిషన్‌లే జరపవలసి వస్తున్నది.

రైల్వే సర్వీస్‌కమిషన్‌లలో పనిభారంపై ఇటీవలనే జరిగిన పరిశీలనను పురస్కరించుకొని ప్రతి రైల్వేమండలానికీ వేర్వేరుగా సర్వీస్‌కమిషన్‌లు అవసరమని రైల్వేశాఖ నిశ్చయించింది.

ముఖ్యంగా బీహార్‌లోని ఆదివాసులను రైల్వే సర్వీసులలోకి ఆకర్షించే దృష్టితో రాంచీలో ఒక సబ్ ఆఫీసును కూడా ఏర్పాటు చేయాలని రైల్వేశాఖ నిశ్చయించింది. ఈ కార్యాలయం కలకత్తాలోని రైల్వే సర్వీసు కమిషన్ కార్యాలయం అదీనంలో ఉంటుంది.

కాబూల్, జూన్ 12: పాకిస్తాన్ అధికారుల బారి నుండి తప్పించుకుని ఆఫ్ఘనిస్తాన్‌లోకి ప్రవేశిస్తున్న బెంగాలీల సంఖ్య యింకా తగ్గుదల చూపటం లేదు. పాకిస్తాన్ రక్షకదళం ఎంతో జాగరూకతతో కాపలా కాస్తున్నా వీరు తప్పించుకుంటూనే వున్నారు.

మహిళా సర్వోదయ కార్యకర్తల పాదయాత్ర

కొయ్యలగూడెం, జూన్ 12: కుమారి ఆప్టే జహాన్, కుమారి నిర్మలవేద్, కుమారి దేవీబహన్ వీరు ముగ్గురు ఆచార్య వినోబాభావే సన్నిధిలో పంశధార ఆశ్రమంలో బ్రహ్మవిద్య నభ్యసించి మానవ సేవ చేయుడానికై 12 సంవత్సరాల అఖిల భారత పాదయాత్ర చేయ డానికి నిర్ణయించుకుని యిప్పటికే మధ్య ప్రదేశ్, హర్యానా, హిమాచల ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, పంజాబ్, గుజరాత్, మహారాష్ట్రలలో పర్యటించి జూన్ 6, 7 తేదీలలో ఆంధ్ర ప్రదేశ్ పశ్చిమ గోదావరి జిల్లాలోని బుట్టాయిగూడెం సమితికి చెందిన జీలుగుమిల్లి, ధర్మగూడెం గ్రామాలలో పాదయాత్ర చేశారు.

జూన్ 9న కొయ్యలగూడెం సమితిలోని తాడువాయి గ్రామంలో శ్రీయుతులు సన్నమునేని శత్రుఘ్న రాఘవేంద్రరావు పి. సూర్య చంద్రరావు పి. కనకాంబరరావుగారు ఈ ముగ్గురికి స్వాగతం చెప్పారు. శ్రీ పి. సూర్య చంద్రరావు అధ్యక్షతన సభ జరిగింది. కుమారి దేవీబహన్ సభను ప్రారంభించారు. సమాజంలో శాంతికావాలని అందరూ కలసి వుంటే ఆనందం కలుగుతుందని గ్రామ సభలు వుండాలని ఆమె చెప్పారు. కుమారి లక్ష్మి జహాన్ కుమారి నిర్మలవేద్, శ్రీ పి. కనకాంబరరావు డాక్టర్ లానింకి వెంకటరత్నం., శ్రీ ఎం. మధుసూదనరావు మాట్లాడారు. (స. వి.)

ఇరిగేషన్ మంత్రుల సమావేశం

గౌహతి, జూన్ 12: వివిధ రాష్ట్రాల ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రుల 7 వ సమావేశం తమిళనాడులోని కొడైకెనాల్‌లో జూలై 2 నుంచి 4 వరకు జరుగనున్నట్లు అస్సాం ఇరిగేషన్ స్టేట్ మంత్రి శ్రీ విష్ణుప్రసాద్ నేడిక్కడ తెలియజేశారు.

ప్రస్తుత దేశంలో విద్యుచ్ఛక్తి కొరత, జాతీయ జలగ్రిడ్ ఏర్పాటు సమస్య మున్నగు విషయాల గురించి ఈ సమావేశంలో చర్చించనున్నట్లు ఆయన చెప్పారు.

చీరాలలో మ్యూజియం ఏర్పాటుకు విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 13 శాసనమండలి సభ్యుడు శ్రీ అక్కిరాజు కోటయ్య "పేరాల వల్లిలో లభించిన పురాతనశిల్పాలను భద్రపరచడానికి చీరాలలో మ్యూజియమ్‌ను ఏర్పాటు చేయాలని" కోరుతూ, గవర్నరు సలహాదారు శ్రీ శరీన్‌కు నేడిక్కడ వినతిపత్రం సమర్పించారు.

రాపూరు నియోజకవర్గంలో సహాయ కార్యక్రమాలు

హైదరాబాద్, జూన్ 12: శాసన సభ్యుడు శ్రీ నువ్వుల వెంకటరత్నంనాయుడు "రాపూరు నియోజకవర్గంలో క్షామ నివారణ కార్యక్రమాలను సత్వరం పూర్తి చేయాలని, జొన్నపంటనష్టమైనందున రైతులనుండి భూమిశిస్తు వసూలును నిలిపివేయాలని, ఎట్టిజాప్యం చేయకుండా సొసైటీల ప్రాజెక్టును ప్రారంభించాలని, కోరుతూ రాష్ట్ర గవర్నరుకు వినతిపత్రం సమర్పించారు.

నలగొండ సమితిలో వ్యవసాయ శిక్షణ శిబిరం

హైదరాబాద్, జూన్ 12 : నల్గొండ పంచాయతి సమితిలో జూన్ 7 నుండి 9 వ తేదీవరకు వ్యవసాయదారులకు మూడురోజుల శిక్షణ శిబిరం జరిగింది.

సమితి అధ్యక్షుడు శ్రీ కె. రంగారెడ్డి శిక్షణ కోర్సులకు ప్రారంభోత్సవం చేశారు.

సూర్యాపేట వ్యవసాయ డిప్యూటీ డైరెక్టర్ అసిస్టెంట్ డైరెక్టర్ శిక్షణ తరగతులు నిర్వహించారు.

అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఆఫీసర్ శ్రీ పి. చంద్రశేఖర్ రెడ్డి యీ శిబిర నిర్వహణ బాధ్యత వహించారు.

మాస్కోకు శ్రీ ఆత్మారామ్ పయనం

హైదరాబాద్, జూన్ 12 : హైదరాబాద్ ఇండో–సోవియట్ సాంస్కృతిక సంఘంలో రష్యన్ భాషాధ్యాపకుడు శ్రీ ఆత్మారామ్ నిన్న యిక్కడనుండి మాస్కో వెళ్లారు.

ఆయన అక్కడ ఒక విద్యాబోధన పద్ధతుల్లో పాల్గొంటారు. అంతేకాక రష్యన్ బోధనలో రిఫ్రెషర్ కోర్సులో శిక్షణ పొందుతారు.

ఒంగోలులో హెచ్చుదిగుబడి పంట రకాలపై శిక్షణ

ఒంగోలు, జూన్ 12: జిల్లాస్థాయిలో మూడు రోజులపాటు నిర్వహింపబడిన హెచ్చు దిగుబడి పంటరకాల శిక్షణ కార్యక్రమం జూన్ 9 వ తేదీన యిక్కడ ముగిసింది.

ఈ దిగువ ప్రదేశాలలో వరి, రాగి, జొన్న, మొక్కజొన్న పంటలలో హెచ్చురాబడి రకాలను ప్రయోగాత్మకంగా నిర్వహించడానికి నిర్ణయించారు.

1 వరి (ఒంగోలుబ్లాకు) 2 రాగి (తాళ్ళూరు) కొమరోలు) మార్కాపురం, 3 జొన్న (మార్కాపురం తర్లుపాడు, ఎర్రగుంటపాలెం, కొమరోలు, కనిగిరి, అద్దంకి, పొదిలి, పుల్లపాడు, గిద్దలూరు, కొర్శిపాడు) 4 మొక్కజొన్న (కంభం, కొర్శిపాడు, ఇంకొల్లు)

ఈ శిక్షణ కార్యక్రమానికి గత గురువారం నాడు జిల్లాకలెక్టర్ శ్రీ టి. ఆర్. ప్రసాద్ ప్రారంభోత్సవంచేశారు. జిల్లాపరిషత చైర్మన్ శ్రీ డి. వి. లక్ష్మణారెడ్డి సభకు అధ్యక్షత వహించారు. వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ రామరెడ్డి స్వాగతం చెప్పారు. వ్యవసాయ కార్యక్రమాల విస్తరణను గురించి పలువురు అధికారులు మాటాడారు.

మచిలీపట్నం, జూన్ 12: బందరు తాలూకాలో భూమిశిస్తు క్రింద యింతవరకూ రు. 35,69,171 లను వసూలుచేసినట్లు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు తెలియచేశారు. (స. వి)

వెల స్వల్పం **శుభవార్త!** ఫలసిద్ధికరము

శ్రీ మోహన్ లకీ పాస్ కీలు

3 వ. గ్రేడ్ రు. 1—60, 4 వ. గ్రేడ్ రు. 2—00, 5 వ. గ్రేడ్ 2—50

6, 7, 8, 9, 10 వ. ఇంటర్ మీడియెట్‌కు అన్ని సబ్జక్టులకు గలవు.

శ్రీ మోహన్ లకీ టెస్ట్ పేపర్లు

7 వ తరగతికి, 10 వ తరగతికి అన్ని సబ్జక్టులకు గలవు.

శ్రీ మోహన్ పాకెట్ డిక్షనరీ

ఫుల్ క్యాలికో — 572 పేజీలు (ఇం—తె.) వెల రు. 2—25.

శ్రీ మోహన్ వ్యాకరణ మందారం 6, 7, 8, 9, 10. రు. 1—60

శ్రీ మోహన్ బుక్ డిపో

సామారంగం చౌక్, విజయవాడ-1.

సిల్క్ స్క్రీన్ ఇంక్

అన్ని ఉపరితలాలకి సక్రమంగా ఉపయోగపడే ఇంక్

■ "విసిషన్"— మెరిసే ఇంక్ పి వి సి. కొరకు:

■ ప్రత్యేకమైన తక్కువ నుంచి స్క్రీన్ తయారీ ముద్రణవరకు.

మా ప్రింటింగ్ లేదా ఇంక్‌ని గురించిన సమస్యకి గాని మమల్ని సంప్రదించండి.

రెయిన్‌బో ఇంక్ & వార్నిష్ మాన్యు. కంపెనీ, ప్రవేట్, లిమిటెడ్.

133_C. విక్రోలి, శాంతాక్రుజ్ (ఈస్ట్), బొంబాయి_400055

ఫోన్: 533234_536795

MPS

తామర, ఎక్జిమా వంటి పొక్కులు, ఎతెలిట్స ఫుట్, మొటిమలా?



నేడే నిక్సోడర్మ్ వాడండి. 2 సైజులలో దొరుకును

REV1

గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14లో

భాస్వరామ్లము ఎందుచేత హెచ్చు పాళ్లలో వుందో తెలుసా?

మీరు పండించే వరి, వేరుశెనగ, పప్పుదినుసులు మరియు యితర పైరులు ఆరోగ్యవంతంగా పెరిగి అధిక దిగుబడినిచ్చేందుకు!

వేరుశెనగ, పప్పు దినుసులు, కూరగాయల పైరులు భాస్వరామ్లమును ఎక్కువ మోతాదులలో తీసుకుంటాయి. శ్రేష్టమైన గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14 భాస్వరామ్లమును హెచ్చు పాళ్లలో కలిగివుంది. ఇందులోని భాస్వరామ్లము అంతా నీటిలో కరుగుతుంది. కనుక మీరు పండించే ఈ పైర్లు ఎక్కువగా కావలసిన భాస్వరామ్లమును సులభంగా గ్రహిస్తాయి. మరి, వరి తదితర పైర్లకు గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14 దమ్ములోగాని ఆఖరి దుక్కిలోగాని వాడుటకు శ్రేష్టమైన ఎరువు

గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14 భాస్వరామ్లమును ఎక్కువ పాళ్లలో కలిగి వుండటం చేత, భాస్వరామ్లము లోపించిన నేలలలో లేక నత్రజని ఎక్కువ పాళ్లలో వున్న ప్రాంతాల్లో, వరి పైరుకు దమ్ములో వాడేందుకు చాల అనువైనది.

గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14లో పొటాషియం కూడ ఉంది.





మామూలు రసాయన ఎరువులు వాడితే ఏమి జరుగుతుందో చూడండి : నీటిలోని నత్రజనిలో కొంత భాగం మురుగు నీటిలో కొట్టుకొని పోయి వృథా అవుతుంది. భాస్వరామ్లము నీటిలో కరిగే స్వభావము తక్కువై, పైరుకు తగినంత లభించదు. కనుక మీ పైర్లకు పూర్తి పోషణ అందక దిగుబడులు తగ్గుతాయి.

గ్రోమోర్ ఎరువులు వేసినపుడు ఫలితం చూడండి: గ్రోమోర్‌లోని నత్రజని అమోనియా రూపంలో లభిస్తుంది కాబట్టి, భూమిలో నిల్వయుండి, పైరు పెరుగుతున్నంత కాలం లభిస్తుంది. భాస్వరామ్లము పూర్తిగా నీటిలో కరుగుతుంది. కాబట్టి పైరుకు కావలసిన విధంగా సకాలంలో లభిస్తుంది దీనివలన పైరుకు పూర్తి పోషణ కల్గుతుంది



చేనుకు చేవ, రైతుకు రొక్కం— గ్రోమోర్

వ్యవసాయ విషయములలో ఉచిత సలహాలకు, మట్టి పరీక్ష వివరాలకు యీ క్రింది చిరునామాకు వ్రాసి తెలుసుకోండి :

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ 126, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-500 003

coromandel gromor

AIYARS-CF. 428 TL

మా ప్రత్యేక కార్యక్రమం ప్రతి శుక్రవారం రాత్రి 7.45 గంటలకు వివిధ భారతి నుండి వినండి!

సంగ్రహ ప్రకటనలు

కనబడుట లేదు

తి. ఖాదర్‌బేగ్‌కు

బాబా నీవువెళ్ళిన దగ్గర్నుంచి ఎంతో బాధగావుంది. ఇంటర్వ్యూ ఫలితాలు వచ్చాయి. ఏ బాధలు లేకుండా వెంటనే ఇంటికిరా.
మహమ్మద్‌బేగ్, వైరారోడ్డు, ఖమ్మం.

ప్రకటన

శ్రీ కాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానమునకనుబంధముగ వేద ఆగమ పాఠశాల వేసవి శలవుల అనంతరం 1—7—73 తేదీన తెరువబడును.. ఇందు శైవ స్మార్త ఆగమములు, వేదము, సంస్కృతము బోధింపబడును.

ఈ 1973—74 విద్యాసంవత్సరమునకు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్‌కు సంబంధించిన అర్చకబోర్డువారు నడుపుచున్న పాఠ్యప్రణాళికననుసరించి ప్రవేశపరీక్షకు శిక్షణ ఇవ్వబడును. విద్యార్థులకు ఉచితముగా శిక్షణ, భోజన, నివాస వసతులు ఏర్పరుపబడును. ఇందు విద్యార్థులుగా చేరగోరువారు ఈక్రింది యర్హతలు కలిగియుండవలెయును.

విద్యార్థుల యర్హతలు.

1. ఉపనీతులై యుండవలయును.
2. వయస్సు: దరఖాస్తు పంపేరోజుకు 15 సంవత్సరములకు మించి యుండకూడదు. ప్రత్యేక పరిస్థితులలో వయోనియమం సడలించబడును.
3. విద్యాయోగ్యత: కనీసం 5 వ తరగతి యుందుత్తీర్ణులై యుండవలయును. వేదములో సంస్కృతములో ప్రవేశమున్నవారికి ప్రాముఖ్యత నివ్వబడును.
4. సదరు పాఠశాలలో 1973—74 సంవత్సరమున కోర్సు నభ్యసించ గోరువారు ఈదిగువ కనబరచిన చిరునామాకు — 30—6—1973 వ తేదీకి లోపుగా దరఖాస్తుల పంపవలయును.
5. ఎన్నికైన దరఖాస్తుదారులు ఒక్కొక్కరు రూ. 30— సెక్యూరిటి డిపాజిట్ కట్టవలయును. ఈ సొమ్ము సంవత్సరాంతరము వాపసు యివ్వబడును.

కరస్పాండెంట్,
శ్రీ కాళహస్తీశ్వరస్వామి ఆగమ పాఠశాల,
శ్రీకాళహస్తి, చిత్తూరు జిల్లా

కడప జిల్లా ప్రొద్దుటూరు టవున్ వసంతపేటలో వుండు శ్రీ జబ్బేలి పెద్దగుర్విరెడ్డి కుమారుడు నాగిరెడ్డి మతిస్థిమితము లేక తిరుగుచున్నాడు. ఆస్తున్నతన కుటుంబపు అవిభక్తపు ఆస్తులను పరాధీనము చేయుటకు ప్రయత్నపడుచున్నాడు. అందుకు గాను కొందర్లు వ్యక్తులు సహాయపడుచున్నారు. కావున సదరు నాగిరెడ్డి చేయు పరాధీనములు చెల్లవు. అట్టివి మిగత కుటుంబ సభ్యులను ఏవిధముగను బాధించవు.

ఒజే లి ఒబులమ్మ (భార్య)
ఒజే లి గుర్విరెడ్డి
జబ్బేలి సుబ్బారెడ్డి
ప్రొద్దుటూరు జబ్బేలి రామసుబ్బారెడ్డి
1.6.1973 కుమారులు

వివాహ హెచ్చరిక

కృష్ణా జి. విజయవాడ తా. మునగపాడు గ్రామ కాపురస్థుడు శ్రీ సంధ్యాల వెంకటరెడ్డిగారి కుమార్తె నాగిరెడ్డి గార్కి ఖమ్మం జి. మధిర తా. ఎర్రుపాలెం శివారు తెల్లపాలెం గ్రామకాపురస్థుడు శ్రీ శీలం వెంకటరెడ్డిగారి కుమార్తె సీతమ్మగారితో ఇప్పటికి షుమారు 7 సం. ల క్రితం శాస్త్రీయంగా వివాహం జరిగినదనిన్నూ, వారికి శ్రీనివాసరెడ్డి అనే 4 సం. ల కుమారుడున్నూ, 1½ సం. ల వయస్సుగల నారాయణమ్మ అనే కుమార్తెయున్నూ కల్గియున్నారనిన్నూ వీరిద్దరు భార్యా పిల్లలు క్షేమముగానే యున్నారనిన్నూ సదరు నాగిరెడ్డిగారు తన కసలే వివాహం జరగలేదని లోకులను నమ్మపెట్టి మరల వివాహం చేసుకొనుటకు ప్రయత్నించుచున్నట్లుగా సదరు పిల్లల మేనమామగారైన శీలం నరసింహారెడ్డిగారి ద్వారా తెలియవచ్చినది. కనుక సదరు ఉద్దేశించిన ద్వితీయ వివాహము ఎట్టి పరిస్థితులలోనూ చట్టరీత్యా చెల్లనేరదనిన్నూ ద్వితీయ భార్యకు పుట్టే సంతానమునకు చట్టసమ్మతమైన ఏవిధమైన యోగ్యతలుగాని అర్హతలుగాని ఏనికల్గబోవనిన్నూ ఆస్తికి ఏవిధమైన హక్కుదారులు కాజాలరనిన్నూ తత్సంబంధమైన యావన్మందినీ ఇందుమూలముగా హెచ్చరించడమైనది ఇట్లు

మధిర కోనేలమూడి బసవయ్య
4.6.1973 మైనర్ల త. అడ్వకేట్.

టెండరు నోటీసు

పబ్లిక్ హెల్తు (ట్రాక్టరు (డివిజన్) ఏ.డి.బి. 1310కి రిపేర్లకు కొత్త స్పేర్ పార్టులు వేయుటకు నిర్ణీత ఫారాలలో సీలు వేయబడిన టెండర్లు కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్‌కు 29.6.73 తేదీ మధ్యాహ్నం 3.00 గంటల లోపుగా గాని యింకా అంతకు ముందేగాని చేరునట్లు ఆహ్వానించబడుచున్నవి. టెండరు ఫారాలు మునిసిపల్ ట్రెజరీలో రు. 2— చెల్లించి 28.6.73 తేదీ మధ్యాహ్నం 3గంటల లోపుగాగాని ఇంకా అంతకు ముందేగాని పొందవచ్చును.

మునిసిపలాఫీసు,
విజయవాడ (సం) జి. పి. రావు,
7.6.1973 కమీషనర్అండ్‌స్పెషల్‌ఆఫీసర్

పుస్తకములు

తెలుగు—ఆంగ్ల భాషా బోధిని 3నెలలలో ఇతరుల సహాయం లేకనే ఇంగ్లీషు చదువనూ, వ్రాయనూ మాట్లాడనూ అతి సులభంగా నేర్చుకొనవచ్చును. వెల: రు. 6—50
తెలుగు—హిందీ బోధిని రు 4.50
ప్రాచీన కొక్కోకము (బొమ్మలతో) రు3.25
కుట్టుపని స్వబోధిని (పటములతో) రు.5.00
Kasturi Agency, No. 34, P. K. G. Street, Ist Lane, Madras-1.

కావలెను

ఆయిలు ఇంజను కావలెను

40 లేక 50 హెచ్.పి. ఆర్.పి.ఎం.300 ల్ పు కండిషన్— మిగతా వివరములతో క్రిందివారిని సంప్రదించవలెను.

పిన్నమనేని కృష్ణచలపతిరావు
కంకిపాడు, కృష్ణాజిల్లా.

వైద్యము

కడుపు నొప్పులు (ఆపరేషన్ లేకుండు) పురుషుల వరవుల బలహీనత సుఖవ్యాధుల) (స్త్రీల వ్యాధులకు గ్యారంటీ చికిత్స).
రవీంద్ర వర్కింగ్ హోం, (గణపు ట్రస్టు) చీరాల, ఒంగోలు జిల్లా, ఫోన్: 259

ఎడ్యుకేషనల్

ACCOUNT TEST (ANDHRA PRAdesh) — Guides for Parts: I, II, Executive Officers & P W D Officers Tests available. Apply: Account Test Institute, 12/1-B, Police Commissioner's Office Road, Egmore, Madras-600008.

బి. ఏ., బి. కామ్., ఎం. ఏ.,ఎం. కామ్., (మధురై, మద్రాస్, కర్ణాటక, వెంకటేశ్వర యూనివర్సిటీలు) మరియు డి.కామ్. ప్రయివేటుగా చదవండి. వివరాలకు రు. 2/—లు పంపండి.
National College of Commerce, 5, South Masi Street, Madurai-1

FINANCIAL

భూముల కట్టడములు, షాపులు దీమేలుగ్గాగారి గానములు, మిల్లులు, ఫ్యాక్టరీలు, ప్లాంటు కి నిన్న పరిశ్రామిక అభివృద్ధి నిమిత్తము ఇరవై దూరే రూపాయలనుండిలక్షల రూపాయలవరకు పెట్టుబడి అభించగలదు.
సంప్రదించుడు: SHAH & COMPANY 107 C P Tank Road Bombay-4 ఉత్తరములు ఇంగ్లీషులోనే వ్రాయవలెను. ఫోన్ నెం. 339092

ఏజంట్లు కావలెను

మా 1974 కేలండర్లు, అన్ని రకముల లేబిల్సుకు ఆర్డర్లు సేకరించుటకు ఏజెంట్లు కావలెను. చక్కని కమీషన్.
PARASAKTHI PICTURE MART,
SIVAKASI.
(Tamil Nadu)

టెండరు నోటీసు

పబ్లిక్ హెల్తు (డివిజన్ ఏ.డి.బి. 601కి రిపేర్లకు, స్పేర్‌పార్టులు కొత్తవి వేయుటకు సీలువేసిన టెండర్లు నిర్ణీత ఫారంలో కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్‌కు 29.6.73 తేదీ మధ్యాహ్నం 3గంటల వరకు ఆహ్వానించబడుచున్నవి. టెండరు ఫారాలు రు. 2—లు మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి 28.6.73 తేదీ మధ్యాహ్నం 3గం.ల వరకు గాని యింకా అంతకు ముందుగాని పొందవచ్చును.

మునిసిపలాఫీసు, (సం) జి.పి.రావు,
విజయవాడ కమీషనర్అండ్ స్పెషల్ఆఫీసర్
7.6.1973

సవరణ

ది. 8.6.1973 న ప్రచురించిన హిందూస్తాన్ షిప్‌యార్డు లిమిటెడ్, విశాఖపట్నం వారి టెండరులో (సబ్సిడైజుడు శాకాహార భోజనం సప్లయి) టెండరు అందుకొను ఆఖరు తేదీలో అచ్చుపొరపాటు సవరించుకొని ది 15.6.1973గా గుర్తించవలెను.

నోటిఫికేషన్

కర్నూలు, నంద్యాల, ఆదోనిలవద్ద వున్న డ్రెస్‌మేకింగ్ సెంటర్లకు ఒక్కొక్క సెంటరుకు 20 సైలర్‌మోడల్ కుట్టుమిషనుల సప్లయికి పేరుపొందిన వరలనుంచి దిగువ సంతకం చేసినవారు సీలువేసిన టెండర్లను ఆహ్వానిస్తున్నారు. టెండర్లు స్వీకరించుటకి తుది తేదీ 5—7—1973.

కవరుపై కుట్టుమిషనుల సప్లయికి టెండరు అని వ్రాయవలెను. టెండర్లను కారణము తెలుపకనే తిరస్కరించే అధికారం దిగువ సంతకందారుకు కలదు. మిషనులు ఎఫ్.ఓ.ఆర్. కర్నూలు—నంద్యాల ఆదోనిలకు సప్లయి చేయవలెను.

డిస్ట్రిక్టు సోషల్ వెల్ఫేర్ ఆఫీసరు
కర్నూలు.

విమానం మళ్లింపు పూర్తిగా దోపిడీదారుల చర్య మాత్రమే

రాజకీయాలతో ఎట్టి సంబంధంలేదని నేపాల్ ప్రభుత్వం ప్రకటన: దుండగులకై బీహారు పోలీసుల గాలింపు

ఖాట్మండు, జూన్ 12: నేపాల్‌లోని విరాట్‌నగర్‌నుండిఖాట్మండుకుమొన్నఉదయం బయలుదేరిన రాయల్ నేపాల్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని భారతదేశంలోని ఫోర్బెస్‌గంజ్‌కు బలవంతంగా దారి మళ్లించిన ముగ్గురు సాయుధులైన వ్యక్తులు, విరాట్‌నగర్‌కు చెందినట్టి "పేరు మోసిన యువకులు, విద్యార్థులు" అని తెలియవచిందిది.

(ఫోర్బెస్‌గంజ్‌లో ఈ విమానం క్రిందకు దిగిన తర్వాత ఈ వ్యక్తులు రు. 38 లక్షలను అపహరించి పారిపోయిన విషయం పాఠకులకు విదితమే.)

ఈ ముగ్గురిలో ఒకరిపేరు వసంతభట్టారాయ్ అని, అతను విరాట్‌నగర్‌లోని నేపాలీ విద్యార్థి సంఘ శాఖకు అధ్యక్షుడని మిగిలిన ఇద్దరి పేర్లు ఎన్. పి. ధుంగెల్, దుర్గాప్రసాద్ సుబేది అని తెలియవచిందిది.

ఫోర్బెస్‌గంజ్‌లో ఈ ముగ్గురు పాపుమ్రిత పారిపోయిన జీపులో మరొక ఆరుగురు సాయుధ వ్యక్తులు వున్నట్లుగా కూడా తెలియవచ్చింది. ఆ ఆరుగురిలో ఇద్దరిని గుర్తించారు కూడా. వారి పేర్లివి: మనోహర్ బారల్, బింద్ అర్యాల్. నేపాల్ విమానాన్ని నేపాలీయులే దారి మళ్లించినట్లు ప్రాథమిక సమాచారం తెలియజేసింది. విమానం పైలట్‌గాని, కో—పైలట్ గాని విమానాన్ని దారి మళ్లిస్తున్న సంఘటన గురించి భారతీయ అధికారులకు తెలియజేయడానికి వ్యవధి లేకపోయింది. రెండే రెండు నిముషాల్లో తాము చెప్పినట్లు నడపకపోతే విమానాన్ని పేల్చి వేస్తామని సాయుధ వ్యక్తులు బెదిరించడంతో పైలట్లు ఈ సంఘటన గురించి ఎవరికి తెలియజేయలేక పోయారు. ఖాట్మండు విమానాశ్రయంతో మాట్లాడడానికి పైలట్లు ప్రయత్నించారు కాని ప్రయోజనం లేకపోయింది. వారి సందేశాన్ని పాట్నానుంచి ఎగురుతున్న ఆవ్రో హెచ్. ఎస్ 748 విమానం ఒకటి గ్రహించి దానిని విరాట్‌నగర్ కంట్రోలు టవరుకు తెలియపరిచింది.

సాయుధులు పారిపోయినజీపు నంబరుకూడా పోలీసులకు గలిగినట్లు బీహారు రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి శ్రీ పి. ఎస్. కోహ్లీ వెల్లడించారు. విమానాన్ని దారి మళ్లించినవారి కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.

విమానం మళ్లింపు దారుల ఆచూకీతెలుసుకొనే నిమిత్తం బీహార్‌పోలీసుల బృందంతో పాటు నేపాల్‌కు చెందిన పోలీసు అధికారులు కూడా నిన్న ఫోర్బెస్‌గంజ్ చేరుకొన్నట్లు పాట్నాకు అందిన వార్తలు తెలుపుతున్నవి.

పూర్ణియా జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ప్రస్తుతం ఫోర్బెస్‌గంజ్‌లో మకాంచేసి దర్యాప్తును స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

విమానం మళ్లింపు దారుల కోసం ఒక వైపు బీహార్‌పోలీసులు తీవ్రంగా గాలిస్తుండగా, మరొక వైపు పొరుగురాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లలో కూడా పోలీసులు తీవ్రంగా గాలింపు చర్యలు సాగిస్తున్నారు.

విమానం మళ్లింపుదారుల ఆచూకి తెలిపిన వారికి రు. 20 వేల నగదు బహుమతి ఇవ్వగలమని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

రాయల్‌నేపాల్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్‌కు చెందిన విమానాన్ని నిన్న ముగ్గురు దుండగులు బలవంతంగా దారిమళ్లించిన సంఘటన కేవలం "క్రిమినల్ చర్య" మాత్రమేనని ఏ విధమైన రాజకీయాలతో దానికి సంబంధం లేదని నేపాల్ ప్రభుత్వం భావిస్తున్నది.

నేపాల్‌ప్రభుత్వప్రతినిధి నిన్నఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ, "ఇది పూర్తిగా దొంగతనానికి సంబంధించిన కేసుమాత్రమే" అని స్పష్టం చేశారు.

ఇండియాలో నివసిస్తున్న నేపాల్ పౌరులకు ఈ సంఘటనతో సంబంధం వున్నదన్న వాదనకు కూడా ఆయన ఖండించారు.

విమానం మళ్లింపు దారులను పట్టుకోవడానికి భారత ప్రభుత్వం శాయశక్తులా చేస్తున్నకృషిపట్ల నేపాల్ ప్రభుత్వం పూర్తి సంతృప్తి చెందుతున్నది. విమానం మళ్లింపు దారులు ఇంకా భారత భూభాగంపై వున్నట్టుగా భావిస్తున్నాము"అని ఆయనఅన్నారు.

విమాన దోపిడిదారుల ఆచూకీ

బీహార్ ముఖ్యమంత్రి వెలడి

పాట్నా, జూన్ 12: రాయల్ నేపాల్ ఎయిర్‌లైన్సు విమానాన్ని దారిమళ్లించి, ధనాన్ని అపహరించి పారిపోయిన ముగ్గురు వ్యక్తులతో బాటు వారి అనుచరుల ఉనికికి సంబంధించిన కొన్ని ఆచూకీలను పోలీసు బృందం కనుగొన్నదని బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కేదార్‌పాండే వెల్లడించారు. అయితే వివరాలు యివ్వడానికి ఆయన నిరాకరించారు. ఈ సాయంత్రం మరికొంత సమాచారం తెలుసుకుంటామని అధికార ప్రతినిధి చెప్పారు. దుండగులు ఉపయోగించిన జీపు డార్జిలింగ్‌లో రిజిస్టరు చేయబడిందని శ్రీ పాండే చెప్పారు.

అస్సాం సరిహద్దుల్లో జాగ్రత్త చర్యలు

గౌహతి, జూన్ 12: రాయల్ నేపాల్ ఎయిర్ లైన్స్ విమానాని బలవంతంగా నిన్న మళ్లించిన సందర్భంగా అస్సాం ప్రభుత్వం భూటాన్ పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్ సరిహద్దుల పొడవునా జాగ్రత్త చర్యలు తీసుకు టున్నది. చెక్‌పోస్టులకు హెచ్చరిక చేయుట తో బాటు రాష్ట్రంలోని బర్‌జోహార్ కుంభి గ్రామ విమానాశ్రయాల వద్ద రక్షణ ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు.

ఒంగ్రుమట్టి రవాణాకు టెండరు నోటీసు

1—6—73.

పేరుపొందిన ట్రాన్సుపోర్టు కంట్రాక్టరుల నుంచి దిగువ పేర్కొనబడిన చోట్లగల కార్పొరేషన్ గని నుంచి అతి చేరువలోని రైల్ హెడ్‌కు ఒంగ్రుమట్టి రవాణా చెయ్యడానికి సీలువేసిన టెండర్లు ఆహ్వానించబడుతున్నవి.

1. ద్వారకా తిరుమల— పశ్చిమ గోదావరిజిల్లా రవాణా అంటే గనినుంచి ప్రాసెసింగ్ ప్లాంటు వరకు ప్లాంట్‌నుంచి రైల్ హెడ్ వరకు తరలింపు కూడా కలిసివున్నది.

టెండరు షరతులు దిగువ సంతకం చేసినవారినుంచి టెండరు డాక్యుమెంట్లు ఖరీదు క్రింద రు. 5 — మనియార్డరుద్వారా చెల్లించి 20—6—73 తేది సాయంత్రం 4—00 గంటలలోపుగాగాని అంతకుముందు గాని పొందవచ్చును.

మేనేజింగ్ డైరెక్టర్,
ఏ. పి. మైనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్,
11—5-401/1 రెడ్‌హిల్స్,
హైదరాబాద్—500004.

చర్మ వ్యాధులు - అతిమూత్ర వ్యాధి



అన్ని రకాల చర్మ వ్యాధులకు—ఎక్జిమా,చర్మం చిట్లుట, రశికారుట, సొరియాసిస్, స్పర్శజ్ఞానం లేకపోవుట— సిద్ధౌషధము— శాశ్వతనివారణ నిస్తుంది.

అతిమూత్రవ్యాధి: దీర్ఘకాలంగా ఈ వ్యాధితో బాధపడువారు మా మందులవాడి,స్వస్థత పొంద వచ్చును. మూడు నెలలలో శాశ్వత నివారణ పొందవచ్చును. మా చీఫ్ ఫిజిషనును ఈ క్రింది కేంద్రములలో కలుసుకొని మందులు తీసుకో వచ్చును.30 దినముల కోర్సు ఔషధము. రు. 75/— సంప్రదించు వేళలు:ప్రతిదినం ఉ. 9నుండి మ. 12అండ్ మ. 2 నుండి సా. 5వరకు.

13 జూన్—మచిలీపట్నం, ఇంద్ర భవన్.
14 జూన్—తాడేపల్లిగూడెం — శాంతి నివాస్ హోటల్.
15 జూన్ — కాకినాడ—ఉడిపి లాడ్జి
16 జూన్ — రాజమండ్రి — శాంతి నివాస్ లాడ్జి
17 జూన్ — విశాఖపట్టణం — హోటల్ పూటీ.
19 జూన్ — గుంటూరు — ఉడిపి శ్రీకృష్ణ భవన్
20 జూన్ — చీరాల — జీవన్ లాడ్జి
21 జూన్ — ఒంగోలు — హోటల్ అభిలాష
22 జూన్ —నెల్లూరు — కోమలలాడ్జి
23 జూన్ —తిరుపతి — హోటల్ భీమాస్

ANANDA VAIDYASALAI,
PALANI (Tamil Nadu)

ప్రధాని విదేశపర్యటన కార్యక్రమంలో మార్పు

న్యూఢిల్లీ, జూన్ 12: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విదేశ పర్యటన కార్యక్రమంలో మార్పులు జరిగినాయి.

నూతన కార్యక్రమం ప్రకారం ప్రధాని జూన్ 14న కాక, 15న తేదీ ఉదయం బెల్‌గ్రేడ్‌కు బయలుదేరి వెడతారు. జూన్ 17 వరకు ఆమె యుగోస్లావియాలోనేడుంటారు. 15 నుండి 17 వరకు ఈ మూడురోజులూ ఆమె బెల్‌గ్రేడ్‌లోనే గడుపుతారు. ఆమె బ్రియోనీ ద్వీపం పర్యటన రద్దు అయింది.

జూన్ 17న ప్రధాని బెల్‌గ్రేడ్ నుండి కెనడా కు బయలు దేరి వెడతారు. దారిలో లండన్‌లో ఆమె ఒక గంట సేపు ఆగుతారు.

ప్రధాని కెనడాలో అట్టావా, మాంట్రీల్, టొరంటో, నయాగరా జలపాతం, వాంకోవర్, విక్టోరియా, మొదలైన చోట్ల పర్యటిస్తారు. కెనడా ప్రధాని ట్రూడో తో శ్రీమతి ఇందిరాగాంధి మూడు రోజుల పాటు చర్చలు జరుపుతారు. జూన్ 19న తేదీన ఆమె కెనడా పార్లమెంటులో ప్రసంగిస్తారు.

కెనడా నుండి తిరుగు ప్రయాణంలో శ్రీమతి ఇందిరాగాంధి జూన్ 25న తేదీన లండన్‌లో రెండు గంటలు సేపు ఆగు తారు. జూన్ 26న తిరిగి ఢిల్లీకి చేరుకుంటారు.

లిబియాలో అమెరికన్ ఆయిల్ కంపెనీ జాతీయకరణ

బీరూటు, జూన్ 12. లిబియాలోని అమెరికన్ ఆయిల్ కంపెనీ 'బంకర్‌హంట్'ను జాతీయం చేసినట్లు లిబియా అధ్యక్షుడు గడాఫీ నిన్న ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

ఈ క్రింద పేర్కొనబడిన ఐటములు సప్లయికి పిలువబడిన టెండర్లు పర్చేజిఆఫీసర్ (2), ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. ముషీరాబాద్, హైదరాబాద్—500020కి ప్రతీ ఐటం ఎదుట సూచించబడిన తేదీని గాని, అంతకుముందు గాని చేరునట్లు పంపవలసినదిగా ఆహ్వానించబడుతున్నవి.

1. టెండరు నోటీసు నెం. పిఎస్2/49a/ఏఆర్/2/73—74.

	పరిమితి	గడువు తేదీ.
50% ఉక్కు, 50% అగరంతో సోల్డర్ స్టిక్స్.	2607 కేజీలు.	27—6—1973

2. టెండరు నోటీసు నెం. పిఎస్ 2/బిబియు/ఏఆర్./13/73—74
ఎం. ఎస్. ట్యూబింగ్, ఇ. ఆర్. డబ్ల్యు.
వేర్వేరు సైజులలో (టెండరు ఫారంతో జత పరచబడిన జాబితా ప్రకారం) 28—6—1973

పూర్తి వివరాలు కల ఖాళీ టెండరు ఫారాలు (ప్రతీ ఐటంకు రు. 5 అయిదు రూపాయలు మాత్రం రొఖ్ఖంగాని, మనియార్డరుగాని) పోస్టల్‌ఆర్డర్లు అంగీకరించబడవు.) చెల్లించి పర్చేజి ఆఫీసర్ (2) ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. ముషీరాబాద్, హైదరాబాద్—500020 నుంచి పొందవచ్చును.

టెండరుదారులు ఎర్నెస్టు మనీక్రింద రు. 1,000 — (వెయ్యి రూపాయలుమాత్రం వాపస చెయ్యబడుతుంది) రొఖ్ఖంగాని, మా చీఫ్ అక్కౌంట్స్ ఆఫీసర్, ముషీరాబాద్—500020 పేర తీసుకున్న డిమాండు డ్రాఫ్టుగాని (చెక్కులు, అంగీకరించబడవు) ప్రతి టెండరుతోను జతపరచవలెను. అలా పంపని టెండరు గమనించబడదు.

టెండర్లకు ప్రతీ ఐటం కెదురుగా చూపబడిన తేదీ ముగింపు సమయం మధ్యాహ్నం 2—30 గం. తెరుచు సమయం మధ్యాహ్నం 3—00 గం. పై పనికి సంబంధించిన లావాదేవీలలోను మా నోటీసు నెంబరును ఉదహరించ వలెను.

ముషీరాబాద్,
హైదరాబాద్—500020 జనరల్ మేనేజరు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు టెండరు నోటీసు

(లంప్సమ్ కాంట్రాక్టు)

క్రింద వివరించబడిన పనులకు రిజిస్టర్డ్ కాంట్రాక్టరులనుండి సీలువేయబడిన టెండర్లను సూపరింటెండింగ్ ఇంజనీర్, టి. ఎల్. సి. సర్కిల్, మింట్ కాంపౌండు, హైదరాబాద్—500004 రు 11—7—73 తేదీ మధ్యాహ్నం 3—00 గంటల లోపుగా తనకు చేరునట్లు ఆహ్వానిస్తున్నారు. టెండర్లు అదేరోజున సాయంత్రం 4—00 గంటలకు హాజరుకాగల టెండరుదారుల సమక్షంలో తెరువబడును.

వరుస నెం.	స్పెసిఫికేషన్ నెం.	పని వివరము	ఎర్నెస్టుమనీ (క్రిందచెల్లించవలసినది) రు.	టెండరు స్పెసిఫికేషన్ ఖరీదు (అమ్మకంపన్నుసహా) రు
1	టి ఎల్ సి హెచ్/ సివిల్/4/73	భీమడోలు సబ్ స్టేషన్ వద్ద కంట్రోల్ రూమ్ నిర్మాణం	1710—	12—36
2	టి ఎల్ సి హెచ్/ సివిల్/5/73	భీమడోలు 132 కె.వి.ఎస్.ఎస్. వద్ద 132 కెవి. మెయిన్ మరియు ఆక్సిలియరీ కట్టడాలకు శంకు స్థాపనలు చేయుట	1520—	10—30

టెండరు స్పెసిఫికేషన్లు స్వయంగాగాని పోస్టుద్వారాగాని సూపరింటెండింగ్ ఇంజనీర్/టి. ఎల్. సి. మింట్‌లోని కాంపౌండ్ వారి ఆఫీసునుంచిగాని, లేదా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/టి. ఎల్. సి. డివిజన్, ఏ. పి. ఎస్. ఇ. బోర్డు ప్రకాశంనగర్, రాజమండ్రి—3 వారి ఆఫీసునుంచిగాని, టెండరు స్పెసిఫికేషన్ ఖరీదును స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్, హైదరాబాద్‌లోగాని హైదరాబాద్‌లోని ఏ షెడ్యూల్డు/నేషనలైజుడు బ్యాంకులోగాని సొమ్ము చెల్లించవలెనే విధంగా ఏ పి ఎస్ ఇ బోర్డు కరెంట్ అక్కౌంట్ నెం 4 పేర తీసుకున్న డిమాండ్ డ్రాఫ్టు లిఖితపూర్వకమైన అభ్యర్థనకు జతపరచిపంపి పొందవచ్చును టెండరు స్పెసిఫికేషన్ సెట్లు 18—6—73 నుంచి 9—7—73వరకు ఉదయం 11 గంటలనుండి మధ్యాహ్నం 3 గంటలవరకు పొందవచ్చును, ఇతర పద్ధతులలో సొమ్ము చెల్లింపు అంగీకరించబడదు. తేదీ 9—7—73 కు పిమ్మట టెండరు సెట్లకోసం అందే అభ్యర్థనలు తిరస్కరించబడగలవు. టెండరుసెట్ల ఖరీదు ఏపరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

టెండర్లు 11—7—73 తేదీ మధ్యాహ్నం 3గంటలకు పిమ్మట అందినవి, కవరుపైన వివరాలు వ్రాయనివి తిరస్కరించబడును. ఏటెండరునైనా లేక అన్ని టెండర్లను కారణాలు తెలుపకనే తిరస్కరించే అధికారం సూపరింటెండింగ్ ఇంజనీర్/టిఎల్‌సి. హైదరాబాద్‌కు కలదు.

తంతి : SETLICON
ఫోన్: 32017 అండ్ 36509.
సూపరింటెండింగ్ ఇంజనీర్
టి.ఎల్.సి. సర్కిల్/హైదరాబాద్.

ఆంధ్ర యూనివర్సిటీ

స్కూల్ ఆఫ్ కరస్పాండెన్స్ కోర్సెస్, వాల్తేరు (ఏ. పి.)

1973—74 విద్యాసంవత్సరానికి ఈ క్రింది కరస్పాండెన్స్ కోర్సులలో అడ్మిషన్‌కు ఇండియాలోని అర్హులైన అభ్యర్థులనుంచి దరకాస్తులు ఆహ్వానించబడుతున్నవి. దరకాస్తులు స్వీకరించడానికి తుది తేదీ 31—8—1973.

1. మూడు సం. రాల బి.ఏ. డిగ్రీ.
(హిస్టరీ, ఎకనామిక్స్ పాలిటిక్స్) కోర్సు మొదటి సం. రం బోధనాభాష ఇంగ్లీషు.
2. బి. కామ్ డిగ్రీ 3 సం. రాల కోర్సులో మొదటి సం. రం. బోధన భాష: ఇంగ్లీషు.
3. రెండు సంవత్సరాల ప్రీయూనివర్సిటీ కోర్సు.

పార్టు 1 ఇంగ్లీషు
పార్టు 2 తెలుగు లేక హిందీ.
పార్టు 3 ఈ క్రింది అప్షనలు కాంబినేషనలో ఒకటి.

1. ఇండియన్ హిస్టరీ, సివిక్స్ మరియు ఎలిమెంట్స్ ఆఫ్ ఇండియన్ అడ్మినిస్ట్రేషన్
2. ఎకనామిక్సు మరియు సివిక్స్.
3. ఎకనామిక్స్, అకౌంట్స్ మరియు కమ్మర్షియల్ నాలెడ్జ్.
4. ఇండియన్ హిస్టరీ మరియు ఎకనామిక్స్.

బోధనాభాష : ఇంగ్లీషు లేదా తెలుగు.

స్కూల్ ఆఫ్ కరస్పాండెన్స్ కోర్సెస్‌లో అడ్మిషనుకు ప్రయత్నించడానికి ముందుగానే జీలో అటెండెన్సు ఎగ్జెంప్షన్ సర్టిఫికేట్‌ను రిజిస్ట్రార్ ఆంధ్రా యూనివర్సిటి వాల్తేరు నుంచి పొందవలసివుంది.

కరస్పాండెన్స్ కోర్సులలో చేరిటేవారు పై సబ్జక్టులలో ప్రయివేట్ పరీక్షలకు యూనివర్సిటి అడ్మిషన్ ఇవ్వదు.

ఎగ్జంప్షన్ ఫీ రు. 75 —తో పాటు ఎగ్జంప్షన్ దరఖాస్తులు ఈసంవత్సరంపెనాల్టీ లేకుండా రిజిస్ట్రార్, ఆంధ్రాయూనివర్సిటీ వాల్తేరుకు అందవలసిన ఆఖరుతేదీ 1.7.1973. ఆతర్వాత రిజిస్ట్రార్‌చే ఎగ్జంప్షని ఫీ రు. 75 —తోపాటు దరకాస్తులు ఈ క్రింద విధంగా పీనల్ ఫీజుతో అంగీకరించబడును.

2—7—1973 నుంచి 10—7—1973 వరకు — రు. 5 —
11—7—1973 నుంచి 31—7—1973 వరకు — రు. 10 —
1—8—1973 నుంచి 31—8—1973 వరకు — రు. 35 —

అడ్మిషన్ కోరే అభ్యర్థులు రు. 5— (అయిదురూపాయలు మాత్రం) మనియార్డరు ద్వారా దిగువ సంతకం చేసిన వారికి పంపి ప్రాస్పెక్టస్ సిలబస్, ఎగ్జంప్షన్, అడ్మిషన్ల ఫారాలు పొందవచ్చు.

ప్రొఫెసర్ కె. వి. శివయ్య
ఆనరరీ డైరెక్టర్.

యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్

హెడ్డాఫీసు : 10, బ్రాబోర్న్ రోడ్డు కలకత్తా

తమ బ్రాంచిని నేడు

అరగొండ

చిత్తూరు హై రోడ్డు,
చిత్తూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్ యందు తెరుచుచున్నట్లు ప్రకటింప సంతసించుచున్నారు.

చిత్తూరుజిల్లా (ఆం. ప్ర) నాగలాపురం మరియు ఆయురాలవద్ద త్వరలో బ్రాంచిలు తెరువనున్నారు.

యుకో బ్యాంకు ఐశ్వర్యానికి బాటవేస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

ఫారం ఎస్. టి. యు.
స్కీము నెం. 97/73

(ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల రూల్సు 1964 యొక్క 315 వ రూలు)

సమర్థవంతమైన, యుక్తమైన, మితవ్యయముతో కూడుకున్న లో ఆర్డినరీ రోడ్డు రవాణా సర్వీసు నిర్వహించుటకుగాను రాష్ట్ర రవాణాసంస్థ ఒకపథకము తయారు చేయు ప్రయత్నములో వున్నది గాన పబ్లిక్ ప్రయోజనములకొరకు షెడ్యూలు 1లో తెలియపరిచినట్లు ఏరియా రూటులలో రాష్ట్ర రవాణా సర్వీసు అవసరమైనందున ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌చే నడుపుటకుగాను కార్పొరేషన్ అభిప్రాయపడుతున్నది.

మరియు, అందుచేత ఈ అవసరముకొరకై దిగువ నీయబడిన షెడ్యూలు 2 లో తెలియపర్చబడినట్లు రాష్ట్ర రవాణాసంస్థ ఒక పథకాన్ని సిద్ధము చేసినది అది పబ్లిక్‌కు తెలియపర్చుటకు మోటారు వాహనముల చట్టం 1939 యొక్క 68 సి సెక్షన్ క్రింద కోరబడిన విధంగా ఇక్కడ ప్రచురింపబడినది.

షెడ్యూలు 1

1.	సంకల్పించిన స్కీముకు సంబంధించిన ఏరియా లేక రూటు.	గుడివాడ— కోరుకొల్లు.

షెడ్యూలు 2

1.	రూటు (ఆయిలుదేరు కేంద్రం మరియు టెర్మినస్ మధ్యగల ముఖ్యమైన స్టేజీలు మరియు రూటు పొడవు)	గుడివాడ— కోరుకొల్లు వయా సింగరాయపాలెం, కొత్తపల్లి (క్రాస్‌రోడ్స్) మరియు దేవపూడి (34 కి. మీ)
2.	పట్టణ సర్వీసా లేక మొఫిసిల్ సర్వీసా అయితే ఆర్డినరీయా లేక ఎక్స్‌ప్రెస్ సర్వీసా?	స్టేజి కారేజి మొఫిసిల్ సర్వీసు ఆర్డినరీ
3	పూర్తిగా లేదా పాక్షికంగా గాని లేదా ఇతర లేక ఇతర వ్యక్తులగాని మినహాయింపులతో రాష్ట్ర రవాణాసంస్థ ప్రతీ రూట్‌లోను నడపదలచిన స్టేజి క్యారేజిల సంఖ్య (ఎ) టైపు (బి) కెపాసిటీ.	ఇతర వ్యక్తులతో పూర్తి ప్రమేయం లేకుండా క్రిందినోటీసులో వివరించినమేరకు తప్ప 1 బస్సు నడపడానికి ఉద్దేశించబడినది. సెలూన్ 50 నుంచి 54 సీటింగ్ కెపాసిటీ.
4.	పూర్తిగాగాని పాక్షికంగా గాని ఇతర లేక ఇతర వ్యక్తుల మినహాయింపుతో రాష్ట్ర రవాణాసంస్థ ప్రతి రూట్‌లోను నడపదలచిన ట్రిప్పుల సంఖ్య	ఇతర వ్యక్తులతో పూర్తిగా ప్రమేయం లేకుండా క్రింది నోట్‌లో వివరించిన మేరకుతప్ప ఐదు రౌండ్ ట్రిప్పులు నడుపుటకు ఉద్దేశించబడింది
5.	వాహనములను నడుపుటకు ఉద్దేశించబడిన వేళలు	టైమింగ్సు ప్రకటన జతపరచబడింది.
6.	ప్రత్యేక సందర్భాలలో అవసరార్థం సర్వీసు నిర్వహణ రిజర్వులో వుంచ సంకల్పించబడిన స్టేజి కారేజిల సంఖ్య.	షెడ్యూలు సర్వీసులలో నిర్వహించుటకు కావలసిన మొత్తం వాహనాల సంఖ్యలో 12½% రిజర్వుగా వుంచబడును.
7.	వాహనాలకు హౌసింగ్ నిర్వహణ మరియు మరమ్మత్తులు చేయుటకు చేసిన ఏర్పాట్లు.	ప్రస్తుతంవున్న మరియు నిర్మాణంఉద్దేశించబడిన ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. డిపోలు హౌసింగ్ నిర్వహణ మరియు వాహనాల మరమ్మత్తుసౌకర్యాలను సమకూరుస్తాయి.
8.	ప్రయాణీకుల సౌకర్యానికి, సౌలభ్యానికి చేయుదలచిన ఏర్పాట్లు.	ముఖ్యమైన ట్రాఫిక్ కేంద్రాలవద్ద బస్ స్టేషన్లు మరియు దారిప్రక్కన షెల్టర్లు నిర్మించాలని సంకల్పించబడినది దీనికి అదనంగా ముఖ్యప్రదేశాలలో నేపిటిలో మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయుటకు సంకల్పించబడినది.
9	రూటులో సర్వీసులకు సంబంధించి టైంటేబుల్ ప్రతులను ప్రదర్శించ సంకల్పించిన స్థానాలు మరియు హోల్సులకు సయందాలిచిన ఏర్పాట్లు	బస్ స్టేషన్లు నిర్మించాలని సంకల్పించిన అన్ని ప్రధాన ట్రాఫిక్ కేంద్రాలలోను టైంటేబుల్ బోర్డులు ప్రదర్శించబడతాయి
10	ప్రయాణీకులు అదనంగా సామాగ్రిని తీసుకు వెళ్ళడానికి అనుమతించాలని సంకల్పించబడినదా?	ప్రయాణీకులకు మరియు వారి వ్యక్తిగత లగేజికి అదనంగా వారా పత్రికలు పార్సిళ్ళు, వ్యక్తుల వెంటరాని పార్సిళ్ళు మరియు పోస్టల్ మెయిలు సంచులు అనుమతించబడతాయి.
11.	రాష్ట్ర రవాణాసంస్థ సమర్పించాలని అభిలషించే ఏ ఇతర సమాచారమైనా	

(సం) ఎం. ఆర్. బాజీ,
హోదా జనరల్ మేనేజరు
ముషీరాబాద్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్,
హైదరాబాద్, (రాష్ట్ర రవాణాసంస్థ)
9—5—1973.

స్కీము నెం. 97/73 కు అనుబంధం

గుడివాడ — కోరుకొల్లు [వయా] ముదినేపల్లి మరియు దేవపూడి

		గం.ని.	గం.ని.	గం.ని.	గం.ని.	గం.ని.
గుడివాడ	పోక	6—00	9—00	12—00	15—00	18—00
ముదినేపల్లి	పోక	6—30	9—30	12—30	15—30	18—30
దేవపూడి	పోక	6—55	9—55	12—55	15—55	18—55
కోరుకొల్లు	రాక	7—15	10—15	13—15	16—15	19—15
	పోక	7—30	10—30	13—30	16—30	19—30
దేవపూడి	పోక	7—50	10—50	13—50	16—50	19—50
ముదినేపల్లి	పోక	8—15	11—15	14—15	17—15	20—15
గుడివాడ	రాక	8—45	11—45	14—45	17—45	20—45

గెరిల్లాల విడుదలకు జోర్డాన్ నిర్ణయం

బీరూట్, జూన్ 12: నిర్బంధంలో ఉన్న పాలస్తీనా గెరిల్లాలను జోర్డాన్ ప్రభుత్వం విడుదలచేయనున్నట్లు, అరబ్ వార్తాసంస్థ ఒకటి వెల్లడించింది.

గెరిల్లాలకు సంబంధించిన వ్యవహారాలను తిరిగి పరిశీలించ వలసిందిగా జోర్డాన్‌రాజు ప్రధానమంత్రిని ఆదేశించినట్లు ఈ సంస్థ పేర్కొంది.

శాసనసభకు ఎన్నికలు జరిగితే విజయ సాధనకు సిద్ధం కావాలి

ఆంధ్ర ప్రజలకు శ్రీ రంగా విజ్ఞప్తి

పొన్నూరు, జూన్ 12: ఆంధ్రులను ప్రత్యేక రాష్ట్ర వాంఛ నుండి —రావు(మాజీ ముఖ్యమంత్రి (శ్రీ పి. వి. నరసింహారావు) రాజారాం (మాజీ మంత్రి) రాజమన్నార్ తెలంగాణా ప్రాంతీయసంఘం అధ్యక్షుడు సూచించే పథకాలు గాని సమైక్యవాదులు జరిపే చర్చలు గాని మరల్చజాలవని ప్రధాన మంత్రి, ఆమె మంత్రివర్గ సభ్యులు ప్రత్యేక రాష్ట్రం కోర్కెను ఆమోదించడానికి అనువుగా వారి విశ్వాసం చూరగొనేటట్లు మన ప్రయత్నాలను దృఢనిశ్చయంతో కొనసాగించడం మన విద్యుక్తధర్మమనీ ప్రొఫెసర్ ఆచార్య రంగా ఢిల్లీ నుండి యిక్కడకు తిరిగిరాగానే ఆంధ్ర ప్రజలకు ప్రత్యేక ఆంధ్ర కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణను అంగీకరించడం లేదా— శాసన సభకు తిరిగి ఎన్నికలు జరపడానికి నిర్ణయించడం జరిగితే మనం మనవిజయం సాధించేటట్లుగా ఎక్కువ మంది ప్రత్యేక ఆంధ్రరాష్ట్రంకొరకు కృషి కొనసాగించాలి— అని ప్రొఫెసర్ రంగా అన్నారు. ప్రజలు రావు, రాజారాం, రాజమన్నార్ల ప్రకటనల పట్ల ఆందోళనపడనక్కర్లేదు. మన ప్రత్యేక ఆంధ్ర కోర్కెను బలహీనపరచడానికి వారు ప్రత్యేకంగా వెనుకబడిన వర్గాలు, ప్రాంతీయ అభివృద్ధి బోర్డులు, విద్యావంతులకు ఉద్యోగాలు అని అనేక ప్రతిపాదనలు చేస్తున్నారు. మనం నిరుత్సాహపడనక్కర్లేదు ప్రత్యేక రాష్ట్ర సాధన కొరకు మనం శాంతియుత పోరాటం కొనసాగిస్తూ వుండాలి — అని ప్రొఫెసరు రంగా అన్నారు. కొందరు మాజీ ఆంధ్ర మంత్రులు ప్రధాని అభిమానం పొందడానికి ఈ ప్రతిపాదనలు చేస్తున్నారని ఆయన అన్నారు.

గుజరాత్ కాంగ్రెస్‌లో విభేదాల పరిష్కారానికి సంప్రదింపులు

ప్రధానికి రెండువర్గాల నాయకుల హామీ

న్యూఢిల్లీ, జూన్ 12: గుజరాత్ కాంగ్రెస్‌లో విభేదాల పరిష్కారానికై తాము చర్చలు జరపగలమని, పార్టీ ప్రయోజనాలకు భంగకరమైన చర్యలు చేటని, కనీసం ప్రధాని విదేశీ పర్యటన నుండి తిరిగి వచ్చేలోపుగా సైకొనబోమని, గుజరాత్ కాంగ్రెస్‌లోని రెండు వర్గాల నాయకులు నిన్నరాత్రి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి వ్రాత పూర్వకమైన హామీ ఇచ్చారు.

ఈ విధంగా స్పష్టమైన హామీలు ఇస్తున్న వార్తాపత్రాలపై గుజరాత్ కాంగ్రెస్ నాయకులు నిన్నరాత్రి ప్రధాని సముఖంలో సంతకాలు చేశారు.

గుజరాత్ కాంగ్రెస్‌లోని రెండువర్గాల నాయకులు నిన్న కేంద్ర హోంమంత్రి శ్రీ దీక్షిత్‌తో సుదీర్ఘమైన సంప్రతింపులు జరిపారు. అయితే వారి మధ్య ప్రాథమిక విభేదాలుమాత్రం ఇంకా పరిష్కారం కాలేదు.

ఓజా రాజీనామాకై ప్రత్యర్థివర్గం పట్టుదల

న్యూఢిల్లీ జూన్ 12: గుజరాత ముఖ్యమంత్రి పదవి నుండి శ్రీ ఓజాను తక్షణమే తొలగించక పోయినట్లయితే రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ బలం, పరువు ప్రతిష్టలు దెబ్బతినే ప్రమాదం ఉన్నదని గుజరాత్‌కు చెందిన పలువురు కాంగ్రెస్‌నాయకులు నిన్న అధిష్ఠానవర్గాన్ని హెచ్చరించారు.

గుజరాత్ కాంగ్రెస్ నాయకులు నిన్న హోంమంత్రి శ్రీ దీక్షిత్‌ను కలుసుకొని తమ రాష్ట్రంలోని పరిస్థితులను వివరించారు.

గుజరాత్ శాసన సభలోని మొత్తం 138 మంది కాంగ్రెస్ సభ్యులలో కనీసం 85 మంది ముఖ్యమంత్రి శ్రీ ఓజా నాయకత్వానికి వ్యతిరేకంగా ఉన్నారని, శ్రీ ఓజా రాజీనామా తప్ప ఇతర చర్యలేవీ తనను సంతృప్తి పరచజాలవని అసమ్మతి వాదుల నాయకులు శ్రీ దీక్షిత్‌కు స్పష్టం చేశారు.

కాంగ్రెస్‌పార్టీ కార్యక్రమాలను అసలు జరపటంలో శ్రీ ఓజా పూర్తిగా విఫలురైనారని, పైగా ఆయన పాత కాంగ్రెస్‌వారిని సమర్థిస్తున్నారని ప్రత్యర్థివర్గాలవారు ఆరోపించారు.

లెజిస్లేచరు కాంగ్రెస్‌పార్టీలో తమకే మెజారిటీ ఉన్నట్లు నిరూపించుకోగలమని కూడా ప్రత్యర్థివర్గంవారు స్పష్టంచేశారు.

అయితే తాము కాంగ్రెస్ నుండి రాజీనామాలు సమర్పించటం కాని, లేక శాసన సభలో శ్రీ ఓజా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు చేసే ప్రసక్తికాని లేదని వీరు పార్టీ కేంద్ర నాయకులకు హామీ ఇచ్చారు.

అయితే ప్రత్యర్థివర్గంవారి ఆరోపణలను ముఖ్యమంత్రివర్గంవారు ఖండించారు. శ్రీ ఓజా పాత కాంగ్రెస్ పార్టీని సమర్థిస్తున్నారన్న ఆరోపణ పూర్తిగా అసత్యమని వీరుస్పష్టం చేశారు. కాంగ్రెస్‌పార్టీలోని ప్రస్తుత వివాదాలు "కుటుంబ కలహాల"వంటివేనని, ఉభయ వర్గాలవారు సంప్రదింపుల ద్వారా వివాదాలను పరిష్కరించుకొనవచ్చునని, ముఖ్యమంత్రివర్గం వారు భావిస్తున్నారు.

గుజరాత్ కాంగ్రెస్‌లోని రెండు వర్గాల వారు పరస్పర చర్చల ద్వారా తమ విభేదాలను పరిష్కరించుకోవాలని తమిళనాడు గవర్నర్ శ్రీ కె.కె. షా నిన్న రెండు వర్గాల వారికి సలహా ఇచ్చారు. ఈ వర్గాల మధ్య రాజీ సంప్రదింపుల కొరకే శ్రీ షా నిన్న ఢిల్లీకి చేరుకున్నారు, అయితే గవర్నర్ పదవిలో ఉండి, రాజకీయాలలో జోక్యం కలిగించుకొనటంపై విమర్శలు ప్రారంభం అయిన దృష్ట్యా శ్రీ షా తన ప్రయత్నాలను విరమించినట్లు తెలుస్తున్నది.

గుజరాత్ కాంగ్రెసు నాయకులు తమ కలహాల ద్వారా పార్టీని బలహీన పరచకుండా, విభేదాలను పరిష్కరించుకొనటం అవసరమని అధిష్ఠాన వర్గం స్పష్టం చేసింది.

కృతజ్ఞత



తిరుపతి శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ సెనేట్ సభ్యునిగా నన్ను ఎన్నుకొన్నందుకు ప్రతిఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

సి. ఎం. విజయశంకరన్.

నిర్యాణము

పూజ్యులైన మా తండ్రిగారు శ్రీ [illegible] అప్పలస్వామిగారు 89సం. (అబ్కారీ [illegible]) తే 3—6—73 న ఉదయం [illegible] పట్నంలో స్వర్గస్థులైనారు. పెద్దకర్మ తే 16—6—73 దీ శనివారము నిర్ణయించబడినది.

ఇట్లు

భార్య: నరసమ్మ, కుమారులు: నారాయణరావు (కంట్రాక్టరు), పెద. వెంకటరమణమూర్తి, చిన్ననారాయణ (అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఆఫీసరు)



కాస్మాస్ సూపర్
భారతదేశపు ప్రథమ ఏకైక తెల్లని అంచుగల టైర్

కాస్మాస్ స్టాండర్డ్
అంతర్జాతీయ మార్కెట్లు కూడ మెచ్చుకొనేది

కాస్మాస్ సూపర్ 4-ప్లై
హెవీడ్యూటీ టైర్

పిటన్నిటియొక్క ప్రత్యేక లక్షణము కాస్మాస్ నాణ్యతే!

అసాధారణమైన దృఢత్వం మరియు మన్నికతో కూడిన కాస్మాస్ సైకిల్ టైర్లు రహదారిలోను, ఎక్కువ కాలము మన్నుటలోను మేలైనవి కనుక—మీ సైకిలుకు మేలైన ఎన్నిక

కాస్మాస్ సైకిల్ టైర్లు చిరకాలం మన్నేందుకు ఉత్తమమైనవి.

తయారుచేయువారు: ది కాస్మాస్ ఇండియా రబ్బర్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ 7, వాల్‌చంద్ స్ట్రీట్, బొంబాయి-1 7, వాటర్లూ స్ట్రీట్, కలకత్తా-1

GOS.12A TEL

అత్యవసరమైనవి
HOMA హోమా నాణ్యతగల గృహోపకరణములు



Dattaram-III-3

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్స్ బెల్దె సన్స్,
148, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్.

ఆంధ్రప్రభ
సచిత్ర వార పత్రిక
చదవండి

పాప్యులర్ పాప్యులారిటీ పోటీ

ఎంట్రీఫీ లేదు. మీరు బహుమతి గెలుపొందగలరు

—	—	—	—
—	—	—	—
—	—	—	—

మొదటి బహుమతి : ఒక వెస్పా స్కూటర్ లేక ఆల్విన్ రిఫ్రిజిరేటర్. 2 వ బహుమతి : ఒక టేపు రికార్డర్, లేక ఆటోమేటిక్ కెమెరా లేక రేడియోగ్రాం, మూడవ బహుమతి :(100 టోయో జపాన్ మోడల్ 3 బ్యాండు ఆల్ వరల్డు ట్రాన్సిస్టర్లు ఖరీదు రు. 275, 4 వ బహుమతి : 10 టోయో జూనియర్ జపాన్ మోడల్ 3 బ్యాండ్ ఆల్ వరల్డు ట్రాన్సిస్టర్ ఖరీదు రు 250.

మీరు చేయవలసినది ?

13 (పదమూడు) నుంచి 28 (ఇరవై ఎనిమిది) వరకుగల అంకెలను నిలువుగా అడ్డముగా అయిమూలగా, ఎటుకూడినా మొత్తం 82 (ఎనభై రెండు) వచ్చునట్లు ఒక అంకెను ఉపయోగించి పై ఖాళీ గడులను పూరించ వలయును.

ఎంట్రెన్స్ ఫీజు: ఎంట్రీ ఫీజు లేదు. ఇది ప్రజాదరణ పోటీ వర్తాతమే.

ఆఖరి పోస్టింగ్ తేదీ 28—6—73. ఫలితం తేదీ: 30—6—73

మీ సహాయము కొరకు 78 మొత్తం గల నమూనా 12 నుంచి 27 వరకు అంకెలతో

21	22	19	16
18	17	20	23
12	15	26	25
27	24	13	14

పోటీ నిబంధనలు : 1 సాదా కాగితం ఉపయోగించాలి. 2 సవరణలు దిద్దుబాట్లు గల ఎంట్రీలు అంగీకరించబడవు. 3 ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది మరియు చట్టబద్ధముగా న్యాయమైనది. ఈ పోటీ విషయములో ఒక ముఖ్యమైన షరతు. 4 ఎంట్రీల రైటు వహా ఆఫీషియల్ సీలు సొల్యూషన్‌తో సరిపోల్చి ఇచ్చితంగా చూడబడును. నగదు గా బహుమతి ఇవ్వబడును. 5. మొదటి బహుమతి: 1 ఆఫీషియల్ సొల్యూషన్‌తో సక్రమముగా వున్నట్లు కనుగొనబడిన దానికి ఇవ్వబడును. 6. రెండవ బహుమతి: 1 పైన అడ్డముగావున్న మూడు వరుసలలో సమంగా వున్నదానికి ఇవ్వబడును 7. మూడవ బహుమతి: 100 వహా ఆఫీషియల్ సొల్యూషన్‌తో ఏవరునతోనైనా, ఎక్కడైనా సమానంగా వున్నదానికి ఇవ్వబడును. 8. నాల్గవ బహుమతి ప్రతిలో ప్రమోటర్లకు సంతృప్తి నిచ్చిన 10 ఎంట్రెంట్స్‌కు ఇవ్వబడును. 9. గెలుపొందిన వారు సదరు బహుమతులు పొందుటకు పోస్టేజి, ప్యాకింగ్, లైసెన్సు ఫీజు, చెల్లించవలయును. 10. 3వ మరియు 4వ బహుమతి గెలుపొందిన వారు కూడ పై తెల్పిన ఖర్చులతో కూడా ట్రాన్సిస్టర్ ఖరీదులో సగం చెల్లించాలి. మరియు వహా నిబంధనలకు షరతులకు లోబడి వుండాలి. (11) రిజల్టు ప్రకటించగానే లైసెన్సు వగైరా చెల్లించవలసినదిగా విజేతలకు లెటరు వ్రాయబడును. 12. ఫలితములు పొందుటకు 45 పై సల స్టాంపులు పంపాలి. 13. ఒక కుటుంబం ఒక ఎంట్రీనే పంపగలరు. 14. కటింగ్ లేక నిబంధనల కాపీ భవిష్యత్తులో ఉపయోగార్థము ఉంచుకొండి

Director—Contest Department:
MUSIC & SOUND (AP—82)
P.O. Box No. 1576, Delhi-6

గవినివారిపాలెంలో కొట్లాట :

11 మందికి గాయాలు

సర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదిస్తున్న సందర్భంగా

చీరాల, జూన్ 12: ఇక్కడకు సమీపంలో ఉన్న గవినివారి పాలెంలో నేడు సర్పంచ్ శ్రీ పూసా అంకయ్య పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టిన సందర్భంలో ఉత్పన్నమైన ఘర్షణలో 11 మందికి గాయాలు తగిలాయి.

రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ టి. ఎ. నారాయణ సమావేశానికి అధ్యక్షత వహించారు.

సభ్యుడైన అలెగ్జాండర్స్ అనే ఆతనిని ఒక వర్గం వారు ఎత్తుకు పోవడానికి ప్రయత్నించిన ఫలితంగా ఈ ఘర్షణ ఉత్పన్నమైంది. కర్రలతో కొట్టుకున్నారు. ఈ కొట్లాటలో బిక్షాలు అనే వ్యక్తికి తీవ్రంగా గాయాలు తగలగా అతనిని గుంటూరు జనరల్ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. మిగతా వారిని చీరాల ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. పోలీసులు సకాలంలో రాలేకపోయినప్పటికీ, తర్వాత వచ్చి, ఘర్షణ పెద్దది కాకుండా నివారించారు. సమాచారం అందగానే చీరాల సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ సిహెచ్. చక్రపాణి ఘర్షణ ప్రదేశానికి వెళ్ళి, తోటవారి పాలెం గ్రామానికి చెందిన 16 మందిని అరెస్టు చేశారు. గవిని వారి పాలెంలో యిక ముందు ఎట్టి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

తిరుపతిలో ప్రకాశం మున్సిపల్ హైస్కూలుకు శంకుస్థాపన

తిరుపతి, జూన్ 12: ఆంధ్రకేసరి శత జయంత్యుత్సవాలలో భాగంగా తిరుపతిలో జూన్ 10 వ తేదీన గవర్నర్ సహోదారు శ్రీ హెచ్. సి. శరీన్ ప్రకాశం మున్సిపల్ ఉన్నతపాఠశాలకు శంకుస్థాపనచేస్తూ, ప్రకాశం దేశభక్తిని, విద్యావ్యాప్తికై ఆయన చేసిన తీవ్రకృషిని శ్లాఘించారు.

తిరుపతి మున్సిపల్ కౌన్సిల్ ఛైర్మన్, శాసనమండలి సభ్యుడు శ్రీ పి. ఎస్. గురవారెడ్డి స్వాగతం పలికారు. స్థానికులకు, తిరుపతికివచ్చే యాత్రికులకు సౌకర్యాలు కల్పించే నిమిత్తంగా తిరుమల—తిరుపతి దేవస్థానం నుండి మునిసిపాల్టీకి సంవత్సరానికి కనీసం రు. 6 లక్షలనైనా ఆర్థిక సహాయం చేయించాలని శ్రీ గురువారెడ్డి విజ్ఞప్తి చేశారు. చిత్తూరుజిల్లా కలెక్టర్ శ్రీ ఎ. వల్లియప్పన్ ఈ సందర్భంగ జరిగిన సభకు అధ్యక్షత వహించారు. మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ ఎ. రఘునాథరెడ్డి వందన సమర్పణ చేశారు.

(మ. ని)

సత్వరమే యుద్ధ ఖైదీల విడుదల

సెంటోకూటమి దేశాల సూచన

టెహరాన్, జూన్ 12: ఇండియా, పాకిస్తానీలు తమ వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకొనటం ద్వారా భారత ఉపఖండంలో సుస్థిర శాంతి నెలకొనగలదని, సెంటో కూటమి దేశాలు నిన్న ఆశాభావం వెల్లడించాయి. టెహరాన్‌లో రెండురోజులపాటు జరిగిన సెంటో కూటమి దేశాల సమావేశం నిన్న ముగిసింది.

యుద్ధ ఖైదీల విడుదల సాధ్యమైనంత త్వరలో జరగాలని ఈ సమావేశంలో పాల్గొన్న పాకిస్తాన్, ఇరాన్, టర్కీ, బ్రిటన్, అమెరికా విదేశాంగ మంత్రులు, పునరుద్ఘాటించినట్లు సమావేశం అనంతరం విడుదలచేసిన ఒక ప్రకటన తెలియజేస్తున్నది.

గవర్నర్ పదవినుండి శ్రీ జెట్టీని తొలగించాలి

ఒరిస్సా ప్రతిపక్షం తీర్మానం

భువనేశ్వర్ జూన్ 12: ఒరిస్సా ప్రగతి పక్షం నిన్న యిక్కడ సమావేశమై రాష్ట్ర గవర్నర్ శ్రీ బి. డి. జెట్టీని వెంటనే తొలగించమని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కోరుతూ తీర్మానించింది.

పార్టీ కార్యవర్గం స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సింగ్‌దేవ్ అధ్యక్షతన సమావేశమై గవర్నర్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా పని చేస్తున్నారని, ఆయన్ను వెంటనే పదవినుండి తొలగించాలని రాష్ట్రపతిని కోరుతూ తీర్మానించింది.

ప్రగతిపార్టీ అధ్యక్షుడు శ్రీ బిజూపట్నాయక్ ప్రస్తుతం విదేశ పర్యటనలో ఉన్నారు.



విజయవాడకు ఏజంట్లు : మెస్సర్స్ ఉమా టెక్స్‌టైల్ ఏజన్సీస్, ఉమాసదన్, డోర్ నెం. 10—19—70, బ్రాహ్మణ వీధి, విజయవాడ—1. ★ మద్రాసు నగరానికి ఏజంట్లు: మెస్సర్స్ నవీన్‌చంద్ర జె. షా, 15, గొడౌన్ స్ట్రీట్, మద్రాసు—1. ★ కేరళ మరియు తమిళనాడుకు ఏజంట్లు : మెస్సర్స్ రాజేష్ టెక్స్‌టైల్స్, 15, గొడౌన్ స్ట్రీట్, మద్రాసు—1 ★ మైసూరు రాష్ట్రానికి ఏజంట్లు : మెస్సర్స్ రసిక్‌లాల్ మోతీ అండ్ బ్రదర్స్ 25/79 ఎ. ఎం. లేన్, రేణుక బిల్డింగ్, చిక్‌పేట, బెంగుళూరు—2

పాకిస్తానీ పౌరులపై విచారణకు బాంగ్లా ప్రభుత్వం యోచన

ఢాకా, జూన్ 12: ప్రస్తుతంబంగ్లాదేశ్‌లో వున్న అగ్రశ్రేణి పాకిస్తానీ పౌర నిర్బంధితులపై విచారణ జరిపించే విషయమై బాంగ్లాదేశ్ ప్రభుత్వం యోచిస్తున్నది.

పాకిస్తాన్‌లోని బెంగాలీలపై విచారణ జరుపుతామని పాక్ ప్రెసిడెంట్ శ్రీ భుట్టో బెదిరిస్తూ వున్నందుకు ప్రతిగా ఈ చర్య తీసుకునే అవకాశం కనిపిస్తున్నది.

బెంగాలీలపై విచారణ జరపాలని శ్రీ భుట్టో పట్టుబట్టినట్లయితే, పాకిస్తాన్ పౌరులపై విచారణ జరపాలన్న బెంగాలీ ప్రజల అభిప్రాయానికి ప్రభుత్వం తలఒగ్గవలసి వస్తుందని అధికార పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జిల్లూర్ రహమాన్ తెలియజేశారు.

ఇప్పుడు నిర్బంధంలో వున్న పాకిస్తానీ పౌరులలో బాంగ్లాదేశ్‌లో ఘోర హత్యాకాండకు ప్రత్యక్షంగా తోడ్పడ్డవారు కొందరున్నారని ఆయన అన్నారు. అయితే, యిది ప్రతీకార చర్య కాదని, న్యాయం కోసమే యిటువంటివారిపై విచారణ జరపవలసి వున్నదని ఆయన చెప్పారు.

200 మందికి పైగా అగ్రశ్రేణి పాకిస్తానీ పౌర ఉద్యోగులు ఈ విచారణను ఎదుర్కొనవలసి వుంటుంది. వీరిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సమాచార శాఖ కార్యదర్శి, హోంశాఖ కార్యదర్శి, విద్యాశాఖ కార్యదర్శి, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్, ఢాకా డివిజనల్ కమిషనర్, గవర్నర్ కార్యదర్శి, కౌలికమయ్యాని కేపన్ రేంజి జనరల్ మేనేజర్—యింకా యితరులు వున్నారు.

ఏ దశలో ఈ పౌరుల విచారణ జరపాలని ప్రభుత్వం యోచిస్తున్నదీ అధికార పార్టీ ప్రధాన కార్యదర్శి తెలుపలేదు. అయితే, బెంగాలీలపై పాకిస్తాన్ విచారణ జరపడంతో పాటు, వీరి విచారణ కూడా జరుగవచ్చునని వక్కాణం ఆయన సూచించారు.

రాజ్యసభకు శ్రీ బారువా పోటీ

న్యూ ఢిల్లీ, జూన్ 12: కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీబోర్డు నేడు సమావేశమై అస్సాం నుండి రాజ్యసభకు జరిగే ఎన్నికలో కేంద్ర పెట్రోలియం, రసాయనాల మంత్రి శ్రీ బారువాను అభ్యర్థిగా నిర్ణయించింది. పంజాబ్ గవర్నర్‌గా శ్రీ మహేంద్రమోహన్ చౌధురి నియమితులైనందున ఈ ఖాళీ ఏర్పడింది.

తెలంగాణా సమైక్యవాదుల విభిన్న ధోరణులు

'అవరోధాల' రద్దుకు పి. వి. వర్గం వ్యతిరేకత

హైదరాబాద్, జూన్ 12: నిన్న శ్రీ కె. సి. పంత్‌ను కలుసుకొన్న తెలంగాణా మాజీమంత్రులు రాష్ట్ర భవితవ్యంపై విభిన్నమైన అభిప్రాయాలను వెలిబుచ్చారు.

రాష్ట్ర సమైక్యతకు అవరోధంగా వున్న అన్ని అంశాలను తొలగించాలని కొందరు తెలంగాణా మాజీ మంత్రులు సూచించగా, మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు సన్నిహితసహచరులైన మాజీ మంత్రులు— శ్రీ జి.రాజారామ్, శ్రీ ఎమ్. మాణిక్‌రావులు వగైరాలు ముల్కీరూల్స్, ప్రాంతీయ సంఘాలరద్దు ప్రతిపాదనలను తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ ప్రతిపాదనలు తెలంగాణా ప్రజలకు ఎంతమాత్రము ఆమోదయోగ్యం కాదని వారు శ్రీ కె. సి. పంత్‌కు స్పష్టంచేశారు.

తెలంగాణాలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం మంచి సహాయం అధికంగా ఆర్థిక సహాయం లభించేటట్లు రాష్ట్ర రాజధానిని స్వేచ్ఛామండలంగా చేయడానికి తమకెట్టి అభ్యంతరం లేదని వారు విశదీకరించారు.

విద్య, సర్వీసులను ప్రాంతీయ సంఘం పరిధినుంచి తొలగించడానికి తమకెట్టి అభ్యంతరంలేదని కూడా వారు ప్రకటించారు.

అయితే ముల్కీరూల్స్‌మాత్రం కొంతకాలం తెలంగాణా జిల్లాలలో కొనసాగించాలని వారు గట్టిగా పట్టుబట్టారు.

శ్రీ పంత్‌ను కలుసుకొన్న లెజిస్లేటర్లలో కాంగ్రెసేతర పార్టీలకు చెందిన వారు ఇద్దరు మాత్రమే. వారు సి. పి. ఐ. నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు, శ్రీ కె. ఎల్. మహేంద్ర. ప్రాంతీయ సంఘాన్ని ఇప్పటికిప్పుడే రద్దుచేయాలన్న ప్రతిపాదనపట్ల వారు తమ తీవ్ర అభ్యంతరాన్ని తెలియజేశారు. ప్రాంతీయ అసమానతలు, అన్యాయాలు తొలగించడానికి అనేక ప్రతిపాదనలను వారు సూచించారు.

ట్యూగాన్ బెట్

మాత్రమే బొద్దింకలను, ఈగలను ఆకర్షిస్తుంది మరియు హత-మారుస్తుంది

వాటంతటఅవే ఆకర్షింపబడి రాగలవు రుచి చూడగానే చంపబడగలవు

ట్యూగాన్ బెట్®

బాయర్ వారి ముఖ్యమైన అధిక ప్రభావంగల కీటకనాశిని

OBM-0825 TEL

మీ బ్లేడు ఇక్కడుంది

ఎన్సర్

స్వోర్డ్‌షార్ప్ స్టెయిన్‌లెస్ స్టీల్

మృదువుగా క్షౌరం చేసుకోవటం కూడ ఒక సాహసమైన సొగసు. ఈ బ్లేడు రేజరులో అమర్చండి. మీ గడ్డంపై నిమ్మదిగా గీయండి... మీ అందరికి అదేమిటో తెలుసు. మీరు 'ఎన్సర్ స్వోర్డ్‌షార్ప్'ను క్రితం ఎప్పుడూ [illegible] ఉండలేదు. సహజమే ఇది నేటి క్రొత్త బ్లేడు



అన్ని బ్లేడులు ఒకే విధంగా ఉంటాయ్... కాని ఎన్సర్‌కు అంచు ఉన్నది

విక్రేత : డిస్కాన్ సేల్స్ ప్రైవేట్ లిమిటెడ్

బొంబాయి : 509, [illegible] ఛాంబర్స్, 5వ అంతస్తు, [illegible], బొంబాయి-400 001

మద్రాసు : 7-ఎ, బిషప్ వాలేస్ ఎవెన్యూ, మైలాపూర్, మద్రాసు-4

ensor SWORDSHARP STAINLESS STEEL

FT 25 0A TEL

ఇష్టమైన
ప్రముఖ కంపెనీలయొక్క
ప్రముఖ సరకు-రవాణా సంస్థ
పటేల్ రోడ్‌వేస్ ప్రై. లి.
నం. 11-22-21, శాఖా రంగయ్యప్పారావు వీధి, విజయవాడ-1 (ఆం.ప్ర.)
ఫోన్: 77183 • గ్రామ్సు: JETLINES
27-18-48, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, గవర్నర్ పేట, విజయవాడ-2 (ఆం.ప్ర.)
ఫోన్: 75676
టెలెక్స్: VIJ-047-227
PVJ-TL

హీరాగా మీకు నచ్చిన నేను ఇక ముందు విలన్‌గా నటించను!
శత్రుఘ్నసిన్హా (మూగుల)
గాయత్రి గౌరి
శ్రీ విజయలక్ష్మి ఫిలింస్
కలర్

క్రీడాలోకం

కాంగ్డన్ సెంచరి

నాటింగ్‌హామ్ జూన్ 12: ఇక్కడ న్యూజిలాండ్—ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న మొదటి క్రికెట్ టెస్టులో నిన్న నాల్గవ రోజు ఆట ఆఖరుకు న్యూజిలాండ్ 5 వికెట్ల నష్టానికి 311 పరుగులు చేసింది. జట్టు కెప్టెన్ కాంగ్డన్ 176 పరుగులతో సెంచరి చేశాడు.

నిన్న లంచ్ తరువాత న్యూజిలాండ్ త్వరగా ఓడే సూచన కన్పడింది. అయితే కాంగ్డన్ ధీరత్వం వల్ల నిన్న ఆట ఆఖరుకు ఓటమి తప్పించుకోగలం కష్టమనిపిస్తున్నట్లే విజయావకాశం కూడా లీలగా కన్పడుతున్నదని భావించక తప్పదు. కాంగ్డన్ టెస్టులలో చేసిన పెద్ద స్కోరు ఇదే. వెస్టిండీసుపై 1970—71లో 166 పరుగులు చేశాడు. నిన్న ఇతనికి పొల్లార్డ్ తోడ్పాటు లభించింది. వీరిద్దరూ జతగా 5వ వికెట్టుకు 177 పరుగులు చేశారు. ఇదొక న్యూజిలాండ్ రికార్డు. పొల్లార్డు 74 పరుగులతో అజేయంగా వున్నాడు. ఈ టెస్టు ఫలితము ఎట్లున్నా న్యూజిలాండ్ రెండవ ఇన్నింగ్సులో నిలదొక్కుకొనుట చాలకాలము స్మృతిపథములో వుండగలదు.

స్కోరు:—

ఇంగ్లండ్: 250 325 (8 వికెట్లకు ముగింపు)

న్యూజిలాండ్: 97 311 (5వికెట్లకు) కాంగ్డన్ 176 ఆర్నాల్డు 4 వికెట్లు)

కాకినాడలో టి. టి. పోటీలు

కాకినాడ జూన్ 12: స్థానిక టవున్‌హాల్ క్లబులో జూన్ 23,24 తేదీలలో ఒక టేబిల్ టెన్నిస్ టోర్నమెంటు నిర్వహించబడుతోంది. పోటీలు సీనియర్స్ నాన్‌మెడలిస్టు విభాగములలో సింగిల్ డబుల్సులో జరుపబడును.

ఎంట్రీలు కార్యదర్శి డాక్టరు ఎ.వి.కె. రాజు రాజా మెడికల్ హాలు కాకినాడవారికి 20 వరకు అందచేయవచ్చు.

ఇతర వార్తలు

రోమ్‌లో జరుగుతున్న ఇటాలియన్ టెన్నిస్‌లో న్యూకూంబ్ ఒక్కర్ పురుషుల డబుల్సు గెల్చారు. వీరు ఫైనలులో కేస్ మాస్టర్సును 6—4 6—2 6—4తో ఓడించారు.

రేడియో

గురువారం జూన్ 14

శక 1895 జ్యేష్ఠ 24

హైదరాబాద్ ఎ. 405.4 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, 6—01 మంగళధ్వని, కార్యక్రమ వివరణ, 6—10 భక్తిరంజని, 6—45 వాద్యగోష్ఠి, 7—04 కార్యక్రమ వివరణ, 7—15 సంస్కృత పరిచయము, 7—30 దేవి కీర్తనలు, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 సంగీత శిక్షణ, 8—20 విజయ వాడపతే; మ: 12—05 ఎస్. లలితకుమారి: వీణ, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 చిత్రసీమ, 1—30 ఎస్. లలిత కుమారి: వీణ, సా: 5—30 ఎమ్.జి. రావు: వీణ, 5—55 సుఖ సంసారం, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—25 ప్రసార విశేషాలు, 6—30 గ్రామలక్ష్మి, 6—55 సేద్యసమాచారం, 7—00 అనగ అనగ కథానిక, 7—15 ఇల్లూ వాకిలి, 7—45 చిత్రసీమ, 8—00 స్వాతంత్ర్య ఉద్యమములో ముఖ్య ఘట్టాలు—మన్య ప్రాంతంలో ప్రసంగం—, 8—15 లలిత సంగీతం, 8—45 జానపద గేయాలు, 9—15 ఎస్. లలిత కుమారి: వీణ, 9—30 అఖిల భారత రూపకం, 10—00 రసమంజరి, 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 5—55 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, 6—04 భక్తిరంజని, 7—04 ప్రసార విశేషాలు, 7—15 సంస్కృత పరిచయం, 7—30 వాద్యబృందం, 7—40 ప్రాంతీయవార్తలు, 7—45 సంగీత శిక్షణ, 8—20 షేక్ అమీన్ సాహెబ్: నాదస్వరం, మ: 11—45 చిత్రతరంగిణి, 12—05 ఎస్. పి. ఆర్. విఠల్‌రావు, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 పసిడిపంటలు, 1—30 షేక్ అమీన్‌సాహెబ్: నాదస్వరం, 2—0 ఎస్. పి. ఆర్. విఠల్‌రావు, సా: 5—30 హైదరాబాద్‌పతే, 5—55 సుఖసంసారం, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 స్థానిక ప్రకటనలు, 6—20 చిత్ర తరంగిణి, 6—30 గ్రామలక్ష్మి, 6—45 కబుర్లు, 6—55 సేద్య సమాచారం, 7—00 రసమాధురి, 7—15 పంటసీమలు, 7—45 యువభారతి, 8—00 పురవేదిక, 8—25 యువభారతి, 9—30 అఖిలభారత రూపక కార్యక్రమము, 10—00 రసమంజరి, 10—30 ప్రసారసమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ.

ఉదయం: 5—55 వందేమాతరం, మంగళధ్వని, 6—04 కురళ్ అముదం, 6—10 తిరుప్పావై (గణ్), 6—35 సంగీతామృతం, ఆర్. పిచ్చుమణి: వీణ, 7—25 సంగీత మంజరి, 7—45 ఎస్. ప్రేమ,ఎస్. జయ, మ: 12—50 మెల్లిశై: ఎమ్.ఎస్. రాజేశ్వరి, 1—04 చిత్రగానం, 2—10 వాద్యగోష్ఠి, 2—30 సంగీతం, 3—04 సంగీతం, సా: 5—04 పి.జి. నిత్యానందం పి.పి. సదానందం: గాత్రం, 6—15 వాద్యగోష్ఠి, 7—00 చిత్రగానం, 6—04 రాధా వారియర్, 9—30 అఖిల భారత రూపక కార్యక్రమము, 10—00 చిత్రగానం, 10—30 ఇన్నిశై: డి.కె.పట్టమ్మాళ్, 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ.

ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—05 తె.వా., 7—45 భక్తి గేయాలు, మ: 12—30 తె.వా., 1—00 కార్యక్రమ వివరణ, సా: 4—13 కార్యక్రమ వివరణ, 6—30 మహిళా మండలి, 7—04 కార్యక్రమ వివరణ, 7—05 తె. వా., ర 25 లంబరి, 11—00 ప్రసార సమాప్తి.

మనోజ్ఞమైన పాటలు గుండెలదియజేసే సాహసాలు మహోజ్వలమైన ఇద్దరు దొంగల చర్యలు! చూడండి!
రాజ్‌ఖోస్లా సమర్పించు
దొంగల దోస్తీ
కలర్
ధర్మేంద్ర జీనత్
సంగీతం: R.D.బర్మన్
శ్రీ విజయలక్ష్మి పిక్చర్స్

స్క్రీన్ చదవండి
సుప్రసిద్ధమైన
ఫిలిం వార పత్రిక

త్వరలో!
T.V. ఫిలింస్ సమర్పించు
అనామిక
ఈస్ట్‌మన్ కలర్
ప్రతి పాట హిట్!!
నిర్మాత: తాహిర్ హుస్సేన్
దర్శకుడు: రఘునాథ జలానీ
సంగీతం: R.D. బర్మన్
సంజీవకుమార్ జయబాధురి హెలెన్
ఆంధ్ర: రామకృష్ణా ఫిలింస్
విడుదల: శ్రీ బాలాజీ పిక్చర్స్

అందాల తొలిరేయి అశాంతిగా మారింది! నవదంపతుల 'జీవితం'లో క్రొత్త సమస్యలు ప్రవేశించాయి! ఆ అశాంతికి కారణం ఏమిటి? ఆ క్రొత్త సమస్యల విశ్వరూపం ఏమిటి? తప్పక చూడండి!
జీవితం
శ్రీధర్ ప్రొడక్షన్స్
సూర్యనారాయణరావు, గిరిబాబు
కెయస్ ప్రకాశరావు
లక్ష్మీ ఫిలింస్ రిలీజ్

2వ వారం
ప్రదర్శింపబడుతోంది!
ప్రైజు: శ్రీరామకృష్ణా పిక్చర్స్ ప్యాలెస్
రాజమండ్రి: మినర్వా
అతిత్వరలో!
అన్నిముఖ్యకేంద్రాలకు వస్తున్నాడు!
భాస్కర్ ఒక్కప్రిలింస్
బందిపోటు భీమన్న
దర్శకత్వం: యమ్. మల్లికార్జునరావు
సంగీతం: టి. వి. రాజు
ఎస్. వి. రంగారావు, కృష్ణ
విజయనిర్మల, రాజబాబు నటించిన
విశ్వశాంతి రిలీజ్

నేడే చూడండి!
దక్షిణ భారతదేశంలో... రజతోత్సవం జరుపుకున్న
విజయ సురేష్ కంబైన్స్
వసంత మాళిగై
ప్రేమనగర్ (తమిళం)
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత: డి. రామానాయుడు
దర్శకత్వం: కె. యస్. ప్రకాశరావు
NVRR

బంగారు నగల
విషయంలో మా పేరు మాట శ్రీరామరక్ష
వికాస్ జ్యూయలర్స్ 1893 నుంచి
412, నేతాజీ రోడ్డు, మద్రాసు-1
ఫోన్: 31408

సురేష్ మూవీస్
జీవనతరంగాలు
తప్పక చూడండి!
మధురాను భూతిని అందించే మరపురాని చిత్రం!
నిర్మాత: డి. రామానాయుడు
దర్శకత్వం: తాతినేని రామారావు

చలన చిత్ర లోకంలో కనీవినీ ఎరుగని చిత్రం!
జూన్ 16 విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం!
N.C. సిప్పీ సమర్పించు గుల్జార్
కోషిష్
కలర్
జయభాదురి సంజీవకుమార్
రచన-దర్శకత్వం: గుల్జార్
సంగీతం: మదన్ మోహన్
శ్రీ విజయలక్ష్మి ఫిలింస్ రిలీజ్



వొళ్ళు ఝల్లు మనిపించే శృంగార సన్నివేశాలు
కళ్ళు జిగేల మనిపించే కమనీయ దృశ్యాలు
మళ్ళీ మళ్ళీ చూడాలనిపించే హాస్య ఘట్టాలు
మీకు కావాలంటే మీరు తప్పించుకోలేని చిత్రం
గౌరీ శంకర్ పిక్చర్స్
తల్లీ కొడుకులు
నిర్మాతలు: పి. చంద్రశేఖరరెడ్డి
దర్శకత్వం: గుమ్మడి వీరయ్య
కాలునేని కోటేశ్వరరావు
ఆంధ్ర: తారకరామ సీడెడ్: నవభారత్ నైజాం: శ్రీ తారకరామ
THARAKARAMA



నా గుండెల మంటలు ఆర్పాలి
నా స్వామి చెంతకు చేర్పాలి...
అన్నపూర్ణ సినీ ఎంటర్‌ప్రైసెస్
శారద
దర్శకత్వం: కె. విశ్వనాథ్ B.Sc.
నిర్మాత: పి. రాఘవరావు
సంగీతం: చక్రవర్తి

OBM/O122A Tel
ఏదో ఒక వాచ్ కొని ఎందుకు బాధపడతారు?
కొనండి గ్యారంటీ చేయబడిన
టైమ్‌స్టార్



టైమ్‌స్టార్‌లో ఎన్నుకునేందుకు ఎన్నెన్నో రకాలున్నాయి—భారత దేశపు మొట్టమొదటి క్యాలెండరు వాచ్‌తో సహా. సరియైన టైము చూపటానికి నమ్మిన జంట్లు. ముచ్చటైన స్టైలు. సరసమైన ధర. ఒక సంవత్సరం వరకు గ్యారంటీ.
ఉచితం!
కొన్న తేదీ నుంచి ఒక సంవత్సరం వరకు ఉచిత టైమ్‌స్టార్ సర్వీసు—నిజమైన విడి భాగాలు ఎల్లప్పుడూ లభిస్తాయి.
టైమ్‌స్టార్
ఇండో-ఫ్రెంచ్ టైమ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
12 ఉద్యోగ్ నగర్, ఎస్.వి. రోడ్, గోరెగాన్ (వెస్ట్), బొంబాయి-400 062

ఇసుక భూమిలో సస్యక్షేత్రము





ఇసుక భూములలో నీరు నిలువదు. అంతేకాక, నీటితోపాటు వేసిన ఎరువు కూడ పైరు కందకుండ పోవును. కావున, ఇవి ఇంతవరకు సేద్యయోగ్యములు కావు.
కాని, ఇప్పుడు సిమెంటు సహాయముతో అట్టి భూములను సస్యశ్యామలము చేయవచ్చును. ఇసుక భూమిపై 5 శాతము సిమెంటు కలిపిన మట్టిని ఒక పొర వేసిన, పెట్టిన నీరు, చల్లిన ఎరువు లోపలికి పోవు. పొరపై పరచిన మట్టిలో ఎట్టి పైరైన పండించవచ్చును.
KCP సిమెంటు
— వ్యవసాయములో ఒక కొత్త అధ్యాయము ప్రారంభించినది.
ది కె.సి.పి. లిమిటెడ్.
వారిచే ప్రకటించబడినది.
ఇతర వివరములకు: ది సిమెంటు సర్వీస్ బ్యూరో
1, ఎల్లామ్స్ రోడ్, మద్రాసు-18. ఫోన్: 445799
వారిని సంప్రదించండి.
SISTA'S KCP.23178

Printed and Published by MADA BHUSHI KRISHNASWAMI on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA. VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE
ఉదయం
THE LARGEST CIRCULATED YELUGU DAILY ★ ★
Regd. No. H-6

"సంతానము లేనివారికి"
మహత్తర అవకాశం!
డాక్టర్ ఐ. అంకమ్మరావుగారు
17—6—'73 నుండి 19—6—'73 వరకు
అజంతా లాడ్జి, నెల్లూరులో
మకాం చేసి ఔషధము లిచ్చెదరు.
పూర్తి వివరములకు: డాక్టర్ ఐ. అంకమ్మరావు. ఎ.ఆర్.ఎ.సి.
పేరాల, చీరాల (పోస్టు), ప్రకాశం జిల్లా.

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి : 38 సంచిక : 155 విజయవాడ 14-6-1973 గురువారం 8 పేజీలు 16 పైసలు

ఖండాంతర వైద్యం

ఆటావా, జూన్ 13 ఉపగ్రహాలు, టెలివిజన్ ప్రసారాలద్వారా ప్రపంచంలో వివిధ దేశాలకు చెందిన వైద్యులు పరస్పరం సమాలోచనలు జరపడానికి ప్రయోగాత్మకంగా సంకల్పించిన ఒక పథకంక్రింద మాంట్రియెల్, కెనడా లియోన, ఫ్రాన్స్‌లలోని వైద్యులు రేపు ఉపగ్రహంద్వారా సమాలోచనలు జరుపుతారు. ఈ సందర్భంగా మాంట్రియెల్‌లోని హృద్రోగ వైద్యశాలకు, లియోనలోని ఒక వైద్యశాలకు మధ్య ఉపగ్రహంద్వారా దృశ్య, శ్రవణ సంబంధాలను ఏర్పాటుచేశారు. ప్రయోగ సమయంలో ప్రసిద్ధ కెనడియన్ వైద్యుడు డాక్టర్ పాల్‌డేవిడ్, ఆయన సహచరులు, ఫ్రాన్స్‌లోని వైద్యసిబ్బంది అతి హృద్రోగ సంబంధమైన కేసులనుగురించి పరస్పరం చర్చిస్తారు.

శ్రీ పంత్ మంతనాలు పరిష్కార సాధనకు అవరోధాలైనవా?

కేంద్రమంత్రి సమాలోచనలు గురించి రాజకీయ వర్గాల అనుమానాలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 13: ఆంధ్రప్రదేశ్ విభజనకు కేంద్ర ప్రభుత్వం విముఖం కాదు. కనుకనే సమైక్యాంధ్ర ప్రదేశ్ పరిధిలో సమస్యలకు పరిష్కారాన్ని సాధించడానికి అధిష్ఠాన వర్గం అంత గట్టిగా కృషిచేయుటం లేదు. ఆంధ్ర, తెలంగాణా ప్రజలను బలవంతంగా ఒకే రాష్ట్రంలోకి వుంచడం కేంద్ర ప్రభుత్వ అభిమతం కాదు. అందుకే ఆంధ్రప్రదేశ్ సమైక్య రాష్ట్రంగా వుండాలని వాంచించే ఆంధ్ర, తెలంగాణా నాయకులే సమైక్యాంధ్ర ప్రదేశ్ మనుగడకు తోడ్పడగల పరిష్కారాన్ని సాధించు కోవాలని కేంద్ర నాయకత్వం సూచిస్తున్నది.

కేంద్ర హోంశాఖ స్టేట్ మంత్రి రెండు రోజులు ఇక్కడ జరిపిన చర్చల తీరుతెన్ని గమనించిన వారికి పై అభిప్రాయాలు కలుగుతూ వున్నవి. సమస్యలు త్వరితంగా పరిష్కారం కావాలన్న ఆలోచన అధిష్ఠాన వర్గానికి వున్నట్లయితే శ్రీ కె. సి. పంత్‌ను ఈ సమయంలో పంపివుంటే వారు కాదని సమైక్యవాదులు పలువురు అభిప్రాయ పడుతున్నారు. శ్రీ పంత నిష్పక్షపాతి కైనరిలో ఆంధ్రప్రాంతం వారికి విశ్వాసం లేదని అధిష్ఠాన వర్గానికి తెలుసును. మాజీ ముఖ్యమంత్రికి ఎక్కువ మద్దత్తు ఇచ్చిన కేంద్ర మంత్రులలో శ్రీ కె. సి. పంత్ ఒకరని ఇదివరకే ఆంధ్ర ప్రాంతంలో బాగా ప్రచారమై వుంది. వారు ఢిల్లీ తిరిగి వెళ్లిన తరువాత ఇక్కడ ఏర్పడిన రాజా పరిస్థితులను పరిశీలించితే శ్రీ పంత్ పర్యటనవల్ల శ్రీ రాజమల్లు ప్రభృతులు పరిష్కారం కొరకు చేస్తున్న ప్రయత్నాలకు తీవ్ర విఘాతం ఏర్పడిందని స్పష్టమవుతున్నది.

నిన్న సాయంకాలం శ్రీ రాజారాం మరి కొందరు కేంద్ర మంత్రికి సమర్పించిన మెమొరాండం వల్ల క్రిందటి సంవత్సరం నవంబరు, డిసెంబరులో వున్న పరిస్థితులే తిరిగి ఏర్పడినవని విశదమైంది. శ్రీ రాజారాం ప్రభృతులు మళ్లీ ప్రధానమంత్రి పథకాన్ని చర్చకు తీసుకురావడం చూస్తే తమ ప్రయత్నాలకు కేంద్ర నాయకుల మద్దత్తును సంపాదించి, తిరిగి మాజీ ముఖ్యమంత్రి నాయకత్వాన ప్రజా ప్రభుత్వ పునరుద్ధరణకు పథకాన్ని తయారు చేస్తున్నట్లు కన్పిస్తున్నదని ఆంధ్ర కాంగ్రెసు వేర్పాటు వాదులు వ్యాఖ్యానిస్తున్నారు.

తెలంగాణా సమైక్యవాదుల ఆశలు

పరిష్కార సాధనలో కాలయాపన జరిగితే ఆంధ్ర ప్రాంతానికి చెందిన వేర్పాటు వాదులలో నూ, సమైక్య వాదులలోనూ చీలికలు తీసుకువచ్చి ఆంధ్రుల వాదాన్ని బలహీన పర్చవచ్చునని శ్రీ రాజారాం బృందం ఆశిస్తున్నట్లు వారి ప్రకటనల వల్ల వెల్లడి అవుతున్నది. ఆంధ్ర సమైక్య వాదులు శ్రీ పంత్ కు సమర్పించిన ప్రతిపాదనలకు తక్కువైన రాజీ పరిష్కారాన్ని ఆంధ్రప్రాంత వేర్పాటువాదుల్గానీ, సమైక్యవాదులు అంగీకరించ గలరని శ్రీ రాజారాం ఎట్లా ఆశిస్తున్నారో తెలియదని శ్రీ పంత్‌కు సమర్పించిన మెమొరాండంను తయారు చేయడంలో ప్రముఖ పాత్ర వహించిన సమైక్యవాదులు అన్నారు. ఆంధ్ర వేర్పాటు వాదులలో కొద్దిమందిని మాజీ ముఖ్యమంత్రి ఆకర్షించ కలిగినా శ్రీ రాజారాంతో మరోకసారి చర్చలుజరిపే ప్రశ్న లేదని ఆంధ్ర కాంగ్రెసు వేర్పాటు వాదులు స్పష్టం చేస్తున్నారు. శ్రీ రాజారాం పథకమే పరిష్కార చర్యలకు ప్రాతిపదిక అయితే రాష్ట్ర విభజనను ఎవరూ నివారింపలేరని కూడా వారు వాదిస్తున్నారు. శ్రీ రాజమల్లు ప్రభృతుల

(మిగతా 2 వ పేజీలో)

నేడే ముఖ్యమంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 13: 1973—74 పంటకాలంలో ఖరీఫ్ కాయ ధాన్యాల ధరల విధానాన్నిగురించి రేపు ఇక్కడ జరిగే రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చించనున్నారు.

కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నది. కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ అధ్యక్షత వహిస్తారు. రాష్ట్ర ఆహార మంత్రులు కూడా ఈ సమావేశానికి హాజరవుతారు.

తెలంగాణా నాయకులతో చర్చలకు ఆంధ్ర సమైక్యవాదుల సంఘం ఏర్పాటు

శ్రీ పంత్‌తో సంభాషణలపట్ల వేర్పాటువాదుల అసంతృప్తి

హైదరాబాద్, జూన్ 13 ఆంధ్ర ప్రాంతానికి చెందిన సమైక్యతావాదులు నేటిసాయంత్రం సమావేశమై "కొన్నిషరతులతో సమైక్యతను కోరుతున్న తెలంగాణాలోని సమైక్యతా వాదులతో సంప్రదింపులు జరుపడానికై ఒక సంఘాన్ని నియమించారు. ఈ సంఘంలో శ్రీ ఆసం వెంకటరెడ్డి, శ్రీ మండలి వెంకట కృష్ణారావు, శ్రీ అయ్యపురెడ్డి, శ్రీ కాజ రామనాథం, శ్రీ శేషావతారంలను సభ్యులుగా నియమించారు.

వేర్పాటువాదుల అసంతృప్తి

ఆంధ్రప్రాంతంలోని వేర్పాటు వాదులకు శ్రీ పంత్‌తో తాము జరిపిన చర్చలు అసంతృప్తిని కలిగించినట్లు తెలుస్తున్నది. ఆంధ్ర ప్రాంతంలోని ప్రజలకు ఆమోదకరమైన పథకాన్ని కేంద్ర నాయకులు రూపొందించజాలక పోయినందుకు వీరు విచారం వెల్లడిస్తున్నారు. పైగా సమస్యకు పరిష్కారాని సాధించవలసిన బాధ్యత ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలోని కాంగ్రెసువారిదే నని శ్రీ పంత్ స్పష్టం చేశారు. కేంద్రనాయకుల ఈ ధోరణి రాష్ట్ర సమస్యలో కాంగ్రెసుపార్టీ ప్రయోజనాలకు ఎంత మాత్రం తోడ్పడజాలదనివేర్పాటువాదులుభావిస్తున్నారు. రాష్ట్ర సమస్యపై ఆంధ్ర కాంగ్రెసు వారిలో రెండు భిన్నమైనధోరణులు, తెలం

మిగతా 4 వ పేజీలా

రాష్ట్రంలో మూడు ప్రాంతాలకు వేర్వేరు అభివృద్ధిబోర్డులకై విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 13 : రాయలసీమ అభివృద్ధి బోర్డు అధ్యక్షుడు శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య, శాసనసభ్యుడు శ్రీ హెచ్. సత్యనారాయణ నిన్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్‌ను కలుసుకొని, రాష్ట్రంలోని కోస్తా, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలకు వేర్వేరుగా అభివృద్ధి బోర్డులను నెలకొల్పాలనికోరుతూ ఒకవినతిపత్రంసమర్పించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రశాంత పరిస్థితులు ఏర్పడినందున కేంద్రం ఏమాత్రం జాప్యం లేకుండా రాష్ట్ర సమస్యకు పరిష్కార పథకం రూపొందించాలని వీరు తమ వినతిపత్రంలో సూచించారు. హైదరాబాద్ నగరంలో ఎటువంటి వివక్షతలూ లేకుండా ఉద్యోగాలు, విద్యా సంస్థలలో ప్రవేశం మొదలైన విషయాలలో అన్ని ప్రాంతాల వారికి సమానావకాశాలు ఇవ్వవలెనని వీరు ఉద్ఘాటించారు. ప్రస్తుత పరిస్థితిలో ముల్కీ నిబంధనలు పూర్తిగా అనవసరమైనవనని వీరు స్పష్టం చేశారు. తెలంగాణా ప్రాంతానికి ప్రాంతీయ సంఘం, ప్రత్యేక బడ్జెట్ మొదలైనవి రద్దు చేయాలని, జిల్లాస్థాయి ఉద్యోగాలలో నియామకాలు జిల్లాస్థాయి అధికారులే జరపాలని వీరు సూచించారు.

ఢిల్లీకి శ్రీ పంత్ తిరిగి రాక

న్యూఢిల్లీ, జూన్ 13: కేంద్రహోంశాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ నేడు హైదరాబాద్ నుండి ఢిల్లీకి తిరిగి వచ్చారు. ఆంధ్రప్రదేశ్‌నాయకులతోతాను జరిపిన చర్చలను గురించిశ్రీ పంత్ ప్రధానికివివరించినట్లుతెలుస్తున్నది.

ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన విధింపు

రాష్ట్ర అసెంబ్లీ సస్పెన్షన్: పరిస్థితులు మెరుగుకాగానే శాసనసభ పునరుద్ధరణ: ప్రధాని హామీ

న్యూఢిల్లీ, జూన్ 13: ఉత్తరప్రదేశ్‌లో నేడు రాష్ట్రపతిపాలనను ప్రవేశపెట్టారు. రాష్ట్ర అసెంబ్లీని సస్పెండుచేసి, పరిపాలనా బాధ్యతలను స్వీకరిస్తూ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేటి మధ్యాహ్నం ఒక ఉత్తర్వుపై సంతకం చేశారు.

శ్రీ కమలాపతి త్రిపాఠి మంత్రివర్గం రాజీనామా చేసినతర్వాత రాష్ట్రంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చయడానికి అవకాశం లేదంటూ రాష్ట్ర గవర్నరు శ్రీ అక్బర్ ఆలీఖాన్ నివేదిక అందచేసినఅనంతరం ఈచర్య గైకొనడం జరిగింది.

రాజ్యాంగంలోని 356 వ అధికరణం క్రింద ఉత్తరప్రదేశ్ పాలనను చేపట్టుతూ రాష్ట్రపతి శ్రీ గిరి ఉత్తర్వుపై సంతకం చేసేముందుగా కేంద్ర మంత్రివర్గం సమావేశమై గవర్నరు శ్రీ అక్బర్ ఆలీఖాన్ పంపిన నివేదిక గురించి చర్చజరిపి ఆ నివేదికను ఆమోదించ వలసిందిగా రాష్ట్రపతికి సిఫార్సు చేయాలని నిర్ణయించింది.

ఉత్తరప్రదేశ్ సాయుధ పోలీసులలో ఒక వర్గం తిరుగుబాటు జరిపిన ఫలితంగా పరిపాలనలో ఏర్పడిన అస్తవ్యస్తతని తొలగించిన తర్వాత, కొద్దినెలల్లో రాష్ట్ర అసెంబ్లీని పునరుద్ధరించడం జరుగగలదని భావిస్తున్నారు. అయితే అసెంబ్లీని ఎంతకాలం వరకు సస్పెండు చేస్తున్నారో రాష్ట్రపతి ఉత్తర్వు పేర్కొన్నలేదు.

విమర్శలకు ప్రధాని సమాధానం

కేంద్రమంత్రివర్గ సమావేశంలో ప్రధాని శ్రీమతి గాంధీ మాట్లాడుతూ, ఉత్తరప్రదేశ్ పాలనను తాత్కాలికంగా కేంద్రం చేపట్టడానికి కొంతమంది రాజకీయ ఉద్దేశ్యాలను అంటకట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఖండించారు.

కాంగ్రెస్ పార్టీకి మేలుచేకూర్చాలనే ఉద్దేశ్యంతో ఈ చర్యతీసుకొనడంలేదని ఆమె స్పష్టంచేశారు. రాష్ట్ర సాయుధ పోలీసులలో ఒకవర్గం తిరుగుబాటు చేసిన ఫలితంగా ఏర్పడిన పరిస్థితిదృష్ట్యా ఈ తీవ్రచర్య గైకొనడం తప్పని సరైందని ఆమె స్పష్టంచేశారు. రాష్ట్రపతి పాలన విధింపు తాత్కాలికమైనట్టిదేనని, త్వరలోనే రాష్ట్ర శాసనసభను పునరుద్ధరించడం జరుగుతుందని ప్రధాని స్పష్టంచేశారు. కాని, శాసనసభ పునరుద్ధరణకు ఆమె గడువును పేర్కొన్నలేదు.

ఐదేళ్లలో మూడు దఫాలు రాష్ట్రపతి పాలన

ఉత్తరప్రదేశ్‌లో నేడు రాష్ట్రపతి పాలనను విధించడంతో, ఆ రాష్ట్రంలో ఐదు ఏళ్ళ వ్యవధిలో మూడుపర్యాయాలు రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టినట్లయింది. 1968 ఫిబ్రవరి 25 న అక్కడ ప్రథ

(మిగతా 3వ పేజీలో)



శ్రీమాత విశ్వాతీత స్వరూపం

విశ్వాతీతమైన శ్రీమాత పరాశక్తి స్వరూపం సకలలోకములకు అతీతమై విలసిల్లుతూ, విశ్వానభివ్యక్తస్థితిలోని పరాత్పరుని నిగూఢ రహస్యములతో ఈ విశ్వసృష్టికి అనుసంధాన ముగా కల్పిస్తూ వుంటుంది. దాని ఎరా చేతన యందుఅవిత్యమూ ఆమె ధారణ చేయుచుండు నది ఆ పరాత్పర తత్వమునే.

శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ

1973 జూన్ 14 గురువారం

శ్రీ పంత్ హైదరాబాద్ సందర్శన

కేంద్ర ప్రభుత్వ హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్ న్యూఢిల్లీ నుంచి సోమవారం హైదరాబాద్ వచ్చారు. రెండు రోజులున్నారు. వారు కొందర్ని కలిశారు. కొందరు వారిని కలి శారు. బుధవారం ఉదయం వారు తిరిగి న్యూఢిల్లీ వెళ్ళిపోయారు.

శ్రీ పంత్ ఇప్పుడెందుకు హైద రాబాద్ వచ్చారు? ఇంతకాలం న్యూఢిల్లీలో వుండి చేయని చేయ లేకపోయిన పనులు ఏంచేశారు రెండు రోజులు హైదరాబాద్‌లో వుండి?

మరొక నెలరోజులలో రాష్ట్ర పతిపాలన గడువు తీరిపోనున్నది. మరొక్క ఆరుమాసాలు రాష్ట్రపతి పాలనను సాగింపవలసి వుంటుం దని కేంద్ర హోంమంత్రి శ్రీ ఉమా శంకర్ దీక్షిత్ ఇదివరకే ప్రకటిం చారు. రాష్ట్రపతిపాలనను పొడి గించడానికి ఆంధ్రప్రదేశ్‌లో పరి స్థితులు అనుకూలంగానే వున్నవని అధిష్ఠానవర్గానికి నివేదించడానికి శ్రీ పంత్ హైదరాబాద్ వచ్చి వెళ్ళినట్లు కన్పిస్తుంది.

సమస్యలకు పరిష్కారాన్ని సాధించే బాధ్యత భారాన్ని ప్రజా ప్రభుత్వం నెత్తిన పెట్టడం భావ్యం కాదని, పరిష్కారం కుదిరేవరకూ రాష్ట్రపతిపాలన కొనసాగవలసి వుంటుందని శ్రీ పంత్ మంగళ వారం సాయంత్రం పత్రికా విలే ఖరులకు చెప్పారు. ఆ ప్రకటనే శ్రీ పంత్ హైదరాబాద్ యాత్ర కారణాలను, ఉద్దేశాలను స్పష్టంగా వెలడిచేసింది. మరికొంత కాలం రాష్ట్రపతిపాలనను కొనసాగింపక తప్పని పరిస్థితులు ఆంధ్రప్రదేశ్‌లో వున్నవని ప్రతిపక్షాలను నమ్మించ డానికే శ్రీ పంత్ హైదరాబాద్ వచ్చి అందరు చెప్పిన మాటలు విని, "పరిష్కారం కుదురుతుంది. ప్రయత్నిస్తూ వుండండి" అని రాష్ట్ర నాయకులకు సలహా చెప్పి ప్రాథమిక నివేదికకు కావలసిన వివరాల్లను సేకరించుకు వెళ్ళారు.

మూడు మాసాలుగా పరిష్కా రాన్ని సాధించడానికి ప్రయత్నం చేస్తున్నవారిలో ఎవరికీ శ్రీ పంత్ మూటనపోయం అయినా చేసినట్లు కన్పించదు. ఆంధ్ర, తెలంగాణా సమైక్యవాదుల రాజీప్రతిపాదన లలో వున్న తేడాలను తగ్గిం చేందుకు శ్రీ పంత్ ప్రయత్నించ లేదు. ఒకే ఆలోచనగల ఆంధ్ర, తెలంగాణా సమైక్యవాదుల సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేసి తుది పరిష్కారం కొరకు ఆంధ్ర, తెలంగాణా సమైక్య వాదుల సంయుక్త కృషి జరపడా నికి తీవనరమైన పరిస్థితులనైనా శ్రీ పంత్ కల్పించలేదు. అయితే శ్రీ పంత్ రాకవల్ల ఆంధ్రప్రాంత సమైక్యవాదులకు కొంత మేలు జరిగింది. ఇంతవరకు వీరు వారి భావాలను స్పష్టంగా, సమైక్యంగా వివరించజాలని నిస్సహాయ స్థితిలో వుండిపోయినారు. ఇప్పుడాస్థితి తొలగిపోయింది. వారి అభిప్రా యాలను స్పష్టంగా, వివరంగా వెల్లడించ కలిగారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన శాసనసభ కాంగ్రెస్ సభ్యులు 31 మంది శాసనమండలి సభ్యులు 5 గురు శ్రీ పంత్‌కు సమర్పించిన పత్రం భవిష్యత్తులో కుదరగల పరి ష్కారానికి ప్రాతిపదిక కాగలదు. శ్రీ రాజమల్లు ప్రభృతులు చేసిన ప్రతిపాదనలకూ ఆంధ్ర సమైక్య వాదుల ప్రతిపాదనలకు ఎక్కువ తేడా లేదు గనుక వీరందరూ కలిసి హెచ్చుమందికి ఆమోదకరమైన పరిష్కారాన్ని సాధించేందుకు ఇక ప్రయత్నింపవచును. ఈ ప్రయ త్నంలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన మిగతా సమైక్యవాదులు కూడా వీరితో సహకరింపవచ్చును. వీరం దరి కృషి ఫలితంగా రూపొందే ప్రతిపాదనలు ఆంధ్ర వేర్పాటు వాదులలో అధికసంఖ్యాకుల ఆమోదాన్ని పొందే అవకాశం లేకపోలేదు.

ఈ విధంగా కొందరు పరిష్కా రం కొరకు ముందడుగు వేస్తూ వుంటే మరికొందరు వెనకడుగువేస్తూ నవంబరు 27వ తేదీనాటి స్థితిని పునరుద్ధరించడానికి ప్రయత్నం చేస్తున్నారు. క్రిందటి సంవత్సరం నవంబరు నెలలో న్యూఢిల్లీలో ఆంధ్ర, తెలంగాణా నాయకుల మధ్య దాదాపు కుదిరిన అంగీ కారం భగ్నంకావడానికి కారకు లైన వారే ఇప్పుడు రాష్ట్రాన్ని వెనక్కు నడపడానికి ఆలోచన చేస్తున్నారు. శ్రీ పంత్ వారి పలుకు బడిని సద్వినియోగం చేసివుంటే ఈ వర్గాన్ని సరియైన మార్గానికి తీసుకురానడం కష్టమయ్యేది గాదు. అయితే కేంద్ర హోంశాఖ స్టేట్ మంత్రి హైదరాబాద్ అందుకు రాలేదు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ భవిష్యత్తుపై ఒక నిర్ణయా నికి రాకలిగేవరకూ రాష్ట్రపతి పాలన కొనసాగించేందుకు కావల సిన పరిస్థితులే ఆంధ్ర ప్రదేశ్‌లో వున్నవని నివేదించడానికి మాత్రమే శ్రీ పంత్ హైదరా బాద్ వచ్చారు. కనుకనే వారు రాజీప్రయత్నాలేవీ చేయలేదు.

జాతీయస్థాయిలో కాంగ్రెసుకు అధిక ప్రయోజనాన్ని సమకూర్చ గల పరిష్కారం గురించి కేంద్ర నాయకత్వం ఇంతవరకు ఒక అభి ప్రాయానికి రాలేదు. ఆంధ్ర ప్రదేశ్ విభజన ఇతర రాష్ట్రాలలో ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెస్ పక్షం బలపడేందుకు తోడ్పడగలదన్న నమ్మకం అధిష్ఠాన వర్గానికి కలిగితే ఆంధ్రప్రదేశ్ సమైక్యతను గురించి అగ్రనాయ కులు ఎన్ని గంభీర ప్రకటనలు చేసినా, చివరికి ఆంధ్ర, తెలం గాణాలను రెండు రాష్ట్రాలుగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయ వచ్చును. దురదృష్టవశాత్తూ అధి ష్ఠాన వర్గం ఆంధ్రప్రదేశ్ సమ స్యకు పరిష్కారాన్ని ఆంధ్ర ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని సాధింపవలసి వుంటుందన్న విష యాన్ని అంగీకరింపలేదు. జాతీయ స్థాయిలో రాగల పరిణామాల దృష్ట్యా, కాంగ్రెసుపార్టీ ప్రయోజ నాల దృష్ట్యా, సమస్యకు పరిష్కా రాన్ని సాధించినందుననే ఈవిపత్కర పరిస్థితి ఏర్పడింది. కేంద్ర ప్రభు త్వానికి ఆ దృష్టి, ఆ ఆలోచన లేకపోతే దాదాపు నాలుగు మాసాలుగా రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితి ఏర్పడి వుండగా, సమస్య పరిష్కారానికి వివిధ స్థాయిలలో ప్రయత్నాలు జరిగివుండేవి. కాల హరణవల్ల పరిష్కారం సుకరమా తుందని ఆశించిన అధిష్ఠానవర్గం నేడు కర్తవ్యం తెలియని స్థితిలో పడిపోయింది. ఆంధ్రప్రదేశ్ విభ జనకు నిర్ణయం తీసుకునేందుకా తగిన కారణాలు కన్పించడంలేదు. సమైక్యాంధ్రప్రదేశ్ పరిధిలో పరిష్కారాన్ని రూపొందించడా నికా అవసరమైన మానసిక స్థితి ఏర్పడలేదు. బాధాకరంగా లేదు. గనుక ప్రస్తుత స్తబ్దతను మరికొంత కాలం సాగనివ్వడంవల్ల నష్టం లేదని అధిష్ఠానవర్గం అభిప్రాయ పడుతూవుంటే పరిష్కారానికి లొంగి రానంత క్లిష్టంగా సమస్య పరిణమిస్తుంది. శ్రీ పంత్ కనీసం ఈ విషయాన్ని అయినా గ్రహించి నట్లు లేదు.

వెనుకటి అనుభవాన్ని బట్టి ఆంధ్రప్రాంత నాయకులు శ్రీ కె.సి. పంత్‌ను అంతగా విశ్వసింపలే కుండా వున్నారనీ కేంద్ర మంత్రి ఈ అవకాశాన్ని వినియోగించు కుని ఆంధ్రప్రాంతంవారి విశ్వా సాన్ని పొందడానికి ప్రయత్నించా లనీ రెండు రోజుల క్రితం సూచిం చినా వారు అట్టి ప్రయత్నం చేసి నట్లే కన్పించదు. ఒక మంచి అవ కాశాన్ని మరొకసారి కేంద్ర నాయ కత్వం జారవిడిచింది.

"ఏనుగొచ్చిందేనుగ
మాఊరొచ్చిందేనుగ
మంచినీళ్ళు తాగిందేనుగ
................................"

అని పిల్లల్ని ఆడించడానికి తలులు పాడే పాటను జ్ఞాపకంచేసి వెళ్ళి పోయినారు కేంద్ర హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్. ఈ మాత్రానికైతే వారింత శ్రమ పడవలసిన అవసరం వున్నదా ?

పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్య భవితవ్యం

శ్రీ సయ్యద్ యూసుఫ్ రజా

భారతదేశంతో మూడు యుద్ధాలను జరిపి, ఇంతవరకూ ఒకసారే జనరల్ ఎన్ని కలు నిర్వహించి, అంతర్యుద్ధ ఫలితంగా దేశం చీలిపోగా, 26 సంవత్సరాల నుండి నేటివరకూ పాకిస్తానీయులు యింకా ప్రజాస్వామ్య ఫలాన్ని పొందే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. "ఈ దురదృష్ట దేశ ప్రజల హస్తాలలో ప్రజాస్వామ్యపు అదృష్టరేఖ గీయబడలేదన్న" ఒక రాజ కీయనేత వ్యాఖ్య నిజమేనా అని ప్రశ్నిం చుకోవాల్సి వస్తోంది. ఇటీవల రాజ్యాం గం ఏకగ్రీవంగా ఆమోదించబడినప్పుడు ఫెడరల్ విధానంతో కూడిన ప్రజాస్వామ్య అవతరణకు దోహదం జరిగిందనే ఆశ పొడసూపింది. ఆనంతకాల తడి యింకా ఆరకముందే ప్రభుత్వ పక్షమూ, ప్రతి పక్షాలూ పదవీ కాంక్షతో ప్రవర్తించడం ప్రారంభించాయి. ఈ "నూతన ప్రజా స్వామ్యంలో" పదవీవ్యామోహం ఎక్కువై పోయింది. రెండు రాష్ట్రాలలో అధిక సంఖ్యాక బలంతో ఉన్న ప్రతిపక్షాలు ఆ రెండు రాష్ట్రాలలో అధికారం కైవశం చేసుకో కూడదని కూడా కొందరు భావిం చడం జరిగింది. కేంద్రాన్నే గాక రాష్ట్ర లను కూడా కేంద్రానికి అనుకూలురైన వారే పరిపాలించాలనే సూత్రం జాతీయ సమైక్యతకుగాను కనుగొన బడింది. పాకి స్తాన్ వ్యక్తుల సముదాయంతో రూపొం దిన ఒక దేశం. పదవీకాంక్షాపరుడైన ప్రతి రాజకీయ నాయకుడూ కొద్దిమంది అను యాయుల్ని పోగు చేసుకుని ఏదో ఒక రాజ కీయ పక్షాన్ని స్థాపించుకుని పైకిరావడం జరుగుతున్నది. వ్యక్తిగత ఆరాధనే పాకి స్తాన్ రాజకీయాలకు ప్రాతిపదికగా రూపొందింది.

ఈ విధమైన రాజకీయ చదరంగంలో పాకిస్తాన్‌ను స్థాపించిన ముస్లింలీగ్ మొట్ట మొదటగా బలిపోయింది. దీన్ని ఒక ఆయుధంగా ఉపయోగించుకుని ప్రతి పక్షాల ప్రాదుర్భావానికి అడ్డుకట్ట వేశారు. అయినప్పటికీ అనేక పక్షాలు అవతరిం చాయి. కొన్ని కాంగ్రెస్‌లో కలిసిపోయాయి. ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ యొక్క కన్వె న్షన్ ముస్లింలీగ్‌కు, ముస్లింలీగ్‌కు ప్రతి బింబం గానే పి. పి. పి. నేడు తయా రైంది. అది ప్రెసిడెంట్ భుట్టో వ్యక్తి త్వం చాటున ప్రతిభ అతనితో పాటే అంత రించి పోతుంది. జమయత్—ఐ— ఇస్లామీ మినహా మిగిలిన పక్షాలన్నీ సంస్థా గతంగా బలహీనమైనట్టివే. సీటికి ప్రజా స్వామ్య చట్టం లేదు. పైగా గ్రామీణ ప్రాంతాలతో వీటికి గల సంబంధాలు కూడా అంతంత మాత్రమే. పార్టీ అగ్రవర్గం చేత నియమించబడిన రాష్ట్ర శాఖల కార్యకర్తలూ, స్థానిక శాఖల కార్యకర్తలూ తమను తాము బలపరచుకోవలసిందే. ఎక్క డైనా అగాధాల ఫలితంగా చీలికలు రావడం సహజం. నేడు మూడు ముస్లింలీగ్‌లు, నాలుగు జమయత్—ఐ—ఉలేమా—ఐ— ఇస్లాములు, రెండు జాతీయ అవామీ పార్టీలు, రెండు తష్కక్‌లాల్స్, రెండు జమయత్ ఐ—ఉలేమా—ఐ— పాకి స్తాన్‌లు, పనిచేస్తుండడం చూడవచు. పి. పి. పి. లో "మానిఫెస్టో గ్రూప్" అనే విభాగం ఏడుగురుజాతీయ శాసనసభ్యుల చేత ఏర్పాటు చేయబడింది. పీపుల్స్ పార్టీ నేడు అధికారంలో లేకుండా ఉన్నట్లయితే ఈపాటికి మరో పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ కూడా స్థాపించబడి ఉండేదే. ప్రతిపక్షాలు, అధికార పక్షాల శక్తికి లోనై జాతీయ స్థాయిలో తగినంత అభివృద్ధి సాధించడానికి అస్కారం లేకుండా చేయబడ్డాయి. ప్రాం తీయ, రాష్ట్రీయ, తత్వాలు కూడా దీనికి కారణాలుగా నిలుస్తాయి. ఇది నిజంగా ఘోర మైన బలహీనత. షేక్ ముజిబుర్ రెహ మాన్ తన పక్షాన్ని పశ్చిమ పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా పనిచేయ నిచ్చినట్లయితే, చైర్మన్ భుట్టో తన పార్టీని తూర్పు బెంగాల్‌లో కూడా పాదు కొనేటట్లు చేయగలిగితే పరిస్థితులు వేరుగా ఉండేవి. 1970 లో మొదటిసారిగా జరి గిన ఎన్నికల్లో పాకిస్తాన్ ప్రజలు వ్యక్తు లకు గాక, పార్టీలకు వాటి కార్యక్రమాలకు వోట్లు యిచ్చినప్పటికీ, ఏ ఒక్క పక్షమూ జాతీయ స్థాయి పక్షంగా రూపొందలేదు. పి. పి. పి. తో సహా అన్ని పక్షాలు ప్రాం తీయ పక్షాలుగనే కన్పిస్తున్నాయి. తూర్పు బెంగాల్‌లో అవామీలీగ్ విజయాన్ని సాధించింది. పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ పంజాబు, సింధ్ రాష్ట్రాల్లో మెజారిటీ సాధించింది. యన్ ఏ పి — జె యు ఐ సంఘటన బెలూచిస్తాన్‌లోనూ వాయువ్య సరిహద్దు రాష్ట్రం లోనూ విజయం పొందింది. జమయత్—ఐ— ఇస్లామీ కొన్ని పంజాబు పట్టణాలలోనూ, కరాచీ లోనూ ఆధిక్యత వహించగా, జె. యు. పి. కూడా కరాచీలోనూ, మరికొన్ని సింధ్ పట్టణాలలోనూ విజయాన్ని సాధించడం జరిగింది.

నేడు అన్ని పక్షాలు వెనుకటికంటే స్వేచ్ఛగా పనిచేసుకుపోతున్నా ప్రతిపక్షాల సభలను విచ్ఛిన్నం చేసేందుకు కిరాయి గూండాలను పెట్టడం అనే పాత పద్ధతిని యింకా మానలేక తున్నాయి. డిఫెన్సు ఆఫ్ పాకిస్తాన్ నిబంధనల క్రింద రాజ కీయ నాయకుల్ని జైళ్లలో పెట్టడంకూడ జరుగుతున్నది. ఐదుగురు మించి సమా వేశం కాకూడదనే శాసనం కూడా దేశ రక్షణ నిబంధనల క్రింద అమలులో ఉం టున్నది. ఇదివరలో రాజకీయ పక్షాలు తమరాజకీయ భేదాభిప్రాయాలు విస్మరించి అధికార స్వీకారానికి "యునైటెడ్ డెమో క్రాటిక్ ఫ్రంట్"గా సంఘటితమైన పుట్టాలు కూడా ఉన్నాయి. సింధ్‌కు చెందిన 100,000 హర్ యుద్ధ కుశ లురకు నాయకుడైన పీర్ సాహెబ్ పగయ కల్యాన 12 సూత్రాల ప్రణాళిక క్రింద ఒక సంఘటన ఏర్పడటం జరిగింది కూడా. జాతీయ శాసనసభలో రాజ్యాంగం బిల్లుపై వ్యతిరేకంగా వోటుచేసే సందర్భంలో ప్రెసి డెంట్ భట్టో దీన్ని హేళన చేశాడు.

అధికార పక్షానికి ప్రతిగా నిర్మాణా త్మకమైన సూచనలతో, సిద్ధాంతాలతో ముందడుగువేయుడానికి ప్రతిపక్షాలు పూను కోక పోవడం వాటి బలహీనతగా చెప్పాలి. వాటి అవాస్తవిక విధానాలకు ప్రతీకగా 'బంగ్లాదేశ్ నమంజూర్ ఉద్యమాన్ని' పేర్కొ న్న వచ్చు. గత సంవత్సరం ప్రెసిడెంట్ భుట్టో బంగ్లాదేశ్‌ను గుర్తించేందుకు అను కూలంగా ఒక ప్రజోద్యమాన్ని ప్రారంభిం చాడు. దీనికి వ్యతిరేకంగా జమయత్ ఇ— ఇస్లామీ నాయకత్వాన ఇస్లాం పసంద్ పక్షాలు బంగ్లాదేశ్‌ను గుర్తించకూడదని మరో ఉద్యమాన్ని ప్రారంభించాయి ప్రజల మానసిక స్థితిని ఆధారం చేసుకుని మత విషయక మహాదేశాలను ముందుకు తెస్తూ, అవి ప్రచారం ప్రారంభించాయి. అయితే వారికి కొంత సానుభూతి లభిం చింది కాని, విజయం సిద్ధించ లేదు. అవి భుట్టోను బలహీన పర్చడానికి బదులు గట్టి చేయడం జరిగింది. ప్రతిపక్షాల నాయకులు "నమ్మదగని రాజకీయ వేత్తలుగా ప్రజల దృష్టిలో రూపు దాల్చార.

వేడ. భుట్టో ఏకాగ్రా నిలిచి తను జేకంకోసం పోరాడుతున్న వ్యవ హారం దక్కుడుగా అభివర్ణించ బడుతు న్నాడు. ఈ విధంగా ప్రెసిడెంట్ అధిక గౌరవాలకు పాత్ర మవుతుండగా, ప్రతిపక్షాల నాయకులు ఆయోమయా వస్థలోనికి దిగజారి పోతున్నారు.

నేటి ప్రపంచంలో ప్రజాస్వామ్య సిద్ధాంత విజయం దక్షిణ పద్ధతులమీద నడిచే రాజకీయ పక్షాలమీద స్పష్టమైన సిద్ధాంతాలమీద. రాజకీయ, సాంఘిక, ఆర్థిక రంగాలలో పనిచేస్తూ వ్యక్తిగత శ్రేయస్సుక గాక సమాజ శ్రేయస్సుకు కృషి చేస్తున్న నాయకులమీద ఆధారపడి వుంది.

"పవిత్ర భూమిగా అభివర్ణించబడ్డ పాకిస్తాన్‌లో సిద్ధాంత బద్ధమూ, శిక్ష యుతమూ అయిన ప్రతిపక్షాల నడ పైనే ఆ దేశపు ప్రజాస్వామ్య భవిష్యత్తు ఆధారపడి వుంది.

మీ సందేహాలకు... సమాధానాలు

శ్రీ గిరి

[హస్త సాముద్రిక శాస్త్రవేత్త]

శ్రీ వై.వి.ఎన్. పీరవల్లిపాలెం :

మరో మూడేళ్ల వరకూ మీరు ఆర్థిక యిబ్బందుల నుండి తప్పించుకోలేరు. మీ 52వ సంవత్సరం నుండి మీ ఆర్థిక పరిస్థితి బాగుపడి ఆదాయం లభిస్తుంది. మీరు తలపెట్టిన పనుల్లో నిపుణత చూపి పలుకు బడితో పాటు ధనార్జన కూడా చేస్తారు. మీరు రాటుకున్న డబ్బు 1976 చివరిలో మీకు వస్తుంది.

శ్రీ పి.టి.ఆర్. విజయనగరం :

కళాత్మకమైన విషయాలపై అభిరుచి మీలో వున్నప్పటికీ అది గుర్తింపుకు రావటం సందేహమే. మీరు సినిమారంగంలోకి ప్రవే శించరు. మీ కాలాన్ని శక్తినీ వృధా చేస్తున్నారు. మీ కోరిక నెరవేరదు. 1975 తొలి మాసాల్లో మీరు స్వతంత్రంగా ఒక వృత్తిని చేబట్టి ధనార్జన చేస్తారు.

శ్రీ టి.ఎం.ఆర్. తాడేపల్లిగూడెం :

మీ భవిష్యత్తును గురించి ఆందోళన చెందనక్కరలేదు. 15 సంవత్సరాల పాటు ఉజ్వలంగా జరిగే కాలం ముందున్నది. అప్పుడు మీ ఆశయాలన్నీ సిద్ధిస్తాయి. మీ పిల్లల ద్వారా సంతోష సౌఖ్యాలు పొందుతారు. చివరివరకూ మీ భార్య మీతో సహకరిస్తూ అన్నివిధాలా సహాయపడుతుంది.

శ్రీ పి.ఆర్.ఆర్ ఏలూరు :

పుట్టుకతోనే మీరు దృఢ సంకల్పం గల వారు. మిమ్మల్ని ఎవరూ మార్చలేరు. మీ వయస్సుతో బాటు క్రమేపీ మీరు అభివృద్ధి లోకి వస్తారు. ఈ విషయంలో ఎటువంటి సందేహం లేదు. ఇటీవల మీరు కొన్న ఇల్లు మీకు భంగకారి కాదు. మూఢనమ్మకాలను వదిలి పెట్టండి.

శ్రీమతి యస్. పెద్దాపురం :

మీ వైవాహిక జీవితం అత్యంత సుఖ ప్రదంగా వుంటుంది. అప్పుడప్పుడు వైవాహిక జీవితంలోకి స్వల్పమైన కష్టాలు తొంగిచూచినా అవి త్వరలోనే రూపుమాసి పోతాయి. మీ గృహ జీవితం అదృష్టదాయ కంగా వుంటుంది.

డాక్టర్ పి. ఏ. ఆర్. మంగళగిరి:

సమయానికి అవసరమైన ఆత్మ విశ్వా సాన్ని, ధైర్యాన్ని మీరు పొందటం లేదు. 1975 జూన్ నుండి మీ జీవితం బాగా అభివృద్ధిలోకి వస్తుంది. ధనాదాయం కూడా ఎక్కువగా వుండి ప్రస్తుత చికాకుల నుండి బయటపడతారు.

శ్రీ ఏ.యస్.యస్. నిడదవోలు:

స్థలం మార్పు కనబడటం లేదు. ఇప్పు డున్న చోటనే మీరు వృద్ధిలోకి వస్తారు. మరో 8 నెలల్లో మీ ప్రస్తుత వ్యాపారాన్ని మార్చటం జరుగుతుంది. ఏజెన్సీ వ్యాపారం మీకు అనుకూలంగా వుంటుంది. మీ 42వ యేట నుండి ఆర్థికంగా లాభాలు గడిస్తారు.

శ్రీ యల్.యన్. ఆర్. ఆత్మకూరు:

"ఆంధ్రప్రభ"లో ఒక ప్రశ్నకు మాత్రమే సమాధానం లభిస్తుంది. మీ చేతి రేఖలను బట్టి మీ కుమార్తె వివాహం, అదృష్టం చెప్పటం జరగదు. ఈ సంవత్సరం చివరి రెండు నెలల్లో మీ గృహంలో శుభకార్యం జరగవచ్చు. ఈ సమయంలో మీ సన్నిహిత బంధువుల వివాహం మీరు జరుపుతారు.

శ్రీ బి.ఇ.ఆర్. భీమవరం :

మీ మనసులోని వ్యక్తినే మీరు వివాహ మాడగలరు. ఈ విధికృతాన్ని ఎవరూ అవ లేరు. మీ వైవాహిక జీవితం సుఖప్రదంగా వుంటుంది. వచ్చే మూడు మాసాల్లో మీరు ఎదుర్కోవలసి వచ్చే వ్యతిరేకతను ధైర్యంగా ఎదుర్కొనేందుకు సిద్ధపడండి. విశ్రాంతిగా స్థిరంగా వుండి జీవితాన్ని గడిపితే మీ వైవా హిక జీవితం సఫలమవుతుంది.

శ్రీ కె.యస్.యస్. విశాఖపట్నం:

మీ వృత్తిలో మార్పులు వస్తాయి. అయితే అవి మీకు లాభదాయకంగా వుంటాయి. 1974 ద్వితీయార్ధంలో మీకు బాగా కలిసి రావటం ప్రారంభమవుతుంది. మీ గృహంలో అనేక మార్పులు వస్తాయి. మీరెక్కడికి వెళ్లినా అక్కడి పరిసరాలకు, ప్రజలకు అల వాటుపడి లాభం పొందాలి.

శ్రీ ఆర్. ఎన్. ఎన్. (గుంటూరు):

మీ బంధువువద్దనున్న డబ్బు తిరిగి రావటం అసాధ్యం కనుక దాన్ని గురించి ఎక్కు వగా పట్టించుకోవద్దు. మీ కష్టార్జితమైన ధనాన్నే కాపాడు కోలేని పరిస్థితుల్లో మీకు లాటరీద్వారావచ్చేడబ్బుమాత్రంఎలా ఉంటుంది.

కుమారి కె. యస్. డి. (మచిలీపట్నం)

కళారంగంలో మీరు రాణిస్తారు. సినిమా రంగంలో మీరు పేరు ప్రఖ్యాతుల తో పాటు ధనార్జన కూడా చేస్తారు. 1974 తొలి మాసాలనుండి మీ ప్రయత్నాలు సఫలిస్తాయి.

కుమారి యస్. యల్. సి. (గుంటూరు)

ప్రస్తుతసమయం మీకు అనుకూలంగా లేదు. 1976 మే వరకు అలాగే ఉంటుంది. మీ మనస్సు సరైనదారిలోనడవనందు వల్ల మీ నిర్ణయాలుకూడా తప్పుదారిలో ఉంటాయి మీ కలలుఫలించడం కష్టం. వచ్చే ఆరు నెలల్లో మీ సన్నిహిత సంబంధాల విషయంలో అత్యంత జాగరూకతతో ఉండాలి. అది గడ్డు కాలం. ఈ సంవత్సరంలోఎటువంటి మార్పులు జరగవు.

శ్రీ బి. యస్. ఆర్. (కంచికచర్ల):

మీ 62 వ సంవత్సరంలో ఉద్యోగ విర మణ చేసి విశ్రాంతి జీవితాన్ని గడుపుతారు. ఈలోగా మీ ఆశయాలన్నీ ఫలిస్తాయి. మీరు ఏ విధమైన స్పెక్యులేషన్ లోకి ప్రవేశించ వద్దు. దానిలో మోసపోవటం తథ్యం.

కుమారి బి.ఆర్. యల్. (గుంటూరు):

ప్రస్తుతంమీకు గ్రహస్థితి అత్యంత అను కూలంగా ఉంది. అనుకున్న ప్రకారం పనులన్నీ జరుగుతాయి. 1975 తొలిమాసాల్లో మీకు వివాహం జరిగే సూచన లున్నాయి. మీరు కోరుకున్న వ్యక్తితోనే మీ వివాహం జరుగు తుంది. మీ వైవాహిక జీవితం ఎంతో సుఖ ప్రదంగా నడుస్తుంది. మీకు యిద్దరు పిల్లలు కలుగుతారు.

పాఠకులు తెలియ చేయవలసిన వివరాలు

పేరు. . . . . . .
పుట్టినతేదీ. . . . .
ప్రశ్న. . . . .
అడ్రసు. . . . .

ఈ వివరాలతో పాటు తెల్లటి కాగితంపై సిరాతో తీసిన కుడి అరచేతి ముద్ర కూడా పంపాలి.

పంపవలసిన చిరునామా: శ్రీ గిరి, హస్తసాముద్రిక శాస్త్రవేత్త, 1—4—1011 గోల్కొండ క్రాస్‌రోడ, హైదరాబాద్—48.

కలకత్తా విద్యార్థుల దౌర్జన్య కాండ

సమాధాన పత్రాలు దగ్ధం

కలకత్తా, జూన్ 13: అవాంఛనీయ పద్ధతులను అనుసరిస్తున్న కాలేజీ విద్యార్థు లను పరీక్షాధికారులు ఆటంక పర్చిన ఫలితంగా ఇక్కడ ఒక కళాశాలలోని ప్రీ యూనివర్సిటీ పరీక్షకుకూర్చున్న విద్యార్థులు ఫర్నిచర్ నాశ నంచేసి, సమాధానపత్రాలను తగుల బెట్టి ముగ్గురు ఇన్‌విజిలేటర్లను కొట్టి గందరగోళం చేశారు. మరో మూడుకేంద్రాలలో పరీక్షలు కూడా యీకారణంగానే దెబ్బతిన్నాయి.

శ్రీ పంత్ దౌత్యంపై అనుమానాలు

1 వ పేజీ తరువాయి

ప్రతిపాదనలను తిరస్కరించి ప్రధాన మంత్రి పంచసూత్ర పథకాన్ని పునరుద్ధ రించడం ద్వారా శ్రీ రాజారాం పరోక్షంగా వేర్పాటు వాదులను బలపరుస్తున్నారనీ, ఆంధ్ర సమైక్య వాదులు కూడా రాష్ట్ర విభజనను కోరవలసిన పరిస్థితులను కల్పించి రాష్ట్ర విభజనకు తోడ్పడుచున్నారనీ, ఢిల్లీ సంప్రతింపులలో పాల్గొన్న ఆంధ్ర ప్రాంత మాజీమంత్రి ఒకరు అన్నారు.

మాజీ ముఖ్యమంత్రికి మద్దతు?

కేంద్ర మంత్రి శ్రీ కె. సి. పంత్ ఇప్పుడు ఎందుకు వచ్చారో ఎవరూ ఖచ్చి తంగా చెప్పలేకుండా వున్నారు. తెలంగాణా సమైక్య వాదులలో కొందరు మాత్రం మాజీ ముఖ్యమంత్రి బలం తగ్గిపోవడం గమనించి ఆ పరిణామాన్ని నివారించడానికి వచ్చినట్లు కన్పిస్తున్నదని విమర్శించారు. శ్రీ పంత్ తిరిగి వెళ్లడానికి ముందు 38 మంది తెలంగాణా సమైక్య వాదులు మాజీ ముఖ్యమంత్రి నాయకత్వాన్ని, ప్రధాని పంచసూత్ర పథకాన్ని సమర్థిస్తూ ఒక వినతి పత్రాన్ని శ్రీ పంత్‌కు సమర్పించడం అప్పటి కప్పుడు జరిగి వుండదని వీరు అభి ప్రాయ పడుచున్నారు. శ్రీ రాజమల్లు ప్రభృతులు మాత్రం ఈ పరిణామాలు చూచి నిరుత్సాహ పడ్డంలేదు. ఈ 38 మందిలో కొందరు పరిష్కారం కుదురుతూ వున్న సమయంలో అన్నీ వదిలి తుది పరి ష్కారాన్ని సమర్థింప గలరని, వీరికి ఖచ్చితమైన అభిప్రాయాలు లేవని కొందరు చెప్పుతున్నారు. ఈ 38 మందిలో చాలా మందిలోగడ మాజీముఖ్యమంత్రితోయూరు చేసిన ప్రకటననే గాక, శ్రీ రాజమల్లు ప్రభృతుల ప్రతిపాదనలను కూడా అంగీక రించారని శ్రీ రాజమల్లు ప్రతిపాదనలను మాత్రమేసమర్థిస్తున్న సమైక్యతా వాదు లిద్దరు వెల్లడించారు. శ్రీ పంత్ హైదరాబాద్ సందర్శనవల్ల మాజీముఖ్య మంత్రి బలం ఎంత పెరిగిందో, పరిష్కా రావకాశాలు ఎంత హెచ్చినవో క్రమంగా గాని వెల్లడిగాదు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి కృషి

క్రిందటి నెల కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురా మయ్య, ఆరవ ఫైనాన్సు కమిషనర్ అధ్య క్షుడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి హైదరా బాద్ వచ్చి అనేకమందితో సంప్రతింపులు జరిపి, ఢిల్లీ వెళ్లి ప్రధాన మంత్రికి రాష్ట్ర పరిస్థితిని నివేదించారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి క్రిందటి నెల ఇక్కడికి వచ్చినప్పుడు వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులతో సంప్రతింపులు జరిపారు. వేర్పాటు వాదులు తీవ్రధోరణిని అవలం బింపకుండా వాస్తవిక దృష్టితో వ్యవహా రించే టట్లు చేయకలిగారు. తెలంగాణా నాయకుడు డాక్టర్ మర్రి చెన్నారెడ్డితో ఆంతరంగికంగా చర్చలు సాగించారు. మూడు రోజుల మంతనాలు పూర్తి అయిన తరువాత జూన్ ఆఖరులోగా పరిష్కారం లభించ గలదన్న ఆశాభావంతో శ్రీ బ్రహ్మా నందరెడ్డి ఢిల్లీ తిరిగి వెళ్లారు. కాల యాపన శ్రేయస్కరం కాదన్న అభిప్రాయం వారికి కలిగింది. జులై ఆఖరులోగా ప్రజా ప్రభుత్వ పునరుద్ధరణ సాధ్యమని కూడా వారు విశ్వసించారు. ఈ అభిప్రాయా లను, నాయకత్వం కొరకు కొందరు చేస్తున్న హంగామాను శ్రీ బ్రహ్మానంద రెడ్డి ప్రధాన మంత్రికి వివరించినమీదటే శ్రీమతి ఇందిరాగాంధి హైదరాబాద్‌కు శ్రీ పంత్‌ను పంపి యుండవచ్చునని విష యజ్ఞులు అభిప్రాయ పడుచున్నారు.

అయితే శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇప్పటి వరకు చేసిన ప్రయత్నాలు ఫలప్రదమవు తున్న సందర్భంలో శ్రీ పంత్‌ను పంపడం కొందరికి ఆశ్చర్యంగా వుంది. శ్రీ పంత్ ఎంత సమర్థుడైనా గత సంవత్సరకాలంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలతో సన్నిహిత సంబంధం వున్న కారణంగా వారి ప్రయ త్నాలు ఫలించే అవకాశం లేదు. ఈవిష యాన్ని వేర్పాటు వాదులు మొదటే ఖచ్చి తంగా చెప్పారు. ప్రధాన మంత్రి ఆంధ్ర ప్రదేశ్ వ్యవహారం త్వరగా పరిష్కారం కావాలని ఆత్రంగా వుంటే శ్రీ పంత్‌ను పంపివుండేవారు కాదని, మరి కొంత కాల హరణానికే కేంద్రమంత్రిని పంపివుంటా రని అభిజ్ఞ వర్గాల అభిప్రాయంగా వుంది. వీరు శ్రీ నీలం సంజీవరెడ్డి ఇటీవల ఢిల్లీ వెళ్లినప్పుడు ప్రధాన మంత్రి, ఇతర ప్రముఖులు శ్రీ సంజీవరెడ్డిని కలుసుకోవ డానికే, వీరు తిరిగి ప్రధాన మంత్రిని కలుసుకోవడానికి విశేష ప్రాధాన్యం ఇస్తు న్నారు. కేంద్ర హోం మంత్రి శ్రీ ఉమా శంకర్ దీక్షిత్ కాంగ్రెసు ప్రాంతీయ మహాసభలకు బెంగుళూరు వచ్చినప్పుడు శ్రీ సంజీవరెడ్డిని కలిసినట్లు కూడా తొందరపాటుగా వ్యవహరించారని ఆంధ్ర, తెలంగాణాలకు చెందిన సమైక్యవాదులలో కొందరు అభిప్రాయ పడుచున్నారు. నాలుగు మాసాలు వారికై వారు జోక్యం కల్పించు కొనకుండావున్నవారు ఇప్పుడు హఠాత్తుగా ఇంత ఆసక్తి ఎందుకు చూపినట్లు అనేది శ్రీ పంత్ ఈ ఉదయం విమానం ఎక్కిన నప్పటినుంచి ఇక్కడ ప్రతి ఒక్కరూ అడుగుతున్నారు.

డి. ఎమ్. కె. అధ్యక్ష పదవి నుంచి కరుణానిధి నిష్క్రమణ

విలేఖరుల గోష్ఠిలో ప్రకటన; పార్టీ బాధ్యతల స్వీకారానికి ఒక మంత్రి సంసిద్ధత

మద్రాసు జూన్ 13: డి. ఎమ్. కె. అధ్యక్ష, కార్యదర్శి పదవులనుంచి తాను, విద్యా మంత్రి శ్రీ వి. ఆర్. నెడుంజెళియన్ వైదొలగుతున్నట్లు పార్టీకార్యదర్శి,బాధ్యతలను స్వీకరించడానికి గాను శ్రీ మన్నై నారాయణ స్వామి మంత్రి పదవిని పరిత్యజించడానికి స్వచ్ఛందంగా అంగీకారం వ్యక్తం చేసినట్లు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడు ప్రకటించారు.

పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఒకవైపు ప్రభుత్వ పదవులను మరొకవైపు పార్టీ పదవులను నిర్వహించడంలో గల ఇబ్బం దుల దృష్ట్యా ఈ నిర్ణయానికి వచ్చి నట్లు శ్రీ కరుణానిధి వివరించారు. శ్రీ కరుణా నిధి ప్రస్తుతం డి. ఎమ్. కె. అధ్యక్ష పదవిని శ్రీ నెడుంజెళియన్ కార్యదర్శి పదవిని నిర్వహి స్తున్నారు. మంత్రివర్గం నుంచి వైదొలగ డానికి సంసిద్ధత ప్రకటించిన శ్రీ నారాయణ స్వామి తమిళనాడు మంత్రివర్గంలో ఆరోగ్య శాఖ నిర్వహిస్తున్నారు.

అన్నాదురై హయాంలో పార్టీ అధ్యక్షు డంటూ ఎవరూ లేరు. చైర్మన్ పదవి ఉన్నా అది ఖాళీగానే వుంటూ వచ్చింది. శ్రీ అన్నా దురై మరణించిన తర్వాత శ్రీ నెడుంజెళియన్ కొంతకాలం మంత్రివర్గం నుంచి తప్పుకొని పార్టీ బాధ్యతలు స్వీకరించారు. అప్పుడే పార్టీకి అధ్యక్ష, కార్యదర్శి పదవులను ఏర్పాటుచేయడం జరిగింది.

మంత్రివర్గం నుంచి మరో సభ్యుడైనా వైదొలగుతున్నారా అని ప్రశ్నించగా అందుకు సంసిద్ధత వెలిబుచ్చిన మంత్రిపేరును వెల్లడిం చానని శ్రీ కరుణానిధి అన్నారు.

పార్టీని, దానిప్రచార యంత్రాంగాన్ని పటిష్ఠం చేయవలసిన ఆవశ్యకతను గురించి ప్రస్తావించి పార్టీ కార్యవర్గానికి, సర్వసభ్య మండలికి తమ అభిప్రాయాలు నివేదించి వాటిని ఆమోదింపవలసినదిగా కోరుతానని శ్రీ కరుణానిధి చెప్పారు.

అత్యంత ప్రధానమైన పార్టీ కార్యదర్శి పదవిని ఒక సీనియర్ మంత్రి చేపట్టాలని, తాము నిర్ణయించామని శ్రీ నారాయణస్వామి తమ అభిప్రాయాన్ని అంగీకరించి మంత్రి వర్గం నుంచి వైదొలగడానికి సంసిద్ధత ప్రక టించారని ఆయన అన్నారు.

పార్టీ సర్వసభ్య మండలి కొత్త కార్యదర్శిని ఎన్నుకుంటుంది.

పార్టీ పదవుల నుంచి తప్పుకొంటున్న మాత్రంలో పార్టీ కార్యక్రమాలకు తాము దూరంగా ఉండబోతున్నట్లు భావించరాదని, పార్టీ ప్రచార కార్యక్రమాన్ని మరింత తీవ్ర స్థాయిలో సాగించడానికి ఇది అవకాశం ఇస్తుం దని ఆయన అన్నారు. విలేఖరుల గోష్ఠిలో శ్రీ నెడుంచెళియన్ కూడా పాల్గొన్నారు.

దిండిగల్ ఉప ఎన్నికలో పార్టీ పరాజయం ఈ నిర్ణయానికి దారి తీసినదా అని ప్రశ్నించగా తాము పరిశీలించిన వివిధఅంశాలలో అది కూడా ఒకటి అని శ్రీ కరుణానిధి అన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఈ నిర్ణయం వల్ల పార్టీలో సంస్థాగత విభాగానికి, లెజిస్లేచర్ విభాగానికి మధ్య కలతలు ఉత్పన్నం కాగలవని తాము భావించడం లేదని ఆయన చెప్పారు.

శ్రీప్రమాదీచ నామ సం॥ర జ్యేష్ఠ శు॥ చతుర్దశి

1973 జూన్ 14 గురువారం
చతుర్దశి రా. 10-50
అనూరాధ రా. 8-36
వర్జ్యం॥రా. 2-46మొ4-32 వరకు

గ్రహబలం

15-6-73 శుక్రవారం

శ్రీ ప్రమాదీచ జ్యేష్ఠశుద్ధ పౌర్ణమి రాత్రి12—45కు, జ్యేష్ఠ రాత్రి11—5 కు, సావిత్రీవ్రతం, ఏరువాక పూర్ణిమ. ఈరోజు ప్రయాణాది కార్యములు విడుచుట మంచిది.

మేషం : శత్రు రోగ ఋణాల ప్రభావం మిమ్మల్ని ఏమీ చేయజాలదు. సాహస కార్యాలు శ్రమానంతరం ఫలిస్తాయి. ప్రయాణాలు నెరవేరుతాయి. వృత్తిలో ప్రయాస, అకాల భోజనం సంభవం.

వృషభం : ఆర్థిక విషయాలు సంతృప్తికరంగా వుంటాయి. కుటుంబ సమస్యలున్నా సౌఖ్యం వుంటుంది. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. యుక్తిగా మాట్లాడితే కార్యసాధన సంభవం.

మిథునం : వివేకడ చూపితే, యుక్తిగా కార్యాలు సాధించవచ్చు. ఆవేశంతో కోప తాపాలతో చేసేదేమీ లేదు. వృత్తిలో భారం వున్నా ఆర్థిక ప్రోత్సాహం వుంటుంది.

కర్కాటకం : ఆదాయం కంటె ఖర్చులు ఆకాశా న్నంటుతాయి. వ్యయప్రయాసలు గల కార్యాలు అధికంగా వుంటాయి. ప్రయా ణాలలో మెలకువ చూపడం మంచిది. వృత్తి ఉద్యోగాలలో శ్రమ తప్ప మిగిలేది లేదు. అశేషవారికి జాగ్రత్త సూచన.

సింహం : అనుకూల మయిన రోజు. వృత్తి ఉద్యోగాలు యోగదాయకంగా వుంటాయి. ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యవహారాలు విజయవంతంగా వుంటాయి.

కన్య : వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. బాధ్యతగల పనులు కూడా వలుకుబడివల్ల నెరవేర్చ గలరు. సంఘంలో విరుకుతులనే ప్రతీతి రావచ్చు.

తుల : తీవ్రాలోచనలు, ఆందోళన ఉన్నా తగిన విధంగా మీ ప్రయత్నాలు సిద్ధింప చేసికోగలరు. అందుకు తగిన యుక్తి మీవద్ద వుంది.

వృశ్చికం : ఆరోగ్యం లోపిస్తుంది. వృత్తి ఉద్యో గాలు బరువు బాధ్యతలకు లోనుచేస్తాయి. విషాగ్ని శస్త్ర చోరాదులవల్ల, ప్రయా ణాలలోను భయం పొందవచ్చు. అన్ని విధాల జాగ్రత్త మంచిది. జ్యేష్ఠవారికి ఎక్కువ శ్రద్ధ అవసరం.

ధనుస్సు : కళత్రమూలక మయిన సమస్యలు వేధిస్తాయి. వృత్తి ఉద్యోగాలలో కొన్ని కార్యాలు సాధించవచ్చు.

మకరం : అనుకూల మయిన రోజు. శత్రు పరాజయం, వ్యవహార విజయం, యత్న కార్యసిద్ధి, వృత్తి ఉద్యోగాభివృద్ధి, కీర్తి ప్రతి ష్ఠల వ్యాప్తి సంభవం.

కుంభం : పట్టుదలతో తెలివిగా కొన్ని వ్యవహా రాలు చక్కదిద్దుకో గలరు. కాని అంతో ఇంతో — విద్రావభంగం — తలనొప్పి మొద లైన బాధలు సంభవం కావచ్చు. ఓర్పు అవసరం.

మీనం : బంధు మిత్రుల సమస్యలు — కుటుంబ సమస్యలు విశ్రాంతి నివ్వవు. కొంత శాంతి కావాలంటే విద్యావ్యాసంగం సాహిత్య సమారాధన అవసరం. వృత్తిలో సాధారణస్థితి సంభవం.

కేరళకు లాటరీలద్వారా 22. 29 లక్షల లాభం

త్రివేండ్రం, జూన్ 13: కేరళ ప్రభుత్వం గత ఐదు లాటరీల నిర్వహణలో 22.29 లక్షల నికరలాభం గడించింది. 44 నుండి 48 వరకు జరిగిన లాటరీలవల్ల ఈ మొత్తం లభించింది. రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కె.జి. అడియోడి ఈ విషయం వెల్లడిస్తూ 49 వ లాటరీకి సంబంధించిన లెక్కలు తయారవు తున్నాయని చెప్పారు.

కొందరు చెప్తున్నారు.

పంచసూత్ర పథకానికి ప్రాణప్రతిష్ఠ

ప్రధాన మంత్రి ఇక రెండు రోజులలో విదేశ పర్యటనకు వెళ్తున్నారు. వారు తిరిగి వచ్చేవరకూ ఆంధ్రప్రదేశ్ సమస్య అడుగున పడివుండక తప్పదు. అయితే శ్రీ పంత్ వచ్చి వెళ్లిన తరువాత అందరికీ ఆమోద కరమైన పరిష్కారం కుదిరే అవకాశాలు పరిమితమై పోయినవి. జీవచ్ఛవమై పోయిన పంచసూత్ర పథకానికి శ్రీ పంత్ రాకవల్ల కొంత జీవం వచ్చింది. శ్రీ బ్రహ్మానందరెడ్డి రెండు మాసాలుగా బయట పడకుండా చేస్తూ వచ్చిన కృషి ఫలితంగా పరిస్థితులలో వచ్చిన మార్పులో శ్రీ పంత్ సంప్రతింపుల పర్యవసానంగా కొంత అననుకూలమైన మార్పు వచ్చి నట్లు రాజకీయ పరిశీలకులు భావించారు. కేంద్ర నాయకులు జోక్యం కల్పించుకోవల సిన సమయం రాకముందే శ్రీ పంత్ తొందరపాటుగా వ్యవహరించారని ఆంధ్ర, తెలంగాణాలకు చెందిన సమైక్యవాదులలో కొందరు అభిప్రాయ పడుచున్నారు.

గూఢచారి కొరిగన్

విలియమ్సన్, ఆర్చి గుడ్విన్



నేడే చూడండి!
దక్షిణ భారతదేశంలో రజతోత్సవం జరుపుకున్న
శ్రీ విజయ సురేష్ కంబైన్స్
వసంత మాళిగై
ప్రేమనగర్ (తమిళం)
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత: డి. రామానాయుడు
దర్శకత్వం: కె. యస్. ప్రకాశరావు
NVKR నవయుగ

16-6-73 నుండి ఉదయం ఆటతో
విజయవాడ
సరస్వతీ పిక్చర్ ప్యాలెస్‌లో



15-6-73 నుండి
విజయవాడ - మేనక (ఏ.పి.) లో







సాహితీ కళాప్రియులకు మైథిలీ ఎంటర్ ప్రైజస్ వారి వినూత్న కానుక

కానుక

ఎడిటర్ : యం. బి. బి. యస్. ఆర్. శర్మ బి. ఏ., బి. ఎల్.

సచిత్ర సాహిత్య మాస పత్రిక

1/8 డెమ్మీ సైజు, 172 పేజీలు. త్రివర్ణ ముఖచిత్రం.

ఆంధ్ర దేశంలో పేరెన్నికగన్న రచయితల, రచయిత్రుల రచనలతో, చలనచిత్ర రంగానికి సంబంధించిన ఫోటోలతో, ప్రత్యేక రచనలతో, నాటిక సంగీత కళారంగాల రచనలతో — జూలై సంచిక జూన్ నెలాఖరులోనే సర్వాంగ సుందరంగా ముద్రితమైన గెటప్‌తో వెలువడుతోంది. ప్రతి నెల 12వ తేదీ. సం. చందా 15 రూ. లు. (ప్రత్యేక సంచికలతో సహా 18 రూ.) 25% కమీషన్ వినియోగించుకొని కావలసిన కాపీలకు ఏజంట్లు త్వరలో ఆర్డర్లు పంపాలి.

ఏజన్సీ, తదితర వివరాలకు
మేనేజర్
కానుక
రాజమండ్రి-1.

ధరల పెరుగుదల, ఉత్పత్తుల కొరత వల్ల ప్రణాళిక పెట్టుబడుల తగ్గింపు

అనివార్యం కావచ్చునని శ్రీ డి. పి. ధార్ సూచన

న్యూఢిల్లీ, జూన్ 13: విపరీతంగా ధరల పెరుగుదల, వస్తూత్పత్తి కొరత, ఆర్థికరంగంలో ఒడిదుడుకులు, వూహించని వక్రగతులు, విష పరిణామాల ఫలితంగా ఐదవ పంచవర్ష ప్రణాళిక పెట్టుబడులలో కొన్నిటిని తగ్గించడం అనివార్యం కావచ్చునని ప్రణాళికా వ్యవహారాల మంత్రి శ్రీ డి.పి.ధార్ నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

ఆర్థికరంగంలో ఒడిదుడుకులు మరీ అంత ఆందోళనకరమైనవికావని అన్నారు ఆయన.

ఉత్పత్తుల పెంపుదలకు అగ్రతర ప్రాధాన్యం ఇచ్చే పథకాలకు ప్రతిరోధం వాటిల్లకుండా, ప్రాధాన్య క్రమాలను సవరించడం ద్వారా, ప్రజల కనీసావసరాల కల్పనకై నిర్దేశించిన కార్యక్రమాన్ని—ముఖ్యంగా ఇది సమాజంలోని బలహీనవర్గాల సముద్ధరణకు ఉద్దిష్టమైనది కనుక—తగువిధంగా తీర్చిదిద్ద వలసిఉంటుందని శ్రీ ధార్ అభిభాషించారు.

ఆహార దిగుమతులు

ఆల్ ఇండియా రేడియో ఇష్టాగోష్ఠి కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఆహార కొరత నెదుర్కొనడానికి, విదేశాలనుంచి 40లక్షలు, లేదా 60 లక్షల టన్నుల ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడంవల్ల, విదేశ మారకద్రవ్య పరిస్థితిలో కొంత వ్యత్యాసం ఏర్పడినప్పటికీ, ఐదవ ప్రణాళికకు వ్యాఘాతం వాటిల్ల జేసేటంత తీవ్రస్థాయిలో అది ఉండబోదని శ్రీ ధార్ స్పష్టం చేశారు.

ఐదవ పంచవర్ష ప్రణాళిక ముగిసే నాటికి, విదేశీ ఋణ భారాన్ని తగ్గించుకోవాలన్న లక్ష్యం విషయంలో తలయెత్తిన అనుమానాలను గురించి ప్రస్తావించి, ప్రణాళిక విధానపత్రంలో విదేశ సహాయం క్రింద స్థూలంగా రు 3000 కోట్ల నిధులు లభించవచ్చునని అంచనావేసుకున్నప్పటికీ, విదేశ వనరులద్వారా లభించగల నికరపు నిధుల అంచనా రు. 1000 కోట్లు మాత్రమేనని శ్రీ ధార్ అన్నారు.

"విదేశసహాయం క్రింద అంచనాలను తిరిగి ఇప్పుడు సరిదిద్దుకున్నాము. అంకెలే ఆ విషయాన్ని వివరించగలవు. అని అన్నారు ఆయన.

ఋణాల చెల్లింపులు, వడ్డీలతోపాటు 'డెట్ సర్వీసెస్' చార్జీల క్రింద మొత్తమే రు. రు. 2500కోట్ల వరకు ఉంటుందనిఇటీవల కొత్తగా లెక్కతేలిందని, ప్రైవేట్‌రంగం క్రింద చెల్లింపు రు. రు.300 కోట్లవరకు ఉంటాయని, ఇదిగాక, భారతదేశంస్వయంగా ఇతర దేశాలకు రు. 200 కోట్లు మేరకు ఋణ సహాయం వాగ్దానంచేసి ఉన్నదని శ్రీ ధార్ అన్నారు.

కనుక, విదేశ సహాయం అంచనాలక్రింద పేర్కొనబడిన రు. 3000 కోట్ల మొత్తం కొందరు వూహించినట్లు ప్రణాళిక విజయం విషయంలో అంత ప్రధానమైనదిగా పరిగణించదగినది కాదని ఆయన అన్నారు.

ఆర్థికరంగంలో ఒడిదుడుకులు, లేక వక్రగతులు, మొదట్లో వూహించని స్థాయిని అందుకొన్నాయని, ఐదవ ప్రణాళిక స్వరూపస్వభావాలపై దీని ప్రభావం తప్పనిసరిగా ఉంటుందని ఆయన అన్నారు.

"అయితే ధరల పెరుగుదల, ఆర్థిక వ్యవస్థతో ముడిపడిఉన్న వివిధ రంగాలలో విస్తృత స్థాయిలో వస్తూత్పత్తుల కొరత, ఐదవ ప్రణాళిక అవకాశాలను దెబ్బతీసేటంత ఆందోళనకరమైనవికాదు. ఈ విషమ పరిణామం దీర్ఘకాలం కొనసాగబోదు" అనిఅన్నారు. ఆయన.

అయిదవ ప్రణాళిక పెట్టుబడుల విషయాన్ని ప్రస్తావించి "ఈ విషయంలో కొన్ని చిక్కులు ఎదురుకాక తప్పదు. పెట్టుబడులను కొంతమేరకు తగ్గించుకోవలసి ఉంటుందికూడా. అయితే ఈ తగ్గింపులు మరీఅంత హెచ్చు స్థాయిలో ఉండబోవు" అని అన్నారు శ్రీధార్.

శాంతి ఒప్పందం అమలుకై వాషింగ్టన్‌కు పెకింగ్, హానోయ్‌ల హెచ్చరిక

లావోస్‌లో శాంతి పునరుద్ధరణకు పరిస్థితి మెరుగైనట్లు ఉభయదేశాల ఆశాభావం

హానోయ్, జూన్ 13: పారిస్ ఒప్పందం లోని సూత్రాలన్నింటిని పూర్తిగా మన్నించి, వాటిని ఖచ్చితంగా అమలు జరపాలని చైనా, ఉత్తర వియత్నాంలు నిన్న అమెరికా, దక్షిణ వియత్నాంలను కోరాయి.

వియత్నాం వర్కర్లపార్టీ, ఉత్తర వియత్నాం ప్రభుత్వాలకు చెందిన ప్రతినిధి వర్గం ఒకటి పదిరోజులపాటు చైనాలో పర్యటించిన అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలో పారిస్ ఒప్పందం కుదిరిన తర్వాత ఇండో—చైనాలో ముఖ్యమైన మార్పులు జరిగాయని ఉత్తర వియత్నాం, చైనాలు పేర్కొన్నాయి. ప్రిన్స్ సౌఫనువాంగ్ నాయకత్వాన లావోస్‌లో అమెరికన్ దురాక్రమణను జయప్రదంగా ఎదిరించడం వల్ల లావోస్‌లో శాంతి పునరుద్ధరణకు అవకాశాలు మెరుగైనట్లు ఈ రెండు దేశాలు పేర్కొన్నాయి.

సైగాన్ ప్రభుత్వం దర్యాప్తు

సైగాన్, జూన్ 13: వియత్నాం శాంతి ఒప్పందాన్ని అమలుపరచే టందుకుగాను అమెరికన్ అధ్యక్షుని సలహాదారు శ్రీ హెన్రీ కిసింగర్, ఉత్తర వియత్నాం ప్రతినిధి శ్రీ లీడక్‌థో ల మధ్య తయారవుతున్న సంయుక్త ప్రకటన తాలూకు ముసాయిదాను దక్షిణ వియత్నాం ప్రభుత్వ వర్గాలు నిన్న బహిర్గతం చేశాయి. ఈ సంయుక్త ప్రకటనలో 14 సూత్రాలు వున్నాయి.

పారిస్ ఒప్పందంపై సంతకాలు చేసిన అమెరికా, ఉత్తర వియత్నాం, సైగాన్ ప్రభుత్వం, దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వాలు ఈ ప్రకటనపై సంతకాలు చేసిన 24 గంటలలో వాస్తవమైన కాల్పుల విరమణ జరగాలని ఆ ప్రకటనలో వివరించారు.

వియత్నాంలో యుద్ధం చేస్తున్న సైనిక దళాల కమాండర్లు 48 గంటలలో సమావేశం జరపాలని కూడా ఆ ప్రకటన కోరుతున్నది.

అసలు ఒప్పందంలో లేని నూతన అంశాలేవీ ఈ ప్రకటనలో లేవు. అసలు ఒప్పందంలో అంశాలను అమలుపరచడానికి ఈ ప్రకటన ఒక కాలపట్టికను రూపొందించింది.

పారిస్ కాల్పుల విరమణ ముసాయిదా ఒప్పందాన్ని ఎవరు బహిర్గతం చేశారో కనుగొనడానికి సైగాన్ ప్రభుత్వం దర్యాప్తు జరుపుతున్నదని సైగాన్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు తెలియచేశారు. దక్షిణ వియత్నాం ప్రభుత్వం ఈ ముసాయిదాను బహిర్గతం చేయలేదని అధికార ప్రతినిధి ఒకరు స్పష్టం చేశారు.

పాత ఢిల్లీలో రెండు వర్గాల ప్రజల ఘర్షణ

సాదర్‌బజార్‌లో దారుణ దహనకాండ : పోలీసుకాల్పులలో ఒకనిమృతి: కర్ఫ్యూ విధింపు

న్యూఢిల్లీ, జూన్ 13 : పాత ఢిల్లీలోని సాదర్ బజార్‌వద్ద గత అర్ధరాత్రి ఘర్షణకు దిగిన రెండు వర్గాలకు చెందిన వారిని చెదర గొట్టడానికి పోలీసులు కాల్పులు జరిపినప్పుడు ఒక వ్యక్తి మరణించాడు. ఆరుగురికి గాయాలు తగిలాయి. పాత ఢిల్లీలోని ప్రధానమైన టోకు మార్కెట్లలో సాదర్ బజార్ ఒకటి. ఘర్షణకు దిగిన మూకలు అక్కడి భవనాలకు నిప్పుపెట్టారు.

ఘర్షణ జరిగిన ఆ ప్రాంతంలో రేపు ఉదయం 6 గంటలవరకు కర్ఫ్యూ విధించారు. గత అర్ధరాత్రి కర్ఫ్యూ విధించినప్పటినుంచి ఎటువంటి సంఘటనలు జరిగినట్లు సమాచారం రాలేదని, అక్కడి పరిస్థితి "పూర్తిగా అదుపులో వున్నదని" పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ పి. ఆర్. రాజగోపాల్ నేటి మధ్యాహ్నం విలేఖరులకు తెలియ చేశారు. పాత ఢిల్లీలోని ముఖ్యమైన ప్రాంతాలలో పోలీసు గస్తీని ఎక్కువ చేశారు.

ఘర్షణలో గాయపడిన 29 మంది పోలీసు సిబ్బందిలో పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్, జిల్లా అదనపుమేజిస్ట్రేటు, ముగ్గురు సబ్—ఇన్‌స్పెక్టర్లు, మరొకఅధికారి వున్నారు. వీరుగాక అగ్నిమాపకదళానికి చెందిన నలుగురు సిబ్బంది, పెక్కుమంది ఇతరులు కూడా గాయపడినారు.

ఈ సందర్భంగా నేటి మధ్యాహ్నం వరకు 132 మందిని కస్టడీలోకి తీసుకొన్నారు.

సాదరు బజారులో దహనకాండ

ఘర్షణకు దిగిన గుంపులు సాగించిన దహనకాండలో సాదర్ బజార్‌లోని స్వదేశీ మార్కెటులో దాదాపు 100 దుకాణాలు బూడిద పాలైనట్లు తెలియ వచ్చింది. పరిసర ప్రాంతమైన బారా హిందూ రావు ప్రాంతంలో అయిదు భవనాలు తగలబడి పోయాయి.

మంటలను ఆర్పడానికి వెళ్ళిన అగ్నిమాపక దళ సిబ్బంది పోలీసు రక్షణ లేకనే తమ విధిని నిర్వర్తించవలసి వచ్చిందని, మంటలను ఆర్పుతూండగా ఆగ్రహావేశులైన ప్రజలు వారిపైకి రాళ్ళు, ఖాళీ సీసాలు విసరివేశారని చీఫ్ ఫైర్ ఆఫీసర్ శ్రీ ఆర్. సింగార సుందరం తెలిపారు. అగ్ని ప్రమాదం సంభవించిన స్థలానికి దాదాపు 21 అగ్నిమాపక దళాలు బయలుదేరి వెళ్ళాయి కాని, కేవలం రెండు మాత్రమే అక్కడికి చేరుకోగలిగాయి. స్వదేశ మార్కెట్‌లో 90 శాతం వరకు దగ్ధమైపోయిందని ఆయన తెలిపారు.

సైనికాధికారుల చర్చలు

జమ్ము, జూన్ 13: ఇండియా, పాకిస్తాన్ సెక్టార్ కమాండర్లు జమ్ము — కాశ్మీర్‌లో వాస్తవాధీన రేఖ గుర్తింపునకు సంబంధించిన వివిధ సమస్యలపై చర్చించే నిమిత్తం నిన్న రాత్రి యిక్కడ 48 కిలోమీటర్ల దూరం లోని సుచేత్‌ఘర్ చెక్‌పోస్టు వద్ద సమావేశమైనారు.

ఈ అధికారులు స్నేహ సుహృద్భావ వాతావరణంలో 8 గంటలసేపు చర్చలు జరిపారు.

భారత సైనికాధికారుల బృందానికి మేజర్ జనరల్ ఎ.ఎం. సెత్నా నాయకత్వం వహించగా, పాక్ అధికారులకు బ్రిగేడియర్ ఎల్. ముష్తాఖ్ నేతృత్వం వహించారు.

భలే - భలే

గొప్ప వార్త అంతిమ విజయం మీదే ! ఎలాగైతేనేం ఐదవ ప్రణాళికకు సంబంధించి ఆలోచనా ధోరణిలో పైనా విప్లవాన్ని తీసుకొచ్చారు !

కొచ్చిన్, జూన్ 13: కొచ్చిన్‌కు సమీపంలోని కాంజుప్పేరి వద్ద నిన్న ఉదయం జరిగిన బస్సు ప్రమాదంలో 8 మందికి గాయాలు తగిలాయి.

భారత, శ్రీలంక విదేశాంగ కార్యదర్శుల చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 13: భారత, శ్రీలంక దేశాల విదేశాంగ కార్యదర్శులు సమావేశమై ఉభయ దేశాల మధ్య గల సంబంధాల గురించి సమీక్షించారు.

శ్రీలంక విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ జయసింఘే భారత విదేశాంగ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్‌తో రెండు దఫాలు సమావేశమై చర్చలు జరిపారు. ఈ చర్చలు దాదాపు 5 గంటలపాటు జరిగాయి. హిందూ మహాసముద్రం, భారత, శ్రీలంకల మధ్య వాణిజ్యం ఆర్థిక సంబంధాలు, ఐక్యరాజ్యసమితిలోను, ఇతర అంతర్జాతీయ సంస్థలలోనూ రెండు దేశాల మధ్య వుండదగు సహకారాన్ని గురించి వీరు చర్చించారు. శ్రీ జయసింఘే ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకొన్నారు. ఆయన నిన్న విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌ను కలుసుకొన్నారు.

యు. పి. లో రాష్ట్రపతి పాలన

1వ పేజీ తరువాయి

మంగా రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టారు. ఆతర్వాత 1970 అక్టోబరు 2 నుంచి18 వ తేదీవరకు తిరిగి రాష్ట్రపతి పాలన విధించబడింది.

ప్రస్తుతం దేశంలో మొత్తం నాలుగు రాష్ట్రాలు — ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, మణిపూర్, ఉత్తరప్రదేశ్—రాష్ట్రపతి పాలన క్రిందకువచ్చాయి.

యు. పి. లో నేడు రాష్ట్రపతి పాలన విధించడంతో, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇంతవరకు కేంద్రం మొత్తం 33 పర్యాయాలు రాష్ట్రపతి పాలన విధించినట్లయింది.

ధరల పెరుగుదలకు నిరసనగా బ్యాంకు ఉద్యోగుల నిరాహార దీక్ష

ఈనెల 18 న జరపడానికి సమన్వయ సంఘం నిర్ణయం

హైదరాబాద్, జూన్ 13: బ్యాంకు ఉద్యోగుల సమన్వయసంఘం సమావేశం గత సోమవారం ఇక్కడ జరిగింది. హైదరాబాద్ లోని బ్యాంకు ఉద్యోగుల నాయకులందరు ఈ సమావేశానికి హాజరైనారు. శ్రీ ఎ. నంద రావు అధ్యక్షత వహించారు.

బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం కార్యదర్శి, సహాయకార్యదర్శులుగా శ్రీ టి. వసంతకుమార్, శ్రీ వి. సదాశివరావులను ఈ సమావేశం ఎన్నుకున్నది. ధరలపెరుగుదలకు నిరసనగా ఈ నెల 14 న జరిగే ఊరేగింపులో పాల్గొనాలని ఈ సంఘం నిర్ణయించింది. ధరలు పెరుగుదలకు నిరసనగా జంటనగరాలలోని 9 కేంద్రాలలో ఈ నెల 18 న జరిగే నిరాహారదీక్షలలో కూడా పాల్గొనాలని ఈ సంఘం నిర్ణయించింది.

దాదాపు 200 మంది బ్యాంకు ఉద్యోగుల ప్రతినిధులు నిరాహారదీక్షలకి పాల్గొనడానికి సంసిద్ధతను తెలియచేశారు.

ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల ఉద్యోగాల సమాఖ్య పిలుపు ఇచ్చినప్పుడు ఒకరోజు సమ్మె జరపడానికి కూడా ఈ సంఘం నిశ్చయించింది.

15నుంచి బెలూచిస్తాన్‌లో శాసనోల్లంఘనోద్యమం

నేషనల్ అవామీపార్టీ నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 13: పౌరహక్కులను ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించగోరుతూ వచ్చే శుక్రవారం నుంచి బెలూచిస్తాన్‌లో శాసనోల్లంఘనోద్యమాన్ని ప్రారంభించనున్నట్లు నేషనల్ అవామీపార్టీ నిన్న ప్రకటించింది. ఈ నిర్ణయాన్ని క్వెట్టాలో పత్రికలవారికి తెలియచేస్తూ బెలూచిస్తాన మాజీ ముఖ్యమంత్రి శ్రీ అటవుల్లాఖానిమెంగాల్ తనపార్టీకి చెందిన కార్యకర్తలను 500 మందికిపైగా ప్రభుత్వం అరెస్టు చేసిందని అరెస్టయినవారిలో తన కుటుంబ సభ్యులుకూడా వున్నారని, అరెస్టుచేసినవారిని నిర్దాక్షిణ్యంగా హింసిస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించాలని పన్నులను చెల్లించవలదని ప్రజలను తమ పార్టీ కోరనున్నట్లు శ్రీ మెంగల్ తెలిపారు.

పాక్ అధ్యక్షుడు శ్రీ భుట్టో బెలూచిస్తాన్‌కు వచ్చిన మరుసటి రోజున ఈ ఉద్యమం ప్రారంభం అవుతుంది. శ్రీ భుట్టో బెలూచిస్తాన్‌లో "ప్రజలను కలుసుకొనడానికి" అయిదు రోజులపాటు పర్యటిస్తారని పాక్ రేడియో తెలియచేసింది.

భుట్టో పర్యటన

న్యూఢిల్లీ, జూన్ 13 : పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ జుల్ఫికర్ అలీ భుట్టో ప్రజలను కలుసుకొని ఇష్టాగోష్ఠిగా చర్చలు జరపడానికి బెలూచిస్తాన్‌లో ఐదు రోజులు పర్యటించే నిమిత్తం గురువారం క్వెట్టాకు వెళతారు.

గిరిజన ప్రాంతాలలో తిరుగుబాటును అణిచివేయడానికి సైన్యాన్ని బెలూచిస్తాన్‌లో మోహరించి ఉండగా జనరల్ టిక్కాఖాన్ ఆ ప్రాంతాలను మొన్న పర్యటించి వచ్చిన అనంతరం ప్రెసిడెంట్ పర్యటన నిర్ణయమైంది.

శ్రీ భుట్టో శుక్రవారంనాడు మెర్రిలో గిరిజనులను కలుసుకొని ఆరోజే క్వెట్టాకు తిరిగి వస్తారు. అనంతరం శనివారంమెంగల్ ప్రాంతం పర్యటిస్తారు.

ఆదివారంనాడు ఆయన క్వెట్టాలో వివిధ వర్గాల ప్రజలను కలుసుకొంటారు. అనిరేడియో పాకిస్తాన్ నిన్న ప్రకటించింది.



రేపే విడుదల!



ఈ దిగువ కేంద్రములలో
ఉదయం 9 గం. 40 ని.ల ఆటతో ప్రారంభం!

1	శ్రీరామా టాకీస్	విజయవాడ
	నవరంగ్ థియేటర్	విజయవాడ
2	శ్రీ లక్ష్మీ పిక్చర్ ప్యాలెస్	గుంటూరు
	శ్రీ లీలామహల్	గుంటూరు
3	రామకృష్ణా పిక్చర్ ప్యాలెస్	విశాఖపట్నం
	అలంకార్ థియేటర్	విశాఖపట్నం
4	స్వామి టాకీస్	రాజమండ్రి
	అప్సర థియేటర్	రాజమండ్రి
5	వెంకటేశ్వర టాకీస్	కాకినాడ
	పద్మనాభా టాకీస్	కాకినాడ
6	శ్రీ లీలామహల్	నెల్లూరు
7	మినర్వా టాకీస్	విజయనగరం
8	శ్రీ కేసరి పిక్చర్ ప్యాలెస్	ఏలూరు
9	శ్రీ వెంకట్రామా టాకీస్	భీమవరం
10	రాధిక థియేటర్	మచిలీపట్టణం
11	శ్రీ వెంకటేశ్వర థియేటర్స్	గుడివాడ
12	శ్రీ సత్యనారాయణ టాకీస్	తెనాలి
13	శ్రీనివాసమహల్	శ్రీకాకుళం
14	శ్రీ ప్రమీలా మహల్	అనకాపల్లి
15	శ్రీ వెంకటేశ్వర టాకీస్ [డీలక్స్ థియేటర్]	అమలాపురం
16	పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్	తణుకు
17	శ్రీ వెంకట్రామా థియేటర్	తాడేపల్లిగూడెం
18	శ్రీనివాస డీలక్స్ థియేటర్	ఒంగోలు
19	శ్రీ లక్ష్మీ పిక్చర్ ప్యాలెస్	నిడుబ్రోలు
20	గజలక్ష్మి టాకీస్	పాలకొల్లు
21	భాస్కర్ పిక్చర్ ప్యాలెస్	చిలకలూరిపేట
22	రమేష్ థియేటర్	కడప
23	శ్రీ రఘువీర టాకీస్	అనంతపురం
24	విక్టరీ టాకీస్	కర్నూలు
25	రామ్‌రాజ్ టాకీస్	తిరుపతి
26	సంగమ్ థియేటర్	బళ్లారి
27	దీపక్ మహల్	హైదరాబాద్
	రీగల్ టాకీస్	హైదరాబాద్
28	రాజేశ్వర్ టాకీస్	సికిందరాబాద్
29	శ్రీ దుర్గాకళామందిర్	వరంగల్
	అలంకార్ థియేటర్	వరంగల్
30	రాఘవమహల్	ఖమ్మంమెట్టు
31	పిక్చర్ ప్యాలెస్	నిజామాబాద్
32	యస్. యస్. వి. టాకీస్	బరహంపూర్
33	శ్రీనివాస్ చిత్రమందిర్	షోలాపూర్



16-6-73 నుండి వెంకటేశ్వర కళామందిర్-పార్వతీపురం

ఒరిస్సా అండ్ నార్త్ ఇండియా : శ్రీ ఎస్. అండ్ ఆర్ కంబైన్సు

మధ్యప్రదేశ్‌లో కూడా మంత్రివర్గ మార్పులు సంభవమా?

న్యూఢిల్లీ, జూన్ 13: మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథీ నిన్న ఇక్కడ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకర్‌దయాళ్ శర్మను కలిసికొని రాష్ట్ర రాజకీయ పరిస్థితిని గురించి చర్చించారు.

మంత్రివర్గంలో భారీయెత్తున మార్పులు జరిగే విషయంకూడా ఈ సందర్భంలో చర్చకు వచ్చినట్లు అభిజ్ఞవర్గాలవారు అన్నారు.

జూన్ 15న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విదేశ పర్యటనకు బయలుదేరేముందు శ్రీ సేథీ ఆమెనుకూడా కలిసికొంటారు.

కావలెను

ఒక ఫిలిం డిస్ట్రిబ్యూటింగ్ సంస్థలో అసిస్టెంటుగా పనిచేయుటకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. వివరాలు

1. "చార్టు ప్రోగ్రామింగ్" నిర్వహణ అక్కౌంట్సులో అనుభవం వున్నవారు.
2. అనుభవం కల స్టెనోగ్రాఫర్లు

బాక్సు నెంబరు 3178 కేరాఫ్ ఆంధ్రపత్రిక, విజయవాడ—3 కు దరఖాస్తులు పంపవలెను.

ప్రత్యేకరాష్ట్రసమస్యపై అనవసర కాలయాపన

జై ఆంధ్ర ఫ్రంటు ఉపాధ్యక్షుడు శ్రీపసల విమర్శ: తిరిగి ఆందోళన ఉధృతంకాగలదని హెచ్చరిక

తాడేపల్లిగూడెం, జూన్ 13: రాష్ట్ర విభజన సమస్యను పరిశీలించడానికి ముందు మామూలు పరిస్థితులు ఏర్పడాలని, ప్రధాన మంత్రి పదేపదే కోరిన కారణంగా ఆమె మాట యందు గౌరవభావంవుంచి, ఆందోళనను తాత్కాలికంగా మాత్రమే విరమించడం జరిగినదని జై ఆంధ్ర ఫ్రంటు ఉపాధ్యక్షుడు శ్రీ పసల సూర్యచంద్రరావు ఇక్కడ ప్రకటించారు.

ఈ సమస్యపై అనవసరంగా కాలయాపన జరుగుతున్నందున ఆంధ్రులకు ఆందోళన కలిగిస్తున్నదనీ తిరిగి ఉద్యమం హఠాత్తుగా అగ్నిపర్వతంవలె ఉవ్వెత్తున విజృంభించగలదనీ ఆయన పత్రికా విలేఖరులతో అన్నారు.

సమైక్యవాదులు తమస్వార్థ పూరితమైన పర్గరాజకీయాలకోసం ఈ సమస్యను వినియోగించుకుంటున్నారనీ, పరిష్కారానికి అవరోధాలు కలిగిస్తున్నారని ఆయన అన్నారు.

రాష్ట్రవిభజనపై సత్వరం నిర్ణయం గైకొనడమే సమస్యకు సరియైన పరిష్కార మార్గమని ఉభయ ప్రాంతాల అభివృద్ధికి, సుస్థిర శాంతికి అది తోడ్పడగలదని ఆయన అన్నారు.

ప్రధాన మంత్రి సత్వర నిర్ణయాలు తీసుకొనడంలో పేరు పొందారనీ ఈ విషయంలో ఎందుకు కాలయాపన జరుగుతున్నదోనని శ్రీ రావు ఆశ్చర్యం ప్రకటించారు.

రాష్ట్రపతి పాలన కొనసాగాలనీ, ఎన్నికలు జరగాలనీ ఈలోగా, ఎవరైనా మంత్రివర్గాన్ని స్థాపించడానికి ప్రయత్నిస్తే, ప్రజలు ఎదిరించగలరనీ రాష్ట్రపతి పాలనపట్ల ప్రజలు సహృద్భావం కలిగివున్నారనీ దానిని బలపరుస్తున్నారనీ ఆయన అన్నారు. ఎవరికైనా మంత్రివర్గం ఏర్పాటుచేయాలని కోర్కె వుంటే రాష్ట్ర శాసనసభను రద్దు చేసి ఎన్నికలు జరిపి తర్వాత మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయనగునని ఆయన అన్నారు.

పారిస్ చర్చలలో ఒప్పందం

సైగాన్ జూన్ 13: వియత్నాం శాంతి ఒప్పందం అమలును కట్టుదిట్టం చేయడానికి అమెరికా అధ్యక్షుని సలహాదారు డాక్టర్ హెన్రీ కిసింజర్, ఉత్తర వియత్నాం ప్రధాన ప్రతినిధి, శ్రీ లీ డక్ థో సాగిస్తున్న చర్చలలో ఒక అంగీకారం కుదిరింది. దీనికి సంబంధించి ఉభయులు రూపొందించిన ఒప్పందంపై నేడు సంతకాలు జరిగేవి.

సైగాన్‌లో భద్రతా చర్యలు

సైగాన్, జూన్ 13: లోగడ జనవరి 28 వ తేదీని యుద్ధ విరమణ ఒప్పందం ఇక కొద్ది క్షణాలలో అమలులోకి వస్తుందనగా, దేశం అంతటా భద్రతా ఏర్పాట్లు గావించినట్లుగానే, సైగాన్‌లో నేడు కూడా ప్రత్యేకమైన భద్రతా ఏర్పాట్లు జరిగాయి.

సైగాన్‌కు వాహనాలన్నిటిని సైనికులు సోదా చేస్తున్నారు.

జులై 17 నుంచి భుట్టో అమెరికా పర్యటన

ఇస్లామాబాద్, జూన్ 13: పాకిస్థాన్ ప్రెసిడెంటు శ్రీ జల్ఫికర్ అలీ భుట్టో శ్రీ నిక్సన్ ఆహ్వానంపై వచ్చేనెల 17 నుండి అమెరికాలో ఆరు రోజులపాటు పర్యటించ నున్నట్లు నేడు విడుదలైన ఒక ప్రభుత్వ ప్రకటన వెల్లడించింది.

శ్రీ భుట్టో వాషింగ్టన్‌లో గడిపే రెండు రోజులలోను శ్రీ నిక్సన్‌ను కలుసుకో నున్నట్లు ఆ ప్రకటన తెలియజేసింది.

మాస్కో, జూన్ 13: అంతర్జాతీయ ఆర్కిటెక్ట్స్ 45 వ మహాసభ వచ్చే సంవత్సరం న్యూఢిల్లీలో జరుగుతుంది. భారత ప్రతినిధివర్గం ఆహ్వానం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆర్కిటెక్ట్సుకు సంబంధించిన సమస్య అన్నీ దీనిలో చర్చించ బడతాయి.

యు. పి. గవర్నరుకు ముగ్గురు సలహాదార్లు

న్యూఢిల్లీ, జూన్ 13: రాష్ట్రపతి పాలన విధించినందువల్ల ఉత్తరప్రదేశ్ గవర్నరు శ్రీ అక్బర్ అలీఖాన్‌కు ముగ్గురు సీనియర్ అధికారులు సలహాదారులుగా వ్యవహరించనున్నారు. ఆ ముగ్గురు అధికారుల వివరాలు ఇవి: శ్రీ బి. బి. లాల్ (వాణిజ్య శాఖ కార్యదర్శి), శ్రీ ఎం. ఎ. ఖురేషి (సమాజ వికాశ అభివృద్ధి శాఖ కార్యదర్శి), శ్రీ సతీష్ చంద్ర (యు. పి. లోని ప్రస్తుత ప్రధాన కార్యదర్శి).

వివిధప్రాంతాల అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వ బృహత్ పథకం

హైదరాబాద్, జూన్ 13: రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పారిశ్రామిక వాణిజ్య, గృహవసతి వంటి వసతులను పరిశీలించి వాటి సర్వతోముఖ వికాసానికి దోహదం చేసేవిధంగా అభివృద్ధి పరిచే బృహత్పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూపొందిస్తున్నది.

వాతావరణ కాలుష్యం బెడద లేకుండా భూవసతిని సద్వినియోగ పరుచుకొనడం కూడా ఈ పథకంలో ఒక ముఖ్య అంశం. ఈ పథకం అమలుకు వివరాల ప్రాతిపదికపై ఆయా ప్రాంతాలను విభజిస్తారు.

అధికార ప్రతినిధి ఒకరు ఈ అంశాలను వివరిస్తూ "హైదరాబాద్, విశాఖపట్నం, ఆదితర ప్రధాన కేంద్రాలను అభివృద్ధిపరిచే నిమిత్తం అధికారులను వెంటనే నియమించడం జరుగుతుందన్న చెప్పారు.

ఈ కార్యక్రమాలను అమలు జరపడంలో ప్రాంతీయ అసమానతల తొలగింపునకు అవసరమైన చర్యలను అన్ని స్థాయిలలోను గైకొంటారు. అంతేకాక ఉపాధి వనరుల, ఆయా ప్రాంతాలలో ఉద్యోగావకాశాలను క్షుణ్ణంగా పరిశీలించి శాశ్వత ప్రాతిపదికపై నిరుద్యోగ నివారణకు పథకాలు రూపొందిస్తారు.

ఇంతేకాక వెనుకబడిన ప్రాంతాలలో ప్రాథమిక విద్యావ్యాప్తి, వైద్యం, ప్రజారోగ్యం, మంచినీటి సదుపాయాలు, విద్యుదీకరణ వంటి కనీసావసరాలకు నెరవేర్చడానికి ప్రాముఖ్యం యిస్తారు.

ప్రస్తుతం హైదరాబాద్-సికింద్రాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతం అభివృద్ధికి అవసరమైన ప్రాముఖ్యం యిస్తారు. దీనితో బాటు వైజాగ్‌ను అభివృద్ధిపరచే కేంద్రంగా గుర్తిస్తారు.

ఈ బృహత్ పథకాన్ని అమలుపరిచేకాలంలోనే హైదరాబాద్, వైజాగ్, కర్నూలులో ప్రత్యేక సదుపాయాన్ని వైద్యాలయాలను ఏర్పాటుచేసి వాటిని అత్యాధునిక చికిత్సా విధిగాలను ఏర్పాటు చేస్తారు.

అంతేకాక జిల్లా యి ఆస్పత్రులను అధిక సదుపాయాలతో, పడకల సంఖ్యను పెంచి అప్‌గ్రేడ్ చేస్తారు.

గ్రామాలకు రోడ్లు

1500 జనాభాగల ప్రతి గ్రామానికి రాకపోకల సౌకర్యాలను మెరుగు పరిచే రోడ్లను నిర్మించడం మంచిదని ఒక విలేఖరి సూచించగా అధికార ప్రతినిధి బదులు చెప్తూ "జిల్లా ప్రధాన నగరాలలో సాధ్యమైనన్ని ఎక్కువ గ్రామాలకు రోడ్లను నిర్మించడానికి తగు కృషి జరుగుతుంది — అన్నారు.

అయితన ప్రణాళికలో మునిసిపాలిటి పరిధిలో వున్న జాతీయ రహదారులను పెంపు చేస్తారు ఇదేవిధంగా రోడ్లు రవాణా మెరుగు పరిచే నిమిత్తం ప్రయాణీకుల రాకపోకల సౌకర్యాలను మెరుగుపరిచే పథకాలు గైకొంటారు

సేవల అధ్యయనం

రాష్ట్రంలోని వివిధ సేవ పట్టణాల వాణిజ్య స్రోతుతను అధ్యయనం చేయడం ఈ పథకంలో ప్రధానాంశం

బ్రహ్మపుత్ర విజృంభణ

షిల్లాంగ్, జూన్ 13: దిబ్రూఘర్ వద్ద బ్రహ్మపుత్రానది ప్రమాద స్థాయికి దాటినట్లు అధికారికంగా సమాచారం అందింది.

వర్షపు నీటివల్ల దిబ్రూఘర్ టవున్‌లోని పల్లపు ప్రాంతాలు జలమయం మయ్యాయి.

అరుణాచల్‌లోని టేపవత్త లోహిత్ నది నీటిమట్టం కూడా పెరుగుతున్నట్లు తెలుస్తున్నది.

ఆంధ్ర సమైక్యవాదుల సంఘం యేర్పాటు

1 వ పేజీ తరువాయి

గానా కాంగ్రెసు వారిలో మూడు వేర్వేరు వర్గాలు ఏర్పడినట్లు స్పష్టం అయిన తర్వాత కూడా ఉభయ ప్రాంతాలవారికి ఆమోదకరమైన, శాశ్వత పరిష్కారాన్ని రాష్ట్ర నాయకులే సాధించడం ఎప్పటికి సాధ్య మవుతుందా అని వీరు ఆలోచిస్తున్నారు.

కేంద్ర నాయకులు ఇప్పటివరకు పదే పదే చేస్తున్న వాదనలే ప్రధాని పరువు ప్రతిష్టలు జాతీయ సమైక్యత, ఆంధ్రప్రదేశ్ విభజన వలన ఇతర ప్రాంతాలలో పరిణామాలు మొదలైనవి 2 శ్రీ పంత్ తిరిగి హైదరాబాద్‌లో కూడా వల్లించడం తప్ప, సమస్య పరిష్కారానికి స్పష్టమైన సూచనలు చేయక పోవడం ఆంధ్ర ప్రాంతంలోని వేర్పాటు వాదులకు అసంతృప్తినే కలిగించింది పైగా కాంగ్రెస్ పార్టీలోని భిన్న దోరణులు గల వారిలో ప్రస్తుతం చాలవరకు ఏకాభిప్రాయం ఏర్పడినట్లు శ్రీ పంత్ ప్రకటించడం మరీ ఆశ్చర్యకరంగా ఉన్నదని వీరు అంటున్నారు.

శ్రీ ఎర్రం సత్యనారాయణ విజ్ఞప్తి

హైదరాబాద్ నగరం భౌగోళికంగా దేశం మధ్యలో ఉండటమేకాక, ఇతర అర్హతలు కూడా హైదరాబాద్‌ను భారతదేశానికి రెండవ రాజధానిగా చేయాలని నగర కాంగ్రెసు కమిటి అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ శ్రీ పంత్‌కు సమర్పించిన ఒక వినతిపత్రంలో సూచించారు.

రాష్ట్రంలోని వెనుక బడిన ప్రాంతాలకు వేర్వేరుగా అభివృద్ధి బోర్డులను నెలకొల్పాలని శ్రీ సత్యనారాయణ సూచించారు. ఉద్యోగుల సమస్య పరిష్కారానికి ప్రత్యేకంగా ఒక ట్రిబ్యునల్‌ను నియమించాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల మధ్య అసమానతల తొలగింపుకు కృషి జరగాలని కూడా ఆయన సూచించారు.

అధ్యాపకుల సంఘం నాయకుల విజ్ఞప్తి

తెలంగాణా ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం కార్యదర్శి శ్రీ జయశంకర్ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం కన్వీనర్ శ్రీ ఎస్. శ్రీధరస్వామి నిన్న శ్రీ పంత్‌ను కలుసుకుని, తక్షణమే రాష్ట్రాన్ని విభజించాలని కోరుతూ ఒక వినతిపత్రం సమర్పించారు.

రాష్ట్ర సమైక్యతను పరిరక్షించాలని కోరుతూ శాసనసభ్యుడు శ్రీ సి. హెచ్. హరిబాబు శ్రీ పంత్‌కు ఒక వినతిపత్రం సమర్పించారు.

జంట నగరాల ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణసమితి అధ్యక్షుడు శ్రీ తూడుల బలరామిరెడ్డి కార్యదర్శి శ్రీ పేరి సుబ్బారావు నిన్న శ్రీ పంత్‌ను కలుసుకుని రాష్ట్రాన్ని తక్షణమే విభజించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ టి. వి. రాజు

హైదరాబాద్, జూన్ 13: దక్షిణ మధ్య రైల్వే సీనియర్ డిప్యూటి జనరల్ మేనేజర్ శ్రీ కె. దేవనాథన్ దక్షిణ రైల్వే (మద్రాసు) సీనియర్ డిప్యూటి జనరల్ మేనేజరుగా బదిలీ అయినారు.

చీఫ్ పర్సనల్ ఆఫీసర్ శ్రీ టి. వి. రాజు ఆయన స్థానంలో సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించారు.

డ్యూరోఫోమ్

(రబ్బరైజుడు కాయిర్ ఫైబర్)

పరుపులు, తలదిండ్లు, కుషన్లు అన్నిరకాల ఫర్నిచర్‌కు వెహికల్సుకు, తివాచీలకు, ఎయిర్‌ఫిల్టర్ పాడ్‌లు వగైరాలకు తగినది.

మా సరుకులో పెట్టుకొని విక్రయించుటకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ముఖ్యనగరాలలోను, పట్టణాలలోను

డీలర్లు కావలెను

అత్యంత ఆరోగ్యకరమైన, ఆధునిక కుషనింగ్‌లు ఆస్ట్రేలియన్ సాంకేతిక సహకారంతో ఇండియాలో

రబ్బో ఫైబర్ ప్రైవేట్ లిమిటెడ్

వారిచే ఉత్పత్తి చెయ్యబడినది.

అన్నామలై హౌస్ అనెక్స్, త్రిచూర్—1, కేరళ

ఫ్యాక్టరీ: చుంగమ్, అలెప్పీ—1, కేరళ.

ఇతర వివరాలకు ఆంధ్రప్రదేశ్‌లోని మా డిస్ట్రిబ్యూటర్లను సంప్రదించండి.

సంజయ్ ఎంటర్‌ప్రైసెస్

14, 15, 16 లాల్‌బహదూర్ స్టేడియం హైదరాబాద్ (50000)

ఫోన్: 37373.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు ప్రాజెక్టు విభాగము

నాగార్జున సాగర్ ప్రాజెక్టు కుడి కాలువ

టెండరు నోటీసు నెం. 3/73—74

1. ఈ దిగువ నుదహరించిన పనులకు గాను సీలువేసిన టెండర్లు, నాగార్జునసాగర్ కాలువల సూపరింటెండింగ్ ఇంజనీరు వారిచే కారెంపూడి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి ఆఫీసు నందు తేది. 26—7—73న సాయంత్రం గం. 4—00 వరకు తీసుకొనబడి, అదేరోజున సాయంత్రం గం.4—30లకు తెరువబడును.

వ.నెం.	పనిపేరు	ఎర్నెస్టుమనీ డిపాజిట్ రు.	ఒకటెండరు ఫారం ఖరీదు రు.	కంట్రాక్టు కాలపరిమితి	అర్హులైన రిజిష్టర్డు కంట్రాక్టర్లు
1.	నాగార్జునసాగర్ కుడికాల్వ కి. మీ. 109.033 నుండి 109.755 — (మై. 67/6+0 నుండి 68/1+390) వరకు త్రవ్వుట. (ఉడిజర్ల డీపుకట్ లోని వార్మల్ రీచ్‌లో మిగిలిన పని)	8,300	31—00	9 నెలలు	1, 2 వతరగతి
2.	నాగార్జునసాగర్ కుడి కాలువ కి.మీ. 109.755 నుండి 110.865 (మైలు 68/1+390 నుండి 68/7+069) వరకు త్రవ్వుట. (ఉడిజర్ల డీపుకట్‌లో మిగిలిన పని)	26,100	31—00	9 నెలలు	1 వతరగతి 2 వతరగతి
3.	నాగార్జునసాగర్ కుడికాల్వ కి. మీ. 110.865 నుండి 111.779 (మై. 68/7+069 నుండి 69/3+427) వరకు త్రవ్వుట. (ఉడిజర్ల డీపు కట్‌లో మిగిలిన పని)	12,500	31—00	9 నెలలు	1,2 వతరగతి
4.	నాగార్జున సాగర్ కుడి కాలువ కి.మీ. 114.241 నుండి 115.247 (మై. 70/7+587 నుండి 71/4+587) వరకు త్రవ్వుట. (అగ్నిగుండాల డీపు— కట్‌లో మిగిలిన పని)	23,[illegible]	31—00	9 నెలలు	1 వతరగతి 2వ తరగతి
5.	నాగార్జున సాగర్ కుడి కాలువ కి. మీ. 115.247 నుండి 116.605 (మై. 71/4+587 నుండి 72/3+587) వరకు త్రవ్వుట (అగ్నిగుండాల డీపు— కట్‌లో మిగిలిన పని)	29,810	31—00	9 నెలలు	1 వతరగతి 2వ తరగతి
6.	నాగార్జున సాగరు కుడి కాలువ బ్లాక్ నం. 13 లో పెరుమాళ్ళు పల్లి మేజరుపై కి. మీ. 13.020 (మై. 8/0+475) వద్ద అక్విడక్టును కట్టుట.	6,700	31—00	9 నెలలు	1,2 [illegible] 3 వతరగతి

2) చేసిన పని విలువ నుండి 7½ శాతము తరువాతి సెక్యూరిటి డిపాజిట్‌గా బిల్లుల నుండి పట్టుకొనబడును.

3. టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు తేది 7—7—73 లోపుగా ఈ ఆఫీసుకు గాని, 1 నుండి 5 అయిటమ్ములకు కెనాల్సు డివిజను కారెంపూడి, 6 అయిటమ్మునకు కెనాల్సు డివిజను నం. 1 వినుకొండ గానీ, చేరులాగున పంపవలయును.

4) టెండరు ఫారములు తేది. 16—7—73 నుండి 21—7—73 వరకు పై ఆఫీసులలో పనిచేయు దినములలో ఉదయము గం.10—30ని. నుండి సాయంత్రము గం. 5—00ల వరకు యివ్వబడును.

5) కాంట్రాక్టు ఫారము:— లంప్‌సమ్.

6) టెండరు ఫారముల ఖరీదును పేఅండ్ అకౌంట్సు ఆఫీసరు లింగంగుంట్లవారి పేరయ గవర్నమెంటు బ్యాంకులోనైననూ స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా, నర్సరావుపేట నందు చెల్లింపబడునట్లు క్రాస్డు డిమాండ్ డ్రాఫ్టుగా కాని, నగదు డ్రాఫ్టును టెండరు ఫారముల దరఖాస్తుతో జతపర్చి పంపవలయును. ఈసొమ్ము ఎట్టి పరిస్థితులలోను తిరిగి యివ్వబడదు.

7. టెండరు పెట్టదల్చినవారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునందు, ఆయా పనులకు యెదురుగా చూపబడిన తరగతి క్రింద రిజిస్టరు చేయించుకొన్నవారై యుండవలయును. వారి రిజిస్ట్రేషన్ పత్రముల నకళ్ళను టెండరుఫారముల దరఖాస్తుతో జతపర్చి పంపవలెను.

గమనిక:— నాగార్జునసాగర్ చీఫ్ ఇంజనీరు (కాలువల) వారి వద్ద రు.50,000 సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించిన వారు పైన పేర్కొనబడిన ఎర్నెస్టుమనీ డిపాజిట్‌లో 2/5న వంతు మాత్రమే చెల్లించిన చాలును. చేసిన పని విలువలో 3½ శాతము చొప్పున అదనపు సెక్యూరిటి డిపాజిట్ కొరకు బిల్లుల నుండి పట్టుకొనబడును.

కె. వీరాస్వామి,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
నాగార్జునసాగర్ కాలువల సర్కిల్,
కారెంపూడి, పల్నాడు తాలూకా
గుంటూరు జిల్లా.

కారెంపూడి,
ది. 4-6-73

సంగ్రహ ప్రకటనలు

వైద్యము

శిలాజిత్—రక్తశుద్ధి మందు

మేహము, కురుపులు, రాగిరంగు మచ్చలు, మూపని పుండ్లు, గజచర్మము, కరిమేహము, తెల్ల మచ్చలు హరించును. సీసా రు. 10— కేటలాగు ఫ్రీ.

ధరణ్యాశ్రమం, ఎస్. ఎస్. పురం, విజయవాడ11

పుస్తకములు

అతి త్వరలో విడుదల !!!

"పండిత, హరికథావతంస," శ్రీ కూచి వీరభద్రశర్మగారిచే సంగ్రహితము చేయబడిన ... "సశాస్త్రీయరుద్రాభిషేక విధి" (సాంపూర్ణ వివరణ సహితము, సచిత్రము) 1/8 క్రౌన్ 500 పేజీలు.

వివరములకు: కూచి వీరభద్రశర్మ, సనాతన ధర్మప్రకాశక గ్రంథమాల, అమలాపురం, తూ. గో. జిల్లా.

కావలెను

తెలుగు హయ్యర్‌గ్రేడ్ ట్రెయిన్డ్ అనుభవముగల ఉపాధ్యాయుడు కావలెను. జీతము మద్రాసు గవర్నమెంటు స్కేలు ప్రకారము 195రూపాయలు. పర్మినెంటు పోస్టులో ఉద్యోగము యివ్వబడును. మీయొక్క అనుభవములతో ఈ క్రింది అడ్రసుకు తెలుపవలయును.

K. Naraiah, Pastor
L. B. T. M. Hr. Ele. School,
Nazarethpuram,
St. Thomas Mount (P.O)
MADRAS-16

ఎడ్యుకేషనల్

హోమియోపతి

హోమియోపతి వైద్య విధానములో తెలుగులో సమగ్రమైన పోస్టల్ ట్యూషన్ ఇవ్వబడును. ప్రాస్పెక్టసుకొరకు వ్రాయండి.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి.

27—1—24 ఏలూరు రోడ్డు, [illegible]పేట, విజయవాడ—2.

టెండరు నోటీసు

ఆర్.ఓసి. నెం. 28/73 తేది 10.6.73

గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకా, కాకుమాను గ్రామ పంచాయతీ ఏరియాలో ఈ దిగువ నుదహరించిన రోడ్ల పనులు చేయుటకుగాను టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ది. 25-6-73 సాయంత్రం 4 గంటల వరకు తీసుకొనబడి, హాజరైన టెండరు దార్ల సమక్షమున అదేరోజ సాయంత్రం గం. 4—30 లకు తెరువబడును. టెండరు డిపాజిట్టు నూరు రూపాయలకు అయిదు రూపాయలు చెల్లించవలెను. డిపాజిట్టు లేని టెండర్లు నిరాకరించబడును. మిగతా వివరములు ఆఫీసు పనివేళలలో తెలుసుకొన వచ్చును.

1. పంచాయతీ ఏరియాలోని 26 బజార్లకు గ్రావెలు పోలి రోడ్లు వేయుట
   ఎస్టిమేటు విలువ : రు. 51,130.00
2. పంచాయతీ ఏరియాలో 2 బజార్లకు మట్టి పోలి రోడ్లు వేయుట
   ఎస్టిమేటు విలువ: రు. 1,500.00

(Sd) B. CHANDRA REDDY
EXECUTIVE OFFICER
Gram panchayat
కాకుమాను.

స్క్రీన్ చదవండి
మహాప్రసిద్ధమైన
ఫిలిం వారపత్రిక

కోర్టు నోటీసు

గుంటూరు 4వ అడిషనల్ డిస్ట్రిక్టు మునసబు కోర్టులో
ఓ.ఎస్. 1750/72.

కోగంటి శివన్నారాయణ—వాది
ఎదిరి
తుమ్మల రంగారావు—సన్ ఆఫ్ వీరయ్య సా: గుంటూరు, పాత్తూరివారి తోట ప్రతివాది.

వాదితరపు తెలియ జేయునదేమనగా:—

యీ నెంబరులో వాది మీపైన ప్రోనోటును బట్టి రు 765. 88 లకు దావా వేయగా మీకుగల ఆక్షేపణల నిమిత్తం ది: 16. 6. 73 తేదీ పగలు 11 గంటలకు వాయిదా వేసినారు. లేనిచో ఎక్స్‌పార్టి డిక్రీ యివ్వబడునని యిందువల్ల తెలియ చేయుడమైనది.

గొల్లమూడి నారాయణరావు
వాదితరపు అడ్వకేటు.

ప్రకటన

సెంటిగ్నేషియస్ హైస్కూలు, ముట్లూరు (వయా) చేబ్రోలు గుంటూరు జిల్లా యందు పనిచేయుటకు ఈ క్రిందిఅర్హతలుగల ఉపాధ్యాయులనుండి ప్రకటన వెలువడిన తేదీ నుండి 15 దినములలోపల అప్లికేషనులు కోరబడుచున్నవి. ఒక కాపీ డి. ఇ. ఓ. గార్కి పంపవలయును.

ఖాళీ	అర్హత
1. ప్రధానోపాధ్యాయుడు :	బి. ఏ. బి. ఇ. డి లేక బి. ఎస్. సి., బియిడి, ఆకౌంటు టెస్టు మరియు అనుభవము
2. క్రాఫ్ట్ టీచరు :	ఎస్. ఎస్. ఎల్. సి. అగ్రికల్చరల్ నందు హయ్యరు గ్రేడు మరియు టి.టి. సి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు

జిల్లా పరిషత్ ఆఫీసు, గుంటూరు.

ఆర్. ఒ. సి. నెం. డబ్ల్యు. 8—174/73
ది. 11—6—1973

టెండరు నోటీసు

గుంటూరుజిల్లాలోని గవర్నమెంటు హాస్టళ్లకు ఇత్తడి, స్టీలు పాత్రలు సప్లయిచేయుటకుగాను గుంటూరుజిల్లా సోషల్ వెల్‌ఫేరు ఆఫీసరు (జనరల్) గారిచే గుంటూరు జిల్లా పరిషత్ ఆఫీసులో ది. 25-6-1973 వ తేదీ సాయంత్రము గం. 4—00 లకు సీలు వేయబడిన టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. టెండరు డిపాజిట్టుక్రింద జిల్లా సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసరు (జనరల్) గుంటూరు పేర రు. 1000— (అక్షరాలా వెయ్యి రూపాయలు) బ్యాంకు డ్రాఫ్టు టెండరుతో పంపవలెను. సీలు వేయబడిన టెండర్లు దిగువ సంతకము చేసినవారిచేగాని, ఆయన అధికారము పొందిన ఆఫీసరువారిచేగాని అదే రోజున సాయంత్రము గం. 4—15 లకు హాజరైన టెండరు దారులు, లేదా వారి అధికారము పొందినవారి ఏజంట్ల సమక్షమున తెరువబడును. ఎట్టి కారణము తెలియజేయకుండగనే ఏదైనా టెండరుగాని, అన్ని టెండర్లుగానీ, నిరాకరించుటకు దిగువ సంతకముదారునకు అధికారము గలదు. టెండర్లు సీలువేసి, కవరుమీద గుంటూరు జిల్లాలోని ప్రభుత్వ హాస్టళ్లకు పాత్రలు సప్లయిచేయు టెండరు అని వ్రాయవలెను.

టెండర్లు పెట్టదలచినవారు రు. 2 లు ఖజానాలో గుంటూరు జిల్లాపరిషత్ జనరల్ ఫండ్సుకు చెల్లించి టెండరు ఫారములు జిల్లా సోషల్ వెల్ ఆఫీసరు (జనరల్) గుంటూరు నుండి ది. 25—6—73 వ తేదీ లోగా పొందవచ్చును.

(సం) కె. యస్. జాన్‌సన్,
జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసరు, (జనరల్)
గుంటూరు—4. ది 11.6.73.

సమైక్యతా ప్రతిపాదనలకు తెలంగాణా ఉద్యోగుల వ్యతిరేకత

రాష్ట్రవిభజనకై పోరాటం కొనసాగించనున్నట్లు స్పష్టీకరణ

హైదరాబాద్, జూన్ 13: ముల్కీ సమస్యకు "సమైక్య ఆంధ్రప్రదేశ్ పరిధిలో" రూపొందించే పథకాలను, ప్రతిపాదనలను తెలంగాణా ఉద్యోగుల సంఘాలు, యూనియన్ల సమాఖ్య నేడు త్రోసిపుచ్చింది. విభజన జరిగే వరకు పోరాటాన్ని కొనసాగించ మన్నట్లు ఆ సమాఖ్య స్పష్టం చేసింది.

విభజన ఒక్కటే తెలంగాణా ఉద్యోగుల సమస్య లన్నింటిని పరిష్కరించ గలదని, తెలంగాణా ఉద్యోగులు ఈవిషయంలో దృఢాభిప్రాయాన్ని కలిగి వున్నారని సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఆర్. బి. మురాలి నేడిక్కడ చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్రం, రాష్ట్రాన్ని విభజించే టందుకు బదులుగా, ఈనియమాన్ని ఒక "ప్రతిష్టాకరమైన" అంశంగా పరిగణించి "ప్రజలపైన సమైక్యతను రుద్దడానికి ప్రయత్నిస్తున్నద"ని ఆయన ఆరోపించారు.

రాష్ట్రంలో ఒక మంత్రివర్గం అంటూ ఏర్పడినప్పటికీ, ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు దానితో సహకరించరని, అందువల్ల "అతి స్వల్పకాలంలోనే" అది పతనం కాక తప్పదని ఆయన అన్నారు. విభజన విషయమై తాజాగా ఎన్నికలు జరిపించాలని ఆయన కోరారు.

పంత్‌కు తెలంగాణా ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల విజ్ఞప్తి

తెలంగాణా ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. జయశంకర్, తెలంగాణా ప్రభుత్వ కళాశాల గెజిటెడ్ టీచర్ల అసోసియేషన్ కన్వీనర్ శ్రీ ఎస్. శ్రీధరస్వామి గతరాత్రి శ్రీ కె.సి. పంత్‌ను కలుసుకొని "ముల్కీ సమస్యకు తాత్కాలికంగా తయారవుతున్న పరిష్కార పథకాలవల్ల ఏర్పడుతున్న నిరాశాజనకమైన పరిస్థితి" గురించి కళాశాల అధ్యాపకుల అభిప్రాయాన్ని తెలిపారు.

రాజధాని నగరాన్ని స్వేచ్ఛా మండలంగా చేయాలని, ప్రాంతీయ సంఘం అధికారాలను తగ్గించాలని, ముల్కీ నిబంధనలను రద్దు చేయాలని చేస్తున్న కొన్ని సూచనలు, తెలంగాణా ఉద్యోగుల సమస్యల గురించి తెలుసుకొనకుండా చేస్తున్నట్టివని, అవి కళాశాల అధ్యాపకులకు ఆమోదయోగ్యం కావని పేర్కొంటూ వారు శ్రీ పంత్‌కు ఒక మెమొరాండాన్ని సమర్పించారు.

శ్రీ పురుషోత్తమరావు ప్రకటన

వరంగల్లు, జూన్ 13: తెలంగాణా ప్రజాసమితి నాయకుడు, శాసనసభ్యుడు శ్రీ టి. పురుషోత్తమరావు నిన్న ఒక ప్రకటన చేస్తూ, శ్రీ పంత్ హైదరాబాద్ సందర్శనను విమర్శించారు. అధికారంకోసం సమైక్య వాదులమని చెప్పుకొనే వారికి ప్రాధాన్యం ఇచ్చి, ప్రజలను మభ్యపెట్టడానికే ఆయన హైదరాబాద్ పర్యటన జరిగినట్లు ఆయన విమర్శించారు.

రాజకీయ వాదులుగా చెప్పుకొంటున్న అధికార దాహంగల స్వార్థపరులైన వ్యక్తుల పట్ల అప్రమత్తతతో వ్యవహరించాలని, రాష్ట్ర విభజనకోసం అందరు కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల ప్రజలకు ఆమోదకరమైన పరిష్కారం రాష్ట్ర విభజన ఒక్కటే అని ప్రధాని, ఇతర నాయకులు గ్రహించాలి, అని ఆయన అన్నారు.

శ్రీ పంత్ ఢిల్లీకి పయనం

జూన్ 30 న తిరిగి హైదరాబాద్ రాక

న్యూఢిల్లీ, జూన్ 13: ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుపై ప్రత్యేకవాదులతోను, సమైక్యవాదులతోను రెండు రోజుల సంభాషణల పిదప కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ నేటి ఉదయం ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ చర్చలు కొనసాగించడానికై శ్రీ పంత్ తిరిగి జూన్ 30 న హైదరాబాదు రావచ్చు.

గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్ కూడా శ్రీ పంత్ వెంట వెళ్లారు.

ఢిల్లీకి బయలుదేరేముందు శ్రీ పంత్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావును, శాసనసభ స్పీకరు శ్రీ పి. రంగారెడ్డిని తెలంగాణా ప్రాంతీయసంఘం అధ్యక్షుడు శ్రీ కె. రాజమల్లును కలుసుకుని కొద్దిసేపు సంభాషణలు జరిపారు.

పలువురు మాజీ మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులను కూడా ఆయన కలుసుకున్నారు. వీరిలో కొందరితో విడివిడిగాను, కొందరితో సమిష్టిగాను ఆయన చర్చలు జరిపారు.

శ్రీ పంత్ పర్యటన ఒక 'ప్రహసనం' మాత్రమే

శ్రీ పాపిరెడ్డి ప్రభృతుల విమర్శ

హైదరాబాద్, జూన్ 13: శ్రీ పంత్ హైదరాబాద్ పర్యటన కేవలం "ఒక ప్రహసనం"గా రుజువు అయిందని, పార్లమెంటు సభ్యుడు శ్రీ బెజవాడ పాపిరెడ్డి, శాసనసభ్యులు శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి, శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు నేడొక ప్రకటనలో విమర్శించారు. ఆంధ్రప్రాంతం ప్రజలు పూర్వమే తిరస్కరించిన "పంచసూత్ర పథకం" "14 సూత్ర పథకం" అన్న శ్రీ పంత్ పర్యటన ఫలితంగా తిరిగి చర్చలు ప్రారంభం అయినాయని వారు అన్నారు.

"ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలోని సమైక్యతా వాదులు పరస్పర వ్యతిరేకులుగా ఉన్నట్లు వారు శ్రీపంత్‌కు సమర్పించిన నివేదికల వలననే స్పష్టం అవుతున్నది.

ఇక సమైక్యతావాదులుకూడా ఒక రాష్ట్రములో కలిసి వుండజాలరు కనుక స్నేహపూర్వకంగా విడిపోవడం ఒక్కటే మార్గం" అని శ్రీ పాపిరెడ్డి ప్రభృతులు తమ ప్రకటనలో ఉద్ఘాటించారు.

రామేశ్వరం, జూన్ 13: శ్రీ లంక మోటార్‌బోట్ బృందానికి చెందిన తొమ్మిది మంది సభ్యులను రు. 1 లక్ష విలువచేసే కొబ్బరినూనె, సుగంధ ద్రవ్యాలు, తీసుకువెడుతున్న సందర్భంలో పోలీసులు నిర్బంధించారు. కస్టమ్సు శాఖ వారు బోటును స్వాధీనం చేసుకున్నారు.

ఆంధ్ర యూనివర్సిటీ

స్కూల్ ఆఫ్ కరస్పాండెన్స్ కోర్సెస్, వాల్తేరు (ఏ. పి.)

1973—74 విద్యాసంవత్సరానికి ఈ క్రింది కరస్పాండెన్స్ కోర్సులలో అడ్మిషన్‌కు ఇండియాలోని అర్హులైన అభ్యర్థులనుంచి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి. దరఖాస్తులు స్వీకరించడానికి తుది తేదీ 31—8—1973.

1. మూడు సం.రాల బి.ఏ. డిగ్రీ.
   (హిస్టరీ, ఎకనామిక్స్ పాలిటిక్స్) కోర్సు మొదటి సం. రం బోధనాభాష ఇంగ్లీషు.
2. బి. కామ్ డిగ్రీ 3 సం. రాల కోర్సులో మొదటి సం. రం. బోధనా భాష: ఇంగ్లీషు.
3. రెండు సంవత్సరాల ప్రీయూనివర్సిటీ కోర్సు.

పార్టు 1 ఇంగ్లీషు
పార్టు 2 తెలుగు లేక హిందీ.
పార్టు 3 ఈ క్రింది అప్రూవుడు కాంబినేషన్లలో ఒకటి.

1. ఇండియన్ హిస్టరీ, సివిక్స్ మరియు ఎలిమెంట్స్ ఆఫ్ ఇండియన్ అడ్మినిస్ట్రేషన్
2. ఎకనామిక్సు మరియు సివిక్స్.
3. ఎకనామిక్స్, అక్కౌంట్స్ మరియు కమ్మర్షియల్ నాలెడ్జి.
4. ఇండియన్ హిస్టరీ మరియు ఎకనామిక్స్.

బోధనాభాష : ఇంగ్లీషు లేదా తెలుగు.

స్కూల్ ఆఫ్ కరస్పాండెన్స్ కోర్సెస్‌లో అడ్మిషన్‌కు ప్రయత్నించడానికి ముందుగానే జీలో అటెండెన్సు ఎగ్జెంప్షన్ సర్టిఫికెట్‌ను రిజిస్ట్రారు ఆంధ్రా యూనివర్సిటి వాల్తేరు నుంచి పొందవలసివుంది.

కరస్పాండెన్స్ కోర్సులలో చేరితేనేతప్ప పైసబ్జక్టులలో ప్రయివేట్ పరీక్షలకు యూనివర్సిటీ అడ్మిషన్ ఇవ్వదు.

ఎగ్జెంప్షన్ ఫీ రు. 75 —తో పాటు ఎగ్జెంప్షన్ దరఖాస్తులు ఈ సంవత్సరం పెనాల్టీ లేకుండా రిజిస్ట్రార్, ఆంధ్రాయూనివర్సిటీ వాల్తేరుకు అందవలసిన ఆఖరుతేదీ 1.7.1973. ఆతర్వాత రిజిస్ట్రార్‌చే ఎగ్జెంప్షన్ ఫీ రు. 75 —తోపాటు దరఖాస్తులు ఈ క్రింది విధంగా పీనలి ఫీజుతో అంగీకరించబడును.

2—7—1973 నుంచి 10—7—1973 వరకు — రు. 5 —
11—7—1973 నుంచి 31—7—1973 వరకు — రు. 10 —
1—8—1973 నుంచి 31—8—1973 వరకు — రు. 35 —

అడ్మిషన్ కోరే అభ్యర్థులు రు. 5— (అయిదురూపాయలు మాత్రం) మనియార్డరు ద్వారా దిగువ సంతకం చేసిన వారికి పంపి ప్రాస్పెక్టస్ సిలబస్, ఎగ్జెంప్షన్, అడ్మిషన్ల ఫారాలు పొందవచ్చు.

ప్రొఫెసర్ కె. వి. శివయ్య
ఆనరరీ డైరెక్టర్.

హెచ్చు రాలుబడి సాధించే రైతులకు ఎరువుల సరఫరా

బందరు సమితి ప్రాంతం రైతుల సమావేశంలో కలెక్టర్ వెల్లడి

మచిలీపట్నం, జూన్ 13: జయ, జగన్నాథ్, విజయ వంటి హెచ్చురాలుబడి వరి వంగడాలను పండించే రైతులకు సరసమైన ధరలకు ఎరువులను సరఫరా చేయగలమని, యూరియా నాలుగు, అయిదు డిపోలను తెరిచి ఎకరానికి 50 కె.జి.ల వంతున అమ్మోనియాను యివ్వగలమని కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ కె.ఆర్. వేణుగోపాల్ జూన్ 11న ఇక్కడ జరిగిన బందరు సమితి ప్రాంతం రైతుల సమావేశంలో చెప్పారు. మసూరి రకం వరిని పండించే రైతులకు ఎకరానికి 40 కె.జి.ల చొప్పున అమ్మోనియాను సరఫరా చేయగలమని కూడా ఆయన చెప్పారు. సహకార సంఘాల ద్వారా ఈ ఎరువుల సరఫరా చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని కలెక్టర్ వెల్లడించారు.

లజ్జబండ, శివగంగ, కుందేరు మురుగు కాల్వల మరమ్మత్తులను గురించి కలెక్టరు మాట్లాడుతూ, ఈ మురుగు కాల్వలలో ప్రస్తుతం నీటిని వదలడం జరిగిందనీ, వచ్చే జనవరిలో వీటి మరమ్మత్తులకు అవసరమైన చర్యలను గైకొనగలమని చెప్పారు.

క్రిమిసంహారక మందుల సరఫరాను గురించి కలెక్టరు మాట్లాడుతూ జిల్లా పరిషత్ నిధుల నుండి స్ప్రేయర్లు కొనడానికి హరిజన రైతులకు ఋణాలు ఇవ్వబడగలవని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

పదిమంది హరిజన రైతులకు కలెక్టర్ 'విజయ' రకం వరివిత్తనాలను పంచిపెట్టారు. వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ జి.ఎం. శరీఫ్ హెచ్చు దిగుబడి నిచ్చే వరి వంగడాలను గురించి రైతులకు వివరించారు.

లజ్జబండ, శివగంగ, కుందేరు మురుగు కాలువలను సత్వరంగా సక్రమంగా మరమ్మత్తులు చేయించాలని సమితి అధ్యక్షుడు శ్రీ బి.వి. నందనరావు కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు. హెచ్చు దిగుబడి వరివంగడాలలో 'మసూరి' వరిరకాన్ని కూడా చేర్చాలని కోన సర్పంచ్ శ్రీ బి. మార్కండేయులు కోరారు.

తాళ్ళపాలెం డ్రెయిన్‌లోకి సముద్రపు నీరు వస్తున్నదని దానిని నిరోధించడానికి షట్టర్లు నిర్మించడం అవసరమని పోతిరెడ్డి పల్లి డ్రెయిన్ కెనాల్ మరమ్మత్తులను చేపట్టాలని శ్రీ కె.ఆర్. వరప్రసాద్ కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు.

కాలువల మరమ్మత్తులకు నిధులు మంజూరు

కొల్లపూడి పల్లంయ చానల్‌తో సహా అన్ని పంట కాలువలకు మరమ్మతులు చేయడానికై విజయవాడ పి.డబ్ల్యు.డి. స్పెషల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు రు. 2,40,000 లను కలెక్టరు శ్రీ వేణుగోపాల్ మంజూరు చేశారు.

ఈ మొత్తంలో రు. 40 వేలు వంతున వరిటాల పనికి, కట్టవేరు చానెల్‌కు కేటాయించబడింది. జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అధీనంలో వున్నారు. 1,20,000లు మొత్తంలో రు. 50 వేలు రోడ్ల మరమ్మతులకు, రు. 25 వేలు గుండ్లాయి కుష్టు కేంద్రంలోని పరిరక్షిత మంచినీటి సరఫరా పనికి, రు. 25వేలు జిల్లా పరిషత్ పాఠశాలల్లో మంచినీటి సౌకర్యాలకు వినియోగించబడతాయి. (మ.వి)

దివితాలూకా గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా

వినియోగదార్ల విజ్ఞప్తి

మచిలీపట్నం, జూన్ 12: దివి తాలూకా విద్యుచ్ఛక్తి వినియోగదార్ల సమావేశం యిటీవల అవనిగడ్డ బాలికోన్నత పాఠశాల ఆవరణలో జరిగింది. దివితాలూకాలో విద్యుచ్ఛక్తి సరఫరా, గంటలను పెంచవలసినదిగానూ సాయంత్రం 6గంటల నుండి ఉదయం 4గంటల వరకూ సరఫరా చేసి రైతులకు తోడ్పడవలసినదని విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు. అలా చేస్తే పరిశ్రమలకు, వార్షిక పరీక్షలకు హాజరయే విద్యార్థులను కూడా సహాయకారిగా వుంటుందని వారు పేర్కొన్నారు.

ఇదివరకే మంజూరు అయిన విశ్వనాధపల్లి, సాలెంపాలెం విద్యుచ్ఛక్తి సరఫరా పథకాలను అమలు చేయవలసినదిగా కోరారు. కోడూరు పథకం కూడా అమలు జరపాలని కోరారు. 150 మంది ప్రతినిధులు హాజరైనారు. శ్రీ వడ్లమూడి వెంకటేశ్వరరావు కన్వీనరుగా 8 మంది సభ్యులతో ఒక రాయబార వర్గం— రాష్ట్ర గవర్నరు సలహాదారు శ్రీ హెచ్.సి. శరీన్, విద్యుచ్ఛక్తి శాఖ అధికారులను కలుసుకోవడానికి గాను ఏర్పాటు చేశారు.

గాయత్రీ పీఠాధిపతికి శ్రద్ధాంజలి

మచిలీపట్నం, జూన్ 12: సాంగవేద పాఠశాలలో జరిగిన బహిరంగ సభలో స్వామి బోధానంద పురిస్వామి (చింతలపూడి) అధ్యక్షతన స్వర్గీయ విద్యాశంకర భారతీస్వామి (గాయత్రీ పీఠాధిపతి)వారికి శ్రద్ధాంజలి ఘటించారు. మాజీ రాజ్యసభ సభ్యుడు శ్రీ కె.పి. మల్లికార్జునుడు, శ్రీ గురజాడ రాఘవశర్మ, శ్రీ బి. హెచ్. రామారావు ప్రభృతులు ప్రసంగించారు. జూన్ 15వ తేదీన గాయత్రీపీఠాధిపతి వారాయణ బలి జరుగును.

మృతి

కొల్లేటి, జూన్ 13: స్వర్గీయ శనివారపు మీట్నాలరావు సతీమణి శ్రీమతి రాజలక్ష్మి (73) జూన్ 8వ తేదీన యిక్కడ మృతిచెందారు. ఈమెకు ముగ్గురు కుమారులు, యిద్దరు కుమార్తెలు ఉన్నారు. (మ. వి.)

చేనేత పారిశ్రామికులు అందరికీ ఋణాలు

శ్రీ యల్లమందయ్య విజ్ఞప్తి

బందరు, జూన్ 12: చేనేతపారిశ్రామికులు నూలు కొనుగోలు చేసుకోవడానికి ఇవ్వదలచిన ఋణాలు కొందరికే పరిమితంచేయక, స్వతంత్రంగా వృత్తి సాగించుకొంటున్న వారందరికీ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నున్న యల్లమందయ్య ప్రకటించారు.

ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలోని చేనేత పారిశ్రామికులకు ఋణాలు ఇవ్వడంలేదని, కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాలలోని చేనేత పారిశ్రామికుల పరిస్థితి కూడా మిగిలిన చేనేత పారిశ్రామికుల వలెనే వుందని ఆయన అన్నారు. కాపున రాష్ట్రంలోని చేనేత పారిశ్రామికు లందరికీ ఒకే రకమైన సహాయం అందచేయడం అవసరమని శ్రీ యల్లమందయ్య అన్నారు.

బందరు 'కళాఆరామం' వార్షికోత్సవం

మచిలీపట్నం, జూన్ 12: మచిలీపట్నంలోని 'కళా ఆరామం' చిత్రకళా గురుకుల పాఠశాల 31వ వార్షికోత్సవం ఈడేపల్లిలో జూన్ 10న జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి కె. ఎం. సుగుణ అధ్యక్షతన జరిగింది. లలితకళల ప్రాముఖ్యాన్ని గురించి, చిత్రకళను గురించి ఆమె ప్రసంగించారు. ఆరామం స్థాపించిన చిత్రకారుడు శ్రీ ఎం. బ్రహ్మానందం కృషిని ఆమె ప్రశంసించారు. ప్రభుత్వం ప్రజలు ఈ ఆరామకృషిని అభివృద్ధి పర్చాలని కోరారు.

శ్రీ కె. కోటేశ్వరరావు (ఎం. ఎల్. సి.) చిత్రకళా ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ బ్రహ్మానందం చిత్రాలు 14, విద్యార్థుల చిత్రాలు 61 ప్రదర్శనలో ఉంచబడ్డాయి. శ్రీ బ్రహ్మానందం కళాసేవను శ్రీ కోటేశ్వరరావు కొనియాడారు.

శ్రీయుతులు కె. సి. మల్లికార్జునుడు, ఆర్. కె. నరసింహారావు, ఎ. ఎ. టొంపీ మాట్లాడారు. చిత్రకళాసంపద్ కార్యదర్శి శ్రీ జి. కె. అయ్యవారు కళారామంపై వివేదిక సమర్పించారు. విద్యార్థి శ్రీ జె. ఎల్. కాంతారావు గురువులైన శ్రీ బ్రహ్మానందాదికి నూతన వస్త్రాలు బహూకరించి వందన సమర్పణ చేశారు.

సాహిత్య గోష్ఠి

బందరు, జూన్ 12: స్థానిక ఆంధ్ర సారస్వత సమితి ఆధ్వర్యాన ఇక్కడ సాహిత్యగోష్ఠి జరిగింది. శ్రీమతి వి.. బి. సరస్వతి ''రసస్వరూపం'' పైనా, కుమారి ఎం.రాజేశ్వరి ''సులోచనారాణి నవలలపైనా'' ప్రసంగించారు. ఇంకా విహారి, చిలుకూరి వెంకటప్పయ్య, డాక్టర్ జె. ఆర్. కృష్ణమూర్తి, జి. సత్యనారాయణ, కె. రామారావు ప్రభృతులు పాల్గొన్నారు. శ్రీమతి వి. శోభాదేవి అధ్యక్షతవహిస్తూ, సాహిత్యంసామాజిక ప్రయోజనాలకు ఉద్దేశింపబడినప్పుడే సార్థకత పొందగలదని అన్నారు. సమితి కార్యదర్శి శ్రీ పువ్వాడ తిక్కన సోమయాజి వందన సమర్పణ చేశారు.

జిల్లా విద్యాశాఖాధికారిణికి ఉపాధ్యాయుల వినతి పత్రం

మచిలీపట్నం, జూన్ 12: ఎయిడెడ్ మరియు స్పెషల్ ప్రాథమిక పాఠశాలలలోని ఉపాధ్యాయులకు మేనేజిమెంట్లు యివ్వవలసివున్న రు. 3లు కలిపి 1958 నుండి జీతములు తిరిగి నిర్ణయించి బకాయిలు చెల్లించవలసినదిగా కోరుతూ కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి కె. యం. సుగుణకు మచిలీపట్నం సిటి టీచర్సు అసోసియేషన్ ప్రతినిధివర్గం నిన్న ఒక వినతిపత్రం సమర్పించింది. ప్రావిడెంటుఫండు ఖాతాల బదిలీ, ఉపాధ్యాయులకు చెల్లించ వలసినసమ్మెకాలపు జీతము మొదలగు వివిధ అంశములపై ఆమెతో చర్చించారు. (మ. వి.)

పశ్చిమ కృష్ణాజిల్లాలో పెసర విత్తనాల సరఫరా

మచిలీపట్నం, జూన్ 12: పశ్చిమ కృష్ణాజిల్లాలో తొలకరివానలు ప్రారంభం అయినందున గత 4 రోజులుగా, మెట్టప్రాంతాలలో సాగుకు, మిర్చి, జొన్న, పెసర పంటల్లో ముందుగా పెసర ప్రారంభం అయింది. వ్యవసాయ శాఖవారు రైతులకు నందిగామ, కంచికచర్ల, తిరువూరు ప్రాంతాల్లో పెసర విత్తనాలు సరఫరా చేస్తున్నారు.

జిల్లాలో వారుమళ్ళు (ముదురు)పోయడం ప్రారంభం అయింది. కాల్వలకు నీరు రాగానే అన్ని ప్రాంతాలవారు వారుమళ్లు పోస్తున్నారు. అధికదిగుబడినిచ్చే వరివంగడాలు వ్యవసాయశాఖ సిద్ధం చేసింది.

వారుమళ్లకు అమోనియా ఎరువులు రైతులకు సరఫరా చేయడానికి ఏర్పాట్లుచేస్తున్నారు.

శ్రీ కాళహస్తిలో త్యాగరాజు ఆరాధనోత్సవాలు

శ్రీకాళహస్తి, జూన్ 13: శ్రీ కాళహస్తీశ్వర స్వామివారి దేవాలయంలోని శతస్తంభ రాయలవారి మంటపంలో జూన్ 15 నుండి 18 వరకు శ్రీ త్యాగరాజస్వామివారి ఆరాధనోత్సవాలు జరుగుతాయి. ఈ ఆరాధనోత్సవాలు గత 31సంవత్సరాలుగా జరుగుతున్నాయి.

రాష్ట్ర రాజధానిలో ఆంధ్రులకు ఉద్యోగాలు

జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజిలద్వారా జరపాలని సూచన

హైదరాబాద్, జూన్ 13. రాష్ట్ర రాజధానిలోని పరిశ్రమల్లో ఉద్యోగాల నియామకం జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజీద్వారా జరిపినట్లయితే రాష్ట్రంలోని అని ప్రాంతాల ప్రజలకు సమానావకాశాలు లభిస్తాయని పార్లమెంట్‌సభ్యుడు శ్రీ బి. పాపిరెడ్డి, శాసనసభ్యుడు శ్రీ యర్. శ్రీనివాసులు రెడ్డి సూచించారు. గవర్నర్ సలహాదారు శ్రీ వి.కె. రావుకు ఒక విజ్ఞప్తిపత్రం సమర్పిస్తూ వారు రాష్ట్ర రాజధానిలో నిర్మించబడిన పరిశ్రమల్లో ఆంధ్ర ప్రాంతంవారిని నిర్లక్ష్యం చేశారని, స్థానిక ఎంప్లాయిమెంటు ఎక్చేంజీద్వారా నియామకం జరపటంవల్ల యిలా జరిగిందని చెప్పారు.

చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్లు, జనరల్ మేనేజర్లు వంటి ఉన్నత పదవులు ఆంధ్రులకు లభించటమేలేదని వారు తెలియజేశారు.

రాష్ట్రంలో సంస్కృత విశ్వవిద్యాలయం

ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నట్లు శ్రీ శరీన్ వెల్లడి

తిరుపతి, జూన్ 13: ఆంధ్రప్రదేశ్‌లో ఒక సంస్కృత విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలనే సూచనలను రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తున్నదని గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్ యిటీవల యిక్కడ పత్రికాగోష్ఠిలో చెప్పారు. అనావృష్టి నివారణ పథకాలను గురించి చెబుతూ ఆయన 50 కోట్ల రూపాయలు దీనికోసం వ్యయంచేస్తారని, రాయలసీమలో కరువునివారణచర్యలు అమలుజరుగుతున్నాయని, శ్రీశైలం ప్రాజెక్టుకు అదనపు నిధులసేకరణ ద్వారా 1977 మధ్యలోనే నిర్మాణంపూర్తి అయ్యేటట్లు చూస్తామని చెప్పారు. కేరళ నుండి విద్యుచ్ఛక్తి పొందటానికిగాను తమిళనాడు ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపామని కూడా వెల్లడించారు.

ముగ్గురు ప్రధానులతో శ్రీమతి గాంధి చర్చలు

విదేశీ పర్యటన సందర్భంలో జరిపే అవకాశం

న్యూఢిల్లీ, జూన్ 13: గురువారంరాత్రి యుగొస్లేవియా, కెనడా దేశాలలో పర్యటనకు బయల్దేరుతున్న భారత ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి లండన్‌లో బ్రిటిష్ ప్రధాని ఎడ్వర్డ్ హీత్‌ను కలుసుకుంటారు. ఆమె 8 గంటలపాటు లండన్‌లో ఉన్నప్పుడు ఈ అవకాశం వినియోగించుకుంటారు. వీరిద్దరి సంభాషణలు దేనిని గురించి జరుగుతాయో తెలియక పోయినప్పటికి ఆగస్టులో ఒట్టావాలో జరిగే కామన్వెల్తు ప్రధాన మంత్రుల సమావేశం గురించి కూడా చర్చించవచ్చు. ఆమె కెనడాలో జరిగే ప్రధానమంత్రుల సమావేశానికి హాజరుకాకపోవచ్చు. ఆస్ట్రేలియా ప్రధానమంత్రి శ్రీ విట్లామ్‌ను కలుసుకున్నతర్వాత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి హీత్‌తో జరుపుతున్న చర్చలు ఆసక్తిదాయకంగా ఉండవచ్చు. లండన్‌కు 25వ తేదీ రాగానే శ్రీమతి గాంధి డవునింగ్‌వీధిలోని ప్రధాన మంత్రి నివాసంలో హీత్‌తోకలిసి విందారగిస్తారు. ఆమె 26వ తేదీ ఉదయం ఢిల్లీకి తిరిగివస్తారు. ప్రధానమంత్రి జూన్ 15 ఉదయం బెల్‌గ్రేడ్ చేరుకుని మూడురోజుల పర్యటన తర్వాత ప్రెసిడెంట్ టిటో, ప్రధాని బిజెడిక్‌తో అంతర్జాతీయ పరిస్థితుల్ని గురించి, సెప్టెంబరులో అల్జీర్సులో జరుగనున్న తటస్థదేశాల శిఖరాగ్ర సమావేశం గురించి చర్చిస్తారు. యుగొస్లావ్ ప్రధానమంత్రి బిజెడిక్ ఈ సంవత్సరారంభంలో న్యూఢిల్లీ వచ్చారు. జూన్ 17న కెనడాలో 8 రోజుల పర్యటనకురాగానే ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అనేక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ట్రిడూతో రెండుసార్లు చర్చలు, ఉభయసభల నుద్దేశించి ప్రసంగించటం, కెనడా ఎంప్లైర్‌క్లబ్‌లో లంచ్ సమావేశం మొదలైనవి వీటిలో ఉన్నాయి. తమ పర్యటనలో ప్రధానమంత్రి ముగ్గురు కామన్వెల్తు ప్రధానులతో చర్చలు జరిపి వారి అభిప్రాయాలు తెలుసుకుంటారు. ప్రధానమంత్రి శ్రీమతిగాంధి ఈ సందర్భంలో న్యూయార్క్ స్టేట్‌లోని లేక ప్లాసిడ్‌లో తమ పూర్వ మిత్రుల్ని కలుసుకుంటారు.

'వెనుకబడిన తరగతుల అభివృద్ధి ఉద్యమం పితామహుడు'

శ్రీ బొజ్జం నర్సింహులుకు ప్రముఖుల ప్రశంసలు

హైదరాబాద్, జూన్ 13: దేశంలోవెనుకబడిన తరగతులవారి అభివృద్ధికై రాజ్యాంగపరమైన శక్తులు అవసరమని మైసూరు ముఖ్యమంత్రి శ్రీదేవరాజ్ అరసుమొన్న సూచించారు. వెనుకబడిన తరగతులవారి సర్వతోముఖాభివృద్ధికి తీవ్రకృషి అవసరమని శ్రీ అరసు మొన్న శ్రీ బొజ్జంనర్సింహులు షష్టిపూర్తి ఉత్సవానికి అధ్యక్షత వహిస్తూ ఉద్ఘాటించారు. హరిజనులు, గిరిజనుల అభ్యున్నతికిజరుగుతున్న స్థాయిలోనే ఇతర వెనుకబడిన తరగతులవారి అభివృద్ధికి కూడా కృషి జరగాలనిఆయన సూచించారు.

తెలంగాణా ప్రాంతంలో వెనుకబడిన తరగతులవారి అభ్యున్నతికి శ్రీ నర్సింహులు చేసిన కృషిని శ్రీ అరసు ప్రశంసించారు.

అనేక వెనుకబడిన తరగతుల సంస్థల ప్రతినిధులు పలువురు శ్రీబొజ్జంనర్సింహులును పుష్పహారాలతో ముంచెత్తారు. రూపాయి నోట్లతో ఆయనను తులాభారం తూచి, ఆ నోట్లు మొత్తం రు. 5750 ఆయనకు సమర్పించారు.

శ్రీ బొజ్జం నర్సింహులు తెలంగాణా ప్రాంతంలో వెనుకబడినవారి అభివృద్ధి ఉద్యమానికి పితామహుడు'' అని శ్రీ అరసు ప్రశంసించారు.

ఈ సందర్భంలో వెనుకబడిన తరగతులకు చెందిన 25 మంది ప్రముఖులకు హైకోర్టు ప్రధానన్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటె ''మొమెంటో''లు బహూకరించారు.

ఈ సందర్భంలో ప్రచురించిన ప్రత్యేక సంచికను డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ఆవిష్కరించారు.

వెనుకబడిన తరగతులకు చెందిన ప్రముఖులు, మాజీహైకోర్టు ప్రధానన్యాయమూర్తి శ్రీ కొమురయ్య, గాంధి హాస్పిటల్ సూపరింటెండెంటు డాక్టర్ ఎస్. ఆర్. వి. స్వామి, పంచాయితీరాజ్‌శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీ టి. ఎస్.స్వామి, శ్రీ పోలం వీరయ్య, శ్రీ జి.రాందేవ్ మొదలైనవారిని సత్కరించారు.

శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ, శ్రీ ఎం. రామప్ప మొదలైనవారు ప్రసంగించారు.

శ్రీ బొజ్జం నర్సింహులు షష్ట్యబ్దోత్సవాల సంఘంఅధ్యక్షుడు శ్రీ కె. వి. కేశవులుసభికులకు స్వాగతం చెప్పారు.

బాంగ్లాదేశ్ రైల్వేల పునర్నిర్మాణం

మంత్రి శ్రీ మంసూర్‌అలీ వెల్లడి

ఢాకా, జూన్ 12 : బాంగ్లాదేశ్ ప్రభుత్వం జూలై 1వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరంలో యుద్ధ భీభత్సానికి గురియైన రైల్వేల పునర్నిర్మాణానికి, అభివృద్ధికి రు. 26 కోట్ల 30 లక్షలు ఖర్చు పెడుతుందనీ పార్లమెంటులో రైల్వే బడ్జెట్ ప్రతిపాదిస్తూ రైల్వేల మంత్రి శ్రీ మంసూర్ ఆలీ అభివృద్ధికి సంబంధించిన వాటిల్లో ఢాకా—చిట్టగాంగ్ రైలు మార్గాన్ని జంట మార్గాంగా మార్చటం. జమునానది మీద పెద్ద రైల్వే—రోడ్— బ్రిడ్జిని నిర్మించటం వాగన్లను, రైలు పెట్టెలను దిగుమతి చేసుకోవటం కూడా ఉన్నాయని ఆయన చెప్పారు.

భారతదేశం, బ్రిటన్, కెనడా, సోవియెట్ యూనియన్‌లు రైల్వేల అభివృద్ధికి సహాయపడతాయని ఆయన వెల్లడించారు.

పాకిస్తాన్ సైన్యం 300 రైల్వే వంతెనలను నాశనం చేసిందని 10,300 రైల్వే స్టేషన్లు, ఇతర భవనాలను ధ్వంసం చేసిందని 4 డిసిల్ ఇంజన్లను, 95 స్టీమ్ ఇంజన్లను నష్టపర్చిందని పడవల రవాణాను ధ్వంసం చేసిందని మంత్రి ప్రకటించారు.

ఆనంద్‌మార్గ్ అధిపతి విడుదలకు తీవ్రఉద్యమం

కలకత్తా, జూన్ 13: భారత దేశంలోనూ ప్రపంచంలోని ఇతర దేశాలలోనూ గల ఆనంద్‌మార్గ్ సభ్యులు జూన్ 29న 24 గంటల నిరాహార దీక్షను పాటిస్తారు. భారత దేశంలోని వివిధ రాష్ట్రాల రాజధానులలోనూ యితర దేశాలలోని భారత దౌత్య కార్యాలయాల యెదుట వారు ఈ దీక్షలు జరుపుతారు.

తమ గురువు ఆనందమూర్తిని ప్రభుత్వం హింసించడానికి, ఆయనను జైలులో వుంచడానికి నిరసనగా ఆనంద్‌మార్గ్ సభ్యులు ఈ దీక్షను పాటిస్తున్నారు.

తమ గురువు విడుదల అయ్యేవరకూ తాము కేంద్ర ప్రభుత్వానికీ, బీహార్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆనంద్‌మార్గ్ కేంద్ర కమిటి సభ్యుడు శ్రీఆర్. ప్రసాద్ తెలియజేశారు.

బాన్‌కు ఛాన్సలర్ బ్రాంట్ తిరిగి రాక

బాన్, జూన్ 12: ఇస్రాయిల్‌లో అయిదు రోజుల పర్యటనను ముగించుకొని పశ్చిమ జర్మనీ చాన్సలర్ విల్లీబ్రాంట్ మొన్న బాన్‌కు తిరిగివచ్చారు.

ఇస్రాయిల్ ప్రధాని గోల్డామీర్ బ్రాంట్ ఆహ్వానంపై పశ్చిమ జర్మనీలో పర్యటించడానికి అంగీకరించారు.

వసతి కావలెను

ప్రభుత్వ రంగంలోని ఒక భారీ సంస్థకు హైదరాబాద్‌లో తన బ్రాంచి ఆఫీసు కమ్—గెస్ట్ హవుసుకు విశాలమైన భవనం కావలెను. కనీసంలో కావలసినవి: బాత్ మరియు టాయ్‌లెట్‌లు కూడా అనుసంధించబడివున్న 4 లేక 5 పడకగదులు. 2 హాలులు లేదా విశాలమైన నడవ — డ్రాయింగ్ కమ్ డైనింగ్ గదులు, సర్వెంట్సు క్వార్టర్సు, గరాజి, చాలినంత పార్కింగ్ స్పేసు వుండవలెను. బిల్డింగ్ మంచి లొకాలిటీలో దృఢంగా నిర్మించబడి హోటళ్లకు, రెస్టారెంట్లకు, టాక్సి స్టాండ్ బస్ స్టాపులకు దగ్గరగా వుండవలెను. 1973 జులై/ఆగస్టుల నాటికి కావలెను.

ఆసక్తిగల పార్టీలుపూర్తి వివరాలు, కావలసిన అద్దె సహా 15 రోజుల లోపుగ బాక్స్ నెం. 3177, కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ-3కు వ్రాయవలెను.

ఆంధ్రా బ్యాంక్

నేడే ప్రారంభం

మంగళగిరి

(గుంటూరు జిల్లా)

మరియు

మా పొన్నూరు బ్రాంచి

(గుంటూరు జిల్లా)

ప్రాతిపదికగా మా నాలుగవ

క్లస్టర్ ప్రాజెక్టు

ఈ క్రింది అయిదు ఉపకార్యాలయాలతో

మునుపల్లె — మాచవరం

పచ్చలతాడిపర్రు — అప్పికట్ల

చింతలపూడి

ఇండియాలో 294 బ్రాంచిలు. వాటిలో 258 ఆంధ్రప్రదేశ్‌లోనే కలవు.

జూన్‌లో మరి 6 బ్రాంచీల ప్రారంభం

అదిలాబాద్ (అదిలాబాద్ జిల్లా), సనత్‌నగరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ (హైదరాబాద్ సిటీ), రాజంపేట (కడపజిల్లా). గన్నవరం (కృష్ణాజిల్లా). ద్రాక్షారామ (తూర్పు గోదావరి జిల్లా). పైలర్ [చిత్తూరు జిల్లా].

ఎం. వి. సుబ్బారావు, జనరల్ మేనేజర్ — కె. గోపాలరావు, చైర్మన్

సామాన్య ప్రజలకు సరసమైన రేట్లకు నిత్యావసర వస్తువులు

రెండు మూడు నెలల్లో ప్రత్యేక పథకం అమలు: శ్రీ ధారియా ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 13: సామాన్య మానవునికి నిత్యజీవితావసర వస్తువులు సరసమైన ధరలకు లభింపజేసే విధంగా ప్రభుత్వం కొన్ని నిర్దిష్టమైన పథకాలకు తుదిరూపం ఇస్తున్నదని ప్రణాళికా వ్యవహారాలశాఖ సహాయ మంత్రి శ్రీ మోహన్‌ధారియా నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఈ విషయాన్ని ప్రస్తుతం ఒక కమిటీ పరిశీలిస్తున్నదని, ఒకటి, రెండు నెలల్లో ఈ కమిటీ తన నివేదికను సమర్పించగలదని ఆయన అన్నారు. ఇంతకుమించి పథకం వివరాలను శ్రీ ధారియా వెల్లడించలేదు.

ఢిల్లీ టెలివిజన్‌లో నిన్న ఒక ఇష్టాగోష్ఠి కార్యక్రమంలో ప్రసంగిస్తూ కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఆమోదంపొందిన పిదప, వచ్చే రెండు మూడునెలల్లో ఈ పథకం అమలులోకి రాగలదని శ్రీ ధారియా అన్నారు.

దేశంలో నిరుద్యోగ పరిస్థితిని గురించిన ప్రశ్నలకు సమాధానంచెపుతూ స్వయం ఉపాధి కల్పన పథకాలకు ఇతోధిక ప్రోత్సాహం ఇవ్వడం ఈ సమస్య పరిష్కారానికి ఉత్తమమార్గమని శ్రీధారియానొక్కివక్కాణించారు.

అయితే ఈ విషయంలో ఆచరణాత్మకమైన పథకాలతో ముందుకువచ్చేవారికి ప్రభుత్వ సంస్థలనుంచి నిధులకొరత ఉండరాదని ఆయన స్పష్టంచేశారు.

దీనికిగాను, ప్రభుత్వ యంత్రాంగంలో ''ఉపాధి, అంగబలం'' విభాగాలను నెలకొల్పవలసినదిగా రాష్ట్రాలకు కేంద్రం తగు ఆదేశాలు ఇచ్చిందని; దీనికి అవసరమైన ఖర్చులో మూడింట రెండువంతులభాగాన్ని కేంద్రం భరిస్తుందని శ్రీ ధారియా అన్నారు. ప్రణాళికా బద్ధమైన కార్యక్రమాల నిర్వహణకు ఇది ఎంతైనా తోడ్పడగలదని ఆయన ఆశాభావం వెలిబుచ్చారుకూడా.

ఒక విద్యార్థి క్రింద రు 5,500 వ్యయం!

జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయ పరిస్థితి

న్యూఢిల్లీ, జూన్ 13: జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో ప్రతివిద్యార్థిపైన 5,500 రూపాయల దాకా వ్యయం జరుగుతుందని ఢిల్లీ పౌరసమితి అధ్యక్షుడు శ్రీ కన్వర్‌లాల్‌గుప్త ఆరోపించారు. దాదాపు 800 మంది విద్యార్థులకు, వారిలో హెచ్చుమంది రీసెర్చి చేస్తున్నవారే, విశ్వవిద్యాలయం ఆరు కోట్ల రూపాయలు వ్యయం చేస్తున్నదని యిది ఏ యూనివర్సిటీలోనూ జరగటంలేదని యిది ప్రపంచ రికార్డుగా ఉందని ఆయన విమర్శించారు.

అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాకు చెందిన అయిదుగురి అరెస్టు

న్యూఢిల్లీ, జూన్ 12: అంతర్‌రాష్ట్ర దొంగలముఠాకు చెందిన అయిదుగురిని పోలీసులు నేడు అరెస్టుచేసి వారినుండి రు. 1.20 లక్షల విలువజేసే వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

స్వాధీనంచేసుకున్నవాటిలో 148 చేతి గడియారాలు, ఆభరణాలు, టెలివిజన్‌సెట్లు, రెడిమేడ్‌దుస్తులు, గృహోపకరణ పరికరాలు ఉన్నవని పోలీసు అధికారి ఒకరు తెలిపారు.

ముఠాకు చెందిన అయిదుగురిని అరెస్టు చేయడంతో రాజధానిలో జరిగిన 20 దొంగతనాలు జమ్ము, శ్రీనగర్, పటాన్‌కోట, గ్వాలియర్ మరికొన్ని ప్రదేశాలలో జరిగిన దొంగతనాలు బయటపడినవని ఆయన చెప్పారు.

జూన్ 9న అలీపూర్‌లోని ఒక ఇంటిపై ఢిల్లీపోలీసులు, స్థానిక పోలీసులు సహాయంతో జరిపిన దాడిలో ఈ ఐదుగురు పట్టుబడ్డారు.

చైనా విదేశాంగ మంత్రి పాక్ పర్యటన

న్యూఢిల్లీ, జూన్ 13: పాక్ ప్రభుత్వ ఆహ్వానంపై చైనా విదేశాంగమంత్రి శ్రీ చిపెంగ్—ఫీ పాకిస్తాన్‌లో మూడు రోజులు పర్యటనకు 17న వస్తున్నట్లు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

వివాహాలు

విజయవాడ, జూన్ 12: స్థానిక వ్యాపారి శ్రీ గోపు రాధాకృష్ణ ఆద్య కుమార్తె చి. సౌ. శ్రీ సుధారాణిని పిన్నర వస్త్రవ్యాపారి శ్రీ కొర్నెపాటి కోటేశ్వరరావు కుమారుడు చి. సత్యనారాయణమూర్తికి జూన్ 8తేదీన వివాహం జరిగింది.

♦ ♦ ♦

స్థానిక సెకండ్ క్లాస్ మేజిస్ట్రేటు శ్రీ బొజ్జం కొండలరావు కుమారుడు చి. వెంకటలక్ష్మి ప్రసాద్‌కు, శ్రీ గెద్దా మల్లికార్జునరావు కుమార్తె చి. సౌ. విజయలక్ష్మికి జూన్ 10న వివాహం జరిగింది.

♦ ♦ ♦

విజయవాడ, జూన్ 13: విజయవాడ రైల్వే చీఫ్ టయిన్ ఎగ్జామినర్ శ్రీఅంజనేయులు పుత్రిక చి: సౌ: గిరిజా కుమారికి, కాకినాడకు చెందిన స్వర్గీయ చెండికమ బ్రహ్మేశ్వరరావుగారి కుమారుడు చి: పాండురంగ శిల్ రాంబాబుకు విజయవాడ వింధిపేట రైల్వే క్వార్టర్సులో జూన్ 9న తేదీన వివాహం జరిగింది.

కేరళ స్టేట్ లాటరీస్

49 వ డ్రా ఫలితాలు

No. Pub/49/Results/73/DSL. తేది 7—6—73, కాయంకులం

ఈ క్రిందివి కాయంకులం లక్ష్మి థియేటర్ వద్ద 7—6—1973 తేదీన జరిగిన కేరళ స్టేట్ లాటరీస్ ఫలితాలు.

మొదటి బహుమతి రు. 1,00,000

సిసి—344387

387 తో ముగిసే అన్ని సిరిస్‌లోని అన్ని టిక్కెట్లకు ఒక్కొకదానికి రు. 100 లక్కీ నెంబరు బహుమతి

SECOND PRIZE — Rs. 50,000

AA-305485

THIRD PRIZE — Rs. 25,000 EACH

AA-358614 BB-319722 CC-324740 DD-196864 EE-302614

FOURTH PRIZE — Rs. 10,000 EACH

AA-215522 BB-177025 CC-125475 DD-242523 EE-223004

FIFTH PRIZE — Rs. 5,000 EACH

AA-104811 BB-294785 CC-250509 DD-338599 EE-295318

SIXTH PRIZE — Rs. 1,000 EACH

AA	BB	CC	DD	EE
391716	203790	290364	223645	195417
152561	144450	366318	141367	120551
127652	363488	217206	168218	329844
374841	276188	376526	167963	190778
263310	373838	375666	384818	310924
178685	378644	362730	382395	315281
131802	350627	108016	312534	265444
353649	219488	324433	230883	391602
334448	356134	143650	133762	127631
293345	180648	123735	270133	229442
387881	271223	168917	162583	245966
210669	397246	375358	159089	165285
317761	398940	390277	222537	140039
204225	127905	141587	358587	384814
366316	374183	393450	251785	205315

Agent's prize will be paid at 5% of the prize amount of all drawn-out prizes. This amount will be deducted from the prize amount of each prize and paid to the respective agents.

The holders of the prize winning tickets in the State, except I, II, III, IV & V prizes are requested to produce their tickets in person to the District Lottery Officers concerned. The holders of the prize winning tickets of I, II, III, IV & V prizes are requested to produce their tickets to the Director of State Lotteries, Trivandrum-1. The holders of the first five prizes should present their tickets at the Directorate in person. Persons outside Kerala may send their prize winning tickets to the Director of State Lotteries, Trivandrum-1, by registered post. In all cases of tickets surrendered, the claimants should affix their signature on the reverse of the tickets with full address (in block capitals) and accompanied by a stamped receipt towards the prize money for each prize winning ticket. All prize winning tickets should be surrendered within 60 days from the date of draw. Prize amounts will be issued from the Directorate in the form of bank drafts on the State Bank of India.

P.S. Those who wish to get the prize list should forward stamped self-addressed envelope.

(Every care has been taken to maintain the accuracy in publishing the results).

LOTTERY NO. 49

List of Agents eligible for Agent's prize for the sale of maximum number of tickets.

Sl. No.	Agency No.	Name and address	Amount Rs.
		I. COMMON INCENTIVE PRIZE	
1.	Q-349	Smt. K. S. R. Mony, Lucky Agency, Main Road, Quilon.	1,000
		II. OUTSIDE THE STATE	
1.	DL-142	Iqbalchand Khurana, Prop. M.R. Co., 3, Khurshid Market, Sadar Bazaar, New Delhi-6.	500
2.	DL-435	R. H. Patel, C/o. Patel Agency, 5, Chandravihar Guest House, M.G. Road, Ahmedabad-1.	250
3.	DL-367	I. C. Thakker, C/S. Kalupur Gate, Ahmedabad-2.	150
		III. INSIDE THE STATE	
1.	Q-372	G. L. Agarwal, 23/419, Naickanal, Trichur.	500
2.	T-1339	M. Peeru Kannu, Lucky Centre, Chalai, Trivandrum-1.	250
3.	T-1369	N. S. Hameed, Siraj Centre, Chalai, Trivandrum-1.	150
		IV. IN EACH DISTRICT	
TRIVANDRUM.	T-1295	M. U. Malick Mohammed, C/o. Siraj Centre, Chalai, Trivandrum-1.	100
QUILON.	Q-64	M. Meera Sahib, International Distributors, Pathanamthitta.	100
ALLEPPEY.	A-1	K. Ramachandran Pillai, Brothers' Bakery & Cool Drinks, Palace Road, Alleppey.	100
KOTTAYAM.	K-494	P. F. Emmanuel, JESCO Agencies, Vettukuzhi Buildings, M.C. Road, Kottayam.	100
ERNAKULAM.	E-672	V. A. Prabhakaran, Valliyaveettil, Mudical, P.O., Perumbavoor.	100
TRICHUR. (a)	R-637	T. V. Devassy, Thattil House, Cherpu.	50
(b)	R-137	K. Kumaran, XIV/77, Muthedathu House, Trichur-7.	50
PALGHAT.	P-760	P. V. Thakker, C/o. M. Sadakkathulla, Big Bazaar, Palghat.	100
MALAPPURAM.	M-111	N. Ibrahim Kutty Moulavi, Managing Partner, Janatha Enterprises, P. O. Maranchery, Ponnani.	100
KOZHIKODE.	D-1026	M. Balan, Lukvin Agencies, P.T. Road, Badagara.	100
CANNANORE.	C-20	K. K. Balan, P.O. Chirakkal R.S., Cannanore-11.	100

కేరళ స్టేట్ లాటరీసుతో ఆనందంగా కాలం గడపవలసిన సమయం మించిపోనీయకండి.

యిప్పుడు 50 వ లాటరీలో 2000 మించిన బహుమతులలో రు. ఆరులక్షలపైగా

1 వ బహుమతి: రు. 1,00,000 2 వ బహుమతి రు. 50,000 రు. 25,000 (అయిదు) రు. 10,000 (అయిదు) రు 5,000 (అయిదు) రు 1,000 (ఇరవై అయిదు) రు 500 (యాభై), మరియు ఒక్కొక్కటి రు 100 వంతున 2000 లక్కీ నెంబరు బహుమతులు నేడే మీటిక్కెట్లు సంపాదించండి

డ్రా 9—7—1973

డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీస్, త్రివేండ్రం-1

జాతీయ సమైక్యతా పరిరక్షణకు పాఠ్యగ్రంథాల సమీక్ష

ఢిల్లీ సమావేశంలో విద్యావేత్తల సిఫారసు

న్యూఢిల్లీ, జూన్ 13: ''జాతీయ సమైక్యతకు, సమైక్యతకు, అపాయం కలిగించే బోధనాంశాలను తొలగించడానికి పాఠ్యగ్రంథాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తుండవలసిన అవసరం ఉంది'' అని విద్యావేత్తలు, విద్యార్థినాయకుల ఏర్పాటయిన కమిటీ సమావేశం నిన్న ఇక్కడ ప్రభుత్వానికి సూచించింది.

కేంద్ర విద్యామంత్రి శ్రీ నూరుల్ హసన్ అధ్యక్షతను జరిగిన యీ సమావేశంలో 20 మంది విద్యావేత్తలు, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యత ప్రబోధానికి అవసరమైన కొన్ని సూచనలను యీ సమావేశం చేసింది.

వివిధ పాఠ్యాంశాలతో పాటు పాఠ్యేతర కార్యక్రమాల ద్వారా జాతీయ ప్రబోధం చేయాలి.

'జాతీయ సమైక్యతను ప్రబోధించేటందుకు అనువైన సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వివిధ రాష్ట్ర విద్యార్థులను, యువజనులను ఏకత్రితం చేయాలి.

అంతర్రాష్ట్రీయ యువజన శిబిరాలు, యువజన ఉత్సవాలు నిర్వహించాలి.

రాష్ట్రాలలోనే కాక, అఖిలభారత స్థాయిలో కూడా ఉపాధ్యాయుల, విద్యార్థుల సమావేశాలను ఏర్పరచి, సమైక్యతా ప్రచారం గురించి తగు సలహాలు పొందాలి.

ఈ కమిటీ జాతీయాభివృద్ధికి అవరోధంగా వున్న కులతత్వం, మత ద్వేషాలు, ప్రాంతీయ విద్వేషాలను రూపుమాపి, విద్యాసంస్థలలో తొలుత వివిధ వర్గాలమధ్య సామరస్య ధోరణిని సాధించడమెలాగ? అని తీవ్రంగా యోచిస్తున్నది.

'ఉపాధ్యాయులు, విద్యార్థులు ఒక్కటే' అన్న సత్సాంప్రదాయాన్ని నెలకొల్పడానికి అనువైన విద్యా విధానాన్ని రూపొందించాలని, విద్యార్థి ప్రతినిధులు కొందరు చేసిన సూచనను కమిటీ హర్షించింది.

సోమూముఖర్జీతో తనూజ వివాహం

బొంబాయి, జూన్ 12: చలనచిత్ర నటి తనూజ, ఫిలింనిర్మాత సోమూముఖర్జీల వివాహం వధువు నివాసగృహంలో (చెంబూరు) యిక్కడ అతివిరాడంబరంగా జరిగింది.

వరుడు సోము ముఖర్జీ ప్రముఖ చలనచిత్రనిర్మాత సుబోధ్‌ముఖర్జీ కృమారుడు. వధువు తనూజ ప్రముఖనటి నూతన్ సహోదరి.

వీరి వివాహంగురించి గత సంవత్సరంగా బొంబాయి సినీరంగంలోను, చలనచిత్రాభిమానులలోను కొన్నివదంతులు వ్యాపించివున్నాయి. వీరివివాహ విషయం అందర్కీ ఆశ్చర్యం కల్గిస్తూ నిన్ననే ప్రకటించడం జరిగింది.

ఈ వివాహానికి వధూవరుల బంధువులు, నటి నూతన్ హాజరయారు.

న్యూఢిల్లీ, జూన్ 12: వాయవ్య సరిహద్దు రాష్ట్ర శాసన సభలో సభ్యత్వానికి, అవామీ పార్టీ నాయకుడైన ఖాన్ అబ్దుల్ వలీఖాన్ సమర్పించిన రాజీనామాను గవర్నర్ ఆమోదించారు.

తిరిగి మద్యపానాన్ని నిషేధించాలి'

ముస్లింలీగ్ విజ్ఞప్తి

మద్రాసు, జూన్ 12: దేశంలోని ముస్లింలలో కట్నాల పద్ధతి విపరీతంగా పెరగడం పట్ల తమిళనాడు ముస్లింలీగ్ శాఖ మొన్న తీవ్రాందోళన వ్యక్తం చేసింది.

రెండు రోజులపాటు జరిగిన ఈ సమావేశం ఈ కట్నాల దురాచారానికి స్వస్తి చెప్పాలని కోరుతూ, ఇందుకు చర్యలు గైకొన వలసిందిగ దేశంలోని ముస్లింలీగ్ సభ్యులందరినీ కోరింది.

తమిళనాడులో ముస్లిం జనాభా పెరుగుదల దృష్ట్యా హజ్ యాత్రకు తమిళనాడు నుంచి వెళ్లేవారి కోటాను పెంచాలని మరొక తీర్మానంలో కేంద్రాన్ని కోరారు.

మద్యపాన నిషేధాన్ని తిరిగి ప్రవేశపెట్టి దానిని కట్టుదిట్టంగా అమలు పరచాలని కూడా మహాసభ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోర్పింది.

ఐ.ఎ.ఎస్. కు సమానమైన హోదాకై డాక్టర్ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్12: ఐ.ఎ.ఎస్. తరగతి హోదాకు సమానమైన హోదాను తమకు కూడా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ సర్వీస్‌లోని డాక్టర్లు కూడా కోరుతున్నారు. ఇప్పటివరకు ఇంజనీర్లు ఇతర అధికారులు తమకు ఇటువంటి హోదాను ఇవ్వాలని కోరుతూ వచ్చారు.

వేతనంలోగాని, హోదాలోగాని ఐ.ఎ.ఎస్. తరగతికి తక్కువ అయిన హోదాను తమ సభ్యులు అంగీకరించబోరని ప్రభుత్వానికి నోటీసు ఇవ్వాలని భావిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకానికి చెందిన స్పెషలిస్టు అధికారుల అసోసియేషన్ సహాయ ప్రకటనలో పేర్కొన్నాయి.

కోరుకొండ సమితిలో 10 ప్రదర్శన క్షేత్రాలు

రాజమండ్రి, జూన్ 13: కోరుకొండ పంచాయతీ సమితి సర్వసభ్యసమావేశంసమితి అధ్యక్షులు శ్రీ పెందుర్తి సుబ్బారావు అధ్యక్షతన జరిగింది.

జిల్లా సేవింగ్స్ ఆఫీసర్ శ్రీ మర్రిపూడి రఘురామారావు పొదుపు ఉద్యమం భారత జాతి అభ్యున్నతికి ఏవిధంగా ఉపకరించేది వివరించి, ఈ సమితికి ఈ సంవత్సరం ప్రభుత్వం 6 లక్షలు లక్ష్యంగా నిర్దేశించినదని, ఈ లక్ష్యమును 47 పంచాయతీల ద్వారా సాధించవలసివుందిగా విజ్ఞప్తి చేశారు.

అధిక దిగుబడినిచ్చే జగన్నాథ్, జయ రత్న, ఐ.ఆ.టి. 1991 వరివంగడాలను 330 ఎకరాల విత్తనాలను బ్లాకులో నిర్ణీతులకుపంచి పెట్టినట్లు రెండేసి ఎకరముల చొప్పున 10 ప్రదర్శన క్షేత్రములకు విత్తనములు ఉచితముగా ఇచ్చినట్లు బి.డి.ఓ. శ్రీ వి. వెంకయ్య తెలియ చేసారు.

లాభ, నష్టాలు లేని పద్ధతిని క్రిమి సంహారకమందులను సమితిలో రైతులందరికీ ఇచ్చుటకు 5 వేల రూపాయలను కేటాయించారు.

ఇండియాలో మొదటిసారి

గొప్ప అవకాశం

బిజాజ్ వారి మేజర్ ... అంబాసిడర్ కారు

మొదటి బహుమతి అంబాసిడర్ కారు లేదా 25,000 రూపాయల నగదు

రెండవ బహుమతి జపానుకు ఉచితయాత్ర లేదా 10,000 రూపాయల నగదు

ఇంకా ఇతర ఆకర్షణీయ బహుమతులు ఎన్నో ... 7 సంవత్సరాల వరకు ఉచితంగా సర్వీస్ సౌకర్యం కలదు

లోకల్ బజాజ్ ఎలక్ట్రానిక్స్ ...



ఆఖరుతేది 1-10-1973 వివరాలకు మీకు దగ్గరలోని డీలరును సంప్రదించండి. ఆంధ్రప్రదేశ్ అంతట డీలర్లు కలరు. ప్రాతినిధ్యంలేని ఏరియాలో డీలరుషిప్‌కు దరఖాస్తు చెయ్యండి.

నూతన జీవం!



విరంతరమైన వాడకం వల్ల ఏ యంత్రంయొక్కగాని పనిచేసే శక్తి తరిగిపోతుంది. మీ కారుయొక్క ఊపిరితిత్తి - అనగా కార్బ్యురెట్టర్ విషయంలో కూడ ఇది నిజం. ఉదాహరణకు, మీ కార్బ్యురెట్టర్‌లో అరిగిపోయిన జెట్‌ల మూలంగా ఆక్సిలరేషన్ బలహీనపడవచ్చును, మందగమనం దోషభూయిష్టం కావచ్చును, ఇంధనం ఎక్కువగా కాలవచ్చును. అన్నీ 'వయో' లక్షణాలు. అయితే మీరు మీ కార్బ్యురెట్టర్‌లో 'నూతన జీవం' పొయ్యవచ్చును – సోలెక్స్ ఎకానోకిట్‌తో. తిరిగి వేసేందుకు జెట్‌లు, మీ కార్బ్యురెట్టర్‌కు 'జీవ'మైన అనేక ఇతర ముఖ్యభాగాలు దీనిలో ఉన్నాయి. ఈ భాగాలలో ప్రతి ఒక్కటీ నిక్కచ్చియైన ఇంజనీరింగ్ పనితనం కలిగినది, మరియు ఉన్నత నాణ్యతాప్రమాణాలతో ఉత్పత్తి చెయ్యబడినది!

మీ కార్బ్యురెట్టర్‌ను పరిశీలించుకొనండి — ప్రతి 25000 కి.మీ.లకూ. మరి, ఎకానోకిట్ దాని పని చేయనివ్వండి. మీ డబ్బును ఆదా చెయ్యనివ్వండి. చేర వెయ్యటానికి సులువైనది, సోలెక్స్ ఎకానోకిట్ మీ సమస్యలను సమసింపజేస్తుంది!

SOLEX కార్బ్యురేషన్‌లో గణుతికెక్కినది

SOLEX

ఎకానోకిట్



కార్బ్యురెట్టర్స్ లిమిటెడ్ 29, మౌంట్ రోడ్డు మద్రాసు-2

ఎల్లప్పుడూ అసలైన SOLEX స్పేర్లను వాడండి

PDSC1707 TE

డిస్ట్రిబ్యూటర్లు: మెస్సర్స్ రాజె ప్రైవేట్ లిమిటెడ్, 51-డి, మహాత్మా గాంధి రోడ్డు, సికింద్రాబాద్.

క్రీడాలోకం

ఓటమిలో కీర్తి

నాటింగ్‌హామ్, జూన్ 13: ఇక్కడ ఇంగ్లాండ్, న్యూజీలాండ్ మధ్య జరిగిన మొదటి క్రికెట్ టెస్టులో, న్యూజీలాండ్ 38 పరుగుల స్వల్ప తేడాలో ఓడినా కీర్తి పొందింది.

టెస్టు పోటీలో నాల్గవ ఆఖరి ఇన్నింగ్స్‌లో 400 పరుగులకు పైగా చేసి రికార్డు నెలకొల్పారు. 1938లో ఒక్క సర్ డొనాల్డ్ బ్రాడ్‌మన్ నాయకత్వం క్రింద ఇంగ్లాండ్‌లో పర్యటించిన ఆస్ట్రేలియన్ క్రికెట్ జట్టు 400 పైగా పరుగులు చేసి ఇంగ్లాండ్‌పై చారిత్రాత్మక విజయం సాధించింది. ఆ తర్వాత 40 పైగా పరుగులు చెయ్యటం నిన్న జరిగింది. న్యూజీలాండ్ 440 పరుగులు (ఇదే ఇప్పటికి పెద్ద స్కోరు) చేసింది. అయినా, 38 పరుగులతో ఓడక తప్పలేదు. అసాధారణం అనుకొన్నది సాధ్యమవుతుందను కొన్న తరుణంలో ఇంగ్లాండ్ ఫాస్టు బౌలర్లు కొత్త బంతితో కష్టించి, ఇంగ్లండ్‌తో స్వల్పంలో విజయం సాధించారు.

న్యూజీలాండ్ బాట్స్‌మన్ బెవ్ కొంగ్డన్, వీక్ పోల్లార్డ్ 120 పరుగులతో కాంగ్డన్‌తోపాటు సెంచరీ చేసిన ఘనత పొందాడు. ఇదే అతని మొదటి టెస్టు సెంచరీ. ఇంగ్లాండ్ ఫాస్టు బౌలర్లు ఒత్తిడి చేసినా వెనుకకు తగ్గక విజేత పరిస్థితిలో, పోల్లార్డ్ చేసిన సెంచరీ చిరస్మరణీయం. ఇతనికి వాడ్స్‌వర్త్ తోడ్పాటు బాగా లభించింది. కాని వాడ్స్‌వర్త్ అవుట్ కాగానే విజయావకాశం సన్నగిల్లినా హాస్టీ సోదరులు దబ్బాడుతో, పోల్లార్డ్ విజయానికై పట్టుదలగా బాటు వేశారు. ఆఖరికి ఆర్నాల్డ్ బౌలింగ్‌లో ఇతని వికెట్టుపోగా న్యూజిలాండ్ ఓటమి తప్పలేదు.

మొదటిరోజున ఒడుదుడుకులతో సాగి రెండవ రోజు ఆఖరున ఇంగ్లాండ్ అందలమెక్కి కూర్చున్న తర్వాత న్యూజిలాండ్ పెనుగు లాడినప్పటికీ చిరస్మరణీయంగా ఉండగలదు.

స్కోరు:

ఇంగ్లాండ్: 250, 325, (వికెట్లు మిగి 9) న్యూజిలాండ్: 97:440 (కాంగ్డన్ 176 వి.పోల్లార్ 120 వాడ్స్‌వర్త్ 42; ఆర్నాల్డ్ 181 – 5 వికెట్లు)

కందుకూరులో వార్షిక క్రీడోత్సవం

కందుకూరు జూన్ 13: కందుకూరులో జూన్ 10వ తేదీన టి.ఆర్.ఆర్. ప్రభుత్వ కళాశాల ఆధ్వర్యాన వార్షిక క్రీడోత్సవము జయప్రదముగా జరుపబడినది. ప్రిన్సిపాల్ శ్రీ టి. సుబ్రమణ్యం సభకు అధ్యక్షత వహించిరి. కందుకూరు ఆర్.డి.ఓ. శ్రీ కరెట్ల వెంకటేశ్వర్లు పతాకావిష్కరణగావించి, ఆటల పోటీలను ప్రారంభించిరి. క్రీడా సంఘము కార్యదర్శి శ్రీ పీటర్‌పాల్ తమ నివేదికను సమర్పించిరి. ఆటల పోటీలు కాలేజీ సిబ్బందికి, కాలేజీ విద్యార్థులకు, అతిథులకు వేరువేరుగా నిర్వహించ బడినవి. ఈ పోటీలలో కాలేజీ ప్రిన్సిపాల్, ఆర్.డి.ఓ. మొదలైన పెద్దలు పాల్గొనుట ముఖ్య ఆకర్షణ. ఆటల పోటీలలో కాలేజీ విద్యార్థులు శ్రీ యస్. యేసుదాసు, కుమారి ఎం. మనోహరి, ఈ సంవత్సరమునకు కాలేజీ ఛాంపియన్‌లుగా నిర్ణయించబడినారు. ఆర్.డి.ఓ. శ్రీ వెంకటేశ్వర్లు పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానము చేసిరి. కార్యదర్శి వందన సమర్పణతో సభ ముగిసినది.

రేడియో

శుక్రవారం జూన్ 15

శక 1895 జ్యేష్ఠ 25

హైదరాబాద్ ఎ. 405.4 మీ

ఉదయం: 6–00 వందేమాతరం, 6–04 మంగళధ్వని కార్యక్రమ వివరణ 6–10 భక్తి రంజని 6–45 వాద్య గోష్ఠి 7–04 కార్యక్రమ వివరణ 7–25 సంకీర్తనం 7–40 ప్రాంతీయ వార్తలు 7–45 సంగీత శిక్షణ 8–25 మునర్ల శివరాం, మ: 12–05 పేక్ చిన మౌలాసాహెబ్: నాదస్వరం, 12–40 కార్మికుల కార్యక్రమము, 1–10 చిత్ర సీమ 1–30 తరుణి మండలి సాయంత్రం: 5–30 విజయవాడనుంచి 5–55 సుఖసంసారం 6–05 ప్రాంతీయ వార్తలు 6–25 ప్రసార విశేషాలు 6–30 మందార మాల 5–55 సేద్య సమాచారం 7–00 ఆనగ ఆనగ (కథానిక) 7–15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7–40 రైతులకు సూచనలు 7–45 గీతమాలిక 8–15 మునర్ల శివరాం 9–15 తాళవాద్య కచేరి 9–30 సంక్షిప్త శబ్ద చిత్రం 10–30 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1మీ

ఉదయం: 5–55 వందేమాతరం సుభోదయం ప్రసార విశేషాలు 6–04 భక్తిరంజని 7–04 ప్రసార విశేషాలు 7–25 వీణ క్లారినెట్: విలయు విద్యాంసులు 7–40 ప్రాంతీయ వార్తలు 7–45 సంగీత శిక్షణ 8–20 హైదరాబాద్‌నుండి మ: 11–45 చిత్ర తరంగిణి 12–05 బి.హెచ్. కనకదుర్గాంబ: వీణ 12–40 కార్మికుల కార్యక్రమము 1–10 పసిడి పంటలు 1–20 చిత్ర తరంగిణి 1–30 తరుణీ మండలి 2–10 చిత్రతరంగిణి సా: 5–30 బి.హెచ్. కనకదుర్గాంబ: వీణ 5–55 సుఖ సంసారం 6–05 ప్రాంతీయ వార్తలు 6–15 స్థానిక ప్రకటనలు 6–20 చిత్రతరంగిణి 6–30 పద్య పఠనం 6–45 కబుర్లు 6–55 సేద్య సమాచారం 7–00 అనుమాధరి 7–15 పంట సీమలు 7–45 యువభారతి, 8–00 నడుస్తున్న చరిత్ర 8–15 ఉభయకుశలోపరి 8–30 యువభారతి, 9–15 లలిత సంగీతం, 9–30 సంక్షిప్త శబ్ద చిత్రం, 10–30 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ.

ఉదయం: 5–55 వందేమాతరం మంగళగానం 6–04 కురళ్ ముదం 6–10 తుడిప్పాడల్‌గల్ 7–15 తమిళములో వార్తలు 7–25 మెల్లిశై: వి.కమల వి. రుక్మిణి 7–45 పల్లాట్ సుబ్రహ్మణ్య అయ్యర్ 9–04 చిత్రగానం మ: 12–04 భానుమతి గోపాలన్, 12–50 మెల్లిశై: ఏ.ఎమ్. రాజా, 1–30 కె.సింగారం, నాదస్వరం, 2–10 వాద్యగోష్ఠి, 2–30 భానుమతి గోపాలన్, 3–04 సగీత సా: 5–04 కె. సింగారం వాదస్వరం 6–05 చిత్రగానం 6–15 వాద్యగోష్ఠి 7–00 చిత్రగానం, 8–55 మెల్లిశై, 9–15 ఇన్నిశై. అయ్యవిన్యాసం సప్తస్వర జయగవేశ తాళవాద్య విద్యాలయ, 10–30 హిందూస్థానీ సంగీతం, 11–04 ప్రసారసమాప్తి.

మద్రాసు-బి 211.3మీ.

ఉదయం 6–55 వందేమాతరం మంగళధ్వని, 7–05 తె.వా., 7–45 అన్నపూర్ణాష్టకం: పళణి విజయలక్ష్మి మ: 12–30 తె.వా., 1–00 కార్యక్రమ వివరణ, సా: 4–13 కార్యక్రమ వివరణ, ఆటల సమీక్ష, 6–30 పద్యపఠనం, గానలహరి, 7–04 కార్యక్రమ వివరణ, 7–05 తె.వా., 8–15 వర్ధమానీహిందీ కథా సాహిత్యం, 8–30 ఇన్నిశై, 11.00 ప్రసార సమాప్తి.

సమ్మెకాలపు జీతాలకై మున్సిపల్ సిబ్బంది విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 11: ఆంధ్ర ప్రదేశ్ మునిసిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. జె. గుప్తా సమ్మెకాలపు అడ్వాన్స్ జీతాల చెల్లింపు సందర్భములో జారీ అయిన జి. ఓ. లు ఆచరణలో ఏవిధంగా నిష్ప్రయోజనమైనది దాన్ని సవరించాల్సిన అవసరాన్ని వివరిస్తూ ఒక ప్రకటన చేశారు.

ప్రత్యేకాంధ్రోద్యమం సందర్భంగా ఆంధ్ర నాటగల 53 మునిసిపాలిటీలలోని 30 వేల మంది మునిసిపల్ ఉద్యోగులు, మునిసిపల్ జె. సి. ఎ. పిలుపునందుకొని సమ్మెలో పాల్గొనడం, ఆ సమ్మె మునిసిపల్ జె. సి. ఇ. సభ్యులు ప్రభుత్వ ప్రతినిధులతో జరిపిన సంప్రదింపుల ఫలితంగా గత మార్చి 26 వ తేదీన సమ్మె విరమించబడటం జరిగింది.

ఆ సందర్భంగా 2 1/2 నెలల సమ్మెకాలపు అడ్వాన్స్ జీతాలను తమ ఉద్యోగులకు చెల్లించగలిగినంత ఆర్థిక సౌష్ఠవం అన్ని మునిసిపాలిటీలకు లేనందున, ప్రభుత్వంనుండి ఎలిమెంటరీ మరియు సెకండరీ విద్యాపద్దుల క్రింద అదితర మిస్‌లేనియస్ పద్దుల క్రింద 58 మునిసిపాలిటీలకు చెల్లించబడవలసిన సుమారు 2 కోట్ల రూపాయలను మంజూరు చేయవలసినదిగాను లేనిచో అడ్వాన్స్ గ్రాంట్ల క్రిందగాని, లకాయి గ్రాంట్ క్రిందగాని, కోటి రూపాయలు మంజూరు చేయవలసినదిగా శ్రీ జీవన్ రావ్ మునిసిపల్ జె. సి. ఎ. తరఫున అభ్యర్థించడం జరిగింది. ప్రభుత్వం ఆ కోర్కెను అంగీకరిస్తూ 13–4–73 తేదీ గల 163 నెంబరు గల జీవోను జారీ చేస్తూ వివిధ మునిసిపాలిటీలకు 84.33 లక్షల రూపాయలు అడ్వాన్స్ గ్రాంటుగా సమ్మెలో పాల్గొన్న మునిసిపల్ ఉద్యోగుల అడ్వాన్స్ జీతాల చెల్లింపుకుగాను విడుదల చేయడం జరిగింది. అయితే ఇంతవరకు ఉద్యోగులకు సమ్మెకాలపు జీతాలు రాలేదు.

నిర్బంధంగా అడ్వాన్స్ గ్రాంట్లు నగరపాలక సంఘాలకు అందేటట్లు వెంటనే ఉత్తర్వులు జారీచేసి మునిసిపల్ సిబ్బంది మరింత ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొనే దుస్థితిలోనికి నెట్టకుండా చూడాలని ఆయన గవర్నర్ సలహాదారులైన శ్రీ శరీన్‌కు, శ్రీ వి. కె. రావులకు విజ్ఞప్తి చేశారు.

విద్యార్థి మృతి

మదురై, జూన్ 12: ఇక్కడికి దగ్గరలో ఉన్న ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ హాస్టల్ విద్యార్థులపై కొంతమంది స్థానిక ప్రజలు కటీవల దాడి జరిపారు. దాడిలో గాయపడిన వారిలో 19 సంవత్సరాల కుప్పుస్వామిని ప్రభుత్వ ఎర్‌స్కైన్ ఆస్పత్రిలో చేర్పించగా అతను నిన్న రాత్రి మరణించాడు.

హాస్టలు విద్యార్థులు ఒక అమ్మాయిని అవమానించినారన్న కారణంగా గ్రామస్థులు విద్యార్థులపై దాడిచేశారు.

బీరూట్, జూన్ 11: షేక్‌మహమ్మద్ అలీ ఒట్‌మానీ హత్యలో పాల్గొన్న అనేకమందిని ఉత్తర ఎమెన్ అధికారులు అరెస్టు చేశారు. అరెస్టు అయినవారి పేర్లను ప్రభుత్వం వెల్లడించలేదు.

రూ. 15/-లలోనే రేడియో



... ట్రాన్సిస్టర్ ... సెల్యులార్ పాకెట్ ... సినిమా, పాటలు, సంగీతం వినండి. ... రూ 3 – వి.పి.పి. ...

BUNTY RADIOS (B-12) DURGIANA AMRITSAR.

ఇప్పుడు లక్కల ద్వారా ప్రతి రోజూ పార్సెల్ సర్వీస్

ప్రముఖ కంపెనీలయొక్క ప్రముఖ సరకు-రవాణా సంస్థ

పటేల్ రోడ్‌వేస్ ప్రై. లి.

నం. 11-22-21, రాజా రంగయ్యప్పారావు వీధి, విజయవాడ-1 (ఆం.ప్ర.) ఫోన్: 77183 • గ్రామ్స్: JETLINES

27-18-48, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, గవర్నర్ పేట, విజయవాడ-2 (ఆం.ప్ర.) ఫోన్: 75676 టెలెక్స్: VIJ-047-227

PVI-TL

టెల్కో

మెకానిక్‌లకు అవకాశములు

టెల్కో, దేశమంతటా టాటా వెహికిల్స్‌ను అమ్మే డీలర్ల వర్క్‌షాపులకు కావలసిన క్యాండిడేట్లను నిర్ణయించుటలో తోడ్పడుచున్నది.

అనుభవము: క్యాండిడేట్లు స్వతంత్రముగా పనిచేయుటకు కావలసిన శక్తిసామర్థ్యములు కలిగి ఉండవలెను. కమర్షియల్ వెహికిల్స్‌యొక్క ఇంటర్నల్ కంబశ్చన్ ఇంజన్స్ మరియు ఫ్యుయల్ ఇంజెక్షన్, ఎలెక్ట్రికల్, హైడ్రాలిక్ మరియు మెకానికల్ సిస్టమ్స్‌కు సంబంధించిన సమగ్ర జ్ఞానముకలవారై ఉండవలెను. ఎస్.ఎస్.సి. లేక తత్సమానమైన పరీక్షలలో ఉత్తీర్ణులైన క్యాండిడేట్లకు ప్రిఫరెన్స్ ఇవ్వబడును.

వయస్సు: సుమారు 35 సంవత్సరములు.

జీతము: యోగ్యత ననుసరించి నెలకు అన్నీ కలిసి రు. 300 నుంచి రు. 500/- వరకు లభించగలదు.

కవరుపై దరఖాస్తు చేసే ఉద్యోగము యొక్క పేరు సూచిస్తూ, 15 రోజుల లోపల విద్యావిషయకమైన అర్హతలు, అనుభవము, వయస్సు, ఏ రీజియన్ కోరుకునేది, ప్రస్తుత జీతము, ఆశిస్తున్న జీతము మొదలైన వివరము లిస్తూ ఈ క్రింది అడ్రసుకు దరఖాస్తు పంపవలెను.

ది మానేజర్, సర్వీస్ డెవలప్‌మెంట్ టాటా ఇంజినీరింగ్ & లోకోమోటివ్ కొ. లి. 148, మహాత్మా గాంధి రోడ్, బొంబాయి 400 001

CHAITRA-T-73 TEL

ఆర్థిక సమస్యల నుంచి ఆందోళనపడుతున్నారా? అయితే ప్రయత్నించండి

HARYANA STATE LOTTERIES



44th DRAW JUNE 30 1973

రు. 5,00,000 6262 బహుమతులలో

1వ బహుమతి రు 1 లక్ష మరియు గెజెల్-కారు.

ఇం. గెజెల్ కారు, ఎయిర్ కండిషనర్, రిఫ్రిజిరేటర్లు మరియు 6254 ఆకర్షణీయమైన ఇతర బహుమతులు.

ప్రతి వెయ్యి టిక్కెట్లకు 4 బహుమతులు.

ఇప్పటికే 47043 మంది విజేతలకు రు 2 41 కోట్లు పంచబడ్డాయి.

Pratap 167

హెచ్. కె. జైన్, ఐ.ఎ.ఎస్., డైరెక్టర్ హర్యానా స్టేట్ లాటరీస్, చండీఘర్.

HAL

హైదరాబాద్ డివిజన్ (ఎలెక్ట్రానిక్స్) కు కావలెను

వ. నెం.	ప్రకటన నెం.	ఉద్యోగం మరియు జీతం స్కేలు	ఉద్యోగాల సంఖ్య	విద్యార్హతలు — చివరి తేదీకి అనుభవం సంవత్సరాల్లో
1.	హెచ్ ఎ ఎల్/హెచ్‌డి 10—73	అసిస్టెంట్ సూపరింటెండెంట్ రు. 750–40—1150–50—1350	1	మెకానికల్/ఎలెక్ట్రానిక్స్/ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ లేదా టెక్నాలజీలో డిగ్రీ—4 సం.రాల అనుభవం
2.	హెచ్ ఎ ఎల్/హెచ్ డి 11/73	చీఫ్ సూపర్‌వైజర్లు రు. 550—30—790—40—950	2	మెకానికల్ ఇంజనీరింగ్ లేదా టెక్నాలజీలో డిగ్రీ (ఒక ఉద్యోగం — 2 సం రాల అనుభవం లేదా షెడ్యూల్డు కులాలకు మెకానికల్ ఇంజనీరింగ్ లేదా టెక్నాలజీ లేదా రిజర్వు చేయబడినది తత్సమానమైన దానిలో డిప్లొమా —6 సం. రాల అనుభవం

షెడ్యూలు జాతుల అభ్యర్థుల విషయంలో నిర్ణయించబడిన అనుభవ కాలంలో రెండు సంవత్సరాల వరకు సడలించబడును.

వరుస నెంబరులోని 1వ ఉద్యోగం జీతంస్కేలు పై మొత్తం మీద కిట్టే వేతనం రు 1005— వరుస నెం 2వ ఉద్యోగానికి మొత్తంమీద కిట్టే వేతనం రు. 785—

అసాధారణమైన అర్హతలు కల అభ్యర్థులకు అయిదు ఇంక్రిమెంట్ల వరకు హెచ్చు ప్రారంభజీతం యివ్వడం విషయమై ఆలోచించబడును.

భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వశాఖ వారి 'ప్రొఫెషనల్ ఇన్ ఇండస్ట్రీ' కార్యక్రమం క్రింద శిక్షణ పొందిన వారికి అనుభవంగా పరిగణించబడును.

ఉద్యోగావసరాలు:

1వ నెంబరు ఉద్యోగం

ఒక లైట్ ఇంజనీరింగ్ పరిశ్రమలో ప్రొడక్షన్ ప్లానింగ్ అండ్ ప్రొడక్షన్ కంట్రోల్ డిపార్టుమెంట్లలో అనుభవం. మెటీరియల్ మేనేజిమెంటు ఇన్వెంటరీ కంట్రోల్ సిస్టమ్స్ పూర్తిగా తెలిసివుండవలెను.

కంప్యూటర్లను ఉపయోగించే ఇన్వెంటరీ కంట్రోలు పద్ధతుల పరిజ్ఞానం అభిలషణీయం

ఉద్యోగం 2

ప్రెస్ టూల్స్ విశేషంగా ఆటోలకు ప్రోగ్రెసివ్, మల్టీ స్టేజి టైపు, కంపౌండింగ్ టూల్సు, డై కాస్టింగ్ టూల్సు, జిగ్స్, ఫిక్చర్స్ మరియు గాన్స్ 2 ఎలెక్ట్రానిక్ పరిశ్రమకు అనువుగా డిజైనింగ్, డ్రాఫ్టింగ్ చేయగలిగి వుండాలి.

గాన్స్, డైస్, హాబ్స్ వగైరా మరియు గాడెన్ వంటి స్టాండర్డ్ మరియు స్పెషల్ పర్పస్ కటింగ్ టూల్స్ డిజైనింగ్ చేసే పరిజ్ఞానం వుండాలి.

ఎలెక్ట్రానిక్ పరిశ్రమకు స్పెషల్ పర్పస్ ఎక్విప్‌మెంటు, డిజైనింగ్ (డ్రాఫ్టింగ్, ఫిక్చర్స్ ఇన్‌స్పెక్షన్ సెట్టింగ్‌లు చేయగలిగి వుండాలి. డిజైనర్ల గ్రూపును గైడ్ చేయగలిగి వుండాలి.

టూల్సు ఉత్పత్తి, ప్రయోగాలు తెలిసి వుండాలి.

టూలింగ్ మెటీరియల్స్— వాటి ప్రయోగం, హీట్ ట్రీట్‌మెంట్లు తెలిసి వుండాలి.

ఎలెక్ట్రానిక్ పరిశ్రమకు సంబంధించిన వేర్వేరు ప్రొడక్షన్ ప్రాసెసెస్‌లు తెలిసి వుండాలి.

టూలింగ్ స్టాండర్డ్స్ 'ప్రయోగాలు' డ్రాయింగ్ ఆఫీసు ప్రొసీజర్లు తెలిసి వుండాలి.

వయస్సు పై ఉద్యోగాలకు చివరి తేదీనాటికి 45 సం. రాల పూర్తి అయి వుండరాదు. 'మాజీ సైనిక సిబ్బంది విషయంలోను, షెడ్యూల్డు జాతుల అభ్యర్థులకు 5 సం. రాల వరకు సడలించబడవచ్చు' దరఖాస్తు ఫారాలకు, ఇతర వివరాలకు, దయచేసి అసిస్టెంట్ పెర్సనల్ మేనేజర్ హెచ్ ఎ ఎల్ (HAL) హైదరాబాద్ డివిజన్ హెచ్ ఎ ఎల్ పోస్టు, హైదరాబాద్ 50042 కు స్వంత చిరునామా వ్రాసి పోస్టేజి స్టాంపులు (35 పైసలు) అంటించిన 28 సెం. మీ. X 12 సెం. మీ) సైజు కవరుపై ఉద్యోగం రిఫరెన్సు నెంబర్లు వ్రాసి పంపాలి. పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలు అందుటకు ఆఖరుతేదీ 16—7—1973.

భారతీయ పౌరులు మాత్రమే దరఖాస్తు చెయ్యాలి

HINDUSTAN AERONAUTICS LTD.

గుజరాత్ సేవింగ్ సర్టిఫికేట్లు!

ఇదే మా చిహ్నము

ఒక బ్రహ్మాండమైన బహుమతి గెలవండి!
లేక మీ డబ్బు వాపసు తీసుకోండి!

గుజరాత్ సేవింగ్ సర్టిఫికేట్లు ఏమిటి?

రెరిక—గుజరాత్ సేవింగ్ సర్టిఫికేట్లు 15వ గరిటీ హరావ్ రిపండబుల్ గ్రూప్‌లో భాగమైన యూనిట్లు. భారతదేశంలో అట్టి తరగతికి చెంది, అట్టి ప్రమాణంగల అన్నిటికన్నా పెద్ద గ్రూపు అదే. బహుమతులు గెలుచుటకు మరియు డబ్బును పొదుపుచేయుటకు సరిక్రొత్త మార్గం.

ఎన్ని డ్రాలు?

ఈ రిపండబుల్ గ్రూప్ 79 నెలల కాలం నడుస్తుంది, ఈ కాలంలో 31 డ్రాలు ఉంటాయి. (ప్రతి నెలకు ఒక డ్రా చొప్పున 20 నెలలు మరియు 21 నుంచి 75వ నెల వరకు 11 డ్రాలు).

ప్రతి సర్టిఫికేట్—గెలుచుటకు 12 అవకాశాలు!

మీరు కొన్న సర్టిఫికేట్ కొన్న నెల చివర జరుపబడిన డ్రాలో పాల్గొంటుంది, మరియు 21 నుంచి 75వ నెల వరకు ప్రతి 5 నెలలకు జరుపబడు 11 ఇతర డ్రాలలో గూడా పాల్గొంటుంది. అందువలన, మీరు కొన్న ప్రతి సర్టిఫికేట్‌తో మీకు బహుమతి గెలుపొందుటకు 12 సదవకాశాలు ఉన్నాయి.

మీరు 1 సర్టిఫికేట్ కొనాలా—లేక 20!

మీరు కావాలంటే ఒకటి మాత్రమే కొనవచ్చును. కాని 20 సర్టిఫికేట్లు కొనుట 31 డ్రాలు అన్నింటిలో పాల్గొనుటకు మీరు ధృవపరచుకొనుటకు ఉత్తమమార్గం. అంటే అర్థం బహుమతి గెలుచుటకు అధిక అవకాశాలు!

ఒక సర్టిఫికేట్ ఎంత విలువ కలిగియుంటుంది?

మొదటి నెల సర్టిఫికేట్ ధర రూ 10/- (దీనిలోనే ప్రవేశ రుసుము రూ. 3/- మరియు రూ. 1/- సర్వీసు ఛార్జి ఇమిడియుంటాయి).

స్కీము చివరలో, మిగతా రూ 6/- పూర్తిగా మీకు వాపసు చెల్లింపబడగలదు.

తదుపరి నెలల సర్టిఫికేట్లు రూ. 7/- ధర కలిగియుంటాయి (సర్వీసు ఛార్జి రూ. 1 ఇమిడి యుంటుంది). మళ్లీ, రూ. 6/- స్కీము కాలము పూర్తి అయిన తదుపరి పూర్తిగా మీకు వాపసు చెల్లింపబడగలదు.

మీరు ఎప్పుడు కొనగలరు?

నిస్సందేహంగా! నేడే!

డబ్బు ఆదా చేయుటకు మరొక ఉత్తమమార్గం లేదు! కాని, మీరు ఈ సర్టిఫికేట్లను మొదటి 20 నెలలలో మీకోరిక ప్రకారం ఎప్పుడైనా కొనవచ్చును—అయినా 12 డ్రాలలో పాల్గొనగలరు.

వాపసు చెల్లింపును గూర్చి నమ్మకం మీకు ఎట్లా?

మీరు 100 సర్టిఫికేట్లకు పైగా కొన్న ఎడల మీకు సొమ్ము వాపసును గూర్చి ఒక బ్యాంక్ గ్యారంటీ జాతీయం చేయబడిన బ్యాంకులచే ఇవ్వబడగలదు.

కార్య నిర్వాహక కారణాల వలన, 100 సర్టిఫికేట్ల కన్నా తక్కువ కొన్న ఎడల గ్యారంటీకోసం మా బ్యాంకర్లను మేము ఇబ్బంది పెట్టలేము. కాని మీరు ఒక గుజరాత్ సేవింగ్ సర్టిఫికేట్ మాత్రమే కొన్నప్పటికీ మీకు తప్పక సొమ్ము వాపసు చేయబడగలదు. స్కీము కాలము చివరలో మీరు చేయవలసినదల్లా, మా బొంబాయి హెడ్ ఆఫీసుకు, రిజిస్టర్డ్ ఎ.డి. పోస్టు ద్వారా మీ సర్టిఫికేట్‌ను పంపటం, వెంటనే మీకు డబ్బు వాపసు రాగలదు.

మీరు గుజరాత్ సేవింగ్ సర్టిఫికేట్లను ఎలా కొనగలరు?

భారతదేశమంతటా గల మా ఏజంట్లు మరియు బ్రాంచీలలో ఒకరిని సంప్రతించండి లేక మనీ ఆర్డరు, బ్యాంక్ డ్రాఫ్ట్, పోస్టలు ఆర్డరు లేక డబ్బును మా హెడ్ ఆఫీసుకు (98 ప్రిన్సెస్ స్ట్రీట్, బొంబాయి) పంపండి. లేక మీ పట్టణంలోని ఏ పెద్ద డిపార్ట్‌మెంటల్ స్టోర్ లేక లాటరీ స్టాల్‌లో దొరకును. బ్యాంక్ ఆఫ్ బరోడా మరియు ఇండియన్ బ్యాంక్‌తో మెయిల్ ట్రాన్స్‌ఫరు సదుపాయాలు గూడా మాకు గలవు ఇదిగో ఇట్లా: "ఎం టి గుజరాత్ సేవింగ్ యూనిట్ ప్రైవేట్ లిమిటెడ్‌కు" అని వ్రాసి బ్యాంకును వారి బొంబాయి మెయిన్ ఆఫీసుకు ట్రాన్స్‌ఫరు చేయమని నిర్దేశించండి. ఈ సేవ బ్యాంక్ నుంచి ఛార్జి లేకనే లభించును. కాని గుర్తుంచుకోండి. సర్టిఫికేట్లను మేము ఎక్కడికి పంపవలయునో తెలిసికొనుటకు వీలుగా మీ పేరు మరియు అడ్రసు విశదముగా వ్రాయుట అవసరం.

మీ బహుమతులు!!
(చూడండి)

నెలసరి డ్రా:
(మొదటి 20 నెలలు—నెలలో కొన్న సర్టిఫికేట్లు అర్హత గలవి)

1వ బహుమతి రూ. 2,50,000
2వ బహుమతి రూ. 1,00,000
3వ బహుమతి రూ. 20,000
4వ బహుమతి రూ. 10,000
5వ బహుమతి రూ. 10,000
6వ బహుమతి రూ. 5,000
7వ బహుమతి రూ. 5,000
100 బహుమతులు ఒక్కొక్కటి రూ. 1,000
300 బహుమతులు ఒక్కొక్కటి రూ. 500
మరియు ప్రతి నెలా 14,000 ఇతర బహుమతులు

తదుపరి 11 డ్రాలు
(21 నుంచి 75వ నెల - మొదటి 20 నెలలో కొన్న అన్ని సర్టిఫికేట్లు అర్హత గలవి)

1వ బహుమతి రూ. 1,00,000
2వ బహుమతి రూ. 50,000
3వ బహుమతి రూ. 25,000
4వ బహుమతి రూ. 10,000
5 మొదలు 11వ బహుమతి రూ. 5,000 ఒక్కొక్కటి
12 మొదలు 31వ బహుమతి రూ 1,000 ఒక్కొక్కటి
32 మొదలు 91వ బహుమతి రూ. 500 ఒక్కొక్కటి మరియు
11,003 ఇతర బహుమతులు ప్రతి 5 నెలలకు

గమనిక: సర్టిఫికేట్ హోల్డర్లు అందరూ 21 నుంచి 75వ నెలలలో జరుపబడిన 11 డ్రాలకు తమంతట తామే, ఎట్టి అదనపు ఖర్చు లేకనే అర్హులు!

స్వవిషయం

- గుజరాత్ సేవింగ్ యూనిట్ ప్రైవేట్ లిమిటెడ్, గడచిన కొద్ది సంవత్సరాలలో 14 గ్రూపులు విజయవంతంగా నడిపినది.
- డ్రాలు సకాలంలో జరుపబడినవి మరియు అట్టి విలువగల బహుమతులు వెంటనే చెల్లించబడినవి.
- కంపెనీచే గడచిన గ్రూపుల సేవింగ్స్ కాలాలు గడువు తేదీలలో క్రమముగా తీర్చి చెల్లించబడినవి.
- కంపెనీ కోట్ల రూపాయలను వివిధ పరిశ్రమలలో పెట్టుబడి పెట్టింది.
- ఈ కంపెనీ కంపెనీ చట్టము క్రింద రిజిస్టరు చేయబడినది. రిజిస్టర్డ్ ఆఫీసు అహమదాబాదులో. హెడ్ ఆఫీసు బొంబాయిలో మరియు బ్రాంచీలు బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు, హైదరాబాదు, పూనా, ఇండోర్, భోపాల్, నాసిక్, ఔరంగాబాదు, ఉజ్జయినిలలో మరియు భారతదేశమంతటా బ్రాంచీలు మరియు ఏజంట్లు.
- కంపెనీ యొక్క బ్యాంకర్లు—బ్యాంక్ ఆఫ్ బరోడా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, దేనా బ్యాంక్, అలహాబాద్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

మొత్తం బహుమతులు రూ. 2 కోట్లకు పైగా!
రూ. 2,59,95,000

వ్రాయండి:
గుజరాత్ సేవింగ్ యూనిట్ ప్రైవేట్ లిమిటెడ్
హెడ్ ఆఫీసు: 98 ప్రిన్సెస్ స్ట్రీట్, బొంబాయి 400 002
టెలిఫోన్: 252513, 311873
గ్రాం. గుజరాత్ యూనిట్, బొంబాయి 400 002

ఇతర వివరములు మరియు సమాచారము కొరకు దయచేసి సంప్రతించండి:
రిజిస్టర్డ్ ఆఫీసు. అహమదాబాదు టెలిఫోన్. 52308; హెడ్ ఆఫీసు: బొంబాయి; టెలిఫోన్: 252513 లేక 311873, సెంట్రల్ బ్రాంచి: బొంబాయి, టెలిఫోన్: 334831; బ్రాంచీలు: బొంబాయి టెలిఫోన్: 350003; ఢిల్లీ టెలిఫోన్: 40389, కలకత్తా టెలిఫోన్: 844000, మద్రాసు టెలిఫోన్: 21650, 28981, 37218, హైదరాబాదు టెలిఫోన్: 52474, 51891, పూనా టెలిఫోన్: 56281; ఇండోర్ టెలిఫోన్: 36111; నాగపూరు టెలిఫోన్: 41591, భోపాల్ టెలిఫోన్: 4431

నేడే గుజరాత్ సేవింగ్ సర్టిఫికేట్లలో వెచ్చించండి! జి. ఎస్. యు.—డబ్బు ఆదాచేయుటకు మరియు బహుమతులు గెలుచుటకు ఒక క్రొత్త మార్గం!

మొదటి డ్రా 1 జూలై 1973 న

ప్రతి స్త్రీ హృదయాన్ని కదిలించి ప్రతి మనిషి మనసును కరిగించి ప్రతినోట కొనియాడబడుతూ దిగ్విజయంగా నడుస్తున్న నవరస భరిత చిత్రం.

4 వ వారం

డి.వి.యస్. ప్రొడక్షన్స్

ధనమా? దైవమా?

ఆంధ్ర: విజయ
సీడెడ్: జయలక్ష్మి
నైజాం: ఉషా ఫిలింస్
మైసూర్: గోకుల్ పిక్చర్స్
తూ.గో.జిల్లా, వైజాగ్, శ్రీకాకుళం జిల్లాలకు
హక్కుదారులు: వీరభద్ర ఎంటర్‌ప్రైజెస్

దర్శకత్వం సి.యస్.రావు B.A.(Hons.)
నిర్మాత డి.వి.యస్.రాజు

VIJAYA

3 వ వారం

గౌరీ శంకర్ పిక్చర్స్

తల్లీ కొడుకులు

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: పి.చంద్రశేఖర రెడ్డి B.A.
నిర్మాతలు: గుమ్మడి వీరయ్య, రామినేని కోటేశ్వరరావు ఆంధ్ర: తారకరామా
వైజాగ్, శ్రీకాకుళం: శ్రీ లక్ష్మీనరసింహ పిక్చర్స్ నైజాం: శ్రీ తారకరామ, సీడెడ్: నవభారత్
తూర్పుగోదావరి: భాస్కర్ పిక్చర్స్ తారకరామ ద్వారా THARAKARAMA

KalaMandir

త్వరలో!

అంజలీ పిక్చర్స్ కంబైన్ (సమర్పించు)

భక్త తుకారాం

ఈస్ట్మన్ కలర్

దర్శకత్వం: వి.మధుసూదనరావు
నిర్మాత-సంగీత దర్శకుడు: ఆదినారాయణరావు

మాటలు: వీటూరి పాటలు: కృష్ణశాస్త్రి, దాశరధి, నారాయణరెడ్డి, ఆత్రేయ, వీటూరి ఫొటోగ్రఫీ: వి.యస్.ఆర్.స్వామి కళ: జి.వి.సుబ్బారావు, వాలి నృత్యాలు: హీరాలాల్ ఎడిటింగ్: ఎన్.ఎస్.ప్రకాశం, లక్ష్మీ ఫిలింస్

Printed and Published by MADA BHUSHI KRISHNASWAMI on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA. VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE
ఉదయం
THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★ Regd. No. H-6



ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు ~~8046887~~

సంపుటి : 38 సంచిక : 156 విజయవాడ 15-6-1973 శుక్రవారం 8 పేజీలు 16 పైసలు



ఆహార రంగంలో సంక్షోభం నివారణకు గరిష్ఠస్థాయి ధాన్య సేకరణ

సక్రమమైన పంపిణీ విధానం అవసరమని శ్రీ ఫక్రుద్దీన్ హెచ్చరిక

గోధుమ సేకరణకు ప్రోత్సాహకారిగా రాష్ట్రాలకు బోనస్: ముఖ్యమంత్రుల సమావేశంలో కేంద్ర మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 14:

ఆహారధాన్యాలను గరిష్ఠస్థాయిలో సేకరించి, పంపిణీ విషయంలో దృఢమైన విధానాన్ని అమలుజరపకపోతే ఆహార రంగంలో ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధిగమించడం సాధ్యం కాదని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి డాక్టరు ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ నేడిక్కడ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశాన్ని ప్రారంభిస్తూ హెచ్చరించారు.

ఖరీఫ్ పంటల ధరల విధానాన్ని చర్చించే ఈ సమావేశాన్ని శ్రీ అహమ్మద్ ప్రారంభిస్తూ ఈసారి వర్షాలు సకాలంలో మొదలైనందున ఖరీఫ్ పంట బాగానే వుండవచ్చునని అయితే ఇపుడు ప్రజల అవసరాలను ప్రభుత్వం వద్ద లభించే నిల్వలతో తీర్చాలని వక్కాణించారు.

అందువల్ల ప్రస్తుతం వున్న నిల్వలను జాగ్రత్తగా పంపిణీ చేయడం, ఆహారధాన్యాలు నిజంగా అవసరమైనవారికే అందేట్లు చూడ డానికి అన్ని స్థాయిలలో గట్టి పర్యవేక్షణ ముఖ్యమని శ్రీ ఫక్రుద్దీన్ అభిభాషించారు.

గోధుమ రబీపంట సేకరణ లక్ష్యం 80 లక్షల టన్నులు కాగా, చాలా తక్కువ మొత్తం సేకరించబడిందని ఈ సేకరణ గత ఏడాది కంటె 10 లక్షల టన్నులు తగ్గిందని అందు వల్ల వచ్చే నెలలలో రాష్ట్రాలు ఈ సేకరణను పెంపొందింపచేయాలని కేంద్ర ఆహారమంత్రి పేర్కొన్నారు.

నిల్వలను సమకూర్చుకోడానికి ఆహారధాన్యాల దిగుమతులకు గల అవకాశాలను ప్రభుత్వం అన్వేషిస్తున్నదని అయితే ఆహారధాన్యాల కొరత ప్రపంచ వ్యాప్తంగా వుందని దీనికితోడు ప్రస్తుత ధరలు చాలా అధికంగా వుండి, వనరులపై పెద్ద భారం పడుతున్నదని శ్రీ అహమ్మద్ అన్నారు.

"అందువల్ల ప్రస్తుత క్లిష్ట పరిస్థితి దృష్ట్యా, మనం అందరం ఆహారధాన్యాలను గరిష్ఠస్థాయిలో సేకరించడానికి కృషిచేస్తూ, పంపిణీ విషయంలో దృఢమైన విధానాన్ని అమలు జరపనిదే ప్రస్తుత ఇబ్బందులను ఎదుర్కొనడం సాధ్యం కాదు. ఈ నా అభిప్రాయంతో మీరంతా ఏకీభవిస్తారని ఆశిస్తాను" అని శ్రీ అహమ్మద్ అన్నారు.

పెక్కు రాష్ట్రాలలో తీవ్రమైన కొరత పరిస్థితుల వల్ల చౌక ధరల డిపోలు బహిరంగ మార్కెట్‌లో ధరలకు గల వ్యత్యాసం వల్ల ఈ ఏడాది ప్రజలకు ధాన్యాల పంపిణీ విధానంపై వత్తిడి ఎక్కువవుతున్నదని ఆయన అన్నారు.

గత మేనెల నుంచి కేంద్రం నిల్వల నుంచి నెలకు 10 లక్షల ధాన్యాలకుపైగా పంపిణీ అవుతున్నవి. తత్ఫలితంగా ప్రభుత్వ నిల్వలు శీఘ్రంగా తరిగిపోతున్నవి. గత ఏడాది జూన్ ఆరంభం నాటికి కేంద్రం వద్ద 82 లక్షల టన్నుల నిల్వలుండగా ఈ ఏడాది ఇదే సమయానికి 39 లక్షల టన్నులు మాత్రమే వున్నవని శ్రీ ఫక్రుద్దీన్ వివరించారు.

ఖరీఫ్ ధరల విధానానికి సంబంధించిన కొన్ని అంశాలపై వ్యవసాయ ధరల కమిషన్ సిఫార్సులను శ్రీ అహమ్మద్ ప్రశంసిస్తూ ఈ సమావేశం వాటిని గురించి తీవ్రంగా యోచించాలని ఇందువల్ల దేశంలో ప్రస్తుతావసరాలకు అనుగుణంగా వాస్తవ దృక్పథంతో కూడిన ఖరీఫ్ ధరల విధానాన్ని రూపొందించే వీలుంటుందని వక్కాణించారు.

మిగతా 2 వ పేజీలో

లుంబినివద్ద బుద్ధదేవుని ఆలయం

సికిత్సాల్, జూన్ 14: బుద్ధభగవానుని జన్మస్థలమైన లుంబిని ఉద్యానవనంలో (నేపాల్) 3 లక్షల డాలర్ల వ్యయంతో కొరియా పద్ధతిలో ఒక ఆలయాన్ని నిర్మించాలని కొరియా బౌద్ధుల తలపెట్టినట్లు బౌద్ధ అధికారులు నేడిక్కడ వెల్లడించారు.

నేపాల్ ప్రభుత్వం 12 మిలియన్ డాలర్ల వ్యయంతో బుద్ధుని జన్మస్థలాన్ని మత ప్రాముఖ్యం కల ప్రదేశంగానూ, వినోద యాత్రికులకు ఆకర్షణ కల్గించేటట్లుగానూ అభివృద్ధి చేయ సంకల్పించింది. లుంబినిలో ఆలయాన్ని నిర్మించవలసిందిగా నేపాల్ ప్రభుత్వం కోరింది.

'సోమశిల ప్రాజెక్టు పథకాన్ని పునః పరిశీలించాలి'

రాష్ట్రప్రభుత్వానికి శ్రీ శ్రీనివాసులురెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 14: శాసనసభలో సోషలిస్టు డెమోక్రాటిక్ ఫ్రంటు నాయకుడు శ్రీ శ్రీనివాసులురెడ్డి "సోమశిల ప్రాజెక్టు గురించి తిరిగి పరిశీలనలు జరపాలని, నెల్లూరు జిల్లాలోని 'సాను—డెల్టా' తాలూకాలకు యీ ప్రాజెక్టు మొదటి దశలోనే నీటిసరఫరా చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన యీ పథకం ప్రస్తుతం ప్రణాళికా సంఘం పరిశీలనలో ఉంది. అయితే దీనివల్ల గూడూరు, సూళ్ళూరుపేట, వెంకటగిరి, రాపూర్, ఆలంపూర్, కావలివంటి డెల్టాయేతర ప్రాంతాలకు యెలాంటి ప్రయోజనం లేకుండా ఉంది. ఈ దృష్ట్యా యీ పథకాన్ని పునఃపరిశీలించి, పై తాలూకాలకు సోమశిల పథకంవల్ల నీటి పారుదల వసతులు కల్గేటట్లు చూడాలని శ్రీ శ్రీనివాసులురెడ్డి వివరించారు.

శ్రీశైలం ప్రాజెక్టు నుండి కృష్ణా జలాలను కుందేరుద్వారా పెన్నార్ నదికి మళ్ళించినట్లయితే పైన పేర్కొన్న తాలూకాలకు నీటి సదుపాయం లభిస్తుందని ఆయన స్పష్టీకరించారు.

అంతేకాక సోమశిల దక్షిణ కాలువను స్వర్ణముఖి, కాళంగి నదులలో కలిపి, ముందు ముందు యీ పథకాన్ని విస్తరించడానికి వీలు కల్పించవచ్చునని, ఆయన అభిప్రాయపడ్డారు.

శ్రీ శ్రీనివాసులురెడ్డి, రాజ్యసభ సభ్యుడు శ్రీ బి. పాపిరెడ్డి యీ విషయమై రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో చర్చలు జరిపారు.

కరవుభత్యం హెచ్చింపునకు విజ్ఞప్తి

శ్రీ పాపిరెడ్డి, శ్రీ శ్రీనివాసులురెడ్డి గవర్నరు సలహాదారు శ్రీ వి. కె. రావును కలుసుకొని "వేయి రూపాయలవరకు వేతనాలు లభిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కరవుభత్యాన్ని పెంచాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా వీరు యిటీవల కేంద్రం తన ఉద్యోగుల కరవుభత్యాన్ని పెంపుచేస్తూ చేసిన ప్రకటనను ఉటంకించారు.

విజ్ఞాన భవన్ వద్ద అకాలీలు, హర్యానా రైతుల ప్రదర్శన

న్యూఢిల్లీ, జూన్ 14: గోధుమ సేకరణధరను హెచ్చించాలని కోరుతూ 21 మంది అకాలీ ఎం. ఎల్. ఏ. లు పంజాబుకు చెందిన ఇద్దరు పార్లమెంటు సభ్యులు నేడు "విజ్ఞానభవన్" వెలుపల ప్రదర్శన జరిపారు.

"విజ్ఞానభవన్"లో రాష్ట్రాల ఆహార శాఖ మంత్రులసమావేశం జరుగుతున్నది.

మొదట బోట్‌క్లబ్ వద్దచేరిన హర్యానా రైతులు ఆతర్వాత విజ్ఞాన భవన్‌కు వూరేగింపుగావెళ్ళి గోధుమ సేకరణ పెంచాలని కోరుతూ అక్కడ ప్రదర్శన జరిపారు.

ఆతర్వాత వారు ఉమ్మడిగా భవన్ వద్ద 'ధర్నా' జరిపారు. తమ ముందు నుంచి వెళ్తున్న కేంద్రం రాష్ట్రాల మంత్రులకు వారు వేర్వేరుగా విజ్ఞాపన పత్రాలను సమర్పించారు. పంజాబు ముఖ్యమంత్రి శ్రీ జైల్‌సింగ్ కారుదిగి ఇవతలికి వచ్చి విజ్ఞాపన పత్రాలను అందుకొని, వారి అభిప్రాయాలను సావధానంగా విన్నారు.

ఆహారధాన్యాల ఉత్పత్తి వ్యయం ఆధారంగా రైతులకు ధర చెల్లించాలి" అని, "వ్యవసాయధరల కమిషన్ ముర్దాబాద్" అని వారు నినాదాలుచేశారు.

హర్యానాలోని హర్యానా పంజాబు రైతులను అరెస్టులుచేశారని, హరిజనులపై అత్యాచారాలు జరిపారని ఆరోపించి వారు శ్రీ బన్సీలాల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

పంజాబు మాజీ ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశ్‌సింగ్ బాదల్ ప్రదర్శకులను ఉద్దేశించి మాట్లాడుతూ పంజాబు హర్యానా యు. పి. రాజస్థాన్ ఇతర రాష్ట్రాల రైతులతో ఒక జాయింటు కమిటీని ఏర్పాటుచేయాలని ఉమ్మడిగా పోరాటం సాగించాలని సూచించారు.

గోధుమ ఉత్పత్తి వ్యయం క్వింటాలుకు రు 105 లుగా వున్నట్లు ఆయన తెలిపారు.

హర్యానా జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ సూరజభన్ మాట్లాడుతూ ఆహారధాన్యాలను దిగుమతి చేసుకొన్నట్లయితే ప్రభుత్వానికి క్వింటాలుకు రు 110 రు 115 లు వ్యయంకాగలదని ఇదే ధరను భారతీయ రైతులకు ప్రభుత్వం ఎందుకు చెల్లించరాదనీ ప్రశ్నించారు.

హర్యానా సంఘర్షసమితి అధ్యక్షుడు స్వామి ఇంద్రదేవ్ నిరాహారదీక్ష ప్రారంభించి నేటికి 8 రోజులయింది. ఆయన 6 కిలోగ్రాముల బరువుకోల్పోయినట్లు సమావేశంలో ప్రకటించారు.

నేడే రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుల అధ్యక్షుల సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 14: రాష్ట్రాల విద్యుచ్ఛక్తి బోర్డుల సమావేశం రేపు ఇక్కడ ప్రారంభమవుతుంది. రెండురోజుల పాటు జరిగే ఈ సమావేశంలో దేశమంతటా తీవ్ర విద్యుచ్ఛక్తి కొరతవలన పరిస్థితుల గురించి చర్చిస్తారు.

విజ్ఞాన భవన్‌లో జరిగే ఈ సమావేశాన్ని కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ప్రారంభిస్తారు.

కొత్త పన్నులతో బాంగ్లాదేశ్ బడ్జెట్

ఢాకా, జూన్ 14: బాంగ్లాదేశ్ ఆర్థిక మంత్రి శ్రీతాజుద్దీన్‌అహమ్మద్1973—74 సంవత్సరం బడ్జెటును నేడు బాంగ్లా పార్లమెంటుకు సమర్పించారు.

ఈ బడ్జెటులో'టాకా'23.99 కోట్ల మేరకు అనేక కొత్త పన్నులు విధించబడినవి. పన్నులు విధించిన వస్తువులలో సిగరెట్లు, పెట్రోలు, అలంకరణ వస్తువులు, శ్రేష్ఠమైన వస్త్రాలు మున్నగునవి ఉన్నాయి. టెలిఫోన్, టెలిగ్రాపు రేట్లు కూడా పెంచారు.

ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రతిపాదనలలో రెవిన్యూలు 'టాకా' 374.32 కోట్లు, వ్యయం 'టాకా 295.30 కోట్లు చూపించారు. ఎపాతే రెవిన్యూ ఖాతాలో 'టాకా' 79.02 కోట్లు మిగులు కనపరచారు.

వచ్చే ఆర్థిక సంవత్సరంలో 'టాకా' 525.35 కోట్లు పెట్టుబడితో అభివృద్ధి కార్యక్రమాన్ని కూడా ఆర్థిక మంత్రి ప్రతిపాదించారు.

24 న బీహార్ లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీ సమావేశం

మెజారిటీ ఉన్నదీ లేనిదీ తేల్చుకోడానికై శ్రీ పాండేకు అధిష్ఠానవర్గం అనుమతి

బీహార్, జూన్ 14: బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కేదార్ పాండే తిరిగి మెజారిటీ సభ్యుల విశ్వాసాన్ని పొంది పదవిలో కొనసాగుతారా లేదా అన్న విషయం నిర్ణయించే నిమిత్తం బీహార్ లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ జూన్ 24 న సమావేశం అవుతుంది.

శ్రీ పాండే నేటి సాయంత్రం ఇక్కడ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర దయాళ్ శర్మను కలుసుకుని రాష్ట్రంలో పరిస్థితిని గురించి వివరించిన తరవాత ఈ నిర్ణయం తీసుకున్నారు. తనకు మెజారిటీ ఉన్నదని ఇప్పటికే శ్రీ పాండే వాదిస్తున్నారు. కనుక పార్టీని సమావేశపరచి బహిరంగంగా ఆయన తన బలాన్ని తేల్చుకోవలసి ఉంటుంది.

శ్రీ పాండే అసమ్మతివాదులు ఈ నిర్ణయాన్ని హర్షిస్తున్నారు. ఎందుచేతనంటే శ్రీ పాండే పార్టీలో తన బలాన్ని ప్రదర్శించుకోగలరని వారి నమ్మకం. అయితే, అసమ్మతి వర్గీయులు కూడా ఈ సమావేశంలో శ్రీపాండేను పడగొట్టగలమని భావిస్తున్నారు.

రాష్ట్ర అసెంబ్లీ జూన్ 18న సమావేశం కావలసిఉంది. అదివాయిదా పడింది. అసెంబ్లీ ఇప్పుడు బహుశా జులై మొదటి వారంలో జరగవచ్చు. అసమ్మతివర్గీయులు కోరినట్లుగా లెజిస్లేచర్ పార్టీ సమావేశం జులై 17 న జరిపేడానికి వీలులేదని డాక్టర్ శర్మ అన్నారు.

శ్రీ పాండేను తొలగించాలని కోరుతూ

మిగతా 3 వ పేజీలో

అమెరికాలో రెండు నెలలపాటు ధరల స్తంభన

ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి చర్య: ప్రెసిడెంట్ నిక్సన్ ఉత్తర్వు

వాషింగ్టన్, జూన్ 14: ద్రవ్యోల్బణాన్ని అరికట్టి, డాలర్‌పట్ల నమ్మకాన్ని పెంపొందించడానికిగాను అమెరికాలో 60 రోజుల పాటు అన్నిరకాల టోకు, చిల్లరధరలను స్తంభింపజేస్తూ ప్రెసిడెంట్ నిక్సన్ గత రాత్రి ఉత్తర్వు చేశారు. ప్రెసిడెంట్ నైక్సన్ ఈ చర్య ఫలితంగా దేశంలో అన్ని వస్తువులధరలు జూన్ మొదటి వారంలో ఉన్నస్థాయిని దాటకుండా పూర్తిగా వాటిని అరికట్టగలదని కోశాంగశాఖ అధికారి శ్రీ జార్జిషుల్జ్ అన్నారు.

ప్రెసిడెంట్ చర్యను 'షాక్ ట్రీట్ మెంట్'గా అభివర్ణించారు ఆయన.

ప్రెసిడెంట్ నిక్సన్ గతరాత్రి దేశప్రజల నుద్దేశించి టెలివిజన్‌లో ప్రసంగిస్తూ వినియోగదారులు చెల్లించే అన్ని ధరలకు ఈ ఉత్తర్వు వర్తిస్తుందని ప్రకటించారు.

వ్యవసాయ ముడిసరుకులకు మాత్రం ఈ ఉత్తర్వు వర్తించదు. వ్యవసాయదార్లు తమ ఉత్పత్తులపై హెచ్చుధరలు విధించడానికి ఇది అవకాశం ఇస్తున్నా, ఈ పెరుగుదలభారాన్ని వినియోగదార్లపై మోపడానికి వర్తకులకు అవకాశం ఇవ్వబడదు.

దేశ ఆర్థిక విధానంలో రెండేళ్లకూడా దాటకుండ, ప్రెసిడెంట్ నిక్సన్ ఇటువంటి తీవ్ర చర్య గైకొనడం ఇది రెండవసారి.

ధరలస్తంభనను దెబ్బకొట్టడానికి, ఉత్పత్తిదార్లు విదేశీమార్కెట్లకు ఎగుమతికాకుండా, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులపై కంట్రోళ్లనునరింత కట్టుదిట్టంచేయడానికి, వెంటనే తనకు అధికారం ఇవ్వాలని ప్రెసిడెంట్ నిక్సన్ కాంగ్రెస్‌ను కోరారు.

దేశంలో రెండు నెలలపాటు ధరల స్తంభనకు ఉత్తర్వుచేసిన శ్రీ నిక్సన్ వేతనాల కంట్రోళ్లపై ఎట్టిచర్య తలపెట్టలేదు. వేతనాలరేటు అంచనాలకు మించి మరీ అంత వేగంగా పెరిగిపోవడం లేదని అన్నారు ఆయన.

ధరలస్తంభన అమలులో ఉన్న రెండు నెలల్లోను ఆర్థికకంట్రోళ్లకు సంబంధించి ఒక నూతన కార్యక్రమాన్ని తాను రూపొందించ గలనని, ధరలస్తంభన ముగియగానే అది అమలులోకి రాగలదని శ్రీ నిక్సన్ అన్నారు.

బెలూచిస్థాన్‌లో శాసనోల్లంఘన ఉద్యమం నిలిపివేత

రావల్పిండి, జూన్ 14: బెలూచిస్థాన్‌లో పౌరహక్కులు, ప్రజాస్వామ్యాల పునరుద్ధరణకై శుక్రవారం నుంచి ప్రారంభింపతలపెట్టిన శాసనోల్లంఘనోద్యమాన్ని వాయిదా వేయాలని నేషనల్ అవామీపార్టీ వర్కింగ్ కమిటి నిర్ణయించింది. ఈ కమిటి క్వెట్టాలో నిన్న అత్యవసరంగా సమావేశమై ఈ నిర్ణయం గైకొన్నట్లు ఒక పత్రికా ప్రకటనలో వెల్లడయింది. పార్టీ నాయకుడు శ్రీ ఖాన్ అబ్దుల్‌వలీఖాన్ జోక్యం చేసుకున్న మీదట, దేశంలోని ఎనిమిది ప్రతిపక్షాల కూటమి యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ విజ్ఞప్తి చేసిన మీదట ఈ నిర్ణయంగైకొన్నట్లు బెలూచిస్థాన్‌మాజీ గవర్నరు శ్రీ గౌస్ బక్ష్ బిజెంజో వెల్లడించారు.

ఆఫ్ఘన్ రాజదంపతులకు ఉపరాష్ట్రపతి కృతజ్ఞత

కాబూల్, జూలై 14: భారత ఉపరాష్ట్రపతి శ్రీ జి. యస్. పాఠక్ ఆఫ్ఘనిస్థాన్‌లో వారం రోజుల అధికార పర్యటనానంతరం నేడిక్కడినుంచి స్వదేశానికి బయలుదేరారు.

ఆయన తమసిబ్బందిలో సందేశంలో తనకు తన భార్యకు తనవెంటగల బృందానికి ఇచ్చిన ఆతిథ్యంపట్ల ఆఫ్ఘన్ రాజదంపతులకు కృతజ్ఞత తెలుపుతూ అభినందన అందజేశారు.

భర్త ఛాయా చిత్రానికైనా నోచుకోని అభాగిని

హైదరాబాద్, జూన్ 14: ఆమె భర్త విహీన.

భగవంతుడు దూరం చేసిన భర్త ఫోటో ఒకదానిని ఆమె ప్రాణప్రదంగా చూచుకుంటూ శేష జీవితాన్ని గడుపుతున్నది.

కాని ఆ ఫోటో కూడా ఆమెకు లేకుండా పోయింది.

భగవంతుడు భర్తను దూరం చేస్తే ఆ ఫోటోను రెవిన్యూ అధికారులు భూమిశిస్తు కోసం జప్తు చేశారట!

ఇది కృష్ణా జిల్లాలోని ముక్కొల్లు గ్రామానికి చెందిన ఒక స్త్రీ విషాద గాథ!

మాజీ శాసనసభ్యుడు శ్రీ బి. నిరంజనరావు, పన్నుల వసూళ్ళకు రెవిన్యూ అధికారులు అవలంబిస్తున్న విధానాలను గురించి గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్‌కు ఫిర్యాదు చేస్తూ సమర్పించిన ఒక మెమొరాండంలో ఈ విషయం తెలిపారు.

శ్రీ నిరంజనరావు మంగోక సంఘటనను గురించి తెలుపుతూ విడ్డపాలెం గ్రామంలో మంగోక విధవరాలి పూరింటి తలుపులను అధికారులు తొలగించినట్లు వివరించారు.

ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం తాత్కాలిక ధర క్వింటాల్‌కు రు. 63 గా నిర్ణయం

వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్ సిఫారసులపై ముఖ్యమంత్రుల ఏకగ్రీవాభిప్రాయం

న్యూఢిల్లీ జూన్ 14: ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం ధరను "తాత్కాలికం" గా క్వింటాల్‌కు రు. 63 గా నిర్ణయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రులు నేడు ఏకగ్రీవంగా నిశ్చయించారు.

కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహమ్మద్ నేడు పత్రికా ప్రతినిధులకు ఈ విషయం వెల్లడించారు. ఖరీఫ్ పంట వచ్చిన వెంటనే ధాన్యం ధర తగ్గిపోకుండా చూడటానికి మాత్రమే ముఖ్యమంత్రులు ఈ తాత్కాలిక ధరను నిర్ణయించటానికి నిశ్చయించారని, పంటల పరిస్థితి స్పష్టంగా తెలిసిన అనంతరం సేకరణ ధరను నిర్ణయిస్తారని శ్రీ ఫక్రుద్దీన్ వివరించారు.

వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్ తన నివేదికలో సిఫారసు చేసిన ధాన్యం సేకరణ ధరలనుముఖ్యమంత్రులు నేటి సమావేశంలో పరిశీలించారు. ధాన్యం, జొన్న, మొక్కజొన్న సేకరణ ధరలను క్వింటాల్‌కు రు. 63గా నిర్ణయించాలని, సజ్జల ధర మాత్రం రు. 65 గా నిర్ణయించాలని కమిషన్ సిఫారసు చేసింది.

ఈ ధరలను ముఖ్యమంత్రులు ఏకగ్రీవంగా ఆమోదిస్తూ పంటలు వచ్చిన వెంటనే ధరలు తగ్గిపోకుండా చూడటానికై నీటిని తాత్కాలిక ధరలుగా మాత్రమే నిర్ణయించాలని నిశ్చయించారని శ్రీ ఫక్రుద్దీన్ తెలియజేశారు.

ఏ పంటకైనా ధరలు తగ్గిపోకుండా తాత్కాలిక ధరలను నిర్ణయించటం ఇదే మొదటి పర్యాయం.

ధాన్యం టోకు వాణిజ్యం స్వాధీనం సమస్యను ముఖ్యమంత్రులు నేటి సమావేశంలో చర్చించలేదని శ్రీ ఫక్రుద్దీన్ తెలియజేశారు.

గోధుమ సేకరణలో ప్రశంసనీయమైన కృషిచేసిన రాష్ట్రాలకు "బోనస్ పథకం" వివరాలను శ్రీ ఫక్రుద్దీన్ వెల్లడించారు. రాష్ట్రాలు సేకరించిన గోధుమకు అదనంగా ఈ బోనస్ క్వింటాల్‌కు రు. 4 నుండి రు. 10 వరకు లభిస్తుంది. నిర్ణయించుకున్నలక్ష్యంలో 25 శాతం సేకరించిన సందర్భంలో బోనస్ లభించదు. 50 శాతం సేకరించబడినట్లయితే క్వింటాల్‌కు రు. 4, అక్కడినుండి 75 శాతం వరకు రు. 5, పూర్తిగా లక్ష్యం మేరకు సేకరించబడితే క్వింటాల్‌కు రు. 7, లక్ష్యానికి మించి సేకరిస్తే క్వింటాల్‌కు రు. 10 వ్యత్యాసం ఈ బోనస్ రాష్ట్ర ప్రభుత్వాలకు లభిస్తుంది. జూలై 15 వరకు జరిగినంగోధుమసేకరణకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. ఈ బోనస్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు లభించిన నిధులను ఆ ప్రభుత్వాలు సాధారణ ఆదాయంలో కలిపి వేసుకోవటానికి కేంద్రం అనుమతించబోదని శ్రీ ఫక్రుద్దీన్ స్పష్టం చేశారు.

ఈ సంవత్సరంలో 20 లక్షలటన్నులఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అయితే పరిస్థితి మెరుగుపడకపోతే మరికొన్ని టన్నులు అదనంగా కూడా దిగుమతి చేసుకోవలసి ఉంటుందని శ్రీ ఫక్రుద్దీన్ తెలియజేశారు.

పంజాబ్ ముఖ్యమంత్రి సూచన

ధాన్యవేజాక, చక్కెర, వంటనూనెలు కిరోసిన్, డీజెల్ ఆయిల్ మొదలైన అత్యవసర సరుకుల టోకు వాణిజ్యాలను కూడా ప్రభుత్వంస్వాధీనం చేసుకోవాలని నేటి ముఖ్యమంత్రుల సమావేశంలో పంజాబ్ ముఖ్యమంత్రి జ్ఞానిజైల్‌సింగ్ సూచించారు. దేశంలో ధరల పెరుగుదల నివారణకు ఈ చర్యలు అత్యవసరమని ఆయన అన్నారు. ఖరీఫ్ పంటల ధరలను ఏప్రిల్‌లోగానూ, రబీ పంటల ధరలను సెప్టెంబర్‌లోగానూ, ప్రకటించాలని కూడా ఆయన సూచించారు.

జంటనగరాలలో నిషేధాజ్ఞలు

హైదరాబాద్ జూన్ 14: హైదరాబాద్ పోలీస్ కమిషనర్ జూన్ 15 వ తేదీ నుండి ఒక వారంవరకు జంటనగరాల రహదారులలోను బహిరంగ ప్రదేశాలలోను యే రకమైన కవాతులు ప్రదర్శనలు వూరేగింపులు శిబిరాలు నిర్వహించరాదని నిషేధిస్తూ నేడిక్కడ ఉత్తర్వులు జారీ చేశారు.

కొన్ని రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సంస్థలు ఆయుధాలు లేకుండానే శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్న దృష్ట్యా ప్రజలలో దపుర్భావ్యధోరణులు ప్రబలకుండా వుండేటందుకు నిషేధాజ్ఞలు జారీ చేస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

శ్రీనగర్, జూన్ 14: వచ్చేనెలలో బెర్లిన్‌లో జరుగనున్న ప్రపంచ యువజనోత్సవాలలో ఇండియా నుంచి పంపనుండే ప్రతినిధులను పాల్గొంటారని, ఉత్సవ సన్నాహక సలహా సంఘం కన్వీనర్ శ్రీ భీమ్‌సింగ్ తెలిపారు

అలీన దేశాలు పాత విధానాలకై ప్రాకులాడడం ప్రమాదకరం

పరస్పర ప్రయోజనాలకై సహకరించుకోవాలని యుగోస్లావియా టెలివిజన్ ఇంటర్వ్యూలో ప్రధాని ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జూన్ 14: ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో శాంతి స్థాపనకు జరుగుతున్న ప్రయత్నాలను గమనించకుండా, అలీన రాజ్యాలు ఇంకా బలాబలాలసమతూకం, పలుకుబడి రంగాలవంటి పాతకాలపు విధానాలనే పట్టు ప్రాకులాడడం ప్రమాదకరమని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి హెచ్చరించారు.

యుగోస్లావియాలో మూడు రోజుల అధికార పర్యటన సందర్భంగా శ్రీమతి గాంధి యుగోస్లావియా టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ హెచ్చరిక చేశారు. శ్రీమతి గాంధి రేపు బెల్‌గ్రేడ్‌కు బయలు దేరి వెళుతుంది సందర్భంగా ఈ ఇంటర్వ్యూను విడుదల చేశారు.

యూరపులో స్వచ్ఛంద నివారణ యత్నాలు, ఆగ్నేయాసియాలో శాంతి సాధన కృషిపట్ల శ్రీమతి గాంధి హర్షంవ్యక్తంచేస్తూ, ఈ ప్రయత్నాలలో పాటు ఇతర చిన్న దేశాలకు ఆయుధ సహాయం అందజేయడాన్ని విస్మరించ తగదని అభిప్రాయపడ్డారు.

"పాశ్చాత్య దేశాలు ఇంతకాలం చైనాను వదలి ఆసియా గురించి ఆలోచించాయి. ఇపుడు చైనాను గురించి ఆలోచించకుండా ఆసియా గురించి ఆలోచించడం సాధ్యం కాదు అని ప్రధాని వక్కాణించారు.

అలీన దేశాల అంతర్జాతీయ వేదికలలో సన్నిహితంగా వ్యవహరించాలి. వాణిజ్య, ఆర్థిక ఆర్థిక విషయాలలో పరస్పరం సహకరించుకోడానికి అలీన దేశాలు ప్రయత్నించాలి. అలీన దేశాలు ఈ పని చేయగలిగితే అది జాతీయ శ్రేయస్సుకంటె విస్తృత శ్రేయస్సుకు, ప్రయోజనాలకు తోడ్పడుతుంది అని శ్రీమతి గాంధి ఉద్ఘాటించారు.

ఏ ఏ రంగాలలో పరస్పరం సహకరించుకో వచ్చునో పునఃపరిశీలించాలని ప్రధాని అన్నారు.

బెల్‌గ్రేడ్ టెలివిజన్ తరఫున డాక్టర్ బోరిస్ జరిపిన ఈ ఇంటర్వ్యూలో ఒక ప్రశ్నకు ప్రధాని సమాధానం ఇస్తూ వచ్చే సెప్టెంబరులో అల్జీర్స్‌లో జరగబోయే అలీన దేశాలశిఖరాగ్ర సమావేశంలో సభ్య దేశాలు ఒకటి రెండు దేశాలకు సంబంధించిన కొన్ని సమస్యలపై కంటె సర్వసమాన దేశాలన్నింటికీసంబంధించిన విస్తృతసమస్యలపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు.

చైనాతో సంబంధాలు

చైనాతో సంబంధాల గురించి ప్రధాని ప్రస్తావించి సంబంధాలు మెరుగు కాగలవనే ఇండియా ఆశిస్తున్నదని అన్నారు.

పెకింగ్‌నుంచి సుముఖత వ్యక్తమైందా అన్న ప్రశ్నకు ఆమె సమాధానమిస్తూ, ఇండియా, చైనాల అధికారుల మధ్య సమావేశాలు, సంప్రదింపులలో లోగడ ఉద్రిక్తత తగ్గిందని అన్నారు.

అమెరికాతో ఇండియాకు ఎట్టి వివాదం లేదని ప్రధాని అన్నారు. అయితే ఇండియా పాకిస్తాన్‌లను ఒకే విధంగా చూడడం జరుగుతున్నదని, పాకిస్తాన్‌కు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆయుధాలనుసరఫరాలుచేస్తున్నదని, ఇండియా అమెరికా మధ్య సన్నిహిత స్నేహానికి ఇదే అవరోధంగా వుందని ప్రధాని వివరించారు.

కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా పోరాడడానికి అమెరికా, పాకిస్తాన్‌కు ఆయుధాలిస్తున్నది. కానీ వాటిని ఇండియాపై ఉపయోగించడమే జరిగిందిగాని కమ్యూనిస్టులకు వ్యతిరేకం కాదు అని శ్రీమతి గాంధి అన్నారు.

ఇపుడు మరింత వాస్తవ దృష్టితో పరిస్థితిని గమనించవచ్చు. ఉపఖండంలో శాంతి యుత ప్రగతికి ప్రతి ఒక్కరు ఉద్రిక్తతలను నివారించి, వారు సమస్యలను మేమే పరిష్కరించుకోడానికి తోడ్పడాలనిఅని ఆమె అన్నారు. సోవియెటుయూనియన్‌తో మైత్రీ ఒప్పందం మరేదేశంతో స్నేహ సంబంధాలకు అవరోధం కాదని ఆమెమరొక ప్రశ్నకుసమాధానమిచ్చారు.

స్కాండినేవియా దేశాలకు శ్రీ స్వరణ్ సింగ్ పయనం

న్యూఢిల్లీ, జూన్14: విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ స్కాండినేవియా దేశాలలో పర్యటనకై విమానంలో ఇక్కడి నుంచి బయలుదేరి వెళ్ళారు. ఆయనహెల్సింకి, స్టాక్‌హోమ్, కోపెన్ హాగెన్‌లను సందర్శించి జూన్ 24న ఇక్కడకు తిరిగివస్తారు.

శ్రీ సింగ్ ఈ పర్యటనలో ఆ మూడుదేశాల విదేశాంగ మంత్రులతోను, అధిపతులతోను, ఉభయ దేశాలకు సంబంధించిన సమస్యలపై చర్చలు జరుపుతారు.

శ్రీ సింగ్ వెంట విదేశాంగ శాఖలో సంయుక్త కార్యదర్శులు డాక్టర్ యస్. సిన్హా శ్రీ యస్.కె. సింగ్ కూడా వెళ్ళారు.

ఛలోక్తి - ఛలోక్తి



ఉద్యోగం లేదని కూర్చోకపోతే కరువు నివారణ కార్యకర్తగా మారి చందాలన్నా సేకరించకూడదా?

శ్రీపరీధావి నామ సం॥ర
జ్యేష్ఠ శు॥ పూర్ణిమ
1973 జూన్ 15 శుక్రవారం
పూర్ణిమ రా. 12-36
జ్యేష్ఠ రా. 10-58
వర్జ్యం: లేదు

పరాశక్తి ధ్యేయపరి

విశ్వాతీతమైన శ్రీమాత పరాశక్తి స్వరూపం వరాత్పరుని అనిర్వచనీయ దివ్య సన్నిధిని, అఖండ దివ్యశక్తిని తనలో కుంభిం చుకొని వుంటుంది పరాత్పరునియందు విగాఢంగా దాగియుండి వ్యక్తం కావలసి యున్న సత్యములను తన అఖండ చైతన్యపు వెలుగులోనికి గొనితెచ్చి వాటికొక క్రియాత్మక రూపమును, శరీరోపాధిని సమకూర్చి పెట్టుతుంది.

— శ్రీ అరవిందుడు

ఆంధ్రప్రభ

1973 జూన్ 15, శుక్రవారం

ఉత్తరప్రదేశ్ హెచ్చరిక

ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలనను ప్రవేశ పెట్టక తప్పదని కొంత కాలం క్రితమే స్పష్టమైనప్పటికీనీ కాంగ్రెసు కేంద్ర నాయకత్వం వెంటనే చర్య తీసుకొనక పోవ డానికి అనేక కారణాలున్నట్లు కన్పిస్తుంది. క్రిందటి ఎన్నికల తరువాత రాష్ట్రాలలో ముఖ్య మంత్రులను అధిష్ఠానవర్గం ఎన్నిక చేసిన పద్ధతి సక్రమమైనది కాదని ఆంధ్రప్రదేశ్‌తో ప్రారంభమై వివిధ రాష్ట్రాలలో ఇటీవల జరిగిన సంఘటనలు నిరూపించినవి. ఈ తప్పిదాన్ని అధిష్ఠానవర్గం అంగీక రించలేక పరిస్థితులు విషమించడం ప్రారంభంకాగానే రాష్ట్రపతి పాల నను ప్రవేశ పెట్టడంలేదు. ఆంధ్ర ప్రదేశ్‌లో కేంద్రం జోక్యం కల్పించుకోవలసిన అవసరం ఏర్ప డిన తరువాత రెండు మాసాలకు గాని కాంగ్రెసు కేంద్రనాయకత్వం రాష్ట్రపతిపాలనను విధింపలేదు. అవిధంగానే ఒరిస్సాలోనూ పరి స్థితులు పూర్తిగా విషమించిన తరువాత గాని కేంద్ర ప్రభుత్వం జోక్యం కల్పించుకోలేదు. ఇప్పుడు ఉత్తరప్రదేశ్‌లో కూడా లక్నో విశ్వవిద్యాలయం అర్ధభాగం దగ్ధ మైపోయి, రాష్ట్ర సాయుధ పోలీసు దళాలు తిరుగుబాటు చేసిన తరు వాత గాని రాష్ట్రపతిపాలనను విధిం చక తప్పదనే నిర్ణయానికి అధి ష్ఠాన వర్గం రాకల్గింది.

బీహార్, గుజరాత్, మైసూరు రాష్ట్రాలలోనూ మంత్రివర్గాలు ప్రమాదస్థితిలో పడిపోయినవి. బీహారు ముఖ్యమంత్రి శ్రీ కేదార్ నాథ్ పాండే రాజీనామా ఇవ్వ మని ప్రధాన మంత్రి సలహా ఇవ్వడం వరకూ వచ్చింది. రాష్ట్ర శాసనసభ సమావేశాలు పూర్తి కాగానే ముఖ్యమంత్రి పదవికి శ్రీ పాండే రాజీనామా ఇవ్వ వచ్చును. కాంగ్రెసు పక్షంలో మెజారిటీ లేదని, ప్రధాన మంత్రి ఆదేశం మేరకుపార్టీనాయకత్వాన్ని అంగీకరించినట్లు, శ్రీ పాండే స్పష్టంగా ప్రకటించారు. మైసూరు, గుజరాత్ రాష్ట్రాలలో పరిస్థితులు ఇందుకు భిన్నంగా లేవు. త్వర లోనే ఈ రెండురాష్ట్రాలలోనూ నాయకత్వం మార్పు జరుగ వచ్చును. ఈ పరిణామాలు ఏపీ కాంగ్రెసు ప్రతిష్ఠను గాని, నాయ కుల గౌరవాన్ని గాని ఇనుమడింప చేయడంలేదు.

రాష్ట్రాలలో అత్యధిక మెజారిటీ వుండి కూడా సుస్థిరమైన మంత్రి వర్గాలను ఏర్పాటు చేయలేకుండా వున్న కాంగ్రెసుపార్టీ యందు ప్రజ లకు ఎంతకాలం విశ్వాసం వుంటుం దన్న ప్రశ్న అధిష్ఠానవర్గాన్ని కల వరపెడుతున్నట్లు కన్పించదు. కాంగ్రెసు ముఖ్యమంత్రు లందరిని ప్రధాన మంత్రి స్వయంగా ఎన్నిక చేసి వున్నందున ఈ ముఖ్య మంత్రుల వైఫల్యానికి ప్రధాన మంత్రే బాధ్యత వహింపవలసి వస్తున్నది. ఉత్తరప్రదేశ్‌లో శ్రీ కమలాపతిత్రిపాఠీ ముఖ్యమంత్రి పదవిని స్వీకరించినతరువాత మంత్రి వర్గంలోగాని కాంగ్రెసు సంఘంలో గాని తగాదాలు లేకుండా ఒక్క రోజుకూడా గడవలేదు. శ్రీ త్రిపాఠీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను పరిష్కరింపలేకపోయినారు. చివరికి పదవిని కూడా నిలు పుకోలేక పోయినారు. ముఖ్య మంత్రి బాధ్యతల నిర్వహణకు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధిపట్ల భక్తి వినయ విధేయ తలు కలిగి వుండటం చాలదు. శ్రీమతి ఇందిరాగాంధి విధానా లను అమలుజరపగల సామర్థ్యం, అవినీతికి, పక్షపాతానికి, లంచ గొండి తనానికి అతీతమైన పరి పాలనను సాగింపగల శక్తి అవ సరం. 54 జిల్లాలుగల ఉత్తర ప్రదేశ్‌లో దాదాపు నాల్గింట మూడు వంతుల జిల్లాలు కనీస సదుపాయాలు కూడా నోచుకో లేదు. రాష్ట్రంలోని అన్ని గ్రామా లకు త్రాగు నీరు సౌకర్యాన్ని ఇంతవరకు జరిగిన పద్ధతులలో కల్పించాలంటే రెండున్నర శతా బ్దాల కాలం పడుతుందని ఒకరు అంచనా వేశారు. కాంగ్రెసేతర రాష్ట్రాలలో జరిగినంత అభివృద్ధి కాంగ్రెసు రాష్ట్రాలలో కన్పించడం లేదని కాంగ్రెసు అగ్రనాయకులు కూడా అంగీకరింపవలసి వుంటుంది.

గత అయిదు సంవత్సరాల లోనూ ఉత్తరప్రదేశ్‌లో మూడు పర్యాయములు రాష్ట్రపతి పాల నను విధింపవలసి వచ్చినదంటే ఆ రాష్ట్ర రాజకీయాలు ఎంత అస్థిమితంగా వుంటున్నవో వెల్లడి అవుతున్నది. ఈ దుస్థితికి కాంగ్రెసు పక్షం ఎక్కువ బాధ్యత వహింప వలసి వుంటుంది. రాష్ట్రాలలో పరిపాలన సక్రమంగా లేనప్పుడు, రాజకీయ ప్రతిష్ఠంభన ఏర్పడి నప్పుడు రాష్ట్రపతిపాలనను ప్రవేశ పెట్టడంతోనే కేంద్ర ప్రభుత్వము, కాంగ్రెసు అధిష్ఠాన వర్గము తృప్తి పడుతూ వున్నందున అనలు సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించడంలేదు. ప్రస్తుతం ఉత్తర ప్రదేశ్‌లో ఏర్పడిన అసాధారణ పరిస్థితిమంచి కాంగ్రెసు నాయ కత్వం గ్రహింపవలసిన విషయా లెన్నో వున్నవి. రెండు సంవత్స రాల కాంగ్రెసు పరిపాలనలో జరిగిన అవకతవకలను సర్దుబాటు చేసి, పరిపాలనా యంత్రాంగాన్ని పటిష్ఠం చేయడానికి కొద్దికాలం రాష్ట్రపతిపాలన అవసరమని కేంద్ర ప్రభుత్వం భావించిందంటే కాంగ్రెసు పరిపాలన ఎంత లోప భూయిష్ఠమో వేరే చెప్పనక్క ర్లేదు. కాంగ్రెసు మంత్రివర్గాల కంటే రాష్ట్రపతిపాలన మెరుగన్న భావం ప్రజలలో ఏర్పడితే ఇక పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మను గడకే ప్రమాదం సంభవిస్తుంది. మెజారిటీ వున్న రాష్ట్రాలలో కాంగ్రెసు మంత్రివర్గాలను తొల గించి రాష్ట్రపతిపాలనను విధిం చడం సర్వసాధారణ విషయం అయినప్పుడు ప్రజలు కాంగ్రెసు ప్రభుత్వాలను ఎందుకు ఎన్నుకో వాలి? అధిష్ఠానవర్గం ఈ పరిణా మాలను తేలికగా చూస్తే దేశంలో కాంగ్రెసుకే భవిష్యత్తు లేకుండా పోయే పరిస్థితులు ఏర్పడకతప్పదు.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి గత ఎన్నికలలో పొందిన ప్రజల విశ్వాసాన్ని సార్థకంచేసుకోదలిస్తే రాష్ట్రాలలో కాంగ్రెసు నాయకత్వాలను పూర్తిగా సంస్కరింపవలసి వుంటుంది. రాష్ట్రాలలోని కాంగ్రెసు మంత్రివర్గాలపై ఎక్కువఅజ్మాయిషీ వహించడం అవసరం. కాంగ్రెసు రాష్ట్రాలలో అప్రతిష్ఠపాలైన తరు వాత కేంద్రంలో ఎంతోకాలం వుండలేదు. ఆంధ్రప్రదేశ్, ఉత్తర ప్రదేశ్‌లలో రాష్ట్రపతిపాలనను విధించవలసి వచ్చినందుకు ప్రధాన మంత్రిగాని, కేంద్ర కాంగ్రెసు నాయకులు గాని అంతగా బాధ పడుతున్నట్లు కన్పించదు. ఇది అత్యంత శోచనీయమైన స్థితి. ఈ పరిణామాలకు కేంద్రం కూడా బాధ్యత వహింపవలసి వున్నదనే విషయాన్ని వీరు గ్రహింపక పోవడం విచారకరం. ప్రతి కాంగ్రెసు రాష్ట్రమూ ఒక ఉత్తర ప్రదేశ్ కాకుండా శ్రద్ధ వహింపక పోతే 1976 తర్వాత కాంగ్రెస్ కన్పించకపోవచ్చును.

గోధుమ సేకరణకు బోనస్

1 వ పేజీ తరువాయి

గోధుమ సేకరణకు ప్రోత్సాహకారిగా రాష్ట్రాలకు బోనస్ ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు శ్రీ అహమ్మద్ ఈ సమా వేశంలో ప్రకటించారు.

ఆయా రాష్ట్రాలు సేకరించిన గోధుమల శాతాన్ని బట్టి క్వింటాల్ 1 కి రు. 4 నుంచి 10 వరకు బోనస్ చెల్లించ బడుతుందని ఆయన తెలిపారు. కాని ఆపధకం మిగతా వివ రాలను శ్రీ అహమ్మద్ వెల్లడించలేదు.

వెల్లటూరులో అఖిలభారత చిత్రకళా ప్రదర్శన

పొన్నూరు, జూన్ 14: వెల్లటూరులో నవరంగ్ చిత్రకళా నికేతన్ ఏర్పాటుచేసిన తృతీయ అఖిలభారతబాలలచిత్రకళాప్రదర్శనల కు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎం. వి. వెంకట రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. రేఖాచిత్రాలు, వర్ణ చిత్రాలు వేయడంలో బాలబాలికలు సృజనాత్మకశక్తి పెంపొందాలని ఆయనఅన్నారు.

శ్రీ సి. ఎస్. ఎన్. పట్నాయక్ అధ్యక్షత వహించారు. శ్రీమతి తులశమ్మ వెంకటరెడ్డి సావనీరును విడుదల చేశారు. నికేతన్ కార్య దర్శి శ్రీ వెల్లటూరి పూర్ణానందశర్మ 15 వందల చిత్రాలు ఈ ప్రదర్శనకు వచ్చాయనీ 750 మంది బాలబాలికలు పాల్గొనాలనీ వెల్లడించారు.

ఉత్తమచిత్రాలకు నూరింటికి బహుమతులు 300ల మెరిట్ సర్టిఫికెట్లు ఇస్తారు. శ్రీ కోటేశ్వరరావు — నికేతన్ అధ్యక్షుడు స్వాగతం చెప్పారు. మ. వి.

అమూల్య విగ్రహాల అపహరణ

దక్షిణాదిలో హెచ్చిన వైనం

కలకత్తా, జూన్ 14: దక్షిణ భారతదేశం లోని దేవాలయాల నుండి దాదాపు 117 అమూల్య విగ్రహాలు తస్కరించ బడ్డట్లు పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ చంద్ర మవులి తెలియజేశారు. వీటిలో 50 విగ్రహా లను తిరిగి రాబట్టుకో గలిగామని చెప్పారు. కలకత్తా విమానాశ్రయంలో చిక్కుకుపోయిన నటరాజస్వామి విగ్రహాన్ని గురించి విచారించేం దుకు శ్రీ చంద్రమవులి యిక్కడికి వచ్చారు. తమిళనాడులో 11,000 ప్రైవేటు యాజ మాన్యంలోనూ, 11,000 ప్రభుత్వ యాజ మాన్యంలోనూ దేవాలయాలు ఉన్నాయని అన్నారు. ఇతరదేశాలకు దొంగనాటుగా విగ్ర హాల చేరవేతను అరికట్టేందుకు ఢిల్లీ, కలకత్తా, మద్రాసు, బొంబాయి నగరాల్లో గట్టి బందో బస్తు ఏర్పాట్లు జరిగాయని కూడా చెప్పారు.

దేశంలో వినోద యాత్రికుల రాక

ఢిల్లీకి ప్రథమ స్థానం

న్యూఢిల్లీ, జూన్ 14: 1972లో భారత దేశంలోకి సగటున ప్రతిరోజూ 937మంది వినోద యాత్రికులు వచ్చేవారు. సంవత్సరానికి 41,955 మంది వంతున అభివృద్ధి జరుగు తున్నది. 1971 డిసెంబర్ యుద్ధానంతరం కొంత తగ్గుదల కన్పిస్తోంది. 1972 సెప్టెం బర్ తర్వాత25.5శాతం అభివృద్ధి చెందింది. అమెరికా, యూరోపు, జపాన్, ఆస్ట్రేలియాల నుండి వచ్చేవారు 68 శాతంవరకు ఉంటారు. విదేశయాత్రికులకు ముఖ్యద్వారమైన బొం బాయి ద్వితీయ స్థానంలోకి పోయింది. ఢిల్లీ 34.1శాతం మందిని, బొంబయి 33.3 శాతం మందిని, 9 శాతం మందిని మద్రాసు, 8.5 శాతం మందిని కలకత్తా దిగుమతి చేస్తాయి. టూరిస్టులు తిరుచినాపల్లికి ఎక్కు వగా రావటం జరిగింది. తర్వాత స్థానాల్లో కల కత్తా, ఢిల్లీ, బొంబాయి, మద్రాసువస్తాయి.

కొంతేరులో నాటికలపోటీలు

పాలకొల్లు, జూన్ 14: పశ్చిమ గోదావరి జిల్లా, నర్సాపురం తాలూకాకొంతేరు గ్రామంలో యూత్‌క్లబ్ వారి ఆధ్వర్యాన ఆగస్టు నెలలో నాటిక పోటీలు నిర్వహించ బడతాయి. 1973 జూలై 10వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరింప బడతాయి. పాల్గొనదలచిన నాటక సమాజాల వారు ఈ క్రింది చిరునామాకు వ్రాసి వివరాలు పొందవచ్చును.

శ్రీ కర్రా సాంబమూర్తి, అధ్యక్షుడు, యూత్ క్లబ్, కొంతేరు, వయా, పాలకొల్లు. మ. వి.

మైసూరులో రేషనింగ్ అమలుకు యోచన

బెంగుళూరు, జూన్ 14: మైసూరులో వచ్చే సెప్టెంబర్ నుంచి చట్టబద్ధమైన రేషనింగ్ అమలుపరిచే విషయాన్ని గురించి తీవ్రంగా యోచిస్తున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అర్స్ నిన్న ఇక్కడ అన్నారు. మైసూ రులో అప్పటికి ఆహారధాన్యాల టోకువ్యాపారం ప్రభుత్వ పరంకాగలదు. రేషనింగ్ ప్రధాన నగరాలకు మాత్రమే వర్తించ గలదని శ్రీ అర్స్ అన్నారు.

ధర్నాకు మైసూరు ప్రతిపక్ష నాయకుల నిర్ణయం

బెంగుళూరు, జూన్ 14: ప్రభుత్వ సంస్థ లపై కమిటీ నివేదికను చర్చించే నిమిత్తం అసెంబ్లీ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్న తమకోర్కెను ప్రభుత్వదృష్టికి తీసుకురావడానికి జూన్ 20 వ తేదీన ముఖ్య మంత్రి శ్రీ దేవరాజ అర్స్ అధికార నివాస భవనం ముందు ధర్నా జరపడానికి మైసూరు అసెంబ్లీలోని ప్రతిపక్షాల నాయకులు నిర్ణ యించారు.

జూలైలో పాక్ సెనేట్ ఎన్నికలు

రావల్పిండి, జూన్ 14: పాకిస్తాన్‌లోని నాలుగ రాష్ట్రాల సెనెటర్లకు ఎన్నికలు జూలై 4—10 తేదీ మధ్యలో జరుగుతా యని పాకిస్తాన్ ఎన్నికల చీఫ్ కమిషనర్ ప్రక టించారు.

గ్రామసీమలలో సాహిత్య చైతన్యం కలిగించాలి

మోటూరు ఆదర్శసాంస్కృతికసమాఖ్య వార్షిక సభలో డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఉద్బోధ

గుడివాడ, జూన్ 14: "సాహిత్యం కేవలం పండితులకేగాక, అనేక అంతస్థులుగా నున్న అన్ని రకాల ప్రజలకూ అర్థమయ్యే రీతులలో అన్ని రకాలసాహిత్యాన్ని వ్రాయనివ్వాలని, సాహి త్యంలో ఆముక్త మాల్యదం ఎలా అవసరమో, అలాగే ఎంకి పాటలు కూడా అవసరమంటూ గ్రామాలలో సాహిత్య చైతన్యం కల్గించవలసి నదిగా 13వ తేదీ ఉదయం ఇక్కడకు అయిదు మైళ్లలోనున్న మోటూరు గ్రామంలో ఆదర్శ సాంస్కృతిక సమాఖ్య ద్వితీయవార్షి కోత్సవ సభకు అధ్యక్షతవహిస్తూ ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఉద్బోధించారు.

సాహిత్యం 20వ శతాబ్దంలో చాలావిస్తృతమై నదంటూ గత 50 60 సంవత్సరాల నాటి సాహిత్యమునకు, నేటి సాహిత్యమునకు ఎంతో మార్పు కన్పిస్తున్నదన్నారు. ఊహించని మార్పులు నేటిసంఘంలో వచ్చినట్లే, సాహిత్య రంగం నేడు శాఖోపశాఖలుగా విస్తరిల్లు తున్నదన్నారు. సాహిత్యమునందభిలాష పట్టణ వాసులకేగాక, గ్రామ సీమలందలి ప్రజలకు కూడ కలిగించాలని, అందుకు ఆదర్శ సాంస్కృ తిక సమాఖ్యలాంటి స్వచ్ఛంద సంస్థలు ముం దుకు వచ్చి కృషి చేయాలన్నారు. అందుకోలేని ఆదర్శాలు పెట్టుకోకుండా అందుకో గల్గిన రీతిలో కృషి చేయవలసినదిగా సమాఖ్య నిర్వా హకులను ఆయన కోరారు.

ఆంధ్రుల వెనుకబడిన తనం

ఆంధ్రులు అన్ని రంగాలలో వెనుక బడి వున్నారంటూ డాక్టర్ గోపాలరెడ్డి ఇలాఅన్నారు: ఇతర ప్రాంతాల వారితో పోల్చిచూస్తే ఆంధ్రులు ఇంకా ముందడుగు వేస్తున్నట్లు కాదు. 1953 లోనే మనం ఆంధ్రరాష్ట్రం కావాలని కోరాము. కాని నేటికి ఎంతమంది ఆంధ్రులు ఐ. ఎ. ఎస్.లు ఉన్నారూ అని చూచుకొంటే చాల తక్కువ. అలాగే ఆలిండియా సర్వీసులలో కూడానూ!

సైన్సు, సాహిత్యం, సంగీతం, భరతనాట్యప ము నగు అనేకరంగాలలో కూడ మనంవెనుక బడి వున్నాము. పారిశ్రామిక రంగంలో మీద వెనుక బడిన తనమే కనబడుతున్నది. వ్యవ సాయ రంగంలోముందున్నా మనుకుంటే మన కంటెంపంజాబ్ ముందున్నది. ఎకరాకువెయ్యి రూపాయలు ఆదాయంరాకపోతే వ్యవసాయమే కాదంటారు పంజాబీలు. అన్ని హేతువాదాలు, మహాల వాదాలకు ఆలవాలమైన ఉత్తరప్రదేశ్ వారు కూడ అన్ని రంగాలలో ముందడుగు వేస్తున్నారు. ఆంధ్రులు బాగా కృషి చేసి యావద్భారతంలో దుందుభులు మ్రోగిం చాలని ఆకాంక్షిస్తున్నామంటూ ఇది సంకుచిత తత్వంతో గాక, జాతీయ భావంతో చెప్పుతున్నా మన్నారు డాక్టర్ గోపాలరెడ్డి.

తొలుత సమాఖ్య అధ్యక్షుడు డాక్టరు జి. లింగేశ్వరరావు స్వాగతం చెపుతూ గతరెండేం డ్లుగ సమాఖ్య జరిపిన సాహిత్య కృషిని వివ రించి, సాహిత్య అకాడమీకి అనుబంధసంస్థగా సమాఖ్యను గుర్తించవలసినదిగా కోరారు.

శాసన మండలి సభ్యుడు ఘంటా కృష్ణమూర్తి మాట్లాడుతూ రాజకీయ, సాహిత్యరంగాలలో డాక్టరు గోపాలరెడ్డి సేవాను రక్తిని ప్రసంసిస్తూ మహావ్యక్తిగా అభివర్ణిం చారు. సాంస్కృతిక సమాఖ్య అభివృద్ధికి తనుతోడ్పాటు లభించగలదన్నారు.

శ్రీ గుడ్లవల్లేటి వెంకటపతిరావు ప్రసంగిస్తూ సాహిత్య అకాడమీవారుప్రాచ్య లిఖిత గ్రంథాలనన్నిటిని సేకరించి పరిశోధన చేయుటకు అవకాశం కలుగ జేయాలన్నారు. సాహిత్య అకాడమీ ప్రచురించిన గ్రంథాలను విరివిగా ప్రచురించి అన్ని గ్రంథాలయాలకు సరఫరా చేయాలన్నారు. ముఖ్య జిల్లా కేంద్రా లలో అకాడమీ శాఖలను ఏర్పాటు చేయా లని కోరారు. శ్రీ ఎ. పూర్ణచంద్రరావు మాట్లాడుతూ హేతువాదాన్ని అలవర్చుకో నంతకాలం ఎంత సాంస్కృతికంగా ముంద డుగు వేసినా వృథాయే నన్నారు. కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి కె. సుగుణ, శ్రీ తుర్లపాటి కుటుంబరావు, డాక్టర్ టి. వెంక టేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు.

తొలుత డాక్టరు జి.లింగేశ్వరరావు సమాఖ్య తరఫున డాక్టరు గోపాలరెడ్డికి సన్మానపత్రం సమర్పించారు. శ్రీ జర్. వి. కాంబరం పద్య రత్నాలు చదివారు. సమాఖ్య ఉపాధ్యక్షులు శ్రీ విన్నకోట వెంకటసుబ్బా రావు వందన సమ ర్పణ చేశారు. (మ. వి.)

చేనేత సహకార సంఘాల రిట్ పిటిషన్‌లు

విచారణకు హైకోర్టు ఆమోదం

హైదరాబాద్, జూన్ 14: ఆంధ్ర చేనేత సహకార సంఘానికి, హైదరాబాద్ కేంద్ర చేనేత సహకార సంఘానికి మేనేజింగ్ డైరెక్ట ర్లను నియమిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువును సవాలు చేస్తూ, పై రెండు సంఘాలు దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ల విచారణకు హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ రామచంద్రరావు నిన్న ఆమోదించారు.

హైదరాబాద్, జూన్ 14: ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు "ఈ విభాగంలోని ఆసుపత్రు లలో పనిచేస్తున్న వైద్య వుద్యోగుల జీతాల స్కేళ్ళను సవరించాలని కోరుతూ, గవర్నర్, సలహాదారు శ్రీ వి. కె. రావుకు విజ్ఞప్తి చేశారు.

గుడివాడ తాలూకా జై ఆంధ్ర ఫ్రంట్ కార్యవర్గం

గుడివాడ, జూన్ 14: గుడివాడ కవిరాజ కళాభవనంలో శ్రీ పెద్యోటి వెంకట్రావు అధ్యక్షతన జూన్ 10న జరిగిన సమావేశంలో ఈ క్రింది వారిని గుడివాడ తాలూకా జై ఆంధ్ర ఫ్రంట్ కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: శ్రీ కంచర్ల లక్ష్మణస్వామి, ఉపాధ్యక్షులు: శ్రీకూనాతి వెంకటస్వామి, శ్రీ ఉప్పలపాటి వీరభద్రరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ పర్వతనేని వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి: శ్రీబొప్పూడి శ్రీమన్నారాయణ, కోశాధికారి: ఈడ్పుగంటి లింగయ్య.

మిగతా కార్యవర్గసభ్యులను కో ఆప్ట్ చేసుకోవడానికి పై కార్యవర్గానికి అధికార మివ్వడమైంది. (మ. వి)

విశాఖలో బియ్యం ధర పెరుగుదల

విశాఖపట్నం, జూన్ 14: గత కొద్దిరోజు లుగా ఇక్కడ బియ్యం ధరలు తిరిగి పెరుగు తున్నాయి. క్వింటాలు బియ్యం ధర స్వేచ్ఛా మార్కెట్‌లో రు. 3, 4 పెరిగాయి.

టోకువర్తకుల సంఘం అధ్యక్షుడు శ్రీ జి. వి. వరదరాజులు— కేరళకు బియ్యం ఎగుమతిని గురించి వచ్చే వార్తలు ఈ పెరుగుదలకు కారణమని అన్నారు.

5 వేల టన్నుల బియ్యం విశాఖజిల్లాకు త్వరలో రాగలవని క్వింటాలు రు 140 కి అమ్మడానికి పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరు అంగీకరించారని జిల్లా సప్లయి అధికారిచెప్పారు.

సెనేటు సభ్యునికి గాయాలు

విశాఖపట్నం, జూన్ 14: గోపాలపట్నం వద్ద గల ఒక ప్లాంట్‌లో పరికరాలను పరిశో ధన జరుపుతుండగా సల్ఫ్యూరిక్ యాసిడ్, ఆల్కహాల్ ప్రవహించేగొట్టం పగిలినందున ఆంధ్రయూనివర్సిటీ సెనేటర్ శ్రీ వాసిరెడ్డి వెంకటప్పయ్య, శ్రీ ఎన్. ఎన్. ప్రకాశరావు అనే యిరువురికి తీవ్రంగా గాయాలు తగి లాయి. వారినికింగ్‌జార్జి ఆస్పత్రిలో చేర్చారు.

టెహరాన్, జూన్ 14: ఆరుగురు మార్క్సిస్టు—లెనినిస్టు గెరిల్లాలను కాల్చి చంపాలని సైనిక న్యాయస్థానం గతరాత్రి తీర్పు యిచ్చింది. మరొక గెరిల్లా స్త్రీ అయినందున ఆమెకు 10 సంవత్సరాల పాటు ఏకాంతవాస శిక్షను విధిస్తూ ఈ న్యాయ స్థానం తీర్పు యిచ్చింది.

యు. పి. లో ఎన్నికల వాయిదా ప్రసక్తి లేదు

ప్రస్తుత పరిస్థితిలో రాష్ట్రపతి పాలన తప్ప గత్యంతరం లేదని శ్రీ త్రిపాఠీ సమర్థన

లక్నో, జూన్ 14: ఉత్తరప్రదేశ్‌లో సాయుధ పోలీసుదళాల తిరుగుబాటుచర్యల ఫలితంగా, వారిలో క్రమశిక్షణా రాహిత్యం ఫలితంగా ఏర్పడిన అత్యవసరపరిస్థితిని చక్క దిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ఉత్తరప్రదేశ్ పరిపాలనను స్వీకరించగోరిందని శ్రీ కమలా పతి త్రిపాఠి పత్రికలకు విడుదలచేసిన ప్రక టనలో తెలియజేశారు.

ఈ క్లిష్టపరిస్థితుల్లో తక్షణచర్యలు అవ సరమని భావించామనీ, రాష్ట్రంలో అనా వృష్టి వల్ల క్షామపరిస్థితులు ఏర్పడ్డాయనీ, నిత్యావసరవస్తువుల కొరత ఏర్పడిందనీ, విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడిందనీ, ఈ పరిస్థి తుల్లో ప్రభుత్వం చేతనైనంతవరకు కృషి చేసిందనీ, అయినప్పటికీ కేంద్రప్రభుత్వసహకార ధ్యంలో వీటికి సరైన పరిష్కారం లభించ గలదని భావించామనీ చెప్పారు.

శ్రీ త్రిపాఠి పత్రికలవారితో మాట్లా డుతూ వచ్చేసంవత్సరం ఎన్నికలు వాయిదా పడే ప్రశ్న లేదన్నారు. రాష్ట్రపతి పాలన తమ రాష్ట్రంలో ఎన్నాళ్లు ఉంటుందో చెప్పలేమనీ, మెజారిటీపార్టీ నాయకుడు రాజీనామా చేసినప్పుడు, మరోపక్షం ప్రభు త్వాన్ని స్థాపించలేనప్పుడు రాష్ట్రపతి పాలన వస్తుందని దీనిలో న్యాయసంబంధమైన వాటిని న్యాయనిపుణులు పరిశీలించాలని చెప్పారు. తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కార్యక్రమాలను అమలుజరిపిందనీ చెప్పారు. తామువివిధ జిల్లాలలో పర్యటించి కాంగ్రెస్ సంస్థను సంఘటితపరుస్తామనీ, వ్యవస్థలో కొన్నిమార్పులు జరిగినా పార్టీ అధ్యక్ష పదవిలో మార్పురాదని చెప్పారు.

శ్రీ మహావీర్ త్యాగి విమర్శ

మద్రాసు, జూన్ 14: రాష్ట్రాలలో ముఖ్యమంత్రులను 'నామినేట్' చేసే పద్ధతి ప్రతిచోటా విఫలమైనప్పటికీ ప్రధాని ఇంకా ఆ పద్ధతినే అనుసరిస్తున్నారని రాజ్యసభలోని పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ మహావీర్‌త్యాగి విమర్శించారు.

రాజ్యాంగంలో రాష్ట్రపతి పాలనకు సంబం ధించినఅంశం ఒకరాష్ట్రంలోనిఅధికారపక్షంలో ముఖ్యమంత్రి ఎన్నిక గురించి ఆయన మంత్రివర సహచరుల ఎని క గురించి వచ్చిన వివాదాలను సర్దుబాటు చేసుకొనడానికిగాను వీలు కలిగించే టందుకు ఏర్పరచినట్టిది కాదని ఆయన నేడిక్కడ చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన తమ ప్రకటనలో యు. పి. ని గురించి పరోక్షంగా ప్రస్తావిం చారు.

ఉత్తర ప్రదేశ్‌లో మంత్రివర్గం రాజీ నామా చేయడంలోనూ, అక్కడ రాష్ట్రపతి పాలన విధించడంలోనూ— కాంగ్రెసుపార్టీ దేశ శ్రేయస్సు, ప్రజల శ్రేయస్సును దృష్టిలో వుంచుకుని ప్రవర్తించిందేకాని సంకుచితమైన పార్టీ ప్రయోజనాలను దృష్టిలో వుంచు కుని వ్యవహరించలేదని ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ముగ్గురు కాంగ్రెసు ఎం. పి. లు శ్రీయుతులు ఆర్. కె. సిన్హా, హర్షదేవ్ మాలవ్యా, నరసింగ నారాయణపాండేలు నేడిక్కడ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

యు. పి. లో ఎన్నికలుకేవలం కొద్దినెల లోనే జరుగనున్నందున— అక్కడి కాంగ్రెసు వాదులపై యిప్పుడు 'గొప్ప బాధ్యత వున్నదని వారు పార్టీలోకి చొచ్చుకు వచ్చిన "ఆకాశవాదులను" "ఏరివేయాలని వారు ఉద్బోధించారు.

జనసంఘ్, పాతకాంగ్రెస్ నాయకుల విమర్శ

న్యూఢిల్లీ, జూన్ 14 ఉత్తర ప్రదేశ్ శాసన సభను తక్షణమే రద్దుచేసి సాధ్యమైనంత త్వరలో తిరిగి ఎన్నికలు జరపాలని జనసంఘం, సోషలిస్టు, సంయుక్త సోషలిస్టు పార్టీలు, ముస్లిం మజ్లిస్ నిన్న కోరినాయి.

శ్రీ అద్వానీ విమర్శ

యు. పి. లోకాంగ్రెసు పార్టీలో ఏర్పడిన సంక్షోభాన్ని పరిష్కరించడం కొరకు రాష్ట్ర పతి అధికారాలను కేంద్రం దుర్వినియోగం చేస్తున్నదని జనసంఘం అధ్యక్షుడు శ్రీ ఎల్. కె. అద్వానీ నిన్న విమర్శించారు. రాష్ట్ర శాసనసభను తక్షణమే రద్దుచేసి తిరిగి త్వరలో ఎన్నికలు జరుపాలని ఆయన కోరారు.

కేంద్రంలో అధికారంలోవున్న ప్రభుత్వం తన పార్టీ ప్రయోజనాలకొరకు యు. పి. లోనే కాక, వివిధ రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన విధించిందని, ఇది ప్రజాస్వామ్యానికే ప్రమాద కరమని పాత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సాదిక్ ఆలీ విమర్శించారు.

యు. పి. అసెంబ్లీ రద్దుకు సోషలిస్టుపార్టీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 14: ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీని రద్దుచేసి అక్టోబరు నాటికి తిరిగి తాజాగా ఎన్నికలు జరపాలని సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సురేంద్ర మోహన్ నిన్న కోరారు.

యు. పి. మంత్రివర్గం రాజీనామా చేయడంవల్ల, త్రిపాఠి పాలనపై వచ్చిన అసమర్థత, అవినీతి ఆరోపణలు బుజువైనా యని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అసెంబ్లీని రద్దుచేయకపోతే అనేకమైన రాజకీయ ఎత్తుగడలకు అది అవకాశం కలి గిస్తుందని ఆయన అన్నారు.

గూఢచారి కారిగిన్ విలియమ్సన్, అర్చి గుడ్విన్

లేఖలు:

విషాదకర పరిస్థితిలో విశాఖ విద్యార్థి మరణం

ఆర్యా,

స్థానిక మిసెస్ఏ.వి.ఎన్.కళాశాలలో జూనియర్ ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థి జూన్ 4 వ తేదీన ఫిజిక్సు లేబరేటరీలో పరిశోధన చేస్తూ విషాదమరణం పాలయ్యాడు. పరిశో ధన జరుపుతుండగా కిరోసిన్ బున్‌సెన్ బర్న ర్‌కు తగిలి మంటలులేచి ఆ విద్యార్థిశరీరాన్ని కాల్చడం జరిగింది. ఒక ప్రక్క విద్యార్థి మంటలలో చిక్కుకుని బాధపడుతుండగా, మరోప్రక్క అధ్యాపకులు, ప్రిన్సిపాల్ కోసం పరిగెత్తడం రోం తగులబడుతుంటే నీరో ఫిడేలు వాయించిన చందంగా వుంది.

అక్కడున్న విద్యార్థుల్లో ఎవరూ కూడా అతణ్ణి రక్షించే ప్రయత్నం చేయలేదు. ఒక ఉజ్వల భవిష్యత్తుగల బాలుడు తగలబడి పోతుంటే చూస్తూ నిల్చబడటం ఎంత ఘోరం. ప్రిన్సిపాల్ ఫైర్ సర్వీసు వారికి కబురు చేయగ వారు వచ్చి ఆతణ్ణి ఇసుకలో దొర్లించి(కొందరు చేసినట్లుగా నీళ్లు దిమ్మరించకుండా) ప్రాథ మిక చికిత్స చేసిన తర్వాత ఆస్పత్రిలో చేర్చారు. అయితే, కొన్ని గంటల తరువాత అతడు మరణించాడు. ఈ సందర్భంలో కాలేజి యాజ మాన్యం లేబొరేటరీలలో ఫైర్ బకెట్లను ఎందుకు పెట్టలేదని ప్రశ్నిస్తున్నాను. విద్యా సంస్థల్లో ఈవిధంగా బాలబాలికలుదుర్మరణాలు చెందరని గ్యారంటీ ఏమిటి ? వీరికి అవసర మైన కనీస భద్రతా చర్యలు ఎందుకు తీసు కోరు ? వేయి సంతాప సభలు గానీ, వేలాది రూపాయల విరాళాలు గానీ ఆ బాలుని తల్లి దండ్రులకు మనశ్శాంతిని చేకూరుస్తాయా ?

విద్యార్థిలోకమంతా ఒకటిగా నిలిచి కళా శాలల పాలకవర్గంవారు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని కోరాలి. వారు కాలేజీల్లో పని చేస్తున్నప్పుడు కావలసిన కనీస రక్షణలు సమ కూర్చాలి. విషాదమూ, లజ్జాకరమూ అయిన ఈ సంఘటన అందరికీ ఒక హెచ్చరిక కావాలి.

డి. జి. పట్నాయక్,
చార్టర్డ్ ఇంజనీర్.,
విశాఖపట్నం—4

ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాద పరిస్థితి

ఆర్యా, ఇటీవల సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయాధిపతిగా ముగ్గురు న్యాయాధిపతుల సీనియారిటీని త్రోసిపుచ్చి శ్రీ రే గారిని నియ మించుట వల్ల, ఇందిరా ప్రభుత్వము తనకు గల అత్యధిక సంఖ్యతో దినదినము నియంతృ త్వము వైపు పయనించుచున్నదని మరొకసారి ఋజువగుచున్నది, ప్రస్తుత యంత్రాంగ ములో సీనియారిటీ ఒక్కటే ప్రమోష న్లకు సరియైన పద్ధతి. లేనిచో, ప్రమోషన్లు రాజకీయమగును. తత్ఫలితముగా అధికార ములో నున్న రాజకీయ వాదుల అడుగులకు న్యాయాధిపతులు కూడ మడుగులొత్తు ప్రమాదము గలదు.

సామర్థ్యమును బట్టి ప్రమోషను జరుగు నని చెప్పు సిద్ధాంతము పైకి బాగుగనే కన్పించును. దానిని నిర్ణయించు వారెవరు? కోర్టులలో అనేక వ్యాజ్యములలో ఒక పార్టీగా వున్న ప్రభుత్వము ఎట్టి పరిస్థితుల్లోనూ న్యాయాధిపతుల సామర్థ్యమును నిర్ణయించు టకు అర్హమైనది గాదు. మన దేశములో అట్లు సామర్థ్యమును నిర్ణయించు నిష్పక్ష పాతమైన యంత్రాంగం లేదు.

ప్రధాని మంత్రి గారి మరొక నినాదము ఏమంటే ఆమె చర్య వల్ల పేదలకు న్యాయ స్థానాలు అందుబాటులోకి వస్తాయని. ఇది పేదలను వంచించటం మాత్రమే. శ్రీ రే గాని మరొకరు గాని, మరొకరు గాని ప్రధాని న్యాయాధిపతి అయినంత మాత్రాన పేద లకు న్యాయాలయాల్లో ఏమీ మేలు జరు గదు. ఇటీవల మిగిలిన అన్ని అత్యవసర వస్తు వుల వలెనే న్యాయము కూడా పేదలకు అందకుండా పోయింది. నాకు తెలిసినంత వరకు ప్రపంచములో ఏ దేశములోను కోర్టు ఫీజు లేదు. మన దేశంలో మాత్రం కోర్టు ఖర్చులు వ్యాజ్యపు విలువను కూడా దాటుతూ వుంటాయి. ఈ బరువును తగ్గించుటకు ప్రభుత్వము యింతవరకు ఈషణ్మాత్రమైనా ఎనిచేయలేదు.

ప్రభుత్వం దినదినం పెరుగుచున్న ధర లను అదుపులోనికి తేలేకపోయింది. నూనెలు, వస్త్రాలు సంగతి దేవుడెరుగు. ముతక బియ్యం, గోధుమలు కూడా సామాన్యుల కందుబాటులో లేకుండా పోయినాయి. రేషను షాపుల దగ్గర తుపాకీ కాల్పులు జరగటం, అనేకులు మర ణించటం లాంటి హృదయవిదారకకరమైన వార్తలు కూడా వింటున్నాం. ప్రభుత్వం చేసే పనులన్నీ పేదలకొరకే అనే హక్కు ప్రభుత్వానికి వున్నదా? ఆ నినాదం కేవలం ప్రజలను మోసం చేసి వీలైనంత కాలం అధికారములో వుండటానికి మాత్రమే ధ్యేయ బడుతూంది. సుప్రీమ్‌కోర్టు న్యాయాధిపతి నియామకంలో సీనియారిటని త్రోసిపుచ్చ టం కూడా పేద ప్రజల కొరకేనని ప్రధాని ఈ రోజు చెబుతుండటం కేవలం తన నియంతృత్వ పోకడలను కప్పిపుచ్చుకోటానికేనని ప్రజాస్వామిక వాదులు గమనించాలి. ఈ ప్రమాదాన్ని యావత్ప్రజానీకం గుర్తించి మేల్కొనవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

కొడాలి దామోదరయ్య,
విజయవాడ.

రాజోలు తాలూకా గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరాలో యిబ్బందులు

ఆర్యా! రాజోలు తాలూకాలోని గ్రామాల విద్యుచ్ఛక్తి సరఫరా వివిధ తరగతుల వారికి అసంతృప్తిని కలిగిస్తున్నది. ప్రత్యేకాంధ్రో ద్యమం సమయంలో సంభవించివుండని, విద్యుచ్ఛక్తి కొరత కారణంగా అవలంబించ బడుతున్న విధానములు యిబ్బందులకు గురిచేస్తున్నవనుటకు సంశయము లేదు. క్రమపద్ధతిని పాటించక అన్ని తరహాల వారికీ అననుకూలముగా వుండేటట్లు సరా ఫరా చేయబడుతున్నదనే భావం సర్వత్రా ఏర్పడి వున్నది. తాలూకా కేంద్ర గ్రామమైన రాజోలుకు, మరికొన్ని గ్రామాలకు సాయం కాలం 6 గంటల నుండి అర్ధరాత్రి గం.12 వరకూ విద్యుచ్ఛక్తి సరఫరా జరుగుతున్నది.

ఏలు గ్రామాలకు రాత్రి గం.10లు మొదలు ఉదయం గం.6ల వరకూ అంద జేయబడుతున్నది. ఆగినవ్యవధి—సమయమూ కానందు వల్ల ఈ విధానము సద్వినియోగము కావడం లేదన్న సంశయము ప్రబలముగా వున్నది. వ్యవసాయపు పనులకు అవసరమయ్యే సరఫరాకిది సమయము కాదు.

ప్రత్యేకాంధ్రోద్యమం ప్రశాంత పరిస్థితికి రావడం వల్ల కొందరికి కొన్ని సరిక్రొత్త పరిస్థితులు తటస్థించి వున్నవి. ముఖ్యంగా ఐదు మాసములు విద్యాలయములకు బహిష్కరించిన విద్యార్థులు పరీక్షలకు సన్నా యత్తమగుటకై అధ్యయనములో నిమగ్నులై కావలసిన అవసరం ఏర్పడివున్నది. పేదుకుపోయిన పనిని సకాలంలో తీర్చే దీపికొనవలసిన కర్తవ్య నిర్వహణలో ఎన్.జి.ఒ.లు వున్నారు.

బహుముఖ ప్రజాపనరములు దృష్ట్యా రాజోలు తాలూకా గ్రామాల విద్యు చ్ఛక్తి సరఫరా వేళలలో మార్పు తీసికొని రావలసిన అవసరమెంతయినా వున్నది, జనరేటర్లు వేసి సినిమా ప్రదర్శనలకు కూడా హెచ్చు కొన్ని అంక్షలకు లోబడి అయినా విద్యు చ్ఛక్తిని వినియోగించుకొనవలసి వున్నది. అందువల్ల అన్ని తరహాల వారికీ సంతృప్తి కలిగే విధముగా విద్యుచ్ఛక్తి శాఖకుగల యిత్తర అడ్డంకులను సరిచూచుకొని సా. గం. 6 నుండి ఉ. గం. 5ల వరకూ విద్యుచ్ఛక్తి సర ఫరా చేయించమని విన్నవిస్తున్నాను.

గోపరాజు సుందరరావు, రాజోలు.

కొత్తగూడెంలో దొంగతనాలు

కొత్తగూడెం, జూన్ 13: కొత్తగూ డెంలో దొంగలబెడద విస్తారంగా వున్నది. నిద్రపోతున్న ఆడవారివద్దనుండి నగలు తెంచుకుపోవడం, ఒంటరిగా సినిమా విడిచి పెట్టినతర్వాత ఇండ్లకుపోయే ఆడవారివద్ద నుండి నగలు దొంగిలించడం, ఇంటితాళాలు బద్దలుకొట్టి దొంగతనాలు చేయడం, బస్సులవద్ద జేబులు కొట్టడం ఇక్కడ దొంగ లకు పరిపాటిఅయింది.

సత్యనారాయణ రైసు అండ్ జనరల్ మర్చంటు దుకాణంలో ఒక దొంగ గోడకు కన్నంవేసి ఈ నెల 10వ తేదీన రు.700లు రొక్కం ఎత్తుకుపోయాడు. ఈ దుకాణం బాబూ కాంపు ఏరియాలో వుంది. ఎస్. ఐ. తిరుపతిరెడ్డి దర్యాప్తు చేస్తున్నారు. (మ.వి)

తాడేపల్లిగూడెంలో నీడి ఎద్దడి

తాడేపల్లిగూడెం, జూన్ 14: తాడేపల్లి గూడెంలో గత రెండురోజుల నుండనీటికరువు ఏర్పడింది. ఇళ్లల్లో ఉండే బావులలో నీరు యింకి పోయింది. మున్సిపల్ చెరువులలోనీరు కూడా అయిపోవస్తున్నది.జూన్ 15వ తేదీ నాటికి ఏలూరు కాలువ తెరిచినా పక్షంలో ప్రజలు అనేక యిబ్బందులకులోనుకావలసి వస్తుందని భయపడుతున్నారు. పట్టణంలోని వారు ఎక్కువధబ్బులు యివ్వడానికి సిద్ధ పడినాకూడా, బండ్లమీద నీరు తెచ్చేవారు నీరు సరఫరా చేయలేకుండా వున్నారు.

(మ.వి.)

వియత్నాం శాంతి సంధి అమలుకు కొత్త చర్యలు

పారిస్‌లో ఒప్పందంపై సంతకాలు; 14 అంశాలతో సంయుక్త ప్రకటన

పారిస్, జూన్ 14: వియత్నాం శాంతి ఒప్పందాన్ని పకడ్బందీగా అమలు జరపడానికై అమెరికా, ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాం, దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వం నిన్న ఒక కొత్త ఒప్పందంపై సంతకాలు చేశాయి.

అమెరికా తరఫున శ్రీ నిక్సన్ సలహాదారు శ్రీ హెన్రీ కీసింగర్ ఒప్పందంపై సంతకం చేశారు. ఈ నూతన ఒప్పందంపట్ల సైగాన్ ప్రభుత్వం తెలిపిన అభ్యంతరాలను అమెరికా త్రోసిపుచ్చింది. ఉత్తర వియత్నాం తరఫున శ్రీ డక్‌థో, దక్షిణ వియత్నాం ప్రభుత్వం తరఫున సైగాన్ డిప్యూటీ ప్రధానమంత్రి శ్రీ గుయెన్‌లూ వియెన్, తాత్కాలిక విప్లవ ప్రభుత్వం తరఫున శ్రీ గుయెన్‌వాన్‌హియులు ఒప్పందంపై సంతకాలు చేశారు.

నూతన ఒప్పందంపై సంతకాలు జరిగిన తర్వాత వెలువడిన 14 సూత్రాల సంయుక్త ప్రకటన, దక్షిణ వియత్నాంలో రేపటినుంచి (15 వ తేదీ) కాల్పుల విరమణ ఖచ్చితంగా అమలు జరగాలని కోరింది.

క్రొత్త ఒప్పందంలో దక్షిణ వియత్నాం ప్రభుత్వం "సరిహద్దులు" అనే పదాన్ని తొలగింప చేయడంలో విజయం సాధించినట్లు కన్పిస్తున్నది. "సరిహద్దులు" అనేపదానికి బదులు దక్షిణ వియత్నాంలో పరస్పరం ఘర్షణకు దిగిన సాయుధ దళాల అధీనంలోగల "ప్రాంతాలు" అనే పేర్కొనడం జరిగింది.

ఒప్పందంపై సంతకాలు జరిగిన తర్వాత శ్రీ కీసింగర్ విలేఖరులతో మాట్లాడుతూ కంబోడియాలో అమెరికా తన వైమానిక చర్యలను నిలిపివేయాలన్న అంశమేదీ క్రొత్త ఒప్పందంలో లేదని స్పష్టం చేశారు.

కంబోడియా నుంచి, లావోస్ నుంచి విదేశీ సేనలు వైదొలగాలని జనవరి 27 న ఇచ్చినపిలుపునుమాత్రమే క్రొత్త ఒప్పందంలో పునరుద్ఘాటించడం జరిగింది.

చైనా విదేశాంగ మంత్రితో కీసింగర్ సమావేశం

నిన్న ఉదయం డాక్టర్ కీసింగర్ చైనా విదేశాంగ మంత్రి శ్రీ చి పెంగ్—ఫీ తో సమావేశమైనారు. శ్రీ పెంగ్—ఫీ ని ఫ్రెంచి ప్రెసిడెంటు శ్రీ జార్జెస్ పాంపిడో 'ఎలిసీ భవనం' లో కలుసుకొన్నట్లు తెలియవచ్చింది.

వచ్చే సెప్టెంబరులో శ్రీ పాంపిడో తాను జరుపనున్న చైనా పర్యటనకు సంబంధించి ప్రధానంగా చర్చించి వుండవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

యుద్ధ విరమణకు ఉత్తర్వులు

సైగాన్, జూన్ 14: దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వం దక్షిణ వియత్నాంలోని తమ విభాగాలన్నింటికీ యుద్ధ విరమణను అమలు పరచవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు సైగాన్ కాలమానం ప్రకారం రేపు మధ్యాహ్నం నుంచి అమలులోనికి వస్తాయి.

తెలంగాణా ప్రాంత ఉద్యోగుల సంస్థల మహాసభలు

హైదరాబాద్ జూన్ 14: తెలంగాణా ప్రాంతానికి చెందిన కేంద్ర ప్రభుత్వఉద్యోగుల సంస్థల సమావేశం హైదరాబాద్‌లో జూన్ 16 17 తేదీలలో జరుగుతుంది.

మూడవ పే కమిషన్‌సిఫార్సుల గురించి వివిధ విభాగాల సమస్యల గురించి, వీటి పరిష్కారసాధనకు ఏకీకృత చర్యలు రూపొందించే అంశం గురించి ఈ సమావేశంలో చర్చిస్తారు.

తెలంగాణాలోని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంస్థలకు చెందిన 700 మంది ప్రతినిధులు యీ సమావేశానికి హాజరవుతారు అని, మహాసభల జాయింట్ కన్వీనర్ శ్రీ ఎం. సుబ్బారావు నేడిక్కడ తెలియజేశారు.

తెలంగాణాలో కేంద్ర విశ్వవిద్యాలయాలకై విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 14: యువజన కాంగ్రెస్ కార్యకర్తలు విద్యార్థి ప్రతినిధులు శ్రీ బి. బాలకృష్ణన్ నాయకత్వాన యిటీవల యిక్కడ హోం శాఖ స్టేట్ మంత్రి శ్రీ పంత్‌ను కలుసుకొని రాష్ట్రంలోని అన్ని వర్గాల శ్రేయస్సు దృష్ట్యా ఆంధ్రప్రదేశ్‌ను విభజించవలదని విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్, వరంగల్లు, నిజామాబాద్‌లలో కేంద్ర విశ్వవిద్యాలయాలు నెలకొల్పాలని వీరు కోరారు.

శ్రీ పంత్ చర్చలు "వృధాప్రయాస మాత్రమే"

రాష్ట్ర జనసంఘం అధ్యక్షుని విమర్శ

హైదరాబాద్, జూన్ 14: 'వ్యక్తిగత ప్రయోజనాలను, పార్టీ ప్రయోజనాలను విస్మరించి, రాష్ట్ర సమస్యను నిష్పక్షికంగా పరిశీలించినట్లయితే, శాసనసభను తక్షణమే రద్దుచేసి, తిరిగి ఎన్నికలు నిర్వహించటం ఒక్కటే ఆంధ్రప్రదేశ్ విభజన సమస్యకు పరిష్కారమార్గమని స్పష్టం కాగలదు" అని రాష్ట్ర జనసంఘం అధ్యక్షుడు శ్రీ పి. వి. ఎన్. రాజు నేడొక ప్రకటనలో ఉద్ఘాటించారు. ప్రజల విశ్వాసం కోల్పోయి, పదవుల కొరకు ప్రాకులాడుతున్న కొందరు రాజకీయ వాదులతో చర్చలు జరిపినంత మాత్రాన సమస్య పరిష్కారం కాబోదని శ్రీ రాజు హెచ్చరించారు.

కేంద్ర హోంమంత్రి శ్రీ పంత్ ఇటీవల హైదరాబాద్‌లో కాంగ్రెస్ నాయకులతో జరిపిన చర్చలు 'వృధాప్రయాస' మాత్రమేనని శ్రీ రాజు వ్యాఖ్యానించారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలోని ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు రాష్ట్ర విభజననే కోరుతున్నారని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్ర విభజనకై జూన్ 17 వ తేదీన బహిరంగ సభలు

అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహణ

హైదరాబాద్ జూన్ 14: జై ఆంధ్ర జై తెలంగాణా సంయుక్త కార్యాచరణ సమితి తీర్మానం ప్రకారం రాష్ట్ర విభజనను కోరుతూ వచ్చే ఆదివారంనాడు రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలోబహిరంగ సభలు జరుగుతాయని తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ . బి. సత్యనారాయణరెడ్డి నేడు తెలియజేశారు.

ఆ రోజు సాయంత్రం హైదరాబాద్‌లో సుల్తాన్ బజార్ క్లాక్‌టవర్ వద్ద శ్రీ సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన బహిరంగసభ జరుగుతుంది.

తెలంగాణా జిల్లా కేంద్రాలలో జరిగే సభలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని శ్రీ సత్యనారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు.

శ్రీ సి. ఎం. కృష్ణ సస్పెన్షను

హైదరాబాద్, జూన్ 14: ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ కార్యవర్గం నేడిక్కడ సమావేశమై "ఈ కమిటీ అత్యవసర సమావేశంలో తనను అధ్యక్షునిగా ఎన్నుకొన్నారని తప్పుడు ప్రచారాలు చేసిన శ్రీ సి. ఎం. కృష్ణను సస్పెండ్ చేసింది.

శ్రీకృష్ణ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు.

అధ్యక్షుడు శ్రీ వసంత నాగేశ్వరరావు యీ సమావేశానంతరం పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ "యీ సమావేశానికి 25 మంది సభ్యులలోను 17 మంది హాజరయారని చెప్పారు.

యువజన కాంగ్రెసు భవిష్యత్తుకి వ్యతిరేకంగా శ్రీ వసంత్ నాగేశ్వరరావు ఆంధ్రోద్యమంలో పాల్గొన్నారన్న ఆరోపణపై ఆయనను పార్టీ అధ్యక్ష పదవినుండి తొలగించి, తనను కార్యవర్గం అధ్యక్షుడుగా ఎన్నుకొన్నదని శ్రీ సి. ఎం. కృష్ణ, లోగడ ఒక ప్రకటన చేసిన సంగతి పాఠకులకు తెలుసును.

ఇది యిలా ఉండగా కార్యవర్గానికి గాని అధ్యక్షునకు తెలియకుండా యువజన మహాసభల సందర్భంగా వెలువరించనున్న ప్రత్యేక సంచికకు విరాళ రూపంలోను, ప్రకటనల రూపంలోను ధనాన్ని పేకరించిన యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇంద్రశేయునరెడ్డిపై క్రమశిక్షణ చర్యల తీసుకోవాలని అధ్యక్షునకు కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

శ్రీ పాండేకు అధిష్ఠానవర్గం అనుమతి

1వ పేజీ తరువాయి

తాను 102మంది సంతకాలు సేకరించినట్లు అసమ్మతి వర్గ నాయకుడు శ్రీ జంభశరణు సింగ్ డాక్టర్ శర్మకు చెప్పడం జరిగింది. నేడు తీసుకొన్న నిర్ణయానికి సంతకాల ఉద్యమంతో ఎట్టి సంబంధమూ లేదని డాక్టర్ శర్మ తెలియజేశారు.

పార్టీ సమావేశానికి అధిష్ఠానవర్గ ప్రతినిధిగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రే హాజరవుతారు. ఆయన కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు సభ్యుడు కూడా.

శ్రీ పాండే కాంగ్రెస్ అధ్యక్షుని నేడు రెండుసార్లు కలుసుకున్నారు. సమావేశం అనంతరం డాక్టర్ శర్మ విలేఖరులతో మాట్లాడుతూ పార్టీ సమావేశంలో శ్రీ పాండే మెజారిటీ పొందలేక పోయినట్లయితే అదేరోజు వేరే సమావేశంలో కొత్త నాయకుని ఎన్నుకోడం జరగగలదని తెలియజేశారు.

లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక సమావేశానికి ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీమతి పురబతం చంద్రశేఖర్ కూడా హాజరవుతారు.

అసెంబ్లీ సమావేశం జూలై మొదటి వారంలో బహుశా జూలై 5, లేదా 9 తేదీలలో జరగవచ్చు.

తక్షణమే పదవికి రాజీనామా చేయాలని అన్నివిధాలా వచ్చిన ఒత్తిడులను శ్రీ పాండే ప్రతిఘటించినప్పటికీ, పార్టీలో మెజారిటీ సద్దతు ఉన్నట్లు చెప్పబడుతున్న శ్రీ ఎల్. ఎన్. మిశ్రాతనకు అనుకూలంగా లేనందున శ్రీ పాండే చిక్కు పరిస్థితికి లోను కావలసి వచ్చింది.

నాయకత్వం విషయంలో అధిష్ఠానవర్గం అభీష్టానికు తాను కట్టుబడి ఉంటానని బీహార్ ముఖ్యమంత్రి రామదులారి సిన్హా నేడ తెలియ జేశారు.

రాష్ట్రంలో రాజకీయ ప్రతిష్టంభన తొలగించడానికి సమష్టి కృషి

మాజీమంత్రి శ్రీ అనగాని భగవంతరావు సూచన

విజయవాడ, జూన్ 14: రాష్ట్రం ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక క్లిష్ట పరిస్థితుల దృష్ట్యా ఆంధ్రప్రాంతంలో నున్న సమైక్యతావాదులు కలిసికట్టుగా వ్యవహరించి రాష్ట్ర రాజకీయాలలో ఏర్పడిన అనిశ్చిత పరిస్థితులను తొలగించవలసిన సమయం ఇప్పుడాసన్నమయినదని మాజీ మంత్రి శ్రీ అనగాని భగవంతరావు నిన్న ఉదయం ఇక్కడ ఒక సూచన చేశారు. హైదరాబాద్ నుండి శ్రీ భగవంతరావు నిన్న ఉదయం యిక్కడకు వచ్చి పది రోజులపాటు ఏకాంతం చేసే నిమిత్తం తన స్వగ్రామం రేపల్లెకు వెళ్లారు.

గత ఏడాది ఏర్పడిన తీవ్ర అనావృష్టి పరిస్థితుల ప్రభావం ఈ ఏడాది బాగా కనుపిస్తున్నదని, రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో నీటి ఎద్దడి, విద్యుత్ కొరత ఏర్పడి ఆహారధాన్యాల ధరలు బాగా పెరిగిపోయి అవి సామాన్య మానవుని జీవితాన్ని తారుమారు చేసినవని ఆయన అన్నారు. నాలుగున్నరనెలపాటు జరిగిన ప్రత్యేకాంధ్ర ఉద్యమం వల్ల రాష్ట్ర ప్రగతి యావత్తు కుంటుపడినదని, యిప్పటికీ రాష్ట్రం ఆర్థిక యిబ్బందులనుండి బయట పడలేక పోతున్నదని శ్రీ భగవంతరావు చెప్పారు.

రాష్ట్ర రాజకీయాలలో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించే విషయమై ఆంధ్ర ప్రాంతం సమైక్యతావాదులు చేసే ప్రయత్నాలకు తెలంగాణా ప్రాంతం సమైక్యతావాదులు పూర్తి సహకారాన్ని యిచ్చి త్వరలో సమస్య పరిష్కార మయ్యేందుకు తోడ్పడ గలరని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు. ఆంధ్ర ప్రాంతానికి తెలంగాణా ప్రాంతానికి ప్రత్యేకవాదులు రాష్ట్ర విభజన ఒక్కటే సమస్యకు పరిష్కారమని పంతుపట్టి పట్టుకుని కూర్చోకుండా వివిధ వర్గాలనుండి ఇటీవల వచ్చిన ప్రతిపాదనల దృష్ట్యా ఇతర పరిష్కార మార్గాలను అన్వేషించవలసి యున్నదని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితి నానాటికీ క్షీణిస్తున్నందున అనావృష్టిసహాయక పథకాలు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు శీఘ్రగతిని అమలు కావలసి యున్నందున రాజకీయ ప్రతిష్టంభన ఉండటం ఎంతమాత్రం శ్రేయస్కరం కాదని శ్రీ భగవంతరావు పేర్కొన్నారు.

ఆంధ్ర సమైక్యతావాదులు, తెలంగాణా సమైక్యవాదులు అని రెండు వేర్వేరుశిబిరాలు ఉండనవసరం లేదనీ, ఇరువురూ రాష్ట్ర సమైక్యతకే కృషిచేస్తున్నందున కలిసికట్టుగా ఉమ్మడి పరిష్కారాన్ని కనుగొని రాష్ట్ర సమైక్యతను కాపాడవలసి యున్నదని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీని పటిష్టంగా రూపొందించడానికి పరిపాలనను తీర్చిదిద్దడానికి కొత్తగ కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీని నియమించడం అవసరమని మాజీ మంత్రి కోరారు.

కేంద్ర ఉద్యోగుల కరవుభత్యం హెచ్చింపు

న్యూఢిల్లీ, జూన్ 14: మూడవ పే కమిషన్ సిఫార్సులు ఆమోదించి అమలు పరచడానికి మరి కొంత వ్యవధి పట్టుతుంది కనుక ఈలోగా కేంద్రప్రభుత్వోద్యోగులందరికీ కరువు భత్యం తాత్కాలికంగా పెంచాలని కేంద్ర మంత్రివర్గం నిన్న నిర్ణయించింది.

పే కమిషన్ సిఫారసులను ప్రభుత్వం ఆమోదించినప్పుడు ఉద్యోగులకు వచ్చే అదనపు సొమ్ములో ఇప్పుడు కరువుభత్యంలో హెచ్చించే తాత్కాలిక సొమ్మును సర్దుబాటు చేస్తారు.

గత పన్నెండు మాసాల కాలంలో జీవనవ్యయం పెరిగినందున ఆ ప్రకారం కరువుభత్యం యివ్వాలని పేకమిషన్ తన సిఫారసులలో సూచించింది. ఆ నివేదిక ప్రాతిపదికగానే ఇప్పుడు ఈ తాత్కాలికసహాయం అందజేస్తున్నట్లు తెలుస్తున్నది.

నిన్న మంత్రివర్గం తీసుకొన్న నిర్ణయం దృష్ట్యా తాత్కాలిక కరువుభత్యాన్ని ఎంత హెచ్చించాలన్న విషయమై ఖరారు చేసేముందు ప్రభుత్వం ఉద్యోగుల ప్రతినిధులతో సంప్రదింపులు జరుపవచ్చు.

ఈ తాత్కాలిక హెచ్చింపు నెలకు రు. 900 వరకు వేతనం గల ఉద్యోగు లందరికీ వర్తిస్తుంది.

పేకమిషన్ సిఫార్సుల ప్రకారం ఉద్యోగుల వేతనాన్నిబట్టి కరవు భత్యం హెచ్చింపు ఈవిధంగా ఉంటుంది:

రు. 200 వేతనం వరకు కరువుభత్యం రు. 7, రు. 250 వేతనం వరకు రు. 8.50, రు. 400వేతనం వరకు రు. 10, రు 500 వేతనంవరకు రు. 12—50, రు. 600 వేతనం వరకు రు. 15, రు. 700 వేతనం వరకు రు. 17—50, రు. 900 వేతనం వరకు రు. 20.

ఢాకా, జూన్ 14: ఢాకా విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు నిన్న సాయంత్రం ముగ్గురు ప్రయాణీకుల వద్ద నుంచి పదివేల టకాల విలువచేసే వివిధ రకాల బట్టలను స్వాధీనం చేసుకున్నారు.

అయిదవ ప్రణాళికలో విద్యకు రు. 2200 కోట్లు

కేంద్ర సలహామండలి స్థాయీసంఘం ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 14: విద్యామంత్రిత్వ శాఖ సలహా మండలి స్థాయీ సంఘం నేడిక్కడ సమావేశమై అయిదవ ప్రణాళికా కాలంలో రు. 2,200 కోట్ల వ్యయంతో అమలు పరచనున్న విద్యా పథకంలోని విధానాలకు, లక్ష్యాలకు తన తుది అంగీకారాన్ని ప్రకటించింది.

ఈ పథకం వచ్చే సంవత్సరం ఏప్రిల్ నుండి ప్రారంభ మవుతుంది.

విద్యాశాఖ కార్యదర్శులు, డైరెక్టరు యీ నెల 11, 12 తేదీలలో జరిపిన సమావేశాలలో అయిదవ ప్రణాళికలో విద్యా, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి, నిర్దేశించిన వ్యూహాన్ని కొద్దిపాటిగా వివరించడం జరిగింది.

ఇక పోతే యీ స్థాయీ సంఘం సమావేశాలకు వివిధ రాష్ట్రాల విద్యామంత్రులు హాజరయ్యారు. కేంద్ర విద్యామంత్రి శ్రీ నూరుల్ హసన్, ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ ఎస్. చక్రవర్తి, విద్యావేత్తలు యీ సమావేశానికి హాజరయ్యారు. వీరందరూ యీ పథకాన్ని 'ఎండార్స్' చేశారు.

ఈ ప్రణాళికా కాలంలో రు. 1100 కోట్ల మేరకు ప్రాథమిక విద్యాభివృద్ధికి వ్యయపరలని నిర యిం చారు.

సెకండరీ విద్యావిధానం గురించి ప్రస్తావించి ఈ స్థాయీసంఘం "అరికంగా విప్ర యోజనపై అసమర్థతతో—స్థాయీ రహితంగా పనిచేసే సెకండరీ పాఠశాలల విస్తృతిని అరికట్టాలని సిఫార్సు చేసింది.

ప్రాథమిక, సెకండరీ విద్యా కాలపరిమితి పదేళ్లు, కళాశాలలో డిగ్రీ స్థాయి వరక మొత్తం అయిదేండ్లు వుండే విద్యాపథకాన్ని దేశవ్యాప్తంగా అమలు పరచాలని కొందరు సూచించారు.

ఇప్పటికే యీ పథకాన్ని ఆంధ్రప్రదేశ్, మైసూరు, కేరళ, మహారాష్ట్ర, అస్సాంలో అనుసరిస్తున్నారు.

ఈ సమావేశాలను ప్రారంభించిన కేంద్ర విద్యామంత్రి శ్రీ నూరుల్ హసన్ ప్రసంగిస్తూ "ప్రస్తుత విద్యావిధానంలో సంస్కరణలు ప్రవేశపెట్టనున్నారని, ముఖ్యంగా 'ఇన్ఫార్మల్' విద్యావిధానాన్ని అన్ని స్థాయిలలోను ప్రవేశపెడతారని అన్నారు.

విద్యా ప్రమాణాలను మెరుగు పరచడానికి తగు చర్యలు తీసుకొంటారు.

ఉన్నత విద్యాభ్యాసం చేసేవారి సంఖ్యను క్రమబద్ధం చేయడం అంతేకాక, ఉన్నత పాఠశాలల వరకు 10 ఏళ్లు తదుపరి 2 ఏళ్లు, ఆ ఎన్మిట డిగ్రీకి 3 ఏళ్లు విద్యాప్రణాళికను అనుసరించడంవిద్యావిధానంలోసామాజికన్యాయానికి తగు ప్రాముఖ్యం యివ్వడం వంటి వివిధాంశాలను యీ పథకంలో ప్రవేశపెట్టడానికి యోచిస్తారు.

'శిస్తు వసూళ్ళను వాయిదా వేయటం అవసరం'

శ్రీ శరీఫ్‌కు శ్రీనిరంజనరావు వినతిపత్రం

హైదరాబాద్, జూన్ 14: ఖరీఫ్ పంటలు వచ్చేవరకు ప్రభుత్వంరైతులనుండి శిస్తులను, ఇతర బాకీల వసూళ్లను వాయిదా వేయాలని మాజీ శాసనసభ్యుడు శ్రీ బూరగడ్డ నిరంజనరావు నేడు గవర్నర్ సలహాదారైశ్రీ శరీఫ్‌కు సమర్పించిన ఒక వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. రెవిన్యూ అధికారులు రైతులనుండి నిర్బంధంగా బాకీలను వసూలు చేస్తున్నారని, స్పష్టమైన నిబంధనలను కూడా పాటించకుండా అనేక అక్రమాలు జరుపుతున్నారని శ్రీ నిరంజనరావు తన వినతిపత్రంలో వివరించారు. పేదరైతుల చరాస్తులను కూడా అధికారులు జప్తు చేస్తున్నారని ఆయన తెలియ జేశారు.

రేపే విడుదల!
ఉదయం ఆటలో
విజయవాడ, శ్రీసరస్వతిపిక్చర్‌ప్యాలెస్

దక్షిణ భారతదేశంలో... రజతోత్సవం జరుపుకున్న
శ్రీ విజయ సురేశ్ కంబైన్స్
వసంత మాళిగై
ప్రేమనగర్ (తమిళం)
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత: డి.రామానాయుడు
దర్శకత్వం: కె.యస్.ప్రకాశరావు
NVKR నవయుగ





ఎన్.సి.సిప్పీ సమర్పించు గుల్జార్...
కోషిష్ కలర్
జయభాదురి సంజీవకుమార్
రచన దర్శకత్వం: గుల్జార్
సంగీతం: మదన్ మోహన్
శ్రీవిజయలక్ష్మీ రిలీజ్



నేటి నుండి!
విజయవాడ, మేనక [ఏ సి]లో





విజయవాడ, గుంటూరులలో సంయుక్త 11 వ వారం



నిడదవోలులో ఉపాధ్యాయుల ధర్నా

నిడదవోలు, జూన్ 14 సావిత్రిగూడెంకు చెందిన 82 మంది ఉపాధ్యాయులు ఉపాధ్యాయినులు వస్మెకాలంలో అడ్వాన్సులు చెల్లించాలని ఇంక్రిమెంట్లను మంజూరు చేయాలని కోరుతూ డి. ఐ.ఎ. స్కూల్స్ డిప్యూటి ఇన్స్పెక్టరు ఎదుట నిన్న ధర్నా చేశారు.

తమిళనాడుకు కేరళనుండి అదనపు విద్యుచ్ఛక్తి

త్రివేండ్రం, జూన్ 14: కేరళ ప్రభుత్వం తమిళనాడుకు సోమవారం అర్ధరాత్రినుంచి ఇంతవరకు సప్లయిచేస్తున్న 2 లక్షల యూనిట్లకుతోడు రోజుకు అదనంగా 7 లక్షల యూనిట్ల విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తున్నట్లు ఒక అధికార ప్రకటన పేర్కొన్నది.



జాతీయసమైక్యభావన్ని పెంపొందించడానికై విద్యావేత్తలు, విద్యార్థి నాయకులతో పునర్వ్యవస్థీకరించిన కమిటీ తొలి సమావేశాన్ని జూన్ 11 న ఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో ప్రధాని శ్రీమతి గాంధి ప్రారంభించినప్పటి చిత్రం.

సంగ్రహ ప్రకటనలు

జ్యోతిష్యము

రాబోవు 12 నెలల అదృష్టం

ఒక కార్డుపై మీ పేరు, తండ్రిపేరు ఒక పండు పేరు, మీవారు వయస్సు, మీ అడ్రసు, పంపితే, మా వంశతరతరాలుగా వస్తున్న కేరళ జ్యోతిష్యము ప్రకారం వ్యాపారం, వృత్తి ఉద్యోగం, ఆరోగ్యం, లాటరీ, ధన అదృష్టం పైగా వివరములు, నెలవారీగా వ్రాసి వి.పి. చేయబడును. ఛార్జీ రు. 2.40. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఎం. ఖాశిం, బి. ఎ., జ్యోతిష పండితులు, పాతూరు రాపేట గుంటూరు. 1 వి.పి.

భవిష్యత్ తెలుసుకువేవారు కార్డుపై పండు పేరు, మీవారు వయస్సు, కార్డు వ్రాసే టైం, పూర్తి పేరు, అడ్రసు వ్రాయండి. కేరళజ్యోతిష్య శాస్త్రరీత్యా, ఉద్యోగ, వ్యాపారము, వ్యవహారము, స్త్రీసుఖం, లాటరీ, అదృష్ట మొదలైన వగైరా వివరములతో 12నెలలకు వ్రాసి రు.2.75కు వి. పి. చేయబడును. వంశపారంపర్యంగా ప్రఖ్యాతి చెందిన ఎం. షరీఫ్, జ్యోతిషి, పాతూరు రూపారితోట, గుంటూరు. 1 (వి.పి.)

కావలెను

తెలుపు, ముదురురంగు దుప్పట్లు, సిల్కు వస్త్రాలకు ఆర్డర్లు సేకరించేకమిషన్ ఏజంట్లు కావాలి. THE KATHIRAVAN TEXTILES. Bhavani (Po) (Tamil Nadu)

వేలం నోటీసు

సత్యవ్ లోడ్వేస్ ప్రైవేట్ లిమిటెడ్ అల్బీపేట బందరు రోడ్డు విజయవాడ—10.

మా లాస్ట్ ప్రాపర్టీ డిపో విజయవాడలో తీసుకొనక నిల్వయున్న సామానులు ది 24-6-73 ఆదివారం ఉదయం గం. 11-00 లకు పైనుదహరించిన మా ఆఫీసు ఆవరణలో బహిరంగముగ వేలము వేయబడును.

వేలములో పాల్గొనువారు ది 24.6.73 ఆదివారం ఉదయం గం. 9-00 నుండి గం. 10-30 వరకు పై మా ఆఫీసువద్ద రు. 25-00లు డిపాజిట్లు కట్టి రశీదు పొందియుండవలెను.

మేనేజరు.
సత్యవ్ లోడ్వేస్ ప్రైవేట్ లిమిటెడ్.

టెండరు నోటీసు

ఆర్. ఒ. సి. నెం. 22-4351/73 తేది. 8-6-73.
మ్యునిసిపల్ ఆఫీసు, రాజమండ్రి. రాజమండ్రి మ్యునిసిపాలిటి.

1973-74 సం. రానికి ప్రింటింగ్, బైండింగ్ పనుల సప్లయికి సీలువేయబడిన టెండర్లు దిగువ సంతకం చేసినవారిచే తేదీ 30-6-73 మధ్యాహ్నం 3-30 గంటల వరకు స్వీకరించబడి, అదేరోజున సాయంత్రము 4-00గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షెడ్యూలు, ఇతర షరతులు మ్యునిసిపల్ ఆఫీసు పనిచేసే వేళలలో టెండర్లు తెరిచే తేదికి ఒకరోజు ముందుగా రు. 2 మ్యునిసిపల్ ట్రెజరీలో చెల్లించి పొందవచ్చును.

ధరావు డిపాజిట్:
ప్రింటింగ్ మరియు బైండింగ్‌పనులకు రు. 300—.
టెండరుఫారం రేటు. రు. 2—
(సం.) పి. జి. శ్రీరాములు, కమీషనరు.

సీల్డు టెండరు ప్రకటన

(యిచ్ఛాపురం గ్రామపంచాయితీ, శ్రీకాకుళంజిల్లా)

ఈ పంచాయితీకి చెందిన కండిషనులో గల యమ్. సి. కార్మిక్ ఇంటర్నేషనల్ ట్రాక్టరు మరియు ట్రైలరు, 35 హెచ్. పి., బి-275 ది అమ్మబడును. కావలసినవారు వారివారి టెండర్లు సీల్డు టెండరు ధరావత్తు రూ. 1000— (రూపాయిలు వెయ్యి) మాత్రము ఈ పంచాయితీ నిధులకు చెల్లించి టెండరుతో జతపర్చవలయును.

సీల్డు టెండరు తే 22-6-73 ది సాయంత్రము 4-00 గంటలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తీసుకొనబడును. అదేరోజు సాయంత్రము 4-30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును.

యితరవివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.
ఫోను నెం. 85.

అమ్మకం

80 ఎకరాల భూమి, రేణిగుంటలో తిరుపతి—రేణిగుంట రోడ్డుమీద, రేణిగుంట రైలుస్టేషనుకు మైలుదూరంలో ఇండ్ల జాగాలకు గాను యిదివరకే తయారు చేయబడిన లేఅవుట్ కలిగియున్నది. బాక్సు నం. 3175 కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ. 3 కు వ్రాయండి.

ప్రారంభంలోనేచాలామందిచెల్లించవసరత్వం లేకుండా ఇతర హాయిదా పద్ధతులలోను 'మోడి' మిషన్లలభించగలవు. వెల్డింగ్, ట్రాన్స్‌ఫార్మర్లు, లేతులు, ప్రింటింగ్, బాండ్‌సాలు ఆత్రివశపు మైనది—కారు చాక దక్షిణాదిని వేలాదిరా మెషిన్లు పనిచేసున్నాయి !! అయిదేళ్ల గ్యారంటీ. తక్షణం డెలివరీ. 'మోడి' 68/జి పోస్టు ఆఫీసుస్ట్రీట్, మద్రాసు—1.

వివాహ ప్రకటన

రూపసి, పొడవరి, సమర్థత కల 25 సం. రాల పోస్టుగ్రాడ్యుయేట్ వాయిడు యువతికి ఉద్యోగంలో బాగా స్థిరపడిన లేదా బిజినెస్ ఎగ్జిక్యూటివ్ అయిన వరుడు కావలెను. పూర్తి వివరాలతో బాక్సు నెం. 3179, కేరాఫ్, ఆంధ్రప్రభ, విజయవాడకు వ్రాయండి.

ఏజంట్లు కావలెను

సిల్కు, కాటన్ జమకాణములు, దుప్పట్లకు ఆర్డర్లు బుక్‌చేయడానికి కమీషన్ ఏజంట్లు కావలెను. ఇంగ్లీషులో వ్రాయండి. Sree Valli Textiles, Bhavani, PO (SI)

పుస్తకములు

ఆంధ్రనావ సర్వస్వము — వెల రు. 12 గ్రంథాలయ దేవాదాయ విద్యాశాఖ ధ్యక్షులచే అప్రూవయిన అచ్చటెన్న విసుంటువు యొక్క పూర్వార్ధము. విద్యార్థులు, పండితులు, కవులు, ఆశింపదగిన గ్రంథరాజము. వలయువారు అడ్వాన్సు రు. 5 పంపవలెను.

విద్వాన్ ముసునూరి వెంకటశాస్త్రి, రాజమండ్రి, (వీరభద్రపురం) తూ. గో.

టెండరు నోటీసు

మేనేజరు, పాలసరఫరా పథకము, విశాఖపట్టణం—1 వారిచే డైరీడాకునుండి టవునులోవున్న సేల్సు పాయింట్లకు పాలు ఉదయము సాయంత్రము రవాణాచేయుటకుగాను సీలువేయబడినటెండర్లు నమూనా ఫారములు ది. 25-6-73 సాయంత్రము 3 గం. ల వరకు తీసుకొనబడును.

టెండర్లు ది. 25-6-73 తేదీన సాయంత్రము 3-30 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును.

టెండరుఫారం షరతులు సెట్టు ఒక్కింటికి రూ. 5-15 — చొప్పన చెల్లించి ఆఫీసు పనిచేయు కాలములో పనిచేయు దినములలో పొందవచ్చును.

టెండర్లు రద్దుపరచుటకుగాని నిలుపు చేయుటకుగాని ఎట్టి కారణములు తెలియపరచకుండగనే ఈదిగువ సంతకము చేసిన వారికి పూర్తి అధికారముగలదు.

సం. ఎల్. లక్ష్మీపతిరాజు
మేనేజరు.
సమీకృత పాలసరఫరా పథకము
విశాఖపట్టణం—10.

మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసెస్

"విశాఖపట్నం వద్ద వాల్తేరు డివిజన్‌లో ఆర్కిటెక్చర్ పనులకు టెరమ్ కాంట్రాక్టుకు టెండర్లుజారీచేసేనిమిత్తం ఎం. ఇ. ఎస్. పి. డబ్ల్యు. డి. సి. పి. డబ్ల్యు.డి. మరియు రైల్వేలకు చెందిన తగు క్లాసుగల కాంట్రాక్టరుల నుంచి 23-6-1973 వాటికి దరఖాస్తులు పంపవలసినదిగా గారిజన్ ఇంజనీర్, విశాఖపట్నం—4 వారు ఆహ్వానిస్తున్నారు. ఈపనికి రు. రు. 2-00 లక్షలు ఖర్చుకాగలవని అంచనా వేయబడుతున్నది. ఎం.ఇ. ఎస్. లిస్టులో లేని కాంట్రాక్టర్లు తను దరఖాస్తులతోపాటు ఇతర డిపార్టుమెంటలలో చేర్చుకొన్నా ధాఖలా ఉత్తరాలకాపీలను ఇన్‌కం టాక్సు క్లియరెన్స్ సర్టిఫికెట్, ఆర్థికస్తోమతను, గత రెండేళ్లలోను చేసిన పనులు, అవి ఏ ఆఫీసర్లక్రింద చేసినదీ ఆవివరాలతోపాటు తెలియచేయవలెను. టెండరుతోపాటు డిపాజిట్ చేయవలసిన ఎర్నెస్టుమనీ రు.10,000 — ఎం.ఇ.ఎస్ తో స్టాండింగ్ సెక్యూరిటి డిపాజిట్ లేని కాంట్రాక్టరులు చెల్లించవలెను.

వి. ఎస్. రామమూర్తి,
౯.6.1973 గారిజన్ ఇంజనీర్.

గుజరాత్‌లో కొత్తరకం ఇటుకల తయారీ

కేంద్ర భవన పరిశోధనా సంస్థ కృషి ఫలితం

బొంబాయి, జూన్ 13: తేలికరకం బరువుగల ఇటుకలను దేశంలో మొట్టమొదటి సారిగా గుజరాత్ లోని బుల్సార్ జిల్లాలో గల బిలిమోరా ఇటుకల ఫ్యాక్టరీ నిర్మించబోతున్నది. రూర్కేలోని కేంద్ర భవన పరిశోధన సంస్థ తయారు చేసిన ముసాయిదా ప్రకారం దీన్ని తయారు చేస్తారు. దీన్ని తయారుచేసిన ఆ సంస్థ సైంటిస్ట్ డాక్టర్ కచార్ యీ తేలిక బరువుగల యిటుకలు గృహ నిర్మాణంలో ఎంతో ఉపయోగపడుతాయని, దీనివల్ల పెద్ద పెద్ద ఆకాశ హర్మ్యాలకు ఖర్చులోను, నిర్మాణంలోనూ బాగా కలిసివస్తుందని తెలియజేశారు. దీని నిర్మాణం చలిని, వేడిని తట్టుకునే విధంగా జరిగినందువల్ల యిది మరింత ఉపయోగకరంగానే కాక, దృఢంగానూ, యితర వాటికన్నా గట్టిగాను ఉంటుందని డాక్టర్ కచార్ వివరించారు. దేశంలోని పశ్చిమ ప్రాంతాలలోని వాతావరణానికి యిది బాగా ఉపయోగపడుతాయని చెప్పారు.

కేరళలో తమిళనాడులాటరీ టిక్కెట్ల విక్రయంపై నిషేధం తొలగింపు

త్రివేండ్రం, జూన్ 13: కేరళలో తమిళనాడు లాటరీటిక్కెట్ల విక్రయంపై విధించిన నిషేధాన్ని ప్రభుత్వం తొలగించినట్లు ఒక అధికార వార్తా ప్రకటనలో నేడు పేర్కొనబడినది.

రాష్ట్రంలో తమిళనాడు లాటరీ టిక్కెట్ల విక్రయాన్ని ప్రభుత్వం గతసంవత్సరం ఫిబ్రవరి 10 న నిషేధించింది.

కేరళ, తమిళనాడు రాష్ట్రాలలో రెండు రాష్ట్రాల లాటరీ టిక్కెట్లు విక్రయించడానికి వీలుగా ఒక ఒప్పందం కుదిరింది.

వందేమాతరం గీతం పట్ల ముస్లింలీగ్ వైఖరి

కేరళ జనసంఘం తీవ్ర విమర్శ

కోజికోడ్, జూన్ 14: "వందేమాతరం గీతం" పట్ల ముస్లింలీగ్ చేస్తున్న వ్యతిరేక ప్రచారం విభజనకు పూర్వం అది సాగించిన మత విద్వేష ప్రచారానికి గీటురాయిగా ఉందని కేరళ జనసంఘం ఆరోపించింది. ఇటీవల లీగ్ అధ్యక్షుడు వందేమాతరాన్ని జాతీయగీతంగా గౌరవిస్తాము. కాని ప్రజలపైన దాన్ని రుద్దే ప్రయత్నాన్ని ప్రతిఘటిస్తామని చేసిన ప్రకటనను బట్టి లీగ్ మతతత్వ సంకుచిత దృష్టి స్పష్టమవుతున్నదని జనసంఘం వెల్లడించింది. "భారతరత్నం" అనే పార్శ్య గ్రంథంలోని నెహ్రూ రచనలను గురించి కేరళ ప్రభుత్వ నిర్ణయాన్ని ముస్లింలీగ్ విమర్శించటం సంకుచిత చర్య అని జనసంఘం తీర్మానించింది.

తారాపూరు విద్యుత్ కేంద్రం ట్రాన్స్‌మిషన్ లైన మరమ్మత్తు

బొంబాయి జౌళిమిల్లులలో తిరిగి పని ప్రారంభం

బొంబాయి— జూన్14: తారాపూర్ అను విద్యుచ్ఛక్తి కేంద్రంలోని ఒక ట్రాన్స్‌మిషన్ లైనును మరమ్మత్తు చేసిన ఫలితంగా విద్యుచ్ఛక్తి సరఫరా మెరుగై ఇక్కడి జౌళి మిల్లులు నిన్న మధ్యాహ్నం నుంచి తిరిగి మామూలుగా పనిచేయడం ప్రారంభించాయి.

ట్రాన్స్‌మిషన్ లైనులోమొన్న సాయంత్రం లోపాలు ఏర్పడడంతో తారాపూర్‌లోని రెండు రియాక్టర్ల యూనిట్లతో సంబంధం తెగిపోయింది.

విద్యుద్ఘాతానికి వైర్‌మెన్ మృతి

కొవ్వూరు, జూన్ 14 విద్యుచ్ఛక్తి శాఖకు చెందిన సీనియర్ వైర్‌మెన్ తమ్మిని వెంకటశాస్త్రి నిన్న సాయంత్రం ఒక విద్యుత్ స్తంభంపై పనిచేస్తుండగా, విద్యుద్ఘాతానికి గురియై క్రిందపడి మరణించాడు.

ఆయనకు భార్య, నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నాడు.

పార్వతీపురం నక్సలైట్ కుట్రకేసు:

మేజిస్ట్రేటు ప్రశ్నలకు జవాబు చెప్పడానికి ముద్దాయిల నిరాకరణ

సి. పి. ఐ (ఎం. ఎల్) రివిజనిస్టు ధోరణికి చారుమజుందార్ వర్గం నిరసన

విశాఖపట్నం, జూన్ 14: పార్వతీపురం నక్సలైట్ కుట్రకేసులో నిన్న మేజిస్ట్రేటు కోర్టులో హాజరు పెట్టిన తీవ్రవాద నక్సలైట్లు కోర్టు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పడానికి నిరాకరించారు. వీరు చారుమజుందారు వర్గానికి చెందినవారు.

సాక్షులను విచారణ చేస్తున్నప్పుడు తరుచుగా అడ్డు తగిలిన కారణంగా అంతకు ముందు వారిని కోర్టునుండి బయటకు పంపారు.

మేజిస్ట్రేటు ముద్దాయిలను ప్రాసిక్యూషన్ ఆరోపించిన నేరాలను గూర్చి ప్రశ్నించగా వాటికి జవాబు చెప్పడానికి నిరాకరించారు. తమకు ఈ బూర్జువా కోర్టులలో విశ్వాసం లేదనివారు అన్నారు. వర్గశత్రువులను నిర్మూలించడంలో తమకు గల ప్రగాఢ విశ్వాసాన్నిఒక ముద్దాయి ఎస్. ఎ. రవూఫ్ పునరుద్ఘాటిస్తూ ఒక ప్రకటనచేశారు. పదేపదే చైర్మన్ మావో, చారు మజుందార్ చెప్పిన మాటలను ఈసందర్భంలో రవూఫ్ ప్రస్తావించారు.

మార్క్సిస్టు రివిజనిస్టు—సి.పి.ఐ. రివిజనిస్టు ధోరణులను మరొక ముద్దాయి కె.ఎస్. మహదేవన్ తీవ్రంగా విమర్శించారు.

కోర్టులు పనిచేసే తీరును ఇంకో ముద్దాయి సి. హెచ్. ఇలయ్య విమర్శించారు.

మహాత్మాగాంధి ఇంపీరియ లిస్టుల ఏజంటట?

విశాఖపట్నం, జూన్ 14: పార్వతీపురం నక్సలైట్ కుట్ర కేసులో ముద్దాయిలలో ఒకడైన (చారుమజుందార్‌వర్గం), సై. అప్పారావు నిన్న సుదీర్ఘమైన రాజకీయ ప్రకటన చేశాడు. కోర్టువారి రోజుని అంతా దానికే పట్టింది. ప్రాసిక్యూషన్ ఆరోపణలపై మేజిస్ట్రేటు అడిగిన ప్రశ్నలకు అప్పారావు జవాబు చెప్పడానికి నిరాకరించాడు. ముద్దాయి ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం మార్క్సిస్టుత్వం లెనిన్ మావోల విప్లవ ధోరణి వివరించాడు. మహాత్మాగాంధిని ఇంపీరియలిస్టులఏజెంటుగా అప్పారావు చిత్రీకరించి సామాన్య ప్రజలను మోసంచేశాడని అప్పారావు తన ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రభుత్వం దేశ ప్రయోజనాలను అమెరికా, రష్యాలకు అమ్ముతున్నదని ఆయన ఆరోపించాడు.

కల్నల్ రాజు గోల్వాల్కర్లను ప్రొఫెసరు రంగా జోహార్లు

పొన్నూరు, జూన్ 14: ప్రముఖ దేశభక్తులు కల్నల్ డి. ఎస్. రాజు, శ్రీ ఎం.ఎస్. గోల్వాల్కర్ల మరణానికి ప్రొఫెసర్ ఎన్.జి. రంగా నేడు తనప్రగాఢ సంతాపం ప్రకటించారు.

కల్నల్ రాజు యుద్ధసమయంలోనూ, శాంతి సమయంలోనూ కూడా ధీరోచితంగా వ్యవహరించారని ప్రొఫెసర్ రంగా ప్రశంసించారు. శ్రీ ఎం. ఎస్. గోల్వాల్కర్ ఆర్. ఎస్. ఎస్. ను అభివృద్ధి చేయడంద్వారా స్వాతంత్ర్యం వచ్చాక మనదేశానికి ఉన్న అన్నిటికన్న క్రమశిక్షణ గల సాంఘిక సేవా కార్యకర్తలను తయారుచేసి ఎనలేని సేవచేశారని ప్రొఫెసర్ రంగా కీర్తించారు.

అన్నా. డి. ఎం కె. లో పార్లమెంట్ సభ్యుని ప్రవేశం

మదురై, జూన్ 14: ఇటీవలే డి. ఎం. కె. కు రాజీనామా యిచ్చిన పార్లమెంట్ సభ్యుడు శ్రీ యం. సి. బాలన్ నేడు అన్నా డి. యం. కె. లో చేరారు. పార్టీ నాయకుడు శ్రీ యం. జి. రామచంద్రన్ సమక్షంలో శ్రీ బాలన్ సభ్యత్వ ఫారాలు పూర్తిచేసి సంతకం చేశారు. ఆయన ఈరోజు సాయంత్రం జరిగే బహిరంగసభలో పార్లమెంటుసభ్యులు శ్రీ కే. ఏ. కృష్ణస్వామి, శ్రీ కె. మనోహరన్‌లతోపాటు ప్రసంగించవలసి ఉంది.

పాఠశాల ప్రారంభం

కొయ్యలగూడెం, జూన్ 13: ఇక్కడకు 25 మైళ్లదూరంలోగల సార్పట్లఓదారు? కొత్తగా ప్రాథమిక పాఠశాలను సమితి అధ్యక్షుడు శ్రీ అల్లూరి సర్వారాయుడు ప్రారంభించారు.

శ్రీయుతులు వి. సూర్యనారాయ కె. జి. రాజారావు, ఎ. సత్యనారాయణ ప్రభృతులు ప్రసంగించారు.

మహబూబ్‌నగర్‌లో సారా దుకాణం కంట్రాక్టరు అరెస్టు

హైదరాబాద్, జూన్ 13: మహబూబ్‌నగర్‌లోని ఒక సారాయి దుకాణం కంట్రాక్టరును పోలీసులు నిన్న కస్టడీలోకి తీసుకున్నారు. ప్రమాదకరమైన క్లోరల్ హైడ్రేట్‌ను సారాయిలో కలుపుతున్నారన్న సమాచారం అందిన వెంటనే పోలీసులు దాడి జరిపారు. సారాలో కలిపే మరికొన్ని ఇతర పదార్థాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు జరుగుతున్నది.

సిమెంటు డీలర్లకు తూర్పుగోదావరి కలెక్టరు సూచన

హైదరాబాద్, జూన్ 13: ఆంధ్రప్రదేశ్ సిమెంటుపంపిణీ (డిస్పెన్సింగ్, రెగ్యులేషన్) ఉత్తర్వు 1973 మే 28 వ తేదీ నుండి అమలులోకి వచ్చినందువల్ల తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ సెయ్యద్ హైదర్ రజా ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

అందులో తూర్పుగోదావరి జిల్లాకు చెందిన సిమెంటు డీలర్లు, స్టాకిస్టులు, ఈ ఉత్తర్వుల నిబంధనల వివరాలు క్షుణ్ణంగా తెలుసుకోవాలనీ లైసెన్సుల కోసం తూర్పుగోదావరి జిల్లా కలెక్టరుకు తహసిల్దారుల ద్వారా దరఖాస్తులు పంపుకోవాలనీ కోరారు. సిమెంటు పర్మిట్లుగల వారికే సిమెంటు అమ్మాలని కూడా ఆయన తెలియజేశారు.

చిలకంపాడు అగ్ని ప్రమాదం

మరికొన్ని వివరాలు

సిప్పర, జూన్ 14: ఇక్కడకు రెండు మైళ్ల దూరంలోగల చిలకంపాడులో జూన్ 8న ఉదయం సంభవించిన అగ్ని ప్రమాదంలో 60 ఇండ్లు భస్మం అయినాయి. దాసరి. బంగారి, కురుకుపల్లి అప్పయ్య అనేవారికి ఒళ్లు కాలడంవల్ల ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ దాసరి బంగారి మరణించాడు. అప్పయ్య పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

అగ్ని బాధితులు పంచాయితీ వారు భోజన సదుపాయం కలుగచేశారు. ఆస్తినష్టం రు. 1.50 లక్షలు వుంటుంది.

ఖొజిరియా గ్రామంలో 94 ఇళ్లు దగ్ధం

శ్రీకాకుళం, జూన్ 14: గతవారం ఇచ్ఛాపురం తాలూకా ఖొజిరియా గ్రామంలో అగ్ని ప్రమాదం సంభవించి 94 ఇళ్లు దగ్ధమయ్యాయి. ప్రమాదంలో రు.36,500ల విలువగల ఆస్తినష్టమైనట్లు అంచనాగా తెలుస్తున్నది. శ్రీకాకుళంజిల్లా కలెక్టర్ శ్రీ. పురుషోత్తం నాయుడు అగ్నిబాధితుల సహాయార్థం రు. 9,420 లకు మంజూరు చేశారు. (మా వి.)

గుళ్లపల్లిలో అగ్ని ప్రమాదం

విశాఖపట్నం జూన్ 14: చోడవరం వద్దగల గుళ్లపల్లిలో గత శనివారంనాడు సంభవించిన అగ్ని ప్రమాదంలో 29ఇండ్లుదగ్ధం అయినాయి. రు. 20వేల ఆస్తినష్టం అయి వుంటుందని అంచనా. తహసిల్దారు సహాయ కార్యక్రమాలు అమలు జరుపుతున్నారు.

హైదరాబాద్, జూన్ 14: రాష్ట్ర హవుసింగ్ బోర్డు అధ్యక్షుడుగా, వెనుకబడిన తరగతులకు చెందిన శ్రీ ఎం. లోకనాధంను ప్రభుత్వం నియమించినందుకు, ఆంధ్రప్రదేశ్ కుల నిర్మూలన సంఘం కార్యవర్గ సభ్యుడు శ్రీ కావూరి … ఒక ప్రకటనలో హర్షం వెల్లడించారు.

భీమవరం పాల ప్రాజెక్టు: పాల సరఫరాలో అవకతవకలు

భీమవరం, జూన్ 14: భీమవరం పాలశీతల కేంద్రంనుంచి రోజూ సుమారు 1,250 లీటర్ల పాలు భీమవరం పౌరుల వినియోగార్థం పంపుతున్నారు. ఈ పాలుపంపిణీ పద్ధతిలో లోటుపాట్లువల్ల వినియోగదార్లు చాలా అవస్థ పడుతున్నారు. కార్డులు ఉన్నవారికి పాలుసప్లయ్ చేయాలని ఒక నియమం ఉన్నప్పటికి వారికోటాను తగ్గించి కార్డు లేనివారికి కూడా పాలు పోస్తున్నట్లుగా తెలుస్తున్నది. తనకున్న ఒక లీటరు కార్డు మీద అరలీటరు పాలుకొన్నిసందర్భాలలో యిచ్చారని, అప్పుడు కార్డు లేని వారికికూడా పాలుపోయుట తరచుగాజరుగుచున్న విషయమని, యిచ్చటి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటరు వివరించారు. తనకు తక్కువ కోటా ఇచ్చినపుడు దానిని కార్డుమీద వ్రాయుటకు పాలవిక్రయ సిబ్బంది నిరాకరించారని ఆయన చెప్పారు. కార్డులు లేని వారు ముందుగానే కేంద్రానికి వెళ్ళిపాలు కొనుగోలు చేస్తున్నారని తరువాత వాటిని విక్రయించి రెట్టింపు సొమ్ము సంపాదించు కొను చున్నారని తెలుస్తున్నది.

స్థానిక ప్రెస్ క్లబ్ సభ్యులు కొందరు ఈ పిర్యాదుల నిజానిజాలను తెలుసుకొనుటకు స్థానికపాలసరఫరాపథకం ప్లాంట్ మేనేజరు శ్రీ రెడ్డిని గతఆదివారం కలుసుకున్నారు. శ్రీ రెడ్డి యిచ్చట పాలసరఫరా పథకం పని చేస్తున్న తీరును వివరిస్తూ తణుకు, నరసాపురం, తాడేపల్లిగూడెం, భీమవరం తాలూకాలకు చెందిన మొత్తం 60కేంద్రాలనుంచి ఈ ప్రాజెక్టుకు పాలు కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. భీమవరం పట్టణములో ఎనిమిది పాలవిక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసి రోజుకు 1,250 లీటర్లు, పాలను వినియోగదార్లకు సరఫరా చేస్తున్నామని, ఈపట్టణానికి 1900 లీటర్ల పాలు కావలసి ఉంటుందని అంచనా వేయబడిందనిచెప్పారు. ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ వివాహాది శుభ కార్యక్రమాలకు ప్రత్యేకముగా పాలను సరఫరా చేయునద్దని ప్రభుత్వము వద్దనుంచి తాఖీదు వచ్చినదని, ఆకారణముగా వివాహ సమయాలలో పాలు సప్లయి చేయుటలేదని చెప్పారు.

కాని కొంతమందికి సప్లయి చేసినట్లు పిర్యాదులను వారి దృష్టికి తీసుకొని వచ్చారు. భీమవరంలోని కాఫీ, అండ్ భోజనహోటల్సుకు రోజూకు 10,20,నుండి 40 లీటర్లు వరకూ పాలుసరఫరా చేసివారి వ్యాపారం వృద్ధికి దోహదముచేస్తూ సామాన్యుని అవసరం నిర్లక్ష్యంచేయుట ప్రభుత్వం చెప్పే సిద్ధాంతానికి విరుద్ధంగా వుందని సభ్యులు వివరించారు. ఇచ్చట ప్రాజెక్టు లేనప్పుడు పాలు పుష్కలంగా లభించేవని, దీనిని ప్రారంభించిన తరువాత పట్టణ, పల్లె, గ్రామాలలో కూడా పాలు దొరకడంలేదని, వినియోగదార్లు వాపోవు చున్నారని ఆయనకు వివరించారు. కాఫీ అండ్ భోజన హోటల్సుకు అంత పెద్ద మొత్తాల కోటాల పాలునిచ్చి వారి వ్యాపారాభివృద్ధికి కాక వినియోగదార్ల నిత్య అవసరాలను తీర్చుచూ వివాహాది శుభకార్యములకు ప్రత్యేక పర్మిట్లు యివ్వవలసిన అవసరం భాధ్యత ప్రభుత్వానికి కలదని నొక్కి చెక్కాణించారు. కనీసం వేసవి కాలంలోనైనా హోటళ్ల కోటాపాలు తగ్గించి పౌరుల అవసరాలను తీర్చవలసిందిగా వివరించారు.

ప్రాజెక్టు మేనేజరు వీటికి సమాధానము చెప్పుచూ భోజన హోటల్సు అండ్ కాఫీహోటల్సు వారికోటాను తగ్గించినఎడల పాలుదొరికే రోజులలో వారికి నిర్ణయించిన కోటాలను తీసుకోరని అప్పుడు పాలు మిగిలి పోయే ప్రమాదము ఉందని చెప్పారు. భీమవరం పట్టణానికి కావలసిన పాలు అవసరాల అంచనాలను వారు గుర్తు చేసి పాలు మిగిలి పోతాయని భయపడవలసిన అవసరం లేదని చెప్పారు. అతిత్వరలో ఫిర్యాదులను తాముందివిచారిస్తానని శ్రీ రెడ్డి చెప్పారు.

బ్రిటన్‌లో మెట్రోపాలిటన్ జిల్లా కౌన్సిల్‌కు భారతీయుని ఎన్నిక

లండన్, జూన్ 14: బ్రిటన్‌లో నివసిస్తున్నభారతీయుడు శ్రీ షడిరామ్‌శర్మ వుల్వర్ హాంప్టన్ మెట్రోపాలిటన్ జిల్లా కౌన్సిల్‌కు ఎన్నికయ్యారు.

శ్రీ శర్మ (27) కౌన్సిల్‌కు ఎన్నికైన మొదటి ఆసియన్. వుల్వర్ హాంప్టన్‌లో సెంట్‌పీటర్స్‌నుంచి ఎన్నికైన శ్రీ శర్మ అక్కడి రెండు సెకండరీ పాఠశాలల గవర్నర్ల బోర్డు సభ్యుడుకూడా.

కలకత్తానుండి ఏనుగు గున్నల ఎగుమతి

కలకత్తా, జూన్ 14: గత రాత్రి కలకత్తా విమానాశ్రయంనుండి బయల్దేరిన ఒక విదేశీ బోయింగ్ విమానంలో 28 ఏనుగు గున్నలు విదేశాలకు వెళ్లాయి. మూడునుండి ఐదు సంవత్సరాల వయస్సుగల ఈ ఏనుగుపిల్లలబరువు 600 నుండి 700 కిలోగ్రాము లుంటుంది. ఒక వ్యాపారస్తుడు వీటిని ఇటలీ, డెన్మార్క్, బ్రిటన్ మొదలైన దేశాలకు ఎగుమతి చేస్తున్నాడు. వీటితో బాటు అనేకరకాల పక్షులు కూడా పంపబడ్డాయి.

ఇప్పుడు ట్రక్కుల ద్వారా ప్రతి రోజూ పార్శిల్ సర్వీస్
ప్రముఖ కంపెనీలయొక్క ప్రముఖ సరకు-రవాణా సంస్థ
పటేల్ రోడ్‌వేస్ ప్రై. లి.
నం. 11-23-21, రాజా రంగయ్యప్పారావు వీధి, విజయవాడ-1 (ఆం.ప్ర.)
ఫోన్: 77163 • గ్రామ్సు: JETLINES
27-18-48, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, గవర్నర్ పేట, విజయవాడ-2 (ఆం.ప్ర.)
ఫోన్: 75676
టెలెక్స్: VIJ-047-227
PVJ-TL

ది గేబ్రియల్ కో-ఎడ్యుకేషనల్ అకాడమి

(డే—కమ్—రెసిడెన్షల్ స్కూలు)
విశాలమైన స్థలం — స్విమ్మింగ్‌పూల్ లో వసతి.
ఇండియాలో ఆంగ్లో—ఇండియన్ ఎడ్యుకేషన్ ఇంటర్—స్టేట్ బోర్డుకు అనుబంధించబడినది.
జి. ఎస్. సి. లకు ధారితీయదగు నర్సరీ, కె. జి.
త్వరలోనే అడ్మిషన్లు ముగింపు.
బ్లూమూన్ హోటల్ బేగంపేట హైదరాబాద్— 16 (ఎ.పి.) కి ప్రక్కనే.
ప్రిన్సిపాల్.



ఏజంటు : ది ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్, బకింగ్‌హాంపేట, విజయవాడ-2.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు
జిల్లా పరిషత్ కార్యాలయము, కాకినాడ.
Ref. 55. 2866773 dt -6-73

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే 1973—74 సం. నుండి నడుపబడు విద్యాలయములమరియు వెనుకబడిన జాతులవసతిగృహములకు కావలసిన యీదిగువ వుదహరించిన వస్తువులు సప్లయిచేయుటకు సీలువేసిన టెండర్లు తూర్పుగోదావరిజిల్లా సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసరుగారిచే 25—6—73 వ తేదీ సా. 4—00 గం.ల వరకు తీసుకొనబడును.

వ. నెం. రు.	కావలసిన వస్తువులు.	రిమార్కులు.
(1)	వండుకొనుటకు కావలసిన సామానులు.	కావలసిన మొత్తం పెట్టు
(2)	విద్యార్థులకు కావలసిన పాత్ర సామానులు.	దిగువ సంతకము చేసిన వారి ఆఫీస్
(3)	వంటకు కావలసిన పాత్ర సామానులు.	నుండి తెలుసుకొన వచ్చును.

పై నుదహరించిన సామానులు సప్లయి చేయుటకు సీలువేసినటెండర్లు 25.6.73 సాయంత్రము 4—00 గం. లకు ఆహ్వానింపబడుచున్నవి. టెండరు డిపాజిట్టు క్రింద రు 1000 —లు డిస్ట్రిక్టు సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసర్, కాకినాడ పేరున, జిల్లాపరిషత్ జనరల్ ఫండ్సుకు చలనాగాని, డ్రాఫ్టుగాని కట్టవలెను. సీలువేయబడిన టెండర్లు జిల్లా సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసరు వారిచేగానీ, వారి అధికారము పొందిన మరియొకరిచే గాని, 25—6—73వ తేదీ సా. 4—30 గం.లకు హాజరైయున్న టెండరుదారుల లేదా వారి అధికారము పొందిన ఏజంట్ల సమక్షమున తెరువబడును. టెండరుదారు టెండరుతోసహా ఇన్‌కమ్‌టాక్సు, సేల్సు టాక్సు క్లియరెన్సు సోల్వెన్సీ సర్టిఫికెట్లు మరియు యితరఅవసరసర్టిఫికెట్లు జతపరచవలెను. తక్కువటెండరుగానీ మరియేయితర టెండరుగాని అంగీకరించవలసిన బాధ్యత దిగువ సంతకము చేసినవారికి లేదు. ఎట్టి కారణములు తెలియజేయకుండగనే అన్ని టెండర్లు గాని ఏటెండరుగాని నిరాకరించుటకు యీదిగువసంతకము చేసినవారికి అధికారము కలదు. టెండర్లు పెట్టదలచినవారు రు. 2 —లు జిల్లాపరిషత్ జనరల్ ఫండ్సుకు చలాన టెండరు ఫారములు యీదిగువ సంతకము చేసిన వారి ఆఫీసునుండి 25—6—73 వ తేగా పొందవచ్చును.

కాకినాడ, 11—6—73.
డిస్ట్రిక్టు సోషల్ వెల్‌ఫేరు ఆఫీసరు, కాకినాడ.

ఆంధ్ర యూనివర్శిటీ

నోటిఫికేషన్

1973 జూలై, ఆగస్టులలో జరగవలసివున్న యీక్రింది పరీక్షలు — వాటికెదురుగా సూచించబడిన తేదీలలో ప్రారంభం కాగలవు. ఈ పరీక్షలకు దరఖాస్తు చేసినఅభ్యర్థులు తాము ఏర్పకొన్న సెంటర్లకు పరీక్షలు ప్రారంభంకావడానికి అయిదు రోజులు ముందుగానే వెళ్ళి తమ ఐడెంటిటి సర్టిఫికెట్లు ఆ సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్‌కు చూపి స్వయంగా హాల్ టిక్కెట్లు, టైంటేబిల్ కాపీలు తీసుకొనవలెను. టైంటేబిల్ కాపీలకై రిజిస్ట్రార్ ఆఫీసుకు పంపే అభ్యర్థనలు గమనించబడవు. అయితే ఆంధ్రప్రదేశ్ వెలుపల నివసించే అభ్యర్థులు తాము హాజరుకాగల పరీక్షలు ప్రారంభం తేదీకి 15రోజులు ముందుగా యూనివర్శిటి ఆఫీసునుంచి స్వంతం చిరునామా వ్రాసి, స్టాంపు అంటించిన కవరుపంపి పొందవచ్చును.

మెట్రిక్యులేషన్ (పాత మరియు కొత్త నిబంధనలు)	2—7—1973	మధ్యాహ్నం 2—30 గం నుంచి
ప్రీ యూనివర్శిటి పార్టు 1	2—7—73	
పార్టు 2	4—7—73	మధ్యాహ్నం 2—30 గం. నుంచి
పార్టు 3	6—7—73	
బి.ఎ., బి. ఎస్.సి., (హానర్స్ సైన్సు)మరియు బి.కామ్(పునర్వ్యవస్థీకరించబడిన నిబంధనల క్రింది)		
రెండవ సంవత్సరాంతానికి పార్టు 1	1—8—73	మధ్యాహ్నం 2—00 గం.నుంచి
పార్టు 2	7—8—73	
మూడవ సంవత్సరాంతానికి పార్టు2	23—7—73	ఉదయం 8—00 గం. నుంచి.
బి. ఎ., బి. ఎస్., సి., బి. ఎస్. సి.(నాన్ సైన్సు) మరియు బి.కాం కొత్త స్కీము క్రింద		
మొదటి సంవత్సరాంతానికి	20—8—73	ఉదయం 8—00 గం.నుంచి
రెండవ సంవత్సరాంతానికి	23—8—73	ఉదయం 8—00 గం. నుంచి
ఓరియంటల్ టైటిల్ పరీక్షలు	23—7—73	మధ్యాహ్నం 2—00 గం.నుంచి
సంగీతంలో డిప్లొమా పరీక్ష	3—8—73	ఉదయం 8—00 గం. నుంచి
పి. ఒ. ఎల్. పరీక్ష.	3—8—73	మధ్యాహ్నం 2—00 గం. నుంచి

యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు, 27—4—1973.
సి హెచ్. శ్రీరామమూర్తి
కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్.

ద్రాక్షోవిన్ స్పెషల్ మీ ఆరోగ్య సౌఖ్య సిద్ధికి
5 విధాలుగా పని చేస్తుంది.

ఆకలిని పెంపొందిస్తుంది
జీర్ణశక్తిని వృద్ధిచేస్తుంది
సుఖ విరేచనాన్ని కలిగిస్తుంది
సుఖనిద్రకు దోహదం చేస్తుంది
ద్రాక్షోవిన్ స్పెషల్ తో మీకు ఆరోగ్యకరమైన, ఆనందమయమైన జీవితం లభిసాధ్యమవుతుంది.
ధూతపాపేశ్వర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, బొంబాయి
Ratan Batra/DL/DITel/10/

జూనియర్ కళాశాలల అధ్యాపకుల సమస్యలు

తక్షణ పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి

హైదరాబాద్ జూన్ 13: ఇంటర్మీడియెట్ పరీక్షా పత్రాలను దిద్దే సందర్భంగా జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్సు, లెక్చరర్లు నేడిక్కడ సమావేశం జరిపారు. జూలై 9 న తిరిగి కళాశాలలు పునఃప్రారంభ మయ్యేలోగా ప్రభుత్వం అవసరమైన అధ్యాపకుల నియామకం పూర్తిచేయాలని కోరారు. గత 3 సంవత్సరాలుగా ఎలుగుతున్న జీతాల హెచ్చింపు సమస్యను తమకు అనుకూలంగా పరిష్కరించాలనికోరారు. జూనియర్ ఇంటర్మీడియెట్ కళాశాలలను ఏడిపే కృషిలో సహాయించిన ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషన్ బోర్డు వారిని తెలుగు అకాడమీని కార్యదర్శి శ్రీ టి. లోకేశ్వరరావు లభినందించారు.

విశ్వవిద్యాలయ విద్యలో ఇంటర్మీడియెట్ చదువు ముఖ్యమైన భాగంకావాలన్న శ్రీ ఎం. వి. రాజగోపాల్ అభిప్రాయాన్ని ప్రిన్సిపాల్స్ సంఘ అధ్యక్షుడు శ్రీ పి.వి. రామకృష్ణారావు శ్లాఘించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ యస్. అప్పారావు కాలేజీలకు హైస్కూళ్లకు సెలవులు ఒకేసారి ఎచ్చేటట్లు చూడాలని, షిఫ్ట్ పద్ధతిలో పనిచేస్తున్న కళాశాల ప్రిన్సిపాళ్ళకు అలవెన్సులు ఇవ్వాలని కోరారు.

అనుబంధ కళాశాలల సంఘ కార్యదర్శి విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 14 : విద్యా సంవత్సరాన్ని కాపాడాలని అధ్యాపకులంతా ఆత్రుత చెందుతున్నారని అయితే ఇదేవిధమైన ఆత్రుతను కొన్నికళాశాలల పాలకవర్గాలు కనబరచడం లేదని అనుబంధ కళాశాల అధ్యాపకుల సంఘ కార్యదర్శి శ్రీ ఎం. జె. మాణిక్యరావు విన్నొక ప్రకటనలో తెలిపారు. అందోళన పూర్తయిన కొన్ని రోజుల తర్వాత గుడ్లవల్లేరు పి. బి. ఎస్. కళాశాల ప్రిన్సిపాల్ ను తొలగించడం జరిగినదని అంతకుముందు నలుగురు అధ్యాపకులను, ముగ్గురు అధ్యాపకేతర సిబ్బందిని తొలగించారని చెప్పారు. వారిని తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవలసినదిగా ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను కళాశాల కరెస్పాండెంట్ పాటించలేదు.

చిలకలూరిపేట సి. ఆర్. కళాశాలలోని అధ్యాపకులు 1968 నుండి పనిచేస్తున్నప్పటికి 1973 జూన్ 15 వరకు వారికి నియామక ఉత్తర్వులు ఇవ్వడమైనది. ఉపాధ్యాయులు రెగ్యులరైజ చేయాలని సమ్మె జరుపగా కళాశాల కరస్పాండెంట్ ఇద్దరు ఉపాధ్యాయులను డిస్మిస్ మరి ఇద్దరిని సస్పెండ్ చేశారు. ఇంకను ఒక ఉపాధ్యాయుని తిరిగి పనిలోకి తీసుకోవలసి యున్నది.

నూజివీడు ధర్మ అప్పారావు కళాశాల పాలక వర్గం రు. 1,50 000 లను 1971 నుండి దుర్వినియోగం చేసినదని కార్యదర్శి ఆరోపించారు. ఆ సొమ్ము ఉపాధ్యాయులకు ముట్టేటట్లు చూడాలని అయన కోరారు.

అనేక నెలలుగా, వివిధ కళాశాలల్లో ఉపాధ్యాయులకు జీతాలు చెల్లింపబడలేదు. ఉపాధ్యాయులకు వేరుగా ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని అధ్యాపకుల సంఘం చాలాకాలంగా కోరుతున్నది. నిర్ణీత గడువు పూర్తయినప్పటికీ కూడా ఆంధ్ర ప్రాంతంలోని అన్ని ఎయిడెడ్ కళాశాలలకు గ్రాంటులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయకుండా విచక్షణ చూపుతున్నది. ఇటీవల ప్రారంభమైన కళాశాలలకు కూడ తెలంగాణాలో గ్రాంటులు మంజూరు చేయడమయింది. ప్రభుత్వం తెలంగాణాలోని ఓరియంటల్ కళాశాలలపై రు. 14 లక్షల ఖర్చు చేయుటానికి సిద్ధపడినదని ఆంధ్ర ప్రాంతంలో అన్ని ఎయిడెడ్ కళాశాలలకు కలిపి రు. 6 లక్షలు ఇవ్వడానికి కూడా ప్రభుత్వం ముందుకు రావడం లేదన్నారు.

జూన్ 15 న గవర్నరు సలహాదారుడు శ్రీ జరీన్ ను అధ్యాపకుల సంఘ ప్రతినిధులు కలుసుకొంటున్నారనీ, అయన ఉపాధ్యాయుల స్థితిగతులను అర్థం చేసుకుని సానుకూల వాతావరణంలో పరిష్కరించగలిగితే ఉపాధ్యాయులు సమ్మె చేయరని కార్యదర్శి తెలిపారు.

కడప పోలీసు కాల్పుల విచారణ:

కలెక్టరు బంగళాలో హోలీనాడు అధికారులకు మద్యం సరఫరా

అసిస్టెంటు కలెక్టరు సాక్ష్యం

కడప, జూన్ 14: కడప ఎన్. జి. ఓ.ల తాత్కాలిక భవనం వద్ద మార్చి 19వ తేదీన జరిగిన పోలీసు కాల్పులపై న్యాయమూర్తి శ్రీ కె. మాధవరెడ్డి జరుపుతున్న విచారణ సందర్భంగా రాజంపేట సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ అసిస్టెంటు కలెక్టరు శ్రీ బాబూరాం మె 12వ తేదీన సాక్ష్యం ఇస్తూ— హోలీనాడు కలెక్టరు బంగళాలో జరిగిన వేడుకలలో పాల్గొన్న అధికారులకు మద్యం ఇచ్చారని చెప్పాడు.

ఆయన, కలెక్టరు బంగళాలో ఉదయం 8—30 గంటల నుండి సాయంత్రం 2—30 గంటల వరకూ, తిరిగి సాయంత్రం 6—30 గంటల నుండి రాత్రి 9 గంటలకు ఆరోజున అక్కడ వున్నారు.

తాసిల్దా, జిల్లాకలెక్టరు శ్రీ చంద్రమౌళి, సి. ఆర్. పి. డి ఎస్. పి. లు శ్రీ లస్కర్ సింగ్, శ్రీ దీప్ కుమార్ లు వచ్చినప్పుడు మేడమీద వున్నట్లుగా సాక్షి పేర్కొన్నారు.

వారు కలెక్టరు బంగళాకు వస్తుండగా, ఒక గుంపు, మధ్యలో ఎన్. జి. ఓ.ల హోం వద్ద అడ్డగించినట్లుగా కలెక్టరుకు చెప్పారు. ఆ గుంపులోని వారివద్ద ఎదురుకర్రలు, ఇనుప కడ్డీలు వున్నాయనీ దారి మళ్లించి బంగళాకు రావలసివచ్చిందని వారు చెప్పారు.

అక్కడ ఏదో ఒక సమావేశం వంటిది జరుగుతున్నదని కలెక్టరుకు చెప్పారని సాక్షి శ్రీ బాబూరాం తెలియజేశారు.

కలెక్టరు ఆర్. డి. ఓ. శ్రీ గంగులు కోసం కబురు చేశారు. ఆయన్ని శ్రీ లస్కర్ సింగ్, శ్రీ దీపుకుమార్ లు వెంట ఆ సమావేశం దగ్గరకు వెళ్ళవలసిందిగా కోరారు. జిల్లా రెవిన్యూ ఆఫీసరు శ్రీ టి. జె. సాల్మన్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎస్. సి. ద్వివేదీలకు ఆ సంగతి తెలియ జేయాలని కలెక్టరు శ్రీ గంగులును కోరినట్లు సాక్షి చెప్పాడు.

సాక్షి ఇంకా ఇలా వివరించాడు. శ్రీ లస్కర్ సింగ్, శ్రీ దీప్ కుమార్ లు కలెక్టరుకు సి. ఆర్. పి. బలం తగినంతగా లేదని చెప్పారు. కృష్ణాపురం విమానాశ్రయం వద్ద శిక్షణ పొందిన కొందర్ని రిక్రూట్ చేయవలసినదిగా సి. ఆర్. పి. ఇన్ స్పెక్టర్ జనరల్ ను కోరవలసిందిగా కలెక్టర్ ను అడిగారు.

శ్రీ లస్కర్ సింగ్ ను మర్నాడు వచ్చి ఐ. జి. పి. కి టెలిగ్రాం ఇవ్వాలని కలెక్టరు కోరారు. లస్కర్ సింగ్, దీప్ కుమార్, గంగులు జీపులో వెళ్లారు. నేను, కలెక్టరు కలసి మేడమీదకు వెళ్ళాం అని సాక్షి చెప్పారు.

క్రాసు పరీక్షలో శ్రీ టి. ఎం. శేషాద్రి— (సి. ఆర్. పి. వారి ప్రత్యేక న్యాయవాది) అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్తూ, తాను అధికార పనిమీద, హోళీ పండుగ జరుపుకొన డానికి కడపవచ్చానని చెప్పాడు.

అంతకు ముందె శ్రీ లస్కర్ సింగ్, శ్రీ దీప్ కుమార్ లను తాను ఎరుగుదునని సాక్షి చెప్పారు.

మల్కిపురంలో దొంగల బెడద

రాజోలు, జూన్ 13: రాజోలు తాలూకాకు ఒక ముఖ్య కూడలియై, ప్రత్యేకంగా పోలీసు స్టేషన్ కలిగివున్న మల్కిపురంలో విస్తారమైన నిరాటంక దొంగతనములవల్ల ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు.

గత సోమవారం రాత్రి శ్రీ గాదిరాజు గోపాలరాజు యింటిలో నాలుగుపేటల బంగారు గొలుసు, పుస్తెల బొందు, రు. 625— లు రొఖ్ఖం దొంగతనం జరిగింది. అమలాపురం పోలీసు డిప్యూటి సూపరింటెండెంట్ శ్రీ ప్రబోధనరావు 10 వ తేదీన దర్యాప్తునకు అచటకు వెళ్లారు.

మరుసటి రోజున వివాహమునకు బయలు దేరవలసివుండి ఆరోజు సాయంకాలం యిరుగు పొరుగు బంధువుల వద్ద ఆరెండు నగలనుఎరువుతెచ్చి డబ్బుతో సహా సూట్ కేసులో వుంచామని, మరునాటి వేకువజామున చూచే సరికి కనిపించలేదని, దొంగలు వచ్చివెళ్లిన జాడలు గుర్తించి, స్థానిక పోలీసు అధికారులకు చూపించి, అనుమానితున్నవారిపేర్లను తెలిపామని శ్రీ గోపాలరాజు, ఆయన కుమారుడు శ్రీ సత్యనారాయణరాజు డి. యస్. పి. కి తెలియజేశారు.

మే మూడవ వారంలో ఆ యింటికి చేరువగా బంగారుపనిచేసే శ్రీ నక్కా సత్యనారాయణమూర్తి పెంకుటింటి వండు యిటుక గోడకుకన్నంపెట్టి లోపల ప్రవేశించి హాలులో అనంపూర్తిగా వస్తువులుండే పెట్టె నుండి అపహరించుకు పోయిన పదిహేను కాసుల బంగారం, రు. 1600— లు రొఖ్ఖం సంఘటన గూర్చి కూడా శ్రీ ప్రబోధనరావు దర్యాప్తు చేశారు.

లక్కపు బిగించి రాళ్లను నగం సూత్రమే పొదిగిన నెక్లెస్—4 ఉంగరాలు, వస్తువులచేతకు సంబంధించిన విడి బంగారం— 4 మంగళ సూత్రాలు— చామంతిపూవు, రెండు జతల దుద్దులు, చంటిపిల్లల ఉంగరాలు రొఖ్ఖంతో కలిపి రు. 4,530 లు చోరి జరిగిందని శ్రీ సత్యనారాయణమూర్తి, ఆయన కుమారుడు శ్రీ నారాయణరావు పోలీసు అధికారికి నివేదించారు.

దీనికి కొంతకాలం ముందు ఒకే వీధిలో కారేజ్ గుమాస్తా శ్రీ గోపెళ్ల రామారావు, శ్రీ కాదంబరి రామారావు (ఉపాధ్యాయుడు) శ్రీ వల్లంకి పెద్దిరాజులు (కరెంటు షైర్ మేన్) యిళ్లలో దూరడమే గాక శ్రీ నక్కా సత్యనారాయణ యింటికి యిప్పుడు పెట్టినచోటనే కన్నంపెట్టి విఫలయత్నం చేసిన ఉదంతం గురించి పలువురు పురప్రముఖులు డి. యస్. పి. కి విన్నవించారు.

అంతే కాకుండ శ్రీ గాదిరాజు గోపాలరాజు యింటి రెండవ వాటాలో వుండే ఉపాధ్యాయుడు శ్రీ మంగళంపల్లి పెద సూర్యనారాయణ, శ్రీ రుద్రరాజు నరసింహరాజు యిండ్లలోని దొంగతనముల గురించి కూడా విశదపరిచారు. బ్రాంచి పోస్టుమాస్టరుగావుండే శ్రీ రుద్రరాజు సత్యనారాయణరాజుగారి కోడలు తాపెరుగులాడిఆమె మెడలోని పుస్తెలబొందు సుభాగం యెత్తుకు పోయిన సంఘటనను కూడా పలువురు పౌరులు వివరించారు.

ఇజ్రేలీ సేనల సమీకరణ

బీరూట్, జూన్14: ఇజ్రేల్, లెబనాన్ల యొక్క విరామణ రేఖ వద్ద ముఖ్యంగా అరబ్ ప్రాంతంలో భారీఎత్తున ఇజ్రేలీ సేనల సమీకరణ జరుగుతున్నట్లు గెరిల్లా వార్తా సంస్థ 'వఫా' విన్న తెలిపింది.

మంగళవారం నుంచి ఇజ్రేలీ హెలికాప్టర్లు ఆ ప్రాంతానికి సైన్యాన్ని, సామగ్రిని చేరవేస్తూ కనిపించాయని ఆ వార్తా సంస్థ తెలిపింది.

ఉచితము!
ఆరు ఆకర్షణీయమైన ఎ.జి.ఐ క్రిస్టల్ వేర్ గ్లాసులు

TELEVISION RADIO
ప్రతి టెలిరాడ్ ట్రాన్సిస్టర్ లేక రేడియోతోనూ జూన్, జూలై, మరియు ఆగస్టు నెలలలో కొనిన ఇవ్వబడును.
ఆర్.టి-212 మాడల్ కు తప్ప తక్కిన అన్ని మాడల్సుతో ఈ బహుమతి యివ్వబడును.
త్వరపడండి - మీ ఉచిత బహుమతిని నియమిత కాలము ముగియుటలో పొందండి!
అసోసియేటెడ్ మార్కెటింగ్ ఏజెన్సీస్
కలకత్తా, బొంబాయి, కొచ్చిన్, సంగరూరు మరియు హైదరాబాదు.

Duckback
బెంగాల్ వాటర్ ప్రూఫ్ వర్క్స్ (1940) లిమి.
41. షేక్స్పియర్ సరణి కలకత్తా—700017
377, డా॥ దాదాభాయ్ నౌరోజీ రోడ్. ఫోర్ట్, బొంబాయి- 400001
టెలిగ్రాం: పవర్ కోట్
BW.732 T

అవిడి పాఠశాల నూతన భవన ప్రవేశోత్సవం

రాజోలు, జూన్ 14: పి. గన్నవరం పంచాయితీ సమితికి చెందిన అవిడి గ్రామంలో నూతనముగా రు 20,000 లతో నిర్మింపబడిన పాటశాల భవనమునకు యీనెల 6వ తేదీని బ్లాక్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీ కందుల శేషగిరిరావు ప్రవేశోత్సవం జరిపారు.

ఈసందర్భంగా జరిగిన సభకు సమితి విద్యా విస్తరణాధికారి శ్రీ పి. నారాయణమూర్తి, ఇంజనీరింగ్ సూపర్ వైజర్ శ్రీపి. ఎ. స్వామినాయుడు ప్రోగ్రెస్ అసిస్టెంట్ శ్రీ పి.యస్.వి.రత్నంతో పాటు ప్రాంతీయ ప్రముఖులనేక మంది హాజరైనారు.

పౌరుల చిరకాల వాంఛ నీవితో యీడేరినందుకు పలువురు హర్షం ప్రకటించారు.

పశ్చిమ గోదావరిజిల్లా చేనేత పారిశ్రామికులకు తక్కావీ ఋణాలు

ఏలూరు, జూన్ 14: చేనేత పారిశ్రామికులకు డిస్ట్రెస్ తక్కావీ ఋణాలక్రింద రు. 1 లక్ష కేటాయించినట్లుగా జిల్లా కలెక్టరు విన్న ఇక్కడ చెప్పారు. చేనేత పారిశ్రామికుల ప్రతినిధివర్గం విజ్ఞప్తికి సమాధానం చెప్తూ ప్రతి కుటుంబానికి రు. 100 లు వంతున ఇస్తారని అన్నారు. ఋణం నూలు రూపంలో నిల్వలువుంటే ఇస్తారనీ, నూలు నిల్వలు లేకపోతే నగదుగా ఇస్తారనీ ఆయన అన్నారు. చేనేత పారిశ్రామికులకు మరొక లక్ష రూపాయలు విడుదల కాగలవని కలెక్టరు హామీ ఇచ్చారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో ఉత్పత్తి అయ్యిన నూలు కూడా తమకు విడుదల కావడంలేదని చేనేత పారిశ్రామికులు కలెక్టరుకు తెలియజేశారు.

వివాహాలు

రాజోలు, జూన్ 14: శ్రీ గెద్దంమహాలక్ష్మి (ఎం.ఎల్.ఎ) ప్రథమ పుత్రుడు చిరంజీవి శ్రీ ప్రేమరాజుకు కిర్లంపూడి వాస్తవ్యులు శ్రీగూడాల చిట్టిబాబు పుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి జయలక్ష్మితో 9వ తేదీన రాత్రి టేకిసెట్టిపాలెంలో వరుని యింట వివాహం జరిగింది.

• • •

రాజోలు, జూన్ 14: శాసన సభ్యుడు, శ్రీగెద్దం మహాలక్ష్మి తన తృతీయ కుమారుణ్ణి చిరంజీవి సౌభాగ్యవతి స్వరాజ్యలక్ష్మిని పశ్చిమ గోదావరి జిల్లా రాయకుదురు కాస్తవ్యులు వి.వసంతరావునకిచ్చి 9వ తారీఖున తమ స్వగ్రామమైన టేకిసెట్టిపాలెంలో వివాహం చేశారు.

• • •

ముదినూరు, జూన్ 14:శాసన మండలి సభ్యుడు శ్రీ కలిదిండి సూర్యప్రకాశరావు కుమార్తె, చి: సౌ. ...కి, శ్రీ అబ్బూరి బాపనతిరావు కుమారు, చి: ...కు జూన్ 9న ఇక్కడ వివాహం జరిగింది.

రైల్వే సూపర్వైజరీ సిబ్బందికి రాత్రిపూట అలవెన్సు చెల్లింపు

సమాఖ్య ప్రతినిధులతో చర్చలలో రైల్వేబోర్డు అంగీకారం

న్యూఢిల్లీ, జూన్ 14 : మామూలు 'షిఫ్ట్ డ్యూటి' లలో పనిచేసే రైల్వే సూపర్వైజరీ సిబ్బందికి ఇకనుంచి రాత్రి పూట అలవెన్సు లభిస్తుంది.

అఖిలభారత రైల్వే సిబ్బంది సమాఖ్య ప్రతినిధులకు, రైల్వేబోర్డు విన్న ఈ విషయం తెలియజేసింది.

సమాఖ్య ప్రతినిధులతో రైల్వేబోర్డు రెండు రోజులపాటు జరిపిన సమావేశంలో 'చార్జిమన్' లకు 'ఆనరేరియమ్' చెల్లించడానికి కూడా నిర్ణయించింది. వర్క్ షాపులలో జీతాల బట్వాడా పని చూసే 'చార్జిమన్' లకు అక్కౌంట్స్ గుమాస్తాలకు ఇస్తున్న విధంగా అదే మొత్తంలో 'ఆనరేరియమ్' చెల్లిస్తారు.

సిబ్బంది, అక్కౌంట్సు ఆఫీసులలో అదనపు ఉద్యోగులను నియమించాలన్న కోర్కెకు సంబంధించి రైల్వేబోర్డు ఇంతకు ముందే కొంత అదనపు సిబ్బంది నియామకానికి మంజూరు చేసింది. మరింత అదనపు సిబ్బందిని నియమించే విషయాన్ని పరిశీలిస్తారు.

అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ పదవులకు ప్రమోషన్ల విషయంలో వయః పరిమితికి సంబంధించిన ఆంక్షలను కొంతవరకు సడలించడానికి కూడా రైల్వేబోర్డు అంగీకరించింది.

అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్లుగా 'ప్రమోట్' చేయబడిన సిగ్నలర్ల వేతనాల నిర్ణయంలో జరిగిన లోపాలను సవరిస్తారు. సీనియర్ సిగ్నలర్ల వేతనాలు తగు విధంగా హెచ్చించబడతాయి.

దక్షిణ మధ్య రైల్వేలో లాలగూడాలోని బాలికల ప్రాథమిక పాఠశాలను 'అప్ గ్రేడ్' చేయడానికి కూడా బోర్డు అంగీకరించింది.

గత 20 ఏళ్లకు పైగా అమలులో ఉన్న సంప్రదింపు యంత్రాంగాన్ని పునస్సమీక్షించుకొని రైల్వేబోర్డు సభ్యులకు, సమాఖ్య ప్రతినిధులకు మధ్య ఈ సమావేశం జరిగింది.

రైల్వేబోర్డు సభ్యుడు (సిబ్బంది) శ్రీ ఎమ్. ఎస్. జెర సమావేశానికి అధ్యక్షత వహించారు. ఉద్యోగుల సమాఖ్య తరఫున శ్రీయుతులు పీటర్ ఆల్వారెస్, ప్రియగుప్తా, ఇతరులు సమావేశంలో పాల్గొన్నారు.

గ్రీసు రిపబ్లిక్ ను బ్రిటన్ గుర్తింపు

లండన్, జూన్ 14: గ్రీక్ రాజు పదవిచ్యుతుడైన పిమ్మట రాజ్యాంగ పరిణామాల పిమ్మట ఏర్పడిన గ్రీక్ రిపబ్లిక్ ను బ్రిటన్ నిన్న లాంఛనంగా గుర్తించింది.

తమిళనాడు రాఫిల్ డ్రా ఫలితాలు "56"వ డ్రా

డ్రా తేదీ: 12—6—1973 డ్రా జరిగిన స్థలం: రాజాజీహాలు

"కె ఎఫ్" సీరీస్

బహుమతుల వివరాలు: బహుమతులు గెల్చిపొందిన నెంబర్లు:

ఒక మొదటి బహుమతి ఒక లక్ష రూపాయలు: కెఎఫ్. 465283

మొదటి బహుమతి గెలుపు టిక్కెట్టు నెంబరు ముందు వెనుక నెంబర్లకు రెండు కన్సొలేషన్ బహుమతులు ఒక్కొక్కటి పదిహేను వందల రూపాయలు. 1) 465282 2)465284

రెండు రెండవ బహుమతులు: ఒక్కొక్కటి పదివేలరూపాయలు:
028124 548880

రెండవ బహుమతి గెలుపు టిక్కెట్టుకు ముందు వెనుక నెంబర్లకు నాలుగు కన్సొలేషన్ బహుమతులు ఒక్కొక్కటి అయిదు వందల రూపాయలు.
1) 028123 2) 028125
3) 548379 4) 548381

డెబ్బై అయిదు మూడవ బహుమతులు ఒక్కొక్కటి వెయ్యి రూపాయలు:

018449	049350	056560	071206	107831
118606	124700	135734	154545	160576
234801	238810	255063	257442	267909
268406	300309	310662	321408	333139
335257	338791	367198	407304	413618
417296	422044	451668	459010	461809
475023	494608	508118	516660	524012
554461	560791	579921	582524	590394
597014	606612	624123	640953	645280
678517	679638	705700	707925	709680
712896	713619	726908	730628	741091
759138	773833	779419	811291	835531
869199	898704	902083	917882	924070
926308	932474	935979	938929	943780
946327	948420	948853	952814	962231

నూరు నాలుగవ బహుమతులు ఒక్కొక్కటి అయిదు వందల రూపాయలు.
000000 నుంచి 999999 వరకు ఈ క్రింది ఏ అయిదు అంకెలతోనైనా ముగిసే అన్ని టిక్కెట్లకు.
05931 07642 08306 25329 39556 46683 53441 61522 80243 93116

అయిదు వందల అయిదవ బహుమతులు ఒక్కొక్కటి రు. 100 — 000000 నుంచి 999999 వరకు ఈ క్రింది నాలుగు అంకెలతోను ముగిసే అన్నిటిక్కెట్లు:
0380 0777 1166 2424 6117

ఒక వెయ్యి ఆరవ బహుమతులు ఒక్కొక్కటి యాభై రూపాయలు.
000000 నుంచి 999999 వరకు యీ క్రింది మూడు అంకెలతోను ముగిసే అన్నిటిక్కెట్లకు: 1 678

"కె జి" సీరీస్

బహుమతుల వివరాలు: బహుమతులు గెలుపొందిన నెంబర్లు

ఒక మొదటి బహుమతి ఒకలక్షరూపాయలు. కెజి. 365521

మొదటిబహుమతి గెలుపు నెంబరుకుముందు వెనుక నెంబర్లకు రెండు కన్సొలేషన్ బహుమతులు ఒక్కొక్కటి పదిహేను వందల రూపాయలు 1)365320 2)365522

రెండు రెండవ బహుమతులు ఒక్కొక్కటి పదివేల రూపాయలు
541392 637609

రెండవ బహుమతి గెలుపు నెంబరుకు ముందు వెనుక నెంబర్లకు నాలుగుకన్సొలేషన్ బహుమతులు ఒక్కొక్కటి అయిదువందల రూపాయలు.
1) 541391 2) 541393
3) 637608 4) 637610

డెబ్బై అయిదు మూడవ బహుమతులు ఒక్కొక్కటి వెయ్యి రూపాయలు.

016993	019453	027737	035368	040221
054350	054810	062854	066260	128171
136261	158440	174316	198801	223746
229500	235594	235967	239198	211280
258431	260450	262070	301163	302913
310993	324130	325766	350177	366302
369965	373024	403511	416750	423483
500992	513328	516892	519341	545522
594365	596469	604779	606972	607883
613669	613685	619617	636198	636462
646091	662243	676772	690756	703776
715085	730392	732468	736702	752952
767441	786096	803793	814990	819589
845111	848621	849870	858868	373791
929376	932633	959252	975830	993539

నూరు నాలుగవ బహుమతులు ఒక్కొక్కటి అయిదు వందల రూపాయలు.
000000 నుంచి 999999 వరకు యీ క్రింది ఏ అయిదు అంకెలతో నైనా ముగిసే అన్ని టిక్కెట్లు.
16398 16655 27929 32602 45781 45986 51414 67095 67581 84869

అయిదు వందల అయిదవ బహుమతులు ఒక్కొక్కటి ఒక రు:100— 000000 నుంచి 999999 వరకు ఈ క్రింది నాలుగు అంకెలతో ముగిసే అన్ని టిక్కెట్లకు.
0582 4171 4865 6227 7564

ఒక వెయ్యి ఆరవ బహుమతులు ఒక్కొక్కటి యాభై రూపాయలు.
000000 నుంచి 999999 వరకు యీ క్రింది మూడు అంకెలతోను ముగిసే అన్ని టిక్కెట్లు: 1) 844

మొదటి రెండవ బహుమతులు వచ్చినవారు తమక్లెయిములను నిర్ణీతఫారంలో డ్రా తేదీ నుండి 28 రోజులలోపల డైరెక్టర్ ఆఫ్ తమిళనాడు రాఫిల్, గవర్నమెంట్ ఎస్టేట్ మదరాసు-600002 కు అందజేయాలి. 3 నుంచి 6వ బహుమతులు వచ్చినవారు కన్సొలేషన్ బహుమతులువచ్చినవారు నిర్ణీత ఫారంలో గడువు లోపల తమ క్లెయిములను తమిళనాడులోని ఏ సబ్ — ట్రెజరీకైనా అందజేయాలి. క్లెయిములు పంపడంలో ఆలస్యం వుంటే బహుమతి గెలిచిన టిక్కెట్టు కలవారు డైరెక్టర్ ఆఫ్ తమిళనాడు రాఫిల్ కు మాత్రమే వ్రాయాలి. క్లెయిములు పంపడానికి కావలసిన దరఖాస్తు ఫారాలు బహుమతులు చెల్లించే అధికారంకల ఆఫీసర్ల నుంచి పొందవచ్చును. క్లెయిము స్వయంగా అందజేయవచ్చును. లేదా రిజిస్టర్డు పోస్టులో లేదా షెడ్యూల్డు బ్యాంకు లేద కో ఆపరేటివ్ బ్యాంకుద్వారా నైనా అందచేయవచ్చు. డ్రా ఫలితాలు తమిళనాడు గవర్నమెంట్ గెజెట్ ఎక్స్ట్రా ఆర్డినరీ సప్లిమెంటరీ సంచికలో 12—6—1973 తేదీన ప్రచురించబడును. గెజెట్ కాపీ కావలసినవారు సేల్స్ ఆఫీసరు, గవర్నమెంట్ పబ్లికేషన్ డిపో నెం 166, మవుంట్ రోడ్ మదరాసు—600002నుంచి నిర్ణీతధరచెల్లించి పొందవచ్చును. ఏ విషయంలోనైనా స్పష్టీకరణ పొందగోరేవారు డైరెక్టరు, తమిళనాడు రాఫిల్, మదరాసు—600002 వారికి వ్రాయవచ్చు.

క్లెయిం స్వీకరించడానికి ఆఖరు తేదీ: 9—7—1973.

57 వ రాఫిల్ డ్రా: 57 వ తమిళనాడు రాఫిల్ డ్రా 12—7—1973 న జరుగుతుంది.
రెండు సీరీస్ కె హెచ్ మరియు కె ఐ

బహుమతుల మొత్తం: 7,00,000. మొత్తం బహుమతులు 3368

తరువాత డ్రా తేదీ: 12—7—1973 ఇంతవరకు 312 మంది లక్షాధికారులైనారు.
ఈసారి మీవంతు దరిదాపులోనే వుండవచ్చు! నికరాదాయం పాఠశాల భవనాల నిర్మాణానికి, వైద్య సౌకర్యాలు పల్లెలకు తిరిగి జిల్లాలకే వినియోగించబడుతుంది.
రు. 1/— పెట్టుబడితో మీరు ఒక టిక్కెట్టు కొంటే మీ అదృష్టాన్ని పరీక్షించు

కొంటడమేగాక దురదృష్టవంతులైనా మీ పొరుగు పరిస్థితి చక్కబడడానికి కూడా తోడ్పడినవారవుతారు.
ఒక టిక్కెట్టు ఖరీదు రు. 1/— మాత్రమే.
డి. రంగనాథన్,
లక్షరూపాయలు గెలవండి. డైరెక్టర్ ఆఫ్ తమిళనాడు రాఫిల్ మదరాసు—600002.


అందమైన ఉంగరాలు
స్వచ్ఛమైన వజ్రాలవి
బాపాలాల్ & కంపెనీ
నగలు చేయువారు, రటన్ బజారు, మద్రాస్-3.

RESULT OF WEEKLY DRAW
MADHYA PRADESH STATE LOTTERY
11—6—1973 తేదీని జరిగిన వీక్లీ డ్రా ఫలితం
మొదటి బహుమతి రు. 5,000 (ప్రతిసీరీస్ లోను ఒకటి) యు—0175103 వి—0267098 డబ్ల్యు—0172062 ఎక్స్—0244394.
రెండవ బహుమతి రు. 1000 (ప్రతిసీరీస్ లోను ఒకటి) యు—0156400 వి—0287451 డబ్ల్యు—0226665 ఎక్స్—0247021.
మూడవ బహుమతి: రు. 500 (ప్రతిసీరీస్ లోను ఒకటి) యు—0170500 వి—0172876 డబ్ల్యు—0166656 ఎక్స్—0208046 యు—0235826 వి—0253865 డబ్ల్యు—0213964 ఎక్స్—0291700. వచ్చే వీక్లీ డ్రా 19—6—1973.
మెయిన్ డ్రా 24—6—1973 న. మధ్యప్రదేశ్ గెజిట్ లో ప్రచురించబడినదే రిజల్టు అధికార ప్రకటనగా భావించబడగలదు.
రేపటి ఉజ్వలభావికి నేడే ఒక టిక్కెట్టు కొనండి.

మీ అభిమాన కాఫీ ఇప్పుడు త్రాగవచ్చు!
ఉచితం!
ఉచితంగా లభించే రమణీయమైన గ్లాజు టంబ్లర్ తో

ప్రతి 100 గ్రా. నెస్ కాఫే డబ్బాకు.
త్వర పడండి! అవకాశం ఉన్నప్పుడే మీ సెట్ ను ప్రమకూర్చుకోండి!
NESCAFE FREE! GLASS TUMBLER WITH THIS TIN
నెస్ కాఫే
మిక్కిలి ప్రియమైనవారికి అత్యంత ప్రియమైనది
ACIL 47. 212 TEL
ఈ అవకాశం తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, మైసూరు, కేరళలో మాత్రమే కల్పించారు.

నాకు ఎంతో ఇష్టం— పిల్ల బిరుసుతనం, చొక్కా వదులుతనం, లాగూ బిగువు ...మరి మజా నిచ్చే గోల్డ్ స్పాట్
ASP/PB/G-13
is the registered trademark of Parle Bottling Co. Pvt. Ltd.

చిత్ర సమీక్ష

'లోకంమారాలి' లో రవిచంద్రన్, వాణిశ్రీ

లోకం మారాలి

పెద్దమనుషులుగా చలామణి అయ్యే సమాజం ఒకటి. పతితులు, భ్రష్టులు, బహిష్కృతులు అయిన సమాజం మరొకటి — మొదటిరకం సమాజం చాటుగా నేరాలు, ఘోరాలు చేస్తుంది. రెండవరకం సమాజం బాహాటంగా అకృత్యాలు సాగిస్తుంది.

ఒకవిధంగా చూస్తే రెండవరకం సమాజం కొంత నయమేమో అనిపిస్తుంది. అయినా ఈ సమాజం, బాగుపడి మానవులు మనుషులుగా మారడానికి ప్రయత్నిస్తే, పెద్దమనుషుల సమాజం సహించలేదు.

బహిష్కృత సమాజానికి చెందిన రాజా, రవి అనే ఇద్దరు యువకులు శివప్రకాశం అనే హంతకుని దోచుకోడానికి రాగా అతను వారికి జ్ఞానోపదేశం చేశాడు. తన ధన ద్రవ్యాలు వారికి ఇచ్చి బాగుపడమని, మంచి మనుషులుగా మారండని చెప్పి కన్నుమూశాడు.

వారి వంచన ఒక కూరలమ్ముకునే మనిషి చేరింది. వారామెను కన్నతల్లిలా భావించారు. వాణి అనే అమ్మాయి వచ్చింది. రవి, ఆమె ప్రేమించుకున్నారు. రాజా కూడా ఆమెను ప్రేమించాడు. ఆమె మూలంగా వారిద్దరి మధ్య స్పర్థలు వచ్చాయి. దొంగలుగా, హంతకులుగా ఉన్నప్పుడు వారిలో గల ఐకమత్యం ఇప్పుడు పోయింది. పెద్ద మనిషి మోసంతో పడిపోయిన ఒక వగలాడి వలలో చిక్కి ఆ సమాజ ప్రజలు తమ లక్ష్యాన్ని విస్మరించారు. చివరకు గ్రామం రెండు ముక్కలైంది. ధన ద్రవ్యాలు అంతా పంచుకున్నారు. ఎవరికివారైనారు. తల్లి ఈ అధోగతి చూడలేక క్షోభించి ప్రాణాలనే బలి ఇచ్చింది.

దాంతో రవి, రాజా మరల ఏకమైనారు. గ్రామం ఏకమైంది. నీటికోసం వెదికిన భూమిలో నూనె పడింది. దాంతో పెద్ద మనుషుల సమాజం మరల కుట్ర పన్నింది. వారి అపార సంపదను చేజిక్కించుకోడానికి యత్నించింది. మొదట వారు మోసపోయినా చివరకు, ఘరానా మనుషులను ఎలా ఎదిరించి నూతన సమాజాన్ని స్థాపించుకున్నారనేది పతాక సన్నివేశం.

రంగుల్లో నిర్మించిన ఈ తమిళ చిత్రాన్ని పి. ఎస్. ప్రొడక్షన్స్ పేరుతో నిర్మాత శ్రీ కోవెల కృష్ణారావు తెలుగులోకి అనువదింపజేశాడు. రవిగా రవిచంద్రన్, రాజాగా జైశంకర్, వాణిగా వాణిశ్రీ, తల్లిగా జానకి, గుడ్డిపిల్ల మాలగా శ్రీవిజయ,ఆమె ప్రియుడు శృంగారంగా నగేష్, వాంప్ గా విజయలలిత, విలన్ గా రావుదాసు నటించారు. నటీనట్లు అంతా చక్కని నటన ప్రదర్శించారు.

కథా వస్తువు ఉదాత్తమైనది. ముఖ్యంగా ఫొటోగ్రఫీ చాలా గొప్పగా ఉంది. సముద్ర తీరాలు, లోయలు, కొండ గుట్టలు లొకేషన్స్ అవుట్ డోర్ దృశ్యాలన్నీ హృద్యంగా, ఆకర్షణీయంగా ఉన్నాయి. ఎం. ఎస్. విశ్వనాథం సంగీతం కూడా బాగున్నది.

జాలంధర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని శ్రీ కళ్యాణి పిక్చర్స్ వారు విడుదల చేశారు.

దో చోర్

కొందరు పెద్దమనుషుల ఇండ్లలో దొంగతనాలు జరుగుతున్నాయి. అయితే ఆ దొంగతనాలు చాలా చిత్రంగా ఉన్నాయి. ఇనప్పెట్టెల్లో ధనద్రవ్యాలన్నీ అలాగే ఉంటున్నాయి. ఏదో ఒక బంగారు వస్తువు మాత్రం పోతున్నది. ఆ స్థానంలో ఒక స్వస్తిక్ గుర్తు పెట్టి పారిపోతున్నాడు దొంగ.

పోలీసు జబ్బల్లో కలవరం బయలుదేరింది. గజదొంగగా పేరు మోసిన టోనీని పట్టుకున్నారు హింసించారు. అయితే నిజానికి ఈ విచిత్రమైన దొంగతనాలతో టోనీకి సంబంధం లేదు. ఆ విషయం అతను రుజువు చేసుకోవలసిన అవసరం ఏర్పడింది.

ఒకరాత్రి టోనీ, ఆవింత దొంగను పట్టుకున్నాడు. కాని అతను నవయువకుడు కుర్రాడు. అందంగా, సుకుమారంగా ఉన్నాడు. ఆ కుర్రాణ్ణి తన చేతి క్రింద ఉంచుకుని జయప్రదంగా దొంగతనాలు సాగించవచ్చునని అనుకున్నాడు టోనీ. అయితే అకస్మాత్తుగా కుర్రాడు మాయమైనాడు. అతని అక్క సంధ్య కనిపించింది. ఆమె ఒక లేడీస్ హైస్కూల్ ప్రిన్సిపాల్ గా గౌరవంగా జీవిస్తున్నది. తమ్ముడి దొంగతనాలను గురించి ఆమెకు తెలియదు.

కాని, మరొకసందర్భంలో దొంగతనాలు చేస్తున్నది ఆడపిల్ల కాదని, అబ్బాయి వేషంలో ఉన్న అమ్మాయి అని, ఆమె సంధ్య అని తెలిసేసరికి టోనీ దిగ్భ్రాంతి చెందాడు. అప్పుడు సంధ్య తన కథచెప్పింది. ఏమిటాకథ? సంధ్య పురుష వేషంలో కొందరు పెద్దమనుషుల ఇళ్ళలో మాత్రమే ఎందుకు దొంగతనాలు చేస్తున్నది? తనకుకావలసిన ఒకవస్తువు మాత్రమే ఎందుకు తీసుకుపోతున్నది? స్వస్తిక్ గుర్తులో అంతర్యం ఏమిటి? సంధ్యతల్లి పతితవలెంచి, అన్నగారి ఎందుకు ఉన్నది?

ఈ ప్రశ్నలకు సమాధానాలు చిత్రంపూర్తిగా చూస్తే కనిపిస్తాయి. ఈ ఇద్దరు దొంగలు ఎన్నెన్ని సాహసాలు, తమాషాలు చేసింది,పట్టుబడకుండా ఉన్న అంతకంటే పెద్ద దొంగలను పోలీసులకు ఎలా పట్టి ఇచ్చిందీ చిత్రంలో చూడవచ్చు.

పద్మనాభ్ దర్శకత్వంలో రాజ్ ఖోస్లా ఇన్ స్టిట్యూట్ కపూర్ తో నిర్మించిన హిందీ చిత్రం ఇది. టోనీగా ధర్మేంద్ర బాగా నటించాడు. సంధ్యగా తనూజా గొప్పగా నటించింది. పురుష వేషంలో ఆమె దొంగతనాలు చెయ్యడం ప్రేక్షకులను బాగా ఆకర్షిస్తుంది. చిత్రంలో ఇంకా కె. ఎన్. సింగ్, సజ్జన్, అసిత్ సేన్, ధుమాల్, డేవిడ్, కపూర్, మోహన్ చోటీ భగవాన్ ముఖ్య నాయకులు. కిషన్ చందర్ డైలాగ్స్, ఆర్. డి. బర్మన్ సంగీతం బాగున్నాయి. వి. ఎన్. రెడ్డి ఫొటోగ్రఫీ నిర్దుష్టంగా ఉంది.

కథలోను, కథనంలోను కొత్త పుంతలు త్రొక్కిన ఈ చిత్రం అద్యంతమూ ప్రేక్షకులకు ఉత్కంఠ కలిగిస్తుంది. అన్నోద పరుస్తుంది. అందరూ తప్పక చూడవలసిన ఈ చిత్రాన్ని శ్రీ విజయలక్ష్మి ఫిలింస్ వారు విడుదల చేశారు.

—రెంటాల

'అనామిక' లో జయభాదురి - రాజేష్ ఖన్నా

దసరా పిచ్చివాడు

హాస్యనటుడు రాజ్ కుమార్, అందాలరాణి ఆరతి ప్రధాన పాత్రలు ధరించిన పూర్తి హాస్యచిత్రం 'దసరాపిచ్చివాడు'. శ్రీకాంత్ ప్రొడక్షన్స్ వారు శ్రీ వై. ఆర్. స్వామి (ఎం. వి) దర్శకత్వంలో నిర్మించిన యీ చిత్రానికి మాటలు, పాటలు అనిసెట్టి వ్రాయగా బి. గోపాలం సంగీతం సమకూర్చారు.

ఆంధ్రలో రాజశ్రీవారు ఆదర్శంలో విడుదలచేస్తున్న చిత్రమిది.

కోషిష్

జూన్ 16 విడుదల

ఆరతి దరిద్రానికవతల్లి. అనకు కావలసిన సరుకులను సంపాదించి చూపిస్తోంది. ఆమెను చూసే అనుకూడా తనకు కావలసిన సరుకుల కోసం ఆరాటపడుతున్నాడు. ఇద్దరి హృదయాలు కలిసి పోయాయి. ఇద్దరి అవ్యక్త హృదయాలు ప్రేమతో నిండిపోయాయి. ఇద్దరూ పెళ్ళిచేసుకున్నారు. ఇద్దరిని అక్షరాలా ఒకరికొకరుగా వున్నారుగా గ్రహించారు.

మరోసారి ఆరతి బాబిస్తున్న దుష్టుల బారినుంచి కాపాడి ఇంటిదగ్గర దిగబెట్టాడు. ఆరతి తమ్ముడు దొంగతనాలు చేసేవాడు. సినిమా టిక్కెట్లు బ్లాక్ మార్కెట్ లో అమ్మేవాడు. ఒక ప్రియురాలికూడా వుంది. పెళ్ళిచేసుకొన్న ఆరతి, హరికు జీవితంలో ఎదురైన అవాంతరాలేమిటి? వాటినెలా వారు అధిగమించారు? అదే నిర్మాత ఎన్. సి. సిప్పీ గుల్జార్ డైరెక్షన్ లో నిర్మించిన ఈస్టమన్ కలర్ హిందీ చిత్రం 'కోషిష్' కథాంశం. జయభాదురి, సంజీవకుమార్ లు నటించిన యీ చిత్రాన్ని శ్రీ విజయలక్ష్మి ఫిలింస్ వారు విడుదలచేస్తున్నారు. మదన్ మోహన్ సంగీత దర్శకుడు.

నప్రతే

పోలీసు అధికారి కుమార్ ఒక బందిపోటు దొంగను కష్టపడి పట్టుకొని, సెలవుమీద తిరిగి ఇంటికి భార్యా బిడ్డలను చూడాలని ఎంతో ఆపేక్షతో వచ్చేసరికి భార్య పరపురుషుని తో సరాగాలాడుతూ కనిపించింది. ఒళ్ళు మండి రివాల్వరుతీసికూడా బిడ్డ ఏడ్పువిని పూరుకొని—అంట్లోనుంచి భార్యను గెంటివేశాడు. కొడుకును నారాయణ పెంచాడు. అయితే ప్రకాష్ పెద్దవాడై కిరణ్ ను ప్రేమించాడు. ఆమె తనతల్లి జీవితం నాశనంచేసిన వాని చెల్లెలని తేలింది. కుమార్ కొడుకు ప్రేమనామోదించాడా? దుష్టులకు విదేశీ ఆయుధాలను సప్లయిచేస్తున్న వానిని పట్టుకొన్నాడా? రోగిభార్యను కలుసుకొన్నాడా?

ఇదే రూప్ ఎంటర్ ప్రయిజెస్ వారు ప్రేమనాథ్, ప్రేమ్ చోప్రా, రాకేష్ రోషన్, యోగితాబాలా, రాజేంద్రనాథ్, ఫర్యాల్, మదన్ పురి ముఖ్యపాత్రలతో నిర్మించిన ఈస్ట్ మన్ కలర్ హిందీ చిత్రం 'నఫ్రత్' కథాంశం. దర్శకుడు శాంతిలాల్, సంగీతం ఆర్. డి. బర్మన్. ఆంధ్రలో రమాఫిలింస్, సీడెడ్ లో రఘునాథమూవీస్ ద్వారా విడుదలౌతున్న చిత్రమిది.

గోరా ఔర్ కాలా

రామ్ సూర్ రాణి కవలలనుకన్నది. పుట్టినపుడు ఇద్దరూ కలసిపోతే పుట్టుందనుకున్న శత్రు చికిత్సచేసి విడదీయడంలో ఒకరికిరంగు నల్లబడిపోయింది. విడిపోయిన అప్పుడుమ్మలు ఒకరి బాల ఒకరు, ఒకరి సంభాషణ మరొకరు అనుభవిస్తూ వుంటారు. దివాను రాజును చంపివేస్తాడు. రాజ్యంకోసం రాణినీ, రాజకుమారునికూడా చంపివేయబోతాడు.

రాణి పనిపోతుంది. రాజవైద్యుడు పిల్లని పిల్లవాణ్ణి (కాలా) నౌకరు వృద్ధిసింగ్ అందమైన బాలుని (గోరా) పెంచుతారు.

కాలా దొంగగా తయారౌతాడు. రాణీ (రేఖ) ప్రేమనుండి.కాని ఆమె చేజిక్కదు.దివాన్ కుమారుని ప్రేమిస్తాడు. లిప్సింబుకు పాలెపాలు గోరా గ్రామనుంచేరి అరన్నే ప్రేమిస్తుంది.

అప్పుడను రిద్దరూ రాజకుమారుని ప్రేమిస్తారు. ఇద్దరు కలుసుకొన్నారు. ప్రేమ వారిమధ్య విరోధం తెచ్చింది. ఇద్దరూ ఏకమవుతారా? రాజ్యంగెలుచుకొంటారా?

అదే రాజేంద్రకుమార్ (ద్విపాత్రాభినయం) హేమమాలిని, ప్రేమ్ చోప్రా, ప్రేమ్ నాథ్, సులోచన, మదన్ పురి, రేఖ నటించిన శంకర్ మూవీస్ వారి చిత్రం కథాంశం. దర్శకుడు నరేష్ కుమార్, సంగీతం లక్ష్మీకాంత్ ప్యారేలాల్. రాజశ్రీ పిక్చర్స్ వై. రామేశ్వరరావు ద్వారా త్వరలో విడుదల.

దో గజ్ జమీన్ కే నీచె

సురేంద్రకుమార్, పూజా— ఇంటియాజ్ షా,అచల సచ్దేవ్, ధర్మేంద్రశర్మ, స్మిత, మయాంక్, హాబీబ్, ధుమాల్ ముఖ్యపాత్రలు, రాంస్సే ఫిలింస్ ఈస్ట్ మన్ కలర్ లో నిర్మించిన "పెళ్ళాం వుంటే చూడలేరు" (ఎ) కలర్ చిత్రంయిది.

ఆర్. తులసీశ్యామ్ డైరెక్టు చేసిన యీ చిత్రంలో ఒక ధనికుడు తమ్ముణ్ణి చంపి వేసిన ప్రేమ ఎలాగ్గా తనను వీడినట్లైన చచ్చిన తర్వాత ఎలా ప్రసాదించిందీ విశదీకరిస్తుంది. సపన్, జగన్ మోహన్ యీ చిత్రానికి సంగీత దర్శకులు.

ఎస్. ఎస్. ఫిలింస్ ద్వారా ఆంధ్రలో విడుదల కానున్న చిత్రమిది.

'దోచోర్' లో తనూజ, ధర్మేంద్ర

నెల్లూరు నవ్యకళాభారతివారు నిర్వహించిన నృత్య పోటీలలో బహుమతులు పొందిన కుమారి నత్తిరాజు వేదవల్లి

కంబోడియా ప్రభుత్వ దళాలలో 'దొంగ సైనికులు'

నాంపెన్, జూన్ 14: కంబోడియా ప్రభుత్వ దళాలలో లక్షమంది సైగా 'దొంగ సైనికులు ఉన్నట్లు ఏవో వేలల క్రితమే వెల్లడైనప్పటికీ దీనికి సంబంధించిన 'క్షాళన కార్యక్రమం ఇంకా పూర్తికాలేదు.

రిజిష్టర్లలో మాత్రమే పేరు ఎక్కిన సైనిక రంగంలో అధికారరీత్యా తిరమీద కనిపించని ఈ దొంగ సైనికులకు జీతాలు తెలియచడానికి కంబోడియా సైనికాధికారులు ఇంకా ఇప్పటికే అమెరికా నిధుల నుంచి సొమ్ము వసూలు చేస్తున్నట్టు పాశ్చాత్య దేశాలకుచెందిన దౌత్య వర్గాల వారు అంటున్నారు. 40 వేల మంది సైగా ఇటువంటి దొంగ సైనికులకు ఇప్పటికే వేతనాలు చెల్లిస్తున్నారట.

ఈ పరిస్థితిని పూర్తిగా నివారించడం కోసం కంబోడియా సైనికాధిపత్యవర్గం భారీయెత్తున ప్రారంభించిన 'నివారణ చర్యలు కొంతవరకు సత్ఫలితం ఇచ్చాయి.

వేతనాలు చెల్లిస్తున్న సైనికుల జాబితాలో 3 లక్షల 9 వేల సైగా ఉన్న పేర్లను గత మార్చిలో 254 వేలవరకు తగ్గించివేశారు. అంటే కంబోడియా సైనిక దళాలలో మూడింట ఒకవంతు సైగా సిబ్బందిని ఈ జాబితాలనుంచి కొట్టివేయడం జరిగిందను మాట. 'దొంగ సైనికుల ను సృష్టించి, వారిపేరిట వేతనాలు వసూలు చేస్తున్న 12 మంది సైగా సైనికాధికారులను అరెస్టుచేశారు కూడా. అయితే ఈ దొంగ సైనికుల ఏరివేత కార్యక్రమం ఎంతవరకు విజయవంతమైనదీ ఇంకా ఎన్నాళ్లు కొనసాగవలసినది ఖచ్చితంగా తెలియడం లేదు.

సుమిత్రాదేశాయ్ డైరీ పోలీసుల స్వాధీనం

బొంబాయి, జూన్ 14: మైసూరు రాష్ట్ర మంత్రి శ్రీఆర్. టి. కి ట్చూర్ రాజీనామాకు కారణభూతురాలైన కుమారి సుమిత్రా దేశాయ్ డైరీని బొంబాయి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

శాంతాక్రజ్ లోనికుమారి సుమిత్ర నివాసం వచ్చి పోలీసులు ఈ డైరీని స్వాధీనం చేసుకున్నారు. శాంతాక్రజ్ లో కుమారి సుమిత్ర ఉంటూ వచ్చిన 'ఫ్లాట్' గత రెండేండ్లుగా మూసివేయబడే వున్నది. కుమారి సుమిత్ర సోదరుడు శ్రీ సుమంత్ దేశాయ్ సమక్షంలో పోలీసులు ఆ 'ఫ్లాట్'ను తెరిచారు. శ్రీ దేశాయ్ భాభా అణుశక్తి పరిశోధనా కేంద్రంలో అధికారిగా వుంటున్నారు. ఆయన సెలవుపెట్టి అదృశ్యమైన తన సోదరిని గురించి తెలుసుకునే నిమిత్తం బెంగుళూరుకు బయలుదేరి వెళ్లారు.

కుమారి సుమిత్ర డైరీలో రామాయణం, ఇతర మత గ్రంథాలలోని కొన్ని సూక్తులు వ్రాయబడి వున్నట్లు పోలీసు వర్గాల ద్వారా తెలియవచ్చింది. ఆ డైరీని పూర్తిగా చదివిన తర్వాత కుమారి సుమిత్ర మత ప్రాముఖ్యం గల ఏదో ఒక ప్రాంతంలో వుండే వుండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు.

తణుకులో భాగవత జ్ఞాన యజ్ఞం

తణుకు, జూన్ 14: తణుకు (పశ్చిమ గోదావరి జిల్లా)లోని శ్రీరామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యాన 1970 జనవరి 24 నుండి 1973 జూన్ 11వరకు సుమారు మూడున్నరసంవత్సరాలు అవిచ్ఛిన్నంగా శ్రీరామకృష్ణ మందిరంలో 'భాగవత జ్ఞాన యజ్ఞం' నిర్వహించ బడింది. వేదవ్యాసుని సంస్కృత భాగవతం 12స్కంధాలు ప్రవచనం చేయ బడ్డాయి. విద్వాన్ శ్రీ వేదుల సూర్యనారాయణశర్మ శారీరిమానసికంగా శ్రీకృష్ణుడు, గోపికలు, గోపులు అన్ని పాత్రల హృదయంలో జరిగే మహదన్వేషణాకార్యాన్ని వివరించారు. జూన్ 10న లక్షిన అన్నదానం జరిగింది.

జూన్ 11న లేదని తణుకు శ్రీ సూర్యనారాయణశర్మగారికి సన్మానంచేశారు. శ్రీ రాకరపర్తి సత్యనారాయణ పగకు అధ్యక్షత వహించారు. శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వరశాస్త్రి, శ్రీ సారంగ నరసింహారావు, శ్రీ వంగలకృష్ణమాచార్యులు, శ్రీమతి మందిగంటి జగన్నధశాస్త్రి, శ్రీ పెనుమత్స సత్యనారాయణరాజు, శ్రీ డి.వి. ప్రసాదరావు శ్రీ శర్మగారి ప్రతిభను కొనియాడారు. శ్రీ కె. సుబ్బారావు శ్రీ శర్మగారిని ఇద్దరు దోమతులతో సత్కరించారు. శ్రీరామకృష్ణ సేవాసమితి వారు శ్రీ శర్మగారిని సంపూర్ణ భాగవత సంపుటాలు సమర్పించి సత్కరించారు. కార్యదర్శి శ్రీ మంచాక రామమూర్తి వందన సమర్పణ చేశారు.

న్యూఢిల్లీ, జూన్ 14: దేశంలో తయారైన రెడీమేడ్ దుస్తులకు విదేశాలలో బాగా గిరాకీ పెరిగింది. 1971—72లో రు.15.60కోట్ల విలువచేసే ఈ దుస్తులు ఎగుమతికాగా 1972—73లో ఈ విలువ రు. 21.24కు పెరిగింది.

ఫ్లూ నివారణకు కొత్త మందు

మ్యాడ్రిడ్ జూన్ 13: ఇన్ ఫ్లూయంజాను అరికట్టేందుకు ఫ్రెంచ్ శాస్త్రజ్ఞుడు కొత్త అవుషధాన్ని కనుగొన్నాడు. డాక్టర్ క్లాడ్ హాన్నన్, డాక్టర్ స్టీఫెన్ ఫక్ కాన్, లవేసొరీస్ పాశ్చర్ ఇన్ స్టిట్యూట్ కు చెందిన శాస్త్రజ్ఞులు వైరస్ ను దృష్టిలో పెట్టుకొని ఈనూతన అవుషధాన్ని తయారు చేశారు. ఆస్ట్రేలియా నుండి సంగ్రహించబడిన ఈవైరస్ ను, అభివృద్ధిచేసి శక్తివంతమైన అవుషధంగా తయారు చేశారు.

వికలాంగులకు ఉద్యోగ హామీ

హైదరాబాద్ జూన్ 14: ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సంఘం కేంద్ర హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె.సి. పంత్ కు ఒక విజ్ఞాపన పత్రం అందచేసూ ప్రభుత్వ ప్రయివేట్ రంగాలలో కనీసం 8 శాతం ఉద్యోగాలు తమకివ్వాలని రాజ్యాంగం ద్వారా గ్యారంటీ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సంఘకార్యదర్శి శ్రీ డి. రంగారెడ్డి తమ నివేదికలో ప్రభుత్వ ఉత్తర్వులు ఎవరూ పాటించనందున ఉద్యోగాలు వికలాంగులకు దొరకడంలేదని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో 500,000 వికలాంగులున్నారని వీరి ప్రతినిధులు మాత్రం లోక సభలో లేరని చెప్పారు.

టికెట్ లేని బస్ ప్రయాణికుల విచారణ

హైదరాబాద్ లో సంచార న్యాయస్థానాల ఏర్పాటు

హైదరాబాద్, జూన్ 14: ఆర్. టి. సి. బస్సులలో టికెట్లు లేకుండా ప్రయాణం చేసే వారిపై విచారణ జరపటానికై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాద్ నగర మేజిస్ట్రేట్ల తో రెండుసంచారన్యాయస్థానాలను ఏర్పాటుచేసింది.

ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల చట్టంక్రింద బస్సులలో టిక్కెట్టు లేకుండ ప్రయాణం చేసేవారిని శిక్షించడానికి ఈ ఇద్దరు మేజిస్ట్రేట్లకు ప్రత్యేక అధికారం వ్వబడినట్లు రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ అధికారి ఒకరు తెలియజేశారు.

రేడియో

శనివారం జూన్ 16

శక 1895 జ్యేష్ఠ 26

హైదరాబాద్ ఎ. 405.4 మీ.

ఉదయం: 6—00 వందేమాతరం, 6—04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ, 6—10 భక్తిరంజని శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం, 6—45 వాద్యగోష్ఠి, 7—04 కార్యక్రమ వివరణ, 7—15 మారెళ్ళ కేశవరావు: వయొలిన్, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 చిత్ర సీమ 8—20 విజయవాడవలె. మ: 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 గానసుధ, జి.ఎన్. బాలసుబ్రహ్మణ్యం, 1—30 మారెళ్ళ కేశవరావు: వయొలిన్, 2—10 చిత్ర సీమ, 2—30 బాలానందం. సా: 5—30 లలిత సంగీతం, 5—55 సుఖసంసారం, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—25 ప్రసార విశేషాలు, 6—30 గ్రామసీమలు, 6—55 సేద్య సమాచారం, 7—00 అనగ అనగా కథానిక, 7—15 ఇల్లూ వాకిలి, 7—45 వార్తావాహిని, 8—00 మీరుకోరినపాటలు, 9—15 సరిగమలు—నాటిక 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమము ఎస్. రమణి: వేణువు, 11—04 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1మీ.

ఉదయం: 5—55 వందేమాతరం శుభోదయం ప్రసార విశేషాలు, 6—04 భక్తిరంజని, శ్రీ వెంకటేశ్వర ఉదాహరణం చెంగల్వ రాయశాస్త్రి కీర్తనలు, 7—04 ప్రసార విశేషాలు, 7—15 పాడిపంటలు, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 సంగీత శిక్షణ, 8—20 కె. అంబుజవల్లి: వీణ మ: 11—45 చిత్ర తరంగిణి, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 పసిడి పంటలు, 1—20 చిత్ర తరంగిణి 1—30 ధర్మ సందేహాలు, 2—10 కె. అంబుజవల్లి: వీణ సా: 5—30 హైదరాబాద్ వలె, 5—55 సుఖ సంసారం 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 స్థానిక ప్రకటనలు, 6—20 లలితసంగీతం 6—45 కబుర్లు, 6—55 సేద్య సమాచారం, 7—00 రసమాధురి, 7—15 పంటసీమలు, 7—45 వార్తావాహిని, 8—00 యువభారతి, 8—30 లలిత సంగీతం 9—15 నాటిక, 9—30 అఖిలభారత సంగీతకార్యక్రమము, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ,

ఉదయం : 5—55 వందేమాతరం మంగళధ్వని, 6—04 కురళమురం,6—10 తుదిస్పారల్ గల్, 6—35 సంగీతావృతం, ద్వారం వెంకటస్వామి నాయుడు: వయొలిన్, 7—00 తమిళమురం: ఇశై పాడల్ గల్, 7—25 వాద్యసంగీతం— 7—45చెంబై వైద్యనాథ భాగవతార్, 9—04 చిత్ర గానం, మధ్యాహ్నం 12—04 జానమ్మా డేక్, 12—50 గీతమంజరి, 1—04 ఆర్.కనుల : వయొలిన్, 1—30 చిత్ర గానం, 2—10 వాద్యగోష్ఠి, 2—30 ఆర్.కనుల: వయొలిన్, 3—04 జానమ్మా డేక్, 4—45 సంగీతం, 5—04జి. కవుల : గోటువాద్యం, 6—05 చిత్రగానం, 6—15 వాద్యగోష్ఠి, 7—00 చిత్ర గానం— 9—30 ఇన్నిశై:ఎమ్.ఎస్.సుబ్బలక్ష్మి, 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమము, 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211 3మీ.

ఉదయం : 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—05 కె.వా., 7—45 హిందూస్థానీసంగీతం: మధ్యాహ్నం 12—30 కె. వా. సాయంత్రం 4—13 కార్యక్రమ వివరణ, 6—30 రసమయం,7—04 కార్యక్రమ వివరణ, 7—05 కె.వా.,8—30 మద్రాసువి వలె, 9—00 ఆంగ్లమలో వార్తలు, 11—00 ప్రసార సమాప్తి.



ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్

తాత - మనవడు

నిర్మాత కె. రాఘవ

కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వం దాసరినారాయణరావు

సంగీతం: రమేష్ నాయుడు

TARAKARAMA

అమూల్యములైన రత్నాలు
మేము అమ్మే ప్రతి వజ్రానికి మాది పూచీ
ఏకాంసీ జ్యూయలర్స్ 1893 నుండి
112. నేతాజీ రోడ్డు, మద్రాసు-1
ఫోన్: 31408

హరిజనులకు ఇండ్ల స్థలాలు

పశ్చిమగోదావరికి ప్రథమ స్థానం

ఏలూరు, జూన్ 13: హరిజనులకుఇండ్ల స్థలాలు కేటాయించడంలో గత ఏడాది రాష్ట్రంలో అన్ని జిల్లాలలోకి పశ్చిమ గోదావరిజిల్లా ప్రథమస్థానం పొందినదని జిల్లా కలెక్టర్ శ్రీఎస్.ఆర్.గోవిందరాజన్, మొన్న ఇక్కడ చెప్పారు.

హరిజనుల ఇండ్ల స్థలాలకు 300ం ఎకరాల భూమిని సేకరించి రు 26లక్షలు ఖర్చు చేశామనీ, 5వేల ఇండ్ల పట్టాలు హరిజన కుటుంబాలకు ఇచ్చామనీ ఆయన వెల్లడించారు. ఐదుసంవత్సరాలలో జిల్లాలోని హరిజనుల కుటుంబాలకు అన్నిటికీ ఇండ్ల స్థలాలు ఇవ్వడం పూర్తి అవుతుందనికలెక్టర్ అన్నారు.

ఇండ్ల స్థలాలు మాత్రమేకాక ప్రతి పట్టాదారునకు తాత్కాలికంగా ఇండ్లుకట్టు కొనడానికి రు 100లు ఆర్థిక సహాయం కూడా ఈఏడాది ఇచ్చామనీ, తర్వాత జీవిత భీమా కార్పోరేషన్ సహాయంతో కాలనీ నిర్మాణం ప్రారంభం జరుగుతుందని ఆయన అన్నారు.

బందరు వద్ద రు. 50 లక్షలతో రాడార్ కేంద్రం

వాతావరణ పరిశీలనాకేంద్రం డైరెక్టరుచే సలపరిశీలన

మచిలీపట్నం జూన్ 14: వాతావరణ పరిశోధనా (మద్రాసు) కేంద్రం రీజనల్ డైరెక్టర్ డాక్టర్ ఎ. ఎ. రామశాస్త్రి తుపాను హెచ్చరికలు చేసే రాడార్ కేంద్రాన్ని నెలకొల్ప డానికి అనువయిన ప్రదేశాన్ని ఎన్నిక చేయ డానికై నిన్న మచిలీపట్నం వచ్చారు.

ఆయన వెంట జిల్లా రెవిన్యూ ఆఫీసర్ శ్రీ ఎస్. నారాయణ్ తదితర అధికారులు వచ్చారు.

శ్రీ రామశాస్త్రి మంగినపూడి పోర్టు ఏరియా చింకలపూడి ప్రాంతాలను పర్యటించిన అనంతరం జిల్లాకలెక్టర్ శ్రీ కె ఆర్ వేణుగోపాల్‌తో చర్చలు జరిపారు

శ్రీ రామశాస్త్రి ఆంధ్రప్రభ ప్రతినిధితో ముచ్చటిస్తూ ''ఈ కేంద్రం ఏర్పాటుకు రు 50 లక్షలు వ్యయమవుతుందని, యిది 1975 సంవత్సరారంభంలో దీనిని నెలకొల్పుతారని ఇందువల్ల 400 కి మీ వరకు తుపాను హెచ్చరికలను యిదమిత్థంగా చేయ గలుగుతారని'' వివరించారు

రెండేండ్ల క్రితం విశాఖపట్నంలోను, ఇటీవల మద్రాసులోను ఒరిస్సాలో పరదీప్, కలకత్తాలలో నెలకొల్పనున్న అత్యాధునిక రాడార్ కేంద్రాల వలన తూర్పు కోస్తా ప్రాంతమంతటికి వాతావరణ హెచ్చరికలు చేయడానికి సాధ్యమవుతుంది అయినప్పటికి తుపాను వివరాలను ప్రాంతం, సమయం వివరాలతో నిర్దిష్టంగా ప్రకటించడానికి అనువుగా భారత ఎలక్ట్రానిక్స్ సంస్థ తయారుచేసిన సాంకేతిక పరికరాలతో మచిలీపట్నం, పాండిచెరీ సమీపంలోని కరైకాల్ వద్ద యీ నూతన రాడార్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు'' అని ఆయన స్పష్టం చేశారు

అయితే వాతావరణ వివరాలు తెలుసుకొన్న అనంతరం తీసుకోవలసిన చర్యల గురించి ప్రజలకు తగు పరిజ్ఞానాన్ని కల్గించాలి

ఇందు నిమిత్తం ప్రాంతీయ భాషలలో కరపత్రాలు ప్రచురించి పంచాలి తుపాను వల్ల సంభవించే దుష్పరిణామాల గురించి చలనచిత్రాలు ప్రదర్శించాలి

ఈ కార్యక్రమాలను నిర్వహించి తుపాను గురించి ప్రజలలకుతగు జాగరూకతను కలిగించడానికై వాతావరణ పరిశోధన విభాగం డైరెక్టర్ జనరల్ శ్రీ పి కోటేశ్వరం అధ్యక్షతన ఒక కమిటి ఏర్పాటయింది. అలాంటి కమిటిలను జిల్లాకలెక్టర్ల అధ్యక్షతన ప్రతి జిల్లాలోను ఏర్పరుస్తారు.

ఇవి ఆకాశవాణి, తంతితపాలా, పోలీసు వైర్‌లెస్ స్టేషన్ల సహకారంతో తుపాను హెచ్చరికలను చేస్తారు.

◆ ◆ ◆ ◆

మచిలీపట్నంలో నిన్న ఉదయం నుండి సాయంత్రం వరకు గాలిదుమారాలు చెలరేగాయి. ఇక్కడ నిన్న 100 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది.

◆ ◆ ◆

కృష్ణా కలెక్టర్ శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ మంగినపూడి రోడ్డుపనికిదుర్భిక్ష సహాయ నిధి నుండి రు.2-లక్షలను మచిలీపట్నం రోడ్లు-భవనాల ఎగ్జిక్యూటివ్ యింజనీరుకు మొన్న విడుదలచేశారు.

◆ ◆ ◆

మచిలీపట్నం సెంట్రల్ వేర్ హౌసింగ్ గొడౌన్స్ వద్ద 50 నుండి 70 వేల అడుగుల ఎత్తున వీచే గాలుల వేగాన్ని కొలిచే రాడార్‌ను త్వరలో నెలకొల్పుతారు. (మ. వి)

అనాదిగా సూదివైద్యం చేస్తున్న గోండుజాతి

అమరావతి, జూన్ 13: మహారాష్ట్ర లోని మేల్‌ఘాట్ ప్రాంతంలోని గోండుజాతికి చెందినవ్యక్తులు ఎంత్ కాలంనుండి సూది వైద్యం వంటిదానిని అమలు జరుపుతున్నారు. ఈ విధానంలో రోగాన్నిబట్టి నిర్ణయించి ఆ నరంమీద ఇనుపముక్కతో మెల్లగా పొడుస్తారు. తత్ఫలితంగా ఆ నరాలలో చైతన్యం వంటిది ఏర్పడి రోగం తగ్గు ముఖం పడుతుంది. కీళ్ళ వాతంవంటి అతిసామాన్యంగా వచ్చేజబ్బును కూడా యీ పద్ధతిద్వారా నయం చేయటం జరుగుతున్నదని వైద్య నిపుణులు చెపుతున్నారు. చల్‌పూర్ ప్రాంతంలో గత 36 సంవత్సరాలనుండి వైద్యం చేస్తున్న డాక్టర్ మెహతాబ్‌సింగ్ ఈ విధానంద్వారా వందలాది మంది దీర్ఘ వ్యాధులకువైద్యం చేసి బాగు చేశానని చెప్పారు. కొండజాతి వారు ఈ విధానంతో అనేక జబ్బులను నయం చేస్తారని కూడా చెప్పారు.

విశాఖ కోస్తాలో లక్ష కొబ్బరి మొక్కలు

కలెక్టరు పథకం

విశాఖపట్నం, జూన్ 14: విశాఖపట్నం కోస్తాకు అటు తూర్పుగోదావరిజిల్లా ఇటు శ్రీకాకుళం జిల్లాలోగల మత్స్యకారిశ్రామికులు నైలాన్ వలలను చాలా కాలంగా వాడుతున్నా — ఇంతవరకు ఇక్కడ గల బెస్తలు మాత్రం నైలాన్ వలలు వాడి ఎరుగరు. కాని వారిని నైలాన్ వలలు వాడవలసినదిగా జిల్లాకలెక్టరు వారికి ప్రోత్సాహం ఇచ్చారు. వారు ఇప్పుడు నైలాన్ వలలను వాడుతున్నారు.

ఇక్కడ జరిగిన బ్లాకుస్థాయి అధికార్ల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాకలెక్టరు శ్రీ ఎస్. ఎన్. ఆచంట ఈ విషయం ప్రస్తావించారు. అదేవిధంగా విశాఖపట్నంకోస్తాకు ప్రక్కనగల ఉద్దానం (శ్రీకాకుళంజిల్లా) లోనూ, కోనసీమ (తూర్పుగోదావరి) లోనూ కొబ్బరితోటలు విస్తారంగా వున్నాయి.

వచ్చే 2 నెలల కాలంలోనూ విశాఖ కోస్తా తీరంలో ఒక లక్ష కొబ్బరిమొక్కలు నాటడానికి తానునిర్ణయించినట్లుగా జిల్లా కలెక్టరు చెప్పారు. తర్వాత ఐదులక్షల మొక్కలు నాటుతారు.

ఉచితం
ఒక ప్లాస్టిక్ మగ్ - మీరు కొనే ప్రతి 4 ఎవరెడి 1035 ట్రాన్సిస్టర్ బ్యాటరీలలో
నీలి పైభాగం గల ఎవరెడి 1035 ట్రాన్సిస్టర్ బ్యాటరీ
యీ అవకాశం సరకు ఉన్నంత వరకే.
విశాఖపట్నం, రాజమండ్రి, హైదరాబాద్, సికింద్రాబాద్, నెల్లూరు, గుంటూరు, కర్నూలు మరియు విజయవాడలలో నున్న ఎవరెడి డీలర్లవద్ద లభ్యము.
UC 7622

చర్మ వ్యాధులు - అతిమూత్ర వ్యాధి



అన్ని రకాల చర్మ వ్యాధులకు—ఎక్జిమా, చర్మంపై దిబ్బలు, దురదలు, సోరియాసిస్, స్పర్శజ్ఞానం లేకపోవుట— సిద్ధౌషధము శాశ్వతనివారణ నిస్తుంది.
అతిమూత్రవ్యాధి: దీర్ఘకాలంగా ఈ వ్యాధితో బాధపడువారు మా మందులను వాడి,స్వస్థత పొంద వచ్చును. మూడు నెలలలో శాశ్వత నివారణ పొందవచ్చును. మా చీఫ్ ఫిజిషనును ఈ క్రింది కేంద్రములలో కలుసుకొని మందులు తీసుకో వచ్చును. 30 దినముల-కోర్సు ఔషధము రు. 75/— సంప్రదించు వేళలు: ప్రతిదినం ఉ. 9నుండి మ. 12అండ్ మ. 2 నుండి సా. 5వరకు.

15 జూన్ — కాకినాడ—ఉడిపీ లాడ్జి
16 జూన్ — రాజమండ్రి — శాంతి నివాస్ లాడ్జి
17 జూన్ — విశాఖపట్నం — హోటల్ ప్రూటీ
19 జూన్ — గుంటూరు — ఉడిపి శ్రీకృష్ణ భవన్
20 జూన్ — చీరాల — జీవన్ లాడ్జి.
21 జూన్ — ఒంగోలు — హోటల్ అభిలాష
22 జూన్ —నెల్లూరు — కోమలలాడ్జి
23 జూన్ —తిరుపతి — హోటల్ భీమాస్

ANANDA VAIDYASALAI,
PALANI (Tamil Nadu)

నెల్లూరు జిల్లాలో చిన్న రేవుల అభివృద్ధి

ప్రభుత్వానికి ఇద్దరు ప్రముఖుల విన్నపం

హైదరాబాద్, జూన్ 13: నెల్లూరు జిల్లాలోని దుగరాజపట్నం, కృష్ణపట్నం రేవులను మైనర్ రేవులుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి ప్రత్యేకరాష్ట్ర వాదులైన పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. సాపిరెడ్డి, శాసన సభ్యుడు శ్రీ యన్.శ్రీనివాసులురెడ్డి విజ్ఞప్తి చేశారు. గవర్నర్ సలహాదారు శ్రీ వి. కె. రావుకు వారొక విజ్ఞప్తిపత్రం సమర్పిస్తూ యీ రెండు రేవులను అభివృద్ధి చెయవలసిన అవసరం ఎంతైనా ఉందని అధికార, అనధికార, బృందం ఇటీవల కృష్ణపట్నంరేవును సందర్శించిందని, దుగరాజపట్నం పోర్టును కాలంనాడే రేవుగా వినియోగించ బడిందని వివరించారు.

ఎలక్ట్రిసిటీ బోర్డు డ్రాఫ్ట్స్ మెన్ల సంఘం

హైదరాబాద్, జూన్ 13: ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు డ్రాఫ్ట్స్‌మెన్-ట్రేసర్ల సంఘం ఇక్కడ సమావేశమై 1973—74 సంవత్సరానికి అధ్యక్షుడుగా శ్రీ పి.విశ్వనాథం, ఉపాధ్యక్షుడుగా శ్రీ ఎం.కె.రంగనాథం, శ్రీపి.సి.ఏ.పేకేర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీకె.నారాయణరాజు, కోశాధికారిగా శ్రీ ఆర్.నరసింహారెడ్డిలనుఎన్నుకొన్నారు.

వినుకొండలో అటెండర్ల సంఘం భవనం

వినుకొండ, జూన్ 13: ఎన్.ఎస్. రైటు కెనాల్స్ ప్రభుత్వ అటెండర్లసంఘం భవనం శంకుస్థాపన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీకె. వి.నరసింహారావు జరిపారు

రిటైర్డు ఏఇ ఇంజనీర్ శ్రీకాశిరెడ్డి సూర్యనారాయణ చిత్రపటాన్ని శ్రీ ఎల్. వెంకటేశ్వరరావు (ఇ.ఇ.) ఆవిష్కరించారు.

విశాఖ జిల్లాలో ఖరీఫ్ పంటకు 91వేలహెక్టార్లభూమి వినియోగం

ఈఏడాది అధికోత్పత్తిసాధనకు విస్తృతపథకం అమలు

విశాఖపట్నం, జూన్ 14: విశాఖపట్నం. జిల్లా విస్తృత పథకం అమలుజరిగే జిల్లాకాన ప్పటికి ఈ ఏడాది ఖరీఫ్ పంటకాలంలో వ్యవసాయ ఉత్పత్తి అధికంగా సాధించడానికి బృహత్ కార్యక్రమం అమలు చేస్తున్నారు.

ఈకార్యక్రమం 91,000 హెక్టార్ల భూమిలో అధికరాలుబడినిచ్చే వరి రకాలు పండించడంద్వారా అమలు చేస్తారు.

అలాగే 3,600 హెక్టార్లలో బజ్రా, 2,000 హెక్టార్లలో స్వర్ణజొన్న, 2,000 హెక్టార్లలో అధికరాలుబడినిచ్చే మొక్కజొన్న పండిస్తారు.

ఈ ఉద్యమం క్రింద రైతులకు విత్తనాలు ఎరువులు, క్రిమిసంహారక మందులు, పరపతి సౌకర్యం, సాంకేతిక సలహాలు అన్నీ అందచేసి వ్యవసాయశాఖ యంత్రాంగ అంతా ఇందుకు ఆయత్తం చేశారు.

మధ్యకాలపు పంటలురకాలు (120 నుండి 120 రోజులలో పండేవి) అంటే ఐ. ఇ.టి. 1991. ఐ.ఇ.టి 1039 జయరత్నరకాలు ఇందుకు ఎన్నికచేశారు. ఇందుకోసం,1,000 టన్నుల విత్తనాలను ఇతర జిల్లాల నుండి తెప్పిస్తారు.

15,700 టన్నుల ఎరువులు ఈఏడాది ఈ జిల్లాకు కేటాయించారు. ఇంతవరకూ ఇన్ని టన్నుల ఎరువులను ఈజిల్లాకు కేటాయించలేదు. ఇది రికార్డు.

స్వల్పకాల ఋణాల క్రింద ఎరువులకు విత్తనాలకు, క్రిమిసంహారక అవుషధాలకు రు 15 లక్షలు కేటాయించారు. రు 2,5లక్షలు సస్య రక్షణ రసాయనికాలను నిల్వచేశారు.

శిక్షణ

బి. డి. ఓ.లు తదితరబ్లాకుస్థాయి అధికార్లకు ఇక్కడ రెండు రోజులపాటు ''ఇన్ సర్వీస్'' శిక్షన ఏర్పాటు చేశారు. వ్యవసాయ సహాయ అధికార్లు, విస్తరణ అధికార్లు పాల్గొన్నారు. ఖరీఫ్‌పంట కార్యక్రమంలో ఈశిక్షణ ఇవ్వబడుతుంది. జిల్లా కలెక్టరు శ్రీ ఎస్.ఎన్. ఆచంట ఈ శిక్షణను ప్రారంభించారు.

విజయనగరం పరిశోధన కేంద్రంలో రూపొందించిన కొత్తరకం ''విజయ్'' కంపోజిట్‌బజ్రా 35 వేల ఎకరాలలో గత సంవత్సరంవేశారనీ మంచి విజయం సాధించినదనీ ఈఏడాది రైతులు దానిని ఎక్కువగా పండించడానికి తమ పొలాలలో వేస్తున్నారనీ ఆయన అన్నారు.

ఆదనపు వ్యవసాయశాఖ డైరెక్టరుమహ్మద్ ఖాసిం ఆలీవి అధ్యక్షత వహించారు.

డిప్యూటీ డైరెక్టరు శ్రీ కె. ఎస్. హాబీబుల్లా ఖరీఫ్ పంట కార్యక్రమం వివరించారు.

శ్రీ కె. లక్ష్మీకాంతం ప్రభుత్వాలు ప్రసంగించారు.

ఇలా ఎవరు అన్నారు బ్యాంక్ అప్పులు ధనవంతులకు మాత్రమే అని?
బ్యాంక్ ఆఫ్ బరోడా అనడము లేదు!
మీరెవరూ అనడము లేదు:/

వీరు కాక యింకెవరైనా కూడ ఒక వృత్తిని ప్రారంభించుటకు, వ్యాపారమును స్థాపించుటకు, లేక ఉన్న దానిని వృద్ధి చేసుకొందుకు ఉత్సాహము కలిగి, పనినేర్పుతో శ్రేయస్సు పొందాలనుకొన్న వారు బ్యాంక్ ఆఫ్ బరోడాలో అప్పు పొందగలరు.
మీకు అప్పు కావాలంటే, మీ దగ్గరలోనున్న బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచి ఏజెంటును సంప్రదించండి—వెంటనే!
సిరిసంపదలకు అక్షయపాత్ర
బ్యాంక్ ఆఫ్ బరోడా
(జాతీయము చేయబడిన ఒక మనమైన బ్యాంకు)
భారతదేశమంతటా మరియు విదేశములలో—యు.కె., తూర్పు ఆఫ్రికా, మారిషస్, ఫిజీ ద్వీపములు మరియు గయానాలలో—700 పైగా బ్రాంచీలు కలవు.
Shilpi BOB 6-A/73 Tel

AS YOU SOW
SO SHALL YOU REAP
Invest your might in
PUNJAB STATE LOTTERIES
First Prize
Rs. 1,00,000 &
A visit to Srinagar
Second Prize
Rs. 25,000 OR CAR
or anything in kind equivalant to the prize amount.
Third Prize (8)
Rs. 1,000 each
Ticket Re. 1/-
46th Draw 25-6-73

శ్రీ ఎ. పి. ఎంచాండ
ఆనంద్‌నగర్, గోరక్‌పూర్ జిల్లా,
మా 43 వ డ్రాలో 1వ బహుమతి రు.ఒక లక్ష రిఫ్రిజిరేటర్ విజేత



శ్రీ పట్లే రామ్, ప్యూన్
రైల్వే భవన్, న్యూఢిల్లీ
మా 44 వ డ్రాలో మొదటి బహుమతి రు. ఒక లక్ష, లండన్ సందర్శనల విజేత.

11—6—73 న జరిగిన మినీ డ్రా ఫలితం

ప్రతి సిరీస్‌లోను యీ క్రింది నెంబర్లు ఒక ఒక్కరికి రు. 100— బహుమతి

463370	483715	445633	525645	554435
463910	571380	517023	427441	580089
485511	456989	508364	442685	529688
561888	566767	432535	500673	403695

మెయిన్ డ్రా హొషియార్‌పూర్‌లో ది 25—6—73 న జరుపబడును

గమనిక : ముద్రణలో తప్పులుకుడ్డే రెక్టరేటు బాధ్యత వహించదు.

డైరెక్టర్,
పంజాబ్ స్టేట్ లాటరీస్
ఇమర్ బిల్డింగ్, సెక్టర్—17,
చండీఘర్.



GSU-1154 tel

గుజరాత్ సేవింగ్ యూనిట్ ఈ అనేక లక్షల రూపాయల చిక్కు సమస్యను ఎట్లా పరిష్కరించింది!

సమస్య
గుజరాత్ సేవింగ్ యూనిట్ మొదట ప్రారంభించబడినప్పుడు (చాలా సంవత్సరాల క్రితం). చిన్న పెట్టుబడిదార్లచే కోట్ల రూపాయలు వెచ్చించబడినది. ఈ డబ్బు మా బ్యాంకులలో పెరిగి పోవటం ఆరంభమైంది. ఈ రూపాయలను సురక్షితంగా నియోగించే మార్గాల కోసం అన్వేషించాం (జాతీయం చేయ బడిన బ్యాంకులలో) మరియు లాభదాయకంగా కూడా (చైతన్య వంతమై, అధిక లాభాలు గడించే పరిశ్రమలలో).

పరిష్కారం
ఈ ధనము అంతా పెద్ద బాధ్యత. అది మా ముఖ్యమైన ఖాతాదారు—చిన్న పెట్టుబడిదారుచే మాకు నప్పగించబడిన డబ్బు. మేము ఏమి చేసామో చూడండి:

1. పెట్టుబడిలో అతిముఖ్యమైన విషయం భద్రత అని మేము నిర్ణయించాం. అందువలన మీ డబ్బులో 50% బ్యాంకు డిపాజిట్లలో పెట్టబడింది. నేడు కూడా, ప్రతి ఒక్క గుజరాత్ సేవింగ్ సర్టిఫికేట్‌కు మీరు చెల్లించే డబ్బులో సగము దిగువ జాతీయం చేయబడిన ఏదో ఒక బ్యాంకులో డిపాజిట్ చేయబడుతుంది: బ్యాంక్ ఆఫ్ బరోడా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, దేనా బ్యాంకు, అలహాబాదు బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

2. పెట్టుబడి భద్రత కలిగి యుండుటయేగాక, లాభదాయకంగా యుండాలని కూడా మేము నిర్ణయించాం. అందువలన, మిగతా డబ్బు అంతా భారతీయ పరిశ్రమలలో నియోగించబడింది.

నేడు కూడా ప్రతి ఒక్క గుజరాత్ సేవింగ్ సర్టిఫికేట్ కోసం మీరు చెల్లించే డబ్బులో సగము, ఆధునికమై, చైతన్యవంతమూ చక్కని యాజమాన్యమూ గల కెమికల్స్, ఎలెక్ట్రానిక్స్ మరియు సున్నితమైన విద్యుచ్ఛక్తి వస్తువుల వంటి పరిశ్రమలలో వెచ్చించబడుతుంది.

3. ఒక పెట్టుబడికి భద్రత మరియు లాభదాయకము చేకూర్చుటకు—మీకు విజ్ఞత అవసరం.

గుజరాత్ సేవింగ్ యూనిట్ వెదకి, ప్రజ్ఞావంతులై విజ్ఞత గల ఆర్థిక నిపుణులను భారతదేశంలో ఎక్కడ ఎప్పుడు ఎలా పెట్టుబడి పెట్టవలయునని సలహా నిచ్చుటకు నియోగించింది.

నేడు అనుభవజ్ఞులైన మా సలహాదార్ల సంఘము జాగ్రత్తగా, పూర్తిగా ప్రతి పెట్టుబడి ప్రతిపాదనను పరిశీలిస్తారు. వారు దిగువ లాంటి కఠిక సమస్యలకు సమాధానం పొందిన తదుపరి పెట్టుబడిని గూర్చి పరిశోధించి, పరిశీలించి తుది నిర్ణయం చేస్తారు:

మన పెట్టుబడికి 100% భద్రత కలదా?
అది జాతీయ శ్రేయస్సు కోసమేనా?
పెట్టుబడి లాభదాయకంగా ఉంటుందా? వగైరా

ఫలితాలు
అది అంతా చాలా సంవత్సరాల క్రితం విషయం. భారత దేశంలో ఇప్పుడు ఒక గుజరాత్ సేవింగ్ సర్టిఫికేట్ అత్యంత సురక్షితమైన పెట్టుబడిగా పరిగణింపబడుతోంది. గుజరాత్ సేవింగ్ యూనిట్ ఇప్పటికే 14 లాటరీ గ్రూపులను నిర్వహించింది. మరి ప్రతి సమయం, ప్రతి నెలా, ప్రతి సంవత్సరం—బహుమతి విజేత లందరూ పూర్తిగా చెల్లింపబడ్డారు.

పెట్టుబడిలోని ప్రతి పైసా పూర్తిగా తిరిగి వాపసు చెల్లింపబడింది. కోట్లాది రూపాయలు భారతీయ పరిశ్రమలలో విజయవంతంగా వెచ్చించబడినవి.

నిజంగా, మేము చాలా దూరం ప్రగతించాం.

ఈ క్రొత్త గ్రూపు వరుసలలో 15వది. దీని పేరు గరీబీ హటావ్ (రిఫండబుల్) గ్రూపు. మొదటి డ్రా తేదీ త్వరలోనే ప్రకటించబడుతుంది.

భారతదేశమంతటా గల మా ఏజంట్లు మరియు బ్రాంచీలలో ఒకరిని సంప్రదించండి. లేక మనీ ఆర్డరు, బ్యాంక్ డ్రాఫ్ట్, పోస్టలు ఆర్డరు లేక డబ్బును హెడ్ ఆఫీసుకు (98, ప్రిన్సెస్ స్ట్రీట్, బొంబాయి-400002) పంపండి. లేక మీ పట్టణంలోని ఏ పెద్ద డిపార్ట్‌మెంటల్ స్టోర్ లేక లాటరీ స్టాల్‌లో దొరకును.

బ్యాంక్ ఆఫ్ బరోడా మరియు ఇండియన్ బ్యాంక్ తో (మీకు ఎటువంటి ఖర్చులు లేకుండా కేవలం ఉచితంగా) మెయిల్ ట్రాన్స్‌ఫరు సదుపాయాలు గూడా మా వద్ద గలవు. ఇదిగో ఇట్లా: "ఎం. టి. గుజరాత్ సేవింగ్ యూనిట్ ప్రైవేట్ లిమిటెడ్‌కు" అని వ్రాసి బ్యాంకును వారి బొంబాయి మెయిన్ ఆఫీసుకు ట్రాన్స్‌ఫరు చేయమని నిర్దేశించండి. కాని గుర్తుంచుకోండి, సర్టిఫికెట్లను మేము ఎక్కడికి పంపవలయునో తెలిసి కొనుటకు వీలుగా, మీ పేరు మరియు అడ్రసు విశదముగా వ్రాయుట అవసరం!

ఒక సర్టిఫికేట్ ధర రూ. 10/- మాత్రమే.

మీరు రూ. 143 పంపితే (అంటే 20 నెలలలో ప్రతి నెలా ఒక సర్టిఫికేట్ కొంటే) 31 డ్రాలలో ప్రతి ఒక్క దానిలో పాల్గొనుటకు మీరు అర్హులు మరియు రూ. 10/- ల ఒక సర్టిఫికేట్ పూర్తిగా ఉచితంగా కర్చు లేకనే పొందగలరు! ఈ ఉచిత సర్టిఫికేట్ మీకు అదనపు కర్చు లేకనే, గెలుపొందుటకు 12 ఇతర సావకాశాలకు అర్హత కల్పిస్తుంది.

లేక గరీబీ హటావ్ (రిఫండబుల్) గ్రూపును గూర్చి వివరాలు గల ఉచిత పుస్తకంకోసం మాకు వ్రాయండి. పోస్టు కార్డు ఖరీదు 10 పైసలు. అదే మీ జీవితంలో ఉత్తమ పెట్టుబడి కాగలదేమో—మీ అదృష్టానికి ద్వారములు తెరువబడునేమో?

గుజరాత్ సేవింగ్ యూనిట్ ప్రైవేట్ లిమిటెడ్
హెడ్ ఆఫీసు: 98, ప్రిన్సెస్ స్ట్రీట్, బొంబాయి-400002
టె. పో. 252513, 311873.
గ్రాం: గుజరాత్‌యూనిట్, బొంబాయి-400002

గుజరాత్ సేవింగ్ సర్టిఫికేట్—సురక్షితం, సక్రమం, భద్రం
మొదటి డ్రా 1 జూలై 1973 న

Printed and Published by MADA BHUSHI KRISHNASWAMI on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

నేడే చూడండి
ఉదయం 9గం॥40ని॥ల ఆటతో ప్రారంభం!
చలం సమర్పించు
శ్రీరమణచిత్ర ఇంటర్‌నేషనల్ వారి
దేవుడమ్మ
దర్శకత్వం: కె.వి. నందనరావు
రచన: రాజశ్రీ, సంగీతం: సత్యం, కెమెరా: ఆర్. మధు
ఎడిటింగ్: అంకిరెడ్డి, ఆర్ట్: సోమనాధన్
శ్రీ ఫిలింస్
KalaMandir
Veekay

A PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. H-6

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి : 38 సంచిక : 157 విజయవాడ 16-6-1973 శనివారం 8 పేజీలు 16 పైసలు

"సంతానము లేనివారికి"
మహత్తర అవకాశం!
డాక్టర్ ఐ. అంకమ్మరావుగారు
17—6—'73 నుండి 19—6—'73 వరకు
అజంతా లాడ్జి, నెల్లూరులో
మకాం చేసి ఔషధము లిచ్చెదరు.
పూర్తి వివరములకు: డాక్టర్ ఐ. అంకమ్మరావు. వి.ఆర్.పి.సి.
పేరాల, చీరాల (పోస్టు), ప్రకాశం జిల్లా.

20-6-'73 గొప్ప ప్రారంభం
శ్రీ టెక్స్‌టైల్సు సెంటర్
బీసెంట్ రోడ్, విజయవాడ-2.
మిల్లువస్త్రములకు ప్రత్యేక షోరూమ్

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి బెల్‌గ్రేడ్‌లో అఖండ స్వాగతం

యుగొస్లావియాలో మూడు రోజుల పర్యటన ప్రారంభం

బెల్‌గ్రేడ్, జూన్ 15:

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి యుగొస్లావియాలో పర్యటనకై నేడిక్కడకురాగానే ప్రధాని శ్రీ బిజెడిక్, తదితర మంత్రులు, ఉన్నతాధికారులు, వేలాది బెల్‌గ్రేడ్ ప్రజలు ఆమెకు ఘన స్వాగతం ఇచ్చారు. శ్రీమతి గాంధి యుగొస్లావియాలో వుండే మూడురోజులలో ప్రెసిడెంట్ టిటోతో చర్చలు జరుపుతారు.

శ్రీమతి గాంధి వయువిస్తున్న ప్రత్యేక వర్సిటరెక్చర్, తదితర ఉన్నతాధికారులు స్వాగత విమానం నేటి ఉదయం 9 గంటలకు భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1—30 గంటలకు ఇక్కడకు వచ్చింది.

అంతకు ముందు రాజధానీ నగరంలో వర్షం పడినా, శ్రీమతి గాంధికి స్వాగతం ఇవ్వడానికి వేలాదిగా ప్రజలు వచ్చారు.

శ్రీమతి గాంధి విమానంనుంచి దిగగానే రన్‌వే మీద యుగొస్లావియా ప్రధాని శ్రీ బిజెడిక్, ఆయన భార్య శ్రీమతి లాజర్‌కోలిసెవ్స్కి, ఉపప్రధాని, యుగొస్లావియా విదేశాంగ మంత్రి శ్రీ మిలోస్ మినిక్, బెల్‌గ్రేడ్ మేయర్ డాక్టర్ జీవన్‌గ్లిగరి జెవిక్, బెల్‌గ్రేడ్ యూనివర్సిటరెక్చర్, తదితర ఉన్నతాధికారులు స్వాగతం చెప్పారు.

బెల్‌గ్రేడ్‌లో భారత రాయబారి శ్రీ పి. యన్.మీనన్, ఆయన భార్య, బెల్‌గ్రేడ్‌లోని వివిధ దేశాల దవుత్య ప్రతినిధులుకూడా శ్రీమతి గాంధికి స్వాగతం ఇచ్చారు.

యుగొస్లావియా బాల బాలికలు శ్రీమతి గాంధికి సువాసనలు వెదజల్లే తాజా పువ్వు గుచ్ఛాల కానుకలు ఇచ్చారు.

తర్వాత మిలిటరీ బాండు బృందం ఉభయ దేశాల జాతీయ గీతాలను పాడడాన్ని ప్రధాని ఆలకించారు.

సాయుధ దళాలగౌరవ వందనాన్ని కూడా శ్రీమతి గాంధి స్వీకరించారు.

శ్రీమతి గాంధి విమానాశ్రయంలో సైనిక వందనం స్వీకరించడానికి ముందు ప్రముఖులను ఆమెకు పరిచయం చేశారు.

ప్రధాని విమానాశ్రయం భవనంలోకి రాగానే అనేకమంది భారతీయులు, యుగొస్లావియా ప్రజలు కరతాళ ధ్వనులు చేశారు. శ్రీమతి గాంధి వారిలో పలువురితో కరచాలనం చేశారు.

విమానాశ్రయంలో స్వాగతం పిమ్మట ప్రధాని, ఆమె పరివారం 16 కి.మీ. దూరం లోనిరాజధానిలోని తమబసకు కార్లలో బయలు దేరినపుడు దారి పొడుగునా వేలాదిబెల్‌గ్రేడ్ ప్రజలు హర్షధ్వానాలతో స్వాగతం ఇచ్చారు.

ప్రధాని శ్రీమతి గాంధి బసను రాజధానికి ఎదురుగా ఒక అంగవైన కొండపై గల ప్రాచీన ప్రాసాదంలో ఏర్పాటు చేశారు.



ఛలో - ఛలో

నీటికొరతవల్ల కనీసం ఒక్క మంచివనైనా జరిగింది! ఇప్పుడు పాలల్లో కలిపే నీళ్ళు కూడా తగ్గాయి.

ఇండియాకు 120 కోట్ల డాలర్ల ఆర్థికసహాయం

పారిస్, జూన్ 15: భారత దేశానికి 1973—74 లో మొత్తం 120 కోట్ల డాలర్ల మేరకు ఆర్థిక సహాయం అందజేయడానికి భారత సహాయక బృందం దేశాలు నేడు అంగీకరించినాయి.

1973—74 లో ఇండియాకు ప్రణాళికా పథకాలకై 50 కోట్లు, ప్రణాళికేతర పథకాలకై 70 కోట్ల డాలర్ల ఆర్థిక సహాయం అందజేయాలని ప్రపంచ బ్యాంక్ సిఫారసు చేసింది. నేడు భారత సహాయక బృందం పైకొన్న నిర్ణయం ప్రపంచ బ్యాంక్ సిఫారసులకు అనుగుణంగానే ఉన్నది.

అయితే ఈ మొత్తంలో భారత దేశానికి నికరంగా లభించేది 30 కోట్ల డాలర్లు మాత్రమే. మిగిలిన మొత్తం పాత రుణాల చెల్లింపులకు వినియోగించవలసి ఉంది.

సహాయక బృందంలోని చాలా సభ్య దేశాలు

మిగతా 3 వ పేజీలో

ఢిల్లీలో వీడ్కోలు

న్యూఢిల్లీ, జూన్ 15: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి యుగొస్లావియా, కెనడాలలో 12 రోజుల పర్యటనకై నేటి తెల్లవారుజామున ఇక్కడి నుంచి బెల్‌గ్రేడ్‌కు బయలుదేరి వెళ్ళినప్పుడు అనేక మంది ప్రముఖులు ఆమెకు వీడ్కోలు చెప్పారు.

శ్రీమతిగాంధి పాలెం విమానాశ్రయంలో విలేఖరులతో మాట్లాడుతూ ప్రస్తుత దేశ పరిస్థితులలో దేశాన్ని వదలి వెళ్ళడం కష్టంగా వుందని అంటూ, స్నేహదేశాలతో సంబంధాల గురించి చూచుకోవడం కూడా ముఖ్యమని అన్నారు.

విమానాశ్రయంలో శ్రీమతిగాంధికి కేంద్ర హోంమంత్రి శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్, ప్రణాళికా మంత్రి శ్రీ డి.పి. ధార్, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ టి.ఎ. పాయ్, తదితర మంత్రివర్గ సహచరులు కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్‌శర్మ ఢిల్లీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ శ్రీ రాధారమణ, పార్లమెంట్‌సభ్యులు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఇండియాలో

మిగతా 2 వ పేజీలో



కేంద్రమంత్రి శ్రీ కె. రఘురామయ్యకు శుక్రవారంనాడు గన్నవరం విమానాశ్రయంవద్ద ప్రజలు స్వాగత మిచ్చినప్పటి చిత్రం

ఆంధ్రప్రజల శ్రేయస్సుకు తోడ్పడే పరిష్కారాన్ని కనుగొనవలసి ఉన్నది

కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్య ప్రకటన; విజయవాడలో వేలాది ప్రజల ఘన స్వాగతం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

విజయవాడ, జూన్ 15: నాలుగున్నర కోట్లమంది ఆంధ్రుల సంక్షేమానికి, సుఖ సంతోషాలకు కృషి చేయడమే తన అభిమత మని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేటి మధ్యాహ్నం ఇక్కడ గన్నవరం విమానాశ్రయంలో జరిగిన పత్రికా విలేఖరుల గోష్ఠిలో తెలిపారు. ఆంధ్రప్రజలు ఏదయితే మంచిది అని అనుకుంటారో దానిని అమలు జరపడానికి తాను శాయశక్తులా కృషి చేస్తామన్నారు.

కేంద్ర మంత్రిగా నియమితులైన తరువాత లోకసారిగా విజయవాడను, గుంటూరును సందర్శించడానికి వచ్చిన మంత్రి శ్రీ రఘురామయ్యకు నేటి మధ్యాహ్నం విమానాశ్రయంలో గుంటూరు, కృష్ణా జిల్లాలకు చెందిన వేలాది ప్రజలు ఘనస్వాగత మిచ్చారు.

ఆంధ్ర సమస్యను పరిష్కరించే విషయమై కేంద్రం అన్ని విషయాలను కూలంకషంగా ఎట్టి అరమరికలు లేకుండా చర్చించడానికి సిద్ధంగా ఉన్నదని శ్రీ రఘురామయ్య అన్నారు. తనవంటి వ్యక్తులు ఆంధ్ర సమస్యకు పరిష్కారం కనుగొనుటకు ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోవడానికి కృషి చేస్తున్నారని ఆయనన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు.

"ఇటీవలనే నేను హైదరాబాద్ సందర్శించాను. అక్కడ అన్ని తరగతుల ప్రజలను కలుసుకుని ఆంధ్ర సమస్య విషయమై చర్చించాను. ఈరోజు నేనిక్కడకు వచ్చాను. తిరిగి నేను జూన్ 23, 24 తేదీలలో హైదరాబాద్‌ను సందర్శించ దలచుకున్నాను. ఎవరి ప్రోద్బలం మీదనో నే నిక్కడకు రాలేదు. నా అంతట నేను వచ్చాను. నా నియోజకవర్గం ప్రజలను కలుసుకోవడం, వారి అభిప్రాయాలను తెలుసుకోవడం పార్లమెంటు సభ్యుడిగా నా కర్తవ్యమైయున్నది. ఆంధ్రుల సంక్షేమాన్ని సుఖ సంతోషాలను నేను కోరుకుంటున్నాను. ఈసమస్యకు పరిష్కారం కనుగొనవలసిన బాధ్యత అంధ్రులపైనే ఉన్నది. ప్రజల అభిప్రాయం తెలుసుకునేందుకు తోడ్పడ వలసినదిగా నేను పత్రికలవారికి విజ్ఞప్తి చేస్తున్నాను. నేనెప్పుడు ఆశావాదినే. సమస్యకు త్వరితగతిని పరిష్కారం కుదరాలని అందరూ ఆత్రుత చెందుతున్నట్లు కనిపిస్తున్నది. ప్రజల అభిప్రాయం తెలియజేసేందుకు కూడ ప్రయత్నాలు జరుగుతున్నవి. రెండు ప్రాంతాల ప్రజల అభిప్రాయాల కనుగుణంగా ఆమోదయోగ్యమైన పరిష్కారం కుదరగలదని నేను ఆశిస్తున్నాను.

హైదరాబాద్‌లో చర్చలు

"ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే అభివృద్ధి విషయంలో చాలా కుంటుపడింది. ఆర్థికంగా కూడా క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నది. మనమంతా సమష్టిగా ఈ సమస్యలను అధిగమించి పురోభివృద్ధిని సాధించలేక పోయినట్లయితే మరింత వెనుకబడిపోయే ప్రమాదమున్నది. ఈరోజు నేను హైదరాబాదులో అన్ని వర్గాల నాయకులను కలుసుకున్నాను. వారు వెలిబుచ్చిన వేర్వేరు అభిప్రాయాలను కూడా తెలుసుకున్నాను. ప్రజల అభిప్రాయం ఏమిటో తెలుసుకుని ప్రజలు ఏదయితేమంచిది అనుకుంటారో దానిని అమలు జరపడానికి కృషి చేద్దాము" అని శ్రీ రఘురామయ్య తన ప్రసంగం ముగించారు.

శ్రీ రఘురామయ్య నేటి మధ్యాహ్నం 2—15 గం. లకు హైదరాబాద్ నుండి ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానంలో గన్నవరంలో దిగారు. ఆయనవెంట పార్లమెంటు సభ్యులు శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్ కూడా వచ్చారు. విమానాశ్రయం వద్ద మాజీమంత్రి శ్రీమండలి వెంకటకృష్ణారావు, శాసనసభ్యులు

మిగతా 3 వ పేజీలో

జూన్ 28న కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 15: కాంగ్రెసు కార్యవర్గం జూన్ 28న యిక్కడ సమావేశం కాగలదని తెలుస్తున్నది.

అఖిల భారత కాంగ్రెసు కమిటీ ఆగస్టులో ఢిల్లీలో సమావేశం కావచ్చు.

ఎ. ఐ. సి. సి. జులై ప్రారంభంలోనే సమావేశం కావలసివుంది. అయితే కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్‌శంకర్ దయాళ్‌శర్మ జులై 1 నుండి 19 వరకు సోవియటు యూనియన్ హంగరీ ఆస్ట్రేలియా బ్రిటన్‌లలో పర్యటించనున్న దృష్ట్యా ఈ సమావేశం వాయిదా పడుతున్నది.

బాపట్లలో రెండవరోజు ఘోర అగ్నిప్రమాదం

250 గృహాలు దగ్ధం; వేలాది నిర్వాసితులకు పట్టణంలో సహాయ కార్యక్రమాలు

బాపట్ల, జూన్ 15: బాపట్లలోని నేటి ఉదయం 11 గంటలకు ఘోర అగ్నిప్రమాదం సంభవించి నాలుగు భవనాలతో సహా 250 ఇళ్ళు దగ్ధమైనవి.

ఇక్కడ నిన్న ఉదయం కూడా అగ్నిప్రమాదం సంభవించింది. నిన్నటి ప్రమాదంతో పోల్చిచూస్తే నేటి ప్రమాదంలో విశేష నష్టం సంభవించింది. ఈ ప్రమాదంలో 600 కుటుంబాలు నిరాశ్రయులైనవి. సమయానికి పట్టణంలో వున్న రెండు అగ్ని మాపక యంత్రాలు కూడా చెడిపోయాయి.

నిన్న, నేడు అగ్ని ప్రమాదాల సందరంగా విద్యార్థులు, పోలీసులు— ప్రజలు, నైమానిక దళ సిబ్బంది మంటలను ఆర్పడానికి ఎంత ప్రయత్నించినావిప్పమైన గాడ్పులు ఫలితంగా మంటలను అదుపులోకి తేవడం సాధ్యపడలేదు.

దాదాపు మూడు గంటలసేపు అగ్నిజ్వాలలు చెలరేగాయి.

జిల్లా రెవిన్యూఆఫీసర్ శ్రీటి.మునివెంకటప్ప జిల్లా సప్లయి ఆఫీసర్ శ్రీ జి. వి. కె. మల్లికార్జునరావు అగ్ని ప్రమాదానికి గురి అయిన ప్రాంతాలను సందర్శించారు. తెనాలి డిప్యూటి కలెక్టర్ శ్రీ వై రాజగోపాల్‌సింగ్ తాసీల్దార్ శ్రీ కె సూర్యనారాయణ సహాయకార్యక్రమాలకు తగు ఏర్పాట్లు చేశారు.

కమ్మర్షియల్ టాక్స్ ఆఫీసర్ శ్రీ కె. వి. అంజనేయులు అగ్ని బాధితులకు ఆహారం పొట్లాల పంపిణీకి ఏర్పాట్లు చేశారు.

గత రాత్రి 2 రెండువేల అన్నం పొట్లాలను పంచారు. నేడు 8 వేల మందికి భోజనం ఏర్పాట్లు చేశారు. ఇందుకు స్థానికవర్తకులు, పట్టణ ప్రజలు తోడ్పడుతున్నారు.

వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరక్టర్ శ్రీ ఎ వెంకటేశ్వరరావు సహాయ కార్యక్రమాలకై ఎరువుల వ్యాపారుల నుంచి రు. 2 వేలు వసూలు చేశారు.

వైమానిక దళానికి చెందిన నాలుగు అగ్ని మాపకయంత్రాలలో శ్రీ సోహని, శ్రీ మాథవన్‌ల పర్యవేక్షణలో మంటలను ఆర్పివేశారు.

నేటి ప్రమాదంలో రెండు దూడలు రెండు దున్నలు, ఒక గుర్రం చనిపోయాయి.

కృష్ణాజిల్లాలో నాలుగుచోట్ల అగ్ని ప్రమాదాలు: ఆస్తికి విశేషనష్టం

గుడివాడ, జూన్ 15: ఇక్కడికి 15 మైళ్ళ దూరంలో గల కైకలూరు తాలూకా ఉనికిలి గ్రామంలో నిన్న ఉదయం జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో రు. 3 లక్షల ఆస్తికి నష్టం సంభవించినది. గాలి దుమారం వల్ల జరిగిన ఈ అగ్ని ప్రమాదంలో ఒక పెంకుటిల్లుతో సహా 135 పూరిళ్ళు, 15 ధాన్యపు చావిళ్ళు, 180 ఎకరాలలోని వరిగడ్డి, 400 బస్తాల ధాన్యం రు. 16 వేల కరెన్సీనోట్లు, రు 14 వేలువిలువగల బంగారం ఆస్తికి ఆహుతై, మొత్తం రు. 3 లక్షల పైగా నష్టం సంభవించినట్లు అంచనా వేస్తున్నారు.

అగ్ని ప్రమాదం వార్త విన్న వెంటనే జిల్లా కలెక్టర్, ఆర్. డి. ఓ., జిల్లా పరిషత్ చైర్మన్ ఉనికిలి గ్రామాన్ని సందర్శించారు. అగ్ని బాధితుల కుటుంబాలకు, కుటుంబానికి

(మిగతా 3వ పేజీలో)

రాష్ట్రంలో లఘు పారిశ్రామికవాడల నిర్మాణం, అభివృద్ధికై ప్రత్యేక సంస్థ

నెలకొల్పటానికి ప్రభుత్వం నిర్ణయం; మహిళల విద్యావ్యవహారాలపై సలహామండలి నియామకం

హైదరాబాద్, జూన్ 15: లఘు పారిశ్రామికులకు స్వయం ఉపాధి కల్పన పథకాల క్రింద కొన్ని వాణిజ్య వాడలను, స్వయం ఉపాధి ఎస్టేట్లను, ప్రారంభించటంతో బాటు మరి కొన్ని ఇతర సౌకర్యాలు కూడా కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది. గవర్నర్ సలహాదారు శ్రీ శరీన్ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఈ విషయం వెల్లడించారు.

ఈ సౌకర్యాల కొరకై ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక సంస్థనునెలకొల్పుతుంది. ఈసంస్థ లఘు పారిశ్రామికులకు ప్రత్యేకంగా పారిశ్రామిక వాడల కొరకై స్థలాలను సేకరించి, వాటిలో షెడ్లు నిర్మించటం, నీరు సరఫరా రోడ్డు సౌకర్యాలు మొదలైనవి ఏర్పాటు చేస్తుంది. ఈ వాడలలో ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, కొనధాలు, మోటారు యంత్రాల విడి భాగాలు మొదలైనవి ఉత్పత్తి చేసే అనుబంధ పరిశ్రమలు నెలకొల్పుతారని, వీటికి ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్, సింథటిక్ డ్రగ్స్, ఆర్. టి. సి., నిజాం షుగర్ ఫ్యాక్టరీ మొదలైన సంస్థలు తోడ్పడతాయని, శ్రీ శరీన్ కొన్ని పారిశ్రామిక వాడల సమీపంలో అనుబంధ పారిశ్రామిక వాడలను నెలకొల్పటానికి కూడా ప్రభుత్వం నిశ్చయించిందని శ్రీ శరీన్ వెల్లడించారు.

ఈ పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమాలలో జిల్లా అధికారులు, బ్యాంక్‌లు, ఆర్థికసహాయ సంస్థలు పూర్తిగా తోడ్పడగలవని శ్రీ శరీన్ తెలియజేశారు.

విద్యావంతులకు ఉద్యోగాలు చూపే పథకం అమలు జరపటానికై కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వానికి రు. 6 కోట్లు మంజూరు చేసిందని, ఈ నిధులతో సుమారు 40 వేల ఉద్యోగాలను సృష్టించవలసి ఉన్నదని శ్రీ శరీన్ తెలియజేశారు.

హైదరాబాద్‌లో మెడికల్ కాలేజీలసీట్ల పెంపు

రాజధాని నగరంలో మెడికల్ కాలేజీలలో సీట్లను మరొక 50 మేరకు పెంచాలని,

మిగతా 3 వ పేజీలో





కుండలో ఒక్కొక్క రాయి వేసూ వచ్చింది కాకి. తన ముక్కుకి అనే వరకు నీటి మట్టం పైకి లేవ తీయగలిగింది. అయితే మీ అవసరాలు తట్టుకోవడం కోసం డబ్బు సమకూర్చుకో దలచినప్పుడు మార్గదర్శిలో మాత్రం మీరు అంతవాకా పోనక్కర్లేదు. మీతోపాటు మీ గ్రూపులో మరో 49 మంది ఉంటారు. కావాలనుకున్నప్పుడు, అవసరమైనంత డబ్బు మీ కోసం సేకరించు కోవచ్చు. మరి మీరు ఈ డబ్బు తిరిగి ఎలా తీరుస్తారు? ఇతరులు పొదుపు చేస్తున్న పద్ధతి లోనే అదీ జరుగుతుంది. అనగా, మీరు పొందే డివిడెండ్లు మినహా, నెలసరి వాయిదాలలో అన్నమాట. డబ్బు సమకూర్చు కోవడం కూడ మార్గదర్శిలో లాభదాయకంగానే ఉంటుంది. ఈ సౌకర్యం ఇంకెక్కడుందంటారు?

డబ్బుకోసమేనా మీ చింత?
మార్గదర్శి ఉన్నది మీ చెంత!

మార్గదర్శి
చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

అబిడ్ సెంటర్, హైదరాబాదు-500001 • రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు-500003
బీసెంటు రోడ్, విజయవాడ-2 • మెయిన్ రోడ్, విశాఖపట్నం-1 • మెయిన్ రోడ్, గుంటూరు-3.

కొత్త చీటీలు

50000	రు. 1000	నెలకి	50 నెలలు				
20000	రు. 400	నెలకి	50 నెలలు	5000	రు. 100	నెలకి	50 నెలలు
10000	రు. 200	నెలకి	50 నెలలు	2500	రు. 100	నెలకి	25 నెలలు
5000	రు. 200	నెలకి	25 నెలలు	2500	రు. 50	నెలకి	50 నెలలు

శ్రీప్రమాదీచ నామ సం॥ర
జ్యేష్ఠ కృష్ణ పాడ్యమి
1973 జూన్ 16 శనివారం
పాడ్యమి రా. 2-24
మూల రా 1-24
వర్జ్యం: 7-47 మొ 9-33 వరకు
రా. 11—38 మొ 1—24వరకు

పరాత్పరుని అభివ్యక్తి విశేషములు

విశ్వాతీత పరాత్పరుండు తరాత్పరుండు సదా సచ్చిదానంద స్వరూపుడైన అభివ్యక్త ఎప్పుడూ వుంటాడు అంతేకాక, ... దాని ద్వారమున ఈశ్వర శక్తి యుగ చైతన్యమొగనూ, ప్రకృతి—పురుష యుగళమును గనూ అభివ్యక్తమగుచున్నది కూడ ఆ పరాత్పరుడే

శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ
1973 జూన్ 16, శనివారం

ముఖ్యమంత్రుల సమావేశ నిర్ణయాలు

ఖరీఫ్‌పంట వరిధాన్యం ధరను క్వింటాలుకు 63 రూపాయలకు పెంచాలని వ్యవసాయోత్పత్తుల ధరల కమీషన్ చేసిన సూచనను రాష్ట్రాల ముఖ్యమంత్రులు అంగీకరించారని వెల్లడిస్తూ అవసరమైతే సేకరణ సమయంలో ప్రభుత్వం అంతకంటే ఎక్కువ ధరను చెల్లించవచ్చునని కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ ప్రకటించడంతో దేశంలో ఇంతవరకు మందకొడిగా సాగిన ధాన్యసేకరణ ఖరీఫ్‌పంట కాలంలో చురుగ్గా, సంతృప్తికరంగా సాగగలదన్న ఆశ కలుగుచున్నది. అయితే ప్రభుత్వం చెల్లించే ధరను కోతలకు ముందు మాత్రమే ప్రకటింపనున్నట్లు శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ సూచించడంతో రైతులు అధికోత్పత్తి సాధనకై ఎక్కువ మొత్తాలను పెట్టుబడి పెట్టడానికి అంతగా సాహసింపకపోవచ్చునన్న అనుమానం కలుగుచున్నది. వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్ సూచించిన ధరలు కూడా రైతులకు ఎక్కువ ఆకర్షణీయంగా లేవని కేంద్ర వ్యవసాయ, ఆహార శాఖ మంత్రి, రాష్ట్రాల ముఖ్య మంత్రులు అభిప్రాయ పడినప్పుడు ముందుగానే సేకరణ ధరను ప్రకటించి యుండవలసింది. ఖరీఫ్ పంట ధాన్యం ధరను హెచ్చుగా నిర్ణయించినందున రబీ పంట ధాన్యం విక్రయానికి వ్యవసాయదారులు ఉత్సహింపకపోవచ్చునని కేంద్ర మంత్రి భావిస్తున్నారేమో. ధాన్యసేకరణ సాగిన తీరునుబట్టి రాష్ట్రాలకు బోనస్ ఇవ్వడానికి కేంద్రప్రభుత్వం సిద్ధంగానే వున్నప్పుడు సేకరణ ధరను పెంచడానికి అభ్యంతరం వుండనవసరంలేదు. నూటికి నూరుపాళ్ళు ధాన్యాన్ని సేకరించిన రాష్ట్రాలకు క్వింటాలుకు 7 రూపాయల వరకు బోనస్ ఇవ్వదలచినట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. ఈ బోనస్ చెల్లింపు పథకాన్ని ప్రభుత్వం ధాన్యసేకరణను ప్రారంభించడానికి ముందే విశదం చేసివుంటే ధాన్యసేకరణ ఇంత నిరుత్సాహకరంగా వుండేదిగాదు. రాష్ట్రాలు కేంద్రం నుంచి పొందే బోనస్‌లో హెచ్చుభాగాన్ని రైతులకు చెల్లించితే కేంద్ర ప్రభుత్వం పెట్టుకున్న లక్ష్యం మేరకు ధాన్యాన్ని సులభంగానే సేకరింపవచ్చును.

గోధుమ సేకరణ ఏమాత్రం తృప్తికరంగా లేదని కేంద్రమంత్రి తెలిపిన వివరాలే స్పష్టంచేస్తున్నవి. క్రిందటి సంవత్సరం ఈ సమయానికి 46 లక్షల టన్నుల గోధుమను సేకరింపకలిగితే ఈ సంవత్సరం ఇప్పటికి 37 లక్షల టన్నుల గోధుమను మాత్రమే ప్రభుత్వం సేకరింపకలిగింది అంటే ప్రభుత్వం అంచనాల మేరకు దేశంలో గోధుమను సేకరించడం సాధ్యపడదనివిదితమవుతున్నది. రైతులు మిగులు ధాన్యాన్ని ప్రభుత్వ సంస్థలకు విక్రయింపక దాచివేస్తే విదేశాల నుంచి పెద్దఎత్తున దిగుమతి చేసుకోగలమని కేంద్ర మంత్రులు బెదిరించడం చిత్రంగా వుంది. విదేశాలలో భారతదేశం అవసరాలకు చాలినంత గోధుమ లభ్యమయ్యే అవకాశం లేదని తమకు మాత్రమే తెలుసునని కేంద్ర మంత్రులు భావిస్తుంటే వారు పొరబడుచున్నారని చెప్పవలసి వస్తుంది. భారతప్రభుత్వానికి లేని దూరదృష్టి చైనా, సోవియట్ యూనియన్ ప్రభుత్వాలకు వుంది గనుకనే ఆ దేశాలు ఇదివరకే భారీగా ఇతరదేశాల్లో ధాన్యం కొనుగోలు ప్రారంభించినవి. రైతులు ధాన్యాన్ని ఇప్పుడు దాచివేస్తే ముమ్ముందు గిరాకీ లేకుండా పోతుందని కేంద్ర మంత్రుల హెచ్చరికలకు రైతులు బెదిరిపోరని కేంద్ర ప్రభుత్వం గ్రహించడం అవసరం.

పంట విప్లవం విజయవంతమైనదని ఆహార ధాన్యాల దిగుమతి అవసరం తీరిపోవడమే గాక ఎగుమతి చేయగల స్థితి సిద్ధించిందని కేంద్ర మంత్రులు చేసిన ప్రకటనల ప్రతిధ్వని సమసిపోకముందే దేశంలో తీవ్రమైన ఆహార ధాన్యం కొరత ఏర్పడింది. విషాదకరమైన ఈ స్థితికి ప్రభుత్వ విధానాలే కారణం. వ్యవసాయ రంగానికి సంబంధించినంతవరకు కేంద్ర ప్రభుత్వం గత రెండు దశాబ్దాలలో ఎన్నడూ సరియైనవిధానాన్ని అనుసరింపలేదు. ఎప్పుడూ బండిని ఎద్దుకు ముందే కడుతూవచ్చింది. ఇంటికి నిప్పు అంటుకున్న తరువాత బావి తీయడానికి పూనుకోవడమే ప్రభుత్వ విధానంగా వుంటున్నది. దేశంలో ఏర్పడిన ఆహార ధాన్యం కొరతకు సంబంధించిన అంచనాలే ఇంతవరకు ఖచ్చితంగా తయారుకాలేదు. దిగుమతి చేసుకునే ఆహార ధాన్యంపై కేంద్ర మంత్రుల ప్రకటనలు ఒకదానికొకటి పొంతన లేకుండా వుంటున్నవి. చివరికి ప్రధాన మంత్రి ప్రకటన కూడా వాస్తవాన్ని వెల్లడించడం లేదు. కేంద్ర ప్రభుత్వ ఆహార వ్యవసాయ శాఖాధికారులు అరవై, డబ్భై లక్షల టన్నుల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవలసివుంటుందని ప్రకటిస్తే అంత మొత్తంలో దిగుమతుల అవసరం వుండదని ప్రధాన మంత్రి అన్నారు. ఆ తరువాత ఆర్థిక మంత్రి అరవైలక్షల టన్నుల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవలసి వస్తుందని చెప్తే ఆహార వ్యవసాయశాఖా మంత్రి ఇరవైలక్షల టన్నుల ధాన్యం దిగుమతి చాలని అంటారు. ఇప్పటికి దిగుమతి చేసుకున్న ధాన్యం ఎంతో వీరికి తెలియదు కాబోలు!

దేశంలో పండే ధాన్యం ధరల నిర్ణయించడంలోనూ ప్రభుత్వం అవాస్తవికమైన విధానాన్ని అనుసరిస్తున్నది. చల్లకువెళ్ళి ముంత దాచుకున్నందువల్ల ప్రయోజనం వుండదు. వినియోగదారులు భరించకలిగినా, భరించలేకపోయినా వ్యవసాయదారులకు లాభదాయకమైన ధరలను ప్రతి పంట కాలానికి ముందు ప్రకటించక పోతే ప్రభుత్వం ఆహార సమస్యను ఎన్నటికీ పరిష్కరింపజాలదు. రైతులు ఆధునిక సాగు పద్ధతులను అవలంబించి అధికోత్పత్తిని సాధించాలని ఉద్బోధిస్తూ ప్రభుత్వం మాత్రం వ్యవసాయ విధానాన్ని అహార విధానాన్ని శాస్త్రీయపద్ధతులననుసరించినిర్ణయింపలేకుండా వున్నది. వ్యవసాయోత్పత్తులధరల కమిషన్ ప్రతిపాదనలపై ముఖ్యమంత్రులు, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ఈ విషయాన్నే మరొకసారి స్పష్టం చేస్తున్నవి.

రాష్ట్రాలలో అస్థిర మంత్రివర్గాలు

దేశంలోని రాజకీయ పక్షాలలో కాంగ్రెసు మాత్రమే సుస్థిర ప్రభుత్వాలను ఏర్పాటు చేయగలదని ప్రతి ఎన్నికల సమయంలోనూ ప్రచారం జరుగుతూ వుంది. అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడానికి సుస్థిర ప్రభుత్వం అత్యంతావశ్యకం అనే విషయంపై భిన్నాభిప్రాయాలకు ఆస్కారం లేదు. దేశ అభివృద్ధి క్రమపద్ధతిలో జరగడానికి కాంగ్రెసుకు విజయం చేకూర్చవలెందిగా నాయకులు ప్రజలకు విజ్ఞప్తులు చేస్తూ వచ్చారు. 1967వ సంవత్సరంవరకూ దాదాపు అన్ని ఎన్నికలలోనూ ప్రజలు రెండు మూడు రాష్ట్రాలను మినహాయించి మిగతా రాష్ట్రాలలో, కేంద్రంలో కాంగ్రెసు మంత్రివర్గాలను ఏర్పాటు చేయడానికి వీలుగా కాంగ్రెసు అభ్యర్థులను ఎన్నుకుంటూ వచ్చారు. ఎన్నికల ప్రణాళికలలోని వాగ్దానాల ప్రకారం అభివృద్ధి జరగకపోయినా మంత్రివర్గాలు స్థిరంగా వుంటూ వచ్చినవి. 1967వ సంవత్సరం ఎన్నికల తరువాత సుస్థిర ప్రభుత్వాలను ఏర్పాటుచేయగల శక్తిని కాంగ్రెసు కూడా కోల్పోయింది. ఇతర రాజకీయ పక్షాలు శాసనసభల్లో తగిన మెజారిటీ లేక సుస్థిర ప్రభుత్వాలను ఏర్పాటు చేయలేకపోతే, కాంగ్రెసు పక్షం శాసనసభల్లో అత్యధిక మెజారిటీ వున్నా, సుసిర మంత్రివర్గాలను ఏర్పాటు చేయలేకుండా వుంది. మహారాష్ట్ర, అస్సాంలను మినహాయించితే మిగతా కాంగ్రెసు రాష్ట్రాలన్నింటిలో మంత్రివర్గాలు, నాయకత్వం తరచు మారుతూ వున్నవి. కాంగ్రెసు సుస్థిర ప్రభుత్వాలను ఏర్పాటు చేయగలదని చెప్పుకునే అర్హతను కాంగ్రెసు నాయకులు కోల్పోయినారు.

రాష్ట్ర శాసనసభలలో అధిక మెజారిటీ వున్నా, రాష్ట్ర నాయకత్వం అసమర్థత కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఉత్తర ప్రదేశ్‌లోనూ శాసనసభలను సస్పెండుచేసి మంత్రివర్గాలచేత రాజీనామా చేయించి రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టవలసిన దుస్థితి ఏర్పడింది. రాజ్యాంగ యంత్రాంగం భగ్నమైపోయి తీవ్రమైన అసాధారణపరిస్థితులుఏర్పడినప్పుడు మాత్రమే రాష్ట్రపతిపాలనను ప్రవేశపెట్టడం జరుగుతూవుండేది. విధిలేక రాష్ట్రపతిపాలనను విధించేవారు. ఒక రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ఏర్పడ్డం ఆ రాష్ట్ర గౌరవానికి భంగంగా భావించేవారు. గత మూడు, నాలుగు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి పాలనను సర్వసమస్యా పరిష్కారిణిగా ప్రయోగిస్తున్నది. మంత్రి వర్గాలను బర్తరఫ్ చేయడం, రాష్ట్రపాలనను విధించడం అతి సాధారణ విషయమైపోయినవి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి కట్టుబడిన కాంగ్రెసుపక్ష పాలనలో శాసనసభలను సస్పెండుచేసి తరచు రాష్ట్రపతిపాలనను విధించవలసి రావడం అత్యంత శోచనీయమైన పరిణామం.

క్రిందటి ఎన్నికల తరువాత రాష్ట్రాలలో ఏర్పడిన కాంగ్రెసు మంత్రివర్గాలు ఏవీ ఆత్మ విశ్వాసంతో వ్యవహరించగల స్థితిలో లేవు. రాష్ట్ర శాసనసభల కాంగ్రెస్ పక్షాలలో అంతఃకలహాలు ప్రబలడంతో ప్రభుత్వాల సుస్థిరతకే ప్రమాదం ఏర్పడింది. గత అయిదు మాసాలలోనూ ఆంధ్ర ప్రదేశ్, ఒరిస్సా ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ మంత్రివర్గాలు రాజీనామాలిస్తే బీహార్, గుజరాత్, మైసూరురాష్ట్రాలలో మంత్రివర్గాలు ఏ క్షణంలో పడిపోతవో అన్నట్లున్నవి. పశ్చిమ బెంగాల్ మంత్రివర్గానికి ప్రమాదం ప్రస్తుతానికి తప్పినా, కాంగ్రెసులోని వివిధ వర్గాలమధ్య సఖ్యత, సామరస్యం నెలకొల్పడానికి జరుగుచున్న ప్రయత్నాలు ఎన్నటికి ఎంత వరకు ఫలిస్తవోచెప్పడానికి ఎవరూ సాహసింపలేరు. మహారాష్ట్రలో అపశ్రుతులువినిపిస్తున్నా పరిస్థితులు అంత ప్రమాదకరంగాలేవు. అస్సాం మంత్రివర్గం కూడా ఇంచుమించు అదే స్థితిలో వున్నది.

ఇదివరలోనూ రాష్ట్రాలలో నాయకత్వం విషయంలో ఏర్పడిన తగాదాలు, మంత్రివర్గాల నిర్మాణం సందర్భంలో ఉత్పన్నమయ్యే కలతలు కారణంగా అనిశ్చిత పరిస్థితులు ఏర్పడ్డూ వున్నా, అసలు కాంగ్రెసు మంత్రివర్గాల మనుగడకే ముప్పుఏర్పడిన సందర్భాలు చాలా తక్కువ. కాంగ్రెస్‌వాదులలో ఇప్పుడున్నంత పదవీ వ్యామోహం, అధికార తృష్ణా, ధనాపేక్ష, స్వజన ప్రీతి అప్పుడులేదు. ఇప్పుడున్నంత స్వార్థంలేక, క్రమశిక్షణతో వ్యవహరించేవారు. మంత్రివర్గాలు ఏర్పడిన మరుక్షణంనుంచే ఆ మంత్రి వర్గాన్ని పడగొట్టే ప్రయత్నాలు ప్రారంభమౌతున్నవి. రాష్ట్రాల్లో జరిగే ఈ ప్రయత్నాలకు కేంద్ర నాయకుల ప్రోత్సాహం, ప్రోద్బలం, మద్దత్తు వుంటున్నందున సమస్య మరింత క్లిష్టమవుతున్నది.

దేశంలోని ప్రధాన రాజకీయ పక్షంగా, కేంద్రంలోనూ, ఎక్కువ రాష్ట్రాలలోనూ అధికారాన్ని వహించి వున్నందున కాంగ్రెసు నాయకత్వం రాజకీయాలలో నైతిక విలువలను పాటించి సత్ప్రవర్తనా సాంప్రదాయాలను నెలకొల్పవలసి వుంది. కాంగ్రెసును ఆదర్శ రాజకీయ పక్షంగా తీర్చిదిద్దవలసిన గురుతర బాధ్యత కేంద్ర నాయకత్వంపై వుంది. దేశంలో తరచు దౌర్జన్య చర్యలు ప్రజ్వరిల్లడానికి, అరాచక పరిస్థితులు ఏర్పడ్డానికి, అన్ని స్థాయిలలో అవినీతి ప్రబలడానికి, యువతరంలో క్రమశిక్షణ, సేవాతత్పరత, భక్తి శ్రద్ధలు లోపించడానికి కాంగ్రెసు నాయకత్వం పూర్తి బాధ్యత వహింపవలసి వుంటుంది. అధిష్ఠానవర్గం యీ బాధ్యతలను నిర్వర్తింపకపోవడం వల్లనే రాష్ట్రాలలోని కాంగ్రెసు పక్షాలలో వర్గాలు, ముఠాలు ఏర్పడి సక్రమంగా ఏర్పడిన ప్రభుత్వాలను పడగొట్టడానికి బాహాటంగా ప్రయత్నాలు జరుగుచున్నవి. రాష్ట్రాలలో మంత్రివర్గాల స్థితి అనిశ్చితంగా వున్నంతకాలం ఏ కార్యక్రమాలూ అమలుజరగవు. ప్రధాన మంత్రి చిత్తశుద్ధితో, ఉన్నతాశయాలతో, పటుదలతో ప్రారంభించిన దారిద్ర్యనిర్మూలన కార్యక్రమం ప్రారంభదశలోనే వుండిపోవడానికి దేశాన్ని ఆవహించిన అనిశ్చిత రాజకీయ స్థితే కారణం. శ్రీమతి ఇందిరా గాంధి రాష్ట్రప్రభుత్వాల అస్థిరత్వం గురించి తీవ్రంగా ఆలోచన చేసి సుస్థిర మంత్రివర్గాల ఏర్పాటుకు, సత్పరిపాలన సాగడానికి గట్టి చర్యలు తీసుకోవలసిన సమయం వచ్చింది.

పంచాయతీరాజ్ వైద్యశాలల సిబ్బంది కోరికలు

శ్రీ వి. కె. రావుకు విజ్ఞాపన పత్రం సమర్పణ

హైదరాబాద్ జూన్ 15: పంచాయతీ రాజ్ వైద్య శాలల్లో పని చేస్తున్న వారి జీతాలలో వ్యత్యాసాన్ని తొలగించి సేవ్వలను అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మెడికల్ ఎంప్లాయీస్ సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. గవర్నరు సలహాదారు శ్రీ వి.కె రావుకు ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పిస్తూ సెలక్షన్ గ్రేడ్ పదవులను త్వరితంగా మంజూరు చేయాలని గ్రామీణ వైద్య శాలలకు యిస్తున్న వసతిని హెచ్చింపు చేయాలని జిల్లా పరిషత్‌లకు అధికార బాధ్యతలు అప్పగించాలని కోరారు.

1970 ఏప్రియల్ ఒకటవ తేదీనుండి రిటైరయిన పెన్షనర్లకు డి.ఏ. ఇవ్వాలని కూడా కోరారు.

బెల్గ్రేడ్‌లో ప్రధానికి ఘన స్వాగతం

1 వ పేజీ తరువాయి

అమెరికా రాయబారి శ్రీ డేనియల్ మొయినిహన్ సీనియర్ అధికారులు అనేక మంది ప్రజలు వీడ్కోలు చెప్పారు.

విమానాశ్రయం వద్ద అనేక మందిప్రజలు త్రివర్ణ పతాకాలు చేబూని కంఠతాళధ్వనులతో వీడ్కోలు చెప్పారు.

విమానాశ్రయానికి వస్తూ ప్రధాని వారిని చూడగానే కారు దిగి వారు బహూకరించిన పుష్ప గుచ్ఛాలు తీసుకున్నారు.

యుగోస్లావియా కెనడాల ప్రజలకు భారతప్రజల శుభాకాంక్షలు గొనిపోతున్నట్లు శ్రీమతి గాంధి చెప్పారు

ప్రధాని ఆమె బృందాన్ని తీసుకువెళుతున్న ఎయిర్ ఇండియా చార్టర్డ్ బోయింగ్407 విమానం అన్నపూర్ణ నిర్ణీత సమయం కంటె 75 నిముషాలు ఆలస్యంగా బయలు దేరింది

శ్రీమతి గాంధి తన తిరుగు ప్రయాణంలో లండనలో 8 గంటలసేపు ఆగినపుడు బ్రిటిష్ ప్రధాని శ్రీ ఎడ్వర్డ్‌హీత్‌తో విందారగించి, చర్చలు జరుపుతారు.

ప్రధాని వెంట విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్ ప్రధాని కార్యదర్శి శ్రీ పి యన్ ధార్ విదేశాంగ, హోం, రేడియో సమాచార శాఖల సీనియర్ అధికారులు కూడా వెళ్ళారు.

శ్రీమతిగాంధి జూన్ 26న తిరిగివస్తారు.

'టాంజుగ్' ప్రకటన

బెల్గ్రేడ్ జూన్ 15 యుగోస్లావియా పర్యటనకు వస్తున్న భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రెసిడెంట్ టిటోతో రెండుసార్లు చర్చలు జరుపుతారని నిన్న ఇక్కడ ఒక ప్రకటనలో తెలిపారు

మొదట సమావేశం నేటి సాయంత్రం రెండవ సమావేశం ఆదివారం జరుగుతాయి

యుగోస్లావియా వార్తాసంస్థ 'టాంజుగ్' ప్రధాని పర్యటనపై వ్యాఖ్యానిస్తూ "ఈ ఖండంలో పెక్కు సమస్యలను అధిగమించిన పిమ్మట ఆసియాలోను ప్రపంచ పరిణామాలలోను ఇండియా కీలకపాత్ర వహిస్తున్నది" అని అన్నది

యుగోస్లావియా ప్రధాని ఇటీవల ఇండియాను సందర్శించడం, ఇపుడు భారత ప్రధాని యుగోస్లావియా సందర్శించడం ఈ రెండు దేశాల మధ్య సుస్థిర సంబంధాలకు దీర్ఘకాలిక సహకారానికి శాశ్వతచిహ్నాలని పేర్కొన్నది

ఉపఖండంలో ఇటీవల సంభవించిన సమయంలో తల ఎత్తిన అభిప్రాయ భేదాలు, ఇబ్బందుల దృష్ట్యా ఇప్పుడీ పర్యటనకు విశేష ప్రాముఖ్యత గలదని 'టాంజుగ్' అన్నది.

బ్రెజ్నేవ్‌తో చర్చలపట్ల నిక్సన్ ఆశాభావం

తమ సంప్రతింపులలో వాటర్‌గేట్ ప్రభావం వుండదని సోవియట్ పార్టీనాయకుని వివరణ

వాషింగ్టన్, జూన్ 14: సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ లియోనిడ్ బ్రెజ్నోవ్‌తో తాను జరుపుతున్న శిఖరాగ్ర చర్చలు రష్యా, అమెరికాల మధ్య సంబంధాల అభివృద్ధికి దోహదం చేయగలవనే ఆశాభావాన్ని ప్రెసిడెంట్ నిక్సన్ వ్యక్తం చేశారు.

ఆయన టెలివిజన్‌లో ప్రసంగిస్తూ "మా సమావేశం కోసం నెలలతరబడినుంచి జరుగుతున్న ప్రయత్నాలు, ఉత్తర ప్రత్యుత్తరాలు, సంప్రదింపులను బట్టి చూస్తే మా సమావేశాలు ఆయుధాల భారాన్ని, యుద్ధ ప్రమాదాన్ని నివారించడానికి ప్రపంచంలోని రెండు అగ్రదేశాల మధ్య సత్సంబంధాల అభివృద్ధికి గణనీయమైన ప్రయోజనాన్ని చేకూర్చ గలవని విశ్వసిస్తున్నాను" అన్నారు.

బ్రెజ్నేవ్ వివరణ

మాస్కో, జూన్ 15: వచ్చేవారం అమెరికా ప్రెసిడెంట్ నిక్సన్‌తో తాను జరుపనున్న శిఖరాగ్ర చర్చలపై వాటర్‌గేట్ సంక్షోభం ప్రభావం వుంటుందన్న సూచనను సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ లియోనిడ్ బ్రెజ్నోవ్ నిన్న త్రోసిపుచ్చారు.

"ఆ వ్యవహారం వల్ల నిక్సన్ పలుకుబడి తగ్గిందా పెరిగిందా అన్న ఆలోచనే నాకు రాలేదు" అని శ్రీ బ్రెజ్నేవ్ అన్నారు.

క్రెమ్లిన్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో అమెరికన్ విలేఖరులు వాటర్‌గేట్ వ్యవహారాన్ని ప్రస్తావించారు.

శ్రీ బ్రెజ్నేవ్ 9 ఏళ్ళ క్రిందట శ్రీ నికిటా కృశ్చేవ్‌నుంచి అధికారాన్ని హస్తగతం చేసుకున్న పిమ్మట విలేఖరుల సమావేశంలో పాల్గొనడం ఇదే ప్రథమం. ఫ్రాన్స్ పశ్చిమ జర్మనీల పర్యటనకు ముందు శ్రీ బ్రెజ్నేవ్ వ్యక్తిగతంగా ఇంటర్వ్యూలు ఇచ్చారు గాని విలేఖరులంతా పాల్గొనే సమావేశాన్ని ఎన్నడూ జరుపలేదు.

హైదరాబాద్, జూన్ 14: శాసనమండలి సభ్యుడు శ్రీ ఎ. ఆర్. ఖాన్ "ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీని వెంటనే ఏర్పరచాలని" కోరుతూ పార్టీ అధ్యక్షుడు శ్రీ శంకర్ దయాళ్ శర్మకు నేడు తంతి పంపారు.

శ్రీ చంద్రశేఖరేంద్ర స్వామివారి 80వ జన్మదినోత్సవం

ఢిల్లీలో వైభవంగా ఊరేగింపు

న్యూఢిల్లీ, జూన్ 15: శ్రీ చంద్రశేఖరేంద్రస్వామి 80 వ జన్మదినోత్సవం నిన్న రాజధానిలో జరుపబడింది. దేవుని పటాలను ఊరేగిస్తూ, మంత్రాలను పఠిస్తూ భక్తులు మైలు పొడుగు ఊరేగింపుగా పోరు. పూజలు జరిగాయి. కంచి కామకోటి పీఠం 69 వ పీఠాధిపతి శ్రీ జయేంద్ర సరస్వతీస్వామి ఊరేగింపుకు నాయకత్వం వహించారు. శ్రీచంద్రశేఖరేంద్రస్వామి చిత్రపటాన్ని అలంకరించిన రథంపై ఊరేగించారు. ప్రస్తుతం శ్రీ స్వామివారు కంచి పీఠానికి చేరువులోనే తపస్సు చేసుకుంటూ శేష జీవితాన్ని గడుపుతున్నారు.

విశాఖపట్నంలో సిమెంటు కొరత

విశాఖపట్నం జూన్ 15: విశాఖపట్నంలో సిమెంటు దొరకనందున భవనాల నిర్మాణానికి తీవ్రమైన అంతరాయం కలుగుతున్నది. సిమెంటు లైసెన్సింగ్ పంపిణీ ఉత్తర్వులు అమలుజరిగినాక డీలర్లు సిమెంటు అమ్మడంలేదు. వారివద్దనున్న నిల్వలను జిల్లా సప్లయి ఆఫీసరు స్వాధీనం చేసుకుని మున్సిపాలిటీకి కేటాయించారు.

వినియోగ దారులు జిల్లాసప్లయి అధికారిని సిమెంటు ఇవ్వవలసినదిగా కోరుతున్నారు. జిల్లాకు 1636 టన్నుల సిమెంటు కేటాయించారని జిల్లాలోగల 76 మంది డీలర్లకు కలెక్టరు లైసెన్సులుఇస్తారని డి. ఎస్. ఓ. చెప్పారు. సిమెంటు కావలసినవారు ఇంజనీరు సర్టిఫికెట్‌తో కలెక్టరుకు దరఖాస్తు చేయాలి. ఇంటి ప్లాను అంచనాలు పంపాలి.

లేఖలు:

కరెంటు బిల్లులు: ప్రజల ఇక్కట్లు

ఆర్యా, నవంబరు 72 నుంచి మార్చి 73 వరకు ఒకేసారి అయిదు మాసముల కరెంటు బిల్లుల మొత్తములను ఒకే పర్యాయము మే 21 వ తేదీలోగా కట్టవలెనసినదిగా ఆదేశించిరి. దానిమీద కొందరు పెద్దలు, కొన్ని సంఘములు అన్ని ఎవరునులందు గవర్నరు సలహాదారు శ్రీ శరీన్‌గారికి ప్రజలుపడు బాధలు దానివలన పైకమును 5 సమాన వాయిదాల క్రిందముగా చెల్లించుటకు ఉద్యమము రూపముగా ఏర్పడిన ప్రతి స్తంభనను గురించి తెలిపిరి. దరిమిల శ్రీ శరీన్‌గారు పత్రికల వార్తలను ముద్రించుచు కరెంటు మొత్తము బిల్లులను మూడు సమాన వాయిదాల ద్వారా కరెంటు కట్టుటకు ఒప్పుకొన్నట్లు తెలిపిరి. కాని మే 21 వ తేదీ వరకు ఉత్తర్వులను బోర్డువారు పంపని కారణమున ప్రజలు బాధలకు గురిఅయిరి. ఆపీసులకు వెళ్లి అడుగగా 21 వ తేదీకి కట్టని విద్యుత్తుజలను తీసివేయుట జరుగునని అధికారులు బెదరించుటవలన వినియోగ దారులు ఎక్కువ మంది పైకము మొత్తాలను ఎచ్చట తలతాకట్టు పెట్టి అప్పులను తెచ్చి బిల్లులను చెల్లించిరి. తాడేపల్లిగూడెం, నెల్లూరు మొదలగు పట్టణములలో నున్న అధికారులు ప్రజల కష్టములను కనిపెట్టి మే 25 వరకు గడువును పెంచిరి. అటువంటిది విజయవాడ నందున్న అధికారులకు లేకపోగా వచ్చిన మని యార్డర్లను త్రిప్పివేయుట గూడ జరిగినదని వినవచ్చినది. అటువంటి సంఘటనలను గవర్నమెంటుకు, శ్రీ శరీన్ గారి దృష్టికి తెచ్చుట మంచిదిగదా!

ఉత్తర్వులు ఆలస్యమునకు కారణముభిగమంతువికి తెలియ వలసినదే! బహుశః ఉద్యోగులకు ఎక్కువ పని గలుగునవిన్నీ, ప్రతినెల రిటర్న్లు పంపటవలన ఎక్కువ భాధ్యతలు కలుగునని వారు ఒప్పుకొని యుండలేదేమోనని నా భావన.

కాన పై అధికారులందరు మూడు దఫాల వారీలుగా వచ్చు మనియార్డర్లను స్వీకరించ వలసినదిగాను అట్లు స్వీకరించని అధికారులపై గట్టి చర్య తీసుకొనవలసినదిగా అధికారులను కోరుచున్నాను.

కొరపాటి సత్యనారాయణరావు,
గవర్నరుపేట,
విజయవాడ—2.

సూపరుబజారు సిబ్బంది వేతనములు

ఆర్యా, కో—ఆపరేటివ్ స్టోర్సులలోను, సూపర్ బజార్‌లలోను పని చేసే సిబ్బంది వేతనములు చాల హీనముగ ఉండుటవలన ప్రస్తుత జీవన వ్యయం బాగా పెరిగి పోవుట వలన, బియ్యం వగైరా నిత్యావసర వస్తువులు కొనలేని స్థితిలో ఉండుటవలన పై సంస్థలలో పని చేయు గుమాస్తాలు, సేల్స్మెన్లు అసిస్టెంట్లు వగైరా సిబ్బంది దుర్భరమైన స్థితిని అనుభవించుచున్నారు. ఇటీవలే హైదరాబాద్ సూపర్ బజార్ సిబ్బంది వేతనములు ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా పెంచియున్నారు. విజయవాడ, విశాఖపట్నంలలో ఉన్న సూపర్‌బజార్ సిబ్బంది వేతనములు 10 సంవత్సరముల పూర్వము నుండి ఏ విధమైన పెరుగుదల లేకుండా యున్నవి. ఈ వేతనములు రాష్ట్ర ప్రభుత్వపు 4 వ తరగతి ఉద్యోగి జీతములకు మించిలేవు. ప్రభుత్వ 4 వ తరగతి ఉద్యోగి జీతము రు. 150 లకు పైబడి ఉండగా, బియ్యము, చక్కెర మొదలైన నిత్య జీవితావసర వస్తువులను భాద్యతతో సక్రమముగా అందరికి అందునట్లు చూడవలసిన సూపర్ బజార్‌లలోని ఈ ఉద్యోగుల జీతము రు. 125 కరువుభత్యము. రు. 15 లు ప్రస్తుతము అమలులో ఉన్నవి. కాబట్టి ప్రస్తుత వేతనముల స్థానంలో కనీసము రు. 250 ల కైనను పెంచుట మిక్కిలి అత్యావశ్యకము.

కనుక వెంటనే ప్రభుత్వ సలహాదారులైన శ్రీ హరిశ్చంద్ర శరీన్ గారిని సదరు. సంస్థల యజమానులను కోరుచున్నానుగా ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా యీ తక్కువ వేతనముల పై జీవనము సాగించుట దుర్లభమగుటవలన వారి జీతములను కనీసం రు. 250 లు కనీసము పెంచగలందులకు ప్రార్థించుచున్నాను.

అల్లూరు బలరామయ్య,
విశాఖపట్నం.

గురూజీకి శ్రద్ధాంజలి

ఆర్యా! సంఘ నాయకులు శ్రీ గురూజీ మరణించారంటే నమ్మలేకుండా ఉన్నాను. ఎప్పుడూ చెరుగని చిరునగవుతో చుట్టు ప్రక్కల వారిని, స్వయంసేవకులను ఉత్సాహపరిచే ఆ దివ్యమూర్తి యింకా కళ్లకు కన్పిస్తూనే ఉన్నది. పొడుగాటి గడ్డం, మధ్య చిరునవ్వు చిందిస్తూ ఉండే ఆ మోము యింకా మనః పథంలో దృఢముగా నాటుకొని ఉంది.

వారి ఆ నగవే ఎన్ని చిక్కు సమస్యలనైనా యిట్టే తీర్చేదని నా విశ్వాసం.

గంభీర హృదయులు, అజాత శత్రువు, త్రికాలజ్ఞులు అయిన శ్రీ గురుజీ మరణంతో భారతమాత ఒక గొప్ప పుత్రుని కోల్పోయింది. ఒక ధృవతార రాలిపోయినది. జాతి ఒక మహానాయకుని కోల్పోయినది.

దర్శన మాత్రముచేతనే ఆయనను శత్రువునిగా భావించే వారిని, విమర్శకులను ముగ్ధులను చేసి నమస్కరింప చేసికొన్న ఆ మహావీరుని మూర్తి భరతమాత పుత్రరత్నమని చెప్పదగిన వారు. భరతమాత అర్చనలో సుగంధయుతమైన తన శరీరపుష్పాన్ని అర్పించిన ధన్యజీవి.

సంఘ నిషేధ సమయంలో ఆయన చూపిన గంభీర వర్తనమే భారతదేశాన్ని గొప్ప ఆపదల నుండి కాపాడినది యని యున్న మాటలు ఎంతైనా సత్యములు. వారు తన జీవితాంతం కృషి చేస్తూ వదలివెళ్లిన కార్యాన్ని చేబూనుటయే వారికి నిజమైన శ్రద్ధాంజలి.

ఆయన ఆచరిస్తూ విడిచిన కార్య సఫలతకు దోహదము చేయుటలోనే హిందూ జాతి ఆయన ఋణమును తీర్చుకొనగలదు.

పి. అచ్యుతరామారావు,
విజయవాడ.

టైప్ రైటింగ్ పరీక్షలు

ఆర్యా ఈ సంవత్సరము మూడవ సంవత్సరము చదువుచున్న బి. ఎ., బి. యస్. సి., బి. కాం. విద్యార్థులకు ఆంధ్రా యూనివర్సిటీ వారు జూలై 23 వ తారీఖు నుండి పరీక్షలు జరుప నిశ్చయించిరి. ఆ పరీక్షలు జూలై 31 వ తారీఖు వరకు జరుగును. కాని ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ బోర్డు వారు ఈవిషయమును గ్రహించక ఇంగ్లీషు టైప్ రైటింగ్ పరీక్షలు జూలై 30 వ తారీఖునుండి జరుప నిశ్చయించిరి. అందువలన అనేకమంది విద్యార్థులు గత 6 నెలలుగా ప్రాక్టీసు చేసి పై పరీక్షకు హాజరగుటకు వీలులేదు. అలాగే రెండవ సంవత్సరము చదువుచున్న బి. ఎ., బి. ఎస్‌సి., బి. కాం. విద్యార్థులకు ఆంధ్రా యూనివర్సిటి వారు పరీక్షలు ఆగష్టు 1 వ తారీఖు నుండి జరుప నిశ్చయించిరి. రెండవ సంవత్సరపు డిగ్రీ విద్యార్థులకు యూనివర్సిటీ పరీక్షలలో టైపురైటింగ్ షార్ట్‌హాండ్ పరీక్షలు జరుపుటచే వారును ఆ పరీక్షలకు పోజాలరు. కనుక ఈవిషయమును గుర్తించి ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ బోర్డువారు టైప్ రైటింగ్ షార్ట్‌హాండ్ పరీక్షలను ఆగష్టు 10 వ తారీఖు వరకు వాయిదా వేయగోరుచుంటిని.

కన్నెగంటి ప్రభాకరరావు,
తెనాలి.

కలకత్తా, జూన్ 15: ఫోర్జరీ చేసిన వీసా పత్రాలతో ప్రయాణం చేస్తున్న ముగ్గురిని మొన్న కలకత్తా విమానాశ్రయంలో నిర్భంధించారు. వీరిలో ఇద్దరు స్త్రీలు కూడా వున్నారు. ఈ ముగ్గురు ఢాకా నుంచి వస్తున్నారు.

ఫ్లారిడాలో శునకాల ఎస్టేటు కథ

అదో ప్రపంచం

న్యూయార్క్, జూన్ 15: మిస్ ఎలియనార్ రిటీ అనే ఒక శ్రీమంతురాలికి కుక్కలంటే వల్లమాలిన అభిమానం. అయిదేళ్ల క్రితం ఆమె తన యావదాస్తిని—దాదాపు 56 లక్షల పౌండ్ల విలువగల పెద్ద ఎస్టేట్—తనపెంపుడుకుక్కలకుచెందాలని విల్లు వ్రాసి చనిపోయింది. నాటి నుంచి ఈ పెంపుడు కుక్కలు (పూర్వాశ్రమంలో ఇవి వీధులలో బికారులుగా తిరిగేవట—(అంటేవూరకుక్కలన్నమాట)వారసత్వంగా సంక్రమించిన ఈ బ్రహ్మాండమైన ఎస్టేట్‌ను కాపాడుకుంటూ సకల భోగభాగ్యాలతో అక్కడే నివాసం చేస్తున్నాయి.

మిస్ రిటీ వీలునామా వ్రాసిన సమయంలో ఆమె పోషకం క్రింద దాదాపు 150 కుక్కలు ఉండేవట! రానురాను వాటిలో కొన్నిటికి కాలంతీరి, ప్రస్తుతం ఈ ఎస్టేటుకు వారసులుగా 74 మాత్రమే మిగిలి వున్నాయి.

మిస్ రిటీ వ్రాసిన విల్లులో మరొక విశేషం ఏమిటంటే— తన ఆస్తికి వారసులుగా పేర్కొనబడిన ఈ కుక్కలు చనిపోతే, వాటి అనంతరం తన ఎస్టేటు ఫ్లారిడాలోని అబర్న్ యూనివర్సిటీకి చెందాలని, ఎస్టేటుపై వచ్చే ఆదాయాన్ని జంతు వైద్య పరిశోధనలకు వినియోగించాలని ఆమె ఒక షరతు విధించింది.

అంటే ప్రస్తుతం వారసులుగా మిగిలిన శునకాలలో చివరి కుక్క తనువు చాలించే వరకు, ఈ ఎస్టేట మరెవరికీ చెందడానికి వీలు లేదు.

కుక్కల ఆయుర్దాయంపై తీవ్రపరిశోధనలు సాగిస్తున్న ఒక వెటర్నరీసర్జన్ ఏమన్నాడంటే, ఈ కుక్కలలో కొన్ని 12 సంవత్సరాల వరకు డోకా లేకుండా బ్రతక గలవని బల్లగుద్ది చెప్పాడట. ఈ లోగా ఎస్టేట్ విలువ మూడురెట్లు పెరిగిపోవట మరొక విశేషం.

జైలులో చదరంగం

ఎత్తుకు పైఎత్తు

హోండూరాస్(మెక్సికో) దగ్గర జైల్లో మానుభోయల్ వ్యాగెజ అనే ఖైదీ చదరంగం ఆట అంటే చెవికోసుకుంటాడు. బాగా ఆడతాడు కూడా. జైల్లో తోటిఖైదీలకేకాకుండా, జైలు వార్డర్లకు కూడా ఆట నేర్పాడట. వీలిక దొరికి నప్పుడల్లా జైలు వార్డర్లు ఖైదీలతో కూచుని ఒక ఎత్తు వేసేవారట. ఒరోజున ఆ చదరంగం చాంపియన్ ఖైదీలకు, వార్డర్లకు టోర్నమెంట్ ఏర్పాటు చేశాడట. ఆట మంచి రసవత్తర ఘట్టంలో వుండగా 12 మంది ఖైదీలు తప్పించుకు పారిపోయినట్లు ఆట అయిపోయిన తరువాత తెలిసింది.

అమెరికా జనాభా

పుట్టు పూర్వోత్తరాలు

ఈ మధ్య అమెరికాలో జనాభా పుట్టు పూర్వోత్తరాలమీద ఒక సర్వే జరిగిందట. ఇందులో అనేక ఆశ్చర్యకరమైన అంశాలు బయట పడ్డాయి. 29.5 మిలియన్ల అమెరికా జనాభా పూర్వీకులు ఇంగ్లండు, స్కాట్లండు, వేల్స్ నుంచి వచ్చారట. 25.5మిలియన్ల జనాభా పూర్వీకులు జర్మనీనుంచి, 16.4 మిలియన్ల మందికి ఐర్లండ్ నుంచి, 9.2 మిలియన్ల మందికి స్పెయిన్ లాటిన్ అమెరికా దేశాల నుంచి 8.8 మిలియన్ల మందికి ఇటలీనుంచి, 5.4 మిలియన్లమందికి ఫ్రాన్సునుంచి 5.1 మిలియన్ల మందికి పోలెండ్, 2.2 మిలియన్ల మందికి రష్యా నుంచి వచ్చారట.

వీధి దీపాలు దొంగతనాలు

అమెరికాలోని ప్రధాన నగరాలో రాత్రి పూట జరిగే నేరాల సంఖ్య తగ్గించడానికి గాను పోలీసు అధికారులు మరింత కాంతివంతమైన వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్నారట. సోడియం—వేపర్ దీపాలు ఏర్పాటు చేస్తే, మెర్క్యురీ దీపాలకన్నా కాంతి రెండురెట్లు ఎక్కువవుతుందని, దీని మూలంగా చీకటిలో జరిగే వ్యవహారాల సంఖ్య తగ్గవచ్చునని పోలీసులు ఆశిస్తున్నారట.

ఖరీదైన ప్రయోగం

స్విట్జర్లాండులోని ఒక నగర మేయర్ చేపట్టిన ఒక 'సామాజిక ప్రయోగం ఫలించక పోగా, ఉద్యోగం వూడి జైలు ప్రాప్తించింది అనేక నెలలుగా ఈయన తన ఆఫీసును రాత్రి పూట వ్యభిచారిణులకు అద్దెకిస్తున్నాడట! రాత్రి పూట ఈ యువతుల కోసం వచ్చే విటులు ఎవరా అని చూడటానికి తన ఆఫీసును అద్దెకిస్తున్నట్లు ఈయన పోలీసులకు చెప్పాడట ఈయనగారి ప్రయోగం ఎదురు తన్నేయడమేకాక, ఉద్యోగం వూడి జైలు కెళ్లాల్సి వచ్చిందట.

కంప్యూటర్ నిజాయితీ

ఈ మధ్య అమెరికాలో కారులో వెళుతున్న ఒక భార్యాభర్తల్ని పోలీసులు ఉత్తిపుణ్యానికి అరెస్టుచేసి జైలుకి తీసుకుపోయారట. వీళ్లని పోలీసులు అరెస్టు చేయడానికి కారణం, పోలీస్ స్టేషన్‌లో వున్న కంప్యూటరేనట.

ఇంతకీ అసలు జరిగిందేమిటంటే లోగడ ఎప్పుడో వీళ్ళకారుని దొంగలు ఎత్తుకుపోయారట. పోలీసులు అష్టకష్టాలు పడి చివరికి ఎలాగై తేనేం వీళ్ళకారు వీళ్ళకి అప్పగించారు. కాని ఈ సంగతి పాపం కంప్యూటర్‌కి తెలియదు, పోలీసులు చెప్ప లేదు. ఆ కారులో వెళుతున్నది దొంగలే అనుకొని పోలీసులకు దొంగలని మెసేజ ఇచిందట.

గూఢచారి కొరిగన్ — విలియమ్సన్, ఆర్చి గుడ్విన్



పంత్ రాయబారం ఫలితం ఏమిటి?

రాజధానివర్గాలలో వదంతులు; ఊహాగానాలు

పి. వి. ఎత్తుగడలు ఛిన్నాభిన్నం

హైదరాబాద్, జూన్ 15. కేంద్రహోం శాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్ హైదరాబాద్ వచ్చి ఉభయ పక్షాల వారితో రెండు రోజులపాటు సాగించిన సమాలోచనల కేంద్ర ప్రతినిధిగా ఆయన నిర్వహించిన ఉద్యోగం పర్యవసానం ఎలా ఉన్నా, నాలుగు విషయాలు మాత్రం స్పష్టంగా బహిర్గతమైనట్లు చెప్పుకోవచ్చు.

ఒకటి: తెలంగాణా, ఆంధ్ర సమైక్యవాదులలో చీలిక, **రెండవది:** షరతులు లేనిసమైక్య రాష్ట్రం పట్ల మొగ్గు చూపుతున్న ఆంధ్ర ప్రాంత సమైక్యవాదుల వైఖరిలో మార్పు, **మూడవది:** తత్ఫలితంగా మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు కపట వైఖరి. ఆయన నిజస్వరూపం నిలువెల్లా బహిర్గతంకావడం.

నాల్గవది: షరతులులేని సమగ్రతకుసంబంధించిన ప్రతిపాదన అయినా కేంద్రం నుంచి రావాలని శ్రీ పంత్‌తో జరిపిన చర్చలలో ప్రత్యేకవాదులు సూచించడం.

శాశ్వత పరిష్కారానికి మార్గం ఏమిటో శ్రీ పంత్‌తో జరిపిన చర్చలలో ఆంధ్రప్రాంత ప్రత్యేక వాదులు తమ వాదాన్ని నిర్ద్వంద్వంగా స్పష్టం చేయనే చేశారు. అయితే ముఖ్యమైన అంశం ఏమిటంటే షరతులు లేని సమగ్రత అనే ప్రతిపాదన బాధ్యతాయుతులైన కేంద్ర నాయకుల నుంచి రావాలని శ్రీ పంత్‌కు వారు స్పష్టం చేశారు. ఆంధ్రప్రాంత ప్రత్యేక వాదులు ఇటువంటి ఎత్తుగడ వన్నడానికి కారణం తాము హేతుబద్ధంగా వ్యవహరించడం లేదన్న భావాన్ని కేంద్ర నాయకులకు, భావి తరాల వారికి కలిగించకూడదనే. విభజన తప్పించి మరి దేన్నీ అంగీకరించే స్థితిలో లేని ఆంధ్రప్రాంతం ప్రజలకు, షరతులు లేని సమగ్ర రాష్ట్ర ప్రతిపాదన సంతృప్తి కలిగించేదీ లేనిదీ ప్రత్యేక వాదులకు నమ్మకం కుదరడం లేదు. కాగా, తెలంగాణా సమైక్యవాదులుకూడా షరతులులేని సమైక్యరాష్ట్రాన్ని బాహాటంగా ప్రతిపాదించడం లేదు. ఒక వేళ వారు అటువంటి ప్రతిపాదన చేసినా, శాసనసభలో చెప్పుకోదగినంత హెచ్చు సంఖ్యలోనే ఉన్న తెలంగాణా ప్రత్యేక వాదులు దాన్నిఅంగీకరించే అవకాశం లేదు.

పి. వి. కి పంత్ హెచ్చరిక

ఇది ఇలా ఉండగా ఆంధ్రప్రాంత సమైక్యవాదులకు తేనెపోని ఎత్తుగడతో వచ్చి, తన వలలో ఇరికించుకోవడానికి, ప్రయత్నించే బదులు, నిర్మాణాత్మకమైన పాత్ర నిర్వహించవలసినదిగా మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు కేంద్ర మంత్రి శ్రీ పంత్ హెచ్చరించినట్లు రాజధానివర్గాలలో వదంతులు వ్యాపించాయి.

శ్రీ నరసింహారావు తమలో చీలికలు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని, శ్రీ నరసింహారావు వ్యవహరిస్తున్న ధోరణిని చూస్తుంటే ఆయన నిలువెల్లా తెలంగాణా పక్షపాతి అనే తమ వెనుకటి అనుమానాలు బలపడుతున్నవని ఆంధ్ర ప్రాంత సమైక్యవాదులు శ్రీ పంత్‌కు నొక్కి చెప్పారు. శ్రీ నరసింహారావైతే, తిరిగి తానే అధికారంలోకి రావడం ఖాయమని కలలు కంటున్నారు. నాయకత్వానికై పెనుగులాడుతున్న ఇతర తెలంగాణా ప్రముఖులకు తనకున్నన్ని అండదండలు లేవు కనుక కిరీటం తనదే అని ఆయనఅంచనా. బెంగుళూరు వెళుతూ మార్గమధ్యంలో హైదరాబాద్‌లో ఆగిన కేంద్ర మంత్రి శ్రీ రామ్ నివాస్‌మిర్ధాను విమానాశ్రయంలో నిన్న ఆయన కలిసి కొన్నారు.

భావినాయకత్వం: శ్రీ బ్రహ్మానందరెడ్డి ఖేదా రఘురామయ్య

ఇది ఇలా ఉండగా ఆంధ్రప్రదేశ్ సంక్షోభానికి ఒక పరిష్కారాన్ని కనుగొనడంలో కేంద్రానికి సహకరించడానికి వీలుగా, ఆంధ్ర ప్రదేశ్ నాయకత్వం స్వీకరించవలసిందని శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిని, శ్రీ కొత్త రఘురామయ్యను ప్రధాని కదిపి చూసినట్లు మరికొన్నివదంతులు వెలువడ్డాయి.

శ్రీ బ్రహ్మానందరెడ్డి దీనికి అంగీకరించలేదు. ఉభయ ప్రాంతాల వారికి సంతృప్తి కలిగించగల శాశ్వత పరిష్కారమార్గాన్ని కనుగొనాలని కేంద్ర నాయకులకు ఆయన స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది. షరతులు లేని సమైక్య రాష్ట్రాన్నే ఆయన బలపరుస్తున్నారు. శ్రీ రఘురామయ్య అయితే, నాయకత్వ స్వీకారానికి సంసిద్ధత వెలిబుచ్చినట్లు, అయితే ఒక పరిష్కారం కనుగొన్న తర్వాతనే ఆ బాధ్యతను స్వీకరించగలనని చెప్పినట్లు తెలుస్తున్నది. ఏ పరిష్కారమైనా ఆంధ్రప్రాంత ప్రజలకు అంగీకార యోగ్యమైనదిగా ఉండాలని ఆయన కోరుతున్నారు. షరతులు లేని సమగ్ర రాష్ట్రం తప్ప మరేదీ ఆయన దృష్టి పథంలో పడటం లేదు. అయితే, ప్రస్తుత గందరగోళ పరిస్థితిలో వీరిలో ఏ ఒకరైనాగాని రంగంలో ప్రవేశించే అవకాశం లేదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

మదనపల్లిలో పోలీస్ కాల్పులు

పట్నంలో 144 వ సెక్షన్ విధింపు

హైదరాబాద్ జూన్ 15 : చిత్తూరు జిల్లా మదనపల్లిలో ఒక హోటల్ దగ్గర చేరిన గుంపు రాళ్ళు విసురుతుండగా పోలీసులు నిన్న కాల్పులు జరిపారు. అయితే ఎవరికీ దెబ్బ తగులలేదు. ఒక విద్యార్థి బృందం హోటల్ బిల్లు చెల్లించటానికి నిరాకరించిన ఫలితంగా ఉభయవర్గాల మధ్య ఘర్షణ జరిగిందని తెలుస్తున్నది. దాదాపు 500 మంది వారిలో హెచ్చుగా విద్యార్థులు గుమికూడి హోటలు మీద రాళ్ళవర్షం కురిపించసాగారు. పోలీసులు ఆ స్థలానికి చేరుకుని లాటీచార్జి జరిపారు. దీనిలో ఒక విద్యార్థి గాయపడ్డాడు. లాటీచార్జీవల్ల ఫలితం కనిపించనందువల్ల పోలీసులు కాల్పులు జరిపారు.

పట్నంలో 144 వ సెక్షన్ అమలు జరుపబడింది.

ఆగస్టులో పాకిస్తాన్ అధ్యక్షుని ఎన్నిక

న్యూఢిల్లీ, జూన్ 15 : పాకిస్తాన్ నూతన రాజ్యాంగం ప్రకారం అధ్యక్షుని ఎన్నిక ఆగస్టు 1, 14 తేదీల మధ్య ఏదో ఒక రోజున జరుగుతుంది. పాకిస్తాన్ కమ్యూనికేషన్ల మంత్రి గులాం ముస్తఫా జాతోయ్ నేడు ఈ విషయం వెల్లడించినట్లు పాక్ రేడియో ప్రకటించింది.

బర్మాలో తిరుగుబాటుదారులచే ఇద్దరు రష్యన్ల అపహరణ

రంగూన్, జూన్ 15: బర్మా ఈశాన్య ప్రాంతంలోని షాన్ రాష్ట్రానికి చెందిన తిరుగుబాటు కొండ జాతివారు గత ఏప్రిల్‌లో అపహరించుకుపోయిన ఇద్దరు రష్యన్లను అప్పజెప్పడానికి సిద్ధంగా వున్నారు. అయితే వారి ఇద్దరిని విడుదల చేయాలంటే లోగడ అరెస్టు చేసిన తమ నాయకులలో కొందరిని విడుదల చేయాలని వారు షరతు పెట్టారు.

బర్మా రహస్య సమాచార శాఖాధిపతి కల్నల్ తిన్ ఈ విషయం తెలుపుతూ ఈ తిరుగుబాటుదార్లకు థైవాన్ గూఢచారి ముఠా అండదండలున్నవని ఆరోపించారు.

అంతేగాక ఈ కొండ జాతి తిరుగుబాటుదారులు నిర్బంధించిన ఇద్దరు రష్యన్లు డాక్టర్ బోరిస్ పియానిటస్కీ— స్వానిస్లవ్ ఏగొరొవిచ్ లను షాన్ రాష్ట్రంలోని థైవాన్ గూఢచారి కేంద్రంలో వుంచినట్లు ఆయన ఆరోపించారు.

జూన్ 28న ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, జూన్ 15 : ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కార్యాచరణ సంఘం జూన్ 28 వ తేదీన హైదరాబాద్‌లో సమావేశమై రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై పరిశీలన జరుపుతుంది.

కార్యవర్గ సభ్యులు, ప్రత్యేకాహ్వానితులు అందరినీ ఈ సమావేశానికి హాజరు కావాలని కార్యదర్శి శ్రీ కృష్ణమూర్తి నాయుడు నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

సమన్వయ సంఘం తీర్మానంపై శ్రీ బసిరెడ్డి నివేదికపై కూడా కార్యవర్గ సమావేశంలో చర్చ జరుగుతుందని శ్రీ కృష్ణమూర్తి నాయుడు తెలియజేశారు. మునుస్వామి కమిటీ నివేదికపై కూడా చర్చ జరుగుతుంది.

రఘురామయ్య ప్రకటన

1 వ పేజీ తరువాయి

శ్రీ జి. వి. రత్తయ్య, అసిస్టెంట్—డాక్టర్ దమ్మాలపాటి రామారావు, శ్రీమతి విజయ రమాసుజన్, శ్రీయుతులు చదలవాడ వెంకటరావు, వై. వి. రామారావు నాయుడు—పచ్చిపులుసు వెంకట సుబ్బారావు, అనుమోలు శివగిరిరావు, శ్రీ సజ్జా కోటేసూర్యప్రకాశరావుచౌదరి, నక్కుర్తి రామయ్య, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఎస్. ఎం. సలార్‌సాహెబ్, ఆవుతు సుబ్బారెడ్డి, వాళం నరసింహారావు, అంకమ్మ చౌదరి, మహాల్వారి వెంకటేశ్వరరావు, గద్దం జోనాథన్, కొల్లూరి వెంకటేశ్వర్లు, నన్నపనేని వెంకట్రావు, చిగురుపాటి నాగేశ్వరరావు, పోపూరి సాంబశివరావు, మాతేటిపాటి హనుమంతరావు, జిలాని జయదేవ్, వి. బుచ్చయ్య ప్రభృతులు స్వాగతం పలికారు. గుంటూరు రజక సేవాసంఘం, ఇందిర గాంధీనగర్, కొబాల్ట్‌పేట యంగ్‌మెన్స్ అసోసియేషన్, హోటలు వర్కర్స్ యూనియన్, మహిళా సమాజం సభ్యులు దాదాపు 2500 మంది లారీలలో టూరిస్టు బస్సులలో, టాక్సీలలో విమానాశ్రయంవద్దకు వచ్చి పూలమాలలు వేసి మేళతాళాలతో కాంగ్రెస్ జెండాలను ప్రదర్శిస్తూ శ్రీ రఘురామయ్యకు ఘన స్వాగత మిచ్చారు. వారిలో 300 మంది స్త్రీలు ఉన్నారు. విమానం గంటా పది నిముషాలు ఆలస్యంగా వచ్చింది.

విమానాశ్రయంలో ప్రదర్శనలు: 15 మంది విద్యార్థుల అరెస్టు

శ్రీ రఘురామయ్య దాదాపు ఎనిమిది నెలల విరామం అనంతరం తొలిసారి విజయవాడ వచ్చిన సందర్భంలో విజయవాడలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు, ఆంధ్రసేన కార్యకర్తలు సుమారు 15 మందిపైటి మధ్యాహ్నం ఒంటిగంటకు గన్నవరం విమానాశ్రయంవద్ద నల్లబాడ్జీలతో నిరసన ప్రదర్శనలు జరిపారు. రఘురామయ్య గో బ్యాక్, సాధించి తీరుతాం ప్రత్యేక రాష్ట్రం, సమైక్యత నశించాలి: జై ఆంధ్ర జై జై ఆంధ్ర అంటూ వారు శ్రీ ఎ. వి. ఎల్. నరసింహారావు (ఆంధ్రసేన ప్రధాన కార్యదర్శి) శ్రీ సి హెచ్. కమలాకరరావు, శ్రీ చిగురుపాటి శంకరరావు (జై ఆంధ్ర యువకసేన) ప్రభృతుల నాయకత్వాన నినాదాలు చేశారు. వారిని పోలీసులు అరెస్టుచేసి వ్యానులో తీసుకు వెళ్లారు. శ్రీ రఘురామయ్య మరో గంటకు వస్తారనగా ఈ అరెస్టులు జరిగినవి.

ఉపఖండంలో సమస్యల పరిష్కార బాధ్యత

ఇండియా, పాకిస్తాన్, బాంగ్లాదేశ్‌లదేనని

ప్రెసిడెంట్ నిక్సన్ స్పష్టీకరణ

వాషింగ్టన్, జూన్ 15: ఉపఖండంలో అపరిష్కృతంగా వున్న సమస్యలను పరిష్కరించుకోవలసిన ప్రాథమిక బాధ్యత ఇండియా, పాకిస్తాన్, బాంగ్లాదేశ్‌లదే నని తాను విశ్వసిస్తున్నట్లు అమెరికా ప్రెసిడెంట్ నిక్సన్ నిన్న పేర్కొన్నారు.

అమెరికాలో ఇండియా నూతన రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ నిన్న తమ అధికార నియామక పత్రాలను ప్రెసిడెంట్‌కు సమర్పించిన సందర్భంగా నిక్సన్ ప్రసంగిస్తూ సంబంధాల పునరుద్ధరణ అంత తేలిక కాకున్నా, పాత వైషమ్యాలను విస్మరించి తుదకొక రాజీకి వచ్చేవిధంగా కృషి చేయడానికి ఇండియా, దక్షిణాసియాలోని ఇతర దేశాల దృఢ సంకల్పం అమెరికాకు ప్రోత్సాహకారిగా వుండదని అభిభాషించారు.

నిన్న శ్రీ కౌల్‌తో పాటు నేపాల్, ఎమెన్, మలావి, చిలీ, కంబోడియా, జోర్డాన్ల దవుత్య వేత్తలు కూడా తమ నియామక పత్రాలను సమర్పించారు.

తర్వాత ప్రెసిడెంటు వారితో కొంతసేపు విడివిడిగా మాటాడారు.

ఇండియా అమెరికాల మధ్య ఆర్థిక సంబంధాల గురించి ప్రెసిడెంట్ నిక్సన్ ప్రస్తావించి ఇండియా ఆర్థికంగా స్వయం సమృద్ధం కావడమే రెండుదేశాల ఆశయమని, ఆర్థికాభివృద్ధికి, వాణిజ్య ఆర్థిక సంబంధాలు, శాస్త్రీయ సాంకేతిక రంగాలలో అమెరికా సహాయం విస్తృత మైనదని, ఆయన అన్నారు.

ఇండియా, అమెరికాల మధ్య స్నేహ సహకారాలను అభిలషిస్తూ శ్రీ కౌల్ వ్యక్తంచేసిన అభిప్రాయంతో నిక్సన్ ఏకీభవిస్తూ "మా వరకు మేము ఈ రెండు దేశాల ప్రజల మధ్య నూతన సంబంధాలకోసం ఇండియాతో దశలవారీగా తోడ్పడతాము" అన్నారు.

శ్రీ కౌల్ అంతకుముందు తమ ప్రకటనలో "సమసమధ్య ఏర్పడిన విభేదాలు క్రమేపి తగ్గిపోగలవని"నే ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

అగ్ని ప్రమాదాలు

1 వ పేజీ తరువాయి

రు. 200 చొప్పున కలెక్టర్ సహాయం అందజేశారు. వాలు గురువారం వరకు అగ్నిబాధితులకు భోజన ఏర్పాట్లుగావించారు.

నేటి ఉదయం గుడివాడ పట్టణం ఒకటవ వార్డులో పెద్ద కాలువ సమీపంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఆరు పూరి పాకలు దగ్ధమయ్యాయి.

రుద్రపాక గ్రామంలో 13 వ తేదీ రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో 100 ఎకరాల గడ్డివాము దగ్ధమైంది.

ముదినేపల్లిలో నిన్న ఉదయం జరిగిన అగ్ని ప్రమాదంలో ఆరు పూరిళ్ళు, తొమ్మిది గడ్డివాములు ప్రమాదానికి గురి అయ్యాయి.

బాపట్ల అగ్ని బాధితులకు ఆర్థిక సహాయం

శ్రీ కోన ప్రభాకరరావు విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 15 : బాపట్లలో నిన్న సంభవించిన అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులయిన 400 మందికి ఆహార సదుపాయాలు కలిగించే ఏర్పాట్లు చేయవలసిందిగా గుంటూరు జిల్లా రెవిన్యూ అధికారులకు తగు సూచనలు ఇవ్వాలని శాసనసభ్యుడు శ్రీ కోన ప్రభాకరరావు గవర్నరు సలహాదారు శ్రీ శరీన్‌కు నేడొక విజ్ఞప్తి చేశారు.

అగ్ని బాధితులకు కుటుంబం ఒక్కింటికి రు. 250 ల ఆర్థిక సహాయం చేయాలని, జాలరులకు వలలు, గృహ నిర్మాణాలకై వారికి తాటాకు, వెదురు అందజేయాలని కూడా ఆయన కోరారు.

కొబ్బరిచెట్టు కూలి బాలిక మృతి

త్రివేండ్రం, జూన్ 15 : త్రివేండ్రం సమీపంలోని ఆట్టింగల్ బాలికల పాఠశాల ఆవరణలోకి నేడు ఒక కొబ్బరి చెట్టు విరిగి దానిక్రింద పడి 11 ఏళ్ళ ఉష అనే బాలిక మరణించింది. ఆమెతోపాటు అక్కడే ఉన్న మరొక బాలిక సుమంగళకు తీవ్రంగా గాయాలు తగిలాయి.

బ్రిటిష్ మాజీ మంత్రి లార్డ్ లాంబ్టన్‌కు 5 వేల జరిమానా

లండన్, జూన్ 15: ఇటీవల బ్రిటిష్ ప్రభుత్వంనుంచి రాజీనామా చేసిన లాంబ్టన్ వద్ద మత్తు పదార్థాలున్నవన్న కారణంగా లండన్ మేజిస్ట్రేట ఒకరు నిన్న ఆయనకు 300 పౌండ్లు (రు. 5,400) జరిమానా విధించారు.

వడుప్పృత్తితో జీవించే ఒకరిలాని యువతితో సంబంధం గలదనీ స్వయంగా ఒప్పుకొని మంత్రి పదవికి రాజీనామా చేసిన లార్డ్ లాంబ్టన్ తనవద్ద ఆరు గ్రాముల హెషిష్, ఒక్కగ్రాం మారిజువానా, యాంఫిటమిన్స్, బార్బిట్యురేట్ టాబ్లెట్లు 12 మాత్రలున్నట్లు ఒప్పుకున్నారు.

అయితే ఈ మందులన్నిటినీ తన స్వంతానికి తనదగ్గర వుంచుకోలేదని, తాను వాటిని ఇతరులవద్దనుంచి స్వాధీనంచేసుకున్నాననీ ఆయన చెప్పారు.

సాక్ష్యాధారాలుగా కోర్టులో దాఖలు చేసిన ఒక ఫోటోలో లార్డ్ లాంబ్టన్, 26 ఏళ్ళ యువతి నోర్మా లేవీతో పడుకున్నట్లున్నది. అంతేగాక ఆ ఫోటోలో ఆయన మారిజువానా సేవించే భంగిమలో కూడా వున్నారు.

తాను ఆ ఫోటోలో వున్నవిధంగా ఎన్నడూ లేనని తనకు గుర్తులేదని, అయితే అట్టి అవకాశం మాత్రం లేకపోలేదని లార్డ్ లాంబ్టన్ తెలిపారు.

కాకినాడలో ఎరువుల ఫ్యాక్టరీ

న్యూఢిల్లీ, జూన్ 15 : ఉమ్మడి రంగంలో మొట్టమొదటి ఎరువుల కర్మాగారాన్ని కాకినాడలో త్వరలో నెలకొల్పుతారు.

రు. 125 కోట్ల నిర్మాణవ్యయ మయ్యే ఈ కర్మాగారాన్ని కొత్తగూడెం నోయిం రసాయనాల సంస్థ, ఇటలీ, ఫ్రాన్సు దేశాల సహకారంతో ఏర్పాటు చేస్తున్నది. దీనిలో భారత ప్రభుత్వానికి భాగస్వామ్యం ఉంటుంది.

ఈ కర్మాగారం ఏర్పాటు విషయమై సంప్రదింపులు పూర్తి అయ్యాయి. త్వరలో దీనిని నెలకొల్పడానికి అవసరమైన అనుమతి పత్రాన్ని కేంద్రం విడుదల చేయనున్నది.

రసాయనాలు, ఎరువుల కర్మాగారాల విషయమై 40 ఏళ్ళ విశేష అనుభవంగల జర్మన్ ఇంజనీర్ డాక్టర్ హెరాల్డ్ బెయిండి పెట్రోలియం, రసాయనాల మంత్రిత్వశాఖతో జరిగిన చర్చలలో పాల్గొన్నారు.

ఈ కర్మాగారం పూర్తి అయిన పిదప రోజుకు వేయి టన్నుల యూరియా, 800 టన్నుల డై 2 అమ్మోనియా పాస్ఫేటు ఎరువులను ఉత్పత్తి చేయగలదు.

లఘు పారిశ్రామిక వాడల నిర్మాణం

1 వ పేజీ తరువాయి

ఇంజనీరింగ్ కాలేజీలలో కూడా దాదాపు 50 సీట్లు అదనంగా సృష్టించాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు శ్రీ శరీన్ వెల్లడించారు. 1973—74 సంవత్సరానికి ఈ అదనపు సీట్లకు అయే వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని ఆయన తెలియజేశారు.

ఉపాధ్యాయులకు విద్యా సౌకర్యాలను కూడా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిశ్చయించిందని, ఇందు కొరకు రెండు, లేక మూడు జూనియర్ కాలేజీలు, ఒక డిగ్రీ కాలేజీని ప్రారంభించే అవకాశం ఉన్నదని ఆయన తెలియజేశారు.

మహిళావిద్యా మండలి

రాష్ట్రంలో మహిళలకు విద్యాసౌకర్యాలను అభివృద్ధి చేయటానికై ప్రత్యేకంగా మహిళా, బాలికా విద్యా మండలిని ఏర్పాటు చేయనున్నట్లు శ్రీ శరీన్ ప్రకటించారు. బాలికలకు, ప్రయోజనకరమైన మహిళలకు విద్యాసౌకర్యాలకు సంబంధించి ఈ మండలి ప్రభుత్వానికి తగిన సలహా సూచనలు చేస్తుంది.

ఈ మండలికి అధ్యక్షురాలుగా శ్రీ శరీన్ ఉపాధ్యక్షురాలుగా శ్రీమతి శ్యామలాదేవి వ్యవహరిస్తారు.

పీరుకాక విద్యాశాఖ కార్యదర్శి విద్యాశాఖ డైరెక్టర్ మహిళా సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీమతి టి. ఎన్. అనసూయమ్మ శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి, శ్రీమతి సుమిత్రాదేవి శ్రీమతి కమలకుమారి (ఎం ఎల్ ఎ లు) శ్రీమతి వి. కమల కుమారి శ్రీమతి గోదా మిశ్రా, శ్రీమతి దామోదరం కృష్ణవేణి (ఎం. ఎల్. సి. లు) శ్రీమతి శారదారావు సభ్యులుగా నియమితులైనారు.

గిరిజన బాలురకు స్కౌట్ శిక్షణ

గిరిజన ప్రాంతాలలో సుమారు 900 మంది బాలురను స్కౌట్లుగా తర్ఫీదునిచ్చేమకాక. ఈ ప్రాంతాలలోని పాఠశాలల ఉపాధ్యాయులందరికీ స్కౌట్ మాస్టర్ శిక్షణ నివ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు శ్రీ శరీన్ వెల్లడించారు.

మదనపల్లిలో నిన్న పోలీసు కాల్పుల సంఘటనపై మేజిస్ట్రేట్ విచారణకు జిల్లా కలెక్టర్ ఆదేశించారని శ్రీ శరీన్ తెలియజేశారు.

ఇండియాకు ఆర్థికసహాయం

1వ పేజీ తరువాయి

తాము ఈ సంవత్సరంలో భారత దేశానికి అందజేయగల నిధులను పారిస్ సమావేశంలోనే సూచించినాయి. మరి కొన్ని దేశాలు తమ సహాయాన్నిత్వరలో సూచించ గలవని తెలుస్తున్నది.

పారిస్ సమావేశానికి అమెరికా కూడా హాజరు అయింది. అయితే ఇండియాకు అవసరమైన ఆర్థిక సహాయం విషయమై ఇండియాతోనే చర్చలు జరిపి ఒక నిర్ణయం గైకొనగలమని అమెరికా ప్రతినిధులు ఈ సమావేశంలో సూచించారు. భారత దేశం స్పష్టంగా కోరితే తప్ప, తమంత తాముగా ఆర్థిక సహాయం వాగ్దానం చేయడానికి అమెరికా సుముఖంగా లేదు. అమెరికా సహాయం పట్ల భారత ప్రభుత్వం అనుమానాలతో వ్యవహరించడమే ఇందుకు కారణమని అమెరికన్ ప్రతినిధి వర్గం సూచించినట్లు తెలుస్తున్నది.

పారిస్ సమావేశానికి హాజరైన భారత ప్రతినిధి వర్గం ఈ సమావేశంలో సహాయక బృందం దేశాలు గైకొన్న నిర్ణయం పట్ల సంతృప్తి వెల్లడించింది.

శ్రీమతి ఇందిరాగాంధికి యుగొస్లావియా పత్రికల నివాళి

బెల్‌గ్రేడ్, జూన్ 15: నేటి నుండి యుగొస్లావియాలో 5రోజుల పాటు పర్యటిస్తున్న ప్రధానమంత్రి ఇందిరాగాంధికి స్వాగతం పలుకుతూ వార్తాపత్రికలన్నీ ఆమె జీవిత చిత్రాలతోపాటు అనేక ఛాయా చిత్రాలను ప్రచురిస్తున్నాయి. 'బోర్బా' దిన పత్రిక 'మహత్తర భారత దేశానికి చెందిన గొప్ప పుత్రిక'గా శ్రీమతి గాంధిని కొనియాడుతూ ఆమె భారత దేశ అభ్యుదయానికి విరివి రాయకృషి చేస్తున్న వనితగా, నేర్పరితనం గల రాజనీతివేత్తగా, గొప్ప పరిపాలనా దక్షురాలుగా, అలీన రాజ్యాల ప్రముఖ నాయకురాలుగా అభివర్ణించింది.

మరొక వార్తా పత్రిక 'పొలిటికా' అభిప్రాయం ప్రకారం శ్రీమతి గాంధి పర్యటన ఉభయ దేశాల మధ్యగల గాఢ స్నేహభావాలను మరింత దృఢం చేయగల మహత్తర అవకాశంగా భావించబడుతోంది. అల్జీర్స్‌లో జరగబోయే అలీన దేశాల శిఖరాగ్ర సమావేశానికి ముందు ప్రధాని ఇందిర ప్రెసిడెంట్ టిటోల సంభాషణలు ఎంతో ప్రాముఖ్యమైనవిగా ఉంటాయని ఈ పత్రిక వ్రాసింది.

రమ్యమైన 2 వ వారం!
విజయవాడ - శేష్ మహల్ (ఏ సి) లో
కిస్! కిస్!
(సినిమా స్కోప్ కలర్)
పెద్దలకు మాత్రమే!
ఎ.వార్తి పిక్చర్స్ రిలీజ్
SUVARNA











టి. టి. కె. ఆరోగ్య పరిస్థితి మెరుగు

శ్రీ కామరాజ్ పరామర్శ

మద్రాసు జూన్ 15: పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ కె. కామరాజ్ నిన్న శ్రీ టి. టి. కృష్ణమాచారిని ఆయన ఇంటిలో కలుసుకున్నారు.

శ్రీ కృష్ణమాచారి గత మే 20 నుండి ఒక ప్రైవేటు నర్సింగ్ హోమ్‌లో చికిత్స పొందుతున్నారు. ఆయన నిన్ననే ఆస్పత్రి నుంచి విడుదలై ఇంటికి వచ్చారు.

శ్రీ కృష్ణమాచారి ఇప్పుడు కులాసాగా ఉన్నారని మిత్రులను కలుసుకుంటున్నారని ఆయన బంధువులు తెలిపారు.

36 లక్షల ఎకరాల భూమిలో అధికదిగుబడి వరిపంట కార్యక్రమం

1973-74 లో అమలుజరుగనున్నట్లు రాష్ట్రప్రభుత్వ ప్రతినిధి వెల్లడి

హైదరాబాద్, జూన్ 15 : అధిక దిగుబడినిచ్చే వరి రకాలను పండించే కార్యక్రమం 36 లక్షల ఎకరాలలో అమలు జరుపుతారు.

1973—74 సంవత్సరంలో ఈ కార్యక్రమం 39 లక్షల ఎకరాలలో అమలు జరపాలని ఉద్దేశించారు. కాని ఇప్పుడు 36 లక్షల ఎకరాలకు పరిమితంచేశారు.'' అని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

రాష్ట్రంలో వరితర్వాత జొన్న ఎక్కువగా పండిస్తారు. ''అని ఆయన అన్నారు. ఆయన ఇంకా ఇలా వివరించారు:'' మామూలుగా చతుర్థ ప్రణాళికలక్ష్యం అనుసరించి సుమారు 62 లక్షల ఎకరాలలో జొన్న పండిస్తున్నారు. అధికదిగుబడినిచ్చే జొన్న రకాలను 8 లక్షల ఎకరాలలో పండించాలని నిర్ణయించారు. కాని చతుర్థ ప్రణాళికాంతానికి ఈలక్ష్యం 7.4 లక్షల ఎకరాలకు మాత్రమే నెరవేరింది.''

''మొక్కజొన్న మామూలుగా 5.5 లక్షల ఎకరాలలో పండిస్తున్నారు. చతుర్థ ప్రణాళికాంతానికి అధికదిగుబడి ఇచ్చే మొక్కజొన్న రకాలను 1.5 లక్షల ఎకరాలలో పండించాలని లక్ష్యం నిర్ణయించారు.''

''మూనెగిత్తనాలు పండించడానికి 3.26 లక్షల టన్నులు అదనంగా చతుర్థ ప్రణాళికా కాలంలో పండించాలని నిర్ణయించారు. కాని 3.72 లక్షల టన్నులు మాత్రమే1973—74 చివరికి సాధించ గలరని భావిస్తున్నారు'' అని ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

''ప్రస్తుతం వేరుశనగ నాగార్జున సాగర్, తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతాలలోనూ, వరి పండే పొలాలలోనూ2 లక్షల ఎకరాల వరకూ సేద్యం చేస్తున్నారని ప్రభుత్వ ప్రతినిధి అన్నారు. చతుర్థ ప్రణాళికాకాలంలో అధిక దిగుబడినిచ్చే పొల్నాచి, జర్గడ్—11 ''టి ఎం వి 7'' రకాలను ప్రవేశపెట్టారు.

కొత్తరకం ''అరుణ'' ఆముదపు విత్తనం 40 వేల ఎకరాలలో వేశారు.

జులైలో భుట్టో అమెరికా పర్యటనపై ఇస్లామాబాద్ ఆశలు!

న్యూఢిల్లీ, జూన్ 15: ప్రెసిడెంట్ భుట్టో జూలైలో జరుపనున్న అమెరికా పర్యటనపై ఇస్లామాబాద్ ఎన్నో ఆశలు పెట్టుకున్నట్లు బి. బి. సి. తెలిపింది.

జూలై 17 నుంచి ప్రారంభమయ్యే భుట్టో అమెరికా పర్యటన ఆ నెలలోనే జరగవలసి వుంది.

కాని సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ లియోనిడ్ బ్రెజ్నెవ్ వాషింగ్టన్ సందర్శించి వెళ్ళిన తర్వాత అంతే ఏదో హామీలు ఇవ్వడానికి వీలవుతుందని ప్రెసిడెంట్ నిక్సన్ భావించినందున భుట్టో పర్యటన జూలైకి పొడిగించబడినట్లు ఇస్లామాబాద్‌లోని బి.బి.సి. విలేకరి తెలిపారు.

శ్రీ బ్రెజ్నెవ్ వచ్చేవారం అమెరికాలో పర్యటించనున్నారు.

ప్రెసిడెంట్ నిక్సన్, భుట్టో హిందూ మహా సముద్రం, పర్షియన్ గల్ఫ్, ఇతర సమస్యల గురించి చర్చించవచ్చు.

భుట్టో ప్రెసిడెంట్ అయ్యాక అమెరికా వెళ్ళడం ఇదే ప్రథమం. ప్రెసిడెంట్ కావడానికి కొద్దిరోజులు ముందు ఆయన1971లో నిక్సన్‌ను కలుసుకున్నారు.

క్వెట్టాకు భుట్టో రాక

న్యూఢిల్లీ, జూన్ 15: బెలూచిస్తాన్‌లో నాలుగురోజుల పర్యటనకై పాక్ అధ్యక్షుడు శ్రీ భుట్టో నిన్న క్వెట్టా చేరుకున్నారు.

శ్రీ భుట్టో ప్రధానంగా కొండజాతులు, తిరుగుబాటు ప్రాంతాలైన మర్రి, మెంగాల్ ప్రాంతాలలో పర్యటిస్తారు.

మధ్యప్రదేశ్ మంత్రివర్గ విస్తరణకు అవకాశం

న్యూఢిల్లీ, జూన్ 14 : కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం మధ్యప్రదేశ్ మంత్రివర్గ విస్తరణకు తన అంగీకారాన్ని తెలుపనున్నదని, అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలియజేశారు.

అయితే ప్రస్తుత మంత్రివర్గంలోని ఎవరిని తొలగించే ప్రతిపాదనలేదని ఆయన అన్నారు.

కాని బిర్లాలకు వెదురు లీజుకు యిచ్చిన లేటు విషయంలో అటవీ శాఖ మంత్రి శ్రీ చంద్రప్రతాప్ తివారి అవలంబించిన వైఖరిపట్ల అసంతృప్తి చెందిన ముఖ్యమంత్రి శ్రీ సేథీ ఆయనను మంత్రివర్గం నుండి తొలగించాలనుకుంటున్నారు.

ఐదవ ప్రణాళికలో ఏటా 40 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

లేకుంటే దేశం విపత్కరపరిస్థితిని ఎదుర్కొనక తప్పదని డాక్టర్ కె. ఎల్. రావు హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 15: ఐదవ పంచవర్ష ప్రణాళికలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని నాల్గవ ప్రణాళికా లక్ష్యం కంటె రెట్టింపు చేయకుంటే విపత్కర పరిస్థితి ఏర్పడగలదని, అందువల్ల విద్యుదుత్పత్తిని గరిష్టస్థాయికి పెంచాలని కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడు రాష్ట్రాల విద్యుచ్ఛక్తి బోర్డులకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రాల విద్యుచ్ఛక్తి బోర్డుల అధ్యక్షుల ఏడవ వార్షిక సమావేశాన్ని ఆయన ప్రారంభిస్తూ ప్రస్తుతం దేశంలోని వివిధ రాష్ట్రాలలకి ఏర్పడిన విద్యుచ్ఛక్తి కొరతను, ఉత్తరప్రదేశ్‌లో తప్ప మిగతా అన్నిచోట్ల త్వరలో అధిగమించ వచ్చునన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ప్రస్తుత సంవత్సరంలో 20 లక్షల కిలోవాట్లు, తర్వాత ఐదవ ప్రణాళికలో ప్రతి ఏడాది 35—40 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయాలని, అలా కాకుంటే దేశం అతి విపత్కర పరిస్థితిని ఎదుర్కొనవలసి వుంటుందని కేంద్ర మంత్రి అన్నారు.

అదనంగా 35 — 40 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయడం అంత తేలిక కాదని డాక్టర్ కె. ఎల్. రావు అంగీకరిస్తూ, దృఢ వైఖరి నవలంబిస్తే దీన్ని సాధించవచ్చు నని అన్నారు.

వ్యవసాయం, పరిశ్రమల అభివృద్ధికి విద్యుచ్ఛక్తి కీలకప్రాయమని, అందువల్ల ఇండియా విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని అధికం చేయవలసిన సమయం ఆసన్నమైనదని ఆయన పేర్కొన్నారు.

వర్షాలు అపుడే ప్రారంభమైనందున దేశంలో విద్యుచ్ఛక్తి పరిస్థితి నచ్చే ఒకటిన్నర నెలల వ్యవధిలో మెరుగు కాగలదనే విశ్వాసాన్ని డాక్టర్ రావు వ్యక్తం చేశారు.

అయితే ఉత్తరప్రదేశ్, డి. వి. సి. ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి పరిస్థితి మెరుగు కావడానికి మరికొంత వ్యవధిపడుతుందని ఆయన అన్నారు.

ఐదవ ప్రణాళికకు విద్యుదుత్పత్తి పథకాలను డిసెంబరు నాటికి మంజూరు చేయవలసిందిగా ఆయన ప్రణాళికా సంఘాన్ని కోరారు. అప్పుడే విద్యుచ్ఛక్తి బోర్డులు ఈ కొత్త పథకాల అవసరాలకు కావలసిన సిమెంట్, ఉక్కు, యంత్రాలు, తదితర సామగ్రికోసం ఆర్డర్లు ఇచ్చే వీలుంటుందని ఆయన అన్నారు.

శక్తివంతంగా విద్యుచ్ఛక్తి ఉత్పత్తికేంద్రం ఆవశ్యకత అత్యవసరమని ఆయన పునరుద్ఘాటిస్తూ ఇపుడు విద్యుదుత్పత్తి బాధ్యత 17 రాష్ట్రాల విద్యుచ్ఛక్తి బోర్డులలో సహా 20 సంస్థలపై వున్నదని డాక్టర్‌రావు తెలిపారు.

తెలంగాణాలో క్షామ పరిస్థితుల పట్ల ప్రధాని ఆందోళన

డాక్టర్ చెన్నారెడ్డికి లేఖ

హైదరాబాద్, జూన్ 15: తెలంగాణా ప్రాంతంలోని కొన్ని జిల్లాలలో నెలయు తాండవం చేస్తున్న దుర్భిక్ష పరిస్థితులపట్ల తాను తీవ్రంగా ఆందోళన చెందుతున్నానని, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్ ఫోరం అధ్యక్షుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డికి వ్రాసిన లేఖలో పేర్కొన్నట్లు నేడిక్కడ తెలియవచ్చింది.

శ్రీ చెన్నారెడ్డి 45 మంది ఎం. ఎల్. ఎ లు జిల్లా పరిషత్ అధ్యక్షులు, సమితి చైర్మన్‌లతో తెలంగాణాలో కరువు పరిస్థితుల గురించి ప్రధానమంత్రికి విజ్ఞప్తి పత్రం సమర్పించడానికై యిటీవల ప్రదర్శన జరిపిన సంగతి పాఠకులకు తెలుసును.

రాష్ట్ర గవర్నరు, ఆయన సలహాదార్లు యిప్పటికే ఆ ప్రాంతంలో క్షామ నివారణ చర్యలు గైకొన్నారని, అయితే శ్రీ చెన్నారెడ్డి సమర్పించిన విజ్ఞప్తి పత్రంలో సూచించిన మేరకు అదనపు చర్యలు గైకొన్నగలరని, ఆమె తన లేఖలో వివరించారు.

ప్రస్తుత సంక్షోభం విషయంలో డాక్టర్ చెన్నారెడ్డి వైఖరిని ప్రధాని పూర్తిగా అవగతం చేసుకున్నారు. రాష్ట్రరాజకీయరంగంలో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించడానికి తగు చర్యలు గైకొనే ముందు రాష్ట్రంలో వాస్తవ పరిస్థితుల గురించి యిదమిద్ధమైన అవగాహనను ఏర్పరచు కొందుకై ఆమె కేంద్ర హోం శాఖ స్టేట్ మంత్రి శ్రీ పంత్‌ను హైదరాబాద్‌కు పంపినట్లు తెలుస్తున్నది.

పడవ ప్రమాదంలో 15 మంది మృతి

మిర్జాపూర్ జూన్ 15 : సుమారు నలభైమంది ప్రయాణీకులతో నడుతున్న పడవఒకటి నేడిక్కడ స్టీమర్‌ఘాట్‌లో ప్రమాదానికి గురియై కనీసం 15 మంది నీట మునిగి ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులుతెలియజేశారు.

ఈ పడవలో ప్రయాణం చేస్తున్నవారంతా యాత్రికులు. వీరువింధాచల్ దేవతాదర్శనానికై వెళుతున్నారు.

ఆరోపణలకు ఇంద్రశేఖర రెడ్డి ఖండన

హైదరాబాద్, జూన్ 15 : రాష్ట్ర యువజన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఇంద్రశేఖర రెడ్డి తనకై కార్యవర్గం చేసిన విమర్శలను, ఆరోపణలను నేడిక్కడ ఖండించారు.

అఖిల భారత యువజన కాంగ్రెసు కమిటీ ఆమోదం పొందిన మీదట రాష్ట్ర విభాగం ప్రధాన కార్యదర్శిగా నా విధులను నేను నిర్వర్తించాను' అని ఆయన నేడిక్కడ ఒక ప్రకటనలో వివరించారు.

అయితే, నిన్న యిక్కడ జరిగిన కార్యవర్గ సమావేశానికి హెచ్చుమంది హాజరుకాలేదని యిప్పటికీ 26 మంది సభ్యులలోను 17 మంది హాజరయ్యారని నిన్న శ్రీ వసంత నాగేశ్వరరావు చేసిన ప్రకటన వాస్తవ విరుద్ధము, మొత్తం 32 మంది సభ్యులలోను 14మంది మాత్రమే యీ సమావేశానికి హాజరయ్యారని ఆయన వివరించారు.

భద్రాచలం సహకార బ్యాంకు భవనం ప్రారంభోత్సవం

భద్రాచలం, జూన్ 15: భద్రాచలం కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు బ్రాంచి భవనానికి రాజమండ్రి కో—ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ కె. వీరన జూన్ 13వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. ఈభవన నిర్మాణానికి రు 50 వేలు ఖర్చు అయింది. ఈ బ్యాంకు 1961లో ఏజెన్సీ ప్రాంతం రైతులకు పరపతి సౌకర్యం కలుగచేయడానికి నెలకొల్పారు. ఇప్పుడు రు.45 లక్షల అడ్వాన్సులు కల్గివున్నది.

రాజమండ్రి కో— ఆపరేటివ్ బ్యాంకు కార్యదర్శి శ్రీ ఎం. సత్యనారాయణ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. శ్రీ పరిమెల మాధవరావు స్వాగతం చెప్పారు. శ్రీ పి.సుబ్రహ్మణ్యంరెడ్డి అధ్యక్షత వహించారు.

రష్యాచే కాస్మాస్ ప్రయోగం

మాస్కో, జూన్ 15 : సోవియట్ రష్యా రోదసీఅన్వేషణకు నిర్దేశించిన కాస్మాస్—573 భూ ఉపగ్రహాన్ని నేడు ప్రయోగించినట్లు టాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

ఆంధ్ర యూనివర్సిటీ ఎం. ఇ.(4వ సెమిస్టర్) పరీక్షా ఫలితాలు

WALTAIR, June 15
The following is the provisional list (in numbers) of successful candidates at the M.E. IV Semester examinations conducted by Andhra University in May '73.

M.E. (IV Semester)

(ELECTRICAL)

(A) Electrical Machines

FIRST CLASS: 4 7 9.
TO BE ANNOUNCED LATER: 3 5 6 8.

(B) Power System Engg

FIRST CLASS: 10 11 12 13 14 15 16.

MECHANICAL

Machine Design

FIRST CLASS: 20 21.
TO BE ANNOUNCED LATER: 17 18 19 22

హిందీలో వ్యవసాయ విజ్ఞాన గ్రంథాలు

మంత్రి శ్రీ షేర్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 15: వ్యవసాయానికి సంబంధించిన పుస్తకాలు, పత్రికలు హిందీ లోనూ, ఇతర ప్రాంతీయ భాషల్లోనూ ప్రచురించేందుకు కేంద్ర వ్యవసాయశాఖ ఒక సలహాసంఘాన్ని నియమించింది. హిందీ ప్రాంతాల వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్—ఛాన్సలర్ల సమావేశంలో కేంద్ర వ్యవసాయశాఖా స్టేట్ మంత్రి శ్రీ షేర్‌సింగ్ ప్రసంగిస్తూ ఈ సంఘం దేశంలోని వివిధప్రాంతాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సూచనలిస్తుందని చెప్పారు. తమ మంత్రిత్వశాఖలో కూడా ఆలస్యాలు జరగకుండా ఒక ప్రత్యేక విభాగం ఏర్పరుస్తామని చెప్పారు. వ్యవసాయానికి సంబంధించిన పుస్తకాలు ఆయాభాషల్లో రైతులకు అందాలని, అందువల్ల ప్రాంతీయ భాషల్లో ప్రచురణకు పూనుకున్నామని అన్నారు. హిందీలోనూ, ప్రాంతీయభాషల్లోనూ పుస్తకాలు, పత్రికల ప్రచురణకు దోహదమిచ్చేందుకు ప్రభుత్వం బహుమతులుకూడాయిస్తుందని మంత్రి చెప్పారు.

చెవిటివారికి శుభవార్త

మా వినికిడి సాధనం అక్కడి కక్కడే పరీక్ష చేసి యివ్వబడుతుంది. మాట స్పష్టంగా వినిపించు ప్రతీ వినికిడి గంటకు 2 పైసలు మాత్రమే బ్యాటరీ ఖర్చయ్యేమా 5 ట్రిప్ సిలికాన్ హియరింగ్ ఎయిడ్స్ ఉచితంగా డిమాన్‌స్ట్రేట్‌చేయబడును. వినికిడి సాధనాల వాడకందారులందరికి సీక్రెట్ ఇయర్ ఫిట్టింగులు విడి భాగాలు లభించును.

మా సలహాదారుని క్రింది కేంద్రాలలో స్వయముగా సంప్రదించండి.

హైదరాబాద — న్యూమెజూర్ కేఫ్, నాంపల్లి స్టేషన్‌రోడ్, హైదరాబాద్. 1973 జూన్ 17, 18, 19 తేదీలలో

గుంటూరు — ఉడిపి కృష్ణభవన్, రైల్‌రోడ్, గుంటూరు. 1973 జూన్ 20, 21, 22 తేదీలలో.

విజయవాడ — వెల్‌కం హోటల్, గాంధినగరం, విజయవాడ. 1973 జూన్ 23, 24, 25 తేదీలలో.

చివరిరోజున సంప్రదింపులు మధ్యాహ్నం 12—00 గంటల వరకు మాత్రమే.

మోడరన్ రేడియో కంపెనీ [స్థాపితం 1946]

మద్రాసు—600010.

శ్రీ శైల మహాక్షేత్రమున శాశ్వత అన్నదాన పథకము

విజ్ఞప్తి

భక్తాగ్రేసరులారా !

శ్రీశైల మహాక్షేత్రమున ఒకనికి అన్నదాన మొనర్చినచో దాని ఫలితము ప్రయాగలో లక్షమందికిని కాశీలో రెండు లక్షలమందికిని గంగ ఒడ్డున పదిలక్షల మందికిని అన్నదానమొనరించిన పుణ్యముతో సమానము. అందువలన శ్రీశైలదేవస్థాన పాలకవర్గము ''శాశ్వత అన్నదానపథకము''ను ఎండోమెంట్ కమీషనరువారిచే మంజూరు చేయించిరి. దానిప్రకారము ఏదాత అయినను రు. 1116 —లు దేవస్థానం పేరిట డిపాజిట్ చేసినచో దానిపై పొందిన వడ్డీ వచ్చు వడ్డీతో శ్రీశైల దేవస్థాన ఆవరణలో యుగ యుగములనుండి యున్న త్రిఫలవృక్షము క్రింద దాత కోరిన రోజున దాత గోత్రనామములతో శ్రీ స్వామివారికి శ్రీఅమ్మవారికి నివేదన చేయించి, దాత గోత్రనామములను స్మరింపచేస్తూ కనీసముఅరువదిమంది అభ్యాగతులకు సంతర్పణ చేయబడును.

ఈ అన్నదానము ఆచంద్రార్కము దాతపేరిట నడుపబడును. దాత చిత్రపటమును ఆలయ ఆవరణలో ప్రతిష్ఠింపబడును. ఈ దానము చేయువారికి ఇహపరసౌఖ్యములు మోక్షము సులభముగా సంప్రాప్తమగును.

దాతలు ప్రతివారు రు. 1116 —లు (వేయునూటపదారులు) డిమాండు డ్రాఫ్టు లేక చెక్కు శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు చిరునామాకు పంపవలయును.

శ్రీశైలము, [సం.] కె. శేషారావు,

కర్నూలుజిల్లా ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

8—6—73.

దక్షిణ మధ్య రైల్వే

విజయవాడ - మద్రాసు రైల్వే ఎలెక్ట్రిఫికేషన్

TENDER NOTICE NO. VMRE/OHE/4.

ఈ క్రింది పనులకు చీఫ్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్, విజయవాడ — మద్రాసు రైల్వే ఎలెక్ట్రిఫికేషన్, దక్షిణమధ్య రైల్వే, విజయవాడ—520001 వారు 24—8—1973 తేదీ మధ్యాహ్నం 3—00 గంటల వరకు సీలువేయబడిన టెండర్లను ఆహ్వానిస్తున్నారు. టెండర్లు 24—8—1973 తేదీ మధ్యాహ్నం 3—30 గంటలకు తెరువబడును.

వరుస నెం.	పని వివరము.	సుమారుగా విలువ రు.	ఎర్నెస్ట్ మనీ రు
1.	ట్రాక్షన్ సబ్‌స్టేషన్ మాస్ట్స్, పోర్టల్ అప్‌రైట్స్, ఇతర చిల్లర మల్లర కట్టడాల పోత (ఫాబ్రికేషన్) దానిని గాల్వనైజ చేయుట. సప్లయి చేసిన బి.ఎఫ్.బి.లు ఆర్.ఎస్.జె.లు కూడా గాల్వనైజేషన్ చేయవలెను.	41,00,000 —	20,000 —
2.	పోర్టల్ బూమ్స్ డ్రాప్ ఆరమ్స్ మస్టర్—మాస్ట్స్, వీటికి అనుసంధించబడిన కట్టడాల పోత (ఫాబ్రికేషన్) గాల్వనైజేషన్. సప్లయి చేసిన ఇతర రోల్డ్, మరియు ఫాబ్రికేటెడ్ స్ట్రక్చరల్ సెక్షన్లు కూడా గాల్వనైజేషన్.	23,00,000 —	20,000 —

టెండర్లు నిర్ణీత పారాలలో టెండరు షేపర్లు కాపీలతోపాటు చీఫ్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్ విజయవాడ—మద్రాసు రైల్వే ఎలెక్ట్రిఫికేషన్, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ—520001,వారి ఆఫీసునుంచి స్వయంగా అయితే ప్రతిపనికి సెట్టుకు రు. 52— వంతున పోస్టుద్వారా అయితే ప్రతిపనికి సెట్టుకు రు. 55వంతున చెల్లించి పొందవచ్చును. పొందిన వాటిలోనే పంపవలెను. సైని మొత్తం డివిజనల్ కాషియర్ (పే), దక్షిణమధ్య రైల్వే, విజయవాడ, హుబ్లీ, సికిందరాబాద్ షోలాపూర్ లేదా దక్షిణ మధ్య రైల్వే లోని ఏ స్టేషన్ మాస్టరుకైనా ఈ టెండరు నోటీసు రిఫరెన్సు నెంబరులో చెల్లించి తీసుకున్న రొక్కం రసీదును స్వయంగా సమర్పించు లేదా పోస్టులో పంపి ఆర్డర్లకు జతపరచవలెను. ఈ సొమ్ము వాపసు చెయ్యబడదు. టెండరు పారాలు ట్రాన్స్‌ఫరు చేయుటకు వీలులేదు. టెండర్లు తెరిచే తేదీ సెలవుదినమైతే ఆతరువాత ఆఫీసు పనిచేయు రోజున అదే వేళకు తెరువబడును.

భారత రాష్ట్రపతి కొరకు ఆయన తరపున

ఏ. నందకియోల్యార్,

చీఫ్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్,

విజయవాడ — మద్రాస్ రైల్వే ఎలెక్ట్రిఫికేషన్.

Pub. 111/73-74

నెల్లూరుజిల్లా ఖరీఫ్‌పంట శిక్షణ కార్యక్రమం

43 వేల హెక్టారుల భూమిలో అధిక రాలుబడి పంటలను పండించడానికి సంకల్పం

నెల్లూరు, జూన్ 15: ఇక్కడ రెండు రోజులపాటు జరిగిన నెల్లూరు జిల్లాస్థాయి ఖరీఫ్‌పంట శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టరు శ్రీ కే. ఒబయ్య జూన్ 13 వ ప్రారంభోత్సవం చేశారు. వ్యవసాయ కార్యక్రమాలపట్ల అమిత శ్రద్ధ వహించవలసిందిగా కలెక్టర్ వ్యవసాయ విస్తరణాధికారులకు, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లకు గ్రామాభివృద్ధి అధికారులకు హితవు పలికారు. హెచ్చు దిగుబడి వరిపంటలను గురించి రైతులలో తగిన ప్రచారం చేయాలని కలెక్టర్ చెప్పారు. వ్యవసాయ రంగంలో అధికోత్పత్తిసాధనకు తగు కృషి జరపవలసిందిగా ఆయన అధికారులను కోరారు. మనదేశం వ్యవసాయంమీద ఆధారపడ ఉన్నదిగనుక, అధికరాలుబడినిచ్చే పంటలను అభివృద్ధిచేసి, అధికోత్పత్తిని సాధించాలని కలెక్టర్ అన్నారు. గ్రామాలలోని రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు ఎంతెంత కావలసిఉన్నవో అధికారులు సరిగా అంచనావేసి తెలుసుకోవలని, కలెక్టర్ అధికారులకు చెప్పారు.

జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ ఎం. గోపాలకృష్ణారెడ్డి సభకు అధ్యక్షత వహించారు. వ్యవసాయడిప్యూటీ డైరెక్టర్ శ్రీ కె. భాస్కరరావు స్వాగతం చెబుతూ, ఖరీఫ్ కార్యక్రమం వివరాలను విశదీకరించారు. ప్రస్తుతం తక్కువ కాలంలో ఎక్కువ రాలుబడినిచ్చే పంటలను గురించి ప్రచారం చేయవలసిన ఆవశ్యకత ఎంతోగలదని ఆయన అన్నారు. వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఎ. పిచ్చయ్య పంటల శిక్షణ కార్యక్రమం ఉద్దేశ్యాలను వివరించారు.

ఖరీఫ్‌పంట క్రింద అధిక దిగుబడినిచ్చే వరి రకాలను పండించడానికి 43 వేల హెక్టారుల లక్ష్యం ప్రతిపాదించబడింది. బజ్రాకు 8 వేల హెక్టారులు నిర్ణయించారు. అధిక రాలుబడి నిచ్చే రకాల పంటలనుగురించిఫిలింసు ప్రదర్శించారు.

సాగర్ ఆయకట్టుదారులకు స్టేటుబ్యాంకు ఆర్థిక సహాయం

శ్రీ అడవి హనుమంతరావు హామీ

హైదరాబాద్, జూన్ 14 : స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సర్కిల్ డైరెక్టర్ శ్రీ అడవి హనుమంతరావు 'నాగార్జునసాగర్ ఆయకట్టు క్రింద సాగుచేస్తున్న రైతులందరికీ స్టేట్‌బ్యాంక్ తగు ఆర్థిక సహాయం చేస్తుందని మొన్న యిక్కడ ప్రకటించారు.

నాగార్జునసాగర్ ఆయకట్టుదారుల సంఘం కార్యదర్శి శ్రీ దువ్వూరి సిరయ్య యిచ్చిన విందులో ఆయన ప్రసంగించారు.

జాతీయం చేసిన బ్యాంకులు సన్నకారు రైతులకు లఘుపరిశ్రమలకు సాధ్యమైనంత యెక్కువగా ఆర్థిక సహాకారం చేస్తాయి — అని శ్రీ హనుమంతరావు వివరించారు.

శ్రీ సిరయ్య తొలుత శ్రీ రావును పరిచయం చేశారు.

కాబూల్‌నుంచి శ్రీ పాఠక్ తిరిగిరాక

వాతావరణం సరిగా లేనందున బొంబాయికి విమానం తరలింపు

బొంబాయి జూన్ 15 : ఉప రాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్ కాబూల్‌లో ఎనిమిది రోజుల పర్యటనను ముగించుకొని నేడు ఇక్కడికి తిరిగి వచ్చారు.

ఢిల్లీ విమానాశ్రయం వద్ద అనుకూల వాతావరణం లేనందున శ్రీ పాఠక్ ప్రయాణం చేసిన విమానాన్ని బొంబాయికి తరలించారు.

శాంతాక్రజ్ విమానాశ్రయంలో ఒక గంటసేపు ఉన్న తరువాత శ్రీ పాఠక్ రాజభవన్‌కు వెళ్ళారు.

ఉపరాష్ట్రపతి ఢిల్లీ ప్రయాణం ఢిల్లీలో వాతావరణ పరిస్థితులపై ఆధారపడి ఉన్నది వాతావరణంలో నేడు మార్పు రాకపోతే ఆయన రేపు ఉదయం ఢిల్లీకి వెడతారు.

గ్రామోద్యోగులకు అక్రమాలు జరిగితే ప్రత్యక్ష చర్య

విజయవాడ సభ హెచ్చరిక

విజయవాడ, జూన్ 15: ఆంధ్ర రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘ అత్యవసర కార్యవర్గ సమావేశం సంఘాధ్యక్షులు శ్రీ గొగినేని నాగేశ్వరరావు అధ్యక్షతను నేడిక్కడ జరిగింది. రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ రాష్ట్రంలో గ్రామోద్యోగులు నేడు ఎదుర్కొనుచున్న వివిధ సమస్యలను గురించి వివిధ జిల్లాలలోని పరిస్థితులను గురించి ప్రభుత్వ వైఖరిని గురించిసమీక్షించారు. వివిధ జిల్లా, తాలూకాల గ్రామోద్యోగుల నాయకులు తమ ప్రాంతంలలో గ్రామోద్యోగులపై స్థానికాధికారులు సాగించుచున్న అక్రమ చర్యల గురించి అవలంబించుచున్న చట్ట విరుద్ధ దుష్పర్యవసాన కార్యకలాపాలను గురించి వివరించారు.

తాలూకాలో ఒకవైపు దుర్భిక్ష పరిస్థితులు, మరొక వైపు రాజకీయ సంక్షోభం ఏర్పడి ఉన్నప్పటికీ గ్రామోద్యోగులు ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తమ యావత్తు శక్తిని సమీకరించి అతి క్లిష్టమైన భూమి శిస్తు, డైయునేజీసెస్సు ల్యాండ్‌జివన్ను తక్కావి బుణముల బకాయిలూ వసూలుకార్యక్రమంలో చురుకుగాపాల్గొంటూ గతరెండు మాసాలలోనే కోట్లాది రూపాయలను వసూలు చేయుటం ద్వారా ప్రశంసనైన సేవలు చేస్తుండగా గ్రామోద్యోగులను అభినందించి ప్రోత్సహించుటకు బదులుగా స్థానికాధికారులు గ్రామోద్యోగులను తిదిరించుట, హింసించుట అవమానపరచుటమొదలగు అక్రమ పద్ధతులలో శిక్షించుట కొనసాగించుచున్నందుకు కార్యవర్గ సభ్యులు స్థానికాధికారుల అవమానపు వైఖరిపట్ల తీవ్ర నిరసనను తెలియజేశారు. వివిధ జిల్లా తాలూకాలలో గ్రామాధికారులపై జరుపబడిన అక్రమ చర్యలను గురించిన్ని చట్ట విరుద్ధమైన క్రమశిక్షణ చర్యలను గురించిన్ని వివరాలను రాష్ట్ర సంఘానికి వెయ్యిస్నామాగొన్— హైదరాబాద్‌లో మరుసటి నెల 24 వ తేదీలోగా అందజేయాలని అధిన సంఘాలను కోరారు.

శిస్తు వసూళ్లలో ముందుగా డిఆనను, వసూళ్ల కార్యక్రమంలో సహకరించక పోవుట, విధి నిర్వహణలో నిర్లక్ష్యం అనే సాకులు చూపి గ్రామోద్యోగులను శిక్షించే కార్యక్రమం జిల్లా తాలూకాలలో స్థానికాధికారుల అక్రమ చర్యలను నివారించుటకై స్థానిక గ్రామోద్యోగుల సంఘములు ప్రత్యక్ష చర్యలకు దిగవలసి వస్తే అందుకు రాష్ట్ర సంఘం మద్దతు ఇవ్వాలని తీర్మానించారు. ప్రభుత్వం వెంటనే కలుగచేసుకొని స్థానికాధికారులఅక్రమ చర్యలను అరికట్టాలని కోరారు. ప్రభుత్వ సొమ్ములను వసూలు చేయుటలో గ్రామోద్యోగులకు పూర్తి రక్షణ ప్రభుత్వం కలుగచేయాలని అర్థించారు.

గ్రామోద్యోగుల ఉద్యోగ కాలాన్ని ఉద్యోగ కాలంగా గుర్తించి పూర్తి వేతనాలను చెల్లించాలని కోరారు.

జూలై మాసం అంతములోగా నెల్లూరులో రాష్ట్ర సంఘ వార్షిక మహాసభ జరపాలని తీర్మానించారు. వెంటనే జిల్లా తాలూకా సంఘాల మహాసభలు జరపాలని అధిన సంఘాలను కోరారు. విజయవాడ తాలూకా సంఘ కార్యదర్శి శ్రీ డి. యస్. రాఘవరావు వందన సమర్పణ చేశారు.

మద్రాసు రేవు కార్మికుల సమ్మె విరమణ

మద్రాసు జూన్ 15 : మద్రాసు పోర్టులో స్టీవ్ డోర్ కార్మికులు గత ఏడు రోజులుగా చేస్తున్న సమ్మెను నేడిక్కడ విరమించారు.

కార్మికుల ప్రతినిధులకు మద్రాసు స్టీవ్ డోర్ సంఘం ప్రతినిధులకు జరిగినచర్చలలో ఒక అంగీకారం కుదిరిన సిమ్మట వీరు నేడు రెండవ షిఫ్టులో పనికి హాజరయ్యారు.

వివాహాలు

రాజమండ్రి, జూన్ 15: ఆంధ్రప్రభ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ విలేఖరి శ్రీ ఆర్. వి. పెద్దన్నాల కుమారైన చి: సౌ: కామేశ్వరికి అనపర్తి గ్రామ కాపురస్తులు శ్రీ నాగం వీరభద్రరావు కుమారుడు చి: రామయ్యకు 9వ తేదీన ఇక్కడ వివాహం జరిగింది.

• • •

శ్రీ వార్ని కేదారేశ్వరుడు కుమారైచి:సౌ గోకులరాధకు శ్రీ నూతి చిన వీరరాజు అభిమానపుత్రుడు చి: వినసిరభద్రరావుకు 9వ తేదీరాత్రి ఇక్కడ వివాహం జరిగింది.

సంగ్రహ ప్రకటనలు

ఎడ్యుకేషనల్

హోమియోపతి

హోమియోపతి వైద్య విధానముపై తెలుగులో సమగ్రమైనట్టి పోస్టల్ ట్యూషన్ ఇవ్వబడును. ప్రాస్పెక్టస్ కొరకు వ్రాయండి.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి.

27—1—24 ఏలూరు రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ—2.

కావలెను

సిల్కు, కాటన్ చీరలు, దుప్పట్లు, సిల్కు వస్త్రాలకు ఆర్డర్లు బుక్ యుటకు ఏజంట్లు కావలెను: ADILAKSHMI TEXTILES, Bhavani Post (via) Erode

భవాని తివాచీలకు మధురు రంగు తివాచీలకు ధారాళమైన షరతులతో పై కమీషన్ ఏజంట్లు కావలెను. M/s. SAMPATHKUMAR TEXTILES Bhavani P O (Tamilnadu).

అమ్మకం

పైరు రీట్రేడింగు మెషిన్లు అమ్మబడును. అంబాసిడర్ మరియు స్కూటరు టైర్లు రీట్రేడింగు మిషన్లు, అచ్చులు మరియు ఉడికిస్తు బాయిలరుతో అమ్మబడును.

వివరములకు: మెసర్స్ మెకానికల్ మరియు రబ్బరు వర్క్సు, మసీదువద్ద, కాకినాడ—1.

FINANCIAL

ఫ్యాక్టరీలు, ఉద్యమాలు, సినిమా థియేటరు నిర్మాణములు, మిల్లులు, ప్యాక్టరీలు, స్టీలు పై ఏ వ్యాపారాభివృద్ధి నిమిత్తమైనా ఋణములు అభివృద్ధి పథకమునకు లక్షల రూపాయలు సులభ వడ్డీకి లభించగలదు.

SHAH & COMPANY 100 G. T. Tank Road Bombay-4 ఏజంట్లు కావలెను. ఫోన్ నెం. 339092

వేలము నోటీసు

Phone: Mahanandi P C.O. Extension

శ్రీ మహానందీశ్వరస్వామి దేవస్థానము మహానంది

నంద్యాల తాలూకా, కర్నూలు జిల్లా.

కర్నూలు జిల్లా నంద్యాల తాలూకా మహానందీశ్వరదేవస్థానమునకు చెందిన లేలాండు (67 మోడల్), బెంజి (62 మోడల్) బస్సుల తుక్కు తీసివేయబడిన సామానులు, టైర్లు, ట్యూబులు వగైరా 25—6—73 వ తేదీ ఉదయము 10 గంటలకు శ్రీ బ్రహ్మ నందీశ్వరస్వామి దేవస్థానము, నంద్యాలలో బహిరంగ వేలము వేయబడును. పాటలో పాల్గొనదల్చినవారు ధరావత్తు ఒకటికి 500 రూపాయలు ముందుగా చెల్లించవలయును. (2). పాట ముగిసిన వెంటనే హెచ్చుపాటదారుడు పాటపూర్తి మొత్తమును వెంటనే చెల్లించవలయును. ఇతర వివరములు శ్రీ మహానందీశ్వరస్వామివారి కార్యాలయములో తెలిసికొన వచ్చును.

మహానంది, 7—6—73. కార్యనిర్వహణాధికారి.

టెండరు నోటీసు

అన్నవరం గ్రామ పంచాయితీ

శ్రీకాకుళం జిల్లాలోని అన్నవరం గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే గాని వారి అనుమతి పొందినవారిచేగాని ఆమోదించబడిన క్రింది పనులు చేయుటకు సీలు వేయబడిన టెండర్లు పంచాయితీ గిజిస్టర్డు కంట్రాక్టరులనుండి తే 25—6—73 దీ సోమవారం, మధ్యాహ్నం 4 గంటలవరకు తీసుకొనబడి అదేరోజు 4—30 గంటలకు హాజరైన టెండర్లుదార్ల ఎదుట తెరువబడును. డిపాజిటులేని టెండర్లు అంగీకరించబడవు. ఆఫీసు పనిచేయు కాలములో మిగతా వివరములుతెలుసుకొనవచ్చును.

1. అన్నవరం గ్రామమునుండి సంకిలి స్టేషనురోడ్డువరకూ తారు రోడ్డు వేయుట. ఎస్టిమేటు విలువ రూ 20,000— చెల్లించవలసిన డిపాజిటు రూ 1000

ఎస్ రామస్వామి, ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

వైద్యము

కడుపు నొప్పులు (ఆపరేషన్ లేకుండా పురుషుల వంపుల బలహీనత సుఖవ్యాధులు) (స్త్రీల వ్యాధులకు గ్యారంటీ చికిత్స).

రవీంద్ర నర్సింగ్ హోం, (రిజిష్టర్డు) చీరాల, ఒంగోలు జిల్లా, ఫోన్: 259.

ప్రకటన

వెహికిల్స్ మెకానిక్స్, డ్రాఫ్ట్స్—రేడియో మెకానిక్స్ యుద్యోగములకు శిక్షణ పొందుటకు అప్లికేషను ఫారములకు 20 పైసలు పంపండి.

ఎం. ఆర్. ఇన్‌స్టిట్యూటు (Recognised) 512—ఖ్యాసనగర్, తిరుపతి.

శ్రీ వాసవి మ్యూచుయల్ బెనిఫిట్ ఫైనాన్సు కార్పొరేషన్.

(రిజిస్టర్డు నెం.4166/72(హిందూపురం. 1 వ డ్రా ఫలితములు(3—6—1973)

మొదటి బహుమతి నెం. 1468 (శ్రీ జె. శివమంద్రయ్య గానిపల్లి) రు. 20,000—00 రెండవ బహుమతి నెం. 0009 రు. 5200—00 మూడవ బహుమతి నెం. 1390 రు. 2200—00 నాల్గవ బహుమతి నెం. 0004 రు. 1200—00. ఐదవ బహుమతి నెం.0968 రు. 1000—00, ఆరవ బహుమతి నెం. 1110, ఏడవ బహుమతి నెం. 0163, ఎనిమిదవ బహుమతి నెం. 0307, తొమ్మిదవ బహుమతి నెం. 0491, పదవ బహుమతి నెం. 1080 పదకొండవ బహుమతి నెం. 0577 పన్నెండవ బహుమతి నెం 0165 పదమూడవ బహుమతి నెం 0914 పదునల్గవ బహుమతి నెం. 0741 పదునైదవ బహుమతి నెం. 0819.

ఆరవ బహుమతినుండి పదునైదవ బహుమతి విలువ ఒక్కొక్కదానికి రు.300—00. అన్ని బహుమతులునగదు రూపమునగాక వస్తురూపముగ యివ్వబడును.

హిందుస్థాన్ షిప్‌యార్డు లిమిటెడ్, విశాఖపట్నం-5

''వెస్ట్‌బేసిన్ ప్రాజెక్టుకు 7/8 ''వ్యాసం గల జి. ఐ. గొలుసులు 'డి' షాకిల్సు సప్లయి'' కోసం టెండర్లు జారీచెయ్యడానికి అనుభవం కల వరంలనుంచి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి. ఈ పనికి రు 1.00 లక్ష ఖర్చు కాగలదని అంచనా వేయబడుతున్నది.

ఇంతకుముందు చేసిన సప్లయిలు, షాప్ సౌకర్యాల వివరాలతోను, వాలిడ్ ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్‌తోను చీఫ్ ఇంజనీర్ హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ విశాఖపట్నం—530005 కు 30—6—73 లోపుగా దరఖాస్తు చెయ్యండి. ఎన్నికైన టెండరుదారుల జాబితాలో ఏ దరఖాస్తుదారునైనా చేర్చవలసిన బాధ్యత కంపెనీకి లేదు.

కె. ఎం. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిందీ స్టడీస్ అండ్ లింగ్విస్టిక్స్

ఆగ్రా యూనివర్సిటీ, ఆగ్రా

ఈ ఇన్‌స్టిట్యూట్ ఎం. ఎ, హిందీ, ఎం ఎ., లింగ్విస్టిక్స్ (ఎం ఎ, కంపారేటివ్ లిటరేచర్) మరియు నాలుగు సబ్జెక్టుల లో పి.హెచ్. డి. మరియు డి. లిట్ డిగ్రీలకు బోధించడానికి ఏర్పాటైన ఆగ్రా యూనివర్సిటీ పోస్టుగ్రాడ్యుయేట్ మరియు రిసెర్చి విభాగం. ఇతర కోర్సులు — (1) లింగ్విస్టిక్స్, (2) తర్జుమా టెక్నిక్ (3) లింగ్విస్టిక్స్ సర్వేటెక్నిక్ (4) జానపద సాహిత్యంలో ఒక సం. రం ఎం. ఏ., డిప్లొమా, ఫ్రెంచి జర్మన్, హిందీ తమిళం, గుజరాతీలలో ఆరు మాసాల సర్టిఫికెట్ కోర్సులు, హాండీ సోషియో టెక్స్ స్పీచ్ ట్రెయినింగ్‌లలో మూడు నెలల సర్టిఫికెట్ కోర్సులు.

ఇన్‌స్టిట్యూట్‌కు మంచి లైబ్రరీ, యంత్రపరికరాలతో వర్ధమైన ఫొనెటిక్ లేబరేటరీ స్త్రీపురుష విద్యార్థినీవిద్యార్థులకు వేర్వేరుగా హోస్టలు సదుపాయాలు కలవు. అడ్మిషను జూలై మొదటి తేదీనుంచి ప్రారంభం. ఎం. ఏ., తరగతులు జూలై 17 నుంచి ఇతర కోర్సులు ఆగస్టు 1 నుంచి ప్రారంభం. ప్రాస్పెక్టస్‌కు, అడ్మిషన్ ఫారానికి రు. 1/ మనియార్డరుద్వారా గాని ఇన్‌స్టిట్యూట్, డైరెక్టర్ కౌంటర్ వద్ద రొక్కం గాని చెల్లించవలెను.

(పి. ఎన్. మెహరోత్రా)

రిజిస్ట్రార్.

ప్రజాస్వామ్య సూత్రాలకు గొడ్డలి పెట్టు

యు. పి. లో రాష్ట్రపతి పాలన విధింపుపై శ్రీ ఎస్. కె. పాటిల్ విమర్శ

బొంబాయి జూన్ 15: ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన పెట్టడం ప్రధాని ఇందిరా గాంధి చేసిన తప్పిదాల్లోకెల్లా ఘోరమైన తప్పిదమని పాతకాంగ్రెస్ నాయకుడు శ్రీ యస్. కె. పాటిల్ అభివర్ణించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఏమాత్రం గౌరవమివ్వకుండా తన పథకాలు విఫలమైన చోటనల్లా రాష్ట్రపతి పాలన శ్రీమతి గాంధి అమలుచేస్తున్నదని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా మణిపూర్, యు. పి. లలో ప్రజాస్వామ్యం భగ్నం చేయబడిందని బీహార్ గుజరాత్ మైసూర్‌లలో అనిశ్చిత పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. ఇదేవిధంగా పరిస్థితులుంటే కొద్దిరోజుల్లోనే భారతదేశంలో సగభాగం రాష్ట్రపతిపాలన క్రిందికి వస్తుందని చెప్పారు.

శ్రీ సాదిక్ అలీ విమర్శ

న్యూ ఢిల్లీ జూన్ 15: రాష్ట్రాల్లో రాష్ట్రపతిపాలన పెట్టి రాజ్యాంగంలోని ప్రాథమిక సూత్రాలను అధికారపక్షం భగ్నం చేస్తున్నదని ఈ ప్రమాదాన్ని గురించి ప్రజలు పార్లమెంటు సభ్యులు తీవ్రంగా ఆలోచించాలని పాత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సాదిక్ అలీ అన్నారు. కేంద్రం యిష్టా యిష్టాల ప్రకారం శాసనసభలను రద్దుచేసే పద్ధతిద్వారా గుత్తాధిపత్యాన్ని కేంద్రం గుప్పిట్లో పెట్టుకునే ప్రమాదం ఉన్నదని ఆయన చెప్పారు. శ్రీ త్రిపాఠీ ప్రకటన అస్పష్టంగా ఉందని అన్నారు.

ఢిల్లీలో యు. పి. గవర్నర్ సమాలోచనలు

న్యూ ఢిల్లీ జూన్ 15: ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ అక్బర్ అలీఖాన్ నిన్న ఇక్కడ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలిసికొని శ్రీ త్రిపాఠీ మంత్రి వర్గం రాజీనామా అనంతరం రాష్ట్రంలో రాజకీయ పరిస్థితిని గురించి వివరించారు. హోంమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌ను కూడా ఆయన కలిసికొన్నారు.



జూను 16 న తాడికొండలో కేంద్రమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ప్రారంభోత్సవం చేయనున్న శ్రీ యర్రమనేని లింగయ్య పశువైద్యశాల భవనం

తాడికొండలో పశు వైద్యశాల

శ్రీ కె. రఘురామయ్యచే నేడే ప్రారంభం

గుంటూరు జూన్ 15: కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య జూన్ 16 వ తేదీన తాడికొండ సమితిలోని నిడుముక్కల మోతడక ఎండ్రాయి పెదపుద్దూరు అమరావతి ధరణికోట తుళ్ళూరు పెదపరిమి తాడికొండ గ్రామాలలో పర్యటించి ఆరోజు ఉదయం గం. 11 లకు పెదపుద్దూరు లిఫ్టు ఇరిగేషన్ కాల్వకు శంకుస్థాపన రాత్రి గం. 7-00 లకు తాడికొండలో పశువైద్యశాలకు ప్రారంభోత్సవం జరుపుతారు.

విజయవాడలో రోజుకు కోటి గ్యాలనుల మంచినీటి సరఫరా

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

విజయవాడ, జూన్ 15: విజయవాడలో గల సుమారు నాలుగున్నర లక్షల జనాభాకు కోటి గ్యాలనుల మంచినీరు అవసరమవుతున్నదని అయితే ప్రస్తుతం 80లక్షల గ్యాలనుల నీరును మాత్రమే మునిసిపాలిటీ సరఫరా చేయగలుగుతున్నదని విజయవాడ మునిసిపాలిటి స్పెషల్ ఆఫీసర్ శ్రీ జి. పార్థసారధిరావు నిన్న సాయంత్రం తెలియజేశారు. 1991 సంవత్సరంలో విజయవాడకు నిత్యం 240 లక్షల గ్యాలనుల మంచినీరు అవసరమవుతుంది. అందుకోసం రు. 2.13 కోట్లతో ప్రభుత్వం ఒక పథకాన్ని తయారు చేసింది. ఆ మొత్తంలో సుమారు రెండు వంతులను ఎల్. ఐ. సి. ఇస్తుంది. మిగిలినది మునిసిపాలిటి స్వయంగా భరించవలసి ఉంటుంది. మొత్తం నీరు నంతటినీ ఒక్కసారి చేపట్టే అవకాశం లేనందున రు. 90 లక్షలతో మొదటి దశను మూడు సంవత్సరాల పరిధిలో మునిసిపాలిటి చేపడుతుంది. ఇందులో 33 లక్షలు మునిసిపాలిటి భరించాలి. ఏడాదికి రు. 11 లక్షల చొప్పున ఖర్చు చేయాలని అధికారులు నిర్ణయించారు. జాతీయ బ్యాంకుల ద్వారా ఈ మొత్తాన్ని సేకరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి.

సర్వే కమిటి

విజయవాడలో నిత్యం ఎన్నో గ్యాలనుల నీరు వృధాగా పోతున్నది. కుళాయిలు దొంగిలించినందువల్ల, కుళాయిలు కట్టివేయనందువల్ల ఈ విధా జరుగుతున్నది. దానికి అరికట్టే నియమాలు సూచించేందుకు ఒక సర్వే కమిటీ త్వరలో విజయవాడ రానున్నది. ఒక్కొక్క ఇంట్లో మూడు నాలుగు కుళాయిలు ఉన్నట్లు, ఎక్కువ కుళాయిలకే ఇంటి యజమానులు పన్ను చెల్లిస్తున్నట్లు అధికారులు కనుగొన్నారు. ఆ నియమాలను కమిటి సరిశీలిస్తుంది.

జింఖానా గ్రౌండ్సు లీజ్ పూర్తి

విజయవాడలోని జింఖానా గ్రౌండ్ ఇంతకాలం జింఖానా క్లబ్ లీజులో ఉండేది. ఈ మధ్యన ఆ లీజు గడువు అయిపోయినది. జింఖానా గ్రౌండ్స్‌లో జింఖానా క్లబ్ భవనాలు గల స్థలం తప్ప మిగిలిన భాగాన్ని మునిసిపాలిటీ తన ఆజమాయిషీలో ఉంచ దలచుకున్నది. అందులో కొంత భాగాన్ని రోటరీ క్లబ్‌వారు తాము నిర్మించబోయే ఈత కొలనుకు యివ్వవలసినదిగా కోరారు. మిగిలిన భాగంలో పెద్ద షాపింగ్ సెంటర్ నిర్మించ దలచామని స్పెషల్ ఆఫీసర్ చెప్పారు. దాదాపు 50 సంవత్సరాలుగా ఈ స్థలం జింఖానా క్లబ్ లీజులో ఉంటూ వచ్చింది. మునిసిపాలిటి చివరకు ఎలాగైతేనేం తన స్వాధీనంలోకి తీసుకున్నది.

విజయవాడ గవర్నరుపేట హనుమానుపేటల మధ్య చాలాకాలంగా మరమ్మత్తులు లేకుండా పడి ఉన్న కాళేశ్వరరావు వంతెనను రు. 50 000 లతో మరమ్మత్తు చేస్తారు. ఆ వంతెన వెడల్పు రెండు వైపులా పెంచి తేలిక వాహనాల రాకపోకలకు అనువుగా చేస్తారు. ఆగస్టులో పని ప్రారంభమవుతుంది. ఈ బ్రిడ్జి బాగుచేసి రాకపోకలకు తెరిస్తే రైల్వేగేటువద్ద రద్దీ తగ్గుతుంది.

స్టేడియం అప్పగింత

విజయవాడ మునిసిపల్ స్టేడియంను నిర్వహణ నిమిత్తం ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్సు కౌన్సిల్‌కు మునిసిపాలిటీ అప్పగించింది. ఈ స్టేడియం చాలాకాలంగా పూర్తికాకుండా ఉన్నది. యువజన సర్వీసుల డైరెక్టర్ ఈ స్టేడియంకు రు. 50 000 ఇచ్చారు. కౌన్సిలు రు. 20 000 కేంద్ర ప్రభుత్వం మంజూరు రు. 50 000 ఇవ్వనున్నది. వీటితో స్టేడియం కాంపౌండ్ నిర్మించి ఒకవైపు గ్యాలరీని ఏర్పాటు చేస్తారు. తర్వాత రాఫిల్ నిర్వహించి స్టేడియంను పూర్తి చేస్తారు.

వాటర్ టాక్సు పెంపు

విజయవాడలో నీటి సరఫరా చేయడానికి మునిసిపాలిటీ రు. 21.8 లక్షలు ఖర్చు చేస్తున్నది. అయితే వాటర్ టాక్సు ద్వారా వచ్చే ఆదాయం రు. 13.68 లక్షలు మాత్రమే ఉన్నది. ఈ కొరతను నివారించడానికి వాటర్ టాక్సును రు. 3 నుండి రు. 6 లకు పెంచ దలిచారు.

బొంబాయి బర్మాషెల్ రిఫైనరీలో అగ్ని ప్రమాదం

బొంబాయి, జూన్ 15: ఉత్తర బొంబాయిలోని బర్మాషెల్ రిఫైనరీలో నిన్న రాత్రి సుమారు గం. 9 ల ప్రాంతంలో ఘోరమైన అగ్ని ప్రమాదం సంభవించింది. అయితే యిందుకు గల కారణాలు తెలియరాలేదు.

సుమారు 25 కి. మీ. దూరం వరకు యీ మంటలు కనిపించాయి.

ఈ దుర్ఘటన వల్ల వాటిల్లిన నష్టం గురించి యింకా అంచనాలు వెల్లడించలేదు.

ఈ రిఫైనరీవద్ద ఇదివరకు ఒకసారి పైపులో అగ్ని ప్రమాదం సంభవించినట్లు అధికార ప్రతినిధి చెప్పారు.

12 అగ్నిమాపక యంత్రాలు మంటలను అదుపులోనికి తెచ్చినట్లు, పోలీసు ప్రతినిధి రాత్రి పొద్దుపోయిన పిదప ప్రకటించారు.

గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకుల అభివృద్ధి

ఆంధ్రబ్యాంకు ఛైర్మన్ శ్రీ గోపాలరావు సూచన

విజయవాడ, జూన్ 15: గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకింగ్ సదుపాయం అభివృద్ధి చెందాలంటే 'క్లస్టర్' పద్ధతిలో బ్యాంకింగ్ సంస్థలను నెలకొల్పవలసి ఉంటుందని, ఆంధ్ర బ్యాంక్ ఛైర్మన్ శ్రీ కె. గోపాలరావు నిన్న సాయంత్రం ఇక్కడ బ్యాంకర్స్ క్లబ్ సమావేశంలో సూచించారు.

1966 సంవత్సరంలో బ్యాంకింగ్ సంస్థలు దేశంలో 7447 ఉండేవి 1972 నాటికి నాటి సంఖ్య 14630 లకు పెరిగినదనీ, డిపాజిట్లు రు. 4450 కోట్ల నుండి 8145 కోట్లకు ఋణాలు మంజూరు రు. 3145 కోట్ల నుండి రు. 5398 కోట్లకు పెరిగినవని ఆయన తెలిపారు.

ఈనాడు గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకింగ్ సంస్థలు ఎక్కువయినవనీ, ఇదివరలో ఎన్నడూ బ్యాంకు అంటే ఏమిటో తెలియని వారు ఈనాడు వందల సంఖ్యలో బ్యాంకులకు వస్తున్నారని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకులను నెలకొల్పి వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలకు ఋణాలు యివ్వడంతో పాటు వడ్డీ వ్యాపారస్థుల బారినుండి రైతులను కాపాడగలిగినట్లు, జాతీయకరణ చేసిన వేళలో ఇది ఒకటని అన్నారు.

కొత్తగా బ్రాంచీలు ఏర్పాటు చేసినప్పుడు ఎక్కువ మంది ఖాతాలు ప్రారంభించి డిపాజిట్లు ఎక్కువ చేయడానికి అవకాశం కలుగుతుందన్నారు. రానున్న 14 సంవత్సరాలలో దేశంలో బ్యాంకింగ్ సంస్థలకు 20,000కు పైగా స్టాఫ్ కావలసి ఉంటుందని వారందరికి శిక్షణ నియమించిన బాధ్యత సంస్థలపై నున్నదని అన్నారు. ప్రతి ఆఫీసర్ రెండు సంవత్సరాలు గ్రామీణ ప్రాంతాలలో పనిచేయాలని ఆయన సలహా యిచ్చారు. జీవనోపాధి చేసుకుని బ్రతుకుతున్నవారికి ఋణ సదుపాయం కల్పించి తోడ్పడాలని ఆయన బ్యాంకులకు విజ్ఞప్తి చేశారు. ఫొటోగ్రఫీ స్టూడియోలు, టైలర్ సెలూన్, ఆటోరిక్షా, సైకిల్ షాపు, టైపురైటింగ్ వంటి స్వయం ఉపాధి పథకాలకు ఋణాలు మంజూరు చేయవచ్చునన్నారు. శ్రీ ఎ.వి.రావు (క్లబ్ అధ్యక్షుడు) స్వాగతం పలికారు. శ్రీ హరినరహరిరావు (కార్యదర్శి) ముఖ్య అతిధిని పరిచయం చేశారు. శ్రీ మురళిమోహన్ వందన సమర్పణ గావించారు.

బ్లాక్‌మార్కెటీర్లపై కఠినచర్యలు

ముఖ్యమంత్రులకు శ్రీ దీక్షిత్ సూచన

న్యూఢిల్లీ, జూన్ 15: బ్లాక్‌మార్కెటీర్లు, దొంగ నిల్వదారులు మొదలైన సంఘ విద్రోహ శక్తులపై కఠిన చర్యలు తీసుకొనటం అవసరమని కేంద్ర హోం మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత రాష్ట్ర ముఖ్యమంత్రులకు సూచించారు. ఇటువంటి వారిని శిక్షించటానికై అత్యవసర సరుకుల చట్టం, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, శిక్షాస్మృతి మొదలైన శాసనాలను వినియోగించుకోవాలని శ్రీ దీక్షిత్ ముఖ్యమంత్రులకు స్వయంగా వ్రాసిన లేఖలలో సూచించారు. అవసరమైతే అంతరంగిక భద్రతా చట్టాన్ని కూడా వినియోగించుకోవాలని శ్రీ దీక్షిత సూచించారు.

పాత ఢిల్లీలో కర్ఫ్యూ పొడిగింపు

న్యూఢిల్లీ జూన్ 15: పాత ఢిల్లీ సదర్ బజార్ ప్రాంతంలో మంగళవారం రాత్రి విధించిన కర్ఫ్యూను శనివారం ఉదయం 6 గంటల వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఢిల్లీ డిప్యూటీ కమీషనర్ శ్రీ వి. కె. కపూర్ ఈ సంగతి యీనాడిక్కడ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

కర్ఫ్యూ ఉత్తర్వులను ధిక్కరించినందుకు యింతవరకు 227 మందిని అరెస్టు చేశారు.

భుట్టోతో చైనా విదేశాంగ మంత్రి చర్చలు

ఇస్లామాబాద్, జూన్ 15: చైనా విదేశ వ్యవహారాల మంత్రి చి పెంగ్-ఫీ నిన్న సోమవారంనాడు ప్రెసిడెంట్ భుట్టోను కలుసుకొన్నారని పాక్ విదేశాంగ శాఖ అధికారి ఒకరు నేడు తెలియజేశారు. చిపెంగ్ ఫీ బ్రిటన్, ఫ్రాన్సు, ఇరాన్‌లలో పర్యటన ముగించుకొని ఆదివారం నాడు ఇస్లామాబాద్ చేరుకుంటారు.

జూలైలో సాగర్ ఆయకట్టు ప్రాంతాలలో శ్రీ శరీన్ పర్యటన

హైదరాబాద్ జూన్ 14: నాగార్జునసాగర్ ఆయకట్టు క్రింది భూముల పరిష్కరణ గురించి సమగ్రమైన అవగాహనను ఏర్పరుచుకొనే నిమిత్తం గవర్నరు సలహాదారు శ్రీ శరీన్ యీ ప్రాంతంలో జూలై 7, 8 తేదీలలో పర్యటిస్తారు.

మాజీ మంత్రి శ్రీమతి టి. జయప్రద యీ విషయాన్ని ప్రకటించి, "నాగార్జునసాగర్ ఆయకట్టు రైతులందరు తమ తమ సమస్యలను వివరిస్తూ వినతిపత్రాలను సిద్ధం చేసుకొనవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

భూప్రదక్షిణం చేస్తున్న అమెరికా సోదరుల అపూర్వ పాదయాత్ర

న్యూఢిల్లీ, జూన్ 15: అమెరికాకు చెందిన ఇద్దరు సోదరులు డేవిడ్, పీటర్ కాలినడకన భూప్రదక్షిణం చేస్తూ యిక్కడికి వచ్చారు. ఐక్యరాజ్య సమితి శిశుసంక్షేమ నిధి (యునిసెఫ్) లక్ష్యాలను ప్రచారం చేయటం కూడా వీరు తమ పర్యటనలక్ష్యముగా పెట్టుకున్నారు. కొందరు స్నేహితుల సలహాలను ప్రపంచ పర్యటనకు పూనుకున్నామని 1970 జూన్‌లో దీనికొక ఆకృతి ఏర్పడిందని డేవిడ్ పత్రికా గోష్ఠిలో వెల్లడించారు. భూమిపై నడవదగ్గ ప్రదేశమంతా పూర్తి చేస్తున్నామని, యునిసెఫ్ ప్రచారం కూడా చేస్తున్నామని ఆయన చెప్పారు. అయితే యునిసెఫ్ అధికారులు ఈ పర్యటనను తాము జరిపించడం లేదని చెపుతున్నారు. ముగ్గురు సోదరుల్లో డేవిడ్ (33), జాన్ (25), ... న్యూయార్క్ వరకు 1970 జూన్ 20న కాలినడకన ప్రయాణించారు. అట్లాంటిక్‌ను బోటు ద్వారా దాటి వారు పోర్చుగల్, స్పెయిన్, ఫ్రాన్సు, ఇటలీ, యుగోస్లావియా, బల్గేరియా, టర్కీ, ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్‌లలో పర్యటించారు. ఆఫ్ఘనిస్థాన్‌లో 1972 అక్టోబర్ 22న బందిపోట్లు వారిని ఎదుర్కొనగా జాన్ మరణించాడు. డేవిడ్ తీవ్రంగా గాయపడి అమెరికా తిరిగివచ్చారు. ఈ సంవత్సరం మార్చిలో డేవిడ్ పీటర్ (28)తో కలిసి బందిపోట్లు ఎదుర్కొన్న ప్రదేశం నుండి తిరిగి కాలినడక యాత్ర ప్రారంభించారు. ఈ ప్రదేశం కాబూల్‌కు 144 కిలోమీటర్ల దూరంలో ఉంది. వారు అక్కడ నుండి పాకిస్తాన్, భారత దేశాలకు వచ్చారు. పక్షం రోజులు ఢిల్లీలో గడిపి కలకత్తా మీదుగా ఆస్ట్రేలియా వెళ్తారు. చైనా వారు అనుమతియిస్తే హాంగ్‌కాంగ్ నుండి కాంటన్‌కు ప్రయాణం చేస్తారు. వారిని చైనాలో ప్రయాణించేందుకు అనుమతిస్తే నలుగురు చైనా సోదరులు అమెరికాలో పాదయాత్ర చేయటానికి అనుమతించే అవకాశం ఉందని డేవిడ్ చెప్పారు. వీరిపాదయాత్ర హాంగ్‌కాంగ్ నుండి కాలిఫోర్నియాకు అక్కడి నుండి మిన్నిసోటాకు జరుగుతుంది. వీరు యింత వరకు 144,000 కిలోమీటర్ల దూరాన్ని పూర్తి చేశారు. భూప్రదక్షిణం చేసేందుకు 35200 కిలోమీటర్లు పయనించాలని, దీన్ని నాలుగేళ్ళలో పూర్తి చేస్తామని చెప్పారు. డేవిడ్ చెప్పిన వివరాలను బట్టి వీరు సగటున 40 కిలోమీటర్లు ప్రతిరోజూ నడుస్తారు. ఆహారపదార్థాలన్నీ ఒక వాగన్‌లో సర్దుకుని బయల్దేరారు. ... యునిసెఫ్‌కు చందాలు బాగా సేకరిస్తున్నామని వీరు చెప్పారు. విద్యాభ్యాసం పూర్తిగానే యింతకన్నా ఉత్తమ అనుభవం అని తమ యాత్రను డేవిడ్ అభివర్ణించారు.

దలైలామాపై పెకింగ్ దుష్ప్రచారం

హాంకాంగ్, జూన్ 15: చైనీయులకు వ్యతిరేకంగా 1959 లో లాసాలో తిరుగుబాటు చెలరేగిన పిదప రహస్యంగా అక్కడ నుంచి తప్పించుకుని వచ్చి, ఉత్తర భారత దేశంలోని ధర్మశాలలో నాటినుంచి ప్రశాంతంగా ప్రవాస జీవితం గడుపుతున్న దలైలామాను అపకీర్తిపాలు చేయటానికి టిబెట్‌లోని చైనీస్ పాలకులు యిటీవల సరికొత్త దుష్ప్రచారం ప్రారంభించారు.

దలైలామాను దైవాంశసంభూతుడుగా, బుద్ధదేవుని అవతారంగా ఆరాధించడమేగాక ఇప్పటికీ, ఎప్పటికీ, ఆయనే తమ అధినేతగా భావించే టిబెట్ ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేసి, ఆయనపై వారు పెట్టుకొన్న ఆశలను నేలకూల్చడమే ఈ ప్రచారం ప్రధాన లక్ష్యం.

దలైలామా ఎవరో ఒక విదేశ వనితను వివాహమాడబోతున్నట్లు కట్టు కథల్ని టిబెట్ ప్రజల మనస్సులలో పెట్టజూడటం ఈ ప్రచార వ్యూహంలో ఒక భాగం.

ఈసందర్భంగా ఒక చైనీస్ లామా సేకరించినవి పుంఖానుపుంఖాలుగా బోలెడన్ని కరపత్రాలు వెలువడ్డాయి.

విదేశీ వనితలా కనిపిస్తున్న ఒక సుందరి ప్రక్కన దలైలామా బొమ్మను ఈ కరపత్రాలలో ప్రచురించారు. దలైలామాపై నమ్మకం పోయిందని, ఆయనపై ఆశలు పెట్టుకోవడంవల్ల ప్రయోజనం లేదని లాసా ప్రజలకు ఈ కరపత్రాలలో ఉపదేశాలు కూడా చేయబడ్డాయి.

లాసాలో చైనీస్ ప్రచారకులు బహిరంగ సభలో కూడా దలైలామాను భావోద్రేకాలతో దుమ్మెత్తి పోస్తున్నారట.

ఢాకా, జూన్ 15: బాంగ్లాదేశ్ పోలీసుల జాతీయ మిలిటరీ దళం సహాయంతో 75 మంది సంఘ విద్రోహ శక్తులను రాజషాహి, బొగ్రా జిల్లాలలో అరెస్టు చేయటం జరిగింది.

ఫిన్లాండ్‌కు శ్రీ స్వరణ్ సింగ్ ఆగమనం

హెల్సింకి, జూన్ 15: ఇండియా విదేశాంగమంత్రి శ్రీ స్వరణసింగ్ ఫిన్లాండ్‌లో మూడు రోజుల అధికార పర్యటనకై నిన్న ఇక్కడకు వచ్చారు. ఫిన్లాండ్ విదేశాంగ మంత్రి శ్రీ ఖర్జలైనెన్ ఆహ్వానంపై ఆయన ఇక్కడకు వచ్చారు.

ఈ మూడు రోజుల పర్యటన సందర్భంగా ఇండియా, ఫిన్లాండ్‌ల ప్రతినిధివర్గాలు వాణిజ్య, సాంకేతిక రంగాలలో పరస్పర సహకారం, ఉపఖండంలో పరిస్థితి గురించి చర్చలు జరుపుతాయి.

స్కాండినేవియా దేశాలలో శ్రీ స్వరణసింగ్ పర్యటన ఫిన్లాండ్‌కు రావడంతో ఆరంభమైంది. తర్వాత ఆయన స్వీడన్, నార్వే, డెన్మార్క్‌లకు కూడా వెడతారు.

ఇండో చైనాలో అమెరికా యుద్ధ చర్యలపై నిషేధం

వాషింగ్టన్, జూన్ 15: కంబోడియాలో బాంబు దాడులతో సహా ఇండో చైనాలో ఎక్కడా కూడా అమెరికా సాయుధ దళాలు యుద్ధ చర్యలకు దిగకుండా నిషేధించడానికి అమెరికా సెనేట్ నిన్న ఓటు చేసింది.

కంబోడియాను కనీసం కొంతకాలం పాటైనా బాంబు దాడులను కొనసాగించడానికి అనుమతించవలసిందన్న డాక్టర్ కిసింజర్ అభ్యర్థనను కూడా సెనేట్ త్రోసిపుచ్చింది. నిన్న సెనేట్ చర్యవల్ల ఇండోచైనాలో అమెరికా యుద్ధ చర్యలకు కావలసిన నిధులను రద్దు చేశారు.

హేగ్ కోర్టు విచారణ

వచ్చే మంగళవారం పునః ప్రారంభం

దిహేగ్, జూన్ 15: పాకిస్తాన్ యుద్ధఖైదీల సమస్యపై అంతర్జాతీయ న్యాయస్థానం విచారణ వచ్చే మంగళవారం పునః ప్రారంభమవుతుంది.

గతవారం విచారణ సందర్భంగా పాకిస్తాన్ ఇండియాపై ఆరోపణలు చేస్తూ యుద్ధ నేరాలకు బాధ్యులని ఆరోపించబడిన 195 మంది పాక్ యుద్ధ ఖైదీలపై విచారణ పాకిస్తాన్‌లో జరగాలిగాని, ఇండియాలోగాని, బంగ్లాదేశ్‌లోగాని కాదని వాదించింది.

ఈ విచారణలో పాల్గొనడానికి ఇండియా నిరాకరించింది.

అసలు విచారణ నిన్ననే పునః ప్రారంభం కావలసివుండింది, కాని మంగళవారంవరకు విచారణ వాయిదా పడడానికి కారణం తెలియలేదు.

జూన్ 13: 1940 ప్రాంతంలో బ్రిటిష్ నగరాలపై దాడి జరిపిన యుద్ధ విమానాలను తయారుచేసిన నాజీ జర్మనీ వైమానిక దళాల మాజీ అధిపతి ఎరిక్ వాన్ కూన్‌స్టైన్ (85) ఆదివారం మరణించినట్లు, ఆయన కుటుంబవర్గాల వారు తెలియజేశారు.

మైసూరు పరిశ్రమల మంత్రిపై బంధుప్రీతి ఆరోపణలు

ఎట్టి విచారణకైనా సిద్ధమేనని కౌన్సిల్‌లో శ్రీ ఎస్. ఎం. కృష్ణ సవాల్

బెంగుళూరు, జూన్ 15: మాండ్యా జిల్లాకు చెందిన కొందరు విద్యార్థులు తనపై అవినీతి ఆరోపణలు చేస్తూ ప్రధానమంత్రికి ఒక వినతిపత్రాన్ని సమర్పించారని, దీనిపై తాను ఎటువంటి విచారణకైనా సిద్ధంగా ఉన్నానని మైసూరు పరిశ్రమల మంత్రి శ్రీ ఎస్. ఎం. కృష్ణ నేడు మైసూర్ శాసన మండలిలో చెప్పారు. ముఖ్యమంత్రి శ్రీ అర్స్‌కు తన పరిస్థితి వివరిస్తూ ... ఆయన అన్నారు. ప్రతిపక్షాల్లో ఎవరైనా ఈ ఆరోపణలపై బాధ్యత తీసుకుంటారా అని ఆయన ప్రశ్నించగా ఎవరూ ముందుకు రాలేదు. శ్రీ కె. హెచ్. సిద్ధవీరప్ప (ఆరోగ్యశాఖామంత్రి) మాట్లాడుతూ మంత్రులపై ఆరోపణలు చేయటం సర్వసాధారణమై పోయిందని, దీన్ని అరికట్టేందుకు శాసనం చేయాలని చెప్పారు. శ్రీ నటరాజ, శ్రీ బొమ్మై ప్రసంగించారు. మాండ్యాకు చెందిన విద్యార్థి ప్రతినిధులు ప్రధానమంత్రికి సమర్పించిన పత్రాన్ని ప్రతిపక్ష నాయకుడు శ్రీ దేవెగౌడ నిన్న పత్రికలకు విడుదల చేశారు.

శ్రీ సి. ఎం. కృష్ణ సస్పెన్షన్

హైదరాబాద్, జూన్ 14: ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ కార్యవర్గం నిన్నిక్కడ సమావేశమై "ఈ కమిటీ అత్యవసర సమావేశంలో తనను అధ్యక్షునిగా ఎన్నుకొన్నదని తప్పుడు ప్రచారాలు చేసిన శ్రీ సి. ఎం. కృష్ణను సస్పెండ్ చేసింది.

శ్రీకృష్ణ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు.

అధ్యక్షుడు శ్రీ వసంత నాగేశ్వరరావు యీ సమావేశానంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ యీ సమావేశానికి 25 మంది సభ్యులలోను 17 మంది హాజరయ్యారని చెప్పారు.

యువజన కాంగ్రెసు అభీష్టానికి వ్యతిరేకంగా శ్రీ వసంత నాగేశ్వరరావు ఆంధ్రోద్యమంలో పాల్గొన్నారన్న ఆరోపణపై ఆయనను పార్టీ అధ్యక్ష పదవినుండి తొలగించి, తనను కార్యవర్గం అధ్యక్షుడుగా ఎన్నుకొన్నదని శ్రీ సి. ఎం. కృష్ణ, లోగడ ఒక ప్రకటన చేసిన సంగతి పాఠకులకు తెలుసును.

ఇది యిలా ఉండగా కార్యవర్గానికి గాని అధ్యక్షునకు తెలియకుండా యువజన మహాసభల సందర్భంగా వెలువరించనున్న ప్రత్యేక సంచికకు విరాళ రూపంలోను, ప్రకటనల రూపంలోను ధనాన్ని సేకరించిన యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇంద్రసేనారెడ్డిపై క్రమశిక్షణ చర్యలు గైకొనాలని అధ్యక్షునకు కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

తంతి, తపాలా ఉద్యోగుల నిరసనదినం

విజయవాడ, జూన్ 15: విజయవాడ తంతి తపాలా ఉద్యోగులు మూడవ వేతన నిర్ణయక సంఘం సిఫార్సులపై ద్వైపాక్షిక చర్యలు జరపాలనికోరుతూ నిన్న యిక్కడ నిరసనదినం పాటించారు.

వీరు నల్లబాడ్జీలు ధరించి తపాలా కార్యాలయాలవద్ద ప్రదర్శనలు జరిపారు.

ప్రధాన తపాలా కార్యాలయం ఆవరణలో సాయంత్రం బహిరంగ సభ జరిగింది.

శ్రీ పి. రామమూర్తి అధ్యక్షత వహించారు. సభలో ఆమోదించిన తీర్మానాల ప్రతులను ప్రధానికి ఆర్థిక మంత్రికి పంప నిర్ణయించారు.

శ్రీయుతులు జి. దినకరరావు, సి. రామకృష్ణ, బి. రాధాకృష్ణయ్య, సి. హెచ్. సుబ్బారావు, వి. వి. ఎస్. మూర్తి ప్రభృతులు ప్రసంగించారు.

మచిలీపట్నంలో

మచిలీపట్నం, జూన్ 15: తంతి తపాలా శాఖ సెంట్రల్ ఇంజనీరింగ్ ఉద్యోగులు (3వ తరగతి), క్లీన్ స్టాఫ్, నాలుగవ తరగతి ఉద్యోగులు మూడవ వేతన సంఘం సిఫార్సులను సవరించాలని కోరుతూ, నిన్న యిక్కడ నిరసన దినం పాటించారు.

ఛాయా చిత్రాలలో రాజమండ్రి న్యాయవాదికి అత్యున్నత బిరుదు ప్రదానం

రాజమండ్రి, జూన్ 15: బెల్జియం లోని అంతర్జాతీయ ఆర్ట్ ఫొటోగ్రఫీ ఫెడరేషన్ వారు ఛాయా చిత్రాలలో అత్యున్నత ప్రమాణాలను సాధించినందుకు రాజమండ్రి న్యాయవాది శ్రీ నాదెళ్ళ బాపిరాజుకు "ఇ. ఎఫ్. ఐ. ఎ. పి." అనే బిరుదు ప్రదానం చేశారు. శ్రీ బాపిరాజు రాష్ట్ర ఫొటోగ్రాఫర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు, భారత ఫొటోగ్రఫీ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు కూడా.

బ్యాంక్ ఉద్యోగుల ప్రదర్శన

విజయవాడ, జూన్ 15: ధరల పెరుగుదలకు నిరసనగా విజయవాడలో నిన్న బ్యాంక్ ఉద్యోగులు ఊరేగింపు జరిపారు. ఊరేగింపు ముగిసిన అనంతరం గాంధీనగర్‌లోని ఎన్. జి. ఓ. హోంవద్ద సభ జరిపారు. శ్రీ జి. కృష్ణమూర్తి, శ్రీ ఎ. వి. వి. గంగాధరరావు, శ్రీ పి. వి. రాజు సభలో ప్రసంగించారు.

ధరల పెరుగుదలకు నిరసనగా, ఇతర కార్మిక సంఘాలతో బాటు బ్యాంక్ ఉద్యోగులు కూడా నిరాహార దీక్షలలో పాల్గొనాలని సభలో తీర్మానించారు.

కలకత్తా, జూన్ 15: బంగ్లాదేశ్‌కు చెందిన యిద్దరు నాన్-బెంగాలీలు దొంగ పాస్‌పోర్టులు ఉపయోగించి ఈ దేశంలోనికి చొరబడినందుకు వారిని 12న ఇక్కడి విమానాశ్రయంలో అరెస్టు చేశారు.

ఇస్లామాబాద్, జూన్ 15: ఇస్లామాబాద్ యూనివర్శిటీలోని ఆధునిక భాషల విభాగంలో రష్యన్ భాషా విభాగాన్ని ప్రారంభించినట్లు 'టాస్' వెల్లడించింది.

గుజరాత్ కాంగ్రెస్ రాజకీయాలలో శ్రీ కె. కె. షా జోక్యం

సోషలిస్టుపార్టీ విమర్శ

బరోడా, జూన్ 15: తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా గుజరాత్ రాజకీయాలలో జోక్యం కల్పించుకోవడం ద్వారా గవర్నర్ పదవీ ఔన్నత్యానికే భంగకరంగా వ్యవహరిస్తున్నందున వెంటనే ఆయనను పదవినుంచి తొలగించాలని గుజరాత్ సంయుక్త సోషలిస్టుపార్టీ (...) కన్వీనర్ శ్రీ ... ఒక ప్రకటనలో కోరారు.

భారత రాజ్యాంగ చట్టం నిర్దేశిస్తున్న ప్రకారం గవర్నర్ పదవిని నిర్వహిస్తున్న వ్యక్తి పార్టీ రాజకీయాలకు అతీతుడుగా మెలగాలని అయితే గుజరాత్ కాంగ్రెస్‌లో ముఠా కలహాలను అంతరింప జేసే నిమిత్తం అక్కడ కాంగ్రెస్ వర్గాల వారి తన పూర్వస్థ పలుకుబడిని వినియోగించడానికి పూనుకోవడం రాజ్యాంగ విరుద్ధ చర్య అని తద్వారా ఆయన ఒక పార్టీ ముఠా రాజకీయాలలో తలదూర్చడం అది గర్హనీయమైన విషయమని శ్రీ ... తన ప్రకటనలో విమర్శించారు.

శ్రీ దీక్షిత్‌తో శ్రీ ఓజా చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 15: గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ ఘనశ్యామ్ ఓజా హోం మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌ను నిన్నిక్కడ కలుసుకొని రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితుల గురించి వివరించారు.

అస్సాంలో వరదల బీభత్సం

బ్రహ్మపుత్రనది పొంగు

గౌహతి, జూన్ 15: అస్సాం ఎగువ ప్రాంతంలో బ్రహ్మపుత్రానది— దాని ఉపనదులు పరీవాహకంలో ఏర్పడ్డ వరదల్లో ఒక వ్యక్తి చనిపోవటం లక్షలాది ప్రజలు నిరాశ్రయులవటం జరిగింది. అధికారుల సమాచారం ప్రకారం లఖింపూర్ జిల్లాలోని ధెమాజీ ప్రాంతంలో 48,000 మంది ప్రజలు బాధలకు గురి అయ్యారని, నాలుగురోజులుగా కురుస్తున్న వర్షాలలో పట్టు ప్రాంతాలను ముంచివేశాయని తెలుస్తున్నది.

పంత్‌కు శాసనసభ్యుడు కె. రామయ్య లేఖ

హైదరాబాద్ జూన్ 15: తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రాజమల్లు ప్రభృతులు రూపొందించిన పథకాన్ని సవాలుచేస్తూ సంతకాలు చేసిన కొందరు తెలంగాణా శాసన సభ్యులతో తాను విభేదిస్తున్నానని శాసన సభ్యుడు శ్రీ కె. రామయ్య నిన్న యిక్కడ తెలియ జేశారు.

ఆయన రాజమల్లు పథకాన్ని విమర్శిస్తూ సంతకాలు చేసిన వారిలో వున్నట్లు లోగడ వెలువడినవార్తను ఖండిస్తూ ఈ ప్రకటన చేసారు. అయితే ఆయన తనపై ఖరినిగురించి వివరిస్తూ శ్రీ పంత్‌కు నిన్నొక లేఖ వ్రాశారు.

"మీకు సమర్పించిన వినతి పత్రంలో సభ్యుడనుకాను. రాష్ట్ర సమైక్యతకు అవరోధంగా ఉన్న అంశాలన్నింటిని తొలగించాలని లోగడే నేను స్పష్టం చేశారు.

ముల్కీ నిబంధనలు ప్రత్యేక రక్షణలు ఎల్లా ఎవరికి యెలాంటి మేలు జరగలేదు— అని నేను విశ్వసిస్తున్నాను" అని శ్రీ రామయ్య ఆ లేఖలో వివరించారు.

విద్యార్థి ప్రతినిధుల చర్చలు

హైదరాబాద్, జూన్ 15: తెలంగాణా విద్యార్థి సమితి నాయకుల ప్రతినిధి బృందం హోంశాఖస్టేట్‌మంత్రి శ్రీ పంత్‌నుయిక్కడ కలుసుకొని 30 నిముషాలసేపు చర్చలు జరిపారు.

శ్రీ పంత్ వారి అభిప్రాయాలను సహనంతో విని, "రాష్ట్ర సంక్షోభానికి పరిష్కారాన్ని కనుగొని చర్చలకై రావలసినదిగా వారికి హితవు చెప్పారు.

కె.సి.పంత్‌రాక కాంగ్రెసు వేర్పాటువాదులకు కనువిప్పు కావాలి

శ్రీ విశ్వనాథం హెచ్చరిక

విశాఖపట్నం, జూన్ 13: కాంగ్రెసు వేర్పాటు వాదులకు శ్రీ కె. సి. పంత్ రాక కనువిప్పు కావాలనీ, రాష్ట్ర విభజన సాధించడానికి వారు ఇక ఏమాత్రం తమ పార్టీ యంత్రాంగంపై ఆధారపడి వుండలేదనీ, జై ఆంధ్ర ప్రచార అధ్యక్షవర్గం సభ్యుడు శ్రీ తన్నేటి విశ్వనాథం నేడు యిక్కడ అన్నారు.

కాంగ్రెసువాదులు తాము పార్టీలో వుండి ప్రత్యేక రాష్ట్రంకోసం పోరాడగలమని చెప్పే బదులు ప్రత్యక్ష చర్యకు పూనుకోవాలని ఆయన అన్నారు. వారు ఇతర ప్రత్యేకవాదులంతో కలిసి వెంటనే చర్యలు గైకొనాలని ఆయన కోరారు.

ఇంతవరకూ పరిస్థితులు సంతృప్తికరంగా వున్నాయి. వేర్పాటువాదులు నిజరూ మాట తప్పలేదు. ప్రధానమంత్రి అనుసరించా కాలయాపన జరిపేందులు సకాలంలో ఆంధ్ర విడదీసు ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాలుగా ప్రకటన చేయాలి అని శ్రీ విశ్వనాథం అన్నారు. అది ఒక్కటే పరిష్కారం అని ఆయన అన్నారు. తన బల్లమీదనే పరిష్కారంవుండగా, ఆమె వారినీ, వీరినీ పంపినందువల్ల ప్రయోజనం లేదు. అవన్నీ "ఉపయోగించవలసిన తేదీ దాటిన మందులు" వంటివి అని శ్రీ విశ్వనాథం వివరించారు. పాలు విరిగిన తర్వాత విచారించి ఏం లాభం ? అని ప్రత్యేకాంధ్ర నాయకుడు ప్రశ్నించాడు.

ఆంధ్రప్రదేశ్, వెల్లూరు, మద్రాసుల పిలుపు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ



వైద్య-వాచస్పతిని ఈ క్రిందిచోట్ల సంప్రదించండి.

తిరుపతి: జూన్ 16, ఉదయం 8.00 గం నుంచి సాయంత్రం 5.00 గం. బాలాజీ లాడ్జి, ఫోన్: 304

మదనపల్లె: జూన్ 17, ఉదయం 8.00 గం. నుండి సాయంత్రం 5.00 గం. జ్యోతి లాడ్జి, సి టి ఎం రోడ్డు, ఫోన్: 80

కదిరి: జూన్ 18, ఉదయం 8.00 గం. నుంచి సాయంత్రం 5.00 గం. ఎదురు జై రామ్‌విలాస్, పోస్టాఫీసు రోడ్డు.

అనంతపూర్: జూన్ 19, ఉదయం 8.00 గం.నుంచి సాయంత్రం 5.00 గం. హోటల్ ఆరామ్, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, న్యూటవున్, ఫోన్: 218

కర్నూలు: జూన్ 20, ఉదయం 8.00 గం. నుండి సాయంత్రం 5.00 గం. ఉడలాండ్సు హోటల్, ఫోన్: 220

కడప: జూన్ 21, ఉదయం 8.00 గం. నుంచి సాయంత్రం 5.00 హోటల్ ప్రకాశ్, రైల్వేస్టేషన్ రోడ్డు, ఫోన్: 711

వెల్లూరు: జూన్ 22, ఉదయం 8.00 గం. నుంచి సాయంత్రం 5.00 గం. మణీప్ మాన్షన్, గాంధీరోడ్, ఫోన్: 1103

మద్రాసు: జూన్ 23, 24. ఉదయం 8.00 గం.నుంచి మధ్యాహ్నం 1.00 గం. సాయంత్రం 4.00 గం. నుంచి రాత్రి 7 గం. ఉడ్‌లాండ్స్ హోటల్, ఎడ్వర్డ్ ఇలియట్స్ రోడ్డు, మైలాపూర్, ఫోన్: 83111.

ఒక్క నిమిషం కూడా ఆలస్యం కానివ్వకుండా వీరు విమానంలో ప్రయాణం చేస్తారు. పై షెడ్యూలు గమనించి ఈ క్రింది జబ్బులపై వారి మేటి సలహా పొందండి.

గుండె జబ్బు	మతి చాంచల్యం	ఫిస్టులా
నరముల బలహీనత	హిస్టీరియా	ఆస్మా
జీర్ణ వ్యాధులు	చక్కెర వ్యాధి	మొలలు
రక్తమూ విరుగుట	లుకోడెర్మా	మెదడుశం స్ప్రైన్

మరియు ఇతర గాబరాపెట్టు వ్యాధులకు

KALPA PHARMACY

Navratna Chowk, JULLUNDUR CITY, (Punjab)

KP-NP-12C

12 సంవత్సరాలలో ఈ కారు టైర్లు, బ్యాటరీ, స్టార్టర్ స్విచ్ మారినా



మారనిది కెనరా స్ప్రింగ్ ఒక్కటే!

టైర్లు అరిగిపోతవి. బ్యాటరీ శక్తివిహీనమవుతుంది. స్టార్టర్ స్విచ్ పనిచేయడం మానేస్తుంది.

కాని విపరీతమైన దిట్టతనం, ఎక్కువ మనుగడ, ఒక్కని సాగుదల కలిగిన కెనరా స్ప్రింగ్‌లు నిర్దోషంగా ఉంటునే ఉన్నవి.

ఇది ఒక ప్రత్యేకమైన ఉదాహరణకాదు.

కెనరా స్ప్రింగ్ అలా సునాయాసంగా మనుతునే ఉంటూ ఉంటుందని పర్యవేక్షణ నిరూపించింది. అందువల్లనే ఇండియాలోకల్లా ఎక్కువ అమ్ముడుపోయే లీఫ్ స్ప్రింగ్, కెనరా స్ప్రింగ్!

నిజానికి దిగుమతి చేసిన ఉక్కుతో తయారయ్యేవాటికన్నా గొప్పది!

ఇందుకు ఒక ప్రబల కారణం—నిశితమై, నిలువుగా గ్రెయిన్ చేయబడిన మిశ్రమ ఉక్కును కావలసినంతగా వారే తయారుచేసుకుంటారు కెనరావారు. దానితో తయారైన కెనరా స్ప్రింగ్‌లు ఎంతటి ఎగుడు, దిగుళ్లకైనా తట్టుకుంటవి.

కనుక స్ప్రింగ్‌లుమార్చవలసివస్తే, కెనరా స్ప్రింగ్ లనే వేయండి. ఇంతకన్నా మంచి మార్పు చేయలేరు.



కెనరా వర్క్‌షాప్స్ లిమిటెడ్

(SAA/CW/1089

గణపవరం సమితిలో 30 పంచాయితీలకు సర్పంచ్‌ల ఎన్నిక

తాడేపల్లిగూడెం, జూన్ 15: పశ్చిమ గోదావరిజిల్లా, గణపవరం పంచాయితీ సమితిలోని ఈ క్రింది 30 గ్రామాలకు సర్పంచ్‌లు ఎన్నికైనారు.

శ్రీయుతులు మంతెనేడి వుల్లయ్య (విడవర్రి), సరిపల్లి కృష్ణంరాజు (ఎండలవర్రు), నంద్యాల అచ్చిరాజు (గణపవరం), కొవ్విడి సత్యనారాయణ (సరిపల్లి), గజ్జరపు కలికిమూర్తి (కృష్ణాయపాలెం), గూడపు గోపీనాథం (ఆకుతీగపాడు), మైలవరపు విశ్వేశ్వరరావు (వల్లుంజిపాడు), గారపాటి వెంకటరావు (కోరుమిల్లి), ఈదర రామన్న (బి. కొండేపాడు), కడియాల రామారావు (కాగుపాడు), జూపల్లి వెంకట్రామయ్య (వెలగపల్లి), అడపా సూర్యారావు (దొంతవరం), అడ్డగార్ల రామారావు (కొమ్మర) వెంట్రప్రగడ కుటుంబరెడ్డి (రాచూరు), మాదిరాల సుబ్బారావు (డి. గోపవరం), చింతలపాటి విశ్వనాథరాజు (జల్లికాకినాడ), నండూరి బుల్లి అబ్బాయి (వాకపల్లి) కోసుందూరి శ్రీనివాసాచార్యులు (వరదరాజపురం), ముద్దక చింతరాజు(కొత్తపల్లి), ముప్పన్నేని శేషగిరిరావు(జన్నావపల్లి), బాతు శ్రీమన్నారాయణ (చానమిల్లి), మేకల సుబ్బారావు (వల్లూరు), సాగిరాజు వేంకటరామరాజు (అర్ధవరం), పల్లభుని జగన్నాథం (రాచ్చేరు),వేములమంద వీర్రాజు (చింతపల్లి), వేమూరి గోపాలకృష్ణమూర్తి (వల్లూరుపల్లి), వీరమాచనేని రామారావు (జట్లపాలెం), చింతలపాటి జగపతిరాజు (కేశవరం), కొలిచిన రామలింగేశ్వర శర్మ (పరిమివాక), కనపరాజు వెంకట రాయవరాజు (పెదనిండ్రకొలను).

ప్రత్యేకాంధ్ర రాష్ట్రం కోరుతూ 1972 సంవత్సరం నవంబర్ నెలలో ఈ సర్పంచ్‌లు రాజీనామా చేయడంవల్ల ఖాళీలు ఏర్పడ్డాయి.

జూన్ 13వ తేదీన జరిగిన గణపవరం సమితి సమావేశానికి శ్రీ డి. వెంకట రామన్న అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు ఎం. రామచంద్రరావు (ముండుమూరు), సిహెచ్. జానకి రామరాజు (చిన్నవిండ్రకొలను), అడ్డాల వెంకయ్య (గణపవరం), సత్యాగ్రాలిబ్ (మీనవల్లూరు), శ్రీమతి కె. భవాని (గణపవరం) సమితి సభ్యులుగా కోఆప్టు చేసుకోబడ్డారు. (మ. వి)

అతుపాక పంచాయతీకి కొత్త సర్పంచ్ ఎన్నిక

చిక్కుడు కైకలూరు, జూన్ 14: కృష్ణాజిల్లా కైకలూరు సమితిలోని ఆటపాక గ్రామ పంచాయితీకి కొత్త సర్పంచ్‌గా శ్రీ జావిసెట్టి శేషగిరిరావు ఎన్నికయ్యారు. జూన్ 11వ తేదీన గ్రామపంచాయితీ కార్యాలయంలో జరిగిన ఈ ఎన్నికలు సమితి పంచాయితీ విస్తరణాధికారి శ్రీ గద్దె వెంకట్రామయ్య నిర్వహించారు.

తాడేపల్లిగూడెం, జూన్ 13: డి.ఆర్. గోయంకా ప్రభుత్వఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల వార్షికోత్సవం జూన్ 16న జరుగుతుంది.

అధికధరల దృష్ట్యా షాపు గుమాస్తాలకు రు 10 లు పెంచాలి

యజమానులకు ఫెడరేషన్ అధ్యక్షుని విజ్ఞప్తి

భీమవరం, జూన్ 14: భీమవరం షాప్సు అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ ఎంప్లాయిస్ యూనియన్ సభలో రాష్ట్ర షాప్సు ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ పి. వాసుదేవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని గుమాస్తావర్గం కష్టసుఖాలు చర్చించి, సంఘాన్ని పటిష్ఠంచేయవలసిన ఆవశ్యకతను చెప్పారు. ఆహార ధాన్యాలు వగైరా సరుకుల ధరలు విపరీతంగా పెరిగినందున ప్రతిగుమాస్తాకు పది రూపాయలకు తక్కువకాకుండా, అధిపం పదిశాతం జీతం హెచ్చు చేయ వలసిందిగా యజమానులను కోరుతూ తీర్మానించారు. సభకు శ్రీ వేజారి శ్రీ రామకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. (మ. వి.)

ఏడిద గ్రామంలో ఉచిత నేత్ర శిబిరం

మండపేట , జూన్ 15: తూర్పుగోదావరిజిల్లా మండపేటకు దగ్గరలోని ఏడిద గ్రామంలో పశువైద్యశాల ఆవరణంలో జూన్ 10న ఉచిత కంటివైద్య శిబిరము" ను స్థానిక శాసనసభ్యుడు, శ్రీ వల్లూరి రామకృష్ణ చౌదరిచే, మండపేట లైన్స్ క్లబ్ ఆధ్వర్యాన ప్రారంభోత్సవం చేశారు.

ఈ కార్యక్రమమునకు, లైన్స్ క్లబ్ సభ్యులు, కపిలేశ్వరపురం సమితి 'బి. డి. ఓ.' శ్రీ పి.వెంకట్రావు — కుటుంబ నియంత్రణ శాఖ వైద్యులు, స్థానిక ప్రముఖులు హాజరయినారు.

డాక్టరు శ్రీ పి. చంద్రమౌళి—డాక్టరు శ్రీ శాంతకుమార్, ఈ సందర్భమున 435 మంది కంటిరోగులను పరీక్షించిరి. ఈరోగులకు డాక్టరు శ్రీ పి. చంద్రమౌళిచే వెంకటరమణ నర్సింగ్‌హోమ్ వందు దశల వారిగా ఉచిత ఆపరేషన్ వసతి సౌకర్యములు ఏర్పాటు చేస్తున్నారు.

ఈరోగులకు మందులు, కంటి అద్దములకు అయ్యే ఖర్చు మండపేట లైన్స్‌క్లబ్" భరిస్తుంది.

ఈ శిబిరము నిర్వహణలో డాక్టరు శ్రీ వై. వి. రామారావు, లైన్, శ్రీ వై. యస్. ప్రభాకరరావులు సంపూర్ణ సేవా సహకారములను అందజేయడములో కీలకపాత్ర వహించిరి.

విజయనగరంలో ప్రాంతీయ సహకార సభలు

రాజమండ్రి, జూన్ 14: శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరిజిల్లాల ప్రాంతీయ సహకార మహాసభలు జులై 13, 14 తేదీలలో విజయనగరంలో జరుగుతాయి. గవర్నరు సలహాదారు శ్రీ పి. కె. రావు సభలు ప్రారంభిస్తారు.

కొయ్యలగూడెం సమితిలో ఆంధ్రబ్యాంకు ఋణాల పంపిణీ

కొయ్యలగూడెం, జూన్ 14: అశ్వారావుపేట ఆంధ్రబ్యాంకుఏజెంటు శ్రీ ప్రభాకరరావు పశ్చిమ గోదావరి జిల్లా కొయ్యల గూడెం సమితి ప్రాంతంలోని గ్రామాలైన తాడువాయి, చల్లావారిగూడెం, శ్రీనివాసపురం, మైసన్న గూడెం మొదలైన గ్రామాలలోని చిన్నకారు రైతులకు ఈ సంవత్సరంలో అధికాహారోత్పత్తికి వరి, వర్జీనియా పొగాకు, నాటుపొగాకు పంటలకు విరివిగా ఋణాలు యిచ్చి, వ్యవసాయాభివృద్ధికి తోడ్పడ్డారు. (మ.వి.)

శ్రీ గోల్వాల్కర్ మృతికి సంతాపం

వరంగల్, జూన్ 14: వరంగల్‌లోని శ్రీ వాసవీగ్రంథాలయం కార్యవర్గ సమావేశం జూన్ 10వ తేదీన శ్రీ చెముకు కాంతయ్యఅధ్యక్షతన జరిగింది. శ్రీ గోల్వాల్కర్ మృతికి సంతాపం ప్రకటించారు.

• • •

విజయవాడ, జూన్ 14: ఆంధ్రప్రదేశ్ విశ్వహిందూపరిషత్ సంఘటనా కార్యదర్శి శ్రీ కరెడ్ల సత్యనారాయణ ఆర్. ఎస్. ఎస్. నాయకులు శ్రీ గోల్వాల్కర్ మృతికి గాఢసంతాపం తెలియచేస్తూ విశ్వహిందూ పరిషత్ మహా నాయకులుగా, ప్రశిష్యుగా ఉండి శ్రీ గోల్వాల్కర్ తమ అమూల్యకాలాన్ని వినియోగించి, హిందూసమాజాన్ని సుసంఘటితం చేయడానికి పూనుకున్నారని ప్రస్తుతించారు.

యువదంపతుల ఆత్మహత్య

త్రిచూర్, జూన్ 15 : బంధువుల అవహేళన, పిల్లలు లేరన్న ఎత్తిపొడుపు మాటలు భరించలేక యువ దంపతు లిద్దరు పవన్ చేరు సమీపంలో 12న ఆత్మహత్య చేసుకున్నారు.

కమ్యూనిస్టు పార్టీచే శిబిరాల నిర్వహణ

శ్రీ వెనిగళ్ల ప్రభృతుల ఆరోపణ

హైదరాబాద్, జూన్ 14 : రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులను ఆసరాగా తీసుకుని కమ్యూనిస్టు పార్టీ తిరిగి తన పూర్వపు విధానాలను ప్రారంభించిందని, రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో దళాలను, శిబిరాలను నిర్వహిస్తున్నదని పార్లమెంటు సభ్యుడు శ్రీ వి. సత్యనారాయణ, శాసనసభ్యులు శ్రీ వై. వెంకటరావు, శ్రీమతి డి. ఇందిర, శ్రీ కె. రోశయ్య నేడొక ప్రకటనలో ఆరోపించారు.

గుంటూరు జిల్లాలో ఐదు ప్రాంతాలలో కమ్యూనిస్టు పార్టీ శిబిరాలను ప్రారంభించి, మారణాయుధాల వినియోగంలో పార్టీ కార్యకర్తలకు శిక్షణ నిస్తున్నదని వీరు తెలియజేశారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఈ అక్రమ చర్యలను అరికట్టటానికి బదులుగా కమ్యూనిస్టు పార్టీ ఏజంటుగా వ్యవహరిస్తున్నారని వీరు తమ ప్రకటనలో ఆరోపించారు.

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి నానాటికి క్షీణిస్తున్నదని, హత్యలు, దొంగతనాలు ఎక్కువ వుతున్నాయని వీరు అందోళన వెల్లడిస్తూ, పరిస్థితిని చక్కదిద్దటానికి గవర్నర్ సలహాదారులు తక్షణమే చర్యలు గైకొనాలని విజ్ఞప్తి చేశారు.

'సుశిక్షితులైన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి అవసరం'

శ్రీ ఎస్. వెంకట్రావు, ఎ. సుబ్బారెడ్డిల సూచన

హైదరాబాద్,జూన్15: ఆహార ధాన్యాల టోకు వాణిజ్యం స్వాధీనం, మిగులు భూముల పంపిణీ మొదలైన ప్రగతి శీలక చర్యలను అమలు జరపటానికై కాంగ్రెస్ పార్టీలో సుశిక్షితులైన కార్యకర్తలను తయారు చేస కొనటం అవసరమని గుంటూరు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎ. సుబ్బారెడ్డి, మాజీ శాసనసభ్యుడు శ్రీ నన్నపనేని వెంకట్రావు, ప్రధానికి, కాంగ్రెస్ అధ్యక్షునికి విజ్ఞప్తి చేశారు. వీరిద్దరూ గత వారంలో ఢిల్లీలో కేంద్ర నాయకులను కలుసుకొని, ఇటీవల రాష్ట్రంలో ఏర్పడిన సంక్షోభ సమయంలో, బలహీనవర్గాల వారందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడ్డారని వివరించారు.

హైదరాబాద్ నగరాన్ని స్వేచ్ఛా మండలంగా చేయాలని, తెలంగాణా ప్రాంతంలో కాకతీయ యూనివర్శిటీని నెలకొల్పాలని రాష్ట్రం అంతటికీ అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలని, వీరు కేంద్ర నాయకులకు సూచించారు.

జూలైలో కాంగ్రెస్ అధ్యక్షుని విదేశీ పర్యటన

న్యూఢిల్లీ జూన్ 15: కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్‌శర్మ జులై 1 నుంచి 15 రోజులపాటు రష్యా, హంగేరీ, బ్రిటన్‌లలో పర్యటిస్తారు.

ఆయన మొదట మాస్కో వెళ్లి తర్వాత హంగేరీ వెళతారు. అక్కడనుంచి తిరిగి వస్తూ మధ్యలో బ్రిటన్ సందర్శిస్తారు.

డాక్టర్ శర్మ వెంట ఆయనభార్య శ్రీమతి విమలాశర్మ, ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ అజీజ ఇమామ్, 'సోషలిస్టు ఇండియా' ఎడిటర్ శ్రీ ఇక్బాల్‌సింగ్ కూడా వెళతారు.

నిడదవోలు జూనియరు కళాశాల వార్షికోత్సవం

నిడదవోలు, జూన్ 14: స్థానిక జూనియర్ కళాశాల చతుర్థవార్షికోత్సవం కాలేజి కమిటీ అధ్యక్షులు శ్రీ సుంకవల్లి వెంకటరత్నం అధ్యక్షతను జరిగింది.

పాలకొల్లు గవర్నమెంటు కాలేజి ప్రిన్సిపాలు శ్రీ పి. ఎన్. రామచంద్రరావు సభను ప్రారంభిస్తూ విద్యార్థులు నైతిక ప్రవర్తనను కలిగి యుండడం అవసరమునిచెప్పుతూ రామాయణంలోని కొన్ని ఉదాహరణలను చెప్పారు.

నిడదవోలు డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాలు శ్రీ ఆర్. సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ, విద్యార్థులు క్లాసులలో, హెచ్చు మార్కులతో ప్యాసుకావడానికి కారణం వారి కృషి మాత్రమేకాక, అధ్యాపకుల కృషి కూడా ఉందన్నారు.

సభా ప్రారంభంలో జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ ఎన్.వి. సుబ్బారావు అతిథులకు స్వాగతం చెప్పి, వార్షికనివేదికను సమర్పించారు. విద్యార్థి యూనియన్ అధ్యక్షులు శ్రీ ఇ. పూర్ణచంద్రరావు విద్యార్థిసంఘవార్షిక నివేదికను చదివారు.

కాలేజీ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ పుద్దగిరి సత్యనారాయణ విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. విద్యార్థులు సి. హెచ్. పర్ధన కుమార్, రత్నమాలకూడా ప్రసంగించారు. వినోద కార్యక్రమములతో సభ ముగిసింది.

ఒంగోలు డివిజను హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్ సమావేశం

ఒంగోలు, జూన్ 14: ఆంధ్రప్రదేశ్ హైవేస్ ఆర్ అండ బి) ఎంప్లాయీస్ యూనియన్ ఒంగోలు డివిజన్ బ్రాంచి ద్వితీయ మహాసభ పొదిలిలో శ్రీ కె. కె. వీరన్న అధ్యక్షతన జరిగింది.

రాష్ట్ర సంఘం అధ్యక్షుడు శ్రీ పి. లక్ష్మీదాస్ సభను ప్రారంభించారు. శ్రీ యల్. నాగేశ్వరరావు కార్యదర్శి నివేదిక సమర్పించారు. బ్రాంచి అధ్యక్షుడుగా శ్రీ కె. ఆర్. వీరన్న, ఉపాధ్యక్షుడుగా శ్రీ కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీ యల్. నాగేశ్వరరావు, కోశాధికారిగా శ్రీ కె. యానాది ఎన్నికైనారు.

వ్యక్తిగతావసరాలు ప్రాతిపదికగా నేత పనివారికి నూలు పంపిణీ

రాష్ట్ర ప్రభుత్వానికి వెంకటేశం విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 15 : అర్హతగల చేనేత పారిశ్రామికులకు నూలు పంపిణీ చేయడాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇంకా నిర్ణయించవలసి వున్నదని రాష్ట్ర నూలు పంపిణీ కమిటీ సభ్యుడు, కర్మిక నాయకుడు శ్రీ డి. వెంకటేశం అన్నారు. అనేకమంది పేద చేనేత పనివారు నూలు సప్లయి కావడంపై తమ జీవనాన్ని సాగిస్తున్నారు. అయితే తరుణంలో నూలు సరిగా పంపిణీ కానందువల్ల వారు కష్టాలు పుంటున్నారు. అయితే పెద్ద పారిశ్రామికులు పర్మిట్‌ను తేలికగా సంపాదించు కుంటున్నారని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

అర్హతగల చేనేత పారిశ్రామికులకు మార్చి నెలకు నూలు కోటాను ఇంకా కేటాయించవలసి వుండడం విచారకరమని ఆయన అన్నారు. పేద పారిశ్రామికుల పట్ల ఈవిధంగా సవతి తల్లి ప్రేమ చూపడం విచారకరం, ప్రతి చేనేత పారిశ్రామికుని వ్యక్తిగతావసరాల ప్రాతిపదికగా ఒకరీతిని నూలు పంపిణీ కానట్లయితే, ఈ ప్రాంతంలోని చేనేతపారిశ్రామికులు ఆందోళనకు దిగవలసి వుంటుందని ఆయన తమ ప్రకటనలో హెచ్చరించారు.

నూలు పంపిణీలో లోపాల నివారణకు చర్యలు

కేంద్రమంత్రి శ్రీ చటోపాధ్యాయ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 15 : చేనేత పారిశ్రామికులకు నూలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం తగిన ఏర్పాట్లన్నీ చేస్తున్నదని వాణిజ్యమంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయ చెప్పారు.

నూలు పంపిణీ విధానంలోని లోపాలను తొలగించి ప్రభుత్వం కొత్తపథకాన్నీ అమలు చేస్తుందని, చేనేతపనివారికి ఋణసౌకర్యాలు సమకూరుస్తారని చెప్పారు. జూట్ కార్పొరేషన్ ద్వారా నారపంపిణీ విషయం పరిశీలనలో ఉందని అన్నారు.

తణుకులో మాతా శిశు సంక్షేమ కేంద్రానికి జిల్లా కలెక్టర్ శంకుస్థాపన

తణుకు, జూన్ 14:మాతా శిశు సంక్షేమ కేంద్రానికి జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్ నేటి ఉదయం శంకుస్థాపన చేశారు.

శ్రీ ముళ్లపూడి హరిశ్చంద్ర ప్రసాద్ అధ్యక్షత వహించారు.

శాసనసభ్యుడు శ్రీ జి. సత్యనారాయణ, చిట్టూరి వెంకటేశ్వరరావు, తణుకు సమితి అధ్యక్షుడు శ్రీ మృత్యుంజయరావు, టి. ఎస్. ఆర్. ఆంజనేయులు ప్రభృతులు ప్రసంగించారు. లయన్సుక్లబ్ గోవిందరాజన్ పార్కులో పిల్లల ఆట పరికరాలకు 2 వేలు ఇచ్చింది.

పంచాయితీ ఎన్నికలు వచ్చే నెలలో జరుపగలవని కలెక్టరు హామీ ఇచ్చారు.

శ్రీ చిట్టూరి వెంకటేశ్వరరావు తన భార్య బాపరత్నం స్మారకార్థం మాతా శిశు సంక్షేమ కేంద్రం ఖర్చు సగం భరిస్తానని అన్నారు.

పంచాయితీ స్పెషల్ ఆఫీసరు శ్రీ లక్ష్మీపతిరావు కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా కలెక్టరు ప్రభుత్వఆస్పత్రిలో పంచాయితీ నిర్మించిన ఐసొలేషన్ వార్డును ప్రారంభించారు.

తిరువూరు సమితి గ్రామాలలో హరిజనులకు ఇండ్ల స్థలాలు

తిరువూరు, జూన 15: తిరువూరుపంచాయతీ సమితి ఉపాధ్యక్షుడు శ్రీ వంకవామిడి శేషగిరిరావు అధ్యక్షతన ఎర్రమాడులో జూన్ 10తేదీన జరిగిన సభలో శాసన సభ్యుడు శ్రీ కోట రామయ్య 45 మంది హరిజనులకు ఇండ్ల స్థలాల పట్టాలు పంచిపెట్టారు.

కోకిలంపాడులో శ్రీ కోట రామయ్య అధ్యక్షతన సభ జరిగింది. ఇల్లెందు శాసన సభ్యుడు శ్రీ వంగా సుబ్బారావు 77 మంది హరిజనులకు పట్టాలు ఇచ్చారు.

సమితి అధ్యక్షుడు శ్రీ కె. పి. వి. రాఘవరావు హరిజనవాడకు మంచినీటిబావి మంజూరు అయినదని. త్వరలో నిర్మాణం ప్రారంభం కాగలదనీ చెప్పారు.

సభలు — సమావేశాలు

గుడివాడ ఎట్టణ, తాలూకా స్వాతంత్ర్య సమర యోధులసమావేశం గుడివాడలోని కవిరాజ కళామందిరంలో జూన్ 17వ తేదీ మ. గం. 2—00 లకు శ్రీ వలసాని సీతారామయ్య అధ్యక్షతన జరుగుతుంది.

• •

మచిలీపట్నం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్‌వారి 16వ వార్షికోత్సవాలు మచిలీపట్నం హిందూకళాశాల ఆడిటోరియంలో జూన్ 21 నుండి 24 వరకు నాటిక పోటీలతో, తదితర కార్యక్రమాలతో జరుగుతాయి.

• •

సత్తెనపల్లి తాలూకా రజక జనసేవా సంఘం సమావేశం జూన్ 21వ తేదీన శ్రీమల్లంపల్లి దుర్గారావు అధ్యక్షతన జరుగును. శ్రీ వేమూరిపు వెంకటేశ్వర్లు సభను ప్రారంభిస్తారు.

పట్టణ పరిశుభ్రతకు శ్రద్ధ వహించాలి

శ్రీమతి లక్ష్మీ రఘురాం సూచన

గుంటూరు, జూన్ 15: ఇటీవల ముల్కీ ఉద్యమంలో స్త్రీలు ఇండ్లల్లోనుంచి బయటకు వచ్చి పాల్గొన్నందుకు వారిని అభినందిస్తూ, స్త్రీలు, పట్టణ, గ్రామ పారిశుద్ధ్యం కాపాడటంలో శ్రద్ధ వహించాలని అఖిలభారతమహిళా సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి కొత్తలక్ష్మీరఘురామ్ 13 తేదీరాత్రిమహిళాకుసుమ ఇచ్చారు.

శ్రీమతి రఘురామ్ రాత్రి లయన్‌లేడీస్ నార్తు క్లబ్ సభ్యులు ఇక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ, స్వాతంత్ర్యోద్యమంలో ఆంధ్రస్త్రీలు ప్రముఖపాత్ర వహించారని, ఇటీవల వారు సాంఘిక సేవా కార్యక్రమంలో శ్రద్ధగా పాల్గొనడం లేదనిఅన్నారు.

గుంటూరు, తెనాలిలాంటి పట్టణాలు, ఇతర గ్రామాలలో పారిశుద్ధ్యంసరిగా లేదని, అందువల్ల స్త్రీ సంక్షేమ సంస్థలు పురుషుల సహాయంతో పట్టణాలు, గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రనారీమణులు, కళలను గురించి దేశంలో ఇతర ప్రాంతాలలో సరిగా తెలియదని, అందువల్ల వారిని అంతర్‌ కీర్తిపెట్టుట్లుచేయాలని కోరారు.

సభకు శ్రీమతి లక్ష్మీ కృష్ణారావు అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీమతి అప్పారావు నివేదిక సమర్పిస్తూ క్లబ్‌వారు బీద స్త్రీల సహాయార్థం కుట్టు మిషను కేంద్రం ఒకటి నడుపుతున్నదని చెప్పారు.

ప్రముఖ రచయిత్రి శ్రీమతి నాయని కృష్ణకుమారి ప్రసంగిస్తూ స్త్రీలకు ఈ రోజుల్లో పురుషులతో సమానంగా హక్కులు కలుగుతున్నవని, కట్నాలు ఇవ్వడంపద్ధతిపోవాలని సూచించారు.

క్లబ్ వారు ప్రముఖ నటీమణి శ్రీమతి పేసపాటి సత్యవతిని సన్మానించారు.

ఈ క్రిందివారు వివిధ పోటీలలో గెలుపొందారు. పాటలపోటీ: శ్రీమతి రాజరాజేశ్వరి, శ్రీమతి నిర్మలా కుమారి.

పూలప్రదర్శనం: శ్రీమతి సీతా గీతా, శ్రీమతి రంగనాయకి.

ఫేషన్‌పెరేడ్: కుమారీలు: యు.బి.గీతా, డి. రమాదేవి, ఉష్మకళ్యాణి. (మ. వి.)

మంచిలిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

ఏలూరు, జూన్15: పెనుమంట్ర పంచాయతీ సమితిలోని మంచిలిగ్రామంలో రు.42 వేల ఖర్చుతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి కలెక్టర్ శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్ జూన్ 13న ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ గొట్టుముక్కల సుబ్బరాజు తండిగారు భూమినిచ్చారు. 10 వేల నగదు ఇచ్చినందుకు కలెక్టర్ ఆయనను అభినందించారు.

అదనపుజిల్లా ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ జి.వి. ఎస్.నాగభూషణరావు సభకు అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షుడు శ్రీ మంతెన భావరాజు అధిక ఆరోగ్య, వైద్య సౌకర్యాలు కల్పించాలని కోరారు.

అంతకు ముందు జిల్లాకలెక్టర్ ఆచంటలో స్కూలు భవనానికి ప్రారంభోత్సవంచేశారు. వ్యవసాయశాఖ డిప్యూటి డైరెక్టర్ శ్రీ ఎం. ధన్వంతరరెడ్డి అధ్యక్షత వహించారు. శాసనమండలి సభ్యుడు శ్రీ యర్రా జైనర్జీ మాట్లాడారు. కలెక్టర్ ఆలమూరు, సత్యవరం, ఏలేటిపాడు గ్రామాలలో పాఠశాలల భవనాలను, పేకేరులో పంచాయతీ ఘర్‌ను ప్రారంభించారు. (మ.వి.)

షెడ్యూల్డు తెగలజాబితాలో లంబాడీలకు స్థానం

హైదరాబాద్, జూన్ 14: తెలంగాణా ప్రాంతంలోని లంబాడీ ఎరుకల జాతులను షెడ్యూల్డు తెగల జాబితాలో చేర్చడానికి వెంటనే రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశం ఇవ్వవలసిందిగా, బంజారా యువజన, విద్యార్థుల కార్యాచరణ సమితివారు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్ర ప్రాంతంలో కల్పించిన సౌకర్యాలను కూడా వారికి కల్పించాలని కోరారు.

కార్యాచరణ సమితి అధ్యక్షుడు శ్రీ డి. రవీంద్రనాయక్, కేంద్ర హోం వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్‌కు నిన్న ఇక్కడ ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. తెలంగాణా ప్రాంతంలోని లంబాడీలు, ఎరుకలు ఆంధ్ర ప్రాంతంలోని లంబాడీలతో దగ్గర సంబంధం కలిగివున్నారని ఆయన తెలియజేశారు.

బందరు వార్తలు

మచిలీపట్నం, జూన్ 15: ఈడేపల్లి, మాచవరం ప్రాంతాలలో వాలుగా చోట్ల దొంగతనాలు చేసినందుకు మాచవరానికిచెందిన సూరిపెల్లి సూర్యనారాయణకు స్థానిక అడిషనల్ జ్యుడిషియల్‌ఫస్టు క్లాసు మెజిస్ట్రేట్ శ్రీ కె. సాంబశివశర్మ ఆరునెలలు కఠిన శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

మద్రాసులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆవ్ టెక్నాలజీలో ప్రొఫెసరు డాక్టర్ వి. జి. కె.మూర్తి స్థానిక రోటరీ క్లబ్‌లో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్సు అభివృద్ధి అనే విషయంపై ప్రసంగించారు.

డాక్టర్ ఎం. సుబ్బారావు అధ్యక్షత వహించారు.

బాపట్లలో ఘోర అగ్ని ప్రమాదం

రు. 10 లక్షల ఆస్తి నష్టం

బాపట్ల, జూన్ 15: బాపట్ల పట్టణంలో నడిబొడ్డున ఉన్న సుమారు 200 ఇళ్లు నిన్న అగ్నిప్రమాదానికి ఆహుతి అయ్యాయి. 500 కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. అగ్ని ప్రమాదంలో పది పెంకుటిళ్లు, డాబాలు 50 కిప్పైగా గడ్డివాములు తగులబడ్డాయి. ఈ ప్రమాదం వల్ల సుమారు రు. 10 లక్షల ఆస్తికి నష్టం కలిగినట్లు అంచనా వేశారు.

సూర్యలంక ఎయిర్ బేస్ అగ్నిమాపక దళంవారు వచ్చి మంటలను ఆర్పివేశారు.

చీరాల అగ్నిమాపక దళంవారికి ప్రమాద విషయం తెలియ జేసినప్పటికి వారు ప్రమాదం జరిగిన 4 గం. ల తరువాత వచ్చారు.

అగ్ని ప్రమాదం వల్ల నిరాశ్రయులైన సుమారు 2000 మందికి స్థానిక సినిమా హాలు శ్రీనివాసమహల్ వసతి కల్పించారు. నిన్న సినిమాలు కూడా రద్దు చేశారు. స్థానిక రైస్ మిల్లర్లు, కిరాణా వ్యాపారస్థులు నిరాశ్రయులైన ప్రజలకు భోజన ఏర్పాట్లు చేస్తున్నారు.

బాపట్లలో అగ్నిమాపక దళం ఏర్పాటు చేయవలసిందిగా ప్రజలు ప్రభుత్వం వారిని చాలా కాలంనుండి కోరుతున్నప్పటికీ ఇంతవరకు ఏర్పాటు చేయలేదు.

కొత్త ఇసుకపల్లిలో 49 ఇళ్లు దగ్ధం

67 కుటుంబాలకు ప్రభుత్వ సహాయం

కాకినాడ, జూన్ 15 పిఠాపురంతాలూకా కొత్త ఇసుకపల్లి గ్రామంలో జూన్ 8వతేదీవ జరిగిన అగ్నిప్రమాదంలో 49గృహాలుదగ్ధమై 67 కుటుంబాలవారు నిర్వాసులయ్యారు.పశువులకుగాని,మనుషులకుగానిఎట్టి ప్రాణనష్టం జరగలేదు. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు రు. 15 వేల విలువగల ఆస్తి నష్టమైనట్లు అంచనా వేయబడింది.

గృహాలు కోల్పోయిన 67 కుటుంబాలకు తిరిగి గృహాల నిర్మాణార్థం ఒక్కొక్క కుటుంబానికి రు. 100ల చొప్పున రు.6,700లు మంజూరు చేశారు. ప్రమాదం జరిగిన నాటి రాత్రి అగ్ని బాధితులకు ఉదారులైన ఆ గ్రామస్థులు భోజనసదుపాయం కల్పించారు.గ్రామ సర్పంచ్, ఇతర గ్రామస్థులు అగ్ని బాధితులకు రెండు బస్తాల బియ్యాన్ని పంచిపెట్టారు.

శ్రీ ఎం. వీర్రాజు కుటుంబానికి ప్రభుత్వ సహాయం

1972 అక్టోబర్ నెలలో వచ్చిన వరదలలో మునిగిపోయి మృతి చెందిన సామర్లకోట రైల్వే స్టేషన్ రైల్వే గాంగ్‌మన్ శ్రీ ఎం. వీర్రాజు కుటుంబానికిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రు. 1,000 లు మంజూరు చేసిందని తూర్పు గోదావరిజిల్లా కలెక్టర్ శ్రీసయ్యద్ హైదర్‌రజా తెలియచేశారు. (మ. వి.)

తంతి, తపాలాశాఖలో జాప్యం తొలగింపు

న్యూ ఢిల్లీ, జూన్ 14: తంతి, తపాలా శాఖలోని జాప్యాన్ని వీలైనంత వరకు తొలగించడానికి తాను ప్రయత్నిస్తున్నట్లు కమ్యూనికేషన్ల శాఖ మంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ నిన్న ఇక్కడ తెలియజేశారు.

తంతి, తపాలా సర్కిల్స్ టెలిఫోన్ డిస్ట్రిక్ట్ అధిపతుల రెండురోజుల సమావేశంలో మాట్లాడుతూ ఈవిషయాన్ని ఆయన తెలిపారు. తపాలా కార్యాలయాలలో వాడుకలోఉన్న వివిధ పద్ధతులను పునర్వ్యవస్థీకరించడం వల్లను, కొన్ని పద్ధతులను రద్దు చేయడం చేతను, ఆర్థికంగా కొంత ప్రగతి సాధించబడినదని శ్రీ బహుగుణ చెప్పారు.

ఈ మార్పుల వల్ల కాగితం, ముద్రణలపై రు. 75 లక్షలు మిగులుతుందని ఆయన అన్నారు. పెద్ద నగరాలలోను, సర్కిళ్లలోను అడిషనల్ పోస్టుమాస్టర్ జనరల్ ఉద్యోగాలు కేటాయించబడినవని ఆయన తెలిపారు.

అంతరా తీయ తపాలకు ఒక ప్రత్యేకవిభాగం ఏర్పాటు చేశారని, గ్రామీణ ప్రాంతాలలో తపాలా సౌకర్యాలకు ఒక ప్రత్యేక విభాగాన్ని ప్రవేశపెట్టే విషయంపై తాను ఆలోచిస్తున్నట్లు శ్రీ బహుగుణ తెలియజేశారు.

చోరీ నేరానికి తపాలా ఉద్యోగి అరెస్టు

కలకత్తా, జూన్ 15: తంతి, తపాలా శాఖలో పనిచేసే శ్రీ పాంచుగోపాల్‌సు భారత తపాలా కార్యాలయమందు క్రింద కలకత్తా డిటెక్టివ్ పోలీసులు అరెస్టు చేశారు.

శ్రీ పాల్ కార్యాలయంనుండి కొన్ని నగ్గ కవరు, ఒక గాజా పలకను తీసుకుని వెడుతూండగా పోలీసులు అరెస్టు చేశారు.పోలీసులుఆయన ఇంటిని సోదాచేసి అనేక ఆర్. ఎల్. ఒ.గుర్తు ఉన్న తపాలా కవర్లను స్వాధీనం చేసుకున్నారు.

జూన్ 20 వరకు పోలీసు నిర్బంధంలో ఉంచ వలసిందిగా ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్‌పిన్సి ఉత్తర్వు చేశారు.

ఏలూరు వార్తలు

ఏలూరు, జూన్ 15: ఏలూరు ఆఫీసర్సు క్లబ్ అధ్యక్షుడుగా జిల్లాకలెక్టరు శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్, కార్యదర్శిగా రహదారి, భవనాలశాఖ ఎ. ఇ. శ్రీ ఎస్. సీతారామారావు ఎన్నికైనారు.

• • •

నాట్యాచార్య శ్రీ వేదాంతం ప్రహ్లాదశర్మ కూచిపూడి నాట్యంగూర్చి స్థానిక రోటరీ క్లబ్ సమావేశంలో ప్రసంగించారు. శ్రీ పి. సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

ఇప్పుడు
ట్రక్కుల ద్వారా
ప్రతి రోజూ
పార్సెల్ సర్వీస్
ప్రముఖ కంపెనీల యొక్క
ప్రముఖ సరకు-రవాణా సంస్థ
పటేల్ రోడ్ వేస్ ప్రై. లి.
నం. 11-22-27,
రాజా రంగయ్యప్పారావు వీధి,
విజయవాడ-1 (ఆం.ప్ర.)
ఫోన్: 77188 • గ్రామ్స్ JETLINES
27-18-48, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్,
గవర్నర్ పేట, విజయవాడ-2 (ఆం.ప్ర.)
ఫోన్: 75676
టెలెక్స్ VIJ-047-227
PVJ-TL

కేరళలో భారీ వ్యవసాయ పథకాలు

80 కోట్ల వ్యయంతో ప్రారంభం

త్రివేండ్రం, జూన్ 15: కేరళ ప్రభుత్వం ఐదవ పంచవర్ష ప్రణాళికలో 80 కోట్ల వ్యయంగల ఏడు భారీవ్యవసాయ పథకాలను చేపట్టాలని నిశ్చయించింది. మంత్రి శ్రీ టి. కె. దివాకరన్ నిన్న అసెంబ్లీలో ఈ విషయం వెల్లడిస్తూ, భవానీ ప్రాంతంలో అట్టప్పాడి ప్రాజెక్టు, కుట్టియాడి ప్రాజెక్టు వీటిలో ఉన్నాయని చెప్పారు.

క్రీడాలోకం

బందరు హిందూకాలేజిక్రీడోత్సవం

మచిలీపట్నం, జూన్ 15: స్థానిక హిందూ కాలేజి వార్షికోత్సవ సందర్భంలో నిర్వహించబడిన ఆటల పోటీలలో, అబ్దుల్ కలాం సీనియర్ చాంపియన్ షిప్పు గెల్చాడు. ఇతడు సోతపల్లారు జమిందార్ ప్రత్యేక సిల్వర్ కప్పుగూడా గెలుచుకొన్నాడు.

అబ్దుల్ ఖాదర్ 100, 200, 400 మీటర్ల పరుగులలో గెల్చటమేకాక, బ్రాడ్ జంపు, ట్రిపుల్‌జంపులో ప్రథమ స్థానము సాధించి, తనజట్టు 4 100 మీ. రిలేలో గూడా గెలిపించాడు.

పి. రాంబాబు 800 మీ. పరుగులో, జె. వెంకటేశ్వరరావు హై జంపులో, షేక్ అన్వర్ పాషా డిస్కస్ షాట్‌పుట్‌లో, పి. రాంబాబు జావెలిన్ విసురులో ప్రథమ బహుమతులు అందుకొన్నారు.

జూనియర్సులో డి. మురళీ మోహనరావు, 100 మీ. 400 మీ. పరుగులో గెల్చి చాంపియన్‌షిప్పు, కె. ఉమామహేశ్వరరావు హై జంపులో, ఎస్. సుబ్బారాయుడు షాట్‌పుట్‌లో, ఎ. వి. వి. సత్యనారాయణ బ్రాడ్ జంపులో ప్రథమ బహుమతులు గెల్చారు.

కళాశాల కమిటీ అధ్యక్షులు శ్రీ కె. పి. మల్లికార్జునుడు బహుమతి ప్రదానంచేశారు.

టెలిఫోన్ బకాయిలు రు. 6.50 కోట్లు

న్యూఢిల్లీ, జూన్ 15: టెలిఫోనుబిల్లుల బకాయిల మొత్తం యిప్పటివరకు రు. 6.50 కోట్ల వరకు ఉన్నదని, 1971 మార్చి 31 నాటికే స్థూలమొత్తంలో రు. 2.38 కోట్ల బకాయిలు ఉండాలని కమ్యూనికేషన్ల శాఖా మంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణా నేడిక్కడ తెలియజేశారు.

అస్సాం, బీహార్, మధ్యప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, ఉత్తర ప్రదేశ్‌లోని ప్రతి తంతి తపాలా సర్కిల్‌లో రు. 10 లక్షలకు పైగా బకాయిలు పున్నవని ఆయన అన్నారు.

బొంబాయి, కలకత్తా, ఢిల్లీలలో ఎక్కువ మొత్తంలో బకాయిలు ఉన్నవని శ్రీ బహుగుణ చెప్పారు.

మదురై మేయర్‌గా డి. ఎం. కె. అభ్యర్థి తిరిగి ఎన్నిక

మదురై, జూన్ 15: శ్రీమతి ముత్తు (డి. ఎం. కె), పాత కాంగ్రెసుకు చెందిన శ్రీ పీర్ మొహమ్మద్ సుల్తానును ఓడించి మదురై మునిసిపల్ కార్పొరేషన్ మేయర్‌గా 13వ తిరిగి ఎన్నికైనారు. ఆమె మేయర్‌గా ఎన్నికవడం ఇది మూడవసారి.

డి. ఎం. కె. కు చెందిన శ్రీ ఎం. ఆర్. శంకరన్, పాత కాంగ్రెసుకు చెందిన శ్రీ పాండురంగంను ఓడించి డిప్యూటీ మేయర్‌గా తిరిగి ఎన్నికైనారు.

తూర్పుగోదావరి జిల్లాలో గ్రామ కసర్ పథకం అమలు

రు. 55 లక్షలతో 61 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరాకు ఆర్. ఇ. సి. ఆమోదం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

కాకినాడ జూన్ 15: తూర్పుగోదావరి జిల్లా క్లస్టర్ పథకాన్ని న్యూఢిల్లీలోని గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ ఆమోదించి, ఆర్థిక సహాయం చేయుటకు అంగీకరించినది.

ఈ పథకం క్రింద ప్రత్తిపాడు, పెద్దాపురం, పిఠాపురం, తుని తాలూకాలలోని మెట్ట ప్రాంతాలలోగల 61 గ్రామాలకు వచ్చే 3 సంవత్సరాల కాలంలోనూ విద్యుచ్ఛక్తి సౌకర్యం కలుగుతుంది. అందుకు రు. 55 లక్షలు ఖర్చు అవుతుంది.

ఆ గ్రామాలలో గ్రామీణ పరిశ్రమలు నెలకొల్పడానికి అర్హ వనరులు వున్నా విద్యుచ్ఛక్తి లేనందువల్ల ఆ వనరులను వినియోగించుకుని వ్యవసాయోత్పత్తులను పెంచడానికి పరిశ్రమలు నెలకొల్పడం ద్వారా నిరుద్యోగ సమస్యను పరిష్కరించి ఆ గ్రామీణ ప్రాంతాలలో జీవన పరిస్థితులను అభివృద్ధి చేయడానికి వీలులేక పోయింది.

స్థానిక డివిజనల్ ఆఫీసు ప్రతిపాదనలపై రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు తూర్పు గోదావరి జిల్లాలోని మెట్ట తాలూకాలకు చెందిన 61 గ్రామాల విద్యుదీకరణకు ఆర్థిక సహాయం కోరింది.

ఈ పథకం ప్రత్తిపాడు తాలూకాలోని 28 గ్రామాలకు పెద్దాపురం తాలూకాలోని 18 గ్రామాలకు, తుని తాలూకాలోని 14 గ్రామాలకు, పిఠాపురం తాలూకాలోని 1 గ్రామానికి వర్తిస్తుంది. 369 మంది వ్యవసాయదారులు 64 గురు పారిశ్రామికులు లాభం పొందగలరు. ఇవిగాక 5,510 గృహ సర్వీసులు, 330 వ్యాపార సర్వీసులు, 1080 వీధి దీపాలు ఆ గ్రామాలలో ఏర్పాటుచేస్తారు. ఈ పథకాన్ని అమలు చేయడానికి గల సావకాశాలను పరిశీలించడానికి గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ ఒక పరిశీలక బృందాన్ని ఇక్కడకు పంపించింది. వారు ప్రాజెక్టు ప్రాంతం చూసి జిల్లాకలెక్టరు ఇతర అధికారులతో చర్చలు జరిపారు. వెంటనే ఈ పథకం అమలు జరప వలసిన ఆవసరం గూర్చి జిల్లాకలెక్టరు సయ్యద్ హైదర్‌రజా ఆ బృందానికి విపులీకరించారు.

డివిజనల్ ఇంజనీరు శ్రీ ఎ. వెంకటేశ్వరరావు ఆయన సిబ్బంది ఈ పథకం రూపొందించడంలో ఆర్. ఇ. సి. చేత ఆమోదింప చేయడంలో విశేష కృషి జరిపారు. (మ.వి.)

ఢిల్లీవద్ద బోయింగ్ విమాన ప్రమాదంపై దర్యాప్తు

వాయిసు రికార్డరు లభ్యం

న్యూఢిల్లీ, జూన్ 15: గతనెల 31 న ఇక్కడ జరిగిన ఎయిర్ ఇండియా బోయింగ్ 737 విమాన ప్రమాదం గురించి దర్యాప్తు జరుపుతున్న న్యాయమూర్తి శ్రీ రాజేందర్ సచార్‌ముందు ఢిల్లీ విమానాశ్రయంలో 'వాయిస్ రికార్డర్'ను విన్నారు.

ఈ రికార్డర్, విమానం కూలిన ప్రదేశపద్ద లభించింది. ఈ విమాన ప్రమాదం గురించి తెలుసుకునేందుకు ఇది ఎంతగానో తోడ్పడుతుంది. పైలట్‌కు, విమానాశ్రయ కంట్రోలు టవర్‌కు మధ్య ప్రమాదం జరగడానికిముందు జరిగిన సంభాషణ ఈ రికార్డులో రికార్డు యివున్నది.

నగరంలోని ఆస్పత్రులలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులవద్దనుంచి సాక్ష్యాన్ని సేకరించడం పూర్తయింది. గురువారం బహిరంగ విచారణ జరుగుతున్నది.

మిగల్చండి! మిగల్చండి! మిగల్చండి!
50 పై తగ్గింపు
ప్రతి 50 గ్రాముల రికరీ సీసా మీద
చిక్కగా, సంపన్నంగా, సంతృప్తినిచ్చే రుచిగల మీ అభిమాన కాఫీ రికరీ ఇన్‌స్టంట్ సేవించి ఆనందించండి.
ఆంధ్ర ప్రదేశ్‌లో నిల్వలున్నంత వరకే ఈ అవకాశం.
కొత్తది! అధికస్ట్రాంగ్
రికరీ ఇన్‌స్టంట్
ప్రత్యేక రుచిలో ప్రత్యేక కాఫీ
INES-71-AGIL-TEL

ఈ అవకాశం జూన్ 30, 1973 వరకు పొడిగింపబడ్డది
HMV
సంగీతపు నిధికై బంగారం లాంటి అవకాశం!
ఉచితం
హెచ్ ఎమ్ వి నుండి
రెండు ఎల్‌పి రికార్డులు రూ. 75 పైగా విలువగలవి
రెండు బ్యాండ్ల, ట్రాన్సిస్టర్ బ్యాటరీతో పనిచేసే రేడియోగ్రాం
రు. 508, పన్నులు అదనం



ఇప్పుడే హెచ్‌ఎమ్‌వి సఫారీ కొనండి
హిస్ మాస్టర్స్ వాయిస్
GC 761DR

రేడియో

ఆదివారం జూన్ 17

శక 1895 జ్యేష్ఠ 27

హైదరాబాద్ ఎ. 405.4 మీ

ఉదయం: 6—00 వందేమాతరం 6—04 మంగళ ధ్వని కార్యక్రమ వివరణ 6—10 భక్తిరంజని 6—45 వార్తలు 7—04 కార్యక్రమ వివరణ 7—15 ఆమరవాణి 7—30 లలిత గీతం, 7—40 ప్రాంతీయవార్తలు 7—45 చిత్రసీమ 8—20 స్మృతివిహారి 8—30 సూరిశెట్టి పద్మనాభరావు 9—50 లలితసంగీతం, మధ్యాహ్నం 12—40 కార్మికుల కార్యక్రమము 1—10 చిత్రసీమ, 1—30 రంగవల్లి, 2—10 బాల వినోదం, 3—05 రామచరితమానస్, రూపకం, సాయంత్రం 5—30 ఎస్. ఎల్. ఎన్. శాస్త్రి: వయొలిన్ 5—55 సుఖసంసారం, 6—05 ప్రాంతీయవార్తలు 6—25 ప్రసార విశేషాలు 6—30 గ్రామసీమలు 6—55 సేద్యసమాచారం 7—00 అనగ అనగ కథానిక, 7—15 ఇల్లు వాకిలి, 7—45 చిత్రసీమ, 8—00 స్వతంత్రభోజనం, మరొకసారి ప్రసంగం, 8—10 ఆమాసపు పాట, 8—15 చిత్రసీమ, 8—30 సరసవినోదిని—సమస్యాపూరణం, 8—45 లలితసంగీతం 9—15 స్వరాజ్యమే నాజన్మహక్కు, 9—30 జానపద గేయాలు 9—40 రాగం, తాళం, పల్లవి 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ 457.1 మీ

ఉదయం 5—50: వందేమాతరం శుభోదయం ప్రసారవిశేషాలు 6—04 భక్తిరంజని 7—04 ప్రసారవిశేషాలు, 7—15 అమరవాణి, 7—30 సుబడ్డ సంగీత్, 7—40 ప్రాంతీయవార్తలు, 8—20 బొమ్మరిల్లు, 11—45 కల్పలత 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 పసిడిపంటలు, 1—20 చిత్రతరంగిణి, 1—30 రంగవల్లి, 2—10 అద్దాలలలితా దేవి 3—05 నాటిక (హైదరాబాద్‌నుండి రిలే) సాయంత్రం 5—30 హైదరాబాద్ రిలే 5—50 సుఖసంసారం 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 స్థానిక ప్రకటనలు 6—20 వాసిగువిజయం బుర్రకథ 6—50 కబుర్లు 6—55 సేద్యసమాచారం, 7—00 రసమాధురి, 7—15 సంటసీమలు 7—45 యువ భారతి, 8—30 సరసవినోదిని సమస్యాపూరణం, 9—30 జానపద గేయాలు, 9—45 రాగం, తానం, పల్లవి 10—3, ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ.

ఉదయం :5—55 వందేమాతరం మంగళధ్వని, 6—04 కురళముదం 6—10 తమిళ్ప్పాడల్‌గళ్ 6—35 సంగీతామృతం, ఎస్. ఎల్. వసంతకుమారి 7—00 తమిళ్ మనం ఇన్నిసైపాడల్‌గళ్ 7—25 వాద్యసంగీతం 7—45 ఎస్. ఆర్. డి. ముత్తుకృష్ణన్ ఎస్. ఆర్. డి. వైద్యనాథన్: నాదస్వరం, 9—30 ముంబకోణం వి. ఆర్ సుబ్రహ్మణ్యం 10—04 టి. ఎ. చిదంబరనాథన్: వయొలిన్ మధ్యాహ్నం 12—50 మెల్లిసై: ఎస్. బాల మురళీకృష్ణ, 3—04 నాటక తమిళం) 5—04 ముడికొండాన్ వి. ఆర్. సుబ్రహ్మణ్యం 6—05 చిత్రగానం, 7—00 చిత్రగానం 8—04 ఇన్నిసై ఎన్. వి. కిట్టప్ప, 8—15 ప్రేమదాసవాణి, 8—45 వాద్యసంగీతం 9—15 ఎన్. జ్ఞానస్కందన్ 10—30 హిందూస్థానీ సంగీతం.

మద్రాసు-బి 211.3 మీ.

ఉదయం : 6—55 వందేమాతరం మంగళధ్వని 7—05 తె.వా. 7—45 సంగీతసుంజరి, ముసిరి సుబ్రహ్మణ్య అయ్యర్ మధ్యాహ్నం 12—30 తె.వా. 1—30 వినోదసంగీతం సంక్షిప్త శబ్దచిత్రం, సా: 4—13 కార్యక్రమ వివరణ, 6—30, హేమరాగమాలిక, 7—05 తె.వా., 11—00 ప్రసార సమాప్తి

శ్రేష్ఠమైన వానినే యెన్నుకోండి
టెక్స్‌మో
మోటారు పంపుసెట్లు
మోనోబ్లాకు సెట్లు



టెక్స్‌మో ఇండస్ట్రీస్
జి. యస్. మిల్స్. పోస్టు, కోయంబత్తూరు-11
UGX-T-476TEL
బ్రాంచీలు: 5, పార్కురోడ్డు, విజయవాడ.
3-4-129, హిల్‌స్ట్రీట్, సికిందరాబాద్-3 (ఏ పి)

GSU-1153 TEL

ఇదుగో గుజరాత్ సేవింగ్ సర్టిఫికేట్ లాటరీతో ఎలా పోల్చవచ్చునో చూడండి!

లాటరీ	గుజరాత్ సేవింగ్ సర్టిఫికేట్
1. 1వ బహుమతి సాధారణంగా రూ. 1 లక్ష మాత్రమే.	1. మొదటి బహుమతి ప్రతి నెల రూ. 2½ లక్షలు (2వ బహుమతి రూ. 1 లక్ష మరియు ప్రతి నెలా వేరు మొత్తాలకు 14,000 బహుమతులకు పైగా ఉన్నాయి!)
2. మీరు బహుమతి గెలు పొందుటకు డ్రా జరుపబడిన నెలలో మాత్రమే ఒక్క సావకాశం.	2. మీరు కొనే ప్రతి గుజరాత్ సేవింగ్ సర్టిఫికేట్ 12 డ్రాలకు (అంటే బహుమతి గెలుపొందు 12 అవకాశాలు) అర్హత కలిగి యుంటుంది. 20 నెలలపాటు నెలకు మీరు ఒక సర్టిఫికేట్ కొంటే, బహుమతి పొందుటకు మీరు 240 అవకాశాలకు అర్హత కలిగియుంటారు.
3. ఒక సారి డ్రా జరుపబడి పూర్తి కాగానే, మీరు గెలువక పోతే మీ డబ్బు పోయినట్లే.	3. మీకు బహుమతి లభించనిచో, మీ సర్టిఫికేట్‌కు డబ్బు వాపసు పొందగల అర్హత ఉంటుంది.
4. లాటరీ దైవాధీనం, డబ్బును ఆదా చేయు మార్గం కాదు.	4. నేడు భారతదేశంలో గుజరాత్ సేవింగ్ సర్టిఫికేట్లు (15వ 'గరీబీ హఠావ్' గ్రూపు) ఒక్కటే (అట్టి తరగతి మరియు ప్రమాణంలో) అధిక ధనాన్ని గెలుపొందుటకు అలాంటి అవకాశాలను ఇవ్వ గల పద్ధతి మరియు ఆదా కూడా చేయు సాధనం.
5. ఒక లాటరీ టిక్కెట్టుతో మీకు మామూలుగా రూ. 1 ఖర్చు అవుతుంది.	5. మీరు గుజరాత్ సేవింగ్ సర్టిఫికేట్ కొన్న ప్రతి సారి మీకు 12 డ్రాలలో పాల్గొనే అర్హత కలుగుతుంది కనుక, ప్రతి డ్రాకు ఖర్చు మీకు 33 పైసలు సుమారు అవుతుంది. ఎలాగో చూడండి: ప్రతి సర్టిఫికేట్ మీకు రూ 10 అవుతుంది అందులో రూ. 6 పూర్తిగా తిరిగి వాపసు చేయబడుతుంది మీకు నష్టం రూ. 3 ప్రవేశ రుసుము మరియు రూ. 1 సర్వీసు ఛార్జి. అయినా, మీకు గెలుపొందుటకు 12 సావకాశాలు ఉన్నాయి. 400 పైసలు / 12 డ్రాలు = ప్రతి డ్రాకు 33 పైసలు. ఇంతేగాక, మీరు రూ. 143 ఖర్చు పెడితే రూ 120 వాపసు వచ్చు దానితో సహా, మీరు 20 సర్టిఫికేట్లు కొనగలరు. అలాంటి అప్పుడు, మీకు గెలు పొందుటకు 240 సావకాశాలు గలవు. ఖర్చు? ప్రతి డ్రాకు 9 పైసలు మాత్రమే. 2200 పైసలు / 240 డ్రాలు = ప్రతి డ్రాకు 9 పైసలు.

బహుమతులు! రూ. 2,59,95,000/- రెండు కోట్ల రూపాయలకు పైగా!

గుజరాత్ సేవింగ్ సర్టిఫికేట్లు (రిఫండబుల్)—డబ్బు ఆదా చేయుటకు మరియు గొప్ప బహుమతులు గెలుచుటకు ఒక ఏకైక ప్రణాళిక!

ఉచిత పుస్తకం కోసం నేడే మాకు ఈ కూపను పంపండి!

నాకు 15వ 'గరీబీ హఠావ్' ప్రణాళికలో చాలా అభిరుచి ఉంది. గుజరాత్ సేవింగ్ సర్టిఫికేట్లను గూర్చి వివరాలుగల దయచేసి నాకు ఉచిత పుస్తకం పంపండి.

పేరు ____________________

అడ్రసు ____________________

GSU
గుజరాత్ సేవింగ్ యూనిట్ ప్రైవేట్ లిమిటెడ్
హెడ్ ఆఫీసు: 98, ప్రిన్సెస్ స్ట్రీట్, బొంబాయి-400002.
టె. ఫో. 252513, 311873.
గ్రామ్సు: GUJRATUNIT బొంబాయి-400002.

మొదటి డ్రా 1 జూలై 1973 న

వెంకటేశ్వర కళామందిర్, పార్వతీపురం

ప్రారంభోత్సవ శుభ సందర్భంలో మా అధునాతన చిత్ర ప్రదర్శన శాలలో ఎల్లప్పుడూ విజయవంతమైన చిత్రాలు ప్రదర్శించాలని నిండు హృదయాలతో మా శుభాకాంక్షలు అందజేస్తున్నాము.

అతి త్వరలో

మా సరికొత్త మహిమాన్విత పౌరాణిక చిత్రం

"శ్రీ కనకదుర్గ మహిమ"

అన్నపూర్ణ ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్, ఫోను : 72313

నాగాలాండ్ స్టేట్ లాటరీ

4వ డ్రా 17-8-73

త్వరలోనే టిక్కెట్ల అమ్మకం.

ఏజంట్లకు ఆకర్షణీయమైన షరతులు. ఏజన్సీకి వెన్వెంటనే దరఖాస్తు చెయ్యండి

డైరెక్టర్,

నాగాలాండ్ స్టేట్ లాటరీ

కోహిమా (నాగాలాండ్)

కుటుంబ నియంత్రణ వ్యతిరేక ప్రచారం:

ఖాదిల్కర్ హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 14: దేశంలోని మొత్తం జనాభా లేదా జనాభా రగ్గకుండా వుండడానికి, లేదా దానిని హెచ్చించే నిమిత్తం ఎక్కువ సంతానాన్ని కలిగి వుండాలని కొన్ని వర్గాలలో జరుగుతున్న ప్రచారాన్ని కేంద్ర ఆరోగ్య, కుటుంబ నియంత్రణల శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్ విమర్శించారు.

జాతీయ వనరులలో తగినంత పెరుగుదల లేకుండా, జనాభా మాత్రం అధికమైనట్లయితే అది ఒక్క వితాన్నే కాక, మొత్తం జనాభాకే నష్టం కల్గించగలదని ఆయన అన్నారు.

జోద్‌పూర్, జూన్ 15: జోద్‌పూర్‌కు సమీపంలోని కళ్యాణ సరస్సులో మందుగుండు, యుద్ధ ప్రేలుడు పదార్థాలు గల ఆరు పెట్టెలను పోలీసులు యిటీవల కనుగొన్నారు.

డాక్టరు అప్పాదురైకి నౌరోజీ బహుమతి

న్యూఢిల్లీ, జూన్ 13 రాజకీయ శాస్త్రంలో గణనీయమైన కృషి చేసినందుకు 1973వ సంవత్సరానికి దాదాభాయ్ నౌరోజీ స్మారక బహుమతి డా. ఎ. అప్పాదురైకి లభించింది.

డాక్టర్ అప్పాదురై (70) ప్రపంచ వ్యవహారాల భారతీయ సంస్థకు వ్యవస్థాపక కార్యదర్శిగా, న్యూఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో గౌరవ ప్రొఫెసర్‌గా ఉన్నారు.

సాలిగూడువంటి సంఘంలో సాహసికులు సహృదయులు ఉంటారని, ఉన్నారని నిరూపించిన యువకుడు!

సురేష్ మూవీస్

జీవనతరంగాలు

చూడండి!

నిర్మాత: డి.రామానాయుడు

దర్శకత్వం: తాతినేని రామారావు

NVKR నవయుగ

30 వ. రోజు

శ్రీధర్ ప్రొడక్షన్స్ సమర్పించు

జీవితం

నిర్మాతలు: సూర్యచంద్రరావు. గిరిబాబు

దర్శకత్వం: కె.యస్.ప్రకాశరావు

సంగీతం: రమేష్‌నాయుడు



LAKSHMI PUBS

సార్కస్ట్రిబ్యూటర్లు లక్ష్మీ కంబైన్స్

లక్ష్మీ ఫిలింస్ రిలీజ్

నేడే ప్రారంభోత్సవం! 16 జూన్ 1973

వెంకటేశ్వర కళామందిర్

పార్వతీపురం [శ్రీకాకుళం జిల్లా]

NAVRANG

శ్రీ కొటికలపూడి వెంకటేశ్వరరావు

శ్రీ వెంకటేశ్వరరావుగారు పాలకొల్లు వాస్తవ్యులు. చిన్ననాటినుండి వాణిజ్య రంగములో కృషిచేసి, 1944 లో హోల్ సేల్ సిగరెట్ల వ్యాపారము ప్రారంభించి, తరువాత వజీర్ సుల్తాన్ టుబాకో కంపెనీ డిస్ట్రిబ్యూటరుగా వ్యవహరిస్తూ, 1947 వ సం॥లో మూడు టూరింగ్ సినిమా హాలులు నడుపుతూ, లీజుకు ఇస్తూ సినిమా రంగంలో ప్రవేశించారు. టూరింగు సినిమా పాలకొల్లులో నిర్మించి శ్రీ సుందర్‌లాల్ నహతాగారి సహకారంతో చంద్రలేఖ చిత్రాన్ని అన్ని ముఖ్య కేంద్రములతోపాటు రిలీజుచేసి రికార్డును సృష్టించారు. తరువాత సంసారం చిత్రాన్ని కూడా ఏ క్లాసు సెంటర్లతోపాటు ప్రదర్శించారు. విజయా పిక్చర్సువారి సహకారంతో పాతాళభైరవి టూరింగు సినిమాలో ప్రదర్శించారు. ఆనాడు తాడేపల్లిగూడెంలో కూడా టూరింగ్ థియేటర్ నిర్మించి పూర్ణా పిక్చర్స్ వ్యవస్థాపకులు స్వర్గీయ మంగరాజుగారి సహకారంతో—ఈనాడు వారి కుమారుడు శ్రీ కామరాజుగారి సహకారంతో మంచి చిత్రము లెన్నో ప్రదర్శించారు. తాడేపల్లిగూడెంలో కూడా టూరింగు సినిమాను నిర్మించి టూరింగ్ సినిమా రూల్సు రిలాక్స్ చేయించి, బొబ్బిలి కుమార రాజాగారిచే బొబ్బిలిలో థియేటరు ప్రారంభోత్సవం చేయించి నవయుగ ఫిలింస్ ఆనాటి జనరల్ మేనేజరు శ్రీ॥ శే॥ ధరణీప్రగడ విశ్వనాధ శర్మగారి ప్రోత్సాహముతో, నవయుగ ఫిలింస్‌వారి సహకారంతో ఉత్తమ చిత్రాలను ప్రదర్శించారు.



ప్రొప్రయిటర్: నూతన థియేటర్

వెంకటేశ్వర కళామందిర్

పార్వతీపురం

నవరత్న టాకీస్

పార్వతీపురం

టూరిస్టు హోం ఇన్ వెంకటేశ్వర ఎస్టేటు, పాలకొల్లు వజీర్ సుల్తాన్ టుబాకో కంపెనీ లిమిటెడ్. డిస్ట్రిబ్యూటర్, పాలకొల్లు.

పాలకొల్లులో రూల్స్ రిలాక్స్ చేయించి నవయుగ ఫిలింస్ వారి

మొదటిరాత్రినుండి అవారా వరకు ఎన్నో మంచి చిత్రాలను టూరింగ్ సినిమాలో ప్రదర్శించి, వారి సహకారంతో 1952 సం॥లో పర్మనెంటు థియేటర్ చేపటి పాలకొల్లులో రత్నం టాకీస్, లీలా మహల్, పార్వతీపురంలో నవరత్న టాకీస్‌లను నడిపి నవయుగ వారి రోజులు మూడాయి, హరిశ్చంద్ర అర్థశత శతదినోత్సవాలు జరిపి, నటసామ్రాట్ పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు, వహీదా రహ్మాన్, ఎస్. వి. రంగారావు, లక్ష్మీరాజ్యం గార్లను సన్మానించి వహీదారహ్మాన్ నృత్య ప్రదర్శనం ఏర్పాటుచేసి వారిని సన్మానించారు.

పార్వతీపురం నవరత్న టాకీస్ లక్ష్మీఫిలింస్ వారి సహకారంతో నడుపుతూ ఈ నూతన థియేటరును నిర్మించారు. ఈ సందర్భములో ఇతర డిస్ట్రిబ్యూటర్లు యిచ్చిన సహకారం ప్రశంసనీయము — పాలకొల్లులో కూడా త్వరలో కొత్త థియేటరును నిర్మిస్తారని ఆశిస్తున్నాము.

ప్రారంభకులు :

శ్రీ పి. చంద్రశేఖరరావు

నవయుగ ఫిలింస్

స్విచ్ ఆన్:

శ్రీ కె. జయదేవ్

లక్ష్మీ కంబైన్స్.



సభాధ్యక్షులు :

శ్రీ చలం

నటుడు, నిర్మాత.

పార్వతీపురం సిని ప్రేక్షకులకు కన్నుల పండుగ



ప్రారంభ చిత్రం:

చలం సమర్పించు

దేవుడమ్మ

థియేటర్ నిర్మాణంలో మాతో సహకరించిన వీరందరికీ మా కృతజ్ఞతాభివందనాలు

ప్రొజెక్టర్స్ వెస్టెక్స్ సౌండ్ సిస్టమ్ (సినిరమ ప్రై. లి. బొంబాయి)

కార్పెంటరీ రాడ్ బెండింగ్: చింతాడ బంగారయ్య పార్వతీపురం.

తాపీ మేస్త్రీలు: సుంకు అబ్బాయి పాలకొల్లు, వసంతుల కాశయ్య, పార్వతీపురం.

రూఫింగ్ : వంశా సత్యనారాయణ పాలకొల్లు

సీలింగ్ : ఎ. పాపారావు, పాలకొల్లు.

వైరింగ్ : కె సిహెచ్. పాడి, పార్వతీపురం.

ఫిటింగు : బాబా అండ్ సన్స్, సికింద్రాబాదు.

వెల్డింగ్‌వర్క్సు: శ్రీరామా ఇండస్ట్రీస్ అండ్ వెల్డింగ్ వర్క్సు పార్వతీపురం

శిల్పాలు : ఎస్. సుబ్బారావు మద్రాస్.

డ్రాప్ కర్టెన్: పుండూరి లక్ష్మయ్య విజయవాడ

పెయింటర్సు కృష్ణా అండ్ బ్రదర్స్, పాలకొల్లు

Printed and Published by MADA BHUSHI KRISHNASWAMI on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. H-6



నాణ్యతకు,
మన్నికకు
JANCHE
WICK STOVE
Janche Industries
MADURAI-11
వివరములకు :
ది ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్, విజయవాడ - 10.

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి : 38 సంచిక : 158 విజయవాడ 17-6-1973 ఆదివారం 12 పేజీలు 18 పైసలు

ఆరోగ్యమే మహాభాగ్యము
అట్టిదానిని ఆయుర్వేదౌషధములు సేవించుటవలన పొందవచ్చును.
ఆయుర్వేదౌషధములు
శాస్త్రీయముగా తయారుచేయు సంస్థ
వెంకటేశ్వర ఆయుర్వేద నిలయము
చింతలూరు, ఆలమూరు పోస్టు, తూర్పుగోదావరి జిల్లా.
ఆంధ్రదేశమందంతటను బ్రాంచీలు, ఏజన్సీలు కలవు.

డి. ఎమ్. కె. పార్టీ 'ప్రక్షాళన'కు ఆరు సూత్రాల కార్యక్రమం

ప్రజా ప్రతినిధులు పార్టీ పదవుల నుంచి వైదొలగాలని జనరల్ కౌన్సిల్ ఆదేశం

మద్రాసు, జూన్ 16:

తమిళనాడులో అధికారంలో గల ద్రవిడ మున్నేట్ర కళగంను అపఖ్యాతి పాలుచేసే ప్రతిపక్షాల ప్రచారాన్ని ప్రతిఘటించి, పార్టీని శక్తివంత మైన సంస్థగా పునరుజ్జీవింపచేయడానికి పార్టీ జనరల్ కౌన్సిల్ నేడు ఆరు సూత్రాల కార్యక్రమాన్ని రూపొందించింది. డి. యం. కె. జిల్లా శాఖల కార్యదర్శులుగా కూడా వుంటున్న పార్టీ యం. పి. లు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులంతా పార్టీలోని తమ పదవులకు రాజీనామా చేయాలని ఈ ఆరుసూత్రాల కార్యక్రమంలో ఆదేశించారు.

ఈ ఆదేశం ఫలితంగా కనీసం ఏడు జిల్లాల పార్టీ కార్యదర్శులు (మద్రాసు, మధురై, రామనాథపురం, ఉత్తర, దక్షిణ ఆర్కాటు సేలం, కోయంబత్తూరు) శాసనసభ్యులో, శాసన మండలి సభ్యులో అయినందున వారు పార్టీలో పద వుల నుంచి నిష్క్రమించవలసి వుంటుంది.

ద్రవిడ మున్నేట్ర కళగం విధాన నిర్ణాయ సంస్థ అయిన జనరల్ కౌన్సిల్ దిండిగల్ ఉప ఎన్నికలో పార్టీ పరాజయానంతరం ప్రప్రథమంగా నేటి ఉదయం ఇక్కడ సమా వేశమై ఈ నిర్ణయం గైకొన్నది.

రెండు రోజులు జరిగే జనరల్ కౌన్సిల్ సమావేశంలో నేటి ఉదయం 5 గంటల సుదీర్ఘ చర్చల పిమ్మట పార్టీని పటిష్టవంతం చేసే చర్యలను గురించి చర్చించారు.

దిండిగల్ ఉప ఎన్నికలో పార్టీ ఓటమికి గల కారణాలను గురించి కూడా చర్చించారు.

పార్టీని పటిష్టవంతం చేయడానికి జనరల్ కౌన్సిల్ పార్టీ కార్యవర్గ సభ్యులకు ఈ క్రింది ఆరు సూత్రాలతో కార్యక్రమాన్ని ఆమోదించింది

1. డి. ఎం. కె. పార్టీలో ప్రత్యక్షంగా పరోక్షంగానైనా, బాధ్యతాయుతమైన పదవు లలో వున్నవారు, నామినేటు అయిన పదవులకు అన్ని ప్రజాహిత సంస్థలలో పదవులనుంచి వైదొలగి ఆ పదవులలో కొత్త వారికి అవకాశ మివ్వాలి.

2. పార్టీలో బాధ్యతాయుతమైన పదవు లలో వున్న డి. ఎం. కె. వారు ప్రజాహిత కార్యక్రమాల విషయంలో తప్ప అధికారులను కలుసుకోరాదు. దీనిని ఎవరైనా ఉల్లంఘిస్తే ఆ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలి.

3. బాధ్యతాయుత పదవులలో వుండి ప్రభు త్వం నుండి ఉచితంగా భూములు పొందిన డి. ఎం. కె. వారు ఆ భూములను వెంటనే ప్రభు త్వానికి అప్పగించాలి. (ముఖ్యమంత్రి విజ్ఞ ప్తిపై ఇప్పటికే పోరా మంది ఇలా చేశారు)

4. ఎరువులు, సంచదార, కిరసిన్, ఆహార పదార్థాలవంటి నిత్యావసర వస్తువులు ప్రజలకు అక్రమంగా పంపిణీ చేయడంలో డి. ఎం. కె. వారు ప్రభుత్వంతో పూర్తిగా సహకరించాలి.

5. డి. ఎం. కె. ను కించపరిచే నిమర్శలను ప్రతిఘటించడానికి విస్తృత స్థాయిలో శాయ శక్తులా ప్రచారం సాగించాలి.

6. పార్టీలో ఇప్పటివలె ఇద్దరు సహాయ కార్యదర్శులు కాక ఏడుగురు సహాయ కార్య దర్శులుండాలి. ఏ మంత్రి ఆ పదవులలో వుండరాదు. ఈ ఏడుగురు సహాయకార్యదర్శులు ఏడు వేర్వేరు విభాగాలు చూస్తూవుంటారు.

ఈ ఏడుగురు సహాయ కార్యదర్శులకు నామినేట్ చేసే అధికారాన్ని పార్టీ అధ్యక్షునికి ప్రధాన కార్యదర్శికి ఇచ్చారు.

నేటి సమావేశం వివరాలను ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి విలేఖరులకు తెలిపారు.

మధ్యనిషేధ సమస్యగురించి కూడా జనరల్ కౌన్సిల్ చర్చించినట్లు, రేపు ఒక నిర్ణయం గైకొనబడగలదని ముఖ్యమంత్రి తెలిపారు.

స్వర్గీయ మోహన్ కుమారమంగళం గుర్నాంసింగ్, బాలదండాయుధంల మృతిపట్ల జనరల్ కౌన్సిల్ ఆరంభంలో సంతాపం తెలిపింది. జనరల్ కౌన్సిల్ లోని మొత్తం 292 మంది సభ్యులలో 245 మంది నేటి సమావేశా నికి హాజరైనట్లు 115 మంది ప్రత్యేకాహ్వా నితులుగ వచ్చినట్లు శ్రీ కరుణానిధి చెప్పారు.

ఆరు సూత్రాల కార్యక్రమాన్ని ఆమోదించ డానికి ముందు చర్చ కొంత తీవ్రస్థాయిలో జరిగింది.

విలేఖరుల సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి, ముఖ్యమంత్రి శ్రీ వి. ఆర్. నెడుం జెళియన్ కూడాపాల్గొన్నారు.

పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల పదవి

మిగతా 2 వ పేజీలో

జరూసలెంలో 'ఛంజెబ్' సృష్టి

జరూసలెం జూన్ 16: జరూసలెం జంతు ప్రదర్శన శాలలో ఒక గాడిద, పంగజిబ్రాల సంయోగం వల్ల "ఛంజెబ్" అనే వింతజంతువు సృష్టించబడింది. ఆ జంతువుకు తల్లిపోలిక గల కాళ్ళు రాగా మిగిలిన శరీరమంతా తండ్రి పోలికతో ఉంది.

49 మాటలుగల లింకన్ ఆత్మకథకు 16,000 డాలర్ల మూల్యం

ఫిలడెల్ఫియా, జూన్ 16: అబ్రహాం లింకన్ అధ్యక్షుడు కాకముందు వ్రాసిన 49 మాటలు గల ఆత్మకథను ఫిలడెల్ఫియాలో జరిగిన వేలంలో 16,000 డాలర్లకు కొన్నారు. బోస్టన్ లో అపురూప మైన పుస్తకాల విక్రేత ఈ వేలం పాడారు.

ఉపరాష్ట్రపతి ఢిల్లీ పయనం

బొంబాయి జూన్ 16: ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్, భారత వైమానికదళా నికి చెందిన ఒక ప్రత్యేక విమానంలో నేటి ఉదయం ఢిల్లీకి వెళ్ళారు.

జిల్లా మున్సిఫ్ పదవులకు ఎన్నికలో లోపాలు

రిట్ పిటీషన్ పై సుప్రీంకోర్టు ఆదేశం

హైదరాబాద్ జూన్ 16: జిల్లా మున్సిఫ్ పదవులకు జరిగిన పరీక్షల్లో అభ్యర్థులు ప్రశ్నల పత్రాలకు వ్రాసిన జవాబుల పత్రాలను సీలు వేసి ఉంచవలసిందని సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర సర్వీస్ కమిషన్ కు బంధ వారం నాడు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలు స్తున్నది. వ్రాతపరీక్షలలో కృతార్థులుగాని నెల్లూరుజిల్లా ప్రిన్సిపల్ మున్సిఫ్ శ్రీ ఆర్.సి. నరసింహులు మరికొందరు అభ్యర్థులు దాఖలు చేసుకొన్న రిట్ పిటీషన్లను విచారించి తిరిగి ఉత్తర్వులు జారీ చేసేవరకు జవాబుల పత్రా లను సీలువేసి ఉంచాలని సుప్రీంకోర్టు ఆదే శించింది.

గత అక్టోబరు నెలలో 130 జిల్లామున్సిఫ్ పదవులకు అభ్యర్థుల ఎన్నిక నిమిత్తం పరీక్ష లను నిర్వహించారు. వ్రాత పరీక్షలో నెగ్గిన వారిపేర్లను ప్రకటించారు. తరువాత ఇంట ర్వ్యూలు కూడా పూర్తి అయినవి. తుది ఉత్త ర్వులు జారీ అయ్యేవరకు ఇంటర్వ్యూలో నెగ్గిన వారి పేర్లను ప్రకటించరాదని సుప్రీంకోర్టు ఆదేశించింది.

పరీక్షలలో 140 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూ చేయడానికి వీలులేనంతగా తక్కువ మార్కులు వచ్చినప్పటికీ తిరిగి జవాబుల పరి శీలనకు సర్వీసు కమిషన్ నిర్ణయించిందని పిటిష నర్లు ఆరోపించారు. సర్వీస్ కమిషన్ పరీక్షలలో ఒక సారి వ్రాసిన జవాబులను తిరిగి పరీక్షించే పద్ధతి లేదని ఇది రాజ్యాంగవిరుద్ధమని పిటిష నర్లు పేర్కొన్నారు.

శ్రీవాణీ నికేతన్
మాచవరం, విజయవాడ-2, ఫోన్: 77873, 75229

ఇంటర్మీడియేట్, పదవ తరగతి, 7వ తరగతి, మెట్రిక్ మరియు ప్రీ మెట్రిక్ తరగతులకు తర్ఫీదు ఇవ్వబడును

పున:ప్రారంభము: 18-6-1973

విద్యతోపాటు క్రమశిక్షణయందుకూడా మన్ననలను పొందిన రిటైర్డు హెడ్మాస్టర్లను కల్గిన ఏకైక సంస్థ:

హాస్టలు వసతి ! లేబరేటరీ !!

ప్రిన్సిపాల్ : టి. రంగనాథం, బి. ఎ., బి. ఇడి.,
Retired Headmaster of Gandhiji Municipal Higher Secondary School, Vijayawada.

అనుబంధ సంస్థ

శ్రీవాణీ బాలవిద్యాలయము
మాచవరం, విజయవాడ-2, ఫోన్: 73258

కిండర్ గార్టెన్ 1, 2, 3, 4 5 తరగతులకు శిక్షణ యివ్వబడును.

పున:ప్రారంభము: 18-6-1973

హాస్టలు వసతి ! బసు సౌకర్యము !!

మేనేజింగ్ డైరెక్టర్: యస్. సీతారామమ్మ బి.ఎ., యల్. టి.,
(Retired Regional Deputy Director of Public Instruction)

గమనిక : సెకెండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల నుంచి 1—7—73 వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1973-74 కి రు. 3 కోట్లతో గృహనిర్మాణ ప్రణాళిక

రాష్ట్ర హౌసింగ్ బోర్డు సిద్ధపర్చిందని చైర్మన్ శ్రీ లోకనాథం వెల్లడి

విశాఖపట్నం జూన్ 16: 1973–74 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు రు. 3 కోట్ల వ్యయంతో ఒక గృహ నిర్మాణ ప్రణాళికను సిద్ధపరిచిందని ఆ బోర్డు చైర్మన్ శ్రీ ఎం. లోకనాథం నేడిక్కడ పత్రికా విలేఖరులతో మాటాడుతూ చెప్పారు. ఈమొత్తంలో హౌసింగ్ అర్బన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ రు. 80 లక్షలు, జీవిత భీమాసంస్థ రు. 1 కోటి, మిగతాది హౌసింగ్ బోర్డు నిధులనుండి ఏర్పాటు చేయ బడతాయని ఆయన చెప్పారు.

1974–75 సంవత్సరానికి కోట్ల రు. 5 కోట్లతో ఒక ప్రణాళికను ఏర్పాటు చేయదలచిందని హౌసింగ్ శాఖ మంత్రుల మహాసభ జూలై 5, 6, 7 తేదీలలో శ్రీనగర్ లో జరుగుతుందని ఆ మహాసభలో భవిష్యత్ కార్యక్రమాన్ని గురించి పరిశీలించడం జరుగు తుందని శ్రీ లోకనాథం చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు తొలుత తన కార్యకలాపాలను హైదరాబాద్ కు నిర్ణ యించినప్పటికీ ఇటీవల 14 జిల్లాలకు వాటిని విస్తరించిందని, మిగిలిన 7 జిల్లా లకు కూడా ఈ సంవత్సరం విస్తరింపచేయడం జరుగుతుందని ఇంతవరకు హౌసింగ్ బోర్డు దాదాపు 6 వేల గృహాలను నిర్మించినదని శ్రీ లోకనాథం చెప్పారు.

హైదరాబాద్ తరువాత విశాఖపట్నంలో గృహాల కొరత ఏర్పడింది విశాఖపట్నంలోనేనని శ్రీ లోకనాథం చెప్పారు.

శ్రీ లోకనాథం జూన్ 15 వ తేదీన మున్సిపల్ చైర్మన్ శ్రీ జి వి. రమణ ఇతర మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి పట్ట ణంలో పర్యటించి కలెక్టర్ శ్రీ ఎస్. ఎన్ ఆచంట టవున్ ప్లానింగ్ ట్రస్టు చైర్మన్ లతో చర్చలు జరిపారు.

బలహీనవర్గాల ప్రజలకు గృహవసతిని కల్పించడానికి హౌసింగ్ బోర్డు నిమగ్నమై ఉన్నదని శ్రీ లోకనాథం చెప్పారు. లాటరీ పద్ధతిలో రు. 5 లక్షలతో మొదటి దశక్రింద 24 గృహాలను కట్టడానికి బోర్డు సిద్ధంగా ఉన్నదనికూడా ఆయన చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు విక్రయించే ఒక్కొక్క గృహం రు. 10 వేల నుండి రు 25 వేల వరకు ఖరీదు అవుతుందని ఆయన అన్నారు. స్థానిక ఎన్. జి. ఓ. ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కూడ నేడు శ్రీ లోకనాథాన్ని కలుసు కున్నారు. (ఏ. పి.)

కృష్ణాజిల్లా గ్రామాలలో అగ్ని ప్రమాదాలు

విజయవాడ, జూన్ 16: విజయవాడ పరిసర ప్రాంతాలలో వున్న రాయనపాడు, తాడేపల్లి, పాయకాపురం, కనుమూరు గ్రామాలలో నేటి ఉదయం పెద్ద అగ్ని ప్రమాదాలు సంభ వించి భారీ ఎత్తున నష్టం కలిగింది.

గతనాలుగురోజులుగా ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటున్నది. దానికి తోడు ఉదయంనుండి సాయంత్రం వరకు పెను గాలి వీస్తున్నది. పెద్ద ఎత్తున అగ్ని ప్రమాదాలు జరగడానికి పెనుగాలి కారణమని భావిస్తున్నారు. కృష్ణా జిల్లాలో గత రెండు రోజులుగా అగ్ని ప్రమా దాలు సంభవిస్తున్నవి.

కనుమూరులో

గుడివాడ, జూన్ 16: ఇక్కడకు 14 మైళ్ళ దూరంలోగల కనుమూరులో 35 పూరిళ్లు ఒక పెంకుటిల్లు 10 గడ్డివాములు అగ్నిప్రమాదంలో దగ్ధమయ్యాయి.

ఇక్కడికి 6 మైళ్ళలోగల పింజరంపాడు లో సంభవించిన మరొక అగ్నిప్రమాదంలో 100 పూరిళ్లు పూర్తిగా కాలిపోయినవి. కొంతధాన్యం కూడా నష్టమయింది.

పెదతుమ్మిడి కొయ్యగూరపాడు గ్రామా లలో కూడా అగ్నిప్రమాదాలు జరిగినట్లు. ఇక్క డకు వార్తలు చేరాయి. ఇక్కడనున్న రెండు ఫైర్ ఇంజన్లు కనుమూరు పింజరంపాడులలో అగ్ని ఎల్లారుస్తున్నందున ఇక్కడి నుండి ఫైర్ ఇంజను పంపలేకపోయారు.

మోదుమూడిలో

అవనిగడ్డ, జూన్ 16: కృష్ణాజిల్లా, అవనిగడ్డ పంచాయతీ సమితిలోని మోదుమూడి గ్రామంలో జూన్ 14 న జరిగిన అగ్నిప్రమా దంలో 17 ఇళ్ళు, 5 పశువులపాకలు 6 గడ్డి వాములు దగ్ధమయ్యాయి. మొత్తం రు 40 వేల విలువగల ఆస్తి ఈ ప్రమాదంలో నష్ట మైనట్లు అంచనాగా తెలుస్తున్నది.

అవనిగడ్డ తహశీల్దారు శ్రీ వి. ఎల్. నారా

మిగతా 2 వ పేజీలో

పశ్చిమాసియాకు ఆయుధాల సరఫరాపై ఆంక్షలు

నిక్సన్, బ్రెజ్నెవ్ చర్చించే సూచన

బీరూట్ జూన్ 16: ప్రెసిడెంట్ నిక్సన్ సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు బ్రెజ్నెవ్ సంభాషణలలో పశ్చిమాసియా దేశా లకు ఆయుధాల సరఫరాపై ఆంక్షలు గురించి ప్రస్తావన రాగలదని అరబ్ దౌత్యవర్గాల ద్వారా తెలియవచ్చింది. పశ్చిమాసియా ప్రాంత దేశాలకు ఆయు ధాలు సరఫరా చేసే దేశాలలో రష్యా అమెరి కాలు ముఖ్యమైనవి.

ఈ దేశాలకు ఆయుధాల సరఫరాపై ఒక పరిమితి విధించడానికి అమెరికా రష్యాలు అంగీకరించడానికి రావచ్చు.

నేపాల్ విమానాన్ని మళ్ళించిన దుండగులకై ఇంకా గాలింపు

డార్జిలింగ్, జూన్ 16: నేపాల్ విమా నాన్ని బలవంతంగా దారి మళ్ళించిన దుండ గుల కోసం డార్జిలింగ్ జిల్లా పోలీసులు భారీ యెత్తున గాలింపు చర్యలు ప్రారంభించారు. సిక్కిం, భూటాన్, నేపాల్ బీహార్ బాంగ్లాదేశ్ పరిసరాల్ని అంటిన అన్ని చెక్ పోస్టులలో జాగ్రత్త గాలింపు చర్యలు కొనసాగి స్తున్నారు.

పంటసూనెలకు ప్రత్యేక కార్పొరేషన్ కై ప్రతిపాదన

న్యూఢిల్లీ జూన్ 16: వచ్చే ఆగస్టులోగా వంట నూనెలకు ఒక ప్రత్యేక కార్పొరేషన్ ను నెలకొల్పాలని గుజరాత్ ఆహారమంత్రి శ్రీ వసంత్ మెహతా, నేడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నుద్దేశించి ఒక పత్రంలో కోరారు.

ఈ కార్పొరేషన్ను ప్రత్యేక పథకం క్రింద ఏర్పాటు చేయవలసి ఉన్నదని శ్రీ మెహతా విలేఖరులకు చెప్పారు.

అస్సాంలో వరద బీభత్సం: పెరుగుతున్న నదుల పొంగు

రక్షణ కార్యక్రమాల నిర్వహణకు సైనిక లక్షలు

షిల్లాంగ్ జూన్ 16: అస్సాంలోని ముఖ్య నదులన్నీ పొంగి ప్రవహిస్తుండగా రక్షణ కార్యక్రమాల నిర్వహణకై సైన్యం పిలిపించ బడింది. దిబ్రూగఢ్ వద్ద బ్రహ్మపుత్ర నీటి మట్టం ప్రమాదస్థితికి 45.72 సెంటి మీటర్ల పైన ఉంది. పదోలా టీ ఎస్టేట్, పెద్దనగర ప్రాంతమంతా జలమయమై పోయింది బురిడిహింగ్ నదికూడా పొంగి లోతట్టు ప్రాంతాలను జలమయం చేసింది. ఈ నది దిబ్రూగఢ్ జిల్లాలో యితర నదులతో కలిసి ప్రవహిస్తున్నది.

బ్రహ్మపుత్ర ప్రమాదస్థితిని దాటి యింకా పెరుగుతూనే ఉంది. లఖింపూర్ జిల్లా నుండి అందిన సమాచారం ప్రకారం దేమాజీ ప్రాంతంలో పరిస్థితి తీవ్రంగా ఉందని. ...

తీవ్రమైన వరదస్థితి దాటి యింకా పెరుగుతు న్నాయి. ఈ వ్యవసాయ ప్రధానమైన జిల్లా వరద దెబ్బకు పూర్తిగా గురైంది. అస్సాం ఎగువ ప్రాంతంతోబాటు దిగువ ప్రాంతంకూడా వరదలకు గురి అయింది. కేంద్ర వరద నిరోధక సంస్థ వారి సమాచారం ప్రకారం బ్రహ్మపుత్ర గంటకు 3 సెంటిమీటర్లు చొప్పున పెరుగుతోంది. ఉత్తర బెంగాల్ ప్రాంతంలోని నదులు కూడా వరదలకు గురై ప్రమాదస్థితికి దాటి వున్నాయని జల్పాయ్ గురిలో హెచ్చరిక చేశారు.

విదేశీయులతో వివాహ బంధానికి లిబియా ఆంక్షలు

ట్రిపోలి, జూన్ 16: ఒక లిబియా దేశస్తుడు సంపన్నకు లిబియా వారు కాని అరబ్ స్త్రీని వివాహమాడేందుకు యితడు తన సాంఘిక వ్యవహారాల మంత్రిత్వశాఖ అనుమతి తీసుకోవలసి ఉంటుంది. మంత్రి వర్గ నిర్ణయం ప్రకారం ఇంతకు పూర్వం వివాహం చేసుకొని లిబియన్ల పిల్లలు తలి వారు పిల్లలుండే భార్యలేని వారు. ... పరిస్థితి బాగా లేని వారికి ఎక్కువ యిచ్చే విషయంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చ రించింది. ఒక పర్మిట్ యిచ్చేందుకు ముందు జాగ్రత్తగా వారి సాంఘిక పరిస్థితులు గమ నించాలి. అనేక మంది కేవలం హాయిగా ముఖ్యంగా వీసాలు పొందేందుకు వివాహమాడు తారని మంత్రి వర్గం భావిస్తోంది.

సాగర్ ఆయకట్టు రైతుల సమస్యలు

ప్రభుత్వం తగుచర్యలు గైకొనగలదని శ్రీ రఘురామయ్య హామీ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

గుంటూరు, జూన్ 16: నాగార్జునసాగర్ ప్రాంతంలో వ్యవసాయదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి సాధ్యమైనంత తోడ్పడగలరని శ్రీ కె.వి. రఘు జూన్ 7, 8, తేదీలలో గుంటూరు జిల్లాలో పర్యటించిన కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలశాఖామంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేడు పెదకూరపాడు గ్రామంలో వెల్లడించారు.

శ్రీ రఘురామయ్య పెదకూరపాడు గ్రామ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి శంఖుస్థాపనచేశారు.

దేశంలో ఆహారోత్పత్తి, విద్యుత్ కొరతవలన చాలా రాష్ట్రాలలో కరువు ఏర్పడినదని, దీనివల్ల ప్రజలు నానా ఇబ్బందులకు గురి అయినారని, అందుచే ఈ సమయంలో ప్రజలు ఈ ఇక్కట్లను ఎదుర్కొంటున్నారని మంత్రి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఈ కరువు పరిస్థి తుల్లో చేయదగినంతటి సహాయం అన్నిరాష్ట్రాలకు చేస్తున్నదని ఆయన అన్నారు.

నాగార్జునసాగర్ ఆయకట్టుదారులు సమస్య లను గురించి తాను శ్రీ రఘురామయ్య తో చర్చించానని, రైతు ప్రతినిధులు వరంగా దరియు చేశానని, శ్రీ ... ఆ సమ స్యలను తీర్చడానికి ఆతుర్తగా యున్నారని శ్రీ రఘురామయ్య చెప్పారు.

శ్రీ తాడికొండ సంయుక్త రైతుల సంఘాధ్యక్షుడు శ్రీ ఫాదర్ ఆవులగుర్రవన ... రైతుల అత్త లిఫ్ట్ ఇరిగేషన్ పథకం కింద క్రింద రు. 2,60,000 లతో ... 3 లేక 4 గ్రామాల్లో నెయ్యి... నాగు ... ఈ పథకం ఈ వెలాఖరులోగాపూర్తి చేయ డ ... పూర్తి చేయడానికి గడువు పెంచి ... ఈ ఎత్తిపోతల పథకం... రైతులు, కూలీలు ఎక్కువ... ఉండునని ఆయన చెప్పారు.

ఈ ఎత్తిపోతల ఇరిగేషన్ పథకం పూర్తి చేయడానికి గడువు పెంచడానికి అధికారులతో సంప్రదిస్తానని, అప్పుడు కేంద్ర ప్రభుత్వం వారితో చర్చిస్తానని, దానిని గురించి ఆదుర్దాపడవద్దని శ్రీ రఘురామయ్య హామీ ఇచ్చారు.

ఈ సభకు శ్రీ గద్దె సత్యయ్య, ఎం. ఎల్. ఏ. అధ్యక్షత వహించారు.

తరువాత నిరుద్యోగులైన గ్రాడ్యుయేట్లు ఇచ్చిన విజ్ఞాపన పత్రానికి సమాధానమిస్తూ తాను నిరుద్యోగులతో మాట్లాడి పరిశీలించి ... చేసేవిధంగా చర్యలు తీసుకొనగలనని హామీ ఇచ్చారు. మంత్రితో ... వెంకట... గ్రామాలు సందర్శించారు.

అమరావతిలో ఆయన అమరేశ్వరస్వామి ఆల యంలో పూజ చేయించారు. అమరావతి వద్ద అమరావతి కళాశాల కార్యదర్శి శ్రీ జి. లక్ష్మయ్య మంత్రివర్యులకు స్వాగతం చెప్పారు.

మంత్రికిఅన్ని గ్రామాల్లోప్రజలు ఘన స్వాగతం యిచ్చారు.

మంత్రి వెంట ప్రముఖులు పుట్టుంబాక రాములు, ఎస్. కోటేశ్వరరావు గోగినేని కనకయ్య బచ్చు సుబ్బయ్య, పి. రంగా రావు, వెంకటేశ్వర్లు, దూపూరి వీరయ్య, తదితరులు పర్యటనలో పాల్గొన్నారు.

గుంటూరులో లాఠీచార్జి

గుంటూరు, జూన్ 16: హిందూకాలేజీ విద్యార్థులు నేటి ఉదయం యిక్కడ పోలీసు లపై రాళ్ళు రువ్వడంతో వారిని చెదరగొట్టు టానికి పోలీసులు స్వల్పంగా లాఠీచార్జి చేశారు.

శ్రీ రఘురామయ్య రాక సందర్భంగా కట్టించిన అహ్వాన బ్యానరును విద్యార్థులు తొలగించినట్లు తెలుస్తున్నది.

అయితే వారి ప్రయత్నాలను నిరోధించ డానికి పోలీసులు కలిగించు కొనడంతో విద్యార్థు లు వారిపైరాళ్ళు రువ్వారు. కాలేజీ ఆవరణలో ప్రవేశించి పిట్టు వీరు రాళ్ళు రువ్వుతూనే వున్నారు.

ఈ సంఘటన దృష్ట్యా హిందూ కళా శాలను నేడు మూసివేశారు. నగరంలోని మిగి లిన కాలేజీ స్కూళ్ళ మూసివేయాలని నిశ్చయించారు.

ఆంధ్ర ప్రభుత్వ ఉద్యమ నగర విభాగం యువజన సభ్యులు నగరంలో ఊరేగింపు జరిపారు.

ఈ వార్తతో విశాఖపట్నం కెం నాయుడు కళాశాల విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఈ ఆందోళన విద్యార్థులు ప్రయత్నించారు. ... చేశారు. ...

లాఠీచార్జీకి నిరసన

గుంటూరు, జూన్ 16: ఈ రోజు గుంటూరులో ఆంధ్ర ప్రభుత్వ ఉద్యమ సంఘం ... హిందూ కాలేజీ విద్యార్థులు కేంద్ర మంత్రి శ్రీ రఘురామయ్య రాకకు నిరసనగా గుంటూరు పట్టణంలో శాంతియుతంగా ... పోలీసులు కర్కశ ధ్యాసంతో ... విద్యార్థులను అభ్యాయకులను కళాశాల ఆవరణలో ప్రవేశించి లాఠీచార్జి జరి

(మిగతా 3 వ పేజీలో)

ఖరీఫ్ పంటకాలంలో బియ్యం టోకు వాణిజ్యం స్వాధీనానికి స్వస్తి?

గోధుమ సేకరణలో ఎదురైన చిక్కుల దృష్ట్యా ప్రత్యామ్నాయచర్యలగురించిప్రభుత్వయోచన

న్యూఢిల్లీ, జూన్ 16: రాబి పంటకాలంలో గోధుమ హోల్ సేల్ వాణిజ్యం స్వాధీనం ఫలితంగా ఎదురైన తీవ్ర ఇబ్బందుల దృష్ట్యా ప్రభుత్వం ఖరీఫ్ కాలంలో బియ్యం హోల్ సేల్ వాణిజ్యాన్ని స్వాధీనం చేసుకోడానికి సిద్ధ పడకపోవచ్చు.

ఈ సమస్యలోతు ప్రాంతాలు, బలహీనవర్గాల అవసరాలను తీర్చడానికి ఖరీఫ్ కాలంలో ధాన్య సేకరణను తీవ్రం చేయడానికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ విధానాలను కనుగొనవచ్చునని, విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

ఈ విషయమై మొన్న ముఖ్యమంత్రుల సమావేశంలో ఎట్టి నిర్ణయం గైకొనకున్నా ఈ సమస్య విషయంలో సమగ్రంగా ఆలోచ ించాలని కొందరు ముఖ్యమంత్రులు ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రే సూచించినట్లు తెలుస్తున్నది.

ఇట్టి విషయాలలో ప్రభుత్వం కేవలం సిద్ధాంతాల పరిధిలో కట్టుబడి వుండరాదని శ్రీ రే అన్నారు. బియ్యం టోకు వాణిజ్యం స్వాధీ నాన్ని కోరుతున్న ముఖ్యమంత్రులు వాస్తవ దృక్పథంతో వ్యవహరించాలని ఆయన కోరి నట్లు తెలుస్తున్నది.

గోధుమ కొనుగోలు విషయంలో గుత్త వ్యాపారం తొలగించి అవలంభించినా ఈ ఏడాది సేకరణ మొత్తం గత ఏడాదికంటె 10 లక్షల టన్నులు తగ్గిందికె ఈ ఏడాది 81 లక్షల టను లను సేకరించాలని లక్ష్యం కాగా, 37 లక్షల టన్నుల గోధుమలు మాత్రమే సేకరించ బడినవి.

బియ్యం సేకరణ పెలాజరపాలన్న విషయం తేలనందు వల్ల ముఖ్యమంత్రుల సమావేశంలో బియ్యం సేకరణ లక్ష్యాన్ని నిర్దేశించలేక పోయిందని తెలుస్తున్నది.

అయితే ప్రజల ఆహారధాన్యాల అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం లెవీధాన్యం పథకాలు పద్ధతిని ప్రవేశపెట్టవచ్చు.

ఇదిలా వుండగా ఇప్పటి వర్షాల ప్రభావం స్పష్టమయ్యాక మరొకసారి ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేయవచ్చునని, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ విదేశీ పర్యటననుంచి తిరిగి వచ్చిన పిమ్మట ఈ సమావేశం తేదీలు నిర్ణయం కావచ్చునని తెలుస్తున్నది.

ఇప్పటి దొరణిని బట్టి ఈ ఏడాది వర్షాలు గత ఏడాదికంటె మెరుగయ్యే అవకాశాలున్నవి. గత ఏడాది జూన్ మొదటి భాగంలో చాలా ఎక్కువ ప్రాంతాలలో వర్షాలు పడలేదు. కాని ఈ ఏడాది వర్షపాతం విస్తారంగా ఉన్నట్లు ఏమైనా స్పష్టమైన నిర్ణయాలు గైకొన డానికి ముందు మరికొన్ని వారాలపాటు వర్షాల పరిస్థితిని గమనించవలసి వుంటుంది.



RECOGNISED BY GOVT. OF INDIA & UNION STATES AS B. E. & B.Tech. DEGREE.

Admissions are going on for limited seats for Boys & Girls, By Post & In-person, Employed & Unemployed.

COLLEGE ALSO OFFERS TRAINING FOR :-

GRADUATESHIP (B. E.):- AMIE (India) Studentship, Section 'A' & 'B' in Civil, Mech., Electrical, Chemical, Metallurgical, Mining & Electronics & Communication Engineering, Telecommunication (AMITE), Electronics & Radio Engineering, (IERE-U.K), Marine Engineering (U. K). Production Engineering (U. K). Naval Architect (U. K). Chemical Engineering (AMI CHEM.E.), Studentship, Section 'A' & 'B' & Metal Engineering (I.I.M. India). (All the above courses are recognised by the Govt. of India and all Indian Union States as Equ. to B.E. or B. Tech. Degree.)

GRADUATESHIP :- Automobile Engineering (AMIAE), Studentship, Section 'A' & 'B', A.M.I.M.I. (India) :- Diploma Standard in Automobile Engineering (This college is having its own up-to-date laboratory for practicals and also approved examination centre.).

STATE BOARD OF TECHNICAL EDUCATION A. P. DIPLOMA :- L. C. E., L.M.E., L.E.E. & L.C.R.E. (Entrance and Final Year). GOVT. OF A. P. DIPLOMAS :- Civil, Mechanical & Electrical. CITY & GUILDS (London) :- Electrical Diploma (LEE), Radio & T. V. GOVT. OF INDIA :- Radio Officer's course. GOVT OF A. P. :- Agriculture Engineering, & DIPLOMA COURSE IN REFRIGERATION & AIR-CONDITIONING.

ADMISSION QUALIFICTIONS :-
S.S.C. or H.S.C. or P.U.C. or B.Sc. or Diploma Holders with any subjects.

STUDENTS FROM ALL OVER INDIA & ABROAD ARE ON ROLLS.
DETAILED PROSPECTUS :- Rupees Four by Money order.

THE COLLEGE OF ENGINEERS
CHIKKADPALLI, HYDERABAD-500020, (INDIA). PHONE NO: 61570

శ్రీప్రమాదీచ నామ సం॥ర
జ్యేష్ఠ కృష్ణ విదియ
1973 జూన్ 17 ఆదివారం
విదియ తె 4-08
పూర్వాషాఢ తె 3-46
వర్జ్యం: ప. 11-56 మొ 1-42వరకు

పరాత్పరునికి రూపకల్పన

విశ్వాతీత పరాశక్తియే వివిధ లోకములు దేవతలు భూమికలు మొన్నగు వానియందు పరాత్పరునికి రూపకల్పనం చేస్తూ వున్నవి. వ్యక్తావ్యక్త జగత్తుల యందు భాసించున ది ఆమె కల్పనయే. అంతయూ పరాత్పరునితో ఆమె తేజము. అంతయూ పరాత్పరుని యందలి నిగూఢ రహస్యముల నభివ్యక్త మొనర్చుటకై ఆమె యొనర్చు ప్రయత్నము.

— శ్రీ అరవిందుడు

ఆంధ్రప్రభ

1973 జూన్ 17, ఆదివారం

ఇండో-చైనా దేశాల భవిష్యత్తు

పారిస్‌లో కుదిరిన ఒప్పందాలు ఇండో చైనాలో తాత్కాలికంగా కాల్పుల విరమణకు ఉపయోగపడుచున్నవే గాని సుస్థిర శాంతి స్థాపనకు దోహదం చేయడం లేదు. జనవరి మాసాంతంలో అమెరికా, ఉత్తర వియత్నామ్, దక్షిణ వియత్నామ్, వియత్కాంగ్ ప్రతినిధులు కాల్పుల విరమణకు అంగీకరిస్తూ ఒప్పందం కుదుర్చుకున్న తరువాత దక్షిణ వియత్నామ్‌లోనే గాక కంబోడియా, లావోస్ లలో కూడా సైనిక చర్యలు పెద్ద ఎత్తునే సాగినవి. ఏ పక్షమూ కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాటించలేదు. దక్షిణ వియత్నామ్‌లో వియత్కాంగ్ దళాల పోరాటం సాగిస్తూనే వున్నవి. కంబోడియా, లావోస్ లలో ప్రారంభమైన సాయుధ సంఘర్షణలను నిలిపివేయడానికి అమెరికా అధ్యక్షుడు నిక్సన్ అంతరంగిక సలహాదారుడు డాక్టర్ హెన్రీ కిసింగర్ క్రిందటివారం పారిస్‌లో తిరిగి ఉత్తరవియత్నామ్ ప్రతినిధితో చర్చలు జరిపి మరొక ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. జనవరిలో జరిగిన ఒప్పందంపై సంతకాలు చేసిన నాలుగు పక్షాలు ఈ క్రొత్త ఒప్పందంపై కూడా సంతకంచేసినా ఇండో—చైనా పరిస్థితులలో మాత్రం మార్పురాలేదు. సంఘర్షణలు జరిగిన ప్రాంతాలలో ఉభయపక్షాల సేనానులు సంప్రతింపులు జరిపి కాల్పుల విరమణకు కృషి చేయాలని పారిస్ ఒప్పందం సూచించినా, ఆ సూచనను పాటించడానికి ఎవరూ సిద్ధంగా లేరు.

ఇండో — చైనాలో యుద్ధ విరమణ ఒప్పందాన్ని చైనా గౌరవింపనంతకాలం ఏదో స్థాయిలో యుద్ధం సాగుతూనే వుంటుందని గత నాలుగు మాసాల అనుభవం స్పష్టం చేస్తున్నది. ఇరవై సంవత్సరాల క్రితం కొరియాలో వలెనే ఇప్పుడు ఇండో—చైనాలో ప్రధాన కక్షిదారులు పికింగ్ నాయకులే. చైనా సేనలు ప్రత్యక్షంగా యుద్ధంలో పాల్గొనకపోయినా ఉత్తర వియత్నామ్ ఇంతవరకు ఏ రాజీప్రతిపాదనలనూ అంగీకరింపకపోవడానికి పికింగ్ ప్రభుత్వ వైఖరే కారణం. ఇండో—చైనాలో శీఘ్రంగా ప్రశాంత పరిస్థితులు ఏర్పడాలని సోవియట్ నాయకులు కోరుతూ వుండగా చైనా మాత్రం వియత్నామ్ యుద్ధం దీర్ఘకాలం సాగాలని ఆశిస్తూ వుంది. సోవియట్ యూనియన్ 1939వ సంవత్సరంలో బాల్టిక్ రాజ్యాలు లాట్వియా, లిథూనియా, ఎస్టోనియాలను కలుపుకున్న విధంగా చైనా ఇండో—చైనా దేశాలను క్రమంగా ఆక్రమించుకోవాలని ఆలోచన చేస్తూ వుండవచ్చును. అట్టి ఆక్రమణకు అనుకూలమైన పరిస్థితులు ఏర్పడే వరకూ ఇండో—చైనాలో పోరాటం సాగుతూ వుండాలని పికింగ్ నాయకులు కోరుకోవడంలో ఆశ్చర్యం లేదు. ఇండో—చైనా దేశాల నుంచి అమెరికా సేనల ఉపసంహరణ పూర్తి కానంత వరకూ చైనా ఈ దేశాల్లో ప్రవేశించడానికి అవకాశం లేదు. గత రెండు సంవత్సరాలుగా పికింగ్ అనుసరిస్తున్న క్రొత్త విధాన లక్ష్యం ఇండో—చైనా దేశాల నుంచి అమెరికా సేనల ఉపసంహరణను సాధించడమే. ఆ లక్ష్యం సిద్ధిస్తున్న సమయంలో కంబోడియా, లావోస్‌లలో చైనా అంతర్యుద్ధాన్ని ప్రోత్సహిస్తూ వుంది. కనుకనే పారిస్‌లో కాల్పుల విరమణకై ఎన్ని ఒప్పందాలు జరిగినా వాటివల ప్రయోజనం లేకుండా వుంది.

కంబోడియాలో గాని, లావోస్‌లో గాని యుద్ధవిరమణకు గత వారం పారిస్‌లో కుదిరిన ఒప్పందం తోడ్పడినప్పుడు డాక్టర్ కిసింగర్ క్రొత్తగా సాధించింది ఏమీ లేదనే చెప్పాలి. కంబోడియాలో అమెరికా సైనిక చర్యలను కొనసాగించడానికి పారిస్ ఒప్పందం అడ్డురాదని డాక్టర్ కిసింగర్ స్పష్టంచేశారు. అయితే కొద్ది వారాల్లోనే కంబోడియాలో యుద్ధ విరమణ అవకాశాలు వెల్లడి కాగలవని ఆయన శుక్రవారం రాత్రి వాషింగ్‌టన్‌లో ప్రకటించడం బట్టి, దక్షిణ వియత్నామ్ నుంచి తప్పుకున్నట్లే అమెరికా కంబోడియా, లావోస్‌ల నుంచి కూడా తప్పుకోవచ్చునని, అందుకు రహస్య సంప్రతింపులు పారంభమై యుండవచ్చునని తెలుసుకోవచ్చును. దక్షిణ వియత్నామ్‌లో అమెరికా జోక్యంవల్ల ఇండో—చైనాలో పికింగ్ ప్రవేశానికి అనుకూలమైన పరిస్థితులు ఏర్పడినవి. ఏ ప్రభుత్వాలను రక్షించడానికి దాదాపు పది సంవత్సరాలు అమెరికా యుద్ధంచేసిందో ఆ ప్రభుత్వాలు పత్యర్థులకు లొంగిపోవలసిన పరిస్థితులు ఏర్పడినవి. ఇప్పటికైనా అమెరికా దాగుడుమూతలు మానివేసి ఆసియా విధానాన్ని స్పష్టం చేయకలిగితే ద్విపక్ష సంప్రతింపుల ద్వారా ఆయాదేశాలు సమస్యలను పరిష్కరించుకోగలవు. దురదృష్టవశాత్తూ అమెరికా ప్రమేయం అట్టి పరిష్కారానికి అవకాశం లేకుండా చేస్తున్నది. ఇండో—చైనా సమస్యల పరిష్కారానికి మరొక జనీవా సమావేశం ఒక్కటే మార్గంగా కన్పిస్తున్నది.

అగ్ని ప్రమాదాలు

1 వ పేజీ తరువాయి

యణరావు, బి. డి. ఒ. శ్రీ ఎస్. నాగభూషణం ప్రమాదం జరిగిన స్థలానికి వెళ్లి అగ్నిమాపక దళాలను రప్పించి మంటలను ఆర్పే కార్యక్రమంలో తోడ్పడ్డారు. సమితిఅధ్యక్షుడు శ్రీ మండలి వెంకటస్వామి అగ్ని బాధితులను పరామర్శించారు. తహశీల్‌దారు శ్రీ నారాయణరావు అగ్ని బాధితులకు రు. 11వేలు మంజూరు చేశారు.

గిద్దలూరులో 14 గడ్డివాములు దగ్ధం

గిద్దలూరు రైల్వే స్టేషన్‌కు ఉత్తరపు వైపునగల దాదాపు రు. 8 వేల విలువగల 14 గడ్డివాములు జూన్ 14న దగ్ధమయ్యాయి. అగ్ని మాపక దళాలువచ్చి మంటలను ఆర్పివేశాయి. (మ ప)

పాలకొల్లు అగ్నిప్రమాదంలో అయిదుగురి మృతి

పాలకొల్లు, జూన్ 16 : పాలకొల్లు పట్టణం మధ్యలోగల మామిళ్ళమ్మ తోటలో శుక్రవారం సంభవించిన అగ్నిప్రమాదంలో అయిదుగురు వ్యక్తులు మరణించారు. 240ఇళ్లు బుగ్గిపాలైనవి. 500 కుటుంబాలకు నష్టం వాటిల్లినది. సుమారు రు. 5 లక్షల మేరకు ఆస్తి నష్టం కలిగింది.

పాలకొల్లు, నిడదవోలు భీమవరం అగ్నిమాపక దళాలవారు వచ్చి మంటలను ఆర్పివేశారు.

నిరాశ్రయులైన ప్రజలకు నిన్న రైసుమిల్లర్లు నేడు చాంబర్ ఆఫ్ కామర్సువారు భోజనాలు ఏర్పాటు చేశారు.

జిల్లా కలెక్టర్ శ్రీ ఎం. ఆర్. గోవిందరాజన్ ఆర్. డి. ఓ. శ్రీ పి. పాపయ్య శాస్త్రి శ్రీ డి. కృష్ణారావు మునిసిపల్ చేర్మన్ శ్రీ సి. రామనరసింహులు మాజీ చేర్మన్ శ్రీ తోడిపెట్టి సూర్యారావు, శ్రీ కలగ శంభుప్రసాద్ పట్టణ ప్రముఖులు అగ్నిబాధితుల సహాయార్థం నిధిని వసూలు చేయడానికి కృషి చేస్తున్నారు. జిల్లా కలెక్టరు సహాయంతో పక్కా ఇండ్లను నిర్మించడానికి ప్రయత్నిస్తున్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

తాడేపల్లిగూడెం, జూన్ 16 : తాడేపల్లిగూడెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీయుతులు ఎన్. రామప్ప అయ్యవార్లు (సంస్కృత పండితులు), శ్రీ జనాబ్ షేక్ మీరాసాహెబ్‌లకు జూన్ 15న యిక్కడ సన్మానం చేశారు. మాజీ ప్రధానోపాధ్యాయుడు శ్రీ వై. గోపాలస్వామి ఉపాధ్యాయుల పాత్రను వివరించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ చెర్వు సత్యనారాయణ సభకు అధ్యక్షత వహించారు. పదవీవిరమణ చేసిన శ్రీయుతులు రామప్ప అయ్యవార్లు, జనాబ్ షేక్ మీరాసాహెబ్ సేవలను గురించి పలువురు సిబ్బంది సభ్యులు మాట్లాడారు. శ్రీ కె. సూర్యనారాయణమూర్తి సన్మానితులపై పద్యాలు చదివారు. (మ.వి.)

అమెరికాకు బ్రెజ్నెవ్ పయనం

మాస్కో, జూన్ 16: అమెరికాలో అధికార పర్యటనకై సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ అధినేత శ్రీ లియోనిడ్ బ్రెజ్నెవ్ నేడు ఇక్కడి నుంచి బయలు దేరి వెళ్లారు.

విమానాశ్రయంవద్ద సోవియెట్ నాయకులు పొలిట్‌బ్యూరో సభ్యులు మాస్కోలోని అమెరికా రాయబార కార్యాలయం అధికారులు ఆయనకు వీడ్కోలు ఇచ్చారు.

పేదవర్గాల వారికి మరింత చౌకగా తృణ ధాన్యాలు

న్యూఢిల్లీ, జూన్ 16: సమాజంలోని పేదవర్గాల రక్షణకుగాను, చౌక దుకాణాల ద్వారా విక్రయించే ఖరీఫ్‌పంట తృణధాన్యాలకు, ఆయా వర్గాల ప్రజల ఆర్థిక స్తోమతును బట్టి, ధరల తేడా పద్ధతి పై ఒక ప్రత్యేకమైన రేటు నిర్ణయించాలని వ్యవసాయోత్పత్తుల ధరల నిర్ణయసంఘం సిఫార్సు చేసింది.

ప్రభుత్వం కనుక ఈ సిఫార్సును అనుమతించేపక్షంలో పేదవర్గాలకు చెందిన ప్రజలకు చౌక దుకాణాల నుంచి, ధనిక వర్గాలవారికంటె తక్కువ ధరకు తృణధాన్యాలు లభిస్తాయి.

ప్రభుత్వం ఈ సిఫార్సును ఇంకా పరిశీలిస్తూనే ఉన్నది. ఈ విషయంలో తుదినిర్ణయం ఎప్పుడు జరిగేది, అసలు ప్రభుత్వంఈ సూచనకు సుముఖంగా ఉన్నదీ లేనిదీ ఇదమిత్థంగా ఇంత వరకు తెలియడం లేదు.

నిర్ణీత కాలంలో రాష్ట్రాలకు గోధుమ కోటాల పడుదల

కేంద్రమంత్రి శ్రీ షిండే హామీ

హైదరాబాద్, జూన్ 16: వివిధ రాష్ట్రాలకు నిర్ణయించిన గోధుమ కోటాలను నిర్ణీత కాలంలో కేంద్రం సమకూర్చ గలదని వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ ఎ. పి. షిండే హామీ ఇచ్చారు.

గుజరాత్, మహారాష్ట్ర, మైసూరు, కేరళ రాష్ట్రాల ఆహారమంత్రులు నిన్న తనను కలిసికొన్న సందర్భంలో శ్రీ షిండే వారికి ఈ హామీ ఇచ్చారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ అసిసెంట్ డైరెక్టర్

చైనా జాతీయుని నియామకం

న్యూఢిల్లీ జూన్ 16. ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ యం ఆ కాండా ఆ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్‌గా డాక్టర్ చాంగ్ 3 హాసన్‌ను నియమించినట్లు తెలియ జేశారు డాక్టర్ చాంగ్ పెకింగ్ (ఫ్రెండ్‌షిప్ హాస్పిటల్ డిప్యూటీ డైరెక్టర్‌గానూ పీడియాట్రిక్స్ విభాగానికి అధిపతిగానూ పనిచేస్తున్నారు ఆయన ఉన్నత విద్యాభ్యాసం చేసి చైనాలో వైద్యరంగంలోని ఉన్నత స్థానాలను అధిష్టించారు "కుటుంబ ఆరోగ్యం" అనే విభాగాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థలో స్థాపించారు

అమెరికా సాయుధ దళాల ఉప ప్రధానాధికారి

వాషింగ్టన్, జూన్ 16 ప్రెసిడెంట్ నిక్సన్ అమెరికా సాయుధ దళాల ఉప ప్రధానాధికారిగా జనరల్ ఫ్రెడెరిక్ సి వెయండ్ ను నియమించినట్లు పెంటాగన నిన్న ప్రకటించింది ఇంతవరకు ఈ పదవిలో వున్న జనరల్ అలెగ్జాండర్ యం. హైగ్ వైట్ హవున్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ పదవిని స్వీకరించనున్నారు.

వియత్నాం చివరి అమెరికన్ సేనాని అయిన జనరల్ వెయింగ్ ఇపుడు పసిఫిక్‌లో సాయుధ దళాల సేనానిగా వున్నారు.

డి. ఎమ్. కె పార్టీ ప్రక్షాళన

1 వ పేజీ తరువాయి

నుంచి ముఖ్యమంత్రి తాను వైదొలగ గలమని తాను వైదొలగవలని తాను సమావేశం ఆరంభంలో చెప్పినట్లు ఆయన చెప్పారు. అయితే పార్టీ కార్యవర్గం తామిద్దరు కొనసాగించాలని కోరినందున తన ప్రతిపాదనలను ఉపసంహరించుకున్నట్లు శ్రీ నెడుంజెళియన్ తెలిపారు.

కరుణానిధి వైదొలగడం లేదు

మద్రాసు జూన్ 16 పదవులనుండి వైదొలగవద్దని డి. యం. కె. కార్యవర్గం ఏకగ్రీవంగా కోరినందువల్ల డి. యం. కె. అధ్యక్షత పదవి నుండి శ్రీ యం. కరుణానిధి ప్రధాన కార్యదర్శి పదవినుండి శ్రీ వి. ఆర్. నెడుంచెళియన్ వైదొలగటంలేదు. పార్టీనీబిభివృద్ధి పరచి శక్తివంతంగా రూపొందించడానికి ముఖ్యమంత్రి గత బుధవారం కొన్ని సూచనలను చేసిన విషయం పాటకులకు విదితమే. ఈ విషయం పార్టీ సహాయ కార్యదర్శి శ్రీ కె. రాజారాం వెల్లడించారు.

విజయపురి, జూన్ 16: హిల్ కాలనీ అప్పర్ ప్రయిమరీ స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ యస్. లక్ష్మీనారాయణ జ్యేష్ఠ పుత్రిక చి: సౌ: వరుణ కుమారికి, శ్రీ తిరుణగరి వెంకటేశ్వర్లు పుత్రుడు చి: నాగేశ్వరరావుకు యీనెల 10న వివాహం జరిగింది.

బ్రెజ్నెవ్ అమెరికా సందర్శన ఆంతర్యం

శ్రీ డేవిడ్ ఫాయిడ్

1959లో కృశ్చేవ్ పర్యటన అనంతరం ఈ మాసంలో అమెరికా పర్యటన జరుపుతున్న బ్రెజ్నెవ్ ఎంతో కష్ట సాధ్యమైనపని నిర్వహిస్తున్నట్లే భావించాలి. ఈ పర్యటన ప్రచారానికి సంబంధించినది. బ్రెజ్నెవ్ వెళ్ళటం కూడా అందుకే.

నిక్సన్ రాజకీయంగా చిక్కు పరిస్థితుల్లో పడిపోయినా ఆర్థిక రీత్యా అతడు గట్టిగానే ఉన్నాడు. అయితే బ్రెజ్నెవ్ విషయం దీనికి పూర్తిగా వ్యతిరేకం. అన్ని విధాలైన ఆర్థిక చిక్కులు అతన్ని వెంటాడుతున్నా రాజకీయంగా సుదూర భవిష్యత్తులో అతనికి సమస్యలు లేవు. ప్రపంచచరిత్రలో అతి పెద్దదిగా భావించబడుతున్న వాణిజ్య ఒడంబడిక కోసం రంగం సిద్ధం చేయబడింది.

పశ్చిమ దేశాల అంచనాల ప్రకారం సోవియెట్ ఆర్థిక అభివృద్ధి గత సంవత్సరం 2 శాతం ఉండగా అమెరికాలో 4.5 శాతం ఉన్నది. ఇది అమెరికాలో సగం మాత్రమే కాగా రష్యా రక్షణ వ్యయం అధికంగా ఉంది.

సోవియెట్ ఆర్థిక పరిస్థితి క్షీణించటానికి కింక కారణంవేరేఉంది. అక్కడ శ్రామికఉత్పత్తి అత్యల్పం కావటమే. మామూలు అమెరికా కార్మికుడు సాధించిన దానిలో సోవియెట్ కార్మికుడు 40 శాతం మాత్రమే ఉత్పత్తి సాధించగలుగుతున్నాడు. సోవియెట్ ప్రణాళికావేత్తలు గతరెండు దశాబ్దాల్లో 27,000 మంది కొత్త కార్మికుల్ని తీసుకోవటం ద్వారా దీన్ని పూరించ గలిగారు. కాని ఇటీవల యిది కూడా యింకి పోయింది. నేడు రష్యా కొరత పరిస్థితిని ఎదుర్కొంటోంది. దీనికి కారణం సాంకేతిక ప్రజ్ఞ కొరవడటమే.

సోవియెట్ కార్మికుల్ని అభివృద్ధి చెందిన యంత్రాలతో, నూతన పద్ధతుల ద్వారా అధికోత్పత్తి కృషికి ఆయత్తం చేయాలి. అయితే ఆ సాంకేతిక నైపుణ్యాన్ని ఎలా అలవర్చుకోవటమనేది ప్రశ్న.

ప్రస్తుతం సోవియెట్ యూనియన్‌లో బ్రిటన్ కన్నా ఎక్కువగా కంప్యూటర్ల వినియోగించబడుతున్నాయి. ఇవి దాదాపు 12,000 లకు పైగా మిలటరీ, లేదా పరిశోధనారంగాలలో వినియోగించ బడుతున్నాయి. సోవియట్ నాయకులు సాంకేతిక విప్లవాన్ని తమ పరిశ్రమల్లో సాధించదలచుకున్నపక్షంలో పశ్చిమ దేశాల నుండి విరివిగా అభివృద్ధి చెందిన సాంకేతిక పరికరాలను తెప్పించుకోవలసి ఉంటుంది. ఈ దిగుమతులకు వారు ఎలా డబ్బు చెల్లించ గలుగుతారు? అమెరికాలో విక్రయం చేసేందుకు అనుగుణమైన వస్తువుల్ని రష్యా ఉత్పత్తి చేయలేదు. అంతే అనేక ముడి పదార్థాలు వినియోగపడకుండా ఆ దేశంలో ఉన్నాయి. సైబీరియాలో ముడి పదార్థాలు ముఖ్యంగా నూనెలు, సహజవాయువులు, దుర్లభమైన లోహాలు, వజ్రాలు కలప వంటివి ఎన్నో ఉన్నాయి ఈ ముడి పదార్థాల వినియోగానికి అవసరమైన ఆర్థిక ఏర్పాట్లు అమెరికా చేస్తుందనే ఆశాభావంతో రష్యన్లు ఉన్నారు. రష్యావారు డబ్బు చెల్లించి సాంకేతిక సమాచారాన్ని కొనుక్కోవలసి ఉంది.

ఉరల్స్‌కు పై ప్రాంతంలో గల సద్యాం నుండి సహజ వాయువుని 2,000 మైళ్ళ దూరం పైపు లైన్ల ద్వారా మర్‌మన్స్క్‌కు చేర్చి పరిశుద్ధి పర్చిన అనంతరం అమెరికావారి ప్రత్యేక టాంకర్ల ద్వారా పంపవలసి ఉంది. ఈ పథకం ఆమోదించబడితేరష్యన్లురాబోయే 25 ఏళ్ళలో దాదాపు 18,000 బిలియన్ పౌండ్లను అమెరికాలో వినియోగించవలసి వస్తుంది.

ఇటువంటి పథకాలు ఎన్నో రూపొందించబడ్డాయి. కాని యిటు వంటి ప్రాజెక్టులన్నీ అమెరికా ప్రభుత్వం వారి ఆర్థిక సహాయంతో గాలిఫ్ సౌకర్యాలతో, పెట్టుబడి గ్యారంటితో ప్రారంభించాల్సి ఉంటుంది.

స్వల్పకాలిక ఆర్థిక సౌకర్యాలనుగాకఅమెరికన్లు భారీఎత్తున రష్యాతో ఆర్థిక సంబంధాలను ఏర్పర్చుకున్న పక్షంలో యిబ్బందులను అధిగమించి ఉభయులు పోరాటస్థితిని కూడా దాటవచ్చునని భావించ బడుతోంది.

అయితే రష్యా వారే అమెరికాను ఆహ్వానించే బదులు అమెరికా వారు కూడా రష్యా ఆర్థిక వ్యవహారాల్లో జోరవలీసుకోవచ్చు. సోవియెట్ నాయకత్వంమాత్రం యూరోపులో దృఢంగా నిలిచి ప్రస్తుతం మధ్య ప్రాచ్యంలో కూడా చోటు చేసుకుంటున్నది.

బ్రెజ్నెవ్ స్వప్రయోజనాల కోసం వాషింగ్టన్ సందర్శించే సమయం అంత అనుకూలమైంది కాక పోయినా వాటర్ గేట్ ఉదంతం వల్ల ప్రెసిడెంట్ నిక్సన్ ప్రపంచ రాజకీయ రంగంలో ప్రతిష్ఠను కొంత కోల్పోయినా బ్రెజ్నెవ్ మాత్రం ఆ సాచికలను బాగా ఆడే అవకాశం లేక పోలేదు.

వైజ్ఞానిక జగత్తు

ఘనవాయువు

సహజ వాయువు ఘనరూపంలోగూడా వుంటుందని మీరెప్పుడైనా విన్నారా? అనుఘనవాయువులన్న పదార్థం వుందా? వున్నదని శాస్త్రవేత్తలు కనిపెట్టారు. శీతాకాలంలో, గ్యాస్ గొట్టాల్లో గ్యాస్ సరిగా వెళ్ళకుండానుంచు స్ఫటికల వంటి పదార్థాలు అడ్డుపడుతున్నట్టు ఇంజనీర్లు కనిపెట్టారు. వాటిని జాగ్రత్తగా పరిశీలించగా అదొక మిశ్రమ మని, సహజ వాయువు, నీరు కలిసి ఘనపదార్థంగా మిశ్రమ మయ్యాయని తేలింది. దీనిపేరు క్రిస్టల్ హైడ్రేట్ భూగర్భంలో బాగా లోతున ఈ ఘనవాయువు నిక్షేపాలు వున్నట్లు బయటపడింది. క్రిస్టల్ హైడ్రేట్ నుంచి నీటిని వేరుచేస్తే సహజ వాయువు లభిస్తుంది.

ఒకేరకం జంతువుల్ని గుర్తించడం ఎలా?

ఒకేజాతికిచెందిన జంతువుల్ని ఒకెలా వుంటాయి. వాటిని గుర్తు పట్టడం ఎలా? పెద్ద అనుభవం లేనివాళ్లు వాటిచేసి చూస్తే అన్నీ ఒకెలా కనిపిస్తాయి. గుర్తుపట్టడానికి కొందరు ఇనుపనాడాలు మొదలైనవి కాల్చి ముద్ర వేస్తారు. దీనివల్ల జంతువు గాయపడుతుంది. అలాగాక రంగు వేస్తే కొన్నాళ్లకి రంగుపోతుంది. శాస్త్రజ్ఞులు వీటిని సులభంగా ఒకదాని నుంచి మరొకటి గుర్తు పట్టడానికి ఒక పద్ధతి కనిపెట్టారు.

ఉదాహరణకు : ఖడ్గమృగం వుంది. దీని మొహంమీద వున్న ముడుతల సంఖ్య, అవి వున్న పద్ధతి ప్రకారం ఖడ్గమృగాలను గుర్తు పట్టవచ్చు. ఎందుచేత నంటే అన్ని ఖడ్గ మృగాలకీ ఒకే సంఖ్యలో ముడతలు లేవట. ముడుతలు కూడా ఒకే పద్ధతిలోలేవట. అలాగే జీబ్రా కూడా. జీబ్రా చారలసంఖ్య, చారల క్రమాన్నిబట్టి గుర్తు పట్టవచ్చుట. ఏనుగుల్ని, వాటి ముడతలు పడిన చెవులనుబట్టి గుర్తు పట్టవచ్చుట. అలాగే సింహాలను వాటి మీసాలను బట్టి గుర్తు పట్టవచ్చునట.

భారత యుగోస్లావియాల ఆర్థిక సంబంధాల అభివృద్ధి

ఉభయదేశాల మధ్య ఇతోధిక సహకారం పెంపువలకు కృషి

బెల్‌గ్రేడ్ జూన్ 16: భారత యుగోస్లావియా దేశాల ఆర్థికసంబంధాలు గత రెండు దశాబ్దాలుగా గణనీయంగా అభివృద్ధి చెందాయని 1960 లో భారతదేశం నాలుగుకోట్ల రూపాయల సరుకులు ఎగుమతి చేయగా 1971 లో అది 40 కోట్ల వరకు అభివృద్ధి చెందిందని తెలుస్తోంది. 1960 లో భారతదేశానికి యుగోస్లావియా 4 కోట్ల దిగుమతులు జరుపగా 1966 లో 19 కోట్ల మేరకు జరిగింది. కొత్త చెల్లింపు విధానం మొదలైన అన్యోన్య పరిస్థితుల వల్ల అప్పటి మంచి తగ్గుదల ఏర్పడింది. రూపాయి మారకం ద్వారా డబ్బు చెల్లించేటప్పుడు 72 శాతం ఎగుమతులు జరగగా యిప్పుడు 60 శాతం వరకే జరుగుతున్నాయి. భారతదేశంతో రూపాయి వాణిజ్య ఒప్పందం 1972 డిసెంబర్‌లో ముగిసింది. అప్పటినుండి వాణిజ్యం మారకపు ద్రవ్యం ద్వారా జరుపబడుతోంది. కేంద్ర వాణిజ్య ఉపమంత్రి శ్రీ ఏ. సి. జార్జి నాయకత్వాన ఒక అధికార వాణిజ్య ప్రతినిధి వర్గం యుగోస్లావియాను ఏప్రిల్‌లో దర్శించి ఉభయదేశాల ఆర్థిక సహకారానికి సంతృప్తికరమైన ప్రాతిపదికలు వేసింది. ఇతర పశ్చిమ యూరప్ రాజ్యాలతో పోలిస్తే యుగోస్లావియా ఆర్థికాభివృద్ధిలో వెనుకబడిన దేశం. కాని గత రెండు దశాబ్దాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించింది. దాని పారిశ్రామిక ఉత్పత్తి సంవత్సరానికి 8.5 శాతం అభివృద్ధి చెందగా వ్యవసాయోత్పత్తి రెండింతలైంది. యుగోస్లావియాలో జీవన ప్రమాణం ప్రతివ్యక్తికి దాదాపు 800 డాలర్ల మేరకు అభివృద్ధి పొందింది.

భారత రాయబారి కౌల్‌తో కిసింగర్ సమావేశం

వాషింగ్టన్, జూన్ 16: ప్రెసిడెంట్ నిక్సన్ విదేశాంగ విధాన సలహాదారు డాక్టర్ హెన్రీకిసింగర్, అమెరికాలో భారతరాయబారి శ్రీ టి ఎన్ కౌల్ తొలిసారిగా నిన్న ఇక్కడ కలిసికొని సంభాషణలు జరిపారు

శ్రీ టి. ఎన్ కౌల్ రాయబార పదవిబాధ్యతలు స్వీకరించిన పిదప వీరిరువురు సమావేశం కావడం ఇదే ప్రథమం. శ్రీ కౌల్ వివాసభవనంలో ఉభయులు దాదాపు గంటసేపు సంభాషణలు జరిపారు. వివరాలు మాత్రం వెల్లడి కాలేదు.

సైప్రస్‌లో సమితి దళాల ఉనికి

మరొక ఆరు నెలలు పొడిగింపు

మిత్రరాజ్య సమితి జూన్ 16: సైప్రస్ లో మిత్రరాజ్య సమితి అత్యవసర దళాల ఉనికిని మరొక ఆరునెలలు — డిసెంబరు 15 వరకు — పొడిగించడానికి భద్రతామండలి నిర్ణయించింది. దీనికి సంబంధించిన తీర్మానానికి 14 మంది సభ్యులు అనుకూలంగా వోటు వేశారు. చైనా వోటింగ్‌లో పాల్గొనలేదు. సైప్రస్‌లోని గ్రీక్ టర్కీ జాతియుల మధ్య తీవ్ర సంఘర్షణలను పురస్కరించుకొని శాంతి పరిరక్షణకై 1964 లో సమితి దళాలు అక్కడికి పంపబడినవి,

నకిలీ స్టాంపుల తయారీలో ఘనుడు

అహో ప్రపంచం

పారిస్, జూన్ 16: ఏడేళ్ళ క్రితమే వృత్తినుండి విరమించాలని ప్రాతపూర్వకంగా తెలిపిన ప్రపంచ ప్రఖ్యాత స్టాంపుల ఫోర్జరీదారుడు ఓవర్ డి తుంయిన్ తిరిగి రంగంలోకి ప్రవేశించాడు. ఒక అమెరికన్ సంస్థ 1966లో అతనిద్వారా యింగులకు, స్టేట్లకు,రికార్డులకు6,000పౌండ్లు చెల్లించింది. పైగా అతని పనిని అపు చేసేందుకు ఒడంబడికకూడా చేసుకుంది. బెల్జియంలో జన్మించినడి తుంయిన్ ఫోర్జరీలో నిష్ణాతుడు. సెంట్రల్, సౌత్ అమెరికాల్లోని స్టాంపులను ఫోర్జరీచేసి ఎన్నో సృష్టించాడు. అతను దాదాపు ఒక మిలియన్ డాలర్ల ఖరీదుగల ఫోర్జరీలను సృష్టించినట్లు అంచనా.

పేకమేడలో నివాసం

వొల్టెల్‌కింజెన్ (డాన్) జూన్ 16: పేకమేడల్లో నివాసం అంటే నవ్విపోతారేమో. జర్మన్ వాస్తు నిపుణులు అట్టముక్కలతో ఇండ్లు నిర్మించి పేకమేడల నివాసాన్ని వాస్తవం చేశారు.

పశ్చిమ జర్మనీకి చెందిన ఫ్రెడ్రిక్ ఆంతరి అందుబాటులో వుండేందుకుగాను 132 చ. మీటర్ల (176 చ.గ.జాల) వైశాల్యంగల దృఢమైన అట్ట ఇండ్లను రూపొందించాడు.ప్లాస్టిక్‌పూతపూయబడిన మందపు అట్టతో నిర్మించబడే ఈగృహాలు ఎండకు, వానకు, చలికి ఎనటమేగాక, ఆధునిక సౌకర్యాలు అమర్చుకొనడానికి అనువుగా వుంటాంకు, వంటగది, స్నానాల గది, మరుగుగది, తోడు విశాలమైన హాలు, పడకగది కలిగివుండే ఈగృహం ధర 28 వేల మార్కులు

సిగరెటు మానటానికి కొత్త చిట్కా

పశ్చిమ జర్మనీకి చెందిన గణిత శాస్త్రజ్ఞుడు ఆచార్య అలెగ్జాండర్ హేరిక్‌హాఫ్ సిగరెట్లు మానటానికి వో క్రొత్తరకం పెట్టెను తయారుచేశాడు. విద్యుత్ గణక యంత్రంలావుండే ఈపెట్టెలో సిగరెట్లు ఉంచితేఅదిఒక38నిమిషాలకు ఒకసారిమాత్రమేతెరచుకొనిసిగరెట్‌అందిస్తుంది ఈలోగా సిగరెట్ కావాలన్నా లాభంలేదు. అయితే మరీ అంత జరూరైతే దీనికివుండే ఒక్క మీటను నొక్కితే సిగరెట్ లభిస్తుంది. సిగరెట్లను గొలుసుకట్టుగా త్రాగడానికి అలవాటు పడ్డ ఆయన ఈ విధానంవలన పూర్వంకంటె మూడు వంతులు సిగరెట్లు కాల్చటం తగ్గించగలరు.

నేరపరిశోధనకు ఎలక్ట్రానిక్ మైక్రోస్కోపు

నేరపరిశోధనలో పోలీసు శాఖకు తోడ్పడగల కొత్తరకం ఎలక్ట్రానిక్ మైక్రోస్కోపును పశ్చిమ జర్మనీ రూపొందించింది. నేరం జరిగిన తావులోని చిటి కెడు ద్రవ్యం సహాయంతో నేరాన్ని గుర్తించి వివరాల్ని ఈపరికరం అందించగలదు. పేలుడు, కారుప్రమాదాలు, టెలిఫోన్ తీగలను కోసివేయటంవంటి నేరాలు జరిగినప్పుడు అక్కడ చిటికెడు మట్టిని పరీక్షించి ఈ సాధనం నేరస్తులను పట్టుకునేందుకు కావలసిన వివరాలు అందిస్తుంది.

పిల్లల భాషా నిఘంటువు

పాఠశాల విద్యార్థులు తమ మధ్య తామే కొన్ని కొన్ని కొత్తపదాల్ని సృష్టించుకొని వాడుతుంటారు. పశ్చిమ జర్మనీలో మాండలిక భాషా నిఘంటువును సంకలనం చేస్తున్న శ్రీ హెంజ్ కుప్పర్ పిల్లలు సృష్టించే క్రొత్తపదాల్ని సేకరించి ప్రత్యేకంగా ఒకనిఘంటువునుప్రచురించడానికి తగు సన్నాహాలు చేస్తున్నారు.

లేఖలు :

కృష్ణా జిల్లాలోని మెట్ట తాలూకాల దుస్థితి

అర్యా,

కృష్ణా జిల్లాలోని మెట్ట తాలూకాలలో మున్నెన్నడు కనివిని ఎరుగని తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితి ఏర్పడింది. గత ఆరు మాసాలుగా వర్షం లేక భూములన్నీ నెరియలుబారి తీవ్రమైన కరువు పరిస్థితి యేర్పడింది. త్రాగే మంచి నీటికి తీవ్రమైన కొరత యేర్పడింది. 25 సం. మన ప్రజా ప్రభుత్వం అనంతరం ప్రజలకు త్రాగే నీరుకూడా లేకపోవటం దురదృష్టకరం. బావులన్నీ ఒట్టిపోయినవి. ప్రజలు మైళ్ళ తరబడి నడిచి నీళ్ళు బిందెలతోను, బండ్లలోను మంచినీళ్ళు తెచ్చుకొని బ్రతుకవలసిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా నందిగామ తాలూకాలో చందర్లపాడు, పొలంపాడు, పొక్కునూరు, కొడవటికల్లు, క్రొత్తపాలెం, కొండపేట, గొళ్లపాడు, రామన్నపేట, కోనాయపాలెం, లక్ష్మీపురం, తొండపాడు, మొన్నగు అనేక గ్రామాలలో ప్రజలు మైళ్ళ తరబడి మండు టెండలో నీళ్ళు తెచ్చుకొని స్నానాలు నిలుపుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. ప్రజలు స్నానం చేయుడానికి వారానికి ఒక్క రోజు కూడ నోచుకొనలేదు. ఆ గ్రామాలలో ప్రజలు పడుతున్న బాధలు వ్రాయడ వీలుకాని దృశ్యాలు చూస్తుంటే కడుపు తరుక్కుపోతుంది. ఇదేనా మన స్వతంత్ర భారతదేశం? ఇదేనా మన ఇందిరమ్మ సోషలిజం ?

పశువుల బాధ వర్ణనాతీతం. పశుగ్రాసం లేక త్రాగే నీళ్ళులేక పశువులన్నీ బక్క చిక్కి శల్యావశిష్టమైనవి. నిత్యము ఆకాశాన్ని అంటుచున్న ధరలలో, నిరుద్యోగంతో వేలాది మధ్య తరగతి కుటుంబాలు, బలహీన వర్గాల కుటుంబాలకు రోజుకు ఒక్క పూట కూడా తిండి ఏర్పడని గతి ఏర్పడింది. ఒకవైపు ప్రజలు యమయాతన పడుతుంటే, మరొకవైపున శిస్తు వసూళ్ళకోసం ప్రభుత్వ ఉద్యోగస్తులు చేస్తున్న ఒత్తిడి, జరిపిన నన్న జప్తులు ప్రజలకు. గోరుచుట్టపై రోకటి పోటు వలె ఉన్నది ప్రజలయొక్క ఓర్పును పరీక్షకు పెట్టడం ప్రభుత్వానికి ధర్మంకాదు.

ఇట్టి పరిస్థితిలో ప్రభుత్వం వెంటనే ప్రజలను ఆపదలో ఆదుకోకపోతే ఒర్మి కోల్పోయిన ప్రజలు తప్పనిసరై కాలే కడుపులతో, మండే కడుపులతో తీసుకువచ్చే విప్లవానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుంది. కాన ప్రభుత్వం వెంటనే ఈ దిగువ చర్యలు తీసుకోవలసినదిగా వేడుకుంటున్నాను.

1. కృష్ణాజిల్లాలోని మెట్ట ప్రాంతాలన్ని కరువు ప్రాంతాలుగా ప్రకటించాలి.
2. పేదలకు నిరుద్యోగ నివారణకై కరువు పనులు ప్రారంభించాలి.
3. శిస్తుల, ప్రభుత్వ లోనుల బకాయిల వసూలు నిలుపుదల చేయాలి.
4. అన్ని గ్రామాలలోను మంచినీటి కొరకు వెంటనే రిగ్గులు తెప్పించి బావులను త్రవ్వించి త్రాగేనీటి వసతి కల్పించాలి.
5. పశుగ్రాసం వెంటనే సప్లైచెయ్యాలి.
6. ప్రతి గ్రామ పంచాయితీలోను 500 జనాభా కొక చౌకబియ్యం డిపోను పెట్టి కిలో 85పై.లకు తప్పక అమ్మించాలి.
7. నిత్యావసర వస్తువులన్ని సరసమైన ధరలకు అమ్మే యేర్పాటు ప్రభుత్వం చేయాలి.

కుంకర సత్యనారాయణ,
అధ్యక్షులు,
స్వతంత్ర పార్టీ.

రాష్ట్ర విభజన అనివార్యం

ఆర్యా, సమైక్య రాష్ట్రం పేరు మీద అధికారంలోకి రావటానికి సమైక్యవాద కాంగ్రెసు శాసనసభ్యులు ఏదో కృషి చేస్తున్నట్లు ప్రతి రోజూ వార్తలు వెలువడటం జరుగుతు ంది. 1968—69 తెలంగాణా ప్రజాఉద్యమం, ఆంధ్రలోని యిటీవలి ఉద్యమాలను పరిశీలిస్తే 1956 పెద్దమనుష్యుల ఒప్పందం గాని, 1969లో తెలంగాణాకిచ్చిన రాయితీలు గాని, ప్రధాని పంచసూత్ర పథకం గాని ఉభయ ప్రాంతాల ప్రజలను సంతృప్తిపరచ దని తేలిపోయింది. కేంద్ర ప్రభుత్వం గాని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గాని ఈ సమస్యను శాసనసభ ముందు పెట్టడం గాని లేదా ప్రజాభిప్రాయం సేకరించడం గాని చేయలేకపోయింది. ఆ ధైర్యం వాటికి లేదు. తుపాకీ కాల్పులపై అనేకచట్ల న్యాయ విచారణ జరిపేందుకు ప్రజాస్వామ్యవాదులైన కాంగ్రెసు వారు కూడా పట్టుబట్టలేదు.

ప్రస్తుత అనిశ్చిత పరిస్థితిని అవకాశంగా తీసుకుని వీరు పదవుల నధిష్టించే ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రిత్వం కోసం కీచులాట ప్రారంభమైంది.

పెద్దమనుషుల ఒప్పందం గాని, సుప్రీం కోర్టు తీర్పు గాని, రాష్ట్రపతి పాలన గాని ఆంధ్రుల పోరాటాన్ని ఆపలేవు. పదవీకాంక్షతో వీరంతా షరతులు లేని సమైక్య రాష్ట్రాన్ని కోరుతున్నారు. కాని ప్రాంతీయ విబేధాలన్నీ సమూలంగా నాశనమయిపోవాలంటే రాష్ట్ర విభజన తప్పనిసరి అని గుర్తించాలి. ప్రత్యేక రాష్ట్ర వాదులైన ఆంధ్ర శాసనసభ్యులు వారి రాజకీయాలకు లోనుగాకుండా వుంటే సమస్యా పరిష్కారానికి సహాయపడగలరని నా అభిప్రాయం. అసెంబ్లీని రద్దుచేసి విభజన సిద్ధాంతం మీద తిరిగి ఎన్నికలు జరపటమో, రాష్ట్రాన్ని విభజించి కాంగ్రెసు ప్రభుత్వాల నేర్పాటు చేయుటమో జరపాలి. ఇది సమస్యా పరిష్కారానికి సముచితమైన చర్య కాగలదు. ఈ నెల 17వ తేదీన ప్రజ అంతా సామూహికంగా ముందుకు వచ్చి సమైక్య రాష్ట్రానికి తమ వ్యతిరేకతను తెలుపుతూ ప్రదర్శనలు జరపవలసిందిగా కోరుతున్నాను.

జి.సి. కొండయ్య,
ఉపాధ్యక్షుడు,
జై ఆంధ్రా ఫ్రంట్.

కాకినాడలో చిల్లర కొరత

ఆర్యా! కాకినాడలో 5 మాసముల నుండి చిల్లర కొరత దినదినము పెరుగుతున్నది. దీనివలన ప్రజలు అనేక ఇబ్బందులకు గురి కావలసి వస్తున్నది. ఈ విషయమును స్టేట్ బ్యాంకువారు కూడ పట్టించుకొనుటలేదు. అందరికి చిల్లర ఇచ్చు స్టేట్ బ్యాంకు వారే డ్రాఫ్టులు మున్నగువాటికి కావలసిన చిల్లర తెచ్చుకో వలసినదిగా చెప్పుచున్నారు. ఇది చాల విచారించవలసిన విషయం. చిల్లర కొరతవలన కొందరు స్వార్థపరులు మారక వ్యాపారము చేయుచున్నారు. ఇప్పటికైన ప్రభుత్వమువారు వెంటనే చర్య తీసుకొనవలెను మున్ముందు ఈ మారక వ్యాపారస్తులను పరోక్షముగా ప్రోత్సహించినవారైన ప్రజా సంబంధముగల సంస్థలగు హోటళ్ల వంటి వాటికి చాల కష్టనష్టములు కలుగును. కావున వెంటనే ప్రభుత్వమువారు ఈ విషయము గ్రహించి స్టేట్ బ్యాంక్ ద్వారా వలయు చిల్లర ఇప్పించ వలసినదిగా కోరుచున్నాము.

పి. రాజగోపాల్,
కాకినాడ హోటల్స్ అసోసియేషన్.

గురుకుల విద్యాలయాల్లో ప్రవేశార్హతలు

ఆంధ్రలోని గురుకుల విద్యాలయాల ప్రవేశ పరీక్షకు 7 వ తరగతి ఛాత్రులకు పరిమితం చేస్తూ, సాంవత్సరిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు గూడ పరీక్షకు హాజరయ్యేందుకు, అనుమతిస్తూ ఈనెల 26 వ తేదీన పరీక్షలు జరుపుటకు ప్రభుత్వం ప్రకటించి యున్నది. సాంవత్సరిక పరీక్షలు ఈనెలలో సెలవులు ప్రకటించుటచే జరుపబడుటలేదు. అందుచే దరఖాస్తు చేసిన విద్యార్థులకు (7 వ తరగతివారికి) సదవకాశం లేకుండా పోతున్నది.

ప్రవేశ పరీక్షలకు హాజరయ్యేందుకు అనుమతిస్తూ 7 వ తరగతి పరీక్షల అనంతరం ఛాత్రులు తమవారికి విద్యార్థుల ఎన్నిక కొరకు ప్రోపుగ పరీక్షా ఫలితాలు ప్రకటించబడిన తరువాత గూడ పరిగణనలోనికి తీసుకోవలసిందిగా విద్యాశాఖాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

త్రిపురనేని శివప్రసాదరావు,
విజయవాడ—10

గృహబలం

18-6-73 సోమవారం

శ్రీ ప్రమాదీచ జ్యేష్ఠ బహుళ తదియ పూర్తి, ఉత్తరాషాడ పూర్తి, ఈరోజు వర్జ దుర్ముహూర్తములు గమనించి ప్రయాణములు, నూతన వృత్తి స్వీకారము, అద్దెఇండ్లు మారుట, వ్యవసాయ పనులు చేయవచ్చును.

మేషం: మీరు ఆలోచనలలో విలకడ చూపగలిగితే అనుకూలమయిన రోజే! చేపట్టిన కార్యక్రమాలు విజయవంతంగా సాగుతాయి. వృత్తి ఉద్యోగాలు యోగదాయకంగా వుంటాయి.

వృషభం: కుటుంబ సమస్యలుంటాయి. వృత్తి ఉద్యోగాలు శ్రమకరంగా వుంటాయి. ప్రయాణాలలో ప్రయాసకు— కార్యక్షమాలలో చిరాకుకు గురవుతారు. కృత్తికవారికి జాగ్రత్త సూచన.

మిథునం: సహచరుల సమస్యలు—వారితో అభిప్రాయ భేదాలు, వృత్తి ఉద్యోగాలలోబరువు బాధ్యతలు, వ్యవహారసంబంధమయిన బెడద సంభవం. అయితే ఆర్థికంగా ఏదో విధమయిన సర్దుబాట్లవుతాయి.

కర్కాటకం: తిప్పుట—శ్రమగల కార్యాలు, కుటుంబ ఆర్థిక, ఆరోగ్య సమస్యలు, ప్రయాణాలలో ప్రమాదావకాశాలు, వృత్తి ఉద్యోగ రంగాలలో స్థాన చలన సూచనలు సంభవం. జాగ్రత్త సూచన.

సింహం: వృత్తి ఉద్యోగ రంగాలలో ప్రత్యర్థుల పోటీ, అధికారులతో అభిప్రాయ భేదాలు, కార్య విఘ్నాలున్నా ఆర్థిక విషయాలు ఏదో విధంగా పరిష్కార మవుతాయి.

కన్య: మీరు తలచిన పనులకు ఏదోవిధమయిన ఆటంకం వున్నా క్రమంగా కొంతఫలితం వుంటుంది. వృత్తి ఉద్యోగ రంగాలలో శ్రమాధిక్యతవున్నా కొంత ఆర్థికప్రోత్సాహం లభిస్తుంది.

తుల. ఈ రాశిలో కొందరి ఆశలు— ఆడియాసలు కాగా మరి కొందరికి ఆకస్మిక ధన లాభం సూచితమవుతున్నది. యుక్తిగా కొన్ని కార్యాలు సాధించవచ్చు.

వృశ్చికం. కుటుంబ ఆర్థిక సమస్యలతో సతమత మవుతారు. ప్రయాణాలలో మెలకువ చూపడం మంచిది వృత్తి ఉద్యోగాలలో స్థాన చలన సూచనలున్నాయి. అధికారులతో జాగ్రత్త చూపడం మంచిది.

ధనుస్సు. కుటుంబ సమస్యలు కొన్నివుంటవి. వృత్తి ఉద్యోగాలలో బాధ్యతలధికమవుతాయి. ఏ పని చేయాలన్నా విలకడతక్కువ. ఉత్తరాషాఢ వారు మెలకువ చూపడం మంచిది.

మకరం: శ్రమాధిక్యత వున్నావృత్తిలో ప్రోత్సాహము, వ్యయ ప్రయాసలున్నా వృత్తిలో కార్య సాధన, వ్యవహారాలున్నా జయం సంభవం.

కుంభం: మీ ఆలోచనలు విలకడగా వుండవు. ఆందోళన—విద్రాభంగం, చిరాకు అధికంగా వుంటాయి. వృత్తిలో శ్రమకు తగిన ఫలితం వుండదు. సంతానవర్గం వారి సమస్యలుంటాయి.

మీనం: స్థిరాస్తి వ్యవహారాలు వేధిస్తాయి. వృత్తి ఉద్యోగాలలో కొంత ప్రోత్సాహం వుంటుంది. అధికారులతో అభిప్రాయ భేదాలుంటాయి.

పాకిస్తాన్‌తో సుస్థిరశాంతి సాధనే ఇండియా లక్ష్యం

బెల్గ్రేడ్ విందులో భారత ప్రధాని పునరుద్ఘాటన; యుగొస్లావ్ నాయకులతో చర్చలు ప్రారంభం

బెల్‌గ్రేడ్, జూన్ 16: పాకిస్తాని దోరణి విధానాలు రోజురోజుకు మారిపోతున్నప్పటికి, పాకిస్తానితో సుస్థిర శాంతి సాధనకే భారత దేశం కృషిచేయగలదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న పునరుద్ఘాటించారు. భారత ఉప ఖండంలోని దేశాలతోను ఇతర పొరుగు దేశాలతోను సమానత్వం పరస్పర విశ్వాసం మైత్రీ సహకారాల ప్రాతిపదికపై సత్సంబంధాలను నెలకొల్పుకొనటమే భారతదేశపు విధానమని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న యుగొస్లావియా ప్రధాని బిజెడిక్ తన గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

"భారత ఉప ఖండంకాని, ఆగ్నేయాసియా యాగాని, "ఆందోళన కరమైన ప్రాంతంగా" మారటం భారత దేశం అభిమతం కాదు. అయితే మా పొరుగు దేశాలకువిదేశాల నుండి ఆయుధాలు దిగుమతి అయితే శాంతిని నెలకొల్పటం సాధ్యంకాదు" అని ప్రధాని స్పష్టం చేశారు.

యూరప్‌లో శాంతి సాధనకు జరుగుతున్న కృషి పట్లను, వియత్నాంలో శాంతి ఒప్పందం పట్లను శ్రీమతి ఇందిరా గాంధి హర్షం వెల్లడించారు. అయితే లావోస్, కాంబోడియాలలో కూడా యుద్ధ విరమణ జరిగితే విదేశీ సేనల ఉపసంహరణ జరిగినట్లయితేనే ఇండో చైనాలో సుస్థిర శాంతికి అవకాశం లభిస్తుందని ఆమె ఉద్ఘాటించారు.

వచ్చే సెప్టెంబర్‌లో అల్జీరియాలో జరుగనున్న అలీన దేశాల సమావేశం గురించి ప్రధాని ప్రస్తావిస్తూ, మన ప్రాథమిక లక్ష్యాలైన శాంతి, అన్ని దేశాల సమానత్వం, మొదలైన లక్ష్యాలకు ఈ సమావేశం ద్వారా మరింత చేరువ కాగలమన్న ఆశాభావం వెల్లడించారు.

ప్రెసిడెంట్ టిటోతో చర్చలు

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న ఉదయం బెల్‌గ్రేడ్‌కు చేరిన వెంటనే యుగొస్లావియా అధ్యక్షుడు టిటోను కలుసుకొని చర్చలు ప్రారంభించారు. యుగొస్లావ్ ప్రధాని బిజెడిక్ కూడా ఈ చర్చలలో పాల్గొన్నారు. ఈ చర్చలు ప్రారంభించే ముందు ప్రెసిడెంటు టిటో ఆయన పత్నిని భారత ప్రధానితో కొంతసేపు సౌహార్ద్ర పూర్వకంగా సంభాషణలు జరిపారు, శ్రీమతి ఇందిరా గాంధి యుగొస్లావ్ అధ్యక్షునితోను, ప్రధానితోను రేపు కూడా చర్చలు కొనసాగిస్తారు.

రాష్ట్ర ప్రజల శ్రేయస్సుకై ప్రధాని ఆతృత

గుంటూరులో శ్రీ రఘురామయ్య ప్రకటన

గుంటూరు, జూన్ 16: ఆంధ్ర ప్రజలకు శ్రేయస్సు జరగాలని, ప్రస్తుత సంక్షోభం సత్వరం పరిష్కరింప బడాలని ప్రధాని కోరు కొంటున్నారని, అంతకుమించి ఆమె మరే రకమైన అభిప్రాయాలతోను లేరని, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్య పత్రికా గోష్ఠిలో నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఉభయ ప్రాంతాల ప్రజలకు ఆమోదకరమైన పరిష్కారాన్ని సాధించవలసి ఉందని, ఇటీవల ప్రాంతంలో పరిస్థితులు తారుమారయిన కారణంగా కుంటుపడిన అభివృద్ధి, కార్యక్రమాలను అమలు జరుపుకోందుకు అవసరమైన చర్యలు గైకొనాలని, ఆయన అన్నారు.

నానాటికి పెరిగిపోతున్న ధరలను అదుపు చేయడానికి కేంద్రం కృషి చేస్తున్నదని, ఆయన అన్నారు.

అనంతరం వేర్పాటు నాయకులు శ్రీ జి. వి. రత్నయ్య (ఎం. ఎల్. ఎ.) శ్రీ పిహెచ్. హనుమయ్య ప్రభృతులు శ్రీ రఘురామయ్యను కలుసుకొని చర్చలు జరిపారు. (మ. వి.)

కాకినాడ రేవు అభివృద్ధి

హైదరాబాద్, జూన్ 16, గవర్నరు సలహాదారు శ్రీ శరీన్ ఢిల్లీనుండి తిరిగి వచ్చిన పిదప విన్నఇక్కడ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ కాకినాడరేవు అభివృద్ధికి ప్రభుత్వం తగు చర్యలు గైకొంటున్నదని యీ రేవును పూర్తిగా అభివృద్ధి పరచినట్లయితే పోలిసా 10 లక్షల టన్నుల ఖనిజం ఎగుమతికి తగు వసతులు ఏర్పడతాయని తెలియజేశారు.

ప్రస్తుతం 10 వేల టన్నులు ఉత్పత్తి చేస్తున్న విశాఖపట్నం కోరమండల్ ఎరువుల కర్మాగారాన్ని రు 6 కోట్ల వ్యయంతో లక్ష టన్నుల ఉత్పత్తి దశకు అభివృద్ధి పరచడం జరుగుతున్నదని శ్రీ శరీన్ తెలిపారు.

విశాఖపట్నంలోని శ్రీ రాం కెమికల్ ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీకి కూడా విస్తృత పరుస్తున్నట్లు తెలుస్తున్నది.

పాతఢిల్లీలో ఆదివారం వరకు కర్ఫ్యూ

న్యూఢిల్లీ, జూన్ 16: పాత ఢిల్లీ సదర్ బజార్ ప్రాంతంలో మంగళవారం రాత్రి జరిగిన దుర్ఘట్న కాండల దృష్ట్యా విధించిన కర్ఫ్యూను ఆదివారం ఉదయం వరకు పొడిగించినట్లు వేడిక్కడ పోలీసుఅధికారులు ప్రకటించారు.

నేటి ఉదయం ఆరు గంటల నుండి 11 గంటల వరకు కర్ఫ్యూను సడలించి తిరిగి ఎల్లుండి ఉదయం వరకు అమలు పరుస్తారు.

ఇంత వరకు 33 మందిని అరెస్టు చేశారు.

జూన్ 27న రాష్ట్రంలో పుస్తక విక్రేతల హర్తాళ్

విజయవాడ జూన్ 16: ఆంధ్రప్రదేశ్ బుక్ పబ్లిషర్ల బుక్ సెల్లరుల అసోసియేషన్ కార్యవర్గ సమావేశం 10 న సికింద్రాబాద్‌లో జరిగింది. జాతీయం చేయబడిన పాఠ్య పుస్తకాలపై డిస్కౌంట్‌ను పెంచాలని పైసంఘం కోరిన కోర్కెను ప్రభుత్వం త్రోసి పుచ్చినందుకు నిరసనగా జూన్ 27 వ తేదీని పుస్తకాల షాపులు సంస్థలను మూసి వేయాలని నిర్ణయించారు.

పెండ్లి ముందు పెండ్లి తరువాత



బలహీనత మరియు అనేక విధములుగాసాధారణమైనందు వలనను కొనుటవలన జబ్బు నయము గాక విసుగు చెందిన ల వెంటనే యొడ సంవత్సరాల అనుభవంతో ప్రఖ్యాతిగాంచిన

డా॥ రాయ్

గవర్నమెంటు రిజిష్టర్డు

సెక్సు స్పెషలిస్టును సంప్రదించి తమ జీవితమును సుఖవంతం చేసుకొనుడు.

వరుసుల బలహీనత మందువల్లనే కాక విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడా నాగు చేయబడును. దీనివలన అతి త్వరలో విశ్రాంతి పొందగలరు.

ఆంధ్రప్రదేశ్‌లో 1950న స్థాపించబడినది)

సంప్రదించు వేళలు:

ఉదయం గం.8.00నుండి మ.1.00సాయంత్రం గం.4—00 నుండి రా.9.30 వరకు

రాయ్ మెడికల్ హాల్

గాంధినగర్, జైహింద్‌టాకీస్ ఎదుట

విజయవాడ-3 ఫోన్: 74658



ఆఫఘనిస్థాన్ పర్యటనలో ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పఠక్‌కాబూల్ 8వ తేదీన కాబూల్‌లోని బాబర్ ఉద్యానవనాన్ని దర్శించారు. ఉపరాష్ట్రపతి దంపతులను చిత్రంలో చూడవచ్చు

వలసతత్వం నిర్మూలనకు అలీన దేశాల దృఢదీక్ష

అల్జీర్స్ సభలో వ్యక్తంకాగలదని ప్రెసిడెంట్ టిటో అభిభాషణ

బెల్‌గ్రేడ్ జూన్ 16 : ఇప్పటికీ వలస తత్వం ప్రపంచంలో కొన్ని ప్రదేశాలలో పాదుకొని ఉన్నదనీ, దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ అల్జీర్స్‌లో జరుగనున్న అలీన దేశాల శిఖరాగ్ర సభలో ముక్తకంఠంతో పోరాడుతామని యుగొస్లావియా అధ్యక్షుడు టిటో నిన్న ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ గౌరవార్థం ఏర్పాటైన విందులో మాట్లాడుతూ చెప్పారు. అంతర్జాతీయ పరిస్థితి మారుతున్నదని యూరోప్ ఏకీకృతంగా పనిచేస్తూ మరో పెద్దయుద్ధాన్ని నివారింపజేస్తుందని ఆయన అన్నారు. యుగొస్లావియా ప్రధానమంత్రి బిజెడిక్ భారతదేశం సాధించిన విజయాలు యుగొస్లావియా ప్రజానీకాన్ని ఉత్తేజ పరిచాయని చెప్పారు. ఉభయ దేశాలు అన్ని రంగాలలో కలిసి కృషి చేయాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక విధానాలలో ముఖ్యంగా పారిశ్రామిక రంగంలో నౌకల నిర్మాణం వంటివి ఉభయులు సంయుక్తంగా నిర్మించుకోవచ్చునని చెప్పారు. భారత ఉప ఖండంలోని సమస్యలన్నీ దానికి సంబంధించినవారే సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవచ్చునని, దీనిలో విదేశీ జోక్యం అనవసరమని అన్నారు.

గుంటూరులో లాఠీఛార్జి

1 వ పేజీ తరువాయి

పారు. ఇద్దరు విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడు గాయపడినారని" ఆంధ్రసేన ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ.వి. సత్. నరసింహారావు, జై ఆంధ్ర సేన అధ్యక్షుడు శ్రీ చిగురుపాటి శంకరరావు ఒక ప్రకటన చేశారు. ఈసంఘటనను విరసించవాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర ప్రజాపరిషత్తు ఖండన

గుంటూరు, జూన్ 16 : ఆంధ్ర ప్రజా పరిషత్తు కోశాధికారి శ్రీ జాగర్లమూడి చంద్రమపుళి, కార్యదర్శి శ్రీ యలమంచలి శివాజీ ఈ దిగువ ప్రకటన చేశారు.

"సంప్రదాయ విరుద్ధంగా ఈ రోజు గుంటూరు కళాశాల ఆవరణలో పోలీసులు ప్రవేశించి, విద్యార్థులపైననే గాక, అధ్యాపకులపైన కూడా లాఠీచార్జి జరుపడం అత్యంత శోచనీయం. పరిష్కార సాధనకై ప్రశాంత పరిస్థితులు నెలకొల్పాలని ఒక వంక విజ్ఞప్తి చేస్తూ నేరొక వంక ఆంధ్ర విద్యార్థి లోకంపై ఈ విధంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం ప్రభుత్వ దమన నీతికి నిదర్శనం.

శ్రీయుతులు చిగురుపాటి శంకరరావు, ఏ. వి. ఎస్. నరసింహారావు వంటి యువకులను నగరం వదలి వెళ్ళవలసిందిగా పోలీసు అధికారులు ఆజ్ఞాపించడం రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులకే భంగకరమని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

ఎల్లకొండలో అతిసార వ్యాధికి 12 మంది మృతి

హైదరాబాద్, జూన్ 16: హైదరాబాద్ జిల్లాలోని వికారాబాద్ బ్లాకుకు చెందిన ఎల్లకొండ గ్రామంలో అతిసార వ్యాధికి 12 మంది మరణించారు. ఈ వ్యాధిని ఇప్పుడు పూర్తిగా అరికట్టారు.

శ్రీ స్వరణ్‌సింగ్ సమాధానం

పాక్ విదేశాంగ శాఖ ప్రకటన

ఇస్లామాబాద్ జూన్ 16 ఉపఖండంలో ప్రతిష్టంభనను నివారించె కృషిలో పాకిస్తాన్ వ్రాసిన లేఖకు ఇండియా విదేశాంగ మంత్రి శ్రీ స్వరణసింగ్ నుంచి సమాధానం వచ్చినటు పాకిస్తాన్ విదేశాంగ శాఖ నిన్న ప్రకటించింది.

పాక్ రక్షణ విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ అజీజ అహమ్మద్ గత నెలలో ఇండియాకు వ్రాసిన లేఖలో ఎట్టి షరతులు లేని చర్చలకు అంగీకరించవలసిందని కోరారు.

అయితే ఇండియా నుంచి వచ్చిన సమాధానంలో వివరాలు తెలియలేదు.

శ్రీ పాంచాల రాయ స్వామి గుడిలో దొంగతనం

శాయంపేటహవేలి, జూన్ 16: వరంగల్ జిల్లా శాయంపేట హవేలిలోని శ్రీ పాంచాలరాయస్వామి దేవాలయంలో జూన్ 10వ తేదీ అర రాత్రి దొంగలుపడి, దేవాలయ పునరుద్ధరణకై సంపాదించిన ద్రవ్యం— స్వామివారికి చెందిన వస్త్రాలు, పాత్రసామగ్రి, ఇతరత్రా సామానులు సుమారు నాలుగైదు వేల రూపాయల ఆస్తిని అపహరించారు.

ఈఆలయ పునరుద్ధరణకు భక్తులు మళ్ళీ సహకరించవలసిందని — కమిటి కార్యవర్గం విజ్ఞప్తి చేస్తున్నది.

వరంగల్‌జిల్లా అర్చక సంఘం ఎన్నికలు

శాయంపేటహవేలి, జూన్ 16: వరంగల్ ముస్త్వెవార వేణుగోపాలస్వామి దేవాలయంలో జూన్ 10 న వరంగల్ జిల్లా అర్చకసంఘం ఎన్నికలు జరిపి, ఈ దిగువ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: శ్రీమాన్ కొండపాక వెంకట నరసింహాచార్యులు, ఉపాధ్యక్షుడు: శ్రీమాన్ దిని కేశవాచార్యులు, కార్యదర్శి: శ్రీ కలకోట పార్థసారథి, సహాయకార్యదర్శి: శ్రీ గణపతి శాస్త్రి, కోశాధికారి: శ్రీమాన్ తరుట్ల నారాయణాచార్యులు,సభ్యులు: కలకుంట్ల అనహ సింగరాచార్యులు, పరాశరం వెంకటేశ్వర్లు, ఆరుట్ల రంగాచార్యులు.

సౌరమండలంలో ప్రేలుడు: స్కైలాబ్ ఛాయాచిత్రాలు

హ్యూస్టన్ జూన్ 16: 'స్కైలాబ్' వ్యోమగాములు నిన్న సౌరమండలంలో అతి తీవ్రమైన ప్రేలుడును టెలిస్కోప్ ద్వారా పరిశీలించి సౌర ఉపరితలంపై తరుచు సంభవించే అగ్ని తుపానులకు హేతువు ఏమిటో, శాస్త్రజ్ఞులు పరిశోధనలు జరపడానికి ఎంతో విలువైన సమాచారాన్ని అందించగల అపూర్వమైన ఛాయా చిత్రాలు తీశారు. సౌర మండలంలో తుపానులు చెలరేగినప్పుడు వివిధ రకాలైన రేడియేషన్ కణ సముదయాలు ఉప్పెత్తున లేచి, భూతలంపై రేడియో సంబంధాలకు అంతరాయం వాటిల్లచేసే సంగతి తెలిసినదే. శాస్త్రజ్ఞులు ఈవిషయాన్ని సునిశితంగా పరిశీలించడానికి ఈ చిత్రాలు ఎంతైనా తోడ్పడ గలవు.

స్కైలాబ్ వ్యోమగాములలో ఒకరైన పాల్ విట్జ్ నిన్న వ్యోమనౌకలోని ఎనిమిది టెలిస్కోపులను కంట్రోల్ చేసే విభాగంలోని యంత్రాలను నడుపుతుండగా, ఒక అలగం లైటు వెలిగ, వెంటనే అతడు టెలిస్కోప్ యంత్రాంగాన్ని సౌరమండలం నడిభాగానికి సరిగ్గా గురి పెట్టడంతో అదృష్టవశాత్తు ఈ ప్రేలుడును చూడ గలిగాడు.

సూర్యునిలో చెలరేగిన ఈ ప్రేలుడు బ్రహ్మాండమైన అగ్ని శిఖలతో సౌర ఉపరితలంపై 64 వేల మీటర్ల మేరకు కనిపించిందట.

స్కైలాబ్ తీసిన ఛాయా చిత్రాలు టెలివిజన్ ద్వారా వెంటనే భూతలానికి ప్రసారం చెయబడ్డాయి.

విప్లవ కమ్యూనిస్టు నాయకుని అరెస్టు

హైదరాబాద్ జూన్ 16: విప్లవకమ్యూనిస్టు కౌన్సిల్ జిల్లా ఆర్గనైజర్ శ్రీ వై. మల్లారెడ్డిని మరి ఇరువురిని జూన్ 14న నల్గొండ తాలూకాలోని ఒక గ్రామంలో పోలీసులుఅరెస్టు చేశారు.

ఒక రివాల్వరు తుపాకి కొంత మందుగుండు సామగ్రిని ఒక ట్రాన్సిస్టర్‌ను కమ్యూనిస్టు సాహిత్యాన్ని మల్లారెడ్డి దగ్గరనుంచి పోలీసులు స్వాధీనపరుచుకున్నారు.

ఆయన అనుచరులవద్ద కూడా మందుగుండు సామగ్రి పోలీసులకు దొరికింది.

శ్రీ నాగిరెడ్డి కుట్రకేసు తో శ్రీ మల్లారెడ్డికి సంబంధం ఉన్నదని ఇతను ఇంత కాలంగా తప్పించుకుని తిరుగుతున్నారని తెలుస్తున్నది.

పాఠ్య గ్రంథముల సమస్యల పరిశీలన కమిటీ

జూన్ 24 నుండి 26 వరకు విజయవాడలో సమావేశం

విజయవాడ, జూన్ 16: జాతీయం చేయబడిన పాఠ్య గ్రంథములకు సంబంధించిన సమస్యలను పరిశీలించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచె నియమింపబడిన కమిటీ శ్రీ ఎస్ ఆర్. రామమూర్తి (పరిశ్రమల వాణిజ్య శాఖ కార్యదర్శి) అధ్యక్షత క్రింద విజయవాడలోని ప్రభుత్వ అతిథి గృహములో జూన్ 24 నుండి 26 వరకు సమావేశమవుతుంది. ఈ సంఘంలోని ఇతరసభ్యులు: రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి, డైరెక్టర్ ఆఫ్ ప్రింటింగ్ స్టేషనరీ స్టోర్సు పర్చేజస్, విద్యాశాఖ డైరెక్టర్, శ్రీ వి. పి. రాఘవాచారి (ఎం. ఎల్. ఎ.) శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ప్రభుత్వ పాఠ్య గ్రంథాల ప్రెస్ డైరెక్టర్.

పాఠ్యగ్రంథముల రచన చిత్రములు పటములు తయారు చేయుట ఉత్పత్తి సంపిణీ ధర నిర్ణయ విధానముగురించి పై సమావేశంలో కమిటీవారు ఈ క్రింది వర్గముల వారితో సంప్రదించ గోరుతున్నారు.

పాఠ్య గ్రంథ రచయితలు, చిత్రకారులు, ఎడిటర్లు, విద్యా సంస్థల అధిపతులు, ప్రచురణ కర్తలు, పుస్తక విక్రేతలు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘముల ప్రతినిధులు, పత్రికా విలేఖరులు, శాసన సభ్యులు" అని కృష్ణాజిల్లా విద్యా శాఖాధికారిణి శ్రీమతి కె. ఎం. సుగుణ, నిన్న ఒక ప్రకటనలో తెలిపారు.

చిన్నకారు ఢీకొని ఒకనికి గాయాలు

మచిలీపట్నం, జూన్ 16: స్థానిక నారాయణపురం ప్రాంతంలో జూన్ 14 వ తేదీ రాత్రి ఒక చిన్నకారు శ్రీ ఎస్. వెంకటేశ్వర్లు (55) అనే వ్యక్తిని ఢీకొనగా అతనికి గాయాలు తగిలాయని, కారు పరారీ అయిందని యిక్కడి పోలీసు వర్గాలవల్ల తెలుస్తున్నది. గాయాలు తగిలిన శ్రీ వెంకటేశ్వర్లును ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పారు. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు. (మ.వి.)

ఫోర్జరీ పత్రాలతో తుపాకుల తరలింపు

పశ్చిమబెంగాల్‌లోని ఇషాపూర్ ఫ్యాక్టరీలో సంఘటన; వంచకులకై గాలింపు

కలకత్తా, జూన్ 16 : ఇషాపూర్ రైఫిల్ ఫ్యాక్టరీ నుంచి రు. 2,55,000 విలువచేసే 170 జోడు గుండ్ల తుపాకులను ఫోర్జరీ పత్రాల సహాయంతో బయటకు తీసుకువెళ్ళినట్లు పోలీసు సూపరింటెండెంటు శ్రీ రతీన్ భట్టాచార్య నిన్న యిక్కడ తెలిపారు.

గత సూమారు నెల వ్యవధిలో ఈ ఫ్యాక్టరీ ఈ ఆయుధాలను కొందరు దొంగ వ్యక్తులకు విక్రయించిందని "సిరిలో" చాలామంది పంజాబుకు చెందినవారని, వీ రిచ్చిన పత్రాలు తర్వాత ఫోర్జరీవని తేలిందని, ఆయన విలేఖరుల సమావేశంలో తెలిపారు.

ఈ సందర్భంగా దోషులను కనుగొనడానికి భారీ ఎత్తున దర్యాప్తు జరుగుతున్నదని, ఈ ఫ్యాక్టరీ వున్న 24 పరగణాల జిల్లాలోని నాషిపారా పోలీసు స్టేషన్ ఆరు కేసులను రిజిస్టరు చేసిందని డిప్యూటీ పోలీసు యిన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ నిరంజన్‌సెన్ తెలిపారు.

ఫోర్జరీ చేసిన చలానాలు, చెక్కులతోను ఇచ్చి ఆయుధాలను చేరవేస్తున్న ఈ కుట్ర గురించి పంజాబుతో సహా వివిధ రాష్ట్రాలను హెచ్చరించారు.

ఆ దొంగ వ్యక్తులు ఇచ్చిన చెక్కులు బ్యాంకులో క్యాష్ కాకపోవడంతో ఈ వ్యవహారం బయట పడింది.

ఈ ఆయుధాలను 1970 మే నుండి ఐదారుసార్లు ఫ్యాక్టరీ నుంచి కొందరు వ్యక్తులు సంస్థల పేర్లతో తీసుకు వెళ్లినట్లు, తర్వాత ఆ పేర్లు దొంగపేర్లని తెలిసిందని పోలీసు వర్గాలవారు తెలిపారు.

చిన్నకారు ఢీకొని సిటీబస్సు డ్రైవరు మృతి

గొల్లపూడివద్ద ప్రమాదం

విజయవాడ జూన్ 16: నేటిసాయంత్రం 3 గంటల ప్రాంతంలో ఇక్కడకు సమీపానగల గొల్లపూడివద్ద జరిగిన ప్రమాదంలో బోస్ సాంబారావు (35) అనునతను చిన్నకారు ఢీకొనగా మృతిచెందాడు. శ్రీ సాంబారావు విజయవాడ కొత్తపేట వాస్తవ్యుడనీ, ఇతను 25 సిటీబస్సుకు డ్రైవరుగా ఉంటున్నాడనీ సిటీబస్సు దిగి వెళుతుండగా విజయవాడనుండి హైదరాబాద్ వెళుతున్న టాక్సీ ఒకటి గొల్లపూడి బస్సుస్టాండు దగ్గర అతనిని ఢీకొనినపుడు ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తున్నది. బలమైన గాయాలు తగిలిన సాంబారావును ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వస్తుండగా దారిలో అతను మృతి చెందాడు. టాక్సీ డ్రైవరు పరారీ అయినట్టు చెప్పబడింది. విజయవాడ ఒకటవ టౌను సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. పి. టి. చౌదరి దర్యాప్తు చేస్తున్నారు.

ఒరిస్సాలో ప్రభుత్వోద్యోగుల వయః పరిమితి పొడిగింపు

భువనేశ్వర్, జూన్ 16: ప్రభుత్వ ఉద్యోగాలకు వయః పరిమితిని 25 నుంచి 28 సంవత్సరాలకు పెంచడానికి ఒరిస్సా ప్రభుత్వం నిర్ణయించింది. షెడ్యూల్డు తరగతులకు చెందిన వారికి వయః పరిమితిలో అంతకు ముందు పొడిగింపు ఇప్పటివలెనే కొనసాగుతుందని. అధికార వర్గాలవారు అన్నారు.

సెంట్ జోసఫ్ బోయిస్ హై స్కూల్,

ఇంగ్లీషు మీడియం

కన్నవారి తోట, గుంటూరు

స్థాపితము 1960

నర్సరీ నుండి మెట్రిక్ వరకు

అడ్మిషనులు 1—6—73 నుండి ప్రారంభించ బడినవి.

హాస్టలు వసతి కలదు.

హాస్టలును మేనేజిమెంటువారు స్వయముగా పర్యవేక్షించెదరు.











బీకే చీరలను కొని రొక్కం లేక వస్తురూపేణా బహుమతులు గెలుపొందండి.



రు. 500/—

తూర్పు గోదావరి జిల్లా, రామచంద్రపురం తాలూకాలోని పులుగుర్త గ్రామం రాజా వీధిలో వుంటున్న శ్రీ పులుగుర్త వెంకటరావు గారు బీకే ఇంటర్ నేషనల్ వారి ఒక చీరను రు. 56.30 కు కొని కాకినాడలో సిటి ఎంపోరియం క్లాత్ స్టోర్‌నుంచి రు. 500 — బహుమతిని కాకినాడ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజరు శ్రీ వై. బి. కె. శేషగిరిరావు గారి సమక్షంలో స్వీకరిస్తున్న సమయంలో తీసిన ఫోటో.

నల్లకుంటలో గవర్నమెంట్ హైస్కూలులో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న శ్రీ ఎ. బి. ఎస్. చంద్రప్రసాద్ (తండ్రిపేరు ఎ. సూర్యనారాయణ చిరునామా 2—1—565/5, నల్లకుంట. హైదరాబాద్— 500044) బీకే స్వీట్‌రోజ్ చీరను రు. 64—50 కు కొని హైదరాబాద్ కోఠిలో వున్న "ఆరాధన" షాపు భాస్వామి శ్రీ చంపక్‌భాయ్ నుంచి కుట్టుమిషను బహుమతిగా స్వీకరిస్తున్న సమయంలో తీసిన ఫోటో. దిలీప్ ట్రేడింగ్ కంపెనీ, హైదరాబాద్ యజమాని శ్రీ ప్రేమ్ ప్రకాష్ త్రివేదిగారిని కూడా ఫోటోలో చూడవచ్చును

రు. 500/—

శ్రీమతి నైతేని లక్ష్మీకాంతమ్మ గారు (భర్త పేరు శ్రీరాధాకృష్ణ) చిరునామా శ్రీ ఎస్.సత్యసిరావు, 20/163 ఇంగ్లీసుపాలెం, మచిలీపట్నం) బీకే ఇంటర్ నేషనల్ వారి చీరను రు. 64—50కు కొని రు 500— రొక్కం బహుమతిని మచిలీపట్నంలోని మెస్సర్స్ దోర్నాల్ షాపునుంచి స్వీకరిస్తున్న సమయంలో తీసిన ఫోటో.



శ్రీమతి డి. వారతమ్మ గారు (భర్త పేరు శ్రీ నరసయ్య చిరునామా బజార్‌పురం ఖమ్మం) బీకేఉపహార్‌చీరను రు. 56.30 కు కొని స్వీట్ బంగారు ఖమ్మంలోని బాంబే క్లాత్ స్టోర్స్ యజమాని శ్రీ పరమానంద్ నుంచి బహుమతిగా స్వీకరిస్తున్న సమయంలో తీసిన ఫోటో.

ఒక బీకే చీరను కొని రు. 3/-నుంచి రు. 15000/-వరకు బహుమతులుగాగాని, రొక్కంగా గాని, బీకే ఇంటర్ నేషనల్ "ఉపహార్" పథకంక్రింద గెలవండి.

ఆంధ్రప్రదేశ్ అంతటా అనుమతి పొందిన చిన్న పెద్ద బీకే చీరలు మిల్లు రేట్లపై లభిస్తాయి.

ప్రాతినిధ్యం లేనిచోట్ల డీలర్‌షిప్ తీసుకోదలచిన వారు ఆంధ్రప్రదేశ్‌కు హోల్‌సేల్ డిస్ట్రిబ్యూటర్లయిన దిగువ చిరునామాతో సంప్రదించండి.

దిలీప్ ట్రేడింగ్ కంపెనీ, పథర్‌గట్టి, హైదరాబాద్.

మీ అభిమాన "బీకే అంత్యాక్షరి" రేడియో కార్యక్రమాన్ని ప్రతి శుక్రవారం రాత్రి 9—30 హైదరాబాద్/విజయవాడలలో వినవచ్చును.

సంగ్రహ ప్రకటనలు

ఎడ్యుకేషనల్

శ్రీ కిండర్‌గార్డెన్ స్కూలు
జ్యోతి విద్యామందిర్ పాటబిల్డింగ్. గాంధీనగర్, విజయవాడ—3.
కిండర్‌గార్టెన్, 1 మొదలు 5వ తరగతి వరకు 4—7—73న ప్రారంభం. అడ్మిషనులు ప్రారంభించబడినవి. రిక్షా సౌకర్యము గలదు. సీట్లు పరిమితం. వెంటనే సంప్రదించండి.
కరెస్పాండెంటు మరియు ప్రిన్సిపాలు.

ACCOUNT TEST (ANDHRA PRADesh) — Guides for Parts: I, II, Executive Officers & P.W.D Officers Tests available. Apply. Account Test Institute. 12/1-B. Police Commissioner's Office Road, Egmore, Madras-600008.

బి. ఏ., బి. కామ్., ఎం. ఏ., ఎం. కామ్., (మధురై, మద్రాస్, కర్ణాటక, వెంకటేశ్వర యూనివర్సిటీలు) మరియు డి.కామ్. ప్రయివేటుగా చదవండి. వివరాలకు రు. 2/—లు పంపండి.
National College of Commerce, 5, South Masi Street, Madurai-1

నిపుణులు, అనుభవజ్ఞులు అయిన హోమియోపతి కరస్పాండెన్సు కోర్సు ఇంగ్లీషు, హిందీ కన్నడ, తెలుగు, తమిళ భాషలలో నేర్పబడును ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి డైరెక్టర్ కర్ణాటక హోమియోపతిక్ కాలేజీ, మల్లేశ్వరం, బెంగుళూరు—3.

హోమియోపతి పోస్టు ద్వారా నేర్పబడును. ఎం.డి. హెచ్. ఉన్నత డిగ్రీ ఇవ్వబడును. చక్కటి జీవనాధారం. ఉచిత వివరములకు:
Premier Homeopathic College, 184, Sector 19-A, Chandigarh.

అకౌంటెంట్‌ కండి. వెలకు రు. 20 కొరకు కరస్పాండెన్సు ద్వారా బాచిలర్ ఆఫ్ అక్కౌంట్ డిప్లొమా. మొదటిసారి ఉచితం సెంట్రల్ ఇన్స్టిట్యూట్, 7/14 దర్యాగంజ్ ఢిల్లీ-6. దయచేసి ఇంగ్లీషులో వ్రాయండి.

శ్రీ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా కాన్వెంట్ హైస్కూలు జోరోపేట, రాజమండ్రి—3.
బ్రాంచి: భగవాన్ శ్రీ సత్యసాయి బాబా కాన్వెంట్ ఎలిమెంటరీస్కూలు గుంటకులం, రాజమండ్రి—2
6—7—1973 న తేదీన తెరువబడును.
శ్రీ సత్యసాయి బాబా కాన్వెంటులో ఇంగ్లీషు మీడియంతో ఒకటి నుండి 7 వ స్టాండర్డు వరకు తెలుగు మీడియంతో ఒకటి నుండి 9 వ తరగతి వరకు బాలబాలికలకు వసతి సౌకర్యములతో ప్రవేశము కలదు
మూడు సంవత్సరముల మెట్రిక్యులేషన్ కోర్సు కూడా నడుపబడుచున్నది
కోరువారికి ప్రాస్పెక్టసు ఉచితముగా పంపబడును
స్థాపితం: 1968. కరస్పాండెంట్

ప్రకటన

వి. బి. సి. డిపాజిట్ స్కీము వారి జూన్ నెల ఫలితాలు. 2139, 0432, 0381, 1206, 2378
ఇట్లు: విజయవాడ బాటిలింగ్ కంపెనీ.

పుస్తకములు

అల్లోపతి మెడికల్ గైడ్స్
డా. రాజా [illegible]గారి తెలుగు అనువాదాలు:

ఆ. ఇ. ఎన్.టి. హార్ట్ అండ్ కాన్పు గైడ్	10 00
అల్లోపతి టెక్స్ట్‌బుక్స్ ప్రాక్టీస్ గైడ్	12 00
అల్లోపతి ఇంజక్షన్ రిఫరెన్స్ గైడ్	12 00
అల్లోపతి మెడికల్ మిర్రర్	10 00
అల్లోపతి మిక్చర్ గైడ్	10 00
పిల్లల సంరక్షణ, వ్యాధులు, చికిత్సలు	10 00
ఆ మెటీరియా మెడిక జి వి రావు	10 00
ఆయుర్వేద అల్లోపతి మెడికల్ గైడ్	
రచన: జి వి రావు, డి హెచ్ రావు	10 00
హోమియోపతి వస్తుగుణ దీపిక	10 00
వస్తుగుణచంద్రిక చె. సం	25 00

కాళహస్తి తమ్మారావు అండ్ సన్స్, గ్రంథ ప్రకాశకులు :: రాజమండ్రి

టెండరు నోటీసు

యర్నగూడెం గ్రామ పంచాయితీ తాలూకు ఈ క్రింది పనిని చేయుటకు కంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు పిలువడమైనది. సదరు టెండర్లు ది. 20.6.73 తేదీన పూర్వాహ్ణం 10 గంటలనుండి సాయంత్రం 4 గంటలవరకు మాత్రమే ఈ క్రింది సంతకము చేసినవారిచే గాని వారి అనుమతిపొందిన మరియొకరిచేగాని స్వీకరింపబడును. టెండర్లు దరఖాస్తుతో ధరావతుగా చెల్లించిన రశీదు జతపర్చవలెను. టెండరు షరతులు తదితర వివరములు పంచాయితీ కార్యాలయము పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

పనిపేరు.
పంచాయితీ కార్యాలయ భవన నిర్మాణము
ఎస్టిమేటు మొత్తం రు. 20,000
ధరావతు చెల్లించవలసిన మొత్తం రు. 1000—

Bollina Ganga Raju, Sarpanch, Gram Panchayat Yernagudem (West Godavari District.)

జ్యోతిష్యము

మలయాళ హస్త సాముద్రికజ్ఞానములో కొన్నిరాష్ట్ర బహుమతులుపొందిన శ్రీమహాదేవి ఉపాసకులు కిషన్‌స్వామి వచ్చి వున్నారు. బృందావన్‌లాడ్జి, విజయవాడ 2. 30 6.73 వరకు.

కలం స్నేహితులు

14 సంవత్సరాలనుండి ఆదర్శవంతంగా నిర్వహించబడుతూ అనేక ప్రాంతాల వేలాది వ్యక్తులు స్నేహసౌజన్యాలతో పరస్పరం సంబంధాలు, సహకారం, విజ్ఞానం, ఆనందమును పొందుటకు తోడ్పడుతున్న మా సంస్థలో చేరుటకు వివరాలకు దయచేసి 20 పైసల స్టాంపు పంపండి అభ్యుదయ కలం స్నేహితుల సంఘం, 16—9—3, అప్సర్‌రెడ్డి స్ట్రీట్, విశాఖపట్నం—1

వివాహ ప్రకటన

విద్యావంతులైన రజక యువతీ యువకులు వివాహ సంబంధములకై కూడా సంప్రదించండి
డాక్టర్ కొండవీటి
పెదకాకాని (పోస్టు)
గుంటూరు జిల్లా

వైద్యము

మూలవ్యాధి మరియు భగందరము
సకల మూలవ్యాధులకు మరియు ఫిస్టులాలకు ఆయుర్వేద ఔషధములు శస్త్రచికిత్స లేదు. వివరములకు: వాగ్భట ఫార్మసీ, 46. ఈస్టుపార్కు రోడ్, 17వ క్రాస్, బెంగుళూరు—560055.

మకరధ్వజ లేహ్యం. నరములకు బలము, పురుషులు కోల్పోయిన శక్తి నియమముగా తిరిగి ప్రసాదించును. సీసా రు. 10 కేటలాగు ఫ్రీ. చరకాశ్రమం, ఎస్.ఎస్.పురం, విజయవాడ11

క్షయ వ్యాధి (ఆపరేషన్ లేకుండా) పుంసత్వ నపుంసకత్వ సుఖవ్యాధులు (స్త్రీల వ్యాధులకు గ్యారంటీ చికిత్స).
రవీంద్ర నర్సింగ్‌హోం, (రిజిస్టర్డు) చీరాల, ఒంగోలు జిల్లా, ఫోన్: 259.

హోమియోపతి పోస్టు ద్వారా నేర్చి ఎం. డి. హెచ్. డిప్లొమా పొందండి ఉచిత ప్రాస్పెక్టసుకు వ్రాయండి
Hind Homoeopathic Collage (Tm Regd.) Sonepat (Haryana).

శ్యామలా వైద్యశాల, స్థాపితం 1938
నపుంసకత్వం, శుక్లనష్టం, నరములబలహీనత, కమ్ము, మధుమేహము, సెగ పాదలు, బొల్లి, కడుపు పోటు, మొదలగు వ్యాధులకు పోస్టుద్వారా కూడా చేయబడును. డా. బి. కుటుంబశాస్త్రి, కొత్తపేట, తెనాలి.

ఏజంట్లు కావలెను

1974 మా బొమ్మల కాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. బహు పెద్ద ఆల్బం. 45% కమీషను. ఉచిత వివరములకు:
PUSHPAM PROCESS, P.B. No. 123, SIVAKASI-626163.

సిల్కు, కాటన్ జమకాణములు, దుప్పట్లకు ఆర్డర్లు బుక్‌చేయడానికి కమీషన్ ఏజంట్లు కావలెను. ఇంగ్లీషులో వ్రాయండి.
Sree Valli Textiles, Bhavani, PO (SI)

AGRICULTURE

3 సం.లలో కాపుకువచ్చు హైబ్రిడ్ కొబ్బరి మొక్కలకు ఆర్డర్లు బుక్‌చేయుటకు ఏజంట్లు కావలెను. Asian Agri-Hortic Traders 19/2 Ramaswamy Street, Madras-17

పుస్తకములు

రేడియో మెకానిజం ఇంటివద్దనే నేర్చుటకు పూర్తికోర్సు తెలుగు పుస్తకములు 3భాగములు రు.23 — సుభాష్ పబ్లికేషన్స్, నకిరేకల్లు పోస్టు, నల్లగొండజిల్లా, ఏ. పి.

వేలం నోటీసు

ఖాళీ టిన్నులు గోనెసంచులు, షీల్వుడ్ కేసులు ఇతర చిల్లర వస్తువులు ఇత్యాదులు 25—6—1973 సోమవారం ఉదయం 11—00 గంటలకు తిరుపతిలో టి టి డి కో-ఆపరేటివ్ స్టోర్సు లిమిటెడ్ ఆవరణలో బహిరంగ వేలంద్వారా అమ్మబడును. వేలం షరతులు, నిబంధనలు మామూలుగా ఆఫీసువద్ద లభించగలవు

సుమారుగా పరిమితి

1	ఖాళీ టిన్నులు మంచివి కోసినవి	6000 నెంబర్లు
2	ఖాళీ పంచదార గోనె సంచులు.	2200 నెంబర్లు
3.	ఖాళీ గోనె సంచులు మంచివి, చించినవి.	5000 నెంబర్లు

(సం) ఎస్. పురుషోత్తం, సెక్రటరీ.

RAILWAY SERVICE COMMISSION, Madras

Employment Notice No. 1/73-74

APPLICATIONS WILL BE RECEIVED upto 5.00 p.m. on 18th July, 1973 (2nd August, 1973 in the case of residents of Andaman, Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands) for the undermentioned posts on the Southern and South Central Railways subject to the following conditions:

(1) In addition to pay scales indicated, allowances will be admissible as per rules in force.

(2) FREE PASSES will be issued for Examination/Interview only to candidates belonging to SCHEDULED CASTES/SCHEDULED TRIBES and certain categories of 'Displaced Persons' from East Pakistan and candidates for Categories Nos. 1, 30, 33, 35 and 36.

Age: Age will be reckoned as on 1st July, 1973.

RELAXATION OF UPPER AGE LIMIT: (a) 5 years in the case of SCHEDULED CASTES/SCHEDULED TRIBES and candidates from certain former French Territories in India who had initial education in French medium; (b) 3 years in the case of residents of Goa Daman and Diu and persons of Indian origin migrated from East African countries; (c) upto the extent of service in the Defence Forces plus 3 years for Ex-Servicemen for all categories except No 2 (d) upto 40 years for Reservists in respect of all categories except No 2 in which case the limit will be 32 years; (e) upto 45 years (50 years in the case of SCHEDULED CASTES/SCHEDULED TRIBES) for displaced persons from East Pakistan who migrated between 1st January, 1964 and 25th March 1971, those who migrated from Burma since 1st June 1963 and those who migrated from Ceylon since 1st November, 1964; (f) according to extant orders in respect of serving railway employees; and (g) to the extent of service rendered in Farakka Barrage Project plus 3 years for staff rendered surplus from that Project. **In the case of Categories Nos. 3 and 21, any relaxation under any of the above provisions will be subject to an overall ceiling of 30 years of age. Candidates claiming relaxation of age under any of these provisions should give an appropriate remark against the column indicating date of birth on page 1 of the application form. In the case of Category No. 20 no relaxation will be allowed.**

(5) Prescribed forms of any Railway Service Commission available at important Railway Stations on payment of Rupees Two (Fifty Paise only in the case of candidates belonging to Scheduled Castes, Scheduled Tribes East Pakistan Refugees and Burma and Ceylon Migrants) can be used. If not available at Railway Stations forms can be had direct from this Commission by post only, on remittance by Money Order only of—
Rs. 3.35 for an Ordinary form;
or
Rs. 2.00 for Concessional form.

MONEY ORDER SHOULD BE FOR EXACT AMOUNT. Excess if any will not be refunded. If for insufficient amount, the Money Order will be returned. Complete address to be given on Money Order Coupon Commission accepts no responsibility for any delay taking place in receipt of application form by post and NO REFUND UNDER ANY CIRCUMSTANCES. Residents of Andaman Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands and Indians undergoing training abroad may, however, apply on plain paper, remitting Rs. 2/-or Paise 50 as the case may be by CROSSED POSTAL ORDER

MONEY ORDERS FOR SUPPLY OF APPLICATION FORMS INTENDED TO BE USED SPECIFICALLY FOR THIS EMPLOYMENT NOTICE WILL NOT BE ACCEPTED BEYOND 10TH JULY, 1973.

(6) **ACCOMPANIMENTS:** Read carefully the instructions attached to the application forms. Certificates to be attached securely in support of age, educational qualifications (academic and technical) experience, proficiency in sports, etc. One copy of passport size photograph to be affixed to application form in the space provided and another copy securely placed and stitched within the application form. **One postal stamped envelope and one unstamped envelope to be attached firmly, both self-addressed** All these accompaniments must be received along with the applications and **not separately.**

(7) **LIABILITY FOR TERRITORIAL ARMY SERVICE.** All male candidates appointed to Railway service are liable for active service for seven years in Railway Engineer Units of the Territorial Army and for eight years in the Reserve when called upon.

(8) ALL CORRESPONDENCE AND REMITTANCES TO BE ADDRESSED TO THE CHAIRMAN, RAILWAY SERVICE COMMISSION, CATHEDRAL ROAD, MADRAS-86 600086.

I. SOUTHERN RAILWAY

CATEGORY No. 1: PHARMACISTS GRADE 'B' (Men or Women) SCALE: Rs. 130-240. NINE Temporary Posts (One reserved for Schedule Caste, one for Scheduled Tribe and two for Ex-Serviceman). AGE: Between 20 and 30 years. QUALIFICATION: Passed Matriculation OR its equivalent and should possess a certificate in compounding and must be registered under the Central Pharmacy Act, 1948. Non-matriculates will also be considered if they are otherwise fully qualified in technical work and have been registered under the Pharmacy Act, 1948.

CATEGORY No. 2—SUB-INSPECTOR GRADE II (R.P.F.) (Men only) SCALE: Rs. 130-212. STIPEND: Rs. 130 per mensem during training for one year. 13 Temporary Posts (2 reserved for Scheduled Castes, one for Scheduled Tribe and one for Ex-Serviceman). AGE: Between 19 and 24 years QUALIFICATION: Passed Intermediate or its equivalent examination. Candidates who have successfully completed the first year of the 3 year Degree Course are also eligible; but they should attach proper certificates to show that they have successfully completed the first year course. Candidates with (i) N.C.C or allied training and (ii) proficiency in games, sports/athletics preferred. Knowledge of Tamil/Telugu/Kannada/Malayalam desirable.

Minimum physical standard: Height: 1 metre and 67.64 cms. (1 metre and 65.10 cms. for Scheduled Castes; 1 metres and 60 02 cms. for Scheduled Tribes, Hillmen and Tribesmen). Chest: 81.28 cms unexpanded (76.20 cms. for Scheduled Castes and Scheduled Tribes).

CATEGORY No. 3—COMMERCIAL APPRENTICE (MEN ONLY). Stipend in Scale Rs 205 7-212 during training period of two years and SCALE Rs. 250-380 when posted to working post after training. 3 Temporary Posts (one reserved for Ex-Servicemen). AGE: Between 20 and 24 years. QUALIFICATION: Graduate from a recognised University. A Degree in Law will be an additional qualification and will be preferred.

II. SOUTH CENTRAL RAILWAY

CATEGORY No. 4—LABORATORY SUPERINTENDENT (MEN ONLY). SCALE: Rs. 325-575. One Temporary Post. AGE: Upto 40 years. Age relaxation upto 45 years is allowed to candidates with over 5 years service on the Railways. QUALIFICATION: M Sc. (Chemistry—preferable Bio-Chemistry and/or Organic Chemistry) with experience of two years in a Laboratory or Institution undertaking analysis connected with foods, drugs or clinical Bio-chemistry OR B.Sc (Chemistry) with 5 years experience in analysis of food, water, drugs or clinical Bio-Chemistry. Preference will be given to experienced candidates.

CATEGORY No. 5—JUNIOR LECTURER (ENGLISH) (MEN OR WOMEN)—One temporary Post reserved for Scheduled Caste. QUALIFICATION: Post-Graduate in English with First or Second Class (with a minimum of 50% marks).

CATEGORY No. 6—JUNIOR LECTURER (COMMERCE) (MEN OR WOMEN). One temporary post reserved for Scheduled Tribe. QUALIFICATION. Post-Graduate in Commerce with First or Second Class (with a minimum of 50% marks).

CATEGORY No. 7—JUNIOR LECTURER (MATHEMATICS) (MEN OR WOMEN)—One temporary Post. QUALIFICATION: Post Graduate in the Mathematics with First or Second Class (with a minimum of 50% marks).

CATEGORY No. 8—JUNIOR LECTURER (BIOLOGY) (MEN OR WOMEN)—One temporary post. QUALIFICATION: Post Graduate in Zoology and/OR BOTANY with First Class or Second Class (with a minimum of 50% marks).

For Categories 5 to 8: SCALE: Rs. 300-600. AGE: Not exceeding 40 years. Candidates with teaching/research experience preferred. Candidates must have the capacity to teach the subject through the medium of Telugu for Intermediate Classes.

CATEGORY No. 9—GRADUATE ASSISTANT (MATHEMATICS) ENGLISH MEDIUM (MEN OR WOMEN) 7 Temporary Posts (One post each reserved for Scheduled Caste. Scheduled Tribe and Ex-Servicemen). QUALIFICATION: Degree with Mathematics Main and B.T. or B.Ed. Training. In respect of Universities, where there is no system of a main subject for the B.Sc. course, it will be enough if the candidates have taken Mathematics as one of the optional subjects. In any case, B.T. or B.Ed. training is essential. Candidates should be able to teach in English Medium.

CATEGORY No. 10—GRADUATE ASSITANT (MATHEMATICS TELUGU MEDIUM (MEN OR WOMEN). 10 Temporary Posts (2 posts reserved for Scheduled Caste, one for Scheduled Tribe and 2 for Ex-Servicemen). QUALIFICATION: Graduate with Mathematics Main and B.T. or B.Ed. trained. In respect of Universities where there is no system of a main subject for the B.Sc. course. it will be enough if the candidate have taken Mathematics as one of the optional subjects. In any case, B.T. or B.Ed. training is essential Candidates should be able to teach in Telugu Medium.

CATEGORY No. 11—GRADUATE ASSISTANT (MATHEMATICS) MARATHI MEDIUM (MEN OR WOMEN)—2 Temporay Posts (One reserved for Scheduled Caste) QUALIFICATION: GRADUATE with Mathematics Main and B.T. or B.Ed trained. In respect of Universities where there is no system of a Main subject for the B Sc course, it will be enough if the candidates have taken Mathematics as one of the Optional subjects. In any case B.T or B Ed. training is essential. Candidates should be able to teach in Marathi Medium

CATEGORY No. 12—GRADUATE ASSISTANT (SCIENCE) ENGLISH MEDIUM (MEN OR WOMEN)—2 Temporary Posts—QUALIFICATION: Graduate with Zoology and Botony as optional subjects and B.T. or B.Ed. trained. Candidates should be able to teach in English Medium.

CATEGORY No. 13—GRADUATE ASSISTANT (SCIENCE) TELUGU MEDIUM (MEN OR WOMEN)—5 Temporary Posts (One reserved for Scheduled Caste and one for Scheduled Tribe) QUALIFICATION: Graduate with Zoology and Botony as Optional subjects and B.T. or B.Ed. trained, Candidates should be able to teach in Telugu Medium.

CATEGORY No. 14—GRADUATE ASSISTANT (SCIENCE) MARATHI MEDIUM (MEN OR WOMEN)—One Temporary Post—QUALIFICATION. Graduate with Zoology and Botony as optional subjects and B.T. or B.Ed. trained. Candidates should be able to teach in Marathi Medium.

CATEGORY No. 15—GRADUATE ASSISTANT (ENGLISH AND SOCIAL STUDIES) ENGLISH MEDIUM (MEN OR WOMEN)—One Temporary Post. QUALIFICATION: Graduate in Arts and B.T. or B.Ed. trained. Candidates should be able to teach in English Medium.

CATEGORY No. 16—HINDI PANDITS (MEN OR WOMEN)—2 Temporary Posts (One reserved for Scheduled Tribe) QUALIFICATION: Trained Graduates with Hindi as optional subject or its equivalent.

CATEGORY No. 17—TELUGU PANDITS (MEN OR WOMEN—8 Temporary Posts (One each reserved for Scheduled Caste, Scheduled Tribe and Ex-Servicemen) QUALIFICATION: Trained Graduates with Telugu as optional subject or its equavalent.

CATEGORY No. 18—PHYSICAL TRAINING INSTRUCTORS (MEN OR WOMEN) (FOR HIGH SCHOOLS)—2 Temporary Posts—QUALIFICATION: Graduate with a Diploma in Physical Education or with certificate in N.D.S. Training issued by the Ministry of Education, Govt. of India.

(For Categories 9 to 18: AGE: Not exceeding 40 years. SCALE. Rs. 220-500);

CATEGORY No. 19—PHYSICAL TRAINING INSTRUCTORS (FOR MIDDLE SCHOOLS) (MEN OR WOMEN)—4 Temporary Posts (One reserved for Scheduled Caste and one for Scheduled Tribe). SCALE. Rs. 220-400. AGE: Not exceeding 40 years. QUALIFICATIONS: Matric or its equivalent with a certificate of two years physical training in recognised Institution or its equivalent viz. certificate in N.D.S. Training issued by the Ministry of Education, Govt. of India

CATEGORY No. 20—APPRENTICE CHEMICAL AND METALLURGICAL ASSISTANT (MEN ONLY)—SCALE. Rs. 210-425. STIPEND Rs. 210 per mensem during training for one year. 1 Temporary Post. AGE: Between 22 and 30 years. QUALIFICATION: Degree in Science with Chemistry and Physics (Second Class/Division or with a minimum of 50 per cent marks in case of those Universities where Class/Division is not awarded) FOLOWED BY TWO YEARS PRACTICAL LABORATORY EXPERIENCE (One year in the case of Scheduled Caste and Scheduled Tribes) or Degree in Metallurgy or Metallurgical Engineering or equivalent or Degree in Chemical Engineering/Chemical Technology or equivalent or Degree of Master of Science in Physics/Inorganic Chemistry/Organic Chemistry/Industrial Chemistry or Chemical Technology or equivalent. SECURITY DEPOSIT: Rs. 100/—.

CATEGORY No. 21—APPRENTICE JUNIOR CHEMICAL and METALLURGICAL ASSISTANT (MEN ONLY). SCALE: Rs. 150-300. STIPEND. Rs. 150 p.m during training for 1 year. 7 Temporary Posts (One reserved for Scheduled Castes and one for Ex-Servicemen) AGE: Between 18 and 25 years. QUALIFICATION: Degree in Science with Chemistry and Physics with at least 2nd Division or with a minimum of 50% marks in the aggregate under optional subjects. An elementary knowledge of metric system is essential. SECURITY DEPOSIT: Rs. 100/—.

CATEGORY No. 22—CRAFT TEACHER (MEN OR WOMEN)—5 Posts (One reserved for Scheduled Tribe) in Secunderabad Division and one Post in Vijayawada Division. SCALE: Rs 135-320. AGE: Not exceeding 40 years. QUALIFICATION: (i) For Secunderabad Division: Passed Matric or equivalent with certificate in Knitting and Embroidery issued by a recognised Institution (ii) For Vijayawada Division: Passed matric or equaivalent with Weaving Instructor's course Certificate.

CATEGORY No. 23 URDU MUNSHI (MEN OR WOMEN)—SCALE: Rs. 125-320. One Permanent Post. AGE: Not exceeding 40 years—QUALIFICATION: Trained Matric in Urdu.

CATEGORY No. 24—MANUAL TRAINING INSTRUCTOR (CARPENTRY) (MEN OR WOMEN), One Permanent Post. SCALE: Rs. 125-320. AGE: Not exceeding 40 years. QUALIFICATIONS: Passed Matric or its equivalent with certificate in Carpentry issued by a recognised Institution.

CATEGORY No. 25—DRAWING TEACHER (MEN OR WOMEN)—2 Temporary Posts. SCALE: Rs. 125-320. AGE: Not exceeding 40 years. QUALIFICATIONS: Passed Matric or its equivalent with certificate in Drawing issued by a recognised Institution.

CATEGORY No. 26—ASSITANT TEACHER (ENGLISH MEDIUM) (MEN OR WOMEN). SCALE: Rs. 125-320. 14 Temporary Posts in Secunderabad and Hubli Divisions as shown below.

Division	Total No. of Posts.	Reservation for S.C.	S.T.	Ex-Ser	Others
Secunderabad Division	5	1	1	-	3
Hubli Division	9	1	2	1	5

AGE: Not exceeding 40 years QUALIFICATION: Trained Matric or its equivalent in English Medium.

CATEGORY No. 27—ASSISTANT TEACHER (TELUGU MEDIUM) (MEN OR WOMEN) SCALE: Rs. 125-320. 14 Temporary Posts. (2 reserved for Scheduled Caste, 1 for Scheduled Tribe and 2 for Ex-Service men) AGE: Not exceeding 40 years QUALIFICATIONS Trained Matric or its equivalent in Telugu Medium.

CATEGORY No. 28—ASSISTANT TEACHER (MARATHI MEDIUM) (MEN OR WOMEN) SCALE: Rs. 125-320. 12 Temporary Posts in Secunderabad Division (2 reserved for Scheduled Caste, 1 for Scheduled Tribe and 2. for Ex-Servicemen) AGE: Not exceeding 40 years QUALIFICATION: Trained Matric or its equivalent in Marathi medium

CATEGORY No. 29—ASSISTANT TEACHER (KANNADA MEDIUM) (MEN OR WOMEN) SCALE: Rs. 125-320. Two Temporary Posts (One in Secunderabad Division and One reserved for Scheduled Caste in Hubli Division). AGE: Not exceeding 40 years. QUALIFICATION: Trained Matric or its equivalent in Kannada Medium.

CATEGORY No. 30 STAFF NURSE (WOMEN) SCALE: Rs. 150-280. 3 Temporary Posts (1 reserved for Scheduled Tribe) AGE: Between 20 and 35 years. QUALIFICATION Passed Matriculation OR its equivalent. Should possess a Junior Nursing 'B' Certificate (trained in English) issued by a recognised institution registerable under the State Government Act for Nurses Midwives or Health Visitors etc Candidates possessing B.Sc. (Nursing) Degree may be given two advance increments on the merits of each individual. Experience in operation theatre and in rural areas will be an additional qualification. Candidates with previous experience and without family encumberance will be preferred. Candidates possessing knowledge in local languages (Kannada Marathi) will be given preference.

CATEGORY No. 31: ASSISTANT CHEMIST/LABORATORY ASSISTANT (MEN only) SCALE: Rs. 150-300. 1 Temporary Post. AGE: Between 19 and 28 years. QUALIFICATION Passed Matriculation OR its equivalent with Science as one of the subjects and Diploma in Laboratory Technicians' Course from a recognised Institute such as All India Institute of Hygiene and Public Health etc. Science Graduates with Diploma in Laboratory Technicians' Course will be preferred. Experience: One years' experience in a Pathological OR Bio-chemical Laboratory.

CATEGORY No. 32: MIDWIFE (WOMEN ONLY) SCALE: Rs. 110-155 2 Permanent Posts. AGE: Between 20 and 25 years. QUALIFICATION 10th Standard. Those who have passed 9th Standard but failed in the 10th Standard may also apply In addition. Diploma in Midwifery and experienced in rural areas are required. Knowledge of Kannada and Marathi essential.

CATEGORY No. 33: PHARMACIST GRADE 'B' (MEN ONLY) SCALE. Rs. 130-240. 3 Temporary Posts (One reserved for Scheduled Tribe) AGE: Between 20 and 30 years. QUALIFICATION: Passed Matric or its equivalent and should possess a certificate of training and proficiency in dispensing granted by a recognised school or by other appointed by Govt. and must be registered under Central Pharmacy Act 1948. Must be registered in the State Registers of Pharmacists. Preference will be given to experienced candidates. Knowledge of the local languages is essential. (Kannada/Marathi knowing candidates will be preferred).

CATEGORY No. 34—HEALTH INSPECTOR GRADE III (MEN ONLY). SCALE: Rs. 130-212. One Permanent Post. AGE: Between 18 and 25 years. Qualification: Passed Matriculation or its equivalent with Sanitary Inspector's Certificate/Diploma issued by a recognised Institution. Candidates having previous experience in Municipalities, Local Boards and Army preferred.

CATEGORY No. 35—PUBLIC HEALTH NURSE (WOMEN ONLY) SCALE: 210-320. 3 Temporary Posts (One reserved for Scheduled Caste) AGE: Between 20 and 35 years. QUALIFICATION: B.Sc. (Nursing) or its equivalent. Candidates themselves should preferably have a planned family and should have the knowledge of local language viz. Telugu, Urdu, Kannada.

III. FOR SOUTHERN AND SOUTH CENTRAL RAILWAYS

CATEGORY No. 36—RADIOGRAPHER GRADE I. SCALE: Rs. 150-300 2 Temporary Posts (Men or Women) (One reserved for Scheduled Caste) on the SOUTHERN RAILWAY and ONE temporary Post (Men ONLY) (Reserved for Scheduled Caste) on the SOUTH CENTRAL RAILWAY. AGE: Between 19 and 28 years. QUALIFICATION: Passed Matriculation or its equivalent with Physics and Chemistry and Diploma in Radiography from a recognised Institute. One years' experience in routine work in X-ray and Electro-therophy Branches. Science Graduates with Diploma in Radiography will be preferred.

CATEGORY No. 37—TRAINEE TRACERS (ELECTRICAL) (MEN OR WOMEN) SCALE: Rs. 110-200 STIPEND: Rs. 110/- p.m. during training period of 3 months. 10 Temporary Posts (2 reserved for Scheduled Castes, 1 for Scheduled Tribes and 1 for Ex-Service-man) for SOUTHERN RAILWAY and TWO temporary Posts (reserved for Scheduled Tribes) for SOUTH CENTRAL RAILWAY. AGE: Between 18 and 25 years. QUALIFICATION Passed Matriculation or its equivalent with Drawing as one of the subjects. Candidates with experience in tracing will be preferred.

Candidates for Categories Nos. 36 and 37 should specifically show in their applications, their order of preference between the two Railways, which will be final.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

తివాసీలు, దుప్పట్లు, సిల్క్ వస్త్రాలు హోల్‌సేలుగా ఆర్డర్లు సేకరింప కమీషన్ ఏజంట్లు కావాలి.
SYNDICATE CARPET WORKS, Bhavani (P.O.) South India

"జయింట్" ప్రతిజిల్లా, టవునులో ఏజెన్సీ కావలెను. వివరములకు:
JAI TRADING CORPORATION, P.B. No. 442, MADRAS-5.

1974 కాలెండర్లు, డైరీలు, పర్సులు, ప్లాస్టిక్ వింత సామగ్రి, టిన్ కాలెండర్లకు పార్టు టైములో ఆర్డర్లు సేకరించి నెలకు రు. 400 — ఆర్జించండి Pratibha Calender Corporation, Lucknow

ఆర్ట్‌సిల్కు, కాటన్ తివాచీలకు దుప్పట్లకు ఏజంట్లు కావలెను. ఇంగ్లీషులో వ్రాయండి
GOMATHI TEXTILES, Bhavani (P.O) Tamil Nadu.

హైదరాబాద్, సికింద్రాబాద్, విజయవాడ, గుంటూరు, ఏలూరు రాజమండ్రి, విశాఖపట్నం, మరి ఏ పట్టణంలో నైనాగాని, అన్ని వసతులు గల థియేటరు ఒకటి కొనుగోలు నిమిత్తం కావాలి. వివరాలకు బాక్సు నెం. 3181 కేరాఫ్ ఆంధ్రప్రభకు వ్రాయండి

ఆంధ్రలో విడుదలవుతున్న మా తెలుగు, హిందీ, తమిళ చిత్రములకు రిప్రజెంటేటివ్లుగా మంచి జీతముతో పనిచేయుటకు పట్టభద్రులైన 25 సం. లోపు వయసు యువకులు కావలెను
శ్రీ రవీంద్రా ఫిలిం డిస్ట్రిబ్యూటింగ్ కం. 30—12—3/1 దాబా గార్డెన్సు విశాఖపట్నం—4

కరీంనగర్ నూలు మిల్లు కార్మికుల సమస్యలు

జూన్ 20 న హైదరాబాద్‌లో సంయుక్త సమావేశం

హైదరాబాద్ జూన్ 16. అంతర్గావ్ లోని కరీంనగర్ సహకార స్పిన్నింగ్ నేతమిల్లుల కార్మికుల కోరికలను పరిశీలించే నిమిత్తం, నేసేపనులు కార్మికుల యూనియన్ ప్రతినిధుల సంయుక్త సమావేశాన్ని కేంద్ర కార్మిక శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ జి. వెంకటస్వామి హైదరాబాద్‌లో జూన్ 20 న ఏర్పాటు చేశారు.

కార్మికుల యూనియన్ అధ్యక్షుడు శాసనసభ్యుడు శ్రీ బి ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి శ్రీ ఏ. రఘురాములు ఒక సంయుక్త ప్రకటన చేస్తూ మిల్లులలో పనిచేసే సుమారు 800 మందికార్మికులలో ఎక్కువమంది బర్మా, శ్రీలంక నుండి వచ్చినవారని, మిల్లుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయం చేస్తున్నవని పేర్కొన్నారు.

కేలి-క్లాత్ షాపులో
క్రొత్తరకములు వచ్చేయి
ఫిలామినా చీరలు
సరికొత్తవి - 100% పోలిస్టర్ చీరలు - అత్యంత మృదువైన డిప్ - డ్రై చీరలు
మీకు ఎల్లప్పుడూ యిక్కడ ఏవో క్రొత్త రకములు దొరుకుతూనే ఉంటాయి
కేలి-క్లాత్ షాపు
విజయవాడ: కాళేశ్వరరావు రోడ్, గవర్నరుపేట.
హైదరాబాద్: 4—1—851, అబిడ్ రోడ్.
విశాఖపట్నం: నేషనల్ బిల్డింగ్, మెయిన్‌రోడ్డు.

దక్షిణ మధ్య రైల్వే

విజయవాడ - మద్రాసు రైల్వే ఎలెక్ట్రిఫికేషన్

TENDER NOTICE NO. VMRE/OHE/4.

ఈ క్రింది పనులకు చీఫ్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్, విజయవాడ — మద్రాసు రైల్వే ఎలెక్ట్రిఫికేషన్, దక్షిణమధ్య రైల్వే, విజయవాడ—520001 వారు 24—8—1973 తేదీ మధ్యాహ్నం 3—00 గంటల వరకు సీలువేయబడిన టెండర్లను ఆహ్వానిస్తున్నారు. టెండర్లు 24—8—1973 తేదీ మధ్యాహ్నం 3—30 గంటలకు తెరువబడును.

వరుస నెం.	పని వివరము.	సుమారుగా విలువ రు.	ఎర్నెస్ట్ మనీ రు
1.	టవర్స్ పోర్టల్ మాస్ట్స్, పోర్టల్ బూమ్స్, ఇతర చిల్లర వస్తువుల కట్టడాల పోత (ఫాబ్రికేషన్స్) దానినే గాల్వనైజ చేయుట. సప్లయి చేసిన బిఎఫ్.బి.లు సిపి.జె.లు కూడ గాల్వనైజెషన్ (డ్రిల్లింగులు).	41,00,000 —	20 000 —
2.	పోర్టల్ టాప్స్ (డ్రాప్ ఆరమ్స్ సూపర్—మాస్ట్స్), వీటికి అనుసంధించబడిన కట్టడాల పోత (ఫాబ్రికేషన్) గాల్వనైజేషన్. సప్లై చేసిన ఇతర రోల్డ్, మరియు ఫాబ్రికేటెడ్ స్ట్రక్చరల్ సెక్షన్లు కూడ గాల్వనైజేషన్.	23,00,000 —	20 000 —

టెండర్లు నిర్ణీత ఫారాలలో టెండరు షేడ్యూల్ కాపీతోపాటు చీఫ్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్ విజయవాడ—మద్రాసు రైల్వే ఎలెక్ట్రిఫికేషన్, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ—520001,వారి ఆఫీసునుంచి స్వయంగా అయితే ప్రతిసెట్టుకు రు. 52— నంతువ పోస్టుద్వారా అయితే ప్రతిసెట్టుకు రు. 55చొప్పున చెల్లించి (వాపసు యివ్వబడదు. పొందిన వాటిలోనే పంపవలెను. పై మొత్తం డివిజనల్ కాషియర్ (పే) దక్షిణమధ్య రైల్వే, విజయవాడ, హుబ్లి సికిందరాబాద్ షోలాపూర్ లేదా దక్షిణ మధ్య రైల్వే లోని ఏ స్టేషన్ మాస్టరుకైన ఈ టెండరు నోటీసు రిఫరెన్సు నెంబరుతో చెల్లించి తీసుకున్న రొక్కం రశీదును స్వయంగా సమర్పించు లేదా పోస్టులో పంపే అభ్యర్థనకు జతపరచవలెను. ఈసామ్ము వాపసు చెయ్యబడదు. టెండరు ఫారాలు బ్రాన్స్‌ఫరు చేయుటకు వీలులేదు. టెండర్లను తెరిచే తేదీ సెలవురోజైతే ఆతరువాత ఆఫీసు పనిచేయు రోజున అదే వేళకు తెరువబడును.

భారత రాష్ట్రపతి కొరకు ఆయన తరఫున
ఏ. నందకియోల్యార్,
చీఫ్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్,
విజయవాడ — మద్రాస్ రైల్వే ఎలెక్ట్రిఫికేషన్.

Pub. 111/73-74

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ

బొంబాయి, ఢిల్లీ, కాన్పూర్, ఖర్గపూర్, మద్రాసు

డైరెక్టు అడ్మిషన్ నోటీసు (సెషన్: 1973-74)

ఈ క్రింది కోర్సులలో మొదటి సంవత్సరానికి సీట్లు పరిమితంగా వేర్వేరు రికగ్నయిజ్డు యూనివర్శిటీలు/బోర్డులచే నిర్వహించబడిన పరీక్షలలో రాంక్ పొందిన వారికి రిజర్వు చెయ్యబడినవి.

(1) ఏరోనాటికల్, అగ్రికల్చరల్, కెమికల్, సివిల్, ఎలెక్ట్రికల్, ఎలక్ట్రానిక్సు, ఎలెక్ట్రికల్ కమ్యూనికేషన్స్, మెకానికల్, మెటలర్జికల్, మైనింగ్ ఇంజనీరింగ్, టెక్స్‌టైల్ టెక్నాలజీ, ఆర్కిటెక్చర్ మరియు నేవల్ ఆర్కిటెక్చర్‌లో 5సం.రాల డిగ్రీ కోర్సు.

(2) కెమిస్ట్రీ, మాథమెటిక్స్, ఫిజిక్సు, అప్లయిడ్ జియాలజీ మరియు ఎక్స్‌ప్లొరేషన్ జియో ఫిజిక్స్‌లలో 3 సం.రాల, 5సం.రాల ఇంటిగ్రేటెడ్ బి.ఎస్‌సి (ఆనర్స్) ఎం.ఎస్‌సి. కోర్సులకు మాథమెటిక్స్, ఫిజిక్సు, కెమిస్ట్రీలలో ప్రీయూనివర్శిటి పరీక్షలో మొదటి పదిరాంకులలోను పొజిషన్ పొందిన అభ్యర్థులు లేదా ఇండియాలో ఒకయూనివర్శిటి/బోర్డు నిర్వహించే ఐటిఐటి తత్సమానమైన పరీక్ష రికగ్నయిజు చెయ్యబడిన ఏ యితర పరీక్షలోనైనా మొదటి పది రాంకులలోను ఒక పొజిషన్ పొందిన అభ్యర్థులు మాత్రమే ఈ కేటగిరీలో అడ్మిషన్‌కు దరఖాస్తు చెయ్యడానికి అర్హులు.

(1971—72 పరీక్షకు సంబంధించి 30—6—1972 నాటికి తమ రాంక్ ప్రకటించబడనందున దరఖాస్తు చెయ్యలేక పోయిన అభ్యర్థులు కూడా 1973—74 సీజన్‌లో రాంక్స్ హోల్డర్సుగా అడ్మిషన్‌కు అర్హులు)

తే. 1—10—1973 నాటికి అభ్యర్థుల వయస్సు 21 సంవత్సరాలు మించి వుండరాదు. విద్యార్థులకు, కొత్తగా వలస వచ్చిన వారికి 3సం.రాల మేరకు సడలించబడుతుంది. షెడ్యూల్డు కులాల/జాతుల అభ్యర్థులకు వయస్సు పరిమితి లేదు.

దరఖాస్తు ఫారాలు జారీచేయుటకు తుది తేదీ: 23—6—1973
పూర్తిచేసిన దరఖాస్తు ఫారాలు స్వీకరించుటకు తుది తేదీ: 7—7—1973

వివరమైన ఆదేశాలు, దరఖాస్తు ఫారాలు స్వయంగాగాని, స్వంత చిరునామా వ్రాసి 50 పైసల స్టాంపులంటించిన 28×13 సెం.మీ. సైజు కవరు పంపి గాని ఈ క్రింది చిరునామాకు పంపి పొందవచ్చును.

1. అడ్మిషన్స్ ఆఫీసు, ఐ. ఐ. టి. మద్రాసు-600036

davp-766/5/73

ఆంధ్రప్రభ

కళాసాహిత్యవిజ్ఞానవేదిక

గుణనిధి - నిగమశర్మ

శ్రీ కాసల నాగభూషణం

మన ఆంధ్ర సారస్వతంలో స్థలపురాణాల కొక ప్రత్యేకమైన స్థానం వున్నది. ఎర్రన కృతనృసింహ పురాణాదికంగా ఉద్భవించిన ఈ స్థల పురాణ ప్రక్రియ శ్రీనాథుని కృతులతో ఒక పరిణతి నందుకున్నది. శ్రీనాథుడు "ప్రాయమింతకు మిగులగ్గె ప్రాలుకుండ" తెనుగు చేసిన గ్రంథం కాశీఖండం. స్కాంద పురాణాంతర్గత ఇతివృత్తాన్ని గ్రహించి, తెలుగు ప్రబంధంగా తీర్చిదిద్దాడు కవిసార్వభౌముడు.

ఆ తర్వాత పదహారో శతాబ్దంలో తెనాలి రామలింగకవి కర్తృకమైన మరియొక స్థల పురాణం పాండురంగ మహాత్మ్యం. పంచ మహాప్రబంధాల్లో విశిష్టస్థానాన్ని ఆక్రమించిన ఈ గ్రంథమే వికటకవికి శాశ్వత కీర్తిని నిలువ నిలిపింది. మనుచరిత్ర మన్నపుడు వరూధినీ ప్రవరాఖ్యుల ఘట్టం లాగా, పారిజాతాపహరణ మన్నపుడు సత్యభామా స్వాంతనంలాగా పాండురంగ మహత్త్యమన్నపుడు మనకు నిగమశర్మోపాఖ్యానం సాక్షాత్కరిస్తుంది. అసలు స్థలపురాణ ప్రవచనా సందర్భంలోనే మనకు విధిగా ఒక విషయం తెలుస్తుంది. పరమ నికృష్టుడయిన పాపి ఒక పుణ్యక్షేత్రంలో ప్రాణాలు విడిచి తత్పుణ్యఫల వశాన స్వర్గాన్ని పొందుతాడు. ఆ వ్యక్తి యెంతగా పాపాలు చేసివుంటె ముక్తిప్రదమైన ఆ స్థలానికి అంత మహాత్మ్యమున్నదన్నమాట. పుణ్యపురుషునికి కైవల్యాన్ని ప్రసాదించే కంటె పాపికి ముక్తిని లభింపజేయడమే కదా గొప్ప.

ఇక ఈ తెనాలి రామలింగని పాండురంగ మహాత్మ్యానికి స్కాందపురాణమే మూలగ్రంథం అయినా యిందులోని నిగమశర్మోపాఖ్యానమూ రాధికాస్వాంతనమూ వంటి వాటికి సంస్కృత మాతృకలు లేవు. ఈ నిగమశర్మోపాఖ్యానం చదువుతున్నపుడు మనకు కాశీఖండంలోని గుణనిధి పాత్ర జ్ఞాపకానికి వచ్చి తీరుతుంది. కాశీఖండ చతుర్థాశ్వాసంలో కుబేర వృత్తాంతంలో గుణనిధి దర్శనమిస్తాడు. ఆ గ్రంథంలోనే తృతీయాశ్వాసంలో నామసామ్యమాత్రంగా శివశర్మోపాఖ్యానం వున్నా అది వస్తుతః నిగమశర్మోపాఖ్యానానికంటె విలక్షణమైనది.

సంధ్యకు బ్రార్థనాంజలి ఘటింపడు గాని
యెరగు నీర్కావి కషాయితల కర్తి
నాగమవాదంబు తాగాదనడు గాని
మిథ్యావాదములు తీర్పు వేగి లేచి
కంబు ధుత్పాదోదకంబు గ్రోలడుగాని
యువతాధరసీధువానిచొక్కు
బుణ్యచిహ్నంబు లఘునంబున ఘటింప
సిగ్గుపడుగాని కరనఖశిఖర లసిత
జాత సూత్న క్షతాంకముల్ సమ్మతించు.'

ఇలా ఈ ధూర్తనాయకుల కథ సాగుతుంది. నడుమ ఇరువురికీ ఉపదేశాలు లభిస్తాయి. నిజానికి నిగమశర్మోపాఖ్యానంలో నిగముని కర్తృకత్వమే ఎక్కువగా చోటు చేసుకుంది. కాని గుణనిధి వృత్తాంతంలో కొడుకు మీది తల్లి ఆప్యాయతా, గుణనిధి తండ్రి యజ్ఞదత్తుడు తాను బాధ్యతారహితంగా కొడుకును విచారించక పోవడంతో జరిగిన అనర్థానికి చింతించడమూ వంటి మనస్తత్త్వాలు కూడా చక్కగా చిత్రీకరింపబడినై.

సోమిదమ్మ కొడుకు బుజ్జగించి
"సచ్ఛ్రోత్రియులు ననూచానులు సోమపీ
థులునైన కులము పెద్దల దలంచి
రాజమాన్యుడు సత్యరతుడు నిర్మలా
చారవంతుడునైన జనకు దలచి
భాగ్యసంపద బుణ్యవతి దేవతలలోన
నెన్నంగ దగియెడు నన్నుదలచి
వేదశాస్త్ర పురాణ విద్యానిరూఢులై
—వాసికెక్కిన తడి వారి దలచి
చెడ్డయింటి చెదారమై శివుని కరుణ
నివ్వటిలు నిర్వదేనేండ్ల నిన్ను దలచి
పదియు నార్వత్సరంబుల భార్యదలచి
గోరతనములు మానురా కొడుకుగుర్ర."

అని ఉపదేశిస్తుంది.

దుశ్శీలరతుడైన నిగముని శిక్షించడానికి తెలుగువారింటి ఆడపడుచుగా అవతరిస్తుంది నిగముని అక్క. ఈమె పాత్ర, ఉపాఖ్యానమంతా నోరుమెదపక తెరవెనుక కదలికగా నిలచివుండిన నిగముని అర్ధాంగి పాత్రా ఆంధ్ర సాహిత్యంలో మరెక్కడా లభించవు. ఆ అనవీకాలు అంత ఉదాత్తంగా చిత్రీకరింపబడ్డారు. నిగముని అక్క తమ్ముని మీద కొండంత ఆప్యాయతతో ఉపదేశ సారాన్ని అందించడానికి పూర్వ రంగాన్ని చాలా చాకచక్యంతో నిర్వహిస్తుంది. తగిన సన్నివేశంలో "ఏరా తమ్ముడా! ప్రారంభించిన వేదపాఠానికి ఆటంకం కలుగుతుందని?ఏమైనా రాకూడదా నిన్ను చూడ్డానికి మీ బావగారెంత ఉవ్విళ్లూరుతున్నారని" అని ప్రారంభించి.

"పరమేష్ఠి నుండి నీతరముదాక విశుద్ధ
తరమైన వంశంబు దలపవైతి
తరి దక్కియున్న ఈ తల్లిదండ్రుల జాల
పరచవై సంతోషపరచవైతి
వహ్నిసాక్షిగ బెండ్లియాడిన ఇల్లాలి
నిల్లాలితాకారి నోల్లవైతి
ధర్మశాస్త్రార్థ విత్తముల విత్తములచే
నలరించి విఖ్యాతినందవైతి
శీలముఖిలంబు నిదిసిల్లి శీలమనుచు
జదువులివిమొల్ల జిచ్చల చదువులనుచు
దోడివారల నవ్వ నాతోడ, ఏల
బేలవైతివి? ఈ గుణంబేల నీకు?" అని

బోధిస్తుంది.

పై రెండు పద్యాలూ నడకల తప్పితే విషయ వ్యాకరణలో ఒక్క లాగే వున్నవని వేరుగా చెప్పనవసరం లేదు. ఇక అక్కడ యజ్ఞదత్తుడు రత్నాంగులీయకాన్ని గుణనిధి అక్షక్రీడలో ఒటువడిన సంగతి తెలుసుకొని అవమాన సంక్షుభితుడై సోమిదమ్మనూ కొడుకునూ పోనాడి కొన్ని రోజులకు శ్రోత్రియ పుత్రి నొక్కర్తిని వివాహమాడుతాడు. తన మీది తండ్రి కోపాన్ని ఎరింగి గుణనిధి ఇంటికి వెళ్లడానికి ధైర్యము చాలక ఎట్లైనా వెళ్లాలని నిశ్చయించుకుంటాడు. ఇక్కడ గుణనిధి వ్యక్తిత్వం మేల్కొంటుంది. పశ్చాత్తాపం కల్గుతుంది. తనను తానే నిందించుకుంటాడు. ప్రాణానికి ప్రాణంగా వున్న తల్లి చేతి పెరుగన్నమూ, ఆపకాయ యింక తనకీ జన్మలో లభించదని వాపోతాడు. మొత్తానికి గుణనిధికి అచిరకాలంలోనే పశ్చాత్తాపమూ అచిరకాలంలోనే ఆత్మబోధ రెండూ కల్గుతాయి.

ఇక్కడ మన మొకటి మననం చేసుకోవాలి. పూర్వీకుల కవితా రీతులలోని మేలినిగ్గులు అనంతరకాలిక కవులకు ప్రేరిపాత్రంగానూ మార్గ దర్శకంగానూ ఉంటాయి. తిక్కన నాటకీయశైలి వసుచరిత్ర కళాపూర్ణోదయ, రచనలకూ, నన్నెచోడ శ్రీనాథాదుల ప్రబంధోచిత విస్తరరచనలు తరువాత ప్రబంధకవుల గ్రంథాలకూ ఎలా మార్గ దర్శకాలో ఇటువంటి అద్భుత పాత్ర చిత్రణలకూ వారివారికి పూర్వీకుల గంథాలే రేఖామాత్ర దిక్సూచికలుగా ఉపయోగించాయని చెప్పవచ్చు. ఇదే శ్రీనాథుని శృంగార నైషధంలోని కలహంసపాత్ర ఆధారంగా ప్రభావతీ ప్రద్యుమ్నంలోని శుచిముఖి పాత్రను నాన్యతో దర్శనీయంగా చిత్రీకరించాడు పింగళిసూరన. ఈ దృష్టితో శ్రీనాథుని గుణనిధికీ తెనాలి రామలింగని నిగమశర్మకూగల అనుఃపూర్వక సంబంధాన్ని తులనాత్మక భావంతో పరామర్శించడమే ఈవ్యాసోద్దేశం.

కాశీఖండం శైవపారమ్యాన్నీ పాండురంగ మాహాత్మ్యం విష్ణుమాహాత్మ్యాన్నీ చాటి చెప్పే గ్రంథాలు వాటిలో చిత్రీకరింపబడిన మన గుణనిధి నిగమశర్మ లిరువురూ సదాభిజాత్య సంజాతులే. ఒకడు ద్యూతక్రీడారతుడై అమర్థ నామధేయుడుగా ప్రవర్తిస్తాడు. రెండవవాడు. అంతమాత్రంతోనాగక "మృగయామద్య పైశున్య వేశ్యాచౌర్య దురోదర పరదారాభిలాషంబు లతో పరమ నికృష్టంగా తయారవుతాడు. మనస్సు పటు సంలిన పిల్లర్దరికీఅసామాన్యసౌందర్యంమరికొంత తోడవుతుంది. కవిసార్వభౌముడు మనకు గుణనిధిని మొట్ట మొదటగా పరిచయం చేస్తున్నాడు, చూడండి.....

"అతనిపుత్రుండు గుణనిధి యనెడువాడు
దర్పకునితోడి జోడు సౌందర్య రేఖ

ఇంక వికటకవి నిగమశర్మ నిలా దర్శింపజేస్తున్నాడు.

"వనితా మానస మానసాయకుడు జీవత్మాత
పాదుండు
జన సమ్మాన్య విశుద్ధ వర్తనుడుదంచిత్త్యాగ
శీలుండు చం
ద్రుని పెన్నుద్ది సమగ్ర కాంతి మహిమన్
నానాగు విసాల లే
గొనపుం (బ్రాయపు దేజునుకూన యుతుండు
త్కొచుండు వాచాలతన్".

గుణనిధి "ద్యూత క్రీడా రతుడై..అపేత విజాచారుడై పట్టణమంతా విహరిస్తాడు. దీనికి రెండు కారణాలను చెబుతాడు కవి. "దీక్షితుండును గృహ కార్యాంతర వ్యగ్రుండై కొడుకు వర్తనంబు బరామర్శింపక యుండె ఇది మొదటిది. దీనికంటె బలవత్తరమైన కారణం. 'గొడ్డుపోగి కన్న బిడ్డండు గావున నొక్కండుగాన నుత్పలాక్షి ధూర్తుడైన వాని దుశ్చేష్టితములెల్ల నదిపు నెరుగనీక యడచుచుండు'' ఇది రెండవది.

నిగముడు దైవ ఘటనావశమున మనసు దార్తీయ పురుషార్థముపకే 'తార్చివాడట. ఈ ఒక్క కారణాన్నే చూపి నిగముని నికృష్టపు కర్మల్ని ఏకరువు పెట్టు కుంటూ వెడతాడు వికటకవి.

గుణనిధి ధూర్త కార్యకలాపాలివి...

"బ్రాహ్మణాచారంబు పరిహాసకము చేయు
నెగ్నిహోత్ర విధానమున్న నలుగు
సంధ్యాభివందన శ్రద్ధ యుజ్ఝన చేయు
గీతవాద్య వినోదకేళి దగులు
భాషంత భండ దుర్భాష లావర్తించు
ద్యూతకారులతోడి యుద్దిపదము
ధాతువాదుల మీద దాత్పర్య మొనరించు
జెలిమి పాటించు నాస్తికులతోడ
నటుల మన్నించు హర్షించు విటుల జూచి
పీఠ మర్దుల కొనరించు బెద్దరికము
కాలడేయుల బాటించు గారవించు.."

పై సీసంలోని రెండవపాదంలో "సంధ్యాభివందన శ్రద్ధ" స్థానే గీతవాద్య వినోదకేళి" చోటు చేసుకున్నది.

ఉపదేశంవిన్న గుణనిధి తల్లి మాటలు చెవులు సోక నీక యిట్టట్టనక యూర''కుంటాడు నిగముడు మాత్రం'' అన్నిపాపాంక్ష యథాపూర్వంగా ప్రవర్తిస్తూ కపట నటనా వైదుష్యంతో అక్కగారిని, అర్ధాంగిని, తల్లిదండ్రులను అందరినీ నమ్మించి ఒక నాటి రాత్రి తన చేతికందిన వివిధములైన "సొమ్ములన్నియు హరించి" "పడుపడుకకుం జెప్పక" ఇంటినుండి ఉడాయిస్తాడు.

కానయితే గుణనిధి నిగమునిలాగా కుటుంబ మూల ధనంపూద భస్మాసుర హస్తాలనం చేయలేదు. అంతమాత్రాన అతడూ తక్కువ తిన్నవాడుకాడు యజ్ఞదత్తుడే సోమిదమ్మతో అం''డు ''మేడలో పెంజిపి, కనక కర్కశి భృంగారుకమూ, పట్టు సూత్రమయమైన ఒడ్డాణమూ, శశికాంత దీపికాస్తంభ లీలారత్న సాలభంజికా, రత్న ఖచిత హంస తూలికడలా విహారతల్పమూ—ఇదంతా ఏయే చోట్ల అణగిపోయాయో కదా'' ఇంతా అని "పూవమొట్టుగ నీవు నీయింటికొడుకు జాడుచేసితి గృహము నిర్భాగ్యులార!'' అని ముగిస్తాడు.

నిగమశర్మకూడా సర్వధవాలను అపహరించి నపుడు కవి

"పూచముట్టుగ విలుదోచి యూరికచనుట
యెరుగరోగాక యుక్తేళయెరుగ గలదె"

అని చెప్పాడు.

ఇప్పటికి ఇద్దరూ తమ తమ గృహాల గుల్లచేసి వదిలారు. ఇల్లుదాటిన నిగముణ్ణి అర్ధరాత్రిపూటున దొంగలు చావమోదిధవాన్ని లాక్కునివెళ్లిపోతారు.వాణ్ణి ఒక కాపు నిర్భర కరుణతో ఇంటికి తీసికెళ్లి కాపాడి మామాలు మనిషిని చేస్తాడు. ధూర్తుడూ, శృంగారచక్రవర్తి అయిన నిగముడుకాపుకోడల్నిలేవదీసుకొని పోయి బోయపల్లిలో సంసారం నడుపుతాడు అదికాస్తా చచ్చాక, వేరొకచోట రూపాజీవ రాజాననమైన స్వనకన్యతో జీవయాత్ర సాగిస్తాడు. వానికిప్పుడు పుత్రలాభంకూడా కలుగుతుంది. ఒక రోజున రాత్రి పడేవేళకు వాడు వేటనుండి తిరిగివచ్చేసరికి ఇల్లుకాలివాని భార్యా పిల్లలూ పరిజనమూ మ్రగ్గిపోతారు. అప్పుడు మన నిగమశర్మలోని వ్యక్తిత్వం మేల్కొంటుంది.

గుణనిధి తండ్రి భయంతో ఇంటికివెళ్లిన వ్యథాకలిత హృదయంతో చింతిస్తాడు.అందులోనూ

'అక్కటకట దురోదర వ్యసన మెట్లు?
ఆ యజ్ఞాక విశిష్టాన్వయమెట్లు ?
ఎట్లు చేసిన జేసె గాకేమనంగ
నేర్చువారము? విధి దయానిస్వహృదయ

ఇత్యాదిగా తర్కించి ఆత్మలోపాన్ని గుర్తించాడు. కాని నిగమశర్మ ఆటక్కస్వవకన్యమీది ప్రణయంతో "ఎల్లరు నెల్లచో ధనములిచ్చి మృగాక్షులగొండ్రుగాని యా పల్లవపాణి యే పరమపావన వంశము నిచ్చికొంటి నీ నల్లని రూపు నిక్కమని నమ్మి "ధ్రువం" బని విలపిస్తాడు. ఆ బాధతోనే నిద్రాహారాలు మాని చాల రోజులు నడచి నడచి నరసింహక్షేత్రా చేరుకుంటాడు. చేరి, ఆ నరసింహమూర్తిని

(మిగతా 6వ పేజీలో)

సంస్కృతన్యాయములు-1

కుమారి దాసరి శారద

న్యాయమనగా ధర్మమునుండి తొలగకుండుట. ధర్మమునుండి తొలగిన అన్యాయ మందురు. న్యాయ మనగా ధర్మ మనియూ అర్థమే. తగిన దనియూ అర్థమే. యుక్తమైనదనుట.ఈయున్నింటినిగ్రైకొనియే కొన్ని న్యాయములు సంస్కృతమున వెలసినవి. అవి వెలయుటకు కారణము కొన్ని కథలు, కొన్ని విషయములు జరుగుట కావచ్చును.

ఆ కథలనెల్ల సంక్షేపముగాచెప్పుటకు, గుర్తు తెచ్చుటకు ఆ కథలలోని వ్యక్తుల నామములతో ఆ న్యాయములు వెలయును. అప్పుడు న్యాయ పదమునకు అర్థము మారును. ఎందుకట్లా న్యాయము వెలసినది? ఆ కథవలన ఏదో ఒక నీతి ఎర్పడును. ఆ నీతిని తెల్పుటకు ఆ కథా వ్యక్తులతో అన్యాయమును పెద్దలు పేర్కొందురు. అవల నందరు దానినే ఉపయోగించుటతో ఆ న్యాయము స్థిరపడిపోవును.

అటువంటిదే స్థూలారుంధతీ న్యాయము. వివాహమైనప్పుడు నూతన దంపతులను అరుంధతిని చూడమందురు. ఎలననగా "ధ్రువ వసిష్ఠారుంధతుల తను చ్చాయను గానని వాడేటిపోన జచ్చు" ఇత్యాదిగా శాస్త్ర మున్నది. ఈ దంపతులు సంవత్సరము పాటైనను సుఖానందముల తేలుదురా లేదా యని అరుంధతిని చూపింతురు. అది ఎక్కడ ఉన్నది? ఆకాశమున. ఆకాశమం దెక్కడ? "కశ్యపాత్రి భరద్వాజ విశ్వామిత్ర గౌతమ వసిష్ఠ జమదగ్నులు" సప్తర్షులు. వీరు నక్షత్రముల రూపమున ఆకాశమున ఉత్తర భాగమున కనిపింతురు. మొదటి నల్గురు మంచపు కోళ్లవలె చౌకముగా వుందురు. తక్కిన ముగ్గురు వరుసగా వుందురు. అందు కశ్యపుడు మొదలుకొని ఆరవవాడు వసిష్ఠుడు. ఆ వసిష్ఠ నక్షత్రమునకు దక్షిణముగా, అనగా క్రిందుగా మినుకు మినుకు మనుచు అరుంధతీ నక్షత్ర ముండును. వసిష్ఠుడు పెద్ద నక్షత్రముగాన బాగుగా కనిపించును. కాన ముందు ఆ స్థూల నక్షత్రమును చూపి 'దాని దగ్గరగా మినుకు మినుకు మనుచు ఒక చిన్న చుక్క ఉండును. అదే అరుంధతి చూడు' మని ఆ సూక్ష్మ తారను చూపింతురు. అనగా స్పష్టముగా కనిపించు స్థూలమును ముందు చూపి పిదప అస్పష్టముగా, సూక్ష్మముగా కనిపించుదానిని చూపుదురు. అట్టి పట్ల ఈ న్యాయమును వాడుదురు. దీనినే స్థూలారుంధతీ న్యాయ మందురు.

ఇట్టిదే శాఖాచంద్ర న్యాయము. ఆకాశమున నక్షత్రాదుల గుర్తించుట శాఖాచంద్ర శుద్ధ ద్వితీయనాడు రెండు కళారేఖలతోనే వుండునుగాన మబ్బులో ఏ ప్రదేశములో వుండునో చూడలేము. చతుర్థినాడు చంద్రుని చూచిన నీలాపనిందలు వచ్చునని నమ్మకము. అందువలన విదియ, తదియలనాడే చంద్రుని చూతురు. ముందుగా చూచిన పిదప చతుర్థినాడు చూచినను దోషములేదు. అప్పుడు ఆ చంద్రుడు సూక్ష్మరేఖగా మాత్రమే ఉండును గాన చప్పున కనిపించడు. అందులకు పెద్దలు నక్షత్రముండల జ్ఞానము కలవారు వృక్షశాఖను అండగాచేసి 'ఆ కొమ్మ మీదుగా చూడు, బాలచంద్రుడు కనిపించు' దానినే శాఖాచంద్ర న్యాయ మందురు. ఈ చంద్రుని గుర్తించినట్లే తక్కిన నక్షత్రముల గడియారములు లేని అమున నక్షత్రాదులను చూచియే రాత్రికాలమును, ఎంత ప్రొద్దు పోయినదీ గుణించి తెలుసుకొనెడివారు. అందుకు నక్షత్రజ్ఞాన మావశ్యకము. ఆకాశమున అశ్విని, భరణి, కృత్తికాది నక్షత్రములు ఇరువది ఏడుండును. కుజ, గురు, శుక్ర, శన్యాది గ్రహములును నక్షత్రరూపమున ఉండును. ఆకాశముననున్న వీని నెట్లు గుర్తించుట? మనకు నేర్పెడి గురువు వృక్షశాఖ నాధారముగచేసి అయా నక్షత్రముల గుర్తింప చేయును. మొదట వృక్షశాఖ నాధారము చేసికొని గుర్తించిన తర్వాత శాఖ లేనప్పుడును గుర్తింపవచ్చును. అట్లు గ్రహముల గాక అశ్వన్యాది నక్షత్రములను గూడ గుర్తించుట నేర్చుకొందురు. ఇదియే శాఖాచంద్ర న్యాయము. శాఖమూలమున చంద్రుని గుర్తించినట్లు దేని మూలమొక ఆధారమున ఎరుగని వానిని గుర్తించినపుడు ఈ న్యాయమును వాడుదురు.

మన మనుష్య ప్రవర్తనములలో కొన్ని సంఘటనలు జరుగుచుండును. వానిమీదను కొన్ని న్యాయములు బయలుదేరు చుండును. ఘట్టకుటీ ప్రభాతన్యాయ మట్టిదే. 'ఘట్టకుటి' యనగా సుంకము చెల్లించు చావడి. పణ్యవస్తువులను పట్టణములో విక్రయము చేసికొనుటకు వెళ్లువా రందరికడ ఘట్టకుటి యుండు ఉదయమునుండి సుంకమును వసూలు చేయుదురు. అందువలన ఒకడు ఆ సుంకము నీయకుండ తప్పించుకొని పోవుటకు తెల్లవారు జామువనే చుక్క పొడిచినప్పుడు బయలుదేరి, చీకటిలో దారితప్పి నడిచి నడిచి ఎంత కాలము నడిచి చివరకు ఘట్టకుటి దగ్గరకు చేరునప్పటికి తెల్లవారనే తెల్లవారెను. వానికి మార్గాయాసము తప్పలేదు. సుంకము కట్టక తప్పలేదు.

"క్రీత్వా కశ్చిత్పణ్య వస్తూని పూర్వ్యాం
శుల్కం హర్త్వాగన్తు కామో నిశాయామ్
తుర్యేయామే ఒ గచ్చదారాత్ కుమార్గాత్
గత్వాగత్వా ఘట్ట కుట్యాం ప్రభాతమ్."

తప్పించుకొనుటకు ప్రయత్నించినను తప్పక పోయినప్పుడు ఈ న్యాయమును వాడుదురు.

ఈవిషయమునే నలుడు దమయంతితో

సోడ — శ్రీ బి. వి. కె. బసవయ్య

"నీవు 'చావనైన చత్తును గాని దిక్పాలకుల వరింప' నను చున్నావు ...

"... నెబ్బంగి ప్రాణము పెక్కించితేనియు,
వైవస్వతుని కబ్బు వాంఛితంబు.
ఘట్టకుటిగా ప్రభాతంబు క్రమమునంది"

అని అన్నాడు.

ఒకొక్కప్పుడుశబ్దము లుండును. అర్థము లుండదు. అనగా శబ్దమున కర్థముండునుగాని, ఆ అర్థరూపమైన వ్యక్తి ఉండదు. వంధ్యాపుత్ర న్యాయమట్టిదే. బిడ్డలులేని స్త్రీ వంధ్య. వంధ్యకు పుత్రు డెక్కడుండును. మిక్కిలి అసంభవమైన విషయమునందు దీనిని వ్యవహరింతురు.

"యావజ్జీవ మహం మౌని బ్రహ్మచారీచ మేపితా
మా తాతు మమ వంధ్యైవ పుత్రహీనః పితామహః."

నేను బ్రతికినంతకాలము మౌనినే. అనగా మాటలాడనివాడను. తాను మాటలాడని మౌని అయితే ఈమాట నెట్లు చెప్పెను? ఈ చెప్పుట మాటలాడుట కాదా? కాబట్టి వాడు యావజ్జీవము మౌని కాడు. "నా తండ్రి బ్రహ్మచారి" బ్రహ్మచారి అనగా అవివాహితుడు. తన తండ్రి భార్యలేనివాడయిన తానెక్కడనుండి వచ్చెను? కనుక ఇదియు అసంభవమే. 'నా తల్లిగూడ గొడ్రాలే' తల్లి గొడ్రాలైన తాను తనయు డెట్లయ్యెను? కనుక నిదియు అసంభవమే. నా తాత పుత్రహీనుడు. తాతకు బిడ్డలులేకున్న తన తండ్రి యుండడుకదా? తన తండ్రి లేకున్న తానుం డడుకదా. కనుక నిదియు అసంభవమే. ఇట్లు మిక్కిలి అసంభవములైన విషయములందు వంధ్యాపుత్ర న్యాయమును వాడుదురు.

మరికొన్ని న్యాయములు జంతు కథలనుండి గూడ పుట్టినవి. కాకాక్షి న్యాయ మట్టిది. కాకికి ఒక కన్నే కనపడును. దీనికి ఒక కథ కలదు. పూర్వము రాముడు అరణ్యవాసము చేయునప్పుడు సీత తొడమీద రాముడు తలనుంచుకొని నిద్రించుచుండగా కాకి వచ్చి సీత గుండెమీద పొడిచెను. ఆమె తొలగి పోయి, మరల ఎగిరివచ్చి పొడుచుచు, మాటిమాటికి వచ్చి పొడుచుటచే నెత్తురు కారెను. ఒక రక్తబిందువు రామునిపై పడగా అతడు కన్ను తెరచి సంగతి తెల్సుకొని దర్భపుల్లను మంత్రించివేసెను. అది బ్రహ్మాస్త్రమై దాని వెంటపడ, కాకి భయపడి పరిగెత్తి, రక్షించువారి కొరకు వెదుకగా రక్షకు లెవరు లేక పోయిరి. అందువలన కాకి తిరిగి తిరిగి మరల రామునిదగ్గరకే వచ్చి శరణుజొచ్చెను. అతడు 'నా బాణము వృథా కాదు. నీయొక్క కంటిని అర్పించు' మనగా అది అట్లే చేసెను. నాటి నుండియు కాకికి ఒక కన్నే కన్పించును. రెండవది కనిపించదు. అది ఏ ప్రక్క చూచినా ఆ ప్రక్క కన్నే కనిపించును. అనగా ఒక కన్నే పూర్వమునకు, పరమునకు పనికివచ్చుచున్నది. అట్లే వాక్యములలో ఒక పదము ముందునకూ, వెనుకకు అన్వయించుచున్నచో ఆ పదమునకు కాకాక్షి న్యాయమని పేరు. సంజయుడు ధృతరాష్ట్రునితో "అనయము నొచ్చుచున్న యువియుంగములెల్లను వేగవచ్చుటన్, మనమున వశంబు కాదు" అనును. ఇందు 'వేగవచ్చుటన్' అంగములు నొచ్చుచున్నవని పూర్వ వాక్యముతో అన్వయించును. 'వేగవచ్చుటన్' మనమున వశంబుగాదని పరవాక్యముతో అన్వయించును. ఇట్లు రెండువైపుల కాకాక్షివలె అన్వయించుచున్నది గనుక ఈ 'వేగవచ్చుటన్' అను పదము కాకాక్షి న్యాయముగ వున్నది.

ఇటువంటిదే 'దేహళీదత్త దీప న్యాయము.' దేహళీ అనగా గడప. గడపమీద పెట్టిన దీపము అటునిటుగల రెండు గదులకు వెలుగు నిచ్చును. అట్లే ఒక పదము పూర్వ పరములకన్వయించిన దేహళీదత్త దీప న్యాయమందురు.

ఒక విషయము దాని యంతట అదే జరుగుచున్నను దానిని మనము గ్రహించలేక మన కంటపడిన దానిని కారణముగ నూహింతుము. కాకతాళీయ న్యాయ మట్టిది. తాటిపండు రాలి పడబోవుచున్నది. అదే సమయములో కాకి ఆ తాటిపండుమీద వ్రాలినది. తాటిపండు పడనే పడినది. ఇచట కాకి వాలినందువలన తాటిపండు పడలేదు. పడబోవుచున్న పండుమీద కాకి వాలినది. కాని మనము ఆ తాటిపండు పడుటకు కాకి కారణముగా చెప్పుదుము. అందువలన కాకతాళీయ న్యాయ మేర్పడినది.

అర్ధవైశస న్యాయము : సగము చంపి వదలుట. ప్రాణము పోవు వరకు చంపక సగము చంపి వదలినను తక్కిన సగమును చంపినట్లే. సగము ప్రాణము పోయిన యింక సగము ప్రాణము నిలిచియుండునా? రతీదేవి తన భర్త భస్మీభూతుడైనప్పుడు వసంతునితో చెప్పికొనుచూ ఏడుస్తూ యిట్లా అంటుంది.

"విధివాక్కృత మర్ధవైశసం ననుమాం
కామ వ విముంచితా
అనపాయిని సంశయద్రుమే గజభగ్నే
పతనాయ వల్లరీ!

విధి మన్మథుని చంపి నన్ను చంపక వదలినాడు.

"అర్థోవా ఏష ఆత్మనో యత్ పత్నీ"

అని కదా శ్రుతి. భర్తకు భార్య సగము శరీరము. కాన భర్తనుచంపి నన్ను వదలుట సగము చంపి, సగము వదలుటగా ఉన్నది. భర్తను చంపిన నన్ను కూడా చంపినట్లే. తీగ

మిగతా 6వ పేజీలో

సి. పి. బ్రౌన్ - ఆంధ్ర సాహిత్య సేవ

శ్రీ ఆరుద్ర

ఆంగ్లేయ పరిపాలనవల్ల భారతదేశానికి ఎన్ని అనర్థాలువాటిల్లినా ఆంగ్లేయుల వల్ల మన భాషాసాహిత్యాలకు కొన్ని ఉపకారాలు జరిగాయనే చెప్పుకోవాలి. అనంగతి స్పష్టం ఒప్పుకోవాలి. వ్యాపారం చేసకొనే వాళ్లకి పరగాళ్ల భాషతో కొద్దిగానైనా పరిచయం అవసరం. అందుకే ఈస్టిండియా కంపెనీ దొరలు తమ సిబ్బందిని భారతీయ భాషలు నేర్చుకోమని ప్రోత్సహించే వాళ్లు. ప్రాంతీయ భాషలలో ప్రావీణ్యం సంపాదించిన వాళ్లకి నగదు పారితోషికాలూ, ఇతర సౌకర్యాలు కంపెని అధికారులు యిచ్చేవారు. అయితే చాలా కొద్దిమంది దీనిని వినియోగించుకునే వారు. క్రీస్తుశకం 1611 నుండి తెలుగు జిల్లాలలో ఇంగ్లీషువారి గిడ్డంగులు ఉండేవి. కృష్ణాజిల్లాలోని పెద్దపల్లి, బందరు, నెల్లూరుదగ్గర దుగరాజపట్నం, గోదావరి జిల్లాలోని వీరవాసరం, మాధవాయిపాలెం, ఇంజరం, బెండమూర్లంక, నీలపల్లి, రాజమండ్రి, ఏలూరు ఇతర జిల్లా కేంద్రాలైన విశాఖపట్నం, గుంటూరు—మొదలైన పట్టణాలలో ఉండే గిడ్డంగులలోని తెల్లదొరలు, స్థానికంగా ఉండే బట్టల వ్యాపారులతో, నేత గాళ్లతో, అద్దకంచేసే వాళ్లతో, చలువచేసే వాళ్లతో, దళారీలతో, గుమాస్తాలతో, ఇతర సిబ్బందితో తెలుగులోనే వ్యవహరించ వలసి వచ్చేది. ఒకరిద్దరు దొరలు తెలుగులో మాట్లాడ గలిగేవారు. మిగతవాళ్లు దుబాసీల ద్వారా వ్యవహారం జరిపించేవారు. ఆంగ్లేయుల లాగే డచ్చివాళ్లు, ఫ్రెంచివాళ్లూ కూడా మన దేశంలో వ్యాపారం చేస కొనేవాళ్లు. ఒక్క తెలుగు దేశంలోనే కాదు, భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో వీళ్ల గిడ్డంగులు ఉండేవి. ఈ పాశ్చాత్యులు మన రాజకీయాల్లో జోక్యం కలిగించకొని కొన్నికొన్ని భూఖండాలకు అధికారు లయ్యారు. వాణిజ్య సంస్థల ప్రతినిధులు స్థానిక ప్రభువులు కావడంతో ప్రాంతీయ భాషలపట్ల వాళ్ల శ్రద్ధ కొంచెం హెచ్చింది. ప్రాంతీయ భాషలు ప్రభువులకు కొద్దిగా నైనా తెలియడం అవసరం. అందుకే తమ ఉద్యోగులకు ప్రాంతీయ భాషలలో శిక్షణ అవసరమని ఆంగ్లేయులు భావించారు. కలకత్తా ఫోర్టు విలియంలో తెల్లవాళ్లకోసం ఒక కాలేజిని 19 వ శతాబ్దం ప్రారంభంలోనే ఆరంభించారు. చెన్నపట్నంలోని సెయింట్ జార్జి కోటకు అనుబంధంగా కూడా ఒక తెల్లవాళ కాలేజిని స్థాపించారు. ఇంగ్లండులోని కుంఫిణి విద్యాలయంలో చదువు ముగించ కొన్న పాశ్చాత్య యువకులు ఈ కాలేజీలలో ప్రాంతీయ భాషలూ, పరిపాలనా విధానాలూ నేర్చుకొనేవారు. పరీక్షలు ముగిశాక వివిధ జిల్లాలలో ఉద్యోగులుగా నియమితులయ్యేవారు.

కేవలం వ్యవహార జ్ఞానం కోసమే ప్రాంతీయ భాషలు నేర్చుకొన్నా కొంతమంది తెల్లదొరలు ఆయా భాషా సారస్వతాలు కూడా అధ్యయనం చేసేవారు. నిష్ణాతు లయ్యేవారు. ఇవాళ భారతదేశ సాహిత్యాలలో ఒక్కొక్క సాహిత్యానికి మహత్తర సేవచేసిన వాళ్లుగా ఒక్కొక్క తెల్లదొరను పేర్కొనడానికి తగినంత కృషి చేశారు. తమిళ భాషలో బెస్కి, హిందూస్థానీలో గిల్ క్రిస్టు, బెంగాలీలో కారీ, కన్నడానికి గెల్లెట్టు, సంస్కృతానికి విలియం జోన్స్ ఎంతసేవ చేశారో తెలుగు భాషకు చార్లెస్ ఫిలిప్ బ్రవును దొరగారు అంత సేవచేశారు.

నేటికి నూట డెబ్బయి అయిదు సంవత్సరాల క్రిందట 1798 వ సంవత్సరంలో బ్రవున్ దొరగారు భారతదేశంలోనే జన్మించారు. నవంబరు 10 వ తేదీ ఆయన జయంతి తిథి. దొరగారి తండ్రి రివరెండ బ్రవునుగారు. బెంగాలులో ప్రెసిడెన్సీ చాప్లిన్‌గా, ఫోర్టు విలియం కాలేజీలో ప్రొఫెసొర్గా ఉండేవారు. ఈయన చాలా విద్యాధికుడు అనాడు కలకత్తాలో ఉండే ఆంగ్లేయ సాహితీ పరులంతా ఆయనను చాలా మెచ్చుకొనేవారు, గౌరవించేవారు. వారి పాండిత్యం చాలా ప్రగాఢమైనది. తండ్రిగారి శిక్షణలో బ్రవును దొరగారు చిన్నప్పుడే చాలా భాషలు నేర్చుకొన్నారు. ఇంగ్లీషుతో బాటు, హీబ్రూ, సిరియన్, అరబ్బీ, పారశీకం, గ్రీకు, లాటిన్ షలలో ప్రాథమిక పాఠాలే కాక వారికొన్ని ఆకులు ఎక్కువగానే ఆయన చదివారు. ఈ ఏడు భాషలేకాక స్థానికులు మాట్లాడే హిందూస్థానీ ధారాళంగా మాట్లాడడమే కాక వ్రాయడం, చదవడం కూడా బ్రవును దొరగారు అలవర్చుకొన్నారు. భాగోబహార్ వంటి గ్రంథాలు ఆయన పఠించేవారు. బ్రవునుదొరగారికి నూనూగు మీసాల మొలచ్చ యవ్వనం అంకురించేదాకా వారి కుటుంబం కలకత్తాలోనే ఉండేది. ఆయన పన్నెండో యేట రివరెండు బ్రవును చనిపోయారు. కుటుంబం ఇంగ్లండుకు వెళ్లిపోయింది.

రివరెండు డేవిడ్ బ్రవునుగారి కుమారులకు భారతదేశంలో ఉద్యోగాలు ఇవ్వాలని కుంఫిణీవారు భావించారు. ఆ ఉద్దేశంతోనే సీమలో ఉన్న హెయిల్‌బరీ కళాశాలలో వాళ్లని చేర్చుకొన్నారు. మిగతా ఇద్దరినీ బెంగాలు సివిల్ సర్వీసుకు కేటాయించినా చార్లెసు ఫిలిప్ బ్రవును దొరగారిని మాత్రం మదరాసు సివిల్ సర్వీసుకు మీదుకట్టారు. ఇది ఉత్తమోత్తమైన తెలుగు సాహిత్యం చేసుకొన్న పుణ్యం కావచ్చు.

బ్రవును దొరగారు 1817 ఆగస్టు 4వ తేదీన చెన్నపట్నం రేవులో దిగారు. సెయింట్ జార్జి కోటకు సంబంధించిన కాలేజీలో చేరారు. ఈ తెల్లదొరలకాలేజీయప్పుడునుంగంబాకంలో వున్న ప్రభుత్వ విద్యాభవనాలలో వుండేది అందుకే ఆ వీధిని నేటికీ కాలేజీ రోడ్డు అని.

మిగతా 6 వ పేజీలో

వైద్య విజ్ఞాన వీచికలు-3

కోపాన్ని, కఠినత్వాన్నీ అదుపులో పెట్టడం ఎలా?

మనం సంఘంలో మనమధ్యన అతికోపంతో చీటికిమాటికి మండిపడి చిదిరించుకొనే వ్యక్తులను, అవతలివారిని మానసికంగా శారీరకంగా హింసించి చిత్రవధచేస్తూ ఆక్రోశంలో ఆనందంపొందుతూ అమానుష్యంగా ప్రవర్తించే వ్యక్తులను చూస్తుంటాము. కొందరు మనసా, వాచా, కర్మలతో క్రూరంగా హింసె పూరితంగా, ఉద్వేగంగాఉంటారు మనిషి స్వభావం అంతే అని సరిపెట్టుకోగలమా! అటువంటివారు సంఘశ్రేయస్సుకు, క్షేమానికి, మానవాళికి అతి హానికారులు. అట్టివారే దోపిడీలు హత్యలు, కిరాతక చర్యలూచేస్తూ, సంఘానికి తోటివారికి, పీడపురుగులుగా తయారవుతారు. సంఘంలో శాంతి భద్రతలకు నష్టం కలిగిస్తారు. చరిత్రలో ఉదాహరణ తీసుకొంటే, హిట్లరు, చెంగీసఖాన్, ఔరంగజేబు వంటి క్రూరులైన రాజులు, శాశ్వతంగా శాంతికంటకులుగా, నిలిచిపోయారు. అయితే శాస్త్రరీత్యా దేనివలన కొందరు వ్యక్తులంత క్రూరంగా, నిర్దాక్షిణ్యంగా ఉండగలుగుతారు? మరికొందరు శాంతికాముకులుగా, దయాదాక్షిణ్యాలతో సౌమ్యంగా, ఉంటారు? ఇది మానసిక తత్వశాస్త్రానికి, మానవాళికి సంబంధించిన చిత్రమైన చిక్కుప్రశ్న పరిశోధకులు తెలుసుకోవలసిన పరిష్కారం. ఒక సభలో దానిపై ప్రసంగిస్తూ, డా డే.డి అనే ఆయన, కొన్నిదుర్గుణాలు, హత్యాది ఉదాహరణ నను, తెలియచేస్తూ, ఇటువంటి వారి పుట్టుకను, ముందేగర్భంలో ఉన్నప్పుడే తెలుసుకో గలిగితే వారికి జననం కలగకుండా గర్భస్రావంచేసి తప్పించవచ్చును. ఈమేరకు పరిశోధనలు జరపాలనే కుతూహలం పరిశోధకులకు చాలా ఉందని తెలియచేశారు

అదేవిధంగా అమెరికన్ శాస్త్రజ్ఞుడొకడు. పిల్లలలోని కోపప్రకోపం, క్రూరత్వం, వారివారి తల్లులయొక్క శరీరంలో గర్భకాలంలోగాని, ఉత్పత్తిఅప్పుడుగాని స్రవించే మొగహార్మోను అయిన "టెస్టొస్టిరోన్'' అనేది ఎక్కువ పరిమాణంలో ఉండటం కారణమని కనుగొన్నాడు. ముందుముందు ఇట్టిలోపాలను చాలా చిన్నతనంలోనే వైద్యరీత్యా సవరించే విజ్ఞానం తప్పక పెరుగుతుందని అప్పుడు మానవజాతి తనకుకావలసిన, విధంగా చక్కని నడవడిక కలిగిన, సంతతిని తయారుచేసు కొంటుందని, మనం నిస్సందేహంగా ఆశించవచ్చు.

ఈ పైన ఉదహరించిన రసాయనిక ప్రేరకమైన హార్మోను, మగవారిలో, మగతనానికి సంబంధమైన గెడ్డం పెరుగుదల మొరటుతనం, పోట్లాడుగుణం, లక్షణాలకి కారణం. ఆడవారిలో ఆడలక్షణాలు రొమ్ములపెరుగుదల నాజూకుతనం, మొదలైనస్త్రీత్వాన్ని కలిగించే హార్మోనును, "ఈస్ట్రోజన్'' అంటారు. దానికి విరుగుడుగ పురుషులలోని, "టెస్టొస్టిరోన్'' అన్న మాట. స్త్రీ హార్మోను ఎక్కువభాగా స్రవించిన బహిష్టు ఆగిపోవు రొమ్ముల నొప్పులు రొమ్ముకాన్సరు మొదలుగు అనారోగ్య చిహ్నములు విలక్షణములు కనబడతాయి. అట్టివారికి విరుగుడుగా మొగ హార్మోనులనుఇచ్చి చికిత్సచేస్తారు. ఈ మగహార్మోను ప్రకృతిసిద్ధంగా, ఎద్దు వృషణములలో ఎక్కువగా ఉంటుందని పరిశోధనల వలన తెలుసుకొన్నారు. కొందరి గర్భిణీస్త్రీ లలో కూడా ఈ మొగహార్మోను ఎక్కువగా గర్భకాలంలో స్రవింపబడటంవలన క్రూరమైన ప్రవృత్తి కలిగిన శిశువులు పుడతారని అనవ కాబట్టి ఇట్టవి ముందుగానే తెలుసుకోగలిగితే గర్భస్రావంగాని కొన్ని రసాయనిక మందులుద్వారా గాని, తప్పించ వచ్చు. గర్భాస్ని దాలిన్నకాన్ని 10, 12 రోజులలోపలే తెలుసుకో గలిగితే, గర్భస్రావానికి వీలు ఉంటుందని తెలుసుకొన్నారు.

చంపటానికి ఇష్టంలేకపోతే వారిని, సౌమ్యులుగా చేయుడానికి, జన్మించ చేయడానికి, తగిన పరిశోధనలు వేడు చురుకుగా జరుపుతున్నారు.

—సుశీలా మహంతి

నేటి తెలంగాణం

పంటల భీమా

శ్రీ గుమ్మలూరు సత్యనారాయణ

పంటల భీమా గురించి ఏళ్ళుగా వింటున్నాము. పి. ప్రణాళికవలన ఆలోచించినా, ఉద్యావ మిచ్చినా, తెలంగాణానికి ఆర్థ్రతాణ పదార్ధములవలె కనబడవలసి వచ్చిన "ఈ పంటల భీమా" అనే పదం చాల అందుబడిలో ఉంటున్నస్థితి. అంతే. అది అక్కడితో నే ఆగిపోయింది. దాని లోతుపాతులను తీవ్రంగా ఆలోచించి, అధికార బలాన్ని అండగా నుంచి సాహసప్రవృత్తి అమలుపరచే సందర్భము ప్రాప్తము లేకుండా పోయింది.

జీవితభీమా— దానిలోగల ప్రధాన సూత్రానికి అనుబంధంగా ఉండే పన్నెండు తరగతుల భీమా పధకాలు— ఎప్పో అమలులోనికి వచ్చాయి. కాని పంటల భీమాకు ఇంకా మహూర్తము కుదరలేదు.

ఒకవిధంగా ఆలోచిస్తే ఈ విషయములో ప్రభుత్వాధికారులు పరిశీలన చేయలేదనలేము. ఎన్నోసార్లు ఎందరో మహాసుభావులు ఇందులో ఈదులాడారు. దిగుతూ ఉన్నకొద్దీ లోతు ఎక్కువగా ఉన్నట్లనిపించింది. స్థూలంగా కనబడే చిక్కులు బహు సూక్ష్మంగా ఎన్నెన్నో చిక్కు ముడులు పడిపెట్లు అగుపించింది. ఇటువంటి సమస్య ఎదురవబట్టే కొంతవరకు వెళ్ళి— అక్కడే ఆగిపోతూ ఉన్నారు. ఇది ఎలా వున్నదంటే — ఒక కొండగుహ పూర్వము వాల్మీకి మహర్షి పోయే రహస్యమార్గంగా ఉండే దని వినినప్పుడు అది ఎక్కడకు పోతుందో, లోన ఎట్లుంటుందో, తెలుసుకుందామనే కుతూహలం కలిగి— బాటరీలైట్లు, తుపాకులు, తాళ్ళు మొదలైన అంగరక్షకులతో దగ్గరకు వెళ్ళి, గుహలోనికి కొంత దూరమువరకే వెళ్ళి అక్కడే ఆగి, తిరిగి వచ్చినట్లుంది. చివరకు మిగిలేదేమంటే, ఇప్పుడు ఖుజువుకాని పూర్వ గాథ మాత్రమే!

భీమా పథకాల ఉద్దేశాలు ఎంత ఉదాత్తమైనవో— వాటి నిర్వహణలో మానవుని బుద్ధిబలము వలన చిత్రవిచిత్రమయిన లోపాలు, సమస్యలు కనబడుతూ ఉన్నవి. మిలిమీదిన స్వార్థమే దీనికి ప్రధాన కారణము. జీవితములో గాని, యంత్రాలయితే వాటి పనితనములో గాని, చాలకులకు ఆధారపడ వీలుండే అంచనాలకు అవకాశముండి. దానినిబట్టి భీమా పథక విధానాలు నిర్ణయించబడుతూ ఉన్నవి. కాని పంటల విషయములో అటువంటి అవకాశాలు తక్కువ. పంట పంటకీ పద్ధతి వేరు, ఏడాదికి ఏడాదికీ పరిస్థితి వేరు.

ఒక పంటయొక్క స్వరూపాన్ని, భవిత వ్యాప్తి— నిర్ణయించడములో ఎన్నో అంశల ప్రభావాలను అంచనా కట్టవలసి ఉంటుంది. వేసిన విత్తనాల గుణం, భూ స్వభావము, సాగునీటి వసతులు, వర్షపాతము, ఆ ప్రాంతానికి తరుచుగా వచ్చే గాలివానల తీరు, సేద్యముచేసే క్రమము—భౌతిక ప్రక్రియలు, ఆ ప్రాంతములో కనిపెట్టుకొని ఉండి వాటికి అనుకూల పరిస్థితులలో విజృంభించి పంటల నాశనంచేసే చీడపురుగులు, తెగుళ్ళు, అనుకోకుండా వచ్చిపడే అవాంతరాలు మొదలయినవన్నీ పరిశీలనలోనికి రావలసినవే. అన్నీ ఒక ఎత్తు, అగున్యాని కనుండలము ఒక యెత్తు అనినట్లు, వ్యవసాయములోని ఈ అశక్తతో, అశ్రద్ధనో కప్పిపుచ్చి, భీమాపథకము వలన విశేషలాభమును పొందుటకజరిగే దురాలోచనలు చాలముఖ్యము. ఇన్ని చిక్కులలో భీమాపధకము పంటలపట్ల రావాలంటే ఎంత కష్టమో కదా. అందుకే ఇది ఆలోచనలతో నే ఆగిపోయింది. బహుశః కొంత ప్రయత్నిస్తే తటలకు విర్ణయించేయగలమేమో. అనేకమైన ఫాటితో భీమా విధానము వారంభిస్తే కొంతకాలానికి వచ్చిన అనుభవంతో పంటల భీమాకు రూపకల్పన చేయవచ్చును.

ఇదిట్లుంటే వేరొక కోణం నుంచి పంటల భీమాను ఆలోచిద్దాము. అసలు పంటల భీమా ఉద్దేశ్యమేమిటి? మన చేతిలో లేని కారణాలవలన వచ్చే పంటలకు నష్టం రాకుండా చేసుకునేందుకు కదా. మన జీవిత భీమాలవలె ఇందులో కూడా పంట పెరిగే కాలంలో, ఆ పంట విస్తీర్ణము, ఉహాల బట్టి ప్రతిఏటకు రైతు కొంతధనము భీమా సంస్థకు కట్టడము, ఆ పంటకాలంలో దైవికమైన కారణాలకు పంట చెడిపోతే వచ్చిన ఆనష్టాన్ని కొంత పరిమితిలో భీమా సంస్థ భరించి రైతునకు ఇవ్వడము ఉంటుంది. అయితే అయా విధానాలవిర్ణయమే అయోమయంగా ఉంది. పంటల భీమాపధకము ఏరూపకల్పన చేసుకోలేక పోయింది. కాని భీమాయొక్క ఉద్దేశ్యము నష్టపోయిన పంటమూలంగా రైతుకు ఆర్థికంగా దెబ్బతినకుండా చేయడమే. ఆ సమస్యను ఆలోచన్ని పెరవేర్చే ఇతర కార్యక్రమాలు ఆలోచన చేయుటలోతప్పేమున్నది?

పంటలు చెడిపోడానికి దైవికమైన కారణాలు ఏమిటి? అకాల వర్షాలవలన ముంపు వర్షాభావం వలన కరువు. భరీ ఎత్తున చిడపీడల దాడి, అగ్ని గాలివలన వచ్చే నష్టము—మొదలైనవి. వీటిని కేవలం తాకుండా చేయలేము. వేరుగతిగితే దైవికమైన దుస్థితి ఎప్పుడుంటుంది. కాని అవి వచ్చే సూచనలు కనబడిన సాధ్యమైనంత త్వరగా గాని, లేదా కనబడక పోయినా అదొస్థితి కానవచ్చుననే ప్రాంతీయానుభవం వలన కాని కొంతవరకు మనము రక్షణ చర్యలను పాటించవచ్చుకదా! వరదనీటి ముంపు నష్టము లేకుండా ముంపునీరు, పోయే మార్గాలను విస్తృత పరచడము, నదులు పొంగకుండా నదీ తీరాలను గట్టిపరచడము, ఆనకట్టలు కట్టి నదీ జలాలను సద్వినియోగం చేయడము తద్వారా వర్షాభావ దుస్థితి నుండి పంటలను కాపాడడము, ఆనరికి గొట్టపు బావుల నిర్మాణము, పంటచెరువుల, కాల్వల వంటివి—మొదలైన పనులను భారీ ఎత్తున నడిపించవచ్చునే. ఇప్పుడు ఈపనులు జరగలేదా అంటారేమో? సక్రమంగా సమృద్ధిగా సంతృప్తిగా జరిగితే ఇంతటి సంక్షోభం ఎందుకుంటుంది? ఇక చీడపీడలబాధా నివారణకు సస్యరక్షణ చర్యలు ఇంకా క్రమబద్ధంగా దూరదృష్టితో జరగాలి. ప్రమాద సూచనలను ముందుగా తెలుసుకొనే పరిశోధనలు ప్రాంతీయ పరంగా జరిగి, దానికి తగిన అంగబలం, అర్థబలం, ఉండాలి. గాలివానలు వచ్చేముందు వాతావరణ పరిశోధకులు అతికష్టము మీద చెప్పగలిగిన సూచనలను విశ్వసించి, వీచే పెనుగాలిని మించిన వేగంతో ఏగ్రామానికాగ్రామం ప్రజలు రక్షణ చర్యల కుపక్రమించవేయుగల యంత్రాంగం అవసరం. గ్రామస్థులకు తగిన శిక్షణ అవసరం.

ఒక్కొక్క ప్రాంతంలో ఒకవిధమైన అనిష్టం ఎక్కువ. కోస్తాలో గాలివానలదెబ్బ, మెరక ప్రాంతాలకు వర్షాభావపు దెబ్బ, పల్లపు పొలాలకు ముంపుపోటు దెబ్బ. నదుల ప్రక్క భూములకు వరద దెబ్బ— సామాన్యము. క్రిమిపము ఈవిధమైన ఆరిష్టాలకుండి ఆయా ప్రాంతపు పంటలను కాపాడ గలిగితే పంటల భీమాను సక్రమంగా అమలుపరచినట్లు.

కొన్ని పంథత్వాలలో పాత భావాలకు కొత్త వ్యాఖ్యానాలు కావాలి. వాటి ప్రతిఫలం సమకాలిన స్థితికి తాగించేటట్లుండాలి.

గుణనిధి-నిగమశర్మ

5 వ పేజీ తరువాయి

ఫలముపూర్ణాన్ని ధనాసూచించిన నేలపాటి ప్రాణాలువిడుస్తాడు దీనికి కారణం "చేరువ భేరుపై కటు పరేళివుమై తనుతాయు పూర్వ సంస్కార తపః ఫలమని" చెబుతాడు కవి.

మృత దేహాడైన నిగమునిని యమభటులు బాధింపగా వాడ్రాకోస్తాడు. అప్పుడు వృసింహక్షేత్రంలో రక్షణార్థంగ ఉంచబడిన సుదర్శన చక్రం నిగమునిని పాశబంధాలనుండి సృంది యమభటులు జడిసి పారిపోగావిష్ణు కింకరులు వచ్చి అతన్ని శ్వేత దీపంపై పుగరుడ వాహనంపై తీసుకు వెళతారు. సూత్నతేజం విష్ణు సాయుజ్యడై "కుముదుడను పేర జరపోతుగాలచి 'అచి' పోయాడంటు నిగమ శర్మ దైవఘటనావశంతో గతితప్పినవాడు పూర్వ జన్మ సంస్కారతపః ఫలంతో భగవత్ సాన్నిధ్యాన్ని పొందినట్లు నిరూపించాడు తెనాలి రామలింగకవి.

గుణనిధికై తే మోక్షప్రాప్తి విధానంవేరుగా ఉంది. వాడు ఆకలి బాధతో శివరాత్రినాటి రాత్రి శివాలయంలో జాగరణ పూర్వకంగా ఉపాహారాలు సమర్పించబడే చోటుకి చేరుకుంటాడు. ఘుమఘుమలాడే ఆ ఆహారపదార్థాలను చూసి ఎంతగానో తం లలుపడి భక్తులందరూ నిద్రపోతుండగా భోజన పాత్రను సంగ్రహించి మెల్లగా వస్తుంటాడు. అట్లువాడు "వెళ్ళాడి వచ్చుచో విధివశంబున వాని కాలి వేళ్ళకొని యుంగంబు" దాకగా పడుకున్నవాడు మేల్కొని దొంగ దొంగ అని అరడంపబాలాల పారిపోతున్న గుణనిధిని వెన్నంటి తలారులు బాణాలతోకొట్టి చంపుతారు. వీవి మృతదేహానికై యమ కింకరులు రాగా శివ కింకరులు వాళ్లకు ఇలా అంటారు.

"శివధర్మంబులు సూక్ష్మము
శివధర్మము లేశమైన సిద్ధించినచో
వివిధ మహాపాపాను

ద్రవములు చేరంగరావు ధర్మాని నరవివ్
హ్మాల దృష్టి వీక్షించిన దోసకుండు
సూక్ష్మ దృష్టి వీక్షించిన జాడ్యకుండు
గాన 'శివభక్తి ధర్మంబగాథ మహిమ
కానవచ్చిన యట్లుండు గానరాదు."

అని ఇంకా శైవ పారమ్యాన్ని సుంటాపతంగా ఉగ్గడిస్తారు. ఆ గుణ దేహాత్రాత కుమదుడనే రాజుగా జన్మించి జన్మాంతరంలో కుబేరుడవుతాడు. గుణనిధి నిగమశర్మ పాఖ్యానాలు రెండింటిలోనూ విలక్షణత్వము గోచరిస్తున్న దీపుట్లాలలోనే.

ఈ విధమైన పాత్ర వైచిత్రిదృక్పథంతో సాగిన గుణనిధి, నిగమశర్మల వృత్తాంత చిత్రీకరణలో ఏ ఉపాఖ్యానం ప్రత్యేకత ఆ ఉపాఖ్యానిదే అయినా రెండింటి కథాబద్ధనలో ఉన్నవిపులికహృయాన్ని ఎత్తి చూపడం ద్వారా వ్యాఖ్యాద్దేశం నెరవేరిందనడానికి సహృదయుల హృదయాలే ప్రమాణాలు.

దొంగల్ని విసిగించకు

అమెరికాలో తుపాకీ చూపించి, ఎదుట వాడి డబ్బు గుంజుకుని పారిపోవటం షరమాటే. అందులో వాషింగ్టన్ పాలిమేర్లలో అయితే చెప్పనవసరం లేదు. ఒక్కోసారి ఎదుటబడి జేబుల్లో ఒక్క సెంటు కూడా దొరక్కపోతే దొంగలకు ఒళ్లుమండి వాళ్ళని కాల్చేస్తూ వుండటం కూడా కద్దు. దొంగల చేతుల్లో ప్రాణాలు కోల్పోకుండా వుండటానికి గాను, వాషింగ్టన్ పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు తమ జేబుల్లో కనీసం వో 20 డాలర్ను ఎప్పుడూ అట్టే పెట్టుకోవాలని ఆ ప్రాంతంలోని వో పౌరసంస్థ సలహా ఇచ్చిందట.

సి. పి. బ్రౌన్-ఆంధ్ర సాహిత్య సేవ

(5 వ పేజీతరువాయి)

పిలుస్తారు. రైటర్లుగా నియామకం కాబడ్డ శ్వేతయువకులందరూ ఈ కాలేజీ భవనాలలో సభినిష్ట జీవనం గడిపే వారు. వివిధ ప్రాంతీయ భాషలను అభ్యసించే వారు. వేదం వట్నాభిరామ శాస్త్రి గారు ఆనాడు ఈ కాలేజీలో ప్రధాన ఆంధ్ర పండితులు. రావిపాటి గురుమూర్తి శాస్త్రి గారు తరవాత ఈ స్థానానికి నియమితులయ్యారు. ఆనాడు కాలేజీలో వుండే తెలుగు పండితులు తెల్లదొరల కోసం ధాతుపాఠాలు వ్యాకరణాలు, వచన కావ్యాలు వ్రాసే వారు. పరదేశ విద్యార్థులకు పనికి వస్తుందనే ఉద్దేశంతో కాలేజీ బోర్డు వారు ఒక తెలుగు నిఘంటువు కొన్నారు. బందరులోని మామిడి వెంకయ్య గారు రచించిన 'ఆంధ్ర దీపిక' అనే గ్రంథాన్ని ఆ రోజుల్లో వెయ్యి వరహాలు పెట్టి కొనుక్కున్నారు. ఇది తెలుగు మాటలకు తెలుగులోనే అర్థాలు చెప్తుంది. ఇది అప్పట్లో ఉపయోగపడదని ఆ రోజుల్లో తెలుగు నేర్చిన తెల్లదొరలు నిఘంటువు రచనకు ఉపక్రమించారు. వీళ్లలో విలియం బ్రవును ఒకడు. ఈయన సి.పి. బ్రవును దొరగారికి పెదతండ్రి కొడుకు కాదు. ఇంటి పేర్లు మాత్రం ఒకటే. ఈ విలియం బ్రవును తెలుగు భాషకై ఒక వ్యాకరణం, చిన్న పదసూచిక వ్రాశారు. అదే కాలంలో కాంబెల్ దొరగారు ఒక చక్కని వ్యాకరణాన్ని, మంచి నిఘంటువు కూడా రచించారు. ఎల్లిస్ దొరగారు ద్రావిడ భాషల పరస్పర సంబంధాలను గుర్తించారు.

సరిగ్గా ఇదే కాలంలోనే సి.పి. బ్రవును దొర గారు చెన్నపట్నం కాలేజీలో విద్యార్థిగా చేరారు. వెలగపూడి కోదండరామపంతులు అనే జూనియర్ పండితుడు అక్షరాభ్యాసం చేయించాడు. ఆనాడు ఆ కాలేజీలో పనిచేసే ఇతర తెలుగు పండితులుకూడా ఒకరకం విద్యార్థులకే పరిపాలనా విధానాల అధ్యయనం చేసే వారు. చదువు పూర్తయ్యాక వివిధ ప్రాంతాల్లో అమీనాలుగా, శిరస్తాదారులుగా, ఉద్యోగాలు సంపాదించే వారు. బ్రవును దొర గారికి అక్షరాలూ, గుణింతాలూ నేర్పిన ఈ వెలగపూడి కోదండరామపంతులు ఉత్తమోత్తమ మాచర్ల ప్రాంతంలో హెడ్డు అమీనుగా పనిచేసే వారు. దొరగారు చదువు ప్రారంభించేవాడు వారికి ఒక అవకాశంగా వుండే వ్యాకరణ గ్రంథం, ఎందుకూ పనికిరాని రెండు పాఠ్యగ్రంథాలు మాత్రమే లభించాయి. నిఘంటువు అందుబాటులో లేదు. చదువు చెప్పే బ్రాహ్మణ పండితులు ఇంగ్లీషు మాట్లాడే వారు గాని వాళ్లకు వ్యాకరణం గురించి బహు కొద్ది అభిప్రాయాలు వుండేవి. ఏదో మొక్కుబడికి, గత్యంతరం లేక బ్రవును దొర గారు తెలుగు కొద్దిగా నేర్చుకొన్నారు. తరవాత మరాటి చదువుకున్నారు. అయితే ఆయన దృష్టి ఆంగ్ల సాహిత్యంపై నే వుండేది. గిబ్బన్ లాగ చారిత్రక పరిశోధనలు చేయాలనీ ఆక్స్ఫర్డు విశ్వవిద్యాలయంలో కావ్య వ్యాసంగం లోనే కాలమంతా గడపాలనీ బ్రవును దొర గారు ఆకాంక్షించే వారు. చెన్నపట్నం కాలేజీలో మూడేళ్లపాటు ఎలాగో చదువు ముగించారు. ధర్మవ్రాల్సు వెనయ్యారు. పరీక్ష సంతరం గవర్నరు మన్రో గారు ఒక ఉపన్యాసం యిచ్చారు ధావిదల బ్రవును దొరగారు ప్రభావితులయ్యారు. మన్రో గారు తెల్లవాళ్లకు దేశీయ భాషల ప్రాముఖ్యం అవసరమని నొక్కి చెప్పారు. ఆయన దత్తమండలంలో చాలాకాలం గడిపిన వాడు. స్వామాజ్య వాదే కాని, సామాన్య ప్రజల కష్టసుఖాలు పట్టించుకొనే ఉదారుడు. రైతులకు ఎన్నో ఉపకారాలు చేసినవాడు. అందుకే రాయలసీమలోని ప్రజలు తమ బిడ్డలకు మన్రోలయ్య అని ఆయన పేరు పెట్టుకొనే వారు. సరిగ్గా మన్రో గారి ఉపన్యాసం బాగా పనిచేయడం వల్ల బ్రవును దొరగారు ప్రాంతీయ భాషలపై శ్రద్ధ వహించారు.

పరీక్షలో నెగ్గాక బ్రవును దొరగారిని కడపలో కలక్టరు గారి అసిస్టెంటుగా వేశారు. హాన్బరీదొర అప్పుడు ఆ ప్రాంతాల కలక్టరు. ఆయన తెలుగులో అనర్గళంగా మాట్లాడేవారు. ఆ ప్రావీణ్యాన్ని అలవర్చుకోవాలని బ్రవును దొర గారు చాలా కృషి చేశారు. రెండేళ్లలో ధారాళంగా తెలుగులో మాట్లాడే శక్తిని అలవర్చుకొన్నారు. వ్యావహారిక భాషతైతే నేర్చుకొన్నారు గాని దొరగారు ఒక్క తెలుగు పుస్తకం అప్పటికి చదవలేదు. అసలు ఆంధ్ర భాషకు ఒక సాహిత్యం వున్నట్టే ఆయనకు తెలియదు. చెన్నపట్నంలో వున్నప్పుడు విలియం బ్రవును దొరకు యుధాలాపంగా మచ్చటిస్తున్నప్పుడూ "తెలుగు భాషలో చెప్పుకోదగ్గిన సాహిత్యం లేదు"ని ఆయన చెప్పాడట. ఆ రోజుల్లో తెలుగు భాషను తెల్లదొరలు జెంటూభాష అనేవారు. తెలుగు భాష మీద ఇంగ్లీషులో ఒక వ్యాకరణం, చిన్నసైజు నిఘంటువూ వ్రాసిన పెద్దమనిషి కదా ఈ విలియం బ్రవును అభిప్రాయపడ్డాడని సి.పి. బ్రవును దొరగారు వమ్మేశారు. కడపలో వుప్పంతకాలం మునిషిల ద్వారా తెలుగులో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపిస్తూ వున్న సాహిత్య వ్యాసంగం మాత్రం హిబ్రూ, గ్రీకు, పార్శీ భాషలలోనే చేసే వారు. ఆ తరవాత ఆయనను మచిలీబందరుకు బదిలీ చేశారు. అసిస్టెంటు జడ్జీగా వేశారు. ఇక్కడ కూడా ఆయన ఆదిలో తెలుగు సాహిత్య పరిచయం ఏర్పరుచుకోలేదు. బంగాళీ సంస్కృత వ్యాకరణాలు అధ్యయనం చేశారు. దక్షిణాది పండితులలో చాలామందికి రాని దేవనాగరలిపిని నేర్చుకొన్నారు.

బ్రవును దొరగారి ఇరవైఅవో యేట 1824లో తెలుగు సాహిత్య పునర్వికాస ద్వారాలు తెరుచుకొన్నాయి. మంచి గ్రంథాలు మనుష్యులను ప్రభావితం చేస్తాయి. వాళ్ళ జీవిత మార్గాలకు కొత్త మలుపులు కల్పిస్తాయి అన్న సత్యం బ్రవును దొరగారి జీవితం వల్ల ఋజువు అయింది. ఆయన ఒకనాడు అబిడుబాయ్ రచించిన 'హిందువుల సైనాలు' అనే గ్రంథాన్ని చదువుతూ వుండగా అందులో ఒక తెలుగు కవి ప్రసక్తి వచ్చింది. హిందువుల ఆచార వ్యవహారాలలోని లోటుపాట్లను హెచ్చరించడానికిపులే కొందరు విమర్శకులు స్వారవి వాళ్లలో తెలుగుకవి వేమన ప్రముఖుడని దుబాయ్ గారు రాశారు. ఈ వేమన కడప ప్రాంతాల వాడని, గడచిన శతాబ్దానికి చెందిన వాడని కూడా రాశారు. తాము అంతకు ముందు నివసించిన కడప ప్రాంతం కవిని గురించి చెప్పిన ఈ వాక్యాలు బ్రవును దొరగారిని ఆకర్షించాయి. వేమన పద్యాల కోసం గాలించసాగారు. ఇందరులో దొరికినవన్ని సేకరించారు. విశాఖపట్నం, నెల్లూరు, గుంటూరు, కడప, మద్రాసు నగరాల నుండి కూడా ప్రతుల తెప్పించారు. తాళపత్ర గ్రంథాలపై వున్న వాటిని కాగితాల మీదకు ఎక్కించే చేశారు. తెలుగు పండితుల సహాయంతో వాటిని చదవడం ప్రారంభించారు.

ఆ రోజుల్లో దొరగారికి సత్యం సోదరులు ఆశ్రితులుగా, సాహిత్య గురువులుగా వుండేవారు. వీళ్లలో పెద్దాయన పేరు సత్యం అద్వైత బ్రహ్మశాస్త్రి. బ్రహ్మయ్య అన్నది వ్యవహార నామం. ఈయన పెదతమ్ముడు సీతారామ శాస్త్రి, చినతమ్ముడు రామలింగశాస్త్రి. వేమన పద్యాలను పఠించడానికి కూర్చున్న దొరగారికి బ్రహ్మయ్య గారు వేరే సలహా యిచ్చారు. ముందు భారతాన్ని చదవమని నిత్యం ప్రార్థించారు. ఈ మహాకావ్యాన్ని సీతారామశాస్త్రితో బాటు చదవమని విన్నవించారు. బ్రహ్మయ్య గారి సలహాను పాటించి దొరగారు భారతపఠనం ప్రారంభించారో లేదో తెలియదు గాని, వేమన పద్యాలను సంస్కరించాలని నిశ్చయించుకొన్నారు. వేమన పద్యాలను ఏమీ సంస్కరించకండి. వాటి పాఠాలను అలాగే శాశ్వతంగా వుండనివ్వండి. తమరు కావ్యకవుల కృతులను చదవడంలోనే తమ కాలాన్ని వినియోగించండి అని బ్రహ్మయ్య గారు గాలి చెవిలో ఇల్లు కట్టుకొని పోరారాజా.

వేమన పద్యాలను పరిష్కరించి ఇంగ్లీషులోనికి అనువాదం చేయాలని దొరగారు పట్టుపట్టారు. కావ్యసంస్కరణ అంటే వ్యాకరణ దోషాలూ ఛందోభంగాలు అలంకారిక లోపాలూ—మొదలైన వాటిని గుర్తించాలి. పరిష్కరించాలి. అందుచేత దొరగారు వ్యాకరణం చందస్సు, అలంకార శాస్త్రాలు క్షుణ్ణంగా నేర్చుకోనడం మొదలు పెట్టారు. ఆ రోజుల్లో 'భట్టీయం' అన్న పేరులో చెలామణి అయ్యే 'ఆంధ్ర శబ్ద చింతామణి'ని అధ్యయనం చేశారు. మామిడి వెంకయ్య గారి ఆంధ్ర దీపికకు పునర్ముద్రణను వ్రాయించారు. కాంబెల్ దొరగారి తెలుగు నిఘంటువును తెప్పించి దగ్గర పెట్టుకొన్నారు. కవిజనాశ్రయం బాగా చదివి ఇంగ్లీషులోకి అనువాదం చేసుకొన్నారు. అప్పకవీయంలోని మూడవ ఆశ్వాసాన్ని కూడా కూలంకషంగా చదివి ఇంగ్లీషులో నోట్సు వ్రాసుకొన్నారు. ఎన్నెన్నో తెలుగు కావ్యాల కళాపత్ర గ్రంథాలను సేకరించారు. ఆ పద్యాలను కాగితం ప్రతులపై వ్రాయించే వారు. రూపాయకి రెండువందల పద్యాల చొప్పున వ్రాయసకాడికి కూలి యిచ్చేవారు. కనీసం ముగ్గురు పండితుల చేత పరిష్కరింప చేసే వారు. ఈ పండితులకు వేరే జీతాల యిచ్చేవారు. ప్రతి కావ్యానికీ ఒక పరిష్కృత ప్రతిని తయారు చేయించే వారు. ఒక విష్ణుపురాణం శుద్ధప్రతిని వ్రాయించడానికి ఆ రోజుల్లో 32 రూపాయలు పట్టేది. ఎంతడబ్బు ఖర్చయినాసరే గ్రంథసేకరణ దొరగారికి వ్యసనమయింది. వత్రసేకరణ దొరగారికి వ్యసనమయింది. వ్యసనం తీరిక సమయాల్లో నిత్యకృత్యం అయింది.

తత్వాలలోని భావ సర్వసాధారణమైన తెలుగు వాళ్లకు బోధపడని మోతాదులో వుందని దొరగారు గుర్తించారు. అయితే విరక్తరాన్యులయిన ఆంగ్లేయులకు, మిల్టను గ్రైడను కవుల భాష కొరుకుడు పడుతుందా! కృషి వల్లనే సాహిత్య పునర్వికాసం సాధ్యమవుతుందని దొరగారు భావించారు. షేక్స్పియరు నాటకాలలోని కొన్ని పలుకుబడులు, నుడికారాలూ ఇవాళ సర్వసామాన్యంగా అందరికీ అర్థమవుతున్నాయంటే వ్యాఖ్యాతలు విపులంగా వాటిని వివరించి ప్రాణం పోయబట్టే మళ్లీ అవి భాషలో ప్రవేశించాయి. ఇటువంటి పునర్వికాసమే తెలుగు సాహిత్యంలో కూడా సాధ్యమవుతుందని నమ్మకం ఆశించవచ్చు. ఆ పాతే సక్రమమైన పద్ధతులను అనుసరించాలి—అని దొరగారు విశ్వసించారు. సంస్కృత విద్యలను పునరుద్ధరించిన గౌరవాన్నే ఇంత వరకూ ఇంగ్లీషు పండితులు నోచుకొన్నారు. ఇకమీద తెలంగాణా భాషకు తను సహాయాన్ని వారు ప్రసాదింతురుగాక— అని దొరగారు అర్థించారు. ఆంగ్లేయు లందరూ కలిసి సహాయం చేస్తే ఎంతటి ఉపకారం జరుగుతుందో అంతా అంతా తా మొక్కరే ఒంటి చేతిమీదుగా చేశారు.

తెలుగు సాహిత్యాన్ని పునరుద్ధరించాలంటే ముందు అన్ని కావ్యాలను సుపరిష్కృతప్రతులు సిద్ధంచేయించాలి. సాధుపాఠాలు నిర్ణయించాలి. ప్రాచీన ప్రయోగాలకు బదులు చిత్త మొచ్చిన మాటలను విశేషార్థ తరతరాలుగా వ్రాతప్రతులలో చొప్పిస్తూ ఉం టారు. ఈ అవస్థ గ్రీకు కావ్యాలకు కూడా పట్టింది. ఈ సంగతి తెలిసిన దొరగారు ఒకచోట ఇలా వ్రాశారు. గ్రీకు కావ్యాలలో ప్రాచీన కవుల ప్రయోగాలను వ్రాయసకాండ్లు సర్వసాధారణభాషకు మార్చేస్తున్నారని విలపిస్తాంటే ప్రస్తుత దైన్యస్థితిలోవున్న తెలుగు సాహిత్యంలో యిటువంటి మార్పులు ఎంత విస్తారంగా వుం గాయో ఎవరి ? అని భావించారు. గ్రంథ పరిష్కరణకు కావలసిన సోపిక బ్రౌను దొరగారికి చిన్నప్పట్నుంచి అలవడిన సుగుణమే. తారి తండ్రిగారు బాల్యంలోనే ఈ తర్ఫీదు యిచ్చారు. చిన్నతనంలో తప్పుల పట్టికలు తయారు చేయుడం గ్రంథపాఠాలు పూరించడం దొరగారు తండ్రి శిక్షణ అలవర్చుకొన్నారు. సరవ సేవంగా వుండే పరిశోధనలు సైతం బాల్యంలో దొరగారికి ఎంతో ఆకర్షణీయంగా కనిపించేవి. చిన్నవాటి ఆశక్తినే యవ్వనంలో దొరగారు ఆంధ్ర గ్రంథ సేకరణలో పరిష్కరణలో చూపించారు. ఎందరో తెలుగు పండితులను ఆదరించారు. వ్రాయసకాండ్లను చేరదీశారు. ఎక్క డెక్కడ తాళపత్ర గ్రంథాలను తెప్పించి కాపీలు వ్రాయించేవారు. టీకలు, వ్యాఖ్యాలు చెప్పించేవారు. జూలూరి అప్పయ్య, గురిమెళ్ల వెంకయ్య, చింతమ్మరిగరసింహాచార్యులు, పైడి పాటి వెంకటనరసయ్య, ములుపాక బుచ్చయ్య వంటి విద్వాంసులు దొరగారి కొలువులో వుండేవారు. జూలూరి అప్పయ్యగారు మను చరిత్రకు, ఆముక్తమాల్యదకు వ్యాఖ్యానాలు వ్రాశారు. ములుపాక బుచ్చయ్య వసుచరిత్రను, టీక ప్రతిపదార్థ సకాలిక రచించారు. గురిమెళ్ల వెంకయ్య మహాభారతం పరిష్కరించారు. ఈ పండితులేకాక, పదిమందికి తక్కువ కాకుండా గుమస్తాలు వుండేవారు. గుండవరపు కృష్ణయ్య పుస్తక సేకరణ చేసేవాడు. వారణాసి రామస్వామి ప్రతిబేధాలు ఎక్కించేవారు. కొరపాటి చిన్నప్ప మొకాబిలా చదివేవాడు. అనధాన్ని అప్పయ్య మొకాబిలా చూసేవాడు. రామయ్య అనే గుమాస్తా ఇంటిపేరు ఏమిటోగాని ఆనాడు నిఘంటు రచనలు పని చేసేవాడు గనుక అతన్ని డిక్షనరీ రామయ్య అని పిలిచేవారు. దొరగారి బంగళా వుడూ సాహిత్య వ్యాసంగంతో కంకలలాడుతూ ఒక కాలేజి లాగ ఉండేది.

ఇంగ్లండు నుండి రైటరు విద్యార్థిగా చెన్నపట్నానికి వచ్చిన తరువాత 17సంవత్సరాల పాటు దొరగారు చెన్నరాజధానిల ఉన్నారు. తొమ్మిది సంవత్సరాలు నిర్విరామంగా తెలుగు కావ్యాల సేకరణలో గడిపారు. 814 వాటికి 30 వేల రూపాయలు వెచ్చించి గ్రంథ సేకరణ గావించి, పరిష్కృత ప్రతులను సిద్ధం చేయించారు. కొన్నిపుస్తకాలను తాము స్వయము గా ప్రచురించారు. భువనగిరి రంగయ్య మొదలైన దేశీయ ప్రచురణకర్తలు ప్రకటించారు. సెలవుమీద స్వదేశానికి వెళ్లినప్పుడు కూడ దొరగారు ఆంధ్ర గ్రంథసేకరణ శ్రద్ధ చూపించారు. భారతదేశంలో వున్నప్పుడు ఎంద రెందరో తెల్లదొరలు తాళపత్ర గ్రంథాలను సేకరించి లండన్లోవున్న హౌసుకు గ్రంథాలయానికి చేర్చారు. దొరగారు సెలవు మీద వున్నప్పుడు బ్రిటిష్ మ్యూజియం, బోదిలియన్ గ్రంథాలయాలలో కూడా కుప్పలుగా పడియున్న తెలుగు, కన్నడ గ్రంథాల కేటలాగును తయారుచేశారు. ఈ గ్రంథాలను భారతదేశానికి ముఖ్యంగా చెన్నపట్టణానికి పంపమని సిఫారసు చేశారు. సీమనుండి తిరిగివచ్చాక మరొక పదిహేడు సంవత్సరాల దొరగారు చెన్నరాజధానిలో పనిచేశారు. ఆ పదిహేడు సంవత్సరాలూ తెలుగు సాహిత్య పరిశోధనలో, గ్రంథ పరిష్కరణలో చేశారు. ఆంధ్ర కావ్యంలోని పదాలకు అకారాది సూచికలను తయారు చేయించారు. తమకువచ్చే జాబుల లోను, అర్జీలలోను, వున్న వ్యవహారిక పదప్రయోగాలలో పట్టీలక్రింద చేర్చారు. ప్రాచీన కవుల ప్రయోగాలలో తెలుగు నిఘంటువును ప్రమాణికంగా రచించి ప్రచురించారు. అడిగిన ప్రచురణ కర్తకు లేదనకుండా తమ పరిష్కరణలను అచ్చు వేసుకోవడానికి యిచ్చారు. తాము సేకరించిన తెలుగు సంస్కృత గ్రంథాలను మొత్తంగా మద్రాసు లిటరరీ సొసైటీ వారికి దానం చేశారు. దొరగారు బహూకరించిన గ్రంథాల సంఖ్య మొత్తం 2,440. ఇందులో సంస్కృత గ్రంథాలు సగానికి పైగా వున్నాయి. మిగతావి తెలుగు గ్రంథాలే. 1824 లో తెలుగు భాషను శ్రద్ధగా చదవడం మొదలు పెట్టినప్పుడు దొరగారి దగ్గర ఒక్క తెలుగు గ్రంథం కూడా లేదు. ఇరవై ఒక్క సంవత్సరాలలో సహస్రాధిక సంఖ్యలో గ్రంథ కరణ చేశార. అవి జనంకోసం ఒక సాహిత్య సంస్థకు అప్పగించార. ఆ గ్రంథాల సంఖ్య అక్షరాలా వెయ్యి నూటపదహార్లు.

ఆంధ్ర సాహిత్యాన్ని నెయ్యిమగా వదహార్లలో సత్కరించి సేవించిన ఆంగ్లేయుడు బ్రవును దొరగారే. గ్రంథ సేకరణలో ఈయన ప్రథముడు కాకపోయినా సాహిత్య సేవలోన అద్వితీయుడు. ఆంధ్రులకు ఆయన చిరస్మరణీయుడు.

సంస్కృత న్యాయములు

[5వ పేజీ తరువాయి]

అల్లుకొని యున్న చెట్టును ఏనుగు కూల్చివేసిన తీగెనుగూడ కూల్చివేసినట్లేగదా. చెట్టును, తీగెను రెంటిని కూల్చనక్కరలేదు. ఇదియే అర్థావైశస న్యాయము.

పంగ్వంధ న్యాయము : 'పంగు' అనగా కుంటివాడు. అంధుడన గ్రుడ్డివాడు. దీనిని సాంఖ్యులు వాడుదురు. సాంఖ్యమతము ప్రకృతి పురుషులవలన సృష్టి ఏర్పడు ననును. అందు లకు వేదాంతులు ప్రకృతి జడము: — దానికి సృష్టించు చేతనధర్మము లేదాయె. పురుషునకు విస్సంగుడని యూతందురు. కనుక వానికి సృష్టించు కోరిక యుండదు. వాడు సాక్షిగా మాత్రము చూచుచుండును. మరి ఈ చరాచర ప్రపంచ మెట్లేర్పడినది? మీరు పరమేశ్వరుడు లేడందురు గదా? ఇక సృష్టి ఎట్లని వేదాంతు లాక్షేపింపగా సాంఖ్యులు పంగ్వంధ న్యాయముగా సృష్టి జరుగుచున్న దందురు.

"పురుషస్య దర్శనార్థమ్ కైవల్యార్థమ్
తథా ప్రధానస్య సంగ్వంధ నదు భయోరపి
సంయోగస్తత్కృతఃసర్గః"

కుంటివాడు, గ్రుడ్డివాడు దారి నడువవలసి వున్నది. వీరు యెట్లు పయనము సాగింతురు? కుంటివాడు గ్రుడ్డివాని భుజముపై నెక్కి గ్రుడ్డివానిని నడిపించును. అప్పు డుభయులకు గమ్యస్థానము చేరుదురు. అట్లే జడమగు ప్రకృతిని సాక్షియగు పురుషుడు అధిరోహించిన సృష్టి జరుగుచుండును — అని పంగ్వంధ న్యాయమును సాంఖ్యులు వాడుకలోనికి తెచ్చిరి.

ఇటువంటి న్యాయములు మరియు గలవు. క్షీరనీర న్యాయము, తిలతండుల న్యాయము, అంధకూప న్యాయము, గోపుచ్ఛన్యాయము, చంద్ర చకోర న్యాయము, దేహళీ న్యాయము—మొదలగునవి.

ఈ న్యాయములు కావ్యములందు ప్రయోగింపబడి మనోరంజకముగా నుండును. అల్పాక్షరము, అర్థబాహుళ్యము కలిగి యుండుటచే గాన విషయమును సంగ్రహముగ చెప్పుటకు వీని నుపయోగింతురు.

'గాడిద' ఆలోచన

కార్ల సంఖ్య విపరీతంగా పెరిగిపోవడం వల్ల టోక్యో నగరం వాతావరణం కలుషితం కావడం చూసి ఎంతో ఆందోళన చెందిన ఓ పశువుల డాక్టరు ఈ సమస్యా పరిష్కారానికి తాను కూడా కృషిచేయాలని నిర్ణయించుకొని తనకారు గారేజిలో పెట్టేసి ఓ గాడిదను సంపాదించాడు. గాడిదపైన ఎక్కి అతగాడు రవుండ్సుకు బయలు దేరాడట. కాని నాలుగవ రోజునే ఈ గాడిదకు ఓ నలాం కొట్టేశాడు. దీనికి ఆయన చెప్పిన కారణాలు ఏమిటంటే, ఒకటి—గాడిదకు తిండిఖర్చు పెట్రోల్ ఖర్చుకన్నా ఎక్కువగా అవుతోందట. రెండవది— ఇది గుర్రంలా పరిగెత్తలేదు. మూడవది— దారిలో ఎక్కడైనా తిండి కనిపిస్తే ఆటూ కేసే పోతుందట.

శుభవార్త

★

డాక్టర్లకు సాధ్యంగాక వదలివేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును. లావు పాటివారు సన్నగను, బలహీనులు బలవంతులుగను చేయ బడుదురు. మధుమేహము. రక్తపు పోటు. కుష్ఠు. బొల్లి. కేన్సర్. సంతానము లేనివారు కూడా శ్రీ యోగిగారి [illegible] కొరకు ఆయన ఆరపున వల సంపూర్ణ [illegible] గలరు. ఈ చికిత్సాల్యర్, దేహములోని వ్యాధులు తొలగిపోవుటయేగాక, నూతన యౌవనము కలుగును. వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు రు: 2 లు ఎం. ఓ. పంపవలయును.

శ్రీ యోగాశ్రమము
పెదవాల్తేరు పోస్టు,
విశాఖపట్టణము-3.

గ్రహస్థితి

రవి, శుక్ర, శని, కేతువులు వారం మధ్య వరకు బుధుడు, మిథునంలో, రాహువు — ధనుల్సులో, గురువు—మకరంలో, కుజుడు మీనంలో, చంద్రుడు — ధనుర్మకర కుంభ మీనాలలో.

ఈ వారము వేరుటుగవృష్టు సూచె ధరలు హెచ్చు గా వుంటవి.

తారాబలం-చంద్రబలం

జూన్ 17వ తేదీ మొదలు జూన్ 23వ తేదీ వరకు

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా)

ఈ వారము రవి, శుక్ర, శని, కేతువులు, వారం మధ్యనుండి బుధుడు అనుకూలము. పరిస్థితులలో వారము కంటే పరిస్థితులలో కొంత అనుకూలమైన పరిణామం కనుపిస్తుంది. ఉద్యోగంలో అధికారవర్గం తుంచిని సంపాదించు కొనగలుగుతారు. తలవని తలంపుగా స్థిర చర ఆస్తులు సంక్రమించవచ్చు. వ్యాపార ఉద్యోగాల్లో ఆదాయాలు బాగానే వుంటవి. అర్థికవత్తిడులు అప్పుడప్పుడు వుంటాయి. ప్రమాదాలు వుండవు. పట్టుదలతో ప్రతిభావంత పనులు సాధించుకుంటు ముందుకు పోతారు. ఆగ్రహావేశాలు తానీయకుండి. నిదానం చాల మంచిది. ఖర్చు కొంచెం తగ్గించుకుంటూ పోవాలి. తగాదా మధ్యవర్తిత్వాలకు దూరంగా వుండండి. ప్రయాణాలు లాభిస్తవి. స్పెక్యులేషన్ సామాన్యం.

వృషభం

(కృత్తిక, 2, 3, 4 పా., రోహిణి, మృగశిర 1, 2 పా)

ఈ వారము గురు, బుధ, శుక్ర, కుజులు అనుకూలురు. గ్రహస్థితి చాలా అనుకూలంగా వుంది. తలచిన పనులన్నీ సక్రమంగా నెరవేరుతూ వుంటవి. గాభరా పడవలసిన పనిలేదు. బంధు మిత్రులలో గౌరవం బాగా పెరుగుతుంది. గొప్పవారితో పరిచయాలు, స్నేహం, సహాయాల కార్యక్రమాలు చేపట్టడం—కొంత అసౌకర్యాన్నే సృష్టించినా పూర్తి చేయగలరు. వంచించి ధైర్య సాహసాలు ఏర్పడుతవి. బుణాలు తీర్చి వృత్తి కార్యకలాపాలు సుఖంగా నెరవేరుతవి. రాజకీయాల్లో అభివృద్ధికరమైన మార్పులు వస్తున్నవి. ఆరోగ్యాలు ఓ గానే వుంటవి. శుభ సంబంధించిన ప్రయాణా లుంటవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

మిథునం

(మృగశిర 3, 4 పా, ఆర్ద్ర— పునర్వసు 1, 2, 3 పా)

ఈ వారము శుక్రుడు, వారం మధ్య నుండి బుధుడున్నూ అనుకూలం. మీరు ఎంత హోర్పుపట్టినా ఒకస్థితిలో తొందరపడటమే సంభవిస్తుంది. అనవసర విషయాల్లో ఆసక్తి కలిగించుకుని పశ్చాత్తాప పడతారు. వృత్తి వుద్యోగ వ్యాపారాల్లో మీ రనుకున్నంత ఉదారంగా ఎదుటివారు వుండక పోవడంవల్ల కొంత మనశ్శాంతి లోపిస్తుంది. బయట పడకుండా నుముద్రించుకుంటూ నెగ్గుకురా గలుగుతారు. కుటుంబ విషయాల్లో కూడా ఏదో రకంగా అశాంతి అలముకుంటుంది. పరిస్థితులు తృప్తికరం కావు. ప్రయాణాలు తగ్గించుకొనడం మంచిది. ఉద్యోగులు క్రమశిక్షణతో వ్యవహరించుకుంటూపోవాలి. అయినవారితో కాని, కానివారితో కాని జాగ్రత్తగా మాట్లాడుతూ వుండటం, తగాదాలకు పోకండి. ఆరోగ్యం చక్కగా చూపండి. ప్రయాణాలు లాభించవు. స్పెక్యులేషన్ లాభించదు.

కర్కాటకం

(పునర్వసు 4 పా— పుష్యమి, ఆశ్లేష)

ఈ వారము గురు, శుక్ర, రాహువులు అనుకూలురు. మీ ధైర్య సాహసాలు శక్తికి మించిన పనులకు పూనుకుని ఫలితం తేలికగాసాధించగలుగుతారు. ఆదాయాలు కూడా మంచి అభివృద్ధి లోనే వుంటవి. ఖర్చు బాగా పెరుగుతుంది. వృత్తి వ్యాపారమూలక ధనం చేతికంది అవసరములు గడచిపోతూ వుంటవి. పెట్టుబడులు పెట్టిన వ్యాపారాలవల్ల లాభించగల కాలం. కాని, అంతు తెలియని దుబారా ఖర్చులు బాగా పెరుగుతాయి. రాజకీయాల్లో జాగ్రత్తగా వ్యవహరించుకుంటూ నడవాలి. పడవుల కొరకు డబ్బును బాగా వినియోగిస్తారు. దూరప్రయాణాలు చేస్తారు. లాభిస్తవి. ఆదరించి ప్రోత్సాహ పరిచే స్నేహితులు కలుస్తారు. కావలసిన సహాయాలు చేస్తారు. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా)

ఈ వారము రవి, బుధ, శుక్ర, శని, కేతువులు అనుకూలురు. చిక్కులలో ధైర్యంగా నిలబడి వృత్తులలోనూ, వ్యవహార రంగాల్లోనూ మీ గౌరవస్థితిని కాపాడుకొన గలుగుతారు. విరోధుల బెదిరింపులు, ఇతరుల అడ్డుమాటలు మిమ్మేలవు ఏమీ చేయజాలవు. క్రొత్తవారి స్నేహం అవసరమైన సహాయ ఆదికారవర్గ అనుకూలతలు బాగా లభిస్తాయి. సాధ్యమైనంత వరకు ఋణభారం పెంచకొనవద్దు. ఆరోగ్యాలు జాగ్రత్తగా చూచుకొనడం ముఖ్యం. వాతాంతానికి చేయు ప్రయత్నాలు అనుకూలించి మన శాంతి లభిస్తుంది. రాజకీయాలు కొంతవరకు అనుకూలంగామారవచ్చు. ప్రయాణాలు లాభిస్తవి. వ్యాపార ఉద్యోగుల ఆదాయాలు బాగానే వుంటవి. స్పెక్యులేషన్ సామాన్యం.

కన్య

(ఉత్తర 2, 3, 4 పా., హస్త, చిత్త, 1, 2 పా)

ఈ వారము గురు, శని, రవి, బుధులు అనుకూలురు. మీ వృత్తి వ్యాపార వ్యవహారాల్లో ఇంతకు ముందు చేసిన ప్రయత్నాలు సుముఖంగా కూడావస్తవి. ధన సంబంధించిన సర్దుబాట్లను గురించి కొంత నిదానం తప్పక పోవచ్చు. నృతిరేకత అంటూ ఏమీ వుండదు. కుటుంబ విషయాల్లో మధ్య మధ్య అనారోగ్యాలవల్ల కొంత అశాంతి వుంటూ వుంటుంది. దైవానుగ్రహం వల్ల ప్రత్యక్షంగా జరిగే అపకారం ఏమీ వుండదు. రాజకీయ పోరాలు, గౌరవాలు లభించే కాలం. ఖర్చు పెరుగుదలతో జయాలు సాధించుకొనవలసి వస్తుంది. బంధు మిత్రుల సహకార లాభాలు పెద్దల పరిచయాలు లభిస్తవి. లాభ ప్రయాణాలు చేస్తారు. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

వట్ల శ్రద్ధ చూపండి. ప్రయాణాలు లాభించవు. స్పెక్యులేషన్ లాభించదు.

తుల

(చిత్త, స్వాతి, విశాఖ, 1, 2, 3 పా)

ఈ వారము శుక్ర, కుజ—రాహువులు, వారం మధ్యనుండి బుధుడున్నూ అనుకూలురు. చెప్పు మాటలు నమ్మి ముందడుగు మాత్రం వేయకండి. కొంచెం నిదానంగా ఆలోచించి మరీ చేస్తూ వుండండి. ప్రోత్సహించిన వారే తప్పుకునే అవకాశా లున్నాయి. స్వయం కృషి చేయండి. నిదానంతో పూర్తి అవుతాయి. ధనసంబంధమైన ప్రత్యేక అవకాశాలు పైన పడవచ్చు. ఉన్నడబ్బు ఇతరుల కిచ్చి వారి దయా దాక్షిణ్యాలకు ఎదురు చూడవలసిన స్థితి తెచ్చు కొనవద్దు. వృత్తి వ్యాపార ఉద్యోగాలలో కొంత అనుకూల వాతావరణం కనిపిస్తుంది. ఉద్యోగులు అధికారవర్గంతో కలిసి మెలిసి వుంటూ వుండాలి. కుటుంబ ఆరోగ్యాలు సామాన్యంగానే వుంటవి. శుభాల కూడిన ప్రయాణాలున్నా లాభిస్తవి. మాటల తొందరలు తగ్గించుకొనండి. ఆవేశాలు కూడా తగ్గించుకుంటూ వెళ్లండి. స్పెక్యులేషన్ సామాన్యం.

వృశ్చికం

(విశాఖ 4 పా, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారము శుక్రుడు, వారం మధ్యవరకు బుధుడున్నూ అనుకూలము. ప్రతి పనికీ ముందు చేసే సహజంగా వస్తూ వుంటవి. కాని పట్టుదలతో మీ మాట సాగించుకొనగలుగుతారు. వృత్తి వ్యాపారాల్లో క్రొత్త ఆలోచనలు లేకపోవా కొంత నిదానంతో గాని పనులు జరుగవు. ప్రస్తుతం మీ వృత్తి వుద్యోగాల్లో వెనుకటికంటే కొంతవరకు శ్రమకు తగ్గ ప్రోత్సాహం కనుపిస్తుంది. దైవానుగ్రహం వల్ల కష్ట నష్టాలేవీ రావు. రావలసిన పైకం నిదానంగా చేతికందుతూ అవసరములు గడచి పోతూ వుంటవి. మనస్సు నిబ్బరంగా వుంచుకోవాలి. రాజకీయ రంగాలోకి వెళ్లకండి. ప్రయాణాలు ఎక్కువగా లాభించవు. స్పెక్యులేషన్ లాభించదు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా)

ఈ వారము గురువు, వారం మధ్యనుండి బుధుడున్నూ అనుకూలము. ఒక ప్రక్క నష్టం కనుపిస్తున్నా లెక్కచేయక, పట్టుదలతో మీ పనులు నిదానంగా సక్రమంగా సాధించ కొనగలుగుతారు. ప్రయాణాలు కూడా లాభిస్తాయి. అధికారవర్గంతో జాగ్రత్తగా వ్యవహరించుకుంటూ పోవాలి. ఆదాయాలు బాగున్నా ఖర్చుకూడా భాగా పెరుగుతుంది. వృత్తి వ్యాపార ఉద్యోగాల్లో శ్రమకు తగ్గ ప్రయోజనం ధన గౌరవాలు లభిస్తవి. కుటుంబంలో ఆరోగ్యాలపట్ల శ్రద్ధ అవసరం సుమా! ప్రయాణాల్లో కూడా జాగ్రత్త అవసరం. రాజకీయ కార్యకలాపాల్లో బాగాపాల్గొంటారు. నూతన పరిచయాలు అంగాండలు బాగా లభిస్తవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

మకరం

(ఉత్తరాషాఢ, 2, 3, 4 పా., శ్రవణం ధనిష్ఠ, 2 పా)

ఈ వారము రవి, కుజ, శని, కేతువులు వారం మధ్య వరకుబుధుడున్నూ అనుకూలము. ఈ వారం ప్రత్యేకంగా ఏ విషయమైనా నిదానంగా యోచించి నిర్ణయానికి రావలసి వుంటుంది. బంధు మిత్రులు సహాయపడగల రన్న ఆశలు ఎంతమాత్రం పెట్టుకొనకండి. ఎదురు చూస్తున్న డబ్బు సమయానికి చాలా కష్టం మీద చేతికంది అవసరములు గడచిపోతూ వుంటవి. వ్యాపారాల్లో కూడా శ్రమకు తగ్గ ఫలం ఎక్కువగా కనుపించదు. మీ యీదృష్టం గట్టిదై కష్టాలకు గురికాకుండా నెగ్గుకు రాగలుగుతారు. రాజకీయాలల్లో అనుకూలతలు చాలా తక్కువ. కోపతాపాలకు గురికాకుండా జాగ్రత్తగా వ్యవహరించుకుంటూ పోవాలి. హోర్పుపట్టి మీ ప్రయత్నాలు చేస్తూ వుండండి. విసుగుదల ప్రయాణా లున్నా లాభిస్తవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

కుంభం

(ధనిష్ఠ, 3, 4 పా, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా)

ఈ వారము శుక్ర, రాహువులు వారం మధ్య నుండి బుధుడున్నూ అనుకూలము. మీ విరోధులు విరోధులవలే కనపించరు. కాని, చాటు మాటున అవసరమైన ప్రతిక్రియ లన్నీ చేస్తూనే వుంటారు. వృత్తి వ్యాపారాల్లో అడుగడుగునా అంతులేని సంఘర్షణలు దాటుకుంటూ ముందుకు పోవలసి వస్తుంది. దైవానుగ్రహం వల్ల హానికరమైన ఇబ్బందులు ఏమీ రావు. న్యాయం, ధర్మం మీ ప్రక్కన నిలుస్తుంది. ఉద్యోగంలో ఆదాయం బాగానే వుంటుంది. భాగస్వామ్యంతో కూడిన వ్యాపారాల్లో జాగ్రత్తగా వ్యవహరించుకుంటూ పోవాలి. ఆర్థికంగా యిబ్బందులున్నా ప్రమాదాలేమీ రావు పరులను అతిగా నమ్మి వ్యవహరించకండి. ప్రయాణాలు లాభిస్తవి. స్పెక్యులేషన్ సామాన్యం.

మీనం

(పూర్వాభాద్ర, 4 పా, ఉత్తరాభాద్ర రేవతి)

వారము గురు, శుక్రులు, వారం మధ్య వరకు బుధుడున్నూ అనుకూలురు. ప్రస్తుత శక్తికి అవకాశములకు తగినట్లు కార్యభారం శిరసావహించుకుంటూ ముందుకు పోవడం చాలా మంచిది. ప్రతి చిన్న పనీ ధనంమీద ఆధారపడి మధ్యలో ఆగిపోయే అవకాశాలు కనుపిస్తున్నాయి. వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టి వినియోగింపతగు సమయం. విధిగా బుణాలు కూడా చేయవలసి వస్తుంది. కుటుంబ విషయాల్లో భేద భిప్రాయాలు సహజంగా వస్తూ వుంటవి. ప్రమాదస్థాయికి తీసుకుని వెళ్లకండి. ప్రత్యక్షంగా జరిగే ఇబ్బందులు ఏవీ వుండవు. రాజకీయ రంగాల్లో పేరు ప్రతిష్ఠలు బాగానే వుంటవి. వారాంతానికి సుఖంగానే కాలక్షేపం చేస్తారు. దూర ప్రయాణాలు లాభిస్తవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

—శ్రీ యల్లంరాజు గోపాలకృష్ణమూర్తి

ప్రమాదభరితమైన 'హాబీ'

ఈ ప్రపంచంలో అనేక మందికి అనేక రకాల హాబీలు వుంటాయి. కొందరు విదేశీ నాణాలు, కరెన్సీ నోట్లు పోగుచేస్తారు. కాని ఒక బ్రిటిష్ టూరిస్ట్ హాబీ చాలా ప్రమాదం తెచ్చి పెట్ట గలదు. ఆయన విమానం నెంబర్లు సేకరిస్తాడట. పైగా విమానాల నంబర్ల సేకరణ సంఘం ఒకటి పెట్టాడట. స్పెయిన్లోని ఒక సైనిక విమాన స్థావరంలోని విమానాల నంబర్లు నోట్ చేస్తూండగా గూఢచారి చర్యలు జరుపుతున్నాడంటూ ఇతన్ని పోలీసులు అరెస్టు చేసి పట్టుకుపోయారట. తనుగూఢ చారిని కాదని ఇది తన హాబీ అని స్పెయిన్ అధికారులతో మొరపెట్టుకుంటున్నాడట. ఇతని సంగతి ఏమయిందో ఇంకా తేలలేదు.

పోటీ తెచ్చిన ప్రమాదం

స్కాట్లండులో ఈమధ్య ఐస్క్రీమ్ తినే పోటీలు జరిగాయట. ఒక 22 ఏళ్ళ కుర్రవాడు 16 నిమిషాల్లో 50ఐస్క్రీములు తిని ప్రపంచ రికార్డు స్థాపించారట. ఇదంతా బాగానేవుంది గాని ఇన్ని ఐస్క్రీములు ఒక్కసారి తినివేయడంతో టాన్సిల్స్ వాయడంవల్ల ఆసుపత్రిలో చేరవలసివచ్చిందట.



రాకెట్ తాళం
వాడి
సుఖంగా నిద్రించండి
శ్రీకృష్ణా ఇండస్ట్రీస్
రాకెట్ హౌస్
గవర్నమెంట్ ఇండస్ట్రియల్ ఎస్టేట్
కాన్పూర్ -12.
(యు. పి.)

మనిషీ-మనుగడా

శ్రీమతి వాసిరెడ్డి కాశీరత్నం

జరిగిన కథ

[ఢిల్లీనుండి స్వగ్రామం చేరుకున్న సరళను అనేక జ్ఞాపకాలు చుట్టుముడతాయి. ఆగ్రామంలో ఎన్నో మార్పులు జరుగుతాయి. శ్రీనివాస్ తైళ్ళల్లో తనకు తారసపడిన ప్రసాద్‌ను ట్రాక్టర్ డ్రైవర్‌గా తీసుకొస్తాడు. నాటకం రాత్రి దెబ్బతిన్న శ్రీనివాస్‌కు ప్రసాద్ అపర్ణాలు సపర్యాలు చేసి తమగత జీవితాన్ని వివరిస్తారు. శ్రీనివాసన్‌కు పిల్ల నివ్వడానికి కాయమ్మత్త వస్తుంది. అతనికి సంబంధం యిష్టముండదు. ప్రసాద్ ట్రాక్టర్ క్రిందపడి దుర్మరణం పాలౌతాడు. అపర్ణ ఒక కుమారుణ్ణి ప్రసవిస్తుంది. తండ్రి పొలాన్ని తాకట్టు పెట్టించుకున్నాడన్న అపోహతో సరళ శ్రీనివాస్‌ని మాటల్లో గాయపరుస్తుంది. అపర్ణకు లైబ్రరీలో ఉద్యోగం వస్తుంది. ఆకస్మికంగా అపర్ణ కుమారుడు బాబుకు జబ్బుచేసి ఆస్పత్రికి చేరేలోగానే కన్నుమూస్తాడు. తోటలో బాబును తన చేతుల మీదుగా సమాధి చేసి యింటికి వచ్చిన శ్రీనివాస్‌కు విపరీతంగా జ్వరం ఏస్తుంది.]

(గత సంచిక తరువాయి)

అపర్ణా, వాన ఇంకా పడుతూనే వున్నది. ఆతర్వాత మిమ్మల్ని తీసుకెళ్తాను''

శ్రీనివాస్ మాటలు వినిపించుకునే పరిస్థితిలో లేదు అపర్ణ.

''కాదు, నేనిక్కడ వంటరిగా వుండలేను. నేను కూడా వచ్చి చూస్తాను.''

శ్రీనివాస్ ఆమెను ఆపలేక పోయాడు. ఆ వర్షంలో తడుస్తూ వాళ్ళు ముగ్గురూ తోటలోకి నడిచారు.

ప్రసాదూ, శ్రీనివాసూ కలసి గోయి తీశారు. అంతవరకూ అపర్ణ శవాన్ని దగ్గర పెట్టుకుని చెట్టు క్రింద కూర్చుంది.

వానలో తడుస్తూ వాళ్ళు త్రవ్వటం పూర్తి చేశారు. శ్రీనివాస్ అపర్ణ దగ్గరకు వచ్చి ఆమె చేతుల్లో నుండి శవాన్ని తీసుకున్నాడు. మెల్లగా వంగి ఆ శవాన్ని గోతిలో వుంచాడు.

మెత్తని సుకుమారమైన దేహం మీద తడి మన్ను కుప్పలుకుప్పలుగా పడికప్పేసింది.

తోటనుండి తిరిగివచ్చిన తరువాత శ్రీనివాస్ మనస్సుకి విశ్రాంతిలేదు. అతని శరీరం అంతకన్నా అలసిపోయింది. కళ్ళు భగ్గున మండిపోతున్నాయి. వర్షంలో తడవటం వలన ఒళ్ళు వెచ్చబడ్డింది. ఆ రాత్రి స్పృహ లేకుండా మంచంమీద వాలిపోయాడు.

కలతనిద్రలో అతనికి పీడకలలు. దూరంగా జుట్టు విరబోసుకుని ఉగ్రరూపంతో అతని వైపు చూస్తున్న స్త్రీ కనిపించింది. అతను ఆశ్చర్యంగా చూస్తున్నాడు. ఎవరామె?

కళ్ళు నులుముకుని చూశాడు. ఆమెఅపర్ణ.

''అపర్ణా, ఏమిటలా చూస్తున్నావు?'' గొంతుకొచ్చింది నీకు.

అతను అడగాలనుకున్నాడు. కాని మాటలు పెదవుల నుండి బయటికి రావటంలేదు.

''నువ్వు .... నువ్వే ప్రసాదుని చంపావు. ఆ ట్రాక్టరు వల్లనే వాళ్ళ ఆయన చచ్చిపోయాడు. నా బిడ్డను కూడా నువ్వే చంపావు. నువ్వు పాపాత్ముడివి.''

అపర్ణ ఆక్రోశంతో అరుస్తున్నది. అతను మనస్సులోనే తలవంచుకుని వింటున్నాడు. ఏదో చెప్పదామని ప్రయత్నంచేశాడు. కాని పెదవి విడివడలేదు.

అపర్ణ కొండ ఎక్కుతున్నది. అతను చూస్తుండగానే చాలా దూరం ఎక్కిపోయింది. అపర్ణను వెళ్ళవద్దని అతను బ్రతిమాలుతున్నాడు. కాని అపర్ణ అతనివైపు తిరిగి చూడటం లేదు. కొండ మీద నుండి ఎటోదిగి పోతున్నది.

''అపర్ణా'' ఈ సారి గట్టిగానే కేకపెట్టాననుకున్నాడు. ఆప్రయత్నంలో అతని శరీరమంతా కదిలిపోయింది. పెదవులు వూగుతూనే కదులుతున్నాయి. అతను అపర్ణను పిలుస్తున్నాడు''

''శీనూ, ఇదిగో కాఫీ తాగుతావా బాబూ?'' రమణమ్మ పిలుస్తుంటే అతను కళ్ళు తెరిచి చూశాడు.

''ఎలా వుందిరా?'' రమణమ్మ ఆత్రంగా అడిగింది.''

''అబ్బా, తలపగిలి పోతున్నది''

శ్రీనివాస్ తల గట్టిగా పట్టుకున్నాడు. రమణమ్మ అతని తలమీద చేయివేసి నిమిరింది.

''అమ్మా'' శ్రీనివాస్ తల్లిచేయి గట్టిగా పట్టుకున్నాడు.

ఏమిట్రా, ఏంకావాలో చెప్పు.

''అపర్ణ ఎలావుందో చూశావా పెద్దమ్మా''

కాసేపు రమణమ్మ ఏం మాట్లాడలేదు.

''తులశమ్మను పంపాను చూసి రమ్మని. పాపడు కూడా వెళ్ళి చూసివచ్చాడు. ఆ అమ్మాయి కన్ను తెరవకుండా పడి వున్నదట''

''పెద్దమ్మా, మన ట్రాక్టరు వల్ల వాళ్ళ కుటుంబం నాశనమై పోయింది. కనీసం ఆపసు నుండి నేను కొంచం ముందుగా వచ్చి వుంటే ఆ బాబు బ్రతికి వుండే వాడు. అంతా నా వల్లనే ——''

శ్రీనివాస్ మనస్సు జ్వరం వల్ల మరింత వుద్రిక్తమయింది. రమణమ్మ శ్రీనివాస్ చేయి తనచేతిలోకి తీసుకొని నిమిరింది.

'ఇప్పుడవన్నీ మాట్లాడకూడదు బాబూ. నీకు నీరసం తగ్గాలి. అయినా అందులో నువ్వు కావాలని చేసిన తప్పేమీ లేదు. అది అపర్ణ దురదృష్టం. నేనొక మాట చెప్తాను వింటావా బాబూ?''

చెప్పమన్నట్లు చూశాడు శ్రీనివాసు.

''అపర్ణ ఇక్కడ వంటరిగా వుండకూడదు నాయనా. ఎవరైనా కావలసిన వాళ్ళు దగ్గరుండి ఆమెను ఓదార్చాలి. ఆమెకు కావలసిన వాళ్ళ అడ్రసు తీసుకుని కబురు చెయ్యి''

రమణమ్మ చెప్పుతీరా చెప్పినా స్థిరంగా చెప్పింది. శ్రీనివాస్ ఆ చేయి తల్లి చేతిలో నుండి విడిపించుకున్నాడు.

''అపర్ణ తెలియదమ్మా. ఎక్కడికి వెళుతుంది? ఇక్కడ ఏదో వుద్యోగం చేసుకుంటున్నది ఎలా వెళ్ళమని చెప్పటం? కాస్త ఓదార్చటానికి మనమంతా లేమూ?''

రమణమ్మ విని వూరుకుంది. జవాబు చెప్పలేదు. కాని ఆమె మొహంలో ఏదోచెప్పలేని దిగులు కనిపిస్తున్నది.

''పోనీలే బాబు! ఈ విషయాలన్నీ తరువాత మాట్లాడు కుందాం''

దుప్పటి సరిగ్గా కప్పి లేచి పోయింది రమణమ్మ.

తోటలో మామిడి కాయల్ని దింపించాడు శ్రీనివాసు. తోటంతా తిరిగి కాయలు కోయించటం, పాటపెట్టటం, గుడిసెలో కావు వేయించటం అలసి పోయాడు. ఇంటికి తిరిగి వచ్చే సరికి స్నానంచేసే వోపిక కూడా లేకుండా పోయింది.

వరండాలో పడక కుర్చీ వుంటే అందులో కూర్చున్నాడు. టవల్ తీసుకుని మొహం పట్టిన చెమటంతా తుడుచుకున్నాడు. ఇల్లు నిటగా వుండటం వలన కన్నులు కాస్త మూతలు పడ్డాయి.

ఎవరిదో చేయి మీదపడే సరికి వులిక్కిపడి కన్నులు తెరచి చూసాడు. ఎదురుగా చలమయ్య తమ్ముడు కొడుకు వాసు నిలబడివున్నాడు. ఆ కుర్రవాడు కాగితం ఒకటి జేబులో నుండి తీసి శ్రీనివాస్ చేతిలో పెట్టాడు.

''అక్కమీకిచ్చమంది'' చెవిలో చెప్పి తుర్రుమని పారిపోయాడు.

అవసరమైన విషయాలు మాట్లాడాలి. 5 నిమిషాలలో లైబ్రరీకిరా. అక్కడ నీకోసం ఎదురు చూస్తాను.

సరళ.

శ్రీనివాస్ కుర్చీలో నుండి లేచి నిలబడే సరికి ఎదురుగావచ్చిన నీళ్ల గ్లాసుతో రమణమ్మ కనిపించింది. గబుక్కున చీటి జేబులో పెట్టుకున్నాడు.

నీళ్ళుతోడమన్నావుకదరా. ఇప్పుడు బయటకి వెళుతున్నావా?

రమణమ్మ పిలుస్తున్నా వినిపించుకోకుండా బయటికి నడిచాడు.

సరళ ఎందుకు పిలిచినట్లు? అతనికి ఆశ్చర్యంగావుంది.

చలమయ్య పొలం శేషయ్య తాకట్టు పెట్టించుకున్న తరువాత వాళ్ళింటికీ, తమ ఇంటికీ రాకపోకలు తగ్గిపోయాయి. తాకట్టు పెట్టుకున్న నోటు ఎప్పుడో చించేశాడు. ఆసంగతి చలమయ్యకూ తెలుసు. అయినా శ్రీనివాస్ కనిపించినప్పుడు తప్పుకుని పోతున్నాడు. తులశమ్మ కూడా ఎక్కువగా రావటంలేదు. సరళే ఎప్పుడైనా వచ్చి పోతున్నది.

అపర్ణకు సాయంగా సరళేవుండి సహాయం చేసింది. ఓదార్చింది. అపర్ణబాధను పంచుకున్నది.

చిన్నప్పేరమణమ్మ చెప్పింది. సరళకు పెళ్ళి సంబంధం కుదురుస్తున్నాడట చలమయ్య. వాళ్ళ ఇంటిముందు అప్పుడే పందిరి కూడా వేస్తున్నారు.

అల్లరి సరళకు పెళ్ళా? కాబోయే మొగుణ్ణి ఎన్ని చెరువుల నీళ్ళు తాగిస్తుందో. కూర్చుంటే నిల్చోమని, నిల్చుంటే కూర్చోమని వాడిచేత గుంజీలు తీయిస్తుందేమో. అంతంత శాస్త్రం వాడయితే సరళ ధాటికి ఆగ గలడా?

తనలో తానే నవ్వుకున్నాడు శ్రీనివాస్. కాసేపు వెళ్ళి సరళను వుడికించుదామనుకున్నాడు. ఇంతలోనే ఇలా కబురు. ఎందుకు పిలిచింది సరళ.

అతను వీధిలో నడుస్తుంటే పశువులన్నీ ఎదురుగా వస్తున్నాయి. అవి పొలాల నుండి ఇళ్లకు తిరిగి వచ్చేసమయమది. అతను పశువులను తప్పించు కుంటూ ముందుకు నడిచాడు. పేడ దిబ్బలు మీద కాలు పడి జారకుండా జాగ్రత్త పడ్డాడు.

లైబ్రరీ మెట్లెక్కగానే ముందుగా హాల్లో అపర్ణ కనిపించింది. అతని కాళ్ళు ఒక్క నిమిషం ఆగిపోయాయి. ఈ మధ్య శ్రీనివాస్ కి అపర్ణను చూడాలంటే భయం వేస్తున్నది.

అపర్ణ చాల చిక్కిపోయింది. కాంతిలేని నీలి నేత్రాలు లోతుకు పోయాయి.

''మనసార ఏడ్వనీరు నన్ను'' అన్న కృష్ణశాస్త్రి కవిత్వానికి అన్వయంలాగా వుందామె. ఈ లోకంతో నాకేమి పనియున్నట్లు నిర్లిప్తంగా కూర్చునివున్నది.

''అపర్ణా''

చివుక్కున తల ఎత్తింది అపర్ణ. అంతే. చేయిపెట్టి గదివైపు చూపించింది. ఇంకేమీ మాట్లాడలేదు. శ్రీనివాస్ కెందుకో ఆమెను మళ్ళీ మాట్లాడించటానికి ధైర్యం చాలలేదు.

లోపల సరళ రెండు చేతులు బల్లమీద ఆనించి ఆచేతుల్లో మొహంపెట్టుకుని కూర్చున్నది. అడుగుల చప్పుడు విని తానే తల ఎత్తి చూసింది. కాని ఏం మాట్లాడలేదు. శ్రీనివాసు ఆమెకెదురుగా కుర్చీలో కూర్చున్నాడు. సరళ తీక్షణంగా ఒకసారి అతని మొహంలోకి చూసింది. సరళ అలా చూస్తుంటే శ్రీనివాస్ ఇబ్బందిగా ఫీలయ్యాడు.

''ఏం చూస్తున్నావు సరళా? నా మొహం ఏమన్నా మారిపోయిందా?''

సరళ పెదవులపై చిన్న చిరునవ్వు మెరిసి మాయమయింది.

''నేను నీకు పరీక్ష పెట్ట బోతున్నాను. నీవు పరీక్షకు నిలబడగలవా లేదా అని చూస్తున్నాను.''

''పరీక్షా? నాకా?''

ఫక్కున నవ్వాడు శ్రీనివాసు.

''రేపో మాపో పెళ్ళిచేసుకోబోతున్నావు. మీ ఆయనకు పెట్టు పరీక్షలన్నీ.''

''శీనూ, నవ్వులు కాదు. సీరియస్ గానే మాట్లాడుతున్నాను. మనం చిన్ననాటి స్నేహితులం. అపుకోర్పు చాలాసార్లు కొట్టుకున్నాం. తిట్టుకున్నాం. అయినా మనం స్నేహితులమే.''

''ఇప్పుడు కాదని ఎవరన్నారు? ఏమిటి నాటకం డైలాగులు వల్లవేస్తున్నావు?''

''కాదు శీనూ, ఇప్పుడు నీవల్ల నాకో సాయం కావాలి. ఈ స్నేహానికిది పరీక్ష.''

సరళ సహాయం అడుగుతున్నా ఆ కంఠంలో అర్ధింపు లేదు. ఎవరో మహారాణి ఆజ్ఞ విస్తున్నట్లుగా వుంది.

''సహాయమా? ఏంచెయ్యాలి? కాబోయ్యే మొగుణ్ణి తీసుకొచ్చి నీకు చూపించాలా? ఏమైనా రాయబారం నడపాలా?''

''శీనూ'' సరళ కోపంగా అరిచి బల్లమీద గుద్దింది. శ్రీనివాస్ ఆశ్చర్యంగా చూశాడు. సరళ శ్రీనివాస్ వైపు తీక్షణంగా చూసింది.

''నేను రేపు ఢిల్లీ వెళ్ళాలి. అందుకు నీ సాయం కావాలి?''

''ఢిల్లీయా? అక్కడేం చేస్తావు? ఢిల్లీ చూడాలని వుంటే ఏకంగా పెళ్ళయ్యాక మీ ఆయన్నితీసుకునివెళ్ళవచ్చును. ఇప్పుడెందుకూ?''

సరళ అసహనంగా శ్రీనివాస్‌వైపుచూసింది?

''శీనూ, నీకింకా అర్ధం కాలేదు. నేనసలు పెళ్ళి చేసుకోబోవటం లేదు.''

శ్రీనివాస్ తెల్లపోయి చూశాడు. అంతలో అతనికి కోపం కూడా వచ్చింది.

''పెళ్ళి చేసుకోవా? ఇదేమన్నా బొమ్మల పెళ్ళనుకుంటున్నావా? కావాలన్నప్పుడు చేసు కోవటానికీ వద్దన్నప్పుడు మానుకోవటానికి?''

''నిజం, బొమ్మల పెళ్ళి కాదు. ఇది మనిషికి జరిగే పెళ్లి. కాని మనిషికి ఆలోచించే శక్తి వుంటుంది. ఇష్టాయిష్టాలుంటాయి.''

''అంటే నీకు యిష్టం లేకుండా ఈ పెళ్లి జరుగుతున్నదని నన్ను నమ్మమంటావు.''

''ఖచ్చితంగా అదే జరుగుతున్నది శీనూ. నాన్నతో నేను ఎంతో చెప్పి చూశాను. ఢిల్లీ యూనివర్సిటీలో సీటు వచ్చింది. నాకు చాలా మంచి మార్కులు వచ్చాయి. నాకు మంచి భవిష్యత్తు వున్నది. ప్రొఫెసర్లు సాయం చేస్తున్నారు. ముక్కూ, మొహం ఎరుగని వాడిని పెళ్ళిచేసుకుని వంటింటికి అంకితమైపోవటానికి కాదు నేను చదువుతున్నది. అసలు నాకు చెప్పకుండా అగ్రిమెంటు పెట్టుకున్నాడు నాన్న. ఇదంతా ఎందుకో తెలుసా? నీమీద పోటీకి.''

''నామీద పోటీకా? అదేమిటి సరళా?''

శ్రీనివాస్ కేమీ అర్ధం కాలేదు.

''అవును, నీమీద పోటీకే. నీ పెళ్ళి కన్నా ముందు నా పెళ్లి చెయ్యాలని పందెం. నువ్వు నన్ను చేసుకోవటం లేదని ఆయనకు కోపం. నీకన్నా ముందు నా పెళ్లి చేస్తానని అమ్మతో ప్రతిజ్ఞ చేశాడు. అందుకే ఇప్పుడు అర్జెంటుగా ఎవడికో ఒకడిని చూసి ముడి పెట్టాలని చూస్తున్నాడు.''

నిష్సంకోచంగా చెప్తున్నది సరళ. శ్రీనివాస్ ఇబ్బందిగా కుర్చీలో కదిలాడు.

ఇద్దరి మధ్యా ఒక్క క్షణం నిశ్శబ్దం రాజ్యం చేసింది.

మళ్ళీ శ్రీనివాస్ పలకరించాడు.

''సరళా, యిదెలా వీలవుతుంది?''

''ఏది వీలుకాదు శీనూ?''

''వివాహం నిశ్చయమయింది. సంధిరి వేశారు. మీనాన్న పనులన్నీ చేస్తున్నాడు. ఇప్పుడు కాదంటే ఎలా? మీనాన్న పరువేమవు తుంది? ఈ వూళ్లో ఆయన తలయెత్తుకుని ఎలా తిరుగుతాడు?''

సరళ నిశితంగా శ్రీనివాస్ వైపు చూసింది.

''మరి నాగతేమిటి? పెద్దమ్మ సుతరామూ యిష్టంలేని పనేమి కావాలి? ఇది ఒకనాటి సమస్య కాదు. నూరేళ్ల బ్రతుకు. మనసనిచ్చే మనువు నాకెందుకు? నే నింకా చదవాలి శ్రీనివాస్. అది నా జీవిత ధ్యేయం. దాన్నెవరూ మాన్చలేరు.''

సరళ అంత దృఢ విశ్వాసంతో మాట్లాడుతుంటే వింతగా చూశాడు శ్రీనివాసు.

సరళే మళ్ళీ మాట్లాడింది.

''నాకు డబ్బుకావాలి శ్రీనివాస్. ముందు నాలుగువందలన్నా వుంటే కాని ఢిల్లీ వెళ్లటం కుదరదు. అక్కడికెళ్లిన తరువాత నీ డబ్బు నీకివ్వమని నాన్నకు వుత్తరం రాస్తాను. నీ అప్పు నేను వుంచుకోను. ఎలాగైనా తీరుస్తాను. ఆ తరువాతనాకు స్కాలర్‌షిప్పవస్తుంది. ఎవ్వరూ సాయం చేయవలసిన పనిలేదు.''

''డబ్బుకోసం నేను భయపడను సరళా! కాని రేపుప్రొద్దున మీ నాన్నకు నేనేమని సంజాయిషీ ఇచ్చుకోవాలి? ఈ నేరమంతా నామీద పెట్టి పెళ్లి నేనే చెడగొట్టానంటారు. ఎన్నెవరూ క్షమించరు సరళా''.

''శీనూ'' ఈ సారి సరళ భయపడింది.

''నేను ఈ దృష్టితో ఆలోచించలేదు. కాని నాన్నకుత్తరంతా వివరంగా రాస్తాను. అప్పటి వరకూ నీకు కొంతబాధ తప్పదు. అయితే ఒక విషయం ఆలోచించావా?''

''ఏమిటది?''

నేను నీకు చెప్పకుండా వెళ్లినా సహాయం చేశావన్న నేరం నీమీదికే వస్తుంది. ఏలాగైనా ఒకటే.''

''అదీ నిజమే కావచ్చు నన్నేంచేయమంటావో చెప్పు.''

ఒక నిశ్చయానికి వచ్చినట్లు అడిగాడు శ్రీనివాసు. రహస్యం చెప్పుతున్నట్లు మెల్లగా చెప్పింది సరళ.

''ఈ రాత్రికే నేను వెళ్లిపోవాలి నాకు డబ్బున్నేసు ప్లానంతా తయారు చేసుకున్నాను. పెళ్లికొడుక్కి ఈ పెళ్లియిష్టంలేదని వుత్తరం రాశాను. అది ఇవ్వాళ పోస్టులో వెళ్లిపోతుంది. నేను ఈ రాత్రికే బయలుదేరి స్టేషనుకు చేరుకుంటాను. నమ్మకమైన మనిషి కావాలి. అతను నోరుజారకూడదు.''

''సరే పాపడు నీకు తోడునస్తాడు. కాని ఇప్పుడైనా బాగా ఆలోచించుకో సరళా. ఇది చాలా ప్రమాదకరమైన పని.''

''నాకు భయంలేదు శ్రీనివాస్. మనిషికి ధైర్యం వుంటేకాని జీవితంలో అనుకున్నపని నెరవేర్చలేము. నీ సహాయానికి చాలా థాంక్స్.''

కృతజ్ఞతతో చూసింది సరళ. తన సహాయంలో పెద్ద విశేషమేమీ లేదన్నట్లు నిర్లక్ష్యంగా నవ్వాడు శ్రీనివాస్.

○ ○ ○ ○

ప్రళయం ముంచుకు వస్తుందని ముందుగానే తెలుసు శ్రీనివాస్‌కి. అయినా అతని గుండెల్లో తెలియరాని భయం ఆవేశించింది. చలమయ్య వచ్చి పడితే ఏం చెయ్యాలి?

పాపడు అటకమీదికి ఎక్కి జనపనార గోతాలన్నీ లాగుతున్నాడు. అన్నీ ఒక్కొక్కటి తీసి చూసి చిరిగినవి వేరే పెడుతున్నాడు శ్రీనివాస్.

గోతాలు తీయటానికి వంగిన శ్రీనివాసు తల ఎత్తి చూసేసరికి ఎదురుగా ప్రళయకాల రుద్రుడిలాగా నిలబడి వున్నాడు చలమయ్య.

శ్రీనివాసు ఏదో చెప్పాలని ప్రయత్నం చేశాడు. కాని ఎంత ప్రయత్నించినా ఏంచెప్పాలో అతనికి తోచలేదు.

ఎక్కడ ''దాచావు నా బిడ్డని?''

అది ప్రశ్నకాదు. రోదన ధ్వనితో కలిసి పెల్లుబుకుతున్న క్రోధం.

''నువ్వింతవరకూ డబ్బుకు గడ్డితినే వాడి వనుకున్నాను కాని ఆడపిల్లల్ని మాయం చేసే తాకట్టు మనిషివయ్యావని ఇప్పుడే తెలిసింది.''

''మామయ్యా'' అసహనంగా అరిచాడు శ్రీనివాసు. కేకలువిని రమణమ్మ బయటకి వచ్చింది.

''పూర్తికే అరిస్తే ఏముంటుందిరా? నా బిడ్డ ఎక్కడుందో చెప్పు. ఒక్కగానొక్క బిడ్డ రేపోమాపో పెళ్లిచెయ్యబోతుంటే ఇంట్లో లేకుండా మాయం చేస్తావా? ఏమిటిరా నీ ధైర్యం? నాలుగు డబ్బులు చేతిలో ఆడుతున్నా యని పొగరేకదరా?''

చలమయ్య క్రోధంతో ఊగిపోతున్నాడు. ఇంతాకటినుండి అసలేమిటో అర్థంకాక ఆశ్చర్యంగా చూస్తున్నరమణమ్మ ముందుకొచ్చింది.

''చలమయ్యా, నీకు మతిపోయిందా? నీ కూతుర్ని నాకొడుకు దాచుటవేమిటి? అదేమన్నా పసిపాపా? అసలు నాకొడుక్కి దాన్ని దాచవలసిన అవసరం ఏమిటి?''

''రమణమ్మా, నీ కొడుకు వంటి అంత అమాయకుడనుకోకు. అడుగు వాడినే అడుగు ఏం చేశాడో నిన్న లైబ్రరీలో సరళా, వీడూ చాలా సేపు మాట్లాడుకున్నారట. రాత్రి కూడా వచ్చి ఇంటికి వెళ్ళాలన్నానని చెప్పింది. అక్కడే వుంది కుంభవి నాళ్ళమ్మా పెనికా అనుకున్నాను. కాని ఎక్కడా లేదు. కాని ఇట్టుల్లా కూడా ఇంటోళ్లేన్ను. ప్రొద్దున పాపడు స్టేషను నుండి వస్తుంటే చెంకాయి చూశాడట. వీడు, ఈ మామాల వెధవ కన్యాట్ల ఇస్తి ఉమ్మాలా? పాపడా, నువ్వు రాత్రి సరళను స్టేషన్‌కి పంపావా?''

రమణమ్మ గద్దించి అడిగింది. పాపడికి నోరు పెగలలేదు. వాడికాళ్ళు గజగజ వణుకుతున్నాయి. దిక్కు తోచనట్లు శ్రీనివాస్ వైపు చూశాడు.

''ఒరే నిన్ను తగలెయ్య, దిక్కులు చూస్తావేరా! నిన్నే అడిగేది''

''అమ్మగారు

పాపడికి గాభరావల్ల నోరు పెగలటంలేదు. వాడిదేం తప్పులేదు మామయ్యా. సరళకు నేనే డబ్బిచ్చాను. ఢిల్లీ వెళ్ళింది. ఇంక నీ వెంత వెతికినా ఇక్కడెక్కడా దొరకదు.''

''ఢిల్లీయా?''

చలమయ్య నోరు తెరిచాడు.

''ఒరి దవుర్భాగ్యుడా!''

ఇవాలో రేపో పెళ్ళి కావలసిన పిల్లను ఢిల్లీ పంపావా? నీకేమైనా పోగాలం వచ్చిందా. నీకొచ్చిన నష్టం ఏమిటొచ్చాయిరా? పరాయి బిడ్డను ఎక్కడికో పంపటానికి నీ కెవరిచ్చారురా అధికారం?''

రమణమ్మ దులిపేస్తుంటే శ్రీనివాస్ నిశ్చలంగా నిలబడ్డాడు. పాపడు బయటకి జారుకున్నాడు. చలమయ్య ఇంకా మనుషుల్లో పడలేదు అప్పుడందుకున్నాడు శ్రీనివాసు.

''అమ్మా, నీవు కాస్త ఆగు నేను చలమయ్య మామతో మాట్లాడతాను. మామా! నువ్వు పెళ్ళి విషయం సరళకు చెప్పావా?''

పెళ్ళి విషయం దానికి చెప్పకుండా దాచి పెడతావా ఏమిట్రా? చూశావా రమణమ్మా పిడి కబుర్లు?

ఈ పాటికి చలమయ్య జోరు కాస్త తగ్గిపోయింది. శ్రీనివాస్ మళ్ళీ చెప్పాడు.

'సరే, దాచిపెట్టలేదు. మరి నువ్వడిగితే పెళ్లికి ఒప్పుకున్నదా?''

ఏమిట్రా వెధవ ప్రశ్నలు? ఆడపిల్ల ఏం చెపుతుందిరా? నేను పెళ్లి చేసుకుంటా నని ఎగిరి గంతేస్తుందా? నేను చెప్పిన మాట కాదంటుందా నా బిడ్డ? నాకు తెలుసులే నువ్వు ఏదో మాయ చేస్తావు.''

ఎందుకు మామా నువ్వు చేసిన తప్పు కప్పిపుచ్చుకోవాలని చూస్తావు.''

శ్రీనివాస్ మాటలు విని తెల్లబోయాడు చలమయ్య.

ఒరేయ్! నీ అమ్మ నీ పెళ్లి చెయ్యటం లేదూ? నేను నాబిడ్డ పెళ్లిచెయ్యటం తప్పా? ఆహా, ఏం నీతులురా! పిలవరా, నీ పెద్దమనిషినైనా పిలువు. నువ్వు చేసినది తప్పో రైటో తేలుద్ది. డబ్బుకోసం నాబిడ్డను కాదని వేరే సంబంధానికి పోయావు. ఇప్పుడు దాని పెళ్లి కానివ్వకుండా ఢిల్లీ పంపావు. కాస్త బుద్ధి జ్ఞానం వున్నవాడెవ్వడూ ఇలాంటి పనులు చెయ్యడురా.''

ఈ ధోరణి చూస్తే శ్రీనివాస్ కి చిర్రెత్తుకొచ్చింది.

పూర్తికే కేకలు పెట్టకత్త. నేను మాయ జేసి పంపటానికి నీ బిడ్డ పాలుగారే పసిబిడ్డ కాదు. డబ్బివ్వమని అడిగింది. బతిమాలితే ఇచ్చాను. నాకేమీ సంబంధంలేదు. నువ్వు నీ బిడ్డా పోయి ఆ గంగలో దూకండి.''

''పోనీ అమాయకత్వం కూడా, అది ఆడ గ్ఞావే దానికి డబ్బిచ్చి పంపావా?''

రమణమ్మ చీ, అని చీదరించుకున్నది. చలమయ్య భుజానవున్న పంచెను విసురుగా దులిపి మళ్ళీ భుజంమీద వేసుకుని బయటకు పోయాడు.

బాబూ, గోతాలన్నీ కట్టకట్టమంటారా? ఎప్పుడు లోపలికి వచ్చాడో పాపడు చిరిగిన గోతాలన్నీ సర్దుతున్నాడు.

ఒరేయ్. ఇప్పుడేంవద్దు. ఇంటికి పోయి తిండితినిరా. పో త్వరగా.

పాపడు ఈల వేసుకుని బయటకు పరిగెత్తాడు. శ్రీనివాస్‌కి ఈ గొడవతో తలంతా దిమ్మెత్తిపోయింది. ఇంట్లోవుండాలంటే భయం భయంగా వుంది.

అప్రయత్నంగా అతని కాళ్ళు అపర్ణ ఇంటి వైపుకు దారితీశాయి.

ఏ కాస్త సంచలనం కలిగినా అపర్ణ దగ్గర అతనికేదో 'శాంతి' దొరుకుతున్నది. కాని పల్లెటూళ్లో ఒంటరిగా వున్న స్త్రీ దగ్గరికి నాటికి నాటికి వెళ్లటం ఆమెకు అపకారం కలిగిస్తుందనే విషయం అతడు వూహించటంలేదు.

అతను వెళ్లేసరికి గుమ్మంలోనే పక్కింటి పిల్లలిద్దరూ కూర్చుని పలకల మీద ఏదో రాసు కుంటున్నారు.

అడుగుల సడి విని బయటికొచ్చి చూసింది అపర్ణ. అప్పుడే స్నానం చేసిందేమో స్వచ్ఛంగా మల్లెపూవులా వున్నది. ఆమెను చూడగానే అతని ఏకాంతంలా మాయమై పోయింది. వెన్నెలలాగా మనస్సును ఆహ్లాదపరిచే గుణమేదో ఆమెకున్నది.

ఆరాధ్యం లాంటిది అపర్ణ. కొద్దిరోజులే అయినా ఆమె సాన్నిధ్యాన్ని పొందిన పసివాడు అదృష్టవంతుడు. ఒక విధంగా దురదృష్టవంతుడు కూడానేమో.

ఏం చేస్తున్నారు? నేను మీ పనికి ఆటంకం కాదుగదా?''

కుర్చీ మీద కూర్చుంటూ చిరునవ్వుతో అడిగాడు శ్రీనివాసు.

అసలు నాకు ఏం చేసే పనుందని? ఒక్కదానికీ పనీ. ఇప్పుడే లైబ్రరీ నుండి వచ్చాను. అడిగో నేను వచ్చేసరికి వీ ఇద్దరూ రడీగా వున్నారు.''

శ్రీనివాసు అపర్ణ వంకచిత్రంగా చూశాడు. అపర్ణ వింతైన మనిషి. ఎంత బాధైనా సం

[సశేషం]

స్వీకారం

కళాసాగర్ ప్రథమ వార్షికోత్సవ సంచిక

స్థానిక తెలుగు ప్రజల భాషాభిమానానికి, సాంస్కృతిక పునరుజ్జీవనానికి దోహదం చేసే సదుద్దేశంతో మద్రాసులో కొన్ని సంస్థలు వెలసి శ్లాఘనీయమైన సాంఘిక సేవ చేస్తున్నాయి, కళాసాగర్ ప్రభవించి ఏడాది కాలమే అయినా అది మద్రాసు ఆంధ్రులకు వినోదాత్మకమూ విజ్ఞానాత్మకమూ అయిన చక్కని కార్యక్రమాలను సమర్పిస్తూ సామాజిక రంగంలో కొంత సంచలనాన్ని కలిగించింది. ఎంతో ప్రశంసను, సంతృప్తిని సముపార్జించింది, అచిరకాలంలోనే ప్రజలపురి ఆదరణకు పాత్రమైంది. సంస్థ యీ మేరకు ఘనవిజయాన్ని పొందిందనే చెప్పాలి. అయితే మద్రాసు తెలుగు వారికి అత్యంతావశ్యకమైన నాటకరంగశాల, కళామండపాల నిర్మాణం కూడా ఈ సంస్థ పూనుకునిపూర్తి చేస్తే దాని కీర్తి చిరమూ స్థిరమూ అయినిలుస్తుంది.

కళాసాగర్ సమర్పించిన ప్రథమ వార్షికోత్సవ సంచిక విరిసిన తెలిపుక్కల్లా, అందాల పాలపల్లిలా పాఠకుల్ని అలరిస్తున్నదనటంలో అతిశయోక్తి లేదు. శ్రీమతి భానుమతీ రామకృష్ణ, శ్రీయుతులు ఆరుద్ర, దాశరథి, మిక్కిలినేని, ఇంటూరి, గొల్లపూడి, ఎన్. ఆర్. నంది, చల్లా, రావి, వెంపటి, కొర్లపాటి, పాలగుమ్మి, తాతినేని, రావూరి, ఇచ్ఛాపురపు, బాలమురళి ప్రభృతుల రసవత్తర రచనలన్నీ దీనిలో కళా కుసుమాలుగా రూపొందాయి. తెలుగు దీప్తిని తేజరిల్ల జేస్తున్న ఈ సంస్థ కళాసేవలో మరిన్ని విజయాలు సాధించి, అప్రతిహత పురోగమనం సాగించాలని కోరుకుంటున్నాము. ఈ వార్షికోత్సవ సంచిక కళాసాగర్ కార్యకర్తల సహిష్ణు కృషికి, కళాత్మక దృష్టికి విజయ పతాక.

—దత్తు

ఫిడేలు రాగాల డజన్

పుటలు: 44, వెల:రు.3—25,నేల పతి: 4—25, రచయిత:పటాలి, ప్రచురణ: వర్ధమాన సమాజము, టవున్‌హాల్, టంక్‌రోడ్డు, నెల్లూరు—1.

శ్రీ రామాయణ విమర్శామృతం

పుటలు: 190, వెల:రు.3, రచన:డాక్టరు పావ్వాడ సుబ్రమణ్యము, ప్రతులకు: డాక్టర్ పావ్వాడసుబ్రమణ్యము, డోర్‌నం. 5—3—22 4లైను, బ్రాడీపేట, గుంటూరు—2.

భాషా చారిత్రకవ్యాసావళి

పుటలు: 363, వెల:రు.9,రచయిత: తూమాటిదొణప్ప, దొరకుచోటు: ఆంధ్ర సారస్వత పరిషత్ తిలక్‌రోడ్ హైదరాబాద్—1.

శ్రీకృష్ణ గీతా

పుటలు: 195, మూల్యం:4, రచయిత: కాశీవజ్ఝల రామకోటి శాస్త్రి, రిటైర్డ్ ప్రధానాంధ్ర పండితుడు, కోనేటివీధి, సూర్యాపురం.

స్మాల్ బిజినెస్ లోన్స్

ఆంగ్లం

పుటలు: 66, వెల:రు. 5, ప్రచురణ: ఇండియన్ బ్యాంక్ అసోసియేషన్, నీర్‌నారిమన్‌రోడ్, బొంబాయి—20.

తత్త్వ సందేశము

పుటలు: 36, వెల:రు.1—50, రచయిత: చక్రవర్తుల పద్మనాభ శాస్త్రి, ప్రకాశకులు: అవంత పద్మనాభ ప్రచురణలు, కాటవరం, రాజమండ్రి తాలూకా తూ.గో.జిల్లా.

జై ఆంధ్ర గేయాలు

పుటలు: 16, వెల: రు. 0—50పై, రచయిత: డాక్టర్ యువవుతల పుల్లయ్యారావు, ప్రతులకు: డాక్టర్ వై.పి.రావు ఎం.ఎ.పిహెచ్.డి, సాంబశివ పేట,3వలైను, గుంటూరు.

అరవింద దర్శనము

వేదములు— మనవారసత్వము

రచయిత: కాకుమాను తారానాథ్, ప్రతులకు: ఆంధ్రగీర్వాణ విద్యాపీఠము, కొవ్వూరు ప.గో.జిల్లా.

భక్తామృతము

పుటలు: 107, వెల:తెలియదు, ప్రచురణ: వెలగలేటి నరసింహాచార్యులు, శ్రీమద్విశిష్టాద్వైత వేదాన్త విజ్ఞాన ప్రచారిణీపరిషత్, మానుకోట, వరంగల్ జిల్లా

శ్రీ మూలేశ్వర చరిత్ర

పుటలు:22, వెల:అమూల్యము, రచయిత: కొమ్ముల బ్రహ్మానందము, ప్రతులకు: శ్రీబోళ్ళవిశ్వనాథము, పెదపట్నం అగ్రహారము, రాజోలుతాలూకా, తూ.గో.జిల్లా.

అలుమేలు మంగాపుర మహిమ

పుటలు:14, వెల:40పై, రచయిత: ప్రకాశకుడు: వంగీపురం రంగస్వామయ్యంగార్ సన్నిధివీధి, తిరుచానూరు, చిత్తూరుజిల్లా.

హోమియో సిద్ధాంతావలోకనం

పుటలు: 11, వెల:75పై, రచయిత: డాక్టర్ పి.వి.గోపాలరావు, ప్రాప్తిస్థానం: డాక్టర్‌పి.వి. గోపాలరావు, బి.ఎ.బి.హెచ్.బి. పొన్నూరు గుంటూరుజిల్లా.

శ్రీ కలువచర్ల నాకులాంబా దండకము

పుటలు: 16, వెల: ఉచితం, రచయిత: చద్దిసుబ్బారావు, ప్రతులకు: చద్దిసుబ్బారావు, కలువచర్ల, తూ.గో.జిల్లా.

ముల్కీ-నాను ముల్కీ

పుటలు: 37, వెల:50పై, రచయిత: ''యథార్థం'' ప్రతులకు: ఆళ్ళనాయుడు, శ్రీ జయలక్ష్మి సైకిల్‌షాపు, జి.టి.రోడ్, అనకాపల్లి, విశాఖజిల్లా.

మీ కుటుంబమునకు విటమిన్లు, ఖనిజములు లభించుట లేదా?

రోజు కేవలము ఒక, 'విటమినెట్స్' ఫోర్టె మాత్ర వారికి ప్రతి రోజు అత్యావశ్యకమైన పోషక పదార్థములను అందజేయును.

మీరు అతి రుచికరంగా వండిన ఆహారములో నైనా విటమిన్లు మరియు ఖనిజముల కొరత వుండ వచ్చును. మీకు తెలియకుండా మీ కుటుంబములోని వారందరికి విటమిన్ల కొరత ఏర్పడ వచ్చును. ఎందుకంటే ఎంతో అలసత్వమయ్యే వరకు, యథార్థము మీకు తెలియదు. కేవలము మంచి ఇల్లాలు వుండుట, మీ కుటుంబమునకు సరిపోదు సంపూర్ణ ఆరోగ్యము. శక్తి కోసం. శరీరమునకు సంతులిత ఆహారము ఆవసరము. కేవలము రోజుకు 1 'విటమినెట్స్' ఫోర్టె మాత్ర మీకు. మీ కుటుంబమునకు నిశ్చయంగా.



అత్యవసర పోషక పదార్థములైన—11 విటమిన్లు మరియు 5 ఖనిజములను ఇస్తుంది. మీకు ప్రతి రోజు అత్యావశ్యకమైన పదార్థముల రోజుకు 15 పైసల కన్నా తక్కువ ఖరీదుకు లభిస్తాయి ఇవన్నీ శరీరమునకు ఆరోగ్యముగా శక్తివంతముగా పెరుగుదల నిస్తాయి మీకు సమీపమందున్న కెమిస్టును ఈ రోజే విటమినెట్స్ ఫోర్టె కోసం అడగండి.

'విటమినెట్స్' ఫోర్టె
ట్రేడ్ మార్కు

ఘుముకుమనము, శక్తితో నిండిన, ప్రకాశవంతమైన ఎర్ర మాత్ర

'రోష్'

ER.3876



ఇదాలోకం' లో నాగభూషణం, సత్యనారాయణ

రూపవాణి

నిండు కుటుంబం

జూన్ 22 విడుదల

ఆ గ్రామంలో బంగారయ్య సన్నకారు రైతు. నిప్పులాంటి వంశం. బంగారం లాంటి మనిషి భార్య అన్నపూర్ణమ్మ. శాంత, మోహన్, రాము, ముగ్గురు పిల్లలు. శాంత పెళ్ళియీడు పిల్ల. పొరుగు రాఘవాపురం మునసబుగారి అబ్బాయికి ఇచ్చి పెళ్ళిచేయా అనుకుంటే 30 వేలు కట్నం అడిగారు. అది ఆయన శక్తికి మించినమొత్తం. కలవరపడ్డాడు శాంత కూడా బాధపడింది.

దశజనపల్లి ధర్మారావు విషసర్పం లాంటివాడు. రాఘవాపురం మునసబు కొడుకు తానేనని శాంతను నమ్మించి,మురిపించి, కట్నం లేకుండా పెళ్ళాడతానని భ్రమపెట్టి లేవదీసుకుపోయాడు. ఆ తర్వాత నడిరోడ్డులో వదిలేశాడు. బంగారయ్య గుండె పగిలి చనిపోయాడు. మోహన్ అవమానం భరించలేక పట్నం వెళ్ళిపోయాడు తల్లిని, తమ్ముణ్ణి తీసుకుని. పట్నంలో వ్యాపారాలు పెట్టాడు లక్షలు సంపాదించాడు. తమ్ముణ్ణి చదివిస్తున్నాడు. కాని, కళంకం నీడలా వెన్నాడుతూనే వుంది. శాంతమీద అక్కసు, కక్ష, పెంచుకున్నాడు. కనిపిస్తే చంపేస్తా నంటున్నాడు.

ధర్మారావుకూడా మోసాలుచేసి లక్షలు సంపాదించి ఆ పట్నంలోనే స్థిరపడ్డాడు. కూతురు మోహిని గణేశపురం కాలేజీలో చదువుతోంది. కొడుకు అవతారం మొద్దబ్బాయి. రాధ అనే అమ్మాయి కూడా చదువుతుంది. రాధ అంటే మోహన్ తమ్ముడు రాముకు ఎంతో అభిమానం. రాధతో మోహినికి స్నేహం. మోహిని రాధ యింటికి వచ్చేది. రాధ తల్లి — భర్త లేకపోయినా బొట్టుపెట్టుకునేది.పూలు ధరించేది.

అన్నపూర్ణమ్మ మోహన్‌కు పెళ్ళిచేయాలని మోహిన్‌ని అప్పుడప్పుడు ఇంటికి రప్పించేది. ఒకనాడు ఆమె రామాయణ గ్రంథంలో మోహినికి ఒక ఫోటో కనిపించింది. అందులో శాంత వుంది. తన స్నేహితురాలు రాధ తల్లిని గుర్తించింది. అన్నపూర్ణమ్మ శాంత చేసిన దుర్భాగ్యపుపని రాధకు చెప్పింది.

శాంతకు ఎవరు ద్రోహం చేశారో కనిపెట్టడానికి రాధ తమ్ముణ్ణి సంప్రదించింది. కాలేజీ వార్షికోత్సవాలకు రాధ మోహిని శాంతను తీసుకువచ్చారు. అధ్యక్షుడు ధర్మారావు ను గుర్తించింది. తన ప్రేయుడు, తన భర్త, తన బిడ్డ రాధ తండ్రి, ఉత్సవాలకు పిమ్మట ఆయన్ను కలుసుకుంది. బిడ్డకు పెళ్ళిచెయ్యమంది. అతడు నిరసించాడు. నిరాకరించాడు. తనే పెళ్ళిచేస్తానని పౌరుషంగా పలికి వచ్చింది. ఇంటి రాధతో స్నేహమూనమని ధర్మారావు కూతురు మోహిని హెచ్చరించాడు. మోహిని తమ్ముడికి ఏదో చెప్పింది.

అవతారం తాను రాధను పెళ్ళాడబోతున్నా నన్నాడు. తన బిడ్డనే తన కొడుకు పెళ్ళాడ్డమా అని ధర్మారావు ఏమిపోయాడు. రాధను నిశ్చయం స్నేహంతో బంధించాడు మోహిన్, అవతారం విడిపించాడు



డాక్టర్ బాబు' లో జయలలిత

రాధ, అవతారం గుళ్ళో పెళ్ళిచేసుకుంటున్నారని పూరంతా వ్యాపించింది. ధర్మారావు తుపాకితో బయలుదేరాడు. రాధ తల్లి శాంత గుళ్ళో వుందని విని మోహన్ తన అక్కను చంపడానికి తుపాకితో పరుగెత్తాడు.

ధర్మారావు పెళ్ళి ఆపాడా? మోహన్ అక్కను చంపాడా? 16 సంవత్సరాలక్రితం చెల్లాచెదరైన బంగారయ్య నిండుకుటుంబం మళ్ళీ కలుసుకుందా?

ఇదే శ్రీ అనురాధ రామసుబ్బారావు సీతారామాంజనేయ మూవీస్ పేర అంజలీదేవి జగ్గయ్య జమున నాగభూషణం విజయలలిత నిర్మల అల్లు రామలింగయ్య సంధ్యారాణి సాక్షి రంగారావు, బేబీ సరళ, కుమార్ సుబ్బారావు, మాస్టర్ విను, మాస్టర్ సురేంద్ర మాస్టర్ శేషగిరి, కొత్త నటీనటులు కనకదుర్గ, బాబూరావులతో నిర్మించిన నిండుకుటుంబం కథ.

దర్శకుడు పి. సాంబశివరావు, మాటలు ఆదుర్తి నరసింహమూర్తి, పాటలు ఆత్రేయ, దాశరథి, గోపి, సంగీతం ఎస్. రాజేశ్వరరావు.

ఆంధ్రలో శ్రీ కళ్యాణి పిక్చర్సు ద్వారా జూన్ 22 న విడుదల కానున్న చిత్ర మిది.

సమత చిత్రవారి "ఇదాలోకం"

అనేక సంస్థలతో పాటు ఆ వూరి కాలేజీ ధర్మరాజు ఆధ్వర్యంలో జరుగుతుంది. రావుజీ ప్రిన్సిపాల్‌గా వచ్చేవరకూ .. ధర్మరాజు కాలేజి డబ్బు—తనదిగా వాడుకుని—ఎంతో ఉపయోగం పొందాడు. రావుజీ రావటం, ఎక్కౌంట్సులో అవకతవకలు పట్టుకోవటం—ధర్మరాజుకి పచ్చి వెలక్కాయ గొంతులో పడ్డట్టయింది. ఏ విధంగా అయినా రావుజీని — లొంగతీసుకోవాలని పెద్ద మొత్తం రావుజీకి తెచ్చియిచ్చాడు. అది తీసుకోటానికి — రావుజీ — తిరస్కరించటంతో ఆవేశపడిపోయి—

"నాకవసరం అనుకుంటే—ఎంతైనా—ఎవరినేతయినా చెయ్యించగలను" అన్నాడు.

"ఏం బెదిరిస్తున్నారా?" అన్నాడు రావుజీ.

కాదు—హెచ్చరిస్తున్నాను—నాకు ఆజ్ఞాపించే హక్కుంది. శాసించే అధికారం వుంది" అన్నాడు ధర్మరాజు మరింత ఆవేశపడి.

"ఆ రెండింటికీ లొంగని సంస్కారం నాకుంది" అన్నాడు ఆ హృదయం, మనుష్యు అంత బలహీనమైనవి కావని చెప్తులా.

"నా పరువు .. ప్రతిష్ఠ .. తో పోరాటం అడద్దు రావుజీ — నా చరిత్ర తెలిసినవాడెవడూ ... నా దారికి అడ్డు రాలేదు. ఏది ప్రతి .. నియమబద్ధనాయా లేకుంటే— కుంటే—యీ క్షణంలో నీ స్థానం నీది కునా తియ్యగలను—కాని .. నచేతి అంతవని చేయించవద్దు — కొన్నాళ్ళనుంచి మనిషిలా బ్రతుకుతున్నా—యీ వయసులో — మిమ్మల్ని హత్యచేసే అవకాశం యిచ్చి నన్ను కిరాతకుణ్ణి చెయ్యకండి. నామాట వినండి" అంటూ ఏదో చెప్పబోతున్న రావుని వారించి—"ఇంకేం మాట్లాడకండి, మీరు ప్రతికే వుండాలి—మా కాలేజీకి మీరే ప్రిన్సిపాల్‌గా వుండాలి నా పరువుని, నా ఉద్యోగాన్ని మీరే కాపాడాలి —వెళ్ళిరండి— రావుజీ" అని కాళ్ళ బేరానికి వచ్చాడు.

'సోమవారవ్రత మహాత్మ్యం' లో రాజబాబు, ఝాన్సీ

సమత చిత్రవారి "ఇదాలోకం" చిత్రంలో ఒక గంభీరమైన సన్నివేశం.

ఇతివృత్తరలో విడుదల కానున్న ఈ చిత్రంలో శోభన్‌బాబు, శారద, నాగభూషణం, చంద్రమోహన్, ఆరతి, సుమ, అల్లురామలింగయ్య, రావుగోపాలరావు, పి. వెంకటేశ్వరరావు, కాంతా దేవి ప్రధాన భూమికలు నిర్వహిస్తున్నారు.

మాటలు: ఆదివిష్ణు, కెమేరా: సుఖదేవ్, కూర్పు: అంకిరెడ్డి, కళ: కుదరవల్లి నాగేశ్వరరావు, సంగీతం: చక్రవర్తి, కథ—నిర్వహణ: చటర్జీ, దర్శకత్వం: కె. యస్. ప్రకాశరావు, నిర్మాతలు: వి. ఆర్. యాచేంద్ర, పి. భరత్ రావు, విడుదల: లక్ష్మీ ఫిలింస్.

సప్తగిరి ప్రొడక్షన్స్

సప్తగిరి ప్రొడక్షన్స్ పేరుతో ఎరిగాజా నారాయణస్వామి నిర్మిస్తున్న తెలుగు చిత్రానికి ఇంకా పేరు పెట్టలేదు.

విజయనిర్మల, కృష్ణంరాజు నాయికా నాయకులుగా నటిస్తున్న ఈ చిత్రం అవుట్‌డోర్ షూటింగ్ నాలుగు రోజులపాటు విజయా గార్డెన్స్‌లో జరిగింది. ఒక పాట చిత్రించారు. కృష్ణంరాజు విజయనిర్మల, శ్రీధర్, కె.వి. చలం, ఇంకా పలువురు జూనియర్ ఆర్టిస్టులు పాల్గొన్నారు.

తారాగణంలో ఇంకా ఎస్.వి. రంగారావు, జయంతి, నాగభూషణం మున్నగువారున్నారు.

అయిదు షెడ్యూల్స్ పూర్తి అయినాయి. రికార్డు అయిన మూడు పాటలలో ఇంతవరకు ఒక పాట చిత్రీకరణ జరిగింది.

పాటలు సముద్రాల జూనియర్ పాటలు నారాయణరెడ్డి, దాశరథి, ఆరుద్ర. సంగీతం: ఎస్. రాజేశ్వరరావు. ఫోటోగ్రఫీ: వి.ఎస్.ఆర్. కృష్ణారావు.

కమలాకర కామేశ్వరరావు దర్శకత్వం నెరపుతున్న చిత్రం ఇది.



'పసిహృదయాలు' లో జమున, రామకృష్ణ
'బేబీసుమతీ' మాస్టర్ రాము

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి 'పల్లెటూరి బావ'

విదేశాలు నాగరికతతో సంస్కారం అనుకుంటూ, ఆ కుసంస్కారానికి అలవాటు పడిపోయిన లలిత పల్లెటూరి బావ — ఎడుకొండలు భార్య అయింది. అయితే—ఆమె తన అలవాట్లను, ఆచారాలను ఆ పల్లెలో ప్రవేశపెట్టాలని చూసింది. భర్త యింట్లో లేని సమయంలో — పదిమంది ఫ్రెండ్సుని పిలిచి, తాగిన వారితో పాటు హిప్పీ డ్యాన్సు చేస్తుండగా—వచ్చాడు ఎడుకొండలు. ఆ అసభ్యత చూడలేక తాగినమైకంలో మేనకోడలు లలిని పట్టుకోడానికి వచ్చినవాణ్ణి తరిమేశాడు.

"బావా, ఎవిటి నువ్వు నా స్నేహితుల్ని అవమానించి కొట్టి తరిమేస్తావా" అంది లలిత.

"స్నేహితులు—ఎవి ... నాకుటుంబం—మాస్యం, మర్యాదా మంటకలిపిన యీ అడవి జంతువులా నీ స్నేహితులు ... వీళ్ళనా నువ్వు గౌరవిస్తున్నావు?" అన్నాడు ఎడుకొండలు కోపంగా.

"బావా, పల్లెటూరి వాళ్ళకి, పట్నంవాసం మనుష్యుల పద్ధతులు అర్థంకావని—మీకు ముందే చెప్పాను — వాళ్ళతో పాటు మీరు కూడా ఫూల్‌లాగా బిహేవ్ చేయకండి" అంది అనేంగా.

ఎడుకొండలు ఆహంభావం దెబ్బతింది ...

"ఏమిటే కూతాన్?" అని కొండలు బాదాడు.

"బావా" అంది లలిత — ఈ భర్త అంత పని చేస్తాడని వూహించలేదు.

"నోర్ముయ్ ... పట్నవాసం పద్ధతంటే—అయినింట్లో యిష్టం వచ్చినట్టు, తాని తందనాలాడ్డమా? అప్పం పప్పం ఎరుగని అమాయకురాళ్ళని బలాత్కారం చెయ్యడమా? ఎవిటే! నీ పట్నంవాసం ప్రతిభ, చెప్పు" అంటూ ఆవేశంలో మరోసారి కొట్టాడు.

"బావా, మరోసారి కొట్టావా? మర్యాద దక్కదు ..." అంది బెదిరిస్తూ.

"ఏమిటే, నీ బ్రతుక్కి ఒక మర్యాదా?" అంటూ మళ్ళా బాదాడు. లలిత ఏడుస్తూ—మేడమీదికి పరిగెత్తింది.

చక్కని యీ సన్నివేశం ... అనుమోలు వెంకటసుబ్బారావు — ప్రసాద్ ఆర్ట్స్ పిక్చర్స్ పతాకం క్రింద ప్రత్యగాత్మ దర్శకత్వంలో నిర్మిస్తున్న "పల్లెటూరి బావ" లోనిది.

నటసామ్రాట్ నాగేశ్వరరావు కొత్తతరహా పోషిస్తున్న యీ చిత్రంలో యింకా నాగభూషణం, రాజబాబు, రమణారెడ్డి, లక్ష్మి, సుధ, రమాప్రభ ప్రధాన భూమికలు నిర్వహిస్తున్నారు. సంభాషణలు: భమిడిపాటి, సంగీతం: టి. చలపతిరావు, ఛాయాగ్రహణం: సెల్వరాజ్, కళ: డి. వి. సుబ్బారావు, ఎడిటింగ్: కృష్ణస్వామి.

విడుదల: నవయుగ.

5 దుష్మన్

ప్రాణ్, ప్రేమ్‌చోప్రా, వినోద్‌ఖన్నా, మన్‌మోహన్, శత్రుఘ్నసిన్హాలు—5 గురు దుష్మన్ (విలన్లుగా) నటించిన మనుసరంగ్ (?) ఈస్ట్‌మన్ కలర్ హిందీచిత్రం — హంతకుని పేరును వెల్లడించే సమయంలో ఒక్కొక్కరే హత్యచెయ్య బడడం—హీరో (మనుసరంగ్) తన సోదరుని హత్యచేసిన వానిని కనిపెట్టడానికి చేసిన యత్నాలను మాంచి సస్పెన్సులో వివరిస్తుంది.

ఈ చిత్రంలో రాఖీ, మెహమూద్, అరుణాఇరానీ, అఫ్రూ, దుర్గాఖోటే, హెలెన్‌లు కూడా నటించారు.

దర్శకుడు బిమల్‌రావల్, సంగీతం ఆర్. డి. బర్మన్. ఆంధ్రలో త్వరలోనే ఎస్. ఎస్. ఫిలింద్వారా విడుదలకానున్న చిత్రమిది.

'గాంధి పుట్టినదేశం' నిర్మాత ప్రభాకరరెడ్డి పత్రికా గోష్ఠి

ప్రముఖ నటుడు డా. ప్రభాకరరెడ్డి జయప్రద ఆర్ట్సు పిక్చర్స్ బ్యానర్‌తో నిర్మిస్తున్న "గాంధిపుట్టినదేశం" చిత్రం నిర్మాణం సందర్భంగా పత్రికా గోష్ఠిని జరిపారు. వాహిని స్టూడియోస్‌లోని మే 24 న జరిగిన ఈ గోష్ఠికి పత్రికా ప్రతినిధులేగాక, నటీనటులు — జానకి, జయంతి, రమాప్రభ, కుమారి లత, పద్మనాభం, త్యాగరాజు, కె వి. నాగేశ్వరరావు, దర్శకులు లక్ష్మీదీపక్, సంభాషణల రచయిత మద్దిపట్ల సూరి ప్రభృతులు విచ్చేశారు.

డా. ప్రభాకరరెడ్డి గోష్ఠిని ప్రారంభిస్తూ ప్రపంచానికి వెలుగుబాటలు చూపిన మహాత్మా గాంధీజీ పుట్టిన మహదేశం చాలా గొప్పదనీ, మంచి చెడులకు ఎంత వైవిధ్యంగల విభిన్న స్వభావాలకు — మనస్తత్వాలకు సహజీవనం గరపే గొప్ప దేశమనీ — ఆ సత్యాన్ని తేటతెల్లంగా తెల్పుటయందుకై మలచదలచుతున్న ఈ చిత్ర నిర్మాణ లక్ష్యమని అన్నారు.

ప్రధానంగా కథానాయికలుగా విభిన్న మనస్తత్వాలుగల ముగ్గురు మహిళలు — వారి చుట్టూ తిరిగే అనేకముఖ్య పాత్రల వ్యావహారిక జీవిత సంఘటనల పరిణామ కలయికయే ఈ చిత్రానికి ప్రధాన ఇతివృత్తమని వివరించారు. నేటిప్పటికీ ఈ దేశ ప్రజల దిన సమస్యలు ప్రతిబింబించి చూపెట్టడం జరుగుతుందని కూడా అన్నారు.

నిర్మాణనేత్ర్యా ఈ చిత్రాన్ని ప్రయోగాత్మక చిత్రంగా భావిస్తున్నాననీ, ఇదొక ప్రబోధాత్మక చిత్రంగా ప్రేక్షకుల అపూర్వ ఆదరణ పొందగలందులకు కృషి జరుగుతోందనీ అన్నారు.

దర్శకులు శ్రీ పేకేటి శివరాం. జయప్రద ఆర్ట్సు పిక్చర్స్ ప్రొడక్షన్ యూనిట క్రమశిక్షణను, కార్యదీక్షను ప్రశంసించారు.



'నేరము శిక్ష' లో కృష్ణ, భారతి

ముహూర్తపుపాటలతో పాటు చిత్రీకరణ జరిగిన ఒక పాటను తెరమీద చూపుతూ వివరించారు. సంగీతం దర్శకులు కోదండపాణి కూర్చిన కొత్త బాణీలు బృందావనంగా వుండటం, ఈ చిత్రంలో మరో ప్రత్యేకత.

వాహిని స్టూడియోలో మే 31 వరకు జరిగిన షెడ్యూలుతో 3 పాటల చిత్రీకరణలో 12 రీళ్ళ చిత్రమయింది. జూన్ 6 వరకు జరిగే షెడ్యూలులో ఒకపాట, కొన్ని సన్నివేశాల చిత్రీకరణ జరిగి — షూటింగ్ కార్యక్రమం ముగుస్తుంది.

భారత మహిళలు నేడెదుర్కొంటున్న అనేక వాస్తవికజీవిత సమస్యలతో స్త్రీ— పురుషుల హృదయాలను కదలించి వేసే— ఈ చిత్రంలో కృష్ణంరాజు, పద్మనాభం— రాజబాబు, ప్రభాకరరెడ్డి—త్యాగరాజు, రమణారెడ్డి, కె. వి. నాగేశ్వరరావు, రావు గోపాలరావు, రావి కొండలరావు,జానకి, జయంతి, లత, ప్రమీల రమాప్రభ, నిర్మల మొదలగువారు ప్రధాన తారాగణం, నిర్మాత: డా. ఎం. ప్రభాకర రెడ్డి, స్క్రీన్‌ప్లే: ఈ దర్శకత్వం: లక్ష్మీదీపక్

సాంకేతికవర్గం: సంభాషణలు: మద్దిపట్ల సూరి, పాటలు: దాశరథి, సి. నారాయణరెడ్డి, శ్రీశ్రీ, గోపి, ఛాయ: ఎ. ఆర్. తెం మూర్తి, సంగీతం: కోదండపాణి, కళ: అనంతరావ్, కూర్పు: మార్తాండ, నృత్యాలు: పసుమర్తి కృష్ణ మూర్తి, విడుదలం: పూర్ణాపిక్చర్స్.

'గోరాబార్‌కాలా' లో రాజేంద్రకుమార్, హేమమాలినీ

సావిత్రి చలనచిత్రోత్సవం

హైదరాబాద్‌లోని ప్రముఖ సాంస్కృతిక సంస్థ 'సెవెన్‌స్టార్స్ సిండికేటు'వారు వారి 14 వార్షికోత్సవ సందర్భంగా రెండు చలన చిత్రోత్సవాలని, నిర్వహించాలని, నిర్ణయించి భారీ ఎత్తున సన్నాహాలు ప్రారంభించారు. ఈ చిత్రోత్సవాల ద్వారా తెలుగు చలన చిత్ర పరిశ్రమ సాధించిన ప్రగతిని పరిశీలనార్థకంగా ఒక్కసారి సింహావలోకనం చేసి ఇప్పటిదాక ఈ పరిశ్రమ అభివృద్ధికి దోహదం పడిన నటీనటులను, నిర్మాతలని, దర్శకులను సన్మానించాలని సంకల్పిస్తున్నారు. ఈ సందర్భములో ఒక ప్రదర్శనకూడా ఏర్పాటుచేసే చిత్ర పరిశ్రమ ప్రారంభించబడిన నాటినుండి ఇప్పటిదాక ఎలాంటి పరిణామాలకు లోనై ప్రగతి పథంలో పయనించిందో వివరంగా చూపిస్తూ, ఆయా వ్యక్తుల సర్వచిత్రాలు, సంక్షిప్త చరిత్రలు తదితరం ఫోటోల ప్రదర్శన కూడా ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నారు. ఈ బృహత్ప్రణాళిక విజయానికి దోహద పడేందుకు చలనచిత్ర పరిశ్రమకి సంబంధించిన ప్రముఖులతో పాటు ఇండియన్ ఫిలిమ్ ఛేంబర్ అధ్యక్షులు, తెలుగు చలన చిత్రపరిశ్రమ మూలవిరాట్టు అయిన శ్రీ బి. నాగిరెడ్డి అధ్యక్షతన ఒక ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేయాలని వీరు సంకల్పిస్తున్నారు. ఇంకా ఈ సంఘములో ఆంధ్ర ఫిలిమ్ ఛేంబర్, హైదరాబాద్ ఫిలిమ్ ఛేంబర్, ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఫిలిమ్ ప్రెస్ సంఘాల ప్రతినిధులు డిస్ట్రిబ్యూటర్లు, ప్రభుత్వ ప్రతినిధులు, విద్యార్థి నాయకులు, తదితర ప్రముఖులు ఉండగలరని తెలుస్తున్నది. కేంద్ర సమాచారమంత్రి శ్రీ ఐ.కె. గుజ్రాల్ అధ్యక్షతన చిత్ర పరిశ్రమలో చిరకాలంగా సేవ చేస్తున్నా ప్రముఖులందరిని ఆహ్వానించి సన్మానించాలని కూడ నిశ్చయించారు.

మొదటి చలనచిత్రోత్సవము "అభినేత్రి సావిత్రి చలన చిత్రోత్సవం" పేరిట జరుగుతుంది. ఇందులో గత మూడు దశాబ్దాలలో అనుపమానమైన చిత్రాల నిర్మించి తెలుగుచలన చిత్ర పరిశ్రమ కీర్తి ప్రతిష్ఠలని నలుదిశల చాటిన 15 మేటి చలన చిత్ర నిర్మాణ సంస్థలని ఒక్కొక్కదాని ఎన్నికచేసి ఈ ఉత్సవంలో ప్రదర్శించడం జరుగుతుంది.

రెండవ చలన చిత్రోత్సవము శ్రీ బి. ఎన్. రెడ్డి చలన చిత్రోత్సవము. తెలుగులో కళాత్మక చిత్రాలను నిర్మించిన అభినవ కళాబ్రహ్మ శ్రీ బి. ఎన్.రెడ్డి, నిర్మించిన సంచలనాత్మక చిత్రాలు, వందేమాతరం, స్వర్గసీమ, దేవత, భాగ్యరేఖ, బంగారుపాప, మల్లీశ్వరి, రంగుల రాట్నం చిత్రాలని ఈ ఉత్సవంలో ప్రదర్శించి శ్రీ బి. ఎన్.గారిని సన్మానించాలని నిర్ణయించారు.



విజ్ఞానవీధి

రబ్బర్ బాండ్‌తో తమాషా

కావలసినవి :

ఒక కొలబద్ద, రబ్బర్ బాండ్లు, చిన్న మేకులు, ఒకవైర్, రిఫ్లెక్టర్ గల ఒక ల్యాంపు.

చేయవలసినపని:

నాలుగు సొరుగులు గల ఒక బల్లలెద్ది పెట్టుకోండి. అయితే ఆ బల్లకు పైన, అడుగున బోడుపులు ఉండాలి.

బొమ్మలో చూపినట్లుగా రబ్బరు బాండ్లను పైన ఉన్న బోడిపెకి కట్టి కొలబద్ద ప్రోలాదీయండి. ఆ కొలబద్దను వైరు చుట్టి కింది బోడిపెకి కట్టండి. ఇలా కట్టినప్పుడు కొలబద్ద ఎటువైపూ వాలకుండా సమానంగాను, బిగువుగాను ఉండేటట్లు చూడాలి.

ల్యాంపు నుంచి రబ్బర్ బాండ్లకు వేడితాకేటట్లు చెయ్యండి. అప్పుడు రబ్బరు బాండ్లు వ్యాకోచించవు, సంకోచిస్తాయి. ఈ పని యింత కొలబద్ద కొస పైకి పోవడం కనిపిస్తుంది.

ఎందుచేత ?

వేడి చేసినప్పుడు వ్యాకోచించే గుణంకంటె సంకోచించే గుణం రబ్బరులో ఉన్నది.

—బాబ్ బ్రౌన్

బాలవిహారం

సుభాషిత రత్నావళి

వ్యాఖ్యాత : శ్రీ రెంటాల

సుఖ స్యానంతరం దుఃఖం
దుఃఖ స్యానంతరం సుఖం,
చక్రవత్ పరివర్తంతే
దుఃఖానిచ సుఖానిచ.

జీవితంలో సుఖ దుఃఖాలనేవి బండి చక్రాల వంటివి. సుఖం తరవాత దుఃఖం, దుఃఖం తరవాత మళ్ళీ సుఖం — ఇలా బండి చక్రాల వలె తిరుగుతూ ఉంటాయి. సుఖం కలకాలం ఉండదు. దుఃఖమూ ఎల్లప్పుడూ ఉండదు. కనుక సుఖం వచ్చినప్పుడు పొంగిపోవడం కాని, దుఃఖంవచ్చినప్పుడు క్రుంగిపోవడం కాని అవివేకమే అవుతుంది. సుఖ దుఃఖాలు రెంటిలోకూడా సమానంగా వోర్పువహించి ఉండాలి.

ఏకః స్వాదు న భుంజీత
నైకః సుప్తేషు జాగృయాత్,
ఏకో న గచ్ఛేదధ్వానం
నైకశ్చార్థాన్ ప్రచింతయేత్.

రుచిగల వస్తువు ఏదైనా లభ్యమైనప్పుడు దానిని తాను ఒక్కడే తినకూడదు. ఇతరులకు కూడా పెట్టాలి. అందరూ నిద్రపోతూ ఉంటే, వారిమధ్యలో తాను ఒక్కడూ మేల్కొని ఉండకూడదు. అలా మేల్కొని ఉంటే, అతని మీద ఎవరికైనా ఏదో ఒక అనుమానం కలిగే అవకాశం ఉన్నది.

ఒంటరిగా త్రోవ నడవకూడదు. అలా చుట్టూ ప్రక్క ఎవరూ లేకుండా ఒక్కడే నడుతుంటే ఏదైనా ఆపాయం కలిగేయడల సహాయం చేయడానికి మనిషి ఉండడుకదా!

ఏదైనా ఒక ఒక ముఖ్యమైన, చిక్కుతో కూడిన విషయాన్ని గురించి ఆలోచించేటప్పుడు, ఒక్కడే ఆలోచించకూడదు. ఇద్దరు, ముగ్గురు కలసి ఆలోచించినట్లయితే, అందులోని చిక్కులు తొలగిపోవడానికి, మంచి పరిష్కారం కనుగొనడానికి అవకాశం ఉంటుంది.

జరారూపం హరతి ధైర్యమాశా
మృత్యుః ప్రాణాన్ ధర్మచర్యామసూయా,
క్రోధః శ్రియం శీలమనార్యసేవా
హ్రియం కామః సర్వమేవాభిమానః

ముసలితనం ఎంతటి అందమైన రూపాన్ని అయినా చెడగొట్టుతుంది. ఆశ ఉన్నదే అది ధైర్యాన్ని పోగొట్టుతుంది. మృత్యువు ప్రాణాలను హరిస్తుంది. అసూయ లేదా వోర్వలేని తనం ఉన్నదే — అది ధర్మబుద్ధిని నశింపజేస్తుంది. ఇక కోపంవల్ల సంపద, అయోగ్యులను కొలుచుటవల్ల మంచినడవడి నాశనమైపోతాయి. కోరికల వలన సిగ్గు,లజ్జ పోతాయి. ఇకపోతే, అభిమానమున్నదే — అది పైన చెప్పిన అన్ని సద్గుణాలనూ హరించివేస్తుంది.

కనుక పైన పేర్కొన్న దుర్గుణాలు ఎప్పటికీ కూడదని భావం.

చాచా నెహ్రూ —బాలరాజు



రైతాంగ విప్లవ పోరాటం భగ్నంచేయడానికి ప్రభుత్వ కుట్ర

పార్వతీపురం నక్సలైటు కుట్రకేసు విచారణలో ముద్దాయి సత్యమూర్తి వాదన

విశాఖపట్నం, జూన్ 16: విప్లవం నా జన్మహక్కు. 'భూమిమీదవున్న ఏశక్తి నా హక్కును హరింప జాలదు' అని సి.పి. ఐ. (ఎం. ఎల్.) నాయకుడు కె. జి. సత్యమూర్తి, మొన్న పార్వతీపురం నక్సలైట్ కుట్రకేసును విచారిస్తున్న ప్రత్యేక మేజిస్ట్రేటు కోర్టులో వాదించారు. సత్యమూర్తి చారుమజుందార్ వర్గానికి చెందినవాడు.

ప్రభుత్వమే రైతుల విప్లవ సాయుధపోరాటాన్ని భగ్నం చేయడానికి కుట్ర పన్నినదనీ ఒకరోజున ప్రాసిక్యూషన్‌వారిని ప్రాసిక్యూట్‌చేసి జడ్జీలను విచారించడంజరుగుతుందనీ సత్యమూర్తి అన్నారు.

సి.పి. ఐ. (ఎం. ఎల్) రాజకీయ, ఆర్థిక సాంస్కృతిక కార్యక్రమాలను వివరిస్తూ, ప్రస్తుతసమాజవ్యవస్థను నిర్మూలించి, దోపిడి దారీ విధానానికి అవకాశం లేని నవ భారత నిర్మాణం జరుగుతుందని ఆయన అన్నారు.

పొన్నుగ్రాడ్యుయేటు అయిన సత్యమూర్తి కవిత్వధోరణిలో మాట్లాడుతూ, ప్రజాయుధమే భారత విమోచన మార్గంఅనీ, ముందు గ్రామాలను విముక్తిచేసిన తర్వాత పట్టణాలను, నగరాలను చుట్టుముట్టి కైవసం చేసుకుంటామని, ప్రజల స్వామిక రాష్ట్రం నెలకొల్పుతామనీ సత్యమూర్తి అన్నారు. "దున్నేవాడికే భూమి అనేవిధానం అమలు జరుపుతామని ఆయన అన్నారు.

బ్యాంకులను, విదేశీ పెట్టుబడిదారీసంస్థలను స్వాధీనం చేసుకుంటామని అన్నారు. తనూ, తన సహచరులూ కుట్రదారులు కాదనీ తాము కమ్యూనిస్టులమనీ, వర్గశత్రువుల నిర్మూలనను కురుక్షేత్ర సంగ్రామంతో పోలారు.

ఈ కేసులో మొదటి ముద్దాయి శ్రీ కె. నాగరాజరావు మాట్లాడుతూ, దేశంలోనివిద్యా సంస్థలను నిరుద్యోగ దేవాలయాలుగా వర్ణించారు. చారుమజుందారుకు జోహార్లు అర్పిస్తూ విప్లవవాదులు అర్థవంతమైన విద్యావిధానం కోసం పోరాడుతున్నారని అన్నారు.

మరొక ముద్దాయి అయిన మాజీ రైల్వే ఉద్యోగి ఆర్ కళ్యాణకృష్ణ ఈ కుట్రకేసు విచారణను బహిరంగంగా ఒక వీధిలో జరిపించి ప్రజల అభిప్రాయం ప్రకారం వ్యవహరించాలని కోరాడు. తాను ప్రజల విచారణకు ఇష్టపడుతున్నాననీ జడ్జి విచారణకు కాదనీఅన్నారు.

నేట్రేడ్ యూనియన్లను విమర్శించి, కార్మికవర్గం విముక్తికోసం రైతాంగ ప్రజలతో చేతులు కలపవలసినదిగా కోరారు.

మరొక ముద్దాయి (విద్యార్థి) పి. హమీద్ జాతీయ సంస్కృతులను వివరించి, ఫ్యూడల్, వలసనసంస్కృతిని విమర్శించాడు. సాహిత్యఅకాడమీలు తదితర అకాడమీలు పని చేసే తీరును విమర్శించాడు. విప్లవ వాదులు కొత్త సంస్కృతి స్థాపనకు కృషి చేస్తున్నారని అన్నాడు. వారిపై గల ఆరోపణలనుగూర్చి మేజిస్ట్రేటు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పడానికి ముద్దాయిలు అందరూ నిరాకరించారు. కోర్టులో తమకు విశ్వాసం లేదని ప్రకటించారు.

100 కోట్ల వ్యయంతో ఫ్యాక్టరీల నిర్మాణం

పశ్చిమబెంగాల్ ప్రభుత్వ పథకం

కలకత్తా, జూన్ 16: రాష్ట్రంలో శీఘ్రంగా పారిశ్రామికీకరణం జరిగేందుకు జాయింట్ రంగంలో ఫ్యాక్టరీల నిర్మాణానికి 100 కోట్ల రూపాయల వ్యయంతో ఒక పథకాన్ని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం రూపొందించినట్లు రాష్ట్ర వర్తకపు మంత్రి శ్రీ తరుణకాంతిఘోష్ చెప్పారు. వివిధప్రాంతాలలో నెలకొల్పబడనున్న ఈ ఫ్యాక్టరీలలో అనేక మందికి ఉపాధి సౌకర్యాలు కల్పించ బడతాయని చెప్పారు. పురులియాలో అల్లాయ్ స్టీలు, బంకురాలో నైలాన్, కూచ్‌బీహార్‌లో సిగరెట్, సిమెంట్, బషీర్‌ఘాట్‌లో టైర్, ట్యూబులు— డార్జిలింగ్‌లో గడియారాల ఫ్యాక్టరీలు నిర్మిస్తారు.



గుడివాడలో కవిరాజ వర్ధంతి సభలో శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ప్రసంగిస్తున్న దృశ్యం

కుల మత రహితమైన నవ సమాజ నిర్మాణం

గుడివాడ కవిరాజ వర్ధంతి సభలో డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఉద్బోధ

గుడివాడ జూన్ 16. 'సాహిత్యక్షేత్రంలో భావ విప్లవ బీజాలను నాటిన విప్లవకారుడు కవిరాజ యనీ—నేటిసమాజంలో కులమతాల పేరిట జరుగుతున్న హింసాకాండను బట్టి కవిరాజుగారి భావవిప్లవం చాలదేమోనని సిస్తున్నదని 13వ తేదీ సాయంత్రం ఇక్కడ కవిరాజ కళాభవనంలో కవిరాజ సాహిత విహారం వారిచేత మహాసభ, కవిరాజ వర్ధంత్యుత్సవాలకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ బెజవాడగోపాలరెడ్డి అధ్యక్షతవహిస్తూ అభిభాషించారు.

తొలుత పద్మశ్రీ నటరత్న యన్. టి. రామారావు కవిరాజ త్రిపురనేని రామస్వామి చౌదరి చిత్రపటము నావిష్కరిస్తూ కవిరాజ జాతికి రూపురేఖలు దిద్దిన మహనీయుడన్నారు. బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్ర వర్ణాలుగా ఆయా వృత్తుల చేపట్టిన దానిని బట్టి ఏర్పడినవేగాని— అన్ని వృత్తులనుఅందరు చేయవచ్చునని విజ్ఞాన వసుపార్జనలో అందరికి హక్కు గలదని కవిరాజ నిరూపించారన్నారు. హైందవజాతి అంతా ఒకటేయని సంఘ విప్లవం కవిరాజ తెచ్చారనీవారుచూపిన బాటను నడచి సంఘ పురోగతికి తోడ్పడాలని శ్రీ రామారావు ఉద్బోధించారు. కవిరాజ సాహిత్య విహారం అధ్యక్షుడు శ్రీ త్రిపురనేని శివప్రసాదరావు కవిరాజ కళా భవన నిర్మాణ చరిత్రను వివరించారు. కార్యదర్శి శ్రీ సూరపనేని వేణుగోపాలరావు నివేదిక సమర్పించారు.

కళాప్రపూర్ణ శ్రీ కొండవీటి వెంకటకవి ప్రసంగిస్తూ కవిరాజ వాఙ్మయము అన్ని భారతీయ భాషలలోనికి అనువదింపబడి — ఆయన భావ విప్లవ సందేశాన్ని భారతీయులందరికి అందజేయ బడాలన్నారు.

కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి కె. యం. సుగుణ, తాడికొండ సంస్కృతకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ బి. బలరామకృష్ణ—కళాప్రపూర్ణ శ్రీ కొండూరు వీరరాఘవాచార్యులు, శ్రీ తుర్లపాటి కుటుంబరావు—కవిశేఖర శ్రీ గురజాడ రాఘవశర్మ— డాక్టరు త్రిపురనేని వెంకటేశ్వరరావు—శ్రీ కన్నెగంటి జగ్గయ్య ప్రభృతులు కవిరాజుగారి హేతువాదం— శాస్త్రీయ దృక్పథం, వారి రచనలు గూర్చి వివరించారు. సభాధ్యక్షులు డాక్టరు గోపాలరెడ్డి డాక్టరు వెంకటేశ్వరరావుగారిచే రచింప బడిన "హిందూ గ్రహణం అనే గ్రంథమును ఆవిష్కరించారు.. శ్రీ కవిరాజ చాయా చిత్రమును చిత్రించిన శ్రీ కన్నయ శాస్త్రిని సన్మానించారు.

డాక్టరు గోపాలరెడ్డి మాట్లాడుతూ వయోజన వోటింగు ద్వారా ఎన్నికైన ప్రజాప్రతినిధుల పరిపాలనా కాలంలో కూడ కులాలకు, మతాలకు ప్రాముఖ్యతిస్తున్నందుకు ఆందోళన వెలిబుచ్చుతూ కులాలుమతాలు అనే అడ్డుగోడలు పోయి కుల— మత రహితమైన నవసమాజ నిర్మాణం జరగాలనీ అందుకు ఇంకా ఎన్నో విప్లవాలు రావాలన్నారు. కవిరాజ సంఘంలోని దురాచార నిర్మూలనకు రాజారామమోహనరాయ్ వలె పాటు పడినారంటూ, ఆయన రచనల ద్వారా వచ్చిన విప్లవంతోనుండి పుట్టిన హాలాహలాన్ని ఆయనే మ్రింగివనకు అమృతము మిగిల్చిన సాహిత్య నీలకంఠుడవి అభివర్ణిస్తూ మానసిక బానిసత్వాన్ని పోగొట్టు కొనిముందుకు నడచుటకై నూతనమార్గాన్ని సృష్టించిన వైతాళికుడు యుగకర్త కవిరాజ యనీ, అట్టి మహనీయునిసంస్మరించడం సముచితమని డాక్టర్ గోపాలరెడ్డి కవిరాజుకు నివాళు లర్పించారు.

తొలుత పద్మశ్రీ యన్. టి. రామారావు కళాభవనం వద్దకు రాగానే శ్రీ టి. బి. శేషగిరి రావు నటరత్నను పుష్పమాలాలంకృతుని చేసి స్వాగతం చెప్పారు. శ్రీ రామారావును 'తారకరామ అభిమానసంఘం నటరత్న అభిమాన సంఘం మున్నగు అభిమాన సంఘాలవారు పూలవాలలతో ముంచెత్తి సన్మాన పత్రము లను సమర్పించారు. (మ వి.)

బోయింగ్ విమాన ప్రమాదంపై దర్యాప్తు

సాక్ష్యం చెప్పడానికి శ్రీమతి కళ్యాణి సంసిద్ధత

న్యూఢిల్లీ జూన్ 16: విమాన ప్రమాదంలో మరణించినవారి వారసులు లేరు. దర్యాప్తు సంఘం ముందు సాక్షిగా హాజరు కానున్నారు. ఇలా మృతుల వారసులు సాక్ష్యం చెప్పడం ఇండియాలో బహుశా ఇదే ప్రథమం కావచ్చు

మే 31 ఢిల్లీ వద్ద బోయింగ్ విమాన ప్రమాదంలో మరణించిన కేంద్రమంత్రి శ్రీ కుమారమంగళం మోహన్ కుమార మంగళం భార్య శ్రీమతి కళ్యాణి, ఈ ప్రమాదం గురించి దర్యాప్తు చేస్తున్న సహార్ కమిటీ ముందు న్యాయవాది ద్వారా సాక్షిగా హాజరవుతున్నారు.

ఇండియాలో ఇంత వరకు ఇట్టివిచారణలో విమాన ప్రమాదంలో మృతుల వారసు లెవరూ సాక్షిగా పాల్గొనలేదని న్యాయ శాస్త్ర నిపుణులు తెలిపారు.

శ్రీమతి కళ్యాణి తరపున న్యాయవాది శ్రీ రామ్ పంజ్వాని నిన్న సహార్ కమిటీకి మూడు దరఖాస్తులు పెట్టారు. ఇంతవరకు రికార్డు చేసిన సాక్ష్యాల ప్రతులను అందజేయాలని ఆయన కోరారు.

సంతాన నిరోధం: బెంగాల్ గ్రామాల ఘనత

కలకత్తా జూన్ 16: పశ్చిమ బెంగాల్‌లోని బీర్ భూమి జిల్లాలో రెండు గ్రామాలు, ముర్షిదాబాద్ జిల్లాలో రెండు గ్రామాలు కుటుంబ నియంత్రణను నూటికినూరుపాళ్ళు అమలు జరిపాయని రాష్ట్ర కుటుంబ నియంత్రణ సంస్థ ప్రతినిధి తెలియ జేశారు. బీర్ భూం జిల్లాలోని ఒక చిన్న గ్రామం "మహాబునా లో గత నాలుగేళ్ళ నుండి ఒక్క పుట్టుక కూడా లేదు. అదే జిల్లాలోని "కపసియనాల అనే గ్రామంలో 1972—73 లో ఎవరూ జన్మించలేదు. ముర్షిదాబాద్ జిల్లాలోని అలంకార్, రామచంద్రపురం గ్రామాలలో కూడా గత రెండేళ్లలో పుట్టుకలు లే—

పాక్ యుద్ధ ఖైదీలను వెంటనే విడుదలచేయాలట

ఇరాన్ పాకిస్తాన్‌ల సంయుక్త ప్రకటనకు చైనా విదేశాంగ మంత్రి వంతపాట

టెహరాన్, జూన్ 16: పాకిస్తాన్ యుద్ధ ఖైదీలను ఎట్టి జాగుచేయకుండా వెంటనే విడుదల చేయాలని ఇరాన్ పాకిస్తాన్‌లు ఇటవల ఒక సంయుక్త ప్రకటనలో ఇండియాను కోరడాన్ని చైనా ఆమోదించిందని చైనా విదేశాంగమంత్రి శ్రీ చి పెంగ్—ఫి ఇక్కడ తెలిపారు.

ఇరాన్‌లో మూడు రోజుల పర్యటనకు వచ్చిన శ్రీ చిపెంగ్—ఫి గౌరవార్థం ఇరాన్ విదేశాంగమంత్రి శ్రీ అబ్బాస్ ఆలీ ఖలత్ బ్యారీ నిన్న చేసిన విందులో ఆయన ప్రసంగిస్తూ గత నెలలో ప్రెసిడెంట్ భుట్టో - ఇరాన్ పర్యటనానంతరం వెలువడిన సంయుక్త ప్రకటనగురించి ప్రస్తావించి పై విధంగా అన్నారు.

మానవ హత్యాకాండకు పాల్పడిన ఆరోపణపై యుద్ధ ఖైదీలను విచారించే ప్రయత్నాన్ని ఆపవలసిందిగా ఆసంయుక్త ప్రకటనలో బంగ్లాదేశ్‌ను కూడా కోరారు.

ఉపఖండంలో పరిస్థితిపై ఐక్యరాజ్యసమితి తీర్మానాలను పూర్తిగా అమలు జరపాలని ఈప్రాంతంలో కొన్ని విదేశశక్తులవిచ్చిన్నకర చర్యలను ఖండించాలని శ్రీ చి తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

ఇరాన్, శ్రీలంకలు సూచించినట్లు హిందూమహాసముద్ర ప్రాంతాన్ని శాంతిమండలంగా చెయాలన్న అభిప్రాయంతో చైనా అంగీకరిస్తున్నదని కూడా శ్రీ చి అన్నారు.

ఇరాన్ అనుసరిస్తున్న విధానాలను చైనా పూర్తిగా బలపరుస్తున్నట్లు కూడా శ్రీచి తెలిపారు.

అమెరికాకు శ్రీబ్రెజ్నెవ్ రాక సందర్భంగా విలేఖరులపై ఆంక్షలు

వాషింగ్టన్, జూన్ 16: సోవియట్ నాయకుడు శ్రీ లియోనిడ్ బ్రెజ్నెవ్, ప్రెసిడెంట్ నిక్సన్‌తో శిఖరాగ్ర చర్చలకు ఇక్కడకు రానున్న సందర్భంగా ఆయన ఆగమన వార్తలను పంపడానికి కొద్ది మంది విలేఖరులను మాత్రమే అనుమతిస్తున్నారు.

సోవియట్ ప్రభుత్వం విజ్ఞప్తిని పురస్కరించుకుని పత్రికా ప్రతినిధులపై ఈఆంక్ష విధించినట్లు అమెరికా ప్రభుత్వం నిన్న తెలిపింది.

శ్రీ బ్రెజ్నెవ్ భారత కాలమానం ప్రకారం నేటిరాత్రి 8.01 గంటలకు మాస్కోనుంచి ఇక్కడకు యాండ్రూస్ విమాన స్థావరానికి వచినప్పుడు ఫోటో గ్రాఫర్లను కూడా రానివ్వరు. శ్రీ బ్రెజ్నెవ్ రాకను గమనించడానికి కొద్ది మంది విలేఖరులను మాత్రమే అనుమతించనున్నట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు.

శ్రీబ్రెజ్నెవ్‌యాండ్రూస్ విమాన స్థావరం నుంచి నేరుగా కాంప్ డేవిడ్‌కు వెళ్ళి, సోమవారం అధికార పర్యటన మొదలయ్యేవరకు అక్కడే వుంటారు. సోమవారం వైటుహౌస్‌ను సందర్శించడంతో ఆయన పర్యటన ప్రారంభమవుతుంది. అప్పటి నుంచి మాత్రం వీలైనంత మంది విలేఖరులకు ఆయన పర్యటన వార్తలు పంపడానికి అనుమతిస్తారు.

మైసూరుశాసనమండలిలో వ్యవసాయ మంత్రి క్షమాపణ

శాసనసభ కమిటి నివేదికపై వ్యాఖ్యను ఉపసంహరించుకుంటున్నట్లు శ్రీ పాటిల్ ప్రకటన

బెంగుళూరు, జూన్ 16: ప్రభుత్వరంగ సంస్థలపై మైసూరు శాసనసభ కమిటి నివేదిక గురించి తాను చేసిన కొన్ని వ్యాఖ్యలకు మైసూరు వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కె. హెచ్. పాటిల్ నేడు శాసన మండలిలో బేషరతుగా క్షమాపణ చెప్పుకున్నారు.

గడగ్‌సహకార బట్టల మిల్లుకు వాటాధనంగా రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్ చేత రు. 15 లక్షల పెట్టుబడి పెట్టించడానికి శ్రీ పాటిల్ తన పలుకుబడిని, పదవిని వినియోగించినట్లు ఆ కమిటి తన నివేదికలో పేర్కొనగా, శ్రీ పాటిల్ అసలా నివేదిక 'చిత్తుకాగితం' అని తేలికగా కొట్టి పారేశారు.

ఆ వ్యాఖ్యకు నిరసనగా శ్రీ రామకృష్ణ హెగ్డే (పా కాం.) నాయకత్వంలో ప్రతిపక్ష సభ్యులు మంత్రిపై హక్కుల తీర్మానానికి నోటీసు ఇచ్చారు.

శ్రీ పాటిల్ నేడు శాసన మండలిలో ఒక ప్రకటన చేస్తూ "ఎవరినీ బాధ పెట్టడం నా ఉద్దేశం కాదు. అందువల్ల నేను నిర్ద్వంద్వంగా క్షమాపణ తెలుపుకుంటూ, ఆ మాటను ఉపసంహరించుకుంటున్నాను" అన్నారు.

తర్వాత సభాధ్యక్షుడు ఇక ఈ వ్యవహారం ఇంతటితో ముగిసినట్లు ప్రకటిస్తూ శాసన సభా సంఘాల నివేదికలను గౌరవంతో చూడా లన్నారు.

ఆ నివేదిక పూర్తిగా 'తప్పుల తడక' అని అభివర్ణించిన కాంగ్రెస్ సభ్యుడు శ్రీ హెచ్. టి. రెడ్డి కూడా క్షమాపణ చెప్పుకున్నారు.

మద్రాసుకు రాష్ట్రపతి శ్రీ గిరి ఆగమనం

మద్రాసు, జూన్ 16: రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి భారత వైమానిక దళం జెట్ విమానం 'రాజదూత'లో నేడిక్కడకు వచ్చారు. ఆయన రాజధానిలో వారం రోజులుండి జూన్ 23 న కోయంబత్తూరు వెళతారు.

రాష్ట్రపతికి విమానాశ్రయంలో తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా, రాష్ట్ర మంత్రులు శ్రీ సాదిక్ పాషా, శ్రీ ఒ.పి. రామన్ స్వాగతం చెప్పారు.

తర్వాత రాష్ట్రపతిగవర్నర్‌తో రాజభవనికి వెళ్ళారు.

దేశంలో నైతిక విలువల పునరుద్ధరణ

కోజికోడ్ జూన్ 16: భారతదేశం నేడు బలహీనమై పోయిందని మాజీ కేంద్ర మంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా నేడు కన్ననూరుజిల్లాలోని తిమిధ గ్రామంలో శాంతిధాం ఆశ్రమంలో ఉపన్యసిస్తూ చెప్పారు. తను వారం రోజుల మౌనవ్రతాన్ని విరమించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ యిటీవల కొన్ని ప్రాంతాల్లో ప్రారంభమైన అశాంతి కల్లోల పరిస్థితులు మరి కొన్నాళ్ళకు దేశంలోనే తీవ్ర పరిస్థితులను తీసుకొస్తాయని చెప్పారు. అవినీతి అవిశ్వాసం ఆశాభంగం ప్రతివారిని లోబర్చుకున్నాయన్నారు.

కేవలం నైతిక విప్లవం మాత్రమే భారత దేశాన్ని రాజకీయ సాంఘిక అవినీతి నుండి పతనావస్థ నుండి రక్షించగలదని చెప్పారు.

తను కార్మికోద్యమ అనుభవాల్ని పురస్కరించుకుని మానవ ధర్మ మిషన్" స్థాపించ మని దీనిలో కోటి మంది స్వచ్ఛంద సేవకులు ప్రజాజీవితంలో నైతిక విలువల పునరుద్ధరణకు కృషిచేస్తారని చెప్పారు. శ్రీ నందకు జన్మభూమి కేరళలో కమ్యూనిస్టులు ఉన్నారని అయితే ఎక్కువ కాలం అక్కడ కమ్యూనిజం నిలువదని అన్నారు. మౌని బాబా ఆశ్రమంలో నూరం రోజులు గడిపి శ్రీ నందా నేడు ఢిల్లీ వెళ్ళారు.

'పాకిస్తాన్‌తో విభేదాల పరిష్కార యత్నాలను విరమించబోము'

హెల్సింకీ విందులో శ్రీ స్వర్ణసింగ్ ఉద్ఘాటన

హెల్సింకి, జూన్ 16: ఉపఖండంలో స్నేహభావ నివారణ కృషి మందగించడానికి కారణం పాకిస్తానేననీ— అయినా పాకిస్తాన్‌తో గల సమస్యల పరిష్కార యత్నాలను ఇండియా విరమించదని ఇండియా విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నిన్న ఇక్కడ తెలిపారు.

ఫిన్లాండ్ విదేశాంగమంత్రి శ్రీ కర్జలైనెన్ తన గౌరవార్థం నిన్న మధ్యాహ్నం ఇచ్చిన విందులో శ్రీ సింగ్ ప్రసంగిస్తూ ఫిన్లాండ్ తటస్థ విధానాన్ని ప్రశంసించారు.

అన్ని సమస్యలను శాంతియుతంగా ద్వైపాక్షిక చర్యల ద్వారా పరిష్కరించు కోవాలని ఇండియా—పాకిస్తాన్‌లునిర్ణయించడం సిమ్లా ఒప్పందం ముఖ్యాంశమని అయితే ఈ స్నేహభావ నివారణకు కృషి మందంగా జరుగుతున్నదని, పాకిస్తాన్ నుంచి తగు అనుకూల వైఖరి లోపించడమే ఇందుకు కారణమని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

ఉపఖండంలో మా విభేదాలను శాంతియుతంగా పరిష్కరించుకోడానికి అవసరమైన వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నాలకు మాత్రం ఇండియా స్వస్తి చెప్పదని ఆయన అన్నారు.

సంపన్న దేశాలు, వర్ధమాన దేశాలనుంచి దిగుమతులు చేసుకోడానికి తగు చర్యలు గైకొనాలని ఈ సందర్భంలో ఆయన సూచించారు.

ఫిన్లాండ్ ఇండియా నుంచి దిగుమతులు చేసుకోవాలని— ఫిన్లాండ్ మార్కెట్‌లకు అనుగుణంగా వస్తువుల ఉత్పత్తిలో ఇండియా సహకరించ గలదని ఆయన అన్నారు.

ఫిన్లాండ్ విదేశాంగ మంత్రి శ్రీ కర్జలైనెన్ మాట్లాడుతూ ఇండియా అలీనవిధానం ప్రపంచంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నదని ప్రశంసించారు.

ఇండియా ఫిన్లాండ్‌ల మధ్య సంబంధాలను ఆయన ప్రశంసిస్తూ, ఈ రెండు దేశాలు సమితిలోనూ—దాని ఇతర సంస్థలలోనూ సన్నిహితంగా సహకరించుకుంటున్నాయని ఆయన అన్నారు.

నిన్న శ్రీ సింగ్—శ్రీ కర్జలైనెన్‌లు ఉపఖండంలో పరిస్థితి జూలై 3 న ఇక్కడ విదేశాంగ మంత్రుల స్థాయిలో జరిగే యూరప్ భద్రతా సమావేశం, ఉభయదేశాల సమస్యల గురించి ప్రధానంగా చర్చించారు.

గొయ్యివిరిగి పడి ఇద్దరు యువకుల దుర్మరణం

హైదరాబాద్ జూన్ 16 గత రాత్రి ఆసిఫ్‌నగర్ ఫిల్టర్‌హౌస్ వద్ద ఒక గొయ్యివిరిగి పడి శ్రీ శంకరయ్య(21), శ్రీ విజయకుమార్ (15) అనే ఇరువురు వ్యక్తులు సజీవంగా సమాధి అయ్యారు.

నేటి ఉదయం శిథిలాల నుంచి ఆ ఇద్దరి మృత దేహాలను బయటకు తీశారు.

ఏడుగురు కార్మికులు భూగర్భంలో నుంచి నీటి సరఫరా గొట్టాలు వెయ్యడానికి గోతిలో దిగి పనిచేస్తుండగా ఈ దుర్ఘటన సంభవించినట్లు పోలీసులు తెలిపారు.

ప్రమాదం జరిగినవెంటనే పోలీసులు వచ్చి ఆ ఏడుగురిని రక్షించి ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చారు. వారిలో నలుగురిని ఇన్ పేషెంట్లుగా చేర్చుకొని, మిగతావారికిఅవుటు పేషెంట్లుగా చికిత్స చేసి పంపారు.

దీర రోగులకు ఉత్తమ వైద్యము

అవసర కాలమందు ఆసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము ఉబ్బసము, కుష్ఠు, బొల్లి, చర్మవ్యాధులు, కడుపు నొప్పి, చెవుడు పోస్టు ద్వారా కూడా చికిత్స చేయబడును.
డాక్టర్ వి. కుమారస్వామిదేవర, టి. బి. రోడ్, తెనాలి, ఫోన్: 551, శాంచి: 9—డి, శివాజీస్ట్రీట్, మద్రాసు—17.

ఇప్పుడు ట్రక్కుల ద్వారా ప్రతి రోజూ పార్సెల్ సర్వీస్
ప్రముఖ కంపెనీలయొక్క ప్రముఖ సరకు-రవాణా సంస్థ
పటేల్ రోడ్‌వేస్ ప్రై. లి.
నం. 11-22-21, రాజా రంగయ్యప్పారావు వీధి, విజయవాడ-1 (ఆం.ప్ర.)
ఫోన్: 77193 • గ్రామ్స్: JETLINES
27-18-43, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, గవర్నర్ పేట, విజయవాడ-2 (ఆం.ప్ర.)
ఫోన్: 75676
టెలెక్స్ VIJ-047-227
PVI-71

నటరాజ్ రేడియోస్
(మోడరన్ ఎలెక్ట్రానిక్ ప్రొడక్ట్సు వారి ఉత్పత్తి)
ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి పట్టణంలోను డీలర్లు కావలెను. సంప్రదించండి.
మెసర్స్ పూర్ణిమ
సోల్ డిస్ట్రిబ్యూటర్సు,
5—8—548, అబిడ్‌రోడ్,
హైదరాబాద్-1

ఉదర వ్యాధులకు — సదారోగ్యానికి
అగ్నిరాజ్



డాకా ఔషధాలయ (ప్రై. లిమిటెడ్ (అధునిక ఆయుర్వేదిక్
సంస్థ)11, కృపావాడ్‌లేన్, కలకత్తా—5.
ప్రతి చోట స్టాకిస్టులు కావలెను.
(ఇంగ్లీషులోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపవలెను)

సురాజ్‌మల్స్
నాణ్యమైన వజ్రాలు
గ్యారంటీయైన 22 క్యారట్ బంగారు నగలు
313, నేతాజీ రోడ్, మద్రాసు-1.



లంసా చాకొలెట్ టీ
లాసా స్పెషల్ టీ
మంచి వాసనకు, రుచికి ఒకసారివాడిచూడండి నీకొనశ్చెను.
నీల్‌గిరి టీ ఎంపోరియం
మొజాంజాహి మార్కెట్, హైదరాబాద్.

68 సం॥ లుగా దేశ ప్రఖ్యాతి గాంచిన
నారసింహలేహ్యము (రిజిష్టర్డు ట్రేడ్‌మార్కు)
సొలామిస్రీ, సఫెదామిస్రీ, రజితము, కుంకుమపువ్వు, మొ. అనేక వస్తు నవర్గీయము. అన్నివిధములైన నరముల బలహీనతలను పోగొట్టి ధాతుపుష్టి, నరములకు పటుత్వము, విక్కిలి బలము కలిగించుటలో అత్యుత్తమ మయినది.
220 గ్రా. డబ్బా రు. 5—50. పోస్టేజి అదనము.
పి. శి. వి. అండ్ కో. పొదిలి, ప్రకాశం జిల్లా
పెద్ద క్యాటలాగు, వైద్య సలహా ఉచితము.ఏజన్సీలు యివ్వబడును.
జంట నగరములకు ఏజంట్లు: వసంత మెడికల్ స్టోర్సు, 4-4-293, కోటి బ్యాంకు రోడ్. హైదరాబాద్.

ఆంధ్రాబ్యాంకు లిమిటెడ్, హైదరాబాదు

(రిజిష్టర్డు ఆఫీసు: ఆంధ్రాబ్యాంకు బిల్డింగ్, సుల్తాన్ బజార్, హైదరాబాదు)

1972 సం. డిశంబరు 31 తేదీ నాటికి కుదించబడిన ఆస్తి బాధ్యతల పట్టిక

1971, 31వ డిసెంబరు నాటికి రు.		మూలధనము, బాధ్యతలు.	రు. పై.	1971, 31వ డిసెంబరు నాటికి రు.		ఆస్తులు	రు. పై.
5043890—	1.	మూలధనము	5043965—00	59679766—	1.	రొక్కం	84669009—12
5100000—	2.	రిజర్వుఫండు, ఇతర రిజర్వులు	6000000—00	12830606—	2	ఇతర బ్యాంకులలో నిల్వలు	49202608—11
799)65673—	3	డిపాజిట్లు, ఇతరఖాతాలు	1094994173—88	12700000—	3.	స్వల్పవ్యవధిమీదనూ, కోరినప్పుడూ రాదగు సెక్కము	లేదు
92841590—	4.	ఇతర బ్యాంకులనుండి, ఏజెంట్లు మున్నగువారినుండి తెచ్చిన అప్పులు.	85646127—91	304442591—	4.	పెట్టుబడులు	381893712—59
11131199—	5.	చెల్లించవలసిన బిల్లులు	14789992—76	524778115—	5.	అడ్వాన్సులు	685064979—08
36913447—	6.	వసూలుకావలసిన, రెండవ ప్రక్కనచూపిన ప్రకారం, రావలసిన బిల్లులు.	34907793—65	36913447—	6.	రావలసిన, రెండవప్రక్కన చూపిన ప్రకారం వసూలు కావలసిన బిల్లులు	34907793—65
23998392—	7.	ఇతరబాధ్యతలు	26737764—18	109267852—	7.	రెండవ ప్రక్కనచూపిన ప్రకారం అక్సెప్టెన్సులు ఎండార్సుమెంట్లు ఇతర బాధ్యతలకుగాను ఖాతాదారుల బాధ్యతలు.	145171319—04
109267852—	8.	రెండవ ప్రక్కనచూపిన ప్రకారం అక్సెప్టెన్సులు ఎండార్సుమెంట్లు, ఇతరబాధ్యతలు.	145171319—04	3803939—	8.	బ్యాంకుల ఆవరణలు	3810871—03
	9.	పన్నుల ఏర్పాటు, ఉద్యోగులబోనసుపోగా మిగిలిన లాభము. 1971: 12,32,683; 1972: 16,40,586—29; స్టాట్యుటరీ రిజర్వు పెట్టుబడుల రిజర్వు: 8,00,000 (1971); 11,00,000—00 (1972)		3756609—	9.	ఫర్నిచరు ఫిక్చర్సు	4641113—67
432683—			540586—29	15616624—	10.	ఇతరఆస్తులు.	24429682—13
				5677—	11.	క్లెయిములు పరిష్కారము క్రింద పొందిన నాన్ బ్యాంకింగ్ ఆస్తులు	40634—29
1083795226—			1413831722—71	1083795226—			1413831722—71

కె. జి. కె. మూర్తి
చీఫ్ అక్కౌంటెంటు.

యం. వి. సుబ్బారావు
జనరల్ మేనేజరు.

—. గోపాల్‌రావు
చైర్మన్.

డైరెక్టర్లు
యస్. నందగోపాల్ — ఏ. ఎన్. శ్రీనివాసరావు — బి. వి. కుటుంబరావు
యం. రంగనాధశాయి — ఆర్. సురేందర్ రెడ్డి — పి. వెంకటసుబ్బయ్య
యం. అంకినీడు — యస్. ఏ. యల్. నారాయణరావు
కె. ఎల్. ఎన్. ప్రసాద్ — కె. యస్. దత్ — ఆర్. దశరథరామరెడ్డి

చార్టర్డు అక్కౌంటెంట్లు
వి. ఉమామహేశ్వరరావు
యం. ఆనందం అండ్ కంపెనీ
సత్యనారాయణ అండ్ కంపెనీ

వెల వ్యల్పం **శుభ వార్త!** వేలమ్మకము

శ్రీ మోహన్ లక్ పాస్ కీలు

3వ. గ్రేడ్ రు. 1—60, 4వ. గ్రేడ్ రు. 2—00, 5వ వ. గ్రేడ్ 2—50
6, 7, 8, 9, 10 వ. ఇంటర్ మీడియెట్‌కు అన్ని సబ్జెక్టులకు గలవు.

శ్రీ మోహన్ లక్ టెస్ట్ పేపర్లు
7 వ తరగతికి, 10 వ తరగతికి అన్ని సబ్జెక్టులకు గలవు.

శ్రీ మోహన్ పాకెట్ డిక్షనరీ
ఫుల్ క్యాలికో — 572 పేజీలు (ఇం—తె.) వెల రు. 2—25.

శ్రీ మోహన్ వ్యాకరణ మందారం 6, 7, 8, 9, 10, రు. 1—60

శ్రీ మోహన్ బుక్ డిపో
సామారంగం చౌక్, విజయవాడ-1,

వైద్య నిపుణుల రాక!
చర్మవ్యాధులు, ఆస్మా, నరముల బలహీనత నిపుణులు

మా ప్రధాన సిద్ధ వైద్యులు .

డాక్టర్ ఆర్.వి. రాజన్ R.M.P. (Ind.) S.M.P.
క్రింది కేంద్రాలకు ప్రతినెల వస్తున్నారు. తామర, బొబ్బ, తెల్లమచ్చ, మేహమచ్చలు, సవాయిరోగం, ఆస్మా, దగ్గు, రొమ్ము కాసం, నరముల బలహీనత, ధాతుబలహీనత, జీవిత సుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకొనండి.

సంప్రదింపునకు ఫీజు రు3—సంప్రదించే వేళలు ఉ.8నుండి సా 4 వరకు

17—18	ఏప్రిల్	హైదరాబాద్—తాజమహల్ హోటల్ అబిడ్ రోడ్.
19		భీమవరం—శంకర్ లాడ్జి తాలూకా ఆఫీసు ఎదురుగా.
20	"	అమలాపురం—గాయత్రీలాడ్జి హైస్కూల్ రోడ్.
21	"	రాజమండ్రి—శాంతినివాస్ మెయిన్‌రోడ్
22	"	తాడేపల్లిగూడెం—శాంతినివాస్ రైల్వేస్టేషన్ ఎదుట.
23	"	విజయవాడ—మోడరన్ కేఫ్ సామారంగం చౌక్.
24		గుంటూరు—ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్‌రోడ్
25		నరసరావుపేట—శ్రీనివాసాలాడ్జి, తాలూకాఆఫీసుదగ్గర.
26		ఒంగోలు—హోటల్ అభిలాష, మెయిన్‌రోడ్.
27		నెల్లూరు—శ్రీ కోమలలాడ్జి, జి.జి. స్ట్రీట్.
28		తిరుపతి—హోటల్ భీమాస్, రైల్వేస్టేషన్ దగ్గర
29		చిత్తూరు—ఎం.ఎస్.ఆర్. లాడ్జి, హైరోడ్.

KARTHIKEYA VAIDYASALAI,
PALANI P.O. (Tamil Nadu).

జాతీయంచేసిన బ్యాంకులద్వారా ఎక్సైజ్ పన్నుల వసూళ్ళ పథకం

న్యూఢిల్లీ, జూన్ 16 : సెంట్రల్ ఎక్సైజు పన్నులను ఎన్నిక చేయబడిన కొన్ని జాతీయం చేయబడిన బ్యాంకుల ద్వారా వసూలు చేయించడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది.

ఇందుకై జాతీయం చేయబడిన బ్యాంకుల 52 కేంద్రాలను ఎన్నిక చేసినట్లు నీటికి రిజర్వు బ్యాంక్ అనుమతికై ఎదురు చూస్తున్నట్లు ఎక్సైజు కస్టమ్స్ సెంట్రల్ బోర్డు చైర్మన్ శ్రీ జస్టిస్ సింగ్ తెలిపారు.

హిందీ సంస్థా సంఘం అధ్యక్షుడుగా శ్రీగంగాశరణ్ సిన్హాఎన్నిక

న్యూఢిల్లీ, జూన్ 16 : అఖిల భారత హిందీ సంస్థాసంఘం అధ్యక్షుడుగా శ్రీ గంగా శరణ సిన్హా (ఎం. పి) కార్యదర్శిగా శ్రీ వేమూరి ఆంజనేయ శర్మ కోశాధికారిగా శ్రీ గోపాల పరశురామ్ నేనే ఎన్నికైనారు. వీరు 1976 వరకు పదవిలో వుంటారు. భారతదేశంలో హిందీ వ్యాప్తికి కృషిచేస్తున్న 16 సంస్థలను భారత ప్రభుత్వం గుర్తించి వాటి సమాఖ్యను హిందీ సంస్థా సంఘం పేరుతో స్థాపించింది. హిందీ వ్యాప్తికి భారత ప్రభుత్వం ఎంకొన్న 3సంస్థలలో ఇది ఒకటి.

బంగారు నగలు
అమూల్యములైన రత్నాలు
చక్కని వెండి సామగ్రి
ఇవి సదా ఆనందకరం
మావద్ద కొనండి. మరి పూరి
వీకంసి జ్యూయలర్స్ 1893 నుండి
112 నేతాజీ రోడ్డు, మద్రాసు-1
ఫోన్ : 31408



తిరుపతిలో శ్రీ ప్రకాశం మునిసిపల్ హైస్కూలుకు శ్రీ ఖరీన్ శంకుస్థాపన జరిపినప్పటి చిత్రం



తిరుపతిలో 9 వ నిరుద్యోగ పట్టభద్రులకు యూనివర్శిటీ సెనేట్ హాలులో శ్రీ ఖరీన్ మంజూరుపత్రాలు అందజేశారు

సంస్కృత యూనివర్శిటీస్థాపనకు రాష్ట్రప్రభుత్వం తీవ్ర యోచన

తిరుపతిలో గవర్నరు శ్రీ ఖండూభాయ్‌దేశాయ్ ప్రకటన

తిరుపతి, జూన్ 16. రాష్ట్రంలో సంస్కృత విశ్వవిద్యాలయాన్నిస్థాపించడానికిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీవ్రంగా యోచిస్తున్నదని జూన్ 14న యిక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌గవర్నర్ శ్రీ శ్రీ ఖండూభాయ్‌దేశాయ్ చెప్పారు.

తిరుమలలో కొద్ది రోజులపాటు ఏకాంతం చేసే నిమిత్తం గవర్నర్ జూన్ 13వ తేదీన విమానంలో హైదరాబాద్ నుండి యిక్కడకు వచ్చారు. ఆయన వెంట కార్యదర్శి శ్రీ సంతానం కూడా ఉన్నారు. గత సంవత్సరం అక్టోబర్‌లో తిరుపతి విమానాశ్రయానికి ప్రారంభోత్సవం జరిగిన పిమ్మట గవర్నర్ యిక్కడికి రావడంయిదే ప్రథమం.

విమానాశ్రయంలో గవర్నర్‌ శ్రీ ఖండూభాయ్ దేశాయ్‌కి జిల్లా కలెక్టర్ శ్రీ పల్నియప్పన్, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ సుబ్రహ్మణ్యం— యూనివర్శిటీ రిజిస్ట్రార్ రామకృష్ణన్, జిల్లా పోలీసు ప్రధాన అధికారి శ్రీ గజానన్ ప్రభృతులు స్వాగతమిచ్చారు. తిరుపతి మున్సిపల్‌కౌన్సిల్‌చైర్మన్ శ్రీ పి.ఎస్. గురవారెడ్డి గవర్నర్‌కు పూలమాల వేశారు.

గవర్నర్ తిరిగి శనివారం హైదరాబాద్‌కు వెళుతారు. (మ.ని.)

కాకినాడలో శ్రీ లక్ష్మీ నరసింహ సంస్కృత విద్యా పీఠం

కాకినాడ, జూన్ 16 కాకినాడ గాంధీ నగరంలో జూన్ 11 వ తేదీ సాయంత్రం శ్రీ పోలేటి సుబ్బరాయశాస్త్రి అధ్యక్షతన శ్రీ లక్ష్మీనరసింహ సంస్కృత విద్యాపీఠం'' అను సంస్కృత పాఠశాల వేదోక్తముగా ప్రారంభించబడింది. శ్రీ సుబ్బరాయశాస్త్రి, శ్రీ ఉపాధ్యాయుల. నరసింహ మూర్తి సంస్కృత భాషా విశేషాలను వివరించారు. ఉపాధ్యాయులు శ్రీ ఆకెళ్ళ సుబ్రహ్మణ్యశాస్త్రి, సంస్కృత పాఠశాల, ఆవశ్యకతను తెలియచేశారు

చిత్తూరువారిచే నిర్వహింపబడే సంస్కృత పరీక్షలకు బాలబాలికలను తయారు చేయడమే ఈపాఠశాల ప్రధాన ఆశయమని శ్రీ యజ్ఞేశ్వరశాస్త్రి అన్నారు.

డిస్పూర్, జూన్ 16. గత ఏడాది అస్సాంలో భాషా కల్లోలాల సందర్భంగా 6156 మందిని అరెస్టు చేసినట్లు ముఖ్యమంత్రి శ్రీ యస్.సి.సిన్హా మొన్న అసెంబ్లీ ప్రశ్నోత్తరాలసమయంలో తెలిపారు.

శ్రీ జయేంద్ర సరస్వతీస్వామి సన్నిధిలో శ్రీసుబ్బన్న అష్టావధానం

క్రొత్తఢిల్లీ, జూన్ 16: జగద్గురు శ్రీ కంచికామకోటి పీఠాధిపతి శ్రీ జయేంద్ర సరస్వతీస్వామి, క్రొత్తఢిల్లీ, లక్ష్మీబాయినగర్‌లో ప్రవచనంచేసే సందర్భంలో అష్టావధానం ఏర్పాటు చేయించారు.

ప్రొద్దుటూరు వాస్తవ్యులు శ్రీ సి.వి. సుబ్బన్న శతావధాని అష్టావధానం చేశారు.

శ్రీ గోవాడ సత్యారావు పృచ్ఛక పరిచయం చేశారు.

అవధాన సభను ప్రారంభిస్తూ శ్రీ జయేంద్ర సరస్వతీస్వామి—

"అవధానవిద్య ఆంధ్రుల విశిష్టకళా ఖండం, ప్రతిభ, పాండిత్యం, ధారణా శక్తి కలవారే అవధానకవులు, ఇందులో అష్టావధానం, శతావధానం అని రెండు విధములున్నవి. శ్రీ సుబ్బన్న రెండు రకముల అవధానములు ధారాళముగా చేయగల సమర్థులు, ప్రస్తుతం అష్టావధానం చేయబోవు చున్నారు. ఈ ప్రక్రియ ఇక్కడి వారికి ప్రదర్శించి చూపింపవలెనని మేము సుబ్బన్న శతావధానిని పిలిపించవలెనని పిలిపించినాము అష్టావధానంలో నిషేధాక్షరి చాలాకష్టం. వీరు సులభంగా నిర్వహిస్తారు ''అని అన్నారు.

డాక్టరు బి. పాండురంగరావు అవధాన విధానము హిందీ భాషలో వివరించారు.

పృచ్ఛకులుగా డా: కొత్తపల్లి వీరభద్రరావు, డా: బి. పాండురంగరావు, శ్రీ మల్లంపల్లి సూర్యభైరవప్రసాద్, నూటారి వెంకటరావు, అజ్జాడ సూర్యప్రకాశరావు, గోవాడ సత్యారావు, గుళ్లపల్లి ఆదినారాయణశాస్త్రి వ్యవహరించారు.

శ్రీ జయేంద్ర సరస్వతీస్వామి. తమిళుల సౌకర్యార్థం, అవధాన విశేషాలు తమిళములో అనువదించి చెప్పారు.

అప్రస్తుత ప్రసంగం చేస్తూ—డా: కొత్తపల్లి వీరభద్రరావు—వేసవిలో కవితాధార యెండిపోదా! అని ప్రశ్నించగా, అవధాని, "సూక్ష్మ శరీరంలో విస్మృతదంలో కవితాగంగ ఉదయిస్తున్నది అది ఆరదు, ఇంక దన్నారు.

శ్రీస్వామివారు సుబ్బన్న శతావధానికి పట్టు సేలువ, జపమాల, రు. 516 బహూకరించారు.

పృచ్ఛకు బృందమునకుపందిసను వారికలు ప్రసాదించారు.

అవాంఛనీయమైన పోస్టర్ల ముద్రాపకులపై ఢిల్లీ పోలీసుల చర్య

న్యూఢిల్లీ, జూన్ 16 : గోడలపైన పోస్టర్లు అంటించి, అవాంఛనీయ విషయాలను ప్రచారం చేస్తున్నారనే ఆరోపణపైన పోలీసులు ఢిల్లీ జనసంఘం కార్యదర్శి శ్రీ ఎన్. ఎన్. బన్సాల్‌ను, చవురీబజార్‌లోని ఒక ప్రెస్ యజమానిని, పోస్టర్ కంట్రాక్టర్‌ను కస్టడీలోకి తీసుకున్నారు. ఈ పోస్టర్లలో సదర్ బజార్ సంఘటనలు పాకిస్తానీ ఏజెంట్లు సృష్టించారని, భారతదేశంలో మరో పాకిస్తాన్‌ను సృష్టించటానికి ప్రయత్నంజరుగుతోందని ఉంది. డిప్యూటీ కమీషనర్ వి. కె. కపూర్ ఈ పోస్టర్ల ప్రచురణ విషయంలో మరికొంతమంది కోసం వెతుకుతున్నామని చెప్పారు.

రైల్వే సిబ్బందికికూడా కరువు భత్యం హెచ్చింపునకై విజ్ఞప్తి

న్యూఢిల్లీ జూన్ 16 : 1972 ఆగస్టు ఒకటవ తేదీనుంచి నెలకు రు 25 చొప్పున తాత్కాలికంగా కరువుభత్యాన్ని పెంచాలని అఖిలభారత రైల్వే సిబ్బంది సమాఖ్య కోరుతున్నట్లు, సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రియగుప్త మొన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కరువుభత్యం తాత్కాలిక సహాయం చెల్లించవలసి ఉన్నదని వెంటనే దానిని మంజూరు చేయాలని ఆయన అన్నారు.

హరిజనులచే చౌక దుకాణాలు నిర్వహణ

కృష్ణా జిల్లాలో 31 మందికి ఆర్థిక సహాయం

బందరు, జూన్ 16 : కృష్ణా జిల్లాలోని మెట్ట ప్రాంతాలలోని 31 మంది హరిజనులకు ఒక్కొక్కరికి రు. 3 వేలు ఎంతైన చౌక దుకాణాలు నిర్వహించడానికి మంజూరు చేశారు. ఈ సొమ్ము 100 నెలవారీ వాయిదాలలో సంవత్సరం తర్వాత తిరిగి చెల్లించాలి అని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శ్రీ ఎం. ఎస్ రెడ్డి తెలియచేశారు. కంట్రోలు వస్త్రాలు కూడా చౌకదుకాణాలకు ఇస్తారు.

హిందూ హైస్కూలు వార్షిక బహుమతి ప్రదాన దినోత్సవం, విద్యార్థి సంఘం వార్షికోత్సవం హిందూ కళాశాల వేసవిసంఘ కమిటీ అధ్యక్షుడు శ్రీ కె. సి. మల్లికార్జునుడు అధ్యక్షతన జరిగింది. హెడ్మాస్టరు శ్రీ ఎ. లక్ష్మణస్వామి నివేదిక చదివారు విద్యార్థి సంఘం నివేదికను కార్యదర్శి శ్రీ ఎల్ శ్రీరామమూర్తి చదివారు. శ్రీ మధుసూదనశాస్త్రి బహుమతులు పంచారు.

ఈమని సమితిలో రైతులకు ఋణాలు

ఈమని, జూన్ 16 : ఈమని పంచాయితీ సమితి సిబ్బంది, సమితి అధ్యక్షుడు శ్రీ పులుపుల శ్రీరాములు అధ్యక్షతన జూన్ 11 వ సమావేశమై సమితి ప్రాంతంలో అధిక దిగుబడి నిచ్చే వరి వంగడాలు ప్రోత్సహించే విషయమై చర్చించారు. 15 వేల ఎకరాలలో విజయ, జగన్నాథ్, ఐ. యు. టి. 1991 మొదలగు మేలిరకం వంగడాలు పండించడానికి 1973—74 సంవత్సరపు లక్ష్యంగా నిర్ణయించబడింది. ఈ వంగడాలను గురించి రైతులకు ప్రచారం చేసే నిమిత్తం అన్ని గ్రామాలలోనూ వ్యవసాయ నమూనా క్షేత్రాలను ఏర్పాటు చేయుడానికి నిర్ణయించబడింది ఈ వరి వంగడాన్ని ప్రోత్సహించడానికై రసాయనిక ఎరువులు కొనడానికి రు. 1,50,000 అను రైతులకు ఋణంగా మంజూరు చేస్తారు. బి. డి. ఒ. శ్రీ ఎ. రామయ్య,సహా వ్యవసాయాధికారి శ్రీ కె. కృష్ణారెడ్డి పై కార్యక్రమం గురించి వివరించారు.

భద్రాచలంలో ధరల నిరోధానికి బ్యాంకు ఉద్యోగుల విజ్ఞప్తి

భద్రాచలం, జూన్ 16. భద్రాచలంలో ధరల పెరుగుదలను అరికట్టాలని నినాదాలిస్తూ స్థానిక అన్ని బ్యాంకుల ఉద్యోగులు వూరేగింపుగా సబ్ కలెక్టర్ దగ్గరకు వెళ్లి గోధుమ, పంచదార లభించేటట్లు చేయాలని, చౌక దుకాణాలను తెరిపించాలని కోరుతూ ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు. వారి కోర్కెలను పరిశీలించ గలనని సబ్ కలెక్టర్ హామీనిచ్చారు. (మ. వి.)

విశాఖపట్నంలో టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ సిబ్బంది ప్రదర్శనలు

విశాఖపట్నం, జూన్ 16 : అఖిలభారత టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఎంప్లాయీస్ యూనియన్ స్థానికశాఖ మొన్ననిరసనదినంజరిపింది.

మూడవ పేకమిషన్ సిఫారసులకు నిరసనగా దేశమంతటా నిరసనదినంగా పరిగణించాలని పోస్టు అండ్ టెలిగ్రాఫ్ ఎంప్లాయీస్ జాతీయ సమాఖ్య పిలుపునిచ్చింది. సభ్యులు నల్లటి బాడ్జీలు ధరించి ప్రదర్శనలు జరిపారు. తర్వాత సభ జరిగింది.

రాష్ట్రంలో భూగర్భ నీటిపారుదల కార్యకలాపాల విస్తరణకు కృషి

—డైరెక్టరు శ్రీ వెంకటనారాయణ వివరణ

విశాఖపట్నం, జూన్ 16 వచ్చే ఏడాదు, నాలుగు మాసాలలో ఆంధ్రప్రదేశ్ భూగర్భ నీటిపారుదలశాఖ ప్రతిజిల్లాలోనూ తమ కార్యాలయాలను ప్రారంభించి— కార్యకలాపాలను విస్తృతం చేయగలదని ఆ శాఖ డైరెక్టర్ శ్రీ బి.వెంకటనారాయణ విన్నవించి చెప్పారు.

రాజమండ్రి ప్రాంతీయాధికారి శ్రీ జి. కృష్ణారావుతో పాటు శ్రీ వెంకటనారాయణ విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలను సందర్శించి, భూగర్భ జలాలను హేతుబద్ధంగా వాడటం విషయంపై కలెక్టర్లతోనూ, ఇతరుల తోనూ చర్చలు జరిపారు.

శ్రీ వెంకటనారాయణ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ప్రస్తుతం తమశాఖ మూడు ప్రాంతీయ కార్యాలయాలను కలిగి ఉన్నదని. ఒకటి రాజమండ్రిలోనూ (శ్రీకాకుళం నుండి గుంటూరు వరకు కోస్తా జిల్లాలకు), రెండవది కడపలోనూ (రాయలసీమకు ఒంగోలు, నెల్లూరు జిల్లాలకు), మూడవది హైదరాబాద్‌లోనూ (తెలంగాణా జిల్లాలకు) ఉన్నవని చెప్పారు.

కేంద్రం ఇంతవరకు శిక్షణ పొందిన నలుగురు అధికారులను తమ శాఖకు యిచ్చినదని, కొత్త అభ్యర్థులకు మొదట శిక్షణ యివ్వవలసి ఉంటుందని శ్రీ వెంకటనారాయణ చెప్పారు.

తమ శాఖ భూమి పరీక్షలు, విస్తృతంగా సర్వే నిర్వహిస్తున్నదని, యింకా పరికరాలు విదేశాల నుండి రావాలని— కొన్ని మన దేశం నుండి పొంద వలసి ఉన్నదని ఆయన చెప్పారు.

హైడ్రోజియాలజిస్టులు— హైడ్రో మెటిరియాలజిస్టులు, డ్రిల్లింగు ఇంజినీర్లు ఆగ్రానమిస్టులు, భూగర్భ జలపరిస్థితి, ఇతర సమస్యలు పరిశీలించేందుకు తమ శాఖకు అవసరమని ఆయన అన్నారు.

హైదరాబాద్‌లో సేద్యంకోసం, శేకమంచి నీటికోసం ఉపయోగించే నీటిని పరీక్షించడానికి ఒక రసాయనిక ప్రయోగ శాలను నెలకొల్పామని ఆయన చెప్పారు. (మ. వి.)

శ్రీ రామకోటి మహోత్సవాలు

విజయవాడ, జూన్ 16 : విజయవాడ, సత్యనారాయణపురం రైల్వే స్టేషన్ వద్దగల శ్రీ శివరామకృష్ణ క్షేత్రంలో 17వ తేదీ నుండి 25 వ తేదీవరకు 22 వ వార్షిక శ్రీ రామకోటి మహోత్సవాలు జరుగును.

ఈ క్షేత్రంలో శ్రీ రామనామ సంకీర్తన సంఘం వారు నిర్మించిన ఆలయములలో శ్రీ పార్వతీ చంద్రమౌళీశ్వర, శ్రీరామ, శ్రీకృష్ణ, శ్రీ శారదా ప్రతిష్ఠలును, ధ్వజ, శిఖర ప్రతిష్ఠలు శ్రీ శృంగేరి పీఠాధిపతుల ఆదేశానుసారం శ్రీ శివగంగా పీఠాధిపతుల పర్యవేక్షణలో 25 వ తేదీ సోమవారం జరుగును. 18 వ తేదిని మంటపారాధన, అగ్ని ప్రతిష్ఠాపన, కలశ స్థాపనలు తదితర జప హోమాదులు ప్రతిష్ఠాపూర్తులకు జల, ధాన్య, పుష్పాది అధివాసములు మొదలగు కార్యక్రమములు జరుగుతవి.

నేటి కార్యక్రమము: ఉ 7—30 సూత్రభాష్యం: శ్రీ ముదిగొండ పిచ్చయ్యశాస్త్రి, సా. 4—30 ఉపన్యాసం: శ్రీ కుందుర్తి వెంకట నరసయ్య పాకయాజి, రా. 7—00 ఉపన్యాసం: శ్రీ పుల్లెల చంద్రశేఖరశాస్త్రి, 9—00 హరికథ: శ్రీ అమ్ముల విశ్వనాథం.

వివాహం

చేరుకువాడ, జూన్ 16 : డాక్టర్ చేరుకువాడ వెంకట సుబ్బారాయ శర్మగారి కుమార్తె చి. సౌ. సీతారామలక్ష్మికి, భీమవరం వాస్తవ్యులు, శ్రీ కొండూరి సత్యనారాయణ కుమారుడు చి. శివప్రసాద్ శర్మకు జూన్ 13వ తేదీన భద్రాచలంలో వివాహం జరిగింది.

ఆంధ్ర యూనివర్శిటీ సిండికేట్ ఎన్నికలు

జులై మొదటివారంలో

విశాఖపట్నం, జూన్ 16 ఆంధ్రా యూనివర్శిటీ సిండికేట్‌కు గత సంవత్సరం జరగవలసిన ఎన్నికలు ఆందోళనవల్ల వాయిదా పడ్డాయి. తిరిగి వాటినిజూలై మొదటివారంలో జరుపుతున్నారు.

అకాడమిక్ కౌన్సిల్‌నుండి జూలై 6వ సిండికేట్‌కు ముగ్గురు సభ్యులను ఎన్నుకొంటారు. సిండికేట్‌కు ఐదుగురు సభ్యులను సెనేట్ నుండి జూలై 7న ఎన్నుకుంటారు.

సెనేట్ సమావేశం 1973—74 బడ్జెట్‌ను ఆమోదిస్తుంది.

అకడమిక్ కౌన్సిల్‌కు ఈ క్రింది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. శ్రీయుతులు వి. రంగనాయకులు, ఎ. జగదీశ్వరరావు, ప్రస్తుత సభ్యులు ప్రొఫెసర్ కె. శివయ్య ప్రొఫెసర్ కె. రామకృష్ణారావు, ప్రొఫెసరు వి. సుబ్బారావు, ఆంధ్ర యూనివర్శిటీ ఆర్ట్సు కళాశాల ప్రిన్సిపాలు, ప్రొఫెసరు ఎన్. సుబ్బారెడ్డి, శ్రీదివాకర్ల రామమూర్తి, శ్రీ జి.పి. రామేశం,సెనేట్ నుండి ఈ దిగువ 14 మంది సిండికేట్‌కు ఎన్నికకు పోటీచేస్తున్నారు. శ్రీయుతులు ఆర్. సుబ్బయ్య, ఎస్. ఆర్. వై. రామకృష్ణ ప్రసాద్, జి. ఎల్. బెన్నీ,కొల్లూరు కోటేశ్వరరావు ప్రస్తుత సభ్యులు పి.వి. ఎన్.రాజు, డాక్టర్ ఎం. ఎస్. శాస్త్రి, మధు సూదన శాస్త్రి, డాక్టర్ కె. వీరయ్య— వాసిరెడ్డి వెంకటప్పయ్య, వై. రాజగోపాలరావు, కె.వి. చలపతిరావు, ఇ. వాసుదేవరావు, ఎ. అప్పన్నదొర (ఎం. ఎల్. ఎ.) శ్రీమతి సరోజిని ఆనందా ఆనందారావు. (ఎం. ఎల్. ఎ)

విజయవాడలో కళాకారులకు సన్మానం

విజయవాడ, జూన్ 16: విజయవాడ ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. కళాలయ ప్రాంగణంలో జూన్ 10 సాయంత్రం భాషాసమితి ఆధ్వర్యాన రంగస్థల నటుడు శ్రీ అర్జపల్లి సుబ్బారావు, నవలా రచయిత, శ్రీ హరికిషన్, రేడియో ఆర్టిస్టు శ్రీనండూరి సుబ్బారావులకు శ్రీ జి. ప్రజాపతిరావు అధ్యక్షతన సన్మానం జరిగింది.

శ్రీయుతులు తుర్లపాటి వెంకట కుటుంబరావు, ఇంద్రకంటి శ్రీకాంతశర్మ, పి. రామసంద్రకాశ్యప, పి. వీరాజీ, ప్రభృతులు సన్మానితుల వివిధ రంగాలలో చేసిన కృషిని వివరించారు. సన్మానితులు ఉచితరీతిని కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ కొత్త సుబ్బారావు ముఖ్య అతిథులకు సన్మానం చేశారు.

భాషా సమితి తరపున శ్రీ వెంకట్రావు కృతజ్ఞతలు తెలిపారు.

తర్వాత అరసవల్లి చింతామణి నాటకంలో ఒక ఘట్టం ప్రదర్శించారు. చింతామణిగా శ్రీమతి టి. ఎం. ఆర్. తిలకం, శ్రీహరిగా సినీనటి గంగారత్నం పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో భీమా ఉద్యోగుల ధర్నా

హైదరాబాద్, జూన్ 16 : మాత్రాని కమిటీ నివేదికను రద్దు చేయాలని, అఖిల భారత సాధారణ భీమాల ఉద్యోగుల అసోసియేషన్‌తో చర్చలు జరపాలని, అఖిల భారత కార్యక్రమంలో ఒక భాగంగా జంటనగరాలలోని వివిధ సాధారణ భీమా సంస్థలకు చెందిన సుమారు 300 మంది మొన్న యిక్కడ ధర్నా జరిపారు.

డిస్ట్రిబ్యూటర్లు కావలెను

ఒక పేరొందిన ఉత్పత్తిదారు ప్రజాదరణపొందిన తమ ఆహారవు సరుకులకు ఆంధ్రప్రదేశ్‌లో స్టేట్‌వారు మరియు జిల్లావారు డిస్ట్రిబ్యూటర్లను నియమింప గోరుచున్నారు. ఆసక్తిగలవారు దిగువ అడ్రసుకు వ్రాయండి.

పోస్టుబాక్సు నం. 176, మద్రాసు—1

లక్ష రూపాయలు అంతా మీదే!

తమిళనాడు రాఫిల్

టిక్కెట్లు కొనండి

మీరు రు. **1,00,000** [ఒక్కొక్క సిరీస్‌కు]

గెలవవచ్చును

మొదటి బహుమతి, రెండవ బహుమతి గెలుపునెంబర్లు ముందు వెనుక నెంబర్లకు కన్సొలేషన్ బహుమతులు మరియు అనేక ఆకర్షణీయమైన ఇతర బహుమతులు



57వ డ్రా తేది:
12-7-1973

టిక్కెటు ఖరీదు రు. 1 మాత్రమే

డైరెక్టర్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్, తమిళనాడు ప్రభుత్వం, మద్రాసు—9 వారిచే జారీ చేయబడినది

ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ డైరెక్టర్ ఆఫ్ రాఫిల్, తమిళనాడు, మద్రాసు—2లోనే జరుపవలెను

2 సిరీస్‌కు లాటరీ జారీ చేయబడును.

మీ ఒళ్లు నొప్పులు అన్నీ మటుమాయమవుతాయి ఒకే ఒక సారిడన్‌తో



ఒకే ఒక సారిడన్
నొప్పిని పోగొట్టును,
పేద దేర్చును,
నవోత్సాహమును
కలిగించును

రోష్ వారి ఒక నాణ్యమైన తయారీ

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్

వాటాదార్ల నలభై తొమ్మిదవ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఛైర్మను శ్రీ కె. గోపాలరావుగారి ప్రసంగం:

హైదరాబాదు, 1973, జూన్ 16:

మహాశయులారా:

మన బ్యాంకు నలభై తొమ్మిదవ వార్షిక సమావేశానికి విచ్చేసిన మీ అందరికు హృదయపూర్వకంగా స్వాగతం చెబుతున్నాను. నేడు జరుగుతున్న ఈ సమావేశానికి ప్రత్యేక ప్రాధాన్యత వున్నది. ఎందుచేతనంటే హైదరాబాదులో స్వంత భవనానికి బ్యాంకు కేంద్ర కార్యాలయం తరలించిన తరువాత వాటాదార్ల సమావేశం ఇక్కడ జరగడం ఇదే మొదటి. ఈ మార్పువల్ల కొందరు పాత మిత్రులు ఈ సమావేశానికి హాజరు కాలేరు. అయితే క్రొత్త మిత్రులను చూసే అవకాశం కలిగింది.

2. 1972 డిసెంబరు 31 తో అంతమైన సంవత్సరానికి ఆడిట్ చేసిన లెక్కలు, డైరెక్టర్ల నివేదిక మీకు అందజేయడం జరిగింది. బ్యాంకు గత సంవత్సరాలలో సాధించిన పురోగమనం నేను కాపాడుకుంటూ 10 శాతం డివిడెండు ప్రతిపాదించ గలిగినందని మీరు గుర్తించగలరు. బ్యాంకు వాటాలపై ఇంత ఎక్కువ డివిడెండు మును పెన్నడూ చెల్లించలేదు.

3. ఆర్థికపరంగా 1972 మన దేశానికి గడ్డు సంవత్సరమని చెప్పాలి. బంగ్లాదేశ్ లోని సంఘటనలు, పాకిస్థాన్ తో ఏర్పడిన సైనిక సంఘర్షణ ఫలితంగా ప్రపంచ సమాజ దృష్టిలో మన దేశ ప్రతిష్ఠ ఎంతగానో పెరిగింది. అయితే ఆర్థికంగాను, సాంఘికంగాను కూడా గని మనదేశంపైన ఎక్కువ ప్రభావం చూపాయి. ఇందుకుతోడు వర్షాభావ పరిస్థితి ఏర్పడింది. వీటినిబట్టి ఆహారం విషయంలో దేశం ఇంకా స్వయం సమృద్ధిని సాధించలేదని, స్వాయత్తమైన వికాసక్రమం మనకింకా సమకూరలేదని స్పష్టమౌతున్నది. దేశ ఆర్థికవ్యవస్థ ప్రకృతి పరిస్థితులపైన ఇంకా ఎంతగా ఆధారపడి వున్నదో గత సంవత్సరంలోని పరిణామాలు చూపుతున్నాయి. వచ్చే రెండేళ్లలోను వర్షాలు బాగా కురవాలి. జాతియావత్తు గట్టికృషిసల్పాలి. కేంద్రంలోను, రాష్ట్రాలలోను ప్రభుత్వ సారథ్యం వహించినవారు మంచి రాజనీతిజ్ఞత ప్రదర్శించాలి. అప్పుడు దేశపరిస్థితులు చక్కబడి, సరియైన అభివృద్ధికి దోహదం చేయగలుగుతుంది.

బ్యాంకింగు కమీషను నివేదిక

4. బ్యాంకింగ్ కమీషను నివేదిక గత సంవత్సరం ప్రచురించబడింది. మనదేశ వాణిజ్య బ్యాంకింగ్ చరిత్రలో ఇది మైలురాయి వంటిది. బ్యాంకింగుకు సంబంధించిన ప్రతి అంశంగురించి కమీషను సాకల్యంగా పరిశీలించి సమగ్రమైన నివేదిక సమర్పించింది. భారత ప్రభుత్వం, రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ నివేదికను పరిశీలిస్తున్నాయి. ఈ నివేదికను ఆధారంచేసుకుని మన దేశ అవసరాలకు అనుగుణమైన రీతిలో అభివృద్ధికి తగు సాధనంగా వాణిజ్య బ్యాంకింగు వ్యవస్థ స్వరూపంలో ముఖ్యమైన మార్పులు రాగలవని నేను భావిస్తున్నాను.

సంవత్సర సమీక్ష

5. 1972 సంవత్సరంలో దేశ సామాన్య ఆర్థిక వాతావరణం అంత అనుకూలంగాలేదు. మన బ్యాంకులో సిబ్బంది సంబంధాలు కూడా సంతృప్తికరంగా లేవు. వీటిగురించి తరువాత వివరిస్తాను. ఇట్టి పరిస్థితులలో సహితం 1972 లో మన బ్యాంకు మంచి ఫలితాలు సాధించగలిగింది. సమీక్షా సంవత్సరంలో బ్యాంకు 40 బ్రాంచిలను తెరచింది. ఎక్స్‌టెన్షను కౌంటర్లు కాక సంవత్సరాంతానికి, పనిచేస్తున్న బ్రాంచీల సంఖ్య 279కి చేరుకున్నది. డిపాజిట్లు రూ. 79.91 కోట్ల నుంచి రూ. 109.50 కోట్లకు పెరిగింది. బ్యాంకింగు పరిశ్రమ మొత్తం మీద డిపాజిట్ల పెరుగుదల 17.40 శాతం మాత్రమే వుండగా మన బ్యాంకు 37.03 శాతంమేరకు డిపాజిట్ల పెరుగుదల సాధించగలిగింది. అదే విధంగా మన బ్యాంకు అడ్వాన్సులు రూ. 52.48 కోట్లనుంచి రూ. 68.51 కోట్లకు పెరిగాయి. ఈ పెరుగుదల శాతం 30.54 కాగా బ్యాంకింగు పరిశ్రమ మొత్తంమీద ఇందుకు సంబంధించిన పెరుగుదల 6.86 శాతం మాత్రమే. 1972 లో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీలలో మన బ్యాంకు పెట్టుబడులు రూ. 7.72 కోట్లు పెరిగాయి. లాభాలుకూడా రూ. 12.21 లక్షలనుంచి రూ. 16.11 లక్షలకు పెరిగాయి.

గడచిన అయిదేళ్ళు

6. బ్యాంకు స్వర్ణోత్సవ సంవత్సరంలో ప్రవేశిస్తున్నది. ఇదే సందర్భంలో బ్యాంక్ సామాజిక నియంత్రణ క్రిందికి వచ్చి ఐదు సంవత్సరాలు పూర్తి అయింది. ఈ సామాజిక నియంత్రణ పద్ధతి ననుసరించి మన బ్యాంక్ కు పూర్తికాలం పనిచేసే ఛైర్మను, ప్రధాన కార్యనిర్వాహకాధికారి నియమితులయ్యారు. ఈ అయిదేళ్ళ కాలంలో బ్యాంక్ సాధించిన ఫలితాలను గూర్చి సమీక్షిస్తూ, ఆ వెనుకటి అయిదేళ్ళలో బ్యాంకు సాధించిన ఫలితాలతో వీటిని పోల్చిచూడడం ఈ సందర్భంలో సముచితం కాగలదు.

7. 1968 నుంచి 1972 వరకుగల అయిదు సంవత్సరాల కాలంలో మన బ్యాంకు 164 బ్రాంచీలు తెరిచింది. ఇందులో ఆంధ్రప్రదేశ్ లో తెరచినవి 152. కాగా 1963–67 సంవత్సరాలమధ్య బ్యాంకు తెరచిన బ్రాంచీలు 40. మాత్రమే. గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటైనవి ఎక్కువ బ్రాంచీలు. దీనివల్ల అభివృద్ధి కార్యక్రమంలో బ్యాంకు జరియవ్వటానికి సాధనంగా ఉపయోగించేందుకు ఆంధ్రప్రదేశ్ లోని అధిక సంఖ్యాక ప్రజలకు సేవ చేసేందుకు ఆ కాలం యేర్పడుతుంది. ఈ కాలంలో అనుకున్నన్ని బ్రాంచీలను నెలకొల్పడానికి సాధ్యపడలేదు. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల మధ్య ఏర్పడిన ఉద్రిక్తత యిందుకు కొంత కారణం. సిబ్బంది కొరతకూడా కొంతవరకు కారణమని చెప్పాలి. హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలలో గడచిన 5 సంవత్సరాలలో క్రొత్తగా 14 బ్రాంచీలు ఏర్పాటయ్యాయి. వీటితో బ్రాంచిసంఖ్య 6 నుంచి 20 కి పెరిగింది.

క్రొత్త నడుపాయాలు

8. ప్రజలలో బ్యాంకింగు అలవాటు పెంపొందించి సమాజంలో అన్నివర్గాలవారికి సేవచేయడం కోసం క్లస్టరు బ్రాంచీలు, ఒక ప్రత్యేక వుడే బ్రాంచిలు, గ్రామాభ్యుదయ క్షేత్రాలలో బ్రాంచీలు విద్యాసంస్థలలో బ్రాంచీలు మొదలైన విధంగా బ్రాంచి విస్తరణ విషయంలో బ్యాంకు పెక్కు నూతన పద్ధతులను అవలంబిస్తున్న సంగతి మీకు తెలిసినదే. ఇందులో కొన్ని పద్ధతులు నిర్దిష్టస్వరూపం సంతరించుకుంటున్నాయి. రానున్న సంవత్సరాలలో ఈ పద్ధతులను మరింత విస్తృతంగా అమలు పరచి ఎక్కువ ప్రయోజనం పొందడానికి సాధ్యంకాగలదు. ఇప్పుడుగాని ముమ్ముందుగాని ఖాతాదార్లు మన బ్యాంకుద్వారా సదుపాయం పొందటానికి 5 మైళ్ళకంటే ఎక్కువ దూరం పోనవసరం లేకుండా సాధ్యమైనంత త్వరలో బ్యాంకు ఆంధ్రప్రదేశ్ అంతటా విస్తృతం కావాలన్నదే మన ఆకాంక్ష.

క్లస్టరు బ్రాంచీలు

9. క్లస్టరు బ్రాంచీల విషయంలో మన బ్యాంకే అగ్రగామి. డిపాజిట్ల సేకరణకు, బ్యాంకింగు సదుపాయాలను మారుమూల గ్రామాలకు సహితం సమకూర్చడానికిగాను, గ్రామీణ ప్రాంతాలలో పెక్కు బ్రాంచీలను ఏర్పాటుచేసే విషయమై బ్యాంకింగు పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యకు క్లస్టరు బ్రాంచీలు ఉత్తమ పరిష్కారమని ఇంతవరకు పొందిన అనుభవాన్నిబట్టి నేను భావిస్తున్నాను. గ్రామాలలో పరిమితమైనవే అయినా రావలసిన బ్యాంకింగు సదుపాయాలను తక్కువ వ్యయంతోను, తక్కువ సిబ్బందితోను సమకూర్చడానికి ఈ పద్ధతి వీలుకల్పిస్తుంది. ఈ పద్ధతిద్వారా అభివృద్ధి అవకాశాలున్న గ్రామాలను తెలుసుకొని అక్కడ తగు దోహదం చేయవచ్చును. క్రమేణా అక్కడ అవసరాలకు తగ్గ బ్రాంచిని ఏర్పాటుచేసి క్లస్టరుకు మరికొన్ని గ్రామాలను చేర్చవచ్చును.

డిపాజిట్లు

10. 1968–1972 మధ్యకాలంలో బ్యాంకు డిపాజిట్లు రూ. 39.69 కోట్ల నుంచి రూ. 109.50 కోట్లకు చేరుకున్నాయి. అంటే 69.81 కోట్ల రూపాయలు పెరిగాయన్నమాట. కాగా 1963 నుంచి 1967 వరకుగల అయిదు సంవత్సరాల కాలంలో డిపాజిట్ల పెరుగుదల రూ. 21.51 కోట్లు. గత అయిదేళ్ల డిపాజిట్ల సేకరణ నిమిత్తం మన బ్యాంకు క్రొత్త పథకాలు ఎన్నో ప్రవేశపెట్టింది. వాటిలో ముఖ్యంగా పేర్కొనదగినది పిల్లల బ్యాంకు పథకం. ఈ పథకంలో పిల్లలు వారి ద్వారా తల్లిదండ్రులు మిక్కిలి ఆసక్తి ప్రదర్శిస్తున్నారు. ఇప్పుడున్న పథకాలను పూర్తిగా వినియోగించుకోవడంద్వారాను, క్రొత్తవాటిని రూపొందించడంద్వారాను డిపాజిట్లను ఇంకా ఎక్కువగా సేకరించేందుకు చాలా అవకాశమున్నది.

అడ్వాన్సులు

11. 1968 ప్రారంభం నాటికి బ్యాంకు అడ్వాన్సులు రూ. 27.29 కోట్ల మేరకు వుండేవి. అవి 1972 అంతం నాటికి రూ. 68.51 కోట్లకు పెరిగాయి. కాగా 1963 నుంచి 1967 వరకు గల 5 సంవత్సరాల కాలంలో అడ్వాన్సులు రూ. 10.25 కోట్ల నుంచి రూ. 27.29 కోట్లకు పెరిగాయి. గడచిన 3 సంవత్సరాలలోను బ్యాంకింగ్ పరిశ్రమలో అడ్వాన్సుల పెరుగుదల ఒకేతీరుగా లేదు. మన బ్యాంకులో అడ్వాన్సుల పెరుగుదల 1970 లో రూ. 10.82 కోట్లు, 1971లో రూ. 6.21 కోట్లు, 1972లో రూ. 16.03 కోట్లు.

12. సాధ్యమైనంత ఎక్కువమంది వ్యక్తులకు గరిష్ఠ సహాయం అందచేసేందుకు బ్యాంకు కృషి చేస్తున్నది. వివిధ రకాల అడ్వాన్సులు ప్రవేశపెట్టడానికి, రుణాలిచ్చే సందర్భంలో ప్రమాణాలు తగ్గకుండా చూడడానికి కూడా బ్యాంకు గట్టి ప్రయత్నం చేస్తున్నది. రుణాలిచ్చేటప్పుడు ప్రథమ విషయంలో అర్థికంగా నిలద్రొక్కుకునేశక్తికి, సాంకేతికంగా సాధ్యాసాధ్యతలకు; నిధుల అంతిమ వినియోగానికి సంబంధించి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడుతున్నది.

బలహీన వర్గాలకు సహాయం

13. బ్యాంకుల కోసం నిర్దేశించిన సామాజిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రాధాన్యత చూపవలసిన రంగాలకు, సమాజంలోని బలహీన వర్గాలకు ఎక్కువ అడ్వాన్సులు ఇవ్వడానికి మన బ్యాంకు అన్ని విధాలా యత్నిస్తున్నది. 1972 సంవత్సరాంతానికి ప్రత్యక్ష పరోక్ష అడ్వాన్సులు కలుపుకొని వ్యవసాయ రంగానికి ఇచ్చిన మొత్తం అడ్వాన్సులు రూ. 10.49 కోట్లు. ఇందులో ప్రత్యక్ష అడ్వాన్సులు రూ. 9.51 కోట్ల మేరకు వున్నాయి. ఈ అడ్వాన్సులు దాదాపు 80,000 మందికి లభించాయి. సగటున ఒక్కొక్క రైతుకు సుమారు రూ. 1,200 మొత్తం అందింది.

14. బ్యాంకులపై సామాజిక నియంత్రణ వచ్చింది. పిమ్మట 14 పెద్ద బ్యాంకుల జాతీయం చేయడం జరిగింది. వ్యవసాయం, కార్మిక పరిశ్రమలు, ఇతర బలహీన వర్గాలకు ఆర్థిక సహాయం చేసేందుకు పూర్తిగా ఉద్యమించింది. మన బ్యాంకు కూడా ప్రతి అడుగు ముందుగా వేస్తూ ఈ రంగాలకు ప్రాధాన్యం ఇచ్చింది. ప్రాంత అభివృద్ధి పథకాలను రూపొందించుకున్నాం. ఇంతవరకూ ఉన్న అనుభవాన్ని పురస్కరించుకొని మన బ్యాంకు ఇతర బ్యాంకులతో పాటు, వ్యవసాయ కార్యకలాపాలకు రుణాలిచ్చే విషయంలో ప్రాంతం వారీ విధానం అవలంబించేందుకు నిర్ణయించింది. దీనివల్ల మనకు వున్న సిబ్బందిని, కార్యక్రమాలను పరిమిత ప్రాంతాలలో వినియోగించడానికి వీలు పడుతుంది. ఈ ప్రాంతాలలో సిబ్బందిని, కార్యక్రమాలను అధికం చేసుకున్న తరువాత, వ్యవసాయం కోసం రుణాలిచ్చేందుకు ఇతర ప్రాంతాలను స్వీకరించవచ్చును. మన బ్యాంకు కాకినాడలో సమగ్ర వ్యవసాయాభివృద్ధి పథకాన్ని ఏర్పరచింది. ముమ్ముందు ఇట్టి పథకాలను విస్తరించే సంకల్పం వున్నది.

15. ఈ సందర్భంలో ఒక సంగతి ప్రస్తావించదలచాను. రూ. 5000 వరకు రుణాలు తీసుకున్న వ్యవసాయదార్ల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు రద్దు పరచి వ్యవసాయదార్లకు, బ్యాంకులకు ఎంతో తోడ్పడిన వారయ్యారు. ఇది వ్యవసాయదార్లకు సహాయకరంగా వుంటుంది. మన బ్యాంకు సాగుచేస్తున్న రైతులకు వ్యవసాయ కార్యకలాపాలకు రుణాలిచ్చే విషయంలో రిజర్వు బ్యాంకు రూపొందించిన పద్ధతిలో గట్టి కృషి జరిగింది. వ్యవసాయ కార్యకలాపాలకు రుణాలిచ్చే బ్యాంకులు ఎదుర్కొంటున్న వ్యయాలకు తగిన శాసనాన్ని రూపొందించే నిమిత్తం ఏర్పాటైన కమిటీ సిఫారసులను అమలు పరచాలని కోరుతున్నాను. ఈ విషయంలో మన రాష్ట్ర ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

16. ఇది వరలో నేను చెప్పినట్లు, మన బ్యాంకు చిన్నతరహా పరిశ్రమల రంగంలో మున్ముందు వుంటూ, వ్యవసాయరంగంతోపాటు, ప్రాధాన్యత ఇవ్వవలసిన ఇతర రంగాలలో సహా ప్రభుత్వం రూపొందించిన అన్ని పథకాలలో పాల్గొంటున్నది. లీడ్ బ్యాంకు పథకం అమలులో భాగంగా ప్రముఖ పాత్ర వహించవలసిన రంగం నుంచి ఎంచుకున్న రెండు జిల్లాలలో మన బ్యాంకు ముఖ్య పాత్ర వహిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ లో 6 జిల్లాలకు మనది లీడ్ బ్యాంకు. మన బ్యాంకు ప్రధాన సహకార సంఘాలకు, సన్నకారు రైతులకు ద్రవ్యం సమకూరుస్తున్నది. శ్రీకాకుళం, గుంటూరు జిల్లాలలో సన్నకారు రైతుల అభివృద్ధి ఏజెన్సీ పథకం క్రిందను, విశాఖపట్నం జిల్లాలో చిన్నకారు రైతులు, వ్యవసాయ కార్మికుల పథకం క్రిందను ఇది అందుతున్నది. అభివృద్ధి ఏజెన్సీ పథకం క్రింద మన బ్యాంకు జిల్లాలో ఆదివాసీ ప్రజలకు ద్రవ్యం సమకూరుస్తున్నది. అంతర్జాతీయ అభివృద్ధి ఏజెన్సీ పథకం క్రింద అగ్రికల్చరల్ రీఫైనాన్సు కార్పొరేషను సహాయంతో మన బ్యాంకు మిర్యాలగూడ, గన్నవరం, పిఠాపురం, సామర్లకోట లలో చిన్న తరహా పరిశ్రమలకు నిధులు అందిస్తున్నది. మన బ్యాంకు లీడ్ బ్యాంకుగా వున్న జిల్లాలలో పెక్కు అభివృద్ధి పథకాలు కూడా చేపట్టింది. మన బ్యాంక్ ఈ పథకాలన్నింటిని తగు ముందు జాగ్రత్తతోను, సమర్థ నిర్వహణతోను అనుగుణమైన రీతిలో చేపట్టింది. ఈ క్రొత్త రకం అడ్వాన్సుల విషయంలో మన అనుభవం మొత్తం మీద సంతృప్తికరంగా వున్నట్లు తెలియ చేయడానికి సంతోషిస్తున్నాను. అనావృష్టి పరిస్థితులు వున్నప్పటికీ వ్యవసాయ రుణాల తిరిగి చెల్లింపు చాలా సంతృప్తికరంగా వున్నది.

17. సమీక్షా సంవత్సరాంతం నాటికి లఘు పరిశ్రమల యూనిట్లకు మన బ్యాంకు రూ. 9.07 కోట్ల మేరకు ద్రవ్యం సమకూర్చింది. వెనుకటి రెండు సంవత్సరాలలోను ఈ రంగానికి రుణాలిచ్చే పద్ధతిలో కొంత మార్పువచ్చింది. ఇదివరకు మన బ్యాంకు ఎక్కువగా బియ్యం మరలు, నూనె మిల్లుల యూనిట్లు వంటి సంప్రదాయ పరిశ్రమలలోవుండే లఘు పరిశ్రమలకు ద్రవ్యం సమకూర్చేది. ఇప్పుడు మన బ్యాంకు సంప్రదాయ పరిశ్రమలతోపాటు వైద్య పరికరాలు, ఇంజనీరింగు యూనిట్లు, ప్లాస్టిక్ యూనిట్లు, రసాయనిక యూనిట్లు, ఆధునిక ఎలక్ట్రానిక్ యూనిట్లు స్థాపిస్తున్నవారికి కూడా రుణాలిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన శిక్షణ అభివృద్ధి కార్యక్రమం క్రింద, ఇంజనీరింగు పట్టభద్రులకు పెక్కుమందికి క్రొత్త కోర్సులు, స్వయంఉపాధి కల్పించుకున్నవారికి ద్రవ్యం సమకూరుస్తున్నది. 1972 చివరి నాటికి మనం దాదాపు 300 మంది స్వయం ఉపాధి కల్పించుకున్న వ్యక్తులకు రుణాలిచ్చాం. మన బ్రాంచీల పెక్కు చోట్ల చిన్నతరహా చిల్లర వర్తకులకు కూడా చాలామందికి మనం ద్రవ్యం సమకూరుస్తున్నాం.

18. సమీక్షా సంవత్సరంలో మనదేశం నుంచి జరిగే ఎగుమతుల విషయంలో మన బ్యాంకు రుణాలను ఎక్కువ చేసింది.

19. ప్రాధాన్యత గల రంగాలకు, ఉపేక్షింపబడిన రంగాలకు, చిల్లరవర్తకులకు 1972 చివరినాటికి మన బ్యాంకు ఇచ్చిన అడ్వాన్సులు రూ. 12.47 కోట్లు. బ్యాంకుమొత్తం అడ్వాన్సులలో ఇది 32.8 శాతం.

పెట్టుబడులు

20. 1970–1972 మధ్య మన బ్యాంకు పెట్టుబడులు రూ. 30.44 కోట్ల నుంచి రూ. 38.19 కోట్లకు, అంటే రూ. 7.75 కోట్లు పెరిగాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లోను, మన బ్యాంకు ప్రచారంలోకి వచ్చిన ఇతర రాష్ట్రాలలోను విద్యుచ్ఛక్తి బోర్డులు, స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్లు, సహకార భూమి అభివృద్ధి బ్యాంకులు మున్నగు వివిధ విత్త సంస్థలు, కార్పొరేషన్లు, సేవలందించే వారికి, బాండ్లకు చేయూతనిచ్చే విధానాన్ని మన బ్యాంకు కొనసాగించింది.

21. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధి కార్యక్రమంలో ప్రముఖపాత్ర వహిస్తూ, ప్రభుత్వానికి, ప్రజలకు ఎంతో సహకారంగా వుండటానికి మన బ్యాంకు కృషి చేస్తున్నట్లు దీనిని బట్టి విదితమవుతుంది.

సిబ్బంది

22. సమాజంయొక్క అవసరాలకు తగినట్లు బ్యాంకింగు పరిశ్రమ త్వరితంగా అభివృద్ధి చెంది విస్తరించ చేయడానికి తగు సంఖ్యలో శిక్షణ పొందిన సమర్థులైన సిబ్బంది కావలసి వున్నది. ఇది పెద్ద ఆటంకంగా పరిణమించింది. ఆంధ్రప్రదేశ్ లోను, ఇతర చోట్లలోను గత 5 సంవత్సరాలలో శీఘ్రంగా విస్తరించడానికి దీనివల్లనే వీలు కాలేదు. ముమ్ముందు ఇట్టి ఆటంకాలు రాకుండా చూడడం కోసం గడచిన అయిదేళ్ళలో మన బోర్డు అనేక చర్యలు తీసుకున్నది. గుమాస్తా సిబ్బందిని ప్రతిభ ప్రాతిపదికగా ఎంచుకుని, నియమించడం జరుగుతున్నది. స్వతంత్రమైన వేరే సంస్థ నిర్వహించే లిఖిత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థుల ఎంపిక జరుగుతుంది. పరీక్ష జరిగిన తరువాత అభ్యర్థులను బ్యాంకుకు చెందిన ఇద్దరు ముగ్గురు సీనియరు అధికార్లు ఇంటర్వ్యూ చేస్తారు. ఖాతాదార్లకు దక్షతతో సేవ చేయడానికి కట్టు నిట్టమైన ఇట్టి నిర్ణయ విధానం అవసరం.

బ్యాంకులు ముమ్ముందు కావలసిన అధికార్లలో ఎక్కువ మందిని గుమాస్తా సిబ్బంది నుంచే ఎంపిక చేసుకోవలసివుంటుంది. అందుచేత ఇట్టి అధికార్లను ఎంపికచేసుకోవడానికి కూడా ఇట్టి విధానం ఆవశ్యకమవుతుంది.

23. ఇటీవలవరకు అమలులో వున్న ప్రమోషను పద్ధతి కూడా మన బ్యాంకుకు ప్రత్యేకమైన ఆటంకంగావుండేది. ఈ పద్ధతి ప్రకారం బ్యాంకు అధికార్లలో ఎక్కువ మందిని గుమాస్తా సిబ్బంది నుంచి ఎంపికచేయవలసి వచ్చేది. పైగా వారిలో అధిక భాగం పట్టభద్రులు కానివారు. ప్రమోషన్లలో 88 శాతం తప్పకుండా సీనియారిటీ ప్రకారం జరగాలి. ఈ ప్రమోషను పద్ధతి సంస్థకుగాని, సిబ్బందికిగాని శ్రేయస్కరం కాదు. ఈ పద్ధతి వల్ల సంస్థ ఎంతో శక్తిని పోగొట్టుకున్నది. అదృష్టవశాత్తు ఇప్పుడీ పద్ధతి తొలగిపోయింది. ఆఫీసర్సు స్టాఫ్ యూనియన్ సాహసోపేతమైన నేతృత్వం, దూరదృష్టి, బాధ్యత ప్రదర్శించింది. సంస్థ శ్రేయస్సుకోసం సరియైన ప్రమోషను ఒప్పందం కుదుర్చుకున్నది. యాజమాన్యం, బ్యాంకు పాలకవర్గం ఈ ఒప్పందాన్ని సక్రమంగా అమలు పరచి — సమర్థులైన సిబ్బంది నుంచి ఉత్సాహం, దక్షత గల అధికార్లను ఎంపికచేయగలరు. తద్వారా రానున్న సంవత్సరాలలో బ్యాంకు త్వరితగతిని అభివృద్ధి చెందుతుంది. అర్హులైన ఎందరో యువకులకు ప్రమోషను అవకాశాలు ఏర్పడతాయి.

శిక్షణ

24. సిబ్బంది విషయంలో వున్న వివిధమైన చిక్కులను తొలగించడానికి ఒకే ఒక మార్గం దీర్ఘకాలిక విధానంగా అన్ని తరగతుల సిబ్బందికి శిక్షణ సదుపాయాలు సమకూర్చడం. వివిధ అంశాలలో సిబ్బందికి కావలసిన నైపుణ్యం సంక్లిష్టమై సద్యోన్నతి నిరంతరంగా మార్పు చెందుతున్నది. అట్టి నైపుణ్యం వారికి కలుగ చేయాలంటే వారికి ఎప్పటికప్పుడు శిక్షణ, పునశ్చరణ కోర్సులు ఏర్పాటు చేయడం అవసరం. దీనిని గుర్తించి మన బ్యాంకు డైరెక్టర్ల బోర్డు శ్రీ ఎ. హెచ్. శ్రీనివాసన్ గారిని శిక్షణ, ప్రణాళిక, అభివృద్ధి కార్యక్రమాల సలహాదారుగా నియమించింది. శ్రీ శ్రీనివాసన్ గారు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో పెద్ద అధికారిగా పనిచేసి పదవీ విరమణ గావించారు. ఇటీవలవరకు ఆయన హైదరాబాదులోని ఆ బ్యాంకుకు చెందిన సిబ్బంది శిక్షణ కళాశాలకు ప్రిన్సిపాలుగా వున్నారు. అందుచేత శిక్షణకు సంబంధించి బ్యాంకు అవసరాలు ఆయనకు పూర్తిగా తెలుసును. ఇట్టి శిక్షణ విషయంలో ఆధునిక విధానాలు కూడా ఆయనకు బాగా తెలిసినట్టివే. గుమాస్తా సిబ్బంది, క్రొత్తవారికి, ఇప్పుడున్న వారికి కూడా శిక్షణ ఇచ్చే నిమిత్తం సిబ్బంది శిక్షణ కళాశాలను, వివిధ స్థాయిలలో అధికార్లకు శిక్షణ ఇవ్వడానికి ఉన్నత శిక్షణ కళాశాలను బ్యాంకు త్వరలో ఏర్పాటుచేయగలదు.

పునర్వ్యవస్థీకరణ

25. మన బ్యాంకు ఎంతో అభివృద్ధి చెందింది. బ్యాంకు పరిపాలన క్రొత్త సమస్యలు, అవసరాలలోనికి ఏర్పడ్డాయి. విస్తరణ శీఘ్రతరంగా జరుగుతున్నది. ఇట్టి పరిస్థితిలో బ్యాంకు పరిపాలనను వికేంద్రీకరించడం అవసరమయింది. బ్యాంకు వ్యవస్థా స్వరూపంలో మార్పులు తేవడం కూడా అవసరమయింది. ఈ ఉద్దేశంతోనే ప్రాంతీయ కార్యాలయాలు ఏర్పాటు అయ్యాయి. ఇవి ప్రాంతీయ మేనేజర్ల క్రింద పనిచేస్తాయి. ఈ ప్రాంతీయ కార్యాలయాలను అనుసరించి ప్రధాన కార్యాలయాలుగా కూడా అభివృద్ధి చేయాలనే సంకల్పం వున్నది. అనుమతి క్రమాలు, వ్యవసాయం, ప్రణాళిక, అభివృద్ధి కార్యక్రమాలకు రుణాలివ్వడం, సిబ్బంది, తనిఖీ మున్నగు విషయాలలో ప్రాంతీయ మేనేజర్లకు తోడ్పాటు అందజేయబడుతుంది. వారికి తగిన అధికారాలు కూడా ఇవ్వబడతాయి. దీనివల్ల ఖాతాదార్లకు సత్వరం సదుపాయాలు కలుగ చేయడానికి, ఆయా ప్రాంతాలలో వున్న బ్రాంచీలను బాగా పర్యవేక్షించడానికి వీలు చేకూరుతుంది. ఇందుకు సంబంధించిన పని ప్రారంభం అయింది. ఇది మరింత వేగంతో కొనసాగగలదు. కేంద్ర కార్యాలయంలో గల సిబ్బంది వ్యవస్థను తదనుగుణంగా తీర్చి దిద్దడానికి, కార్యవిధానాన్ని ఆధునిక పరచడానికి సలహాదారు సహాయంతో ఇతర చర్యలు తీసుకోబడుతున్నాయి. వీటివల్ల కార్యక్రమాల విస్తరణ వైవిధ్యకరణ ఫలితంగా ఏర్పడే పని పెరుగుదలను తట్టుకోవడానికి, ముమ్ముందు వచ్చే అవసరాలను తీర్చడానికిగాను వ్యవస్థ తగు కార్యదక్షతను ఒనకూర్చుకుంటుంది.

సిబ్బంది సంబంధాలు

26. 1972 ప్రథమార్థంలో దురదృష్ట వశాత్తు బ్యాంకు 73 రోజులపాటు జరిగిన సమ్మెను ఎదుర్కొనవలసి వచ్చిన సంగతి గురించి ఇదివరలో ప్రస్తావించి వున్నాను. ఈ సమ్మె కారణంగా బ్యాంకు ఖాతాదార్లు ఎన్నో ఇబ్బందులకు గురి అయ్యారు. బ్యాంకు ప్రతిష్ఠ కూడా చాలా కుంటుబడింది. సమ్మె ముగిసిన వెంటనే పంపిన సర్క్యులరులో నేను చెప్పినట్లు ఇది కుటుంబంలో వచ్చిన వివాదం వంటిది. కాబట్టి యిప్పుడికి ఎట్టి స్పర్థలకు గాని తావులేదు. తిరిగి మామూలు సంబంధాలు ఏర్పర్చుకొనుటకు తోడ్పడడానికి సంతోషిస్తున్నాను. సిబ్బందిలో అన్ని తరగతులవారు బ్యాంకు ఖాతాదార్ల సేవలో నిమగ్నులు కావడం ముఖ్యం. మన బ్యాంకు వంటి సేవా సంస్థలకు ఇదే అత్యంత ప్రధానమైంది.

27. ఈ సందర్భంలో నేనొక సూచన చేయ దలుస్తున్నాను. విద్యాధికులైన యువతీ యువకులు ఎక్కువగా పనిచేస్తున్న బ్యాంకింగు పరిశ్రమలో పారిశ్రామిక సంబంధాలు పరిణత స్థాయి చేరుకున్నాయని నేను భావిస్తున్నాను. అందుచేత ఒక వర్గంవారు హక్కులను మాత్రమే కలిగివుండి వారికి బాధ్యతలు లేని స్థితి సమర్థనీయం కాదని, యాజమాన్యం ఉద్యోగులు ఇరువురూ గుర్తించడం అవసరం. ప్రస్తుతం బ్యాంకింగు పరిశ్రమ అధిక వ్యయ భారంతో కూడుకొన్న పరిశ్రమగా వున్నది. బ్యాంకింగు త్వరితగతిని అభివృద్ధి కావడం ఈనాడు ఎంతో ఆవశ్యకం కాని ఈ అధిక వ్యయ భారం అట్టి అభివృద్ధికి ఆటంకం అవుతున్నది. యాజమాన్యం, అధికారులు, ఉద్యోగులు అందరూ కలసి సహాయోచితంగా పరిశ్రమలో ఉత్పత్తిని ఇనుమడింప చేయడం అత్యవసరం. అధిక వ్యయభారానికిది ప్రతిగా వుంటుంది. అప్పుడు సత్వర అభివృద్ధి కార్యక్రమంలో బ్యాంకింగు సదుపాయాలు నిజమైన సాధనంగా ఉపయోగపడతాయి. ఈ సదుపాయాలను దేశంలోని మారుమూల గ్రామాలకు కూడా తీసుకుపోవడానికి వీలు చేకూరుతుంది.

కృతజ్ఞతలు

28. వ్యక్తిగత విషయం ఒకటి పేర్కొనదలుస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మన బ్యాంకుకు ఎంతో సహాయపడుతున్నది. వెనుకటి సంవత్సరాలలో మాదిరే సమీక్షా సంవత్సరంలో కూడా బ్యాంకు ఎదుర్కొన్న వివిధ సమస్యలను గురించి నేను తెలియపరచినప్పుడు ప్రభుత్వం వాటిని ఎంతో సానుభూతితో పరిశీలించింది. అందుకు ప్రభుత్వానికి నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. నేను ఛైర్మనుగా వున్న కడచిన అయిదు సంవత్సరాలలోను అత్యంత సహాయ సహకారాలు అందజేసి ఎన్నో సలహాలు ఇచ్చిన రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా వారికి నా ప్రత్యేక ధన్యవాదాలు.

మన బ్యాంకుకు ప్రత్యేకమైన కొన్ని సమస్యలున్నాయి. ఇట్టి పరిస్థితిలో రిజర్వు బ్యాంకు అధికార్లు ప్రతి స్థాయిలోను నాకు ఎప్పటికప్పుడు తగు సూచనలు, సహాయం అందివ్వకపోయినట్లయితే మన బ్యాంకు దైనందిన కార్యకలాపాల నిర్వహణ కష్టమయ్యేదనడంలో అతిశయోక్తి లేదు.

29. సమీక్షా సంవత్సరంలోను, ఆ వెనుకటి సంవత్సరాలలోను మన బ్యాంకు గణనీయమైన ప్రగతి సాధించింది. మన బ్యాంకు సిబ్బందిలో అన్ని తరగతులవారు చూపిన సుహృద్భావం, సహకారం, కార్యనిరతి ఈ ప్రగతికి కారణం. వారందరికి నా కృతజ్ఞతలు. వారితో కలసి పనిచేయడం నాకెంతో ఆనందదాయకంగా వున్నది. సిబ్బందిలో ప్రతి ఒక్కరికి కొన్ని యిబ్బందులు ఎదురవుతున్న సంగతి నాకు తెలుసును. దేశ ఆర్థిక వ్యవస్థను పెంపొందించే కార్యక్రమంలో నిమగ్నమైన తరం యిట్టి యిబ్బందులను ఎదుర్కోవడం అనివార్యం అవుతుంది. ఈ తరంవాటి దేశస్థులు శ్రమకు లోనుకాక తప్పదని ఒక మహనీయుడన్న మాటలు ఈ సందర్భంలో గుర్తుకు వస్తున్నాయి. ఆంధ్రా బ్యాంకులో పనిచేస్తున్న మనకు కూడా ఇది వర్తిస్తుంది.

30. నా ప్రసంగాన్ని ముగించే ముందు, నా కర్తవ్య నిర్వహణలో సహాయపడిన, మార్గనాయకులైన బోర్డులోని నా సహచరులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు అందజేస్తున్నాను. బ్యాంకు అభ్యున్నతి కోసం శ్రద్ధాసక్తులతో నిర్విరామంగా కృషిచేసిన కార్యదక్షులైన మన బ్యాంకు జనరల్ మేనేజరు శ్రీ ఎం. వి. సుబ్బారావు గారికి నా కృతజ్ఞతలు.

(ఇది వార్షిక సర్వసభ్య సమావేశములోని ప్రొసీడింగ్స్ కావు.)

గూడూరులో పిల్లల క్రీడోత్సవం

గూడూరు, జూన్, 16: నెల్లూరుజిల్లా గూడూరు దక్షిణ రైల్వే సిబ్బంది సంక్షేమ కౌన్సిలువారిచే 18–6–73 న సాయంత్రం 3–30 నుండి పిల్లల క్రీడోత్సవం జరుపబడును.

5 సం.ల నుండి 13 సం. వయస్సు పిల్లలు పోటీయందు పాల్గొనవచ్చును. పరుగు పోటీ, త్రోబాల్, లైమ్ అండ్ స్పూన్ రేసులలో పోటీ కలవు. పాల్గొనదలచిన పిల్లలు అడ్మిషన్ క్రింద 50 పైసలు చెల్లించి స్పోర్ట్సురోజున (18న) మధ్యాహ్నం ఒంటి గంటనుండి 2 గం.ల మధ్య టిక్కెట్లు పొందవచ్చు. పెద్దలకు, పిల్లలకు విచిత్ర వేషధారణ పోటీ కూడా కలదు.

సీనియర్స్: షాట్‌పుట్ టగ్ ఆఫ్ వార్ పోటీ కూడా ఏర్పాటు చేయబడినవి.

వింబుల్డన్ టెన్నిస్ కొక విషమ సమస్య

లండన్, జూన్ 16: యుగోస్లావ్ ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుడు పిల్లిక్ తన దేశపు డేవిస్ కప్పు జట్టులో స్థానం నిరాకరించాడు. పైగా, ఆ దేశపు టెన్నిస్ సంఘం విధించిన బహిష్కరణ ఆజ్ఞలు ఉల్లంఘించి ఫ్రెంచి ఇటాలియన్ టెన్నిస్ పోటీలలో పాల్గొన్నాడు. ఈ ధిక్కారణం పట్ల యుగోస్లేవ్ టెన్నిస్ సంఘం అతనిని జీవిత పర్యంతం పోటీలలో పాల్గొనరాదని ఇప్పుడు శాసించింది.

ఈ చర్య పెక్కుమంది ప్రముఖ ఆటగాళ్ళ మన్నన అంగీకారం పొందలేకపోయింది. ప్రొ టెన్నిస్ సంఘం అధ్యక్షుడు డ్రిస్‌డేల్ తన సంఘంలోని 97 గురులో 64 గురు పై చర్యకు నిరసనగా వింబుల్డన్‌లో పాల్గొనరని ప్రకటించాడు. ఇది వింబుల్డన్ నిర్వాహకులకు విషమసమస్య.

రెండవ క్రికెట్ టెస్టుకు ఇంగండు జట్టు

లండన్, జూన్ 16: వచ్చే గురువారం నుండి లార్డ్స్ గ్రౌండ్‌లో ఇంగ్లండ్–న్యూజిలాండ్ మధ్య టెస్టుకు ఇంగ్లాండ్ ఈ క్రింది వార్ని ఎన్నికచేసింది.

ఇల్లింగ్‌వర్త్ (కెప్టెన్) బాయ్‌కాట్, అమిస్, రూపే, లూయిస్, గ్రేగ్, నాట్, ఓల్డ్, స్నో, ఆర్నాల్డ్, గిఫర్డ్.

మొదటి టెస్టులో ఆడినవారందరూ వుంచబడ్డారు. ఫాస్ట్ బౌలరు హెన్డ్రిక్సును చేర్చారు. గురువారంనాటి వాతావరణ పరిస్థితిపై ఎవరు 12 వ ఆటగాడుగా వుండేదీ నిర్ణయించబడుతుంది. లూయిస్‌కి ఇది ముఖ్యమైన టెస్టు. ఇందులో విఫలమయినా ఇతడు వెస్టిండీసుపై టెస్టులలో ఆడే అవకాశం దుడుచుకు పోతుంది.

ఎయిర్ ఇండియా పైలట సమ్మె విరమణ

బొంబాయి, జూన్ 16: నేటి సాయంత్రం నుండి సమ్మె చేయ నిశ్చయించిన ఎయిర్ ఇండియా పైలెట్లు సమ్మెను విరమించినట్లు ఇండియన్ పైలెట్స్ గిల్డ్ ప్రధాన కార్యదర్శి కెప్టెన్ ఎస్.ఎన్.మహాజన్ శాంతాక్రజ్ విమానాశ్రయంలో విలేఖరులకు తెలియచేశారు.

ఎయిర్ పైలెట్లను సస్పెండ చేసినా, యిచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించినట్లు పైలెట్ గిల్డ్ పై నిర్బంధం సడలించుకొన్నది.

ఈ విషయమై ఎయిర్ ఇండియా యాజమాన్యంతో సంప్రతింపులు జరిపి, ఒక అంగీకారం కుదిరే వరకు 109, 115 (న్యూయార్క్) విమాన సర్వీసులు తప్ప, మిగిలిన బోయింగ్ 747 విమానాలన్నింటిని ఇండియన్ పైలెట్స్ గిల్డ్ సభ్యులు నిర్వహిస్తారని శ్రీ మహాజన్ వివరించారు.

పశ్చిమ బెంగాల్ లో జనపనార మిలుల కార్మికుల సమ్మె

కలకత్తా, జూన్ 16: కరువుభత్యంలో కోతకు సిబ్బంది తొలగింపునకు నిరసనగా పశ్చిమ బెంగాల్ లోని జనపనార మిల్లుల కార్మికులు నిన్న సమ్మె చేశారు.

సి ఐ టి యు మొదలైన ఆరు ట్రేడ్ యూనియన్లు ఏర్పాటు చేసిన ఈ సమ్మెవల్ల రాష్ట్రంలోని 61 జనపనార మిల్లులకు అంతరాయం కలిగించింది. ఈ మిల్లులలో సుమారు 2,30,000 మంది కార్మికులు పని చేస్తున్నారు.

కొన్ని మిల్లులలో మాత్రం పాక్షికంగా పని సాగుతున్నదని ఒక ప్రభుత్వ ప్రతినిధి తెలియ జేశారు.

అన్ని మిల్లులలో సంపూర్ణంగా నిలిచి పోయినట్లు సి పి ఐ ప్రతినిధి ఒకరు తెలిపారు.

రెండు లారీలు ఢీకొని ముగురి మృతి

కోయంబత్తూరు, జూన్ 16: ఇక్కడికి 80 కిలో మీటర్లలో మద్రాసు–కాలికట్ (ట్రంక్ రోడ్డు) పై ఎదురెదురుగా వచ్చిన రెండు లారీలు ఒకదాని కొకటి ఢీకొని ప్రమాదం సంభవించిన సందర్భంలో ముగ్గురు మరణించారు. మరి ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

మరణించిన వారిలో ఒక లారీ డ్రైవరు, క్లీనరు, లారీలో వున్న మరో వ్యక్తి ఉన్నారు. రెండవ లారీ డ్రైవరుకు, క్లీనరుకు తీవ్రమైన గాయాలు తగిలాయి.

కేరళ విద్యుచ్ఛక్తి బోర్డు ఉద్యోగుల సమ్మె నిర్ణయం

కొచ్చిన్, జూన్ 16: ఏ.ఐ.టి.యు.సి., సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో ఉన్న ఆరు ట్రేడ్ యూనియన్లకు చెందిన కేరళ విద్యుచ్ఛక్తి బోర్డు ఉద్యోగులు జూలై 5, జూలై 17 నుండి కరువు భత్యాన్ని పునర్వ్యవస్థీకరించాలని కోరుతూ నిరవధిక సమ్మె చేయాలని నిశ్చయించుకున్నారు.

ఆరు యూనియన్లకు చెందిన సమన్వయ సంఘంవారు ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు.

బోర్డు ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా కరువు భత్యం ఇస్తూ వచ్చారని 1970నుండి ఇవ్వడంలేదని ఒక ప్రతినిధి తెలియచేశారు.

జనసంఘం కార్యకర్తల అరెస్టు

జైపూర్, జూన్ 16: రాజస్థాన్ శాసనసభలో జనసంఘ పార్టీ నాయకుడు శ్రీ గుమాన్ లాల్ లోధాను, 16 మంది జనసంఘ కార్యకర్తలను ఉదయపూర్‌లోని కలెక్టర్ కార్యాలయం వద్ద నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన సందర్భంలో అరెస్టు చేయబడినట్లు ఇక్కడికి అధికారికంగా సమాచారం అందినది.

రేడియో

సోమవారం జూన్ 18

శక 1895 జ్యేష్ఠ 28

హైదరాబాద్ ఎ. 405.4 మీ

ఉదయం 6–00 వందేమాతరం, 6–04 మంగళధ్వని కార్యక్రమ వివరణ 6–10 భక్తిరంజని 6–45 వాద్యగోష్ఠి, 7–04 కార్యక్రమ వివరణ, 7–15 సంస్కృత పరిచయం, 7–40 ప్రాంతీయ వార్తలు, 7–45 చిత్రలహరి, 8–20 పి. కుప్పుస్వామి: వయొలిన్, మధ్యాహ్నం 12–05 సకాల సావిత్రీదేవి, 12–40 కార్మికుల కార్యక్రమము, 1–10 చిత్రసీమ 1–30 సకాల సావిత్రీదేవి, సాయంత్రం: 5–30 విజయవాడ వలె, 5–55 సుఖ సంసారం, 6–05 ప్రాంతీయ వార్తలు, 6–25 ప్రసార విశేషాలు, 6–30 గ్రామసీమలు, 6–55 సేద్య సమాచారం 7–00 అనగ అనగ, కథానిక, 7–15 ఇల్లు వాకిలి, 7–45 మీరు కోరిన పాటలు, 8–00 నికాన తరంగిణి, 8–15 రాగానుభవం, 8–45 పి.కుప్పుస్వామి: వయొలిన్, 9–15 నన్నునార్చిన పుస్తకం, మాలపల్లి, ప్రసంగం, 9–30 నూరుకాకుల్లో: నాటిక, 10–30 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 5–55 వందేమాతరం: శుభోదయం ప్రసారవిశేషాలు 6–04 భక్తిరంజని 7–04 ప్రసార విశేషాలు 7–15 సంస్కృత పరిచయం 7–30 వార్తా వ్యాఖ్య 7–0 ప్రాంతీయ వార్తలు 7–45 సంగీత శిక్షణ (జూనియర్లకు), 8–20 హైదరాబాద్ వలె మధ్యాహ్నం: 11–45 చిత్ర తరంగిణి 12–05 వాద్య బృందం 12–40 కార్మికుల కార్యక్రమము 1–10 పసిడి పంటలు 1–20 చిత్ర తరంగిణి 1–30 ముప్పవరపు పద్మావతి 2–10 చిత్ర తరంగిణి 2–30 ప్రసార సమాప్తి సాయంత్రం: 5–30 ముప్పవరపు పద్మావతి 5–55 సుఖ సంసారం 6–05 ప్రాంతీయ వార్తలు 6–15 స్థానిక ప్రకటనలు 6–20 చిత్ర తరంగిణి 6–30 బాలానందం 6–45 కబుర్లు 6–55 సేద్య సమాచారం 7–00 దసరాదూరి 7–15 పంటసీమలు 7–45 యువభారతి 8–25 యువభారతి 9–15 డాక్టర్లు సాంఘిక బాధ్యతలు చర్చ 9–30 నూరు కాకుల్లో: నాటిక 10–30 ప్రసార సమాప్తి.

మద్రాసు–ఎ 416.7 మీ.

ఉదయం: 5–55 వందేమాతరం మంగళధ్వని 6–04 కురలముదం, 6–10 తిరుప్పావైలిగళ్ 6–30 సంగీతామృతం 7–00 తమిళమనం: భక్తి పాడల్‌గళ్ 7–25 సంగీత మంజరి సిక్కిల్ ఎస్. కుంజుమణి వేణువు 7–45 ఎ. ఆర్. సెల్వకృష్ణ 9–04 చిత్రగానం మధ్యాహ్నం: 12–04 చిత్రగానం 12–50 నెల్లై పి. జి. కృష్ణవేణి 1–01 సామాజిక విశేషాలు మురుగదాస్ 2–10 వాద్యగోష్ఠి సాయంత్రం: 5–04 వాద్యసం 6–04 చిత్రగానం 7–00 చిత్రగానం 8–05 నెల్లై ఎస్. జానకి 9–15 రాజేశ్వరి పద్మనాభన్: వీణ 10–30 చిత్రగానం 11–4 ప్రసార సమాప్తి.

మద్రాసు–బి 211.3 మీ.

ఉదయం: 7–05 తె. వా. 7–45 జానపద గేయాలు మధ్యాహ్నం: 12–30 తె. వా. 1–00 కార్యక్రమ వివరణ, సాయంత్రం: 4–13 కార్యక్రమ వివరణ, 6–30 కాంపిటీషను అర్ధనారి: నాటిక, 7–04 కార్యక్రమ వివరణ, 7–05 తె.వా., 8–25 గీతమాలిక, 11–00 ప్రసార సమాప్తి.

1898 నుండి ప్రసిద్ధి గాంచినది

పండిత డి.గోపాలాచార్యులవారి

జీవామృతం

ఆరోగ్యమునకు బలమునకు



ఆయుర్వేద మార్తాండ పండిత డి. గోపాలాచార్యులు

ఆయుర్వేదాశ్రమం ప్రైవేటు లిమిటెడ్ మదరాసు-17.

తల్లీ కొడుకులు

రెండు వింత మనసులు!
ప్రేమించిన యువతి ఒకామె!
పెళ్ళాడిన స్త్రీ మరొకామె!
వీరిద్దరూ ఒకే చోటుకు చేరిన కథ ఏమిటి?

శ్రీధర్ ప్రొడక్షన్స్ కానుక!

విజయవాడ - లీలామహల్
వైజాగ్ - శ్రీలీలామహల్ (ఎ.సి)



నక్సలైట్ నాయకుని రిట్ పిటిషన్

విచారణకు హైకోర్టు ఆమోదం

హైదరాబాద్, జూన్ 16: ప్రముఖ నక్సలైట్ నాయకుడు శ్రీ సి. పుల్లారెడ్డి తరపు దాఖలు అయిన ఒక హెబియస్ కార్పస్ రిట్ పిటిషన్ విచారణకు హైకోర్టు నిన్న ఆమోదించింది. శ్రీ పుల్లారెడ్డిని జూన్ 10వ తేదీన పోలీసులు అరెస్టు చేశారని, అయితే ఆయనను ఇప్పటి వరకు ఏ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచలేదని పిటిషన్‌లో తెలిపారు.

పటమట - దుర్గామహల్‌లో
52 వ రోజు



ఇంద్రుని ఖండించిన వైవంవేడను దేవరంలా మనది తండ్రిం శరణంగచ్ఛామి.
మొగుడే భార్యకు పరమేశ్వరుడను దేశంగదా మనది మొగుడుం శరణం గచ్ఛామి.

అన్నపూర్ణ సినీ ఎంటర్ ప్రైజెస్
శారద
దర్శకత్వం: కె.విశ్వనాథ్ బి.ఎ., నిర్మాత: పి.రాఘవరావు,
సంగీతం: చక్రవర్తి

జూన్ 22 విడుదల!
ఉదయం ఆటతో

సీతారామాంజనేయ మూవీస్ సమర్పించు
నిండుకుటుంబం
నిర్మాత: అమరరామ సుబ్బారావు; దర్శకత్వం: పి.సాంబశివరావు
శ్రీ కళ్యాణీ పిక్చర్స్ లిమిటెడ్

నేడే చూడండి!
విజయవాడ-సరస్వతి
పిక్చర్ ప్యాలెస్
రాజమండ్రి - మినర్వా

విజయ సురేష్ కంబైన్స్
వసంత మాళిగై
ప్రేమనగర్ (తమిళం) ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత: డి.రామానాయుడు
దర్శకత్వం: కె.యస్.ప్రకాశరావు

ఆంధ్రప్రభ
సచిత్ర వార పత్రిక
చదవండి

జూన్ 22
ఉదయం ఆటతో విడుదల!
T.V. ఫిలింస్ సమర్పించు
అనామిక
ఈస్ట్‌మన్ కలర్

జయబాధురి వెరైటీ నటన
కొత్త తరహా టాకీ
అన్నిపాటలు హిట్!
సిమ్లా మంచు కొండలలో
ప్రేమ విహారాలు........
తీవ్ర మంజీత్, కొరవాని నిర్మాణం అపురూప రూపకల్పన
సంజీవ కుమార్, జయబాధురి హీరోయిన్

నిర్మాత: తాహిర్ హుస్సేన్
దర్శకుడు: రఘునాథ్ జలానీ
సంగీతం: R.D. బర్మన్

ఇద్దరు అగ్రశ్రేణి తారలు కలిసి నటించిన బాక్సాఫీస్ హిట్!



జూన్ 28 విడుదల!
ఉదయం ఆటతో

మహావిష్ణు ప్రొడక్షన్స్
శ్రీవారు-మావారు
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం:
బి.యస్.నారాయణ
మాటలు:
బొల్లిముంత శివరామకృష్ణ
సంగీతం:
జి.కె.వెంకటేష్

Printed and Published by MADA BHUSHI KRISHNASWAMI on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3 Editor: PANDITARADHYULA NAGESWARA RAO

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం

Regd. No. H-6

ఆంధ్రప్రభ చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజంట్లుగల ప్రదేశాలలో

	ఏజంట్లద్వారా రు. పై.	పోస్టుద్వారా రు. పై.
ఒక్క నెలకు	4—88	—
3 నెలలకు	14—50	16—80
6 నెలలకు	29—00	33—60
సంవత్సరానికి	58—00	67—20

ఈ రేటు చందా అడ్వాన్సుగా చెల్లించినవారికిమాత్రమే వర్తించును.

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు 804990

సంపుటి : 38 సంచిక : 159 విజయవాడ 18-6-1973 సోమవారం 6 పేజీలు 16 పైసలు

'లీలావతి గణితం' మళయాళ ప్రతి

నాగర్‌కోయిల్, జూన్ 17: ప్రాచీన భారతీయ గణిత శాస్త్ర గ్రంథమైన 'లీలావతి' గణితం మళయాళ అనువాదం తాళపత్ర గ్రంథం ఒకటి గత వారంలో ఇక్కడికి 16 కి.మీ. దూరంలోని మనవళ్ల కురిచిపట్టిగల పిళ్ళయార్‌కోయిల్ గ్రామంలోని శ్రీ త్రివిక్రమన్ నైర్ ఇంట్లో లభించింది. సంస్కృత రీడాలో దీనిని మళయాళంలోకి శ్రీచెంగోడి పరమేశ్వరన్, కురుక్కల్ అనే ఆయన "పరమేశ్వరమ్ వ్యాఖ్యానం" పేరుతో అనువదించారు. ఈ శాస్త్ర గ్రంథం అంతా అడుగుమడుగులో వుంది.

అక్కడే "మహాభారతం" అనే మరొక ప్రాచీన తాళపత్ర గ్రంథం లభించింది. ప్రాచీన మళయాళ శైలిలో గల ఈ గ్రంథాన్ని త్రివాన్‌కోర్ కేరళక్షేత్రం పట్నకరకు చెందిన శ్రీ ఇరిక్కుంబాకర గోవింద పణిక్కర్ వ్రాశారు. ఈ రెండు ప్రాచీన తాళపత్ర గ్రంథాలు ఏ కాలంనాటివో ఇంకా తేలలేదు.

అంతరంగిక వ్యవహారాలలో జోక్యం, బలప్రయోగ విధానం తగవు

యుద్ధప్రజ్వలన పరిస్థితిపట్ల ఇండియా, యుగొస్లావియా నాయకుల ఆందోళన

శ్రీమతి ఇందిరాగాంధి పర్యటన ఉభయదేశాల సంబంధాలను పటిష్ఠం చేయగలదని ప్రెసిడెంట్ టిటో విశ్వాసం

బెల్‌గ్రేడ్, జూన్ 17: ప్రపంచంలోని కొన్ని ప్రాంతాలు 'ప్రత్యక్ష యుద్ధాగ్ని గుండాలు'గా కొనసాగడం, బలప్రయోగ విధానం, ఇతర దేశాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవడం ప్రపంచంలో శాంతి భద్రతలకు హానికరమని, అందువల్ల ఈ విధానాలకు స్వస్తిచెప్పాలని ఇండియా, యుగొస్లావియాలు నేడు విజ్ఞప్తి చేశాయి. ప్రపంచ దేశాలు ఆర్థికంగా, సాంఘికంగా పురోభివృద్ధి చెందడానికి అవసరమైన శాంతియుత పరిస్థితులను సృష్టించడానికి శాయశక్తులా కృషిచేయడానికి ఈ రెండు దేశాలు తమ కృతనిశ్చయాన్ని వ్యక్తంచేశాయి.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి యుగొస్లావియాలో మూడురోజులు పర్యటించిన పిమ్మట వెలువడిన సంయుక్త ప్రకటనలో, ఉభయ దేశాల నాయకులు ఈ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

శ్రీమతి ఇందిరా గాంధి ఈ పర్యటనలో యుగొస్లావియా ప్రెసిడెంట్ టిటో, ప్రధాని శ్రీ బిజెడిక్‌లతో ఉభయ దేశాల సమస్యలతో పాటు పెక్కు అంతర్జాతీయ సమస్యలపై పరస్పరావగాహనతో, స్నేహపూర్వక వాతావరణంలో నిర్మొహమాటంగా జరిపిన చర్చలలో పెక్కు అంతర్జాతీయ సమస్యలపై ఉభయ దేశాల నాయకుల మధ్య ఏకాభిప్రాయాలు వ్యక్తమైనట్లు ఆ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రధాని శ్రీమతి గాంధి నేడు తమ పర్యటనను ముగించుకొని లండన్‌కు బయలుదేరి వెళ్ళారు. ఆమె అక్కడినుంచి కెనడాకు వెళతారు.

ప్రపంచంలోని కొన్ని ప్రాంతాలు ప్రత్యక్ష యుద్ధానికి, పోరాటానికి ఆలవాలంగా కొనసాగడం, బలప్రయోగ విధానం, ఇతర దేశాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకొనడం,—ప్రపంచంలో శాంతి భద్రతలకు హానికరమని ఇండియా, యుగొస్లావియాలు ఈ సంయుక్త ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశాయి.

అయితే అంతర్జాతీయ సంబంధాలలో ఉద్రిక్తతల సడలింపునకు జరుగుతున్న కృషి పటిష్ఠం కాగలదన్న విశ్వాసాన్ని ఉభయ దేశాల నాయకులు వ్యక్తంచేసినట్లు సంయుక్త ప్రకటనలో తెలిపారు.

ప్రపంచ దేశాలు ఆర్థికంగా, సాంఘికంగా పురోభివృద్ధిని సాధించడానికి అవసరమైన శాంతియుత పరిస్థితులను సృష్టించడానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, ప్రెసిడెంట్ టిటోలు కృతనిశ్చయాన్ని వ్యక్తంచేసినట్లు ఈ ప్రకటనలో తెలిపారు.

శ్రీమతి గాంధి, ప్రెసిడెంట్ టిటోతోను, ప్రధాని శ్రీ బిజెడిక్‌తోను పెక్కు సమస్యలపై చర్చలు జరిపారు.

సెప్టెంబర్‌లో అల్జీర్స్‌లో జరుగనున్న అలీన దేశాల శిఖరాగ్ర సమావేశం గురించి ఇండియా యుగొస్లావియాల ప్రధానులు చర్చించి, ఆ సమావేశం వర్ధమాన దేశాలు శీఘ్రంగా అభివృద్ధిని సాధించడానికి, ఆదేశాల శాంతి, భద్రతలను పటిష్ఠం చేయడానికి తగు కృషి చేయగలదనే విశ్వాసాన్ని వ్యక్తం చేసినట్లు సంయుక్త ప్రకటనలో తెలిపారు.

గత మేనెలలో కాబూల్‌లో జరిగిన అలీన దేశాల సన్నాహక సంఘ సమావేశం చర్చలపట్ల ఉభయ నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రపంచ శాంతిని సుస్థిరం చేయడానికి కృషి చేయడం ప్రస్తుత ప్రధానాంశమని ఉభయ దేశాల నాయకులు పునరుద్ఘాటించారు.

ఇండియా శాంతిసాధన కృషికి టిటో హర్షం

1971 లో ఇండియా పాకిస్తాన్‌ల యుద్ధం పిమ్మట ఉత్పన్నమైన మానవతా సమస్యల పరిష్కారానికి ఏప్రిల్ 17 న ఇండియా బాంగ్లాదేశ్‌లు చేసిన సంయుక్త ప్రతిపాదన చిత్తశుద్ధితో, వాస్తవ దృష్టితో కూడిన చర్య అని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి వివరించిన పిమ్మట, ప్రెసిడెంట్ టిటో ఇరుగు పొరుగు దేశాలతో సత్సంబంధాలకు, సుస్థిర శాంతి సాధనకు ఇండియా కృషిని కొనియాడినట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

ఐక్యరాజ్య సమితిలోను, ఇతర అంతర్జాతీయ సంస్థలలోను బాంగ్లాదేశ్‌కు న్యాయమైన స్థానం త్వరలోనే లభించగలదనే విశ్వాసాన్ని ఉభయ దేశాలు కూడా వ్యక్తం చేశాయి.

పశ్చిమాసియా

పశ్చిమాసియా సంక్షోభం ఇంకా కొనసాగడం పట్ల ఉభయ పక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తూ ఎట్టి పరిష్కార సాధనకైనా ముందు, 1967లో ఆక్రమించుకున్న అన్ని

(మిగతా 2 వ పేజీలో)

ఛత్రే - ఛత్రే

అతని బొమ్మల్ని ఎవరూ అర్థం చేసుకోలేరు ... అదే అతని విజయరహస్యం!

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈనెల 15 న బెల్‌గ్రేడ్ వెళ్ళినపుడు గౌరవ సైనిక వందనం స్వీకరిస్తున్న దృశ్యం. చిత్రంలో ప్రధాని ప్రక్కన యుగొస్లావియా ప్రధాని శ్రీ బిజెడిక్ కూడా వున్నారు

కెనడాకు శ్రీమతి గాంధి పయనం

బెల్‌గ్రేడ్, జూన్ 17: యుగొస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటోతోను, ప్రధాని శ్రీ జెమాల్ బిజెడిక్ తోను రెండు రోజుల సంభాషణల అనంతరం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు ఇక్కడినుండి కెనడాకు బయలుదేరి వెళ్లారు.

కెనడా చేరుకునే ముందు ప్రధానిని తీసుకు వెడుతున్న విమానం లండన్‌లో కొంతసేపు ఆగుతుంది. శ్రీమతి గాంధి కెనడాలో పదిరోజులు గడుపుతారు.

టిటోకు ప్రధాని ఆహ్వానం

భారత దేశాన్ని సందర్శించవలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఆహ్వానాన్ని యుగొస్లావియా ప్రెసిడెంటు శ్రీ టిటో ప్రధాని శ్రీ బిజెడిక్ అంగీకరించారు.

సీలేరు కుట్రకేసులో ముగురికి కఠినజైలుశిక్ష

విశాఖపట్నం, జూన్ 17: సీలేరు కుట్ర కేసులో స్థానిక సెకండ్ అడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ కె. వి. ఎల్. నరసింహారావు నిన్న వి. రామలింగాచారి, మరియు ముగ్గురికి రెండు సంవత్సరాల పాటు కఠిన జైలుశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

రామలింగాచారి విప్లవ కమ్యూనిస్టు వర్గానికి (శ్రీ టి. నాగిరెడ్డి వర్గం) చెందినవారు. శిక్ష పడిన మిగతా ఇద్దరి పేర్లు కె. భాస్కరరావు, కె. పి. శాంతిరాజు.

మరి ముగ్గురు ముద్దాయిలైన ఎన్. సుబ్బారెడ్డి, ఎన్. అప్పారావు రెడ్డి, ఎన్. సి. బోసులు విడుదల చేయబడ్డారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ఈ పై ముద్దాయిలు 1969 లో ఇద్దరు ఆటవీ కంట్రాక్టర్లను చంపాలనే ఉద్దేశ్యంతో సీలేరులో చేరారని ఆరోపించబడింది.

వరంగల్ జిల్లాలో తిరిగి నక్సలైట్ల విజృంభణ

వరంగల్ జూన్ 17 : వరంగల్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో ఇటీవలి వారాలలో నక్సలైటు కార్యకలాపాలు మళ్ళీ ఉధృతమైనట్లు ఇక్కడ అందినవార్తలవల్ల తెలుస్తున్నది.

నక్సలైట్ల దళాలు దళాలుగావెళ్లి, మహబూబాబాద్ నరసంపేట తాలూకాలలో గ్రామాలుసందర్శిస్తున్నారని గ్రామస్తులనుండి డబ్బు వసూలుచేస్తున్నారని చెపుతున్నారు.

ఈ నెలమొదట్లో నరసంపేటతాలూకాలో రెండు ఎస్.బి.ఎల్. తుపాకులను నక్సలైట్లు ఎత్తుకుపోయారు.

నక్సలైట్లున్నట్లు అనుమానించబడుతున్న ప్రాంతాలలో పోలీసు కావలాను తీవ్రం చేశారు.

బోటు ప్రమాదంలో 22 మంది దుర్మరణం

ఢాకా, జూన్ 17: చిట్టగాంగ్ జిల్లాలోని కుతుబ్దియా కాల్వలో గత బుధవారం సంభవించిన బోటు ప్రమాదంలో 22 మంది నీట మునిగినట్లు, 9 మంది జాడ తెలియనట్లు నిన్న ఇక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నవి.

పెళ్ళి బృందానికి చెందిన 150 మంది ఈ బోటులో ప్రయాణం చేస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. మిగతా వారు ఒడ్డుకు సురక్షితంగా ఈదుకువచ్చారు.

పాకిస్తాన్‌లో ప్రభుత్వ సిబ్బంది సమ్మె

కరాచీ, జూన్ 17: వేతనాలు హెచ్చించాలని కోరుతూ పాకిస్తాన్‌లో 40 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు నిన్న సమ్మె చేశారు.

సివిల్, మిలిటరీ ఆడిట్, అకౌంట్సు శాఖకు చెందిన ఈ ఉద్యోగులు తమ కోర్కెలకు సంబంధించి 13 అంశాలతో కూడిన ఒక మహజరును ప్రభుత్వ అధికారులకు సమర్పించారు.

సమ్మె వివాదం పరిష్కారమయ్యే సూచనలేవీ కనిపించడం లేదు.

ఈ లోగా ఆడిటర్ జనరల్ ఈ సమ్మె చట్ట విరుద్ధమని ప్రకటించారు.

గతనెలాది రూపాయి విలువపెరిగినప్పటికీ వేతనాలు హెచ్చించాలని కోరుతున్నట్లు ఉద్యోగ ప్రతినిధులు ప్రకటించారు.

ముస్సోరివద్ద విమాన ప్రమాదం

ముస్సోరి, జూన్ 17: భారత వైమానిక దళానికి చెందిన ఒక ఫైటర్ విమానం ఒకటి గత వారం చక్రటా కొండలలో కూలి పోయినట్లు నేడిక్కడకు ఆలస్యంగా అందిన వార్తలవల్ల తెలిసింది.

విమానంనుంచి బయటకు దూకిన పైలట్‌ను స్థానిక ప్రజలు రక్షించారు.

వాషింగ్టన్‌లో నేడే నిక్సన్-బ్రెజ్నేవ్‌ల శిఖరాగ్ర చర్చలు

సోవియెట్ పార్టీ నాయకునికి శ్రీ రోజర్స్ ప్రభృతుల స్వాగతం

వాషింగ్టన్, జూన్ 17 : సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్, ప్రెసిడెంట్ నిక్సన్‌తో రేపటినుంచి శిఖరాగ్ర చర్చలు జరపడానికి నిన్న ఇక్కడకు వచ్చారు.

ఆయనకు యాండ్రూస్ వైమానికస్థావరంలో అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ విలియం రోజర్స్, కొందరు అమెరికన్ అధికారులు, సోవియెట్ ప్రజలు స్వాగతం చెప్పారు.

శ్రీ బ్రెజ్నేవ్ ఇక్కడకు వచ్చినప్పుడు, కుంభవృష్టి కురవ సాగింది. ఆయన రాక సందర్భంగా అధికారులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకొన్నారు.

సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ అధినేత ఒకరు అమెరికాకు రావడం ఇదే ప్రథమం.

శ్రీ బ్రెజ్నేవ్ పయనిస్తున్న బ్రహ్మాండమైన సోవియెట్ ఇల్యూషిన్ జెట్ విమానం మాస్కోనుంచి నిన్న సాయంత్రం సరిగ్గా 4-30 గంటలకు (భారతకాల మానం ప్రకారం రాత్రి 8 గంటలకు) ఇక్కడకుసమీపంలోని యాండ్రూస్ విమాన స్థావరంలో దిగింది.

విమానాశ్రయంలో స్వాగతం

శ్రీ బ్రెజ్నేవ్ వర్షంలోనే విమానంనుంచి దిగగానే శ్రీ రోజర్స్ ఎదురేగి కరచాలనంచేసి ఆయనకు స్వాగతం చెప్పారు.

భీకరాయుడైన శ్రీ బ్రెజ్నేవ్ బూడిద రంగు సూటు ధరించి, భుజాలపై రైన్ కోట్‌కూడా వేసుకొని, కొంచెం అలసినట్లు నడిచివస్తూ అమెరికన్ సోవియెట్ దౌత్య ప్రతినిధుల స్వాగతాన్ని అందుకున్నారు.

పదిమంది రష్యన్ బాలబాలికలు ఎర్రజెండా రుమాళ్ళుగల స్కార్ఫులు యూనిఫారాలుధరించి ఎర్రటి పుష్పగుచ్ఛాలను శ్రీ బ్రెజ్నేవ్‌కుబహూకరించారు. ఆయన క్రిందకు దిగి వాటినందుకొని, కొద్దిసేపు బాలబాలికలతో మాట్లాడారు.

లోగడ ప్రెసిడెంట్ నిక్సన్ శ్రీ బ్రెజ్నేవ్‌తో ప్రథమ శిఖరాగ్ర స్థాయి చర్చలకు మాస్కో వెళ్ళినప్పుడు కూడా బాగా వర్షం పడింది. ఆ వర్షం శుభ శకునమని శ్రీ బ్రెజ్నేవ్ అప్పుడు వ్యాఖ్యానించారు.

నిన్న శ్రీ బ్రెజ్నేవ్ ఇక్కడకు వచ్చినప్పుడు అంత కంటె ఎక్కువగా కుంభవృష్టి పడింది. ముగ్గురు శ్రీ రోజర్సు కూడా అదే మాటలన్నారు.

శ్రీ బ్రెజ్నేవ్ విమానం నుంచి దిగగానే ఆ స్థావరం వద్దకు అనుమతించబడిన 400 మంది రష్యన్‌లు హర్షధ్వానాలు చేశారు. వారిలో కొందరు ఎర్ర జెండాలు కూడా పట్టుకున్నారు. తర్వాత ఆయన వారితో కొద్దిసేపు మాట్లాడారు.

శ్రీ బ్రెజ్నేవ్, యాండ్రూస్ విమాన స్థావరంలో మొత్తం పదినిముషాలున్న పిమ్మట అమెరికన్ హెలికాప్టర్‌లో కాంపు డేవిడ్‌కు బయలుదేరివెళ్ళారు.

శ్రీ బ్రెజ్నేవ్ వారాంతపు సెలవును ప్రెసిడెంట్ నిక్సన్ విశ్రాంతి కేంద్రమైన మేరీలాండ్‌లోని కాంపు డేవిడ్‌లో గడిపిన పిమ్మట రేపు నిక్సన్‌తో చర్చలు ప్రారంభిస్తారు.

శ్రీ బ్రెజ్నేవ్ ఇక్కడకు వచ్చిన సమయంలో నిక్సన్ ఫ్లారిడాలోని కీబిస్కేన్‌లోని తమ గృహంలో సోవియెట్ నాయకునితో శిఖరాగ్ర చర్చలకు సన్నాహాలలో నిమగ్నులయ్యారు.

సోవియెట్ నాయకుడు నేడు కాంపు డేవిడ్‌లో ప్రెసిడెంట్ సలహాదారుడు డాక్టర్ హెన్రీ కీసింగర్‌తో చర్చలు జరుపుతారు. ఆయన రేపు వాషింగ్టన్‌లో నిక్సన్‌ను కలుసుకొని శిఖరాగ్ర చర్చలు ప్రారంభిస్తారు.

ఈ ఉభయ నాయకులు రేపటి నుంచి జరిగే శిఖరాగ్ర సమావేశంలో అణ్వాయుధాలపై నూతన పరిమితి, రష్యా, అమెరికాల మధ్య వాణిజ్య సంబంధాల విస్తరణ, శాస్త్రీయ, సాంస్కృతిక ప్రతినిధి వర్గాల మార్పిడితో పాటు ఇంకా పెక్కు ప్రపంచ సమస్యలపై చర్చలు జరుపుతారు.

"మిస్ ఇండియా"గా న్యూఢిల్లీ యువతి

బొంబాయి, జూన్ 17: న్యూఢిల్లీకి చెందిన అపూర్వాహిక చిత్రకారిణి మిస్ ఫర్జానా హబీబ్ నిన్న ఇక్కడ జరిగిన అందాల పోటీలో "1973 మిస్ ఇండియా"గా ఎన్నికైంది.

23 ఏళ్ళ యువతి అయిన మిస్ హబీబ్, ఏథెన్స్‌లో జరిగే "మిస్ యూనివర్స్" విశ్వ సుందరి పోటీలో ఇండియా తరపున పాల్గొంటుంది.

మిస్ హబీబ్ తర్వాత ప్రథమ స్థానంలో బొంబాయికి చెందిన మిస్ పద్మినీగురుశాచార్ 19, ద్వితీయ స్థానంలో న్యూఢిల్లీకి చెందిన మిస్ శోభ స్వాచార్య(19)అందాల రమణులుగా ఎన్నికయ్యారు.

కేంద్రఉద్యోగులవేతనాలు 20 శాతం పెంచాలి

దేశవ్యాప్తంగా ప్రదర్శనల నిర్వహణకు ఆంధ్రప్రదేశ్ కేంద్రసిబ్బంది సమాఖ్య పిలుపు

హైదరాబాద్, జూన్17: వేతనాలస్కేళ్ళు, ఇతర విషయాలపై వచ్చే జులైలో సిబ్బంది సంఘాల ప్రతినిధులు, సిబ్బంది యూనియన్ల ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వాల మధ్య చర్చలు ప్రారంభం అయే ముందు, ప్రభుత్వం ఈ విషయంలో సమరసభావంతో వ్యవహరించగలదనే విశ్వాసాన్ని సిబ్బందిలోనూ, పనివారిలోనూ సృష్టించేందుకు గానువెంటనే కేంద్ర ప్రభుత్వ సిబ్బంది జీతాలలో నూటికి 20 శాతం హెచ్చించాలని కేంద్ర ప్రభుత్వ సిబ్బంది, కార్మిక యూనియన్లు, సంఘాల ఆంధ్రప్రదేశ్ సమాఖ్య ఇక్కడ విజ్ఞప్తి చేసింది.

ఈ సమాఖ్య సమావేశం 2 రోజులుపాటు ఇక్కడ జరిగింది.

ఈ సమావేశం మరొక తీర్మానంలో— "ధరల పెరుగుదల దృష్ట్యా అడ్‌హాక్ కరువు భత్యం ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం సంకల్పించినందున తృతీయ వేతనాల నిర్ణయ సంఘం సిఫారసు చేసిన కరువు భత్యం సూత్రం ఇపుడు అమలులో వున్న సూత్రానికన్నా విరుద్ధంగా వున్న దృష్ట్యా మధ్యవర్తి పరిష్కారానికి నివేదించాలని కూడా కోరింది.

పెన్షన్ నిర్ణయానికి ప్రాతిపదిక

ఆంధ్రప్రదేశ్—కేంద్రప్రభుత్వ సిబ్బంది కార్మిక యూనియన్ల సంస్థల సమాఖ్య సంయుక్త కన్వీనరు శ్రీ ఎం. సుబ్బారావు నేడు సమావేశం అనంతరం పత్రికలవారితో మాట్లాడుతూ ఉద్యోగులు ఉద్యోగ విరమణ సమయంలో తీసుకుంటున్న మొత్తం జీతాలు, ఇతర అలవెన్సులు ప్రాతిపదికగా పెన్షన్ మంజూరు చేయాలని కోరినదని తెలియజేశారు.

తృతీయ వేతనాల నిర్ణయ సంఘం సిఫారసుల ననుసరించి ప్రభుత్వం అన్ని కేటగిరీల లోనూ సెలక్షన్ గ్రేడులను సృష్టించి,

మిగతా 2 వ పేజీలో

బియ్యంకోసం కుమార్తెల విక్రయం!

బాంకాక్, జూన్ 17 థాయిలాండ్ : లోని పెక్కు గ్రామాలలో ప్రజలు బియ్యం లభించక నానా ఇబ్బందులు పడుతున్నట్లు థాయ్ పత్రిక ఒకటి నిన్న వెల్లడించింది.

ముఖ్యంగా థాయిలాండ్ ఉత్తరరాష్ట్రమైన చియాంగ్‌రై లో పెక్కు గ్రామాలలో ప్రజలు తమ కుటుంబాలను పోషించుకోడానికి బియ్యంకోసం వేరే మార్గాంతరం లేక తమ కుమార్తెలను విక్రయించి బియ్యాన్ని కొనుక్కుంటున్నట్లు ఆ పత్రిక తెలిపింది.

బియ్యం అధిక ధరలను అరికట్టడానికి థాయ్ ప్రభుత్వం గత మంగళవారం బియ్యం ఎగుమతిని నిషేధించింది.

బ్యాంకుసిబ్బంది నిరాహారదీక్ష

భద్రాచలం, జూన్ 17: స్థానికంగా వున్న బ్యాంకుల సిబ్బంది నిన్న సమావేశమై ఒక కో-ఆర్డినేషన్ కమిటీని శ్రీ ఎం.ఎస్. రంగరాజ బాబా (ఎస్. బి. హెచ్.) కార్యదర్శిగా ఎన్నుకొన్నది.

అధిక ధరలకు నిరసనగా జూన్ 18న 24 గంటలు నిరాహార దీక్ష జరపాలని వారు నిర్ణయించారు.

ధరల పెరుగుదలకు నిరసనగా నిరాహారదీక్ష

హైదరాబాద్, జూన్ 17 : సి. పి. ఐ. హైదరాబాద్ నగర సంఘం ధరల పెరుగుదలకు నిరసనగా జూన్ 18, 19, 20 తేదీలలో సెక్రటేరియట్ వద్ద మూడు రోజుల పాటు నిరాహారదీక్ష జరపడానికి నిర్ణయించింది.



బెల్‌గ్రేడ్‌లో జూన్ 16 న రేడియో భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, యుగొస్లావియా ప్రధాని జెమాల్ బిజెడిక్ చర్చలు జరిపారు

ధాన్యం వాణిజ్యం స్వాధీనానికే ప్రభుత్వం కృతనిశ్చయం

న్యూఢిల్లీ జూన్ 17: ధాన్యం టోకు వాణిజ్యం స్వాధీనం చేసుకోవాలన్న నిర్ణయంపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచన జరిపే ప్రసక్తి లేదని అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ధాన్యం టోకు వాణిజ్యం స్వాధీనం పట్ల ప్రధాని శ్రీమతి గాంధి ప్రస్తుతం ఆసక్తి చూపటంలేదని ఇటీవలం కొన్ని పత్రికలు కొన్ని వార్తలను ప్రచురించాయి. వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ యాదృచ్ఛికంగా చేసిన ఒక వ్యాఖ్య ఆధారంపై పత్రికలు ఈ విధంగా వూహాగానాలు చేసినట్లు కనిపిస్తున్నది.

అన్ని ఆహార ధాన్యాల టోకు వాణిజ్యాన్ని ప్రభుత్వం తప్పనిసరిగా స్వాధీనం చేసుకొనక తప్పదని ఉన్నతాధికారి ఒకరు నేడు స్పష్టం చేశారు. ఆహార ధాన్యాల టోకు వాణిజ్యంను స్వాధీనంచేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఒక నిర్ణయం తీసుకొన్నదని ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం ఆమోదించిందని ఆయన వివరిస్తూ ఈ నిర్ణయాన్ని అమలు జరపటం వాయిదా వేయాలంటే ప్రభుత్వం ముందుగా కాంగ్రెస్ పార్టీ అంగీకారంపొందవలసి ఉంటుందని అన్నారు. ప్రస్తుతం ఈవిషయం కేంద్ర మంత్రివర్గ పరిశీలనలో ఉన్నది.

ఏమైనప్పటికీ, ధాన్యం టోకు వాణిజ్యం స్వాధీనం చేసుకొనటంపై ఇంకా వారేదు కనుక ప్రస్తుతం ఈ సమస్యపై తీవ్ర పరిశీలన అనవసరమని కొన్ని వర్గాల వారు భావిస్తున్నారు. ఖరీఫ్ పంట మార్కెట్‌లోకి వచ్చిన సమయంలో అంటేనవంబర్ డిశంబర్ మాసాల నాటికి ఈ వాణిజ్యం స్వాధీనంపై తుది నిర్ణయం జరుగుతుంది.

గోధుమ సేకరణ ధరను తక్కువగా నిర్ణయించటం వల్లనే రాబీసీజన్‌లో గోధుమ సేకరణ లక్ష్యం మేరకు జరగలేదని ప్రభుత్వం భావిస్తున్నది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఖరీఫ్ సీజన్‌కు తాత్కాలికంగా వరి ధాన్యం ధరను క్వింటాల్‌కు రు. 63 గా ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశంలో నిర్ణయించారు. ఈ ధర రైతులకు ఆకర్షణీయంగా ఉండగలదని, ప్రభుత్వ వర్గాలవారు ఆశిస్తున్నారు.

శ్రీ సుబ్బారెడ్డిచే అరవిందాశ్రమ సందర్శన

మద్రాసు, జూన్ 17 : వేర్పాటు కాంగ్రెసు నాయకుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నిన్న పాండిచ్చేరిలో శ్రీ అరవిందాశ్రమం సందర్శించారు. శ్రీ అరవింద సమాధివద్ద ఆయన చాలాసేపు మౌనంగా కూర్చుని గడిపారు. అనంతరం ఆశ్రమంలోవుంటున్న శ్రీయుతులు పి. సుబ్బారావు, నారాయణరెడ్డి లను కలుసుకున్నారు.

సంగీత రసధునిలో ప్రధాని తాదాత్మ్యత

బెల్‌గ్రేడ్, జూన్ 17: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తాము బస చేస్తున్నదేదెంజీ పాలెస్‌లో యుగోస్లావియా బాలబాలికలు సంప్రదాయ బద్ధమైన రంగురంగుల దుస్తులు ధరించి గంటసేపు ప్రదర్శించిన సంగీత, నృత్య కార్యక్రమాలను అతిశ్రద్ధగా తిలకించారు.

గంటసేపు సాగిన ఈ కార్యక్రమం చూస్తున్నంత సేపు ప్రధాని ముగ్ధురాలై, బృంద నృత్యాలు, సంగీత ధ్వనులకు అనుగుణంగా ఎంతో తాదాత్మ్యంతో లయబద్ధంగా 'తాళం' వేశారు.

ఈ సందర్భంగా యుగోస్లావియా జానపద కళాకారుల బృందం ఎట్టి సంగీతం లేకుండా 'మౌన నృత్యాన్ని' ప్రదర్శించింది.

ఈ కార్యక్రమానికి ముందు శ్రీమతి గాంధి యుగోస్లావియా కళాకారులతో వారు సాధించిన విజయాలు వారి సంస్కృతి పరిణామాలు సాంస్కృతిక రంగంలో ఇండో-యుగోస్లావియాల సహకారం గురించి చర్చించారు.

ఈ సాంస్కృతిక ప్రదర్శనను ప్రధాని శ్రీమతి గాంధి పరివారంతోపాటు యుగోస్లావియా ప్రధాని శ్రీ బిజెడిక్ ఆయన భార్య కూడా తిలకించారు.

అంతకు ముందు శ్రీమతిగాంధి యుగోస్లావియా కళా సాంస్కృతిక ప్రజాసంస్థల ప్రతినిధులకు విందు చేశారు.

ప్రధాని బిజెడిక్ గౌరవార్థం విందు

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి గతరాత్రి తమ బసలో యుగోస్లావియా ప్రధాని శ్రీ బిజెడిక్ గౌరవార్థం విందు చేశారు.

ఈ విందుకు పలువురు యుగోస్లావియా మంత్రులు ఉన్నతాధికారులతో పాటు ప్రధాని వెంట వెళ్ళిన భారతీయ అధికారులు, బెల్‌గ్రేడ్‌లో భారతరాయబారి శ్రీ పి. థున్, ఫినాన్, ఆ ఘునథ ర్య, భారతరాయబార కార్యాలయోద్యోగులు కూడా హాజరయ్యారు.

ఇండియా యుగోస్లావ్ నాయకుల సంయుక్త ప్రకటన

1 వ పేజీ తరువాయి

ఆసియా ప్రాంతాలు నుంచి ఇజ్రేలీ సేనలు పూర్తిగా ఉపసంహరించుకోవడం ముఖ్యమని విజ్ఞప్తి చేశారు.

ఇండో-చైనా

ఇండో చైనా విషయంలో వియత్నాం, లావోస్‌లలో శాంతి ఒప్పందాలను పూర్తిగా అమలు జరపాలని, కంబోడియాపై బాంబు దాడులను వెంటనే విరమించాలని ఇండియా, యుగోస్లావియాలు కోరాయి.

యూరప్‌లో ఉద్రిక్తతలను సంప్రదింపుల ద్వారా సడలించే ధోరణిపట్ల ఉభయులు హర్షం వ్యక్తం చేస్తూ, ఈ ధోరణి ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు కూడా విస్తృతం కాగలదన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసినట్లు సంయుక్త ప్రకటనలో తెలిపారు.

సంపన్న దేశాలకు, వర్ధమాన దేశాలకు మధ్య గల వ్యత్యాసాన్ని భర్తీ చేయడం అత్యంత ఆవశ్యకమని ఉభయ పక్షాలు పునరుద్ఘాటిస్తూ, అన్ని దేశాలు ముఖ్యంగా వర్ధమాన దేశాలు ప్రపంచ ఆర్థిక, వాణిజ్య సమస్యల పరిష్కారంలో పాలు పంచుకోడానికి వీలుగా కృషి చేయడానికి కృత నిశ్చయాన్ని వ్యక్తం చేశాయి.

ఇండియా, యుగోస్లావియాల మధ్య వాణిజ్య, రాజకీయ, సాంస్కృతిక తదితర రంగాలలో ఇప్పటి సంబంధాల పట్ల ఉభయ దేశాల నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు.

అన్ని రంగాలలో ఇంకా విస్తృత ప్రయోజనాలకోసం పరస్పర సహకారాన్ని పెంపొందించ కోవాలన్న దృఢ నిర్ణయాన్ని వారు వ్యక్తం చేశారు.

ఈ మూడురోజుల చర్చల ఫలితాలపట్ల ఉభయ పక్షాలు పూర్తిగా సంతృప్తి చెందినట్లు, భారత ప్రధాని యుగోస్లావియా పర్యటన ఉభయ దేశాల స్నేహ సంబంధాలు మరింత పటిష్ఠం కావడానికి గణనీయంగా తోడ్పడగలదన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసినట్లు ఈ సంయుక్త ప్రకటనలో తెలిపారు.

బీహార్ అసెంబ్లీ సమావేశం వాయిదా

గవర్నర్ అంగీకారం

పాట్నా, జూన్ 17: బీహార్ మంత్రివర్గం గతరాత్రి అత్యవసరంగా సమావేశమై సిఫారసు చేసిన ప్రకారం, జూన్ 18న జరుగవలసిన రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాన్ని వాయిదా వేయడానికి రాష్ట్ర గవర్నర్ శ్రీ ఆర్. డి. భండారే అంగీకరించినట్లు అధికార ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

శాసనసభ సమావేశం జూలై 9 న జరుగుతుందని ఆయన అన్నారు.

వార్ధా - కాజీపేట ప్యాసింజర్ రైళ్ళ పునరుద్ధరణ

హైదరాబాద్, జూన్ 17: ఆహార ధాన్యాల రవాణాకై కొంతకాలం క్రితం రద్దు చేసిన వార్ధా—కాజీపేట ప్యాసింజర్లను కాజీపేట—విజయవాడ ప్యాసింజర్లను తిరిగి పునరుద్ధరిస్తున్నారు.

కాజీపేట—వార్ధా ప్యాసింజర్ రైలు కాజీపేట నుండి జూన్ 18 నుండి పునరుద్ధరించబడుతుంది. వార్ధా—కాజీపేట ప్యాసింజర్ వార్ధా నుండి జూన్ 19న పునరుద్ధరిస్తారు. కాజీపేట—విజయవాడ ప్యాసింజరు రైలు కూడా జూన్ 18 నుండి పునరుద్ధరించబడుతుంది.

నృత్య నాటికలో ఒక ప్రధాన ఘట్టం

"అండర్‌డిసి" జర్మన్ నృత్య నాటిక ప్రదర్శనం

హైదరాబాద్, జూన్ 16: జవహర్ బాలభవన్ సభ్యులు గత శనివారం రవీంద్ర భారతిలో ప్రదర్శించిన జర్మన్ నృత్య నాటిక "అండర్‌డిసి" హిందీ అనువాదం ఉల్లాసకరంగా ఉంది. ఆధునిక జీవితం గోల నుంచి తప్పించుకొనే ఒక కథా నాయకుని తెగువనే ఆధారం చేసికొని ప్రదర్శించారు. ఏకాకి కన్య ప్రణయాన్ని ఆమె ప్రియుని వేదనను చక్కగా వ్యక్తీకరించి పల్లెసీమ సాగరంలోని అనేక రకాల నృత్యాలను ఛాయిన అనుభూతి కల్గినందు వల్లనూ ఈ నృత్య నాటిక సంతృప్తికరంగా సాగిపోయింది. సింహాసనానికి అనుబంధంగా ఏర్పరచిన మద్యం సముదాయం సెట్టింగ్ నేత్రానందంగా ఉండగా దానికి అనుగుణంగా గాత్ర సంగీతం, వాద్య సంగీతం వినిపించటం శ్రవణ పేయంగా ఉంది.

అయితే దీనిలో పాల్గొన్న నటీనటులు యింకా కొంత శిక్షణ పొందటం అవసరమని నిర్వాహకులు గుర్తించుకున్నారు. కొన్ని సందర్భాలలో లాస్య విన్యాసాలు సరిగాలేవు. సంగీతానికి అనుగుణంగా భావ ప్రదర్శన లేదని చెప్పాలి. అయితే వర్ధమాన పులైన యువనటీనటులునుండింత కృషి చేస్తారనటంలో సందేహం లేదు.

సినిమా సహాయంతో ఎంత సముద్ర గర్భ జీవితాన్ని ప్రదర్శించే భావనే ప్రయత్నం విజయవంతమైనది చెప్పాలి. కెమేరా పనితనం వల్ల సముద్ర గర్భ దృశ్యాలు స్వభావంగా కన్పించాయి.

విద్యుచ్ఛక్తికి అంతరాయం లేనందువల్ల 90 నిమిషాలపాటు ఈ నృత్య నాటిక ఏ ఆటంకాలు లేకుండా సాగిపోయింది.

ఖిల్లోడు పెంగాళ్ళు ఆనంద సారా

షేక్ జాన్సన్‌శాస్త్రి

ఏది సుఖం? ఏది సుఖం? ఏది ఆనందం? ఏది దుఃఖం? ఏది తాత్కాలికం? ఏది శాశ్వతం? ఏవి నవ్వులు? ఏవి కన్నీళ్ళు? ఇలా ద్వంద్వాల మధ్య పడి నలిగిపోతున్నాను. ఇది వేదాంతమను కుంటే నన్ను క్షమించాలి. నా మిత్రుడు చెప్పిన కథ విన్న తర్వాత ఇలాంటి అవస్థలో పడ్డాను. ఇది చదివాక మీరూ పడకపోతే నామీదొట్టు!

కథకుముందు ఉపోద్ఘాతం రెండుముక్కలు. మద్యం తాగటం ఆనందమా? బ్రహ్మానందం అన్నారు దాని రుచి తెలిసినవారు. అదేవన్నా మధుమధురమైలాడే పిండివంటలతో కూడిన భోజనమా? వో చల్లటి శీతాకాలం ఉదయాన కొండవొమ్మున పొడిచే సూర్యోదయమా? వెన్నెల్లో ఏటి వొడ్డున కూర్చున్నప్పుడు నీటి జాలులో ఎగిరెగిరి పడే చేపపిల్లల దృశ్యమా? 'మంచినీళ్ళిస్తావా' అనడిగితే మోహపాశం లాంటి పొడవాటి వాలు జడతో బుగ్గన చురక తగిలించి 'మా అక్కనే అడుగు' అంటూ వోంగాచూస్తూ పారిపోయిన మరదలిపిల్లగా? ఎండాకాలం వెన్నెలరాత్రి, చల్లగాలికి డాబా మంచాలు వేసుకొన్నప్పుడు పని పూర్తి చేసుకొచ్చి పక్కనేనాడ కొరుగుతున్న భార్య జడలోంచి గుప్పున పొంగిన సన్నజాజుల పరిమళమా?—ఇవేవీకాదు. ఇంతకు మించింది వీటికి అతీతమైంది, బ్రహ్మానంద సబ్రహ్మచారి అయినటువంటిది ఆ మద్యపానమాధుర్యం అని వాదించారు మిత్రులంతా. ఇది నా పిచ్చి. అది వాళ్ల పిచ్చి. ఒకరి పిచ్చి మరొకరికి చేదు కనుక నా మిత్రుం పిచ్చి ఆనందపు చేదుకథ ఆలస్యం చేయకుండా మనవి చేస్తాను.

విస్కీశ్వరరావు, బ్రాందీమూర్తి ప్రాణ స్నేహితులు. ఇద్దరూ నిరంతర తపస్సమాధిలో ఉండే మద్యమహర్షులే. వాళ్లిద్దరికీ భేదా ల్లేను. ఒకళ్ల గ్లాసులోది మరొకరు పోసుకొని ఒకరి నోట్లో మరొకడు ముద్ద పెట్టి వేళ్ళు కొరుక్కుంటూ ఉంటారు. వాళ్లకి తెలియని మద్య విశేషం మరొకటి లేదు. అన్ని రకాల సారాయిల్ని అవుపోసన పట్టారు. జాతీయ సారాయిల్ని ఆవలోడనం చేసింతర్వాత వాళ్లకి మిగిలిన కోర్కె ఒక్కటే. విదేశీ సారాయాల్ని రుచి చూద్దామని. ఆ కోరిక ఒక రోజునసిద్ధించింది. మిత్రుడు స్కాచ్ విస్కీ పార్టీకి పిలిచాడు. ఇంగ్లండు నుంచి సరాసరి తూము లూరు విచ్చేసిన ఆసామిని చూసేసరికే ఇద్దరికీ పరవశమై పోయింది. ముస్తుగా గ్లాసుపైన గ్లాసు పట్టించేశారు.

ఈ రోజు నా పుట్టిం రోజుకంటె గొప్పది అన్నాడు విస్కీశ్వరరావు.

ఈరోజు ఉగాది పండుగ అన్నాడు బ్రాందీమూర్తి.

ఛత్ ఒక్క ఉగాదేమిటి? మన జన్మలో వచ్చె ఉగాదులన్నీ కలిపితే ఇవ్వాళవుతుంది.

ఇవ్వాళ మహా శివరాత్రి పర్వదినం. శంభో... హరహర మహాదేవ.........

ఇవ్వాళ బ్రహ్మోత్సవం.....గోవిందా... గోవిందా.......

తూములూరు వెంకటాయయ్యగారు. నేను మీకు జన్మంతా రుణపడి ఉంటాను.

వాడికీ నాకూ ప్రాణ స్నేహం. శరీరాల వేరయినా ప్రాణం ఒక్కటే. మే ఇద్దరం. కలిసి మీకు జన్మంతా రుణం.......ణం...

తూములూరు వెంకటాయయ్యగారు మిత్రులిద్దర్నీ సాగనంపి తలుపులేసుకున్న తర్వాత విస్కీశ్వరరావు, బ్రాందీమూర్తి, వీధిలో నడుస్తూ ఇలా మాట్లాడుకున్నారు.

ఒరేయ్! వెధవా! ఇందాక నేను సిగరెట్టు నోట్లో పెట్టుకుని అగ్గిపుల్ల వెలిగించరా అంటే అంత అలస్యం చేస్తావుటా?

ఒరేయ్! పుండాకోర్! నేను నీకిందతొత్తు నురా? నీ గొప్పతనమేమిటి? నా గ్లాసుఖాళీ కాకుండా ముందు తాగేశావు. నీకే కెంత పొగరు?

నీకూ నాకూ పోలికేమిట్రా రాస్కెల్? నన్ను రాస్కెల్ అంటావురా దొంగ వెధవా?

నోరెత్తావంటే తంతాను రోగ్
చెప్పు తీసుక్కొడతాను లుచ్ఛా
దగుల్బాజీ వెధవ
దినాలికోర్ నాయాల
చ హోర్మయ్
చ హోర్మయ్
ఛీ
ఛీ
జన్మలో నీ మొహం చూడను
ఇంక పదిజన్మల్లో కూడా నీ స్నేహం చెయ్యను
ఫో
ఛీ ఫో

అలా చెరొక రోడ్డుకు చీలిపోయారు ఆ ఇద్దరు ప్రాణ మిత్రులు.

తాటి చెట్టుకింద కల్లుతాగినా— ప్రభుత్వ దుకాణంలో సారా తాగినా, అంతకంటె ఖరీదైన విస్కీ తాగినా, విదేశీ మద్యం తాగినా అన్నింటి పర్యవసానం ఒకటే అనిపించింది నాకు. ఆలూమగల అన్ని తగాదాలు పడక టింటికే దారితీస్తాయని వో మహానుభావుడన్నట్లు ఏ జాతి మద్యం తాగినా తన్నులాటతో ముగుస్తుంది కాబోలు.

విస్కీశ్వరరావు, బ్రాందీమూర్తి పూర్వం తాగుడు మైకంలో సారా అంటే సారా అనుకున్నా మర్నాడు పొద్దున్న హాలో అని పలకరించుకునేవారు. విదేశీ సారాతాగి వారం రోజులయినా వాళ్లిద్దరూ కలుసుకోలేదు ఇక ఎప్పుడూ కలిసి తిరిగే ప్రశ్నేలేదని వాళ్లిద్దరు విడివిడిగా చెప్పారు నాకు.

ఆ క్షణంలో స్కాచ్ విస్కీ రహస్యం నాకు మెరుపులా తట్టింది. అంతేకాదు. బ్రిటిష్ వాళ్లు రెండువందల సంవత్సరాలు మనల్ని బానిసలుగా చేసి పాలించిన రాజకీయ దుస్తంత్ర రహస్యాన్ని కూడా పట్టేశాను. వాళ్లు మన వాళ్ళకి స్కాచ్ విస్కీ తాగించి మనలోమనం తన్నులాడుకుంటే మన నెత్తిన రాజ్యంచేశారు. కాదా?

ప్రజల ఆశయాలు మహోన్నతమైనవి

న్యాయమూర్తులు వాటిని గౌరవించాలని తిరుపతిలో శ్రీ హెచ్. ఆర్. గోఖలే హితవు

తిరుపతి, జూన్ 17: పార్లమెంటు ప్రాతినిధ్యం వహించిన ఆశయాలు, హక్కులు మహోన్నతమైనవని, వాటిని న్యాయ స్థానాలు దృష్టిలో పెట్టుకోవాలని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం న్యాయశాస్త్ర విద్యార్థుల సభలో ప్రసంగిస్తూ కేంద్ర న్యాయ, కంపెనీ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే నిన్న యిక్కడ ఉద్ఘాటించారు.

కేంద్రమంత్రికి యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వి. రామశర్మ స్వాగతం చెప్పారు.

1967 నుండి సుప్రీంకోర్టుకు, పార్లమెంటుకు మధ్య జరుగుతున్న వివాదాలను కేంద్రమంత్రి శ్రీ గోఖలే విశదీకరించారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని ఉదాహరణలను చూపుతూ కొన్ని తీర్పులలో న్యాయమూర్తులు ఎలా 'పరి' కొట్టివేసినారో వివరించారు.

ప్రభుత్వం జడ్జీల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలలో జోక్యం చేసుకోవాలని అనుకోవడంలేదని, అయితే వారు ప్రజల ఆశయాలను గౌరవించి, ప్రవర్తించాలని శ్రీ గోఖలే అన్నారు.

ప్రభుత్వం చెప్పినట్లుగా న్యాయ వ్యవస్థ చేయాలని తాము కోరడం లేదని, ప్రభుత్వం తప్పుచేస్తే దానిని వారు సరిదిద్దాలని శ్రీ గోఖలే అన్నారు.

న్యాయశాస్త్ర విద్యార్థులు సాంఘిక శాస్త్రం, తత్వశాస్త్రాలను అధ్యయనం చేయాలని కేంద్రమంత్రి చెప్పారు.

ఆయన శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించారు. (పు.వి.)

కేంద్ర ఉద్యోగుల వేతనాలు పెంచాలి

1 వ పేజీ తరువాయి

ప్రమోషన్లకు అవకాశాలు ఏర్పాటు చేయాలని—ఏ ఉద్యోగీ కూడా ఒకే గ్రేడులో ఐహుకాలం కొనసాగకుండా అసలు సర్వీసు 15సంవత్సరాలు అయిన తర్వాత ప్రతి ఉద్యోగి ప్రమోషన్ పొందాలని కూడా ఈ సమాఖ్య విజ్ఞప్తి చేసింది.

తృతీయ వేతనముల సంఘం ప్రతిపాదనలపై విమర్శ

అసలు ప్రాతిపదికగా కనీస జీతం రు. 314 వుండాలని భావించిన కమిషన్—కేంద్ర ప్రభుత్వ ఉద్యోగికి కనీస జీతం రు. 185లు సిఫారసు చేయడం ద్వారా తృతీయ వేతనాల కమిషన్ ప్రభుత్వ సిబ్బందికి చాలా అన్యాయం చేసినదని శ్రీ సుబ్బారావు అన్నారు. ప్రైవేటు రంగంలో—బ్యాంకులలో కనీసజీతం రు 392 కాగా ఇంజనీరింగ్ వ్యవస్థలలో రు 261, పెట్రోలియం సంస్థలలో రు 294లువున్నాయని, లోయర్ డివిజన్ గుమాస్తాకు వేతనాల నిర్ణయ సంఘం రు 260లు సిఫారసుచేయగా బ్యాంకులలో అట్టి స్థానాల ఉద్యోగికి నెలకు రు. 343లు, ఇంజనీరింగ్ వ్యవస్థలో రు 377లు, పెట్రోలియం పరిశ్రమలో రు 693లు వున్నాయని—ప్రథమ, ద్వితీయ వే కమిషన్ల సిఫారసుల దృష్ట్యా సిబ్బంది, పనివారల కొనుగోలు శక్తిని పునరుద్ధరించడానికి తృతీయ వేతనాల నిర్ణయ సంఘం అవసరమైన సిఫారసులు చేయడంలో విఫలం అయినదని కూడా శ్రీ సుబ్బారావు పేర్కొన్నారు. అన్ని వర్గాలకు చెందిన ప్రభుత్వ సిబ్బంది, పనివారలకు వే కమిషన్ సిఫారసులు అసంతృప్తిని కలిగించాయని, రాజకీయ పార్టీల ప్రసక్తి లేకుండా అన్ని ప్రభుత్వ సిబ్బంది యూనియన్లు, సంఘాలు ఈ సిఫారసులను తిరస్కరించాయని ఆయన అన్నారు.

సిబ్బందిఅసంతృప్తిని గమనించిన ప్రభుత్వం జూలై 6న సిబ్బంది, కార్మికుల ప్రతినిధులతో చర్చించి సమస్యలను పరిష్కరించాలని నిర్ణయించింది. నిన్న, నేడు ఇక్కడ జరిగిన సమాఖ్య సమావేశం దేశం అంతటా సంయుక్తంగా ప్రదర్శనలు, సమావేశాలు జరపవలసినదిగా పిలుపు ఇచ్చినదని ఆయన వివరించారు.

హైదరాబాద్‌లో 600 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు

హైదరాబాద్, జూన్ 17: దృష్టిలోపం ఉన్న 600 మందికి ప్రణాళికా సహకారశాఖ కార్యదర్శి శ్రీ బి. పి. ఆర్. విఠల్ నిన్న ఇక్కడి మునిసిపల్ కార్పొరేషన్ హాలులో కళ్ళజోళ్ళను పంచిపెట్టారు.

యాకుత్‌పురలో ఏర్పాటు చేయబడిన ఒక శిబిరంలో దృష్టిలోపం ఉన్న మొదలు 1,500 మందిని లయన్ డాక్టర్ నరేంద్ర స్వరూప్, డాక్టర్ యూసుఫ్ హుస్సేన్ పరీక్షించారు. వారిలో 600 మందికి కళ్ళజోళ్ళు అవసరం కాగా వాటిని ఉచితంగా పంచిపెట్టారు. మరో 900 మందికి, చికిత్స చేయించుకోవాలని వారు సలహా ఇచ్చారు.

హైదరాబాద్ లయన్స్ క్లబ్, నిజామ్స్ చారిటబుల్ ట్రస్టు, హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ వారు సంయుక్తంగా ఈ ఏర్పాటు చేశారు.

భూమికక్ష్యలో పరిభ్రమిస్తున్న అంతరిక్ష పరిశోధనాలయం 'స్కైలాబ్'ను విపరీతమైన వేడిమినుంచి కాపాడటానికి రక్షకకవచంగా అమర్చిన బ్రహ్మాండమైన ఛత్రం. ఫోటిపిజన్ తెరపై అది ఏ విధంగా కనపడినదీ పై చిత్రంలో చూడవచ్చు.

దక్షిణాఫ్రికా వస్తువుల బహిష్కరణకు పిలుపు

జెనీవా, జూన్ 17: పద్దెనిమిదికోట్ల మంది ప్రపంచ కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ట్రేడ్‌యూనియన్ నాయకులు "దక్షిణ ఆఫ్రికా సరుకులను, ఓడలను, విమానాలను బహిష్కరించ వలసినదిగా, ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేశారు.

దక్షిణ ఆఫ్రికా వేర్పాటు ధోరణికి పూర్తిగా విర్మూలించడానికి గైకొన వలసిన చర్యలలో యిది ఒకటి అని వీరు ప్రకటించారు.

అంచనాలకు, ఆదాయానికి పొంతనలేని వ్యవసాయ సంపద పన్ను ప్రహసనం!

న్యూఢిల్లీ, జూన్ 17: వ్యవసాయ సంపద పన్ను చెల్లించగలవారి సంఖ్య గురించిన అంచనాలు వాస్తవ విరుద్ధంగా వుండడంతో, వ్యవసాయ భూములపై లభించగల దని మదింపు వేసిన పన్ను మొత్తంలో చివరకు కొద్ది మొత్తాన్నే వా ప్రత్యక్ష పన్నుల విషయాల కేంద్రబోర్డు వసూలు చేయలేక పోయిందని, అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది.

1970—71లో సంపదపన్ను పరిధిలోకి వ్యవసాయ సంపదనుకూడా తీసుకు వచ్చినప్పుడు, దీనివల్ల సంపదపన్ను ఏడాదికి రు. 4 కోట్ల వరకు వసూలు కావచ్చునని, ఆ తర్వాత సంవత్సరాలలో రు. 8 కోట్లవంతున సంపద పన్ను లభించ గలదని అంచనా వేయడం జరిగింది. అయితే, వాస్తవంగా వసూలైనమొత్తానికి, ఈ అంచనాలకు హస్తిమశకాంతరం తేడా కన్పించింది. 1970—71లో రు. 8.72 లక్షలు, 1971—72లో రు. 49.43 లక్షలు, 1972—73లో రు. 51.71 లక్షలు మాత్రమే సంపద పన్ను వసూలు అయింది.

భూ కమతాలకు సంబంధించి సరైన లెక్కలు లేకపోవడం వల్ల, భూసంస్కరణల వల్ల, పరిపాలనా యంత్రాంగంలోని లోపాల వల్ల ఈ అంచనాలు తలక్రిందులైనందున, బోర్డు వర్గాల ద్వారా తెలియ వచ్చింది. జాతీయ నమూనా సర్వే (జులై 1960, జూన్ 1961) లో భూకమతాలకు సంబంధించి లభించిన సమాచారం ఆధారంగా వ్యవసాయ సంపదపన్ను చెల్లించే స్తోమతుగల వ్యక్తుల సంఖ్యను, వారినుంచి లభించగల ఆదాయాన్ని అంచనావేయడం జరిగింది.

ఈ సర్వే నుంచి అందిన సమాచారం ప్రకారం 2,50,000 మంది పన్ను చెల్లింపు దారులు వున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన సమాచారం ఆధారంగా కమిషనర్లు వీరి సంఖ్య 1,43,000గా వున్నట్లు అంచనా వేశారు. అయితే ఈ అంచనాలన్ని సరికావని ఇప్పుడు తేలింది. కమిషనర్ల తాజా అంచనాల ప్రకారం వ్యవసాయ సంపద పన్ను చెల్లింపుదారుల సంఖ్య కేవలం 40 వేలుగా మాత్రమే వున్నది.

1970—71లో ఈ చర్యను ప్రవేశపెట్టినప్పుడు రాజ్యాంగ పరంగా దీని చెల్లుబాటు గురించి అనేక హైకోర్టులలో సవాల్ చేయడం జరిగింది. ఈ చర్య రాజ్యాంగ విరుద్ధమని పంజాబు, హర్యానా హైకోర్టు తీర్పుఇచ్చింది. పెక్కు ఇతర హైకోర్టులు తాత్కాలికంగా స్టే ఉత్తర్వులు ఇచ్చాయి. ఈ వ్యవహారం అంతా 1971 అక్టోబరులో పరిష్కారమయింది. అప్పుడు సుప్రీంకోర్టు ఈ చర్యను సమర్థిస్తూ తీర్పు ఇచ్చింది.

ఈ కోర్టు వ్యవహారాలవల్ల పన్ను వసూళ్ళు ఆ స్యమైనాయి. భూకమతాలపై పరిమితులను విధించడం వల్ల కూడా ఈ పన్ను దెబ్బతిన్నది.

ఈ పరిమితుల విధింపువల్ల పన్ను చెల్లింపు దారుల ఆధీనంలోగల కమతాలు, వాటి విలువల గురించి వివాదాలు తలెత్తాయి.

ఈ క్రొత్త పన్నును వసూలు చేయడానికి ప్రభుత్వం 1970 ఫిబ్రవరిలో అదనంగా ఇన్‌స్పెక్టింగ్ అసిస్టెంటు కమిషనర్లు, ఆదాయపుపన్ను అధికారులను నియమించింది. వీరికి సహాయం చేయడానికి మరికొంత సిబ్బందిని కూడా నియమించడము జరిగింది.

అయితే ఈ వ్యవహారం అంతా కోర్టులకు వెళ్ళడంతో, అదనంగా నియమించిన సిబ్బందిని ఇతర పనులకు తరలించారు. అయితే సుప్రీంకోర్టు ఈ చర్యను సమర్థిస్తూ తీర్పు ఇచ్చిన తర్వాత కూడా, ఈ సిబ్బందిలో పలువురిని పన్నువసూలు కార్యక్రమానికి తరలించక పోవడంతో పన్ను వసూళ్ళు దెబ్బతిన్నాయి.

25500 రిస్ట్‌వాచీల స్వాధీనం

బొంబాయి కస్టమ్స్ అధికారుల సాహసచర్య

బొంబాయి, జూన్ 17: బొంబాయి కస్టమ్స్ శాఖకు చెందిన ఐదుగురు అధికారుల బృందం నిన్న ఉత్తర బొంబాయిలో మూడు గంటల వ్యవధిలో మూడు కార్లను అటకాయించి ఈ సంవత్సరంలో ఇంతవరకు కనీవిని ఎరుగనంతటి పెద్ద సంఖ్యలో దొంగతనంగా రవాణా అవుతున్న చేతిగడియారాలను స్వాధీనం చేసుకున్నారు.

రు. 18 లక్షల విలువ చేసే 25,500 చేతిగడియారాలను స్వాధీనం చేసుకోడానికి ముందు అధికారులు కనీసం పదికిలోమీటర్లు కార్లు, దుండగులతోసుదర్శనకు పోవ్వాడవలసి వచ్చింది.

కస్టమ్స్ అధికారుల బృందం కావ్యాల్‌వో జాతీయరహదారిపై గస్తీ తిరుగుతుండగా మొదటి ఒక కారు కనుపించింది. కస్టమ్స్ అధికారులు మూడు కిలోమీటర్ల దూరం ఆ కారును వెంబడించి, తుపాకు కాల్పులు కూడా జరపడంలో ఆ కారులోని దొంగరవాణావ్యాపారులు కారును వదిలి పారిపోయారు.

కస్టమ్స్ అధికారులు తిరిగి వస్తుండగా రెండవకారు కనుపించింది. అప్పుడు కూడా అధికారులు కాల్పులు జరపడంతో కారులో వారు చేతి గడియారాలతో నిండిన ఆ కారును వదిలి పారిపోయారు.

మూడవ కారు దేవనర్ వద్ద కనుపించింది. దుబాయినుంచి ఒక అరబ్ బోటులో తెచ్చిన వాటిని అక్కడే దింపినట్లు తెలిసింది. మూడవ బోటు దొంగ రవాణా దారుల్ని పది మంది వరకు వున్నందున కస్టమ్స్ అధికారులలో కొందరు అంతకు ముందు కనుపించిన రెండుకార్ల వద్ద వున్నందున ఎక్కువ పోర్టు కాల్పులు జరుపవలసి వచ్చింది.

అయితే ఎవరినీ అరెస్టు చేయ లేదు. దొంగ చాటుగా చేరవేయబడుతున్న వస్తువులలో నిరెలు, గన్‌మెటల్, వాచీ స్ట్రాప్‌లు కూడా వున్నాయి.

బీద క్రైస్తవులకు ఇండ్ల స్థలాలు

శ్రీ శరీన్‌కు వినతి పత్రం

హైదరాబాద్, జూన్ 17: క్రైస్తవ మతానికి చెందిన బీద సభ్యులకు ఇండ్ల స్థలాలను, భవన నిర్మాణాలకు ఋణాలను కేటాయించాలని కోరుతూ భారత క్రైస్తవ సంఘం ప్రతినిధివర్గం ఒకటి శ్రీ టి. ప్రసాద్ నాయకత్వాన గవర్నరు సలహాదారు శ్రీ శరీన్‌కు నిన్న ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.

ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో క్రైస్తవులకు ఉద్యోగాలను రిజర్వు చేయాలని, ఒక ముద్రాలయం, ఒక హైపు రైటింగ్ ఇన్‌స్టిట్యూట్ నెలకొల్పడానికి ఋణాలను మంజూరు చెయ్యాలని, కూడా వారు కోరారు.

ప్రతినిధివర్గంలో సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ కె. ఎల్. జాన్ శామ్యూల్, ప్రధాన కార్యదర్శి శ్రీ జి. ఇ. జేకబ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు శ్రీ వి. కుమారావు ఉన్నారు.

లేఖలు:

నన్నయ భట్టారకుని ప్రత్యేకత

ఆర్యా!

జూన్ 3వతేదీ ఆంధ్రప్రభలో మీరు ప్రచురించిన "నన్నయ్య భట్టారకుని ప్రత్యేకత" వ్యాసములో రచయిత శ్రీ జి. సుబ్రహ్మణ్యశాస్త్రి నన్నయ్యకు పూర్వము కావ్యములు, వ్యాకరణములు, ఛందోగ్రంథములు కొంతవరకు ప్రయత్నము సలిపిరని వక్కాణించిరి. నన్నయ్య భట్టుకు పూర్వమే కావ్యములున్నట్లు నన్నయ్య భట్టారకుడే "ఆంధ్రశబ్ద చింతామణి" వ్యాకరణ గ్రంథములో వ్రాసిన ఈ శ్లోకమువల్ల విదితమవుతున్నది.

"స్వస్థాన వేషభాషాభి నుత్సాస్సన్తో, రసప్రలుబ్ధధియః

లోకే బహుమన్యన్తే వైకృత కావ్యాని శ్రావ్యదసహాయ"

లోకమందు శృంగార రసాయుత్తచిత్తులగు పెద్దలు స్వదేశవేషభాషలందు అభిమానముతో అన్యదేశ్య భాషాకావ్యములన పరిత్యజించి సంస్కృత కావ్యముల వోలె స్వదేశభాషా కావ్యముల నాదరించు చున్నారని వ్రాసెను. దీనిని బట్టి చూచినచో నన్నయ్యకు పూర్వమే కావ్యనిర్మాణము జరిగినట్లు తెలియుచున్నది.

నన్నయ్యకు పూర్వము కావ్యనిర్మాణము జరిగినదన్న ఛందోగ్రంథములు వ్యాకరణ గ్రంథము లుండిన గాని సాధ్యముకాదుగదా! కవి భల్లటుడు ఆంధ్ర వ్యాకరణమును సంస్కృతమున రచించినట్లు హాలన ప్రకరణములోని 23వ సూత్రము" కవిభల్లటైః క్రియాణాం వాన్యానాం చాల్లోప ఇష్యతేహ్యేషు ప్రథమైక మాత్ర విక్రిత వాన్య దయోపేకత్యన్తే" వల్ల తెలుస్తున్నది. ఈ కవి 'భేతాళ పంచవింశతి' అను ప్రబంధమును చాళుక్య విక్రమాదిత్యున కంకితము గావించెనని, భోజమహారాజుకాలమున క్షేమేంద్రుడను కవి 'ముద్రామాత్య' మను గ్రంథమును భోజరాజునకు కంకితము గావించెనని శ్రీ చిలుకూరి వీరభద్రరావు గారు తమ 'ఆంధ్రుల చరిత్రము' ద్వితీయ భాగములో తెలియ జేసిరి. కవి భల్లటుని వ్యాకరణములోని లోపములను సంస్కరించి నన్నయ్యభట్టు తన వ్యాకరణమును మెరుగు పరచెను. దీనినిబట్టి నన్నయ్యభట్టుకు పూర్వము కవి భల్లటు డొకడుండినట్లు "ఆంధ్ర కవి తరంగిణి"—2 భాగములో చాగంటి శేషయ్యగారు అతడు కాక యింకా యిద్దరు కనిపించు చుండిరని వా రందురూ ఒకరో, లేక భిన్నులో సాక్ష్యాధారము లేనిదే చెప్పుట కష్టమని చెప్పిరి.

ఛందస్సుకు సంబంధించి సంజ్ఞాపరిచ్ఛేదములోని 40వ సూత్రము ప్రకారము "ఇన్ద్వాద్యా అపిచగణాః"అని వ్రాసిన దాని ప్రకారం నన్నయ్య ఛందోగ్రంథము వ్రాసి యుండవచ్చునని వ్రాసి యుండిరి. నన్నయ్యకు పూర్వం "కవిజనాశ్రయమును" ఛందోగ్రంథమును కీ. శ. 970—973 వరకు పాలించిన చాళుక్య నృపతి దానార్ణవుని ప్రాణసమాన మిత్రుడైన రేచన ఆతని సహకారముతో వ్రాసెనని తెలియుచున్నది.

గూడూరు శాసనములో నున్న ఐదు పద్యములలో ఉత్పలమాల, చంపకమాల వృత్తములు వున్నవని పరిశోధకులమాట. ఛందో గ్రంథమే లేకున్న గణ వివరణము వృత్త పద్య నిర్మాణము జరుగదుకదా! బెజవాడ శాసనము, అద్దంకి శాసనములందు తెలుగు పద్యములున్నట్లు పరిశోధనలవల్ల తెలియుచున్నది. కాకతిబేతరాజు, జైనమతమును ఆదరించి జైన తీర్థంకరుల చరిత్రమును "ఆదిపురాణము" అనుపేర వ్రాయించినట్లు చిలుకూరి వీరభద్రరావు కాకతీయాంధ్ర చరిత్రమందు తెలియజేసిరి.

ఇంత సాహిత్య చరిత్ర యుండ నన్నయ్య తన పూర్వీకులను స్తుతించలేదందురేమో! ఆదిరిల జనపోషు తత్పరుడు, వైదిక మతాను యాయి యవుటచే జైనమత గ్రంథమును వ్రాసిన కవిని, విరోధి రాజగు నన్నెచోడుని నుతించి యుండక పోయెనని నా యూహ. దీనికి ఉదాహరణగా పదునాల్గవ శతాబ్దిలోని మల్లారెడ్డి ఆశ్రితుడైన ఎర్రాప్రగ్గడ తన సమకాలీనుడు, ఉత్తర హరివంశకర్త శ్రీ నాచన సోమన తన విరోధి కాశ్రితుడవుట చేత స్తుతించలేదని భాషా చారిత్రకులు తెలియచెప్పిరి.

మున్ముందు మీరు వ్యాసము రచించునపుడు పూర్వాపర్యములను సాకల్యముగా గ్రహించి వ్రాయుదురుగాక.

ఇనటూరి యోగదుర్గామల్లికార్జున.
విజయవాడ—11.

వెనుకబడిన వర్గాలవారికి జరుగుతున్న అన్యాయం

ఆర్యా, వెనుకబడిన కులాలవారికి ప్రభుత్వం యిండ్లస్థలాలు పంచే విషయములో చాలా జాప్యం జరుగుచున్నది. ముఖ్యంగా ఆంధ్ర ప్రాంతములోని హరిజనులు, గిరిజనులు, ఏగతా వెనుక బడిన కులాలవారి ఇండ్ల స్థలముల పంపిణీ ప్రభుత్వం, త్వరలో చేస్తుందని కొండంత ఆశతో ఎదురు చూస్తున్నారు. ఇండ్ల స్థలాలకు దరఖాస్తులు పెట్టుకొని ఒక సంవత్సరమైనప్పటికీ ఆ కాగితములు ఏ స్థితిలో వున్నదీ, ఏమైనదీ అర్థం కాకుండా వున్నది. ప్రభుత్వ ఆదరణ బీదల యెడ యీ విధంగా కనపడుట విచారకరమైన విషయం ఇకనైనా ప్రభుత్వం యీ విషయంలో చొరవ తీసుకొని రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో వెనుక బడిన వర్గాల వారికి యిండ్ల స్థలాలు వెంటనే పంచి యివ్వడము న్యాయం.

ప్రకాశం జిల్లాలోని దర్శి, పొదిలి, కనిగిరి ఒంగోలు తాలూకాలలో వున్న వెనుక బడిన వర్గాలవారికి ఇండ్లస్థలాల పంపిణీ వెంటనే జరిపించవలసిన అవసరం ఎంతైనా యున్నది. ప్రకాశం జిల్లాలో కొన్ని గ్రామాలలో కాలనీలు కడుతున్నారు వాటిని త్వరలో పూర్తిచేసి ప్రభుత్వం బలహీన వర్గాల వారికి పంపిణీ చేయుటకు ఎక్కువ శ్రద్ధ తీసుకోవలసి యున్నది. యిండ్ల స్థలాల పంపిణీతోబాటు, బంజరు భూములను ప్రభుత్వం పంపిణీ చేయుస్తే అది వారి జీవనానికిగూడ వుపయోగపడుతుంది.

డి. రాజగోపాలరెడ్డి.

శ్రీ ప్రమాదీచ నామ సంవత్సర జ్యేష్ఠ బహుళ తదియ

1973 జూన్ 18 సోమవారం

తదియ పూర్తి

ఉత్తరాషాఢ పూర్తి

వర్జ్యం: ప. 12-29 మొ 2-14వరకు

గ్రహబలం

19-6-73 మంగళవారం

శ్రీ ప్రమాదీచ జ్యేష్ఠ బహుళ చవితి ఉదయం 5—45 కు, ఉత్తరాషాఢ ఉదయం 6—00 కు సంకట గణేశ వ్రతం. ఈ రోజు ఉదయం 5—45 లోపుగ వర్జ్యమును గమనించి ప్రయాణములు చేయవచ్చును.

మేషం: అనుకూలమయిన రోజు. వృత్తి ఉద్యోగాలు యోగావహంగా వుంటాయి. చేపట్టిన కార్యక్రమాలు విజయవంతంగా సాగుతాయి. బంధుమిత్రులతో విందు వినోదాలతో కాలంగడుపుతారు. సంఘంలో కీర్తిప్రతిష్ఠలు వృద్ధి పొందుతాయి.

వృషభం: ఆధ్యాత్మిక రంగంలో మీ కృషి రాణిస్తుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. సాహస కార్యాలు విజయవంతమవుతాయి.

మిథునం: ప్రయాణాలు, ప్రయత్నాలు నిరాటంకంగా కొనసాగుతాయి. క్రమశిక్షణ పున్నా వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. అకాలమయినా భోజన సౌఖ్యం సంభవం.

కర్కాటకం: కళత్రా రోగ్యం తగ్గుండదు. వైద్యా వసరాలకు ఆడంబరాలకూ అధిక వ్యయం చేస్తారు, ఋణాల భారం తగ్గించుకునే ప్రయత్నాలు చేస్తారు. తలచిన పనులు నెరవేరుతాయి. ఆధ్యాత్మిక, వైజ్ఞానిక వ్యాసంగం సంభవం.

సింహం: శత్రు రోగ ఋణాల ప్రభావం అదుపులో వుంటుంది. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. ఆర్థికంగా ఆదాయ వ్యయాలు సమానం.

కన్య: అనుకూలమయిన రోజు. వృత్తి ఉద్యోగాలు లాభసాటిగా వుంటాయి. ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆధ్యాత్మిక వైజ్ఞానిక వ్యాసంగం, సంతాన వర్గం వారి సౌఖ్యం సంభవం.

తుల: వృత్తివ్యాపారాలలో పోటీవున్నా స్థిరాస్తి వ్యవహారాలున్నా, బంధుమిత్రులతో స్పర్థలున్నా ప్రత్యక్షమయిన పోటీ వుండదు. కాగా శ్రమానంతరం కొన్ని కార్యాలు నెరవేరుతాయి.

వృశ్చికం: అనుకూలమయిన రోజు. వృత్తి ఉద్యోగాలు యోగదాయకంగా వుంటాయి. ఆర్థిక ప్రోత్సాహం వుంటుంది. సహచరుల సహకారం లభిస్తుంది. తలచిన పనులు శీఘ్రంగా నెరవేరుతాయి.

ధనుస్సు: కుటుంబ సంబంధమయిన చికాకులుంటాయి. వృత్తి ఉద్యోగాలలో అధిక భారం వుంటుంది. కాని మాట పలుకుబడితో కొన్ని కార్యాలు సాధిస్తారు. ప్రయాణ సూచనలున్నాయి.

మకరం: ఆరోగ్యం కొంత లోపించినా, ఉల్లాసం తగ్గదు. తలచిన కార్యాలు దైవ బలం వల్ల నెరవేరుతాయి. సంఘంలో పలుకుబడి వుంటుంది. ఆధ్యాత్మిక విషయాలపై ఆసక్తి ఆసక్తి, శుభకార్యాలలో ప్రవేశం సంభవం.

కుంభం: శుభ పుణ్య కార్యాలకై ప్రయాణాలు, అధికవ్యయం వుంటాయి. తలచిన పనులు శ్రమానంతరం నెరవేరుతాయి. వృత్తి ఉద్యోగాలలో గుప్తమార్గాల ధనాదాయం సంభవం.

మీనం: అనుకూలమయిన రోజు. శుభవార్తలు వింటారు. శుభ కార్యాలలో పాల్గొంటారు. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ప్రయత్నాలు ఫలిస్తాయి.

గూఢచారి కారిగన్

విలియమ్సన్, ఆర్చి గుడ్విన్

అయిదవ ప్రణాళిక అంతానికి దేశంలో రెట్టింపు విద్యుత్తు

వనరులను ముందే సమకూర్చాలని విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 17: ఐదవ ప్రణాళిక అంతమయే నాటికి దేశంలో విద్యుదుత్పాదనను రెట్టింపునకు పెంచడానికి కృత నిశ్చయంతో కృషి చేయగలమని, వివిధ రాష్ట్రాల విద్యుచ్ఛక్తి బోర్డుల అధ్యక్షులు మొన్న ఇక్కడ ప్రకటించారు.

రెండురోజులుగా యిక్కడ జరిగిన యీ అధ్యక్షుల చర్చలు నిన్న సమాప్తమయాయి.

ఐదవ ప్రణాళికాకాలంలో 2 కోట్ల కిలోవాట్ల అదనపు విద్యుత్తును ఉత్పత్తి చేయుడం కష్టమే అయినప్పటికీ విద్యుత్కేంద్రాల నిర్మాణానికి అవసరమైన అన్ని వనరులను సమకూర్చాలని, ఆర్థిక లోపంవల్ల ఒకవేళ విద్యుత్కేంద్రాల ఏర్పాటు చేయలేని పక్షంలో ఆ రాష్ట్రాలకు కేంద్రం తగు ఆర్థిక సహకారం చేయాలని, యీ సమావేశం అభిప్రాయ పడింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర అంగీకార యోగ్యమైన ఒప్పందం ద్వారా యీ ఆర్థిక సహకారం అందజేయాలని సభలో తీర్మానించారు.

ఐదవ ప్రణాళికలో విద్యుదుత్పాదనకు నిర్దేశించిన లక్ష్యాలను చేరడానికి అవసరమైన కేంద్రాల ఏర్పాటుకై తగినంతగా ఉక్కు, బొగ్గు, సిమ్మెంటు, యంత్ర పరికరాలు సమకూర్చడానికి వీటితో సంబంధం గల వివిధ మంత్రిత్వ శాఖలు సంసిద్ధంగా ఉండాలని మరొక తీర్మానంలో విజ్ఞప్తి చేశారు.

విద్యుత్ కేంద్రాల నిర్మాణానికి నమూనాలను రూపొందించే యంత్రాంగాన్ని పటిష్టం చేయాలి. కొత్త విద్యుత్కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించడానికి నిపుణులకు శిక్షణ సంస్థలు తెరవాలి. మరమ్మత్తు విభాగాలను మెరుగుపరచాలి. చిన్నతరహా, పెద్ద తరహా మరమ్మత్తులను చేయడానికి వేర్వేరు విభాగాలుండాలి — అని యీ సమావేశం సూచించింది.

విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేసే బొగ్గు నాణ్యతను బట్టి ధరలు నిర్ణయించడానికై యీ ధరల విధానాన్ని పునః పరిశీలించాలని కూడా వీరు సిఫార్సు చేశారు.

వినియోగంపై ఆంక్షలు గుజరాత్‌లో రద్దు

గాంధినగర్, జూన్ 17: గుజరాత్‌లో గత ఎనిమిది నెలలనుంచి అమలులో ఉన్న విద్యుచ్ఛక్తి కోతను సోమవారం నుంచి రద్దు చేస్తున్నట్టు గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ ఘనశ్యామ్ ఓజా నిన్న ఇక్కడ పత్రికా విలేఖరులకు చెప్పారు.

తారాపూర్ అణు విద్యుత్ కేంద్రం, గుజరాత్‌లోని థర్మల్ విద్యుత్ కేంద్రాలు మామూలుగా పనిచేస్తున్నందువల్లను, రాష్ట్రం అంతటా భారీ వర్షాలు కురిసి, వ్యవసాయపు పనులకు విద్యుచ్ఛక్తి సరఫరా ఒత్తిడి కొంత తగ్గినందువల్లను విద్యుచ్ఛక్తి వినియోగం ఆంక్షల రద్దుకు అవకాశం ఏర్పడిందని ఆయన వివరించారు.

ఏడిద గ్రామంలో 244 ఇళ్లు దగ్ధం: రు. 8 లక్షల ఆస్తి నష్టం

మండపేట, జూన్ 17: మండపేటకు రెండు మైళ్ళ దూరంలోని ఏడిద గ్రామంలో మొన్న సాయంత్రం గం. 5—30కు సంభవించిన అగ్ని ప్రమాదంలో 244 తాటాకు యిళ్ళు భస్మమయాయి. ఈ దుర్ఘటనలో ఒక గుర్రం, 200 కోళ్ళు కూడా కాలి పోయాయి. అగ్నిబాధిత కుటుంబాలకు చెందిన 5 గురు పిల్లలు మాడిపోయారు. సుమారు వేయి కుటుంబాలు నిరాశ్రయమయాయి. అగ్ని బాధితులలో పెక్కుమంది చేనేత కార్మికులు, వ్యవసాయ కూలీలు ఉన్నారు.

ఆలమూరు తాసిల్దారు శ్రీ కె. కృష్ణారావు తక్షణం ప్రమాద స్థలానికి వెళ్ళి అగ్నిబాధితులకు ఆహారం, ఆవాస సౌకర్యాలు చూశారు.

అగ్నిబాధితులకు గ్రామంలోని సంపన్నులు అన్నివిధాలా సహకరిస్తున్నారు. ఈ దుర్ఘటన వల్ల సుమారు రు. 8 లక్షల ఆస్తి నష్టమైందని అంచనా వేశారు.

ఇద్దరు దుర్మరణం

నిన్న సంభవించిన ఈ ఘోర అగ్నిప్రమాదంలో సేనాపతుల పేటలోని శ్రీహరిదాసుం రాజు భార్య శ్రీమతి సీతమ్మ (60) ఆమె కుమార్తె శ్రీమతి కె. కృష్ణవేణి (30) మంటలలో చిక్కుకుని దుర్మరణం చెందారు.

శ్రీమతి సీతమ్మ తాను వుంటున్న తాటాకు ఇల్లు అంటుకోగా రక్షణార్థం పక్కనేవున్న పెంకుటింటికి కూతురు కృష్ణవేణితోసహా వెళ్లింది. కానీ, ఆ పెంకుటిల్లు కూడా అగ్నికి ఆహుతి కావడంతో ఆ తల్లీకూతుళ్లు ఇద్దరూ మంటలలో చిక్కి మృతిచెందారు.

మండపేట పోలీసులు దర్యాప్తు జరిపి, శవ పరీక్ష అనంతరం వారిరువురి శవాలనూ బంధువులకు అప్పగించారు.

ఈ ప్రమాదంవల్ల సేనాపతుల పేట, కొత్తపేటలలో మొత్తం 244 గృహాలు దగ్ధమయ్యాయి. ధాన్యం, వస్తుసామగ్రి, అపరాలు, 250 చేనేత మగ్గాలు, మొత్తం రు. 2,51,000 ల విలువ గల ఆస్తి ఈ ప్రమాదంలో నష్టమైనట్లుగా రెవిన్యూ అధికారులు అంచనా వేసినట్లు తెలుస్తున్నది.

అగ్నిప్రమాదం జరిగిన వెంటనే రాజమండ్రి సబ్ కలెక్టరు శ్రీ జి. నిరంజనరావు తదితర అధికారులు వచ్చారు.

ప్రైవేట్ కళాశాల అధ్యాపకుల సమ్మె

జూన్ 20 నుండి ప్రారంభం

విజయవాడ, జూన్ 17: ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని, చాలాకాలంగా అపరిష్కృతంగా వున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలనీ ఆంధ్ర ప్రాంతంలోని ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాలకు చెందిన అనుబంధ కళాశాలల అధ్యాపకులు చేసిన విజ్ఞప్తిని ప్రభుత్వం సానుభూతితో పరిష్కరించలేకపోయినందున ఆ కళాశాలల అధ్యాపకులంతా జూన్ 20 నుండి నిరవధిక సమ్మె చేయనున్నారు. ఈ సంఘం కార్యదర్శి తరఫున నేడిక్కడ ఒక పత్రికా ప్రకటనను విడుదల చేస్తూ, హైదరాబాదులో జూన్ 15 వ తేదీని సారథ్యసంఘం ప్రతినిధులు గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్‌ను కలుసుకున్నప్పుడు ఆయన ఈ సమస్యలను పరిష్కరించడంలో తన అసహాయతను వెల్లడించారని తెలిపారు.

ఆంధ్రప్రాంతంలోని అనుబంధ కళాశాలల అధ్యాపకులంతా సమ్మె చేస్తున్నట్లయితే ఇప్పటికే పది నెలలపాటు ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం వల్ల వాయిదా పడిన పరీక్షలు మరి కొంతకాలంపాటు వాయిదా పడవచ్చు.

కళాశాల అధ్యాపకులకు, మేనేజిమెంటుల ద్వారాకాకుండా ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని, రెండు కోట్ల రూపాయల మేరకు ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలను చెల్లించాలనీ, ఇంటిఅద్దె భత్యం సదుపాయాన్ని ఎయిడెడ్ కళాశాలల అధ్యాపకులకు వర్తింపచేయాలని, ఉపాధ్యాయులపై అనుచితవేత చర్యలు ఉపసంహరించుకోవాలని మొదలైనవి. కళాశాల బకాయిలు యివ్వాలని, సంఘం కోరుతున్నది. అవసరం మేరకంటే ఒక్కరోజు కూడా సమ్మె పొడిగించాలనేది తమ అభిమతం కాదనీ, విద్యార్థులకు ప్రతిఒక్క దివసం ఎంత అమూల్యమైనదో తమకు తెలియుననీ సంఘం విద్యార్థులకు, ప్రజలకు తెలియజేసింది. తమ న్యాయమైన కోర్కెలు పరిష్కరమయ్యేటట్లు చూడడానికి ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావలసిందిగా సంఘం ప్రజలకు విద్యార్థులకు విజ్ఞప్తి చేసింది.

ఉభయ ప్రాంతాల సమైక్యవాదుల చర్చలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 17: రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యకు సమైక్యరాష్ట్ర పరిధిలోనే శాశ్వత పరిష్కారాన్ని కనుగొనేనిమిత్తం ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన సమైక్య వాదులైన నాయకులు ప్రప్రథమ చర్చలు ప్రారంభించారు.

కేంద్ర మంత్రి శ్రీ పంత్ ఇక్కడికి వచ్చినప్పుడు, ఉభయ ప్రాంతాలకు చెందిన సమైక్యవాద నాయకులు ఆయనసముందు అనేక అభిప్రాయాలను వుంచారు. వివిధ అభిప్రాయాలపై క్షుణ్ణంగా చర్చజరిపినట్లయితే, ఉభయ ప్రాంతాలకు సంతృప్తి కల్గించే పరిష్కారం సాధ్యం కావచ్చునని ఆయన వారికి సలహా ఇచ్చినట్లుగా తెలుస్తున్నది.

నేటి సమావేశానికి శ్రీ బి. అయ్యప్ప రెడ్డి, (ఎం. ఎల్. ఏ) శ్రీ ఎస్. వీరరాఘవులు (ఎం. ఎల్‌సి.) చొరవ తీసుకున్నారు. ఈ సమావేశానికి శ్రీయుతులు కె. రాజమల్లు, రెహమత్ వి.బి. రాజు, కె. ప్రభాకరరెడ్డి, ఎ. వెంకటరెడ్డి, ఆర్. రాజగోపాలరెడ్డి, టి. హయగ్రీవాచారి, ఎం.ఆర్. శ్యామారావు, కాశీసోమనాథం, టి. పాంచజన్యం, ఎ. చక్రపాణి, శ్రీమతి బి. జయప్రద హాజరైనారు.

రాజకీయ పరిస్థితిపై ఈ సమావేశంలో ప్రాథమిక చర్చ జరిగిందని, వీరు తిరిగి సమావేశం కావడానికి అంగీకరించారని ఒక ప్రతినిధి తెలిపారు.

ఇటువంటి సమావేశాలు కొన్ని జరిగిన తర్వాత, "శాశ్వత పరిష్కారాన్ని" సాధించే నిమిత్తం ఉభయ ప్రాంతాలకు చెందిన సమైక్యవాదులతో విశాల ప్రాతిపదికపై ఈ నెలాఖరులోగానే ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పించారు.

బీహారు ముఖ్యమంత్రి పాండే పతనం తప్పదా?

రానున్న పరిణామాలపై ఎ. ఐ. సి. సి. ఆందోళన: అసెంబ్లీ సమావేశం వాయిదాకు నిర్ణయం

పాట్నా, జూన్ 17: తనకు మెజారిటీ లేదన్న భావం కలిగిన తక్షణమే తాను రాజీనామా చేయగలనని బీహారు ముఖ్యమంత్రి శ్రీ కేదార్‌పాండే నిన్న ప్రకటించారు.

ఢిల్లీనుండి తిరిగివచ్చిన తర్వాత ఆయన పాట్నా విమానాశ్రయంలో విలేఖరులతో మాట్లాడుతూ "నాకు యిప్పటికీ మెజారిటీ వున్నది'' అని స్పష్టం చేశారు.

తనను పదవినుండి తొలగింపచేయాలని అసమ్మతి వర్గీయులు ప్రయత్నించినందువల్ల రాష్ట్రంలో "రాజకీయ అనిశ్చిత స్థితి'' ఏర్పడలేదని శ్రీ పాండే అన్నారు.

ఇది కుటుంబ వ్యవహారం వంటిది. ఈ నెల 24న ఇది పరిష్కార మవుతుంది'' అని ఆయన అన్నారు.

ఈ నెల 24 న శ్రీ పాండే విశ్వాస ప్రకటనను కోరనున్నారు. కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు నిర్ణయం ప్రకారం అవసరమైతే రోజునే కొత్త నాయకుని ఎన్నిక జరుగుతుంది.

క్షణంలో తొందరపడి ఎవరినో ఒకరిని శ్రీ పాండే స్థానానికి ఎన్నుకున్నట్లయితే అది మరొక విచారకరమైన పరిణామమే కాగలదు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి శ్రీ మిశ్రా బీహారు ముఖ్యమంత్రిగా వెళ్లడానికి సుముఖంగా లేరు. కేంద్ర కాంగ్రెసు నాయకులు కూడా ఆయనపై వత్తిడి తీసుకురావడం లేదు.

బీహార్ మంత్రివర్గం అత్యవసర సమావేశం

బీహారు మంత్రివర్గం నేడు అత్యవసర సమావేశం జరిపి ఈ నెల 18 న ప్రారంభం కావలసివున్న అసెంబ్లీ బడ్జెటు సమావేశాన్ని వచ్చేనెల 9 వ తేదీకి వాయిదా వేయించాలని గవర్నరుకు సిఫారసు చేయాలని నిర్ణయించినట్లు అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

కేంద్రనాయకుల వైఖరి

ఈ నెల 24 న బీహారు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో విశ్వాస ప్రకటన విషయం తేల్చుకొనడానికి పార్టీ కేంద్రనాయకులు శ్రీ పాండేను అనుమతించినప్పటికీ పార్టీలో ఇటువంటి పోరాటం రాకుండా నివారించడానికి శ్రీ పాండే రాజీనామా చేసివుండవలసిందని పార్టీ కేంద్ర వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి.

బీహారు ముఖ్యమంత్రి ఆయన నాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్నవారి విషయంలో కేంద్ర కాంగ్రెసు నాయకత్వం తటస్థ వైఖరిని అవలంబిస్తున్నది. శ్రీ పాండే నాయకత్వాన్ని వ్యతిరేకించేవారి సంఖ్య ఆయన మద్దతుదారులకన్న ఎక్కువగావున్నట్లు కన్పిస్తున్నది. కాంగ్రెసు శాసనసభ్యులలో అధిక సంఖ్యాకులు తనను వ్యతిరేకిస్తున్నట్లు శ్రీ పాండే గ్రహించడం అవసరమని ఎ. ఐ. సి. సి. వర్గాలు భావిస్తున్నాయి.

బలాబలాల ప్రదర్శనకు శ్రీ పాండే పట్టుపట్టడం వల్ల రాష్ట్ర కాంగ్రెసు పార్టీలో విభేదాలను ఆయన మరింత తీవ్రం చేస్తున్నట్లు అవుతుందని న్యూఢిల్లీలోని కాంగ్రెసు వర్గాలు భావిస్తున్నాయి. బలాబలాల ప్రదర్శనకు యిప్పటికే సన్నాహాలు ప్రారంభమైనాయి. దీనివల్ల బీహారు కాంగ్రెసులో అన్ని స్థాయిల లోను చీలికలు స్పష్టంగా కన్పిస్తున్నాయి.

ఇంత పోరాటం జరిగిన తర్వాత రాష్ట్రంలో ఎటువంటి పరిపాలన ఏర్పడుతుందోనని ఎ. ఐ. సి. సి. ఆందోళన చెందుతున్నది.

బలాబలాల ప్రదర్శనకు ఇంతగా సన్నాహాలు జరుగుతున్నప్పటికీ శ్రీ పాండేకు మెజారిటీ లభించని పక్షంలో (ఇదే జరిగేటట్లుగా కన్పిస్తున్నది) శ్రీ పాండే వారసునికోసం కాంగ్రెసు శాసనసభ్యులు చివరి క్షణంలో హడావుడిగ ఎన్నిక చేయవలసి ఉంటుందేమోనని కూడా ఎ. ఐ. సి. సి. వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. కాంగ్రెసు శాసనసభ్యులలో చివరి

ఆంధ్రప్రదేశ్‌లో అణువిద్యుత్ కేంద్రం

1973-74 ఆఖరునాటికి ఏర్పాటు

హైదరాబాద్, జూన్ 17: రాష్ట్రాలలో అవసరాలు తీర్చడానికి రాష్ట్ర విద్యుచ్ఛక్తి గ్రిడ్‌లకు తోడ్పడే నిమిత్తం కేంద్ర రంగంలో కొన్ని రాష్ట్రాలలో అణువిద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేయదలచారు. ఇలా ఏర్పాటుచేసే రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ కూడా ఉంటుంది.

అధికార ప్రతినిధి ఒకరు నిన్నఇక్కడ ఈ విషయం వెల్లడించారు.

ఈ అణువిద్యుత్ కేంద్రాలు 1973—74 ఆఖరు నాటికిగాని లేదా అయిదవ ప్రణాళిక ప్రారంభంచేనాటికిగాని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి రంగానికి నాలుగవప్రణాళికలో రు. 200 కోట్లు పెట్టుబడి కేటాయించారు. మొత్తం పెట్టుబడిలో ఇది 41వ శాతం.

1973—74 ఆఖరునాటికి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ఉత్పాదక శక్తి 888 మెగావాట్లదాకా ఉంటుందని ఇందులో 268 మెగావాట్లు జల విద్యుచ్ఛక్తి, 620 మెగావాట్లు థర్మల్ విద్యుచ్ఛక్తి చేరి ఉండగలదని అధికార ప్రతినిధి తెలియజేశారు.

రాష్ట్రం వెనుకబడి ఉండడం దృష్ట్యాను, ఆర్థిక, పారిశ్రామిక రంగాల సత్వరాభివృద్ధికి గల అవసరాలదృష్ట్యాను వచ్చే పంచవర్ష ప్రణాళికలో 'డిమాండ్'లో వార్షికాభివృద్ధి రేటు 15 శాతానికి పెంచాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు.

1974—75లో 1008 మెగావాట్లదాకా డిమాండ్ ఉండగలదని విద్యుచ్ఛక్తి సర్వే సప్తమ వార్షికనివేదికలో అంచనావేయబడినది.

అయిదవ ప్రణాళికా కాలంలో గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమాల క్రింద కనీసం 60 శాతం విద్యుచ్ఛక్తి లేని గ్రామాలకు విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేయడానికి నిధులు కేటాయించ వలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థించినట్లు అధికారప్రతినిధి చెప్పారు.

విద్యుత్ రంగానికి నిధుల కేటాయింపు చాలా తక్కువగా ఉన్నదని, దిగువసీలేరు ప్రాజెక్టు పని మందగించినదని, శ్రీశైలంలాంటి ఇతర ప్రాజెక్టుల పని త్వరితగతిని కొనసాగించడానికి వీలు లేక పోతున్నదని ఆయన వివరించారు.

దిగువసీలేరు ప్రాజెక్టు తొలివిభాగం 1974 మార్చినాటికల్లా ప్రారంభించాలని మొదట అనుకున్నాం. ఇందుకుగాను నాల్గవప్రణాళికలో రు. 48 కోట్లు అవసరం. అయితే రు 32.51 కోట్లు మాత్రమే కేటాయించబడినవి. కనుకనే ఇప్పుడు దిగువసీలేరు ప్రాజెక్టు 1975 మార్చినాటికి ప్రారంభించ వచ్చునని అంచనావేస్తున్నాం'' అని ఆయన వివరించారు.

దిగువసీలేరు హైడ్రో ప్రాజెక్టు, శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి చేయడానికి అధిక ప్రాధాన్యం ఇస్తామని ఆయన అన్నారు. తాజా అంచనాలను బట్టి అయిదవ ప్రణాళికలో దిగువ సీలేరు వద్ద 400 మెగావాట్లు ఉత్పాదకశక్తి అదనంగా ఉండగలదని, శ్రీశైలంవద్ద 220 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తిమాత్రమే ప్రారంభం కాగలదని ఆయన చెప్పారు.

నాగార్జునసాగర్ పంపుడ్ స్టోరేజ్ హైడ్రో విద్యుత్ పథకం (100 మెగావాట్లు), ఎగువ సీలేరు విస్తరీకరణపథకం (120 మెగావాట్లు) వీటిని పూర్తి చేయడానికి రు. 20 కోట్లు కావాలి. ఇవికాక కొత్తగూడెం నాల్గవదశ (220 మెగావాట్లు) విజయవాడ థర్మల్ స్కీమ్ (400 మెగావాట్లు) వీటిని కూడా అయిదవ ప్రణాళికలో చేపట్టడం జరుగుతుంది.

విద్యుచ్ఛక్తి సరఫరా ఏర్పాట్లుచేసే గ్రామాల సంఖ్య 1968—69 ఆఖరునాటికి 5,757, 1973—74 ఆఖరునాటికి వీటి సంఖ్య 10,75 కు పెరుగుతుంది.

అలాగే 1968—69 ఆఖరునాటికి పంపుసెట్లు 1,23,167 ఉండగా 1973—74 ఆఖరునాటికి వాటి సంఖ్య 2,50,000 లకు పెరుగగలదని అధికార ప్రతినిధి తెలియజేశారు.

తిమడం గ్రామంలో ఘోర అగ్నిప్రమాదం

శ్రీకాకుళం, జూన్ 17: మొన్న జరిగిన అతి దారుణమైన అగ్ని ప్రమాదంలో శ్రీకాకుళం జిల్లాలోని తిమడం గ్రామంలో దాదాపు అరడజను పెంకుటిళ్ళు తప్ప, మిగిలిన గ్రామం అంతా బూడిదపాలైంది. 250 పూరిళ్ళు అగ్నికి ఆహుతి అయినాయి. 15 పశువులు సజీవంగా దహనమైనాయి. ధాన్యంతో సహా దాదాపు ఆరులక్షల రూపాయల మేరకు ఆస్తి నష్టం సంభవించింది. అగ్నిప్రమాద బాధితులకు సహాయం అందజేయాలని శ్రీ జి. జగన్నాథం విజ్ఞప్తి చేశారు. ప్రమాదస్థలికి వెంటనేవెళ్ళి, బాధితులకు ఆహారం అందచేయవలసిందిగా ఆర్. డి. ఒ. శ్రీ వి. సూర్యనారాయణ, నరసన్నపేట తాసిల్దారును ఆదేశించారు. ప్రమాదం సంభవించిన సమయంలో విపరీతంగా గాలులు వీచడంతో మంటలు వూరంతటికీ వ్యాపించినట్లు తెలియ వచ్చింది.

కొవ్వూరు అగ్నిప్రమాదంలో 100 ఇళ్లు దగ్ధం

కొవ్వూరు, జూన్ 17: కొవ్వూరు పాత బస్తీలోని 15న సంభవించిన అగ్నిప్రమాదంలో సుమారు వంద యిళ్లు దగ్ధమయ్యాయి. రోడ్డుప్రక్కగా గల తాటాకు హోటల్‌లో తొలుత నిప్పు అంటుకుంది.

ఈ ప్రమాదం వలన ఒక సంవత్సరానికి సరిపడే ధాన్యం, మినప పాయలు, రెండు చేనేత మగ్గాలు, రు. 200 లు విలువ చేసే నూలు దగ్ధమయ్యాయి.

మంటలను అదుపులోకి తేవడానికి ప్రజలు శక్తివిధాలా ప్రయత్నించారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో నాలుగు తాలూకాలకు ప్రధాన కేంద్రంగా వున్న కొవ్వూరులో ఒక అగ్నిమాపకదళం కూడా లేదు. అయితే యీ విషయమై ప్రజలు రెండు దశాబ్దాలుగా రకరకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు.

సమీపంలోని నిడదవోలు అగ్నిమాపక కేంద్రానికి రెండుసార్లు టెలిఫోను చేయగా, అగ్ని మాపక యంత్రాలు అలభ్యమైనాయని వార్తలు వచ్చాయి.

బెంగాల్‌లో వరదలు

జల్పాయ్‌గురి, జూన్ 17: తీస్తానది కట్టలు తెంచుకుని ప్రవహించడంతో ముంపు ప్రాంతాలలో సహాయ చర్యలకై జల్పాయిగురి జిల్లా అధికారులు నేడు సైన్యం సహకారాన్ని అర్థించారు.

వరద నీరు పలు ప్రాంతాలను ఆక్రమించింది. మైనాగురి ప్రధాన రహదారి జలమయమై, రోడ్డు రవాణాకు అంతరాయం కలిగింది.

జిల్లా అధికారులు వరద ప్రాంతాలలో సహాయ చర్యలను ప్రారంభించారు.

బెంగాల్‌లోని తీస్తా—తోర్సా నదుల నీటి మట్టం నిన్న రాత్రి కురిసిన భారీ వర్షాల వల్ల ప్రమాదస్థాయి నధిగమించినట్లు తొలివార్తల వల్ల తెలుస్తున్నది.

అస్సాంలో పరిస్థితి

గౌహతి, జూన్ 17: బ్రహ్మపుత్రా నది నీటిమట్టం నేడు కూడా ప్రమాదస్థాయిలో వుండటంతో లఖింపూర్, డిబ్రూ సాగర్, శిబ్‌సాగర్ జిల్లాలలో వరద పరిస్థితి భయంకరంగానే ఉంది. ముఖ్యంగా డిబ్రూగర్ జిల్లాలో వరద ముంపు మరీ ఆందోళన కలిగిస్తున్నది.

మధ్య అస్సాం, దిగువ అస్సాం, జిల్లాలలో కూడా వరదల ముంపువారి ఆందోళన కలిగిస్తున్నది. సైనికులు పడవలతో వరదబాధితులకు సహాయ కార్యక్రమాలు చేస్తున్నారు. గత వారం రోజులుగా రాష్ట్రంలో నెలకొనివున్న వరదముంపు వల్ల సుమారు 75 వేల మంది ప్రజలు నిరాశ్రయు లయ్యారు.

సివిలు అధికారులు అన్నివిధాలా వరద బాధితులను ఆదుకొనడంలో విమానాల ద్వారా ఆహార పదార్థాలను జారవిడువవలసిన అగత్యం తప్పింది.

వరద ఉధృతికి దెబ్బతిన్న రోడ్లను పునర్నిర్మించడానికి సైనిక యింజనీర్లను నియమించారు.

అస్సాం రెవిన్యూ మంత్రి శ్రీ పరమానంద గోలాయి వరదబాధితుల సహాయ కార్యక్రమాలను సర్వేక్షించారు.

రూ. 15/-లలోనే రేడియో



మా నావల్టీస్కీమ్ క్రింద మీరు ట్రాన్సిస్టర్ పొందవచ్చును. పార్శిలు జపానులో తయారు చేయబడినవి. ... వి.పి.పి. ద్వారా పంపబడును.

BUNTY RADIOS (E-12)
DURGIANA, AMRITSAR.

ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక చదవండి

బుక్ సెల్లర్సు !
రాయలసీమ ఏరియా !!

మా "శ్రీ గిరిజా గైడ్సు" కొత్త ఎడిషన్ తయారైనవి. ఈ సం. ము మా సేల్సు సెక్షన్ కడపలో పెట్టుటంలేదు గనుక ఆ ప్రాంత సెల్లర్సు అందరూ తమ ఆర్డర్సు అన్నీ మా విజయవాడ అడ్రసునకే పంపించండి.

3, 4, 5 గైడ్సు 100 పా. న. మొత్తం 300 కాపీలు లోపు ఆర్డర్సు డిస్పాచ్ చేయలేము. కనుక ఒకే ఆర్డరులో 300 కాపీలకు తక్కువలేకుండా ఆర్డరు చేయకోరుతాము.

శ్రీ గిరిజా పబ్లికేషన్సు,
మెయిన్‌బజారు : విజయవాడ—1

కృతజ్ఞతాభివందనములు

పట్టభద్రుల ఆదరాభిమానములవలన నేను శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ సెనేట్‌కు తిరిగి ఎన్నిక అయినాను. విశ్వవిద్యాలయ సర్వతోముఖాభివృద్ధికై నేను యథాపూర్వకముగ సర్వశక్తుల కృషిచేయగలవాడను.

తమ అమూల్యమైన ఓట్లను నాకు వేసియున్న వారి కెల్లరకు నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనముల నర్పించుచున్నాను.

ఎం. బలరామరెడ్డి,
సెక్రటరీ, తిరుపతి ఫోరమ్.
తిరుపతి

బ్యాటరీ వాడు విశ్వసించిన పేరుతో



కార్లకు, ట్రక్కులకు, బస్సులకు ట్రాక్టర్లకు, జీప్‌లకు మరియు మోటారు సైకిళ్లకు

MICO

Motor Industries Co. Ltd., Bangalore

MICO/DP/758

అనుమతిపొందిన వ్యాపారి
శ్రీ అరుణా ఆటోమోబైల్స్
రాంధాన్ స్ట్రీట్, పోస్ట్‌బాక్స్ నంబరు-12, కాకినాడ-1
(బ్రాంచిలు: పోస్ట్‌బాక్స్ నంబర్ 396, బందర్ రోడ్, విజయవాడ; డాబా గార్డన్స్, విశాఖపట్టణము)

ఆల్విన్ క్వీన్ రిఫ్రిజిరేటర్ అన్ని ఇతర రిఫ్రిజిరేటర్ల మాదిరి ఇముడ్చుకొనే శక్తి కలిగిఉన్నది
(ప్లైస్ ఇతర రిఫ్రిజిరేటర్లు వదిలి వేయవచ్చునేమో అనుకొనేదివి)



ఆల్విన్ క్వీన్ గ్రౌండప్ నుంచి చేయబడింది. అది చేయుట ఒకే ఉద్దేశ్యంతో, మీకు ఉపయోగించుకోగల చోటు ఇచ్చుటే.

ఆల్విన్ క్వీన్ఫ్రిజ్—తగినంత విశాలమైనది: ఎక్కువ జాగా గల్గిన ఫ్రీజర్ గది, అల్యూమినియమ్ ఐస్-ట్రేలు, రెండు గుడ్ల ట్రేలు, ఒక బటర్ మరియు ఛీజ్ గది, సీసాలకు ఒక ర్యాక్, 3 షెల్ఫులు, తాజా కూరగాయలకు ఒక స్లైడ్-అవుట్ ప్లాస్టిక్ డీప్-కొలెక్ట్ బాస్కెట్—పెరుగుతున్న కుటుంబానికి అనువైన ఫ్రిజ్.
నున్నగా, సొగసుగా ఉంటుంది. మెరిసిపోయే ఆనొడైజు చేయబడిన మోనోగ్రామ్ పేరు ప్లేటు. ఆల్విన్ క్వీన్, ఏ గదిలో ఉంచినా ఆ గదికి ఎంతో శోభను చేకూర్చుతుంది.
ఆల్విన్ యొక్క నిజమైన అందం దాని పనితనంలో ఉన్నది. రిఫ్రిజిరేషన్ సాంకేతిక విజ్ఞానంలో అభివృద్ధి గాంచిన సరికొత్త విధానములతో తయారు చేసిన క్రొత్త సూపర్ హై-స్పీడ్, హై-ఎఫిషెన్సీ కంప్రెసర్.
1. ఏ ఇతర ఫ్రిజ్ కంటె కూడా త్వరగా చల్లబరుస్తుంది,
2. తక్కువ విద్యుచ్ఛక్తిని తీసుకోవటం వల్ల చాలా పొదుపైనది.
* థెర్మోస్టాట్ ఎంతో కచ్చితంగా పనిచేసేది కావటం చేత టెంపరేచరును సరిగ్గా నియమితం చెయ్యవచ్చును.
* మోతను లాగివేయు ఉపకరణముల వల్ల నిశ్శబ్దముగా నడుస్తుంది.
* ఏ ఇతర ఫ్రిజ్ కంటె కూడా మూడు రెట్లు ఎక్కువ శక్తివంతమైన క్రొత్త మాగ్నెటిక్ సీల్ ఉన్నందువల్ల మంచి పనితనం, దీర్ఘకాల మన్నిక గల్గినది.
* ట్రిపుల్-కోట్ స్ప్రే ఫాస్ఫేటింగ్ విధానముతో పెయింటు చేయటం వల్ల ఉన్నతమైన మరియు ఎక్కువ కాలము ఉండగల ఫినిష్ కల్గి ఉన్నది.

సీలు వేయబడిన యూనిట్ అయిదు సంవత్సరములు ఎటువంటి ఇబ్బంది లేకుండా పనిచేసేందుకు గ్యారంటీ ఇవ్వబడినది. ఏ ఆల్విన్ కూడా ప్రతి పరీక్షలో ZD రేటింగు పొందనిదే ఫ్యాక్టరీ నుంచి విడుదల చేయబడదు. 'ZD' అనగా ఎటువంటి లోపము లేనిది అని అర్థము. ఆల్విన్ కచ్చితమైన ISI మరియు ఎగుమతి వివరణములను అనుసరించి తయారు చేయబడినది. DGS & D మరియు C.S.D ల రేట్-కాంట్రాక్టుపై కూడా లభించగలదు.

ఆల్విన్ వారు మీకు సమర్పిస్తున్నారు ఫ్రిజ్‌ఎంపిక చేసుకునేందుకు గల అవకాశం!



జంబో 380 లీటర్లు
కింగ్ 250 లీటర్లు
ప్రిన్స్ 165 లీటర్లు
స్నో 140 లీటర్లు
మిన్నీ 100 లీటర్లు

ఆల్విన్ మీరు ఆధారపడ దగిన, ఒక జీవితకాలమున్న పనిచెయ్యగల్గిన వస్తువు. భారతదేశములో ఆ విధంగా ఆల్విన్ పైన ఆధారపడుతూ సుఖపడుతున్న కుటుంబాలు 2 లక్షలకు పైగా ఉన్నాయి.
* విక్రయానంతర-సర్వీసు నిజమైన సేవ! పూర్తిగా ఆధారపడదగినది!
N. B.: మీరు ఎప్పుడైనా సరే ఆల్విన్ డీలర్ వద్దకు వెళ్ళి తక్షణం ఒకటి వెంట తీసుకుపోవచ్చును. వెయిటింగ్ లిస్టుపై మీ పేరు చేర్చవలసిన పని లేదు. అసలు మాకు వెయిటింగు లిస్టులపై ఎట్టినమ్మకమూ లేదు. మ్యునిసిపల్ పరిహద్దుల లోపల ఎట్టి అదనపు ఖర్చు లేకుండా ఆల్విన్‌ను మీ ఇంటికి చేర్చి, స్థాపన చెయ్యగలము.

ప్రతి కుటుంబానికి సరిపడే సైజులలో, ఆదాయానికి దగ్గ అందుబాటులో.

ఆల్విన్ క్వీన్

కేవలం రు. 100/- అదనంగా యిచ్చి పూర్తి-సైజు ఫ్రిజ్‌ను పొందండి. ది హైదరాబాద్ ఆల్విన్ మెటల్ వర్క్స్ లి., సనత్‌నగర్, హైదరాబాద్-18.

HCM/HA/72/tel

సంగ్రహ ప్రకటనలు

కనపడుటలేదు

పిల్లవాడు 10 సం లు. చామనచాయ, బక్కపలచన, ఎత్తు 3'అ.లు. తెల్లచొక్కా, కాకీలాగు, మాటలు రావు. ఆకలి అయినచో ఏండ్లు, తినుబండారాలు యిచ్చినంతవరకు వాటేసుకుని వదలడు ది. 4—6—73 నుండి కనిపించుటలేదు. రైలులో తిరుగు చున్నట్లు తెలియవచ్చింది. దయచేసి జాడ తెలిసిన, అప్పగించినా తగిన బహుమానం యివ్వబడును.

తండ్రి యిన్నమూరి వెంకటేశ్వర్లు, కేరాఫ్ గాథంశెట్టి సత్యనారాయణ, ఫోన్ నం 421, చీరాల (ప్రకాశంజిల్లా)

ప్రకటన

మీరు నిరుద్యోగులా? ఎక్కువ ఖర్చులా, నిర్ధ, పిల్లల పెళ్ళి, ఇల్లును గురించి ఆలజడి చెందుతున్నారా? అయితే ఉచిత వివరాలకు వ్రాయండి. "పెట్టుబడి లేకుండా తీరిక వేళలో" నెలకు రు. 400 సంపాదించుటెట్లు?

SHAKTI AGENCIES (A. P.)
Sadar Bazar Delhi-6.

పుస్తకములు

రేడియోమెకానిజం ఇంటివద్ద నే నేర్చుటకు పూర్తికోర్సు తెలుగు పుస్తకములు 3 భాగములు రు.23 — సుభాష్‌పబ్లికేషన్స్, నకిరేకల్లు పోస్టు, నల్లగొండజిల్లా, ఎ. పి.

ఏజంట్లు కావలెను

మంచిరుచి, క్వాలిటీ, మరియుప్యాకింగ్‌గల 5.6 రకముల అప్పడములు, వక్కపొడి, సాంబారు పొడి, రాసంపొడులకు ముఖ్యపట్టణములలో ఏజంట్లు డిస్ట్రిబ్యూటర్లు కావలెను. ఉత్సాహముతో పనిచేయువారికి మంచి అవకాశము. కొద్ది పెట్టుబడి చాలు. వివరములతో వ్రాయండి.

B. V. GANDHI, HYDERABAD-20

ఎడ్యుకేషనల్

హోమియోపతి

హోమియోపతి వైద్య విధానమున్నై తెలుగులో సమర్థవంతమైన పోస్టల్‌ట్యూషన్ ఇవ్వబడును. ప్రాస్పెక్టసుకొరకు వ్రాయండి.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ

27—1—24 ఏలూరు రోడ్డు, సూర్యారావుపేట, విజయవాడ—2.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వారిచే ఇరుపు బడిన ఆగ్రికల్చరల్ అండ్ డ్రాయింగ్‌లోయర్ హయ్యర్ పరీక్షలకు 4 నెలలశిక్షణ పొందుటకై 8 వ క్లాసు ప్యాసు లేక ఎస్. ఎస్. ఎల్. సి., యు. సి. మెట్రిక్ ప్యాసు లేక ఫెయిల్ అయిన విద్యార్థిని విద్యార్థులనుండి దరఖాస్తులు కోర బడుచున్నవి. హాస్టల్ వసతి కలదు. ఉద్యోగం గ్యారంటీగా పొందగలరు. ఈ కోర్సులు ప్యాసు అయినవారు అగ్రికల్చరల్ డిపార్టుమెంట్‌లోను హైస్కూల్సునందు, పంచాయితీ సమితులలో టీచర్సుగాను, ఫీల్డుమెన్స్‌గాను పనిచేసి నెలకు రు. 180—250 వరకు జీతం పొంద వచ్చును. "పోస్టల్ ట్యూషన్"కూడా కలదు. ఆంధ్రప్రదేశ్ అన్ని ప్రాంతములలోను బ్రాంచ్ (ట్రైనింగ్ సెంటర్స్) కలవు. పూర్తి వివరములు అప్లికేషన్ కావలసినవారు రు1.50 పై. ఎం. ఒ. చేసి పొందవలెను.

ప్రిన్సిపాల్.

S.S.V.T. INSTITUTE (Regd.)
Digumarti St., KAKINADA-1.

కావలెను

ఒక స్మార్త గృహస్థు యింటియందు, దేవాలయమునందు పూజచేయుటకు స్మార్త, వైదిక బ్రాహ్మణుడు కావలెను. భోజనంపెట్టి, నెలకు రు. 60 —లు జీతమునివ్వబడును. వయస్సుతో నిమిత్తములేదు.

అర్హత: స్మార్త, ఆగమ, అర్చక పరీక్ష అయినవారు గాని, తత్ప్రమాన పూజావిధానము అయినను చేయువారుగా నుండవలెను.

వివరములకు: దరఖాస్తులు బాక్స్ నెం.3140, కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—3.

తలనీలాలు వేలం నోటీసు

విశాఖజిల్లా యలమంచిలి తాలూకా ఉపమాక క్షేత్రములో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవస్థానములో యింత వరకు నిల్వయున్న సుమారు 300 కెజి. తలనీలాలు తే 24—6—73 దీ మధ్యాహ్నం గం 1 టకు ఉపమాక దేవస్థానం ఆఫీసువద్ద బహిరంగ వేలములో యీ దిగువ వివరములుగల తలనీలాలు విక్రయించుటకు నిర్ణయింపబడింది. గాన రు. 100—00 లు ధరావత్తు కట్టి పాటలో పాల్గొనవలెను. తలనీలాలు ముందుగావచ్చి, చూడుకొనవచ్చును. ఆఖరు పాటదారు పాట ఖాయపడిన వెంటనే వేలం మొత్తం సొమ్ము పూర్తిగా చెల్లించి తలనీలాలు తీసుకొనవచ్చును.

పొడవు: 16 అం. 12, 10, 9, 6 అంగుళ ములు పైబడున్నవి

ఇట్లు

ఉపమాకక్షేత్రము, ఎం. వెంకటేశ్వరరెడ్డి, 15.6.1973. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

కనబడుటలేదు

ఉరవకొండ గ్రామకాపురస్తురాలైన మా తల్లి మతిస్థిమితములేక 28.5.1973 తేదీన యిల్లువిడిచి వెళ్ళిపోయినది. ఈమె వయస్సు 60 సంవత్సరములు. 5½ అ యెత్తు, చామనచాయ వుండును. ఎవరైనను ఈమెను ఏవూరు అని విచారించిన జవ్వేలు బెడుసుపల్లి అని చెప్పును. చెప్పిన వెంటనే యీమెను స్థానిక పోలీసు స్టేషనుకు అప్పగించి, క్రింది అడ్రసు వారికి తెలియచేసిన యెడల ఉచితరీతిని బహుమానస్వీకారము పొందవచ్చును. చార్జీలుకూడా యివ్వగలము.

ఇట్లు

ఉరవకొండ, ఎస్. వి. సుబ్బారాయుడు, 9.6.1973. ఫారెస్టర్, ఉరవకొండ.

ది ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

(రామగుండం డివిజను)

(భారత ప్రభుత్వ సంస్థ)

పత్రికా ప్రకటన నెం. 39

గోదావరి ఖనివద్ద రామగుండం ప్రాజెక్టుకు జూనియర్ ఎస్టిమేటర్ ఉద్యోగానికి భారతీయ పౌరులనుంచి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి.

జీతం స్కేలు: రు. 205—7—240—8—280—10—300 (కనీసం స్కేలుపై మొత్తంగొవదికట్టే వేతనం సుమారుగా రు. 420 —)

స్పెసిఫికేషన్సు: కనీసం అర్హతలు అనుభవం సివిల్ ఇంజినీరింగ్‌లో డిప్లమా హోల్డరు — డ్రాయింగ్ ఆఫీసులో ఎస్టిమేటరుగా ఒక సం.రం ప్రాక్టికల్ అనుభవంతో లేదా సివిల్ ఇంజనీరింగ్‌లో రిజిస్టర్డ్ సర్టిఫికెట్ హోల్డరు డ్రాయింగ్ ఆఫీసులో ఎస్టిమేటరుగా 3 సంవత్సరాల ప్రాక్టికల్ అనుభవంతో.

వయస్సు: 35 సం. రాల లోపు.

ఉద్యోగాలో 25%—షెడ్యూలు కులలు / షెడ్యూల్డు జాతుల అభ్యర్థులకు 17½% మాజీ సైనిక సిబ్బందికి రిజర్వుచెయ్యబడినవి. షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు జాతులకు మాజీ సైనిక సిబ్బందికి చెందినవారు తగిన అభ్యర్థులు లభించని పక్షంలో, తగిన ఇతర అభ్యర్థులచే ఈ ఉద్యోగాలు భర్తీచెయ్యబడును. ఇతరవిషయాలుసమంగావుండగా తమ పేర్లనుఎంప్లాయిమెంట్‌ఎక్స్‌చేంజీలలో ఎనోదు చేయించుకొన్నవారికి, రక్షణ సిబ్బందిపై ఆధారపడి వున్నవారికి ప్రాధాన్యం.

సమర్థులైనవారికి హెచ్చు ప్రారంభజీతం యివ్వడం విషయమై యోచించబడగలదు జీతంగాక ఉద్యోగానికి కంట్రిబ్యూటరీ ప్రావిడెంట్‌ఫండు, రిటైర్మెంటు గ్రాట్యుయిటీ, ఫామిలీ పెన్షన్‌స్కీము, తనకు, కుటుంబానికి ఉచిత వైద్యసహాయం, సెలవు ప్రయాణ సౌకర్యాలుయాజమాన్యం సమయానుగుణంగా మంజూరుచేసే ఇతర అలవెన్సులు కలవు.

పైపుచేసిన దరఖాస్తులు ఈ క్రింది వివరాలతో (ఏ) దరఖాస్తుచేసిన ఉద్యోగం, (బి) పూర్తిపేరు, (సి) తండ్రిపేరు (డి) వయస్సు, పుట్టినతేదీ, (ఇ) షెడ్యూల్డు కులాలు జాతులు (ఎఫ్) అర్హతలు విద్య, వృత్తి విషయకంగా, (జి) ప్రస్తుత చిరునామా, (హెచ్) దగ్గరలోని రైలుస్టేషను, (ఐ) శాశ్వత చిరునామా, (జె) ఇంతకుముందు చేసిన ఉద్యోగాలు—ప్రతి ఉద్యోగంలో తీసుకున్న జీతం, సర్టిఫికెట్ల యోగ్యతాపత్రాల ధ్రువపరచబడిన కాపీలు, ఫైనాన్సు మేనేజరు&సిఏఫ్. సి. ఐ. లిమిటెడ్ (రామగుండండివిజన్) హైదరాబాద్—34 పేర రు. 5 —లకు క్రాస్‌చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు (షెడ్యూల్డు కులాలు షెడ్యూల్డు జాతులు అయితే (1—25) వాపసు యివ్వబడదు జతపరచినది ది సీనియర్ పెర్సన్నల్ ఆఫీసరు ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ రామగుండం డివిజన్) 'షెప్‌మహల్'రోడ్ నెం. 7. బంజారాహిల్స్) హైదరాబాద్—34 ఆంధ్రప్రదేశ్ వారికి 30—6—1973 తేదీని గాని అంతకుముందు గాని చేరవలెను.

గవర్నమెంట్ సెమీ గవర్నమెంట్ లేదా ప్రభుత్వరంగంలోని సంస్థలలో పనిచేస్తున్నవారు తమదరఖాస్తులను డిపార్టుమెంట్‌ద్వారా పంపవలెను. వారు సాధారణంగా ట్రాన్స్‌ఫర్ లేదా పారిన్ సర్వీస్ టెరమ్స్‌పై తీసుకొనబడరు. అర్హత వున్నంతమాత్రాన ఇంటర్వ్యూకు పిలిపించబడాలనే హక్కు దరఖాస్తుదారుకలగదు

పై ఉద్యోగానికి పిలిపించబడిన అభ్యర్థికి రాకపోకలకు అతి తక్కువదారిలో లెక్కకట్టి రైలుచార్జీలు యివ్వబడును.

గడువు తేదీకి పిదప అందిన దరఖాస్తులు, పోస్టల్ ఆర్డర్ జతపరచబడని దరఖాస్తులు, అసంపూర్తి భోగ్యతాగల దరఖాస్తులు తిరస్కరించబడును. ఇంటర్వ్యూలు, ఎన్‌సిపోలు దరఖాస్తు రుసుము చెల్లించనక్కరలేదు.

సెలక్షన్‌లో మేనేజిమెంట్‌దే తుది నిర్ణయం. ఈవిషయంలో ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరాలు జరపబోదు. కేన్వాసింగ్ ఏరూపంలో జరిగినప్పటికీ అది పై ఉద్యోగానికి అభ్యర్థిని అనర్హుని కావించగలదు.

కడప పోలీసు కాల్పుల విచారణ:

'జనసమూహం రాళ్లు రువ్వలేదు'

ఎస్. బి. సి. ఐ. డి. ఇన్‌స్పెక్టర్ సాక్ష్యం

కడప, జూన్ 14: కడపలో ఎస్. జి. ఒ. ల హోంవద్ద మార్చి 19 న జరిగిన పోలీసు కాల్పులపై విచారణ జరుపుతున్న న్యాయమూర్తి శ్రీ కొండా మాధవరెడ్డి ఎదుట గురువారం నాడు స్పెషల్ బ్రాంచి సి. ఐ. డి. ఇన్‌స్పెక్టర్ శ్రీ యు. బాలసుబ్రహ్మణ్యం సాక్ష్యంయిస్తూ మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రయివేటు సెక్రటరీ అయిన శ్రీ పుల్లయ్యను గవర్నమెంట్ ఆస్పత్రివద్ద తల మీద గాయాలతో చూశానని చెప్పారు. శ్రీ సుబ్రహ్మణ్యం తన సాక్ష్యం కొనసాగిస్తూ యింకా యిలా తెలియజేశారు:

"సి. ఆర్. పి. వారు లాటీచార్జి జరపగా గాయం తగిలిందని శ్రీ పుల్లయ్య నాతో చెప్పారు. స్పెషల్ బ్రాంచి సబ్ ఇనస్పెక్టర్ శ్రీ రామయ్యకు కూడా బాలసుబ్రహ్మణ్యం సేకరించిన సమాచారాన్ని బట్టి గాయాలు తగిలాయని తెలిసింది. అప్పుడు ఆర్. ఎం. ఒ. కూడా గాయాలు తగిలాయి. సాయుధ పోలీసు కానిస్టేబిల్సు శ్రీ రామిరెడ్డిని కాపాడి వుండక పోయినట్లయితే ఆయన ప్రాణానికి అపాయం సంభవించి వుండేదని కూడా శ్రీ బాల సుబ్రహ్మణ్యం సేకరించిన సమాచారంలో తెలిందని కోర్టుకు వివరించాడు. ఆర్తాత్రి బి. వి. సుబ్బారెడ్డి ఉపన్యసించిన సమావేశం నుండి ప్రజలను సి. ఆర్. పి. దళాలు వెంటబడితరిమికొట్టాయని శ్రీసుబ్రహ్మణ్యంచెప్పారు.

బుధవారంనాడు సాక్ష్యమిస్తూ మార్చి 19 వ తేదీన కడపలో శాంతి భద్రతల పరిస్థితి మామూలుగానే ఉన్నదని తనకందిన సమాచారాన్ని బట్టి తెలిసినట్లు శ్రీ బాల సుబ్రహ్మణ్యం వివరించారు.

సి. ఆర్. పి. వారు కవ్వించి, లాటీచార్జి జరిపారు. ప్రజలు రాళ్లు రువ్వలేదు.

తాను ఎస్. జి. వో. ల భవనంలో ప్రతి సమావేశాన్ని రిపోర్టు చేస్తున్నానని, శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, శ్రీ చల్లా సుబ్బారాయుడు ప్రసంగించిన సమావేశాలకు కూడా తాను హాజరై రిపోర్టు చేశానని, చెప్పారు.

సాక్షి 19 వ తేదీ సమావేశాన్ని వివరంగా వర్ణిస్తూ గేటువద్దనుండి ప్రహారీగోడకు పది పదిహేనుమంది ఎస్. జి. ఒ. ల భవనం ఆవరణలో ప్రక్కదారిగా నిలబడి వున్నారని, జన సమూహం ఉపన్యాసకులపైకి తోసుకు వెళ్ళకుండా వారు అడ్డగించారని, బి. వి. సుబ్బారెడ్డి ప్రసంగిస్తున్న సమావేశాన్ని ప్రయివేటు సినీ నిర్మాతలు సినిమా తీశారని చెప్పారు.

తాను ఎస్. జి. ఒ. ల భవనం దక్షిణపైపున గల ఒక యింటి ఆవరణలో నిలబడ ఉన్నానని సాక్షి చెప్పారు..

శ్రీ కె. రామమూర్తి కృతజ్ఞతాభివందనాలు తెలుపుతుండగా ప్రజలలో ఉద్రిక్తత ఎక్కువైందని, నాగరాజుపేట వైపు కొందరు ప్రజలు పరుగెత్తడం తాను చూశానని, కొంతసేపు వారి కేకలు విన్న తరువాత అక్కడ ఉన్న ఒక వ్యక్తి చెప్పిన దానినిబట్టి సి. ఆర్. పి. వారు లాటీచార్జికి దిగారని తెలిసిందని, ఆ స్థలాన్ని వదలిపెట్టి కడప పోలీసు క్లబ్‌కు రాత్రి 10—30 గంటలకు భోజనం చేసిన తరువాత అనేక సందు గొందుల గుండా చేరుకున్నానని సాక్షి తన వాజ్ఞ్మూలంలోచెప్పారు.

తాను కాల్పులు జరిగినట్లు శబ్దం వినలేదని సాక్షి చెప్పారు. హైదరాబాద్‌లోని అధికారులకు వెంటనే ట్రంక్ టెలిఫోన్‌చేసి, మరి కొంత సమాచారం సేకరించిన తరువాత ఈ సంఘటనలను గురించి తెలియ చేశానని, మార్చి 21 న మరి కొంత సమాచారాన్ని ఎస్. బి. సి. ఐ. డి. పోలీసు సూపరింటెండెంట్‌కు అందజేశానని సాక్షి చెప్పారు.

అంతకుముందు కడప రెండవ పట్టణ పోలీసు స్టేషన్ ఎస్. ఐ. శ్రీ వేమా నారాయణ కూడా సాక్ష్యం చెప్పారు.

కడప సర్కిల్ ఇనస్పెక్టర్ శ్రీ బి. రామకృష్ణ సాక్ష్యం చెబుతూ మార్చి 19 వ తేదీ సంఘటన తరువాత పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎస్. పి. ద్వివేది ఆ స్థలానికి వచ్చి ఎస్. జి. వో. ల భవనంలోకి వెళ్లి ఆర్. డి. ఒ. శ్రీ గంగులును, తహశీల్‌దారు శ్రీ కె. పి. రాజపాల్‌ను, యింకా ఆ సంఘటన జరిగినప్పుడు ఉన్నవారినీ సంఘటనను గురించి ప్రశ్నించారని, శ్రీ గంగులు ఆయనకు చెప్పిన విషయాలు సమన్వయంగా లేనందున జిల్లా కలెక్టర్‌ను అక్కడకు రప్పించాలని సూచించారని సాక్షి తెలియ జేశారు.

తాను దగ్గరలోగల టెలిఫోన్‌పై జిల్లా కలెక్టర్‌ను పిల్చి సూపరింటెండెంట్ కూడా మాట్లాడిన తరువాత జిల్లా కలెక్టర్ సంఘటన జరిగిన ప్రాంతానికి వచ్చారని శ్రీ రామకృష్ణ చెప్పారు.

ఎస్. జి. వో. ల హోంలకికి వెళ్లి కలెక్టర్ ఆర్. డి. ఒ. శ్రీ గంగులును చూశారని, తాలూకా మేజిస్ట్రేట్ శ్రీ రాజపాల్ కూడా అక్కడే ఉన్నారని, వారు చాలా ఆందోళన చెంది ఉండటం గమనించి వెళ్లిపొమ్మని, ఏదో కొన్ని మాత్రలు వేసుకుని విశ్రాంతి తీసుకొమ్మని కలెక్టర్ కోరారని, వారు ఆ విషాదకరమైన రోజున అక్కడనుండి వెళ్లిపోయారని సాక్షి చెప్పారు.

జిల్లా కలెక్టర్ శ్రీ వి. చంద్రమౌళి వెంటనే మెజిస్ట్రేటు విచారణ జరపాలని ఉత్తర్వులు జారీచేశారని సాక్షి చెప్పారు.

తరువాత జరిగిన సంఘటనను గూర్చి సాక్షి తన వాజ్మూలంలో వివరించారు.

జూన్ 19న వరంగల్‌కు శ్రీ శరీన్ పయనం

హైదరాబాద్ జూన్ 17: గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి శరీన్ జూన్ 19వ తేదీ ఉదయం కారులో వరంగల్‌కు వెడతారు. ఆయన జూన్ 20 సాయంత్రానికి ఇక్కడికి తిరిగి వస్తారు.

పొగాకు పరిశ్రమ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక బోర్డు

74 నాటికి నియమిస్తారని శ్రీ రఘురామయ్య ప్రకటన

గుంటూరు జూన్ 17: పొగాకు పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే నిమిత్తం టుబాకో మార్కెటింగ్ బోర్డు 1974 పంట కాలానికి పని ప్రారంభిస్తుందని యీ బోర్డు నియామకం విషయమై వ్యవసాయ శాఖ, పరిశ్రమల శాఖ సంప్రదింపులు పూర్తి చేశాయని, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రఘురామయ్య నిన్న యిక్కడ ప్రకటించారు.

ఈ బోర్డు పొగాకు వాట్ల దగ్గరనుండి విక్రయం వరకు గల సమస్యలను శాశ్వత ప్రాతిపదికపై పరిష్కారానికి ప్రయత్నిస్తుంది.

పొగాకు ధర సహేతుకంగా ఉంటుందని యీ విషయంలో బోర్డు కలుగజేసుకొనే ప్రయత్నాలు జరుగవని ఆయన స్పష్టం చేశారు.

ఇండియన్ టుబాకో అసోసియేషన్ ఇచ్చిన విందులో ఆయన ప్రసంగించారు

ప్రకాశంజిల్లా పర్యటన

శ్రీ రఘురామయ్య తన స్వస్థలమైన సంగం జాగర్లమూడిలో పర్యటనకు బదులు నేడు ప్రకాశం జిల్లాలో పర్యటిస్తారు.

ఆయన 20 21 తేదీలలో చీపూరు జాగర్లమూడి పర్యటిస్తారు. ఆయన 22 21 తేదీలలో హైదరాబాదులో వుండి ఢిల్లీకి బయలుదేరే ముందు అన్ని వర్గాల వారితో చర్చలు జరుపుతారు. (ప. వి)

గోపాలపట్నం సంఘటన గాయపడిన వారిలో ఒక మృతి

విశాఖపట్నం జూన్ 17: గోపాలపట్నంలో ఈస్టు కోస్టు గ్యాస్ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న సందర్భంగా గత బుధవారం నాడు కాలిన గాయాలు తగిలిన శ్రీయుతులు ఎస్. ఎస్. ప్రకాశరావు వాసిరెడ్డి వెంకటప్పయ్య (ఆంధ్ర యూనివర్సిటీ సెనేట్ సభ్యుడు) లలో శ్రీ ఎస్. ఎస్. ప్రకాశరావు (26) స్థానిక కింగ్ జార్జి ఆస్పత్రిలో జూన్ 14 వ తేదీ రాత్రి మృతి చెందారు.

గాయాలు తగిలి చికిత్స పొందుతున్న రెండవవారు శ్రీ వాసిరెడ్డి వెంకటప్పయ్య పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉన్నది.

ఇక్కడకు సమీపంలో ఉన్న గోపాలపట్నంలో కొత్తగా స్థాపించిన ఈస్టు కోస్టు గ్యాస్ ప్లాంట్‌లో శ్రీయుతులు ప్రకాశరావు వెంకటప్పయ్యలు పరిశీలన జరుపుతూ ఒక సీసం పైపు జాయింటు వద్ద ఉన్నారు. ఆ పైపులో ఒకవైపునుండి అల్కహాలు ఆవిరి ప్రవహిస్తూ మరొక వైపునుండి సల్ఫ్యూరిక్ యాసిడ్‌వస్తుండగా హఠాత్తుగాఆసీసంపైపు అతుకు విరిగిపోయి, ఆ ద్రావకంమీద పడటంతో యిరువురికీ క్రిందనుండి పై వరకూ శరీరమంతా కాలిపోయింది. వరిని వెంటనే కింగ్ జార్జి ఆస్పత్రిలోచేర్చారు. వారు స్మారకస్థితిలో ఉండి మాట్లాడుతూ ఉన్నారు.

శ్రీ ఎస్. ఎస్. ప్రకాశరావుకు రెండు నెలల క్రితమే వివాహమైంది. శ్రీ ప్రకాశరావు రచయిత. చాలా సంవత్సరాలు ఆయన విశాఖ రచయితల సంఘానికి కార్యదర్శిగా పనిచేశారు. విప్లవ రచయితల సంఘంలో ఆయన సభ్యుడు కూడా. (మ. వి.)

టెండరు నోటీసు

రాజమండ్రి మున్సిపాలిటి

ఆర్‌.సి. నెం. ఇ3—టి. నెం. 5/73—74 తేదీ 11—6—73.

ఈ క్రింది పనులకు ఈ మునిసిపాలిటీకి చెందిన రిజిస్టర్డు కాంట్రాక్టరుల నుండి సీలు వేసిన టెండర్లు రాజమండ్రి మునిసిపాలిటి కమిషనర్ గారిచే, 21—6—1973 తేదీ సాయంత్రం 4—30 గంటల వరకు స్వీకరించబడును. టెండరు ఫారములు, షెడ్యూలు 20—6—73 వరకు విక్రయించ బడును. ఇతర షరతులు మామూలుగా అమలులో వున్నవి.

షెడ్యూలు 'బి'

వ. నెం.	పని వివరము	కంట్రాక్టు విలువ	ఎర్నెస్టుమనీ ఇప్పుడు: ఆ తర్వాత	ధరావత్తు	టెండరుఫారం ఖరీదు	పూర్తి చేయుగడువు
1.	28 వ వార్డులో జాంపేట మెయిన్ రోడ్డుమీద గాంధి విగ్రహం వరకు రిజర్వు పోలీసు లైను ప్రక్కనే వావాయిపేట మెయిన్ రోడ్డు పొడుగున బైపాస్ రోడ్డు పై కల్వర్టు నుండి బ్లైప్ డిజైన్ మేసన్రీ డ్రెయిన్ నిర్మాణం	21,147	529—	మిగిలినమొత్తం కాంట్రాక్టు విలువలో 5% వంతున బిల్లులో చెయ్యబడును	రు. 5.15	రెండు నెలలు
2.	28 వ వార్డులోని హైస్కూలు డ్రెయిన్‌ను అనుసంధించడానికి జాంపేట మ్యునిసిపల్ ఎలిమెంటరీ స్కూలు నుండి జాంపేట మెయిన్ రోడ్డు తూర్పుప్రక్క బ్లైప్ డిజైన్ మేసన్రి డ్రెయిన్ నిర్మాణం	12,596	315	డిటో	5—15	ఒక నెల

(సం) పి. జి. శ్రీరాములు,
కమిషనర్.

కాఫీబోర్డు, బెంగుళూరు

1973 జులై బహిరంగ వేలం ద్వారా పూల్ కాఫీ సేల్సు అమ్మకం ప్రోగ్రాం

1973 జులైలో 'బహిరంగ' వేలం ద్వారా పూల్ కాఫీ అమ్మకం ప్రతివేటుకు ఎదురుగా సూచించబడిన తేదీని జరుగును.

1. బెంగుళూరు 10—7—1973 (మధ్యాహ్నం 2—30 గం.)
2. కోయంబత్తూరు 17—7—1973 (ఉదయం 10—00 గం.)
3. విజయవాడ 28—7—1973 (ఉదయం 10.00 గం.)

కేంద్ర రాష్ట్రంలోని పూల్ ఏజంట్ల డిపోలవద్ద వున్న స్టాకులు ఎంత 1973 జులైలో విడుదల చెయ్యబడేదీ కోయంబత్తూరులో జరిగే వేలంలో బహిరంగపరచబడును.

విజయవాడ పూల్ వేలంలో విజయవాడ సేల్సుడిపోవద్దను నరసీపట్నం పూల్‌డిపోవద్దను వున్న స్టాకు బహిరంగపరచబడును.

10—7—1973 న బెంగుళూరులో పాత పంట కాఫీకి "క్లోజుడు వేలం" జరుగును. బిడ్సు ఉదయం 10 గంటలనుంచి మధ్యాహ్నం 2—30 గంటలవరకు స్వీకరించబడును.

1973 మే నెలకు సగటు ధరలు

1973 మేలో 'బహిరంగ వేలం' ద్వారా పూల్ అమ్మకాలలో రాబట్టిన సగటు ధరలు (ఎక్సయిజు డ్యూటీ కలుపుకొని — అమ్మకం పన్నుగాక) దిగువ యివ్వబడినవి.

50 కేజీలకు రూ.లలో

1.	ప్లాంటేషన్ 'పిబి.'	399.25
2.	ప్లాంటేషన్ 'ఏ'	355.00
3.	ప్లాంటేషన్ 'బి'	341.00
4.	ప్లాంటేషన్ 'టిఆర్.'	332.00
5.	ప్లాంటేషన్ ఇపి బల్క్	342.50
6.	అరబికా చెర్రి 'పిబి.'	331.50
7.	అరబికా చెర్రి 'ఏబి.'	322.50
8.	అరబికా చెర్రి 'టిఆర్.'	275.75
9.	అరబికా చెర్రి ఇపి బల్క్	283.25
10.	రోబస్టా చెర్రి 'పిబి.'	279.75
11.	రోబస్టా చెర్రి 'ఏబి'	278.50
12.	రోబస్టా చెర్రి టిఆర్.	243.75
13.	రోబస్టా చెర్రి ఇపి బల్క్.	261.75

సి. వి. సుబ్రమణియన్,
చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసర్.

సంగ్రహ ప్రకటనలు

పుస్తకములు

200 అనుభవ వర్తక రహస్యములు సెంటు, సోపు, హేర్‌ఆయిల్, సిరా, పౌడరు, అగరువత్తులు, సాంబ్రాణి, మైనపువత్తులు వగైరా చేయు విధానము. రు. 5—50 ప్రాచీనకొక్కోకము(బొమ్మలతో) రు3.25 కుట్టుపని స్వబోధిని పటములతో రు 5.00

Kasturi Agency,
34, P.K. G.St., Ist Lane, Madras-1.

రేడియో ట్రయినింగ్

రేడియో ట్రాన్సిస్టరు మెకానిజంలో ఉత్తమ శిక్షణ. మా సంస్థలో శిక్షణ పొందిన వారికి గవర్నమెంటు సర్టిఫికెట్లు ఇవ్వబడును. స్కాలర్‌షిప్పులు కూడా కలవు. గవర్నమెంట్ ఉద్యోగములకు మరియు బ్యాంకుల ద్వారా ఋణములు పొంది స్వంతముగా వ్యాపారము చేయదలచుకొన్నవారికి మంచిఅవకాశము. ప్రాస్పెక్టస్‌కు స్వంత చిరునామాకల స్టాంపువేసిన కవరు పంపవలెను.

జవహర్ ఎలక్ట్రానిక్ అండ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్
(Recognised and Aided by Govt. of A.P.)
సూపర్ బజారు ఎదురుగా, విజయవాడ 2.

ది ఏటికొప్పాక కో-ఆపరేటివ్ అగ్రికల్చర్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్, నెం. యం. 191, దార్లపూడి.

ఏటికొప్పాక పోస్టు 531082, (నరసీపట్నం రోడ్, రైల్వేస్టేషన్-దక్షిణ మధ్యరైల్వే) విశాఖపట్నం జిల్లా

బిల్డింగ్ వర్క్సుకు టెండరు నోటీసు

నిర్ణీతఫారంలో సీలువేసిన టెండర్లు — కవరుపైన పనిపేరు వ్రాసినవి రాష్ట్ర, కేంద్రప్రభుత్వ సర్వీస్‌లో రిజిస్టరైన ప్రసిద్ధఫరంలనుంచి లేదా తగు అనుభవం పేరు పొందిన ఫరంలనుంచి మెసర్స్ జె. జె. అసోసియేట్స్, ఆర్కిటెక్ట్సు అండ్ ఇంజనీర్స్ కో—ఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకు బిల్డింగ్స్, మహారాణిపేట, విశాఖపట్నం—530002 వారి ఆఫీసుకు 16—7—73 తేదీ మధ్యాహ్నం 3—00 గంటలకు భారతీయ కాలమానం లోపుగా గాని ఇంకా అంతకుముందేగాని చేరునట్లు ఆహ్వానించబడుతున్నవి. టెండర్లు ఆర్కిటెక్ట్సు ఆదేరోజున భారత కాలమానం ప్రకారం 4—00 గంటలకు ఆర్కిటెక్ట్సు ఆఫీసులో హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును.

పని వివరము.	కంట్రాక్టు మొత్తము.	ఇ. ఎం. డి.	టెండరు షెడ్యూలు ఖరీదు.	పూర్తిచేయు గడువు
ఏటికొప్పాక వద్ద మెటర్నిటీ హాస్పిటల్ బిల్డింగులు, అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్‌కు అదనపు (కొత్తచేర్పులు) నిర్మాణం.	రు. 3,00,000—00	రు. 7500	రు. 75.00	ఆరుమాసాలు

గమనిక: 1. టెండరు డాక్యుమెంట్లు వాటి ఖరీదును రొక్కంగాగాని, మనియార్డరుద్వారాగాని 25—6—73 నుంచి — 15—7—73 వరకు ఆఫీసు పనిచేసే అన్ని రోజులలోను ఆఫీసు వేళలలో మెస్సర్స్ జె. జె. అసోసియేట్స్, ఆర్కిటెక్ట్సు, అండ్ ఇంజినీర్స్, మహారాణిపేట, విశాఖపట్నం—530002 వద్దవున్న వారి ఆఫీసునుంచి పొందవచ్చును. టెండరు డాక్యుమెంట్లు పోస్టులో పంపవలసి వున్న పక్షంలోపోస్టేజి క్రింద టెండరు డాక్యుమెంట్ల ఖరీదుతో పాటు అదనంగా పెట్టుకు రు. 10 — వంతున పంపాలి.

2. నిర్ణీతమైన ఎర్నెస్టుమనీ, దిగువ సంతకంచేసిన వారిపేర ఏ షెడ్యూల్డు బ్యాంకుపైనైనా తీసుకొన్న బ్యాంకు డ్రాఫ్టు రూపంలోనే పంపాలి. ఎర్నెస్టుమనీ లేకుండా అందిన టెండరు తిరస్కరించబడును.

3. ఏ టెండరునైనా లేక అన్ని టెండర్లు ఏకారణము తెలుపకనే అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు దిగువ సంతకం చేసినవారు అధికారం కలిగివున్నారు.

సెక్రెటరీ,
ది ఏటికొప్పాక కో-ఆపరేటివ్ అగ్రికల్చర్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్, ఏటికొప్పాక.

చిట్ టెండరు నోటీసు

1. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానము యాదగిరిగుట్ట గారిచే పి.డబ్ల్యు.డి., ఆర్. అండ్ బి., లేక నీటిపారుదల శాఖలో నమోదు చేయబడిన "ఏ" క్లాసుకు చెందిన కంట్రాక్టరుల నుండి యీ క్రింది పనులకు నిర్ణీత ఫారములపై సీలు వేసిన టెండర్లు తేదీ 12—7—73 పగలు గం. 3 వరకు కోరబడుచున్నవి.

2. టెండరుల వెంట రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ లేక సంబంధించినశాఖలలో నిర్వహించిన పనులయొక్క సర్టిఫికెట్ కాని జతపరచవలయును.

3. టెండరుదారులు వారిరేట్లను అంకెలలోను, అక్షరములలోను మరియు ప్రతి పనికి అగు మొత్తమును వ్రాయవలయును

4. ఆదాయం పన్నుకు సంబంధించిన clearance సర్టిఫికెటు, సంబంధించిన ఆదాయం పన్ను అధికారులనుండి పొంది టెండరు వెంట జతపరచవలయును.

5. టెండర్లు తేదీ. 12—7—73 సా. 5 గం.లకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ద్వారా గాని వారి ప్రతినిధి ద్వారా గాని టెండర్ దార్లులేక వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

6. ప్రతి టెండరువెంట ఆయా పనుల కొరకు వాటి ఎదుటసూచించిన ధరావత్తు (E.M.D. డబ్బు) శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానము ధనాగారములో Works Deposit అను పద్దు క్రింద జమ చేయించి అట్టి చలాన్ జతపరచవలయును.

7. టెండరు ఫారములు కావలసినవారు తేదీ 2—7—73నుండి 10—7—73 వరకు కార్యాలయము పనిచేయు వేళలలో దరఖాస్తువెంటు టెండరు ఖరీదు దేవస్థానము ఖజానాలో Works Deposit అను పద్దు క్రింద జమకట్టిన చలాన్ జతపరిచి దేవస్థానము సివిల్ సెక్షన్ నుండి పొందవచ్చును.

8. ఈ క్రింద సంతకము చేసినవారు యేదేని లేక అన్ని టెండర్లను యేకారణములు తెలుపకయే తిరస్కరించు అధికారము కలిగియుందురు.

9. వివరమైన టెండర్ నోటీసు దేవస్థానము నోటీసుబోర్డుపైన అంటించబడి కలదు మరియు యిట్టిది దేవస్థానము సివిల్ సెక్షనులో కార్యాలయము పనిచేయు వేళలందు చూడవచ్చును.

క్రమ సంఖ్య	పని పేరు.	అగ్రిమెంటు	కంట్రాక్టు పని విలువ. రు.	టెండరు షెడ్యూలు ధర రు.	ధరావత్తు చేయవలసిన మొత్తం రు.	పని పూర్తి చేయుటకు గడువు
1.	శ్రీ లక్ష్మీ నరసింహస్వామి యాదగిరిగుట్ట ఆలయ పునరుద్ధరణ సివిల్ పని దేవాలయ విస్తరణ	ఎల్. ఎస్.	1,24,050 —	25 —	3100 —	9 నెలలు

కె. వి. దేశాయి,
కార్యనిర్వహణాధికారి
శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానము,
యాదగిరి గుట్ట తా భువనగిరి, జి. నల్లగొండ, ఆం. ప్ర.

యాదగిరి గుట్ట
తేదీ. 10—6—1973.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

టెండరు నోటీసు

Roc.No. Adv/4/EEI/1973-74 Dated 11th June 1973.

1. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టి. టి. దేవస్థానములు, తిరుపతివారు యీ క్రింది పనులకు రిజిస్టర్ కంట్రాక్టరులనుండి సీలువేసిన టెండర్లను ఆహ్వానిస్తున్నారు. టెండరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్—1, టి.టి. దేవస్థానములు, తిరుమలవారికి సీలువేసిన కవర్లలో ఆయనకు 11—7—1973 మధ్యాహ్నం 3—00 (భారత కాలమానం)ల లోపుగా గాని అంతకుముందు గాని చేరునట్లు పంపాలి.

2. టెండరు డాక్యుమెంట్లు వాటి ఖరీదును స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా ఆంధ్రాబ్యాంక్ లిమిటెడ్ లేదా టి. టి. డి. చలానాలు చూపి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి ఆఫీసునుంచి 2—7—1973 నుండి 9—7—1973 వరకు ఆఫీసు పనివేళ లందు పొందవచ్చును. చెక్కులు అంగీకరించబడవు. టెండరు డాక్యుమెంట్ల ఖరీదు ఏపరిస్థితిలోను వాపస్ యివ్వబడదు.

3. టెండరు డాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపబడవు. తిరుమలలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్—1వారి ఆఫీసు నుంచి టెండరు డాక్యుమెంట్లు తెప్పించుకొనడానికి టెండరుదారులు తమ స్వంతఏర్పాట్లు చేసుకోవలెను.

వరుస నెం. 1.	పనివివరము. 2.	సుమారుగా టెండరు పెట్టిన పనివిలువ 3. రు.	ఇ.ఎం.డి. 4. రు.	అగ్రిమెంటు ఫారం 5.	పూర్తిచేయు గడువు 6.	టెండరు డాక్యుమెంట ఖరీదు 7 రు.	కంట్రాక్టరు తరగతి 8
1.	టి.ఆర్. నెం 18/ఇఇ./73—74 తిరుపతి నుంచి తిరుమలకు 2వ ఘాట్ రోడ్డు మైలు 0/0 నుంచి 1 10 వరకు నల్లతారు పూత.	1,00,000	2500	ఎల్. ఎస్.	మూడు నెలలు.	50 —	క్లాస 2 ఆపైన
2.	టి.ఆర్. ఎం. 19/ఇఇ./73—74 —డిటో— మైలు 1/0 నుంచి నుంచి 2/0 వరకు.	1,00,000	2500	ఎల్. ఎస్.	డిటో	50 —	డిటో
3.	టి.ఆర్. నెం 20/ఇఇ./73—74 డిటో మైలు 2/0 నుంచి 3/0 వరకు.	1 00 000	2500	ఎల్. ఎస్.	డిటో	50 —	డిటో
4.	టి.ఆర్. నెం. 21/ఇఇ/73—74 —డిటో— మైలు 3/0 నుంచి 4/0 వరకు	1 00 000	2500	ఎల్ ఎస్.	డిటో	50 —	డిటో
5	టి.ఆర్. నెం. 22/ఇఇ./73—74 —డిటో— మైలు 4/0 నుంచి 5/0 వరకు.	1 00 000	2500	ఎల్. ఎస్.	డిటో	50 —	డిటో
6	టి.ఆర్. నెం 23/ఇఇ/73—74 తిరుమలవద్ద ఎస్. వి. హైస్కూలు పడమట వైపు ప్రహరీగోడ నిర్మాణం	34 000	850	ఎల్. ఎస్.	డిటో	30 —	క్లాసు 3 ఆపైన

(బై ఆర్డర్ ఆఫ్ ది ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.)

(సం,) ఆర్. రంగరాజు
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు—1

జూలై 8 నుండి 16 వరకు
మవుంట్ అబూ వద్ద
భగవాన్ శ్రీ రజనీష్ చే
ధ్యాన శిబిరం నిర్వహణ
కేనోపనిషత్‌పై చర్చలు
సంప్రదించండి : జీవన్ జాగృతి కేంద్ర
భవానీ చాంబర్స్ ఆశ్రమం
రోడ్, అహమ్మదాబాద్
ఫోన్ : 77573

అలీనరాజ్యాలకు హానికలుగనిరీతిలో అగ్రరాజ్యాల మధ్య సదవగాహన

టిటోకు నెహ్రూ అవార్డు?

బెల్గ్రేడ్ జూన్ 17: శాంతి అంతర్జాతీయ సదవగాహనలకు కృషి చేసినవారికి ఇచ్చే నెహ్రూ అవార్డు యుగోస్లావియా ప్రెసిడెంటు టిటోకు లభించగలదని తెలియవచ్చింది.

ఈ మేరకు శ్రీమతి గాంధి రేపు ప్రకటన చేయవచ్చునని అనుకుంటున్నారు.

ఈ అవార్డును స్వీకరించడానికి శ్రీటిటో ఈ ఏడాది చివరిలోగానీ, వచ్చే ఏడాది మొదట్లోగానీ మనదేశాన్ని సందర్శించవచ్చు.

శ్రీమతి గాంధితో ప్రిన్సు నరోదమ్ టెలిఫోను సంభాషణ

బెల్గ్రేడ్ జూన్ 17 : ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి నేడు ప్రిన్స్ నరోదమ్ సిహనుక్ (కంబోడియా) నుంచి టెలిఫోన్ పిలుపు వచ్చింది.

ప్రిన్స్ నరోదమ్ సిహనుక్ ఇప్పుడు బ్రియోనీ దీవిలో ఉంటున్నారు.

ప్రెసిడెంటు టిటో ప్రోత్సాహంపై ప్రిన్స్ నరోదమ్ శ్రీమతి గాంధిలో టెలిఫోన్‌లో మాట్లాడినట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

సత్తుపల్లిలో దేవాలయ ప్రతిష్ఠలు

ఖమ్మం, జూన్ 17: సత్తుపల్లిలో శ్రీ హనుమత్ సీతాలక్ష్మణ సమేత శ్రీ కోదండ రామస్వామి వార్ల ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలు జూన్ 18 తేదీన ఉదయం 11 గంటలకు జరుగును.

భారత, యుగోస్లావియాల ఏకాభిప్రాయం; బెల్గ్రేడ్‌లో ఇందిరాగాంధి రెండవనాటి చర్చలు

బెల్గ్రేడ్, జూన్ 17: అగ్రరాజ్యాలమధ్య ఏలాంటి అవగాహన ఏర్పడినా, అది చిన్నదేశాలకు, అభివృద్ధి చెందని దేశాలకు ముఖ్యంగా అలీన రాజ్యాలకు ఏవిధంగానూ నష్టదాయకం, హానికరం కాకుండా ఉండాలన్న అభిప్రాయంలో ఇండియా, యుగోస్లావియాలు ఏకీభవించాయి.

మూడు రోజుల పర్యటనపై భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మొన్న ఇక్కడికి వచ్చినది లగాయతూ యుగోస్లావియా అధ్యక్షుడు టిటోతో రెండు పర్యాయాలుగా జరిపిన చర్చలలో ఈ అభిప్రాయం వ్యక్తమైంది.

ప్రధానమైన అంతర్జాతీయ సమస్యలపైనేమి, ఉభయ దేశాలమధ్యగల సంబంధాల విషయంలోనేమి ఈ ఇరువురు నాయకులు ఒకే విధమైన దృక్పథంలో ఉన్నట్లు వీరి సంభాషణలు కూడా ద్యోతకం చేస్తున్నాయి.

రెండవరోజు శ్రీమతి గాంధి, యుగోస్లావియా ప్రధాని శ్రీ బిజెడిక్‌తో రెండు గంటలసేపు చర్చలు జరిపారు. తరవాత వెంటనే ప్రెసిడెంట్ టిటోతో ఆయన నివాస భవనంలో రెండవ పర్యాయం సంభాషణలు జరిపారు. ఉభయ దేశాలకూ చెందిన ఆర్థిక, రాజకీయ, విదేశీ విధానాలకు సంబంధించిన నిపుణులు ఈ చర్చలకు హాజరైనారు.

వర్తక, వాణిజ్య సంబంధాలను విస్తృత పరుచుకోవాలని సూత్రప్రాయంగా ఉభయ పక్షాలవారు అంగీకరించారు.

మారుతున్న ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా అందుకు అనుగుణంగా అలీన విధానానికి ఒక నూతనమైన అర్థం, ప్రయోజనం కలిగించాలని శ్రీమతి గాంధి, ప్రెసిడెంట్ టిటో అభిప్రాయ పడినట్లు తెలుస్తున్నది. ఇండో—చైనా, పశ్చిమ ఆసియా పరిస్థితులను గురించి కూడా ఈ నాయకులిద్దరూ కూలంకషంగా చర్చించినట్లు తెలుస్తున్నది.

హిందూ మహాసముద్రాన్ని సంక్షోభాలకు వినియోగించరాదని, శాంతి మండలంగా ఉంచాలని శ్రీమతిగాంధి స్పష్టంచేశారు. ఉపఖండంలో మామూలు పరిస్థితులు ఏర్పడడానికి ఇండియా చొరవ తీసుకుని కృషి చేస్తున్నందుకు ప్రెసిడెంటు టిటో పూర్తిగా తన హర్షామోదాలను వ్యక్తం చేశారు.

ఉభయ ప్రధానుల చర్చలు

ప్లీనరీ సమావేశంలో మొదట శ్రీమతిగాంధి ప్రసంగించారు. వివిధ సమస్యలపై ఆమె, తన ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరులను గురించి వివరించారు.

తరవాత యుగోస్లావియా ప్రధాని శ్రీ బిజెడిక్ అంతర్జాతీయరంగంలో తమ ప్రభుత్వ కార్యకలాపాలను గురించి తెలియజేశారు. ఉపఖండంలో ఇండియా చేస్తున్న కృషి సవ్యమైనదని పేర్కొంటూ, ఇందుకు తమ పూర్తి మద్దతును ప్రకటించారు.

అలీన విధానాన్ని గురించి, అలీన రాజ్యాల నాల్గవ శిఖరాగ్రసభ సన్నాహాలను గురించి ఉభయ దేశాల ప్రధానులు విస్తృతంగా చర్చించారు. ఈ ఉద్యమంలో నానాటికీ అధికంగా దేశాలు చేరుతున్నందుకు వారు తమసంతృప్తిని వ్యక్తం చేశారు.

అలీన రాజ్యాల నాల్గవ శిఖరాగ్ర సమావేశం వచ్చే సెప్టెంబరులో అల్జీర్స్‌లో జరుగనున్నది.

మొత్తంమీద ఉభయప్రధానుల మధ్య చర్చలు, అనేక విషయాలపై పరస్పర సదవగాహనతో కొనసాగినవి.

ఇండియా, యుగోస్లావియాలమధ్య ప్రస్తుతం ఉన్న సంబంధాలపై రెండు దేశాల ప్రధాన మంత్రులు సంతృప్తిని వెల్లడించారు.

విద్యుద్ఘాతానికి ఏడుగురి దుర్మరణం

పూనా, జూన్ 17: అహమ్మదనగర్ జిల్లాలోని కర్జిగావ్ గ్రామంలో 40 అడుగుల లోతుగల బావిలోకి దిగిన ఏడుగురు రైతులు విద్యుద్ఘాతానికి గురియై విషాదమరణం పాలైన దుర్ఘటన ఒకటి తెలియ వచ్చింది.

ఈ దుర్ఘటన నిన్న జరిగింది.

నేడిక్కడకు అందిన వార్తల ప్రకారం బావి యజమాని అయిన శ్రీ వసంతగోవింద్ ఖరత్ బావి నీటిలో వున్న విద్యుత్ మోటార్ వాల్వు ఒక దానిని శుభ్రం చేయడానికి బావిలోకి దిగాడు.

అతను ఎంత సేపటికీ పైకిరాకపోయేసరికి అతని సోదరుడు, మరి ఐదుగురు వ్యక్తులు కూడా బావిలో దిగారు.

అయితే ఒక వాల్వులో కరెంట్ లీకేజివల్ల బావిలో నీరంతా మరిగే వరకు వేడెక్కడంలో, ఆ ఏడుగురు ఆ నీటిని తాకగానే అప్పటికప్పుడే మరణించారు.

చర్మ వ్యాధులు - అతిమూత్ర వ్యాధి

అన్ని రకాల చర్మ వ్యాధులకు—ఎక్జిమా, చర్మం చిట్లుట, రశికారుట, సోరియసిస్, స్పర్శజ్ఞానం లేకపోవుట—సిద్ధౌషధముచే శాశ్వతనివారణ నిస్తుంది.

అతిమూత్రవ్యాధి: దీర్ఘకాలంగా ఈ వ్యాధితో బాధపడువారు మా మందులను వాడి,స్వస్థత పొంద వచ్చును. మూడు నెలలలో శాశ్వత నివారణ పొందవచ్చును. మా చీఫ్ ఫిజిషనును ఈ క్రింది కేంద్రములలో కలుసుకొని మందులు తీసుకో వచ్చును. 30 దినముల కోర్సు ఔషధము: రు. 75/— సంప్రదించు వేళలు: ప్రతిదినం ఉ. 9నుండి మ. 12అండ్ మ. 2 నుండి సా. 5వరకు.

19 జూన్ — గుంటూరు — ఉడిపి శ్రీకృష్ణ భవన్
20 జూన్ — చీరాల — జీవన్ లాడ్జి
21 జూన్ — ఒంగోలు — హోటల్ అధిరాజ్
22 జూన్ — నెల్లూరు — కోమలలాడ్జి
23 జూన్ — తిరుపతి — హోటల్ భీమాస్

ANANDA VAIDYASALAI,
PALANI (Tamil Nadu)

శంఖు మార్కు లుంగీలు



ఉత్పత్తిదారులు:
M. P. CO. (P) LTD.,
31, అగ్రహారం వీధి, మద్రాసు-1
బ్రాంచి 57, ...

ఉచిత బహుమానం

మీరు ఫిలిప్స్ ఫిలెటినా కొన్నప్పుడు



ఫిలిప్స్ ఫిలెటినా, 2బ్యాండ్స్, రు.177/-

ఎక్సైజుతో సహా ఇతర పన్నులు అదనం.

"యావన సోయగానికి దీటైన రూపురేఖలు" దిద్దగలిగిన మా 2-బ్యాండ్ ఫిలెటినా సిలోన్, బి.బి.సి., వివిధ భారతి వంటి మీ అభిమాన స్టేషన్ల నుండి మీరు మనోరంజకమైన కార్యక్రమాలను వినిపిస్తుంది. ఇప్పుడు, ఇది మీకోసం అత్యంత ఉపయోగకరమైన ఒక గృహోపకరణాన్ని బహుమానంగా కూడా తెస్తోంది, అదీ కేవలం ఉచితంగా. మీ కుటుంబము యొక్క ఆనందము కొరకు నేడే కొనండి, ఫిలెటినా.

త్వరపడండి! సరకు ఉన్నంతవరకే ఈ సదవకాశం.

ఫిలిప్స్

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్ PHILIPS

CMPR-265-254 TEL

ప్రేమ్‌జీ షా పెట్టిన పెట్టుబడి రూ.18/- గెలిచిన మొత్తం రూ.1,00,000/-

అదృష్టవంతుడైన దుకాణందారు గెలిచాడు రూ.1 లక్ష

బొంబాయి —

శ్రీ ప్రేమ్‌జీ లలన్‌జీ షా, బొంబాయి 86 మార్కెట్ మహాత్మా గాంధీ రోడ్ వద్ద చిన్న కత్తిరీ/స్టేషనరీ దుకాణ యజమాని, గుజరాత్ సేవింగ్ యూనిట్ (ప్రై) లిమిటెడ్ వారు వారి విజయ గ్రూపు యొక్క 10వ డ్రాలో రూ 1,00,000ల బహుమతిని అతను గెలుపొందినట్లు తెలియజేయగానే అతను ఆశ్చర్య చకితు డయ్యారు.

28 సంవత్సరాల వయసు గల ప్రేమ్‌జీ షా ఆరు వారాల క్రితం వివాహం చేసుకొన్నాడు. తన తండ్రి కాలూరు 26 సంవత్సరాల కాలం నుండీ ఉన్న దుకాణాన్ని గతచిన 1½ సంవత్సరాల క్రితం అతని తండ్రి మరణం వరకుపరి తానే నడుపుతున్నాడు.

ఈ అదృష్టశైన యువకుడు ఆరుగురు సభ్యులు గల కుటుంబాన్ని నిర్వహించే గురుతర బాధ్యత వహిస్తున్నారు. అతని తల్లి, భార్య, 2 చెల్లెళ్ళు మరియు 2 చిన్న తమ్ముళ్ళు.

అతను ముందుగా కలిగిన 'సంతోషపు షాక్' నుండి తేరుకొన గానే ఇలా చెప్పారు, "నా అదృష్టాన్ని నేను నమ్మ లేను. నేను ఇప్పుడు ఒక క్రొత్త జీవితాన్ని ఆరంభించ గలను".

ఒక ప్రశ్నకు సమాధానంగా, అయన ఇలా చెప్పారు, "ఈ ఆకస్మిక సంపదతో ఏమి చేస్తానో ఇంకా నాకు తెలియదు. చేయవలసినవి చాలా ఉన్నాయి—భూమి లేక ఇల్లు కొనడం, నా చిన్న తమ్ముల చదువను పూర్తి ప్రణాళిక చేయడం, నా 2 చెల్లెళ్ళ వివాహం, నా వ్యాపారం పెంచడం లేక ఈ డబ్బును సురక్షితంగా పెట్టుబడి పెట్టటం ..."

అతనిని అభినందించుటకు వచ్చిన మిత్రులకు ఇరుగు పొరుగు వారికి ప్రేమ్‌జీ చెప్పారు "గుజరాత్ 'సేవింగ్ యూనిట్' నా జీవితాన్ని మార్చి వేసింది పది నెలల క్రితం వారి విజయ్ గ్రూపులో రూ. 18/- పెట్టుబడి పెట్టినప్పుడు నేను రూ. 1,00,000 గెలువగలనని ఏ మాత్రం అనుకొన లేదు".

ఇంకా ఇలా చెప్పాడు "వారు 15వ గరీబీ హటావ్ గ్రూపు నేడటతో ఒక క్రొత్త గ్రూపను ఆరంభించారని విన్నాను. దానిలో వారు రూ. 2,59,95,000/-ల మొత్తం పెద్ద బహుమతులు ఇస్తున్నారు. మన మందరమూ ఈ గ్రూపులో తప్పక చేరాలి, ఎందువల్లనంటే ప్రతి రూ 10/-ల సర్టిఫికెట్ 12 డ్రాలలో పాల్గొంటుంది మరియు అనేక పెద్ద ప్రైజులలో ఒకదానిని గెలుచుటకు తగు సావకాశం ఉంది. కొన్ని సర్టిఫికెట్లను నేను తప్పక కొంటాను మరియు మీరు కూడా అదే చేయమని సలహా ఇస్తున్నాను".

గుజరాత్ సేవింగ్ యూనిట్‌తో ఒక లక్ష రూపాయలను గెలిచిన చాలా మంది బహుమతి విజేతలలో ప్రేమ్‌జీ షా ఒకరు మాత్రమే.

మీరు గెలుచుట మరియు ఆదా చేయుట ఎలా చేయగలరు?

ఒక గుజరాత్ సేవింగ్ సర్టిఫికేట్ (రూ. 10/- విలువగలది) లేక ఒకే సారిగా 20 సర్టిఫికేట్లు (పూర్తి 20 నెలల కాలం కోసం; రూ. 143/- విలువ మాత్రమే) గాని కొనండి.

రూ. 143 వెంటనే పంపండి! ప్రయోజనాలు:

మీరు మా ఆఫీసుకు రూ. 143/- పంపితే, మీకు లభించ గలవి ఇవిగో:

1. మేము మీకు ఒక అదనంగా ఉచిత సర్టిఫికేట్, రూ. 10ది ఇస్తాము. దీని అర్థం మీరు బహుమతి గెలుచుటకు 252 సావకాశాలు ఉంటాయి అంటే 12 అదనపు ఉచిత సావకాశాలు! (20 సర్టిఫికేట్లు x 12 సావకాశాలు = 240 సావకాశాలు + ఒక అదనపు సర్టిఫికేట్ x 12 సావకాశాలు = 252 గెలుపుకు సావకాశాలు!)

2. ప్రతి నెలా విడిగా ఒక సర్టిఫికేట్‌ను కొనాల్సిన శ్రమను మీరు పడనవసరం లేదు. పూర్తి స్కీము యొక్క సంపూర్ణ సభ్యుడుగా మీ అంతట మీరే చేరగలరు.

3. మీరు ఎంత డబ్బు నియోగించినా—రూ. 10/- అయినా లేక రూ. 10,000 అయినా, దానిని మీరు ఆదా చేయ గలుగుతున్నారు! ఇది వాపసు చేయబడగల స్కీము, కాబట్టి మీరు బహుమతిని గెలుపొందక పోయినా మీ డబ్బును మీరు వాపసు పొందుట ఖాయం! ఉదాహరణకు, మీరు రూ. 143/- పెట్టుబడి పెడితే, మీరు బహుమతి గెలువక పోయినప్పటికీ స్కీము కాలము చివర మీరు రూ. 126/- పూర్తిగా వాపసు పొందగలరు!

గమనిక: మీకు నచ్చినన్ని సర్టిఫికేట్లను మీరు కొనగలరు. రూ. 1000/- పైగా పెట్టుబడి పెట్టువారు వారు కావాలంటే ఒక షెడ్యూలు చేయబడిన బ్యాంకు నుండి అఫీషియల్ గ్యారంటీ పొందగలరు.

ప్రతి సర్టిఫికేట్—గెలుచుటకు 12 సావకాశాలు!

స్కీము ఎలా పని చేస్తుందో చూడండి:

15వ గరీబీ హటావ్ రిఫండబుల్ గ్రూపు 79 నెలల కాలం నడుస్తుంది, ఈ కాలంలో 31 డ్రాలు ఉంటాయి. (ప్రతి నెలకు ఒక డ్రా చొప్పున 20 నెలలు మరియు 21 నుండి 75వ నెల వరకు 11 డ్రాలు).

మీరు కొన్న సర్టిఫికేట్ కొన్న నెల చివర జరుపబడిన డ్రాలో పాల్గొంటుంది, మరియు 21 నుంచి 75వ నెల వరకు ప్రతి 5 నెలలకు జరుపబడు 11 ఇతర డ్రాలలో గూడా పాల్గొంటుంది.

అందువలన మీరు కొన్న ప్రతి సర్టిఫికేట్‌తో మీకు బహుమతి గెలుపొందుటకు 12 సదవకాశాలు ఉన్నాయి.

ధర:

మొదటి నెల సర్టిఫికేట్ ధర రూ. 10/- దీనిలోని ప్రవేశరుసుము రూ. 3/- మరియు రూ. 1/- సర్వీసు ఛార్జి ఇమిడి ఉంటాయి. స్కీము చివరలో, మిగతా రూ.6/- పూర్తిగా మీకు వాపసు చెల్లించబడగలదు!

తదుపరి నెలల సర్టిఫికేట్లు రూ.7/- ధర కలిగియుంటాయి సర్వీసు ఛార్జి రూ.1/-తో సహా. మళ్లీ రూ. 6/- స్కీము కాలము పూర్తి అయిన తదుపరి పూర్తిగా మీకు వాపసు చెల్లించబడగలదు.

మీరు ఈ సర్టిఫికేట్లను మొదటి 20 నెలలలో మీ కోరిక ప్రకారం ఎప్పుడైనా కొనవచ్చును—అయినా 12 డ్రాలలో పాల్గొనగలరు.

మీ బహుమతులు!!—(చూడండి)

నెలసరి డ్రాలు: (మొదటి 20 నెలలు—నెలలో కొన్న సర్టిఫికేట్లు అర్హత గలవి).	తదుపరి 11 డ్రాలు (21 నుండి 75వ నెల—మొదటి 20 నెలలలో కొన్న అన్ని సర్టిఫికేట్లు అర్హత గలవి).
1వ బహుమతి రూ. 2,50,000	1వ బహుమతి రూ. 1,00,000
2వ బహుమతి రూ. 1,00,000	2వ బహుమతి రూ. 50,000
3వ బహుమతి రూ.20,000	3వ బహుమతి రూ.25,000
4వ బహుమతి రూ.10,000	4వ బహుమతి రూ 10,000
5వ బహుమతి రూ 10,000	5 మొదలు 11వ బహుమతి రూ 5,000 ఒక్కొక్కటి
6వ బహుమతి రూ 5,000	12 మొదలు 31వ బహుమతి రూ 1,000 ఒక్కొక్కటి
7వ బహుమతి రూ 5,000	32 మొదలు 91వ బహుమతి రూ. 500 ఒక్కొక్కటి
100 బహుమతులు ఒక్కొక్కటి రూ 1,000	
మరియు 300 ప్రైజులు ఒక్కొక్కటి రూ. 500	11,003 ఇతర బహుమతులు ప్రతి 5 నెలలకు.
మరియు ప్రతి నెలా 14,000 ఇతర బహుమతులు.	

గమనిక: సర్టిఫికేట్ హోల్డర్లు అందరూ 21 నుండి 75వ నెల వరకు జరుపబడిన 11 డ్రాలకు తమంతట తామే, ఎట్టి అదనపు రుసుము లేకనే అర్హులు.

మొత్తం బహుమతులు రూ. 2 కోట్లకు పైగా! రూ. 2,59,95,000

ఎలా పెట్టుబడి పెట్టటం?

భారతదేశమంతటాగల మా ఏజంట్లు మరియు బ్రాంచీలలో ఒకరిని సంప్రదించండి. లేక మనీ ఆర్డరు, బ్యాంక్ డ్రాఫ్ట్, పోస్టలు ఆర్డరు లేక డబ్బును మా హెడ్ ఆఫీసు (98, ప్రిన్సెస్ స్ట్రీట్, బొంబాయి 400002) పంపండి. లేక మీ పట్టణంలోని ఏ పెద్ద డిపార్ట్‌మెంటల్ స్టోర్ లేక లాటరీ స్టాల్‌లో దొరకును. బ్యాంక్ ఆఫ్ బరోడా మరియు ఇండియన్ బ్యాంక్‌తో మెయిల్ ట్రాన్స్ఫరు సదుపాయాలు గూడా మాకు గలవు. ఇదిగో ఇట్లా: "ఎం. టి. గుజరాత్ సేవింగ్ యూనిట్ ప్రైవేట్ లిమిటెడ్‌కు" అని వ్రాసి బ్యాంకు వారి బొంబాయి మెయిన్ ఆఫీసుకు ట్రాన్స్ఫరు చేయమని నిర్దేశించండి. కాని గుర్తుంచుకోండి. సర్టిఫికేట్లను మేము ఎక్కడికి పంపవలయునో తెలిసి కొనుటకు వీలుగా మీ పేరు మరియు అడ్రసు విశదముగా వ్రాయుట అవసరం!

స్వవిషయం:

- గుజరాత్ సేవింగ్ యూనిట్ ప్రైవేట్ లిమిటెడ్, గడచిన కొద్ది సంవత్సరాలలో 14 గ్రూపులు విజయవంతంగా నడిపినది.
- డ్రాలు సకాలంలో జరుపబడినవి మరియు లక్షల రూపాయల విలువగల బహుమతులు వెంటనే చెల్లింపబడినవి.
- కంపెనీచే గడచిన గ్రూపుల సేవింగ్స్ మొత్తాలు గడువు తేదీలలో సక్రమంగా తిరిగి చెల్లింపబడినవి.
- కంపెనీ కోట్ల రూపాయలను వివిధ పరిశ్రమలలో పెట్టుబడి పెట్టింది.
- ఈ కంపెనీ కంపెనీ చట్టము క్రింద రిజిష్టరు చేయబడినది—రిజిష్టర్డు ఆఫీసు అహమదాబాదులో—హెడ్ ఆఫీసు బొంబాయిలో మరియు బ్రాంచీలు బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు, హైదరాబాదు, పూనా, ఇండోర్, భోపాల్, నాసిక్, ఔరంగాబాదు ఉజ్జయినిలలో మరియు భారతదేశమంతటా బ్రాంచీలు మరియు ఏజంట్లు.
- కంపెనీ యొక్క బ్యాంకర్లు—బ్యాంక్ ఆఫ్ బరోడా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, దేనా బ్యాంక్, అలహాబాద్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

ఈ మహత్తర అవకాశాన్ని వదలకండి! నేడే మీ సర్టిఫికేట్లను కొనండి!

బహుమతులు! రూ. 2,59,95,000/ రెండు కోట్ల రూపాయలకు పైగా!

నేడే మీ కూపను పంపండి!

ధనవంతులు కండి ఎట్టి నష్టము లేకనే!

నేను మీకు రూ. 143/- పంపుతున్నాను మనీ ఆర్డరు/ మెయిల్ ట్రాన్స్ఫరు/పోస్టలు ఆర్డరు/నగదు/బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా. నన్ను దయచేసి పూర్తి సభ్యునిగా స్వీకరించి, నాకు అదనంగా ఉచిత సర్టిఫికేట్‌ను గూడా పంపండి. దయతో నాకు మీ ఉచిత పుస్తకం గూడా పంపండి.

పేరు: ____________

నా చిరునామా: ____________

గుజరాత్ సేవింగ్ యూనిట్ ప్రైవేట్ లిమిటెడ్, (98, ప్రిన్సెస్ స్ట్రీట్, బొంబాయి 400 002. టె. ఫో.: 252513, 311873 (గ్రాం.లు: GUJRATUNIT బొంబాయి 400 002.)

గుజరాత్ సేవింగ్ యూనిట్ ప్రైవేట్ లిమిటెడ్.
హెడ్ ఆఫీసు: 98, ప్రిన్సెస్ స్ట్రీట్, బొంబాయి-400002.
టె. ఫో. 252513, 311873.
గ్రాంలు: GUJRATUNIT, బొంబాయి-400 002
ఆఫీసు పనిచేయు కాలము:
8.30 ఉదయం నుంచి 8.30 సాయంత్రం వరకు.
అన్ని వారపు రోజులలో శనివారముతో సహా.

ఇతర వివరముల సమాచారము కొరకు దయచేసి సంప్రదించండి: రిజిష్టర్డ్ ఆఫీసు: అహమదాబాదు, టె.ఫో.: 52908. హెడ్ ఆఫీసు: బొంబాయి, టె.ఫో.: 252513 లేక 311873. సెంట్రల్ బ్రాంచి: బొంబాయి టె.ఫో.: 334831. బ్రాంచీలు: 315568 లేక బొంబాయి టె.ఫో.: 350006. ఢిల్లీ, టె.ఫో.: 40389. కలకత్తా, టె.ఫో.: 344006. మద్రాసు, టె.ఫో.: 21650, 37218. హైదరాబాదు, టె.ఫో.: 52474, 51992. పూనా, టె.ఫో.: 58281. ఇండోర్, టె.ఫో.: 39111. నాగపూరు, టె.ఫో.: 41591. భోపాల్, టె.ఫో.: 4431. బెంగళూరు, టె.ఫో.: 27422.

మీరు రూ.143/- పెట్టుబడి పెట్టగలరు అనేక లక్షలు గెలువవచ్చు, అయినా మీ డబ్బును వాపసు పొందగలరు!

మొదటి డ్రా 1 జూలై 1973 న

1974 లో
మీ అదృష్టం

ఒక పోస్టు కార్డుపై మీకు బాగా యిష్టమైన పువ్వుపేరు వ్రాసిపంపితే నేను రాబోయే పన్నెండు నెలలలోను మీ ఉద్యోగం ఆరోగ్యం ఐశ్వర్యం వివాహం భార్యా పిల్లలు (నేను కలాపాలు లాటరీ అన్ని ఒడుదుడుకులు లను గురించి నెం.ర. ఫలం వ్రాసి రు. 1—25 లకు వి. పి. ద్వారా పంపు తాను. పోస్టేజీ అదనం. దుష్టగ్రహ దోషం తొలగించబడుతుంది. మీకు పూర్తి సంతృప్తి.

HEMRAJ SHARMA,
Jyotishi (AP-2),
GARHDIWALA (Hoshiarpur),
144207 (Pb).



రేడియో

మంగళవారం జూన్ 19
శక 1895 జ్యేష్ఠ 29

హైదరాబాద్ ఎ. 405.4 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, 6—04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ, 6—10 భక్తిరంజని 6—45 వాద్యగోష్ఠి, 7—04 కార్యక్రమ వివరణ, 7—15 సీతారాజన్, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 సంగీతం, 8—20 విజయవాడ వలె, 12—05 సీతారాజన్, 12—40 కార్మికులకార్యక్రమము, 1—10 చిత్రసీమ, 1—30 వనితావాణి 5—55 సుఖసంసారం, 6—5 ప్రాంతీయవార్తలు, 6—25 ప్రసార విశేషాలు, 6—30 గ్రామసీమలు, 6—55 సేద్యసమాచారం, 7—00 అనగ అనగ కథ నిక పిల్లలకు 7—15 గ్రామస్థులరేడియో గోష్ఠి, 7—40 రైతులకు సూచనలు, 7—45 చిత్రసీమ 8—00 బరువుతక్కువ బ్రతుకు సుఖంనాటిక, 8—30రాష్ట్రంలో ఆటవిసంపద ప్రసంగం, 8—45 లలిత సంగీతం, 9—15 గీతభారతి, 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1మీ

ఉదయం: 5—55 వందేమాతరం, శుభోదయం ప్రసార విశేషాలు, 6—04 భక్తి రంజని, 7—04 ప్రసార విశేషాలు, 7—15 రామ్ నారాయణ్, సారంగి 7—40 ప్రాంతీయ వార్తలు 7—45 సంగీత శిక్షణ, 8—20 కె. ఎల్లమందరాజు, వయొలిన్, మధ్యాహ్నం 12—05 కె. ఎల్లమందరాజు: వయొలిన్, 12—40 కార్మికులకార్యక్రమము, 1—10 పసిడిపంటలు 2—10 చిత్రతరంగిణి సాయంత్రం 5—30 హైదరాబాద్ వలె, 5—55, సుఖసంసారం, 6—05 ప్రాంతీయ వార్తలు 6—20 లలితసంగీతం, 6—30 పురాణ కాలక్షేపం 6—45 కబుర్లు, 6—55 సేద్యసమాచారం, 7—00 రసమాధురి, 7—15 పంటసీమలు, 7—45 యువభారతి, 8—00 బరువు తక్కువ బ్రతుకు సుఖం నాటిక 8—30 యువభారతి, 9—45 లలిత సంగీతం, 10—00 విజయరాఘవరావు: వేణువు 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ.

ఉదయం: 5—55 వందేమాతరం, మంగళగానం 6—04కు రకుమంద 6—10 శుద్ధిప్పాడల్ గళ్, 6—35 సంగీతామృతం లాల్గుడి జయరామన్, శ్రీమతి బ్రహ్మానందం, వయొలిన్, 7—00 తనియావర్తనం: కర్నె పాడల్ గళ్, 7—25 మల్లిశ్రీ: ఎస్.పి.రామస్ ఎస్.పి. శారద, టి.కె. రామచంద్రం, 7—45 ఎస్. ఎస్. దండపాణి దేశికర్, 9—04 చిత్రగానం మధ్యాహ్నం: 12—04 భారతిగోవింద రాజన్, 12—50 మెల్లిశ్రీ: ఎ. ఎల్. రాఘవన్, 3—04వి. విశ్వనాథరావు: వేణువు, సాయంత్రం: 5—04వి.పి. పద్మ: వీణ, 6—05 చిత్రగానం, 8—04గానం. రాంపల్లి 10—30 హిందూస్థానీ సంగీతం ఎమ్. జనార్దన్: సితార్, 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3మీ.

ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—05 తెలుగులో వార్తలు, 7—45శాస్త్రీయసంగీతం, ఉదయం: 12—30 తెలుగులో వార్తలు సాయంత్రం: 6—30కదంబకార్యక్రమము, 7—04 కార్యక్రమ వివరణ, 7—05 తెలుగులో వార్తలు, 9—45 వాద్యసంగీతం, 11—00 ప్రసార సమాప్తి.

బెల్జియం పర్యటన



శ్రీ సి.హెచ్. భగవాన్‌దాస్
డైరెక్టర్
ప్రిఫాబ్ (గేటింగ్స్) లిమిటెడ్
ప్రెస్టీల్స్ అండ్ ఫాబ్రికేషన్స్
ప్రైవేట్ లిమిటెడ్

గన్నవరం వద్ద నిర్మిస్తున్న గ్రేటింగ్స్ ఫ్యాక్టరీ నిర్మాణపనుల నిమిత్తం బెల్జియం, ఇంకా ఇతర యూరప్ దేశాల పర్యటనకు జూన్ 18 వ తేదీ సోమవారం ఉదయం ఢిల్లీనుండి బయలుదేరి వెళుతున్నారు. పరిశ్రమల స్థాపనకై విదేశీ సహకారం ప్రతిపాదనలను కూడా ఈ పర్యటన సందర్భంగా ఈయన పరిశీలిస్తారు.





నిర్యాణం



శ్రీ కొపనాతి
పోలిశెట్టి సిద్ధాంతిగారు

12—6—73 తేదీ మంగళవారం ఉదయం గం. 3—45 లకు స్వర్గస్థులైనారు. 23—6—73 తేదీ శనివారం నర్సాపురం లంకావారి వీధిలో వారి స్వగృహంలో పెద్దకార్యము జరుగును. గాన బంధుమిత్రులకు తెలియ చేయడమైనది.

జననం: 15—6—1910
మరణం: 12—6—1973

ఇట్లు,
భార్య: కొపనాతి మహాలక్ష్మి
అల్లుళ్ళు చింతా మార్కండేయుశర్మ — కుమార్తెలు: చింతా బాలాత్రిపురసుందరి,
తాడి వెంకటరత్నం, తాడి రాజామణి,
మరియు మనుమలు, మనుమరాళ్ళు కుమారి దుర్గాలక్ష్మీబాయి.

ఇప్పుడు
ట్రక్కుల ద్వారా ప్రతి రోజూ పార్సెల్ సర్వీస్

ప్రముఖ కంపెనీల యొక్క ప్రముఖ సరకు-రవాణా సంస్థ
పటేల్ రోడ్ వేస్ ప్రై. లి.

నం. 11.22.21.
రాజా రంగయ్యప్పారావు వీధి,
విజయవాడ-1 (ఆం.ప్ర.)
ఫోన్ : 77163 • గ్రామ్స్ : JETLINES

27.18.43, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్,
గవర్నర్ పేట, విజయవాడ-2 (ఆం.ప్ర.)
ఫోన్ : 75676
టెలెక్స్ : VIJ-047-227

PVJ-TL

వాయిదాలపై ట్రాన్సిస్టర్



ఇప్పుడు ప్రసిద్ధమైన 1973 మోడల్ 5 సం. రాల గ్యారంటీ, వాటర్‌ప్రూఫ్ ఆల్ వరల్డ్ తోషిబా ట్రాన్సిస్టరు. మంచి కాబినెట్‌లో రంగురంగుల అమర్చబడినది. నెలకు రు 5/-లకే లభిస్తుంది. ధర రు. 165 కు తగ్గించబడింది. కొనేవారు పేరు, చిరునామా ఇంగ్లీషులో స్పష్టంగా రాసి పంపాలి. రేడియో పార్శిల్‌ద్వారా పంపబడుతుంది.

VIJAY SALES (APV) Arjun Nagar, New Delhi-16.

శ్రేష్ఠమైన రైస్‌హల్లర్లు, పిండిమరలు, డికార్టికేటర్లు, కాఫీ గ్రైండర్లు మరియు రోస్టర్లు, రోటరీ మరియు పింటో ఆయిలు మిల్లులు, మెకానికల్ పోర్జింగ్ హామర్లు, డికార్టికేటర్లు మరియు డికార్టికేటర్ షీట్లు సెన్ట్రా మరియు మిశ్రణ యంత్రములు, కాస్ట్ ఐరన్ అండ్ రాట్ ఐరన్ పుల్లీలు, కౌంటర్‌షాఫ్టింగ్ బాల్ బేరింగ్స్ మరియు బ్లాకులు, రింగ్ ఆయిల్ బేరింగులు మరియు బ్లాకులు, 8' x 3' x 22 G.P.S. షీట్లు, రబ్బర్, కాటన్ మరియు స్వాన్ బ్రాండ్ 100% శుద్ధమైన హెంపుర్ బెల్టింగులు వగైరా, వగైరాలకు దయచేసి వ్రాయండి.

నవీన్ చంద్ర అండ్ కం.,
18, లింగిచెట్టి వీధి,
మద్రాసు-1.
(ఫోను : 24595)

SOLUTION TO LITQUIZ No. 113.

1) Children 2) Creation 3) Dual 4) Development 5) Experience 6) Fear 7) Forgets 8) Living 9) Love 10) Prayers 11) Risks 12) Riches Figure Contst 2121

LITQUIZ NOS. 114 & 115 Rs. 71,000
114 1ST PRIZE + 1&2 ERRORS 42000 MINIQUIZ (UP TO 1 ERROR) Rs. 8,000 115 1ST PRIZE + 1,2 & 3 ERRORS 21000

ముగింపు తేదీ : 10—7—73 సొల్యూషన్ : 16—7—73

నం. 114—115 ల ఎంట్రీ ఫారములు వీక్లీ యస్. 6—53, 54, 55 (ఒక్కొక్కటి రు 5,000)లు ఎంట్రీఫారములు మరియు మీకు 20% రిబేట్‌ను మరియు బహుమతులు గెలుపొందడానికి - 2. పెద్ద అవకాశములను ఇచ్చే మా వార్షికోత్సవ బహుమతి సర్టిఫికెట్లు స్కీము 10—6—73 తేదీ లిట్ క్విజ్ వీక్లీలో ప్రచురింపబడియున్నవి. ఉచిత ప్రతి కొరకు వ్రాయండి. చందారేట్లు 3 నెలలకు రు. 1/— 6 నెలలకు రు. 2/— మరియు సాలుకు రు. 4/—

లిట్ క్విజ్ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి—7 [400—007]

అనిపిస్తుంది పేల్చి చంపేద్దామని ఈ దోమలను అన్నింటినీ

వాటిని బేగాన్ స్ప్రేతో చంపండి. ఎందువలనంటే ఒక్క దీనిలోనే దోమల్ని ఈగల్ని చంపే 'బిటి-ప్లస్' ఉంది.



బేగాన్® స్ప్రే
బాయర్ వారి ఋజువైన అధిక ప్రభావంగల కీటకనాశని
BAYER
OBM-0824 TEL

IOL నుంచి అభివృద్ధి చేయబడిన క్రొత్త సింగిల్ & 2-స్టేజి రెగ్యులేటర్ల శ్రేణి

1 రెండు సేఫ్టీ వాల్వులు. 2-స్టేజి రెగ్యులేటర్లు: అపాయకరమైన స్థితికి పీడన శక్తిని కలిగించని ద్వి-దశ ఏర్పాటు.
2 వాల్వులలోను. వాల్వు 'పీఠముల'లోను అభివృద్ధి పరచబడిన నిర్మాణం: (1) కావలసినంత పీడన శక్తిని మాత్రమే కలిగించి. వరవడిగా పారునట్లు నిశ్చయంగా చేయును. (2) శ్రమను కలిగించని, ఎక్కువ కాలం గ్యారంటీగా సర్వీసు చేయగలవు.
3 ఉష్ణోగ్రత అత్యధికమైన పరిస్థితిలో తానుగా పగిలిపోయే కొత్త డయాఫ్రం: రెండు సేఫ్టీ వాల్వులకు తోడుగా వుండే యిది పీడన శక్తి అధికమైనచో తానే పగిలిపోయి సంరక్షించును.
4 సేఫ్టీ ఫిల్టర్: జల్లెడవంటి లోహపు ఫిల్టర్ అయినందు వల్ల ఉష్ణోగ్రత నుండి కాలిపోవటం నుండి రక్షణగా వుంటుంది.
5 అత్యధిక దృఢమైన అల్యూమినియంపై మూత: బరువును తగ్గించటంతో పాటు. పని చేయటానికి తేలికగా వుండగలదు.

లోహములను చేకూర్చటం, తుండించటం మొదలగు పరిశ్రమలలో ఇతర రెగ్యులేటర్లు ఇవ్వలేని క్రొత్త రక్షణ గుణాలు, ఉత్పత్తుల అభివృద్ధిలు, మరియు క్రొత్త కల్పనలతో

మా యొక్క పాత మాదిరి 'బి' మరియు 'ఐ' సరణి రెగ్యులేటర్లను మీరు ఇంక ఎంత మాత్రం వాడ నవసరం లేదు. ఎందువల్లంటే మీ అవసరములకు ఒదవుగా మా వద్ద ఒక కొత్త రకపు రెగ్యులేటర్లున్నాయి. చాలా రోజులు అతి సమర్థమైన ప్రయోజనమును ఇచ్చుటకు, ఆ కొత్త సింగిల్ మరియు 2-స్టేజి రెగ్యులేటర్లు IOL వారి ప్రసిద్ధమైన 'క్వాలిటీ-ప్లస్' హామీని కల్గియున్నాయి. ఆ పాత 'బి' మరియు 'ఐ' సరణి రెగ్యులేటర్లు ఇప్పుడు వాడుకలో లేక పోయినా వాటి విడి భాగములు ఇంకా 3 సం॥ల వరకు లభిస్తాయి.

ఇతరులెవ్వరూ అధిగమించనిదే
IOL 'క్వాలిటీ-ప్లస్' తయారీ
ఇండియన్ ఆక్సిజన్ లిమిటెడ్
IOC.209 TEL

Printed and Published by MADA BHUSHI KRISHNASWAMI on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★★ Regd. No. H-6

సాధన ఆమ్లా
ఆదర్శమైన & సువాసనగల
ఆయుర్వేదిక్
హేర్ ఆయిల్
సాధన ఔషధాలయ - ఢాకా

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి : 38 సంచిక : 160 విజయవాడ 19-6-1973 మంగళవారం 8 పేజీలు 16 పైసలు

20-6-'73 గొప్ప ప్రారంభం
శ్రీ టెక్స్‌టైల్సు సెంటర్
బీసెంట్ రోడ్, విజయవాడ-2.
మిల్లువస్త్రములకు ప్రత్యేక షోరూమ్

ప్రెసిడెంట్ నిక్సన్, బ్రెజ్నేవ్‌ల మధ్య శిఖరాగ్ర చర్చలు ప్రారంభం

సోవియెట్ నాయకునికి వైట్‌హౌస్‌లో సకల సైనిక లాంఛనాలతో స్వాగతం

అమెరికా, రష్యాల సంబంధాల అభివృద్ధికి వారంరోజులపాటు ఉభయుల సంభాషణలు

అమెరికా ప్రెసిడెంట్ రిచర్డ్ నిక్సన్

వాషింగ్టన్ జూన్ 18: అమెరికా, సోవియెట్ యూనియన్‌లమధ్య సంబంధాలను పటిష్టం చేయడానికి అణ్వస్త్రాల పరిమితి సమస్యపై సంప్రదింపులను శీఘ్రగతిన కొనసాగించడానికై అమెరికా ప్రెసిడెంట్ రిచర్డు నిక్సన్, సోవియెటు కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్‌లు నేడిక్కడ శిఖరాగ్ర చర్చలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ చర్చలకై ఇక్కడకు వచ్చిన శ్రీ బ్రెజ్నేవ్‌కు వైటు హౌస్‌లో సకలసైనిక లాంఛనాలతో ఘనస్వాగతం ఇచ్చారు.

శ్రీ బ్రెజ్నేవ్ క్యాంపు డేవిడ్ నుంచి వైట్ హౌస్ దక్షిణ భాగంలోలోని పచ్చిక మైదానంపై దిగగానే ప్రెసిడెంట్ నిక్సన్ ఆయనకు స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటైన స్వాగత సభకు అనేక వేలమంది హాజరయ్యారు.

సోవియట్ పార్టీ అధినేత శ్రీ బ్రెజ్నేవ్

శ్రీ బ్రెజ్నేవ్‌కు సకల సైనిక గౌరవాలతో స్వాగతం యివ్వబడింది. ఆయన రాకకు గౌరవ సూచనగా 21 శతఘ్నులను పేల్చారు.

తర్వాత స్వాగత సభలో నిక్సన్, బ్రెజ్నేవ్‌లు పరస్పరం అభినందనలు తెలుపుకుంటూ ప్రసంగించారు.

ఆ తర్వాత నిక్సన్, బ్రెజ్నేవ్‌లు వైట్ హౌస్‌లో కోడిగుడ్డు ఆకృతిలో గల ప్రెసిడెంట్ ప్రధానకార్యాలయంలో శిఖరాగ్ర చర్చలు ప్రారంభించారు.

నేడు వైట్ హౌస్‌లో ప్రారంభమైన ఈ చర్చలు వారం రోజులపాటు నిక్సన్ విశ్రాంతి కేంద్రమైన క్యాంపు డేవిడ్‌లోను కాలిఫోర్నియాలోని యస్‌క్లిమెంటలోని వైట్ హౌస్‌లో కొనసాగుతాయి.

దేశంలో ఒక ప్రక్క వాటర్‌గేట్ సంక్షోభం చెలరేగుతుండగా ఈ శిఖరాగ్ర చర్చలు సాగడం విశేషం.

అమెరికాకు ప్రప్రథమంగా శనివారం నాడు వచిన శ్రీ బ్రెజ్నేవ్ ఆ వెంటనే ఇక్కడకు 120

మిగతా 2 వ పేజీలో

బస్సురూట్ల జాతీయకరణపై ఫిర్యాదుల విచారించే అధికారం

గవర్నరు సలహాదార్లకు సంక్రమింపచేయడం రాజ్యాంగ విరుద్ధమని హైకోర్టు తీర్పు

హైదరాబాద్, జూన్ 18: ఆంధ్ర ప్రదేశ్‌లో రాష్ట్రపతిపాలన విధించిన తరువాత మంత్రివర్గం యొక్క అధికారా లన్నిటిని గవర్నర్ సలహాదార్లకు అప్పగిస్తూ గవర్నర్ రూపొందించిన పరిపాలనా నిబంధనలలో 1(బి) చెల్లదని, రాజ్యాంగ విరుద్ధమని హైకోర్టు నేడు తీర్పు చెప్పింది. రాయలసీమ, నెల్లూరు జిల్లాలలో బస్సురూట్ల జాతీయకరణను విస్తరింప చేస్తున్న పథకాన్ని సవాల్ చేస్తూ బస్ ఆపరేటర్లు దాఖలుచేసుకున్న రిట్ పిటిషన్‌ను ఆమోదిస్తూ న్యాయమూర్తి శ్రీ ఓబుల రెడ్డి తీర్పు చెప్పారు.

ఏప్రిల్ 10, 23 తేదీలలో పరిపాలనా నిబంధనలను సవరిస్తూ గవర్నర్ జారీచేసిన రెండు ఉత్తర్వులను న్యాయమూర్తి కొట్టి వేశారు. గవర్నర్ తన అధికారాలను అతిక్రమించి సవరణలను ప్రతిపాదించినప్పుడు, గవర్నర్ సలహాదార్లకు అధికారాలు సంక్రమించే ప్రశ్న ఉదయించబోదని న్యాయమూర్తి తన తీర్పులో స్పష్టం చేశారు.

పరిపాలనా నిబంధనలలోని 1—ఎ క్రింద గవర్నర్ సలహాదారునకు అధికారాలు సంక్రమించినప్పుడు, మోటారు వాహనాల చట్టం 68—డి సెక్షన్ క్రింద బస్ ఆపరేటర్ల ఫిర్యాదులను విచారించడానికి హోంశాఖ కార్యదర్శికి తిరిగి అధికారాలను అప్పగించే అధికారం ఉండదని న్యాయమూర్తి ఓబులరెడ్డి తన తీర్పులో వివరించారు.

అయితే రాష్ట్రపతి ప్రతినిధిగా గవర్నర్ 68—డి క్రింద అధికార బాధ్యతలను నిర్వహించడానికి సలహాదారునకు అధికారమివ్వడానికి వీలుగా కొత్తగా నోటిఫికేషన్ జారీ చేయవచ్చునని న్యాయమూర్తి పేర్కొన్నారు.

నెల్లూరు, రాయలసీమ జిల్లాలలో బస్సు రూట్ల జాతీయకరణ విషయంలో అభ్యంతరాలున్న పక్షంలో ఫిర్యాదులు చేయవలసిందని హోంశాఖ జాయింట్ సెక్రటరీ ఏప్రిల్ 17న జారీచేసిన నోటీసులు చెల్లనేరవని బస్సు ఆపరేటర్లు రిట్ పిటిషన్లు దాఖలు చేసుకున్నారు.

మోటారు వాహనాల చట్టం 68—డి క్రింద ప్రభుత్వ కార్యదర్శికి ఫిర్యాదులు విచారించే అధికారం లేదని రిట్ పిటిషన్ల సారాంశం. రాష్ట్రపతి పాలన విధించడంతో రాష్ట్ర ప్రభుత్వ అధికారాలు అన్నీ రాష్ట్రపతి క్రిందకు వచ్చినవని, జనవరి 18 న జారీచేసిన రాష్ట్రపతి ఉత్తర్వును అనుసరించి, గవర్నర్ తన క్రింది అధికారులకు మోటారు వాహనాల చట్టం క్రింద ఫిర్యాదులను విచారించే అధికారాన్ని అప్పగించడానికి వీలులేదని రిట్ పిటిషన్లలో పేర్కొన్నారు.

బెలూచిస్తాన్‌లో భుట్టోతో పాటు టిక్కాఖాన్ పర్యటన

న్యూఢిల్లీ, జూన్ 18: పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టో నాలుగు రోజుల క్రితం ప్రారంభించిన బెలూచిస్తాన్ పర్యటనలో పాకిస్తాన్ సాయుధ దళాల ప్రధానాధికారి జనరల్ టిక్కాఖాన్ కూడా ప్రెసిడెంట్ వెంట వున్నట్లు ప్రప్రథమంగా రేడియో పాకిస్తాన్ గతరాత్రి ప్రకటించింది.

బెలూచిస్తాన్‌లో ప్రజాస్వామ్య హక్కుల కోసం సహాయ నిరాకరణోద్యమాన్ని ప్రారంభించగలమని నేషనల్ అవామీ పార్టీ ప్రకటించిన రోజునే భుట్టో బెలూచిస్తాన్ పర్యటన ప్రారంభమైంది. సరిగా అంతకు ముందే జనరల్ టిక్కాఖాన్ కూడా అక్కడకు వెళ్ళారు. అయితే అవామీ పార్టీ ఇతర కారణాల వల్ల ఆందోళనను విరమించింది.

పాకిస్తాన్ వైఖరివల్ల ఉపఖండంలో సుస్థిర శాంతిసాధన కృషికి విఘాతం

బాంగ్లాదేశ్‌తో పాక్ ప్రభుత్వం ఒక అవగాహనకు వచ్చివుంటే, యుద్ధఖైదీల సమస్య పరిష్కారమైయుండేదని ప్రధాని స్పష్టీకరణ

ఒట్టావా, జూన్ 18: పాకిస్తాన్‌లో యుద్ధానికి కాలుదువ్వే శక్తులకు యితరులు ఏవిధమైన ప్రోత్సాహం యిచ్చినా, అది ఉపఖండంలోని ప్రజలకు తీరని హాని చేసినవారు కాగలరని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు స్పష్టం చేశారు.

కెనడా గవర్నర్ జనరల్ శ్రీ మిచెనర్ తమ గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగిస్తూ ఇండియా, బాంగ్లాదేశ్, పాకిస్తాన్‌లు తమ మధ్య గల వివాదాలను, అనుమానాలకు, సందేహాలకు తావులేకుండా పరిష్కరించుకోని పక్షంలో, ఉపఖండంలో శాంతి, సుస్థిరతలకు ప్రమాదం వాటిల్లడం తథ్యమని హెచ్చరిక చేశారు.

"కొన్ని నెలల పాటు ప్రతిష్టంభన ఏర్పడిన తర్వాత, ప్రతిష్టంభన తొలగించడంతో పాటు సైనికులను, ఖైదీయుత్తున వున్న పౌరులను స్వదేశాలకు తరలించడానికి సంబంధించి ఇండియా, బాంగ్లాదేశ్‌లు ఒక ప్రతిపాదన చేశాయి. కాని దురదృష్టవశాత్తు ఆ ప్రతిపాదనను పాకిస్తాన్ యింతవరకు కూడా ఆమోదించలేదు" అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వివరించారు.

"ఉద్రేకాలకు లోనై ప్రతీకార చర్యలకు దిగడం తగదన్న వివేకం మా ప్రజలకే వున్నది. పాకిస్తాన్‌తో స్నేహం అభివృద్ధి పరచుకోవాలన్నదే భారత ప్రజల లక్ష్యం. మనం మిత్రులుగా వుండాలని కృతనిశ్చయంతో వ్యవహరించినప్పుడు మాత్రమే సుస్థిర శాంతి సాధ్యం" అని ప్రధాని ఉద్ఘాటించారు.

"రెండురకాల సంస్కృతులు నెలకొని వుండడమే కెనడా సాంప్రదాయం. ఇండియాలో ఆరు పెద్ద మతాలకు చెంది, సన్నెండుకు పైగా పెద్ద భాషలు మాట్లాడే ప్రజలు వున్నప్పటికీ, అందరూ ఒకే కుటుంబంలోని వ్యక్తులుగా కలిసిమెలిసి సామరస్యంతో జీవించి, సమాన హక్కులు అనుభవించగల నవసమాజాన్ని యిప్పుడు నిర్మిస్తున్నాము" అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పేర్కొన్నారు.

పాకిస్తాన్ వైఖరిపై నిశిత విమర్శ

ఈ సందర్భంగా ఉపఖండంలో ప్రశాంత పరిస్థితి పునరుద్ధరణకు ఇండియా చేసిన ప్రయత్నాల గురించి శ్రీమతి ఇందిరాగాంధి వివరించారు.

"అన్ని వివాదాలను అపోహలను ద్వైపాక్షికంగా సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకొనడానికి పాకిస్తాన్ సుముఖంగా వున్నట్లు

(మిగతా 2వ పేజీలో)

బాంగ్లాదేశ్‌తో ఈజిప్టు దౌత్య సంబంధాలు

న్యూఢిల్లీ, జూన్ 18: బాంగ్లాదేశ్‌తో దవుత్య సంబంధాలు ఏర్పాటు చేసుకోడానికి ఈజిప్టు నిర్ణయించినట్లు నేడు అధికారరీత్యా ప్రకటన వెలువడింది. త్వరలోనే కయిరో, ఢాకాలలో రెండు దేశాల దవుత్య ప్రతినిధులు నియమించ బడుతారు.

ఉభయదేశాల రాజధానులలోను ఉన్నత దవుత్య అధికారులు పదవులను స్వీకరిస్తారు.

అతి త్వరలోనే అందరికీ ఆమోదకరమైన పరిష్కారం

విజయవాడసభలో కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్య వెల్లడి

విజయవాడ, జూన్ 18 "రెండురోజులపాటు ఆంధ్ర దేశంలో పర్యటించి సమైక్యవాదులు వేర్పాటు వాదులను కలుసుకున్నాను. యిరువురు వెలిబుచ్చిన అభిప్రాయాలలో పెద్ద తేడా కనిపించలేదు. ఆంధ్రుల ఆత్మగౌరవం నిలబడాలి, పేద ప్రజలకు శ్రేయస్సు కలగాలి, అందరికీ కావలసింది నిర్మల వాతావరణంలో అభివృద్ధి కార్యక్రమాలు జరగడం. రెండు ప్రాంతాల ప్రజలకు ఆమోదకరమైన పరిష్కారం త్వరలో కుదురుతుంది" అని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేటి సాయంత్రం ఇక్కడ శ్రైనుమిల్లరుల హాలులో పురప్రముఖులతో కూడిన అభిర్వేయు బృందంవారు జరిపిన అభినందన సత్కార సభలో అన్నారు.

"భారత దేశం అనావృష్టి, కరువు కాటకాల వంటి క్లిష్ట సమస్యల నెదుర్కొంటున్నది. మరొకవైపు రాజకీయ సమస్యలతో సతమతమవుతున్నాము. విజయవాడ రాజకీయ చైతన్యంగల పట్టణం. ఆంధ్ర దేశానికి నడిబొడ్డుగా ఉంది. అన్ని వర్గాలకు, అన్ని రంగాలకు చెందిన నాయకులు ఇక్కడ ఉన్నారు. కృష్ణా జిల్లాలోనా పర్యటన ప్రారంభించి గుంటూరు జిల్లాలో రెండు రోజులు తిరిగాను. పలు గ్రామాలను సహితం సందర్శించాను. ప్రజలందరూ ఆంధ్ర దేశ సమస్యను అచిరకాలంలో పరిష్కారం చేయాలని ఇక ఎంత మాత్రం జాగు చేయడం మంచిది కాదనే అభిప్రాయంలో ఉన్నారు. అతి సమీపకాలంలో సమస్యను జనబాహుళ్యానికి అంగీకారమైన పద్ధతిలో పరిష్కృతం కావాలని కోరుతున్నారు.

ఇప్పుడు వాతావరణంలో మార్పు వచ్చింది. సమైక్య వాదులు, వేర్పాటు వాదులు ఇద్దరినీ కలుసుకున్నాను. అందరితో కలిసి మాట్లాడాను. వారికీ వీరికీ బేధభావాలు లేవు. అందరికీ కావలసింది ఆంధ్రరాష్ట్రం శ్రేయస్సు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి యందు తిరిగి ప్రజలు అచంచలమైన విశ్వాసాన్ని ప్రదర్శించారు. శ్రీమతి ఇందిరా గాంధి అటువైపు [illegible]ంతో సమస్యను మనకే వదలిపెట్టి మనమే పరిష్కరించుకోమన్నారు. నిజమైన ప్రజాస్వామ్యానికి ఇది తార్కాణం. మా బెజవాడ, మా జిల్లా మా ఆంధ్ర రాష్ట్రం అని [illegible]తనే అనుకోకుండా భారత దేశం అంతా ఒకటే అని విశాల దృష్టి అలవర్చుకోవాలని కోరుతున్నారు. అన్యాయం జరిగితే సహించము. దానిని సరిదిద్దుకోవాలి అయితే ఏంచేసినా [illegible] దేశ కళ్యాణానికి తోడ్పడేటట్లు ఉండాలి" శ్రీ రఘురామయ్య కృతజ్ఞతలు తెలిపారు.

మాజీమంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు వందన సమర్పణ గావించారు. ఆంధ్రప్రదేశ్ సమైక్యత వర్ధిల్లాలి, జిందాబాద్ రఘురామయ్య అనే నినాదాలతో సభాస్థలం మారుమ్రోగింది. శ్రీ బి. వి. కుటుంబరావు తొలుత స్వాగతం పలికారు.

శ్రీయుతులు కె. ఎస్. ఎస్. ప్రసాద్, [illegible] సుబ్బారావు, అనుమోలు శేషగిరిరావు శ్రీమతి కె. మంగతాయారమ్మ చదలవాడ వెంకట్రావు, వై.వి.రామవరప్రసాదరావు, కె. సుబ్రహ్మణ్యం జి. వి. రత్నయ్య, పి. చంద్రశేఖరరావు నన్నపనేని వెంకటరావు పెరవలి సుబ్బారావు, కె. వాగేశ్వరరావు సద్గురుమల్ ఖానీలాల్, విజయవాడ పరిశ్రమల వ్యాపార సినిమా రంగాలకు చెందిన ప్రముఖులు అనేకమంది ఈ సభకు హాజరయ్యారు.

వేర్పాటువాదుల ప్రదర్శన: 40 మంది అరెస్టు

శ్రీ రఘురామయ్య రాక సందర్భంగా నేటి సాయంత్రం వేర్పాటు వాదులైన సుమారు 40 మంది నాయకులు శ్రీయుతులు కొమరగిరి కృష్ణమోహనరావు, జానర్ షరీఫ్, పరుచూరి కుటుంబరావు (చిన్ని) సుంకర మురళీధరరావు, కొల్లి రాసుచంద్రరావు, డాక్టర్ యు. వెంకటరత్నం, డాక్టర్ ఎం. డి. రామారావు, వి. ఎల్. అవధాని, కర్పూరపు రామమోహనరావు ఎ. వి. ఎల్. నరసింహారావు, గొట్టిపాటి మురళీమోహన్, దివ్వెల పిచ్చయ్య డాక్టర్ కె. కె. సత్యనారాయణ, వెంకటేశ్వరరెడ్డి శ్రీమతి వి. కాశీరత్నం ఎం. వి. సుబ్బమ్మ, నాయకత్వాన నల్ల బాడ్జీలు ధరించి జై ఆంధ్ర జైజై ఆంధ్ర రఘురామయ్య గో బ్యాక్, ఆంధ్రుల ఆశయం ప్రత్యేక రాష్ట్రం అంటూ నినాదాలు చేశారు. పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు.

కేంద్ర సిబ్బందికి రు. 7 నుండి రు. 10 వరకు అదనపు భత్యం

మే 1 నుండి అమలుజరుపుతూ ఉత్తర్వు

న్యూఢిల్లీ, జూన్ 18: కేంద్ర ప్రభుత్వం రు. 575 లోపు వేతనాలుగల తన సిబ్బందికి రు. 7 నుండి 10 రూపాయల వరకు అదనపు కరువుభత్యాన్ని మంజూరు చేస్తూ ప్రకటించింది. మే 1 నుండి ఈ ఉత్తర్వు అమలులోకి వస్తుంది.

మూడవ వేతన సంఘం సిఫార్సులు ప్రకటించిన తరువాత ఇప్పుడు మంజూరుచేసిన అదనపు కరువుభత్యాన్ని కమిషన్ సిఫార్సుల మేరకు మంజూరుచేసే కరువుభత్యంతో సర్దుబాటు చేస్తారు.

నేడు ప్రభుత్వం ప్రకటించిన మేరకు ఈ క్రిందివిధంగా అదనపు కరువుభత్యం కేంద్ర ప్రభుత్వ సిబ్బందికి లభిస్తుంది.

రు. 85 లు లోపు వేతనాలు గలవారికి రు. 7 రూపాయలు రు. 85 మించి రు. 210 లోపు వేతనాలు గలవారికి రు. 8 రూపాయలు, రు. 210 మించి రు. 575 లోపు వేతనాలు గల ఉద్యోగులకు 10 రూపాయలు.

అదనపు కరువుభత్యం వల్ల ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వానికి అదనంగా రు. 29.9 కోట్లు ఖర్చు అవుతుంది. పూర్తి ఆర్థిక సంవత్సరానికి అయితే రు. 35.93 కోట్లు ఖర్చు అవుతుంది.

స్వీడిష్ ప్రధానితో స్వరణ్‌సింగ్ చర్చలు

స్టాక్‌హోమ్ జూన్ 18: భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ స్వీడిష్ ప్రధాని శ్రీ ఒలఫ్‌పామ్‌తోను విదేశవ్యవహారాల మంత్రి శ్రీ క్రిస్టర్ విక్‌మాన్‌తోను నేడిక్కడ చర్చలు జరిపారు.

స్వీడన్ ప్రభుత్వం శ్రీ స్వరణ్‌సింగ్ గారి గౌరవార్థం యిక్కడకు సమీపంలోని సాల్ట్స్‌జోబాడెన్‌వద్ద విందు జరిపింది.

పంటల ఋణాల పద్ధతి అమలు ఆవశ్యకత

రాష్ట్రంలోని సహకార కేంద్రబ్యాంకులకు రిజర్వుబ్యాంకు డైరెక్టర్ డాక్టర్ దాతే సూచన

హైదరాబాద్, జూన్ 18: ఆంధ్ర ప్రదేశ్‌లో సహకార రంగంలో "పంటల ఋణాల పద్ధతిని ప్రవేశపెట్టవలసిన ఆవశ్యకత గురించి రిజర్వుబ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సి.డి. దాతే నేడు ఉద్ఘాటించారు.

నేడిక్కడ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోపరేటివ్ బ్యాంకు వద్ద కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకుల ప్రతినిధుల మహాసభ సందర్భంగా "పంటల ఋణాల పథకానికి సంబంధించిన అధికార పత్రం తెలుగు ప్రతిని విడుదల చేస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

పంటల ఋణాల పద్ధతిని వారు ఆమోదించినప్పటికీ, ఆ పద్ధతిని ఆంధ్రప్రదేశ్‌లోని అనేక కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకులు ప్రవేశపెట్టక పోవడం పట్ల డాక్టర్ దాతే విచారం వెలిబుచ్చారు.

తమ ఉత్పత్తులను ఇతోధికం గావించడానికి కావలసిన ఆర్థిక అవసరాలను సకాలంలో లభ్యం చేసుకోవడంలో సన్నకారు రైతులకు, మధ్యతరగతి రైతులకు పంటల ఋణాల పద్ధతి పెద్దయెత్తున సహాయపడుతున్న దృష్ట్యా, ఆ పద్ధతిని 'విధిగా' ప్రవేశపెట్టడం అవసరమని ఆయన సూచించారు.

"సన్నకారు రైతులకు, మధ్యతరగతి తరగతులకు సహాయం చేసే నిమిత్తం ఉద్దేశింపబడిన "పంటల ఋణం పద్ధతిని పెద్దయెత్తున ప్రవేశపెట్టడం అవసరం. ఋణ సౌకర్యాల గురించి గ్రామీణ ప్రాంతాలలో విస్తృత ప్రచారం గావించి, సాధ్యమైనంత ఎక్కువగా సన్నకారు రైతులు, మధ్యతరగతి రైతులకు ప్రయోజనం చేకూర్చాలి. పంటల ఋణం పద్ధతి క్రింద ఋణాల మంజూరు, అధికమైన సెక్యూరిటీ పట్టు గాకుండా, ఎకరాలు, ఉత్పత్తి అనే రెండు అంశాల ప్రాతిపదికగా వుండగలదు" అని శ్రీ దాతే అన్నారు.

తొలుత గవర్నర్ సలహాదారు శ్రీ వి.కె. రావు ఈ మహాసభను ప్రారంభిస్తూ, రిజర్వు బ్యాంకుతో బకాయిలు నానాటికీ పెచ్చుపెరుగుతున్న విషయం గురించి జాగరూకత వహించాలని కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకులను హెచ్చరించారు.

కోపరేటివ్ బ్యాంకులు రైతుల నుంచి ఋణాల వసూళ్ళ సంతృప్తికరంగా చేయజాలకపోయినవని, బ్యాంకుల పరిపాలనా యంత్రాంగం లోపభూయిష్టంగా వుండడమే దానికి కారణమని శ్రీ వి. కె. రావు వివరించారు.

సభకు అధ్యక్షత వహించిన ప్లానింగ్, సహకార శాఖల కార్యదర్శి శ్రీ బి.పి.ఆర్. విఠల్ మాట్లాడుతూ, సహకారోద్యమాన్ని జయప్రదం గావించవలసిన ఆవశ్యకత గురించి నొక్కి చెప్పారు. ఐదవ ప్రణాళిక దాదాపు సహకార రంగంపై ఆధారపడి వుండగలదని ఆయన చెప్పారు.

తొలుత ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోపరేటివ్ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ వాసు వెంగళరెడ్డి స్వాగతం చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో చర్మ పరిశ్రమ అభివృద్ధికి కార్పొరేషన్ ఏర్పాటు

గవర్నర్ సలహాదారు శ్రీ శరీన్ ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్ జూన్ 18: ఆంధ్రప్రదేశ్‌లో చర్మ పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన ప్రోత్సాహాన్ని అందజేయడానికి ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్‌ను రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. చర్మ పరిశ్రమ సలహాబోర్డు సమావేశంలో గవర్నర్ సలహాదారుడు శ్రీ శరీన్ హఠాత్తుగా ఈ నిర్ణయాన్ని ప్రకటించారు.

విదేశీ మారక ద్రవ్యం సంపాదనలో చర్మ పరిశ్రమ వస్తువులు చాల ముఖ్యమైనవని ఆంధ్రప్రదేశ్‌లో తయారయ్యే చర్మ వస్తువుల విలువ 10 కోట్ల రూపాయలని రాష్ట్రం [illegible] తోళ్ళ శుద్ధి కేంద్రాలు చాల ఉన్నవిగా కలవని హైదరాబాద్, గుంతకల్లు, విజయవాడ, విజయనగరములలో నూతన తోళ్ళ శుద్ధి కేంద్రాలు కలవని శ్రీ శరీన్ వివరించారు.

చాలకాలంగా చర్మ పరిశ్రమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఉన్నప్పటికీ తగిన ఆర్థిక వనరులు లేక ప్రతిపాదన అమలు జరగలేదని అన్నారు. తరువాత తన ప్రసంగంలో చర్మ పరిశ్రమ కార్పొరేషన్ విధులను గురించి శ్రీ శరీన్ వివరించారు. శాస్త్రీయ పద్ధతిలో చర్మ పరిశ్రమను అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వ సంకల్పమని రాష్ట్రంలో 30 లక్షలమంది చర్మ పరిశ్రమపై ఆధారపడుతున్నారని కార్పొరేషన్ ఏర్పాటువల్ల అదనంగా 10 లక్షల మందికి ఉద్యోగాలు లభ్యం కాగలవని అన్నారు. అఖిలభారత స్థాయిలో చర్మ పరిశ్రమ అభివృద్ధి ఎగుమతి కార్పొరేషన్‌ను ఇంతవరకు ఏర్పాటు చేయలేదని అందుచేత కార్పొరేషన్‌ను మొదటిసారిగా ఆంధ్ర ప్రదేశ్‌లో ఏర్పాటు చేయడం గమనార్హమని శరీన్ అన్నారు.

రాష్ట్రంలోని చర్మ పరిశ్రమ వ్యాపారాలపై కార్పొరేషన్ అజమాయిషీ చేయగలదని ఇంతవరకు ఉన్న సలహాబోర్డు భవిష్యత్తులో కార్పొరేషన్‌కు తోడ్పడగలదని అన్నారు.

సలహాబోర్డు అధ్యక్షుడు శ్రీ నోబుల్ వందనం ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తూ కార్పొరేషన్ ఏర్పాటుకు అవసరమైన ప్రాతిపదికను మాజీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కల్పించారని ఇందుకు అవసరమైన ప్రాథమిక కార్యక్రమం పూర్తి అయినదని అన్నారు. విదేశీ మారక ద్రవ్య సంపాదనలో చర్మ పరిశ్రమ వస్తువులు ద్వితీయ స్థానాన్ని సంపాదించినవని ఇటీవలకాలంలో చర్మ పరిశ్రమ సరకుల ఎగుమతులవల్ల 300 కోట్ల రూపాయల మేరకు విదేశ మారక ద్రవ్యం సమకూరిందని అన్నారు. చర్మ పరిశ్రమను తగిన పద్ధతిలో అభివృద్ధి చేయవలసి ఉంటుందని లేనిపక్షంలో జపాన్ ఇటలీ దేశాలనుండి పోటీని ఎదుర్కొనవలసి ఉంటుందని అన్నారు.

విజయవాడ పోస్టాఫీసు నుండి రు. 6,000 లు గల్లంతు

విజయవాడ, జూన్ 18: ఇక్కడ బకింగ్‌హామ్‌పేట పోస్టాఫీసులో నేటి ఉదయం 8 గంటల ప్రాంతంలో రు. 6000 లు నగదు గల ఒక పోస్టు బ్యాగు అపహరించబడింది. సూర్యారావుపేట సబ్ పోస్టాఫీసుకు పేమెంటులు జరిపే నిమిత్తం రు 6000 లను ఒక పోస్టల్ సంచిలో పోస్టుమ్యాన్ ఒకతను సైకిల్ మీద తీసుకు వెళ్ళడానికి పోస్టాఫీసులోపలి నుండి హాలులోనికి వచ్చినపుడు ఒక వ్యక్తి వచ్చి వెనుక మెడమీద ఏదో పొడరు లాంటిది జల్లి వెనుక ఏదో ఉందని పోస్టుమాన్‌ను చూచుకోమన్నాడట. ఆ పోస్టుమాను మెడ మీద చెయిపెట్టి చూచుకొని వెనుతిరిగేసరికల్లా సైకిల్ మీద ఉన్న బ్యాగ్ మాయమైనట్లు చెప్పబడింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

'ప్రత్యేక ఆంధ్రోద్యమానికి తిరిగి సన్నద్ధం కావాలి'

విశాఖ బహిరంగసభలో శ్రీ తెన్నేటి ఉద్ఘాటన

విశాఖపట్నం, జూన్ 18: గత జనవరి నెలలో వలె తిరిగి ఆంధ్రోద్యమాన్ని ఉద్ధృతంగా పునః ప్రారంభించాలని, ప్రతివారూ ఉద్యమంలో పాల్గొని, జెండా ప్రతిష్టలు కొనసాగించాలనీ, జై ఆంధ్ర ఫ్రంటు అధ్యక్షుడు వర్గం సభ్యుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నిన్నరాత్రి ఇక్కడ బహిరంగసభలో ఉద్ఘాటించారు. ఈ సభ సిటీ జై ఆంధ్ర ఫ్రంటు ఆధ్వర్యాన టర్నరు సత్రములో జరిగింది.

రాబోయే నాలుగు అయిదు రోజులలో ప్రత్యేక వాదులంతా కార్మికసంఘాలు, కాకాని బ్రిగేడ్, ఆంధ్రసేన కలిసి 12 ఆంధ్ర జిల్లాలలోనూ పై కార్యక్రమాలు నిర్వహించడానికి నిశ్చయించినారని ఆయన అన్నారు.

ప్రత్యేక రాష్ట్ర వాదులంతా ఏకోన్ముఖంగా కృషి చేసిన పక్షంలో ప్రధాని ఇందిర రాష్ట్రం ఇచ్చి తీరుతుందని శ్రీ విశ్వనాథం అన్నారు. ప్రధానమంత్రి అభ్యుదయకర విధానాలు శ్రీ విశ్వనాథం ప్రశంసిస్తూ కొందరి దుష్ట సలహాదారుల అనాలోచిత [illegible] నడుపుతూ దేశాన్ని అశాంతిపాలు చేసిందని అన్నారు.

శ్రీ కె. సి. పంత్ వంటి ప్రముఖులు రాయబారాలు విఫలమైనాయని, ప్రత్యేకవాదుల ధ్యేయంలో ఎట్టి మార్పు రాలేదనీ శ్రీ విశ్వనాథం అన్నారు. ఆంధ్ర, తెలంగాణా శాసనసభ్యులలో అత్యధిక సంఖ్యాకులు విభజనను కోరుతున్నారనీ, ప్రజాస్వామిక వాదిగా ప్రధానమంత్రి దీనికి అంగీకరించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ఆయన అన్నారు.

శ్రీ ఎస్. అప్పలరాజు అధ్యక్షత వహించారు. శ్రీ కె. బలరాం సభికులను ఆహ్వానించారు. శ్రీ ఎస్. ఎస్. ఎస్. రెడ్డి, శ్రీ మనోహర రావు, శ్రీ కామేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు.

ఛల్తే - ఛల్తే

ఋతుపవనాలకోసం ఆయన ప్రార్థన చేస్తున్నారు. ఆర్థిక పరిస్థితులను అభివృద్ధి పర్చేందుకు మరి ప్రయత్నాలు చేస్తున్నారని వార్తాపత్రికలు చెప్పడం లేదా!

శ్రీ ప్రమాదీచనామ సం॥ర
జ్యేష్ఠ బహుళ తదియ
1973 జూన్ 19 మంగళవారం
తదియ ఉ.5—39
ఉత్తరాషాఢ ఉ. 5—54
వర్జ్యం:ప. 10-13 ను 11-57వరకు

సర్వమూ పరాశక్తిచే నిర్ణీతం

పరాత్పరునిచే అనుమతించబడి, విశ్వాతీత పరాశక్తిచే నిర్ణీతమైనది దక్క ఇతర మేదియు ఈలోకమునగాని, ఇతరలోకములందుగాని, ప్రవర్తిల్లుటకు చాల్పారంలేదు. పరాత్పరుని ప్రేరణచే పరాశక్తి ఏర్పాని తనలో దర్శించి, తన సృజనాత్మకానంద చేసిమున బీజకల్పనమొనర్చి పోషించునో ఏర్పాటికి మాత్రమే ఈసృష్టియందు మనుగడ—అది తరమునకు లేదు.

—శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ
1973 జూన్ 19, మంగళవారం

వివేకవంతమైన నిర్ణయం

మద్యపాన నిషేధ శాసనాన్ని తిరిగి ప్రవేశపెట్టవలెనని తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ డి.యం.కె. జనరల్ కౌన్సిల్ తీర్మానంచేయడం హర్షింపతగ్గది. పాతకాంగ్రెస్‌నాయకుడు శ్రీ కామరాజ్ ఈ శాసనాన్ని తిరిగి అమలుచేయాలని తమిళనాడు ప్రభుత్వాన్ని కోరడమేగాక, ప్రభుత్వం అందుకు అవసరమైన చర్యలను తీసుకునేటట్లు చేయడానికి సత్యాగ్రహం ప్రారంభింపదలచి, తగిన సన్నాహాలు చేస్తున్నారు. డి.యం.కె. జనరల్ కౌన్సిల్‌తీర్మానం ఒక విధంగా పాతకాంగ్రెసు నాయకుని విజయమే. బలహీన వర్గాల సముద్ధరణకు కంకణంకట్టుకున్న రాజకీయపక్షాలు ఆ వర్గాలను మరింతగా బలహీనపరిచే మద్యపానాన్ని ప్రోత్సహించడం విచారకరం. కాంగ్రెసుపార్టీ మొదటినుంచీ మద్యపాన నిషేధంకొరకు ఆందోళనచేస్తూవచ్చి, రాష్ట్రాలలో అధికారం లభించిన వెంటనే మద్యపానాన్ని నిషేధిస్తూ శాసనాలు చేసికూడా, ఇటీవల అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల సేకరణ సాకుతో ఆ శాసనాలను రద్దు చేయడంవల్ల ఇతర రాజకీయపక్షాలు సులభంగా మద్యపాన నిషేధాన్ని రద్దుచేయ కలిగినవి.

రాష్ట్రాలలో మద్యపాన నిషేధ కార్యక్రమం నూటికి నూరుపాళ్ళు విజయవంతం కానిమాట నిజమే. ఒక శాసనం వక్రమంగా అమలు జరగనంతమాత్రాన ఆ శాసనాన్ని రద్దుచేయడం ఉచితమని వాదించితే దేశంలో నేడు అమలులోవున్న అనేక శాసనాలను రద్దుచేయవలసి వుంటుంది. మద్యపాన నిషేధ శాసనం దొంగసారా వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్నదనీ, ఈ దొంగసారాతయారీని అరికట్టడం సాధ్యం కావడంలేదనీ, మద్యపాన నిషేధ శాసనం అమలులోవున్నా, త్రాగుడు దురభ్యాసాన్ని ప్రజలు వదులుకోలేదనీ వాదించి కాంగ్రెసు ప్రభుత్వాలు ఈ శాసనాన్ని రద్దు చేయడం సమర్థనీయమైతే ఆదాయపుపన్ను శాసనాన్నికూడా రద్దు చేయవలసివస్తుంది.

శాసనాలను కాంగ్రెసు ప్రభుత్వాలు మద్యపాన నిషేధంలో పూర్తి విశ్వాసంకలిగి చేసివుంటే ఆ శాసనాన్ని జయప్రదంగా అమలు జరపడం కష్టంకాదు. రాజ్యాంగ శాసనంలోని ఆదేశిత సూత్రాలను పాటింపవలసి వున్నందునసూ, కాంగ్రెసు స్వాతంత్ర్యపోరాటంలో కూడా మద్యపాన నిషేధాన్ని ఒక ఆయుధంగా ప్రయోగించినందునా కాంగ్రెసు మంత్రివర్గాలు లాంఛనంగా మద్యపాననిషేధ శాసనాలు చేసినట్లు కన్పిస్తుంది. ఆ శాసనాన్ని అమలు చేయవలసిన ప్రభుత్వాధికారులు అంత శ్రద్ధ వహించక పోయినా, ఆ కాలంలో అవినీతి ప్రబలినా, ఈ శాసనంవల్ల బాగుపడిన పేద కుటుంబాలు ఎన్నో వున్నవి. గ్రామాల్లో శాంతిభద్రతల పరిస్థితి ఎంతో మెరుగైంది. దొంగసారా తయారీని పూర్తిగా నిరోధింపకలిగి వుంటే మద్యపాన నిషేధం నూటికి నూరుపాళ్ళు విజయవంతమయ్యే వసడానికి సందేహం లేదు. కాని అధికారంలో వున్నవారి ఆదరణ తోనే ఈ వ్యాపారం వృద్ధిల్లుతూ వున్నప్పుడు అసలు కార్యక్రమం విజయవంతం కావడానికి అవకాశమే లేదు.

మద్యపాన నిషేధాన్ని రద్దు చేసిన తరువాత దొంగసారా తయారీ ఏ మాత్రం తగ్గలేదని అంగీకరింపక తప్పదు. ఈ శాసనం రద్దుఅయిన తరువాతనే కల్తీమద్యం సేవించడంవల్ల దేశంలో చావులు ఎక్కువైనవి. వీధులలో కొట్లాటలు, రోడ్డు ప్రమాదాలు, గృహకల్లోలం విపరీతంగా పెరిగిపోయి సమాజం నైతికంగా పతనం కావడం ప్రారంభమైంది. మద్యపాన నిషేధాన్ని రద్దు చేయడంవల్ల రాష్ట్రాల ఆదాయం పెరిగింది. ఎవరూ ఆ విషయాన్ని కాదనడం లేదు. అయితే ఈ విధంగా లభించే అదనపు ఆదాయంతో జరిగే అభివృద్ధి కార్యక్రమాలవల్ల లాభిస్తున్నవారు మద్యపాన నిషేధంవల్ల లాభించినవారు మాత్రం కాదు. కనుక బలహీనవర్గాలు త్రాగుడుకు అలవాటై ప్రభుత్వానికి సంక్రమింపచేసే ఆదాయం పైవర్గాలు ఇంకా అభివృద్ధి కావడానికే ఉపయోగపడుచున్నదని అంగీకరింపవలసి వస్తున్నది.

తమిళనాడులో మద్యపాన నిషేధం రద్దయి దాదాపు రెండు సంవత్సరాలవుతున్నది. ఈ రెండు సంవత్సరాల్లోనూ డి. యం. కె. అధికారానికి రావడానికి కారణమైన శ్రామికవర్గం జీవనపరిస్థితులు మరింత అధ్వాన్నమైనవి. ఇటీవల దిండిగల్ ఉపఎన్నికలో ప్రభుత్వ పక్ష అభ్యర్థి పరాజయానికి ఆ నియోజకవర్గంలోని బలహీనవర్గాలకు చెందిన స్త్రీలు ప్రభుత్వం మద్యపాన నిషేధ శాసనాన్ని రద్దు చేయడంవల్ల ప్రాప్తించిన అనర్థాలను అనుభవించి ఆ విధానంపట్ల అసమ్మతిని ప్రకటించినట్లు వెల్లడి కావడంతో డి. యం. కె. జనరల్ కౌన్సిల్ ఈ నిర్ణయానికి రాకతప్పలేదు. ఇందువల్ల తమిళనాడు ఆదాయంలో 40 కోట్ల రూపాయిలకు తగ్గుతుందని అంచనా వేశారు. అయినా ఈ విధానాన్ని క్రమక్రమంగా దశలవారీగా అమలు జరపాలని జనరల్ కౌన్సిల్ ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వమూ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ పరిణామాన్ని గమనించి సముచిత చర్యలను తీసుకోవలసిన అవసరం వుంది.

ప్రధాని యుగస్లావియా సందర్శన

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ మూడు రోజుల యుగస్లావియా పర్యటన విజయవంతంగా ముగిసింది. మరొక విధంగా జరగడానికి అవకాశం లేదుకూడా. భారతదేశం స్వతంత్ర రాజ్యంగా ఏర్పడిన తరువాత అత్యంత మైత్రీ సంబంధాలను నెలకొల్పుకో కలిగిన కొద్ది దేశాలలో యుగస్లావియా ఒకటి. ఈ పాతిక సంవత్సరాలలోనూ భారత, యుగస్లావియా మైత్రి మరింత దృఢమై వేరు వేరు ఖండాలలో వుంటున్నప్పటికినీ ఈ రెండు రాజ్యాలు ఎంతో సన్నిహితమైనవి. ప్రపంచ సమస్యలపట్ల న్యూఢిల్లీ, బెల్గ్రేడ్ ప్రభుత్వాలు ఒకే విధానాన్ని అనుసరిస్తూ వచ్చినవి. అగ్రరాజ్యాల రాజకీయాల్లో చిక్కుపడక అలీన రాజ్యాలన్నీచేరి ఒక శాంతికూటమిని ఏర్పాటు చేసుకోవడం అవసరమని విశ్వసించి అందుకు ఈ రెండు దేశాలు రెండు దశాబ్దాలుగా కృషిచేస్తూ వచ్చినవి. భారత ఉపఖండం సమస్యలను యుగస్లావియా అవగాహన చేసుకున్నంతగా గ్రహించిన దేశం మరొకటి యూరప్‌లో లేదు. భారతదేశానికి ప్రపంచ రాజ్యాలు అనేకంతో స్నేహసంబంధాలున్నా భారత, యుగస్లావియా స్నేహం ప్రత్యేకం పేర్కొనతగి వుంది.

రాజకీయంగా ఈ రెండు దేశాలు భిన్నమైన సిద్ధాంతాలను విశ్వసిస్తూ వున్నా ఆర్థిక, వాణిజ్య, సంస్కృతిక రంగములలో అపోహలకు అవకాశమివ్వక భారత, యుగస్లావియా ప్రభుత్వాలు పరస్పరం సహకరించుకుంటూ విశేష ప్రయోజనాలను పొందుతూ వున్నవి. యుగస్లావియా నుంచి దిగుమతి చేసుకున్న వస్తువులకు చెల్లింపవలసిన ధనాన్ని ఏ దేశపు ద్రవ్యంలో చెల్లించాలన్న విషయంపై కొంత కాలం క్రితం స్వల్ప అభిప్రాయ భేదాలు ఏర్పడ్డం మినహ ఈ రెండు రాజ్యాల మధ్య ఎన్నడూ ఏ విషయం మీదా వివాదాలు ఏర్పడలేదు. శ్రీమతి ఇందిరాగాంధీ క్రిందటివారం యుగస్లావియా సందర్శించి ఆ దేశ నాయకులతో జరిపిన సంప్రతింపులకు ప్రత్యేక ప్రాధాన్యమున్నది. యూరప్‌లోనూ, ఆసియాలోనూ అగ్రరాజ్యాలు అనుసరిస్తున్న సంప్రతింపుల విధానంవల్ల కలిగిన మార్పులను గురించి ఈ నూతన పరిస్థితులలో అలీనరాజ్యాలు నిర్వర్తింపవలసిన బాధ్యతలనుగురించి భారత ప్రధానమంత్రి యుగస్లావియా నాయకులతో వివరంగా చర్చించి యుండవచ్చును. అల్జీర్స్‌లో ప్రారంభం కానున్న అలీనరాజ్యాల సమావేశం వెనుకటి సమావేశం వలె విఫలం కాకుండా వుండేందుకు తీసుకోవలసిన చర్యలను గురించి కూడా శ్రీమతి ఇందిరాగాంధీ యుగస్లావియా నాయకులతో చర్చించారు.

బాంగ్లాదేశ్ అవతరణ తరువాత ఉపఖండంలో ఉత్పన్నమైన సమస్యల పరిష్కారానికి ప్రపంచ రాజ్యాల సహకారం అవసరమవుతున్నది. ద్విపక్ష చర్యలద్వారా సమస్యలను పరిష్కరించుకునేందుకు పాకిస్తాన్ అంగీకరించినప్పటికినీ, ఎప్పటికప్పుడు క్రొత్త అవరోధాలను ఘటిల్లో కల్పించడంవల్ల భారత దేశం ప్రపంచ రాజ్యాలకు యథార్థ స్థితిని తెలియచేయవలసి వున్నది. బాంగ్లాదేశ్ యుద్ధం ప్రారంభం కావడానికి పూర్వం శ్రీమతి ఇందిరాగాంధీ యూరప్ అమెరికాలను సందర్శించి పాకిస్తాన్ అనుసరిస్తున్న విధానాలు ఫలితంగా ఉపఖండంలో ఏర్పడిన అసాధారణ పరిస్థితులను వివరించియున్నందుననే బాంగ్లాదేశ్‌లో భారతదేశం వహించిన పాత్రను ప్రపంచ రాజ్యాలు అవగాహన చేసుకోకలిగినవి. ప్రధానమంత్రి ఇప్పుడు అంత విస్తృతంగా పర్యటింపకపోయినప్పటికినీ, యుగస్లావియా, కెనడాల పర్యటనను ఉపఖండంలో ఏర్పడిన వాస్తవ పరిస్థితులను ప్రపంచ దృష్టికి తీసుకురావడానికి ఉపయోగింపవచ్చును. యుగస్లావియా పర్యటనను ముగించుకుని కెనడాకు బయల్దేరేముందు బెల్గ్రేడ్‌లో విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ శ్రీమతి ఇందిరాగాంధీ ఉపఖండంలో శాంతి ఏర్పడ్డానికి పాకిస్తాన్ బాంగ్లాదేశ్‌ను గుర్తించడం అవసరమని స్పష్టం చేశారు. అల్జీర్స్‌లో జరుగనున్న అలీనరాజ్యాల సమావేశానికి పూర్వం ప్రధానమంత్రి యుగస్లావియా నాయకులతో చర్చలు జరపడంవల్ల ఆ సమావేశంలో పాకిస్తాన్ ఎత్తులు ఫలించే అవకాశాలు పరిమితమైనవి. అలీనరాజ్యాల సభను పటిష్ఠం చేయడంవల్ల అభివృద్ధి చెందుతూ వున్న దేశాలు ప్రత్యేక ప్రయోజనాలను పొందకలుగుతవి.

భారత, యుగస్లావియా ప్రధానమంత్రుల సంయుక్త ప్రకటనలో వెల్లడైన విషయాలు గాక రెండు దేశాల నాయకులు ఇతర సమస్యలను కూడా చర్చించి అనుసరింపదగు విధానాలను ఆలోచించి యుండవచ్చును. ఆసియా, పశ్చిమాసియా పరిస్థితుల పట్ల వీరు ఆందోళన వ్యక్తంచేస్తూ ఇండో—చైనాలో శాంతి ఒప్పందాలను తక్షణం అమలుజరపాలని సూచించారు. వాషింగ్‌టన్‌లో అమెరికా, సోవియట్ యూనియన్ నాయకులు జరుపుచున్న సంప్రతింపులపై బెల్గ్రేడ్ సంయుక్త ప్రకటన ప్రభావం కొంత వుండక తప్పదు. ఆ విధంగా కూడా ప్రధాని యుగస్లావియా సందర్శన విజయవంతమైనదని ఆశింపవచ్చును.

బ్రెజ్నేవ్, నిక్సన్ చర్చలు

1 వ పేజీ తరువాయి

శా. మా. దూరంలో కాంప్‌డేవిడ్‌కువెళ్ళారు.

కిసింగర్‌తో చర్చలు

అక్కడ ఆయన గల రాత్రి ప్రెసిడెంట్ సలహాదారు డాక్టర్ హెన్రీ కిసింగర్‌తో మూడు గంటలపాటు సమాలోచనలు జరిపారు.

డాక్టర్ కిసింగర్ బ్రెజ్నేవ్‌తో చర్చలకు ముందు నిన్న పగలు ఫ్లారిడాలోని కీ బిస్కెనీలో చర్చలు జరిపారు. ప్రెసిడెంట్‌నిక్సన్ ఆ చర్చల పిమ్మట ఫ్లారిడానుంచి వాషింగ్టన్‌కు తిరిగి వచ్చారు.

ప్రెసిడెంట్ నిక్సన్, శ్రీ బ్రెజ్నేవ్‌లు నేడు వైట్‌హౌస్‌లో రెండు పర్యాయాలు సమావేశం జరుపుతారు. తరువాత నిక్సన్, శ్రీ బ్రెజ్నేవ్ గౌరవార్థం ఈ రాత్రి విందు కూడా చేస్తున్నారు.

ఆసియాలో నానాటికి దిగజారుతున్న భారతదేశ గౌరవప్రతిష్ఠలు

శ్రీ ప్రకాష్‌చంద్ర

ఆగ్నేయాసియా భారతదేశంపైన తమకున్న గురివి కోల్పోతున్న సూచనలు కన్పిస్తున్నాయి. ఆసియాను రాజకీయ, ఆర్థికరంగాలలో ముందుకు నడిపించగల దేశం భారతదేశం అనే భావన వారిలో క్రమక్రమంగా మరుగున పడుతున్నది. 1962లో చైనా దురాక్రమణ జరపడానికి ముందు భారతదేశంపైన ఆసియా వాసులు ఆశలు పెట్టుకున్నారు. దీనికి కారకులు శ్రీ నెహ్రూ. అనేక మంది భారతీయులు ఆసియా రాజ్యాలలో స్థిరపడినందువల్ల యిలా జరగలేదు. చైనా కమ్యూనిజం కన్నా భారతదేశం అమలు జరుపుతున్న ప్రజాస్వామ్యం ఆసియా వాసులను ఎక్కువ ఆకర్షించటం జరిగింది. ఆసియా దేశ రాజధానులను ఒక భారతీయ పత్రికా ప్రతినిధి దర్శించినపుడు ఒకే ప్రశ్న ప్రతి చోటా ఎదురైంది. జపాన్ మాదిరిగా భారతదేశం కూడా ఆర్థికంగా ఎప్పుడు శక్తివంతం కాగలుగుతుంది అన్నదే ప్రశ్న! న్యూఢిల్లీ ఆహారసమస్యతో సతమతమవుతూ మిగిలిన ఆసియావాసులను తమ జీవన ప్రమాణాలను అభివృద్ధి పర్చుకోవలసిందిగా ఎలా భోగించ గలుగుతుంది

అనేకమంది ఆర్థిక వేత్తల అభిప్రాయం ప్రకారం భారత దేశపు జీవన ప్రమాణం ఆసియాలో అన్ని దేశాల కంటె తక్కువ.అత్యద్భుత పారిశ్రామికాభివృద్ధి భారత దేశాన్ని ప్రపంచ పారిశ్రామిక స్థానంలో 17 లేక 18 స్థానంలో నిలిపినా 250 000 000 దేశ ప్రజలు యింకా ఆకలి బాధకు లోనయే పరిస్థితిలోనే భారతదేశం ఉంది. భారతదేశ పరిస్థితిని సానుభూతిగా చిత్రించడం లేదని అనేకమంది వాపోవటం జరుగుతోంది.అల్లరులు, ఆకలి యాత్రలు, కొట్లాటల విషయాలను మాత్రమే విదేశ విలేఖరుల దృష్టి నాకర్షిస్తున్నాయని అభివృద్ధి విషయంలో ఏమీ వ్రాయబడడం లేదని ఒక ఆరోపణ ఉంది. భారతదేశపు అణుశక్తి సంపద, ఆనకట్టలు, జలవిద్యుత్ ప్రాజెక్టులు, పారిశ్రామిక నగరాలు, ఆధునిక పట్టణాలు మొదలైనవేవీ విదేశ విలేఖరుల దృష్టికి రావటం లేదని కూడా వీరుఆరోపిస్తున్నారు.కాని 'న్యూయార్క్ టైమ్స్' విలేఖరి నాతో మాట్లాడుతూ భారతదేశం దారిద్ర్యం, కష్టాలలో బాధపడుతోందని, ఆధునిక ప్రపంచం దీన్ని అంగీకరించదని చెప్పాడు. దినదినాభివృద్ధి చెందుతున్న జనాభాను అరికట్టి, దారిద్ర్యాన్ని రూపుమాపలేక పోయిన పక్షంలో భారతదేశం ఆసియా నాయకత్వానికి అర్హురాలు కాదని ఆయన అభిప్రాయపడ్డాడు. ఫార్ ఈస్టర్న్ ఇకనామిక్ రివ్యూ అనే ప్రసిద్ధ పత్రిక యిూ విధంగానే సంపాదకీయం వ్రాసింది కూడా. అందులో భారత దేశపు విదేశీ మారకపునిల్వలు తరిగిపోయినట్లే రాజకీయ నేతృత్వం కూడా మరుగున పడిందని వ్రాయబడింది. భారత దేశాన్ని చైనాతో పోలుస్తూ చైనా రాజకీయంగా, అంతర్జాతీయంగా పలుకుబడిని పుంజుకుంటుండగా, ప్రజాస్వామ్య అభిమానులకు ప్రీతిపాత్రమైన భారతదేశం తన పాత స్నేహితులను కోల్పోవటం జరుగుతోందని యీ పత్రిక వ్రాసింది. ఈ విషయంపై ఈ సంపాదకుడు మరింత వ్యాఖ్యానిస్తూ భారత దేశం సక్రమంగా పరిపాలించే శక్తిసామర్థ్యాలు లేని దేశం కాదని అయితే శ్రీమతి గాంధి తన అధికారాన్ని కాంగ్రెసు దుష్ట పరిపాలకులను అదుపులో పెట్టేందుకు వినియోగించటం లేదని వ్రాశాడు.

అయితే ఈ విధమైన విమర్శ ఢిల్లీ పాలకులకు నిజంగా కష్టం కలిగిస్తుందనటంలో సందేహం లేదు. కాంగ్రెస్‌పార్లమెంటు సభ్యులను రెండు విభాగాలుగా చేసి చూడవచ్చు. ప్రధానమంత్రిలో పూర్తి విశ్వాసాన్ని కలిగి, సోషలిజం అమలు జరపాలని కోరుతూ, మంత్రి వర్గం చేస్తున్న తప్పుల్ని పట్టించుకోకుండా ఉండే వర్గం ఒకటి. ఈ వర్గానికి చెందినవారు రాయబారి పదవో, ఏదైన కార్పొరేషన్ చైర్మన్ పదవో, లేదా ప్రభుత్వ సంఘాల చైర్మన్ పదవో అభిలషిస్తుంటారు. దీనిలో నష్టమేమీలేదని వీరి విశ్వాసం. మరోవర్గం అని రకాల ప్రజాభిప్రాయాలకుప్రతిబింబంగా ఉండే వర్గం. దీని సభ్యులు అనేక పార్లమెంటరీ సమావేశాల్లో భారత సోవియట్ మైత్రి ఒప్పందాన్ని బహిరంగంగా విమర్శించటం జరిగింది. కోపావేశంలో ప్రభుత్వం సోవియెటుకు ఉపగ్రహంగా మారిందని కూడా వారు అంటారు. ఈ వర్గంలో కొంతమంది బహిరంగంగా అమెరికాను సమర్థిస్తారు, పశ్చిమ రాజ్యాలను సమర్థిస్తారు.

కొంతమంది పరిశీలకుల అభిప్రాయం ప్రకారం అధికార పక్ష సభ్యులు అమెరికా అనుకూలురుగానో లేదా రష్యా అనుకూలురుగనో ఉండగా కొద్ది మంది మాత్రం తటస్థులుగా కనబడతారు.

ఆసియాలో భారతదేశం పలుకుబడిని కోల్పోతున్న విషయం హెచ్చరిస్తే వీరు ఆసియా దేశాల్లో భారత సంస్కృతి వేళ్ళు తన్నుకున్నదని చెబుతారు. ప్రాంతీయమైన రాజకీయాధికారం కంటే దశ ఆర్థికఅభివృద్ధి ఎంతో ఆవశ్యకమైనదని వీరిలో చాలామంది గుర్తించలేదు. భారత దేశం తటస్థవిధానాన్ని అవలంబిస్తున్నదనే విషయం కొంతమందికి రుచించదు. ఇది ఒక మహత్తరశక్తిగారూపొందాలని వీరి ఉద్దేశ్యం.

ప్రభుత్వం ఆర్థిక రంగంలో గణనీయమైన విజయాలు సాధించి, ఉద్యోగాలు హెచ్చుగా కల్పించి, అందరికీ తిండిని సమకూర్చిన నాడే భారతదేశం ఆసియా వాసుల గౌరవాన్నిపొందుతుంది. ప్రభుత్వం ఈ రంగంలో అపజయం పొందినందువల్ల విదేశీ రాయబార కార్యాలయాల పరిస్థితి ఎంతో కష్టతరంగా తయారైంది. ఇటీవల పదవీ విరమణ చేసిన ఒక భారత రాయబారి యిలా చెప్పారు. "ఏ దేశమైనా ఆర్థికంగా, సైనిక పరంగా శక్తివంతంగా ఉన్నప్పుడే యితర దేశాలు దాని మాటవినటం జరుగుతుంది. బలహీనమైన దేశం యొక్క రాయబారి అతనెంత మనుడైనా లక్ష్యపెట్టబడడు."

కాబినెట్ మంత్రులను, రాయబార వర్గాలను పంపినంత మాత్రాన దేశం యొక్క ప్రతిష్ట యినుమడించదని కూడా ఆయన అన్నారు.

దీని పారంతంగా భారతదేశం దృఢమైన సిద్ధాంతాలతో దేశాన్ని ముందుకు నడిపించాల్సిన అగత్యం బోధ పడుతుంది. ఒక పరిశీలకుడు చెప్పినట్లుగా నేడు భారతదేశం ఈ ఆర్థిక క్లిష్ట పరిస్థితిలో చిక్కుకుని సంకర్షో మార్గాన పయనిస్తున్నది.

'మైనారిటీవర్గాల కిచ్చిన హామీలుపాటించడంలేదు'

కాంగ్రెస్‌పై ముస్లింలీగ్ అధ్యక్షుని ఆరోపణ

కొచ్చిన్, జూన్ 18 రాజ్యాంగంలో మైనారిటీ వర్గాల హక్కుల రక్షణకు యిచ్చిన హామీలను, కాంగ్రెస్ ప్రభుత్వం ఉల్లంఘిస్తున్నదని అలీఘర్ యూనివర్శిటీ బిల్లులో మైనారిటీ వర్గాల హక్కులకు గ్యారంటీ యిస్తూ సంతృప్తికరమైన సవరణలను తీసికొని రావలదే, యు. పి. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ముస్లింలీగ్ బలపరచబోదని ఇటీవల ఎన్నికయిన ముస్లింలీగ్ అధ్యక్షుడు హాజీ ఇబ్రహిం సులేమాన్ స్పష్టం చేశారు. మైనారిటీ వర్గాలకు యిచ్చిన హామీలు నిలబెట్టుకోవలసిన బాధ్యత కాంగ్రెస్‌పై గలదని, ఆయన అన్నారు.

ఉత్తర భారతంలో ముస్లింలీగ్‌ని వదలి కాంగ్రెస్ పక్షాన చేరిపోయినముస్లిములు తాము చేసిన పొరపాటును గ్రహించారని, సులేమాన్ అన్నారు. దేశ విభజన అనంతరం ఉత్తర భారతంలోని ముస్లిం ప్రజలు ముస్లింలీగ్‌ను తొందరపాటుతో వదలి కాంగ్రెస్ వైపు చేరిపోయారని తరువాత వారు తమ తప్పును గ్రహించారని ఆయన అన్నారు.

యు. ఎన్. ఐ. విలేఖరికి యిచ్చిన ఇంటర్వ్యూలో శ్రీ సులేమాన్ ముస్లింలీగ్ విధానాన్ని స్పష్టంగా వివరించారు. విలేఖరి అడిగిన అనేక ప్రశ్నలకు ఆయన సమాధానం యిచ్చారు.

దేశ విభజన అనంతరం కూడా ముస్లిములు పాకిస్తాన్‌ను రెండవ మాతృదేశంగా పరిగణిస్తున్నారన్న ఆరోపణను ఖండిస్తూ భారత దేశంలోని ముస్లిములు మొదట భారతీయులని, 'మేము ఇక్కడ జన్మించాము. భారత దేశం మా జన్మ భూమి. ఇక్కడే మేము మరణిస్తాము' అని సులేమాన్ స్పష్టం చేశారు. బాంగ్లాదేశ్‌గాని, పాకిస్తాన్ గాని ఇస్లాం ప్రయోజనాలను రక్షించడం లేదన్నది తమ అభిప్రాయమని, ఈ రెండూ ముస్లిం దేశాలు అయినంత మాత్రాన ఇస్లాం మత సూత్రాలను పాటించడంలేదని సులేమాన్ ఆరోపించారు.

బెంగాల్, బీహార్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాజస్తాన్, గుజరాత్, ఢిల్లీ ప్రాంతాలలో ముస్లింలీగ్ శాఖలు బలంగా ఉన్నవని, పంజాబ్, అస్సాం, హరియానా రాష్ట్రాలలో కూడా ముస్లింలీగ్ శాఖలను ఏర్పాటు చేస్తున్నామని సులేమాన్ తెలియ చేశారు.

మరికొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ దేశంలోని 10 కోట్ల ముస్లిమ్‌లకు ముస్లిం లీగ్ ప్రాతినిధ్యం వహిస్తున్నదని ఇతర పార్టీల వెనుక ఉన్న ముస్లిమ్‌లు త్వరలోనే ముస్లిం లీగ్ పక్షం చేరిపోగలరని తాము ఆశిస్తున్నామని సులేమాన్ అన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ ముస్లిం లీగ్ ఎప్పుడూ నియంతృత్వాన్ని ప్రోత్సహించదని, ప్రజాస్వామ్యాన్ని తాము ఎప్పుడూ బలపరుస్తామని సులేమాన్ స్పష్టం చేశారు.

పాకిస్తాన్‌లోని హిందూ మైనారిటీవర్గం కంటె హీనస్థితిలో ఇండియాలోనిముస్లిమ్‌లు ఉన్నారా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ భారతదేశంలోని పరిస్థితులపైనే తమకు శ్రద్ధ గలదని, ఇతర దేశాల పరిస్థితితో పోల్చడం తమ అభిమతం కాదని అన్నారు.

ఆదిలాబాద్ జిల్లాలో ఖరీఫ్ పంటకు మరొక రు.25లక్షల అవసరం

ఆదిలాబాద్, జూన్ 18: ఆదిలాబాద్ జిల్లా ఖరీఫ్‌పంటకొరకు ఎరువులు, మందులు, విత్తనాలు గైరాలకు యింకా రు. 25లక్షలను ఎక్కువ మంజూరు చేయాలని ఆదిలాబాద్ శాసనసభ్యుడు శ్రీ మసూద్ అహమద్ కుర్షీద్ ప్రభుత్వాన్ని కోరారు.

లోగడ ప్రభుత్వం తరపునుండి విత్తనాలు, ఎరువులు, మందులకై మంజూరు చేసినధనం జిల్లాలోని అవసరాలు తీరడానికి చాలలేదని దీనివల్ల వ్యవసాయదారులలో నిరుత్సాహం ప్రబలిందని ఆయన ఒక ప్రకటనలో ప్రభుత్వానికి వివరించారు.

ఆదిలాబాద్‌జిల్లాలో వర్షాలు సరియైన సమయానికి పడటంవల్లవిత్తనాలు నాటే తరుణం ప్రారంభమైందని ఈవిషయంలో వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రద్ధవహించి ఆదిలాబాద్‌జిల్లాకు మరి రు. 25 లక్షలను మంజూరు చేయించాలని శ్రీ కుర్షీద్ విజ్ఞప్తి చేశారు.

తమిళనాడ్‌లో బియ్యం మిల్లులపై విద్యుచ్ఛక్తి కోత తొలగింపు

మద్రాసు, జూన్ 18: తమిళనాడులోని బియ్యం, పిండి మరల మిల్లులపై విధించబడిన విద్యుచ్ఛక్తి కోత నేటినుండి తొలగించబడినట్లు రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీ ఒ.పి. రామన్ నేడిక్కడ విలేఖరులకు తెలిపారు.

హైడ్రో ఎలక్ట్రిక్ రిజర్వాయర్ల పరిస్థితి మెరుగుపడిన దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలియ జేశారు.

వట్లూరివద్ద లారీ ప్రమాదం

ఇద్దరి మృతి

ఏలూరు, జూన్ 18: విజయవాడ వైపు వెళ్లే మామిడి పండ్ల లారి ఒకటి నిన్న ఉదయం ఇక్కడకు దగ్గరలో గల వట్లూరు స్టేషన్‌వద్ద బోల్తాపడినందువల్ల లారీ క్లీనర్లు ఇరువురు అక్కడి కక్కడే మరణించారు. ఇరువురు ప్రయాణీకులు గాయపడ్డారు. పోలీసులు లారీ డ్రైవరును అరెస్టు చేశారు.

ఏలూరు రోడ్డుమీద ఈవారంలో జరిగిన మోటారు ప్రమాదాలలో ఇది రెండవది.

జల్పాయిగురి, జూన్ 18: టీస్టా, జల్‌ఢాకా, తోర్సా నదుల నీటి మట్టం తగ్గుతున్నట్లు ఇక్కడి అధికార వర్గాలవారు నేడు తెలియ జేశారు.

వరదలలో చిక్కుకు పోయిన సుమారు 3,000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

అవనిగడ్డ సమితిలో హరిజనులకు ఉచితంగా వరి విత్తనాల పంపిణీ

అవనిగడ్డ జూన్ 18: కృష్ణాజిల్లా అవనిగడ్డ పంచాయితీ సమితిలో హరిజన గిరిజన రైతులకు జయ ఐ.ఆర్. 1991 వరి వంగడాల రకాల విత్తనాలు పంపిణీ పథకానికి సమితిఅధ్యక్షుడు శ్రీ మండలి వెంకటస్వామి ప్రారంభోత్సవం చేశారు. ఈ విత్తనాలు సమితి ప్రాంతంలోని 150 మంది హరిజన, గిరిజన రైతులకు పంచ బడుతున్నాయి.

అవనిగడ్డ సమితి ప్రాంతంలో 1037 మంది హరిజన రైతులు 22 మంది గిరిజన రైతులు ఉన్నారు.

హరిజనులకు 1491 ఎకరాలు, గిరిజనులకు 27 ఎకరాల పట్టాభూమిఉన్నది.బి.డి.ఒ శ్రీ ఎస్. నాగభూషణం సమితి ప్రాంతంలోని హరిజన, గిరిజన రైతులకు 20బస్తాల విత్తనాలను రు. 1200లతో కొని ఉచితంగా సరఫరా చేయడానికిసమితి సభ్యులు అంగీకరించి నిధులనుకేటాయించారని ఈ విత్తనాలను హరిజన గిరిజన రైతులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

సమితిఅధ్యక్షుడు శ్రీ వెంకటస్వామి కాయగూర విత్తనాలను కూడా ఉచితంగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి సమితిలో గల అధికారులు, హరిజన, గిరిజన రైతులుఇతర రైతులుఅనేకమంది హాజరయ్యారు.

శ్రీమతి ఇందిరాగాంధీ స్పష్టీకరణ

1 వ పేజీ తరువాయి

సిమ్లా శిఖరాగ్ర సభలో కానవచ్చింది. ఈ భావనతోనే 1971 యుద్ధంలో హస్తగతం చేసుకొన్న భూ భాగాన్ని పాకిస్తాన్‌కు ఇండియా తిరిగి యిచ్చివేసింది. మామూలు పరిస్థితి పునరుద్ధరణకు అవసరమైన ఇతర చర్యలు పాకిస్తాన్ గైకొనగలదని మేము ఆశించాము. బాంగ్లాదేశ్‌తో పాకిస్తాన్ ఒక అవగాహనకు వచ్చివుంటే యుద్ధఖైదీలందరూ చాలా కాలం క్రితమే తమ కుటుంబాల వద్దకు తిరిగి వెళ్ళివుండే వారు'' అని ప్రధాని అన్నారు.

ఇండియాకు సంబంధించిన అభివృద్ధి ప్రణాళికల విషయమై శ్రీమతి ఇందిరాగాంధీ ప్రస్తావించి అభివృద్ధి కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనడం ద్వారా శాంతియుతంగా శీఘ్రంగా అభివృద్ధిని సాధించడమే తమ ప్రణాళికల లక్ష్యమని అన్నారు.

తొలుత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఎనిమిది రోజుల పర్యటనకై నిన్న సాయంత్రం యిక్కడకు రాగానే ఆమెకు అఖండ స్వాగతం లభించింది. కెనడా విదేశాంగ మంత్రి శ్రీ మిచెల్‌షార్ప్ విమానాశ్రయంలో ప్రధానికి స్వాగతం చెప్పారు.

తర్వాత విమానాశ్రయంలో సైనికులు సమర్పించిన గౌరవ వందనాన్ని ప్రధాని స్వీకరించారు. విమానాశ్రయంలో విజిటర్స్ బుక్‌లో సంతకం చేసిన పిమ్మట శ్రీమతి ఇందిరాగాంధీ కారులో ప్రభుత్వ అతిథి గృహానికి తరలి వెళ్లారు. అక్కడ గవర్నర్ జనరల్ ప్రధానికి స్వాగతం చెప్పారు.

కెనడా సాంప్రదాయం ప్రకారం కెనడాలో పర్యటనకు వచ్చే ప్రధాన మంత్రులకు విమానాశ్రయం వద్ద విదేశాంగ మంత్రి స్వాగతం చెబుతారు. తర్వాత కెనడా పర్యటనకు వచ్చిన ప్రధాన మంత్రి కెనడా ప్రధాన మంత్రిని కలుసుకొంటారు.

11 సంవత్సరాలుగా స్పృహలోకిరాని విచిత్రరోగి

హైదరాబాద్, జూన్ 18: రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయాలు తగిలి స్పృహ కోల్పోయిన ఒక పాతికేళ్ళ యువకుని 11 సంవత్సరాల క్రితం ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్సకై చేర్చారు.

ఆ పాతికేళ్ళ యువకుడికి ఇపుడు 36 సంవత్సరాలువచ్చాయి. కాని అతనికి మాత్రం ఇంకా స్పృహరాలేదు: ఈ 11 ఏళ్ళ నుంచి అతను ఆస్పత్రి స్పెషల్ వార్డులోనే వుంటున్నాడు.

ఈ రోగికి ఎప్పుడు స్పృహ వస్తుందో ఎవరూ చెప్పలేకుండా వున్నారని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శాంతి నారాయణ మాథూర్ చెప్పారు. ఇతనికి ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ దయానందరావు చికిత్స చేస్తున్నారు.

వైద్య శాస్త్ర చరిత్రలో ఇది చాలా విచిత్రమైన కేసు అని నిపుణులు అంటున్నారు.

ఇన్ని సంవత్సరాలుగా స్పృహ లేకుండా పడివున్న ఈ రోగి పేరు శ్రీ రామారావు ఒక అడ్వకేటు.

11 ఏళ్ళ క్రితం కొత్తగా పెళ్ళయిన శ్రీ రామారావు ఒక రోజు స్కూటర్ పై వెళుతుండగా ఒక వాహనంతో ఢీకొని ప్రమాదానికి గురిఅయ్యారు. అపుడాయన తలకు బలమైన గాయాలు తగిలి స్పృహ కోల్పోయారు. అప్పుడే డాక్టర్ల బృందం ఆయనకు చికిత్స ప్రారంభించింది.

ఇంతవరకు ఆరోగికి మూడు శస్త్రచికిత్సలు చేసినట్లు డాక్టర్ మాథూర్ తెలిపారు. ఇన్ని సంవత్సరాలుగా ఆయనకు పాలు, గ్లూకోజు మొదలైనవి ఇస్తున్నారు.

శ్రీ రామారావు కుటుంబంలోని వారు మాత్రం ఆయనకు స్పృహ వస్తుందన్న ఆశతో ప్రతిరోజూ ఆస్పత్రికి వచ్చి పోతూనే వున్నారు.

ప్రిన్స్ సిహనౌక్‌తో శ్రీమతి గాంధీ చర్చలు

బెల్‌గ్రేడ్, జూన్ 18 ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ తమ యుగోస్లావియా పర్యటన సందర్భంగా కంబోడియా మాజీ అధినేత ప్రిన్స్ నరోదమ్ సిహనౌక్‌తో బ్రియోనీలో మాట్లాడారు. ప్రస్తుతం బ్రియోని దీవిలో విశ్రాంతి తీసుకుంటున్న సిహనౌక్‌తో శ్రీమతి గాంధీ జరిపిన చర్చలలో కంబోడియాలో ప్రస్తుత విషమ పరిస్థితి పట్ల తమ ఆందోళనను వ్యక్తం చేశారు.

శ్రీమతి గాంధీ శ్రీ సిహనౌక్‌తో రెండు గంటలసేపు చర్చించారు. కంబోడియాలో త్వరలో శాంతి నెలకొనగలదని, విదేశీ జోక్యంతో పని లేకుండా కంబోడియా స్వేచ్ఛాయుత వాతావరణంలో తన భవిష్యత్తును తీర్చిదిద్దుకొనగలదనే ఆశాభావాన్ని శ్రీమతి గాంధీ వ్యక్తం చేశారు.

చైనాలో ప్రవాసంలో వుంటున్న శ్రీ సిహనౌక్ ఇండో చైనాలో ముఖ్యంగా కంబోడియాలో పరిస్థితిపై శ్రీమతి గాంధీ అభిప్రాయంతో ఏకీభవించినట్లు తెలుస్తున్నది.

ఢిల్లీలో 'బీర్'కు కొరత: అధిక సరఫరాలకై ఇతర రాష్ట్రాలకు ఎక్సైజ్ అధికారుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 18: రాజధాని నగరంలో 'బీర్' కు అలవాటు పడిన వారికిప్పుడు వర్ణనాతీతంగా తయారైంది!

పాపం వీరి ఈ అవస్థకు కారణం రాజధానిలో 'బీర్'కు ఇటీవలి కాలంలో కనీ వినీ ఎరుగనంతటి కొరత ఏర్పడడమే.

'బీర్' సేవించనిదే ఏమీ తోచనివారు 'బీర్' కోసం కొన్ని చోట్ల మద్య విక్రయశాలల ముందు 'క్యూ'లలో నిల్చుంటున్నా వారికి 'బీర్' లేదు అనే బోర్డులు తప్ప 'బీర్' చుక్క కూడా లభించడంలేదు.

'బీర్' కు ఏర్పడిన గిరాకీని గమనించిన కొన్ని షాపులవారు 50 పైసలమొదలు కొని 150 పైసల వరకు ఎక్కువ ధర కూడా వసూలు చేస్తున్నారు.

ఈ 'బీర్' కొరతకు అనేకకారణాలున్నవి. వాటిలో ప్రధానమైంది ఇక్కడకు బీర్ సరఫరా చేసే ఉత్తర ప్రదేశ్, పంజాబ్, పశ్చిమ బెంగాల్‌ల నుంచి బీర్ ఎగుమతులపై 50 శాతం కోతవిధించడం.

ఢిల్లీకి గత ఏడాది ఏప్రిల్—మేనెలలో 10,70,000 బీర్ సీసాలు వస్తే ఈ ఏడాది ఈ రెండు నెలల్లో 12,73,000 సీసాలు వచ్చాయి. బీర్ సరఫరా రెండు లక్షల బాటిల్స్ పెరిగినా, బీర్ గిరాకీ 40 శాతం పెరగడంతో ప్రజల అవసరాలకు అవి చాలడం లేదు.

బీర్ ఉత్పత్తి చేసే రాష్ట్రాలు స్థానిక అవసరాలకు ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వదల్చుకొనినందున సరఫరాల్లో కోతఏర్పడినట్లు కస్టమ్స్ అధికారులు చెబుతున్నారు.

అదీగాక బీర్ తయారు చేసే రాష్ట్రాలలో పెక్కు చోట్ల విద్యుత్ సరఫరా బాగా తగ్గడం మరొక కారణం.

ఉత్తర ప్రదేశ్‌లో ఒక పెద్ద కంపెనీ గత ఏడాది ఉత్పత్తిలో సగం మాత్రమే ఈఏడాది ఉత్పత్తిచేస్తున్నది. విద్యుచ్ఛక్తి కొరతకు తోడు నీటికి కూడా ఎద్దడి ఏర్పడడం మరొక కారణం అయింది.

మద్య నిషేధం అమలులోలేని మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాలు మద్య నిషేధాన్ని అమలు జరపాలనిర్ణయించడం ఇందుకు మరొక కారణం. ఈ రాష్ట్రాలనుంచిఢిల్లీకి సరఫరాలు పూర్తిగా నిలిచిపోయాయి.

ఈ తీవ్ర పరిస్థితుల దృష్ట్యా ఢిల్లీలో ఎక్సైజు అధికారులు, ప్రజల అవసరాలకు అనుగుణంగా ఢిల్లీకి సరఫరాలను పెంచవలసిందిగా బీర్ ఉత్పత్తి చేసే రాష్ట్రాలలోని ఎక్సైజు అధికారులకు అత్యవసర విజ్ఞప్తులు పంపారు. అంతేగాక ఢిల్లీలోనే ఒక మద్య పానీయ ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పే విషయం కూడా పరిశీలనలో వుంది.

గూఢచారి కొరిగిన్ — విలియమ్సన్, ఆర్చీ గుడ్విన్

ప్రజల సహకారంతోనే సమస్యకు పరిష్కారం

ఆంధ్రప్రదేశ్ భవితవ్యంపట్ల ప్రధాని ఆత్రుతతో ఉన్నట్లు శ్రీ రఘురామయ్య వివరణ

గుంటూరు, జూన్ 18: నాలుగుకోట్ల ఆంధ్ర ప్రజల అభీష్టానికి అనుగుణమైన పరిష్కారాన్ని కనుగొనడానికి కేంద్ర నాయకత్వం, ప్రధాని తీవ్రంగా యోచిస్తున్నారని అయితే, ప్రస్తుత సంక్షోభం ప్రాంత ప్రజల సహకారంతోనే పరిష్కరింప బడగలదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్య తుళ్లూరు బహిరంగ సభలో మొన్న ఆశాభావం ప్రకటించారు.

వైకుంఠపురం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం రెండ్డును దీనిని వెంటనే ప్రారంభించేటట్లు చూడవలసిందిగా గ్రామస్థులు శ్రీ రఘురామయ్యను కోరారు.

శ్రీయుతులు ఎస్. వెంకటరావు, ఆర్. సుబ్బారావు ప్రసంగించారు.

ఎండరాయిలో

శ్రీ రఘురామయ్య ఎండరాయి బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఎండరాయి, పావ పాడు, నరుకుళ్లపాడు గ్రామాలలో వ్యవసాయ కార్యక్రమాలకై నీటివసతులు లభించే కొండవీటివాగు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ఏర్పాటు చేయగలనని హామీ యిచ్చారు.

జిల్లా అధికారులతో సంప్రదించి పేదవారికి ఋణ సౌకర్యాలు, భూమిశిస్తులో రెమిషన్ వంటివి సమకూర్చగలనని, ఆయన అన్నారు.

సమితి అధ్యక్షుడు శ్రీ పి. అప్పారావు యీ సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ జి. వి. రత్తయ్య (ఎం. ఎల్. ఏ) ప్రసంగించారు.

నట్లు ప్రకటించారు. సమైక్య రాష్ట్రంలోనే పారిశ్రామిక, ఆర్థిక ప్రగతి సాధ్యమని ఆయన ఉద్ఘాటించారు.

పశు సంవర్ధక విభాగం డైరెక్టర్ శ్రీ ఎ. ఆర్. షిరాజీ ప్రసంగించారు.

శాసనసభ్యుడు శ్రీ జి. వి. రత్తయ్య ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు ఎస్. వెంకటరావు, సి. చిన కనకయ్య, రూరల్ కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షుడు శ్రీ కె. చినపాపయ్య, ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీయుతులు ఎం. వి. థామస్ (డి. ఎస్.) జి. వెంకటప్ప (డి. ఆర్. ఒ.) జి. వి. రత్తయ్య, పి. అప్పారావు, ఎస్. కోటేశ్వరరావు, కె. నాగేశ్వరరావు, శ్రీ శ్రీరాములు, డి.వీరయ్య, ఎస్. గోపాలకృష్ణమూర్తి, బి. సుబ్బయ్య ప్రభృతులు శ్రీ రఘురామయ్య వెంట వున్నారు.

నరుకుళ్లపాడులో

దరిద్ర్య నిర్మూలనకు పెక్కు విప్లవాత్మక పథకాలు చేపట్టిన ప్రధానికి ప్రజలు ముఖ్యంగా రైతులు అండదండలుగా నిలవాలని శ్రీ రఘురామయ్య నరుకుళ్లపాడు కర్షకసభలో మొన్న ఉద్ఘాటించారు.

పరస్పరం వైషమ్యాలు మాని ఒక్కతతో అన్ని వర్గాలవారు దేశ ప్రగతికి కృషిచేయాలని ఆయన హితవు చెప్పారు.

ఎం. ఎల్. ఏ. శ్రీ జి. వి. రత్తయ్య యీ సభకు అధ్యక్షత వహించారు.

ఈ గ్రామస్థులు పెదవాగు లిఫ్టు ఇరిగేషన్ పథకాన్ని సమకూర్చిపెట్టాలని, గత 3 ఏళ్లుగా పంటలు నష్టమై నానాయిక్కట్లు పడుతున్న రైతులనుండి శిస్తు వసూళ్లను వాయిదా వేయించాలని శ్రీ రఘురామయ్యను కోరారు.

తాడికొండలో పశువైద్యశాలకు ప్రారంభోత్సవం

పార్లమెంటరీ వ్యవహారాల కేంద్ర మంత్రి శ్రీ కె. రఘురామయ్య తాడికొండలో రు. 45 వేల వ్యయంతో నిర్మించిన పశువైద్యశాలకు మొన్నరాత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ సొమ్మును శ్రీ వై. లింగయ్య విరాళంగా యిచ్చారు.

శ్రీ రఘురామయ్య ప్రసంగిస్తూ "తాడికొండ—రాయపూడి—మంగళగిరి రోడ్డు నిర్మాణానికి రు. 10 లక్షలు మంజూరు చేస

పాకిస్తాన్‌తో సత్సంబంధాలపటిష్ఠత

చైనా విదేశాంగమంత్రి ఆశాభావం

న్యూఢిల్లీ, జూన్ 18: చైనా—పాకిస్తాన్ లమధ్య సంప్రదాయ బద్ధమైన సత్సంబంధాలు మరీ పటిష్ఠమవుతాయని, చైనా విదేశాంగ మంత్రి శ్రీ చిపెంగ్—ఫీ నిన్న కరాచీ విమానాశ్రయంలో పత్రికా గోష్ఠిలో ఆశాభావం ప్రకటించినట్లు రేడియో పాకిస్తాన్ ప్రకటించింది.

పాకిస్తాన్‌లో మూడు రోజులు పర్యటించే నిమిత్తం శ్రీ ఫీ నేడు టెహరాన్ నుండి ఇస్లామాబాద్‌కు బయలుదేరారు. అయితే పాక్ రాజధానిలో వాతావరణం సరిగా లేనందున విమానం కరాచీలో దిగింది.

పాకిస్తాన్ ప్రజలకు చైనా ప్రజల శుభాకాంక్షలు గొనితెచ్చానని, ఇక్కడ తాను ఉండే నాలుగు రోజులలోను పాక్ అధికారులతో ఉభయ దేశాల సంబంధాల గురించి, ప్రపంచ రాజకీయ పరిస్థితి గురించి చర్చలు జరుపగలనని, ఆయన వివరించారు.

సింధ్ ముఖ్యమంత్రి శ్రీ ముంతాజ్ అలీ భుట్టో ఆయన కరాచీ విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

ప్రస్తుతం బెలూచిస్తాన్‌లో పర్యటిస్తున్న పాక్ ప్రెసిడెంట్ శ్రీ భుట్టో ఇస్లామాబాద్ కు తిరిగి వచ్చిన పిదప శ్రీ ఫీ ఆయనతో చర్చలు జరుపుతారు.

కరుణానిధి స్పష్టీకరణ

మద్రాసు, జూన్ 18: పార్టీ జిల్లా కార్యదర్శుల పదవులకు రాజీనామా చేయవలసిందిగా డి. ఎమ్. కె. లెజిస్లేటర్లపై "ఏవిధమైన వత్తిడి" తేవడంలేదని, వారిపై ఎట్టి నిర్బంధాలు విధించలేదని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. కరుణానిధి నేడు స్పష్టం చేశారు.

బీహార్‌లో శ్రీ కేదార్‌పాండే నిష్క్రమణ అనివార్యమా?

బలాబలాల పరీక్షకు ఉభయపక్షాల సన్నాహాలు: జూన్ 24 కాంగ్రెస్ శాసనసభపార్టీ సమావేశం

పాట్నా, జూన్ 18: బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కేదార్‌పాండే పార్టీలో మెజారిటీవుందో లేదో నిర్ణయించడానికై కాంగ్రెస్ శాసనసభా పార్టీ సమావేశం జూన్ 24న ఇక్కడ జరుగనున్నట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ శంభు శరణ నిన్న ఇక్కడ తెలిపారు.

అవసరమైతే నూతన నాయకుని ఎన్నుకోడానికి శాసన సభా పార్టీ ఆ రోజే రెండవసారి సమావేశం అవుతుందని ఆయన తెలిపారు.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రే ఎ. ఐ. సి. సి. పరిశీలకునిగా ఈ సమావేశానికి హాజరవుతారు. ఏ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీమతి యం. చంద్రశేఖర్ కూడా ఆ సమావేశానికి హాజరవుతారు. శ్రీమతి చంద్రశేఖర్ నివేదికను పురస్కరించుకొనే పార్టీ అధిష్టానవర్గం శ్రీ పాండేను, పార్టీ విశ్వాసాన్ని పొందవలసిందిగా ఆదేశించింది.

ఇదిలా వుండగా బలాబలాల పరీక్షకు కాంగ్రెస్ శాసన సభాపార్టీ సమావేశం తేదీ దగ్గర పడుతున్న కొద్దీ పార్టీలో మంత్రివర్గీయులు, అసమ్మతి వర్గీయులు తమ బలాబలాలను పటిష్ఠం చేసుకునే ప్రయత్నాలలో నిమగ్న మయ్యారు.

నిన్న డాక్టర్ జగన్నాథ్‌మిశ్రా అధ్యక్షతన జరిగిన అసమ్మతి వర్గీయుల సమావేశానికి 16 మంది మంత్రులతో సహా 77 మంది శాసన సభ్యులు హాజరు కాగా, ముఖ్యమంత్రి శ్రీ పాండే అధ్యక్షతన జరిగిన మంత్రివర్గీయుల సమావేశానికి 12 మంది మంత్రులతో సహా 25 మంది శాసన సభ్యులు హాజరయ్యారు.

ఈ రెండు సమావేశాలకు శాసనసభా పార్టీలోని మొత్తం 235 మందిలో 102 మంది మాత్రమే హాజరయ్యారు. మిగతా వారిలో కొందరు ఊళ్లోలేరని, మరికొందరు గాలివాటంగా తిరిగే వారని తెలుస్తున్నది.

— మొన్నటివరకూ శ్రీ పాండేకు గట్టి మద్దతుదారులుగా వుంటున్న నలుగురు మంత్రులు నిన్న అసమ్మతి వర్గీయుల సమావేశానికి హాజరుకావడం ఒక విశేషం. ఈ నలుగురు—శ్రీయుతులు రమేష్ ఝా, భీష్మనారాయణసింగ్, దినేష్‌కుమార్ సిన్హా, రామప్రసాద్‌సింగ్‌లు—స్టేటు మంత్రులు.

అయితే అసమ్మతివర్గీయులలో ఒక్క శాసన సభ్యుడు శ్రీ సూరజ్‌నాథ్ చౌబె మాత్రం మంత్రివర్గీయుల పక్షంలో చేరారు. అయితే శ్రీ చౌబే, ముఖ్యమంత్రి శ్రీ పాండేను పదవి నుంచి తొలగించాలని కోరుతూ ఏ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీమతి చంద్రశేఖర్‌కు సమర్పించిన మెమోరాండంపై సంతకాలు చేసిన వారిలో వున్నారని అసమ్మతి వర్గీయులు అంటున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ పాండే సన్నిహితులు కొందరు నిన్న ఈ సమావేశానికి హాజరుకాలేదు అయితే నిష్ప్రయోజనమైన ఈ బలాబలాల పరీక్షలో చిక్కుకునే బదులు గౌరవప్రదముగా రాజీనామా చేయవలసిందని శ్రీ పాండే సన్నిహితులు ఆయనకు సలహా యిచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

ఇదిలా వుండగా గవర్నర్ శ్రీ ఆర్. డి. భండారే ఉభయ శాసన సభలు జూన్ 18 నుంచి గాక జూలై 9 నుంచి సమావేశాలు ప్రారంభించాలని ఆదేశించారు.

రాష్ట్ర నాయకులకు హైకోర్టు అడ్వొకేట్ల విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 18: తెలుగు ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సదవగాహనతో చర్చల ద్వారా రాష్ట్ర సమస్యకు ఒక శాశ్వత పరిష్కారాన్ని సాధించడానికి కృషిచేయాలని హైకోర్టు సమైక్యవాద న్యాయవాదులు నేడు రాష్ట్ర నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంలో అవసరమైతే నాయకులు స్వప్రయోజనాలను త్యాగం చేయాలని వారు కోరారు.

ఈ విజ్ఞప్తి చేసిన వారిలో శ్రీయుతులు ఎస్.ఎల్. చెన్నకేశవరావు, సి. మల్లికార్జునరావు, సి. రామారావు, ఎం. శ్రీనివాసరావులు వున్నారు.

కలకత్తాలో ఆత్మహత్యలు

కలకత్తా, జూన్ 18: కలకత్తా నగరంలో గత పది సంవత్సరాల కాలంలో స్త్రీలకంటే పురుషులే అధిక సంఖ్యలో ఆత్మహత్య చేసుకున్నట్లు అధికారరీత్యా తెలుస్తున్నది. 1962—72ల మధ్య ఆత్మహత్య చేసుకున్న 600 మందిలో మూడింట రెండవ వంతు పురుషులే ఉన్నట్లు తెలిపారు.

వేతనాల కమిషన్ సిఫార్సులు అమలు జరిపితే రైల్వేలకు అదనంగా రు. 60 కోట్లు ఖర్చు

ఆర్థిక వనరుల విషయంలో ప్రభుత్వానికి ఎదురయ్యే ఇక్కట్లను గ్రహించాలని ఉద్యోగులకు మిశ్రా విజ్ఞప్తి

అలహాబాద్, జూన్ 17: తృతీయ వేతనాల కమిషన్ నివేదిక సిఫార్సులను పూర్తిగా అమలు పరచినట్లయితే, రైల్వేలకు అదనంగా రు. 60 కోట్ల వ్యయం కాగలదని కేంద్ర రైల్వే శాఖ మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా తెలియ చేశారు. అఖిల భారత కోచ్ అటెండెంట్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ, వేతనాల కమిషన్ నివేదిక సిఫార్సుల అమలుకు త్వరపడవలదని, ఆ సిఫార్సుల అమలుకు కావలసిన ఆర్థిక వనరులను సంపాదించడంలో ప్రభుత్వం ఎదుర్కొనే చిక్కులను గమనించాలని రైల్వే ఉద్యోగులకు ఆయన విజ్ఞప్తి చేశారు. వేతనాల కమిషన్ చేసిన సిఫార్సులను అమలు పరచడానికి ప్రభుత్వం శాయశక్తులా కృషిచేయగలదని ఆయన హామీ ఇచ్చారు. శ్రీ మిశ్రా రైల్వే ప్రయాణికుల రక్షణ సౌకర్యాల అసోసియేషన్ను కూడా ప్రారంభించారు.

రైల్వే రక్షకదళ సిబ్బంది పరిస్థితులను మెరుగు పరిచే క్రొత్త సర్వీసు నిబంధనలను ఈ నెలాఖరుకు ప్రకటించడం జరుగుతుందని శ్రీ మిశ్రా తెలియ చేశారు. తమ అసంతృప్తిని స్వప్రయోజనాలకు ఉపయోగించుకొం చూచే రాజకీయ కక్షలవల్ల పెడ త్రోవ పడవలదని ఆయన రైల్వే రక్షణసిబ్బందికి సలహాయిచ్చారు.

రాజకీయ పక్షాలకు రైల్వే మంత్రి విజ్ఞప్తి

ట్రేడ్ యూనియన్ ఉద్యమంతో సంబంధాలు పెట్టుకొనవలదని ఆయన దేశంలోని రాజకీయ పక్షాలన్నింటికి విజ్ఞప్తి చేశారు. ఐ. ఎన్. టి. యు. సి. కూడా కాంగ్రెసు పార్టీ సహచారిగా వ్యవహరించరాదని ఆయన కోరారు. ఇతరులకన్నా పరిశ్రమలలోని వ్యక్తులే కార్మిక యూనియన్లకు నాయకత్వం వహించాలని శ్రీ మిశ్రా నొక్కి చెప్పారు.

విధి నిర్వహణలో వుండగా ఇటీవల హత్య చేయబడిన అటెండెంట్ శ్రీ మనీలాల్ పాండే భార్యకు శ్రీ మిశ్రా రు. 1,001 ల మేరకు ఒక చెక్కును అందజేశారు. రైల్వే మంత్రి నిధినుంచి మరొక రు. 5 వేలు ఇవ్వనున్నట్లు ఆయన వాగ్దానం చేశారు.

'జై ఆంధ్ర, జై తెలంగాణా' మహాసభలు

హైదరాబాద్ జూన్ 18: ప్రత్యేక రాష్ట్రాల సాధనకై తెలంగాణా ఆంధ్ర ప్రాంతాల వేర్పాటు వాదుల మహాసభ జూలై 1వ తేదీన జరుగుతాయి.

ఈ జైఆంధ్ర—జై తెలంగాణా మహాసభకు ఆంధ్ర ప్రాంతం నుండి 500 మంది ప్రతినిధులు హాజరవుతారు. ఈ మహాసభలో రాష్ట్ర విభజన లక్ష్యసాధనకై భవిష్యత్తులో చేకొనవలసిన "ఉమ్మడి కార్యక్రమా"న్ని రూపొందిస్తారు.

తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ బి. సత్యనారాయణరెడ్డి ఈ వివరాలు నేడిక్కడ ప్రకటించారు.

ప్రత్యేకాంధ్రోద్యమ నాయకులు శ్రీ జి. లచ్చన్న, శ్రీ తెన్నేటి విశ్వనాథం తనకు వ్రాసిన లేఖలో "ఆంధ్ర ప్రాంతం నలుమూలల నుండి ప్రతినిధులు ఈ మహాసభకు రాగలరని తెలిపినట్లు ఆయన ప్రకటించారు.

ఆహ్వాన సంఘం ఏర్పాటు

ఇది యిలా వుండగా జైఆంధ్ర, జై తెలంగాణా సంయుక్త కార్యాచరణ సమితి శ్రీ సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన నేడిక్కడ సమావేశమై 21 మందితో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేసింది.

ఆహ్వాన సంఘం సభ్యుల పేర్లు: శ్రీయుతులు బి. సత్యనారాయణరెడ్డి, సి. హెచ్. విజయభాస్కర్, సీతల్‌సింగ్‌లక్కారి, ఎస్. లక్ష్మీనరసింహరావు, కేశవరావు జాదవ్, ఎ. లక్ష్మీనారాయణ, వి. దానూరావు, బండారి లక్ష్మణ ఎస్. నరసింహారెడ్డి, బద్రీవిశాల్ పిట్టి, శంకరరావు జెల్‌వికర్, హంస్‌కుమార్ జైస్వాల్, జి.ఎం. అంజయ్య, కె. నరసింహం, గౌస్‌ఖాన్, ఆం.బి.యమాత్, నరేంద్ర, పి. ముత్యాలరావు.

ఆహ్వాన సంఘంలో యింకా అధికంగా సభ్యులను కోఆప్టు చేసుకోవడానికి ఈ సభ తీర్మానించింది.

లయోలా కాలేజి సిబ్బంది సంఘం నిరసన

విజయవాడ, జూన్ 18: గుంటూరు హిందూ కళాశాల ఆవరణలో ఎట్టి కవ్వింపుచర్య లేకుండా సి. ఆర్. పి.వారు, పోలీసులు కళాశాల విద్యార్థులపైనా, సిబ్బందిపైనా జరిపిన లాఠీ చార్జిని ఆంధ్ర లయోలా కళాశాల స్టాఫ్ అసోసియేషన్‌వారు వేరొక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.

జంటనగరాలలో కొత్త రేషన్‌కార్డుల పంపిణీ నిలుపుదల హైదరాబాదు కలెక్టర్ ఉత్తర్వు

హైదరాబాద్, జూన్ 18: జంటనగరాలలోని దొంగరేషన్‌కార్డులన్నింటిని సివిల్ సప్లయ్ అధికారులు కనుగొని, వాటిని రద్దుపరిచే వరకు, పౌరులకు కొత్త గా రేషన్‌కార్డులను విడుదల చేయవద్దని హైదరాబాద్‌జిల్లా కలెక్టర్ పౌరసరఫరా విభాగానికి ఆదేశాలిచ్చారు.

శాసనసభ్యుడు శ్రీ షఫీ—ఉర్—రహ్మాన్ యీవిషయమై వ్యాఖ్యానిస్తూ సివిల్ సప్లయ్ అధికారుల అసమర్థతకు ప్రజలను పరిహారం చెల్లించవలసిరావడం సమంజసం కాదు అని విమర్శించారు.

జంటనగరాలలో 18 లక్షల జనాభాకు సుమారు 14 లక్షల దొంగ రేషన్‌కార్డులు వాడుకలో ఉన్నట్లు ఇటీవల దర్యాప్తులో వెల్లడయింది.

జంటనగరాలలోని ఓటర్ల జాబితా ఆధారంగా మునిసిపల్ కార్పొరేషన్ రేషన్‌కార్డులు తయారు చేసింది. వీటిలో 25 శాతం మాత్రమే ప్రజలకు అందాయి. మిగిలిన 75 శాతం కార్డులు రేషన్‌షాపులకు విక్రయించారు. ఒక్కొక్క కార్డును రు. 8 లకు మునిసిపల్ సిబ్బంది విక్రయించింది — అని శ్రీ రహ్మాన్ ఆరోపించారు.

ఈవిధంగా వచ్చిన లక్షల రూపాయలను రేషన్‌షాపు యజమానులు, మునిసిపల్ సిబ్బంది పంచుకున్నారు.

అంతేకాక ప్రతి రేషన్ షాపుదగ్గర వేయి రూపాయల మామూలును మునిసిపల్ అధికారులు వసూలు చేస్తున్నారు. ఈ ధనాన్ని అన్ని స్థాయిలలోను అధికారులు పంచుకుంటున్నారు అని కూడా శ్రీ రహ్మాన్ ఆరోపించారు.

రేషన్ కార్డులను తనిఖీచేసే ఇన్‌స్పెక్టర్లు సైతం అనుమానం వచ్చినప్పుడు వినియోగదారు యింటికి వెళ్లి శోధించేయక, రేషన్ షాపునకు వెళ్లి తాము సందేహించిన రేషన్ కార్డును రద్దుపరుస్తున్నారు. దీనివల్ల దొంగ రేషన్‌కార్డుదారులు తప్పించుకొనిపోతున్నారు, నిజమైన రేషన్‌కార్డుదారులు నష్టపోతున్నారు.

ఏ అధికారిచేత ఏ కారణంపై రేషన్ కార్డులు తిరిగి వచ్చినప్పుడు ఒక కారణాన్ని తెలిపి అధికారులు రద్దు పరచడం ద్వారా అసలు వినియోగదారు బయటపడే అవకాశం ఉంది —

ప్రముఖ సాంఘిక సేవా కార్యకర్త శ్రీ వెంకటస్వామి కూడా సివిల్ సప్లయ్, మునిసిపల్ అధికారులు రేషన్ కార్డుల విషయంలో వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా విమర్శించారు.

గృహబలం

20-6-73 బుధవారం

శ్రీ ప్రమాదీచ జ్యేష్ఠ బహుళ చవితి ఉదయం 7—0కు, శ్రవణం ఉదయం 7—55కు, ఈ రోజు ఉదయం గం.7.0 తరువాత వర్జ్యం, దుర్ముహూర్తములు గాలించి ప్రయాణములు, నూతన వృత్తి స్వీకారము, అద్దెఇండ్లు మారుట, రుతు శాంతి, నూతన వస్త్రాభరణధారణము, వ్యవసాయపు పనులు చేయ వచ్చును.

మేషం: ప్రయాణాలలో మెలకువ చూపండి. ప్రమాదాలకు అవకాశం వుంది. ముఖ్య కార్యాలు ఉదయం పూర్తి చేయడం మంచిది. తరువాత శ్రమ అధికం.

వృషభం: అనుకూల మయిన రోజు. వృత్తి ఉద్యోగాలు యోగదాయకంగావుంటాయి. డబ్బు కూడబెట్టే ప్రణాళికలు ఆలోచిస్తారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

మిథునం: మీ వృత్తి వ్యాపార రంగాలలో తీవ్రమయిన పోటీ, అదనపు బాధ్యతలు ఉన్నా, ఆదాయానికి లోటుండదు. కష్టం తీరిక లేని కార్యక్రమాలలో పాల్గొంటారు.

కర్కాటకం: మీ ఆలోచనలు తీవ్రంగావుంటవి. నిద్రాభంగం—ఆరోగ్య భంగం ఏర్పడవచ్చు. ప్రయాణాలలో నేడు కేవలం జాగ్రత్త చూపండి.

సింహం: పట్టుదలతో కార్యాలు కొన్ని సాధిస్తారు. వృత్తి ఉద్యోగాలలో శ్రమకుగురయినా ఫలితం వుంటుంది. ప్రయాణాలలో జాగ్రత్త మంచిది. ఉత్తరవారికి మెలకువ మంచిది.

కన్య: అనుకూల మయిన రోజు. శత్రురోగ ఋణాల ప్రభావం అదుపులోవుంటుంది. పట్టుదలతో కోపతాపాలు తగ్గించండి. నేర్పుగా కార్యాలు సాధించండి. చిత్తవారికి ఓర్పు అవసరం.

తుల: కుటుంబ సమస్యలు విశ్రాంతి నివ్వవు. ఆందోళన, కోపతాపాలు అధికంకావచ్చు. ఓర్పు అవసరం. వృత్తిలో కష్టం తీరిక వుండదు. ఆదాయానికి లోటుండదు.

వృశ్చికం: శత్రు రోగ ఋణాలలో కొన్నింటి ప్రభావాన్ని గూర్చి ఆలోచిస్తారు. అయితే వృత్తి ఉద్యోగాలలో శ్రమవున్నా ఆర్థికంగా ప్రోత్సాహం వుంటుంది. అనూరాధ వారికి ఓర్పు అవసరం.

ధనుస్సు: బంధుమిత్రుల సమస్యలుంటాయి. వృత్తి ఉద్యోగాలలోనయినా ప్రయాసలకు లోనవుతారు. సుఖ—శాంతులకు తాపత్రయ పడతారు.

మకరం: అనుకూల మయిన రోజు. వృత్తి ఉద్యోగాలు అభివృద్ధిదాయకంగా వుంటవి. మీ కీర్తి ప్రతిష్టలు సంఘంలో వ్యాపిస్తాయి. ప్రయత్నాలు ఫలిస్తాయి.

కుంభం: కుటుంబ సమస్యలుంటాయి. సూటిగా మాట్లాడితే పోట్లాటలు రావచ్చు. మౌనంగా కార్యాలు సాధించండి. ప్రయాణ సూచన లున్నాయి.

మీనం: మీ కార్యక్రమాలు ఉదయం సాగించడం మంచిది. ఆ తరువాత ఆటంకాలు వుంటాయి. వృత్తి ఉద్యోగాలలో ప్రయాస అధికం. ఓర్పు మంచిది.

బాంగ్లా గుర్తింపు ఉపఖండంలో సుస్థిర శాంతికి తోడ్పడుతుంది

బెల్‌గ్రేడ్ విలేఖరుల సమావేశంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వివరణ

బెల్‌గ్రేడ్, జూన్ 18: పాకిస్తాన్ ప్రెసిడెంటు శ్రీ భుట్టో బంగ్లాదేశ్‌ను గుర్తించేదీ లేనిదీ తనకు తెలియదని, అయితే బంగ్లాదేశ్ గుర్తింపు ఉపఖండంలో సదవగాహనకు, సుస్థిర శాంతికి తోడ్పడగలదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న ఇక్కడ అన్నారు.

యుగోస్లేవియాలో మూడు రోజులపాటు పర్యటన జరిపిన అనంతరం ప్రధాని కెనడాకు బయలుదేరి వెళ్లేముందు ఇక్కడ ఒక విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, పాక్ యుద్ధఖైదీల విడుదలకు ముందుగా పాకిస్తాన్ తనను గుర్తించాలన్న కోర్కెను బంగ్లాదేశ్ "ఔదార్యంతో" విడిచిపెట్టిందని అన్నారు.

పాకిస్తాన్‌లోని బెంగాలీలను, బంగ్లాదేశ్‌కు బంగ్లాదేశ్‌లోని బెంగాలీలు కానివారిని పాకిస్తాన్‌కు తరలించే విషయమై ఒక ఒప్పందంతో పాక్ యుద్ధఖైదీల విడుదలవిషయాన్ని సమన్వయ పరచవచ్చునని భారతదేశం ఆశించింది.

యుగోస్లేవియా ప్రెసిడెంటు శ్రీ టిటోతో తాను జరిపిన సమావేశం "అర్థ ప్రధానమైనది" అని ఆమె అన్నారు. అంతర్జాతీయ పరిస్థితి పైన ప్రపంచంలోని సంఘటనలపైన తాము ఇద్దరు పరస్పరం తమ తమ అభిప్రాయాలను గురించి తెలుసుకున్నట్లు ఆమె తెలిపారు.

జరుగు దేశాల అభివృద్ధికి అంతర్జాతీయ వేదికలలోను వలస తత్వానికి వర్ణ వివక్షతకు, వ్యతిరేకంగా ఇతర విషయాలలోను భారత యుగోస్లేవియాలు చాలా సన్నిహితంగా కలిసి కృషి చేస్తున్నాయని ప్రధాని అన్నారు. ఇంకా అభివృద్ధిచెందని దేశాలు కలసికట్టుగావుండి, ఆర్థికపరంగా పరస్పరం సహకరించుకోవాలని ఆమె అన్నారు.

భారత యుగోస్లేవియాల మధ్య గల సహకారాన్ని గురించి దీనిని మరింత పటిష్ఠవంతం చేయడానికి గల మార్గాల గురించి కూడా తాను యుగోస్లేవియా నాయకులతో చర్చించినట్లు ఆమె తెలియచేశారు.

ప్రస్తుతంలో అలీన విధానంయొక్క పాత్ర గురించి విలేఖరులు ప్రశ్నించగా "యూరప్‌లో శాంతియుత పరిస్థితులు ఏర్పడినప్పటికీ ఘర్షణకు నిలయమైన ప్రాంతాలు ఇంకా వున్నాయనీ, అలీన దేశాలు నిర్వహించ దగు పాత్ర ఇంకా కలదని ఆమె జవాబు చెప్పారు.

శాంతియుత పరిస్థితులు ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు వ్యాపించడానికి గాను అలీన దేశాలు అన్ని దేశాలమధ్య సదవగాహన, సహకారం ఏర్పడేటట్లుగా కృషి చేయాలి.

భారతదేశ వైఖరి

ప్రస్తుతం భారతదేశ పరిస్థితి గురించి ప్రశ్నించగా, భారతదేశం భౌగోళికంగాగాని, మరొక విధంగాగాని జరిగిపోలేదని ఆమె అన్నారు.

"ఏది న్యాయమైనా దానిని గురించి మేము చెబుతూ వచ్చాము. ఐక్యరాజ్య సమితిలో చైనాకు సముచితస్థానం వుండాలని మేము కోరాము. క్రొత్తగా ఏర్పడిన స్నేహం (ప్రపంచంలో) ఏ దేశానికి వ్యతిరేకంగా వుండబోదని, సుస్థిర శాంతి, సహకారాలకు, అది దోహదం కలిగించగలదని మేము ఆశిస్తున్నాము."

అంతస్థుల అంతరాలవల్ల ప్రమాదం

సంపన్న దేశాలకు, పేద దేశాలకు మధ్య అంతరం వుండటం శాంతి భద్రతలకు గొప్ప

ఇండియాకు రు. 27 కోట్లు స్వీడన్ ఋణసహాయం

స్టాక్‌హోంలో ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, జూన్ 18: భారతదేశానికి 1973—74 1975—66 సంవత్సరాల మధ్య అభివృద్ధి సహాయం నిమిత్తం 27.21 కోట్లమేరకు స్వీడన్ ఋణం అందజేయబోతున్నది. ఈమేరకు ఉభయ దేశాల మధ్య నేడు స్టాక్‌హోమ్‌లో ఒక ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ రెండు దేశాలమధ్య ఏప్రిల్‌లో న్యూఢిల్లీలో చర్చలు జరిగిన ఫలితంగా ఇప్పుడు ఋణం లభించనున్నది.

ఈ ఒప్పందం క్రింద 1975—76 లో దిగుమతులకు గాను భారతదేశానికి రు. 10.584 కోట్ల ఋణం లభిస్తుంది. ఈ ఋణాన్ని 50 సంవత్సరాల వ్యవధిలో తీర్చవచ్చు.

1973—74 లో రు. 3.78 కోట్ల మేరకు స్వీడన్ సాంకేతిక సహాయాన్ని అందించనున్నది. దీనిని వ్యవసాయ రంగం, కుటుంబ నియంత్రణ, ఆరోగ్యం, ఎగుమతుల అభివృద్ధి, పరిశోధన, అభివృద్ధి రంగాలలోని అనేక ప్రాజెక్టుల అమలుకు వెచ్చిస్తారు. 1973—74 లో స్వీడన్ నుంచి దిగుమతులుచేసుకొనడానికి ఈ ఒప్పందం క్రింద రు. 2.268 కోట్లు మనకు లభిస్తుంది.

కరాచీలో చైనా పాక్ విదేశాంగ మంత్రుల చర్చలు

కరాచీ, జూన్ 18: ప్రస్తుతం పాకిస్తాన్‌లో పర్యటిస్తున్న చైనా విదేశాంగ మంత్రి శ్రీ చిపెంగ్ నిన్న కరాచీలో విదేశాంగ మంత్రి శ్రీ అజీజ్ అహమ్మద్‌తో ఉభయ దేశాలకు సంబంధించిన విషయాలపై ముఖ్యంగా దక్షిణాసియా పరిస్థితిపై చర్చలు జరిపారు.

తమిళనాడులో దశలవారీగా మద్యపాన నిషేధం

డి.ఎం.కె. జనరల్ కౌన్సిల్ సూచన

మద్రాసు, జూన్ 18: తమిళనాడులో దశలవారీగా మద్యపాన నిషేధ చట్టాన్ని తిరిగి ప్రవేశపెట్టే విషయాన్ని పరిశీలించాలని ద్రవిడ మున్నేట్రకజగం జనరల్ కౌన్సిల్ నేడు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది.

రెండు రోజులపాటుయిక్కడ జరిగిన యీ కౌన్సిల్ సమావేశాలు నేటితో ముగిశాయి.

దిండిగల్ ఎన్నికలలో తనపార్టీ ఘోర పరాజయం పొందిన అనంతరం జరిగిన యీ సమావేశంలో పార్టీ పటిష్ఠతకు, విస్తరణకు, ప్రక్షాళనకు చేకొనవలసిన చర్యల గురించి కూలంకషంగా చర్చించారు.

సాధారణ మండలి ధరల పెరుగుదల, రాష్ట్ర స్వయం ప్రతిపత్తి, శ్రీలంకలో తమిళుల సమస్య ఆంధ్ర సంక్షోభం గురించి కొన్ని తీర్మానాలు ఆమోదించింది.

1971 ఆగస్టులో తమిళనాడులో మద్యపాన నిషేధం రద్దు చేశారు.

ఈ సమావేశానంతరం ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పార్టీ సిఫార్సులపై మంత్రి మండలి సమావేశంలో తగు నిర్ణయం గైకొనగలమని, చెప్పారు.

మద్యపాన నిషేధం అఖిల భారత స్థాయిలో అమలు జరపాలని డి. ఎం. కె. వాంఛిస్తోందని శ్రీ కరుణానిధి స్పష్టం చేశారు.

'ఉక్కు ఫ్యాక్టరీకి కావలసిన నీరు విశాఖపట్నంలో లేదు'

గోదావరి జలాలను మళ్ళించే ప్రాజెక్టు అమలు జరపాలని డాక్టర్ రావుకు, శ్రీ విశ్వనాథం టెలిగ్రామ్

విశాఖపట్నం, జూన్ 18: గోదావరినది జలాలను విశాఖపట్నానికి మళ్లించడానికి ఉద్దేశించిన ప్రాజెక్టును వాయిదావేయవలసినదిగా కేంద్రప్రభుత్వం సలహా ఇచ్చినట్లుగా వెలువడిన వార్తలపట్ల మాజీ పార్లమెంటుసభ్యుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నిన్న ఇక్కడ ఆశ్చర్యం ప్రకటించారు.

శ్రీ విశ్వనాథం, కేంద్ర ప్రభుత్వ ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖమంత్రి డాక్టర్ కె. ఎల్. రావుకు పంపిన ఒకటెలిగ్రామ్‌లో ఆ సలహా సంకుచితదృష్టితో చేసినదనీ, రాష్ట్ర ప్రభుత్వానికి, వెంటనే ఈ ప్రాజెక్టుపై పని ప్రారంభించ వలసినదిగా సలహా ఇవ్వవలసిందనీ కోరారు.

ఉక్కు ఫ్యాక్టరీ సాధ్యాసాధ్యాలు, నిర్మాణ శక్తి విషయంపై ఖరారు నిర్ణయం గైకొనే వరకూ ఈ ప్రాజెక్టును చేపట్ట వద్దనిసలహా ఇవ్వడం సరైనదికాదని ఎందుచేతనంటే ఉక్కు ఫ్యాక్టరీ శక్తి ఎంతైనా నిర్ణయించినా దానికి తగ్గ నీరు స్థానిక వనరుల ద్వారా సరఫరా చేయడానికి సాధ్యంకాదనీ శ్రీ విశ్వనాథం వివరించారు.

అధికారులు 80 టి. ఎం. సి. నీటిని గోదావరినుంచి విశాఖపట్నానికిమళ్లించాలనికోరారు. ఆ ప్రమాణంనీరు విశాఖలో లభ్యంకాదని ఆయన అన్నారు.

శ్రీ కుమారమంగళం మృతిపై మద్రాసు హైకోర్టు సంతాపం

మద్రాసు, జూన్ 18: కేంద్రమంత్రి, తమిళనాడు మాజీ అడ్వొకేట్ జనరల్ శ్రీ మోహన్ కుమారమంగళం మృతికి మద్రాసు హైకోర్టు నేడు సంతాపవ్యక్తం చేసింది. సెలవుల అనంతరం కోర్టు ప్రారంభంకాగానే శ్రీ కుమారమంగళం మృతిని ప్రస్తావించి సంతాపాన్ని వ్యక్తం చేయగానే సమావేశం వాయిదా వేశారు.

విమాన ప్రమాదంలో మరణించిన హైకోర్టు అడ్వొకేట్ శ్రీ ఎస్. ఎ. స్వామి మృతిపట్ల కూడా సంతాపాన్ని వ్యక్తంచేశారు.

నైరోబీలో వ్యవసాయ ప్రదర్శన; ఇండియా పాల్గొనే సూచన

న్యూఢిల్లీ, జూన్ 18: కెన్యాలోని నైరోబీలో జరిగే వ్యవసాయ ప్రదర్శనలో భారతదేశం పాల్గొంటున్నది.

కెన్యాలో జరిగే అన్ని ప్రదర్శనలలో నైరోబీ వ్యవసాయ ప్రదర్శన అతి ముఖ్యమైనది. కెన్యా స్వాతంత్ర్య పదవ వార్షికోత్సవం సందర్భంగా ఈ ఏడు ఏర్పాటు చేయబడిన వ్యవసాయ ప్రదర్శనకు ప్రత్యేక ప్రాముఖ్యం ఉన్నది.

శ్రీ చౌట్‌పల్లి హనుమంతరెడ్డి మృతి

శాసనమండలి మాజీసభ్యుడు

హైదరాబాద్, జూన్ 18: శాసనమండలి మాజీ సభ్యుడు శ్రీ చౌట్‌పల్లి హనుమంతరెడ్డి నిజామాబాద్ జిల్లాలోని చౌట్‌పల్లిలో జూన్ 14న మరణించారని ఆదిలాబాద్‌కు చెందిన పార్లమెంటు సభ్యుడు శ్రీ పి. గంగారెడ్డి తెలియజేశారు.

శ్రీ హనుమంతరెడ్డి జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడుగాను జిల్లాపరిషత్తు మొదటి చైర్మన్‌గాను పని చేశారు. భారత సేవక సమాజ కన్వీనరుగా ఉంటూ, 1966లో నిజామాబాద్‌లో జరిగిన రాష్ట్ర సమావేశానికి స్వర్గీయ పండిట్‌జవహర్‌లాల్ నెహ్రూను ఆహ్వానించారు.

శ్రీ హనుమంతరెడ్డి జిల్లా భూదాన ఉద్యమంలో ఒక ప్రముఖ పాత్రను వహించడమే గాక, 116 ఎకరాల స్వంత భూమిని పంచిపెట్టారు.

సహకార వ్యవసాయరంగంలో వరంగల్‌జిల్లా ముందంజ

వరంగల్, జూన్ 18: హరిజనులు, కోయవాళ్ళు చెంచులు తదితర గిరిజన ప్రజలకు సహకార సమష్టి వ్యవసాయ సొసైటీలను నిర్వహించడంలో వరంగల్ జిల్లా పాలన యంత్రాంగం అనుసరించిన పద్ధతి అందరికి మార్గదర్శకమైనది. 6000 ఎకరాలలో సమష్టి వ్యవసాయం సాగుతున్నది.

ములుగు తాలూకాలో రంగాపూర్ గ్రామంలోని కోయవాళ్లు తెగల నిమిత్తం ఈ పద్ధతిని ప్రవేశ పెట్టడంలో అప్పటి జిల్లా కలెక్టర్ శ్రీ వేణుగోపాల్ విజయం సాధించారు. అటవీ శాఖ సహాయంతో లభించిన 518 ఎకరాలలో కోయవాళ్ళకు నివాసం కల్పించారు. వ్యక్తిగతంగా వారికి ఎటువంటి పట్టాలను ఇవ్వలేదు. ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వం రు. 5.66 లక్షల మేరకు సహాయం చేసింది.

ప్రస్తుతం కలెక్టర్‌గా ఉన్న శ్రీ కె. మాధవరావు సహాయంతో ఈ ప్రాజెక్టు అభివృద్ధి చెందుతున్నది ప్రభుత్వంవారు ప్రతి సభ్యునకు ఒక జత ఎడ్లను, ఒకేరీతి ఉన్న ఇంటిని నిర్మించి ఇచ్చారు. కోయవాళ్ళు సమష్టిగా ఈ భూములలో పనిచేసి ఉత్పత్తిని పంచుకుంటారు. సొసైటీకి ఉన్న మేనేజిమెంట్ బోర్డులో ఒక ఉన్నతాధికారితో పాటు నలుగురు సభ్యులు ఉన్నారు.

రామానుజపూర్‌లో కూడా 22 చెంచు కుటుంబాలు 63 ఎకరాల భూమిలో స్థిర పడ్డారు ప్రభుత్వం వారు సంక్షేమ నిధినుండి వారికి రు 41,460 లను మంజూరు చేశారు. చెంచు కుటుంబాలతోపాటు 80 సంవత్సరాల చెంచు కొమరయ్య అక్కడి అభివృద్ధికి తోడ్పడ్డారు.

నర్సంపేట తాలూకాలో ఉప్పరపల్లి సహకార సొసైటీలో 98 మంది సభ్యులు ఉన్నారు వారు కోళ్లను పెంచు తున్నారు. ప్రభుత్వం రు. 2.25 లక్షలను ఋణంగాను, రు. 1.40 లక్షలను సబ్సిడీగాను వారికి ఇచ్చింది. ఇతర కార్యక్రమాల నిర్వహణకు ఆర్థిక సహాయం చేస్తున్నారు.

తాలూకాలో 12 బావులు ఉన్నాయి.

ఎ. ఐ. సి. హవుసింగ్ పథకం క్రింద పక్కా ఇండ్లను కూడా నిర్మించారు. ఈ తాలూకాలో స్థిరపడిన వారు ఇంత వరకు 900 ఎకరాలను అభివృద్ధి చేశారు.

తిరిగి ఎన్నికలలో పోటీకి ఇజ్రాయిల్ ప్రధాని నిర్ణయం

టెల్‌అవీవ్, జూన్ 18: అక్టోబర్‌లో జరిగే జనరల్ ఎన్నికలలో పోటీ చేయడానికి నిర్ణయించినట్లు ఇజ్రాయిల్ ప్రధాని గోల్డామేర్ ప్రకటించారు. తన స్థానంలో మరొకరిని నాయకత్వం స్వీకరించడానికి చేసిన ప్రయత్నాలు విఫలం కావడంవల్ల తాను ఈ నిర్ణయానికి వచ్చినట్లు గోల్డామేర్ వివరించారు.

ప్రస్తుతం ఇజ్రాయిల్ పాలకుల పక్షంగా ఉంటున్న లేబర్ పార్టీలోని వివిధవర్గాలకు సమ్మతమైన నాయకునికోసం చాలాకాలంగా అన్వేషణ సాగుతూ ఉంది. 1973 నవంబరు తరువాత రాజకీయాలనుండి విరమించి తనకూతురు, మనుమలతో విశ్రాంతి తీసుకోవాలని గోల్డామేర్ ఎంతో అభిలషిస్తున్నప్పటికీ ఆమె ప్రయత్నం నెరవేరలేదు.

మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుని ఎన్నిక

సంగారెడ్డి, జూన్ 18: సంగారెడ్డిజిల్లా కేంద్ర గ్రంథాలయంలో జూన్ 11 వ తేదీన జిల్లా విద్యాశాఖాధికారి నిర్వహించిన మెదక్‌జిల్లా గ్రంథాలయసంస్థ అధ్యక్ష ఎన్నికలలో శ్రీ ఎన్. నర్సింగరావు (సిద్దిపేట) అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

కోస్తాజిల్లాలో కుష్ఠువ్యాధి వ్యాప్తి

బిషప్ రాజరత్నం వివరణ

హైదరాబాద్, జూన్ 18: కోస్తాఆంధ్ర జిల్లాలలో ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో పాఠశాలలకు వెళ్లే బాలబాలికలలో కుష్టువ్యాధి ఎక్కువగా వున్నది. ఆ ప్రాంతంలోని కుష్టురోగులకు సహాయ కేంద్రాలు, ఆస్పత్రులు నిర్వహిస్తున్న సాంఘిక కార్యకర్త బిషప్ కె. విజయరత్నం రాజమండ్రిలో జరిపిన సర్వేని అనుసరించి ఈ వ్యాధి నాటికి ఇరువదిలో వున్నట్లుగా తేలింది.

బిషప్ రాజరత్నం, ఆగస్టు నెలలో జరిగే ప్రపంచ కుష్టు వ్యాధి నిరోధక సంస్థ సమావేశానికి హాజరుఅవుతున్నారు. ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, కుష్టురోగులలో కుటుంబ నియంత్రణ తప్పక అమలు జరుగునట్లుగా చట్టం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

రాజమండ్రిలో ఆయన కుష్టు నివారణ కేంద్రం, బాలలలో కుష్టువ్యాధి వచ్చినవారికి చికిత్సా కేంద్రం, కుష్టు రోగుల ప్రాథమిక విద్యా కేంద్రం నిర్వహిస్తున్నారు.

అక్కడే వుండి 70 మంది చికిత్స పొందుతున్నారు. అవుట్ పేషెంట్లుగా వుండి 40 మంది చికిత్సపొందుతున్నారు. వారికి ఆహారం, మందులు, దుస్తులు జర్మనీ కుష్టు నివారణ సంఘం, హింద్‌కుష్టు నివారణ సంస్థల సహాయంతో అందచేస్తున్నారు.

రంపచోడవరంలోని 'కుష్టు నివారణ సంస్థ' గిరిజనులలో కుష్టు రోగులను కనిపెట్టి చికిత్స చేయడానికి ఉద్దేశింపబడినదని మారేడుమిల్లి, దేవీపట్నం రంపలలో శాఖలు కలవని బిషప్ రాజరత్నం వివరించారు.

హైదరాబాద్‌లో యోగపాఠశాల

హైదరాబాద్, జూన్ 18: మునిసిపల్ పాఠశాల విభాగం జాయింట్ సెక్రటరీ శ్రీ టి.ఎస్. కపూర్ హైదరాబాద్‌లోని గోషామహల్ వద్ద బాలవాటిక యోగ పాఠశాలకు నేడు శంకుస్థాపన చేశారు.

ఈ బాలవాటికను సందేశానాథరం లావు చంద్రరావు ఏర్పాటు చేస్తున్నారు.

నైతిక విలువలు ప్రాతిపదికపై ఈ యోగ పాఠశాల, బాలవాటిక నిర్వహించబడతాయని, మాంటిస్సోరి పద్ధతి కూడా ప్రవేశపెడతారని శ్రీమతి కుముదినీదేవి ఆనాటరం అన్నారు.

పి. వి. యస్. బీడీలు

ది 11-6-73 న, ఆంధ్రప్రభ దినపత్రికలో ఆ తేదీనుంచి పై బీడీల వెల సవరించినట్లు ప్రకటించబడింది.

అందులో ప్రకటించినట్లు 25 బీడీలకట్ట వెల 25 పైసలు కాక, 28 పైసలుగా గమనించవలెను.

అనగా 25 బీడీల పి. వి. యస్. బీడీల

కట్ట ధర : 28 పైసలు

శ్రీ నారాయణ ట్రావెల్ ఏజెన్సీ

బస్, రైలు, ఓడ, విమానయాత్రల అడ్వైజర్సు

112, దిండిగల్ రోడ్, మధురై—1, ఫోన్: 304406

15, చిత్రకూళం వెస్ట్ మైలాపూరు, మద్రాసు—4.

55 రోజుల ఉత్తర భారత యాత్ర

బదరీనాద్ - కేదారనాధ్ - పసుపతినాధ్ (నేపాల్)

కాశ్మీర్ - కాశీ - గయ - అలహాబాద్

ఇంకా అనేక ప్రసిద్ధ దేవాలయాలు, అనేక పవిత్ర నదులు.

యాత్ర 16—8—73 మరియు 17—8—73 తేదీలలో మధురై జంక్షన్‌నుంచి ప్రారంభం. ఒక 3వ తరగతి (సి.టి.టి.) టూరిస్టు కారేజీ రైలు నడుస్తుండగానే వంట, స్నానం, భోజన సౌకర్యాలతో.

సీట్లు ఈ క్రింది వారినుంచి కూడా బుక్ చేసుకోవచ్చును.

శ్రీ కృష్ణమూర్తి, (ప్రొప్రయిటర్: సదం క్లాత్ స్టోర్స్) [illegible] వీధి, చిత్తూరు (ఎ.పి.) ఫోన్: 504.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

టెండరు నోటీసు నెం. 2 73-74

ఈ క్రింది పనులకు విడివిడిగా సీలువేసిన టెండర్లు ఈ ఆఫీసుకు 30—6—1973 తేదీ మధ్యాహ్నం 3—00 గంటలలోపుగా చేరునట్లు ఆహ్వానించబడుచున్నవి అవి అదేరోజున సాయంత్రం 4—00 గంటలకు తెరువబడును

క్రమ నెం.	చేయవలసిన పనివివరము	సుమారుగా పరిమితి లేక విలువ	చెల్లించవలసిన ఇఎండి రూ	పూర్తి చేయవలసిన గడువు.
1.	చిత్తూరు సెంటరులో ఆర్. సి. సి. పోల్సు పోతకు (గిల్పు) ఉత్పత్తి	1000 నెంబర్లు	625—	2—నెలలు
2.	చిత్తూరు సెంటరులో 7.31 మీ. ఆర్. సి. సి. పోల్సు పోత.	,,	,,	3 నెలలు
3.	చిత్తూరు సెంటరులో 8.23 మీ. ఆర్.సి.సి. పోల్సు పోతకు (గిల్పు) ఉత్పత్తి	,,	,,	2 నెలలు
4.	చిత్తూరు సెంటరులో 8.23 మీ ఆర్.సి.సి పోల్సు పోత.	,,	,,	3 నెలలు
5	పలమనేరు సెంటరులో 7.31 మీ. ఆర్ సి.సి. పోల్సు పోతకు (గిల్పు) ఉత్పత్తి.	,,	,,	2 నెలలు
6.	[illegible] పోత.	,,	,,	3 నెలలు
7.	పలమనేరు సెంటరులో — 8.23 మీ. ఆర్. సి. సి. పోల్సు పోతకు (గిల్పు) ఉత్పత్తి	,,	,,	2 నెలలు
8.	పలమనేరు సెంటరులో — 8.23 సి. ఆర్. సి. సి. పోల్సు పోత (casting)	,,	,,	3 నెలలు
9.	పలమనేరులో స్టే సెట్సుకు ఆర్.సి.సి బేస్ ప్లేట్ల పోత	2500 నెంబర్లు	150—	3 నెలలు
10.	చిత్తూరులో స్టే సెట్సుకు ఆర్.సి.సి. బేస్‌ప్లేట్ల పోత	2500 నెంబర్లు	150—	3 నెలలు
11.	జి. సి. షీట్ నుంచి "బి" టైప్ డిస్ట్రిబ్యూషన్ బాక్సు ఉత్పత్తి.	500 నెంబర్లు	625—	3 నెలలు
12.	బి.పి. షీట్ నుంచి 'బి' టైపు డిస్ట్రిబ్యూషన్ బాక్సుల — ఉత్పత్తి	500 నెంబర్లు	డిటో	3 నెలలు
13	ఎల్ టి 3 ఫేజ — క్రాస్ ఆరమ్స్ ఉత్పత్తి	3000 నెంబర్లు	300—	3 నెలలు
14	గ్లాస్ ఇన్సులేటర్ ఫిట్టింగ్స్ ఉత్పత్తి	2500 నెంబర్లు	300—	3 నెలలు
15	ఎం ఎస్ స్టే సెట్ల ఉత్పత్తి	1000 సెట్లు	400—	3 నెలలు
16	రాష్ట్రంలోని ఇతర స్టోర్స్ నుంచి ఆర్.సి.సి./పి.ఎస్.సి. పోల్సు చిత్తూరుకు రవాణా.	రు. 25,000—	625—	1973—74
17.	చిత్తూరు సెంట్రల్ స్టోర్స్ నుంచి చిత్తూరు డివిజన్‌లోని సెక్షను వర్కుషాపులకు ఆర్.సి. సి. పి.ఎస్.సి.సి. పోల్సు రవాణా	డిటో	డిటో	సం. రాంతం డిటో
18.	రాష్ట్రంలోని ఇతర స్టోర్స్ నుంచి చిత్తూరు సెంట్రల్ స్టోర్సుకు సిమెంట్ రవాణా	10000	250—	డిటో
19.	చిత్తూరు రైల్వే స్టేషన్ నుంచి చిత్తూరు సెంట్రల్ స్టోర్సుకు సిమెంట్ రవాణా.	10000	250—	డిటో
20.	రాష్ట్రంలోని ఇతర స్టోర్సు నుంచి చిత్తూరు సెంట్రల్ స్టోర్సుకు ఇనుపసామగ్రి రవాణా.	15,000—	375—	డిటో
21.	రాష్ట్రంలోని ఇతర స్టోర్స్ నుంచి చిత్తూరు సెంట్రల్ స్టోర్సుకు సున్నితమైన (fragile material) పనిముట్లు సామగ్రి రవాణా.	రు. 10,000—	250—	డిటో

పైన పేర్కొనబడిన ప్రతి పనికి టెండరు షెడ్యూల్సు స్పెసిఫికేషన్లు సెట్టుకు రు. 5—15 వంతున స్వయంగాగాని, డిప్యూటి చీఫ్ ఎకౌంటెంట్, ఆఫీస్ ఆఫ్ ది డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (ఆపరేషన్) చిత్తూరు పేర మనియార్డరుద్వారా గాని చెల్లించి ఈ ఆఫీసునుండి ఆఫీసు వేళలలో 20—6—'73 ఉదయం 10—30 గంటలనుంచి ది. 29—6—73 తేదీ సాయంత్రం 4—00 గంటల వరకు పొందవచ్చును.

ఫోన్ నెం. 550 — ఎం. శ్యామ్‌సుందర్, డివిజనల్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్, (ఆపరేషన్) చిత్తూరు

నరసుడు బిల్డింగ్, చిత్తూరు.

మేఘాద్రిగెడ్డ పథకం పూర్తి కానట్లయితే వచ్చే ఏడాది విశాఖకు నీటికొరత

విశాఖపట్నం, జూన్ 18: రు. 4 కోట్ల మేఘాద్రిగెడ్డ రిజర్వాయర్ పథకం త్వరగా పూర్తి కాకపోతే వచ్చే ఏడాది విశాఖపట్నంలో తీవ్రమైన నీటి కొరత ఏర్పడగలదని అధికార వర్గాలు చెప్పిన దానిని బట్టి తెలుస్తున్నది.

ఈ పథకం వల్ల రోజుకు 70 లక్షల గ్యాలన్ల నీరు సరఫరాకు వీలువడుతుంది. ఒక ఏడాది కాలంలో ప్రారంభించనున్న ఒటర్‌హార్బర్‌కు చాలా ఎక్కువ నీరు కావలసి ఉంటుంది. అనేక గృహవాడలు, పరిశ్రమలు వచ్చే సంవత్సర పూర్తి కానున్నవి.

అలాగే వాటికి కూడా ఎక్కువ నీరు అవసర మవుతుంది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం రు. 12 కోట్ల గోదావరి మళ్ళింపు పథకాన్ని ఉక్కు ఫ్యాక్టరీ ఉత్పత్తి శక్తి ఖరారు అయ్యేంతవరకు వెనక్కి పెట్టాలని నిర్ణయించిన దృష్ట్యా, మేఘాద్రిగెడ్డ ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్యత ఉన్నది.

గోదావరి మళ్ళింపు పథకం ఒకవేళ ప్రారంభించినా అది పూర్తి కావడానికి అనేక సంవత్సరాలు పడుతుంది. కాగా మేఘాద్రిగెడ్డ ప్రాజెక్టుకు తగిన నిధులు సమకూర్చినట్లయితే రెండు సంవత్సరాలలో పూర్తి అవుతుంది. గత ఆరు సంవత్సరాలలో ఇక్కడ అనేక పరిశ్రమలు ప్రారంభించినా, జనాభా 1.5లక్షలకు పెరిగినా కొత్తగా నీటి సరఫరాపథకం అమలు కాలేదు. (మ. వి.)

కృష్ణమాచారి ఆరోగ్య పరిస్థితి: రాష్ట్రపతిచే పరామర్శ

మద్రాస్, జూన్ 18: ప్రస్తుతం ఇక్కడ వున్న రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేట ఉదయం శ్రీ టి. టి. కృష్ణమాచారి నివాసానికి వెళ్ళి ఆయన ఆరోగ్యాన్ని గురించి పరామర్శించారు. రాష్ట్రపతి ఆయనతో పదినిమిషాలు గడిపారు.

శ్రీ కృష్ణమాచారి ఉల్లాసంగా కనుపించినట్లు ఆ తర్వాత రాష్ట్రపతి తెలియజేశారు.

రాష్ట్రపతి శ్రీ గిరి మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌ను కూడా కలుసుకుని ఆయనతో పదినిమిషాలు సంభాషించారు.

గుంటూరు జిల్లాలో అగ్నిప్రమాద బాధితులకు సహాయం

శ్రీ కోన ప్రభాకరరావు విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 18: గుంటూరు జిల్లాలో ఇటీవల అగ్ని ప్రమాదాలు సంభవించిన ప్రాంతాలను స్వయంగా కార్యక్రమాలపై నిర్ణయం గైకొనటానికై రెవిన్యూ బోర్డు సభ్యుడు ఒకరు ఆ ప్రాంతాలలో పర్యటించటం అవసరమని శాసన సభ్యుడు శ్రీ కోన ప్రభాకరరావు నిన్న గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు.

బెస్తవారిపాలెంలో సంభవించిన అగ్ని ప్రమాదంలో 1500 కుటుంబాల వారు నిరాశ్రయులైనారని ఆ మరునాడే సంభవించిన అగ్ని ప్రమాదంలో 500 గృహాలు దగ్ధం అయినాయని శ్రీ ప్రభాకరరావు నిన్నటొక ప్రకటనలో తెలియజేశారు.

అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైన వారికి ఒక్కొక్కరికి రు. 250 చొప్పున ప్రభుత్వం మంజూరు చేయాలని బెస్తవారికి వలల కొరకు కూడా నిధులు మంజూరు చేయాలని ఆయన సూచించారు.

ఆలీఘర్ యూనివర్శిటి పునః ప్రారంభానికై విజ్ఞప్తి

హైదరాబాద్ జూన్ 18: జమాతె—ఇ—ఇస్లామీ విద్యార్థి మండలి నిన్నసిడిక్కడ సమావేశమై ఆలీఘర్ ముస్లిం యూనివర్శిటిని వెంటనే పునఃప్రారంభించే చర్యలు గైకొనాలని, కేంద్రానికి విజ్ఞప్తి చేసింది.

ఈ విశ్వవిద్యాలయం కేంద్ర కార్యాచరణ సంఘం యిచ్చిన పిలుపు ననుసరించి యిక్కడ యీ మండలి నిన్న అణిచివేత చర్యలకు నిరసన తెలిపారు.

ఆలీఘర్ విద్యార్థుల సంఘం పై విధించిన నిషేధాన్ని తొలగించాలని, విద్యార్థులపై సస్పెన్షన్ ఉత్తర్వులను ఉపసంహరించాలని ఈ మండలి కోరింది.

మార్క్సిస్టులతో సోషలిస్టు పార్టీ పొత్తు?

శ్రీ ఫెర్నాండెస్ వెల్లడి

బొంబాయి, జూన్ 18: భారత కమ్యూనిస్టు (మార్క్సిస్టు) పార్టీతో తమపార్టీ ఒక నిర్దుష్టమైన కార్యక్రమం ప్రాతిపదికపై పొత్తు కుదుర్చుకుని ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలదని సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ జార్జి ఫెర్నాండెస్ నేడు వెల్లడించారు. వచ్చే సాధారణ ఎన్నికలలో అధికార పక్షం వోడిపోతుందని శ్రీ ఫెర్నాండెస్ భావిస్తున్నారు.

ఇక్కడి శ్రామిక్ జనతా పరిషత్ సమావేశానికి ఆయన అధ్యక్షత వహిస్తూ ఒక కార్యక్రమాన్ని రూపొందించడానికి తాను, శ్రీ మధు లిమాయే త్వరలో మార్క్సిస్టు పార్టీ నాయకుడు శ్రీ బి. టి. రణదివేను కలుసుకోనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 25 నుండి 28 వరకు బెంగుళూరులో సమావేశం కానున్న సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం కూడా ఈ విషయాన్ని చర్చించనున్నది.

ఉత్తర ప్రదేశ్‌లో సాయుధ పోలీసుల తిరుగుబాటును గురించి శ్రీ ఫెర్నాండెస్ ప్రస్తావించి, ఆ తిరుగుబాటును "అణచివేసినందుకు" ప్రభుత్వాన్ని విమర్శించారు.

యుద్ధఖైదీల విచారణకై బిల్లు

వచ్చే నెలలో బాంగ్లా పార్లమెంటులో ప్రతిపాదన

ఢాకా, జూన్ 18: యుద్ధ ఖైదీల విచారణ బిల్లును వచ్చే నెలలో బంగ్లాదేశ్ పార్లమెంటులో ప్రతిపాదించ నున్నట్లు బంగ్లాదేశ్ న్యాయ వ్యవహారాల మంత్రి శ్రీ మనోరంజన్ ధర్ నిన్న వెల్లడించారు.

పడవ ప్రమాదంలో 30 మంది దుర్మరణం

చిట్టగాంగ్ వద్ద దుర్ఘటన

ఢాకా, జూన్ 18: చిటగాంగ్ దగ్గర కుతుబ్‌దియా చానల్‌లో 150 మంది ప్రయాణం చేస్తున్న ఒక పడవ గత బుధవారం తలక్రిందులైనప్పుడు 30 మంది మునిగిపోయి, ఆలస్యంగా వేడిక్కడికి అందిన సమాచారం తెలుపుతున్నది.

మిగిలిన వారందరు తీరానికి ఈదుకుంటూ వచ్చినట్లు తెలుస్తున్నది. ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇంకా అందలేదు.

జపాన్‌లో భూకంపం

టోకియో, జూన్ 18: జపాను ఉత్తర తీర ప్రాంతంలో నిన్న భూమి రెండు మారులు తీవ్రంగా కంపించింది.

మొదటిసారి భూమి కంపించినప్పుడు 23 మంది గాయపడ్డారు. కొన్ని యిళ్ళు నేల పాలయాయి.

పది గంటల అనంతరం రెండవ మారు భూమి కంపించింది. అయితే యిందువల్ల యెలాంటి ప్రాణహాని సంభవించలేదు.

ఇది యిలా ఉండగా సముద్రంలో ఉప్పెన లేవడంతో చేపలను వేటాడే 8 బోటులు మునిగిపోయాయి.

కడప పోలీసు కాల్పుల విచారణ:

శ్రీ గంగులును పంపినట్లుగా కలెక్టర్ అంగీకారం

మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి సాక్ష్యం

కడప, జూన్ 18: కడపలో మార్చి 19 తేదీ ఎన్. జి. ఒ.ల హోంవద్ద జరిగిన పోలీసు కాల్పులపై విచారణ జరుపుతున్న న్యాయమూర్తి శ్రీ కె. మాధవరెడ్డి ఎదుట మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి మూడు గంటలసేపు జూన్ 16వ తేదీన సాక్ష్యమిస్తూ మార్చి 20వ తేదీన శ్రీ ఎం. చంద్రశేఖర రెడ్డియింటివద్ద తనతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ శ్రీ చంద్రమవులి ఎన్.జి.ఒ.ల తాత్కాలికభవనం వద్దకు సి. ఆర్. పి. వారితో ఆర్. డి. ఒ. శ్రీ గంగులును పంపానని ఒప్పుకున్నట్లుగా చెప్పారు. అప్పుడు తన ప్రక్కన ఉన్న మాజీ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు ఎన్. జి. ఒ.ల హోంవద్ద అంతకు క్రితం రాత్రి జరిగిన సంఘటనల అన్నిటికి శ్రీ చంద్రమవులి బాధ్యుడని ఆరోపించారు.

ఎన్.జి.ఒ.ల హోం ఆవరణలో సి.ఆర్.పి. వారు ప్రవేశించి లోపల ఉన్న ప్రజలపై లాఠీ చార్జి జరిపారని, లాఠీ చార్జికి ముందుగాని, పోలీసు కాల్పులకు ముందుగాని అధికారులు హెచ్చరిక చేయలేదని శ్రీ సుబ్బారెడ్డిసాక్ష్యంలో చెప్పారు.

మార్చి 19వ తేదీనతానుచిత్తూరునుండి కడపకు వచ్చిన విషయం గురించి ప్రస్తావిస్తూ, మాజీ ఉపముఖ్యమంత్రి,తాను తన స్నేహితులు (శ్రీ పంతం పద్మనాభం) శాసన సభ్యుడు తూర్పు గోదావరిజిల్లా), తన ప్రయివేటు కార్యదర్శి శ్రీ బి. పుల్లయ్య, మాజీ శాసనసభ్యుడు శ్రీఎం.వి.సుబ్బారెడ్డి, అడ్వొకేటు శ్రీ జి.బాలకృష్ణ ప్రభృతులతో కలసిపోయిం త్రం 6 గంటలకు కడప వచ్చామని, తమ కార్లు రెండూ 'మణిబంచ్ హోం'వద్ద పోలీసు స్టేషన్ దగ్గరనిలిపామని. శ్రీ ఎం.వి. సుబ్బారెడ్డి స్థానిక పత్రిక సంపాదకుడు శ్రీ ఆర్ రాజగోపాలరెడ్డిని కలుసుకో గోరారని తన వాఙ్మూలంలో పేర్కొన్నారు.

తన రాకను తెలుసుకున్న శ్రీ చల్లా సుబ్బారాయుడు మణిబంచ్‌హోంలో తాము ఫలహారం చేస్తుండగా కలుసు కున్నారని శ్రీ రెడ్డి చెప్పారు. హోటల్‌నుంచి బయటకు రాగానే మాచుట్టూ వందల కొద్దీ ప్రజలు చేరారని, శ్రీ రాజగోపాలరెడ్డి ఒక రిద్దరు ఎన్. జి.ఒ.లు తనవునిచే ఎన్. జి. ఒ.ల సభలో ప్రసంగించవలసిందిగా కోరారని, తాను వారికోర్కె అంగీకరించి, తాత్కాలిక ఎన్. జి. ఒ.ల హోంకు సాయంత్రం గం. 6—45కు వెళ్లానని శ్రీ సుబ్బారెడ్డి వివరించారు. అక్కడ ఇష్టాగోష్టి సమావేశంలో తాను వెయ్యిమంది ఉన్నట్లు చూశానని శ్రీ సుబ్బారాయుడు, శ్రీ పి. పద్మనాభం, శ్రీ ఎం.వి.సుబ్బారెడ్డి ఒక విద్యార్థి నాయకుడు ఆ సభలో ప్రసంగించారని ఆయన అన్నారు.

సమావేశం ప్రశాంతంగా, శాంతియుతంగా జరిగిందని, జిల్లా ఎన్. జి. ఒ. నాయకుడు శ్రీరామమూర్తి, సమావేశాన్నిముగిస్తూ కృతజ్ఞతలు చెబుతూండగా తనకు కొందరు ప్రజలు కంగారు పడుతూ ఈ దానికిగా తన వైపుకు రావడం కనబడిందని శ్రీసుబ్బారెడ్డి చెప్పారు.

తాను ప్రజలను వారివారి స్థానాలలోవుండమని, నిశ్శబ్దంగాపుండమని విజ్ఞప్తి చేసినా, ఎవరూ తన విజ్ఞప్తిని వినిపించుకోలేదని ఆయన చెప్పారు.

శ్రీ కృష్ణమూర్తి అనే ఉపాధ్యాయుడు (ఆయనపేరు తరంత తెలుసుకున్నాను.) తనకు ప్రజలపై లాటిచార్జి వెనుక నుండి సి. ఆర్.పి.వారు జరుపుతున్నట్లుగానూ, అక్కడ నేను వుండటం క్షేమంకాదని చెప్పారని, శ్రీ పద్మనాభం, శ్రీ కృష్ణమూర్తి తనను గట్టిగా పట్టుకుని ఎన్. జి. ఒ.హోం ఆస్తేయముపాలకుతీసుకు వెళ్లారని, తర్వాత గోడపై నుండి తనని దాటించి ప్రత్యేకంగా ఒక యింట్లో వుంచారని శ్రీ సుబ్బారెడ్డి తన వాఙ్మూలంలో వివరించారు.

సి. ఆర్.పి.వారు ప్రజలను లాటిచార్జి చేయడం తాను చూశానని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు. శ్రీ చల్లా సుబ్బారాయుడు, శ్రీ ఎం.వి. సుబ్బారెడ్డి తదితరులు ఏమయ్యారో తనకు అప్పుడు తెలియదనిఆయన అన్నారు. తాను కాల్పుల శబ్దం విన్న తరువాత, కిటికీ దగ్గరకు వెళ్ళి తొంగి చూద్దామనుకున్నానని, కానీ తనలోఉన్నవారు నన్ను అలా చూడనివ్వకుండా వారించారని, ఆ యిల్లు చిన్నదై ఉన్నందువ ఉక్కపోసిందని, దర్మిలా తాను పై అంతస్థుకు వెళ్లామని, హిందూ విలేఖరి శ్రీ వి.ఆర్. గోపాలకృష్ణ, మాజీ శాసనమండలి సభ్యుడు శ్రీ డి. ఎన్.రెడ్డి, మరొకవ్యక్తి (తర్వాత ఆతనిపేరు నరసింహారెడ్డి అని తెలుసుకున్నాను) తనతో పాటుగా ఆరాత్రంతా ఆ పై అంతస్థులో ఉన్నారని శ్రీ సుబ్బారెడ్డి సాక్ష్యంలో చెప్పారు.

ఆరాత్రి పదిగంటలకు ఒక కిటికీగుండా బయటికి చూశానని, విరిగిన ఒక కుర్చీ ఎన్. జి. ఒ.ల హోం గేటు ఎదురుగుండా పడి వుండటం చూశానని, సి. ఆర్.పి. వారుఅటూ యిటూ తిరుగు తున్నారని శ్రీ సుబ్బారెడ్డి చెబుతూ తన సాక్ష్యాన్ని 17న ముగించారు.

ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. డబ్లుయు. డి. అనంతపూర్ సర్కిల్, అనంతపూర్.

చిట్ టెండరు నోటీసు

నెం. 656 ఎం. తేదీ 4—6—1973.

ఈ క్రింది పనులకు సూపరింటెండింగ్ ఇంజనీర్ పి.డబ్లుయు.డి. (ఇరిగేషన్ బ్రాంచి) అనంతపూర్ సర్కిల్, అనంతపూరువారు అనంతపూర్‌లోని తన ఆఫీసు 18—7—1973 తేదీ మధ్యాహ్నం 3—00 గంటలవరకు 1, 2, 3 క్లాసుల కంట్రాక్టరులనుంచి సీలువేయబడిన టెండర్లు స్వీకరిస్తారు.

వరుస నెం.	పనివివరము.	ఎర్నెస్టు మనీ ధరావతు	పూర్తి చేయు గడువు	కాంట్రాక్టు తరహా
1.	ఎల్. పోలవారు నుంచి అను—గొండకు మార్కెట్ రోడ్డు వేయుట.	రు. 4,100— నాలుగువేల ఒకవంద రూపాయలు మాత్రం.	12 నెలలు	ఎల్.ఎస్.
2.	ఎల్. పోలవారునుంచి అమగాం దకు టి.బి.పి. ఎల్.ఎల్.సి. సిస్టం కర్నూలు జిల్లా ఆయుకట్టు ఏరియాలో మార్కెట్— రోడ్డు వేయుట (2వ రీచ్ 4/0 నుంచి 8/0 కి.మీ.వరకు)	రు. 4,500— నాలుగు వేల అయిదు వందల రూపాయలు మాత్రం	డిటో	ఎల్.ఎస్.
3.	సజ్జలగూడెం నుంచి కొసిగి జడ్. పి. రోడ్ వరకు కి.మీ. 0/0 నుంచి 4.2 కి.మీ. వరకు మార్కెట్‌రోడ్ వేయుట	రు. 4,000— నాలుగు వేల రూపాయలు— మాత్రం.	డిటో	ఎల్.ఎస్.
4.	నడిచాగి నుంచి హాల్వి (వయా) కుంబలనగర్ వరకు (రీచ్ 0/0 మంచి 4/40 కి.మీ వరకు) మార్కెట్ రోడ్డు వేయుట.	రు. 4,400 నలుగువేల నాలుగు వందల రూపాయలు మాత్రం.	డిటో.	ఎ.ఎస్.
5.	కొడుమూరు నుంచి ముడుమలకుర్తి వరకు (0/0 నుంచి 4/0 కి.మీ. వరకు) మార్కెట్ రోడ్ వేయుట.	రు. 3,550— మూడువేల అయిదు వందల యాభై రూపాయలు మాత్రం.	డిటో	ఎల్.ఎస్.
6.	పోలకల్ నుంచి పుదుమల వరకు (0/0 నుంచి 6/4 కి.మీ వరకు) మార్కెట్ రోడ్డు వేయుట.	రు. 3 250— మూడువేల రెండు వందల యాభై రూపాయలు మాత్రం.	డిటో	ఎల్.ఎస్.

(2) దరఖాస్తులు స్వీకరించడానికి తుది తేదీ 2—7—1973 వరకు

(3) మేనేజరు టెండరు షెడ్యూల్సు జారీచేసే తేదీలు. 5—7—73 నుంచి 14—7—73 వరకు

(4) ప్రతి టెండరు షెడ్యూలు ఖరీదు ఏ పరిస్థితిలోను వాపసు యివ్వబడదు. (1) టెండరు షెడ్యూల్సు ఖరీదు రు. 30 (ముప్పై రూపాయలు మాత్రం పి.డబ్ల్యు.డి. 3 అదర్ రెమిటెన్స్ టు ది క్రెడిట్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.డబ్లుయు.డి. (ఐ.బి.) టి.బి.పి. డివిజన్ ఆదోని పద్దుకు జమకట్టిన చలానా (2) 12 ఏ. జనరల్ "సేల్సుటాక్సు"కు రు. 0—90 (తొంభై పైసలు మాత్రం) లకు చలానా.

టెండరు షెడ్యూల్సు జారీచేసే ప్రతి అభ్యర్థనతోను పైన వివరించబడిన క్లాసుకు చెందిన కాంట్రాక్టరుగా రిజిస్ట్రేషన్ పొందిన దాఖలాను చూపవలెను.

(సం.) ఎం. హనుమంతరెడ్డి
సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.డబ్లుయు.డి..
అనంతపూర్ సర్కిల్, అనంతపూర్.

సంగ్రహ ప్రకటనలు

పుస్తకములు

రేడియోమెకానిజం ఇంటివద్దనే నేర్చుటకు పూర్తికోర్సు తెలుగు పుస్తకములు 3భాగములు రు.23— సుభాష్‌పల్లి కెమిస్స్, నకిరేకల్లు పోస్టు, నల్లగొండజిల్లా, ఎ. పి.

FINANCIAL

భూమి కట్టడములు, షేపులు దియేటరు వాహనములు, మిల్లులు, ఫ్యాక్టరీలు, ష్మిల్ కే. షన్లు వర్క్‌రాపిడ అభివృద్ధి వివిత [illegible] ఆ యిదువేల రూపాయలనుండి యిరవదిలక్షల రూపాయలవరకు పెట్టుబడి లభించగలదు.

వివరములకు: SHAH & COMPANY 107 C. P. Tank Road, Bombay-4 ఉత్తరములు ఇంగ్లీషులోనే వ్రాయవలెను: ఫోన్ నెం. 339092

ఏజంట్లు కావలెను

సిల్కు, కాటన్ జమఖానములు, దుప్పట్లక ర్టన్లు బుక్‌చేయుడానికి కమీషన్ ఏజెంట్లు కావలెను. ఇంగ్లీషులో వ్రాయండి.

Sree Valli Textiles, Bhavani, PO (SI)

సంగ్రహ ప్రకటనలు

అమ్మకం

ప్రారంభంలోనేవమ్మచెల్లించవలసినత్యం లేకుండాను ఇతర వాయిదా పద్ధతులలోను 'మోడి' మిషన్లులభించగలవు. వెల్డింగ్ ట్రాన్స్‌ఫార్మర్లు కేతులు, ప్రింటింగ్, బాండ్‌సాలు అతిప్రశస్తమైనవి—కారు చౌక దక్షిణాదివి వేలాదిరా మెప్పెన్లు పనిచేస్తున్నాయి !! అయిదేళ్ల గ్యారంటీ. తక్షణం డెలివరీ. 'మోడి' 68/జి పోస్ట్ ఆఫీసుస్ట్రీట్, మద్రాసు—1.

వేలం నోటిఫికేషన్

రన్నింగ్ కండిషన్‌లోవున్న ఒక 1946 మోడల్ బస్సు 21—7—73 తేదీ ఉదయం 11 గంటలనుంచి మధ్యాహ్నం 1గంట వరకు కాలేజీ ఆవరణలో బహిరంగ వేలం ద్వారా అమ్మబడును. పాడదలచినవారు ప్రిన్సిపాల్ / కరస్పాండెంటును ఇతర వివరాలకు సంప్రదించవలెను.

కరస్పాండెంట్, ది ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ, ఆదోని.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగ సభ్యులకు తెలియజేయడమేమనగా, కడపటపుట్ బి. కె. ఎమ్. వీధిలో వుండు రాతి కట్టడపు మాడిపగ్గెరాలు కలిగి డోర్ నెం. 17/366 గాగల యిల్లును నాకు అయింటి హక్కుదారుడైన కీ.శే. పుల్లగూర శేషయ్య శ్రేష్ఠిభాగారు వ్రాయించిరిజిస్టరుచేసి యిచ్చిన దాన దస్తావేజు రీత్యా నాకు సంక్రమించినది. ఆయింటిపై సర్వహక్కులు నాకు తప్ప తదితరులకు ఏలాటి సంబంధము లేదు. సదరు యింటి టైటిల్ కూడా కడప మున్సిపల్ రికార్డులలో కీ.శే. పుల్లగూర శేషయ్య శ్రేష్ఠిగారి పేరును తొలగించి, నాపేరున నమోదుపరచబడి యున్నది.

12/122, మార్కెట్టు వీధి, ప్రొద్దుటూరు, నారాయణ సుబ్రహ్మణ్యం, 10 6 1973.

టెండరు నోటీసు

No AIV (1)|198|73
ఆంధ్ర యూనివర్సిటి, వాల్తేరు.
7—6—1973.

ఆర్ట్సులో కొత్త శాఖలకు ఒక బిల్డింగ్ నిర్మించేపనికి సీలువేసిన టెండర్లు రిజిస్ట్రారు ఆంధ్రయూనివర్సిటీ, వాల్తేరు వారిచే తేదీ 25—7—73 సాయంత్రం 4 గంటల వరకు స్వీకరించబడును. షెడ్యూల్సు, స్పెసిఫికేషన్లు వాటి ఖరీదుక్రింద రు. 10— చెల్లించి దరఖాస్తుపై రిజిస్ట్రారు నుంచి పొందవచ్చును.

వి. ఏ. నరసింగరావు, అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఫైనాన్స్.

పబ్లిక్‌వర్క్స్ (ఆర్ అండ్ బి) డిపార్ట్‌మెంట్

NO. W 157/Enq-15/73-74.

ఆఫీస్ ఆఫ్ ది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
పి. డబ్లుయు.డి (ఆర్. అండ్ బి.)
హైదరాబాద్ వాటర్‌వర్క్స్, డివిజన్ నెం. 2,
6—2—915, ఖైరతాబాద్, హైదరాబాద్—4.

విషయం: ఎం. డబ్లుయు. ఎస్. ఎల్. పేర్వేరు సైజుల పి. ఎస్. సి., పైపులకు తగ్గ వెల్డ్ స్టీల్ బారెల్సు, మరియు కాలర్ల సప్లయి.

ఈ క్రింద వివరించబడిన మెటీరియల్ సప్లయికి సీలువేయబడిన టెండర్లు ఈ ఆఫీసుకు 5—7—1973 తేదీ మధ్యాహ్నము 3—30 గంటలలోపుగా అందునట్లు ఆహ్వానించబడుతున్నవి. అవి అదేరోజు సాయంత్రం 4—00 గంటలకు తెరువబడును. నిర్ణయించిన రైముకు పిమ్మట అందే కొటేషన్లు ఏపరిస్థితులలోను అంగీకరించబడవు.

వరుస నెం. 1.	లోపలి వ్యాసం 2.	వివరాలు. 3.	నిడివి 4.	ప్లేటు మందం. 5.	కావలసిన పరిమితి. 6.
1.	45" 0 — 1143 మిమీ.	ప్రిస్ట్రెస్డు కాంక్రీటు పైపులకు తగినట్లు ఎస్. బారెల్స్ ఉత్పత్తి చేసి డెలివరి యిచ్చుట.	ఎం 12'—0 లేదా 3.657 ఎంటిఎస్.	10 మిమీ.	6 నెంబర్లు
2.	42" 0 — 1067 మిమీ.	డిటో	డిటో	డిటో	6 ,,
3.	39" 0 — 991 మిమీ.	డిటో	డిటో	డిటో	6 ,,
4.	36" 0 — 914 మి.మీ.	డిటో	డిటో	డిటో	6 ,,
5.	24" 0 — 610 మి.మీ	డిటో	డిటో	డిటో	6 ,,
6.	27" 0 — 685 మిమీ.	డిటో	డిటో	డిటో	6 ,,
7.	21" 0 — 533 మిమీ.	డిటో	డిటో	డిటో	6 ,,
8.	15" 0 — 381 మిమీ.	డిటో	డిటో	డిటో	6 ,,
9.	45" 0 — 1143 మిమీ.	ప్రిస్ట్రెస్డు కాంక్రీటు పైపులకు తగినట్లుగా ఎం. ఎస్. కాలర్లు — ఉత్పత్తి చేసి సప్లయి చేయుట.	21'—0 లేదా 610 మి.మీ.	డిటో	6 ,,
10.	42" 0 — 1067 మిమీ.	డిటో	డిటో	డిటో	6 ,,
11.	39" 0 — 991 మి.మీ.	డిటో	డిటో	డిటో	6 ,,
12.	36" 0 — 914 మి.మీ.	డిటో	డిటో	డిటో	6 ,,
13.	24" 0 — 610 మి.మీ.	డిటో	డిటో	డిటో	6 ,,
14.	27" 0 — 685 మిమీ.	డిటో	21—0లేదా 310 మిమీ.	10 మి.మీ	6 ,,
15	.21" 0 — 533 మి.మీ.	డిటో	డిటో	డిటో	6 ,,
16.	15" 0 — 381 మి.మీ.	డిటో	డిటో	డిటో	6 ,,

దయయుంచి గమనించండి: 1. ఎంక్వయిరీ నెంబరు గడువుతేదీ సీలువేసిన కవరుమీదస్పష్టంగా వ్రాయవలెను. లేని పక్షంలో తిరస్కరించబడగలదు.

2. ఆర్డరు మొత్తము రు. 1,000 — మించితే మొత్తం విలువలో 2 ½%— ఈ ఆఫీసుకు ఇ. ఎం. డి. క్రింద బ్యాంకు చలానుద్వారాచెల్లించాలి. ఇ.ఎం. డి. లేకుండాపంపే కొటేషన్లు తిరస్కరించబడగలవు.

3. ఒక్క కొటేషనునైన లేక అన్ని కొటేషన్లు నిరాకరణం తెలుపకనే తిరస్కరించే అధికారం దిగువ సంతకందారుకు కలదు

4. ఇతర వివరాలకు దిగువ సంతకం చేసినవారిని ఆఫీసు పనిచేసే పనిరోజున అయినా ఆఫీసు వేళలలో సంప్రదించవచ్చు.

తెలిపిన సెట్ను హైదరాబాద్ చేర తెలుపవలెను. పీటలో సేల్సుటాక్సు కలపక దాని పెర్సెంటేజి పేర్కొనవలెను.

ఎస్. సి. లక్ష్మణాచార్యులు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి. డబ్లుయు. డి.,
(ఆర్. అండ్ బి.)
హైదరాబాద్ వాటర్ వర్క్స్, డివిజన్ నెం.2.

మంచిర్యాల మున్సిపాలిటి నోటిఫికేషను

(ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టము 1965 లోని సెక్షన్ 83 ప్రకారము.)

ఇందుమూలముగా ప్రజలందరికి తెలియజేయునది ఏమనగా, ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టము 1965 లోని సెక్షన్ 1 (81) 6, 114 ల ననుసరించి మరియు జి.ఓ.ఎం.ఎస్‌నెం. 239 ఎం.ఏ. తి 22—3—1972ద్వారా యివ్వబడిన ప్రభుత్వ ఆదేశముల ననుసరించి మంచిర్యాల పురపాలక సంఘమువారి ది. 2—6—1973 రోజటి నెం. 2 తీర్మానములో లోనడ నిర్ణయించిన అడ్వర్‌టైజుమెంటు పన్నులను రద్దుచేయుచూ, ది. 1—4—1973 తేదీనుండి ఈదిగువ షెడ్యూలులో చూపబడిన రేట్ల ప్రకారము మంచిర్యాల మున్సిపలు హద్దులలో చేయబడు అన్ని అడ్వర్‌టైజుమెంట్లపై పన్ను విధించబడును నిర్ణయించినారు. కావున యిట్టి పన్నువిధింపుపై ఎలాంటి ఆక్షేపణలు వున్నచో ఈ ప్రకటన తేదీనుండి 30 రోజులలో లిఖితపూర్వకముగా మంచిర్యాల మున్సిపలు కమీషనరు మరియు స్పెషలు ఆఫీసరుగారికి అందచేయవలయును. నకాలములో రాని అభ్యంతరములు పరిశీలింపబడవు.

కె. బద్రినారాయణ,
కమీషనరు మరియు స్పెషలు ఆఫీసరు.

షెడ్యూలు

క్రమ నెంబరు.	వివరములు.	సంవత్సరమునకు విధింపబడు పన్ను. (రూపాయలలో)
1.	బిల్డింగ్ గోడలు హోర్డింగులు, ప్రేము బోర్డు, ప్రక్కర్లు — మున్నగు వాటిపై విద్యుత్ ప్రకాశములేని అడ్వర్‌టైజుమెంట్లు:	
	ఎ 1—00 చ. మీ. వరకు గల స్థలమునకు.	12—00
	బి 1—00 చ. మీ. నుంచి 2 50 చ.మీ. స్థలమునకు.	25—00
	సి అదనముగా వుండెడి ప్రతి 2.50 చ. మీ. స్థలమునకు — లేదా అంతకంటే తక్కువదానికి.	25—00
2.	ఎద్దులు, గుర్రలు లేదా యితర జంతువులచే లాగే బండ్లు, మనుష్యులు లాగే బండ్లు లేదా సైకిలు లేదా యితర వాహనములు లేక ట్రాముకారుపై వేసే విద్యుత్ ప్రకాశము లేని ఎడ్వర్‌టైజుమెంట్లు.	
	ఎ 5—00 చ. మీ. వరకుగల స్థలమునకు.	78—00
	బి అదనముగా వుండే ప్రతి 5—00 చ.మీ. స్థలమునకు లేదా అంతకంటే తక్కువదానికి—	78—00
3.	వాహనములపై విద్యుత్ ప్రకాశములోవుండే ఎడ్వర్‌టైజుమెంట్ బోర్డులు.	
	ఎ-5—00 చ. మీ. వరకు గల స్థలమునకు—	150—00
	బి అదనముగా ఉండే ప్రతి 5—00 చ.మీ. స్థలమునకు లేదా అంతకంటే తక్కువదానికి.	150—00
4.	శాండ్‌విచ్‌మెన్ బోర్డులపై విద్యుత్ ప్రకాశం లేని ఎడ్వర్‌టైజుమెంటు బోర్డులు—	
	ఎ. విస్తీర్ణములో 1 చ.మీ. మించని ఎడ్వర్‌టైజుమెంట్‌బోర్డు	16—50
	బి విస్తీర్ణములో 1 చ. మీ. మించిన మరియు 2.50 చ.మీ. వరకు గల ప్రతి బోర్డుకు.	32—00
	సి అదనముగా ప్రతి 1 చ.మీ. లేదా దానిలో కొంత భాగానికి	15—00
5.	శాండ్‌విచ్ మెన్ బోర్డు మెనలపై వేసే విద్యుత్ ప్రకాశం గల అడ్వర్‌టైజుమెంట్ బోర్డులు:	
	ఎ 1. చ. మీ. మించని ప్రతి బోర్డుకు.—	30—00
	బి 1 చ. మీ. మించి మరియూ 2—50 చ. మీ. గల ప్రతి బోర్డుకు —	57—00
	సి అదనముగా ప్రతి 1 చ. మీ. ప్రాంతానికి లేదా అందులో — కొంత భాగానికి—	30—00
6.	ల్యాండు బిల్డింగు గోడ లేక హోర్డింగు, ప్రేము పోస్టు ప్రక్కర్లు మున్నగు వాటిపై వేసే విద్యుత్ ప్రకాశంగల అడ్వర్‌టైజుమెంట్లు.	
	ఎ 0.20 చ. మీ. గల స్థలమునకు.	15—00
	బి 0.20 చ. మీ. మించిన మరియు 0—50 చ. మీ. గల స్థలమునకు.	32—00
	సి. 0—50 చ. మీ. నుండి 2—50 చ. మీ. వరకు గల స్థలమునకు.	39—00
	డి. అదనముగా వుండే 2—50 చ. మీ. లేదా అందులోని కొంత భాగమునకు —	39—00
7.	లాంతర్లు, స్క్రీడులు లేదా ఆదేవిధమైన పద్ధతిలో బహిరంగ — ప్రదేశములలో తెరలపై ప్రదర్శించే ఎడ్వర్‌టైజుమెంట్లు.	
	ఎ 0 50 చ. మీ. వరకు గల స్థలమునకు.	66—00
	బి 0 50 చ. మీ. మించిన మరియు 2—50 చ. మీ. వరకు గల స్థలమునకు.	78—00
	సి. అదనముగా వుండే ప్రతి 2—50 చ. మీ. లేదా అందులోని కొంత భాగానికి.	78—00
8.	వీధులకు అడ్డముగా వ్రేలాడదీసే విద్యుత్ ప్రకాశం లేని ఎడ్వర్‌టైజుమెంట్లు —	
	ఎ 0.929 చ.మీ. వరకు గల స్థలమునకు —	12—00
	బి 0.929 చ. మీ. మించిన మరియు 2—50 చ. మీ. వరకు గల స్థలమునకు —	25—00
	సి. అదనముగా వుండే ప్రతి 2.57 చ. మీ. లేదా అందులోని కొంత భాగమునకు—	25—00

సూచన: ఆయుటం 8 కి పన్ను స్థలానికి అదనముగా వుంటుంది. దానికి కమీషనరు మరియు స్పెషలు ఆఫీసరు నిర్ణయించిన రేట్లకు అనుగుణంగా డబ్బు వసూలు చేయబడును:—

క్రమ నెంబరు.	వివరములు.	సంవత్సరమునకు విధింపబడు పన్ను. (రూపాయలలో)
9.	హోర్డింగుపై ఖాళీవుండే అడ్వర్‌టైజుమెంట్ పేరు లేదా లేదా అద్దెకు అన్న ప్రకటనలో వ్రేలాడదీసిన విద్యుత్ ప్రకాశం లేని అడ్వర్‌టైజుమెంట్లు.	
	(ఎ) 1 చ. మీ. వరకు గల స్థలమునకు—	6—00
	(బి). 1 చ. మీ.మించిన మరియు 2.50 చ. మీ. గల స్థలమునకు —	10—00
	(సి). అదనముగా వుండే ప్రతి 2.50 చ.మీ. గల స్థలమునకు అంతకంటె తక్కువ.	10—00
10.	ప్రతి ఆక్షను నిక్షయానికి సహేతుకమైన స్థలంలో అడ్వర్‌టైజుమెంటుగల రెండు బోర్డులకు ఆక్షను జరిగే ఆవరణలో — కాకుండా స్థానికముగా ప్రధానమైన స్థలములలో ఒక బోర్డ్ గల రెండవదానికి ఒక మున్సిపలు లాంతరు స్తంభానికి అంగర దానికి ఆక్షనర్లకు పర్మినను మున్సిపల్ లాంతరు స్తంభముపై బోర్డును ప్రదర్శించడానికి అద్దెతో కలసి —	108—00
11.	1 ప్రదర్శనకు ప్రింటెడ ఎడ్వర్‌టైజుమెంట్లు మున్నగునవి.	
	ఎ 60.96×91.44 సెం. మీ. మొదటి వందకు	53—00
	(బి) తరువాత వందకు ——	32—00
	(సి) ప్రతి వందకు — ——	24—00

(2) పెన్ల పై జా అడ్వర్‌టైజుమెంటులకు అందుకు తగిన దానాషి రేట్లు వసూలు చేయబడును.

కె. బద్రినారాయణ,
మున్సిపల్ ఆఫీసు, మంచిర్యాల.
కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.

విద్యావంతుల్లో నిరుద్యోగ సమస్య నివారణకు చర్యలు

ప్రస్తుత సంవత్సరంలో ఆరు లక్షలమందికి ఉద్యోగాలు సమకూర్చడానికి పథకం

న్యూఢిల్లీ, జూన్ 15: ప్రస్తుత 1973—74 సంవత్సరకాలంలో దాదాపు ఆరులక్షల మంది విద్యావంతులకు ఉద్యోగావకాశాలను సమకూర్చడం కోసం అనేక పథకాలను రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు రూపొందించారు.

"ఐదు లక్షల మందికి ఉద్యోగాలు సమకూర్చే కార్యక్రమం" క్రింద రూపొందించిన ఈ పథకాలకు ప్లానింగ్ కమిషన్‌లోని ప్రత్యేక ఉపాధికల్పన విభాగం తన ఆమోద ముద్రను వేసింది. ఈ ప్రత్యేక విభాగానికి మంత్రి శ్రీ మోహన్‌ధారియా అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. ఈ పథకాల అమలు విషయమై శ్రీ మోహన్ ధారియా ఇటీవల కేంద్ర అధికారుల బృందంతో పాటు వివిధ రాష్ట్రాలలో రెండు వెలలపాటు పర్యటన జరిపారు.

రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈ ప్రత్యేక విభాగం ఇప్పటికే రు. 93 కోట్లు మంజూరు చేసింది. ఈ కార్యక్రమానికి బడ్జెట్‌లో రు. 100 కోట్లను కేటాయించారు.

స్వయం ఉపాధికల్పన పథకాలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధానలక్ష్యం. ప్రభుత్వ నిధులను కనీస స్థాయిలో మాత్రమే వెచ్చించి, ఆర్థిక సహాయ సంస్థల నిధులను విస్తృతంగా వెచ్చించడం ద్వారా అధికసంఖ్యలో ఉద్యోగావకాశాలను సృష్టించడమే దీని ఆశయం.

ఆర్థిక వ్యవస్థలోని వివిధరంగాలలో తమ తమ వృత్తులను చేపట్టేటట్లు విద్యావంతులైన వ్యక్తులకు ఈ పథకం క్రింద శిక్షణ ఇస్తారు. ఐదవ ప్రణాళిక మొదటి సంవత్సరంలో ఎన్నిక చేసిన కొందరు విద్యావంతులైన యువకులకు ఈ పథకం క్రింద స్టైపండ్ కూడా చెల్లించడం జరుగుతుంది.

లఘుపరిశ్రమల సెన్సస్‌కు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ పథకానికి కూడా ప్లానింగ్ కమిషన్‌లోని ప్రత్యేక విభాగం తన ఆమోద ముద్ర వేసింది. ఈ పథకం క్రింద దేశంలోని అన్ని లఘుపరిశ్రమలకు సంబంధించిన వివరాలను సమగ్రంగా సేకరించడం జరుగుతుంది. ఈ సెన్సస్ కార్యక్రమం వల్ల, డిప్లొమా హోల్డర్లు, గ్రాడ్యుయేట్లతో సహా దాదాపు వాలుగు వేల మందికి ఉపాధి లభిస్తుంది.

ఈ కార్యక్రమం క్రింద, ఏ వ్యక్తినైనా ప్రభుత్వం ఎన్నిక చేసి, శిక్షణ నిచ్చే నిర్దిష్టమైన పనులకు నియమిస్తే, ఆ పదవీకాలం ముగిసిన తర్వాత ఆ వ్యక్తికి రాష్ట్ర ప్రభుత్వంలో ఉద్యోగం తప్పకుండా లభిస్తుంది.

అనేక రాష్ట్రాలు ఇప్పటికే వలంటీర్ సర్వీస్‌కోర్స్ పథకాలను ప్రవేశపెట్టాయి.

గౌరిదేవి పేటలో పబ్లిక్ కాల్ ఆఫీసు ప్రారంభం

భద్రాచలం జూన్ 18: భద్రాచలానికి 25 కిలో మీటర్ల దూరంలో గల గౌరిదేవి పేట గ్రామంలో పబ్లిక్ కాల్ ఆఫీసు (పి.సి.ఒ) కు స్థానిక శాసన సభ్యుడు శ్రీ వట్టం రామచంద్రయ్య ప్రారంభోత్సవం చేశారు. వరంగల్ సబ్ డివిజనల్ ఆఫీసర్ శ్రీ వి. ఎస్. ఎర్. మూర్తి మాట్లాడుతూ భద్రాచలం గిరిజన డివిజన్‌లో ప్రారంభించ బడిన పబ్లిక్ కాల్స్ ఆఫీసులలో యిది అయిదవదని, అనతికాలంలో ట్రంక్ టెలిఫోన్ సౌకర్యాలను విస్తృతపర్చ గలమని చెప్పారు.

గౌరిదేవి పేట సర్పంచ్ శ్రీ పరిమెల మాధవరావు స్వాగతం చెప్పారు.

సన్మానం

స్థానిక యంగ్‌మెన్స్ కల్చరల్ అసోసియేషన్ వారు గత సోమవారం నాడు నాటక రచయిత శ్రీ అడుసుమిల్లి సీతారామమూర్తికి సన్మానం చేశారు. శ్రీ ఐ. వీరభద్రరావు శాలువ బహూకరించారు. శ్రీయుతులు కె మురళి, వి. జయంతాచారి — హరనాథులు మాట్లాడారు. తరువాత సంఘ సభ్యులు నాటిక ప్రదర్శించారు. (సం. వి.)

మానుకోటలో మతాంతర వివాహం

మానుకోట, జూన్ 18: హిందూమతస్థుడైన శ్రీ గుడిపాడ రామకృష్ణకు, క్రైస్తవమతం నుండి శుద్ధిచేయబడిన చి.ల.సౌ. మధురవాణికి జూన్ 17 వ తేదీన స్థానిక ఆర్యసమాజ మందిరంలో వైదిక పద్ధతిన వివాహం జరుపబడింది. వివాహానికి విశ్వహిందూపరిషత్ స్థానికశాఖ అధ్యక్షుడు డాక్టర్ మన్‌మోహనరెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ చౌడవరపు సుందరరామయ్య కార్యదర్శి శ్రీ ఆకుల రంగారావు, స్థానిక ఆర్.డి.ఒ. శ్రీ సి. హెచ్ కొండయ్య, మున్సిఫ్ మేజిస్ట్రేట శ్రీ సత్యనారాయణరెడ్డి, శ్రీ బి. వి. గుప్త, శ్రీ భువనగిరి కనకశేఖరం ప్రభృతులు యితర పెద్ద ప్రముఖులు, ఉపాధ్యాయులు, పౌరులు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

వివాహాలు

రాజమండ్రి, జూన్ 18: ఆంధ్రప్రభ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ విలేఖరి శ్రీ ఆర్. బి. పెండ్యాల కుమార్తె చి: సౌ: కామేశ్వరికి అనపర్తి గ్రామ కాపురస్థులు శ్రీ నాగం వీరభద్రరావు కుమారుడు చి: రామయ్యకు 9వ తేదీన ఇక్కడ వివాహం జరిగింది.

శ్రీ వార్ని కేదారేశ్వరుడు కుమార్తె చి: సౌ: గోకులరాధకు శ్రీ మాడా చిన వీరాజా అధి మానపుత్రుడు చి: వివవీరభద్రరావుకు 9వ తేదీన శ్రీ ఇక్కడ వివాహం జరిగింది.

బికనీర్ డివిజన్‌లో రైళ్లకు ఆటంకం

బికనీర్, జూన్ 18: ఉత్తర రైల్వేలోని బికనీర్ డివిజన్‌లో ఇసుక తుపాను కారణంగా అయిదు సెక్షన్లలోని రైలు పట్టాలు పూర్తిగా ఇసుకతో కప్పివేయబడ్డాయి. ఉత్తర రైల్వేకు చెందిన 50 మంది అధికారులతో సహా సుమారు 500 మంది, పట్టాలపై ఉన్న ఇసుకను తొలగించడానికి రాత్రింబవళ్లు పనిచేస్తున్నారు.

ఇసుక తొలగింపు కార్యక్రమంలో పని చేస్తున్న వారికి ఆహారం, మంచినీరు అంది జేయడానికి ప్రత్యేకఏర్పాట్లు చేశారని ఉత్తర రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ టి. ఎన్. జోషి విలేఖరులకు తెలియ జేశారు.

బికనీర్ — సూరత్‌ఘర్ సెక్షన్‌లో ఉన్న గ్రామ ప్రజలు మంచినీటికోసం రైలు టాంకర్లపై ఆధారపడి ఉన్నారని, వారికోసం బికనీర్, సూరత్‌ఘర్‌ల నుండి రెండు ప్రత్యేక రైళ్ళు మంచినీటి టాంకర్లతో నేటి ఉదయం బయలుదేరాయని ఆయన అన్నారు.

బికనీర్ — భాటిండా సెక్షన్ నేటిరాత్రికి బాగుపడుతుందని, తుపాను తగ్గిన తరువాతనే ఇతర సెక్షన్లు బాగు చేస్తారని శ్రీ జోషి చెప్పారు.

బికనీర్ డివిజన్‌లో ఇప్పటికీ గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఇసుక తుపాను వస్తున్నట్లు తెలుస్తున్నది.

శాతవాహన కళాశాల వార్షికోత్సవం

విజయవాడ, జూన్ 18: విద్యార్థులు విద్యతోపాటు ఆటపాటలయందు శ్రద్ధ చూపాలని నిన్న సాయంత్రం ఇక్కడ శాతవాహనకళాశాల పంచాయితీ వార్షికోత్సవం సందర్భంగా పలువురు ప్రముఖులు పిలుపు నిచ్చారు.

ఏలూరు సి.ఆర్.ఆర్. అండ్ వై. ఆర్. ఎస్. కళాశాల ప్రిన్సిపల్ శ్రీ పి. జగదీశ్వరరావు అధ్యక్షత వహిస్తూ, దేశం ఎందులో వెనుకబడినా ఫరవాలేదని, క్రీడలయందు వెనుక బడటం ఎంతమాత్రం సమంజసం కాదని అన్నారు.

సినీ నటుడు శ్రీ అల్లు రామలింగయ్య మాట్లాడుతూ, తొలుత ఆంధ్రోద్యమంలో అసమాన ధైర్య సాహసాలు ప్రదర్శించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు విద్యార్జన చేసిన తరువాతనే రాజకీయాలు, తదితర విషయాలు చూసుకోవాలని, వారు నమ్మకంగా చేసినట్లయితే ముందు ప్రజల సానుభూతిని పొందాలని అన్నారు. తర్వాత ఆయన వాయుదు బాల —నారాయణమ్మ జానపదగేయం పాడారు. ఏ కేక వేశారు.

మాంటిసోరి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి వి. కోటేశ్వరమ్మ విద్యార్థులు క్రమశిక్షణ, సంఘసేవాదృష్టి అలవరచుకోవాలని సూచించారు. లలితకళలను నేర్చుకుని వాటిలో ప్రావీణ్యత సంపాదించవలసినదిగా ఆమె సలహా యిచ్చారు. వివిధ వైజ్ఞానిక సాంస్కృతిక కార్యకలాపాలలో ప్రతిభ చూపినవారికి ఆమె బహుమతులు పంచారు.

తొలుత పంచాయతీ ఉపాధ్యక్షుడు శ్రీ సి. విజయరాఘవాచార్యు స్వాగతం పలికారు. కళాశాల విద్యార్థిసంఘ అధ్యక్షుడు శ్రీ వై. వి. రమణరావు కార్యదర్శి శ్రీ కైలాసరావు సభలో పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ శ్రీ జి. ప్రజాపతిరావు నివేదిక సమర్పిస్తూ కళాశాలలో విద్యార్థుల సంఖ్య గత ఏడాది 450 నుండి ఈ ఏడాది 1000 మందికి పెరిగినదని పదుసులో విద్యార్థులు ప్రతిభలు చూపుతున్నారని అన్నారు. నైపుణ్యం పెద్ద కళాశాలకు భవనాలు తయారవుతున్నవని తెలిపారు.

అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.

విశాఖలో ఇండ్లకొరత నివారణకు ప్రయత్నాలు

బొంబాయి మొదలైన ప్రాంతాల రియల్ఎస్టేట్ యజమానులకు జిల్లాఅధికార్ల ఆహ్వానం

విశాఖపట్నం, జూన్ 18: బొంబాయి, ఇతర ప్రాంతాలలోని రియల్ ఎస్టేట్ యజమానులు విశాఖపట్నం వచ్చి ఇండ్లనునిర్మించడం ద్వారా ఇక్కడి ఇండ్ల కొరతను నివారించవలసినదిగా జిల్లా అధికారులు ఆహ్వానించారని టవున్‌ప్లానింగ్ ట్రస్టు ప్రతినిధి ఒకరు తెలియ జేశారు.

ఇక్కడ ఇండ్ల కొరత విపరీతంగా వుంది. ఇండ్ల యజమానులు ఇష్ట వచ్చినట్లు అద్దెలు అడుగుతున్నారు.

టవున్‌ప్లానింగ్‌ట్రస్టు ధర్మకర్తల మండలి కాలం గత సంవత్సరం ముగిసింది. కలెక్టరు ట్రస్టు నిర్వహణను స్వీకరించి ఇండ్లస్థలాలకు డెవలపింగ్‌తో పున్న దరఖాస్తులను పరిష్కరించారు.

ట్రస్టు 263 ప్లాట్లను భూమిని సేకరించింది. అందులో 140 ప్లాట్లను ఇంకా మిగిలి వుంది. ఆ స్థలంలో ఎక్కువ రకం, తక్కువ రకం ఆదాయం వచ్చే వర్గాలకూ, బలహీనవర్గాలకు అనేక అంతస్తులు గల భవనాలను నిర్మించాలని ప్రతిపాదించారు.

ట్రస్టు 1,314 స్థలాలను కేటాయించింది. ఇతే 302 ఇండ్ల స్థలాలలో మాత్రమే నిర్మాణం ప్రారంభం అయింది.

న్యూఢిల్లీ, జూన్ 18: కార్మికశాఖ మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి జెనీవాలో అంతర్జాతీయ కార్మిక సంస్థ వార్షిక సమావేశంలో పాల్గొని తరువాత నేడు ఇక్కడికి తిరిగి వచ్చారు.

పాక్ విదేశాంగమంత్రి లేఖకు స్వరణ్‌సింగ్ సమాధానం

న్యూఢిల్లీ, జూన్ 18: పాకిస్థాన్ విదేశాంగ మంత్రి గతనెల 16 న వ్రాసిన లేఖకు విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ జవాబు పంపినట్లు తెలుస్తున్నది.

అయితే శ్రీ సింగ్ పంపిన సమాధానంలోని వివరాలు తెలియరావు కాని భారత — బాంగ్లాదేశ్ ఉమ్మడి ప్రకటనలోని ప్రతిపాదనలు సిద్ధాంతాన్ని పాకిస్థాన్ ఆమోదించినట్లయితే అధికారుల స్థాయిలో చర్చలకు భారతదేశం సిద్ధంగా వున్నదన్న ఇదివరకటి శ్రీ సింగ్ తన సమాధానంలో పునరుద్ఘాటించినట్లు తెలుస్తున్నది.

చేపలవలలో చిక్కుపడిన జలాంతర్గామి

వెస్ట్ ఫ్లాండా జూన్ 18: అంట్లాంటిక్ మహాసముద్రంలో సగటురంగు ఓ షియంతో పరిశోధన జరుపు తీస్తున్న ఒక జలాంతర్గాము చేపలు పట్టే ఒక వలలో చిక్కుకుపోయింది. గాలి సరఫరా పరిమితంగా ఉండటంతో ఉన్నవారికి రక్షించడానికి నావికాదళం ఆ ప్రాంతానికి వెళ్లారు.

అమలు జరుగుతున్న పథకాలవల్ల వెంటనే సత్ఫలితాల సాధన

అయిదవ ప్రణాళికలో ప్రాధాన్యమిచ్చే సూచన

న్యూఢిల్లీ, జూన్ 18: అయిదవ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఇంతవరకు అమలు జరిపిన వివిధ ప్రణాళికలు, పథకాలవల్ల సత్ఫలితాల సాధనకు, వీలయినచోట్ల విస్తరణకు అధిక ప్రాధాన్యం యివ్వనున్నది. అందుచేత ప్రణాళికను రెండు భాగాలుగా విభజించవచ్చు. మొదటి భాగంక్రింద ఇంతవరకు అమలు జరిగిన పథకాల సత్ఫలితాలకు ప్రాధాన్యం యిస్తారు. తరువాత నూతన పథకాలను రూపొందిస్తారు.

అయిదవ ప్రణాళిక లక్ష్యాలను సాధించడానికి ప్లానింగ్ కమిషన్ అనుసరిస్తున్న పద్ధతి యిది. ఆర్థిక వ్యవస్థలో ఏర్పడిన ఒడుదుడుకులను అధిగమించి పరిమితంగా ఉన్న ఆర్థిక వనరులను అవసరంగా అన్ని పథకాల కోసం వినియోగించకుండా కొన్ని పథకాల మీద కేంద్రీకృతం చేయాలన్నది ప్లానింగ్ కమిషన్ నిపుణుల ఆలోచన. వివిధ పథకాలకు కేటాయించిన పెట్టుబడులమీద సాధ్యమయినంత త్వరలో ఫలితాలను సాధించాలన్నదే ప్లానింగ్ కమిషన్ ఆశయం.

ప్రస్తుతం సగంవరకు పూర్తి అయి మధ్యలోనే నిలిచిపోయిన పథకాలు పూర్తి చేయడంవల్ల అదనంగా ఆర్థిక వనరులను సమీకరించడానికి అవకాశం ఉంటుంది.

ప్లానింగ్ కమిషన్ నూతన విధానంవల్ల ప్రణాళిక లక్ష్యాలకు భంగం ఏమీ ఉండదు. ఇంతవరకు అమలు జరిపిన వివిధ పథకాల పూర్తి ఉత్పాదక శక్తి వినియోగించబడలేదన్నది అందరకూ తెలిసిన విషయం. ఈ వివిధ రంగాలకు అవకాశం ఉండరాదని భవిష్యత్తులో ఈ లోపాలు సవరించాలన్నది ప్లానింగ్ కమిషన్ ఆశయం.

ఆర్థిక వనరుల సమీకరణపై నియమించిన ఉపసంఘం తన నివేదికను ఈ నెలాఖరునాటికి సమర్పిస్తుంది. ప్రభుత్వరంగంలో పెట్టుబడులు లక్ష్యాన్ని కొంచం ఎక్కువ స్థాయికి సవరించవచ్చు. 32 వేల కోట్ల రూపాయల వరకు ప్రభుత్వ రంగంలో పెట్టుబడి పెట్టాలన్నది ప్రణాళిక ముసాయిదా పత్రంలో ఉన్నది. బహుశా ఈ లక్ష్యాన్ని పెంచవచ్చు.

ప్రణాళిక కాలంలో ఆహార పదార్థాలు ఇతర నిత్యావసర సరుకుల ధరలు స్థిరంగా ఉండునట్లు చూడాలన్నది ప్లానింగ్ కమిషన్ ఆశయం. ధరల పెరుగుదలవల్ల వేతనాలను సవరించడం అనివార్యం అవుతుంది. అప్పుడు సరకుల ధరలు, వేతనాల స్థాయి పెంచక తప్పదు.

వివిధ రాష్ట్రాల ప్రణాళికలను కూడా తాత్కాలిక ప్రాతిపదికపై రూపొందించడం పూర్తి అయింది. ఆరవ ఫైనాన్సు కమిషన్ నివేదిక అందిన తరువాత రాష్ట్రాలకు కేంద్రం సహాయం పరిమితి నిర్ణయం అవుతుంది కాబట్టి రాష్ట్ర ప్రణాళికల స్వరూపం నిర్ణయం కూడా పూర్తి అవుతుంది.



దీని 3 విశిష్ట లక్షణాలు:
1. ఇది చిక్కగాలేనందువల్ల సరిసమానంగా వ్యాపిస్తుంది. కనుక దృఢంగా అతుకుతుంది.
2. ఇది బాగా వ్యాపిస్తుంది, త్వరగా గట్టి పడుతుంది. కనుక కాలం ఎంతో ఆదా అవుతుంది.
3. ఏ నిశ్చితమైన జాగాకైనా సరే అతికేందుకు ఇతర గోదు పదార్థాలకన్నా మొవికాల్ ఎంతో తక్కువగా అవసరమవుతుంది. దీనిలో నీరు కలిపే పనిలేనందువలన దృఢంగా అతుకుతుంది.

మొవికాల్ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఫార్బ్‌వెర్క్ హెక్స్ట్ ఏజి., పశ్చిమ జర్మనీవారిచే పరీక్షించబడి, ఆమోదించబడినది. ఇకముందు అతికే పదార్థం కావాలంటే మొవికాల్ కావాలనే అడగండి!
¼, ½, 1, 5, 25, 50, 100 మరియు 200 కిలోల ప్యాకింగులలో లభిస్తుంది.
మొవికాల్ నిశ్చయముగా అతుకుతుంది!



®మొవికాల్

మొవికాల్ తయారుచేయువారు: హెక్స్ట్ డైస్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ రమన్ హౌస్, బాక్‌బే రిక్లమేషన్, బొంబాయి-400 020
బ్రాంచీలు: అహమ్మదాబాద్ బొంబాయి • కలకత్తా • ఢిల్లీ • మద్రాసు
● మొవికాల్ ఫార్బ్‌వెర్క్ హెక్స్ట్ ఏజి., పశ్చిమ జర్మనీవారి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్.
● రిజిస్టర్డ్ యూసర్స్: హెక్స్ట్ డైస్ అండ్ కెమికల్స్ లిమిటెడ్

హెక్స్ట్ — ప్రగతి పథంలో ఎల్లప్పుడూ ఒక అడుగు ముందే

AIYARS-HDC

పొలాలు ఎండిపోతున్నాయా?

అనావృష్టి కారణంగా మీ నూతిలో నీటి మట్టం త్వరగా దిగిపోతుంది.

అయినా విచార పడనక్కర్లేదు

మీ నూతిపైన వాస్ప్ డీప్‌వెల్ ఎజక్టర్ పంపుని అమర్చండి, అది నీటిని 57 మీటర్ల లోతునుంచి భూమిపై 50 మీటర్లు ఎత్తు వరకు తోడగలదు. విద్యుత్ శక్తి లేని చోట, డీజిల్ యింజనుచే నడప వచ్చును. ఎన్నిక చేయుటలో, అమర్చుటలో, మరియు అది సరిగా నడచుటకు మా నిపుణుల సహాయం మీకు లభించును.

వాస్ప్ పంపులు అన్ని అవసరములకు

Wasp® PUMPS FOR EVERY PURPOSE
FORMERLY 'MYERS'



నిరాశపడకండి...

నీరు పుష్కలంగా లభించుటకు, వాస్ప్ ఎజక్టర్ పంపుని, దిగుడు బావి, ట్యూబ్‌వెల్, అండర్‌గ్రౌండ్ టాంక్, నదీ, లేక చెరువులకు అమర్చండి.

యీ రోజే మమ్మల్ని కలుసుకోండి:
వాటర్ సప్లయ్ స్పెషలిస్ట్ ప్రై. లి.
పోస్టు బాక్సు నెం. 1514, 7-2-200/1, హుస్సేనుమిల్లి రోడ్, సికింద్రాబాద్ ఎ. పి. 500003.

విద్యార్థుల అభిలాషను బట్టి బోధనా పద్ధతిలో మార్పులు అవసరం

డాక్టర్ భాస్కరరెడ్డి సూచన

కర్నూలు, జూన్ 18: డాక్టర్లు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు తమ తమ రంగాలలో చెందుతున్న అభివృద్ధిని గమనిస్తూ వుండాలని కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. భాస్కరరెడ్డి జూన్ 15 న కర్నూలు ప్రభుత్వ ట్రెయినింగు కళాశాల దినోత్సవాల సభలో మాట్లాడుతూ చెప్పారు. త్వరితగతిని మారుతున్న సమాజాన్ని, విద్యార్థుల పరిసర వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులు శాస్త్రీయంగా బోధనా పద్ధతిని మార్చుకోవాలని శ్రీ భాస్కరరెడ్డి చెప్పారు.

బోధనా పద్ధతి విద్యార్థి విద్యాభ్యాసానికి అనువుగా, ప్రోత్సాహ వర్ధకంగా వుండి, అతను పై చదువులు స్వయంగా చదువుకోడానికి శక్తినిచ్చేదిగా వుండాలని ఆయన అన్నారు. కళాశాలల్లో నుంచి గ్రంథాలయాలుండాలని, ఉపాధ్యాయ శిక్షణ పొందేవారు ప్రతిరోజూ ఒక గంట కనీసం గ్రంథాలయంలో గడపాలని, దీనివల్ల పఠనాసక్తి, పరిశోధనాభిరుచి కలుగుతాయని ఆయన అన్నారు.

ట్రెయినింగు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. కృష్ణమూర్తి స్వాగతం చెప్పారు. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. చిన్నప్పరెడ్డి నివేదిక సమర్పించారు. శ్రీమతి శారదా భాస్కరరెడ్డి బహుమతులు పంచిపెట్టారు. సంయుక్త కార్యదర్శి శ్రీ సి. జయకుమార్ వందన సమర్పణ చేశారు. (మ. వి.)

అరాచకం సృష్టించడానికి జనసంఘం పన్నాగం

కాంగ్రెసు అధ్యక్షుడు ఎస్. డి. శర్మ విమర్శ

భోపాల్, జూన్ 18: దేశంలో "అశాంతిని" సృష్టించడానికి జనసంఘం, మరికొన్ని ఇతర రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నట్లు కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ ఆరోపించారు.

నిన్న ఇక్కడ భోపాల్ డివిజన్ కాంగ్రెసు కార్యకర్తల రాజకీయ మహాసభను డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ ప్రారంభిస్తూ, "అన్ని మతతత్వపార్టీల దృక్పథం—అది జనసంఘం అయినా, లేదా హిందూ మహాసభ అయినా, లేదా ముస్లింలీగ్ అయినా ఒక్కటే. వింతగా [illegible] ఏమంటే, దేశంలోని కొన్ని ప్రాంతాలలో ముస్లింలీగ్‌ను పునరుద్ధరించడానికి జనసంఘం తీవ్రంగా కృషిచేయడం" అని అన్నారు.

ఉత్తర ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలో ఇటీవల జరిగిన "అల్లర్లకు" పూర్తి బాధ్యత జనసంఘందేనని కాంగ్రెసు అధ్యక్షుడు ఆరోపించారు.

"ఉత్తర ప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ, ప్రజలలో ఉద్రిక్తతలను సృష్టించడానికి జనసంఘం తన కార్యకలాపాలను ప్రారంభించుతున్నది(?). విద్యాసంస్థలలో అల్లర్లను ప్రజ్వరిల్లచేయడం, రైలు రవాణాకు అంతరాయం కలిగించడం మున్నగు చర్యల ద్వారా దేశంలో అరాచక పరిస్థితులను సృష్టించడానికి జనసంఘం కృషిచేస్తున్నది" అని శ్రీ శంకర్‌దయాళ్ శర్మ విమర్శించారు.

ప్రస్తుత ఆహార కొరతవిషయమై ప్రస్తావించి, "అక్రమ నిల్వదారులను, అక్రమలాభార్జనపరులను కఠినంగా శిక్షించాలి" అని ఆయన సూచించారు.

అక్రమ నిల్వదారుల దుకాణాల వద్ద, గృహాల వద్ద పికెటింగ్ జరపవలసిందిగా పార్టీ సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

'మారుతి కారు ప్రాజెక్టు వ్యవహారంపై ఏర్పడిన వివాదంగురించి ప్రస్తావించి, "ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీపై, ఈ సమస్యపై చేస్తున్న విమర్శలన్నీ అర్థరహితమైనవి. ప్రధానిపై చేస్తున్న ఆరోపణలన్నీ పూర్తిగా నిరాధారమైనవి. మారుతికారు ప్రాజెక్టుకు స్థలం ఇవ్వడానికి హర్యానా ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తంచేస్తే దానిలో తప్పు ఏమున్నది?" అని డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ సూటిగా ప్రశ్నించారు.

పరిశ్రమలకు అవసరమైన సౌకర్యాలను సమకూర్చడమే హర్యానా ప్రభుత్వ విధానమని ఆయన స్పష్టం చేశారు.

భూమి తనఖా బ్యాంకుల సందర్శన

సహకార సంఘాల రిజిస్ట్రారుచే

విజయవాడ, జూన్ 18: సహకార సంఘాల రిజిస్ట్రారు శ్రీ కె.ఎం. అహ్మద్ ఆంధ్రప్రదేశ్ కేంద్ర సహకార భూమి తనఖాబ్యాంకు మేనేజింగ్ డైరెక్టరు శ్రీ అబ్దుల్ కరీంఖాన్‌తో పాటు 13న గన్నవరం సహకార భూమితనఖా బ్యాంకును సందర్శించి బ్యాంకు పనిచేస్తున్న విధానాన్ని పరిశీలించారు. రైతుల దీర్ఘకాలపు ఋణాల అవసరాలను గమనించి వాటిని వెంటనే మంజూరు చేసేందుకు చర్య గైకొనవలసినదిగా రిజిస్ట్రారు సలహా యిచ్చారు. చిన్న మధ్యతరగతి రైతుల అవసరాల కనుగుణంగా వివిధరకాల ఋణాలను మంజూరు చేయవలసిన ఆవశ్యకతను గూర్చికూడా ఆయన వివరించారు. విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర భూమితనఖా బ్యాంకు బ్రాంచి కార్యాలయాన్నికూడా సందర్శించారు.

ఈ బ్రాంచిక్రింద కృష్ణా గుంటూరు జిల్లాలలో 23 ప్రాథమిక సహకార సంఘాలున్నవి. 1725 దరఖాస్తు ఫారములను పరిశీలించి బ్రాంచి రు 35.35 లక్షలను ఋణాలుగా మంజూరు చేసింది. బ్రాంచి క్రిందనున్న 23 బ్యాంకులు ఋణాలుగాయిచ్చిన రు 350 లక్షలను వసూలు చేయవలసియున్నది.

చోరీచేసిన ఇరువురికి కఠినఖైదు శిక్షలు

విజయవాడ, జూన్ 18: మార్గదర్శి చిట్‌ఫండ్ కంపెనీ డైరెక్టరు శ్రీ ఎం. అప్పారావు ఇంటిలోని ఇనుప బీరువా నుండి రు. 6800లు దొంగిలించినందుకు పెనమలూరుకు చెందిన వంటవాడు డి. నాగేశ్వరరావుకు మూడవ అడిషనల్ జ్యుడిషియల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు శ్రీ ఎం. రామచంద్రారెడ్డి నిన్న ఏడాది కఠిన ఖైదు శిక్ష విధించారు. విజయవాడవన్‌టౌన్ పోలీసు స్టేషన్ డిటెక్టివ్ సబిన్‌స్పెక్టర్ శ్రీ ఎం.సుబ్బారావు, క్రైమ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. కృష్ణమూర్తి పర్యవేక్షణలో ఈ కేసులో దర్యాప్తు జరిపి నేరస్తుని అరెస్టు చేశారు.

రు 250 లు ఖరీదైన సైకిల్ దొంగిలించినందుకు గుంటూరుకు చెందిన వి. వేణుగోపాలరావుకు ఆరుమాసాలకఠినఖైదు శిక్షను రైల్వే మేజిస్ట్రేటు శ్రీ ఖరీఫుల్లాహ్మద్ విధించారు. 2వ టవున్ డి.ఎస్. ఐ. శ్రీ షేక్ మహమ్మద్ మహబూబ్ ఈ కేసులో దర్యాప్తు చేశారు.

ఇండియా, యుగోస్లావియాల ఆర్థిక సంబంధాలలో కొత్త మలుపు

సన్నిహిత సహకారానికి ఉభయదేశాల అంగీకారం

బెల్‌గ్రేడ్ జూన్ 18: ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి యుగోస్లావియా పర్యటనవలన ఇండియా యుగోస్లావియాల మధ్య మరింత సహకారం పెంపొంది ఉభయ దేశాల ఆర్థిక సంబంధాలు కొత్త మలుపు తిరగనున్నవి.

ఈ రెండు దేశాల ప్రతినిధి వర్గాలు మొన్నరాత్రి జరిపిన చర్చలలో పరస్పర వాణిజ్య సంబంధాలగురించి విస్తృత స్థాయిలో సంప్రదింపులు జరిపినట్లు విశ్వసనీయ వర్గాలవారు తెలిపారు.

ఈ చర్చలలో భారత ప్రతినిధి వర్గానికి ప్రధాని కార్యదర్శి శ్రీ డి. పి. ధార్ యుగోస్లావియా ప్రతినిధి వర్గానికి ఆ దేశపు ఉపప్రధాని నాయకత్వం వహించారు.

విస్తృత స్థాయిలో పరిశ్రమ వాణిజ్యాలను అనుమతించడానికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని రెండుదేశాల ప్రతినిధివర్గాలు సూత్రప్రాయంగా అంగీకరించాయి.

వాణిజ్య సంబంధాల అభివృద్ధికి ఇండియా నుంచి కొన్ని వస్తువుల దిగుమతికి యుగోస్లావియా అంగీకరించినట్లు ఈ వర్గాలవారు తెలిపారు.

ముగ్గురు నక్సలైట్ల అరెస్టు

కృష్ణానగర్, జూన్ 18: చాలాకాలంగా అధికారుల కన్నుగప్పి తిరుగుతున్న ముగ్గురు నక్సలైటులను నాదియా జిల్లాలోని [illegible] గ్రామ ప్రజలు నిర్బంధించి పోలీసులకు స్వాధీనంచేశారు. ఒక రైఫిలును కూడా గ్రామీణులు స్వాధీనపరచుకొన్నారు.

వటూరులో బాల్వాడీ పాఠశాల భవనం

ఏలూరు, జూన్ 18: పశ్చిమ గోదావరి జిల్లాలో ఏది(?) గ్రామాలకు పరిరక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని ఏర్పాటు చేయగలమని జూన్ 14 న వటూరు గ్రామంలో కటారి సూర్యనారాయణరాజు స్మారక బాల్వాడీ పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్ చెప్పారు. ప్రతి గ్రామానికి ఈ పథకం రు. 50 వేలతో నిర్మించ బడుతుందని ఆయన అన్నారు. శ్రీ గన్నమని సత్యనారాయణమూర్తి (ఎం.ఎల్.ఎ.) వివిధ సంక్షేమ కార్యక్రమాలను చేపట్ట వలసిన ఆవశ్యకతను వివరించారు. శ్రీ [illegible] మృత్యుంజయరావు ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించారు. (మ. వి.)

శ్రీమతి జి. రత్నమ్మ మృతికి సంతాపం

నిడుబ్రోలు, జూన్ 15: చేబ్రోలు వాస్తవ్యురాలు, స్వాతంత్ర్యసమరంలో పాల్గొన్న వృద్ధ మహిళ శ్రీమతి జి. రత్నమ్మ (8?) జూన్ 5 వ తేదీన మృతి చెందారు.

వీరి మృతికి ప్రొఫెసర్ ఎన్. జి. రంగా సంతాపం ప్రకటిస్తూ శ్రీమతి రత్నమ్మ సత్యాగ్రహంలో పాల్గొని అనేకసార్లు జైలుకు వెళ్లారని, ఆమె నిర్మాణాత్మక కార్యకర్తగా ప్రముఖ పాత్ర వహించారని, కృష్ణా, గుంటూరు జిల్లాలలో ఆమె సాంఘిక సేవ చేశారని అన్నారు.

న్యూఢిల్లీ, జూన్ 18: పాకిస్తాన్ వాయువ్య రాష్ట్ర శాసనసభకు స్పీకరుగా పీపుల్స్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ హసన్‌ఖాన్ ఎన్నికయ్యారు. నేషనల్ అవామీపార్టీ అభ్యర్థి జహాంగీర్ ఎన్నికలలో ఓడిపోయారు.

అపూర్వమైన పాప్యులారిటీ పోటీ

సహాయానికి నమూనా మొత్తం 50 — ఎంట్రీఫీలేదు. వీరూ బహుమతి పొందగలరు.

9	12	15	14
16	13	0	11
18	19	8	5
7	6	17	20

మొదటి బహుమతి: ఒక ట్రాన్సిస్టరు లేక ఆల్విన్ రిఫ్రిజిరేటర్. 2 వ బహుమతి : ఒక టేప్ రికార్డర్ లేక ఆటోమేటిక్ కెమెరా లేక రేడియో గ్రాం,

మూడవబహుమతి: సగంధరకు 100 టోమో జపనీస్ మోడల్ 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్లు ఖరీదు రు. 275 — ప్రతి కుటుంబానికి యీ విజ్ఞానవిత కానుక.

6 (ఆరు) నుంచి 21 (ఇరవై ఒకటి) వరకు గల అంకెలను నిలువుగా అడ్డముగా, అయిమూలగా, ఎటుకూడినా మొత్తం 54 (యాభై నాలుగు) వచ్చునట్లు ఒక అంకెను ఒకసారి ఉపయోగించి పై ఖాళీ గడులను పూరించవలయును.

ఎంట్రెన్సు ఫీజు: ఎంట్రీ ఫీజు లేదు. ఇది ప్రజాదరణ పోటీ మాత్రమే.

ఆఖరి పోస్టింగ్ తేదీ 6—7—73. ఫలితం తేదీ: 8—7—73

సహాయముకొరకు 70 మొత్తం గల నమూనా 10నుండి25 వరకు అంకెలతో

పోటీ నిబంధనలు: 1. ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది. మరియు చట్టబద్ధముగా న్యాయమైనది. ఈపోటీ విషయంలో ఒక ముఖ్యమైన షరతు. 2. ఎంట్రీలు రైటు సొల్యూషన్ అఫీషియల్ సీలు సొల్యూషన్‌తో సరిపోల్చి ఖచ్చితంగా చూడబడును. 3. నగదుగా బహుమతి ఇవ్వబడదు. 4. మొదటి బహుమతి 1 అఫీషియల్ సొల్యూషన్‌తో సక్రమముగా వున్నట్లు కనుగొనబడినదానికి ఇవ్వబడును. 5. రెండవ బహుమతి 1 పైన అర్హముగా వున్న మూడు ఏరుపలలో సమంగా వున్నదానికి ఇవ్వబడు. 6. మూడవ బహుమతి (100) నా అఫీషియల్ సొల్యూషన్‌తో ఏదరుసతోనైన, ఎక్కడైనా సమానంగా వున్నదానికి ఇవ్వబడును. 7. గెలుపొందినవారు సదరు బహుమతులు పొందుటకు: పోస్టేజి, ప్యాకింగ్, లైసెన్సుఫీజు, చెల్లించవలయును. 8 ఫలితములు పొందుటకు 40పైసలపోస్టలు స్టాంపులుపంపాలి. 9. కటింగ్ లేక నిబంధనల కాపీ భవిష్యత్తులో ఉపయోగార్థము ఉంచుకొండి.

PARKER AGENCIES (APV-54), Post Box No. 1279, Delhi-6.

స్క్రీన్ చదవండి
సుప్రసిద్ధమైన ఫిలిం వారపత్రిక

ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక
చదవండి

చిట్ టెండరు నోటీసు

1. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానము యాదగిరిగుట్ట గారిచే పి.డబ్ల్యు.డి., ఆర్. అండ్ బి, లేక పిటిసారుదల(?) శాఖలో నమోదు చేయబడిన "ఎ" క్లాసుకు చెందిన కంట్రాక్టరుల నుండి యీ క్రింది పనులకు [illegible] ఫారములపై సీలు వేసిన టెండర్లు తేదీ 12—7—73 పగలు గం. 3 వరకు కోరబడుచున్నవి.

2. టెండరుల వెంట రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ లేక సంబంధించినశాఖలలో నిర్వహించిన పనులయొక్క సర్టిఫికెట్ కాపి జతపరచవలయును.

3. టెండరుదారులు వారిరేట్లను అంకెలలోను, అక్షరములలోను మరియు ప్రతి పనికి అగు మొత్తమును వ్రాయవలయును.

4. ఆదాయం పన్నుకు సంబంధించిన clearance సర్టిఫికెటు, సంబంధించిన ఆదాయం పన్ను అధికారులనుండి పొంది టెండరు వెంట జతపరచవలయును.

5. టెండర్లు తేది. 12—7—73 సా. 5 గం.లకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ద్వారా గాని వారి ప్రతినిధి ద్వారా గాని టెండరుదార్లులేక వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

6. ప్రతి టెండరువెంట ఆయా పనుల కొరకు వాటి ఎదుటసూచించిన ధరావతు (E.M.D. డబ్బు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానము ధనాగారములో ' Works Deposit ' అను పద్దు క్రింద జమ చేయించి అట్టి చలాన్ జతపరచవలయును.

7. టెండరు ఫారములు కావలసినవారు తేదీ 2—7—73నుండి 10—7—73 వరకు కార్యాలయము పనిచేయు వేళలలో దరకాస్తువెంట టెండరు ఖరీదు దేవస్థానము ఖజానాలో Works Deposit ' అను పద్దు క్రింద జమకట్టిన చలాన్ జతపరిచి దేవస్థానము సివిల్ సెక్షన్ నుండి పొందవచ్చును.

8. ఈ క్రింద సంతకము చేసినవారుయేదేని లేక అన్ని టెండర్లను యేకారణములు తెలుపకయే తిరస్కరించు అధికారము కలిగియుందురు.

9. వివరమైన టెండర్ నోటీసు దేవస్థానము నోటీసుబోర్డుపైన అంటించబడి కలదు మరియు యిట్టిది దేవస్థానము సివిల్ సెక్షనులో కార్యాలయము పనిచేయు వేళలందు చూడవచ్చును.

క్రమ సంఖ్య	పని పేరు	అగ్రిమెంటు	కంట్రాక్టు పని విలువ రు.	టెండరు షెడ్యూలు ధర రు.	ధరావతు చేయవలసిన మొత్తం రు.	పని పూర్తి చేయుటకు గడువు
1	శ్రీ లక్ష్మీ నరసింహస్వామి యాదగిరిగుట్ట ఆలయ పునరుద్ధరణ సివిల్ పని దేవాలయ విస్తరణ	ఎల్. ఎస్.	1,24,050—	25—	3100—	9 నెలలు

యాదగిరి గుట్ట
తేది 10—6—1973.

కె. వి. దేశాయి,
కార్యనిర్వహణాధికారి
శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానము,
యాదగిరి గుట్ట తా భువనగిరి జి. నల్లగొండ, ఆం. ప్ర.

బాపట్ల అగ్ని బాధితులకు రు. 50,700 ల సహాయం

రెవిన్యూ అధికార్ల పంపిణీ : స్థానిక ప్రజలచే భోజన సౌకర్యం ఏర్పాటు

బాపట్ల, జూన్ 18 : బాపట్లలో యిటీవల జరిగిన అగ్నిప్రమాద ప్రాంతాలను జిల్లా కలెక్టర్ శ్రీ కె. జయభారత రెడ్డి సందర్శించి, అగ్నిబాధితుల భోజన, వసతి, సహాయ కార్యక్రమాల ఏర్పాట్ల గురించి అధికారులతోనూ, అనధికారులతోనూ చర్చించారు.

అగ్ని ప్రమాదం జరిగిన మొదటిరోజున (జూన్ 14 న) స్థానిక ప్రజలు, ప్రభుత్వాధికారులు దాదాపు 2 వేలమంది అగ్నిబాధితులకు, జూన్ 15 న 8 వేలమంది బాధితులకు భోజన సౌకర్యం కల్పించారు. అనాటినుండి 17 వరకు అగ్నిబాధితులకు భోజన సౌకర్యాన్ని కల్పించారు.

జిల్లెళ్లమూడి 'అమ్మ' ఉదారం

బాపట్లలో జరిగిన అగ్ని ప్రమాదాలలో ఘోరంగా నష్టపడిన బాధితులకు జూన్ 17, 18 వ తేదీలలో మాతృశ్రీ జిల్లెళ్లమూడి 'అమ్మ' భోజన సదుపాయాన్ని కల్పించారు.

ప్రభుత్వ సహాయం

తహశీల్దారు శ్రీ కె. సూర్యనారాయణ, డిప్యూటీ తహశీల్దారు శ్రీ ఎస్. వెంకటేశ్వరరావుల పర్యవేక్షణలో రెవిన్యూ అధికారులు 680 అగ్ని బాధిత కుటుంబాలకు రు. 50,700 లను పంచిపెట్టారు.

అగ్ని బాధితులకు మరింత సహాయం అందచేయడానికి స్థానిక ప్రజలతోను అధికారులతోనూ ఒక కమిటీని ఏర్పాటు చేయవలసిందిగా కలెక్టర్, తహశీల్దారుని కోరారు. బాధితులకు వస్త్రాలు పంచిపెట్టడానికి కావలసిన నిధులను ప్రధాన మంత్రి సహాయనిధినుండి కోరవలసిందిగా తహశీల్దారు, కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. (మ. వి.)

శ్రీ థామస్‌చే బాపట్ల అగ్నిప్రమాద ప్రాంతాల సందర్శన

బాపట్ల జూన్ 18: గుంటూరు జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎం. వి. థామస్ తెనాలి డి. ఎస్. పి. శ్రీ పి. సత్యనారాయణతో కలిసి అగ్నిప్రమాదం సంభవించిన ప్రాంతాలను నిన్నరాత్రి సందర్శించారు.

స్థానిక వ్యవసాయ కళాశాలకు చెందిన 100 మంది విద్యార్థులు మంటలను అదుపులోనికి తేవడానికి నిన్నరాత్రి అంతా ఎంతో సహకరించారు.

పోలీసు ఇన్స్‌పెక్టరు శ్రీ కె.సోమశేఖరరావు సబ్ ఇన్స్‌పెక్టరు శ్రీ ఆర్. సూర్యనారాయణ అగ్నిప్రమాద ప్రాంతాలను సందర్శించారు. తెనాలి గుంటూరు విజయవాడ చీరాల నుండి వచ్చిన అగ్నిమాపక యంత్రాలు నిన్న మధ్యాహ్నానికి మంటలను పూర్తిగా అదుపులోనికి తెచ్చాయి. (మ. వి)

రైల్వే టాంకర్లు లేక డీజిల్ ఆయిల్ కొరత

రోడ్డు రవాణా యావత్తు నిలిచిపోయే ప్రమాదం

విజయవాడ, జూన్ 17: రైల్వే టాంకరుల కొరత ఏర్పడినందున డీజల్‌ఆయిల్ సరఫరా స్తంభించి పోయింది. ఈ కారణంగా కృష్ణా, గుంటూరు, ప్రకాశం, ఖమ్మం, వరంగల్, హైదరాబాద్, కడప, కర్నూలు, అనంతపురం, జిల్లాలలో డీజల్ ఆయిల్‌కు తీవ్ర కొరత ఏర్పడినది. లారీలు సరుకురవాణా చేయడానికి వీలులేకుండా నిలిచిపోయినవని. ఈ పరిస్థితి ఇక ముందుకూడా ఇలా కొనసాగితే లారీలు పూర్తిగా నిలిచిపోయిరోడ్డు రవాణాయావత్తు స్తంభించిపోయే ప్రమాదమున్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైల్వే టాంకరులనుకేటాయించి డీజల్‌ఆయిల్ సరఫరా అయేటట్లు చూడాలని ఆంధ్రప్రదేశ లారి యజమానుల సంఘం విజ్ఞప్తి చేసింది.





అధికారభాషా వ్యవహారాల పరిశీలన కమిషన్

నియమించాలని రాజ్యభాషా ప్రచారసమితి విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 18: భారతీయ భాషల అభివృద్ధికి జాతీయ స్థాయిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, హిందీని అధికారభాషగా విస్తరింపజేయడంలో ఎదురవుతున్న సమస్యలను సమగ్ర దృక్పథంతో పరిష్కరించే కృషి జరుగాలని మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడిక్కడ ఉద్ఘాటించారు.

రాజ్యభాషా ప్రచార సమితి ప్రాంతీయ కమిటీ తొలి సమావేశంలో ఆయన ప్రసంగించారు.

స్థానిక దక్షిణ భారత హిందీ ప్రచారసభలో జరిగిన యీ కార్యక్రమానికి శ్రీ టి. హయగ్రీవాచారి అధ్యక్షత వహించారు.

రాజ్యభాషా ప్రచార సమితి కన్వీనరు శ్రీ వి. ఆంజనేయశర్మ ప్రసంగిస్తూ, "భారతీయ భాషల అభివృద్ధికి అయిదవ ప్రణాళికలో తగు ప్రాముఖ్యం యివ్వారని, ప్రాంతీయ భాషలు అభివృద్ధి కానిదే హిందీని అధికార భాషగా వ్యాప్తి చేయడం అసాధ్యమని అన్నారు.

శ్రీయుతులు కె. నారాయణరెడ్డి, పి. ఎస్. ఆర్. అప్పారావు, బిహెచ్. కృష్ణమూర్తి, జె. జె. సోమయాజులు, డాక్టర్ రాజకిశోర్ పాండే, ప్రొఫెసర్ డి. వి. అవధాని, ఎస్. కృష్ణారావు, మార్కండేయశర్మ, రాధాకృష్ణ జోషి, పి. రామబ్రహ్మం, వి. రామారావు ప్రభృతులు యీ చర్చలలో పాల్గొన్నారు.

శ్రీ వి. పి. రఘువాచారి ఒక నివేదిక సమర్పించారు.

తెలుగును అధికార భాషగా అభివృద్ధి పరచడానికి యీ సమితి పథకాన్ని ఆమోదిస్తూ ఒక తీర్మానాన్ని రూపొందించారు.

తెలుగును అధికార భాషగా అమలు పరచడానికి తగు చర్యల్ని రూపొందించాలని, అధికార భాష విషయమై వెంటనే కమిషన్‌ను నియమించాలని యీ తీర్మానంలో కోరారు.

దక్షిణ భారత హిందీ ప్రచార సభ (ఆంధ్ర) కార్యదర్శి శ్రీ వి. రాధాకృష్ణమూర్తి కూడా ప్రసంగించారు.

అణుశక్తి రంగంలో ఇండియా నుంచి కెనడాకు ఎగుమతులు

హెచ్చు అవకాశాలున్నాయి: ప్రతినిధిబృందం సూచన

న్యూఢిల్లీ, జూన్ 18: అణుశక్తి రంగంలో భారతదేశం నుంచి కెనడాకు ఎగుమతులు చేయడానికి అధిక అవకాశాలున్నాయి. మొదటి ఐదు సంవత్సరాలలోనూ సుమారు రూ 35 కోట్ల విలువగల ఎగుమతులను చేయడానికి వీలవుతుంది. ఎగుమతులు వేగం పుంజుకొన్న తరువాత ప్రతిసంవత్సరం వీటిలో పెరుగుదల కానవస్తుంది.

వాణిజ్య మంత్రిత్వశాఖ సహాయ కార్యదర్శి శ్రీ కె. ఎస్. నారంగ్ నాయకత్వాన ఈమధ్య కెనడా వెళ్ళివచ్చిన భారత ప్రతినిధివర్గం పై సిఫార్సులను చేసింది. కెనడా, అర్జంటీనా, ఇటలీ దేశాలలో ఒక ప్రత్యేక రకం అణుశక్తి రియాక్టర్ల విస్తరణ కార్యక్రమం దృష్ట్యా తెలుశక్తి రంగంలో భారతదేశంనుంచి ఈ దేశాలకు అధిక పరిమాణంలో ఎగుమతులు చేసే అవకాశాలున్నాయి. అణుశక్తి రంగంలో ఈ దేశాలతో సంబంధాలను ఏర్పరచుకొని భారతదేశంలోని సామర్థ్యాన్ని తెలియపరచవలసిన అవసరం ఎంతైన ఉంది.

ప్రారంభంలో ఈ ఎగుమతులను కొన్ని ఎన్నికచేయబడిన దేశాలకు మాత్రమే చేయడం జరుగుతుంది. భవిష్యత్తులో ఒక్క కెనడాకే కాకుండా ఈ రకం రియాక్టర్లను ఉపయోగించే ఇతర దేశాలకు కూడా భారతదేశంనుంచి ఎగుమతులు చేసే విషయమై ఒక దీర్ఘకాలిక ప్రణాళికను భారత ప్రతినిధివర్గం సూచించింది.

అణుశక్తి రంగంలో భారతదేశపు ఎగుమతులను సమన్వయ పరచడానికి ఒక ఉన్నత స్థాయి సంఘాన్ని ఏర్పాటుచేసే విషయాన్ని కూడా ఈ ప్రతినిధివర్గం సూచించింది. ఈ సంఘంలో భారత ప్రభుత్వపు వివిధ అనుబంధ మంత్రిత్వశాఖల ప్రతినిధులు, ఎగుమతులతో సంబంధం వున్న దేశంలోని ప్రముఖ ఉత్పత్తిదార్లు సభ్యులుగా ఉంటారు. ఈ సంఘం అణుశక్తి రంగంలో భారత ఎగుమతుల విషయాలలో విధాన నిర్ణయంలోను కార్యకలాపాలలో సలహాల నివ్వడంలోను బాధ్యత వహిస్తుంది. దీనికి సంబంధించిన ఒక కార్యాలయాన్ని కెనడాలో కూడా తెరిచే అవకాశం ఉంది.

ప్రస్తుతం భారతదేశం నుంచి కెనడాకు చేస్తున్న ముఖ్యమైన ఎగుమతులలో జనపనార వస్తువులు, చేతిపని వస్తువులు ఇంజనీరింగ్ సామగ్రి, కొబ్బరిపీచు దానితో తయారైన వస్తువులు, నూలు వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు. జీడిపప్పు, కాఫీ, తేయాకు మొదలైనవి ఉన్నాయి.

వస్త్రాల ఎగవేత అరికట్టటానికి పటిష్ఠమైన శాసనం

శ్రీ ఎగ్బోటే సూచన

హైదరాబాద్, జూన్ 18: నేటి ఆర్థిక వ్యవస్థలో అతి తీవ్ర సమస్యలుగా పరిణమించిన "వస్త్రాల ఎగవేత, గుప్తధనం" లను అరికట్టటానికి పటిష్ఠమైన శాసనాలు అవసరమని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎగ్బోటే నిన్న సూచించారు. ఈ విషయంలో వాంఛూ కమిటీ చేసిన ప్రయోజనకరమైన సిఫారసులను వస్త్రాల చట్టాల సవరణ బిల్లులో చేర్చటం అవసరమని శ్రీ ఎగ్బోటే నిన్న హైదరాబాద్‌లో వస్త్రాల చట్ట సవరణ బిల్లుపై ఒక సదస్సును ప్రారంభిస్తూ సూచించారు. ఆంధ్రప్రదేశ్ వస్త్రాల వ్యవహారాల న్యాయవాదుల సంఘం ఈ సదస్సును ఏర్పాటు చేసింది.

సదస్సుకు శ్రీ ఎం. ఎ. మొహియుద్దీన్ అధ్యక్షత వహించారు.

వాంఛూ కమిటీ సిఫారసులను పాక్షికంగా మాత్రమే అమలు జరిపినట్లయితే అందువలన ప్రయోజనం ఏమీ ఉండదని శ్రీ ఎగ్బోటే హెచ్చరించారు.

ఉపాధ్యాయుల ఉద్యోగాలు

శ్రీ శరీన్‌కు శ్రీకాకుళ ప్రతినిధివర్గం వినతిపత్రం

హైదరాబాద్, జూన్ 18: శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యాయులిగ్గిడ్, జిల్లా ప్రాథమిక ఉపాధ్యాయుల యూనియన్ల ప్రతినిధివర్గం వారు శ్రీ ఎస్. టి.పి.వి. కూర్మాచార్యులు నాయకత్వాన గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్‌కు నిన్న ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.

జిల్లా సెలక్షన్ కమిటీ సరిగా పనిచేయనందున 1969లో నియమింపబడిన అనేకమంది ఉపాధ్యాయుల సర్వీసులను ఇంతవరకు క్రమబద్ధం చేయలేదని వారు పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు తాత్కాలికంగా పని చేయవలసిందిగా ఉత్తర్వు లిస్తున్నారని, సెలక్షన్ గ్రేడ్ సౌకర్యాలను గూడా వారికి ఇవ్వడంలేదని శ్రీ శరీన్‌కు తెలిపారు.

హెడ్ మాస్టర్ల డ్యూటీ అలవెన్సులను హెచ్చించాలని, ఉపాధ్యాయులకు వైద్య సౌకర్యాలను కల్పించాలని, ఉపాధ్యాయుల పెంషను పథకం నిబంధనలను సవరించి అపుదార్యంగా వ్యవహరించాలని వారు కోరారు.

శ్రీ ఎం. వి. కామేశ్వరరావు, (డిస్ట్రిక్టు టీచర్స్ గిల్డ్), జిల్లా ప్రాథమిక ఉపాధ్యాయుల యూనియన్‌కు చెందిన శ్రీ బి. ఎస్. రంగనాయకులు, హిమాచలం తాలూకా టీచర్స్ గిల్డ్‌కు చెందిన శ్రీ జి. సూర్యనారాయణ ఈ ప్రతినిధివర్గంలో ఉన్నారు.

వైద్య నిపుణుల రాక!

చర్మవ్యాధులు, ఆస్మా, నరముల బలహీనత నిపుణులు

మా ప్రధాన వైద్యులు
డాక్టర్ ఆర్. వి. రాజన్ R.M.P. (Ind.) S.M.P.
క్రింది కేంద్రాలకు ప్రతినెల వస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చ, మేహమచ్చలు, సవాయిరోగం, ఆస్మా, దగ్గు, రొమ్ము కాసం, నరముల బలహీనత, ధాతుబలహీనత, జీవిత సుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకొనండి.

సంప్రదింపునకు ఫీజు రు3—సంప్రదించే వేళలు ఉ.8నుండి సా. 4 వరకు

19	,,	భీమవరం—శంకర్‌లాడ్జి, తాలూకా ఆఫీసు ఎదురుగా
20	,,	అనకాపల్లి—గాయత్రీలాడ్జి, హైస్కూల్ రోడ్
21	,,	రాజమండ్రి—శాంతినివాస్ మెయిన్‌రోడ్.
22	,,	తాడేపల్లిగూడెం—శాంతినివాస్ రైల్వేస్టేషన్ ఎదుట
23	,,	విజయవాడ—మోడరన్ కేఫ్ సావాలారంగం చౌక్.
24		గుంటూరు—ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్‌రోడ్
25		నరసరావుపేట—శ్రీనివాసలాడ్జి, తాలూకాఆఫీసుదగ్గర
26		ఒంగోలు—హోటల్ అభిలాష, మెయిన్‌రోడ్.
27		నెల్లూరు—శ్రీ కోమలలాడ్జి, జి.జి. స్ట్రీట్.
28		తిరుపతి—హోటల్ భీమాస్, రైల్వేస్టేషన్ దగ్గర
29		చిత్తూరు—ఎం.ఎస్.ఆర్. లాడ్జి, హైరోడ్,

KARTHIKEYA VAIDYASALAI,
PALANI P.O. (Tamil Nadu).



విశాఖకు గోదావరి జలాల మళ్లింపులో జాప్యం తగదు

శ్రీ కొమరగిరి హెచ్చరిక

విజయవాడ, జూన్ 18: "గోదావరి జలాల మళ్ళింపు పథకాన్ని పూర్తి చేయడానికి కనీసం నాలుగు సంవత్సరాలు పడుతుందని నిపుణులు అంచనా వేశారు. ఇప్పుడు మొదలు పెడితేకాని సకాలంలో ఉక్కు ఫ్యాక్టరీకి నీరు అందివ్వలేరు. ఈ విషయంలో కేంద్రం జాప్యం చేసిన ఎడల ఆంధ్రలో ఉద్యమం తిరిగి ఉద్ధృత రూపం దాలుస్తుందని హెచ్చరిస్తున్నాను. అవాంఛనీయమైన సంఘటనలు జరిగితే దానికి పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అవుతుంది అని జై ఆంధ్ర ఫ్రంట్ కార్యదర్శి శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు ప్రకటించారు.

శరతులులేని సమైక్య రాష్ట్రం

శ్రీ పి. శ్రీరాములు, ప్రకటన

గుంటూరు, జూన్ 18: మాజీ శాసనసభ్యుడు, సమైక్యవాది అయిన శ్రీ పుటుంబాక శ్రీరాములు శరతులులేని సమైక్య రాష్ట్రం యిరు ప్రాంతాల వారికి ప్రయోజనకరమని నిన్న ఇక్కడ ఒక పత్రికా ప్రకటనలో స్పష్టం చేశారు.

ఎలాంటి శరతులు లేకుండా ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల వారికి అన్ని రంగాలలోను సమానావకాశాలు కలిగించాలని, రాష్ట్రంలో వెనుక బడిన ప్రాంతాలన్నిటిని అభివృద్ధికి ప్రత్యేక బోర్డులు నెలకొల్పాలని, యిందుకు కేంద్రం చొరవ తీసుకోవాలని, ఆయనస్పష్టం చేశారు.

శిక్ష

మచిలీపట్నం, జూన్ 1: పెడనలో ఇళ్ళ దొంగతనాలతో సంబంధం ఉన్నదన్న నేరంపై రాజారావు అనేవ్యక్తికి అడిషనల్ జుడిషియల్ మొదటితరగతి మేజిస్ట్రేటు శ్రీ కె. సాంబసదాశివశర్మ జూన్ 15 విచారించి, 9 నెలల కఠిన జైలుశిక్షను విధించారు. పోలీసులు రాజారావును జూన్ 14 న అరెస్టు చేసి అతనినుండి రు. 400 ల విలువగల ఆస్తిని స్వాధీనపరుచుకున్నారు. (స. వి.)

బుచ్చిరెడ్డిపాలెంలో సాంస్కృతిక పోటీలు

బుచ్చిరెడ్డిపాలెం, జూన్ 15: నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం కళాసమితి ఆధ్వర్యాన జూన్ 6 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు బెజవాడ గోపాలరెడ్డి పార్కులో సాంస్కృతిక పోటీలు నిర్వహింపబడ్డాయి. ఉత్సవ సభకు శ్రీ ఆల్తూరి రామిరెడ్డి అధ్యక్షత వహించారు. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, శ్రీ ఎం. గోపాల కృష్ణారెడ్డి, శ్రీ చంద్రమోహన్ (సినీనటుడు) ప్రసంగించారు. కుమారిరమాప్రభ (సినీనటి) నటరాజ పూజ చేశారు. ఈ నాటక నాటికా పోటీలకు న్యాయ నిర్ణేతలుగా శ్రీ భక్తుణముగిరిరి, బాల సరస్వతి, కృష్ణకిశోర్ లు వ్యవహరించారు.

శ్రీ నానేరావు అధ్యక్షతన బహుమతిప్రదానం జరిగింది. శ్రీ సిహెచ్. రాధాకృష్ణయ్యకు సన్మానం చేశారు. సినీనటుడు శ్రీ కృష్ణంరాజు పది నగదు బహుమతులను, 36 ఇతర బహుమతులను, ప్రదానం చేశారు. కళాసమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. హుసేన్‌పీరా వందన సమర్పణ చేశారు. శ్రీ సిహెచ్. రాధాకృష్ణయ్య బృందం 'శ్రీ కృష్ణ రాయబారం' ప్రదర్శించారు.

బహుమతులు పొందిన నాటకాలు: ఉత్తమ ప్రదర్శన: (నటనాలయం) (యంగ్‌మెన్ అసోసియేషన్, ఇనమడుగు) ద్వితీయ ఉత్తమ ప్రదర్శన: 'కనకపుష్యరాగం' (ఎ. సి. ఎం. సి. ఎ. అసోసియేషన్, నెల్లూరు). నాటికలు: ఉత్తమ ప్రదర్శన: 'కంచికి చేరిన కథలు' (జాగృతి కళా నిలయం, జరుగోలు); ద్వితీయ ఉత్తమ ప్రదర్శన: 'దేవత' (శ్రీ మూల స్థానేశ్వర నాట్య మండలి నెల్లూరు). పౌరాణిక, జానపద, ఏకపాత్రాభినయం: ప్రథమ బహుమతి 'కుంతి' (ఆర్. కృష్ణవేణి, మద్రాసు'), ద్వితీయ బహుమతి: 'పాతాళ మాంత్రికుడు' (శ్రీ కొత్తపల్లి, కోవూరు), సాంఘికం: ప్రథమ బహుమతి శ్రీ కె. కె. రావు (పిచ్చివాడు); ద్వితీయ బహుమతి: శ్రీ వి. రాను రెడ్డి (ఆత్మ అంతరాత్మ), ద్వితీయ బహుమతి: శ్రీమతి వి. సుశీలమ్మ (బుచ్చి).

ఆటల పోటీలు: చెడుగుడు: ప్రథమ బహుమతి: రెడ్డి ఫ్రండ్స్, బుచ్చిరెడ్డిపాలెం, ద్వితీయ బహుమతి: నెల్లూయపాలెం.

బాల్‌బాడ్మింటన్: ప్రథమ బహుమతి: జె. ఎస్. ఆర్. ఎం. నెల్లూరు, ద్వితీయబహుమతి: రెడ్డి ఫ్రండ్స్, ఇసుకపాలెం.





మూలశంకకు త్వరగా నమ్మకమైన హెడన్సా విశేషనముతో చికిత్సను పొందండి —శస్త్రచికిత్స అవసరములేదు!
Bensons-2141-TEL

మీరు ఏ పని చేస్తున్నా ఫిలిప్స్ స్ట్రిప్‌లైటు దానిని బాగుగా చేయుటలో మీకు సహాయపడుతుంది.



ఫిలిప్స్ స్ట్రిప్‌లైటు 100 వాట్ల బల్బు కన్నా రెట్టింపు వెలుగు నిస్తుంది. అయినా దానికయే కరెంటు ఖర్చు 40 వాట్ల బల్బుకయ్యే దానితో సమానము. నేడే ఫిలిప్స్ స్ట్రిప్‌లైటు వాడకం ప్రారంభించి విద్యుచ్ఛక్తిని ఆదాచేయండి.
నాణ్యతలోనూ, పనితనంలోనూ ఫిలిప్స్ స్ట్రిప్‌లైటుకు సాటియైనదేదీలేదు. అందుకే, అది మీ తప్పనిసరి ఎన్నిక.
ఈ ఇమిడికైన ఫిలిప్స్ స్ట్రిప్‌లైటు యూనిట్ విడి భాగాలతో ముందే వైరింగ్ చేయబడి లభిస్తుంది. అమర్చుకోవటం తేలిక. వాడకంలో పొదుపు. అంతేకాదు. మీ ఇంట్లోనూ, షాపులోనూ కూడా మీ పనిని బాగుగా చేసుకొనేందుకు సాయపడుతుంది.
మీకు సగం ఖర్చుతోనే రెట్టింపు వెలుగు నిస్తుంది
చక్కని లైటు కావాలంటే ఫిలిప్స్ దానిని మొట్టమొదట తయారుచేసుంది.
ఫిలిప్స్ ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్ PHILIPS



ఆంధ్రప్రదేశ్‌లో డిస్ట్రిబ్యూటర్లు:
1. మెసర్స్ గ్రోమోర్ ఏజన్సీస్, గోపాలరెడ్డి రోడ్డు, విజయవాడ—2, కృష్ణా జిల్లా. 2. మెస్సర్స్ యాగ్రోబెంజర్స్, 383, పండిట్ నెహ్రూ రోడ్డు, అదోని, కర్నూలుజిల్లా. 3. మెస్సర్స్ పాడిపంటలు ఓపి. (ప్రొద్దుటూరు, కడప జిల్లా. 4. మెస్సర్స్ రాఘవ ఫెర్టిలైజర్స్, ట్రంక్‌రోడ్డు, కోవూరు, నెల్లూరుజిల్లా 5. మెస్సర్స్ శ్రీనివాస్ బంపర్ క్రాప్ (గ్రోయర్స్), మెయిన్‌రోడ్డు, నరసాపురం, పశ్చిమగోదావరి జిల్లా, 6. మెస్సర్స్ కె. నరసింహారావు అండ్ సన్స్, ఖమ్మం.

తయారు చేసిన వారు: బాటా ఇండియా లిమిటెడ్
BSC 7571







వెల స్వల్పం **శుభవార్త!** ఫలవృద్ధికము

శ్రీ మోహన్ లకీ పాస్ కీలు

3వ త. గైడ్ రు. 1—60, 4వ త. గైడ్ రు. 2—00, 5వ త. గైడ్ 2—50
6, 7, 8, 9, 10 త. ఇంటర్ మీడియెట్‌కు అన్ని సబ్జక్టులకు గలవు.

శ్రీ మోహన్ లకీ టెస్ట్ పేపర్లు
7 వ తరగతికి, 10 వ తరగతికి అన్ని సబ్జక్టులకు గలవు.

శ్రీ మోహన్ పాకెట్ డిక్షనరీ
ఫుల్ క్యాలికో — 572 పేజీలు (ఇం—తె.) వెల రు. 2—25.

శ్రీ మోహన్ వ్యాకరణ మందారం 6, 7, 8, 9, 10. రు. 1—60

శ్రీ మోహన్ బుక్ డిపో
సామారంగం చౌక్, విజయవాడ-1.

లోక్‌సత్త చదవండి.
అనన్య సామాన్యమైన ప్రచారంకల
మరాఠీ దిన పత్రిక

బాంగ్లా గుర్తింపుపై పాక్‌లో వారలు

న్యూఢిల్లీ, జూన్ 18 : త్వరలోనే పాకిస్తాన్ బాంగ్లాదేశ్‌ను గుర్తించబోతున్నట్లు వెలువడిన వార్తలు "వదంతులు" మాత్రమేనని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ భుట్టో అన్నట్లు "పాకిస్తాన్ టైమ్స్" వ్రాసింది. శ్రీ భుట్టో ఇటీవల లాహోర్ వెళ్ళినప్పుడు ఒక విలేఖరి ఈ వార్త గురించి అడగగా, అవన్నీ కేవలం వదంతులేనని ఆయన జవాబిచ్చారు.

పటమట - దుర్గామహల్‌లో 54 వ రోజు







రేడియో

బుధవారం జూన్ 20
శక 1895 జ్యేష్ఠ 30

హైదరాబాద్ ఎ. 405.4 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, 6—04 కార్యక్రమ వివరణ, 6—10 భక్తిరంజని, 6—45 వాద్యగోష్ఠి, 7—04 కార్యక్రమవివరణ, 7—15 గానసుధ, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 ఎ.కె.సి. నటరాజన్ క్లారినెట్, 8—20నేతి శ్రీరామశర్మ:మధ్యాహ్నం: 12—05 నేతి శ్రీరామశర్మ, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 చిత్రసీమ, 1—30 మహిళా సమాజం,సాయంత్రం: 5—30 విజయవాడ వలె,5—55సుఖ సంసారం, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—25 ప్రసార విశేషాలు, 6—30 గానసీమలు, 6—55 సేద్య సమాచారం, 7—00 అనగ అనగ కథానిక, 7—15 ఇల్లా—వాకిలి, 7—45 వార్తావాహిని, 8—00 చిత్రసీమ, 8—15 చిత్తగించవలెను,8—30 లలిత సంగీతం, 8—45నక్షత్రియులు నాటిక, 9—15 వో నాటభాషణం: వయొలిన్, 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, 6—04 భక్తిరంజని, 7—04 ప్రసార విశేషాలు, 7—15 లయవిన్యాసం, 7—30 వార్తావ్యాఖ్య,7—40 ప్రాంతీయవార్తలు,8—20 హైదరాబాద్ వలె, మధ్యాహ్నం:12—5 ఎస్. సూర్యారావు, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 పసిడి పంటలు,1—20 చిత్రతరంగిణి, 1—30 మహిళా సమాజం, 2—10 కల్పలత,సాయంత్రం: 5—30 ఎస్. సూర్యారావు, 5—55 సుఖ సంసారం, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 స్థానిక ప్రకటనలు, 6—20 చిత్రతరంగిణి, 6—30 జానపద గేయాలు, 6—45 కబుర్లు,6—55సేద్యసమాచారం, 7—00 రసవాహిని,7—15సంటసీసులు,7—45 వార్తావాహిని,8—00యువభారతి 9—15 హైదరాబాద్ వలె,10—30ప్రసారసమాప్తి

మద్రాసు—ఎ 416.7 మీ.

ఉదయం: 5—55 వందేమాతరం,మంగళగానం, 6—04 కురళమృతం, 6—10 తుదిప్పాడల్‌గళ్, 6—35 సంగీతామృతం, సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్, 7—00 తమిళమునం:లై సాడల్ గళ్,7—25మదురై మణిఅయ్యర్, 7—45 నాదస్వరం కృష్ణమూర్తి:గోటువాద్యం9—04 చిత్రగానం, మధ్యాహ్నం:12—04 వి.లక్ష్మణన్,12.50 మెల్లిశై: ఎం.రాజం,1—30 ఎల్. సూడా మణి, 2—10 వాద్యగోష్ఠి, 3—04వి. లక్ష్మణన్,సాయంత్రం: 5—04 సంగీతం 6—05 చిత్రగానం, 9—15 శెల్వం సెల్వం సెల్వర్ ఎ. జి.సుబ్రహ్మణ్యం,, 9—45 హిందూస్థానీ సంగీతంకమల్ శింగ్ 11—04 ప్రసారసమాప్తి.

మద్రాసు—బి 211.3మీ.

ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—05 తెలుగులో వార్తలు, 7—45 రవీంద్ర సంగీత్ మధ్యాహ్నం: 12—30 తెలుగులో వార్తలు,సాయంత్రం: 4—13 కార్యక్రమ వివరణ, 6—30 శ్యామలా నాటిక, 7—05 తెలుగులో వార్తలు, 8—15ఇన్నిశై 11—00 ప్రసారసమాప్తి.

యు. పి. లో ప్రజాప్రభుత్వం ఏర్పడే అవకాశం యిప్పట్లో లేదు

రాష్ట్ర పరిస్థితిపై గవర్నరు వివరణ

లక్నో, జూన్ 18 : సాయుధ పోలీసు దళాలను పునర్వ్యవస్థీకరించటం, రాష్ట్ర ఆర్థిక సమస్యలను పరిష్కరించటం, ఆహార ధాన్యాలను సరఫరాచేయటం మొదలైన పనులన్నీ సక్రమంగా నెరవేరేవరకూ ప్రజాప్రభుత్వము ఏర్పడే అవకాశం లేదని ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీ అక్బర్ ఆలీఖాన్ పత్రికాగోష్ఠిలో చెప్పారు. లక్నో విశ్వవిద్యాలయంలో జరిగిన హింసాకాండ, సాయుధ పోలీసుదళాల తిరుగుబాటుపై ఉన్నతాధికార విచారణ జరుపుతామని, ఒక నలుగురు సంఘం నియమించబడి అన్ని విషయాలను పరిశీలిస్తుందని చెప్పారు.

ఏ రాజకీయ పక్షమూ సాయుధ పోలీసుల తిరుగుబాటును ప్రోత్సహించలేదని తన వ్యక్తిగతాభిప్రాయమని, అయితే కొందరు రాజకీయవాదుల హస్తం కూడా దీనిలో లేకపోలేదని ఆయన అన్నారు. ఈ విధంగా అభిప్రాయం వెలిబుచ్చినందుకు ఒక విలేఖరి అభ్యంతరం వెలిబుచ్చగా తాను సత్యాన్ని చెబుతున్నానని, దీనిపై యింకా ఎక్కువ ఖచ్చితమైన సమాచారం అందితే తన అభిప్రాయం మార్చుకుంటానని చెప్పారు. తమ ఢిల్లీ పర్యటనలో రాష్ట్రపతి పాలనా వ్యవస్థలో మార్పులను గురించి రాష్ట్రపతి తోనూ, ప్రధాని తోనూ చర్చించామన్నారు.

మరికొన్ని పాసింజర్ రైళ్ళ పునరుద్ధరణ

హైదరాబాద్ జూన్ 18: కొన్ని కారణాంతరాలవల్ల లోగడ రద్దుచేసిన వార్ధా—కాజీపేట కాజీపేట—విజయవాడ ప్యాసింజరు రైళ్ళను ఆహార ధాన్యాలరవాణా నిమిత్తం తిరిగి పునరుద్ధరిస్తున్నట్లు దక్షిణ మధ్యరైల్వే అధికారులు విన్న ఇక్కడ ప్రకటించారు.

కాజీపేట—వార్ధా పాసెంజర్ కాజీపేట—విజయవాడ పాసెంజరు 18వ తేదీన బయలుదేరుతాయి. నాయపేటజీ పాసెంజర్‌రాకాబు రైలు 19వ తేదీన ప్రారంభమవుతుంది.

వరంగల్‌లో శరీన్ కార్యక్రమం

హైదరాబాద్, జూన్ 15 : రాష్ట్ర గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్ ఈ నెల 19 న వరంగల్లులో మంచినీటి సరఫరా విషయాన్ని పరిశీలిస్తారు.

హనుమకొండ, వరంగల్లులను కలుపుతూ నిర్మించిన రోడ్డుకు ప్రారంభోత్సవం జరిపిన తర్వాత ఆయన పట్టణానికి మంచినీటి సరఫరా విషయాన్ని గురించి అధికారులతోను, అనధికారులతోను చర్చలు జరుపుతారు. శ్రీ శరీన్ గిరిజన యువకులకు ఆటో రిక్షాలను అందజేస్తారు. కొత్తగూడెంలో గిరిజన సహకార గిడ్డంగికి ఆయన శంకుస్థాపన జరుపుతారు. గిరిజనులకు వస్త్రాలను, ఋణాలను కూడా ఆయన అందజేస్తారు.

నర్సంపేట తాలూకాలోని జెక్లి వద్ద ఆయన ఒక సహకార ఫారానికి, హరిజన కాలనీకి ప్రారంభోత్సవం జరుపుతారు. ఆ సాయంత్రం ఆయన వరంగల్లులో సర్క్యూట్ హౌస్‌కు ప్రారంభోత్సవం చేస్తారు. ఈ నెల 20 న శ్రీ శరీన్ హనుమకొండ బ్లాకులో ఇరిగేషన్ బావులను పరిశీలించి, రైతులకు ఎలెక్ట్రిక్ మోటార్లను, ఆయిలు యింజన్లను పంచిపెడతారు. ఆ తర్వాత ఆయన ఎలకుర్తి హవేలీ వద్ద మత్స్య ఫారాన్ని ప్రారంభిస్తారు. ఎలెక్ట్రిక్ పరికరాల ఫ్యాక్టరీని ఆయన ప్రారంభించి, కర్బన్ డయాక్సైడు ఫ్యాక్టరీకి శంకుస్థాపన జరుపుతారు.

ఆ రోజు మధ్యాహ్నం ఆయన వరంగల్లు, నల్గొండ, ఖమ్మం, మెదక్ జిల్లాల కలెక్టర్ల సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. సాయంత్రం జిల్లా పరిషత్ హాలులో ఉద్యోగులకు బాంకు ఋణాలను అందజేస్తాయి. ఆ తర్వాత అల్వేపల్లి వద్ద ఆయన ఒక హరిజన గృహ నిర్మాణ కాలనీ ప్రారంభిస్తారు. యూత్ క్లబ్ భవనాన్ని వైదేహి కళాశాల హాస్టలును ప్రారంభించిన తర్వాత ఆయన హైదరాబాదుకు బయలుదేరి వెళ్ళేముందు సాయంత్రం విలేఖరులను కలుసుకుంటారు.

ఢాకా, జూన్ 18: బంగ్లాదేశ్ జాతీయ అవామీ పక్షం (ముజఫర్ అహ్మద్ వర్గం) ప్రజా జీవితంలో క్లిష్ట పరిస్థితికి, దేశ స్వాతంత్ర్యానికి ఏర్పడిన ప్రమాదానికి నిరసనగా జూన్ 18 నుండి 24 వరకు కోరికల సప్తాహం జరపాలని నిశ్చయించింది. బాంగ్లాదేశ్‌లో విదేశ వర్తకులు వారి ఏజెంట్లు చేస్తున్న కుట్రలను భగ్నం చేయాలని ముజఫర్ అహ్మద్ పిలుపు యిచ్చారు.

చదువుల
సంబరం!

"శ్రీ గిరిజా గైడ్సు" 3, 4, 5 తరగతులకు—సరిక్రొత్త ఎడిషన్స్ — క్రొంగ్రొత్త ఆకర్షణలతో వెలువడినాయి! ప్రతి గైడునందు అన్ని సబ్జక్ట్స్ ఉంటాయి.

ఈ సంవత్సరం ప్రతి తరగతి గైడునందు పోషట్ రికార్డుకూడ చేర్చబడినది !

సరిక్రొత్త గైడ్సు ఎంచుకోండి !
చదువులలోని సంబరాన్ని అనుభవించండి.

శ్రీ గిరిజా పబ్లికేషన్సు,
మెయిన్ బజారు, విజయవాడ-1





మాకు మీరు అవసరం. మీ వృత్తి ఉద్యోగాలు ఏమైనప్పటికీ డాక్టరు, లాయరు, ఉపాధ్యాయుడు, విద్యార్థి, అమ్మకందారు, బ్యాంకు ఉద్యోగి, ఇన్సూరెన్స్ ఏజంటు, పోస్టుమాస్టరు, మిల్లు ఫోర్‌మన్, షాపు వర్కరు. లేక ఎవరైనా సరే తెలివిగలిగి, పనిచేసే ఉత్సాహం ఉన్నవారు.

గుజరాత్ సేవింగ్ సర్టిఫికేట్లు డబ్బు కొనుటతో బాటు దానిని ఆదా చేయుటకు ఏకైకమార్గం! బహుమతులలో రెండు కోట్ల రూపాయలకు పైగా! 15వ గరీబీ హటావ్ (రిఫండబుల్) ప్రణాళిక చివరకు సొమ్ము వాపసు చెల్లింపు.



మీరు ఏజంటు లేక సబ్-ఏజంటు కావాలని కోరుతున్నారా! సూత్రములు మరియు నియమములను గూర్చిన ఉచిత పుస్తకం కోసం మాకు నేడే వ్రాయండి. మొదటి డ్రా తేదీ త్వరలో ప్రకటింపబడుతుంది. త్వరపడండి—మీ ఆదాయాన్ని బాగా పెంపొందింపకోగల ఈ సావకాశం వినియోగించుకోండి— మీకు ఎట్టి నష్టం లేదు!

GSU

వ్రాయండి :
గుజరాత్ సేవింగ్
యూనిట్ ప్రైవేట్ లిమిటెడ్
హెడ్ ఆఫీసు: 98 ప్రిన్సెస్ స్ట్రీట్, బొంబాయి 2.
టెలిఫోన్: 252513, 311873
గ్రాం: గుజరాత్ యూనిట్, బొంబాయి 2.

Printed and Published by MADA BHUSHI KRISHNASWAMI on behalf of Andhra Prabha (Pvt.) Ltd, and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★ Regd. No. H-6

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి : 38 సంచిక : 161 విజయవాడ 20-6-1973 బుధవారం 8 పేజీలు 16 పైసలు

ఆంధ్రప్రభ చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజంట్లుగల ప్రదేశాలలో

	ఏజంట్లద్వారా రూ. పై.	పోస్టుద్వారా రూ. పై.
ఒక్క నెలకో	4—88	—
3 నెలలకు	14—50	16—80
6 నెలలకు	29—00	33—60
సంవత్సరానికి	58—00	67—20

ఈ రేటు చందా అడ్వాన్సుగా చెల్లించినవారికిమాత్రమే వర్తించును.

కంప్యూటర్ ద్వారా ఆవులకు ఆహారం

న్యూఢిల్లీ, జూన్ 19: బటన్ నొక్కితే ఆవులకు వెంటనే ఆహారం సప్లయి చేసే కొత్తరకం ఎలక్ట్రానిక్ మినీ కంప్యూటర్‌ను బ్రిటన్‌లో రూపొందించారు. బాగా ప్రసిద్ధికెక్కిన ఒక పశు పోషకుడు ఈ పరికరాన్ని రూపొందించడంలో తోడ్పడ్డాడు. ఈ కంప్యూటర్‌లో 'ఎలక్ట్రానిక్ బ్రెయిన్' వుంటుంది. 36,31 సెంటీమీటర్ల పొడవు, వెడల్పుగల చిన్న పెట్టెలో ఈ 'బ్రెయిన్'ను ఏర్పాటు చేశారు. పాలను పితికే ఆవును గుర్తించడానికి కీబోర్డు మీద గల బటన్లను నొక్కగానే, 999 ఆవులకు ఈ కంప్యూటర్ ద్వారా ఆహారం సప్లయి అవుతుంది. పాల ఉత్పత్తిని బట్టి ప్రతివారికి ఆహారాన్ని అందించవచ్చు.

స్వీయ ప్రాబల్య సాధనకై అగ్రరాజ్యాల కొత్త ఎత్తుగడలు

చిన్న దేశాలు మిక్కిలి అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రధాని హెచ్చరిక

సమఉజ్జీవిధానం పేరుతో ఆయుధాల సప్లయి కొనసాగించడంపట్ల నిశిత విమర్శ

అట్టావా, జూన్ 19: స్వీయ ప్రాబల్య మండలాలను కొత్తగా ఏర్పాటుచేసుకొనడానికి అగ్రరాజ్యాలు చేస్తున్న ప్రయత్నాలపట్ల మిక్కిలి జాగరూకతతో వ్యవహరించాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు హెచ్చరించారు. చిన్న దేశాలకు అగ్రరాజ్యాలు ఆయుధాలు సప్లయిచేయడం కొనసాగడంపట్ల ప్రధాని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

"అగ్రరాజ్యాల మధ్య ఉన్నత స్థాయిలో చర్చలు జరగడం అన్నివిధాలా మంచిదే. కాని అగ్రరాజ్యాల నూతన చర్చలు ఇతర దేశాల న్యాయబద్ధమైన ప్రయోజనాలకు విరుద్ధమైన నిర్ణయాలకు దోహదం చేయకూడదు. అగ్రరాజ్యాలు ఎట్టి నిర్ణయాలనైనా యితర దేశాల ప్రయోజనాలకు పూర్తిగా పరిగణన లోనికి తీసుకొన్న తర్వాత మాత్రమే గైకొనడం అవసరం" అని శ్రీమతి ఇందిరాగాంధి ఉద్ఘాటించారు.

అగ్రరాజ్యాల మధ్య కొత్తగా మరింత సహేతుకమైన సంబంధాలు ఏర్పడడం, ప్రపంచంలో మరింత సుస్థిరత్వానికి దోహదం చేయగలదని మనం ఆశించవచ్చునా? లేదా సమఉజ్జీ విధానాన్ని పునరుద్ధరించడానికి జరుగుతున్న ప్రయత్నాలుగా అగ్రరాజ్యాల నూతన సంబంధాల గురించి మనం భావించవచ్చునా? అని ప్రధాని సూటిగా ప్రశ్నించారు.

కెనడా పార్లమెంటు సంయుక్త సమావేశంలో శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగిస్తూ, అగ్రరాజ్యాల ఎత్తుగడలను ఎదుర్కోవడానికి ఒకే ఒక మార్గమున్నది. అది చిన్న రాజ్యాలన్నీ సమైక్యంగా నిలబడి, సాధ్యమైనంత విస్తృత స్థాయిలో పరస్పరం సహాయం అందజేసుకొనడమే నని అన్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి యింకా యిలా అన్నారు:

"అగ్రరాజ్యాల ప్రయోజనాల విషయంలోను, నూతన స్వీయ ప్రాబల్య మండలాల ఏర్పాటు విషయంలోను మనం జాగ్రత్తగా వుండాలి. మన స్వంత ప్రాంతంలో మన పొరుగువారితోను గల సమస్యల పరిష్కారం విషయంలో ద్వైపాక్షిక విధానాన్ని అనుసరించడానికి మేము సుముఖంగా వున్నాము.

"ఉద్రిక్తత సడలింపు హర్షించదగిన విషయం. పూర్తి నిరాయుధీకరణ ద్వారా దీనిని సాధించవలసి వుంది. ఈ లక్ష్యసాధనకు కృతనిశ్చయం, ఆత్మవిశ్వాసం ఎంతగానో అవసరం.

చిన్న రాజ్యాలకు అగ్రరాజ్యాలు యుద్ధ టెకే ఆయుధ సంపత్తిని సమకూర్చడం

మిగతా 2 వ పేజీలో

ఛత్తే - ఛత్తే

— ఇది నీతప్పే! వేసవిలో రైళ్ళల్లో రద్దీ జాస్తిగా ఉన్నప్పుడు వెళ్ళి తిరాలని ఎట్టట్టావు!



రాష్ట్ర గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్ జూన్ 18న హైదరాబాద్‌లో చర్మ పరిశ్రమ సలహాబోర్డు ఆరవ సమావేశంలో ప్రసంగించి నప్పటి చిత్రం.

యుద్ధఖైదీలపై పాక్ వైఖరికి చైనా సమర్థన

భుట్టో ప్రభుత్వవిధానం "న్యాయమైనదని" కిరాచీలో చైనా విదేశాంగమంత్రి అభివర్ణన

న్యూఢిల్లీ, జూన్ 19: భారత ఉపఖండం లోని అన్నిదేశాలు సముచితమైన పరిష్కారాన్ని కుదుర్చుకుని శాంతియుత సహజీవనానికి సంబంధించిన పంచసూత్రాల ప్రాతిపదికగా స్నేహ సంబంధాలను అభివృద్ధి చేసుకొన గలవన్న ఆశాభావాన్ని చైనా విదేశాంగమంత్రి చీపెంగ్ ఫే వ్యక్తం చేశారు.

ప్రెసిడెంట్ భుట్టో నిన్నరాత్రి కరాచీలో తమ గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో చైనా విదేశాంగమంత్రి ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

నిన్న మధ్యాహ్నం ఈ నాయకు లిద్దరూ ఉపఖండంలోని పరిస్థితిపై చర్చలు జరిపారు. ఉపఖండంలో పరిస్థితి "ప్రశాంతంగా లేదని, చైనా విదేశాంగమంత్రి అభివర్ణించి నట్లు పాకిస్తాన్ రేడియో తెలియజేసింది. యుద్ధ ఖైదీల సమస్యపై పాకిస్తాన్ వైఖరి "న్యాయమైనదని ఆయన సమర్థించారు.

ఉప ఖండంలో ప్రశాంత పరిస్థితి పునరుద్ధరణకు ప్రెసిడెంట్ భుట్టో చేస్తున్న కృషిని చైనా విదేశాంగ మంత్రి ప్రశంసించారు. దేశ స్వాతంత్ర్యం, సమైక్యత పరిరక్షణకు సాగిస్తున్న న్యాయసమ్మతమైన పోరాటంలో పాకిస్తాన్ ప్రజలకు ప్రభుత్వానికి చైనా పూర్తి మద్దతు నివ్వగలదని హామీ యిచ్చారని కూడా పాకిస్తాన్ రేడియో వివరించింది.

"చైనా పాకిస్తాన్‌ల మధ్య అభేద్యమైన మైత్రివున్నది. అనేక విషమ పరిస్థితులకు ఈ స్నేహం నిలబడ గలిగింది. అని కూడా చైనా విదేశాంగమంత్రి ఉద్ఘాటించారు.

చైనా విదేశాంగమంత్రి చీపెంగ్ ఫే తమ ప్రసంగంలో పాకిస్తాన్ నూతనరాజ్యాంగం విషయమై ప్రస్తావించి, నూతన రాజ్యాంగం దేశ సమస్యలను మరింతగా పటిష్టం గావించ గలదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ప్రెసిడెంట్ భుట్టో మాట్లాడుతూ చైనా విదేశాంగమంత్రితోతాముజరిపినసుదీర్ఘ చర్చల విషయమై వివరిస్తూ, అనేక అంశాలపై ముఖ్యంగా ఉపఖండంలోని పరిస్థితిపై ఉభయుల అభిప్రాయాలలో ఏకీభావం కానవచ్చినదని వివరించారు.

పాకిస్తాన్ వైఖరిని గురించి అంతర్జాతీయ వేదికలలో చైనా గట్టిగా బలపరచినదని, పాకిస్తాన్‌కు చైనా అండదండలు ముమ్ముందు కూడా కొనసాగగలవని ఆశిస్తున్నానని ప్రెసిడెంట్ భుట్టో అన్నారు.

ఆసియాలోను, ప్రపంచంలోని శాంతిసాధన లక్ష్యంతోనే తమ రెండు దేశాలు సన్నిహితమైనట్లు ఆయన చెప్పారు.

తమ రెండు దేశాల మధ్యగల స్నేహ సంబంధాలు ఏ దేశానికి వ్యతిరేకంగా నిర్దేశించినట్టివి కావని భుట్టో పేర్కొన్నారు.

చైనా విదేశాంగమంత్రి చీపెంగ్ ఫే పాకిస్తాన్‌లో రెండు రోజుల పర్యటన ముగిసిన అనంతరం నేటి ఉదయం కరాచీ నుంచి స్వదేశానికి బయలుదేరి వెళ్ళారు.

ప్రాగ్‌లో భారత వాణిజ్యప్రతినిధి వర్గం

ప్రాగ్, జూన్ 19: కేంద్ర వాణిజ్యశాఖ నాయకత్వాన గల ఒక ప్రతినిధివర్గం చేకోస్లోవేకియాకు వచ్చింది. ఆర్థిక వైజ్ఞానిక సాంకేతిక రంగాలలో సహకారానికి సంబంధించి ఏర్పాటయిన భారత — చెకోస్లోవేకియా దేశాల సమావేశంలో ఈ ప్రతినిధివర్గం పాల్గొనగలదని 'టాస్' తెలియజేసింది.

శాస్త్రీయ పరిశోధనరంగంలో అమెరికా, రష్యాల మధ్య విస్తృత సహకారం

నాలుగు నూతన ఒడంబడికలపై సంతకాలు జరిగే సూచన: శిఖరాగ్ర చర్చలలో నిక్సన్, బ్రెజ్నెవ్‌ల అంగీకారం

వాషింగ్టన్, జూన్ 19: అమెరికా ప్రెసిడెంట్ రిచర్డ్ నిక్సన్ సోవియట్ కమ్యూనిస్టు నాయకుడు లియొనెడ్ బ్రెజ్నెవ్‌లు నిన్న వైట్ హౌస్‌లో దాదాపు నాలుగున్నర గంటలసేపు ప్రపంచ సమస్యలపై సుదీర్ఘ చర్చలు జరిపారు.

ఉభయులకు మధ్య వారం రోజులపాటు జరిగే శిఖరాగ్ర చర్చలు నిన్ననే వైట్ హౌస్‌లో ప్రారంభమయ్యాయి.

ప్రెసిడెంట్ నిక్సన్ గత ఏడాది మాస్కో సందర్శించినప్పుడు రెండు దేశాలమధ్య సహకారానికి పునాది వేశారు. అప్పటినుండి జరిగిన పురోగతి గురించి నిన్న జరిగిన చర్చలలో ప్రస్తావనకు వచ్చింది.

నేడు జరుగుతున్న చర్చలలో అమెరికా, సోవియట్ యూనియన్‌ల మధ్య వాణిజ్యం అభివృద్ధి విషయం ప్రముఖంగా ప్రస్తావనకు రావచ్చు.

ప్రపంచంలో సుస్థిర శాంతిసాధన లక్ష్యంతో ప్రెసిడెంట్ నిక్సన్ సోవియట్ కమ్యూనిస్టు నాయకుడు బ్రెజ్నెవ్‌లు తమ చర్చలను ప్రారంభించారు.

ప్రెసిడెంట్ నిక్సన్ కార్యాలయంలో జార్జి వాషింగ్టన్ చిత్రపటం క్రింద ఉభయులు సమావేశమై పరస్పరం సహకారభావంతో సంభాషణలు ప్రారంభించారు.

"ఈ వారాంతానికల్లా మీరు ఇంగ్లీషులో మాట్లాడ గలుగుతారు అదే విధంగా నేనుకూడా రష్యన్ భాషలో మాట్లాడుతుంటాను' అని ప్రెసిడెంట్ నిక్సన్ సోవియట్ కమ్యూనిస్టు నాయకుడు బ్రెజ్నెవ్‌తో చలోక్తిగా అన్నారు.

నిక్సన్, బ్రెజ్నెవ్‌లు తొలిరోజు జరిపిన చర్చల వివరాలను వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ శ్రీ రోనాల్డ్ జీగ్లర్, 'టాస్' జనరల్ డైరెక్టరు శ్రీ లియొనెడ్ జమ్యాతిన్‌లు పత్రికల వారికి వివరించారు.

యూదుల వలసపై సోవియట్ విధించిన ఆంక్షల గురించినిన్నటి చర్చలలో ప్రస్తావనకు రాలేదు. మరొక అంశం అంతరంగిక వ్యవహారంలో జోక్యం చేసుకోవడం కాగలదన్న అభిప్రాయంతోనే ఈ ప్రస్తావన తేవడం జరిగిందని సోవియట్ ప్రతినిధి శ్రీ జమ్యాటిన్ ఒక పత్రికా విలేకరికి తెలియజేశారు.

వలస సమస్యపై బహిరంగచర్చ కూడదన్న నిక్సన్ ప్రభుత్వ విధానాన్ని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ శ్రీ జీగ్లర్ పునరుద్ఘాటించారు.

ప్రెసిడెంట్ నిక్సన్, శ్రీ బ్రెజ్నెవ్‌లు దాదాపు గంటసేపు ఒంటరిగా సంభాషణలు జరిపారు. విదేశాంగమంత్రి విలియం రోజర్స్ నిక్సన్ అంతరంగిక సలహాదారు డాక్టర్ హెన్రీ కిసింగర్ సోవియట్ విదేశాంగమంత్రి ఆంద్రీ గ్రోమికో, సోవియట్ రాయబారి అడ్రోబి నిన్‌ల ప్రభుత్వాలు తర్వాత ఈ చర్చలలో పాల్గొన్నారు.

అమెరికా సోవియట్‌యూనియన్‌ల మధ్య సమావేశానికి సంబంధించి మూడు బహుశా నాలుగు నూతన ఒడంబడికలపై సంతకాలు చేయడానికి తమ విదేశాంగ మంత్రులకు అధికార మివ్వడానికి నిక్సన్ బ్రెజ్నెవ్‌లు నిన్నటి చర్చలలో అంగీకరించారు.

ఈ ఒడంబడికలపై బహుశా మంగళవారం రాత్రి సంతకాలు జరుగవచ్చునని వైట్ హౌస్ ప్రతినిధి రోనాల్డ్ జీగ్లర్ వెల్లడించారు.

సాగరగర్భ పరిశోధన, రవాణా వ్యవస్థ, పరిశోధన, అమెరికా — సోవియట్ సాంస్కృతిక మార్పిడి ఒడంబడికలపై విదేశాంగ

(మిగతా 2 వ పేజీలో)

16 కోట్ల వ్యయంతో వరంగల్ పట్టణానికి దీర్ఘకాలిక మంచినీటి సరఫరా పథకం

రాష్ట్రప్రభుత్వం సంకల్పించిందని గవర్నర్ సలహాదారు శ్రీ శరీన్ వెల్లడి

వరంగల్, జూన్ 19: వరంగల్ పట్టణానికి రు. 16 కోట్ల వ్యయంతో దీర్ఘకాలిక పథకం క్రింద మంచినీటి సరఫరాను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్ నేడిక్కడ చెప్పారు.

ఈ పథకంపై సర్వే యింకా పూర్తికాలేదు గనుక, యిది పనిచేయడానికి మరొక నాలుగు సంవత్సరాలు పట్టవచ్చునని ఆయన అన్నారు.

శ్రీ శరీన్ రెండురోజులపాటు వరంగల్‌లో పర్యటించడానికి నేడిక్కడకు వచ్చారు. హన్మకొండలోని 19 కిలో మీటర్ల హైటెక్ రోడ్డుకు ఆయన ప్రారంభోత్సవం చేశారు. వరంగల్‌లో ఏర్పడిన నీటికొరతను నివారించడానికి ప్రభుత్వం స్వల్పకాలికమైన చర్యను తీసుకోగలదని శ్రీ శరీన్ చెప్పారు. ప్రస్తుతం ఉన్న ఋతుపవన ప్రభావం ప్రకారం వర్షాలు పడితే నీటి పరిస్థితి మెరుగు కాగలదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో ఉన్న ప్రశాంత పరిస్థితిని గురించి శ్రీ శరీన్ మాట్లాడుతూ శాసన సభ్యులు తమలో తమకున్న విభేదాలను తొలగించుకుంటే, సమస్యా పరిష్కారానికి మార్గం కనబడగలదని అన్నారు.

జూలై తరువాత తాను సలహాదారుడుగా కొనసాగినట్లయితే, మరొకసారి వరంగల్ పట్టణాన్ని సందర్శించగలనని ఆయనఅన్నారు.

తరువాత శ్రీ శరీన్ పట్టణంలోని నీటి సరఫరా విషయమై అధికారులు, అనధికారులతో చర్చలు జరిపారు. పట్టణ మున్సిపల్ చైర్మన్ శ్రీ పి. ఉమారెడ్డి ఈ చర్చలలో పాల్గొంటూ గత 20 సంవత్సరాలుగా వరంగల్ పట్టణం నీటికొరత వల్ల అనేక యిక్కట్లకు లోనైందని, ఈ సమస్యను పరిష్కరించడానికి గట్టి చర్యలు ఏవీ తీసుకోబడలేదని అన్నారు.

శ్రీ శరీన్ చరిత్రాత్మకమైన ధర్మసాగర్ చెరువును సందర్శించారు.

ఉపాధ్యాయుల సమ్మె నేడే ప్రారంభం

విజయవాడ, జూన్ 19: ఆంధ్రప్రాంతం లోని అనుబంధ కళాశాల ఉపాధ్యాయు నిరవధికసమ్మె రేపటినుండి ప్రారంభం అవుతుంది.

ఉపాధ్యాయ ప్రతినిధులు తమ కోర్కెల పరిష్కారానికిగాను ప్రభుత్వం చివరిక్షణం దాకా జరిపిన ప్రయత్నాలు విఫలం అయినాయి. అనుబంధ కళాశాలల ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి శ్రీ ఎం. జె. మాణిక్యరావు ఒక పత్రికా ప్రకటనలో అన్ని శాఖలకు సమ్మె కార్యక్రమం అనుకున్నవిధంగా సమర్థవంతంగా అమలు జరపవలసినదిగా కోరారు.

మాజీ నేరస్థులకు పునరావాస పథకం

హైదరాబాద్, జూన్ 19: స్వాతంత్ర్య దినోత్సవం, రిపబ్లిక్‌డే వంటి జాతీయ ప్రాముఖ్యంగల సందర్భాలలో తమ జైలు శిక్ష గడువు పూర్తి కాకుండానే విడుదలైవచ్చే మాజీ నేరస్థులు తిరిగి నేరాలకు ఒడిగట్టకుండా నిరోధించేందుకై వారికి పునరావాసం కలిగించేపథకాన్నిరాష్ట్రప్రభుత్వంపరిశీలిస్తున్నది.

ఇలాంటి పునరావాస పథకాన్ని తమిళనాడు మహారాష్ట్రంలో ప్రారంభించారు.

మూడవ పేకమిషన్ సిఫార్సులపై వివిధ మంత్రిత్వశాఖలనుండి అభిప్రాయాల సేకరణ

న్యూఢిల్లీ, జూన్ 19: వివిధ మంత్రిత్వ శాఖల క్రింద పనిచేసే ఉద్యోగుల వేతనాలపై మూడవ పే కమిషన్ చేసిన సిఫార్సులగురించి తమ వైఖరిని వివరించ వలసిందిగా పేకమిషన్ సిఫార్సులను నివారిస్తున్న ఆర్థికశాఖ విభాగం కోరింది. జూన్ 15 నాటికిఆయాశాఖలనుండి సమాధానాలు రావలసి ఉంది. అయితే వివిధ మంత్రిత్వ శాఖలకు ఒకే సమయంలో ఆర్థిక శాఖనుండి లేఖలందలేదు.

అందుచేత వివిధ శాఖలనుండి సమాధానాలు ఆలస్యంగా రావచ్చు.

రైల్వేబోర్డుతోసహా వివిధ మంత్రిత్వ శాఖలు తమకు కొంత వ్యవధి కావాలని కోరినవి. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులలో దాదాపు సగం మంది రైల్వేశాఖకు చెందినవారే. అయితే వివిధ పే కమిషన్ సిఫార్సుల పరిశీలనకు అదనపు సిబ్బంది కావాలని కొన్ని మంత్రిత్వ శాఖలు

మిగతా 3 వ పేజీలో

'స్వతంత్ర ప్రతిపత్తి'గల కాలేజీల ఏర్పాటుకు కృషి

పథక రచనకై కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖచే కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 19: కళాశాల విద్యను మెరుగుపరిచే నిమిత్తం "స్వతంత్ర ప్రతిపత్తి గల కళాశాలలను ఏర్పాటు చేసేటందుకు ఒక ఆచరణాత్మక పథకాన్ని తయారు చేయడానికి కేంద్ర విద్యాశాఖ ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

విశ్వవిద్యాలయాల నిధుల సంఘం సమావేశం ఆమోదించిన ఒక తీర్మానం మేరకు ఈ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. స్వతంత్ర ప్రతిపత్తిగల కళాశాలల ఏర్పాటుకు నిర్ణయించ వలసిన అంశాలను, మార్గదర్శక సూత్రాలను, ఆ కళాశాలలకు సహాయంచేసే తీరు గురించి ఈ కమిటీ క్షుణ్ణంగా పరిశీలిస్తుంది.

విద్యావిషయాల కమిషన్ ఇటువంటి కళాశాలలను ఏర్పాటు చేయాలని సూచించింది. సమర్థవంతంగా నిర్వహింప బడుతున్న కళాశాలలకు గాని, ఒక పెద్ద యూనివర్సిటీలోని చక్కటి ఖ్యాతిగడించిన కొన్ని కళాశాలలకు గాని కొంతవరకు స్వతంత్ర ప్రతిపత్తి ఇవ్వాలని ఆ కమిషన్ సూచించింది. ఇటువంటి కళాశాలలో విద్యార్థులను చేర్చుకునే విషయంలో స్వతంత్రంగా కొన్ని నిబంధనలను ఏర్పాటు చేసుకోంటాయి. విద్యకు సంబంధించిన కోర్సులను కూడా ఈ కళాశాలలే నిర్ణయించి పరీక్షలను కూడా జరుపుతాయి. ఈ కళాశాలలకు సంబంధించిన యూనివర్సిటీ మాత్రం కళాశాల కార్యకలాపాలను పర్యవేక్షించి, విద్యార్థులకు పట్టప్రదానం చేస్తుంది.

విశ్వవిద్యాలయ నిధుల సంఘం ఈసిఫార్సును ఆమోదించి, దీనిని పరిశీలించి, తమ అభిప్రాయాలనుతెలుపవలసిందిగాయూనివర్సిటీలను కోరింది.

22న శ్రీ టి. ఏ. పాయ్ హైదరాబాద్ రాక

హైదరాబాద్, జూన్ 19: కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ టి. ఏ. పాయ్ జూన్ 22 ఉదయం ఢిల్లీనుండి విమానంలో హైదరాబాద్‌కు వస్తారు. జూన్ 23న రాత్రి ఆయన ఢిల్లీకి తిరిగి వెడతారు.

హైదరాబాద్‌లో ఆయన లేక్ వ్యూ గెస్ట్ హౌస్‌లో ఉంటారు.

పాలం విమానాశ్రయంలో అంబులెన్సుల పరిస్థితి

నిబంధనలు నిర్దేశించిన స్థాయిలో లేవని దర్యాప్తు కమిషన్‌ముందు శ్రీ కపూర్ వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 19: ఢిల్లీలోని పాలం అంతర్జాతీయవిమానాశ్రయంలో రెండు అంబులెన్సులుమాత్రమే ఉన్నాయని, వాటి పరిస్థితి, నిబంధనలు నిర్దేశించిన వాటికంటె చాలా తక్కువ స్థాయిలో ఉన్నాయని, విమానాశ్రయం డైరెక్టర్ నేడు తెలియజేశారు.

గతేడాది సంభవించిన బోయింగ్ విమాన ప్రమాదంపై దర్యాప్తు కమిషన్ ఎదుట శ్రీ కపూర్ నేడు సాక్ష్యమిస్తూ, అంతర్జాతీయ విమానాశ్రయంలో నిబంధనల ప్రకారం మూడు అంబులెన్సులు ఉండాలని చెప్పారు.

పాలం విమానాశ్రయంలో కొత్త అగ్నిమాపక యంత్రాలను, అంబులెన్సులను ఏర్పాటు చేయాలని దాదాపు 8 మాసాల క్రిందటనే తాను తనపై అధికారులకు తెలియజేశానని, అయితే కొత్త అంబులెన్సులను సేకరించేలోగా, ఉన్న రెండు పాత అంబులెన్సులనే మరమ్మతుచేసి వినియోగించాలని అధికారులుఆదేశించారని, శ్రీ కపూర్ తన సాక్ష్యంలో తెలియజేశారు.

బోయింగ్ విమాన ప్రమాదంపై, ముఖ్యమైన అంశాలతో తాను అంతర్జాతీయ విమానాశ్రయ కేంద్ర సంస్థకు నివేదిక సమర్పించినట్లు శ్రీ కపూర్ వెల్లడించారు.

1970 నుండి ఇప్పటి వరకు ఢిల్లీ విమానాశ్రయంలో నాలుగు విమాన ప్రమాదాలు సంభవించినప్పటికీ, అగ్నిమాపక యంత్రాలు, అంబులెన్సులు, మొదలైనవాటిని ఎప్పటికప్పుడు పెద్దంగా ఉంచుటలో, పాలం విమానాశ్రయం అధికారులు ఘోరంగా విఫలమైనారన్న సూచనను శ్రీ కపూర్ అంగీకరించలేదు.

శ్రీమతి కళ్యాణి కుమారమంగళం, శ్రీమతి సతీష్ లాంబా న్యాయవాది శ్రీ పంజ్వాని అడిగిన ఒక ప్రశ్నకు శ్రీ కపూర్ సమాధానమిస్తూ, అంతర్జాతీయ విమానాశ్రయసంస్థ 1972 ఏప్రిల్‌లో ఏర్పాటు అయిందని, అప్పటినుండి అగ్నిమాపక యంత్ర పరికరాలు, మొదలైనవి, దేశంలోని సౌకర్యాలను బట్టి ఏర్పాటు చేయటం జరుగుతున్నదని, వివరించారు. అగ్నిమాపక యంత్రాలలో నీరు, నిబంధనలు నిర్దేశించిన దానికంటె తక్కువ ఉన్నదని ఆయన అంగీకరించారు.

అయితే తక్కువ అయిన మేరకు నీరు సరఫరా చెయటానికి విమానాశ్రయానికి, ఢిల్లీ అగ్నిమాపకదళం విభాగానికిమధ్య ఒక ఒప్పందం ఉన్నదని శ్రీ కపూర్ తెలియజేశారు.

బోయింగ్ విమాన ప్రమాదం సంభవించిన రోజు రాత్రి పాలం విమానాశ్రయంలోని అగ్నిమాపక యంత్రాలలో, నిబంధనలు నిర్ణయించిన మొత్తంలో దాదాపు సగం నీరు మాత్రమే ఉన్నదని శ్రీ కపూర్ అంగీకరించారు. అయితే నీరు వాస్తవంగా క్రాష్ టెండర్లలో లేకపోయినప్పటికీ, అగ్నిమాపక యంత్రాలకు ఉండే టాంకర్లలో మాత్రం అగినంతగా ఉన్నదని, అందువల్ల క్రాష్ టెండర్లలో లేకపోయినంత మాత్రాన పెద్దగా తేడాలేదని ఆయన వివరించారు.

ఢిల్లీ విమానాశ్రయానికి చుట్టు ప్రక్కల 8 కిలోమీటర్ల పరిధిలో గల ప్రాంతం భౌగోళిక పరిస్థితులు తనకు పూర్తిగా తెలుసునని శ్రీ కపూర్ చెప్పారు.

ఆంధ్రసమైక్యవాదులతో సంభాషణలకు కమిటీ

శ్రీ పి. వి. వర్గం వారిచే ఏర్పాటు

హైదరాబాద్, జూన్ 19: ఆంధ్ర సమైక్యవాదులతో సంప్రతింపులు జరపడానికి 6 గురు సభ్యులతో శ్రీ నరసింహారావు వర్గానికి చెందిన తెలంగాణా సమైక్యవాదులు ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఉభయుల మధ్యసంబంధాలు కలిగి యుండాలని హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్ సలహాను అనుసరించి ఈ కమిటీని ఏర్పాటు చేశారు.

ఈ కమిటీలో సభ్యులు: శ్రీయుతులు జి. రాజారామ్, ధర్మారెడ్డి, జనార్దనరావు (డిప్యూటీ స్పీకర్), ఎల్. నారాయణ్ ఎం. ఎల్. ఏ.లు, శ్రీ టి. గోవిందసింగ్, నరసింహాచారి ఎం. ఎల్. సి. లు. ఆంధ్ర సమైక్యవాదులతో సంభాషణలు జరపడానికి ఈ కమిటీకి శ్రీ నరసింహారావు వర్గంవారు ఆదేశం ఇచ్చారు. పార్టీకన్నా సమగ్రతకోరకు ఈ వర్గం కోరుతున్నందున శ్రీ కె. రాజమల్లు పథకం గూర్చి ఈ కమిటీ పరిశీలించ దలుచుకోలేదు. జూన్ 30న శ్రీ పంత్ ఇక్కడకు వచ్చేలోగా కమిటీ తన కార్యక్రమం పూర్తి చేస్తుంది.

హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదాలు: ఇద్దరి మృతి

హైదరాబాద్ జూన్ 19: జంట నగరాలలో నేడు సంభవించిన మూడు రోడ్డు ప్రమాదాలలో ఇద్దరు మరణించారు మరి యిద్దరికి గాయాలు తగిలాయి.

సికిందరాబాద్ పాట్నీక్రాస్ రోడ్డువద్ద దినపత్రికలు రవాణా చేస్తున్న టెంపో, లారీకి గుద్దుకొనగా టెంపో డ్రైవరు పీటర్‌దాస్ అక్కడికక్కడే మరణించాడు. లారీ డ్రైవర్‌ను అరెస్టు చేశారు.

హైదరాబాద్ హైకోర్టు రోడ్డు వద్ద ఒక లారీ ఒక మహిళను ఢీకొనడంతో ఆమె అక్కడికక్కడే మరణించింది. లారీ డ్రైవరు పరారీ అయాడు.

ట్యాంక్‌బండ్‌వద్ద జీప్, అంబులెన్సు కారు ఢీకొనడంతో ఇద్దరు గాయపడ్డారు వారిని గాంధి ఆసుపత్రిలో చేర్చారు.

జులై 2న రాష్ట్రాల ఇరిగేషన్ మంత్రుల సమావేశం

మదురై, జూన్ 19: వివిధ రాష్ట్రాల ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రుల సమావేశం జులై 2, 3, 4 తేదీలలో కొడైకెనాల్ లో జరుగుతుంది.

తమిళనాడు ప్రభుత్వం ఆతిధేయంక్రింద జరిగే ఈ సమావేశానికి కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు, వివిధ రాష్ట్రాల ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖమంత్రులు, చీఫ్ఇంజనీర్లు, కొన్నిరాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరవుతారు.

స్కైలాబ్ వ్యోమగాములచే ప్రయోగాల పరిపూర్తి

వ్యోమకేంద్రం, జూన్ 19: స్కైలాబ్ అంతరిక్ష కేంద్రానికి ఎన్ని చిక్కు సమస్యలు ఎదురైనప్పటికీ నిర్ణీత కార్యక్రమం ప్రకారం సకల శాస్త్ర ప్రయోగాలను జరిపి, అవసరమైన సమాచారాన్ని వ్యోమగాములు తయారు సేకరించగలిగారని భూతల కేంద్రం సైంటిస్టులు నిన్న చెప్పారు. 28 రోజుల వ్యోమ యాత్ర పూర్తి కావడానికి ఇంకా నాలుగు రోజుల వ్యవధి ఉంది.

స్కైలాబ్‌లో వ్యోమగాములు జరిపిన 87 ప్రయోగాలలో 80 నుండి 100 శాతం మేరకు సమాచారం సేకరించారని సైంటిస్టులు అన్నారు.

శ్రీ ప్రమాదీచ నామ సం॥ర
జ్యేష్ఠ బహుళ చవితి
1973 జూన్ 20 బుధవారం
చవితి ఉ. 6—54
శ్రవణం ఉ. 7—48
వర్జ్యం: రా. 12-03 ము 1-45 వరకు

విశ్వగత మహాశక్తి చేయు పని

"విశ్వాతీత పరాశక్తిచే పరాత్పరునినుండి, ప్రవర్తితమైన దానివల్ల కార్యరూపమున ... ప్రమాతకు వంగోకరూపమైన ... మహాశక్తి. లోకములను సృజించి, ... సృజింపబడిన లోకములలోనికి ఈ ... ప్రవేశిస్తుంది. లోకములను ... సంబంధములతో నింపి ధారణ చేయు ... మహాశక్తి సాన్నిధ్యమే.

— శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ

1973 జూన్ 20 బుధవారం

నమ్మకం లేని విమానయానం

భారతదేశంలో విమానయానం ప్రస్తుత భరితం కావడమే గాక నమ్మకం లేనిదిగా తయారైనది. విమానాశ్రయంలో షెడ్యూలు ప్రకారం విమానం బయలుదేరే వరకూ ఆ రోజు ప్రయాణం సాగుతుందనే ధైర్యం ప్రయాణీకులకు లేకుండా పోయింది. విమానాశ్రయానికి సకాలానికి వచ్చి గంటల తరబడి ప్రయాణీకులు వుండి పోవలసి వచ్చిన సందర్భాలు ఎన్నో వున్నవి. గంటల తరబడి వేచి వుండి చివరికి అధికారులు ఆరోజు విమాన సర్వీసు రద్దు అయినదని ప్రకటించగానే తిరిగి వెళ్ళిపోవలసి వచ్చిన సందర్భాలూ ఎన్నో వున్నవి. విమానాల సంఖ్యను పెంచి, విదేశాలనుంచి అత్యాధునికమైన విమానాలను తెప్పించి దేశంలో విమాన యానాన్ని మెరుగు పరిచామని సంతృప్తి చెందుతూవున్న అధికారులు ఆత్మ వంచన చేసుకుంటున్నారని చెప్పవలసి వుంటుంది. పౌర విమాన యాన శాఖ నిర్వహణ చాలా అసంతృప్తికరంగా వుంటున్నదని ఇటీవల సంభవించిన ప్రమాదాలు నిరూపించినవి. పాలం విమానాశ్రయంలోనే సాధన సామగ్రి, వివిధ పరికరాలు పాత కాలానికి చెందినవని వెల్లడి అయిన తరువాత ఇతర విమానాశ్రయాలలో పరిస్థితులను గురించి ప్రత్యేకంగా విచారింప వలసిన పనిలేదు. ఆధునిక వసతులతో అందమైన భవనాలను నిర్మించినంత మాత్రాన విమానాశ్రయం ఆధునికమైనదిగా కూరిపోదు. తగిన వసతులు లేని విమానాశ్రయాలు దేశంలో ఎన్నో వున్నవి. విమాన సర్వీసులను విస్తృత పరచినంత మాత్రాన ప్రయోజనం లేదు. ఆ దృష్ట్యా చూచినా విమానయాన సౌకర్యాలు లేని రాష్ట్రాలు ఇంకా వున్నవి.

ఇటీవలనే త్రివేంద్రం విమానాశ్రయంలో బోయింగ్ విమానం క్రిందికి దిగుతూ వుండగా ముందు చక్రాలలో ఒక చక్రం టైరు బద్దలైపోయినప్పుడు విమానాశ్రయంలో విడి టైరు లభింపక ఆ విమానాన్ని అక్కడే వుంచివేయ వలసిన దుస్థితి ఏర్పడింది. ఒక్క టైరు లేక పోవడం వల్ల బోయింగ్ తిరుగు ప్రయాణం రద్దయి ప్రయాణీకులకు ఎంత అసౌకర్యం కల్గిందో అధికారులు ఆలోచించినట్లు లేదు. అతిస్వల్పమైన ఈ లోపాలనే పౌర విమానయాన శాఖ సర్దుబాటు చేయలేనప్పుడు తరచు వైమానిక సిబ్బంది సాగించే సమ్మెలను ఏ విధంగా పరిష్కరింప కలుగుతుంది? బాంకులను మినహాయించితే పౌర విమానయాన శాఖలో జరిగినన్ని సమ్మెలు మరి ఏ శాఖలోనూ, పరిశ్రమలోనూ జరగడం లేదనే చెప్పవచ్చు. విమానయాన సిబ్బంది ఎప్పుడు ఎందుకు సమ్మె చేస్తారో తెలియదు. ఆ క్షణం వరకూ సమ్మెలో పాల్గొనే వారికి కూడా తెలియదేమోనన్న అభిప్రాయం కలుగుతుంది కొన్ని సమ్మెలు ప్రారంభమైన తీరును గమనించితే.

ఇండియన్ ఎర్‌లైన్స్‌కుచెందిన పైలెట్లు అకస్మాత్తుగా నిరవధిక సమ్మె ప్రారంభించారు. సమ్మె ప్రారంభించడానికి వీరు తెలిపిన కారణాలు అంత సమంజసంగా వున్నట్లు కన్పించదు. ప్రపంచంలోని ఇతరదేశాల పైలెట్లు పాటించని నియమ నిబంధనలను పాటించమని ఏర్‌లైన్సు అధికారులు వీరిని నిర్బంధించినట్లు కన్పించదు. సమ్మె ప్రారంభించడం సమంజసమేనని వాదన కొరకు అంగీకరించినా సమ్మెకు దారితీసిన సమస్యలను సంప్రతింపులద్వారా పరిష్కరించుకునేందుకు అవకాశం లేకపోలేదు. ఎదుటిపక్షం వాదాన్ని అంగీకరింపక పోయినా వినేందుకైనా పైలట్ల గిల్డు సిద్ధంగా లేక పోవడం ఏవిధంగానూ సమర్థనీయంగాదు. అకస్మాత్తుగా ప్రారంభించిన ఈ నిరవధిక సమ్మెవల్ల ఏర్ ఇండియా సంస్థకు కలిగిన ఆర్థిక నష్టం అలావుంచి వేలాది ప్రయాణీకులు తీవ్రమైన అసౌకర్యాలకు గురికావలసి వచ్చింది, ఇప్పటికీ రాజీ సంప్రతింపులలో పాల్గొనడానికి పైలెట్ల గిల్డు ప్రతినిధులు సిద్ధంగా లేరు.

క్రమశిక్షణ, బాధ్యతల గుర్తింపు అత్యంతావశ్యకమైన విమానయాన శాఖలోనే ఈవిధమైన ధిక్కారవైఖరి ప్రబలితే దేశంలో విమానయానం వృద్ధి కావడానికి అవకాశం లేదు. కేంద్ర ప్రభుత్వమూ ఏర్ ఇండియా ఈ పరిస్థితులపై సమగ్రమైన విచారణ జరిపి సమస్యలకు శాశ్వతమైన పరిష్కారాన్ని కనుగొనవలసి వుంటుంది. ఈ అనిశ్చిత పరిస్థితి కొనసాగితే ప్రజలకు విమాన యానంపై నమ్మకం పోతుంది. విమాన ప్రమాదాల సంఖ్య పెంగడానికే ఈ స్థితి తోడ్పడుతుంది. కాలయాపన చేయక ప్రభుత్వం సమ్మె పరిష్కారానికి చర్య తీసుకోవాలి. ఇతర ప్రజావసర సర్వీసులలో సమ్మెలను నివారించడానికి శాసనాలు చేయడం సాధ్యమైనప్పుడు విమానయాన శాఖలో సమ్మెలను నివారించడానికి మార్గం లేదా? బాధ్యతారహితంగా వ్యవహరించడానికి అలవాటైన సిబ్బంది పరంగా విమానయానం సాగడం క్షేమకరం కూడా కాదని అధికారులు, సిబ్బంది కూడా గ్రహించడం అవసరం

అగ్ని ప్రమాదాలు

అగ్ని ప్రమాదాలు అంతగా లేకనే ఈ సంవత్సరం ఎండాకాలం గడిచిపోయిందని ప్రజలు సంతోషిస్తూవుండగా అనేక ప్రాంతాలలో ఘోరమైన ప్రమాదాలు సంభవించి ఆస్తికి, ప్రాణాలకు నష్టం కలిగినట్లు వార్తలు రావడం ప్రారంభమైనవి. అక్కరకురాని అగ్నిమాపక యంత్రాలు రాష్ట్రంలో ఎక్కువగానే వున్నవి. కొన్ని సంవత్సరాలుగా సమయానికి ఈ అగ్నిమాపక యంత్రాలు పనిచేయడం లేదని ఫిర్యాదులు వస్తున్నా, వాటిని మరమ్మతుచేసి ఉపయోగపడే స్థితిలో వుంచేందుకు ప్రయత్నాలు జరగటమేలేదు పనికిరాని యంత్రాలను పెట్టి రాష్ట్రంలో అనేక అగ్నిమాపక కేంద్రాలను నిర్వహించడంవల్ల దండగఖర్చులు పెరగడం మించి ప్రయోజనం వుండటంలేదు. గుంటూరు కృష్ణా, పశ్చిమ గోదావరి. శ్రీకాకుళం జిల్లాలలో సంభవించిన అగ్నిప్రమాదాలవల్ల కలిగిన నష్టాన్ని అగ్నిమాపక యంత్రాలు సరియైన స్థితిలో వుంటే తగ్గించడానికి వీలుండేది.

అగ్నిప్రమాదాలను నివారించడం సాధ్యంకాకపోయినా నిరోధించడానికి వీలున్నదని అధికారులు భావించినందుననే రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో అగ్నిమాపక కేంద్రాలను స్థాపించడం జరిగింది. అయితే ఈ కేంద్రాలపై అజమాయిషీ తృప్తికరంగాలేదు. యంత్రాల స్థితిని ఎప్పటికప్పుడు పరీక్షించి వాటిని పనిచేయగల స్థితిలో వుంచేందుకు చర్యలు తీసుకుంటూ వున్నట్లయితే ఈఅగ్నిమాపక యంత్రాలు కేవలం అలంకారంగా వుండవు. క్రిందటి వారం బాపట్లలో సంభవించిన ఘోరమైన అగ్నిప్రమాదం అంతటి నష్టాన్ని కల్గించినదంటే స్థానికంగావున్న అగ్నిమాపక యంత్రాలు నామమాత్రంగా వుండిపోవడంవల్లనే అని అంగీకరింప వలసి వుంటుంది.

అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తప్ప ఇతర సమయాల్లో ఈ యంత్రాలకు. అగ్నిమాపక దళాలకు పనిలేకపోవడంవల్ల యంత్రాలు, సిబ్బంది ప్రమాదాలు సంభవించినపుడు పనికిరాని స్థితిలో వుండిపోవడం జరుగుతూ వుంది. మామూలు రోజులలో ఈ దళాలకు, యంత్రాలకు పని కల్పించడం గురించి ప్రభుత్వం ఆలోచన చేయవలసివున్నది. పట్టణాలలో కాకపోయినా గ్రామాలలో ఈ యంత్రాలను ఉపయోగించడానికి అవకాశం వుంటుంది. వర్షాకాలంలో మురుగు నీరును బయటికి పంపివేయడానికి ఇవి తోడ్పడవచ్చును. వరదనీరును వెళ్ళి బోయడానికి ఈ యంత్రాలను వినియోగించవచ్చును. ఆ విధంగానే కొన్ని ప్రాంతాలలో అవసరసమయాలలో వ్యవసాయ కార్యక్రమాలకు, ప్రజల అవసరాలకు నీరు సప్లయి చేయడానికి ఇది సహాయపడగలవు.

రాష్ట్రంలోని అగ్నిమాపక కేంద్రాల సర్వే జరిపి యంత్రాల మరమ్మతులకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు ఏర్పాట్లు చేయడానికిది తగిన సమయం. ప్రభుత్వ యంత్రాంగంలోని పరిపాలనా శాఖలలో పోలీసు శాఖతోపాటు అగ్నిమాపక విభాగంకూడా ప్రత్యేక శాఖగా వుంటున్నప్పుడు ఆ శాఖను గురించి ఇప్పటి కంటే ఎక్కువశ్రద్ధ తీసుకోవలసి వుంటుంది. పట్టణాలలో భవంతులు కూలిపోయిన సందర్భాలలో అగ్నిమాపక దళాల సహాయాన్ని పొందుతూ వున్నట్లే కొన్ని నిత్య కృత్యాలకు కూడా వీటి సేవను ఉపయోగించుకోవచ్చును. రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు సంబంధించి ఒక సమగ్రమైన పథకాన్ని రూపొందింప వలసిన అవసరం ఏర్పడింది.

ఇటీవలి అగ్ని ప్రమాదాలలో నష్టపడిన వారి పునరావాసానికి ప్రభుత్వం నిబంధనలను అనుసరించి సహాయం చేస్తుంది. అయితే తిరిగి అగ్నిప్రమాదాలకు అహుతి అయ్యే ఇళ్ళనుగాక అగ్నినిరోధక సామగ్రితో ఆవాసాలను నెలకొల్పడం అవసరం. ప్రభుత్వం సాధారణ భీమా వ్యాపారాన్ని నిర్వహిస్తున్నందున గ్రామాలలో జీవితభీమా వ్యాపారాన్ని ప్రచారం చేసినట్లే సామాన్యులకు అందుబాటులోవుండే ప్రీమియం రేట్లు నిర్ణయించి కనిష్ఠ, గరిష్ఠ మొత్తాలను నిర్ణయించి "అగ్నిభీమా"ను ప్రవేశపెట్టడం కూడా అవసరమవుతున్నది. పంటలభీమా గురించి ప్రభుత్వం ఆలొచిస్తున్నట్లు ఇటీవలనే ఆర్థికమంత్రి వెల్లడించారు. ఆ పథకంతోపాటు ఈ "అగ్ని భీమా" పథకం గురించికూడా ప్రభుత్వం ఆలోచింప వచ్చును. ఈ పథకంక్రింద లభించే ప్రీమియం మొత్తాలతో గ్రామాలలో నీటి వసతులను కూడా కల్పింపవచ్చును. ఈ నీటి వసతులు అగ్నిప్రమాదాలప్పుడు ఉపయోగపడ్డమే గాక మామూలు రోజులలో కూడా ప్రజలకు త్రాగునీరు సప్లయి చేయగలవు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇందుకు సంబంధించి సమగ్ర పథకాన్ని రూపొందించితే క్రమంగా అగ్నిప్రమాదాలను నివారించడం కూడా సాధ్యం కావచ్చును.

అన్నా డి. ఎం. కె. లో హెచ్.వి. హాండే చేరిక
తమిళనాడు అసెంబ్లీలో స్వతంత్రపార్టీ నాయకుడు

మద్రాసు, జూన్ 19 : తమిళనాడు శాసనసభలో స్వతంత్ర గ్రూపు నాయకుడు డాక్టర్ హెచ్. వి. హాండే అన్నా డి. ఎం. కె. నాయకుడు శ్రీ ఎం. జి. రామచంద్రన్ సమక్షంలో నేడు అన్నా డి. ఎం. కె. లో చేరారు.

డాక్టర్ హాండే చేరడంత అసెంబ్లీలో అన్నా డి. ఎం. కె. సభ్యులు సంఖ్య 12 కు పెరిగింది.

అధికారులలో గల అవినీతిని నిర్మూలించేందుకు, మద్యనిషేధం అమలు జరపడానికి జరిగే పోరాటం లో శ్రీ రామచంద్రన్ కృషికి మద్దతుగా అన్నా డి. ఎం. కె. లో తాను చేరానని ఒక ప్రకటనలో శ్రీ హాండే చెప్పారు.

ఎంతో బాగా ఆలోచించిన పిమ్మట తానీ చర్య గైకొన్నానని, బయటనుండి మద్దతు ఇవ్వడంకన్న అన్నా డి. ఎం. కె. లో చేరడానికి నిర్ణయించినట్లు శ్రీ హాండే అన్నారు. 235 మంది సభ్యులుగల అసెంబ్లీలో స్వతంత్ర పార్టీ సభ్యుల సంఖ్య ఇప్పుడు అయిదుకు తగ్గిపోయింది. 13 మంది సభ్యులతో పాత కాంగ్రెస్ ఇప్పుడు బలమైన ప్రతిపక్షంగా వున్నది.

శ్రీ హాండే అఖిలభారత స్వతంత్రపార్టీ సంయుక్త కార్యదర్శిగాను, తమిళనాడు శాఖ కార్యదర్శిగాను పనిచేశారు.

వాషింగ్టన్, జూన్ 19: దక్షిణ వియత్నాంపై హానోయ్ పెద్ద ఎత్తునదాడులు జరిపే పక్షంలో, ఉత్తర వియత్నాంపై అమెరికా తిరిగి బాంబుల దాడులు ప్రారంభించాలని తాను సిఫారసుచేయగలనని ఇటీవల రక్షణ మంత్రిగా నామినేట్ చేయబడిన డాక్టర్ జేమ్స్ ష్లెసింగర్ నిన్న అమెరికన్ కాంగ్రెస్‌లో ప్రకటించారు.

నిక్సన్, బ్రెజ్నెవ్‌ల అంగీకారం

1వ పేజీ తరువాయి

మంత్రి విలియం రోజర్స్ సోవియట్ విదేశాంగ మంత్రి ఆంద్రీ గ్రోమికోలు భారతకాల మానం ప్రకారం నేటి రాత్రి ఎనిమిదిగంటలకు సంతకాలు చేయగలరని శ్రీ జీగ్లర్ వెల్లడించారు.

వ్యవసాయ పరిశోధన, అభివృద్ధికి సంబంధించిన మరొక ఒడంబడికపై కూడా ఇద్దరు విదేశాంగమంత్రులు సంతకాలు చేసే అవకాశం కలదని ఆయన చెప్పారు. లోగడ జరిగిన సంప్రదింపులలోనే ఈ ఒడంబడికలను రెండుదేశాల నిపుణులు తుదిరూపు మిచ్చినట్లు ఆయన వివరించారు.

అణుశక్తి వినియోగంపై రెండు దేశాల మధ్య మరొకఒడంబడిక కుదరవచ్చునని అభిజ్ఞ వర్గాలవారు వెల్లడించారు.

కంబోడియాపై బాంబింగ్ నిలుపుదలకు విజ్ఞప్తి

కంబోడియాపై అమెరికా బాంబుల దాడులను నిలిపివేయాలని, వియత్నాం శాంతి ఒడంబడికను సాధ్యమైనంత శీఘ్రంగా కంబోడియాకుకూడా విస్తరింప చేయాలని సోవియట్ అధికారులు నిన్న అమెరికాకు విజ్ఞప్తి చేశారు.

సోవియట్ ప్రతినిధి శ్రీ జమ్యాతిన్ నిన్న పత్రికల వారితో మాట్లాడుతూ కంబోడియాలో ఎంత శీఘ్రంగా ఒక పరిష్కారం కుదిరి, అక్కడ బాంబుల దాడులను నిలిపివేసే పక్షంలో అంత శీఘ్రంగా అక్కడ శాంతి ఏర్పడగలదని ఉద్ఘాటించారు.

బ్రెజ్నెవ్‌కు నిక్సన్ విందు

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ అధినేత లియొనిడ్ బ్రెజ్నెవ్ గౌరవార్థం ప్రెసిడెంట్ నిక్సన్ నిన్నరాత్రి వైట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విందుకు ఆహ్వానింప బడిన మొత్తం 125 మంది ప్రముఖులలో అమెరికా సెనెటర్ అధికారులు, సంపన్నులైన వాణిజ్య నేతలు, కొందరు హాలీవుడ్ నటులు, కొందరు కార్మిక నాయకులు కూడా వున్నారు.

సోవియట్ యూనియన్ తరపున హాజరైన ప్రతినిధులలో అమెరికాలోని సోవియట్ రాయబారి అనటోలి డొబ్రినిన్‌తో సహా మొత్తం 22 మంది వున్నారు.

వైస్ ప్రెసిడెంట్ స్పిరో ఆగ్న్యూ, ప్రజాప్రతినిధులసభ స్పీకర్, చీఫ్ జస్టిస్, ముగ్గురు మంత్రులు, విదేశాంగమంత్రి రోజర్స్, ట్రెజరీ మంత్రి జార్జి షుల్ట్జ్, వ్యవసాయమంత్రి ఎర్ల్ బట్జ్ ప్రభృతులు హాజరైనారు.

బోనసు పరిశీలకసంఘం సమావేశం

మద్రాసు, జూన్ 19. బోనసు పరిశీలకసంఘం జూన్ 20, 21 తేదీలలో బొంబాయిలో సమావేశమై కేంద్రప్రభుత్వ ఉద్యోగుల బోనసు విషయంపై పరిశీలన జరుపుతుంది. ఈసమావేశంలో సంఘం తన నివేదికపై కూడా చర్చలు జరుపుతుంది.

కలకత్తా, జూన్ 19: కలకత్తా కస్టమ్స్ అధికారులు స్థానిక పోస్టాఫీసునుండి లక్ష రూపాయలమేరకు దొంగ సరకులను స్వాధీనం చేసుకున్నారు. బొంబాయినుండి వచ్చిన అనేక పార్సెల్స్ ఇందులో ఉన్నాయి.

తమిళనాడులో దశలవారీగా తిరిగి మద్యనిషేధం
రానున్న సెప్టెంబర్‌నుండి అమలుజరుపనున్నట్లు శ్రీ కరుణానిధి ప్రకటన

మద్రాసు, జూన్ 19 : తమిళనాడులో సెప్టెంబరు ఒకటి నుండి దశలవారీగా మద్య నిషేధాన్ని అమలుజరుపడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తొలిచర్యగా రాష్ట్రంలో ఇప్పుడున్న 7090 కల్లుదుకాణాలను మూసివేస్తారు. మంత్రివర్గ సమావేశానంతర ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి ఈ విషయాన్ని పత్రికా విలేఖరుల సమావేశంలో వెల్లడించారు.

దశలవారీగా మద్యనిషేధాన్ని తిరిగి ప్రవేశపెట్టడంగూర్చి పరిశీలన జరుపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ డి. ఎం. కె. జనరల్ కౌన్సిల్ తీర్మానం చేసిన అనంతరం ఈ నిర్ణయం గైకొన్నారు.

కల్లుదుకాణాల మూసివేతవల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రతియేడూ రు.11 కోట్లు నష్టపోతుందని శ్రీకరుణానిధిచెప్పారు. ఈనష్టాన్ని భర్తీచేయడానికి ఆదాయాన్ని పెంచడానికి వివిధ రకాలచర్యలు గూర్చి ప్రభుత్వము పరిశీలిస్తున్నదని త్వరలో ఈ చర్యల్ని ప్రకటిస్తారని ఆయన చెప్పారు.

రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాన్ని అమలు పరచడానికి సంసిద్ధమవుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి సహాయం చేయడానికి కేంద్రం ముందంజవేయాలని ముఖ్యమంత్రి అభ్యర్థించారు.

ప్రత్యక్షచర్యకు అన్నా డి. ఎం. కె. నిర్ణయం

మద్యనిషేధాన్ని తిరిగి ప్రవేశపెట్టడానికి డి. ఎం. కె. ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ, ఈ సమస్యపై ప్రత్యక్ష చర్య గైకొనాలన్న తమ నిర్ణయంలో ఎట్టి మార్పుఉండబోదని ఆ నిర్ణయానికి పార్టీ కట్టుబడి వుండగలదని అన్నా డి. ఎం. కె. నాయకుడు శ్రీ ఎం. జి. రామచంద్రన్ నేడు అన్నారు.

మద్యనిషేధాన్ని శ్రీకరుణానిధిగాని, డి.ఎం.కె. పార్టీగాని, నిజాయితీతో అమలు జరుప బోవడం లేదని నేను విశ్వసిస్తున్నానని ఆయన అన్నారు.

మద్యనిషేధం సమస్యపై డి.ఎం. కె. గాని, పాత కాంగ్రెసుకాని నిజాయితీతో వ్యవహరించడం లేదని ఆయన ఆరోపించారు. వారి పార్టీ సభ్యులు చాలా మంది పాతవర్తకం, పరిశ్రమలతో సంబంధం కలవారని ఆయన ఆరోపించారు.

మెరకపటిన జలాంతర్గామి

కేప్స్, ఫ్లోరిడా, జూన్ 19: నలుగురు సిబ్బందితో ఒక జలాంతర్గామి నిన్న ఇక్కడ సముద్రతీరంపై కిమెరకపట్టింది. ఒకయుద్ధ నౌక శిధిలాలలో చిక్కుకునిపోయిన ఈ జలాంతర్గామిని రక్షకబృందం బయటకు లాగగలిగారు. అట్లాంటిక్‌లో 30 గంటలపాటు శిధిలాలలో చిక్కుకుని పోయిన ఈనలుగురిలో ఇద్దరు బ్రతికి బయటపడగలిగారని మిగిలిన ఇరువురు ఏమైనదీ ఇంకా తెలియలేదని అమెరికా నౌకాదళ ప్రతినిధి ఒకరు చెప్పారు.

బ్రోచ్, జూన్ 19: పెళ్ళికోసం ట్రాక్టర్ బండిమీద ప్రయాణంచేస్తున్న కొందరు ట్రాక్టర్ బోల్తాపడినందున ఒకరు మరణించారు. 30 మందికి గాయాలు తగిలాయి. ఆరుగురి పరిస్థితి తీవ్రంగా ఉంది.

పి. ఎల్. 480 నిధుల సమస్యలపై చర్చలు
సత్వర పరిష్కారం ఆవశ్యకతపై ఇండియా, అమెరికాల ఏకాభిప్రాయం

వాషింగ్టన్, జూన్ 19 : ఇండియాలో సుమారు రు. 100 కోట్ల మేరకు నిల్వ ఉన్న పి. ఎల్. 480 నిధుల సమస్య పరిష్కారం కొరకు ఇండియా, అమెరికాల మధ్య జరుగుతున్న చర్చలలో కొంత పురోగతి ఏర్పడినట్లు దౌత్య వర్గాలద్వారా తెలుస్తున్నది. ఇండియా గత 20 సంవత్సరాలలో అమెరికా నుండి దిగుమతి చేసుకొన్న ఆహార ధాన్యాలకు ఈ మొత్తం చెల్లించవలసి ఉంది.

ఇండియా, అమెరికాల మధ్య సంబంధాలను మెరుగుపరుచుకొనటానికి పి. ఎల్. 480 నిధుల సమస్య ప్రధాన అవరోధంగా ఉన్నది. ఈ సమస్య పరిష్కారం కొరకు ఒక ఒప్పందానికి రావటం అవసరమని ఉభయ దేశాలూ గుర్తించినాయి. అయితే ఈ సమస్య పరిష్కారం కొరకు ఇండియా, అమెరికాల మధ్య సుదీర్ఘమైన సంప్రదింపులు అవసరమని దౌత్యవర్గాలవారు భావిస్తున్నారు.

ఇండియా, అమెరికాల ఆర్థిక సంబంధాలకు నూతన ప్రాతిపదికను ఏర్పరుచుకొనే విషయంలో ఉభయ దేశాలు ఆసక్తిని వెల్లడించినట్లు అమెరికా విదేశాంగ శాఖ అధికారి ఒకరు నిన్న తెలియజేశారు.

పి. ఎల్. 480 నిధుల సమస్యపై ఇండియాతో సంప్రదింపులకు అమెరికా సంసిద్ధతను తెలియజేసినట్లు ఆయన వెల్లడించారు.

ఢిల్లీలోని అమెరికా రాయబారి మొయినిహాన్ త్వరలో వాషింగ్టన్‌కు రానున్నారు. పి. ఎల్. 480 నిధుల సమస్యపై భారత ప్రభుత్వ భావాలను ఆయన అమెరికా ప్రభుత్వానికి వివరించగలరని తెలుస్తున్నది. ఉభయ దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను మెరుగుపరచుకొనే విషయమై కూడామొయినిహాన్ తన ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతారు.

కపిలేశ్వరపురంలో హరికథా పాఠశాల

రాజమండ్రి, జూన్ 19: తూర్పు గోదావరి జిల్లా కపిలేశ్వరపురంలో ఇటీవల హరికథ పాఠశాలకు శ్రీ తన్నీరు బుల్లెయ్య ప్రారంభోత్సవం చేశారు. శ్రీ గుత్తి సుబ్బారావు స్వాగతం చెప్పారు. ఈ పాఠశాలకు ప్రముఖ హరికథకులు శ్రీ కడలి వీరదాస అధ్యాపకులుగా వ్యవహరిస్తారు. జిల్లాపరిషత్ ఛైర్మన్ శ్రీ ఎస్. బి. పి. బి. కె. సత్యనారాయణరావు శ్రీ వీరదాసుకు నూతన వస్త్రాలు బహూకరించి సత్కరించారు.

కోపెన్‌హేగన్, జూన్ 19: ఇజ్రేల్ ప్రధాని పదవికి తిరిగి పోటీచేయడానికి శ్రీమతి గోల్డామేయర్ నిర్ణయించినందుకు ఈజిప్టు విదేశాంగమంత్రి మహమ్మద్ ఎల్‌జియాత్ విచారాన్ని వ్యక్తంచేశారు.

అగ్రరాజ్యాల కొత్త ఎత్తుగడలు

1 వ పేజీ తరువాయి

కొనసాగడం. మిక్కిలి ప్రమాదకరమని, ప్రజాస్వామిక శాంతియుత పద్ధతుల పట్ల విముఖతతో యుద్ధానికి కాలుదువ్వే శక్తులకు దీనివల్ల ప్రోత్సాహం లభించగలదని శ్రీమతి ఇందిరాగాంధీ తీవ్రంగా హెచ్చరించారు.

'లోగడ వచ్చిన్న యుద్ధం సాకుతో అగ్రరాజ్యాలు చిన్న దేశాలకు ఆయుధాలు సరఫరా చేస్తుండేవి. ఇప్పుడు ప్రాంతీయ సమానతా సంరక్షణ సాకుతో ఆయుధ సప్లయి కొనసాగుతున్నది' అని ప్రధాని వివరించారు.

బయట నుంచి ఆయుధాలను సప్లయి చేయడం వల్ల సుస్థిరతకు దోహదం కాగలదని భావించడం శుద్ధ తప్పు. ఎందుకంటే ప్రజాస్వామిక. శాంతియుత పరిష్కార మార్గాల పట్ల విశ్వాసం లేని శక్తులకు, కయ్యానికి కాలుదువ్వే నిమిత్తం ఇవి తోడ్పడుతాయి అని శ్రీమతి ఇందిరాగాంధీ స్పష్టం చేశారు.

'ఏది ఏమైనప్పటికీ దారిద్ర్యాన్ని నిర్మూలించి, ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా సమసమాజాన్ని సంస్థాపించగలమన్న ప్రగాఢ విశ్వాసం మాకు వున్నది. ఎన్ని అడ్డంకులు వచ్చినా యిది చెక్కుచెదరనిది' అని ప్రధాని అన్నారు.

'మా ప్రజలలో ఓర్పు నశిస్తున్న సంగతి మాకు తెలుసు. ప్రజల సహేతుకమైన కోర్కెలను, ఆశయాలను సిద్ధింపజేయడంలో మా వ్యవస్థ విఫలమైతే ప్రజలు ఇతర పద్ధతులకు దిగవచ్చు. అయినప్పటికీ మేము ఎన్నుకొన్న ప్రజాస్వామిక, శాంతియుత మార్గం మా ఆర్థిక అవసరాలను నెరవేర్చగలదని మేము విశ్వసిస్తున్నాము' అని శ్రీమతి ఇందిరాగాంధి ఉద్ఘాటించారు.

ఉద్రిక్తతలు సడలడం పట్ల ప్రధాని హర్షం వ్యక్తం చేస్తూ అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం వల్లనే నిజమైన శాంతి ఏర్పడగలదని పునరుద్ఘాటించారు.

రాజ్యవిస్తరణ కాంక్ష లేనేలేని ఇండియా, కెనడా వంటి దేశాలు అంతర్జాతీయ వ్యవహారాలలో దూరదృష్టితో వ్యవహరిస్తున్నాయని ప్రధాని అన్నారు.

రెండు దేశాల సంస్కృతి, సంప్రదాయాలు వేరైనా ఒకేవిధమైన లక్ష్యాల కోసం సమష్టిగా కృషి చేస్తున్నవని అన్నారు.

వలసతత్వం, జాతివివక్షత వంటి అంతర్జాతీయ సమస్యలపైనను. అంతర్జాతీయ వాణిజ్యం వంటి ఆర్థిక సమస్యలపైనను కెనడా ఇండియాలు పరస్పర సహకారంతో వ్యవహరించినట్లు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈ సందర్భంగా ఉదహరించారు.

సంపన్న దేశాల వైఖరిపై నిశిత విమర్శ

వర్ధమాన దేశాల ఆర్థిక పరిస్థితి పట్ల సంపన్న దేశాలు చిన్న చూపుతో వ్యవహరిస్తున్నందుకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిశితంగా విమర్శించారు. 'సంపన్న దేశాలు మరింత సహేతుకమైన వాణిజ్య విధానాలను అనుసరిస్తే వర్ధమాన దేశాల ఆర్థికాభివృద్ధి కృషి మరింత సమర్థవంతం కాగలదు. వాణిజ్యం విషయంలో అనేక పారిశ్రామిక సంపన్న దేశాలు కూడా తమకు చిన్న రాజ్యాలనుంచి రక్షణ అవసరమన్న అభిప్రాయంతో వ్యవహరించడం జరుగుతున్నది అని ప్రధాని పేర్కొన్నారు.

తర్వాత ఇండియా కెనడా ప్రధానులు వివిధ అంతర్జాతీయ సమస్యలపై దాదాపు రెండుగంటల సేపు చర్చలు జరిపారు. 1971 యుద్ధం తర్వాత సంభవించిన సాంఘిక, రాజకీయ, ఆర్థిక పరిణామాలను గురించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వివరించినట్లు తెలుస్తున్నది.

అట్టావాలో ఆనంద మార్గీయుల నిరసన ప్రదర్శనలు

అట్టావా, జూన్ 19. భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి బసచేసిన కెనడా గవర్నర్‌జనరల్ భవనంముందు 50 మంది ఆనందమార్గ సంఘ సభ్యులు నినాదాలు చేశారు. శ్రీమతి ఇందిరాగాంధీ అట్టావాలో ఉన్న రెండు రోజులు తాము ప్రదర్శనలు జరుపగలమని వీరు అన్నారు కెనడా ప్రధాని ట్రూడోతో శ్రీమతి గాంధి చర్చలనిమిత్తం వచ్చినప్పుడు వీరు నినాదాలు చేశారు.

లేఖలు :

ద్వారకా తిరుమల సమస్య

ఆర్యా, ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్యమైన పుణ్యక్షేత్రములలో ఒకటైన శ్రీ ద్వారకా తిరుమల క్షేత్రమునకు వేలాది భక్తులు స్వామి దర్శనార్థము వచ్చుటకలదు. ఈ పుణ్య క్షేత్రమును శ్రీ స్వామి వారి ఆలయుము వద్దైరా కృష్ణా జిల్లా మైలవరం జమీందార్లు నిర్మించి ధర్మదాతలని పేరుగాంచిరి. వారి పాలనలో స్వామి వారి కైంకర్యములు వంశ పారంపర్యముగా పనిచేయు అర్చక స్వాములు మరియు, వాయు బ్రాహ్మణుల సాధకములు గుర్తింప బడి న్యాయ పాలన జరిగినది, అనుటలో అతిశయోక్తి లేదు. ప్రస్తుతం వారి చేతులలో నుండి దొరతనం వారి చేతిలోనికి వచ్చిన తరువాత స్వామివారి అభివృద్ధి కార్యక్రమములు చేయుటలేదు. కాని సిబ్బందిని విరివిగా పెంచి స్వామి వారికి వచ్చు ఆదాయములో సగము పైగా ఖర్చు చేయుచున్నారు. వంశ పారంపర్యముగా ఉంటున్న అర్చకులు, మంగళ్ళు ఇచ్చుటకు మొక్కులు తీర్చుకొనుటకు వచ్చు భక్తులకు సేవచేసి వారి ఆదరణపొంది వారు సంతోషముతో ఇచ్చు పైసలను తీసకొన కూడదనిఆంక్షల పెట్టి, వారిపై లేనిపోని నిందారోపణలు చేయుచున్నారు. వీరుఇచ్చట స్వామిపుట్టినప్పటి నుండి ఆదాయమున్నా లేక పోయినా స్వామిని నమ్మి సేవ చేసుకొను చున్నారు. ప్రస్తుతం ఏదో కొద్ది. ఆదాయం వచ్చినప్పటికీ ఇక్కడ అధికారుల దృష్టిలో వీరు దొంగలుగా గుర్తించుట శోచనీయం.

దేవస్థానం అధికారులు అభివృద్ధి కార్యక్రమములు చేయుట లేదనుటకు ఒక నిదర్శనం ఇచ్చుటకు 6 ఫ. దూరంలో కుంకుళ్ళమ్మ అమ్మవారి ఆలయము కలదు,అది గ్రామస్థుల ఆధీనంలో ఉండగా కానుకలు ప్రోగుచేసి అమ్మవారి గర్భ గుడి మరియు సత్రము కట్టియున్నారు. ఇప్పటికి ఆరు, ఏడు సంవత్సరముల క్రితం ఆదాయం బాగుగా వచ్చుచున్నదని ఈ దేవస్థానం వశపరచుకున్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకూ అభివృద్ధి కార్యక్రమములు చేయుకపోగా ఉన్న సత్రం కూడా కూలిపోయినది. దేవస్థానపు ఆర్గనైజేషనువారు వారి తప్పులను తెరమరుగ నుంచుకొని మంగళ్ళ తప్పులను న్యాయబద్ధులవలె ఎత్తి చూపించుచున్నారు. కావున పై అధికార్లు ఈ విషయము గమనించి తగిన చర్యను తీసుకొనుచూ అభివృద్ధి కార్యక్రమములకు తోడ్పడ గలరు.

గోరింట్ల వీరన్న,
ద్వారకా తిరుమల.

కాంగ్రెసువాదుల తక్షణ కర్తవ్యం

ఆర్యా, ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సంఘం తెలంగాణా కాంగ్రెస్ ఫోరం వారు సంయుక్తంగా విభజనను గుర్తించి తీర్మానించటం జరిగింది. ఈ సమస్య యింత కాలం తేలకుండా సానుడుగా సాగడానికి అధికార కాంగ్రెస్‌దే బాధ్యత అని వారికి తెలియదా? ఉభయ ప్రాంతాలలోని కాంగ్రెస్ ప్రత్యేక వాదుల నాయకత్వం అను సరిస్తున్న విధానాల ఫలితంగానే యీ దురదృష్టకర పరిస్థితులేర్పడ్డాయని గుర్తించరా? ఈ పెద్దమనుషులు తరచుగా ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతూ ప్రకటనలు చేస్తున్నారు తద్వారా పదవులకోసం ప్రాకులాడటానికి ప్రాతిపదిక తప్ప జరుగుతున్నది వేరేదీ లేదు. ఈ నాడు రాష్ట్రంలో ఏర్పడి ఉన్న నియంతృత్వ ధోరణికి పూర్తి బాధ్యత వీరిదేనని చెప్పగలను. సామాన్య ప్రజలకు ఆవశ్యకమైన ఉపాధి, ఆహార గృహ సౌకర్యాలను సమకూర్చలేని ప్రభుత్వాన్ని పట్టుకు వ్రేలాడటం క్షంతవ్యం కాదు. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలోని ప్రజానీకం కాంగ్రెస్ వారి విధానాలపట్ల విసిగిపోయి ఉన్నారు. ఉత్తమ ప్రభుత్వం, రాష్ట్ర విభజన ప్రాతి పదికలపైన వీరిని ఎన్నికల్లో తిరిగి పోటీ చేయవలసినదిగా కోరుతున్నాను. రాష్ట్రంలో జరపవలసిన ఆరు ఉప ఎన్నికలను ఎందుకు జరపలేదని అడుగు తున్నాను.

పి. వి. కె. రావు,
ఎం. ఎల్. సి.
కాకినాడ.

ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వలేని స్థితి

ఆర్యా !

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, ఉపాధ్యాయులకు పని చేసిన కాలానికి జీతాలు ఇవ్వలేని దుర్భాగ్య స్థితిలో వుంది. అది నెలలుకాదు సం. రంలు కూడా దాటిపోతూవుంది. నాగరిక ప్రభుత్వానికిది తలవంపు. సమసమాజం స్థాపిస్తాం, అనేదే ధీమ్మిబట్టి అపహాస్యం పాలవుతుంది.

దేశంలో కేంద్ర ఉద్యోగుల వేతనాలకంటే, యితర రాష్ట్ర ఉద్యోగుల జీతాల కంటే, ఆంధ్రలో ఉద్యోగుల ఉపాధ్యాయుల జీతాలు తక్కువనే విషయంఅందరికీ తెలుసు. ఆ చాలీ చాలని జీతాలయినా సకాలంలో యిచ్చే ఆనవాయితీ మన రాష్ట్రానికి లేదు.

రాష్ట్ర వ్యాప్తంగా హిందీ పండితులకు 6 నెలలనుండి 15 నెలలవరకు జీతాలు లేవు, సోషలు వెల్ఫేరు ఉపాధ్యాయులకు తూ. గో. జిల్లాలో, అమలాపురం సమితిలో 6 నెలలుగా జీతాలు లేవు. మునిసిపల్ ఉపాధ్యాయులకు 6 నెలలనుండి సం. రం వరకు జీతాలు లేవు. సామర్లకోట, ము. పేట్ల, ఆకలి వారాలు, అడుక్కునే వారాలు చేస్తున్నారు. స్కూలు కండక్టర్లనులకు 13 నెలలుగా జీతాలు లేవు.

యిందుకు ప్రధాన కారణం ప్రభుత్వం గ్రాంటు రిలీజ చేయక పోవుటయే అని తెలుస్తూ వుంది. సోషలిస్టు వెల్ఫేరు వారికి గ్రాంటు రిలీజ చేసిన, డి. ఎస్. డబ్ల్యు. ఓ., ఎడ్జస్టుచేసి డ్రాఫ్టు పంపుటకు 2 నెలలు పడుతుంది కనీసం జిల్లా సోషలు వెల్ఫేరు ఆఫీసరుకు ఒక సొంత నెంబరులో అక్కౌంటు అయినా లేకపోవుట దీనికి కారణం.

యిప్పటికయినా ప్రభుత్వం, ఈ విధానాలు పరిశీలించుకొని, ఆలోచనలతోనే కాలం గడపక, ఆచరణకు పూనుకోవాలనీ, నెలవారీ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించే ఏర్పాట్లు చేయాలని కోరుచున్నాము.

అప్పారి. వెంకటస్వామి
అమలాపురం.

గ్రహబలం

21-6-73 గురువారం

శ్రీ ప్రమాదీచ జ్యేష్ఠ బహుళ పంచమి ఉదయం 7—53 ధనిష్ఠ ఉదయం 9—25 కు, ఆర్ద్ర కార్తె తెల్లవారుజామున 4—25 కు ప్రవేశం. ఫలితం:— వాయు పీడ— స్వల్ప వృష్టి, ఈరోజు ఉదయం 7—53 లోపుగ వర్జ్యము గమనించి ప్రయాణములు చేయవచ్చును.

మేషం : తీవ్రాలోచనలు — ఆందోళన ఉన్న వృత్తి ఉద్యోగాలలో అభివృద్ధి, ఆధ్యాత్మిక వ్యాసంగం — కార్య సాఫల్యం వుండవచ్చు. ప్రయాణాలలో జాగ్రత్త చూపండి.

వృషభం : త్రిప్పట — శ్రమ వున్నా మీరు కార్యాలు సాధించగలరు. వృత్తిలో అభివృద్ధి సూచన లుంటాయి. ప్రయాణ సూచనలున్నాయి. అకాలంలో ఆహార విహారాలలో జాగ్రత్త మంచిది.

మిథునం : వృత్తి ఉద్యోగాలలో బాధ్యతలు చిరాకు కలిగిస్తాయి. తొందర కార్యక్రమాలతో క్షణం తీరిక వుండదు. నిద్రాభంగం — కళత్ర సౌఖ్యాలక సమస్యలు ఉండవచ్చు. ఆరుద్ర వారికి జాగ్రత్త సూచన.

కర్కాటకం : ప్రయాణాలలో ప్రమాదాలుంటాయి. అకాలంలో ఆహార విహారాలవల్ల ఆరోగ్యం క్షీణించవచ్చు. వృత్తి ఉద్యోగాలు చిరాకు కలిగిస్తాయి. జాగ్రత్త వుంచిది.

సింహం : మీ ఆలోచనలు పరిపరివిధాల సాగుతాయి. వృత్తిలో నిలకడ చూపితే కొంత ఫలితం వుంటుంది. విలాసాలకు, ఆడంబరాలకు అధిక వ్యయం చేస్తారు. ప్రయత్నాలు క్రమంగా నెరవేరుతాయి.

కన్య : స్థిరాస్తి వ్యవహారాలుంటాయి. బంధు మిత్రులతో, విద్యా వైజ్ఞానిక వ్యాసంగంతో కాలం గడుపుతారు. చేసిన ప్రయత్నాలు నిరాటంకంగా కొనసాగుతాయి.

తుల : అనుకూల మయిన రోజు. మిత్ర సహాయం వల్ల మీ కార్యాలు సాగుతాయి. వృత్తి ఉద్యోగాలలో బాధ్యత అధికంగా వున్నా ఆర్థిక ప్రోత్సాహం వుంటుంది. సంఘంలో పలుకుబడి వుంటుంది.

వృశ్చికం : కుటుంబ — ఆర్థిక సమస్య అధికంగా వుంటాయి. సరస ప్రసంగాలు విరసంగా మారేఅవకాశాలున్నాయి. ప్రయాణాలలో అన్నివిధాల జాగ్రత్త చూపడం మంచిది. వృత్తిలో అధికభారం సంభవం.

ధనుస్సు : వ్యసనాలపై ఆసక్తి ఎక్కువ. విలాసాలలో మునిగి తేలితే వచ్చేది చివరికి వైరాగ్యం, వృత్తి ఉద్యోగం రంగాల పోటీ వున్నా కొంత ఫలితం వుంటుంది. తలచిన పనులు విదానంగా సాగుతాయి.

మకరం : త్రిప్పట — శ్రమగల కార్యాలు అధికంగా వుంటాయి. వృత్తి ఉద్యోగాలలో తగిన ప్రోత్సాహం వుంటుంది. గుప్త మార్గాల ధనాదాయం వుంటుంది. ముఖ్య కార్యాలు వాయిదా వేయండి.

కుంభం : అనుకూలమయిన రోజు. వృత్తి ఉద్యోగాలలో తగినవిధంగా ప్రోత్సాహం వుంటుంది. మీ కార్యక్రమాలు విధిగాంగా ఒక దారికి వస్తాయి. శుభ వార్తలు వింటారు.

మీనం : పట్టుదలలు కోపతాపాలు అధికంగా వుంటాయి. వృత్తి ఉద్యోగాలు ప్రయాణాలకు లోను చేస్తాయి. ప్రయాణ సూచన లున్నాయి. జాగ్రత్త చూపడం మంచిది.

గూఢచారి కారిగన్ — విలియమ్సన్, ఆర్చి గుడ్విన్



ఆంధ్రుల గౌరవానికి భంగంరాని పరిష్కారం

రాష్ట్ర సమస్యపై శ్రీ కొత్త రఘురామయ్య ఆశాభావం; జాతీయ దృక్పథంతో పరిశీలనకు విజ్ఞప్తి

గుంటూరు, జూన్ 19: అల్పసంఖ్యాక వర్గాలవారి హక్కులను కాపాడ గలిగినది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వంలో అల్పసంఖ్యాక వర్గాల వారికి పూర్తి రక్షణ ఉండగలదని, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేడు ఉద్ఘాటించారు.

గుంటూరులో అంజుమన్-ఇ-ఇస్లామియా ఏర్పాటు చేసిన సత్కార సభలో శ్రీ రఘురామయ్య ప్రసంగిస్తూ, అల్పసంఖ్యాక వర్గాలవారి హక్కులకు భంగం కలిగించటం కాంగ్రెస్ పార్టీ అభిమతం కానేకాదని, అల్పసంఖ్యాకవర్గాల వారితో బాటు ఇతర దుర్బల వర్గాలవారి అభ్యున్నతికి తోడ్పడటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

ప్రతిపక్షాలవారు గోరంతలను కొండంతలుగా చేసి ప్రచారం చేస్తున్నారని, వారి ప్రచారానికి ప్రజలు మోసపోరాదని, శ్రీ రఘురామయ్య హెచ్చరించారు.

గత రెండు, మూడు రోజులుగా తన నియోజకవర్గంలోని గ్రామాలలో పర్యటించి, వివిధ వర్గాల వారిని కలుసుకొని, వారి అభిప్రాయాలను గ్రహించానని, రాష్ట్ర సమస్య పరిష్కారం విషయంలో ఆంధ్రుల గౌరవానికి భంగకరమైన పథకాలకు తాను ఏమాత్రం సమ్మతించబోనని, శ్రీ రఘురామయ్య ప్రకటించారు.

తాను పార్లమెంటులో సభ్యుడుగా ఉన్న సమయంలో కూడా ఆంధ్రుల సమస్యల పరిష్కారానికి తాను చేసిన కృషిని ఆయన వివరించారు.

కేవలం సంకుచిత, ప్రాంతీయ ధోరణులతో కాక, విశాల దృక్పథంతో, యావద్భారతదేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సమస్యలకు పరిష్కార మార్గాలను ఆలోచించాలని శ్రీ రఘురామయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

"షరతులు కావాలని కొందరు, షరతులు వద్దని కొందరు, తగాదాలు పడుతున్నారు. అసలు ఈ షరతులు పెట్టింది మనమే కదా పేర్లెందుకు లెండి" అని శ్రీ రఘురామయ్య అన్నారు.

"ప్రధాని ఈ సమస్యను మనలనే స్వయంగా పరిష్కరించుకోమని అంటున్నారు. అసలు పంచసూత్ర పథకం అయినా తనంత తాను బలవంతంగా మనపై విధించింది కాదు. మీరు పరిష్కార పథకం చూపండి; మేము అమలు జరుపుతాము అని మనమే అడిగాము" అని శ్రీ రఘురామయ్య వివరించారు.

అంజుమన్-ఇ-ఇస్లామియా అధ్యక్షుడు శ్రీ ఎం.ఎ. సలామ్ స్వాగత పత్రం సమర్పిస్తూ, ముస్లిం వ్యాయామశాలలో ప్రభుత్వం జోక్యం కలిగించుకొనరాదని విజ్ఞప్తి చేశారు. ముస్లింలను వెనుకబడిన తరగతులుగా గుర్తించాలని, గుంటూరులో ముస్లిం హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ సుభేదూన్‌ఖాన్ కూడా ప్రసంగించారు. అంజుమన్ కార్యదర్శి శ్రీ సపీఉల్లా వందన సమర్పణ చేశారు.

ఇందిరా నగర్ కాలనీ వాసులు తమకు పట్టాలు ఇప్పించాలని సమర్పించిన వినతి పత్రంపై, జిల్లా కలెక్టర్ శ్రీ జయభారత రెడ్డి, మునిసిపల్ ఛైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్య, ఉపాధ్యక్షుడు శ్రీ బందా కోటేశ్వరరావు, కమిషనర్ శ్రీ జబ్బార్ ప్రభృతులతో శ్రీ రఘురామయ్య సమక్షంలో చర్చలు జరిపారు.

ప్రైవేటు కళాశాల అధ్యాపకుల సమ్మెకు మద్దతు

హైదరాబాద్, జూన్ 19: ఆంధ్ర ప్రాంతంలోని ప్రైవేటు కళాశాలల ఉపాధ్యాయులు తమ కోర్కెలను అంగీకరించడానికి రేపటి నుంచి నిరవధిక సమ్మె ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయానికి ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలోని వివిధ కళాశాల ఉపాధ్యాయుల అసోసియేషన్లు పూర్తి మద్దతును ప్రకటించాయి.

ప్రైవేటు కళాశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు మేనేజిమెంటు వారు నెలల తరబడి జీతాలు చెల్లించక పోవడం అత్యంత నిరాకరమని వారు తెలిపారు. అన్ని తరగతుల ఉద్యోగులకు ఇంటి అద్దె అలవెన్సు చెల్లిస్తున్నప్పుడు ప్రైవేటు కళాశాల ఉపాధ్యాయులకు అలవెన్సును తిరస్కరించడం హేతుబద్ధం కాదని అన్యాయమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, వారు పని చేసిన కాలానికే జీతాలు చెల్లించాలని కోరుతున్నట్లు సంఘాల ప్రతినిధులు చెప్పారు.

తెలంగాణా ప్రభుత్వ కళాశాల ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. జయశంకర్, తెలంగాణా ప్రభుత్వ కళాశాల గెజిటెడ్ ఉపాధ్యాయుల సంఘం కన్వీనర్ శ్రీ ఎస్. శ్రీధర్‌రెడ్డి స్వామి, ప్రభుత్వ కళాశాల గెజిటెడ్ ఉపాధ్యాయుల సంఘం (ఆంధ్ర) ప్రధాన కార్యదర్శి శ్రీ కె. సంపత్ నరసింహాచార్, ప్రభుత్వ కళాశాల ఉపాధ్యాయుల సంఘం (ఆంధ్ర) ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నరసింహారావు, తెలంగాణా అనుబంధ కళాశాల ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ గులామ్ దస్తగిర్ ప్రభృతులు నేడొక సంయుక్త ప్రకటనలో ఈ విషయాలను పేర్కొన్నారు.

స్కైలాబ్ వ్యోమగాముల కొత్త రికార్డు

రోదసికేంద్రం, జూన్ 19: స్కైలాబ్-1 అంతరిక్ష పరిశోధ నాలయం వ్యోమగాములు యింతవరకు ప్రపంచంలోని యే అంతరిక్ష యాత్రికుడు ఉండనంత ఎక్కువ కాలం రోదసీలో గడిపి రికార్డ్ సృష్టించారు.

1971 లో రష్యా ప్రయోగించిన సాల్యూట్ లో వ్యోమగాములు 23 రోజుల, 18 గంటల, 22 నిముషాలసేపు రోదసీలో గడిపారు. అయితే తిరుగ ప్రయాణంలో సాంకేతిక లోపం ఏర్పడడంతో ఈ వ్యోమగాములు మృత్యువాతపడ్డారు.

అమెరికా వ్యోమగామిత్రయం శార్లెస్ కాన్రాడ్, జోసెఫ్ కెర్విన్, పాల్ విట్జ్‌లు యీ రికార్డ్‌ను అధిగమించారు.

ఎన్నో అవాంతరాలను ధైర్య సాహసాలతో ఎదుర్కొని, స్కైలాబ్ పరిశోధనలు దిగ్విజయంగా నెరవేర్చిన వీరు శుక్రవారంనాడు భూమండలానికి తిరిగి వస్తారు.

దీనితో వీరు 28 రోజులపాటు రోదసీలో గడిపినట్లవుతుంది. ఇంత దీర్ఘకాలం రోదసీలో ఉన్న అంతరిక్ష యాత్రికులు వీరే.

ఇదియిలా వుండగా వీరు నిన్న స్కైలాబ్‌తో ఎన్నో శాస్త్రీయ, వైద్య పరిశోధనలు చేశారు.

ప్రెసిడెంట్ నిక్సన్, వ్యోమగాముల కుటుంబసభ్యులు వీరికి శుభాకాంక్షలు తెలిపారు.

వ్యోమగామి విట్జ్ మొన్న సుదూర తీరాలలోని తారకా సందోహం గురించి కొన్ని పరిశోధనలు చేశారు.

ఆయన చలనరహిత రుగ్మతను ఎంతవరకు తట్టుకోగలరో పరిశీలించడానికై నిన్న 'తిరుగుడు కుర్చీ'లో కొంతసేపు వ్యాయామం చేశారు.

కాన్రాడ్, కెర్విన్ సూర్యమండల పరిశోధనలు నిర్వహించారు.

అధిక ధరలకు నిరసనగా నిరాహారదీక్ష

విజయవాడలో 100 మంది కార్మిక నాయకులచే

విజయవాడ, జూన్ 19: ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని జాతీయం చేయాలనీ, అధికధరలకు నిరసనగాను నేటి ఉదయం నుంచీ తాలూకా ఆఫీసు వద్ద సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్, విజయవాడ బ్యాంక్ ఎంప్లాయీస్ కో-ఆర్డినేషన్ కమిటీ, విద్యార్థుల సమాఖ్య రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్, ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఎంప్లాయీస్ ఫెడరేషన్‌ల సంయుక్త విజ్ఞప్తిని అనుసరించి నిరాహార దీక్షా శిబిరం నిర్వహిస్తున్నది.

నేటి ఉదయంనుండి శిబిరంలో బ్యాంకు సిబ్బంది శ్రీ వి. వెంకటేశ్వరరావు నాయకత్వాన, ఆర్. టి.సి. సిబ్బంది శ్రీ పి. వెంకయ్య నాయకత్వాన పట్టణ విద్యార్థి సంఘం సభ్యులు శ్రీ కె. సుబ్బరాజు నాయకత్వాన, ఫ్యాక్టరీ కార్మికులు శ్రీ బి. లక్ష్మయ్య నాయకత్వాన, ఎ.పి.ఎ.సి.టి.డి. కంపెనీ కార్మికుల సంఘం శ్రీ ఎం. భాస్కరరావు నాయకత్వాన హమాలీ కార్మికుల సంఘం శ్రీ షేక్ బాబుసాహెబ్ నాయకత్వాన, స్వతంత్ర ఆల్స్ ప్రింటర్స్ ఎంప్లాయీస్ శ్రీ గుడివాడ సుందరరావు నాయకత్వాన నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు.

వీరంతా కలసి 100 మంది వున్నారు.

వీరు నీకటి వ్యాపారులకు, దొంగ నిల్వలు చేసే వారికి తీవ్ర శిక్షలు విధించాలనీ, పట్టణాలలో నగరాలలో రేషనింగ్ ప్రవేశపెట్టాలనీ కోరారు.

పూంచ్ రంగంలో పాక్ కాల్పులు

జమ్మూ, జూన్ 19: పూంచ్ రంగంలో వాస్తవాధీన రేఖవద్ద భారత, పాకిస్తాన్ సైనికదళాల మధ్య గత వారం కాల్పులు జరిగినట్లు అధికార వర్గాలు ప్రకటించాయి.

పాకిస్తాన్ సైనికులు ఆ ప్రాంతంలో రైతులపై కాల్పులు జరిపి కాల్పులవిరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించారని, భారతీయ పౌరుల ప్రాణరక్షణ నిమిత్తం ఇండియా సైనికదళాలు ఎదురు కాల్పులు జరపవలసి వచ్చిందని యీ వర్గాలు స్పష్టం చేశాయి.

కరాచీలో చైనా విదేశాంగ మంత్రి, భుట్టోల చర్చలు

యుద్ధఖైదీల విడుదల ప్రస్తావనకు వచ్చినట్లు పాక్ రేడియో వెల్లడి

న్యూఢిల్లీ జూన్ 19: చైనా విదేశాంగ మంత్రి శ్రీ చిపెంగ్-ఫే పాకిస్తాన్ ప్రెసిడెంట్ శ్రీ జడ్.ఎ. భుట్టోల మధ్య నిన్న కరాచీలో జరిగిన సమావేశంలో చర్చకు వచ్చిన విషయాలలో పాక్ యుద్ధఖైదీల విషయం బాంగ్లాదేశ్ 195 మంది పాక్ యుద్ధ ఖైదీలను విచారించ తలపెట్టిన విషయం కూడా వున్నట్లు పాకిస్తాన్ రేడియో వెల్లడించింది.

శ్రీ పెంగ్-ఫే శ్రీ భుట్టోల మధ్య చర్చలు స్నేహపూర్వక వాతావరణంలో జరిగినట్లు పాక్ రేడియో తెలియచేసింది. ఈ చర్చలు 75 నిముషాల పాటు జరిగాయి.

ఇటీవల బ్రిటన్ ఫ్రాన్స్ ఇరాన్‌లతో తాను జరిపిన పర్యటన గురించి శ్రీ చి. శ్రీ భుట్టోకు తెలియచేశారు.

శ్రీ మావోసేటుంగ్ శ్రీ చౌఎన్‌లై ల వద్ద నుంచి తీసుకువచ్చిన సందేశాలను ఆయన శ్రీ భుట్టోకు అందచేశారు.

అంతకు ముందు శ్రీ చి ఆయన ప్రతినిధివర్గానికి సింధ్ ముఖ్యమంత్రి ముంతాజ్ అలీ భుట్టో విందు చేశారు. ఆ సందర్భంగా చైనా విదేశాంగ మంత్రి మాట్లాడుతూ చైనా పాకిస్తాన్‌ల మధ్య స్నేహం మరింత అభివృద్ధి చెందగలదన్న విశ్వాసాన్ని వ్యక్తపరిచారు.

పాక్ యుద్ధఖైదీల కేసు విచారణ వాయిదా

హేగ్, జూన్ 19: యుద్ధ ఖైదీల విషయమై పాకిస్తాన్ జారీ చేసిన విజ్ఞప్తి మేరకు విచారణ జరుపుతున్న ప్రపంచ న్యాయస్థానం ఈ కేసు విచారణను 19 నుంచి 26 వ తేదీకి వాయిదా వేసినట్లు కోర్టు అధికారులు నిన్న వెల్లడించారు.

పెద్దిరాజుపాలెంలో 30 గృహాలు దగ్ధం

ఎనిమిదేళ్ళ బాలిక దుర్మరణం

విశాఖపట్నం, జూన్ 19: గోపాలపట్నం శివారు గ్రామమైన పెద్దిరాజుపాలెంలో జూన్ 18 వ తేదీన సంభవించిన అగ్నిప్రమాదంలో ఎనిమిదేళ్ళ బాలిక శ్రీ ఎం. అప్పన్న కుమార్తె మృతిచెందింది. చనిపోయిన బాలిక చెల్లెలుకు మంటలవల్ల శరీరం కాలిపోయి, గాయాలు తగిలాయి.

ఈ ప్రమాదంలో 30 గృహాలు దగ్ధమైనాయి. రు. 10 వేల విలువగల ఆస్తి నష్టమైనట్లు అంచనా వేయబడింది. గాయపడిన బాలికను తుని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువెళ్ళారు. (మ. వి.)

తెలంగాణా సమైక్యవాదులచే ఉపసంఘం ఏర్పాటు

హైదరాబాద్, జూన్ 19: ముల్కీ సంక్షోభం గురించి భిన్నభిన్నాభిప్రాయాలతో ఉన్న వివిధ వర్గాల నాయకులతో సమాలోచనలు జరిపే నిమిత్తం తెలంగాణా ప్రాంత సమైక్య కాంగ్రెస్ శాసన సభ్యులలో ఒక వర్గం నిన్న ఇక్కడ సమావేశమై ఆరుగురు సభ్యులతో ఒక సబ్ కమిటీని నియమించింది.

ఆంధ్రప్రదేశ్ సమైక్యతకు భంగం కలిగిస్తున్న అవరోధాలన్నింటిని పూర్తిగా రద్దు చేయాలని ఇటీవల కేంద్రమంత్రి శ్రీ పంత్‌కు విజ్ఞప్తి చేసిన 36 మంది ఆంధ్ర కాంగ్రెస్ సమైక్య వాదుల వర్గం నియమించిన సబ్ కమిటీతో కూడా యీ సబ్ కమిటి చర్చలు జరుపుతుంది.

విజయవాడలో కళాశాల విద్యార్థులచే తరగతుల బహిష్కరణ

గుంటూరులో జరిగిన లాఠీచార్జికి నిరసనగా

విజయవాడ, జూన్ 19: గుంటూరు హిందూ కళాశాలలో పోలీసులు అక్రమంగా ప్రవేశించి విద్యార్థులు లెక్చరర్లపైన లాఠీచార్జి జరిపినందుకు నిరసన తెలియ జేస్తూ స్థానిక ఆంధ్ర లయోలా కళాశాలను నిన్న మూసివేశారు. ఆంధ్ర లయోలా కళాశాల హాస్టల్ కార్యదర్శి పి. పద్మరాజు, హాస్టల్ లీడరు శ్రీ పి. టి. హెచ్. రాజు విద్యార్థులపైన లెక్చరరులపైన పి. ఆర్. పి. వారు, పోలీసులు లాఠీచార్జి చేయడం ఇది తొలిసారి కాదని ఆంధ్ర లయోలా కళాశాల ఆవరణలో శాతవాహన కళాశాల ఆవరణలో ఇటువంటి సంఘటనలు లోగడ జరిగిన వని అన్నారు. ప్రభుత్వం, జిల్లా అధికారులు యిచ్చిన హామీలకు వ్యతిరేకంగా ఇటువంటి చర్యలు జరుగుతున్నందుకు వారు తీవ్ర నిరసన తెలియ జేశారు.

కె. బి. ఎన్. కళాశాల విద్యార్థులు విద్యార్థి నాయకుల పిలుపు నందుకుని గంటముందుగా తరగతులను బహిష్కరించి బయటకు వచ్చి వేశారు. శాతవాహన కళాశాలలో పరీక్షలు ఉండటంవల్ల తరగతులు మామూలుగా జరిగినవి. ఎస్. ఆర్. ఆర్. కళాశాల కూడా నిన్న మామూలుగా పని చేసింది.

అనుబంధ కళాశాలల అధ్యాపకులకు కరువుభత్యం పెంపు

హైదరాబాద్, జూన్ 19: అనుబంధ కళాశాలల అధ్యాపకుల అదనపు కరువుభత్యం చెల్లింపునకు రాష్ట్ర ప్రభుత్వం నిన్న ప్రకటించింది.

ఈ విషయమై లోగడనే ప్రభుత్వం నిర్ణయం గైకొన్నప్పటికీ ఈ మేరకు ప్రకటన మాత్రం నిన్న వెలువడింది.

ఈ ఉత్తర్వు ప్రకారం రు. 575ల వరకు వేతనాలు తీసుకొంటున్న వారికి రు.7 నుండి రు. 10ల వరకు అదనపు కరువుభత్యం లభిస్తుంది. ఈ ఉత్తర్వు 1972 ఆగస్టు 1వ తేదీ నుండి ఈ కరువుభత్యాన్ని యివ్వవలసినదిగా నిర్దేశిస్తున్నది.

గ్రామీణప్రాంత యువకులకు పని కలిపిస్తే కరువు తొలగిపోతుంది

విశాఖలో శ్రీ బుల్లయ్య వివరణ

విశాఖపట్నం, జూన్ 19: ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ శ్రీ ఎల్. బుల్లెయ్య 'కరువు నివారణ ఉద్యమంలో యువకుల కర్తవ్యం' పథకం క్రింద ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల ప్రాంతాలకు చెందిన యువకులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో గల లక్షలాది యువకులకు ఇప్పటి వేతనవ్యవస్థలో సగం యిచ్చి అయినా పని కల్పించినట్లయితే దేశంలో నుండి కరువు తొలగిపోగలదని శ్రీ బుల్లెయ్య అన్నారు.

గత 25 సంవత్సరాలలోగా అనేక పేర్లతో అనేక ఉద్యమాలు దేశంలో అమలు జరిగిన తీరును ప్రస్తావించి ఈ ఉద్యమం పూర్వపు వాటివలె విషాదకరంగా ముగియబోదని అనుకుంటాను'' అని శ్రీ బుల్లెయ్య అన్నారు.

ఉత్పత్తి పెంపొందించే ప్రాజెక్టులు నిర్వహించవలసిందిగా ఆయన యువకులకు సలహా యిచ్చారు. మొదటి వర్షానికి కొట్టుకుపోయే రోడ్లవంటి ప్రాజెక్టులజోలికిపోవద్దని అన్నారు. శ్రీ లవణం (రాష్ట్ర కోఆర్డినేటరు) ప్రభుత్వం గాంధీ శాంతి ప్రతిష్ఠానంసంయుక్తముగా కలిసి ఒక శిబిరంనిర్వహించడం ఇదే మొదటి సారి అన్నారు.

బాంగ్లా పత్రిక సంపాదకుని అరెస్టు

ఢాకా, జూన్ 19: 'నవయుగ' అను వార పత్రిక సంపాదకుడు శామ్సుల్ అలామ్‌ను పోలీసులు నేడు అరెస్టు చేశారు. అభ్యంతరకరమైన వ్రాతలను ప్రచురించినందుకు పోలీసులు ఈ చర్య తీసుకున్నారు. జూన్ 16న పెట్టిన కేసు సందర్భంగా ఈ అరెస్టు జరిగింది.

పాండే నాయకత్వానికి తీవ్ర ప్రతిఘటన

పదవినుంచి వైదొలగవలసిందిగా 22 మంది మంత్రులు బీహార్ ముఖ్యమంత్రిని కోరే సూచన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

పాట్నా, జూన్ 19: 19న మంత్రివర్గ సమావేశం జరిగిన తర్వాత, ముఖ్యమంత్రి శ్రీ కేదార్‌పాండేను పదవినుంచి వైదొలగవలసిందిగా ఆయనను కోరాలని అసమ్మతి వర్గీయులైన 22 మంది బీహార్ మంత్రులు నిర్ణయించినట్లు తెలుస్తున్నది. బీహార్ మంత్రివర్గంలో మొత్తం40 మంది సభ్యులు వున్నారు.

నిన్న సాయంత్రం ఇక్కడ జరిగిన అసమ్మతి కాంగ్రెస్ శాసనసభ్యుల సమావేశంలో రాష్ట్ర పి. డబ్ల్యు. డి. శాఖ మంత్రి శ్రీ నరసింగ్ బైతా ఈవిషయాన్ని గురించి పరోక్షంగా ప్రస్తావించి, పార్టీ సభ్యులు క్రొత్త నాయకుని కోరుతున్నారు కనుక, తనను ఇంకెంతమాత్రం వత్తిడి చేయవలదని తాను ముఖ్యమంత్రికి టెలిఫోన్‌లో తెలియచేసినట్లు వెల్లడించారు. నిన్న రెండవరోజున కూడా బీహార్ కాంగ్రెస్ లోని ఉభయపక్షాల సమావేశాలు జరిగాయి.

అసమ్మతి వర్గీయులు తమ సమావేశానికి 150 మంది శాసనసభ్యులు హాజరైనారని చెప్పుకుంటుండగా, మంత్రివర్గీయులు తమ సమావేశానికి 103 మంది హాజరైనట్లు చెప్పుకుంటున్నారు. శాసనసభ పార్టీలో మొత్తం 239 మంది సభ్యులే వుండగా, ఈ ఉభయ పక్షాల లెక్కల ప్రకారం 253 మంది వున్నట్లు తేలుతున్నది. వీరి లెక్కలే నిజమైన పక్షంలో 14 మంది సభ్యులు అదనంగా ఎక్కడినుంచి వచ్చారో అనూహ్యంగా వున్నది.

మంత్రివర్గీయులు ఇప్పుడు తమకుగల అసలైన బలం ఎంతో మదింపు వేసుకుంటున్నారని, ముఖ్యమంత్రి చివరిక్షణంలో పదవినుంచి తప్పుకొనే పక్షంలో మరొక అభ్యర్థిని పోటీకి నిలబెట్టాలని కూడా వారు యోచిస్తున్నారని పరిశీలకులు అంటున్నారు. ఈ సందర్భంలో శ్రీ రామ్‌లక్ష్మణ్‌సింగ్ యాదవ్, శ్రీ రామ్ జైపాల్‌సింగ్ యాదవ్‌ల పేర్లు వినిపిస్తున్నాయి.

శ్రీ పాండే ప్రకటన

తన నాయకత్వ సమస్యను నిర్ణయించడం లోను, అవసరమైతే క్రొత్త నాయకుని ఎన్నుకొనే విషయంలోనూ లెజిస్లేచర్ పార్టీని ఆదేశించే విషయంలో తాను ఎ.ఐ.సి.సి. సలహాను కోరనున్నట్లు బీహారు ముఖ్యమంత్రి శ్రీ కేదార్‌పాండే నిన్న రాత్రి పాట్నాలో విలేఖరులకు తెలియచేశారు.

కాంగ్రెస్‌పార్టీ నియమావళి ప్రకారం క్రొత్త నాయకుని ఎన్నికకు లెజిస్లేచర్ పార్టీకి పదిరోజుల నోటీసు ఇవ్వాలని పార్టీరోజే తన సహచరులుకొంతమంది భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.

తనపైన విశ్వాసాన్ని ప్రకటించినం, అవసరమైతే క్రొత్త నాయకుని ఎన్నుకోవడానికి సంబంధించి ఇదివరలో ఇచ్చిన నోటీసు "పార్టీ నియమావళికి వ్యతిరేకంగా వున్నద"ని భావిస్తున్నట్లు శ్రీ పాండే తెలిపారు.

తనకే మెజారిటీ వున్నదని శ్రీ పాండే తిరిగి స్పష్టం చేశారు. తనకు మెజారిటీ లేదని తలచే పక్షంలో మంత్రివర్గం నుంచి నిష్క్రమించవలసిందిగా తాను అసమ్మతివర్గీయులైన మంత్రులను కోరవచ్చునని శ్రీ పాండే తెలిపారు.

ఇప్పటికే 100 మంది శాసనసభ్యులు తన నాయకత్వాన్ని సమర్థిస్తూ వ్రాతపూర్వకంగా తెలియపరిచారని, ఒకటి, రెండు రోజులలో తనకు పూర్తి మెజారిటీ లభించేవిధంగా తగినంతమంది శాసనసభ్యుల సంతకాలు సేకరించ గలనని శ్రీ పాండే అన్నారు.

ప్రాథమిక, మాధ్యమిక టీచర్లకు ఇంటర్మీడియెట్ కనీస విద్యార్హత

ఉపాధ్యాయ శిక్షణ పథకానికి నిర్ణయించినట్లు విద్యాశాఖ డైరెక్టర్ వెల్లడి

రాజమండ్రి, జూన్ 19: ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ వి. రామచంద్రన్ జూన్ 18 వ తేదీన రాజమండ్రి ప్రభుత్వ బోధనా కళాశాల 56 వ వార్షికోత్సవ సభను ప్రారంభిస్తూ ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల కనీస విద్యార్హత ఇంటర్మీడియెట్‌గా నిర్ణయించినట్లు, ఇకపైన ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల ఉపాధ్యాయులుగా ఇంటర్మీడియెట్ పాసైన వారు మాత్రమే శిక్షణ అయ్యే అవకాశం ఉంటుందని, యిటువంటి పథకం దేశంలోనే ప్రథమమని, తొలిసారిగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టబోతున్నది ఆంధ్రప్రదేశ్ యేనని, ప్రభుత్వం ఈ విషయమై నిర్ణయం గైకొన్నదని, వచ్చే విద్యా సంవత్సరం నుండే అమలు జరగవచ్చునని అన్నారు.

భావిభారత పౌరులను తీర్చిదిద్దే ప్రధాన బాధ్యత ఉపాధ్యాయులపైన కలదని. ఉపాధ్యాయ వృత్తిలోకి అడుగిడుతున్న బోధనా కళాశాల విద్యార్థులు ఆదర్శంగా వుండాలని శ్రీ రామచంద్రన్ చెప్పారు.

సభకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ బి. కొండారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ డి. సూర్యప్రకాశరావు స్వాగతం చెప్పారు. వివిధ పోటీలలో గెల్చిన వారికి శ్రీ రామచంద్రన్ బహుమతులు పంచిపెట్టారు. తరువాత కళాశాల విద్యార్థులు 'వెంకన్న కాపురం' నాటిక ప్రదర్శించారు.

పేకమిషన్ సిఫార్సులపై అభిప్రాయాల సేకరణ

1 వ పేజీ తరువాయి

కోరినప్పటికీ, ఆ సూచనను నిరాకరించడం జరిగింది.

పేకమిషన్ సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం పరిశీలించే విధానంపై వివిధ కేంద్ర ఉద్యోగుల సంఘాల నాయకులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. వివిధ శాఖలకు కమిషన్ సిఫార్సుల పరిశీలించే బాధ్యతను అప్పగించే బదులు సమగ్ర దృష్టితో పరిశీలించడం మంచిదని వీరి అభిప్రాయం.

ఆయా మంత్రిత్వ శాఖల అభిప్రాయాలను వీలయినంత తొందరలో సంపాదించడానికి జరుగుతున్న ప్రయత్నాలను చూడగా, వివిధ శాఖల ఉన్నతోద్యోగులకు అనుకూలమైన ప్రతిపాదనలు అమలు జరిగేటట్లు భయాందోళనలు వ్యాపించాయి.

కృతజ్ఞత



సెనెట్ సభ్యుడుగా నన్ను ఎన్నుకొన్న ... లకు, అభిమానులకు హృదయపూర్వక నమస్కారములు.

టి. శ్రీరామిరెడ్డి,



















సంగ్రహ ప్రకటనలు

రేడియో ట్రయినింగ్

రేడియో ట్రాన్సిస్టరు మెకానిజంలో ఉత్తమ శిక్షణ. పరీక్షసమ్మర్లో శిక్షణ పొందిన వారికి గవర్నమెంట్ సర్టిఫికెట్లు ఇవ్వబడును. స్కాలర్‌షిప్పులు కూడా కలవు. గవర్నమెంట్ ఉద్యోగములకు మరియు బ్యాంకుల ద్వారా ఋణములు పొంది స్వంతముగా వ్యాపారము చేయదలచుకొన్నవారికి మంచి అవకాశము. (ప్రాస్పెక్టస్‌కు స్వంత చిరునామా కల స్టాంపు వేసిన కవరు పంపవలెను.

జవహార్ ఎలక్ట్రానిక్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్,
(Recognised and Aided by Govt. of A.P.)
సూర్యారావుపేట ఎదురుగా, విజయవాడ.2.

అమ్మకము

కాకినాడ సూర్యారావుపేట—డోరు నెంబరు 13—1—8 గల మొత్తం 402 గజముల ఖాళీ స్థలము (పాత పిఠాపురం రాజావారి కోట ఎదుట) అమ్మకమునకు సిద్ధముగా వున్నది. షాపులకు, హోటలుకు ఎక్కువ ఉపయోగము. వివరములకు:

U. V. SUBBA RAO B.A.,
(Sales organiser: International Foods, Hyderabad)
పెద్దిభొట్ల వారి వీధి, గవర్నరుపేట, విజయవాడ—2.

గమనిక: బ్రోకర్లద్వారా కాక, కావలసినవారు పై అడ్రసు నందు సంప్రదించగలరు.

ఎడ్యుకేషనల్

శ్రీ వెంకటేశ్వర కళాశాల సూర్యాపేట,
ఫోన్ నెం. 167
బి.ఇడి. ప్రవేశ ప్రకటన

ఈ కళాశాలలో ప్రారంభించే 1973—74 బి.ఇడి., కోర్సులో ప్రవేశమునకు డిగ్రీ ప్యాసైన అభ్యర్థుల నుండి ప్రవేశ దరఖాస్తులు కోరబడుచున్నవి. పై కోర్సులో చేర దలచిన వారు స్వయముగా వచ్చి అప్లికేషన్ ఫారము మరియు యితర వివరాలు కాలేజి ఆఫీసు నుండి పొందవచ్చును.

ప్రిన్సిపాల్.

జూలై 1973 నుంచి ప్రారంభం కాగల శాక్ అబ్జర్వర్ స్కూలు ఇంగ్లీషు మీడియం హై స్కూలు సెకండరీ విభాగమునకు వస్తుందని అర్హతకు తగిన టీచర్లు అనుభవజ్ఞులైన (బెయున్స్, స్కూళ్లు) కోరబడుచున్నవి. వారి అర్హతలను బట్టి ఈ క్రింది స్కేల్సులో నియమించబడుదురు.

1 రు 120—5—150
2 రు 100—5—125

దరఖాస్తులు ప్రెసిడెంట, సెంట్రల్ కో ఆపరేటివ్ సొసైటి, నెం. 170, బందరు రోడ్డు, విజయవాడ—1 కు 1.7.1973న గాని అంతకు ముందు గాని చేరవలెను.

టెండరు నోటీసు

Ref: D 5-9/73 Dt 13-6-73
పంచాయితీ సమితి కార్యాలయము, జమ్మలమడుగు.

జమ్మలమడుగు పంచాయితీ సమితి ఆధ్వర్యమున నడుపబడుచున్న చెక్కపని కేంద్రమునకు టేకుచెక్క మరియు పాల్సావుడ్ చెక్క మరియు హార్డ్‌వేరు సామానులు సప్లయి చేయుటకుగాను సీలు వేసిన టెండర్లు కోరడమైనది. టెండర్లు 30—6—73 సాయంత్రము 5—00 గంటలవరకు స్వీకరించబడును. తర్వాత చేరినవి స్వీకరించబడవు. టెండరు ఫారములు కావలయువారు స్వంతం అడ్రసుగల కవరుపై 20 పైసలు స్టాంపులు అతికించి పంపిన టెండరు ఫారములు పంపబడును. మరియు ఆఫీసునందు కాలం ముందు వచ్చిన టెండరు ఫారము పొంద వచ్చును.

బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరు,
జమ్మలమడుగు.

ROC No. 84/73 AI

చిత్తూరుజిల్లా, చంద్రగిరి తాలూకా, రేణిగుంట గ్రామ పంచాయితీకి 1973—74 సంవత్సరమునకు కావలసియుండు జి. ఐ. పైపులు క్రింద వివరించబడిన మేరకు సప్లై చేయుటకు టెండర్లు తేదీ 25.6.73న తేదీ సాయంకాలము 4 గం. ల వరకు రేణిగుంట పంచాయితీ కార్యనిర్వాహక అధికారిచే తీసుకొనబడును. కాన క్రింద తెలిపినమేరకు డిపాజిట్లు చెల్లించి టెండర్లు పంపుకొన వచ్చును. సకాలములో రాని మరియు డిపాజిట్లు చెల్లించని టెండర్లు తీసుకొనబడవు. పైవులు పంచాయితీ ఆఫీసువద్ద డెలివరీ యివ్వవలెను.

పైపు వివరములు.

1. 3/4" జి.ఐ. పైపు భారత్ కంపెనీ.
కావలసినమొత్తం 4000 అడుగులు
డిపాజిట్టు రు. 200—
2. 2' జి.ఐ. పైపు భారత్ కంపెనీ.
కావలసినమొత్తం 1400 అడుగులు.
డిపాజిట్టు రు. 300—

గమనిక: డిపాజిట్లు కొరకు చెల్లించుసొమ్ము డ్రాఫ్టుద్వారాగాని, చెక్కుద్వారా గాని పంపిన తీసుకొనబడదు.

గ్రామపంచాయితీ,
రేణిగుంట: 13.6.73.

B. NARAYANA REDDY.
14-6-73
Executive Officer,
Gram Panchayat,
Renigunta, (Chittoor Dt)

కావలెను

ఫొటోగ్రఫీ

నిపుణులైన డార్క్‌రూము పనివారలు స్టేజీ చేయువారు విజయవాడలోని ఒక ప్రముఖ స్టూడియోలోపనిచేయుటకుకావలెను అనుభవము, కావలసిన జీతము మొదలైన వివరములతో దరఖాస్తు పెట్టుకొనవలెను.

C/o P. B. No. 3185 ఆంధ్రప్రభ
విజయవాడ—3

టెలిఫోన్ పి. బి. ఎక్స్ ఎక్స్ఛేంజి ఆపరేషన్‌లో అనుభవం కలవారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. స్త్రీలు కూడా అర్హులు. వివరములతో బాక్సునెం.3184, ఆంధ్రప్రభ, విజయవాడ—3 కు దరఖాస్తు చెయ్యండి.

శ్రీకాకుళం మునిసిపాలిటి

శ్రీకాకుళం మునిసిపల్ హైస్కూలునకు (గ్రేడు—1 సంస్కృతం పండితుని పోస్టులో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ రూల్సులో తెలిపిన అర్హతలుగల అభ్యర్థుల నుండి దరఖాస్తులు తే. 30.6.73తేదీ లోగా ఈ దిగువ అడ్రసుకు పంపవలెను. పిదప తేదీకి దాటివచ్చిన దరఖాస్తులు విరాకరించబడును.

స్కేలు: రు. 150—300
వయస్సు పరిమితి: 18సం పైబడి 30 సం.లోపు.

మునిసిపల్‌ఆఫీసు, ఎం.గోవిందరాజు, ఎం.వి,
శ్రీకాకుళం కమీషనర్‌అండ్ స్పెషల్
తే. 15.6.73 ఆఫీసర్

గేదెలు పోయినవి

9—6—73 తేదీ రాత్రి మా శాలలో కట్టివుంచిన రెండు గేదెలను ఎవరో తోలుకుని పోయినారు.

గుర్తులు :

1. వల్లపడ్డ — 3 వ ఈత కొర్రి కొమ్ములు కంత్రి వాలికోరి.
2. ఎర్రపడ్డ 3 సం. వయస్సు గిన్ని కొమ్ములు

రెండు గేదెలకు కుడి పిర్రమీద 'పి' అను వాతలు కలవు. వీటి జాడ తెలిపినవారికి తగిన బహుమతి యివ్వబడును. (కైకలూరు ప్రాంతములో ఉండవచ్చునని అనుమానం.)

చెరుకూరి వీరరాఘవయ్య,
పెదపేపల్లి పసుమర్రుపోస్టు
గుడివాడ తాలూకా, క్రిష్ణా జిల్లా

ఏజంట్లు కావలెను

మా ప్రచురణలు (ఆంధ్రప్రభ)దినపత్రిక 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' 'సండేస్టాండర్డ్' 'ఆంధ్రప్రభ' సచిత్ర వారపత్రిక, స్క్రీనులను తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు వేమూరుపూడి (పైజాగ్ జిల్లా) వద్ద ఏజంటు కావలెను.

సర్క్యులేషన్ మేనేజరు
ఆంధ్రప్రభ ప్రైవేట్ లిమిటెడ్,
గాంధీనగర్,
విజయవాడ— 3

వేలము నోటీసు

ఏలూరు ఐ. టి. ఐ. అండ్ డి. యల్. టి. సి. లోని పాతసామానులు (ఆకురాళ్ళు, టూల్సు వగైరాలు) 30—6—73 న 2 గం. లకు వేలము వేయబడును. పాట పాడు కొనువారు ఆఫీసువయునిచేవేళలయందు తనిఖీ చేసుకుని వివరములు తెలుసుకోవలయును.

కాజ వెంకటేశ్వరరావు,
ప్రిన్సిపాల్,
ఐ.టి.ఐ. ఏలూరు.

అద్దెకు

విజయవాడ గవర్నరుపేట ఏలూరు రోడ్డు గ్రీన్ లాడ్జి క్రిందభాగము వ్యాపారకాదరిలో వున్న షాపులు అద్దెకు ఇవ్వబడును. విజయవాడ, ఫోన్: 75116 సంప్రదించండి.

కోర్టు ప్రకటన

కాంచీపురము డి. ము కోర్టు, కాంచీపురము
O. S. No. 933-1972
పి. బి. లక్ష్మణసా అండ్ (బదర్స్)
by Partner పి. బి. లక్ష్మణసా
15 పల్లికూడర్తాన్ మొదటి వీధి, కాంచీపురము — వాది.

మెసర్సు జగం వెంకయ్య,
BY ITS PARTNERS
ఆంధ్రప్రదేశ్ సెకంద్రబాద్.

కోర్టువారి ఉండు జెగం వెంకయ్య (1) జెగం రామయ్య, (2) జెగం నారాయణ, (3), సంకరయ్యా కుమారుడు జెగం చిన్నయ్య (4) సికింద్రాబాద్ జెనరల్ బజారు శ్రీనివాసా బెనారస్ సిల్కు హౌసునులో ఉద్యోగముచేయు శ్రీ. వాగభూషణము (5) — ప్రతివాదులు.

పై జెప్పిన ప్రతివాదులుపై వాది తెక్కబాపత్తులో చెరవలసిన రూ. 3132—00 ను, కోర్టు ఖర్చు సహితాలుచేయు దావా వేసి, 26—6—73 వ తారీకున హాయిచే వేసి యున్నాది. ఆ దినము వుదయం 10 గంటల సమయానకు మీరు పై జెప్పిన కోర్టులో హాజరై ఆక్షేపణలను తెలియజేయకపోతే మీపై ఎక్సుపార్టీగా డిక్రీచేయుగలదని మీకు తెలియజేయుచున్నాము.

కాంచీపురము పి. కృష్ణమాచార్యులు,
31—5—73 అడ్వకేటు

సాంఘిక సంక్షేమ శాఖ

(జిల్లా పరిషత్)

పశ్చిమ గోదావరిజిల్లా

టెండరు నోటీసు

పశ్చిమ గోదావరి జిల్లాలోని సోషల్ వెల్‌ఫేర్ గవర్నమెంటు హాస్టల్సుకు

1. పాత్రలు 2. పళ్ళెరాలు 3. దుప్పట్లు (6'×3') 4. జంఖానాలు (6'×3') మీడియం నెరికి రు. 4.00 నాలుగు లక్షల రూపాయలు విలువగలవి సప్లయి చెయ్యుటానికి సీలువేయబడిన టెండర్లు దిగువ సంతకం దారుకు తే. 20.6.73 తేదీ సాయంత్రము 4.00 గంటల లోపుగా చేరునట్లు పంపవలసినదిగా ఆహ్వానించబడుచున్నవి. పూర్తి వివరాలున్న టెండరు ఫారములు జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఆఫీసు నుండి, ఆఫీసు పనిచేసే ఏరోజున అయినా ఆఫీసు వేళలలో పొందవచ్చును. టెండర్లు సీలువేసిన కవర్ల మీద "పశ్చిమ గోదావరి జిల్లాలోని సోషల్‌వెల్‌ఫేర్ గవర్నమెంటు హాస్టల్సుకు పాత్రలు (Utensils) పళ్ళెరాలు, దుప్పట్లు సప్లయికి టెండరు అని వ్రాసి గడువు తేదీలోగా దిగువ సంతకందారుకు పంపవలెను.

2. టెండర్లు జిల్లా సాంఘిక సంక్షేమాధికారి (జనరల్) ఏలూరు వారిచే తే. 20.6.73న తేదీ సాయంత్రం 4.00 గంటలకు జిల్లా సాంఘిక సంక్షేమాధికారి (జనరల్) గారి ఆఫీసులో తెరువబడును.

పి. గోవిందప్ప,
జిల్లా సాంఘిక సంక్షేమాధికారి,
(జనరల్) ఏలూరు.

టెలిగ్రాం: 'Shipyard'
టెలెక్స్ వి.ఎస్. 227
టెలిఫోన్ 7281 నాలుగు లైన్లు

హిందుస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్

భారత ప్రభుత్వ సంస్థ.
గాంధీగ్రామ్, విశాఖపట్నం 530005.

అమ్మకం

ఈ క్రింది కేటగరీల మిగులు స్టోర్స్ అమ్మబడును.

1 హేండ్‌టూల్సు: న్యూమాటిక్ రివెటింగ్ హేమర్లు, న్యూమాటిక్ మరియుహైస్పీడ్ (డ్రిల్లింగ్ మెషిన్లు, మగర్ బిట్లు, షెల్‌బిట్లు ఛేజింగ్‌టూల్సు, వ్యవసాయ పనిముట్లు, పిక్‌యూ హెడ్ స్లెడ్జి హేమర్లు, సాన్‌ర్ట్రికల్ షేప్‌, స్పేడ్స్, ఇంజినీరింగ్ రాట్‌చెట్ బ్రేస్, క్లిప్‌లు, హేమర్ రివెటింగ్‌కు పిన్సర్లు.

2. మెషిన్ టూల్స్: హైడ్రాలిక్, మరియు రివెట్టింగ్ క్వాన్స్, రీమర్లు, క్రాస్‌కట్ సాస్, కీస్, ఎం. ఎస్. షేప్స్, డైబిట్లు, కటింగ్ డైస్ మరియు డిస్కులు

టెండరు డాక్యుమెంట్లు ఏ.యం.పి (ఎస్) AMC(S) మెస్సర్స్ హిందూస్తాన్ షిప్‌యార్డు లిమిటెడ్, విశాఖపట్నం—530005 నుంచి రు. 10 —కు వాపసు యివ్వబడదు మెస్సర్స్ హిందూస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ విశాఖపట్నం—530005 పేర క్రా. చేసిన పోస్టల్ ఆర్డరు పంపి పొందవచ్చును.

టెండరు తెరిచే తేదీ: 20—7—1973.

[సం] కె. ఆర్. పప్పు,
కంట్రోలర్ ఆఫ్ మెటీరియల్స్.

సంగ్రహ ప్రకటనలు

వైద్యము

క్రడుపు గొప్పులు (ఆపరేషన్ లేకుండా) పురుషుల వరిమణి బలహీనత, సుఖవ్యాధులు) స్త్రీల వ్యాధులకు గ్యారంటీ చికిత్స.

రవీంద్ర నర్సింగ్‌హోం, (రిజిష్టర్డు) చీరాల, ఒంగోలు జిల్లా, ఫోన్: 259.

ఎడ్యుకేషనల్

ACCOUNT TEST (ANDHRA PRADESH) — Guides for Parts: I. II. Executive Officers & P.W.D Officers Tests available. Apply: Account Test Institute, 12/1-B Police Commissioner's Office Road, Egmore, Madras-600008.

హోమియోపతి

హైదరాబాద్ హోమియోపతి వైద్య విధానముపై తెలుగులో సమగ్రమైనంతవరకు పోస్టల్ ట్యూషన్ ఇవ్వబడును. ప్రాస్పెక్టసుకొరకు వ్రాయుండి.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ,
27—1—24 ఏలూరు రోడ్డు,
గవర్నరుపేట, విజయవాడ—2.

పుస్తకములు

ఆంధ్రనామ సర్వస్వము — వెల రు. 12 గ్రంథాలయ దేవాలయ విద్యాశాఖా ద్యక్షులచే అపూర్వమయిన అచ్చతెన్గు నిఘంటువు యొక్క పూర్వార్థము. విద్యార్థులు, పండితులు, కవులు, ఆశింపదగిన గ్రంథరాజము. వలయువారు అడ్వాన్సు రు. 5 పంపవలెను.

విద్వాన్ ముసునూరి వేంకటశాస్త్రి,
రాజమండ్రి, (వీరభద్రపురం) తూ. గో.

కలం స్నేహితులు

విద్యాభ్యాసానికిసన్నిహితులై అందగావుంటు జీవిత అన్నిరంగాలలో సహకారాన్ని సలహాలను అందించే సహృదయులైన స్త్రీపురుష స్నేహితులను ప్రపంచమంతటా పొందండి. (ప్రాస్పెక్టస్‌కు 20 పై. స్టాంపు పంపండి.

అభ్యుదయ కలంస్నేహితుల సంఘం
16.9.3, అప్పర్ తెల్లిస్ట్రీట్ విశాఖపట్నం-3.

ఆర్థిక, వాణిజ్యరంగాలలో ఇండియా, కెనడాల మధ్య సన్నిహిత సహకారం

అవకాశాలు విస్తృతంగా ఉన్నట్లు ఉభయ దేశాల ప్రధానుల చర్చలవలన వెల్లడి

అట్వావా, జూన్ 19 : భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న కెనడా ప్రధాని పియర్ ట్రూడోతో రెండుగంటల సేపు చర్చలు జరిపారు.

ముఖ్యంగా ఉభయ దేశాల మధ్య ఆర్థిక, రాజకీయ రంగాలలో మరింత పటిష్ఠమైన, సన్నిహిత స్నేహ సంబంధాలు, సహకారం నెలకొల్పుకొనే విషయమై వీరు చర్చలు జరిపినట్లు తెలుస్తున్నది.

ఈ ప్రధానుల చర్చలకు అధికారులు ఎవరూ హాజరు కాలేదు.

ఇండియా, కెనడాల మధ్య వాణిజ్యాన్ని అభివృద్ధి చేసుకొనటం, ఆర్థిక రంగంలో మరింత సన్నిహిత సహకారం నెలకొల్పుకొనటం, మొదలైన అంశాలపై ఉభయ ప్రధానులు చర్చలు జరిపారు.

అంతర్జాతీయ రంగంలో ఇండియా, కెనడాలు ఒకే అవగాహనతో ఏకాభిప్రాయంగా వ్యవహరించటమే కాక ఉభయ దేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని మరింత విస్తృతం చేసుకొనటానికి కూడా విస్తృత చర్చలవలన అవకాశాలు లభించినట్లు, చర్చలు ముగిసిన అనంతరం అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

ఇండియా వంటి ముఖ్యమైన దేశాల ఆర్థిక సుస్థిరతకు తోడ్పడటం కెనడాకే ప్రయోజనకరమని ఈ ప్రతినిధి అన్నారు.

ఉభయ ప్రధానులు చర్చలు జరుపుతున్న సమయంలోనే, రెండుదేశాల అధికారులు విడిగా సమావేశమై, పరస్పర ఆర్థిక సంబంధాలను పటిష్ఠం చేసుకొనటానికి అవకాశం కల స్పష్టమైన రంగాలపై పరిశీలన జరిపారు. తరచు సంప్రదింపులకై ఉభయ దేశాలు సంయుక్త సంఘాలను నెలకొల్పే అవకాశాలపై కూడా అధికారులు పరిశీలన జరిపారు. ఇండియా ఇప్పటికే కొన్ని మిత్ర దేశాలతో ఇటువంటి సంయుక్త సంఘాలను ఏర్పాటు చేసుకొన్నది.

చర్చల అనంతరం, కెనడా గవర్నర్ జనరల్ ఏర్పాటు చేసిన విందుకు శ్రీమతి ఇందిరా గాంధి హాజరైనారు.

ఆ తర్వాత కెనడాలోని భారతీయులు ఏర్పాటు చేసిన తేనీటి విందుకు కూడా భారత ప్రధాని హాజరైనారు.

కెనడాలో స్థిరపడిన భారతీయులు కెనడా అభివృద్ధికి తోడ్పడుతున్నందుకు శ్రీమతి ఇందిరా గాంధి హర్షం వెల్లడిస్తూ, వీరు తమ శక్తి సామర్థ్యాలను భారతదేశం అభివృద్ధికి వినియోగించి ఉండవచ్చునని సూచించారు. విదేశమైనా అభివృద్ధి పథంలో కొన్ని ఇబ్బందులను ఎదుర్కొనక తప్పదని, అదే విధంగా భారతీయులు కూడా ఈ ఇబ్బందులను ఎదుర్కొనటానికి సంసిద్ధులైతే భారతదేశం తప్పకుండా అభివృద్ధి చెందగలదని, శ్రీమతి ఇందిరా గాంధి ఉద్ఘాటించారు.

ఇండియా కృషికి కెనడా ప్రధాని ప్రశంసలు

భారత ఉపఖండంలో 1971 నాటి యుద్ధం ఫలితంగా ఏర్పడిన "మానవతా సమస్యల పరిష్కారానికి భారత ప్రభుత్వం చేస్తున్న కృషిని కెనడా ప్రధాని ప్రశంసించినట్లు తెలుస్తున్నది.

పాకిస్తాన్‌తో స్నేహ సంబంధాలను నెలకొల్పుకొనటానికి భారత ప్రభుత్వం చేస్తున్న కృషిని, గత ఏప్రిల్‌లో ఇండియా, బాంగ్లాల సంయుక్త ప్రతిపాదనలను శ్రీమతి ఇందిరా గాంధి కెనడా ప్రధానికి వివరించారు. ఈ ప్రతిపాదనలను పాకిస్తాన్ ఇంతవరకు ఆమోదించ లేదన్న విషయాన్ని కూడా ఆమె కెనడా ప్రధాని దృష్టికి తెచ్చారు.

కెనడా ప్రధానితో నిన్న మొదటి పర్యాయం

కెనడాలో ప్రధాని పర్యటన సందర్భంగా బందోబస్తు చర్యలు

అట్వావా, జూన్ 19 : భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి భద్రత నిమిత్తం కెనడా ప్రభుత్వం ప్రత్యేకంగా కొన్ని ఏర్పాట్లు చేసింది. శ్రీమతి గాంధి రాక సందర్భంగా అక్కడక్కడ జరుగుతున్న నిరసన ప్రదర్శనల దృష్ట్యా గట్టి బందోబస్తు చర్యలను తీసికొన్నారు. కెనడాలోని పాకిస్తానీలు శ్రీమతి గాంధి పర్యటన సందర్భంగా నిరసన ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నారు.

వెంటనే పాకిస్తాన్ యుద్ధ ఖైదీలను విడుదల చేయాలని వీరు కోరుతున్నారు.

(బ్రాసిల్లా, జూన్ 19: బ్రెజిల్ అధ్యక్ష పదవికి రానున్న ఎన్నికలలో మాజీ సైనికాధికారి జనరల్ ఎర్నెస్ట్ గైజెల్ పోటీచేస్తారు.

కాశ్మీర్‌కు స్వతంత్ర ప్రతిపత్తి లేనిదే విలీనీకరణ అసంభవం

నెహ్రూ ఇచ్చిన హామీలను భారతనాయకులు గౌరవించాలని షేక్ అబ్దుల్లా ఉద్ఘాటన

శ్రీనగర్, జూన్ 19: కాశ్మీర్‌కు స్వతంత్ర ప్రతిపత్తి, 'భారతదేశంలో విలీనీకరణ' అన్నవి పరస్పరం ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉన్నఅంశాలని, వీటిలో ఒకటి లేకుండా రెండవది లేదని షేక్ అబ్దుల్లా నిన్న ఉద్ఘాటించారు.

కాశ్మీర్‌కు స్వతంత్ర ప్రతిపత్తి కావాలన్న కాశ్మీరీల కోర్కె భారతప్రభుత్వానికి ఆమోదయోగ్యం కాకపోయినట్లయితే భారతదేశంలో విలీనీకరణ కాశ్మీరీలకు ఆమోదకరంకాదని షేక్ అబ్దుల్లా నిన్న శ్రీనగర్‌లో ఒక బహిరంగ సభలో ప్రకటించారు.

అయితే తమందరికీ మాతృభూమి భారతదేశమేనని, కాశ్మీర్ కూడా మహారాష్ట్ర, బెంగాల్, ఉత్తర ప్రదేశ్ మొదలైనవాటివలె భారతదేశంలో ఒక రాష్ట్రమేనని, షేక్ అబ్దుల్లా అంగీకరించారు. కాశ్మీర్ కాని మరే ఇతర రాష్ట్రంగాని బలహీనంగా ఉంటే భారతదేశం పటిష్టంగా ఉండజాలదని ఆయన హెచ్చరించారు.

తాను కాశ్మీర్‌లో ప్రవేశించరాదని రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిషేధాన్ని గత సంవత్సరం రద్దుచేసిన సందర్భంలో "ఇండియా కాశ్మీరీల సంబంధాలలో నూతనాధ్యాయం ప్రారంభంకాగలదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటించారని అయితే ఉభయవర్గాలకు ఆమోదకరమైన విధానం రూపొందించుకొనక పోతే ఈనూతనాధ్యాయంకాని కాశ్మీర్ సమస్యకు పరిష్కారంకాని సాధ్యంకాదని షేక్ అబ్దుల్లా వివరించారు.

"కాశ్మీర్, భారతదేశం ఒకటేనని 1947లో తాను శ్రీ జవహర్లాల్‌నెహ్రూకు ఇచ్చిన హామీలకే ఇప్పటికీ బద్ధుడనై ఉన్నాననీ షేక్ అబ్దుల్లా ఉద్ఘాటించారు. అయితే కాశ్మీర్‌లో ప్రశాంత పరిస్థితులు ఏర్పడిన తర్వాత రాష్ట్ర భవిష్యత్తులు కాశ్మీరీలే నిర్ణయించుకొనగలరని శ్రీ నెహ్రూ, మహాత్మాగాంధి ఇచ్చిన హామీలకు భారత నాయకులు బద్ధులై ఉండాలని ఆయన అన్నారు.

"రాజ్యాంగంలో కాశ్మీర్‌కు ఇచ్చిన ప్రతిపత్తిని మార్పుచేయకుండా అదేవిధంగా కొనసాగించాలని మాత్రమే తాను కోరుతున్నట్లు షేక్ అబ్దుల్లా స్పష్టంచేశారు.

అంతకుముందు ప్లెబిసైట్ ఫ్రంట్ అధ్యక్షుడు మీర్జా అఫ్జల్‌బేగ్ ప్రసంగిస్తూ, కాశ్మీర్ ప్రజల ప్రమేయంలేకుండా కాశ్మీర్ సమస్యకు ఎవరైనా పరిష్కారం సాధిస్తే అది కాశ్మీరీలకు ఎంతమాత్రం ఆమోదకరం కాజాలదని హెచ్చరించారు.

లిన్‌పియావో మృతి : చౌ ఎన్-లై సతీమణి ధ్రువీకరణ

పెకింగ్, జూన్ 19: మావోసేటుంగ్ వారసునిగా భావించబడిన లిన్‌పియావో మృతి గురించి రష్యన్లకంటే పూర్వమే అమెరికా కేంద్ర గూఢచారిసంస్థ (సి.ఐ.ఏ.) కు తెలుసునని చైనా ప్రధాని చౌఎన్‌లై సతీమణి మదాం చెంగ్ ఇంగ్ చావొన్ వెల్లడించారు, అమెరికన్ గూఢచారి సంస్థకు తెలిసిన సమాచారం మిక్కిలి ఖచ్చితమైనదని' అని కూడామదాంచెంగ్ నిన్న ఇక్కడ 14 మంది అమెరికన్ మహిళల బృందానికి వెల్లడించారు.

పెకింగ్ గ్రేట్ హాలులో జరిగిన సమావేశంలో లిన్‌పియావో మరణవార్తను మదాం చెంగ్ నిర్ద్వంద్వంగా వెల్లడించారు. ప్రపంచబ్యాంకు అధ్యక్షుని సతీమణి మిసెస్ మెక్‌నమారా కూడా ఈసమావేశానికి హాజరయ్యారు.

చైర్మన్ మావోను పదచ్యుతుని చేయటానికి చేసిన కుట్ర విఫలం కావడంతో, పియావో అతని అనుచరులు 1971 సెప్టెంబరులో ఒక విమానంలో పారిపోతుండగా, ఆవిమానం మంగోలియాలో కూలిపోయినదని, విమానంలోని అందరూ మరణించారని మదాం చెంగ్ తెలియజేశారు.

ఇండియాపై దాడికి ఇరాన్, పాకిస్తాన్‌లకుట్ర

సి. పి. ఐ. కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు హెచ్చరిక

బందా, జూన్ 19 : భారతదేశంపై దాడి జరుపడానికి ఇరాన్, పాకిస్తాన్ దేశాలు కుట్ర పన్నినట్లు తెలుస్తున్నదని మితవాద కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. రాజేశ్వరరావు హెచ్చరించారు.

17 వ తేదీ సాయంత్రం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ సిమ్లా ఒప్పందాన్ని ఉల్లంఘించడం, ఇటీవల కొంతకాలంగా కుటిలమైన ఎత్తుగడల దృష్ట్యా పాకిస్తాన్ ఉద్దేశాలు కుత్సితంగా కనిపిస్తున్నాయని శ్రీ రాజేశ్వరరావు అన్నారు.

ప్రస్తుతం సాగుతున్న గోధుమ సేకరణ ఉద్యమంగూర్చి ప్రస్తావిస్తూ గోధుమ టోకు వ్యాపారం స్వాధీనం విఫలం కావడానికి ప్రధాన కారణం ఇతర ఆహారధాన్యాల వర్తకాన్ని స్వాధీనం చేసుకోక పోవడమే నని శ్రీ రావు అన్నారు. దీని ఫలితంగా రైతులు ముతక ధాన్యాలను మార్కెట్టులోకి ప్రవేశపెట్టడం గోధుమల్ని విక్రయించడం జరిగింది. సామాన్య మానవునికి ఆహార ధాన్యాలు సప్లయిచేయడానికి సప్లయి యంత్రాంగం సామర్థ్యంతో పనిచేయలేదని ఆయన ఆరోపించారు.

ఆహార ధాన్యాల వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవడంలో ప్రభుత్వం కృతనిశ్చయంతో వున్నట్లయితే ఉత్పత్తి తగ్గినా సంక్షోభం నుండి దేశం రక్షించబడి వుండేదని శ్రీ రావు అన్నారు.

తమ దేశంలో డిమాండ్లు ఉత్పత్తి ఎంతగా తగ్గినప్పటికీ విపత్కర పరిస్థితిని చైనా, రష్యా ఎలా అధిగమించాయో ఆయన ఉదాహరణలు ఇచ్చారు.

రాష్ట్ర యువజనకాంగ్రెస్ ఉపసంఘం ఏర్పాటు

హైదరాబాద్, జూన్ 19 : రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వసంత నాగేశ్వరరావు యువ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇంద్రశయిన రెడ్డిపై వచ్చినఆరోపణల గురించి దర్యాప్తు జరిపే నిమిత్తం ముగ్గురు సభ్యులతో ఒక ఉప సంఘాన్ని నియమించారు.

శ్రీయుతులు పి. ఎల్. నారాయణ, బి. టి. ఎల్. ఎన్. చౌదరి, ఎం. వెంకటరెడ్డి యీ ఉప సంఘం సభ్యులు.

యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పదవినుండి శ్రీ ఇంద్రశయినరెడ్డిని తొలగించినట్లు ధృవీకరిస్తూ శ్రీ నాగేశ్వరరావు ఉపసంఘం నివేదిక ప్రాతిపదికగా ఆయనపై క్రమశిక్షణ చర్యలు గైకొనగలమని స్పష్టం చేశారు.

బెలూచిస్తాన్‌లో తిరిగి గిరిజన తిరుగుబాటుదారుల దాడి

అయిదుగురు పాక్ సైనికుల వధ : రాష్ట్రంలో భుట్టో పర్యటిస్తూండగనే సంఘటన

న్యూఢిల్లీ, జూన్ 19 : పాకిస్తాన్ ప్రెసిడెంట్ శ్రీ భుట్టో బెలూచిస్తాన్‌లో పర్యటన జరుపుతూ వుండగానే అక్కడి గిరిజన తిరుగుబాటుదారులు పాక్ సైనికులపై అకస్మాత్తుగా దాడి జరిపి అయిదుగురిని వధించినట్లు తెలియవచ్చింది.

దాడి తర్వాత తిరుగుబాటు దారులు కొండలలోకి పారిపోయినట్లు సమాచారం అందినదని బి. బి. సి. రేడియో తెలియ చేసింది.

లోగడ యిటువంటి దాడిలో ఎనిమిదిమంది సైనికులు మరణించిన తర్వాత, ఆ రాష్ట్రానికి సైన్యాన్ని తరలించడం జరిగింది. పాకిస్తాన్ రేడియో మాత్రం క్రొత్తగా జరిగిన దాడి గురించి ఎటువంటి ప్రకటన చేయలేదు.

అగర్తాలా, జూన్ 19: బ్లాక్‌మార్కెట్ దార్లపై కఠినచర్యలను తీసుకోవలసిందని త్రిపురతోపాటు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర హోంశాఖ కోరింది. అవసరమయితే అంతరంగిక విబంధనలను నీరి విషయంలో అమలుజరపాలని కూడా రాష్ట్రాలకు సలహా చేసింది.

అస్సాంలో తేయాకుతోటల జాతీయకరణకు యోచన

షిల్లాంగ్, జూన్ 19: అస్సాంలో ప్రైవేట్ యాజమాన్యం ఆధీనంలోగల తేయాకు తోటలను అన్నింటిని జాతీయంచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. ఈఅంశంపై సలహాయివ్వడానికి పార్లమెంట్, శాసనసభ్యులతో ఒక కమిటీని ఏర్పాటుచేశారు.

కలకత్తా, జూన్ 19: ఆహారధాన్యాల సేకరణలో ప్రభుత్వానికి సహకరించని నేరానికి 11 మంది వ్యవసాయదారులను బెంగాల్ లోని వివిధ జిల్లాలలో అరెస్టుచేశారు. తమ కోటా మేరకు ఆహారధాన్యాలను అప్పగించని రైతులపై తగిన చర్యలను తీసుకోవలసింది ప్రభుత్వం ఆదేశించింది.

మంత్రి కారుకిందపడి స్త్రీ దుర్మరణం

పూనా, జూన్ 19 : మహారాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ ప్రయాణం చేస్తున్న కారుకింద ప్రమాదవశాత్తు ఒక స్త్రీ పడి మరణించింది. అహమ్మద్ నగర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మరణించిన స్త్రీ వయస్సు 18 సంవత్సరాలు. మంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ మరొక కారులో ఔరంగాబాద్‌కు బయలుదేరి వెళ్లారు.

ఇల్లు అమ్మకం

145 రత్నయ్య వీధి, గవర్నరుపేట, విజయవాడలో 1595 చదరపు మీటర్ల ఫ్రీహోల్డ్ లాండ్‌లో 1136 చదరపు మీటర్లలో ఫస్ట్‌క్లాస్ ఆర్.సి.సి. సింగిల్ స్టోరీ (అంతస్తు) నిర్మాణం. అదనంగా మరో అంతస్తునిర్మాణానికి వీలుగా డిజైన్ వేయబడింది. ఇప్పుడున్న బిల్డింగ్‌లో సౌకర్యాలు లంచ్‌రూమ్. టాయిలెట్స్, వాష్‌రూమ్స్, ఆఫీసు క్యూబికిల్స్‌కలవు, బిల్డింగ్ జాగ్రత్తగా వాడబడినది. హైలెవల్ ఫ్లోరొసెంట్ లైట్లు సీలింగు ఫ్యాన్సు, ఎక్స్‌హాస్ట్ వెంటిలేషను కలవు—1973లో నిర్మించబడినది.

కొనదలచినవారు బ్రాంచి మేనేజర్, గ్లాక్సో లేబరేటరీస్ [ఇండియా] లిమిటెడ్, మద్రాసు-32 వారిని సంప్రదించవలెను.

హిందుస్తాన్ ఏరోనాటిక్స్

హైదరాబాద్, బాలానగర్‌లోని ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్‌కు చెందిన సింథెటిక్ డ్రగ్స్ ప్లాంట్ ఫీల్డ్ హాస్టల్ బిల్డింగ్‌లోగల హెచ్.ఎ.ఎల్. క్యాపుకాలేజీకి హాస్టలుకు కేటరింగ్ నిమిత్తం ఒక కాంట్రాక్టరును నియమించగోరుతున్నది. ఇష్టమున్న పార్టీలు టెండరు ఫారాలకోసం, ఇతర వివరాలకోసం సీనియర్ అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్, ఆఫీస్ ఆఫ్ ది మేనేజింగ్ డైరెక్టర్, (Mig Complex) బైరోహపుస్, 6—3—6801 బి.పి.బి. నెం. 14, హైదరాబాద్ 500004కు 5—7—1973 న గాని అంతకుముందుగాని దరఖాస్తు చేయవలెను. పూర్తిచేసిన టెండర్లు ఎర్నెస్టు మనీ క్రింద రు. 150 —కి మేనేజింగ్ డైరెక్టర్, హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, మిగ్‌కాంప్లెక్స్) హైదరాబద్ పేర బ్యాంక్ డ్రాఫ్టు రూపంలో ఆయనకు 20—7—1973 లోపుగా చేరునట్లు పంపాలి.

ఆగ్నేయ రైల్వే

రైలుద్వారా "ఎక్స్‌పెక్టెడ్ ఆర్టికల్స్" బుకింగ్

"ఎక్స్‌పెక్టెడ్ ఆర్టికల్స్ (Expected Articles) (విశేషించబడిన వస్తువులు) బుకింగ్ విషయంలో ఐ.ఆర్. సి. ఏ. కోచింగ్ టారిఫ్ నెం. 33పార్టు 1 కు చెందిన ఐ. ఆర్. సి. ఏ. గూడ్సు టారిఫ్ నెం. 33 పార్టు 1 రూల్ నెం. 1401 లోని 141 నిబంధనలో ఇండియన్ రైల్వేస్ యాక్టు సెక్షన్ 77 బి ఆధారంగా రూపొందించబడిన ప్రత్యేక నిబంధనలను గమనించవలసినదిగా ప్రజలు ఇందుమూలంగా కోరబడుతున్నారు. ఈ నిబంధనల ప్రకారంగా యిట్టి "ఎక్స్‌పెక్టెడ్ ఆర్టికిల్సు విషయంలో రు. 500 — అంతకుమించిన విలువగల వివిధ సామగ్రి అయినా పోయినాసరే పోయినా ధ్వంసమైనా పార్సెలు పంపేవారు వాటిలోని వస్తువులను వాటి విలువను బుకింగ్ సమయంలోనే రైల్వేరేట్సు రేటు ప్రకారం విలువమీద, రవాణా చార్జీ అమీదా పెర్సంటేజి చార్జీలను చెల్లించని పక్షంలో అలా పోయిన, పాడైన, దెబ్బతిన్న వాటికి పరిహారం చెల్లించే బాధ్యత రైల్వే వహించబోదు.

చీఫ్ కమ్మర్షియల్ సూపరింటెండెంట్

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

టెండరు నోటీసు

టెండరు స్పెసిఫికేషన్ నెం. .... గడువు తేదీ.............. ఎర్నెస్టుమని డిపాజిట్ క్రింద డిమాండు డ్రాఫ్టు నెం .... ఉదహరించబడినది. పేమెంట్ షరతులు అంగీకరించబడినవి అని కవరుమీద వ్రాసి, సీలువేసిన టెండర్లు ట్రిప్లికేట్‌లో దిగువ సంతకం చేసిన వారిచే 16—7—73 తేదీ మధ్యాహ్నం 2—00 గంటలవరకు స్వీకరించబడి 16—7—73 తేదీనే మధ్యాహ్నం 3—30 గంటలకు టెండరుదారులు లేదా వారి అధికారం పొందిన ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

టెండరు స్పెసిఫికేషన్ నెం. ఎస్ఇ/ఒ ఏటిపి 1/73—74.

తెల్లకాగితం, కవరు పేపరు, కార్బన్లు, పెన్సిళ్ళు, డూప్లికేటింగ్ పేపర్లు, స్టెన్సిల్సు టాగ్‌లు వగైరా.

టెండరు స్పెసిఫికేషన్ నెం. ఎస్ఇ/ఒ ఏటిపి.2/73—74.

తెల్లకాగితం, అజూర్‌లెయిడ్ పేపరు, పెంటిల్‌బోర్డు వగైరా.

టెండరు స్పెసిఫికేషన్ కాపీ ప్రతి స్పెసిఫికేషన్‌కు రు. 5—15 వంతున రొఖ్ఖంగాని, చీఫ్ అక్కౌంటెంటు ఎక్స్‌పెండిచర్ ఏ.పి.ఎస్.ఇ.బోర్డు అనంతపురం—515001 డి. డి. అక్కౌంటు పేయీ ఎండరు మెంటు కాకుండా లేదా మనియార్డరుగాని పంపి సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆపరేషన్ అనంతపుర్ వారి ఆఫీసునుంచి ఆఫీసు పనిచేసే ఏరోజైనా అయినా ఉదయం 11.00 గంటలనుంచి సాయంత్రం 4—00 గంటలవరకు పొందవచ్చును.

చెక్కులు పోస్టలు ఆర్డర్లు అంగీకరించబడవు. టెండరు స్పెసిఫికేషన్ క్రింద చెల్లించినది వాపసు యివ్వబడదు. పోస్టల్ ఆలస్యాలు పబ్లిక్ సెలవుల వగైరాలవల్లనైనా టెండరుదారుల నుంచి టెండరు స్పెసిఫికేషన్లు పొందడంలో జరిగే విలంబమునకు ఆలస్యానికైనా ఈ ఆఫీసు బాధ్యత వహించదు.

కె. అనంతస్వామిరావు
సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్,
అనంతపూర్

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

టెండరు నోటీసు

రామగుండం థెర్మల్ స్టేషన్ సర్కిల్, రామగుండం 1973—74 సం. నికి స్టేషనరీ ఇతర సామగ్రి సప్లయి చెయ్యడానికి టెండరు.

1. రామగుండం థెర్మల్ స్టేషన్ సర్కిల్ రామగుండంకు 1973—74 కు కావలసిన స్టేషనరీసప్లయికి రిజిస్టర్డు దారు స్టేషనరీ ఆర్టికల్సు సప్లయిదారులనుంచి టెండర్లు.

2. అవసరమైన స్టేషనరీ ఇతర సామగ్రి షెడ్యూల్సు, ఇతర షరతులతో టెండర్లు షెడ్యూలు రు. 15—45 చీఫ్ అక్కౌంటెంట్ ఆర్. టి. ఎస్. రామగుండం పేర రామగుండంలోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లో సొమ్ము చెల్లించబడగల విధంగా షెడ్యూల్డ్ బ్యాంకునుంచి తీసుకొన్న డిమాండు డ్రాఫ్టు నా దిగువ సంతకందారుకు పంపి టెండర్లు పెట్టదలచినవారు పొందవచ్చును. టెండరు షెడ్యూల్సు ఖరీదు చెక్కు, రొఖ్ఖంగాని పోస్టల్ ఆర్డర్ ద్వారా చెల్లించడానికి అంగీకరించబడదు. టెండరుతో పాటు ప్రత్యేక దేవిక ముందుధరావతు డిమాండు డ్రాఫ్టు అంగీకరించబడదు.

3. టెండరు పెట్టు 20—6—1973 నుంచి 28—6—1973 తేదీ మధ్యాహ్నం 3—00 గంటలవరకు రెండు రోజుల మినహా దిగువ సంతకందారు ఆఫీసువద్ద అమ్మకానికి లభించును.

4. టెండర్లు దాఖలు చెయ్యడానికి ఆఖరు తేదీ 17—7—1973 (మధ్యాహ్నం 3—00 గంటలవరకు)

5. టెండరు షెడ్యూలు ఖరీదు ఏపరిస్థితిలోను కూడా వాపసు చెయ్యబడదు.

డి. సుందర్‌సింగ్,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
రామగుండం థెర్మల్ స్టేషన్, రామగుండం.

Grams: RAMASAKTHI
ఫోన్లు: 24, 29.

గుజరాత్‌కు తారాపూర్ కేంద్రంనుంచి విద్యుత్ సపయి నిలిపివేత

బొంబాయి, జూన్ 19: గుజరాత్‌కు విద్యుచ్ఛక్తి సప్లయిచేసే ఫీడర్ లైన్లన్నీ ఒకే కాలంలో ఘూడుపోర్లు విధ్వంసం కావడానికిగల కారణాలు వెల్లడయేంత వరకు , రాష్ట్ర ట్రాన్స్మిషన్ లైన్లు పూర్తిగా బాగు చేసేవరకు తారాపూర్ అణువిద్యుత్ కేంద్రం గుజరాత్‌కు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయరాదని అణువిద్యుచ్ఛక్తి కమిషన్ చైర్మన్ డాక్టర్ హెచ్. ఎన్. సేత్నా యిక్కడ ప్రకటించారు.

డాక్టర్ సేత్నా 18న యిక్కడ విలేకరుల గోష్టిలో మాట్లాడుతూ, తారాపూర్ అణువిద్యుత్ కేంద్రంలోని మొదటి విభాగం పని చేయడం ప్రారంభించినదని, మహారాష్ట్రకు 140 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తున్నదని చెప్పారు.

గుజరాత్‌కు విద్యుచ్ఛక్తిని సప్లయిచేసే ఫీడర్ లైన్లు చెడిపోయిన దృష్ట్యా, తారాపూర్ అణువిద్యుత్ కేంద్రంలోని రెండు యూనిట్లు నిన్న సాయంత్రం స్తంభించి పోయినట్లు ఆయన తెలియజేశారు.

గుజరాత్‌కు విద్యుచ్ఛక్తిని సప్లయిచేసే ఫీడర్ లైన్లన్నీ ఒక వారంలో ఘూడుపోర్లు ధ్వంసం కావడం, ఫలితంగా తారాపూర్ యూనిట్లు పనిచేయకుండా నిలిచిపోవడం పట్ల డాక్టర్ సేత్నా ఆందోళన చెందినట్లు కనబడ్డారు.

"గుజరాత్‌లో ఏమి జరుగుతున్నదో నాకు తెలియదు. విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసే సాధన సంపత్తి మనకు వున్నది. కాని గుజరాత్‌లో లైన్లు సక్రమంగా లేకపోవడంతో విద్యుచ్ఛక్తి సప్లయి సక్రమంగా వుండడంలేదు" అని ఆయన అన్నారు.

శ్రీ హనుమత్ తత్వ రహస్యం గ్రంథావిష్కరణ

విజయవాడ, జూన్ 19: విజయవాడ స్మృతావంద పీఠంలో ఆది శంకర సేవా సమితి ఆధ్వర్యాన జరిగిన సభలో శ్రీ పాతుకూచి సుబ్రహ్మణ్యం రచించిన 'హనుమత్తత్వ రహస్యము' గ్రంథమును శ్రీ ముదిగొండ వెంకట్రామశాస్త్రి ఆవిష్కరించారు. ఆవిష్కర్తకు రచయిత నూతన వస్త్రాలు బహూకరించి సత్కరించారు. శ్రీ సుబ్రహ్మణ్యం భారతధర్మ ప్రచారానికి చేస్తున్న కృషిని శ్రీ కలగ ఆంజనేయశాస్త్రి, శ్రీ విష్ణుభొట్ల రామకృష్ణశాస్త్రి కొనియాడారు.

అస్సాంలో వరదల ఉధృతి; సైన్యంచే సహాయచర్యలు

గౌహతి, జూన్ 19: తూర్పు వైమానిక హెలికాప్టర్లు 18న రెండవ రోజున కూడా అస్సాంలోని వరద ముంపు ప్రాంతాలలో కొన్ని వేల కిలోగ్రాముల ఆహారపదార్థాలను జారవిడిచారు. గత ఎనిమిది రోజులుగా యీ ప్రాంతాలు జలమయాలై యున్నాయి.

బ్రహ్మపుత్రానది నీటి మట్టం ప్రమాద స్థాయిని దాటివుంది. లఖింపూర్ జిల్లాలో 251 గ్రామాలు వరదలో మునిగిపోయాయి.

ఇది యిలా ఉండగా ఎగువ అస్సాం శిబ్‌సాగర్ జిల్లాలో 7 వేల మంది నిరాశ్రయులయారు. వరదనీరు 75 మీటర్ల వెడల్పున గండి పడింది.

బొఖాఖతి సర్కిల్‌లో 31 గ్రామాలు డెర్గావ్ సర్కిల్‌లో 15 గ్రామాలు వరదకు కొట్టుకొని పోవడంతో 30 వేల మందికి తల దాచుకొందుకు నీడలేకుండా పోయింది

బెంగాల్‌లో వరద తగ్గుముఖం

జల్పాయిగురి, జూన్ 19: బెంగాల్‌లో మొన్న వరద భీభత్సం సృష్టించిన తీస్తా, తొరావ నదుల నీటిమట్టం నేడు బాగా తగ్గింది. ఈ వరదలవల్ల ఉత్తర బెంగాల్‌లో లక్షమంది నిరాశ్రయులయారు.

జల్పాయిగురిజిల్లాలోనే 200 చదరపు మైళ్ళ విస్తీర్ణం జలమయమైంది.

మయ్నాగురి ప్రాంతంలో వరద బాధితులకు సహాయ చర్యలు నిర్వహించడానికై నియమించబడిన సైన్యం ఆ కార్యక్రమాలను పూర్తి చేశారు. చెట్లపైన యిళ్ళపై కప్పుల పైన ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని కూర్చున్న వేలాదిమందిని సైనికులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

వరదకు కొట్టుకు పోయిన రోడ్లు, రైలు మార్గాల పునర్నిర్మాణానికి తగు చర్యలు గైకొంటున్నారు.

ఈ వరద ఉధృతికి బాగాదెబ్బతిన్న ఒకరైల్వే వంతెన నిర్మాణం గురించి యింజనీర్లు వెళ్ళారు.

ఈ వరదలవలన సుమారు లక్షమంది నిరాశ్రయులయ్యారు. వీరికి ఆవాసం కల్పించే నిమిత్తం జల్పాయిగురి పాలుగు, మయ్నాగురిలో ఏడు నిర్వాసిత శిబిరాలు తెరిచారు.

మద్యనిషేధం: తమిళనాడు ప్రజల ఆనందోత్సాహాలు

మద్రాసు, జూన్ 19 : రాష్ట్రంలో మద్యనిషేధాన్ని తిరిగి ప్రవేశ పెట్టబట్టు పాలకపక్షమైన డి. ఎమ్. కె. పై ఒత్తిడి చేసినందుకు శ్రీ కామరాజును అభినందించేనిమిత్తం మధురైవాడలలో నివసించే పండలాది మహిళలు 18న తమిళనాడు పాతకాంగ్రెసు కేంద్రకార్యాలయమైన సత్యమూర్తి భవన్ వద్దకు వెళ్ళారు.

అంతేకాక శ్రీ కామరాజ్ అప్పుడు ఆఫీసులో లేనందున, వారు తమిళనాడు పాత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి.రామచంద్రన్‌ను పూలమాలాలంకృతుని చేసి , మద్యపానం వల్ల సర్వనాశనం కాకుండా తమ కుటుంబాలను రక్షించినందుకు ఆయనకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

కల్లు దుకాణాలను మూసివేయ వలసిందిగా డి. ఎమ్. కె. కు పాతకాంగ్రెసు జారీచేసిన అల్టిమేటం కారణంగానే, మద్యనిషేధం విధానంపై పునరాలోచనకు ఆస్కార మేర్పడినదని మహిళలు భావించినట్లు తమిళనాడు పాత కాంగ్రెసు ప్రతినిధి ఒకరు తెలియచేశారు.

ఫక్రుదీన్‌తో మొయినిహన్ చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 19: భారతదేశంలో అమెరికా రాయబారి శ్రీ డి. పి. మొయినిహన్ తాను వాషింగ్టన్‌కు వెళ్లనున్న సందర్భంగా నేడిక్కడ వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్‌తో ప్రప్రథమంగా చర్చలు జరిపారు. వీరిరువురు 30 నిముషాలసేపు చర్చలు జరిపారు.

శ్రీ మొయినిహన్ వాషింగ్టన్‌లో నిక్సన్ ప్రభుత్వంతో సంభాషణలు జరపడమే గాక వచ్చే సోమవారం న్యూయార్క్ స్టేట్ వెళతారు.

అక్కడకు భారతప్రధాని శ్రీమతి యిందిరా గాంధీ అనధికారపర్యటనకు రానున్న సందర్భంగా ఆమెకు ఆయన స్వాగతం చెప్తారు.

మద్యనిషేధం అమలుకై తమిళనాడు పాతకాంగ్రెసు ఉద్యమం

మద్రాసు, జూన్ 19 : రాష్ట్రంలో మద్యనిషేధాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని పార్టీ జనరల్ కౌన్సిల్ జారీచేసిన ఆదేశాన్ని డి. ఎమ్. కె. ప్రభుత్వం నిర్దిష్టంగా అమలు జరుపుతుందో లేదో తమిళనాడు పాతకాంగ్రెసు జాగరూకతతో గమనించ గలదని రాష్ట్ర పాత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. రామచంద్రన్ యిక్కడ వెల్లడించారు.

డి. ఎమ్. కె. జనరల్ కౌన్సిల్ ఇచ్చిన సంహో దృష్ట్యా ఉత్పన్నమైన పరిస్థితి గురించి, ఆతర్వాత మద్యనిషేధ విధానంపై రాష్ట్ర ప్రభుత్వం గైకొన్న చర్యలను గురించి పరిశీలించే నిమిత్తం తమిళనాడు పాతకాంగ్రెసు కార్యవర్గం వచ్చేనెలలో ఇక్కడ సమావేశం కాగలదని ఆయన వెల్లడించారు.

వచ్చేఆగస్టు 30వ తేదీలోగా సారాదుకాణాలను మూసివేయకపోతే, ప్రత్యక్షచర్య ప్రారంభించగలమని పాతకాంగ్రెసుఇప్పటికే డి.ఎమ్.కె. ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేసింది.

విద్యార్థి పరిషత్ నాయకుని ఖండన

విజయవాడ, జూన్ 17 : గుంటూరు హిందూ కళాశాల వద్ద జరిగిన లాటీచార్జీని ఖండిస్తూ విద్యార్థి యువజన పరిషత్ అధ్యక్షుడు శ్రీ పి. అచ్యుతరామారావు ఇందులో మొదటినుండి రాష్ట్ర సమైక్యతను కోరుతున్న సి.పి.ఐ విద్యార్థి విభాగం విద్యార్థి ఫెడరేషన్ హస్తం ఉన్నదని ఆరోపించారు. న్యాయ విచారణ జరిపించి నేరస్తులను శిక్షించాలని ఆయన కోరారు.

వ్యవసాయ కార్మికుల సమస్యల పరిశీలనకు నిపుణుల విభాగం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూన్ 19: వ్యవసాయ కార్మిక సమస్యలన్నింటినీ ఆమూలాగ్రంగా పరిశీలించేటందుకు నిపుణులతో ఒక విభాగాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర కార్మిక శాఖ నిర్ణయించింది. సుసంఘటితంగా లేని ఈ వ్యవసాయ కార్మికులరంగంపట్ల శ్రద్ధవహించి ఉండక ఒక సంస్థను నెలకొల్పడానికి శాసనం చేయాలనికూడా ఈ మంత్రిత్వశాఖ భావిస్తున్నది. వ్యవసాయ కార్మికుల పరిస్థితులను మెరుగు పరచడానికి ఉద్దేశించిన కార్యక్రమాలను అమలు పరచడంలో వివిధ రాష్ట్రాలు ఒకే పద్ధతిని అనుసరించక పోవడం వల్ల ఒటువంటి సంస్థను ఏర్పాటు చేయడం అవసరమైనదని తెలియ వచ్చింది.

జీవనవ్యయం పెరిగిన ఫలితంగా రాష్ట్రాలు నిర్ణయించిన కనీస వేతనాలు అర్థరహితమైనట్టిగా తయారైనాయని కార్మికశాఖ భావిస్తుంది.

గురూజీకి శ్రద్ధాంజలి

విజయవాడ, జూన్ 19 : రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సర్‌సంఘ్ చాలక్ శ్రీ గురూజీ నిర్యాణం చెందిన 13 వ రోజైన నేడు విజయవాడ నగర స్వయంసేవకు లందరు మూడు కేంద్రాలలో గురూజీ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. వారి వ్యక్తిత్వపు అపూర్వత్వాన్ని, నేతృత్వాన్ని ప్రశంసించారు. విజయవాడ విభాగ్ ప్రచారక్ శ్రీ దివి ద్వారకాచార్యులు, శ్రీ పిరాట్ల వెంకటేశ్వర్లు, శ్రీ కొల్లిమర్ల వెంకటేశ్వర్లు ప్రసంగించారు.

ఉస్మానియాలో ప్రాంతీయ పరిశోధనా కేంద్రం ఏర్పాటు

హైదరాబాద్, జూన్ 19: సోషల్ సైన్సెస్ జాతీయమండలి ఉస్మానియా యూనివర్సిటీలో ప్రాంతీయ పరిశోధనా కేంద్రాన్ని నెలకొల్పడానికి నిశ్చయించింది.

ఈ కేంద్రంనిర్వహణకు అయ్యే వ్యయంలో రు. 1 లక్షను ఈ మండలి భరిస్తుంది. పోతేనా రు. 2లక్షలు ఆర్థిక సహాయం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించింది.

ఇక ఈ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన అన్ని వసతులను ఉస్మానియా విశ్వవిద్యాలయం సమకూరుస్తుంది.

సెక్రటేరియట్ వద్ద సి. పి. ఐ. వాలంటీర్ల నిరాహార దీక్ష

హైదరాబాద్, జూన్ 19: సి.పి.ఐ. రాష్ట్ర విభాగం యిచ్చిన పిలుపునందుకొని 33 మంది కార్మికులు ధరల పెరుగుదలకు నిరసనగా యిక్కడ సెక్రటేరియట్ వద్ద నిరాహార దీక్ష జరిపారు.

రాజమండ్రిలో కూడా ట్రేడ్ యూనియన్ కార్యకర్తలు ధరల పెరుగుదలకు నిరసనగా నినాదాలు చేస్తూ, తొలుత నగరం వీధుల గుండా ప్రదర్శన జరిపారు. అనంతరం 40 మంది నిరాహార దీక్ష చేశారు.

చెవుడు

దయచేసి మా స్పెషలిస్టును సంప్రదించి ఉచితప్రదర్శనపొంది మీచెవుడికి సరిపడే వినికిడి సాధనాల్ని సలహాపొందండి. వారు ఆడియోమీటరుతో మీచెవులను పరీక్షించి మా దగ్గరగల "ఆర్టిఆటికన్" "అమెరికన్—డానిష్"DANAVOX—DENMARK శ్రవణ యంత్రములలోకల అనేకరకములలో మీకు తగినదినిర్ణయిస్తారు. ఇతరులకు కనిపించకుండ ధరించ గల శ్రవణ యంత్రములుకూడా మా వద్ద కలవు. మీరు దానిని కొనవచ్చు లేదా ఆర్డరు ఈయవచ్చును. మీ వినికిడి సాధనాలకు మరమ్మత్తు కూడ వెంటనే యివ్వగలం. పాత వినికిడి సాధనాలను కొత్త వాటితో మార్చుకో వచ్చును ఈ క్రింది చోట్ల వారిని కలవండి.

1. శ్రీకాకుళం	హోటల్ ప్రకాష్, టంకువారి	22—6—73
2. విశాఖపట్నం	జూపిటర్ లాడ్జి డాబా గార్డెన్స్	23—6—73
3. కాకినాడ	శ్రీద్వారకా లంచ్‌హోం రాజారామమోహన్‌రాయ్‌రోడ్డు	24—6—73
4. రాజమండ్రి	హోటల్ పంచవటి గోదావరి రైల్వేస్టేషనుదగ్గర	25—6—73
5. భీమవరం	శంకరకేఫ్, తాలూకాఫీసు ఎదుట.	26—6—73
6. మచిలీపట్నం	ఇంద్రభవన్, బస్‌స్టాండ్ ఎదుట.	27—6—73
7. విజయవాడ	వెల్‌కం హోటల్ గాంధీనగర్	28—6—73
8. గుంటూరు	ఉడిపి శ్రీకృష్ణభవన్ రైలు రోడ్డు	29—6—73

దీనినే ఇంటిమేషన్‌గా భావించి మీ అవసరాలనిమిత్తం మమ్మల్ని సంప్రదించగోర్తాము.
సంప్రతింపు వేళలు: ఉదయం 8—00 నుండి సా. 7—00 గం. ల
అన్ని స్థలములలో ప్రతిరోజు

నియో మోడరన్ రేడియో అండ్ ఎలెక్ట్రానిక్స్
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే ఆమోదించబడింది
లక్ష్మీనరసు మాన్షను, 95, పార్క్ లేన్, సికింద్రాబాద్-3
ఫోన్: 76700 Gram HEARINGAID
(ARTEX)

లోక్‌సత్త చదవండి.
అనన్య సామాన్యమైన ప్రచారంకల
మరాఠీ దిన పత్రిక

గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0

మీరు పండించే ప్రతి పైరుకు వేయదగిన మంచి రసాయనిక ఎరువు. ఎందుచేత?

అన్ని పైరులకు అవసరమైన ముఖ్య పోషక పదార్థాలు నత్రజని, భాస్వరామ్లములు సమ పాళ్లలో అత్యధికంగా వున్నందు మూలాన!

గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0లో నత్రజని భాస్వరామ్లము ఎక్కువగా వున్నాయి అంటే 100 కిలోల ఎరువులో మొత్తం 56 కిలోల పోషక పదార్థాలున్నాయి -అందుచేత ఎకరా భూమిలో వేయవలసిన గ్రోమోర్ ఎరువుల మోతాదు మామూలు ఎరువులకంటే తక్కువ.

గ్రోమోర్ 28-28-0 వరి, గోధుమ, చెఱకు, నూనె గింజలు, చిరు ధాన్యాలు, మిరప, కూరగాయలు మరియు అన్ని పైరులకు వేయుటకు అనువైన, పోషక పదార్థాలు ఎక్కువ నిష్పత్తిలో లభింపజేయు కాంప్లెక్సు ఎరువు. ఇంతెందుకు — గ్రోమోర్ 28-28-0 వేసి ప్రతి పైరు నుంచి ఎక్కువ పంట దిగుబడి పొందవచ్చు.

దీనిలోని నత్రజని అమోనియా రూపంలో లభిస్తుంది కాబట్టి పైరుకు కావలసిన నత్రజని వృథాపోకుండా పైరు తీసుకుంటుంది. భాస్వరామ్లం నీటిలో కరుగుట వలన తొందరగా, తేలికగా మొక్కలు గ్రహించ గలవు. ఈ విధంగా ముఖ్యమైన రెండు పోషక పదార్థాలు వృథాకాకుండా సకాలంలో లభించడంతో మీ పైరు ధృఢమైన వ్రేళ్లతో ఏపుగా పెరుగుతుంది

గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0 చిన్న చిన్న గుళ్లగా వుంటుంది. అందుచేత పొలం అంతటా సమానంగా చల్లి మంచి ఫలితం పొందవచ్చు.



మామూలు రసాయన ఎరువులు వాడితే ఏమి జరుగుతుందో చూడండి: వీటిలోని నత్రజనిలో కొంత భాగం మురుగు నీటిలో కొట్టుకొని పోయి వృథా అవుతుంది. భాస్వరామ్లము, నీటిలో కరిగే స్వభావము తక్కువై, పైరుకు తగినంత లభించదు. కనుక మీ పైరుకు పూర్తి పోషణ అందక దిగుబడులు తగ్గుతాయి

గ్రోమోర్ ఎరువులు వేసినప్పుడు ఫలితం చూడండి: గ్రోమోర్‌లోని నత్రజని అమోనియా రూపంలో లభిస్తుంది కాబట్టి, భూమిలో నిల్వయుండి, పైరు పెరుగుతున్నంత కాలం లభిస్తుంది. భాస్వరామ్లము పూర్తిగా నీటిలో కరుగుతుంది కాబట్టి పైరుకు కావలసిన విధంగా సకాలంలో లభిస్తుంది. దీని వలన పైరుకు పూర్తి పోషణ కల్గుతుంది.



మిరప జొన్న

వ్యవసాయ విషయములలో ఉచిత సలహాలకు, మట్టి పరీక్ష వివరాలకు యీ క్రింది చిరునామాకు వ్రాసి తెలుసుకోండి.

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-500 003
coromandel gromor

చేనుకు చేవ, రైతుకు రొక్కం—గ్రోమోర్

AIYARS-CF. 427 TL

చాలు ఒక మూతనిండా డాల్ఫ్...
మరి మీ ప్రక్కలో మీ రక్తం పీల్చే నల్లులు అన్నీ చచ్చి ఉంటాయి!

డాల్ఫ్®
బాయర్ వారి మెరుగైన అధిక ప్రభావంగల కీటకనాశిని BAYER
OBM-0826 TEL



సూర్యుడు మార్కు గొడుగు

తయారుచేసినవారు సేట్ నాగ్‌జీ పురుషోత్తం అండ్ కం. ప్రైవేట్ లిమిటెడ్ కాలికట్-1 బొంబాయి-2

మా ప్రత్యేక కార్యక్రమం ప్రతి శుక్రవారం రాత్రి 7.45 గంటలకు వివిధ భారతి నుండి వినండి!

ఉపాధ్యాయుల సమ్మెకు మద్దతు

విజయవాడ, జూన్ 19: అనుబంధ కళాశాలల అధ్యాపకుల సమ్మెకు ఆంధ్ర టీచర్స్ కార్యాచరణసంఘం అధ్యక్షుడు శ్రీ సి. సీతారామరెడ్డి కార్యదర్శి శ్రీ ఎం. వి శేషావాణి, కృష్ణాజిల్లా టీచర్సు గిల్డు ప్రధాన కార్యదర్శి శ్రీ కానూరు చంద్రశేఖరరావులు మద్దతు ఇస్తూ 17న ఒక సంయుక్త ప్రకటనచేశారు.

ఇప్పుడు ట్రక్కుల ద్వారా ప్రతి రోజూ పార్సెల్ సర్వీసు
ప్రముఖ కంపెనీలయొక్క ప్రముఖ సరకు-రవాణా సంస్థ
పటేల్ రోడ్‌వేస్ ప్రై. లి.
నం 11 22 21, రాజా రంగయ్యప్పారావు వీధి, విజయవాడ-1 (ఆం ప్ర) ఫోన్ 77183 గ్రామ్సు JETLINES
27 18 43, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, గవర్నర్ పేట, విజయవాడ-2 (ఆం ప్ర) ఫోన్ 75676
టెలెక్స్ VIJ 047-227
PVJ TL

బెంగాల్ వాటర్ ప్రూఫ్ వర్క్స్ (1940) లిమి.
41 షేక్స్‌పియర్ సరణి కలకత్తా-700017
377, డా|| దాదాభాయ్ నౌరోజీ రోడ్ ఫోర్ట్, బొంబాయి-400001
టెలిగ్రాం పవర్‌కోట్
naa. BW 731 T

కడప పోలీసు కాల్పుల విచారణ:

ప్రత్యేకాంధ్రపై విజయవాడ సభ నిర్ణయం ఐచ్ఛికమైనదే

మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి సాక్ష్యం

కడప, జూన్ 19— ఆంధ్రప్రదేశ్ మాజీ ఉపముఖ్యమంత్రి సాక్ష్యాన్ని 18వతేదీన కొనసాగిస్తూ రాష్ట్ర విభజన ఒక్కటే శాశ్వత మార్గమని, ప్రజలలో వారి ప్రతినిధులలో అధిక సంఖ్యాకులు ఈ అభిప్రాయాన్ని వెల్లడిస్తూ ప్రత్యేక రాష్ట్రం ఉద్యమిస్తున్నదని మాత్రమే కాదని తప్పనిసరి అయినదనికూడా వారు ప్రకటిస్తున్నారని చెప్పారు.

ప్రత్యేకరాష్ట్ర ఆందోళనను ఆయన ప్రస్తావించి, విద్యార్థులు, ఎన్. జి. ఒలు ప్రారంభించారని, డిసెంబర్ 17 వరకు రాజకీయ నాయకులు ప్రత్యేకరాష్ట్ర ఉద్యమంలో చేరలేదని, అంతవరకు విద్యార్థులు, ఎన్. జి. ఒలు, ముల్కీ నిబంధనలు రద్దు చేయాలని, ముల్కీ నిబంధనలు డవున్, డౌన్ అని, పి.వి. నరసింహారావు డవున్, డవున్ అని, నినాదాలు చేశారని, అంతవరకు ప్రత్యేకాంధ్ర నినాదం లేదని శ్రీ సుబ్బారెడ్డి తన వాఙ్మూలంలో చెప్పారు.

ఆంధ్రప్రాంతంలో ప్రత్యేకాంధ్రకోర్కె బలపడుతూ వచ్చిందని, రాజకీయ నాయకులు విజయవాడలో సమావేశమై ప్రజాభిప్రాయానికి తల ఒగ్గారని 1972 డిసెంబర్ 17న విజయవాడలో సమావేశమై శాసనసభ్యులు, జిల్లా పరిషత్తు చైర్మన్లు, సమితి అధ్యక్షులు, పంచాయితీ సమితుల అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు ఏకగ్రీవంగా నిర్ణయించారని శ్రీ బి.వి. సుబ్బారెడ్డి తన వాఙ్మూలంలో వివరించారు.

విజయవాడలో చేరిన జన సమూహం ఒత్తిడిపైనే తాము ప్రత్యేక రాష్ట్రం నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని, అనడం సరియైనది కాదని ఆయన చెప్పారు. తీర్మానం ఆమోదించిన తరువాత బయటికి వచ్చి వేలాది మంది ప్రజలు ఇళ్ళకప్పులపైన, క్రింది రోడ్లమీద ఆతుర్దాతో నిర్ణయం కొరకు వేచి వుండటం చూశానని ఆయన చెప్పారు.

విజయవాడలో సమావేశమైన ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ రెండుగా విభజించడానికి అనుకూలతను ప్రకటించడం మాత్రమే గాక, ఆంధ్రప్రజల ప్రత్యేకరాష్ట్ర వాంఛను బలపరిచారని ఆయన అన్నారు.

క్రాస్ పరీక్షలో శ్రీ చంద్రశేఖరరెడ్డి అడిగిన ప్రశ్నలకు శ్రీ సుబ్బారెడ్డి సమాధానమిస్తూ "మీరు (ఆంధ్రలో ప్రత్యేకరాష్ట్రం కోరుతున్న కాంగ్రెస్‌వాదులు) ప్రధాన మంత్రి అవార్డును అంగీకరించడానికి సిద్ధంగా ఉన్నారని" అని అడగ్గా, "ప్రజల శ్రేయస్సు కలిగిన కాంగ్రెస్ అంగీకరించగలమని, అయితే ఆంధ్రప్రజలు దానిని ఆమోదించకపోతే, రాజీనామా చేయడానికి సిద్ధమే నని చెప్పారు.

ఈ సమస్యను గూర్చి రాష్ట్ర మంత్రివర్గం ఎదుట కూడా తరువాత తాను హెచ్చరించానని, కేంద్ర ఆర్థికశాఖ మంత్రితో ఆ విషయం పునరుద్ఘాటించానని, అంతకుముందు సాక్ష్యంలో ఆయన అన్నారు.

1972 డిసెంబర్ 7న అఖిల భారత కాంగ్రెసు కమిటీ అధ్యక్షునకు తమ రాజీనామాలను అందచేశామని, 1972డిసెంబర్ 18న మంత్రి మండలినుంచి రాజీనామాలను ముఖ్యమంత్రికి యిచ్చామని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

మాజీమంత్రి శ్రీ సి. బసిరెడ్డి ప్రధాని పంచసూత్ర పథకం అంగీకరించవలసిందని దిగా ప్రజలకు విజ్ఞప్తి చేసినమాట వాస్తవమే నని తరువాత 'ది హిందూ' పత్రిక యిచ్చిన వ్యాసంలో ఆ పరిస్థితులను వివరించి, ప్రజలవాక్కు దైవవాక్కని, అందుచేత ప్రజల తీర్పునకు తాము బద్ధులమై వుండి పోయామని శ్రీ బసిరెడ్డి ప్రకటించినట్లు శ్రీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

ప్రధాని పంచసూత్ర పథకంపై తాను టెలిఫోన్ ద్వారా మాట్లాడలేదని, తెనాలి, ఆదోని, ఒంగోలు, పట్టణాలలో జరిగిన కాల్పులలో మరణించిన వ్యక్తుల కుటుంబాలకు సంతాపం ప్రకటించడానికి తాను న్యూఢిల్లీ ఆకాశవాణికి వెళ్లానని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

విజయవాడ సమావేశానికి ముందుగానే తాము ఒక అభిప్రాయానికి రాలేదని, దానికి కారణం అక్కడకు వచ్చే వారందరి అభిప్రాయాలను తెలుసుకున్న తరువాత నిర్ణయానికి రావాలను కోవడమేనని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

శ్రీ చంద్రశేఖరరెడ్డి: మాజీమంత్రి కాకాని వెంకటరత్నం మరణానంతరమే ఆంధ్రోద్యమానికి బలం వచ్చింది కాదా?

ఆ సమాచారాన్ని శ్రీ సుబ్బారెడ్డి నిరాకరిస్తూ ఆయనమరణం దురదృష్ట భావంలో ఉన్న ప్రజలకు ఒకే అభిప్రాయాన్ని కలిగించని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

శ్రీ కాకాని వెంకటరత్నం ఆందోళన సమయంలో అనేక మంది కాల్పులబడటాన్ని చూసి మరణించారని శ్రీసుబ్బారెడ్డి చెప్పారు.

26 నుంచి యువజనోత్సవాలు

హైదరాబాద్, జూన్ 19: పదవ ప్రపంచ యువజన విద్యార్థి ఉత్సవాల జాతీయ సన్నాహక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. సుధాకరరెడ్డి నేడిక్కడ విలేఖరులతో మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి హైదరాబాద్‌లో ఒక వారం రోజుల పాటు రాష్ట్ర యువజనోత్సవాలు జరుగగలవని వెల్లడించారు. ఈ ఉత్సవాల కార్యక్రమ జాబితాలో విద్య, సాంస్కృతిక, క్రీడా రంగాలకు సంబంధించిన అనేక అంశాలు వున్నాయని ఆయన తెలియజేశారు. ఈ ఉత్సవాలు దేశంలోని అన్ని రాష్ట్రాలలో జరగడం ఇదే ప్రథమమని ఆయన తెలియచేశారు. యువజన కాంగ్రెసు కూడా ఈ ఉత్సవాలలో చేరిందని, ఆంధ్ర యువజనులు దీనిలో చేరి ఈ ఉత్సవాన్ని జయప్రదంచేయాలని శ్రీరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ధరల నిరోధంలో ప్రభుత్వ వైఫల్యం; కార్మిక సంఘాల విమర్శ

హైదరాబాద్, జూన్ 19: ధరల పెరుగుదలను అదుపు చేయడంలో ప్రభుత్వం విఫలమైనదని పెక్కు కార్మిక సంఘాల ప్రతినిధులు నేడు విమర్శించారు. ఈ ప్రతినిధుల సమావేశం పాత లెజిస్లేటర్ల క్వార్టర్సులో జరిగింది. సి. ఐ. టి. యు., హెచ్. ఎం. ఎస్. లతో అనేక కార్మిక సంఘాలకు చెందిన ప్రతినిధులు నేటి సమావేశంలో పాల్గొన్నారు. ప్రజల నిత్యావసర వస్తువులను అక్రమంగా దాచివేయడాన్ని వ్యతిరేకిస్తూ శక్తివంతమైన ఉద్యమాన్ని రూపొందించాలని ఈ సమావేశం ఒక తీర్మానంలో జంటనగరాలలోని కార్మికవర్గానికి విజ్ఞప్తి చేసింది. సమావేశానికి సి. ఐ. టి. యు. రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. భాస్కరరావు అధ్యక్షత వహించారు.

కృష్ణపట్నంవద్ద పెద్ద ఓడరేవు నిర్మాణం

గవర్నరు సలహాదారు శ్రీ శరీన్‌కు శాసనసభ్యురాలు శ్రీమతి కమలాదేవి విజ్ఞప్తి

కాకినాడ, జూన్ 19 : మద్రాసుకు 90 మైళ్ల దూరంలోగల కృష్ణపట్నం రేవును పెద్ద ఓడరేవుగా అభివృద్ధి చేయవలసినదిగా పామర్రు (తూర్పు గోదావరి జిల్లా) శాసన సభ్యురాలు శ్రీమతి గాదం కమలాదేవి ఇటీవల రాష్ట్ర గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్‌కు విజ్ఞప్తి చేశారు. కృష్ణపట్నం రేవు నెల్లూరు జిల్లాలో వున్నది.

కృష్ణపట్నం రేవు ప్రకృతి సిద్ధమైన లక్షణాలు కలిగి వున్నదని తక్కువ ఖర్చుతో పెద్ద ఓడరేవుగా దానిని అభివృద్ధి చేయవచ్చునని ఆమె తన విజ్ఞప్తిలో పేర్కొన్నారు. ఈ రేవు ఖండలేరు నదిపై, (దానిని ఉప్పుటేరు నది అని కూడా అంటారు) వుంది. ఈ నది బంగాళాఖాతంలో కలుస్తుంది. కోస్తా తీరానికి సమాంతరంగా మద్రాసువరకు గల బకింగ్‌హాం కాల్వ ఖండలేరు నదిని ఒక 'చివర సముద్రంలోకి ప్రవహించేచోట దాటుతుంది. బకింగ్‌హాం కాల్వ ఖండలేరు నదిని దాటేచోటు నుండి అది సముద్రంలోకి ప్రవహించేవరకూ ఒకటిన్నరమైళ్ళ పొడువు 50 అడుగుల లోతుగల సుందరమైన దీవివలె వుంటుంది. ఇది పెద్ద ఓడరేవు నిర్మాణానికి ఒక వరప్రసాదని. అదేవిధంగా ఓడల రాకపోకలకు అనేక సౌకర్యాలు వున్నాయి అని శ్రీ శరీన్‌కు అందచేసిన విజ్ఞప్తిలో ఆమె పేర్కొన్నారు ఒకేసారి 30 స్టీమర్లు అక్కడ నిలవడానికి అవకాశం వుంది. 60 వేల టన్నుల పెద్ద టాంకర్లు కూడా అక్కడ ఆగవచ్చును.

రైల్వే లైను రేవుకు దగ్గరగా లేదు. దగ్గర రైలుస్టేషన్ 18 మైళ్లలో వున్న నెల్లూరు, రైలుస్టేషన్‌నుండి రైలుమార్గం నిర్మించడం ఒకసారిగోగల వరదీవు రేవుకు అయినంత ఖర్చుకాదు. అక్కడ 100 మైళ్ల రైలుమార్గం నిర్మించి హార్బరును నిర్మించాల్సి వుంది.

నెల్లూరు-మద్రాసు — విజయవాడల మధ్య రైలు, కాలువమార్గాలకు చాలా అందుబాటులో వుంది. ఒంగోలులోని ఇనుపరాయి, గూడూరు నుండి మైకా ఒంగోలు, గూడూరుల నుండి పొగాకు తక్కువ "ఓవర్ హెడ్" ఖర్చులతో ఈ రేవునుండి ఎగుమతి చేయవచ్చును.

వరదీవు ఓడరేవు విషయంలో వలెనే — ఇక్కడ కూడా ఒక ఎరువుల ఫ్యాక్టరీని నిర్మించవచ్చునని శ్రీమతి కమలాదేవి సూచించారు. వెనుకబడిన జిల్లాలు ఈ ఎరువుల ఫ్యాక్టరీవల్ల ఎంతో లాభం పొందగలవు. అని ఆమె తెలియజేశారు. ప్రపంచంలో లోతు ఎక్కువగా వున్న కొద్ది ఓడరేవులలో కృష్ణపట్నం ఒకటి కాగలదు.

మీరు గవర్నరు సలహాదారుగా వున్న సమయంలో కృష్ణపట్నం పెద్ద రేవుగా నిర్మించి నట్లయితే అది మీ పరిపాలనా సామర్థ్యానికి ఒక జ్ఞాపకచిహ్నంగా వుంటుంది అని శ్రీమతి కమలాదేవి శ్రీ శరీన్‌కు పంపిన విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

డోల్ఫిన్ హొటల్స్ లిమిటెడ్
కావలెను
ఫీల్డుసూపర్‌వైజర్: అతడు భవననిర్మాణంలో కనీసం మూడుసంవత్సరాల అనుభవంతో సివిల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా హోల్డరై వుండవలెను.
మేస్త్రీలు: భవననిర్మాణంలో అయిదేళ్ళఅనుభవంవుండవలెను. కూలీలను తీసుకొనడంలో నిపుణులై, పనివారినికంట్రోల్‌చెయ్యగలిగివుండవలెను.
సమర్థతనుబట్టి వేతనాలు— స్వయంగా దరఖాస్తు చెయ్యండి.
డోల్ఫిన్ హొటల్స్ లిమిటెడ్
దాబా గార్డెన్స్, విశాఖపట్నం—530004.


★కార్బరిల్ 10%డస్టు ★డి.డి.టి. 50% డి.డి.పి. ★ఎండోసాల్ 35% ఇ.సి. ★పారాతియాన్ 50% ఇ. సి. ★పారాతియాన్‌డస్టు ★కోంబి—డస్టు అండ్ లిక్విడ్ ★ ఎండ్రిన్20%ఇ.సి. ★ గిబ్బరాలినే యాసిడ్ ★హార్మోసెల్‌ప్లాంట్‌గ్రోత్ రెగ్యులెంట్ ★ మైక్రో న్యూట్రియెంట్స్ (ధార్తి పోషక్)
అధిక వరి సాగుబడికి
ఇతర వ్యవసాయక పంటలకు ఎల్లప్పుడు
ఎయిమ్‌కో [AIMCO]
పెస్టిసైడ్స్‌నే వాడండి
ఎయిమ్‌కో పెస్టిసైడ్స్ [చీడతెగుళ్ల నివారిణి]
ఐ. ఎస్. ఐ. మార్కు కలిగివుండును.
చీడ తెగుళ్ల నుంచి పంటలను రక్షించే వాణ్యతకు గుర్తు
కార్బరియల్ మరియు కాటన్ స్ప్రే కోంబి డస్టు
PESTICIDES AIMCO
ఎండోసాల్ మరియు కాటన్ స్ప్రే
ఏజన్సీ మరియు డిస్ట్రిబ్యూటర్ షిప్‌కు వ్రాయండి.
ఆల్ ఇండియా మెడికల్ కార్పొరేషన్
185, ప్రిన్సెస్ స్ట్రీట్, బొంబాయి—2
టెలిఫోన్: 315390 తంతి: 'PARAVOON'
మద్రాసు ఆఫీసు: 26. గోవిందప్పనాయకన్‌స్ట్రీట్, మద్రాసు—1 టెలిఫోన్: 39587

అమెరికాలో రష్యా నాయకుల పర్యటన: నాడూ - నేడూ

వాషింగ్టన్, జూన్ 19: 1959లో సోవియట్ నాయకుడు శ్రీ నికిటాక్రుశ్చేవ్ అమెరికాను సందర్శించారు.

ఆతర్వాత యిన్నాళ్ళకి ఇపుడు ఆయన వారసుడైన సోవియట్ పార్టీ అధినేత శ్రీ లియొనిడ్ బ్రెజ్నేవ్ ఇపుడు అమెరికాను సందర్శిస్తున్నారు.

ఆనాడు — శ్రీ క్రుశ్చేవ్ అమెరికన్ విలేకరులను చూచి ఆగ్రహావేశపూరితులై వారి బారినుంచి తప్పించుకోడానికి వారిలో ఒకరిని కొట్టారు కూడా.

అయితే ఇపుడు శ్రీ బ్రెజ్నేవ్ పర్యటనలో అట్టి సంఘటనలేవీ జరగక పోవచ్చు.

ఈసారి అంతా పక్రమంగా జరిగితే విలేకరు లెవరూ శ్రీ బ్రెజ్నేవ్‌కు దగ్గరగా వెళ్లే అవకాశమే వుండదు.

ఇద్దరు సోవియట్ నాయకుల స్వభావాలు, కార్యక్రమంలో గల తేడాయే గాక అప్పటి అమెరికా, ఇప్పటి అమెరికాలకుగల తేడా వల్ల కూడా ఈ రెండు పర్యటనలకు కొంత వ్యత్యాసం వుంది.

శ్రీ క్రుశ్చేవ్‌ది చాలా విచిత్ర స్వభావం. ఏక్షణంలో ఎలా వుంటారో, ఎప్పుడాయనకు కోపం వస్తుందో, ఎవరిమీద ఎందుకు విరుచుకు పడతారో ఎవరి కెరిదు. ఆయన రైతు కుటుంబంలో పుట్టి పెరిగినవారు, ముక్కోపి.

ఇక శ్రీ బ్రెజ్నేవ్ సంవత్సరాల తరబడిగా 'టెక్నోక్రాట్' అని ముద్రపడిన క్రమశిక్షణ గల రాజకీయ వేత్త.

అప్పటిలో అమెరికాకు కమ్యూనిస్టు అగ్రరాజ్య నాయకుని పర్యటన గురించి తప్ప ఆలోచన లేదు.

కాని ఇపుడు శ్రీ బ్రెజ్నేవ్ పర్యటన సమయంలో అమెరికా వాటర్‌గేట్ సంక్షోభం, ద్రవ్యోల్బణం, పెక్కు ద్రవ్య, వాణిజ్య సమస్యలలో తలమునక్క లవుతున్నది.

శ్రీ క్రుశ్చేవ్ అమెరికా పర్యటన సందర్భంగా ఆయన పర్యటన గురించి ఆయన రావడానికి ముందే పత్రికలన్నీ మొదటి పేజీలలో ప్రముఖంగా ప్రకటించాయి.

ఇపుడు శ్రీ బ్రెజ్నేవ్ పర్యటనగురించి పత్రికలు అర్భాటం చేయడంలేదు. వాషింగ్టన్ పోస్ట్ మాత్రం శ్రీ బ్రెజ్నేవ్ వాటర్‌గేట్ సంక్షోభాన్ని స్వప్రయోజనం కోసం వినియోగించుకోబోరని ఒక శీర్షిక పెట్టింది.

1959 లో శ్రీ క్రుశ్చేవ్‌కు ఎంపిక చేసిన కార్యక్రమాలు ఏర్పాటుఅయినాయి. ఆయన అపుడు రెండుసార్లు పత్రికా ప్రతినిధుల సమావేశంలోను, ఒకసారి టెలివిజన్ కార్యక్రమంలోను పాల్గొని అనేక ప్రసంగాలు కూడా చేశారు. అందువల్ల శ్రీ క్రుశ్చేవ్ వేలాది అమెరికన్‌ల మధ్య సన్నిహితంగా తిరిగే అవకాశం లభించింది.

డిస్నీ లాండ్‌ను చూడడానికి శ్రీ క్రుశ్చేవ్‌కు భద్రతా కారణాల వల్ల ఒప్పుకోలేదు. దానిమీద దవుత్య వర్గాలలో కొంత కలకలం కూడా చెలరేగింది. ఒకసారి ఆయన ప్రచ్ఛన్న యుద్ధ అవమానాల గురించి ఫిర్యాదు చేసి, స్వదేశానికి మధ్యలోనే తిరిగి వెళ్లడానికి ఉద్యుక్తులయ్యారు.

అయితే ఇపుడు శ్రీ బ్రెజ్నేవ్ ఒక టెలివిజన్ కార్యక్రమంలో తప్ప ఎట్టి పత్రికా ప్రతినిధుల సమావేశంలో కూడా పాల్గొనరు.

ఆయన మొదట నిర్ణయించిన కార్యక్రమానికే కట్టుబడి వుండాలనే క్రెమ్లిన్ పరిశీలకులు పట్టుదలతో వున్నారు.

"కార్యక్రమంలో విశ్రాంతి తీసుకోవాలనుంటే, శ్రీ బ్రెజ్నేవ్ నిద్రిస్తున్నారనే మీరు విశ్వసించవచ్చు" అని సోవియట్ నిపుణు లొకరు అన్నారు.

సైదా, జూన్, 19: ఇజ్రాయిల్ విమానాలు లెబనాన్, తూర్పు, మధ్య ప్రాంతాలపై విస్తృ అనేకమార్లు విహరించాయి. ఇజ్రాయిల్ సైనిక విన్యాసాలలో ఇది ఒక భాగమని భావిస్తున్నారు.

గొడవర్రు గ్రామంలో కళాశాల విద్యార్థుల శ్రమదానం

విజయవాడ, జూన్ 18: విజయవాడ, ఎస్. ఆర్. ఆర్. సి. వి. ఆర్. ప్రభుత్వ కళాశాల విద్యార్థులు 60 మంది గొడవర్రు గ్రామంలో 16, 17 తేదీలలో శ్రమదానం నిర్వహించారు ఒక వంతెనకు అప్రోచ్ రోడ్డును నిర్మించి, హరిజన కాలనీలకి మూడు బావులలో పూడిక తీశారు. పంటకాలువగట్లు సరిచేశారు ఫర్లాంగుదూరం సైడుకాలువ తీశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు విద్యార్థులకు సహాయపడ్డారు. 17 వ తేదీ సాయంత్రం ప్రిన్సిపాల్ శ్రీ ఎం. రాఘవాచార్యులు అధ్యక్షతను జరిగిన సభలో సర్పంచ్ శ్రీ రాజారావు, శ్రీ ప్రసాదశర్మ ప్రసంగించారు. శ్రీ రామారావు వందన సమర్పణ గావించారు.

మీ బ్లేడు ఇక్కడుంది
ఎన్సర్
సోర్డ్‌షార్ప్
స్టెయిన్‌లెస్ స్టీల్
మృదువుగా క్షౌరం చేసుకోవటం కూడ ఒక సామాన్యమైన సొగసే. ఈ బ్లేడు రేజర్‌లో అమర్చండి. మీ గడ్డంపై నెమ్మదిగా గీయండి... మీ అందరికి అభేదము తెలుసు.
మీరు 'ఎన్సర్ సోర్డ్‌షార్ప్'ను క్రితం ఎప్పుడూ చూసి ఉండరేమో. సహజమే. ఇది నేటి క్రొత్త బ్లేడు.


అన్ని బ్లేడులు ఒకే విధంగా ఉంటాయ్... కాని ఎన్సర్‌కు అంచు ఉన్నది
విక్రేత : డిస్కౌన్ సేల్స్ ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి : 509, ప్రసాద్ ఛాంబర్స్, 5వ అంతస్తు, ఒపేరా హౌస్, బొంబాయి-400 004
మద్రాసు : 7-ఎ. బిషప్ వాలేస్ ఎవెన్యూ మైలాపూర్, మద్రాసు-4
ensor SWORDSHARP STAINLESS STEEL
maa TT 2610A TEL

మైసూర్ స్టేట్ లాటరీ
17-6-1973 తెలియజేయబడుతాయి. రిజల్టు
53వ డ్రా

	HO	HP	HQ
First Prize Rs 1,00 000/-	1170477	1253790	1608500
Second Prize Rs. 25,000/-	1756148	1886669	1045629
Third Prize Rs. 10,000/-	1037589	1891882	1043108
Fourth Prize Rs. 5,000/-	1037084	1971994	1648104
Fifth Prize Rs. 1,000/-	1022649	1079225	1031219
	1188129	1122623	1102895
	1263341	1270276	1200170
	1380164	1374291	1330731
	1405458	1490355	1423504
Fifth Prize Rs. 1,000/-	1580205	1524447	1597988
	1660320	1689478	1632628
	1765510	1764454	1753876
	1830243	1812403	1842533
	1900898	1973636	1977620
Sixth Prize Rs. 500/- Tickets ending with the last five digits.	21253	01455	15692
	24553	01760	20334
	26370	03868	21046
	38295	05234	34868
	45116	31468	45200
Sixth Prize Rs. 500/- Tickets ending with the last five digits.	46511	33322	48804
	62371	40946	90315
	66061	56191	90803
	74491	84145	91584
	90300	86370	95763
Seventh Prize Rs. 100/- Tickets ending with the last four digits.	0815	0006	1333
	0212	090[illegible]	3592
	0522	389[illegible]	4699
Seventh Prize Rs. 100/- Tickets ending with the last four digits.	5780	4158	5666
	9270	7792	7355
Eighth Prize Rs. 50/- Tickets ending with the last three digits.	154	391	282

P. M. BHAT, Director Mysore State Lottery

నగదు బహుమతి ఒక్క అంకెలో కోల్పోయారా?
నగదు బహుమతి ఒక్క అంకెలో కోల్పోయిన టిక్కెట్లకు కన్సొలేషన్ బహుమతులున్నాయి. రూ. 50/- బహుమతులకు తప్ప, మీరు ఒక రేడియో సెట్టు, ఒక ట్రాన్సిస్టర్ రేడియో, లేక ఒక మినీ క్లాక్ లభించగలవు. అది మీ టిక్కెట్టు, నగదు బహుమతి లభించిన టిక్కెట్టుకు ఒక నంబర్ ముందుగాని ఒక నంబరు తరువాతగాని ఉన్నప్పుడు మాత్రమే!
మీ టిక్కెట్టు నంబరు మరొక్కసారి సరిగ్గా చూసుకోండి; మీ కన్సొలేషన్ బహుమతి తీసుకోండి,
రూ. 50,000 గొప్ప బహుమతి
2వ మిని డ్రా (2 సిరీస్)
3153 బహుమతుల విలువ
రూ. 4,10,000 డ్రా తేదీ: 1-7-1973
మైసూర్ సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ లాటరీ డివిజన్ 36. కన్నింగ్‌హామ్ రోడ్, బెంగుళూర్-52 ఫోన్ : 26713 బ్రాంచిలు బొంబాయి, మద్రాసు, న్యూ ఢిల్లీ
MSIL/TDL-20 TEL


సుఖప్రదమైన జీవితానికి ఉత్తమమైన ఫర్నిచర్లు ఉండాలి. ఉత్తమమైన ఫర్నిచర్లకు...ఇండెకర్ డెకొరేటివ్ లామినేట్ కావాలి
ఇండెకర్ మాత్రమే మీ గృహానికి ఒక ప్రత్యేకత నివ్వగల్గిన ఉపరితలములను సమకూర్చగల ఉడ్‌గ్రెయిన్ మరియు పాటర్న్ డెకొరేటివ్ లామినేటను ఉత్పత్తి చెయ్యటంలో ప్రత్యేకత వహించినది.
ఇండెకర్ డెకొరేటివ్ లామినేట్సు
నాణ్యతగల ప్రతి డెకొరేటివ్ లామినేట్ షీట్ వెనుక మీకు ఇండెకర్ పేరు మాత్రమే కనిపిస్తుంది
ఇండెకర్ లామినేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సనత్ నగర్, హైదరాబాద్-18

Murthy's Tutorial Institute

(Est. 1939) Phone: 75097

2|93 R. H. Road, Luz, Mylapore, Madras-4.

నగరంలో ఏకైక సుశిక్షణ (పోస్టల్ అండ్ ఓరల్) కేంద్రం

అతి అనుభవజ్ఞులయిన అధ్యాపకులచే అత్యుత్తమ శిక్షణ ఇవ్వబడును

S.S.L.C., Matric, P.U.C. & D.Com.

తెలుగు, ఇంగ్లీషు మీడియం - ప్రత్యేక తరగతులు

ఉద్యోగస్తులకు రాత్రి తరగతులు గలవు.

18—6—73 నుండి క్లాసులు ప్రారంభం.

మరియు

ఆంధ్రా, వెంకటేశ్వరా -

Intermediate, B.A, B.Com, M.A, M.Com & M.Sc.

పరీక్షలకు ఒక ఖరారుఅయిన గ్యారంటీక్రింద పోస్టల్ ట్యూషన్ ఇవ్వబడును.

పూర్తి వివరములకు 1 రు. ఎం. ఓ. ద్వారా వ్రాయుడి.

యావదాంధ్ర విద్యార్థుల అభిమాన సంస్థ.

ఆంధ్రప్రదేశ్, వెల్లూరు, మద్రాసుల పిలుపు

కవిరాజ్ పండిట్

దురాదత్ శర్మ

వైద్య వాచస్పతిని ఈ క్రిందిచోట్ల సంప్రదించండి.

కర్నూలు: జూన్ 20 ఉదయం 8.00 గం. నుండి సాయంత్రం 5.00 గం. ఉడలాండ్స్ హోటల్ ఫోన్: 220

కడప: జూన్ 21 ఉదయం 8.00 గం. నుంచి సాయంత్రం 5.00 హోటల్ ప్రతాప్, రైల్వేస్టేషన్ రోడ్డు, ఫోన్: 711

వెల్లూరు: జూన్ 22, ఉదయం 8.00 గం. నుంచి సాయంత్రం 5.00 గం. నాణీస్ హోటల్, గాంధీరోడ్, ఫోన్: 1103

మద్రాసు : జూన్ 23 24, ఉదయం 8.00 గం.నుంచి మధ్యాహ్నం 1.00 గం. సాయంత్రం 4.00 గం. నుంచి రాత్రి 7 గం. ఉడ్‌లాండ్స్ హోటల్, ఎడ్వర్డ్ ఇలియట్ రోడ్డు, మైలాపూర్, ఫోన్: 83111.

ఒక్క నిమిషం కూడా ఆలస్యం కావకుండా విమానంలో ప్రయాణం చేసారు.

పై పెద్దాలు గమనించి ఈ క్రింది జబ్బులపై వారి మేట సలహా పొందండి.

గుండె జబ్బు	ఎంతి దౌర్బల్యం	పిస్సులా
వరములు బలహీనత	హిస్టీరియా	ఆస్మా
జీర్ణ వ్యాధులు	చర్మ వ్యాధి	మొలలు
రక్త మూ ఏరుగుట	లుకోడర్మా	విషపడిశం (సైనస్)

మరియు ఇతర గాబరాపెట్టు వ్యాధులకు

KALPA PHARMACY

Navratna Chowk, JULLUNDUR CITY, (Punjab)

KP-NP-12D

జూనియర్ కళాశాలగా గన్నవరం సెంట్‌జాన్ స్కూలు మార్పు

బ్రదర్ జూలియన్ వెల్లడి

విజయవాడ, జూన్ 19: ప్రజల విజ్ఞప్తిని పురస్కరించుకుని 1969 జూన్లో గన్నవరంలో ఇంగ్లీషు మీడియం తరగతులు గల వెలివెల సీతారామయ్య సెంట్ జాన్ హైస్కూలును నెలకొల్పారు. నాలుగు సంవత్సరాల వ్యవధిలో ఈ పాఠశాల గణనీయమైన ప్రగతిని సాధించింది. గ్రామీణ ప్రాంతంలో ఈ పాఠశాల ఉండటంవల్ల సాత్య ప్రణాళికలో వ్యవసాయాన్ని కూడా ఒక అంశంగా చేర్చారు. ఇంగ్లాండు, అమెరికాలనుండి వచ్చిన ఇరువురు నిపుణుల సహాయంతో ఆదర్శ వ్యవసాయక్షేత్రాన్ని కూడా స్కూలు ఆవరణలో తయారు చేస్తున్నారు.

మొదటి సంవత్సరంలో 15మందిమెట్రిక్ పరీక్షకు హాజరవగా వారిలో ఏడుగురికి ఫస్టు క్లాసు, నలుగురికి సెకండ్‌క్లాసు,మిగిలినవారికి థర్డుక్లాసువచ్చినవి. ఈ స్కూలు సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఎగ్జామినేషన్‌కు విద్యార్థులను తయారు చేసి, పంపుతున్నది.

ఈ పాఠశాల ఇన్ని రోజులుగా తాటాకు పాకలలోనే కొనసాగుతున్నది. పాఠశాలలకు భవనాలు ఉన్నట్లయితే మరిన్ని ఫలితాలను, సాధించడానికి అవకాశంకలుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ జూలియన్ చెప్పారు. పాఠశాల విద్యార్థులు ఆట పాటలయందు శ్రద్ధ చూపిస్తున్నారు. సెంట్‌జాన్ స్కూలును జూనియర్ కళాశాలగా మార్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి.

800 మంది విద్యార్థులకు సరిపడే మూడంతస్థుల భవనం. ఫిజిక్స్, కెమిస్ట్రీ బయాలజీ లేబరేటరీలకు మూడంతస్థుల భవనం వర్క్‌షాపు భవనం, లైబ్రరీ. 300 మంది విద్యార్థులకు సరిపడే హాస్టలు,500 మందికి సరిపడే డయినింగ్‌హాలు నిర్మిస్తారు.

మొదటిదశలో ఈ భవనాల నిర్మాణానికి రు.30 లక్షలు వ్యయమవుతుంది. రెండవ దశలో కిండర్‌గార్డెన్, జిమ్నాసియం, స్విమ్మింగ్‌పూలు నిర్మిస్తారు. ఈ పాఠశాల జూనియర్ కళాశాలకు కావలసిన స్థలాన్ని స్థానికదాతలు దానంచేశారు. స్థానికంగా ప్రోగుచేసిన విరాళాలతో సమానంగా విదేశీ సహాయం ఈ పాఠశాలకు లభించగలదని బ్రదర్ జూలియన్ చెప్పారు.

పాఠశాల భవనాలకు విరాళాలు ఇచ్చేవారికి ఇన్‌కమ్‌టాక్సునుండి మినహాయింపు సదుపాయం కల్పించారు. రు 25,000 లు అంతకు పైగా ఇచ్చేవారికి భవనాలకు వారి పేర్లు పెడతామని బ్రదర్ చెప్పారు. కళాశాల భవనాల నిర్మాణ సహాయ కార్యక్రమాన్ని డివిజనల్ రైల్వే సూపరింటెండెంట్ శ్రీ టి.వి. శ్రీనివాసన్ అధ్యక్షతను కమిటీ ఏర్పడింది.



ఇంగ్లండ్‌లో వెస్టిండీస్ క్రికెట్ పర్యటన

లండన్ జూన్ 19: వెస్టిండీస్ క్రికెట్ జట్టు తన ఇంగ్లండ్ పర్యటన రేపట్నుండి ప్రారంభించనున్నది.

నిన్న ఒక అనధికార పోటీలో ఇండియన్ జింఖానాతో ఆడింది. ఈజట్టులో కెప్టెన్ (కెప్టెన్) సి. లాయిడ్ యుల్. రోవె, ముర్రే, కల్లిచరన్ హోల్డరు (ఫ్రెడరిక్స్) గిబ్స్, విల్లెట్‌మొదలగువారందరు వున్నారు. గ్రీనిడ్జ్ పోదరుటకుమాత్రం జట్టులో స్థానం లేకపోవుట వింతగానే వుంటుంది.

గారీ సోబర్సు కాలు పూర్తిగా నయమయిందని వెస్టిండీసు బోర్డుకు మెడికల్ సర్టిఫికెట్ ఇచ్చుటకు నిరాకరించాడు. ఇదే. వారుభయులమధ్య విభేదాలకు కారణమైంది తత్ఫలితంగా సోబర్సు ఆస్ట్రేలియాపై టెస్టులలో ఆడలేకపోయాడు. ఈజట్టులో చేర్చబడలేదు. ప్రపంచమేటి ఆటగానికి స్థానం లేకపోయినా, ఈజట్టు బలీయమైందని చెప్పవచ్చు. సోబర్సు అభిప్రాయంకూడా అదే. ఈజట్టులో స్థిరపడిన ఓపెనింగ్‌బాట్స్‌మన్ లేరు. అదే ఒకలోపం. ఫ్రెడరిక్స్ కవిహాష్ ఇన్నింగ్సు ప్రారంభించగలరు.

న్యూజిలాండ్, ఇంగ్లాండ్ రెండవటెస్టు గురువారంనాడు "లార్డ్స్"లో ప్రారంభమగుతుంది. మొదటి టెస్టుముగిసిన తైనంబట్టి ఈటెస్టు రసవత్తరంగా సాగే సూచనకలదు. ప్రస్తుతం జరుగుతున్న 'ట్విన్' పర్యటనల ఏర్పాటువల్ల క్రికెట్ ఆటకు మేలు జరుగుతుందోలేదో చెప్పలేం. న్యూజిలాండ్‌జట్టులో పొందికలేదు. వారి ఆటవిధానము వెరు. ప్రతిగా వెస్టిండీసు బాట్స్‌మన్ దూకుడుగా బాట్ చేస్తారు. కాని పొందికలేదు. పై విభిన్న ప్రవృత్తులవల్ల వెస్టిండీసు బాగా ఆడకపోయిన, తెల్పతినగలదు.

ఇతర వార్తలు

ఆంధ్ర విశ్వవిద్యాలయం "సౌతకాంపస్ క్రీడోత్సవంలో బి. వెంకటరావు, శరీర సౌష్ఠవంలో ప్రథమ బహుమతి, ఎ. పార్థసారధి పురుషులలో, టి. విజయలక్ష్మి స్త్రీలలో చాంపియన్‌షిప్పు సాధించారు. ఈపోటీలకు టెస్టు క్రికెటర్ శ్రీ జయసింహ ముఖ్య అతిథిగా విచ్చేశారు.

గౌహతి, జూన్ 19: బాంగ్లాదేశ్ సరిహద్దు ప్రాంతంలో తీవ్రవాదుల కార్యకలాపాలు ఎక్కువయినట్లు వార్తలు వస్తున్నాయి. ఉత్తరబెంగాల్, గోల్పారా అడవుల ప్రాంతాలను తమ స్థావరాలుగా తీవ్రవాదులు ఉపయోగించుకొంటున్నారు.

పాల ప్రాజెక్టుపై ఆరోపణల ఖండన

హైదరాబాద్ జూన్ 19: విజయవాడ పాలప్రాజెక్టు పాల పంపిణీ వ్యవహారాలపై పాల ఉత్పత్తుల వినియోగదారుల రాష్ట్ర సంఘం చేసిన ఆరోపణలను మిల్క్ కమీషనర్ శ్రీ ఎ. సూర్య ప్రకాశరావు తిరస్కరించారు,

పాల సరఫరాలో పంపిణీలో ప్రాంతాలమధ్య ఎలాంటి విచక్షణ చూపటడంలేదని విజయవాడలో 4 శాతం కొవ్వుగల పాలు విక్రయిస్తుండగా జంటనగరాలలోని 2 శాతం కొవ్వుగల పాలు మాత్రమే విక్రయిస్తున్నదని ఆయన స్పష్టం చేశారు.

వాతావరణ ప్రాతికూల్యం వలన ఆంధ్రోద్యమంవలన విజయవాడ వద్ద పాలసేకరణ 1 35 000లీటర్ల నుండి 55 వేల లీటర్లకు పడిపోయింది. అయినప్పటికీ విజయవాడలో రోజు రెండు వేళల పాలు సరఫరా అవుతున్నాయి — అని శ్రీ సూర్య ప్రకాశరావు వివరించారు.

కలకత్తా, జూన్ 19: శనివారంనాడు కిరోసిన్ బ్యారెల్ ప్రేలుడులో గాయపడిన అయిదుగురు నిన్న మరణించారు. వీరిలో ఒక స్త్రీ ఉన్నది. మిగిలిన తొమ్మిదిమంది పరిస్థితి ప్రమాదకరంగా ఉంది.

రేడియో

గురువారం జూన్ 21

శక 1895 జ్యేష్ఠ 31

హైదరాబాద్ ఎ. 405.4 మీ

ఉదయం : 6—00 వందేమాతరం, 6—04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ, 6—10 భక్తిరంజని, 6—45 వాద్యగోష్ఠి, 7—04 కార్యక్రమ వివరణ, 7—15 సంస్కృత పరిచయము, 7—30 దీక్షితర్ కీర్తనలు, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 సంగీత శిక్షణ, 8—20 విజయవాడ ఏకే. మధ్యాహ్నం : 12—15 గానసుధ, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 చిత్రసీమ, 1—30 లాల్గుడి జి. జయరామన్, సాయంత్రం : 5—30 పన్నాలాల్ ఘోష్: వేణువు, 5—55 సుఖ సంసారం, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—35 ప్రసార విశేషాలు, 6—30 బాలవిహార్, 6—55 సేద్య సమాచారం, 7—00 అనగ అనగ కథానిక, 7—15 ఇల్లాలి వాకిలి, 7—45 చిత్రసీమ, 8—00 శతాయుష్మంలు: తూములూరిరాజ్యలక్ష్మమ్మ, 8—15 లలిత సంగీతం, 8—45 జానపద గేయాలు, 9—15 గానసుధ, ఎమ్. ఎల్. వసంత కుమారి, 9—30 రసమంజరి (విజయవాడ నుండి రిలే), 10—00 ఎస్. ఎస్. వరమణిమం పిళ్లై, 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1మీ

ఉదయం : 5—55 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, 6—04 భక్తిరంజని, 7—04 ప్రసార విశేషాలు, 7—15 సంస్కృత పరిచయం, 7—30 వాద్యబృందం, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 సంగీత శిక్షణ, 8—20 అన్నలూర్ సంజీవయ్య: నాదస్వరం. మధ్యాహ్నం : 11—45 చిత్రతరంగిణి, 12—05 అల్లంరాజు సోమేశ్వరరావు, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 పసిడిపంటలు, 1—20 చిత్రతరంగిణి, 1—30 అన్నలూర్ సంజీవయ్య నాదస్వరం, 2—10 చిత్రతరంగిణి. సాయంత్రం : 5—30 హైదరాబాద్ ఏకే, 5—55 సుఖసంసారం, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 స్థానిక ప్రకటనలు, 6—20 చిత్రతరంగిణి, 6—30 గ్రామలక్ష్మి, 6—45 కబుర్లు, 6—55 సేద్య సమాచారం, 7—00 రసమాధురి, 7—15 వంటసీమలు, 7—45 యువభారతి, 8—00 యువవేదిక, 9—30 రసమంజరి తాళ్ళపాక తిమ్మక్క ప్రసంగం, 10—00 అల్లంరాజు సోమేశ్వరరావు, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ,

ఉదయం : 5—55 వందేమాతరం, మంగళధ్వని, 6—04 కురళముదం, 6—10 తుడిప్పాదల్‌గళ్, 6—35 సంగీతామృతం డి. కె. పట్టమ్మాళ్, 7—00 తమిళ్ మనం: ఇళ్ళైపాడల్‌గళ్, 7—25 సంగీత మంజరి రాధ, జయలక్ష్మి 7—45 ఎన్. బాల మంత్రాంబాల్యం. మధ్యాహ్నం : 12—04 ఎ. పి. ఉవ్నికృష్ణన్, 12—50 మెల్లిసై: కె. సిరమణి, 1—30 సి. ఎస్. లలిత. సాయంత్రం : 5—04 జ్ఞానం మృదంగం, 6—[illegible] 7—00 [illegible] 8—04 [illegible] రాజ [illegible] 10—30 ఇన్నిసై: టి. ఏమ్. సౌందరరాజన్, 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3మీ.

ఉదయం : 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—05 త. వా., 7—45 భక్తిగేయాలు. మధ్యాహ్నం : 12—30 త. వా., 1—00 కార్యక్రమ వివరణ. సాయంత్రం : 4—13 కార్యక్రమ వివరణ, 6—30 మహిళా మండలి, 7—04 కార్యక్రమ వివరణ, 7—05 త. వా., 8—25 అంజలి, 11—00 ప్రసారసమాప్తి.

అప్పు లభించును

రు. 10,000కు తక్కువగాని బుణాలు, ఇంకా అంతకు మించిన ఏ పెద్ద మొత్తాలైనా స్థిరాస్తులు, పరిశ్రమలు, విలువైన సెక్యూరిటీలపై సరసమైన వడ్డీ, దీర్ఘకాలిక సులభ వాయిదాలపై తిరిగి చెల్లింపు పద్ధతిని ఏర్పాటు చెయ్యబడును. సత్వర నిర్ణయాలు, శీఘ్ర పరిష్కారాలు. మీ ప్రతిపాదన వివరాలు ఇంగ్లీషులో వ్రాయండి.

స్వస్తిక్ ఫైనాన్స్ కార్పొరేషన్

శాంతినివాస్, సెకండ్ ఫ్లోర్ ప్రార్థనసమాజ్ 292/302, వి. పి. రోడ్డు,

బొంబాయి - 4.

టెలిఫోన్: 381131

తామర, ఎక్జిమా వంటి పొక్కులు, ఎతెలిట్స్ ఫుట్, మొటిమలా?



నేడే నిక్సోడర్మ్ వాడండి. 2 సైజులలో దొరుకును

REV.1



మా బ్రాంచీలను ఈ క్రిందిచోట్ల ప్రారంభిస్తున్నామని ప్రకటించడానికి మేము సంతసిస్తున్నాము.

195 వ బ్రాంచి
బయర్-ములిగడ్డె, కాననూర్ జిల్లా
[కేరళ రాష్ట్రం]
20—6—1973 బుధవారం రోజున

196 వ బ్రాంచి
కలత్తూరు, దక్షిణ కెనరా జిల్లా
[మైసూరు రాష్ట్రం]
21—6—1973 గురువారం రోజున

197 వ బ్రాంచి
విడ్డోడి, దక్షిణ కెనరా జిల్లా
[మైసూరు రాష్ట్రం]
22—6—1973 శుక్రవారం రోజున

ది విజయ బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ లయిట్ హౌస్ హిల్ రోడ్, మంగళూరు-3.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ రేస్ కోర్స్ రోడ్, బెంగళూరు-1.
చేర్మన్ యం. సుందర్ రామ్ షెట్టి



జై కిసాన్ తో చేయుడు సేద్యం ఒక రూపాయకు నాలుగు తథ్యం

మీకు కావలసిన రసాయనిక ఎరువులను మీసమీపంలో జువారి డీలరువద్దనుండి తెచ్చుకోండి. మెరిసే పసుపుపచ్చని రంగుతో అతని దుకాణం జైకిసాన్ చిహ్నం కలిగివుంటుంది.

జువారి అగ్రో కెమికల్స్ లిమిటెడ్, గోవా వారి రసాయనిక ఎరువులు

ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు: బెంగుళూరు, ఢిల్లీ, హుబ్లి, నాగపూరు, పూనా, సికింద్రాబాదు.

లింటాస్—ZUA 33-205 TL

సుమారు రెండు కోట్ల రూపాయల విలువగల ఔషధాలు...

సుమారు రెండు కోట్ల రూపాయల విలువగల ఔషధాలు తయారవుతున్నాయి; అయినా మా హెడ్ ఆఫీసులోను, మా పది బ్రాంచిలలోను, నూటికి పైగావున్న మా అథరైజుడు ఏజన్సీలలోనూ ప్రసిద్ధి చెందిన మా ఔషధాలు కొరతగానే వున్నాయి. ఈ ఔషధాల అవసరం మా ఉత్పత్తి ప్రమాణాలని మించి పెరిగిపోతూవుంది: కావలసిన ఔషధాలు దొరకక ఇబ్బంది పడుతున్నవారందరికీ క్షమార్పణలు చెప్పుకుంటున్నాము. ఉత్పత్తిని పెంచే పథకాలని మేము పరిశీలిస్తున్నాము; త్వరలో మనదేశంలోనూ,విదేశాలలోనూ, మా ఔషధముల ద్వారా చికిత్స పొందుతున్న వారందరి అవసరాలు తీర్చగలమని ఆశిస్తున్నాం. కొట్టక్కాల్ లోని మా ముఖ్య వైద్యులు ఉత్తరాల ద్వారా వైద్య సలహాలిస్తారు. పిఝిచిల్, నవరక్కిళి లాంటి ప్రత్యేక చికిత్సలు, కొట్టక్కాల్‌లోని మా గోల్డెన్ జూబిలి నర్సింగ్ హోమ్‌లో మా ముఖ్యవైద్యుల పర్యవేక్షణలో జరపబడును. వీటి కొరకు వచ్చేముందు దయచేసి మీ గదులను రిజర్వుచేసుకోండి.

ఆర్య వైద్య శాల

ఫోన్: హెడ్ ఆఫీస్-31, నర్సింగ్ హోమ్-44, ముఖ్య వైద్యులు-25, మేనేజింగ్ ట్రస్టీ (ఆఫీసు)61, (రెసిడెన్సు)27

బ్రాంచీలు: మద్రాసు (ఫోన్ 811275) కోజికోడు (3155) పాల్ఘాట్ (104) ఆల్వాయి (549) ఈరోడ్, (172) తిరూరు (231) ఎర్నాకులం (33026) త్రివేండ్రం (3924)

100 మంది అథరైజుడు ఏజన్సీలు, డిపోలు దేశంలోని అన్ని ముఖ్య నగరాలలోను వున్నాయి.

Printed and Published by MADA BHUSHI KRISHNASWAMI on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and Printed at Andhra Prabha Press [illegible] at Vijayawada. Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

శ్రీ టెక్స్‌టైల్స్ సెంటర్

బీసెంటురోడ్డు... గవర్నరుపేట... విజయవాడ-2.

అన్నిమిల్లు వస్త్రముల ప్రత్యేక షోరూమ్ నేడే ప్రారంభోత్సవం

PRAKASH ARTS VJA-2.

ఇవే మా శుభాకాంక్షలు

ప్రకాష్ ఆర్ట్సు

ఎడ్వర్‌టైజింగ్ కాంట్రాక్టర్సు

మ్యూజియం రోడ్డు

విజయవాడ - 2

శ్రీ టెక్స్‌టైల్సు సెంటర్ ప్రారంభ శుభసమయమున మా హృదయపూర్వక శుభాకాంక్షలు

ఫి. రామ్‌జి త్రికమ్‌జి అండ్ కో.,

మెయిన్ డీలర్ :

... సూటింగ్స్ అండ్ షర్టింగ్స్ అండ్ యూనివర్శల్

మంగళ్‌దాస్ మార్కెట్

బొంబాయి - 2

విజయవాడకు మరో విస్తృత క్లాత్ షో రూమ్

ఆంధ్రదేశానికి పెద్దబొడ్డయిన విజయవాడ పట్టణం యావత్ భారతదేశానికి ముఖ్యమైన రైల్వే కూడలి. పవిత్ర కృష్ణానదీ తీరాన కనకదుర్గతల్లి చల్లని కరుణాకటాక్ష వీక్షణాలతోకనుల కింపైన సుందర దృశ్యాలతో కలకలలాడుతూంది విజయవాడ పట్టణం. దినదినమూ విజయవాడ పట్టణం నలుదెసలా వ్యాపిస్తూంది. తూర్పు పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలనుండి నిత్యం వేల్వేరు పనులమీద వచ్చి పోయే ప్రజలు లక్షలమీద వుంటారు.

ఇలా అనుదినం పెరిగిపోతున్న పట్టణానికి ప్రవాహంలా వచ్చిపోతున్న ప్రజలకు తగిన సేవ చెయ్యటానికి అనేక వ్యాపార సంస్థలు ఆవిర్భవిస్తున్నాయి.

నగరంలో అనేక కళాశాల లున్నాయి. మరికొన్ని త్వరలోనే నెలవడనున్నాయి. దక్షిణ భారతం మొత్తానికి సినిమా వ్యాపారానికి విజయవాడ ముఖ్యకేంద్రం ఫాషన్లకు నిలయం విజయవాడ. ఆంధ్రదేశం మొత్తంమీద ఎక్కడా లేని కావల్సినవి దొరికే ఒకే ఒకచోటు విజయవాడ.

అలాంటి విజయవాడలో వ్యాపారానికి కీలకమైన బీసెంటు రోడ్డులో అత్యాధునికమైన మా "శ్రీ టెక్స్‌టైల్సు సెంటర్" షోరూమును వినియోగదారుల సౌకర్యార్థమై ప్రారంభిస్తున్నాము.

మిల్లుల వద్దనుండి డైరక్టుగా మాద్వారా మీకు కావలసిన క్రేప్‌లాన్, టెరిన్, టెరికాటన్, సిల్కు మరియు కాట్టన్, ట్రూవైలు సూటింగ్స్ మరియు షర్టింగు (డస్ మెటీరియల్స్), బెల్‌బాటమ్స్, గురు షర్టు మెటీరియల్స్ మరియు మ్యాచింగు బ్లవుజు మెటీరియల్స్ సరికొత్త డిజైనులలో ఇండో-జపాను ప్రింటు చీరలు నైలెక్సు, షిపాన్, కాటన్‌షిఫాన్, పులివాయిల్సు, హాఫ్‌వాయిల్సు 100% టెరిన్‌శారీస్, ధోవతులు, ఫర్నిషింగ్ మెటీరియల్స్, స్కూలు యూనిఫారములు మొదలగు అన్ని వస్త్రములు, మిల్లు ధరలకు లభించును. మా షోరూమ్ యందు ఆదరాభిమానములతో మీకు కావలసిన అన్నిరకములను అందచేయగల అనుభవముగల సేల్సుమెన్ వ్యాపారానుభవము గల్గిన మేనేజిమెంటుతో మీకు సంపూర్ణ తృప్తి కలుగచేయుటయే మా షోరూమ్ యొక్క లక్ష్యము. కస్టమర్సు సౌకర్యార్థము జనరేటరు సహాకారముతో రాత్రి తొమ్మిది గంటల వరకు కరంటు వుండుటకు ప్రత్యేక ఏర్పాటు కలదు.

శ్రీ టెక్స్‌టైలు సెంటర్ వార్కి మా హార్దికాభినందనలు

జనరల్ ట్రేడింగ్ కంపెనీ,

మెయిన్ డీలర్ :

మఫత్‌లాల్ గ్రూప్ శారీస్

యం. జె. మార్కెట్ : బొంబాయి—2

శ్రీ టెక్స్‌టైల్సు సెంటర్‌వార్కి మా శుభాకాంక్షలు

మద్ది శేషగిరిరావు అండ్ సన్సు

స్టాకిస్టు అండ్ ఏజెంట్సు

మఫత్‌లాల్ గ్రూప్ ఆఫ్ మిల్సు

విజయవాడ-1

శ్రీ టెక్స్‌టైల్సు సెంటర్ కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ

క్రిషన్‌లాల్ గోర్ధన్‌దాస్ అండ్ కంపెని

మెయిన్ డీలర్

మోడెల్లా; అండ్ విమల్‌మిల్ సూటింగ్సు

యం. జె. మార్కెట్, బొంబాయి—2

శ్రీ టెక్స్‌టైల్ సెంటర్

దిగ్విజయం కావాలని ఆకాంక్షిస్తు

మోతి ఎంటర్‌ప్రైజెస్

డిస్ట్రిబ్యూటర్స్ : జె. కె. టెక్స్‌టైల్స్

సూటింగ్స్ అండ్ షర్టింగ్స్

టుబాకో బజార్, సికింద్రాబాద్

శ్రీ టెక్స్‌టైల్సు సెంటర్

ప్రారంభ శుభసందర్భమున మా శుభాకాంక్షలు

షా యిందుకుమార్ వినోద్‌చంద్ర అండ్ కో

డిస్ట్రిబ్యూటర్ : సారంగపూర్ శారీస్

సోల్ సెల్లింగ్ ఏజెంట్ జి. గిల్డా

యం. జె. మార్కెట్.

బొంబాయి - 2

శ్రీ టెక్స్‌టైల్సు సెంటర్ చిరకాలం ప్రవర్ధమానంగా వెలుగొందాలని ఆకాంక్షిస్తూ

అలంకార్ టైలర్స్

డిప్లమో హోల్డర్

ఏలూరురోడ్డు

విజయవాడ—2

With Warm Greetings

కిరన్ అండ్ కంపెనీ

మెయిన్ డీలర్ :

గ్వాలియర్ రేయాన్ మిల్

ఎమ్. జె. మార్కెట్

బొంబాయి - 2

శ్రీ టెక్స్‌టైల్సు సెంటర్

చిరకాలం వెలుగొందాలని ఆకాంక్షిస్తు

శ్రీ రాజరాజేశ్వరి వస్త్రాలయం

డిస్ట్రిబ్యూటర్సు : బిన్ని టెక్స్‌టైల్స్,

జియాజీ ఫాబ్రిక్స్

పాన్ బజార్, సికింద్రాబాద్

శ్రీ టెక్స్‌టైల్సు సెంటర్ ప్రారంభ శుభసమయమున మా అభినందనలు

షా వల్లబ్‌దాస్ కరసన్‌దాస్

డిస్ట్రిబ్యూటర్

జామ్‌మిల్ షర్టింగ్స్ అండ్ కలర్ పాప్లిన్స్

సోల్ సెల్లింగ్ ఏజెంట్ జి గిల్డా

ఎం జె మార్కెట్

బొంబాయి - 2

శ్రీ టెక్స్‌టైల్సు సెంటర్ అధునాతన షోరూం ప్రారంభ శుభసమయమున మా శుభాకాంక్షలు

జి. గిల్డా టెక్స్‌టైల్ ఏజెన్సీ

టెక్స్‌టైల్స్ యిండెటర్స్, విజయవాడ-1

గోవింద్ టెక్స్‌టైల్

హోల్‌సేల్ క్లాత్ మర్చంట్సు, విజయవాడ—1

మా శుభాకాంక్షలు

బి. వొద్వాజీ

మెయిన్ డీలర్ :

అంబికా అండు రఘువంశి మిల్స్

ఎమ్. జె. మార్కెట్

బొంబాయి - 2

శ్రీ టెక్స్‌టైల్స్ సెంటర్ వారికి మా కుసుమాంజలులు

పృథ్వీ టెక్స్‌టైల్స్

సికింద్రాబాద్

ఏరియా డిస్ట్రిబ్యూటర్సు :

ఎల్ డి వీవింగ్ యిండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్

శ్రీ టెక్స్‌టైల్సు ప్రారంభ శుభసమయమున మా అభినందనలు

మద్ది శేషావతారం అండ్ సన్సు

హోల్‌సేల్ డీలర్సు: బిన్ని ఫాబ్రిక్సు

విజయవాడ—1

శ్రీ టెక్స్‌టైల్సు సెంటర్ ప్రారంభ సమయమున మా అభినందనలు

ఎస్. సారాబాయి

డిస్ట్రిబ్యూటర్స్ : శ్యామ్‌మిల్ అండ్ పిరమల్ మిల్

షిల్పా, రీటా, ఊర్వశీ ప్రింటెడ్ శారీస్ డీలర్

సోల్‌సెల్లింగ్ ఏజెంట్ రాజపుటానా టెక్స్‌టైల్ ఏజెన్సీ

ఎం జె మార్కెట్,

బొంబాయి—2

దిన దినాభివృద్ధి ఆకాంక్షిస్తూ

విఠల్‌దాస్ జమనాదాస్ అండు కంపెనీ,

వి జ్ కో పాప్లిన్ ప్రింట్సు డీలర్సు

ఎమ్. జె మార్కెట్

బొంబాయి — 2

శ్రీ టెక్స్‌టైల్సు సెంటర్ ప్రారంభ శుభసమయాన మా హృదయపూర్వక శుభాకాంక్షలు

ద్వారకాదాస్ లీలాధర్

మెయిన్ డీలర్ :

కాలీకో గ్రూప్ అండ ఫ్యాన్సీ క్లాత్ మర్చంట్సు

ఎం. జె. మార్కెట్

బొంబాయి—2

శ్రీ టెక్స్‌టైల్సు ప్రారంభించు శుభవేళ ఇవే మా కుసుమాంజలులు

సర్వేల్ యిండస్ట్రీస్

మాన్యుఫాక్చరర్సు :

పోలిథిన్ బ్యాగ్సు

ఇండస్ట్రియల్ ఎస్టేట్

విజయవాడ—7

హృదయ పూర్వక శుభాభినందనలతో

అమృత్‌లాల్ అండ్ కంపెనీ

మెయిన్ డీలర్

మఫత్‌లాల్ (గూప్‌సెంట్స్) అండ్ రాక్సు

సోల్‌సెల్లింగ్ ఏజెంట్ రాజపుటాన్ టెక్స్‌టైల్ ఏజెన్సీ

55, సిర్ జీభవన్,

బొంబాయి—2

చిరకాలం ప్రవర్ధమానంగా వెలుగొందాలని ఆకాంక్షిస్తూ

కె. రవీంద్ర అండ్ కంపెని

డీలర్సు :

బోంబే డయింగ్ మిల్సు అండ్ ఫ్యాన్సీ క్లాత్ మర్చంట్సు

సోల్ సెల్లింగ్ ఏజెంట్ జి గిల్డా

ఎమ్ జె. మార్కెట్, బొంబాయి—2.

శ్రీ టెక్స్‌టైల్సు సెంటర్ ప్రారంభ శుభసమయమున మా హార్దికాభినందనలు

శ్రీ బాబా క్లాత్ యెంపోరియం

హోల్‌సేల్ క్లాత్ మర్చంట్సు

వస్త్రలత 118

విజయవాడ—1

శ్రీ టెక్స్‌టైల్సు సెంటర్ ప్రారంభ శుభసమయమున మా హార్దికాభినందనలు

యన్. విన్‌సిమల్ అండ్ కో

ప్రైవేటు లిమిటెడ్

ఆథరైజుడు డీలరు :

సుభాష్, ఆర్కే అండ్ విమల్ ఫాబ్రిక్సు

ఎం. జె. మార్కెట్,

బొంబాయి - 2

శ్రీ టెక్స్‌టైల్సు సెంటర్ దిగ్విజయం కావాలని ఆకాంక్షిస్తూ

వి. నర్బీరామ్ అండ్ కంపెనీ

మెయిన్ డిస్ట్రిబ్యూటర్స్

ఖరావ్ మిల్ ఫాబ్రిక్సు

ఎం. జె. మార్కెట్

బొంబాయి-2

శ్రీ టెక్స్‌టైల్సు సెంటర్ ప్రారంభ తరుణంలో మా హార్దికాభినందనలు

మోహన్ టెక్స్‌టైల్స్

డిస్ట్రిబ్యూటర్సు : జియాజీ ఫాబ్రిక్సు

గార్డెన్ సిల్కు మిల్సు,

భారతి ఫాబ్రిక్సు

డిప్సాన్ ఫాబ్రిక్సు,

టుబాకో బజార్, సికింద్రాబాద్.

శ్రీ టెక్స్‌టైల్సు సెంటర్ ప్రారంభ శుభసమయాన మా హృదయపూర్వక శుభాభినందనలు

బాబా ఎంటర్‌ప్రైజెస్

లీజర్సు :

కుమారి పిక్చర్ ప్యాలెస్

రాజమండ్రి

శ్రీ టెక్స్‌టైల్సు ప్రారంభ శుభసమయమున మా శుభాకాంక్షలు

హెచ్. బి. పలీచా అండ్ కంపెనీ

మెయిన్ డీలర్

హెమ్‌సన్ ఫ్యాన్సీ డ్రెస్ మెటీరియల్స్

యం. జె. మార్కెట్

బొంబాయి—2

● బొంబేడైయింగ్
● గ్వాలియర్
● మఫత్‌లాల్
● ఖటావ్
● లక్ష్మీ విష్ణు
● హార్వే

ఇతరమిల్లుల సరికొత్త డిజైనుల వస్త్రములకు అధునాతనమైన షోరూమ్

శ్రీ టెక్స్‌టైల్స్ సెంటర్

బీసెంట్‌రోడ్డు, గవర్నరుపేట,

—విజయవాడ-2.కు—

దయచేయండి.

NVKB

ANDHRA PRABHA. VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. H-6

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి : 38 సంచిక : 162 విజయవాడ 21-6-1973 గురువారం 6 పేజీలు 16 పైసలు

ఆంధ్రప్రభ చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజంట్లుగల ప్రదేశాలలో

	ఏజంట్లద్వారా రూ. పై.	పోస్టుద్వారా రూ. పై.
ఒక్క నెలకు	4 – 88	—
3 నెలలకు	14 — 50	16 — 80
6 నెలలకు	29 — 00	33 — 60
సంవత్సరానికి	58 — 00	67 — 20

ఈ రేటు చందా అడ్వాన్సుగా చెల్లించినవారికిమాత్రమే వర్తించును.

పట్టాలులేని రైలుబండి

న్యూఢిల్లీ, జూన్ 20: రైలు పట్టాలు, చక్రాలు అవసరములేని కొత్తతరహా రైలుబండిని పశ్చిమ జర్మనీలో రూపొందించారు. అమితవేగంతో ఈ రైలు ప్రయాణం చేయగలదట. మ్యూనిచ్‌కంపెనీ తయారుచేసిన ఈ రైలుబండి అయస్కాంత శక్తిని ఆధారంగా చేసుకుని భూమిని తాకకుండా పయనించగలదట. మామూలు రైలు ఇంజన్‌వలె విపరీతమైన శబ్దం వుండదట. ఇక వాతావరణం కలుషితంచేసే పొగ్గ పొలుసు వాయువునకు అనలే అవకాశం లేదట. 1975 తరువాత ఈ రకం రైళ్ళు నడవగలవని తెలుస్తున్నది.

జాతీయ రహదార్ల పథకం క్రింద రాష్ట్రానికి రు. 37 కోట్లు

రు. 28 కోట్లు ఖర్చు కాగల పథకాల మంజూరు: వంతెనల అభివృద్ధికి రు. 246 లక్షల కేటాయింపు

మునేరు వంతెన శంకుస్థాపన సభలో కేంద్రమంత్రి శ్రీ రాజబహదూర్ వెల్లడి

నందిగామ, జూన్ 20: ఆంధ్రప్రదేశ్‌లో రోడ్లు, వంతెనల అభివృద్ధికి రు. 246 లక్షలను కేంద్ర రహదార్లనిధినుండి కేటాయించిందని, ప్రస్తుత ప్రణాళికాకాలంలో జాతీయ రహదార్ల అభివృద్ధి కార్యక్రమంక్రింద రు. 37 కోట్లు వినియోగించనున్నామని, ఇందులో రు. 28 కోట్లు ఖర్చు కాగల పథకాలను ఆమోదించడం జరిగిందని నేడు నందిగామవద్ద మునేరునదిమీద నిర్మిస్తున్న వంతెనకు శంకుస్థాపనచేస్తూ కేంద్ర రవాణామంత్రి శ్రీ రాజబహదూర్ ప్రకటించారు.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికల్లో హెచ్చు మొత్తాలు కేటాయించబడ్డాయని, మునేరుపై వంతెన 52 లక్షల ఖర్చుతో నిర్మించబడుతుందని, ఈ ప్రాంతానికి బయటి ప్రపంచంతో సంబంధం కలిగేందుకు ఈ వంతెన ఎంత దోహదం చేస్తుందని ఆయన చెప్పారు.

వడగాల్పులు, ఎడారితో నిండిన రాజస్థాన్ నుండి వచ్చిన ఆయనకు కృష్ణానది ప్రాంతం చల్లదనం ఆహ్లాదం కలిగించిందన్నారు.

కేంద్రం దాదాపు 101.37 లక్షల మేరకు ఆంధ్రప్రదేశ్‌లో వంతెనల నిర్మాణానికి వ్యయపరుస్తుందని, తుంగభద్ర మీద 44 లక్షల వ్యయంతో వంతెన నిర్మాణం జరుగుతుందని, రాజమండ్రి వద్ద గోదావరి నదిమీద ఒకకోటి వ్యయంతో రైలు రోడ్డు బ్రిడ్జి నిర్మించబడుతున్నదని, కేంద్రరోడ్ల నిధినుండి 246 లక్షల రూపాయలు ఆంధ్రప్రదేశ్‌కు మంజూరు చేశామని చెప్పారు.

శబరి మీద 47 లక్షలతో వంతెన నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రస్తుత ప్రణాళికా కాలంలో నేషనల్ హైవే కార్యక్రమం క్రింద 37 కోట్ల రూపాయలు రాష్ట్రంలో వ్యయం చేయటం జరుగుతుందని చెప్పారు. సీటిలో హైదరాబాద్ — షోలాపూర్ రోడ్డు, గుంటూరు బైపాస్ రోడ్, పెన్నా, గోస్తనీ, నాగావళీ నదులపై వంతెనలు చేరియున్నాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జాతీయ రహదారులు, కేంద్ర రోడ్ ప్రాజెక్టులు నిర్వహించెందుకు ప్రత్యేక సంస్థ నెలకొల్పటం సంతోషకరమన్నారు. శ్రీ కె.ఎల్. రావు ప్రతిభకు, సేవా దృష్టిని ఆయన ప్రశంసించారు. యమునానది నుండి రాజస్థాన్ పొలాలకు నీటిని తెచ్చిన అపర భగీరధునిగా ఆయన్ను అభివర్ణించారు. కృష్ణాజిల్లా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఆయన చేస్తున్న అవిరళ కృషిని కొనియాడారు.

కేంద్ర నీటిపారుదల, జలవిద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ కె. ఎల్. రావు మాట్లాడుతూ ఎన్నో యేళ్ళుగా ఆలోచనలో వున్న మునేరు వంతెన నిర్మాణానికి దోహదం చేసినందుకు శ్రీ రాజబహదూర్‌ను అభినందించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడా నందిగామ తాలూకాలో మాదిరిగా రోడ్ల సౌకర్యాల కొరత వుండలేదన్నారు. నాగార్జునసాగర్ జలాలు వచ్చే జూన్ నాటికి ఈ ప్రాంతాలకు రాగలవని చెప్పారు. మూడేళ్ళలోగా మునేరు వంతెన

(మిగతా 2 వ పేజీలో)

ఛలోక్తి - ఛలోక్తి

"ఉప్పులో ఉప్పు ఎక్కువైంది" — ప్రతిపక్షాల హస్తం దీనిలోకూడా ఉందేమోనని నాకు అనుమానం కలుగుతోంది



కేంద్ర రవాణాశాఖ మంత్రి శ్రీ రాజ బహదూర్ బుధవారంనాడు నందిగామ వద్ద మునేరు నదిపై వంతెనకు శంకుస్థాపన చేసినప్పటి దృశ్యం. చిత్రంలో కేంద్ర జల విద్యుచ్ఛక్తి మంత్రి డాక్టర్ కె. ఎల్. రావుకూడా వున్నారు



క్యాంప్ డేవిడ్‌లో బ్రెజ్నేవ్, నిక్సన్‌ల శిఖరాగ్ర చర్చలు

ఉభయదేశాల మధ్య వాణిజ్యాభివృద్ధికి కాంగ్రెస్ అవరోధం కల్పించరాదని రష్యానాయకుని విజ్ఞప్తి

క్యాంప్ డేవిడ్, జూన్ 20: అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నేవ్, వాషింగ్టన్‌కు సుదూరాన ఉన్న క్యాంపు డేవిడ్‌లో అమెరికా అధ్యక్షుని విశ్రాంతి మందిరంలో నేడు తమ శిఖరాగ్ర చర్చలు కొనసాగించారు.

ఈ ఇద్దరు నాయకులు నిన్నటి చర్చలను వాషింగ్టన్‌లోనే జరిపారు.

నిన్న సాయంత్రం ప్రెసిడెంట్ నిక్సన్ ఆన నౌకలో లియోనిడ్ బ్రెజ్నేవ్‌కు, ఆయన సహచరులకు విందు ఏర్పాటు చేశారు. అనంతరం నాయకులిరువురూ హెలికాప్టర్‌లో నిన్నరాత్రే క్యాంప్ డేవిడ్‌కు చేరుకున్నారు.

నిక్సన్, బ్రెజ్నేవ్‌లు తమ మూడవ దఫా చర్చలను, నాలుగవ పర్యాయం చర్చలను క్యాంప్ డేవిడ్‌లోని ప్రెసిడెంట్ విశ్రాంతి మందిరంలోనే జరుపుతారు. పర్వత ప్రాంతాలలో, చిట్టడవుల మధ్య ఉన్న ఈ విశ్రాంతి భవనం చుట్టూ కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలను ఏర్పాటు చేశారు.

నిక్సన్, బ్రెజ్నేవ్‌లు నిన్న మొత్తం ఐదున్నర గంటలసేపు చర్చలు జరిపారు. మొదట రెండుగంటలపాటు వైట్ హౌస్ లోను, ఆ తర్వాత అధ్యక్షుని నౌకలోను, అనంతరం హెలికాప్టర్‌లోను ఈ చర్చలు కొనసాగినాయి. అయితే వీరి చర్చల వివరాలు మాత్రం వెల్లడి కాలేదు.

సోవియట్ రష్యాతో అమెరికా వాణిజ్యం అభివృద్ధికి, కాంగ్రెస్ ఆటంకాలు కల్పించరాదని లియోనిడ్ బ్రెజ్నేవ్ నిన్న కోరినట్లు, సెనేట్ విదేశవ్యవహారాల ఉపసంఘం సభ్యులు వెల్లడించారు. వీరు నిన్న బ్రెజ్నేవ్ ఏర్పాటు చేసిన విందుకు హాజరైనారు.

వాణిజ్య వ్యవహారాలలో సోవియట్ రష్యాకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించడానికి గత అక్టోబర్‌లోనే అమెరికా, రష్యాల మధ్య ఒక ఒప్పందం కుదిరింది. అయితే రష్యాలోని యూదులందరినీ, స్వేచ్ఛగా ఆ దేశంను విడిచి వెళ్ళిపోవటానికి రష్యా ప్రభుత్వం అనుమతించే వరకూ ఈ ఒప్పందాన్ని ఆమోదించరాదని కాంగ్రెస్‌లో మెజారిటీ సభ్యులు నిశ్చయించారు.

నిన్న సెనేట్ విదేశ వ్యవహారాల ఉపసంఘం సభ్యుల కొరకు ఏర్పాటు చేసిన విందులో బ్రెజ్నేవ్ ప్రసంగిస్తూ, అసలు రష్యాలో ప్రత్యేకంగా యూదుల సమస్య అన్నదే లేదన్నారు. ఎవరో కొద్దిమంది యూదులకుమాత్రమే రష్యా ప్రభుత్వం వీసాలను మంజూరు చేయడానికి తిరస్కరించిందని, వివరించారు.

అమెరికా, రష్యాల సంబంధాలను మెరుగుపరుచుకోవటానికి లియోనిడ్ బ్రెజ్నేవ్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని అమెరికా సెనేట్ సభ్యుడు జార్జి మెక్‌గవర్న్ అన్నారు. "నాకు సంబంధించినంతవరకు ప్రచ్ఛన్న యుద్ధం ముగిసింది! అని బ్రెజ్నేవ్ నిన్నటి విందులో ప్రకటించినట్లు మెక్‌గవర్న్ తెలియజేశారు.

ప్రెసిడెంట్ నిక్సన్ ఆశాభావం

వాషింగ్టన్, జూన్ 20: సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి బ్రెజ్నేవ్‌తో తాను జరుపుతున్న "శిఖరాగ్ర చర్చలు" జయప్రదం కాగలవని తనకు పూర్తిగా 'ఆశాభావం'

మిగతా 3 వ పేజీలో

విస్తృత వాణిజ్య సంబంధాలకు ఇండియా, కెనడాల సమ్మతి

మ్యాడిల్లీలో త్వరలో రెండుదేశాల అధికారుల సమావేశం

అట్వావా, జూన్ 20: ఇండియా, కెనడాల మధ్య నూతన వాణిజ్య ఒడంబడికకు తుదిరూపు నిచ్చే నిమిత్తం రెండు దేశాల అధికారుల విస్తృత స్థాయీ సమావేశం రెండు మూడు నెలల్లో న్యూఢిల్లీలో జరగనున్నది. నూతన వాణిజ్య ఒడంబడికవల్ల ఇండియా విదేశీ మారకానికి వృద్ధి చెప్పి, వాణిజ్యం ద్వారా తగిన వనరులను సమకూర్చుకొనడానికి అవకాశం కలుగుతుంది. అంతేకాకుండా రెండు దేశాలు తమ ఎగుమతులను, దిగుమతులను గణనీయంగా విస్తరింప జేసుకొనడానికి వీలు కలుగుతుంది.

కెనడా ప్రధాని మంత్రి పియిరే ఎలియెట్ ట్రూడోతో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రెండు రోజులపాటు విస్తృతంగా చర్చలు జరిపిన అనంతరం ఈ వాణిజ్య ఏర్పాటు విషయమై రెండు దేశాలమధ్య ఒక అవగాహన కుదిరింది.

ఆసియాలో ఆర్థికంగా, రాజకీయంగా ఇండియా బలవత్తరమైనదని గ్రహించిన కెనడా ప్రధానమంత్రి, రెండు దేశాలమధ్య గల సంబంధాలను మరింతగా పటిష్టం చేయడానికి, ఇండియాతో అసాధారణమైన రీతిలో వాణిజ్య సంబంధాలను నెలకొల్పుకొనడానికి సుముఖత్వాన్ని తెలియజేశారు.

ఆర్థిక అంశాలపై గాని, లేదా ఇతర విషయాలపై గాని లాంఛనప్రాయంగా ఎట్టి ఒడంబడికలపై నేడు సంతకాలు జరగలేదు. అయితే పరస్పరం ప్రయోజనదాయకమైన అనేక ముఖ్యమైన విషయాలపై విస్తృత స్థాయిలో చర్చలు జరిగాయని కెనడా ప్రధాని శ్రీ ట్రూడో పత్రికలవారికి తెలియజేశారు. శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న కెనడా ప్రధానితో దాదాపు గంటసేపు చర్చలు జరిపారు.

రెండు దేశాల అధికార ప్రతినిధి వర్గాలు నేటి మధ్యాహ్నం ఇక్కడ సమావేశమై, ఆర్థిక, వాణిజ్య విషయాలపై సమగ్రంగా చర్చలు జరపడం ప్రారంభించారు.

భారత ఉపఖండంలో పరిస్థితి, పశ్చిమాసియా సమస్య, హిందూమహా సముద్రం, ద్వైపాక్షిక సంబంధాలు, ఇండో చైనా, ఐక్యరాజ్యసమితి, అలీనదేశాల మహాసభ, కామన్‌వెల్త్ మహాసభ మున్నగు అనేకవిషయాలు నిన్నటి చర్చల్లో ప్రస్తావనకు వచ్చినట్లు కెనడా ప్రధాని తెలియజేశారు.

ఆహార పరిస్థితి గురించి, ముఖ్యంగా గడచిన మూడు సంవత్సరాలలో వాతావరణం సక్రమంగా లేనందువల్ల పంటలు దెబ్బతిన్న విషయం గురించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వివరించారని, అయితే ఆహారధాన్యాల సప్లయికై కెనడాను అభ్యర్థించలేదని కెనడా ప్రధాని చెప్పారు.

ఆహారధాన్యాల కోసం ఇండియా అన్వేషిస్తున్నదని, దిగుమతులు ఏవిధంగా జరగాలి? అనే విషయం గురించి త్వరలోనే నిర్ణయం చడం జరగగలదని కూడా శ్రీమతి ఇందిరాగాంధి అన్నట్లు కెనడా ప్రధాని చెప్పారు. సమైసప్పటికీ భవిష్యత్తులో రెండు దేశాల మధ్య హెచ్చుగా సహకారం వుండగలదని ఆయన వివరించారు.

కృష్ణా నదీజలాల వివాదం: సెప్టెంబర్‌లో ట్రిబ్యునల్ తీర్పు

హైదరాబాద్, జూన్ 20: కృష్ణానది జలాల పంపిణీ వ్యవహారంపై ఏర్పాటు చేయబడిన ట్రిబ్యునల్ వచ్చే సెప్టెంబర్‌లో తన తీర్పును ప్రకటించగలదని నేడిక్కడ తెలియవచ్చింది.

కృష్ణానదీ జలాల వివాదం గత పది సంవత్సరాలుగా ట్రిబ్యునల్ విచారణ జరుపుతున్నది.

ట్రిబ్యునల్ ప్రకటించే నిర్ణయం ప్రభావం నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై హెచ్చుగా వుండగలదు.

సాగర్‌ప్రాజెక్టు నిర్మాణానికి మరి రు. 60 కోట్లు అవసరం

హైదరాబాద్, జూన్ 20: బ్రహ్మాండమైన నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం అయిదవ ప్రణాళికాంతానికి పూర్తి కావడానికి ఇంకా రు. 60 కోట్లు కావాలని అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలియజేశారు. ఈ ప్రాజెక్టు పనికి ప్రభుత్వం ప్రతి ఏటా రు. 12 కోట్లు కేటాయించనట్లయితే అయిదవ ప్రణాళిక కాంతానికి ఈ ప్రాజెక్టు పైపని పూర్తికావటం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు.

మొదట్లో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రు. 178.43 కోట్లు వ్యయం కాగలదని అంచనా వేశారు. అయితే నిధుల కొరతవల్ల నిర్ణయించిన కాలపరిమితి లోపల అనుకున్న అంచనామేరకు ప్రాజెక్టు పని పూర్తికాలేదు. 1972 లో ఈ అంచనాలను సవరించడం జరిగింది. ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన వస్తువుల ధరలు పెరిగిపోవటంతో సరికొత్త అంచనాలు రు. 253.42 కోట్ల మేరకు పెరిగాయి.

గతనెల చివరివరకు ఈ ప్రాజెక్టుపై రు. 186.43 కోట్లు ఖర్చుచేయడం జరిగింది. ఈ మొత్తంలో నాల్గవ ప్రణాళికలో ఈ ప్రాజెక్టుకై కేటాయించిన రు. 43.5 కోట్ల మొత్తంకూడా చేరివున్నది.

ఈ ప్రాజెక్టు క్రిందగల మొత్తం 24.54 లక్షల ఎకరాలలోనూ ఇంతవరకు 10.07 లక్షల ఎకరాలను అభివృద్ధి పరచటం జరిగింది. 1973—74 సంవత్సరాంతానికి మొత్తం 10.32 లక్షల ఎకరాలు అభివృద్ధికాగలవు.

నదీజలాల తగాదాను పరిశీలిస్తున్న ట్రిబ్యునల్ కేటాయించే జలాలపై ఈ ప్రాజెక్టు క్రిందగల భూములను పూర్తిగా అభివృద్ధి పరచే విషయం ఆధారపడి వున్నది.

ప్రస్తుతం ప్రాజెక్టు కుడి కాలువద్వారా నీరు 57 మైళ్ళు, ఎడమ కాలువద్వారా 72 మైళ్ళ వరకు గల భూములకు లభిస్తున్నది. కుడికాలువ క్రింద గుంటూరు, ఒంగోలు జిల్లాలలోని భూములకు సాగర్ జలాలు అందుతున్నాయి. నల్గొండ, ఖమ్మం, కృష్ణా జిల్లాలలోని భూములకు ఎడమ కాలువద్వారా జలాలు అందుతున్నాయి.

1973—74 సంవత్సరానికి ప్రాజెక్టుపై పనికి రాష్ట్ర ప్రభుత్వం రు. 5.45 లక్షలు కేటాయించిందని ఆయన వెల్లడించారు.

ఎస్సో రిఫైనరీ, వాణిజ్య కార్యక్రమాల స్వాధీనం

ప్రభుత్వ నిర్ణయం గైకొన్నట్లు శ్రీ బారువా వెల్లడి; ఆయిల్ ఇండియా సంస్థ క్రమంగా జాతీయకరణ

కలకత్తా, జూన్ 20: ఎస్సో కంపెనీకి మన దేశంలో వున్న రిఫైనరీని, వాణిజ్య కార్యక్రమాలను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించినట్లు పెట్రోలియం, రసాయనాల వ్యవహారాల మంత్రి శ్రీ డి.కె. బారువా నిన్న వెల్లడించారు. ఈ విషయంలో ఎస్సో కంపెనీకి, భారత ప్రభుత్వానికి మధ్య చర్చలు జరుగుతున్నట్లు ఆయన నిన్న పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

మన దేశంలో మరి రెండు ఇతర విదేశీ సంస్థలకు వున్న రిఫైనరీలను కూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకోనుందా అని ఒక విలేఖరి ప్రశ్నించగా ఆ విషయమై యింకా ప్రభుత్వం ఒక నిర్ణయం గైకొనలేదని శ్రీ బారువా తెలియజేశారు.

ఆయిల్ ఇండియా సంస్థలో తనకు గల మొత్తం వాటాలలో పది శాతం వాటాలను ప్రభుత్వానికి స్వాధీనం చేయటానికి బర్మా ఆయిల్ కంపెనీ అంగీకరించింది. దీనితో ఆయిల్ ఇండియా సంస్థలో ప్రభుత్వమే ప్రధాన వాటాదారు అవుతుంది. ఇప్పటివరకు ఈ సంస్థలోని వాటాలలో సగం ప్రభుత్వానికి, సగం బర్మా ఆయిల్ కంపెనీకి వున్నాయి.

ఆయిల్ ఇండియా సంస్థను దశలవారీగా జాతీయం పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఈ పథకం ప్రకారం ఈ సంవత్సరంలో 10 శాతం వాటాలను ప్రభుత్వానికి స్వాధీనం చేయాలని బర్మా ఆయిల్ కంపెనీని కోరటం జరిగింది.

సమైక్యతావాదులలో చివరకు ఏకాభిప్రాయం

అందరికీ ఆమోదకరమైన పరిష్కార పథకం రూపొందిస్తున్న సూచనలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 20: రాష్ట్ర సమస్య పరిష్కారానికై, ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలోని సమైక్యతావాదులు, అన్ని వర్గాలవారికి ఆమోదకరమైన ఒకమూసాయిదా పథకంపై ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తున్నది.

ఈ పథకం ప్రకారం హైదరాబాద్ నగరాన్ని వెంటనే స్వేచ్ఛాయుండలంగా ప్రకటిస్తారు. ప్రధాని ప్రకటించిన పంచసూత్ర పథకం ప్రకారం అయితే ముల్కీ నిబంధనలు హైదరాబాద్‌లో 1978 వరకు అమలులో ఉండవలసి వస్తుంది. హైదరాబాద్ నగరంలో ఆంధ్రప్రాంతం వారికి తగిన విద్యా సౌకర్యాలను కూడా కల్పిస్తారు. ప్రభుత్వోద్యోగాలను, విద్యా వ్యవహారాలను తెలంగాణా ప్రాంతీయసంఘం అజమాయిషీనుండి మినహాయిస్తారు. ఇక ప్రాంతీయసంఘం వాస్తవానికి అభివృద్ధి బోర్డువలెనే వ్యవహరించవలసి వుంటుంది.

ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో రాష్ట్ర ప్రభుత్వానికి లభిస్తున్న ఆదాయం సుమారు రు. 40 కోట్లు తెలంగాణా ఖాతాలో జమకట్టటం జరుగుతున్నది. హైదరాబాద్ నగరాన్ని స్వేచ్ఛామండలంగా చేసినట్లయితే ఈమొత్తం రు. 40 కోట్లు ఉమ్మడి ఆదాయం అవుతుంది.

దీని ఫలితంగా ఇకముందు తెలంగాణా ప్రాంతానికి మిగులు నిధులు అనేవి ఉండవు. మిగులు నిధులవు లేనప్పుడు ప్రత్యేక బడ్జెట్ లెక్కలు అనవసరం అవుతుంది. తెలంగాణా ప్రాంతానికి ప్రత్యేక బడ్జెట్ బదులు, రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలో వెనుకబడినతనం దృష్టిలో ఉంచుకొని వాటి అభివృద్ధికి వలకాలను ఆయులు జరుపుతారు.

హైకోర్టు చెప్పిన తీర్పులదృష్ట్యా ఎంప్లాయ్‌మెంట్ నిబంధనలు తెలంగాణా ప్రాంతంవారికి ప్రయోజనకరంకాదు కనుక ఇక ఆ నిబంధనల ప్రసక్తి లేకుండా, కొన్ని ఉద్యోగాల—నియామకాలకు జిల్లాస్థాయి అధికారులకే అధికారాలను ఇవ్వవలసి ఉంటుంది.

షరతులు లేని రాష్ట్రంగా ఇచ్చేంత కుండా ఉండే పథకాన్ని రూపొందించాలని ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలోని సమైక్యతావాదులకు కేంద్ర నాయకులు సలహా ఇచ్చినట్లు తెలుస్తున్నది.

ఉభయ ప్రాంతాలలోని సమైక్యతావాదులు రూపొందించిన ఈముసాయిదా పథకాన్ని కేంద్ర నాయకులకు సమర్పించిన అనంతరం వారు దానిని సమగ్రంగా పరిశీలించి, దానిపై ఆంధ్రప్రాంతంలోని వేర్పాటువాదుల అభిప్రాయంకూడా సేకరిస్తారు.

కేంద్ర హోంమంత్రి శ్రీ దీక్షిత్ సహాయమంత్రి శ్రీ పంత్ జూన్ 30వ తేదీన హైదరాబాద్‌కు వచ్చిన తరుణంలో ఈపథకానికి తుదిరూపం ఇవ్వగలరని తెలుస్తున్నది.

రాష్ట్రస్థాయిలో పరిష్కారం కుదిరితే కేంద్రం జోక్యానికి అవకాశం

ఉభయప్రాంతాల సమైక్యవాదులకు శ్రీ వి. బి. రాజు సూచన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్. జూన్ 20: రాష్ట్ర చారిత్రక సత్యాలను ఆలంబనంగా చేసుకొని ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల సమైక్యవాదులు ప్రస్తుత సంక్షోభం పరిష్కారానికి ముసాయిదాను రూపొందించక తప్పదని ఆ ముసాయిదా రాష్ట్ర సమైక్యతను పరిరక్షించాలని, ఉభయ ప్రాంతాల వేర్పాటు వాదులకు, ప్రజలకు ఆమోద యోగ్యంగా ఉండాలని పార్లమెంటు సభ్యుడు, ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు శ్రీ వి. బి. రాజు నేడిక్కడ పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

ఇలాంటి పరిష్కారాన్ని రూపొందించడంలో కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ, కేంద్ర నాయకత్వం సమష్టిగా వ్యవహరించవలసిన తీరు గురించి ఆయన ఒక సూచన చేశారు.

కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం రాష్ట్ర కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ స్థానంలో నియమించిన ఉన్నతాధికార సంఘాన్ని కూడా రద్దుపరిచి ప్రస్తుత సంక్షోభం పరిష్కారానికి యీ ఉన్నతాధికార సంఘం యేలాంటి చొరవ తీసుకొనడానికి అవకాశం లేకుండా చేసింది.

ఇది యిలా ఉండగా కాంగ్రెస్ శాసనసభా పార్టీలో వైషమ్యాలు పెరిగి ప్రాంతీయ భేదం ప్రాతిపదికగా రెండు చీలికలై ప్రస్తుత సమస్యను పరిష్కరించడంలో అసమర్థమయింది.

ఇక యీ సమస్యను పరిష్కరించాలని కేంద్రం సూచించిన పంచసూత్ర పథకాన్ని ఆంధ్ర కాంగ్రెస్ శాసనసభ్యులు, ప్రజలు ముక్తకంఠంతో తిరస్కరించారు — అని శ్రీ రాజు స్పష్టం చేశారు.

ఇంకా పరిస్థితులు చేయిదాటి పోకుండానే కాంగ్రెస్ వాదులు రాష్ట్ర సమైక్యతను కాంక్షిస్తున్న పార్టీ శాసనసభ్యులు ప్రస్తుత సంక్లిష్ట సమస్యకు తమ పరిష్కారాన్ని రూపొందించి, అనంతరం వేర్పాటు వాదులతో సంప్రదించి అవసరమైన మేరకు సవరణలుచేసి, ఆ ముసాయిదాను లెజిస్లేచర్ పార్టీ ఆమోదానికై అందించవలసి వుంది. అని శ్రీ రాజు తన పథకాన్ని వివరించారు.

కాంగ్రెస్ పార్టీ, పార్టీ శాసనసభ్యులు చొరవతీసుకొని ప్రస్తుత రాజకీయ ప్రతిష్టంభనను సడలించని పక్షంలో యీ సమస్యకు సంక్షోభంపై ఉత్పన్నమైన యీ సమస్యకు పరిష్కారాన్ని ఢిల్లీ స్థాయిలో చర్చించి, పార్లమెంటు ఆమోదాన్ని పొందే అవకాశం కేంద్రానికి సంతమాత్రం ఉండదని, శ్రీ రాజు స్పష్టం చేశారు.

ఈ సందర్భంలో ఈ సమస్య పరిష్కారానికి సాధనకు ప్రయత్నాలు ఆరంభమై, ఉభయ ప్రాంతాలలోను 'వేర్పాటు' 'సమైక్యత' శిబిరాలలో వున్న కాంగ్రెస్ వాదుల మధ్య సామరస్యాన్ని సాధించి వారిని ఒకే వేదికమీదకు తీసుకురాకుండా ప్రస్తుత సమస్యకు ఎలాంటి పరిష్కారాన్ని రూపొందించినా అది విచిత్ర యోజనమే అవుతుంది" అని శ్రీ రాజు అభిప్రాయపడ్డారు.

సంక్లిష్టమయిన యీ సమస్యను ఛిన్నాభిన్నం చేయడంలో ఎన్నో అవాంతరాలున్నాయి. అయితే 'ఆషామాషీ'గా యీ సంక్షోభాన్ని పరిష్కరించాలనుకోవడం లోగడ చేసిన తప్పిదాలను పునరావృతం చేసినట్లే అవుతుంది.

1956 లో పెద్దమనుష్యుల ఒప్పందాన్ని అప్పుడు సంతకాలు చేసినవారే తీవ్రంగా యోచించలేదు. తరువాత 1969 "ఆగస్టులో" కుదిరిన అంగీకారం నిజాయితీతో అమలు జరపలేదు. అందువల్ల మరల అలాంటి పొరపాటు దొరలకుండా యీ సమస్యను పరిష్కరించవలసి ఉంది.

మిగతా 3 వ పేజీలో

పప్పుధాన్యాల ఉత్పత్తి హెచ్చింపునకు పథకం

పర్భణి, జూన్ 20: పప్పు ధాన్యాల ఉత్పత్తిలో వ్యవసాయదారులు ఆధునిక విధానాలను అనుసరించి, ఈ ధాన్యాల ఉత్పత్తిని హెచ్చించాలని కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు సూచించారు. పౌష్టికాహారం కొరకు రోజుకు మనిషికి కనీసం 80 గ్రాముల పప్పుధాన్యాలు అవసరమని, అయితే మనదేశంలో మనిషికి ప్రస్తుతం 50 గ్రాములు మాత్రమే లభిస్తున్నాయని, శ్రీ షిండే నేడు పప్పుధాన్యాల ఉత్పత్తి అభివృద్ధి సూచించి పరిశోధనాల ప్రారంభిస్తూ అన్నారు.

1972—73, 73—74 సంవత్సరాలలో పప్పుధాన్యాల ఉత్పత్తి హెచ్చింపు పథకానికై కేంద్ర ప్రభుత్వం రు. 3.6 కోట్లు కేటాయించిందని, ఈ పథకం క్రింద, పప్పు ధాన్యాల ఉత్పత్తి హెచ్చింపునకు కొన్ని ప్రాంతాలలో కృషి జరుగుతున్నదని, శ్రీ షిండే తెలియజేశారు.

పప్పు ధాన్యాలకు సంబంధించిన పరిశోధనా కార్యక్రమాలను ప్రభుత్వం పటిష్టం చేస్తున్నదని శ్రీ షిండే అన్నారు. అఖిలభారత పప్పుధాన్యాల పరిశోధనా పథకం క్రింద అనేక కొత్తరకాల విత్తనాలను సృష్టించటం జరిగిందని ఆయన తెలియజేశారు.

శ్రీ ప్రమాదీచనామ సం॥ర
జ్యేష్ఠ బహుళ పంచమి
1973 జూన్ 21 గురువారం
పంచమి ఉ. 7—48
ధనిష్ఠ ఉ. 9—19
వర్జ్యం:రా. 4-57 ము 6-31 వరకు

విశ్వగత మహాశక్తి బాహ్యరూపమే ప్రకృతి

మనము ప్రకృతియని పిలుచుచున్నది విశ్వగత మహాశక్తి యొక్క అత్యంత బాహ్యస్వరూపము మాత్రమే. ప్రకృతి వ్యాపారములన్నీ ఈశ్వర శక్తిచే ప్రేరేపించును. వ్యక్తముగనో అవ్యక్తముగనో వాటియందు తాను పంచభూతములుంటుంది. ప్రతిలోకమూ ఒకటో శక్తియొక్క ఒకానొక్క వికసనమే. విశ్వాత్మ రూపమును గ్రహొన్న విశ్వాతీత పరాశక్తియే ఈ విశ్వగ్రతమహాశక్తి.

—శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ

1973 జూన్ 21 గురువారం

శ్రీమతి ఇందిరాగాంధి హెచ్చరిక

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి యుగస్లావియా, కెనడా దేశాల పర్యటనలో అగ్రరాజ్యాల క్రొత్త వ్యూహాన్ని చిన్నరాజ్యాలు అప్రమత్తతతో గమనింపవలసి వుంటుందని హెచ్చరిక చేయడం అమెరికా—చైనా— సోవియట్ యూనియన్‌లు ఒక అంగీకారానికి రావడంవల్ల ఏదో ప్రమాదంఏర్పడనున్నదనే భావంతోకాదు. భారత దేశం దాదాపు రెండు దశాబ్దాలుగా ఈ మూడు దేశాలు సన్నిహితం కావడం ప్రపంచశాంతి పరిరక్షణకు అవసరమని అభిప్రాయపడి అందుకు ప్రయత్నంచేస్తూ వచ్చింది. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానమంత్రిగా వున్నప్పుడు అమెరికా, సోవియట్ యూనియన్ అధినేతల మధ్య సదవగాహనను పెంపొందించడానికి ప్రయత్నింపగా కొందరు ఆ ప్రయత్నాన్ని అపార్థం చేసుకోవడం జరిగింది. అయినా జవహర్లాల్‌నెహ్రూ ఆ ప్రయత్నాలను విరమించలేదు. అమెరికా సోవియట్ యూనియన్ నాయకుల మధ్య ముఖాముఖి సంప్రతింపులకు అప్పట్లో జవహర్లాల్ నెహ్రూ చేసిన ప్రయత్నాలు ఫలించక పోయినా ఆ కృషి వ్యర్థం కాలేదని క్రిందటి రెండు సంవత్సరాల శిఖరాగ్ర సమావేశాలు నిరూపిస్తున్నవి. అమెరికా, సోవియట్ యూనియన్‌ల మధ్యనే గాదు, అమెరికా, చైనాలమధ్య కూడా సదవగాహనకు వీలుచేసే పరిస్థితులను కల్పించేందుకు కూడా జవహర్లాలు నెహ్రూ ప్రయత్నించారు. కొరియాలో కాల్పుల విరమణ భారతదేశ ప్రమేయం ఫలితమని గుర్తించిన వారు అగ్రరాజ్యాల మధ్య సామరస్యాన్ని పెంపొందించడానికి భారతదేశం జరిపిన కృషి అమూల్యమైనదని అంగీకరింపగలరు. ఇంతవరకూ భారత దేశం అనుసరించిన విధానాలకు భిన్నమైన విధానాలను ఇకముందు అనుసరించే అవకాశంలేదు. అనుసరింప వలసిన అవసరం కూడా లేదు.

అయితే క్రిందటి రెండు సంవత్సరాలలోనూ అమెరికా ప్రభుత్వం ఇటు చైనాతోనూ, అటు సోవియట్ యూనియన్‌తోనూ సమాధానపడి క్రొత్త సంబంధాలను ఏర్పర్చుకునేందుకు ప్రయత్నించడం వల్ల భారతదేశం ఈ నూతన పరిణామాల దృష్ట్యా ఇతర దేశాలతో గల సంబంధాలను గురించి పునరాలోచన చేసుకోవడం అవసరమౌతున్నదని హెచ్చరింప వలసివచ్చింది. అగ్రరాజ్యాల రాజకీయాల్లో చిక్కుపడక, రెండు వర్గాలకూ దూరంగానే వుంటున్నప్పటికీ భారత దేశం అమెరికా, చైనా, సోవియట్ యూనియన్‌లతో ఇంత వరకూ వ్యవహారం చేస్తున్న పద్ధతులను మార్చుకో వలసిన అవసరం ఏర్పడిందని సూచించడం జరిగింది. ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి అగ్రరాజ్యాల శిఖరాగ్ర సమావేశాలను గురించి అలీన దేశాలను, చిన్నరాజ్యాలను ప్రత్యేకంగా హెచ్చరించడానికికారణం ద్వితీయ ప్రపంచసంగ్రామం నాటి కూటాలు తిరిగి ఏర్పడుతున్న సూచనలు కన్పించడమే. అగ్రరాజ్యాల మధ్య స్పర్థలు నమసిపోయి సదవగాహన పెంపొందినందువల్ల ప్రపంచశాంతి సుస్థిరం కావడానికి అవకాశాలు అధికమౌతవి.

అమెరికా - సోవియట్ యూనియన్‌లు అంతర్జాతీయవ్యవహారాల్లో పరస్పరం సంప్రతింపులు జరుపుకుంటూ ప్రపంచ రాజ్యాల శాంతియుత సహజీవనానికి దోహదం చేయగల విధానాలను అనుసరించితే అలీనరాజ్యాలు ఆందోళన చెందవలసినపనిలేదు. ఆర్థిక వాణిజ్య రంగాలలో పరస్పరం సహకరించుకున్నందువల్ల చిన్నదేశాలకు ప్రత్యేకం కలిగే నష్టంలేదు. ఆ విధంగానే అమెరికా-చైనాలు సన్నిహితులైనందున ఆదేశాలు ఈ నూతనసంబంధాలను ప్రపంచ శాంతిస్థాపనకు ఉపయోగించి నంతకాలం భయపడవలసిన అవసరంలేదు. అయితే అగ్రరాజ్యాలు ఆర్థిక, వాణిజ్య, రాజకీయరంగాలలో స్వీయ అపేక్షలకు మాత్రమే ప్రాధాన్యమిస్తే చిన్నరాజ్యాల ఆర్థిక పారిశ్రామిక అభివృద్ధికి అవరోధాలు ఏర్పడక తప్పదు. శ్రీమతి ఇందిరాగాంధి అట్టావా సభలో సూచించినట్లు చిన్నదేశాలు అగ్రరాజ్యాల అభివృద్ధినుంచి కొంత ప్రయోజనాన్ని పొందవలసి వుంటుంది. చిన్నరాజ్యాల ఆర్థిక అభివృద్ధి ఈ దేశాల అగ్రరాజ్యాలతో చేయగల వ్యాపారంమీదనే హెచ్చుగా ఆధారపడి వుంటుంది. వెనుకటి రాజకీయ కూటాల స్థానే ఆర్థిక వ్యాపార కూటాలు ఏర్పడితే ఈ పరిణామాలు మరొక ప్రపంచ యుద్ధానికే దారి చేస్తవి.

త్వరలో అల్జీర్స్‌లో జరుగనున్న అలీన రాజ్యాల సమావేశం ఈ నూతన పరిణామాల ప్రాధాన్యం గ్రహించి ఐకమత్యంతో వ్యవహరింపవలసి వుంటుందని హెచ్చరించడమే శ్రీమతి గాంధి ప్రసంగాల ఉద్దేశం. సోవియట్‌యూనియన్ విధానాలనుగాని అమెరికా విధానాలనుగాని విమర్శించడం భారత ప్రధానమంత్రి ఉద్దేశం కాదు. అగ్రరాజ్యాలు అభివృద్ధి చెందుతూ వున్న దేశాలను అలక్ష్యం చేయడం ప్రమాదకరమని తెలియచెప్పడానికే శ్రీమతి ఇందిరాగాంధి యుగోస్లావియాలోనూ, కెనడాలోనూ అగ్రరాజ్యాల వ్యూహంగురించి అంత వివరంగా ప్రసంగించారు. ప్రస్తుతం వాషింగ్టన్‌లో జరుగుచున్న శిఖరాగ్ర చర్చలు ఫలించాలని కోరుచున్న రాజ్యాలలో భారతదేశం ఒకటి. ఈ శిఖరాగ్ర సమావేశాలు అగ్రరాజ్యాలమధ్య ప్రపంచాన్ని పంచుకునేందుకు జరగనంతకాలం ఆ సమావేశాలపట్ల ఆందోళన అనవసరం. అయితే ఆ సమావేశ పర్యవసానాన్నిమాత్రం చిన్నదేశాలు అప్రమత్తతతో గమనిస్తూ వుండడం ఆత్మరక్షణకైనా అవసరమే.

ఆంధ్ర సమైక్యవాదుల శల్యసారథ్యం

ఆంధ్ర ప్రాంతానికి చెందిన సమైక్యవాదుల ప్రధాన కొందరు తెలంగాణా సమైక్య వాదులలో ఒక వర్గంతో ప్రారంభించిన సంప్రతింపుల నుంచి ఉత్పన్నమయ్యే పరిష్కారం ఆంధ్ర ప్రాంత ప్రజలకు అంగీకారం కాదని ఈ సంప్రతింపులలో పాల్గొంటున్న వారి పూర్వాశ్రమాన్ని బట్టి చెప్పవచ్చును. యథార్థానికి వీరు రెండు భిన్న వర్గాలకు చెందిన వారుకాదు. నిన్న మొన్నటివరకూ వీరందరూ మాజీ ముఖ్యమంత్రి నాయకత్వాన పంచసూత్ర పథకం ఆధారంగా పరిష్కారాన్ని రూపొందించేందుకు కలిసి పనిచేస్తూనే వచ్చారు. వీరిలో వీరు సంప్రతింపులు జరుపుకున్నందువల్ల ప్రయోజనం ఏమీవుండదు. క్రిందటివారం కేంద్ర ప్రభుత్వ హోంశాఖ స్టేట్‌మంత్రి శ్రీ కె.సి. పంత్‌కు 36 గురు ఆంధ్ర సమైక్యవాదులు సమర్పించిన పత్రంలోని ప్రతిపాదనలకు పూర్తిగా భిన్నమైన ప్రతిపాదనలను సూచించిన తెలంగాణా సమైక్యవాదులతో ఆంధ్ర ప్రాంత సమైక్యవాదులు ఏ ప్రాతిపదికపై సంప్రతింపులు జరుపుచున్నారో వెల్లడించక పోవడంవల్ల అనేక అనుమానాలు కలుగుచున్నవి. సంప్రతింపులు ప్రారంభించిన ఆంధ్ర సమైక్యవాదులు శ్రీ పంత్‌కు సమర్పించిన పత్రంలోని ప్రతిపాదనలను వదులుకున్నారా? లేక వాటిలో కొన్ని సవరణలు చేయడానికి అంగీకరించారా? లేక నవంబరు 27 నాటి పంచసూత్ర పథకాన్ని ఆధారం చేసుకుని, ప్రాంతీయ సంఘం ఆమోదించిన పద్ధానులగు అంశాలను చేర్చి తయారుచేసిన పరిష్కార పథకంలో ఆంధ్రప్రాంత సమైక్యవాదులు ప్రతిపాదనలకు అనుగుణంగా మార్పులు చేయడానికి తెలంగాణా సమైక్యవాదులు సమ్మతించారా? తెలంగాణా సమైక్యవాదులలో ఖచ్చితంగా రెండు భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమైనప్పుడు ఆంధ్ర ప్రాంత సమైక్యవాదుల ఒక వర్గంతో సంప్రతింపులు ప్రారంభించడం వివేకమైనపని గాదు. శ్రీ కె. సి. పంత్ రాకసందర్భంగా ఆంధ్ర సమైక్యవాదులలో ఏర్పడిన ఐకమత్యాన్ని భగ్నం చేయడానికి మాజీ ముఖ్యమంత్రి అనుచరులుగా వుంటున్న ఆంధ్ర, తెలంగాణా సమైక్యవాదులుచేస్తున్న ప్రయత్నాలలో ఇదొకటని స్పష్టమౌతున్నది.

సమస్యకు సంతృప్తికరమైన పరిష్కారం ఇంతవరకూ లభింపక పోవడానికి ఆంధ్రసమైక్యతావాదులు ఐకమత్యంతో వ్యవహరింపక పోవడమే కారణమని అనేక పర్యాయములు స్పష్టం చేయడం జరిగింది. ఆంధ్రప్రాంత సమైక్యవాదులు మాజీ ముఖ్యమంత్రి నాయకత్వాన్ని అంగీకరించి వారిప్రతిపాదనలనుసమర్థిస్తున్నంతకాలం పరిస్థితులలో మార్పురాదు సరిగదా, విభజన తప్ప పరిష్కారమార్గం లేదన్న భావం షరతులులేని సమైక్య రాష్ట్రాన్ని అంగీకరించడానికి సుముఖంగా వున్న వేర్పాటువాదుల్లోనే ఏర్పడుచున్నది. ఆంధ్రప్రాంత సమైక్యవాదులందరూ ఇప్పటికే వేరుగా, ఇతర శక్తుల ప్రాబల్యానికి లోనుగాక, సమావేశం కాలేక పోయినారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సమావేశాలకు సమైక్యవాదులందరూ హాజరయ్యేట్లు చేయడానికి ప్రయత్నాలు జరగలేదు. ఈ పరిస్థితులలో నలుగురైదుగురు జయధేరి ఆంధ్ర సమైక్యవాదుల ప్రతినిధులుగా తెలంగాణా సమైక్యవాదులతో కుదుర్చుకునే ఒప్పందాలను ఆంధ్రప్రాంతం సమైక్యవాదులు అంగీకరించి తీరాలన్న నిర్బంధం లేదు. ఈ విధమైన చిల్లర ప్రయత్నాలు సమస్యను మరింత క్లిష్టం చేయడానికే తోడ్పడుచున్నవి.

ఆంధ్ర ప్రాంతానికి చెందిన సమైక్యవాదులు మూలాలుగా, వర్గాలుగా ఏర్పడివారివారి ప్రయోజనాల దృష్ట్యా తెలంగాణా సమైక్యవాదులతో మంతనాలు సాగించితే అందువల్ల ఎవరికీ ప్రయోజనం వుండదు. ప్రధానమంత్రి పంచసూత్ర పథకమే పరిష్కారానికి ప్రాతిపదిక కావాలని, ఆ ప్రకారం కేంద్ర హోంశాఖ స్టేట్‌మంత్రి శ్రీ పంత్‌కు సమర్పించిన పత్రంలోని ప్రతిపాదనలను ఆంధ్ర సమైక్యవాదులు అంగీకరింపగలరని శ్రీ రాజారాం ప్రకటించినప్పుడు ఆ ప్రతిపాదనలు అంగీకారంకావని ఆంధ్ర సమైక్యవాదులు స్పష్టంగా ప్రకటింపలేకపోగా వారితోనే రాజీ సంప్రతింపులను ప్రారంభించడం ఆశ్చర్యంగావుంది. ఎంతో అభ్యుదయకరంగా, ఆంధ్ర కాంగ్రెసు వేర్పాటువాదులను కూడా చాలా వరకు తృప్తిపరచ కలిగినవిగా వున్న శ్రీ రాజమల్లు ప్రభృతుల ప్రతిపాదనలను కాదని ఆంధ్ర ప్రాంతంలో తీవ్ర ఆందోళనకు కారణ భూతమైన పంచసూత్ర పథకం ప్రాతిపదికగా, లోగడరాజీ ప్రయత్నాలన్నింటినీ భగ్నంచేసిన తెలంగాణా నాయకులతో ఆంధ్ర సమైక్యవాదులు రాజీకితయారు కావడం అత్యంత శోచనీయం. వీరి ప్రవర్తనను ఆంధ్రప్రాంత ప్రజలు సహింపజాలరు. ముందుతరాల వారు ఈ సమైక్యవాదులనుక్షమింపరు. ఆంధ్రప్రాంతంలో ఆందోళన తగ్గి సమైక్యవాదుల సమావేశాలను ప్రజలు సహిస్తున్నారు గనుక ఏమైనా చేయవచ్చునని వీరు ఆశించితే పరిస్థితులు వారికి అవగాహన కాలేదనే చెప్పవలసి వుంటుంది. తిరిగి ఆందోళనప్రారంభం కావడానికి అవసరమైన పరిస్థితులను ఆంధ్ర సమైక్యవాదుల కల్పిస్తున్నారు.

తెలంగాణా ప్రాంతం వారికి రాజకీయంగా గాని, ఆర్థికంగాగాని, సాంఘికంగా గాని నష్టం కలగని విధంగా, ఆంధ్ర ప్రాంతంవారి ఆత్మ గౌరవానికి భంగం కలగని విధంగా, వీరి న్యాయమైన హక్కులు రక్షణ ఏర్పడే విధంగా సమస్యను పరిష్కరించి రాష్ట్ర సమైక్యతను కాపాడే అవకాశం కలదని శ్రీరాజమల్లు, శ్రీవెంగళరావు ప్రభృతులు సూచిస్తున్నప్పుడు ఆంధ్ర సమైక్యవాదులు ఇతర ప్రతిపాదనలను ఎందుకు అంగీకరింపవలసి వచ్చిందో తెలియదు. క్రిందటి వారం శ్రీ పంత్‌కు సమర్పించిన ప్రతిపాదనలు ఇంచుమించు శ్రీరాజమల్లు ప్రభృతుల ప్రతిపాదనలకు సన్నిహితంగా వుంటున్నప్పుడు ఆంధ్ర ప్రాంత సమైక్యవాదులు ఆ ప్రతిపాదనలపై సంప్రతింపులు జరపవలసి వుండగా, పంచసూత్ర పథకంలో సవరణలు చేయడానికి చర్చలు ప్రారంభించడం ఆశ్చర్యంగావుంది. న్యాయమైన పరిష్కారం కొరకు, శాశ్వతమైన పరిష్కారం కొరకు ఆంధ్ర సమైక్యవాదులపై ఆధారపడం నిష్ప్రయోజనమని మరొకసారి స్పష్టమైంది. ఆంధ్రప్రాంత ప్రజలు ఈ వాస్తవ స్థితిని గమనించి ఆంధ్ర సమైక్యవాదుల శల్యసారథ్య ప్రమాదం గ్రహించి వ్యవహరింపవలసిన సమయం ఆసన్నమైనది.

జంట నగరాలలో నిరాహార దీక్షలు

హైదరాబాద్ జూన్ 20 : అధికధరలకు నిరసనగా జంటనగరాలలో సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఆధ్వర్యాన మూడవ రోజుకూడా నిరాహారదీక్షలు సాగినవి. ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కే. శ్రీనివాసరెడ్డి, సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ ఎస్. లక్ష్మణరావు శ్రీమతి రాజగౌడ్ నిరాహారదీక్షలలో పాల్గొన్నారు.

ఆందోళనలో పాల్గొన్న కార్మిక సంఘాలు, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలకు శ్రీ రాజబహదూర్‌గౌడ్ అభినందనలు తెలిపారు. అధికధరలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు, సమ్మెకు సిద్ధపడవలసిందని కోరారు.

కువాయిట్, జూన్ 20: నూనె సంపదపై పూర్తిగా ఆధారపడిన కువాయిట్ 100 కోట్ల డాలర్ల ఖర్చుతో సైనిక బలాన్ని రూపొందించడానికి నిర్ణయించింది. పొరుగ దేశాల దాడుల నుండి ఆత్మరక్షణకై కువాయిట్ ఈ నిర్ణయానికి వచ్చింది.

శివలింగాన్ని త్రవ్వి తీస్తానని ప్రజలను మోసగించిన సాధు కథ

తణుకు మేజస్ట్రేటుచే రిమాండు: పోలీసుల దర్యాప్తు

(మన విలేఖరి)

తణుకు, జూన్ 20: బంగారు శివలింగం త్రవ్వి తీస్తానని కరపత్రాలు వేసి ప్రచారం చేసి మోసంచేసిన ఒక దొంగ సాధువును తణుకులో అడిషనల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేటు శ్రీ కె. ఉమామహేశ్వరరావు 10 రోజుల రిమాండులో వుంచారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వివరాలు

తూర్పుగోదావరి జిల్లా వక్కలంక గ్రామస్థుడు నాగేశ్వరరావు కుమారుడు శివానంద భారతి అనే సాధువు తణుకు వచ్చి మే 30 తేదీన తణుకు గోస్తనీనది ఒడ్డున అక్కినవెంకటావుగారి పొలములో బంగారు శివలింగమును త్రవ్వి తీయగలనని కరపత్రము ప్రకటించాడు. అదే విషయాన్ని మైకులో ప్రచారం చేయించాడు. దానితో తణుకు, వేల్పూరు గ్రామములలో అనేకమంది భక్తులు భక్తురాండ్రు చేరిరి. వేల్పూరులో భక్తురాండ్ర యిండ్లవద్ద పాదపూజలు, భిక్షలు చేయించుకొన్నాడు. జూన్ 17 న ఉదయం గం. 11—30 లకు అనేకమంది సమక్షంలో పై అక్కిన వెంకటావు పొలములో ఒక అడుగు లోతునుండి శివలింగమును త్రవ్వి వెలికి తీశాడు. ఇంతకులోగానే ఈ సాధువు యీ గ్రామములలో కొంతమందితో అక్రమ సంబంధములు కలిగి వున్నాడనే అనుమానంతో

తణుకులోని యువజన సంఘ సభ్యులు కొంతమంది చేరి శివలింగమును పరీక్ష చేస్తూ అనేక ప్రశ్నలు వేయుట మొదలెట్టారు. శివలింగమునకు బెజ్జములు కనబడగా రాతి పలకగా తేలినది. అందుపై సాధును అచ్చటి ప్రజలు కొట్టారు. ఇంతలో వెల్పూరులోని అక్రమ సంబంధముగల కుటుంబ సభ్యులు కూడ వచ్చి కొట్టారు. దానితో అతను పలువురి సమక్షంలో తాను 1 నెలరోజుల క్రితం పై లింగమును తణుకులో పాతిపెట్టానని, కరపత్రాలు మైకుద్వారా ప్రచారం చేయించి, జీవనోపాధి నిమిత్తం, హిందూ మతములో విశ్వాసం కల్పించేందుకు ఈ కార్యక్రమమును పెట్టానని స్టేటుమెంటు యిచ్చాడు. సాధును పోలీస్టేషనుకు అప్పగించారు. తణుకు అడిషనల్ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేటు శ్రీ కె. ఉమామహేశ్వరరావు 10 రోజుల రిమాండు యిచ్చారు. తణుకు సబ్ యిన్‌స్పెక్టరు శ్రీ మాణిక్యాలరావు విచారణ చేస్తున్నారు.

ప్రేలుడు ప్రమాదంలో నలుగురి మృతి

పూనావద్ద ఫ్యాక్టరీలో దుర్ఘటన

పూనా, జూన్ 20 ఇక్కడికి దగ్గరలోని కిర్కీవద్ద ఒక మందుగుండు సామగ్రి ఫ్యాక్టరీ లోని స్టోరేజి మాగజీన్ రూమ్‌లో నేడు సంభవించిన ప్రేలుడు ప్రమాదంలో నలుగురు మరణించారు. మరో ఇద్దరికి గాయాలు తగిలాయి. స్టోరేజి గదిలో డిటోనేటర్లు ఉన్నట్లు తెలిపారు.

ప్రమాదం సంభవించిన గది కప్పుకూడా కూలిపోయినట్లు తెలియజేశారు.

అటవీశాఖ మంత్రికి సంజాయిషీ నోటీసు

భోపాల్, జూన్ 20: బిర్లా కంపెనీలు వెదురుబొంగులకు చెల్లించవలసిన రాయల్టీల వ్యవహారంలో మధ్యప్రదేశ్ అటవీ వ్యవహారాల మంత్రి శ్రీ చంద్రప్రతాప్‌తివారీకి, ముఖ్యమంత్రి శ్రీ పి.సి. సేథికి ఏర్పడిన వివాదం యింకా పరిష్కారం కానట్లే కనిపిస్తున్నది.

ఈ వ్యవహారంలో తన ప్రవర్తనకు సంజాయిషీ కోరుతూ ముఖ్యమంత్రి వ్రాసిన లేఖకు తన సమాధానాన్ని నిన్న రాత్రి పంపినట్లు శ్రీ తివారీ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

ఈ రాయల్టీ వ్యవహారంలో శ్రీ తివారీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి వాస్తవాలను తెలియజేయకుండా ఆమెను తప్పుదోవ పట్టించటానికి ప్రయత్నించారని ముఖ్యమంత్రి శ్రీ సేథీ ఆరోపించారు. ఇందుకు శ్రీ తివారీ తన "వివారం" వెల్లడించి, యికముందు సక్రమంగా ప్రవర్తించగలనని హామీ యివ్వాలని కూడా శ్రీ సేథీ కోరారు.

శ్రీ కె.ఆర్.కాశీరామ్‌కు సన్మానం

హైదరాబాద్, జూన్ 20 : ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఆర్. కాశీరామ్ ఫస్ట్‌క్లాస్ గౌరవ మేజిస్ట్రేట్‌గా నియమితులయిన సందర్భంగా నగరంలోని వివిధ సాంఘిక సేవా సంస్థలు ఆదివారం వాడిక్కడ అభినందన సభ జరిపారు.

శ్రీయుతులు పి.ఎస్. హరి, వి. శంకరయ్య, ఎం. కె. మారన్, ఎస్. జనార్దన్, ఎన్. ఆర్. మాలి ప్రసంగించారు.

శ్రీ కాశీరామ్ ఉచిత రీతిని బదులు చెప్పారు.

సహకారవ్యవసాయక్షేత్రంసభ్యులు కష్టించి పనిచేసి ఉత్పత్తి పెంచాలి

వరంగల్ జిల్లా జల్లి గ్రామంలో శ్రీ శరీన్ విజ్ఞప్తి

వరంగల్, జూన్ 20 : సహకార వ్యవసాయ క్షేత్రం సభ్యులు అధిక ఉత్పత్తిని సాధించడానికి కష్టించి పనిచేయాలని రాష్ట్ర గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్ సలహా ఇచ్చారు.

ఆయిల్ ఇంజన్లు, ఎలెక్ట్రికల్ మోటార్లు పంపిణీ సందర్భంగా నర్సంపేట తాలూకా, జల్లి గ్రామంలో జరిగిన సభలో గవర్నరు సలహాదారు ప్రసంగించారు. అభివృద్ధి కార్యక్రమాలు ఒక్క నగరాలకు మాత్రమే పరిమితం కావనీ, ప్రభుత్వం గ్రామాలను కూడా అభివృద్ధి చేయాలని కోరుతున్నదనీ శ్రీ శరీన్ అన్నారు.

జల్లి సహకార వ్యవసాయ క్షేత్రం దేశానికి మార్గదర్శకంగా ఉన్నదనీ, సత్ఫలితాలు ఇవ్వకపోతే సహకార వ్యవసాయంపై గల విశ్వాసం చెడిపోతుందనీ ఆయన అన్నారు.

ప్రధాన మంత్రి బలహీన వర్గాల వారికి సహాయం చేయగోరుతున్నారని శ్రీ శరీన్ వివరించారు.

నర్సంపేట బ్లాక్ ప్రెసిడెంటు శ్రీ జి. ప్రతాపరెడ్డి విత్తనాలు, ఎరువులు సరఫరా చేయవలసిన విషయాన్ని కూడా చెప్పారు.

శ్రీ శరీన్ రు. 10 కోట్ల విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయడానికి కేటాయించినట్లుగా చెప్పారు. జిల్లాలో గత 20 రోజులుగా 120000 మంది అడవులకోసం దరఖాస్తులు పెట్టారనీ, డైరెక్టరు ఇంకా వాటికి అనుమతి ఇవ్వలేదని తెలిసిందనీ శ్రీ ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. జిల్లా కలెక్టరు శ్రీ కె. మాధవరావు అధ్యక్షత వహించారు.

శ్రీ శరీన్ కినపల్లి, మండపల్లి గ్రామాలలో మంచినీటి బావిని ప్రారంభించారు. తర్వాత కొత్తగూడెం గ్రామంలో (గూడూరు సమితి) కోయలకు దుస్తులు పంచిపెట్టారు. అక్కడ గిరిజన సహకార సంఘ గిడ్డంగిభవనానికి శంకుస్థాపన చేశారు.

గుడివాడలో బియ్యానికి ప్రజల కటకట

రైసు మిల్లులపై ప్రజలదాడి

గుడివాడ, జూన్ 20: ఆంధ్ర దేశానికే ధాన్యాగారమని చెప్పబడుతున్న గుడివాడలో బియ్యానికి కటకట ఏర్పడిన ఫలితంగా పట్టణ ప్రజలు "బియ్యం అమ్మండి లేదా లూటీ చేస్తామంటూ" రైసు మిల్లులపై దాడి జరిపేటంత వరకు పరిస్థితి విషమించింది.

యీవిషయమై ఇక్కడ విచారించగా ఇటీవల జిల్లా కలెక్టరు రైసు మిల్లర్లు లెవీ ధాన్యం ఇవ్వకుండా బియ్యం అమ్మరాదని కట్టుదిట్టం చేసినట్లు, అందుపై గుడివాడలోగల దాదాపు 40 రైసుమిల్లులవారు ఒక్కగింజ బియ్యాన్ని కూడా స్థానికులకు అమ్మకూడదని నిర్ణయం తీసికొని దానిని కట్టుదిట్టంగా గత 4 రోజులుగా అమలు జరుపుతున్నట్లు తెలియవచ్చింది.

పట్టణ ప్రజలకు బియ్యం లభ్యపడనందున నిన్న సాయంత్రం ఆగ్రహావేశులైన ప్రజలు దాదాపు 200 మంది పాత గుడివాడలో గల 2 రైసు మిల్లులపై దాడి చేయగా వారు పోలీసువారిని పిలిపించినట్లు తెలుస్తున్నది. అంతట పోలీసువారు ప్రజలను శాంతపరచి స్థానిక

ఆర్. డి. ఒ. ను కలిసికొన వలసినదిగా ఇచ్చిన సలహాపై ప్రజానీకం ఆర్. డి. ఒ. ను గతరాత్రి కలిసికొని తమకు బియ్యం అమ్మే ఏర్పాటు చేయవలసిందని అభ్యర్థించారు. ఆర్. డి. ఒ. యీ విషయమై స్థానిక మిల్లర్లతో మాట్లాడి తగు ఏర్పాటు చేయగలమని చెప్పినట్లు తెలుస్తున్నది.

ఈవిషయమై రైసు మిల్లులవారిని విచారింపగా ధాన్యం కంట్రోలు ధర రూ. 39— లు కాగా 75 కె. జి. ల ధాన్యం బస్తా రైతులనుండి ఇప్పటి మార్కెటు రేటు ప్రకారం రూ. 56— లు వరకు కొనవలసి వస్తున్నదని, ఆ రేటుకు కొని ప్రభుత్వానికి లెవీ ధాన్యం ఇస్తే నష్టపడవలసి వస్తున్నందున తాము వ్యాపారం ప్రస్తుతానికి ఆపివేశామని అంటున్నారు.

తెలుగు కవితాసంపుటి 'శేషజ్యోత్స్న' ఆవిష్కరణ

హైదరాబాద్, జూన్ 20: గుంటూరు శేషేంద్రశర్మ వ్రాసిన తెలుగు గేయాల సంపుటి 'శేష—జ్యోత్స్న'ను పార్లమెంట్ సభ్యుడు శ్రీ శంకరగిరి నిన్న ఇక్కడ జరిగిన సభలో ఆవిష్కరించారు. ఈపుస్తకం ఒకే సారి ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు, తెలుగు భాషలలో ప్రచురితమవడం ఇందులో అపూర్వ విశేషం, ఇందువకు రచయితను శ్రీ శంకరగిరి అభినందించారు

భాషా భేదాలను రూపుమాపడానికి పుస్తకాలు సినిమాలుకృషిచేయాలని ఆయన అన్నారు శ్రీ వార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీ దివాకర్ల వెంకటావధాని శ్రీ అక్బార్ హసన్ ప్రభృతులు ప్రసంగించారు.

కొట్టులపురంలో హరిజన కాంగ్రెసు కార్యాలయ

హైదరాబాద్, జూన్ 20 : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఉన్నతాధికార సంఘం సభ్యుడు శ్రీ ఎ. చక్రపాణి, రాష్ట్ర హరిజన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జి. బాలయ్య నిన్న ఇక్కడినుండి కొట్టులపురం వెళ్ళారు.

అక్కడ హరిజన కాంగ్రెసు బ్రాంచి కార్యాలయానికి శ్రీ చక్రపాణి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ జి. బాలయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ చక్రపాణి, మేడ్‌పల్లి, కారిహాన్ సింగారం గ్రామాలను కూడా సందర్శించారు. అక్కడకూడా హరిజన కాంగ్రెసు బ్రాంచిలను ప్రారంభించారు.

మీ సందేహాలకు... సమాధానాలు

శ్రీ గిరి

[హస్త సాముద్రిక శాస్త్రవేత్త]

శ్రీ యస్. యన్.యస్. ఆర్. (ఖర్గారోడ్)

ఇల్లు కొనాలనే మీ ప్రయత్నాలు 1974 తొలి మాసాల్లో ఫలిస్తాయి. ఈ విషయంలో మీరు ఆదుర్దా పడనక్కరలేదు. కష్టపడి పనిచేయటంవల్ల మీ ఆరోగ్య పరిస్థితి కొంత దెబ్బతినే ప్రమాదం ఉంది. మీ 43 నుండి 46 సంవత్సరాల మధ్యకాలంలో వూపిరితిత్తులకు సంబంధించిన జబ్బు వచ్చే అవకాశం ఉంది. ఈ సంవత్సరం అక్టోబరు నుండి మీ ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది.

శ్రీ ఇ. యస్. ఆర్. (దొమ్మేరు) :

మీరు ఎక్కువ ఉద్రేక స్వభావులు. ఇది మీ స్వభావం మీద ఎక్కువ ప్రభావం చూపి మానసికంగా కొంత అస్వస్థ పరిస్థితి కలిగిస్తుంది. దీన్ని మీరు ఎంత అదుపు చేసుకోగలిగితే అంత మంచిది. మీరు మానసిక శాస్త్రవేత్తను సంప్రదించవలసి వా సలహా. ఈ సంవత్సరం ఆగస్టు నుండి మీరు అన్ని విధాలా అభివృద్ధిలోకి వస్తారు. ఈకాలంలో గతంలో మీరు పొందని వాటిని పొందగలరు.

శ్రీమతి యన్. వి. ఆర్. (విశాఖపట్నం) :

ప్రస్తుతం కొన్ని పరిస్థితులు మీ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయి. మీ 32 వ సంవత్సరం వరకూ మీ వైవాహిక జీవితంలో కొన్ని కష్టాలు పడక తప్పదు. మీకూ, మీ జీవిత భాగస్వామికి బేధాభిప్రాయాలు వస్తాయి. అతనికంటే మీరు మానసికంగా అధికృతలో ఉంటారు. రాజీపడే సూచనలు లేవు. అయినా మీ గృహ జీవితం 1975 నుండి ఎంతో అన్యోన్య సహకార భావంతో సాగిపోతుంది.

డాక్టర్ వి. కె. ఆర్. (నర్సీపట్నం) :

మీలో పెద్ద తప్పిదమేమంటే మీరు అసంతృప్తి పడుతూ, విరామం లేకుండా పని చేస్తూ, నిరాశ పడుతూ, మీలో మీరు బాధపడుతుంటారు. మీరు మనస్సును కేంద్రీకరించి, మీలో మీకు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుకుని, మీ పనులలో ఆలస్యాన్ని తగ్గించుకుని ముందుకు నడవండి. ఇల్లు మారినందువల్ల వచ్చే ఫలితాలేమీ లేవు. పైగా యిల్లు మారటం సూచించబడటం లేదు. మీ జీవిత చివరిదశ చాలా హాయిగా గడుస్తుంది. మీ భావాలను ఆచరణలో పెట్టి శాంతియుతంగా జీవిస్తారు.

శ్రీ సి. హెచ్. ఆర్. ఆర్. (రాజమండ్రి) :

మీ 35 వ సంవత్సరం వరకు చాలా కష్టమైన కాలం గడపాలి. ఎన్నో బాధ్యతలు నిర్వహించాలి. ఈ సంవత్సరం చివరి రెండు నెలల్లో అదృష్టం మీవైపు తిరుగుతుంది. మీ ఆశలన్నీ, ఫలించటం ప్రారంభిస్తాయి. మీరు సుఖప్రదమైన జీవితం గడుపుతారు. మీరు విచారించవలసిన అవసరం లేదు.

శ్రీ యన్. హెచ్. (కొడవలూరు) :

ఈ పట్నంలో ఉద్యోగం మీకు రావచ్చు. వచ్చినా మీరు ఎక్కువ కాలం దానిలో ఉండరు. మీరు స్వతంత్ర వృత్తిద్వారా జీవనం చేయుటం తథ్యం. వ్యవసాయం మీకు బాగా లాభిస్తుంది.

శ్రీ యసి. బి. ఆర్. (వాల్తేరు) :

మీ పిల్లల గురించి చింత పడనక్కరలేదు. మీ జీవిత చివరిదశలో వారివల్ల మీరు సుఖ సంతోషాలు పొందుతారు. సంప్రదాయ విరుద్ధంగా మీ కుమారుడు చేసుకున్న వివాహం మీ అంతస్తును ఏమీ తగ్గించదు. మీ అపోహ అనవసరం.

శ్రీమతి జి. వి. డి. (విజయవాడ) :

గత ఎనిమిది మాసాలనుండి మీ గృహ పరిస్థితి బాగా ఉంది. మీ నిర్ణయాలన్నీ సరైనవి. మీరు వెనుకంజ వేసే సమస్యరాదు మీరు ఫిబ్రవరిలో ప్రారంభించిన వ్యాపారం ఎంతో అభివృద్ధి చెంది అత్యధిక లాభాలను సమకూరుస్తుంది. తొందరపాటు, ఉద్రేకం తగ్గించుకుని నిదానంగా సాగిపొండి. మీ 42వ సంవత్సరం నుండి ఆర్థికంగా స్థిరత్వం ఏర్పడుతుంది.

శ్రీ జి. యస్. యస్. (గుంటూరు) :
శ్రీ జి. యన్. యన్. (గుంటూరు) :

మీరు ఆశించిన లక్ష్యం తప్పకుండా సాధిస్తారు. 1975 జూన్ నాటికి వాటిలో అన్నీ పూర్తి అవుతాయి. ప్రస్తుతం ఉన్న యింటిని అమ్మి కొత్త ఆస్తిని సంపాదిస్తారు. ఆలస్యాలు, వ్యతిరేకత, కష్టాలు మీ కార్యక్రమాలను వెంటనంటి ఉన్నా వాటి నన్నిటినీ తేలిగ్గా అధిగమిస్తారు. మీ సహచరుల విషయంలో కొంత జాగ్రత్తగా ఉండండి. మీరు మోసపోయే అవకాశం ఉంది.

కె. ఆర్. (తాడేపల్లిగూడెం) :

మీ 32 వ సంవత్సరం వరకూ మీ జీవితంలో అభివృద్ధి జరగదు. మీ గృహస్థితి ఏమీ బాగాలేదు. మీరు ఎంతో ఆందోళనకు గురవుతారు. అనుకున్న ప్రకారం పనులేవీ జరగవు. 1974 ఆగస్టు నుండి మీకు అన్నీ అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. అప్పటినుండి అభివృద్ధి దశ క్రమంగా ప్రారంభమవుతుంది. అయితే వచ్చే నాలుగుమాసాలు కొంచెం ఇబ్బందిగా ఉంటాయి.

శ్రీ ఆర్. టి. యన్. (ఏలూరు) :

మీ 46 వ సంవత్సరం వరకు మీకు రాజకీయాల్లో అవకాశం లభించదు. ఎన్నికల్లోకి దిగకండి. మీరు అపజయం పొందుతారు. 1974 ద్వితీయార్థంలో మీరు రాజకీయ రంగంలోకి ప్రవేశిస్తారు. మీరు ఈ సంవత్సరమే ఎన్నికల్లో పాల్గొంటే అనుమానం. పైగా ఆర్థిక ఇబ్బందులకు కూడా గురవుతారు.

శ్రీ యస్. యన్. యస్. ఆర్. (ఉయ్యూరు):

1975 తొలి మాసాల్లో వివాహం జరగవచ్చు. మీ ప్రస్తుత ప్రేమ వ్యవహారం విజయవంతం కాదు. ఆమెతో వివాహం జరగదు. ఈ సంవత్సరం చివరి ఐదు మాసాలు గృహ జీవితంలో ఆందోళనకరంగా ఉంటాయి. మీ జీవిత ప్రథమ భాగంలో గృహ జీవితం సుఖదాయకంగా ఉండదు.

శ్రీ డి. వి. ఆర్. (ఏలూరు) :

మీ 60 వ సంవత్సరం వరకు మీరు వృత్తిలో కొనసాగుతారు. పదవీ విరమణ తర్వాత కూడా అదే సంస్థలో మరొక ఐదు సంవత్సరాలు పనిచేస్తారు. 1974 నుండి మీకు రెండు విధాల ఆదాయం లభిస్తుంది. మీ ఆరోగ్యం మీ వృత్తికి భంగం కలిగించదు.

శ్రీ డి. యస్. ఆర్. (గుంటూరు) :

మీ స్నేహితుని వద్దనుండి రావలసిన పూర్తి మొత్తం మీరు తిరిగి రాదు. కొంత భాగం రావచ్చు. ఈ డబ్బు మీద ఆధార పడకండి. ఆశాభంగం పొందుతారు. 1974 ఆగస్టునుండి మీ గృహస్థితి బాగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాలు మొదలైనవన్నీ అనుకున్న పథకం ప్రకారం ముందుకు సాగుతాయి.

కుమారి యు. యల్. కె. (విజయవాడ):

1975 తొలి మాసాల్లో మీ వివాహం జరుగుతుంది. వివాహం మీకు అదృష్టాన్ని తెస్తుంది. వివాహం అయిన తర్వాత మీజీవితం అన్నివిధాల అభివృద్ధిలోకి పోతుంది. 1975 జూన్‌నుండి ప్రస్తుత ఉద్యోగంలో మీరు ఉండరు. మీ భర్తను, పిల్లల్ని చూసుకునే ఉత్తమ గృహిణిగా రూపొందుతారు. సౌఖ్యవంతమైన వైవాహిక జీవితం మీకు లభిస్తుంది.

పాఠకులు తెలియచేయవలసిన వివరాలు :
పేరు..........................
పుట్టిన తేది..........................
ప్రశ్న..........................
అడ్రసు..........................

ఈ వివరాలతో పాటు తెల్లటి కాగితంపై సిరాతో తీసిన కుడి అరచేతి ముద్ర కూడా పంపాలి.

పంపవలసిన చిరునామా :
శ్రీ గిరి, హస్త సాముద్రిక శాస్త్రవేత్త
1—4—1011, గోల్కొండ క్రాస్‌రోడ్స్
హైదరాబాద్—48.

రహదార్ల అభివృద్ధికి రు 37 కోట్లు

1 వ పేజీ తరువాయి

నిర్మాణం పూర్తికాగలదని అతించారు. ప్రారంభంలో చీఫ్ ఇంజనీరు శ్రీ ఏ.ఆర్. పద్మనారాయణరావు సభికులకు స్వాగతం పలికారు. నందిగామ సమితి అధ్యక్షుడు శ్రీ ముక్కపాటి వెంకటేశ్వరరావు చీఫ్ ఇంజనీరు శ్రీ టి. అచ్యుతరామయ్య, కంచికచర్ల సమితి అధ్యక్షుడు శ్రీ చింతా వెంకటేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు. శ్రీయుతులు వసంత వాగేశ్వరరావు ఎం.ఎల్.ఎ., రేపాల బుచ్చి రామశేషయ్యశ్రేష్టి, శ్రీ అడుసుమిల్లి సూర్యనారాయణ ప్రసంగిస్తూ ఈ ప్రాంతానికి శ్రీ కె.ఎల్. రావు చేసిన సహాయం మరువరానిదన్నారు. మంత్రికి 26 గ్రామాల తరపున స్వాగతపత్రం సమర్పించారు. సభలో చుట్టుప్రక్కల గ్రామాల నుండి వచ్చిన ప్రజానీకం కూడా పాల్గొన్నారు. సభకు రోడ్ అభివృద్ధి డైరెక్టరు జనరల్ శ్రీ సిన్హా కూడా వచ్చారు. సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ ఎ. వెంకన్న వందన సమర్పణ చేశారు. ప్రారంభంలో మంత్రులు ఇప్పేవల్లి పంపింగ్ స్కీమును చూశారు.

మద్రాసులో శ్రీ సుబ్బరాయ గుప్త మృతి

మద్రాసు, జూన్ 20 : ప్రముఖ పరిశోధకుడు శ్రీ ఎ. సుబ్బరాయ గుప్త నిన్న ఉదయం కిల్పాక్ మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో మరణించారు. ఆయన బహు గ్రంథకర్త అష్టావధాని.

గూఢచారి కారిగన్ — విలియమ్సన్, ఆర్చి గుడ్విన్

'బాంగ్లాదేశ్ ఆమోదం లేకుండా యుద్ధఖైదీల విడుదల అసాధ్యం'

ఇండియా ఏకపక్షంగా వ్యవహరించజాలదని ప్రధాని పునరుద్ఘాటన: ఉపఖండంలో ప్రతిష్టంభన త్వరలో తొలగిపోగలదని ఆశాభావం

అట్టావా, జూన్ 20: పాకిస్తాన్‌తో స్నేహసంబంధాలను ఇండియా అభిలషించడం ఏదో ఆదర్శం కోసం కాకుండా, ఆచరణాత్మకమైన దృక్పథంతోనేనని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న యిక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, ఇండియా, పాకిస్తాన్‌లకు ఆర్థికాభివృద్ధి విషయంలో అనేకవిధమైన సమస్యలున్నవని, పాకిస్తాన్ తన మొండివైఖరిని విడనాడితే హెచ్చుగా ప్రయోజనం పొందగలదని అన్నారు.

కాల్పుల విరమణ ప్రకటించడం, ప్రెసిడెంట్ భుట్టోను సిమ్లాకు ఆహ్వానించడం, తర్వాత వాస్తవ పరిస్థితిని గుర్తించి యుద్ధఖైదీలందరినీ విడిపించుకోవలసిందిగా ప్రతిపాదన చేయడం ద్వారా ఇండియా, పాకిస్తాన్ పట్ల స్నేహపూర్వకమైన దృక్పథాన్ని అనుసరించిందని శ్రీమతి ఇందిరాగాంధీ వివరించారు.

యుద్ధఖైదీలను విడుదల చేసే విషయంలో ఇండియా ఏకపక్షంగా ఎట్టి చర్య గైకొనజాలదు. ఎందుకంటే ఇండియా— బాంగ్లాదేశ్‌ల సమిష్టి సైనికాధ్యక్షమండలికి ఖైదీలు లొంగిపోయారు. బాంగ్లాదేశ్ అనుమతి లేకుండా ఈ విషయంలో ఎట్టి నిర్ణయం గైకొనడం సాధ్యం కాదు- అని ప్రధాని స్పష్టం చేశారు.

బాంగ్లాదేశ్‌తో గల విబేధాలను పాకిస్తాన్ స్వయంగా ఇతరుల ప్రమేయం లేకుండా పరిష్కరించుకోవాలి. ఎందుకంటే మూడవ దేశం జోక్యం చేసుకోవడం మంచిదికాదు అని ప్రధాని అన్నారు.

చైనాతో సంబంధాల అభివృద్ధికి కృషి

ఇండియా, చైనాల మధ్య సంబంధాల అభివృద్ధికి సంబంధించి యిటీవల కొత్తగా పురోగతి ఏమీ లేదని ప్రధాని అన్నారు.

చైనాతో సంఘర్షణకు దిగడంలో అర్థం లేదు. నిజానికి ప్రయోజనాలకు సంబంధించి చైనాతో మనకు ఏవిధమైన సంఘర్షణ లేదు. చైనా పట్ల ఇండియా ఎల్లప్పుడు ఒకేరకమైన విధానాన్ని అవలంబిస్తున్నది. 1962లో ఇండియాపై చైనా దాడిచేసినప్పటికీ, మన వైఖరిలో ఎట్టి మార్పులేదు అని ప్రధాని అన్నారు.

అంతేకాకుండా చైనాను మనం ఎప్పుడూ సమర్థిస్తూ వున్నాము. ఐక్యరాజ్య సమితిలో చైనా ప్రవేశాన్ని ఇండియా గట్టిగా సమర్థించింది అని శ్రీమతి ఇందిరా గాంధీ వివరించారు.

భారత ఉపఖండంలో నెలకొన్న ప్రతిష్టంభనను తొలగించడానికి ఏదో ఒక మార్గం త్వరలోనే కనుగొనడం జరుగగలదని ఇండియా చిత్తశుద్ధితో విశ్వసిస్తున్నదని ప్రధాని పునరుద్ఘాటించారు.

ఆసియాలోని అన్ని దేశాలు సమిష్టిగా వ్యవహరించి తమ ఉమ్మడి సమస్యలను సన్నిహిత్యంగా, సామరస్య దృష్టితో పరిష్కరించుకొంటే ప్రపంచ సమస్యలు చాలావరకు సమసిపోగలవని ప్రధాని ఉద్ఘాటించారు.

కామన్‌వెల్త్ మహాసభలో తాను పాల్గొనే విషయమై పత్రికలవారు అడిగిన ప్రశ్నలకు ప్రధాని సమాధానమిస్తూ, మహాసభకు హాజరు కావాలని తాను అభిలషించినప్పటికీ, ఆగస్టు నెలలో తమ పార్లమెంటు సమావేశాలు జరుగనున్న దృష్ట్యా సాధ్యం కాదని చెప్పారు.

యాటంబాంబును ఇండియా ఎందుకు తయారు చేయడం లేదని ప్రశ్నించగా, శాంతియుత ప్రయోజనాలకే అణుశక్తిని వినియోగించాలన్న తన విధానానికి ఇండియా కట్టుబడి వున్నదని ప్రధాని జవాబిచ్చారు.

కెనడా నాయకులతో తాము జరిపిన చర్చల విషయమై ప్రధాని ప్రస్తావించి, పరస్పర ప్రయోజనదాయకమైన అంశాలపై తాము చర్చించామని, తమ పర్యటన వల్ల రెండు దేశాల మధ్య స్నేహ, వాణిజ్య సంబంధాలు మరింతగా పటిష్టం కాగలవని ఆశిస్తున్నామని అన్నారు.

ప్రపంచ దేశాలను రెండు ప్రత్యర్థి వర్గాలకు చెందిన గ్రూపులుగా చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలు తగ్గినప్పటికీ చిన్న దేశాలపై యింకా అగ్రరాజ్యాల పెత్తనం తగ్గలేదని ప్రధాని అన్నారు.

"అగ్రరాజ్యాలు యిటీవల సాగిస్తున్న ప్రయత్నాలు తిరిగి రెండు కూటమిల ఆవిర్భావానికి దారితీయబోవని మనం ఆశించాలి" అని కూడా శ్రీమతి ఇందిరాగాంధీ పేర్కొన్నారు.

కెనడా ప్రధాన మంత్రి పియర్ ఎలియట్ ట్రూడో గౌరవార్థం తాము ఏర్పాటు చేసిన విందులో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రసంగిస్తూ వివిధ దేశాల మధ్య అసమానతలు తీవ్రంగా వున్నందున ఆసియాలోని లక్షలాది ప్రజల భవిష్యత్తు దెబ్బతింటున్నదని అన్నారు.

ఆర్థిక సహాయం విషయమై ప్రధాని ప్రస్తావించి ఆర్థిక సహాయం పొందే విధానాన్ని ఇండియా మార్చుకొన్నదని, ఇప్పుడు ప్రత్యామ్నాయంగా వాణిజ్యాన్ని పెంపొందిస్తున్నదని అన్నారు.

నిక్సన్- బ్రెజ్నెవ్ సంప్రతింపులు

1 వ పేజీ తరువాయి

ఉన్నట్లు అమెరికా అధ్యక్షుడు నిక్సన్, రష్యన్ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ అన్నారు. 'టాస్' వార్తాసంస్థ నేడు ఈవిషయం వెల్లడించింది.

గత సంవత్సర కాలంలో అమెరికా, రష్యల మధ్య సంబంధాలు అభివృద్ధి చెందినతీరుపట్ల ప్రెసిడెంట్ నిక్సన్ హర్షం వెల్లడించారు.

తాను ప్రస్తుతం బ్రెజ్నెవ్‌తో జరుపుతున్న చర్చలు, గత సంవత్సరంలో మాస్కోలో జరిపిన చర్చల వలెనే ఫలప్రదం కాగలవన్న ఆశాభావాన్ని ప్రెసిడెంట్ నిక్సన్ వెల్లడించారు.

"అన్నిటి కంటె ముఖ్యమైన విషయం మేము ఒకరి నొకరు అర్థం చేసుకున్నాము" అని ఆయన అన్నారు.

వియత్నాంలో యుద్ధం ముగింపుపట్ల ప్రెసిడెంట్ నిక్సన్ పూర్తి సంతృప్తి వెల్లడించారు. వియత్నాంలో యుద్ధంముగింపు ఫలితంగా ఈ సంవత్సరం అమెరికా, రష్యల నాయకుల చర్చలకు మరింత అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని ప్రెసిడెంట్ నిక్సన్ అన్నారు.

జె. బి. ముత్యాలరావుకు సన్మానం

హైదరాబాద్, జూన్ 20: నిజామాబాద్ కాయుకారిగా నియుక్తులైన శ్రీ జె. బి. ముత్యాలరావుకు రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ ఎం. ఆర్. శ్యామారావు హోటల్ ద్వారకలో విందు చేశారు. ఈ సందర్భంగా శ్రీ వి. బి. రాజు, డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

గ్రహబలం

22-6-73 శుక్రవారం

శ్రీ ప్రమాదీచ జ్యేష్ఠబహుళ షష్ఠి ఉదయం 8—20కు, అభిజిత్ 10—30కు, ఈరోజు ఉదయం 8—20 తరువాత వర్జ్య, దుర్ముహూర్తములను నవశింటి ప్రయాణములు, నూతన వృత్తిస్వీకరణము, నూతన వస్త్రాభరణ ధారణము, అద్దె ఇండ్లు మారుట చేయవచ్చును.

మేషం: అనుకూలమయినరోజు. వృత్తి ఉద్యోగాలు యోగదాయకంగా వుంటాయి. శుభకార్యాలలో పాల్గొంటారు. మీరు తలచిన పనులు నిరాటంకంగా కొనసాగుతాయి.

వృషభం: ఆధ్యాత్మిక వైజ్ఞానిక రంగాలలో మీకృషి రాణిస్తుంది. శుభవార్తలు వింటారు. వృత్తి ఉద్యోగాలలో ప్రోత్సాహం వుంటుంది. ఆశలూ, ఆశయాలూ నెరవేరుతాయి.

మిథునం: త్రిప్పట — శ్రమగల కార్యక్రమాలు అధికంగా వుంటాయి. కళత్రారోగ్యం బాగుండదు. వృత్తి ఉద్యోగ రంగాలలో అధిక శ్రమకు- గురవుతారు. శుభకార్యాలకై ప్రయాణాలుండవచ్చు. పునర్వసువారికి ఓర్పు అవసరం.

కర్కాటకం: కళత్రారోగ్యం బాగుండదు. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. అయితే ప్రత్యర్థుల పోటీ తప్పదు. ప్రయాణ సూచనలు అకాలంలో ఆహార విహారాలు సంభవం.

సింహం: ముఖ్య కార్యాలు ఈరోజు పూర్తి చేయటం మంచిది. వృత్తి ఉద్యోగాలు శ్రమానంతరం ఫలిస్తాయి. కుటుంబ సౌఖ్యం, సంఘంలో పలుకుబడి వుంటాయి.

కన్య: అనుకూలమయిన రోజు. వృత్తి ఉద్యోగాలు యోగదాయకంగా వుంటాయి. ప్రయత్నాలు శీఘ్రంగా నెరవేరుతాయి. ముఖ్య కార్యాలు ఈరోజు పూర్తిచేయండి.

తుల: స్థిరాస్తి విషయాలకు చెందిన వ్యవహారాలుండవచ్చు. బంధు మిత్రులతో స్పర్థలకు అవకాశంవుంది. సుఖ—శాంతులు తక్కువ. విశాఖవారికి ఓర్పు అవసరం.

వృశ్చికం: అనుకూలమయిన రోజు. వృత్తి ఉద్యోగాలు యోగదాయకంగా వుంటాయి. శ్రమాధిక్యతవున్నా మీకార్యక్రమాలు విజయవంతంగా ఒకదారికి వస్తాయి. స్నేహితుల సహకారం లభిస్తుంది.

ధనుస్సు: మంచి మాటలతో మీకార్యాలు సాధించవచ్చు. కుటుంబంలో సమస్యలున్నా సౌఖ్యం వుంటుంది. వృత్తి వ్యాపారాలలో తగిన ప్రోత్సాహం లభిస్తుంది.

మకరం: శ్రమ అధికమయినా దైవబలం వల్ల కొన్ని కార్యాలు నెరవేరుస్తారు. వృత్తి ఉద్యోగ రంగాలలో ప్రయాసపూర్వక, కొంత ప్రోత్సాహంవుంటుంది. ప్రయాణావసరాలుంటాయి.

కుంభం: త్రిప్పట — శ్రమగల కార్యాలు కుటుంబ సమస్యలు అధికంగా వుంటాయి. వృత్తి ఉద్యోగాలు ప్రయాణాలకు లోను చేస్తాయి. శుభసంబంధమయిన ప్రయాణాలుండవచ్చు. పూర్వాభాద్రవారికి ఓర్పు అవసరం.

మీనం: ప్రయాణ తొందరలుంటాయి. శ్రమానంతరం వృత్తి ఉద్యోగాలలో ఫలితం వుంటుంది. ముఖ్య కార్యాలు క్రమంగా అనుకూలిస్తాయి.

కేంద్ర మంత్రి శ్రీ కె. రఘురామయ్య ఈనెల 19 వ వెంగళాయపాలెంలో పాఠశాల భవనాన్ని ప్రారంభించిన దృశ్యం

ఆంధ్ర సమస్యను నాయకులకు వదలి అభివృద్ధి కార్యక్రమాల అమలుకు తోడ్పడండి

పెదకూరపాడు, మేడికొండూరు సభలలో మంత్రి శ్రీ రఘురామయ్య విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి)

పెదకూరపాడు, జూన్ 20: ఆంధ్ర రాష్ట్ర సమస్య నాయకులను వదిలిపెట్టి అభివృద్ధి కార్యక్రమాలను అమలు జరపటంలో ప్రభుత్వానికి తోడ్పడవలసిందిగా కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖా మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేటి మధ్యాహ్నం జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో హితవుపలికారు.

శ్రీ రఘురామయ్య కేబినెట్ మంత్రిగా నియమితులై తొలిసారిగా పెదకూరపాడు గ్రామాన్ని సందర్శించినప్పుడు గ్రామంలోని మొత్తం 10 వేలమంది జనాభా మేళతాళాలతో బాణ సంచాలతో 100 ఎడ్ల బండ్లతో గ్రామం గ్రామం వదలి వచ్చినట్లు బ్రహ్మాండమైన వూరేగింపు జరిపి స్వాగతం పలికారు.

ఆంధ్రులు తమ కాలాన్ని ఎక్కువ భాగం తగాదాలకే వినియోగిస్తున్నారని, అభివృద్ధి కార్యక్రమాల వైపు అంతగా ఆసక్తి చూపించటంలేదని ఆయన అభిప్రాయపడ్డారు.

ఆంధ్రులకు అన్యాయం జరిగితే న్యాయం జరిగేవరకూ పోరాడవలసిందే. ఈ విషయమై నాయకులు చూసుకుంటారు. ప్రజలు ఈ సమస్యల గూర్చి తమ కాలాన్ని వృధా చేయకుండా ప్రభుత్వం అమలు జరుపుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు చేయూత నివ్వాలని కోరారు.

పెదకూరపాడు గ్రామానికి గల సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి హామీ యిచ్చారు.

గుంటూరు జిల్లాకు 4 కోట్ల రూపాయలతో కలెక్టర్ గారు ఒక స్కీము తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపినట్లు మంత్రి వెల్లడించారు. 1969 నుండి ఆంధ్ర ప్రదేశ్‌లో అతివృష్టి, అనావృష్టి ఏర్పడినందువల్ల ఆర్థికంగా దెబ్బతిన్నామని ఆయన అన్నారు. మన కాలమంతా పరస్పర దూషణ నివాదాలతో గడిచి పోతున్నది. మన హక్కులను రక్షించే బాధ్యతలను నాయకులు స్వీకరించారు. ప్రధాని సత్తాన్ని అనుమానించే మన ప్రజలు కోటాను కోట్ల రూపాయల గ్రాంట్లు వినియోగ పడేట్లు చూడుకోవాలని ఆయన అన్నారు. పాకిస్తాన్ భారతదేశంతో ఇరాన్ అమెరికా సేనల సహాయంతో దాడి చేయడానికి ప్రయత్నిస్తున్నది. ఒకవైపు అనావృష్టి, మరోవైపు ధరల పెరుగుదల ఈ సమస్యలను అధిగమించాలంటే ఐక్యత ఎంతో అవసరం. మాజీ మంత్రి పార్లమెంట్ సభ్యుడు శ్రీ పాములపాటి అంకినీడు ప్రసాదరావు మాజీ మంత్రిణి శ్రీమతి భవనం జయప్రద, శాసనసభ్యులు శ్రీమతి విజయ రామానుజం, గద్దె వెంకటరత్తయ్య, శ్రీ జి. సీతారామాంజనేయశర్మ, తాలూకా సమితిఅధ్యక్షుడు శ్రీ మాతాలపాటి హనుమంతరావు, రాజుపాలెం సమితి అధ్యక్షుడు శ్రీ ఎర్రెడ్ల నాగిరెడ్డి, శ్రీ బాచిన సుబ్బారావు శ్రీ దరువూరి సీతయ్య, శ్రీ భవనం వెంకటరామిరెడ్డి శ్రీ బండ్లమూడి సుబ్బయ్య ప్రభృతులు సభలో పాల్గొన్నారు. మంత్రి నాగమల్లేశ్వరస్వామి దేవాలయం సందర్శించారు.

పెదకూరపాడు సర్పంచ్ శ్రీ ఉన్నవ సీతారామయ్య స్వాగత పత్రం సమర్పించారు.

ఉదయం శ్రీ రఘురామయ్య మేడికొండూరు గ్రామాన్ని సందర్శించగా అక్కడి ప్రజలు బ్రహ్మాండమైన స్వాగతం చెప్పారు. వూరేగింపు జరిగింది. సన్మాన పత్రం సమర్పించారు, సర్పంచ్ శ్రీ పాములపాటి వెంకయ్య పూలమాల వేశారు. సభకు శ్రీ పి. ఏ. ప్రసాదరావు అధ్యక్షత వహించారు. శ్రీ రఘురామయ్య మాట్లాడుతూ ఆంధ్రులు కూడా భారతీయుల్లో ఒక భాగమేనని మర్చిపోకూడదని, సమైక్య వాదులు, ప్రత్యేక వాదులు పరస్పరం చర్చించుకుని అందరికీ అనుకూలమైన పరిష్కారానికి రావాలని కోరారు. ఇప్పటికే వెనుకబడిన ఆంధ్ర జిల్లాలను అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కృష్ణా, గుంటూరు జిల్లాల కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ థామస్, మొదలైన వారు ఆయన వెంట ఉన్నారు.

కొమెరపూడి గ్రామాన్ని కూడా మంత్రి సందర్శించారు.

మధ్యప్రదేశ్ మంత్రివర్గ విస్తరణ

శ్రీ దూబే పదవీ స్వీకారం

భోపాల్, జూన్ 20: మధ్యప్రదేశ్ మంత్రివర్గ సభ్యుడుగా శ్రీ మధురప్రసాద్ దూబే నేడు ప్రమాణ స్వీకారం చేశారు. రేపు అత్యవసర మంత్రివర్గ సమావేశం జరుగనున్నదనగా పి. సి. సి. మాజీ అధ్యక్షుడయిన శ్రీ దూబెను నూతన మంత్రిగా చేర్చుకుని ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథి ఆశ్చర్యం కలిగించారు.

పచ్‌మరి వేసవి విశ్రాంతి గృహంనుండి ఉదయం వచ్చిన గవర్నర్ శ్రీ సత్యనారాయణసిన్హా సాయంత్రం నాలుగు గంటలకు నూతన మంత్రిచేత ప్రమాణ స్వీకారం చేయించారు.

పాండే స్థానంలో నూతన ముఖ్యమంత్రి ఎన్నిక

24 సమావేశంలోనే జరిగే అవకాశం

న్యూఢిల్లీ, జూన్ 20: బీహార్ ముఖ్యమంత్రి శ్రీ పాండే పట్ల విశ్వాస ప్రకటన నిమిత్తం 24న తేదీన కాంగ్రెసు శాసనసభా సమావేశం జరుగనున్నది. అదే రోజున అవసరమయితే నూతన పార్టీ నాయకుని ఎన్నిక కూడా జరుగవచ్చునని తెలుస్తున్నది. అయితే నాయకుని పట్ల విశ్వాస ప్రకటన, నూతన నాయకుని ఎన్నిక వేరువేరు అంశాలు కాబట్టి తిరిగి పార్టీ నాయకుని ఎన్నిక నిమిత్తం పార్టీ నిబంధనావళి ప్రకారం 10 రోజుల నోటీసు అవసరమని కొందరు సాగిస్తున్న ప్రచారానికి ఎ.ఐ.సి.సి. వర్గాలు ప్రాధాన్యం యివ్వడం లేదు.

శాసనసభా పార్టీ సమావేశాన్ని ఎ.ఐ.సి.సి. ఏర్పాటు చేస్తున్నందున బీహార్ శాసనసభా పార్టీ నిబంధనలు యిక్కడ వర్తించబోవని హైకమాండు ప్రతినిధిగా బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థశంకరరే బీహార్ పార్టీ సభ్యుల సమావేశానికి హాజరవుతారు. సమావేశంలో పార్టీ నాయకుని విషయం కూడా పరిష్కరించవచ్చునని, అసమ్మతి వర్గం నాయకులలో ఒకరు స్పష్టం చేశారు.

పార్టీ నాయకుని మార్చాలని రంగంలోకి దిగిన నాయకులు డబ్బును నీళ్ళలాగా ఖర్చు పెడుతున్నారని ముఖ్యమంత్రి శ్రీ పాండే చేసిన ఆరోపణ పట్ల బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ప్రసాద్‌సింగ్, కాంగ్రెసు పార్టీ చీఫ్‌విప్ శ్రీ భగ్వతప్రసాద్‌యాదవ్ విచారం వెలిబుచ్చారు. ఈ వ్యవహారంలో డబ్బును నీళ్ళలాగా ఎవరు ఖర్చుపెడుతున్నది అందరికీ తెలుసునని వారు అన్నారు.

అసమ్మతి వర్గం నాయకుల బెదరింపులు

శ్రీ పాండే విమర్శ

పాట్నా, జూన్ 20: 24 వ తేదీన కాంగ్రెస్ శాసనసభ్యుల సమావేశంలో తన నాయకత్వంపట్ల విశ్వాసాన్ని ప్రకటిస్తూ తీర్మానాన్ని బలపరిచేందుకు సంసిద్ధంగా వున్న అసమ్మతి వర్గ నాయకులు శాసనసభ్యులను తమ గుప్పెట్లో పెట్టుకోవడానికి అన్యాయరీతిలో బెదిరింపు చర్యలకు దిగుతున్నారని బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కేదార్‌పాండే ఆరోపించారు. అసమ్మతి వర్గీయులనుండి రక్షణ అవసరమయిన శాసనసభ్యులకు పోలీసులనుండి రక్షణ కల్పించడానికి తాను సిద్ధంగానున్నట్లు శ్రీ పాండే తెలియజేశారు.

మంత్రివర్గంలో సభ్యులుగా ఉండికూడా కొందరు మంత్రులు తన నాయకత్వాన్ని వ్యతిరేకించడం విచారకరమని పార్టీనాయకులకు విరుద్ధంగా వ్యవహరించే అట్టి మంత్రులపై క్రమశిక్షణ చర్యలను తీసుకోవడం అవసరమని సూచించారు.

బీహార్ యువజన కాంగ్రెస్ నుండి పాండే తొలగింపు

పాట్నా, జూన్ 20: కాంగ్రెసు పార్టీలో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి కేదార్‌పాండే బీహార్ యువజన కాంగ్రెసు సంఘం అధ్యక్ష పదవి నుండి తొలగించబడ్డారు. యువజన కాంగ్రెస్ కార్యనిర్వాహకం శ్రీ పాండే [illegible] నుండి వ్యతిరేక కార్యాలు తాము ఈ నిర్ణయానికి వచ్చినట్లు బీహార్ యువజన కాంగ్రెస్ కార్యదర్శి [illegible] తెలియజేశారు.

కలకత్తా, జూన్ 20: కలకత్తా మధ్య ప్రాంతంలో విన్న రిక్షా కార్మికులు దుర్భర చర్యలకు దిగిన ఫలితంగా పోలీసులు బాష్ప వాయువు ప్రయోగం చేశారు.

నంబియార్ ప్రభృతులపై కేసు కొట్టివేత

హైదరాబాద్, జూన్ 20: రాష్ట్ర పోలీసు మాజీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. కె. నంబియార్‌పైన, డి. ఐ. జి. శ్రీ డి. ఆర్. మల్హోత్రా ఇతరులపైన వారి ప్రవర్తన సరిగా లేదని స్మాలెన్ టాకీస్ వ్యవహారంలో కుట్ర జరిపారని వచ్చిన ఆరోపణలను కొట్టివేస్తూ స్పెషల్ జడ్జి శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డి నిన్న తీర్పు చెప్పారు.

ఈ అధికారులపై చేసిన ఆరోపణలను, ప్రాసిక్యూషన్ రుజువు చేయలేకపోయిందని ఆ కారణంగా వారిని విడుదలచేస్తున్నట్లు జడ్జి తమ తీర్పులో పేర్కొన్నారు.

ప్రాసిక్యూషన్ సాక్ష్యం నమ్మదగినదికాదని, అది అంతా కృత్రిమంగా వున్నట్లు స్పష్టంగా కన్పిస్తున్నదనికూడా న్యాయమూర్తి పేర్కొన్నారు.

డి. ఐ. జి. మల్హోత్రా గురించి న్యాయమూర్తి ప్రస్తావించి శ్రీ మల్హోత్రా గారిని ప్రధానంగా వ్యవహరించినప్పటికీ ఈ కేసులో ఆయనను నిందితుని చేయుటలో దురుద్దేశ్య కరమని అన్నారు.

ఈ తీర్పుతో శ్రీ నంబియార్‌పై సిఫ్టు దాఖలు కేసులలో మూడింటిని కొట్టివేసినట్లయింది.

ఢిల్లీ-మద్రాసు జి.టి. ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం

హైదరాబాద్, జూన్ 20: న్యూఢిల్లీ—మద్రాసు గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ రైలు (నెం. 16) ఇంజను, రెండు భోగీలు నిన్న రాత్రి గం. 10—50 లకు వరంగల్లు స్టేషన్ వద్ద పట్టాలు తప్పాయి.

అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు తగలలేదు. ఈ ప్రమాదం ఫలితంగా ఆ మార్గంలో రైళ్ళ నడకకు అంతరాయం కలిగింది. రైల్వే సీనియర్ అధికారులు ప్రమాదస్థలానికి బయలుదేరివెళ్ళారు. ప్రమాద కారణాలు గురించి దర్యాప్తు జరుగుతున్నది.

శ్రీ రాజ్‌బహదూర్‌కు కొద్దిలో తప్పిన గండం

వరంగల్లు, జూన్ 20: [illegible] కేంద్ర మంత్రి శ్రీ రాజ్ బహదూర్ ప్రయాణిస్తున్నారు.

ప్రస్తుతం వరంగల్లు పర్యటనలో [illegible] శ్రీ టి. [illegible] శ్రీ రాజ్ బహదూర్‌ను [illegible].

ఈ రైలులోనే శ్రీ రాజ్‌బహదూర్ [illegible] వారు వున్నారు.

[illegible], జూన్ 20: [illegible] స్థానం నేడు ప్రకటించింది.

ఆంధ్రప్రాంతంలో అనుబంధ కళాశాలల అధ్యాపకుల నిరవధిక సమ్మె ప్రారంభం

వేతనాల చెల్లింపుసమస్యపై ఆందోళన: ప్రభుత్వ వైఖరిపట్ల పలువురి విమర్శ

విజయవాడ, జూన్ 20: ఆంధ్ర ప్రాంతంలోని అనుబంధ కళాశాలల అధ్యాపకులు ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల అనుబంధ కళాశాలల అధ్యాపక సంఘం పిలుపునందుకొని వేతనాల చెల్లింపు, తదితర సమస్యల పరిష్కారాన్ని కోరుతూ నేటినుంచి నిరవధిక సమ్మెను ప్రారంభించారు.

నేటి సాయంత్రం ఇక్కడి అనుబంధ కళాశాలల సంఘ కార్యాలయానికి అందిన వార్తల ప్రకారం మొత్తం 37 కళాశాలల అధ్యాపకులు సమ్మెలో పాల్గొన్నట్లు సంఘ కార్యదర్శి శ్రీ యార్లగడ్డ రాజగోపాలరావు ఒక ప్రకటనలో తెలిపారు.

విజయవాడ, గుంటూరు, తెనాలి, గుడివాడ, నందిగామ, జగ్గయ్యపేట, ఒంగోలు, చీరాల, కావలి నెల్లూరు, విజయనగరం, విశాఖపట్టణం, నరసాపూర్, అనకాపల్లి, హిందూపురం, ఆదోని, వెంకటగిరి, అనంతపురం, ఏలూరు, రాజమండ్రి, పెద్దాపురం, రామచంద్రాపురం మున్నగు ప్రాంతాలలో మొత్తం 37 కళాశాలల అధ్యాపకుల సమ్మె ఫలితంగా నేడు మూత పడ్డాయని ఆయన అన్నారు.

నెల్లూరులో

నెల్లూరు, జూన్ 20: తమ సంఘం పిలుపు నందుకొని ఇక్కడి వి. ఆర్. కళాశాల, కావలిలోని జవహర్ భారతి కళాశాలలకు చెందిన 350 మంది అధ్యాపకులు నేటినుంచి నిరవధిక సమ్మెను ప్రారంభించారు.

ఈ సమ్మె ఫలితంగా నేడు వి. ఆర్. కళాశాలలో జరుగవలసిన ఇంటర్మీడియట్ సైన్స్ ప్రాక్టికల్ పరీక్షలు జరగలేదు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాల సంఘం ప్రాంతీయ కార్యదర్శి శ్రీ వెంకటరెడ్డి ఒక ప్రకటన చేస్తూ ప్రభుత్వ వైఖరి మూలంగా అధ్యాపకులు వేరే మార్గాంతరం లేక సమ్మె ప్రారంభించారని, సమ్మె సందర్భంలో ప్రభుత్వం కఠినచర్య హెచ్చరింపును ప్రకటించడం ప్రజలను సమ్మెవైపు గమనించాలని అన్నారు.

గుడివాడ కాలేజీ సిబ్బంది సమ్మె

గుడివాడ, జూన్ 20: ఆంధ్రప్రాంతంలోని అనుబంధ కళాశాలల ఉపాధ్యాయుల సంఘం ఆదేశంమేరకు గుడివాడలో ఎ. ఎన్. ఆర్. కాలేజీ సిబ్బంది నేడు సమ్మె ప్రారంభించారు. సమ్మె విజయవంతమైనట్లు ఉపాధ్యాయుల ప్రతినిధి తెలియజేశారు. (మమ్మ)

శ్రీ వి. బి. రాజు సూచన

(1వ పేజీ తరువాయి)

ప్రస్తుత సమస్య 'విశ్వాస' నికి సంబంధించింది.

అయినప్పటికీ యిటీవల జరిగిన ఆంధ్రోద్యమాన్ని రాష్ట్ర నాయకత్వ హేతువుగాను జాగ్రత్తగా పరిశీలించి ప్రస్తుత సంక్షోభానికి పరిష్కారాన్ని కనుగొనవలసిన బాధ్యత కాంగ్రెస్‌పై వుంది.

బ్యాంకులసిబ్బంది ప్రదర్శన

హైదరాబాద్, జూన్ 20: స్టేట్ బ్యాంకు, ఓవర్సీస్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది తప్ప, మిగిలిన అన్ని బ్యాంకుల ఉద్యోగులు ఆహారధాన్యాలు, ఇతర అత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్నందుకు నిరసన తెలుపుతూ నేడు రెండు గంటలపాటు ప్రదర్శనలు జరిపారు.

అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల అసోసియేషన్ పిలుపు మేరకు జరిగిన ఈ ప్రదర్శనకు డాక్టర్ రాజబహదూర్ గౌర్ నాయకత్వం వహించారు. మొదట స్టేట్ బ్యాంకు ఎదుట ప్రదర్శన జరిగింది. అక్కడ డాక్టర్ గౌర్ ప్రసంగించారు. అటు తర్వాత ఉద్యోగులు బరోడా బ్యాంకు, ఓవర్సీస్ బ్యాంకులవద్ద ప్రదర్శనలు జరిపారు.

'సంకుచిత తత్వాన్ని విడనాడి విశాల దృక్పథం అలవర్చుకోవాలి'

దేశ ప్రగతికి ఇది చాలా అవసరమని గుంటూరు జిల్లా పర్యటనలో శ్రీ రఘురామయ్య ఉద్బోధ

(ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి)

అనంతవరప్పాడు, జూన్ 20: పొగాకు ఉత్పత్తిదారులకు వ్యాపారస్థులకు సహాయపడే పొగాకు బోర్డు ఏర్పాటు విషయమై కేంద్రం ఆగస్టు నెలలో పార్లమెంటులో ఒక బిల్లును తీసుకురావడానికి యోచిస్తున్నదని కనీసం వచ్చే పంట కాలానికైనా బోర్డును నెలకొల్పాలని అత్యుత ఏండుతున్నదని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య గుంటూరుకు సుమారు 10 మైళ్ళ దూరానగల అనంతవరప్పాడు గ్రామంలో నిన్న రాత్రి జరిగిన బహిరంగ సభలో వెల్లడించారు. కోటిరూపాయల వ్యయంతో నిర్మితమైన గుంటూరు బైపాస్‌రోడ్డు దాదాపు పూర్తికావచ్చిన దన్నారు. నాగార్జునసాగర్ డామ్ కృష్ణాతీరాన గుంటూరు కాల్వ తదితర ప్రాజెక్టుల విషయంలో తాముసహించినప్పటికీ తను ఆయన వివరించారు. ఇంతకాలం రాష్ట్ర ప్రభుత్వ సహకారం లేనందువల్ల తాను ఆశించినంతమేరకు ప్రజలకు సేవ చేయలేక పోయానని ఆయన ఆవేశంతో అన్నారు.

'గుంటూరు జిల్లా ప్రజలకు శ్రీ రఘురామయ్య ఏమి చేశారు? అని ఒక యువకుడు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి శ్రీ రఘురామయ్య పైవిధంగా అన్నారు.

లక్షరూపాయల వ్యయంతో నిర్మించిన శ్రీ యర్రగుంట్ల తిరుపతయ్య ప్రాథమిక పాఠశాల భవనానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ రఘురామయ్య క్యాబినెట్ మంత్రిగా కేంద్రంలో నియమితులై తొలిసారిగా గుంటూరు జిల్లాలో పర్యటించిన సందర్భంలో అనంతవరప్పాడు ప్రజలు మేళతాళాలతో 50 జతల ఎడ్లతో ట్రాక్టరులతో బ్రహ్మాండమైన స్వాగత మిచ్చారు. శ్రీ రఘురామయ్యను ఘనంగా వూరేగించారు. తాను ఎప్పుడూ ఒక ప్రాంతపైనే పనుమన్నారని గౌరవ ప్రదమైన పరిష్కారం కుదిరి ఆంధ్రులకు అన్యాయం జరగకుండా వుండాలనే తాను కోరుకుంటున్నానని శ్రీ రఘురామయ్య అన్నారు.

సభకు గుంటూరు మున్సిపల్ చైర్మన్ శ్రీ కోలహనుమయ్య అధ్యక్షత వహించారు. నల్లపాడు సమితి అధ్యక్షులు శ్రీ నల్లపనేని కోటేశ్వరరావు, డాక్టర్ చిగురుపాటి వాసుదేవరావు, జి. వి. రత్నయ్య (ఎం. ఎల్. సి) ప్రసంగించారు. శ్రీ యర్రగుంట్ల వీరభద్రరావు స్వాగతపత్రం సమర్పించి గ్రామానికి సిమెంటు రోడ్డు కావాలన్నారు. యర్రగుంట్ల నరసింహారావు నిర్మాణ సదుపాయ ఈ పాఠశాల భవనానికి తన తండ్రిగారు రు. 50,000 ల విలువగల ఎకరం భూమి, వసతు దానంచేశారని, మిగిలినది సమితి ప్రజలు యిచ్చారని తెలిపారు. సర్పంచ్ శ్రీ కోయ సాంబయ్య కూడా పాల్గొన్నారు.

అంతకు ముందు గుంటూరుకు ఆరు మైళ్ళ దూరానగల వేజెండ్ల గ్రామంలో కనగల్లు వెంకట సుబ్బయ్య నిర్మించిన స్కూలు భవనాన్ని మంత్రి ప్రారంభించారు. రు. 28000 వ్యయంతో ఈ పాఠశాల భవనాన్ని నిర్మించారు. శ్రీ గోగినేని వెంకటప్పయ్య సర్పంచి స్వాగతపత్రం సమర్పించారు. శ్రీ చేబ్రోలు హనుమయ్య మాట్లాడుతూ నల్లపాడు త్వరలో మరోపట్నం కాబోతున్నదని అన్నారు.

శ్రీ రఘురామయ్య ప్రసంగిస్తూ నాగార్జునసాగర్ ఆయకట్టు సమస్యల పరిశీలనకు జూలై 7 8 తేదీలలో గవర్నరు సలహాదారు శ్రీ ఆరీస్ రానున్నారని తెలిపారు నల్లపాడు సమితి ఉపాధ్యక్షుడు శ్రీ గోపిరెడ్డి తాడికొండ సమితి అధ్యక్షులు శ్రీ పాదిలి అప్పారావు ప్రత్తిపాడు సమితి అధ్యక్షులు శ్రీ కల్లూరి నాగేశ్వరరావు ఈసభలో పాల్గొన్నారు.

బలాబలాల పరీక్షకై మధ్యంతర ఎన్నికలు

ప్రధాని ఇందిరాగాంధీకి శ్రీ నిజలింగప్ప సూచన: దేశ దుస్థితికి కాంగ్రెసు విధానాలే కారణమని విమర్శ

బెంగుళూరు, జూన్ 20: దేశంలో ఆహార పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం మరింత అధ్వాన్నంగా తయారు చేసినదని పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ ఎస్. నిజలింగప్ప నేడిక్కడ ఆరోపించారు.

పత్రికా గోష్ఠిలో శ్రీ నిజలింగప్ప మాట్లాడుతూ, విదేశాలనుంచి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవడానికి ఇప్పుడు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రస్తుత కొరతను అధిగమించడానికి దేశానికి అవసరమైన ఆహార ధాన్యాల విషయమై ఇండియా సహాయక దేశాల కన్సార్టియంకు కూడా సరియైన సమాచారాన్ని ప్రభుత్వం ఇవ్వలేదు అని అన్నారు.

ఆహార సమస్యను పరిష్కరించే విషయంలో ప్రభుత్వం నేరుగా వ్యవహరించదలిస్తే, వెంటనే మైనర్, మీడియం ఇరిగేషన్ పథకాలను భారీ ఎత్తున చేపట్టడం అవసరం. ఈవిధంగా చేస్తే, రానున్న పది సంవత్సరాలలో, 120 లక్షల ఎకరాల భూమి సాగుబడి క్రిందకు రాగలదు అని శ్రీ నిజలింగప్ప సూచించారు.

భూసంస్కరణలను ప్రవేశపెట్టడం రాజకీయ దుష్ప్రచారం గా శ్రీ నిజలింగప్ప అభివర్ణించారు. నిజానికి ఈ సంస్కరణలవల్ల పంపిణీకి అసలు మిగులు భూమి ఏమీ లభించదని, వ్యవసాయ ఉత్పత్తి తగ్గిపోగలదని అన్నారు.

కాంగ్రెసు పాలనలో వున్న రాష్ట్ర ప్రభుత్వాలలో అధికభాగం ఈనాటి పరిస్థితిలో వున్నవని, ప్రజాస్వామ్య పద్ధతులకు విరుద్ధంగా నామినేటెడ్ ముఖ్యమంత్రులను నియమించడమే ఇందుకు కారణమని ఆయన స్పష్టం చేశారు.

నామినేటెడ్ ముఖ్యమంత్రులను నియమించిన పిదపనే, ఒరిస్సా, యు. పి. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు ప్రభుత్వాల పతనం సంభవించినది అని ఆయన వివరించారు.

దేశంలో ఎక్కడ చూచినా, అవినీతి, లంచగొండితనం విలయతాండవం చేస్తున్నాయని, నైతిక విలువలు క్షీణించాయని అన్నారు.

అధికారం నుంచి కాంగ్రెసును తొలగించడమే ఈ అరిష్టాలకు ఏకైక పరిష్కార మార్గమని శ్రీ నిజలింగప్ప ప్రకటించారు. ప్రత్యామ్నాయంగా ఏ ప్రభుత్వం ఏర్పడినా ఇప్పటి ప్రభుత్వం కంటె మెరుగుగా వుండగలదు అని ఆయన వ్యాఖ్యానించారు.

దేశంలో మధ్యంతర ఎన్నికలను జరిపించడం ద్వారా, తన బలాన్ని పరీక్షించుకొనవలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి ఆయన సూచన చేశారు.

కేంద్రంలోను, రాష్ట్రాలలోను వున్న కాంగ్రెసు ప్రభుత్వాలు విశ్వాసం కోల్పోయినవని, అందువల్లనే ప్రజలకు ప్రాథమిక అవసరాలు కూడా సమకూరడం లేదని ఆయన విమర్శించారు.

సస్య విప్లవం గురించి ప్రభుత్వం ఒకవైపు గొప్పలు చెప్పుకొంటూ, ప్రజలకు లెక్కలను చూపుతూ, మరొకవైపు ఆహార ధాన్యాలకోసం అమెరికాను, ఇతర దేశాలను యాచిస్తున్నదని ఆయన విమర్శించారు.

సహాయం కోసం ఒకవైపు అమెరికాను అభ్యర్థిస్తూనే, మరొకవైపు అమెరికాను నిందించడం ప్రధానికి, ఆమె సహచరులకు పరిపాటి అయినదని శ్రీ నిజలింగప్ప విమర్శించారు.

రాష్ట్రానికి రు. 176 కోట్లతో కనీసావసర పథకాలు

హైదరాబాద్, జూన్ 20: అయిదవ ప్రణాళికలో కనీసావసరాల కార్యక్రమాల క్రింద 176.73 కోట్ల రూపాయల పథకాన్ని ప్లానింగ్ కమిషన్ ఆంధ్రప్రదేశ్ నిమిత్తం ఆమోదించింది.

ప్రణాళిక పెట్టుబడిలో ఈ క్రింది కార్యక్రమాలకు కేటాయించిన మొత్తాలు యివి:

ప్రాథమిక విద్య రు. 37.63 కోట్లు, వైద్యసౌకర్యాలు: రు. 21.60 కోట్లు, బలవర్ధక ఆహారం రు. 39.50 కోట్లు, మంచి నీటి సరఫరా రు. 25 కోట్లు, గ్రామీణ రహదార్లు రు. 30 కోట్లు, గ్రామీణ విద్యుద్దీకరణ పథకాలు రు. 5 కోట్లు, ఇళ్ళు లేని వ్యవసాయ కార్మికులకు ఇళ్ళస్థలాలు రు. 13 కోట్లు, మురికిపేటల అభివృద్ధి రు. 5 కోట్లు.

కనీస అవసరాల పథకం క్రింద రు. 60 కోట్లు అదనంగా రాష్ట్ర ప్రభుత్వంచేత కార్యక్రమాన్ని రూపొందించే ప్లానింగ్ కమిషన్‌కు సూచించిన విషయం తెలిసినదే.

టెలిఅవీవ్, జూన్ 20: ఇజ్రాయిల్ సైనికులు అందరికీ త్వరలోనే క్రెడిట్ కార్డులను పంపిణీ చేస్తారు. కెనెన్ గాడ్ (గ్రంథాలయంలోని) వ్రాతప్రతుల ఆధారంగా ఈ క్రెడిట్ కార్డు ముద్రించారు.

SINDOL
POWDERS TABLETS BALM
తలనొప్పి, పంటినొప్పి, చెవిపోటు, నెన్నునొప్పి, జలుబులు, ఫ్లూ వగైరా త్వరిత నివారణకు
సిండోల్
పెద్దలు, పిల్లలు, అందరూ.
ASEPTICUS CO.
G.P.O. BOX 560 BOMBAY-1

కేరళకు బియ్యం సరఫరాపై చర్చలు

ఆంధ్రప్రదేశ్‌కు విద్యుచ్ఛక్తి సప్లై అవకాశాలపై కూడా హైదరాబాద్‌లో సంప్రదింపులు

హైదరాబాద్, జూన్ 20: ఆంధ్రప్రదేశ్ కేరళకు బియ్యంను, కేరళ ఆంధ్రప్రదేశ్‌కు విద్యుచ్ఛక్తిని సరఫరా చేసే విషయమై, ఉభయ రాష్ట్రాల ప్రతినిధులు నిన్న సాయంత్రం హైదరాబాద్‌లో చర్చలు జరిపారు.

కేరళ తరఫున ఆహారశాఖ మంత్రి శ్రీ పాల్‌మణి, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ గోవిందన్ నాయర్, ఆంధ్రప్రదేశ్ తరఫున గవర్నర్ సలహాదారు శ్రీ వి. కే. రావు చర్చలలో పాల్గొన్నారు.

చర్చలు ముగిసిన అనంతరం కేరళమంత్రి శ్రీ పాల్‌మణి పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, వచ్చే రెండుమాసాలలో గడ్డు పరిస్థితిని అధిగమించటానికై కేంద్రం కేటాయించిన బియ్యంకాక ఆంధ్రప్రదేశ్ అదనంగా బియ్యం సరఫరా చేయాలని తాము కోరినట్లు తెలియజేశారు. అయితే తాము సరఫరా చేసే విద్యుచ్ఛక్తికి బదులుగా ఆంధ్రప్రదేశ్ బియ్యం సరఫరా చేయాలని తాము కోరటంలేదని, పొరుగు రాష్ట్రానికి తోడ్పడవలసినదిగా మాత్రమే కోరుతున్నామని ఆయన వివరించారు.

కేరళకు నెలకు 60 వేల టన్నుల బియ్యం అవసరం అవుతాయని, అయితే కేంద్రం మాత్రం ప్రస్తుతం 45 వేల టన్నులను మాత్రమే కేరళకు కేటాయిస్తున్నదని, శ్రీ పాల్‌మణి తెలియజేశారు. ఈలోటును సాధ్యమైనంతవరకు భర్తీచేసుకొనటానికే తాము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నామని ఆయన అన్నారు.

కేరళకు సాధ్యమైనంతవరకు తోడ్పడగలమని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్, గవర్నరు సలహాదారు శ్రీ వి. కె. రావు కూడా హామీ ఇచ్చారని శ్రీ మణి తెలియజేశారు.

జూన్ 30వ తేదీన హైదరాబాద్‌లో దక్షిణమండలం సమావేశం జరగనున్నది. కేరళకు బియ్యం సరఫరాపై ఆసమావేశంలో తిరిగి చర్చలు జరుగుతాయని తెలుస్తున్నది.

కేరళరాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌కు విద్యుచ్ఛక్తి సరఫరాచేసే అవకాశాలపై ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి సంస్థ అధ్యక్షుడు కేరళ విద్యుచ్ఛక్తి సంస్థ చీఫ్ ఇంజినీరుతో చర్చలు జరిపారు. అత్తర్వాత ఆయన కేరళ విద్యుచ్ఛక్తి మంత్రిని కూడా కలుసుకున్నారు.

ఢిల్లీలో అపోలో-17 వ్యోమగాములు

న్యూఢిల్లీ, జూన్ 20: "రోదసీ కుటుంబాలు వెలియాలని ప్రపంచ మానవాళికలుగున్న కలలకు వాస్తవ రూపకల్పన చేయడానికి వివిధ దేశాల వారు ఐక్యమై కృషిచేయ గలిగినట్లయితే రకరకాల ఆందోళనతో సతమతమవుతున్న భూగోళంలో సుస్థిర శాంతి స్థాపన స్వప్నాన్ని విజయం చేసుకోగలం" అని అమెరికా అధ్యక్షుడు శ్రీ రిచర్డ్ నిక్సన్ భారత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి పంపిన శుభాకాంక్ష సందేశంలో ఆశాభావం ప్రకటించారు.

అపోలో—17 చంద్ర యాత్రికులు యూజిన్ సెర్నాన్, రోనాల్డ్ ఇ. ఇవాన్స్, హారిసన్‌స్మిత్‌లు మన దేశంలో రెండురోజులపాటు సుహృద్భావ పర్యటనకు వచ్చిన సందర్భంగా నిక్సన్ యీ సందేశం పంపారు.

చంద్ర యాత్రికులకు పాలం విమానాశ్రయంలో సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం కార్యదర్శి, విదేశాంగ శాఖ అధికారులు మన దేశంలో అమెరికా రాయబారి శ్రీ మొయినిహాన్ సతీమణి స్వాగతం చెప్పారు.

సెర్నాన్, ఇవాన్‌ల వెంట యీ పర్యటనకై వారి శ్రీమతులు కూడా వచ్చారు.

చంద్ర యాత్రికులు ప్రెసిడెంట్ నిక్సన్ సందేశాన్ని లోక్‌సభ స్పీకర్ శ్రీ ధిల్లాన్‌కు అంద జేశారు.

రాష్ట్రపతి మద్రాసు పర్యటనలో వున్న సంగతి పాఠకులకు తెలుసు.

అపోలో—17 వ్యోమగాములు సేకరించిన చంద్రశిల నమూనా వుంచిన పేటికను చంద్రోపరితలంపై ఆవిష్కరించి తిరిగి తీసుకు వచ్చిన భారత జాతీయ పతాకాన్ని కూడా వీరు శ్రీ ధిల్లాన్‌కు అంద జేశారు.

చంద్రోపరితలం వాయా చిత్రాలను కూడా వీరు బహూకరించారు.

అనంతరం చంద్ర గాములు హోం శాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్‌ను కూడా కలుసుకొన్నారు.

శ్రీ నిక్సన్ పంపిన సందేశంలో యింకా యిలా ఉంది.

"ప్రపంచ శాంతి స్థాపన లక్ష్యమేగాక అనంత రోదసీ రహస్యాన్వేషణలో పరస్పర సహకారాన్నికోరుతూ అమెరికా చంద్రమండల యాత్రలు నిర్వహించింది.

ఈ యాత్రా ఫలితాలను సర్వమానవాళి శ్రేయస్సుకు వినియోగించ డానికే అమెరికా సంసిద్ధంగా ఉంది"

అటెండర్ ఆత్మహత్య

తాడేపల్లిగూడెం, జూన్ 20: స్థానిక పి. డబ్ల్యు. డి. (డెయిన్స్) కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న శ్రీ పిల్లి వేణుగోపాల్ అనే 20 ఏళ్ల యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తున్నది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మృతిచెందిన వ్యక్తి ప్రక్కన ఒక విషం సీసా ఒక చీటీ ఉన్నది. తనకు మనశ్శాంతిలేని కారణంగా ఆత్మహత్య చేసుకుంటున్నట్లు ఆ చీటీలో వ్రాయబడి వుంది. (మ. వి.)

అలీఘర్ యూనివర్సిటీపై ప్రభుత్వ వైఖరిపట్ల తీవ్ర నిరసన

హైదరాబాద్ జూన్ 20. హైదరాబాద్‌లోని అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సభ్యులు నవాబ్ అహ్మద్ జంగ్ బహదూర్ అధ్యక్షతన ఇక్కడ ఆలీఘర్ క్లబ్‌లో నిన్న సమావేశమై ఆలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయంపై ప్రభుత్వం ఇటీవల అనుసరించిన దమననీతి విధానాన్ని ఖండిస్తూ ఒక తీర్మానం చేశారు. అధికారులు ఈ విధానాన్ని గమనించి తగిన చర్యలను తీసుకోగలరన్న ఆశాభావాన్ని వ్యక్తపరచారు.

ప్రభుత్వ సంస్థలలో అవినీతి, అవకతవకల నివారణకు చర్యలు

చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లు ప్రజల ట్రస్టీలుగా వ్యవహరించాలని కేంద్రమంత్రి శ్రీ ఆర్. ఎన్. మీర్ధా సూచన

న్యూఢిల్లీ, జూన్ 20. ప్రభుత్వ రంగంలోని వివిధ సంస్థల చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లు ఆడంబర జీవితానికి స్వస్తిచెప్పి, గాంధీ బోధనలను అనుసరించి, ప్రజలకు ట్రస్టీలుగా మెలగాలని కేంద్ర హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ రామ్ నివాస్ మీర్ధా నేడు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ సంస్థలలో అవినీతి, ఇతర అవకతవకల్ని రూపుమాపడానికి చర్యలు గైకొనేందుకై ఏర్పాటయిన రెండురోజుల ఎగ్జిక్యూటివ్‌ల సమావేశాన్ని ప్రారంభిస్తూ, శ్రీ మీర్ధా కొద్దిమంది వ్యక్తులు అవినీతికి దిగినప్పటికీ, ప్రభుత్వ సంస్థల గూర్చి ప్రజలలో దురభిప్రాయం కలుగుతుందని హెచ్చరించారు.

ప్రభుత్వరంగ సంస్థలకు అధికంగా అధికారాలు ధారాదత్తం చేశారని, భవిష్యత్తులో ఇంకా ఎక్కువ వికేంద్రీకరణ జరగాలని ఆయన అన్నారు. ముందుగా అనుమతి తేకుండానే, అవసరమైన సామగ్రి కొనుగోలు చేయడానికి సాహసికమైన సత్వర నిర్ణయాలు తీసుకోవలసిందిగా ఎగ్జిక్యూటివ్‌లకు ఆదేశాలు ఇస్తున్నారని ఆయన అన్నారు. తను నిజాయితీ, చిత్తశుద్ధిలో విశ్వాసం ఉన్నప్పుడు మాత్రమే అధికారులు తమ అధికారాలను స్వేచ్ఛగా ఉపయోగించుకొనడానికి వీలవుతుందని శ్రీ మీర్ధా అన్నారు. సక్రమ ప్రవర్తనగల వ్యక్తులు ఉన్నప్పుడే ప్రభుత్వ సంస్థల విస్తరణ సాధ్యం అవుతుందని ఆయన అన్నారు. ఒకొక్కప్పుడు నిజాయితీగల వ్యక్తులపై దుర్బుద్ధిగల సహచరులు ఆరోపణలు చేస్తుంటారని, కేంద్ర నిఘా కమిషన్ ఈ ఫిర్యాదుల్ని నిష్పక్షపాతంగా, న్యాయ దృక్పథంతో పరిశీలించవలసి వుస్తుందని ఆయన అన్నారు.

సంస్థలలో నిఘాను పటిష్ఠం చేయాలని సంక్లిష్టమైన కేసులను మాత్రమే కేంద్ర నిఘా కమిషన్‌కు నివేదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతంగా జరుగుతున్న ఈ సమావేశానికి చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లు కేంద్ర నిఘా కమిషన్ పెర్సనల్ విభాగం సి. బి. ఐ. ప్రతినిధులు హాజరవుతున్నారు. కేంద్ర నిఘా కమిషనర్ శ్రీ బి. కె. ఆచార్య మంత్రికి స్వాగతం ఇచ్చారు.

బి టెక్, ఎం. టెక్. డిగ్రీల పునరుద్ధరణ

శ్రీ టి. ఆర్. దాసు ప్రకటన

విశాఖపట్నం, జూన్ 20: ప్రస్తుతం ఉన్న బి. ఇ., ఎం. ఇ. డిగ్రీలను బి. టెక్, ఎం. టెక్. గా పిలవడానికి ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విశ్వవిద్యాలయం అకాడమిక్ డెవలప్‌మెంట్ బోర్డు నిశ్చయించదనివైస్ చాన్సలర్ శ్రీ టి. ఆర్. దాసు నేడు పత్రికా విలేఖరులకు చెప్పారు.

నాగార్జున సాగర్ ఇంజనీరింగు కళాశాల హైదరాబాద్‌లోనే నెలకొల్పాలని యూనివర్సిటీ కార్యనిర్వాహక మండలి నిశ్చయించిందని ఆయన చెప్పారు.

ఈ సంవత్సరం టెక్నాలజికల్ యూనివర్సిటీ వారి ఇంజనీరింగు పరీక్షలు ఆంధ్ర శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయాల అధ్వర్యంలోనే జరుగుతాయని, వచ్చే సంవత్సరం నుండి మొత్తం టెక్నాలజికల్ యూనివర్సిటీ వారే వీటిని నిర్వహిస్తారని శ్రీ దాసు చెప్పారు.

ఈ విశ్వవిద్యాలయానికి గౌరవ ముఖ్య సలహాదారుగా శ్రీ ఎల్. ఎస్. చంద్రకాంత్ నియమించబడ్డారని, అయిదుగురు ప్రొఫెసర్లతో, 20 మంది క్షేత్ర పరిశీలకులతో కూడిన ఒక బృందం సర్వే కార్యక్రమం జరుపుతున్నదని, సంవత్సరాంతంలోగా నివేదిక సమర్పించగలదని ఆయన చెప్పారు. (ఎ. వి.)

వర్ణాంతర వివాహం

హైదరాబాద్, జూన్ 20: ఆంధ్రప్రదేశ్ కుల నిర్మూలనసంఘం అధ్వర్యాన 17న యిక్కడ కులాంతర వివాహం జరిగింది. వరుడు శ్రీ ఎస్. హెచ్. విశ్వనాధం వెనుకబడిన వర్గాలకు చెందినవాడు. వధువు భవాని హరిజనయువతి.

శ్రీ బోయి భీమన్న యీ వివాహానికి హాజరయ్యారు

కడప పోలీసు కాల్పుల విచారణ:

'శ్రీ సుబ్బారెడ్డి కడపవచ్చిన సంగతి నాకు తెలియదు'

జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ద్వివేదీ సాక్ష్యం

కడప, జూన్ 20 1973 మార్చి 19వ తేదీన కడప ఎన్. జి. వో. ల హోం దగ్గర జరిగిన పోలీసు కాల్పులపై విచారణ జరుపుతున్న న్యాయమూర్తి, శ్రీ కొండా మాధవరెడ్డి ఎదుట—కడప జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సురేష్‌చంద్ర ద్వివేది సాక్ష్యంచెప్తూ రాత్రి 9—30 గంటలవరకూ మార్చి 19వ తేదీన శాంతిభద్రతల పరిస్థితి మామూలుగానే వున్నదని అన్నారు. 9—30 గంటలకు జిల్లా రెవిన్యూ ఆఫీసర్ కెప్టెన్ టి. జి. సాల్మన్ తనకు సి. ఆర్. పి. ఎన్. జి. వో. ల హోంవద్ద లాటీచార్జీ జరిపినట్లుగా తెలియచేశారని సాక్షి పేర్కొన్నాడు. సంఘటన జరిగిన ప్రాంతానికి తానువెళ్ళినప్పుడు అక్కడ డి. ఎస్. పి. శ్రీ జి. పుల్లారెడ్డి, ఆర్. డి. ఒ. శ్రీ సి. గంగులు, తాహసీల్దారు శ్రీ కె. రాజాపాల్, సి. ఆర్. పి. డి. ఎస్. పి. లు శ్రీ లచ్ఛర్‌సింగ్, శ్రీ దీప్‌కుమార్‌లు సి. ఆర్. పి. దళం సభ్యులు, ఎస్. ఐ. శ్రీ నారాయణలను ఒక జీపులో చూశానని సాక్షి చెప్పారు.

కెప్టెన్ టి. జి. సాల్మన్, ఎన్. జి. వో.ల హోం ఆవరణలోకి శ్రీ పుల్లారెడ్డి, శ్రీ లచ్ఛర్‌సింగ్, శ్రీ దీప్‌కుమార్‌లతో కలిసి వెళ్ళారు. ముందుగదిలో వారికి రెండు శవాలు కనిపించాయి. మరొకవ్యక్తి ప్రక్కగదిలో చావటానికి సిద్ధంగా వున్నాడు. ఒక సి. ఆర్. పి. పోలీసు కనిపించలేదు. అని ద్వివేది పేర్కొన్నారు.

తనకు అనేక చెప్పుల జతలు ఎన్.జి.వో.ల హోం లోపల, బయటా కనిపించాయనీ, అనేక సైకిళ్ళు రోడ్డుమార్జిన్‌లో వున్నాయనీ, మహాడు కార్లుకూడా దెబ్బతినివున్నాయనీ శ్రీ ద్వివేదితనవాఙ్మూలంలో చెప్పారు. తాను జిల్లాకలెక్టరుకు జరిగిన సంగతిని తెలియచేయాలని నిర్ణయించావనీ అర్జున్ ఇనస్పెక్టరు శ్రీ బి. రామకృష్ణ దగ్గరలోగల ఒక టెలిఫోన్‌ద్వారా కలెక్టరుకు తెలియచేయాలని నిర్ణయించావనీ సంఘటన జరిగిన చోటికి రాత్రి 10 గంటలకు కలెక్టరు వచ్చారనీ శ్రీ ద్వివేది చెప్పారు. ఈలోగా తాను శ్రీ గంగులును, శ్రీ రాజాపాల్‌ను ఏంజరిగినదని అడిగావనీ, వారు ఏమీ జవాబు యివ్వలేదని కూడా శ్రీ ద్వివేదీ చెప్పారు. వెంటనే మరియాపురం సైనికశిబిరానికివెళ్ళిపోయామని ఎస్.పి. చెప్పాడు.

రేడియో సమాచారం

న్యాయమూర్తి శ్రీ మాధవరెడ్డి, అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్తూ శ్రీ ద్వివేది, సంఘటననుగూర్చిన సమాచారం తాను సంఘటన జరిగిన ప్రాంతానికి విడిచిపెట్టి వెళ్ళేముందు రాత్రి 9—30కు పంపానని చెప్పారు. జిల్లా ఎస్. బి. సి. ఐ. డి. ఇనస్పెక్టరు శ్రీ అప్పారావు దానిని తయారుచేశారనీ అది ఎన్.జి.ఒ.ల హోంలో జరిగిన సభనుగూర్చి వివరించబడిందని కూడా శ్రీ ద్వివేదీ పేర్కొన్నాడు. మార్చి 20న పంపిన రేడియోసమాచారం తాను స్వయంగా తయారుచేసినదనీ, దానినిజిల్లాకలెక్టరు, ఇతర అధికార్లతో సంప్రతించినతర్వాత పంపలేదనికూడా ఆయనఅన్నారు. అంతకుముందు స్టేట్ జిల్లాకలెక్టరు శ్రీ చంద్రమౌళి, సెజి (స్టేట్) విచారణకు ఉత్తర్వులు జారీచేశారని, కర్ఫ్యూను ప్రకటించారనీ వివరించాడు.

తర్వాత స్టేట్ ఎగ్జిబిట్ జి. 46 ను గూర్చి చెప్తూ డ్రాఫ్ట్‌ను జిల్లాకలెక్టరు ఒకటవ టవున్ పోలీసు స్టేషనులో తయారుచేసినప్పుడు శ్రీ లచ్ఛర్‌సింగ్, శ్రీ దీప్‌కుమార్‌లు వున్నారనీ దాని కాపీ పోలీసు ఇనస్పెక్టర్ జనరల్‌కు జిల్లాకలెక్టరు పంపాలని మార్కు చేశారనీ శ్రీద్వివేదీ తెలియచేశారు.

మార్చి 24న తాను వివరంగా పోలీసు ఐ. జి. కి నివేదికను పంపానని కూడా శ్రీ ద్వివేదీఅన్నారు. దానివిషయం కెప్టెన్ టి. సాల్మన్‌తో చర్చించాననీ ప్రతి నివేదిక ప్రతులను జిల్లాకలెక్టరుకు ఇచ్చానని కూడా ఆయన చెప్పారు.

మార్చి 18న జరిగిన సమైక్యతావాదుల ఘెరోంపు సభలను తాను స్వయంగా పర్యవేక్షించానని జిల్లా పోలీసు అధికారి తెలియజేశారు. మార్చి 19వ తేదీ సమావేశానికి అనుమతి అక్కర్లేదనీ అందుచేత ఇవ్వలేదనీ ఆయన అనారు

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, శ్రీ చల్లా సుబ్బారాయుడులరాక విషయం తనకు తెలియదని శ్రీ ద్వివేదీ తన సాక్ష్యంలో పేర్కొనారు.

సి. ఆర్. పి. స్థానిక అధికారుల నిర్ణయానుసారం వ్యవహరించినదని, ఆందోళనలో సమైక్యవాదుల పట్లగాని, ప్రత్యేకవాదులపట్లగాని పక్షపాత వైఖరిని ప్రదర్శించలేదనీ ఆయన చెప్పారు. అదీగాక వారు వారి సమాచారాన్నిసరిగా పంపించేవారనీ వారు తనకు సమాచారం పంపేటప్పుడు సలహా అగడం లేదనీ శ్రీ ద్వివేది వివరించాడు.

తర్వాత ఆయన జిల్లాకలెక్టరు జారీచేసిన వారంటుమీద ఎన్. జి. ఒ. ల హోం సోదా చేశాననీ జిల్లా ఎన్. జి. ఒ. ల సంఘం అధ్యక్షుడు శ్రీ కే. రామమూర్తిని అరెస్టు చేయలేదనీ శ్రీ ద్వివేది అనారు.

శ్రీ చల్లాసుబ్బారాయుడు న్యాయవాది శ్రీ ఎన్. పి. గంగిరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్తూ శ్రీ ద్వివేది మార్చి 19 ముందు శ్రీ చంద్రమౌళి శ్రీ గంగులుకు ఉచితంగా రైఫిల్‌ను బహూకరించినమాట తనకు వివరంగా తెలియదనీ కలెక్టరు, శ్రీ గంగులుకు ఒక ఆయుధం ఇచ్చినట్లు తెలిసిందనీ పేర్కొన్నారు. ఆఆయుధమును తిరిగి ఇవ్వమని తన ఆఫీసువారు శ్రీ గంగులును అడిగారనీ ఇంతవరకూ ఆఆయుధం ఇవ్వలేదనీ ఆయన చెప్పార

స్థానిక జర్నలిస్టు శ్రీ రాజగోపాలరెడ్డి శ్రీ జి. వి. జి. రావు మృతదేహాని తొలగించడానికి బాధ్యుడన్నవిషయం తనకు తెలియదన్నారు.

తెల్లకాలర్ల రవుడీలు, పల్లగొన్న గూండాల పట్ల తగురీతిగా వ్యవహరించినందుకు కలెక్టరు సి. ఆర్. పి. వారిని అభినందిస్తూ లేఖ వ్రాసిన విషయం ఏదీ తనకు తెలియదని అన్నారు.

చెప్పులు పోయాయి

అంతకుముందు రోజు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి తన సాక్ష్యం కొనసాగిస్తూ మార్చి 19న కాల్పుల సమయంలో తన పాదరక్షలు పోయాయని, మర్నాడు విచారించగా తమ కార్లు దెబ్బతిన్నాయని తెలిసిందని వివరించాడు.

ఒక ప్లాస్టిక్ దిండు పిళ్ళసేసి, తలుపుచి, నా వస్త్రంపై పెట్టు శక్రటరీ శ్రీ . పుల్లయ్య నిర్వహించే లెక్కలపుస్తకాలు పోయాయని కూడా శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

డి. ఐ. జి. శ్రీ పి. వి. పవిత్రన్ జిల్లా కలెక్టరు తనను చూశారనీ ఆయన చెప్పారు. తాను ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి గాయపడిన వారిని చూశానని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

పినగాడిగ్రామంలో 95 ఇళ్ళు దగ్ధం

వందబస్తాల వరివిత్తనాలు బూడిదపాలు

విశాఖపట్నం, జూన్ 19: విశాఖపట్నం జిల్లా పెందుర్తి సమీపంలో ఉన్న పినగాడి గ్రామంలో జూన్ 17వ అగ్నిప్రమాదం సంభవించి వెనుకబడిన వర్గాల ప్రజలకుచెందిన 95 ఇళ్ళు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో దాదాపు వందబస్తాల వరి విత్తనాలు కూడా బూడిదపాలయ్యాయి. ఈ ప్రమాదంవల్ల సుమారు రు. 50 వేల విలువగల ఆస్తి నష్టమైనట్లు అంచనా వేయబడింది.

పెందుర్తి సమితి అధ్యక్షుడు శ్రీ పి. అప్పలనరసింహం అగ్నిబాధితులకు వెంటనే సహాయ కార్యక్రమాలను జరపాలని కలెక్టర్‌కు, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్‌కు విజ్ఞప్తి చేశారు.

విశాఖలో అగ్నిప్రమాదం

విశాఖపట్నంలోని అచ్చాయమ్మ పేటలో జూన్ 18వ ఇళ్ళు తగలబడి, 22 కుటుంబాలవారు నిరాశ్రయు లయ్యారు. ఒక పెంకుటిల్లు, ఒక కలప అడితీకూడా కాలిపోయాయి. రు. 25 వేల విలువగల ఆస్తి నష్టమైనట్లు అంచనా వేయబడింది. అగ్నిమాపకదళం వచ్చి మంటలను ఆర్పివేసింది.

గుమ్మిలేరులో 150 ఇళ్ళు దగ్ధం

మండపేట, జూన్ 19: గుమ్మిలేరు గ్రామంలో జూన్ 18వ అగ్నిప్రమాదం జరిగి, 150 ఇళ్లు దగ్ధమైనాయి. 300 కుటుంబాలవారు నిరాశ్రయులయ్యారు. ఈ ప్రమాదంలో హరిజనులకు చెందిన రెండు కాలనీలు పూర్తిగా కాలిపోయాయి. ఎవరికీ ఎట్టి ప్రాణనష్టం సంభవించలేదని తెలుస్తున్నది. అయితే శ్రీమతి కె. ఇజ్రాయిల్ (45) కు తీవ్రంగా కాలిన గాయాలు తగిలినందున ఆమెను మండపేట ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు.

ఆలమూరు తాహశీల్‌దారు శ్రీ కె. కృష్ణారావు వెంటనే గుమ్మిలేరు వెళ్ళి అగ్నిబాధితులకు అవసరమైన సహాయాన్ని భోజనఏర్పాట్లు చేశారు. (మ. వి.)

శ్రీ వాసిరెడ్డి వెంకటప్పయ్య మృతి

విశాఖపట్నం, జూన్ 20: గోపాలపట్నం గ్యాస్ ప్లాంట్ పరిశోధన సంఘటనలో కాలిన గాయాలు తగిలి, స్థానిక కింగ్‌జార్జి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆంధ్ర యూనివర్సిటీ సెనేట్ సభ్యుడు శ్రీ వాసిరెడ్డి వెంకటప్పయ్య (40) జూన్ 20న తేదీ ఉదయం మృతి చెందారు. గాయపడిన ఇద్దరిలో మరొకవ్యక్తి అయిన శ్రీ ఎస్. ఎస్. ప్రకాశరావు గతవారంలో మృతిచెందారు.

శ్రీ వెంకటప్పయ్య మృతదేహాన్ని వూరేగించారు. అంత్యక్రియలకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఆయన భార్య వి. ఎస్. కృష్ణ ప్రభుత్వ కళాశాలలో బోటనీశాఖకు అధిపతిగా ఉన్నారు. శ్రీ వెంకటప్పయ్య కమ్యూనిస్టుపార్టీలో ప్రముఖ పాత్ర కలిగి ఉన్నారు.

శ్రీ వెంకటప్పయ్య మృతికి శ్రీ తెన్నేటి విశ్వనాధం, శ్రీ ఎస్. ఎస్. ప్రకాశరావు మృతికి విశాఖ రచయితల సంఘం, విశాఖ సాహితీవారు సంతాపాలు ప్రకటించారు. (మ.వి.)

త్రివేండ్రం, జూన్ 20 : ఇక్కడికి దాదాపు 3 కిలోమీటర్ల దూరంలోగల కరువూర్‌వద్ద నేడు వరదలలో చిక్కుకున్న నలుగురు స్త్రీ కార్మికులు నీటిలో కొట్టుకు పోయినట్లు తెలియ వచ్చింది.

RESULT OF WEEKLY DRAW
MADHYA PRADESH STATE LOTTERY
మధ్యప్రదేశ్ స్టేట్ లాటరీ
19-6-1973 తేదీని జరిగిన డ్రా ఫలితం
మొదటి బహుమతి: రు. 5000 — (ప్రతి సీరీస్‌కు ఒకటి. యు— 0295253
వి—0 06558 డబ్ల్యు— 0241308 ఎక్స్ — 0251532
రెండవ బహుమతి రు. 1000 — (ప్రతి సీరీస్‌కు ఒకటి):
యు— 0229597 ఎక్స్ — 0225867
మూడవ బహుమతి రు. 500 — (ప్రతి సీరీస్‌కు రెండు) యు 0215836
వి. 0229667 డబ్ల్యుయు 0256101 యు 0166462 ఎ 0231767
డబ్ల్యుయు 0281328 ఎక్స్ 0186619 ఎక్స్ 0214477.
మెయిన్ డ్రా: 24—6—1973
మధ్యప్రదేశ్ గెజెట్‌లో ప్రచురించబడిన ఫలితమే డ్రా అధికార ఫలితంగా భావించ వలెను
గొప్ప ఉజ్వల భావికి నేడే ఒక టిక్కెట్టు కొనండి.

సంగ్రహ ప్రకటనలు

పబ్లిక్ నోటీసు

పేరు మార్పు

ఇంతవరకు జోసెఫ్‌గా వ్యవహరించబడుతూవున్న శ్రీ గురవయ్య కుమారుడ నైన నేను గుంటూరు (ఏ.పి.) సౌత్ సెంట్రల్ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఆఫ్ వర్క్స్ ఆఫీసులో పనిచేయుచున్న ... రావుపేట, గుంటూరు—4 ఏ. పి. లో నివసిస్తున్నవాడను నాపేరు మార్చుకున్నాను. ఇప్పటినుంచి నా పేరు విడదాల జోసెఫ్ (Vidadala Joseph) గా అందరు గమనించ కోర్తాను.

జోసెఫ్

ఏజంట్లు కావలెను

రు. 500 —నెలకు పెట్టుబడి లేకుండా సంపాదించండి. వివరములకు వ్రాయండి.
Preet Textiles
Ludhiana

మా సిల్కు, కాటన్ లివాసీలు, దుప్పట్లు, చీరలకు కమీషన్ ఏజెంట్లు కావలెను
Diamond Textiles
Bhavani P.O. (Tamil Nadu)

1974 బొమ్మల క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. 200 పైగా ఆకర్షవంతమైన డిజైన్లు. 40% వరకు కమీషను. సంప్రతించండి.
Vivekanatha Trading Corporation, Sivakasi (S. India)

కనబడుటలేదు

పుస్తకము పోయినది.

3—6—73 తేదీ రాత్రి భీమవరంనుండి నీలారుకు ఆర్. టి. సి. బస్సులో "శ్రీ గురుచరిత్ర" మనే సంస్కృత గ్రంథం పోయినది. దానిమీద చిరునామా దయతో పంపినవార్కి పోస్టు ఖర్చులు బహుమతి కూడా ఇవ్వబడును.

యం. మల్లిఖార్జునుడు.

వైద్యము

హోమియో పశువైద్యం

పశువుల గాళ్ళు, కోళ్ళకొక్కెర వ్యాధుల నిరోధమునకు, నివారణకు మా సిద్ధఔషధములు అద్భుతముగా పనిచేయుచున్నవి. ఇందుకు సెట్టు కావలసినను నివరం వ్రాస్తూ సెట్టు 1 కి. రు. 5—00 లు పంపండి.

డా. ఎం. వెంకటపతి, శ్రీ బాలాజీ హోమియో క్లినిక్, నందిగామ, కృష్ణాజిల్లా.

సైనిక స్కూల్, కోరుకొండ

విశాఖపట్నం జిల్లా, (ఏ.పి.)

వ్యవసాయ భూముల లీజుకు వేలం

సుమారు 55 యకరాల వ్యవసాయ భూమి 26—6—73 తేదీ ఉదయం 10 గంటలకు స్కూలు కాంపౌండులో వేలంద్వారా లీజుకు యివ్వబడును.

వివరాలకు రిజిస్ట్రారుకు వ్రాయండి లేదా సంప్రదించండి.

ఎడ్యుకేషనల్

బి. ఏ., బి. కాం., ఎం. ఏ., ఎం. కాం., (మదురై, మద్రాస్, కర్నాటక, వెంకటేశ్వర యూనివర్సిటీలు) మరియు డి.కాం. ప్రయివేటుగా చదవండి. వివరాలకు రు. 2/—లు పంపండి.
National College of Commerce, 5. South Masi Street, Madurai-1

ఎం. బి.బి. యస్., ఎం.బి.బి.ఎస్. ఎగ్జామినేషన్ గైడ్. ఫిజిక్సు, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ — జనరల్ నాలెడ్జి లకు. రచయిత: శ్రీ టి. కె. శంకరన్, వెల రు 13-25, పోస్టుద్వారా రు. 14—45.
Vijaya Book Stall
Machavaram Vijayawada-4

పుస్తకములు

రేడియో మెకానిజం ఇంటివద్దనే నేర్చుకొనుటకు పూర్తి కోర్సు తెలుగు పుస్తకములు రు. 21—50 సుభాష్ పబ్లికేషన్స్ నకిరేకల్ పోస్టు, నల్లగొండ జిల్లా ఏ.పి.

"ఆధునాతన కుటీరపరిశ్రమలు" తెలుగు పుస్తకము. అనేక లాభదాయకమైన 'కుటీర పరిశ్రమల' వివరములు వ్రాసినారు. దీనివలన చాలామంది ప్రతినెలా వేలకు వేలు సంపాదించుచున్నారు. దీనియందు 224 పుటలు గలవు. వెల రు. 10. చేతివనులు 464 పుటలు వెల రు. 16. తపాలాఖర్చు 3.00
Cottage Industry (NP-26), P.B. No. 1262. Angurl Bagh Market, Delhi-6.

FINANCIAL

భూమి కట్టడము, పొలములు ధియేటరు రావాణాలు, మిల్లులు, ఫ్యాక్టరీలు, స్టేట్ ఇతర వ్యాపారముల అభివృద్ధినిమిత్తము ఇరువది లక్షల రూపాయలవరకు పెట్టుబడి లభించగలదు.
వివరములకు: SHAH & COMPANY
107 C. P. Tank Road Bombay-4
ఉత్తరములు ఇంగ్లీషులోనే వ్రాయవలెను.
ఫోన్ నెం. 339092

కావలెను

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాలలోను సూపరింటెండెంట్లు, క్లార్కులు, క్యాషియర్లు, ఎనలైటికల్ అసిస్టెంట్లు, సెక్రటరీలు, డివిజన్ ఇన్‌స్ట్రక్టర్లు, అసిస్టెంట్ సూపరింటెండెంట్లు, ఇనస్పెక్టర్లుగను పనిచేయుటకు కావలెను. అప్లికేషను, వివరములు 0—40 పైసలు స్టాంపులు పంపి పొందవచ్చును.

ప్రిన్సిపాల్,
టెక్నికల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరీ, పౌల్ట్రీ, సోయల్ టెస్టింగ్ సైన్సు,
ఆర్యాపురం, రాజమండ్రి—1.

స్క్రీన్ చదవండి
సుప్రసిద్ధమైన
ఫిలిం వారపత్రిక

విశాఖపట్నం మ్యునిసిపాలిటి

టెండరు నోటీసు

నిర్దిష్ట ఫారంలో సీలువేయబడిన టెండర్లు దిగువ సంతకం చేసిన వారిచే 28—6—1973 తేదీ మధ్యాహ్నం 3—30 గంటల వరకు మున్సిపల్ ఆఫీసులో స్వీకరించబడి అదేరోజు టెండరుదారుల లేదా వారి అధికారంపొందిన ఏజంట్ల సమక్షంలో సాయంత్రం 4.00గంటలకు తెరువబడును. టెండరు డాక్యుమెంట్లు ప్రతి సెట్టుకు రు.4—వంతున ఇతర ఐటమ్‌లకు 1 ఐటమునకు రు. 10 — వంతున 2 ఐటములనకు రు.20—వంతున మున్సిపల్ క్యాషియర్‌కు చెల్లించి మున్సిపల్ వరాలు నుంచి 26—6—1973 వరకు పొందవచ్చును. టెండరు డిపాజిటు మున్సిపల్ ట్రెజరీలో 27—6—1973 లోపుగా చెల్లించవలెను.

షరా
1. చెక్కులంగీకరించబడవు.
2. డిపాజిట్ చెల్లించకుండా అందిన టెండర్లు పరిశీలించబడవు.
3. రేట్లు అంకెలలోను, అక్షరాలలోనూ కూడా తెలుపవలెను.
4. షెడ్యూలు లోని ప్రతి ఐటముకు నిర్దిష్టంగా రేట్లు తెలుపవలెను.
5. కండిషనల్ టెండర్లు తిరస్కరించబడును

వ.నెం.	పనివివరము	డిపాజిట్ మొత్తము రు.	ఎస్టిమేటు రు.
1.	ఊటుగడ్డ రోడ్డు మరియు వాల్తేరు మెయిన్ రోడ్డు జంక్షన్ అభివృద్ధి.	5,475—	2,18,500—
2.	విశాఖపట్నం మున్సిపాలిటీ శ్మశానవాటిక దగ్గర నైట్‌షెల్టరు బిల్డింగు నిర్మాణం	5,475—	2,19,000—
3.	కురుపాం మార్కెట్టుకు స్పెషల్ రిపేర్లు	1,150—	40,000—
4.	సర్దార్ వల్లభాయిపటేల్ మార్కెట్‌కు స్పెషల్ రిపేరు.	415—	17,700—
5.	8, 9 వార్డులలోని ఉడ్‌యార్డు రోడ్డులో 0—4" పిసి స్లాబుపై సీవేజిఫారం, మెయిన్‌కు బౌడారా రోడ్డుతో కలుపుతూ వేయుట.	375—	15,000—
6.	35వ వార్డులో జి.ఎన్.టి. రోడ్డు నుంచి రెండు వైపుల వాననీటి డ్రెయినుతో మెటల్ రోడ్డు వేయుట.	615—	24,500—
7.	35వ వార్డులో అమ్మవారి గుడి నుంచి ప్రకాష్ నగర్‌లోని హిల్‌సైడ్ వరకు సైడ్ డ్రెయినుతో మెటల్ రోడ్డు వేయుట	580—	23,200—
8	35వ వార్డులో మల్కాపురం మెయిన్‌రోడ్డు 1కి సి.సి. సర్ఫేసు వేయుట.	615—	24,000—
9.	చింతలగండుగల్లి జంక్షన్, రణజాల్‌మోహన్‌రాయ్ రోడ్లను కలుపుతూ వాననీటి డ్రెయినుల నిర్మాణం.	360—	14,400—
10.	30వ వార్డులో గ్రేవ్‌యార్డు బ్రిడ్జి నుంచి అక్కయ్యపాలెంలో పడమటగా రిటెయినింగ్ గోడ నిర్మాణం	335—	13,400—
11.	30వ వార్డులో తాటిచెట్లపాలెం వద్ద పేరుగాంచిన గ్రౌండులో వాననీటి డ్రెయిన్ నిర్మాణం.	435—	17,300—
12.	30వ వార్డులో మసీదునుంచి ముస్లింతాటిచెట్లపాలెంలో గెడ్డ వరకు సి.సి. రోడ్డు వేయుట	285—	11,400—
13.	30వ వార్డులో యిప్పుడున్న దొండపర్తి బ్రిడ్జి నుంచి (ఇ.పి.నెం. 10 14 నుంచి తూర్పుగా) క్రాస్ రోడ్డుకు బి.టి. సర్ఫేసు వేయుట.	625—	25 000—
14.	మండవారిపేట జంక్షన్ నుండి రైల్వే న్యూకాలనీ జంక్షన్ వరకు బి.టి. సర్ఫేసు పునరుద్ధరణ,	1,110—	44,000—
15	29వ వార్డులోని కంచరపాలెంలో బౌడారా రోడ్డు ఉత్తరపు వైపున గెడ్డ అబ్బారు ప్రక్క నుంచి గెడ్డ పడమటి వైపుకు వాననీటి డ్రెయిన్ నిర్మాణం.	595—	23,700—
16	19వ వార్డు రాసవానిపాలెంలో సి.సి. రోడ్లు వేయుట.	550—	22 000—
17	పార్కు నుంచి స్వీవరు కాలనీ నుంచి స్టేషన్‌రోడ్, మరియు పాత జైల్ రోడ్డు జంక్షన్ వరకు స్పెషల్ రిపేర్లు, బి.టి. సర్ఫేసు పునరుద్ధరణ.	2,035—	81,400—
18.	33వ నెం.వార్డు బుచ్చిరాజపాలెం గ్రామంలో సి.సి. రోడ్డు వేయుట.	600—	24,000
19	20వ వార్డులో జగన్నాధపురం కాజవేతో ముగిసిన మసీదు రోడ్డు నుంచి క్రాస్ రోడ్డుకు బి టి సర్ఫేసు వేయుట.	405—	16,200—
20	11వ వార్డుల రామకృష్ణాటాకీసు యెదుట 75' రోడ్డు, బౌడారా రోడ్లను సంధించే రోడ్డు ఎత్తు చేయుట.	600—	23,900—
21.	యెల్లమ్మతోట జంక్షన్ నుంచి గుడి వరకు, యెల్లమ్మతోట మెయిన్ రోడ్డు (వార్డు నెం 24 రోడ్డును వెడల్పు చేసి బి.టి. సర్ఫేసు వేయుట)	625—	25 000—
22.	18వ వార్డులోని రాజానగర్‌లో సెకండ క్రాసు రోడ్డుకు బి.టి. సర్ఫేసు వేయుట.	565—	22,000—
23.	20వ వార్డులో మసీదు రోడ్డుకు ఆర్.టి.ఒ. ఆఫీసుకు పోయే శ్రీనగర్ రోడ్డుకు మధ్య కల్వర్టు నిర్మాణం.	625—	25,000—
24.	నేవల్ కోస్టు బాటరీ వెస్ట్రన్ సైడ కాంపౌండ వాల్‌కు 13వ వార్డులోని రోడ్డు ప్రొటెక్షన్ వాల్‌కు మధ్య పెద్ద గుంట పూడ్చుట.	325—	12,900—
25.	10వ వార్డులో సరోజీ రోడ్డును కలుపు చేసే క్రాస్ రోడ్డుకు బి.టి. రోడ్డు వేయుట.	400—	18,400—
26	27వ వార్డులో జవుడారా రోడ్డు నుంచి సెయింట్ పీటర్సు స్కూలు వరకు సెయింట్‌జోసెఫ్స్ కన్వెంటు కాంపౌండ్ వాల్ పొడుగున గల రోడ్డు వెడల్పు చేసి బి.టి. సర్ఫేసు వేయుట.	475—	19,000—
27.	12వ వార్డు రెల్లివీధిలో భజన కోవెలకు ఎదురుగా సి.సి. రోడ్డు వేయుట.	295—	11,800—
28	17 వార్డులో క్రిస్టియన్ హాస్టల్ వెనుకవైపు రోడ్డుకు మెటలు రోడ్డు వేయుట.	315—	12,500—
29	అక్కయ్యపాలెం మెయిన్ రోడ్డును 30వవార్డులోని జగన్నాధపురం మెయిన్‌రోడ్డును కలుపు చేసే ఫస్టు క్రాస్ రోడ్డుకు టావు వరకు బి.టి. సర్ఫేసు వేయుట.	625—	25 000—
30	కాజవే నుంచి వార్డు నెం 30లోని అక్కయ్యపాలెం మెయిన్‌రోడ్డు వరకుగల రోడ్డుకు బి టి సర్ఫేసు వేయుట	510—	20,400—
31	శ్రీనగర్ మరియు న్యూకాలనీ, (దొండపర్తి)లను ఇ.పి.నెం 15(ఏ)417 వద్దను ఇ.పి.నెం 15 ఏ/4/ఏ వద్దను రెండువైపుల 36వ వార్డులో ఎర్రిగెడ్డపై వంతెన నిర్మాణం	625—	24,980 —

ఎం. ఎస్. చెన్నారెడ్డి
మున్సిపల్ కమీషనరు,
విశాఖపట్నం

చర్మ వ్యాధులు — అతిమూత్ర వ్యాధి

అన్ని రకాల చర్మ వ్యాధులకు—ఎక్జిమా, చర్మం చిట్లుట, గజికారులు, స్ప్రిపిసిస్, స్మర్శజ్ఞానం లేకపోవుట— సిద్ధౌషధము—శాశ్వతనివారణ నిస్తుంది.
అతిమూత్రవ్యాధి: దీర్ఘకాలంగా ఈ వ్యాధితో బాధపడువారు మా మందులను వాడి, స్వస్థత పొంద వచ్చును. మూడు నెలలలో శాశ్వత నివారణ పొందవచ్చును. మా చీఫ్ ఫిజిషను ఈ క్రింది కేంద్రములలో కలుసుకొని మందులు తీసుకో వచ్చును. 30 దినముల కోర్సు ఔషధము రు. 75/— సంప్రదించు వేళలు: ప్రతిదినం ఉ. 9నుండి మ. 12అండ్ మ. 2 నుండి సా. 5వరకు.
21 జూన్ — ఒంగోలు — హోటల్ అభిరామ.
22 జూన్ —నెల్లూరు — కోమలలాడ్జి
23 జూన్ —తిరుపతి — హోటల్ భీమాస్.
ANANDA VAIDYASALAI,
PALANI (Tamil Nadu)

బెలూన్‌లో చైనా ప్రచార సాహిత్యం

అగర్తలా, జూన్ 20: చైనా సిద్ధాంత ప్రచార సాహిత్యం సాధనాలుగల ఒక బెలూన్ అమర్‌పూర్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో యిటీవల కనిపించినట్లు. నిన్న ఇక్కడకు వార్తలు అందాయి.

పోలీసులు యీబెలూన్‌ను, అందులోని సాధన సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

ఇప్పుడు బస్సుల ద్వారా ప్రతి రోజూ పార్సెల్ సర్వీస్
ప్రముఖ కంపెనీలయొక్క ప్రముఖ సరకు-రవాణా సంస్థ
పటేల్ రోడ్ వేస్ ప్రై. లి.
నం. 11-22-21, రాజా రంగయ్యప్పారావు వీధి, విజయవాడ-1 (ఆం.ప్ర.)
ఫోన్ : 77183 • గ్రామ్స్ : JETLINES
27-18-43, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, గవర్నర్ పేట, విజయవాడ-2 (ఆం.ప్ర.)
ఫోన్ : 75678
టెలెక్స్ : VIJ-047-227
PVJ TL

క్రీడాలోకం

వింబుల్డన్ ఎదుర్కోవలసిన సమస్య

లండన్, జూన్ 20: యుగొస్లేవ్ టెన్నిస్ సంఘం తన ఆటగాడైన పిల్లిక్‌పై విధించిన నిషేధాజ్ఞ ఫలితంగా ఈ సంవత్సర వింబుల్డన్ టెన్నిస్ నిర్వాహకులు ఒక విషమ సమస్యను ఎదుర్కోవలసిన పరిస్థితి ఏర్పడింది.

న్యూజీలాండ్‌పై డేవిస్ కప్పు టెన్నిస్ పోటీలో, యుగొస్లేవియా పిల్లిక్‌ను తన జట్టులో ఆడమని కోరింది. పిల్లిక్ అంగీకరించలేదు. (ఈ పోటీ తేదీ నిర్ణయం గాక ముందు కాంట్రాక్టు (ప్రొఫెషనల్‌గా తన కార్యక్రమం ఏర్పర్చుకొన్నానని అతని వాదన) దీనివల్ల యుగొస్లేవ్ సంఘం అతనిని జూన్ 30 వరకు ఏ పోటీలో పాల్గొనివ్వకూడదని సూచించగా, ప్రపంచ ఫెడరేషన్ దానిని ఆమోదించింది. కాని దీనిని లక్ష్యం చేయక పిల్లిక్ ఫ్రెంచ్, ఇటాలియన్ టెన్నిస్ టోర్నమెంటులో పాల్గొన్నాడు. మరింత రెచ్చిపోయి, యుగొస్లేవ్ టెన్నిస్ సంఘం పిల్లిక్‌ను యావజ్జీవన బహిష్కరణ విధించింది. పిల్లిక్ లండన్ కోర్టులో మొదటి నిషేధాజ్ఞ చెల్లదని పిటిషన్ పెట్టాడు కాని కోర్టు త్రోసిపుచ్చింది.

పై కోర్టు వ్యవహారంతో, వింబుల్డన్‌కు సంబంధించలేదు. వింబుల్డన్ టెన్నిస్ పిల్లిక్ ఎంట్రీ అంగీకరించలేదు. దీనిపై, ప్రొఫెషనల్ టెన్నిస్ ఆటగాళ్ల సంఘం ఆగ్రహం వచ్చి, పిల్లిక్‌పై చర్యపట్ల నిరసనగా, తామెవ్వరమూ వింబుల్డన్‌లో పాల్గొనమని ప్రకటించారు. దీంతో, వింబుల్డన్ టెన్నిస్‌కు గల ప్రాముఖ్యత తగ్గింది. వారు డ్రా వాయిదా వేశారు. ఈ వ్యవహారము ఒక గడ్డు సమస్యగా పరిణమించింది. తన ప్రభుత్వ అభిప్రాయం మన్నించవలెనా లేక తన తోటి ఆటగాళ్లను అనుసరించవలెనా? ముఖ్యంగా స్టాన్‌స్మిత్ బాటు, నస్టాసై ఏ టోర్నమెంటుకైనా ఆకర్షణ.

ఈ సంవత్సరంలో ఈ క్రింది ముఖ్య సీడింగ్ క్రమం ఇవ్వబడింది

పురుషులు : స్టాన్‌స్మిత్ 1, నస్టాసై 2, న్యూకాంబ్ 3, యాష్ 4

స్త్రీలు : మార్గరెట్ కోర్టు—1, మోఫిట్ కింగ్—2, గులాగాంగ్—3, క్రిస్ ఎవర్ట్ 4

అంచనాల మేర పై వారు సెమీ ఫైనలుకు చేరితే, 1—4 తో 2—3 తో ఆడాలి. స్త్రీలతో ఇదే ఖాయమని తోస్తుంది. పైగా వీరికి పై రభసతో ఎట్టి నిమిత్తం లేని భాగములు.

రేడియో

శుక్రవారం జూన్ 22
శక 1895 ఆషాఢ 1

హైదరాబాద్ ఎ. 405.4 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, 6—04 మంగళధ్వని కార్యక్రమ వివరణ, 6—0 భక్తిరంజని, 6—4 వాద్యగోష్ఠి, 7—01 కార్యక్రమ వివరణ, 7—30 సంకీర్తనం, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 సంగీత శిక్షణ, 8—25 పుంచాల జగన్నాధరావు: వీణ. మధ్యాహ్నం: 12—05 గానసుధ: ఎమ్. బాలమురళీకృష్ణ, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 చిత్రసీమ, 1—30 తరుణి మండలి. సాయంత్రం: 5—30 విజయవాడ వలె —30 సుఖసంసారం, 6—0 ప్రాంతీయ వార్తలు, 6—2 ప్రసార విశేషాలు, 6—30 మందార మాల, 6—55 సేద్య సమాచారం, 7—00 అనగ అనగ కథానిక 7—15 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7—40 రైతులకు సూచనలు, 7—45 కవితా స్రవంతి, 8—00 నడుస్తున్నచరిత్ర, 8—15 పుంచాల జగన్నాధరావు : వీణ, 9—15 భారత భారతి, 9—30 విజయవాడ వలె, 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ 457.1 మీ

ఉదయం: 5—55 వందేమాతరం, శుభోదయం ప్రసార విశేషాలు, 6—04 భక్తిరంజని, 6—55 ప్రబోధం, 7—04 ప్రసార విశేషాలు, 7—25 వయొలిన్ యుగళం: నిలయ విద్వాంసులు, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 సంగీత శిక్షణ, 8—20 హైదరాబాద్ వలె. మధ్యాహ్నం: 11—45 చిత్రతరంగిణి, 12—05 పట్నాల పల్లారావు: క్లారినెట్, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 పసిడిపంటలు, 1—20 చిత్రతరంగిణి, 1—30 తరుణి మండలి, 2—10 చిత్రతరంగిణి. సాయంత్రం: 5—30 పట్నాల పల్లారావు : క్లారినెట్, 5—55 సుఖసంసారం, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 స్థానిక ప్రకటనలు, 6—20 చిత్రతరంగిణి, 6—30 పద్యపఠనం, 6—45 కబుర్లు, 6—55 సేద్య సమాచారం, 7—00 రసమాధురి, 7—15 జంటసీయలు, 7—45 యువభారతి, 8—10 ఈ నాటి పాట, 8—15 ఉభయ కుశలోపరి, 8—00 యువభారతి, 9—15 భారత భారతి, 9—30 కథా కాలక్షేపం, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ.

ఉదయం: 5—55 వందేమాతరం, మంగళగానం, 6—04 కురళమణం, 6—10 తుదిప్పాడల్‌గళు, 7—00 తమిళ మనం: ఇశై పాడల్‌గళు, 7—25 మెల్లిసై, 7—45 టి. రుక్మిణి: వయొలిన్, 9—04 చిత్రగానం. మధ్యాహ్నం: 12—00 మెల్లిసై: టి. ఆర్. మహాలింగం, 1—30 కాంచిపురం సి. కె. ఎల్లప్ప: నాదస్వరం, 2—10 వాద్యగోష్ఠి, 3—04 టి. కె. రామమూర్తి. సాయంత్రం: 5—04 కాంచిపురం సి. కె. ఎల్లప్ప: నాదస్వరం, 6—05 చిత్రగానం, 6—15 వాద్యగోష్ఠి, 6—55 మెల్లిసై, 9—15 ఇన్నిసై: ఎస్. సి. వసంతకోకిలం, 9—30 పంచభూత స్థలాలు, 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ.

ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—05 తె. వా., 7—45 సంగీతమంజరి, 8—20 ప్రసార సమాప్తి 12—30 తె. వా., 1—00 కార్యక్రమ వివరణ. సాయంత్రం: 4—13 కార్యక్రమ వివరణ, 7—05 తె. వా., 8—05 టి. ఎస్. రామమూర్తి, 11—00 ప్రసార సమాప్తి

అవసరమైతే అమెరికాతో చర్చలకు సిహనౌక్ సంసిద్ధత

బెల్‌గ్రేడ్ జూన్ 20: కంబోడియా భవితవ్యం గురించి తాను అవసరమైతే అమెరికాతో మాత్రమే సంప్రతింపులు జరపవలసి వుంటుందని కంబోడియా ప్రవాస ప్రభుత్వ అధినేత ప్రిన్స్ సిహనౌక్ మొన్న ప్రచురింపబడిన ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

సిహనౌక్‌తో జరిగిన ఇంటర్వ్యూ వివరాలను యుగొస్లావ్ దినపత్రిక బోర్బా మొన్న ప్రచురించింది.

కంబోడియా భవితవ్యంపై నిర్ణయాలు గైకొనే హక్కు మాకు తప్ప మరెవరికీ లేదు. లాన్‌నాల్ ప్రభుత్వానికి అంతకంటే లేదు అని ప్రిన్స్ సిహనౌక్ స్పష్టం చేశారు.

జనరల్ లాన్‌నాల్ ప్రభుత్వంతో సంప్రతింపులు జరిపే ప్రసక్తేలేదని కంబోడియా ప్రజలను లాన్‌నాల్ ప్రాతినిధ్యం వహించడం లేదని ఆయన అన్నారు.

ఢాకావద్ద బస్సు ప్రమాదం: ఐదుగురి మృతి

ఢాకా, జూన్ 20: ఢాకాకు సమీపంలోని బనాని వద్ద ఒక ప్యాసింజర్ బస్సు మొన్న ట్రాఫిక్ ఐలాండ్ ను ఢీకొని, బోల్తా పడడంతో ప్రయాణికులలో ఐదుగురు అక్కడికక్కడే మరణించారు. 60 మందికి గాయాలు తగిలాయి.

ఢిల్లీలో జనసంఘ్ ఆందోళన విరమణ

న్యూఢిల్లీ, జూన్ 20: జనసంఘం ఢిల్లీ విభాగం సదర్ బజార్ సంఘటనలపై న్యాయ విచారణ జరపాలని కోరుతూ ప్రారంభించిన మూడు రోజుల ఉద్యమాన్ని విన్నిక్కడ విరమించింది.

అయితే ఆదివారంలోపుగా యీ విషయమై సంతృప్తికరమైన ప్రకటన వెలువడని పక్షంలో పార్టీ తిరిగి ఆందోళన ప్రారంభిస్తుందని జనసంఘ నగర విభాగం హెచ్చరించింది.

పార్టీ నాయకులు ఢిల్లీ లెఫ్టినెంటు గవర్నరు శ్రీ బాలేశ్వర ప్రసాద్‌తో చర్చల అనంతరం యీ విరమణకు నిర్ణయం గైకొన్నారు.

సదర్ బజార్ దుర్ఘటన్యకాండపై జనసంఘంలో నెలకొని ఉన్న ఆందోళనను తాను పూర్తిగా అర్థం చేసుకొన్నట్లు శ్రీ బాలేశ్వర ప్రసాద్ వివరించినట్లు ఢిల్లీ జనసంఘ అధ్యక్షుడు శ్రీ విజయకుమార్ మల్హోత్రా ప్రకటించారు.

కేరళ అసెంబ్లీనుండి ప్రతిపక్షాల వాకౌట్

త్రివేండ్రం, జూన్ 20: శాసనసభ సమావేశంలో ప్రదర్శకులను సభలోకి ప్రవేశించనీయకుండా నిరోధించడంలో పోలీసులు దౌర్జన్యం జరిపిన సంఘటనకు నిరసనగా కేరళ అసెంబ్లీలో మొత్తం ప్రతిపక్షం సభ్యులంతా విన్న వాకౌట్ జరిపారు. విద్యాశాఖ పద్దులపై చర్చకు సమాధానం ఇవ్వడానికి విద్యామంత్రి శ్రీ అహమ్మద్ కుట్టి లేవగా, సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ కె.వి. శివరావు బోరతి అడ్డుపడుతూ శాసనసభవద్ద కొంత మందిపై పోలీసులు దౌర్జన్యం జరిపారని, వారిపై చర్య గైకొనాలని అభ్యర్థించారు. ప్రదర్శకులు కొంతమంది నినాదాలు చేశారని, సభలోకి ప్రవేశించడానికి ప్రయత్నించారని స్పీకర్ శ్రీ కె. మొయిదీన్ కుట్టి హాజీ అన్నారు. అయితే వారిని అసెంబ్లీలోని వార్డు సిబ్బంది బయటకు తీసుకొని వెళ్లారని, అక్కడ వారిని అరెస్టుచేసి వుండవచ్చునని ఆయన అన్నారు.

పారిస్, జూన్ 20: ప్రెసిడెంట్ పదవికి 1976 జనరల్ ఎన్నికలలో తిరిగి జార్జి పాంపిడో పోటీ చేయనున్నట్లు తెలియవచ్చింది. ఇటీవల జరిగిన ఒక సమావేశంలో పాంపిడో తన అంగీకారాన్ని తెలియజేశారు.

రింగెక్స్
తెల్లని ఆయింట్ మెంట్
తామర, ఎక్జిమా
గజ్జి మీద అమోఘంగా
పనిచేస్తుంది
ది జోన్స్ కెమికల్ కో. బొంబాయి-2ఓ.

మీకు జ్ఞాపకం ఉందా మీ సైకిల్ ఎంతో బాగా నడిచిన ఆ రోజు—అది క్రొత్తగా ఉన్నప్పుడు?
ఇవాళ కూడా అదే విధంగా నడుస్తుంది— త్రీ-ఇన్-వన్ ఆయిల్ సంరక్షణతో
నిజానికి మీ సైకిలు ఎన్ని పాట్లు పడాలని? పాడైపోయిన రోడ్లు, ఎండ, వాన, బురద, దుమ్ము, అన్నీ దాని పాలే. అందువలన వయసు మీరే ముందే వృద్ధాప్యం వస్తే, దాని తప్పేముంది చెప్పండి?
మూడు రకాలుగా పనిచేసే త్రీ-ఇన్-వన్ ఆయిల్ మీ సైకిల్‌కు మూడు రకాలుగా రక్షణ కల్పిస్తుంది.
మృదుత్వాన్ని ఎప్పుడూ ఉండేలాగ అట్టే పెట్టుతుంది —అందుకే సాఫీగా, సునాయాసంగా నడుస్తుంది.
సాఫీగా ఉంచుతుంది —ఎందువల్లనంటే మిగతా నూనెలకన్న పల్చనైనది, దుమ్ము వగైరాలను పేరుకోనియ్యదు గనక.
తుప్పు పట్టనియ్యకుండా కాపాడుతుంది —ఎందువల్లనంటే తుప్పు నుంచి సంరక్షించగల ప్రత్యేకమైన పదార్థం దీనిలో ఉంది గనక.
సైకిల్‌ను ఎప్పుడూ సరిక్రొత్తగా ఉంచుకోదలచుకుంటే త్రీ-ఇన్-వన్ ఆయిల్ ఎప్పుడూ తప్పని సరిగా వాడండి.
మీరు మీ వస్తువులను ఎట్టి పరిస్థితులలోనైనా పూర్తిగా సరిగ్గా ఉంచుకోవాలంటే మాత్రం, త్రీ-ఇన్-వన్ ఆయిల్ వాడకుండా మీకు అది సాధ్యం కాదు.



త్రీ-ఇన్-వన్ ఆయిల్
మృదువుగా ఉంచుతుంది! సాఫీగా నడిపిస్తుంది! తుప్పుపట్టనియ్యదు!!
GM/3/5 tel
* Licensed User of T. M.: Geoffrey Manners & Co. Ltd.

యీ అవకాశం జూన్ 30, 1973 వరకు పొడిగింపబడ్డది
HMV
సంగీతపు నిధికై బంగారం లాంటి అవకాశం!
ఉచితం
హెచ్ ఎమ్ వి నుండి
రెండు ఎల్‌పి రికార్డులు రూ. 75 విలువ గలవి
రెండు బ్యాండ్ల, ట్రాన్సిస్టర్ బ్యాటరీతో పనిచేసే రేడియోగ్రాం
రు. 508, పన్నులు అదనం



ఇప్పుడే హెచ్ ఎమ్ వి సఫారీ కొనండి
హిస్ మాస్టర్స్ వాయిస్

మా వద్ద మీరు కొనే వజ్రాలను జీవితాంతం నిశ్చింతగా నమ్మండి

1893 నుండి
12, వెలాటి రోడ్డు, మద్రాసు-1
ఫోన్ : 31408

రూ. 15/-లలోనే రేడియో



మా నావల్ స్క్రీన్, క్రింద పీఠం ఉన్న బొమ్మలో చూపిన పాకెట్ ట్రాన్సిస్టర్ పొంద వచ్చును. పార్టులు జపాన్‌లో తయారు చేయబడినవి. వార్తలు, సంగీతం వినండి. ప్రపంచంలో ఎక్కడైనా స్టేషనులు. పోస్టేజి రు 3 — వి.పి.పి. ఆర్డరు వ్రాయండి. ఆమోదించబడకపోతే వెల తిరిగి చెల్లించబడుతుంది.
BUNTY RADIOS (B-12)
DURGIANA, AMRITSAR.

ఆర్థిక సమస్యల నుంచి ఆందోళనపడుతున్నారా?
అయితే ప్రయత్నించండి
HARYANA STATE LOTTERIES



రు. 5,00,000
6262 బహుమతులలో
1 వ బహుమతి
రు. 1 లక్ష మరియు గేజెల్ కారు
ఇంకా గేజెల్ కారు, ఎయిర్ కండిషనర్, రిఫ్రిజిరేటర్లు మరియు 6254 ఆకర్షణీయమైన ఇతర బహుమతులు.
ప్రతి వెయ్యి టిక్కెట్లకు 4 బహుమతులు.
ఇప్పటికే 47043 మంది విజేతలకు రు 2.41 కోట్లు పంచబడ్డాయి.
44th DRAW JUNE 30 1973
Pratap 167
హెచ్. కె. జైన్, ఐ.ఎ.ఎస్., డైరెక్టర్ హర్యానా స్టేట్ లాటరీస్, చండీఘర్.



UC 6922 A





తయారుచేయువారు: కరోనా ... 221, డి. ఎన్. రోడ్, బొంబాయి-400 001

గౌరీ శంకర్ పిక్చర్స్

తల్లీ కొడుకులు

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: పి. చంద్రశేఖరరెడ్డి బి.ఎ.

నిర్మాతలు: గుమ్మడి వీరయ్య, రామినేని కోటేశ్వరరావు

ఆంధ్రా: తారకరామ

వైజాగ్, శ్రీకాకుళం: శ్రీ లక్ష్మీనరసింహా పిక్చర్స్ (తారకరామ ద్వారా)

సీడెడ్: నవభారత్; నైజాం: శ్రీ తారకరామ

తూర్పుగోదావరి: భాస్కర్ పిక్చర్స్ తారకరామ ద్వారా THARAKARAMA

ప్రతి కుటుంబంలో
ప్రతి ఒక్కరూ
చూచి తీరవలసిన చిత్రం
మీకు నచ్చే, మీరు మెచ్చే
చక్కని కుటుంబ
గాథా చిత్రం!

డి.వి.యస్. ప్రొడక్షన్స్

ధనమా? దైవమా?

ఆంధ్రా: విజయ
సీడెడ్: జయలక్ష్మి
నైజాం: ఉషా ఫిలింస్
మైసూర్: గోకుల్ పిక్చర్స్

దర్శకత్వం: సి.యస్.రావు B.A.(L.L.)

నిర్మాత: డి.వి.యస్.రాజు

సర్క్యూట్లు: శ్రీ పద్మా ఎంటర్‌ప్రైజెస్

23-6-73 నుండి తెనాలి - వీనస్ పిక్చర్ ప్యాలెస్‌లో ప్రారంభం!

ప్రముఖుల ప్రశంసలు! ఎన్నో అవార్డులు అందించిన గొప్ప చిత్రం! శ్రీ శక్తి పిక్చర్స్ చూడండి

కోషిష్ కలర్

జయభాదురి
సంజీవ్‌కుమార్

రచన-దర్శకత్వం: గుల్జార్



శ్రీ విజయలక్ష్మి రిలీజ్

బాక్సాఫీస్ విజయాలు అందించిన మరొక మాస్టర్‌పీస్ చూడండి!

రాజేష్‌ఖన్నా సమర్పించు

బావర్చి కలర్

సంగీతం: R.D. బర్మన్

శ్రీ విజయలక్ష్మి రిలీజ్

చిట్ ఫండ్ కంపెనీలపై ఫిర్యాదులు

ప్రజలకు పోలీసు అధికారుల హెచ్చరిక

హైదరాబాద్, జూన్ 20: జంటనగరాలలో పని చేస్తున్న ఎనిమిది చిట్‌ఫండ్ కంపెనీలు తమను అన్ని విధాలా మోసం చేశాయని ఆరోపిస్తూ ఇక్కడి సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌లో సుమారు 60 రిపోర్టులు దాఖలు చేశారు.

ఈ కంపెనీలు నడుపుతున్న యజమానులు తమ బంధువుల పేరున కొన్ని లక్షల రూపాయలు వసూలుచేసి, ప్రస్తుతం తమ కంపెనీలు దివాళా తీశాయని, అంటున్నారు.

స్థానిక చిట్‌ఫండ్ కంపెనీ ఒకదానిలో రు. 1.5 లక్షలు చెల్లించిన 15 మంది తాము పూర్తిగా మోసపోయామని పోలీసులకు రిపోర్టు ఇచ్చారు. ఈ కంపెనీపై పోలీసులు దాడి చేసి చిట్‌ఫండ్ వ్యాపారంతో సంబంధం గల పత్రాలన్నింటిని స్వాధీనం చేసుకున్నారు.

రిపోర్టుల వచ్చిన చిట్‌ఫండ్ కంపెనీలన్నింటికి ప్రభుత్వ లైసెన్సు ఉన్నాయట.

కొన్ని చిట్‌ఫండ్ కంపెనీలు తమ ఖాతాదార్లకు కొంత మొత్తం చెల్లించగల స్థితిలో వుంటే మరి కొన్ని కంపెనీలు పూర్తిగా దివాలా తీశాయని యజమానులు వాదిస్తున్నారట.

ఇలాంటి మోసాలు జరుగుతున్న దృష్ట్యా చిట్‌ఫండ్ కంపెనీల ఎడల జాగరూకతతో వ్యవహరించవలసినదిగా పోలీసు అధికారులు ప్రజలకు హెచ్చరిక చేశారు.

ఆంధ్రప్రభ
సచిత్ర వార పత్రిక
చదవండి

రేపే ఉదయం ఆటతో విడుదల!

విజయవాడ... శేష్‌మహల్
గుంటూరు.... రంగమహల్
రాజమండ్రి..... అప్సరా థియేటర్

సంజీవకుమార్, జయభాదురి, హెలెన్

T.V. ఫిలింస్ సమర్పించు

అనామిక



సంగీతం: R.D. బర్మన్

నిర్మాత: తాహిర్ హుస్సేన్

కట్టుకున్న భార్య-కన్నకొడుకు మీకంటే దిక్కుతెలని అసిలమీద అతడికెందు కంత శ్రద్ధ? ఇంతకీ ఎవరోఆ పిల్ల?

తప్పక చూడండి!

శ్రీధర్ ప్రొడక్షన్స్

లక్ష్మీ ఫిలింస్ రిలీజ్

ఆ దేవుని చదరంగంలో......



ఆట ఆడించింది ఒకరు!
ఆడింది యింకొకరు!
ఫలితం అనుభవించింది
మరొకరు!
చూడండి!

జీవనతరంగాలు

నిర్మాత: డి. రామానాయుడు

దర్శకత్వం: తాతినేని రామారావు

డార్లింగ్ వచ్చాడు!

జూన్ 23 విడుదల!

విజయవాడ.. నవరంగ్ A.C.
గుంటూరు.... శ్రీ లీలామహల్

సుల్తానా డాకు

సంగీతం: మదన్ మోహన్

దర్శకత్వం: మహ్మద్ హుస్సేన్

దారాసింగ్, హెలెన్

రాజశ్రీ పిక్చర్స్

రేపే విడుదల! ఉదయం ఆటతో ప్రారంభం!

విజయవాడ: ఊర్వశి 70MM A.C.
వైజాగ్: చిత్రాలయ

అశోక్‌కుమార్... అనుపమ... ఫరియాల్
బిశ్వజిత్... జయశ్రీ... హెలెన్

సంగీతం: O.P. నయ్యర్

శ్రీ బాలాజీ రిలీజ్

రేపే విడుదల!

ఈ దిగువ కేంద్రములలో ఉదయం ఆటతో ప్రారంభం

సీతారామాంజనేయ మూవీస్

నిండు కుటుంబం

1 విజయవాడ కనకదుర్గ [ఎ.సి.]
" మేనక [ఎ.సి.]
2 గుంటూరు రాధాకృష్ణ టాకీస్
" కృష్ణమహల్
3 తెనాలి రాజ్యంపిక్చర్‌ప్యాలెస్
" అలంకార్ టాకీస్
4 కాకినాడ విజయా టాకీస్
5 రాజమండ్రి విజయా టాకీస్
" కుమారిపిక్చర్‌ప్యాలెస్
6 అమలాపురం వెంకటేశ్వర టాకీస్
7 భీమవరం శ్రీనివాసమహల్
8 తాడేపల్లిగూడెం రేలంగిచిత్రమందిర్
9 తణుకు వెంకటరామయ్యటాకీస్
10 పాలకొల్లు లీలామహల్
11 పెద్దాపురం సోమరాజుటాకీస్
12 గుడివాడ నీలామహల్
13 ఒంగోలు శ్యాంప్రసాద్ టాకీస్
14 చీరాల భవాని థియేటర్
15 విజయనగరం శ్రీలక్ష్మీ సరస్వతిటాకీస్
16 విశాఖపట్నం ప్రభాత్ టాకీస్
" అలంకార్‌టాకీస్
17 శ్రీకాకుళం సీతారాం టాకీస్
18 అనకాపల్లి సత్యనారాయణటాకీస్
19 పార్వతీపురం పద్మశ్రీపిక్చర్‌ప్యాలెస్
20 హైదరాబాద్ సుదర్శన్
" కమల్
21 సికింద్రాబాద్ చిత్రాణి
22 వరంగల్ రమ
23 నిజామాబాద్ అశోక్
24 బళ్ళారి నటరాజ్ 70 ఎం ఎం
25 కడప శ్రీవెంకటేశపిక్చర్‌ప్యాలెస్
26 అనంతపురం రామచంద్రటాకీస్
27 తిరుపతి ఏ. వి. మహల్

23 6-73 నుండి

నెల్లూరు రంగమహల్
కర్నూలు నవరంగ్ టాకీస్
ప్రొద్దుటూరు బాలాజీ టాకీస్



Printed and Published by MADABHUSHI KRISHNASWAMI on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2. Editor: PANDITARADHYULA NAGESWARA RAO

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY ★★ Regd. No. H-6

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి : 38 సంచిక : 163 విజయవాడ 22-6-1973 శుక్రవారం 10 పేజీలు 16 పైసలు

'మైక్రో వేవ్' సహాయంతో విమాన ప్రయాణాలు

బ్రైటన్ జూన్ 21: [illegible] మైక్రోవేవ్ [illegible] ప్రయాణాలను [illegible] విమానాలు 87 [illegible]



విజయవాడ వద్ద విస్తృత పశుగణాభివృద్ధి ప్రాంతాన్ని దర్శించడానికి ప్రపంచ బ్యాంకు ప్రతినిధి నీలీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీ ప్రతాపరెడ్డి వచ్చినప్పుడు గన్నవరం విమానాశ్రయం వద్ద స్థానిక పశుగణాభివృద్ధి శాఖ అధికారులు స్వాగతం చెప్పినప్పటి చిత్రం.

అణ్వస్త్రాలపై శాశ్వత నిషేధానికి అమెరికా, రష్యాల అంగీకారం

నిక్సన్, బ్రెజ్నేవ్‌ల శిఖరాగ్రచర్చల ఫలితం; రెండుదేశాలమధ్య ఆర్థిక సంబంధాల అభివృద్ధి

క్యాంప్‌డేవిడ్ జూన్ 21: అణ్వస్త్రాలపై శాశ్వత నిషేధం విధించే విషయమై అమెరికా అధ్యక్షుడు నిక్సన్, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నేవ్ ఒక అంగీకారానికి వచ్చినట్లు నిన్నరాత్రి అధికారవర్గాలవారు వెల్లడించారు. యీఒప్పందం గతసంవత్సరంలో ప్రెసిడెంట్ నిక్సన్ మాస్కోలో బ్రెజ్నేవ్‌తో మొదటి పర్యాయం శిఖరాగ్రచర్చల సమయంలో కుదుర్చుకున్న ఒప్పందంకంటెకూడా ముఖ్యమైనది కాగలదు.

గత సంవత్సరంలో చర్చలలో కేవలం రక్షణకోసం వినియోగించుకొనే కొన్ని అణ్వస్త్రాలపైన ఎదురు దాడులకు వినియోగించే కొన్ని అస్త్రాలపైన మాత్రమే నిషేధం విధించటానికి అంగీకరించారు.

అయితే ఉభయ నాయకులమధ్య నిన్న ఏర్పడిన అంగీకారాన్ని "ఒప్పందంగా" భావించరాదని నిరాయుధీకరణ సమస్యపై జెనీవా సంప్రదింపులను తిరిగి ప్రారంభించటానికి [illegible] ఇది ప్రాతిపదికగా మాత్రం తోడ్పడగలదని, అధికారవర్గాలవారు వివరించారు.

ఇదేకాక అణుశక్తిని శాంతియుతప్రయోజనాలకు వినియోగించుకోటం కొరకై అమెరికా, రష్యాలు పరస్పర సహకారంతో అవపాంకేతిక పరిజ్ఞానాలను వినియోగించుకొనే సంయుక్త పరిశోధనలు జరపటానికి కూడా ఉభయనాయకులు అంగీకరించినట్లు తెలుస్తున్నది.

[illegible] శిఖరాగ్ర చర్చల ఫలితంగా అమెరికా, రష్యాల మధ్య ఆర్థిక, వాణిజ్య సంబంధాలలో నూతన అధ్యాయం ప్రారంభించే [illegible] పరిశీలకులు భావిస్తున్నారు.

[illegible] అంశాలు [illegible] సంబంధాలు క్రమంగా [illegible]

[illegible] సంబంధాల విషయంలో [illegible] అధ్యక్షుని ప్రత్యేక సహాయదారుడైన డాక్టర్ కిసింజర్ [illegible] ప్రయోజనాలు [illegible] ఒప్పందాలు జరిగే [illegible] తెలుస్తున్నది.

సేథీ, తివారీలమధ్య విభేదాలు పరిష్కారం

మధ్యప్రదేశ్ మంత్రివర్గంలో సంక్షోభానికి స్వస్తి

భోపాల్, జూన్ 21: మధ్యప్రదేశ్ మంత్రివర్గంలో నిన్న రాత్రి ప్రభుత్వ [illegible] కిశోర్‌లాల్ [illegible] సంక్షోభం పరిష్కారమైనట్లు [illegible] ఉదయం [illegible]

జూన్ 17న [illegible] శాఖామంత్రి శ్రీ చంద్రప్రకాశ తివారీ [illegible] ముఖ్యమంత్రి శ్రీ పి.సి. సేథీ [illegible]

ఒక గంటసేపు మంత్రివర్గ సమావేశం జరిగిన పిదప, శ్రీ సేథీ [illegible] ఈ ప్రకటన చేశారు. [illegible] మరల [illegible] రాజీనామా [illegible] శ్రీ తివారీ [illegible] పత్రికలకు [illegible] ముఖ్యమంత్రితో ఆయనకు [illegible] శ్రీ తివారి రాజీనామా చేయాలని [illegible]

మిగతా 2 వ పేజీలో

శ్రీ రఘురామయ్య ఆకస్మికంగా ఢిల్లీ పయనం

[illegible], జూన్ 21: కేంద్ర [illegible] శాఖా మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య [illegible] జూన్ 23 [illegible] హైదరాబాదులో [illegible] విమానంలో వెళ్ళారు.

'రాష్ట్ర విభజనతప్ప మరే ఇతర పరిష్కారపథకాన్ని ఆమోదించబోము'

ఏ ప్రతిపాదనలైనా ముందుగా ప్రజలు అంగీకరించటం అవసరమని శ్రీ బసిరెడ్డి స్పష్టీకరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 21: రాష్ట్ర విభజన తప్ప మరే ఇతర పరిష్కార పథకాన్ని ఆంధ్ర ప్రాంతంలోని వేర్పాటువాదులు ఆమోదించబోరని ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ వి. బసిరెడ్డి నేడు పునరుద్ఘాటించారు.

ప్రధాని పంచసూత్ర పథకంలో స్వల్పంగా మార్పులు చేసి, ఆ పథకాన్నే అమలు జరపాలని తెలంగాణాలో శ్రీ పి. వి. నరసింహారావు నాయకత్వాన గల సమైక్యతా వాదుల వర్గం వారు [illegible] ప్రయత్నాలు చేయటం పట్ల శ్రీ బసిరెడ్డి ఆశ్చర్యం వెల్లడించారు. [illegible] ప్రత్యేక రాష్ట్రం [illegible] తెలంగాణా కాంగ్రెస్‌లోని కొందరు నాయకులు [illegible] శ్రీ బసిరెడ్డి వ్యాఖ్యానించారు.

[illegible] షరతులు లేని సమైక్యరాష్ట్రం ప్రతిపాదనను వ్యాఖ్యానించే [illegible] శ్రీ బసిరెడ్డి స్పష్టం చేశారు. [illegible] ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కార్యాచరణసంఘం సర్వసభ్యసమావేశంలో [illegible] వలసి ఉంటుందని ఆయన అన్నారు.

ఆంధ్ర ప్రాంతంలోని వేర్పాటు వాదుల [illegible] శ్రీ కె. పి. పంత్‌కు స్పష్టం చేసినట్లు శ్రీ బసిరెడ్డి [illegible]

రాష్ట్ర సమైక్యతకు శ్రీ పి. వి. నరసింహారావు వర్గం వారి పథకం గురించి [illegible] శ్రీ బసిరెడ్డి వివరిస్తూ, ఆంధ్రులు [illegible] రాష్ట్ర విభజన తప్ప మరే ఇతర మార్గం కూడా ఇప్పుడు ప్రయోజనకరం కాదు. ఆంధ్ర ప్రాంతంలో గాని, తెలంగాణాలో గాని [illegible] రాష్ట్ర సమస్యను శాశ్వతంగా పరిష్కరించటానికి [illegible] ఏవిధంగా ప్రవర్తించి, ప్రజలను [illegible] నిందలను భరించవలసి వస్తుంది అని వివరించారు.

ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక రాష్ట్రోద్యమం నాయకత్వం [illegible] ఎన్. జి. వో. లకు [illegible] శ్రీ బసిరెడ్డి [illegible] రాష్ట్ర రాజధానిలో [illegible] ఆంధ్ర ప్రాంతం [illegible] ఎన్. జి. వో. లలోను ఆవేశం కలిగించాయి. అందువలన ప్రత్యేక రాష్ట్రోద్యమానికి వారే నాయకత్వం వహించి [illegible] అది పూర్తిగా నిరాధారమైన అపోహ అని శ్రీ బసిరెడ్డి స్పష్టం చేశారు. [illegible] నాయకులుగా మేము కూడా ఉద్యమంలో చేరవలసి వచ్చింది అని ఆయన అన్నారు.

సమైక్యతావాదులకు సదవకాశం

ఆంధ్ర ప్రాంతంలోని సమైక్యతా వాదులకు [illegible] ప్రజలకు [illegible] శ్రీ బసిరెడ్డి అన్నారు. పంచసూత్ర పథకానికి కాలం చెల్లిపోయిందని ఎట్టకేలకు వారు గ్రహించారు. ఆంధ్ర ప్రాంతంలోని సమైక్యతా వాదులు ప్రస్తుతం షరతులు లేని సమైక్య రాష్ట్రం కావాలని అంటున్నారు. [illegible] ఒకవేళ అది సాధ్యం కాకపోతే ఇక వారు [illegible] వారికి [illegible] వారు ఇలా [illegible] ప్రజల ఆగ్రహావేశాలను ఎదుర్కొన వలసి వస్తుంది. వారు తిరిగి ఆ పొరపాటును చెయబోరని నా విశ్వాసం అని శ్రీ బసిరెడ్డి అన్నారు.

ఆంధ్ర ప్రాంతంలో ప్రత్యేక రాష్ట్రోద్యమం ఇంకా అణగిపోలేదని, ప్రస్తుతం తాత్కాలికంగా నుండకొడిగా ఉన్నంతమాత్రాన పూర్తి ప్రశాంత పరిస్థితులు ఏర్పడినట్లు భావించరాదని, శ్రీ బసిరెడ్డి హెచ్చరించారు. తాము పూర్తిగా ఉద్యమంలో భాగస్వాములుగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. తాము ప్రజల పక్షానే ఉండటం తమ కర్తవ్యమని భావిస్తున్నామని, అంతే కాని పదవుల కొరకు ప్రాకులాడటం లేదనీ ఆయన ఉద్ఘాటించారు. ప్రజల విశ్వాసం పొందటమే తమ అభిమతమని [illegible] ప్రజలు అంగీకరించని ఏ పథకాన్ని అయినప్పటికీ తాము ఎంతమాత్రం ఆమోదించబోమని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన తప్ప మరొక పరిష్కార పథకాన్నిగాని, లేక ప్రజలకు ఆమోదకరం కాని పథకాన్ని గాని మా చేత ఆమోదింప జేయగలమని ఎవరన్నా ఆశిస్తే వారు పూర్తిగా పొరపాటు అభిప్రాయంతో ఉన్నట్లే నని శ్రీ బసిరెడ్డి పునరుద్ఘాటించారు.

ఆంధ్ర ప్రదేశ్ సమస్య వ్యవహారంలో కేంద్ర నాయకులు మొదటి నుండి సరి అయిన దృక్పథంతో వ్యవహరించలేదని శ్రీ బసిరెడ్డి విమర్శించారు. ఆంధ్ర ప్రాంతం ప్రజల అభిప్రాయాలను కేంద్ర నాయకులు పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్న భావం ప్రజలలో వ్యాపించి ఉన్నదని ఆయన అన్నారు. సంక్షోభాన్ని పరిష్కరించే బాధ్యతను, అసలు ఈ సంక్షోభం సృష్టించిన వారికే అప్పగించటం ఆశ్చర్యంగా ఉన్నదని ఆయన అన్నారు.

ప్రజలకు ఆమోదకరమైన పరిష్కారాన్ని సత్వరమే రూపొందించటం అత్యవసరమని, ఇక ఎంతమాత్రం జాగు చేయటం వాంఛనీయం కాదని, శ్రీ బసిరెడ్డి హెచ్చరించారు. ఢిల్లీలో ఆంధ్రులు ఇతర ప్రాంతాల వారికంటే [illegible] ఆయన అంటూ, కేంద్ర నాయకులు ఆంధ్రులకు పూర్తిగా న్యాయం చేకూర్చగలరన్న ఆశాభావం వెల్లడించారు.

ప్రాంతీయ సంఘంనుండి శ్రీ రాజమల్లు వైదొలగే సూచన

సంప్రతింపులకై డిల్లీ పయనం

హైదరాబాద్, జూన్ 21: సమైక్య రాష్ట్రంలో, తెలంగాణా ప్రాంతీయ సంఘానికి స్థానం లేదని తాను అభిప్రాయపడుతూ ఉండడం [illegible] తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్ష పదవినుండి వైదొలగడానికే ఎప్పుడు పదుతున్నానని శ్రీ కె. రాజమల్లు కాంగ్రెస్ అధిష్ఠాన వర్గానికి సూచించినట్లు తెలుస్తున్నది.

రాష్ట్ర సమైక్యతను పరిరక్షించడానికి గాను, [illegible] నిబంధనలు, ప్రాంతీయ సంఘం లాంటి అన్ని అవరోధాలను తొలగించడానికి శ్రీ రాజమల్లు, మరి 7 గురు తెలంగాణాకు చెందిన మాజీ మంత్రులు ఒక సూత్రాన్ని ప్రతిపాదించారు.

ప్రధాన మంత్రి సెక్రెటేరియట్ ఆహ్వానంపై సెక్రెటేరియట్‌తో సంప్రతింపులు జరపడానికిగాను శ్రీ రాజమల్లు నేడు ఢిల్లీకి వెళ్ళారు.

చర్మాల ఎగుమతికి కోటా పథకం

ప్రభుత్వంచే వివరాలు ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 21: 1973—74 సంవత్సరానికి కొంతవరకు శుద్ధి చేసిన తోళ్ళు, చర్మాలు, ఎగుమతి చేయడానికి గాను కోటా పథకం వివరాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

ఎగుమతుల కోటా నిర్ణయించడానికిగాను, 1972 కేలండరు సంవత్సరాన్ని ప్రాతిపదికగా తీసుకుంటున్నట్లు ఈ పథకంలో పేర్కొనబడింది.

1972 కాలంలో మొత్తం ఎగుమతుల పై ఆధ, గేదె చర్మాల విషయంలో 20 శాతం, ఆవుదూడ, గేదెదూడ, మేకలు, గొర్రెల చర్మాల విషయంలో 10 శాతం కోత విధించి [illegible] 1973—74 కు గాను మొత్తం కోటా పరిమితిని నిర్ణయించడం జరుగుతుంది.

కొంత వరకు శుద్ధి చేసిన చర్మాలకు బదులు పూర్తిగా శుద్ధి చేసిన చర్మాలను, చర్మాలతో తయారయ్యే వస్తువులను ఎగుమతి చేసే విధానాన్ని సత్వరం అమలు జరపాలని సీతారామయ్య కమిటీ సిఫార్సు చేసింది. కొంతవరకు శుద్ధి చేసిన తోళ్ళు, చర్మాల ఎగుమతులపై ప్రభుత్వం అదివరకే, ఎగుమతులకు సంబంధించిన నిర్బంధాలు ప్రవేశ పెట్టింది.

ఈ [illegible] క్రమేపి [illegible] తగ్గించడానికి, ప్రభుత్వం కోటా పద్ధతిని ప్రవేశపెట్టింది. ఇది 1973 ఏప్రిల్ 1 నుంచి అమలులోనికి వచ్చింది.

శ్రీమతి గాంధిపై దౌర్జన్యం జరప యత్నించిన వ్యక్తి అరెస్టు

టొరెంటో హోటల్‌లో సంఘటన; నిందితుడు మావో అనుచరుడని పోలీసుల వెల్లడి

టొరెంటో, జూన్ 21: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పై దౌర్జన్యం జరపడానికి ప్రయత్నించిన ఒక వ్యక్తిని నిన్న పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు.

నిన్న [illegible] హోటల్‌లో శ్రీమతి గాంధి గౌరవార్థం మధ్యాహ్న విందు ఏర్పాటు చేశారు.

ఆ సమయంలో ఒకవ్యక్తి శ్రీమతి గాంధి [illegible] భారత ప్రధాని [illegible] ఒక పోస్టర్ [illegible] శ్రీమతి గాంధి [illegible] పోలీసులు [illegible] దగ్గర పోస్టర్ పైన [illegible] అని వ్రాసి ఉన్నది.

[illegible] మావో [illegible] 30 సంవత్సరాలు. వంటవాడివేషంవేసుకుని హోటల్ వంటయింటిలో ప్రవేశించాడని పోలీసులు వెల్లడించారు. అయితే అతని వద్ద ఎలాంటి ఆయుధాలు లేవని వారు తెలియ జేశారు.

ఇతనిపై పోలీసులు కేసుపెట్టి విచారిస్తున్నారు. అయితే ఈ సంఘటన శ్రీమతి ఇందిరాగాంధికి మాత్రం కలవరపాటు కలిగించలేదు. 1400 మంది అతిథులు హాజరైన విందు సమావేశంలో ఆమె ఎప్పటిలాగా, ప్రశాంతంగా ప్రసంగించారు.

ఈ సంఘటనను గురించి మీ రేమనుకుంటున్నారని శ్రీమతి గాంధిని ప్రశ్నించగా, ప్రస్తుతం అతనిపై న్యాయవిచారణ జరుగుతున్నదని ఆమె అన్నారు.

[illegible] ప్రతినిధి ఒకరు ఈ సంఘటన పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈ సంఘటనతప్ప, శ్రీమతి గాంధి పర్యటన జయప్రదంగా సాగిందని అంటూ అన్నారు.

మిగతా 2 వ పేజీలో

ఛలోక్తి - ఛలోక్తి

అరరె! [illegible] కావటం [illegible]

రహమతియా పిక్చర్ ప్యాలెస్ (VAKS) కడప.

నేడే "బంగారు బాబు" శతదినోత్సవం



ఈ సంవత్సరము ఉగాది పర్వదినమున ప్రారంభమై "సంపూర్ణ రామాయణము" శతదినోత్సవము జరుపుకొని ఉత్తమ సినిమా థియేటరుగా మీచే మన్ననలు పొంది, తిరిగి ఈ సంవత్సరమున అదే మాసములో జగపతి ఆర్ట్సుపిక్చర్సువారి "బంగారు బాబు" శతదినోత్సవము జరుపుకొనుచున్న శుభసమయములో మమ్ములను ఆదరించిన ప్రేక్షక మహాశయులకు, చిత్ర నిర్మాత, దర్శకులు శ్రీ వి. బి. రాజేంద్రప్రసాద్ గారికి, అత్యద్భుతముగా నటించి ఈ చిత్ర విజయమునకు తోడ్పడిన నటసామ్రాట్ పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు గారికి, తదితర నటీనటవర్గమునకు సాంకేతిక నిపుణులకు, ముఖ్యంగా ఈ మహాభాగ్యాన్ని మాకు కల్పించిన అన్నపూర్ణ ఫిలిమ్సు వారికి మా హృదయపూర్వక అభినందనలు తెలుపుకొనుచున్నాము.



మాపై ఎల్లప్పుడూ ఇదే అభిమానమును చూపుతూ, ఇలాంటి ఉత్సవాలు యింకనూ ఎన్నో జరిపించునట్లు మమ్ములను ఆశీర్వదించ ప్రార్థన.

ప్రొప్రయిటర్స్ - మేనేజరు

శ్రీ ప్రమాదీచనామ సంగిర
జ్యేష్ఠ బహుళ షష్ఠి
1973 జూన్ 22 శుక్రవారం
షష్ఠి ఉ. 8—14
శతభిష ఉ. 10—25
వర్జ్యం: సా. 4-59 ము 6-39 వరకు

సచ్చిదానందమయ పూర్వ్యలోకాలు

విశ్వజనని గావించిన సృష్టిలో యందు పెక్కు అంతస్తులు, భూమికలు కలవు. ఇందు శిఖర స్థానంలో వెలయునవి సత్—చిత్—ఆనందమయ (సత్య—తపో—జన) లోకములు. విశ్వజనని అచట నిరావరణ స్వరూపముతో విరాజిల్లుచూ వుంటుంది. ఆమె నిత్యసంరక్షణలో నుండు అచటి జీవు లెల్లరూ సంపూర్ణమైన ఏకత్వభావము నందు జీవిస్తూ వుంటారు.

— శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ

1973 జూన్ 22 శుక్రవారం

వాషింగ్టన్ శిఖరాగ్ర సమావేశం

రెండవ ప్రపంచయుద్ధంతరువాత బ్రిటిష్ పార్లమెంటుకుజరిగిన ఎన్నికలలో కార్మికపక్షం విచిత్రమైన ప్రచారం చేసింది. సోవియట్ యూనియన్‌తో సన్నిహిత సంబంధాలను నెలకొల్పుకోగల శక్తి తమకు మాత్రమే కలదని కన్సర్వేటివ్‌పక్ష ప్రభుత్వం ఏర్పడితే బ్రిటన్, సోవియట్ యూనియన్ సంబంధాలు విషమించగలవని కార్మికపక్ష నాయకులు ఓటర్లను హెచ్చరించేవారు. బ్రిటన్‌లో కార్మిక ప్రభుత్వమే ఏర్పడింది. కాని సోవియట్ యూనియన్, బ్రిటన్‌లు మాత్రం సన్నిహితం కాలేదు. అప్పట్లో సోవియట్ యూనియన్ ప్రధానమంత్రి జోసెఫ్ స్టాలిన్ బ్రిటిష్ ప్రధానమంత్రిగా వుండిన విన్‌స్టన్ చర్చిల్‌తో వ్యవహారం చేయకలిగినంత సులభంగా కార్మిక ప్రభుత్వ ప్రధానమంత్రిగా వున్న క్లిమెంట్ అట్లీతో వ్యవహరించలేక పోయినారు. అట్లాగే సోవియట్ నాయకులు అమెరికాలోని డెమోక్రాటిక్‌పక్షం అధ్యక్షులతోగాక రిపబ్లికన్‌పక్షం అధ్యక్షులతో వ్యవహారం చేయకలిగారు. బ్రిటన్‌లోని కన్సర్వేటివ్ ప్రభుత్వము, అమెరికాలోని రిపబ్లికన్ ప్రభుత్వము సోవియట్ యూనియన్‌తో సన్నిహిత సంబంధాలను నెలకొల్పుకో కలిగినవి. ఫ్రాన్స్‌లో కూడా జనరల్ డిగాల్ అధికారానికి వచ్చినతరువాత క్రెమ్లిన్‌నాయకులు ఫ్రెంచి ప్రభుత్వంతో సన్నిహిత సంబంధాలకు సులభంగా ఏర్పరచుకున్నారు. ఇతర ప్రజాస్వామిక, సోషలిస్టుదేశాలతోకంటే పశ్చిమ జర్మనీతో సోవియట్ యూనియన్ సులభంగా, శీఘ్రంగా ఒప్పందం చేసుకోకలిగింది. ఈ చారిత్రిక విశేషాలను పరిశీలించిన మీదట ప్రస్తుతం వాషింగ్టన్‌లో అమెరికా అధ్యక్షుడు నిక్సన్‌తో సోవియట్‌కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నేవ్ జరుపుచున్న సంప్రతింపులు సఫలం కాగలవన్న భావం కలుగకతప్పదు. అమెరికా, సోవియట్ యూనియన్‌లమధ్య సదవగాహన వృద్ధి కాగలదని బ్రెజ్నేవ్ ఇచ్చిన హామీ లాంఛనంగా చెప్పిందిగాదు సంవత్సరం క్రిందట అమెరికాఅధ్యక్షుడు నిక్సన్ మాస్కో వెళ్ళి ఉన్న అర్ధాయిలో జరిపిన సంప్రతింపులు రెండుదేశాలు సన్నిహితం కావడానికి కావలసిన ప్రాతిపదికను ఏర్పాటుచేసినవి.

చైనా, సోవియట్ యూనియన్ వివాదంలో అమెరికా అధ్యక్షుడు నిక్సన్ ప్రముఖపాత్ర వహించడానికి ఇప్పుడు అవకాశాలు ఎక్కువైనవి. ఈ రెండుదేశాల మధ్య గత పది సంవత్సరాలుగా పెరుగుతూవచ్చిన విభేదాలనుంచి అమెరికా అధ్యక్షుడు విశేష ప్రయోజనాన్ని పొందగలిగారు. వియత్నాం నుంచి అమెరికా సేనల ఉపసంహరణకు చైనా సహకారం అవసరమైనందున అధ్యక్షుడు నిక్సన్ పెకింగ్‌నాయకులతో ముందు మంతనాలు ప్రారంభించినా, అంతర్జాతీయవ్యవహారాలలో ముఖ్యంగా యూరప్ పశ్చిమాసియా రంగములలో అమెరికా ప్రతిష్ఠ నిలవడానికి సోవియట్ యూనియన్ సహాయం కూడా కావలసినందున క్రెమ్లిన్ నాయకులతోనూ మంతనాలను సాగించడంఅవసరమైంది. యూరప్ వ్యవహారాలలో ఒకప్పుడు బ్రిటన్, సోవియట్ యూనియన్, అమెరికాలు కలిసి వ్యవహారం చేసినట్లు ఇకమీదట ఆసియా, ప్రాచ్యదేశాల వ్యవహారాలలో చైనా, అమెరికా, సోవియట్ యూనియన్‌లు కలిసి వ్యవహరించే సూచనలు కన్పిస్తున్నవి. ఈ క్రొత్తకూటమి విషయంలో భారత ప్రధానమంత్రి వెల్లడించినసందేహాలకు సోవియట్ కమ్యూనిస్టుపార్టీకార్యదర్శి బ్రెజ్నేవ్ సమాధానం సంతృప్తికరంగాఉన్న ప్పటికినీ ముమ్ముందు ఈఅగ్రరాజ్యత్రయం ఎలా వ్యవహరిస్తుందో ఎవరూ చెప్పలేరు. ఈ మూడు దేశాలు ఇప్పుడు సన్నిహితం కావడానికి ముఖ్యకారణం స్వీయ అపేక్షలే. సోవియట్ యూనియన్‌లో కమ్యూనిస్టుపార్టీ అధికారానికివచ్చి దాదాపు అరవై సంవత్సరాలు కావస్తున్న ప్రజల జీవనపరిస్థితులు తగినంతగా వృద్ధిచెందని కారణంగా ప్రజలకు కమ్యూనిజంలోనే విశ్వాసం నశించే ప్రమాదం ఏర్పడింది. అమెరికా సహకారంలేనిదే సోవియట్ యూనియన్‌కు ప్రజల జీవనప్రమాణాన్ని పెంచడం సాధ్యం గాదని బ్రెజ్నేవ్ గ్రహించారు. వ్యాపారరంగంలో రెండు దేశాల మధ్య ఎక్కువ సహకారం అవసరమని సోవియట్‌నాయకులు గుర్తించారు అమెరికాకమ్యూనిస్టు వ్యతిరేక వైఖరిని, విధానాన్ని విరమించిన తరువాత కమ్యూనిజం వ్యాప్తిని నిరోధించే కార్యక్రమాన్ని వదిలివేసిన తరువాత సోవియట్ యూనియన్ అమెరికాపట్ల శత్రుత్వం వహించవలసినఅవసరంలేదు.

అమెరికా, సోవియట్ యూనియన్‌లు వెనుకటి స్పర్థలను, కక్షలనువిస్మరించి ప్రపంచ శాంతిస్థాపనకు సంయుక్త కృషి జరపడానికి తీరా నిశ్చయించుకుంటే ఇతర రాజ్యాలు వాంఛింపకల్గింది ఏమీలేదు ఇంతవరకు ఈ అగ్రరాజ్యాల కలహాలే చిన్నరాజ్యాలమధ్య ఆయుధాల పోటీని ప్రోత్సహించి ప్రపంచంలో అనేక ప్రాంతాల సైనిక సంఘర్షణలకుదోహదంచేస్తూ వచ్చినవి. వాషింగ్టన్, మాస్కోలు ఇకనుంచి అనుసరింప దలచిన నూతన విధానంలో ఒక ముఖ్యఅంశంగా ఇతరదేశాలకు ఆయుధాలవిక్రయాన్ని నిలిపి వేయడానికి నిక్సన్, బ్రెజ్నేవ్‌లు అంగీకరిస్తే ఈ శిఖరాగ్రసమావేశాలు ప్రపంచ చరిత్రలో నూతన అధ్యాయాన్ని ప్రారంభింపగలవు.

శ్రీ మండలి త్యాగం

10 మంది నిరుపేదలకు 5 ఎకరాల భూమి పంపిణీ

మచిలీపట్నం, జూన్ 21: మాజీ మంత్రి శాసనసభ్యుడు శ్రీ మండలి వెంకటకృష్ణారావు తనకున్న 5ఎకరాల సొంతభూమిని జూన్ 20వ తేదీ సాయంకాలం దివితాలూకాలోని వారి స్వగ్రామమైన భావదేవరపల్లిలో పదిమంది నిరుపేదలకు పంచిపెట్టారు. వీరిలో ముగ్గురు హరిజనులు, నలుగురు గిరిజనులు, ముగ్గురు వెనుకబడిన తరగతులవారు వున్నారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు శాసనసభ్యుడు శ్రీ కనుమూరి సోమేశ్వరరావు అధ్యక్షత వహిస్తూ శ్రీ కృష్ణారావు క్రియారూపంలో తనకున్న కాస్త భూమిని త్యాగం చేసి, దేశంలో మొట్టమొదటి వారుగా ఆదర్శ ప్రాయులయ్యారని చెప్పారు.

శ్రీ మండలి వెంకటకృష్ణారావు మాట్లాడుతూ తాను ఈవిధంగా పంచడానికి కారణం సుమారు రెండుమాసాల క్రిందట పెదకళ్ళేపల్లి బహిరంగ సభలో భూసంస్కరణల గురించి ప్రసంగిస్తుండగా కొందరు విమర్శలు చేసారనీ, వారి అనుమానం తొలగించేందుకు ఈ భూసంస్కరణలు ఒక పవిత్రయజ్ఞమనీ, కులం అనీ అన్నారని అది సద్భావన కాదని విమర్శ వచ్చిందుకు తాను ఈ చర్య తీసుకున్నట్టు చెప్పారు.

శ్రీయుతులు అన్నపురెడ్డి సత్యనారాయణ, కమ్మనమోలు జగన్నాథం, సుబ్బారావు, వి. అన్నపూర్ణయ్య మాట్లాడారు. శ్రీమతి మండలి ఆంజనేయులు పంటను పంపిణీ చేశారు.

ఆత్మకూరు సర్పంచ్ అరెస్టు

కర్నూలు, జూన్ 21: ఆత్మకూర్ సర్పంచ్ శ్రీ హుస్సేన్‌ను హైదరాబాద్‌లో నిన్న అరెస్టు చేశారు. వేలం జరుగుతుండగా జిల్లా అటవీ శాఖ అధికారిని శ్రీ హుస్సేన్ కొట్టినట్లుగా ఆరోపించబడింది. శ్రీ హుస్సేన్ సాహెబ్‌ను నందికొట్కూరు మేజిస్ట్రేటు ఎదుట హాజరు పరుస్తారు.

సేఠీ తివారీ వివాద పరిష్కారం

1 వ పేజీ తరువాయి

రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్.ఎన్. సిన్హా అభిప్రాయపడుతున్నట్లు వచ్చిన వార్తను గురించి ప్రస్తావించగా అందుకు శ్రీ తివారీ, నేను ఇక్కడ నుంచి ఎక్కడికీ పోవడం లేదు—అని అన్నారు.

శ్రీ తివారీకి మీ నాయకత్వంపై పూర్తి విశ్వాసం వుందా అని శ్రీ సేఠీని ప్రశ్నించగా ఆయన మంత్రివర్గంలో క్యాబినెట్ సహచరుడు. ఆ విషయం ఋజువుచేస్తున్నదని శ్రీ సేఠీ బదులు చెప్పారు.

తనకూ ముఖ్యమంత్రికీ మధ్య తగాదాలు పరిష్కారమైనవని అటవీ శాఖ మంత్రి శ్రీ తివారీ కూడా విలేఖరుల గోష్ఠిలో స్పష్టం చేశారు.



గుడివాడ ప్రభుత్వ ఆస్పత్రి నూతన భవన ప్రారంభోత్సవం

గుడివాడ ఆతి ప్రాచీన పట్టణం, ప్రభుత్వ ధర్మచికిత్సాలయము నాడా ఇది ప్రారంభించబడినది. సుమారు 110 పడకలు మంజూరు స్థాపించబడినది. అప్పుడు ప్రాణ భూమి సర్వీసువుపూర్తి చేయబడి ప్రభుత్వ ప్రధాన హోదాలులైన శ్రీ వి. కె. రావు గారిచే ప్రారంభించబడుచున్నది.

ఇటీవల బయటపుడి చికిత్స పొందు చున్న చికిత్సార్ధుల సంఖ్య 400మంది కాగా! ఇప్పుడు సుమారు 800 వందల వరకు పెరిగింది. అందువలన ధర్మ చికిత్సాలయమున ఎన్నిరోగ సదుపాయాలు ప్రత్యేకములు వున్నవి. అందులో పెరుగుటది.

రక్తనిధి సంస్థ: అందులకు ఇప్పుడు ఈ భావనములో ఒక భాగం గుడివాడ రెడ్‌క్రాస్ వారి సహకారములో బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయబడుచున్నది. నూతన భవనములో, నాల్గు విభాగములు ఏర్పడు చున్నవి. పురుషులు, స్త్రీలు, పిల్లలు, నర్సులు దంతవైద్యము మున్నగునవి ప్రధాన భాగములుగా వున్నవి. ఎక్సురే చికిత్సాలయము ప్రధానముగా ఏర్పడు చున్నవి.

ఈ భవన నిర్మాణము గుడివాడ ఎల్.డి.ఓ. శ్రీ ఎన్. వి. ఎస్. శాస్త్రి సహకారములో చందాల రూపముగా కొంతధనము సమకూర్చి యున్నారు. మిగతా ధనముము సాంఘిక సంక్షేమ నిధినుండి మంజూరు చేసిన మనత ఆనాటి కృష్ణాజిల్లాకలెక్టరు శ్రీ సి. శ్రీనివాస శాస్త్రి గారికి దక్కుతుందనుటలో సందేహములేదు.

ఈ భవనమునకు లూర్నున వున్న భాగము భవనమునకు గులాబ్‌చంద్‌ఘనశ్యాం హారు 8000 రు. సహాయము చేయుగా సాంఘిక సంక్షేమ మండలి వారు మిగతా సగము భాగము పై కమును మంజూరుచేసి యున్నారు. ఈ భవనములకు ఉదారము శ్రీ అద్దు మిల్లు రాజావపుగా విద్యుచ్ఛక్తి ఉపకరణములుఅమర్చి శోభాయమానముగా చేసి వున్నారు.

కాన్పుల గది

శ్రీయుతులు కొండపల్లి బ్రహ్మానందరెడ్డి గారి సహకార వితరణములతో అత్యధునాతన కోఠను చేకూర్చి, నిర్భాగ్యులకు, నిస్సహాయులకు, ప్రత్యేకముగా వెనుకబడిన వార్కి సహాయంగా వుండుటకు కాన్పుల గది నిర్మించబడినది. ఆదియునూగాక రోగుల సౌకర్యార్ధం నీరుకు ఇబ్బంది ఏర్పడుటవలన కొత్తగా ఓవర్ హెడ్ టాంకును నిర్మించుటకు పూనుకొన్నారు. అందులో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, కృష్ణా జిల్లా ఆర్ అండ్ బి డిపార్టుమెంటు వారు ఆ పనిని చేపట్టి పూర్తిచేసి యున్నారు.

ప్రస్తుతము హాస్పటలులో పడకల సంఖ్య 50 కి మాత్రమే వున్నవి. ఇవి జనాభాకు సరిపడదికగా లేక కొని ఇంకా ఎన్నో పెంచవలసిన అవసరమున్నది.

మొత్తం మీద ఈ భవనములకు సుమారుగా 60,000 00 వెచ్చించి యున్నారు. ఈ నూతన భవనముల వల్ల ప్రత్యేకంగా, గుడివాడ పట్టణ, తాలూకా ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందనుటలో సందేహంలేదు.

అర్జెంటైనాకు పెరాన్ రాక సందర్భంగా అలరులు

13 మంది మరణం

బ్యూనోస్‌ఎర్, జూన్ 21: అర్జెంటైనా మాజీ అధ్యక్షుడు పెరాన్ 18 సంవత్సరాల ప్రవాసం అనంతరం నిన్న అర్జెంటైనాకు తిరిగి వస్తున్నసందర్భంలో, ఆయన అనుచరులకు, ప్రతికూలురకు మధ్య జరిగిన సాయుధ సంఘర్షణలో కనీసం 13 మంది మరణించారని, మరి 250 మంది గాయపడినారని, ఆదికారిక వర్గాలద్వారా తెలుస్తున్నది.

పెరాన్‌కు స్వాగతం ఇవ్వడానికై నిన్నదాదాపు 20 లక్షల మంది ప్రజలు విమానాశ్రయం వద్దకు చేరుకున్నారు. అయితే చివరిక్షణంలో పెరాన్ తన రాకపై కొన్ని వార్తలొచ్చినవి అంగా ఆయన విమానం బ్యూనోస్ ఎర్స్ విమానాశ్రయంలో దిగకుండా, సైనిక దళానికి చెందిన వేరే విమానాశ్రయంలోదిగింది. అక్కడినుండి ఆయన హెలికాప్టర్‌లో తన గృహానికి చేరుకున్నారు.

హాస్టళ్ల నిర్వహణ బాధ్యత

ఆర్యా!

ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు "ప్రభుత్వ సహాయము" నడుపబడు హాస్టళ్లను స్వాధీనము చేసికొనుటకై స్థిర నిర్ణయము తీసుకొనినట్లు, తమ పత్రికాముఖమున తెలిసికొనినటచే ప్రభుత్వము వారికి నా హృదయ పూర్వక ధన్యవాదము అర్పించు చున్నాను. ఇట్టి నిర్ణయము తీసికొనుటలో ఇప్పటికే కొంత ఆలస్యమయినను, ఇంతటినుండియైనను శరీన్‌గారి ఈ అకుంఠిత నిర్ణయము, నిరుపేద షెడ్యూల్డు తరగతుల బిడ్డల వికాసము పురోగతికి ఎంతయో తోడ్పడగలదు.

ఈ సందర్భమున ఒక హాస్టలుకు అనుబంధిత పాఠశాలల్లో ఉపాధ్యాయుడనుగా, నా అనుభవమును పురస్కరించుకొని, ఈ తరుణమునందే ప్రభుత్వము పరిశీలించవలసిన మరికొన్ని ముఖ్యాంశములను నివేదించుటకు సాహసించుచున్నాను. ప్రైవేటు మేనేజిమెంటు హాస్టళ్లకు ప్రభుత్వము వారొసగు ద్రవ్య సహాయము సద్వినియోగమగుచున్నదా? లేదా? యను సమస్య ఇటుపై వివరింపనవసరము కాదు. ఒక నగ్నసత్యము.

మన రాష్ట్రంలో కేవలం హరిజన హాస్టళ్ళ అనగా సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు వారినుండి ఒక పరిమిత సంఖ్య విద్యార్థులకు మాత్రమే గ్రాంటులను పొందు హాస్టళ్ళు గాక, ఎంతమంది కైనను (అయినా లెక్కల ననుసరించి) విద్యాశాఖనుండి గ్రాంటులను పొందు హాస్టళ్లు గూడా పెక్కులు గలవు. ఒకే మేనేజిమెంటు క్రిందనే, అవసరమైన హోదాల సర్దుబాట్లతో పై రెండు డిపార్టుమెంటులనుండి గ్రాంటులను లభింపజేసికొనుచూ, అనేక హాస్టళ్ళు నడుపబడుచున్నవి. ఈనాడు ఏ ఒక్క శాఖకు (సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు లేదా - విద్యాశాఖ) మాత్రం చెందిన హాస్టళ్లను మాత్రమే ప్రభుత్వము వారు స్వాధీనము చేసికొనెడి పక్షమున వేటి ప్రభుత్వ సత్సంకల్పము పరిపూర్ణ సిద్ధి నందజాలదు.

పైగా ఈ ఉభయ శాఖలనుండి గ్రాంటులను పొందక ఒకే మేనేజిమెంటు ఆధ్వర్యమునందే ఆ బిడ్డల విద్యాభివృద్ధికై పలుచోట్ల ఎయిడెడ్ పాఠశాలలు నడుపబడుచున్నవి. హాస్టళ్లను ప్రభుత్వము వారు స్వాధీనము చేసుకొనుటలోగల విచక్షణాశమే, ఈ పాఠశాలలను గూడా స్వాధీనము చేసికొనవలసిన ఆవశ్యకతలో ఉండగలదనెడి పరమ సత్యమును ప్రభుత్వము వారు దయతో గ్రహింతురని ఆశించువాడను. అన్నిరకములైన హాస్టళ్లను ప్రభుత్వము వారు స్వాధీనము చేసికొనుటతో వారి అనుబంధిత పాఠశాలలను గూడా స్వాధీనం చేసుకొనుటకు తగునిర్ణయమును ప్రభుత్వం వారు తీసికొనగలరని మనవి చేసికొనుచున్నాను.

భట్నారం వేంకట సుబ్రహ్మణ్యం,
టీచరు, అర్చనేజి, నెల్లూరు

మన హాస్టళ్ల దుస్థితి

ఆర్యా, ఈమధ్య శ్రీ శరీన్‌గారు ఆవుదాల వలసలోని గాంధీజీ — దీనబంధు ఆశ్రమమును ఆకస్మికంగా తనిఖీచేసి, విద్యార్థులు ఎటువంటి పరిస్థితులలో వున్నారో, అచ్చటి వాతావరణం ఏ విధంగావుందో తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి లక్షల రూపాయలకొద్దీ గ్రాంటు పుచ్చుకుంటూ వారి స్వలాభాలకే ఖర్చుపెట్టుకొంటున్నవారే గాని తమను ఆశ్రయించుకున్న వారికి ఖర్చుపెట్టడం లేదు నాయకులు. ఒక విధంగాచెప్పాలంటే వారిపట్ల నియంతలవలే వ్యవహరిస్తున్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తప్పుడు లెక్కలు చూపెడుతున్నా వాటిని పరిశీలించక పోతోంది. పేద ప్రజలను ఉద్ధరిస్తాం, హరిజనుల అవసరాలను తీరుస్తాం అంటూ వర్ధిల్లే ఈనాటి సోషలిజం ప్రభుత్వం కొందరి పెద్దమనుష్యుల ఆజమాయిషీలో బీద విద్యార్థులు, ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులు ఎలా బాధలు పడుతున్నారో, ఏ విధంగా జీవితాలు గడుపుతున్నారో తెలుసుకోలేక పోవడం చాలా శోచనీయం. కనీసం ఇప్పటి కయినా శ్రీ శరీన్‌గారు యుద్ధ ప్రాతిపదిక విచారణ జరపాలని కోరుతున్నారు. అటు ప్రభుత్వానికీ, ఇటు ప్రజలకూ మోసం చేస్తున్న ఇటువంటి నాయకులపై ప్రభుత్వం ఏమయినా చర్యలు తీసుకుంటే బాగుంటుంది.

గుండుపల్లి సింహాచలం,
శ్రీకాకుళం.

నూజివీడు కళాశాల విద్యార్థుల దుస్థితి

ఆర్యా!

మే 14 వ తారీఖునుండి నూజివీడు స్థానిక 'ధర్మ అప్పారావు కళాశాల' సిబ్బంది ఏడుసెలలు జీతములులేని కారణముగా "పెన్ డవున్ స్ట్రయికు" నిరవధికముగా చేయుచున్నారు. దాని పరిష్కారము కుదురలేదు. ఈ సమస్యవలన విద్యార్థి, విద్యార్థినులు, వారి తల్లి దండ్రులు మిక్కుటమైన ఆందోళన చెందుచున్నారు. తక్షణము అధికారులు కల్పించుకొని ఈ సమస్యను పరిష్కరించవలసినదిగా కోరుచున్నాము.

జి. రామమోహనరావు, బి. కాం. (ఫైనల్)
డి. పి. సత్యనారాయణ బి. కాం. (ఫైనల్)
ధర్మ అప్పారావు కళాశాల, నూజివీడు.

'కరెంటు బిల్లులు - ప్రజల ఇక్కట్లు'; ఒక వివరణ

ఆర్యా!

జూన్ 16 శనివారం(1973) ఆంధ్రప్రభలో విజయవాడ సత్యనారాయణపేట కొల్లిపాటి సత్యనారాయణరావుగారు "కరెంటు బిల్లులు — ప్రజల ఇక్కట్లు" అంశము మీద వ్రాసిన లేఖలోని విషయములు సత్యదూరములుగా తెలుపుకోరుచున్నాను. వారి లేఖలో ఉన్న గూడెం, నెల్లూరు, పట్టణములలో అధికారులు 25 తేదీవరకు గడువు పెట్టినను, అలాంటి గడువు విజయవాడలో అధికారులు ఇవ్వలేదని వ్రాశారు. అది పూర్తిగా నిరాధారమైన ప్రకటన.

ప్రతినెలా 21 వ తేది నాటికి కరెంటు బిల్లుల సొమ్ము చెల్లించని వారి సర్వీసు విద్యుత్ సరఫరా నిలుపు జేయవలెనని ఆదేశం జరుగును. కాని ఇంకా ఎలక్ట్రిసిటీ బోర్డువారి ఉత్తర్వుల మేరకు ఏనెలకానెల కరెంటు బిల్లు మొత్తము మూడవ వంతు తీసుకొనుటకు. డ్రాఫ్టు, చెక్కులు ద్వారా, మే 30 వ తేదీ గడువు ఇచ్చినాము. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అదనంగా ఏడు రోజులు వ్యవధి ఇచ్చి, సాధ్యమైనంత వరకు వినియోగదారులకు సౌకర్యం కలిగించే చర్యలు తీసుకొనినాము. చాలామంది విద్యుచ్ఛక్తి వినియోగదారులు ఈ సదుపాయమును వినియోగించుకుని నగదు ఆఫీసులో మూడవ వంతు సొమ్ము డిమాండు డ్రాఫ్టు ద్వారా చెల్లించుకున్నారు.

పైన వివరించిన విధముగా ఇంకా విద్యుచ్ఛక్తి వినియోగదారులు గమనించ ప్రార్థన. సందేహములు కలిగిన వారు పూర్తి వివరములకు ఈ క్రిందిఉద్యోగుల ఆఫీసుకు వచ్చి డిపాజిట్ల అక్కౌంటెంట్‌ను కలుసుకొనవలెను.

(సం) వి. వెంకటేశ్వర్లు,
డిప్యూటీ చీఫ్ ఎకౌంటెంట్,
ఎలక్ట్రిసిటీ రెవిన్యూ ఆఫీసు
విజయవాడ

గ్రహబలం

23-6-73 శనివారం

శ్రీ ప్రమాదీచ జ్యేష్ఠ బహుళ సప్తమి ఉదయం 8—20 పూర్వాభాద్ర పగలు 11—10 కు త్రిలోచన పూజ, ఈరోజు సూర్యోదయానికి ముందు వర్జ్యమును గనక నిర్భి ప్రయాణములు చేయవచ్చును

మేషం: వ్యయ ప్రయాసలున్నా, ఆటంకాలున్నా మీ కార్యక్రమాలు నిరాటంకంగా సాగుతాయి. వృత్తి ఉద్యోగాల్లో చతురతో అభిప్రాయ భేదా లుంటాయి. ప్రయాణాలలో ప్రమాదావకాశాలున్నాయి. జాగ్రత్త సూచన.

వృషభం: కుటుంబ — ఆర్థిక సమస్యలున్నా మీ ప్రయత్నాలు నెరవేరుతాయి. వృత్తి ఉద్యోగ రంగాలలో ఆశించిన ఫలితం లేకుండుతుంది. డబ్బుకూడ బెట్టే ప్రణాళికలు ఆలోచిస్తారు.

మిథునం: ఉన్నతాధికార సంబంధమయిన అనారోగ్య బాధలతో సతమతమవుతారు. పిత్రార్జిత వ్యవహారాలు వేధిస్తాయి. వృత్తిలో ప్రత్యర్థుల పోటీ — చిరాకు— పట్టుదలలు సంభవం. ఒర్పు మంచిది

కర్కాటకం: వ్యవహార సంబంధమైన... త్రిప్పట — వృత్తి ఉద్యోగాలలో స్థానచలన సూచనలు, వ్యయ ప్రయాసలుగల కార్యక్రమాలు ఉంటాయి! ప్రయాణాలల్లో ప్రమాదావకాశాలున్నాయి. జాగ్రత్త సూచన.

సింహం: వృత్తి ఉద్యోగాలలో అదనపు బాధ్యత లుంటాయి. శ్రమానంతరం కొంత ఫలితం వుంటుంది. ఆటంకాలున్నా వ్యయ ప్రయాసలు ఉన్నా, కొన్ని కార్యాలు నెరవేరుతాయి ప్రయాణాలలో సొలకువ మంచిది

కన్య: వృత్తి ఉద్యోగాలలో అధికారులతో అభిప్రాయ భేదాలుంటాయి. మీ కార్యక్రమాలకు ఆటంకాలున్నా పట్టుదలతో నెరవేరుస్తారు. కొంతకాలంకు లోపు కాసిస్తారు. ఒర్పు అవసరం

తుల: తీవ్రాలోచనలు — ఆందోళన — సంతానవర్గ సమస్యలు — నిద్రాభంగం, తొందరలో కూడిన కార్యక్రమాలు ఉన్నా వృత్తిలో ఆదాయం, కార్యసిద్ధి సంభవం

వృశ్చికం: ప్రయాణాలలో ప్రమాదావకాశాలున్నాయి. స్త్రీ వర్గ చోరాది బాధలకు లోనవుతారు. ఆకాశా లున్నాయి వృత్తి ఉద్యోగాలలో స్థానచలన సూచనలు, అధికారులతో అభిప్రాయ భేదాలు, ఆర్థిక వ్యవహారాలు సంభవం జాగ్రత్త సూచన.

ధనుస్సు: కళత్రమూలకమయిన సమస్యలు వేధిస్తాయి. కుటుంబంలో సుఖశాంతులు తక్కువ. మీ కార్యక్రమాలకు ఆటంకాధికం. వృత్తిలో శ్రమకు తగ్గ ఫలితం వుండదు.

మకరం: శత్రు రోగ ఋణ బాధలు అదుపులో వుంటుంది. వ్యవహారాలు విజయవంతంగా వుంటాయి ప్రయత్నాలు నెరవేరుతాయి. వృత్తి ఉద్యోగాలు అభివృద్ధి దాయకంగా వుంటాయి

కుంభం: నిరంతరాలోచనలతో నిద్రాభంగం — ఆందోళన — చిరాకు సంభవించవచ్చు. తలచిన పనులకు ఆటంకాలెదురవుతాయి. వృత్తి ఉద్యోగాలలో అధికారుల ఒత్తిడి అవసరం

మీనం: బంధు మిత్రులతో అభిప్రాయ భేదాలుంటాయి. స్త్రీవర్గ మూలకంగా వేధిస్తాయి. సుఖ—శాంతులు లోపిస్తాయి. వృత్తి ఉద్యోగాలు ప్రమోదకరంగా వుంటాయి.

నల్గొండజిల్లా కల్లవానికుంట గ్రామంలో నక్సలైట్ల దాడి

ప్రజలతో ఘర్షణ: ఒకరి మృతి

రామన్నపేట, (నల్గొండజిల్లా), జూన్ 21: నల్గొండజిల్లా రామన్నపేట తాలూకాకు చెందిన ఎన్నారం గ్రామంలో జూన్ 18 న రాత్రి 10 గంటలకు 9 మంది నక్సలైట్లు యూనిఫారంలో కత్తులు, కర్రలు, సైకిలు గొలుసులతో ప్రవేశించారు. తర్వాత వారు కల్లవానికుంట గ్రామం వెళ్ళి శ్రీ మురహరిరెడ్డి ఇంటి తలుపులను కొట్టి తాము నక్సలైట్లమని ఆస్తి అపహరించుటకు వచ్చామనీ బిగ్గరగా కేకలు వేశారు.

ఇంటిలోని వారు పెరటి గుమ్మంద్వారా బయటికి వెళ్ళారు. వెంటనే మనోహరరెడ్డి, ఒక గుంపును ఆయుత్త పరచి ఆత్మ రక్షణ నిమిత్తం నక్సలైట్లను ఎదుర్కొనగా వారు పారిపోయారు. వారిని గ్రామస్థులతో కలసి శ్రీ రెడ్డి వెంబడించారు. కుంసకుడు పాములకు ఫర్లాంగు దూరంలోవున్న గుర్కాబాయిలో శ్రీ కృష్ణారెడ్డి ఇంటివద్ద నక్సలైట్లను ఈ గుంపువారు ఎదుర్కొన్నారు. గ్రామస్థులకు నక్సలైట్లకు జరిగిన పోరాటంలో మేళ్ళచెర్వు సమితి బిజిలాపురం సర్పంచ్ శ్రీ నరసింహారెడ్డి గాయపడ్డారు. అదే గ్రామస్థుడు శ్రీనివాసరెడ్డి మరణించాడు. వీరు నక్సలైట్లు అని తెలుస్తున్నది.

సమితి అధ్యక్షుడు శ్రీ గుమ్మిఅనంతరెడ్డి, సమితి సెక్టరు అహ్మద్ సంఘాద్ ఇతరపోలీసు బలగంతో అక్కడకు వెళ్ళారు. శ్రీ సి. పుల్లయ్య వారి వెంట వెళ్ళారు. రామన్నపేట ఆస్పత్రిలో గాయపడిన వారికి చికిత్స జరుగుతున్నది.

దక్షిణ ఆహార మండలం ఏర్పాటుకు మైసూరు సుముఖత

మంగుళూరు, జూన్ 21: ఆంధ్రప్రదేశ్ తమిళనాడు, మైసూర్, కేరళ రాష్ట్రాలతో కలిసి దక్షిణ ఆహార మండలం ఏర్పాటుకు తాము సుముఖంగా వున్నామని మైసూరు ఆహార మంత్రి శ్రీమతి ఎవాజా తెలియజేశారు. విలేఖరులతో మాట్లాడుతూ ఆహార ధాన్యాల విషయంలో కొద్దిగా మిగులు రాష్ట్రమయిన తమిళనాడు దక్షిణాహార మండలం ఏర్పాటుకు సుముఖంగా లేదని ఆహారమండలం ఏర్పాటయితే తమిళనాడు, కేరళ రాష్ట్రాలు బియ్యాన్ని తరలించుకొని వెళ్లగలవనే భయం తమిళనాడుకు కలదని ఆమె అన్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విదేశ పర్యటన నుండి రాగానే ఆహార మంత్రుల మహాసభ జరిగినపుడు ఆహారమండలాల సమస్య చర్చకు రాగలదని శ్రీమతి ఎవాజ్ అన్నారు.

మైసూరు నుండి కేరళకు 'దొంగచాటుగా బియ్యం తరలింపును చాలావరకు నిరోధించ గలిగామని మైసూర మంత్రి అన్నారు.

జూలైనుండి లెవీ రద్దుకై మిల్లర్ల విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 21: పుడేకార్పోరేషన్‌కు ఇచ్చే బియ్యంలో వచ్చే నష్టం పూడ్చుకోవడానికి జూన్ 19 న బందరులో సంఘం ప్రతినిధులకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం "ప్రోత్సాహ పర్మిట్లు ఇప్పించవలసినదిగాను, ప్రస్తుతం ఇచ్చే డెలివరీలకు వెంటనే 1:1 నిష్పత్తిలో 'ప్రోత్సాహ పర్మిట్లు' ఇవ్వాలని నూకలు చాలా కాలంగా నిల్వ వుండి చెడిపోతున్నందువల్ల వాటి ఎగుమతులకు పర్మిట్లు ఇప్పించవలసినదిగా జులై నెల నుండి లెవీ ఆపవలసినదిగాను కృష్ణాజిల్లా రైసు అండ్ ఆయిల్ మిల్లర్ల సంఘం అత్యవసర సమావేశం తీర్మానించింది.

శ్రీ తుమ్మల రామబ్రహ్మం అధ్యక్షత వహించారు

తమిళనాడునుండి బియ్యం సరఫరాకు కేరళ విజ్ఞప్తి

మద్రాసు, జూన్ 21: ప్రతినెల అయిదు వేల టన్నుల బియ్యం చొప్పున నాలుగు నెలల పాటు సరఫరా చేయవలసిందని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధికి కేరళ ఆహార మంత్రి శ్రీ పాల్ పి. మణి విజ్ఞప్తి చేశారు. వీలయినంతవరకు సహాయాన్ని అందించగలమని మాత్రమే కరుణానిధి హామీ యిచ్చినట్లు కేరళ మంత్రి తెలియజేశారు.

కేరళలో ప్రతి నెల 60 వేల టన్నుల వరకు బియ్యం అవసరమని కాని కేంద్రం నుండి 45 వేల టన్నులు మాత్రం కోటాల స్తున్నదని వివరించారు.

అయిదవ ప్రణాళిక ఉత్పత్తి లక్ష్యాలను సవరించే సూచన

ద్రవ్యోల్బణంవల్ల అనేకచిక్కులు ఎదురయినవని శ్రీనగర్ సమావేశంలో శ్రీ ధార్ ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

న్యూ ఢిల్లీ, జూన్ 21: ద్రవ్యోల్బణ పరిస్థితి ఫలితంగా అయిదవ ప్రణాళికలక్ష్యాలను కుదించవలసి వస్తుందని, ముఖ్యంగా కీలక రంగాలలోని పెట్టుబడిని తగ్గించవలసి వుంటుందని ప్లానింగ్ మంత్రి శ్రీ డి. పి. ధార్ నిన్న స్వయంగా అంగీకరించారు. ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ప్రణాళిక కార్యక్రమాలకు తాత్కాలికంగా స్వస్తిచెప్పే ప్రశ్న లేదని కీలకరంగాల ప్రణాళిక లక్ష్యాలను సాధించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోగలమని అన్నారు.

ప్లానింగ్ కమిషన్ సలహా కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ, అయిదవ ప్రణాళిక ముసాయిదా పత్రంలో పేర్కొన్న దానికంటే ప్రణాళిక వ్యాప్తిని లక్ష్యాలను కుదించవలసి ఉంటుందని అంగీకరించారు.

పరిమితంగా ఉన్న పెట్టుబడులను జాగ్రత్తగా వినియోగించి ఒకవైపు కీలకరంగాలను అభివృద్ధి పరుస్తూ ఉపాధి సౌకర్యాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇవ్వగలమని అన్నారు

ఆర్థిక వనరుల గురించి సమగ్రమైన నివేదిక అందిన ప్రణాళిక పెట్టుబడి నిర్దిష్టంగా ఎంత ఉంటుందో చెప్పడం కష్టమని శ్రీ ధార్ అంగీకరించారు.

ప్రణాళిక ముసాయిదా పత్రంలో 51165 కోట్ల పెట్టుబడి అవసరమని, 1974—79 మధ్యకాలంలో ప్రతి సంవత్సరం 5.5 శాతం చొప్పున ఆర్థికాభివృద్ధికి సాధించాలని తాత్కాలికంగా నిర్ణయించారు. ధరలపరిస్థితి మెరుగుగా ఉండి మరొకవైపు ప్రభుత్వ పరిశ్రమల వద్ద నిల్వలు పెరిగే పక్షంలోనే ప్రణాళికకు అవసరమైన పెట్టుబడులు సమకూర్చడానికి వీలవుతుంది.

శ్రీనగర్‌లో నిన్న ప్లానింగ్ కమిషన్ సలహా సంఘం సమావేశంలో శ్రీ ధార్ చేసిన ప్రసంగం మే 19న రాజ్యసభలో ప్రణాళికకార్యక్రమాలు గురించి ఇచ్చిన హామీకి విరుద్ధంగా ఉంది. రాజ్యసభ ప్రసంగంలో ద్రవ్యోల్బణ ప్రభావం ప్రణాళికపై ఎంతమాత్రం ఉండదని శ్రీ ధార్ స్పష్టం చేశారు.

ద్రవ్యోల్బణ ప్రభావం వల్ల ప్రణాళిక పెట్టుబడి లక్ష్యాలలో మార్పులు జరిగే అవకాశం ఉన్నప్పటికీ, మొత్తంమీద అయిదవ ప్రణాళిక ప్రాథమిక స్వరూపంలో గాని, లక్ష్యాలలో గాని పెద్ద మార్పులు ఉండవని మరొకవైపు శ్రీ ధార్ అన్నారు. వెంటనే బడ్జెట్ లోటును సవరించడానికి తగిన చర్యలు తీసుకోవల ఉంటుందని చెప్పారు.

ప్రయోజనకరంగా ప్రణాళిక విధానాన్ని కొనసాగించవలెనంటే, లోటుఆర్థికవిధానాన్ని వీలయినంత వరకు లేకుండా చూడాలని, వ్యవసాయంతో సహా కీలకరంగాలలో పెట్టుబడులు పెంచాలని శ్రీ ధార్ అన్నారు.

తరువాత తన ప్రసంగంలో రైతులలో గోధుమ టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టవలసి వచ్చినదీ శ్రీ ధర్ వివరించారు.

ప్రభుత్వ సంస్థల ద్వారా ఆహారధాన్యాల పంపిణీని కొనసాగించడం అవసరమయితే, రైతుల నుండి నరాసరి ఎక్కువ ధాన్యాలను సేకరించక తప్పదని అన్నారు. ఈ సందర్భంలో ఆహార ధాన్యాల టోకు వ్యాపార రంగంలో ప్రభుత్వం ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

ఇందిరాగాంధిపై దౌర్జన్యం

1 వ పేజీ తరువాయి

హోటల్లో శ్రీమతి గాంధి ఉన్నసమయంలో హోటల్ వెలుపల, నార్వేస్నేహ్నా లేనినిస్టులు ప్రదర్శనలు జరిపారు.

యుద్ధ ఖైదీలను విడుదల చేయాలని కోరుతూ కొందరు పాకిస్తానీయుల కూడా ప్రదర్శనలు జరిపారు.

అమెరికా నుంచివచ్చిన కొందరు ఆనంద మార్గీయులు తమ నాయకుడు శ్రీ సర్కార్‌ను విడుదల చేయాలని నినాదాలు ఇస్తూ ప్రదర్శనలు జరిపారు.

అయితే, ఈ ప్రదర్శనలకు భారతదేశానికి సంబంధం లేదని, ప్రమేయం లేదని, ఇవి దేశంభారత రాయబారానికి సంబంధించినవి కావని విదేశాంగ శాఖ ప్రతినిధి స్పష్టం చేశారు

రాజ్ బహదూర్‌కు విజ్ఞప్తి

ఇబ్రహింపట్నం, జూన్ 21: ఇబ్రహింపట్నం కూడలిలో ట్రాఫిక్ ఐలెండు నిర్మాణానికి రు. 2లక్షలు మంజూరు చేసిన కేంద్ర రవాణా మంత్రి శ్రీ రాజ్ బహదూర్‌కు గ్రామస్థుల తరఫున శ్రీ మక్కెల పద్మనాభరావు కృతజ్ఞతలు తెలిపారు.

గూఢచారి కారిగిన్ — విలియమ్సన్, ఆర్చి గుడ్విన్



తెలంగాణా ప్రాంతం ఎస్. ఎస్. సి. (10వ తరగతి) పరీక్షా ఫలితాలు

HYDERABAD, June 21

The following is the provisional list of successful candidates in the SSC (10th Class) Public Examination conducted in May 1973 by the Board of Secondary Education, Andhra Pradesh.

Adilabad

FIRST DIVISION: 10 176 77 360 87 95 433 45 668 70 790 812 31 35 36 38 to 42 44 52 to 54 58 62 79 81 925 58 98.

1001 2 6 12 14 17 21 36 44 74 1145 46 54 63 1213 20 23 31 40 43 45 48 49 50 67 1427 1505 12 35 56 83 1600 to 1608 11 12 16 18 45 46 48 51 52 53 55 56 57 67 to 72 74 to 86 95 1729 60 63 66 68 72 75 1805 52 91 92 93 94 96 1902 3 5 9 12 14 16 19 22 23 26 27 28 29 31 32 36 39 43 45 50 78 80 82 83.

2000 2142.

PASS DIVISION: 1 to 4 7 to 9 11 to 14 16 to 27 31 33 to 38 40 to 43 46 to 52 54 55 57 61 63 65 to 77 79 to 81 83 87 to 96 102 14 18 22 26 27 31 33 36 39 to 46 48 50 to 52 54 to 65 67 68 70 to 75 78 to 80 82 to 93 97 to 99 201 to 08 10 13 18 20 21 24 to 33 35 40 to 42 53 54 56 57 65 71 72 83 to 87 93 95 97 98 301 to 03 05 07 to 13 15 17 19 to 21 23 24 to 27 30 32 33 35 36 39 to 41 44 46 to 53 55 58 59 61 to 86 88 to 94 96 97 99 400 to 03 05 to 32 34 to 44 46 to 50 54 56 59 to 61 63 66 67 69 to 74 76 to 79 82 84 to 86 88 to 95 97 to 99 501 to 04 06 to 19 21 to 24 26 to 28 32 to 35 41 to 48 59 to 65 69 70 73 to 77 79 82 83 85 86 88 to 94 97 99 601 04 06 to 12 15 to 17 20 to 23 27 28 30 31 32 34 38 40 43 to 46 48 to 56 58 59 61 62 64 to 67 69 71 to 74 78 to 83 85 87 90 93 96 98 99 704 07 to 10 12 13 16 17 19 to 22 25 to 27 30 32 35 to 39 41 42 45 46 51 53 54 56 to 58 60 to 69 71 to 75 77 to 84 87 to 89 91 to 99 802 04 06 to 09 11 13 15 to 17 19 23 26 28 to 30 32 to 34 37 46 to 51 55 to 57 59 to 61 863 65 to 77 80 82 to 84 86 to 99 901 to 23 26 to 30 32 34 to 37 39 to 45 47 49 51 53 54 56 59 61 64 65 67 69 to 72 75 to 84 86 to 96 99 1000.

1003 to 5 7 8 10 11 13 15 16 18 19 22 to 28 30 to 35 37 to 43 45 to 49 51 to 64 66 to 70 75 to 86 88 to 94 97 to 1120 22 to 35 37 to 39 41 to 44 47 to 53 56 to 62 64 66 to 72 74 to 79 81 84 to 94 97 98 203 to 07 09 10 12 14 to 16 18 22 24 to 30 32 to 36 39 41 42 44 46 47 51 52 to 57 59 60 62 to 64 66 69 to 80 82 to 87 90 to 95 97 to 1306 10 to 13 15 17 18 20 to 27 29 to 31 33 36 37 39 to 49 52 53 55 to 61 64 67 to 69 71 74 75 77 to 82 84 to 90 92 to 94 96 98 1400 01 03 04 07 to 10 12 to 16 18 to 22 24 to 26 28 to 39 41 to 49 52 55 to 57 59 61 62 64 65 67 69 to 82 84 85 89 90 92 94 to 99 1500 01 03 04 06 to 08 10 11 13 14 16 17 18 23 to 33 36 38 to 40 43 45 to 47 50 51 57 to 78 80 to 82 84 to 98 1609 10 13 to 15 17 19 to 21 23 to 38 40 to 43 47 50 54 58 59 61 63 to 66 73 87 to 94 96 to 99 1700 to 14 17 to 28 30 34 35 37 40 to 51 53 to 57 61 62 64 67 69 to 71 73 76 78 to 85 88 to 98 1800 to 04 06 to 11 14 to 20 22 to 38 40 to 51 53 55 to 60 67 68 70 to 72 74 to 90 97 98 1900 01 04 06 to 08 10 11 13 15 17 18 20 21 24 25 30 33 to 35 37 38 40 to 42 44 46 to 49 51 52 54 to 73 75 to 77 79 81 84 to 86 89 to 99.

2001 to 40 42 to 47 49 to 57 59 to 76 76A 76B 76 C 76D 77 to 84 87 to 89 91 to 99 2100 to 02 04 to 17 19 to 26 28 to 31 33 to 41 44 to 71.

PRIVATE CANDIDATES

FIRST DIVISION 18537 694 759.

PASS DIVISION: 18531 to 36 38 to 47 50 to 53 56 57 60 to 68 77 79 83 to 85 88 92 99 606 08 19 25 31 33 35 38 50 to 55 57 59 60 62 to 68 71 to 78 82 to 85 87 to 90 92 93 95 to 97 700 01 04 to 10 12 13 15 18 to 20 22 23 28 29 31 33 36 to 42 44 46 48 to 50 52 54 57 58 60 to 73 75 to 78 81 to 85 86 89 93 to 99 800 to 04 07 to 12 14 to 16.

Medak district

FIRST DIVISION: 2506 16 616 30 33 42 44 45 66 811 13 14 18 82 96 907 10 21 35 37 38 39 43 45 46 64 65 72 73 76 77 86 89 90.

3033 42 55 78 95 119A 309 17 425 627 33 44 62 710 11 26 53 56 73 91 92 96 804 29 34 36 42 53 901.

4020 32 84 338 585 607 63.

5092 408 86 510 19 29 30.

PASS DIVISION: 2187 92 95 97 200 01 02 09 10 11 14 to 20 22 23 24 26 28 32 33 34 38 39 40 42 43 44 45 47 48 51 52 55 58 61 63 64 66 67 69 70 71 72 74 75 76 78 to 90 92 94 to 99 300 02 04 to 09 11 12 14 16 18 19 20 22 24 28 30 33 35 to 42 44 to 50 52 56 57 58 60 66 to 70 73 76 77 78 79 81 82 83 86 87 88 89 91 92 96 97 98 99 400 02 03 05 06 07 08 09 10 13 15 16 18 19 22 26 28 29 30 32 33 35 36 39 40 41 42 44 46 47 48 50 51 56 57 58 59 63 to 70 72 73 74 77 78 80 81 82 83 85 89 to 94 96 98 502 03 04 05 07 to 11 13 14 15 17 19 to 27 29 30 31 33 to 37 40 41 42 43 44 46 48 49 50 53 54 55 56 58 60 62 to 72 78 79 81 85 86 87 88 89 91 92 93 600 07 17 to 28 31 34 36 37 38 41 43 51 52 53 54 55 57 to 62 64 65 67 68 70 71 72 74 75 77 to 82 84 85 86 87 89 to 99 700 to 06 08 11 12 13 15 16 18 19 20 21 24 to 32 34 35 36 38 to 55 60 61 64 to 71 73 to 86 89 to 94 96 97 98 99 800 01 03 to 08 10 12 15 17 20 21 22 24 to 29 31 33 34 35 37 38 39 40 41 43 44 46 to 71 73 to 77 79 80 81 83 84 85 86 88 89 90 91 92 94 95 97 98 900 02 to 06 08 09 11 to 15 18 19 20 22 to 31 33 36 41 44 47 to 51 53 to 59 61 62 66 to 71 74 75 78 79 80 81 83 84 85 88 91 to 99.

3000 01 02 03 04 05 06 07 08 09 10 to 14 16 to 32 34 to 37 39 to 41 43 to 52 54 56 to 65 67 68 70 to 77 79 to 91 93 94 96 97 98 99 100 to 10 12 14 to 23 25 to 28 30 31 32 34 35 36 38 39 40 41 42 43 44 45 46 49 51 54 55 56 58 59 60 61 62 66 67 68 70 71 72 73 74 77 78 79 80 81 to 89 94 95 96 97 99 200 to 03 05 06 07 10 12 13 14 16 17 18 20 21 22 23 26 31 32 33 34 35 36 37 40 41 42 43 46 48 53 54 55 56 57 58 60 to 68 70 71 74 to 89 303 04 05 07 08 10 11 12 13 14 16 18 to 31 33 35 38 39 40 to 67 69 70 71 73 to 402 04 to 07 11 13 to 24 26 to 36 38 to 49 51 52 53 55 57 58 59 62 63 64 66 67 69 72 to 82 84 to 88 91 to 96 500 to 09 11 to 19 21 to 24 26 to 33 35 36 39 40 41 43 44 48 49 51 52 55 58 60 61 62 64 to 68 70 to 72 74 to 88 90 91 95 98 99 600 01 04 05 09 to 15 18 to 23 25 26 28 to 32 34 to 43 45 to 61 63 64 65 67 68 69 71 to 77 79 to 86 88 89 90 98 99 700 to 04 06 to 09 12 13 15 16 18 19 21 to 25 27 to 41 43 44 46 47 to 52 54 55 57 to 64 66 to 72 74 to 77 79 to 84 86 to 90 93 94 95 97 98 99 801 02 03 05 to 28 30 31 32 35 37 to 41 44 to 52 54 to 66 68 69 71 to 900 02 03 05 to 10 12 14 to 19 21 23 to 27 29 to 46 48 to 58 60 to 77 79 to 83 86 88 90 92 93 95 to 4002 05 to 09 12 13 15 to 19 21 to 25 27 to 31 33 34 36 37 39 to 48 50 to 53 55 to 60 62 to 65 67 71 72 74 75 77 to 80 83 85 to 93 95 96 97 99 to 4114 16 to 21 24 to 34 37 to 41 43 to 54 56 58 59 to 76 79 81 83 to 88 92 94 96 to 4214 16 to 19 21 22 23 25 to 35 37 38 41 to 46 50 to 57 59 to 62 64 66 68 70 to 75 77 79 to 4301 03 05 to 26 29 30 35 36 37 39 to 44 47 to 63 65 68 to 71 73 to 75 79 81 83 84 86 88 to 91 94 97 98 408 09 13 16 18 25 26 33 35 37 40 to 43 45 to 48 50 to 54 57 to 60 62 64 65 68 71 to 78 81 82 84 87 90 to 501 07 08 11 to 14 19 to 23 26 28 30 to 32 34 36 38 39 40 42 43 46 47 53 54 55 59 63 to 72 74 75 79 81 82 83 84 86 87 89 90 91 92 94 to 600 02 04 06 08 to 15 18 19 20 22 to 28 31 to 34 36 to 40 42 44 50 53 to 56 58 to 67 69 to 73 75 77 79 81 82 83 86 to 93 98 to 706 08 to 13 15 16 19 to 22 24 to 31 34 to 40 42 44 to 51 53 55 to 58 60 to 63 65 67 to 72 74 75 79 81 82 85 to 90 93 to 97 99 800 01 03 to 09 13 15 16 18 21 to 37 44 to 46 48 to 55 57 to 59 62 63 65 66 67 69 72 74 78 79 82 85 92 to 95 99 900 01 03 04 05 09 10 11 14 to 25 35 37 39 45 to 52 54 to 64 66 67 69 79 84 85 87 89 91 92 93 95 97 98.

5000 01 04 09 to 15 17 18 19 21 26 28 29 30 33 34 37 38 40 44 to 47 52 to 55 58 to 72 74 75 77 to 91 93 to 99 101 to 10 12 to 18 20 21 23 25 26 30 33 34 36 39 40 41 43 44 47 to 53 71 72 80 to 87 89 90 91 97 to 203 05 to 11 14 16 17 19 20 22 to 28 30 32 35 42 43 44 46 49 51 52 55 56 62 63 64 65 69 79 89 309 13 15 18 23 24 25 28 31 32 33 35 38 42 49 to 54 56 to 61 63 to 66 68 69 73 79 80 83 85 87 88 91 to 95 97 98 401 to 07 09 to 20 22 23 26 30 38 39 60 63 73 74 to 77 81 83 85 87 to 506 09 11 to 16 18 20 21 23 25 26 28 31 to 35 37 to 42 44 45 47 52 53 56 57 58 61 to 71 73 75 79 82 83 84 86 to 92 94 to 98 600 to 11.

PRIVATE CANDIDATES

FIRST DIVISION: 18962 19149 98 211 70.

PASS DIVISION: 18824 to 27 29 30 31 36 37 38 41 43 47 to 69 77 82 85 87 to 92 94 to 905 07 to 11 13 to 18 20 21 25 to 30 32 33 35 36 39 42 44 49 50 51 52 54 55 57 to 59 61 63 to 66 69 71 73 75 78 79 87 88 90 92 95 96 98 99.

19000 03 04 06 08 09 10 11 16 19 24 26 31 32 33 35 36 37 38 43 44 46 49 to 56 61 to 67 71 to 75 76 80 to 83 90 93 to 96 99 to 102 04 05 07 to 13 15 to 18 21 25 29 30 31 32 34 36 39 to 45 48 51 52 53 56 57 60 65 to 72 74 75 76 80 to 83 90 93 to 96 99 200 03 05 07 08 09 10 12 to 18 20 21 29 32 33 35 36 38 to 41 44 to 48 50 51 52 54 56 57 58 61 65 to 69 72 74 to 78 84 87 88 89 91 92 94 96 to 303 06 10 12 19 20 22 25 to 28 30 31 34 35 42 43.

Karimnagar district

FIRST DIVISION: 5612 13 17 22 23 26 27 30 31 32 84 92 704 06 08 09 10 11 12 13 14 16 25 28 30 31 33 35 37 38 39 95 844 48 51 55 57 60 64 66 919 25 31 37 38 41 80 83.

6006 16 19 37 39 58 59 67 77 80 82 86 88 89 92 97 99 100 01 02 04 05 07 09 11 12 26 27 28 29 30 31 32 33 34 35 36 37 38 39 40 41 42 43 44 48 59 61 62 70 71 75 77 78 79 81 82 83 86 277 367 72 75 77 86 87 436 90 584 747 72 73 82 97 99 811 923 60 99.

7001 02 06 72 87 89 90 112 13 16 24 80 97 215 28 306 601 05 06 13 21 23 28 31 39 40 43 50 73 715 18 38.

8189 342 584 657 58 59 60 61 63 64 68 74 75 78 85 86 95 701 19 48 49 95 97 99 802 62 74 954 94 98.

9078 107 24 33 48 51 52 57 83 85 90 92 96 202 06 10 20 23 24 27 38 76 398 436 38 54 61 514 55 57 82 85 86 87 88 89 90 92 600 01 06 07 08 09 10 15 18 56 71 72 73 76 90 97 706 07 08 12 13 14 16 18 19 20 70 839 42 58 63 64 67 68 911 13.

10066 430 31 82 515.

PASS DIVISION: 5615 16 19 20 21 24 25 28 29 35 36 37 38 39 40 41 42 43 44 45 46 47 48 52 53 54 55 56 58 59 60 61 62 63 64 65 67 68 69 70 71 72 73 74 75 77 79 80 82 86 88 89 90 93 94 95 96 97 98 99 700 01 02 03 05 07 15 17 18 19 20 21 22 23 24 26 27 29 32 34 36 40 44 45 46 47 49 50 51 52 53 54 55 56 57 58 59 60 61 62 64 65 66 70 71 72 73 74 75 76 77 78 79 80 81 82 83 85 88 89 90 91 92 93 94 96 97 98 99 800 01 03 04 05 06 07 08 09 10 11 13 14 15 16 17 18 19 20 21 23 26 27 28 29 30 31 32 33 36 38 40 41 42 43 45 46 47 52 54 58 59 61 63 65 68 69 70 72 74 76 77 78 80 81 82 83 84 86 87 89 90 91 92 96 97 98 99 900 02 03 04 05 07 08 09 10 11 13 14 16 17 20 21 22 26 27 28 30 32 33 34 35 36 39 40 42 44 45 46 47 48 49 50 51 52 53 54 55 56 57 58 59 60 61 63 65 66 67 68 69 70 71 72 73 74 75 76 77 78 79 81 84 85 86 89 90 91 92 93 94 95 96 97 98.

6000 02 03 05 07 08 09 10 11 12 14 15 21 22 23 24 25 26 27 28 29 30 31 32 33 34 35 38 41 43 45 46 47 48 49 50 51 52 54 56 57 61 63 64 66 68 69 70 71 72 73 74 75 76 78 79 81 84 85 87 90 91 93 94 95 103 08 13 14 15 16 17 18 19 20 21 22 24 45 46 47 49 51 52 53 55 56 57 58 60 63 64 65 66 68 74 76 80 84 85 87 88 89 90 91 92 93 94 95 95A 96 97 98 99 200 01 03 04 05 06 07 08 10 11 12 13 15 16 17 18 19 20 25 27 28 30 31 32 33 34 35 36 38 39 40 41 42 43 45 46 48 49 50 52 53 56 57 58 59 60 61 62 63 64 66 67 68 69 70 71 72 73 74 75 76 78 79 80 81 82 83 84 85 86 87 88 89 90 91 93 94 95 96 97 99 301 02 03 04 05 06 07 08 09 10 11 13 15 16 17 18 19 20 21 24 25 26 27 28 29 30 31 32 34 35 36 38 39 40 41 42 43 44 45 47 48 49 51 52 53 54 55 56 57 58 60 61 62 63 64 65 66 68 73 74 76 79 80 81 82 83 84 85 88 89 90 91 92 93 94 95 96 97 98 99 403 04 05 06 07 08 10 11 13 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 27 28 29 30 31 32 33 34 35 37 38 39 40 41 42 43 46 48 50 51 52 53 54 55 56 58 59 60 61 62 64 65 66 68 69 71 72 73 75 76 77 78 79 80 81 82 83 85 89 91 92 93 97 600 01 03 06 07 08 09 10 11 12 13 14 15 16 17 18 19 20 25 26 28 29 31 32 33 34 35 36 37 38 39 40 41 42 43 44 46 47 48 49 50 51 52 53 54 55 56 57 58 59 60 61 62 64 68 70 71 72 73 74 75 76 77 78 79 80 81 82 83 84 85 87 88 89 90 91 92 93 95 96 97 99 700 02 06 07 10 11 16 18 21 23 24 25 26 27 28 30 31 32 33 34 35 37 40 42 43 44 45 46 48 49 50 51 53 54 55 56 57 59 60 62 63 64 65 66 67 68 69 70 71 74 75 76 77 78 79 80 81 83 85 87 88 90 91 92 93 94 95 96 98 800 01 02 03 04 05 07 08 09 10 12 13 15 16 17 18 19 20 21 23 26 27 28 29 31 33 35 34 35 37 38 40 41 42 43 44 45 46 47 48 49 51 52 53 54 55 56 57 58 59 60 61 63 64 65 66 68 69 71 73 74 75 76 77 78 79 80 81 82 83 85 87 88 91 92 93 94 95 96 97 98 99 900 02 04 05 07 08 09 10 11 12 13 14 15 17 18 19 21 22 24 25 26 27 28 29 30 31 32 33 34 35 36 37 38 39 40 41 43 44 45 47 49 50 51 52 53 54 55 57 58 59 61 62 63 64 65 66 67 68 72 75 76 77 78 79 80 81 82 83 84 85 86 87 88 89 90 91 92 93 94 96 98.

7000 04 05 07 08 09 11 12 13 14 15 16 20 21 22 23 24 25 26 27 28 29 30 31 32 33 34 35 36 37 38 40 41 42 43 47 48 49 51 53 55 56 57 58 59 60 61 62 63 63A 64 65 66 67 68 69 70 71 73 74 75 76 77 78 79 80 81 82 83 84 85 86 88 91 92 93 94 95 96 97 98 99 100 01 02 04 05 06 07 08 09 10 11 14 15 17 18 19 20 21 23 25 26 27 29 30 31 32 33 35 36 38 39 40 41 42 43 44 46 47 48 49 50 51 52 53 54 55 56 57 58 59 60 61 62 63 64 65 66 67 68 69 70 71 74 75 76 78 79 82 83 84 85 86 87 88 89 90 92 93 95 99 200 01 03 04 05 06 07 09 10 11 12 13 14 16 19 20 21 22 23 26 27 28 29 30 31 32 33 34 35 36 37 39 40 41 43 44 45 46 47 48 50 51 52 53 54 55 56 65 68 71 74 76 77 79 81 87 88 90 96 97 300 02 03 04 05 07 08 09 10 11 12 13 14 16 17 18 19 20 22 24 25 26 29 32 33 35 37 39 41 43 45 46 50 51 52 54 55 66 68 69 70 71 75 78 80 81 84 88 91 96 400 01 05 10 11 16 17 22 23 25 31 32 33 34 35 36 38 40 41 42 45 46 47 48 49 51 53 54 55 57 58 60 61 63 64 65 66 67 69 70 71 72 74 75 76 78 79 80 82 83 84 91 93 95 98 503 04 05 07 09 10 11 13 15 16 23 26 27 28 33 34 36 41 42 45 50 51 52 53 56 59 60 61 62 64 66 67 68 69 70 72 73 76 77 78 79 80 81 84 86 89 90 91 92 96 97 98 99 600 02 03 08 09 11 12 16 17 18 19 20 22 24 26 27 29 30 33 34 35 36 38 42 45 48 52 53 54 55 56 57 58 59 60 62 63 64 66 68 70 71 72 74 75 77 78 79 80 81 82 83 85 86 87 88 89 90 91 92 93 94 95 96 97 98 99 701 02 04 05 06 07 08 09 10 11 12 14 16 17 19 20 21 22 23 24 25 26 27 28 29 30 31 32 33 34 35 36 37 39 40 41 42 43 44 45 46 47 48 51 52 53 55 56 57 58 59 60 62 63 64 65 66 67 68 70 72 73 74 75 76 77 78 79 81 82 84 85 86 87 88 89 90 91 92 93 95 96 98 99 800 01 02 03 04 05 06 07 08 09 10 11 12 14 16 18 20 22 25 26 27 29 34 35 36 37 38 39 40 41 42 43 44 45 46 47 48 49 50 52 55 57 59 69 73 74 76 78 80 81 83 86 88 89 91 93 94 95 97 98 99 900 01 03 04 05 06 07 08 09 10 31 32 33 35 36 39 42 43 44.

8061 63 65 67 69 70 74 78 80 81 83 85 87 91 99 100 05 08 11 13 14 16 18 19 20 21 26 35 38 40 41 45 47 49 56 57 62 63 64 65 66 67 68 71 72 73 74 75 76 77 78 79 80 81 82 83 86 87 88 94 99 200 04 13 18 19 24 26 28 29 50 51 54 60 66 86 88 89 90 302 03 04 05 06 07 08 09 10 12 13 14 15 16 17 18 19 20 21 22 24 32 37 39 41 43 44 45 46 47 48 49 50 52 53 54 58 59 60 61 62 63 64 80 81 82 83 84 85 86 89 90 91 92 93 95 97 98 400 03 04 20 21 22 27 28 41 43 47 48 49 51 52 53 54 62 63 64 66 70 71 73 75 77 81 82 83 84 85 86 87 88 89 90 91 93 94 95 96 97 99 502 04 05 06 08 09 10 11 12 13 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 27 28 29 31 32 33 34 35 39 43 44 46 47 48 49 50 51 52 53 55 56 58 59 60 61 62 63 66 85 86 87 88 89 90 91 92 93 94 95 96 97 98 99 600 02 03 04 05 06 07 08 09 10 11 14 17 18 21 25 47 51 65 66 67 69 71 72 76 77 80 81 82 83 88 89 90 91 92 93 96 99 700 02 03 04 05 06 07 08 10 11 12 13 15 16 17 18 20 21 22 23 24 25 26 27 28 29 30 31 32 33 36 37 38 39 40 41 43 44 45 46 47 51 52 53 54 55 56 57 58 60 61 62 63 64 66 67 69 70 71 72 73 75 76 77 78 79 80 81 82 83 84 85 88 89 90 91 92 93 94 96 98 800 01 03 04 05 06 07 08 11 12 13 14 15 16 17 18 19 20 22 23 24 26 27 28 29 30 31 32 33 34 35 36 38 39 40 41 42 43 44 45 46 47 48 55 56 57 58 59 60 61 63 64 65 66 67 68 69 72 73 75 76 77 79 84 85 86 87 88 91 92 93 94 95 96 97 98 99 901 12 13 14 15 16 17 18 19 20 21 22 23 24 26 27 28 29 30 33 34 35 36 38 39 40 41 42 43 44 45 46 47 48 51 52 53 55 56 57 58 59 63 64 65 66 67 68 71 72 73 74 75 76 77 78 79 80 82 83 84 86 87 88 89 91 92 93 95 96 97 99

9000 01 02 03 04 05 06 07 08 09 10 11 12 14 15 16 17 18 19 20 21 22 23 25 26 27 28 29 30 32 33 34 36 37 38 39 40 41 45 46 49 52 54 55 60 61 62 63 64 65 66 67 68 69 70 71 72 74 75 76 77 79 80 82 83 84 85 86 87 88 89 90 91 92 93 94 95 96 98 99 100 01 02 03 04 08 09 11 12 13 14 15 16 17 18 19 20 21 22 23 25 27 28 29 30 31 32 34 35 36 37 38 39 40 41 42 43 44 47 49 50 53 54 55 56 58 59 60 61 62 63 64 65 67 68 69 70 71 72 73 74 75 76 77 78 79 81 84 86 87 88 91 93 94 95 97 98 99 200 01 03 04 05 07 08 09 11 12 13 14 15 16 17 18 19 21 22 25 26 28 29 30 31 32 33 34 37 39 40 41 42 43 44 45 46 47 48 49 50 51 52 53 54 55 56 57 58 59 62 63 64 65 66 67 69 70 71 74 75 77 78 79 80 81 82 83 84 85 86 87 88 89 90 91 92 93 94 95 96 97 98 99 300 01 02 03 04 05 06 07 08 09 10 11 12 13 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 28 29 32 33 34 36 37 41 42 44 45 46 47 48 49 50 51 52 53 54 56 57 58 60 61 62 63 64 65 68 74 75 76 78 79 82 83 85 86 87 90 91 92 93 94 95 96 97 99 400 01 02 03 04 05 06 07 08 10 12 13 14 15 16 17 18 19 20 22 23 24 27 28 29 30 31 32 33 34 35 37 40 42 43 44 45 47 48 49 50 51 52 53 55 56 57 58 60 63 64 66 68 70 73 74 75 76 78 79 81 82 83 84 85 87 89 90 91 92 94 95 96 98 99 500 01 03 04 06 07 08 09 10 11 12 13 15 16 17 19 20 21 22 23 25 26 27 29 31 32 33 34 36 38 39 40 41 42 43 44 46 47 48 51 53 54 56 58 59 60 61 62 63 64 65 66 67 68 69 71 72 73 74 75 76 77 78 79 91 93 94 95 96 97 98 99 602 04 05 11 12 13 14 16 19 21 22 23 24 25 26 27 28 29 30 31 32 33 34 35 36 37 38 39 40 41 42 43 44 45 46 47 49 50 51 52 53 54 55 57 58 59 60 61 62 63 64 65 66 67 68 69 74 77 78 80 82 83 84 85 86 87 88 89 91 92 93 94 95 96 98 99 700 01 02 03 04 05 11 17 22 23 24 26 27 28 29 30 31 32 33 35 37 38 39 41 42 43 44 45 46 47 48 49 50 51 52 53 54 55 56 57 58 59 60 61 63 64 65 66 67 68 69 72 73 74 75 76 77 78 79 80 81 82 83 85 86 87 88 89 90 91 92 93 95 96 97 99 802 03 04 05 06 08 09 10 11 13 14 15 16 17 18 19 20 21 24 26 27 28 29 30 31 32 33 34 35 36 37 38 40 41 43 44 45 46 48 49 51 52 56 59 61 66 69 70 71 72 73 74 75 to 78 79 80 81 82 85 86 87 88 91 92 93 94 95 97 98 99 900 01 02 05 06 07 08 09 10 12 15 16 17 18 19 20 21 22 23 24 25 26 27 28 29 31 34 35 36 37 39 40 42 44 45 46 47 48 49 52 53 54 55 57 61 62 63 65 66 68 69 71 72 73 74 75 77 78 86 88 89 90 96 97 99

10000 02 03 04 06 07 08 09 11 13 17 18 19 20 21 25 26 27 29 30 31 33 34 35 36 37 39 40 41 42 44 45 46 47 48 49 52 53 54 57 58 59 60 63 64 69 72 73 74 75 76 77 79 80 82 86 89 90 91 93 94 98 101 02 03 04 06 08 11 13 14 16 17 18 27 28 29 30 31 32 33 34 35 36 37 38 39 40 41 42 43 44 45 47 48 49 50 51 59 60 61 62 63 64 65 66 67 68 69 70 71 72 73 74 75 76 77 78 79 80 81 82 83 84 85 87 88 89 90

93 94 95 96 97 98 200 01 03 06 08 09 10 15 16 20 21 22 23 26 27 29 33 35 40 43 44 to 47 48 49 51 52 54 55 58 to 61 62 63 64 65 66 67 68 69 70 71 72 73 74 76 77 78 79 80 82 83 84 87 88 39 90 91 94 95 96 97 98 99 301 02 03 04 05 06 08 09 10 12 13 15 16 17 18 19 20 21 24 25 26 28 30 32 34 35 38 39 40 41 42 43 44 46 47 48 49 50 51 54 55 56 57 58 59 60 61 62 64 65 67 69 72 75 76 77 81 83 84 85 86 87 88 89 90 91 93 95 96 97 98 99 400 01 02 03 04 05 06 07 09 10 11 13 14 15 16 17 18 22 26 27 28 29 32 33 34 36 38 39 40 41 42 43 44 45 46 49 50 51 53 54 55 58 60 61 62 63 64 65 66 67 68 69 70 75 76 78 83 84 86 87 88 90 91 92 93 94 95 96 97 99 502 03 04 05 06 07 08 09 10 17 18 19 20 21 22 23 25 26 27 28 34 35 36.

PRIVATE CANDIDATES

FIRST DIVISION: 19361 66 543 74 76 79 87 90 602 09 12 13 15 23 28 84 714.

PASS DIVISION: 19350 51 52 53 54 56 57 58 59 60 62 63 65 67 68 69 70 71 72 74 75 76 77 79 81 82 84 85 86 87 88 89 90 92 93 94 95 96 98 99 401 02 03 05 06 09 12 13 15 16 17 18 19 20 21 22 23 24 25 27 28 29 30 31 32 33 34 35 37 38 39 40 41 42 43 44 46 47 48 49 51 52 53 54 55 56 57 58 59 60 61 62 63 64 65 67 68 69 70 71 72 73 74 75 76 78 79 82 83 84 85 86 87 88 89 91 93 94 95 96 97 99 500 02 03 05 06 07 08 11 12 13 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 27 29 30 31 33 35 36 38 39 41 42 45 46 47 49 50 51 53 54 55 56 58 59 60 61 62 64 66 67 68 69 70 71 73 75 77 78 82 83 88 89 91 92 93 94 95 96 97 99 600 01 03 04 05 06 07 08 10 11 14 16 17 19 20 24 25 27 30 31 33 35 36 38 39 40 42 44 45 47 48 49 50 51 54 55 57 58 59 61 62 64 66 69 70 71 72 74 75 76 77 78 80 81 52 85 87 89 92 96 98 99 700 01 02 03 04 06 07 09 11 12 13 15 16 17 18 19 22 23 24 25 27 32 34 35 37 38 40 42 43 44 45 46 48 52 53 54 55 57 61 62 63 64 65 66 67 68 74 77 81 84 95 97 98 801 02 03 05 08 10 11 15 17 30 42 43.

Mahaboobnagar district

FIRST DIVISION: 10574 729 30 31 41 43 73 828 936 38 54 56 63 65 66 99

11004 23 46 49 53 82 146 51 56 80 206 336 43 44 49 50 51 52 98 99 402 16 21 23 27 32 33 34 37 38 39 40 41 43 48 50 51 52 53 54 55 56 57 58 59 60 62 74 85 520 70 77

12021 79 85 131 36 78 212 20 87

13512 634 35 36 37 39 40 41 46 52 814 20 40 90 903 19 23 24 27 35 47 50 56 58 62 82 83 88

14011 335 494 524 39 662 724

15042 44 330.

PASS DIVISION: 10555 57 58 59 61 66 67 68 69 70 72 73 75 76 77 78 79 80 82 83 84 85 86 87 89 90 91 92 95 97 600 01 03 04 05 06 07 09 10 11 12 13 15 16 17 18 19 20 22 23 25 26 27 28 29 30 31 34 35 37 39 41 42 43 45 46 47 48 49 51 52 53 56 57 59 60 61 62 65 66 67 68 69 76 78 79 82 84 86 88 90 91 93 94 97 99 700 01 02 03 05 06 07 10 12 13 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 27 28 32 33 35 36 37 38 42 45 46 to 54 56 to 61 63 66 67 68 69 71 72 74 75 77 78 80 82 83 84 to 88 90 91 to 94 96 97 99 800 01 04 05 08 10 12 13 14 15 20 21 to 26 30 31 to 38 40 41 to 44 46 47 to 53 55 57 59 53 64 to 69 71 72 74 75 to 84 86 87 89 90 911 12 17 18 22 23 24 25 29 30 to 35 39 40 41 to 49 51 52 53 55 57 58 59 61 62 64 67 68 69 70 71 72 74 75 76 77 78 79 80 81 82 83 84 85 86 87 88 89 90 92 93 94 95 96 97.

11000 03 05 06 07 08 09 10 11 12 13 16 17 18 19 20 21 22 24 25 to 38 40 41 42 to 45 48 50 51 52 54 55 58 59 60 61 62 to 70 72 73 to 81 83 84 to 92 94 95 to 98 101 03 04 06 07 08 09 10 12 13 to 27 29 30 31 to 38 41 42 to 45 47 48 49 50 52 to 55 57 58 to 76 72 73 76 77 78 79 81 to 85 87 88 90 91 to 200 01 02 03 07 08 09 10 11 12 13 15 16 17 18 19 20 22 24 25 to 28 30 to 43 47 48 50 to 74 76 to 80 82 to 90 92 to 99 301 02 04 08 to 34 37 to 42 45 47 48 52 to 56 58 59 60 62 to 73 75 76 to 81 83 84 to 97 400 04 06 08 09 10 12 13 14 15 17 18 20 22 24 25 26 28 30 42 44 45 46 47 61 63 64 65 66 67 70 71 72 73 75 76 77 to 84 86 87 89 90 to 96 98 99 500 01 to 19 21 to 24 26 27 29 31 to 34 36 to 51 53 55 56 to 60 62 65 to 66 67 68 69 71 74 75 78 80 81 82 84 85 86 88 90 92 93 94 909 10 to 16 18 to 21 24 25 27 29 30 31 33 34 to 38 40 41 42 44 45 to 50 54 55 57 60 61 64 65 67 to 77 80 to 83 86 to 89 92 to 96 99.

12001 02 03 05 to 18 20 23 24 to 28 30 31 32 33 34 36 37 38 39 42 44 45 to 50 52 61 62 to 66 69 73 77 78 80 81 82 83 84 86 83 89 90 91 92 to 100 01 to 09 11 12 13 15 16 17 19 20 21 to 24 26 to 29 32 to 35 37 40 44 46 47 48 51 52 58 61 62 64 65 66 70 71 72 73 74 75 77 79 80 82 83 86 87 88 90 to 96 98 99 200 01 to 04 06 07 to 10 14 18 19 21 22 23 25 26 29 33 34 36 37 to 45 47 48 to 54 56 58 59 to 77 79 to 86 89 90 to 96 98 99 300 01 to 14 16 17 18 21 to 24 26 27 28 30 31 34 37 to 52 54 57 58 60 to 75 77 to 94 97 to 99 400 03 to 05 07 08 10 11 12 14 18 19 20 22 23 24 28 30 33 35 38 39 43 44 57 58 to 66 71 74 76 77 to 80 87 90 91 95 97 502 04 06 07 08 10 11 13 to 27 29 to 33 35 37 to 40 43 to 45 47 59 60 to 62 69 71 74 77 80 82 94 95 96 662 03 14 17 20 26 35 37 38 39 40 41 42 44 45 46 47 to 50 53 54 56 57 58 67 68 69 71 73 76 78 79 81 85 86 87 to 93 96 99

13350 51 to 54 57 61 62 to 66 67 68 70 72 73 74 78 80 81 to 84 86 87 to 89 91 92 94 95 96 97 99 400 01 02 to 05 07 08 09 11 12 14 15 to 18 21 22 23 24 26 27 29 30 31 to 38 41 42 44 45 46 49 50 51 52 to 55 57 58 61 65 66 67 68 to 72 74 75 to 77 79 82 83 84 85 87 88 to 95 97 96 99 500 02 to 11 13 to 20 23 to 28 31 32 33 35 38 40 41 42 43 44 47 49 51 52 53 54 56 57 58 59 62 63 to 76 78 to 83 85 86 90 91 to 95 97 to 99 600 02 to 06 11 12 to 16 18 21 22 to 26 29 30 31 42 to 45 47 48 50 51 53 54 to 58 60 61 63 64 to 74 76 to 79 82 83 84 86 88 89 90 91 to 99 700 01 to 06 08 09 10 to 13 15 17 18 19 20 21 23 24 25 26 28 29 31 33 34 to 43 46 to 53 56 59 60 62 65 66 67 69 70 71 to 74 76 77 to 81 86 89 to 92 94 to 97.

14000 01 to 10 12 to 17 19 20 23 to 28 30 34 36 39 41 42 43 46 47 49 51 to 56 58 60 64 66 to 71 73 76 77 to 81 85 86 89 to 92 94 to 95 98 99 101 to 04 06 07 08 10 to 12 to 17 19 23 to 28 32 33 36 38 39 43 45 46 49 54 58 59 to 61 64 66 to 68 70 to 89 91 to 95 97 98 203 04 to 07 10 11 14 15 22 to 29 35 to 37 39 41 to 46 48 51 to 54 56 to 59 61 66 68 to 70 73 75 77 to 81 83 84 86 88 89 91 94 98 99 302 to 05 22 24 31 to 33 37 42 to 44 50 52 to 55 57 to 59 62 66 68 69 72 77 78 80 81 83 to 87 94 96 97 98 99 to 400 to 04 06 08 to 12 14 to 17 21 23 25 to 27 29 to 33 35 to 38 40 41 42 43 49 50 51 53 to 58 61 to 68 70 to 73 76 78 80 to 93 96 to 99 500 to 09 11 to 13 15 to 20 22 23 25 27 to 44 46 to 54 56 to 59 62 64 65 to 73 77 78 81 83 84 to 88 90 to 93 96 99 602 to 06 08 to 20 22 23 25 27 to 36 38 to 41 43 to 44 46 48 to 52 54 to 61 64 to 69 73 to 83 86 to 701 03 to 06 08 to 12 14 to 18 21 to 23 25 to 28 31 to 32 34 35 38 39 to 48 50 to 52 56 to 59 61 to 64 66 69 70 73 to 76 81 88 89 91 94 96 98 99 800 01 05 07 08 09 12 13 18 22 25 30 39 to 46 51 to 54 56 to 67 69 to 77 80 to 82 84 85 87 to 89 91 92 94 97 902 05 11 17 19 to 23 29 33 36 37 42 44 46 47 51 53 54 60 to 62 67 to 69 71 73 74 76 77 78.

15000 01 to 11 13 15 16 17 18 19 20 24 26 27 28 29 30 32 34 35 37 to 40 41 43 45 to 55 57 to 66 68 69 71 72 to 75 77 to 80 82 84 86 to 91 93 to 104 09 10 12 to 17 20 to 23 25 37 to 43 45 46 47 49 to 57 59 to 81 83 86 88 to 202 04 05 06 09 to 22 24 to 28 30 32 33 36 to 40 44 to 46 48 49 51 52 53 55 56 57 58 60 65 67 to 76 78 to 88 90 to 93 95 to 99 302 to 11 20 22 27 28 29 31 32 41 42 43 44 45 48 49 51 53 56 57 58 62 63 65 66 to 68 70 to 87 88 to 91 94 95 98 400 05 06 09 21 to 27 29 30 to 33 35 37 38 40 41 43 44 47 49 50 52 53 54 55 57 59 60 62 to 64 66 69 to 79 81 to 84 86 to 88 494 495 497 to 507 09 12 13, 16.

PASS DIVISION: 19862 63 65 87 95 97 909 10 15 18 28 36 40 75 76 79 80 82 93 94 95.

20007 08 12 14 18 24 25 28 36 45 47 64 72 74 77 78 81 83 85 87 88 89 90 92 94 95 96 97 98 99 101 03 05 06 10 11 12 13 14 15 16 19 21 22 26 28 29 33 34 36 38 39 40 41 42 45 49 50 51 55 56 57 58 62 63 64 65 68 69 70 71 72 73 76 77 78 79 80 81 82 83 86 87 88 90 91 92 93 95 96 98 200 01 02 03 04 05 06 07 08 09 14 21 22 24 26 27 28 29 31 32 33 35 36 37 40 43 44 49 50 51 52 53 56 57 58 59 62 63 64 65 66 68 69 70 71 72 73 74 77 78 79 82 84 85 87 90 92 93 94 95 96 97 98 99 300 01 02 03 04 06 07 08 18 22 23 25 27 28 29 30 31 33 36 37 39 40 41 42 43 44 45 46 48 50 51 52 53 54 55 56 58 59 63 64 66 67 68 69 71 72 74 75 76 77 78 79 81 82 84 85 86 87 88 90 460 02 03 04 05 06 09 10 22 23 24 26 27 29 30 31 32 33 34 35 36 37 38 39 41 42 43 46 47 48 49 50 51 52 54 55 56 58 59 60 63 64 65 66 and 64158.

Nizamabad district

FIRST DIVISION: 15641 43 44 78 to 83 85 87 88 847 87 950.

16039 to 45 47 to 51 53 to 56 59 to 69 71 72 74 77 81 83 to 87 93 94 16306 75 16504 16766.

17033 17258 74 75 76 77 79 96 17328 31 35 17520 17749.

18310 98 99 18403 07 08 12 14 to 18 18 A 66.

PASS DIVISION: 15544 45 52 53 67 to 70 73 75 78 to 85 87 88 90 96 15603 42 45 to 75 77 89 to 91 93 94 99 700 to 02 04 13 24 25 27 30 to 34 36 53 54 63 66 67 69 71 75 to 91 94 95 96 98 15806 18 20 29 32 36 38 to 44 48 to 51 53 to 57 59 to 62 64 to 68 71 to 82 84 to 86 88 89 92 to 97 99 15902 04 to 07 09 to 21 23 to 31 34 35 37 to 39 41 to 48 51 52 55 to 58 62 to 64 70 72 74 77 to 79 83 87 88 91 92 93 94 97 98 99.

16001 to 14 16 to 21 23 to 27 29 30 35 57 73 75 76 78 80 82 89 90 16105 to 07 10 12 17 to 20 22 to 24 28 to 31 36 39 59 60 63 64 68 69 71 74 76 77 to 80 82 84 to 89 93 to 95 98 16200 20 10 14 16 28 30 41 64 97 98 16300 01 03 04 08 20 42 45 to 48 50 to 53 55 to 70 72 to 74 76 77 79 82 83 84 85 87 to 90 92 93 94 16401 to 05 07 09 to 13 17 to 23 25 to 28 30 32 34 36 to 42 47 48 49 51 53 to 57 60 to 65 67 68 70 71 73 to 77 80 to 84 88 16502 06 07 08 09 12 13 14 39 to 44 46 52 61 to 64 66 67 73 78 79 81 to 94 97 16600 11 20 25 27 28 29 30 35 36 42 71 16715 25 26 35 37 to 40 43 44 45 47 to 51 61 64 65 67 to 71 16821 22 35 76 77 80 81 16908 12 23 to 26 48 60 61 62 64 to 71 73 74 76 77 79 to 82 84 to 87.

17001 02 04 to 09 11 12 14 15 17 18 20 22 23 25 to 30 31 32 34 to 40 42 to 46 49 to 53 56 to 58 60 61 63 65 to 71 73 74 75 77 79 80 81 82 to 102 05 to 08 11 to 21 23 24 25 32 to 34 36 38 to 44 48 to 51 53 54 56 57 59 to 64 67 69 to 72 76 82 to 85 87 to 90 92 to 99 210 to 06 08 09 11 13 to 19 21 23 to 27 30 32 36 38 to 57 59 61 to 65 67 to 73 78 80 to 87 91 to 95 97 to 313 15 17 to 27 29 30 32 33 34 36 38 41 to 64 75 to 91 93 94 96 98 402 03 05 to 18 21 22 24 27 to 31 34 37 39 41 43 46 to 49 51 55 56 57 58 65 67 76 to 81 83 to 90 92 to 94 96 to 502 04 05 07 08 10 12 to 16 18 19 21 to 34 36 to 41 44 to 46 48 to 52 54 to 56 58 to 67 69 71 to 73 74 to 607 09 to 30 32 to 44 47 to 50 53 54 56 58 to 65 67 69 70 72 to 83 85 to 92 704 to 09 11 to 24 26 to 31 33 35 to 48 50 to 63 65 to 75 90 to 97 800 to 803 06 to 17 23 to 33 36 37 40 41 43 45 46 49 to 54 56 to 59 61 64 to 67 69 to 85 87 to 90 92 95 97 to 901 03 05 to 09 11 to 14 17 to 20 22 to 24 27 28 30 32 33 35 to 52 57 to 59 79 80 90 92 94 95 99.

18009 16 33 38 40 43 45 46 48 to 51 95 108 10 14 25 28 37 40 42 46 52 53 59 91 95 97 99 202 03 09 13 14 15 17 20 27 28 32 35 36 39 43 44 50 51 58 60 61 64 67 69 to 77 79 81 84 87 88 94 to 99 308 11 15 21 to 26 28 30 31 32 33 38 46 49 50 52 54 56 58 59 60 67 68 71 to 79 81 83 85 89 91 to 94 97 404 06 09 11 19 21 to 32 34 to 36 40 to 42 44 46 47 50 51 55 56 58 59 60 63 to 65 67 to 69 72 73 75 76 78 to 84 86 87.

PRIVATE CANDIDATES

FIRST DIVISION: 20722 724 725 736 768.

PASS DIVISION: 20490 97 20500 04 16 18 25 44 60 70 20609 11 18 25 36 39 43 44 45 46 49 51 52 to 58 60 to 63 65 67 68 69 72 73 76 77 78 80 81 86 88 89 92 94 96 99 20703 06 to 10 19 20 21 23 26 28 to 33 37 to 39 41 57 59 60 62 66.

Nalgonda district

FIRST DIVISION: 24002 03 15 262 97 313 437 45 584 779 95 96 831 32 48 71B 72 81 82 89 901 23 31.

25248 49 52 56 58 61 63 64 65 66 68 71 73 74 76 82 83 84 85 89 91 93 94 381 562 855.

26895 97

27526 27 28 30 32 61 677.

28090 12 318 30 33 34 38 40 71 420.

PASS DIVISION: 24001 04 05 06 07 08 09 10 12 13 14 16 to 37 39 to 49 52 to 55 57 to 60 62 to 66 68 to 72 74 to 78 80 to 86 90 91 94 to 97 99 to 102 04 06 to 09 10 12 14 16 18 to 22 25 28 30 32 to 34 36 to 45 47 50 55 56 58 60 61 63 65 66 68 72 76 78 79 83 to 86 97 201 05 07 12 to 14 21 22 24A 26 27 38 30 31 33 to 41 43 to 47 49 to 52 55 to 61 63 64 66 to 69 71 74 82 87 to 91 94 95 98 300 02 03 04 07 to 12 14 to 17 19 to 30 34 to 44 46 to 51 54 56 58 59 61 to 63 68 69 71 to 77 79 81 82 to 87 89 to 93 95 to 97 99 to 403 05 to 31 33 to 36 38 40 42 43 44 46 to 56 58 to 63 67 to 69 71 72 75 76 77 79 80 82 83 84 86 87 90 to 95 98 to 501 04 05 07 to 09 12 14 19 22 27 36 37 38 40 41 43 45 46 48 53

59 60 61 63 64 65 69 74 to 77 80 81 83 85 86 87 90 92 95 to 98 600 01 03 04 08 12 13 16 19 21 22 25D 25F 25H 25-I 25R 25U 27 to 32 37 39 41 to 48 54 to 58 60 61 65 66 67 71 to 73 76 78 to 81 84 86 to 89 91 92 94 to 98 700 01 08 11 13 14 16 19 21 22 24 to 28 30 to 33 35 37 to 40 43 45 to 54 69 to 71 74 75 77 78 80 82 to 90 92 93 97 99 800 01 02 16 17 19 to 24 27 to 29 33 to 47 49 to 54 57 to 59 61 to 71 71A 73 to 80 83 84 to 88 900 02 to 07 18 to 22 25 26 33 34 to 37 40 41 50 54 to 57 59 60 63 64 75 77 80 86 93 95 98.

25000 03 04 05 07 08 09 21 27 33 39 42 44 46 47 50 57 58 63 70 71 76 77 80 82 87 95 96 102 03 05 06 15 21 29 30 31 32 34 36 38 41 47 48 50 53 57 63 65 66 68 to 72 74 75 79 84 86 96 224 25 27 28 32 33 38 41 51 53 54 55 57 60 62 69 70 75 78 to 80 86 87 90 92 95 to 98 98A 351 to 59 64 66 70 to 79 82 to 84 90 to 92 95 96 to 99 400 04 to 08 14 20 24 25 29 58 73 75 80E 82 to 85 87 89 96 514 to 21 23 25 to 27 29 31 44 51 60 63 66 to 68 70 72 79 80 82 to 84 92 94 98 99 602 03 05 to 10 12 14 16 to 22 24 to 26 38 39 41 43 46 47 49 50 52 53 55 to 65 68 to 70 72 81 82 83 89 90 97 702 03 05 to 07 09 to 11 30 to 34 38 39 41 to 46 48 50 52 53 61 62 68 70 71 96 99 800 05 to 08 13 15 17 18 22 32 33 40 to 42 46 48 to 53 56 to 60 63 68 68 to 70 76 to 84 86 to 89 91 94 903 06 09 14 16 18 23 24 28 31 32 33 37 39 41 42 45 46 47 49 52 53 55 56 58 59 63 68 73 75 77 to 82 85 86 96.

26002 04 12 to 21 24 25 29 65 68 69 to 72 74 85 86 94 95 96 98 103 07 09 10 12 13 15 17 20 21 34 35 37 39 40 43 44 50 59 68 69 70 84 88 99 205 16 to 18 25 36 37 40 48 51 53 54 56 58 64 66 74 to 81 83 to 90 93 97 305 08 13 14 18 51 54 58 63 82 84 85 87 to 91 93 94 96 98 400 01 04 to 07 19 21 71 72 91 501 56 61 65 84 85 87 91 92 613 14 36 38 43 51 54 55 56 58 62 76 725 46 52 54 55 96 802 03 06 07 23 38 40-A 42 78 to 82 86 88 to 92 94 96 98 99 900 03 to 11 14 16 17 18 21 22 23 25 26 28 29 32 33 42 56 57 58 62 63 64 66 71 72 80.

27028 52 55 80 101 11 12 15 17 18 19 25 37 43 50 53 54 55 62 64 77 80 83 84 86 225 28 39 44 61 63 68 76 77 86 317 18 21 49 53 92 407 10 11 to 19 25 28 31 to 44 47 to 51 59 61 62 64 to 67 93 96 505 08 08 10 12 14 16 18 19 20 21 22 25 31 33 35 to 44 46 47 48 50 53 to 57 59 62 to 69 71 73 74 75 77 to 83 85 87 90 92 to 95 600 01 02 03 05 15 24 25 29 37 51 56 58 62 64 66 68 70 71 72 73 74 75 76 78 87 to 92 94 96 705 38 41 45 74 76 78 89 91 96 98 802 to 06 08 09 12 13 15 16 17 18 45 51 54 55 57 59 to 64 66 71 74 81 91 92 93 917 25 26 27 37 53 54 to 57 68 69 72 to 75 77 78 80 81 82 83 86 87 89 92 96 97 99.

28002 09 11 13 14 15 16 17 19 to 22 26 27 28 30 31 32 34 35 36 39 40 41 42 44 45 46 47 50 to 60 61 62 64 65 66 68 69 70 73 to 81 83 to 87 89 91 94 95 97 98 101 02 07 20 21 23 25 30 43 44 47 48 49 50 51 57 58 to 62 64 65 67 69 75 77 78 80 82 95 96 98 201 02 11 13 to 16 18 to 26 28 33 34 35 40 41 to 45 47 to 54 56 57 58 59 66 67 to 72 79 80 94 301 08 11 19 20 23 24 26 28 32 35 39 41 to 45 51 52 54 59 60 68 69 70 72 to 77 80 81 83 84 87 89 90 405 06 11 13 15 17 18 22 23 28 38 40 41 44 47 72 81 87 91 92 94 95 98 99 501 08 09 14 18 20 to 25 27 to 33 35 36 41 43 44 45 46 48 49 51 52 58 to 62 64 65 66 68 70 71 77 to 88 90 91 92 95 96 97 99 607 08 09 14 16 17 19 23 24 25 27 28 33 34 35 37 52 68 707 17 21 to 25 34 45 50 55 56 57 59 66 69 70 71 73 79 86 88 800 08 to 11 13 14 15 17 19 20 22 to 29 31 to 34 37 to 48 51 to 53 56 58 62 69 79 72 to 78 79 80 to 90 92 93 94 96 901 to 03 23 24 26 29 30 32 34 35 to 39 40 43 to 45 47 48 51 to 56 60 61 62 65 to 69 71 79 to 85 87 89 91.

29000 05 07 08 10 11 20 22 29 30 36 37.

PRIVATE CANDIDATES

FIRST DIVISION: 43334.

PASS DIVISION: 42701 02 06 08 09 10 13 16 22 23 25 27 28 29 32 37 38 39 46 to 49 51 to 55 61 62 66 to 71 80 82 85 to 90 92 97 800 to 03 05 06 10 11 12 14 16 17 21 33 34 35 37 38 40 46 47 49 50 to 53 54 57 to 67 60 72 to 76 79 82 to 85 89 to 92 97 99 900 01 02 04 to 07 09 12 16 17 21 to 24 26 27 31 32 33 36 37 42 43 49 to 52 55 56 57 59 60 64 67 69 75 77 78 80 to 83 85 to 90 92 to 96 98 99.

43000 06 07 08 11 13 to 16 18 to 20 22 25 to 29 31 33 34 36 39 41 44 46 to 50 71 73 78 to 89 96 97 103 05 06 08 09 12 13 14 16 to 20 22 25 to 28 30 31 33 to 46 48 to 51 54 55 57 to 59 61 to 74 78 to 59 91 92 99 202 to 04 07 08 12 15 20 22 26 27 31 32 33 36 37 39 40 45 46 52 70 to 74 76 78 80 92 97 98 302 to 06 08 to 11 13 to 18 20 to 22 24 25 28 29 33 37 38 75 78 79 83 89 90 92 93 97 99 401 03 to 06 08 10 22 23 27 30 32 34 36 38 44 49 50 51 56 59 60 64 65 69 70 502 07 36 42 43 46 51 52 84 86 600.

Khammam district

FIRST DIVISION: 29229 418 21 521 29 30 675 983 85 99.

30001 08 36 60 396 825 31056 383 663 94 716 87 805 12 34 36 37 914A 32092 133 36 37 42 46 51 53 54 70 78 212 17 21 22 559 75 93 94 96 602 4 3 10 17 62 63 67 32689.

PASS DIVISION: 29204 06 09 15 to 24 27 28 30 to 33 36 38 to 44 48 49 50 56 60 61 63 67 71 72 73 77 79 81 82 84 85 86 88 to 92 94 97 98 300 01 02 03 05 07 09 13 20 22 23 28 31 32 35 39 to 46 48 to 49 51 52 53 56 57 58 60 61 68 70 71 73 74 79 85 86 89 90 91 93 95 98 99 400 02 to 17 19 20 22 to 45 48 to 51 53 54 55 58 59 61 63 66 69 to 75 80 to 88 93 98 99 500 01 02 03 06 08 10 15 16 19 20 22 to 27 31 33 35 to 40 42 43 44 46 47 49 51 52 54 55 60 62 68 to 74 77 80 85 89 to 93 96 99 600 01 02 03 12 25 26 30 to 33 35 39 to 45 47 48 52 53 54 57 58 63 64 68 69 71 76 to 89 95 96 703 04 10 18 19 46 60 61 65 67 68 70 to 74 82 to 85 87 to 90 92 93 94 96 97 99 800 02 03 04 to 21 23 24 to 44 46 to 53 59 62 63 65 67 70 to 74 82 83 86 88 89 90 to 99 904 05 07 08 09 16 20 34 to 32 33 35 37 40 to 46 49 50 54 to 62 64 to 67 70 71 73 to 78 81 82 86 87 88 89 92 93 to 96 98.

30000 04 to 07 09 12 13 15 17 18 19 21 to 26 28 29 32 to 35 37 to 44 46 47 49 51 53 to 59 61 64 65 67 68 70 71 72 78 80 88 89 90 94 96 97 99 103 05 08 09 12 14 19 23 24 26 30129 31 to 37 39 42 43 44 46 47 48 54 55 61 63 to 73 78 79 81 86 to 90 92 to 99 202 03 04 05 09 to 12 14 to 17 19 21 to 28 30 31 33 35 37 38 40 43 44 49 50 52 54 56 57 58 60 to 63 65 to 73 76 to 79 81 82 84 86 89 91 to 97 99 302 03 04 05 07 to 14 16 17 20 37 39 44 to 50 53 to 58 61 62 63 66 67 77 83 84 94 95 400 12 13 19 20 24 38 to 45 47 58 60 61 62 78 to 81 84 96 to 99 500 01 13 18 to 23 25 27 37 40 49 50 55 56 57 60 to 71 84 94 96 600 03 06 07 to 10 23 35 45

46 53 54 to 57 66 to 77 79 84 86 88 89 95 98 99 700 01 02 05 07 12 13 15 19 20 21 23 28 31 32 34 37 39 44 51 53 55 56 57 58 60 61 64 to 68 71 72 73 75 to 79 89 90 98 99 800 08 19 24 27 29 30 35 40 57 58 60 64 70 72 78 79 81 to 88 90 91 92 99 911 13 15 18 20 22 28 29 30 35 36 37 39 41 46 47 48 50 54 56 to 59 63 65 67 71 75 76 78 79 81 to 84 86 87 88 91 97 99.

31004 05 to 12 14 15 34 to 39 43 44 53 54 55 57 58 59 61 62 67 95 96 98 101 08 15 17 20 24 25 32 35 38 45 51 to 54 58 65 75 79 to 82 85 to 99 200 01 to 06 08 09 10 12 14 to 22 29 30 31 34 37 to 42 44 49 to 54 60 62 64 65 66 67 69 79 80 81 83 90 to 94 97 301 02 04 06 08 15 17 18 23 31 33 to 36 38 39 41 47 74 to 82 84 to 94 97 98 99 400 to 04 10 to 13 15 to 20 22 25 to 28 30 to 33 35 to 38 40 to 68 70 71 72 73 75 to 97 99 500 02 03 05 06 07 09 10 10A 11 to 22 26 to 52 54 to 63 65 to 76 77 78 80 83 84 85 87 88 89 91 to 99 600 to 07 09 to 13 15 to 42 44 46 48 to 51 53 to 62 64 to 84 86 to 92 95 to 99 700 to 03 06 07 09 to 14 17 to 29 31 32 33 35 37 to 40 42 43 45 to 50 53 to 57 59 60 61 63 65 67 68 to 73 75 76 78 79 80 82 to 86 88 89 90 92 93 95 96 97 98 99 801 to 04 06 to 10 13 to 16 18 26 39 to 42 44 45 47 48 49 50 51 55 56 59 60 62 73 77 78 to 82 85 90 to 99 900 01 03 to 08 11 15 to 18 20 30 34 36 37 39 40 42 to 47 49 50 51 56 57 59 60 61 63 65 66 68 70 78 83 85 86 87 88 90 91 93 94 96.

32004 05 09 18 20 to 23 25 26 28 29 32 to 48 51 53 56 57 59 61 64 65 66 69 72 78 79 91 94 98 106 to 11 13 to 16 18 19 20 28 30 31 32 34 35 38 to 41 43 44 47 48 49 50 55 56 57 58 to 62 64 65 67 68 72 82 84 86 87 88 90 93 to 96 99 205 06 13 to 16 18 19 20 24 to 32 34 35 40 41 42 44 50 51 52 54 56 59 60 62 63 66 68 69 71 to 76 78 to 82 90 95 96 302 to 17 20 24 27 28 30 31 39 44 46 47 48 50 to 54 59 60 67 68 69 78 79 80 83 85 86 87 89 96 97 402 08 09 23 25 26 31 32 34 36 37 38 47 48 50 53 to 62 64 to 68 71 72 76 77 78 80 82 to 92 94 97 98 99 501 02 05 06 07 11 16 17 19 21 27 to 31 33 34 35 37 39 40 42 43 46 50 54 57 58 60 to 74 76 to 88 90 91 92 95 97 98 600 01 03 05 06 09 12 13 14 15 16 18 to 21 23 to 28 31 to 40 42 10 47 49 50 54 55 57 to 60 64 66 68 to 72 75 76 77 79 83 84 85 92 700 01 02 08 10 14 19 20 22 24 25 27 28 29 31 33 34 55 36 38 848 66 67 72 73 76 77 80 83 900 to 03 06 07 08 16 26 31 34 35 37 38 39 41 42 43 45 50 53 54 56 68 70 to 78 80 to 84 91 94.

33005 09 17 21 26 27 38 40 47 51.

PRIVATE CANDIDATES

FIRST DIVISION: 44142 only.

PASS DIVISION: 43614 15 16 18 20 22 26 27 28 34 36 38 39 54 55 58 to 62 65 to 68 70 71 73 75 77 to 80 84 88 713 14 24 29 30 31 33 34 35 37 44 46 47 48 50 54 55 56 61 62 64 67 68 69 73 to 78 80 81 82 84 to 87 90 to 93 833 34 40 46 49 54 55 58 61 62 65 to 70 73 74 75 78 81 to 85 87 88 89 91 93 95 99 903 5 6 7 10 35 63 64 99.

44055 to 61 63 64 65 67 69 to 72 74 75 76 79 80 82 83 87 92 94 97 to 99 100 to 105 08 to 16 18 to 22 24 26 to 30 33 to 41 43 to 46 48 49 50 52 to 55 61 62 64 65 66 68 69 70 72 75 76 77 80 81 83 85 87 88 212 15 16 17 19 20 21 23 26 to 29 32 to 35 37 to 40 42 50 52 54 55 58 60 63.

Hyderabad district

FIRST DIVISION: 33635

34041 320 22 23 27 400 08 16 48 51 53 89 91 964

35651 52 55 57 58 68 75 80 81 91 94 98 709 61 62 63 94 832 39 41 42 47 49 36148 49 57 58 59 60 63 64 66 70 71 73 74 75 76 79 200 402 04 06 07 08 10 11 14 17 18 19 565 75 76 79.

PASS DIVISION: 33301 02 03 05 06 07 09 10 11 14 to 20 23 25 28 30 32 34 36 37 40 to 44 46 49 to 52 55 61 72 76 95 402 527 41 45 56 606 07 08 09 10 12 13 15 16 17 20 24 to 28 30 to 34 36 37 38 40 42 to 47 49 50 52 53 55 56 59 61 69 72 73 75 to 83 85 to 93 98 99 700 07 10 15 16 18 20 25 26 27 37 57 58 60 68 69 73 74 75 76 78 81 84 93 96 98 800 01 03 04 10 13 18 19 20 27 32 36 47 54 58 to 61 65 66 67 69 to 75 78 79 80 85 88 89 90 94 95 96 98 99 900 03 06 07 09 10 12 15 28A 30 31 32 35 40 41 42 45 46 50 51 53 to 57 59 62 69 70 71 73 74 75 80 81 85 89 94 96 97 98

34000 08 10 16 18 20 25 to 33 35 to 39 44 46 47 63 64 66 67 75 76 86 90 to 93 95 97 98 102 06 08 11 23 25 32 37 43 47 48 51 to 57 60 62 65 66 67 73 to 76 85 88 to 90 97 98 200 01 to 04 06 to 09 12 14 15 17 19 to 24 26to33 36 38 40 to 49 51 52 54 to 57 63 64 67 68 70 to 75 77 80 81 83 84 85 88 to 95 97 98 300 to 03 06 08 09 11 12 13 15 16 21 25 26 28 to 43 45 46 47 49 to 57 60 to 64 67 to 82 84 to 94 96 97 99 402 03 05 06 07 09 to 15 17 to 22 24 to 44 46 49 50 52 54 to 61 63 to 68 71 to 75 78 to 88 90 92 94 to 97 99 500 01 03 06 07 09 to 12 14 to 17 19 20 21 23 to 43 45 to 50 52 to 64 66 68 69 70 72 84 87 90 99 600 57 61 65 66 68 76 78 79 82 83 87 88 89 94 to 99 702 06 07 09 10 to 13 18 to21 23 24 27 33 37 43 47 48 54 801 58 928 to 33 36 37 39 40 45 49 58 65 80 83 84 85 86 89 93 96.

35011 14 15 16 17 20 22 45 50 to 57 83 84 91 99 103 5 6 17 42 46 51 54 55 56 58 59 62 to 68 70 71 72 75 77 78 202 3 10 24 27 34 40 41 44 45 53 56 57 58 62 64 to 67 69 to 73 76 88 89 309 10 16 to 20 22 to 24 26 28 32 40 to 44 47 49 50 55 56 68 72 73 to 76 80 to 84 88 89 90 95 96 97 405 6 7 9 19 11 13 16 to 31 33 35 to 41 43 45 to 50 52 54 55 56 59 61 to 65 68 69 71 72 74 76 to 90 92 93 95 to 99 500 03 04 05 06 08 09 11 12 14 to 25 28 to 32 34 35 37 41 42 43 46 47 to 51 54 to 59 61 62 67 73 74 76 77 80 81 83 85 to 89 96 99 600 01 05 06 07 12 to 16 20 22 24 to 33 35 36 37 39 to 50 53 54 56 59 to 67 69 to 74 76 to 79 82 to 90 92 93 95 96 97 99 700 to 8 10 to 28 30 32 to 41 43 to 60 64 to 67 69 to 73 78 to 82 84 to 91 93 95 96 97 98 800 to 03 05 07 08 09 10 to 18 20 to 31 33 34 35 37 38 40 43 44 46 48 50 to 60 62 to 69 71 72 73 76 77 79 to 83 87 to 90 92 94 95 96 98 99 900 to 07 11 to 17 19 to 28 30 31 32 36 to 41 43 45 to 61 63 to 67 69 70 74 76 77 78 80 81 82 to 85 87 90 92 94 95 96 97 98 99.

36000 01 02 04 05 06 65 68 89 90 129 44 45 50 52 to 56 61 65 68 69 72 77 78 80 to 83 88 to 99 201 to 06 10 16 17 22 25 26 29 to 34 36 37 38 44 45 47 58 to 61 77 to 83 86 to 88 90 91 93 94 96 to 99 300 02 03 06 08 10 12 13 14 17 23 25 28 30 37 43 45 to 49 51 55 56 71 72 77 80 to 93 95 97 98 99 400 01 05 09 13 15 21 to 26 33 36 37 38 40 to 46 48 49 51 52 53 55 57 60 to 65 71 75 76 79 80 83 87 to 90 92 93 95 to 99 500 01 08 10 12 13 14 16 17 18 20 21 23 26 28 29 30 32 33 to 36 38 to 42 44 45 46 48 to 51 53 56 to 64.

66 68 to 74 77 78 80 to 84 86 89 90 91 93 94 95 98 99 601 05 07 12 13 16 18 23 24 30 31 32 34 35 to 38 40 41 50 54 to 60 62 65 66 68 to 72 74 75 85 96 99 701 02 11 15 22 25 26 28 30 31 33 36.

PRIVATE CANDIDATES

FIRST DIVISION: Nil

PASS DIVISION: 44303 04 07 09 24 25 47 53 67 72 to 75 77 78 80 83 87 to 92 98 99 406 11 12 to 15 17 to 20 26 28 38 48 66 523 25 29 35 36 43 46 47 49 79 80.

Warangal district

FIRST DIVISION: 37056 60 61 67 90 91 92 426 27 28 37 38 40 to 50 550 57 59 60 61 65 75 804 43 901 92

38002 25 26 36 283 306 14 77 458 59 60 542 45 46 47 48 49 760 73 74 77 78 79 85 89 99 832 33 952.

39045 46 47 48 50 51 52 54 56 57 58 59 60 63 67 85 88 144 211 386 87 89 405 08 25 73 92 505 33 606 34 35 67 72 848 965 69 87 88 90 91 92 93 94 95 99.

40000 46 54.

41610 15 82 763.

42058 194 300 301.

PASS DIVISION: 36901 04 05 06 13 to 16 18 22 26 28 29 31 32 35 35 39 40 42 43 44 46 47 48 51 52 54 56 60 62 67 73 79 84 89 94 95 96 97 98.

37008 11 14 17 19 20 23 24 26 51 52 57 58 59 62 63 65 66 68 to 72 74 to 85 88 89 93 to 99 100 03 04 05 07 08 09 to 28 30 31 34 to 37 39 41 to 45 48 49 to 56 59 60 62 to 68 70 71 79 to 82 84 to 87 92 93 94 96 to 99 200 02 03 04 05 10 12 13 18 50 61 69 71 77 84 87 89 90 92 95 99 302 03 04 05 16 17 18 19 23 24 25 27 31 to 34 37 57 to 60 62 68 70 71 75 77 to 81 407 08 09 10 12 15 16 17 20 21 to 24 25 29 to 36 39 53 to 56 58 59 61 to 68 70 74 80 85 86 91 to 95 508 09 12 to 19 24 to 27 29 30 31 34 36 37 38 42 44 46 47 48 51 to 56 58 62 63 64 66 67 69 to 72 74 76 77 to 94 96 99 600 01 02 04 05 08 09 11 14 to 17 19 to 27 29 to 33 35 to 38 40 41 42 50 51 52 54 55 56 61 62 65 66 67 77 78 84 to 87 89 to 92 96 98 to 707 09 10 12 to 21 23 24 25 27 29 33 35 36 38 39 44 to 47 50 52 53 55 56 57 59 61 62 63 65 to 69 74 75 77 79 81 83 84 85 87 to 90 93 94 98 800 01 02 to 09 11 to 14 16 17 21 to 24 26 27 29 31 32 35 37 38 42 to 48 51 to 56 58 72 75 78 85 86 87 90 91 900 01 02 05 06 07 17 20 to 23 26 27 29 to 32 36 to 41 43 56 65 66 69 70 77 85 88 89 93 95 to 98.

38000 01 03 05 11 15 16 17 20 to 24 27 29 30 31 37 39 54 64 to 68 70 75 76 77 80 104 05 07 12 13 31 56 58 to 63 82 86 90 to 209 29 39 40 42 43 50 59 80 81 82 85 86 87 89 to 93 97 99 300 02 04 05 06 to 13 15 to 32 35 37 to 45 48 to 60 62 to 67 69 to 74 76 79 80 83 85 to 92 94 96 to 99 400 01 to 04 07 08 09 11 12 to 15 18 to 26 29 to 54 57 61 to 66 68 to 76 78 to 86 88 to 96 500 01 02 06 to 09 12 14 to 32 34 35 36 38 39 40 41 43 44 56 63 64 66 69 71 72 77 84 85 86 89 90 92 to 97 99 600 03 05 08 10 to 24 26 27 30 31 33 35 36 39 41 42 45 46 48 49 62 66 69 72 74 92 717 19 20 to 27 29 31 32 33 35 to 38 40 42 43 45 46 50 54 56 57 58 60 to 63 67 68 70 71 72 75 80 to 84 87 88 93 94 96 98 801 02 04 to 07 08 to 12 14 16 17 18 20 22 24 to 31 34 to 37 41 to 48 50 52 53 54 56 57 58 62 to 67 70 73 74 75 77 79 81 82 83 86 89 92 94 95 96 98 99 900 01 03 to 06 09 to 14 16 to 31 23 to 29 31 32 35 to 50 53 54 55 57 60 61 63 65 to 70 76 79 81 to 93 95 96 97 98.

39002 03 05 06 07 09 to 13 15 19 21 22 23 25 29 37 38 39 41 42 43 49 55 61 68 to 71 73 75 76 78 80 81 to 84 86 87 89 90 91 93 94 95 98 100 01 03 04 08 10 13 to 18 21 22 23 25 26 29 30 33 35 33 39 41 42 43 45 46 47 54 56 58 to 61 66 68 75 77 78 to 85 88 91 92 95 96 98 99 200 01 to 10 12 13 17 18 24 27 29 to 33 36 to 56 59 61 62 65 to 71 73 74 78 80 83 85 86 87 90 to 99 300 01 05 06 09 10 14 15 17 19 24 25 27 34 37 38 48 52 53 59 61 66 67 to 73 75 76 81 to 85 88 90 to 98 401 02 04 06 07 09 11 12 14 to 20 22 23 24 26 to 45 49 52 55 57 to 64 66 67 68 70 72 74 75 to 80 82 to 87 91 94 97 99 501 02 to 05 09 to 12 14 16 18 19 24 to 32 34 35 37 39 to 60 63 64 65 68 to 72 75 77 79 to 90 92 95 97 to 601 03 07 08 10 to 15 17 to 22 27 to 30 33 36 to 39 43 44 45 47 to 50 53 54 55 57 58 59 61 63 to 66 68 70 71 73 to 85 87 to 91 93 to 96 98 99 701 02 05 06 07 to 10 14 18 19 20 23 24 26 28 29 30 35 36 37 39 41 to 45 47 53 54 56 59 60 62 63 67 69 70 71 72 74 to 78 81 83 84 85 87 88 89 93 95 96 800 03 04 05 06 12 to 17 19 21 24 27 to 31 34 to 37 39 41 42 43 45 52 53 57 58 63 65 66 74 78 903 06 30 39 42 to 53 55 56 57 59 to 64 36 67 68 70 71 73 to 86 89 96 97 98.

4000 to 13 15 to 33 37 to 45 47 to 52 55 to 71 73 to 78 80 81 83 to 86 89 90 91 93 94 96 100 09 14 16 17 27 29 61 65 70 76 82 83 84 86 87 90 92 207 11 12 13 14 17 18 19 24 26 to 29 31 33 34 36 37 39 44 to 47 50 52 56 57 58 63 68 to 75 77 80 to 84 86 to 92 94 96 to 99 300 02 07 08 10 to 25 27 29 30 33 34 35 41 to 53 55 57 58 63 to 67 70 71 73 74 76 to 79 87 92 96 to 99 401 02 03 05 08 09 12 15 16 18 20 24 to 27 29 to 32 34 35 39 44 46 51 58 59 61 to 65 67 68 69 72 73 81 82 85 86 513 20 21 42 47 49 50 52 54 55 69 72 76 78 79 96 600 04 06 11 13 21 22 39 41 52 54 57 58 62 65 69 71 711 12 14 to 17 19 20 22 42 43 56 65 82 83 84 87 88 89 93 803 05 26 27 28 to 31 37 57 58 60 61 64 66 to 71 73 75 to 80 82 86 to 90 96 902 07 08 to 12 16 to 19 22 23 24 27 30 37 41 43 52 54 56 68 69 73 to 77 79 to 82 92

41006 13 14 15 42 to 47 50 51 52 55 58 61 62 79 83 90 101 10 13 15 49 61 77 95 97 200 02 12 14 27 42 44 46 52 56 80 88 89 97 315 31 36 37 57 64 70 74 78 79 404 06 12 13 15 18 19 25 36 37 41 52 54 55 57 58 67 72 73 79 86 87 520 21 24 26 27 31 35 36 37 41 44 45 48 53 54 72 73 83 84 91 to 94 96 to 99 600 to 03 05 07 to 09 11 to 14 16 20 to 25 27 to 31 33 34 37 38 39 43 45 50 51 52 54 to 57 59 61 to 64 67 68 70 71 73 74 76 77 78 80 81 83 to 87 89 91 to 95 97 98 700 to 29 31 to 36 38 to 42 44 45 48 50 51 53 56 to 62 64 to 72 75 to 87 92 to 95 98 99 800 to 02 04 to 08 12 27 to 36 40 41 42 45 to 49 65 to 71 73 74 77 to 81 83 to 89 97 909 11 12 13 17 to 20 22 23 25 27 29 to 33 35 to 41 44 45 46 51 52 54 to 60 62 63 64 66 67 to 71 74 75 78 to 81 83 84 85 87 88 90 91 92 94 95 97 98.

42008 09 13 to 16 18 19 23 24 25 27 to 31 34 to 37 43 45 to 48 50 52 55 57 59 to 62 63 to 89 92 93 94 95 96 97 98 100 01 to 07 09 11 to 13 20 22 to 25 29 30 32 35 37 39 43 47 49 51 62 80 83 84 85 87 88 90 to 93 95 to 302 04 06 07 08 10 to 17 20 21 22 24 to 51 53 55 57 58 59 65 68 69 72 73 80 97 24 98 302 03 04 05 08 07 08 09 12 13 15 18 to 26 29 30 32 32 36 38 42 50 55 56 57 58 to 62 66 67 80 70 72 73 74 77 to 80 82 84 93 95 97 99 400 to 06 08 09 14 18 19 21 22 24 25 26 27 28 33 34 37 39 40 41 42 45 47 48 57 75 76 77 78 79 [illegible]

మిగతా 5 వ పేజీలో

ఆంధ్రా బ్యాంక్

నేడు ఈ 6 బ్రాంచీల
ప్రారంభంతోను
మీకు సేవ చెయ్యడానికి
ఆంధ్ర బ్యాంకుకు
300 బ్రాంచీలున్నాయి

1. ద్రాక్షారామ [తూర్పుగోదావరి జిల్లా]
2. గన్నవరం [కృష్ణా జిల్లా]
3. అదిలాబాద్ [అదిలాబాద్ జిల్లా]
4. పైలర్ [చిత్తూరు జిల్లా]
5. రాజంపేట [కడప జిల్లా]
6. సనత్‌నగర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ (హైదరాబాద్ సిటి)

మా 300వ బ్రాంచి అయిన సనత్ నగర్ బ్రాంచికి శ్రీ ఎస్. భగవాన్‌దాస్ ఐ.ఏ.ఎస్. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రారంభోత్సవం చేస్తారు.

యం. వి. సుబ్బారావు, జనరల్ మేనేజరు — కె. గోపాలరావు, ఛైర్మన్

తూర్పుగోదావరిజిల్లాలో చేనేత పరిశ్రమ దుస్థితి

2 లక్షలమంది పారిశ్రామికులకు మగ్గాల నూలు అందని కారణంగా

రాజోలు, జూన్ 21 : తూర్పు గోదావరి జిల్లాలో రెండు లక్షలమంది పారిశ్రామిక కుటుంబాలకు జీవనాధారమై వున్న నలభై వేల చేనేత మగ్గములు నూలు అందని కారణంగా జూలుపట్టే దుస్థితి యేర్పడి వున్నది.

నూలు కంట్రోలు ఉత్తరువు మార్చి 13 వ తేదీన వెలువడిన నాటినుండి చేనేత పరిశ్రమకు తీవ్ర ప్రతిష్టంభన ఏర్పడింది. ప్రభుత్వ వైఖరిని విపులపరుస్తూ ఏప్రిల్ 19 వ తారీఖున జారీచేయబడిన ఉత్తర్వు అమలు పరచుటలో ప్రభుత్వ యంత్రాంగ చర్య తాబేటి నడకగా తయారైందని పరిశ్రమకు చెందిన పలువురు అంటున్నారు.

ఇప్పటికింకా మగ్గముల తనిఖీ జాబితా నిర్ణయం కాలేదు. మార్చి తాత్కాలిక కోటా పెర్మిట్లు పంచబడుతూనే వున్నవి. అందజేయబడ్డ పెర్మిట్ల నూలులో పదిశాతమైనా యింతవరకూ ముట్టలేదు. మొత్తం చేనేత మగ్గములలో సహకారసంఘసభ్యులు, స్వశక్తితో నేసికొంటున్న వారు 25 శాతమే వుండగా 45 శాతం మగ్గములు మాస్టర్లు వీవర్ల అదీనంలో వున్నవి. మార్కెట్‌లో కూడా నూలు యేదరకూ లభించక పోవుండడంవలన మాస్టర్లు వీవర్లుకూడా దిగ్భ్రాంతి చెందుతున్నారు.

నూలు పెర్మిట్లు వ్యక్తిగతంగా పారిశ్రామికులకే పంపకం చేయబడుతున్నా, ఆచరణలో మాత్రం నిష్ప్రయోజన మవుతున్నది. మద్రాసు, మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాలలో మనతో సమంగా కంట్రోలు విధానం వున్నప్పటికీ, తమ అవసరాలను తీర్చుకొంటూ బహిరంగ మార్కెట్‌లో నూలు విక్రయిస్తున్న స్థితి ఆశ్చర్యంగా వున్నదని కూడా చేనేత పారిశ్రామిక ప్రతినిధులు ప్రకటిస్తున్నారు.

రాజోలు తాలూకాలో చేనేత పారిశ్రామికులు గత నాలుగు నెలలుగా వృత్తి లేక పస్తులతో దుర్భర జీవయాత్ర గడుపుతున్నారు. ఈస్థితే మరికొన్నాళ్లు కొనసాగినట్లయితే ఆకలి చావులు తటస్థించగల సూచనలు కనిపిస్తున్నవని జిల్లా నూలు పంపక సలహా సంఘ అనధికార సభ్యుడు శ్రీ చింతా సూర్యనాగ మల్లేశ్వరరావు కేంద్ర వాణిజ్య — పరిశ్రమల మంత్రికి తెలియపరచినట్లు తెలుస్తున్నది.

రాజోలు తాలూకాకు చెందిన ప్రధాన చేనేత కేంద్రములు మోరి, జగ్గన్నపేట గ్రామాలకు ఆనుకొని వున్న గ్రామాలలో రమారమి 6000 మగ్గములు వున్నవి. సుమారు 25000 మంది ఆ వృత్తిపై బ్రతుకుతున్నవారున్నారు. రాజోలు పి. గన్నవరం సమితులలో ప్రతి గ్రామానికి యెన్నో కొన్ని మగ్గములున్నవి. కోనసీమ అంతటా 15000 మగ్గములు, 75000 మందికి పైబడి వాటిపై జీవిత యాత్ర చేస్తున్నవారున్నారు.

చేతినిండా పనివున్నప్పుడే కడుపునిండా తిండి దొరకేదికాదు. నూలు లేదు — పని లేదు. యీ దైన్యస్థితిలో అధిక ధరల సంకట స్థితిని యెదుర్కొనలేకపోగా కొనుగోలు శక్తి ఉడిగిన చేనేత పారిశ్రామికుల దుస్థితి అంధకార బంధురమై వున్నదని సత్వర చర్య గైకొని పారిశ్రామికుల ప్రాణాలను కాపాడమని ప్రభుత్వమును పలువురు ప్రముఖులు కోరుతున్నారు.

రాజోలు తాలూకా అంతటా చిల్లరకొరత తీవ్రంగా యేర్పడి వున్నది. ఎవట చూదామన్నా ఏ నోట విన్నా చిల్లర.... చిల్లర అనే మాటలే వినిపిస్తున్నవి. బ్యాంకులు కూడా వర్తకులకు, హోటల్ యజమానులకు చిల్లర అందించలేకపోతున్నవని తెలియవచ్చింది. ఎక్కడైనా రూపాయికి 5 పైసలు సారకం తీసికొని చిల్లర యిస్తున్నారని అంటున్నారు. ఆ చిల్లరైనా ఐదు పైసలు తీసికొనుటవరకే అర్ధరూపాయినాణెం ఒకటి, పావలా మరొకటి. యిరవై పైసలు యింకొకటి యిస్తున్నారే గాని 10, 5, 3, 2 పైసల నాణెములు కనుమరుగై పోయినవని కూడా వినవస్తుంది.

నీతికి, అవినీతికి మధ్య సంఘర్షణ

కోటా, జూన్ 21: జనసంఘ్ అధ్యక్షుడు శ్రీ లాల్‌కృష్ణ అద్వాని నిన్న ఇక్కడ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ప్రస్తుత జరుగుతున్న సంఘర్షణ కాపిటలిజమ్, కమ్యూనిజమ్‌ల మధ్య గాక నీతికి, అవినీతికి మధ్య జరుగుతున్నదని చెప్పారు.

ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. పశ్చిమ రాజస్థాన్ లోని కొన్నివందల గ్రామాలలో నీటి కొరత తీవ్రంగా ఉన్నదని శ్రీ అద్వాని తెలియజేశారు.

జనరేటర్లు



1 కె.వి.ఎ. నుండి 18 కె.వి.ఎ. వరకు డీజలు/పెట్రోలుతో నడుపబడునవి రెడీ స్టాకుగా వెంటనే దొరకును.

హిందూస్థాన్ మెషీను క్రాఫ్టు, 286, లింగిచెట్టి వీధి, మద్రాసు—1.

ఉచితము!

ఆరు ఆకర్షణీయమైన ఎ.జి.ఐ. క్రిస్టల్ బీర్ గ్లాసులు



ప్రతి 'బెలిరాడ్' ట్రాన్సిస్టర్ లేక రేడియోతోనూ జూన్, జూలై, మరియు అగస్టు నెలలలో కొనిన ఇవ్వబడును. ... త్వరపడండి - మీ ఉచిత బహుమతిని నియమిత కాలము ముగియుటలో పొందండి!

అసోసియేటెడ్ మార్కెటింగ్ ఏజెన్సీస్
మదరాసు, బొంబాయి, కొచ్చిన్, బెంగళూరు మరియు హైదరాబాదు.

నల్లులా?

శక్తివంతమైన క్రొత్త టిక్-20

నల్లులను కొల్లలు కొల్లలుగా చంపుతుంది
వాటిని త్వరగా చంపుతుంది

కావలెను

డిస్ట్రిబ్యూటర్లు/స్టాకిస్టులు

మెసర్స్ కెమిక్స్ కార్పొరేషన్ అహమ్మదాబాద్ వారు ఉత్పత్తి చేసిన 'సిక్స్' సింథటిక్ వాషింగ్ పౌడరుకు 'గిఫ్ట్' డిటర్జెంట్ వాషింగ్‌కేక్ ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాతినిధ్యం లేని ప్రాంతాలలో డిస్ట్రిబ్యూటర్లు, టవును వారిగా స్టాకిస్టులు కావలెను. దరఖాస్తు చెయ్యండి:

బాలాజీ ఎంటర్‌ప్రైసెస్
మొత్తం ఆంధ్రప్రదేశ్‌కు సోల్‌డిస్ట్రిబ్యూటర్లు
చౌలా బిల్డింగ్స్, 15—8—129/1/7, బేగంబజార్, హైదరాబాద్-12.

ప్రతిసారి 50 పైసలు ఆదా చేసుకోండి

చూడండి, ఈ రీతిగా 50 పైసలు ఆదా చేసుకోండి! క్రొత్త ఆరోగ్యానుకూల రిఫిల్ ప్యాక్‌లో ఫారెక్స్ కొనండి మరియు అందలి ఫారెక్స్‌ను సంచి సహా పరిశుభ్రమైన ఫారెక్స్ డబ్బాలో గాని లేక పరిశుభ్రమైన ఏ ఇతర డబ్బాలోనైనా నింపండి.

గ్లాక్సో వారి ఫారెక్స్
సంపూర్ణ పెరుగుదల కోసం బిడ్డయొక్క మొట్టమొదటి గట్టి ఆహారం

CMGF-31-303 TEL

వైద్యనిపుణులరాక!

చర్మవ్యాధులు, ఆస్మా, నరముల బలహీనత నిపుణులు

మా ప్రధాన సిద్ధ వైద్యులు



డాక్టర్ ఆర్.వి. రాజన్ R.M.P. (Ind.) S.M.P.

క్రింది కేంద్రాలకు ప్రతినెల వస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చ, మేహమచ్చలు, సుహామేహం, ఆస్మా, దగ్గు, రొమ్ము కాసం, నరముల బలహీనత, ధాతుబలహీనత, జీవిత సుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకోండి.

సంప్రదింపునకు ఫీజు రు3—సంప్రదించే వేళలు ఉ.8నుండి సా. 4 వరకు

22	తాడేపల్లిగూడెం— శాంతినివాస్ రైల్వేస్టేషన్ ఎదుట.
23	విజయవాడ— మోడరన్ కేఫ్ సావాలరంగం చౌక్.
24	గుంటూరు—ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్‌రోడ్
25	నరసరావుపేట— శ్రీనివాసాలాడ్జి, తాలూకాఆఫీసుదగ్గర.
26	ఒంగోలు—హోటల్ అభిలాష, మెయిన్‌రోడ్.
27	నెల్లూరు— శ్రీ కోమలలాడ్జి, జి.జి. స్ట్రీట్.
28	తిరుపతి— హోటల్ భీమాస్, రైల్వేస్టేషన్ దగ్గర
29	చిత్తూరు— ఎం.ఎస్.ఆర్. లాడ్జి, హైరోడ్.

KARTHIKEYA VAIDYASALAI,
PALANI P.O. (Tamil Nadu).

సంగ్రహ ప్రకటనలు

రేడియో ట్రయినింగ్

రేడియో ట్రాన్సిస్టరు మెకానిజంలో ఉత్తమ శిక్షణ. మానెంస్టర్లో శిక్షణ పొందిన వారికి గవర్నమెంట్ సర్టిఫికెట్లు ఇవ్వబడును. స్కాలర్‌షిప్పులు కూడా కలవు. గవర్నమెంట్ ఉద్యోగములకు మరియు బ్యాంకులద్వారా బుణములు పొంది స్వంతముగా వ్యాపారము చేయదలచుకొన్నవారికి మంచి అవకాశము. (ప్రాస్పెక్టస్‌కు స్వంత చిరునామా కల స్టాంపు వేసిన కవరు పంపవలెను.

జవహర్ ఎలెక్ట్రానిక్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్.
(Recognised and Aided by Govt. of A.P.)
నూన్‌బజారు ఎదురుగా, విజయవాడ.2.

పుస్తకములు

"అదునాతన కుటీరపరిశ్రమలు" తెలుగు పుస్తకము. అనేక లాభదాయకమైన 'కుటీర పరిశ్రమల' వివరములు వ్రాసినారు. దీనివలన చాలామంది ప్రతినెల వేలకు వేలు సంపాదించుచున్నారు. దీనియందు 224 పుటలు గలవు. వెల రు. 10. చేతివనులు 464 పుటలు వెల రు. 16. తపాలాఖర్చు 3.00 Cottage Industry (NP-27), P.B. No. 1262 Anguri Bagh Market, Delhi-6.

టెండరు నోటీసు

పరుచూరు గ్రామ పంచాయితీ

చీరాల తాలూకా పరుచూరు గ్రామ పంచాయితీకి ఈ క్రింద కనబరచినవి సప్లయి చెయుటకు సీలువేసిన టెండర్లు ఈ క్రింది వంతెకము చేయబడిన వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని ది 30.6.73 సాయంత్రము 4గంటల వరకు పంచాయితీ కార్యాలయములో తీసికొనబడును అదేరోజు సాయంత్రము గం. 4.30లకు హాజరయిన టెండరుదారుల సమక్షమున తెరువబడును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలిసికొనవచ్చును.

1. 1973–74వ సంవత్సరమునకు పంచాయితీకి కావలసిన స్టేషనరీ సామానులు సప్లయి చేయుట.
   చెల్లించవలసిన డిపాజిట్ రు 50—
2. లైటింగ్ ఆర్టికల్సు సప్లయి చేయుటకు
   చెల్లించవలసిన డిపాజిట్ రు 50—
3. పబ్లిక్ హెల్తు సామానులు సప్లయి చేయుట.
   చెల్లించవలసిన డిపాజిట్ రు 50—
4. మీనియల్ మరియు నాల్గవ తరగతి సిబ్బందికి యూనిఫారం యిచ్చుటకు. అవసరమగు బెన్నీ కంపెనీ ఖాకిగుడ్డ, తలపాగాలు, చీరెలు వగైరా సప్లయి చేయుట మరియు కుట్టుకూలి రేటు
   డిపాజిట్ రు 25—
5. మీనియల్ మరియు నాల్గవ తరగతి సిబ్బందికి పైజవారి కాలిజోళ్లు సప్లయి చేయుట.
   డిపాజిట్ రు. 5—

(సం) కంచనపల్లి సుబ్బారావు,
సర్పంచ్,
ది. 15.6.1973

కావలెను

మా ప్రచురణలు:ఆంధ్రప్రభ దినపత్రిక, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, సండేస్టాండర్డు, ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక, స్క్రీన్‌లను తమ స్వంత బాధ్యతపై పాణ్యం (కర్నూలు జిల్లా)లో విక్రయించడానికి ఏజంటుకావలెను.

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రప్రభ ప్రైవేట్ లిమిటెడ్,
గాంధీనగర్,
విజయవాడ—3

లీజుకు లాడ్జి

నెల్లూరులోని ఆత్మకూరు బస్ స్టాండు వద్ద జేమ్సు గార్డెన్ (15/144) లో రైల్వే స్టేషన్ వ్యాపార కేంద్రము తదితర అన్నింటికి కూడలిలో నూతనముగ నిర్మించిన లాడ్జి లీజుకు యివ్వబడును. వివరాలకు యిదే అడ్రసులో విచారించవలెను.

విజయవాడలో ఒక ప్రముఖ వ్యాపార సంస్థలో ఆఫీసు మేనేజరుగా పనిచేయుటకు అక్కౌంట్సు, సేల్స్, టైపురైటింగులలో కూడా అనుభవం కలిగి 30 సం.లకు పైబడిన వారి నుండి గాని లేక పూర్తి ఆరోగ్యవంతులై స్వామత కలిగిన రిటైర్డు ఉద్యోగుల నుంచి గాని దరఖాస్తులు కోరబడుచున్నవి. బాక్సు నంబరు 3186, కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—3.

ఆంధ్ర గరల్స్ కాలేజి ఖమ్మం

మొత్తం మీద 50%కు తక్కువ కాని మార్కులు తెచ్చుకున్న 1లేక 2వ క్లాసు పోస్టు గ్రాడ్యుయేట్లు ఇంగ్లీషులో లెక్చరర్ గాను బాటనీ, ఫిజిక్సులలో జూనియర్ లెక్చరర్లు గాను నియమించడానికి కావలెను. తెలుగులో కూడా బోధించగలిగి వుండవలెను. వివరాలతో దరఖాస్తులు దిగువ సంతకందారుకు ఈ ప్రచురణ తేదీ నుండి 8 రోజుల లోపుగా చేరవలెను స్త్రీలకు ప్రాధాన్యం

సెక్రటరీ అండ్ కరస్పాండెంట్
ఆంధ్ర గరల్స్‌కాలేజి: ఖమ్మం

వైద్యము

జయంతి చూర్ణము

పళ్ల చిగుళ్లనుండి రక్తము, చీము,కారడం, చిగుళ్లవాపు, నొప్పి, చిగుళ్లు తగ్గుచుండుటయు, నోటి దుర్వాసన, పుప్పిపళ్లు, పళ్లు కదలుట, తీపులు, పోట్లు, మొదలగు దంతవ్యాధులన్నింటికిని జయంతి చూర్ణమును వాడండి. తీవ్రమైన బాధ 10నిమిషములలో తగ్గునవకాగలదు. పై దంతవ్యాధు లన్నియు పూర్తిగానివారించుటకు 50గ్రాములపాకెట్ "జయంతిచూర్ణము"లో రోజుకు రెండుసార్లు పళ్లను,చిగుళ్లను సాధారణమైన పద్ధతిగానే తోమినచాలును.దంతవ్యాధు లన్నియు యే వయస్సులో నున్నవారికైనను నమ్మకముగా నివారింప గలవు. 5 గ్రా. పాకెట్టుధర 50 పై., 50 గ్రా. పాకెట్టు ధర రు. 4—00 మాత్రమే. అన్నిమందుల దుకాణములలో లభించును. పోస్టులో కూడ పంపగలము. వివరములకు : ఆయుర్వేద నిలయము, చర్చి బజారు, నకిరెకల్ పోస్టు, నల్లగొండ జిల్లా, (ఎ. పి.)

గాంధీవిగ్రహ ప్రతిష్ఠ

చిన్నాయుగూడెం, జూన్ 20: ఇక్కడకు మైలుదూరంలోనున్న గాంధీనగరం (యర్నగూడెం శివారు) గ్రామంలో శ్రీమతి ఆచంట శీతమ్మ విరాళంగా యిచ్చిన గాంధీవిగ్రహాన్ని గ్రామం మధ్యలో శ్రీ ఆచంట శీరామమూర్తి ప్రతిష్ఠించారు. గోపాలపురం సమితి బి.డి.ఒ శ్రీ వి. వి. సూర్యనారాయణరాజు చిన్నయ్యగూడెం సర్పంచ్ శ్రీ గడా వివేకానంద హాజరయ్యారు.

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

80 ఎకరాల భూమి, రేణిగుంటలో తిరుపతి— రేణిగుంట రోడ్డుమీద, రేణిగుంట రైలుస్టేషనుకు మైలుదూరంలో ఇండ్ల జాగాలకు గాను యిదివరకే తయారు చేయబడిన లేఅవుట్ కలిగియున్నది. బాక్సు నం. 3175 కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ. 3 కు వ్రాయండి.

ఎడ్యుకేషనల్

హోమియోపతి

హోమియోపతి వైద్య విధానమునై తెలుగులో సమగ్రవంతమైన పోస్టల్‌ట్యూషన్ యివ్వబడును. ప్రాస్పెక్టసుకొరకు వ్రాయండి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ,

27—1—24 ఏలూరు రోడ్డు,
గవర్నరుపేట, విజయవాడ—2.

వైద్యము

కడుపు నొప్పులు (ఆపరేషన్ లేకుండా) పురుషుల నరముల బలహీనత, సుఖవ్యాధులు, స్త్రీల వ్యాధులకు గ్యారంటీ చికిత్స.

రవీంద్ర వర్కింగ్‌హోం, (రిజిష్టర్డు) చీరాల, ఒంగోలు జిల్లా, ఫోన్: 259.

ఏజంట్లు కావలెను

మా ప్రచురణలు (ఆంధ్రప్రభ)దినపత్రిక 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' 'సండేస్టాండర్డ్' 'ఆంధ్రప్రభ' సచిత్ర వారపత్రిక, స్క్రీన్‌లను తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు చేములపూడి (వైజాగ్ జిల్లా) వద్ద ఏజంటు కావలెను.

సర్క్యులేషన్ మేనేజరు.
ఆంధ్రప్రభ ప్రైవేట్ లిమిటెడ్,
గాంధీనగర్,
విజయవాడ— 3

ది ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

రీజినల్ ఆఫీసు,
10—2—2 ఏ.సి.గార్డ్స్, హైదరాబాద్—4.

టెండర్లను ఆహ్వానించడానికి నోటీసు

ఈ క్రింద వివరించబడిన పనికి సిపిడబ్ల్యుయుడి/ఎంఇఎస్/రాష్ట్ర పిడబ్ల్యుయుడి/రైల్వేలకుచెందిన క్లాస్ 1 కేటగరీకి చెందిన అప్రూవుడు కాంట్రాక్టరులనుంచి సీలువేయబడిన టెండర్లు 17—7—1973 తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు స్వీకరించబడును.

వరుస నెం.	పనివివరము	పనిచేయు చోటు	ఎర్నెస్టుమనీ రు.	పూర్తిచేయు కాలపరిమితి
1.	20,000 టన్నుల కెపాసిటీ గల ఆహారధాన్యాల గోడవున్లు, అన్సిలియరీ కట్టడాల నిర్మాణం.	కైకలూరు	62,500—	12 నెలలు

టెండరు డాక్యుమెంట్లకు దరఖాస్తులు స్వీకరించడానికి తుదితేదీ 28—6—73

టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రు. 100 (నూరు రూపాయలుయేపరిస్థితిలోను వాపసు యివ్వబడదు)

28—6—1973 తేదీలోపుగా రీజినల్ ఆఫీసు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ 4 లో రొఖం చెల్లించి, లేదా సీనియర్ రీజినల్ మేనేజర్, ఎఫ్‌సిఐ, హైదరాబాద్—4 పేర డిమాండ్రాఫ్టు తీసుకొని, నగదురసీదుగాని, డ్రాఫ్టుగాని టెండరుఫారం కోసం పంపేదరఖాస్తుకు జతపరచవలెను. మనియార్డర్లు అంగీకరించబడవు.

28—6—1973 కు పిమ్మట అందిన దరఖాస్తులు పరిశీలించబడవు.

పూర్తి వివరాలుకల టెండరు డాక్యుమెంట్లు దరఖాస్తుదారులకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సివిల్) ఎఫ్‌సిఐ, హైదరాబాద్‌వారి ఆఫీసులో 5—7—1973 నుంచి 10—7—73 వరకు జారీచెయ్యబడును.

పైన పేర్కొనబడిన ఎర్నెస్టుమనీ సీనియర్ రీజినల్ మేనేజర్, ఎఫ్. సి. ఐ. హైదరాబాద్ పేర డిమాండు డ్రాఫ్టుగాగాని డిపాజిట్ ఎట్ కాల్ రిసీటుగ గాని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్యారంటీగల ఏ షెడ్యూల్డు బ్యాంకి నుంచైనాగానీ తీసుకున్నది ప్రతీ టెండరుకు జతపరచవలెను. ఎర్నెస్టుమనీ జతపరచబడని టెండర్లు తిరస్కరించబడగలవు.

దిగువ సంతకంచేసిన వారికి అవసరమైతే పైన సూచించబడిన ఎర్నెస్టుమనీని మించిన మొత్తాన్ని అడిషనల్ సెక్యూరిటీగా కోరే అధికారంకూడా వున్నది.

సీలువేయబడిన కవర్లలో టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సివిల్) ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, రీజినల్ ఆఫీసు, హైదరాబాద్‌కు 17—7—1973 తేదీ మధ్యాహ్నం 3—00 గంటలలోపుగా చేరవలెను. అవి అదేరోజున మధ్యాహ్నం 3—30 గంటలకు తెరువబడును.

టెండరును ఏకారణమును తెలుపకనే తిరస్కరించుటకు లేదాఅంగీకరించుటకు దిగువ సంతకంచేసిన వారికి అధికారంకలదు.

టెండరుషెడ్యూల్లు క్లాసు—1 కేటగిరికి చెందిన అప్రూవుడు కంట్రాక్టరులకు తమ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ చూపినప్పుడు మాత్రమే జారీచెయ్యబడును.

సీనియర్ రీజినలు మేనేజర్.

అనాదిగా నమ్మిన బంటు!

కెనరా స్ప్రింగ్ ఎంతకాలమైనా మనుతునే ఉంటుంది..

అందుకోసం మాకు కావలసిన మిశ్రమ ఉక్కును మేమే తయారుచేసుకొంటాము

విపరీతమైన దిట్టతనానికి, ఎక్కువ కాలం మనుగడకు, చక్కని సాగదలకు పెట్టింది పేరు కెనరా స్ప్రింగ్. ఇండియాలోకల్లాఎక్కువ-అమ్ముడు పోయే లీఫ్ స్ప్రింగ్ ఇదే! నిజానికి, దిగుమతి చేసిన ఉక్కుతో తయారయ్యే వాటికన్నా గొప్పది కెనరా స్ప్రింగ్.

కారణం? నిశితమై, నిలువుగా చేయబడిన మిశ్రమ ఉక్కును కావలసినంతగా వారే తయారుచేసుకుంటారు కెనరా వారు. ఇందువలన కెనరా స్ప్రింగ్‌లు ఎంతటి ఎగుడు దిగుళ్లకైనా తట్టుకుంటవి.

బరువు ఎంతైనా, రోడ్డు ఎలావున్నా, వాతావరణం ఎలావున్నా కూడా కెనరా స్ప్రింగ్‌లు సర్వదా మీకు "అనాది నమ్మినబంటు"గా ఉంటునే ఉంటవి.

ది కెనరా వర్క్‌షాప్స్ లిమిటెడ్

వాణిజ్యంద్వారా విదేశీ వనరుల సమీకరణకు ఇండియా యత్నం

టోరాంటోలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అభిభాషణ

టొరాంటో, జూన్ 21: ఆర్థిక రంగంలో ప్రభుత్వం కొన్ని విప్లవాత్మక చర్యలవల్ల భారతదేశం స్వయం సమృద్ధి సాధనలో ముందంజ వేసిందని, పారిశ్రామిక, సాంకేతిక రంగాలలో ప్రగతి సాధించిందనీ, యిక విదేశీ సహాయాలపై ఆధారపడకుండా ఉండే స్థితికి చేరుకోవడానికే కృషిచేస్తున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విన్నిక్కడ ఉద్ఘాటించారు.

భారతదేశ రాజ్యాంగవిధానం, ఆర్థిక,సామాజిక లక్ష్యాలు గురించి ప్రధాని కెనడా ప్రభుత్వానికి విశదీకరించారు.

దేశంలో లభ్యమవుతున్న వనరుల పరిధిలో స్వయం పోషకత్వాన్ని సాధించడంతో బాటు, సమాజంలో బలహీన వర్గాలవారికి న్యాయం చేకూర్చగల అయిదవ ప్రణాళికను మేం రూపొందించాం—అని ప్రధాని మన ప్రణాళిక స్వరూపాన్ని స్పష్టీకరించారు.

ఎంపైర్ క్లబ్, కెనడా అంతర్జాతీయ వ్యవహారాల సంస్థ తన గౌరవార్థం ఇచ్చిన విందులో ప్రధాని ప్రసంగించారు.

ఆమె భారతదేశం నేడు —రేపు అనే అంశం గురించి ప్రసంగిస్తూ మన ఆశయాకాంక్షలు గురించి వివరించారు.

భారతదేశం సైనిక శక్తిని సమకూర్చుకొని, అగ్రరాజ్యంగారూపొందాలనే ఆకాంక్ష లేదు. అణ్వాయుధాలు సమకూర్చుకొనే ఆశ అంతకు ముందే లేదు. అయితే మానవ విలువలను, సుహృద్భావాలను వదులుకోకుండా ఆధునాతన రాజ్యంగా రూపొంది, మానవాళి అభ్యున్నతికి కృషి చేయాలని భారతదేశం కాంక్షిస్తున్నది — అని ప్రధాని అభిభాషించారు.

విదేశీ సహాయం కోతకు యోచన

భారతదేశం విదేశీ సహాయాలను తగ్గించుకోవాలని ఆత్రుతతో ఉంది. అయితే యిందుకు మేం ఆర్థిక రంగాన్ని లాభసాటిగా రూపొందించవలసి ఉంది. అనంతరం విదేశీ వనరులను ఋణాల రూపంలో కాక, వ్యాపార సరళిలో స్వీకరించే కృషి చేస్తాం. అని శ్రీమతి గాంధి స్పష్టం చేశారు.

కెనడా యింతవరకు అందించిన ఋణ సహాయానికి ఆమె కృతజ్ఞత తెలిపారు.

అయితే ఉభయ దేశాల మధ్య యింతవరకు వాణిజ్యం చాలా స్వల్పంగా మాత్రమే జరిగింది, కాని యికముందు అలా కాకుండా వాణిజ్య, ఆర్థిక రంగాలలో పరస్పరసహకారాన్ని పెంపు చేసుకొనడానికి తగిన కృషి చేయవలసివుంది— అని శ్రీమతి గాంధి అన్నారు.

అభివృద్ధి చెందుతున్న దేశాలు ఋణసహాయాలవల్ల, వాణిజ్య ఒప్పందాల వల్ల ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించడానికి ప్రపంచ నాయకులు తమతమ వాణిజ్య, ఆర్థిక విధానాలను, ఆచరణలను పునరాలోచన చేసుకోవాలని, ఆమె విజ్ఞప్తి చేశారు.

బలహీనదేశాలను, అభివృద్ధి చెందని దేశాలను తమ ఆర్థిక బలంతో బందీలను చేసుకోవాలనే ప్రయత్నాలు ప్రపంచ భవిష్యత్తుకు ప్రమాద హేతువులని ప్రధాని పునరుద్ఘాటించారు.

భవిష్యత్తులో ప్రపంచ మానవాళి శాంతి భద్రతలతో మనుగడ సాగించడానికి తిరిగి మనం పూరించలేని సహజ వనరులను పరిమితంగా వినియోగించడం ఎంత ముఖ్యమో, జనాభా నియంత్రణ కూడా అంతే ప్రధానమని శ్రీమతి గాంధి అభిభాషించారు.

పారిశ్రామిక విప్లవం ద్వారా ప్రప్రథమంగా అభివృద్ధి చెందిన దేశాలు ప్రస్తుత వాతావరణాన్ని కలుషితం చేసి, కాని తరాలవారిని వంచించడం తగునా? అని ప్రధాని సూటిగా ప్రశ్నించారు.

తమిళనాడులో పూర్తి మద్యనిషేధం అవసరం

మద్రాసు, జూన్ 21 : తమిళనాడులో వచ్చే సెప్టెంబర్ నుండి కల్లు దుకాణాలను మూసివేయించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయంపట్ల రాష్ట్ర పాతకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. రామచంద్రన్ సంతృప్తి వెల్లడించారు. అయితే రాష్ట్రంలో పూర్తిగా మద్యనిషేధం కొరకే తమ పార్టీ ఉద్యమం నిర్వహించగలదని ఆయన పునరుద్ఘాటించారు.

మద్యనిషేధం అమలు జరుగుతున్న రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రాంట్లు మంజూరు చేయాలని శ్రీ రామచంద్రన్ సూచించారు. అవసరమైతే ఈ సమస్యను ఫైనాన్స్ కమిషన్‌కు నివేదించాలని ఆయన అన్నారు.

కాకినాడలో సాహిత్యలహరి సమావేశం

కాకినాడ, జూన్ 20: స్థానిక అన్నవరం సత్యవతిదేవి కళాశాల ఆంగ్లశాఖాధిపతి శ్రీ ఎ. వి. వి. నరసింహమూర్తి సాహిత్యలహరి ఆధ్వర్యానజరిగిన సభలో ''ఆంగ్ల సాహిత్యంలో హాస్యం అన్న విషయంపై ప్రసంగించారు.

సభకు శ్రీ సామవేదం జానకిరామశాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీ నరసింహమూర్తి ఆంగ్ల సాహిత్య చరిత్రలో చాసర్ మొదలు బెర్నార్డ్‌షా వరకుగల వివిధరచయితలు హాస్యరస పోషణలో కనబర్చిన ప్రతిభను సోదాహరణంగా వివరించారు. కార్యదర్శి శ్రీ రామ్‌లాల్ ఏకాంబరాచార్యులు వందన సమర్పణచేశారు.

మెహబూబాబాద్ తాలూకాలో నక్సలైట్ల సంచలనం

హైదరాబాద్ జూన్ 21: వరంగల్ జిల్లా మెహబూబాబాద్ తాలూకాలో నక్సలైట్ల సంచలనం అధికమైనది. గద్దం వెంకట్రాములు నాయకత్వాన ఒక దళం ఇటీవల జయరాం గ్రామంలోని ప్రజలనుండి రు. 30 వేలు అపహరించినట్లు వార్త అందింది.

అదే నక్సలైట్ దళం ఇటీవల వీరారాం గ్రామం వెళ్లి అక్కడివారిని కొట్టారు. వారు ఆయుధాలు ధరించినట్లు వారిలో కొంతమంది స్త్రీలు కూడా వున్నట్లు ప్రజలు చూశారు.

త్వరలో వర్షాలు పడడం ప్రారంభం కావడంతో నక్సలైట్లు అరణ్యాలలో తమ స్థావరాలకు వెళ్లవలసి వుంటుంది. అందుచేత వారు తమకు వర్షాకాలంలో అవసరమైన వాటిని సమకూర్చుకోడానికి ఇలా గ్రామాలపైబడి దోచుకొంటున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

సింగన్న నాయకత్వాన మరోక దళం నరసంపేట ములుగ్‌తాలూకాలలో ఈ కార్యకలాపాలు సాగిస్తున్నది. ఈ ప్రాంతంలో వుండే చంద్ర పుల్లారెడ్డికి చెందినదళం గూర్చి 6 నెలలుగా వార్తలు ఏవీ రావడంలేదు. కర్నూలులో ఉంటున్న పుల్లారెడ్డి భార్య పిల్లలు అత్యంత దీనావస్థలో ఉన్నట్లు తెలిసింది.

73 ఉత్తమ మేనేజరుగా శ్రీ హరిశ్చంద్ర ప్రసాద్ ఎన్నిక

హైదరాబాద్, జూన్ 21 : ఆంధ్ర షుగర్స్ లిమిటెడ్ చైర్మన్ శ్రీ ఎం. హరిశ్చంద్ర ప్రసాద్ ''1973 సంవత్సరానికి మేనేజర్'' అవార్డును పొందడానికి ఎన్నికైనారు. హైదరాబాద్ మేనేజిమెంటు అసోసియేషన్ ఈ ఎన్నిక చేసింది. అత్యంత ప్రతిభావంతుడైన మేనేజరు శక్తి సామర్థ్యాలకు గుర్తింపుగా హైదరాబాద్ మేనేజిమెంటు అసోసియేషన్ ఈ అవార్డు ఈ ఏడాదినుంచి ఏర్పాటు చేసింది.

ఉత్తమ మేనేజరును నిర్ణయించడానికి రాష్ట్ర గవర్నరు సలహాదారు శ్రీ వి కె. రావు ఇండియన్ ఏర్‌లైన్సు కార్పొరేషన్ చైర్మన్, శ్రీ సేన్, వజీర్ సుల్తాన్ టొబాకో లిమిటెడ్ చైర్మన్ శ్రీ ఎం. ఎం. లాల్‌లతో ఒక న్యాయ నిర్ణేతల సంఘాన్ని ఏర్పాటు చేశారు. కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ ఈనెల 23 న శ్రీ ప్రసాద్‌కు అవార్డును బహూకరిస్తారు.

వరంగల్లు వద్ద రైళ్ళ రాకపోకలు పునరుద్ధరణ

హైదరాబాద్, జూన్ 21: న్యూఢిల్లీ—మద్రాసు జి. టి. ఎక్స్‌ప్రెస్సు యింజను, రెండు బోగీలు మొన్నరాత్రి వరంగల్లు వద్ద పట్టాలు తప్పినందున రైళ్ల రాకపోకలకు కలిగిన అంతరాయం నేటి ఉదయం 6 గంటలకు తొలిగి రైళ్ల రాకపోకలు యథాప్రకారం పునరుద్ధరించబడ్డాయి.

ఈ ప్రమాదం వలన యీ లైనులో నడుస్తున్న ఎన్నో రైళ్లు యెంతో ఆలస్యంగా నడిచాయి.

ఇది యిలా ఉండగా కాజీపేటలో నేడు బయలుదేరవలసిన కాజీపేట — విజయవాడ ప్యాసింజరు, రేపు విజయవాడలో బయలుదేరే విజయవాడ — కాజీపేట ప్యాసింజర్ రైలును రద్దు చేశారు.

సభలు — సమావేశాలు

ఆంధ్రప్రదేశ్‌లో లారీయజమానుల సంఘం ద్వితీయ వార్షిక మహాసభలు జూన్ 22,23 తేదీలలో కాకినాడ శ్రీ సూర్యచంద్ర కళామందిరంలో జరుగుతాయి. జూన్ 22 వుదయం కార్యవర్గ సమావేశం, సాయంత్రం సర్వసభ్య సమావేశం, ప్రతినిధుల పరిచయం జరుగుతాయి. జూన్ 23 న జరిగే సభను తమిళనాడు రవాణాశాఖామంత్రి శ్రీ ఎన్. రామచంద్రన్ ప్రారంభిస్తారు. ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ శ్రీ గురుదాస్ సభకు అధ్యక్షత వహిస్తారు. పోలీసు సూపరింటెండెంటు శ్రీ జి.హెచ్. హనుమంతనాయుడు 'మోటార్ ట్రాన్స్‌పోర్టు' ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తారు.

శ్రీ గుళ్లపల్లి ఆదినారాయణ పంతులు గారి వజ్రోత్సవ పూర్తి సన్మానోత్సవం జూన్ 23 వ తేదీ సాయంకాలం గం. 6–00 లకు ఒంగోలు పి. వి. ఆర్. సెకండరీ స్కూలు భవనంలో శాసన సభాపతి శ్రీ పి. రంగారెడ్డి అధ్యక్షతన జరుగుతుంది. శ్రీ కల్లూరి చంద్రమౌళి సన్మాన సభను ప్రారంభిస్తారు. శ్రీ స్వామి శివశంకరులు సన్మాన సంచికను ఆవిష్కరిస్తారు.

200ల ప్రదర్శనక్షేత్రాలు

కర్నూలు, జూన్. 20: ఎరువులు విస్తారంగా వాడటంవల్ల వచ్చే లాభాన్ని గూర్చి రైతులకు బోధించడానికి కేంద్రప్రభుత్వం ఉద్దేశించిన పథకాన్ని కర్నూలు, నల్గొండ జిల్లాలలో అమలుచేస్తారు. ఈపథకం క్రింద 200 ల ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటు చేస్తారు. వాటిపై రు. 50 వేలు ఖర్చు చేస్తారు.

మెక్సికో విమానప్రమాదం

ప్యూర్టోవల్లార్టా, జూన్ 21: మెక్సికోకు చెందిన విమానం ఒకటి ప్యూర్టోవల్లార్టా తీరం వద్ద విన్న కూలిపోయింది. విమానంలో 24 మంది ప్రయాణీకులు వున్నారు. ప్రమాదంలో చనిపోయిన వారి వివరాలు తెలియడం లేదు.

మీరు చదివారా? చిత్రభాను వెల 60 పైసలు ఎడిటర్: కాలము బ్రహ్మానందరావు
శోభన్‌బాబు-జయలలిత పెళ్ళి శోభన్‌బాబు చెప్పిన వివరాలు ఆత్రేయ పంజరంలో పక్షి- మాగాపు రామన్ రచన
ఇంకా సినిమా విషయాలపై అనేక విశిత విమర్శలు పుష్పోత్తరాలు - పాఠకులపేజీ నవ్వించే బొమ్మలు
వివరాలకు శేఖర్ & రాఘవ 13 సాదుల్లాస్ట్రీట్- మద్రాసు-17

పెండ్లి ముందు పెండ్లి తరువాత

బలహీనత మరియు అనేక విధములుగా ... సంవత్సరాల అనుభవంతో ప్రఖ్యాతిగాంచిన
డా॥ రాయ్
గవర్నమెంటు రిజిష్టర్డు సెక్సు స్పెషలిస్టును సంప్రదించి తమ జీవితమును సుఖవంతం చేసుకొనుడు.
నరముల బలహీనత మందువల్లనే కాక ఎద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడా నాగు చేయబడును. దీనివలన అతి త్వరలో విశ్రాంతి పొందగలరు.
(ఆంధ్రప్రదేశ్‌లో 1950న స్థాపించబడినది)
సంప్రదించు వేళలు: ఉదయం గం.8.00నుండి మ.1.00వరకు సాయంత్రం గం.4–00 నుండి రా.9.30 వరకు
రాయ్ మెడికల్ హాల్ గాంధినగర్ అలంకార్‌టాకీస్ ఎదుట విజయవాడ-3 ఫోన్: 74658

స్క్రీన్ చదవండి సుప్రసిద్ధమైన ఫిలిం వార పత్రిక

ఆ హ్వా న ము

భీమడోలు ప్రాంతంలో నిర్మించబడుచున్న సహకార పంచదార మిల్లు వాటాదారుకు

యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా వారు రు. 30 లక్షలు ఆర్థిక సహాయం చేయదలచిన కార్యక్రమమునకు

శ్రీ హెచ్. సి. శరీన్ ఐ.సి.ఎస్. గారిచే (ఆంధ్రప్రదేశ్ గవర్నరు సలహాదారు)

మిల్లు ఆవరణలో తేది: 26–6–1973 సా. 3గంటలకు ప్రారంభోత్సవం చేయబడును. ప్రాంతీయ రైతులందరు విచ్చేసి కార్యక్రమమును జయప్రదమొనర్ప గోరెదము.

కొమ్మారెడ్డి సూర్యనారాయణ, M.P. & President.
Directors of The West Godavary Co-op. Sugars Ltd., Bhimadole.

మెంబర్లకు మనవి: మన మిల్లు న్యూస్‌పేపర్‌లు మీ గ్రామములకు వచ్చినపుడు దరఖాస్తులు పూర్తిచేసి, షేరు ధనం బ్యాంకునుండి త్వరితంగా పొందుటకు సహకరించగోరెదము.

గమనిక: ప్రాంతీయ రైతులు కొక్కటి వ్యవసాయ కూలీలు వారి విసతి పత్రములను కూడ అప్పటనే సమర్పించవలెను.

ఎడతెగని నీటి సరఫరా మరియు విశ్వసనీయ శక్తి కొరకు
బిబిసి
ఎలెక్ట్రిక్ మోటార్లు మరియు మోనోబ్లాక్ పంపింగ్ సెట్లు
• పరిశ్రమలలో, వ్యవసాయ రంగంలో అధిక అంతస్తులుగల భవనాలలోనూ విస్తారంగా వాడబడేవి.
• 75,000 యూనిట్లకు పైగా వాడకంలో వున్నాయి.
• ఒక సంవత్సరపు పూర్తి గ్యారంటీ.
భాంగర్ బ్రదర్స్ అండ్ కం. ప్రైవేట్ లిమిటెడ్ బాంబే-పూనా రోడ్, కల్యా, థాన ఫోన్: 591604-591246



బిబిసి - విశ్వాసానికి మరో పేరు

అధికారం పొందిన డీలర్లు: మెసర్స్ శ్రీనివాస ఇంజనీరింగ్ కో, గాంధిరోడ్, కరీంనగర్, ఫోన్: 202. ★ మెసర్స్ శోభా ఇంజనీరింగ్, ఎలెక్ట్రికల్ అండ్ జనరల్ స్టోర్స్, నయారోడ్, హుజూరాబాద్, కరీంనగర్ జిల్లా. ★ మెసర్స్ కుమార్ ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ వర్క్స్, 8—931 జె.పి.ఎన్. రోడ్, వరంగల్—2. ★ మెసర్స్ సలీం లైట్‌హవుస్, స్టేషన్‌రోడ్, ఖమ్మం ★ మెసర్స్ శ్రీ వెంకటేశ్వర ఎలెక్ట్రికల్ స్టోర్స్, మెయిన్‌రోడ్, చిత్యాల్, ఫోన్: పి.పి. 25 ★ మెసర్స్ కె.వి.ఎల్.ఎన్. ప్రసాద్ ఏజెన్సీ, పార్కురోడ్, విజయవాడ—1. ★ ఫోన్: 7699. ★ మెసర్స్ కె. లక్ష్మణస్వామిసెట్టి అండ్ సన్స్, ఫోస్ పేట్. ఫోన్: 53 ★ మెసర్స్ శీలవల్లి రంగారావు, జంగారెడ్డిగూడెం, ఫోన్: 54 ★ మెసర్స్ శ్రీ వెంకటేశ్వర మిల్ స్టోర్సు, మెయిన్‌రోడ, రాజమండ్రి. ★ మెసర్స్ శ్రీ దేవికుమారి ఎలెక్ట్రికల్స్, 8/139—బి, పటేల్‌రోడ్, అనంతపూర్. ★ మెసర్స్ శివా ఇంజనీరింగ్ కో. స్టేషన్‌రోడ్, గుంటూరు. ★ శ్రీ లక్ష్మీ రంగా అండ్ కో, మెయిన్‌రోడ్, గుంతకల్ ★ శ్రీ రామకృష్ణ ఇంజనీరింగ్ కో, మెయిన్‌రోడ్, నిడదవోలు ★ మెసర్స్ కల్చరల్ ఎలెక్ట్రికల్స్, బోస్‌రోడ్, తెనాలి.

కోళ్ళు, పశుగణములు అధిక ఉత్పాదన శక్తి పొందేందుకు... లక్ష్మీ కోళ్ళ మేత మరియు పశుగ్రాసములు



మీ పశుసంపదకు సరియైన గ్రాసమును సమకూరుస్తే వాటినుండి అత్యధిక లాభాలను ఆర్జించే అవకాశముంది. సరియైన గ్రాసము మీ ఆవులు, గేదెలయొక్క ఆరోగ్యాభివృద్ధికి, అధిక పాల ఉత్పత్తికి మరియు ఎద్దులు అధిక బలంతో పనిచేసేందుకు దోహదం చేస్తుంది. అది కోళ్ళ పెంపకంలో, ఎక్కువగా గుడ్లు ఉత్పత్తి చేసేందుకు, బలమైన, మేలు రకపు కోడిపిల్లల ఉత్పాదనకు తోడ్పడుతుంది. వీటన్నిటి ఫలితంగా మీకు అధిక లాభాలు.

ఈ ఫలితాలను పూర్తిగా సాధించేందుకు లక్ష్మీ పశుగ్రాసము మరియు కోళ్ళ మేత మీకు సాయపడుతుంది. మీ యొక్క పశు సంపదకు పరిశోధన ద్వారా సాధించ బడిన సంపూర్ణ పోషకాహారాన్ని తక్కువ ఖర్చుతో సమకూర్చేందుకు లక్ష్మీ జంతుగ్రాసములు ప్రత్యేకముగా తయారుచేయబడ్డాయి.

ఉచితంగా లభించే మా వివరణాత్మక పుస్తకం కొరకు నేడే వ్రాయండి.

LAXMI లక్ష్మీ పౌల్ట్రీ & క్యాటిల్ ఫీడ్స్
జమ్నాదాస్ మాధవ్‌జీ అండ్ కంపెనీ (ఏనిమల్ ఫీడ్స్ డివిజన్)
హెడ్ ఆఫీస్: లక్ష్మీ హౌస్, నథాలాల్ డి. పారిఖ్ మార్గ్, బొంబాయి-400 001 టెలిఫోన్: 214211
ఫ్యాక్టరీలు: ఎం. ఐ. డి. సి. ఎస్టేట్, మన్‌పాడా రోడ్, డోంబివిలి, జిల్లా థానా
విజయవాడ: పి. ఒ. కిసీక్నా సిమెంట్ వర్క్స్, నయా విజయవాడ (ఆం. ప్ర.)
టెలిఫోన్ నం: 77241, 76936 గ్రామ్స్: LAXMIFEEDS











ఇప్పుడు
ట్రక్కుల ద్వారా ప్రతి రోజు పార్సెల్ సర్వీస్
ప్రముఖ కంపెనీలయొక్క ప్రముఖ సరకు-రవాణా సంస్థ
పటేల్ రోడ్‌వేస్ ప్రై. లి.
నం. 11-22-21, రాజా రంగయ్యప్పారావు వీధి, విజయవాడ-1 (ఆం.ప్ర.)
ఫోన్: 77183 • గ్రామ్స్: JETLINES
27-18-43, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, గవర్నర్ పేట, విజయవాడ-2 (ఆం.ప్ర.)
ఫోన్: 75676
టెలెక్స్: VIJ-047-227





తల నొప్పా?

బలియమైన మరియు విశ్వసనీయమైన అనాసిన్ సత్వర నివారణ కల్గిస్తుంది

జలుబులు మరియు ఫ్లూల వల్ల కలుగు నొప్పులకు, తలనొప్పి, నడుం నొప్పి కీళ్ళరాలు నొప్పులకు మరియు పంటి నొప్పికి బాగా పని చేస్తుంది.

అనాసిన్
భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పినివారిణి



Regd User of TM Geoffrey Manners & Co Ltd
A-70

The Stars are favourable your long Cherished desire will be fulfilled.

మొదటి బహుమతి రు. 1,00,000 లేదా భోపాల్‌లో నిర్మించబడిన నూతన గదుల ఇల్లు — ఒక అంబాసిడర్ కారు

రెండవ బహుమతి రు. 30,000 లేదా ఒక ట్రాక్టరు

మూడవ బహుమతి (2) రు. 6,000 లేదా ఒక జావా మోటారు సైకిలు

WEEKLY DRAWS
First Prize (4) Rs 5 000 Second Prize (4) Rs. 1,000 Third Prize (8) Rs 500
MADHYA PRADESH STATE LOTTERY

ప్రకటన

వేతనాలు, మరియు ముడిపదార్థాలన్నిటి వెలల పెరుగుదలల మూలంగా మా

మెంగుళూరు ఆఫీసర్ బీడీల

ధరలను 18-6-1973 తేదీ నుంచి హెచ్చించడం తప్పనిసరి అయింది. మా ప్రియతములైన బీడీలు త్రాగే వారిని మాననీయులైన మా డీలర్లను యథాపూర్వకంగా సహకరించ కోరుతున్నాము.

వెయ్యి బీడీల రేటు రు. 9-60
25 బీడీల కట్ట 1 కి 0-26 పైసలు

హరిభాయ్ బీడీల రేటులో మార్పులేదు
దేశాయ్ అండ్ బ్రదర్స్, 102, గోడౌన్ స్ట్రీట్, బెంగుళూరు-2.
ఫోన్ 72134

తెలంగాణా ప్రాంతంలో పాఠ్యగ్రంథాల కొరత

హైదరాబాద్, జూన్ 21: వేసవి సెలవుల తరువాత తెలంగాణా ప్రాంతంలోని పాఠశాలను ప్రారంభించారు కాని, జాతీయం చేయబడిన పాఠ్య గ్రంథాల కొరత ఈ సంవత్సరం కూడా ఉన్నది. విద్యార్థులకు కావలసిన పుస్తకాలు ఎక్కడా దొరకడంలేదు.

పాఠ్య గ్రంథాల ఉత్పత్తికి సంబంధించిన మేనేజిమెంటు లోపరంపల్ల ఈ కొరత ఏర్పడినట్లు తెలుస్తున్నది. పుస్తకాల పంపిణీలోనే ఈ లోపం ఉన్నట్లు విక్రయదారులు, ప్రచురణకర్తలు తెలియజేశారు. పుస్తకాలను సరఫరా చేయడానికి డిపాజిట్లు వసూలుచేసి, పుస్తకాలను పరిచయస్తులకు మాత్రమే సరఫరా చేస్తున్నారని వారు ఆరోపించారు.

పాఠ్య గ్రంథాల తయారీ, పంపిణీలపై ప్రభుత్వ పరిశ్రమల, వాణిజ్య శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఎన్ ఆర్. రామమూర్తి అధ్యక్షతన ఒక సంఘాన్ని ఏర్పాటుచేసినప్పటికీ పుస్తకాల తయారీ, పంపిణీ పథకాన్ని దెబ్బతీయడానికి ప్రయత్నం జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

సమయానికి పాఠ్య గ్రంథాలను విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైనదని, ఈ కారణంగా విద్యార్థులు, తల్లిదండ్రులు అనేక బాధలకు గురి అవుతున్నారని శ్రీ ఎన్. ఇన్నయ్య, శ్రీ ఎన్. కె. ఆచార్య, రాడికల్ హ్యూమనిస్టుల అసోసియేషన్ తరపున నిన్న ఒక ప్రకటన చేశారు.

రాష్ట్రానికి ప్రతి సంవత్సరం 120 లక్షల జాతీయం చేయబడిన పాఠ్య పుస్తకాలు అవసరం కాగా విద్యుచ్ఛక్తి కొరత కారణంగా ఈ ఏడు 86 లక్షల పుస్తకాలనే తయారు చేయాలని నిశ్చయించుకున్నారు. కాని ఇంతవరకు 46 లక్షలు మాత్రమే తయారైనట్లు ఈ ప్రకటనలో తెలిపారు.

ఇదిలా ఉండగా సరి అయిన ప్రమాణాలు లేని మార్కెట్టులో ప్రవేశ పెట్టడం జరుగుతున్నదని, జాతీయం చేయబడిన పుస్తకాలను బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్నారని వారు చెప్పారు.

పుస్తకాల ముద్రణను ప్రభుత్వ, ప్రైవేటు ముద్రణాలయాలకు అప్పగించాలని, ఇలాంటి తప్పులు తిరిగివచ్చే సంవత్సరం నుంచి జరుగకుండా చూడాలని, ముద్రణా కార్యక్రమాలు సంవత్సరం ప్రారంభంలోనే మొదలు పెట్టాలని పుస్తకాల తయారీ, పంపిణీలకు ప్రత్యేక అధికారులను నియమించాలని వారు ఆ ప్రకటనలో తెలియజేశారు.

మద్రాసు, జూన్ 21: గత 15 నెలలలోను 52 కోట్ల మేరకు పెట్టుబడులు పెట్టడానికి దేశం నలుమూలల నుండి పారిశ్రామిక వేత్తలు ముందుకు వచినట్లు బెంగాల్ పరిశ్రమల మంత్రి శ్రీ టి.కె. ఘోష్ నేడిక్కడ తెలియజేశారు. ప్రస్తుతం బెంగాల్‌లో నూతన పరిశ్రమల స్థాపనకు వాతావరణం అనుకూలంగా వున్నదని ఆయన అన్నారు

సి. ఐ. డి. గా నటించి డబ్బు దోచుకొన్న దొంగ అరెస్టు

హైదరాబాద్, జూన్ 21: జంటనగరాలలో వివిధ ప్రాంతాలలో జరిగిన దొంగతనాలపై పరిశోధన జరుపుతున్న సిటీ పోలీస్ నేర పరిశోధన విభాగం అధికారులు సి. ఐ. డి. కానిస్టేబుల్‌గా నటిస్తూ కత్తితో బెదిరించి అనేకమందివద్ద ధనం దోచుకొన్న మహమ్మద్ హుస్సేన్ అనే అతనినిమొన్న అరెస్టు చేశారు.

ఏలుక్కుంట వాస్తవ్యుడు, బీదవాడు అయిన వసాని బుడయ్యను కూడా ఈ దొంగ దోచుకొన్నాడు. వసాని బుర్రకథలు చెప్పుకొంటూ పొట్ట పోషించుకొంటున్నాడు. జూన్ 4 న అతను మీర్ ఆలం చెరువువద్దగల కొండప్రాంతాన్నుండి తిరిగి వస్తుండగా,

మహమ్మద్ హుస్సేన్ సి.ఐ.డి. కానిస్టేబుల్‌గా నటిస్తూ, అతనివద్ద వేకలు దొంగిలించిన ఆస్తి అని, పోలీస్ స్టేషన్‌కు నడు అని భయపెట్టాడు.

బుడయ్యను అతను కొట్టి, రు. 120 ల విలువగల వెండి ఆభరణాలను అపహరించాడు.

ఇదేవిధంగా జూన్ 11 న జూబిలీ పోస్టాఫీసువద్ద పుల్లయ్య అనే వ్యక్తిని కత్తితో బెదిరించి, అతనివద్ద ధనం దోచుకొన్నాడు. పోలీసు అధికారులు తీవ్రంగా అన్వేషించి, అతనిని అరెస్టుచేసి, దొంగిలించిన ఆస్తిని స్వాధీనం చేసుకొన్నారు

రేడియో

శనివారం జూన్ 23
శక 1895 ఆషాఢ 2

హైదరాబాద్ ఎ. 405.4 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, 6—00 మంగళధ్వని, కార్యక్రమ వివరణ, 6—10 భక్తిరంజని శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం, 6—45 వాద గోష్ఠి, 7—04 కార్యక్రమ వివరణ, 7—15 సి. హెచ్. పీతాంబరాచార్యులు, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 చిత్రసీమ, 8—20 విజయవాడ వలె. మధ్యాహ్నం: 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 నాన్నగిరి పెద్దె కృష్ణన్: నాదస్వరం, 1—30 సి. హెచ్. పీతాంబరాచారులు, 2—10 చిత్రసీమ, 2—30 బాలానందం. సాయంత్రం: 5—30 లలిత సంగీతం, 5—55 సుఖ సంసారం, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—25 ప్రసార విశేషాలు, 6—30 గ్రామసీమలు, 6—55 సేద్యసమాచారం, 7—00 అనగ అనగ కథానిక, 7—15 ఇల్లూ వాకిలీ, 7—45 వార్తావాహిని, 8—00 మీరుకోరిన పాటలు, 9—15 నాటిక (విజయవాడనుండి రిలే), 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, ప్రభా ఆత్రే: గాత్రం, 11—04 ప్రసార సమాప్తి

విజయవాడ 357.1 మీ

ఉదయం: 5—55 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, 6—04 భక్తిరంజని, శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం, అన్నమాచార్య కీర్తనలు, 6—55 ప్రబోధం, 7—04 ప్రసార విశేషాలు, 7—15 పాలవెల్లి, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 సంగీత శిక్షణ; 8—20 అల్లం కోటేశ్వరరావు: గోటువాద్యం. మధ్యాహ్నం: 11—45 చిత్రతరంగిణి, 12—40 కార్మికుల కార్యక్రమం, 1—10 పసిడిపంటలు, 1—20 చిత్రతరంగిణి, 1—30 ధర్మసందేహాలు, 2—10 అల్లం కోటేశ్వరరావు: గోటువాద్యం. సాయంత్రం: 5—30 హైదరాబాద్ వలె, 5—55 సుఖ సంసారం, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 స్థానిక ప్రకటనలు, 6—20 లలిత సంగీతం, 6—30 నవరస్ ఉర్దూలో కార్యక్రమం, 6—45 కబుర్లు, 6—55 సేద్య సమాచారం 7—00 రసమాధురి, 7—15 పంటసీమలు, 7—45 వార్తావాహిని, 8—00 యువభారతి, 8—30 లలిత సంగీతం, 9—15 కెరటాలు నాటిక, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416 7 మీ.

ఉదయం: 5—55 వందేమాతరం, మంగళగానం, 6—04 కురళముదం, 6—10 తుదిప్పాడల్‌గళు, 6—35 సంగీతామృతం, 7—00 తమిళ్‌మనం, ఇశై పాడల్‌గళ్, 7—25 వాద్య సంగీతం, 7—45 గౌరి కుప్పుస్వామి, 9—04 చిత్రగానం. మధ్యాహ్నం: 12—00 ప్రత్యేకకార్యక్రమాలు, 12—04 లీలా దొరైస్వామి: జలతరంగం, 12—50 గీతమంజరి, 1—04 సంగీతం, 1—30 చిత్రగానం, 2—10 వాద గోష్ఠి, 3—04 లీలా దొరైస్వామి: జలతరంగం, 5—04 ఎ. పద్మావతి వీణ, 6—00 చిత్రగానం, 7—00 చిత్రగానం, 8—15 నెల్లికై, 8—40 ఇన్నిశై షేక్ చిన్నమౌలా: నాదస్వరం, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, 11—00 ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ.

ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—05 తె. వా., 7—45 హిందూస్థానీ సంగీతం: హీరా బల్హ్వాకర్: భజన్. మధ్యాహ్నం: 12—00 తె. వా., సాయంత్రం: 4—13 కార్యక్రమ వివరణ, 6—30 రసరంజని 7—04 కార్యక్రమ వివరణ, 7—05 తె. వా., 8—30 మద్రాస్ ఎ వలె, 11—00 ప్రసార సమాప్తి.

మార్కెట్ ధరలు

మద్రాసు, జూన్ 21: వేరుశనగ కాయలు (80 కె. జి.) రు. 307, వేరుశనగ నూనె (క్వింటాల్) రు. 705, ఆముదం (క్వింటాల్) రు. 650, కొబ్బరినూనె (16.6 కె.జి. టిన్ను) రు. 137 నుండి రు 140, నువ్వులనూనె (17 కె. జి. టిన్ను) రు. 118—50, వేరుశనగపిండి (69 కె. జి. బస్తా) రు. 107, పంచదార (క్వింటాల్) రు. 375.

వెండి, బంగారం ధరలు

వెండి కడ్డీలు. (కె. జి.) రు. 647, 10 గ్రాములు. రు. 6—55 బంగారం 24 క్యారెట్లు 10 గ్రాములు. రు. 329—00 22 క్యారెట్లు బంగారం. 1 గ్రాము రు. 31—50 14 క్యారట్లు. 1 గ్రాము. రు. రు 19—50

వెనుకబడిన తరగతులకు చెందిన పిల్లలకు శిక్షణ

హైదరాబాద్ ఫైన్ ఆర్ట్సు క్లబ్ పథకం

హైదరాబాద్, జూన్ 21: వెనుకబడిన తరగతులలోవివేకవంతమైన పిల్లలను గుర్తించడానికిగాను హైదరాబాద్‌లోని చైల్డ్ ఆర్ట్సు క్లబ్‌వారు ఒక పథకాన్ని ప్రవేశపెట్టారు. ప్రముఖ కళాకారుడు, క్లబ్‌కు డైరెక్టర్ జనరల్ అయిన శ్రీ ఎల్. ఎస్. బాబ్జీ ఇటీవల విలేఖరులకు తెలియజేశారు.

శ్రీకాకుళం జిల్లాలోని సీతంపేట, అదిలాబాద్ జిల్లాలోని వారికి ట్రైబల్ అభివృద్ధి బోర్డులకు చెందిన 193 మంది పిల్లలకు నృత్యం, చిత్రకళ, సంగీతంలో శిక్షణఇచ్చారు. వారిలో 39 మంది పిల్లలకు ఫైన్ ఆర్ట్సులో శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం నిశ్చయించుకున్నదని ఆయన అన్నారు. ఈ క్లబ్ ఆరు సంవత్సరాల క్రితం ప్రారంభించబడినదని కూడా శ్రీ బాబ్జీ చెప్పారు.

నాకు ఎంతో ఇష్టం — పిల్ల బిరుసుతనం, చొక్కా వదులుతనం.
లాగూ బిగువు ...మరి మజా నిచ్చే గోల్డ్ స్పాట్

ASP/PB/G-73
GOLD SPOT is the registered trademark of Parle Bottling Co Pvt Ltd

భారతదేశపు అత్యధిక అమ్మకంగల ట్రాక్టరు
ఇంటర్నేషనల్ బి-275

INTERNATIONAL TRACTOR





క్రొత్త ఇంటర్నేషనల్ బి-275 డీలక్సు డ్రైవింగ్ సీటులో ప్రవేశించండి దాని పేటెంట్ హైడ్రాలిక్ సిస్టమ్ ఎంత ఆశ్చర్యకరమైన సులభ పద్ధతిలో దిగువ విధంలో పనిచేస్తుందో తెలుసుకోండి.

- నాగళ్ళు, కల్టివేటర్లు మరియు ఇతర పరికరముల కోసం డ్రాఫ్టు కంట్రోల్ ఆటోమాటిక్‌గా సర్దుబాటు చేయబడుతుంది.
- భూమి ఎగువనగల పరికరములను కచ్చితంగా మీకు కావలసిన పొజిషన్‌లో పెడుతుంది.
- పరికరముల బరువును ట్రాక్టరు వెనుక చక్రాలకు మార్చి, దానివలన అరుగుదల తగ్గించి మీకు సరిసమానమైన పనితనం కల్పిస్తుంది
- మార్పుగల భూసార పరిస్థితులలో ట్రాక్టరుపై, నిశ్చలమై, సరిసమానమైన బరువును నిలుపుతుంది.

మీ ఇంటర్నేషనల్ ట్రాక్టర్ డీలర్ దగ్గిరకి నేడే వెళ్ళండి. అతను మీకు సంతోషంగా దీనిని గూర్చి రుజువు చేస్తాడు. మీకు నమ్మకం కలిగినట్లైతే, బి-275 వెంటనే మీరుకొనవచ్చు
మీ ఫారమ్ కోసం. ఫలితం చూడండి.

ఆటోమాటిక్ డ్రాఫ్టు కంట్రోల్ కొరకు 'వేరి టచ్' గలది

PS/IT/1/73/Tel

తయారు చేయువారు:
ఇంటర్నేషనల్ ట్రాక్టర్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్
ఆకుర్లి రోడ్, కాండివలి (ఈస్ట్), బొంబాయి-67.

VOLTAS

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
వోల్టాస్ లిమిటెడ్
అగ్రో-ఇండస్ట్రియల్ ప్రొడక్ట్స్ డివిజన్. హెడ్ ఆఫీసు: బొంబాయి-1.
బొంబాయి 33 • కలకత్తా • మద్రాసు • న్యూ ఢిల్లీ • బెంగుళూరు లక్నో • అహమ్మదాబాదు • సికింద్రాబాదు • పాట్నా • కొచ్చిన్ భోపాల్ • చండీఘర్ • జైపూర్

ఇంటర్నేషనల్ ట్రాక్టర్ — ఎక్కువ పనితనం ఎక్కువ మనుగడ.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు: వోల్టాస్ లిమిటెడ్, అగ్రో—ఇండస్ట్రియల్ ప్రొడక్ట్స్ డివిజన్, 87/డి, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ — (ఆ. ప్ర.)

ఆథరైజ్డు డీలర్స్: ఆటో డీజిల్ వర్క్స్, తాడేపల్లిగూడెం — శ్రీ గోపాల్ ఆటో సర్వీసెస్, వల్లభాయ్‌స్ట్రీట్, కాకినాడ—1, గొల్లపాటి గ్యారేజ్ (1959), గాంధీనగర్ విజయవాడ—3, కర్నూల్ ఆటో కార్పొరేషన్, పార్క్‌రోడ్, కర్నూల్, బాలాజీ ఏజన్సీస్ అండ్ ఇండస్ట్రీస్, స్టోన్‌హౌస్‌పేట్ నెల్లూర్—2, మధురి మోటార్స్, బి—1—59/60 బషీర్‌బాగ్, హైదరాబాద్—1.



ఇది వరకు ఎన్నడూ లేనంత తెల్లదనము

సబ్బు కంటె 1½ రెట్లు ఎక్కువ బట్టలను ఉతుకుతుంది
సబ్బు కంటె రెట్టింపు బాగుగా పని చేస్తుంది మంచి నీళ్ల లేక ఉప్పు నీళ్లలో సగము శ్రమకే



డెట్ బిళ్ల

ఇంకొక నాణ్యమైన డెట్ తయారు · క్రొత్త త్రివిధోపయుక్తమైన డెట్ పౌడరు —

తెలుపు లేక నీలి రంగుది బట్టలను అతి తెల్లగా ఉతుకుతుంది రంగు బట్టలను అత్యంత ప్రకాశవంతముగా ఉతుకుతుంది, బట్టలకు మరియు చేతులకు ఎంతో నిరపాయమైనది

Shilpi HPMA-38/72 Tel

చిత్ర సమీక్ష

'దేవుడమ్మ'లో చలం, జయలలిత

దేవుడమ్మ

ఇటీవలికాలంలో పల్లెటూళ్ళు కన్పించే అనేక విధాల బస్తీలుగా మారుతున్నా, ఇంకా దేశంలో లెక్కలేనన్ని పల్లెలు వాటిస్వాభావ్యాలతో మార్పులేక అలాగే ఉన్నాయి. అక్కడి ప్రజలు అదే అసహాయకత్వంలో, అజ్ఞానంలో పడిఉన్నారు.

అలాంటి పల్లెటూరి పేద రైతు కుటుంబం ఒకటి, అందచందాలు చూడటానికి వచ్చి అందరితోపాటు ప్రజలుకూడా ఆశపడి, అక్కడి కృత్రిమ వాతావరణంలో, జంగలవంటి పట్నాన పెద్దమనుషులమధ్య వీధిన విజయాలుగా బతుకలేక, మోసపోయి, అన్నివిధాల నష్టపడిన విషయం కథావస్తువుగా స్వీకరించి ఒట్టుడు చలం ఈ చిత్రాన్ని రూపొందించాడు.

తండ్రి రామయ్య అతని కొడుకులు ఇద్దరు రాజయ్య, దేవుడమ్మ, కూతురు లక్ష్మి, అవ్వ వీరిది ఒక కుటుంబం.

పల్లెటూళ్ళో పేదరైతు కుటుంబం ఇది. అక్కడ గ్రామపెద్ద, పెత్తందారు అక్రమాలకు బలిఅయి అంతా పోగొట్టుకుని పట్నం చేరారు.

బస్తీ తళుకులు చూసి మురిసిపోయారు. చివరకు అందరిచేత మోసపోయారు. ఏదో పని చేసుకుంటూ ధనం సంపాదించి లక్ష్మి పెళ్ళి చేయాలన్నదే వారి ఆకాంక్ష. అది నెరవేరక పోగా, ఆ చెల్లెలిని ఒక దుష్టుడు మోసం చేశాడు. చెరిగొట్టాడు. లక్ష్మి చివరకు వేశ్య అయిలక్షలు గడించింది. తనను మోసగించిన వ్యక్తిని హత్యచేసి పగతీర్చుకున్నది. కాని అన్నలు వచ్చేసరికి, వారిని చెంతలేక ఒక పెద్ద భవనం పైనుంచి దూకి చనిపోయింది.

తండ్రి రామయ్యగా రావు గోపాలరావు, పెద్ద కొడుకు రాజయ్యగా రామకృష్ణ, చిన్న కొడుకు దేవుడమ్మగా చలం, అవ్వగా నిర్మల, నర్తకి జ్యోతిగా జయలలిత, కుంట శీలగా రాజసులోచన యువకుడు మోహన్‌గా రామ్మోహన్ నటించారు. నటీనటులంతా చక్కని నటన ప్రదర్శించారు. దేవుడమ్మగా చలం ఎప్పటిలాగే అమాయకత్వం, గిలి ఆపాత్రనురక్తిగా పోషించాడు. చిత్రంలో ఇంకా రాజబాబు, అల్లు రామలింగయ్య, గీతాంజలి, రమణారెడ్డి, రాము దాసు, ఎం. ఆర్. వాసు మున్నగువారున్నారు. రాజశ్రీ రచన. పాటలు, సత్యం సంగీతం బాగున్నాయి. ఛాయాగ్రహణం మధు. దర్శకుడు నందనరావు.

ది కౌంకరర్ ఆఫ్ గోల్డెన్ సిటి అను టర్కిష్ ఫిలిం ఈ చిత్రానికి ఆధారంగా కనిపిస్తుంది. కథావస్తువు ఉదాత్తమైనది. ప్రయోజనాత్మకమైనది.

దీనిని తెలుగులోకి మలుచుకొడానికి యత్నించారు.

చిత్రం ప్రథమార్ధ భాగం అన్ని విధాల చక్కగానడిచింది. రెండవసగభాగంలో హాస్యం సన్నివేశాలు, ముఖ్యంగా స్క్రీన్‌ప్లే పకడ్బందీగా అల్లుకొలేకపోవడా అనిపిస్తుంది. ప్రధాన పాత్రలకు కవితాత్మ సినిమాటోగ్రఫీ, చిత్రంనడిచిన కొన్ని దృశ్యాలుకుంటు ఇంకా బాగుండేది.

అయినా హృదయాన్ని ద్రవింపజేసే సన్ని వేశాలు కొన్ని చిత్రంలో ఉన్నాయి. ఈచిత్రాన్ని శ్రీఫిలిమ్స్ వారు విడుదల చేశారు.

—రెంటాల

కోషిష్

ఈ లోకంలో కొందరిని భగవంతుడు మూగవాళ్ళుగా చెవిటివాళ్ళుగా పుట్టించాడు. మాట్లాడ లేకపోయినా, మాట వినిపించకపోయినా వారికీ మనసు ఉంది. మమత ఉంది. ఆశలూ, ఆకాంక్షలూ ఉన్నాయి. వారి ప్రపంచం వేరైనా, అది హృదయం ఉన్న ప్రపంచం.

మూగ, చెవిటి అయిన భార్యాభర్తలకథ ఇది. వారు ఆరతి, హరి. ఒక బజారు దుకాణంలో కలుసుకున్నారు. తమ ఇద్దరి మూగభాష, చెవిటితనం ఒకటని తెలుసుకున్నారు. దగ్గరయినారు. పెళ్ళిచేసుకున్నారు. ఆరతి తల్లి సంతోషించింది.

అంతలో తమకు పుట్టే బిడ్డలు కూడా ఇలాగే అంగవైకల్యంకలవారు అవుతారేమోనా అని ఆ దంపతులు ఆలోచించారు. వాని వారి బిడ్డ అలా కాలేదు. వారి ఆనందానికి మేరలేదు. అయితే జూదరి, త్రాగుబోతు అయిన ఆరతి అన్నకనూ వర్షం కురిసే రాత్రి ఆ ఇంట్లో ప్రవేశించి పిల్లను పక్కన పడుకోబెట్టాడు. ఆ దంపతులు గాఢనిద్రలో ఉండగా పసిబిడ్డ, బయటికి పాకుతూ వెళ్ళి నీళ్ళలో పడి చనిపోవడానికి కారకుడైనాడు.

ఆరతికి మళ్ళీ సంతానం కలిగింది. ఈసారి బిడ్డ కళ్ళాడాలేకపోయినా లేనిబిడ్డ. ఆదంపతులు కష్టపడి ఆ బిడ్డను పెంచారు. హరినన్నాస్‌పేపర్ వెండర్‌గా తర్వాత బూటు పాలిష్ చేసే వాడిగా జీవయాత్ర సాగించాడు. కాని క్రమేణా అతను ఒక ప్రింటింగ్ ప్రెస్ పెద్ద ఉద్యోగి అయినాడు. కొడుకు అనిల్‌ను పెద్ద చదువు చదివించాడు.

ఆరతి చనిపోయింది. హరికి వయస్సు పైన పడింది. అనిల్ కాలేజీలో చదివేయువకుడు. ప్రింటింగ్ ప్రెస్ యజమాని తన కూతురును అనిల్‌కిచ్చి పెళ్ళి చేస్తానన్నాడు. అంతే ఆ అమ్మాయి కూడా మూగపిల్ల, చెవిటిపిల్ల. అనిల్ నిరాకరించాడు. తండ్రి ఆశలు తారుమారు పోయినాయి. ఇన్నాళ్ళూ కొడుకు చదివిన చదువు వ్యర్థమని హరి ఆవేదనపడ్డారు. అనిల్ తన పొరపాటు తెలుసుకుని ఆ మూగ పిల్లను పెళ్ళాడడానికి అంగీకరించాడు. ఆ విధంగా వారు ప్రయత్నపూర్వకంగా తమ ప్రపంచాన్ని తాము నిర్మించుకున్నారు. ఆ ప్రపంచం ఇంకా ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటుంది.

ఎస్.ఏ.సిప్పీ ఫ్యాబ్రికేటర్‌లో నిర్మించిన ఈచిత్రం, ప్రయోజనాత్మకము, ప్రశంసనీయము అయిన చిత్రం.

హరిగా సంజీవకుమార్, ఆరతిగా జయభాదురి చాలా గొప్పగా నటించారు. అనేక సన్నివేశాలలో వారిరువురూ నటనా వైదుష్యం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తుంది. కొడుకు మూగపిల్లను పెళ్ళాడడానికి నిరాకరించిన ఘట్టంలో సంజీవకుమార్ ఆవేదనపడిన తండ్రిగా ప్రదర్శించిన నటన మరీ సుపర్బ్‌గా ఉంది.

ఆరతి అన్నగా అస్రాని, అంధుడుగా ఓం శివపురి, చెవిటి, మూగపాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పూర్ణిమ పాత్రలు చక్కగా నటించారు.

ఈ చిత్రాన్ని దర్శకుడు గుల్జార్ ఉత్తమ కళా ఖండంగా రూపొందించాడు.

చిత్రం ఆద్యంతమూ ఎంతో హృద్యంగా ఉంది. రెండే రెండు పాటలకు మదన్ మోహన్ కమ్మని సంగీతం సమకూర్చారు. వినోదం, చక్కని సందేశం అందించే ఈ అపురూపమైన చిత్రాన్ని శ్రీ విజయలక్ష్మి ఫిలింస్ వారు విడుదల చేశారు.

'కోషిష్'లో జయభాదురి, సంజీవ్‌కుమార్

గద్దార్ లో పద్మాఖన్నా, ప్రాణ్

అనామిక

ఇంతుసుందరిగా' ప్రతి యువకునకు ఏదో ఒక సమయంలో ఒక పిల్ల పేరుతో పిల్ల తారసపడి నిగూఢమైన ఉల్లాస భరితమైన ఉద్రేకపూరితమైన పరిస్థితుల్ని కల్పిస్తూ వుంటుంది.

ఒకనాటి రాత్రి అలాంటి అనామిక (జయభాదురి), ను ఎవరో కాయమంచి ఒక ప్రసిద్ధ నవలా రచయిత బంగళాముందు త్రోసివేశారు. పౌకర్లు లోపలకు చేర్చారు. అతనిమామ చికిత్స చేయించాడు.

కాలేజీ రోజుల నాటినుండి ఆ రచయిత అంటే అమితభిమానం. నాకన్నలో నను ఆ రచయిత భార్యనని చెబుతుంది. బయటకు గెంటమంటారు. రచయిత ప్రమాదంలో మతిచలించి వుండవచ్చు నంటాడు డాక్టరు. ఆమెను రచయిత ప్రేమిస్తాడు. ఒకనాడు ఒక పబ్లిషర్‌వచ్చి ఆమెను చూసి ఆశ్చర్యపోతాడు. ఆరాత్రి ఆమె వెళ్ళకు పోవడానికి ప్రయత్నం జరుగుతుంది.

మాను సంహాసై రచయిత ఆమెను వెన్నంటి తీసుకు వెదతాడు. ఒక ఫోటో స్టూడియోలో అనామిక అర్ధనగ్న చిత్రం కని పిస్తుంది. బొంబాయిలోని ఓ పబ్లిసిస్ట్ ఈ మెను పెళ్ళిచేసుకుని కొన్నాళ్ళ హోటల్లో వున్నా రంటాడు. బొంబాయిలోని ఆమె భర్తకు తిరిగి అప్పగించబోతే పబ్లిసిస్ట్ ఆమెను వివాహం చేసుకోలేదని ఆమెను మోడల్‌గా వ్యాపారంలో ఉపయోగించి అప్పటి తీసుకు వచ్చానని ఆమెను ప్రఖ్యాత కాబరా డాన్సర్(హెలెన్) ద్వారా పరిచయం వుందని చెబుతాడు. ఆమెను మేకప్‌రూములో కలుసుకుని అన్ని విషయాలు తెలుసుకుని రచయిత బయటకు వచ్చేసరికి ఆమె కనిపించలేదు. తర్వాత ఇంటికి వచ్చేసాన్నున్నాడు. తర్వాత ఆమె వివాహం అని ఒక పత్రిక ఫోటో ప్రచురించింది. మరోసారి ఒకపార్టీలో సమిష్ట ప్రముఖ సంస్థ యాజ మానురాలుగా రచయితను గుర్తించడానికి నిరాకరించింది. ఈ నిగూఢ రహస్యం ఎలా పరిణమించింది?

చివరికేమైందంది? అనామికగా జయభాదురి రచయితగా సంజీవకుమార్ డాక్టర్‌గా ఇఫ్తెకార్ కేబరా నర్తకిగా హెలెన్, అస్రాని రాజేశ్‌బెహల్, మొదలగువారు నటించిన ఆహిర్‌హుసేన్ వారి ఈస్ట్‌మన్ కలర్ చిత్రమిది. దర్శకుడు రసు నాథజలాని.

ఉత్కంఠ కలిగించే సన్నివేశాలతో ఉర్రూతలూగించే ఆర్ డి బర్మన్ ప్రత్యేకంగా సమకూర్చిన సంగీతంలో మైమురపించి మురిపించే కేబరా నృత్యాలతో నిండి. యుప్పటికే ప్రజల, పత్రికల ప్రశంసలందుకుని దేశం, అంతటా రికార్డు కలెక్షన్లు రాబట్టుతున్న ఈ చిత్రాన్ని రామకృష్ణ ఫిలింస్ వారు జూన్ 22 తేదీన విడుదల చేస్తున్నారు.

టాక్సీ డ్రైవర్
జూన్ ఇరవైరెండు విడుదల

అశోక్ కుమార్, అనుపమ, విశాల్ ఆనంద్, నిరుప్‌రాయ్, హెలెన్, మున్నగువారు నటించిన కలర్ చిత్రం 'టాక్సీ డ్రైవర్' జూను 22 న విజయవాడ ఊర్వశి (ఏ పి) శ్రీ బాలాజీ పిక్చర్స్ ద్వారా విడుదలకానున్నది.

సుల్తానా డాకూ

దారాసింగ్, హెలెన్, పద్మాఖన్నా మున్నగు వారితో సంగం ఫిలింస్ మహమ్మద్ హుసేన్ డైరెక్టు చేసిన ఈస్ట్‌మన్ కలర్ హిందీ చిత్రం సుల్తానా డాకూ రాజశ్రీ పిక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా విజయవాడ నవరంగ్ (ఏ. పి.) లో విడుదల అవుతున్నది.


ఖమ్మం ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ వారి ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా ప్రదర్శించిన మృత్యుంజయుడు నాటికలో ఒక సన్నివేశం.

ఆంధ్ర యూనివర్సిటీ అభివృద్ధికి కొత్త పథకాలు
వైస్ - ఛాన్సలర్ శ్రీ ఎల్. బుల్లయ్య వెల్లడి

విశాఖపట్నం, జూన్ 21 : ఆంధ్రవిశ్వ విద్యాలయంలో వచ్చే సంవత్సరం జీవశాస్త్ర బోధన విభాగాన్ని ప్రారంభించడం ద్వారా వృక్షశాస్త్రం, జంతు శాస్త్రం, ఫార్మసీ, స్పేస్ బయోలజీ, మాలెక్యులర్ బయాలజీ, న్యూక్లియర్ మెడిసన్, బయో కెమిస్ట్రీ, బయో ఫిజిక్స్ శాఖలను అభివృద్ధి చేయడానికి సంకల్పించినట్లుగా ఆంధ్ర యూనివర్సిటీ వైస్—ఛాన్సలర్ శ్రీ ఎల్. బుల్లయ్య విన్న ప్రకటించారు.

ఇందులో కొన్ని శాఖలు యిప్పుడు యూనివర్సిటీలో ఉన్నాయని, మరికొన్నిటిని మాస్టర్ డిగ్రీ కోర్సులతో ప్రారంభించవలసి ఉన్నదని, ఈ విభాగాన్ని ప్రారంభించడం ముఖ్యమైన పర్య కాగలదని, యు. జి. సి. ఈ విషయం తన పరిశీలనలో కలదని తెలియ చేసిందని శ్రీ బుల్లయ్య అన్నారు.

ఇది చాలా పెద్ద ప్రాజెక్టు అని, కొన్ని విదేశాల సహాయం అవసరమై ఉన్నదని, సోవి యెట్ యూనియన్ లేక స్వీడన్‌తో సహా ఏదేశంతోనైనా సంబంధం ఏర్పాటు చేసుకోవ డానికి తాను సిద్ధంగా ఉన్నానని ఆయన చెప్పారు.

ఇదిగాక, పరిసర వాతావరణాల బోధన పాఠశాల, నౌకా పరిశోధనకు సంబంధించిన పాఠశాల కూడా వచ్చే సంవత్సరం ప్రారంభించాలనే ప్రతిపాదన కలదని ఆయన చెప్పారు. 4.30 లక్షల ఖర్చుతో నిర్మించే ఇండోర్ స్టేడియంకు వచ్చే నెలలో శంకుస్థాపన జరుగుతుందని ఆయన చెప్పారు.

400 మందికి సరిపడే రెండు బాలుర హాస్టళ్ళు కూడా నిర్మించబడుతున్నవని, ఆయన చెప్పారు.

ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం హిందీ శాఖను అభివృద్ధి చేయడానికి రు. 2 లక్షలు భవన నిర్మాణ నిధిని మంజూరు చేసిందని ఆయన అన్నారు.

భూగోళ శాఖ పూర్తి హోదాగల శాఖగా రూపొందించబడగలదని కూడా శ్రీ బుల్లయ్య చెప్పారు. (మ. వి.)

ఇందిరాగాంధినగర్ కాలనీ సభలో శ్రీ రఘురామయ్య ప్రసంగం

గుంటూరు, జూన్ 21: ఇందిరాగాంధి నగర్ కాలనీకి ప్రభుత్వము—మున్సిపాలిటీ అన్ని సదుపాయములు కలుగజేయగలవన్న ఆశాభావన్ని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ కే. రఘురామయ్య ఇటీవల వ్యక్తంచేశారు.

ఈకాలనీకి అవసరమైన సహాయాన్ని తాను కూడా అందచేయగలనని ఆయన హామీ యిచ్చారు.

టవున్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీ సి. సుబ్బారావు ఈకార్యక్రమానికిఅధ్యక్షత వహించారు.

ఇందిరాగాంధినగర్ కాలనీ అధ్యక్షుడు శ్రీ షేక్ హుస్సేన్ ప్రసంగిస్తూ ఈ కాలనీకి నీటిసరఫరా, విద్యుత్ దీపాలు, పాఠశాలం వంటి సౌకర్యాలు కలిగించేటట్లు చూడవలసిందిగా మంత్రికి విజ్ఞప్తిచేశారు.

శాసనసభ్యులు శ్రీమతి విజయరాఘవమ్మ ప్రసంగిస్తూ "ఈకాలనీలో నివసిస్తున్న 2 వేల కుటుంబాలకు యింటి పట్టాలు యివ్వవలసి ఉంది"— అన్నారు.

అనంతరం పట్టణ రజకసంఘమునుద్దేశించి ప్రసంగిస్తూ శ్రీ రఘురామయ్య "రజకకార్యానికి అన్ని సదుపాయాలు కలగ చేయడానికి తాను జిల్లా అధికారులతోను మున్సిపల్ అధికారులతోను సంప్రదించగలనని చెప్పారు.

ఈసంఘం అధ్యక్షుడు శ్రీ కె.నారాయణరావు ప్రసంగిస్తూ పట్టణంలోని నాలుగుచెరువులన్నిటి పూర్తి ఉపయోగించుకునే రజకులకు యిప్పించాలని రజక బాలురకు ప్రత్యేక హాస్టలు ఏర్పాటు చేయించాలని రజకుల సహకార సంస్థను ప్రారంభించడానికి ఆర్థిక సహకారం అందచేయాలని విజ్ఞప్తిచేశారు.

గుంటూరుకు ఆరుమైళ్ళ దూరంలోని వేమవరం రైతులు శ్రీ వి. రాధాకృష్ణ కుమార్, శ్రీ డి. రామారావుల నాయకత్వాన మంత్రి శ్రీ రఘురామయ్యను కలుసుకొని "కొమ్మమూడి డిస్ట్రిబ్యూటర్ కెనాల్"ను మంజూరుచేయించాలని కొంచెపాటికైనా తాము స్వంత రు. 10 వేలు యిచ్చుకున్నామని నివేదిస్తూ వినతిపత్రం సమర్పించారు.

శనివారం యిక్కడ పాలీటెక్నిక్ కాలేజి ఘటనకు నిరసనగా కళాశాల విద్యార్థులు నేమన్న ఇక్కడ తరగతులకు హాజరుకాలేదు.

కొందరు జై ఆంధ్ర ఫ్రంటు వాలంటీర్లు శ్రీ రఘురామయ్య, శ్రీ మద్దినుదర్శనం యింటికి విందుకు వచ్చినప్పుడు వ్యతిరేక ప్రదర్శనలు జరిపారు.

శ్రీ గోల్వాల్కర్‌కు జాగర్లమూడి ప్రభృతుల జోహార్లు

గుంటూరు, జూన్ 20 : రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అధినేత గురూజీ గోల్వాల్కర్ భారత జాతియతకు ప్రతిబింబమని, జాతి పునర్నిర్మాణమునకు జీవితమునర్పించిన త్యాగశీలియని, ప్రగాఢమైన ధార్మికతగల మహాపురుషుడని, వారి నిర్యాణం హిందువులకు అపూరమని, శ్రీ గురూజీ శ్రద్ధాంజలి సభకు అధ్యక్షత వహిస్తూ రాష్ట్ర స్వతంత్ర పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యులు అయిన శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి జోహార్లు అర్పించారు.

శ్రీ సీతా దండయ్యగారు హాలులో పూజ్యశ్రీ గురూజీ శ్రద్ధాంజలి కార్యక్రమము గుంటూరులోగల వివిధ వాణిజ్య, సాంఘిక, సాంస్కృతిక, రాజకీయ సంస్థల ఆధ్వర్యమున జరిగినది. 58 సంస్థలు పాల్గొన్నాయి.

లోక్‌సభ సభ్యులు, ప్రముఖ కాంగ్రెస్ నాయకులు అయిన శ్రీ మద్ది సుదర్శనం మాట్లాడుతూ శ్రీ గురూజీ చాలా నిరాడంబర జీవియని, వారి నిర్యాణం సంఘమునకేగాక యావద్భారత జాతికి తీరని నష్టమని అన్నారు.

భారత వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ తల్లం వెంకటప్పారావు శ్రీ జాస్తి వెంకటనారాయణ, శ్రీ మన్నవ గిరిధరరావు, శ్రీ పాపిరెడ్డి (ఎం. పి.) ప్రభృతులు పాల్గొన్నారు.

హిందూ రక్షణ కమిటీ కార్యదర్శి శ్రీ యస్. యస్. ఆర్. సంఘపాలు, విశ్వహిందూ పరిషత్ కార్యకర్త శ్రీ అశ్వత్థ నారాయణ, జనసంఘ్ మహిళా కార్యకర్త శ్రీమతి ఆది లక్ష్మి గారు శ్రద్ధాంజలి ఘటించారు.

ప్రభుత్వ వైఖరిపట్ల రైస్‌మిల్లర్ల ఆందోళన

బందరు జూన్ 21: ప్రభుత్వం తన విధానాన్ని పునః పరిశీలించి కొంత సడలింపు పద్ధతిని అవలంబించకపోతే మిల్లర్లలోని మొత్తంబియ్యం మిల్లులను మూసివేయడానికి మిల్లర్లు త్వరలో అత్యవసర సమావేశం జరిపి నిర్ణయం తీసుకొనే అవకాశం ముస్నదని ఒక వేళ అటువంటినిర్ణయాన్ని మిల్లర్లు గైకొంటే అందుకు ప్రభుత్వం ప్రభుత్వ విధానాలే కారణమని మిల్లర్లు ఎంతమాత్రమూ కాదని కొందరు బాధ్యతగల మిల్లర్ల ప్రతినిధులు విస్ఫుఇక్కడ తెలియజేశారు.

ప్రభుత్వ విధానంలో మార్పు రానిపక్షంలో వాణికందారులకు ముస్ముందు బియ్యం దొరకడం దుర్లభం కాగల అవకాశం వున్నదని ఇక్కడ అనుకొంటున్నారు.

మిల్లులలో ధాన్యం బియ్యం నిల్వల తనిఖీ పేరుతో ప్రభుత్వాధికారులు మిల్లర్లను చిన్న చిన్న కారణాలతో విపరీతమైన బాధలకు గురి చేస్తున్నారని. అవసరమైతే నిల్వలను పూర్తిగా ప్రభుత్వమే స్వాధీనం చేసుకొనగలదని బెదరి స్తున్నారని వారు ఆరోపించారు.

ఇన్‌కంటాక్స్ అధికారులు అంగీకరించిన ఆరుదల, లంగుదల కూడా ఈ తనిఖీ అధికారులు అంగీకరించకుండా ప్రవర్తించడంతో కృష్ణా జిల్లాలోని రైస్‌మిల్లర్లు భయాందోళన చెందుతున్నారు.

జిల్లాలో మొత్తం ఎనిమిది మిల్లులను — బందరు 4, దివితాలూకా 2, తేల్ప్రోలు 1, తరిగొప్పుల 1 — లను అధికారులు తనిఖీ చేస్తున్నట్లు తెలుస్తున్నది. (మ. పి.)



శ్రీ నిడమర్తి గోపాలకృష్ణ
అకోలా వ్యవసాయ విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులు

శ్రీ నిడమర్తి గోపాలకృష్ణ అకోలాలోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా నియమింపబడ్డారు. మహారాష్ట్ర గవర్నర్ అయినటువంటి పంజాబ్‌రావు కృషి విద్యాపీఠ్ వైస్ ఛాన్సలర్‌గా నియమింపబడటం ద్వారా దేశంలోని ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్తగా గౌరవింపబడ్డారు. ఏలూరు పట్నం గోదావరిజిల్లా నివాసులు వాస్తవ్యులు. శ్రీ గోపాలకృష్ణ పూనాలో విద్యాభ్యాసంచేసి బొంబాయి విశ్వ విద్యాలయం నుండి పట్టభద్రులు అయ్యారు. ఆయన ఎప్పుడూ ప్రథమ తరగతి విద్యార్థిగా ఉండి బంగారుపతకాలు గెలుచుకునేవారు. పదేళ్లపాటు వరి పరిశోధనా క్షేత్రంలో పని చేసి అనంతరం పూనాలోని వ్యవసాయకళాశాల మారినాయన అభివృద్ధి విభాగంలోకి మారారు.

1948 లో యు. యస్. ఏ. లో శిక్షణ పొంది ఇల్లినాయిస్ విశ్వవిద్యాలయం గోల్డ్ మాస్టర్స్ డిగ్రీ గడించారు. ఉద్యానకృషిలో భారతదేశం పేరు ప్రతిష్ఠలు నిలిపి ద్రాక్ష సంబంధ లాభసాటి పంటగా రూపొందించారు. అకోలా వ్యవసాయ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేసి యిప్పటి అభివృద్ధికి తోడ్పడ్డారు. అనేక పత్రికల్లో శాస్త్ర సంబంధమైన వ్యాసాలు వివిధాంశాలపై వ్రాసి ప్రశంసలు పొందారు.

రైల్వే మండలాలకు ప్రత్యేక సర్వీస్ కమిషన్లు
దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ హర్షం

హైదరాబాద్, జూన్ 20: ప్రతి రైల్వే మండలానికి వేరేగా సర్వీసు కమిషన్ ఏర్పాటు చేయాలన్న రైల్వేమంత్రి నిర్ణయం పట్ల దక్షిణమధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ కార్యదర్శి శ్రీ ఎ. వి. కె. చైతన్య హర్షం వెలిబుచ్చారు.

ఇందుకు తొలి దశగా ముజఫర్‌పూర్ ఈశాన్య రైల్వే సిబ్బందికి కొత్త సర్వీసు కమిషన్‌ను మంజూరు చేయుడానికి నిర్ణయించిన చారు.

సికింద్రాబాద్ రిక్రూటింగ్ సిబ్బందికి ప్రత్యేక సర్వీస్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ఈ యూనియన్ విజ్ఞప్తి చేసింది.

వెల స్వల్పం **శుభవార్త!** విలువ అధికము

శ్రీ మోహన్ లకీ పాస్ కీలు

3 వ త. గైడ్ రు. 1—60, 4 వ. గైడ్ రు. 2—00, 5వ త. గైడ్ 2—50
6, 7, 8, 9, 10 వ. ఇంటర్ మీడియెట్‌కు అన్ని సబ్జక్టులకు గలవు.

శ్రీ మోహన్ లకీ టెస్ట్ పేపర్లు

7 వ తరగతికి, 10 వ తరగతికి అన్ని సబ్జక్టులకు గలవు.

శ్రీ మోహన్ పాకెట్ డిక్షనరీ

ఫుల్ క్యాలికో — 572 పేజీలు (ఇం—తె.) వెల రు. 2—25.

శ్రీ మోహన్ వ్యాకరణ మందారం 6, 7, 8, 9, 10, రు. 1—60

శ్రీ మోహన్ బుక్ డిపో

సామారంగం చౌక్, విజయవాడ-1.

14 వ వారం

విడుదల. ఆంధ్ర. తారకరామ నవాబ్ నవాబ్‌రెడ్ [illegible]

మైసూరు [illegible]

మీ ఆదరణతో శతదినోత్సవానికి ముందుకొస్తున్నారు!

ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్

తాత - మనవడు

నిర్మాత కె. రాఘవ కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం దాసరి నారాయణరావు

సంగీతం : రమేష్ నాయుడు

THARAKARAMA

100 వ రోజు



విజయవాడ..శ్రీ విజయా టాకీస్
గుంటూరు ...శ్రీ విజయా టాకీస్
నెల్లూరు.......రంగమహల్
తెనాలి.......వీనస్ పిక్చర్ ప్యాలెస్
వైజాగ్.........జ్యోతీ థియేటర్
కాకినాడ.......క్రౌన్ టాకీస్
రాజమండ్రి..కృష్ణా పిక్చర్ ప్యాలెస్
తిరుపతి ......శ్రీ వెంకటేశ్వర టాకీస్
కర్నూలు.. ...నవరంగ్ టాకీస్
ప్రొద్దుటూరు.బాలాజీ టాకీస్
కడప.........రహమతియా పిక్చర్ ప్యాలెస్
హైదరాబాద్...సుదర్శన్ టాకీస్

జగపతి ఆర్ట్ పిక్చర్స్

బంగారు బాబు

ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత-దర్శకుడు: **వి.బి.రాజేంద్రప్రసాద్** B.Sc.,

మాటలు-పాటలు: ఆచార్య ఆత్రేయ సంగీతం: కె.వి.మహదేవన్ ఫొటోగ్రఫీ: ఎస్.వెంకటరత్నం DWICA. కళ: ఎస్.కృష్ణారావు

అన్నపూర్ణ ఫిలింస్ రిలీజ్

ANNAPURNA

Printed and Published by MADABHUSHI KRISHNASWAMI on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

తెలంగాణా ఎస్. ఎస్. సి. పరీక్షా ఫలితాలు

(9వ పేజీ తరువాయి)

87 91 85 86 87 88 to 95 97 98 99
701 02 to 07 09 to 13 22 25 26 35
33 35 39.

PRIVATE CANDIDATES
FIRST DIVISION: 45018 and 45034.
PASS DIVISION: 44611 12 13
15 to 19 21 to 24 26 to 28 24 26
to 41 43 44 46 48 49 51 52 53 56
57 59 60 62 to 65 67 69 to 79 81
82 83 85 88 89 91 92 93 95 97 98
700 02 to 15 18 to 29 31 to 41 43
to 47 49 50 52 to 55 59 60 62 65
66 67 69 71 72 73 75 76 78 79 to
85 87 91 to 95 98 802 to 05 07 09
15 16 19 22 to 28 30 33 to 37 39
40 42 to 52 53 74 76 78 80 to 85
87 to 99 900 01 02 11 to 13 20 to
28 25 26 28 29 31 to 34 36 38 40
to 49 51 52 53 55 56 58 59 60 62
64 to 74 76 78 80 to 84 86 87 89
to 92 95 97 98 99.
45000 01 03 04 05 to 10 12 13
21 22 to 26 29 to 33 35 36 37 40
47 48 50 51 52 54 to 62 63 to 68
70 to 79 81 to 86 88 89 to 95 101
to 24 26 28 29 30 33 34 35 36 39
40 41 47 51 52 64 66 69 72 77 78
79 37 82 94 95 97 507 11 12 14 15
16 17 18 19 20 21 22 24 25 28 30
33 36 39 40 42 43 45 46 47 49 50
51 52 54 55 58 60 62 63 64 65 68
67 67 69 70 71 73 74 75 81 85 87
89 89 90 91 92 94 96 97 98 304
07 08 09 14 18 32 35 36 37 44 45
46 50

Hyderabad city

FIRST DIVISION: 48008 09 13
17 27 42 46 53 63 65 67 70 95 114
16 18 20 24 37 40 41 44 47 53 59
61 65 67 74 75 78 842 892 614 33
34 45 49 57 72 75 78 80 93 98 700
16 875 87 90 92.
49014 28 30 36 38 45 49 53 59
56 538 41 686 94 798 817 21 35
941 43 46 74
50002 05 10 51 530
51106 449 51 61 62 64 94 505 14
17 19 20 22 29 30 42 651 62 63
66 71 72 79 804 05 10 63 915
52020 22 23 28 567 90 92 93 94
95 98 604 05 07 09 12 19
53365 449 518 32 41 43 694 734
57 62 853.
54012 to 16 18 to 23 25 26 28
30 31 33 34 36 37 38 43 to 53 55
to 58 64 [illegible] 70 72 73 74 76 77 80
82 85 87 88 91 94 97 99 100 01
to 06 07A 217 865
55004 53 236.
56925 28 30 31 36 51 67 76 80
88 91 92 95 96 57000
57001 04 34 51 63 72 73 79 90
105 12 16 27 28 29 30 32 33 34 42
474 76 79 90 99 632 39 47 56 63
69 74 96 700 17 19 34 36 37 49
84 874 83 97 956 61.
58040 41 42 45 47 48 51 56 65
83 124 214 29 59 60 82 91 94 97
332 44 46 48 875 901 04 05
59041 60 68 70 71 77 184 522
28 47 48 49 63 73 76 655 73 77
94 96 97 720 820 829.
60064 287 64460 65932

PASS DIVISION: 48000 to 07
10 11 14 15 16 18 19 21 to 26 28
29 31 to 34 36 to 41 43 44 45 47
to 54 56 59 61 62 64 66 68 69
71 72 73 75 77 to 82 85 86 89 to
93 96 to 102 04 to 13 15 17 19 23
25 to 36 38 39 42 43 45 46 48 49
54 to 58 60 62 to 64 66 68 70 to
73 76 77 79 82 83 87 88 90 93 94
to 202 04 05 07 10 to 11 21 32 to
37 39 41 43 to 48 50 51 54 55 56
59 60 61 62 64 to 72 74 79 to 83
85 to 91 97 99 300 to 04 11 12 14
15 19 23 32 to 36 45 49 50 52 63
64 66 72 85 to 88 93 95 402A 03
to 05 07 09 11 12 13 15 to 18 22
27 30 50 51 59 60 63 64 66 67 68
69 79 81 88 to 94 98 502 05 07
14 to 18 20 to 22 24 25 26 28 36
39 40 43 47 55 56 59 60 81 601 03
to 11 13 17 19 20 21 23 24 to 27
29 to 31 35 37 38 40 41 42 43 46
47 48 50 to 54 62 65 66 to 70 80
82 to 85 87 88 89 91 92 94 99 701
to 05 07 08 11 12 13 14 18 19 to
24 26 to 29 31 32 34 35 36 76 86
89 827 31 47 49 50 66 70 72 73
74 76 77 78 to 81 83 88 89 93 94
96 902 13 24 31 32 33 63 64 65
66 70 71 72 73 74 76 80 81 85 88
91 92.
49005 to 10 13 15 to 20 21 23
to 27 29 31 to 35 37 39 to 44 47
48 50 52 55 57 to 64 66 to 68 70
to 78 80 to 83 85 to 89 92 to 98
100 to 04 06 07 09 to 12 17 to
19 21 to 27 30 34 to 36 38 to 40
44 45 48 49 58 59 62 65 70 72 73
76 77 86 87 89 94 200 03 08 09
10 14 29 31 to 38 45 46 47 49 to
53 56 to 60 62 63 66 67 to 69 73
74 75 77 78 79 81 84 85 86 87 83
89 92 304 05 15 21 24 25 26 27 29
31 32 34 36 38 39 40 45 46 50 51
58 63 64 66 68 71 72 73 74 32 99
422 27 32 38 65 66 68 69 70 71
72 73 to 77 80 95 to 500 10 12
13 16 19 20 22 25 28 29 30 31 32
35 40 42 46 47 49 50 51 to 58 60
61 63 65 66 67 69 70 73 74 75 to
80 82 83 91 97 98 99 606 13 14
18 to 23 25 to 30 32 to 36 40 43
44 47 48 50 54 56 to 58 67 74 76
78 79 82 83 85 87 to 93 95 97 98
99 703 05 06 28 29 30 34 37 40
43 44 45 48 50 to 54 56 57 58 to
61 63 64 65 66 67 69 73 75 to 89
91 92 94 to 97 99 to 812 15 16
18 19 20 22 to 31 36 37 38 40 42
45 to 50 54 56 to 60 62 65 67 69
70 to 73 76 78 81 82 87 to 91 93
98 900 01 02 04 07 10 11 12 13
16 17 18 to 28 30 to 40 42 44 45
48 to 56 58 60 to 64 66 to 73 75
to 82 87 88 92 to 97 50000.
50003 04 06 to 09 11 12 14 17
to 20 22 to 26 29 to 34 38 43 49
70 76 79 88 89 105 08 09 10 12
22 24 29 31 32 33 36 37 39 63 311
to 16 35 37 43 45 51 61 66 67 426
41 43 64 65 66 to 74 76 77 78 81
84 92 93 95 96 502 06 09 10 to
14 16 18 19 21 23 24 27 28 29 32
34 to 38 39 to 42 45 47 49 52 54
55 to 57 59 61 to 63 65 to 69 71
to 77 80 81 85 86 88 89 92 to 96
99 602 03 04 06 08 09 10 to 13
16 17 19 to 15 30 31 34 35 38 39
40 42 45 46 48 49 50 to 61 63 78
80 83 86 92 to 711 13 14 19 26
27 29 32 73 77 804 13 14 33 34 36
38 40 42 51 52 54 58 66 69 71 80
81 92 97 to 900 06 21 27 33 34 45.
51097 48 60 62 67 68 69 70 to 74 78
79 80 83 90 92 94 98 101 to 05 08 10
to 17 20 24 26 31 33 34 35 36 37 39
40 to 44 58 59 60 62 64 67 68 69
70 76 77 78 83 209 13 14 16 18 19
20 22 24 25 27 30 31 34 36 38 39
41 43 44 45 46 47 48 49 50 to 54 56
to 62 64 65 68 72 73 74 76 77 79
80 81 98 99 301 02 04 07 08 11 to
20 23 24 to 28 30 34 35 36 39 41
42 49 59 64 66 to 69 72 73 76 78
79 81 to 85 87 91 to 98 400 01 04
10 11 12 13 20 21 26 27 29 30 33 37
38 39 43 44 45 50 52 to 56 58 59 60
63 65 67 71 to 75 79 to 81 83 85
to 93 95 to 504 08 10 11 12 15 16 18
21 23 25 26 27 31 32 33 35 36 38
40 41 44 54 55 59 61 62 68 69 71
72 73 75 77 78 79 86 91 99 601 02
03 07 08 09 10 22 27 30 44 64 65
67 68 69 70 73 74 75 76 78 84 85
87 88 90 96 700 04 29 30 34 54 56
77 806 08 11 12 13 14 16 to 21
23 to 28 30 31 34 36 37 38 39 40
43 to 49 52 to 60 62 65 66 68 74
84 85 94 95 99 900 01 06 11 12 14
18 29 31 32 35 37 38 40 42 43 50
51 52 53 55 64 66 77.
52006 16 17 19 21 24 25 30 to 37
41 42 44 47 49 51 52 79 85 89 98
110 13 201 02 05 08 25 26 31 35 to 39
41 43 55 63 69 94 97 301 06 15 17 22
23 24 to 32 44 46 50 69 78 84 420
21 30 77 78 80 82 83 85 86 89 92
97 98 500 to 05 17 19 26 41 44 to
53 55 58 59 60 62 64 65 66 71 73
74 75 76 79 81 to 89 91 95 97 99
600 01 02 06 08 10 11 13 14 16 18
20 to 23 25 26 27 30 31 32 39 40 45
50 52 53 78 769 76 79 81 86 809
41 to 45 47 to 51 53 75 77 83 88
908 43 44 58 59 70 91 98.
53019 13 14 45 46 53 57 65 70 to
75 77 80 to 84 87 92 93 96 98 99
101 02 03 04 06 08 10 to 19 21 25
28 34 35 38 39 53 63 67 76 92 93
95 99 200 02 03 06 11 30 34 38 39
50 52 53 68 300 01 05 07 to 16 20
22 23 26 36 37 38 39 43 to 50 52 to
56 58 to 63 66 67 69 to 74 76 77
78 80 82 85 87 to 94 96 99 400 08
09 13D 16 18 19 23 24 to 27 29 32
33 35 52 66 86 91 95 510 16 17 20
36 38 39 40 42 44 45 47 to 56 59
61 69 70 71 77 78 80 81 85 88 90
95 601 09 13 14 15 24 28 44 49 51
58 73 74 76 77 78 81 to 85 87 91
92 93 95 to 700 02 to 09 11 to 14
16 19 20 21 22 29 to 33 35 36 43
45 46 47 48 50 53 54 55 56 59 60
61 61A 63 65 to 69 73 77 78 79 80
82 85 87 88 90 to 802 04 to 07 09
to 14 16 to 26 28 to 31 33 to 38
42 43 45 to 52 54 to 58 60 to 65
67 70 to 74 77 78 80 to 83 90 to
900 03 to 06 10 to 14 16 17 20 21
22 25 to 28 32 33 38 43 44 46 47 49
50 53 56 60 to 70 72 73 75 to 82 84
to 94 96 97 99 54000.
54001 02 08 09 11 27 29 39 42 54 59
to 63 65 67 68 71 78 79 81 83 84
89 92 05 96 116 22 24 29 32 33 35
30 37 39 40 41 43 46 60 61 68 98
202 04 19 to 23 26 30 35 36 42 44
59 63 69 70 75 80 81 83 84 to 85 88
90 94 95 304 14 15 to 18 20 to 28
31 34 35 to 41 46 88 88 97 414 15
16 18 19 24 26 27 36 74 86 99 501
02 05 to 14 16 17 18 20 21 22 25
27 29 31 36 37 38 43 51 52 53 55
56 57 61 62 63 66 67 68 70 to 75
77 to 589 592 to 95 99 624 26 27
31 32 33 34 36 37 38 40 to 51 53
to 58 60 61A 63 717 18 22 25 31 32
40 46 49 50 57 58 60 63 64 67 68
70 71 72 76 77 78 81 84 86 90 830
33 36 39 43 45 46 51 55 60 61 to
64 65 67 to 71 73 to 75 77 78 82
83 84 94 900 02 09 10 18 19 20 22
38 53 54 57 58 71 72 73 74 to 88
90 to 97 99 55000.
55003 05 06 12 21 33 34 37 to
47 49 51 52 55 56 57 59 61 to 65
67 69 70 71 72 75 80 81 82 91 94
95 96 112 13 14 17 22 51 66 73 56
202 06 33 37 38 39 40 55 56 57 58
59 61 66 67 68 70 71 72 74 75 76
77 313 15 17 18 20 48 53 55 66 71
72 73 74 79 81 85 403 09 45 46 65
67 517 to 21 23 to 32 35 37 39 40
42 to 45 48 to 51 56 58 61 63 64
to 67 69 to 75 78 80 to 83 88 90
to 93 95 98 99 603 04 07 11 24 30
32 45 48 50 52 54 55 57 to 63 65
to 67 69 71 73 83 91 717 23 33
50 56 60 61 76 91 92 94 95 97 98
99 801 03 to 10 22 56 57 62 80 to
82 85 86 88 89 to 904 05 to 16
20 to 29 31 33 to 35 39 43 45 46
49 to 55 57 to 62 64 to 71 74 to 87
89 91 92.
56009 to 12 21 25 27 31 to 33
35 38 to 43 46 48 51 to 54 57 59
63 64 66 68 69 73 83 87 88 93 94
to 97 100 to 102 117 to 119 122
128 129 132 135 139 to 42 46 48
49 52 53 62 to 64 66 69 79 203 04
62 63 65 66 71 72 95 97 301 03
20 30 53 56 58 60 67 80 81 84 85
88 95 96 400 01 02 17 22 25 to 28
38 43 56 504 08 09 11 12 14 26 35
36 42 44 61 to 63 66 67 84 86 615
43 60 69 70 71 84 86 88 92 94 95
97 711 12 13 41 81 90 92 95 804
05 12 20 36 66 67 68 70 79 80 81
83 85 87 91 94 95 96 97 to 06 08
to 24 32 to 35 37 to 50 52 55 to
59 61 to 66 69 to 73 75 77 78 79
82 83 to 87 89 90 93 94 97 98.
57002 03 05 to 07 09 to 14 15 to
22 24 25 27 to 33 36 38 39 to 49
52 54 to 57 59 to 61 64 65 69 to
71 74 to 78 80 to 88 91 92 94 to
96 98 99 101 to 04 07 to 11 14 15
17 to 21 23 24 26 35 to 37 40 41
48 49 53 54 68 72 76 to 78 80
82 91 93 94 96 97 200 01 03 04 05
12 14 to 16 31 32 30 to 45 49 51 to
53 55 56 59 to 62 64 to 73 77 85
88 91 95 304 08 12 16 20 21 to 25
43 46 to 48 426 31 33 34 to 36
44 53 17 72 75 78 80 to 86 88 89
91 92 503 11 18 38 40
60 64 72 73 77 80 81 83 86 611
12 16 to 20 22 28 35 36 38 40 42
43 45 50 51 52 53 57 59 61 62
63 66 70 73 77 78 82 84 to 86 88
89 94 98 701 03 04 06 07 08 10 11
14 16 20 21 24 25 26 27 29 32
43 46 47 51 52 55 56 57 59 62
62 66 67 69 72 75 78 81 82 86
90 99 802 07 11 16 18 20 21 23
25 26 27 30 31 32 33 41 46 47 52
58 59 60 62 63 64 67 to 70 71 72
73 75 to 78 80 82 84 89 93 95 96
98 99 901 02 04 05 to 08 10 14
16 17 19 23 25 29 32 37 41 44 46
50 53 54 55 57 58 59 60 66 72
to 74 76 80 58000.
58028 29 36 44 49 50 52 57 59
63 64 66 70 71 73 84 102 03 04
11 12 18 21 22 29 31 34 to 37 38
59 60 89 96 202 10 15 17 18 20
21 to 27 30 31 33 34 46 47 54 61
63 65 68 69 73 76 79 85 87 88 89
90 92 93 96 99 301 02 03 05 07
09 10 12 13 14 17 19 20 22 to 23
30 31 34 to 38 40 to 43 45 49 50
51 53 63 65 71 74 84 89 90 91
468 72 74 78 80 86 512 to 16 18
627 to 30 53 59 72 75 715 16
19 20 21 29 31 44 45 54 to 56 68
79 97 803 53 54 76 79 80 83 85
87 902 03 09 14 16 20 25 26 32
34 36 37 41 42 62 73 74 79 84 85
99.
59002 07 10 11 16 17 22 24 to
28 34 36 61 to 67 69 72 to 76 78
81 91 109 16 21 28 30 31 40 46
47 48 49 50 51 52 55 57 59 62 66
69 70 78 82 92 93 94 99 201 02
18 20 27 47 48 to 50 54 55 58 65
67 70 72 73 74 77 78 79 83
84 97 98 305 09 11 18 20 21 28
52 33 36 37 41 42 43 49 57 70 73
77 81 83 84 402 07 12 20 27 41
43 51 59 62 65 66 70 74 76 77 81
85 89 513 17 19 21 24 26 29 32 33
34 35 40 41 43 44 50 to 57 59 60
61 62 64 66 67 to 72 74 75 79
88 91 92 93 95 98 99 600 01 04
to 07 15 16 18 25 28 31 32 33 37
39 to 42 44 45 47 50 51 52 54 56
57 59 65 67 72 74 76 79 82 85 86
87 91 98 99 701 02 04 07 09 23
25 27 29 to 33 35 36 38 43 44 46
53 57 58 59 61 63 to 72 74 to 77
79 92 800 01 03 to 15 17 19 21 22
24 25 26 27 28 30 to 34 36 38 39
41 42 43 47 48 61 65 71 79 83 85
95 907 09 25 27 39 43 69 90 91 93
97 99 60000.
60005 06 07 09 10 12 to 16 18
to 23 25 to 36 38 to 41 43 44 45
49 57 61 65 67 71 72 86 87 98 99
101 46 58 59 64 66 73 79 80 81
93 204 70 74 82 83 86 88 89 507
11 26 45 55 57 59 73 77 452 72 84
87 93 96 98
63888 924 27 31 32 38 39 40 42
64252 318 50 59 65 66 70 32 84
96 400 01 03 26 27 34 41 42 44 45
46 53 69 71 72 509 21 26 39 31
46 53 55 57 59 61 62 65 66 67 628
62 63 71 97 742 53 61 62 64 65 69
70 71 73 74 75 82 83 86 800 12
14 15 16 17 19 21 23 to 27 29 30
33 34 36 40 47 48 51 52 54 55 67
68 70 71 73 88 89 90 93 94 97
900 01 02 21 22 23 26 27 32 34
37 38 39 53 54 57 60 61 62 71 83
84 87 88 89 94
65004 38 40 41 42 43 50 126 61
63 390 91 94 95 99 401 03 05 06
07 10 11 12 14 18 22 23 24 28 31
37 38 43 44 47 48 51 53 34 55
57 58 60 62 66 72 73 74 75 77 78
80 81 82 84 86 87 89 98 505 13 14
18 20 37 39 41 54 56 65 67 68 70
71 73 75 79 80 81 82 85 86 87 88
90 601 03 06 07 09 12 23 24 25 26
33 36 39 55 57 67 69 71 72 81 82
83 89 90 91 95 701 10 22 27 53 54
58 76 88 97 804 51 64 95 931 47
62 63 95.
66021 to 25 27 36 39 41 48 49
50 55 56 57 59 60 63 64 68 69 72
73 79 80 87 88 95 96 98 100 03 04
07 08 11 12 23 24 40 42 43 82 86
97 206 25 32 76 86 395 96 97 98
434 40 47 53 to 56 62 63 64 508
31 45 48 83 85 630 34 64 65 66
72 78 82 91 715 16 23 27 97 801
35 37 81 83 908 17 22 56 56 70
72 76.
67123 97 284 85 86 88 369 78
90 91 92 94 95 96 403 05
FIRST DIVISION: 60519 635 65
703 25 55 62 68 69 75 76 91 95 97
[illegible] 03 [illegible] 07 21 23 26 [illegible]
55 60 65 66 68 70 81 87 96 910 50
55 56 68 77 81 86.
61106 337 77 78 582 85 89 603
734 36 60 805 08 22 25 27 28 47
65 66 87 89 95 97 911 12 20 30 33
38 40.
62030 41 43 44 48 50 51 53 54 55
56 58 59 61 65 66 67 68 69 71 72 74
75 76 78 85 88 89 93 95 96 97 98
302 10 517 73 88 95 96 603 08 608
12 61 69 73 925 45 54 57 58 59 61
66 69 81 84 90 95 98.
63006 08 19 26 39 48 55 59 65 66
224 341 48 54 56 62 448 600 47 48
63 87 93 99 702 21 22 24 26 37 38
52 53 69 78 80 81 82 85 89 92 94
805 07 08 26.
PASS DIVISION: 60511 13 14 16
to 18 20 to 23 25 27 28 30 31 to
34 36 37 39 40 to 42 44 to 50 52 to
64 66 67 69 to 74 76 to 88 91 to
99 601 to 04 06 to 11 13 to 34 37
to 50 52 to 61 63 67 to 75 77 to
86 89 90 92 to 95 97 to 702 05 to
10 12 to 23 26 30 to 32 34 35 37
to 49 51 to 54 56 to 61 63 to 67
70 to 72 77 78 80 to 93 96 98 99
801 05 06 09 to 20 22 24 25 27 29
30 32 33 35 to 42 44 46 to 53 56
to 59 61 to 64 67 68 70 72 74 to
76 78 80 82 83 to 86 89 to 95 97
to 99 901 to 05 08 to 14 16 18 20
22 24 to 34 36 37 40 to 49 51 to
54 57 to 67 70 to 73 75 78 79 82 83
84 85 87 to 92 95 98 61000.
61001 to 07 09 to 11 13 to 18 21
to 27 30 to 32 34 35 37 44 to 46
49 54 55 57 59 72 73 to 75 79 80
82 to 95 97 to 100 03 05 09 10 11
12 15 16 20 23 27 36 77 79 31 85
86 92 205 06 12 to 19 22 to 25 27
29 30 to 32 35 38 52 53 to 59 62 66
to 68 71 72 74 79 82 83 84 88 90
92 94 95 98 301 02 04 to 06 12 13
15 20 28 29 to 33 35 36 40 to 44
46 to 53 60 to 64 71 73 74 76 81 82
84 87 88 90 93 94 99 410 11 39 to
45 49 50 54 61 to 63 67 68 75 76
78 79 86 506 07 to 13 15 to 21 24
26 27 28 to 30 41 44 45 48 49 52
to 54 58 59 63 65 67 69 70 71 75
80 83 84 86 to 88 90 to 94 96 to
99 601 04 to 14 16 to 27 29 to 33
35 to 46 48 to 53 56 to 61 63 to 85
87 to 96 98 to 707 09 to 28 30 31
35 37 to 44 46 to 55 57 to 59 61
64 to 95 97 to 800 06 10 to 19 21
23 26 29 to 31 33 34 36 to 42 44 45
48 56 to 59 67 to 71 73 to 75 77
to 79 81 to 83 85 86 88 91 to 94
98 to 906 08 09 13 14 14-A 15 to
25 27 to 29 31 34 to 37 41 43 to 50
52 to 54 56 to 60 67 74 84 to 87
89 91 94 to 96 97 99.
62008 10 18 42 45 46 52 57 64
70 77 80 81 to 84 94 99 to 103 05
to 10 12 to 18 20 24 27 29 to
32 34 36 to 45 48 50 to 54 56 61
63 to 65 67 to 73 78 to 81 83 to
85 88 90 95 to 203 05 to 19 39 33
36 38 44 to 48 50 55 59 60 62 64
70 72 77 82 to 85 87 91 to 93 95
97 to 301 03 to 09 12 to 15 17 to
21 24 25 28 30 35 37 39 to 42 44
to 47 51 56 to 59 61 to 63 65 71
72 74 75 84 87 to 89 92 97 99 400
01 15 16 28 34 to 36 43 to 45
47 53 54 66 73 79 80 84 92 93 97
99 500 01 03 to 05 07 08 to 10
12 to 16 19 56 59 61 to 67 69 to
72 74 to 81 83 to 87 89 90 92 to
94 98 to 602 04 to 07 09 10 26 31
51 56 57 61 62 68 69 75 77 82 85
705 18 19 32 to 38 41 42 45 48 to
50 54 71 73 74 76 79 80 802 to 07
09 to 11 13 to 18 20 21 24 32 35
42 44 to 46 48 to 55 57 to 60 62
to 68 70 to 72 74 to 82 85 89 to
921 23 24 28 29 34 35 37 40 41 43
44 46 47 49 52 55 60 62 63 67 68
70 to 75 77 79 80 82 83 86 88 91
92 96 97 99 63000.
63001 07 09 11 to 14 16 17 18
20 21 23 25 27 28 29 31 32 35 36
to 38 40 to 44 46 47 49 51 57 58
60 to 64 67 69 70 72 to 77 79 80
81 82 100 03 05 06 09 14 16 31 31
32 35 36 42 44 48 52 53 59 71 81
96 97 202 05 08 09 10 13 14 17 18
25 26 27 31 40 74 95 303 04 05 10
12 16 25 30 31 33 35 36 37 39 42
44 45 50 53 55 57 61 66 71 73 74
79 85 87 88 89 92 95 96 400 02 03
06 14 15 25 27 to 30 36 37 38 41
42 44 46 49 50 52 58 59 60 64 65
66 68 69 70 71 80 82 84 to 87 92
602 04 50 67 68 70 72 73 to 76 79
80 83 84 86 87 88 91 93 94 96 99
601 02 04 05 06 07 11 14 15 16 18
20 21 23 to 27 32 to 37 39 40 42
45 46 50 52 53 55 59 60 61 62 65
68 69 73 76 78 80 to 83 86 88 92
95 96 98 700 03 to 06 09 to 13 16
27 29 to 36 39 to 44 47 51 54 56
57 60 66 67 68 70 71 73 75 86 88
90 95 97 98 804 06 09 13 15 16 21
22 63825

PRIVATE CANDIDATES
FIRST DIVISION Nil
PASS DIVISION. 63860 61 64 to
69 73 76 78 80 81 82 86 88 89 94
98 900 01 03 04 07 08 14 18 18-A
31 36 58 59 70 72 77 78 81 83 84
88 90 93 94 97 98.
64002 04 10 12 13 18 19 21 23
31 33 35 38 39 40 48 68 78 81 82
84 147 201 02.
66608 10 15 18 19 21 22 24 985
86 91-A 91-B.

WITHHELD FOR MALPRACTICES: 100 3870 4696 97 14521 74
79 97 98 653 18912 19618 693 807
959 20401 4890 to 99 908 to 917 28
29 32 43 to 49 51 61 62 65 to 67
71 74 78 79 82 to 85 87 88 91 92
94 97 99
25001 06 13 14 16 to 19 23 25
26 29 31 to 33 41 43 48 49 52
to 56 59 to 61 64 to 69 72 to 75
88 90 to 93 97 to 101 10 to 14 23
37 39 42 to 46 49 51 52 55 56 58
76 to 78 80 98 99 221 23 29 31 34
to 36 39 40 43 45 47
27712 67 71 810 38 922 30902
31020 49 84 107 37 63 300 62 469
811 17 32230 57 58 70 77 301 77
411 500 34832 39077 43253 629
45401 to 80-B 48659 61 77 61962
73 78 79 98 62001 03 27 63155
64377 94.

TO BE COMMUNICATED TO the HEADMASTERS SHORTLY:
8849 to 51 903 to 11 9097 979 80
82 83 84 10542 543 897 98 901 02
to 08 14514 15514 16975 91 to 99
17365 66 67 69 70 73 401 18924 38
45 68 77 85 19150 54 78 79 206
988 20579 617 702 56 64 65 24217
18 19 5277 31971 75 33321 35024
25 28 30 34 36416 37157 58 72
74 39692 750 42274 76 77 78 81
82 83 to 93 95 43111 338 469 70
584 86 914 44635 717 48223 751
53 55 57 69 70 806 50093 295 96
304 51303 52090 91 437 982 53659
63 55994 to 97 99 56361 434 991
57015 66 59021 471 721 60246 61289
801 to 04 53 54 55 60 61 910 51
62000 922 50 63857 62 70 84 63915
45 65 75 64017 41 532 842 65594
674 66031 118 516 605 06 887 989
91 67203 11 17 65 67 69 82 300 04
19 403 05 06

ధర్మవరంలో విద్యుత్తు పరికరాల ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం

హైదరాబాద్, జూన్ 21: వరంగల్ సమీపంలోని ధర్మవరంలో ఒక విద్యుత్తు పరికరాల ఫ్యాక్టరీకి గవర్నరు సలహాదారు శ్రీ హెచ్.సి.శరీన్ నిన్న ప్రారంభోత్సవంచేశారు. దేశం అభివృద్ధి చెందాలంటే అన్ని ప్రాంతాలలో పరిశ్రమలను నెలకొల్పాలని ఆయన అన్నారు. దేశంలోని ఇతర పరిశ్రమలతోపాటి చేయడానికి వీలుగా న్యాయమైన వస్తువులను తయారు చేయాలని ఆయన చెప్పారు.

రు. 11 లక్షల వ్యయంతో ఆంధ్రప్రదేశ్ ఉపకరణ పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్, ఒక ప్రైవేటుపారిశ్రామికవేత్త జాయింట్ రంగంలో ఈ ఫ్యాక్టరీని ప్రారంభించారు.

వెనుకబడిన ప్రాంతంలో ఈ ఫ్యాక్టరీ నెలకొల్పబడినందుకు ప్రభుత్వం నుండి [illegible] పారిశ్రామిక వేత్తకు 10 శాతం [illegible] పరిశ్రమలశాఖ డైరెక్టర్ శ్రీ వెస్. బాహిర్ [illegible] చేశారు.

పలుచోట్ల అనుబంధ కళాశాలల అధ్యాపకుల సమ్మెకొనసాగింపు

విద్యార్థి సంఘాల మద్దతు

విజయవాడ జూన్ 21: రాష్ట్రంలోని ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీల అనుబంధ కళాశాలల అధ్యాపకులు ప్రారంభించిన సమ్మెను బలపరుస్తూ అనేక సంస్థలు తీర్మానించాయి. ఈ సమ్మె వివిధ ప్రాంతాలలో నేడు కూడా జరిగినట్లు వార్తలు అందాయి.

ఒక సంయుక్త ప్రకటన చేస్తూ అధ్యాపకుల కోర్కెలను వెంటనే తీర్చాలని నిర్ణయించిన ప్రకారం పరీక్షలు జరిగేటట్లు చూడాలని గవర్నరు సలహాదారుకు విజ్ఞప్తి చేశారు. (ప. ఎ.)

విజయనగరం

విజయనగరంలోని మహారాజా కళాశాల మహారాజా మహిళా కళాశాల మొదలగు వాటికి చెందిన అధ్యాపకుల నిరవధిక సమ్మె చేస్తున్నారు. మూడు కళాశాలల విద్యార్థుల యూనియన్లు సమ్మెను బలపరుస్తున్నాయి. గవర్నర్ సలహాదారుకు అధ్యాపకులకోర్కెలను ఆమోదించి, విద్యా సంవత్సరాన్ని కాపాడ వలసిందిగా కోరి [illegible]గ్రాములు ఇచ్చారు.

విశాఖపట్నం

తమ కోర్కెలను పరిష్కరించాలని కోరుతూ అనుబంధ కళాశాలల సంఘం యిచ్చిన పిలుపు ననుసరించి మిసెస్ ఎ. వి. ఎన్. కళాశాల అధ్యాపకులు నేడు నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఇంటర్మీడియెట్ ప్రాక్టికల్ పరీక్షలకు ఎట్టి యిబ్బంది కలుగలేదు.

సమ్మె చేస్తున్న అధ్యాపకులు విద్యార్థులకు నష్టం కలగకుండా చూడగలరని స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఆర్. పాండురంగారావు అన్నారు.

ప్రిన్సిపాల్ శ్రీ దివాకర్ల రామమూర్తి మరి కొందరు అధ్యాపకులు తరగతులను నిర్వహించామని చెప్పారు.

ఒంగోలు

ఒంగోలు సి. ఎస్. ఆర్. శర్మకళాశాల అధ్యాపకులు జూన్ 20 నుండి నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఒంగోలులోని పలువురు విద్యార్థి నాయకులు అధ్యాపకుల సమ్మెపై

సమ్మెలో మరికొన్ని కళాశాలల అధ్యాపకుల చేరిక

విజయవాడ, జూన్ 21: నిన్న ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ ప్రాంతాలలోని అనుబంధకళాశాలలలో ప్రారంభమైన సమ్మె రెండవ రోజున ఎంతో ప్రోత్సాహకరంగా ఉంది. నిన్న సమ్మె ప్రారంభించినది 37 కళాశాలలు కాగా ఈనాడుసమ్మె చేస్తున్న కళాశాలల సంఖ్య 40కి పెరిగింది. అని అనుబంధ కళాశాలల అధ్యాపకసంఘం ప్రధాని కార్యదర్శి శ్రీ ఎం. జె. మాణిక్యాలరావు ప్రకటించారు.

విద్యార్థి పరిషత్తు సంపూర్ణ మద్దతు

విజయవాడ, జూన్ 21: అనుబంధ కళాశాలల అధ్యాపకులు తమ సమస్యల పరిష్కారానికి ప్రారంభించిన నిరవధిక సమ్మెకు పూర్తి మద్దతునిస్తూ, అఖిలభారతీయ విద్యార్థి పరిషత్తు ఒక ప్రకటనచేసింది.

రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ పిరాట్ల వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో ప్రభుత్వం ఈ సమస్యలను ప్రతిష్ఠాకరంగా భావించక అధ్యాపకుల న్యాయ సమ్మతమైన కోర్కెలను పరిష్కరింపవలసినదిగా ఆయన విజ్ఞప్తిచేశారు.

వివాహం వాయిదా

జూన్ 24వ తేదీ రాత్రి తమిరిస గ్రామంలో జరుప తలపెట్టిన మా కుమారుడు చి. గంగాధరరావు, కుమార్తె చి. సౌ. విద్యుల్లత వివాహం అనివార్య కారణాలవల్ల ఆపుచేయడమైనదిగాన బంధు, మిత్రులకు తెలియజేయడమైనది.

ఇట్లు
తమిరిస — కొల్లి వెంకటరామయ్య
21-6-73 — కొల్లి వెంకటావమ్మ

దేనినైనా సరే బాగా చూడగలిగేందుకు...
ఫిలిప్స్ ఫ్లూరసెంటు ల్యాంప్

సాంకేతిక విజ్ఞాన పురోగమనంలో మరో అత్యద్భుతమైన మలుపు; మీకు కావలసిన చోటల్లా హెచ్చు వెలుగునిచ్చేందుకు లోపలే అమర్చబడిన అద్దము వంటి రిఫ్లెక్టర్

విజమే మరి ఫిలిప్స్ TI మరియు TLF ల్యాంపులు సాంకేతికంగా మిగిలిన వాటికన్నా ముందడుగు వేసినవి. ఉదాహరణకి ఫిలిప్స్ TLFనే తీసుకోండి. దీనికి లోపలి పార్శ్వ వైశాల్యములో 2/3 భాగము ముందే వేయబడిన అద్దపు కోటింగ్ వుంటుంది. దీనివలన మీరు కోరిన చోటల్లా 1.8 రెట్లు హెచ్చు ప్రకాశవంతమైన వెలుగు పూర్వపు విద్యుచ్ఛక్తి ఖర్చుతోనే లభిస్తుంది. అంతేకాదు దీని ట్రిపుల్ కాయిల్ మరియు ఏనోడ్ రింగ్ నల్లని చిహ్నాలు లేకుండా చేసి మీకు హెచ్చు ప్రకాశవంతమైన వెలుగును సాధ్యపరుస్తుంది. ప్రశస్తమైన వాటికి ఎప్పుడైనా సరే ఫిలిప్స్ ప్రథమశ్రేణికి చెందినదే.

ఇది ప్రపంచ వ్యాప్తి చెందిన ఫిలిప్స్ సాంకేతిక విజ్ఞాన ఫలితం

శ్రేష్ఠతను తెలిపే ఈ గుర్తు కోసం చూడండి



PHILIPS
చక్కని లైటు కావాలంటే ఫిలిప్స్ దానిని మొట్ట మొదట తయారుచేస్తుంది.
ఫిలిప్స్
ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్

పేరెన్నిక గన్న ప్రీమియర్ అంటే



వీటన్నిటి యొక్క అద్భుతమైన పని తనము వలననే, వీటికి 'ప్రీమియర్' అనే పేరు పెట్టబడింది
'ప్రీమియర్' ప్రగతికి, సమృద్ధికి సరికొత్త మార్గము
PAL ప్రీమియర్ ఆటోమొబైల్స్ లిమిటెడ్, బొంబాయి.
VISTA S-PAL 3007 TEL



విజయవాడ, గుంటూరులలో సంయుక్త 12 వ వారం



ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. H-6

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి : 38 సంచిక : 164 విజయవాడ 23-6-1973 శనివారం 8 పేజీలు 16 పైసలు

స్టాక్స్ కోరింత దగ్గు మందు
తీవ్రమైన కోరింత దగ్గును అతి త్వరలో నివారించును.
జి. యస్. స్టియర్సు & కంపెని,
21, ఎర్రబాలు శెట్టి వీధి, మదరాసు-1.
అన్ని మందు షాపులలో దొరుకును.
ఆంధ్రప్రదేశ్ కు ఏజెంట్లు: సిటీ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్, విజయవాడ-1.

బెస్ట్ ప్రింట్ అండ్ డైయింగ్
టెరిలిన్, కాటన్, సిల్కు క్రొత్త, పాత వస్త్రములకు అత్యంత ఆధునికమైన డిజైన్లలో ప్రింటింగ్, డైయింగ్ చేయబడును
బెస్ట్ డ్రైక్లీనర్స్ అండ్ డైయర్స్
అరండలుపేట, విజయవాడ-2.
ఫోను: 74562

బీహార్‌లో 24 మంది మంత్రుల రాజీనామా : గవర్నర్ ఆమోదం

ఆదివారం శాసనసభ పార్టీ సమావేశం జరగనుండగా రాష్ట్ర రాజకీయాలలో ఆకస్మిక పరిణామం

పాట్నా, జూన్ 22:

నలభై మంది సభ్యులుగల బీహార్ మంత్రివర్గంలో, అసమ్మతివర్గీయులైన 24 మంది మంత్రులు నేడు తమ పదవులకు రాజీనామా చేసి, శ్రీ కేదార్ పాండేను పార్టీ నాయకత్వంనుండి తొలగించడానికై 'స్వేచ్ఛగల కాంగ్రెస్ వాదులు'గా పని చేయాలని నిర్ణయించుకోడంతో బీహార్ రాజకీయాలలో ఆకస్మికమూ ఆశ్చర్యకరమూ అయిన పరిణామాలు ఉత్పన్నమైనవి.

24 మంది మంత్రుల రాజీనామా లేఖలను ముఖ్యమంత్రి శ్రీ పాండే, రాష్ట్ర గవర్నర్ శ్రీ భండారేకు పంపగా, ముఖ్యమంత్రి సిఫార్సుల ప్రకారం ఆయన వాటిని ఆమోదించారు.

ఈ 24 మంది మంత్రులూ తమ రాజీనామాలను వేర్వేరుగా ముఖ్యమంత్రి శ్రీ కేదార్ పాండేకు సమర్పించారు.

రెవిన్యూ మంత్రి శ్రీ చంద్ర శేఖర్‌సింగ్ నివాస భవనంలో అసమ్మతి వర్గానికి చెందిన మంత్రుల సమావేశం జరిగింది. రాజీనామాలు సమర్పించాలని ఆ సమావేశంలో నిర్ణయం గైకొన్నారు. తరవాతవీరు నేటి ఉదయం 11 గంటలు దాటిన పిమ్మట తమ రాజీనామా లేఖలను విడివిడిగా ముఖ్యమంత్రికి పంపారు.

పార్టీ వ్యవహారాలలో ప్రభుత్వ సభ్యులు విభిన్న దృక్పథాలు కలిగి ఉండరాదని రాజ్యాంగ రీత్యాగాని న్యాయ శాస్త్రరీత్యాగాని నిషేధం ఏమీలేక పోయినప్పటికి పదవులకు రాజీనామా ఇవ్వడమే శ్రేయస్కరమని సమావేశంలో ఏకగ్రీవంగా అభిప్రాయ పడడం జరిగిందని రెవిన్యూ మంత్రి శ్రీ సింగ్ విలేఖరులకు తెలియ జేశారు.

రాజీనామా చేసిన మంత్రుల పేర్లు ఇవి: శ్రీయుతులు దరోగా ప్రసాద్‌రాయ్, చంద్రశేఖర్‌సింగ్, లలితేశ్వర్ ప్రసాద్‌సాహి, జగన్నాథ మిశ్రా, లహతన్ చౌధురి, నరసింగ్ బైతా, రామరాజ ప్రసాద్‌సింగ్, రఫిక్ ఆలం, శ్రీమతి రాందులారీ సిన్హా, (కేబినెట్ మంత్రులు) శ్రీయుతులు రమేష్‌ఝా, రాధానంద్‌ఝా, హేమంతకుమార్‌ఝా, భిసంనారాయణ సింగ్, నగీనారాయ్, రామప్రసాద్‌సింగ్, బంధు మహతో, రాందేవ్‌రాయ్ బిహారీలాల్, మిశ్రీ సదా, పృథ్వీ చంద్ కిస్కూ, శ్రీమతి మనోరమ పాండే (స్టేట్ మంత్రులు) శ్రీయుతులు రామ్‌దేనిరాయ్, మదన్ ప్రసాద్ సింగ్, రామ్ భిక్షా చౌధురి (డిప్యూటీ మంత్రులు).

కేంద్ర రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా తన స్వంత జిల్లా అయిన సహార్సానుండి రాగానే వీరు తమ రాజీనామా లేఖలను పంపడం జరిగింది.

ఈ రాజీనామాలను గురించి కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకరదయాల్ శర్మకు టెలిఫోన్ ద్వారా తెలియజేశారు.

తనకు వ్యతిరేకంగా, తనను తొలగించడానికై కృషి చేస్తున్నమంత్రులు రాజీనామా చేయాలని ముఖ్యమంత్రి శ్రీ పాండే గట్టిగా కోరినందు వల్లనే వీరు ఈ వైఖరిని అవలంబించినట్లు తెలుస్తున్నది.

రాజీనామా చేసిన మంత్రులలో 9 మంది కేబినెట్ హోదా మంత్రులు, 12 మంది స్టేట్ మంత్రులు, ముగ్గురు డిప్యూటీ మంత్రులు ఉన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ పాండే వ్యాఖ్య

అసమ్మతి వర్గీయులైన 24 మంది మంత్రుల రాజీనామాలను ఆమోదించవలసినదిగా తానుగవర్నరుకుసిఫార్సుచేయనున్నట్లు బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కేదార్ పాండే ఇక్కడ తెలియ జేశారు.

ఈ ఖాళీలను ఒకటి, రెండు రోజులలో

మిగతా 2 వ పేజీలో

ఛత్రే - ఛత్రే

'మనం యింకా ఎక్కువ సేపు ఉండాల్సొస్తుందేమో' మన మంత్రి గారు గోధుమ కోటా తీసుకు రావటానికి పంజాబ్‌కు యిప్పుడేకి విమానం ఎక్కారు

'శరీన్ హామీల దృష్ట్యా టీచర్లు సమ్మె విరమించాలి'

మార్చిలో చేసిన వాగ్దానాన్ని కళాశాలల ఉపాధ్యాయులు మన్నించాలని రాష్ట్రప్రభుత్వం విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 22: కళాశాలల ఉపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయులు తమ సమ్మెను వెంటనే విరమించి, విద్యార్థుల చదువు విఘాటంకంగా సాగిపోవడానికి తోడ్పడవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం నేడు విజ్ఞప్తిచేసింది.

ఆంధ్ర ప్రాంతంలోని అనుబంధకళాశాలల ఉపాధ్యాయుల అసోసియేషన్ ప్రతినిధులు గత శుక్రవారం రాష్ట్ర గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్‌ను కలుసుకొని తమ కోర్కెలను తెలియ జేశారని, ప్రభుత్వం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటన పేర్కొని ఆ కోర్కెల వివరాలను తెలియ జేసింది.

శ్రీ శరీన్ వారి కోర్కెలన్నింటిని విని, వారి ప్రతి ఒక్క కోర్కెపైన ప్రభుత్వ వైఖరిని గురించి వివరించారని ఆ ప్రకటన పేర్కొన్నది. వేతనాలను సరిగా చెల్లించని కళాశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు వేరుగా వేతనాలను చెల్లించడానికి ప్రభుత్వం సుముఖంగా వున్నదని, ఈ సూత్రం పైనవే ఇంత వరకు మూడు కళాశాలల విషయంలో చర్య గైకొనడం జరిగిందని ఉపాధ్యాయుల ప్రతినిధులకు వివరించడం జరిగింది. రిట్రెంచ్ చేయబడిన సిబ్బంది విషయంలో వారిని తిరిగి ఉద్యోగాలలోనికి తీసుకోవాలని డి. పిహెచ్. ఇ. ఉత్తర్వులు జారీ చేసినట్లుగా కూడా వారికి తెలుపడం జరిగింది. ప్రారంభించి అయిదేళ్ళు పూర్తయిన తర్వాత ఆకళాశాలకు ప్రభుత్వగ్రాంటును మంజూరు చేయాలన్న కోర్కె విషయంలో ప్రభుత్వం సూత్రప్రాయంగా అందుకు సుముఖంగా వున్నదని, ఆ విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఉపాధ్యాయుల అసోసియేషన్‌కు హామీ యివ్వడం జరిగింది.

మిగిలిన కోర్కెలు ఆర్థిక విషయాలతో ముడిపడి వున్నందున, ప్రభుత్వం వాటిని తీర్చే విషయంపై ఒక నిర్ణయం చేయలేదని, అయితే వాటిని శ్రద్ధతో పరిశీలించడంజరుగుతుందని అసోసియేషన్‌కు హామీ యిచ్చారు. ఈ హామీల దృష్ట్యా సంకల్పించిన సమ్మెను విరమించుకోవలసిందిగా గవర్నరు సలహాదారు అసోసియేషన్‌ను కోరారు.

అసోసియేషన్ ప్రతినిధులు తమ సహచరులతో చర్చించిన తర్వాత, తిరిగి ఆయనను కలుసుకొని సమ్మె విరమణకు షరతుగామూడు కోర్కెలను తీర్చాలని కోరారు. సిబ్బందికినేరుగా వేతనాలు చెల్లించడం రిట్రెంచ్ అయిన సిబ్బందిని తిరిగి ఉద్యోగాలలోనికి తీసుకొనడం, స్థాపించి అయిదేళ్ళు పూర్తయిన కళాశాలలకు ప్రభుత్వం గ్రాంట్లను అందజేయడం జరగాలని వారు కోరారు.

ఈ కోర్కెల విషయంలో లోగడ ఇచ్చిన హామీలను శ్రీ శరీన్ గుర్తుచేసి, ప్రభుత్వం గ్రాంట్లు పొందిన తర్వాత ప్రైవేట్ మేనేజిమెంట్లు ఒక నెలకు జీతాలు చెల్లించక పోయినప్పటికీ, ఆ జీతాలను నేరుగా ఉపాధ్యాయులకు చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని స్పష్టం చేశారు. రిట్రెంచ్ అయిన సిబ్బంది విషయంలో ఉన్నత విద్యా విషయాల డైరెక్టరు మేనేజిమెంట్లకు నోటీసులు జారీచేశారని ఈ విషయంలో వెంటనే విచారణజరుపవలసిందిగా జిల్లాకలెక్టరు లేదా డి. ఆర్. ఓ. ను ఆదేశించడం జరుగుతుందని శ్రీ శరీన్ హామీ ఇచ్చారు. ప్రభుత్వగ్రాంటు పొందని కళాశాలలకు గ్రాంట్లను ఇచ్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కూడా శ్రీ శరీన్ తెలిపారు.

ఈ హామీల దృష్ట్యా ఉపాధ్యాయులు సమ్మె జరుపరాదని శ్రీ శరీన్ [illegible] చారు. విద్యార్థుల విద్యా సంవత్సరాన్ని నష్టపోకుండా వారికి తోడ్పడగలమని విద్యార్థుల విద్యాసంవత్సరాన్ని నష్టపోకుండా కాపాడడములో ప్రభుత్వం తీసుకునే ప్రత్యేక చర్యలకు విఘాతం కల్గించబోమని ఉపాధ్యాయులు హామీ ఇచ్చి వున్న దృష్ట్యా కూడా వారు సమ్మెను విరమించాలని ఆయన కోరారు.

ప్రభుత్వానికి అందిన సమాచారం ప్రకారం అన్ని కళాశాలలలోని ఉపాధ్యాయులు సమ్మెలో చేరలేదని తెలుస్తున్నది. చిత్తూరు అనంతపురం కడప కర్నూలు జిల్లాలలో సమ్మె జరిగినట్లు వార్తలు వచ్చాయి.

కృష్ణ కర్నూలు ఒంగోలు విశాఖ జిల్లాల వంటి జిల్లాలలో పాక్షికంగా మాత్రమే సమ్మె జరుగుతున్నది అని ఆ పత్రికా ప్రకటన వివరించింది.

సైగాన్‌లో వియత్నాం పౌరుని ఆత్మాహుతి

సైగాన్, జూన్ 22: ఒక వియత్నాం పౌరుడు నేటి ఉదయం ఇక్కడ శరీరానికి నిప్పు అంటించుకుని ఆత్మాహుతి చేసుకున్నాడు.

ఇతను లోగడ యుద్ధంలో పోరాడాడని తెలుస్తున్నది. ఆత్మాహుతి ఉద్దేశం ఏమిటో వెంటనే తెలియ లేదు. కాని శాంతి కోసం అతను త్యాగం చేసివుండవచ్చునని భావిస్తున్నారు.

ఈ వ్యక్తి వివరాలు కూడా తెలియలేదు. పోలీసులు వచ్చేటప్పటికే మంటలలో అతని వస్త్రాలు బూడిద అయ్యాయి.

విజయవాడ కేదారేశ్వరపేటలో శుక్రవారం ఉదయం సంభవించిన ఘోర అగ్నిప్రమాద దృశ్యం

తెలంగాణా సమైక్యవాదులలో విభిన్న దృక్పథాలపట్ల కేంద్రం ఆందోళన

రాజమల్లు, పి. వి. వర్గాల మధ్య ఏకాభిప్రాయసాధనకు అధిష్ఠానవర్గం కృషి: రాష్ట్రపతిపాలన కొద్దికాలం పొడిగించే సూచన

న్యూఢిల్లీ, జూన్ 22: ముల్కీ నిబంధనల మూలంగా ఉత్పన్నమైన ప్రతిష్టంభనను ఎలా తొలగించాలన్న విషయంపై తెలంగాణా సమైక్యతావాదుల మధ్య ఏర్పడిన విభిన్న దృక్పథాలను గురించి కాంగ్రెస్ నాయకత్వం కలవరం చెందుతున్నట్లు ఆందోళనపడుతున్నట్లు కనిపిస్తున్నది.

రాష్ట్రంలో ఏర్పడిన రాజకీయ అనిశ్చిత పరిస్థితిని పరిష్కరించడానికై తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రాజమల్లు మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు—వీరిరువురూ కూడా విభిన్నమైన పథకాలు రూపొందించుకుని కేంద్ర ఆహ్వానంపై ఇప్పుడు ఢిల్లీ వచ్చి ఉన్నారు.

ఈ పథకాల మధ్య గల అంతరాన్ని తగ్గించే ప్రయత్నంలో కేంద్ర హోంశాఖ స్టేట్‌మంత్రి శ్రీ కె. సి. పంత్ ఈ ఇరువురు నాయకులను సంయుక్తంగా కలుసుకునే అవకాశం ఉంది.

తెలంగాణా సమైక్యతావాదుల మధ్య ఒకసారి ఏకాభిప్రాయం కుదిరిందీ అంటే ఆ పథకాన్ని వేర్పాటు వాదులతో సహా ఆంధ్ర కాంగ్రెసు వాదుల ముందు పెట్టడం సులభం అవుతుందని ప్రస్తుతసమైక్యతా[illegible] ఇక ముందు కూడా కొనసాగించేటట్లు వారికి ఎలాగో నచ్చచెప్పి ఒప్పించవచ్చునని కేంద్ర నాయకులు భావిస్తున్నారు.

శ్రీ రాజమల్లు, శ్రీ పి. వి నరసింహారావుల వైఖరులలో ప్రధానంగా రెండు అంశాలపై భేదాభిప్రాయాలున్నవి. ఒకటి — ముల్కీ నిబంధనలను తెలంగాణా ప్రాంతం అంతటా రద్దు చేయాలా లేక హైదరాబాద్—సికింద్రాబాద్‌లలో మాత్రమే రద్దుచేయాలా అన్న విషయం. రెండవది — తెలంగాణా ప్రాంతీయ సంఘాన్ని పూర్తిగా రద్దు చేయాలా లేక మరికొంత అధికారాలు తగ్గించి దానిని కొనసాగించాలా అన్న విషయం.

ఎలాంటి తీవ్రమైన మార్పు తెలంగాణా ప్రజలకు ఆమోదయోగ్యం కాదని శ్రీ పి.వి. నరసింహారావు అభిప్రాయ పడుతున్నారు. ఆర్థిక పరిస్థితులను బట్టి చూచినా, ప్రజల మనోభావాలను బట్టి చూచినా, ఎలాంటి తీవ్రమైన మార్పులుండరాదని ఆయన అంటున్నారు. హైదరాబాద్ నగరంలో మాత్రమే ఆంధ్రప్రాంతం ప్రజలకు సమాన ప్రతిపత్తి వుండాలని మాత్రమే వేర్పాటు వాదు [illegible] చెపుతున్నారని, తక్కిన తెలంగాణా ప్రాంతంలో ఉద్యోగులకు చట్టబద్ధమైన రక్షణలను తొలగించి వారు పట్టించుకోడం లేదని ఆయన భావిస్తున్నారు.

ఇక శ్రీ రాజమల్లు శ్రీ కె. సి. పంత్‌ను, ప్రధానమంత్రి సెక్రెటేరియెట్‌లో సంయుక్త కార్యదర్శి శ్రీ టాండన్‌ను కలుసుకుని, తన పథకంపై పలువురితో కలిసి అభిప్రాయాలను గురించి వారికి వివరించారు. ఉభయ ప్రాంతాలలోని చాల సభ్యులలో హెచ్చుమంది తన పథకాన్ని సమర్థిస్తున్నారని, పరిష్కారానికి ఇది న్యాయమైన ప్రాతిపదిక కాగలదని భావిస్తున్నారని ఆయన వ్యక్తం చేశారు.

ఇది ఇలా ఉండగా తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్ష పదవి నుంచి వైదొలగుతా

(మిగతా 2 వ పేజీలో)

లఘు పరిశ్రమాభివృద్ధికి రెండున్నరకోట్ల డాలర్ల ఋణం

ప్రపంచబ్యాంకు అనుబంధ సంస్థచే మంజూరు

న్యూఢిల్లీ, జూన్ 22 : భారతదేశంలో లఘు పరిశ్రమల అభివృద్ధికి ప్రపంచబ్యాంకు అనుబంధ సంస్థ అయిన అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ రెండున్నర కోట్ల డాలర్ల ఋణాన్ని మంజూరు చేసింది.

ఈ ఋణం భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకుద్వారా లభిస్తుంది. ఈ బ్యాంకునుంచి ఆర్థిక సహాయాన్ని పొందుతున్న రాష్ట్రాల ఫైనాన్సు కార్పొరేషన్లు లఘు పరిశ్రమల అప్పులను అందచేస్తాయి. ఈ పరిశ్రమలకు అవసరమైన యంత్ర సామగ్రి వగైరాలను ఈ ఋణ సహాయంతో దిగుమతి చేసుకొనవచ్చునని ఎగుమతి దిగుమతుల చీఫ్ కంట్రోలర్ శ్రీ ఎస్. జి. బోస్, మల్లిక్ లఘుపరిశ్రమల అసోసియేషన్ల సమాఖ్య సమావేశంలో తెలియ చేశారు.

హేగ్, జూన్ 21: పసిఫిక్ సముద్రంలో ఫ్రెంచి అణ్వస్త్ర పరీక్షలను నిలిపివేయాలని కోరుతూ న్యూజిలాండ్, ఆస్ట్రేలియా దాఖలు చేసుకొన్న దరఖాస్తులపై అంతర్జాతీయ న్యాయస్థానం శుక్రవారం తీర్పుచెప్పడానికి నిర్ణయించింది.

పసిఫిక్‌లో స్కైలాబ్ యాత్రికుల అవతరణ

హ్యూస్టన్, జూన్ 22: అంతరిక్షంలో 28 రోజులపాటు అపురూపమైన పరిశోధనలు సాగించి, రోదసీ యానంలో మునుపెన్నడూ మానవుడు సాధించని విధంగా విజయాలు సాధించిన అనంతరం స్కైలాబ్ వ్యోమగాములు సురక్షితంగా భూతలాన్ని చేరుకో గలిగారు.

భారత కాలమానం ప్రకారం పసిఫిక్ సముద్ర ప్రాంతంలో వ్యోమగాములు ముగ్గురు జోసెఫ్ కెర్విన్, చార్లస్ కాన్రాడ్, పాల్ వీట్జ్ పారాచూట్‌ద్వారా చేరుకొగలిగారు.

బస్సురూట్ల వ్యవహారంపై జూన్ 18 తీర్పు అమలు నిలుపుదల

రాష్ట్రప్రభుత్వం, ఆర్.టి.సి.లు దాఖలుచేసిన రిట్ పిటిషన్లపై హైకోర్టు డివిజన్ బెంచి ఆదేశం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్ జూన్ 22 రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించిన తర్వాత మంత్రి వర్గానికి సంబంధించిన అన్ని అధికారాలను గవర్నర్ సలహాదారులకు అప్పగిస్తూ పరిపాలనా నిబంధనలకు గవర్నర్ జారీ చేసిన రెండు సవరణలను కొట్టివేస్తూ జూన్ 18వ తేదీన సింగిల్-జడ్జి ఇచ్చిన తీర్పు అమలు జరగకుండా హైకోర్టు డివిజన్ బెంచి నేడు ఉత్తర్వు చేసింది.

రాష్ట్ర ప్రభుత్వం తరపున, రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ తరపున ఈ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా దాఖలు చేయబడిన రిట్‌పిటిషన్లను అనుమతిస్తూ చీఫ్‌జస్టిస్ శ్రీ గోపాలరావు ఎక్బోటే, జస్టిస్ చెన్నకేశవరెడ్డిలు పై విధంగా ఆదేశించారు.

రాయలసీమ, నెల్లూరు జిల్లాలలోనిబస్సు రూట్ల జాతీయకరణ పథకాలకు వ్యతిరేకంగా అనేక మంది బస్సు ఆపరేటర్లు దాఖలు చేసుకున్న రిట్‌పిటిషన్ల పరిధి, మోటార్ వాహనాల చట్టంలోని 68-డి సెక్షన్ క్రింద దాఖలు చేసిన అబ్జెక్షన్ పిటీషన్లలోని విచారణ జరపడం వరకు మాత్రమే పరిమితమైయున్నదని న్యాయమూర్తులు పేర్కొన్నారు.

పరిపాలనా నిబంధనలకు చెందిన 'రూల్ 1' క్రింద వ్యవహరించడానికి అధికారమున్నవారు గాని, లేదా గవర్నరుగాని తమ అధికారాలను వినియోగించడానికి సంబంధించిన ఇతర విషయాలతో, రిట్‌పిటిషన్లకు ఎట్టి సంబంధం లేదని కోర్టు వివరించింది.

అందువల్ల, అబ్జెక్షన్ పిటిషన్ల విషయంపై మోటారు వాహనాల చట్టంలోని 68-డి క్రింద ప్రభుత్వ హోం సెక్రెటరీ విచారణను కోర్టు సస్పెండ్ చేసింది, అయితే తక్కిన అన్ని విషయాలలోను, సింగిల్‌జడ్జి ఇచ్చిన తీర్పు అమలు కాకుండా కోర్టు నిలిపివేసింది.

సింగిల్‌జడ్జి జూన్ 18వ తేదీన తీర్పు నిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతిపాలన విధించిన తర్వాత మంత్రివర్గానికి సంబంధించిన అన్ని అధికారాలను గవర్నర్ సలహాదారులకు అప్పగిస్తూ గవర్నర్ రూపొందించిన పరిపాలనా నిబంధనలలోని రూల్—1—ఏ చెల్లదని, రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేయడం జరిగింది.

పరిపాలనా నిబంధనలకు సవరణ జారీ చేయడంలో, గవర్నర్ రాష్ట్రపతి పాలన విధింపువల్ల తనకు సంక్రమించిన అధికారాలను అతిక్రమించి వ్యవహరించారని కూడా సింగిల్‌జడ్జి తమ తీర్పులో పేర్కొనడం జరిగింది.

కేంద్రం ఆహ్వానంపై శ్రీ వెంగళరావు నేడే ఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్, జూన్ 22: రాష్ట్రంలోని రాజకీయ సంక్షోభంపై సంప్రతింపుల నిమిత్తం వెంటనే ఢిల్లీ రావలసిందిగా మాజీ పరిశ్రమల మంత్రి, ప్రముఖ తెలంగాణా కాంగ్రెసు నాయకుడు శ్రీ జె. వెంగళరావును ప్రధానమంత్రి సెక్రెటేరియెట్ నుంచి ఆహ్వానం వచ్చింది.

శ్రీ వెంగళరావు రేపు ఉదయం ఢిల్లీకి బయలు దేరుతున్నారు.

అణ్వస్త్ర పరీక్షలు నిలిపి వేయాలని ఫ్రాన్సుకు హేగ్ కోర్టు ఆదేశం

ది హేగ్, జూన్ 22: పసిఫిక్ మహాసముద్రంలో తలపెట్టిన అణ్వస్త్ర పరీక్షలను నిలుపుదల చేయవలసిందిగా ఫ్రాన్సును అంతర్జాతీయ న్యాయ స్థానం నేడు ఆదేశించింది.

ఆస్ట్రేలియా పెట్టుకున్న దరఖాస్తును విచారించిన అనంతరం, అణ్వస్త్ర పరీక్షలవల్ల ఆస్ట్రేలియా భూభాగంపై రేడియో ధార్మిక ధూళి పడకుండా నివారించే నిమిత్తం పరీక్షలను నిలిపివేయవలసిందని ఫ్రాన్సును న్యాయస్థానం కోరింది.

ఇదే సమయంలో అణ్వస్త్ర పరీక్షలు ఎంతవరకు న్యాయబద్ధమైనవో నిర్ణయించవలసి వుంటుందని అంతవరకు పరీక్షలను నిలిపివేయాలని న్యాయస్థానం సూచించింది. ఈ తీర్పులో న్యాయస్థానం పరీక్షలను నిలుపుదల చేయవలసిందని కోర్టు సూచించలేదు.

అణ్వస్త్ర పరీక్షలను నిలిపివేయవలసిందని ఫ్రాన్సును ఆదేశిస్తున్న తీర్పునకు అనుకూలంగా తొమ్మిదిమంది న్యాయమూర్తులు వోటు చేయగా ఆరుగురు వ్యతిరేకించారు. న్యాయస్థానం అధ్యక్షుడయిన మాన్‌ఫ్రెడ్ అస్వస్థత మూలంగా హాజరుకాలేదు.

పసిఫిక్‌లో ఫ్రాన్సు అణ్వస్త్ర పరీక్షలను సాగించడం అంతర్జాతీయ న్యాయ నిబంధనలకు విరుద్ధమని, తమ సార్వభౌమాధికారానికి భంగకరమని ఆస్ట్రేలియా తన దరఖాస్తులో వాదించింది.

అయితే తమ తుది నిర్ణయం జరిగేవరకు ఫ్రాన్సు, ఆస్ట్రేలియాలు ఎలాంటి చర్య తీసుకొనరాదని కోర్టు ఆదేశించింది. అణ్వస్త్ర పరీక్షలను నిలిపివేయాలని ఆస్ట్రేలియాతో పాటు న్యూజీలాండు కూడా దరఖాస్తు పెట్టుకున్నది. సెప్టెంబరులో తిరిగి విచారణ సాగించనున్నట్లు అంతర్జాతీయకోర్టు తెలియజేసింది. అయితే వెనుకటి సమావేశాలకు ఫ్రాన్సు హాజరు కానందున భవిష్యత్తులో జరిగే విచారణకు హాజరుకానున్నదీ లేనిదీ తెలియదు.

బియ్యం టోకు వాణిజ్యం కొంతకాలం వాయిదాపడే సూచన

న్యూఢిల్లీ, జూన్ 22: బియ్యం టోకు వాణిజ్యం స్వాధీనాన్ని ప్రభుత్వం కొంతకాలం పాటు వాయిదా వేయవచ్చునని అభిజ్ఞ వర్గాల వారు తెలియజేశారు.

సమృద్ధిగా బియ్యం నిల్వలను ఏర్పాటుచేయకుండా బియ్యం టోకు వాణిజ్యం స్వాధీనానికి తొందరపడడం గొప్ప తప్పిదం కాగలదని ఈ వర్గాలవారు చెప్పారు.

సమృద్ధిగా బియ్యం నిల్వలు ఏర్పాటుచేసే అవకాశం ప్రస్తుతం అంతగా లేని కారణంగా ఈ పథకం కొంతకాలంపాటు వాయిదా వేయాలని ప్రభుత్వంలో కొన్నివర్గాలవారు పట్టుబడుతున్నట్లు తెలుస్తున్నది.

ఈ ఏడాదిలో రాష్ట్రంలో 23 లక్షల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం

వచ్చే ప్రణాళికలో పోచంపాడు ప్రాజెక్టు పూర్తికావడానికి మరి రు. 60 కోట్లు అవసరమని అధికార ప్రతినిధి వెల్లడి

హైదరాబాద్, జూన్ 22 : ఈ ఏడాది చివరకు (1973—74) భారీ, మధ్యరకం ఇరిగేషన్ ప్రాజెక్టుల క్రింద 23.53 లక్షల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం లభిస్తుందని అధికార ప్రతినిధి ఒకరు తెలియ జేశారు.

పోచంపాడు ప్రాజెక్టు క్రింద ఈ ఏడాది చివరకు 1.30 లక్షల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం లభిస్తుంది. నాగార్జునసాగర్ క్రింద నీటిపారుదల సౌకర్యం లభించే భూముల విస్తీర్ణం రు. 10.32 లక్షల ఎకరాలకు పెరుగుతుంది. 1968—69 లో ఈ ప్రాజెక్టు క్రింద 7.5 లక్షల ఎకరాలకు మాత్రమే నీటిపారుదల సౌకర్యం లభించింది. ఇతర ప్రాజెక్టుల క్రింద 1968—69 లో 10.41 లక్షల ఎకరాలు సాగుకాగా, ఆ భూముల విస్తీర్ణం ఈ ఏడాది చివరకు 11.91 లక్షల ఎకరాల మేరకు పెరుగుతుంది.

నాల్గవ ప్రణాళికలో అదనంగా 6.75 లక్షల ఎకరాలకు ఇరిగేషన్ సౌకర్యాన్ని కలిగించాలని లక్ష్యంగా పెట్టుకోవటం జరిగింది కాని, అనేక కారణాల వల్ల 5.65 లక్షలఎకరాలమేరకే ఈ సౌకర్యం లభించగలదు.

పోచంపాడు ప్రాజెక్టును అయిదవ ప్రణాళికా కాలంలో పూర్తి చేయడానికి ప్రభుత్వం రు. 60 కోట్లను కేటాయించవలసి వుంటుంది.

ప్రాజెక్టుల నిర్మాణానికి కంట్రాక్టర్ల విధానంలోగల లొసుగులను తొలగించడానికి, అయిదవ ప్రణాళికలో కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసే అవకాశాన్ని గురించి రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది. చిన్న ఇరిగేషన్, గొట్టపు బావుల నిర్మాణ కార్యక్రమాలపై కూడా తగు శ్రద్ధ చూపడం జరుగుతుందని ప్రతినిధి తెలియ చేశారు.

ప్రపంచంలో నీటికొరత ప్రమాదం?

విజయవాడ, జూన్ 22: ప్రపంచంలో నీటికొరత ఏర్పడుతున్నది. రానున్నకాలంలో నీటిని గురించి వివిధ దేశాలు సమావేశాలు జరుపుతాయి. సెప్టెంబరులో అలాంటి సమావేశం ఒకటి వేను హాజరు అవుతున్నాను అని కేంద్ర ప్రభుత్వ ఇరిగేషన్, నీటిపారుదల శాఖ మంత్రి డాక్టర్ కె.ఎల్. రావు [illegible] యిక్కడ అన్నారు.

ప్రగతి నికేతన్
Pragati Niketan
RESIDENTIAL SCHOOL
For
Upper Primary & High School Education.
శ్రీ కనకదుర్గ టాకీసు ఎదురురోడ్డులో
సూర్యారావుపేట ఫోన్ 77971 విజయవాడ—2.
పునఃప్రారంభం 11-6-73
★ ఇంగ్లీషు నర్సరీ, తెలుగు నర్సరీ రికగ్నైజ్డు ప్రైమరీ అండ్ అప్పర్ ప్రైమరీ—హైస్కూలు— మెట్రిక్ తరగతులకు శిక్షణ ★ 7వ తరగతి ప్యాసయిన విద్యార్థులకు ప్రభుత్వమువారిఉత్తర్వుల ప్రకారం 8,9,10తరగతులకు శిక్షణఇచ్చిఎస్.ఎస్.సి. పబ్లిక్ పరీక్షకు పంపుదుము. మరియు 7,10 (ఎస్.ఎస్.సి.) మెట్రిక్ తరగతులకు మంచి శిక్షణ ★ బాలికలకు ప్రత్యేక తరగతులు ★ విడిగా హాస్టల్ వసతి, లేబొరేటరీ పరికరములు ★ ప్రతి తరగతిలోను పరిమితసంఖ్యలో మాత్రమే విద్యార్థులను చేర్చుకుంటాము. ★ విద్యతోపాటు క్రమశిక్షణ మా ప్రత్యేకత
వివరాలకు : యలమంచిలి చంద్రశేఖర్, M.A., B.Ed., L.S.G.D.
ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్

శ్రీ ప్రమాదీచనామ సం॥ర
జ్యేష్ఠ బహుళ సప్తమి
1973 జూన్ 23 శనివారం
సప్తమి ఉ 8—12
పూర్వాభాద్ర ఉ. 11—03
వర్జ్యం రా 8-43 మొ 10-19వరకు

అతిమానస విజ్ఞానలోకం

సచ్చిదానందమయ లోకములకు, దిగువను, మనకు పైగా సన్నిహితముగా, అతిమానస విజ్ఞానలోకము (మహత్) లోకము ఉన్నది. విశ్వజననీ అచట అతిమానస విజ్ఞానమయ మహాశక్తిగా విరాజిల్లుతూ వుంటుంది. సర్వజ్ఞమైన దివ్యేచ్ఛకూ, సర్వశక్తమైన దివ్యజ్ఞానానికీ ఆమె అంతర్భవాని. అచటి జీవులు దివ్య తేజోమయులు, అచటి వ్యాపారములు దివ్య సత్యవిన్యాసములు, అచటి అనుభూతులు దివ్యానంద సముద్ర తరంగాలు.

— శ్రీ అరవిందుడు.

1973 జూన్ 23 శనివారం

ప్రణాళికా మంత్రి హెచ్చరిక

అయిదవ పంచవర్ష ప్రణాళికను కుదించడంగాని, దశలవారీగా అమలు జరపడంగాని వుండదని కేంద్ర ప్రభుత్వ ప్రణాళికా మంత్రి శ్రీ డి.పి. ధార్ చాలా గట్టిగా చెప్పారుగాని, ప్రణాళిక పథకాలు యథాతథంగా అమలు జరగాలంటే యాభై వేలకోట్ల రూపాయలకు పైగా కావలసిన నిధులను సమీకరించడం ఎంత సులభం కాదేమోనన్న సందేహం కలిగే వుంది. శ్రీనగర్‌లో ఈ వారం జరిగిన ప్రణాళికా శాఖ పార్లమెంటరీ సంప్రతింపుల సంఘ సమావేశంలో శ్రీ ధార్ దేశ ఆర్థిక పరిస్థితి కొంత ఆందోళనకరంగా వున్నా అయిదవ పంచవర్ష ప్రణాళికను పూర్తిగా అమలు జరపడానికే ప్రభుత్వం నిశ్చయించుకున్నట్లు ఉద్ఘాటించగా సభ్యులుకూడా వీరి అభిప్రాయాన్ని బలపర్చారు. మొదటి రెండు పంచవర్ష ప్రణాళికలను మినహాయిస్తే తరువాత రెండు ప్రణాళికలు ఆశించిన ఫలితాలను, వేసుకున్న అంచనాలను సాధించలేకపోయినవని అంగీకరించవలసివుంది. ఈ పరిస్థితికి ఆర్థిక వనరుల కొరత ఒక్కటే కారణంగాదు. మూడవ, నాల్గవ పంచవర్ష ప్రణాళికలను తయారు చేస్తున్నప్పుడున్న పరిస్థితులు ఆ ప్రణాళికలు అమలు జరిగే నాటికి పూర్తిగా మారిపోతూవచ్చినవి. ప్రణాళికలో పేర్కొన్న వివిధ పథకాలకు వేసిన ఖర్చు అంచనాల మేరకు నిధులను కేటాయించినా, ఆ మొత్తం పూర్తిగా ఖర్చు అయినా పథకాలు మాత్రం అంచనాల ప్రకారం పూర్తికావడంలేదు. అందువల్లనే ఉత్పత్తి లక్ష్యం సిద్ధించడం లేదు. వస్తువులధరలు పెరిగిపోతూ వున్నందున ఆ పెరుగుదల నిష్పత్తిలోనే వివిధ కార్యక్రమాలు ఖర్చు అవుతున్నవి. మూడవ, నాల్గవ పంచవర్ష ప్రణాళికలు విజయవంతంకాకపోవడానికి ముఖ్యకారణం ధరలు, వేతనాలు నిలకడగా వుండకపోవడమేనని ప్రభుత్వం గ్రహించినా, అందుకు తగినట్లుగా ప్రణాళికలను రూపొందించడం లేదు. ప్రణాళికలను ఖరారు చేసిన తరువాత, రానున్న అయిదు సంవత్సరాలలోనూ ధరల పెరుగుదల, వేతనాల హెచ్చింపుగురించి స్థూలంగానైనా అంచనాలు వేసుకుని ఆ ప్రకారం వివిధ పథకాలకు నిధులను కేటాయించేదుకు ప్రయత్నమైనా చేయలేదు. ప్రణాళికా రచనలోని ప్రధానలోపం ఇది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ప్రారంభమైన అనేక ప్రాజెక్టులు ఇంతవరకూ పూర్తికాకపోవడంవల్ల ఆ ప్రాజెక్టులపై పెట్టుబడి పెరిగిపోవడం, ప్రాజెక్టులనుంచి రావలసిన ప్రతిఫలం రాకపోవడం జరుగుతూ వుంది. ఏడెనిమిది సంవత్సరాల కాలంలో వందకోట్ల రూపాయలలోపు వ్యయంతో పూర్తికావలసిన నాగార్జునసాగరు ప్రాజెక్టు ఇంతవరకూ పూర్తికాలేదు. తొలి అంచనాల ప్రకారం పని జరగడానికి కేంద్రప్రభుత్వం నిధులను కేటాయించి వున్నట్లయితే మూడు, నాలుగు సంవత్సరాలక్రితం, నూట పాతికకోట్ల రూపాయలలోపు ఖర్చుతో ప్రాజెక్టు పూర్తయి ఈ సరికి ఆయకట్టు అంతా అభివృద్ధి చెంది అంచనాలమేరకు ధాన్యోత్పత్తి జరిగేది. ఈ సంవత్సరం ఏర్పడిన ఆహార కొరత తను తీర్చుకునేందుకు విదేశాలనుంచి పెద్దమొత్తున ధాన్యాన్ని దిగుమతి చేసుకోవలసిన అవసరం కలిగేది గాదు. అసలు ఇంత కొరతే వుండేదికాదు గదా. ఈ అనుభవాలనుంచి ప్రణాళికా సంఘంగాని, కేంద్రప్రభుత్వంగాని ఏమీ నేర్చుకోలేదని పంచవర్ష ప్రణాళిక తయారవుతున్న విధానం స్పష్టం చేస్తున్నది. కాశ్మీరు సమావేశంలో ప్రణాళికా మంత్రి శ్రీ డి.పి. ధార్ హెచ్చరించినట్లు, అయిదవ పంచవర్ష ప్రణాళికను ఏమాత్రం కుదించినా, నిధులను ఏమాత్రం తగ్గించినా ప్రజల జీవన ప్రమాణాన్ని వృద్ధి పరచడానికి ప్రభుత్వం సంకల్పించిన కార్యక్రమాలన్నీ వ్యర్థమౌతవి. అన్ని రంగాలలోనూ విశేషంగా పొదుపుచేసి వస్తూత్పత్తిని అధికం చేయడానికే ప్రతి ఒక్క రూపాయిని వినియోగింపవలసి వుంటుంది, అయిదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో.

అయితే, ప్రణాళికా సంఘమూ ప్రభుత్వమూ కొన్ని ముఖ్యమైన చర్యలను, అవి ఎంత అప్రియమైనప్పటికినీ, తీసుకోకలిగినప్పుడే పంచమ పంచవర్ష ప్రణాళిక విజయవంతమౌతుంది. అయిదవ ప్రణాళికా కాలంలో ధరలను, వేతనాలను, లాభాలను ఒక ప్రమాణంలో స్థిరపరచవలసిన అవసరం వుంది. పాశ్చాత్య దేశాలు, ముఖ్యంగా బ్రిటన్ లోటు ద్రవ్య విధానానికి క్రమంగా స్వస్తి చెప్పకలుగుతూ వున్నవంటే అక్కడి ప్రభుత్వాలు ప్రతిఫలంలేని పెట్టుబడులను తగ్గించి, ధరలు వేతనాలు, లాభాలు ఒక స్థాయిలో స్థిరంగా వుండేందుకు తీవ్రమైన చర్యలు తీసుకోగలిగినవి. భారతప్రభుత్వం ఆ ప్రతిపాదనలను ఆలోచించడానికే భయపడుతూ వుంది. అధికారంలో వున్న కాంగ్రెసు పక్షం పరిస్థితులను బట్టి గాక, ఎన్నికలలో విజయం సాధించడం దృష్ట్యా ఆర్థిక ద్రవ్య విధానాలను నిర్ణయిస్తున్నది. దేశం నేడు ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభానికి ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధానమే కారణం.

ప్రణాళికాశాఖా మంత్రి శ్రీ డి.పి. ధార్ పంచవర్ష ప్రణాళికను యథాతథంగా, ఒకే ఊపులో అమలు చేయాలని అనుకుంటున్నప్పుడు ఈ ప్రణాళికా కాలంలో ధరలను, వేతనాలను, లాభాలను, ప్రణాళికను ఖరారు చేస్తున్న సమయంలో వున్న స్థాయిలో స్థిరంచేసి, ప్రణాళిక పూర్తి అయ్యేవరకూ సవరణనుగురించి ఆలోచనచేయరాదు. ప్రభుత్వం ఈ చర్యలను తీసుకునేందుకు సాహసింపలేక పోయినప్పుడు అయిదవ ప్రణాళికను కుదించి, లక్ష్యాలను పరిమితమైనా చేయవలసి వుంటుంది; లేదా లక్ష్యాలను సాధించడానికి, అన్ని పథకాలను యథాతథంగా అమలు జరపడానికి ఇప్పటి అంచనాలకు రెట్టింపు నిధులనైనా సేకరింపవలసి వుంటుంది. ఈ చర్యలలో వేటినీ ప్రభుత్వం తీసుకోలేనప్పుడు పూర్తిగా లోటు ద్రవ్య విధానం మీదనే ఆధారపడి ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంకావలసి వుంటుంది

శ్రీమతి గాంధికి నిక్సన్ లేఖ

మాంట్రేల్, జూన్ 21 : ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తమ చిన్నతనంలో పరిచయమైన వృద్ధ ఉపాధ్యాయిని శ్రీమతి కాలేను కలుసుకోవడానికి నేటి ఉదయం మాంట్రేల్ నుండి న్యూయార్కులోని లేక్‌ప్లేసిడ్ ప్రాంతానికి వచ్చారు. ఆమె లేక్‌ప్లేసిడ్‌కు రాగానే ఢిల్లీలో అమెరికా రాయబారి శ్రీ పాట్రిక్ మొయినిహన్ అధ్యక్షుడు నిక్సన్ వ్రాసిన లేఖను ఆమెకు అందచేశారు.

అమెరికా భూభాగంలోకి అడుగుపెట్టిన శ్రీమతి ఇందిరాగాంధికి స్వాగతం చెప్పడానికై శ్రీ మొయినిహన్ అమెరికాకు వచ్చారు.

భారతీయ రాయబారి శ్రీ ఎస్. ఎన్. కౌల్‌తోపాటు అమెరికా ప్రోటోకోల్ శాఖ అధికారులు కూడా వచ్చారు. 12 గంటల పిమ్మట మాంట్రేల్‌కు వెళ్లడానికిముందు శ్రీమతి కాలేతో ప్రధాని ఒక గంటసేపు గడిపారు.

కెనడాలో పర్యటిస్తున్న శ్రీమతి గాంధి లేక్ ప్లేసిడ్‌లో రెండు గంటలు మాత్రం గడిపి ఆతర్వాత మాంట్రియల్‌లో పెక్కు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడానికి వెళ్లారు.

శ్రీమతి గాంధి గత రాత్రి కెనడా ప్రధాని శ్రీ పియరీ ఇలియట్ ట్రూడో, ఆయన భార్యలతో కలిసి అంటారియోలోని నయాగరా జలపాతం వద్ద ఒక ఉత్సవంలో పాల్గొన్నారు.

గ్రామాలలో ప్రాక్టీసు పెట్టే నిరుద్యోగ డాక్టర్లకు ప్రభుత్వ ప్రోత్సాహం

రు. 10వేలు అప్పు, నెలకు రు. 400లు గౌరవవేతనం; పథకం వచ్చేనెలనుండి అమలు: డాక్టర్ పాయ్ వివరణ

విశాఖపట్నం, జూన్ 22 : నిరుద్యోగులుగా వున్న డాక్టర్లను గ్రామీణ ప్రాంతాలకు పంపడానికి ఉద్దేశించిన కేంద్ర ప్రభుత్వ పథకం వచ్చే నెలనుంచి ఆంధ్ర ప్రదేశ్‌లో అమలు జరుగుతుందనీ, అట్టి డాక్టర్లకు ప్రోత్సాహం ఇవ్వబడుతుందనీ, రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య వైద్యశాఖ డైరెక్టరు డాక్టరు కె. రమేశ్‌పాయ్ జూన్ 20 న ఇక్కడ ప్రకటించారు.

ఆంధ్ర మెడికల్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థుల సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన డాక్టర్ పాయ్ తన ప్రసంగంలో ఈ పథకం క్రింద ప్రభుత్వం గ్రామాలకు వెళ్ళేడాక్టర్లకునేరుగా రు.1000లు ఋణంగా ఇస్తుందనీ జాతీయం చేసిన బ్యాంకు ద్వారా మరొక రు. 9 వేలు ఋణంగా ఇప్పారని తెలియజేశారు. మొదటి ఏడాది రు. 400 ల గౌరవ భృతిని ఇస్తుందనీ తర్వాత వారు మంచిఆదాయం తెచ్చుకోగలరని భావించబడుతున్నదనీ డాక్టర్ పాయ్ అన్నారు.

నిరుద్యోగులైన డాక్టర్లు ఎన్నుకునే ప్రాంతాలు వారి స్వగ్రామాలే కానక్కరలేదు. వైద్య సౌకర్యంలేని ఏ గ్రామం అయినా కావచ్చునని అని ఆయన వివరీకరించారు. రాష్ట్రంలో ,400 లు రిజిస్టరు అయిన మెడికల్ గ్రాడ్యుయేట్లు నిరుద్యోగులుగా వున్నారని ఆయనచెప్పారు.

ఇంగ్లీషు మీడియం

మెడికల్ కౌన్సిల్ సూచించినట్లు వైద్య విద్యాభ్యాసానికి ఇంగ్లీషు బోధనా భాషగావుండాలని అన్నారు. ప్రిన్సిపాలు డాక్టర్ పి. షణ్ముకేశ్వరరావు అధ్యక్షత వహించారు.

విద్యార్థిసంఘం ఉపాధ్యక్షుడు సివిల్ సర్జన్ డాక్టర్ ఎస్. శ్రీనివాసులురెడ్డి కొత్తగా వచ్చిన సిబ్బంది సభ్యులను పరిచయం చేశారు.

విద్యార్థి సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ ఎం. సూర్యనారాయణరాజు కొత్త విద్యార్థులను పరిచయం చేశారు.

ఇండియాకు రష్యా న్యూస్‌ప్రింట్ సరఫరాకై ఒప్పందం

మాస్కో, జూన్ 22: ఈ ఏడాది వాణిజ్య పథకం క్రింద 28 వేల టన్నుల సోవియట్ న్యూస్‌ప్రింట్ సరఫరాకై ఇండియా సోవియట్ యూనియను లు నేడొక కంట్రాక్టు కుదుర్చుకున్నాయి.

ఈ న్యూస్‌ప్రింట్ సరఫరా సమస్యపై చర్చ ధర విషయంలో భేదాభిప్రాయాలంగా చాలాకాలం పట్టినవి. ప్రపంచం అంతటా ధరలు పెరిగినవన్న సోవియట్ వాదన కారణంగా ఈ విషయంలో జాప్యం జరిగింది.

అయితే స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ పట్టుదల కారణంగా సోవియట్ యూనియన్ న్యూస్‌ప్రింట్ ధరను గణనీయంగా తగ్గించింది. ఇపుడీ కంట్రాక్టు కింద న్యూస్‌ప్రింట్ సరఫరాను వెంటనే ప్రారంభించి ఈ ఏడాది డిసెంబరు ఆఖరి పూర్తిచేయాలి.

అసలు వాణిజ్య పథకం క్రింద మరొక 22 వేల టన్నుల న్యూస్‌ప్రింటు సరఫరాచేయాలి. ఈ ధరలను నవంబరులో నిర్ణయించి సరఫరాను వచ్చే మేనెలలోగా పూర్తి చేయవలసివుంది.

24 మంది బీహార్ మంత్రుల రాజీనామా

1వ పేజీ తరువాయి

భర్తీ చేస్తారా అని ప్రశ్నించగా, ముఖ్యమంత్రి ఎలాంటి సమాధానమూ చెప్పలేదు.

రాజీనామా చేసిన మంత్రులు తమ చర్యకు కారణమేమీ పేర్కొనలేదు.

వీరి వైఖరిపట్ల ముఖ్యమంత్రి హర్షం వెలిబుచ్చుతూ, వీరు ఇంకాముందే ఈ పని చేసి ఉండవలసినది. వీరు ప్రజల ఒత్తిడివల్లనేమో, ప్రజాస్వామ్య సూత్రాలకు అనుగుణంగా వ్యవహరించినందుకు సంతోషిస్తున్నాను'' అని అన్నారు.

లెజిస్లేచరుపార్టీ సమావేశ స్థలం

ఈ నెల 24 వ తేదీన జరగవలసి ఉన్న బీహార్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం ఎక్కడ జరగాలన్నా విషయమై ఏర్పడిన వివాదం నిన్న రాత్రి సమసిపోయింది. తన అధికార నివాసభవనంలో కాక లెజిస్లేచర్‌క్లబ్‌లో ఈ సమావేశం జరపడానికి ముఖ్యమంత్రి శ్రీ కేదార్‌పాండే అంగీకరించారు. ఎ. ఐ. సి. సి. పరిశీలకుడు, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి అయిన శ్రీ సిద్దార్థ శంకర్‌రేతో సంప్రతించిన పిదట సమావేశ స్థలాన్ని మార్చు చేయడం జరిగిందని శ్రీ పాండే తెలియజేశారు.

దీనికి ముందు శ్రీ పాండే తన అధికార నివాస భవనంలో ఈ సమావేశం జరుగుతుందని ప్రకటించారు. కాని లెజిస్లేచర్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ శంభు శరణ్ పి.సి.సి. ప్రధాన కార్యాలయమైన సదాకత్ ఆశ్రమంలో జరపాలని నిర్ణయించారు. ఈ విషయమై వీరు వీరిరువురూ వేర్వేరుగా శ్రీ రే తో టెలిఫోన్‌లో మాట్లాడారు.

ఈలోగా నిన్న 132 మంది అసమ్మతి వర్గీయులైన శాసనసభ్యులు సమావేశమై ఈ సమావేశం సదాకత్ ఆశ్రమంలో జరగాలని ఏకగ్రీవంగా ఒక తీర్మానం ఆమోదించారు.

ఈనెల 24 న రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం జరగనున్నది. 48 గంటలు ముందుగా ఈ తీవ్ర సంక్షోభం ఏర్పడడం గమనించ దగిన విషయం.

లెజిస్లేచర్ పార్టీలో పెక్కుమంది నాయకత్వంలో మార్పు రావాలని కోరడం దృష్ట్యా, తిరిగి పార్టీనుండి విశ్వాసం పొందవలసినదిగా కోరుతూ 24 న లెజిస్లేచర్ పార్టీ సమావేశం జరపాలని కాంగ్రెస్ అధిష్టానవర్గం శ్రీ పాండేను ఆదేశించింది. అవసరమైతే ఆనాడు, పార్టీ మరల సమావేశమై కొత్త నాయకుని ఎన్నుకుంటుందనికూడా అధిష్టానవర్గం సూచించింది.

రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో మొత్తం 236మంది సభ్యులున్నారు. వీరిలో 167 మంది శ్రీ పాండే వ్యతిరేకులని శ్రీ జగన్నాథ్ మిశ్రా తెలియజేశారు.

అయితే, తనను 15 మంది బలపరుస్తున్నారని శ్రీ పాండే ఇప్పటికీ వాదిస్తున్నారు.

మే 30 న శ్రీ పాండే తన మంత్రివర్గాన్ని కొంత విస్తృతం చేయడం జరిగింది. కాని ఆతరవాత కూడా అసమ్మతి వర్గీయులు నాయకత్వంలో మార్పు రావాలని పట్టుబట్టుతూ వచ్చారు. ఈ సమస్యపై ఢిల్లీలో బీహార్ పార్టీ నాయకులకు, అధిష్టానవర్గానికి మధ్య అనేకసార్లు చర్చలు జరిగాయి.

ఈనెల ప్రారంభంలో ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీమతి ఎం.చంద్రశేఖర్, అధిష్టాన వర్గం ఆదేశంపై పాట్నా వచ్చారు. లెజిస్లేచర్ పార్టీలో ఉభయ పక్షాల వారూ చెప్పుతున్న తమ తమ బలాలను గురించి స్వయంగా అంచనావేసి, అధిష్టానవర్గానికి తన నివేదికను అందజేశారు.

24 మంది మంత్రుల రాజీనామా లేఖలను రాష్ట్రగవర్నర్‌కు పంపినట్లు, వాటిని ఆమోదించవలసినదిగా సిఫార్సు చెసినట్లు ముఖ్యమంత్రి శ్రీ పాండే నేటి సాయంత్రం ఇక్కడ విలేఖరులకు తెలియజేశారు.

త్వరలో భారత్, పాకిస్తాన్‌ల మధ్యచర్చలు?

పాక్ విదేశాంగశాఖ ప్రతినిధి సూచన

ఇస్లామాబాద్, జూన్ 22 భారత పాకిస్తాన్‌లు తమ మధ్య అపరిష్కృతంగావున్న సమస్యలపై త్వరలోనే చర్చలు ప్రారంభించవచ్చునని పాకిస్తాన్ విదేశాంగకార్యాలయ ప్రతినిధి ఒకరు నిన్న వెల్లడించారు.

పాకిస్తాన్ గత నెల 15న భారతదేశానికి ఒక ఆహ్వానాన్ని పంపినదని అయితే భారతదేశం ''జవాబివ్వలేద'ని ఆయన అన్నారు. కొంతకాలం క్రితం మళ్ళీ భారత్‌ను ఆహ్వానించటం జరిగింది.

భారతదేశం ఇటువంటి సమావేశానికి అంగీకరించిందని భారత విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణసింగ్ పేర్కొని వున్న విషయాన్ని పరిశీలకులు గమనించారు.

1965లోనే లావోస్‌పై అమెరికా విమానాల దాడులు

వాషింగ్టన్, జూన్ 22: అమెరికా 1965 డిసెంబర్‌లో లావోస్‌పై విమానదాడులను ప్రారంభించింది. అంటే లావోస్‌పై విమాన దాడులు జరుగుతున్నట్లు అమెరికా బహిరంగంగా ప్రకటించుటానికి సుమారు 4 సంవత్సరాలకు పూర్వమే ఈ దాడులు ప్రారంభమైనాయని డెమోక్రటిక్ పార్టీకి చెందిన సెనేటర్ హెరాల్డ్ హ్యూస్ నిన్న వెల్లడించారు.

ఈ రహస్య వైమానిక దాడుల ఫలితంగా 23 మంది అమెరికన్ పైలట్లు మరణించారని, మరి 570మంది గాయపడ్డారని సెనేటర్ హ్యూస్ తెలియజేశారు.

పులివెందుల పథకానికి అభివృద్ధి పన్ను వసూలు నిలిపివేత

రాష్ట్రప్రభుత్వ నిర్ణయంపట్ల శ్రీ బసిరెడ్డి హర్షం

హైదరాబాద్ జూన్ 22: పులివెందుల తాలూకా రైతుల నుండి ఇరిగేషన్ ప్రాజెక్టు నిమిత్తం ముందుగా అభివృద్ధిపన్ను చెల్లించవలెనని జారీచేసిన ఉత్తర్వును ఉపసంహరించుకున్నందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని మాజీమంత్రి శ్రీ పి. బసిరెడ్డి అభినందించారు. రాయలసీమ ఇతర వెనుకబడిన ప్రాంతాలలో రైతులనుండి అభివృద్ధి పన్నును వసూలుచేయరాదని ప్రభుత్వం ఇకనుండి ఇట్టి చర్యకు ప్రయత్నించదని తాను ఆశిస్తున్నానని శ్రీ బసిరెడ్డి అన్నారు.

రైతులు అభివృద్ధిపన్ను చెల్లించే షరతుపై 1969 లో పులివెందుల తాలూకా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం మంజూరుచేసింది. కరువు రాక్షసినుండి బయటపడాలన్న తాపత్రయంతో ఆనాడు రైతులు ఎక్కువమంది అభివృద్ధిపన్ను ముందుగా చెల్లించడానికి అంగీకరించారు. తరువాత వరుసగా అనావృష్టి పరిస్థితి ఏర్పడినందున రైతులు పన్ను చెల్లించలేక పోయారని శ్రీ పి. బసిరెడ్డి అన్నారు.

రైతుల పరిస్థితిని గమనించి డ్యామ్ నిర్మాణానికి సంబంధించినంత వరకు అభివృద్ధి పన్ను వసూలుచేయకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, డ్యామ్ నిర్మాణం ప్రారంభించడానికి 1972 జనవరిలో ప్లానింగ్ కమిషన్ అనుమతి యిచ్చిందని శ్రీ పి. బసిరెడ్డి వివరించారు. ప్రస్తుతం మొత్తం పులివెందుల పథకం అమలు విషయంలో రైతులు అభివృద్ధి పన్ను చెల్లించ అవసరంలేదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం ముదావహమని ఆయన పేర్కొన్నారు.

పాలపొడి ఫ్యాక్టరీలో ఐ. సి. ఎ. ఆర్. విభాగం కృషి

విజయవాడ, జూన్ 22: విజయవాడలో రు. 4.35 కోట్ల రూపాయల పెట్టుబడితో నెలకొల్పిన సమగ్ర పాల ప్రాజెక్టు 80,000 లీటర్ల పాలను రోజూ పాలపొడిగా తయారు చేయగల శక్తి కలిగివుంది.

పాల సరఫరాకుపోను మిగిలిన పాలతో పాలపొడి, నెయ్యి తయారు చేస్తున్నారు. పాడి పరిశ్రమను అభివృద్ధి చేయడానికిసహాయకారిగాను, చౌకలో బలవర్ధక ఆహారం తయారు చేయడానికి, అదనంగా వుండే పాలను వినియోగించవచ్చును.

ఐ. సి. ఎ. ఆర్. పథకం

పై ఉద్దేశంతో ఇండియన్ కౌన్సిల్ ఆవ్ అగ్రికల్చరల్ రిసెర్చి సంస్థ స్థానిక పాలపొడి ఫ్యాక్టరీలో మిగిలిన పాలను ప్రవాహంతగించి పాలను వినియోగించడానికి గానుఅఖిల భారత సమన్వయ పరిశోధన ప్రాజెక్టు — ఒక సెంటరును ప్రారంభించారు. ఈ విభాగం డైరీ టెక్నాలజిస్టు శ్రీ వీరవసేని జస్వంతరావు మొన్న స్థానికపత్రికావిలేకరులకు అక్కడ జరుగుతున్న అభివృద్ధి పరిశోధనల తీరుతెన్నులను వివరించారు.

ఇక్కడపిల్లలకు ఆహారం, ఐస్‌క్రీం తయారుచేసుకోవడానికి వినియోగించేపొడి, పూర్తి, తియ్యటి మిగడపాలు తయారు చేస్తాము. ఇక ప్రవాహంతక్కువగా వుండే పాలనుంచి తినేందుకు నీలు అయిన కేసీన్ పరిశ్రమలలో వినియోగించే కేసీన్ సోడియం కేసీన్ కాల్షియం కేసీన్ దహిస్పొడి దహి, పన్నీర్, వేడింక్ బిస్కట్లు 'వెన్న' పూసి కాచిన తర్వాత మిగిలే అవశేషం గోదా పదిత చాక్లట్లు, బిస్కట్లు తయారు చేస్తున్నారు. వేడికు సీసా 10,15 పైసలకు గిట్టుతుంది అని అక్కడ అధికారిచెప్పాడు. ఐతే బజారులో అమ్మడానికి ఇంకా ఎక్సైజు మొదలైన సుంకాలు కలపాలి.

ఢిల్లీలో ప్రపంచబ్యాంకుసహాయ ప్రతినిధి శ్రీ నైలార్ ఇటీవల ఈ ఫ్యాక్టరీని సందర్శించారు. ఈ ఫ్యాక్టరీ బహు పరిశుభ్రతగా నిర్వహిస్తున్నదని ప్లాంటు మేనేజరు శ్రీ రామకృష్ణారావును ఇతర అధికారులను ప్రశంసించారు.

అణ్వస్త్రాల పరిమితి ఒప్పందంపై అమెరికా, రష్యాల సంతకాలు

రాష్ట్ర సమస్యపై కేంద్రం ఆందోళన

1 వ పేజీ తరువాయి

నని పట్టు బట్ట వలదని శ్రీ రాజమన్నార్లను కోరడం జరుగుతున్నది. రాష్ట్రంలో రాజకీయ సమస్యను పరిష్కరించడానికి తను స్వేచ్ఛగా సూచనలు చేయు దానికి వీలుగా తనను ఈ పదవి నుంచి తొలగించవలసిందని ఆయన అభ్యర్థించారు.

ఈ ఇరువురు నాయకుల పథకాలలో ఏదరి పథకం, సహేతుకమైన పరిష్కారం కాగలదో కేంద్రం స్పష్టంగా నిర్ణయించుకోలేకుండా ఉన్నదని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. హోంమంత్రి శ్రీ ఉమాశంకర్‌దీక్షితు శ్రీ కె. సి. పంత్, దక్షిణ మండలి కౌన్సిల్ సమావేశం సందర్భంగా ఈ నెలాఖరున హైదరాబాదును సందర్శించనున్నారు. ఆ తరవాతి కేంద్రం, ఈ విషయంలో ఒక స్పష్టమైన అభిప్రాయానికి రావచ్చు.

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలనను త్వరలోనే రద్దు చేయవచ్చునని, దానిని ఇంకా పొడిగించవలసిన అవసరం లేదని రాష్ట్ర గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్ అభిప్రాయ పడుతున్నట్లు తెలుస్తున్నది. అయితే మరి కొద్ది కాలం పాటు రాష్ట్రపతిపాలన పొడిగించక తప్పదని కేంద్ర నాయకత్వం అంచనా. రాష్ట్ర భవితవ్యంపై ఏర్పడిన వివాదానికి ఒక స్పష్టమైన పరిష్కారం సాధించడానికి, నాయకత్వ సమస్యను పరిష్కరించడానికి— ఈ రెంటికి మధ్య కనీసం ఒకవేళ రెండు నెలలు వ్యవధి ఉంటాలని కేంద్రం భావిస్తున్నది. అలాకాక ఈ రెండు సమస్యలనూ ఒకదానితో ఒకటి ముడిపెడితే, ప్రస్తుత అనిశ్చిత పరిస్థితి ఇంకా దీర్ఘకాలం కొనసాగే అవకాశం ఉన్నదని కేంద్ర నాయకత్వం అభిప్రాయ పడుతున్నది.

రాష్ట్రంలో ప్రస్తుత రాష్ట్రపతిపాలన అగస్టు ప్రథమార్థ భాగంలో అంతం కావసి ఉంది. దీనిని మరొక మాసం పాటు కొనసాగించే అవకాశం లేకపోలేదు.

అధికధరలకు నిరసనగా వూరేగింపు

గిద్దలూరు, జూన్ 21 . గిద్దలూరులో అధికధరలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ వారు జూన్ 15 న వూరేగింపు జరిపారు. అనంతరం జరిగిన సభకు తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ తుపాకుల జనార్దనయ్య అధ్యక్షత వహించారు. శ్రీ పూల సుబ్బయ్య మాట్లాడుతూ శిస్తు వసూళ్లలో అధికారులు ప్రజలను పెట్టే యాతనలను వివరించారు. క్షామ పరిస్థితులను అధికార్లు దృష్టిలో పెట్టుకోవాలని భూ సంస్కరణలను వక్రమ పద్ధతిలో ప్రభుత్వం వెంటనే అమలు పరచాలనీ, ఆయన కోరారు. శ్రీ అంజయ్య శ్రీ బెల్లంకొండ వెంకటరంగయ్య ప్రభృతులు మాట్లాడారు.

వాషింగ్టన్‌లో తాము శాశ్వతసంబంధాలను కోరుతున్నట్లు శ్రీ లియొనిడ్ బ్రెజ్నేవ్ స్పష్టీకరణ

వాషింగ్టన్, జూన్ 22 : వచ్చే ఏడాది చివరకు తమవద్దగల అణ్వాయుధాలపై పరిమితిని శాశ్వతం చేయుడానికి అమెరికా, రష్యాలు సూత్రప్రాయంగా అంగీకరించాయి. ఈ మేరకు రెండుదేశాల మధ్య ఒక ఒప్పందం పై నిన్న సంతకాలు జరిగాయి.

ఈ ఒప్పందంవల్ల అమెరికా, రష్యాలు తమ వద్దగల అణ్వాయుధాలను తగ్గించడానికి వాటిపై శాశ్వతంగా పరిమితులను విధించడానికి ప్రప్రథమంగా అంగీకరించినట్లయింది. వైట్‌హౌస్‌లో ఈ ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు శ్రీ నిక్సన్, రష్యా నాయకుడు శ్రీ బ్రెజ్నేవ్‌లు సంతకాలు చేశారు.

క్యాంపు డేవిడ్‌లో ఒక వారంరోజులుగా ఉభయులు జరిపిన శిఖరాగ్ర సమావేశం ఫలితంగా ఈ ఒప్పందం కుదిరింది. జెనీవాలో ఉభయ దేశాల ప్రతినిధులు త్వరితంగా చర్చలు కొనసాగించడానికి ఈ ఒప్పందం తోడ్పడుతుంది. జెనీవాలోచర్చించిన పిమ్మటనే ఉభయ దేశాలు తమవద్దగల ఆయుధాలను ఆధునికం చేయుడానికిగాని, మార్చడానికిగాని వీలవుతుంది.

అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించే విషయంలో ఉభయ దేశాల మధ్య సహకారాన్ని విస్తృత పరచడానికి సంబంధించిన మరొక ఒప్పందంపై కూడా శ్రీ నిక్సన్ శ్రీ బ్రెజ్నేవ్‌లు సంతకాలు చేశారు.

తమ అమెరికా, రష్యా మధ్యగల సంబంధాలు మరింత సుస్థిరం కావాలని రష్యా అభిలషిస్తున్నట్లు సోవియట్ నాయకుడు శ్రీ బ్రెజ్నేవ్ ప్రకటించినట్లుగా టాస్ వార్తాసంస్థ వెల్లడించింది.

గతరాత్రి అమెరికా ప్రెసిడెంటు శ్రీ నిక్సన్ గౌరవార్థం చేసిన విందులో ఆయన ప్రసంగిస్తూ, అమెరికాతో గల సంబంధాలను మెరుగు పరచుకోవాలని కేవలం తాత్కాలికంగా మాత్రమే సోవియట్ యూనియన్ కోరుకొనడంలేదు. ఇది దృఢమైన నిర్ణయం. లెనిన్ రూపొందించిన రష్యా విదేశాంగ విధానంలోని శాశ్వత సూత్రాలకు ఇది దర్పణం పడుతున్నది అని అన్నారు.

వచ్చేఏడాది రష్యాలో మరొక శిఖరాగ్రసభ

బ్రెజ్నేవ్ ఆహ్వానానికి నిక్సన్ అంగీకారం

వాషింగ్టన్ జూన్ 22 వచ్చే ఏడాది సోవియట్ యూనియన్‌లో మరొక శిఖరాగ్ర సమావేశం జరిపేటందుకు రావలసిందిగా సోవియట్ నాయకుడు శ్రీ లియొనిడ్ బ్రెజ్నేవ్ ఇచ్చిన ఆహ్వానాన్ని అమెరికా అధ్యక్షుడు శ్రీ రిచర్డ్‌నిక్సన్ నిన్న అంగీకరించారు. గతరాత్రి 'వైట్ హౌస్' లో జరిగిన విందులో శ్రీ బ్రెజ్నేవ్ ఈ విషయాన్ని వెల్లడించారు.

వచ్చే ఏడాది జరిగే శిఖరాగ్ర సమావేశములో ఉభయ దేశాలకు గల అణ్వస్త్రాలపై పరిమితి విధింపునకు సంబంధించిన శాశ్వతమైన ఒప్పందంపై సంతకాలు జరుగవచ్చు

బ్రెజ్నేవ్ రష్యాకు వెళ్ళేలోపుగా ఆశ్చర్యకర పరిణామం: కిసింగర్ సూచన

వాషింగ్టన్ జూన్ 22 అమెరికా అధ్యక్షుడు శ్రీ నిక్సన్ సోవియట్ నాయకుడు శ్రీ బ్రెజ్నేవ్‌ల మధ్య చర్చలు ఎటువంటి చిక్కులు లేకుండా సాఫీగా సాగిపోతూండడంతో ఇప్పటికే ఉభయ దేశాల మధ్య కుదిరిన ఒప్పందాలకు తోడుగా మరికొన్ని ఒప్పందాలుకూడా కుదిరే అవకాశాలున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు. భూగర్భంలో జరిపే అణ్వస్త్ర ప్రయోగ పరీక్షలను అన్నింటిని నిలిపివేస్తున్నట్లు, అమెరికా రష్యాలు త్వరలో ప్రకటించవచ్చు. శ్రీ బ్రెజ్నేవ్ మాస్కో చేరుకున్న తర్వాత ఈ ప్రకటన వెలువడవచ్చు.

శ్రీ బ్రెజ్నేవ్ స్వదేశానికి తిరిగి వెళ్లేముందుగానే ఒక ఆశ్చర్యకర పరిణామం సంభవించవచ్చునని శ్రీ కిసింగర్ నిన్న సూచించారు. అయితే అదేమిటో ఆయన వెల్లడించలేదు. కాని ఆ పరిణామం ఆయుధాలకు సంబంధించినట్టిది కాదని మాత్రమే తెలియజేశారు.

కృష్ణాజిల్లా అధికారులపై మిల్లర్ల ఆరోపణ

జిల్లా కలెక్టర్ ఖండన

విజయవాడ, జూన్ 22 జిల్లా అధికారులు తమతో సహకరించడంలేదని ఆరోపణ చేస్తూ కృష్ణాజిల్లాలోని కొంతమందిమిల్లర్లు చేసిన తీర్మానంగూర్చి జిల్లాకలెక్టర్ నిన్న ఒక ప్రకటనలో ప్రస్తావిస్తూ మిల్లర్ల అభిప్రాయాలను జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, వారికి సాధ్యమయిన సహాయం చేయడానికి ప్రయత్నాలు జరిపారనిఅన్నారు. మే, జూన్‌లలో మిల్ లెవీ క్రింద 30 వేల టన్నుల బియ్యం ఇవ్వడానికి మిల్లర్లు వాగ్దానంచేశారు కాని ఇంతవరకు 12 వేల టన్నులు మాత్రమేవిడుదలచేశారు. ఈ జిల్లామిల్లర్లు ఇతర కొరత జిల్లాలకు బియ్యం ఎగుమతి చేయడానికి వీలుగా ఆ జిల్లాల కలెక్టర్లు అనుమతి సర్టిఫికేట్లను అనేకం జారీ చేశారు. అయితే కొరతజిల్లాలలోని కొన్ని గోలు దారులతో బేరసారాలు సాగించడానికి, సివిల్ సప్లయి అధికారులనుండి పెర్మిట్లు పొందిన పిమ్మట సరసమైన రేట్లకు బియ్యం విక్రయించడానికి కృష్ణాజిల్లా మిల్లర్లు ఇష్టత వ్యక్తంచేయులేదు జూన్ 18వ తేదీవరకు పెర్మిట్లకై వచ్చిన దరఖాస్తులను ఆమోదించి వచ్చటికి 6200 టన్నుల బియ్యం సప్లయి చేయుడానికి ఇచ్చిన అనుమతిపత్రాలు మిల్లర్లు ఉపయోగించలేదని కలెక్టర్ అన్నారు.

ఇంతవరకు, చట్టం క్రింద అనుమతించిన 25 శాతం మేరకు అమ్మకానికి 4000 టన్నుల బియ్యానికి పెర్మిట్లు జారీ చేశారు. ఇంతకుముందే అంగీకరించిన పథకం ప్రకారం మిల్లర్లకు పెర్మిట్లు ఇవ్వటానికి జిల్లా అధికారులు సర్వదా సన్నద్ధంగావున్నారు. జిల్లా అధికారులు మిల్లర్లకు సహాయ పడకుండా ఇబ్బందులపాలు చేస్తున్నారని వచ్చిన ఆరోపణ పూర్తిగా అసత్యం.

సివిల్ సప్లయి నిబంధనలను ఉల్లంఘించినప్పుడు జిల్లా అధికారులు ఏ చర్య తీసుకోకుండా వూరుకోవడం జరగదు. ఈ నిబంధనలను అమలు జరపడాన్ని 'అమర్యాదకర చర్యగా' వ్యాఖ్యానించకూడదు. మొదట మిల్లర్లకు నిర్ణయించిన 33 శాతం మిల్ లెవీ లక్ష్యాన్ని నెరవేర్చ లేదన్న విషయాన్ని ఒప్పుకోకుండా, జిల్లా అధికారులగూర్చి ప్రజలలో చెడుగా చిత్రించడానికి వారు ప్రయత్నించడం దురదృష్టకరం అని ఆయన అన్నారు.

మాంట్రియల్‌లో శ్రీమతి గాంధి వ్యతిరేక ప్రదర్శనలు

మాంట్రియల్ జూన్ 21: భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి గౌరవార్థం క్యూబెక్ ప్రధాని రాబర్ట్ బవురస్సా నిన్న రాత్రి ఒక హోటల్‌లో విందు ఏర్పాటు చేసిన సందర్భంలో సుమారు 200 మంది పాకిస్తాన్ యుద్ధ ఖైదీలను ఇండియా విడుదల చేయాలని కోరుతూ హోటల్ వెలుపల ప్రదర్శనలు జరిపారు. వీరు నినాదాలు వ్రాసిన బ్యానర్లు చేత పట్టుకున్నారు.

పోలీసులు ఈ ప్రదర్శనలను చెదరగొట్టారు. శ్రీమతి గాంధి మాంట్రియల్ వచ్చినప్పటి నుంచీ పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేశారు. అయితే ఈ భద్రతాచర్యలు మరీ ఎక్కువగా ఉన్నవని వీటివల్ల తను ప్రజలను కలుసుకొనడానికి వీలులేక పోతున్నదని శ్రీమతి గాంధి అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి నిన్న కెనడా చలనచిత్ర బోర్డువారు ప్రదర్శించిన రెండు డాక్యుమెంటరీ చిత్రాలను కూడా తిలకించారు.

మాంట్రియల్‌కు రాకముందు శ్రీమతి గాంధి లేక్‌ప్లేసిడ్‌లో తమ కుటుంబానికి చిరకాలంగా మిత్రులుగావున్నవారినికలుసుకున్నారు.

దేశంలోని రేవులలోతు పెంచడానికి రు. 12కోట్ల విలువగల యంత్రాలు

దిగుమతి చేసున్నట్లు శ్రీ రాజబహదూర్ ప్రకటన: విశాఖ రేవుల అభివృద్ధికి రు. 7.2 కోట్లుమంజూరు

తిరుపతి, జూన్ 22 విశాఖపట్నం రేవు అభివృద్ధికి రు. 7.2 కోట్లను మంజూరు చేశామని కేంద్ర ప్రభుత్వ నౌకావ్యవహారాలు, రవాణాశాఖ మంత్రి శ్రీ రాజబహదూర్ పత్రికా విలేఖరులకు నేడు ఇక్కడ తెలియజేశారు. విశాఖ రేవు అభివృద్ధికి ఇంకా సొమ్మును కేటాయించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు.

ఇపుడు విశాఖపట్నంలో 23 వేల టన్నుల శక్తిగల నౌకలు మాత్రమే నిర్మిస్తున్నారనీ, 50 వేల టన్నుల శక్తిగల నౌకలను, 80వేల టన్నుల శక్తిగల నౌకలను నిర్మించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ ఆయన చెప్పారు. వచ్చే సంవత్సరంలో ఇది జరగవచ్చునని, డచ్చి ప్రభుత్వంతో ఇందుకుగాను ఒప్పందంపై సంతకాలు జరిగాయనీ, హాలెండు నుండి రు. 12కోట్లు విలువగల 203యంత్రాలు తెప్పిస్తున్నామనీ వాటి సహాయంతో మన రేవులలో లోతు పెంచి పెద్ద నౌకలు రావడానికి కావలసిన సౌకర్యం కల్గించగలమని శ్రీ రాజబహదూర్ అన్నారు.

కంప్యూటర్ల ద్వారా కార్ల ఆచూకీ

లండన్, జూన్ 22 : పశ్చిమ లండన్ ప్రాంతంలో దొంగిలించబడిన కార్ల ఆచూకి కనుగొనేందుకు కంప్యూటర్ల ద్వార ప్రయత్నం జరుగుతున్నది. కంప్యూటర్ సహాయంతో బీటులో ఉన్న పోలీసు అధికారి కారు తప్పిపోయిన సెకన్లలో వివరాలను తెలుసుకోగలడట. తరువాత దొంగిలించబడి కారు వివరాలను సెంట్రల్ వెహికల్ ఇండెక్సు యూనిట్‌వారు కంప్యూటర్‌కు అందజేస్తారు. ఈ సమాచారాన్ని వీరు ఎప్పటికప్పుడు తాజాగా ఉంచుతారు. గస్తీ తిరుగుతున్న పోలీసు తనకు అనుమానమున్న కారును చూడగానే ఇండెక్సు నంబరును తన స్టేషన్‌కు తెలియజేస్తాడు. దానిని కంప్యూటర్ పరిశీలించి ఫలితాన్ని చిన్న తెరమీద వెంటనే ప్రదర్శిస్తుంది.

జులై నుంచి ఎయిర్ మెయిల్‌పై సర్‌చార్జి

న్యూఢిల్లీ, జూన్ 22: రిజిస్టర్డు వార్తా పత్రికలతోసహా పార్సెల్స్ ప్యాకెట్లపై జులై 1 నుంచి ఒకేవిధంగా ఎయిర్‌మెయిల్ సర్‌చార్జి విధించటం జరుగుతుంది.

పార్సెల్లపై ప్రతి 100 గ్రాములకు 30 పైసల వంతున సర్‌చార్జి విధిస్తారు ప్యాకెట్లకు ప్రతి 10గ్రాములకు ఐదుపైసల వంతున సర్‌చార్జి విధించడం జరుగుతుంది.

గూఢచారి కారిగన్ — విలియమ్సన్, ఆర్చి గుడ్విన్

తెలంగాణా ప్రాంతానికి పశుగ్రాసం సరఫరా

3 నెలలపాటు అమలుకు రాష్ట్రప్రభుత్వ పథకం

హైదరాబాద్ జూన్ 22: ఆంధ్ర మిగులు జిల్లాల నుండి తెలంగాణాలోని పాడి పశువులకు జొన్న మేతను సరఫరా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రవేశ పెట్టింది జంటనగరాలలోని పాడిపశువులకు వరిగడ్డి సరఫరాకు ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రారంభించ నున్నది

ఈ రెండు పథకాలు మూడు నెలపాటు అమలులో ఉంటాయి

జొన్న మేత పథకం క్రింద ప్రభుత్వం రైతులకు కొంత సబ్సిడీ ఇస్తున్నది ఈ పథకం తెలంగాణా ప్రాంతంలోని ఏడు జిల్లాలకు మాత్రమే వర్తిస్తున్నది తెలంగాణా పశువుల అభివృద్ధి పథకానికి చెందిన డాక్టర్ ఎస్. ఏ ఖాన్ తెలియ జేశారు.

ఆంధ్రలోని మిగులు జిల్లాల నుండి తెలంగాణాలోని కొన్ని జిల్లాలకు జొన్నమేత వరి గడ్డిని రవాణా చేసే సబ్సిడీక్రింద రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణాలోని ఏడు జిల్లాలకు రు. 1లక్ష వంతున ఏర్పాటు చేసినదని ఆయన చెప్పారు.

తెలంగాణా జిల్లాలలో 1973 మేలో ప్రవేశపెట్టబడిన వరిగడ్డి పథకం వల్ల అక్కడి పాలఉత్పత్తిదారులకు ఆంధ్ర జిల్లాల నుండి కావలసినంత వరిగడ్డి సరఫరా అవుతున్నదని డాక్టర్ ఖాన్ అన్నారు.

జంటనగరాలలోఉన్న 28 000 పాడి పశువులకు నెలకు 1 50 000 టన్నుల మేత అవసరమని ఆయన చెప్పారు.

మహబూబ్‌నగర్‌లోని మిన్ననూర్ కర్నూలులోని నల్లమల కొండల నుండి పసు గ్రాసాన్ని తెలంగాణా జిల్లాలకు సరఫరాచేసే పథకాన్ని ఆయుదు నెలలపాటు అమలు జరిపిన తరువాత విస్మరించారని శ్రీ ఖాన్ తెలిపారు. ఈ సమయంలో రవాణాసబ్సిడీ క్రింద ప్రభుత్వం రు. 16 లక్షలను ఖర్చు చేసిందని ఆయన తెలియ జేశారు.

జొన్న వరి మేతలధరల నిర్ణయాన్ని ప్రభుత్వం రైతులకే వదిలివేసిందని డాక్టర్ ఖాన్ అన్నారు.

బందరులో టాక్సీ డ్రైవరు అరెస్టు

బందరు, జూన్ 22 జూన్ 14 వ తేదీన జరిగిన కారు ప్రమాదం సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. ఎన్. ఎన్. రెడ్డి, సబిన్స్పెక్టరు శ్రీ ఎస్. హెచ్. ఎన్. శాస్త్రి పర్యవేక్షణలో కొండదాసుల శాయిబాబా (కోటప్ప డేటెన్, టాక్సీ డ్రైవరు) ను అరెస్టు చేశారు. ఈ ప్రమాదంలో సుబ్బేపల్లి వెంకటేశ్వర్లు (55) మరణించాడు.

స్థానిక రోటరీక్లబ్ సమావేశంలో శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామి ప్రసంగించారు. డాక్టర్ ఎం. సుబ్బారావు అధ్యక్షత వహించారు.

బలిజేపల్లి గ్రామం మొత్తం పరశురామ ప్రీతి

రు 15 లక్షల ఆస్తినష్టం

తెనాలి, జూన్ 21: తెనాలికి 10 మైళ్ళ దూరానగలబలిజేపల్లిలో మొన్న మధ్యాహ్నం సంభవించిన అగ్ని ప్రమాదంలో యించు మించు గ్రామమంతా దగ్ధమయింది. సుమారు 500 తాటాకు యిళ్ళు, 6పెంకుటిళ్ళు, ఒక భవనం, రెండు వందల పశువుల శాలలు, 10 గడ్డివాములు పూర్తిగా భస్మీపటలమయాయి.

ఈ దుర్ఘటనలో 4వేల బస్తాల ధాన్యం, 5 వేల బస్తాల మినుములు, రు. 30 వేల కరెన్సీ నోట్లు కాలిపోయాయి.

గ్రామంలోని పోస్టాఫీసు, కో ఆపరేటివ్ సొసైటి, పాలసొసైటిలోని రికార్డులతోసహా బుగ్గిపాలయాయి.

పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ దుప్పూరి రామ్మోహనరావు ప్రమాదస్థలాన్ని సందర్శించి ఒక గంటకాలంలోనే యింత దారుణం జరిగిందని, 22 లేదా 25 ఇళ్ళు మాత్రం ప్రమాదానికి గురికాలేదని, వివరించారు.

ఈ ప్రమాదం వల్ల రు. 15 లక్షల ఆస్తి నష్టమయినట్లు అంచనావేశారు. స్థానిక రెవిన్యూ అధికారులు అగ్నిబాధితులకు మొన్న, నిన్న భోజన సదుపాయాలు చేశారు.

పాలసరఫరాలో విచక్షణ ఏమాత్రం లేదు

ఆరోపణ ఖండిస్తూ పాలప్రాజెక్టు అధికారి స్పష్టీకరణ

హైదరాబాద్, జూన్ 22: వివిధ ప్రాంతాలకు పాలు సరఫరా చేయడంలో అధికారులు విచక్షణ చూపుతున్నారని సమగ్ర పాలప్రాజెక్టు పాలు, పాల ఉత్పత్తుల కొనుగోలుదారుల రాష్ట్ర అసోసియేషన్ చేసిన ఆరోపణను హైదరాబాద్ సమగ్ర పాలప్రాజెక్టు పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ నిన్న ఇక్కడ ఖండించారు.

వివిధ ప్రాంతాలకు సరఫరా చేయబడుతున్న పాలలో ఉన్న కొవ్వుశాతాన్ని పాల ధరలను పేర్కొంటూ కొనుగోలుదారుల పట్ల ఎట్టి విచక్షణ చూపడంలేదని విజయవాడ పరిసర ప్రాంతాలకు సరఫరా చేయబడుతున్న పాలలో క్రొవ్వుశాతం ఎక్కువగా ఉంటూ వచ్చినదని ఆయన అన్నారు.

గత డిసెంబరులో ఆందోళన ప్రారంభం కాకముందు విజయవాడలో రోజుకు 1,35,000 లీటర్ల పాలు సేకరించేవారని ఆందోళన కారణంగా ఫ్యాక్టరీ మూసివేయడం వల్లను ఇతర పరిస్థితులవల్ల పాలసేకరణ 55 000 లీటర్లకు తగ్గిందని అధికారి చెప్పారు ఈకారణంగా వేసవికాలంలో పాల ప్రాజెక్టు అధికారులు టోన్డ్ పాలను సరఫరా చేయవలసి వచ్చిందని కూడా ఆయన తెలియ జేశారు.

విజయవాడలోను పరిసరాలలో సాయంత్రం కూడా పాలను సరఫరా చేస్తున్నారని హైదరాబాద్ ప్రాంతంలో ఉదయం మాత్రం పాలను సరఫరా చేస్తున్నారని ఆయన అన్నారు

పాల కొనుగోలు ధర రెండింతలు పెరిగిన కారణంగా పాలపొడి రవాణా చార్జీలు హెచ్చించడం వల్లనూ అధికారులు పాల ధరను విధిలేక పెంచవలసి వచ్చినదని ఆ అధికారి వివరించారు

గృహబలం

24-6-73 ఆదివారం

శ్రీ ప్రమాదీచ జ్యేష్ఠ బహుళ అష్టమి ఉదయం 7—45 ఉత్తరాభాద్ర. పగలు 11—20 కు, ఈ రోజు ప్రయాణాది సర్వ కార్యములు విడుచుట మంచిది.

మేషం :బంధుమిత్రులతో సమస్యలుంటాయి. వ్యయ ప్రయాసలుగల కార్యాలలో పాల్గొంటారు. ప్రయాణాలలో జాగ్రత్తచూపడం మంచిది. అయితే విద్యాసంబంధముయిన వ్యాసంగంతో కాలం గడవచ్చు.

వృషభం అనుకూలమయిన రోజు. కుటుంబంలో సుఖ— శాంతులు లభిస్తాయి. మాట పొదుపు జేడితో కార్యాలు సాధిస్తారు. వృత్తి ఉద్యోగాలు యోగదాయకంగా వుంటాయి. ఆధ్యాత్మిక విషయాలలో ఆసక్తి సంభవం.

మిథునం యుక్తి ప్రయుక్తులతో సరస ప్రసంగాలతో కార్యాలు సాధించగలరు. కుటుంబంలో ఆశించిన సుఖ— శాంతులు లభిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహం వుంటుంది.

కర్కాటకం : శుభ— పుణ్య కార్యాలకై అధిక వ్యయం చేస్తారు. బంధు మిత్రులతో కాలం గడుపుతారు. ఆరోగ్యం నిలకడగా వుండదు. వృత్తిలో ప్రోత్సాహం సంభవం.

సింహం కుటుంబ ఆర్థిక సమస్యలు విశ్రాంతి నివ్వవు. ఆదాయంకంటె ఖర్చులే అధికంగా వుంటాయి. ప్రయాణాలలోను విఘ్నాలు చోరాదులువల్లను ప్రమాద సూచనలున్నాయి. జాగ్రత్త సూచన.

కన్య : మీరు గంభీరంగా ఉంటూనే యుక్తిగా కార్యాలు సాధిస్తారు. బంధు మిత్రుల రాకపోకలు, విద్యా, విజ్ఞాన కళారంగాలలో ఆసక్తి చూపుతారు. వృత్తి ఉద్యోగాలలో తగిన ప్రోత్సాహం వుంటుంది.

తుల : పిత్రార్జిత సంబంధమయిన వ్యవహారాలుంటాయి. వృత్తి వ్యాపారాలలో పోటీ తీవ్రంగావున్నా ఆర్థిక ప్రోత్సాహం వుంటుంది. సంఘంలో పలుకుబడివల్ల కొని కార్యాలు సాధిస్తారు. శుభ కార్యాలల్లో పాల్గొంటారు.

వృశ్చికం : అనుకూలమయినరోజు. మీవృత్తి వ్యాపారాలలో ఆశించిన అదృష్టం చేతికందుతుంది. ఆకస్మిక ధనాదాయ మార్గాలలో ఫలితం వుంటుంది. సజ్జన సాంగత్యం శుభ పుణ్య కార్యాలోచనలు సంభవం.

ధనుస్సు : సుఖ— శాంతులు తక్కువవుతాయి. వృత్తి ఉద్యోగాలు భారంగా వుంటాయి. కుటుంబ సమస్యలున్నా భోజన సౌఖ్యం వుంటుంది. ప్రయాణ సూచనలున్నాయి.

మకరం : శుభ పుణ్య కార్యాలకు వైద్యావసరాలకు, బంధు మిత్రులకు, అధికృత వ్యయం చేస్తారు. యుక్తి ప్రయుక్తులతో కార్యాలు సాధిస్తారు. శత్రురోగ ఋణాల ప్రభావం అదుపులో వుంటుంది.

కుంభం : సంతాన వర్గం వారి సమస్యలు కుటుంబంలో చికాకులకు దారి తీయవచ్చు. వృత్తి ఉద్యోగాలలో పోటీవారి పోటీ అధికంగా ఉంటుంది. ముఖ్య కార్యాలు వాయిదా వేయండి.

మీనం : పట్టుదలతో, యుక్తిగాను కొన్ని కార్యాలు సాధిస్తారు. బంధు మిత్రులతో విందులు వినోదాలతో కాలం గడుపుతారు. వృత్తిలో ప్రోత్సాహాలు ఫలిస్తాయి.

తాడేపల్లిగూడెం పౌరులకు మంచినీరు

కలెక్టరు హామీ

తాడేపల్లిగూడెం, జూన్ 18 తాడేపల్లి గూడెంతాలూకాలో సిమెంటు, నీరు కొరతగా వున్నారుని జిల్లా కలెక్టరుకు పట్టణ ప్రముఖులు విజ్ఞప్తి చేశారు.

ఏలూరు కాల్వలో నీరు ఇంకా రానందున పట్టణంలో మంచినీటి కొరత ఏర్పడటమే కాక, వ్యవసాయదారులు వారుముల్లు వేయడంలో ఇబ్బందులకు గురిఅవుతున్నారు. జిల్లా కలెక్టరుకు స్థానిక శాసనసభ్యుడు శ్రీ ఈలి ఆంజనేయులు నందివమూరు సర్పంచి శ్రీ డి. రామారావు, పై ఇబ్బందులు వివరించారు. కలెక్టరు మరమ్మత్తులకు సంబంధించిన చెక్ మెజర్ మెంటు పూర్తికాగానే కాల్వలోకి నీరు వదులుతామని హామీ ఇచ్చారు. ఈలోగా దగ్గరలో గల గొట్టపు భావులనుంచి నీరు సరఫరాకు ఏర్పాట్లు మున్సిపాల్టీ చేస్తున్నదని స్పెషల్ ఆఫీసరు శ్రీ సి.ఎస్.రాజశేఖరన్ తెలియజేశారు. మంచినీటి సరఫరాకు సాధ్యమైనంత కృషి చేస్తామని ఆయన అన్నారు. (ప. వి.)

మంగళాద్రిస్వామికి మంత్రి శ్రీ రఘురామయ్య అర్చనలు

మంగళగిరి, జూన్ 18 కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య జూన్ 1వ తేదీన మంగళగిరి వచ్చిన సందర్భంలో వారికి పట్టణ కాంగ్రెసు అధ్యక్షుల, పట్టణంలోని పలు సంఘాల తరఫున, చేనేత పారిశ్రామికులు, వ్యవసాయ కూలీలు, హరిజన, గిరిజన సంఘాల తరఫున ఘన స్వాగత మివ్వబడింది. శ్రీరఘురామయ్య వెంట శ్రేయుతులు కె. ఎల్. ఎన్. ప్రసాద్ (ఎం. పి) దరువూరివీరయ్య, గుంటిపల్లి వెంకటేశ్వరరావు, వున్నారు. శ్రీరఘురామయ్యను వూరేగింపుగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి తీసుకువెళ్లారు. దేవస్థానంవారు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం చెప్పారు. మంత్రి శ్రీ రఘురామయ్య శ్రీ లక్ష్మీనృసింహస్వామివారికి సహస్రనామ పూజ జరిపారు.

ఐక్యరాజ్యసమితి, జూన్ 21: ఐక్య రాజ్య సమితి భద్రతా సంఘానికి చెందిన సభ్యత్వ సంఘం నేడు ఉభయ జర్మనీలను సమితిలో చేర్చుకోవాలని [illegible]

అధ్యాపకులు సమ్మె చేయటం తప్పనిసరైంది!

తమ న్యాయమైన కోర్కెలు నెరవేరడానికి ప్రజాసంస్థలు తోడ్పడాలని కార్యదర్శి విజ్ఞప్తి

విజయవాడ జూన్ 22: నెలల తరబడి పేరుకుపోయిన తమ జీతాల బకాయిని చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని నెల నెలా జీతాలు సక్రమంగా అందేట్టు చూడాలని ఇంటి అద్దె అలవెన్సు పెన్షను స్కీం తమకు కూడా వర్తింప చేయాలని ఆంధ్రా శ్రీ వెంకటేశ్వరా యూనివర్సిటీ ప్రాంతాలలోని అనుబంధ కళాశాలల అధ్యాపకులు 20 వ తేదీ నుండి నిరవధికంగా సమ్మె చేస్తున్న విషయం అందరికి విదితమే. ఈ సందర్భంలో "మూడవరోజుకు 44 కళాశాలలు సమ్మెలో వున్నాయి. కొన్ని కళాశాలల నిరవధికంగా మూసివేశారుఅని అనుబంధ కళాశాలల అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. జె. మాణిక్యారావు తెల్లియజేశారు. ఆయన ప్రజా సంఘాలకు, వివిధ సంస్థలకూ విద్యార్థులకు ఈ క్రింది విజ్ఞప్తి చేస్తున్నారు.

'ఆనాడు నిరవధిక సమ్మెకు పూనుకోవలసి రావటం విచారకరం. అధ్యాపకుల న్యాయమైన కోర్కెల పరిష్కారం కోసం ఇన్నాళ్ళుగా, ఇన్నేళ్ళుగా ప్రభుత్వం జరిపిన సంప్రదింపులు చేసినవిజ్ఞప్తులు కించిత్తుయినాఫలించకపోవటం వల్లనూ ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య వైఖరి సహించలేకనూ అధ్యాపకులు సమ్మె చేయటం తప్పనిసరయింది. ఈ సమ్మెవల్ల విద్యార్థులకు, తల్లిదండ్రులకు కలిగిన కష్ట నష్టాలకు అధ్యాపకుల బాధ్యత ఎంతమాత్రము లేదు. మొత్తం బాధ్యత ప్రభుత్వానిదే. కళాశాల అధ్యాపకుల న్యాయమైన కోర్కెలను తీర్చే విధంగా ప్రజలు, ప్రజా సంఘాలు, వివిధ సంస్థలు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావలసిందిగా కోరుతున్నాము.''

"సమ్మె ఇంకా ఉధృతంగా పెరుగుతున్నప్పటికి నిన్న మొన్న చిలకలూరిపేట కళాశాల యాజమాన్యంవారు అధ్యాపకులకు మళ్లీ అన్యాయం జేశారు ఆ కళాశాలలో ఇతర చాలా కళాశాలలో వలె ఏ అధ్యాపకునికి ఉద్యోగ భద్రత లేదు'' అని ఆయన వివరించారు.

ఎంతో ఐకమత్యంతో ఉధృతంగా సమ్మె చేస్తున్న కళాశాలలఅధ్యాపకులను శ్రీ మాణిక్యారావు అభినందించారు. ముఖ్యంగా ఎ. పి. టి. ఏ. లో సభ్యులుకాని కళాశాలల అధ్యాపక సంఘాలు కూడా సమస్యలను అవగాహన చేసుకొని సమ్మెలో చేరటం ముదావహం అని ఆయన అన్నారు.

ఉపాధ్యాయుల సమ్మె పరిష్కారానికై శ్రీ శరీన్‌కు విజ్ఞప్తి

గుంటూరు జూన్ 22: ప్రత్యేకాంధ్ర ఉద్యమం సందర్భంగా అయిదు నెలలపాటు కాలాన్ని విద్యార్థులు పోగొట్టుకున్నారని తరువాత ఉపాధ్యాయులు సమ్మె ప్రారంభించడం గోరుచుట్టుపై రోకటిపోటు వంటిదని అందుచేత రాష్ట్రప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల సమస్య పరిష్కరించాలని గుంటూరు జె.కె.సి. కళాశాల ఆంధ్రసేన' విద్యార్థి బృందం గవర్నర్ సలహాదారుడు శ్రీ శరీన్‌కు పంపిన విజ్ఞాపన పత్రంలో విజ్ఞప్తి చేశారు.

ప్రైవేట్ కళాశాలల అధ్యాపకులకు అనేక నెలలుగా జీతాలు లేవని ఒకవైపు కళాశాలల ఆర్థిక పరిస్థితి కూడా అధ్వాన్నమని అందుచేత రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవతీసికొని సమస్యను పరిష్కరించాలని విద్యార్థులుకోరారు.

రాజ్యసభకు శ్రీదేవకాంత్ బారువా ఎన్నిక

గౌహతి, జూన్ 21 : కేంద్ర పెట్రోలియం, రసాయనాల మంత్రి శ్రీ దేవకాంత బారువా రాజ్యసభకు అస్సాంనుంచి పోటీ లేకుండా ఎన్నికైనట్లు నిన్న ప్రకటించారు.

ఢిల్లీవద్ద బోయింగ్ విమాన ప్రమాదానికి విద్రోహ చర్య కారణమా? న్యాయవాది శ్రీ గార్గ్ వాదన

అనేకమంది ప్రముఖులు మరణించడమే తన అనుమానానికి హేతువని సచార్ కమిటీ దర్యాప్తులో వివరణ

న్యూఢిల్లీ, జూన్ 22 : మే 31 న ఢిల్లీ వద్ద సంభవించిన బోయింగ్ విమాన ప్రమాదానికి విద్రోహ చర్య కారణమని తాను అనుమానిస్తున్నట్లు ఆ ప్రమాదంలో మరణించిన వారిలో ఒకరైన శ్రీ కె. బాలదండాయుధం భార్య తరఫున న్యాయవాది శ్రీ ఆర్. కె. గార్గ్ నిన్న సచార్ కమిటీ విచారణలో వాదించారు.

ఈ ప్రమాదంలో కేంద్ర ఉక్కుశాఖ మంత్రి శ్రీ మోహన్ కుమార మంగళం తో సహా 48 మంది మరణించారు.

ఆ ప్రమాదంలో అనేక మంది ప్రముఖులు మరణించడం,గతంలో కొన్ని సందర్భాలలో వలె కొందరు టికెట్ లేకుండా ప్రయాణించె అవకాశం వుండడం తన ఈ వాదనకు ఆధారాలేనని శ్రీ గార్గ్ అన్నారు.

విద్రోహ చర్య కారణంగానే ప్రమాదం సంభవించిందని అనడానికి ప్రస్తుతానికి ఇంతకు మించిన ఆధారాలు లేవని విచారణలో మున్ముందు తన వాదనకు సంబంధించిన విషయాలను నివేదించగలనని శ్రీ గార్గ్ చెప్పారు.

మృతుల సంఖ్యపై వివాదం

ప్రమాదంలో 48 మంది మరణించినట్లు అధికార అంచనాలు తెలుపుతున్నా వివాదంగా తయారైన ఈ అంశంపై ఇండియన్ ఎయిర్ లైన్స్ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శ్రీ ఎ. యస్. ఆర్. ఆచారి జరిపిన క్రాస్ పరీక్ష సమయంలో శ్రీ గార్గ్ తన ఈ వాదనను నివేదించారు.

అసలీ అంశాన్ని దుర్ఘటనకు లోనైన విమానం కమాండర్ తరఫు న్యాయవాది శ్రీ హరదేవ్‌సింగ్ ప్రస్తావించారు. ఆయన కొన్ని వార్తలను ఉదహరించి ప్రమాదంలో మరణించింది 49 మంది అని అధికారులు తెలుపుతున్నట్లు 48 మందికాదని అన్నారు.

అయితే శ్రీ చారి మృతులలో ఒక శవం అదృశ్యమయ్యే ప్రసక్తి లేదని 49 మంది శవాలు దొరికినవన్న మాట నిజం కాదని అన్నారు. మద్రాసులోని ప్రయాణికుల జాబితాలో ప్రకారం ఆ విమానంలో 65 మంది వున్నారని వారిలో 17 మంది బ్రతికారని ఆయన అన్నారు.

విమానంలో మరొక ప్రయాణికుడుంటే ఆ విషయం పోలీసులకు ఫిర్యాదు చేయబడేదని అదేగాక ఆయన బంధువులైన ఆయనకోసం విచారించేవారని కాని అటువంటిదేమీజరగలేదని శ్రీ చారిఅన్నారు.

చిన్నాభిన్నమైన శవాలు

ప్రమాదంలో మరణించిన వారి శవాలు చిన్నాభిన్నమై గుర్తించడానికివీలులేకుండా తయారైనవని, ఎయిర్ హోస్టెస్ శవాన్ని మాత్రం తేలికగా గుర్తించడం జరిగిందని మిగతా శవాలు ఏవీ ఒకటిగా లేవని శ్రీ చారి తెలిపారు.

కొన్ని శవాల ఆనవాలు కనుపించలేదు. ఒక శవం భాగాలు భాగాలు కొన్ని [illegible]

తర్వాత ప్రమాద స్థలంనుంచి మరికొన్ని శరీర భాగాలు తెచ్చారు. బహుశా ఇందువల్లనే మరోకరు కూడా మరణించి వుండవచ్చునవే అనుమానం కలిగి వుండవచ్చు. కాని అది నిజంకాదు. పోలీసులుతెచ్చిన అవయవాలు అంతకు ముందు గుర్తించబడిన శవానివేనని శ్రీ చారి వాదించారు.

శ్రీ కుమారమంగళం శవం కనుపించినతీరు

శ్రీమతి మోహన కుమార్ మంగళం, శ్రీమతి పతిషలంబా తరఫున న్యాయవాది శ్రీ రామ్ పంజ్వాని క్రాస్ పరీక్షలో శ్రీ చారి, శ్రీ మోహన కుమార్ మంగళం శవం కనుపించినతీరుగురించివివరించారు.

మంత్రి పర్సనల్ అసిస్టెంట్ శ్రీ జి. త్యాగరాజన్, సగం కాలి పోయిన బ్రీఫ్‌కేస్, కొన్ని పత్రాల ఆధారంగా మంత్రి శవాన్ని గుర్తించారని తన సమక్షంలో శవం గుర్తించబడిందని, సగం కాలిన కొన్ని కాగితాలు కూడా శ్రీ కుమార మంగళం శవం వద్దకనుపించాయని శ్రీ చారి తెలిపారు.

బ్రీఫ్ కేస్ వ్యవహారం

శ్రీ కుమార్ మంగళంకు చెందినదిగా కనుపించకుండా పోయినట్లు చెబుతున్న బ్రీఫ్‌కేస్'' గురించి శ్రీ చారి ప్రస్తావించి పత్రికల వార్తలు చూచి విచారణ జరుపుతుండగా తనకీ విషయం తెలిసిందని వాణిజ్యశాఖకు చెందిన శ్రీ మల్హోత్ర అనే వ్యక్తి ఈ విషయం తనకు తెలిపారని అన్నారు.

ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ ఈసమాచారం వారం పదిరోజుల క్రిందట తనకు తెలిసిందని దాన్ని గురించి శ్రీ మల్హోత్రా పోలీసులకు ఫిర్యాదు కూడ చేశారని ఆ ఫిర్యాదు ప్రతి ఆయనవద్ద వుంటుందని అన్నారు.

తాను శ్రీ మల్‌హోత్రాతో మాట్లాడిన పిమ్మటే పోలీసులకు ఫిర్యాదుచ్చబడినట్లు కూడా ఆయన అన్నారు.

విమానంనుంచి ఏమైనా సామానులను ఇండియన్ ఎయిర్ లైన్స్ స్వాధీనం చేసుకోగలిగిందా అన్న ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ అది తన విధికాదని ఆ బాధ్యత మరోక అధికారికి అప్పగించ బడిందని అందువల్ల ఎంత సామాను లభించిందీ తాను చెప్పజాలనని అన్నారు.

శవాల సంఖ్యపై క్రాస్ పరీక్ష

శవాల సంఖ్యకు సంబంధించిన వివాదాంశంపై క్రాస్ పరీక్షలో ఒక ప్రశ్నకు శ్రీ చారి సమాధానం ఇస్తూ పోలీసులు శవ పరీక్షకై శవాలను ప్రమాదస్థలంనుంచి తరలించినపుడు తాను పుర్రెలను లెక్కించలేదని చెప్పారు.

ఈ పని అంతా పోలీసులే నిర్వహించారని పోలీసులు శవాలను వెలికితెచ్చి ప్రమాద స్థలంలో ఒకచోట పెడుతున్నపుడు ఆ తర్వాత కొన్ని శవాల భాగాలను తెచ్చినపుడు తాను వున్నానని అప్పుడు 48 శవాలు మాత్రమె వున్నాయిగాని, కొన్ని వార్తలు సూచిస్తున్నట్లు 49 శవాలు కాదని శ్రీ చారి వివరించారు.

ప్రశ్న: శవాల సంఖ్య ఖచ్చితంగా 48 అని గట్టిగా చెప్పడానికి మీరు 48 పుర్రెలు 96 చేతులు, 96 కాళ్ళను లెక్క పెట్టారా?

శ్రీ చారి: ఈ ప్రమాదంలో శవాల భాగాలు తెగిపోయాయి. అన్ని భాగాలు ఒకటిగా కలిసిలేవు.

ఆ తర్వాత ప్రమాదం నుంచి బ్రతికి బయటపడిన వారిలో ఒకరైన మరోక పైలట్ శ్రీ వి. యం. జనార్దన్ ప్రమాదం గురించి తన కథనాన్ని సచార్ కమిటికి నివేదించారు.

17 కౌంట్ల వరకు నూలు పంపిణీపై కంట్రోల్ తొలగింపు: కేంద్ర నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 22: పదిహేడుకౌంట్లు, అంతకు తక్కువ నెంబరుగల నూలు పంపిణీపై వెంటనే కంట్రోలును తొలగించడానికి ప్రభుత్వము నిర్ణయించింది. పరిశ్రమలో ఉపయోగించె నూలు, మిశ్రమ నూలు పంపిణీపైన కూడా గతవారంలో విధించిన కంట్రోలునుతొలగించారు. వికేంద్రీకరించబడినరంగానికిస్వేచ్ఛగా నూలును సమకూర్చే విషయంగూర్చి ఎప్పటికప్పుడు సమీక్షిస్తుంటారు. ఈరంగం అవసరాలను తీర్చడానికి మిల్లులలో 17 కౌంట్ల వరకు నూలు సరిపడా లభిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులలో ఇటీవల జరిగిన చర్చలలో వెల్లడయింది. విద్యుచ్ఛక్తి కోతలు విధించడంవల్ల [illegible] మార్కెట్‌లో మరింత మెరుగుపడే అవకాశం వున్నందుని, ఈ కౌంట్లలో నూలు ఉత్పత్తి మరింత మెరుగుపడే సూచన కానవస్తున్నది. జాగ్రత్తగా పరిశీలించిన పిమ్మట, 17కౌంట్ల వరకు నూలు పంపిణీపై కంట్రోలు తొలగించడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

పారిశ్రామిక ప్రయోజనాలకు సరిపడా నూలు లభించడం దృష్ట్యా, మిశ్రమ నూలు ఉత్పత్తి పరిస్థితికూడా సానుకూలంగా వున్నందున, ఈరకాల నూలు పంపిణీని కూడా స్కీము పరిధినుండి తొలగించారు. ఈ నూలుకు సంబంధించి ఉత్పత్తి, ధరల విధానంపైన గల ప్రస్తుత కంట్రోలు [illegible] ఈ కొనసాగుతుంది.

తునిలో 800గృహాలు భస్మీపటలం

తుని, జూన్ 21 : తునిలోని కొండవార పేటలో జూన్ 14 వ తేదీన ఘోర అగ్ని ప్రమాదం సంభవించి, 800 గృహాలు భస్మీపటలమయ్యాయి. వేలాదిమంది హరిజన కుటుంబాలవారు నిర్వాసితులయ్యారు. వీరంతా నిరుపేదలు. కూలివల్ల జీవించేవారు. ఈ ప్రమాదం సంభవించిన వెంటనే అగ్నిమాపక దళాలు వచ్చి మంటలను ఆర్పివేశాయి.

స్థానిక డిప్యూటీ తహశీల్‌దారు, వారి సిబ్బంది, మున్సిపల్ ఆఫీసు సిబ్బంది, పట్టణ సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ పిట్ల అప్పారావు, తాలూకా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మేడిది నారాయణమూర్తి ప్రభృతులు అనేక మంది కార్యకర్తలు సహాయ కార్యక్రమాలు నిర్వహించారు.

మర్నాడు పెద్దాపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ రాఘవేంద్రరావు, తుని డిప్యూటీ తహశీల్‌దారు వారి సిబ్బందితో వచ్చి అగ్ని ప్రమాదానికి గురైన ప్రాంతాలను దర్శించారు. ప్రతి కుటుంబానికి రెండు శేర్ల బియ్యం చొప్పున పంచిపెట్టారు. వారుకూడా చురుకుగా సహాయ కార్యక్రమాలు చేస్తున్నారు.

ఈ అగ్ని ప్రమాదంలో అనేకమైన కోళ్ళు, పందులు, మేకలు చనిపోయాయి. ఒక సైకిల్ రిక్షా కూడా నశనమైంది.

ఒంగోలులో 55 ఇళ్ళు దగ్ధం

ఒంగోలులోని బొల్లినేని వారిపాలెంలో జూన్ 20 వ తేదీన అగ్ని ప్రమాదం సంభవించి 5 పెంకుటిళ్ళు, 50 పూరి గుడిసెలు భస్మమైనాయి. 200 మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఒక లక్ష రూపాయల విలువగల ఆస్తి నష్టం, రు. 25 వేల ధన నష్టం ఈ ప్రమాదంలో జరిగి వుండవచ్చు, నని అంచనాగా తెలుస్తున్నది. ఒంగోలు, చీరాల, కావలినుండి అగ్నిమాపక దళాలు వచ్చి మంటలను ఆర్పివేశాయి. కలెక్టర్ ప్రమాద స్థలాన్ని సందర్శించారు.

ఏడిద అగ్ని బాధితులకు ప్రభుత్వ సహాయం

తూర్పు గోదావరి జిల్లా ఏడిద గ్రామంలో గత శనివారంనాడు సంభవించిన ఘోర అగ్ని ప్రమాదంలో ఇళ్ళు కాలిపోయిన ప్రతి యింటి యజమానికి రు. 100 ల వంతున ఇంటిలో అద్దెకున్న కుటుంబానికి రు. 50 ల వంతున ప్రభుత్వం 19 వ ధన సహాయం అందచేసింది. ప్రభుత్వం రు. 1 000 లు, గ్రామస్థులు రు. 1 000 లు వెరసి రు.2 వేలు విలువగల దుప్పట్లు అగ్నిబాధితులకు పంచిపెట్టబడ్డాయి.

ప్రభుత్వంనుండి మొత్తం రు. 34 300 లను అగ్నిబాధితులకు ఆలమూరు తహశీల్దారు శ్రీ కె. కృష్ణారావు పర్యవేక్షణలో రెవిన్యూ అధికార్లు అందచేశారు. ఈ ప్రమాదదంలో చనిపోయిన గుర్రం యజమానికి మర్మరణం పాలైన తల్లి కూతుళ్ళకు కూడా ప్రభుత్వ సహాయం అందగలదని చెప్పబడుతున్నది (ప వి)

కేదారేశ్వరపేట పండ్ల మార్కెట్‌లో ఘోర అగ్ని ప్రమాదం

విజయవాడ జూన్ 22: కేదారేశ్వరపేటలోని పండ్ల మార్కెట్‌లో నేటి ఉదయం 5 గంటల ప్రాంతాన సంభవించిన అగ్నిప్రమాదంలో కొన్ని లారీల మామిడికాయలు బత్తాయి కాయలు కొన్ని పాకలు గడ్డివాములు తగలపడిపోయాయి. దానికి ఎదురుగా ఏలూరుకాల్వ ఒడ్డున వున్న 30 పాకలుకూడా భస్మం అయినాయి.

నేటి ఉదయం నుంచి ఇక్కడ వేడిగాడ్పులు వీస్తున్నాయి.

పట్టణంలోని దుర్గాపురం హోల్టు వద్ద ఒక ఇలు తగులబడింది. గుడిసెలలో ఒక కాఫీ హోటలు అగ్నికి ఆహుతి అయింది.

డివిజనల్ ఫైర్ ఆఫీసరు శ్రీ డి. వి. లోకయ్యనాయుడు అసిస్టెంటు ఫైరు ఆఫీసరు శ్రీ ఎం. వెంకటేశ్వరరావు స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు శ్రీ వి. నాగరాజు శ్రీ కె. వి. శాస్త్రి అబ్దుల్ హై ఈ ప్రమాదాలు సంభవించిన ప్రాంతాలకు హుటాహుటిగా వెళ్లి మంటలను అదుపులోనికి తెచ్చారు.

సిద్ధాంతం గ్రామంలో 25 ఇళ్ళు దగ్ధం

తాడేపల్లిగూడెం జూన్ 22 తణుకు తాలూకా సిద్ధాంతం గ్రామంలో జూన్ 15 న అగ్నిప్రమాదం జరిగి ఒక పెంకుటిల్లు, 24 పూరిళ్ళు దగ్ధమైనాయి. 62 కుటుంబ ములవారు నిరాశ్రయు లయ్యారు. ఇంకా ఈ ప్రమాదంలో రెండు గడ్డివాములు, నాలుగు పశువుల పాకలు కూడా కాలిపోయాయి. తాడేపల్లిగూడెం నుండి అగ్నిమాపకదళంవచ్చి మంటలను అదుపు లోనికి తెచ్చాయి. ఈప్రమాదంలో రు. 50 వేల విలువగల ఆస్తినష్టమైనట్లు అంచనా వేయబడింది.

మందమర్రిలో 15 పూరిళ్ళు దగ్ధం

మందమర్రి, జూన్ 22

అదిలాబాద్ జిల్లా మందమర్రి సమీపాన గల మేడారం గ్రామంలో జూన్ 14 వ తేదీ రాత్రి అగ్నిప్రమాదం సంభవించి 15పూరిళ్లు దగ్ధమయ్యాయి. ఎట్టి ప్రాణహానీ జరుగలేదు. అగ్నిమాపక దళంవారు వచ్చి మంటలను ఆర్పివేశారు. దాదాపు 15 కుటుంబాలవారు నిరాశ్రయు లయ్యారు.



ఇండియా టొబాకో కంపెనీ లిమిటెడ్

తమ బ్రాండ్ సిగరెట్లకు, స్మోకింగ్ టొబాకోకు సూచించబడిన ఈ దిగువ గరిష్ఠ రిటెయిల్ (చిల్లర) ధరలను ప్రకటిస్తున్నారు.

సిగరెట్లు		రు. పై.
ఇండియా కింగ్స్ ఫిల్టర్ టిన్స్	20'లు	5.00
త్రీకాజిల్స్ ఎస్ టికింగ్స్	20'లు	4.25
విల్స్ గోల్డ్ ఫ్లేక్	20'లు	4.00
విల్స్ గోల్డ్ ఫ్లేక్	10'లు	2.00
విల్స్ గోల్డ్ ఫ్లేక్ ఎస్ టికింగ్స్	20'లు	4.00
విల్స్ గోల్డ్ ఫ్లేక్ ఎస్ టికింగ్స్	10'లు	2.00
కాప్స్టెన్ మీడియం	10'లు	1.50
విల్స్ మెంథాల్ కింగ్స్	20'లు	3.00
విల్స్ ఫిల్టర్ కింగ్స్	20'లు	3.00
విల్స్ ఫిల్టర్ కింగ్స్	10'లు	1 50
విల్స్ ఫిల్టర్ టిప్పుడు	20'లు	2 50
విల్స్ ఫిల్టర్ టిప్పుడు	10'లు	1 25
విల్స్ ఫ్లేక్ ఫిల్టర్ టిప్పుడు	20'లు	1.95
విల్స్ ఫ్లేక్ ఫిల్టర్ టిప్‌డు	10'లు	0.98
విల్స్ నేవీకట్	10'లు	0.90
బ్రిస్టల్ ఫిల్టర్ టిప్‌డు	20'లు	1.80
బ్రిస్టల్ ఫిల్టర్ టిప్‌డు	10'లు	0.90
విండ్సర్ ఫిల్టర్ టిప్‌డు	20'లు	1.75
విండ్సర్ ఫిల్టర్ టిప్‌డు	10 లు	0 87
బర్కిలీ	10 లు	0 87
సిజర్స్	10 లు	0.87
సిమ్లా ఫిల్టర్ టిప్‌డు	20 లు	1.60
సిమ్లా ఫిల్టర్ టిప్‌డు	10 లు	0.80
ప్లేయర్స్ వర్జీనియా ఫిల్టర్ టిప్‌డు	10 లు	0.80
ఎంబసీ	10 లు	0.65
విల్స్ 99	10 లు	0.50
ప్లేయర్స్ నేవీ బ్లూ	10 లు	0.50
ప్లేజా ఫిల్టర్ టిప్పుడు	10 లు	0.50
హాడ్యా	10 లు	0.50
వైల్డ్ ఉడ్ బైన్	10 లు	0.50
రెడ్ ఎలిఫెంట్	10 లు	0.48
బర్డ్స్ స్పెషల్	10 లు	0.46
ప్లేజా స్పెషల్	10 లు	0.45
పాసింగ్ షో టిప్‌డు	10 లు	0.43
స్టార్	10 లు	0.43
అక్బరీషా	10 లు	0.40
రెడ్ లాంప్	10 ల	0.40
సావరిన్ గోల్డ్ ఫ్లేక్	10 లు	0.38
టెలిగ్రాఫ్	10 లు	0.37
పెడ్రో	10 లు	0.35
మోటార్	10 లు	0.30
టైగర్	10 లు	0.30
రెడ్‌బర్డ్ స్పెషల్	10 లు	0.30
బాట్	10'లు	0.30
టొబాకో (ఫ్లేక్స్)		
కాప్స్టెన్ నేవీకట్ మీడియం	50 గ్రా.	6.00
కాప్స్టెన్ నేవీకట్ మీడియం	20 గ్రా.	2.50
కాప్స్టెన్ నేవీకట్ మీడియం ఫ్లైకట్	50 గ్రా.	6.00
కాప్స్టెన్ నేవీకట్ మీడియం ఫ్లైకట్	20 గ్రా	2 50
విల్స్ నేవీకట్	50 గ్రా	4.50
విల్స్ నేవీకట్	20 గ్రా	2.00
విల్స్ నేవీకట్ ఫ్లైకట్	50 గ్రా	4.50
విల్స్ నేవీకట్ ఫ్లైకట్	20 గ్రా.	2.00
టొబాకో (మిక్చర్స్)		
బ్లాక్ (పిప్)	20 గ్రా.	1.50

ధరలు అమలులో గల స్థానిక పన్నులకు లోబడి

సంగ్రహ ప్రకటనలు

అమ్మకం

ప్రారంభంలో పెట్టుబడి పెట్టవలసినఆవశ్యం లేకుండా ఇతర వాయిదా పద్ధతులలోను 'మోతీ' మెషిన్లు లభించగలవు. వెల్డింగ్, ట్రాన్స్‌ఫార్మర్లు, రేకులు, ప్రింటింగ్, బాండ్‌సాలు ఇత్యాదిని మైనవి—వారు వాళ్ళ దక్షిణాదిని వేలాదిగా మెచ్చిన్న పనిచేస్తున్నాయి !! అయిదేళ్ళ గ్యారంటీ. తక్షణం డెలివరీ. 'మోతీ' 68/ఓ పోస్టు ఆఫీసు స్ట్రీట్, మద్రాసు—1.

కావలెను

అనుభవజ్ఞులగు లేడీ టీచర్లు కావలెను. దరఖాస్తులు 30—6—73 తేదీలోగా పంపవలెను. మేనేజర్ — సిద్ధార్థ కాన్వెంటు, మండపేట, తూ గో జిల్లా

CONSUMER PRODUCTS

అమ్ముటకు చురుకైన మహిళలు విజయవాడ, ఇతర కోస్తా పట్టణములలో పనిచేయుటకు కావలెను. ఆదివారం(24.6.73నాడు) శ్రీ జానకిరామ్‌ను గాంధీనగర్ వెల్‌కం హోటలులో స్వయముగా కలుసుకోవలెను.

పేటెంట్ జాన్స్ ఇంగ్లీషు మీడియంస్కూలు మెయిన్ కాంపౌండు, తెనాలి

ఈ విద్యాసంస్థలో, జూలై నుండి పని చేయుటకు అనుభవజ్ఞులగు ట్రెయిండ్ గ్రాడ్యుయేటు ఉపాధ్యాయులు (సైన్సు, సోషల్ లెక్కలు) కావలెను. లెక్కలు పోస్టునకు పురుషులు కూడ దరఖాస్తులు పంపవచ్చును ఇంటర్వ్యూకు ఎంపికజేసిన అభ్యర్థులు వారి స్వంత ఖర్చులపై హాజరు కావలెను. దరఖాస్తులు 30.6.73 లోగా స్కూలు ఆఫీసునకు చేరవలెను. ప్రిన్సిపాల్.

నోటీసు

శిష్ట్లా శ్రీరామచంద్ర ప్రసాద్ అనే చంద్ర ... విజయవాడ పూర్ణానందంపేటలోని ఇంటిలో అద్దెదారులకు నోటీసులు జారీచేయుటచే అద్దెలనుఅప్పులకును, తదితర అక్రమాక్రాంతములు చేయుచున్నట్లును తెలియవచ్చినది. వారలాకులస్తులపై వారికి అక్రమాక్రాంతసరసుటకు యెట్టి హక్కులేదు. కావున అద్దెదారులు అద్దెలను నాకు స్వయముగా చెల్లించవలెననియు ఇతరులుసదరు ఇల్లుపై నా యెరుక, సమ్మతులు లేక అన్యాక్రాంతము పొందినచో వారికి యెట్టి హక్కు భుక్తములు సంక్రమించవన్నీ యిందు మూలముగా తెలియచేయుడమైనది.
విజయవాడ, శిష్ట్లా వెంకట లక్ష్మమ్మ, తేది. 11—6—73

నేను పడిపెళ్లేరు గ్రామ కాపురస్తులు కంచెర్ల కామేశ్వరరావుగారి రెండవ కొమారుడు సూర్యనారాయణరావు అనే అసామీని ది22.4.68వ తేదీని దత్తత చేసుకొని యున్నాను. కాని సదరు దత్తత పత్రం ప్రకారము చెల్లనేరదు దత్తునిగా వదులుకొన్నాను. సదరు సూర్యనారాయణరావు ఋతుకులత లాలోచి అయి నన్ను నష్టపరుచుటకు అప్పులు సృష్టిస్తూ వున్నట్లున్నూ, ఇతరులను మోసగించి అప్పులుతెచ్చి వ్యర్థముగా వ్యయము చేస్తూ యున్నట్లున్నూ తెలియ వచ్చినది. గాను ఇందు మూలముగా ఎల్లరకును తెలియజేయున దేమనగా నాతో సదరు సూర్యనారాయణరావుకు ఎట్టి సంబంధము లేదనిన్ని ఆతని తాలూకు బాకీలు ఏమిన్ని నా ఆస్తిపైని చెల్లుబడి చేయువవిన్ని యిందుమూలముగా తెలియజేయుడమైనది ఇట్లు,
కొండూరి వీరజనార్దనం
(పే ఒ)ఆలమూరు, తూర్పుగోదావరిజిల్లా

గుంటూరు పాత గుంటూరు కాపురస్తులైన వక్కలంక సుబ్బలక్ష్మి, గుజ్జుల శేషగిరి తాలూకు ఎరుగనగా 12—3—1894, 5—5—1926 తేదీలు గల దస్తావేజుల దాఖలా ఆస్తిని గుంటూరు పాతగుంటూరు కాస్తుదస్తుడు అవ్వారి హనుమయ్యగారి కుమారుడు దక్షిణామూర్తిగారు 10.1.1972 వ తేదీన క్రమమైన రిజిస్టర్డు విక్రయ దస్తావేజు వ్రాయించుకొని యున్నారు. సదరు పై దస్తావేజులు దాఖలా ఆస్తిని సదరు అవ్వారి దక్షిణామూర్తిగారు లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషను ఆఫ్ ఇండియా (L.I.C. of India) మచిలీపట్నం డివిజను వారికి ''హోమ్ యువర్ హౌసింగ్ స్కీము'' క్రింద తీసుకొనబోవు బాకీ మొత్తమునకు తాకట్టు పెట్టుటకు సంసిద్ధులై యున్నారు. పై నుదహరించిన 12—3—1894, 5—5—1926 తేదీ దాఖలా దస్తావేజులు పోయినవని చెప్పుచున్నారు. కనుక పై దస్తావేజులు దాఖలా ఆస్తియందు ఎవరికైనా ఎటువంటి హక్కు భుక్తములు యున్నయెడల వారు యీ నోటీసు ప్రచురించిన తేదీనుండి ఒక నెలరోజులలోగా తమ ఆక్షేపణలను యీ క్రింద సంతకము చేసిన వారికి తెలుపవలెను అలా చేయనియెడల సదరు ఆస్తి మీద ఎవరికీ ఎటువంటి హక్కు భుక్తములు లేవని నిర్ధారణ చేయుబడును సదరాస్తి అవ్వారి దక్షిణామూర్తిగారి సంపూర్ణ హక్కు భుక్తములు కల ఆస్తి అని పరిగణించబడును.
పి. వెంకటేశ్వరరావు
అడ్వొకేటు.
లైఫ్ ఇన్సూరెన్సు ఆఫ్ ఇండియా.
గుంటూరు, రామచంద్ర విలయము,
3/12, బ్రాడీపేట, గుంటూరు.

ఏజంట్లు కావలెను

రు 500 — నెలకు పెట్టుబడి లేకుండా సంపాదించండి. వివరములకు వ్రాయండి.
Preet Textiles
Ludhiana

మా ప్రచురణలు (ఆంధ్రపత్రిక)దినపత్రిక 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' 'సండేస్టాండర్డ్' 'ఆంధ్రప్రభ' సచిత్ర వారపత్రిక, ప్రకటనలు తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు వేములవాడ (వైజాగ్ జిల్లా) వద్ద ఏజంటు కావలెను.
సర్క్యులేషన్ మేనేజరు
ఆంధ్రప్రభ ప్రైవేట్ లిమిటెడ్.
గాంధీనగర్,
విజయవాడ— 3

1974 స్లిప్ పేపర్ బొమ్మల కాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను.
THREES CALENDARS, PB No 157, SIVAKASI

ఆఫ్‌సెట్ కాలెండర్లకు ఏజెంట్లు కావలెను. ఆకర్షణీయమైన డిజైన్లు, చక్కటి కమీషన్.
Sakthi Trading Corporation, 101-A, A.K.P. South Street, Sivakasi

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ డివిజనల్ ఆఫీసు,

ఎలిచెర్ల వోబుల్‌రెడ్డి, వ్యవసాయం, తప్పెట వోబాయపల్లి గ్రామం, ప్రొద్దుటూరు తాలూకా, కడపజిల్లాగారి జీవితంపై ఈ డివిజనల్ ఆఫీసుచే జారీచేయబడిన 12740701 నెంబరుగల పాలసీ పోయినట్లు నోటీసు యివ్వబడినందున, ఈ తేదీనుంచి మాకు ఒక నెల రోజుల లోపుగా ఏ ఆక్షేపణ అందనిపక్షంలో డుప్లికేట్ పాలసీ జారీచేయబడును.
హైదరాబాద్, (సం) కె. వి. వై. శాస్త్రి,
19.6.73. డివిజనల్ మేనేజర్.

పబ్లిక్ నోటీసు

మా క్లయింటు అయిన బంబులమడుగు తాలూకా, సూదవల్లె గ్రామం ఎలికిరెడ్డి శివశంకరరెడ్డి బి. ఇ. గారున్ను, 1. బేతంచెర్ల గ్రామం. శ్రీ పి. రోశిరెడ్డి, 2. పెద్దమల్లము గ్రామం శ్రీ బి. రాఘవరెడ్డి, 3. రంగాపురం గ్రామం శ్రీ బి. సి. శేషయ్య వెరసి నల్గురు కలిసి 'తిరుమల మైనింగ్ కార్పొరేషన్'' అను పేరుతో బేతంచెర్ల గ్రామములో వ్యాపారం జరుపుటకు ఏర్పాటు చేసుకొని 14.9.72 తేదీన పార్టనర్‌షిప్ దస్తావేజు వ్రాసుకొని 16.9.72 తేదీన రిజిష్టరు చేసుకొన్నారు. కాని ఏలాటి వ్యాపారము యింతవరకు మొదలు పెట్టి జరుపలేదు ఏలాటి లెక్కలు కూడా పెట్టలేదు. సదరు ''తిరుమలమైనింగ్ కార్పొరేషన్'' నరకంనుంచి మా క్లయింటు భాగం వదులుకొనియున్నాడు. ఈవిషయము పై 1 నుంచి 3 ఋసుములకు రిజిష్టరు నోటీసు ద్వారా తెలియపర్చియున్నాడు. సదరువరముతో మా క్లయింటుకు ఏలాటి సంబంధం లేదు. గనుక పబ్లిక్కు యావన్మందికి తెలియపర్చడం ఏమనగా సదరు పరమునకు మాక్లయింటుకు ఏలాటి సంబంధము లేదనియు, సదరుపరమునకు ఎవరైనా ఏలాటి అప్పులు యిచ్చిననూ మా క్లయింటు జవాబుదారి కాదనియు తెలియజేయడమైనది. ఇట్లు,
కె. వి. చలపతిరావు ఎం.ఏ., ఎల్.ఎల్.బి.
అడ్వొకేటు, కర్నూలు.

ప్రకటన

పాటల పోటీలు మరియు నృత్య పోటీలు

జూన్ 30, జూలై 1 వ మండపేటలో జరుగబోవు నృత్య, గాన పోటీల వివరములకు దరఖాస్తు ఫారములకు ఎడ్రస్సు వ్రాసిన 20 పైసల కవరు సెక్రటరీ లక్ష్మీ కళా సమితి, మండపేట, తూ. గో. జిల్లా వారికి పంపండి, విజేతలకు స్వర్ణ పతకములు బహూకరించబడును. దరఖాస్తులు 29—6—73 లోగా చేరవలెను.

విజయవాడ యించిపేట కాపురస్తురాలు షేకు జహీరాబీ తెలియచేయునది ఏమనగా :

విజయవాడ కొత్తపేట వేణుగోపాలస్వామి చవుకులోని, వాండ్రాశి లేటు యురకయ్యగారి తాలూకు డోరు నెం. 9—3—73, ఆసెస్ నెం. 2623 రు మెంగుళూరు పెంకుటి యిల్లు వాండ్రాశి లేటు యురకయ్య గారి ద్వితీయ భార్య, కుమారులు, కుమార్తె లున్నూ విక్రయము పొందుటకు యుగ్గిమెంటు, జరిగినది. దానిని గురించి యెవరికి అయినా క్లయిములుగాని, బాకీలుగాని వున్న యెడల ది 27—6—73 తేదీలోగా నాకు లిఖితపూర్వకముగా తెలుపగలందులకు కోరడమైనది. అట్లు తెలుపని యెడల, యేమీ క్లయిములు, బాకీలు లేనవి యెంచి విక్రయ దస్తావేజు వ్రాయించుకొని రిజిష్టరు చేయించుకొనబడునని తెలుపడమైనది.
షేక్ జహీరాబీ, కేరాఫ్ బాలం లవణయ్యగారు
కూల్‌డ్రింకు షాపు, చిన్నకోటవారిపాక్,
విజయవాడ—1.

కోర్టు ప్రకటన

డిస్ట్రిక్టు మున్సిఫ్‌కోర్టు, పూసపల్లి
ఒ. ఎస్. 132 ఆఫ్ 1972
వాది : కె. కోటేశ్వరరావు,
ప్రతివాది : సి.హెచ్. రామారావు,
ఎస్.ఓ. కృష్ణమూర్తి, కంట్రాక్టరు,
మద్రాసు—19.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో వుంటున్న ప్రతివాదికి తెలియజేయు సమను నోటీసు.

వాది విూపై రు. 1396—50 లకు దావా వేయుగా, ది 3—7—1973వ తేదీన వాయిదా వేయుబడి యున్నది. వాయిదారోజు ఉదయం 10 గంటలకు మీరు గాని మీతరపు వకీలు గాని హాజరయి కోర్టువారికి మీ ఆక్షేపణ తెలిపించుకోని యెడల డిక్రీ చేయబడునని ఎందుమూలముగా తెలియజేయడమైనది.
ఎస్. ఎస్. శ్రీనివాసన్,
వాది, అడ్వకేటు.
మద్రాసు—56.

మ. రా. శ్రీ జిల్లా మునసిపు కోర్టులు, తిరుత్తణి.
ఒ. యస్. నెం. 115 ఆఫ్ 1972

కె. వి. శ్రీనివాసులు చెట్టి, ఒ. యస్. 50 ఆఫ్ 69 లో సబ్‌కోర్టు, చెంగల్‌పేట్, వారిచే నియమింపబడిన రిసీవరుగా. . . వాది

ఎదిరి

రాధమ్మ, మరి ముగ్గురు.. ప్రతివాదులు

సి. పి.సి. 20 వ రూల్ ఆర్డరు 5 క్రింద రెండవ ప్రతివాదియైన చెటియమ్మ నరపు కృష్ణవేణి యమ్మాల్‌కు కోర్టువారు జారి చేసిన సమన్సు.

ది. 25—6—73 ఉదయం 10 గంటలకు ఆకు పై కోర్టులో మీరు హాజరిపుటకు ఈ కేసు వాయిదా తేదీగా నిర్ణయించ బడినదని తెలియ జేయబడుచున్నది. అట్లు హాజరు కానిచో మీ పరోక్షములో కేసు తీర్మానించ బడును.
(సం) వి. వి. షణ్ముగం
తిరుత్తణి అడ్వకేటు
ది 19—6—73. వాదితరపు.

ప్రకటన

శ్రీ హోరియంటల్ కాలేజి, జిల్లెళ్ళమూడి వయా బాపట్ల, గుంటూరుజిల్లా

పై కళాశాలలో లెక్చరర్లుగా పని చేయుటకు దిగువ తెలుపబడిన అర్హతలుగల అభ్యర్థులనుండి 14—7—73 లోపుగా ప్రిన్సిపాల్ గారికి చేరునట్లు దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తు కాపీలను ఆంధ్ర విశ్వ విద్యాలయము రిజిస్ట్రారుగారికిని గుంటూరు డి. ఇ. ఓ. గారికిని పంపవలెను.

1. న్యాయ విద్యాప్రవీణ—1.
2. వ్యాకరణ విద్యా ప్రవీణ—1.
3. భాషా ప్రవీణ (తెలుగు)—1

వీరితో తుల్యమైన ... లేక బి.ఒ.ఎల్. పరీక్షలలో ఉత్తీర్ణులైన వారును దరఖాస్తు పెట్టవచ్చు. న్యాయ వ్యాకరణములు కట్టుముగా బోధించగల సాహిత్య విద్యా ప్రవీణులు దరఖాస్తు చేయవచ్చును. 50. లకు తక్కువ కాకుండ మార్కులు వచ్చి యుండవలెను. ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతో హాజరు కావలెను.

ఈ కళాశాల 2—7—73 వ తేదీన తెరువ బడును. భాషాప్రవీణ, సాహిత్య విద్యా ప్రవీణ ప్రిలిమినరీ 1, 2 పైనల్ మొదటి సం. ము తరగతులు గలవు. ఆంధ్ర విశ్వ విద్యాలయము వారి భాషా ప్రవీణ ఎంట్రన్స్ పరీక్ష, గవర్నమెంటు, సంస్కృత ప్రవేశ పరీక్ష ఓ. ఎస్. సి. (ఓరియంటల్ 10 వ క్లాసు) పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు భాషా ప్రవీణ విద్యా ప్రవీణ ప్రిలిమినరీ మొదటి సం. ము తరగతిలో ప్రవేశము లభించును. ఉచిత భోజన వసతి సౌకర్యము కలదు. ప్రిన్సిపాల్ గారికి 20 పైసల స్టాంపులుగల కవరులు పంపిన వివరములతో కూడ దరఖాస్తు ఫారములు పంపబడును.
సెక్రటరీ.

లూథరన్ అంధుల పాఠశాల
నర్సరావుపేట గుంటూరు జిల్లా

గత 60 సంవత్సరముల నుండి ఆంధ్ర ఇవాంజెలికల్ లూథరన్ చర్చి ఆధ్వర్యమున నడుపబడుచున్న అంధుల పాఠశాలలో బాల బాలికలకు ప్రత్యేక వసతులు (ఉచిత భోజనం బట్టలు) కలవు. ఇది ఉన్నత పాఠశాలగా మార్చబడి 1973 జూలై నెలలో 8 వ తరగతి ప్రారంభించ బడును.
ప్రవేశార్హతలు:—
1. 1—4 తరగతులకు వయస్సు 5—14 సం. లు
2. 8వ తరగతి వయస్సు పరిమితి లేదు. 7వ తరగతి ఉత్తీర్ణులై యుండవలయును
3. అవధూతలైన విద్యార్థులకు సెలవలలో. కూడా హాస్టలులోనే ఉండే ఏర్పాటు కలదు.

పాఠశాల 6—7—1973 నుండి ప్రారంభింపబడును. సంవత్సరములో ఎప్పుడైనను పిల్లలు చేర్చుకొనబడుదురు. మరియు ట్రెయిండ్ (ట్రైనింగ్ అయిన సెకండరీ, బియుడి ఉపాధ్యాయినిలు కావలయును. ఈ నెల 30 వ తారీఖులోపల దరఖాస్తులు సదరు పాఠశాల కరెస్పాండెంట్ గార్కి పంపుచూ, కాపీని గుంటూరు జిల్లా విద్యా శాఖాధికారి గార్కి పంపవలయును.
కరెస్పాండెంట్.

పుస్తకములు

రేడియో మెకానిజం ఇంటివద్దనే నేర్చుకొనుటకు, పూర్తి కోర్సు తెలుగు పుస్తకములు రు. 21—50 సుభాష్ పబ్లికేషన్స్ వకిరేకల్ పోస్టు, నల్గొండ జిల్లా. ఏ.పి.

టెండరు నోటీసు

గుత్తి గ్రామ పంచాయితీ
Roc. No. 863/72, dated 13-6-73.

అనంతపురం జిల్లా గుత్తి తాలూకా గుత్తి గ్రామ పంచాయితీ ఏరియాలో ఈ దిగువ ఉదహరించిన షెడ్యూళ్ళలోని పనులకు గాను 20—4—73వ తేదీ మధ్యాహ్నం 4—00 గంటలకు వరకు సీలువేసిన టెండర్లు గుత్తి పంచాయితీ కార్యాలయమునందు ఈ దిగువ సంతకము చేసిన వారిచేగాని తీసుకొనబడి అదే రోజున సా. 4—30 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. నిర్ణీత కాలము దాటి వచ్చిన టెండర్లు మరియు ధరావత్తు మొత్తం చెల్లించని టెండర్లు పరిశీలించబడవు. మరియు తిరస్కరించబడును. రిజిష్టరు కంట్రాక్టరు కానివారు రు.10,000 సాల్వెన్సీ సర్టిఫికేట్ వెంట జతపరచి పంపవలయును. స్వీకరించిన టెండర్లలో యే టెండరునైనా లేదా అన్ని టెండర్లను కారణము యు తెలుపక పంచాయితీ తిరస్కరించుటకు హక్కు కలిగియున్నది. మరియు టెండరుదారుడు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే విధించబడు అగ్రిమెంటు నిబంధనలకు లోబడి టెండరులో పాల్గొనవలయును. టెండరు షరతులు ఇతర వివరములుమరియుఎస్టిమేటువివరములు ఆఫీసు పనిదినాలలో ఆఫీసు పని వేళల యందు తెలుసుకొనవచ్చును.

షెడ్యూళ్ళు:
1. పంచాయితీ క్వార్టర్సు రిపేరి చేయుటకు. ఎస్టిమేటు మొత్తం. రు.4,700— ధరావత్తు మొత్తం రు. 235— పనిచేయుటకు గడువు. 3 నెలలు
2. సిమెంటు డస్టు బిన్సు సప్లై చేయుటకు. (కొలతలు 2½' ఎత్తు. 3' పరిధి) ధరావత్తు చెల్లించవలసినది. రు.100— సప్లై చేయుటకు గడువు ఒక నెల.
3. ఇనుప వాటర్‌ట్యాంకర్ (స్టీల్) సప్లై చేయుటకు. (కెపాసిటీ 500 గ్యాలనులు) Trailer fixed with Tanker ధరావత్తు చెల్లించవలసినది. రు.250— సప్లై చేయుటకు గడువు లేదు. ఒకనెల
4. ఇంటి నెంబరు ప్లేట్లు సప్లయి చేయుటకు పై జావితా రేట్లు కోరడమైనది. ధరావత్తు చెల్లించవలసినది. రు.100— సప్లయిచేయవలసినది గడువు లేదు ఒకనెల
5. మూగ్లైటు ఎలక్ట్రిక్ 40వాట్ల బల్బుల సప్లయి చేయుటకు. ధరావత్తు చెల్లించవలసినది రు. 50—

(సం) కె. గామమోదిని,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
గుత్తి, గ్రామ పంచాయితీ.

ఎడ్యుకేషనల్

శ్రీ వేంకటేశ్వర కళాశాల, నార్కట్‌పల్లి, నల్లగొండ జిల్లా.
బి. ఇ. డి. ప్రవేశ ప్రకటన

ఈ కళాశాలలో ప్రారంభించే (1973—74)బి. ఇడి., కోర్సులో ప్రవేశమునకు డిగ్రీ ప్యాసైన అభ్యర్థులనుండి ప్రవేశ దరఖాస్తులు కోరబడుచున్నవి. పై కోర్సులో చేరదలచిన వారు స్వయముగా వచ్చి అప్లికేషన్ ఫారము మరియు యితర వివరాలు కాలేజి ఆఫీసునుండి పొందవలెను.
ప్రిన్సిపాల్

గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రికగ్నైజుడు, మెటిరియాలజి, హార్టికల్చర్, ఒలెరికల్చర్, ఎప్లైడ్ మెకానిక్స్, మెన్సిరేషన్, సబ్‌జక్టులలో 12మాసములు శిక్షణ పొందుటకు ఎస్. ఎస్. ఎల్. సి., పి. యు. సి., హెచ్. ఎస్. సి., ఇంటర్‌మీడియట్ చదివిన అభ్యర్థినీ,అభ్యర్థులుఅప్లికేషన్లు పెట్టవచ్చును లెక్కలు, సైన్సులో వచ్చిన మార్కులపై అభ్యర్థులు సెలక్షన్ కమిటీచే ఎన్నుకొనబడుదురు. ఏవిధమయిన సిఫార్సులు చెయరాదు హాస్టలు నడుపాయము స్త్రీ అభ్యర్థులకు గాడ కలదు. తిరుపతి, గుంటూరు, మార్కాపురం, మచిలీపట్నం, నంద్యాల, నరసీపట్నం, ఏలూరు సెంటర్లలో ట్రయినింగ్ యివ్వబడును. ట్రయినింగ్ ప్యాసయినవారు, మెటిరియాలజి, హార్టికల్చర్ అసిస్టెంట్లు, మెన్సిరేషన్ అసిస్టెంట్స్, జూనియర్ సర్వేయర్స్, మెకానిక్ అసిస్టెంట్లు, ఒలెరికల్చర్ ఇన్స్పెక్టర్స్ గను ఎల 1 కి రూ. 280— లు జీతముపై వుద్యోగము పొందెదరు. అప్లికేషను వివరములు 0—40 పైసల కవరు పంపి పొందవచ్చును.
సూపరింటెండెంట్,
మెటిరియాలజికల్, హార్టికల్చర్, ఒలెరికల్చర్
ట్రయినింగ్ సెంటర్.
శేషయ్యమెట్ట, రాజమండ్రి—1.

స్క్రీన్ చదవండి
సుప్రసిద్ధమైన
ఫిలిం వార పత్రిక

ఎస్.వి. వేదశాస్త్ర ఆగమ విద్యాకేంద్రం,

టి. టి. దేవస్థానములు, తిరుమల

ఈ క్రింది ఉద్యోగాలకు అవసరమైన అర్హతలున్న వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి.

1. అధ్యక్షు: ఒక ఉద్యోగము
అర్హతలు: వేద (పూర్వ మరియుఉత్తర) భాష్యములలోను వేదాలలోను సక్రమంగా సంపూర్ణమైన పరీక్షలు నిర్వహిస్తున్న సంస్థ నుంచి వేదభాష్యములో అవసరమైన సర్టిఫికెటు కల ఒక వేద భాష్య పండితుడు.
జీతం స్కేలు: రు. 750—25—1000 రూపాయల ప్రకారం మామూలు అలవెన్సులతో.

2. వేదభాష్యములో ఆచార్యులు:
ఎ ఋగ్వేద భాష్యములో ఒక ఉద్యోగం
బి శుక్ల యజుర్వేద భాష్యములో— ఒక ఉద్యోగం
సి కృష్ణ యజుర్వేద భాష్యములో ఒక ఉద్యోగం
డి సామవేద భాష్యములో ఒకఉద్యోగం
ఇ అధర్వణవేదభాష్యములో ఒకఉద్యోగం
అర్హతలు: వేదభాష్యములలోను వేదాలలోను సక్రమంగా సంపూర్ణమైన పరీక్షలు నిర్వహిస్తున్నసంస్థనుంచి వేదభాష్యములో అవసరమైన సర్టిఫికెట్ పొందిన ఒక వేదభాష్య పండితుడు.
జీతం స్కేలు: రు. 400— 30—640—40—800 రూపాయల ప్రకారం మామూలు అలవెన్సులతో

3. వేదఆచార్యులు:
1 ఋగ్వేదము ఒక ఉద్యోగం
2 శుక్లయజుర్వేదము ఒక ఉద్యోగం
3. కృష్ణయజుర్వేదము ఒక ఉద్యోగం
4. సామవేదము ఒక ఉద్యోగం
అర్హతలు: తమ సబ్జక్టులో 1లేదా 2వ క్లాసులో సలక్షణ ఘనాంతము ప్యాసై వుండవలెను. 10 సం. ల బోధనానుభవం కలవారికి ప్రాధాన్యం.
జీతం స్కేలు: రు. 400—30—640— 40— 800 రూపాయల ప్రకారం మామూలు అలవెన్సులతో

4. శాస్త్ర ఆచార్యులు:
ఏ న్యాయ ఒక ఉద్యోగం
బి మీమాంస ఒక ఉద్యోగం
సి వ్యాకరణ ఒక ఉద్యోగం
డి అద్వైత వేదాంతం ఒక ఉద్యోగం
ఇ ద్వైతవేదాంతం ఒక ఉద్యోగం
ఎఫ్ విశిష్టాద్వైతవేదాంతం ఒకఉద్యోగం
అర్హతలు: ఆయా శాస్త్రాలలో వేద శాస్త్ర ఆగమ పరీక్షలో 1 లేదా 2వ తరగతి పొందిన పండితులు. శాస్త్ర ప్రవచనములో పదిసంవత్సరాలఅనుభవం కల అభ్యర్థులకు ప్రాధాన్యం.
జీతం స్కేలు: రు. 400—30—640— 40—800 రూపాయల ప్రకారం మామూలు అలవెన్సులతో.

5. ఆగమ ఆచార్యులు:
ఏ వైఖానస ఆగమం ఒక ఉద్యోగం
బి పాంచరాత్రాగమం ఒక ఉద్యోగం
సి శైవాగమం ఒక ఉద్యోగం
అర్హతలు: వేదశాస్త్ర, ఆగమ సదస్సు పరీక్షలలో ఆయాశాఖ ఆగమాలలో 1 లేదా 2వ క్లాసు పొంది వుండవలెను. బోధనలోను, ఆచరణపూర్వకముగాను పది సంవత్సరాల అనుభవంతో.
జీతం స్కేలు: రు. 400— 30—640—40—800 రూపాయల ప్రకారం మామూలు అలవెన్సులతో.

ప్రబంధ ఆచార్య:
అర్హతలు: అర్థముతో సహా 4000 పాశురములు తెలిసివుండవలెను. భగవద్విషయము, సంప్రదాయము కూడ తెలిసివుండవలెను.

పై అర్హతలు కల దరఖాస్తుదారులు ఏ అర్హతలు బి. పుట్టిన తేదీ సి. బోధనానుభవం వృత్తి తెలిపే సర్టిఫికెట్లు అసలు నకళ్లను జతపరచి సాదా కాగితంపై వ్రాసిన తమ దరఖాస్తులను ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, టి. టి. దేవస్థానములు, తిరుపతికి 30.6.1973వ గాని అంతకు ముందుగాని పంపవలెను. సెలక్షను కమిటీకి ముందు ఇంటర్వ్యూకు పిలిపించబడితే అభ్యర్థులు తమ స్వంత ఖర్చు మీదనే రావలెను. ఎన్నికైన అభ్యర్థులు తక్షణమే తమ ఉద్యోగాలలో చేరుటకు సిద్ధపడవలెను. ఏసంస్థలలోనైనా యింతకుముందే నియమించబడిన అభ్యర్థులు తమ దరఖాస్తులు ఆ సంస్థల అధికారుల ద్వారా వారి రిమార్కులతో పంపవలెను.

గమనిక:— సంప్రదాయానుగతంగా తమ సబ్జక్టులలో మహోన్నత పాండిత్యం కల పండిత ప్రకాండులు కూడా దరఖాస్తు చెయ్యవచ్చును.

(సం.) ఎస్. వి. సుబ్రమణియన్
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
టి.టి. దేవస్థానములు: తిరుపతి.

విదేశాల నుంచి భారీ ఎత్తున గోధుమ కొనుగోలు

న్యూఢిల్లీ, జూన్ 22 : కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ జి.సి.ఎల్. జోనేజా మొన్న రాత్రి లండన్‌కు బయలుదేరి వెళ్లడంతో ఆయన గోధుమ దిగుమతులకు కృషి చేయగలరని యిక్కడ వదంతులు వ్యాపించాయి.

1973—74 లో దాదాపు 4.5 మిలియన్ టన్నుల గోధుమను దిగుమతి చేసు కొనవున్నట్లు ప్రభుత్వం యిదివరకే సూచించింది.

ఈ ఏడాది గోధుమ ఉత్పత్తి 30 మిలియన్ టన్నులుగా వుండగలదని మొదట్లో అంచనా వేశారు కాని, యిప్పుడు 26 మిలియన్ టన్నుల మేరకు మాత్రమే పంట దిగుబడి వుండే సూచనలు కన్పిస్తున్నాయి. దీనికి తోడు గోధుమ సేకరణ ఉత్సాహజనకంగా లేదు. ఈ రెండు కారణాల వల్ల విదేశాల నుంచి గోధుమ దిగుమతికి కృషి జరుగవచ్చునని ఆశిస్తున్నారు. ఎంతమేరకు గోధుమను దిగుమతి చేసుకోవాలో గోధుమ సేకరణపై ఆధారపడి వుంటుంది. ఏది ఏమైనప్పటికి గోధుమ దిగుమతికి సంబంధించి వెంటనే చర్యగై కొనాలని, ఆలస్యమైతే అంతర్జాతీయ మార్కెట్‌లో గోధుమ ధర హెచ్చే అవకాశం వున్నదని వ్యవసాయ శాఖ వర్గాలు భావిస్తున్నాయి.

అయితే యిప్పుడు రెండు సమస్యలు ఎదురవుతున్నాయి. ఎవరి దగ్గర నుంచి గోధుమను కొనుగోలు చేయాలి? గోధుమ దిగుమతులకు సొమ్ము ఎక్కడి నుంచి సంపాదించాలి?— అనేవే ఈ రెండు సమస్యలు. ఎక్కడ గోధుమ లభిస్తే అక్కడ కొనుగోలు చేయాలని వ్యవసాయశాఖ వర్గాలు భావిస్తున్నాయి. గోధుమ కొనుగోలుకు దీర్ఘకాలిక ఋణాలను సంపాదించాలని ప్రభుత్వం కృషిచేస్తున్నది.

అప్పు లభించును

రు. 10,000/—కు తక్కువ కాకుండ ఇంకా పెద్ద మొత్తాలకు ఎంత సొమ్మయినా మీ స్థిరాస్తులు, పరిశ్రమలు, విలువైన సెక్యూరిటీలపై తగుమాత్రం వడ్డీతో, దీర్ఘకాలిక సులభవాయిదాలపై తీర్చే పద్ధతిని ఋణాలు ఏర్పాటు చెయ్యబడును. శీఘ్ర పరిష్కారం సత్వర నిర్ణయాలు మీ ప్రతిపాదన ఇంగ్లీషులో వ్రాయండి.
పరుల్ బ్రదర్సు.
14/ఎ, రూప్‌నగర్ హౌసింగ్ సొసైటి సెకెండ్ ఫ్లోర్, ఎస్. వి. రోడ్, కండివాలి (వెస్ట్) బొంబాయి 67.

ఇప్పుడు
ట్రక్కుల ద్వారా ప్రతి రోజూ పార్సెల్ సర్వీస్
ప్రముఖ కంపెనీలయొక్క ప్రముఖ సరకు-రవాణా సంస్థ
పటేల్ రోడ్‌వేస్ ప్రై. లి.
నం. 11.22.21, రాజా రంగయ్యప్పారావు వీధి, విజయవాడ.1 (ఆం.ప్ర.)
ఫోన్ : 77188 • గ్రామ్స్ : JETLINES
27.18.48, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, గవర్నర్ పేట, విజయవాడ-2 (ఆం.ప్ర.)
ఫోన్ : 75676
టెలెక్స్ : VIJ-047-227
PVJ-TL

ఆగ్నేయ రైల్వే టెండర్లు

Tender Notice
No. 7/73/KK/WAT/ENGG.

వాల్తేరు డివిజన్‌లోని కె. కె. లైనులో కిరండుల్ వద్ద 16 యూనిట్లు టైపు—1 ఆరు యూనిట్లు టైపు 2 సింగిల్ స్టోరీడ్ క్వార్టర్సు నిర్మాణానికి సీలువేయబడిన టెండర్లు ఆహ్వానించబడుతున్నవి.

ఎర్నెస్టుమనీ రు. 1,600—

టెండర్లు 24.7.73 తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు స్వీకరించబడి అదే రోజున మధ్యాహ్నం 3.30 గం.లకు తెరువ బడును.

వివరములు కల టెండరు ఫారములు (ట్రాన్స్‌ఫర్‌కు వీలులేదు) రు. 5— (వాపసు యివ్వబడదు) ఈ రైల్వే లైనుకు చెందిన డివిజనల్ కాష్ అండ్ పేమాస్టర్, వాల్తేరు స్టేషను వద్ద గాని, వాల్తేరు డివిజన్‌లోని ఏస్టేషను మాస్టర్ వద్దనైనా గాని డిపాజిట్ చేసి తీసుకున్న రసీదును చూపి దిగువ సంతకం చేసిన వారి ఆఫీసు నుంచి పొందవచ్చును.
డివిజనల్ సూపరింటెండెంట్,
(ఇంజనీరింగ్) వాల్తేరు.

ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ

క్యాంప్ ఆఫీసు : 'ఏరువాక' హైదరాబాద్—500004

ప్రకటన నెం. 9

తేది: 20—6—1973

1972—73 విద్యా సంవత్సరానికి (acadamic session) ఎం. ఎస్. సి. (అగ్రికల్చర్) డిగ్రీ కోర్సులు మొదటి సంవత్సరం అడ్మిషన్

30—5—1973 తేదిని జారిచెయ్యబడిన 8వ నెంబరు ప్రకటనలో హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని అగ్రికల్చర్ కాలేజీలో ఎం.ఎస్‌సి. (అగ్రికల్చర్) కోర్సులో అడ్మిషనుకు దరఖాస్తులు స్వీకరించే తుదితేదీని సవరణ చేస్తూ 30—6—1973కు పొడిగించడమైనది.
జి. ప్రభాకర రెడ్డి,
రిజిస్ట్రార్.

ఆంధ్రప్రదేశ్ ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు

ఎగువ సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము, సీలేరు

టెండరు నోటీసు

స్పెసిఫికేషను నెం. ఎస్‌/ఎంసి/యుఎస్ —3/73—74

ఈ దిగువ నుదహరించబడిన సర్ప్లస్ మెషినరీ ... కొనుటకు 'సర్ప్లస్ మెషినరీ డిస్పోజల్సు' అని కవరుపై నుదహరించి సీలువేయబడిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరు మెకానికల్ సర్కిల్, ఎగువసీలేరు ప్రాజెక్టు విభాగము సీలేరు, విశాఖపట్నం జిల్లా వారికి 20—7—73 తేదీ సాయంత్రము 3గం.లవరకు కోరబడుచున్నవి. అదేదినమున 4గం.లకు హాజరైన టెండరుదార్ల ఎదుట సూపరింటెండింగ్ ఇంజనీరు వారిచేగాని లేక వారి అనుమతి పొందిన ఉద్యోగిచే గాని టెండర్లు తెరువబడును.

వివరము	ధరావతు సొమ్ము	టెండరు సెట్టు ఖరీదు
డెరిక్ క్రేన్, కంప్రెషర్లు, పంపులు మరియు మోటార్లు మరియు యితరమైన మిస్లేనియస్ మెషినరీ	రు. 1000—	రు. 10—30

ఈ పై తెలుపబడిన సామానులు ఎగువసీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము సెంట్రలు స్టోరులో యున్నవి. ఎగువసీలేరు మద్రాసు—హౌరా రైల్వే లైనులో నర్సీపట్నం రోడ్డు రైల్వే స్టేషను నుండి 150 కి.మీ. దూరములో యున్నది. కావలసిన వారు ఆఫీసు పనివేళలయందు టెండరుషెడ్యూలు కొనిన తరువాత సామానులు తనిఖీ చేసుకొనవచ్చును.

టెండరు సెట్టు ఖరీదు అసెస్మెంటు ప్రకారం రు. 10—30పై చెల్లించి సూపరింటెండింగ్ ఇంజనీరు వారి ఆఫీసునుండి పొందవచ్చును 25—6—73 తారీఖు తరువాత టెండరు సెట్లు అమ్మబడును. చెల్లించబడిన టెండర్ల ఖరీదు ఎట్టి పరిస్థితులలోను తిరిగి యివ్వబడదు.

టెండరు సెట్లు పోస్టు ద్వారా కొనదలచిన వారు 5—7—73 తేదీ లోపల తమ దరఖాస్తులను పంపవలెను. ఈ తారీఖు తర్వాత పోస్టు ద్వారా వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవు. వ్యక్తిగతముగ టెండరు సెట్లు కొనదలచిన వారికి ముగింపు తేదీ 19—7—73

టెండరు సెట్ల ఖరీదు సూపరింటెండింగ్ యింజనీరు, మెకానికల్ సర్కిల్, ఎగువ సీలేరు ప్రాజెక్టు విభాగము, సీలేరు ఆఫీసులో డబ్బు రూపమున గాని లేక స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, నర్సీపట్నంలో సూపరింటెండింగ్ యింజనీరు, మెకానికల్ సర్కిలు, ఎగువసీలేరు ప్రాజెక్టు విభాగము, సీలేరు వారికి చెందునట్లుగా డిమాండు డ్రాఫ్టు ద్వారా గాని లేక ఆంధ్రప్రదేశ్ వి సబ్ ట్రెజరీలోనైనా సీలేరు 3 వ తరగతి చెల్లింపులు సూపరింటెండింగ్ ఇంజనీరు, మెకానికల్ సర్కిలు, ఎగువ సీలేరు ప్రాజెక్టు విభాగము, సీలేరు విశాఖపట్నం జిల్లా వారి తాలూకు పద్దులో జమ హెడ్ ఆఫ్ అకౌంటుకు చలానా ద్వారా గాని చెల్లించి ఆ చలానా రసీదును దరఖాస్తుకి జతపరచవలెను. అట్లు చలానా రసీదు జతపరచబడని దరఖాస్తులు నిరాకరించబడును.

టెండరుదార్లు పోస్టు ద్వారా టెండరు ఫారములు కొనదలచిన యెడల టెండరు ఫారముల ఖరీదు గాక అదనముగ ప్రతి సెట్టుకు రు. 3—00 తపాలా ఖర్చులు, రిజిస్టరు చార్జీలు, యితర చార్జీల క్రింద పంపవలెను. టెండరుదార్లకు టెండరు ఫారములు అందక పోయిన, అందుటలో ఆలస్యము జరిగిన డిపార్టుమెంటు వారు బాధ్యులు కారు.

ఏ. ఎస్. కామేశ్వరరావు,
సూపరింటెండింగ్ యింజనీరు,
మెకానికల్ సర్కిల్, ఎగువసీలేరు ప్రాజెక్టు విభాగము, సీలేరు

Bharat Heavy Plate and Vessels Limited

ఈ క్రింది వృత్తులలో నేషనల్ అప్రెంటిస్‌షిప్ సర్టిఫికెట్ అవార్డుకు దారితీయదగు ఫుల్-టెరమ్ అప్రెంటిస్‌షిప్ ట్రెయినింగుకు తగు అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.

1	ఫిట్టర్	6	మెకానికల్ డ్రాఫ్ట్స్‌మన్
2	టర్నర్	7	మిల్‌రైట్
3	మెషినిస్టు	8	బ్లాక్‌స్మిత్
4	వెల్డర్	9	షీట్‌మెటల్ వర్కర్
5	ఎలక్ట్రీషియన్	10	టూల్ అండ్ డై మేకర్

మొత్తం ఖాళీల సంఖ్య సుమారుగా 150. వీటిలో 21 షెడ్యూల్డు కులాలకు, 8 షెడ్యూల్డు జాతులకు కేటాయించబడినవి.

కనీసపు అర్హతలు :

ఎస్.ఎస్.సి. లేదా తత్సమానమైనది ప్యాసై వుండాలెను. పై వృత్తులలో దేనిలోనైనా ఒకటి లేదా రెండు సంవత్సరాల ట్రెయినింగ్ పూర్తిచేసి ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్స్టిట్యూట్ నుంచి అయినా సర్టిఫికెట్ కోర్సు ప్యాసై వుండాలి.

వయస్సు :

17 మరియు 25 సం.రాల మధ్య వుండాలి.

షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు జాతుల అభ్యర్థుల విషయంలో సాధారణ విద్యార్హతల విషయంలో గల నిబంధనలలో ఒక తరగతి మేరకు వయస్సు 1 సం. మేరకు సడలించబడగలదు.

స్టైపెండు 1961 సం.లవు అప్రెంటిస్ యాక్టు ప్రకారం చెల్లించబడు గలదు.

ట్రెయినింగుకు ఎన్నికైన అభ్యర్థులు వసతి, భోజనం, ట్రాన్స్‌పోర్టులకు తమ స్వంత ఏర్పాట్లు చేసుకోవలెను. టెస్టు, ఇంటర్వ్యూలకు పిలిపించబడిన దరఖాస్తుదారులు తమ స్వంత ఖర్చుపైనే వాటికి హాజరు కావలెను. ట్రెయినింగుకు ఎన్నికైన అభ్యర్థులు అడ్మిషన్‌కు ముందు మా కంపెనీ మెడికల్ ఆఫీసర్‌చే వైద్య పరీక్ష చేయించుకోవలసి వుంటుంది.

అభ్యర్థులు అనుగుణ్యతను బట్టి వృత్తులను (ట్రేడ్స్) కేటాయించే అధికారం కంపెనీదే. తెలుగు చదువుట, వ్రాయుట తెలిసిన అభ్యర్థులకు ప్రాధాన్యమీయబడును.

టైపు చేసిన దరఖాస్తులు ఈ క్రింది వివరాలతో పూర్తి చేసి ఒక స్టాంపు సైజు ఫోటో(గ్రాపు), యోగ్యతాపత్రాల అసలు నకళ్లతో పాటు పెర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేషన్ మేనేజర్, భారత్ హెవీ ప్లేట్ అండ్ వెసెల్స్ లిమిటెడ్, బి.హెచ్.పి.వి. పోస్టు ఆఫీసు, విశాఖపట్నం—530012 ఆంధ్రప్రదేశ్ వారికి 9—7—1973న గాని అంతకు ముందు గాని చేరవలెను. గడువు తేదీ తర్వాత అందిన దరఖాస్తులు, అసంపూర్తి దరఖాస్తులు అంగీకరించబడవు.

1. అభ్యర్థి పేరు,పూర్తి చిరునామా, జిల్లా, రాష్ట్రం.
2. తండ్రి లేదా సంరక్షకుని (తండ్రి జీవించివుండక పోతే) పేరు, వృత్తి, చిరునామా.
3. పుట్టిన చోటు, జిల్లా, రాష్ట్రం.
4. పుట్టిన తేదీ
5. ప్యాసైన పరీక్షలు ఎస్ఎస్‌సి లేదా ఎస్ఎస్.ఎల్‌సి మరియు అప్లైన అప్షనల్ సబ్జక్టులో పొందిన మార్కులు.
6. (ఏ) ట్రెయినింగ్ పొందిన ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్స్టిట్యూట్ పేరు.
(బి) ఏ వృత్తి (ట్రేడ్)లో ట్రెయినింగ్ పొందినది, ఫైనల్ పరీక్షలో వచ్చుకొన్న మార్కులు.
7. వివాహితులా లేక అవివాహితులా
8. మీరు షెడ్యూల్డు కులం లేదాషెడ్యూల్డు జాతి అభ్యర్థా ? (అవును అంటే డాక్యుమెంటరీఆధారాలు జతపరచాలి)
9. లోగడ చేసిన వృత్తి, ప్రస్తుత వృత్తి ఏదైనా వుంటే

ప్రకటన నెం. 7/73.

కృష్ణాజిల్లాలో బలవంతంగా శిస్తు వసూళ్లు

జిల్లా జనసంఘ్ నిరసన

విజయవాడ, జూన్ 20 : గుంటూరు హిందూ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీని నిరసిస్తూ కృష్ణాజిల్లా జనసంఘం శ్రీ గోపాలరావు టాగూరు (అఖిల భారత జనసంఘ కార్యదర్శి) అధ్యక్షతను సభ చేసి ఒక తీర్మానించింది.

జిల్లాలో బలవంతంగా రైతులవద్ద శిస్తు వసూళ్లు చేస్తున్న పద్ధతులపట్ల ఈసభ ఆవేశం తో తన ఆగ్రహ ప్రకటించింది. రెవెన్యూ బకాయిలు తక్కువ నీరుతాయి; డ్రైనేజి సెస్సులు వసూళ్లు ఆపాలని ప్రభుత్వాన్ని కోరింది. మరో తీర్మానంలో చేనేత పారిశ్రామికులకు క్రమంగా కార్మికులపై నూలు సరఫరా చేయాలని విజ్ఞప్తి చేసింది

శ్రీ ఎం. ఎన్. గోల్వాల్కర్ మృతికి సంతాపం తెలుపుతూ సభవారు 2 నిముషాలు మౌనం పాటించారు.

శ్రీ కె ఎల్ అద్వాని, శ్రీమతి విజయ రాజేసింధే, శ్రీ భాయ్ మహావీర్, శ్రీ అటల్ బిహారీ వాజపేయిను ఈ జిల్లాలో పర్యటించవలసినదిగా కోరుతూ తీర్మానించాడు.

ఈ చర్చలలో శ్రీయుతులు కె. వెంకటేశ్వర్లు (డివిజనల్ ఆర్గనైజరు) కె. కృష్ణమోహనరావు, వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎస్. భరతశాస్త్రి, ఎం. వెంకటేశ్వరరావు, గుర్రం రామమోహనరావు, వి. సి. ఉదయనల్లు, జి. ఆర్. కె. శర్మ, బాపిరాజు, పాండురంగశర్మ ప్రభృతులు పాల్గొన్నారు.

జులైలో విద్యుచ్ఛక్తి కొరత మూడింట ఒక వంతు తగ్గే సూచన: డాక్టర్ కె. ఎల్. రావు ఆశాభావం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జూన్ 22: దేశంలోని వివిధ విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థలను, ఒకే కేంద్ర వ్యవస్థ క్రిందకు తీసుకువచ్చి, విద్యుత్ ఉత్పత్తి లక్ష్య సిద్ధిలో ఏర్పడే లోటు పెట్టను సరిచేయాలనే ఆలోచనను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా యోచిస్తున్నదని కేంద్ర ప్రభుత్వ ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడు ఇక్కడ ప్రకటించారు.

దేశంలో ఇప్పుడు 20 ఏజెన్సీల ద్వారా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి జరుగుతున్నది. అందులో 17 విద్యుచ్ఛక్తి బోర్డులు, నీటి శాఖ, అణు ఉత్పత్తి శాఖ, దామోదరలోయ కార్పోరేషన్ వున్నాయి. ఈ వ్యవస్థలు అన్నీ ఏవో కొన్ని కారణాలు వల్ల చతుర్థ పంచవర్ష ప్రణాళికా లక్ష్యాలను తీర్చలేకుండా వున్నాయి అని డాక్టర్ రావు అన్నారు

దేశంలో విద్యుచ్ఛక్తి కొరతను గురించి వివరించి ఈ నెలలో కొంత మెరుగు అయినదని ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, దామోదరలోయ ప్రాంతంలో మాత్రం ఇంకా వున్నా వచ్చే నెలలో దేశంలో చాలావరకు పరిస్థితి మెరుగు అవుతుందని కొరత మూడింట ఒక వంతుకు తగ్గిపోగలదని ఆయన అన్నారు.

లక్ష్యాలు

చతుర్థ ప్రణాళికలో వివిధ ఉత్పత్తి వ్యవస్థలు 9 మిలియన్ కి.వాట్ల యూనిట్లు ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినప్పటికీ కేవలం 6 మిలియన్ యూనిట్లు మాత్రం మే ప్రణాళికాంతానికి ఉత్పత్తి కాగలదని ఆశించబడుతున్నదని ఆయన అన్నారు.

ఇటువంటి అవాంతరాలు ఏజెన్సీలు తమకు నిర్ణయించిన లక్ష్యాలను నెరవేర్చడంలో విఫలం అవడంవల్ల వస్తూ వుంటాయి. పరికరాల దిగుమతిలో ఆలస్యం, బొగ్గు కొరత కూడా కారణం అని ఆయన అన్నారు.

వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందడానికి దేశం అవసరాలు తీర్చి అభివృద్ధి చెందడానికి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పెరగాలి. అందుకు దేశంలోని విద్యుత్ ఉత్పత్తి సంస్థలనీ ఒకే వ్యవస్థ క్రిందకు వచ్చి ఉత్పత్తి, ప్రసారవిషయాలు నిర్వహిస్తే, ప్రాంతీయ కార్యాలయాలు పంపిణీ బాధ్యతను నిర్వహించవచ్చును అని ఆయన అన్నారు.

రైల్వేలు, ఇతర మంత్రిత్వ శాఖలు వలెగాక ఇరిగేషన్ శాఖకు ప్రత్యేకత వుంది. ఉత్పత్తి వ్యవస్థలపై అదుపుబాధ్యత ఈశాఖకు లేదు. సాంకేతిక సలహాలు ఇస్తుంది అని మంత్రి అన్నారు

చతుర్థ ప్రణాళికాంతానికి మరో 18 మిలియన్‌ల నుంచి 20 మిలియన్‌ల యూనిట్ల ఉత్పత్తి లక్ష్యం సాధించాలి లేకపోతే దేశం భవిష్యత్తు అంధకారమయం అవుతుందని డాక్టర్ రావు చెప్పు 40 మిలియన్ యూనిట్ల లక్ష్యం సాధిస్తే ఇక మీదట విద్యుత్ ఉత్పత్తి పథకాలపై పెట్టుబడిపెట్ట నవసరం లేదని డాక్టర్ రావు ప్రకటించారు.

మన ఈ లక్ష్యం సాధించకపోతే, పరిశ్రమలను వ్యవసాయ అభివృద్ధిని ఆపివేయాలి అని ఆయన హెచ్చరించారు.

జూలై నెలలో కొండై కెనాల్‌లో జరిగే రాష్ట్రాల విద్యుచ్ఛక్తి శాఖ మంత్రుల సమావేశం కేంద్రీయ వ్యవస్థ నిర్మాణం విషయం చర్చించగలదని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ పరిస్థితి చాలా దారుణం

విద్యుచ్ఛక్తి విషయంలో ఆంధ్రప్రదేశ్ పరిస్థితి చాలా దారుణంగా వుందని డాక్టర్ రావు అన్నారు. ఎగువ, దిగువ సీలేరు, శ్రీశైలం, హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులు సత్వరం పూర్తి చేస్తే పరిస్థితి ఎంతో అభివృద్ధి కాగలదు. ప్రస్తుతం రాష్ట్రానికి 12 మిలియన్ కి. వా. (యూనిట్ల) విద్యుచ్ఛక్తి రోజు అవసరాలకు కావలసివుంది. కాని 8 మిలియన్‌ల యూనిట్లను మాత్రమే ఉత్పత్తి చేస్తున్నాం. మైసూరు, ఒరిస్సా రాష్ట్రం నుండి విద్యుచ్ఛక్తిని తెచ్చుకోవడం ద్వారాను విద్యుత్ కొరత ద్వారాను ఈ లోటును భర్తీ చేసుకుంటున్నది. అని ఆయన అన్నారు.

గంగా, కావేరీ ప్రాజెక్టు

గంగా, కావేరీ ప్రాజెక్టు విషయం ప్రస్తావించి అనేక విమర్శలు వున్నాయని. కాని దానిని ఆమలు చేయడానికి అనుమతి లభించగలదని తనకు నమ్మకం వుందనీ. ఇంకా దర్యాప్తు పని పూర్తి కావలసివుందనీ ఆయన అన్నారు. ప్రతిదానికీ మనదేశంలో సందేహాలతో ప్రారంభించడం అలవాటు అందుచేత పనులు ఆలస్యం అవుతున్నాయి. అయితే రాష్ట్రాల నుండి మాత్రం ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకత రాలేదు అని ఆయన అన్నారు.

3 కోట్ల 60 లక్షల కిలోవాట్ల విద్యుదుత్పాదకశక్తి ఆవశ్యకత

దేశంలో అవసరాలపై ప్లానింగ్ కమిషన్ అంచనాలు

న్యూఢిల్లీ, జూన్ 22 : అయిదవ ప్రణాళిక ఆఖరు సంవత్సరంలో (1978—79) దేశ విద్యుచ్ఛక్తి అవసరాలు 107,000 మిలియన్ యూనిట్ల దాకా ఉండగలవని ప్లానింగ్ కమిషన్ అంచనా వేసింది.

ఈ మేరకు విద్యుచ్ఛక్తి అవసరాలు తీర్చాలంటే, 3 కోట్ల 60 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పాదక శక్తి దేశంలో ఉండడం అవసరమని ప్లానింగ్ కమిషన్ సూచించింది.

ఇటీవల తీసుకున్న చర్యల దృష్ట్యా ఈ లక్ష్యం అందుకోడం సాధ్యమే అయినా, లక్ష్యం సాధించిన తరవాత కూడా వివిధ ప్రాంతాల మధ్య విద్యుచ్ఛక్తి అసమానతలు ఇంకా అలాగే ఉండగలవని ప్లానింగ్ కమిషన్ వర్గాల వారు అభిప్రాయ పడుతున్నారు.

ప్రస్తుతం అంచనా ప్రకారం నాల్గవ ప్రణాళిక ఆఖరునాటికి సుమారు 190 లక్షల కిలోవాట్ల ఉత్పాదక శక్తి సాధించవచ్చు. అయితే పెట్టుకున్న లక్ష్యం 230 లక్షల కిలోవాట్లు. మరి ఈ తేడా అయిదేండ్లలోగా భర్తీ కావలసి ఉంటుంది. అదగా 23 సంవత్సరాల ప్లానింగ్ సాధించినది ఈ ఒక్క అయిదేండ్లలోనే సాధించాలన్న మాట.

ఇంతకుముందు ప్రణాళికలో సాధించిన విద్యుచ్ఛక్తి ఉత్పత్తి వివరాలు ఇవి : తొలి ప్రణాళిక — 1.1 మిలియన్ కిలోవాట్లు. రెండవ ప్రణాళిక — 2.25 మిలియన్ కిలోవాట్లు. మూడవ ప్రణాళిక — 4.52 మిలియన్ కిలోవాట్లు. మూడు వార్షిక ప్రణాళికలలో (1966—69) సాధించినది 4.12 మిలియన్ కిలోవాట్లు. నాల్గవ ప్రణాళికలో 5.17 మిలియన్ కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని సాధించవలసి ఉంటుంది.

ప్లానింగ్ కమిషన్ రాసున్న కొంది రోజులలో ఆయా మంత్రిత్వ శాఖలతో సంప్రదించి, విద్యుచ్ఛక్తి రంగంలో చేపట్టవలసిన కార్యక్రమాలను గురించి ఖరారు చేయవచ్చునని తెలుస్తున్నది.

జూలై 1న గుజరాత్ సేవింగ్ సర్టిఫికెట్ డ్రా

బొంబాయి, జూన్ 22: గుజరాత్ సేవింగ్ సర్టిఫికెట్ 15 వ నెలీ డ్రా టానో గ్రూపునకుమరొకత్వం చేర్పించడం నిలిపివేశారు. 1973 జూలై 1 న డ్రా జరుగుతుంది. 15 వ గరిటీడ్రాటానో గ్రూపులో 1,000,000 నుంచి చేరారు. మొదటి డ్రా జూలై 1 న షణ్ముఖానంద హాలులో ఉదయం 9—30 కు జరుగుతుంది. మొదటి బహుమతి రు. 2,50,000 లు.

వాషింగ్టన్, జూన్ 21: సోవియట్ యూనియన్ అమెరికా నుండి ఖరీదు చేస్తున్న గోధుమలలో కొంత భాగాన్ని బాంగ్లాదేశ్‌కు తరలించనున్నట్లు అమెరికన్ సెనేటర్ విలియమ్ సాక్సీబె తెలియజేశారు.

మార్కెట్ ధరలు

మద్రాసు, జూన్ 22: వేరుశనగ కాయలు (80 కె. జి.) రు.308, వేరుశనగ నూనె (క్వింటాల్) రు. 705, ఆముదం (క్వింటాల్) రు.650, కొబ్బరినూనె (16.6 కె.జి. టిన్ను) రు. 137 నుండి రు. 140, నువ్వులనూనె (17 కె. జి. టిన్ను) రు. 113—50, వేరుశనగపిండి (69కె.జి.బస్తా) రు.108, పంచదార (క్వింటాల్) రు. 372.

వెండి, బంగారం ధరలు

వెండి కడ్డీలు. (కె. జి.) రు. 605, 10 గ్రాములు. రు. 6—60 బంగారం 24 క్యారట్లు 10 గ్రాములు. రు. 330—00 22 క్యారట్లు బంగారం. 1 గ్రాము. రు. 31—50. 14 క్యారట్లు. 1 గ్రాము. రు. రు. 19—50.

చాలా అందంగా ఉంది. మీరు తొలి చూపులోనే ప్రేమిస్తారు. అటువంటి పనితనం—మీరెల్లప్పుడూ దీనిని వినగోరుతారు.



మర్ఫీ మెనార్

4-బ్యాండ్

ఏసి మెయిన్స్ రేడియో

మర్ఫీ ఇంటిలో అందరి ఆహ్లాదమునకు. మర్ఫీ

Simoes/Mu/44 Tel.

వెంకటగిరిలో రాష్ట్ర విద్యుత్‌శాఖ సిబ్బంది సంఘ సమావేశం

వెంకటగిరి, జూన్ 20. గూడూరు డివిజన్ కార్యదర్శి శ్రీ కె. జేమ్సు అధ్యక్షతన వెంకటగిరి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో జూన్ 13 వ తేదీన జరిగిన ఆంధ్ర రాష్ట్ర విద్యుత్‌శాఖ సిబ్బంది సంఘం సమావేశంలో సర్వీసు సెంట్రలైజ్‌ చేయాలని, అన్ని రాష్ట్రాలలో ఒకేవిధంగా జీతాలు క్యాడర్ ఉండాలని సర్వీసు లోడును అనుసరించి సిబ్బందిని పెంచాలని తీర్మానించారు.

వెంకటగిరిలో నాటకపోటీలు

నెల్లూరు జిల్లా వెంకటగిరిలో 1973 జూలై నెలాఖరు వారంలో వెంకటగిరి నట సమాఖ్య ఆధ్వర్యాన నాటక, నాటిక పోటీ ప్రదర్శనలు జరుపవలెనని నిర్ణయించబడిందని, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలనుండి, మద్రాసు పట్టణంనుండి తెలంగాణనుండి అన్ని సమాజాలు పాల్గొనవచ్చునని ఉత్తమ నాటకానికి రు. 516 ల వరకు, ఉత్తమ నాటికకు రు. 258 లు వరకు మొదలు రు. 116 లు, రు. 58 వరకు వివిధ బహుమతులు ఇవ్వబడతాయని తరకాస్తులు 1973 జూలై 5 వ తేదీలోపల సమాఖ్య కార్యాలయానికి పంపుకోవాలని కార్యదర్శి శ్రీ పి. రాజయ్య (రాజవీధి, వెంకటగిరి టవున్) తెలియజేస్తున్నారు.

వెంకటగిరి సహకార స్టోర్సు పాలకవర్గం ఎన్నిక

జూన్ 16న జరిగిన వెంకటగిరి కో—ఆపరేటివ్ స్టోర్సు జనరల్ బాడీ సమావేశంలో శ్రీ వి. వి. వి. ఆర్. కె. యాచేంద్ర (ఎం.ఎల్.సి.) అధ్యక్షుడుగాను, శ్రీ నల్లా మీనయ్య ఉపాధ్యక్షుడుగాను, మరో 9 మంది పాలకవర్గ సభ్యులుగాను ఎన్నుకోబడ్డారు. పరిపాలనా నివేదికను, అంచనా బడ్జెట్‌ను ఆమోదించారు. బంగారు పేటలో స్టోర్సు బ్రాంచి ఏర్పాటుచేయటలని తీర్మానించారు.

బందరులో కస్తూరి నరసింహారావు వర్ధంతి

మచిలీపట్నం, జూన్ 20 : తబలా విద్వాన్ శ్రీ కస్తూరి నరసింహారావు నప్తమ వర్ధంతి సభను డాక్టర్ కె. రామకృష్ణమూర్తి ప్రారంభిస్తూ అనేక వందలమంది విద్యార్థులకు ఉచితంగా ఆయన శిక్షణ ఇచ్చారని జోహార్లు అర్పించారు. కస్తూరి నరసింహారావు మెమోరియల్ ఆర్టిస్టులు ఆదివారం వాడు ప్రదర్శించిన నక్కుడాయి నాటకంలో ఉత్తమంగా నటించిన బేబి సరోజకు మెమెంటో బహూకరించారు. తర్వాత హీరాబాయ్ తాసే హైదరాబాదు) సంగీత కచేరీ జరిగింది.

'ఇబ్రహీం పట్నం ప్రాజెక్టు ప్లానింగ్ కమిషన్ ఆమోదం రాలేదు'

విజయవాడ, జూన్ 21. ఇబ్రహీంపట్నం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుకు ఇంకా ప్లానింగ్ కమిషన్ ఆమోదం లభించలేదు. అని కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడు ఇక్కడ చెప్పారు.

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత నివారణకు కొత్తగూడెం విస్తరణ, శ్రీశైలం, ఇబ్రహీం పట్నం, రామగుండం ప్రాజెక్టులు పూర్తికావడం అవసరం అని ఆయన అన్నారు.

Hoechst thinks ahead

హెక్ట్స్ ముందు ఆలోచన చేస్తుంది

హెక్ట్స్ గ్రూపులో ఇప్పటికి ఒక శతాబ్దంపైగా ప్రపంచ విస్తృత పరిశోధన ఎల్లప్పుడూ ఒక సాంప్రదాయంగా ఉంది వారి మొత్తం అమ్మకంలో సాలీనా హెక్ట్స్ 12 మరియు 14 శాతం వరకు ఫార్మస్యూటికల్ పరిశోధనపై ఖర్చుపెడతారు, అందుకే వారు నాయకులు అందువలననే వారు అత్యున్నత ప్రమాణాలను నాణ్యత స్వచ్ఛత మరియు సురక్షితం దృష్ట్యా మందుల తయారీలో సాధించ గలిగారు

బొంబాయిలోని రూ 90 లక్షల హెక్ట్స్ సెంటర్ ఫార్ బేసిక్ రిసెర్చి వద్ద, అంకితమైన భారతీయ విజ్ఞాన వేత్తలు నిర్విరామంగా కెమిస్ట్రీ, మైక్రో బయాలజీ మరియు ఫార్మకాలజీ రంగాలలో క్రొత్తతరహా పరిశోధన చేస్తున్నారు వారు ఎంతో సున్నితమైన సాధనములతో ప్రపంచ వ్యాప్తమైన హెక్ట్స్ గ్రూపు వారి విశేషానుభవ సహాయంతో పని చేస్తున్నారు

గడచిన అయిదు సంవత్సరాలలో హెక్ట్స్ ఫార్మస్యూటికల్స్ భారతదేశంలో పరిశోధన మరియు అభివృద్ధి నిమిత్తం రూ 250 లక్షలు ఖర్చు చేసారు రానున్న కొద్ది సంవత్సరాలలో ఈ ఖర్చు సాలీనా రూ 75 లక్షల మేరలో ఉండగలదు అవును నిజంగానే హెక్ట్స్ ముందు ఆలోచన చేసారు

బేసిక్ పరిశోధన మరియు ఫార్మస్యూటికల్స్ బేసిక్ తయారీలో దేశము స్వయం సమృద్ధంగా తయారగుటకు వారు వారి శక్త్యానుసారం దోహద పడుతున్నారు.



HOECHST PHARMACEUTICALS LIMITED

అహమ్మదాబాదు • బొంబాయి • కలకత్తా • న్యూ ఢిల్లీ • మద్రాసు • ఖాట్మండు

బహిరంగ సభలో ఏర్పాట్లు అతి ముఖ్యం

AHUJA

లౌడ్‌స్పీకర్ సిస్టమ్‌లో అహుజా గణనీయమైనది

సాంఘికోత్సవాలలో, స్కూళ్లలో, హోటళ్లలో ఫ్యాక్టరీలలో ధార్మిక కేంద్రాలలోగాని లేదా రంగస్థలంపైగాని ఎక్కడెక్కడ ఏర్పాట్లు కావాలంటే అక్కడల్లా మీరు అహుజాపై ఆధారపడవచ్చును అహుజా మీ కెన్నో విధాల తోడ్పడగలదు -బ్యాటరీ మరియు మెయిన్లపైనకూడా పనిచేయగల ఆంప్లిఫైర్లు హారన్ మరియు కాలమ్ టైప్ లౌడ్‌స్పీకర్లు సందర్భానికి తగిన మైక్రోఫోన్లు—

అహుజా—సౌండుకు నమ్మకైనది

డిస్ట్రిబ్యూటర్లు:

మెకో—ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్

(లోగడ మహ్మద్ ఇబ్రాహీమ్ అండ్ కో ప్రైవేట్ లిమిటెడ్)

మద్రాసు, బెంగుళూరు, హైదరాబాద్, ఎర్నాకుళం



మా ఖటావ్ వాయిల్స్ ఖాతాదారులకు— ఖటావ్ వాయిల్స్ ద్వారా ఒక ముఖ్యమైన వార్తా ప్రకటన

ఈ చిహ్నము విశ్వాశేణి యొక్క పారంపర్యత మరియు గ్యారంటీల కలయిక.





మీ అభీష్టముపై 'ఖటావ్ వాయిల్స్' ముద్రను చూడండి మాచే తయారు చేయబడిన అన్ని ఫాబ్రిక్స్ మీద. ప్రతి మీటరు బట్ట మీద కూడా చూడండి. దిగుమతి చేయబడిన అత్యుత్తమ ప్రత్తిచేతను మరియు ఇతర శ్రేష్ఠమైన పరికరములతోను తయారు చేయబడి విశిష్టమైన ఉత్పత్తిని మీకు ఇస్తుంది.

చవకబారు రకపు బట్టల పై వుండె నకిలీ ప్రింయిలను చూచి మోసపోకండి.

మీ బట్టల నుండి రక్షణ పొందుటకై ఉద్దేశింపబడిన ఖటావ్ వాయిల్స్ యొక్క ముద్రను చూడండి.

మా విలువైన ఖాతాదారుల అభీష్టముపై ప్రకటించ బడినది.

ది ఖటావ్ మకాన్‌జీ స్పిన్నింగ్ & వీవింగ్ కంపెనీ లిమిటెడ్

ప్రధాన కార్యాలయము : లక్ష్మీ బిల్డింగ్, బలార్డ్ ఎస్టేట్, బొంబాయి—400001

మిల్ హెయిన్స్ రోడ్డు, బైకుల్లా, బొంబాయి—400027

హోల్‌సేల్ షాప్ : ముల్జి జెతా మార్కెట్, బొంబాయి 400002

KMS-28/PREM ASSOCIATES/TAE

బంగారు నగల
విషయంలో మా పేరు మీకు శ్రీరామరక్ష

వీకంసి జ్యూయలర్స్ 1883 నుండి
612, వేలాది రోడ్డు, మద్రాసు-1
ఫోన్: 31406

రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థ సాధించిన సత్ఫలితాలు

వివిధ యూనిట్లకు రు. 332 లక్షల మేరకు సహాయంచేసినట్లు శ్రీ మద్ది సుదర్శనం వివరణ

హైదరాబాద్ జూన్ 22: 1973 మార్చి నెలాఖరుకు అంతమయిన సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సహాయ సంస్థ సత్ఫలితాలను సాధించిందని సంస్థ షేర్‌హోల్డర్ల 17 వ వార్షిక సమావేశానికి అధ్యక్షత వహిస్తూ అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ మద్ది సుదర్శనం నిన్న చెప్పారు. ఆ సంవత్సరంలో రు. 653 లక్షల సహాయం కొరకు వచ్చిన 425 దరఖాస్తులను మంజూరుచేశారు. ఆ ఏడాది మొత్తం రు. 332 లక్షల్ని ఈసంస్థ చెల్లించింది.

నిధులకై డిపాజిట్లను చేర్చడానికి కోటి రూపాయల మేరకు బాండ్లను, మరొక కోటి రూపాయల మేరకు అడ్‌హాక్ బాండ్‌ను ఈ సంస్థ తీసికొన్నది. వాటిని రిజర్వు బ్యాంకుకు 12 నెలలలో తిరిగి చెల్లించివేసే పద్ధతిలో ఈ బాండ్లు తీసుకొన్నారు.

ఆ ఏడాది మంజూరు అయిన ఋణాలలో 389కొత్త యూనిట్లకు రు. 543.32 లక్షలు మరో 36 యూనిట్ల విస్తరణకు రు. 109.61 లక్షలు ఇచ్చింది. 1973 మార్చి 31 నాటికి ఈసంస్థ రు. 106.89 లక్షల్ని ఆర్జించింది. పన్నులు ఇతర ఋణాలు పోను రు. 6.47 లక్షలు లాభం మిగిలింది. సంవత్సరం చివరకు రు. 180.26 లక్షలు సహాయం కొరకు 90 దరఖాస్తులు అనామోదించకుండా మిగిలిపోయాయి. 1973 ఏప్రిల్ నుండి 45 యూనిట్లకు రు. 52.06 లక్షలు మంజూరు చేసింది.

రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్లపైన చట్టబద్ధమైన నిషేధం కారణంగా ఇంత వరకు ఈ సహాయసంస్థ స్వంతంగా పరిశ్రమను నెలకొల్పడంలోగాని, మరమ్మత్తుల వర్క్‌షాపును స్థాపించుకోవడంలో గాని నిపుణుడైన కార్మికునికి తోడ్పడలేకపోయింది.

ఈ సంస్థ ఇప్పుడు విశాఖపట్నంలో బ్రాంచిని తెరిచింది. ఈ బ్రాంచిలలో రు. 56.21 లక్షలకై వచ్చిన 56 దరఖాస్తుల్ని పరిశీలిస్తున్నారు.

తిరుపతి బ్రాంచి నెమ్మదిగా పటిష్టం అవుతున్నది. వరంగల్‌లో త్వరలో 3 వ బ్రాంచి తెరవనున్నారు. అనంతపురంలో కూడా త్వరలో మరొకశాఖ తెరుస్తున్నారు.

విద్యావంతులయిన నిరుద్యోగులకు సహాయం చేయడానికి రూపొందించిన పథకం వల్ల కూడా మంచి ఫలితాలు కలుగుతున్నాయి. ఆసంవత్సరంలో నిరుద్యోగులకు రు. 65.94 లక్షల మేరకు 134 ఋణాలను సంస్థ మంజూరు చేసింది. మిగతా ధనం ప్రభుత్వం మంజూరు చేసింది. ఈసంస్థ 50 యూనిట్లకు రు. 16.27 లక్షలు, 571 యూనిట్లకు రు. 12.46 లక్షలను ప్రభుత్వ ఏజెంటుగా మిగతా ధనం మంజూరు చేసింది. టెక్నోక్రాట్ స్కీము క్రింద ఈసంస్థ ఇంతవరకు 16 యూనిట్లకు రు.10 లక్షలు మంజూరు చేసింది. టెక్నికల్ పట్టభద్రులలో నిరుద్యోగం తొలగించడానికి ఈసంస్థ ఒక స్కీమును రూపొందించింది.

న్యూఢిల్లీ, జూన్ 21: పాకిస్తాన్‌లో నివసిస్తున్న కాశ్మీరీయులు సమాఖ్య లేదీనుండి పాకిస్తాన్ పౌరసత్వం సంపాదించుకొనడానికి వీలుగా పాక్ జాతీయ అసెంబ్లీ ఒక బిల్లును ఆమోదించింది. ఎన్నికలలో వీరిప్పుడు కాశ్మీరీయులు పోటీ చేయవచ్చు.

ఆంధ్రప్రదేశ్‌లో వేరుశనగ పంట భూమి విస్తీర్ణం

హైదరాబాద్, జూన్ 21: ఆంధ్రప్రదేశ్‌లో 1972-73 రాబీ పంటకాలంలో 1,72,800 హెక్టేరుల భూమిలో వేరుశనగపంట సాగుచేయబడినట్లు ఒకరిపోర్టులో పేర్కొన్నారు. గిరుడు 2,24,700 హెక్టేరులలో ఈ పంటసాగుచేసినట్లు కూడా అందులో తెలిపారు.

రాష్ట్రంలోని శ్రీకాకుళం,విశాఖపట్నం హైదరాబాద్ జిల్లాలను మినహాయించి మిగిలిన జిల్లాలలో తక్కువభూమిలో వేరుసెనగ పంటను సాగుచేశారు. రాబీపంటకాలంలోరాష్ట్రం ఎదుర్కొన్న కృషిష్ట పరిస్థితుల కారణంగా ఈ పంటను తక్కువ భూమిలో సాగుచేశారు. కర్నూలుజిల్లాలోని ఆళ్లగడ్డ నంద్యాల తాలూకాలలోను అధికభూమిలో ఈ పంటను సాగుచేశారు. శ్రీకాకుళం, విశాఖపట్నం హైదరాబాద్ జిల్లాలలో కూడా అధిక భూమిలో పంటను పండించారు.

ఈ సంవత్సరం 2,00,00) టన్నుల వేరుశనగ ఉత్పత్తి అయినట్లు గత సంవత్సరం 3 16 400 టన్నుల ఉత్పత్తిఅయినట్లు కూడా ఈ రిపోర్టులో పేర్కొన్నారు.

రాష్ట్రంలో పాడిపరిశ్రమ అభివృద్ధికి సహాయం

త్వరలో ప్రపంచబ్యాంకు నిపుణుల రాక: శ్రీ నీలర్ వెల్లడి

హైదరాబాద్, జూన్ 22: ప్రపంచ బ్యాంకు ప్రతినిధి శ్రీ నీలర్, గత మూడు రోజులలోనూ ఇక్కడ వేర్వేరు పశు గణాభివృద్ధి కేంద్రాలను సందర్శించారు. రాష్ట్రంలో పాడిపరిశ్రమ అభివృద్ధికిగను ఆర్థిక సహాయం లభించగలదని ఆయన సూచించినట్లు నేడిక్కడ అధికారవర్గాలు తెలియవచ్చింది.

ఈ ఋణానికి సంబంధించిన కార్యక్రమాన్ని ఖరారుచేసే నిమిత్తం ప్రపంచబ్యాంకు నిపుణుల బృందం ఒకటి త్వరలో రాష్ట్రాన్ని సందర్శించ గలదని ఆయన పశుగణాభివృద్ధి శాఖ డైరెక్టర్‌కు నిన్న ఉదయం తెలియ చేసినట్లు విశ్వసించబడుతున్నది.

శ్రీ నీలర్, పాల కమిషనర్‌తో కూడా చర్చలు జరిపారు.

బీద ప్రజలకు ప్రభుత్వ భూములు పంచిపెట్టాలి

శ్రీ శరీన్‌కు దళితవర్గాల లీగ్ అధ్యక్షుని విజ్ఞప్తి

హైదరాబాద్ జూన్ 21: భూములులేని బీద ప్రజలకు ప్రభుత్వ, అటవీశాఖ భూములను వీలైనంత త్వరలో పంచిపెట్టాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ దళితతరగతుల లీగ్ అధ్యక్షుడు శ్రీ జె. హెచ్. కృష్ణమూర్తి గవర్నరు సలహాదారు శ్రీ హెచ్.సి. శరీన్‌కు నేడొక వినతిపత్రాన్ని సమర్పించారు.

భూముల బదిలీ, భూములపరిమితిచట్టం అర్ధివెన్ను కారణంగా బీదప్రజలకు ప్రభుత్వ, అటవీశాఖ భూములను పంచిపెట్టే కార్యక్రమాన్ని నిలిపివేశారని ఆయన తెలియజేశారు. కార్మిక కర్షకుల సహకార సొసైటీలను ప్రభుత్వం ప్రోత్సహించడం లేదనికూడా శ్రీ కృష్ణమూర్తి చెప్పారు.

హెచ్చు దిగుబడి వంగడాలు వేసే రైతులకు రు. 4 కోట్లు సహాయం

ఆగస్టు నెలనాటికి ఋణాలు అందజేస్తారని పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరు ప్రకటన

ఏలూరు, జూన్ 22. పశ్చిమ గోదావరి జిల్లాలో హెచ్చు దిగుబడి వంగడాలు పండించే రైతులకు ఆగస్టు నెలాఖరులోపుగా సుమారు రు. 4 కోట్ల మేరకు ఆర్థిక సహాయం అందజేస్తారని, యీ మొత్తం సహకార సంస్థల ద్వారా సంపిణీ అవుతుందని, జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. గోవిందరాజన్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఇంతవరకు రు. 1లక్ష మేరకు ఋణ రూపంలో పంపిణీ చేశారు. అయితే ప్రస్తుతం యివ్వనున్న ఆర్థిక సహాయంలో 50 శాతం ఋణాలు సన్నకారురైతులకు యిచ్చేటట్లు చూడగలనని, ఆయన హామీ యిచ్చారు.

ఇది యిలా ఉండగా జిల్లాలో 80 శాతం ఋణాలు వసూలయాయని, ఇంతవరకు యీ జిల్లాలో యిరవైవేల టన్నుల ధాన్యం సేకరించి భారత ఆహారసంస్థకు అందజేశారని ఆయన అన్నారు.

అయితే జస్తా ధాన్యం ధరను రు. 38 ల నుండి రు 40 లు వరకు పెంచి మిల్లర్లు రైతులు ఎక్కువ నిలువచేశారని—అయితే వారి వద్దగల నిలువలను వెలికితీసి వారిపై ఇండియా రక్షణ చట్టం క్రింద చర్యలు గైకొనడం జరుగుతుందని శ్రీ గోవిందరాజన్ వివరించారు.

26 పశ్చిమ గోదావరిజిల్లాలో శరీన్ పర్యటన

గవర్నరు సలహాదారు శ్రీ హెచ్ సి. శరీన్ జూన్ 26 వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లా పర్యటిస్తారు. ఆయన ఆరోజు ఉదయం ఏలూరు వచ్చి రు. 30 లక్షల పశ్చిమగోదావరి కోఆపరేటివ్ షుగర్స్ బ్యాంక్ పథకాన్ని ప్రారంభిస్తారు. అనంతరం ఆయన జిల్లాలోని గిరిజన ప్రాంతాలు పర్యటిస్తారు. ఆరోజు సాయంత్రం తణుకు. భీమవరం సందర్శించి మరునాడు తూర్పుగోదావరి జిల్లా పర్యటనకు వెళతారు (మ ప.)

శ్రీ శారదా హిందీ విద్యాలయం ప్రారంభం

రాజమండ్రి, జూన్ 22: రాజమండ్రి ఇన్నీసుపేటలో జూన్ 17 వ తేదీన శ్రీ శారదా హిందీ విద్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా శ్రీ కస్తూరి సుబ్బారావు అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ పెం రామస్వామి సభను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా వచ్చిన డాక్టర్ ఎ. రామిరెడ్డికి విద్యాలయం తరుపున సన్మానం జరిగింది. కార్యదర్శి శ్రీ సి. హెచ్. వాగనఃశి నివేదిక చదివారు. శ్రీయుతులు కస్తూరి సుబ్బారావు, పెం రామస్వామి, మెరపల సన్యాసిరావు డాక్టర్ ఎ. రామిరెడ్డి శోభనాద్రాచార్యులు, శ్రీమతి కె. సరస్వతీదేవి, బొడ్డు బుచ్చిరాజు, సవ్వాల వెంకట రామయ్య, ప్రభృతులు హిందీ భాషాధ్యయనం అవశ్యకతను గురించి మాట్లాడారు.

శ్రీ వంకల అప్పారావు తాను రచించిన 'బాలయోగి-తత్త్వజ్ఞానం' గ్రంథాన్ని డాక్టర్ రామిరెడ్డికి సమర్పించారు. ఉత్తమ విద్యార్థిగా ఎన్నుకున్న శ్రీ పి. రాంబాబుకు ప్రత్యేక రజతపతకం శ్రీ వెంకటరామయ్య బహూకరించారు. కార్యదర్శి వాగనఃణి వందనసమర్పణ చేశారు.

ఉదయం శ్రీ శారదా హిందీ విద్యాలయానికి శ్రీమతి కె. సరస్వతీదేవి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ జయంతి వెంకటశాస్త్రి విద్యాలయం బోర్డును ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఏం. ఉమామహేశ్వరరావు గణపతి పూజ చేశారు. తరువాత శ్రీ చేబ్రోలు శేషగిరిరావు హిందీ అష్టావధానం చేశారు. ముఖ్య అతిథిగా డాక్టర్ రామరెడ్డి పాల్గొన్నారు. శ్రీ బుగ్గా పాపయ్యశాస్త్రి, అవధాని శాలువతో సత్కరించారు. శ్రీ అవధాని శ్రీ బులుసు వెంకట్రామమూర్తి నిసత్కరించారు.

ఎలుకుర్తి గ్రామంలో చేపల పెంపక కేంద్రం

హైదరాబాద్, జూన్ 21: హనుమకొండ పంచాయతీ సమితిలోని ఎలుకుర్తి గ్రామంలో ఒక చేపల పెంపకం కేంద్రానికి గవర్నరుసలహాదారు శ్రీ హెచ్.సి. శరీన్ నిన్న ప్రారంభోత్సవం చేస్తూ, మరొక చేపల పెంపక కేంద్రాన్ని నెలకొల్పడానికి జయంతి గ్రామం ఎన్నుకోబడినదని చెప్పారు.

బలహీనవర్గాలకు, హరిజనులకు సహాయం చేయడమే ప్రభుత్వ విధానమని ఆయన అన్నారు. ఎలుకుర్తి గ్రామం అన్నివిధాల అభివృద్ధి చెందుతున్నదని. దేశంలో అభివృద్ధి చెందుతున్న గ్రామాలలో ఎలుకుర్తి కూడా గుర్తింపబడాలని శ్రీ శరీన్ చెప్పారు.

రు. 98,000 విలువజేసే22విద్యుత్ మోటార్లను, ఆయిల్ ఇంజన్లను ఆయన హరిజనులకు పంచిపెట్టారు.

అంతకు ముందు శ్రీ శరీన్ ప్రసంగాన్ని వినడానికి ఒక సభను ఏర్పాటుచేశారు. అక్కడ ఆయనకు వేయబడిన పూల మాలను వేలం వేశారు. శ్రీ ఎమ్. శంకరయ్య ఆ మాలను రు. 3,016 లకుకొన్నారు. ఆ మొత్తాన్ని గ్రామ పంచాయితీకి విరాళంగా ఇచ్చారు.

తణుకులో ఆటల శిక్షణ శిబిరం

తణుకు జూన్ 21: తణుకు జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో జూన్ 15 నుండి ఆంధ్ర అమెచ్యూర్సునుండి అసోసియేషన్ వారి ఆధ్వర్యాన శ్రీ పి. వి. కృష్ణమాచార్యులు ఆటలలో శిక్షణ ఇస్తున్నారు.

ఈ శిక్షణశిబిరాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ చామర్తి వెంకట పీతారామయ్య ప్రారంభించారు. ప్రస్తుతం 30 మంది బాలురు శిక్షణ పొందుతున్నారు.

ఋతుక్రమం ఆలస్యమైతే?
విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన "దేవిపిల్సు" వాడండి
"దేవి పిల్సు ముఖ్యంగా అలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధతోకూడిన, లేక ఆగిపోయినబహిష్టుకుదేవిపిల్సు బాగుగ గుణమిచ్చును

1. అన్ని సందర్భములలోను శీఘ్రముగాను, ఉపయోగము గాను పనిచేయును
2. ఏవిధమైనఅనారోగ్యమునుకలుగచేయదు
FULL COURSE 28 TABLETS Rs 11/- HALF COURSE 14 TABLETS Rs 6.50
ప్రతిహోటదారకును
M/s. SEENU & Co., MADRAS-81
పెద్ద కెమిస్టులు, డ్రగ్గిస్టులందరివద్దను లభించును.

శివాజి
నూతన పరిశోధన

పరు శెనగల్ని వొల్చే చేతి యంత్రం. ఈ యంత్రంపైన ఉక్కు-పూతవుంది బల మైన ఉక్కు చక్రం వుండుటవల్ల స్వేచ్ఛగా వాడినను, చెక్కు చెదరకుండ చాలా కాలము పని చేస్తుంది.
ప్రత్యేకత: ఈ యంత్రం వల్ల పేరు బడే గింజలకు అంకురోత్పత్తికి మూలమైన విలువైన భాగాలకు దెబ్బతగులకుండా కనీసం గింజపైపొట్టు కూడా విరిపోకుండా రోజుకు 20-25 బస్తాల పేరు శనగల్ని 3 లేక 5 శాతం కన్నా తాప్పే గాకుండా పేరు చేయ గలదు.
మూల్యము రూ.: 340/- ఎఫ్. ఒ. ఆర్., దెస్టినేషన్.
ఎ.డి.విల్సు రోవట్ (ఇండియా) ప్రైవేటు, లి. పోస్టు బాక్సు నెంబరు 375, బొంబాయి-1
టెలిఫోన్: 243286

శ్రీ వెంకటేశ్వర చిట్‌ఫండ్ కంపెని
రిజిష్టర్డు నం 601
హెచ్. ఒ మురమండ — బి ఒ మండపేట
పోస్ట్ నెం 26 — శ్రీ వెగుళ్ల వెంకన్నగారి మేడలో
1973 ఆంధ్రప్రదేశ్ చిట్‌ఫండ్ యాక్టు ప్రకారం మా వద్ద నడుపబడు చీటీలు.

గ్రూపుపేరు	చీటి మొత్తం	వాయిదాలు	రోజు 1కి	మొత్తం రోజులు
ఎపి	10,000	50	12.50	800
ఎఎన్	5,000	50	6.25	800
ఎఒ	2,400	50	3.00	800
ఎఎం	1,000	40	2.50	400
ఎజె	500	40	1.25	400

ది 10-6-73 తేదీన మా మండపేట బ్రాంచి ఆఫీసు ప్రథమ వార్షికోత్సవ సందర్భమున మా ఆహ్వానమును మన్నించి విచ్చేసినటువంటి పెద్దలు గౌరవనీయులు అయిన మండపేట మున్సిపల్ ఛైర్మన్ శ్రీ వెగుళ్ల వీర్రాజుగారు శ్రీ వల్లూరి రామకృష్ణచౌదరి (ఎం.ఎల్.ఎ) గారు శ్రీ వల్లూరి వెంకయ్య కోఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ గారు శ్రీ డా. కె.వి.ఆర్. చౌదరి గారు సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎంప్లాయీస్ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసు ఎంప్లాయీస్ వారు మా కంపెనీ ఎంప్లాయీస్ వారు మిత్రులు శ్రేయోభిలాషులు మెంబర్లు విచ్చేసి మా బ్రాంచి ఆఫీసు వార్షికోత్సవము జయప్రదముచేసినందులకు మా హృదయపూర్వక అభివందనములు.
గమనిక: మంచి కమీషను మీద డెవలప్‌మెంటు ఏజెంట్లు సూపర్‌వైజర్లు కలక్షను ఏజంట్లుగాను పనిచేయుటకు తగినవిద్యార్హతలు అనుభవజ్ఞులైన యువకులు 25స్లలు స్వంత చిరునామా గల కవరుతో దరఖాస్తు చేయవలెను.

వజీర్‌సుల్తాన్ టొబాకో కంపెనీ లిమిటెడ్
హైదరాబాదు.
తమ వివిధ బ్రాండ్ల సిగరెట్లను కాలువారికి వాటియొక్క సూచింప బడిన గరిష్టధరలను దిగువ ప్రకటించుచున్నారు.

బ్రాండు	గరిష్ట చిల్లర ధర
వజీర్ పిల్టర్సు 10 సిగరెట్లు	రు. 0-65
విజయ్ 10 సిగరెటు	రు. 0-50
చార్మినారు స్పెషల్ 10 సిగరెట్లు	రు. 0-45
షా-ఇ దక్కన్ 10 సిగరెట్లు	రు. 0-40

ధరలు స్థానిక పన్నులున్నచోట వాటికి లోబడియుండును.



గొడుగుల ఎన్నికా?
ఒక నాణ్యమైన గొడుగు బట్ట ఇవి కలిగియున్నది
* అతి శ్రేష్టమైన అల్లిక
* సొగసైన సిల్కు పవితనము
* ఎనిలిన్-బ్లాక్, వెలిసిపోని రంగు
* నీళ్ళు చొరని దని గ్యారంటీ
* ఎండకి మరియు వానకి సరైన రక్షణ నిస్తుంది

సెంచురీ
(గొడుగు గుడ్డ, మంచి గొడుగులను)
తయారు చేస్తుంది.

'ఉపాధ్యాయులు, విద్యార్థులు రాజకీయాలకు అతీతంగా ఉండాలి'

మద్రాసు సభలో రాష్ట్రపతి శ్రీ గిరి ఉద్బోధ

మద్రాసు, జూన్ 22 : ఉపాధ్యాయులు, విద్యార్థులు రాజకీయాలలో పాల్గొనరాదని విద్యాభ్యాసకాలంలో వారు రాజకీయాలపై మొగ్గు చూపినట్లయితే ఆ బాధ్యత ఉపాధ్యాయులదేనని, రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న హితవు చెప్పారు.

విశ్వవిద్యాలయాల తమిళ అధ్యాపకుల అఖిలభారత సంఘం అయిదవ మహాసభకు ఆయన ప్రారంభోత్సవం చేశారు.

ప్రాచీనకాలపు ఆచార్యులవలె ఉపాధ్యాయులు విద్యాబోధనతోపాటు విద్యార్థుల శీల సంపదను తీర్చిదిద్దాలని, జాతీయ సమైక్యతకు, సమగ్రతకు ఆఘాతం కలిగించే ధోరణులు వారిలో కలగకుండా అధ్యాపకులు తగు జాగరూకత కనపరచాలని, ఆయన ఉద్బోధించారు.

జాతీయ, అంతర్జాతీయ రంగాలలో వస్తున్న వివిధ పరిణామాలను విద్యార్థులు తెలుసుకోవడం వరకు మంచిదే — అని శ్రీ గిరి స్పష్టం చేశారు.

దేశ ఐక్యతను పరిపుష్టం చేయడానికి వివిధ భాషలను అభివృద్ధిపరచాలని, భాషల విషయమై అర్థరహితమైన భేదాభిప్రాయాలకు యొక తావుండబోదని, అందుచేత ప్రతి విద్యార్థి మాతృభాషతోపాటు, ఇతర భారతీయ భాషలను అభ్యసించాలని ఆయన సూచించారు.

ప్రాచీన సాహిత్య వరంపరను దృష్టిలో వుంచుకొని, నూతన సమాజం ఆవిష్కరణకు కొత్త పుంతలు తొక్కవలసినదని, ఆయన తమిళ రచయితలకు ఉద్బోధించారు.

విద్యా విషయంలో పొరుగు రాష్ట్రం కన్నా ఉన్నత ప్రమాణాలు నెలకొల్పిన తమిళనాడు అధ్యాపకులను, విద్యార్థులను ఆయన అభినందించారు.

తమిళనాడు గవర్నరు శ్రీ కె. కె. షా యీ మహాసభకు అధ్యక్షత వహించారు.

ఆయన ప్రసంగిస్తూ సంస్కృత తమిళ భాషల సంతులనాత్మక అధ్యయనం యింకా ముమ్మరంగా సాగాలి అన్నారు.

మధురై విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ ఎం వరదరాజన్, తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ జి. రంగస్వామి ప్రసంగించారు.

గుజరాత్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం హెచ్చింపు

గాంధీనగర్, జూన్ 21. గుజరాత్ ప్రభుత్వం రు. 575ల వరకు వేతనం వచ్చే రాష్ట్ర ప్రభుత్వోద్యోగులందరికి కరువు భత్యాన్ని రు 7నుండి 10 వరకు హెచ్చించింది.

ముఖ్యమంత్రి శ్రీ ఘనశ్యామ్ ఓజా నిన్న విషయం ప్రకటిస్తూ ప్రభుత్వ ప్రైమరీ స్కూళ్ల టీచర్లు, పంచాయతీల ఉద్యోగులతో సహా మొత్తం రెండున్నరలక్షల మందికి లాభం చేకూరే ఈ హెచ్చింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి అదనంగా రు. 2.6 కోట్లు వ్యయం అవుతుందని తెలిపారు.

లారీ ప్రమాదంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ తల్లి మృతి

హైదరాబాద్, జూన్ 21: ట్రాఫిక్ కానిస్టేబుల్ శ్రీ కృష్ణయ్య తల్లి శ్రీమతి వాలచంద్రమ్మ మొన్నమధ్యాహ్నం ఒక లారీ ప్రమాదంలో మరణించింది. ఇక్కడి జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఒకలారీ ఆమెను ఢీకొనగా ఆమెను ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో చేర్పించారు. ఆమె మరణించినట్లు డ్యూటీలోవున్న డాక్టరు తెలియజేశారు.

ట్రాఫిక్ ఇన్‌స్పెక్టరు శ్రీ పి.వి.కృష్ణంరాజు ఈ కేసుపై దర్యాప్తు జరుపుతున్నారు. లారీ డ్రైవరు పారిపోయాడు.

అధిక ధరలకు నిరసనగా జూన్ 24న మార్క్సిస్టుల ప్రదర్శనలు

విజయవాడ, జూన్ 21: ఆహార సమస్య అధిక ధరలు, అదనపు పన్నులు, నిరుద్యోగ సమస్యలకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు (మార్క్సిస్టు) కమిటీపిలుపు ననుసరించి విజయవాడ పట్టణ కమ్యూనిస్టు కమిటీ (మార్క్సిస్టు) ఆధ్వర్యాన, పట్టణములోని వివిధ ట్రేడ్ యూనియన్లు, ప్రజాసంఘాలు జూన్ 24వ తేదీన గొప్ప ప్రదర్శన, బహిరంగ సభ జరుపుతున్నాయి. ఈ సభలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ మాకినేని బసవపున్నయ్య ప్రసంగిస్తారు.

తమిళనాడులో మద్యనిషేధం అమలుకు శ్రీ సి. వి. చారి హర్షం

హైదరాబాద్, జూన్ 22 : తమిళనాడులో మద్యనిషేధాన్ని తిరిగి అమలు పరచాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి రాష్ట్ర సర్వోదయ మండలి కార్యదర్శి శ్రీ సి. వి. చారి ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. కరుణానిధిని అభినందించారు. ఇతరరాష్ట్రాల ముఖ్యమంత్రులుకూడా తమ రాష్ట్రాలలో మద్యనిషేధాన్ని అమలుపరచడానికి తమిళనాడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీసుకోగలరన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు.

అధికార భాషా చట్టం అమలు పరుస్తున్న తీరుపై అసంతృప్తి

హైదరాబాద్, జూన్ 21: ఆంధ్రప్రదేశ్ అధికారం భాషా చట్టం (1966) అమలు గాని, రాష్ట్ర ప్రభుత్వ కార్యకలాపాలలో అధికార భాషగా తెలుగును ఉపయోగించడానికి ప్రభుత్వం జారీచేసిన ద్వేరు ఉత్తర్వులు గాని అసంతృప్తికరంగా వున్నవని రాజ్యభాషా ప్రచార సమితి రాష్ట్ర కన్వీనర్ శ్రీ వి.పి.రాఘవాచారి ఎం.ఎల్.సి. అన్నారు.

పైన పేర్కొన్న చట్టం క్రింద అవసరమైన అధికారం భాషపై ఒక కమిషన్‌ను వెంటనే నియమించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఆదివారంనాడు యిక్కడ రాజ్యభాషా ప్రచార సమితి సమావేశంలో శ్రీ రాఘవాచారి ప్రసంగించారు. సాధారణ పరిపాలన, విద్యారంగం న్యాయస్థానాలు శాసనసభలలో తెలుగు ఇతర భాషలు ఉపయోగిస్తున్న తీరుపై ఆయన ప్రసంగించారు. అధికార ప్రయోజనాలకు తెలుగు భాష వాడడంపై ఎంతవరకు ప్రగతిని సాధించినదీ పరిశీలించవలసిన బాధ్యత కమిషన్‌ది అని ఆయన పేర్కొన్నారు.

ఈ సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ టి. హయగ్రీవాచారి ఎం.ఎల్.ఏ అధ్యక్షత వహించారు.

మైసూరు ప్రతిపక్ష శాసన సభ్యుల దీక్ష విరమణ

బెంగుళూరు, జూన్ 21 : ప్రభుత్వ రంగ సంస్థలపైన, వ్యవసాయ శాఖమంత్రి శ్రీ కె. హెచ్. పాటిల్‌పైన కెబినెట్ సబ్‌కమిటీ చేసిన ఆరోపణలను చర్చించడానికి అసెంబ్లీని త్వరలో సమావేశపరచాలని కోరుతూ గత రెండు రోజులుగా ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ నివాసంవద్ద నిరాహారదీక్ష చేస్తున్నమైసూర్ అసెంబ్లీ ప్రతిపక్ష శాసనసభ్యులు నిన్న తమ దీక్ష విరమించారు.

సాధ్యమైనంత త్వరలో అసెంబ్లీని పునః సమావేశపరచగలనని శ్రీ అర్స్ హామీ ఇవ్వడంతో వీరి దీక్ష విరమించారు.

విత్తనాల గిడ్డంగి లూటీకి ప్రయత్నం

బీదర్ జిల్లాలో ముగ్గురు కాంగ్రెసు నాయకుల అరెస్టు

బెంగుళూరు, జూన్ 20 : భాల్కి తాలూకా వ్యవసాయ సహకార మార్కెటింగ్ సొసైటీకి చెందిన ఒక విత్తనాల గిడ్డంగిని దోచుకోవడానికి ప్రయత్నించిన సందర్భంలో పార్లమెంట్ సభ్యుడు శ్రీ శంకర్ దేవ్‌తోపాటు బీదర్ జిల్లాకు చెందిన ముగ్గురు ప్రముఖ కాంగ్రెస్ నాయకులను ఇటీవల అరెస్టు చేశారు.

శ్రీ శంకర్ దేవ్ నాయకత్వాన సుమారు 1,000 మంది గత శనివారంనాడు తాసీల్దారు కార్యాలయానికి వెళ్ళి తాసీల్దారు దగ్గరనుండి విత్తనాల గిడ్డంగి తాళం చెవులను బలవంతంగా తీసుకొని లూటీ చేయడానికి ప్రయత్నించారు.

పోలీసులు జనసమూహాన్ని చెదరగొట్టడానికి లాఠీచార్జి చేశారు. పరిస్థితి అదుపులోకి రానందున బాష్పవాయువును ప్రయోగించారు.

ఈసందర్భంలో శ్రీ శంకర్ దేవ్‌ని, బీదర్ జిల్లా కాంగ్రెసు కమిటీ కోశాధికారిని, ఒక శాసనసమండలి సభ్యుని మరో 26 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

శ్రీ వి. నాగేశ్వరరావు చర్యపై శ్రీ ఇంద్రసేన రెడ్డి సవాలు

హైదరాబాద్, జూన్ 21: తనను కార్యదర్శి పదవి నుంచి తొలగిస్తూ రాష్ట్ర యువజన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వి. నాగేశ్వరరావు చేసిన ప్రకటనను యువజన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ యన్. ఇంద్రసేనరెడ్డి సవాలు చేశారు.

శ్రీ ఇంద్రసేనరెడ్డి 20న ఒక ప్రకటన చేస్తూ, నియమావళి ప్రకారం ఏ కార్యవర్గ సభ్యుని తొలగించే అధికారం అధ్యక్షుడుగా శ్రీ నాగేశ్వరరావుకు లేదని అన్నారు. ఒకవేళ ఒక కార్యవర్గ సభ్యుని తొలగించవలసి వస్తే అతనికి ఒక నెల నోటీసు యివ్వాలని, ఈ విషయమై భారత యువజన కాంగ్రెస్ జాతీయ సమితి అనుమతిని ముందుగా పొందాలని స్పష్టం చేస్తూ శ్రీ ఇంద్రసేనరెడ్డి నియమావళిలో యిందుకు సంబంధించిన క్లాజులను పేర్కొన్నారు.

అఖిలభారత యువజన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ప్రియరంజన్‌దాస్‌మున్షీ ఎం.పి.తో తాను ఫోనులో మాట్లాడానని, ఈ చర్య నియమావళికి విరుద్ధమన్న తన వాదనతో ఆయన పూర్తిగా అంగీకరించారని ప్రస్తుత యువజన ఉత్సాహ కార్యక్రమాన్ని కొనసాగించవలసిందిగా తనకు సలహా యిచ్చారని శ్రీ ఇంద్రసేనరెడ్డి తెలియజేశారు.

ప్రధాన మంత్రిని, రాష్ట్రంలో సమైక్యవాదులైన నాయకులను పూర్తిగా బలపరచవలసినదిగా ఆయన రాష్ట్రంలో యువకులకు విజ్ఞప్తి చేశారు.

హెచ్చు కరువుభత్యం ప్రతిపాదలనకు ఉద్యోగుల తిరస్కృతి

న్యూఢిల్లీ, జూన్ 21: ప్రభుత్వం ప్రకటించిన కరువుభత్యం హెచ్చింపు చాలా అసంతృప్తికరంగా వున్నదని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వోద్యోగుల, పనివారల సమాఖ్య, ఈ ప్రతిపాదనలను నిరాకరించింది.

సమాఖ్య కార్యదర్శి శ్రీ కె.ఎన్. నాయగం ఒక ప్రకటన చేస్తూ, కరువుభత్యం స్వల్పంగా హెచ్చించినంత మాత్రాన కేంద్ర ఉద్యోగులు వాస్తవంగా అనుభవిస్తున్న కష్టాలు, బాధలు తీరవని అన్నారు.

జీవనవ్యయ సూచిక ఆధారంగా కరువు భత్యాన్ని సర్దుబాటు చేసే ప్రయత్నం అవాస్తవికమైనదని, పాయింట్లు 216కు దాటగా 208 పాయింట్లకు లెక్కకట్టడం శోచనీయమని ఆయన అన్నారు.

తమిళనాడు విద్యుచ్ఛక్తి సర్వీసులలో సమ్మెలపై ప్రభుత్వ నిషేధం

మద్రాసు, జూన్ 21: తమిళనాడులో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, సరఫరాలకు సంబంధించిన ఎట్టి సర్వీసులలోనైనా సమ్మెలనుభారత ప్రభుత్వం నిషేధించింది.

దేశ రక్షణ నిబంధనలలో 118వ నిబంధన క్రింద ఆరునెలలపాటు ఈ నిషేధాన్ని విధించినట్లు రాష్ట్ర గెజిట్‌లో ప్రకటించారు.

తిరుచిలోగల సౌత్ మద్రాస్ ఎలక్ట్రిక్ సప్లై కార్పోరేషన్‌కు చెందిన 800 మంది కార్మికులలో అధికసంఖ్యాకులు మొన్నటినుంచి సమ్మెచేస్తున్నారు. మధ్యవర్తి పరిష్కారం అమలులో జాప్యానికి, మేనేజిమెంట్ అనుసరిస్తున్న కార్మికవ్యతిరేక విధానాలకు నిరసనగా వారు సమ్మెచేస్తున్నట్లు తిరుచ్చినుంచిఅందిన వార్తలు తెలుపుతున్నవి.

ఇండియా, పాకిస్తాన్‌లు కోరితేనే యుద్ధఖైదీల విషయంలో జోక్యం

కెనడా వైఖరిపై విదేశాంగమంత్రి షార్ప్ సూచన

అట్టావా, జూన్ 21: ఇండియా, పాకిస్తాన్‌లు రెండూ స్పష్టంగా కోరితే తప్ప యుద్ధ ఖైదీల సమస్యలో కెనడా జోక్యం కలిగించుకొనబోదని కెనడా విదేశాంగమంత్రి మిచెల్‌షార్ప్ మొన్న స్పష్టం చేశారు.

ఇప్పటివరకు కెనడాకు ఈ విషయంలో ఎట్టి అభ్యర్థన అందలేదని కూడా ఆయన తెలియజేశారు.

ఇండియా, కెనడాలు పరస్పరం వాణిజ్యం అభివృద్ధి చేసుకోవాలని కోరుతున్నప్పటికీ శాశ్వత ప్రాతిపదికపై వాణిజ్యమండలిని నెలకొల్పటానికి కెనడా సుముఖం గాలేదని శ్రీ షార్ప్ నిన్న శ్రీమతి ఇందిరాగాంధి వెంట కెనడాలో పర్యటిస్తున్న భారతీయ పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ తెలియజేశారు.

ఉభయ దేశాల మధ్య వాణిజ్యాభివృద్ధిపై వచ్చే నవంబరులో న్యూఢిల్లీలో ఉన్నత స్థాయి చర్చలు జరుగుతాయని షార్ప్ వెల్లడించారు.

ప్రస్తుతం ప్రపంచం అంతటా ఆహార ధాన్యాల కొరత ఏర్పడిన దృష్ట్యా, కెనడా ఈ సంవత్సరంలో ఇండియా కోరిన మేరకు గోధుమలను సరఫరా చేయజాలక పోవచ్చునని ఆయన సూచించారు.

ప్రపంచ వ్యవహారాలలో అగ్రరాజ్యాలన్నీ ఏకమై, చిన్నరాజ్యాల ప్రయోజనాలకు భంగకరమైన విధానాలను అవలంబించగూడదని ఇటీవల భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి వెల్లడించిన ఆందోళనతో షార్ప్ ఏకీభవించలేదు.

మాస్కో, జూన్ 21 సోవియట్ యూనియన్ నిన్న కాస్మోస్-574 ఉపగ్రహాన్ని జయప్రదంగా ప్రయోగించింది. ఉపగ్రహంలోని శాస్త్రపరికరాలు సక్రమంగా పనిచేస్తున్నవి.

'కాంగ్రెస్, అన్నా డి. ఎం. కె. మధ్య ఒప్పందాలు లేవు'

ఆరోపణలకు ఎం. జి. ఆర్. ఖండన

మద్రాసు, జూన్ 21: తన పార్టీకి, కాంగ్రెస్‌కు మధ్య ఎలాంటి రహస్య ఒడంబడికలు లేవని అన్నా డి. ఎం. కె. నాయకుడు శ్రీ ఎం. జి. రామచంద్రన్ నేడు స్పష్టం చేశారు.

ఈ విషయమై ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి, రాష్ట్ర పాతకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. రామచంద్రన్ చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు.

విలేఖరుల గోష్ఠిలో ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీరామచంద్రన్, విచారణ సంఘాన్ని నియమించడంలో ఆలస్యం జరగడం, ఈవిషయంపై ప్రజలలో అసంతృప్తి ప్రబలడం— వీటి మూలంగానే దిండిగల్ ఎన్నికలో కాంగ్రెస్ ఓటమికి కారణాలని తాను ఇదివరకే చెప్పినట్లు స్పష్టీకరించారు.

రానున్న అసెంబ్లీ సమావేశంలో డి.ఎం.కె. ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టదలచారా అని ప్రశ్నించగా అందుకు ఎం.జి.ఆర్. శ్రీ కరుణానిధి మంత్రివర్గంపై విశ్వాసం లేదని దిండిగల్ వోటర్లు ఇప్పటికే తీర్పు ఇచ్చారని అన్నారు. ఈ ఎన్నిక తరవాత డి. ఎం. కె. పూర్తిగా బలహీనమైనదని, ఇటీవల జరిగిన డి.ఎం.కె. సాధారణ కౌన్సిల్‌లో శ్రీ కరుణానిధి ప్రసంగం, కౌన్సిల్ తీర్మానాలు ఈవిషయాన్ని సూచిస్తున్నవని ఆయన తెలియజేశారు.

25% ప్రత్యేక స్టోరేజ్ కెపాసిటి

olympic

ఒలింపిక్

ఒలింపిక్ ఆల్‌సెక్యూర్ స్టీల్ బీరువా సైజు: ఎత్తు: 1981 మి.మీ వెడల్పు: 914 మి.మీ లోతు: 560 మి.మీ కోటులు, పొడవాటి దుస్తులు మడతలు పడకుండ బట్టలు హేంగర్స్‌కు తగిలించి, వేలాడదీయుటకు సాధ్యమగును.

ఆల్‌సెక్యూర్

ప్రత్యేక సదుపాయము: 1,30 450, ఘ. సెం. మీ అధిక స్థలము:

సిబిటి 1078 ఇ.


సిబిటి 1078 జి


సిబిటి 1078 యఫ్




సిబిటి 1078 హెచ్

షెల్ఫ్ కూడా మిగత స్టాండర్డ్ స్టీల్ బీరువాల కన్నా విశాలంగా వుంటాయి. ఆరు వేర్వేరు తారములుగలిగి, నాలుగు ఆకర్షణీయమైన ఓవన్-డ్రైడ్ రంగులలో లభిస్తాయి—నగల లాకర్/డ్రాయర్లు/అద్దం అక్కరలేని పెర్ఫ్యూ/వస్త్రములు వేలాడదీయు కడ్డీలు మొదలగునవి.

తయారుచేయు వారు: ఆల్‌స్టీల్

షోరూమ్: 'గీత రామాబాయ్ రోడ్, గామ్‌దేవి బొంబాయి—7

టెలి: 381237/357098



అధికారం పొందిన డీలర్లు:

తమిళనాడు: మద్రాసు — ఆషా ఎంటర్‌ప్రైజెస్, ఎగ్మూర్. టెలిఫోన్: 22000, ఇండియా రేడియో హౌస్, [illegible] రోడ్, టెలిఫోన్: 24929. మధురై జి. ఎస్. చక్రపాణిచెట్టి కో, టెలిఫోన్: 22329. తిరుచిరాపల్లి: [illegible] ధన్వారు., పాండిచేరి: వెంకటేశ్వర ఏజన్సీస్. మైసూర్ — బెంగుళూర్: యు.ఆర్. రాజాచార్ అండ్ కో, గాంధీనగర్, టెలిఫోన్: 29063. బెల్గాం ఫారమ్ ఒ రోడ కార్పొరేషన్, దావణగెరి: ఎస్కో ఇండస్ట్రీస్, టెలిఫోన్: 243. [illegible] ప్రైజెస్, మైసూర్: బద్రీ అండ కో, టెలిఫోన్: 23991.

ప్రాతినిధ్యం లేని ప్రాంతాల నుంచి డీలర్‌షిప్ దరఖాస్తులు కోరబడుతున్నవి.



మేలుకోండి!

అవును! మేలుకొని నలుదిక్కులా చూడండి. మీ స్నేహితులను ఇరుగు పొరుగు వారిని కనుక్కోండి. మీ వీధిలోనూ, మీరు పనిచేసే చోటకూడా కనుక్కోండి. మీరెక్కడ చూసినా సరే లాటరీలో బహుమతిని గెల్చినవారు ఒక్కరూ కనిపించక పోవచ్చు. అందుకు కారణం కోట్లకొలదీ ప్రజలు లాటరీ టిక్కట్లు కొనడం. గెల్చుకొనే బహుమతులు మాత్రం అతి తక్కువగా ఉండడమే.

మేలుకోండి!

తమాషాగా లేదూ! లాటరీ టికెట్లపై ఎంతో డబ్బు ఖర్చు పెడుతున్నా ఒక్క బహుమతి మీకు రాకపోవడం. పైగా మీకు బహుమతి రాకపోతే, మీడబ్బు పూర్తిగా పోయినట్లే మరి! గుజరాత్ సేవింగ్ సర్టిఫికెట్ లాటరీ కాదు. ఎందువలన? మీకు బహుమతి లభించకపోతే, స్కీమ్ గడువు పూర్తి కాగానే మీరు పొదుపు చేసుకొన్న సొమ్ము మీకు పూర్తిగా లభిస్తుంది గనుక!

పొదుపుచేస్తూ, బహుమతిని పొందడం ఎలా?

చాలా సులభం! మీరు చేయవలసినదల్లా ఒక గుజరాత్ సేవింగ్ సర్టిఫికెట్ (ఖరీదు రూ. 10/-) లేక ఒకేసారి 20 సర్టిఫికెట్లు (మొత్తం 20 నెలలకూ ఒకేసారి: ఖరీదు రూ. 143/- మాత్రమే) కొనడమే.

వెంటనే రూ. 143/- పంపించండి! ఒకేసారి రూ. 143/- మా ఆఫీసుకు పంపినచో మీకు కలిగే లాభాలు:

1. మీకు రూ. 10/- విలువచేసే మరో సర్టిఫికెట్ ఉచితంగా ఇస్తాము. దీనివలన బహుమతిని గెలుపొందేందుకు 252 సదవకాశాలు అంటే అదనంగా 12 ఉచిత అవకాశాలు (ఒక్కొక్క సర్టిఫికెట్‌కూ 12 అవకాశాలు చొప్పున 20 సర్టిఫికెట్లకూ 240 అవకాశాలు + ఉచితంగా లభించే అదనపు సర్టిఫికెట్‌కు 12 అవకాశాలు మొత్తం 252 బహుమతి గెల్చే అవకాశాలు)
2. ప్రతి నెలకు ఒక సర్టిఫికెట్ కొనవలసిన ప్రతినెలా కొనే పనుండదు. మొత్తం స్కీమ్ అంతటికీ పూర్తి మొందుగా మీరు చేర్చబడతారు.
3. మీరు పెట్టుబడి పెట్టిన డబ్బు రూ. 10 కావచ్చు లేక రూ. 10,000కావచ్చు —మీరు పొదుపు చేస్తున్నదన్న మాట! అది డబ్బు తిరిగి లభించే స్కీమ్ గనుక మీకు బహుమతి లభించకపోయినా మీడబ్బు మీకు తిరిగి లభిస్తుంది. ఉదాహరణకి మీరు రూ. 148 పెట్టుబడి పెట్టారనుకుందాం. స్కీము గడువు పూర్తి కాగానే మీకు బహుమతి లభించకపోతే రూ. 126/- మీకు తిరిగి లభిస్తుంది!

గుర్తుంచుకోండి: మీ ఇష్టం వచ్చినన్ని సర్టిఫికెట్లను మీరు కొనుక్కోవచ్చును. రూ. 10/-కు పైగా పెట్టుబడి పెట్టిన వారికి, కావాలంటే ఒక జాతీయ బ్యాంకునుండి తిరిగి లభించే తమ డబ్బుకు ఆఫీషియల్ గ్యారంటీ కూడా ఇవ్వబడుతుంది.

స్కీమ్ యొక్క వివరాలు:

15వ తేదీ ... గ్రూప్ 31వ డ్రాలో 78 నెలల గడువు గలది. (నెలకు ఒక డ్రా చొప్పున 20 నెలలు, ఆపైన 25 నుండి 75 నెలల మధ్య 11 డ్రాలు)

మీరు కొన్న సర్టిఫికెట్లు మీరు కొన్న నెలాఖరున జరిగే డ్రాలోనూ, 25 నుండి 75 నెలల మధ్య ప్రతి 5 నెలలకూ జరిగే మరో 11 డ్రాలలోనూ చేర్చబడతాయి. ఈ కారణంగా మీరు కొన్న ప్రతి సర్టిఫికెట్‌కూ బహుమతిని గెలుపొందేందుకు 12 సదవకాశాలుంటాయి.

ఖరీదు:

మొదటి నెల సర్టిఫికెట్ ఖరీదు రూ. 10/- దీనిలో రూ. 3/- అడ్మిషన్ రుసుము మరియు రూ. 1/- సర్వీస్ ఛార్జీ కూడా కలిసివుంటుంది. స్కీమ్ పూర్తి కాగానే మిగిలిన రూ. 6 మీకు తిరిగి ఇవ్వబడుతుంది. తరవాత నెలల సర్టిఫికెట్లు (మీరు కొనాలనుకుంటే) ఒక్కొక్కటీ రూ. 7/- (రూ. 1/- సర్వీస్ ఛార్జీతో కలిపి) ఖరీదు. దీనిలో రూ. 6/- స్కీమ్ గడువు పూర్తి కాగానే మీకు తిరిగి ఇవ్వబడుతుంది.

మొదటి 20 నెలలలో మీకెప్పుడు కావాలన్నా సర్టిఫికెట్లను కొనవచ్చు మరియు 12 డ్రాలలోనూ పాల్గొనవచ్చును.

మీ బహుమతులు! (టూకీగా):

నెలసరి డ్రాలు (మొదటి 20 నెలలలో ఆ నెలలో కొన్న సర్టిఫికెట్లకే పాల్గొనే అర్హత)	తరవాత 11 డ్రాలు (25 నుండి 75 నెలల వరకు మొత్తం 20 నెలలలో కొన్న అన్ని సర్టిఫికెట్లకూ పాల్గొనేందుకు అర్హత)
మొదటి బహుమతి రు. 2,50,000	మొదటి బహుమతి రు. 1,00,000
2వ బహుమతి రు. 1,00,000	2వ బహుమతి రు. 50,000
3వ బహుమతి రు. 20,000	3వ బహుమతి రు. 25,000
4వ బహుమతి రు. 10,000	4 నుండి 14వ బహుమతి వరకు
5వ బహుమతి రు. 10,000	రు. 5,000 ఒక్కొక్కటి
6వ బహుమతి రు. 5,000	15 నుండి 34వ బహుమతి వరకు
7వ బహుమతి రు. 5,000	రు. 1,000 ఒక్కొక్కటి
100 బహుమతులు ఒక్కొక్క దాని విలువ రు. 1,000	35 నుండి 94వ బహుమతి వరకు రు. 500 ఒక్కొక్కటి
మరియు రు. 500 విలువ గల 500 బహుమతులు	ప్రతి 5 నెలలకూ 11,000 ఇతర బహుమతులు

ప్రతి నెలా 14,000 ఇతర బహుమతులు

గుర్తుంచుకోండి: 25 నుండి 75వ నెల వరకూ జరిగే 11 డ్రాలలో ప్రతి డ్రాలోనూ పాల్గొనేందుకు సర్టిఫికెట్ కొన్న ప్రతివారూ, అదనపు ఖర్చేమీ లేకుండా, అర్హులవుతారు.

ప్రతి సర్టిఫికెట్‌కూ గెలుపొందే అవకాశాలు 12.

పెట్టుబడి పెట్టడం ఎలా?

భారతదేశమంతటా విస్తరించిన మా ఏజెంట్లను లేక బ్రాంచీలను సంప్రదించండి లేకపోతే మనీ ఆర్డర్‌గానీ, బ్యాంక్ డ్రాఫ్ట్‌గానీ, పోస్టల్ ఆర్డర్‌గానీ, చెక్కుగానీ, మా హెడ్ ఆఫీసు (98, ప్రిన్సెస్ స్ట్రీట్, బొంబాయి 400 002)కు పంపండి. అంతేకాదు, వీటిని మీ నగరంలో వున్న పెద్ద డిపార్ట్‌మెంటల్ స్టోర్లలోనూ, లాటరీ దుకాణంలోనూ కూడా కొనుక్కోవచ్చును బ్యాంక్ ఆఫ్ బరోడా మరియు ఇండియన్ బ్యాంక్ వారి ద్వారా మాకు మెయిల్ ట్రాన్స్‌ఫర్ చేసేందుకు సౌకర్యాలు కూడా కలవు. మీరు చేయవలసిందల్లా "గుజరాత్ సేవింగ్ యూనిట్ ప్రైవేట్ లిమిటెడ్ వారి పేర మెయిల్ ట్రాన్స్‌ఫర్" అని వ్రాసి మీ డబ్బును బ్యాంక్ యొక్క బొంబాయి మెయిన్ ఆఫీసుకు పంపమని బ్యాంక్ వారిని ఆదేశించడమే. మీరు మేము సర్టిఫికెట్లను పంపించేందుకు వీలుగా మీయొక్క పేరు, పూర్తి చిరునామా వ్రాయడం మాత్రం గుర్తుంచుకోండి.

మా గురించి వివరాలు

- గుజరాత్ సేవింగ్ యూనిట్ ప్రైవేట్ లిమిటెడ్ గత కొద్ది సంవత్సరాలలో 14 గ్రూప్‌లను విజయవంతంగా నిర్వహించింది.
- ప్రతినెలా డ్రాలు నిర్వహింపబడ్డాయి మరియు లక్షల రూపాయల విలువగల బహుమతులు వెంటనే అందించబడ్డాయి.
- పూర్వపు గ్రూప్‌ల యొక్క పొదుపు మొత్తములను క్రమం తప్పకుండా గడువు తేదీనాడు కంపెనీ తిరిగి ఇచ్చివేసింది.
- ఈ కంపెనీ అనేక పరిశ్రమలలో కోట్లకొలదీ రూపాయలను పెట్టుబడి పెట్టింది.
- అహమ్మదాబాద్ రిజిస్టర్డ్ ఆఫీసుగా గల ఈ కంపెనీ, కంపెనీల ఆక్ట్ క్రింద రిజిస్టర్ చేయబడినది. బొంబాయిలో హెడ్ ఆఫీసు మరియు బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు, హైదరాబాద్, పూనా, ఇండోర్, భోపాల్, నాగపూర్, ఔరంగాబాద్, ఉజ్జయిన్ నగరాలలో బ్రాంచీలే గాక భారత దేశమంతటా బ్రాంచీలు, ఏజెంట్లు గలది కంపెనీ.
- ఈ కంపెనీ వారి బ్యాంకర్లు: బ్యాంక్ ఆఫ్ బరోడా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, దేనా బ్యాంక్, అలహాబాద్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

గుజరాత్ సేవింగ్ యూనిట్ ప్రైవేట్ లిమిటెడ్
98, ప్రిన్సెస్ స్ట్రీట్. బొంబాయి 400 002
టెలిఫోన్: 252513, 311878
గ్రామ్స్: GUJRATUNIT బొంబాయి 400 002

ఇతర వివరములకు ఈదిగువ చోట్ల సంప్రదించండి:
రిజిస్టర్డ్ ఆఫీస్: అహ్మదాబాద్, టెలిఫోన్: 52306
హెడ్ ఆఫీస్: బొంబాయి, టెలిఫోన్: 252513 లేక 311878
సెంట్రల్ బ్రాంచి: బొంబాయి, టెలిఫోన్: 384831
బ్రాంచీలు: బొంబాయి, టెలిఫోన్: 315566 లేక 350006
ఢిల్లీ: టెలిఫోన్: 44505, 40389, కలకత్తా, టెలిఫోన్: 344008
మద్రాసు, టెలిఫోన్: 21650, 87218 హైదరాబాద్, టెలిఫోన్: 53471
61992 పూనా, టెలిఫోన్: 56281 ఇండోర్, టెలిఫోన్: 56111
నాగపూర్, టెలిఫోన్: 41581 భోపాల్, టెలిఫోన్: 4431
బెంగుళూరు, టెలిఫోన్: 27422.

అద్భుతమైన ఈ సదవకాశాన్ని జారవిడువకండి!
నేడే మీ సర్టిఫికెట్లను కొనండి!

2వ డ్రా ఆగస్టులో
3వ డ్రా సెప్టెంబరులో
మరియు ఆపైన మిగిలిన డ్రాలు నెలనెలా



ఈ కూపనును కత్తిరించి పంపండి

ఏమాత్రం నష్టంలేకుండా ధనవంతులవండి

నేను మీకు రు. 10/- (లేక రు. 143/- 20 నెలల పూర్తి) మని ఆర్డర్/మెయిల్ ట్రాన్స్‌ఫర్/పోస్టల్ ఆర్డర్/చెక్కు/బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా పంపిస్తున్నాను. నన్ను మెంబరుగా చేర్చుకొని ... లభించే ఉచిత సర్టిఫికెట్ కూడా పంపండి. నాకు మీయొక్క ఉచిత వివరణాత్మక పుస్తకాన్ని పంపండి.

పేరు ....

చిరునామా ....

గుజరాత్ సేవింగ్ యూనిట్ ప్రైవేట్ లిమిటెడ్ 98, ప్రిన్సెస్ స్ట్రీట్, బొంబాయి 400 002

గుజరాత్ సేవింగ్ సర్టిఫికెట్‌ను కొనండి.

భారీ బహుమతులను గెలుపొందండి మరియు మీ డబ్బును మీరు తిరిగి పొందండి!

ఉభయ ప్రభుత్వములతో అభివృద్ధిగాంచిన పేపుల్సుషూకంపెనీ మాములకు దయచేయండి

నేడే చూడండి!
మల్లమ్మకథ
లక్ష్మీ ఫిలింస్

నేడే మ్యాట్నీతో ప్రారంభం!
కాకినాడ - క్రౌన్‌లో
విజయవాడలో 13 రోజులకే 27 వేల రూపాయలు వసూలుచేసి క్రొత్త రికార్డును సృష్టించిన సెక్సు చిత్రం
కిస్! కిస్! A
(సినిమా స్కోప్ కలర్)
పెద్దలకు మాత్రమే!
మూర్తి పిక్చర్స్ రిలీజ్.







నేటినుండి : తెనాలి - వీనస్ పిక్చర్‌ప్యాలెస్‌లో

రేడియో

ఆదివారం జూన్ 24
శక 1895 ఆషాఢ 3

హైదరాబాద్ ఎ. 405.4 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, 6—04 మంగళ ధ్వని, కార్యక్రమ వివరణ, 6—10 భక్తిరంజని, 6—45 వాద్యగోష్ఠి, 7—04 కార్యక్రమ వివరణ, 7—15 ఆకాశవాణి, 7—30 లలిత సంగీతం, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 చిత్రసీమ, 8—20 స్మృతిగానాల, 8—30 ఏప్పు సోమేశ్వరరావు: వీణ, 9—50 లలిత సంగీతం. మధ్యాహ్నం: 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 చిత్రసీమ, 1—30 రంగవల్లి, 2—10 బాలవినోదం, 3—05 నాటిక. సాయంత్రం: 5—30 బి. ప్రమీల, 5—55 సుఖసంసారం. 6—05 ప్రాంతీయ వార్తలు, 6—25 ప్రసార విశేషాలు, 6—30 గ్రామసీమలు, 6—55 సేద్య సమాచారం, 7—00 అనగ అనగ కథానిక, 7—15 ఇల్లా వాకిలి, 7—45 చిత్రసీమ, 8—00 నాటకం నాటక — సాంఘిక రంగంలో ప్రసంగం, 8—15 చిత్రసీమ, 8—30 సమస్యాపూరణం, 8—45 లలిత సంగీతం, 9—15 సంగీత సాహిత్య సౌరభం, 9—30 జానపద గేయాలు, 9—45 రాగం, తానం, పల్లవి, 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ 157.1 మీ

ఉదయం: 5—5 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, 6—04 భక్తిరంజని, 6—55 ప్రబోధం, 7—04 ప్రసార విశేషాలు, 7—15 అమరవాణి, 7—30 సుబద్ధ సంగీతం, 7—35 చెణుకులు రేడియో కార్టూన్, 7—40 ప్రాంతీయ వార్తలు, 8—20 బొమ్మరిల్లు. మధ్యాహ్నం: 11—45 కల్పలత, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 పసిడిపంటలు, 1—20 చిత్రతరంగిణి, 1—30 రంగవల్లి, 2—10 గోవాడ వెంకట సుబ్బారావు: క్లారినెట్, 3—05 సులోచన నాటిక. సాయంత్రం 5—30 హైదరాబాద్ వలె, 5—55 సుఖసంసారం, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 స్థానిక ప్రకటనలు, 6—20 ఛత్రపతి శివాజీ బుర్రకథ, 6—50 కబుర్లు, 6—55 సేద్య సమాచారం, 7—00 రసధుని, 7—15 పంటసీమలు, 7—45 యువభారతి, 8—30 సరసవినోదిని — సమస్యాపూరణం, 9—30 జానపద గేయాలు, 9—45 రాగం, తానం, పల్లవి, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ.

ఉదయం: — వందేమాతరం, మంగళధ్వని, 6—10 తుదిప్పాడల్‌గళ్, 6—35 సంగీతామృతం: మదురై ఎస్. సోమసుందరం, 7—00 తమిళ మనం: ఇసై పాడల్‌గళ్, 7—25 నాదస్వరం, 7—45 శీర్కాళి గోవిందరాజన్, 9—30 కె. హరిహర అయ్యర్: వీణ, 10—04 కె. లక్ష్మణన్. మధ్యాహ్నం: 12—10 మెల్లిసై, 5—04 ఎస్సపాదం వి. రామచంద్రన్, 6—00 చిత్రగానం, 7—00 చిత్రగానం, 8—04 ఇన్నిసై: బి. ఎ. రామమూర్తి, 8—15 ఎస్సపాదం వి. రామచంద్రన్, 8—40 వాద్య సంగీతం, 9—15 ఎస్. రాజం, వి. ఎల్. వేదగిరి, సరోజా విష్ణు, నాగర్ కోయిల్ ఎస్. గణేశ అయ్యర్: మృదంగం, 10—30 హిందూస్థానీ సంగీతం: హరి ప్రసాద్ చౌరాసియా, వేణువు, 11—04 ప్రసార సమాప్తి.

క్రీడాలోకం

వింబుల్డన్ టెన్నిస్:

ఆరని విషజ్వాల

లండన్, జూన్ 22: పిల్లిక్ వ్యవహారంపై రేగిన విషజ్వాలలు ఆరే సూచనలు కన్పడుట లేదు.

పిల్లిక్ పట్ల సానుభూతితో, కాంట్రాక్టు ప్రొఫెషనల్స్ సంఘంలోని సుమారు 70 ఆటగాళ్లు వింబుల్డన్ టెన్నిస్ సంఘం బహిష్కరించుటకు నిశ్చయించింది. ఈ కారణంగా డ్రా వేయుట 48 గంటలసేపు వాయిదా వేయబడింది. బ్రిటిష్ ప్రభుత్వ క్రీడా మంత్రి జోక్యం కలుగచేసుకొని సైతం సంఘంతో మంతనాలు సాగించినా లాభం కల్పించలేదు.

ఈలోగా పిల్లిక్ స్వదేశమైన యుగోస్లేవియా చేరాడు. అక్కడ్నుంచి అందిన సమాచారం బట్టి యుగోస్లేవ్ టెన్నిస్ ఫెడరేషన్ తన వైఖరిలో కొంత మార్పు తెచ్చుకొనే సూచన కన్పడుతంది.

రుమేనియా ప్రభుత్వ ఆదేశ ప్రకారం నస్టాసె పాత్రం ఖాయమయింది. ఇప్పుడు అతను ఆడుతున్న దోరణిబట్టి, అందరు కంట్రాక్టు టెన్నిస్ ఆటగాళ్లు ఆడినా గెల్చే అవకాశం కూడా వుంది. ఇప్పటి బహిష్కరణ వల్ల అతడు సులభంగా గెల్వవచ్చునని తోస్తుంది.

పురుషులతో బాటు, మహిళలు మరొక సమస్య లేవనెత్తుటకు పూనుకొన్నారు. బహుమతి సొమ్ము పెంచాలని వారు కోరారు. అయితే ఈ సంవత్సరానికి కాలాతీతమైందని వచ్చే సంవత్సరం నాటికి దానిని పరిష్కరించగలమని వింబుల్డన్ అధికార్లు తెలియ చేశారు.

లండన్ టెన్నిస్‌లో నస్టాసె, టేయిలర్ సెమీ ఫైనలు చేరారు. మహిళలలో క్రిస్ ఎవర్ట్, హెల్డ్‌మన్‌పై 2—6, 4—6 త ఓడింది. గులాగాంగ్ సెమీ ఫైనలు చేరింది.

నెన్సు నొప్పివల్ల, మార్గరేట్ కోర్టు ఈ పోటీ నుండి ఉపసంహరించుకొని, చికిత్స పొందుతుంది. వింబుల్డన్ పోటీ నాటికి పూర్తిగా కోలుకొనగలనని ఆమె విశ్వసిస్తోం.

ఇంగ్లండ్ బాటింగ్ దెబ్బతిన్న వైనం

లండన్, జూన్ 22: నిన్న ఇక్కడ లార్డ్స్ క్రికెట్ గ్రౌండులో న్యూజీలాండ్, ఇంగ్లండ్ మధ్య ప్రారంభమయిన రెండవ క్రికెట్ టెస్టులో, నిన్న ఆట ఆఖరుకు, ఇంగ్లండ్ 9 వికెట్ల నష్టానికి 240 పరుగులు చేసింది.

బాయ్‌కాట్ (61), రూపు (36) 2 వ వికెట్టుకు 92 పరుగులు చేయుగా, ఇంగ్లండ్ తేనీటి వేళకు 3 వికెట్ల నష్టానికి 175 పరుగులుచేసి సుస్థిర పరిస్థితిలో వుంది. కాని హోక్సి, హోవార్, చెరి 2 వికెటు. తీసుకోగా, ఇంగ్లండ్ ఇన్నింగ్సు. బాగా దెబ్బ తింది. ఆర్నాల్డ్, గిఫర్డ్ బాట్ చెస్తున్నార్లు మరొకసారి బాగా బాట్ చేసి, 63 పరుగులతో టోనీ గ్రేడ్ ఇంగ్లండును ఆదుకొనాడు. ఇతడు 7 పరుగులు చేసినప్పుడు వికెట్ కీపర్ వాడ్స్‌వర్త్ ఒక కాచ్ జారాడు. హోక్సి సోదరులు ఒకర్ని తగ్గించి, హోవార్తును చేర్పుగా, న్యూజీలాండ బాటింగు పటిష్టంగా వుంది.

స్కోరు: ఇంగ్లండ్, 240—9 (ఎమిస్ 9, బాయ్‌కాట్ 6, ఫ్లెచర్ 25, రూపు 56, ఇంగ్లండ్ ఖర్ 5, నట్ 0, ఒల్డు 9, హోవార్తు 3 వి, హోక్సి 3 వి.

ఇద్దరు చలనచిత్రరంగ ప్రముఖులు
శ్రీ డి. రామానాయుడు — నిర్మాత
శ్రీ కె.యస్. ప్రకాశరావు — దర్శకుడు
మరచిపోవాలన్నా మరువలేనంతటి మధురముగా మలచిన కళాఖండం
విజయవంతమైన 2 వవారం
విజయ సురేశ్ కంబైన్స్
వసంత మాళిగై
ప్రేమనగర్ (తమిళం)
ఈస్ట్‌మన్ కలర్

ఆంధ్రప్రభ
సచిత్ర వార పత్రిక
చదవండి











దేవుడమ్మ 2 వ వారం దేవుడమ్మ 2 వ వారం దేవుడమ్మ 2 వ వారం దేవుడమ్మ 2 వ వారం దేవుడమ్మ

బలరాం సమర్పించు
శ్రీరమణ చిత్ర ఇంటర్నేషనల్ వారి

శ్రీ రామా టాకీస్	విజయవాడ
శ్రీ లక్ష్మి పిక్చర్ ప్యాలెస్	గుంటూరు
రామకృష్ణా పిక్చర్ ప్యాలెస్	విశాఖపట్నం
స్వామి టాకీస్	రాజమండ్రి
వెంకటేశ్వర టాకీస్	కాకినాడ
శ్రీ లీలా మహల్	నెల్లూరు
మినర్వా టాకీస్	విజయనగరం
శ్రీ కేసరి పిక్చర్ ప్యాలెస్	ఏలూరు
శ్రీ వెంకట్రామా టాకీస్	భీమవరం
రాధిక థియేటర్	మచిలీపట్టణం
శ్రీ వెంకటేశ్వర థియేటర్స్	గుడివాడ
శ్రీ సత్యనారాయణ టాకీస్	తెనాలి
శ్రీనివాస మహల్	శ్రీకాకుళం
శ్రీ ప్రమీలా మహల్	అనకాపల్లి
శ్రీ వెంకటేశ్వర టాకీస్ (డీలక్స్)	అమలాపురం
పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్	తుని

శ్రీ వెంకట్రామా థియేటర్	తాడేపల్లిగూడెం
శ్రీనివాస డీలక్స్ థియేటర్	ఒంగోలు
లక్ష్మి పిక్చర్ ప్యాలెస్	నిడుబ్రోలు
గజలక్ష్మి ప్యాలెస్	పాలకొల్లు
భాస్కర్ పిక్చర్ ప్యాలెస్	చిలకలూరిపేట
వెంకటేశ్వర కళామందిర్	పార్వతీపురం
రమేష్ థియేటర్	కడప
శ్రీ రఘువీర టాకీస్	అనంతపురం
విక్టరీ టాకీస్	కర్నూలు
రామ్‌రాజ్ టాకీస్	తిరుపతి
సంగమ్ థియేటర్	బళ్ళారి
దీపక్ మహల్	హైదరాబాద్
రీగల్ టాకీస్	హైదరాబాద్
రాజేశ్వర్ టాకీస్	సికిందరాబాద్
శ్రీ దుర్గా కళామందిర్	వరంగల్
రాఘవ మహల్	ఖమ్మంమెట్టు
పిక్చర్ ప్యాలెస్	నిజామాబాద్

దర్శకత్వం: కె. వి. నందనరావు
దేవుడమ్మ 2 వ వారం దేవుడమ్మ 2 వ వారం దేవుడమ్మ 2 వ వారం దేవుడమ్మ 2 వ వారం దేవుడమ్మ

Printed and Published by MADABHUSHI KRISHNASWAMI on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2. Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA. VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE
ఉదయం
THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★ Regd. No. H-6

అద్దెకు యివ్వబడును
విజయవాడ సత్యనారాయణపురం స్టేషన్ దాటినతరువాత మెయిన్ రోడ్డులో వేపచెట్టు సెంటరులో కొత్తగా కట్టిన 9 గదులుగల డాబాయిల్లు 1. ఆఫీసులకు గాని (2) గోడవునులకు గాని (3) కాపురములకుగాని అద్దెకు యివ్వబడును. ఉదయం 9.00 నుండి మధ్యాహ్నం 1-00 గంటవరకు సదరు యింటివద్ద కలుసుకొనవచ్చును.

ఆంధ్రప్రభ
ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు
సంపుటి : 38 సంచిక : 166 విజయవాడ 25-6-1973 సోమవారం 8 పేజీలు 16 పైసలు

43మంది అధ్యాపకులతో లేబరటరీ 5 హాస్టల్సుతో 1 వ తరగతి నుండి ఇంటర్ వరకు శిక్షణ.
అడ్మిషన్లు 25—6—73 నుండి ప్రారంభము
ముందుగా సీట్లు రిజర్వు చేసుకొన్నవారికే హాస్టలు. మెడికల్ ఎంట్రన్స్ క్లాసులు ఆగస్టులో.
ఫోన్ 21522 పి. శ్రీమన్నారాయణ, ప్రిన్సిపాల్
శాంతా కాలేజి, బ్రాడీపేట, గుంటూరు—2.
త్వరలో కాన్వెంటు బ్రాంచి — చీరాలలో నర్సరీ నుండి 10 వ తరగతుల వరకు.

పార్టీ విశ్వాసాన్ని కోల్పోయిన పాండే మంత్రివర్గం రాజీనామా

కొత్తనాయకుని నిర్ణయానికై ప్రధానికి అధికారం: ఉభయపక్షాల తీర్మానం

పాట్నా, జూన్ 24: బీహార్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ తన నాయకత్వంపట్ల విశ్వాసం లేదని ప్రకటించిన ఫలితంగా ముఖ్యమంత్రి శ్రీ కేదార్ పాండే నేటి మధ్యాహ్నం తన పదవికి రాజీనామా సమర్పించారు. ఆయన రాజీనామాను రాష్ట్ర గవర్నర్ అంగీకరించారు. అయితే, ప్రత్యామ్నాయ ఏర్పాటు జరిగే వరకు పదవిలో కొనసాగవలసినదిగా శ్రీ పాండేను గవర్నర్ కోరినట్లు తెలుస్తున్నది.

కొత్త నాయకుని ఎన్నికవిషయంలో ప్రత్యర్థి వర్గాల మధ్య ఏకాభిప్రాయ సాధనకు శ్రీ సిద్ధార్థశంకర్ రే చేసిన కృషి విఫలం కావడంతో, నూతన నాయకుని నిర్ణయ బాధ్యతను ప్రధానికి అప్పగించడానికి ఉభయ పక్షాలవారు నేటి రాత్రి అంగీకరించారు.

ఏకగ్రీవంగా ఒక అభ్యర్థిని ఎన్నుకునే విషయంలో రెండు గ్రూపులవారు ఒక అంగీకారానికి రాజాలకపోవడంతో, చిట్ట చివరకు ఈ నిర్ణయం గైకొనడం జరిగింది.

దీనికి ముందు నేటి ఉదయం, 9-30 గంటలకు లెజిస్లేటర్లక్లబ్‌లో కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ సమావేశం ప్రారంభమైంది. తన నాయకత్వంపై విశ్వాసం ఉన్నదీ లేనిదీ తెలుప వలసినదిగా శ్రీ పాండేకోరినప్పుడు, 153 మంది సభ్యులు ఆయనకు వ్యతిరేకంగాను, 79 మంది సభ్యులు అనుకూలంగాను ఓటు చేశారు.

మొత్తం 240 మంది సభ్యులలో 236 మంది మాత్రమే ఓటింగులో పాల్గొన్నారు. వీరిలో నలుగురి ఓట్లు చెల్లలేదు.

ఉదయం జరిగిన సమావేశం దాదాపు 5 గంటలసేపు కొనసాగింది. కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు పరిశీలకుడుగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థశంకర్‌రే ఈ సమావేశానికి హాజరైనారు.

లెజిస్లేచర్‌పార్టీ, శ్రీ పాండే నాయకత్వంపై తన తీర్పును ప్రకటించిన తర్వాత శ్రీ రే, శాసన సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు.

సమావేశం ముగిసిన తరువాత ఓటింగ్ వివరాలను వెల్లడించడానికి ఆయన నిరాకరించారు. అయితే అభిజ్ఞవర్గాలద్వారా ఆ వివరాలు తెలియవచ్చినవి.

పార్టీ సభ్యులు 240 మందిలోను 236 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. సమావేశానికి హాజరుకానివారిలో అసెంబ్లీ స్పీకర్ శ్రీ హరినాథ్‌మిశ్రా, మాజీ ముఖ్యమంత్రి శ్రీ మహామాయా ప్రసాద్‌సిన్హా, క్యాబినెట్ శ్రీ వ్యాటి నైర్మల్ డాక్టర్ రామగోవిందసింగ్, ఉన్నారు.

ఎ. ఐ. సి. సి. ప్రధానకార్యదర్శి శ్రీమతి ఎం. చంద్రశేఖర్ కూడా ఈ సమావేశానికి హాజరైనారు.

శ్రీ పాండే మంత్రివర్గం గతసంవత్సరం మార్చి 19న పదవీప్రమాణ స్వీకారంచేసింది.

రాజీనామా చేసిన అనంతరం శ్రీ పాండే విలేఖరులతో మాట్లాడుతూ ఈ ఫలితంపట్ల తానేమీ విచారపడడం లేదని అన్నారు. పార్టీలో ప్రజాస్వామ్య సంప్రదాయాలు నెలకొనగలవన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. నూతన నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరగగలదన్న ఆశాభావాన్ని శ్రీ పాండే, శ్రీ రే వెలిబుచ్చారు.

శ్రీ పాండే పదవినుంచి వైదొలగడం తథ్యమని, గత కొలది రోజులుగా బీహార్‌లో ఉత్పన్నమైన పరిణామాలు స్పష్టంగా సూచించినవి.

నేడు లెజిస్లేచర్‌పార్టీ సమావేశం సందర్భంగా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేశారు. నిషేధాజ్ఞలు విధించడం కూడా జరిగింది. క్లబ్‌హౌసుకు పోయే అన్ని మార్గాలలోను పోలీసు కాపలా ఏర్పాటు చేశారు. శాసన సభ్యులను మాత్రమే సమావేశానికి అనుమతించారు. పత్రికలవారిని అనుమతించలేదు.

సమావేశానికి ముందు మార్పుకు అనుకూలురు, ప్రతికూలురు కూడా విడివిడిగా పోలీస్ బందోబస్తుతో సమావేశ స్థలం వద్దకు పెద్ద పూరేగింపుతో వచ్చారు.

రహస్య బ్యాలెట్ ద్వారా వోటింగ్ జరిగింది. వోటింగ్ పద్ధతిని గురించి శ్రీ సిద్ధార్థశంకర్ రే వివరించారు. ఈ సమావేశం జరుగుతుండగా క్లబ్ వెలుపల 5 వేలమంది జనం పోగైనారు.

నేటి ఫలితాన్ని బట్టి బీహార్‌కాంగ్రెస్‌లో రైల్వేమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రాకు అధిక బలం ఉన్నదని పరిశీలకులు భావిస్తున్నారు.

ఛల్తే - ఛల్తే



మన పట్నంలో వున్న స్మగ్లర్లంతా ఎక్కడ వుంటారో మాకు తెలుసు ననుకోండి ! కాని దురదృష్టవశాత్తు మేము వారిని అరెస్టు చేయటానికి లేదు... నిరుద్యోగం యింకా పెరుగుతుంది గదా!

ఢిల్లీవద్ద విమానంలో ఉగాండా భారతీయుల 'తిష్ఠ'

తమను లండనుకు తీసుకువెళ్లి తీరాలని 400 మంది పైగా బైరాయింపు

న్యూఢిల్లీ, జూన్ 24: ఢిల్లీవరకే టిక్కెట్లు కలిగివున్న 107 మందిఉగాండా భారతీయులు ఇక్కడ విమానం నుంచి దిగడానికి నిరాకరించడంతో నేటితెల్లవారు ఝామున 4 గంటలకు ఇక్కడి నుంచి న్యూయార్కుకు బయలుదేరి వెళ్ళవలసి వున్న పాన్ అమెరికన్ జంబో జెట్‌విమానం 9 గంటల తర్వాత కూడా పాలం విమానాశ్రయం నుంచి బయలు దేరలేకపోయినది. తమను లండన్‌కు తీసుకువెళ్ళాలని వీరంతా పట్టుబట్టి విమానంలోనేకూర్చుండిపోయారు.

ఈ 107మంది ప్రయాణీకులలో స్త్రీలు, పురుషులు, పిల్లలు వున్నారు. వీరందరివద్ద బ్రిటిష్ ప్యాస్‌పోర్టు లున్నవి. వీరందరూ బ్యాంకాక్‌లో ఈ విమానంలో ఎక్కారు. ఢిల్లీ వరకే వీరి వద్ద టిక్కెట్లు వున్నప్పటికీ లండన్ వరకు వెళ్ళడానికి తాము టిక్కెట్లు కొనగలమని వీరు తెలియ చేశారు.

వీరందరూ విమానంలో బైఠాయించి వుండగా బ్రిటిష్ హైకమిషన్ ప్రతినిధి ఒకరు వారి వద్దకు వెళ్ళి, విమానంనుంచి అందరూ క్రిందకు దిగినట్లయితే, బ్రిటన్‌లో ప్రవేశించడానికి పర్మిట్‌ఇచ్చే విషయాన్ని ప్రతి ఒక్కరి విషయంలోనూ పరిశీలించగలమని హామీ ఇచ్చారు కాని ప్రయాణీకులెవరూ అందుకు అంగీకరించ లేదు. సరైన పర్మిట్ లేకుండా లండన్‌కు వెళ్ళినందువల్ల ప్రయోజనం లేదని, వారిని లండన్ విమానాశ్రయం నుంచి వెలుపలకు కదలనివ్వరని కూడా ఆ ప్రతినిధి హెచ్చరించారు. భారతీయ అధికారులు, ఎయిర్‌లైన్ అధికారులు చేసిన విజ్ఞప్తిని కూడా ఉగాండా భారతీయులు అంగీకరించలేదు.

విమాన ప్రయాణీకులు ఈ విధంగా ఇదివరకెన్నడూ ప్రవర్తించలేదని, అంతర్జాతీయ విమానాశ్రయాల సంస్థ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ డి. కె. మాలవ్యా వ్యాఖ్యానించారు.

చట్ట రీత్యా, ఇష్టంలేని విదేశీయుని బలవంతంగా విమానం నుంచి దింపడానికి వీలులేదని పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఆర్. కె. శర్మ అన్నారు.

విమానం ప్రయాణీకుల బైఠాయింపు చర్యకారణంగా దాదాపు 174 మందిఇతర ప్రయాణీకులు ఢిల్లీలో దిగబడిపోయారని పాన్ అమెరికన్ ఏర్‌లైన్ సంస్థ డైరెక్టరు శ్రీ ఆర్థర్ రిప్పన్ తెలిపారు.

బలవంతంగా ప్రయాణీకుల తొలగింపు

విమానంలో బైఠాయించి కూర్చున్న 107 మంది ఉగాండా భారతీయులను పోలీసులు నేటి రాత్రి ఎట్టకేలకు బలవంతంగా విమానం నుంచి తొలగించారు. విమానం నుంచి దిగి రావలసిందిగా మొదట్లో అధికారులు నయానా, భయానా చెప్పినప్పటికీ వారి ప్రయత్నాలేవీ ఫలించ లేదు. చివరికి అరగంట వ్యవధిమేరకు ఇచ్చిన అల్టిమేటమ్ కూడా ఫలించక పోవడంతో పోలీసులు బలవంతంగా వారిని విమానం నుంచి దించి, ఏర్‌లైన్ కుచెందిన కారులో బయటికి తీసుకువెళ్ళారు.

పాకిస్తాన్‌నుంచి అధికారరీత్యా సమాధానం వస్తేనే పరిస్థితి పరిశీలన

అంతవరకూ ముర్రేలో సమావేశాన్నిగురించి ఏమీచెప్పజాలమని శ్రీ స్వరణ్‌సింగ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూన్ 24: పాకిస్తాన్‌తో సంభాషణలకు ఇండియా ఎప్పుడూ సుముఖంగానే ఉన్నదని, అయితే పాకిస్తాన్ నుంచి అధికారికంగా సమాచారం అందేవరకు, ఉభయ దేశాల ప్రతినిధుల మధ్య సమావేశానికి గల అవకాశాలను గురించి తాను స్పష్టమైన ప్రకటన చేయజాలనని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడిక్కడ అన్నారు.

పన్నెండు రోజులపాటు స్కాండినేవియన్ దేశాలలో పర్యటించిన పిదప శ్రీ స్వరణ్‌సింగ్ నేడిక్కడికి తిరిగివచ్చారు.

త్వరలోనే ముర్రేలో ఇండో—పాక్ అధికార స్థాయి సమావేశం జరుగుతుందనిపాక్ అధ్యక్షుడు శ్రీ భుట్టో చేసిన ప్రకటనపై, వ్యాఖ్యనిస్తూ శ్రీ స్వరణసింగ్, సంప్రతింపులు జరగాలని సూచిస్తూ జూన్ 11న తాను వ్రాసిన లేఖకు పాకిస్తాన్ నుంచి జవాబు కోసం నిరీక్షిస్తున్నామని చెప్పారు.

పాకిస్తాన్ అధికార పూర్వకంగా అందజేసే సమాధానంపైననే ఈ విషయం ఆధారపడి ఉంటుందికాని పత్రికా వార్తలపై కాదని ఆయన స్పష్టం చేశారు. ఏమైనా అలాంటి సమావేశం అంటూ జరిగితే అది, ఇండో—బాంగ్లాదేశ్ సంయుక్త ప్రకటనలోగల న్యాయమైన ప్రతిపాదనల అమలుకు దోహదకారి కాగలదని శ్రీ స్వరణ్‌సింగ్ తెలియ జేశారు.

తమ దేశాలలో కాక ఇతర దేశాలలో నిర్బంధింపబడిన లేదా చిక్కుబడి పోయిన పాకిస్తానీలనుగాని, బెంగాలీలనుకాని తమ దేశాలకు తిరిగి పంపేటట్లు చూడాలని, సంయుక్త ప్రకటనలోని ముఖ్య అంశం ఇదేనని ఆయనఅన్నారు.

బాంగ్లాదేశ్‌ను గుర్తించడానికై శ్రీ భుట్టో జాతీయ అసెంబ్లీ అనుమతి కోరనున్నట్లు వచ్చిన వార్తలను గురించి ప్రశ్నించగా అందుకు శ్రీ స్వరణ్‌సింగ్, తనకు తెలిసినంత వరకూ రాజ్యాంగరీత్యా జాతీయ అసెంబ్లీ అనుమతితో నిమిత్తం లేకుండానే బాంగ్లాదేశ్‌ను గుర్తించే అధికారం పాకిస్తాన్‌కు కలదని స్పష్టంచేశారు. అలాకాక పాకిస్తాన్ నాయకులు తమ పార్లమెంటు మద్దతును కూడా కోరదలిస్తే అది ఆ ప్రభుత్వ అంతరంగిక విధానమని ఆయన అన్నారు.

బాంగ్లాను పాక్ గుర్తించడానికి అధికార లోపం ఏదీలేదని, పాక్ నాయకులు రాజకీయంగా ఒక నిర్ణయం తీసుకోలేక సందేహించడమేనని ఇండియా అభిప్రాయ పడుతున్నట్లు ఆయన చెప్పారు.

బాంగ్లాదేశ్ గుర్తింపునకు సముఖత వ్యక్తం చేస్తూ శ్రీ భుట్టో నేతగానున్న పాకిస్తాన్ పీపుల్స్‌పార్టీ ఇదివరకు తీర్మానం చేసిన విషయం అందరికీ తెలిసినదేనని, జాతీయ అసెంబ్లీలో అత్యధిక మెజారిటీగల ఆ పార్టీ చేత మళ్ళీ ఆమోదింప జేసే ప్రసక్తి ఎందుకు ఉంటుందని ఆయన అన్నారు,

(మిగతా 2వ పేజీలో)

జూన్ 30 న సంపూర్ణ సూర్యగ్రహణం

న్యూఢిల్లీ, జూన్ 24 177 సంవత్సరాలకు కాని తిరిగిరాని అపూర్వ సంపూర్ణ సూర్యగ్రహణం యీ నెల 30 వ తేదీ శనివారం పడుతుంది.

ఈ సూర్యగ్రహణం ఉత్తర అమెరికాలో తప్ప మిగిలిన ప్రపంచ మంతటా కనిపిస్తుంది.

మనదేశంలో పోర్‌బందర్‌నుండి మచిలీపట్నంవరకు గల దిగువప్రాంతాలలో బాగా కనిపిస్తుంది. ఉత్తరం వైపునకు వెళ్ళేకొలది కనిపించదు.

సూర్యగ్రహణం త్రివేండ్రం వద్ద [illegible] తేదీ సాయంత్రం గం 6—04లకు ప్రారంభమవుతుంది.

ఇది హైదరాబాద్‌లో గం. 6—28 లకు కనిపిస్తుంది.

మంగళూరులో యీ సూర్యగ్రహణం 54 నిముషాలసేపు కనిపిస్తుంది

ఈశాన్యదిశగా వెళ్ళేకొలది సూర్యగ్రహణ కాలపరిమితి తగ్గిపోయి కనిపించు అవధి 7 నిముషాలకు తగ్గిపోతుంది

ఈ గ్రహణం మద్రాసులో 26 నిముషాలు, బొంబాయిలో 27 నిముషాలు, త్రివేండ్రంలో 40 నిముషాలు, బెంగుళూర్‌లో 40 నిముషాలుసేపు కనిపిస్తుంది.

న్యూఢిల్లీ, జూన్ 24. కొలంబియాలో రిఫ్రిజరేటర్లు, ఎయిర్—కండిషనర్లు, స్పైక్లు తయారుచేయడానికి కొలంబియాతో సహకరించడానికి ఇండియా నిర్ణయించింది. త్వరలోనే కొలంబియాతో ఇండియా ఈ విషయమై ఒప్పందాన్ని కుదుర్చుకోవచ్చునని తెలుస్తున్నది

'లక్ష్యం సిద్ధించే తరుణం ఆసన్నమైనది'

రాష్ట్రవిభజనకు మరింత సమైక్యతతో కృషి చేయాలనివేర్పాటువాదులకుచెన్నారెడ్డిహితవు

హైదరాబాద్, జూన్ 24 : ప్రస్తుత సమస్యపై ప్రజల తీర్పు (అది రాష్ట్ర సమైక్యతకు దోహదం చేసేదైనాసరే) నకు కట్టుబడి వుంటానని, అయితే యిదివరకటి కన్న యిప్పుడు రాష్ట్ర విభజనకు మంచి తరుణం ఆసన్నమైందని, ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణా ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుందన్న తన వాదనలో యేలాంటి మార్పులేదని, ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్ ఫోరమ్ అధ్యక్షుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేడిక్కడ పునరుద్ఘాటించారు.

స్థానిక (ప్రకాశం హాలు) గాంధీ భవన్‌లో జరిగిన హైదరాబాద్ ఇంజనీర్ల సంఘం 23వ వార్షిక సమావేశంలో ఆయన ప్రసంగించారు.

రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ శ్రీ కె. రామస్వామి యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

కేంద్రం ప్రస్తుత సంక్షోభానికి పరిష్కారాన్ని రూపొందించి, దానిని ఆంధ్రప్రదేశ్‌పై బలవంతంగా రుద్దుతుందన్న భావం తనకు లేదని, తెలంగాణా ప్రాంత వేర్పాటు వాద కాంగ్రెస్ నాయకులతో సంప్రదించిపిమ్మట కాని ఆంధ్ర ప్రాంత వేర్పాటు కాంగ్రెస్ వాదులు ఎలాంటి పరిష్కారాన్ని అంగీకరించరనే గాఢ విశ్వాసం తనకు ఉందని, ఆయన ప్రకటించారు.

ఉభయ ప్రాంతాలలోను వేర్పాటుకై ఉద్యమం మునుపటి కన్న బలపడుతున్నదని, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల వేర్పాటువాదులు సమైక్యంగా లక్ష్య సాధనకు నిర్దిష్ట కార్యక్రమాలతో కృషి చేయాలని, ఆయన అభిప్రాయ పడ్డారు.

పంజాబ్‌నుండి విడిపోయిన కొద్దికాలంలోనే సర్వతోముఖాభివృద్ధి చెందిన హర్యానాను ఉదాహరిస్తూ ఆయన "ఆంధ్రతో కలిసిపోకుండా వుంటే తెలంగాణా యీ 18 ఏళ్ళలోను ఎంతో అభివృద్ధి చెందివుండేది. ఇక్కడకార్మిక బలం వుంది. ఖనిజ వనరులు ఉన్నాయి. అందుచేత విభజనవలన తెలంగాణా అభివృద్ధి కాదనడానికి యేలాంటి కారణాలు లేవు అని స్పష్టం చేశారు.

తెలంగాణా ప్రజలు యితర ప్రాంతాలవారి వలెనే జాతీయ భావం, దేశభక్తిగల వారనీ తమ ప్రాంతం అభివృద్ధికే వారు ప్రస్తుతం ఆందోళన చెందుతున్నారని, ఆయన వివరించారు.

హోంశాఖమంత్రి శ్రీ ఉమాశంకర్‌దీక్షిత హోంశాఖ స్టేట్‌మంత్రి శ్రీ కె. సి. పంత్ వచ్చే వారంలో యిక్కడకు రావడంవల్ల ప్రస్తుత సంక్షోభానికి త్వరలో పరిష్కారం కుదురగలదన్న, ఆశాభావాన్ని ఆయన ప్రకటించారు.

శ్రీ రాజమల్లు ప్రస్తుతం సమస్యకు యిటీవల చేసిన పరిష్కార పథకాన్ని ఆయన విమర్శించారు.

హైదరాబాద్‌ఇంజనీర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. అనంతరెడ్డి స్వాగతం చెప్పారు. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఎన్. రెడ్డి నివేదిక సమర్పించారు.

ఇంజనీర్ల రిటైర్‌మెంటు వయో పరిమితిని 55 ఏళ్ళనుండి 58 ఏళ్ళకు పెంచాలని కోరుతూ సమావేశంలో తీర్మానించారు.

బలహీనవర్గాల సంక్షేమానికి ప్లానింగ్ కమిషన్‌లో ప్రత్యేకవిభాగం

కర్నూలు ప్రాంతీయ సహకారాన్ని ప్రారంభిస్తూ శ్రీ ఎం. ఆర్. కృష్ణ సూచన

కర్నూలు, జూన్ 24 : దేశంలోని అల్పసంఖ్యాక వర్గాలు, బలహీన వర్గాల వారి జీవన స్థితిగతులను మెరుగు పరచడానికి ప్రణాళికా సంఘంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని నేడు ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాల కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఎం. ఆర్. కృష్ణ (ఎం. పి.) నేడు విజ్ఞప్తి చేశారు.

ఇక్కడ 'సంజీవయ్య నగర్'లో అఖిల భారత అల్పసంఖ్యాక వర్గాలు, బలహీనవర్గాల సమాఖ్య ద్వితీయ ప్రాంతీయ సమావేశాన్ని శ్రీ కృష్ణ నేడు ప్రారంభించారు. అనేక సంవత్సరాలుగా బలహీనవర్గాలవారిని నిర్లక్ష్యం చేస్తూ వచ్చారు. వారి జీవన పరిస్థితుల్ని మెరుగుపరచి, వారి సాధక బాధకాల్ని తొలగించడానికి అత్యవసర చర్యలు గైకొనకపోతే, దేశంలో రక్తప్లావిత విప్లవం తప్పనిసరిగా చెలరేగుతుందని శ్రీ కృష్ణ అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చి 25 సంవత్సరాలు అయినా, హరిజనులు, అల్పసంఖ్యాక వర్గాలు, వెనుకబడిన తరగతులు బానిసత్వపు శృంఖలాల నుండి విముక్తం కాలేదని ఆయన విచారం వెలిబుచ్చారు. సంపన్న, విపన్నుల మధ్యగల అగాధాన్ని పూరించడానికి శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వం కొన్ని చర్యలు గైకొనడంతో ఈ నిమ్న వర్గాల వారిలో ఒక ఆశాకిరణం ఉదయించిందని ఆయన అన్నారు.

రాజ్యాంగంలో ఎన్నో సదుపాయాలు సమకూర్చినా, మరింత బీదవారుగా మారిపోతున్న ఈ వర్గాల వారి పరిస్థితిని మార్చు చేయడానికి ఎక్కువ కృషి ఏమీ జరగలేదని ఆయన వివరించారు.

రాష్ట్ర శాసనసభలు, పార్లమెంటులో సీట్లు కేటాయించడం తప్ప, ఉపాధి, విద్యా రంగాలలో వారికి గల రిజర్వేషన్లను అమలు జరపలేదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతం ఎదుర్కొంటున్న రాజకీయ సంక్షోభాన్ని గూర్చి ప్రస్తావిస్తూ శ్రీ కృష్ణ బలహీనవర్గాల వారి అభిప్రాయం పొందకుండా తీసుకొన్న ఏ నిర్ణయమైనా దేశానికి హానికరంగా పరిణమించగలదని హెచ్చరించారు.

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ అస్గర్ హుస్సేన్ అధ్యక్షత వహించారు. ఇప్పుడున్న వెనుకబడిన తనం నుండి నిమ్న వర్గాలను విముక్తంచేయడానికి సమాజంలో అన్ని వర్గాల వారికి సాంఘిక, ఆర్థిక, రాజకీయ ప్రాబల్యాన్ని సరిసమానంగా పంపిణీ చేయాలనిఆయన సూచించారు.

అస్సాం, పశ్చిమబెంగాల్ రహదారికి అవరోధం

కొండ చరియ విరిగిపడిన ఫలితం

సిలిగురి, జూన్ 24: అస్సాం, పశ్చిమ బెంగాల్‌ల మధ్య జాతీయ రహదారిపై రెండుచోట్ల కొండ చరియ విరిగిపడడంతో రహదారి మూసుకుపోయినట్లు నేడిక్కడ అధికార వర్గాలవారు తెలిపారు.

రోడ్డుపై అవరోధాలను తొలగించడానికి అధికారులు సైన్యం సహాయాన్ని కోరారు.

మూడవసారి కూడా కొండచరియ విరిపడి ఒక ట్రక్కు గోతిలో పడిపోయింది. దాని డ్రైవర్ ఆచూకీ తెలియడంలేదు. అందులోని మరొక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు.

పారిశ్రామికరంగంలో పూర్తికాని ప్రాజెక్టులు

రు. 3,300కోట్లతో ప్రణాళికాసంఘం పథకం

న్యూఢిల్లీ, జూన్24. పారిశ్రామిక రంగంలో అసంపూర్తిగా మిగిలిపోయిన వివిధ పరిశ్రమలను అయిదవ ప్రణాళికా కాలంలో పూర్తి చేయడానికి రు. 3,300 కోట్ల బృహత్ పథకాన్ని ప్రణాళికా సంఘం రూపొందించింది.

ఈ మొత్తంలో రు. 1,900 కోట్లను ఉక్కు కర్మాగారాల నిర్మాణం పూర్తికి కేటాయించారు.

రు. 400 కోట్లను ఎరువుల ఫ్యాక్టరీలు, రు 170 కోట్లు పెట్రోలియం శుద్ధికర్మాగారాలకు, కాగితం, నాన్‌ఫెర్రస్ పరిశ్రములకు రు 410 కోట్లు కేటాయించారు.

ఇందులో అత్యంత ప్రాముఖ్యంగల పరిశ్రమల నిర్మాణాన్ని ఒకేసారి ప్రారంభిస్తారు. కాని వనరులు కొరతగా ఉన్నందున ఉక్కు ఫ్యాక్టరీలను దశలవారీగా చేపట్టాలని ప్రణాళికా సంఘం యోచిస్తున్నది.

నాలుగవ ప్రణాళికా కాలంలో చేర్చబడిన ముఖ్యమైన వివిధ పథకాలనుఅమలుపరచడంలో జరిగిన జాప్యం ప్రస్తుత ప్రణాళికభారాన్ని పెంచింది.

అయితే పూర్తి నిర యాలు గైకొన్నప్పటికీ, అసంపూర్తిగా నిలిచిపోయిన ప్రాజెక్టులనేపూర్తిచేయాలని ప్రణాళికాసంఘంసూచించింది.

ఈమేరకు ప్రణాళికా సంఘం ఒక కొత్త లిస్టును రూపొందించింది. ఈ సూచికలో కొత్తగా చేపట్టవలసినపథకాల జాబితా అధికం కావడం వలన ప్రాముఖ్యం - ప్రాతిపదికపైనే యీ పథకాలను ఎన్నిక చేయవలసివుంది.

మంచినీటి తగాదాలో ముగ్గురి దుర్మరణం

రాజ్‌కోట, జూన్ 24 : నేడిక్కడ ఒక ఇంటి యజమానికి, ఆ ఇంట్లో అద్దెకు వుంటున్న వ్యక్తికి మధ్య మంచినీటి విషయమై తగాదా తల ఎత్తి ముగ్గురు మరణించినట్లు, ఒకరు తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు.

ఈ మరణించిన ముగ్గురు ఇంటి యజమాని కుటుంబ సభ్యులే. గాయపడిన వ్యక్తి కూడా ఆయన బంధువే.

టాపులో మంచినీటి విషయమై ఉభయులమధ్య ఏర్పడిన వివాదం తగాదాగా పరిణమించడంలో డాబామీద మేడలో అద్దెకుంటున్న వ్యక్తి ఇంటి యజమానిని, ఆయన భార్యను, కుమారుడ్ని డాబా మీద నుంచి క్రిందకు త్రోసివేయగా వారు మరణించినట్లు, వారి బంధువుకు కాలు విరిగినట్లు పోలీసులు తెలిపారు.

పంపింగ్ పాయింట్లలో విద్యుచ్ఛక్తి లోపంవల్ల రాజ్‌కోట మునిసిపాలిటి నేడు ఒకపూట మంచినీటి సరఫరా నిలిపివేయడంతో ఈ దుర్ఘటన జరిగింది.

ఈ సంఘటన సందర్భంగా ముగురు స్త్రీలతో సహా ఐదుగురిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

పరిశ్రమలలో హరిజనులకు హెచ్చు ఉద్యోగావకాశాలు

ప్రభుత్వానికి ఉన్నతాధికారబృందం సిఫార్సు

న్యూఢిల్లీ, జూన్ 24: వివిధ పరిశ్రమలలో హరిజనులను, వెనుకబడిన వర్గాలవారిని ఎక్కువగా భర్తీ చేసుకొనేటట్లు ప్రభుత్వం పరిశ్రమల యాజమాన్యంపై ఒత్తిడి తీసుకొనిరావలసిన అవసరముందని, భగవతి కమిటీ నిరుద్యోగ సమస్య పరిశీలనకు నియమించిన అధ్యయన బృందం సిఫార్సు చేసింది.

పశ్చిమ, మధ్య ఇండియా రాష్ట్రాలలో నూలు మిల్లులలో యీ వర్గాలవారికి తాత్కాలిక ప్రాతిపదికపై కూలీలుగా నియమించి, వీరు పరిశ్రమలలో ప్రవేశించడానికి కృత్రిమ అవరోధాలు కల్గిస్తున్నవైనాన్ని యీ బృందం క్షుణ్ణంగా పరిశీలించిన పిదప యీ సిఫార్సు చేసింది.

ప్రస్తుతం మన దేశంలో పారిశ్రామికంగా వెనుకబడిన ఉన్న 225 జిల్లాలలో షెడ్యూల్డు తెగలకు ఉపాధి కల్పనావకాశాలగురించి రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధగా పరిశీలించాలని యీ బృందం నివేదికలో పేర్కొన్నది.

దేశాభివృద్ధి పథకాలకన్న ముఖ్యంగా వెనుకబడినవర్గాల అభ్యున్నతికై జాతీయ స్థాయిలో సంక్షేమ పథకాలకు అధికప్రాముఖ్యంయివ్వడం మంచిదని, యీ బృందం అభిప్రాయ పడింది.

శిశు సంక్షేమం, మాతా — శిశుసంరక్షణ పథకాలు వంటి వివిధ విభాగాలలో షెడ్యూల్డు కులాలకు ఉపాధి కల్పించవచ్చునని, ఈ బృందం సిఫార్సు చేసింది.

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మున్నగు రాష్ట్రాలలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికై గైకొన్న చర్యలు యింకా ముమ్మరం చేయాలని యీ బృందం సూచించింది.

రాజకోట, జూన్ 24 : ఇక్కడి వేశ్యాగృహంపై పోలీసులు గతరాత్రి దాడి జరిపి ఆరుగురు ఆడపిల్లలను రక్షించి మరో ఆరుగురు స్త్రీలను అరెస్టు చేసినట్లు పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ అనేలా పాండ్య నేడు విలేఖరులకు తెలియ జేశారు.

కూనవరం అడవులలో ఉగ్రవాదదళంపై పోలీసుల దాడి

కొత్తగూడెం, జూన్ 24: బూర్గంపాడు పోలీసు ఇనస్పెక్టరు శ్రీ సుబ్బారావు నాయకత్వాన ఖమ్మం సాయుధ రిజర్వు పోలీసులు 23 ఉదయం కూనవరం అడవులలో రాజన్న నాయకత్వానగల ఉగ్రవాదుల దళంపై దాడి జరిపారు. పరస్పరం కాల్పులు జరిపినపిమ్మట ఉగ్రవాదదళం అడవులలోకి పారిపోయింది. వారు పారిపోతూ మూడు తుపాకుల్ని, ఒక ట్రాన్సిస్టర్‌ను, అవుషధాలు మావో పుస్తకాల్ని వదిలి వెళ్ళారని వారికై గాలింపు ఇంకా సాగుతున్నదని కొత్తగూడెం డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ కె.నీలంరెడ్డిచెప్పారు.

అలహాబాద్, జూన్ 24: నిన్న మధ్యాహ్నం ఇక్కడకు 100 కి. మీ దూరంలోని రేవా రోడ్డువద్ద ఒక ట్రక్కు బోల్తాపడి అందులో ప్రయాణంచేస్తున్నవారిలో 20 మంది అప్పటికప్పుడే మరణించినట్లు, 40 మంది తీవ్రంగా గాయపడినట్లు ఇక్కడికి అందిన సమాచారం తెలుపుతున్నది.

మీ స్వంత నీటి సరఫరా యూనిట్ ఉండడము ఉత్తమం !

మునిసిపాలిటీతో పనే లేదు.

దిన దినానికి నీళ్ళు దొరకడం కష్టమయి పోతుంది మునిసిపాలిటీ వారిని నిందించి లాభము లేదు. మైయర్స్ లేక వాస్ప్ డీప్‌వెల్ షాలోవెల్ పంపులు బోరింగ్, ట్యూబ్ లేక మామూలుగ తెరిచియున్న బావులలో అమర్చుకోండి మా ఆటోమాటిక్ సిస్టమ్ ద్వారా, మంచి ప్రెషర్ క్రింద 24 గంటలు మీకు చల్లని, శుద్ధమైన నీళ్ళు లభిస్తాయి. ఇంటిపైన టాంకు అవసరము లేదు
180 అడుగుల లోతునుండి 120 అడుగుల ఎత్తువరకు మీరు నీళ్ళు పైకి తేగలరు
నీళ్ళు జీవనావసరములలో ఒకటి. ఆనందమయ జీవితానికి సమృద్ధిగ నీళ్ళు మీకు నిళ్ళ యుంగ దొరక గలవని మేము హామీ ఇస్తాము !
మీ నీళ్ళ సమస్యలన్ని మాతో చెప్పండి





Wasp PUMPS FOR EVERY PURPOSE
FORMERLY MYERS

వాటర్ సప్లై స్పెషలిస్ట్స్ ప్రై లి.
పోస్టు బాక్సు నెం 1514.
7-2-200/1 ఘాస్‌మండీరోడ్,
సికింద్రాబాద్ ఎ పి.
500003.

నేడే వర్థంతి :

ఆదర్శమూర్తి శ్రీ ముట్నూరి కృష్ణారావు

శ్రీ కంచి వాసుదేవరావు

"శ్రీయుత కళ్లలో దివ్య తేజస్సును చూడ గలుగుతున్నాను" అన్నారు మహాత్మా గాంధీ, ముట్నూరి కృష్ణారావుగారిని చూచి వచ్చినాడు తన బ్రహ్మ వర్చస్సుతో గాంధీజీ దృష్టినే ఆకర్షించిన కృష్ణారావుగారు మహాత్ములను ఆకట్టుకోవడములో ఆశ్చర్యమేముంది? ఆయనితో పరిచయంగలవారు ఆయన ప్రభావానికి లోనుగావడంలో ఆశ్చర్యమేముంది? శ్రీ కృష్ణారావుగారు కృష్ణా పత్రిక సంపాదకుడు కాకుంటే బహుశః రాధాకృష్ణన్ వంటి తత్వవేత్త అయివుండేవారేమో! ఆయనపై రఘుపతి వెంకటరత్నం నాయుడు, అరవిందుల ప్రభావము అటువంటిది. ఐతే భగవంతుడు ఆయునకు నిర్దేశించిన కర్తవ్యము వేరు.

రాజకీయముగా మొదట కృష్ణారావుగారిపై బిపిన్ చంద్రపాల్, ఆతరువాత మహాత్మాగాంధి ప్రభావము పడింది.

1902 లో కృష్ణాజిల్లా సంఘం వారు కృష్ణాపత్రిక స్థాపించారు. ప్రథమ సంపాదకులు దేశభక్త కొండా వెంకటప్పయ్యగారు. 1903 లో కృష్ణారావు గారు సహాయ సంపాదకులుగా చేరారు 1907లో కృష్ణాపత్రిక ప్రధాన సంపాదకత్వం కృష్ణారావుగారు చేపట్టారు

ఆ రోజులలో కృష్ణారావుగారి వ్యాసాలు తీవ్రంగా వుంటూ ఉండేవి. బ్రిటిష్ ప్రభుత్వం కృష్ణా పత్రిక సంపాదకీయాలను ఒక కంట కనిపెట్టే వుంచేదేది.

1908 సంవత్సరములో కృష్ణాపత్రికలో "తెల్లవారిని తుపాలులతో కాల్చుట, అను శీర్షిక క్రింద తీవ్రమైన ధోరణిలో ఒక వ్యాసం ప్రచురింపబడింది అది అచ్చయిన తర్వాత కాని ఆవ్యాస తీవ్రతను, అది తెచ్చిపెట్టగల ప్రమాదాలను ప్రచురణ కర్తలు గ్రహించలేదు. వెంటనే ఆసంచిక ప్రతులన్నిటినీ తగులబెట్టడము కూడా జరిగింది. ఐతే దురదృష్టవశాత్తు ఒకటి రెండు ప్రతులు ప్రభుత్వం చేతుల్లో పడనే పడ్డాయి. అప్పటిజిల్లా కలెక్టరు స్కాటుదొర చండశాసనుడుగా పేరుపడ్డాడు ఐతే కృష్ణాజిల్లా సంఘ అధ్యక్షుడయిన శ్రీ కేడింబి హనుమంతరావు గారు ఆయునకు మిత్రుడు ఒక వ్యక్తి కోసం జిల్లా అంతటినీ అల్లరి పెట్టడం తనకు ఇష్టం లేదని ఆ వ్యాస రచయితను పత్రిక నుండి తొలగించవలసిందనీ, లేకుంటే కఠిన శిక్ష తీసుకుంటారని హెచ్చరించాడు.

అప్పుడు డాక్టరు పట్టాభి సీతారామయ్య గారు కృష్ణారావు గారిని తాత్కాలికముగా పత్రిక నుండి తొలగించి, శ్రీ సి. రామాచారి గారి పేరిట తానే నడిపి 1911 లో వెయ్యి రూపాయలజామీనుతో కృష్ణారావు గారిని తిరిగి కృష్ణా పత్రికకు స్వాధీనపరిచారు.

మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణగారు కృష్ణా పత్రిక సంపాదకీయాన్నొకదాన్ని అనుసరించి ఒక బ్రిటిష్ పత్రికలో ప్రకటించారు. దాని తీవ్రతను బ్రిటిష్ మంత్రి వర్గము గుర్తించి, ఇట్టి వ్యాసాన్ని ప్రచురించిన పత్రికపై ఎట్టి చర్య తీసుకున్నారని ఇండియా ప్రభుత్వానికి తాఖీదు పంపడము, ఆ తాఖీదును మద్రాసు గవర్నరును బదలాయించడము, ఈ వ్యాసాన్ని ఎందుకు అనుసరించి తమ దృష్టికి తేలేకపోయారని మద్రాసు ప్రభుత్వ కార్యదర్శి ప్రభుత్వ ప్రధాన అనువాదకుడూ, కృష్ణారావు గారి గురువయిన చెన్నాప్రగడ భానుమూర్తి గారిని నిగ్గదీయడము, ఆత్మాభిమానంగల శ్రీ భానుమూర్తిగారు నిర్భయముగా చెప్పినసమాధానానికి బ్రిటిష్ ప్రధాన కార్యదర్శి ముగ్ధుడవము అదంతా వేరు కథ

రానురాను శ్రీ కృష్ణారావుగారు తమ రచనలలో ఒకవిధమైన గడుసుదనాన్ని" సంతరించుకున్నారు ఇతరులకు సాధ్యముకాని అపూర్వమైన శైలివారిది. ఆ పదసంభవము— ఆ విషయ వివరణ మరొకరిని కొరుకుడు పడలేదు.

ఆయున సంపాదకీయాలు - ప్రజలను ఉత్తేజపరిచేవి — స్వాతంత్ర్యోద్యమంతో పూర్తిగా తాదాత్మ్యం చెందిన కృష్ణాపత్రిక సంపాదకీయాలను మారుమూల గ్రామాలలో సైతం రచ్చబండవద్ద ఒకరు చదువుతూంటే పలువురు శ్రద్ధగా వింటూవుండేవారు ఈ గౌరవం ఆంధ్రదేశంలో మరే పత్రికకు దక్కిందో?

1929 సెప్టెంబరు 7, 8 తేదీలలో బెజవాడలో ఆంధ్ర, కృష్ణాపత్రికలు బ్రహ్మాండమైన పౌరసన్మానం జరిగింది.

కృష్ణాపత్రికలేని కృష్ణారావుగారులేరు— కృష్ణారావుగారులేని కృష్ణాపత్రిక లేదు— అంతటి అవినాభావ సంబంధము వారిది— కృష్ణాపత్రికలో ఆయున రచన పడడము ఒక గౌరవంగా రచయితలు భావించేవారు పత్రికను వ్యాపారు తెచ్చారు.

రవీంద్రుని కవితా హృదయమే కావచ్చు— అరవిందుని తత్వవిచారమే కావచ్చు — శాంతారామ్ చలనచిత్రాలే కావచ్చు— కాంగ్రెసు రాజకీయాలే కావచ్చు — ఏవిషయాన్నయినా లోతుగా పరిశీలించి, దాని నిగ్గును పాఠకులకు కరతలామలకముగా అందించేనేర్పు కృష్ణారావు గారిలోనేవుంది—

కృష్ణారావుగారు మౌనముద్రాలంకారుడని ప్రతీతి— అంతర్ముఖుడనీ, ఆయనలో హాస్య ప్రవృత్తి లేదనీ చాలమంది భ్రమపడుతూవుంటారు కాని ఆయున ఎంతచమత్కారముగా మాట్లాడగలడో మన్నితమైన జోక్సు విసరగలడో ఆయన సన్నిహితులకే తెలుసు— ఆయున విసిరిన చలోక్తుల వెనుక ఒక అపూర్వమైన వేదాంతధోరణి, ఒక జీవితసత్యము ద్యోతకమయ్యేని ఆయన చలోక్తులను అనుమీదనే వేసుకునేవారు ఆయున సంభాషణలలో వ్యంగ్య వైభవము తొణికిసలాడుతూ వుండేది.

నిజంగా సరసత" ఎరుగని సీరియస్ స్వభావం గలవాడయితే, కృష్ణాపత్రికలో 'పడగళ్లు'' వంటి లైటర్‌వెయిన్'' శీర్షికకు తావుండేదా? ప్రతి ఉగాది సంచికలో చెరకువాడ నరసింహంగారి వికట సంపాదానికి తావుండేదా? .. ఆయున వెల్లడించే సంవత్సర ఫలితాలు — గిలిగింతలు పెట్టేవి— మరకలువేసేవి — వాతలుపెట్టేవి— కృష్ణా పత్రిక ద్వారా ఆయున విరోధులు ఆయా ప్రముఖులకు ఇచ్చే బిరుదులు ఎంతసమయస్ఫూర్తి వుండే — అందులో ఎంతటి వ్యంగ్యము—

కృష్ణా పత్రిక కార్యాలయం— కేవలం ఒక పత్రికా కార్యాలయముకాదు— అది ఒక కళాపీఠము — సాహిత్య నికేతనము— సాహిత్య తీర్థయాత్రికులకు ఒక పవిత్ర సాహిత్య క్షేత్రము.

ప్రతిసాయంసంధ్యలో అక్కడ దర్బారులో జరిగేగోష్ఠులు — కాటూరివారి పన్నీటి జల్లులు— చెరకువాడ వారి వికటవచనాలు— జలసూత్రంవారి 'పారడి కవిత్వము'— ముని మాణిక్యం, మల్లాదివారి కథా పఠనము వ గ్నాటిగారి రాజకీయవ్యాఖ్యలు— ఆ దర్బారు వైభవాన్ని చూచి ఆనందించవలసిందే

శ్రీ కృష్ణారావుగారు సౌందర్యోపాసకులు. బందరులో కృష్ణా పత్రిక కార్యాలయములో చక్కనితోట వుండేది — సుందరశిల్పాలు వుండేవి.

ప్రతిరోజు ఉదయం కృష్ణారావుగారు ఎందరికంటె ముందుగావెళ్లి ఆ మొక్కల అందాన్ని, ఆ ఆకులపై వాలిన సీతాకోకచిలుక రెక్కలపై రంగులను, బాలారుణకిరణాలతో మెరిసిపోతున్న ముత్యాలవంటి మంచుబిందువులను ఆయున చూచి తన్మయుడైపోయాడు— అందుకనే కాటూరివారు ఆయనకి తోటానందులని పేరుపెట్టారు.

కృష్ణారావుగారు గొప్పతాత్వికుడు— వేదాంతి — దీర్ఘరోగముతో తీసుకుని తీసుకుని కూతురు మరణించినప్పుడు, ఆయున కంట తడిపెట్టలేదు — ఇతరులను పెట్టనివ్వలేదు. ఆ దుఃఖాన్ని ధైర్యంగా భరించేశక్తిని ఆయున సాధనద్వారా సంపాదించుకున్నారు—అదేవిధముగా కొడుకుపోయినప్పుడున్నూ—

మృత్యువు అంటే ఆయునకు భయములేదు. మృత్యుదేవతను ఆయున ఎంత ఉదాత్తంగా వర్ణించాడో చూడండి.

"దయామయుడు అంటే ఆమెనే అవాలి. ఆ తల్లిస్పర్శ ఎంత మృదులము—ఎంత శీతలము —రోగగ్రస్తయులై జరాజీర్ణములై శిథిలములైపోయిన శరీరాలతో బాధపడ్తున్న బిడ్డలకు ఆ బాధ తప్పించి, మళ్లాసరికొత్త శరీరము కల్పించి ఇవ్వాలని తొందరపడే ఆ తల్లి, వాత్సల్యముయుకదూ! మనమెంతటి కృతఘ్నులమంటారు. శిధిలబంధములై రాలిపోతున్న ఈ దేహాయుష్టలను తన అంకతలములోనికి చేరదీసుకుని చల్లగా నిమురుతూ బాధానివారణ చేసి నిద్రపుచ్చి కొత్త గృహమున కనువిప్పజేసే ఆ తల్లి నెవరెవరి కుందంటారు'

ఎంత ఉదాత్తమైన భావన!

"సోదరా! నీవింకా సాధకుడవేనునీ. నీవు నాలుగు వేదాంతపు ముక్కలు నోట పట్టినంత మాత్రాన సిద్ధుడవైనట్లు తలంచక—అది చాలామోసము.

సాధకుని ముఖ్యంగా చెరిపేదేమిటో తెలుసునా? అజ్ఞానముకాదు — హృదయదౌర్బల్యం కాదు— ఆత్మవంచనము — అనగా నిన్నునీవు వంచన చేసుకోవడము.

చాలమంది సాధకులను ముందుగా భంగ రిచే దిదే — ఆత్మవంచనము — ఆత్మవంచనము స్వాతిశయాన్ని పెంచి ముందుకు బోర్లదోస్తుంది. దానితో పతనం నిశ్చయం.

ధర్మగ్రంథా లెన్నో పఠిస్తావు—ఎన్నో ప్రమాణ వాక్యాలు కంఠస్థం చేసుకుంటావు— అంతటితో నీవు పండితుడవైనట్లు గురూపదేశాలు మొదలుపెట్టుతావు.

నీవు కాషాయాంబరాలు ధరించు, ధరించకపో - నీ నీతులకంటె పవిత్రుడవైనట్లు భ్రమించావా నీలో జ్ఞానదీపం ఆరిపోయిందన్న మాటే— గర్వం పతనహేతువు

విద్వత్తును సంపాదించడము ఒక కష్టం లోనిదికాదు — వాక్యార్థాలు వ్యాఖ్యానాలు చేసేనిపుణతను సంపాదించవచ్చు—వచోవిలాసం కూడా నీకు అబ్బిందా, ఒక అమాయకపు జనం నీచుట్టూచేరి ప్రణామాలుచేస్తూ పూజలు మొదలుపెట్టుతారు — ఎంతటి వంచనమోయి సోదరా—"

ఈ వెలుగులలో యిటువంటి భావాలను ప్రకటించగలవారు ఎంతటి సంస్కారవంతులై ఉండాలంటారు—

1945 జూన్ 25 వ తేదీన శ్రీ కృష్ణారావుగారు భౌతికదేహం చాలించారు—ఆయున తెలుగుపత్రికా లోకానికి చేసిన సేవకు తగిన విలువ కట్టడం యింతవరకు జరగలేదు— ప్రతిసంవత్సరం తెలుగులో ఒక ఉత్తమ పత్రికా రచయితకు — అమెరికాలో 'పులిట్జరు' బహుమతిలా—కృష్ణారావుగారి పేర ఒక బహుమతి ఇచ్చి శ్రీ కృష్ణారావుగారి స్మృతిని శాశ్వత పరిచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమో, ఆంధ్రప్రదేశ్ వర్కింగు జర్నలిస్టుల సంఘమో పూనుకోవడం ఉచితంగా వుంటుంది.

స్వాతంత్ర్యసమరయోధులకు, నటులకు, సంగీత విద్వాంసులకు, కవులకు, ఎందరికో ఏ— సన్మానాలు జరుగుతున్నాయి — కాని పత్రికా రచయిత గురించి పట్టించుకునేవారు ఎవరూ తెలుగుదేశంలోలేరు!

వింతేసంగతులు

అమ్మో! స్త్రీ రూపం

కొందరు నాయుకులకు కొన్ని నమ్మకా లుంటాయి: కొందరు ప్రొద్దున్నే లేస్తూనే దేవుడికి దణ్ణం పెడతారు. కొందరు గడియారం చూసుకుని కళ్లకద్దుకుంటారు కొందరు స్వామివారిచ్చిన తాయెత్తు నుదుటికి అద్దుకుంటారు. కొందరు భార్యను ఎదురుగా వచ్చి మంచో మంచి నారు. కొందరు ప్రొద్దెక్కిన సూర్యుని వైపు చూస్తారు. కొందరు రాత్రి ఖాళీ అయిన గ్లాసు వంక చూస్తారు. మళ్లీ నింపమని.

కొందరికి కొన్ని భయాలు లుంటాయి. ఎదురుగా పిల్లి, ఒంటి బ్రాహ్మడు, ఇల్లొంటి దుత్త కువాల మాట అటుంచి లేచేటప్పుడు మంచం కుడిప్రక్కగా లేస్తే ఆ రోజున అంతా శుభంగా జరుగుతుందని, మంచం ఎడంప్రక్కనుంచి లేస్తే ఆ రోజున తమ పార్టీలోంచి కొందరు ఏలి పోయి అవతల గ్రూపులో కలిసిపోవడం లాంటి అనర్థాలు కలుగుతాయని, పొద్దున లేస్తూనే ఆర్పేసిన బీడీ తింగ కాలిస్తే కొందరికి రోజల్లా ఆరోగ్యంగా ఉంటుంది. లేస్తూనే భార్యచేత చివాట్లుతింటే రోజల్లామహాసుఖంగాఉంటుంది ఖద్దరుటోపీ కుట్టుముందుకొచ్చేట్టు పెట్టుకుంటేకలిసొస్తుంది. కొందరికి కుట్టు వెనక్కు వుండాలి. కొందరికి ఉత్తరీయం రెండు పక్కలా వేలాడాలి. మరి కొందరికి కంఠఉరిగా బిగియాలి. కొందరికి బనీను తిరగేసి వేసుకుంటే అచ్చి వస్తుంది మరి కొందరికి కాలిమట్టి నుదుటికి పెట్టుకు బయులుదేరితే దివ్యంగా ఉంటుంది.

చోటా నాయుకుడైన సంగ్రహపతికి ఇప్పుడు చెప్పిన నమ్మకాలు, భయాలు అన్నీ ఉన్నాయి గనికితోడు మైసూరులో జరిగిన మంత్రి దేశాయి ఉదంతం వార్తల్లో రావటం, అప్పైన మైసూరు హోంమంత్రి కిట్టూరుగారు రాజీనామా చేయడం ఇది చదివినప్పటినుంచి వో కొత్త భయం పుట్టుకొచ్చింది. అది స్త్రీ భయం. ఆడది కనిపిస్తే చాలు హడలిపోతున్నాడు సంగ్రహపతి. ఆ భయంలో నిద్రపట్టక క్రిస్టీన్ కీలర్ కథలు, చదివాడు. దాంతో ఈఆడజ్వరం ప్రళయంలా ఆవహించింది.మనసు మనసులో ఉండలేదు కాలు నిలువడం లేదు. ఆకలి మందగించింది. ముఖం పీరన పడ్డది. ఏం చేయాలో అర్థంకాక అయోమయావస్థలో పడ్డాడు.

ప్రాథమిక చర్యగా తన ఇంట్లో ఉన్న వంటావిడని పాచిపని చేసే పుల్లమ్మని అంట్లు తోమే సింగిని పాలిచ్చేపాలు తెచ్చిపెట్టే పదేళ్ల లక్ష్మిని తక్షణం డిస్మిస్ చేశాడు. అయినా సర్వస్వత చేకూరలేదు. వెంటనే వో స్వామివారి దగ్గరకు పరుగెత్తి ప్రాణాచారింపడ్డాడు. వారు వో కొత్త తాయెదు ఇచ్చి ఆంజనేయస్వామిని స్మరించమని ఆదేశించారు. అంతేకాక శాకినీ ఢాకినీ ఇత్యాది పిశాచ నివారణార్థం బిదువేలు ఖర్చుతో యాగ పూజాదులు ప్రారంభించారు.

సంగ్రహపతి యిల్లు కదిలి బయుటికి వెళ్లడం లేదు. రోజా శాకినీ. ఢాకినీ ప్రసాదాలు అదుతున్నా ఇంకా ధైర్యం కుదురుకోడంలేదు. అడ్డుబొట్టులో ఆంజనేయస్వామిని స్మరించరాదని నిలువుబొట్టు కూడా పెట్టడంమొదలు పెట్టాడు. దాంతో సంగ్రహపతి ముఖాన క్రైస్తవకాసు అవతరించి ఒక నూతన శోభ వచ్చింది.

వంటకాల్లో కూడా బెండకాయుల్ని లేడీ ఫింగర్సు అంటారు. కాబట్టి విసర్జించాడు బలానికి పురుషత్వానికి ఇష్టాలయిన కంద, పెండలం లాంటి దుంపకూరల్ని ఆరగించాడు. వో వారం రోజుల్లో మనస్సు స్థిమిత పడ్డట్టు అనిపించి ఇక బయటికెళ్లి పనులు చూసుకో వచ్చు ననుకున్నాడు.

అడుగుపెట్టగానే ఎదురింటిముత్తయిదువు నీళ్ల కడవతో ఎదురయింది. 'అయ్యో! ఇదెక్కడి దుశ్శకునం!' అని నుదురు బాదుకున్నాడు. వీధిలో ఎక్కడ ఏం కొంగుకనుపించినా కళ్లు మూసుకుంటూ ఎక్కడ ఆడనవ్వు వినిపించినా చెవులు మూసుకుంటూ, గాజుల చప్పుడికి బెదిరిపోతూ, అందెల చప్పుడికి అదిరిపోతూ ఆదరా బాదరా ఆఫీసులో కొచ్చి పడ్డాడు.

ఎదురుగా టైపిస్టు అమ్మాయి లేచి నుంచుని నమస్కారం చేసింది. అయ్యో ఈ అమ్మాయిని డిస్మిస్ చెయ్యడం మర్చిపోయానే అనుకుంటూ సంగ్రహపతి అమ్మా! తల్లీ ! మాతృమూర్తీ!, పుత్రికా అలావా ! ఇదే ప్రతి నమస్కారం అంటూ ముఖం అటు తిప్పుకుని తన గదిలోకిపరుగెత్తాడు. టైపిస్టు అమ్మాయి తెల్లబోయి కూర్చోడం మర్చిపోయింది.

సంగ్రహపతిని చూడ్డానికి మొట్టమొదట వచ్చింది సూక్ష్మదర్శిరావు. రావు వస్తూనే ఒరేయ్ ! మనిద్దరం బాల్య స్నేహితులం. నువ్వు మా అమ్మాయికి ఉద్యోగం వేయించాలి' అన్నాడు. ఆ మాట వినడంతోటే ఎగిరి కుర్చీలో గెంతుక్కూర్చున్నాడు సంగ్రహపతి.

"నావల్ల కాదు కావాలంటే మీ అబ్బాయికి వేయిస్తాను."

'మా అబ్బాయి ఇంకా ఉద్యోగానికి రాందే. మా అమ్మాయి ...''

'చస్తే వేయించను.'

అంతేనా మన స్నేహం'

అంతే.'

రావు ముఖం కందగడ్డలా చేసుకుని చెంగున లేచి వెళ్లిపోయాడు.

సంగ్రహపతి గ్లాసు మంచినీళ్లు తాగి బాయ్‌ని పిలిచి ఇవ్వాళ నన్ను చూడ్డానికి ఎవర్నీ రానివ్వద్దని ఆర్డర్ ఇచ్చాడు.

సాయంత్రం నాలుగ్గంటలవేళ బాయ్ చెప్పినా వినకుండా పదిమంది కాలేజి ఆడపిల్లలు కిలకిలా గలగలా నవ్వుతూ సంగ్రహపతి గదిలోకి దూసుకొచ్చారు. వాళ్లని చూసేసరికి దడొచ్చింది. కాలేజీలో నాటకం వేస్తున్నాం. చందా ఇమ్మన్నారు. కోంబొట్లు, వాలుకళ్లు రంగు చీరలు, షిఫాన్ చీరలు, వాలుజడలు, అత్తరు వాసనలు, సంగ్రహపతిని చుట్టుముట్టాయి. ఆయునకు నోటమాట రావడం లేదు. పాములన్నీ మీదపడి కరువబోయినట్లనిపించింది.

యాభై రూపాయల టిక్కెట్లిచ్చినవే అంది వో వన్నెలాడి కళ్లు తిప్పుతూ.

'ఛీ ! పరువుకు వందటిక్కెట్లు' అంది నడుం కనిపిస్తున్న తీగలాంటి అమ్మాయి.

'సంగ్రహపతిగారు కళా పోషకులు. పరములు. ఐదొందల టిక్కెట్లిచ్చేయ్' అంది వో మూగకన్నుల పిల్ల పెదవుల చిరునవ్వుతో కదుపుతూ.

అన్నట్లుగానే టిక్కెట్లిచ్చి వాళ్లు థాంక్స్ చెప్పి వెళ్లిపోయినా సంగ్రహపతి ఈ లోకంలోకి రాలేదు. వళ్లు సల సలా కాగిపోతోంది. నేల పాతాళంలోకి దిగిపోతుంది. ఇద్దరు మనుషులు పట్టి ఇంటికితీసుకువచ్చారు. విభూతి పెట్టారు. మంత్రజలం చల్లారు. కొంచెం శాంతించినట్లు చూశాడు సంగ్రహపతి.

రాత్రి పదిగంటలవేళ సంగ్రహపతి భార్య పాలు తీసుకుని భర్త గదిలోకి అడుగు పెట్టిన మరుక్షణంలో సంగ్రహపతి కెవ్వున కేకేసి మూర్ఛ పోయాడు.

షేక్ జాన్సన్‌శాస్త్రి



విజయువాడ శివరామ కృష్ణ క్షేత్రంలో జూన్ 25 న ప్రతిష్ఠింపబడు శ్రీ కోదండరాము శిలా విగ్రహములు

విజయువాడ శివరామకృష్ణ క్షేత్రంలో నేడే విగ్రహప్రతిష్ఠలు

విజయువాడ, జూన్ 23: శ్రీరామనామ సంకీర్తన సంఘంవారి ఆధ్వర్యములో శివరామ కృష్ణ క్షేత్రమందు (సత్యనారాయణపురం స్టేషను దగ్గర) నిర్మింపబడిన శ్రీ సంతాన వేణుగోపాల శ్రీ శారదాదేవి, శ్రీ కోదండరామ శ్రీ చంద్రమౌళీశ్వర దేవాలయములు ప్రతిష్ఠా కార్యక్రమములు సోమవారం ప్రారంభమైనవి.

విజయువాడ పట్టణంలో పూర్తి పద్ధతిన నూతనంగా నిర్మింపబడిన నాలుగు దేవాలయములకు ఒకే రోజు ప్రతిష్ఠ జరగడము విజయువాడ ప్రజల ఆస్తికభక్తి ధర్మ ప్రవృత్తులకు నిదర్శనము.

మొన్న ఉదయం శాస్త్ర ప్రకారం దేవాలయ ప్రాంగణములో ప్రత్యేకముగా నిర్మింపబడిన పాకలు పందిళ్లయందు అంకురార్పణ, అగ్ని ప్రతిష్ఠాపన, మంటపారాధన కళశావాహన, మండప దేవతాపూజ, నవగ్రహారాధన వాస్తుపూజ, పర్యగ్ని కరణం జరిపారు. ప్రతిష్ఠింపబడే దేవతలవిగ్రహములను ప్రత్యేకించబడి పాకలో ఉంచుండపెట్టినారు. మంత్రోపచారములతో.

నిన్న (రెండవ రోజున) నిత్యహోమం పంచగవ్యాది, వాసంపీఠ దేవతా పూజలు ప్రత్యేకంగావినియోగింపబడినబుత్విక్కులు జరిపారు

పంచగవ్యములతో అధివాసము, నెయ్యి, పెరుగు, పాలు, వెన్న) వేసి విగ్రహములకు నలుగు పెట్టినారు.

ఈ ప్రతిష్ఠాపనా కార్యక్రమము శ్రీ శృంగేరి శారదాపీఠ ఆస్థాన విద్వాంసులు శ్రీ సుందరఘనాపాటి, జజ్జూరు వాస్తవ్యులు శ్రీ మద్దూరి రాజేశ్వర సోమయాజులగార్ల పర్యవేక్షణ క్రింద యథావిధిగా జరుగుచున్నవి.

అన్ని విగ్రహములను జలాధివాసం 23, 24, వ తేదీలలో చేస్తారు. మహోస్పణ దేశంలలో లోని పుణ్య నదులన్నిటి నుండి ఉదకములను తీసుకొనివచ్చి విగ్రహముల కభిషేకము చేయుదురు. తరువాత ధాన్యాధివాసం, శయ్యాధివాసం పుష్పం గంధాధివాసం, బింబన్యాసం, నిద్రాకలశస్థాపన, ప్రతిష్ఠాంగహోమం హోమపూర్ణాహుతి జరుపుతారు.

25 వ అనగా సోమవారం రోజున విగ్రహములను ఆలయములందు ప్రతిష్ఠించెదరు.

ఆరోజునే చంద్రమౌళీశ్వరస్వామివారి ఆలయమునందు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కూడా జరుగును. ప్రతిష్ఠావిగ్రహములకు ప్రతిష్ఠ జరిగే వరకూ మైనము కండ్లుకప్పబడినవి.

కుంభాభిషేకములు శ్రీ శృంగేరీ పీఠాధిపతులు శ్రీమదభినవ విద్యాతీర్థ స్వామివారి ప్రతినిధులు శ్రీ రామానంద భారతీ స్వాముల వారిచే జరుపబడును.

శ్రీచంద్రమౌళీశ్వర, బాలాత్రిపుర సుందరి, నందీశ్వర, విఘ్నేశ్వర ప్రతిష్ఠలు శ్రీ ముష్టి సత్యనారాయణ దంపతులు, ధ్వజ ప్రతిష్ఠ శ్రీ పోలవరపు వెంకట సుబ్బారావు దంపతులు, శ్రీ శారదాదేవి ప్రతిష్ఠ శ్రీ జొన్నవిత్తుల సీతారామాంజనేయ దంపతులు, శ్రీ రామ మందిరమున, శ్రీ హనుమత్ సీతారామలక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారి ప్రతిష్ఠలు శ్రీ నందివాడ ఉమామహేశ్వరరావు దంపతులచే జరుపబడును.

శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత శ్రీ సంతాన వేణుగోపాలస్వామివారి ప్రతిష్ఠలు శ్రీ గుండా క్రిష్ణమూర్తి శ్రేష్ఠి దంపతులచే జరుపబడును.

శ్రీ శారదాదేవి పాలరాతి విగ్రహమును శ్రీ శృంగేరి పీఠాధిపతుల వారి ఆశీర్వచన, మంత్రాక్షతలతో ప్రత్యేకముగా పంపియున్నారు.

ఈ దేవాలయాలలో ప్రతిష్ఠించే విగ్రహాలను తయారు చేసిన శిల్పి తెనాలి వాస్తవ్యులు, శ్రీ చిన్నాల రంగారావు. ఉత్సవ లోహ విగ్రహములను తయారు చేసినది. తెనాలి వాస్తవ్యులు. శ్రీ పి. బాల సుబ్రహ్మణ్యంగారు.

దేవాలయముల కట్టినవారు గుంటూరు జిల్లా తురకపాలెం మహమ్మదీయులు. దేవాలయాల నిర్మాణమునకు ఇంతవరకు సుమారు ఒక లక్షరూపాయిలు ఖర్చయినవి.ఈ క్షేత్రంలోనే శ్రీ బాలాజీ స్వామివారిచే నిర్మింపబడిన శ్రీ వేంకటేశ్వర దేవాలయ ప్రతిష్ఠ అగస్టు నెలలో జరుగునని తెలియు చున్నది.

శ్రీ రామనామ సంకీర్తన సంఘం 1951 లో స్థాపించబడింది. స్థాపకులు శ్రీ శివరామ కృష్ణానంద సరస్వతి స్వాములువారు పూర్వాశ్రమంలో వీరు డా. వావిలాల శ్రీనివాసమూర్తిగారు. అప్పటినుండి ఈ ఇరువది రెండు సంవత్సరముల నుండి హిందూ ధర్మమును భక్తి ప్రచారము చేయుచున్నది. ప్రజల సహాయసంపదలతో ఒక లక్ష ముప్పది వేలు. విలువచేసే ఒకయకరం 45సెంట్లు భూమిని సత్యనారాయణ పురం స్టేషను వద్ద సేకరించగలిగారు. ఆ స్థలంలో శ్రీ శివరామ కృష్ణ క్షేత్ర నిర్మాణమును 2 1/2 లక్షల రూపాయలతోపెద్ద హాలును చిన్న మందిరమును నిర్మించారు. ఆ స్థలంలోనే శ్రీ బాలాజీస్వామి వారిచే శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయమును, సోమవారము ప్రతిష్ఠ జరుగబోయే నాలుగు దేవాలయములు భిక్ష లిచ్చిన విరాళములతో నిర్మింపబడినవి.

ప్రతి యేడూ శ్రీరామ కోటి ఉత్సవములు 7 మొదలు 48 దినములవరకు బహు జనరంజకముగా జరుపుచున్నారు.

ప్రస్తుత పాలక వర్గం శ్రీ గుండా కృష్ణమూర్తిగారు అధ్యక్షులు, జొన్నవిత్తుల సీతారామాంజనేయులు, శ్రీ జంధ్యాల నారాయణమూర్తి శ్రీ మూరారి కోటేశ్వరరావు ఉపాధ్యక్షులు.

విశ్వనాథ రామస్వామి శాస్త్రి కార్యదర్శి. ముష్టి సత్యనారాయణ గరికిపాటి శివరామ శాస్త్రి, బెజవాడ రామశేషయ్య, సహాయ కార్యదర్శులు.

శ్రీ బయ్యన భీమయ్యగారు కోశాధికారి.

శ్రీ సంతాన వేణుగోపాలస్వామి వారి ప్రతిష్ఠ కొన్ని అనివార్య కారణముల వల్ల జరగడంలేదని కమిటీవారు తెలియ చేయుచున్నారు.

శివరామకృష్ణ క్షేత్రంలో ప్రతిష్ఠించే శ్రీ శారదా దేవి పాలరాతి విగ్రహాన్ని ఈ చిత్రంలో చూడవచ్చు.

స్వరణ్‌సింగ్ స్పష్టీకరణ

1 వ పేజీ తరువాయి

తాను పర్యటించిన నాలుగు నార్డిక్ దేశాలు ఫిన్‌ల్యాండ్, స్వీడన్, నార్వే, డెన్మార్కులు భారత ఉపఖండంలో పరిస్థితి పట్ల సదవగాహన కలిగి ఉన్నవని కూడా శ్రీ స్వరణ్‌సింగ్ వెల్లడించారు. ఈ దేశాలు మొదట్లోనే బంగ్లాదేశ్‌ను గుర్తించినవని ఆయన చెప్పారు.

ఇది ఇలా ఉండగా త్వరలో జరగనున్న ఇండో పాక్ అధికార స్థాయిచర్చలలో, ఇండియాతో పాకిస్తాన్ ఒక పరిష్కారానికి రాగలదని శ్రీ భుట్టో పేర్కొన్నట్లు కరాచీ ఇంగ్లీషు దిన పత్రిక 'సన్' తెలియ జేసింది. ఈ చర్చలు జులై 2 న ఇస్లామాబాద్‌లో ప్రారంభం కాగలవని కూడా పేర్కొన్నది.

జూన్ 24 న వ్యవసాయ కార్మికుల ప్రదర్శనలు

చౌకడిపోలు, చౌకబియ్యానికై

విజయువాడ, జూన్ 23: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ సమావేశం శ్రీ గుంటూరు బాపనయ్య, (ఎం. ఎల్. సి.) అధ్యక్షతను 14 న ఇక్కడ జరిగింది. ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ (మార్క్సిస్టు) కార్యదర్శి శ్రీ మోటూరు హనుమంతరావు హాజరయ్యారు.

భూసంస్కరణల చట్టాలను సవరించనున్నామని 1971 నుండి ప్రభుత్వం చేస్తూ వచ్చిన ప్రకటనల్ని హెచ్చరికగా తీసుకుని అనేక మంది భూస్వాములు తమ భూములను అమ్మకాలు, మార్పిడులు చేసుకోవటం జరిగింది. ప్రభుత్వం యీ అక్రమ అమ్మకాలను, మార్పిడులను అరికట్టేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని సమావేశం కోరింది.

రోజుకు రు.5లు కనీసకూలీ సాధించేందుకు తీవ్ర అందోళన జరపాలని వ్యవసాయ కార్మికులను కోరింది.

గ్రామ గ్రామాన చౌకడిపోలు పెట్టి కిలో బియ్యం 75 పైసలకు, కిలో జొన్నలు 65 పైసలకు అమ్మించాలి. కరువు పనులు విరివిగా కల్పించాలి. ప్రతి వ్యవసాయ కార్మిక, తదితర పేద కుటుంబానికి వ్యక్తి హామీపై రు.100 లు అప్పు ఇవ్వాలి మిల్లర్ల వద్ద, భూస్వాముల వద్దఉన్న ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని చౌక డిపోలకు సరఫరా చేయాలి. పేద మధ్య తరగతి రైతులు చెల్లించవలసిన శిస్తు బకాయిలు అన్ని రకాల అప్పుల వసూళ్లను వాయిదా వేయాలి. నిత్యజీవితావసర వస్తువుల ధరలను ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలి.

ఈ కోర్కెల కోసం మిగతా కష్టజీవులు ప్రజా స్వామిక శక్తులు పార్టీలతో కలసి జూన్ 24 వ తేదీన ఆయా జిల్లా, తాలూకా కార్యాలయాలవద్ద ప్రదర్శనలు జరుపవలసినదిగా గ్రామీణ పేదలకు కార్యవర్గం విజ్ఞప్తి చేసింది

రాష్ట్ర సంఘ మహాసభను వచ్చే అక్టోబరులో కృష్ణా జిల్లాలో జరపాలని నిర్ణయించబడింది.

ప్రజాస్వామ్యపరిరక్షణ సదస్సు

విజయవాడలో ఆగస్టు 10, 11, 12 తేదీలలో

విజయువాడ,జూన్ 24: దక్షిణ భారత ప్రజాస్వామ్య రక్షణ సదస్సు నిర్వహణ సన్నాహక సంఘం రెండవ సమావేశం సంఘ కన్వీనరు శ్రీ తూమాటి బాల కోటేశ్వరరావు అధ్యక్షతను జరిగింది. ఆగస్టు 10, 11, 12 తేదీలలో పై సదస్సు విజయువాడలో జరుపుటకు తీర్మానించినారు. ఈ సదస్సుకు శ్రీయుతులు జయప్రకాష్‌నారాయణ్, ఎం.సి. చాగ్లా, ఎం. పి. మధులిమాయె, (ఎం.సి.)కామరాజనాడార్, నిజలింగప్ప, వి. కె. కృష్ణమీనన్, ఎ. టి. షా, ఎ. బి. వాజపేయి, ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్, జస్టిస్ హెగ్డే, పి. కోదండ రావు, జార్జి ఫెర్నాండెజ్, విద్యార్థి నాయకులను, కార్మిక నాయకులను ఆహ్వానించుటకు తీర్మానించారు.

సదస్సుసందర్భంగా దేశ ప్రముఖుల వ్యాసాలను,నివేదికల సంపుటిని సావనీరుగా ప్రకటించుటకు శ్రీ ఎం. వి. రామమూర్తి (కన్వీనరు)గా ఉప సంఘం ఎన్నుకున్నారు. నిధుల సమీకరణకు శ్రీఉప్పలపాటివెంకటరత్నంకన్వీనరుగాఉపసంఘం వేశారు. దక్షిణభారత రాష్ట్రాలలో పర్యటించి నాయుకులను కలుసుకొనటానికి శ్రీ తూమాటి బాలకోటేశ్వరరావు,తుమ్మల చౌదరి, జి. మురళీ మోహన్, టి. ఎస్. రామారావు మరియు టి. కె. బిపిన్ చంద్ర పాల్ (కార్యదర్శి) లతో ఉప సంఘం ఏర్పాటు చేశారు.

స్వాతంత్ర్యం వచ్చిన 26 సం. ల తరువాత భారత ప్రజలు తమ దేశములోని ప్రజాస్వామిక వ్యవస్థకు ప్రమాదమును ఎదుర్కొనవలసిన దుస్థితి ఏర్పడింది. ఇంతవరకు నివురుకప్పిన నిప్పులా ఉన్న సమగ్ర నియంతృత్వ శక్తులు ఇప్పుడిప్పుడే బహిర్గతమై పట్టుదలగా పథకం ప్రకారం అధికారంలోనికి రాకల్గుతున్నవి. ప్రజల పౌరసత్వం హక్కులు వమ్ము చేయటం, ఆల్ ఇండియా రేడియోను అధికార పార్టీ తన స్వప్రయోజనాలకు వినియోగించుకోవటం, రేడియోను స్వతంత్ర వ్యవస్థ అధికారంలోనికి తెచ్చుటకు తీవ్రంగా వ్యతిరేకించారు.

అధ్యాపకుల సమ్మెకు సత్వర పరిష్కారం

శ్రీ శరీన్‌కు కె. బి. ఎస్. కళాశాల విద్యార్థుల విజ్ఞప్తి

విజయువాడ, జూన్ 24: తమ న్యాయబద్ధమైన కోర్కెలకోసం అధ్యాపకులు సమ్మె చేయడం సమంజసం అని, కాని వారి కోర్కెలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించలేక పోవడంవిచారించతగ్గ విషయం అని,కె. బి.ఎస్. కళాశాల విద్యార్థియూనియన్ విడుదలచేసిన ప్రకటనలో తెలియజేసింది. ఉపాధ్యాయులు వెంటనే సమ్మె చేయకుండా, ప్రభుత్వంతో జరిపిన సంప్రతింపులు, చేసిన విజ్ఞప్తులు ఫలించక పోవడంతో వారు సమ్మె చేయడం హర్షనీయం అని విద్యార్థులు వారికిమద్దతుగా వుంటారని యూనియన్ అధ్యక్షుడు శ్రీ కె. ప్రసాదరావు ఆ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులునష్టపోతారని ఉపాధ్యాయులుముందుగా అనేకసార్లుప్రభుత్వానికి వినతిపత్రాలు ఇచ్చారు. కాని ప్రభుత్వం వాటిని లక్ష్యపెట్టలేదు. వారి కోర్కెలు తీర్చకపోవడం వల్ల విద్యార్థులే ఎక్కువ నష్టపోతున్నారని మేము గవర్నరు సలహాదారు శ్రీ శరీన్‌కు విజ్ఞప్తి చేస్తున్నాం అని ఆయన అన్నారు. వెంటనే ప్రభుత్వం ఈ సమ్మెను పరిష్కరించాలని, లేకపోతే వారి భవిష్యత్తును కాపాడుకోవడానికి ఉపాధ్యాయుల కోర్కెలను సాధించుట కొరకు విద్యార్థులే ముందుకు రావలసి వస్తుందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం అని శ్రీ ప్రసాదరావు అన్నారు.

49 ఎరువులపంపిణీ కేంద్రాలు

మచిలీపట్నం, జూన్ 24: కృష్ణాజిల్లాలో అదనంగా 49 ఎరువుల పంపిణీ కేంద్రాలను తెరుస్తారు. తాలూకా కేంద్రంలో ఇప్పుడు 11 కేంద్రాలు ఉన్నాయి. రైతులకు సులభంగా ఎరువులు అందిజేసే వుద్దేశ్యంతో ఈ ఎరువుల కేంద్రాలను ఏర్పాటుచేస్తున్నారు ప్రతి పంచాయతీసమితిలో 3 నుండి 5ఎంపిణీ కేంద్రాలు ఉంటాయి. ఈ కేంద్రాల్ని జూన్ 27వ తెరుస్తారు. కలెక్టరు శ్రీ కె ఆర్ వేణుగోపాల్ జారీ చేసిన ప్రకటనలో పై విషయము తెలిపారు

శ్రీ ప్రమోదీచనామ సంII
జ్యేష్ఠ బహుళ నవమి
1973 జూన్ 25 సోమవారం
నవమి ఉ 6—42
దశమి తె. 5—20
రేవతి ప. 10—53
వర్జ్యం: లేదు

ముజిబ్, భుట్టో సమావేశం వార్తలపై ఢాకా ఖండన

ఢాకా, జూన్ 24: బాంగ్లా ప్రధాని షేక్ ముజిబ్ రహ్మాన్, పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ భుట్టోల మధ్య సమావేశం జరిగే అవకాశాలు ఉన్నట్లువిదేశీ పత్రికలలో ప్రచురితమైన ఊహాగానాలను బంగ్లా విదేశాంగమంత్రి శ్రీ కమల్ హుస్సేన్ నేడు ఖండించారు.

అగస్టులో జరిగే కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం షేక్ ముజిబ్ ఒట్టావా సందర్శించనున్నారు.

యుద్ధానంతర సమస్యలను గురించి భారత్, పాకిస్తాన్‌ల మధ్య త్వరలో అధికార స్థాయి సంభాషణలు జరగగలవని ఆయన అన్నారు. ఉపఖండంలో తలఎత్తిన సమస్యలపట్ల బాంగ్లాదేశ్ వైఖరిలో మార్పులేదని కూడా డాక్టర్ కమల్ హుస్సేన్ స్పష్టం చేశారు.

దక్షిణకొరియాకు పార్లమెంటరీ ప్రతినిధివర్గం పయనం

న్యూఢిల్లీ, జూన్ 24: లోక్‌సభ స్పీకర్ శ్రీ జి. ఎస్. థిల్లాన్ నాయకత్వాన అయిదుగురుసభ్యులు గల పార్లమెంటరీ ప్రతినిధివర్గం దక్షిణ కొరియాలో నాలుగు రోజులపాటు పర్యటించడానికి నేటి ఉదయం ఇక్కడినుండి బయలుదేరి వెళ్ళింది.

ప్రతినిధివర్గంలో శ్రీ థిల్లాన్‌తోపాటు రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి విద్యావతీ చతుర్వేది, లోక్‌సభ సభ్యులు శ్రీ పి. కె. దియో, శ్రీ శంకర్‌దయాల్‌సింగ్, లోక్‌సభ కార్యదర్శి శ్రీ ఎస్. ఎల్. షక్‌ధర్ ఉన్నారు

మాస్కోలో భారత చలన చిత్రోత్సవాలు

మాస్కో, జూన్ 24 సోవియట్ యూనియన్, ఇండియాల మధ్య సాంస్కృతిక సహకార్య కార్యక్రమంలో ఒక భాగంగా నెన్న యిక్కడ భారత చలనచిత్రోత్సవాలు ప్రారంభమైనాయి

మొదటి రోజున "హాథీ మేరే సాథీ"— అను హిందీ చిత్రాన్ని ప్రదర్శించారు. భారత రాయబారి శ్రీ షెల్వంకర్ కూడా ఉత్సవాలకు హాజరైనారు

ఈ ఉత్సవాలలో భారత కథాచిత్రాలు, డాక్యుమెంటరీలు మొత్తం 10 ప్రదర్శితమవుతాయి.

చంద్రునిపై ప్రతిష్ఠించిన పతాకం ప్రతిచిహ్నం

రాష్ట్రపతి శ్రీ గిరికి నిక్సన్ బహూకరణ

మద్రాసు, జూన్ 24 చంద్రోపరితలంపై అమెరికావ్యోమగాములు నెలకొల్పిన పతాకంప్రతిచిహ్నాన్ని అమెరికాఅధ్యక్షుడు శ్రీ నిక్సన్ రాష్ట్రపతి శ్రీ గిరికి పంపారు.

ఈ విషయాన్ని యిక్కడ ఒక సభలో వెల్లడిస్తూ, శ్రీగిరి శాస్త్రీయ విజయాలవల్ల కలిగే ప్రయోజనాలను మిగతా మానవులతో పాటు పంచుకోవాలన్న అమెరికా కాంక్షకు ఈ ప్రతి చిహ్నం ప్రతీక అని, శ్రీ నిక్సన్ వ్రాసిన ఒక లేఖను తాను అందుకున్నానని చెప్పారు.

లయన్సు క్లబ్ అధ్వర్యాన నిర్మించిన వైద్యకేంద్రం, కంటి ఆసుపత్రిని రాష్ట్రపతి ప్రారంభిస్తూ ఈ లేఖలో విస్తావించారు.

హైదరాబాదులో జూలై 1 న శ్రీ కొండూరి వీరరాఘవాచార్యులకు పౌర సన్మానం

హైదరాబాద్, జూన్ 24 శిల్ప సాహిత్య, వేదాంత రంగాలలో దాదాపు మూడు దశాబ్దాలనుండి తమ అమూల్య రచనలతో సేవచేస్తున్న 'చర్మనాచార్య', 'కళాప్రపూర్ణ' శ్రీ కొండూరు వీరరాఘవాచార్యులకు హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల ప్రజల తరఫున జూలై 1 వ తేదీన హైదరాబాద్‌లో పౌర సన్మానం జరుగనున్నట్లు సన్మాన సమితి తరఫున శ్రీ చామర్తి అమరేశ్వరశర్మ తెలియ చేస్తున్నారు

ఈ పౌర సన్మానోత్సవానికి తగిన సహాయ మొసగి కార్యక్రమాని జయప్రదం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సహకరించగోరువారు శ్రీచామర్తి అమరేశ్వరశర్మ 1—1—17/16 జవహర్‌నగర్, హైదరాబాద్ చిరునామాకు సంప్రదించవచ్చు.

గూఢచారి కారిగిన్ — విలియమ్సన్, ఆర్చి గుడ్విన్



'బియ్యం వాణిజ్యం చేపట్టే నిర్ణయంలో మార్పులేదు'

కేంద్ర ప్రణాళికాశాఖమంత్రి ధార్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 24: గోధుమ వాణిజ్యంలో పొందిన అనుభవాన్ని బియ్యం వాణిజ్యాన్ని చేపట్టేటప్పుడు ఉపయోగించుకోవడం జరుగుతుందని, బియ్యం వాణిజ్యాన్ని చేపట్టే విషయంలో ప్రభుత్వం వెనుకంజ వేసేదిలేదని కేంద్ర ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ డి. పి. ధార్ అన్నారు.

ప్రెస్‌క్లబ్ ఆఫ్ ఇండియా సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, గోధుమ, బియ్యం వాణిజ్యాన్ని స్వాధీనం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ గాంధీనగర్ సమావేశంలో నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని గత డిసెంబరులో విధాన్‌నగర్ ప్లీనరీసమావేశం ఆమోదించింది. ఈ నిర్ణయం ప్రకారమే ప్రభుత్వం చక్రవర్తి కమిటీని ఏర్పాటుచేసింది. ఈ నిర్ణయానికి సంబంధించిన వివిధ విషయాలను కమిటీ పరిశీలించి చేసిన సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించింది.

ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయంలో సిద్ధాంతాలకు సంబంధించిన దేదీలేదు. సరసమైన ధరలకు ప్రజలకు ఆహారధాన్యాలను అందించడం ప్రభుత్వబాధ్యత. ప్రస్తుతం దేశంలోని పరిస్థితులదృష్ట్యా, ప్రభుత్వం ఈవాణిజ్యాన్ని చేపట్టడం వినా మార్గాంతరంలేదు అని ఆయన అన్నారు.

వచ్చేనెల మొదటి వారంనుంచి రాష్ట్రాలు రూపొందించిన అయిదవ ప్రణాళికా ముసాయిదాలపై ప్రణాళికా సంఘం చర్చలు ప్రారంభిస్తుందని శ్రీ ధార్ తెలిపారు.

ఉత్పత్తిని ఇతోధికం చేయడంద్వారా ధరలపెరుగుదలను అరికట్టవచ్చునని ఆయన తెలియచేశారు.

సమావేశంలో ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ చక్రవర్తి కూడా ప్రసంగించారు.

ఈ యేడాది 115 మిలియన్ల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి

న్యూఢిల్లీ, జూన్ 24: కేంద్ర వ్యవసాయ శాఖ, ప్రణాళికా సంఘాన్ని సంప్రతించి, 1973—74 సంవత్సరంలోని ఖరీఫ్, రాబీ సీజన్‌లలో దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 115 మిలియన్ టన్నులుగా వుండాలన్న లక్ష్యాన్ని నిర్ణయించింది.

చతుర్థ ప్రణాళికాంతానికి 129 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి కావాలని లక్ష్యంగా నిర్ణయించినప్పటికి ఈ ఏడాదికి లక్ష్యంగా నిర్ణయించిన 115 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి అయిదవ ప్రణాళికాకాలంలో లక్ష్యాలకు ప్రాతిపదికగా వుంటుంది.

దేశంలో ఏర్పడిన క్షామ పరిస్థితుల కారణంగా ఈ ఏడాది పంట 100 నుంచి 102 మిలియన్ టన్నుల వరకు తగ్గిపోగలదని అంచనాగా వున్నది.

ముతక ధాన్యాలు ఉత్పత్తి 28 మిలియన్ టన్నులుగా వుండాలని నిర్ణయించారు. గత సంవత్సరం (1972—73)లో వీటి ఉత్పత్తి 23.5 మిలియన్ టన్నులు మాత్రమే. పప్పు ధాన్యాల ఉత్పత్తి లక్ష్యాన్ని 12 మిలియన్‌టన్నులమేరకు నిర్ణయించారు. ప్రస్తుత వీటి ఉత్పత్తి 11.5 మిలియన్ టన్నుల వున్నది. గడిచిన సంవత్సరాలలోని అనుభవాన్ని దృష్టిలో వుంచుకొని 1973—74 సంవత్సరానికి లక్ష్యాలను నిర్ణయించారు. ఈ ఏడాదికి లక్ష్యంగా నిర్ణయించిన 115 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తిలో ఖరీఫ్ సీజన్‌లో 67.2 మిలియన్ టన్నులు, రాబీ సీజన్‌లో 47.5 మిలియన్ టన్నులు ఉత్పత్తి కావలసి వున్నది.

ఆహార ధాన్యాలను ప్రస్తుతం 123.3 మిలియన్ హెక్టార్ల విస్తీర్ణంలో పండిస్తున్నారు. ఈ ఏడాది ఈ విస్తీర్ణాన్ని 126.2 మిలియన్ హెక్టార్లకు హెచ్చించగలరని అంచనా. గోధుమ, వేసవిలో పండించే వరి, కాయ ధాన్యాలను హెచ్చు విస్తీర్ణంలో పండిస్తారు.

గృహబలం

26-6-73 మంగళవారం

శ్రీ ప్రమాదీచ జ్యేష్ఠ బహుళ ఏకాదశి తెల్లవారుజామున 3—30కు అశ్విని పగల 10—15కు స్మార్తఏకాదశి ఈ రోజు వర్జ్య దుర్ముహూర్తములను గమనించి ప్రయాణములు నూతన వృత్తి స్వీకారము చేయవచ్చును.

మేషం: అనుకూలమయినరోజు. ఉత్సాహంతో మీ కార్యక్రమాలు నెరవేరుస్తారు. బంధుమిత్రులతో అంతరంగిక విభేదాలువున్నా సాహిత్య కళారంగాలలో ఆసక్తి చూపుతారు. శత్రురోగ ఋణాల ప్రభావం అదుపులో వుంటుంది.

వృషభం: మీ కార్యక్రమాలు చురుకుగా సాగి మంచి ఫలితం పొందుతాయి. వృత్తి ఉద్యోగ రంగాలలో ప్రత్యర్థుల పోటిని ఎదుర్కొని నిలబడగలరు. సంఘంలో కీర్తి ప్రతిష్టలుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది

మిధునం: ఎంత వ్యతిరేక వాతావరణం వున్నా మీ మాటల నేర్పరితనంతో శత్రువులను సయితం శాంతింపచేయుగగలరు. కుటుంబ సౌఖ్యం భోజన సౌకర్యం లభిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహం వుంటుంది.

కర్కాటకం: శుభపుణ్యకార్యాలకు విందులకు విలాసాలకు అధిక వ్యయం చేస్తారు. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు. మీ మంచితనం వల్ల ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిలో ప్రోత్సాహం సంభవం.

సింహం: బరువు బాధ్యతలు గల వృత్తి ఉద్యోగాలు నిర్వహించినా గుప్తమార్గాల ధనాదాయం వుంటుంది. శుభపుణ్య కార్యాలకై ప్రయాణాలు అధిక వ్యయంసంభవం.

కన్య: యోగవంతమయిన రోజు. వృత్తి ఉద్యోగాలలో అధికమయిన ప్రోత్సాహం లభిస్తుంది. శుభవార్తలు వింటారు. కుటుంబంలో సౌఖ్యం, విందులు ప్రయాణ సూచనలు సంభవం.

తుల: వృత్తి వ్యాపార రంగాలలో పోటీ తీవ్రంగా వుంటుంది. లాభం స్వల్పం. కాని మీరు పైకి గంభీరంగా వుంటారు. శుభపుణ్య కార్యాలలో పాల్గొంటారు. సంఘంలో గౌరవం, బంధుమిత్రులతో సమాగమం, సంభవం.

వృశ్చికం: తెలివితేటలతో కొన్ని కార్యాలు సాధిస్తారు. గుప్తమార్గాల ధనాదాయం వున్న ఖర్చులు ప్రవాహంగా వుంటాయి. విందులు, విలాసాలలో మునిగి తేలతారు. శుభకార్యాలలో పాల్గొంటారు.

ధనుస్సు: వృత్తి ఉద్యోగాలలో అదనపు బాధ్యతలు, స్థానచలన సూచనలు వుంటాయి. మీ కోరికలు అధికంగా వుంటాయి. గుప్తశత్రువులున్నా ఏమీ చేయజాలరు.

మకరం: అనుకూలమయిన రోజు. వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహం వుంటుంది. శుభపుణ్య కార్యాలలో పాల్గొంటారు. బంధుమిత్రులతో విందులు, విలాసాలు అనుభవిస్తారు. అధిక వ్యయం సంభవం.

కుంభం: బంధుమిత్రుల సమస్యలు, గృహ సమస్యలు అధికంగా వుంటాయి. వృత్తి ఉద్యోగాలలో సాధారణ పరిస్థితులుంటాయి. చేసిన ప్రయత్నాలు కొన్ని ఫలిస్తాయి.

మీనం: మీ మంచితనం, తెలివితేటలు ఉపయోగపడ ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి ఉద్యోగాలు భారంగా వున్నా తగిన ప్రోత్సాహం వుంటుంది. విలాసజీవనం సంభవం.



అపోలో—17 అమెరికన్ వ్యోమగాములు, తమ సతీమణులతో సహా జూన్ 19 న ఢిల్లీకి వచ్చినప్పుడు పాలం విమానాశ్రయం వద్ద విజ్ఞానశాస్త్ర సాంకేతిక శాఖ కార్యదర్శి శ్రీ వి. రామచంద్రన్, ఢిల్లీలోని అమెరికా రాయబారి కార్యాలయం ఉద్యోగులు స్వాగతం చెప్పినప్పటిచిత్రం

ఇండియాకు ఆహారధాన్యాలు, ఎరువుల సరఫరాకు కెనడా సమ్మతి

త్వరలో రెండుదేశాల అధికారుల చర్చలు: శ్రీమతి గాంధి పర్యటన సమాప్తి సందర్భంగా సంయుక్తప్రకటనలో వెల్లడి

అట్టావా, జూన్ 24: భారత దేశానికి ఆహార ధాన్యాలను, ఖాద్యతైలాలు, ఎరువులను సరఫరా చేసే విషయాన్ని "త్వరగా పరిశీలించడానికి" కెనడా అంగీకరించింది.

భారత ప్రధాని శ్రీమతి గాంధి 8 రోజుల పాటు కెనడాలో పర్యటన జరిపిన అనంతరం వెలువడిన ఒకసంయుక్త ప్రకటనలో, స్వయం సమృద్ధికై భారతదేశం చేస్తున్న కృషిలో ఆ దేశంలో తోడ్పడే నిమిత్తం ఈ చర్య తీసుకొంటున్నట్లు వివరించడం జరిగింది.

భారత, కెనడాల ప్రధాన మంత్రు లిద్దరూ ప్రపంచ ఆహార పరిస్థితి గురించి చర్చించారు. ఆహారోత్పత్తిని అధికం చేయడానికి భారత దేశం చేస్తున్న ప్రయత్నాలను కెనడాప్రధాని శ్రీ ట్రూడూ హర్షించారు.

ఏ ప్రాతిపదికపై భారతదేశానికి ఆహార ధాన్యాలను సరఫరా చేయడం జరుగుతుందో ఈ ప్రకటన వివరించ లేదు. అయితే ఈ సరఫరాలు పరిమితంగా మాత్రమే జరుగవచ్చునని సూచనగా వున్నది. భారీఎత్తున సహాయం చేయటని భారతదేశం కోరలేదని శ్రీ ట్రూడూ తెలిపారు. ఆహార ధాన్యాల సరఫరాకు సంబంధించిన వివరాల గురించి చర్చించే నిమిత్తం ఉభయ దేశాల అధికారులు సమావేశం జరపాలని నిర్ణయించినట్లు ఆ సంయుక్త ప్రకటన తెలియజేసింది.

అంతర్జాతీయ రంగంలో ఉద్రిక్తతలు సడలడంపట్ల ఉభయదేశాల ప్రధానులు హర్షం వ్యక్త పరిచారు. సంఘర్షణకు వేలవుగా వున్న ప్రాంతాలలో కూడా శాంతి నెలకొనగలదన్న ఆశాభావాన్ని వీరు వ్యక్తం చేశారు.

భారత ఉపఖండంలో ప్రస్తుతం ఏర్పడి వున్న ప్రతిష్టంభనను తొలగించడానికిచేస్తున్న ప్రయత్నాలను శ్రీ ట్రూడూ హర్షించారు. ఉపఖండంలోని దేశాలు చర్చలు జరిపి అపరిష్కృతంగా వున్న సమస్యలను పరిష్కరించుకోవాలని ఇద్దరు ప్రధానులు అంగీకరించారు.

త్వరలోనే బాంగ్లాదేశ్‌కు ఐక్యరాజ్యసమితిలోనూ, ఇతర అంతర్జాతీయ సంస్థలలోనూ స్థానం లభించగలదన్న ఆశాభావాన్ని వీరు వ్యక్తం చేశారు. కామన్వెల్త్‌లో బాంగ్లాదేశ్ సభ్యత్వాన్ని హర్షించారు.

మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితిఏర్పడి వుండడంపట్ల ప్రధాను లిద్దరు ఆందోళన వ్యక్త పరిచి, 1967 నవంబరు తీర్మానానికి తమ మద్దతును తెలిపారు. ఈ తీర్మానం ప్రాతిపదికగా, ఆ ప్రాంతంలో సుస్థిరశాంతి ఏర్పడాలని వారు కోరారు.

వియత్నాం శాంతి ఒప్పందాలను ఖచ్చితంగా అమలు జరపాలని వారు కోరారు.

గూడూరులో అగ్నిప్రమాదం

బస్సుస్టాండువద్ద అనేక షాపులు, పూరిళ్లు దగ్ధం

గూడూరు, జూన్ 24: నిన్నసాయంత్రం 7 గంటలకు చెలరేగిన గూడూరు బసుస్టాండులో మునిసిపల్ ప్రయాణీకుల వసతి గృహం, 3 మునిసిపల్ బంకులు, 17 పూరిపాకలతో కూడిన షాపులు, పూర్తిగా కాలిపోయినవి. కూల్ డ్రింక్ షాపులు హోటళ్ళు, ప్లాస్టిక్ మంచాలు తయారుచేసే షాపులు, కిరసనాయిలు అంగడి, నిమ్మకాయల కమీషన్ దుకాణాలు బసు మెకానిక్, విడిభాగాల షాపులు, మోర అగ్ని ప్రమాదానికి గురి అయినవి. 2షాపులలో 11 వందల రూపాయలు కరెన్సీ నోట్లు కాలిపోయినవి, అనధికార అంచనా ప్రకారం నష్టం రు. 50 వేలు అని తెలిసింది. ఉత్తరపు చివరనున్నపూరిపాకలోని కిరసన్ లాంతరు మంటతో ప్లాస్టిక్ వైర్ లతో వున్న అంగడి కాలడంతో అగ్ని ప్రమాదం ప్రారంభమైనది. బసు స్టాండు ప్రక్కనే వున్న ఫైర్ స్టేషన్ నుండి అగ్ని మాపక దళ యంత్రాల్ని, సిబ్బంది ఫైర్ ఆఫీసర్ వచ్చి మంటలు ఆర్పుటకు ప్రయత్నించినను, అదుపులోకి రాలేక పెద్ద ప్రమాదంగా గుర్తించి, నెల్లూరుకు ఫోనుచేసి, ట్రెయిలర్లు బసు తోకూడిన యంత్రంతో రాత్రి 12 గంటలకు వరకు మంటలు ఆర్పారు.

గూడూరు డివిజన్‌లో ట్రెయిలర్ బసు తో కూడిన ఫైర్ యూనిట్ లేక పోవడం చాలా బాధాకరంగా ఉన్నది.

తూర్పుగోదావరి జిల్లాలో మూడు అగ్నిప్రమాదాలు

రు. 15 లక్షల ఆస్తినష్టం

కాకినాడ, జూన్ 24: తూర్పు గోదావరి జిల్లా పశువుల్లంక, గుమ్మిలేరు, గొల్లప్రోలు గ్రామాలలో జూన్ 18, 19 తేదీలలో సంభవించిన అగ్నిప్రమాదాలవల్ల సుమారు 200 యిళ్ళు దగ్ధమయాయి. 400 కుటుంబాలు నిరాశ్రయులయారు.

అగ్నిబాధిత కుటుంబాలకు రు. 100లు చొప్పున జిల్లాకలెక్టరు ఆర్థిక సహాయం మంజూరుచేశారు.

గుమ్మిలేరు అగ్ని ప్రమాదంలో ఒకరికి ఒళ్ళుకాలింది. మొత్తం యీ మూడు ప్రమాదాలవల్ల రు. 15 లక్షల ఆస్తి నష్టమైన అంచనా వేశారు.

విద్యార్థుల మార్పిడి కార్యక్రమం రద్దు

హైదరాబాద్, జూన్ 24: ఉస్మానియా విశ్వవిద్యాలయం, అమెరికాలోని మిన్నిసోటా విశ్వవిద్యాలయాలమధ్య విద్యార్థుల మార్పిడి కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం అంగీకరించకపోవడంచేత రద్దుచేశారు.

లండన్ జూన్ 24: కెనడా పర్యటన ముగించుకొని ప్రధాని ఇందిరాగాంధి తిరిగి వచ్చునప్పుడు లండన్‌లో బ్రిటిష్ ప్రధాని ఎడ్వర్డ్ హీతను కలుసుకొంటారని అధికార రీత్యా తెలిసింది.

స్కైలాబ్ వ్యోమగామి కెర్విన్‌కు అస్వస్థత

హ్యూస్టన్, జూన్ 24: భూమికి తిరిగి వచ్చిన స్కైలాబ్ వ్యోమగాములలో ఒకరు యింతకు ముందు ప్రయాణం చేసిన అమెరికా వ్యోమగాములందరికన్నా ఎక్కువఅస్వస్థతులుగా వున్నట్లు, అయితే ఆయన త్వరలో పూర్తిగా కోలుకుంటారని వైద్యులు తెలియ చేశారు.

ఇంతకు ముందెన్నడూ ఏ మానవులు సాధించని విధంగా సుదీర్ఘకాలంపాటు అంతరిక్షంలో గడిపి నిన్న పసిఫిక్‌లో అవతరించిన పిమ్మట వ్యోమగాములలో ఒకరైన డాక్టర్ జోసెఫ్ కెర్విన్ తూలుతూ అస్వస్థులుగా కనిపించారు. ఒకరి సహాయం లేకుండా ఆయన నడవడానికి అశక్తులుగా వున్నారు. శారీరిక అవసటపై జరిపిన ప్రయోగాలను ఆయన పూర్తి చేయలేక పోయారు. ఒకసారి ఆయన వాంతి చేసుకున్నారు అని డాక్టర్ రాయిస్ హాకిన్స్ చెప్పారు. స్కైలాబ్ కమెండర్ శ్రీ కాన్రాడ్‌కు కూడా మానసిక స్వాస్థం తప్పింది కాని రెండు గంటలలో ఆయన కోలుకొన్నారు.

భూమి ఆకర్షణకు సర్దుకోవడంలో కాన్రాడ్ కన్నా వీట్జ్ మరింత బాధ పడ్డారు. కాని కెర్విన్‌లా ఆయన అస్వస్థులు కాలేదు.

బెర్లిన్ జూన్ 24: ఆర్థిక పారిశ్రామిక సాంకేతిక రంగాలలో పరస్పర సహకారానికి అంగీకరిస్తూ తూర్పు జర్మనీ, ఫ్రాన్సుదేశాలు ఒక ఒప్పందంపై సంతకాలు చేశాయి.

మోటారు వాహనాల హెడ్‌లైట్లకు నలుపు రంగు

పోలీసుకమిషనరు ఉత్తరువు

హైదరాబాద్, జూన్ 24: అన్నిరకాల మోటారువాహనాల, స్కూటర్ల, మోటారు సైకిళ్ళ హెడ్‌లైట్లపై సగభాగాన్ని నలుపు రంగుతోగాని, మరియేయితర నలుపుపదార్థంతోకాని కప్పివేయాలని, జూలై 1 వ తేదీనుండి 5 వ తేదీలోగా యీ ఉత్తర్వును అమలుజరపని పక్షంలో పోలీసులు ఆయామోటారువాహనాల యజమానులపై చర్యలు తీసుకొంటారని, పోలీసు కమీషనర్ నిన్న యిక్కడ ప్రకటించారు.

మరింత ఉధృతంగా ఆందోళనకు అధ్యాపకుల నిర్ణయం

విజయవాడ, జూన్ 24: ఆంధ్ర అనుబంధ కళాశాలల అధ్యాపకులు రేపు లేదా ఆ మరుసటి రోజునుండి తమ ఆందోళనను తీవ్రతరం చేయడానికి నిర్ణయించినట్లు, యీ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. జి. మాణిక్యాలరావు నేడిక్కడ తెలియజేశారు.

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యీ అధ్యాపకులు 20 వ తేదీనుండి నిరవధికంగా సమ్మె చేస్తున్నారు.

ఇంతవరకు సమ్మెలో 48 అనుబంధ కళాశాలలకు చెందిన సుమారు 2 వేలమంది అధ్యాపకులు సమ్మె చేస్తున్నారని, త్వరలో మరో 5 కళాశాలల అధ్యాపకులు సమ్మెలో చేరగలరని, ఆయన వివరించారు.

కళాశాలల అధ్యాపకుల సమన్వయ మండలి ఒకటి రెండు రోజులలో విజయవాడలో సమావేశమై సమ్మె పరిస్థితిని సమీక్షిస్తుంది — అని శ్రీ మాణిక్యాలరావు తెలిపారు.

విజయవాడలో నల్గొండజిల్లా దొంగల పట్టివేత

విజయవాడ, జూన్ 24: నల్గొండజిల్లా నడిగూడెం గ్రామస్థుడు శ్రీ చల్లంచర్ల నారాయణ యింటి నుండి మే 15వ తేదీన రు. 36 వేల విలువ చేసే బట్టలూ, బంగారంనగలు అపహరించబడ్డాయి.

అప్పటి నుండి దొంగల ఆచూకీ తెలియడం లేదు.

అయితే విజయవాడ 2 టవున్ పోలీసుసబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. నీలభద్రరావు యిచ్చిన సమాచారాన్ని అందుకొని ఆయన సహకారంతో హుజూర్‌నగర్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్, శ్రీ కె. రామచంద్రసింగ్ యీ దొంగతనంతో సంబంధంగల రఘు సుదర్శనరావును, అతని అనుచరుని 23వ తేదీన యిక్కడ అరెస్టు చేశారు.

వీరి వద్ద రు. 3 వేల విలువ చేసే బంగారు నగలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

పసిఫిక్‌లో అణ్వస్త్ర పరీక్షా ప్రాంతానికి యుద్ధనౌకల తరలింపు

ఆస్ట్రేలియా, న్యూజిలెండ్‌ల చర్య

కాన్‌బెర్రా, జూన్ 24: పసిఫిక్ మహా సముద్రంలో అణ్వస్త్ర పరీక్షలను జరిపే ప్రయత్నాన్ని విరమించాలని ఫ్రాన్స్‌కు అంతర్జాతీయ న్యాయస్థానం ఆదేశాలు జారీచేసిన తర్వాత 24 గంటలలోనే అణ్వస్త్ర పాటవ పరీక్షలు జరగకుండా చర్యకైకొనే నిమిత్తం ఆస్ట్రేలియా, న్యూజిలెండ్‌లు విస్తృ తమ యుద్ధ నౌకలను ఆ ప్రాంతానికి పంపాయి.

అణ్వస్త్ర పాటవ పరీక్షలు జరగకుండా తాత్కాలికంగా ఇంజక్షన్ జారీచేయాలని కోరుతూ ఆస్ట్రేలియా, న్యూజిలెండ్‌లు చేసుకొన్న అభ్యర్థనలపై హేగ్‌లో ప్రపంచ న్యాయస్థానం పైవిధంగా రూలింగ్‌నిచ్చింది.

నైరోసియా, జూన్ 24: సైప్రస్‌లో శుక్రవారంరాత్రి గెరిల్లాలదాడిలో ఇద్దరు మరణించారు. మరి ఇద్దరకుగాయాలు తగిలాయి. గెరిల్లాలు బాంబులు కూడా దాడిలో ఉపయోగించారు.

లాటిన్ అమెరికాదేశాల్లో ఇండియా పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలు

న్యూఢిల్లీ, జూన్ 24: పారిశ్రామిక రంగంలో యిప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న లాటిన్‌అమెరికా దేశాలలో మనదేశంలో తయారయిన ఇంజనీరింగ్ పరికరాలు ఎక్కువగా అమ్ముడుపోయే అవకాశాలు హెచ్చుగా ఉన్నాయని, యిటీవల జమైకా, పెరూ, అర్జంటీనా, బ్రెజిల్, కొలంబియా మున్నగు దేశాలలో పర్యటించిన భారత ప్రతినిధి బృందం అభిప్రాయపడింది.

ఈ ప్రతినిధి బృందానికి శ్రీ రేసక్‌సింగ్ నాయకత్వం వహించారు.

ఆయన ఆంధ్రప్రభ ప్రతినిధికి తమ పర్యటనలో కలిగిన అభిప్రాయాల గురించి వివరించారు.

భారతదేశ పారిశ్రామికప్రగతిపట్ల సద్భావనలు గల ఆ దేశాలలో పరిశ్రమలు స్థాపించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అసలు వారు మన పారిశ్రామిక విధానాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

జపాన్ పశ్చిమ యిరోపా దేశాల ఉత్పత్తులు ఈ దేశాలలో విక్రయించబడుతున్నప్పటికి మన ఎగుమతులకు ఎట్టి అవాంతరాలు లేవు. అయితే యిందు నిమిత్తం భారత—లాటిన్ అమెరికా దేశాల మధ్యనే వాణిజ్యం ప్రారంభం కావాలి. లాటిన్ అమెరికా—ఇండియాల మధ్య నౌకారవాణాను ప్రారంభించడానికి ఎలాంటి కష్టాలు లేవు.

బ్రెజిల్—అర్జంటైనాల మధ్య బ్యాంక్ లైన్ అను కలకత్తా నౌకా రవాణా జరుగుతోంది. ఇదే విధంగా సింధియా షిప్పింగ్ కంపెనీ ద్వారా కారిబ్బియన్ ప్రాంతంలోనే సరుకా రవాణా జరుగుతున్నది.

కొలంబియా — పెరూల మధ్య పనామా కాలువ ద్వారా రవాణా జరిగే అవకాశాలున్నాయి. చాలామంది వాణిజ్య వేత్తలు కూడా నౌకల ద్వారా వివిధ వస్తువుల రవాణాకు యిష్టపడుతున్నారు.

అయితే ఆయా దేశాలలో మనం ఉత్పత్తులు విరివిగా అమ్ముడు పోవడానికి నాణ్యత, ధర ముఖ్యంగా పరిగణకు వస్తాయి. ముఖ్యంగా ప్రత్తి, నూలు వస్త్రాలు, సిమ్మెంటు, కాగితం, విద్యుత్ కేంద్రాల ఏర్పాటు, సరఫరా యంత్రాంగము, పెట్రోలియం రసాయనాలు వంటి వివిధ పరిశ్రమలు మనం అక్కడ ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి.

అక్కడ ఉమ్మడిరంగంలో మనదేశ పారిశ్రామిక వేత్తలు పైరకం పరిశ్రమలు నెలకొల్పవచ్చును. ఇందు నిమిత్తం నూలు, పంచదార పరిశ్రమల నిపుణులను వెంటనే ఆ యా దేశాలకు పంపవలసి ఉంది అని సింగ్ చెప్పారు.

ఇది యిలా ఉండగా ఇంజనీరింగ్ పరికరాలను ఎగుమతి చేసే వ్యాపారులు లాటిన్ అమెరికా దేశాలకు తమ ఎగుమతులను పెంపు చేసుకుందుకు తగు కృషి చేయాలి.

ఉమ్మడి రంగంలో సైకిలు పరిశ్రమ

ఈ ప్రతినిధి బృందంలో ఇద్దరు సభ్యులు యింకా కొలంబియాలోనే ఉండి, అక్కడ ఉమ్మడి రంగంలో సైకిలు పరిశ్రమ, ఎయిర్—కండిషన్ పరికరాల పరిశ్రమను నెలకొల్పే విషయమై కాంట్రాక్టులను సిద్ధం చేస్తున్నారు. వారు తిరిగి వచ్చిన పిదప యీ పరిశ్రమల ఏర్పాటు విషయం వెల్లడి అవుతుందని శ్రీ సింగ్ వివరించారు.

ఇంజనీరింగ్ ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి మండలి లాటిన్ అమెరికా దేశాలలో రెండు కార్యాలయాలను, వేర్‌హౌస్‌లను తెరవాలని యోచిస్తున్నది.

ఇండియాకు 110 కోట్ల డాలర్ల విదేశీ సహాయం

ప్రస్తుత సంవత్సరంలో సమకూర్చడానికి కన్సార్టియం దేశాల అంగీకారం

న్యూఢిల్లీ, జూన్ 24: ఇండియాకు ఈ సంవత్సరం మొత్తం 2600 లక్షల డాలర్ల మేరకు విదేశీ సహాయం లభించగలదు.

ప్రపంచ బ్యాంకు ఏర్పాటు చేసిన ఇండియా సహాయక దేశాల కన్సార్టియం సమావేశానికి హాజరైన పిమ్మట పారిస్‌నుంచి తిరిగివచ్చిన వెంటనే ఆర్థికవ్యవహారాల కార్యదర్శి శ్రీ ఎమ్. జి. కౌల్ ఈ విషయాన్ని పత్రికాగోష్ఠిలో వెల్లడించారు.

ఇండియాకు ఈ సంవత్సరం 110కోట్ల డాలర్లమేరకు సహాయం అందజేయడానికి కన్సార్టియం సభ్యులు వాగ్దానం చేయడమో లేదా సూచన చేయడమో జరిగిందని శ్రీ కౌల్ తెలియజేశారు.

ఇండియాకు ప్రస్తుతసంవత్సరంలో 120 కోట్ల డాలర్ల మేరకు సహాయం అందజేయాలని ప్రపంచ బ్యాంకు చేసిన సిఫారసుకు కన్సార్టియం దేశాలు అంగీకరించిన మొత్తం దాదాపు దాని దగ్గరలో వున్నది.

కన్సార్టియంలోని వివిధ దేశాలు ఎంత మేరకు సహాయం సమకూర్చ నున్నదీ నిర్దిష్టంగా చెప్పడం సాధ్యంకాదని శ్రీ కౌల్ చెప్పారు. అయితే కన్సార్టియం దేశాలుఅంగీకరించిన పై మొత్తంలో అమెరికా సహాయాన్ని చేర్చలేదని ఆయన అన్నారు.

విదేశీ సహాయం వాగ్దానాలు 110 కోట్ల డాలర్లమేరకు వున్నప్పటికీ సహాయం పంపిణీ ఈ ఏడాది 98 కోట్ల డాలర్లువుండవచ్చునని ఆయన తెలియ జేశారు. గత సంవత్సరం పంపిణీచేసిన దానికంటే ఇది స్వల్పంగా ఎక్కువ. 870 లక్షల డాలర్ల అమెరికా సహాయంతో సహా 8960 లక్షల డాలర్ల మేరకు గతఏడాది సహాయం లభించింది.

అయితే 72 కోట్ల డాలర్లమేరకు వున్న తిరిగి చెల్లించవలసిన ఋణాల భారాన్ని కూడా పరిగణనలోనికి తీసుకుంటే మొత్తం లభించే సహాయం 26 కోట్ల డాలర్లు మాత్రమే.

ఇండియా ఎదుర్కొంటున్న సమస్యలపట్ల కన్సార్టియం మిక్కిలి సానుభూతి దోరణిని ప్రదర్శించింది. దుర్భిక్షం కారణంగా వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో ఇండియా ఎదుర్కొన్న వివిధ చిక్కులను గురించి కన్సార్టియం పరిగణనలోనికి తీసుకొన్నది. ఇన్ని అవాంతర పరిస్థితులు ఎదురైనప్పటికీ సాధించిన అభివృద్ధిని కన్సార్టియం మిక్కిలి ప్రశంసించింది.

అమెరికా వైఖరిగురించి పత్రికలవారు ప్రశ్నించగా "అమెరికా మిక్కిలి స్నేహ పూర్వకమైన దోరణితో వ్యవహరించింది. ఋణాల చెల్లింపును వాయిదా వేసే కార్యక్రమంలో ఇతర దేశాల వైఖరితో అమెరికా పూర్తిగా ఏకీభవించింది" అని శ్రీ కౌల్ సమాధానము యిచ్చారు.

"తాను ఎంత మేరకు సహాయం ఇవ్వనున్నదీ కన్సార్టియం సమావేశంలో చెప్పడం అమెరికాకు ఇంతవరకు ఆనవాయితీలేదు. అంతేకాకుండా విదేశ సహాయ కార్యక్రమాలపై ప్రస్తుతం అమెరికన్ కాంగ్రెసులో చర్చలు జరుగుతున్నవి. కాంగ్రెసు ఒక ప్యాకేజీ పథకాన్ని ప్రతిపాదించింది. ఈ కొత్తపథకం గురించి ఇతర దేశాలతో అమెరికా చర్చించే అవకాశమున్నది" అని శ్రీ కౌల్ వివరించారు.

ఫ్రాన్సు స్వీడన్‌లతో ఇప్పటికే ఒడంబడికలు జరిగాయనీ, రానున్న నెలల్లో ఇతర సహాయక దేశాలతో ఒప్పందాలపై సంతకాలు జరిగే అవకాశం లేకపోలేదని శ్రీ కౌల్ చెప్పారు

ప్రస్తుత సమస్యపై అసెంబ్లీకి ఉపఎన్నికలు

శ్రీ బెజవాడ పాపిరెడ్డి సూచన

హైదరాబాద్, జూన్ 24: ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యులందరూ తమకిష్టమైన ఒక ప్రదేశంలో సమావేశమై, ప్రస్తుత సంక్షోభానికి ఒక పరిష్కారమార్గాన్ని యోచించినట్లయితే, కేంద్రం యీ విషయంలో ముందడుగు వేయడానికి అవకాశం ఉంటుందని రాజ్యసభ సభ్యుడు శ్రీ బి. పాపిరెడ్డి నిన్న యిక్కడ ఒక ప్రకటనలో సూచించారు.

రాష్ట్ర స్థాయిలోనే పరిష్కారం కుదరాలని వాంఛిస్తున్న కేంద్రం ఆంధ్రప్రదేశ్ నాయకులను ఢిల్లీకి ఆహ్వానిస్తుండడం, వారి స్థితులను తమ చేతులలో వుంచుకోవడానికి చేస్తున్న ప్రయత్నమని ప్రజలు సందేహించే ప్రమాదం ఉందని ఆయన స్పష్టంచేశారు.

తను కిష్టమైన వారిని నాయకుని చేయాలన్న తలంపుతో కేంద్ర నాయకులు ఆంధ్రోద్యమం స్వరూప స్వభావాలను విస్మరించారు. ఇప్పటికీ కేంద్రం వాస్తవాలను గుర్తించలేదు—అని శ్రీ పాపిరెడ్డి విమర్శించారు.

ప్రజాస్వామ్యమే అమలు జరుగుతూవుందని కేంద్రం భావించినట్లయితే రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే అవకాశాన్ని శాసన సభ్యులకు వదిలివేయాలి అని శ్రీ పాపిరెడ్డి అభిప్రాయ పడ్డారు.

లేకాని పక్షంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న అసెంబ్లీ స్థానాలకు ప్రస్తుతసమస్యపై ఉపఎన్నికలు జరిపితే, అది చిన్నతరహా అభిప్రాయసేకరణ అవుతుందని, తద్వారా తగు నిర్ణయాలు చేకొనవచ్చునని శ్రీ పాపిరెడ్డి స్పష్టం చేశారు.

బెంగాల్‌లో ఉధృతంగా వరదలు

జల్‌పాయ్‌గురి, జూన్ 24: ఎగువ భూభాగ ప్రాంతాలలో భారీవర్షాలు కురిసిన ఫలితంగా నిన్న తీస్తానది వరదలతో ఉప్పొంగుతున్నట్లు ఇక్కడకు అందిన వార్తలవలన తెలిసింది. బసుసుజా, హల్దిబారి, కమెహినాయ్ లలో వరదల హెచ్చరిక చేశారు

బహార్ స్ప్రే

చల్లితే పండుతుంది చెఱకు కొల్లలుగా!

(చెఱకు పార్ముల్యా)

చెఱకు అత్యుత్తమంగా పండేందుకు తగిన భూమి, మంచి విత్తనం మరియు రసాయనిక ఎరువులతో సరిపోదు, ఉత్తమ శ్రేణికి చెందిన అణు పోషక పదార్థం కూడా అవసరం. అదే బహార్ స్ప్రే—చెఱకు పార్ముల్యా!

చెఱకు పార్ముల్యా చెఱకు పోషణ కోసం ఒక సంతులిత సమ్మిశ్రణం. దానివలన మొక్కకు సంపూర్ణ ఆహారం లభిస్తుంది. ఈ స్ప్రే వలన మొక్కలకు కేవలం భూసారం మరియు ఎరువుల వలన చేకూరగల పోషణ లభించుటయే గాక, లోపించిన పోషణ పదార్థాలు కూడా లభిస్తాయి, మొక్కలకు శక్తి కూడా లభిస్తుంది. వాటి వ్రేళ్లు దృఢంగాను, చెఱకులు పొడుగు ఎదిగి, తీపిదనం పెరిగి రసవంతంగా తయారవుతాయి—దిగుబడి చాలా అధికంగా లభిస్తుంది.



బహార్ స్ప్రే వాడండి
శ్రమకు పూర్తి ఫలితం వాడండి!

ది ఎగ్రికల్చరల్ యాక్సెసరీస్ కంపెనీ
డి 3, ఆకాశ్ దీప్, ఫ్రెంచ్ బ్రిడ్జ్, బొంబాయి-8 మహారాష్ట్ర.

ASP/AA/B-2 Tel

ఆంధ్రప్రదేశ్ లో డిస్ట్రిబ్యూటర్లు:
1. మెసర్స్ గోవర్ధన్ ఏజన్సీస్, గోపాలరెడ్డి రోడ్డు, విజయవాడ—2, కృష్ణాజిల్లా. 2. మెస్సర్స్ మారిగే బజార్స్, 383, పండిట్ నెహ్రూ రోడ్డు, ఆదోని, కర్నూలుజిల్లా. 3. మెస్సర్స్ పాడిపంటలు డిపో, ప్రొద్దుటూరు, కడప జిల్లా. 4. మెస్సర్స్ రామా ఫెర్టిలైజర్స్, ట్రంక్‌రోడ్డు, కోవూరు, నెల్లూరుజిల్లా 5. మెస్సర్స్ శ్రీనివాస్ బందర్ క్రాప్ గ్రోయర్స్, మెయిన్‌రోడ్డు, నరసాపురం పశ్చిమగోదావరి జిల్లా. 6. మెస్సర్స్ జి. నరసింహారావు అండ్ సన్స్, ఖమ్మం.

సంగ్రహ ప్రకటనలు

రేడియో ట్రయినింగ్

రేడియో ట్రాన్సిస్టరు మెకానిజంలో ఉత్తమ శిక్షణ. మా సంస్థలో శిక్షణ పొందిన వారికి గవర్నమెంట్ సర్టిఫికెట్లు ఇవ్వబడును. స్కాలర్‌షిప్పులు కూడా కలవు. గవర్నమెంట్ ఉద్యోగములకు మరియు బ్యాంకులద్వారా ఋణములు పొంది స్వంతముగా వ్యాపారము చేయ దలచుకొన్నవారికి మంచి అవకాశము. ప్రాస్పెక్టస్‌కు స్వంత చిరునామా కల స్టాంపు వేసిన కవరు పంపవలెను.

జవహర్ ఎలక్ట్రానిక్ అండ్ టెలివిజన్ ఇన్స్టిట్యూట్.
(Recognised and Aided by Govt. of A.P.)
మాచవరంబజారు ఎదురుగా, విజయవాడ.2

ఏజంట్లు కావలెను

ఆఫ్‌సెట్ కాలెండర్లకు ఏజెంట్లు కావలెను. ఆకర్షణీయమైన డిజైన్లు, చక్కటి కమీషన్
Sakthi Trading Corporation, 101-A A K P South Street, Sivakasi

1974 స్నేహ పేపర్ బొమ్మల కాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను
THERES CALENDERS, P.B No 157, SIVAKASI.

రు 500 — నెలకు పెట్టుబడి లేకుండా సంపాదించండి వివరములకు వ్రాయండి.
Preet Textiles Ludhiana

మా రంగురంగుల బొమ్మల కాలెండర్లకు మంచి కమిషన్‌పై ఆర్డర్లు కాన్వసు చేయుటకు ఏజంట్లు కావలెను. ఇంగ్లీషులో వ్రాయుండి
The Champion Litho Press, Post Box No. 184, Sivakasi

1974 బొమ్మల కాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. 200 పైగా ఆకర్షణీయమైన డిజైన్లు. 40% వరకు కమీషను సంప్రతించండి.
Vivekanatha Trading Corporation, Sivakasi (S. India)

మా తివాసీలు, దుప్పట్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు కమీషన్ ఏజెంట్లు కావలెను. క్రింది అడ్రసుకు వ్రాయండి.
MURALIDHAR TEXTILES, Bhavani P.O. (Via) ERODE.

కేలెండర్లు, లేబిల్స్‌కు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. చక్కటి కమీషన్ ఇంగ్లీషులో వ్రాయండి.
JAYANTI ART OFFSET PRINTERS, 27, MATHI ST., SIVAKASI.

ప్రకటన

మీరు నిరుద్యోగులా? ఎక్కువ ఖర్చులా, విద్య, పిల్లల పెళ్ళి, ఇల్లును గురించి అలజడి చెందుతున్నారా? అయితే ఉచిత వివరాలకు వ్రాయండి "పెట్టుబడి లేకుండా తీరిక వేళలో" నెలకు రు. 400 సంపాదించుటెట్లు?
SHAKTI AGENCIES (A P) Sadar Bazar Delhi-6

అమ్మకం

ప. గోదావరి జిల్లా, ఏలూరు తాలూకా, పెదవేగి గ్రామము, తాలూకు స.నెం.59/1, 59/4 సుమారు ఆరు ఎకరముల బత్తాయి తోట. పుష్కలమైన మంచినీటి బోరుతో యున్న బావి, మోటారుతో సహా అమ్మకమునకు సిద్ధముగా యున్నది. సదరు భూమి, ముండూరు వెళ్ళేదారిలో, చెరకుఫ్యాక్టరీ సమీపములో యున్నది. చెరకుపంటకు అనువైన భూమి. కావలసినవారు త్వరలో కాపురమున్న ఆసామీతగాని, జాజి రేడియో హౌస్, మెయిన్ రోడ్డు, ఏలూరువారిలోగాని సంప్రతించండి.

కోర్టు ప్రకటన

మహారాజశ్రీ ఏలూరు ప్రిన్సిపల్ డి. మున్సబ్ కోర్టు వారి సమ్ముఖమునకు:
OS 155 /1973 IA 438/1973
ఒ.ఎస్. 155/1973 ఐఎ 438/1973
వాది:— పశ్చిమ గోదావరి జిల్లా హల్లింగు రైసుమిల్లర్సు అసోసియేషన్ తరఫు ప్రెసిడెంటు టి. సూర్యనారాయణమూర్తి.
And
ప్రతివాది:— ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు తరఫు ఛైర్మన్, హైదరాబాద్. వాది తరఫు ప్రకటన:—

ఈ నెంబరు దావా పశ్చిమ గోదావరి జిల్లా హల్లింగు రైసుమిల్లర్ల తరఫున ఆంధ్రా ఎలక్ట్రిసిటీ బోర్డు పైన 1972 నవంబరు లగాయితు 1973 మార్చి వరకు హల్లింగు రైసుమిల్లుల తాలూకు కరెంటు చార్జీలు అక్టోబరు 1972 నెల రేటున గాని మినిమమ్ టారిఫ్ చార్జీలు వసూలు చేయకుండా ఇంజక్షన్ దావా Representative capacity లో దాఖలు చేసినందున ఆక్షేపణలు ఎవరికైనా యున్నయెడల పై కోర్టు వారి యెదుట ది. 3.7.1973 తేదీ ఉదయం 10గం.లకు హాజరయి ఆక్షేపణలు తెలియజేసుకోవలసినదిగా తెలియపర్చడమైనది.

మకాం, ఏలూరు. కె.వి. రాఘవరావు.
9.5.73

వేలము నోటీసు

45 గాలన్ డ్రమ్ములు, వాడిన ఆయిలు ఫెర్రస్, నాన్‌ఫెర్రస్ (స్క్రాపు) వస్తారా నేవల్ స్టోర్ డిపో, విశాఖపట్నం.9 వద్ద 5.7.73వ తేదీ ఉదయం 10గంటలకు వేలం. మద్రాస్, మద్రాసు—600001

ఎడ్యుకేషనల్

రేడియో (ట్రాన్సిస్టరు, టేపురికార్డరు) టెలివిజన్ ఇంజనీరింగ్ నేర్చుకొనండి.
S.V. Institute of Electronics.
హెడ్ ఆఫీసు: మార్కెట్ స్ట్రీట్, సికింద్రాబాద్. బ్రాంచి: గాంధీనగర్, విజయవాడ—3.

జె. ఎస్. ఎం. ఎక్స్ సర్వీసెస్‌మెన్ ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ రాజానగరం, తూ. గో. జిల్లా, రికగ్నైజ్డ్ బై అండర్ కంట్రోల్ ఆఫ్ ది డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్.

పై సంస్థలో ఈ దిగువ కోర్సులకు శిక్షణ ఎక్స్ సర్వీస్‌మెన్ పిల్లలకు మరియు ఇతరులకు యివ్వబడును.

1. డ్రాఫ్ట్స్‌మెన్ మెకానికల్ అండ్ సివిల్, 2. ఎలెక్ట్రిషియన్, 3. రేడియో సర్వీస్ (10 వ క్లాసు ప్యాస్), 4. ఆటో సర్వీస్, 5. ఫిట్టర్, 6. టర్నర్, (8వ క్లాసు ప్యాస్) వయస్సు 18—25 సం. 7 కట్టింగ్ అండ్ ఎంబ్రాయిడరీ (స్త్రీలకు (5 వ క్లాసు ప్యాస్) ఉచిత భోజన వసతి కలదు. 8. స్పెషల్ కోర్సు. మోటారు డ్రైవింగ్ 3 నెలలు పూర్తి మిలిటరీ పద్ధతులలో తర్ఫీదునిచ్చి ఆర్. టి. ఒ. ద్వారా లైసెన్సు యివ్వబడును.

ప్రాస్పెక్టసు రు. 1 — ఎం.ఒ. ఈ దిగువ వారికి చేసి పొందవచ్చును.
కె. వై. రత్నం, ఇ.ఎం.ఇ.వి., ఇ., మేనేజరు అండ్ కరస్పాండెంట్.

కావలెను

ఒంగోలులో తెరువబడుచున్న మా బ్రాంచి కొరకు అక్కౌంటెంట్—కం—మేనేజరు, గుమాస్తాలు, టైపిస్టులు గా పనిచేయుటకు యువకులు, యువతులు కావలెను. అక్కౌంటెంట్ క్యాష్ సెక్యూరిటీ కట్టవలయును. వెంటనే దరఖాస్తు చెయ్యండి.
GEMINI TUTORIALS, HUBLI-21.

శ్రీ రామా మ్యాల్యుబుల్ ఇంజనీరింగ్ వర్క్సు
ఎన్.పి. రోడ్డు, నిడదవోలు (ప.గో.జిల్లా)
ఈ దిగువ నుదహరించిన ఉద్యోగములకు ది 30.6.73లోగా దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. Works Manager: L.M.E. candidate having experience five years in maintenance of Foundry and Workshop.
2. Experienced Turners and Fitters.
3. Experienced Accountant.

Salaries attractive.

టెండరు నోటీసు

తాడేపల్లిగూడెం మునిసిపాలిటి

తాడేపల్లిగూడెం మునిసిపాలిటి లో రు. 3,34,480 — విలువగల షాపురూములు, లోయిన్ కం గ్రూపు యిండ్లు, స్వీపర్సు — స్కావెంజర్సుకు గృహ నిర్మాణములకు ది. 10—7—73 తేదీ సాయంత్రం గం. 4—00 లవరకు సీల్డు టెండర్లు మునిసిపల్ ఆఫీసులో తీసుకొనబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవలెను.

(సం.) సి. యస్. రాజశేఖరన్,
కమీషనరు — స్పెషల్ ఆఫీసరు.

TENDER NOTICE

R.C. No. 705/73 G D/ 21-6-73.

విషయము: వ్యవసాయము పంచాయితీసమితి త్యాళ్ళూరు గుంటూరు జిల్లా. పురుగు మందులు సరఫరా చేయుటకు 1973—74వ సం. రమునకు టెండర్లు పిలుచుటను గురించి.

ఈ క్రింద నుదహరించిన పురుగు మందులు 1973—74 వ సం.రము సరఫరాచేయుటకుగాను త్యాళ్ళూరు పంచాయితీసమితి టెండరు పిలువబడుచున్నవి.

S. No.	Name of the Pesticide	Quantity Required
1.	BHC 10%	500.000 Mts
2.	Folidal 2%	50.00 Mts
3.	Carbaryl 10%	200.00 Mts
4.	Para DDT 10%	75 00 Mts
5.	Sulphu 100%	10.000 Mts
6.	Endrin 20% Ec	1000 Litres.
7.	Malathion 50% Ec	500 Litres
8.	Parathion 50% Ec	750 Litres
9.	Endosulphon 35% Ec	400 Litres
10.	Rogor	500 Litres
11.	Anthio	300 Litres
12.	Parachlor	500 Litres
13.	Democran	250 Litres
14.	Fuvgi Copper	1000 Kgs
15.	DDT 50%	1000 Kgs

టెండర్లు త్యాళ్ళూరు పంచాయితీసమితి ఆఫీసునకు ది. 28—6—73 వ తేదీనగాని అలోపల గాని యీ క్రింది సంతకము వారికి చేరవలెను. టెండర్లు అంగీకరించుటకును, నిరాకరించుటకును క్రింది సంతకము వారికి పూర్తి అధికారము కల్గియున్నారు.

Block Development Officer.

ప్రభుత్వరంగం సంస్థల ఆర్థిక వ్యవస్థ పటిష్ఠతకు చర్యలు

ఎగ్జిక్యూటివ్‌ల విధులలో అవసరమైన మార్పులు చేయనున్నట్లు కేంద్రమంత్రి శ్రీ పాయ్ హామీ

హైదరాబాద్, జూన్ 24: దేశంలో రు. 3,500 కోట్లమేరకు సృష్టించిన ప్రభుత్వరంగం పెట్టుబడులనుండి 10 శాతం ఆదాయం రాబట్టడానికి కృతనిశ్చయంతో వున్నట్లు నేడు కేంద్ర భారీపరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ చెప్పారు.

రిట్జ్ హోటల్ వద్ద అఖిలభారత ఉత్పత్తిదారులసంస్థ రాష్ట్ర శాఖ సభ్యుల నుద్దేశించి ప్రసంగిస్తూ శ్రీ పాయ్ దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి విస్తృతశ్రేయో ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వరంగం సంస్థలు చేపట్టవలసిన కనీస కార్యక్రమంగూర్చి వివరించారు. ప్రభుత్వరంగం పూర్తి శక్తి స్తోమతులను వినియోగించుకోవాలని సమర్థవంతంగా నిర్వహణ జరగాలని శ్రీ పాయ్ అన్నారు.

ప్రభుత్వరంగం సంస్థల మొత్తం ఆర్థిక యంత్రాంగాన్ని పటిష్టంచేయుటానికి, ఇంతే గాక విడిగా యూనిట్ల బాధ్యతనుకూడా స్వీకరించేటట్లు ప్రభుత్వరంగం ఎక్జిక్యూటివ్‌ల నిర్వహణ బాధ్యతలు విధులలో మార్పులు జరుగుతాయని ఆయన అన్నారు.

తాము ప్రభుత్వ అధికారులమనేభావన పీడ, మానవతా సంబంధాలు పెంపొందించుకోవాలని, వారు నాయకత్వం వహించే బృందాల నాయకులు'గా వారుమెలగాలని ఆయన అన్నారు

ప్రభుత్వరంగంలో కనిపించిన మరొక లోపం ఆర్థిక వ్యవహారాల కంట్రోల్ లేకపోవడం. దీనిని వెంటనే నివారించాలని శ్రీ పాయ్ అన్నారు.

ఇప్పుడున్న పెట్టుబడులను అనుబంధ పరిశ్రమలన్నీ బాగా వినియోగించుకో గలవని హామీ లభించేవరకు, ఇకపై పెట్టుబడులను పెట్టడం జరగదు. లేదా అనుబంధ పరిశ్రమలను విస్తరింపచేస్తాం—అని శ్రీ పాయ్అన్నారు.

టెక్నాలజీ, నమూనాలను పూర్తిగా వినియోగించుకోడానికి ప్రభుత్వ పరిశ్రమలలో డిజైన్ విభాగాలను ఏర్పాటుచేస్తామని ఆయన చెప్పారు.

వందలాది ఇంజనీర్లను ఈ డిజైన్ సెక్షన్లలో నియమించడం జరుగుతుందని ఈవిధంగా నిరుద్యోగం కాతాన్ని తగ్గించడం జరుగుతుందని ఆయన అన్నారు. పెట్టుబడి అభివృద్ధి విపరీతంగా వున్నప్పటికి, ఇందుకు సమానాంతరంగా ఒక ఉత్తమసమాజం వృద్ధి చెందడంలేదని శ్రీ పాయ్ విచారంవెలిబుచ్చారు.

ఉత్పత్తిలో పెరుగుదల లేనప్పుడు స్వయం సమృద్ధి', స్వావలంబన' అన్న నినాదాలు వ్యర్థపదాలు కాగలవని ఆయన అన్నారు.

గత 10 ఏళ్ళలో అధికంగా యంత్రసామగ్రిని దిగుమతి చేసుకొన్నారని, అయితే ఇప్పుడున్న పరిశ్రమల ప్రమాణాన్ని పూర్తిగా వినియోగించుకోడానికి అవసరమైన కీలక ముడిసామగ్రిని గూర్చి అసలు ఆలోచించనే లేదని, ఆయన అంగీకరించారు. ఈ లోపాన్ని గుర్తించడంలో ప్రణాళికా నిపుణులు విఫలం అవడానికి కారణం స్థానిక సమస్యలకు జాతీయ పరిష్కార సూత్రాలను వర్తింప చేయడమేనని ఆయన అన్నారు.

విద్యుత్ కేంద్రాల ప్రమాణాలను పూర్తిగా వినియోగించుకోలేకపోవడం, నిర్వహణ లోపభూయిష్టంగా వుండడమే ప్రస్తుత విద్యుత్ కొరతకు కారణం అని ఆయన అన్నారు. విడి భాగాలు లేనందున నిర్వహణ చాలా వ్యయ ప్రయాసలతో కూడినదిగా మారింది. తక్కువ వాణ్యతగల బొగ్గును ఉపయోగించడంవలన కొన్ని ఆధునిక జనరేటర్లు దెబ్బతిన్నాయి అని ఆయన అన్నారు. ఉత్పత్తి పెంచడం ఒక్కటే ఈ కొరతను అధిగమించడానికి ఏకైక మార్గం అని ఆయన అన్నారు. సంవత్సరానికి 1.20 కోట్లు చొప్పున జనాభా విపరీతంగా పెరుగుతున్నదని, ఈ రేటులో, ఏ ప్రణాళికా నిపుణుడైనా వైఫల్యాన్ని ఎదుర్కొనడం తథ్యం అని, జాతీయ ప్రాతిపదికపై ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన అన్నారు.

సంస్థ అధ్యక్షుడు శ్రీ జి. వి. ఎస్. మణి స్వాగతం చెప్పారు. శ్రీ మంగిలాల్‌సురాణ్ మాట్లాడారు.

ప్రభుత్వరంగం సంస్థలు బిల్లులను సక్రమంగా వసూలుచేయడంగానీ, సత్వరమే చెల్లించడంగానీ చేయలేదు అని మంత్రి అన్నారు.

ఒక వ్యాపారస్తుని విమర్శను ప్రస్తావిస్తూ ఒక ప్రైవేట్ సప్లయిదారుడుకాని అనుబంధ పరిశ్రమకుకాని చెందిన బిల్లులను చూడడంలో ఆలస్యం అయినదని అనడం ఏమాత్రం క్షమార్హం కాదని శ్రీ పాయ్ అన్నారు

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయముల సంస్థ

హైదరాబాదు వారి

నోటిఫికేషను

తెలంగాణా ప్రాంతములో జిల్లా స్థాయిలోను మరియు ఆంధ్ర ప్రాంతములో సమితి స్థాయిలోను 26.6.73 మరియు 27.6.73వ తేదీలలో గురుకుల విద్యాలయములలోని 5వ మరియు 8వ తరగతులలో ప్రవేశము కొరకు జరుగవలసిన పరీక్షలు అనివార్య కారణములచే వాయిదా వేయడమైనది. సదరు పరీక్షలు 12.7.73 మరియు 13.7.73 తేదీలలో జరుపబడునని తెలియజేయుడమైనది.

కార్యదర్శి.

డిస్ట్రిక్టు సోషియల్ వెల్‌ఫేర్ ఆఫీసర్ (జనరల్) చిత్తూరు
తేదీ 7—6—73.
"చిత్తూరు జిల్లా"

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సోషియల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంట్
జిల్లాపరిషత్తు ఆఫీసు, చిత్తూరు

టెండరు నోటీసు

చిత్తూరు జిల్లాలోని గవర్నమెంట్ (సోషియల్ వెల్‌ఫేర్) హాస్టళ్ళకు కూరగాయలు (Vegetables) and other Provisions సప్లయి చేయుటకు 25.6.73వ తేదీ సాయంత్రము 3గంటల వరకు సీలుచేయబడిన టెండర్లు ఆహ్వానింపబడుతున్నవి. టెండరు డిపాజిట్టు క్రింద డిస్ట్రిక్టు సోషియల్ వెల్‌ఫేర్ ఆఫీసర్ (జనరల్) చిత్తూరు పేర రు. 500లకు చలానాగాని, బ్యాంకు డ్రాఫ్టుగాని పంపుకోవలెను. సీలుచేయబడిన కవరుపై చిత్తూరుజిల్లా సోషియల్ వెల్‌ఫేర్ హాస్టళ్లకు కూరగాయలు సప్లయి చేయుకొరకు టెండరు అని వ్రాసియుండవలెను.

సీలువేయబడిన టెండర్లు దిగువ సంతకముదారుచే గాని ఆయన అధికారం పొందిన వారిచేగాని అదేరోజు సాయంత్రం 3—15 గంటలకు హాజరైన టెండరుదారుల లేదా వారి అధికారంపొందిన ఏజెంటుల వాళ్ల సమక్షమున తెరువబడును.

టెండరు ఫారం, టెండరు షరతులు, యితర వివరాలు డిస్ట్రిక్టు సోషియల్ వెల్‌ఫేర్ ఆఫీసర్ (జనరల్) చిత్తూరు వారి నుండి ఆఫీసు పనిచేయు ఏరోజునఅయినా రు.2లు ఖజానాలో చెల్లించి చలాను దాఖలుపరచి వివరాలు పొందవచ్చును.

చిత్తూరు 7.6.73
(సం) కె. పాలయన్, బి.ఏ.
డిస్ట్రిక్టు సోషియల్ వెల్‌ఫేర్ ఆఫీసర్ (జనరల్) చిత్తూరు.

సంగ్రహ ప్రకటనలు

వేలం ప్రకటన

ఆదవాని మునిసిపాలిటి

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా (1) ఆదవాని మున్సిపల్ రిక్రియేషన్ క్లబ్బుకు ఎదురుగానున్న అంగళ్ళ మీద క్రొత్తగా కట్టిన నాలుగు రూములు (2) మరియు మోహాపార్కుకు ఎదురుగా క్రొత్తగా కట్టిన తొమ్మిది రూములు మున్సిపల్ ఆఫీసు నందు 16.7.73న తేదీ సాయంత్రం 3గం.ల నుండి మునిసిపల్ కమీషనరుగారిచేగాని లేక వారి అనుమతిపొందిన వారిచే గాని బహిరంగముగా వేలం వేయబడును. గుత్తకాలము 1—8—73 నుండి 1—7—78 వరకు (5 సంవత్సరములు) యుండును.

పై వేలమునకు సంబంధించిన నిబంధనలు మున్సిపల్ ఆఫీసు నందు పనిచేయు వేళల పొందవచ్చును.

మున్సిపల్ ఆఫీసు, తేది 19.6.73 ఆదోని.
డా.వై. అంతోనిరెడ్డి, కమీషనర్ ఇన్‌చార్జి.

అయిదుజిల్లాల ఏజన్సీ ప్రాంతాలలో భూమి సర్వేపని పూర్తి

విశాఖపట్నం, జూన్ 24: విశాఖపట్నం జిల్లా పాడేరు తాలూకాల తప్ప, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఖమ్మం జిల్లాలలోనిఏజెన్సీ ప్రాంతాలలో గల భూమిసర్వే కార్యక్రమంపూర్తి అయినదని రెవిన్యూ బోర్డు సభ్యుడు, సెటిల్‌మెంట్ కమిషనర్ శ్రీ ఎస్. కె. సిన్హా నేడిక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు.

శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలోని ఏజెన్సీ ప్రాంతాలలో శ్రీసిన్హా నాలుగురోజుల పాటు పర్యటించి యిక్కడకు వచ్చారు. ఈ ఆర్థిక సంవత్సరానికి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలలోను పాడేరు తాలూకాలోనూ, సర్వే కార్యక్రమం పూర్తి కాగలదని శ్రీ సిన్హా చెప్పారు. విశాఖపట్నం జిల్లాలో పట్టాలు యివ్వడం జరిగిందని, శ్రీకాకుళం జిల్లాలో యిప్పుడు జరుగుతున్నదని చెప్పారు.

ఈ అయిదు జిల్లాలలోను 2,600 గ్రామాలు సర్వే చేయబడ్డాయని, సర్వేచేయబడిన ప్రాంతం 1200 కిలోమీటర్లని శ్రీ సిన్హా చెప్పారు. దీని ప్రకారం ఒక్కొక్క గిరిజన రైతుకు సరాసరి రెండు నుండి మూడెకరాలవరకు శ్రీకాకుళం జిల్లాలోనూ, మూడు నుండి నాలుగు ఎకరాలవరకు విశాఖపట్నం జిల్లాలోనూ భూమి లభించగలదని శ్రీ సిన్హా చెప్పారు. (వు. వి.)

వైద్య విద్యార్థుల స్కాలర్‌షిప్పుల నిలిపివేతపై శ్రీ తెన్నేటి విమర్శ

విశాఖపట్నం, జూన్ 24: ఆంధ్ర వైద్య కళాశాలకు చెందిన సుమారు 200 మంది వైద్య విద్యార్థులకు ఈ సంవత్సరం మెరిటు స్కాలర్‌షిప్పులను నిలిపివేయడాన్ని పార్లమెంటు మాజీ సభ్యుడు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఒకప్రకటనలో ఖండించారు.

విద్యార్థులకు ఇవ్వబడుతున్న స్కాలర్‌షిప్పులను తిరస్కరించడం జరిగిందని, ఆందోళనతో వారికి సంబంధం లేనప్పటికి వారిని ఈవిధంగా శిక్షించడం విచారకరమని ఆయన తెలిపారు. ఈ విషయంపై ప్రభుత్వ వైఖరిలో మార్పురావాలని శ్రీ విశ్వనాథం కోరారు.

ఆగస్టు 15 న దేశ వ్యాప్తంగా సినిమా థియేటర్ల మూసివేత

ముడిఫిలింపై లెవీ హెచ్చింపునకు నిరసనగా

న్యూఢిల్లీ, జూన్ 24: దిగుమతి చేసుకొనే ఫిలింపై కస్టమ్స్ లెవీ విధించినందుకు నిరసనగా ఆగస్టు 15 న దేశ వ్యాప్తంగా సినిమా థియేటర్లను మూసివేయుడానికి నిర్ణయించినట్లు అఖిలభారత ఫిలిం నిర్మాతల కౌన్సిల్ నిన్న ప్రకటించింది.

తమిళనాడు, పశ్చిమ బెంగాల్ ఫిలిం నిర్మాతలు మినహా మిగతా వారంతా కౌన్సిల్ నిర్ణయానికి కట్టుబడి వుండగలరని అంగీకరించారని కౌన్సిల్ ఉపాధ్యక్షుడు శ్రీ శ్రీరామ్ వోహ్రా అన్నారు.

ఫిలిం పరిశ్రమపై దెబ్బతీసిన ఈ లెవీ పట్ల నిరసనగా రాజధానిలో ఆగస్టు 14 న పూరేగింపు జరపడానికికూడా వారు నిర్ణయించారు.

దిగుమతి చేసుకొనే ఫిలింపైన మీటరుకు లెవీని 15 పైసల నుండి 50 పైసలకు ప్రభుత్వం పెంచింది. ఒకరోజు థియేటర్ల మూసివేతతో ఈ లెవీని ప్రభుత్వం తొలగించకపోతే, ఫిలిం నిర్మాతలు సహాయ నిరాకరణ, అనంతరం నిరవధిక సత్యాగ్రహ ఉద్యమాలు జరుపుతారని వోహ్రా అన్నారు.

కస్టమ్స్ లెవీవలన చివరకు సినిమాపరిశ్రమ మూతపడుతుందని, 3 వేలమంది నిర్మాతలు దెబ్బతింటారని, 40 వేలమంది నిరుద్యోగులు అవుతారని ఆయన చెప్పారు.

తెలంగాణాలో పాల ఉత్పత్తి హెచ్చింపునకు చర్యలు

రైతులకు రు. 53 లక్షల మేరకు ఋణాలు మంజూరు

హైదరాబాద్, జూన్ 24: తెలంగాణాలో పాలషెడ్ ప్రాంతంలో 1973 మే నెలాఖరుకు బాగా పాలిచ్చే ఆవుల్ని కొనుగోలు చేయడానికి రైతులకు రు. 53,09,000మేరకు ఋణాలు సమకూర్చారు. ఇందులో ప్రభుత్వము రు. 7,51,000 లు ఇచ్చింది. మిగతాది వాణిజ్య బ్యాంకులు ఇచ్చాయి. ఋణాలు ఇవ్వడమేగాక, పశువుల పెంపకం దారులకు సబ్సిడీ రేట్లకు 19100 కె.జి.ల ఆహారం కూడా సప్లయి చేసిరని అధికార ప్రతినిధి 23న చెప్పారు.

324 పాలషెడ్లను పునరుద్ధరించడానికి రైతులకుఒక్కొక్కరికి రు. 200 సబ్సిడీ ఇచ్చారు. పశువుల ఆహారంరూపేణా8 వేలకు 2090 మంది రైతులకు ఒక్కొక్కరికి రు. 20 నుండి రు. 25 లు చెల్లించారు.

తెలంగాణా ప్రాంతంలో అనావృష్టి ప్రాంతంలో చౌకగా పశువుల ఆహారాన్ని తయారుచేసి, సప్లయి చేయడానికి ఒక స్కీమును అమలు జరిపారు. ఈస్కీముక్రింద మహబూబ్‌నగర్ జిల్లాకు రు. 1.50లక్షలు, రు. 90 వేలు నల్గొండజిల్లాకు, రు. 50 వేలు కరీంనగర్‌కు ఇచ్చారు..

హైదరాబాద్‌లోని పశు వీర్యం సేకరణ కేంద్రం హైదరాబాద్‌జిల్లాలో 148 ఉప కేంద్రాలకు క్రమ బద్ధంగావీర్యం సప్లయి చేస్తున్నది.

మెరుగు పరచిన ఉత్పాదిక సాధనాలవల్ల పాల ఉత్పత్తి పెరిగిందని ప్రతినిధిచెప్పారు.

హిందుస్తాన్ ఏరోనాటిక్స్ ఎదుట కార్మికులపై లాఠీఛార్జి

హైదరాబాద్, జూన్ 24: హిందుస్తాన్ ఏరోనాటిక్స్ ఫ్యాక్టరీ ఎదుట గతసాయంత్రం ప్రదర్శనలు జరిపిన కార్మికులపై పోలీసులు లాఠీచార్జి జరిపారు.

8 మంది కార్మికులకు తీవ్ర గాయాలు తగులగా వారిని ఆసుపత్రిలో చేర్చారు.మిగతా వారికి అవుట పేషంట్లుగా చికిత్స చేశారు. అనేక మంది కార్మికులకు చార్జిషీట్లు జారీ చేసినందున కార్మికులు ఈ ప్రదర్శనలు జరిపారు.

కార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. బి. గిరి (యం. పి.) ఈ సంఘటనపట్ల విచారం వెలిబుచ్చుతూ కొంతకాలంగా ఫ్యాక్టరీలలో పరిస్థితులు ఉద్రిక్తంగా వున్నాయని గవర్నర్ జనాబ్ శ్రీ ఖలీల్ దృష్టికి ఈ విషయం తెచ్చానని అన్నారు.

ద్రోణాచలం-సికింద్రాబాద్ సెక్షన్‌లో రైళ్ళరాకపోకలకు అంతరాయం

హైదరాబాద్, జూన్ 24: దక్షిణ మధ్య రైల్వే ద్రోణాచలం, సికింద్రాబాద్ మీటర్ గేజి సెక్షన్‌లో ఉన్నట్లు, వైనాపాడి స్టేషన్ల మధ్య 23తేదీ తెల్లవారుజామున రెండుగూడ్సు రైళ్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదం వల్ల రైళ్ళ రాకపోకలకు అంతరాయం కల్గింది. ఎవరికీగాయాలు తగుల లేదు. సికిందరాబాద్, గుంటకల్ల నుండి బ్రేక్‌డౌన్‌స్పెషల్‌రైళ్లు ప్రమాద స్థలానికి వెళ్లాయి. పునరుద్ధరణ పని సాగుతున్నది. ఈ ప్రమాదం కారణంగా గద్వాల్, కర్నూలు స్టేషన్ల మధ్య సికిందరాబాద్, ద్రోణాచలం రైళ్ళను రద్దు చేశారు.

విజయవాడ నుండి కొత్త వారపత్రిక

విజయవాడ, జూన్ 24: 'సమ సమాజం' అనే కొత్త వారపత్రికను ప్రచురించడానికి న్యాయవాది శ్రీ టి.కె. రత్నం జిల్లా అదనపు మేజిస్ట్రేటు ఎదుట డిక్లరేషన్ దాఖలు చేశారు,

'ఇండియాలో క్షామ పరిస్థితులు లేవు'

అయితే ఆహారకొరత తీవ్రంగా ఉన్నట్లు ప్రధాని శ్రీమతి గాంధి వెల్లడి

వాంకోవర్, (కెనడా), జూన్ 24: భారత దేశంలో క్షామపరిస్థితులులేవని అయితే ఆహార ధాన్యాలకు తీవ్రంగా కొరత మాత్రం ఏర్పడి వున్నదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి నిన్న ఇక్కడ వెల్లడించారు. భారత దేశంలోని ఆహార పరిస్థితి గురించి విదేశ పత్రికలు గోరంతలు కొండంతలుగా సృష్టించడంతో ఏర్పడిన అపోహలను తొలగించడానికి ఆమె పై విధంగా తెలియ చేశారు.

విలేఖరుల సమావేశంలో ఆమె ప్రసంగిస్తూ భారత దేశం ఇంతగా ఆహార కొరతను ఎదుర్కొన్నప్పటికీ,''స్వల్పంగా మాత్రమే ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొని ఆహార పరిస్థితిని ఎదుర్కొంటున్నామని తెలిపారు.

భారత్‌కు నిక్సన్ హామీ

భారత దేశంతో సత్సంబంధాలను కలిగి వుండాలన్న అభిలాషతోవున్నట్లు అమెరికా ప్రెసిడెంట్ శ్రీ నిక్సన్ హామీ ఇచ్చినట్లు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తెలియ జేశారు.

లేక్ ప్లాసిడ్‌వద్ద నిక్సన్ పంపించిన లేఖను శ్రీమతి గాంధికి అందజేసిన తర్వాత, ప్రథమంగా వెలువడిన అధికారయుతమైన వ్యాఖ్య ఇదే.

భారత, రష్యాల మధ్య కుదిరిన మైత్రి ఒప్పందాన్ని సైనిక ఒప్పందంగా అభివర్ణించడం విచిత్రంగా వున్నదని ఆమె అన్నారు. ఈ ఒప్పందంవల్ల భారత దేశం యొక్క ఆంతరంగిక విధానంగాని, విదేశాంగ విధానం గాని మారవనిఆమె స్పష్టం చేశారు.

భారత, కెనడాల మధ్యగల సంబంధాలను అభివృద్ధి పరచుకోవాలన్న ప్రధాన లక్ష్యంతో తాను కెనడా వచ్చానని, కేవలం వాణిజ్యాభివృద్ధి కోసమే అయినట్లయితే ఇతర స్థాయిలలో దానిని జరుపవచ్చునని ఆమె అన్నారు.

ఉపఖండంలోని పరిస్థితి గురించి ఆమె ప్రస్తావించి. అవసరమైన దానికన్న ఒక్క నిమిషంకూడాపాక్ యుద్ధ ఖైదీలను వుంచుకొనడం జరుగదని స్పష్టం చేశారు.

పాక్, చైనాలతోమామూలు సంబంధాలకు భారత్ కృషి

టొరాంటో, జూన్ 24. పాకిస్తాన్, చైనాలతోమామూలు సంబంధాలను కలిగి వుండాలని భారత దేశం కోరుతున్నదని భారత ప్రధాని శ్రీమతి గాంధి కెనడా టెలివిజన్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు.

విదేశీ సహాయాన్ని గురించి ఆమె ప్రస్తావించి "మేము ప్రైవేటు రంగం వ్యవహరించే రంగానికి సహాయం చేయడానికి అమెరికా సుముఖంగా ఉన్నది.అయితే తూర్పుయూరపు దేశాలనుంచి ప్రభుత్వ రంగానికి సహాయం లభించింది. స్వయం సమృద్ధి సాధనకు ఇది (ప్రభుత్వరంగం) ముఖ్యమైనట్టిదని మేము భావిస్తున్నాము అని ఆమె అన్నారు.

మద్యనిషేధంవల్ల ఆర్థికనష్టం భర్తీకి తమిళనాడు అభ్యర్థన

కేంద్రానికి రాష్ట్రం లేఖ

మద్రాసు, జూన్ 24: తమిళనాడులో మద్యనిషేధాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని నిర్ణయించిన దృష్ట్యా, అందువల్ల ఏర్పడే ఆర్థిక నష్టాన్ని భర్తీచేయవలసిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం, ప్రధానమంత్రికి, ఆర్థిక, ప్రణాళికా మంత్రులకు వ్రాసినట్లు ముఖ్యమంత్రి శ్రీకరుణానిధి నిన్నఇక్కడ విలేఖరులకు తెలిపారు.

మద్యనిషేధాన్ని పూర్తిగా అమలుజరిపితే వచ్చే రు. 32 కోట్ల నష్టాన్ని కేంద్రం భర్తీ చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తి మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టగలదని, లేకపోతే దశలవారీగా ప్రవేశపెట్టడం జరుగుతుందని, ఆ నష్టాన్ని కేంద్రం సంవత్సరానికొకసారి భర్తీచేయాలని శ్రీ కరుణానిధి అన్నారు.

తొలిదశలో సెప్టెంబరు 1 అన్ని కల్లు షాపులను మూసివేయనున్నట్లు ఆయన తెలిపారు. సెప్టెంబరు 1 నుంచి కల్లు త్రాగడాన్ని నిషేధించడానికి అవసరమైన శాసన చర్యలు గైకొనబడగలవని ఆయన చెప్పారు.

బీహార్ ఎన్.జి.ఓ.లకు అదనపు కరువుభత్యం

పాట్నా, జూన్ 24: రాష్ట్రంలో నెలకు రు. 512 వరకు జీతాలు తీసుకుంటున్న నాన్—గెజిటెడ్ ఉద్యోగులకు అదనంగా నెలకు రు. 12 కరువుభత్యం ఇవ్వబడుతుందని బీహార్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ నిన్న ఒక ఉత్తర్వు జారీచేసింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ప్రజాపనుల శాఖ (నీటిపారుదల విభాగం)
ది. 5—6—73 తేదీ ఆంధ్రప్రభలో ప్రచురించబడిన టెండరు నోటీసు నెం. 453 ఎం ఇ. 20—5—73 నకు సవరణ.

సవరణ నోటీసు

కాలం.	అయిటం నెంబరు.	ప్రచురించబడినది.	సవరించబడినది.
టెండరు ఫారం అమ్మబడు తేదీలు	1 టు 4	28—6—73 నుండి 2—4—73 వరకు	28—6—73 నుండి 2—7—73 వరకు
పని పేరు	3	మట్టి కట్టడము 0.048 కి.మీ. నుండి 0 2 కి మీ. వరకు. (మై — 0 0 160 నుండి — 0—1—00 వరకు)	మట్టి కట్టడం (—) 0.048 కి.మీ.నుండి (— 0.2 కి.మీ వరకు (మై (— 0—0—160 నుండి (— 0—1.00 వరకు.
పని పేరు	4	మట్టి కట్టడము 0—183 కి.మీ. నుండి 0.267 కి.మీ. వరకు. (మై 0—0—605 నుండి 0/22 వరకు)	మట్టి కట్టడం 0—183 కి.మీ. నుండి 0.28 కి. మీ. వరకు. (మై 0—0—605 నుండి 0—1—220 వరకు.

(సం) పి. వి. రావు,
సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి.,
వాల్తేరు సర్కిల్, విశాఖపట్నం—2.

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

రీజనల్ ఆఫీసు,
10—2—2 ఏ.సి.గార్డ్సు, హైదరాబాద్—4.

టెండర్లకు ఆహ్వానం నోటీసు

ఈదిగువ ఉదహరించిన పనికిక్లాసు 3 కేటగిరికి చెందిన పి.డబ్ల్యుడి./ఎం.ఇ.ఎస్/ రాష్ట్ర పి. డబ్ల్యుడి/ రైల్వే అప్రూవుడు కాంట్రాక్టరులనుంచి సీలువేయబడిన టెండర్లు 9—7—1973 మధ్యాహ్నం 3 గంటలవరకు స్వీకరించబడును.

వరుస నెం.	పని వివరము.	పనిచేయు చోటు.	ఇ. ఎం. డి రు.	పూర్తిచేయు గడువు.
1.	సత్తెనపల్లి మోడరన్ రైస్ మిల్లువద్ద ఇంటర్నల్ రోడ్లు వేయుట.	సత్తెనపల్లి	1,500—	4 నెలలు

టెండరు డాక్యుమెంట్ల కోసం దరఖాస్తులు స్వీకరించు తుది తేదీ 2—7—1973.

టెండరు డాక్యుమెంట్ల ఖరీదు. రు. 15 — (పదిహేను రూపాయలు మాత్రం) 2—7—73 లోపుగా రీజనల్ ఆఫీసు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్—4 లో గాని, సీనియర్ రీజనల్ మేనేజరు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్—4 పేర డిమాండు డ్రాఫ్టుగాని, అడ్రాఫ్టు లేదా నగదుల రసీదు టెండర్ల కోసం పంపే దరఖాస్తుకు జతపరచవలెను. పోస్టలార్డర్లు అంగీకరించబడవు.

2—7—1973 కు పిమ్మట అందిన దరఖాస్తులు పరిశీలించబడవు.

వివరాలుకల టెండరు డాక్యుమెంట్లు 4—7—1973 నుండి 7—7—73 వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సివిల్ ఎఫ్.సి.ఐ. హైదరాబాద్ వారి ఆఫీసులో ఆఫీసు పనిచేసే ఏ రోజున అయినా ఉదయం 10 గంటలనుంచి సాయంత్రం 5 గంటలలోపుగా పొందవచ్చును.

పైన సూచించిన ఎర్నెస్టుమనీ సీనియర్ రీజనల్ మేనేజర్ ఎఫ్.సి.ఐ. హైదరాబాద్ వారి పేర డిమాండ్ డ్రాఫ్టురూపంలో గాని రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియాచే గ్యారంటీ చెయ్యబడిన ఏ షెడ్యూల్డు బ్యాంకునుంచియైనా తీసుకున్న డిపాజిట్ ఎట్ కాల్ రసీటు రూపంలోగాని ప్రతి టెండరుకు జతపరచవలెను. ఇ. ఎం. డి. లేకుండావచ్చిన టెండర్లు తిరస్కరించబడగలవు.

అవసరమైతే పైన సూచించబడిన ఎర్నెస్టుమనీ మించిన సొమ్మును అడిషనల్ సెక్యూరిటీ క్రింద చెల్లించవలసినదిగా కోరే అధికారం దిగువ సంతకందారుకు కలదు.

సీలువేయబడిన కవర్లలో టెండరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సివిల్ ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రీజనల్ ఆఫీసు, హైదరాబాద్ వారికి 9—7—1973 తేదీ మధ్యాహ్నం 3—00 గంటలలోపుగా చేరవలెను. అవి అదేరోజున మధ్యాహ్నం 3—30 గంటలకు తెరువబడును.

ఏ టెండరునైనా కారణాలు తెలుపకుండానే తిరస్కరించడానికి లేదా అంగీకరించడానికి దిగువ సంతకం చేసినవారికి అధికారం కలదు.

టెండరు షెడ్యూలు క్లాసు 3 కేటగిరికి చెందిన అప్రూవుడు కాంట్రాక్టర్లనుంచి తమ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ చూపినపుడు మాత్రమే జారీచేయబడును.

సీనియర్ రీజనల్ మేనేజర్

నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ లిమిటెడ్

(ఒక భారత ప్రభుత్వ సంస్థ)

టెండరు నోటీసు

నైవేలి థెర్మల్ పవర్ స్టేషనులో దిగువ తెల్పిన పనికి సీల్డు టెండర్లు దిగువ సంతకముదారుచే 25—7—73 (బుధవారం) సా 3—00 వరకు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్లు వాటిఖరీదును నగదుగాలేకమనియార్డరుగా లేక సూపరింటెండెంట్/P. G. S. (O & M) కు వ్యక్తిపరముగ గాక హోదాపరముగా చెల్లించబడినట్లు తీయబడిన క్రాస్ చేయబడిన పోస్టల్ ఆర్డరుగా చెల్లించి 9—7—73 సోమవారం నుంచి 21—7—73 శనివారం వరకు ఏరోజుననైనను సూపరింటెండెంట్/P. G. S. (O & M) 600 MW థెర్మల్ పవర్ స్టేషన్, నైవేలి—607803 పో. ఆ. దక్షిణ ఆర్కాట్ జిల్లా, ఆఫీసునుంచి పొందవచ్చును.

టెండరు నం.	వివరణ	పనియొక్క సుమారు విలువ రు.	ధరావతు సొమ్ము డిపాజిట్ రు.	పని పూర్తి చేయవలసిన వ్యవధి.	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు	టెండర్లు తెరచు తేదీ, వేళ.
4 OFC	బాయిలర్లు 2 నం.లు లిగ్నైటు నుంచి ఆయిల్ ఫైరింగ్‌కు మార్చబడుట ఆగ్జిలియరీ ఎక్విప్‌మెంట్ వెలకొల్పుట మరియు వాటి టెస్టింగుతో సహా	2,99,500	7,500—	6 (ఆరు) నెలలు	రిజిస్టర్డు పిఎస్‌పి కంట్రాక్టర్లకు రు 50— అన్‌రిజిస్టర్డు కంట్రాక్టర్లకు రు. 75— లు.	25—7—73 బుధవారము సా. 4—00

నైవేలి—607803, దక్షిణ ఆర్కాటు జిల్లా
సూపరింటెండెంట్/P. G. S (O & M)

ది వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
రిజిష్టర్డ్ ఆఫీసు: అవెన్యూ రోడ్, బెంగుళూరు-560002
చైర్మన్: యం. ఆర్. ఆర్య

నేడే ప్రారంభం
మా
58 వ శాఖ
(మైసూరు రాష్ట్రములో 34 వ శాఖ)
(బెంగుళూరులో 6 వ శాఖ)
స్థలము:
నెట్టకలప్ప సర్కిల్
విలాసము:
50, పామడి సుబ్బరామచెట్టి రోడ్
బసవనగుడి, బెంగుళూరు, 560004
మా లక్కీ డిపాజిటర్స్ స్కీములో చేరుటకు త్వరపడుడు.
ఇతోధిక దీర్ఘకాల సేవకు మరొక శాఖ

ఇద్దరు ఇసిఇ పైనే ఆధారపడతారు



ఇసిఇ
మోటార్లు
పరిశ్రమకు,
సేద్యానికికూడా
ఉపకరిస్తాయి.

ఎలెక్ట్రిక్ కన్‌స్ట్రక్షన్ అండ్ ఎక్విప్‌మెంట్ కొ లిమిటెడ్.,
'ఇసిఇ హవుస్' 28ఏ, కస్తూర్బాగాంధీమార్గ్, న్యూఢిల్లీ,
18, క్రావాన్‌స్మిత్ రోడ్, గోపాలపురం. మద్రాసు—6.

WILSON
Coronet
అధునాతనమైన
పెన్
మరియు
బాల్
పెన్



నాణ్యతగల
పెన్‌లు

ఈ క్రొత్త ట్రాన్సల్ట్ సెట్. పెన్ మరియు బాల్ పెన్‌లు ఇంపైన రంగులలో లభిస్తాయి. ఎంత తొందరగా వ్రాసినా మెత్తని కదలికగల పెన్, సున్నితమైన మరియు స్వచ్ఛమైన. ప్రసిద్ధి గల విల్సన్ జాటర్ రీఫిల్‌గల బాల్‌పెన్. అధునాతనమైన, నాణ్యతగల పెన్స్ కొరకు ప్రయత్నించండి—విల్సన్ కొరనెట్.

విల్సన్ వారి తయారీ వస్తువులు అధికంగా గాని లేదా వక్కవస్తువైనా; గిఫ్ట్ ప్యాకెట్స్, నెల నెల అవసరమయ్యే వ్రాత పరికరములు మరియు పెన్ రిపేర్ల కొరకు వీరిని సంప్రదించండి:

జోన్ డిస్ట్రిబ్యూటర్స్:
కిరణ్ అండ్ కంపెనీ 73.75 షామ్‌సెట్ స్ట్రీట్, (దిక్సిబార్) బొంబాయి-2 టె. ఫో. 324432
బాలక్రిష్ణా పెన్ ప్రవేట్, లిమిటెడ్, నగర్‌దాస్ రోడ్, అంధేరి, బొంబాయి-400069 టె. ఫో.: 574321 (5 లైన్స్)
THE MOST DEPENDABLE NAME IN WRITING

ADVERTS-WP-105-T

గిరిజనుల జీవన పరిస్థితులు

శ్రీ శరీన్‌కు, శాసనమండలి సభ్యుని విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 24: తూర్పు గోదావరి జిల్లాలోని రంప ఏజన్సీకి చెందిన గిరిజనుల జీవన పరిస్థితులను మెరుగు పరచడానికి తగిన చర్యలు తీసుకోవాలని శాసన మండలి సభ్యుడు శ్రీ బి. కృష్ణమోహన్ గవర్నరుసలహాదారు శ్రీ హెచ్.సి. శరీన్‌కు మొన్న విజ్ఞప్తి చేశారు.

తూర్పుగోదావరి తాలూకాలో 713 గిరిజన గ్రామాలున్నాయని, అనాస్పిట్ల కార్య క్రమాలు నిర్వహిస్తున్న అధికారులు ఇతర ప్రాంతాల ప్రజలకు పనులు కల్పిస్తున్నారని అన్నారు. కాసేలోటలో పనిచేసే పనివారలకు వేతనాలను హెచ్చించి, ఉద్యోగాల భద్రతకు హామీ ఇవ్వాలని శ్రీ మోహన్ అర్థించారు.

బియ్యం వ్యాపారం స్వాధీనంపై ప్రభుత్వవైఖరి

28 న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో చర్చించే యోచన

న్యూఢిల్లీ, జూన్ 24: జూన్ 28 న ఇక్కడ సమావేశమవనున్న కాంగ్రెసు వర్కింగ్ కమిటీ గోధుమ టోకు వ్యాపారం స్వాధీనానికి సంబంధించిన విధానంవిఫలమవడానికిగల ముఖ్య కారణాలనుగూర్చి పరిశీలించే అవకాశం కనిపిస్తున్నది.

ఖరీఫుపంటకాలంలో బియ్యంవ్యాపారంస్వాధీనానికి రూపొందించిన విధానంపై చర్చ జరుగవచ్చును. పెరిగే ధరలు, ఆహార ధాన్యాలు, ఇతర అత్యవసర వస్తువుల కొరతలు, ద్రవ్యోల్బణం మున్నగు వాటితో కూడిన ఆర్థిక పరిస్థితిపై చర్చలో భాగంగా ఈ అంశాలను పరిశీలిస్తారు.

దేశంలో కొన్ని ప్రాంతాలలో మత సంఘర్షణలు, అరాచకం ప్రస్తుత రాజకీయ పరిస్థితిని గూర్చి కూడా సమావేశం సమీక్షిస్తుంది. చాలా రాష్ట్రాలలో కాంగ్రెసులో పొడసూపిన అంతఃకలహాలు గూర్చి కూడా చర్చించే అవకాశం ఉన్నది.

ఈ సమావేశంలో రానున్న ఎ. ఐ. సి. సి. తేదీ నిర్ణయిస్తారు. ప్రధాని తమ విదేశీ పర్యటన అనుభవాలు వెల్లడిస్తారు.

సిండికేట్ ఎన్నికలలో పాల్గొనేందుకు 9 మంది సభ్యులఅనుమతినిరాకరణ

ఉస్మానియా రిజిస్ట్రారుకు హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, జూన్ 24: కాంగ్రెసు శాసనసభ్యు లయిన శ్రీ ఎస్. వి. జగన్నాథం, కుమారి ఎం. కమల దాఖలు చేసిన రిట్ పిటిషన్లను హైకోర్టు మొన్నస్వీకరిస్తూ, కేసుంపై విచారణ జరిగేంతవరకు కొద్ది రోజులలో జరుగనున్న ఉస్మానియా యూనివర్సిటీ సిండికేట్ ఎన్నికలలో పాల్గొనడానికి శ్రీ ఎం. నారాయణ రెడ్డిలో సహ మరి 8 మంది ఎం. ఎల్. ఏ. లకు అనుమతి యివ్వరాదని యూనివర్సిటీ రిజిస్ట్రార్‌ను ఆదేశించింది. ఈ రిట్ పిటిషన్‌పై రెస్పాండెంట్లకు నోటీసు జారీ చేయాలని జస్టిస్ శ్రీ సి. కొండయ్య ఆదేశించారు.

మిగతా ఎం. ఎల్. ఏ. ల పేర్లు ఇవి: శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి శ్రీ సిహెచ్. సత్యనారాయణరావు, శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ, శ్రీ సయ్యద్ రెహ్మత్అలీ, శ్రీ సిహెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు శ్రీ పి. గోవర్ధనరెడ్డి శ్రీ సయ్యద్ హసన్, శ్రీ జి. భూపతి.

రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ప్రవేశపెడుతూ జనవరి 18 న రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వు వల్ల అసెంబ్లీసస్పెండు అవడం దృష్ట్యా సెనెట్‌కు ఎన్నికయిన ఈ తొమ్మిది మంది ఎం. ఎల్. ఏ. ల ఎన్నిక చట్ట విరుద్ధం అని పిటిషనర్లు తమ రిట్‌పిటిషనులో పేర్కొన్నారు.

యూనివర్సిటీ రిజిస్ట్రార్ జారీ చేసిన నోటిఫికేషను ప్రకారం అసెంబ్లీ నియోజక వర్గం నుండి సెనెట్‌కు జూన్ 4న ఎన్నికలు జరిగాయని ఈ తొమ్మిదిమంది శాసనసభ్యులు సెనెట్ సభ్యులుగా ఎన్నిక అయినట్లు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆ ఎన్నికలలో పిటిషనర్లు ఓడిపోయారు. జనవరి 18 న జారీ అయిన ప్రకటన కారణంగా రాష్ట్రప్రభుత్వ కార్యకలాపాలన్నీ రాష్ట్రపతి నిర్వాహణ క్రిందకు వచ్చాయని పిటిషన్‌లో వారు అన్నారు.

శాసనసభ అధికారాలన్నీ పార్లమెంటు అజమాయిషీలో నిర్వహించ బడతాయని, ఆ ప్రకటనలో పేర్కొన్నారని, అందుచే శాసనసభ సభ్యులు ఏ వ్యక్తినీ శాసనసభకు ఎన్నుకోవడం సాధ్యం కాదని వారు అన్నారు. అసెంబ్లీ సస్పెండు అయిన సమయంలో సభ్యులు ఎన్నికలలో పాల్గొనటం చట్టరీత్యా అక్రమం అని వారు అన్నారు.

సెనెట్ ఎన్నికల సెమ్మట సిండికేట్ ఎన్నికలకు యూనివర్సిటీ అధికారులు సన్నాహాలు చేస్తున్నారని, ఈ సెనెట్ సభ్యులు (రెస్పాండెంట్లు) ఈ ఎన్నికలలో పాల్గొనడానికి అనుమతి యిస్తే ఈ ఎన్నికలు చెల్లవని వారు అన్నారు. అసెంబ్లీసభ్యులు చట్టరీత్యా సెనెట్ సభ్యులుగా ఎన్నిక అయ్యే వరకు ఈ సిండికేట్ ఎన్నికలను వాయిదా వేయాలని లేదా సెనెట్‌కు ఎన్నికయిన వారికి అనుమతి యివ్వకుండా సిండికేట్ ఎన్నికలు జరుపాలని వారు కోరారు.

సైకిల్‌తో లారీ ఢీకొని ఒక వ్యక్తి మృతి

హైదరాబాద్, జూన్ 24. విద్యుచ్ఛక్తి బోర్డు ఉద్యోగి శ్రీ మల్లయ్య (65) నేటి సాయంత్రం టప్పాచబుత్రాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. లారీ డ్రైవరును పోలీసులు అరెస్టు చేశారు. శ్రీ మల్లయ్య సైకిల్‌మీద వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

భారత, ఇరాక్‌లమధ్య రహస్య 'సైనిక' ఒప్పందం వార్త నిరాధారం

'వాషింగ్టన్ పోస్ట్' కథనంపై ఢిల్లీవర్గాల తీవ్ర ఖండన

న్యూయార్క్, జూన్ 24: చమురు సంపద పుష్కలంగా గల పర్షియన్ అఖాతం ప్రాంతంలో పలుకుబడి సంపాదించుకునేటందుకు భారతదేశం ఇరాక్‌కు సైనిక సలహాదారులను పంపుతున్నట్లు 'వాషింగ్టన్ పోస్టు' పేర్కొన్నది. రెండు నెలల క్రిందట కుదిరిన ఒక రహస్య ఒప్పందం ప్రకారం భారతదేశం ఈ విధంగా సైనిక సలహాదారులను పంపుతున్నట్లు ఆ పత్రిక వ్రాసింది.

'వాషింగ్టన్ పోస్టు' 22న సంచిక మొదటి పుటలో ఆ పత్రిక టెహరాన్ విలేఖరి పంపిన ఈ కథనాన్ని ప్రముఖంగా ప్రచురించారు. టెహరాన్‌లోని "విశ్వసనీయ దౌత్య వర్గాల" ద్వారానూ, "బీరుట్‌లో ప్రవాసంలో వున్న ఇరాక్ వారి ద్వారాను" ఈ విషయం తెలిసినట్లు ఆ విలేఖరి పేర్కొన్నాడు. రష్యా సరఫరా చేసిన 'మిగ్' యుద్ధ విమానాలను నడపడంలో ఇరాక్ పైలట్లకు శిక్షణ ఇవ్వడానికి భారత వైమానిక దళానికి చెందిన ఒక చిన్న బృందం బాగ్దాద్‌లో వున్నట్లు ఆ విలేఖరి పేర్కొన్నాడు.

ఈ ఏడాది వసంత కాలంలో భారత సైనిక సలహా బృందం ఒకటి ఒమెన్‌కు వచ్చి అకస్మాత్తుగా వెళ్ళిపోయిందని, దీనిని బట్టి ఆ ప్రాంతములో పలుకుబడి సంపాదించుకొనడానికి భారతదేశం ప్రయత్నిస్తున్నదనడానికి నిదర్శనం దొరికిందని ఆ విలేఖరి కథనం.

భారతదేశం తయారు చేసిన 'నాట్' విమానాలను ఇరాక్ కొనుగోలు చేసే సందర్భంలో భారత సైనికాధికారులు ఆ దేశానికి వెళ్ళారు. కాని ఇరాన్, పాకిస్తాన్‌లు వారి రాకపై ఒమాన్ ప్రభుత్వానికి తీవ్రనిరసన తెలిపిన తర్వాత వారిని ఇరాక్ నుంచి పంపించి వేయడం జరిగింది.

ఇరాక్‌లో భారతసైనికాధికారులు వుండడం ఇరాన్‌కు చికాకుగా వున్నది.

రష్యాతో మైత్రి, సహకార ఒప్పందాలను కుదుర్చుకొన్న ఇరాక్, ఇండియాలు కలిసి తనను అణచి వేయవచ్చునన్న భయ సందేహాలను షాను హమ్మద్ రేజా పహ్లవి ఇటీవల తరచుగా పశ్చిమ దేశాల అధికారుల వద్ద వ్యక్తం చేస్తున్నారు.

ఇరాక్, భారత్‌ల మధ్య రష్యా సైనిక పరమైన సంబంధాలను ఏర్పాటు చేసిందని ఇరాన్ భయపడుతున్నట్లు కన్పిస్తున్నది. అయితే, చమురుకు బాగా గిరాకీ ఏర్పడుతున్న దృష్ట్యా తనకు చమురు సరఫరాలకు ఆటంకం ఏర్పడకుండా చూసుకునే ఉద్దేశంతో భారతదేశమే ఇరాక్‌కు సన్నిహితమవుతున్నదని పశ్చిమదేశాల దౌత్యవేత్తలు అభిప్రాయ పడుతున్నారని ఆ పత్రిక వ్రాసింది.

భారత్ తీవ్ర ఖండన

న్యూఢిల్లీ, జూన్ 24: ఇరాక్‌తో భారతదేశం 'రహస్యం'గా సైనిక ఒప్పందం కుదుర్చుకొన్నట్లు "వాషింగ్టన్ పోస్టు" ప్రచురించిన వార్త "కల్పన" అని, "దురుద్దేశ్యంతో కూడినట్టిద"ని భారత విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు 23న ఖండించారు.

"ఇరాక్, ఇండియాల మధ్య రహస్య ఒప్పందాలు లేనేలేవు" అని ఆయన స్పష్టంచేశారు.

భారతదేశం గత 14 ఏళ్ళుగా తన వైమానిక దళాధికారులను ఇరాక్‌వారికి శిక్షణ ఇచ్చే నిమిత్తం పంపుతూనే వున్నది. ఇది రహస్యమైన విషయమేమీకాదు. రక్షణ శాఖ వార్షిక నివేదికలలో ఈ విషయం ప్రకటించబడుతూనే వున్నది. అని ఇక్కడి అభిజ్ఞవర్గాలు తెలియజేశాయి.

మదురైజిల్లా గ్రామంలో అల్లరిమూకపై బాష్పవాయు ప్రయోగం

బియ్యం లారీల అటకాయింపు ఫలితం

మద్రాసు, జూన్ 24: కేరళకు రవాణా చేస్తున్న 300 బస్తాల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న ఒక అల్లరిమూకను చెదరగొట్టడానికి మదురై జిల్లాలోని కుంబంలో పోలీసులు నేడు నాలుగు బాష్పవాయువు తూటాలు పేల్చారని పోలీసుఇన్‌స్పెక్టర్‌జనరల్ శ్రీ అరుల్ నిన్న ఇక్కడ విలేఖరులకు తెలిపారు.

అయితే ఎవరూ గాయపడలేదని, అంతకు ముందు పోలీసులు జరిపిన లాఠీచార్జిలో మాత్రం ఇద్దరు గాయపడ్డారని ఆయన చెప్పారు.

బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకున్న వారు మార్క్సిస్టుపార్టీ సానుభూతిపరులని తెలుస్తున్నది.

తగిన పర్మిట్ పత్రాలతో బియ్యం బస్తాలను కేరళకు తీసుకుపోతున్న ఐదు లారీలను మార్క్సిస్టుల ఆధిపత్యం క్రిందగల తేయాకు తోటల కార్మిక యూనియన్ సభ్యులు ఆపివేశారని, లారీలను వారు యూనియన్ ఆఫీసుకు తీసుకు వెళ్ళినట్లు శ్రీ అరుల్ చెప్పారు.

తమిళనాడులో బియ్యం ధరలు పెరిగినందున కేరళకు బియ్యం ఎగుమతిని మార్క్సిస్టులు వ్యతిరేకిస్తున్నారని, ఆ కార్మిక యూనియన్ ఈ ఐదు లారీల బియ్యాన్ని శేరు రు.1.80కి ప్రజలకు విక్రయించదలచిందని శ్రీ అరుల్ వివరించారు.

నేటి ఉదయం 500 మంది, ఇక్కడికి చక్కెరను తీసుకుపోతున్న లారీని కూడా ఆపివేసి డ్రైవరును కొట్ట యత్నించారని, పోలీసులు వెంటనే వెళ్ళి ఆ లారీలను విడిపించారని, జనం పోలీసులపై రాళ్ళు రువ్వడంతో లాఠీచార్జిచేసి, బాష్పవాయువు ప్రయోగించారని, ఈ సందర్భంగా 9 మందిని అరెస్టు చేసి, కుంబంకు అదనపు పోలీసు దళాలను తరలించారని శ్రీ అరుల్ తెలిపారు.

న్యూఢిల్లీ, జూన్ 24: పారిశ్రామిక ఆర్థిక సహాయ కార్పొరేషన్ అధ్యక్ష పదవిలో శ్రీ సి. డి. ఖన్నా మరొక సంవత్సరంపాటు ఉండడానికి భారత ప్రభుత్వం అనుమతించింది.

దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 24: జూన్ 30న దక్షిణప్రాంతీయ మండలి సమావేశం హైదరాబాద్‌లో జరగనున్నది. హోం మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. తమిళనాడు, కేరళ, మైసూరు, పుదుచ్చేరి, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, అంధ్రప్రదేశ్ గవర్నర్ సమావేశంలో పాల్గొంటారు. 2రోజులమాత్రమే సమావేశం జరుగుతుంది.

తుంగభద్ర వద్ద జనరేటర్ల పని ప్రారంభం

హాస్పేట్, జూన్ 24: హాస్పేటవద్ద తుంగభద్ర ప్రాజెక్టు లోని మూడు జనరేటర్లకు రెండు జనరేటర్లు విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని ప్రారంభించాయి. ఇటీవలవర్షాలుబట్టి రిజర్వాయర్లలో నీటిమట్టం పెరిగినందున జనరేటర్లు పని ప్రారంభించాయి.

నీటిమట్టం తగ్గి పోయినందున మూడు జనరేటర్లను గత ఏప్రిల్ నెలలో మూసివేశారు.

ఆర్. టి. సి. బస్సులను లూటీచేసిన వ్యక్తులకై పోలీసుల గాలింపు

హైదరాబాద్, జూన్ 24: వికారాబాద్ రోడ్డులో మూడు ఆర్. టి. సి. బస్సులను నిలిపివేసి ప్రయాణీకుల వద్దనుంచి విలువైన వస్తువులను దోచుకుని పోయిన దొంగలకోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారని అధికార వర్గాలు యిక్కడ తెలియజేశాయి. ఈ సంఘటన సందర్భంగా ఇంతవరకు ఎవరినీ అరెస్టుచేయలేదని ఆ వర్గాలు తెలియచేశాయి.

ఆర్.టి.సి. బస్సులకు సాయుధ పోలీసుల రక్షణ

తన అధికారం క్రిందను — ప్రాంతంలో ఆర్. టి. సి. బస్సులకుసాయుధపోలీసు రక్షణను ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ జిల్లా ఎస్. పి. శ్రీ టి. భాస్కరరెడ్డి తెలియజేశారు. సంచార గస్తీదళాలను కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

రాష్ట్ర నేర పరిశోధక శాఖ సి. ఐ. డి. కు చెందిన పోలీసు కుక్కలను ఈ సంఘటనలో దర్యాప్తుకు వినియోగించడం జరిగిందని, అవి దొంగలు వెళ్ళిన మార్గాన దాదాపు 10 మైళ్ల దూరం వరకు వెళ్ళాయనీ, మూడు బస్సుల కండక్టర్ల తోలు సంచులు ఖాళీగా ఆ మార్గములో లభించాయని ఆయన వెల్లడించారు.

దోపిడీదారులు మోమిన్‌పేటవద్ద ఒక చిన్న తూము దగ్గరనుంచి రాళ్ళు తెసి రోడ్డుకు అడ్డంగాపెట్టి బస్సులను ఆపివేసే లూటీచేశారని శ్రీ భాస్కరరెడ్డి తెలియజేశారు. దోపిడీదారులు బస్సులపై రాళ్ళువిసిరివేసినాటి గాజు తలుపులను బద్దలుకొట్టి ఇంజన్లను ఆపివేసి దీపాలను ఆర్పివేయాలని డ్రైవర్లనుఆదేశించారని, ఆ తర్వాత వారు బస్సులలోకి వచ్చికండక్టర్ల వద్దడబ్బుతోకూడినబ్యాగులను ప్రయాణీకుల వద్దనుంచి విలువైన వస్తువులను దోచుకున్నారని ఆయన తెలిపారు. ఆ చోటికి నాలుగోబస్సు వేగంగా రావడాన్ని గమనించిన దొంగలు అక్కడనుంచి పారిపోయారనిఆయన అన్నారు.

వివాహాలు

విజయవాడ, జూన్ 24: విజయవాడ వాస్తవ్యులు శ్రీ మంకర కనకారావు కుమారుడు చి. సత్యనారాయణ ప్రసాద్‌కు, రాజమండ్రి వాస్తవ్యులు శ్రీ లోలుగు లక్ష్మణరావు కుమార్తె చి. సౌ. విజయకు జూన్ 21 న రాజమండ్రిలో వివాహం జరిగింది.

కొత్తగా నూలు మిల్లుల ఏర్పాటు

టెక్స్‌టైల్స్ కార్పొరేషన్ ప్రతిపాదన

కలకత్తా, జూన్24: ఆర్థికంగా వెనుకబడి యున్న నూలుమిల్లుల నిర్వహణకై ప్రభుత్వం నియమించిన జాతీయ కార్పొరేషన్ ప్రాంతాల ప్రాతిపదికపై ఆ ఆర్థిక స్థితిని మెరుగు పరుచుకోవడానికు కొత్తనూలుమిల్లులను ప్రారంభించాలనుకుంటున్నట్లు నేషనల్ టెక్స్‌టైల్స్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ కె.పి. త్రిపాఠి 22న యిక్కడ పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

ఆయన యీ ప్రతిపాదనపై ప్రణాళికా సంఘంతో చర్చలు జరిపారు. ప్రణాళికా సంఘం యీ అభిప్రాయానికి సిద్ధంగాను యున్నది.

ఈకార్పొరేషన్ ముఖ్యంగా ఉత్తర, పశ్చిమ రాష్ట్రాలలో ఆయాప్రభుత్వాల కోరిక ననుసరించి యీమిల్లులను నెలకొల్పుతారు.

ఈ కొత్త నూలుమిల్లులలో రాష్ట్రాలకు కూడా కొంత భాగస్వామ్యం ఉంటుంది.

ఈ కార్పొరేషన్ ప్రతిపాదనల మేరకు అస్సాం, బీహార్, ఒరిస్సా రాష్ట్రాలు ఇప్పటికే కొన్ని కోరికలు చేశాయి.

తమ రాష్ట్రంలో నైలాన్ మిల్లును ఏర్పాటు చేయవలసినదిగా ఒరిస్సా ప్రభుత్వం కోరింది.

శ్రీ తివారి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ రే తో సంభాషణలు జరిపారు.

ఉత్తర బెంగాల్‌లో ఒక మిల్లును నెలకొల్పడానికి శ్రీ సిద్ధార్థశంకర్‌రే అంగీకరించారు.

ఆర్థికంగా వెనుకబడిన మిల్లుల నిర్వహణ కన్న కొత్త మిల్లులను నెలకొల్పడం తక్కువ వ్యయప్రయాసలతో కూడుకొని వుండడం చేత యీ ప్రతిపాదన చేసినట్లు శ్రీ తివారి స్పష్టం చేశారు.

ఆంధ్రబ్యాంక్ క్రొత్త ఛైర్మన్‌గా శ్రీ నారాయణ్ నియామకం

హైదరాబాద్, జూన్ 24: మర్కంటైల్ బ్యాంకు ఆఫ్ ఇండియా మేనేజరు శ్రీ కె. కె. నారాయణ్‌ను ఆంధ్ర బ్యాంకు ఛైర్మన్, మేనేజింగు డైరెక్టరు పదవులలో నియమించినట్లు యిక్కడ తెలియవచ్చింది.

ఇంతవరకు ఆంధ్రాబ్యాంకుచైర్మన్‌గా పనిచేసిన శ్రీ కె. గోపాలరావు ఈ నెల 26 న రిటైరవుతున్నారు.

శ్రీ నారాయణ్ తమ కొత్త పదవిలో ఒక నెలలోపల చేరగలరని భావిస్తున్నారు. ఈలోగా జనరల్ మేనేజరు శ్రీ సుబ్బారావు చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా వ్యవహరించగలరని తెలుస్తున్నది.

టోకియో, జూన్ 24: జపాన్‌లో గత సంవత్సరం ప్రతి 16 సెకన్లకు ఒక శిశువు జన్మించగా, ప్రతి 46 సెకన్లకు ఒకరు చనిపోవడం జరిగింది. జనాభా మొత్తంమీద 1354918 వరకు పెరిగింది.

ఇప్పుడు ట్రక్కుల ద్వారా ప్రతి రోజూ పార్సెల్ సర్వీస్
ప్రముఖ కంపెనీలయొక్క ప్రముఖ సరకు-రవాణా సంస్థ
పటేల్ రోడ్‌వేస్ ప్రై. లి.
నం. 11-22-21, రాజా రంగయ్యప్పారావు వీధి, విజయవాడ-1 (ఆం.ప్ర.)
ఫోన్: 77183 గ్రామ్స్: JETLINES
27.18.43, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, గవర్నర్ పేట, విజయవాడ-2 (ఆం.ప్ర.)
ఫోన్: 75676
టెలెక్స్: VIJ-047-227
PVJ-TL

రామ్‌రాజ్ కోట
ప్రారంభోత్సవ శుభసమయంలో
మా శుభాకాంక్షలు
★
ఈ థియేటరు సెల్కో వారిచే సర్వీసు అండ్ మార్కెటింగ్ చేయబడుతున్న "దేవి ప్రొజెక్టరు అండ్ సౌండ్" తో అమర్చబడినది
నేషనల్ రేడియో అండ్ ఎలక్ట్రానిక్స్ కం. లి.
మద్రాసు — బెంగుళూరు — సికింద్రాబాదు.

Swastik
స్వస్తిక్
వినెలెన్ జోళ్ళు
హాయినిచ్చునది
మరియు మన్నిక
గలది, అతి పొదు
పైన విలువకలది.

● ఉత్తమమైన ముడిసరకుల నుండి తయారు చేయబడినది
● దృఢత్వము మంచి మన్నికగలది
● హాయినిచ్చును ● అతి పొదుపైనది
● ఎన్నుకొనుటకు అనేక రంగులలో డిజైనులలో దొరుకును

Swastik వినెలెన్ జోళ్ళు
స్వస్తిక్ రబ్బర్ ప్రాడక్ట్స్ లిమిటెడ్, కిర్కి, పూనా-411003
Dattaram—SRP 26

పూర్తిగా బరువుతో నిండిన లారీ ఎంతో సురక్షితంగా ఆగింది ... ఫెరోడో వల్ల



నేడు మీకు ఫెరోడో బ్రేక్ లైనింగులు ఎప్పటికన్నా చాలా అవసరం. ఇప్పటికే సమ్మర్దమైన రోడ్లపై ఎన్నో ఎక్కువ బండ్లు మరింత సమ్మర్దం కల్పించటంతో, బ్రేకులు ఎంతో గట్టిగా పనిచేయాల్సిన అగత్యం ఉంది. ఈ బండ్లు ఎంతో వేగం గలవి. బరువైనవి గూడా, అధిక శక్తివంతమైన ఇంజన్లు మరియు అత్యధికమైన బరువు మోయు శక్తి గూడా కలిగియున్నాయి. వీటి సారాంశం—బ్రేకులపై అధిక అవశ్యకత ఏర్పడింది. సాధారణమైన బ్రేక్ లైనింగులు ఎంత మాత్రమూ సురక్షితం కాదు. మీ బ్రేక్‌లో శక్తివంతంగా, పనివంతంగా మరియు ఆధారపడదగినవిగా ఉండాలి—వాటికి ఫెరోడో అవసరం.
అతి సురక్షితంగా, నిశ్చయంగా బ్రేకులు వేయుటకొరకు
FERODO F3H
ఫెరోడో ఎఫ్ 3 హెచ్. నాణ్యమైన బ్రేక్ లైనింగులు
హిందుస్థాన్ ఫెరోడో లిమిటెడ్, ఘాట్‌కోపర్. బొంబాయి 400 086
టర్నర్ & న్యూయాల్ యొక్క మెంబరు, ఫెరోడో బ్రేక్ లైనింగులు మరియు టర్నర్ వారి ఎస్బెస్టాస్ ఉత్పత్తులను తయారుచేయువారు.
OBM-1368 TEL
స్టాకిస్టులు: మద్రాస్ ఆటో సర్వీస్, ఏకాంబరం రోడ్, విజయవాడ మరియు మద్రాస్, బెంగుళూరు, కాలికట్, మంగుళూరులలోని ఆఫీసులు: టి. వి. సుందరం అయ్యంగార్ అండ్ సన్స్, ప్రైవేట్ లిమిటెడ్, వెస్ట్ వెలి వీధి, మదురై, కోయంబత్తూరు, పుదుకోట్టై, త్రివేంద్రం, తిరునల్వేలి, తిరుచిరాపల్లి, సేలం, కొచ్చిన్‌లలో బ్రాంచీలు సుందరం మోటార్స్, 37, మవుంట్‌రోడ్, మద్రాస్-6 బెంగుళూరు, సికిందరాబాద్, విశాఖపట్నం, మైసూర్‌లలో ఆఫీసులు అప్పర్ ఇండియా ట్రేడింగ్ కో., ప్రైవేట్ లిమిటెడ్. 4/147, మవుంట్‌రోడ్, మద్రాసు-6. బ్రాంచి: బెంగుళూరు. హైదరాబాద్ ఆటో సర్వీస్ మెహబూబ్‌మహల్ 49 మహాత్మా గాంధీ రోడ్, సికిందరాబాద్

మీరు ఏ పని చేస్తున్నా ఫిలిప్స్ స్ట్రిప్‌లైటు దానిని బాగుగా చేయుటలో మీకు సహాయపడుతుంది.



ఫిలిప్స్ స్ట్రిప్‌లైటు 100 వాట్ల బల్బు కన్నా రెట్టింపు వెలుగు నిస్తుంది అయినా దానికయ్యే కరెంటు ఖర్చు 40 వాట్ల బల్బుకయ్యే దానితో సమానము నేడే ఫిలిప్స్ స్ట్రిప్‌లైటు వాడకం ప్రారంభించి విద్యుచ్ఛక్తిని ఆదాచేయండి.
నాణ్యతలోనూ, పనితనంలోనూ ఫిలిప్స్ స్ట్రిప్‌లైటుకు సాటియైనదేదీలేదు అందుకే. అది మీ తప్పనిసరి ఎన్నిక.
ఈ ఇమిడికైన ఫిలిప్స్ స్ట్రిప్‌లైటు యూనిట్ విడి భాగాలతో ముందే వైరింగ్ చేయబడి లభిస్తుంది అమర్చుకోవటం తేలిక వాడకంలో పొదుపు అంతేకాదు. మీ ఇంట్లోనూ, షాపులోనూ కూడా మీ పనిని బాగుగా చేసుకొనేందుకు సాయపడుతుంది

మీకు సగం ఖర్చుతోనే రెట్టింపు వెలుగు నిస్తుంది.

చక్కని లైటు కావాలంటే ఫిలిప్స్ దానిని మొట్టమొదట తయారుచేస్తుంది.

ఫిలిప్స్ ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్ PHILIPS

ప్రత్తిపాడులో అంబేద్కర్ స్మారక గ్రంథాలయం

ప్రత్తిపాడు, జూన్ 24: గుంటూరుకు 10 మైళ్ళదూరంలోని ప్రత్తిపాడు గ్రామంలో 20వ తేదీన అంబేద్కర్ స్మారక గ్రంథాలయానికి శ్రీ పచ్చల కోటేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు. ప్రారంభంలో గ్రంథాలయ కన్వీనరు శ్రీ రాబారాం అంబేద్కర్ దళితజాతులకు చేసిన సేవలను వివరించారు. గ్రంథాలయం విజయవంతం కావడానికి ఉదారంగా విరాళాలు యివ్వవలసిందని ఆయన కోరారు.

జిల్లాపరిషత్ హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ కె.బసిరెడ్డి, శ్రీ పి.మల్లారెడ్డి ప్రసంగించారు. శ్రీ పి. మల్లారెడ్డి అధ్యక్షుడుగా శ్రీ టి. వెంకటేశ్వర్లు కార్యదర్శిగా అడహాక్ కమిటీ ఏర్పాటయింది

పాలకొల్లు అగ్నిబాధితులకు గృహవసతి

పాలకొల్లు, జూన్ 24: పాలకొల్లులో జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపడిన వారికి సహాయం అందించే నిమిత్తం యింతవరకు రు. 40 వేలు విరాళాలుగా వసూలు అయినాయి. ఈ మొత్తంతో 100 పక్కా గృహాలు నిర్మించడానికి సంకల్పించబడింది. (ప. వి.)

అమూల్యములైన రత్నాలు
మేము అమ్మే ప్రతి వజ్రానికి మాది పూచీ
ఏకాంబీ జ్యూయలర్స్ 1893 నుండి
112 నేతాజీ రోడ్డు మద్రాసు 1
ఫోన్ 31406

రూ 15/-లలోనే రేడియో



మా నూతనమైన స్కీమ్ క్రింద మీరు ... ఐదు ట్రాన్సిస్టర్ రేడియో ... ప్రపంచంలో ... రు 3 — వి.పి.పి. పార్సిల్ ...

BUNTY RADIOS (B-12) DURGIANA, AMRITSAR.

గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి పర్చడమే ప్రభుత్వ లక్ష్యం

—శ్రీ హెచ్. సి. శరీన్ ఉద్ఘాటన

కరీంనగర్, జూన్ 24: రాష్ట్రంలోని అర్బన్ ప్రాంతాలేగాక, గ్రామీణ ప్రాంతాలను కూడా ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని జూన్ 22న గవర్నర్ సలహాదారుడు శ్రీ హెచ్.సి.శరీన్ వేములవాడకు అయిదు మైళ్ళదూరంలో ఉన్న నల్లారం గ్రామంలో 33/11 కె. వి. విద్యుత్ సబ్ స్టేషన్‌కు ప్రారంభోత్సవం జరుపుతూ చెప్పారు. ఈ స్టేషన్‌ను సిరిసిల్లా కో ఆపరేటివ్ విద్యుత్ సరఫరా సొసైటీ చేపట్టింది. న్యూఢిల్లీ రూరల్ విద్యుదీకరణకార్పొరేషన్ ఆర్థిక సహాయం చేసింది.

కరీంనగర్ జిల్లాలో 8,600 బావులు, దాదాపు 10,000 నివాసగృహాలు విద్యుత్ సరఫరాను వాడుకుంటున్నాయని శ్రీ శరీన్ చెప్పారు.

ప్రజలు ప్రతిదానికి ప్రభుత్వం మీదనే ఆధారపడక, స్వయంకృషితో తమను దాము మెరుగుపరుచుకోవాలని ఆయన చెప్పారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు కలెక్టర్ శ్రీ వి. కె. శ్రీనివాసన్ అధ్యక్షత వహిస్తూ జిల్లాలోని గ్రామాలకు జరుగుతున్నవిద్యుత్ సరఫరాను గురించి వివరించారు. సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ బి. టి. రే పిని నివేదిక సమర్పించారు. సర్పంచ్ శ్రీ నారాయణ స్వాగతం సమర్పించారు. వేములవాడ సమితి అధ్యక్షుడు శ్రీ సిహెచ్. భగవంతరావు మాట్లాడారు.

మూడు గ్రామాలకు చెందిన 12 మందికి చిన్న చిన్న పరిశ్రమల ప్లాట్లను శ్రీ శరీన్ పంచిపెట్టారు. తరువాత శ్రీ శరీన్ వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు.

సిరిసిల్లా సమితిలోని గంధి రావు పేటలో సంజీవయ్య నగర్ హరిజన కాలనీకి శ్రీ శరీన్ జూన్ 22న ప్రారంభోత్సవం చేశారు. ఈ కాలనీలో 75 గృహాలు ఉన్నాయి. వీటిని రు. 1.35 లక్షలతో నిర్మించారు. ఆ గ్రామంలోనే రు. 6.7 లక్షలతో నిర్మించే పరిరక్షణ మంచి నీటి సరఫరా పథకానికి కూడా శ్రీ శరీన్ ప్రారంభోత్సవం చేశారు. (ప. వి.)

నర్తకి కుమారి ఉమాభారతికి సన్మానం

రాజమండ్రి, జూన్ 24: నర్తకి కుమారి ఉమాభారతికి స్థానిక ఆనర్స్ కళామందిరంలో శ్రీ నార్ని కేదారేశ్వరుడు, శ్రీమతి కోట మహాలక్ష్మి దంపతులు ఇటీవల సన్మానంచేశారు. సభకు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జి. హనుమంతనాయుడు అధ్యక్షత వహించారు. చాంబర్ కార్యదర్శి శ్రీ గంపా బసవరాజు స్వాగతం చెప్పారు. ప్రత్యేక సంచికను శ్రీ ఎ. సి. వై. రెడ్డి ఆవిష్కరించారు శ్రీ హనుమంతనాయుడు కుమారి భారతికి వెండి షీల్డు బహూకరించారు.

కృష్ణాజిల్లా కలెక్టర్ ప్రకటనపై రైస్‌మిల్లర్ల సంఘం సమాధానం

విజయవాడ, జూన్ 24: కృష్ణాజిల్లా రైస్, ఆయిల్ మిల్లర్లసంఘ కార్యాచరణ సమితివారు అసోసియేషన్ కార్యాలయంలో జూన్ 22న తేదీన కన్వీనర్ శ్రీ తుమ్మల రామబ్రహ్మం అధ్యక్షతన జరిగిన సమావేశంలో కృష్ణాజిల్లా కలెక్టర్ జూన్ 21వ తేదిన ఒక పత్రికలో ప్రకటించిన ప్రకటనను చర్చించి కలెక్టర్ తమ ప్రకటనలో 'కొంతమందిమిల్లర్లు చేసిన ఆరోపణ' అసునది నిజమైనది కాదని, కృష్ణాజిల్లా రైస్ మిల్లర్ల అత్యవసర సర్వసభ్య సమావేశంలో వారి ప్రకటనలో తెల్పిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడిందని 'కొంతమంది' మిల్లర్లు అని వ్రాయడంకేవలం మా సంఘంలో చీలికలు కలిగించే ఉద్దేశ్యంతో చేసిన ప్రకటనగా ఉన్నదని సమాధానం తెలిపారు.

మిల్లర్లు ఏప్రిల్ నెలలో చేసిన వాగ్దానాన్ని అనులుజరిపారని, మే, జూన్ నెలల్లో మిల్లర్లు 30,000 టన్నులు డెలివరీ యిస్తామని ఎప్పుడూ వాగ్దానం చేయలేదని, హెచ్చు ఎస్టిమేట్లకోర్పి, కలెక్టర్‌గారితో సహకరించాలనే సదుద్దేశ్యంతోనే మే, జూన్ నెలల్లో 12 వేల టన్నులు డెలివరీ యిచ్చియున్నారని, యిప్పటికీ డెలివరీలు యిస్తూనే ఉన్నారని వారు తమ సమాధానంలో వ్యక్తంచేశారు.

మిల్లర్లు బియ్యం అమ్మలేదనే విషయం యథార్థంకాదని, మిల్లర్లు ఎస్. ఒ.సి. ఉన్న యితర జిల్లాల వ్యాపారస్తులతో బేరంపరిష్కారం చేసుకున్న తర్వాతనే పర్మిట్లు యివ్వడం జరిగిందని, ఇట్టి స్థితిలో ఎస్. ఒ.సి. కాల పరిమితి పోయినందువనూ, పర్మిట్లు కాలపరిమితి పోయినందువా, వ్యాగన్లు సకాలంలో సప్లయి కానందువా పర్మిట్లు ఎగుమతి అయివుండ లేదని సమావేశం పేర్కొన్నది.

కలెక్టర్ జారీచేశామని చెప్పే పర్మిట్లలో అధికభాగం కాలపరిమితి దాటిపోయినందున నిరుపయోగమైనాయని, కలెక్టర్ అనేక సమావేశాలలో మిల్లర్లపై ఉపయోగించిన పదజాలాన్ని పత్రికా ముఖంగా ప్రకటించుట భావ్యంకాదని తలుస్తున్నామని సమావేశం వ్యక్తపర్చింది.

చట్టాలను అతిక్రమించే ఉద్దేశ్యం తమకు లేదని, చట్టంపేరుతో మిల్లర్లను వేధించడం సబబుకాదని, అధికారులను తమ విధులను నిర్వర్తించవద్దని ఏ మిల్లరు కోరదని, కోరబోదని సమావేశం తన సమాధానంలో విజ్ఞప్తి చేసింది

గుంటూరులో శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం

గుంటూరు, జూన్ 24: గుంటూరులో నిర్మాణం పూర్తి అవుతున్న శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరాన్ని గవర్నరు సలహాదారు శ్రీ వి. కె. రావు సందర్శించారు. ఈ మందిరానికి రు. 9.5 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా.

ఈ భవనంలో సాంస్కృతిక కార్యక్రమాలు సమావేశాలు, ఫిలిం ప్రదర్శనలు ఏర్పాటు చేస్తారు. నిర్మాణం ప్రగతి గూర్చి కలెక్టరు శ్రీ జయ భారతరెడ్డి శ్రీ వి. కె. రావుకు చెప్పారు.

జిల్లాలో అభివృద్ధికార్యక్రమాలు గూర్చి శ్రీ రావు కలెక్టరుతో చర్చించారు.

విజయవాడ పట్టణ మహిళా సంఘం సమావేశం

విజయవాడ, జూన్ 24: విజయవాడ పట్టణ మహిళాసంఘం శ్రీమతి వాసిరెడ్డి కాశీరత్నం అధ్యక్షతన జూన్ 22వ తేదీ సాయంత్రం సమావేశమైంది.

విజయవాడలో అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనేందుకు గల అవకాశాలనుగురించి చర్చించారు. ఉద్యోగాలు చేసే స్త్రీలకు వసతి భోజనగృహాన్ని నిర్మాణం చేసేందుకుదీక్షతో కృషి చేయాలని, దీనికి ప్రజా సహకారానికై విజ్ఞప్తి చేశారు.

వయోజన విద్యా కేంద్రాలుగా వివిధప్రదేశాల్లో నడిపేందుకు గల అవకాశాలను పరిశీలించడానికి ఒక ఉప సంఘాన్ని నియమించారు. జూలై 1వ తేదీన సుశీలా మహంతి అధ్యక్షతన పట్టణ మహిళా సర్వసభ్య సమావేశం జరపడానికి తీర్మానించారు.

ఈ సమావేశంలో శ్రీమతులు వల్లి కాంబ, సరోజిని, కామేశ్వరమ్మ, సుగుణమ్మ, మరుద్వతి, విశాలాక్షి మున్నగువారు పాల్గొన్నారు

హైదరాబాద్‌లో యువజనోత్సవాలు

సన్నాహక కమిటీ ఏర్పాటు

హైదరాబాద్, జూన్ 24: బెర్లిన్‌లో జరగనున్న దశమ ప్రపంచ యువజనోత్సవాలకు సంఘీభావంగా జూన్ 24 నుండి హైదరాబాద్‌లో వారంరోజులపాటు యువజన ఉత్సవాలను జరపడానికి సన్నాహాలు చేయడానికై శ్రీ వి. నాగేశ్వరరావు, అధ్యక్షునిగా, శ్రీ ఆర్. వెంకటరావురెడ్డి కన్వీనరుగా రాష్ట్ర యువజన కాంగ్రెస్‌కమిటీ మొన్న సన్నాహక కమిటీని ఏర్పాటు చేసింది.

క్రీడలు మున్నగు వివిధ పోటీలలో విద్యార్థులు, యువకులు పాల్గొంటారు. కేంద్ర వాయుశాఖ ఈ ఉత్సవాలకు పోషకవులూరు.

రాష్ట్రసమైక్యతకు సర్వవిధాల కృషి: రఘునాథరెడ్డి ఉద్బోధ

హైదరాబాద్, జూన్ 24: ఏదిఏమైనా సరే ఆంధ్రప్రదేశ్ సమైక్యతను కాపాడుకోవలసిన అవసరం కలదని కేంద్ర కార్మిక, పునరావాసశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె.వి. రఘునాథరెడ్డి ఉద్బోధించారు.

ఇక్కడ పర్కింగు జర్నలిస్టుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఏమాత్రాన్ని రూపొందించినా అది రాష్ట్ర సమైక్యతను పరిరక్షించేదిగా వుండాలని ఆయన అన్నారు. అయితే ప్రస్తుత సమస్యకు తాను ఎట్టి పరిష్కారాన్ని ప్రతిపాదించడం లేదని ఆయన చెప్పారు. కాని మున్ముందు కుదిరే పరిష్కారం ఉభయ ప్రాంతాల ప్రజల అభిమతాలను తీర్చేదిగా వుంటుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం తలపెట్టిన అభ్యుదయకర విధానాలు జయప్రదము య్యేటట్లు చూడడానికి గాను దేశంలో గల పోపలిస్టు శక్తులన్నీ సమీకరింపబడవలసి వున్నదని శ్రీ రఘునాథరెడ్డి ఉద్బోధించారు.

జర్నలిస్టులకు మూడవ వేజ్‌బోర్డు

జర్నలిస్టుల యూనియన్‌లు అభ్యర్థించిన దృష్ట్యా వర్కింగ్ జర్నలిస్టులకు మూడవ వేజ్‌బోర్డును ఏర్పాటు చేసే విషయమై కేంద్రం ఒక నిర్ణయం తీసుకొంటుందని ఆయన తెలియజేశారు. అల్పమైన రాజకీయాలతో ప్రమేయం లేకుండా జర్నలిస్టులు వాస్తవాలను చిత్తశుద్ధితో వెల్లడించాలని ఆయన అన్నారు.

రేపల్లె వార్తలు

రేపల్లె, జూన్ 24: రేపల్లె సమితిలోని మృత్యుంజయు పాలెంలో శ్రీమోడా బుల్లి వెంకట స్వామి స్మారక ప్రాథమిక పాటశాలభవన నిర్మాణానికి మాజీ ఆర్థిక మంత్రి శ్రీ అనగాని భగవంతరావు రెండెకరాల భూమిని రు. 5 వేలు యివ్వడానికి జూన్ 14 న ఆ గ్రామంవెళ్లి అధికార, అనధికార ప్రముఖులకు వివరించారు.

పోటు మెరక గ్రామంలో ఈ మధ్య ఇళ్ళు కాలిపోయిన రైతులను ఆయన పరామర్శించారు.

గోల్వాల్కరు మృతికి సంతాపం

ఆర్. ఎస్. ఎస్. నాయకులు శ్రీ గోల్వాల్కర్ మృతికి స్థానిక శాఖవారు రేపల్లె రైలుపేటలో ని శివాలయంలో సమావేశమై శ్రద్ధాంజలి సమర్పించారు. శ్రీయుతులు బొల్లి శెట్టి శేషగిరిరావు వి. శేషగిరిరావు, కె. రాధాకృష్ణమూర్తి, చిరంజీవులు గురుజీ అమూల్య సేవలను వివరించారు. శ్రీమధుసూదనరావు గురుజీ ముఖ్య లేఖలను పఠించారు.

• • •

పోటుమెరక గ్రామంలో ఈ మధ్య కాలిపోయిన 65 ఇళ్లకు రు. 20 ల శిస్తు మించిన 13 ఇళ్లకు రు. 1300 లు యిచ్చామని తహశీల్‌దారు చెప్పారు.

•

రేపల్లె డి. ఆర్. ఓ. శ్రీ టి. మునివెంకప్పయ్య ఈ తాలూకాలోని చేనేత పారిశ్రామికులకు కిలో ఒక్కింటికిరు. 0—96 పైసలు చొప్పున 200 ల బస్తాల బియ్యం మంజూరు చేశారు. 5,400 ల మగ్గాలకు మగ్గం ఒక్కింటికి సుమారుగా రెండున్నర కిలోలు చొప్పున పంచి పెట్టారు.

శిక్షలు ; జుల్మానాలు

జూదమాడిన నేరంపై 16 మందిని వ్యభిచార నేరంపై 12 మందిని అరెస్టు చేసి రేపల్లె పోలీసు సబ్ ఇనస్పెక్టర్ శ్రీ ఎన్. ప్రసాద్ రేపల్లె జుడిషియల్ సెకండ్ క్లాసు మెజిస్ట్రేట్ వారి కోర్టులో పెట్టిన కేసులను విచారించి మేజిస్ట్రేట్ శ్రీ బి. వి. సుబ్బారావు ఆ స్త్రీలకు ఒక్కొక్కరికి రు 30 ల చొప్పున జూదరులకు ఒక్కొక్కరికి రు. 10 ల చొప్పున జుల్మానా విధిస్తూ జూన్ 14 న తీర్పు చెప్పారు.

భట్టిప్రోలు పోలీసు సబ్‌ఇనస్పెక్టర్ శ్రీ ఎ. సుబ్బయ్య, పంచుమర్తి శివశంకరరావు అనే వ్యక్తి రు. 350 ల ఖరీదుగల వస్తువులను, ఒక సైకిలును దొంగిలించాడనే నేరంపై అరెస్టు చేసి రేపల్లె అడిషనల్ మున్సిపు మేజిస్ట్రేట్ వారికోర్టులో పెట్టి కేసును మేజిస్ట్రేట్ శ్రీ టి. శంకరరాజువిచారించి, జూన్ 14 న ముద్దాయికి 8 మాసాలు శిక్ష విధించారు.

రేపల్లెతాలూకా అద్దెవర్కు మిల్లుల సంఘం కార్యవర్గం

రేపల్లె తాలూకా అద్దె వర్కు మిల్లుల అసోసియేషన్ వారు యిటీవల సర్వ సభ్య సమావేశం జరిపి, ఈ క్రింది వారితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

శ్రీ వేజెళ్ల రాజబాబయ్య అధ్యక్షుడు శ్రీ సి. ఎస్. ఆర్. ఆంజనేయులు కార్యదర్శి శ్రీ మద్దుల కృష్ణమూర్తి ఉపాధ్యక్షులు, శ్రీ యడవల్లి సూర్యకోటేశ్వరరావు సహాయ కార్యదర్శి, శ్రీ కొల్లూరు వెంకటరత్నం కోశాధికారి, మరి 14 మంది సభ్యులు. (ప.వి.)

అమరావతి విద్యార్థులు తరగతుల బహిష్కరణ

అమరావతి, జూన్ 24: స్థానిక ఆర్. వి. ఎస్. కళాశాల విద్యార్థిసంఘం జూన్ 18న అత్యవసర సమావేశం జరిపి, జూన్ 16 తేదీన కేంద్రమంత్రి శ్రీ కె. రఘురామయ్య రాక సందర్భంగా గుంటూరు,అమరావతిలలో జరిగిన లాఠీచార్జీలను విరసిస్తూ, లాఠీ చార్జీలో గాయపడినవారిపట్ల ప్రగాఢసంతాపం, సానుభూతి వ్యక్తంచేస్తూ తీర్మానించారు. అమరావతిలో విద్యార్థుల అరెస్టులను సమావేశం తీవ్రంగా ఖండించింది. పై చర్యలకు నిరసనగా స్థానిక కళాశాల విద్యార్థులు జూన్ 18 వ తరగతులను బహిష్కరించారు.

యు. ఎస్. ఫరంస్ మెటీరియల్స్ హాండ్లింగ్ ఎక్విప్‌మెంట్ కేటలాగ్ ఎగ్జిబిషన్
సాంబమూర్తి కళామందిర్, పార్క్ ఏరియావద్ద
దర్శించండి
ఎగ్జిబిషన్ 1973 జూన్ 28 - 30
ఫిలిం ప్రదర్శనలు రోజూ సాయంత్రం 6—30 గం.

చెవిటివారికి శుభవార్త!

మా వినికిడి సాధనం అప్పటికప్పుడు బాగుచేసి యివ్వబడుతుంది మాటల స్పష్టంగా వినిపించి ప్రతి వినికిడి గంటకు 2 పైసలు మాత్రమే బ్యాటరీకి ఖర్చయ్యే మా 5 ట్రాన్సిస్టర్ వినికిడి సాధనాలు ఉచితంగా డిమాన్‌స్ట్రేట్ చేయ్యబడతాయి. వినికిడి సాధనం వాడకందారులందరకు సీక్రెట్ ఇయర్ ఫిట్టింగ్ విడిభాగాలు లభించగలవు.

మా సలహాదారుని యీ క్రిందిచోట్ల సంప్రదించండి:

ఏలూరు వసంతమహల్ లాడ్జింగ్, జి. ఎన్. టి. రోడ్, ఏలూరు. 1973 జూన్ 26, 27, 28 తే.
రాజమండ్రి శాంతినివాస్ మెయిన్‌రోడ్, రాజమండ్రి. 1973 జూన్ 29, 30 తే.
కాకినాడ శ్రీద్వారకా లంచ్ హోమ్, రాజారావుమోహన్‌రాయ్‌రోడ్ కాకినాడ. 1973 జూలై 1, 2 తేదీలు.

చివరి రోజున సంప్రదింపు మధ్యాహ్నం 12.00 గంటలవరకు మాత్రమే.

మోడరన్ రేడియో కంపెనీ (స్థాపితం: 1946)
మద్రాసు—600010

అపూర్వమైన పాప్యులారిటీ పోటీ

సహాయానికి నమూనామొత్తం 86 — ఎంట్రీఫీలేదు. మీరు బహుమతి గెలుపొందగలరు.

23	24	21	18
20	19	22	25
14	17	28	27
29	26	15	16

మొదటి బహుమతి: ఒక వెస్పాస్కూటరు లేక అల్విన్ ఫ్రిజిరేటర్. 2 వ బహుమతి : ఒక టేప్ రికార్డర్ లేక ఆటోమేటిక్ కెమేరా

మూడవబహుమతి: నగంధరకు 100 టోయో జపాన్ మోడల్ 3 బ్యాండ్‌ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్లు ఖరీదు రు. 275— ప్రతి కుటుంబానికి యావజ్జీవిత కానుక. 15 (పదిహేను) నుంచి (30 ముప్పై) వరకు గల అంకెలను నిలువుగా అడ్డముగా, అయిమూలగా, ఎటుకూడినా మొత్తం 90 (తొంభై) వచ్చునట్లు ఒక అంకెను ఒకసారి ఉపయోగించి పై ఖాళీ గడులను పూరించవలయును. ఎంట్రీలకు సాదా కాగితాన్నే వాడండి.

ఎంట్రెన్సు ఫీజు : ఎంట్రీ ఫీజు లేదు. ఇది ప్రజాదరణ పోటీ మాత్రమే. ఆఖరి పోస్టింగ్ తేదీ 14—7—73. ఫలితం తేదీ: 16—7—73

పోటీ నిబంధనలు: 1. ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది. మరియు చట్టబద్ధముగా వ్యాయమైనది. ఈపోటీలోఎంటే ఒక ముఖ్యమైన షరతు 2. ఎంట్రీల లైటు మా అఫీషియల్ పీలు సాల్యూషన్‌తో సరిపోల్చి ఖచ్చితంగా చూడబడును. 3. నగదుగా బహుమతి ఇవ్వబడదు. 4. మొదటి బహుమతి 1 అఫీషియల్ సొల్యూషన్‌తో సక్రమముగా పున్నట్లు కనుగొనబడినవారికి ఇవ్వబడును. 5. రెండవ బహుమతి 1 పైన అడ్డముగా వున్న మూడు వరుసలలో సమంగా వున్నదానికి ఇవ్వబ 6. మూడవ బహుమతి (100) ఆఫీషియల్ సొల్యూషన్‌తో ఏవరుసతోనైన, ఎక్కడైనా సమానంగా వున్నదానికి ఇవ్వబడును. 7. గెలుపొందినవారు సదరు బహుమతులు పొందుటకు: పోస్టేజి, ప్యాకింగ్, లైసెన్సుఫీజు, చెల్లించవలయును. 8 ఫలితములు పొందుటకు 4రూపై సంపోస్టలు స్టాంపులుపంపాలి. 9. కటింగ్ లేక నిబంధనల కాపీ భవిష్యత్తులో ఉపయోగార్థము ఉంచుకోండి.

MAHALUXMI (APV-90) Post Box No. 1432. Delhi-6.

లోకసత్త చదవండి.
అనన్య సామాన్యమైన ప్రచారంకల
మరాఠీ దినపత్రిక

పొగ రూపంలో ఫ్యూయల్ పోతున్నదా? మైకో సర్వీసు పొందండి



దగ్గరలో ఉన్న మైకో సర్వీసు స్థానానిక వెళ్లండి. ఖరారైన మైకో స్పేర్ పార్టులన్నీ దొరుకుతవి — ఎలిమెంట్లు, డెలివరీ వాల్వులు, నాజిల్స్, ఫిల్టర్ ఇన్‌సర్టులు మొదలైనవి. అంతేకాదు — మైకో తయారుచేసిన నిపుణులైన పనివారి సర్వీసు కూడా లభిస్తుంది. ఖచ్చితంగా ఫ్యూయల్ ఆదా అయేట్టు, పూర్తి పవర్‌తో పనిచేసేటట్లుగాను వారు చూస్తారు.

MICO SERVICE
MICO/DT/7552

అనుమతిపొందిన వ్యాపారి
శ్రీ దుర్గా డీసల్ హౌస్
గోపాల్ రెడ్డి రోడ్, విజయవాడ 520002

గెడోర్‌నుంచి విదేశాలలోని 40మార్కెట్‌లకి

అసమానమైన నాణ్యత, రకాల చేతి పనిముట్లు

ఉత్తర హిందూస్థాన్‌నుంచి విదేశాలకు ఇంజినీరింగ్ సామగ్రి అత్యధికంగాఎగుమతిచేసినఖ్యాతి రెండవ సంవత్సరంలో కూడా ''గెడోర్''దే.

1971—72లో ఎగుమతులు రు. 48లక్షల మేరకు హెచ్చడంతో గెడోర్ యిప్పుడు రు. 2.28 కోట్లకుపైగా విదేశమారక ద్రవ్యాన్ని ఆర్జిస్తున్నది

- అంతర్జాతీయ ప్రమాణాలకి అనుగుణ్యంగా తయారైనవి.
- మేలు రకాల ఉక్కుతో ఖచ్చితంగా తయారైనవి.
- నాణ్యతకోసం క్షుణ్ణంగా పరిశీలించబడినవి
- భారత దేశంలో చేతి పనిముట్లు అత్యధికంగా ఉత్పత్తి చేసి ఎగుమతి చేసే సంస్థచే తయారైనవి



GEDORE
గెడోర్
చేతి పనిముట్లు
నాణ్యతలో అసమానమైనవి. రకాలలో అసమానమైనవి.
గెడోర్ టూల్స్ (ఇండియా) ప్రయివేట్ లిమిటెడ్ 151, గోల్ఫ్ లింక్స్. న్యూ ఢిల్లీ-3.

పశ్చిమ, దక్షిణ మరియు ఉత్తర భారత దేశానికి అమ్మకం ఏజెంట్లు:
ఝులానీ అండ్ కంపెనీ,
68. కమర్షియల్ చేంబర్స్,
మసీద్ బందర్ రోడ్. బొంబాయి-3.
కలకత్తాలో కూడా.

GT/1626 TE

ఆషాఢ ఉత్సవాలకు ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్, జూన్ 24: జూలై 18 నుండి పంఢరపూర్‌లో ఆషాఢ ఉత్సవాలు జరుగనున్న సందర్భంలో యాత్రీకులరద్దీని తగ్గించడానికై బొంబాయి, నాగపూర్, మన్మాడ్, డౌండ్, కురుద్వాడి- మిరాజ్ నుండి ప్రత్యేకరైళ్లను నడపడానికి దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పంఢర్‌పూర్, లాటూరు, బర్సీపట్నం, మిరాజ్ స్టేషన్లలో 24 గంటలూ పనిచేసే బుకింగ్ విభాగాలను అదనంగా తెరుస్తారు. మిరాజ్—లాటూరు సెక్షన్‌లో రైలు సౌకర్యం పరిమితంగా వున్నందువల్ల ఇబ్బందులు ఏవీ కలుగకుండా ఉత్సవాలు తొలిరోజులలో యాత్రలు జరపడానికి రిటర్న్ టిక్కెట్లు కొనుక్కోవలసిందిగా రైల్వే అధికారులు 22న యాత్రికులకు విజ్ఞప్తి చేశారు.

విజయవాడ విద్యార్థి ఆంధ్రసేన హెచ్చరిక

విజయవాడ, జూన్ 24: కె. బి. ఎన్. కళాశాల విద్యార్థి ఆంధ్ర సేన అధ్యక్షుడు శ్రీ ఎల్. ప్రకాశరావు, ఉపాధ్యక్షుడు శ్రీ ఆర్. నారాయణరావు, విజయవాడ—1 ఆంధ్రసేన కన్వీనరు శ్రీ జె. జి. నరసింహారావు ఒక ప్రకటనలో జాతికి, దాని అభివృద్ధికి పునాదులైన అధ్యాపకుల కోసం కోర్కెలను తీర్చే క్రమంగా నడుస్తున్న విద్యా సంవత్సరం భగ్నం గాకుండా శ్రీ శరీన్ ప్రయత్నించాలని, లేకపోతే విద్యార్థులు పూరుకోరని పేర్కొన్నారు.

అధ్యాపకులను ఇంటర్వ్యూలో ఆత్మాభిమానం దెబ్బతీసే మాటలతో ఒకటి రెండుసార్లు అవమానించడం జరిగిందని కూడా వారు వివరించారు. విద్యార్థుల భవిష్యత్తును గూర్చి శ్రీ శరీన్ పల్కిన మాటలు ప్రగల్భాలు అని బుజువు అయినదని వారు అన్నారు.

దేశంలో వేరుశనగ ఉత్పత్తి తగ్గుదల

న్యూఢిల్లీ, జూన్ 24: వేరుశనగ ఎక్కువగా పండించే ఆంధ్రప్రదేశ్, మైసూర్, గుజరాత్ రాష్ట్రాలలో యీ యేడు యీ పంట దెబ్బతినడం వల్ల వేరుశనగ ఉత్పత్తి 25 శాతం క్షీణించింది

ఇందువల్ల వనస్పతికి, విద్యావసరాలకు ఉపయోగించే నూనెలకు 60 శాతం కొరత ఏర్పడింది.

ఈ సమస్యను అధిగమించి, వేరుశనగ పంటను విస్తరింప జేయడానికై ప్రభుత్వం కొన్ని పథకాలు రూపొందిస్తున్నది.

గత సంవత్సరం 5 కోట్ల 71 లక్షల టన్నుల వేరుశనగ పండగా, 1972—73లో యీ ఉత్పత్తి 4 కోట్ల 30 లక్షలకు పడిపోయింది.

ఆంధ్రప్రదేశ్‌లో గత ఏడాదికి 1 కోటి 11 లక్షల 60 వేల టన్నులు, వేరుశనగ ఉత్పత్తికాగా, యీ ఏడాది కేవలం 7 లక్షల 50 వేల టన్నులు మాత్రమే ఉత్పత్తి అయింది. ఇదేవిధంగా మైసూర్‌లో (1971—72)6 లక్షల 84 వేల టన్నుల నుండి 1972—73 నాటికి యీ ఉత్పత్తి 4 లక్షల 89 వేలకు పడిపోయింది.

దేశంలో ఉత్పత్తి అయ్యే మొత్తం వేరుశనగ పంటలో 40 శాతం ఉత్పత్తి చేసే గుజరాత్‌లో యీ ఏడు యీ పంట దారుణంగా దెబ్బతింది. 1971—72 లో 1 కోటి 5 లక్షల 40 వేల టన్నుల పంట పండిన యీ రాష్ట్రంలో యీ ఏడు 30 వేల టన్నులు మాత్రమే పండింది.

ఈ పరిస్థితుల దృష్ట్యా వేరుశనగ కొరతను నివారించడానికి కేంద్ర వ్యవసాయ సంస్థ కొత్త పథకాలను రూపొందిస్తున్నది. ఇందులో వేరుశనగ పండించే రైతులకు ప్రోత్సాహం యిచ్చే పథకాలు, ఆధునిక పద్ధతులపై యీ పంట వేయడం వంటివి ముఖ్యమైనవి.

ప్రస్తుతం వేరు శనగ పండిస్తున్న 70 లక్షల హెక్టారుల విస్తీర్ణం నుండి మరో 20 లక్షల హెక్టారుల నేలకు యీ పంటను విస్తరింప జేయడం కూడా యీ పథకంలో ఉంది.

అంతేకాక దక్షిణాది రాష్ట్రాలలో నీటి పారుదలగల భూములలో వేసవిలో వేరుశనగ పండించే పథకాలకు ప్రభుత్వం ప్రాముఖ్యం యిస్తుంది.

వానాకాలంలో పండే వేరుశనగ కన్న వేసంగి రకాలు 2.5 రెట్లు అధిక దిగుబడినిస్తాయి.

ఈ దృష్ట్యా వేసవిలో వేరుశనగ పంటలు వేసే రైతులకు ప్రోత్సాహం యిస్తారు.

బుర్రకథకుడు శ్రీ పి. బెనర్జీకి సన్మానం

జూర్కంపాడు, జూన్ 24: బుర్రకథ సమ్రాట్ శ్రీ పి. బెనర్జీకి జూన్ 20వ తేదీన శ్రీ జక్కం గోపయ్య సన్మానం చేశారు. ఆయనకు నూతన వస్త్రాలను బహూకరించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న శ్రీ పలివెల నారాయణరావును కూడా నూతన వస్త్రాలతో సన్మానించారు. శ్రీ పి. లక్ష్మీనారాయణ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ జక్కం సీతారామయ్య (సమితిఅధ్యక్షుడు) స్వాగతంచెప్పారు. శ్రీయుతులు బి. బ్రహ్మానందం, రేణుకుంట్ల యల్లయ్య, ఆర్. అక్కన్నరావు, విద్యాసాగర్, లు వివిధ సంస్థల తరపున స్వాగత, సన్మాన పత్రాలు సమర్పించారు. స్థానిక మర్చెంట్స్ సంఘం వారుకూడా సన్మాన పత్రం సమర్పించారు.

ముఖ్యఅతిధి శ్రీ పి. నారాయణరావు బుర్రకథసాంప్రదాయ రీతులను వివరించారు. శ్రీయుతులు ఎం. నారాయణరావు, వి. బి. టి. ఎస్. రామారావు, బి. వి. ఎల్. నరసింహారావు, రంగాచారి ప్రభృతులు బుర్రకథ వైశిష్ట్యాన్ని శ్రీ బెనర్జీ వైదుష్యాన్ని వివరించారు.

కుమారి పి. మార్గరెట్ రోజ్ కూచిపూడి భరత నాట్య ప్రదర్శన జరిగింది. తరువాత శ్రీ బెనర్జీ బృందంవారు రాణిరుద్రమదేవి బుర్రకథ చెప్పారు. డాక్టర్ కె. కృపాదానం వందన సమర్పణ చేశారు.

అధిక పంచదార దిగుబడి యివ్వగల
ఆధునిక ఖండసారి మిల్లులకు
మమ్ము సంప్రదించండి.
Chodav Apparow Engineering Works
KAKINADA-2 (A.P.)
Mfrs of Sugar, Rice and Oil Mill Machinery
SWASTIK

ఆఫీస్ ఆఫ్ ది బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషను

(కరెస్పాండెన్స్ కోర్సెస్)

యం. పి. భోపాల్

అడ్మిషనుకు ప్రకటన నెం. 1/74

బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ మధ్యప్రదేశ్, భోపాల్ నిర్వహించే 1974 సం ఇంటర్మీడియెట్ ఆర్ట్స్, సైన్సు, కామర్సు పరీక్షకు కరెస్పాండెన్స్ కోర్సులలోచేరగోరే అభ్యర్థులనుంచి అడ్మిషనుకు దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి. రూల్సు ప్రకారం బోర్డువారి కరస్పాండెన్స్ కోర్సులలో ఆతడుగాని/ఆమెగాని ముందుచేరకుండా పై పరీక్షలకు అభ్యర్థిగా చేరడానికి వీలులేదు

2 ఏ రాష్ట్రంలో నివసిస్తున్న అభ్యర్థులైనా పరీక్షలో చేరడానికి అర్హులు

3. అడ్మిషన్‌కు అర్హత

దరఖాస్తువారులు ఈ బోర్డుచే గుర్తించబడిన హైయ్యర్ సెకండరీ (లేదా) హైస్కూలు పరీక్ష, లేదా తత్సమానమైన పరీక్ష ప్యాసై వుండవలెను. హైస్కూలు/లేదా తత్సమానమైన పరీక్ష ప్యాసైన తరువాత ఒక విద్యాసంవత్సరం గడిచిపోవలెను.

4 అర్హత విషయంలోగాని మరే ఇతరవిషయాలను గురించి గాని అనవసర ఉత్తర ప్రత్యుత్తరాలు వారించవలెను. అటువంటి వివరాలన్నీ కరస్పాండెన్స్ కోర్సులకు సంబంధించిన బుక్ లెట్‌లోనే యివ్వబడినవి. 'ది రిజిస్ట్రార్, కరెస్పాండెన్స్ కోర్సెస్ ఎం. పి., భోపాల్'' పేరట రు. 1 — క్రాస్‌చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరుగంపి, ఈబుక్ లెట్ పొందవచ్చును. ఈ రుసుము మనియార్డరుద్వారా పంపరాదు.

బుక్‌లెట్ కోరే అభ్యర్థులు తమ చిరునామా స్లిప్ (3×4 సెం. మీ) పై జత—తమ పూర్తి చిరునామా వ్రాసిన కూడా పోస్టల్ ఆర్డరుకు జతపరచవలెను. ఫీజు లేకుండా బుక్ లెట్‌కు అభ్యర్థనాపత్రం వస్తే సంపాదం సాధ్యపడదు. పై ఫీజుకే ఈ బోర్డులో నమోదు పొందిన బుక్ సెల్లర్స్‌నుంచి కూడా అడ్మిషన్ బుక్ లెట్ పొందవచ్చును.

5. సక్రమంగా పూర్తిచెయ్యబడిన దరఖాస్తుఫారాలు ఈఆఫీసుకు 9—8—73 వ గాని అంతకుముందుగాని చేరవలెను. లేటు ఫీ రు. 5 — లతో 22—8—73 వరకు స్వీకరించబడును.

6. ఇంతకుముందుసంవత్సరాలలో ఈ కరస్పాండెన్స్ కోర్సులలోచేరి ఫెయిలైనవారు, ఆబ్సెంటైనవారు దరఖాస్తు చెయ్యరాదు. వారు 1974 సం. రపు పరీక్షకు ఎక్స్ స్టూడెంట్ ఎగ్జామినేషన్ ఫారం కోసం విడిగా తమ రిజిస్ట్రేషన్ నెంబరు, ఇతర వివరాలు తెలుపుతూ 1973 ఆగస్టులో దరఖాస్తు చెయ్యవలెను. అయితే తమ ఇంటర్మీడియెట్ పరీక్ష ప్యాసై అదనపుసబ్జక్టు (సబ్జక్టులు) కు హాజరుకాగోరే అభ్యర్థులు ఆ అదనపు సబ్జక్టు (సబ్జక్టులు)కు కరస్పాండెన్స్ కోర్సులో చేరవలెను.

7. అభ్యర్థులు రిజిస్ట్రార్, కరెస్పాండెన్స్ కోర్సెస్‌కు తామేనరాసరిగా వ్రాయవలెను. ఏ ఇతర ఏజన్సీ ద్వారా పంపకూడదు. అలా పంపిన దరఖాస్తులు తిరస్కరించబడగలవు.

ఎస్. పి. శ్రీవాస్తవ,
రిజిస్ట్రార్,
కరస్పాండెన్స్ కోర్సెస్,
ఎం. పి. భోపాల్.

డి. ఎ. వి. [illegible]

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

ఆపరేషన్ సర్కిల్, ఖమ్మం

టెండరు నోటీసు నెం. 1,73-74

ఈ క్రింది పనులకు ప్రతీ ఐటంకు ట్రిప్లికేటులో విడివిడిగా సీలువేయబడిన టెండర్లును ఈ ఆఫీసుకు 2—8—73 తేదీ మధ్యాహ్నం 2—00 గంటల లోపుగా గాని అంతకుముందేగాని ఈ ఆఫీసుకు చేరునట్లుగా పంపవలసిందని దిగువ సంతకం చేసిన వారు ఆహ్వానిస్తున్నారు. టెండర్లు 2—8—73 న మధ్యాహ్నం 3 గంటలకు టెండరుదారులు లేదా వారి అధికారం పొందిన ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

వ నెం. 1.	స్పెసిఫికేషన్ నెంబరు 2.	పనివివరము 3.	సుమారుగా కంట్రాక్టు విలువ 4.	ఇ. ఎం. డి. 5.
			రు.	రు.
1.	కెఎంఎం/టి/1/73	ఖమ్మం బోర్డు ట్రాన్స్‌పోర్ట్/సెంట్రల్ స్టోర్స్ పనుల కాంట్రాక్టు. ఆంధ్రప్రదేశ్‌లోని ఏబోర్డు స్టోర్సు నుంచిగాని, ఏ కంపెనీ స్టోర్సునుంచి గాని — సిమెంట్ కంపెనీ స్టాక్ యార్డునుంచి ఖమ్మం సెంట్రల్ స్టోర్సుకు సహా వేర్వేరు వస్తుసామగ్రి తూకం, లెక్క, లోడింగ్, రవాణా ఖమ్మం సెంట్రల్ స్టోర్సుకు చేర్చి తిరిగి తూకం, లెక్క, అన్‌లోడింగ్, నీటుగాపేర్చుట.	1,00,000	2,500
2.	కెఎంఎం/టి/2/73	ఖమ్మం సెంట్రల్ స్టోర్స్/బోర్డు (ట్రాన్స్‌పోర్ట్ వర్కు) ఖమ్మంరైల్వే గుడ్సుషెడ్ నుండి ఖమ్మంలోని సెంట్రల్ స్టోర్సుకు వేర్వేరు వస్తుసామగ్రి తూచి, లెక్కపెట్టి లోడింగ్‌చేసి, రవాణాచేయుట. తదుపరి సెంట్రల్ స్టోర్సు దగ్గర అన్‌లోడింగ్, తూచి, లెక్కపెట్టి పేర్చుట.	1,00,000	2,500

కొటేషనులు పంపడానికి కావలసిన టెండరు స్పెసిఫికేషనులు ప్రతి స్పెసిఫికేషన్‌కు రు. 10—40 (అమ్మకంపన్నుసహా) రొఖ్ఖంగాని, మనియార్డరుగాగాని, చీఫ్ అక్కౌంటెంట్, ఎక్స్పెండిచర్, ఆపరేషన్ సర్కిల్ ఏ. పి. ఎస్. ఇ. బి. ఖమ్మంపేర క్రాస్‌చేసిన డిమాండు డ్రాఫ్టు ద్వారాగాని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, ఖమ్మంలో సొమ్ము చెల్లించబడేవిధంగా తీసుకొని, దిగువ సంతకంచేసిన వారి ఆఫీసునుంచి 2—7—73 నుండి 31—7—73 వరకు పొందవచ్చును. టెండరుసెట్లు రొఖ్ఖం చెల్లించి పొందదలచుకొంటే రొఖం సెంట్రల్ ఆఫీసు కాష్ కౌంటర్ వద్ద ఆఫీసు పనిచేసే ఏరోజున అయినా ఉదయం 10—30 నుంచి మధ్యాహ్నం 2—00 లోపుగా పొందవచ్చును. ఇతరపద్ధతులలో చెల్లింపు అంగీకరించబడదు. ఏ స్పెసిఫికేషన్ కావలసినదీ, ఏ చిరునామాకు పంపవలసినదీ స్పష్టంగా మనియార్డరుకూపనులో వ్రాయవలెను. టెండరు స్పెసిఫికేషనుకు చెల్లించిన సొమ్ము ఏవిధ స్థితిలోను వాపసుయివ్వబడదు. టెండరుదారులు టెండరు స్పెసిఫికేషనులు పొందడంలో జరిగే ఎట్టి ఆలస్యానికైనా పోస్టలు ఆలస్యంసహా ఈ ఆఫీసు బాధ్యతవహించదు. స్పెసిఫికేషన్లు కొన్నవారే కొటేషనులు పంపవలెను.

బి. వి. దీక్షిత్,
సూపరింటెండింగ్ ఇంజనీర్.

ఖమ్మం, 16—6—73,
టెలిఫోన్: 666,
తంతి: OPERATION

రేడియో

మంగళవారం జూన్ 26
శక 1895 ఆషాఢ 5

హైదరాబాద్ ఎ. 405.4 మీ

ఉదయం 6—00 వందేమాతరం 6—04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ, 6—10 భక్తిరంజని, 6—45 వాద్యగోష్ఠి, 7—04 కార్యక్రమ వివరణ, 7—15 ఉపద్రష్ట కృష్ణమూర్తి వయొలిన్, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 సంకీర్తనం, 8—20 విజయవాడ వలె, మధ్యాహ్నము 12—05 ఉపద్రష్ట కృష్ణమూర్తి వయొలిన్, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 చిత్రసీమ, సాయంత్రము: 5—30 ఉపద్రష్ట కృష్ణమూర్తి: వయొలిన్, 5—55 సుఖ సంసారం, 6—05 ప్రాంతీయ వార్తలు 6—25 ప్రసార విశేషాలు, 6—30 గ్రామసీమలు, 6—55 సేద్య సమాచారం, 7—00 అనగ అనగ కథానిక, 7—15 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7—40 రైతులకు సూచనలు, 7—45 చిత్రసీమ, 8—00 నాటిక, 8—30 వికాస తరంగిణి, 8—45 లలిత సంగీతం, 9—15 శ్రీభారతి, 10—00 మళ్ళీ విందాం, 10—30 ప్రసారసమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 5—55 వందేమాతరం శుభోదయం ప్రసారవిశేషాలు, 6—04 భక్తిరంజని, 7—04 ప్రసారవిశేషాలు 7—15 రాధ, జయలక్ష్మి, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 సంగీత శిక్షణ, 8—20 ఎస్. ఎస్. రామకృష్ణ శాస్త్రి, మధ్యాహ్నం: 11—45 చిత్రతరంగిణి, 12—05 ఎస్. ఎస్. రామకృష్ణ శాస్త్రి: వయొలిన్, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 పసిడి పంటలు, 1—20 చిత్రతరంగిణి, 1—30 వనితావాణి, 2—10 చిత్రతరంగిణి, సాయంత్రము: 5—30 హైదరాబాద్ వలె, 5—55 సుఖసంసారం, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 స్థానిక ప్రకటనలు, 6—20 లలిత సంగీతం, 6—30 పురాణ కాలక్షేపం, 6—45 కబుర్లు, 6—55 సేద్యసమాచారం, 7—00 రసమాధురి 7—15 పంట సీమలు, 7—45 యువభారతి, 8—00 హాస్య నాటిక, 8—30 లలితసంగీతం, 9—45 లలిత సంగీతం, 10—00 కార్ల్యక్కుడి వి. శంకరన్ గాత్రం, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ.

ఉదయం: 5—55 వందేమాతరం మంగళధ్వని, 6—04 కురలముదం, 6—10 తుదిప్పాడల్‌గళ్, 6—35 సంగీతామృతం ఎ. కె. సి. నటరాజన్ క్లారినెట్, 7—00 తమిళ్‌మనం ఇళైపాడల్‌గళ్, 7—25 మెల్లిశై, 7—45 పి. లీల, 9—04 చిత్రగానం, మధ్యాహ్నము 12—04 పి. సుందరరాజన్, 12—50 మెల్లిశై, 2.10 వాద్యగోష్ఠి, 2—30 పి. సుందరరాజన్ 3—04 డి. కిట్టప్ప: గోటువాద్యం, సాయంత్రము: 5—04 గాత్రం, 6—05 చిత్రగానం, 6—15 వాద్యగోష్ఠి 7—00 చిత్రగానం, 8—04 రాగం తానం పల్లవి: జి. ఎస్. దండపాణి: వీణ 9—15 మెల్లిశై, 10—30 హిందూస్తానీ సంగీతం: మహమ్మద్ డి. వగర్‌కట్టి: గాత్రం 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ.

ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—05 తె. వా., 7—45 ఇళైశ్కోలం, మధ్యాహ్నము: 12—30 తె. వా., 1—30 ప్రసార సమాప్తి, సాయంత్రము: 4—13 కార్యక్రమ వివరణ, 6.30 సాంకేతిక విజ్ఞానం—సముద్రపు పనుల్లో ప్రసంగం, 7—04 కార్యక్రమ వివరణ, 7—05 తె. వా., 11—00 ప్రసార సమాప్తి.

ఆలోచించండి....ఒక్క సంవత్సరములో
రూ. 10/- నోటు, రూ. 9.30 పైసల విలువ మాత్రమే చేస్తుంది !



ఎటూ 7 ప్రతి సంవత్సరం డబ్బు యొక్క విలువ తగ్గిపోవుటచే, ఖర్చుయొక్క శక్తి కూడ తగ్గిపోవును. అధికార లెక్కలను బట్టి (ఇండియా దేశ ప్రభుత్వ సరకుల ధరల పట్టిక) ఇండియా దేశపు రూపాయి విలువ ప్రతి ఏడాది 7% తగ్గిపోతూంది.

ఒక్క నెలలో ఈ రూ. 10/-ల
గుజరాత్ సేవింగ్ సర్టిఫికెట్
లక్షల రూపాయల బహుమతి పొందునట్లు చేస్తుంది.



లేక ఈ పథకం పూర్తి అగువరకు కట్టు సొమ్ము మీకు లభిస్తుంది

అది ఎట్లా
ఈ క్రింద మీకు చూపబడిన వివరముల ప్రకారం, మీ సర్టిఫికేట్ పై ఉన్న నంబరు ద్వారా మీకు బృహత్తర బహుమతులు మరల, మరల లభిస్తాయి. ఇందు అతి ముఖ్యమైన విశేష మేమనగా, మీకు బహుమతి రాకపోయిన ఎడల, మీరు నిలువ చేసిన మొత్తం మీకు తిరిగి చెల్లించ బడును.

వివరములు చదవండి !
15 వ గరిబి హటావో (రిఫండబుల్) గ్రూపు 79 మాసముల కాలము నడుపబడును. ఆ సమయంలో 31 డ్రాలు ఉండును. (ఒక డ్రా చొప్పున వరుసగా 20 మాసములు మరియు 21 వ మాసము నుండి 75 మాసముల వరకు 11 డ్రాలు ఉండును).
మీరు కొనే సర్టిఫికేట్ కొన్న మాసమునుండి, డ్రా ప్రతి మాసము చివరిలో పాల్గొనబడును. 21 వ మాసము నుండి 75 వ మాసము లోపుల ప్రతి 5 మాసముల కొకసారి 11 ఇతర డ్రాలు ఉండును.

త్వర పడండి !
మొదటి డ్రా 1973 జూలై 1న తొలిన ఉండును. (మీ సర్టిఫికేట్ 11 డ్రాలువరకు వస్తుంది, అటు తరువరిపై ఖర్చులేదు) నేడే ఈ కూపన్ పంపండి ! దీనితో పాటు సర్టిఫికేట్ కొఱకై రూ. 10/—లు పంపండి (లేక 20 నెలలకు సమానమగు మెంబర్‌షిప్ పూర్తి మొత్తముగు రూ. 143/—లు చెల్లించండి.)
వివరముల కొఱకై, ఉచిత సచిత్ర పుస్తకమును, మరియు 15 వ గరిబీ హటావో గ్రూప్ వారి గుజరాత్ సేవింగ్ సర్టిఫికేట్లు మీకెన్ని కావలిస్తే అన్ని పంపించెదము.

విలువ :
మొదటి మాసము యొక్క సర్టిఫికేట్ విలువ రూ. 10/- దానిలో రూ. 3/- ప్రవేశ రుసుము మరియు రూ. 1/- సర్వీసు చార్జి కూడ గలిగి యున్నది. ఈ పథకము ఆఖరులో రూ. 6/— లు మీకు తిరిగి చెల్లించబడును.
వరుసగా నెలవారీ సర్టిఫికేట్ల (ఒకవేళ మీరు కొనదలచిన ఎడల) ఖరీదు రూ. 7/— లు ఇందులో రూ. 1/— సర్వీసు చార్జి. మరియు రూ. 6/— లు పథకము ముగియు సమయంలో మీకు తిరిగి చెల్లించబడును.
సమయానుకూలమును బట్టి మొదటి 20 నెలలలోపుల ఎప్పుడైనను సర్టిఫికేట్లను కొనవచ్చును.

బహుమతులు !
నెలవారీ డ్రా
(మొదటి 20 మాసములో సర్టిఫికేట్ కొన్న మాసములో అర్హులు.)
1 వ బహుమతి రూ. 2,50,000
2 వ బహుమతి రూ. 1,00,000
3 వ బహుమతి రూ. 20,000
4 వ బహుమతి రూ. 10,000
5 వ బహుమతి రూ. 10,000
6 వ బహుమతి రూ. 5,000
7 వ బహుమతి రూ. 5,000
ఒక్కొక్కటి రూ. 1,000 ల చొప్పున 100 బహుమతులు
మరియు ఒక్కొక్కటి రూ. 500 చొప్పున 300 బహుమతులు.
మరియు ప్రతి నెల 14,000 బహుమతులు.

బహుమతులు
వరుసగా డ్రాలు:
(21 వ నెల నుండి 75 వ నెల వరకు 20 నెలలలోపుల కొన్న అన్ని సర్టిఫికేట్ల వారు అర్హులు.)
1 వ బహుమతి రూ. 1,00,000
2 బహుమతి రూ 50,000
3 వ బహుమతి రూ. 25,000
4 వ బహుమతి రూ. 10,000
5 వ బహుమతి నుండి 14వ బహుమతి రూ. 5,000 ఒక్కొక్కటి.
15 వ బహుమతి నుండి 34 వ బహుమతి రూ. 1,000 ఒక్కొక్కటి
35 వ బహుమతి నుండి 94 వ బహుమతి. రూ. 500 ఒక్కొక్కటి.
ప్రతి 5 మాసముల కొకసారి 11,000 ఇతర బహుమతులు.

గమనిక : సర్టిఫికేట్లు కలిగిన వారందరు 21 నుండి 75 వ మాసము వరకు జరిగే 11 డ్రాలుకు ఎటువంటి అదనపు ఖర్చు లేకుండ అర్హులే. మొత్తము బహుమతులు రూ. 2 కోట్లకు పైగా గలవు. రూ. 2,59,95,000
గమనిక : మీరు ఒకవేళ 100 సర్టిఫికేట్లు ఆపైన కొన్న ఎడల, జాతీయం చేయబడిన బ్యాంకు, ఈ పథకం ముగింపు సమయంలో మీ సొమ్ము వాపసు ఇవ్వబడునట్లు అధికారయుతమైన హామీ మీకు ఇచ్చును

2 వ డ్రా ఆగస్టులోను
3 వ డ్రా సెప్టెంబరులోను
మరియు నెలవారీ విరామములలో మిగిలిన డ్రాలు ఉండును.

బహుమతులు ! రూ. 2,59,95,000 రెండు కోట్ల రూపాయలకు పైగా !

గుజరాత్ సేవింగ్ యూనిట్ ప్రైవేట్ లిమిటెడ్
98 ప్రిన్సెస్ స్ట్రీట్, బొంబాయి 400 002,
టెలి : 252513, 311873.
గ్రామ్సు : GUJARATUNIT బొంబాయి 400 002.
ఆఫీసు సమయము : ఉదయం 8. 30 గం. నుండి సాయంత్రము 8. 30 గం.ల వరకు. అన్నివారం దినాలలోను. శనివారం కూడ కలిపి.
ఇతర వివరములకు మరియు సమాచారమునకు దయచేసి సంప్రదించండి
రిజిస్టర్డ్ ఆఫీసు : అహమ్మదాబాద్ టెలి : 52308 ప్రధాన కార్యాలయము, బొంబాయి, టెలి : 252513 లేక 311873, సెంట్రల్ బ్రాంచి : బొంబాయి టెలి 334831
బ్రాంచీలు : 316568 లేక బొంబాయి టెలి. : 350006, ఢిల్లీ, టెలి : 40389,44505
కలకత్తా టెలి : 344006, మద్రాసు, టెలి 21650, 37218, హైదరాబాదు, టెలి : 52474, లేక 51992 పూనా, టెలి : 56281, ఇండోర్, టెలి : 36111, నాగపూర్, టెలి : 41591 భోపాల్, టెలి : 4431, బెంగుళూరు, టెలి : 27422.

నేడే ఈ కూపను పంపండి.
ధనవంతులు కండి
ఎటువంటి శ్రమ లేకుండ.
నేను మీకు రూ. 10/- లు (లేక రూ. 143/- లు 20 నెలలకు సమానమైన పూర్తి మెంబర్‌షిప్) మనియార్డరు/మెయిల్ ట్రాన్స్‌ఫర్/పోస్టల్ ఆర్డర్/నగదు/బ్యాంకు డ్రాఫ్టు ద్వారా పంపుచున్నాను. దయచేసి వాపీకాలో నా పేరు చేర్చి నాకు మరియొక ఉచిత సర్టిఫికేట్‌ను కూడ పంపండి దయచేసి మీ ఉచిత సూచన పుస్తకమును కూడ పంపండి.
పేరు: ....
చిరునామా: ....
గుజరాత్ సేవింగ్ యూనిట్ ప్రైవేట్ లిమిటెడ్, 98, ప్రిన్సెస్ స్ట్రీట్, బొంబాయి 400 002
టెలి 252513/311873 గ్రామ్సు : GUJARATUNIT బొంబాయి 400 002

గుజరాత్ సేవింగ్ సర్టిఫికెట్
లాటరీ కాదు కాని అత్యధిక బహుమతులు
పొందుటకు మరియు డబ్బు రక్షణకూ ఒక క్రొత్త మార్గము





ఉపాధ్యాయులకు ప్రత్యేక విజ్ఞప్తి

ఉపాధ్యాయుల పదవీవిరమణ సమస్యపై 60 సంవత్సరములవరకూ సర్వీసులో వుండగల హక్కు ప్రాథమికమైనదని న్యూఢిల్లీలోని సుప్రీంకోర్టులో ఉపాధ్యాయుల తరఫున దాఖలు చేసిన రిట్సు 1 జూన్ 1973న అడ్మిషన్ అనంతరం Stay order వచ్చినది. సర్వీసులోని వారు కొనసాగగలరు. రిటైరు అయిన ఉపాధ్యాయులు మరల Restore and continue కాగల అవకాశమున్నది. ఈ 5వ బాచ్ 1 జులై న దాఖలు చేయమని ఉపాధ్యాయులు కోరినారు. 1973 జూన్ దరిమిలా రిటైరుకానున్న ఉపాధ్యాయులు, రిటైరు అయినవారున్ను మరియు 1973—1974 సంవత్సరపు ఎకడమిక్ యియర్‌లో కంటిన్యూ అగుచున్న వారు ఈ రిట్‌లో చేర అర్హులు. లిబరలైజుడు పెన్షన్ స్కీము, కుటుంబ పెన్షన్ స్కీము అమలు దృష్ట్యా ఈ సమస్యకు ప్రాధాన్యత వచ్చినది. Ex-Teacher Managers కు ప్రత్యేకముగా పాఠశాలలు కావలయునని సుప్రీం కోర్టులో ప్రయత్నము చేయుచున్నాము. ఈగడువు లోపల చేరగలవారు స్వయంగా వచ్చుట అవసరము. పేద హరిజనులకు ఈ సేవ ఉచితము. వివరాలు కోరిన యెడల ఫారములు, యితర వివరములు పంపగలము. మీ హక్కులను రక్షించుకొనుటకు అవసరము.

బి. ఎ. నారాయణ, అఖిలాంధ్ర ఉపాధ్యాయ సేవా సమితి,
గొడుగుపేట, డోర్‌నెం. 4/236, మచిలీపట్నం. కృష్ణా జిల్లా.

బాంగ్లా వరదలలో 25 మంది మృతి

ఢాకా, జూన్ 24: బాంగ్లాదేశ్‌లోని మూడు జిల్లాలలోని ఇటీవల వచ్చిన వరదలలో 25 మంది మరణించారని ఒక ఆంగ్ల దినపత్రిక ప్రకటించింది.

రంగపూర్, బోగ్రా, టాంగేయిల్‌లో ఎనిమిదిమంది మాత్రమే చనిపోయారని అధికారులు తెలిపారు.

వరదలవల్ల సుమారు 5 లక్షల మంది నిరాశ్రయులైనారని, బ్రహ్మపుత్ర, జమునా నదులు ప్రమాద స్థాయిని దాటినవని, అనేక ప్రాంతాలు పూర్తిగా మునిగిపోయాయని ఆ దినపత్రిక పేర్కొన్నది.

హాస్టల్ నుండి ఫ్యాన్ల చోరీ: ఇద్దరు వైద్య విద్యార్థుల అరెస్టు

మణిపాల్, జూన్ 24. ఇక్కడ కస్తూర్బా వైద్య కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులను, కళాశాల హాస్టల్ నుండి సీలింగ్ ఫ్యాన్లను అపహరించారన్న ఆరోపణపై పోలీసులు గత శుక్రవారంనాడు నిర్బంధించారు.

జూలై మొదటివారంలో వనమహోత్సవాలు

హైదరాబాద్, జూన్ 24: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఉన్నతాధికార సంఘం సభ్యుడు శ్రీ ఎ. చక్రపాణి జూలై మొదటి వారంలో రాష్ట్ర వ్యాపితంగా జరుగుతున్న వన మహోత్సవ కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించడానికి కాంగ్రెస్ వాదులు సమధికోత్సాహంతో కృషి చేయాలని, విజ్ఞప్తి చేశారు.

కె.బి.ఎన్. కళాశాల విద్యార్థి యూనియన్ వార్షికోత్సవం

విజయవాడ, జూన్ 24: విజయవాడ, కె. బి. ఎన్. కళాశాల విద్యార్థుల యూనియన్ వార్షికోత్సవాలు జూన్ 29, 30 తేదీలలో జరుగుతాయి. విద్యార్థులంతా హాజరై ఉత్సవాలను జయప్రదం చేయాలని యూనియన్ అధ్యక్షుడు విజ్ఞప్తి చేశారు.



ఇంగ్లండ్‌పై న్యూజీలాండ్ ఆధిక్యం

లండన్ జూన్ 24: ఇంగ్లండ్ న్యూజీలాండ్ మధ్య ఇక్కడ లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్టులో నిన్న మూడవరోజు ఆట ఆఖరుకు మొదటి ఇన్నింగ్సులో ఇంకా 4 వికెట్లుండగా న్యూజీలాండ్ 242 పరుగులు అధిక్యం సాధించింది.

కాంగ్డన్ 145 బర్జెస్ 105 పరుగులతో సెంచరీలు చేశారు. పొల్లార్డు 77 తో అజేయంగా వున్నాడు. సోమవారం లంచ్ వేళకు త్వరగా పరుగులు చేసి న్యూజీలాండ్ మొదటి ఇన్నింగ్సు ముగించుట తథ్యం. తన 44 సంవత్సరాల క్రికెట్ చరిత్రలో న్యూజీలాండ్ ఇంగ్లండ్‌పై తన మొదటి విజయం సాధించుటకు ఇదొక మహత్తర అవకాశం.

ఇంగ్లండ్ ఫాస్టు బౌలర్లతోబాటు గిఫర్డ్ ఇల్లింగ్‌వర్త్ తమ శాయశక్తులా బౌల్ చేసి పరుగులను అదుపులో పెట్టినా న్యూజీలాండ్ ఇన్నిపరుగులు చేయుట విశేషం.

3వ వికెట్టుకు కాంగ్డన్ హేస్టింగ్సు 190 పరుగులుచేసి కొత్త రికార్డు నెలకొల్పారు. 6వ వికెట్టుకు కాంగ్డన్ బర్జెస్ 117 పరుగులు జతగా చేశారు. ఒక టెస్టులో ఇంగ్లండ్‌పై ఒక న్యూజీలాండ్ బాట్స్‌మన్ రెండు సెంచరీలు చేయుట ఇది మొదటిసారి.

స్కోరు:

ఇంగ్లండ్: 250

న్యూజీలాండ్: 492 (6వికెట్లకు) టర్నర్ 4, పార్కర్ 3, కాంగ్డన్ 175, హేస్టింగ్సు 86, హొవార్త్ 17, బర్జెస్ 105, పొల్లార్డు 77నాటౌట్, స్నో 3వికెట్లు, ఒల్డ్ 2వికెట్లు.

వింబుల్డన్ టెన్నిస్

లండన్, జూన్ 24: 67మంది కంట్రాక్టు ప్రొఫెషనల్సు విరమణ పురస్కారంగా, ఇతరులకు స్థానం కల్పించింది, వింబుల్డన్ షెడ్యూలు ప్రకారం తన చాంపియన్‌షిప్పు సోమవారం నుండి ప్రారంభింపుతోంది.

ఈ సంవత్సరం పురుషుల పోటీలను మించి మహిళల పోటీలు ప్రేక్షకులను ఆకర్షించగలవు.

ఎప్పటివలె, ప్రేక్షకులు వేలాది సంఖ్యలో నిత్యం వచ్చి తమ టోర్నమెంటు ఘనత చాటగలరని వింబుల్డన్ నిర్వాహకులు ఆశిస్తున్నారు. ఇదే ఫలిస్తే, బ్రిటిష్‌వారి జాతీయతకు మరొక ఘనత చేకూర్చ గలదు.









స్క్రీన్ చదవండి
సుప్రసిద్ధమైన
ఫిలిం వార పత్రిక

ఇది ప్రకటన మాత్రమే - ప్రాస్పెక్టసు కాదు

ఒక్కొక్కటి రు. 10 —ల నగదుకు 1,14,400 ఈక్విటీ షేర్లు అదే ధరకు (at par). జారీచెయ్యడం విషయమై ప్రకటన.

పూర్తి వివరాలు తెలుసుకొనగోరే వారు ప్రాస్పెక్టసు కాపీలు, దరఖాస్తు ఫారాలు మేనేజింగ్ బ్రోకర్ల నుంచి, బ్రోకర్ల నుంచి దిగువ వివరించబడిన ఈ ఇష్యూ బ్యాంకర్ల నుంచి కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయం నుంచి పొందవచ్చును.

చందాల స్వీకరణ 2—7—1973 సోమవారం బ్యాంకింగ్ గంటలతో ప్రారంభించి, 16—7—1973 సోమవారం బ్యాంకింగ్ గంటలు ముగిసే వరకు గాని కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఇష్టానుసారం యింకా ముందేగాని ముగియగలదు.

అయితే 6—7—1973 శుక్రవారం బ్యాంకింగ్ గంటలు ముగిసే లోపుగా మాత్రం ముగియదు.

విజయవాడ బాట్లింగ్ కంపెనీ లిమిటెడ్

సంగ్రహంగా వ్యాపార చరిత్ర:

గోల్డ్‌స్పాట్ ఉత్పత్తిదారులు మెసర్స్ పార్లే బాట్లింగ్ కో (ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయివారినుంచి గోల్డ్‌స్పాట్ తయారీ అధికారాలను తీసుకొన్న మెసర్స్ విజయవాడ బాట్లింగ్ కంపెనీ ఆదిలో— అంటే 1966 లో భాగస్వామి సంస్థగా వ్యాపారం ప్రారంభించింది. 1967 ఫిబ్రవరిలో నిమిషానికి 33 బాటిల్స్ వంతున ఉత్పత్తి ప్రారంభించింది. ఆ సంవత్సరంలోనే స్టాక్స్ కొరవ విపరీతంగా కనిపించడంతో వెన్వెంటనే— 6౦ లో ఉత్పత్తి కెపాసిటీ ద్విగుణీకృతం చెయ్యబడింది. అంటే నిమిషానికి 66బాటిల్స్ తయారయ్యేవి. వేసవిలో ఏర్పడ్డ గిరాకీకి ఈఉత్పత్తి సరిపోలేదు ఈఅయిదేళ్లలోను బాట్లింగ్ పరిశ్రమలో ఎన్నోమార్పులు సంభవించినవి. మాతృసంస్థ ఉత్పత్తిలో నూతన సాంకేతిక విధానాలను (Techniques) ప్రవేశపెట్టింది. తమ అధికారం పొందిన సంస్థలన్నీ కూడా కొత్త టెక్నిక్‌లను అవలంభించాలని మాతృసంస్థ పట్టుపట్టింది. తమకు కేటాయించబడిన ప్రాంతంలో కంపెనీ సాధించిన విజయాలు తృప్తి కలిగించడంతో పార్లే ఈ కంపెనీకి మరికొంత ఏరియాను కూడా కేటాయించారు. మెసర్స్ బిస్లెరి ఇండియా (ప్రైవేట్ లిమిటెడ్ వారు ఒక కొత్త పానీయాన్ని—లిమ్‌కాను ప్రవేశపెట్టారు. ఆ కంపెనీ కూడా బాట్లింగ్ హక్కులను ఈ కంపెనీకే యిచ్చింది. దీనివల్లనే కంపెనీ విస్తృతీకరణ, ఆధునీకరణ పూర్తిగా విధివిహితమైనవి. ఈ విస్తరణకు నిమిషానికి 220 బాటిల్స్ తయారు చెయ్యగలది. ఇవి అయిదు నుంచి ఆరు సంవత్సరాలకు సరిపోగలవు. కాగాయిందుకు పటిష్టమైన పునాది అవసరమని భాగస్వాములు భావించారు. అందువల్లనే పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చబడింది. కంపెనీ 11—8—72న రిజిస్టరైంది. వ్యాపార ప్రారంభానికి సర్టిఫికెట్ కూడా 11—10—72న యివ్వబడింది.

భావిలో అవకాశాలు:

ఈ ఎరేటెడ్ వాటర్ పరిశ్రమకు ఇండియాలో ముఖ్యంగా కోస్తా ఆంధ్రలో మహోజ్వలమైన భవిష్యత్తున్నది. ఇక్కడ ఎండకాలంలో దుర్భర పరిస్థితులు ఏర్పడుతూ వుంటాయి. ఇక్కడి ప్రజలు డబ్బు బాగా ఖర్చుపెట్టగలవారు. భావికాలంలో కంపెనీ అభివృద్ధికి అవకాశాలు ఎక్కువగా కలవని ఈ క్రింద వివరించబడిన పోలువారీ అమ్మకాలలో అభివృద్ధే సూచిస్తుంది.

గత 6 ఏళ్లలోను అమ్మకం:

(ఒక్కొకటి 12 బాటిల్స్ యూనిట్‌లలో)

1967	1968	1969	1970	1971	1972
2,03,474	3,03,120	3,79,132	4,26,746	4,78,728	6,40,500

స్టాకు ఎక్స్చేంజికి దరఖాస్తు:

లావాదేవీల ప్రారంభానికి అనుమతించవలసిందని, కంపెనీ ఈక్విటీ షేర్లకు అఫీషియల్ కొటేషన్ కొరకు హైదరాబాద్ స్టాక్ ఎక్స్చేంజికి, బొంబాయి స్టాక్ ఎక్స్చేంజికి దరఖాస్తులు చెయ్యబడగలవు.

డైరెక్టర్ల బోర్డు:

వారి వృత్తి, ఇతర డైరెక్టర్‌షిప్ వగైరాల వివరాలు:

శ్రీ ప్రకాష్ జయంతిలాల్ చౌహాన్,
సన్ ఆఫ్ లేటు జయంతిలాల్ మోహన్‌లాల్ చవాన్
ఇండస్ట్రియలిస్టు,
శాంతికుంజ్, తేజపాల్‌రోడ్, విలే—పార్లే,
బొంబాయి—57

డైరెక్టర్:
మెసర్స్ పార్లే బాట్లింగ్‌కో (ప్రై. లిమిటెడ్,
మెసర్స్ పార్లే బివరేజెస్ (ప్రైవేట్ లిమిటెడ్,
మెసర్స్ ఢిల్లీ బాట్లింగ్‌కో (ప్రైవేట్ లిమిటెడ్,
మెసర్స్ బిస్లెరి ఇండియా (ప్రైవేట్ లిమిటెడ్,
మెసర్స్ కిస్మత్ రింపేష్ బివరేజెస్ (ప్రై. లిమిటెడ్,
మెసర్స్ జేప్ ఎవ్ (ప్రైవేట్ లిమిటెడ్.
మెసర్స్ ఒలిక్టిక్ రెకెన్సిన్ (ప్రైవేట్ లిమిటెడ్.
మెసర్స్ కిస్మత్ (పి) లిమిటెడ్.

శ్రీ వసనాడు మోహనరావు,
సన్ ఆఫ్ శ్రీ వేణుగోపాల్,
నెం. 6, లింగిచెట్టి వీధి,
మద్రాసు.

మేనేజింగ్ డైరెక్టర్:
మెసర్స్ ఎం.ఎఫ్.సి. ఇండస్ట్రీస్ (ప్రైవేట్ లిమిటెడ్,
మెసర్స్ మికో. ఫారమ్ కెమికల్స్ లిమిటెడ్,

డైరెక్టర్:
మెసర్స్ మైసూర్ ఇన్‌సెక్టిసైడ్స్‌కో (ప్రైవేట్ లిమిటెడ్.
మెసర్స్ హస్సన్ కాఫీ క్యూరింగ్ వర్క్సు (ప్రై. లిమిటెడ్.
మెసర్స్ బెంగుళూరు బాట్లింగ్‌కో (ప్రైవేట్ లిమిటెడ్.
మెసర్స్ మికోల్ డిస్ట్రిబ్యూటర్స్ (ప్రైవేట్ లిమిటెడ్.

శ్రీ కె.ఎస్. లత్:
సన్ ఆఫ్ లేట్ రామబ్రహ్మం,
విశాఖపట్నం—3. (వైజాగ్ జిల్లా)

చైర్మన్:
మెసర్స్ కె. రామబ్రహ్మం అండ్ సన్స్ (ప్రైవేట్) లిమిటెడ్.
మెసర్స్ రైట్‌వేస్ (ప్రైవేట్ లిమిటెడ్.
మెసర్స్ మద్రాసు ఎనామెల్ వర్క్సు లిమిటెడ్.
మెసర్స్ అప్సర ఎంటర్‌ప్రైజెస్ (ప్రైవేట్ లిమిటెడ్.

డైరెక్టర్:
మెసర్స్ ది ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్
మెసర్స్ హిందుస్తాన్ ఐడియల్ ఇన్‌స్యూరెన్సు కో లిమిటెడ్.
మెసర్స్ ఆంధ్ర ప్రింటర్స్ లిమిటెడ్.
మెసర్స్ హిందూస్తాన్ షిప్‌యార్డు లిమిటెడ్.

ప్రెసిడెంట్:
విశాఖపట్నం చేంబర్ ఆఫ్ కామర్స్.

శ్రీ మద్ది రంగనాధశాయి,
సన్ ఆఫ్ శ్రీ సుదర్శనం,
ఇండస్ట్రియలిస్టు,
గుంటూరు. గుంటూరు జిల్లా

డైరెక్టర్:
మెసర్స్ ది ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్,
మెసర్స్ ది ఈస్ట్‌కోస్టు ఫుడ్ ప్రాడక్ట్సు లిమిటెడ్.
మెసర్స్ ది ఈస్టుకోస్టు ఫ్లోర్‌మిల్స్ లిమిటెడ్.

శ్రీ మాజేటి రామమోహనరావు,
సన్ ఆఫ్ లేటు సుబ్బయ్య,
విజయవాడ—1 (కృష్ణా జిల్లా)

డైరెక్టర్:
మెసర్స్ హేమలతా టెక్స్‌టైల్స్ లిమిటెడ్.
మెసర్స్ ది ఈస్టుకోస్టు ఫుడ్ ప్రాడక్ట్సు లిమిటెడ్,

శ్రీ చింతా సర్వారావు
జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్,
సన్ ఆఫ్ లేటు వెంకటస్వామి,
విజయవాడ—1 (కృష్ణా జిల్లా)

డైరెక్టర్:
మెసర్స్ ది కర్నూలు బాట్లింగ్ కో (ప్రైవేట్ లిమిటెడ్.
మెసర్స్. ది ఈస్టుకోస్టు ఫుడ్ ప్రాడక్ట్సు లిమిటెడ్.

శ్రీ పొలకుర్తి నారాయణరావు,
మేనేజింగ్ డైరెక్టర్,
సన్ ఆఫ్ లేటు రంగారావు,
విజయవాడ—1 (కృష్ణా జిల్లా)

డైరెక్టర్:
మెసర్స్ కర్నూలు బాట్లింగ్‌కో (ప్రై. లిమిటెడ్.

శ్రీ ఆలపాటి చినకుటుంబరావు:
సన్ ఆఫ్ లేటు వెంకటరత్నం,
అగ్రికల్చరిస్టు,
పెదపాడు, పశ్చిమ గోదావరి జిల్లా.

డైరెక్టర్:
మెసర్స్ కర్నూలు బాట్లింగ్‌కో (ప్రైవేట్ లిమిటెడ్,

శ్రీ పొలకుర్తి వెంకటరావు,
సన్ ఆఫ్ లేటు రాజగోపాలరావు,
మచిలీపట్నం కృష్ణాజిల్లా.

డైరెక్టర్:
మెసర్స్ కర్నూలు బాట్లింగ్‌కో (ప్రైవేట్ లిమిటెడ్.

శ్రీ బోడ వెంకట సూర్యనారాయణమూర్తి,
సన్ ఆఫ్ లేటు వెంకటరాజు,
రామేశ్వరం, తూర్పుగోదావరి జిల్లా,

శ్రీ బూరగడ్డ బాలకృష్ణారావు,
సన్ ఆఫ్ లేటు వెంకటరావు,
గుంటూరు, (గుంటూరు జిల్లా)

షేర్ కాపిటల్:

అధికారం పొందినది.	
2,50,000 ఈక్విటీ షేర్లు ఒక్కొకటి రు 10	రు 25,00,000
	రు 25,00,000
జారీ చెయ్యబడి, చందా వేయబడినది.	
75,600 ఈక్విటీ షేర్లు ఒక్కొకటి రు.10— జారీచెయ్యబడి పూర్తిగా చెల్లించబడినవి.	రు. 7,56,000
	రు. 7,56,000
ఇప్పుడు ఈ ప్రాస్పెక్టస్ ద్వారా ప్రజలు చందా వేయడానికిగాను జారీచేయబడుతున్నవి.	
1,14,400 ఈక్విటీ షేర్లు ఒక్కొకటి రు.10—	రు. 11,44,000
	రు. 11,44,000

ప్రమోటర్సుకు, యితరులకు యింతకు ముందే అల్లాటు చెయ్యబడిన షేర్లకు అండర్‌రైటింగ్ కమిషన్ కాని, బ్రోకరేజి గాని చెల్లించబడలేదు.

ప్రస్తుతపు షేర్ కాపిటల్ ఇష్యూకు అధికారం:

బోర్డు 28—12—72 నాటి తన సమావేశంలో 1,14,400 షేర్లు ప్రాస్పెక్టసు జారీచెయ్యడం ద్వారా ప్రజలకు అమ్మడానికి నిర్ణయించుకున్నది.

అండర్ రైటర్సు:

ఈ ఇష్యూకు ప్రజలు చందా వేయగలరని డైరెక్టర్లు భావిస్తున్నందున అండర్ రైటర్సు నియమింపబడలేదు.

దరఖాస్తు పేమెంటు షరతులు:

షేర్లకు దరఖాస్తు చేయువారు కనీసంలో 50 షేర్లకు లేదా ఆ సంఖ్య గుణకములో వచ్చిన సంఖ్యలోను దరఖాస్తు చేసి ఈ క్రింది విధంగా మాటా సొమ్ము చెల్లించవలెను.

(1 దరఖాస్తులో — షేరు 1కి రు. 2—50 చొప్పున
(2 అల్లాటుమెంటుపై — షేరు 1కి రు. 2—50 చొప్పున
(3 బ్యాలెన్సు రు. 5.00 డైరెక్టర్లు నిర్ణయించిన విధంగా ఒకటి లేదా రెండు పిలుపులలో చెల్లించవలెను.

నిన్న నిస్పటికి మొదటి పిలుపు అల్లాటుమెంటు తేదీ నుండి మూడు మాసాల లోపల జరగదు. అయినంతలో ప్రతి పిలుపుకు కనీసంలో 15 రోజుల నోటీసు యివ్వబడును. అల్లాటుమెంటు మీద చెల్లించవలసిన సొమ్ము గాని, పిలుపుల మీద సొమ్ము గాని చెల్లించకపోతే షేర్లు లోగడ వాటికి చెల్లించిన మొత్తం స్వాధీనం చేసుకోబడగలవు.

గమనిక: దరఖాస్తుతో చెల్లించిన సొమ్ములో బ్యాలెన్సు ఏదైనా వుంటే దరఖాస్తు దారుకు కేటాయించబడిన షేర్ల మీద అల్లాటుమెంటుపైన చెల్లించవలసిన దాని కింద సరిపెట్టబడగలదు.

రిజిస్టర్డు మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు:
3/131—ఎ, ఏలూరు రోడ్డు, రామవరప్పాడు—521108

ఇష్యూకు బ్యాంకర్లు:

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వారికి బెంగుళూరు, బొంబాయి, అహమ్మదాబాద్, కలకత్తా, ఇండోర్, హైదరాబాద్, న్యూఢిల్లీ, మద్రాసు, విజయవాడలలో వున్న మెయిన్ ఆఫీసులు.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్

అలెప్పీ, బలిపటం, కాలికట్, కొచ్చిన్, త్రివేండ్రం, ఎర్నాకుళం, కొట్టాయం, మద్రాస్ ఎస్ప్లనేడ్, ట్రిచీ, కోయంబత్తూరు, మదురై, న్యూఢిల్లీ, బొంబాయి, కలకత్తా, బెంగుళూరు, మైసూరు, బరోడా, కటక్, హైదరాబాద్, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఏలూరు, హనుమకొండ, మచిలీపట్నం, నెల్లూరు, రాజమండ్రి, విశాఖపట్నం.

ది వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

బెంగుళూరు, బళ్లారి, దావణగెరె, హోస్పేట, హుబ్లి, మైసూర్, రాయచూర్, హిందూపూర్, హైదరాబాద్, కర్నూలు, విజయవాడ—1, విజయవాడ—2, (గవర్నర్ పేట) మద్రాసు.

ఆడిటర్లు:
మెసర్స్ సూర్యనారాయణమూర్తి అండ్ కో,
చార్టర్డ్ అక్కౌంటెంట్సు, గాంధీనగర్
విజయవాడ—3.

సొలిసిటర్సు:
అంబూభాయ్ అండ దివాన్‌జీ, లెంటిన్ చాంబర్సు, దలాల్ స్ట్రీట్, బొంబాయి—1

మేనేజింగ్ బ్రోకర్లు:
మెసర్స్ భూపేంద్ర చంపక్‌లాల్ దేవిదాస్. 4వ అంతస్తు, భూపెన్‌చేంబర్స్, దలాల్ స్ట్రీట, ఫోర్ట్, బొంబాయి—1.

ఇతర బ్రోకర్లు:

మద్రాసు:
పాటర్సన్ అండ్ కో 11/12 సెకండ్ లైన్ బీచ్, మద్రాసు—1.
సోమయాజులు అండ్ కో., 337, తంబుచెట్టి వీధి, మద్రాసు—1.
సుబ్రహ్మణ్యం అండ్‌కో., 13/14 సెకండ్ లైన్ బీచ్, మద్రాసు—1.

హైదరాబాద్:
లక్ష్మీనారాయణరధి, సుల్తాన్‌బజార్, హైదరాబాద్ ఏ.పి.

బెంగుళూరు:
ఎం. నంజప్పయ్య జహగీర్దార్, 205 కేంప్రోడ్, బెంగుళూరు—42.

బొంబాయి:
భూపేంద్ర చంపక్‌లాల్ దేవిదాస్, ఫోర్త్ ఫ్లోర్, భూపెన్ చేంబర్స్, దలాల్ స్ట్రీట్ ఫోర్ట్, బొంబాయి—1. లెవిన్ అండ్ జోన్స్, బ్యాంకు ఆఫ్ బరోడా బిల్డింగ్, అపోలో స్ట్రీట్, ఫోర్ట్, బొంబాయి—1. హరికిషన్‌దాస్ లక్ష్మీదాస్, స్టాక్ ఎక్స్చేంజి బిల్డింగ్, ఫిఫ్త్ ఫ్లోర్, అపోలో స్ట్రీట్, ఫోర్ట్, బొంబాయి—1. బాట్లీవాలా అండ్ కరానీ యూనియన్ బ్యాంకు బిల్డింగ్, దలాల్ స్ట్రీట్, ఫోర్ట్, బొంబాయి—1. అభిచంద్ డి. నరోత్తమ్, భూపెన్ చాంబర్స్, దలాల్ స్ట్రీట్, ఫోర్ట్, బొంబాయి—1. మగన్‌లాల్ టి. వోరా, ఫస్ట్ ఫ్లోర్, బొంబాయి—1.

కలకత్తా:
స్టెన్స్, సిడ్నన్స్ అండ్ గిఫ్ (ప్రైవేట్ లిమిటెడ్, 6, లయన్స్ రేంజి, కలకత్తా—1.

ఢిల్లీ:
హార్వన్స్ సింగ్ మెహతా అండ్ కో., 33, రీగల్ బిల్డింగ్, పార్లమెంటు స్ట్రీట్, న్యూఢిల్లీ—1.
వినోద్‌కుమార్ అండ్‌కో, ఏ—6 కన్నాట్ ప్లేస్, న్యూఢిల్లీ—1.
బిహారీలాల్ అండ్‌కో, 11, స్టాక్‌ఎక్స్చేంజి బిల్డింగ్, అసఫ్‌అలీరోడ్, న్యూఢిల్లీ—1

అహమ్మదాబాద్:
చంపక్‌లాల్ భాయిలాల్ చోక్సి, మాణెక్‌చౌక్, అహమ్మదాబాద్—1.

Printed and Published by MADABHUSHI KRISHNASWAMI on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2. Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA. VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

Regd. No. H-6

ఆంధ్రప్రభ చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజంట్లుగల ప్రదేశాలలో

	ఏజంట్లద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు. పై.
ఒక్క నెలకు	4—88	—
3 నెలలకు	14—50	16—80
6 నెలలకు	29—00	33—60
సంవత్సరానికి	58—00	67—20

ఈ రేటు చందా అడ్వాన్సుగా చెల్లించినవారికిమాత్రమే వర్తించును.

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి : 38 సంచిక : 167 విజయవాడ 26-6-1973 మంగళవారం 6 పేజీలు 16 పైసలు

కూపదానోద్యమం

వార్ధా, జూన్ 25 : వర్షాభావం యేర్పడి నప్పటికి దేశంలో మంచినీటి కొరతను నివారించడానికై 'కూపదాన' విధానాన్ని సర్వోదయనాయకుడు ఆచార్య వినోబాభావే నిన్న యిక్కడ సూచించారు. భూదాన ఉద్యమంవలెనే 'కూపదాన' ఉద్యమం నిర్వహించబడాలని ఆయన అన్నారు. మనదేశంలో

సాలీనా 30 లక్షల వివాహాలు జరుగుతున్నాయి. ప్రతి కన్యాదాత లేదా ఉభయ వర్గాలవారు వివాహ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని, ఒక సామూహిక 'నుయ్యి'ని తవ్వించినట్లయితే ప్రజలకు మంచినీటిబాధ ఉండదు— అని ఆయన వివరించారు.

స్వరణ్‌సింగ్ లేఖకు పాకిస్తాన్ సమాధానం

వివిధ అంశాలను పరిశీలిస్తున్నట్లు విదేశాంగశాఖ ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 25

భారత, పాకిస్తాన్‌ల మధ్య సంప్రతింపులు జరిపే విషయమై విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ఈ నెల 11వ తేదీన పాక్ విదేశాంగ మంత్రి శ్రీ అజీజ్ అహమ్మద్‌కు వ్రాసిన లేఖకు సమాధానం అందినదని, బాంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని సంప్రతిస్తూ ఈ లేఖను జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ వెల్లడించారు.

శ్రీ స్వర్ణసింగ్ స్కాండినేవియన్ దేశాల పర్యటన ముగించుకొని నిన్న ఇక్కడికి వచ్చిన తర్వాత స్విట్జర్లాండ్ రాయబార కార్యాలయానికి చెందిన ఒక అధికారి పాకిస్తాన్ నుంచి వచ్చిన ఈ సమాధానాన్ని విదేశాంగ శాఖకు అందజేశారు.

పాకిస్తాన్ పంపిన ఈ లేఖలోని విషయాలను వెల్లడించడానికి విదేశాంగశాఖ ప్రతినిధి నిరాకరించారు.

భారత పాకిస్తాన్‌ల మధ్య త్వరలోనే అధికారుల స్థాయిలో ముర్రే వద్ద సమావేశం జరుగగలదని పాక్ ప్రెసిడెంట్ శ్రీ భుట్టో కొద్ది రోజుల క్రితం అన్నారు. ముర్రే ఇస్లామాబాద్‌కు 30 మైళ్ళ దూరంలో వున్నది. తాను అనుసరిస్తున్న సూత్రాల పరిధిలో ఒక ఒప్పందం కుదుర్చుకోవడానికి పాకిస్తాన్ ప్రయత్నించగలదని కూడా శ్రీ భుట్టో తెలియజేశారు.

ఈ సమావేశం వచ్చే నెల 2న జరుగగలదని పాక్‌పత్రికలు సూచించాయి.

శ్రీ స్వర్ణసింగ్ నిన్న ఇక్కడికి వచ్చిన తరువాత విలేఖరులతో మాట్లాడుతూ భారత—బాంగ్లాల సంయుక్త ప్రకటనలోని ప్రధాన విషయంపైన పాక్ అనుసరించే వైఖరి బట్టే ఈ సమావేశం జరుగడానికి గల అవకాశాలు ఆధారపడివుంటాయనిఅన్నారు.

విచారణకు అవసరమైన వారు తప్ప మిగిలిన పాక్ యుద్ధ ఖైదీల తరలింపు బాంగ్లాదేశ్‌లోని పాకిస్తానీయులు పాకిస్తాన్‌లోని బెంగాలీల తరలింపు గురించి ఈ ప్రకటన సూచన చేసింది.

అయితే పాకిస్తాన్ సిమ్లా ఒప్పందానికి విరుద్ధంగా ప్రపంచ న్యాయస్థానానికివెళ్ళింది. ఈ న్యాయస్థానం రేపు తిరిగి విచారణను కొనసాగించనున్నది.

ఉభయ దేశాల ప్రతినిధుల మధ్య చర్చలు జరగాలని భారతదేశం అభిలషిస్తున్నప్పటికీ భారత—బాంగ్లాల ప్రకటనలోని ప్రతిపాదనను పాకిస్తాన్ సూత్రప్రాయంగా ఆమోదించాలని కూడా భారత కోరుతున్నది.

గత నెల 15న పాకిస్తాన్ వ్రాసిన లేఖకు, ఇప్పుడు వచ్చిన సమాధానానికి మధ్యవిధానాల మార్పు వున్నట్లయితే, ఉభయ దేశాలమధ్య సమావేశానికి అంగీకరించడం జరుగుతుంది. గత నెలలో పాకిస్తాన్ నుంచి వచ్చిన లేఖలో భారత, బాంగ్లాల ప్రకటనలోని కొన్ని ప్రతిపాదనలపై కఠిన పదజాలాన్ని ఉపయోగించడం జరిగింది.

చర్చలు జరపాలని పాకిస్తాన్ కోరుతున్నందువల్ల ఆదేశం ప్రపంచ దేశాల వత్తిడికి లొంగిపోయిందని తెలుస్తున్నదని బాంగ్లావిదేశాంగ మంత్రి శ్రీ కమాల్‌హుస్సేన్ ఇటీవల అన్నారు.

సీనియర్ అధికారులతో స్వర్ణసింగ్ చర్చలు

పాకిస్తాన్‌నుంచి వచ్చిన లేఖపై శ్రీ స్వర్ణసింగ్ నేడు సీనియర్ అధికారులతో చర్చలు జరిపారు.

ప్రధానమంత్రి రేపు తిరిగి వచ్చినతరువాత, రాజకీయవ్యవహారాల కమిటీ పాక్ వైఖరిని పరిశీలించిన పిమ్మటనే పాక్‌లేఖకు సమాధానాన్ని పంపడం జరుగుతుంది.

బాంగ్లాదేశ్‌లో వరదల ఉధృతి

30 మంది మృతి

డాకా, జూన్ 25: బాంగ్లాదేశ్‌లో అనేక నదులు పొంగిప్రవహించడంవల్ల పది లక్షల మందికిపైగా ప్రజలు కష్టనష్టాలకు గురిఅయినారని, ఇంతవరకు మొత్తం 30 మంది మరణించారని తాజావార్తలనుబట్టి తెలియవచ్చింది.

బాంగ్లాదేశ్‌లోని పెద్దనదులన్నీ ఇప్పటికే ప్రమాదస్థాయిదాటి ప్రవహిస్తున్నాయి. 26 వేల చదరపు కిలోమీటర్ల ప్రాంతం జలమయమైందని ప్రభుత్వం అంచనా వేసింది. ఇంకా ఎక్కువప్రాంతాలు నీటమునిగే ప్రమాదం ఉన్నది.

ఉత్తర బెంగ్లాదేశ్‌లో ముఖ్యంగా రంగపూర్ జిల్లాలో అనేకచోట్ల రైలుమార్గాలు, రోడ్లు నీటమునిగి ఉన్నందున కమ్యూనికేషన్లకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

యంత్రాల కొనుగోలులో లఘుపరిశ్రమలకు తోడ్పాటు

కేంద్రం సూచనమేరకు ఆరుగురు సభ్యులతో రాష్ట్రస్థాయి కమిటీ నియామకం; శ్రీ శరీన్ వెల్లడి

హైదరాబాద్, జూన్ 25: జాతీయ లఘుపరిశ్రమల కార్పొరేషన్‌ను అర్థికంగా పటిష్ఠంగావించి, దాని పనిచేసే తీరుతెన్నులను క్రమబద్ధంగావించే నిమిత్తం పరిశ్రమల డైరెక్టర్ శ్రీ ఎన్. లాథర్ అధ్యక్షతన ఒక కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసింది.

ఈ కమిటీని ఏర్పాటు చేయాలని భారత ప్రభుత్వం సూచించింది.

లఘుపరిశ్రమల యజమానులకు అవసరమైన యంత్రసామాగ్రిని అద్దె కొనుగోలు ప్రాతిపదికపై కొనుగోలు చేయడంలో ఈ కార్పొరేషన్ సహాయ పడుతుంది.

యంత్రసామాగ్రి కొనుగోలు నిమిత్తం లఘుపరిశ్రమల యజమానులనుంచి అందిన దరఖాస్తులను సాంకేతికంగా ఆమోదించిన పిమ్మట, కొత్తగా ఏర్పాటు చేయబడిన ఈ కమిటీ ఆ దరఖాస్తులను పరిశీలించి జాతీయ లఘుపరిశ్రమల కార్పొరేషన్‌కు సిఫారసు చేయగలదని గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

దరఖాస్తులను శీఘ్రంగా పరిశీలించి, వాటిపై సత్వర నిర్ణయాలు గైకొనడానికి వీలుగా, ఈ కమిటీ జాతీయ లఘుపరిశ్రమల కార్పొరేషన్ తో తన కార్యకలాపాలను సమన్వయ పరచుకొంటుంది.

కమిటీలో ఈ క్రిందివారు సభ్యులుగ వుంటారు—రాష్ట్ర లఘుపరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, స్టేట్ బ్యాంక్ హైదరాబాద్ శాఖ, సెక్రెటరీ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ జనరల్ మేనేజర్ (హైదరాబాద్), లఘుపరిశ్రమల సర్వీస్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్.

వీరితో పాటు విజయవాడకు చెందిన లఘు పరిశ్రమల యజమాని శ్రీ సి. దత్ కూడా సభ్యులుగా వుంటారు.

ఛత్రే - ఛత్రే

"అద్భుతం! ఈ యాత్రా సంస్థ కేవలం 500 రూపాయలకె 10 దేశాలకు తీసుకెళ్తుందా ?"

జూన్ 21 న మాంట్రియల్‌లోని క్వీన్ ఎలిజబెత్ హోటలులో విందు సందర్భంగా క్విబెక్ ప్రధాని శ్రీ రాబర్ట్ బోరాస్సా ఆయన సతీమణితో శ్రీమతి ఇందిరాగాంధి

'ఇజ్రేల్‌తోసహా మధ్యప్రాచ్యంలోని అన్ని దేశాల భద్రతకు హామీ అవసరం'

టెలివిజన్ ప్రసంగంలో బ్రెజ్నెవ్ విజ్ఞప్తి: ప్రచ్ఛన్న యుద్ధం పరిసమాప్తమైనట్లు ప్రకటన

శాన్‌క్లిమెంటె, కాలిఫోర్నియా, జూన్25: ఇప్పుడు ప్రచ్ఛన్న యుద్ధం పరిసమాప్తమయిందని, అంతేె మధ్యప్రాచ్యంలో ఇంకా విభేదాలున్నాయని సోవియెట్ నాయకుడు శ్రీ లియొనిడ్ బ్రెజ్నెవ్ గత రాత్రి ప్రకటించారు: మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొని వున్నదని, అది ప్రపంచ శాంతికి ముప్పుగా పరిణమించిందని శ్రీ బ్రెజ్నెవ్ ఆందోళన వ్యక్తపరిచారు.

ప్రెసిడెంటు నిక్సన్‌తో తాను జరుపదంగా జరిపిన శిఖరాగ్ర సమావేశంపై అరబ్ — ఇజ్రేలీ సంఘర్షణ నీలినీడలు పరుచుకున్నదని శ్రీ బ్రెజ్నెవ్ అన్నారు.

శ్రీ బ్రెజ్నెవ్ టెలివిజన్‌లో చేసిన ఈప్రసంగాన్ని ముందుగా రికార్డుచేసి, ఆయన శ్రీ నిక్సన్‌కు వీడ్కోలు చెప్పిన తర్వాత ప్రసారం చేశారు. అమెరికన్ ప్రజలను, అమెరికన్ ప్రెసిడెంటును శ్రీ బ్రెజ్నెవ్ తమ ప్రసంగంలో ప్రశంసించారు. అరబ్‌లకు రష్యా చేస్తున్న సహాయాన్నిగురించిఆయన తమ ప్రసంగంలో ప్రస్తావించారు.

అమెరికా, రష్యాల మధ్య వాణిజ్యం, యూదుల విషయాలను గురించి శ్రీ బ్రెజ్నెవ్ తమ ప్రసంగంలో ప్రస్తావించి, అర్థికపరమైన దీర్ఘకాలిక సహకారంవల్ల చక్కటి రాజకీయ పరిణామాలు ఏర్పడగలవన్న యదార్థానికి అమెరికన్ ప్రభుత్వం ప్రాముఖ్యం ఇవ్వగలదని తాను, సోవియెట్ నాయకత్వం భావిస్తున్నట్లు స్పష్టం చేశారు. రష్యన్ యూదులపట్ల అనుసరిస్తున్న వైఖరి కారణంగా రష్యాకు వాణిజ్యపరంగా సదుపాయాలు కల్పించడాన్ని అమెరికన్ కాంగ్రెస్ వ్యతిరేకించడాన్నిదృష్టిలో పెట్టుకొని శ్రీ బ్రెజ్నెవ్ ఈవిధంగా హెచ్చరించారు. మధ్యప్రాచ్యంలో ఇజ్రాయెల్‌తో సహా అన్ని దేశాల ప్రజలకు, భద్రత వుండగలదని హామీ ఇవ్వాలని ఆయన కోరారు. ప్రపంచ శాంతి పరిరక్షణకు ఇది ముఖ్యమని ఆయన అన్నారు.

శ్రీ నిక్సన్‌తో జరిపిన శిఖరాగ్ర చర్చల సందర్భంగా కుదిరిన ఒప్పందాలను శ్రీ బ్రెజ్నెవ్ హర్షించారు. అణ్వస్త్రాల విషయంలో ఉభయ దేశాల మధ్య కుదిరిన అవగాహన చరిత్రాత్మకమైనట్టిదని, అది ప్రపంచ శాంతికి దారితీయ గలదని, దీనివల్ల అమెరికా, రష్యాల మధ్య మైత్రి మరింత బలపడిందని ఆయన అన్నారు.

ప్రచ్ఛన్న యుద్ధానికి అమెరికా, నాటో కూటమిదేశాలే కారణమని, రష్యా బలంవల్లనే 1945 లో జర్మనీ ఓడిపోయిందని ఇంత వరకూ సోవియెట్ యూనియన్ చేస్తూ వచ్చిన వాదాన్ని శ్రీ బ్రెజ్నెవ్ విడనాడారు.

మేమంతా కలిసి జయించాము అని ఆయన అన్నారు. ఇంతకాలంగా రేగిన ప్రచ్ఛన్న యుద్ధానికి ఉభయ పక్షాలను ఆయన విమర్శించారు.

అమెరికా, రష్యాల సంయుక్త ప్రకటనపై సంతకాలు జరిగిన తర్వాత, శ్రీ బ్రెజ్నెవ్ చేసిన ఈ ప్రసంగాన్ని సోవియెట్ యూనియన్‌లో కూడా రిలే చేసినట్టు టాస్ వార్తాసంస్థ తెలియచేసింది

రోజర్సు హర్షం

ప్రచ్ఛన్న యుద్ధం ముగిసి వచ్చిందని సోవియెట్ నాయకులు శ్రీ బ్రెజ్నెవ్ చేసిన ప్రకటన పట్ల అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ విలియం రోజర్సు హర్షం వెలిబుచ్చారు.

శ్రీ నిక్సన్, శ్రీ బ్రెజ్నెవ్‌లు చేసిన కృషికి అమెరికన్ ప్రజలు మద్దతు ఇవ్వగలరని ఆయన స్పష్టం చేశారు.

బ్రిటిష్ ప్రధానితో శ్రీమతి గాంధి చర్చలు

లండన్, జూన్ 25: భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ బ్రిటిష్ ప్రధాని శ్రీ ఎడ్వర్డ్‌హీత్‌ను కలుసుకొని సంభాషణలు జరిపారు.

అంతకు ముందు శ్రీహీత్ ఆమెకుఇక్కడి తన అధికార నివాసంలో స్వాగతం ఇచ్చారు.

శ్రీమతి ఇందిరాగాంధి రావలసినదాని కన్నా వాలుగు గంటలు ముందుగా వచ్చారు. ఆమె ఇక్కడ దాదాపు 8 గంటలు మాత్రం వుంటారు. ఆ తర్వాత ఆమె స్వదేశానికి బయలు దేరి వెళ్తారు.

ఈ ఇద్దరు ప్రధాన మంత్రులు అంతర్జాతీయ, రాజకీయ, ఆర్థిక విషయాలనుగురించి, ప్రాక్పశ్చిమ దేశాల సంబంధాల గురించిచర్చించ గలరని బ్రిటిష్ అధికారులు భావిస్తున్నారు. వచ్చే ఆగస్టులో ఒట్టావాలో జరిగే కామన్వెల్తు ప్రధానుల సమావేశం గురించి కూడా వీరు చర్చించవచ్చు.

శ్రీహీత్ ప్రధాని శ్రీమతి గాంధిగౌరవార్థం విందు చేయనున్నారు.

వారం రోజులపాటు కెనడాలో పర్యటించి ఇక్కడికి వచ్చిన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అలిసిపోయినట్లు కన్పించారు. విమానంలో ప్రధానమంత్రికి బాగా విశ్రాంతి లభించలేదని ఒక ప్రతినిధి తెలిపారు

ప్రధాని తిరిగిరాగానే బీహార్ సమస్యపై నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 25: ప్రధాని శ్రీమతి గాంధి రేపు ఉదయం ఇక్కడికి వచ్చిన తర్వాత బీహార్ రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వానికి ఒకరి పేరును సూచించి బీహార్ సమస్యలను పరిష్కరించవలసి వున్నది.

పార్టీయే తన నాయకుని ఎన్నుకోవాలని ఈ సమస్యాపరిష్కారం బాధ్యతను ప్రధానికి వదలరాదని అధిష్ఠాన వర్గం స్పష్టం చేసినప్పటికి అభిప్రాయభేదాలు తీవ్రంగా వున్నందున ఈ బాధ్యతలు ప్రధానికి అప్పగించక తప్పలేదు.

బాంగ్లాకు సమితి సభ్యత్వం: శ్రీ అబూ సయద్ చౌధురి విజ్ఞప్తి

డాకా, జూన్ 25: ఐక్యరాజ్యసమితిలో బాంగ్లాదేశ్‌కు సభ్యత్వం ఇచ్చేవిషయాన్ని తిరిగితాజాగా పరిశీలించవలసిందిగా బాంగ్లా అధ్యక్షుడు శ్రీ అబూసయద్ చౌధురి నిన్న ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ చౌధురి బాంగ్లాదేశ్ లాయర్ల ఇంటర్నేషనల్ సమావేశాన్ని ప్రారంభిస్తూ, సమితి నియమావళిని ఉల్లంఘించి నందువల్ల ప్రపంచ సంస్థలో సభ్యత్వం కలిగివుండేహక్కును పాకిస్తాన్ కోల్పోయిందని అన్నారు. పాకిస్తాన్‌లో నిర్బంధంలో వున్న బెంగాలీలను అణచివేయడం సమితి నియమావళిని ఉల్లంఘించడమేనని ఆయన అన్నారు.

పసిబాలుని నేత్రదానం

హైదరాబాద్, జూన్ 25 సికిందరాబాద్ రోటరీక్లబ్ మెంబరు శ్రీ కేశవలాల్ అపూర్ తన రెండేళ్ళ కుమారుడు చిరంజీవి ముకేష్ కళ్ళను స్థానిక సరోజినికి కంటి ఆసుపత్రికి దానం చేశారు. చిరంజీవి ముకేష్ లక్ష్మివారం మరణించాడు.

ఆసుపత్రి అధికారులు వీరికి కృతజ్ఞతలు తెలుపుతూ అంధులకు దృష్టిదానం చేయడానికి ప్రజలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

అధ్యాపకుల సమస్యల పట్ల పూర్తి సానుభూతి

ప్రభుత్వ చర్యలపై శ్రీ శరీన్ వివరణ: ఆందోళన విరమించాలని విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 25 : విద్యార్థుల, అధ్యాపకుల సంక్షేమం దృష్ట్యా అనుబంధ కళాశాలల అధ్యాపకులు సమ్మె విరమించాలని, అనంతరం అన్ని సమస్యలపై ఏ ఏలాంటి అరమరికలు లేకుండా చర్చలు జరపడానికి ప్రభుత్వం యెప్పుడూ సిద్ధంగానే వుందని, గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్ నేడిక్కడ ఒక ప్రకటన చేశారు.

ఈ కళాశాలల అధ్యాపకుల సంఘం ప్రతినిధులతో వారి సమస్యలపై పలుసార్లు సంప్రదింపులు జరిగాయని, అయితే ప్రస్తుత సమస్యలపై అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని రూపొందించడానికి అనుబంధ కళాశాలల అధ్యాపకుల సంఘం ప్రతినిధులతో మరల ఏలాంటి అరమరికలు లేకుండా చర్చలు జరుపవచ్చునని ఆయన వివరించారు.

శ్రీ శరీన్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో యీ ప్రకటన చేశారు.

విశ్వవిద్యాలయ పరీక్షలు నిర్వహించవలసిన తరుణం ఆసన్నమవుతుండగా ఉపాధ్యాయుల యీ సమ్మెవల్ల విద్యార్థులకు ఎంతైనష్టం వాటిల్లనున్నది. అందుచేత విద్యా సంవత్సరాన్ని పరిరక్షించడానికి, అధ్యాపకుల కోరికలను నెరవేర్చుకోవడానికి అనువుగా సమ్మెను విరమించాలి — అని ఆయన అనుబంధ కళాశాలల అధ్యాపకులకు విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు ఆయన యిక్కడ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో అధ్యాపకులు కోర్తున్న 4 అంశాలపైన ప్రభుత్వ చర్యలను ఆయన వివరించారు.

అందులో మొదటి అంశం : అనుబంధ కళాశాలల అధ్యాపకులకు ప్రభుత్వమే జీతాలు చెల్లించాలనేది.

ఈ విషయం ప్రస్తావించి శ్రీ శరీన్ తమకు సకాలంలో వేతనాలు చెల్లించడం లేదని ప్రభుత్వ దృష్టికి తెచ్చిన విద్యాసంస్థలు పి. బి. ఎస్. కాలేజి, గూడివాడ డి. ఎ. ఆర్. కాలేజీలకు ప్రభుత్వం నేరుగా వేతనాలు చెల్లించడానికి అంగీకరించిందని, అయితే అనుబంధ కళాశాల అధ్యాపకుల సంఘం యింత వరకు అట్టి ఫిర్యాదులను ప్రభుత్వ దృష్టికి తేలేదని అన్నారు.

ఇది యిలా ఉండగా గ్రాంట్లు వచ్చిన తేదీలలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి వేతనాలు చెల్లించవలసిందిగా ప్రభుత్వం జూన్ 18 వ తేదీన ప్రైవేటు కళాశాలల యాజమాన్యానికి ఉత్తర్వులు జారీచేసింది.

అలాకాక నెల, అంతకు మించి వేతనాలు బకాయి పడినట్లయితే వాటిని గ్రాంట్లు విడుదల చేసిన రోజున ఆయా జిల్లాల విద్యాశాఖాధికారుల ద్వారా చెల్లించేటట్లు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది.

రెండవ అంశం : ఉద్యోగ భద్రతపై శ్రీ శరీన్ ప్రకటనలో యీవిధంగా వివరించారు.

ఉద్యోగభద్రతవిషయమై యీ కళాశాలల అధ్యాపకుల సంఘం కోరికను ప్రభుత్వం హర్షిస్తున్నది. సర్వీసుల నుండి తొలగించిన ఉద్యోగులను తిరిగి ఉద్యోగాలలో చేర్చుకొనవలసినదిగా ప్రయివేటుకళాశాలలకు ప్రభుత్వం ఆదేశాలు యిచ్చింది.

మిగతా 3 వ పేజీలో

చైనాలో పాక్ క్రొత్త రాయబారి

న్యూఢిల్లీ, జూన్ 25: చైనాలో తన రాయబారిగా శ్రీ ఎం. ఎ. అల్వీని నియమించి నట్లు పాకిస్తాన్ నేడు అధికార పూర్వకంగా ప్రకటించింది. శ్రీ అల్వీ పాక్ విదేశాంగశాఖ కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

విచిత్ర పరిస్థితిలో కేబరా నర్తకి మృతి

కొచ్చిన్, జూన్ 25: బెంగుళూరుకు చెందిన రేఖ అనే కేబరా నర్తకి కొచ్చిన్‌లోని ఒక హోటల్ బాత్ రూమ్‌లో మరణించి ఉన్నట్లు నిన్న కనుగొన్నారు.

ఆమె యిక్కడకు జూన్ 10 వ తేదీన వచ్చింది.

రేఖ శనివారం మూడు నృత్య ప్రదర్శనలు యిచ్చి అర్ధరాత్రి ప్రొద్దుపోయిన తర్వాత తన గదికి వెళ్ళింది.

అయితే మరునాడు ఉదయం ఆమె గురించి అనుమానం వచ్చి హోటల్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు యిచ్చారు.

పోలీసులు ఆమె బసచేసిన గది తలుపులు బద్దలు కొట్టి లోపల గడియ వేసుకొని మరణించి ఉన్న రేఖ శవాన్ని బాత్‌రూమ్‌లో కనుగొన్నారు.

ఈ వివరాలు హోటల్ యాజమాన్యం వెల్లడించింది.

శ్రీ రఘురామయ్య 30న హైదరాబాద్ రాక

న్యూ ఢిల్లీ, జూన్ 25 పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్య జూన్ 30 న హైదరాబాద్ వస్తారు. ఆంధ్ర ప్రదేశ్‌లో సుమారు మూడు రోజులు గడిపిన అనంతరం ఆయన తిరిగి ఢిల్లీ వెడతారు.

జాతీయ వేతన విధానంపై త్వరలోనే నిర్ణయం

వేతనాల స్తంభన ప్రతిపాదన లేదని మంత్రి శ్రీ రఘునాథరెడ్డి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూన్ 25: జాతీయ వేతన విధానంపై ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయం గైకొనగలదని కేంద్ర కార్మిక, పునరావాసశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి నేడిక్కడ తెలియజేశారు.

విలేఖరులగోష్ఠిలో మాట్లాడుతూ ఆయన ఒకటి, రెండు నెలలలోగానే వేతనవిధానంపై తుది నిర్ణయం జరుగగలదని సూచించారు.

వేతన స్తంభనను ప్రవేశపెట్టే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు వచ్చిన వార్తలను శ్రీ రఘునాథరెడ్డి స్పష్టంగా ఖండించారు. సిద్ధాంతరీత్యా వేతనాల స్తంభనలో ప్రభుత్వానికి విశ్వాసం లేదని కూడా ఆయనచెప్పారు.

జాతీయ వేతన విధానంపై ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ సుబ్రమణ్య చక్రవర్తి నాయకత్వాన గల నిపుణుల బృందం తయారుచేసిన నివేదికను ఇప్పుడు కార్మికమంత్రిత్వ శాఖ పరిశీలిస్తున్నదని, ఈనివేదికపై వివిధ మంత్రిత్వశాఖల వ్యాఖ్యలను కూడా కార్మికశాఖ పరిశీలిస్తున్నదని శ్రీ రఘునాథరెడ్డి వివరించారు. ఈ వ్యాఖ్యల ఆధారంగా ఇప్పుడు ఒక విధానాన్ని రూపొందిస్తున్నట్లు ఆయన చెప్పారు.

గత కొంది కాలంలో ఉత్పత్తిని తగ్గకుండా కృషిచేసి దోహదపడిన ఆదర్శంగా వుంచినందుకు కార్మిక యూనియన్‌లను, కార్మిక నాయకులను, వారు బాధ్యతాయుతంగా ప్రవర్తించినందుకు ఆయన హర్షం వెలిబుచ్చారు.

1972 క్యాలెండరు సంవత్సరానికి పనివారికి 8 1 3 శాతం కనీసపు బోనస్‌ను చెల్లించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని యజమానులు అమలుపరచవలసి ఉన్నదని ఆయన అన్నారు. ఈవిషయంలో కార్మికశాఖ ఇచ్చిన సలహాను యజమానులు అనుసరించ వలసి ఉన్నదని ఆయన చెప్పారు.

కనీసపు బోనస్ చెల్లింపునకు ఒక ఆర్డినెన్స్ అమలు జరపాలని ట్రేడ్‌యూనియన్‌లు అన్నీ కోరినప్పటికీ, రాబోయే పార్లమెంటు సమావేశంలో బోనస్ చట్టానికి ఒక సవరణ బిల్లు ప్రవేశపెట్టాలని తాను యోచిస్తున్నట్లు శ్రీ రఘునాథరెడ్డి వెల్లడించారు.

జూలై 3న ప్రత్యేక తపాలాబిళ్ళ

న్యూఢిల్లీ, జూన్ 25: తంతితపాల శాఖ సెంటినరీ 19వ వర్ధంతిని పురస్కరించుకొని జూలై 3వ తేదీన 20 పైసల ప్రత్యేక తపాలాబిళ్ళను విడుదల చేస్తుంది.

రైల్వే వాగన్ల మరమ్మతుకు విజయవాడలో వర్క్‌షాప్

రు. 16 కోట్ల వ్యయంతో స్థాపనకు రైల్వేబోర్డు ఆమోదం: 3 వేలమందికి ఉపాధి అవకాశం

హైదరాబాద్, జూన్ 25: బ్రాడ్‌గేజ్ వాగన్లను మరమ్మత్తు చేయడానికి దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడలో రు. 16 కోట్ల వ్యయంతో వర్క్‌షాపు నిర్మాణానికి రైల్వే బోర్డు అనుమతించినట్లు దక్షిణమధ్య రైల్వే నేడొక పత్రికా ప్రకటనలో తెలిపింది.

ఈ పథకానికి సంబంధించిన వివరాలు, అంచనాలను దక్షిణమధ్య రైల్వే రూపొందిస్తున్నదని, మూడు వేలమందికి ఉపాధికల్పించే ఈ వర్క్‌షాపు రోజూ 45 బ్రాడ్‌గేజ్ వాగన్లను పరీక్షిస్తుందని ఈ ప్రకటనలో తెలిపారు.

విజయవాడ, దక్షిణ మధ్యరైల్వేలోకెల్లా పెద్ద స్టేషనేకాక, అనేక రైలుమార్గాల కూడలి. ఈ స్టేషన్‌నుంచి ప్యాసింజర్ రైళ్ళు, గూడ్సు బండ్లు గరిష్ఠ సంఖ్యలో వెళుతుంటాయి. విజయవాడ గూడ్సు మార్షలింగ్ యార్డ్ ప్రతిరోజూ రెండువేల వాగన్లను పంపుతుంటుంది.

ఇంత పెద్ద సంఖ్యలో వాగన్లు విజయవాడ స్టేషన్‌నుంచి రాకపోకలు సాగిస్తున్నందున వర్క్‌షాపుకు కావలసినంత పని ఉంటుంది. దక్షిణ మధ్య రైల్వేలోని పెద్ద మార్షలింగ్‌యార్డ్ వున్నచోట ఈ వర్క్‌షాపును నెలకొల్పడం వల్ల యార్డ్‌కు, షాపులకు మధ్య వాగన్ల రద్దీ తగ్గుతుంది. అదీగాక విజయవాడలో కావలసినంత నీరు, విద్యుచ్ఛక్తి కూడా లభిస్తుందని ఆ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

భవిష్యత్తునుగురించి నిరాశ వద్దు

అణువు చిన్నది— అణుశక్తి గొప్పది. విత్తనము చిన్నది— వృక్షము పెద్దది— వినుకు చిన్నది— వర్షం వడులు పెద్దవి. 14 యేండ్ల క్రిందట ఈ కళాశాల చాలా చిన్నది. —పదిమందే వుండేవారు. ఇద్దరే అధ్యాపకులు. ఈనాడు 1600 మంది విద్యార్థులు— 90 మంది అధ్యాపకులు— 5 హాస్టళ్లు—లేబరేటరీ లైబ్రరీ— ఎంతో మారిపోయింది— కాని అప్పటికీ, యిప్పటికీ మారనిదల్లా— క్రమశిక్షణ— శాస్త్రీయ పద్ధతిలో విద్యాబోధన— నిరంతర జాగరూకత—మా బాధ్యత.

కనుకనే ఏండ్లతరబడి చదువకుండా—వేలు ఖర్చు చేయకుండా— 6, 7 సంవత్సరాలు చదివే కోర్సు 2, 3 ఏండ్లలో పూర్తిచేసుకొని— యూనివర్సిటీ రాంక్ ఫస్టుక్లాసులలో ఉత్తీర్ణులగుచున్నారు. వెల ఖర్చు పెట్టినా దొరకని మెడికల్ సీటును —తేలికగా సంపాదించుకుంటున్నారు. దేశం నలుమూలలా వ్యాపించిన మా విద్యార్థుల —వారి తల్లిదండ్రులే సాక్ష్యం. లేదా మా పరీక్షా ఫలితాలను మీరే స్వయంగా పరీక్షించండి. ఎన్ని వందల మందో ఆలోచించండి.

ఆడంబరమైన— కంటిని ఆకట్టే ఆకర్షించే భవనాలు మాకు లేకపోవచ్చు ఉన్నంతలో లోటురానీయకుండ మేము చేస్తున్న కృషిని మీరూ గుర్తిస్తారని మా నమ్మకం. నమ్మకంలో చేర్పించి చూడండి.

జూన్ 26 నుండి అడ్మిషన్సు— 5వ తరగతి నుండి ఇంటర్ వరకు బాలబాలికలకు ప్రవేశము.

పూర్తి వివరాలకు ఒక కార్డు వ్రాయండి. లేదా 20917 కు ఫోన్ చేయండి.

రవి కళాశాల, బ్రాడీపేట, గుంటూరు.

డైరెక్టర్ : సి. వి. యన్. ధన్, ఎం. ఎ.

మంచికి మార్గం ఎప్పుడూ ఒకటే — ఆలోచించండి.

శ్రీ ప్రమాదీచనామ సం॥ర
జ్యేష్ఠ బహుళ ఏకాదశి
1973 జూన్ 26, మంగళవారం
ఏకాదశి తె. 3—24
అశ్విని ప. 10—07
వర్జ్యం: ఉ 6—14 మొ.7.47వరకు

వ్యక్తిత్వోపేత భగవతీ స్వరూపం

వ్యక్తిత్వోపేతమైన శ్రీమాత భగవతి స్వరూపం తనయందు విస్తృత తరములగు విశ్వాతీత, విశ్వగత స్వరూపముల శక్తి విశేషమును గూడ మూర్తీభవింపజేసికొని మనకు ఆ స్వరూపములతో సాన్నిహిత్యం కల్పిస్తూ వుంటుంది. మానవ వ్యక్తికి పరాప్రకృతితో అనుసంధానం కూర్చడం ఆమె పని.
— శ్రీ అరవిందుడు

ఆంధ్రప్రభ
1973 జూన్ 26, మంగళవారం

కేంద్ర పరిశ్రమల మంత్రి హెచ్చరిక

కేంద్ర ప్రభుత్వ భారీ పరిశ్రమల శాఖా మంత్రి శ్రీటి.ఏ.పాయ్ మితవాద ప్రతిపక్షులకు నాయకుడని గాని, అభ్యుదయ నిరోధక వర్గాలకు ప్రతినిధి అని గాని ఎంత గిట్టనివారైనా విమర్శించజాలరు. ఉన్నత ఆదర్శాలను కలిగి వుండడంలో వారు కేంద్ర మంత్రివర్గంలోని అభ్యుదయవాదులకు ఎవరికీ తీసిపోరు. కేవలం సిద్ధాంతాలే అభ్యుదయాన్ని సాధించజాలవని గ్రహించిన కొద్దిమంది విజ్ఞులలో శ్రీ టి. ఏ. పాయ్ ఒకరు కావచ్చును. యథార్థాన్ని గుర్తించనంత మాత్రాన అది యథార్థం కాకపోదని గమనిస్తూ వచ్చారు గనుకనే శ్రీ పాయ్ సమర్థుడైన వాణిజ్యవేత్తగా ప్రసిద్ధిచెందారు. ఏ రంగంలోనైనా గమ్యస్థానాన్ని చేరడానికి, లక్ష్యాన్ని సాధించి విజయం పొందడానికి వాస్తవిక దృక్పథం అవసరం. ఉష్ట్రపక్షి మనస్తత్వం ఎందుకూ ఉపయోగపడదు. శ్రీ పాయ్ ఆ విషయాలనే అసందిగ్ధంగా ఆదివారం హైదరాబాద్‌లో డక్టైల్ కాస్టింగ్ ప్లాంట్ ఫౌండ్రీకి ప్రారంభోత్సవం జరుపుతూ వివరించారు. పెట్టుబడిదారులు కొత్త పరిశ్రమలను స్థాపించడానికి, పారిశ్రామిక వేత్తలు ప్రస్తుత పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి ప్రస్తుత పన్నుల విధానం తోడ్పడ్డంలేదని శ్రీ పాయ్ బహిరంగంగా చెప్పడం విడ్డూరంగా కన్పిస్తుంది. అయితే సత్యం ఎప్పుడూ అలానే కన్పిస్తుంది.

నాలుగు పంచవర్ష ప్రణాళికలు పూర్తి అయినా, లక్షల కోట్ల రూపాయల పెట్టుబడితో ప్రభుత్వ, ప్రయివేటు రంగములలో అనేక ప్రాజెక్టులను, పరిశ్రమలను ప్రారంభించినా, క్రొత్త కార్యక్రమాలను ప్రారంభించడానికి ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు, రాయితీలు కల్పిస్తున్నట్లు కన్పించినా ప్రజల అనుభవానికి వచ్చిన ఫలితాలు మాత్రం ఖర్చుకు తగ్గట్టుగా లేవు. ఇదివరకే రంగంలో వున్న పారిశ్రామిక వేత్తలు పరిశ్రమల అభివృద్ధిపట్ల గాని, కొత్త పరిశ్రమల స్థాపనపట్ల గాని అంత ఉత్సాహం చూపకపోవడానికి శ్రమకు తగ్గ ఫలితం, పెట్టుబడికి తగ్గ ఆదాయం కన్పించకపోవడమే కారణమని అందరికీ తెలిసినా, బహు కొద్దిమంది మాత్రమే ధైర్యంగా అంగీకరించగలుగుచున్నారు. శ్రీ పాయ్ బ్యాంకులతో సన్నిహిత సంబంధం కలిగి అనేక పరిశ్రమల స్థితిగతులను స్వయంగా గమనించినందుననే నీతి నిజాయితీతో వ్యవహారం చేసేవారు జీవితాంతం కష్టపడితే నాలుగులక్షల రూపాయలకుమించి ఆర్జించలేరని చెప్పకలిగారు. ప్రస్తుత పన్నులవిధానమే పన్నుల ఎగవేత పరోక్షంగా ప్రోత్సహిస్తున్నదని ఆరోపించినవారిలో శ్రీ పాయ్ మొదటివారు కాదు. అవిధంగానే పెద్ద పారిశ్రామిక సంస్థల పెరుగుదలపై ఆంక్షలను విధించడంవల్ల దేశంలో పారిశ్రామికాభివృద్ధి స్తంభించినదని శ్రీపాయ్ వెల్లడించిన అభిప్రాయంతో ఏకీభవిస్తున్న పారిశ్రామికవేత్తలే గాక ఆర్థిక శాస్త్రవేత్తలు ఎందరో వున్నారు.

పండిట్ జవహర్లాల్ నెహ్రూ కూడా ముందు దేశసంపదను వృద్ధిచేయక అసమానతలను తొలగించడానికి ప్రయత్నించిలే, అందరూ దరిద్రులు కావడమే జరుగుతుందని హెచ్చరించిన విషయాన్ని నేటి పాలకులు మరిచినట్లు కన్పిస్తుంది. లేదా జాతీయ సంపదను వృద్ధిపరచడమంటే ఏవిధంగానైనా సరే చలామణిలోవున్న ద్రవ్యాన్నిపెంచడమని వీరు భావిస్తూవుండాలి. శ్రీ పాయ్ ప్రస్తుత పన్నుల విధానంలో వున్న లోపాలను పేర్కొన్నప్పుడు ఆ లోపాలను సవరించడంద్వారా జాతీయ సంపదను లోటు ద్రవ్య విధానంతో అవసరంలేకనే పెంచవచ్చునన్న వారి విశ్వాసం వెల్లడి అయింది.

కేంద్ర ప్రభుత్వం గత అయిదారు సంవత్సరాలుగా అనుసరిస్తున్న ప్రత్యక్ష, పరోక్ష పన్నుల విధానంలోని లోపాలను సర్దుబాటు చేయగల సాహసం లేనందువల్లనే అన్నిటికీ లోటు ద్రవ్య విధానంపై ఆధారపడవలసిన నిస్సహాయ స్థితి ఏర్పడింది. సమస్యలు అవగాహన కాకపోవడం వల్లనూ, పరిస్థితుల అంతరార్థాన్ని గ్రహింప లేకపోవడంవల్లనూ, ఆత్మవిశ్వాసం లోపించడంవల్లనూ ప్రభుత్వం సరియైన ఆర్థిక, ద్రవ్య విధానాలను అనుసరింపలేకుండా వున్నది. ఈ లోపాలను కప్పిపుచ్చుకునేందుకు వాస్తవిక స్థితితో సంబంధంలేని విధానాలను, గమ్యస్థానాన్ని చేర్చని కార్యక్రమాలను అమలుపరచడానికి ప్రయత్నించడం జరుగుతూవుంది. విధానాలు విఫలం కావడానికి ఆ విధానాలలో ఏవైనా లోపాలున్నవేమోనని విచారించడానికి బదులు ఎవరినో బాధ్యులుగా చిత్రించడానికి ప్రయత్నాలు జరుగుతూ వున్నవి. కేంద్ర ప్రభుత్వ భారీ పరిశ్రమల మంత్రి హైదరాబాద్ సభలో వెల్లడించిన అభిప్రాయాలు బాధ్యతారాహిత్యంగా వెల్లడించినవి మాత్రం కాదు. ప్రభుత్వంలో వారికి అనుభవం తక్కువే అయినా జాతీయ సంపద అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో వారికి గల అనుభవం నేడు కేంద్ర మంత్రులుగా వున్నవారిలో కొద్దిమందికి మాత్రమే వుంది. పన్నుల విధానం గురించి శ్రీ పాయ్ వెల్లడించిన అభిప్రాయాలు కేంద్ర ప్రభుత్వాన్ని ఆత్మవిమర్శకు ప్రోత్సహించితే కొంత ప్రయోజనం వుండవచ్చును. ప్రభుత్వ ఆర్థిక ద్రవ్య విధానంలో మార్పులు జరగనంతవరకూ లోటు ద్రవ్య విధానం ఒక్కటే ప్రభుత్వానికి శరణ్యం మౌతుంది. పారిశ్రామిక రంగంలోగాని, వ్యవసాయరంగంలోగాని ప్రభుత్వం ఆశించే అధికోత్పత్తి సిద్ధించే అవకాశం వుండదు.

అమెరికా, రష్యాల ఒప్పందం
'ఇజ్వెస్తియా' ప్రశంస

మాస్కో, జూన్ 25 అణ్వస్త్ర నిరోధానికి, అమెరికా సోవియట్ యూనియన్ల మధ్య కుదిరిన ఒప్పందం అత్యంత చరిత్రాత్మక ప్రాధాన్యం' కలదని సోవియట్ అధికారపత్రిక ఇజ్వెస్తియా నిన్న ప్రశంసించింది.

'శాంతి దౌత్యనీతి పరస్పరావగాహనలలో సాధించిన విజయాలలో ఈ ఒప్పందం అగ్రగామి ' అని ఆ పత్రిక అన్నది.

'1973 జూన్ 22 వ తేదీ రాజకీయ నిర్లిప్తత కన్నా భిన్నం చేసిన వాస్తవికతా విజయానికి చిహ్నంగా నిలిచిపోతుంది'' అని 'ఇజ్వెస్తియా' అభివర్ణించింది.

తమిళనాడులో 21 మంది జాలర్ల జాడ తెలియని స్థితి

మద్రాసు, జూన్ 25: రెండు వారాల క్రిందట చేపలు పట్టడానికి సముద్రంమీదకువెళ్ళిన తమిళనాడుకు చెందిన 21 మంది జాలర్ల జాడ తెలియడంలేదు.

వారిని వెదకడానికై రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వుల విమానాలద్వారా ప్రయత్నించారు కాని ఫలితంలేక పోయింది. వీరికోసం కనిపెట్టి చూడవలసిందిగా నౌకలను కోరడం జరిగింది.

విశ్రాంతికై 29 న ప్రధాని సిమ్లా రాక

సిమ్లా జూన్ 25 ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఒక వారంరోజుల పాటు విశ్రాంతి తీసుకొనే నిమిత్తం జూన్ 29 వ తేదీన యిక్కడకు వస్తారని విశ్వసనీయ వర్గాలద్వారా నిన్న తెలియ వచ్చింది.

ఆమె సిమ్లాకు 11 కి. మీ. దూరంలోని చర్బానాలో విశ్రాంతి తీసుకొంటారు.

పర్షియన్ సింధుశాఖ ప్రాంతంలో అమెరికా కుట్ర
పాకిస్తాన్‌ను సాధనగా ఉపయోగిస్తున్నదని కరాచీ పత్రిక ఆరోపణ

న్యూఢిల్లీ, జూన్ 25: అమెరికా స్వలాభాన్ని అపేక్షించి, పాకిస్తాన్ ఎప్పుడూ ఏదో ఒక రక్షణ ఒప్పందంలోనో, మరొక ఒడంబడికలోనో చిక్కుకుని ఉండేటట్లుగా చూస్తున్నదని కరాచీనుంచి వెలువడే ఉర్దూ దినపత్రిక ''జసరత్ విమర్శించింది.

పాకిస్తాన్,ఇరాన్ల మధ్య ఇటీవల ''రక్షణకు సంబంధించి , కుదిరిన ఒక''అవగాహన ను ఆ పత్రిక ప్రచురించిన ఒక వ్యాసంలో విమర్శించడం జరిగింది.

తైల సంపద సమృద్ధిగా గల పర్షియన్ గల్ఫ్ దేశాలను, అరేబియా సముద్రాన్ని అజమాయిషీలో వుంచుకొనడానికి రష్యా, ఇరాక్‌ను ఉపయోగించుకొనడానికి చేస్తున్న ప్రయత్నం దృష్ట్యా, బాంగ్లాదేశ్ ఏర్పడిన అనంతరం పాకిస్తాన్‌కు పశ్చిమాసియాలో ఒక భాగంగా ఉపయోగించాలని అమెరికా అభిలషిస్తున్నది.

రష్యా వేసిన ఎత్తులకు పై ఎత్తు వేసే నిమిత్తం అమెరికా, ఇరాన్‌ను ఎన్నుకొన్నది. ఇరాన్, పాకిస్తాన్‌పై తన పలుకుబడిని ప్రయోగించ గలదు. అంతేకాక, అమెరికా వియత్నాంలోని మిగులు ఆయుధాలను తానుకోరుకొన్నంత మేరకు ఇరాక్‌కు విక్రయించగలదు.

పాకిస్తాన్ ప్రెసిడెంటు గత నెలలో ఇరాన్‌ను సందర్శించినప్పుడు ఇరాన్ షా తో అమెరికా ఆయుధాల సరఫరా గురించి చర్చించి వుంటారని ఈ వ్యాసరచయిత విశ్వసిస్తున్నారు. అమెరికా ఆయుధ సరఫరా వెనుకగల లక్ష్యాన్ని బహుశా శ్రీ భుట్టో అంగీకరించి వుండవచ్చు. అంటే అమెరికా స్వప్రయోజనాన్ని ఆశించి, ఈ ప్రాంతంలో ఒక ప్రతిఘటనను సృజించింది. దీనితో ఇరాన్ కొనుగోలుచేసిన ఆయుధాలకు, పాకిస్తాన్ అంగబలానికి, అమెరికా దౌత్య నీతికి సంబంధం వున్నది. పాకిస్తాన్ విడిపోకుండా కలిసికట్టుగా వున్నట్లయితే ఈ ప్రతిఘటనలో చేరడానికి తిరస్కరించి వుండవచ్చు. ఇప్పుడు పాకిస్తాన్ తన ప్రయోజనం కోసం బేరం ఆడే స్థితిలో లేదు, ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకొనసూ లేదు.

అమెరికా ఆడించే నాటకంలో పాకిస్తాన్ ప్రముఖ పాత్ర వహించినట్లయితే, భారతదేశంతోనూ, ఆఫ్ఘనిస్తాన్‌తోనూ పాకిస్తాన్‌కు ఘర్షణ జరుగవచ్చునని, అప్పుడు ఇరాన్ కొనుగోలు చేసిన అమెరికా ఆయుధాలు పాకిస్తాన్‌కు లభించగలవన్న ఆశకూడా వుండదు అని ఆ వ్యాసరచయిత వ్రాశారు.

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు కేంద్రం ఆతృత
శ్రీ కె. ఎం. ఖాన్ ప్రకటన

హైదరాబాద్, జూన్ 25: ఆంధ్రప్రదేశ్ శాసనసభను వీలైతే జూలై 18 వ తేదీలోగా సమావేశపరిచి, రాష్ట్రంలో ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలని, కాంగ్రెస్ అధిష్టానవర్గం ఆసక్తితో ఉందని భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ కె. ఎం. ఖాన్ నిన్న యిక్కడ ప్రకటించారు.

జూలై 18 నాటికి రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించి ఆరు మాసాలు పూర్తి అవుతుంది.

శ్రీ ఖాన్ యిటీవల ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకర్‌దయాళశర్మ, హోంశాఖ మంత్రి శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్, ఎ. ఐ. సి. సి. కార్యదర్శి శ్రీ అజీత్ ఋమాన్‌ను కలుసుకొని రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితి గురించి వివరించి, నిన్న ఉదయం యిక్కడకు తిరిగివచ్చారు.

రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటుకు సమయం ఆసన్నమైందని, హైదరాబాద్‌ను స్వేచ్ఛా మండలంగా ప్రకటించాలని, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీని పునర్నిర్మించాలని శ్రీఖాన్ కేంద్రనాయకులను కోరారు.

70 మంది టాక్సీ డ్రైవర్ల అరెస్టు

హైదరాబాద్, జూన్ 25: జంటనగరాలలోని టాక్సీడ్రైవర్లు, ఆటోరిక్షా డ్రైవర్లు మీటర్‌చార్జీలకంటె ఎక్కువచార్జీలు వసూలు చేస్తున్నారని, ఒక్కొక్కసారి తక్కువ దూరాలకు కిరాయికి రావడంలేదని, సిటీ ట్రాఫిక్ పోలీసులకు యిటీవల పదేపదే ఫిర్యాదులు వస్తున్నాయి.

ఈ దృష్ట్యా ప్రయాణికుల సౌకర్యార్థం ట్రాఫిక్ పోలీసుదళాలు మొన్న ఉదయం నగరంలోని ప్రధానకూడలి స్థలాలవద్ద, రైల్వేస్టేషన్ల వద్ద, బస్సుస్టాండులవద్ద నిఘా వేసి, ప్రయాణికులవద్ద హెచ్చుచార్జీలు వసూలుచేస్తున్నా, తక్కువ దూరాలకు కిరాయిలకు వెళ్ళకుండా ఉన్న 70కేసులను పట్టుకున్నారు. వీరిని ప్రాసిక్యూట్ చేయడమే కాక, ప్రాంతీయరవాణా అధికారులకు వీరిపై చర్యలు గైకొనవలసినదిగా ఆదేశించడం జరుగుతుంది.

అంతేకాక యికముందు యిలాంటి నిఘాదాడులు జరిపి నేరస్థులను అరెస్టు చేస్తారు.

భోపాల్, జూన్ 25: గత డిసెంబరులో మధ్యప్రదేశ్ విధానసభ ఆమోదించిన సవరింపబడిన భూసంస్కరణల బిల్లుకు రాష్ట్రపతి తన ఆమోదం తెలిపారు.

నేపాల్ విమానంనుంచి తస్కరించిన ధనంలో రు. 2 లక్షలు స్వాధీనం
డార్జిలింగ్ జిల్లాలో నాలుగుచోట్ల దాడుల ఫలితం

డార్జిలింగ్, జూన్ 25 : ఈనెల 10 వ తేదీన రాయల్ నేపాల్ ఎయిర్ లైన్స్ విమానాన్ని బలవంతంగా ఇండియాకు మళ్ళించిన ముగ్గురు సాయుధ వ్యక్తులు అపహరించిన రు. 30 లక్షల ఇండియా కరెన్సీ నోట్లలో భాగమని భావిస్తున్న రు. 2 లక్షలున్న ఒక సూట్‌కేసును పోలీసులు నిన్న స్వాధీనం చేసుకున్నారు.

నిన్న తెల్లవారు జామున డార్జిలింగ్ జిల్లాలోని నాలుగు సబ్ డివిజన్‌లలో ఒకేసారి దాడులు జరిపి ఈ సూట్ కేసును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో రు. 2,01,900 ల ఇండియా కరెన్సీ వున్నది.

ఈ మొత్తం ముగ్గురు సాయుధ దుండగులు అపహరించిన రు. 30 లక్షలలో భాగమో కాదో నిర్ధారించడానికి పూర్నియా జిల్లా పోలీసులను పంపవలసిందిగా ఆదేశించినట్లు అడిషనల్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ యస్. దత్తా విలేఖరులకు తెలిపారు. ముగ్గురు సాయుధ దుండగులు నేపాల్ విమానాన్ని పూర్నియా జిల్లాలోని ఫోర్బెస్ గంజులో బలవంతంగా దింపి పారిపోయారు.

నిన్నటి దాడుల పిమ్మట ఇద్దరిని అరెస్టు చేశారు. ఫోర్బెస్ గంజుకు చెందిన ఒక ఆటోమొబైల్ అసిస్టెంట్‌ను, లోగడే అరెస్టు చేశారు.

తీరంలో ఫ్రాన్స్‌చే అణుబాంబు పరీక్ష

సిడ్నీ, జూన్ 25: ఫ్రాన్స్ వచ్చే వారాంతంలో, తన క్రొత్త అణ్వస్త్రపాటవ పరీక్షల కార్యక్రమంలో మొట్టమొదటి అణుబాంబును పరీక్షించ వచ్చునని ఆస్ట్రేలియా ప్రభుత్వాధికారులు భావిస్తున్నారు.

హోటళ్ళ అభివృద్ధికి రు. 100 కోట్ల పథకం

న్యూఢిల్లీ, జూన్ 25 ప్రణాళికా సంఘం వినోద పర్యాటకులకు ఆవాస సౌకర్యాలను మెరుగు పరచడానికై అయిదవ ప్రణాళికా కాలంలో కొత్తగా హోటళ్ళను నిర్మించే నిమిత్తం రు 100 కోట్లు కేటాయిస్తుంది.

నాలుగవ ప్రణాళికలోనే హోటళ్ళ అభివృద్ధి ఋణ సహాయం నిధి క్రింద యీ సంఘం రు 5 కోట్లు కేటాయించింది కేంద్ర వినోద పర్యటన విభాగం అజమాయిషీలో యీ నిధికి వుంచడం జరిగింది.

అయితే 1940—41 నాటికి యీకే ఋణపునకు రెండు రెట్లు ఆదనపు సహాయానికై దరఖాస్తులు వచ్చాయి.

అందువల్ల ప్రణాళికా సంఘం రు. 14 కోట్ల మేరకు నిధిని కేటాయించడానికి అంగీకరించింది.

ఇది యిలా ఉండగా వినోద పర్యటన విభాగం సరికొత్త ప్రచారం ప్రస్తుతం ఉన్న హోటల్ వసతులను రు. 230 కోట్లతో20 వేల గదులు వసతునిచ్చే హోటళ్ళు నిర్మిస్తారు. దీనిలో ప్రైవేటు రంగంలో రు. 190 కోట్లను వినియోగిస్తారు. బ్యాంకులు మున్నగు ఆర్థిక సహకార సంస్థలు యీ బృహత్ పథకం అమలుకు మామూలుగా సహకరించినట్లయితే హోటళ్ళ అభివృద్ధి ఋణసహాయ నిధినుండి రు. 90 కోట్లు మంజూరు చేస్తారు.

అయితే యీ విభాగంలో జాప్య వైఖరి పెరిగినందున వినోద పర్యటన పరిశ్రమను అభివృద్ధి పరిచే నిమిత్తంఈ విభాగం ప్రత్యేకంగా ఆర్థిక సహాయ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలనుకుంటున్నది.

ఇంత వరకు తొమ్మిది పెద్ద హోటళ్ళు ప్రారంభించారు.

మిగిలిన 12 హోటళ్ళు యీ సంవత్సరాంతంలోగా పని ప్రారంభిస్తారు.

వినోద పర్యటన విభాగం వద్ద 178 హోటళ్ళ నిర్మాణ ప్రతి పాదనలు వున్నాయి. వీటిలో 10 పబ్లిక్ రంగంలో నిర్మిస్తారు. ఇందువల్ల యీ సంవత్సరాంతానికి 4,800 గదులవసతి అదనంగా ఏర్పడుతుంది.

ఇది గాక యీ విభాగం ప్రయివేటురంగంలో 10 హోటళ్ళ నిర్మాణ పథకాలను అంగీకరించింది.

గ్రాంట్లు యివ్వని కాలేజీలపట్ల ప్రభుత్వ వైఖరి
శ్రీ కె. రమణారావు విమర్శ

విజయవాడ జూన్ 25: నందిగామ యస్ టి ఆర్ కాలేజీ అధ్యాపక సంఘ కార్యదర్శి శ్రీ కె రమణారావు ఆంధ్రప్రాంతంలోని ప్రభుత్వ గ్రాంట్లు పొందని కళాశాల అధ్యాపకుల ప్రతినిధుల తరఫున యిచ్చిన యిక్కడ ఒక ప్రకటనచేస్తూ యీవిధంగా తెలిపారు.

ఆంధ్రప్రాంతంలోని ప్రభుత్వ గ్రాంటు పొందని ప్రయివేటు కళాశాలల అధ్యాపకులకు గత ఆరు ఏడు నెలలుగా జీతాలు అందడంలేదు. ఈనెల 22న జరిగిన కళాశాలల మేనేజిమెంట్ల సమావేశంలో కూడా గ్రాంట్లు పొందని కళాశాలలకు సంబంధించిన ప్రభుత్వ సహాయం విషయం ప్రస్తావనకు రాలేదని తెలుస్తున్నది ఇది చాలావిచారించదగ్గ విషయం. అవసరమైన సమయానికి మించి సమ్మెచేయడానికి ఏ అధ్యాపకునికి సమ్మతం కాదు. విద్యాసంవత్సరాన్ని రక్షించడానికి అధ్యాపకులు సంసిద్ధంగానే వున్నారు. ప్రభుత్వము తన మొండివైఖరి విడనాడి గ్రాంటు పొందని కళాశాలలకు ఎట్టి మినహాయింపుల విచక్షణ లేకుండా పూర్తి గ్రాంటు మంజూరు చేయాలని అధ్యాపకుల మిగతా కనీస కోర్కెలను వెంటనే అంగీకరించాలని విద్యా సంవత్సరాన్ని కాపాడాలని ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేస్తున్నాము.

నందిగామ కళాశాల కార్యదర్శి ప్రకటన

నందిగామ జూన్ 25 : గ్రాంటు పొందని ప్రయివేటు కళాశాలలకు 2/3 వంతు ప్రభుత్వంగ్రాంటు ఇవ్వాలనుకొంటున్న ప్రతిపాదన పట్ల నందిగామ కళాశాల కమిటీ కార్యదర్శి శ్రీ కాకులయ్య తమ వ్యతిరేకతను తెలుపుతూ ఒక ప్రకటనచేశారు. ఎట్టి మినహాయింపులు లేకుండా పూర్తి గ్రాంటుఇవ్వాలని ఆప్రకటనలో కోరారు.

హాస్టళ్ళ స్వాధీన నిర్ణయం అధ్యాపకులకుఅశనిపాతం కారాదు
విద్యాశాఖా కార్యదర్శికి బందరు సిటీ టీచర్ల విజ్ఞప్తి

మచిలీపట్నం, జూన్ 25: ప్రభుత్వం హాస్టళ్ల నిర్వహణ చేపట్టడం హర్షదాయకమని అయితే అందువల్ల హాస్టళ్ళకు అనుబంధంగా ఉన్న పాఠశాలలలోని ఉపాధ్యాయులకు ఉపాధి పోయే ప్రమాదం జరుగరాదనికోరుతూ రాష్ట్ర విద్యాశాఖా కార్యదర్శి శ్రీయం. వి. రాజగోపాల్ జూన్ 20 వ విజయవాడ విచ్చేసిన సందర్భంలో బందరు సిటీ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధి వర్గం ఒక విజ్ఞాపన పత్రం సమర్పించింది.

ప్రభుత్వం స్థాపించ తలపెట్టినహాస్టళ్ళ ఆ పాఠశాలలకు సమీపంలో నెలకొల్పి, బోర్డర్సు ఆ పాఠశాలలకే హాజరగునట్లు చూడాలని, సూపర్ న్యూమరరీ పోస్టులు ఏర్పరిచిగాని, కొత్తహాస్టళ్ల స్థాపన వల్ల అదనపు పోస్టులు వచ్చిన పాఠశాలలకు ఈ ఉపాధ్యాయులను బదిలీచేయుటచేగాని ఉపాధ్యాయుల తొలగింపు సమస్యను పరిష్కరించాలని ప్రతినిధి వర్గం సూచించింది.

ఎయిడెడ్ ఒరియంటల్ కళాశాలల అధ్యాపకులకు ప్రభుత్వ రేట్ల ప్రకారం 1966 నుండి కరువుభత్యం వర్తింప జేయటంలో అవసరమైన స్పష్టమైన ఉత్తర్వులు మేనేజిమెంట్లకు యివ్వాలని, లిబరలైజ్డు పెన్షన్ పదవీవిరమణ తేదీతో నిమిత్తంలేకుండా రిట్టైరయిన టీచర్లందరికీ వెంటనే వర్తింప జేయాలని వినతి పత్రంలో కోరారు.

ఎయిడెడ్ ఉపాధ్యాయులకు 1971 నుండి రావలసిన డి. ఏ, జూనియర్ హిందీ పండితులకు చెల్లించవలసియున్న 15 నెలల జీతములను గూర్చి విద్యాశాఖ కార్యదర్శితో చర్చించారు. ప్రతినిధి వర్గానికి శ్రీ రాజగోపాల్ సమస్యలను పరిశీలించగలనని తెలిపారు.

ప్రతినిధి వర్గంలో అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ డి. సనత్కుమారశర్మ కార్యదర్శి శ్రీ టి. ఎల్. కాంతారావు ఉన్నారు. మ. ఏ.

బొంబాయి, జూన్ 25: హిందీ చిత్రం 'ప్రభాత కు వ్యతిరేకంగా శివసేన తలపెట్టిన ఆందోళన ఉప సంహరించుకున్నట్లు శివసేన ప్రతినిధి ఒకరు నేడిక్కడ వెలియజేశారు.

ఈ సినిమా ప్రదర్శనాన్ని ప్రోత్సహిస్తున్నది శివసేన నాదం.

ప్రభుత్వ పథకాల అమలుకు బ్యాంకుల సహకారం
శ్రీ శరీన్ విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 25: దేశంలో నిరుద్యోగ నిర్మూలనకై ప్రభుత్వం రూపొందించిన స్వయం ఉపాధికల్పనా పథకాలకు బ్యాంకులు యితోధిక ప్రోత్సాహం యివ్వాలని, గవర్నరు సలహాదారు శ్రీ శరీన్ నిన్న యిక్కడ బ్యాంకు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

ఆయన ఆంధ్ర బ్యాంక్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజికి ప్రారంభోత్సవంచేశారు.

బ్యాంకు ఉద్యోగులు తమవిధినిర్వహణలో నిజాయితీతో వ్యవహరించడమేగాక, నవసమాజ స్థాపనకు ప్రభుత్వం గైకొంటున్న వివిధ పథకాలను దిగ్విజయంగా అమలుజరపడానికి ముందుకురావాలని, ఆయన స్పష్టంచేశారు.

వ్యవసాయరంగం అభివృద్ధికి ఆంధ్రా బ్యాంకు చేసిన సేవను ఆయన ప్రశంసించారు.

ఆంధ్ర బ్యాంక్ ఛైర్మన్ శ్రీ కె. గోపాలరావు స్వాగతోపన్యాసంయిస్తూ గత నాలుగు సంవత్సరాలలో బ్యాంకు సాధించిన అభివృద్ధి గురించి వివరించారు.

శ్రీ గోపాలరావు ఆంధ్ర బ్యాంకు సిబ్బంది తరఫున రు. 35,971 లను జాతీయరక్షణ నిధికై శ్రీ శరీన్‌కు అందజేశారు.

ఆధునిక పద్ధతిద్వారా ఆహారధాన్యాల నిల్వ
1 కోటి వ్యయంతో కేంద్రం పథకం

హాపూర్ జూన్ 25 గ్రామాలలోను వాణిజ్యవేత్తల స్థాయిలోను దేశవ్యాప్తంగా ఆహారధాన్యాలను నిల్వచేయడంలో ఆధునిక పద్ధతులను ప్రచారం గావించు నిమిత్తంకోటి రూపాయలు వ్యయంకాగల ఒక పథకాన్ని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖకు చెందిన ఆహారశాఖ ప్రారంభించింది.

కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖకు చెందిన క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. ఎన్. అగర్వాల్ ఈవిషయాన్ని నేడిక్కడ భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో వెల్లడించారు.

గవర్నర్ సలహాదార్ల పరిపాలనా దక్షత
వరంగల్, కరీంనగర్ జిల్లాల ప్రముఖుల ప్రశంస

హైదరాబా , జూన్ 25: గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్ కరీంనగర్, వరంగల్లు జిల్లాల పర్యటన సందర్భంగా ఆ ప్రాంతాల ప్రజలు రాష్ట్రపతి పాలన విధించిన పిదప, గవర్నరు సలహాదార్లు రాష్ట్రంలో పాలనా నిర్వహణ చేస్తున్న తీరును ప్రశంసించారు.

ఈ ప్రాంతాలలోని కాంగ్రెస్‌వాదులు, తెలంగాణా ప్రజాసమితికి చెందిన వారుకూడా గవర్నరు సలహాదార్లు యిటీవల రాష్ట్రాభివృద్ధికైగైకొన్న చర్యలను ప్రశంసిస్తున్నారు.

కరీంనగర్ జిల్లా వెదిర వద్ద రాజేంద్రనగర్ హరిజన కాలనీకి శ్రీ శరీన్ ప్రారంభోత్సవంచేసిన సందర్భంగా మొన్న ఏర్పాటయిన సభలో ఎం. పి. శ్రీ సత్యనారాయణ రావు ప్రసంగిస్తూ పై అంశాన్ని పునరుద్ఘాటించారు.

ఇదేవిధంగా జగత్యాల పంచాయితీసమితి అధ్యక్షుడు గవర్నరు సలహాదార్లను అభినందిస్తూ ప్రసంగించారు.

కరీంనగర్ మున్సిపాలిటీ ఛైర్మన్ శ్రీ గోపాలరావు శ్రీ శరీన్ గౌరవార్థం శుక్రవారం పౌరసన్మానం ఏర్పాటుచేశారు.

ఆయన కూడా శ్రీ శరీన్‌ను అభినందిస్తూ ప్రసంగించారు.

శ్రీ శరీన్ ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతసంక్షోభాన్ని రూపుమాపి త్వరలో ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలని కేంద్రం తహతహ లాడుతున్నదని అన్నారు.

మార్కాపురం బస్సు, లారీ యజమానుల సంఘం కార్యవర్గం

మార్కాపురం జూన్ 25 మార్కాపురం బస్సు లారీ యజమానుల సంఘసర్వసభ్య సమావేశం శ్రీ ముత్తారెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ క్రింది వారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు శ్రీ జి. పెద్దగోపాల్ ఉపాధ్యక్షుడు శ్రీ కందుల మల్లారెడ్డి కార్యదర్శి శ్రీ శ్రీ షేక్ షంషుద్దీన్ సహాయ కార్యదర్శి శ్రీ షేక్ అబ్దుల్ రహీం కోశాధికారి శ్రీ ఆర్. వెంకటరెడ్డి సభ్యులు శ్రీయుతులు బత్తుల చెన్నారెడ్డి చిన్నస్వామి నాయుడు గంధి పెద్ద సుబ్బరాయుడు ముత్తారెడ్డి వెంకటరెడ్డి. (మ. ఏ.)

యుద్ధఖైదీల విడుదల పిమ్మటే బాంగ్లా గుర్తింపు
పాక్‌నాయకులు మళ్ళీ పాతపాటపాడేసూచనః
జాతీయ అసెంబ్లీలో ప్రతిపాదనకు అవకాశం

న్యూఢిల్లీ, జూన్ 25: గత 15 రోజులుగా పాకిస్తాన్ నుంచి వెలువడుతూ వచ్చిన వార్తలవల్ల, ఆదేశం త్వరలోనే బాంగ్లాదేశ్‌ను గుర్తించవచ్చునన్న ఆశాభావంఏర్పడింది కాని, యుద్ధఖైదీల విడుదల జరిగిన తర్వాతనే బాంగ్లాగుర్తింపు జరుగగలదంటూ గతంలో చేసిన వాదాన్ని మళ్ళీ ఇప్పుడు పాక్ నాయకులు చేయనున్నట్లు కన్పిస్తున్నది.

పాక్ యుద్ధఖైదీల విడుదల జరిగి, మానవతా వాదానికి సంబంధించిన ఇతర సమస్యల పరిష్కారమైన తర్వాత బాంగ్లాదేశ్‌ను గుర్తించడానికి శ్రీ జడ్. ఎ. భుట్టోకు అధికారం ఇచ్చే ఒక తీర్మానాన్ని పాక్ నేషనల్ అసెంబ్లీలో ప్రవేశపెట్టడం జరుగగలదని బి. బి. సి. నేడు వెల్లడించింది.

బాంగ్లాదేశ్ 195 మంది పాక్ యుద్ధఖైదీలపై విచారణ జరుపకుండా నిలుపరించడానికి, భారతదేశంలో నిర్బంధంలో వున్న 90 వేలమంది కిస్తానీయులను విడుదల చేయించడానికి బాంగ్లా గుర్తింపు విషయం ఒక్కటే తోడ్పడగలదని శ్రీ భుట్టో వాదించగల సూచనలు కన్పిస్తున్నాయి.

మూడు అగ్రరాజ్యాలతో సత్సంబంధాలు

మొట్టమొదటి సారిగా పాకిస్తాన్‌కు అమెరికా, రష్యా, చైనాలతో సత్సంబంధాలు కలవని శ్రీ భుట్టో ప్రకటించారు. ఆయన వచ్చే నెలలో అమెరికాకు వెళ్ళనున్న సందర్భంగా రష్యా, చైనాలతో తమకుగల సంబంధం గురించి ఆయన ఆ రెండు దేశాలకు హామీ ఇస్తున్నట్లుగా పై ప్రకటన చేశారు.

మూడు రాజ్యాలతోనూ పాకిస్తాన్‌కు చక్కటి, విశ్వసనీయమైన సంబంధాలు కలవని, పాక్ ప్రభుత్వ విధానానికి అనుగుణంగా చైనా బాంగ్లాదేశ్‌ను గుర్తించలేదని శ్రీ భుట్టో హైదరాబాద్(సింధ్)లో తన పార్టీ కార్యకర్తలసమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

సోవియట్ యూనియన్‌ను గురించి ఆయన ప్రస్తావించి, భవిష్యత్తులో ఎన్నడైనా పాకిస్తాన్‌కు 1971 నాటి పరిస్థితులు ఎదురయ్యే పక్షంలో, గతంలో చేసినట్లుగా రష్యా మన శత్రువుకు మద్దతు ఇవ్వబోదని శ్రీ భుట్టో అన్నారు. పాకిస్తాన్ తూర్పు బెంగాల్‌ను కోల్పోవడానికి రష్యాయే కారణమని శ్రీ భుట్టో లోగడ విమర్శిస్తూ వుండేవారు.

పాకిస్తాన్ విదేశాంగ విధానం చాలా సంతృప్తికరంగా అభివృద్ధి చెందుతున్నది. ఈ మూడు అగ్రరాజ్యాలతో ఇండియాకు కూడా ఇప్పుడు సత్సంబంధాలు లేవు అని ఆయన అన్నారు.

ప్రభుత్వంపై వత్తిడి తేవాలన్న ఉద్దేశం లేదు
అధ్యాపకుల సమ్మెపై శ్రీ మాణిక్యరావు వివరణ

విజయవాడ, జూన్ 25 : ప్రత్యేకఆంధ్ర ఆందోళనవల్ల మూడు నెలలపాటుఆలస్యమైన పరీక్షల దృష్ట్యా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్న ఉద్దేశంతో అనుబంధ కళాశాల అధ్యాపకుల సంఘం సమ్మె ప్రారంభించిందన్న ఆరోపణను సంఘం కార్యదర్శి శ్రీ ఎం. జె. మాణిక్యరావు నేడు ఖండించారు.

ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలకు అనుబంధితమైన 40 కాలేజీల టీచర్లు జూన్ 20 నుండి నిరవధిక సమ్మె ప్రారంభించడం పాఠకులకు తెలిసినదే.

నిన్నఇక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో సమ్మెచేసే అధ్యాపకుల ఇబ్బందులను వివరిస్తూ శ్రీ మాణిక్యరావు, గత సంవత్సరం ప్రభుత్వానికి టీచర్లు చేసిన విజ్ఞప్తులవల్ల సంతృప్తికరమయిన పరిష్కారం ఏదీ జరగలేదని, తమను తాము రక్షించుకోవడంకోసం వారు సమ్మెకు దిగవలసి వచ్చిందని అన్నారు.

కొన్ని మేనేజిమెంట్లు కొంతమంది అధ్యాపకుల్ని సస్పెండ్ చేయడం, బర్తరఫ్ చేయడం జరిగిన కేసుల్ని, మరికొన్నికాలేజీలు నెలల తరబడి జీతాలు చెల్లించకపోవడంవంటి సంఘటనలను ఆయన ఉదహరించారు. మూడు, నాలుగు ప్రైవేట్ కాలేజీల జీతాలను క్రమబద్ధంగా చెల్లిస్తున్నాయి. సకాలంలో కాలేజీలకు గ్రాంట్లు విడుదల చేస్తామని హామీ ఇవ్వాలని, అప్పటికీ కొన్ని కాలేజీలు సరిగా జీతాలు చెల్లించకపోతే, ప్రభుత్వమే నేరుగా, సక్రమంగా జీతాలు చెల్లించే ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. ఉద్యోగ భద్రత, జీతాలు సక్రమంగా చెల్లింపు, ఇళ్ల అద్దె అలవెన్సు, సడలించిన పెన్షన్ స్కీమును ఎయిడెడ్ కాలేజీ టీచర్లకు విస్తరణ — ఈ ప్రధాన అభ్యర్థనలపై ప్రభుత్వం హామీ ఇస్తే, సంఘం వెంటనే సమ్మెను విరమిస్తుందని శ్రీ మాణిక్యరావు అన్నారు.

హైదరాబాద్, జూన్ 25: యజమాని, కార్మికుల మధ్య సత్సంబంధాలను పెంపొందింపడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ కార్మికులకు యూనియన్ అధ్యక్షుడు శ్రీ మొహమ్మద్ లతీఫుద్దీన్ పది అంశాల పత్రాన్ని పంచాయితీ రాజ శాఖ కార్యదర్శికి సమర్పించారు.

గ్రహబలం

27-6-73 బుధవారం

శ్రీ ప్రమాదీచ జ్యేష్ఠ బహుళ ద్వాదశి రాత్రి 1—25 కు, భరణి ఉదయం 9—10 కు, మధ్వవైష్ణవైకాదశి ఈరోజు ప్రయాణాది కార్యములు విడుచుట మంచిది.

మేషం: మీ ఆలోచనలు వికడగా వుండవు. కార్యవిఘ్నాలు ఎదురవుతాయి. వృత్తి ఉద్యోగాలు శ్రమానంతరం ఫలిస్తాయి. సహచరులతో అభిప్రాయభేదాలుంటాయి. కృత్తికవారికి జాగ్రత్త సూచన.

వృషభం: కుటుంబ ఆర్థిక ఆరోగ్య సమస్యలుంటాయి. మాట్లాడితే పొట్లాటలు రావచ్చు. మధ్యస్థంగా కాలంగడపడం మంచిది. వృత్తి ఉద్యోగరంగాలలో సాధారణ స్థితి సంభవం. కృత్తికవారికి శ్రమాధిక్యత.

మిథునం: శత్రురోగ ఋణాలకు సంబంధించిన సమస్యలు నిరాటంకా వుంటాయి. విషాగ్ని శస్త్ర చోర బంధువాదులవల్ల బాధలేర్పడే అవకాశాలున్నాయి. పట్టుదలలు — కోపతాపాలు విడవండి. జాగ్రత్త చూపండి.

కర్కాటకం: ప్రయాణాలలో ప్రమాదావకాశాలున్నాయి. మీ తాలూకు వస్తువులు జాగ్రత్తగా చూసుకోండి. వృత్తి ఉద్యోగాలలో స్థానచలన సూచనలు— అనుయోగం—కార్యహాని సంభవం.

సింహం: ఆరోగ్యం లోపిస్తుంది. జ్వరము—తాపము మొదలైన అనారోగ్యబాధలుండవచ్చు. వ్యవహార సంబంధమయిన చెదరవుతుంది. డబ్బు ఏదోవిధంగా సర్దుబాటు. కొన్నిపనులు నెరవేరుతాయి.

కన్య: వృత్తి వుద్యోగాలలో అధికారులతో అభిప్రాయభేదాలుంటాయి. వృధావ్యయం కార్యహాని సంభవించే సూచనలున్నాయి. రాజకీయవాదుల పదవులకు వరమ ఘడియలు సమీపిస్తాయి.

తుల: ఎంతోఆశతో వ్యవహరించిన వ్యవహారాలలో నిరాశ ఎదురుకావచ్చు. ఆర్థిక సంబంధమయిన లావాదేవీలు చిరాకు కలిగిస్తాయి. అయినా వృత్తిలో శ్రమానంతరం కొంతఫలితం సంభవం. స్వాతి వారికి జాగ్రత్తసూచన.

వృశ్చికం: వృత్తి ఉద్యోగాలలో అధికారులలో స్పర్థలు—స్థాన చలన సూచనలు వ్యవహార సంబంధమయిన త్రిప్పట, ప్రయాణాలలో ప్రమాదావకాశాలు, విషాగ్ని శస్త్రచోరాదిభయాలు సంభవం. అన్ని విధాల జాగ్రత్తసూచన.

ధనుస్సు: కళత్రమూలక సమస్యలు వేధిస్తాయి. వృత్తి ఉద్యోగాలలో అధికారులతో అభిప్రాయభేదాలకు గురవుతారు. మీరు తలచిన పనులకు ఆటంకాలు సంభవం. ఉత్తరాషాఢవారు ఓర్పు చూపడం మంచిది.

మకరం: శత్రువులున్నా లొంగివుంటారు. ఋణాలభారం తగ్గుతుంది. వ్యవహారాలున్నా విజయవంతంగా వుంటాయి. ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉత్తరాషాఢ వారికి శ్రమాధిక్యత.

కుంభం: మీ ఆలోచనలు కలసిరావు. ఇంట బయట అభిప్రాయభేదాలకు లోనవుతారు. కుటుంబసమస్యలు చికాకు కలిగిస్తాయి. ఆందోళన—కోపతాపాలు అధికం. ఓర్పు అవసరం.

మీనం: స్థిరాస్తి వ్యవహారాలు చిరాకు కలిగిస్తాయి. బంధు మిత్రులతో స్పర్థలకు లోనవుతారు. సుఖ—శాంతులు లోపిస్తాయి.

గూఢచారి కారిగిన్ — విలియమ్సన్, ఆర్చి గుడ్విన్

కిలో రూపాయికి మించకుండా బియ్యం విక్రయం

కృష్ణాజిల్లాకు ఆహార కార్పొరేషన్‌నుంచి 23 వేల క్వింటాల్స్ విడుదల

మచిలీపట్నం, జూన్ 25: కృష్ణాజిల్లాలో ప్రజల వినియోగార్థం ఆహార కార్పొరేషన్ నుండి 23 వేల క్వింటాల్స్ బియ్యాన్ని జిల్లా కలెక్టర్ నిన్న విడుదల చేశారు. ధరలను ఏకపక్షంగా విపరీతంగా పెంచివేస్తూ ప్రజల్ని దోచుకోవడానికి రైస్‌మిల్లర్లు జరుపుతున్న ప్రయత్నాలకు ప్రతి చర్యగా కలెక్టర్ ఈ చర్య తీసుకున్నారు.

ఈ చర్యను వెంటనే అమలు జరపాలని కలెక్టర్ బందర్ ఆర్. డి. వో. శ్రీ కె. కొండ రామిరెడ్డిని ఆదేశించారు. ప్రత్యేక సిబ్బంది సహాయంతో ఇపుడున్న రిటెయిలర్‌లలో ఆహార కార్పొరేషన్ నుండి విడుదల చేసిన బియ్యాన్ని కిలో రూపాయికి మించకుండా విక్రయిస్తారు.

బందర్ తాలూకాలోని రైస్‌మిల్లుల్లో 30 వేల క్వింటాల్స్ బియ్యం వున్నాయి. వాటిని బందరు తాలూకా ప్రజలకు విక్రయిస్తారు.

బందర్‌లో ఆహారకార్పొరేషన్ బియ్యాన్ని రేపట్నుండి విక్రయించడం ప్రారంభిస్తారు. జిల్లాలో పుష్కలంగా బియ్యం గలవని, అందువల్ల ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని శ్రీ రెడ్డి విలేఖరులతో చెప్పారు. సహకార బియ్యం మిల్లులలో 45 వేల క్వింటాల్స్ బియ్యం వున్నాయని, జిల్లాలో వినియోగానికి ఈ బియ్యం కూడా విడుదలచేస్తారు. ఇంతేకాక బందరు తాలూకా రైసుమిల్లులలో 70వేల క్వింటాల్స్ నిల్వ ఉన్నది. జిల్లాలోని రైసుమిల్లులు 70 వేల టన్నుల లక్ష్యానికి లేవీ బియ్యం 48 వేలు టన్నులు ఇచ్చాయని, పశ్చిమ గోదావరి జిల్లాలో మొత్తం లక్ష్యం లక్షా 18 వేల టన్నుల్ని రైస్‌మిల్లర్లు ఇచ్చారని శ్రీ రెడ్డి చెప్పారు.

మే, జూన్ నెలల్లో 30 వేల టన్నుల బియ్యం సప్లయి చెయగలమని తాము ఎప్పుడూ వాగ్దానం చేయలేదని మిల్లర్లు స్పష్టంచేశారు. జిల్లా పాలకవర్గంతో సహకరించే ఉద్దేశ్యంతోనే తమకు నష్టం వచ్చినప్పటికీ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ కష్టపడి తాము 12 వేల టన్నుల బియ్యం సప్లయి చెయడం జరిగిందని కూడా వారు పేర్కొన్నారు.

కొరత జిల్లాలలో కొనుగోలు దారులతో మిల్లర్లు బేరసారాలు సాగించలేదన్న విషయం నిజంకాదని కూడా ఆ తీర్మానంలో స్పష్టం చేశారు.

ఇతరజిల్లాలలో నో—అబ్జెక్షన్ సర్టిఫికెట్లు గలమిల్లర్లతో తమమిల్లర్లు బేరాలనుకుదుర్చుకున్న తర్వాత మాత్రమే పర్మిట్లుజారీచేయ బడినవని వారు విశదీకరించారు.

"నో అబ్జక్షన్" సర్టిఫికెట్లకు పర్మిట్లకు ఇవ్వ బడిన గడువు ముగిసినదని, అంతే కాకుండా రైల్వే వ్యాగన్లు లభించలేదని, ఈ కారణాలవల్ల తాము కాంట్రాక్టులను పరిపూర్తిచేయలేక పోయామని మిల్లర్లు వివరించారు

కోతల సమయంలో అకాల వర్షాలవల్ల, జిల్లాలో వరిపంటలో అధిక భాగంతెబ్బతిన్నదని, మిల్లర్లు ఇవ్వవలసిన లేవీని తగ్గించగలమని 'పరీక్షలు—తనిఖీ' మున్నగువాటిని ఏర్పాటు చెయవలసినదిగా కలెక్టర్‌ను అభ్యర్థించడం జరిగిందని కూడా ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

"చట్టాలను ఉల్లంఘించాలన్న అభిమతం మిల్లర్లకు లేనేలేదు. దానితోపాటు అధికారులు చట్టాలను అమలు చేయకూడదని కూడా తాము అభిలషించడం లేదు. అయితే చట్టాల పేరుతో మిల్లర్లను వేధించే దోరణి కూడదని మాత్రమే మిల్లర్లు కోరుతున్నారు" అని ఆ తీర్మానంలో స్పష్టం చేశారు.

మిల్లర్లతో వివిధ సమావేశాలలో కలెక్టర్ ఉపయోగించిన భాష, పదజాలం, వార్తాపత్రికల ద్వారా ప్రజల దృష్టికి తేవడానికి తగిన తగదా లేదని మిల్లర్లు ఆరోపించారు.

తగినన్ని బియ్యం నిల్వలు: కలెక్టర్ హామీ

...యా..., జూన్ 25 జిల్లా అవసరాల దృష్ట్యా కలెక్టర్ చేసిన అభ్యర్థన మేరకు జిల్లాలో పంపిణీ నిమిత్తం కృష్ణాజిల్లాకు రెండువేల టన్నుల బియ్యాన్ని రాష్ట్రప్రభుత్వము కేటాయించింది.

జిల్లాకు ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం రెండువేల టన్నుల బియ్యాన్ని కేటాయించడంతో, మొత్తం 63 వేల బస్తాల బియ్యం నిల్వ వున్నవని, ఎట్టి అవాంతర పరిస్థితిపైనా ఎదుర్కోవడానికి ఈ నిల్వలు ఉపకరించగలవని జిల్లా కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ నిన్న రాత్రి ఇక్కడ పత్రికల వారికి వెల్లడించారు.

రైస్ మిల్లర్ల దోరణి సహాయ నిరాకరణగా తేలినప్పటికీ, జిల్లాలో బియ్యం అవసరాలను తీర్చేవిషయంలో ఎట్టి చిక్కు వుండబోదని ప్రజలకు జిల్లా కలెక్టరు హామీ ఇచ్చారు.

కలెక్టరుకు రైస్ మిల్లర్ల సమాధానం

ఇది ఇలా వుండగా గురువారంనాడు కలెక్టరు జారీ చేసిన ప్రకటనకు సమాధానంగా కృష్ణాజిల్లా రైసుమిల్లర్ల అసోసియేషన్ కార్యాచరణ సంఘం నిన్న ఒక ప్రకటన విడుదల చేసింది

రైస్ మిల్లర్లలో సమైక్యతను విచ్ఛిన్నం చేసి, కలతలు సృష్టించడానికి జిల్లా కలెక్టర్ శ్రీ వేణుగోపాల్ ప్రయత్నిస్తున్నట్లు ఆ ప్రకటనలో రైసుమిల్లర్లు ఆరోపించారు

జిల్లా అధికారుల నుంచి సహకారం లభించడం లేదని పేర్కొంటూన్న తీర్మానాన్ని అత్యవసర ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగినట్లు కూడా ఆ ప్రకటనలో వివరించారు

కలెక్టర్ చేసిన ప్రకటనను ఒక తీర్మానం రూపంలో ఆమోదించిన తమ సమాధానాన్ని శుక్రవారం నాడు తమ అసోసియేషన్ కార్యాచరణసంఘం సమావేశంలో కూడా ఆమోదించినట్లు తెలుస్తున్నది దానిని నిన్న పత్రికల వారికి విడుదల చేశారు అసోసియేషన్ కన్వీనర్ శ్రీ టి రామబ్రహ్మం ఆ సమావేశానికి అధ్యక్షత వహించారు

ధరల పెరుగుదలకు నిరసనగా అకాలీదళ్ సభ్యులు ఇటీవల న్యూఢిల్లీలో ప్రదర్శన జరిపినప్పటి చిత్రం

ఈ ఏడాది బడ్జెట్ లోటు తగ్గింపునకు చర్యలు

కేంద్ర ఆర్థికశాఖ, ప్రణాళికాసంఘం చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 25: ఈ ఏడాది 1973—74 బడ్జెట్‌లో లోటును సాధ్యమైనంత వరకు తగ్గించడానికి చేసే కృషిలో ఒక భాగంగా కేంద్ర ఆర్థికశాఖ, ప్రణాళికా సంఘం ఈ సంవత్సరానికి చెందిన ప్రణాళికా కార్యక్రమాలను సింహావలోకనంచేస్తున్నాయి.

ప్రణాళికేతర రంగంలో, అన్ని శాఖలు తమ వ్యయాన్ని బాగా తగ్గించి వేయాలని ఆర్థికశాఖ ఆదేశించింది. అన్ని శాఖలు తమ వ్యయంలో కనీసం 5 శాతం కోతవిధించాలని సూచించడం జరిగింది.

ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి పై చర్యలతో పాటు, వేతనాల కమిషన్ సిఫార్సులు కల్గించే ప్రభావాన్ని తగ్గించడం, పన్ను రేట్లను హెచ్చించడం వంటి చర్యలు తీసుకొనే విషయాన్ని కూడా పరిశీలించడం జరుగుతున్నది. బ్యాంకు పరిధిలో ప్రభుత్వం ఋణాల సేకరణను ప్రకటించడం ద్వారా ఎక్కువగా వున్న ధనాన్ని తొలగించడానికి ప్రయత్నం జరుగుతుంది.

1972—73 లో రు. 848 కోట్ల మేరకు లోటు ఏర్పడినట్లు ఆర్థికశాఖ వెల్లడించింది. రిజర్వు బ్యాంకు ప్రభుత్వరంగానికి ఇచ్చిన ఋణాలను బట్టి, వివిధ రాష్ట్రాల అకౌంట్లలో చేసిన సర్దుబాట్లను బట్టి ఈ లెక్కకట్టారు. రిజర్వు బ్యాంకు నుంచి వివిధ రాష్ట్రాలు తీసుకున్న రు. 421 కోట్ల ఓవర్‌డ్రాఫ్టుల వల్ల ఈ లోటు పెరగదని ఆర్థికశాఖ వర్గాలు తెలిపాయి.

ప్రధానికి శ్రీ వాజ్‌పాయ్ సవాలు

జమ్మూ, జూన్ 25 ప్రజలకు చేసిన వాగ్దానాలను యేవిధంగాను నెరవేర్చక తన విధానాలలో పూర్తిగా వైఫల్యం పొందిన శ్రీమతి ఇందిరాగాంధి తిరిగి ఎన్నికలు జరిపి తన బలాన్ని నిరూపించుకోవాలని జనసంఘ నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ నేడిక్కడ పత్రిక గోష్ఠిలో సవాలు చేశారు.

నాలుగు రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన ప్రవేశ పెట్టి మైసూర్, గుజరాత్, రాజస్థాన్ మంత్రి వర్గాలలో కల్లోలం కల్గించే లాలుచెలరేగుతూ పార్టీలోని కుమ్ములాట ప్రారంభమైన యీ తరుణంలో దేశ రాజకీయ రంగాన్ని స్థిరపరచలేని ప్రధాని పదవిలో కొనసాగడం సముచితం కాదు, అని ఆయన స్పష్టం చేశారు.

ఆర్థిక రంగంలోనూ ప్రభుత్వం చిత్తుగా ఓడిపోయింది అని శ్రీ వాజపేయి వివరించారు

బెంగుళూరులో నిషేధాజ్ఞలు

బెంగుళూరు, జూన్ 24: బెంగుళూరులో వివిధ ట్రేడ్‌యూనియన్లు ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా మొన్న జరిపిన వూరేగింపు దర్భంగా కాండలకు దారితీయడంతో పోలీసు కమిషనర్ శ్రీ కె. జి. రావున్న 144 వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలు విధించారు. నిన్నటినుండి 15 రోజులపాటు ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయి.

యు. పి. లో కాంగ్రెసు మంత్రివర్గం పునరుద్ధరణకు సత్వరచర్యలు

పి. సి. సి. కార్యవర్గం, పార్లమెంటరీబోర్డుల సంయుక్త సమావేశం అభ్యర్థన

లక్నో, జూన్ 25: రాష్ట్రంలో ప్రెసిడెంట్ పాలనను తొలగించి, సాధ్యమైనంత శీఘ్రంగా కాంగ్రెసు మంత్రివర్గాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని నిన్నయిక్కడ జరిగిన ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం, పార్లమెంటరీ బోర్డుల సంయుక్త సమావేశం గట్టిగా కోరింది.

రాష్ట్రంలో సమర్థవంతమైన పరిపాలనకు, రాజకీయ సుస్థిరతకు శ్రీ కమలాపతి త్రిపాఠీ స్థానే కొత్త నాయకుని కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ ఎన్నుకోవాలని మాజీ పి. సి. సి. అధ్యక్షులు శ్రీమతి రాజేంద్ర కుమారి బాజపాయ్ సూచించారు.

పి. సి. సి. ప్రెసిడెంట్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. కేంద్ర హోంమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ, హోం శాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్, శ్రీ చంద్రజిత్ యాదవ్, శ్రీ కమలాపతి త్రిపాఠి ప్రభృతులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకోసం ముఖ్యమంత్రి పదవినుంచి వైదొలగినట్లుగానే, పార్టీ నాయకత్వం నుంచి శ్రీ త్రిపాఠి వైదొలగడం అవసరమని డాక్టర్ వాజపేయి తర్వాత పత్రికల వారితో అన్నారు.

అంతకుముందు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి మాట్లాడుతూ, సాయుధ పోలీసు దళం తిరుగుబాటుకు దారితీసిన పరిస్థితుల గురించి, పరిస్థితిని ఎదుర్కొనడానికి తాను తీసుకొన్న చర్యల గురించి వివరించారు.

తాను పదవినుంచి వైదొలగడానికి దారితీసిన పరిస్థితుల గురించి వివరిస్తూ, రాష్ట్ర ప్రజల ప్రయోజనాల దృష్ట్యా తాను రాజీనామా చేసినట్లు చెప్పారు

'మిస్ యూరప్'గా ఇటలీ యువతి

థార్పిలోనా, జూన్ 25: ఇటలీలోని మిలన్‌కు చెందిన 18 సంవత్సరాల డయానా స్కాపోలిన్ 1973 మిస్ యూరప్‌గా నిన్న ఎన్నికైంది. యూరప్ దేశాలకు చెందిన 25 మంది వనితలు ఈ పోటీలో పాల్గొన్నారు.

'పంచాయతీరాజ్, గ్రామోద్యోగుల వ్యవస్థలు రద్దుచేయాలి'

అల్పసంఖ్యాక, వెనుకబడినవర్గాల ఫెడరేషన్ జోనల్ మహాసభ తీర్మానం

కర్నూలు, జూన్ 25: అఖిల భారత అల్ప సంఖ్యాక, వెనుక బడిన వర్గాల ఫెడరేషన్ జోనల్ మహా సభ నిన్న ఇక్కడ వెంటనే పంచాయితీరాజ్ వ్యవస్థను రద్దు చేయాలనీ, ప్రస్తుతం వున్న వంశపారంపర్యంగా గ్రామోద్యోగులను నియమించే స్థానే శిక్షణ పొందిన ప్రభుత్వోద్యోగులను నియమించాలని కోరింది.

ఈ రెండు వ్యవస్థలు రద్దు చేయునిదే వెనుక బడిన వర్గాలు అల్ప సంఖ్యాక వర్గాలు తమ ప్రస్తుత దైన్యస్థితినుంచి బయట పడజాలవని ఈ తీర్మానంలో అన్నారు.

పంచాయితీరాజ్ వ్యవస్థ మతతత్వాన్ని, కుల, మత తత్వాలను ప్రజలలో ప్రోత్సహిస్తున్నదని, ఫెడరేషన్ ఆరోపించింది.

ఆంధ్రప్రదేశ్ సమైక్యతకు ఎట్టి పరిస్థితిలోను భంగం వాటిల్లనీయరాదని ఫెడరేషన్ కోరింది.

చిన్న రాష్ట్రాల కంటె పెద్ద రాష్ట్రాలే వెనుక బడిన వర్గాలకు శ్రేయస్కరమన్నారు.

భవిష్యత్తులో కాబోయే రాష్ట్ర ముఖ్యమంత్రులు వెనుక బడిన వర్గాలను గాని లేక అల్ప వర్గాలకుగాని చెందివుండాలని మరో తీర్మానంలో ఈ మహా సభ కోరింది.

పశ్చిమబెంగాల్‌లో ఇంజనీరింగ్ ఉద్యోగుల సమ్మె ఉపసంహరణ

కలకత్తా, జూన్ 25: పశ్చిమ బెంగాల్‌లో సుమారు 3 లక్షలమంది ఇంజనీరింగ్ ఉద్యోగులు నేటినుంచి ప్రారంభించదలచిన నిరవధిక సమ్మెను ఉపసంహరించుకున్నారు. నిన్నరాత్రి త్రైపాక్షిక సమావేశంలో ఒక ఒప్పందం కుదిరిన ఫలితంగా ఈ సమ్మె ఉపసంహరించుకుంటున్నట్లు అఖిలభారత ప్రాంతీయ ఇంజనీరింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ కె. హల్దార్ తెలియజేశారు.



గుడ్లవల్లేరు ప్రాంతీయ పశుగణాభివృద్ధి కేంద్రంలో కృత్రిమ సంయోగం ద్వారా జన్మించిన మేలుజాతి ఆవుదూడను గవర్నర్ సలహాదారు శ్రీ ఒ.వి. తిలకిస్తున్న దృశ్యం

ప్రభుత్వ చర్యలపై శ్రీ శరీన్ వివరణ

1 వ పేజీ తరువాయి

ఇంతవరకు నిడుబ్రోలు పి. బి. ఎన్. కాలేజి, రామచంద్రపురం వి. ఎస్. ఎం. కళాశాల, కర్నూలు ఉస్మానియా కాలేజి, తిరుపతి ఎస్. వి. కళాశాలలు, చిలకలూరిపేట సి. ఆర్. కళాశాలలలో అధ్యాపకులను రిట్రెంచ్ చేసిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చింది.

ఈ వ్యవహారాల గురించి ఆయా మేనేజ్‌మెంట్లకు ప్రభుత్వం రిట్రెంచ్ చేసిన ఉద్యోగులపై విచారణను చేసి ఉత్తర్వులను నిలుపుదల చేయవలసినదిగా ఆదేశించింది.

అయితే రామచంద్రపురం వి. ఎస్. ఎం. కాలేజి ప్రభుత్వ ఆదేశాలను మన్నించగా, తిరుపతి ఎస్. వి. ఆర్ట్స్ కాలేజి, నిడుబ్రోలు పి. బి. ఎన్. కళాశాలలు యీ విషయంలో విఫల మయాయి.

ప్రభుత్వ ఆదేశాలను అమలు పరచడానికి తిరుపతి ఎస్. వి. ఆర్ట్స్ కాలేజీకి దేవాదాయ, ధర్మాదాయ చట్టం అవరోధంగా ఉంది. అయితే నిడుబ్రోలు పి. బి. ఎన్. కాలేజి ప్రభుత్వ ఆదేశాన్ని మన్నించకపోవడం సబబు కాదు.

అందుచేత నిడుబ్రోలు కళాశాల వ్యవహారాలను పరిశీలించి, నివేదిక పంపవలసినదిగా గుంటూరు జిల్లా కలెక్టరును ఆదేశించారు. ఆయన సిఫార్సుల మేరకు యీ వ్యవహారంపై తుది ఉత్తర్వులు జారీచేస్తారు.

సర్వీసులనుండి తొలగింపబడిన అధ్యాపకుల గురించి ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తున్నది. అయితే అనుబంధ కళాశాలల అధ్యాపకుల సంఘం ప్రభుత్వ దృష్టికి తెచ్చిన సందర్భాల గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

మూడవ అంశం ఇంటి అద్దె అలవెన్సు గురించి శ్రీ శరీన్ ప్రకటనలో యిలా వివరించారు.

ఇంటి అద్దె అలవెన్సు పెంపుదల వంటి వివిధ కోర్కెల మేరకు తీర్చడానికి అయ్యే అదనపు వ్యయాన్ని ప్రస్తుతం ప్రభుత్వం భరించలేని పరిస్థితిలో వుంది. సాధ్యమైనంత వరకు యుడివలకే మంజూరు చేయడం జరిగింది.

ఇక చివరి అంశం పూర్తి శాతం గ్రాంట్లు యివ్వాలనేది.

ఈ అంశాన్ని ప్రస్తావించి శ్రీ శరీన్ యిలా వివరించారు.

అయిదు సంవత్సరాలు నిండిన అనుబంధ కళాశాలలకు వచ్చే విద్యా సంవత్సరం నుండి గ్రాంట్లు యివ్వాలని నిర్ణయించినట్లు లోగడ యీ సంఘానికి తెలియ జేయడమైనది. అయితే ఎంతమేరకు గ్రాంట్లు యివ్వడం జరిగేది యింకా నిర్ణయించవలసి వుంది. ఈ విషయమై త్వరలో ఒక ప్రకటన వెలువడుతుంది.

అనుబంధ కళాశాలల అధ్యాపకుల సమస్యల ఎడ ప్రభుత్వం సానుభూతితో వ్యవహరిస్తుందని, విద్యార్థుల శ్రేయస్సు, అధ్యాపకుల ప్రయోజనాల దృష్ట్యా వుంచుకొని సమ్మె విరమించాలని, శ్రీ శరీన్ పునఃవిజ్ఞప్తి చేశారు.

సమ్మెకు తెలంగాణా అధ్యాపకుల మద్దతు

తెలంగాణా ప్రాంత అనుబంధ కళాశాలల అధ్యాపకుల సంఘం కార్యవర్గం శ్రీ ఎం. జనార్దనరెడ్డి అధ్యక్షతన నిన్న యిక్కడ సమావేశమై ఆంధ్ర అనుబంధ కళాశాలల అధ్యాపకుల సమ్మెకు మద్దతును ప్రకటించింది.

ప్రైవేటు కళాశాలల అధ్యాపకుల సమస్యల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిని యీ సమావేశం నిరసించింది.

రాష్ట్రంలోని అనుబంధ కళాశాలల అధ్యాపకుల సమస్యలకు ఒక పరిష్కారాన్ని త్వరలో రూపొందించవలసినదిగా ఈ సమావేశం శ్రీ శరీన్‌కు విజ్ఞప్తి చేసింది.

సమ్మె విరమణకు విజ్ఞప్తి

శాసనమండలి సభ్యుడు శ్రీ బి. కృష్ణమోహన్ 20 వ తేదీనుండి చేస్తున్న సమ్మెను విరమించవలసినదిగా అనుబంధ కళాశాలల అధ్యాపకులకు విజ్ఞప్తి చేశారు.

ఇతర శాసనసభ్యుల సహకారంతో అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేయగలనని, ఆయన హామీ యిచ్చారు.

జ్యుడిషియల్ కస్టడీలో ఉగాండా భారతీయులు

న్యూఢిల్లీ, జూన్ 25: లండన్‌కు తమను తీసుకుపోవాలని పట్టుబట్టి పాన్ అమెరికన్ విమానంలో నిన్న దిగక నిరాకరించిన 107 మంది ఉగాండా భారతీయులను బలవంతంగా విమానం నుంచి క్రిందకు దింపి, రాత్రి పోలీసు టీహార్ జైలులో జ్యుడిషియల్ కస్టడీలో వుంచారు.

బీహార్‌లో కొత్తనాయకుని నిర్ణయించే బాధ్యత

ప్రధానికిఅప్పగించాలని ఉభయపక్షాలతీర్మానం

పాట్నా, జూన్ 25: బీహార్‌లో శ్రీ పాండే స్థానంలో కొత్త నాయకుని ఎన్నిక విషయంలో ఉభయ వర్గాల మధ్య ఏకాభిప్రాయానికి గాను శ్రీ రే చేసిన కృషి విఫలం కావడంతో నూతన నాయకుని నిర్ణయించే బాధ్యతను ప్రధానికి అప్పగించడానికి ఉభయ పక్షాలవారు అంగీకరించారు.

రెండు గ్రూపుల నాయకుల సమావేశం పార్టీ కేంద్ర కార్యాలయమైన సదాకత్ ఆశ్రమంలో ఏ. ఐ. సి. సి. పరిశీలకుడు శ్రీ సిద్ధార్థ శంకర్‌రే, పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీమతి ఎమ్. చంద్రశేఖర్‌ల సమక్షంలో జరిగింది.

రైల్వేమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా, మాజీమంత్రులు శ్రీ రామ్‌లఖన్‌సింగ్‌యాదవ్, శ్రీ జగన్నాథ్‌మిశ్రా, శ్రీ దరోగా ప్రసాద్‌రాయ్, చంద్రశేఖర్‌సింగ్, పార్లమెంటుసభ్యులు శ్రీ సి. ఐ. ఎన్. శర్మ, శ్రీ సీతారామ్ కేసరి హాజరయ్యారు.

ఈ నిర్ణయంపై లెజిస్లేచర్‌పార్టీ తుది ఆమోదం త్వరలోనే పొందడం జరుగుతుంది.

240 మంది సభ్యులు గల లెజిస్లేచర్ పార్టీ నేటిరాత్రి ఏడు గంటలకు సమావేశమయింది. అయితే రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా, పదచ్యుతుడైన ముఖ్యమంత్రి శ్రీ కేదార్‌పాండేలు నాయకత్వంలోని రెండు గ్రూపులు తమ తమ అభ్యర్థులను పోటీకి నిలబెట్టడంతో, బలాబలాల పరీక్ష అనివార్యమైన పరిస్థితి ఏర్పడింది.

అయితే రెండు గ్రూపుల మధ్య కొత్తపార్టీ నాయకుని ఎన్నికపై ఏకాభిప్రాయాన్ని సాధించే నిమిత్తం, ఈ సమావేశాన్ని శ్రీ సిద్ధార్థ శంకర్‌రే మూడు గంటల పాటు వాయిదా వేశారు.

అయితే శ్రీ సిద్ధార్థశంకర్‌రే ప్రయత్నాలు విఫలం కావడంతో, సమావేశం మరో గంటకు వాయిదా పడింది. చివరకు అసలు సమావేశాన్ని రద్దు చేశారు. కొత్త నాయకుని నిర్ణయ బాధ్యతను ప్రధానికి అప్పగించడానికి ఉభయ పక్షాల వారు అంగీకరించారు.

నూతన నాయకుని ఎన్నికపై శ్రీ ఎల్. ఎన్. మిశ్రా సోదరుడు, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ జగన్నాథ్‌మిశ్రా పేరును శ్రీ మిశ్రా మద్దతుదార్లలో అధికసంఖ్యాకులు సూచించినట్లు తెలుస్తున్నది.

గుజరాత్, మైసూర్‌లపై బీహార్ పరిణామాల ప్రభావం వుండదట

పాట్నా, జూన్ 25 కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకత్వం నుంచి శ్రీ కేదార్ పాండేను వైదొలగించడంపట్ల కేంద్ర రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు హర్షం ప్రకటించారు. ప్రజాభిప్రాయానికి నిర్ణయం ప్రతిబింబిస్తున్నదని ఆయన వ్యాఖ్యానించారు.

శ్రీ మిశ్రా నగరంలో వారితో మాట్లాడుతూ, పార్టీ కార్యక్రమం అమలుకు సమైక్యంగా కృషి చేయవలసిందిగా పార్టీ సభ్యులను విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ నాయకుడు శ్రీ ఏ. పి. శర్మ, పార్లమెంటు సభ్యుడు శ్రీ భగవత్ ఝా ఆజాద్‌లు విడివిడిగా ప్రకటన చేస్తూ, రాష్ట్రంలో శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నాయకత్వానికి వ్యతిరేకంగా తాము జరుపుతున్న పోరాటానికి ఇది నాందీ అని అభివర్ణించారు. అందుకు విజయం తమదేనన్న ప్రగాఢ విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

పార్టీ లెజిస్లేటర్లలో మూడవవంతు సభ్యులకు తాను నాయకుడనని, తనతో సంప్రదించకుండా ఏ ప్రభుత్వం కాని, సంస్థ కాని పనిచేయడం అసాధ్యం అని శ్రీ కేదార్ పాండే ప్రకటించారు.

అధిష్ఠానవర్గం భావన

న్యూఢిల్లీ, జూన్ 25: ముఖ్యమంత్రి శ్రీ కేదార్‌పాండే పదవిచ్యుతికి దారితీసిన బీహార్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలోని పరిణామాల ప్రభావం, ఇతర రాష్ట్రాలపై ముఖ్యంగా గుజరాత్, మైసూర్‌లపై ఏవిధంగానూ వుండబోదని కాంగ్రెస్ అధిష్ఠాన వర్గాలవారు తెలియ జేశారు.

బీహార్‌లో సమస్యలకు, గుజరాత్, మైసూర్‌లలో పరిస్థితి ఎక్కడా పొందిక లేదని ఆ వర్గాలవారు చెప్పారు. అంతకంటే వారు వివరించలేదు.

బీహార్ లెజిస్లేచర్ పార్టీ నూతన నాయకుని ఎన్నిక విషయమై కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఎట్టి ఆదేశం జారీ చేయడంగాని, సూచన చేయడం గాని జరగలేదని వారు చెప్పారు.

అయితే కాంగ్రెసు లెజిస్లేటర్లు సమైక్యంగా వ్యవహరించగలరని, పార్టీ నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరగగలదని అధిష్ఠానవర్గం భావిస్తున్నది.

కాంగ్రెసు అధ్యక్షుని వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూన్ 25: పార్టీ నాయకుని నామినేట్‌చేసే బాధ్యత స్వీకరించడానికి ప్రధాని సుముఖంగా వున్నందున, బీహార్ నాయకత్వం సమస్యపై లెజిస్లేచర్ పార్టీ తనకు తానుగా నిర్ణయం తీసుకోవడం సముచితంగా వుండేదని అధిష్ఠానవర్గం భావిస్తున్నదని కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ నిన్న యిక్కడ చెప్పారు.

'అయితే ప్రధానికి కొత్త నాయకుని నిర్ణయ బాధ్యతలను అప్పగించాలన్న నిర్ణయాన్ని పార్టీ ఏకగ్రీవంగా తీసుకోవడం సంతృప్తికరమైన విషయం' అని ఆయన అన్నారు.

నిక్సన్, బ్రెజ్నేవ్‌ల శిఖరాగ్ర చర్చలు సమాప్తం

సంయుక్త ప్రకటనపై సంతకాలు

శాన్ క్లెమింటే (కాలిఫోర్నియా) జూన్ 25. అమెరికా ప్రెసిడెంట్ నిక్సన్, సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్‌లు వారం రోజుల శిఖరాగ్ర చర్చలను ముగించి, నిన్నటిక సంయుక్త ప్రకటనపై సంతకాలు చేశారు.

అయితే ఈ ప్రకటనను సోమవారంవరకు ప్రకటించరు. వారం రోజులలో చర్చలలో సాధించిన విజయాలు కుదుర్చుకున్న ఒప్పందాలు వ్యాఖ్యానాలు అంగీకారానికి వచ్చిన అంశాలను ఈ సంయుక్త ప్రకటనలో పేర్కొనవచ్చు.





ఇండియా టొబాకో కంపెనీ లిమిటెడ్. వారి ప్రత్యేకమైన తయారీ.
అమ్మకపు ధర: 90 పైసలకు 10 స్థానిక పన్నులను అనుసరించి.
WP 7590 .TR

సంగ్రహ ప్రకటనలు

పుస్తకములు

రేడియో మెకానిజం ఇంటివద్దే పూర్తిగా నేర్చుకొనుటకు పూర్తి కోర్సు తెలుగు పుస్తకములు 3 భాగములు రు. 23– సుభాష్ పబ్లికేషన్స్, నకిరేకల్, నల్లగొండ జిల్లా, ఏ.పి.,

ఏజంట్లు కావలెను

మా ప్రచురణలు ఆంధ్రప్రభ డెయిలీ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సండేస్టాండర్డు ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక స్క్రీన్‌లను యీ క్రింది చోట్ల తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు ఏజంట్లు కావలెను.

1. తాడికొండ గుంటూరు జిల్లా
2. నిజాంసాగర్ నిజామాబాద్ జిల్లా

సర్క్యులేషన్ మేనేజరు
ఆంధ్రప్రభ ప్రైవేట్ లిమిటెడ్,
గాంధీనగర్,
విజయవాడ– 3

మా రంగురంగుల బొమ్మల కాలెండర్లకు మంచి కమిషన్‌పై ఆర్డర్లు కాన్వాసు చేయుటకు ఏజంట్లు కావలెను. ఇంగ్లీషులో వ్రాయండి.

The Champion Litho Press, Post Box No 184 Sivakasi

ఎడ్యుకేషనల్

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వారిచే జరుపబడు అగ్రికల్చరల్ అండ్ డ్రాయింగు లోయర్ హయ్యర్ పరీక్షలకు 4నెలలశిక్షణ పొందుటకై 8 వ. క్లాసు ప్యాసు లేక ఎస్. ఎస్. సి., పి. యు. సి., వొకేషనల్ ప్యాసు లేక ఫెయిల్ అయిన విద్యార్థినీ విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. హాస్టల్ వసతికలదు. ఉద్యోగం గ్యారంటీగా పొందగలరు. ఈ కోర్సులు ప్యాసు అయినవారు అగ్రికల్చరల్‌డిపార్టుమెంటులోను, హైస్కూల్సునందు, పంచాయితీ సమితులలో టీచర్సుగాను, ఫీల్డుమెన్సుగాను పనిచేసి నెలకు రు. 180–250 వరకు జీతం పొందవచ్చును. ''పోస్టల్ ట్యూషన్''కూడ కలదు.

ఆంధ్రప్రదేశ్ అన్ని ప్రాంతములలోను మా ట్రైనింగ్ సెంటర్స్ కలవు. పూర్తి వివరములు, అప్లికేషన్ కావలసినవారు రు. 1.50 పై ఎం. ఓ. చేసి పొందవలెను.

ప్రిన్సిపాల్,
S.S.V.T. INSTITUTE (Regd.), Digumarty St., KAKINADA-1.

కోర్టు ప్రకటన

కడప సబ్‌జడ్జీగారి కోర్టులో
ఒ. యస్. నెం. 87/72
వర్రెడ్డి ఈశ్వరరెడ్డి —వాది
ఏనుగ చెన్నారెడ్డి రాజేంద్రనగర్ గుంటకల్ —ప్రతివాది

వాది ప్రతివాదిపైన బాండుపత్రం రు. 16000 లకు దావా దాఖలు చేసినాడు. సదరు దావాలో ప్రతివాది హాజరగుటకు 27–6–73 తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ప్రతివాది పైకోర్టులో హాజరుకాని పక్షమున ఎక్సపార్టీ చేయబడునని యిందువల్ల తెలియచేయడమైనది.

బి. సి. ఓబులిరెడ్డి.
వాది అడ్వకేటు.

కడప సబ్‌జడ్జి కోర్టులో
ఇ. పి. సం. 84/72
అసలు సం. 9/68
మోపూరు సుబ్బారెడ్డి
...వి. సుబ్బారెడ్డి —వాది
మోపూరు రామసుబ్బారెడ్డి — 3వ

...రు 3వ ప్రతివాది అయిన నిన్ను ...టుపైన పెట్టుటకు కోరుచూ దాఖలు చేసుకున్నాడు. సదరు పిటిషన్ 16–4–73 తేదీకి వున్నది. నీకు ఏమైనా ఆక్షేపణ వున్నయెడల పై తేదీన హాజరై తెలుపుకొనవలయును.

కడప ఏ. సత్యాజీరావు
18.6.1973. బి.ఏ. బి.యల్., వాది అడ్వకేటు.

నోటీసు

ఇందుమూలమున ఎల్లరకు తెలియచేయునది

నేను డి.15.5.73 తేదీన గుంటూరులో నా ఆస్తి విషయములో ఒక వీలునామాను వ్రాయించి రిజిష్టరు చేయించినాను. నా పెద్ద కుమారుడు బొందె హరినాధబాబుకు నా ఆస్తిని చెందచేశాను. ఆతరువాత నేను వరెవ్వరికి ఎట్టి కాగితములు వ్రాయించలేదు. నేను ఎవరికి నోటుబడులు చేయలేదు. ఎవరైనా వీలునామా కాగితములని ఏమైనా కాగితములు పుట్టించినను అవి చెల్లవు. నేను బుద్ధిపూర్వకముగా వ్రాయించినది పై చెప్పిన వీలునామా ఒక్కటేగాని వేరు కాగితములు లేవు.

బొందె వెంకటస్వామి నిశాని.
17–6–'73.

ఎడ్యుకేషనల్

హోమియోపతి

హోమియోపతి వైద్య విధానమును తెలుగులో సమర్థవంతమైన పోస్టల్ ట్యూషన్ ఇవ్వబడును. ప్రాస్పెక్టసుకొరకు వ్రాయండి.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ
27–1–24 ఏలూరు రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ—2.

ఏజంట్లు కావలెను

టెర్లిన్ పీసెస్, బనారస్ టెర్లిన్ చీరలు, టెరికాట్ సూటింగులు అమ్మకం ఇండియాలో జరుపుటకు ఏజంట్లు కావాలి. శాంపిల్సుకు వ్రాయండి.

Banaras Saree Agency (APV) Chhapeti Aligarh (U.P.)

ప్రకటన

నా క్లయింట్లు బుద్ధిరాజు పూర్ణచంద్రరావు అనే శంకరరావు గారి కుమారుడు నారాయణ (3) బుద్ధిరాజు కుటుంబరావు గారి కుమారుడు రామచంద్రరావుల తరపున యిందుమూలముగా ఎల్లరకూ తెలియజేయునది ఏమనగా.

లేటు బుద్ధిరాజు పున్నయ్య అనే వీరభద్రయ్య గారి కుమారుడు వెంకటసుబ్బారావు ది 24.5.68 తేదీన విజయవాడలో విస్సంతుగా చనిపోగా వారి భార్య నాగప్రసూనాంబకు వారి తాలూకు యావత్తు స్థిరాస్తిన్నీ, బ్యాంకులోని ఫిక్సెడ్ డిపాజిట్లు సేవింగ్సు బ్యాంకు, కరెంటు అకౌంట్ల సొమ్ము, బంగారము వెండి ఇత్తడి వగైరా యావదాస్తి సంక్రమించి ఆమె అనుభవించుచూ అకస్మాత్తుగా ది.14.5.73 తేదీన INTESTATE గా చనిపోయినది. ఆమె చనిపోక ముందు అనారోగ్యము వల్లనూ, వృద్ధాప్యము వల్లనూ మతిస్థిమితము లేకుండా యితరుల సహాయము లేనిదే దినచర్యలు జరుపుకోనలేని స్థితిలో వుంటూ చనిపోయినది. నా క్లయింట్లు లేటు వెంకటసుబ్బారావు గార్కి సోదరులుగాను, ముఖ్య సన్నిహిత వారసులు అయివున్నారు. సదరు విధముగా పైన చెప్పబడిన యావదాస్తి ఆమె చనిపోగా నా క్లయింట్లకు మాత్రమే సంక్రమించినది. నా క్లయింట్లు కన్న యితర సన్నిహిత వారసు లెవ్వరూ లేరు. సింగరాజు బసవరాజు అను వారు సదరు నాగప్రసూనాంబకు దత్తుడిగా సోదరులని ఆమె పరిస్థితి అవకాశముగా చూచుకొని తనకు ఏవిధమైన జరుగుబాటు లేక ఆమె వద్దకు జేరి ఆమెకు సహాయము చేయు నటనతో ఆమె వద్ద వుంటూ వచ్చి ఆమెను వశపరచుకొని యితరుల సలహా సహాయముతో అక్రమలాభము పొందుటకు యింటిలోని అమూల్యమైన బంగారము, వెండివస్తువులు ఇత్తడి సామానులు, లొఖ్ఖము, యితర చరాస్తిని హరించు ప్రయత్నములో వుండుటయే గాక లోగడ తారీఖులతో కల్పిత కాగితములు సృష్టించు చేయు ప్రయత్నములో వున్నట్లు తెలియుచున్నది. అట్టి కల్పనలు ఏవైననూ జరిగించే యెడల అవి నా క్లయింట్లను బద్ధపరచజాలవు. కనుక యావదాస్తి అనగా గృహములు, భూములు అద్దెకున్న వారు, కౌలుదార్లు తమతమ స్వాధీనములో వున్న అస్తులను నా క్లయింట్లకు వెంటనే స్వాధీనపరచవలసి వున్నారు. దిగుబడి అద్దెలు, మక్తాలు యికముందు యివ్వవలసే అద్దెలు కౌలుమక్తాలు నా క్లయింట్లకే చెల్లించి అస్తులను స్వాధీనపరచవలసివున్నది. ఇందుకు భిన్నముగా ప్రవర్తించే యెడల నా క్లయింట్లు అవసరముగు సివిల్, క్రిమినల్ చర్యలు జరిగించి ఖర్చులతో సహా అన్ని పరిహారములు పొందగలరని యావన్మందీ తెల్సుకునేది.

గుంటూరు, ది25.6.73 ఆర్. ఎల్. నారాయణ, బి.ఏ.బి.ఎల్, అడ్వకేటు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు ఆర్ అండ్ బి డిపార్టుమెంటు

ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజినీర్ ఆర్ అండ్ బి ఇన్వెస్టిగేషన్ సర్కిల్, హైదరాబాద్.

హెడ్‌క్వార్టర్స్ : సికింద్రాబాద్.

9–4–1973 తేదీ చిట్ టెండరు నోటీసుకు 13–6–1973 తేదీ నాటి **2 వ సవరణ**

విషయం హైదరాబాద్—నాగపూర్ రోడ్ ఎన్. హెచ్. 7 మీద కి. మీ. 359 (మై 80/4) వద్ద మైనర్ బ్రిడ్జి పునర్నిర్మాణం.

పై పనికి టెండర్లు స్వీకరించే తేదీ క్రింది విధంగా వాయిదా వేయబడింది.

1. దరఖాస్తులు స్వీకరించుటకు తుదితేది 12.7.1973
2. టెండరు షెడ్యూలు జారీచేసే తేదీలు. 20.7.1973–21.7.1973
3. టెండర్లు స్వీకరించే తేదీ. 25.7.1973

షరా: ఇంతకుముందు ప్రచురించబడిన చిట్ టెండరు నోటీసు షరతులలో మార్పు లేదు.

ఎల్. జె. రెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్ అండ్ బి.
ఇన్వెస్టిగేషన్ సర్కిల్, హైదరాబాద్.





సంగ్రహ ప్రకటనలు

పుస్తకములు

"ఆధునాతన కుటీరపరిశ్రమలు" తెలుగు పుస్తకము. అనేక లాభదాయకమైన 'కుటీర పరిశ్రమల' వివరములు వ్రాసినారు. దీనివలన చాలామంది ప్రతినెల వేలకు వేలు సంపాదించుచున్నారు. దీనియందు 224 పుటలు గలవు. వెల రు. 10. చేతిపనులు 464 పుటలు వెల రు. 16. తపాలాఖర్చు 3.00

Cottage Industry (NP-29) P.B. No 1262 Anguri Bagh Market, Delhi-6.

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

విశాఖపట్నం నేవల్ స్టోర్స్ డిపో సర్వీస్ వసతి ఏర్పాటుకు టెండర్లు జారీచేయ్యడానికి ఎం.ఇ.ఎస్, సి.డబ్ల్యు.డి. పి.డబ్ల్యు.డి, రైల్వేల జాబితాలలోని తగు క్లాసు గల కాంట్రాక్టరుల నుంచి కమాండర్ వర్క్సు ఇంజనీర్స్ (ప్రాజెక్ట్సు) విశాఖపట్నం వారు 30–6–1973 లోపుగా దరఖాస్తులు కోరుతున్నారు. ఈ పనికి 1970 ఎంఇఎస్. షెడ్యూలుల ప్రకారం రు. 11.44 లక్షలు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది. దరఖాస్తులతో పాటు ఇతర డిపార్టుమెంటులకు చేర్చబడిన ఉత్తరాల నకళ్ల లోపు, లాజా ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్ లోపు ఆర్థిక స్థోమత, గత రెండేళ్లలోను తాము చేసిన పనులు ఏ ఆఫీసర్ల క్రింద ఆ పనులు నిర్వహించినది వారి ఫోనులు వివరాలలో తెలుపవలెను.

ఎంఇఎస్ లో స్టాండింగ్ సెక్యూరిటీ డిపాజిట్ లేని కాంట్రాక్టరులు టెండరుతో పాటు ఎర్నెస్టుమనీ క్రింద రు. 40,000– డిపాజిట్ చెయ్యవలెను.



పెదపాడు పథకం నిర్మాణదశలో

వెలుగులను వెదజల్లుతున్న పెదపాడు ఉత్పత్తి పథకం

పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక పంచాయితీ సమితికి కేంద్ర స్థానం పెదపాడు. ఈ గ్రామంలో 39.49 ఎకరాల విస్తీర్ణంలో గల కత్త చెరువు ఎన్నో ఏళ్లుగా పోషణ లోపించడంవల్ల పూడిపోయింది. నిరుపయోగంగా పడివున్న ఈ చెరువు దుర్గంధ భూయిష్ఠమై అంతకంతకి అనారోగ్య పరిస్థితుల పరివ్యాప్తికి గోహేతు కారి అయింది. రాష్ట్రంలోని యితర ప్రాంతాలతో పాటు పశ్చిమ గోదావరి జిల్లా కూడా 1971–72 ఆర్థిక సంవత్సరంలో దుర్భర క్షామ పరిస్థితులకు గురయింది. ఈ సందర్భంలో కరువు పీడిత ప్రాంతాల ప్రజలకు కూలీ పని లభింపజేసే సంకల్పంతో కొన్ని పథకాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించింది. దానికి తోడు గ్రామీణ ఉపాధి కల్పనకు ముమ్మర కార్యక్రమం కూడా తల పెట్టబడింది. ఈ విధంగా ప్రత్యేక పరిస్థితులలో ప్రభుత్వ నిధులు సమకూరడంతో జిల్లా పరిషత్ పెదపాడు చెరువు పునర్నిర్మాణానికి పూనుకున్నది.

కేంద్ర ప్రభుత్వం దేశాల మేరకు గ్రామీణ ఉపాధి పథకం లక్ష్యాలు సంక్షిప్తంగా యివి. 1. దేశంలోని ప్రతి జిల్లాలోను కనీసం కొద్దిమందికి శాశ్వతమైన ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు కలగజేయడం. 2. ఒక వంక శ్రామిక విస్తృతి, మరోవైపు ప్రతిజిల్లాకు సంబంధించిన ప్రాంతీయాభివృద్ధి పథకంలో భాగంగా ఉత్పాదక సంపదలను లేక సమాజ సదుపాయాలను సమకూర్చే వివిధ రకాల గ్రామీణ పథకాల వలయం ద్వారా అదనపు ఉపాధిని సృజించడం.

ఈ పథకం క్రింద స్వీకరించ తగ్గ పనుల్లో అంతకుముందే వివరించబడ్డ వాటితో పాటు పంచాయితీ భూములను అభివృద్ధి చేయడం ఒకటి. కనుక చెరువులను చేపలకూ, చెట్లు పెంచే నిమిత్తం బాగుచేయించినట్లయితే ఆహారోత్పత్తిని అధికతరం చేయడం మాత్రమే కాకుండా, నానాటికి దిగజారి పోతున్న ఆర్థిక వనరులతో నామమాత్రావశేషంగా తయారవుతున్న పంచాయితీలను పరిపుష్టంచేయడం కూడా వీలవుతుందనే విశ్వాసంతో జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఆల్లూరి బాపినీడు గ్రామీణ ఉపాధిపథకం నిధులను వీటికి కొంత కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమం ఆశయం ఆదర్శాలకు అనుగుణంగా రూపొందింపబడి, ప్రయోగాత్మకమై ప్రారంభింపబడ్డ ఉత్పత్తి పథకాలు సమయోజనాత్మకాలు కాగలవనడంలో సందేహం లేదు.

పెదపాడు పథకం నిర్వహణ విషయంలో ఆ పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ గారపాటి చినకనకయ్య, సర్వనిధుల సహాయ సహకారాలు అందజేశారు.

ఈ పథకం ప్రధానోద్దేశాలు రెండు. మొదటిది చేపలు ఫలవృక్షాలు కూరగాయలు, మేలరకం గడ్డి పెంపకం ద్వారా ఆహారోత్పత్తిని యితోధికం చేయడం. రెండవది ప్రభుత్వ నిధుల మీద అత్యధికంగా ఆధారపడకుండా గ్రామ పంచాయితీలకు చక్కని ఆదాయం లభింపజేసే సంపదలను సమకూర్చడం. పెదపాడు పంచాయితీకి చెందిన కొత్త చెరువు ఆ గ్రామం మధ్యలో జమ్ము కలువ వంటి కలుపు మొక్కలతో నిండివుండి, వ్యాధులను వ్యాపింపచేసే కలెక్టరు జారీచేసిన ఆదేశాలకు అనుగుణంగా ఈ చెరువును ఆదర్శ ప్రాయమైన ఉత్పత్తి పథకంగా మలచవచ్చునని తలచిన వారు జిల్లా పంచాయితీ ఆఫీసరు. పెదపాడు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు. తత్ఫలితంగా ముమ్మర కార్యక్రమం క్రింద 1942 జనవరి 6 వ తేదీన ప్రారంభించబడ్డ మట్టిపని మే 30 వ తేదీ కల్లా పూర్తిచెయబడింది. మూడు రూపాయలవంతున 14వేలపురుషదినాలకు42 వేల రూపాయలు. రెండున్నర రూపాయలు చొప్పున 10 వేల స్త్రీ దినాల నిమిత్తం 25 వేల రూపాయలు వ్యయ పరచడం జరిగింది.

సుమారు రెండున్నర లక్షల రూపాయలు ఖర్చయిన ఈ పథకాన్ని సర్వాంగ సుందరంగా రూపొందించడానికి జరుగుతున్న అవిరళకృషిలో ఇంత వరకూ పూర్తి చేయబడ్డ పనులు యివి. (అ) జలపర్ణ కాసారంలో భాగమైన చేపల పెంపకం కోసం నిరుపయోగకర చెరువు నిర్మాణం, (ఆ) పైభాగం 40అడుగులవెడల్పుగల సుదృఢమైన సువిశాలమైనటువంటి గట్టుల నిర్మాణం, (ఇ) చెరువుగట్టులమీద మూడేళ్ల ప్రాయంగల కొబ్బరి మొక్కలు 600 ఏడు వర్షప్రాయంగలవి 5,000 నాటడం. (ఈ) పథకం చుట్టూ రోడ్లను వేయడం (ఉ) తగిన రక్షణ నిమిత్తం పథకం చుట్టూ ముళ్ల కంచె ఏర్పాటుచేయడం, (ఊ) గట్టు ప్రక్కన త్వరగా పెరిగే సంకరజాతి పచ్చగడ్డి పెంపడం (ఋ) తొందరగా ఎదిగే 75 వేల చేప పిల్లలు చెరువులలో వేయడం.

రమారమి 25 ఎకరాల నీటి విస్తరణ కలిగిన చెరువులు. సంపరకాలువ చేపలు పెంపకానికి అనువైనవి. ఇక ఇక్కడ భూసారం నారికేళ వృక్షాలు బాగా పెరగడానికి అనుకూలం ఈ గ్రామం కొల్లేరు ప్రాంతానికి సంబంధించింది కనుక చెరువుకు కాలువల ద్వారా నీటిని సరఫరా చేయడంలోను, అదనపు నీటిని విడిచిపెట్టివేయడంలోనుయిబ్బందిఎంతమాత్రంవుండదు.

8,700 అడుగుల పొడవు, 6 ఎకరాల 90 సెంట్లు విస్తీర్ణమూ కలిగిన గట్లపై కూరగాయలు, ప్రక్క భాగాలలో పచ్చగడ్డి పెంచుకోవడానికి సరసరా కాలువలోను చెరువులలోను చేపలు పట్టుకోడానికి 1975 జూన్ మాసాంతం వరకూ మూడు సంవత్సరాల పాటు హక్కును వేలం వెయగా 61 వేల రూపాయల ఆదాయం లభించింది. ప్రస్తుతం పెంచుతున్న ఏడాదిప్రాయంగల కొబ్బరి మొక్కల అమ్మకం ద్వారా వచ్చే సంవత్సరం తరువాత 25వేల రూపాయలఆదాయం రాగలదని అంచనా వేయబడింది. ఈ విధంగా తక్కువ వ్యవధిలో పెట్టుబడి తిరిగి రావడంతో పాటు భాగస్వామ్యం వహిస్తున్న పంచాయితీలకు శాశ్వత ఆదరువు ఆదాయం ఏర్పడుతుంది. పథకం నిర్వహణకు అయ్యే ఖర్చుపోను మిగిలిన నికర ఆదాయం ముమ్ముందు అభివృద్ధికి అవసరమయ్యే సొమ్మును తీసివేయగా వచ్చిన దానిని పెట్టుబడుల నిష్పత్తిలో పంచాయితీరాజ్ సంస్థల మధ్య పంచిపెట్టడం జరుగుతుంది.

నిన్న మొన్నటి వరకూ నిరుపయోగకరమై నిరంతర అనారోగ్య సమస్యగా నిలిచిన పెదపాడు చెరువు ప్రస్తుతం ప్రకృతి రమణీయకతతో విలసిల్లుతున్నది. దివ్యమైన తటాకాలు దిన దినాభివృద్ధి చెందుతున్న కొబ్బరి మొక్కలు పచ్చికగట్లతో సర్వాంగ శోభితంగా అలరారుతూ అందరికి మానసికోల్లాసం చేకూరుస్తున్నది. గాలులు వీస్తూ, వాతావరణాన్ని ఆహ్లాదకరం చేస్తూ సహజ సౌందర్యాన్ని వెదజల్లుతున్న ఈ ప్రదేశం సందర్శకుల మనసులను ఆకర్షిస్తుంది.

జల విహారానికి ఒక చక్కని పడవ ఏర్పాటు చేయబడింది. 50 వేల రూపాయల వ్యయంతో యిక్కడ ఒక చక్కని విశ్రాంతి గృహం నిర్మించడానికి నిర్ణయించబడింది. ఏలూరుకు 13 కిలోమీటర్ల దూరానగల ఈ ప్రదేశాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి పరచడానికి కృషి జరుగుతున్నది. గ్రామ శోభను ఇనుమడింపజేస్తున్న ఈ పథక ప్రాంతాన్ని సందర్శించిన వారి స్మృతిపథంలో చిరకాలం మధురానుభూతులు మిగిలి వుంటాయి.

గ్రామీణ ప్రాంతాల బహుముఖాభివృద్ధి ఆకాంక్షించిన మహామనిషి భారత జాతిపిత బాపూజీ పేరిట వెలసిన ఈ సముచిత స్మారక చిహ్నం వెయి ముఖాలుగా వెలుగులను వెదజల్లే ఆదర్శ వ్యవసాయ పథకంగా రూపొందుతుందనడంలో సందేహం లేదు.

— శ్రీ రావుల సూర్యనారాయణమూర్తి

గత 5 ఏళ్ళలో విశాఖ మున్సిపల్ కౌన్సిల్ చేసిన సేవలు

ఛైర్మను శ్రీ జి. వి. రమణ వివరణ

విశాఖపట్నం, జూన్ 25: విశాఖపట్నం మున్సిపల్ కౌన్సిల్ గత అయిదు సంవత్సరాలలో విద్యుదీకరణం, నీటిసరఫరా, మార్కెట్లు, కొత్త బస్సు స్టాండు, స్టేడియం వంటి ఎన్నో కొన్ని నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు జరిపి పట్టణాభివృద్ధికి యితోధికంగా సేవచేసిందని, అనేక రకాల పరిమితులుండటం వల్లనెక్కువ కృషి చేయలేకపోయిందని మున్సిపల్ ఛైర్మన్ శ్రీ జి. వి. రమణ నిన్న సాయంత్రం మునిసిపల్ ఆఫీసులో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొంటూ చెప్పారు. ఈ సమావేశానికి పట్టణంలోని అన్ని వర్గాలకు చెందినవారు హాజరు అయినారు.

ఈ నెలాఖరుకు శ్రీ రమణకు అయిదు సంవత్సరాల ఛైర్మన్ పదవి ముగుస్తున్న సందర్భంగా ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది.

శ్రీ రమణ మాట్లాడుతూ బస్సుస్టాండు పాత చోటు నుండి మున్సిపల్ స్టేడియం ప్రక్కనా ఉన్న కొత్తచోటుకు మార్చబడుతున్నదని, బస్సు స్టాండుకు, స్టేడియంకు ఈ వారంలో కలెక్టరు ప్రారంభోత్సవం జరుపుతారని, ఈ స్టేడియం హైదరాబాద్ లోని ఫతేమైదాన్ స్టేడియం మాదిరిగా అభివృద్ధి చేయ బడుతుందని బస్సుస్టాండుకు శ్రీమతి ఇందిరాగాంధీపేరును, స్టేడియంకు జి. వి. రమణ స్టేడియంగాను పేర్లు పెడతారని చెప్పారు.

సర్దార్ పటేల్ మార్కెట్‌ను కొంతవరకు అభివృద్ధి చేశారని, నెహ్రూ బజార్ మార్కెట్‌కు ప్రారంభోత్సవం జరిగిందని, సుబ్బలక్ష్మీనగర్‌లోని మరొక మార్కెట్ పూర్తి అయినదని శ్రీ రమణ చెప్పారు. రు. 5 లక్షలతో బీచ్‌రోడ్డును వెడల్పు చేసి, అభివృద్ధి పర్చడానికి పోర్టు ఒక పథకాన్ని చేపట్టిందని ఆయన చెప్పారు.

వాపుల మడం వద్ద పంతాన వెడల్పు చేయబడిందని, శ్మశాన వాటికను అభివృద్ధి చేశామని, దాని ప్రహరీ గోడ ఎత్తు పెంచామని, దానికి హరిశ్చంద్రఘాట్ అని పేరు పెట్టామని శ్రీ రమణ చెప్పారు. పట్టణంలో వీధి విద్యుద్దీపాల సౌకర్యంలోనూ, నీటిసరఫరా కుళాయిల ఏర్పాట్లలోనూ విశాఖపట్నం మున్సిపాల్టీ గణనీయమైన సేవచేసిందని శ్రీ రమణ చెప్పారు.

ఏమని చేయడానికైనా మున్సిపల్ కౌన్సిల్‌కు చాలా పరిమితులు ఉండిపోయాయని, ఆస్తి పన్ను విషయంలో అనేక లోపాలు ఉండటంవల్ల సరియైన లెక్కలు వేయలేకపోయామని, పోర్టు, హిందూస్థాన్ షిప్పు యార్డు గత ఆరుసంవత్సరాలకు ఎట్టి మున్సిపల్ పన్నులను చెల్లించలేదని, భూగర్భ మురుగు నీటి పారుదల కార్యక్రమం చురుకుగా జరుగలేదని ఛైర్మన్ శ్రీ రమణ వివరించారు.

పారిశుద్ధ్యశాఖ ఉద్యోగుల విషయంలోనూ తదితర ఆరోగ్య శాఖల విషయంలోనూ విజయవాడమున్సిపాల్టీకంటె విశాఖ మున్సిపాల్టీకి తక్కువ సిబ్బంది ఉన్నదని, చెత్త చెదారం తీసుకుపోయే 70 బండ్లకు ప్రస్తుతం 30 బండ్లే నడుస్తున్నాయని, దీనికికారణం టైర్లు లభించక పోవడమేనని, ఆరు ట్రాక్టర్లలో నాలుగే పనిచేస్తున్నాయని కూడా శ్రీ రమణ చెప్పారు.

విశాఖమున్సిపాల్టీకి, దాని అభివృద్ధికి ప్రభుత్వం నుండి రు. 10 లక్షల గ్రాంటును పొందడంలో మాజీ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి సహకారం తమకు పూర్తిగా కలదని ఛైర్మన్ శ్రీ రమణ చెప్పారు.

శాసన సభ్యుడు, పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ ఎం.ఆర్. శీన్ సమావేశానికి అధ్యక్షత వహించారు. గత అయిదు సంవత్సరాలలో విశాఖ మున్సిపాల్టీ చేసిన సేవలను ఆయన వివరించారు.

మాజీ మంత్రి శ్రీ శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, శ్రీ ఎస్. ఆర్. ఎ. ఎస్. అప్పలనాయుడు (ఎం.పి.) మాట్లాడుతూ త్వరితగతిన పెరుగుతున్న విశాఖపట్నంలో నీటి అవసరాలను తీర్చడానికి గోదావరి జలాలు మళ్ళించడం తప్పకుండా అవసరమని, ఇందుకు సంబంధించిన పథకాన్ని అమలు జరపడంలో తాము తమ శక్తి మేరకు కృషి చేయ గలమని హామీయిచ్చారు.

కార్మిక వర్గం నుండి మున్సిపల్ ఛైర్మన్‌గా వచ్చినవారిలో శ్రీ జి. వి. రమణ మొట్టమొదటి వారని, ఆయన కోరికపైన తాను హౌసింగుబోర్డు సభ్యుడుగా రు. 25 లక్షలను విశాఖలోగృహనిర్మాణార్థంమంజూరుచేయించడం జరిగిందని, ఈ నాడు విశాఖలో కాంగ్రెసు ఉన్నదంటే అది శ్రీ జి. వి. రమణవల్లనేనని శ్రీ భాట్టం శ్రీరామమూర్తి చెప్పారు.

పట్టణకాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ ఎం. వెంకటేశ్వర్లు స్వాగతం చెప్పారు. పెందుర్తి సమితి అధ్యక్షుడు శ్రీ పి. అప్పలనరసింహం, శ్రీ కె. జగ్గారావు, శ్రీ ఎరిదా నారాయణమూర్తి మాట్లాడారు. (ఎం. ఎ.)

శ్రీ హరిశ్చంద్ర ప్రసాద్‌కు ఉత్తమ మేనేజర్ అవార్డు ప్రదానం

హైదరాబాద్, జూన్ 25: హైదరాబాద్ మేనేజిమెంటుఅసోసియేషన్ సోమవారం రాత్రి ఈ సంవత్సరపు మేనేజర్ అన్న అవార్డు ను ఆంధ్ర షుగర్ కంపెనీ ఛైర్మన్ శ్రీ హరిశ్చంద్ర ప్రసాద్‌కు బహూకరించారు.

ఈ అవార్డును కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ శ్రీ ప్రసాద్‌కు అందచేశారు. నాణ్యంగల వస్తువుల్ని ఉత్పత్తి చేసి, సమాజ సంక్షేమంకై కృషి చేస్తూ, పారిశ్రామిక వేత్తలు మంచి కీర్తిని సంపాదించాలని శ్రీ పాయ్ అన్నారు.

కష్టపడి పనిచేసేందుకు, కార్మికులతో సుహృద్భావ సంబంధాలు కలిగి యున్నందుకు మంత్రి శ్రీ ప్రసాద్‌ను అభినందించారు.

ఈ అవార్డును గత ఏడాది ఏర్పాటు చేశారని అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ జి. పి. ఎస్. వర్మ చెప్పారు.

ప్రారంభ సంచిక జులై 1 వ తేదీ విడుదల!

మీరంతా ఎదురు చూస్తున్న కొత్త తరహా పక్ష పత్రిక

చదరంగం

సినిమా లోకంలోని తారలు, ప్రొడ్యూసర్లు, డైరెక్టర్లు, టెక్నీషియన్లు, స్లైబ్యాక్ ఆర్టిస్టుల జూనియర్ నటీనటులను గురించి

ప్రస్తుతం నిర్మాణంలోనున్న చిత్రాల వివరాలు విడుదలయిన చిత్రాల నిష్పక్షిక విమర్శలు సమీక్షలు.

తారల సరసాలు విరసాలు కలాపాలు సమాచారాలు.

వినోదాత్మకంగా విజ్ఞానదాయకంగా తాజాగా మజాగా వుండే రచనలు, విమర్శలు చిత్రాలు, కార్టూన్లు, చదరంగం పాఠకుల కోసం ప్రత్యేకంగా సెట్స్‌మీద తీయబడిన ఫోటోలు.

ఇతర పత్రికలలో మీరు వూహించజాలని ఎన్నో ఆకర్షణలు చదరంగంలో వుంటాయి.

విడి కాపీ 35 పైసలు ఏజంట్లకు 25 పర్సెంట్ కమిషన్

ఇతర వివరాలకు:—
చదరంగం, 36బి/1 స్మిత్ లేన్ మౌంట్‌రోడ్డు, మద్రాసు—600002.

ది గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్, విశాఖపట్నం-3.

వేలం నోటీసు

1. గమ్ కరయా 500 క్వింటాల్స్
2. సోహ్వా విత్తనములు 1000 క్వింటాల్స్ (సుమారు)
3. మిరోబలన్స్ 1000 క్వింటాల్స్

పై వస్తువులు 7–7–1973 న దిగువ చిరునామా వద్ద ఉదయం 11–30 కు వేలం వేయబడును.

ఆఫీస్ ఆఫ్ ది మార్కెటింగ్ ఆఫీసర్,
గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్,
స్ట్రీట్ నెం. 8, హౌస్ నెం. 3–6–607,
హిమాయత్‌నగర్, హైదరాబాద్–29, ఫోన్ నెం. 61368

ఇంకా ఇతర వివరాలు కావలిస్తే మేనేజింగ్ డైరెక్టర్, గిరిజన కో–ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ, విశాఖపట్నం– 3 ఫోన్ నెంబర్లు 2405/3410 తో సంప్రదించండి

పి. వి. రావు, ఐ.ఏ.ఎస్., మేనేజింగ్ డైరెక్టర్



శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, తిరుపతి

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కరస్పాండెన్స్ కోర్సెస్

1973-74 కు అడ్మిషన్లు

మూడు సంవత్సరాల బి. ఏ. (హిస్టరీ, ఎకనామిక్స్ మరియు పొలిటిక్స్)లతో, మరియు బి.కామ్. కోర్సులకు ఇండియా అంతటి నుంచి అభ్యర్థులకు అడ్మిషన్లు యివ్వబడుతున్నవి. సెకండ్ లాంగ్వేజిగా తెలుగు/తమిళం/హిందీ/కన్నడం యివ్వబడును. అడ్మిషన్ షరతులు కరిక్యులం అన్నిం ఫుల్ టైము విద్యార్థులతో ఉమ్మడివే. బోధనా భాషా ఇంగ్లీషు.

ప్రాస్పెక్టసుకు, దరఖాస్తు ఫారానికి రు. 5 — లకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్. వి. యు. క్యాంపస్, తిరుపతి పై డైరెక్టర్‌పేర తీసిన బ్యాంకు డ్రాఫ్టుతో డైరెక్టర్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కరస్పాండెన్స్ కోర్సెస్, ఎస్.వి యూనివర్సిటీ, తిరుపతికి స్వంతచిరునామా వ్రాసిన 24×10 సెం.మీ. సైజు కవరు 45పైసలస్టాంపు అంటించి జతపరచి వ్రాయవలెను. మనియార్డర్లు, పోస్టలు ఆర్డర్లు, చెక్కులు అంగీకరించబడవు.

పూర్తిచేసిన దరఖాస్తు ఫారం స్వీకరించడానికి తుది తేదీ 16–7–1973 లేదా ఆంధ్రప్రదేశ్‌లో 1973 జూలై — ఆగస్టులలో జరిగే ప్రీ—యూనివర్సిటీ హెచ్. ఎస్. సి., ఇంటర్మీడియెట్ పరీక్షల ఫలితాలు ప్రచురణకు 20 రోజుల తర్వాత — ఏది వెనుకగా జరిగితే ఆ ప్రకారం.

తిరుపతి, (సం.) ఎం. కె. రామకృష్ణన్
15–6–1973. రిజిస్ట్రార్.

ఉదయపూర్‌లో 57 మంది అరెస్టు

జైపూర్, జూన్ 25: ఉదయపూర్ పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో చెలరేగిన హింసాకాండ, దహనకాండ, దౌర్జన్య సంఘటనలతో సంబంధం కలిగివున్న 57 మందిని అరెస్టు చేసినట్లు అధికారపూర్వకంగా ఇక్కడికి సమాచారం అందినది.

ఈ సంఘటనల కారణంగా కొన్ని ప్రాంతాలలో మూడు రోజుల కర్ఫ్యూను కూడా విధించారు.

బస్సు ప్రమాదంలో ఆరుగురి మృతి

ఇటా, జూన్ 25: ఇక్కడికి దగ్గరలో నారాయణి వద్ద క్రిక్కిరిసిన ప్రయాణీకులతో ఉన్న బస్సు మొన్నరాత్రి ఒక కందకంలో పడిపోవడంతో ఆరుగురు మరణించారు. మరో 50 మందికి గాయాలు తగిలాయి.

నారాయణగంజ్‌లోని ఆరంజీనగర్‌కు వెడుతుండగా ఈ ప్రమాదం జరిగింది. బస్సు కప్పుపై కూడా ప్రయాణీకులు కూర్చున్నట్లు తెలుస్తున్నది.



ఇప్పుడు 'స్ప్రింగ్-బ్యాక్' బ్రిస్టల్స్ కల బ్రష్‌తో వాడండి





మిగల్చండి! మిగల్చండి! మిగల్చండి!

50 పైసె తగ్గింపు

ప్రతి 50 గ్రాముల రికరీ సీసా మీద_

చిక్కగా, సంపన్నంగా, సంతృప్తి నిచ్చే రుచిగల మీ అభిమాన కాఫీ రికరీ ఇన్‌స్టంట్ సేవించి ఆనందించండి. ఆంధ్ర ప్రదేశ్‌లో, నిల్వలున్నంత వరకే ఈ అవకాశం.

కొత్తది! అధిక స్ట్రాంగ్ రికరీ ఇన్‌స్టంట్

ప్రత్యేక రుచితో ప్రత్యేక కాఫీ

(NES-71 ACIL-TEL

రేడియో

బుధవారం జూన్ 27

శక 1895 ఆషాఢ 6

హైదరాబాద్ ఎ.405.4 మీ.

ఉదయం: 6—00 వందేమాతరం, 6—04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ, 6—10 భక్తిరంజని, 7—04 కార్యక్రమ వివరణ, 7—15 గానసుధ, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 వాద్యసంగీతం, 8—20 కె. హనుమచ్ఛాస్త్రి: వయొలిన్. మధ్యాహ్నం: 12—06 కె. హనుమచ్ఛాస్త్రి: వయొలిన్, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 చిత్రసీమ, 1—30 మహిళాసమాజం. సాయంత్రం: 5—30 విజయవాడ వకె, 5—55 సుఖసంసారం, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—25 ప్రసార విశేషాలు, 6—30 గ్రామసీమలు, 6—55 సేద్య సమాచారం, 7—00 అనగ అనగ: కథానిక, 7—15 ఇల్లావాణి 7—45 వార్తావాహిని, 8—00 చిత్రసీమ, 8—30 లలిత సంగీతం, 8—45 తరాలు: అంతరాలు—పద్యనాటిక, 9—15 విజయవాడ వకె, 10—3 ప్రసార సమాప్తి.

విజయవాడ ఎ 357.1మీ

ఉదయం: 5—55 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, 6—04 భక్తిరంజని, 6—55 ప్రబోధం, 7—04 ప్రసార విశేషాలు, 7—15 ఆయుర్విజ్ఞానం, 7—40 ప్రాంతీయ వార్తలు, 8—20 హైదరాబాద్ ఎకె. మధ్యాహ్నం: 11—46 చిత్రతరంగిణి, 12—0 ఎ. జగన్నాథన్, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 పసిడిపంటలు, 1—20 చిత్రతరంగిణి, 1—30 మహిళా సమాజం, 2—10 కల్పలత. సాయంత్రం: 5—30 ఎ. జగన్నాథన్, 5—55 సుఖసంసారం, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 స్థానిక ప్రకటనలు, 6—45 కబుర్లు, 6—55 సేద్య సమాచారం, 7—00 రసమాధురి, 7—1 వంటసీమలు, 7—45 వార్తా వాహిని, 9—15 ఎమ్. బాలమురళీకృష్ణ, అన్నవరపు రామస్వామి: వయొలిన్ దండమూడి రామమోహనరావు: మృదంగం, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ.

ఉదయం: 5—55 వందేమాతరం, మంగళధ్వని, 6—04 కురళముదం, 6—10 తిరుప్పావల్‌గల్, 6—35 సంగీతామృతం చెంబై వైద్యనాథ భాగవతార్, 7—00 తమిళవనం: ఇశై పాడల్‌గళ్, 7—25 సంగీతమంజరి, 7—45 టి. వేగవాహిని: గాత్రం, 9—04 చిత్రగానం. మధ్యాహ్నం: 12—04 కమలా విశ్వనాథన్: వీణ, 12—50 మెల్లిశై, 1—30 పి. రామచంద్రన్, 2—10 వాద్యగోష్ఠి, 3—04 కమలా విశ్వనాథన్: వీణ. సాయంత్రం: 5—04 సంగీతం, 6—05 చిత్రగానం, 6—15 వాద్యగోష్ఠి, 7—00 చిత్రగానం, 8—30 సంగీతం, 9—15 ఇశై అరంగం: సాత్తూర్ ఎ. జి. సుబ్రహ్మణ్యం, 9—45 హిందూస్థానీ సంగీతం: ముకేష్—గీల్, 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3మీ.

ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—05 తె. వా., 7—45 రవీంద్ర సంగీత్. మధ్యాహ్నం: 1—00 కార్యక్రమ వివరణ,. సాయంత్రం: 4—13 కార్యక్రమ వివరణ, 6—30 అందరూ పాపలే: నాటిక, 7—04 కార్యక్రమ వివరణ, 7—05 తె. వా., 7—15 ఇళయభారతం, 8—15 ఇన్నిశై చిట్టిబాబు: వీణ, 11—00 ప్రసార సమాప్తి.

ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఇంజనీర్ (మేజర్ ఇరిగేషన్, అండ్ జనరల్) శ్రీ జె. ఎ. ముద్రే

మార్కెట్ ధరలు

మద్రాస్, జూన్ 25: 80 కె. జి. రు. 310, వేరుశనగ నూనె క్వింటాలు రు. 720, ఆముదం క్వింటాలు రు. 650, కొబ్బరి నూనె కె. బి. 1 టన్ రు. 16.6, నువ్వుల నూనె 17 కె. జి. టిన్ను రు. 118.50, వేరుశనగ పిండి 6 కె. బి.జి. బస్తా రు. 108, పంచదార క్వింటాలు రు. 368 నుండి రు. 370.

వెండి, బంగారు ధరలు

వెండికడ్డీలు కె. జి. రు. 650, బంగారం 24క్యారట్లు 10 గ్రా రు.331—50 22 క్యారట్లు బంగారం 1 గ్రా రు.3—75 14 క్యారట్లు బంగారం 1 గ్రాము రు. 19.75.

హైదరాబాద్‌లో

వేరుశనగ 80 కె. జి. లు రు. 335, వేరుశనగ నూనె 10 కె. జి. రు. 78.50 వేరుశనగ పిండి. 70 కె. జి. రు. 115, ఆముదాలు (100 కె. జి.) రు. 260, ఆముదం (10 కె. జి.) రు. 60, ఆముదంపిండి (70కె.జి.) రు. 40 నుండి రు 50 లు.

ఖమ్మంజిల్లాలో పునాస పంటలకు నష్టం

రైతులను ఆదుకోవాలని శాసనసభ్యుని విజ్ఞప్తి

ఖమ్మం, జూన్ 25: నాలుగు సంవత్సరాలుగా దుర్భిక్ష పరిస్థితులకు గురియైన రోహిణికార్తెలో మామూలు వర్షం ఒకసారి కురవగానే రైతులు అనుచితమైన ఆశతో వేరుశనగ, పెసర పైర్లు వేశారు. కానీ తరువాత వర్షం కురియకపోగా నేడి గాడ్పులవల్ల పునాస పంటలు మాడిపోవడంతో రైతాంగం దినాలు పడి, నిరుత్సాహంగా ఉన్నారు. ఎక్కువ ధరలకు కొన్న ఎరువులు ఉపయోగించడంవల్ల రైతులకు తీవ్ర నష్టం కలిగింది.

ఈ సందర్భంలో ఖమ్మం శాసన సభ్యుడు శ్రీ మహమ్మద్ రజబల్లీ, తిరిగి విత్తనాలు నాటడానికి మంచి విత్తనాలు. చౌకధరలకు ఎరువులు సరఫరా చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వర్షాలు తిరిగి పడితే, నష్టపడిన రైతులను వెంటనే ఆదుకోడానికి ప్రభుత్వం పూనుకోవాలని ఆయన కోరారు. ఎరువుల ధరలు మార్కెట్‌లో పెరగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవలసినదిగా శ్రీ రజబల్లీ విజ్ఞప్తి చేశారు. వా. వి.

సింగరేణి నుండి పరిశ్రమలకు మామూలుగా బొగ్గు

కేంద్రానికి విజ్ఞప్తి

హైదరాబాద్ జూన్ 26: స్థానిక పరిశ్రమలలో వినియోగానికి అనువుగా, సింగరేణి బొగ్గును సరఫరా చేయాలని, యింతకుపూర్వం రైల్వేలు తమ అవసరాలకు కావలసిన బొగ్గును యిదివరకటి వలెనే నిర్దేశించిన బొగ్గుగనుల నుండి తీసుకొనేటట్లు చూడాలని, ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పరిశ్రమల మండలి అధ్యక్షుడు శ్రీ సి. వి. సీతారామస్వామి నేడిక్కడ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆయన రైల్వేమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రాకు, ఉక్కు, గనుల శాఖ స్టేట్ మంత్రి శ్రీ సుబోధ్ హంస్దాకు వేరువేరుగా లేఖలు వ్రాశారు.

రైల్వే అవసరాలకు, థర్మల్ కేంద్రాలకు కూడా సింగరేణినుండి బొగ్గును వాడుకొంటుండడం వలన రాష్ట్రంలో బొగ్గుపై ఆధారపడిన పరిశ్రమలు దెబ్బతిన్నాయని ఆయన యీ లేఖలలో వివరించారు.

సోల్ ఇండియా ఎక్స్‌క్లూజివ్ సెల్లింగ్ ఏజంట్లు:

మెసర్స్ స్వీటాల్ ఏజన్సీస్,

బెంగుళూరు—560001

ఆంధ్రప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు

మెసర్స్ బాలాజీ ఎంటర్ ప్రైసెస్,

సిద్దంబజార్ - హైదరాబాద్ - 500012

నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ లిమిటెడ్

(ఒక భారత ప్రభుత్వ సంస్థ)

టెండరు నోటీసు

నైవేలి థెర్మల్ పవర్ స్టేషనులో దిగువ తెల్పిన పనికి సీల్డు టెండర్లు దిగువ సంతకముదారుచే 25—7—73 (బుధవారం) సా. 3—00 వరకు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్లు వాటిఖరీదును నగదుగాలేకమనియార్డరుగా లేక సూపరింటెండెంట్/P. G. S. (O & M) కు వ్యక్తపరచుగా గాక హోదారసుగా చెల్లించబడినట్లు తీయబడిన క్రాస్ చేయబడిన పోస్టల్ ఆర్డరుగా చెల్లింపి 9—7—73 సోమవారం నుంచి 21—7—73 శనివారం వరకు ఏరోజునందైనను సూపరింటెండెంట్/P. G. S. (O & M) 600 MW థెర్మల్ పవర్ స్టేషన్, నైవేలి—607803 పో. ఆ. దక్షిణ ఆర్కాట్ జిల్లా, ఆపీసునుంచి పొందవచ్చును.

టెండరు నం.	వివరణ	పనియొక్క షుమారు విలువ రు.	ధరావతు సొమ్ము డిపాజిట్ రు.	పని పూర్తి చేయవలసిన వ్యవధి.	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు	టెండర్లు తెరచు తేదీ, వేళ.
4 OFC	బాయిలర్లు 2 నం.లు లిగ్నైటు నుంచి ఆయిల్ ఫైరింగ్‌కు మార్చబడుట ఆగ్జిలియరీ ఎక్విప్‌మెంట్ నెలకొల్పుట మరియు వాటి టెస్టింగులో సహా	2,99,500	7,500	6 (ఆరు) నెలలు	రిజిస్టర్డు ఎస్ఎస్ఐ కంట్రాక్టర్లకు రు 50— ఇతర రిజిస్టర్డు కంట్రాక్టర్లకు రు. 75 — లు.	25—7—73 బుధవారము సా. 4—00

నైవేలి—607803, దక్షిణ ఆర్కాటు జిల్లా

సూపరింటెండెంట్ / P. G. S. (O & M)



విధానాల వాళ్ళు నెలకొల్పుతారు

ఇండియన్ ఆయిల్‌వారి అల్ట్రా హై ఫ్రిక్వెన్సీ రేడియో రిలే లింక్

భారత్ ఎలెక్ట్రానిక్స్, అంతర్జాతీయ సంస్థలతో పోటీపడి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ హాల్దియా - బరౌని - కాన్పూరు పైప్ లైను పర్యవేక్షణకు మరియు ప్రసార సంబంధాలకై బరౌనిని హాల్దియా కాన్పూర్‌లతో కలిపే బహుముఖ ప్రసార మార్గ యు.హెచ్.ఎఫ్. రేడియో రిలేలింక్ ఏర్పాటు చేసి ప్రారంభించడానికి కాంట్రాక్టు పొందగలిగింది.

పైప్ లైను పొడుపునా 10 కేంద్రాల మధ్య ఒకేసారి తక్షణ ప్రసారానికి దోహదం కలిగించే ఈ రెండు కోట్ల రూపాయల ప్రాజెక్టు 27 నెలలలో పూర్తిచేయాలి.

వైఫల్యానికి అవకాశమేలేని సాంకేతిక ప్రత్యేకతగావున్న ఈ బి.ఇ.ఎల్. విధానం 99 శాతం నమ్మకమైనదిగా నిర్ణయించబడినది. అద్వితీయమైన దూరాన్నుండే నియమించే శక్తి వుండేట్లు నెలకొల్పబడే ఈ విధానం, విద్యుత్సరఫరా, లేక ఉపయంత్రాలు విఫలమైన సందర్భాలలో కూడ తక్షణం సరియైన చర్యతీసుకొనేటట్లు ఈ రిలే లింక్‌లోని 16 స్వశక్తి రిపీటర్ కేంద్రాలను నిర్వహిస్తుంది. ఈ మానవరహిత రిపీటర్ కేంద్రాలలో ఎట్టి అనధికార ప్రవేశాన్ని కూడ ఈ విధానం కనిపెడుతోంది.

ప్రారంభ దశలో 24 ప్రసార మార్గాలగుండా పనిచేయించబడే ఈ విధానం క్రమేణా 60 ప్రసార మార్గాలకు పెంచగలిగినట్లుగా రూపొందించ బడినది. ఇతర ప్రసార విధానాలతో పోలుకుంటే ఇది ఎంతో మిత వ్యయముతో కూడినదిగా నిరూపించుకున్నది.





విధాన రూపకల్పన, ఇంజినీరింగ్ దశలు మొదలుకొని యంత్ర సామగ్రి ఏర్పాటు వరకు ఇండియన్ ఆయిల్ కంపెనీకి బి.ఇ.ఎల్. యొక్క యు.హెచ్.ఎఫ్. రేడియో రిలే సామగ్రి అంతా పూర్తిగా దేశీయ ప్రయత్నమే.

హాల్దియానుండి బరౌనికి క్రూడ్ ఆయిల్‌ను బరౌనినుండి కాన్పూర్‌కు శుద్ధి చేయబడిన నూనె పదార్థములను పంపించే కార్యక్రమ నిర్వహణ లోను, కార్యక్రమాన్ని కంట్రోల్ చేయడంలోను విస్తృతంగా ఉపయోగించడానికి శక్తివున్న ఈ బి.ఇ.ఎల్. విధానం ఎలెక్ట్రానిక్స్ అభివృద్ధిలో క్రొంగొత్త పోకడలతో ప్రపంచంలోనే ఎంతో పురోభివృద్ధిగాంచిన ఇట్టి విధానాలలో ఒకటిగా రాణిస్తున్నది.

భారతదేశం ఎంతటి ఆధునాతనమైన ఎలెక్ట్రానిక్స్ యుగంలో ప్రవేశించిందో తెలుపడానికి 1200 కిలోమీటర్ల పైప్ లైనుపొడవునా బి.ఇ.ఎల్. ఎలెక్ట్రానిక్ వార్తాప్రసార విధానం రూపకల్పన, అమలు పెక్కు నిదర్శనాలలో ఒకటిగా పరిగణించవచ్చును.

బి.ఇ.ఎల్. ఎలెక్ట్రానిక్ విధానం పరంపరలలో ఈ యు.హెచ్.ఎఫ్ విధానం ఒక భాగం మాత్రమే. రక్షణ, వినోదం. పరిశ్రమలు, వాతావరణ సూచన, విద్య, మున్నగు రంగాలలో బి.ఇ.ఎల్ గావిస్తున్న ఎడతెగని రూపకల్పనలు, అభివృద్ధి పథకాలు ఎలక్ట్రానిక్స్ పరిభాషలో వేగంగా మారుతున్న సాంకేతిక మార్పులతో పోటీపడుతున్నవి. ఫలితం భవిష్యత్తులో ఎట్టి సవాళ్ళనైనా ఎదుర్కొనేందుకు ఎలెక్ట్రానిక్స్ విధానాల సామర్థ్యం.

ఇప్పుడు

భారతదేశానికి సంపూర్ణ ఎలెక్ట్రానిక్స్ విధానాల సామర్థ్యాన్నీ అందజేస్తోంది.

BEL భారత్ ఎలెక్ట్రానిక్స్ లి.

AIYARS-BEL-1073 TEL

దంతవైద్యులు అంటున్నారు
నియమానుసారం రోజూ పళ్లూ ఇగుళ్ల తోముకుంటే, ఇగుళ్లో బాధలను దంతక్షయాన్ని అరికట్టుతుంది.
ఫోర్‌హన్స్ టూత్‌పేస్టును సక్రమంగా రోజూ వాడుచుండే ఒక వ్యక్తి అయాచితంగా అంటున్నాడు.
"శాస్త్రీయముగా తయారు చేయబడిన మీ ఫోర్‌హన్స్ పేస్టును అందు చాలులోనికి తెచ్చినందుకు మీకు కృతజ్ఞుడను. దీనిని నేను 5 సంవత్సరములకు పైగా వాడుచున్నాను. ఇది నాకత్యంత ప్రీతిపాత్రమైనదగుటచే, కొండాయి పట్టణ మందలి నా కొద్ది మంది మిత్రులు కూడ ఫోర్‌హన్స్‌ను వాడనారంభించారు."
(సంతకం/-) ఎమ్.ఎ. అనంతరామన్, కొండాయి
(జార్జి మేనర్స్ అండ్ కం. లి., వారి వి ఆఫీసులో వైనా ఈ ప్రశంసా పత్రాలను చూడవచ్చును)
"మీ పళ్ల మరియు ఇగుళ్ల గురించి తీసుకోవలసిన శ్రద్ధ" అనే ఉచిత చిన్న పుస్తకము కోసం 25 పైసల తపాలా బిళ్లలను, మేనర్స్ డెంటల్ అడ్వైజరీ బ్యూరో, పోస్టు బ్యాగ్ నం. 10031 బొంబాయి-1కి పంపండి. 11 భాషలలో లభించుచున్నది.
పళ్లకు దంత సంరక్షణ కోసం, ఫోర్‌హన్స్ టూత్‌పేస్టును, ఫోర్‌హన్స్ డబుల్-యాక్షన్ టూత్‌బ్రష్‌ను, రాత్రి, పుదయం, ఉపయోగించండి.... నియమానుసారంగా మీ దంత వైద్యుని వద్దకు వెళ్లండి!
ఫోర్‌హన్స్ దంతవైద్యునిచే సృష్టింపబడిన టూత్‌పేస్టు
104F-102 Tel.

ఇప్పుడు
ట్రక్కుల ద్వారా ప్రతి రోజూ పార్సెల్ సర్వీస్
ప్రముఖ కంపెనీలయొక్క ప్రముఖ సరకు-రవాణా సంస్థ
పటేల్ రోడ్‌వేస్ ప్రై. లి.
నం. 11-22-21, రాజా రంగయ్యప్పారావు వీధి, విజయవాడ-1 (ఆం.ప్ర.)
ఫోన్: 77183 • గ్రామ్స్: JETLINES
27-18-43, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, గవర్నర్ పేట, విజయవాడ-2 (ఆం.ప్ర.)
ఫోన్: 75676
టెలెక్స్: VIJ-047-227
PVJ-TL



బ్రిటన్‌కు అక్రమంగా వలస వచ్చిన భారతీయుల సమస్య

ఇటీవల శాసనం దృష్ట్యా వారి భవిష్యత్తుపట్ల ఇండియా హైకమిషన్ ఆందోళన

లండన్, జూన్ 25: బ్రిటన్ లార్డ్స్ సభలో ఇటీవల చేసిన శాసనం ఫలితంగా, బ్రిటన్‌లో అక్రమంగా ప్రవేశించిన భారతీయ వలస దారులను తిప్పిపంపే ప్రమాదం ఏర్పడినందున, దానిపై భారతీయసంతతి ప్రజలు తీవ్రాందోళన చెందుతున్నారు. వీరి ఆందోళనను ఇండియా హైకమిషన్, బ్రిటిష్ అధికారులకు కూడా తెలిపింది.

ప్రభుత్వ శాసనం వల్ల కొందరు అక్రమ వలసదారులను హింసించే లేక బెదిరించే ప్రమాదం వున్నందున ఆ విషయమై భారతీయ సంతతి ప్రజల నాయకుల నుంచి పెక్కు అభ్యర్థనలు వచ్చినందున హైకమిషన్ ఈ చర్య గైకొన్నది.

కొన్ని వేలమంది పైగా వున్న ఈ అక్రమ వలసదారులందరికి సామూహిక క్షమాభిక్ష ప్రకటించడానికి బ్రిటిష్ ప్రభుత్వం కూడా నిరాకరించింది. అయినా పత్రికలు జాతి సంబంధాల నాయకులు ఈ క్షమాభిక్షకోసం ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు.

వివిధ జాతి వర్గాల సంబంధాల కమిషన్ ఛైర్మన్ హోంమంత్రి శ్రీ రాబర్ట్ కర్‌ను కలుసుకొని ప్రభుత్వ చర్య దేశంలో వివిధ జాతులు, వర్గాలకు తీవ్ర ప్రమాదం తెచ్చిపెట్టగలదని విన్నవించనున్నారు.

మొన్నవివిధవలస దారుల సంస్థలసంయుక్తంగా సమావేశమై, 1971 వలసచట్టంలో పూర్వం నుంచి అమలులోకి వచ్చే భాగాన్ని ప్రభుత్వం తొలగించకపోతే, నల్లజాతీకార్మికులు సమ్మె చేయాలని పిలుపు ఇచ్చింది.

ఈ సమ్మె జరిగే పక్షంలో బ్రిటన్‌లో రైలు సర్వీసులు, లండన్ ట్రాన్స్‌పోర్ట్, ఆరోగ్యశాఖ, విమానాశ్రయాల వంటి పబ్లిక్ సర్వీసులకు నష్టం వాటిల్ల గలదు. ఎందుకంటే వీటిలో అనేక మంది నల్లజాతుల వారు పనిచేస్తున్నారు.

ఈ సమావేశంలో వక్తలు ప్రభుత్వ హామీల వల్ల [illegible] లేదని వలసదారులను అధికారులు, పోలీసులు బాధించే ప్రమాదం వుందని ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు.

ఇదిలా వుండగా అక్రమ వలసదారులందరికి క్షమాభిక్ష ప్రకటించాలన్న ఉద్యమంలో 'గార్డియన్' పత్రిక ప్రముఖ పాత్ర వహిస్తున్నది.

జగదాంబ 70 ఎం. ఎం.
(ఎయిర్‌కండిషన్డ్)
విశాఖపట్నం
ఎల్లప్పుడు మంచిచిత్రాలు ప్రదర్శించేచోట ఇప్పుడు ప్రదర్శించబడుతున్నది
శారద
శారద లక్కీ కూపన్ నెం. 57346
పై కూపను కలవారు దయవుంచి మేనేజరును కలుసుకొనవలెను.
బంగారు గొలుసు తీసుకొనుటకు ఆఖరు తేది. 10—7—'73
రాహోయే చిత్రం
స్పార్టకస్ 70 ఎం. ఎం. లో



ల్యాండు సీలింగు చట్టము
1973 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ ల్యాండుసీలింగుచట్టము పరిశోధన తెలుగులో వ్రాయబడినది. చట్టము 1.1.73న రాష్ట్రపతి ఆమోదమును పొందినది. పది ఎకరాల పల్లం గాని 25 ఎకరాల మెరక భూమి గాని మించియున్న వారందరు డిక్లరేషను దాఖలు చేయకపోతే జైలు, జరిమానా. అందుచే చదవండి. కాపీ వెల: రు. 5—లు. పోస్టేజి అదనము. కాపీలు కావలసిన వారు క్రింది అడ్రసుకు వ్రాయండి.
పద్మనాభ వెంకటరమణ, బి.ఎ.బి.ఎల్, అడ్వొకేట్, ప్రేజరుపేట, కాకినాడ—1.

యు. పి. గవర్నర్ సలహాదార్లతో శ్రీ దీక్షిత్, పంత్ చర్చలు

రాష్ట్రంలో పరిస్థితిపై

లక్నో, జూన్ 25: కేంద్ర హోంమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, స్టేట్ మంత్రి శ్రీ కె.సి.పంత్ కలిసి ఉత్తర ప్రదేశ్‌లో రాజకీయ స్థితిపై గవర్నర్ సలహాదార్లతో నాలుగు గంటలు సేపు చర్చించారు.

ఈ సమావేశంలో వివిధ సమస్యల గురించి చర్చించినట్లు [illegible] నిర్ణయాత్మక నిర్ణయాలు [illegible] తెలుపడానికి శ్రీ దీక్షిత్, శ్రీ పంత్ నిరాకరించారు.

గవర్నర్ సలహాదారు శ్రీ సతీష్‌చంద్ర విలేఖరులతో మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖలలో అవినీతి పరులు, అసమర్థులైన అధికారుల ఏరివేత, డివిజనల్, జిల్లాస్థాయిలలో కొంపాలు ఏర్పాటు చేసే విషయమై చర్చించడానికి ఈ సమావేశం జరిగినట్లు తెలిపారు.

పి. ఏ. సి. దళాల పునర్వ్యవస్థీకరణ, ఆహార పరిస్థితి, మున్నగు విషయాలుకూడా చర్చించినట్లు ఆయన చెప్పారు.

ఈ సమావేశంలో రక్షణశాఖ కార్యదర్శితో శ్రీ గోవింద్‌నారాయణ్ కూడా పాల్గొన్నారు.

















Printed and Published by MADABHUSHI KRISHNASWAMI on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA. VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

Regd. No. H-6

'సంతానములేనివారికి' మహత్తర అవకాశం

ది. 2.7.73 మొదలు 4.7.73 వరకు విజయవాడలో బృందావన్ లాడ్జిలో డా.ఐ. అంకమ్మరావు ఎ. ఆర్. ఎ. సి. గారు స్వయంగా చూచి అవుషధమివ్వగలరు.
స్త్రీలకు 3మా. సరిపడు అవుషధం రు. 80 నరముల బలహీనత, జీవకణములు సరిగా లేనిపురుషులకు 1 నెల అవుషధము: రు. 65 పూర్తి వివరములకు 0.25 పై స్టాంపుపంపవలెను.
డాక్టరు ఐ. అంకమ్మరావు, ఎ. ఆర్. ఎ. సి.
పేరాల, చీరాల (పోస్టు) ప్రకాశం (జిల్లా)

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి : 38 సంచిక : 168 విజయవాడ 27-6-1973 బుధవారం 6 పేజీలు 16 పైసలు

సూర్య గ్రహణంపై పరిశీలన

నైరోబి, జూన్ 26: 177 సంవత్సరాలకు కాని మరల ఏర్పడని అపురూపం సంపూర్ణ సూర్యగ్రహణ విశేషాలను పరిశీలించడానికి కీన్యా పరిసరప్రాంతాలలోని అడవులలో శాస్త్రవేత్తల బృందాలు సన్నాహాలు చేస్తుంటే, తమ ఆరాధ్య దైవమైన సూర్య భగవానుని వారు అపహరించుకు పోతారన్న భయంతో అక్కడ గిరిజనులు గండ్రగొడ్డళ్ళవంటి ఆయుధాలతో మరొకవంక జాగరూకత వహిస్తున్నారట.

ఈ ప్రాంతంలో సూర్య గ్రహణం అతి దీర్ఘకాలం ఏర్పడుతుంది. బ్రెజిల్ నుండి హిందూ మహాసముద్ర ప్రాంతంవరకు గల 14,560 కి. మీ. దూరం వరకు ఈ గ్రహణం కనిపిస్తుంది.

తెలంగాణా సమైక్యవాదులతో పంత్ చర్చలలో ప్రతిష్టంభన

ఎటువంటి పురోగతి సాధ్యంకాని పరిస్థితి

ఛత్తే - ఛత్తే

అయ్యో! ఇంత హీనమైన ప్రణాళికను తయారు చేసినందుకు ప్రభుత్వాన్ని నిందించకండి! ఈ ప్రణాళికలన్నీ మీ సర్వేక్షణ క్రింద మీ అనుమతితో తయారైనవే!

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 26: ఆంధ్రప్రదేశ్ సమస్యపై తెలంగాణాప్రాంతానికి చెందిన కాంగ్రెస్ సమైక్యవాదులలోని ఉభయ వర్గాలవారితో కేంద్ర దేశీయాంగమంత్రి శ్రీ కె. సి. పంత్ సాగిస్తున్న చర్చలలో ఇంతవరకు ఎటువంటి పురోగతి కానరానట్టు తెలుస్తున్నది.

ఢిల్లీ సంప్రతింపులలో ప్రస్తుతానికి చెప్పుకోదగినంత సత్ఫలితం సాధ్యం కాకపోవచ్చుననే ఇక్కడి రాజకీయ వర్గాలవారువిశ్వసిస్తున్నారు.

తెలంగాణా సమైక్య వాదులలో ఒకవర్గానికి చెందిన శ్రీ కె. రాజమల్లు, ఆయన సహచరులైన శ్రీ జె.వెంగళరావు, శ్రీ పి. నర్సారెడ్డి, మరొకవర్గానికిచెందిన శ్రీ పి.వి.నరసింహారావు

ఆయన సహచరులైన శ్రీ బాణారావ్, శ్రీ బాణి క్యరావు, శ్రీ జగన్నాథరావు మైఖరులు పూర్తిగా విభిన్నమైన విషయం తెలిసినదే. ఒప్పందం అంతటిలో ముల్కీ నిబంధనలను రద్దు చేయడంతోపాటు, తెలంగాణా ప్రాంతీయసంఘాన్ని, ప్రత్యేక బడ్జెట్‌ను రద్దు చేయాలని శ్రీ రాజమల్లు వర్గీయులు కోరుతుండగా, శ్రీ పి. వి. వర్గీయులు ఈ మూడు అంశాలకు సంబంధించి, హైదరాబాద్‌ను స్వేచ్ఛా మండలంగా చేయడం ద్వారా ఒక ప్రత్యామ్నాయ పథకాన్ని రూపొందించడానికి ప్రయత్నిస్తున్నారు.

చెన్నారెడ్డి వ్యాఖ్య

ఢిల్లీలో జరుగుతున్న చర్చలపై వ్యాఖ్యానిస్తూ డాక్టర్ చెన్నారెడ్డి ఇలా అన్నారు:

తెలంగాణాసమైక్యవాదులలోని రెండు వర్గాలవారి మధ్య జరుగుతున్న పోటి ఇది క్వార్టర్ ఫైనల్స్‌గా పేర్కొనవచ్చు. దీని తర్వాత ఆంధ్ర సమైక్యవాదుల మధ్య జరిగే పోటి సెమీఫైనల్స్, ఆ తర్వాత చిట్టచివరి ఫైనల్స్ పోటి తెలంగాణా వేర్పాటు వాదులు నిర్వహిస్తారు.

పరస్పరం తెలిసిన సమైక్య రాష్ట్రానికి ఆంధ్ర ప్రాంత వేర్పాటు వాదులు సుముఖులు కాకపోయినా, తెలంగాణా వేర్పాటు వాదుల సహకారం లేకుండా దాన్ని ఆచరణలోకి తేవడం పట్ల వారు సందేహాలు వెలిబుచ్చవచ్చు. పార్టీ నాయకుడు ఉభయ ప్రాంతాల వారి విశ్వాసాన్ని సుహృద్భావాన్ని చూరకొనగలిగినవాడై ఉండాలని వారు అభిలషిస్తారు.

ఆంధ్రప్రాంతం ప్రజల ఆత్మగౌరవానికి భంగం కలుగకుండా, అదే సమయంలో తెలంగాణావారితో ఉభయ సంబంధాలకు భావులేకుండా ఉభయులకూ సంతృప్తి కలిగించగల పరిష్కారం సాధించ గలిగే అవకాశాలు ప్రస్తుతానికి అంతగా కానరావడంలేదని రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

జూన్ 28 ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణసంఘసమావేశం

ఇది ఇలా ఉండగా రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితిని సమీక్షించే నిమిత్తం ఆంధ్ర కాంగ్రెస్‌కార్యాచరణసంఘం శ్రీ బి.వి. సుబ్బారెడ్డి అధ్యక్షతన జూన్ 28వ తేదీన ఇక్కడసమావేశమవుతున్నది. శ్రీ సుబ్బారెడ్డి రేపు ఇక్కడికి వస్తున్నారు.

శ్రీ కె.సి. పంత్‌తో ఇటీవల జరిపిన సంభాషణలకు సంబంధించి శ్రీ పి. బసిరెడ్డి రేపు తన నివేదికను ఈ సమావేశంలో సమర్పిస్తారని, ప్రధానకార్యదర్శి శ్రీ ఏ. కృష్ణమూర్తినాయుడు తెలియ జేశారు.

రాష్ట్ర సమస్యపై సత్వర పరిష్కారసాధనకు చర్యలు

కేంద్ర నాయకులకు శ్రీ రఘురామయ్య విజ్ఞప్తి; తిరిగి చర్చలకై 30న హైదరాబాద్ రాక

న్యూఢిల్లీ, జూన్ 26: ముల్కీ నిబంధనల సమస్యపై ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన అనిశ్చిత స్థితికి సత్వరపరిష్కారం సాధించాలని పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ కె. రఘురామయ్య కేంద్ర నాయకులను కోరినట్లు తెలుస్తున్నది.

ఈ విషయంలో కేంద్రం సత్వరమే తగు చర్యలు తీసుకోవాలని, ఆయన గత కొద్దిరోజులుగా ఇక్కడ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్ శర్మతో ను, హోంమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌తో ను, ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్‌తో ను సమావేశాలు జరిపిన సందర్భంలో గట్టిగా అభ్యర్థించారు.

వివిధవర్గాలకు చెందిన కాంగ్రెస్ వాదులతో తిరిగి సంభాషణలు కొనసాగించి, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల ప్రజలకు ఆమోదకరమైన పరిష్కారం సాధించడంలో తోడ్పడే నిమిత్తం శ్రీ రఘురామయ్య జూన్ 30న హైదరాబాద్ వెళుతున్నారు.

కెనడా పర్యటనలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి జూన్ 20న అంటారియో రాష్ట్ర ప్రధాని శ్రీ విలియమ్స్ జి. డేవిస్‌ను కలిసి కొన్నారు. శ్రీ విలియమ్స్‌తో కలిసి ప్రధాని ఒక ట్రామ్‌లో కూర్చున్న దృశ్యాన్ని పై చిత్రంలో చూడవచ్చు.

'రష్యా, అమెరికాల ప్రభావానికి లోనై ఆసియా చీలిపోయే అవకాశం లేదు'

నిక్సన్, బ్రెజ్నేవ్ చర్చలపై ఇందిరాగాంధి వ్యాఖ్య; పాకిస్తాన్‌తోసమస్యలన్నీ సంయుక్తంగా పరిష్కారం కావాలని సూచన

రోమ్, జూన్ 26: సోవియట్—అమెరికన్ నాయకుల శిఖరాగ్ర సమావేశం ఫలితంగా ఆసియా, ఆ రెండు దేశాల పలుకుబడికి లోనై చీలిపోయే ప్రమాదం వుండదనే తాను భావిస్తున్నట్లు భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

కెనడా నుంచి స్వదేశానికి తిరిగి వస్తూ రోమ్‌లో కొద్ది సేపు ఆగిన సందర్భంగా శ్రీమతి గాంధి విలేఖరుల గోష్ఠిలో ప్రసంగించారు.

అమెరికా ప్రెసిడెంట్ నిక్సన్, సోవియట్ నాయకుడు బ్రెజ్నేవ్ శిఖరాగ్ర సమావేశం, ఆసియా ఆ రెండు దేశాల ప్రభావానికి లోనై చీలిపోవడానికి దోహదం చేయురా అని విలేఖరులు ప్రశ్నించారు.

శ్రీమతి గాంధి సమాధానం చెపుతూ ''అలా జరగదనే నేను ఆశిస్తున్నాను. పలుకుబడికి లోనయ్యే పాత విధానం ఉద్రిక్తతలను పెంచుతుంది. శాంతికి దోహదం చేయదు. ఈ విధానానికి మేము వ్యతిరేకులం. అయితే భవిష్యత్తును గురించి జోస్యం చెప్పడం ఎప్పుడూ కష్టమే. ప్రపంచంలో ఉద్రిక్తతలు సడలడానికి సైకొనే ఏ చర్యలయినా మంచివే. వాటిని మేము ఎప్పుడూ హర్షిస్తాము. అలాంటి చర్యలు ఏవైనా తీసుకునేటప్పుడు పేద దేశాలతో సహా ఇతర దేశాల ప్రయోజనాలను కూడ దృష్టిలోకి తీసుకుంటారనే మేము ఆశిస్తాము''— అని వివరించారు.

వియత్నాం శాంతి ఒప్పందం మొత్తం మీద ఆసియాపై ఎలాంటి ప్రభావం కలిగిస్తుంది— అని ప్రశ్నించగా, అది నిజమైన శాంతి అయినట్లయితే ఆసియాకు చాలా మంచిది. అయితే అది నిజమైన శాంతి అవునో కాదో ప్రస్తుతం మాకు తెలియదు — అని శ్రీమతి గాంధీ జవాబు చెప్పారు.

బాంగ్లాదేశ్‌లోని పాక్ యుద్ధఖైదీల సమస్యలు, బాంగ్లాదేశ్‌లోని బీహారీ పౌరుల సమస్యలు, పాకిస్తాన్‌లోని బెంగాలీల సమస్యల —యివన్నీ సంయుక్తంగా చర్చించాలని ఇండియా భావిస్తున్నదని ఆమె తెలియజేశారు.

పశ్చిమ రంగంలో పట్టుకున్న యుద్ధఖైదీలందరినీ ఇండియా యిదివరకే పంపించివేసింది. అయితే బాంగ్లాదేశ్‌లో పట్టుబడిన ఖైదీలు బాంగ్లాదేశ్, ఇండియా ఖైదీలు. వీరి విషయంలో ఇండియా ఏకపక్ష నిర్ణయం గైకొనజాలదు — అని భారత ప్రధాని స్పష్టం చేశారు.

సమస్య పరిష్కారానికి ఇండియా మొదటి నుంచీ చొరవ తీసుకుంటున్నదని, మానవతా దృష్టితో ఈ సమస్యల పట్ల యిటీవల ఇండియా, బాంగ్లాలు తమ సంయుక్త నైఖరిని సూచించినవని ఆమె అన్నారు.

పాకిస్తాన్‌లో బెంగాలీ పౌరులు తమ ఉద్యోగాలు కోల్పోయారని, వారు స్వదేశానికి అవసరమై వుండగా, వారిని నిర్బంధ శిబిరాలకు పంపడం జరిగిందని ఆమె అన్నారు. ఈ మూడురకాల సమస్యలనూ ఏకసమయంలో చర్చించాలని తాము భావిస్తున్నట్లు ఆమె చెప్పారు.

డాక్టరు కీసింగరు వ్యాఖ్య

నిక్సన్, బ్రెజ్నేవ్ శిఖరాగ్ర చర్చల చర్యలు అంతర్జాతీయ వ్యవహారాలలో ఈ రెండు అగ్రరాజ్యాల సంయుక్త ప్రాబల్యానికి ఎన్నటికీ దోహదం చెయ్యబోవని డాక్టర్ కీసింగర్ స్పష్టం చెశారు.

శాన్‌క్లెమెంటిలో విలేఖరులతో మాట్లాడుతూ డాక్టర్ కీసింగర్, సంయుక్త ప్రకటనలోని ప్రధానాంశాలు కూడా ఈ విషయాన్ని విస్పష్టం చేస్తున్నవని అన్నారు.

అణ్వస్త్ర సంఘర్షణల నివారణకు అమెరికా, సోవియట్‌తో చేసుకున్న ఒప్పందం గురించి అమెరికా చైనాకు తెలియజేసిందని ఆయన వెల్లడించారు. అయితే ప్రస్తుతానికి చైనీస్ నాయకులతో శిఖరాగ్ర సమావేశం జరిపే తలంపు లేదని కూడా డాక్టర్ కీసింగర్ స్పష్టం చేశారు.

ఐర్లెండు నూతనాధ్యక్షుడు

డబ్లిన్, జూన్ 26: ఈవేళ నార మనిగా ఐర్లెండ్ నూతనాధ్యక్షునిగా ఎన్నికైన శ్రీ ఎర్స్కిన్ చైల్డర్స్ నేడు పదవీ ప్రమాణం స్వీకరించారు.

'జూన్ 27 లెజిస్లేటర్ల సమావేశానికి అధికార హోదా లేదు'

శ్రీ ఎం. నారాయణరెడ్డి స్పష్టీకరణ

హైదరాబాద్, జూన్ 26: శ్రీ ఎం. తులసీదాస్ జూన్ 27 న ఏర్పాటు చేయా లనుకుంటున్న కాంగ్రెస్ లెజిస్లేటర్ల సమావేశానికి అధికార హోదాగాని, ప్రతిపత్తిగాని లేదని, అది పార్టీ తరఫున ఏర్పాటు చేస్తున్న సమావేశం కాదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కార్యదర్శి శ్రీ ఎం. నారాయణరెడ్డి నేడు స్పష్టం చేశారు.

శ్రీ ఎం. తులసీదాస్ కూడా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ మరొక కార్యదర్శి.

శ్రీ నారాయణరెడ్డి ఒక ప్రకటన చేస్తూ, ప్రస్తుతం రాష్ట్రం ఎదుర్కొంటున్న రాజకీయ సమస్యపై ఒకానొక అభిప్రాయం కలిగి, పార్టీలో ఒక వర్గానికి చెందిన శాసనసభ్యుల ప్రయివేటు సమావేశంగా దీనిని పరిగణించవలసి ఉన్నదని పేర్కొన్నారు.

శ్రీ తులసీదాస్ ఏర్పాటుచేసిన జూన్ 27 సమావేశం స్వభావ, ప్రతిపత్తులను గురించి పార్టీలో పలువురు సభ్యులు స్పష్టీకరణలను కోరినందున ఈ స్పష్టీకరణ అవసరమైనదని శ్రీ నారాయణరెడ్డి తన ప్రకటనలో వివరం చేశారు.

కొచ్చిన్, జూన్ 26 ఒకపరిష్కారం కుదిరినందున ఇక్కడ డాక్‌పనివారు 8 రోజులుగా చేస్తున్న సమ్మెను విరమించారు.

కొచ్చిన్ రేవులో సుమారు 1800 మంది డాక్ పనివారున్నారు. 20 శాతం బోనస్ కావాలని కోరుతూ వీరుసమ్మె ప్రారంభించారు.

రాష్ట్రంలోని దుర్భిక్ష ప్రాంతాల్లో కార్యక్రమాలు

గణనీయమైన పురోగతి సాధించినట్లు రాష్ట్ర స్థాయి కమిటీ పరిశీలనలో వెల్లడి

హైదరాబాద్ జూన్ 26:ఆంధ్రప్రదేశ్‌లోని అనావృష్టి, కరువు కాటకాలకు గురి అయ్యే ప్రాంతాలలో అమలుజరిగిన కార్యక్రమాలు సాధించిన ప్రగతిని బట్టి చూస్తే, దేశంలో అత్యుత్తమ మైన రీతిలో ఇవి నిర్వహింపబడినట్లు భారతప్రభుత్వంభావిస్తున్నది.

అనావృష్టికి గురిఅయ్యే ప్రాంతాలలో కార్యక్రమాల అమలుపై రాష్ట్ర స్థాయి కమిటీ ఇటీవల ఏపు సెక్రెటరీ శ్రీ ఎస్. భగవాన్‌దాస్ అధ్యక్షతన సమావేశమై ఈ విషయాన్ని వెల్లడించింది.

కేంద్ర పథకాల సాధించిన ప్రగతిని గురించి కూడా ఈ కమిటీ సమీక్షించింది. ముఖ్యంగా కర్నూలు, అనంతపురం, కడప చిత్తూరు, ఒంగోలు, మహబూబ్‌నగర్, నల్గొండ లాంటి అనావృష్టి జిల్లాలలో ఈ కార్యక్రమాలు అమలు పరచబడినవి.

1970—71 ఆఖరు నుండి అమలు పరచడం మొదలైన ఈ కార్యక్రమం ప్రస్తుత ఆర్థికసంవత్సరంతో పూర్తి అవుతుంది.

ఈ కార్యక్రమాల క్రింద, ఒంగోలు, నల్గొండ జిల్లాలు కూడా చేర్చాలని, ఈ జిల్లాలలో రు. 30 లక్షల వ్యయంతో ప్రభుత్వం నుండి హరిజనులు పొందిన భూములలో భూగర్భ జలాలను వెలికి తీయడం ద్వారా సామాజిక ఇరిగేషన్ బావుల కార్యక్రమం చేపట్టాలని పరిశీలక కమిటీ పునరుద్ఘాటించింది.

అనంతపురం జిల్లాలోనిఅనావృష్టి ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాల క్రింద నీటి సరఫరా పథకాలు, మైనర్‌ఇరిగేషన్ పనులు చేపట్టడానికి రు. 24 లక్షలు మంజూరు చేయాలని ఈ కమిటీ నిర్ణయించింది.

నాలుగు రాయలసీమ జిల్లాలకు, మహబూబ్‌నగర్ జిల్లాకు ఒక్కొక్క జిల్లాకు రు. 2 కోట్ల చొప్పున రు. 10 కోట్లు భారత ప్రభుత్వం మంజూరు చేసింది.

నల్గొండలో దేవరకొండ తాలూకాను, ఒంగోలులో కనిగిరి తాలూకాను చేర్చడానికి క్రిందటిసంవత్సరం భారతప్రభుత్వం ఆమోదించింది. వీటికి అదనంగా రు. 64 లక్షలు మంజూరు చేసింది. ఆయిదు జిల్లాలకు మంజూరు చేసిన రు. 10 కోట్లలో ఇంతవరకు సుమారు రు. 8 కోట్లు వెచ్చించారు. 1972—73లో దాదాపు అన్ని జిల్లాలలోనూ పరిస్థితులు కల్లోలంగా ఉన్నపటికీ, ఎస్. జి. ఒ. ల సమ్మె దీర్ఘకాలం కొనసాగినప్పటికీ రు. 256 లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది. ఈ సంవత్సరం కూడా రాష్ట్ర ప్రభుత్వం ఈ 5 జిల్లాలలో రు. 22 లక్షల పెట్టుబడితో కార్యక్రమాన్ని కొనసాగిస్తుంది. ఇది కాక ఒంగోలు, నల్గొండ ల్లోని కనిగిరి, దేవరకొండ తాలూకాలకు రు. 64 లక్షలు వెచ్చించబడతాయి.

ఈ కార్యక్రమం క్రింద ఇంత వరకు 2,042 మైనర్ ఇరిగేషన్ పనులు చేపట్టడం జరిగింది. వీటిలో 1,682 పనులు పూర్తి అయినాయి. రోడ్ల పనుల క్రింద 376 రోడ్ల నిర్మాణం చేపట్టారు. వీటిలో 171 పూర్తి అయినాయి.

చిన్న రైతుల అభివృద్ధి ఏజన్సీల, వ్యవసాయ కార్మికుల అభివృద్ధి ఏజన్సీల క్రింద గత కాలవనిలో పురోగతిని గురించి కూడా ఈ కమిటి సమీక్షించింది. ఈ ఏజన్సీలు విశాఖ, శ్రీకాకుళం, కడప, నల్గొండజిల్లాలలో పని చేస్తున్నవి.

రోమ్‌నుంచి ప్రధాని ప్రయాణానికి ఆటంకం

విమానంలో యాంత్రిక లోపం కారణంగా

బొంబాయి, జూన్ 26: యుగోస్లావియా, కెనడాలలో 12 రోజులపాటు పర్యటన జరిపిన అనంతరం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి రేపు తెల్లవారు జామున గం. 4.50 లకు యిక్కడికి వస్తున్నట్లు శాంతాక్రజ్ విమానాశ్రయం అధికారులు వెల్లడించారు.

విదేశీ పర్యటనానంతరం రోమ్‌లో ఒక గంటసేపు ఆగిన తర్వాత శ్రీమతి గాంధి నేటి ఉదయమే యిక్కడికి రావలసి ఉన్నది. కాని ప్రధాని ప్రయాణంచేస్తున్న ఎయి ఇండియా బోయింగ్— 707 విమానంలో సాంకేతికలోపం ఏర్పడగంత అనుకోకుండా ఆమె ప్రయాణం కొన్ని గంటల పాటు వాయిదా పడింది.

విమానంలోఏర్పడిన సాంకేతిక లోపాన్ని సవరించేటందుకు నేటి తెల్లవారుజామునే యిక్కడి నుంచి ఒక విమానంలో కొన్ని విమాన విడిభాగాలను రోమ్‌కు పంపారు.

శ్రీమతి గాంధికి రోమ్‌లో ఇటలీ ప్రధాని శ్రీ గియులియో ఆండ్రియోట్టి స్వాగతం పలికారు. ఆ తర్వాత వారిద్దరు భారత, ఇటలీల మధ్య గల సంబంధాల గురించి, భారత ఉపఖండంలోని పరిస్థితి గురించి, యూరోపులోని పరిణామాల గురించి చర్చించారు. విమానానికి మరమ్మత్తులు చేయవలసి వున్నందున ప్రధాని శ్రీమతి గాంధి ఇటలీలోని భారత రాయబారి నివాసానికి వెళ్లారు.

రోమ్‌నుంచి స్వదేశానికి ప్రధాని పయనం

రోమ్, జూన్ 26: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి రోమ్‌లో అనుకోకుండా రాత్రి పూట బస చేసిన ఎమ్మట నేడు న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ప్రధానిని తీసికొని వచ్చిన ఎయిర్‌ఇండియాక చెందిన ప్రత్యేక విమానం నిన్న సాయంత్రం ఇక్కడ దిగిన వెంటనేదానికియాంత్రికలోపం సంభవించింది.

ప్రధాని తిరిగి వచ్చిన పిమ్మటే బియ్యం వాణిజ్యంపై నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 26: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విదేశీ పర్యటన ముగించుకొని రేపు ఇక్కడకు తిరిగి వచ్చిన పిమ్మటే ఆహార ధాన్యాల దిగుమతులు, బియ్యం వ్యాపారంసాదీనానికి సంబంధించిన విధానంతోపాటు వ్యవసాయ కార్యక్రమాలకుచెందిన అన్ని అంశాలు నిర ్ణయిస్తారు. పరిస్థితులఅంచనాపై బియ్యంటోకు వాణిజ్యం సాధీనం ఆధారపడివుంటుంది. కాబట్టి ఈ విధానం గూర్చి ఇప్పుడేమీ విషయము నిర్ధారణగా చెప్పడం కష్టం అని అధికార వర్గాలవారు తెలిపారు. పత్రికలలో కేవలం ఊహాగానాలు తప్ప మరేవి ప్రచురింపబడడంలేదని ఆ వర్గాలవారు అన్నారు. టోకు వాణిజ్యం స్వాధీనం అన్ని రకాల ఆహార ధాన్యాలకు వర్తించాలని కాంగ్రెసుపార్టీ తీర్మానంలో పేర్కొన్నారు. అందు చేత గోధుమ సేకరణలో వైఫల్యాన్ని ప్రభుత్వం పరిశీలించని పక్షంలో ఈ నిబంధన బియ్యానికి కూడా వర్తిస్తుంది.

బియ్యం వాణిజ్యంస్వాధీనంపై పున: పరిశీలన వుంటుందని ఇటీవల ప్లానింగ్‌మంత్రి శ్రీ డి. పి. ధర్ అన్నారు. విధాన నిర్ణేతగా ఆయనకు ఎక్కువ తెలిసివుండవచ్చును. కాని వ్యవసాయ శాఖకు సంబంధించినంతవరకు స్వాధీనం అన్ని ఆహారధాన్యాలకు వర్తిస్తుందని ఒక అధికార వర్గం తెలిపింది.

కొద్దికాలం క్రితం జరిగిన ముఖ్యమంత్రుల

మిగతా 3 వ పేజీలో

అద్దె విలువ ప్రాతిపదికగా ఆస్తిపన్ను విధింపు

మునిసిపాలిటీలకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం

హైదరాబాద్, జూన్ 26: తిరిగి ఉత్తర్వులు జారీచేసేవరకు, 1921 ఆంధ్ర ప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) జిల్లా మునిసిపాలిటీల చట్టం క్రిందగాని, లేదా 1956 ఆంధ్రప్రదేశ్ (టి. ఏ.) జిల్లా మునిసిపాలిటీల చట్టం నిబంధనల క్రిందగాని వార్షిక అద్దె విలువ ప్రాతిపదికపై ఆస్తిపన్ను విధించే పద్ధతిని కొనసాగించాలని రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. అయితే ఆస్తి విలువ ప్రాతిపదికపై ఆస్తిపన్ను విధించాలని లోగడ జారీచేసిన ఉత్తర్వులను ప్రభుత్వం ఉపసంహరించుకున్నది.

ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ అధ్యక్షుల మండలి కార్యవర్గం నిన్న ఇక్కడ సమావేశమై అద్దె విలువ ప్రాతిపదికగా ఆస్తిపన్ను విధించాలని తాము ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తిని పరిశీలించి ఉత్తర్వు జారీచేయడంపట్ల ప్రభుత్వానికి తమ కృతజ్ఞతలు తెలియ జేశారు.

మునిసిపల్ అధ్యక్షుల మండలి ఛైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్య అధ్యక్షత వహించారు.

ప్రస్తుతం స్పెషల్ ఆఫీసర్ల పాలన క్రింద వున్న సుమారు 64 పట్టణ మునిసిపాలిటీలకు ఎన్నికలు జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించాలని మునిసిపల్ అధ్యక్షుల మండలి కార్యవర్గం తీర్మానించింది.

జూన్ 30వ తేదీతో గడువు ముగియనున్న సుమారు 14 మునిసిపాలిటీల పదవీ కాలాన్ని మరి మూడు నెలపాటు పొడిగించాలని కూడా ప్రభుత్వానికి ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది. నరసాపురం పాలకొల్లు వంటి మునిసిపాలిటీలకు అదేవిధంగా పదవీ కాలాన్ని పొడిగించడం జరిగినట్లు సమావేశం పేర్కొన్నది.

మిగతా 3 వ పేజీలో

వాతావరణం :

రానున్న 2 రోజులలో భారీవర్ష సూచన

పూనా, జూన్ 26: రానున్న రెండు మూడు రోజులలో ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాతులలో మంచి వర్షాలు పడతాయని, పూనా వాతావరణ పరిశోధనా కేంద్రం నేడిక్కడ ప్రకటించింది.

బంగాళాఖాతంలో వాయువ్యదిశగా వైఋతి రుతుపవనం బలపుంజుకొని, ఆంధ్రతీరానికి మీదుగా పశ్చిమంవైపునకు పయనించే సూచనలున్నట్లు యీ కేంద్రం ప్రకటించింది. ఈ పవన ప్రభావంవల్ల ఆంధ్రప్రదేశ్‌లో విస్తృతంగా వానలుపడ్తాయి.

మీరు నమ్ముటకు సరైన నిదర్శనము

పొనగుట కష్టమనెడి కొరుకొండ సైనిక స్కూలు పరీక్షలలో మా కాలేజీ ఫలితములు

1971 నూటికి నూరుపాళ్ళు

1972—67 శాతము 1973—90 శాతము

1973 పరీక్షలో మెరిట్‌లో పాసయినవారు

1. యస్. నరేంద్రరెడ్డి—ఆంధ్రప్రదేశ్ ఫస్టు— పరీక్ష నెంబరు 587 మహబూబాబాద్, వరంగల్ జిల్లా. 2. యం. మోహనరావు (412) 5వ రాంకు, దుద్దుకూరు ప్రకాశంజిల్లా. 3. ఇ. వీరారెడ్డి (627) 6వ రాంకు— పెదనడ్లపూడి, గుంటూరు జిల్లా 4. యం. సుబ్బారావు (ప.సం. 403—రాంకు 18) 5. కె.విజయ కుమార్ (409—19) చీరాల. 6. జి. శ్రీనివాసరెడ్డి (144—20) తాళ్ళపూడి. 7. జి. వెంకటేశ్వరరావు (129 — 30) వాగాయలంక. 8. యస్. శివశంకర్ (147 — 41) గుంటూరు. 9. కే. రవికాంత (137 — 44) గుంటూరు. 10 కె. మధుసూధన రెడ్డి (407—48 చీరాల 11 ఎ. సుబ్బారావు 141—52 గోవిందపురం 12 యస్. జిఆర్ ఆంజనేయులు (128—53) సాములపాడు 13. జె గజ్జేశ్వరరావు (91—58) పెదపాళ్ళ, తూ గో జిల్లా 14 కె. వినాయక రావు (133—59) కొరిటపాడు, గుంటూరు 15. ఎ. ప్రసాద్ (416 — 68) అడ్వకేట్ శ్రీ రామస్వామి కుమారుడు ఒంగోలు 16 రామమోహనరావు (132—45) ఆరండల్‌పేట, 17 బి సురేష్‌బాబు (413—77) ఈడుమూడి 18 ఎ. వెంకటేశ్వరరావు (130—88) ఆనపర్రు 19 వి. బాలచంద్ర, (108—94) మంగళగిరి. 20. టి. ఉమామహేశ్వరరావు (406—94) ఈడుమూడి.

పాసయిన విద్యార్థులు

21. కె. అజయ్‌బాబు, (22) యల్. సతీష్, (23) ఆర్. శివకుమార్, (24) ఎస్. ధనుంజయరావు, (25) వి. శ్రీనివాసరావు, (26) ఎస్. శ్రీనివాసరావు, (27) కఠారి ఆంజనేయులు, (28, కె. హనుమంతరావు, (29, ఎ. నరసింహారావు, (30) జి. రామకృష్ణ (ఇద్దరి ఫలితములు తెలియవలసిఉంది.
మెరిట్ లిస్టు నంబర్లు 21 న ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రకటనలో చూడవచ్చు

విజయ శంఖారావంతో పున: ప్రారంభము

నేతాజీ ట్యుటోరియల్ కాలేజి

కొరిటపాడు రోడ్ — గుంటూరు — 2

స్థాపితము : హైదరాబాద్ 1964, గుంటూరు—1967

మీడియం — ఇంగ్లీషు, తెలుగు.

తరగతులు 1 నుండి 5 వరకు, 6 నుండి మెట్రిక్, 10, ఇంటర్. కోరుకొండ, డెహ్రాడూన్, తాడికొండ స్కూళ్ళ మెరిట్ స్కాలర్‌షిప్ ప్రవేశ పరీక్షలకు మా ప్రత్యేక శిక్షణ: 1 సం. నకు 2 తరగతులు. ప్రతి విద్యార్థిపైన వ్యక్తిగత శ్రద్ధ, ప్రతిభ వంతమైన బోధన, చక్కని హాస్టలు.

ప్రిన్సిపాల్ : పాములపాటి శివయ్య బి. ఏ.

మా షోరూం ప్రథమ వార్షిక మహోత్సవ సందర్భమున మాతో సహకరించిన అభిమానులకు, మిత్రులకు మా హృదయపూర్వకమైన అభినందనములు. మాపై ఎల్లప్పుడు యిదేవిధముగ అభిమానం చూపుతూ యింకా అభివృద్ధి వచ్చునట్లు మమ్ములను దీవించ ప్రార్థిస్తున్నాము.

GWALIOR SUITING

MILL'S RETAIL SHOW ROOM
Narayan's
GWALIOR SHOWROOM
Main Road, RAJAHMUNDRY-1

వివాహాది శుభకార్యములకు కావలసిన సూటింగ్స్ వెరైటీలు సరికొత్త డిజైన్లలో అందమైన రంగులలో ఎన్నిక చేయుటకు మా షోరూంకు దయచేయ ప్రార్థన. ఎల్లప్పుడు సరికొత్త డిజైనులలో టెరిన్ షర్టింగ్సు, సూటింగ్సు, మిల్లు వారు నిర్ణయించిన ధరలకు లభింపగలవు.

మిల్లు రిటైల్ షో రూం
నారాయణ్సు గ్వాలియర్ షో రూం
మెయిన్‌రోడ్, రాజమండ్రి-1.
Phone No. 76 PP.

శ్రీ ప్రమాదీచనామ సం॥ర
జ్యేష్ఠ బహుళ ద్వాదశి
1973 జూన్ 27, బుధవారం
ద్వాదశి రా. 1—18
భరణి ఉ. 8—55
వర్జ్యం: రా 8—10 మొ 9 40వరకు

చేతనా భూమికల జంట నిచ్చెన

పై నుండి క్రిందికి, క్రిందినుండి పైకి పోవు జంట నిచ్చెనవలె ఈ అవిద్యాలోక త్రయమందు చేతనా భూమికల శ్రేణి అమరి యున్నది. జడ ద్రవ్యపు అజ్ఞానంలోనికి దిగివచ్చి తిరిగి ప్రాణాత్మ మనోవికాస ద్వారమున అనంతాత్మ చైతన్యములోనికి ఎక్కడానికి పోటెడి నిచ్చెన యిది. పూర్ణ భూమికల నుండి దివ్య జ్యోతిని, దివ్యజీవనానందమునూ క్రిందికి గొనితెచ్చు నిమిత్తమే ఈ నిచ్చెనకు పైన పడిమి భూమికలో శ్రీమాత నిలిచి యున్నది.

— శ్రీ అరవిందుడు

1973 జూన్ 27 బుధవారం

కాంగ్రెసు పక్షంలోని సమైక్యవాదుల సమావేశం

రాష్ట్ర శాసనసభా కాంగ్రెసు పక్ష సభ్యులలో సమైక్యవాదులను మాత్రం వేరుగా సమావేశపరచడానికి జరుగుచున్న ప్రయత్నాలు సమస్యా పరిష్కారానికి తోడ్పడకపోగా కాంగ్రెసుపక్షాన్ని రెండుగా విభజించడానికి మాత్రమే ఉపయోగ పడుచున్నవి. ఆంధ్ర, తెలంగాణా కాంగ్రెసు వేర్పాటు వాదులు ప్రకటించిన వివరాలను బట్టి కాంగ్రెసు పక్షంలో వేర్పాటు వాదులే మెజారిటీలో వున్నట్లు తెలుస్తున్నది. ఇప్పుడు కాంగ్రెసు పక్షంలోని సమైక్య వాదులు విడిగా సమావేశమైనప్పుడు, వీరికి మెజారిటీ లేదని వెల్లడి అయితే కేంద్ర నాయకత్వం రాష్ట్రవిభజనను ఏవిధంగా కాదన గలుగుతుందో తెలియదు. కారణాలు ఏమైనప్పటికీనీ ఇంతవరకూ కాంగ్రెసు పక్షంలోని ఆంధ్ర, తెలంగాణా వేర్పాటు సభ్యులు జాయింటుగా సమావేశం కానందున, సమైక్యాంధ్రప్రదేశ్ పరిధిలో వేర్పాటువాదులను కూడా తృప్తిపరచగల పరిష్కారాన్ని సాధించేందుకు జరిగే ప్రయత్నాలు ఫలప్రదమైతే, ఆంధ్రప్రదేశ్ విభజనను నివారింపవచ్చునన్న ఆశ కేంద్ర నాయకులకు వుంటున్నది. మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెసు పక్ష నాయకుడు అయిన శ్రీ పి.వి. నరసింహారావు ఆదేశానుసారం కార్యదర్శి శ్రీ మజ్జి తులసీదాస్ ఏర్పాటు చేస్తున్న సమైక్యవాదుల సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య తక్కువగావున్న, వెంటనే ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన వేర్పాటువాదులు సమావేశమై, ఆ సమావేశానికి ఎక్కువ మంది సభ్యులు హాజరైన అధిష్ఠాన వర్గం ఏ అభిప్రాయానికి రావలసి వుంటుందో మాజీ ముఖ్యమంత్రి విచారించి యుండవలసింది.

ప్రధాన మంత్రి పంచసూత్ర పథకాన్ని ప్రకటించడానికి పూర్వం మంత్రివర్గాన్ని, శాసనసభా కాంగ్రెసు పక్షాన్ని, ఆంధ్ర, తెలంగాణా శాఖలుగా వేరుచేయడం వలనే సమైక్యాంధ్రప్రదేశ్ పరిధిలో సమస్యలకు పరిష్కారాన్ని సాధించడం సాధ్యం కాలేదు. సమగ్రదృష్టితో విషయాలను విచారించి ఆంధ్ర, తెలంగాణా నాయకులు జాయింటు నిర్ణయానికి రాలేకపోయినారు. కాంగ్రెసుపక్ష నాయకుడుగా వున్నవారు పార్టీ సభ్యులను ఈవిధంగా వేరువేరు వర్గాలక్రింద విభజించి సమావేశ పరచడం ఎంతవరకు సమంజసమో కేంద్ర నాయకులు ఆలోచింపవలసి వుంటుంది. వాస్తవానికినాడు ఏది ఏమైనానసరే, రాష్ట్రం సమైక్యంగా వుండితీరాలని వాదించగలవారు శాసనసభా కాంగ్రెసు పక్షంలో ఎందరున్నారో తెలియదు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన సమైక్యవాదులూ, తెలంగాణా సమైక్యవాదులూ కొన్ని షరతులకు లోబడిన సమైక్యాంధ్రప్రదేశ్‌ను మాత్రమే కోరుతూ వున్నారు. ఆ షరతులపై అంగీకారం కుదరనిపక్షంలో ఈ సమైక్య వాదులు ఎందరు వేర్పాటు వాదులుగా మారిపోగలరో కూడా ఎవరూ అంచనా వేయజాలరు. అసలు కొందరు సభ్యులు ఈ ముఠా రాజకీయాలలో అనాసక్తిలేక తటస్థంగా వుండిపోయినారు. అలాంటివారిని మాజీ ముఖ్యమంత్రి ఏర్పాటు చేస్తున్న సమావేశం వేర్పాటువాదులుగా మార్చివేసే ప్రమాదం లేకపోలేదు.

శాసనసభా కాంగ్రెసుపక్షంలో సమైక్యవాదులు మెజారిటీలో లేనప్పుడు, వీరందరూ చేరి రూపొందించే పరిష్కారాన్ని అధికసంఖ్యాకులుగావున్న వేర్పాటువాదులు అంగీకరించాలని వాదించడం సబబుగాదు. ఇంతవరకు తెలంగాణా సమైక్యవాదులు ఒక అభిప్రాయానికి వచ్చిన సూచనలు లేవు. సమైక్యవాదులలోనే మూడు నాలుగు వర్గాలు వుండి, వారి అభిప్రాయాలను సమన్వయ పరచడానికి హైదరాబాద్‌లోనూ, న్యూఢిల్లీలోనూ ప్రయత్నాలు ఫలించనప్పుడు సమైక్యవాదులందరినీ సమావేశపరచడంవల ప్రయోజనం ఏముంది? అధిష్ఠాన వర్గం ఈ ఆఖరు క్షణంలో అయినా జోక్యం కల్గించుకుని శాసనసభా కాంగ్రెసుపక్ష విభజనను నివారించడం అవసరం. లేనిపక్షంలో కాంగ్రెసుపక్షంలోని వేర్పాటు వాదులందరూ విడిగా సమావేశమై ఒక నిర్ణయానికి వస్తే కేంద్ర నాయకత్వం రాష్ట్రవిభజనకే చర్యలు తీసుకోవలసిన పరిస్థితులు ఏర్పడగలవు. శాసనసభా సభ్యుల అభిప్రాయం తెలుసుకునే వీలున్నప్పుడు ప్రత్యేకించి ప్రజాభిప్రాయ సేకరణ అవసరం ఏమున్నదని కేంద్ర మంత్రి వెల్లడించిన అభిప్రాయాన్ని అధిష్ఠానవర్గం ఈ సందర్భంలో గమనింపవలసి వుంది. ఆంధ్రప్రదేశ్ అసమర్థపు నాయకత్వం చేతుల్లో పడిపోయినందుననే గోరంత సమస్యలు కొండంత సమస్యలుగా పరిణమిస్తున్నవి. ప్రస్తుత సమస్యలకు పరిష్కారాన్ని సాధించిన నాయకుడు ముఖ్యమంత్రి కావడానికి ఎక్కువ అవకాశా లున్నవని కేంద్ర నాయకులు ఆశలు కల్పించడంతో పరిస్థితులు మరింత క్లిష్టమైనవి. నేడు పరిష్కారం కొరకు ప్రయత్నిస్తున్న నాయకులు నమ్మతంకాని పక్షంలో ఇతరులు ఈ నాయకుల ప్రతిపాదనలను తిరస్కరించే ప్రమాదం వుంది. అసలు ముఖ్యమంత్రి పదవిపై ఆశగల నాయకులే ఒకరి ప్రయత్నాలను ఒకరు భగ్నం చేయడానికి కృషిచేయడం కూడా జరుగుతూవుంది. ఈ ప్రయత్నాల నుంచి పదవులపై ఆశగలవారు తప్పుకుంటే పరిష్కారం శీఘ్రంగా, సులభంగా లభించే అవకాశం కూడా వుంది. కేంద్ర నాయకులు తామూ ఒక చెయ్యి వేశామని తృప్తిపడక, పరిష్కారంకొరకు మనస్ఫూర్తిగా, నిస్వార్థంగా కృషి చేస్తున్నవారిని ప్రోత్సహించితే ఎక్కువ ప్రయోజనం వుంటుంది.

రేపు జరిగే శాసనసభాకాంగ్రెసు పక్షంలోని సమైక్యవాదుల సమావేశం రాష్ట్రసమైక్యత పరిరక్షణకు గాక రాష్ట్ర విభజనకు దారిచేస్తే అందుకు పూర్తి బాధ్యతను సమావేశ కర్తలు, అధిష్ఠాన వర్గం వహింపవలసి వుంటుంది. ఈసమావేశం జరిగిన తరువాత ఆంధ్ర తెలంగాణా వేర్పాటు కాంగ్రెసు సభ్యులు కర్తవ్యం తెలియక కూర్చోడం జరగదు.

బాంగ్లా గుర్తింపునకై పాక్ జాతీయ అసెంబ్లీలో బిల్లు

కరాచీ, జూన్ 26: మూడు షరతులకు లోబడి పాకిస్తాన్, బాంగ్లా దేశ్‌ను గుర్తించడానికై ఉద్దేశించబడిన బిల్లును పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీలో గురువారంనాడు ప్రవేశపెట్టనున్నారు.

అధికార పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ వార్తాపత్రిక 'డెయిలీ ముస్సావత్' నిన్న ఈ విషయాన్ని వెల్లడించింది.

బిల్లులో పొందుపరుస్తున్న మూడు షరతులు ఇవి: 1. ఇండియాలో ఉన్న పాకిస్తానీ యుద్ధ ఖైదీలందరినీ నిర్నిబంధంగా విడుదల చేయాలి. 2. యుద్ధ ఖైదీలపై విచారణ ప్రతిపాదనను విరమిస్తామని బాంగ్లాదేశ్ అంగీకరించాలి. 3. పూర్వపు తూర్పు పాకిస్తాన్‌లో ప్రాజెక్టులపై వెచ్చించిన విదేశీ ఋణాలను తిరిగి చెల్లిస్తామని బాంగ్లాదేశ్ వాగ్దానం చేయాలి.

ఈ బిల్లుపై జాతీయ అసెంబ్లీ రెండు రోజులు చర్చిస్తుందని అధ్యక్షుడు శ్రీ భుట్టో చర్చముగిస్తారని ఈ పత్రిక తెలియజేసింది.

ఆందోళనకరంగావున్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితి

పెరుగుతున్న ధరలు, తరుగుతున్న ఉత్పత్తులు

హైదరాబాద్, జూన్ 26: ఆర్థిక, గణాంక విషయాల శాఖ గతసంవత్సరంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి సేకరించిన సమాచారం వల్ల రాష్ట్రంలో పరిస్థితి నిరాశా జనకంగా కనిస్తున్నది. ఈ సమాచారాన్ని ఇప్పుడు ప్రచురించారు.

గతఏడాది వాతావరణ పరిస్థితులు మరింత అగాక్షీణించాయని, ఫలితంగా కనివిని ఎరుగని సంతటి దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడినాయని ఆ శాఖ పేర్కొన్నది. నైఋతిఋతుపవనాల వల్ల సంభవించే వర్షపాతంలో కోస్తా ఆంధ్ర ప్రాంతానికి 32 శాతం, రాయలసీమకు 25 శాతం, తెలంగాణాకు 39 శాతం, రాష్ట్రం మొత్తంమీద 32 శాతం తక్కువగా వర్షపాతం సంభవించింది.

వర్షాభావంవల్ల విద్యుచ్ఛక్తికి తీవ్ర కొరత ఏర్పడడంతో పారిశ్రామిక ఉత్పత్తులు దెబ్బతిన్నాయి. చక్కెర ఉత్పత్తి 78 శాతం, సిమెంటు ఉత్పత్తి 17.8 శాతం, రేయాన్ 18.8 శాతం, ఆక్సిజన్ 16.1 శాతం మేరకు పడిపోయాయి.

అయితే కొన్ని పరిశ్రమల ఉత్పత్తులలో పెరుగుదలలేకపోలేదు. ఆస్బెస్టాస్ సిమెంటు 20 3 శాతం, సిగరెట్లు 15 శాతం, కాగితం 13.6 శాతం, వనస్పతి 8.6 శాతం మేరకు ఉత్పత్తులు పెరిగాయి.

ఇక ధరల విషయానికివస్తే, పరిస్థితి బాగా క్షీణిస్తున్నది. అత్యవసర వస్తువుల ధరలు మొత్తంమీద 18 శాతానికి పెరిగాయి. ఈ పెరుగుదల చాల ఆందోళన కల్గిస్తున్నది. వరి మొదటిపంట 11 శాతం, రెండవ పంట 12 శాతం మేరకు ధరలు పెరిగాయి. కందులు 18.1 శాతం, మినుములు 13.2 శాతం, పెసలు 11.5 శాతం, చక్కెర 14.4 శాతం, ఆముదాలు 14.2 శాతం, ఉల్లిపాయలు 53.2 శాతంమేరకు ధరలు పెరిగాయి.

పల్లెపట్టులలో సరాసరి ప్రతి ఇంటికి రు 410.2 లు మేరకు రుణాలు వుండగా, పట్టణాలలో రు 75!.67 లుగా వున్నది.

సెలుంట్ థామస్ 19వ వర్ధంతి సందర్భంగా జూలై 3న విడుదల కానున్న ప్రత్యేక తపాలా బిళ్ళ

శ్రీకాళహస్తి కళాశాల సాంస్కృతికోత్సవాలు

శ్రీకాళహస్తి, జూన్ 26: శ్రీకాళహస్తిలోని స్వామి విద్యాప్రకాశానంద ప్రభుత్వ కళాశాలలో జూన్ 21 నుండి 22 వరకు రెండు రోజుల పాటు సాంస్కృతికోత్సవాలు జరిగాయి.

చివరి రోజు సభకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎం. సోమేశ్వరరావు అధ్యక్షత వహించారు. సినీరచయితలు శ్రీయుతులు ఆచార్య ఆత్రేయ, భమిడిపాటి రాధాకృష్ణ, వక్తలుగా పాల్గొన్నారు.

శ్రీ ఆత్రేయ మాట్లాడుతూ తెలుగు నాటకరంగం అణగారిపోవడానికి తెలుగు దేశంలో ఔత్సాహిక నాటక సమాజాలకు సరైన ప్రదర్శన శాలలు లేకపోవడమే నని దీనికి ప్రజాసహకారం, ప్రభుత్వ సహకారం కూడా కరువైందని, రంగస్థల నటుడుగా పేరుపొందిన వ్యక్తి సినిమా వైపుకు ఆకర్షించబడి రంగస్థలం పట్ల సవతితల్లి ప్రేమను చూపుతున్నారని అన్నారు. రంగస్థల నటుడు సినిమా వైపుకు ఎకుసొనగా రావడం వల్ల నాటక రంగం దెబ్బతింటున్నదని ఆయన అన్నారు. విద్యార్థులు అలజడులపై చూపుతున్న శ్రద్ధను విజ్ఞానరంగంపై చూపాలని మంచి నాటకాలతో ఉత్తమ ప్రదర్శనలివ్వాలని ఆత్రేయ చెప్పారు.

శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ మాట్లాడుతూ యువకులైన విద్యార్థులు తెలుగు నాటక రంగాన్ని పోషించి గత-కీర్తి ప్రతిష్ఠలు మరల వచ్చేలాగ ప్రయత్నించాలని కోరారు.

సాంస్కృతికోత్సవాల ఉపాధ్యక్షుడు శ్రీ పి. దొరస్వామినాయుడు ముఖ్య అతిథులను పరిచయం చేశారు. సహాయ కార్యదర్శి శ్రీ కె. రామయ్య వందన సమర్పణ చేశారు. సభానంతరం నాటికల పోటీలు, ఏకపాత్రాభినయ పోటీలు, విచిత్ర వేషధారణలో పోటీలు సంగీత పోటీలు జరిగాయి. విజేతలకు శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ బహుమతులం చేశారు. (మ.వి)

నందివాడలో హరిజన కాలనీ ప్రారంభోత్సవం

గుడివాడ, జూన్ 26: హరిజనులందరికీ గృహనిర్మాణ పథకాలు విస్తరింప చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, ప్రభుత్వం త్వరితగతిని యీ కార్యక్రమం పూర్తి చేయుటకుగాను, ప్రభుత్వంవారికు ఇండ్లు కేటాయింప బడిన హరిజనులు తాము కట్టవలసిన వాయిదాలు సక్రమంగా చెల్లించుట ద్వారా మిగిలిన వారికి కూడా అవకాశం కలుగచేయాలని ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు సలహాదారు శ్రీ వి. కె. రావు నిన్న సాయంత్రం ఇక్కడకు 4 మైళ్ళలో గల గుడివాడ పంచాయితీ సమితికి చెందిన నందివాడ గ్రామంలో శ్రీ వేములపల్లి వెంకటేశ్వర హరిజన కాలనికి ప్రారంభోత్సవం గావిస్తు ఉద్బోధించారు.

యల్. ఐ. సి. ఋణంతో యీ హరిజన కాలనీలో 13 ఎకరాల 2 సెంట్ల స్థలంలో ఇంటికి 1967 రూపాయలు ఖర్చుపెట్టి 45 ఇండ్లు నిర్మించారు. స్థల సేకరణకు మరొక రు 6౦,280 — లు ఖర్చయింది. స్వర్గీయ శ్రీ వేములపల్లి వెంకటేశ్వరరావు (గ్రామమునసబు) పేరిట నిర్మింపబడిన యీ కాలనీ బరంతు చేయుటకు సభ్యుల వాటా ధనమును వాటిక్రింద రూ. 20 వేల రూపాయలను పైగా శ్రీ వెంకటేశ్వరరావు కుమారుడు శ్రీ కోదండరామయ్య వెచ్చించారు. జీవిత బీమా కంపెనీ ఇచ్చిన ఋణం గాక మిగతా మొత్తం విరాళాల ద్వారా సేకరించారు. ప్రతి ఇంటి ముందు రెండు కొబ్బరిమొక్కలు నాటారు.

ప్రారంభోత్సవ సభకు కృష్ణా జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహిస్తూ యీ పథకం క్రింద ఇండ్లు కేటాయింప బడినవారు వాయిదాలు కట్టటం ఒక సమస్యగా తయారయిందన్నారు. హరిజన జనులకు ఏదో ఒక వృత్తి కల్పించి వారి రాబడి పెంచి తద్వారా వాయిదా తీర్చే విధానం ప్రభుత్వం చూడాలన్నారు.

యీ విషయంలో హరిజనులు కాలనీ మరెవ్వరైనా వారి ఆదాయం పెంచే మార్గంపై సలహాలివ్వాలె జిల్లా కలెక్టరు పరిశీలించగలరన్నారు. జిల్లా పరిషత్‌కు ప్రభుత్వం నుండి రావలసిన గ్రాంట్లను విడుదల చేసి యిట్టి పథకాలను మరింతగా అమలు పరచుటకు తోడ్పడవలసినదిగా కోరారు. గృహ నిర్మాణంలో తోడ్పడిన వారందరిని అభినందిస్తూ కాలనీ బరంతుకు, షేరు ధనం చెల్లించుటకు తోడ్పడిన శ్రీ వేములపల్లి కోదండరామయ్య ఔదార్యమును కొనియాడారు.

గుడివాడ సమితి అధ్యక్షుడు శ్రీ ఎ. వి. సుబ్రహ్మణ్యం శ్రీ వి. కె. రావు కు స్వాగతపత్రం సమర్పించారు. గ్రామ సర్పంచ్ శ్రీ వేములపల్లి కోదండరామయ్య వందన సమర్పణ గావించారు. (మ.వి.)

నిజాంసాగర్ ప్రాజెక్టు మరమ్మతులకై విజప్తి

హైదరాబాద్, జూన్ 26: నిజామాబాద్ జిల్లాలో మూడు లక్షల ఎకరాలకు సాగునీటి వసతి కల్పించే నిజాంసాగర్ ప్రాజెక్టును మరమ్మత్తులు చేయాలని, శాసనసభ్యుడు శ్రీ ఎం. నారాయణరెడ్డి నేడిక్కడ విజప్తి చేశారు.

36 సంవత్సరాల క్రితం నిర్మించిన యీ ప్రాజెక్టు ప్రస్తుతంగా ఎండిపోయి, వ్యవసాయ కార్యక్రమాలకు అంతరాయం కలిగిందని, అందుచేత వెంటనే దీని మరమత్తుపనులు ప్రారంభించి, రిమోడల్ చేయాలని, ఆయన వివరించారు.

బరేలీవద్ద రైల్వే ఉద్యోగులబైఠాయింపు

రైళ్ళ రాకపోకలకు అంతరాయం

బరేలీ, జూన్ 26 రైల్వే ఉద్యోగి పిల్లలిద్దరిని కొందరు సాధువులు అపహరించి, హత్య చేశారని, ఆ పిల్లల శవాలను తమకు అప్పగించడానికి పోలీసులు నిరాకరించినందున ఈశాన్య రైల్వేలోని బరేలి జంక్షన్ ఉద్యోగులు రైలు పట్టాలపై అడ్డంగా పడుకొనడంతో జమ్ము—ఢిల్లీ ఎక్స్‌ప్రెస్‌తో సహా మూడు రైళ్లు కొన్ని గంటలసేపు నిలిచిపోయాయి.

అయితే సమయానికి పోలీసులు వచ్చి ''ఆ పిల్లల శవాలను వారి తల్లిదండ్రులకు యివ్వడానికి యేలాంటి అభ్యంతరం లేదని'' చెప్పారు.

కాని ఆ శవాలతో తాము వూరేగింపు జరుపుతామని రైల్వే ఉద్యోగులు పట్టుపట్టారు. పోలీసులు అంగీకరించలేదు.

అప్పుడు యీ ఉద్యోగులు వూరేగింపు జరపమని హామీ యిచ్చి, శవాలను స్వాధీనం చేసుకొని, మరల ఊరేగింపు జరపటానికి ప్రయత్నించారు.

నిషేధాజ్ఞలు అమలులో వున్నందున వారి ప్రయత్నాలు ఫలించలేదు.

చివరకు ఆ శవాలను పోలీసు కస్టడీలోనే సమాధి చేశారు.

గూడూరులో స్త్రీ హత్య

గూడూరు, జూన్ 26: పశ్చిమ గూడూరులోని నరసింగరావు పేటలో జూన్ 24 వ తేదీ రాత్రి శ్రీమతి ఆదిలక్ష్మి (23) అనువామె కత్తిపోట్లకు గురియై మరణించింది. పోలీసులు ఈ హత్యకేసును రిజిస్టరు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు. ఇంతవరకు అరెస్టులేవీ జరుగలేదు.

రాష్ట్రంలో సిల్కు పరిశ్రమ అభివృద్ధికి కార్పొరేషన్

చింతపల్లిలో సదస్సును ప్రారంభిస్తూ చేనేత, వస్త్రపరిశ్రమలడైరెక్టర్ శ్రీమాలకొండయ్యసూచన

విశాఖపట్నం, జూన్ 26: రాష్ట్రంలో సిల్కు పరిశ్రమ అభివృద్ధికి తగినన్ని నిధులతో ఒక కార్పొరేషన్‌ను నెలకొల్పాలని చేనేత, వస్త్ర పరిశ్రమల డైరెక్టరు శ్రీ ఎల్.మాలకొండయ్య చింతపల్లిలో సిల్కు పరిశ్రమపై రెండు రోజులపాటు జరుగనున్న సదస్సును ప్రారంభోత్సవం జరుపుతూ సూచించారు.

రాష్ట్రమంతటినుంచీ ఈ సదస్సుకు ప్రతినిధులు హాజరయారు.

ముడిసిల్కు ఉత్పత్తి పెంచడానికి మల్బరి వృక్షాల పెంపకం పొంపొందించవలసిన ఆవశ్యకతను ఈ సదస్సు పేర్కొన్నది.

విద్యావంతులు అయిన వారికి కానివారికి కూడా ఈ పరిశ్రమ వలన ఉపాధిసౌకర్యం చేకూరే అవకాశం కలదని, ఈ పరిశ్రమలు అన్ని రంగాలలోను స్టేట్ బ్యాంక్ ఆర్థిక సహాయం లభిస్తుందనీ శ్రీ మాలకొండయ్య అన్నారు.

హిందూపురంకు చెందిన ఈ పరిశ్రమలో నిపుణుడు శ్రీ టి. పి. రావు అధ్యక్షత వహిస్తు మల్బరీ పరిశ్రమ అభివృద్ధికి రాయలసీమలోని అనంతపురం, చిత్తూరు జిల్లాలలోను, విశాఖపట్నం జిల్లాలోని ఏజన్సీ ప్రాంతాలలోను విశేష అవకాశం కలదనీ, స్టేట్ బ్యాంక్ ఇవ్వనున్న సహాయాన్ని పూర్తిగా వినియోగించుకోవాలనీ, సిల్కు పరిశ్రమ అభివృద్ధికి పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ సహాయాన్ని కోరాలనీ అన్నారు.

బళ్లారికి ఆహార ధాన్యాల అక్రమ రవాణా

నిఘా అధికారులచే 6 లారీల అటకాయింపు

హైదరాబాద్, జూన్ 25: రు. 67,000 విలువగల 488 బస్తాల సజ్జల్ని కర్నూలు జిల్లానుండి మైసూరులోని బళ్లారికి అక్రమంగా రవాణా చేస్తున్న 6 లారీలను సివిల్ సప్లయి నిఘాశాఖ అధికారులు జూన్ 20 రాత్రి అటకాయించారు. 17 మంది అక్రమ వ్యాపారులను అరెస్టు చేశారు. 6 లారీలఆహార ధాన్యాలను స్వాధీనం చేసుకొన్నారు.

నగరంలో అధికారులు 22 సి దాడిచేసి, బ్లాక్‌మార్కెట్‌లో వనస్పతి అమ్ముతును ఒక వ్యాపారిని అరెస్టు చేశారు. రు. 40 వేల్ల విలువగల 336 టిన్‌ల వనస్పతి డబ్బాలను అతనివద్ద నుండి స్వాధీనం చేసుకొన్నారు.

మహబూబాబాద్ తాలూకాలో నక్సలైట్ల కోసం గాలింపు

హైదరాబాద్, జూన్ 26: యాదగిరిజీకు చెందిన నక్సలైట్ దళం ప్రస్తుతం మహబూబాబాద్ తాలూకాలో సంచరిస్తూ, తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారని వరంగల్లు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ భాస్కరరావు తెలియ జేశారు.

తూర్పు గోదావరి జిల్లాకు చెందిన కె. నరసింహారావు దళంలో, ఇంకా మిగిలివున్న వారే ఈ యాదగిరిజీ దళంలో వున్నారు. కె. నరసింహారావు మే 12వ తేదీన పోలీసులతో జరిగిన సంఘర్షణలో మరణించాడు.

మహబూబాబాద్‌లో కొత్తదళం సంచరిస్తున్నదన్న సమాచారం అందిన వెంటనే, వారికోసం 100 మంది సాయుధ పోలీసులు పదిమంది సీనియర్ పోలీసు అధికారులనాయకత్వంతో అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు ప్రారంభించినట్లు ఆయన చెప్పారు.

భార్య హత్యానేరంపై భర్తకు యావజ్జీవ శిక్ష

కృష్ణాజిల్లా సెషన్సుజడ్జితీర్పు

విజయవాడ, జూన్ 26: గుంటూరు జిల్లా రావుచంద్రపురంకు చెందిన భీమిరెడ్డి సాంబిరెడ్డి (35) అనువానికి భార్యను హత్యచేసిన నేరారోపణపై కృష్ణాజిల్లా సెషన్సు జడ్జి శ్రీ మహమ్మద్ ఇలాంఖాన్, యావజ్జీవ కారాగారవాస శిక్ష విధించారు.

1972 జూన్ 22 వ తేదీ రాత్రి గం. 2—30ల వేళ ముద్దాయి సాంబిరెడ్డి, అతని భార్య శ్రీమతి జయలక్ష్మితో విజయవాడలోని గోపాలరెడ్డి రోడ్డులో వెడుతూ మార్గంలో ఆమెతో వివాదం పడి, ఆమె శీలాన్ని శంకించి నిచక్షణా రహితంగా కత్తిపోట్లు పొడిచి, పరారైనట్లు ప్రాసెక్యూషన్ కేసులో పేర్కొనబడింది.

1973 మే 1 వ తేదీన దాదాపు ఉదయం గం. 10 లకు ముద్దాయిని అరెస్టుచేసి కోర్టులో హాజరుపరచారు.

73-74 లో ప్రత్యేక ఉపాధి కల్పనాపథకాలకు రు.2.60కోట్లు

హైదరాబాద్, జూన్ 26: రాష్ట్ర ప్రభుత్వం 1973—74లో ప్రత్యేక ఉపాధి కల్పనా పథకాలను అమలు జరపడానికి రు. 2.60 కోట్లు మంజూరు చేయాలని నిర్ణయించింది.

జిల్లా కలెక్టర్ల సమావేశం తరువాత ఈ నిర్ణయం గైకొన్నారు.

గత సంవత్సరం ప్రత్యేక ఉపాధి కల్పనా పథకాల నిమిత్తం రు. 1.5 కోట్లు వెచ్చించడం జరిగింది. ప్రాంతంలో ఆందోళన జరుగుతున్నప్పటికీ ఈ పథకాలను అమలుజరిపినట్లు తెలియవచ్చింది.

ఇంజనీర్లలో నిరుద్యోగాన్ని తగ్గించడానికి, హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతులవారికి పూర్తిగా ఉపాధి కల్పించి వారికి ఆదాయాన్ని పెంపుచేయుడానికి ఈ పథకాలు అమలుపరుస్తారు.

రాష్ట్రంలోని 19 జిల్లాలలో (కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాలు కాక) ఐదుంవ ప్రణాళికా కాలంలో అమలుజరుపవలసిన గ్రామాభివృద్ధి, జిల్లాభివృద్ధి పథకాలను రూపొందించడానికై రాష్ట్ర ప్రభుత్వం రూరల్ ఇంజనీరింగ్, ప్లానింగ్ సర్వే పథకాలను మంజూరు చేసింది.

అంతేకాక 5 వేల కుటుంబాలకు మేలు జరిగే 18 భూవసతి పథకాలను మంజూరు చేసింది. ఈ పథకం క్రింద 5400 ఎకరాలు అభివృద్ధి అవుతాయి. 2500 మాతులు తవ్వుతారు. 1200 ఎకరాలకు నీటి సరఫరా అవుతుంది.

ఈ పథకాలలో కొన్నింటిని ప్రారంభించారు.

అంతేకాక ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల, తెగల హౌసింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డయిరీ ఫారాలు నిర్వహించే హరిజనులకు ఆర్థిక సహాయం క్రింద రు. 24 లక్షలు మంజూరు చేశారు.

ప్రభుత్వం ఆటోరిక్షాలు, సైకిల్‌రిక్షాలు కొనుక్కొని స్వయం ఉపాధి కల్పించుకునే 1641 మందికి ఆర్థిక సహాయం చేయడానికై రు. 30.76 లక్షలను హైదరాబాద్ కోఆపరేటివ్ సంస్థల రిజిస్ట్రార్‌వద్ద వుంచింది.

ఆహారధాన్యాల ధరల తగ్గింపునకు విజప్తి

రాజమండ్రిలో నిరాహార దీక్షలు

రాజమండ్రి, జూన్ 26: పెరిగిపోతున్న ఆహారధాన్యాల ధరలను తగ్గించాలని, అవినీతిని అరికట్టాలని కోరుతూ జూన్ 18, 19, 20 తేదీలలో పట్టణ కమ్యూనిస్టు సమితి, పట్టణ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్‌ల సంయుక్త ఆధ్వర్యాన వివిధ కార్మిక సంఘాలకు చెందిన కార్మికులు, కమ్యూనిస్టు కార్యకర్తలు రిలే నిరాహారదీక్షలు జరిపిన అనంతరం జూన్ 20 ఏ తేదీ సాయంత్రం డీలక్స్ హోటల్ సెంటర్‌లో బహిరంగసభ జరిగింది.

సభకు బండ్ల కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ ఎ. సూర్యారావు అధ్యక్షత వహించారు. పట్టణ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ వానపల్లి వీరాస్వామి స్వాగతంచెప్పి, సభకు విషయ పరిచయంచేశారు. జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ముళ్లపూడి సూర్యనారాయణ, కార్మిక నాయకులు శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి నేటి సంక్షోభ పరిస్థితులను కూలంకషంగా వివరించారు. (మ. వి)

గార్లపాడు యువకుల అభివృద్ధి కార్యక్రమం

మహబూబ్‌నగర్, జూన్ 26: ఇక్కడికి 8 మైళ్ల దూరంలో ఉన్న గార్లపాడు గ్రామంలో యువకులు నిర్వహించిన పనికి జిల్లాకలెక్టర్ శ్రీ ఎం. ఆసదుల్లాసయీద్ ప్రశంస లందజేశారు. క్షామనివారణ కార్యక్రమంలో యువకుల కర్తవ్యంపై నడిపిన శిబిరం వీడోలు ఉత్సవ సందర్భంగా జరిగిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ యువకులు దేశానికి వెన్నెముక వంటివారని దేశపురోభివృద్ధి కార్యక్రమాలలో వారుముందడుగు వేయాలని చెప్పారు.

పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ రామకృష్ణారెడ్డి ఇటువంటి యువకుల శిబిరాల వల్ల చాలా ప్రయోజనం కలదని చెప్పారు.

మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కె. కె. రెడ్డి సభకు అధ్యక్షత వహిస్తూ యువకుల శిబిరాలను నిర్వహించడంలోగల ముఖ్య ఉద్దేశ్యాలను తెలియచేశారు. గార్లపాడు యువకులు చేసినపనిని ఆయన మెచ్చుకున్నారు. పర్యవేక్షూసర్‌వైజరీ శ్రీ సుధాకర్ రావు కార్యక్రమ నివేదికను సమర్పించారు. రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ నరసింహం ఆటలలోగెల్చిన వారికి బహుమతులు అందచేశారు. శ్రీ ఇష్కా వసంతకుమార్ వందన సమర్పణ చేశారు. (మ. వి)

ఎ. కె. గోపాలన్‌కు గుండెపోటు

కొచ్చిన్, జూన్ 26 లోక్‌సభలో మార్క్సిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్‌కు నిన్న స్వల్పంగా గుండెపోటు వచ్చింది. ఆయనను ఇక్కడ ఒక ప్రయివేటు నర్సింగ్‌హోంలో చేర్చారు. శ్రీ గోపాలన్ మూడు, నాలుగు వారాలపాటు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సలహా ఇచ్చినట్లు తెలుస్తున్నది.

అధ్యాపకుల సమ్మె పరిష్కారానికి త్రైపాక్షిక సమావేశం

విజయవాడ, జూన్ 26: గత ఏడురోజులనుంచి జరుగుతున్నఅనుబంధకళాశాలలఅధ్యాపకులఅసోసియేషన్, పాలక వర్గాలు, ప్రభుత్వం ప్రతినిధులతో త్రైపాక్షిక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ముఖ్యంగా గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్‌కు విజ్ఞప్తి చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు వరుసగా శ్రీ మార్పు బాలకృష్ణమ్మ, శాసనమండలి సభ్యుడు శ్రీ సింగరాజు రామకృష్ణయ్యలు ఒక ప్రకటన చేశారు. అధ్యాపక శాసనమండలి సభ్యులందరూ కాలేజీ అధ్యాపకుల సమస్యలను వెంటనే పరిష్కరింపడానికి ప్రభుత్వంతో కృషి జరపాలని కూడా వారు విజ్ఞప్తి చేశారు.

వాషింగ్టన్, జూన్ 26: కంబోడియాలో యుద్ధచర్యలకై ఉద్దేశించిన అన్ని నిధులను నిలిపివేస్తూ అమెరికా సెనేట్ చేసిన తీర్మానాన్ని ప్రజాప్రతినిధులసభ నిన్న ఆమోదించింది.

అహో ప్రపంచం

శిశువు శిరస్సుపై ఫణిరాజు

నౌగావ్ 'బంగ్లా', జూన్ 26: నౌగావ్‌క సమీపంలోని ఒక గ్రామంలో ప్రజలందరూ నిస్సహాయులై చూస్తుండగా ఏడు అడుగుల పొడవుగల పెద్ద పాము 8 నెలల పసిబాలుని చుట్టచుట్టి, రెండు గంటల అనంతరం ఆ బాలుని మరక్షితంగా వదిలి, అనుమానాం రక్తం కక్కు, కొని మరణించిన సచిత్ర దంతం యిటీవల యిక్కడ వెల్లడయింది.

ఈ పాము తొలుత పసిబాలుని శిరస్సుపై పడగవుంచి, శరీరాన్ని చుట్టిందట.

పామును ఏడితే ఆఘాటికి బాలుడు మరణించ వచ్చునన్న భయంతో ప్రజలు నిస్సహాయులయారు.

కాకొంది సేపటికి ఒకరు ధైర్యంచేసి ఆ పామునుతాకగా, అది బాలునివదిలి, రక్తం వివమనం చేసుకొని మరణించింది.

ఈ గాథను యిక్కడ విచిత్రంగా చెప్పుకొంటున్నారు.

'ఆత్మ' పరిచారిక

ఇపకువి(జపాను), జూన్26: ఆత్మ ఎప్పుడూ జీవించి ఉంటుందనేవిశ్వాసంతో జపానుకు చెందిన 77 వృద్ధురాలు అక్టోబరులో మరణించిన తనభర్త భౌతికకాయానికి యిప్పటికీ పరిచర్యలుచేస్తున్న విచిత్ర ఉదంతం యిటీవల యిక్కడ తెలియ వచ్చింది.

ఈమె ప్రభుత్వ ఆర్థిక సహాయంతో జీవిస్తున్నది. అయితే యీమె వ్యవహారం పట్ల అనుమానం వచ్చిన సంక్షేమవిభాగం అధికారులు ఒకనాడు యీ వృద్ధు రాలి యింటిపై మెరుపుదాడిచేశారు.

అయితే ఆమె వీరిని లోనికి పోనీయలేదు. చివరకు పోలీసులు లోపలకు ప్రవేశించారు.

అక్కడ ఆమెభర్త భౌతికకాయం కన్పించింది. ఆతడు గుండెలో రక్తనాళాలు చిట్లిపోవడం వల్ల అక్టోబరులో మరణించినట్లు వైద్యులు పేర్కొన్నారు.

ఆ వృద్ధురాలు తన యీ వింతపర్యనికు సంజాయిషీ చెప్తూ ఆయన శరీరం మరణించిన విషయం వాస్తవమే. కాని అజరామరమైన ఆత్మను నేనుసేవిస్తున్నాను. అని వివరించింది.

తూనీగకారు

ఆకెన్, జూన్ 26: పశ్చిమ జర్మనీలోని టర్బోపోష్ సంస్థ గంటకు 390 కి. మీ. వేగంతో పయనించే సూపర్ కారు ను తయారుచేసింది. అంటే యిది తూనీగవలె అందకుండా పరుగెడుతుంది.

కొత్తరకం వివాహసమస్య

మ్యూనిచ్, జూన్ 26: ఆరు అడుగుల పొడుగుగ లయువతికి వివాహం కావడం మనదేశంలోనేకాదు విదేశాలలో కూడా కష్టమేమరి. పొడుగువారి సమస్యలు కోకొల్లలు. వీటిని పరిష్కరించే నిమిత్తం పశ్చిమ జర్మనీలో పొడుగువాళ్లక్లబ్ ఏర్పాటయింది. ఇటీవల యిది 20వ వార్షికోత్సవం జరుపుకొంది.

ఈక్లబ్‌పొడుగువారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంది.

హృద్రోగులకు శ్రీరామరక్ష

పుల్డా (ప. జర్మనీ), జూన్ 26: హృద్రోగులగుండె స్పందన స్థితిని యెప్పటికప్పుడు తెలియజేసి, అవసరమైన హెచ్చరికలు చేయగల అపురూప సాధనాన్ని ప. జర్మనీలో తయారుచేశారు.

రిస్టువాచి ప్రమాణంలోవుండే దీనిని ఎడమచేతికి పెట్టుకోవచ్చును. దీనిమండి ఎచ్చే రెండుసన్నని తీగలు ఉరఃకుహరంపై అతికిస్తారు. గుండె స్పందనకు రిస్టువాచీలోని ఎరుపురంగుదీపం వెలుగుతుంది. దీనిలో ఉండే చిన్న కంప్యూటర్ హృదయ స్పందనల ఉధృతిని తెలియజెప్పి, తగుజాగ్రత్తలకై హెచ్చరికలు చేస్తుంది.

అధ్యాపకుల కోర్కెలుతీర్చి విద్యాసంవత్సరం కాపాడండి

ప్రభుత్వానికి విద్యార్థి నాయకుల విజ్ఞప్తి

గుడివాడ, జూన్ 26: అన్నిరాయబారాలు విఫలమైన నిమ్మటనే చిట్టచివరకు ఆంధ్రప్రదేశ్ అనుబంధ కళాశాలల ఉపాధ్యాయులు జూన్ 20 వ తేదీ నుండి నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఇది చాల విచారించ దగ్గవిషయమని గుడివాడ విద్యార్థి నాయకులు, కృష్ణాజిల్లా విద్యార్థి కార్యాచరణ సమితి సభ్యులు శ్రీ టి. డి. ప్రసాద్, శ్రీ వై. యల్. ప్రసాద్ నేడొక ప్రకటన గావించారు. విద్యాసంవత్సరం రద్దు కారాదనే ఉద్దేశ్యంతో ముందుకెండలను కూడా లెక్కచేయకుండా విద్యార్థులు కళాశాలలకు హాజరగుతున్నారని, ఇది వారికి తీరని నష్టమనిన్నారు.

ఉపాధ్యాయుల కోర్కెలు న్యాయసమ్మతమైనవనీ, నెలల తరబడి జీతాలు ఇవ్వక, కాలేకడపుతో ఉపాధ్యాయులను పాఠాలు చెప్పమనటం చాల అన్యాయమనీ జీతాలు లేని కారణంచేత తమ పిల్లలకు కళాశాలలో ఫీజులు కట్టలేక, పేర్లు కొట్టివేస్తున్నా ఉపాధ్యాయులు నిస్సహాయులైనారని వీరు అన్నారు. ఇట్టి పరిస్థితులలో ఇతర విద్యార్థులకు వారు విద్యాబోధన ఏ విధంగా చేయగలరని కావున ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల న్యాయమైన కోర్కెలను తీర్చి, వారిసమ్మెను విరమింపచేయాలనీ, అట్లు చేసి విద్యా సంవత్సరాన్ని కాపాడకపోతే తర్వాత ప్రభుత్వమే బాధ్యత వహించ వలసి ఉంటుందని విద్యార్థి నాయకులు తమ ప్రకటనలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఫిష్‌ప్లేట్ల అపహరణకు రెండేళ్ళు శిక్ష

విశాఖపట్టణం, జూన్ 26 రైల్వే ఫిష్‌ప్లేట్లు దొంగిలించిన నేరారోపణపై, కె. ధనరాజు అనువానికి మూడవ అడిషనల్ జుడిషియల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేట్ 2 సంవత్సరాల కఠినశిక్ష, రు. 2000 లు జరిమానా విధించారు.

ఏ. లక్ష్మణరావు అనువానికి మేజిస్ట్రేట్ మూడు నెలలు కఠినశిక్ష విధించారు.

గృహబలం

28-6-73 గురువారం

శ్రీ ప్రమాదీచ జ్యేష్ఠ త్రయోదశి రాత్రి 10—50, కృత్తిక ఉదయం 7—35 కు, ఈరోజు వర్జ—దుర్ముహూర్తములు గమనించి ప్రయాణములు, నూతన వృత్తి స్వీకారము, వస్త్రాభరణధారణము, ఋతుశాంతి, విందులు, వాహన యానములు చేయవచ్చును

మేషం: కుటుంబంలో సుఖశాంతులు అభివృద్ధి అవుతాయి. వృత్తి ఉద్యోగాలలో ప్రోత్సాహం వుంటుంది. మాటపలుకుబడితో కార్యాలు సాధిస్తారు. భోజనసౌఖ్యం వుంటుంది.

వృషభం: అనుకూలమయినరోజు. బంధుమిత్రులను కలుస్తారు. వృత్తి ఉద్యోగాలలో తగినప్రోత్సాహం లభిస్తుంది. ఆధ్యాత్మిక విషయాలపై ఆసక్తి చూపుతారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

మిథునం: ప్రయాణాలుచేస్తారు. ప్రయత్నాలు క్రమంగా అనుకూలిస్తాయి. కుటుంబ సమస్యలు —ధన వ్యయంతప్పదు. వృత్తిలో గుప్తమార్గాల ధనాదాయం సంభవం. ముఖ్యకార్యాలు ఈరోజు పూర్తి చేయండి.

కర్కాటకం: కొంతశాంతి లభించే అవకాశం వుంది. ఆధ్యాత్మిక సంబంధమయినకృషి, సజ్జన సాంగత్యం, వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహం సంభవం. ముఖ్యకార్యాలు ఈరోజు పూర్తిచేయండి.

సింహం: వృత్తి ఉద్యోగాలలో బరువుబాధ్యతలు సక్రమంగా నెరవేర్చి అధికారుల మెప్పుపొందుతారు. సంఘంలో పలుకుబడి వల్ల కార్యసిద్ధి సంభవం. ప్రయాణాలు ఫలిస్తాయి.

కన్య: వృత్తివ్యాపారాలు లాభసాటిగా వుంటాయి. ప్రయత్నాలు — ప్రయాణాలు ఫలిస్తాయి. మీ ఆలోచనలు కలిసివస్తాయి. ఆధ్యాత్మిక చింతన ఎక్కువవుతుంది.

తుల: శుభ—పుణ్యకార్యాలకై ప్రయాణాలుంటాయి. వృత్తివ్యాపారాలలో పోటీవున్నా ప్రోత్సాహం వుంటుంది. అకాలమయిన భోజన సౌఖ్యం సంభవం.

వృశ్చికం: అనుకూలమయినరోజు. మీ ప్రయత్నాలు శీఘ్రంగా నెరవేరుతాయి. వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహం వుంటుంది. సజ్జన సహవాసం, ధర్మకార్యాసక్తి, ఆధ్యాత్మిక త్యాసంగం సంభవం.

ధనస్సు: శత్రురోగ ఋణాలప్రభావం అదుపులో వుంటుంది. ప్రయత్నాలు శీఘ్రంగా నెరవేరుతాయి. వృత్తి ఉద్యోగాలలో కొంతప్రయోజనం చేకూరుతుంది.

మకరం: శుభ—పుణ్యకార్యాలకు — కుటుంబావసరాలకు అధికవ్యయంచేస్తారు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. ఆధ్యాత్మిక విషయాలపై ఆసక్తివుంటుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

కుంభం: బంధు మిత్రులతో సమస్యలున్నా వృత్తి వ్యాపారాలలో పోటీవున్నా ప్రత్యక్షమయిన హానివుండదు. అధికాహార భక్షణంవల్ల ఆరోగ్యం భంగపడవచ్చు. జాగ్రత్తసూచన.

మీనం: అనుకూలమయినరోజు. ముఖ్యమయినపనులు ఈరోజు పూర్తిచేయండి. ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహం — స్నేహితుల సహకారం సంభవం.

మధ్యప్రదేశ్ మంత్రివర్గంలో ఆకస్మిక మార్పులు

పోర్టుఫోలియోలను పునర్విభజిస్తూ శ్రీ సేథీ ప్రకటన శ్రీ తివారీకి ప్లానింగ్ శాఖ అప్పగింత

భోపాల్, జూన్ 26: మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథి, నేడు ఆకస్మికంగా తన మంత్రివర్గ సభ్యుల శాఖలను పునర్విభజిస్తున్నట్లు ప్రకటించారు.

ఇప్పటి వరకు శ్రీ సి. పి. తివారి నిర్వహించిన అటవీశాఖను శ్రీ ఎస్. ఎస్. మ్యుషాన్‌కు అప్పగించారు. శ్రీ మ్యుషాన్ ఈ శాఖతోపాటు ఇంతకుముందున్న ఆర్థిక శాఖను కూడా నిర్వహిస్తారు.

శ్రీ తివారీకి ప్లానింగ్ శాఖ అప్పగించబడింది. ఇదివరకు గణాంక శాఖను కూడా ఆయన నిర్వహిస్తారు. శ్రీ తివారి రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడుగా కూడా ఉంటారు.

రాష్ట్రంలో వెదురు అడవులు కౌలుకు ఇచ్చినందుకు బిర్లాలు చెల్లించవలసిన రాయల్టీని నిర్ణయించే విషయమై శ్రీ తివారీ, ముఖ్యమంత్రి శ్రీ సేథి మధ్య ఉత్పన్నమైన వివాదం, గతవారం ఆఖరులో అంతమైంది. వీరు తమ అభిప్రాయ భేదాలను తొలగించుకున్నారు.

నేటి ఉదయం మంత్రివర్గ సమావేశానంతరం ముఖ్యమంత్రి శ్రీ సేథి, విలేఖరుల గోష్ఠిలో మంత్రుల శాఖల పునర్వ్యవస్థీకరణ గురించి తెలియజేశారు. అయితే, ఇటీవలి వివాదంతో, ఈ శాఖల మార్పునకు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టంచేశారు.

ఈ మార్పులు చేయమని కేంద్రం నుంచి ఆదేశాలు వచ్చినవా అని ప్రశ్నించగా, అందుకు శ్రీ సేథి, అలాంటిదేమీ లేదని బదులు చెప్పారు.

మంత్రుల శాఖలలో మార్పులను గురించి తాను కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి టెలిఫోన్ ద్వారా వివరించినట్లు కూడా శ్రీ సేథి వెల్లడించారు.

ఇదివరకు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఉన్న శ్రీ దూబే, గతవారం కేబినెట్ మంత్రిగా, ప్రమాణ స్వీకారం చేసిన తరవాత, ప్లానింగ్ ఆర్థిక, గణాంక శాఖలను నిర్వహించడం జరిగింది. ఆయనకు ఇప్పుడు ప్రజారోగ్య, ఇంజనీరింగ్ శాఖలు అప్పగించబడినవి. వీటిని ఇప్పటి వరకు ముఖ్యమంత్రి నిర్వహిస్తూ వచ్చారు

సహకార శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఉమ్రావ్‌సింగ్‌ను ఇప్పుడు అటవీశాఖ స్టేట్ మంత్రిగా మార్చారు. రెవిన్యూశాఖ స్టేట్ మంత్రి శ్రీ జముక్‌లాల్ భేడియా ఇప్పుడు సహకారం, గిరిజన సంక్షేమశాఖ స్టేట్ మంత్రిగా మారారు.

తెలంగాణా సమైక్యవాదుల ప్రతిపాదనలు శ్రీ పంత్‌కు సమర్పణ

న్యూఢిల్లీ, జూన్ 26: ఆంధ్రప్రదేశ్ సంక్షోభం పరిష్కారానికి సంబంధించి తెలంగాణా సమైక్యవాదులలో ప్రత్యర్థి వర్గాలు సమర్పించిన ప్రతిపాదనలు నేడు కేంద్రహోం శాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంతకు చేరాయి.

తెలంగాణా ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌లో అంతర్భాగంగా వుండాలని రెండు గ్రూపుల వారు కోరుతున్నారు. అయితే ముల్కీరూల్సు ప్రతిపత్తి విషయమై భేదాభిప్రాయాలు పొడచూపాయి.

ముల్కీ రూల్సు రద్దు కావాలని తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు ఛైర్మన్ శ్రీ కె. రాజమల్లు అధ్యక్షతన తన వర్గం కోరుతుండగా, మాజీ మంత్రి శ్రీ రాజారాం గ్రూపు మాత్రం ముల్కీరూల్సు వుండాలని అభిలషిస్తున్నారు.

శ్రీ రాజారాంతోపాటు ఆయన సహచరులలో ఇద్దరు—శ్రీ ఎమ్. మాణిక్‌రావు, శ్రీ ఆర్. జగన్నాథరావులు తమ ప్రతిపాదనలను నేడు స్వయంగా శ్రీ పంతకు సమర్పించారు.

మాజీ మంత్రి శ్రీ జె. వెంగళరావు, మాజీ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పి. నరసారెడ్డి శ్రీ రాజమల్లును బలపరుస్తున్నారు.

ఏకాభిప్రాయ సాధన నిమిత్తం ఈ ఆరుగురు నాయకులతో శ్రీ పంత నిన్న జరిపిన సమాలోచనలు విఫలమయ్యాయి.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీరేపు వస్తున్న దృష్ట్యా, రాజధానిలోనే వుండవలసిందిగా ఈ ఆరుగురు నాయకులను కోరడం జరిగింది

తెలంగాణా సమైక్యవాద నాయకుల భిన్నధోరణులు

ఢిల్లీలో కె. సి. పంత్‌తో రెండుసార్లు చర్చలు జరిపినప్పటికీ ఏకాభిప్రాయానికి రాజాలని స్థితి

న్యూఢిల్లీ, జూన్ 26: రాష్ట్రంలో ముల్కీరూల్ సంక్షోభంవల్ల ఉత్పన్నమైన ప్రతిష్టంభనను ఏవిధంగా తొలగించాలి అనే సమస్యపై తెలంగాణా కాంగ్రెసు నాయకులు ఐకమత్యంగా ఒక అభిప్రాయానికి రాలేకపోయారు. గత కొద్దిరోజులుగా హోంశాఖ సహాయమంత్రి శ్రీ కె. సి. పంత్‌తో వారు రెండు పర్యాయాలు చర్చలు జరిపినప్పటికీ కూడా నిర్దిష్టంగా ఎట్టి ఫలితం చేకూరలేదు.

సమైక్యవాదులైన ఈ తెలంగాణా నాయకులు తొలుత శనివారంనాడు శ్రీ పంత్‌ను కలుసుకున్నారు. నిన్నకూడా చర్చలను వారు కొనసాగించారు.

ప్రస్తుత సంక్షోభంపై తమకు ఏర్పడిన అభిప్రాయభేదాలను తగ్గించుకోవడానికి బహుశా తుది ప్రయత్నం చేసే నిమిత్తం వారు శ్రీ కె. సి. పంత్‌ను కలుసుకొని సమాలోచనలు జరపవచ్చు.

పార్లమెంటు ఆమోదించిన ముల్కీ శాసనం విషయమై ఆంధ్రప్రాంత ప్రజలలో ఏర్పడిన భయ సందేహాలను నివృత్తిచేయడం కోసం, తెలంగాణా కాంగ్రెస్ వాదులు ఎట్టి వైఖరి అనుసరించాలి అనే విషయంలో భేదాభిప్రాయాలు పొడచూపాయి.

శ్రీ కె. సి. పంత్‌తో సమాలోచనలు సాగిస్తున్న తెలంగాణా నాయకుల పేర్లు ఇవి:— తెలంగాణా ప్రాంతీయ సంఘ ఛైర్మన్ శ్రీ కె. రాజమల్లు, శ్రీయుతులు జి. రాజారామ్, పి. నరసారెడ్డి, జె. వెంగళరావు. నిన్న ఈ చర్చలలో వీరితో పాటు శ్రీ జగన్నాథరావు, శాసనసభ్యుడు శ్రీ జగన్నాథం లు కూడా పాల్గొన్నారు.

శ్రీ రాజమల్లు వర్గకంపట్ల డాక్టర్ చెన్నారెడ్డితో పాటు, లెజిస్లేచర్‌లోని ఆయన అనుచరులుకూడా సుముఖంగా లేనందున, తెలంగాణా ప్రాంతంలోని కాంగ్రెసు ఎమ్. ఎల్. ఏ. లలో మెజారిటి సభ్యులు కూడా శ్రీ రాజమల్లు పక్షాన్ని వ్యతిరేకించవచ్చునని కేంద్రం అభిప్రాయపడుతున్నది. అందువల్లనే తెలంగాణా నాయకులమధ్య ఏకాభిప్రాయ సాధనకు శ్రీ పంత్ కృషిచేస్తున్నారు. తెలంగాణా నాయకులమధ్య ఏకాభిప్రాయం ఏర్పడితే, దాని ప్రాతిపదికగా ఆంధ్రలోని సమైక్యవాదులతో చర్చలు జరపవచ్చునని శ్రీ పంత్ భావిస్తున్నారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకరదయాళ్ శర్మను కలుసుకుని, ప్రస్తుత ప్రతిష్టంభనను తొలగించడానికి గైకొనవలసిన చర్యల విషయమై ఆయనతో చర్చించారు ఆంధ్రలో పార్టీ పునరుజ్జీవనకృషి గురించి ఈచర్చలలో ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తున్నది.

శ్రీ పి. వి. నరసింహారావుతో పాటు తక్కిన తెలంగాణా నాయకులందరూ మరికొన్ని రోజులపాటు ఢిల్లీలో వుండవచ్చు. హైదరాబాద్ తిరిగి వెళ్లేముందు, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో వారు చర్చలు జరిపే అవకాశమున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతిపాలన గడువు ముగియనున్న జూలై 17 వ తేదీలోగా, రాజకీయ సంక్షోభానికి పరిష్కారం లభించే అవకాశాలు చాలా స్వల్పంగా ఉన్నట్లు పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఆగష్టు లేదా సెప్టెంబరు నాటికి రాష్ట్రపతిపాలన రద్దుచేసే అవకాశం కూడా లేకపోలేదు.

ఉభయ ప్రాంతాలవారికి ఆమోదయోగ్యమైన పరిష్కారం కుదిరినప్పటికీ, కనీసం నెలరోజుల తర్వాతగాని నాయకత్వ సమస్యను కేంద్రం చేపట్టకపోవచ్చు. ముఖ్యమంత్రిగా తెలంగాణా ప్రాంతంవారిని నియమించాలని ప్రస్తుతం యోచిస్తున్నారు. అయితే కొత్త నాయకునిగా శ్రీ పి. వి. నరసింహారావు కొనసాగుతారో లేదో అధిష్ఠానవర్గం వేరొకరిని నామినేట్ చేయనున్నదో వేచి చూడవలసిఉంది.

హైదరాబాద్ నగర భవితవ్యంపై శ్రీ పి. వి వర్గం షరతులు

హైదరాబాద్, జూన్ 26 తమ అనుమతి, ఆమోదం లేకుండా హైదరాబాద్ భవిష్యత్తును పణంగా పెట్టరాదని హైదరాబాద్‌కు చెందిన కాంగ్రెసు సమైక్యవాద లెజిస్లేటర్లు ప్రస్తుతం ఢిల్లీలో తెలంగాణా సమైక్యవాదుల ప్రతినిధిగా సంప్రతింపులు జరుపుతున్న శ్రీ జి. రాజారామ్‌కు తెలియజేశారు.

ఉస్మానియా యూనివర్సిటీ ప్రతిపత్తిని ఏ మాత్రం మార్చడానికి వీలులేదని, అది తెలంగాణా ప్రజలకు చెందినదని ఈ సమైక్యవాద లెజిస్లేటర్లు స్పష్టం చేశారు.

హైదరాబాద్‌నగరాన్ని స్వేచ్ఛా మండలంగా ప్రకటించడానికి, నగరానికి ప్రస్తుత సరిహద్దు ప్రాతిపదికగా వుండాలని వారు పేర్కొన్నారు.

నగరంలో వున్న ఉమ్మడి ఆఫీసులలో నియామకాల విషయంలో 2:1 నిష్పత్తి కొనసాగాలని, అయితే హైదరాబాద్ మునిసిపాలిటి, సిటీ వాటర్ వర్క్స్ లను స్వేచ్ఛామండలంలో చేర్చినందుకు నష్టపరిహారంగా, జిల్లాలో దాదాపు ఐదువేల మందికి ఉద్యోగాలు కల్పించడానికి అవకాశం ఏర్పరచాలని వారు సూచించారు.

ప్రధాని భవనంలో కాల్పులు

శనివారం సంఘటనపై విచారణకు ఆదేశం

న్యూఢిల్లీ, జూన్ 26: ప్రధానమంత్రి అధికార నివాస భవనంలో శనివారం రాత్రి ఆటోమేటిక్ రైఫిల్ గన్‌ను ఎనిమిది సార్లు పేల్చిన సంఘటనపై దర్యాప్తు జరుపవలసిందిగా ఢిల్లీ సాయుధ పోలీసుదళం కమాండంట్ శ్రీ ప్రకాశ్ సింగ్‌ను ఆదేశించారు.

శనివారంరాత్రి ప్రధాని నివాసంలో కాపలా డ్యూటీలో వున్న ఒక హెడ్ కానిస్టేబిల్‌వద్ద గల ఒక ఆటోమేటిక్ రైఫిల్ గన్ నుంచి 8 తూటాలు పేల్చబడినట్లు తెలిసింది.

ఆ హెడ్ కానిస్టేబిల్ తేజపాల్‌సింగ్‌ను నిర్లక్ష్యంగా వున్నాడన్నకారణంగా సస్పెన్షన్‌లో వుంచినట్లు ఢిల్లీ పోలీసు ప్రతినిధి ఒకరు తెలిపారు.

ఆవ్రో విమాన ప్రమాదానికి కారణాలు

సిబ్బంది మద్యం సేవించడమే

న్యూఢిల్లీ, జూన్ 26: గత మార్చినెలలో సికింద్రాబాద్‌లో ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఆవ్రో విమానం కూలిపోవడానికి ముఖ్యకారణం, వైమానికసిబ్బంది ఆల్కహాలు సేవించడమేనని, జస్టిస్ అల్లాడి కుప్పుస్వామి జరిపిన విచారణలో వెల్లడయింది. ఆవ్రో విమానం బయలుదేరడానికి పూర్వం, ఇన్‌స్ట్రక్టర్, శిక్షణ పొందుతున్న సిబ్బంది కూడా ఆల్కహాలు సేవించారని, వాటి ప్రభావంవల్ల వారు సవ్యంగా విమానాన్ని నడపలేకపోయారని, ఫలితంగా విమానం కూలిపోయినదని న్యాయమూర్తి తన నిర్ణయాన్ని ప్రకటించారు.

జస్టిస్ అల్లాడి కుప్పుస్వామికి ఈ విచారణలో, భారత వైమానిక దళానికి చెందిన వింగ్ కమాండర్ ఎస్. ఎస్. మల్హోత్రా, పౌర విమానయాన శాఖ మాజీ డైరెక్టర్ శ్రీ జి. సేన్‌లు సహకరించారు.

విమానం విమానాశ్రయం నుంచి బయలు దేరేటప్పుడు, విమానంలో ఎట్టి లోపంలేదని, అయితే సిబ్బంది మద్యం సేవించిన మైకంలో తప్పులు చేసిన కారణంగానే విమానం కూలిపోయినదని కోర్టు ఒక నిర్ణయానికి వచ్చింది.

యూరప్, తదితరప్రాంతాల్లో ఉద్రిక్తతల నివారణకు అవకాశాల పెరుగుదల

శిఖరాగ్ర చర్చల ఫలితంపై నిక్సన్, బ్రెజ్నేవ్‌ల సంయుక్త ప్రకటన : మధ్యప్రాచ్య సమస్యపై అంగీకారం కుదరని స్థితి

శాన్‌క్లెమెంటి (కాలిఫోర్నియా), జూన్ 26: యూరప్‌లోను, ఇతరత్రాను ఉద్రిక్తతలను నివారించే అవకాశాలు తమ శిఖరాగ్ర చర్చల ఫలితంగా పెంపొందినట్లు అమెరికా ప్రెసిడెంట్ నిక్సన్, సోవియట్ నాయకుడు శ్రీ లియొనిడ్ బ్రెజ్నేవ్‌లు నేడొక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. అయితే మధ్యప్రాచ్య సంక్షోభ పరిష్కారానికి తగు మార్గాల గురించి ఒక అంగీకారానికి రాలేకపోయినట్లు వారు తెలిపారు.

మధ్యయూరప్‌లో సేనలను తగ్గించడానికి నాటో వార్సా కూటముల దేశాల మధ్య ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మహాసభ అక్టోబర్ 3న ప్రారంభం కాగలదని వారుభయులు ప్రకటించారు.

వారం రోజుల శిఖరాగ్ర చర్చల పిమ్మట వెలువడిన సంయుక్త ప్రకటనలో మధ్య ప్రాచ్యంమినహాయించి ప్రపంచసమస్యలపరిష్కారయత్నంలో తాము తగినంతఅభివృద్ధిసాధించినట్లు ప్రకటించారు.

మధ్యప్రాచ్యం సంక్షోభం విషయంలో ఉభయ పక్షాలు ఎవరి వైఖరినివారు ప్రకటించినట్లు నిక్సన్, బ్రెజ్నేవ్‌లు తెలిపారు.

ఎట్టి అంగీకారం కుదరని విషయాలలో దౌత్యస్థాయిలో ఇట్టి భాషను వాడడం పరిపాటి.

ఈ సంక్షోభంలో సోవియట్ యూనియన్ అరబ్‌లను బలపరుస్తున్నది. ఇక అమెరికాకు ఇజ్రేల్‌తో గట్టి సైనిక, రాజకీయ సంబంధాలున్నవి.

ఈ సమస్యపై ప్రెసిడెంట్ నిక్సన్, బ్రెజ్నేవ్‌లు తమ అభిప్రాయాలను వ్యక్తంచేసి, పరిష్కారమార్గాల గురించి పరస్పరాభిప్రాయాలను తెలుసుకున్నట్లు ఈ సంయుక్త ప్రకటనలో తెలిపారు.

ఉభయ పక్షాలు ఆ ప్రాంతంలో అన్ని దేశాల (ఇజ్రేల్‌సహా) స్వాతంత్ర్య, సార్వభౌమాధికారాలకు అనుగుణంగా, పాలస్తీనా ప్రజల హక్కులను కూడా దృష్టిలో వుంచుకొని శీఘ్రంగా పరిష్కారసాధనకు తమ కృషిని కొనసాగించగలవని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

1972లో మొదటి శిఖరాగ్ర సమావేశానంతరం సాధించిన విజయాల గురించి ప్రెసిడెంట్ నిక్సన్, బ్రెజ్నేవ్‌లు చేసిన ప్రశంసాపూర్వక ప్రకటనలను ఆ సంయుక్త ప్రకటన పునరుద్ఘాటించింది.

యూరప్‌లో సుస్థిర శాంతి, తమ విధానాల పరమ లక్ష్యమని ఈ ఉభయ నాయకులు ప్రకటిస్తూ హెల్సింకీలో జూలైలో ప్రారంభం కానున్న యూరపు భద్రతా సమావేశం విజయానికి కృషి చేయగలమని ప్రతిజ్ఞ చేశారు.

యూరపులో సేనల తగ్గింపు సమస్యపై త్వరలో జరుగనున్న చర్చలకు తాము ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తున్నట్లు వారు ప్రకటనలో తెలిపారు.

రు. 63 లక్షల వ్యయంతో విశాఖలో పాల ఫ్యాక్టరీ

వచ్చే జులైలోగా ఏర్పాటు : రోజుకు 50 వేల లీటర్లు సరఫరా కాగలవని అంచనా

ఆంధ్రప్రభ ప్రతినిధి

హైదరాబాద్, జూన్ 26: వచ్చే జూలై నెలాఖరులోగా విశాఖపట్టణంలో రోజుకు 50 వేల లీటర్ల పాలను సరఫరా చేయగల ఒక పెద్ద పాల ఫ్యాక్టరిని నెలకొల్ప బోతున్నారు. దీనికి రు. 63 లక్షలు ఖర్చు కాగలదని అంచనా. ఈ ఫ్యాక్టరీ కెపాసిటీని భవిష్యత్తులో లక్ష లీటర్లకు పెంచడం జరుగుతుంది.

శ్రీకాకుళం, విశాఖ జిల్లాలకు కలిపి ఏర్పాటు చేయ తలపెట్టిన ఒక సమగ్ర పాడి పరిశ్రమాభివృద్ధి కార్యక్రమం క్రింద ఈ ఫ్యాక్టరీ ఏర్పాటు కానున్నది. దీనికి రెండు జిల్లాలలో రెండు ఫీడర్ ఫ్యాక్టరీలు కూడా వుంటాయి. ఈ సందర్భంలో రెండు జిల్లాలకు రెండు పాల సరఫరా యూనియన్లను రిజిస్టరు చేశారు. జాతీయ సహకార అభివృద్ధి కార్పొరేషన్ రు. 35 లక్షలు రుణంగా ఇస్తున్నది. మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం, రెండు పాల సరఫరా యూనియనులు సమకూర్చ వలసి వున్నది.

ఈ పెద్ద పాల ఫ్యాక్టరీవల్ల శ్రీకాకుళం విశాఖ జిల్లాలలోని గిరిజనులకు భారీ ఎత్తున ప్రోత్సాహం లభించగలదని భావిస్తున్నారు

ఈ రెండు ఏజన్సీలు ఇంతవరకు 14 000 జతల ముర్రా, ఇతర సంకరజాతి గేదెలను పంపిణీ చేశాయి. ఈ రెండు జిల్లాలలోనూ 50 మందికి పైగా వెటరినరీ సర్జన్లను నియమించారు.

నల్గొండ జిల్లాలో

నల్గొండ జిల్లాలో రు. 14 40 లక్షల వ్యయంతో రోజుకు 12,500 లీటర్ల పాలను శీతలీకరించగల ఒక ఫ్యాక్టరిని త్వరలో ఏర్పాటు చేయవచ్చునని భావిస్తున్నారు.

పరిశోధనా కార్యక్రమాలకు పరిశ్రమలపై 'సెస్సు'

వచ్చే ప్రణాళికలో రు. 400 కోట్లదాకా వసూలు చేయనున్నట్లు శ్రీ సుబ్రహ్మణ్యం సూచన

అహమ్మదాబాద్, జూన్ 26. పరిశ్రమలలో పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించే నిమిత్తం ప్రభుత్వం పరిశ్రమలపై ఒక 'సెస్సు' విధించనున్నట్లు కేంద్ర పరిశ్రముల శాఖమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ వెల్లడించారు.

అయిదవ ప్రణాళికలో దాదాపు రు. 300 నుంచి రు. 400 కోట్ల వరకు ఈవిధంగా వసూలుచేసి, ఆ సొమ్మునే తిరిగి సబ్సిడీ రూపంలో పరిశ్రమలకు అందచేయనున్నట్లు ఆయన విలేఖరులతో అన్నారు. ఈ సబ్సిడి మొత్తంలో పరిశ్రమలు తమ పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలను చురుకుగా నిర్వహించగలవు.

వివిధ రాష్ట్ర జవుళి కార్పొరేషన్లు చేపట్టిన అభివృద్ధి చెందని మిల్లులను జాతీయం చేసే విషయాన్ని గురించి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రస్తావించి, ఈ మిల్లుల నిర్వహణకు అఖిల భారత స్థాయిలో ఒక కంపెనీని ఏర్పాటు చేయాలా లేక, వీటిని రాష్ట్రాల వారీగా విభజించాలా అనే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

ఈవిషయమై ఈ ఏడాది చివరకు ఒక నిర్ణయాన్ని తీసుకోవడం జరుగుతుంది.

ప్రభుత్వం తలపెట్టిన ఉమ్మడి రంగంలో కాగితం, ఎరువుల పరిశ్రముల వంటి పెద్ద పరిశ్రమలలో నిపుణుల తోడ్పాటును పొందడం జరుగుతుంది. ఇటువంటి పరిశ్రమల నుంచి ప్రైవేటు పారిశ్రామిక వేత్తలను తొలగించాలని ప్రభుత్వం భావించడం లేదు. ఉమ్మడి రంగానికి పారిశ్రామిక వేత్తలు ముఖ్యంగా వున్నట్లు ఆయన తెలిపారు. చిన్న పారిశ్రామిక వేత్తలు ప్రోత్సహించే నిమిత్తం కూడా ఈ ఉమ్మడి రంగాన్ని వినియోగించాలన్న ఆలోచన వున్నట్లు ఆయన తెలియజేశారు.

ధరలు, వేతనాలను స్తంభింప చేయడాన్ని గురించి ప్రశ్నించగా, ప్రణాళికా సంఘం ఈవిషయమై ఒక పత్రాన్ని తయారు చేసిందని, అది ఇప్పుడు కార్మికశాఖ పరిశీలనలో వున్నదని ఆయన తెలియచేశారు.

భారతదేశంలో పరిశ్రమలను స్థాపించాలని భావిస్తున్న విదేశీ పెట్టుబడిదారులను ప్రోత్సహించడానికి సంబంధించి ప్రభుత్వం ఒక విధానాన్ని ప్రకటించగోరుతున్నట్లు శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు. పారిశ్రామిక ఉత్పత్తి మందకొండిగా వుండడానికి ముడిపదార్థాల కొరతకన్న ఎక్కువగా విద్యుచ్ఛక్తి కొరతే కారణమని, అయితే ఇప్పుడు పరిస్థితి మెరుగుపడుతున్నదని ఆయన అభిప్రాయ పడినారు.

గుజరాత్ తీరంలో మరొక నౌకా కేంద్రం

కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 26: పట్టణతీరంలో బహుశా గుజరాత్‌లో మరొక నౌకా నిర్మాణ కేంద్రాన్ని ఏర్పాటు చేయుటకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది. కేంద్ర రవాణా, నౌకానిర్మాణ మంత్రిత్వశాఖ నియమించిన నిపుణుల బృందం త్వరలోనే గుజరాత్‌ను సందర్శించి, నౌకా నిర్మాణ ప్రాంతాన్ని ఎన్నిక చేస్తారు.

సూరత్, బల్సార్, హజీరా రేవులను వీరు దర్శిస్తారు.

విశాఖ నౌకా నిర్మాణ కేంద్రం వంటి దానినే విదేశ సహాయంతో ఏర్పాటు చేస్తారు.

బియ్యం వాణిజ్యంపై నిర్ణయం

1 వ పేజీ తరువాయి

సమావేశంలో గోధుమ ధరలు గూర్చి చర్చించడంవల్ల బియ్యం స్వాధీనం ప్రస్తావనకు రాలేదు. అన్ని రాష్ట్రాలలో వరి పంటసాగు ఇప్పుడు విస్తరించినప్పటికీ, బియ్యం వ్యాపారం స్వాధీనం గూర్చి అన్ని రాష్ట్రాలు ఆలోచించడంలేదు.

గోధుమలు ఎంత మేరకు దిగుమతి చేసుకోవాలో కేంద్రం లోగడే దృఢనిర్ణయించేసింది ప్రధాని తిరిగి వచ్చిన ఎమ్మటే ఎక్కడ నుండి గోధుమలు దిగుమతి అవుతాయో, ఏ ప్రాతిపదికపై దిగుమతి అవుతాయో ప్రభుత్వం తెలియ జేయగల స్థితిలో వుంటుంది.

ఈ సందర్భంగా ఇండియా—కెనడాల సంయుక్త ప్రకటనలో ఈ మేరకుసూచన ప్రాయంగా ఈ విషయాన్ని తెలియ చేస్తున్నది. ఉభయ దేశాల ప్రధానులు గోధుమల దిగుమతి గూర్చి చర్చించారు. మామూలుగా గోధుమలు ఉత్పత్తి చేసే అమెరికా, కెనడా వంటి దేశాలలో నిల్వలు తక్కువగా వున్నప్పటికీ వివిధ మార్గాలలో ఇండియా అవసరాలు తీర్చేందుకు కృషి సాగుతున్నది.

రాష్ట్రప్రభుత్వంఆదేశం

1 వ పేజీ తరువాయి

మునిసిపల్ పరిపాలనా శాఖ డైరెక్టర్ పదవి హోదాను పెంచాలని మునిసిపాలిటీల పరిపాలనను సమర్థవంతంగా నిర్వహించగల, సామర్థ్యంగల ఒక సీనియర్ ఆఫీసర్‌ను ఆ పదవిలో నియమించాలని కూడా కార్యవర్గ సమావేశం కోరింది.

1972—73 1973—74 సంవత్సరానికి పురపాలక సంఘాల సిబ్బందికి ఒకనెల జీతం దీపావళి బోనస్‌గా చెల్లించాలని సమావేశం తీర్మానించింది.

సూర్యాపేట మాజీ మునిసిపల్ ఛైర్మన్ శ్రీ వి. నరసింహారెడ్డి మృతికి తొలుత సమావేశం తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసింది

అధికధరలకు నిరసనగా జనసంఘం ఊరేగింపు

విజయనగరం, జూన్ 26: అధిక ధరలను అదుపులో పెట్టలేని ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా జూన్ 24 న స్థానిక జనసంఘం ఆధ్వర్యంలో ఎందరో మహిళలతో సహా సుమారు 500 కార్యకర్తలు కోట జంక్షన్ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ఊరేగింపుగా వెళ్లారు. పట్టణ జనసంఘం అధ్యక్షుడు శ్రీ అనపిల్లి ప్రకాశరావు నాయకత్వం వహించారు.

హనోయ్, జూన్ 26: ఉత్తర వియత్నాంలో పర్యటనపై శ్రీ ఎ. కె. కృష్ణమీనన్ నాయకత్వాన భారత న్యాయవాదుల బృందం నిన్న ఇక్కడికి చేరుకొన్నది.

అక్టోబర్‌లో చౌ ఎన్‌లై అమెరికా సందర్శన

టోక్యో, జూన్ 26 : చైనా ప్రధాని చౌ ఎన్ లై అక్టోబర్ నెలలో అమెరికాను సందర్శించగలరని, అమెరికా ప్రెసిడెంట్ నిక్సన్ వచ్చే వసంత ఋతువులో రెండవసారి పెకింగ్ సందర్శించగలరని మాస్కోలోని క్యోడో వార్తాసంస్థ ప్రతినిధి నిన్న వెల్లడించారు. ఈ మేరకు మాస్కోలోని కమ్యూనిస్టు వర్గాలనుంచి తమకు సమాచారం అందినదని ఆయన వెల్లడించారు.

పంజాబ్‌లో హరిజనులకు కేటాయించిన భూముల ఆక్రమణ

ప్రముఖ రాజకీయవేత్తలు, ఉన్నతాధికారులకు సంబంధం కలదని దర్యాప్తు కమిటీ వెల్లడి

చండీఘర్, జూన్ 26 : పంజాబ్ రాష్ట్రంలో కాందిశీకుల భూములను పలువురు రాజకీయవాదులు, ఉన్నతాధికారులు అక్రమంగా ఆక్రమించు కొన్నట్లు వెల్లడయింది.

హరిజనులకు పంపిణీ చేయడానికి కేటాయించిన ఈ భూములను 44 మంది అక్రమంగా ఆక్రమించు కొన్నారని, వారిలో పలుకుబడి గలిగిన పెద్ద మనుష్యులు, వారి బంధువులు కూడా వున్నారని హరచంద్ సింగ్ కమిటి వెల్లడించింది.

హరిజనులకు కేటాయించిన భూములను అక్రమంగా కొనుగోలుచేసి స్వాధీనం చేసుకొన్న వారిలో పంజాబ్ వ్యవసాయశాఖ మంత్రి కెప్టెన్ రతన్‌సింగ్, పంజాబ్ విధానసభ స్పీకర్ శ్రీ దర్బారాసింగ్, పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ గుర్మీత్‌సింగ్, లోక్‌సభ సభ్యుడు శ్రీ దేవిందర్‌సింగ్ గార్చా (లూధియానా), పంజాబ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఉజాగర్‌సింగ్ (ఎం. ఎల్. ఎ.), ఒక ఐ. ఎ. ఎస్. అధికారి, పంజాబ్ సివిల్ సర్వీసు అధికారుల బంధువులు వున్నారని హరచంద్‌సింగ్ కమిటీ తన నివేదికలో పేర్కొన్నది.

ఈ భూములలో వ్యవసాయ క్షేత్రాలను ఏర్పాటు చేయడంలో అవకతవకలు, అక్రమాలు జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై ఈ కమిటి దర్యాప్తు జరిపింది. ఎనిమిదిమంది శాసనసభ్యులతో పంజాబ్ ప్రభుత్వం గత జూలైలో ఈ కమిటీని ఏర్పాటు చేసింది. 204 పేజీలుగల కమిటీనివేదికను పంజాబ్ రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ ఉమ్రావ్‌సింగ్ నేడిక్కడ విలేఖరుల సమావేశంలో విడుదల చేశారు.

అక్రమ ఆక్రమణలపై చర్య గైకొనడం జరుగుతుందని శ్రీ ఉమ్రావ్‌సింగ్ స్పష్టం చేశారు.

ఈ భూముల పంపిణీకి సంబంధించిన ఆదేశాలను, సూత్రాలను అతిక్రమించి వ్యవహరించిన అధికారులపై ప్రభుత్వం క్రమశిక్షణ చర్యను తీసుకొన గలదని ఆయన అన్నారు.

ఢిల్లీలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

న్యూఢిల్లీ, జూన్ 26: ఢిల్లీ విద్యుత్ సరఫరా సంస్థలోని 3వ తరగతి, 4వ తరగతి ఉద్యోగులు సమ్మె చేయడంవలన నేడిక్కడ విద్యుత్ సరఫరాకు తీవ్రంగా అంతరాయం కలిగింది.

ఈ సంస్థ ఛైర్మన్ శ్రీ బి. సి. కరియప్ప రాజీనామా చేయాలని కోరుతూ యీ ఉద్యోగులు యీ సమ్మెచేశారు.

సిలిగురి, జూన్ 26: పోలీసులు నిన్న ఇక్కడ ఒక ఇంటిపై దాడిజరిపి పాకిస్తానీ గుర్తులు గల బోలెడంత మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

CMVS-82-304 K TEL

సంగ్రహ ప్రకటనలు

ఎడ్యుకేషనల్

ACCOUNT TEST (ANDHRA PRADESH) — Guides for Parts: I, II, Executive Officers & P.W.D. Officers Tests available. Apply: Account Test Institute, 12/1-B, Police Commissioner's Office Road, Egmore, Madras-600008.

రామకృష్ణా ట్యుటోరియల్ కాలేజీ ఒంగోలు.

పున: ప్రారంభం — జూలై — 10 తేదీ.
ప్రిన్సిపాల్ — కె. వి. నరసింహారావు, ఎం.ఏ.ఎల్ ఎల్.బి.

వైద్యము

కడుపు నొప్పులు (ఆపరేషన్ లేకుండా) పురుషుల వరములు బలహీనత, సుఖవ్యాధులు) స్త్రీల వ్యాధులకు గ్యారంటీ చికిత్స.
రవీంద్ర నర్సింగ్‌హోం, (రిజిష్టర్డు) చీరాల, ఒంగోలు జిల్లా, ఫోన్: 259.

అమ్మకం

ప్రారంభంలోనే సొమ్ము చెల్లించనగత్యం లేకుండాను ఇతర వాయిదా పద్ధతులలోను 'మోడీ' మిషన్లు లభించగలవు. వెల్డింగ్ (ట్రాన్స్‌ఫార్మర్లు) లేతులు, ప్రింటింగ్, బాండ్‌సాలు అతిప్రశస్తమైనవి—కారు చౌక దక్షిణాదిని వేలాదిరా మెషీన్లు పనిచేస్తున్నాయి !! అయిదేళ్ల గ్యారంటీ. తక్షణం డెలివరీ. 'మోడీ' 68/జి పోస్ట్ ఆఫీసు స్ట్రీట్, మద్రాసు—1.

FINANCIAL

భూరావి కట్టడము, షాపులు థియేటరు వ్యాపారములు, మిల్లులు, ఫ్యాక్టరీలు, స్టాంపు కీ పన్నులపై వడ్డీ రాయితీ అభివృద్ధి నిమిత్తము అనుబంధ రూపాయలు లక్షల రూపాయలకు పెట్టుబడి లభించగలదు.
వివరములకు: SHAH & COMPANY 107 C. P. Tank Road. Bombay-4 ఉత్తరములు ఇంగ్లీషులోనే వ్రాయవలెను, ఫోన్ నెం. 339092

ఏజంట్లు కావలెను

రు. 500 — నెలకు పెట్టుబడి లేకుండా సంపాదించండి వివరములకు వ్రాయండి.
Preet Textiles Ludhiana

1974 బొమ్మల కాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను 200 పైగా ఆకర్షవంతమైన డిజైన్లు 40% వరకు కమీషను సంప్రతించండి
Vivekanatha Trading Corporation, Sivakasi (S India)

1974 స్లేజ్ పేపర్ బొమ్మల కాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను.
THERES CALENDERS, P.B. No 157 SIVAKASI

కేలెండర్లు, లేబిల్స్‌కు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. చక్కటి కమీషన్. ఇంగ్లీషులో వ్రాయండి.
JAYANTI ART OFFSET PRINTEPS 27 MATHI ST, SIVAKASI

మా రంగురంగుల బొమ్మల కాలెండర్లకు మంచి కమిషన్‌పై ఆర్డర్లు కాన్వాసు చేయుటకు ఏజంట్లు కావలెను. ఇంగ్లీషులో వ్రాయండి.
The Champion Litho Press, Post Box No. 184, Sivakasi

మా ప్రచురణలు ఆంధ్రప్రభ డెయిలీ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సండేస్టాండర్డు ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక స్క్రీన్‌లను యీ క్రింది చోట్ల తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు ఏజంట్లు కావలెను.
1. తాడికొండ గుంటూరు జిల్లా
2. విజాంపోగర్ నిజామాబాద్ జిల్లా

సర్క్యులేషన్ మేనేజరు
ఆంధ్రప్రభ ప్రైవేట్ లిమిటెడ్, గాంధీనగర్, విజయవాడ— 3

టెండరు నోటీసు

ఆంధ్ర యూనివర్శిటీ
No. A IV (1)/9457/73
వాల్తేరు, తేదీ: 19.6.73
టెండర్లకు ఆహ్వానం

ఆంధ్ర యూనివర్శిటీ సౌత్‌కాంపస్ లోని నాగార్జున హాస్టల్ 2వ అంతస్తు విద్యుదీకరణకు (Electrical Installation) సీలువేయబడిన టెండర్లు రిజిస్ట్రార్ ఆంధ్ర యూనివర్శిటీ, వాల్తేరు వారిచే 23.7.1973 తేదీ సాయంత్రం 4.00 గంటల వరకు స్వీకరించబడును షెడ్యూల్సు, స్పెసిఫికేషన్లు రిజిస్ట్రార్ నుంచి వాటి ఖరీదు క్రింద రు 4— దరఖాస్తులో పాటు చెల్లించి పొందవచ్చును.
వి.ఏ. నరసింగరావు,
అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఫైనాన్స్

పుస్తకములు

"అధునాతన కుటీరపరిశ్రమలు" తెలుగు పుస్తకము. అనేక లాభదాయకమైన 'కుటీరపరిశ్రమల' వివరములు వ్రాసినారు. దీనివలన చాలామంది ప్రతినెలా వేలకు వేలు సంపాదించుచున్నారు. దీనియందు 224 పుటలు గలవు. వెల రు. 10. రెండవది 464 పుటలు వెల రు. 16. తపాలాఖర్చు 3.00
Cottage Industry (NP-30) P.B. No. 1262, Anguri Bagh Market, Delhi-6.

అమ్మకం

కార్వేటినగరం పంచాయతీకి సంబంధించిన గ్రామీణ కర్మాగార్ల (R. C. Work Shop) యంత్రములు, మరియు చేతి పరికరములు 4—7—73 వ తేదీ ఉదయం 10—00 గంటలకు సమితి కార్యాలయముమునద్ద బహిరంగముగా వేలముద్వారా అమ్మబడును. వేలంలో పాల్గొనదలచినవారు రు. 2000—లు ధరావత్తు కట్టి పాటలో పాల్గొనవలెను యంత్రములు మరియు పరికరములు, ముందుగావచ్చి చూచుకోనవచ్చును. ఆఖరు పాటదారు పాట ఖాయపడిన వెంటనే వేలం మొత్తము సొమ్ము పూర్తిగా చెల్లించవలెను.
ఇట్లు,
కార్వేటినగరము, ఎన్ ఎస్ రెడ్డి,
తేది 20 6 73 మండల వికాసాధికారి

టెండరు నోటీసు

గ్రామ పంచాయితీ కార్యాలయము
పాకాల తేదీ 20—6—73
Roc No 120/73 A I

చిత్తూరుజిల్లా పాకాల గ్రామ పంచాయతీకి 1973—74 వ సం నకు కావలసియుండు ఈక్రింది వస్తువులు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు 6—7—73 వ తేదీసాయంకాలము 3 గంటలవరకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే పంచాయితీ ఆఫీసునందు తీసుకొనబడును. రాబడిన టెండర్లు అదేరోజున 3—30 గంటలకు టెండరుదారుల సమక్షమున తెరువబడును. వస్తువులు పంచాయితీ ఆఫీసునందు డెలివరీ యివ్వవలెయును. ప్రతి అయిటమునకు రు. 100—00 డిపాజిట్ చెల్లించవలయును. డిపాజిట్లు చెల్లించని, సకాలమునరాని టెండర్లు స్వీకంచబడవు. టెండరు ఫారములు పాకాల గ్రామ పంచాయతీ కార్యాలయమునుండి నేరుగాగాని, తపాలాద్వారాగాని 1—4—73 తేదీలోగా ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకోవచ్చును.

అయిటము నెం 1
1. 40 వాట్సు స్క్వేర్పు బల్బులు (ఫిలిప్సు కంపెనీ)
2. 2' ట్యూబులైటు 20 వాట్సు (ఫిలిప్సు కంపెనీ)
3. 20 వాట్సు స్టార్టర్లు
4) 250 walts M. V. Lamp బల్బులు
5) Record Holder Locking Type

అయిటము నెం. 2
1. స్టేషనరీ సామానులు (లిస్టు మేరకు)

అయిటము నెం. 3
1. బ్లీచింగ్ పౌడరు.
2. ఫినాయిలు
3. వరిగడ్డి, సెనగపిండి
4. సున్నపుపొడి, తట్టలు, పారలు.

పాకాల, (సం) టి. యం. వెంకటరాయులు, తేది. 20.6.73. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

పంచాయితీ సమితి, జమ్మలమడుగు.

జమ్మలమడుగు సమితి ప్రాథమిక పాఠశాలకు సప్లయిచేయుటకు క్రింద కనబరచిన సైజుగల టైముపీసులు కావలయును. కాన సప్లయి చేయు ఏజంట్లనుండి సీల్డు టెండర్లు కోరడమైనది. టెండర్లు తేదీ 7—7—73 జమ్మలమడుగు బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరుగారికి అందచేయవలయును. సదరు టెండర్లు ఆదినమే సాయంత్రము 4 గంటలకు పరిశీలింపబడును.

టైమ్‌పీసు పేరు
1. H. E. S. with Alaram
సైజు 4 అంగుళములు వ్యాసము
2. Jazz with Alaram
సైజు 3½ అంగుళములు వ్యాసము
3. Golden Star with Alaram
సైజు 4 అంగుళములు వ్యాసము
4. West clock with Alaram
సైజు 3½ అంగుళములు వ్యాసము
5. Smith with Alaram
సైజు 4 అంగుళములు వ్యాసము

(Sd) Ragunatha Reddy,
Block Development Officer,
Jammalamadugu.

ఆర్. ఒ. సి. నెం. 436/ 72

ప. గో. జిల్లా పరింపూడి గ్రామ పంచాయితీ ఆఫీసునకు 5 హెచ్.పి. సింపన్ కంపెనీ మోనోబ్లాక్ మోటారున్ను దానికి కావలసిన పైపులు కపిలింగులు. వగైరా అవసరమైన సామానులు సప్లై చేసి బోరువద్ద బిగించి ప్రైలువేసి వప్పగించుటకు గాను సీలు వేసిన టెండర్లు ది 2—7—73 సోమవారం సాయంకాలం 2—00 గంటలవరకు శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని సదరు పంచాయితీ ఆఫీసులో తీసుకొనబడి అదే రోజు సాయంకాలం 2—30 గంటలకు హాజరైన టెండరుదార్లు లేదా వారి ఏజంట్ల సమక్షములో తెరువబడును. డిపాజిట్టు చెల్లించని టెండర్లు అంగీకరించబడవు. టెండరు షరతులు ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెల్సుకొనవచ్చును.
డిపాజిట్టు రు. 100.00
EXECUTIVE OFFICER,
Gram Panchayat,
Parimpudi (Koyyalagudem),
Polavaram Tq. W. G. Dt.

జ్యోతిష్యము

మంయాళ హస్త సాముద్రికశాస్త్రవేత్త కొన్నిరాష్ట్రాల బహుమతులుపొందిన శ్రీమహాదేవి ఉపాసకులు కిషన్‌స్వామి వచ్చివున్నారు. బృందావన్‌లాడ్జి, విజయవాడ 2. 10.7.73 వరకు.

ప్రకటన

భద్రాచలం ఎన్. జి. ఒ. సంఘ ఆఫీసు బేరర్ల ఎన్నికలు ది. 1.7.73 సాయంత్రం 4 గంటలకు 'ఎన్.జి.ఒ. హోమ్' లో జరుగును.
పోటీ చేయు సభ్యుల నుండి నామినేషన్లు ఆ రోజు ఉ. 9 గం. నుండి 10 గం. మధ్య ఎన్.జి.ఒ. హోమ్‌లో రిటర్నింగు అధికారిచే స్వీకరించబడును.
2. సభ్యులందరు ఎన్నికలలో పాల్గొనవలసినదిగా కోరడమైనది.
భద్రాచలం, ఎం. కృష్ణమూర్తి,
25 6 73 అడ్‌హాక్ ప్రెసిడెంట్

టెండరు నోటీసు

ది పాలకొల్లు కో ఆపరేటివ్ అగ్రికల్చర్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటి లిమిటెడ్ పూలపల్లి — పశ్చిమ గోదావరి జిల్లా

పై సొసైటికి 96% అంతకుమించి రెం 3 కలిగిన 7(0 మెట్రిక్ టన్నుల ద్రోణాచలం లేక పిడుగురాళ్ల సున్నపురాయిని సప్లై చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి.
సున్నపురాయి ఫ్యాక్టరీలో తూచి అప్పగించుటకు టన్ను 1 కి రేటును తెలియపర్చవలెను. టెండరుతోపాటు రు. 1000 — నగదుగాని బ్యాంకు డ్రాఫ్టు రూపములోగాని ధరావత్తు చెల్లించవలెను. టెండర్లు తేదీ 16—7—1973 సాయంత్రం 5 గంటల వరకు తీసుకొనబడును.
ఏటెండరునైనను అంగీకరించుటకు గాని, నిరాకరించుటకుగాని మేనేజింగ్ డైరెక్టరుగారు అధికారము కలిగియున్నారు. టెండరు షరతులు యితర విషయములు ఆఫీసు పని చేయు వేళలలో రు. 2 — చెల్లించి పొందవచ్చును.
పూలపల్లి (సం.) కె. జె. వెంకోబరావు,
22.6.1973 మేనేజింగ్ డైరెక్టరు.

వేలము నోటీసు

ది పాలకొల్లు కో ఆపరేటివ్ అగ్రికల్చర్ అండ్ యిండస్ట్రియల్ సొసైటి లిమిటెడ్ నెం. ఎఫ్. 21 రు పూలపల్లి పశ్చిమ గోదావరి జిల్లా.

పై సొసైటి తాలూకు ఈదిగువ వివరింపబడిన మోటారు వాహనమును ది. 16—7—73 న తేదీ మధ్యాహ్నము 2 గంటలకు పై సొసైటీవారి పంచదార ఫ్యాక్టరీ ఆవరణములో మేనేజింగ్ డైరెక్టరు గారిచేగాని లేదా వారిచే అధికారము పొందిన వారిచేగాని "ఉన్నది ఉన్నట్లు ఉన్న చోటునే" అను పద్ధతిపై బహిరంగ వేలము విక్రయించబడును.

అంబాసిడర్ కారు
1. తయారుచేసిన వారి పేరు — హిందూస్తాన్ మోటార్సు — అంబాసిడర్— మార్కు — 2
2. తయారు చేసిన సంవత్సరము 1967
3. పన్నుల వివరము: 31—3—1974 వరకు పన్నులు చెల్లించబడినవి.
4. ఇన్సూరెన్సు వివరము: 8—1—1974 వరకు ఇన్సూరు చేయబడినవి.
5. వాహనము స్థితి: రన్నింగ్ కండిషన్‌లో నున్నది.

పై వాహనమును ది. 16.7.73వ తేదీ ఉదయం 11 గంటలనుండి 1 గంట వరకు ఫ్యాక్టరీ ఆవరణలో తనిఖీ చూసుకొనవచ్చును.
పాటలో పాల్గొను వారు రు. 1000 — లు ధరావత్తు చెల్లించవలెను. ఏకారణము చెప్పకుండగనే పాట ఖాయపరచుటగాని, తిరస్కరించుటకుగాని మేనేజింగ్ డైరెక్టరుగారికి అధికారము గలదు.
ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.
పూలపల్లి, (సం.) కె. జె. వెంకోబరావు,
22.6.1973. మేనేజింగ్ డైరెక్టర్.

ది ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

(రామగుండం డివిజను)
(భారత ప్రభుత్వ సంస్థ)

సవరణ

8—6—73 తేదీని సీనియర్ టెక్నీషియన్ క్రేయునీల ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ చేసిన మా ప్రకటనను గమనించ కోరెదము.
ఈ క్రింది అర్హతలు కలవారు కూడా దరఖాస్తు చెయ్యవచ్చును.
మెట్రిక్యులేషన్‌కు పిదప కెమికల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా 50% అంతకు మించిన మార్కులతో.
తొలి ప్రకటనలోని ఇతర షరతులు, నిబంధనలలో మార్పులేదు. దరఖాస్తులు స్వీకరించే తుది తేదీ 15—7—1973 వరకు పొడిగించబడింది.

రోడ్డు రవాణా అభివృద్ధికి కొత్త పద్ధతులు, నిబంధనలు

ప్రవేశపెట్టాలని రాష్ట్ర లారీ ఓనర్సు సభలో తమిళనాడు రవాణాశాఖమంత్రి శ్రీ రామచంద్రన్ సూచన

కాకినాడ, జూన్ 26: ఆంధ్రప్రదేశ్ లారీఓనర్సు అసోసియేషన్ ద్వితీయ మహాసభలు జూన్ 22, 23 తేదీలలో యిక్కడ సూర్య కళామందిరంలో జరిగాయి.
మొదటిరోజు సాయంత్రం శ్రీ వై. బి. రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ దేవిసెట్టి వీర్రాజు ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. వివిధ జిల్లాల నుండి 200 మంది ప్రతినిధులు హాజరయ్యారు.
ప్రధాన కార్యదర్శి శ్రీ పి. కేశవరావు కార్యదర్శి నివేదికను సమర్పించారు.
రెండవ రోజు జరిగిన మహాసభకు అనేక ప్రాంతాలనుండి లారీ యజమానులు, మోటారు ఆపరేటర్లు దాదాపు రెండువేల మంది హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ శ్రీ గురుదాసు సభకు అధ్యక్షత వహించారు. తమిళనాడు రోడ్డు రవాణా శాఖా మంత్రి శ్రీ ఎన్. రామచంద్రన్ సభను ప్రారంభించారు. శ్రీ దేవిసెట్టి వీర్రాజు అది నుండి తాము చేసిన కృషిని వివరించారు. ఆయనే స్వాగతం పలికారు. శ్రీ పి. కేశవరావు నేడు లారీ యజమానులు కోరుతున్న ముఖ్యమైనవి 23 అంశాలతో కూడిన ఒక వినతి పత్రాన్ని ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌కు సమర్పించారు.
అసోసియేషన్ తరపున శ్రీ గురుదాసు, శ్రీ ఎన్. రామచంద్రన్, శ్రీ జి. హనుమంతనాయుడుగార్లకు పట్టుశాలువలతో సన్మానం చేశారు. పోలీసు సూపరింటెండెంటు శ్రీ జి. హనుమంతనాయుడు, మోటార్ ట్రాన్స్‌పోర్టు ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.
మంత్రి శ్రీ ఎన్. రామచంద్రన్ సభను ప్రారంభిస్తూ మనమంతా ద్రావిడ సంతతికి చెందినవారమని, సాంఘిక, సాంస్కృతిక సంబంధాలు ఎన్నో ఉన్నాయని, మనలో తెలుగు, తమిళ భేదభావాలు లేవని అన్నారు. భారత దేశంలో రహదారుల క్రమం పరిశీలిస్తే చెప్పుకోదగ్గ అభివృద్ధి జరగలేదని, ప్రధానంగా గ్రామీణ రహదారులు అభివృద్ధి చెందలేదని, అని మెరుగుపడితేనే ఎగుమతి, దిగుమతులను రవాణా వ్యాపారం సుగమమవుతుందని ఆయన అన్నారు. ట్రాఫిక్‌కు చెందిన కొత్త కొత్త పద్ధతులు నిబంధనలు అనేకం రూపొంది, యింకా నూతన సంస్కరణలు ప్రవేశపెట్టవలసి ఉన్నదని మంత్రి శ్రీ రామచంద్రన్ చెప్పారు.
శ్రీ గురుదాసు మాట్లాడుతూ సమర్పించిన వినతి పత్రంలోని ప్రతి అంశాన్నిదీర్ఘంగా ఆలోచించి, లారీ యజమానులకు న్యాయం చేకూరేటట్లు ప్రయత్నించగలనని అన్నారు. కోర్టు నిర్ణయాలు అమలు జరపటంలోనూ, మైసూర్ల లారీ యజమానులకు కొరత లేకుండా సరఫరా చేయించడంలోను, శక్తివంచన లేకుండా చర్యలన్నీ తీసుకోగలనని ఆయన చెప్పారు.
శ్రీ హనుమంతనాయుడు జాతీయ జీవితంలో రోడ్డు రవాణా అతి ప్రధానస్థానం వహించిందని అన్నారు శ్రీయుతులు యద్దనపూడి రామబ్రహ్మం, సి. వి. కె. రావు ఎం. ఎల్. ఎ. కూడా మాట్లాడారు. శ్రీ పి. కేశవరావు వందన సమర్పణ చేశారు.
ఆంధ్రప్రదేశ్‌లో రెండు టైర్ ఉత్పత్తి ఫ్యాక్టరీలను స్థాపించాలని కోరుతూ యింకా అనేక తీర్మానాలు చేశారు.

స్కాలర్‌షిప్పుల చెల్లింపునకు ప్రభుత్వ నిశ్చయం

హైదరాబాద్, జూన్ 26: రాష్ట్ర ప్రభుత్వం 1972 జూన్ నుండి 1973 మార్చి వరకు వివిధ పథకాల క్రింద యివ్వవలసిన ఉపకార వేతనాలను చెల్లించడానికి నిశ్చయించిందని, గవర్నరు సలహాదారు శ్రీ జటీన్ నిన్న యిక్కడ సాప్తాహిక వార్తా గోష్ఠిలో తెలిపారు.
ఆంధ్ర ప్రాంతంలో జరిగిన ఉద్యమం కారణంగా పాఠశాలలు సరిగా పనిచేయనందున విద్యాసంవత్సరాన్ని 1973 జులై వరకు పొడిగించారని, ఆందోళన వల్లనే విద్యార్థులకు 'స్కాలర్‌షిప్'లు చెల్లించలేదని, ఆయన వివరించారు.

ఐ.ఏ.ఎస్. అధికారుల స్థాయిలో ఎలక్ట్రికల్ ఇంజనీర్లకు వేతనాలు

హైదరాబాద్ సభ విజ్ఞప్తి జూలైలో ఆందోళనకు నిర్ణయం

హైదరాబాద్, జూన్ 26: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎలక్ట్రికల్ యింజనీర్ల సంఘం ప్రత్యేక కమిటి శ్రీ బి. సోమన్న చెట్టి అధ్యక్షతనమొన్నయిక్కడ సమావేశమై ఐ. ఎ. ఎస్. అధికారులతో సమానంగా వేతనాలు యిచ్చి, తమ స్థాయిని పెంచాలని ప్రభుత్వాన్ని కోర్తూ తీర్మానించింది.
దక్షిణ ప్రాంతంలో యీ యింజనీర్లకు బాగా తక్కువగా పే స్కేల్సు వున్నాయని, మూడవ వేతన నిర్ణాయక సంఘం నివేదిక మేరకు పునరాలోచనచేసి ఎలక్ట్రికల్ యింజనీర్లకు ఐ. ఎ. ఎస్. స్థాయి వేతనాలు యివ్వాలని, యీ తీర్మానంలో స్పష్టం చేశారు.
పంజాబ్, కేరళ రాష్ట్రాలలో విద్యుత్ యింజనీర్లకు మంచి జీతాలు చెల్లిస్తుండగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం వీరి జీతాల స్కేళ్ళను సవరించలేదు.
ఈ విభాగంలో ఇంజనీర్లు అసంతృప్తిగా పనిచేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం తగు చర్య తీసుకొనని పక్షంలో వీరిలో ఆణిగివున్న అసంతృప్తి ప్రజ్వరిల్లి యెలాంటి ఉద్యమాన్నికైనా, ఆందోళనకైనా దారితీయగలదని, యీ తీర్మానంలో హెచ్చరించారు.

విద్యుత్‌బోర్డు పునర్నిర్మాణం

విద్యుచ్ఛక్తి బోర్డులలో ఇంజనీర్లకు ద్వితీయ ప్రాధాన్యం యివ్వడం వలన అవి సరిగా విధులు నిర్వర్తించలేక పోతున్నాయని, అందుచేత విద్యుచ్ఛక్తి విభాగం ఇంజనీర్లు అధ్యక్ష కార్యదర్శి, సభ్యులుగా వుండేటట్లు రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డును పునర్నిర్మించాలని యీ సభ మరొక తీర్మానంలో కోరింది.

ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు

దేశంలో విద్యుత్ సంక్షోభాన్ని పరిష్కరించి, ఐయిదవ ప్రణాళికాకాలంలో నిర్దేశించిన 20 వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి కేంద్రంలో విద్యుచ్ఛక్తి వ్యవహారాల పరిశీలనకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని మరొక తీర్మానంచేసింది.
విద్యుత్ ఉత్పత్తి, సరఫరా వ్యవహారాలను యదేచ్ఛగా పరిష్కరించుకొందుకు అనువుగా రాష్ట్రాల విద్యుచ్ఛక్తిబోర్డులకు, కేంద్ర విద్యుచ్ఛక్తి అధికారులకు పూర్తి అధికారాలు వుండాలని కోరింది.
రిటైర్ అయిన యింజనీర్లనుతిరిగి వియమించడం గాని, పదవీకాలం ముగిసినవారిని కొనసాగించడం కాని చేయరాదని 1964 నుండి ప్రమోషన్లు వచ్చిన ఇంజనీర్ల సర్వీసులను రెగ్యులరీ చేయాలని యీ సమావేశం కోరింది.
ఉద్యోగాలలో చేరిన స్వల్పకాలంలోనే మరణించిన విద్యుత్ సిబ్బంది కుటుంబాలకు సహాయం చేసే నిమిత్తం సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

జూలై 3వ వారంలో ప్రదర్శన

అఖిలభారత విద్యుత్ యింజనీర్ల సమాఖ్య ఆదేశానుసారం జూన్ 27వ తేదీన నల్ల బాడ్జీలు ధరించడానికి, విద్యుత్ విభాగంలో తమ దుస్థితికి నిరసనగా జులై 3వ వారంలో సెక్రటేరియెట్ వద్ద ప్రదర్శన జరపాలని, జూలై 4వవారంలో ఒక రోజు మూకుమ్మడిగా సెలవు పెట్టాలని నిర్ణయించారు. అయితే ఈ సెలవు రోజున విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగదని వీరు హామీ యిచ్చారు.

రైల్వే స్కౌట్స్ రాష్ట్రమండలి సమావేశం

హైదరాబాద్, జూన్ 26: దక్షిణ మధ్య రైల్వే స్కౌట్ రాష్ట్ర మండలి స్థానిక రైల్ నిలయంలో ఇటీవలయిక్కడసమావేశమయింది.
ఈ రైల్వే విభాగం స్కౌట్ అండ్ గయిడ్ చీఫ్ కమిషనర్ శ్రీ బి. కె. బాట్లీయావాలా హుబ్లి, షోలాపూర్, విజయవాడ, సికింద్రాబాద్‌లనుండి వచ్చిన ప్రతినిధులకు ఆహ్వానం చెప్పారు.
ఆయన తన ప్రసంగంలో గతసంవత్సరంలో యీ మండలి చేసిన కృషిని సమీక్షించారు.
భారత స్కౌట్ అండ్ గైడ్స్ రాష్ట్ర మండలి అధ్యక్షురాలు శ్రీమతి రూపకోట్ ప్రసంగించారు.
అయిదవ ప్రణాళికా కాలంలో తమ కార్యక్రమాల విస్తరణ, మెరుగుదలల గురించి యీ మండలి చర్చించింది.

భారత ప్రభుత్వము

డిపార్టుమెంటు ఆఫ్ స్పేస్
సివిల్ ఇంజనీరింగ్ డివిజన్
(శ్రీహరికోట, మద్రాసు.
6 వ అంతస్తు, శాస్త్రిభవన్,
35, హాడోస్ రోడ్, మద్రాసు—6

Tender Notice No. CED|CE|14 17 18 19 20/73-74, dt. 20.6.73

సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, శ్రీహరికోట (వయా) సూళూరుపేట, నెల్లూరు జిల్లా వద్ద యీక్రింది పనులు చేయుటకు ఇటువంటి భారీపనుల నిర్వహణలో అనుభవంకలిగిన కాంట్రాక్టరులనుంచి సీలువేయబడిన టెండర్లు ఆహ్వానించబడుతున్నవి.

వరుస నెం.	పని వివరము	సుమారుగా ఖరీదు రు	ఎర్నెస్టుమనీ ధరావతు రు	టెండరుడాక్యుమెంట్లఖరీదు రు
1.	శ్రీహరికోట ఐలెండ్‌వద్ద మోడ్యులర్ టైపు బిల్డింగ్స్‌కు స్టీల్ కోలమ్స్, ట్రస్సుల ఫ్రీ ఫాబ్రికేషన్ (పోత)	1,40,000 —	3,500 —	10+ అమ్మకంపన్ను
2.	శ్రీహరికోట ఐలెండు వద్ద మోడ్యులర్ టైపు బిల్డింగ్‌కు కప్పు (రూఫ్) జాయిస్టులు— లింటెల్స్, విండోసెల్స్ మరియు మూలియన్స్‌వంటి ఆర్.సి.సి. ఐటముల ఫ్రీ కాస్టింగ్.	78,000 —	1,950 —	5+ అమ్మకంపన్ను
3.	శ్రీహరికోట ఐలెండులో SPROB వద్ద ఎల్లిప్టికల్ రోడ్డు మరియు ఇంటర్నల్ సర్వీస్ రోడ్లు ఎత్తైన గట్లకు లాటరైట్ రూఫ్ స్టోన్ రివెట్‌మెంటు సమకూర్చుట.	70,000 —	1,750 —	5+ అమ్మకంపన్ను
4.	కొత్త చేనునుంచి కరిపేట— వరకు గల ఫీడర్ రోడ్డుకు — సర్ఫేస్ డ్రస్సింగ్ (2 పూతలు)	63,000 —	1,575 —	5+ అమ్మకంపన్ను
5.	టెలిమిట్రీ జోన్ నుంచి బేరిపేట వరకు గల రోడ్డుకు ఎఫ్. జి ఎం మరియు గ్రావెల్ బెరమ్సుతో నల్లతారు పూత	33,500 —	838 —	5+ అమ్మకంపన్ను

పైన పేర్కొన్న నిర్ణీత ధరను చెల్లించి షరతులు, టెండరు డాక్యుమెంట్లు దిగువ సంతకందారు ఆఫీసునుంచి, మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, శ్రీహరికోట, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి ఆఫీసునుంచి 27—6—1973 నుంచి 14—7—1973 వరకు ఆఫీసు పనిచేసే ఏరోజున అయినా ఉదయం 10 00 గంటలకు, సాయంత్రం 4—00 గంటలకు మధ్య పొందవచ్చును టెండర్లు పెట్టదలచినవారు పైన వివరించినట్టి భారీపనుల నిర్వహణకు తగిన సాంకేతిక సాధన సంపత్తి, సిబ్బంది బలం కలదని టెండరు డాక్యుమెంట్లు కోరే దరకాస్తుతో-పాటే దాఖలా చూపాలి.
టెండర్లు కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, 6 వ అంతస్తు, శాస్త్రి భవన్, 35, హాడోస్ రోడ్, మద్రాసు—6 వారిచే 16—7—73 తేదీ మధ్యాహ్నం 2—30 గంటలవరకు స్వీకరించబడి ఆయనచే తన ఆఫీసులో అదేరోజున టెండరుదారు— లేదా వారి ప్రతినిధుల సమక్షంలో 3—00 గంటలకు పిమ్మట తెరువబడును
ఈక్రింద పేర్కొన్నవి జతపరచబడని టెండర్లు తిరస్కరింపబడును

ఏ) అక్కౌంట్స్ ఆఫీసర్, సివిల్ ఇంజనీరింగ్‌డివిజన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్, మద్రాసు 6 —పేర పైన సమాపించబడిన ఎర్నెస్టుమనీ రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా గ్యారంటీ షెడ్యూలు బ్యాంకునుంచి తీసుకున్న డిపాజిట్ కాల్‌రిసీట్ లేదా డిమాండ్ డ్రాఫ్టు— గమనిక. ఎర్నెస్టుమనీ క్రింద నగదు చెక్కులు, బ్యాంకు గ్యారంటీలు అంగీకరించబడవు.
బి.) పి. డబ్ల్యుయు.డి. సి. పి. డబ్ల్యుయు. డి లేదా ఎం. ఇ. ఎస్ ల అప్రూవుడుజాబితాలలోని కంట్రాక్టరుల విషయంలో తాము తగినంత అర్హతలు కల ఏక్లాసుకు చెందినదీ సూచించే దాఖలా జతపరచాలి.
సి.) వాలిడ్ ఇన్‌కంటాక్సు సర్టిఫికెట్. ఏటెండరునైనా లేక అన్ని టెండర్లను ఏకారణము తెలుపకనే తిరస్కరించడానికి, ఏదేన్యేరు ఏజెన్సీలకు సాక్షికంగా-అలాటు చెయ్యడానికి, కన్‌స్ట్రక్షన్ ఇంజనీరుకు అధికారంకలదు.
ఎర్నెస్టుమనీ టెండరు డాక్యుమెంట్లలో సూచించబడినవిధంగా టెండర్లతో పాటే పంపాలి. ఎర్నెస్టుమనీ ధరావతు జతపరచబడని టెండర్లు తిరస్కరించబడగలవు.

కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్,
సివిల్ ఇంజనీరింగ్ డివిజన్,



డీలర్లు కావలెను

మెస్సెంజర్ రేడియో
మరియు ఆంప్లిఫయర్స్‌కు



సహవాస—2 బాండ్లు

ఆంప్లి ఫయర్
(ఏ/సి—కమ్ — బ్యాటరీ)
ఉత్పత్తి చేసిన వారు
ఎస్ డి ఇంజనీరింగ్ వర్క్సు,
50 ఏ, కంకుర్‌గాచ్చి రోడ్డు,
కలకత్తా—54.

సంగ్రహ ప్రకటనలు

ఎడ్యుకేషనల్

సెంట్ జోసెఫ్స్ హైస్కూలు
రెంట చింతల, గుంటూరు జిల్లా

పూర్తి అర్హతలుగల ఒక గ్రేడు 1 తెలుగు పండితుడు, ఒక గ్రేడు 2 తెలుగు పండితుడు కావలెను. సర్వీసు లెక్కలోనికి తీసుకొనబడును. అన్ని వివరములతో దరఖాస్తులను జూలై 6 లోపల దిగువవారికి పంపవలెను.
కరస్పాండెంట్.

ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్లుయు. డి.
టి. బి. పి. సర్కిల్, అనంతపూర్,

చిట్ టెండరు నోటీసు నెం. 1080 ఎం. తేదీ 13-6-1973.

దిగువ వివరించిన పనులకు రిజిస్టర్డు కాంట్రాక్టరుల నుంచి (10—7—1967 తేదీ జి.ఒ.ఎం.ఎస్. నెం. 1077 ప్రకారం రిజిస్టరైన వారు) సూపరింటెండింగ్ ఇంజనీరు పి.డబ్ల్యు.డి. టి.బి.పి. హెచ్.ఎల్.సి. సర్కిల్ అనంతపూర్‌వారిచే 20—7—1973తేదీ మధ్యాహ్నం 3గంటలు (భారత కాలమానం) వరకు సీలువేయబడిన టెండర్లుస్వీకరించబడును.

వ.నెం.	పనివివరము	ఎర్నెస్టుమనీ డిపాజిట్టు	టెండరు షెడ్యూల్సు ఖరీదు అమ్మకం పన్ను సహా	క్రింద తెలిసిన పద్దులకు టెండర్ షెడ్యూల్ ఖరీదు ఎర్నెస్టు మనీ జమకట్ట వలసిన ఆఫీసరు పేరు.	టెండరు షెడ్యూల్సుకు దరఖాస్తు చేసే తుది తేదీ	షెడ్యూల్సు సప్లయి చేసే చేసే వ్యవధి	పూర్తి చేయు గడువు	టెండరు పెట్టే అర్హత గల కంట్రాక్టరు తరగతి.
1	2	3	4	5	6	7	8	9
1.	గుండ్లపల్లి రెగ్యులేటర్ లోని 6 వెంట్స్(వెంట్స్)కు హాయిస్టు వగైరాతో పూర్తిగా సాలింగ్ షట్టర్స్ ఫాబ్రికేషన్ (పోత) ఎరెక్షన్.	రు. 5 650	రు. 51—50	ఎగ్జిక్యూటివ్ యింజనీరు పి.డబ్ల్యు.డి. హెచ్.ఎల్.సి. డివిజన్ కనేకల్.	9—7—1973	12—7—73 నుంచి 16—7—73	15నెలలు	భారత ప్రభుత్వంచే గాని ఏ రాష్ట్ర ప్రభుత్వంచేనైనా గాని అప్రూవు చెయ్యబడిన పేరుపొందిన తరంలో క్లాసు 1,2, 3 కాంట్రాక్టరులు.

2. టెండర్లు 20—7—1973 తేదీ మధ్యాహ్నం 3—15 గంటలనుంచి తెరువబడినప్పుడు టెండరుదారులు లేదా వారి అధికారంపొందిన ఏజంట్లు హాజరుకావచ్చును.

3. టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి. టి.బి.పి. హెచ్.ఎల్.సి. సర్కిల్, అనంతపూర్ వారి ఆఫీసు వద్ద పైన పేర్కొనబడిన వ్యవధిలో దరఖాస్తుపై లభించగల నిర్ణీత ఫారంలోనే పంపవలెను.

4. టెండరు షెడ్యూల్సు కోసం పంపే దరఖాస్తులతోపాటు టెండరు షెడ్యూల్సు ఖరీదు పి.డబ్ల్యు.3 అదరి రెవిన్యూ హెడ్‌కు జమకట్టిన చలాను గాని 5వ కాలంలో తెలియజేయబడిన విధంగా ఎగ్జిక్యూటివ్ యింజనీర్, పి.డబ్ల్యు.డి. పేర తీసుకున్న డిమాండు డ్రాఫ్టు గాని జతపరచవలెను.

5. టెండరు డాక్యుమెంట్ల ఖరీదు ఏ పరిస్థితిలోను వాపసు యివ్వబడదు.

6. టెండరు డాక్యుమెంట్లు టెండరుదారు ప్రత్యేకంగా తన దరఖాస్తులో కోరిన అదనంగా టెండరు షెడ్యూల్సు ఖరీదుతోపాటు రు. 4—00లు చెల్లిస్తేగాని పోస్టులో పంపబడవు. టెండరు డాక్యుమెంట్లు పోస్టులో పంపినపుడు అవి పోయినా అందడంలో ఆలస్యమైనా దిగువ సంతకందారు బాధ్యత వహించరు.

7. టెండర్లతో పాటు ఎర్నెస్టుమనీ 'రెవిన్యూ డిపాజిట్స్' పద్దుకు ట్రెజరీలో చెల్లించి తీసుకొన్న చలాను జతపరచవలెను. లేదా 5వ కాలంలో సూచించబడిన విధంగా ఎగ్జిక్యూటివ్ యింజనీరు పి.డబ్ల్యు.డి. పేర డిమాండు డ్రాఫ్టునైనా జతపరచవలెను.

8. టెండరుదారు టెండర్లకు ఇన్‌కంటాక్సు వెరిఫికేషన్ సర్టిఫికెట్ కూడాజతపరచవచ్చు.

9. టెండర్లను పూర్తిగాగాని భాగంగాగాని అంగీకరించుటకు తిరస్కరించుటకు సూపరింటెండింగ్ యింజనీరు అధికారం కలిగివున్నారు.

10. టెండర్లు పెట్టదలచిన వారు 10—7—1967 నాటి జి.ఒ. ఎం. ఎస్ నెం. 1077 ప్రకారం కాంట్రాక్టరుగారి రిజిష్టరైన దాఖలా లేదా పేరుపొందిన సంస్థగా భారత ప్రభుత్వంగాని ఏ రాష్ట్రప్రభుత్వమైనాగాని అప్రూవు చేసిన దాఖలా కూడా చూపవలెను.

(సం.) టి. నబిసాహెబ్,
సూపరింటెండింగ్ యింజనీరు పి.డబ్ల్యు.డి.,
టి.బి.పి. హెచ్.ఎల్.సి. సర్కిల్ అనంతపురం.

కడప పోలీస్ కాల్పులపై సాక్ష్య సేకరణ సమాప్తి

జూన్ 28 నుంచి మూడురోజులు వాదనల అనంతరం ప్రభుత్వానికి కమిషన్ నివేదిక

కడప, జూన్ 26: కడప ఎన్. జి. వో. ల తాత్కాలిక హోం వద్ద మార్చి 19వ తేదీన జరిగిన పోలీసు కాల్పులపై విచారణ జరుపుతున్న న్యాయమూర్తి శ్రీ ఇనాథ్‌రెడ్డి కమిషన్ కేంద్ర రహస్య పోలీసు బ్యూరో అధికారిని, ఆ సంఘటనకు సంబంధించిన పత్రాలను దాఖలు చేసి, ప్రమాణం చేసి సాక్ష్యం కూడా ఇవ్వవలసిందని ఆదేశించి ఆయనకు విస్మయం కలిగించారు.

ఈ దర్యాప్తులో కమిషన్ సాక్ష్య సేకరణను ముగించింది. కమిషన్ జూన్ 28 నుంచి మూడు రోజులపాటు వాదనలను విని, ఆ తరవాత ప్రభుత్వానికి తన నివేదికను సమర్పిస్తుంది.

సి. బి. ఐ. అధికారి సాక్ష్యం

కేంద్ర రహస్య పోలీసు అధికారి శ్రీ వోబులప్ప, తాను సాక్ష్యం చెప్పడానికి బోనులోకి ఎక్కవలసి వస్తుందని భావించనందున పత్రాలను దాఖలు చేసే విషయమై తనపై అధికారుల సలహా కోరడానికి తనకు కొంత వ్యవధి ఇవ్వవలసిందిగా కోరారు. కమిషన్ ఈ అభ్యర్థనను నిరాకరించి, ఇంటికి వెళ్ళి పత్రాలు తీసుకుని వచ్చి అరగంట లోపున దాఖలు చేయవలసిందిగా ఆ అధికారిని ఆజ్ఞాపించింది. ఈ ఉత్తర్వులను సాక్షి పాటించారు.

ఎన్. జి. వో. ల హోం వద్ద పోలీసు కాల్పులు జరిగిన రోజున మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రసంగించిన సమావేశం, ప్రశాంతంగా వున్నదనీ, లాటి చార్జి సందర్భంలో స్పెషల్ బ్రాంచి సబ్‌ఇన్‌స్పెక్టర్ ఒకరు కూడా గాయపడ్డారనీ శ్రీ వోబులప్ప అన్నారు. తాను ఆ సమావేశానికి హాజరయానని సాక్షి అన్నారు. వందన సమర్పణ జరుగుతూ వున్న సమయంలో ప్రజలు అకస్మాత్తుగా చెదిరిపోతూ వుండడాన్ని చూచానన్నారు. తాను అక్కడ నుంచి ఒక సందులో నుంచి మెయిన్ రోడ్డుకు చేరుకునే సమయానికి తుపాకీగుండ్లు పేలిన ధ్వని విన్నానన్నారు. రాళ్ళు విసరడం జరగలేదు. ప్రజలు లాటీలు గాని ఇనుప కడ్డీలు గాని ధరించలేదు. ముఖద్వారం వద్ద గుంపులుగా చేరకుండా ప్రబంధం చేసేందుకు కొందరు వలంటీర్ల వద్ద కర్రలు వున్నాయి.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల తరపున ప్రత్యేక న్యాయవాది శ్రీ చంద్రశేఖరరెడ్డి ప్రత్యేక రాష్ట్ర వాదులు, ఎన్. జి. వో. లు ఏదైనా అవాంఛనీయ పరిస్థితినిఎదుర్కొనేందుకు బాంబులు కలిగి వున్నారా అని వేసిన ప్రశ్నకు సమాధానం చెబుతూ శ్రీ వోబులప్ప, వారి వద్ద ఎలాంటి బాంబులు లేవన్నారు.

సి. ఆర్. పి. వారు ఎలాంటి హెచ్చరిక చేయకుండా అకస్మాత్తుగా ప్రజలను కొట్టటం ప్రారంభించారనీ, కాల్పులను జరిపారనీ తన నివేదికలోని అంశాలు తన వర్గాలద్వారా అందిన సమాచారాన్ననుసరించి పేర్కొనబడిన వన్నారు.

శ్రీమతి విమల-సాక్ష్యం

కడప మహిళా కార్యాచరణ సమితి ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఏ. విమల నాయుడు, సాక్ష్యం చెబుతూ జిల్లా కలెక్టరు శ్రీ వి. చంద్రమౌళి విజయవాడ దృశ్యాలు పునరావృత్తం చేసి కడప ప్రజలను రక్తస్నానం, కర్ఫ్యూలు అనుభవంలోకి వచ్చేట్టు చేస్తానని పిడికిలి బిగించి అన్నారని చెప్పారు.

జనవరి 31వ తేదీన, మహిళా-కార్యాచరణ సమితి శాఖను ప్రారంభించడానికి తాను, కుమారి జయలక్ష్మి తిమలాపురం వెడుతూ వుండగా, కలెక్టరు తమ కార్లు ఆపి స్వాధీనం చేసుకున్నారని ఆమె అన్నారు. ఆ తరవాత కలెక్టరు తమను తన కారులో ఎక్కవలసిందిగా ఆజ్ఞాపించి, తమను అరెస్టు చేసి కడపలో తన బంగళాలో వుంచుతానని చెప్పారని ఆమె అన్నారు.

తాము ఆయన అధికారాన్ని సవాలు చేయగా, ఆయన తమను కడప మహిళా సమాజంవద్దకు తీసుకువెళ్ళి, అక్కడ నుంచి వెళ్ళిపొమ్మన్నారని ఆమె అన్నారు.

డి. ఎస్. పి. సాక్ష్యం

మాజీ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు తరపు న్యాయవాది శ్రీ ఎన్. పి. గంగిరెడ్డి వేసిన ప్రశ్నకు సమాధానం చెబుతూ పోలీసు డిప్యూటీసూపరింటెండెంట్ శ్రీ జి. పుల్లారెడ్డి, జిల్లా కలెక్టరు శ్రీ వి. చంద్రమౌళి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ గంగులు దోషాన్ని కప్పిపుచ్చడానికి ప్రయత్నించడం లేదని అన్నారు.

ఆ సంఘటన జరిగిన ప్రదేశంలో సి. ఆర్. పి. వారిని కొందరిని మసీదులోను, కొందరిని ముసాఫిరఖానాలోను వుండడం తాను చూచానని ఆయన అన్నారు.

ఆ సంఘటన జరిగిన నాడు కడపలో పరిస్థితి ప్రశాంతంగానే వున్నది. ఎన్. జి. వో. ల హోం దక్షిణపు వైపున చేరిన సమూహం వైపు తాను వెళ్ళి, ఒక కాలేజీ లెక్చరర్ సహాయంతో వారిని చెదరగొట్టామనీ, అతని పేరు తనకు తెలియదనీ ఆయన అన్నారు.

ఇతర ఆఫీసర్లతో పాటు తాను ఎన్. జి. వో. ల హోంలో ప్రవేశించి నప్పుడు అక్కడ రెండు శవాలను, కొనవూపిరితో వున్న మరొకరిని చూచామన్నారు. మసీదులో వున్న సి. ఆర్. పి. డిప్యూటీ సూపరింటెండెంట్లు తమతో హోంలోకి వచ్చారని అన్నారు.

సెంట్రల్ రిజర్వు పోలీసు తరపు న్యాయవాది శ్రీ టి. ఎం. శేషాద్రి జరిపిన అడ్డు పరీక్షలో సమాధానం చెబుతూ, సి. ఆర్. పి. డిప్యూటీ సూపరింటెండెంట్లలో ఎవరైనా మద్యం సేవించి వున్నారా అనే విషయం తెలుసుకునేందుకు తాను ప్రయత్నించలేదనీ, గాయపడిన సి.ఆర్.పి. వారిని కూడా ప్రభుత్వ ఆస్పత్రికి పంపామనీ శ్రీ పుల్లారెడ్డి అన్నారు.

శ్రీ జి.వి.టి. రావు— ఆ మరునాటి రోజున మరణించినట్లు తనకు తెలిసిందనీ, ప్రతాపు ఎస్టేట్స్‌కు వెళ్ళే సందులో రక్తపు మడుగును చూచాననీ ఆయన అన్నారు. సి.ఆర్.పి. కాల్పులు తప్ప ఏ ప్రతికాల్పుల వలన గాని శ్రీ రావు మరణించినట్లు తనకెవరూ తెలియజేయలేదని ఆయన అన్నారు.

మార్చి 18వ తేదీన జరిగిన సమ్మెకారుల సమావేశానికి దీపాల ఏర్పాట్లు జరపడానికి కలెక్టరు ఉత్తర్వు చేశారని సాక్షి అన్నారు. కొందరు వ్యక్తులను అరెస్టు చేయవలసిందిగా కలెక్టరు తనను ఆదేశించారన్నారు. రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ గంగులు, కలెక్టరుకు బదులు ఉత్తర్వుపై సంతకం చేశారని అన్నారు.

కమిషన్ మందలింపు

ఎన్.జి.ఒ.ల తరపు న్యాయవాది శ్రీ సీతారామయ్య అడ్డుపరీక్షలోవేసిన ప్రశ్నలకు డిప్యూటీ సూపరింటెండెంట్ సరిగా సమాధానాలు చెప్పక పోతూ వుండడాన్ని చూచి న్యాయమూర్తి, సాక్షి మందలించి తనను ఏమడుగుతున్నారో అవగాహన చేసుకొని, ఆలోచించి తగిన సమాధానాలు యివ్వవలసిందిగా ఆదేశించారు.

శ్రీ బి.వి. సుబ్బారెడ్డి ఎన్.జి.ఒ.ల కేంద్రం వద్ద ప్రసంగించిన సమావేశాన్ని గూర్చి మీరు ఎందుకు నివేదించలేదో శ్రీ బి.వి. సుబ్బారెడ్డి కడప వచ్చినసంగతి మీకు తెలియునా అట్టి సందర్భంలో ఆ సమావేశం విషయంలో ఏమి ఏర్పాట్లు చేశారో నివేదించవలసిందిగా అర్బన్ పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ బి.రామకృష్ణ డైరీలో సాక్షి వ్రాయలేదా అని ప్రశ్నించగా, ఆ మేరకు తాను రిమార్కు వ్రాసిన మాట యదార్థమేననీ, అయితే అందులో సరిగా ఏమి మాటలు వ్రాశానో తనకు గుర్తులేదనీ శ్రీ పుల్లారెడ్డి అన్నారు.

సి.ఆర్.పి. వారు కన్పించకుండా పోయిన తమ సహచరుడైన జాలిమ్‌సింగ్‌నువెదుకుతూ మెయిన్‌రోడ్డు మీదికి రైఫిల్ను ధరించి వెళ్ళినట్లు తనకు తెలిసిందని శ్రీ పుల్లారెడ్డి అన్నారు.

శ్రీ సుబ్బారెడ్డి, శ్రీ సుబ్బారాయుడుల ఆగమనం విషయం తెలిసినా, అవసరమైన ఏర్పాట్లను బుద్ధిపూర్వకంగా చేయలేదని చేసిన సూచనను శ్రీ పుల్లారెడ్డి అంగీకరించలేదు.

ఎగ్జిబిట్ సి.20 (ప్రథమ సమాచార నివేదిక) మార్చి 21వ తేదీ మధ్యాహ్నం వ్రాయబడిందనీ, గాని, మార్చి 20వ తేదీ ఉదయం తయారు చేయబడి జారీచేయబడలేదని అనడం గాని సరికాదనీ, కడప జుడిషియల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేట్ శ్రీ మందర్ సేన్ మార్చి 20వ తేదీన ఉదయం గం. 10–45లకు ఆయనకు చేరినట్లు ప్రాథమిక సమాచార నివేదిక కాపీపై పేర్కొనబడిందనీ, తనకు అది మార్చి 21వ తేదీ రాత్రి గం. 8–30లకు చేరిందనీ సాక్షి అన్నారు.

పోలీసు ఇన్‌స్పెక్టర్ సాక్ష్యం

అర్బన్ పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ బి. రామకృష్ణ కడపలో జరిగిన సమ్మెకారుల సమావేశానికి మార్చి 18వ తేదీన లారీలలో ప్రజలను తీసుకు వెళ్లడానికి కలెక్టరు అనుమతి యిచ్చారని అన్నారు. తన అధికార పరిమితిలో లేని కోడూరులో శ్రీ గంగులు ప్రత్యేక రాష్ట్ర వాదుల రిలే నిరాహారదీక్షా శిబిరాలు తొలగించి వేశారన్నారు.

మార్చి 19వ తేదీన సంభవించిన మరణాలకు సి.ఆర్.పి. వారిని నిందించాలని పోలీసు ఇన్‌స్పెక్టరు అన్నారు. పోలీసులు, కాల్పులు జరపవలసిన పరిస్థితిని కల్పిస్తానని శ్రీ గంగులు అన్నారని పోలీసు ఇన్‌స్పెక్టరు చెప్పారు.

కడప బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రభుత్వ ప్లీడరు అయిన శ్రీ టి. రాధాకృష్ణయ్యను ఆందోళనలో యెందుకు పాల్గొంటున్నారని పోలీసు స్టేషన్ వద్ద శ్రీ గంగులు అడిగిన మాట వాస్తవమేనని సాక్షి పరీక్షలో అన్నారు.

శ్రీ రాధాకృష్ణయ్య తాను ప్రభుత్వ ఉద్యోగిని కాననీ, ఆందోళనలో పాల్గొనవలసిందిగా న్యాయవాదులందరూ ఆదేశింపబడినారనీ సమాధానం చెప్పారన్నారు. పోలీసులు కాల్పులు జరపవలసి వచ్చే పరిస్థితిని కల్పిస్తానని శ్రీ గంగులు శ్రీ రాధాకృష్ణయ్యకు చెప్పారు.

శ్రీ గంగులు అంతకు ముందు ఒక సందర్భంలో మీకు భయమెందుకు? సి.ఆర్.పి. వారు చాలామంది వున్నారు. ఆందోళనకారులను మీరు ఎందుకు కాల్చివేయరు? అని అన్నారని సాక్షి చెప్పారు.

72 బస్తాల సిమెంటు స్వాధీనం

విజయనగరం, జూన్ 26: అవసరమైన లైసెన్సు లేకుండా 72 బస్తాల సిమెంటు కలిగి వున్నందుకు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ మీరా మహమ్మద్, శ్రీ కె. వి. రమణారావులు 24న ఇక్కడ పి.డబ్ల్యు.డి. కాంట్రాక్టర్లలో ఒక వర్తకుని అరెస్టుచేసి, సరుకు స్వాధీనం చేసుకున్నారు. ఆ తరువాత ఆతనిని బెయిలుపై విడుదల చేశారు.

• • •

విద్యుచ్ఛక్తి శాఖకు చెందిన లైన్‌మెన్ శ్రీ జార్జి అనునతడు గత శనివారం నాడు విద్యుచ్ఛక్తి స్తంభంపై పనిచేస్తుండగా సంభవించిన ప్రమాదంలో మరణించారు.

ప్రైవేటు హాస్టళ్ళ స్వాధీనంపట్ల యువజనసభ హర్షం

హైదరాబాద్, జూన్ 26: విద్యార్థులు యువజనులు శాసనమండలి సభ్యుడు శ్రీ వి.సి. రాఘవాచారి అధ్యక్షతన స్థానిక సరోజినీదేవి హాలులో విన సమావేశమై రాష్ట్రంలోని ప్రైవేటు హాస్టళ్ళను స్వాధీనం చేసుకోవాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షించారు.

స్వార్థపర వర్గాల వత్తిడికి లోనయి యీ నిర్ణయాన్ని అమలు పరచడానికి ప్రభుత్వం వెనుకంజ వేసినట్లయితే రాష్ట్ర వ్యాపిత ఉద్యమం నిర్వహించాలని ఈ మహాసభ నిర్ణయించింది.

తెలంగాణా ప్రాంతంలో 121 ప్రైవేటు హాస్టళ్లను స్వాధీనం చేసుకోడానికి నిర్ణయాలు గైకొన్న జిల్లా కలెక్టర్లను యీ మహాసభ అభినందించింది.

ఆంధ్ర ప్రాంతంలోని ప్రైవేటు హాస్టళ్ళను ఎలాంటి జాప్యం లేకుండా స్వాధీనం చేసుకోవాలని కూడా మహాసభ కోరింది.

శ్రీయుతులు కె. ఎల్. మహేంద్ర ఎం.ఎల్.సి., ఎన్. రామచంద్రారెడ్డి ఎం.ఎల్.ఎ. డాక్టర్ లింగయ్య ఎం. ఎల్. ఎ., బ్రహ్మం ఎం. ఎల్. సి., ఎన్. వి. భాస్కరరావు, అజీజ పాషా ప్రభృతులు ప్రసంగించారు.

స్కూళ్ళ అనుబంధ హాస్టళ్ళపై శాసనసభ్యుని ప్రకటన

వెంకటగిరి, జూన్ 26: స్కూళ్లకు అనుబంధించిన హాస్టళ్లను ప్రభుత్వం తీసికొనరాదని ఇటీవల కొంత మంది ప్రకటించడం సరి కాదని, అన్ని హాస్టళ్లతో బాటు వీటిని కూడా ప్రభుత్వం స్వాధీనం పరచుకోవాలని తాను ప్రభుత్వాన్ని కోరుతున్నానని స్థానికశాసన సభ్యుడు శ్రీ వోరేపల్లి వెంకటసుబ్బయ్య ఒక ప్రకటన చేశారు. (మ. వి.)

బర్మా కాందిశీకల పెడుకూలి ఒకని మృతి

విశాఖపట్టణం, జూన్ 26: 25న సంభవించిన గాలివానసందర్భంలో కంచరపాలెంలోని బర్మా కాందిశీకుల శిబిరంలోని ఒక షెడ్డు కూలిపోగా శ్రీ విజయకుమార్ (17) అను ఒక యువకుడు మరణించగా, ఆతని తాత అయిన శ్రీ కణితి నరసయ్య తీవ్రంగా గాయపడ్డారు. మరో ఇద్దరు కూడా స్వల్పంగా గాయపడ్డారు. 25 తెల్లవారు జామున వారు నిద్రిస్తూ వుండగా గాలివాన మూలంగా ఒక స్తంభం కూలి పడిన సందర్భంలో ఈ ప్రమాదం సంభవించింది.

ఈ శిబిరంలోని షెడ్లు 1963 లో నిర్మింపబడినవనీ, వాటిని అభివృద్ధి చేయవలసి వున్నదనీ బర్మా కాందిశీకుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. అర్జునరావు అన్నారు.

కొన్ని షెడ్లు చాలా దుస్థితిలో వున్నవనీ, కావున అట్టివాటిలో నివసించవలదని కాందిశీకులను కోరినట్లు కాందిశీకుల స్పెషల్ ఆఫీసర్ శ్రీ సత్యనారాయణమూర్తి అన్నారు. కొన్ని షెడ్ల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయబడిన వన్నారు.

కృపపాలెం అగ్ని ప్రమాదంలో బాలిక మృతి

తాడేపల్లిగూడెం, జూన్ 26: పశ్చిమ గోదావరి జిల్లా నల్లజర్ల పంచాయతీ సమితిలోని అనంతపల్లి శివారు కృష్ణపాలెంలో జూన్ 23వ తేదీన సంభవించిన అగ్ని ప్రమాదంలో 13 సంవత్సరాల వయస్సుగల బాలిక కుమారి వసంతవాడ గంగమ్మ మరణించింది. నాలుగు పూరిండ్లు దగ్ధమైనాయి. అగ్ని బాధితుల సహాయ చర్యలకై సమితి అధ్యక్షుడు శ్రీ కె. శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

నందిగామ తాలూకాలో ఎండిపోతున్న మెట్ట పైర్లు

మంచినీటికి తీవ్రమైన ఎద్దడి ఏర్పడిందని సమితి అధ్యక్షుని ప్రకటన

నందిగామ, జూన్ 26: మెట్ట ప్రాంతమైన నందిగామ తాలూకాలో గడచిన నాలుగు సంవత్సరాలలో వలెనే ఈ సంవత్సరం కూడా తీవ్రమైన దుర్భిక్షం ఏర్పడిందని, యింతవరకు సరిఅయిన వర్షాలు పడలేదనీ నందిగామ పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ముక్కపాటి వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో అన్నారు.

ఇటీవల కాస్తున్న యెండలకు, వీస్తున్న వడగాడ్పులకు భూమి వేడెక్కిపోతున్నదని, ఈ నెల 8 న కొద్దిపాటి వర్షం పడగా తాలూకాలోని రైతాంగం 500 ఎకరాలలో వేరుసెనగ, 30 వేల ఎకరాలలో పచ్చ పెసర, 1200 ఎకరాలలో అధిక దిగుబడి సజ్జ, వెయ్యి ఎకరాలలో నువ్వు, 500 ఎకరాలలో అధిక దిగుబడి జొన్న, వెయ్యి ఎకరాలలో కంది వేశారని ఆయన తెలిపారు. అయితే తరువాత వర్షం లేకపోవడంతో ఈ పైర్లలో అధిక భాగం ఎండిపోతున్నదని, కొన్ని మొక్కలు మొలవలేదని, తిరిగి వేసుకుందామన్నా విత్తనాలు దొరకడం లేదని, ఒకవేళ దొరికినా అవి విపరీతమైన ధరకు లభిస్తున్నాయని ఆయన చెప్పారు. ఈ స్థితిలో రైతు జీవితం జీవన్మరణ సమస్యగా తయారైనదని ఆయన చెప్పారు.

ఇదే సమయంలో మంచినీటి కొరత కూడా ఏర్పడింది. గ్రామీణ ప్రజలు అనేక ఇక్కట్లకు లోనవుతున్నారు. బావులన్నీ వట్టిపోయాయి. చెరువులు, కుంటలలో నీరు ఎండిపోయింది.

రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు వెంటనే పేద గ్రామీణ ప్రజలకు మంచినీటి వసతి కల్పించాలని, ప్రభుత్వం మెట్టపైర్ల ప్రాంతంలో విత్తనాలను సబ్సిడీ పద్ధతిలో సామూహికంగా రైతులకు సరఫరా చేయాలని శ్రీ వెంకటేశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శిస్తులకు రెవిన్యూ అధికారుల ఒత్తిడి

ఇదే సమయంలో తాలూకాలో రెవిన్యూ అధికారులు గ్రామాలపై పడి విచ్చలవిడిగా భూమిశిస్తు, ఋణాల వసూళ్లు చేస్తున్నారని ఈ వసూళ్లలో వెనుక ముందు ఆలోచించకుండా అదిరింపు, బెదిరింపులతో దౌర్జన్య పద్ధతులకు కూడా ఒడిగట్టుతున్నారని తెలుస్తున్నదని సమితి అధ్యక్షుడు తన ప్రకటనలో అన్నారు. రెవిన్యూ అధికారులు కేవలం ఈ సంవత్సరపు శిస్తు కోసమే గాక, గత ఫసలీల పాత బకాయిలను కూడా తీవ్రమైన ఒత్తిడి చేస్తూ నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. వీరు గాక, జాతీయం చేసిన బ్యాంకుల వారు, కమర్షియల్ బ్యాంకులవారు భూమితనఖా బ్యాంకులవారు, సహకార బ్యాంకులవారు, పంచాయతీ సమితివారు కూడా తమ పాత బాకీల వసూళ్ల కోసం రైతాంగాన్ని వేధిస్తున్నారని ఆయన అన్నారు.

రైతాంగానికి మరికొంత వ్యవధి నిచ్చి, వారి గౌరవ ప్రపత్తులను, జీవన సరళిని రక్షించవలసిందిగా ఆయన ప్రభుత్వానికి, వివిధ బ్యాంకుల వారికి, రెవిన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

బియ్యం, జొన్నలు యితర నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా రోజురోజుకు పెరుగుతున్నాయని, వీటిని అదుపు చేయడానికి గట్టి చర్యలు తీసుకోవాలని నందిగామ సమితి అధ్యక్షుడు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అగ్నిమాపక కేంద్రం ఆవశ్యకత

కృష్ణాజిల్లా నందిగామ తాలూకా కేంద్రమని, పెద్ద వ్యాపార కూడలియని, ఈ సమితిలో సుమారు నూరు పంచాయతీలు, రెండు సమితులు, 150 గ్రామాలు, రెండు లక్షల ముప్పయిఆరువేల మంది జనాభా కలదని, యిట్టి కేంద్రమైన నందిగామలో వెంటనే ఒక అగ్నిమాపక కేంద్రాన్ని నెలకొల్పాలని సమితి అధ్యక్షుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అధ్యాపకులను ఆదుకోవాలి

ప్రస్తుతం అనుబంధ కళాశాలల అధ్యాపకులు చేస్తున్న ఆందోళన, పడుతున్న ఆవేదన, యిక్కట్లు పూర్తిగా వాస్తవమైనవని, వారి వాస్తవ పరిస్థితిని గుర్తించి తక్షణమే వారి సమస్యలను పరిష్కరించి, ముఖ్యంగా ఏనెలకు ఆనెల వారికి జీతాలు నెలనెలా అందేటట్లు గట్టి చర్యలు తీసుకుని వారి సమ్మెను విరమింప చేయాలని, విద్యార్థుల విద్యా సంవత్సరాన్ని కాపాడాలని నందిగామ సమితి అధ్యక్షుడు శ్రీ ముక్కపాటి వెంకటేశ్వరరావు ప్రభుత్వానికి, మేధావి వర్గానికి విజ్ఞప్తి చేశారు.

గుడివాడలో ఆది శంకరుల విగ్రహ ప్రతిష్ఠ

గుడివాడ, జూన్ 26: జగద్గురు శ్రీ కంచి కామకోటి పీఠాధిపతుల ఆదేశానుసారం శ్రీ శంకర సేవాసమితి గుడివాడవారిచే నూతనంగా నిర్మింపబడిన శంకర మందిరంలో జూన్ 19వ తేదీన శ్రీమతి తలగడదీవి దుర్గాంబ సమర్పించిన శ్రీ ఆదిశంకరాచార్యుల వారి విగ్రహాన్ని శ్రీ గాయత్రీ పీఠాధిపతుల చేతను, శ్రీ దశిగ గోపాలకృష్ణమూర్తిచే సమర్పించబడిన శ్రీ రాజరాజేశ్వరీ విగ్రహాన్ని, శ్రీ శంకర సేవాసమితి వారిచే సమర్పించబడిన గణేశ్వర విగ్రహాలను శ్రీ దశిగ గోపాలకృష్ణమూర్తి చేతను, శ్రీ గులాబ్ చంద్ సుమేర్‌మల్‌చే సమర్పించబడిన శ్రీ వేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని కీర్తికుమార్ జీవావత చేతను ప్రతిష్ఠింపబడ్డాయి. జూన్ 15 నుండి 19 వరకు జరుపబడిన ఈ ప్రతిష్ఠా మహోత్సవాలు శ్రీ కుప్పా లక్ష్మావధాని పీఠా పర్యవేక్షణలో జరిగాయి. పుష్పగిరి పీఠాధిపతులు జగద్గురు శ్రీ అభినవోద్దండ విద్యా నృసింహ భారతీ స్వామివారిచే కుంభాభిషేకాలు నిర్వహింపబడ్డాయి. శ్రీమతి చెరువు ఉదయలక్ష్మి వయోలిన్ కచేరీ చేశారు. శ్రీ నందివాడ వెంకటాచల శర్మ వందన సమర్పణ చేశారు. (మ. వి.)

వివాహాలు

నిడదవోలు, జూన్ 26: పురప్రముఖులు డాక్టర్ గోటేటి సుబ్బారావు కుమార్తె చి. సౌ. జ్యోతిదేవికి ఏలూరు కాపురస్థులు డాక్టర్ మాలెల్ల కృష్ణమూర్తి కుమారుడు డాక్టర్ రాజేశ్వరరావుకు నిడదవోలులో వివాహం జరిగింది

• • •

గుడివాడ వాస్తవ్యులు శ్రీ తోట కొండయ్య కుమారుడు చి. ధనరాజుకు నూజివీడు వాస్తవ్యులు శ్రీ మేకల వెంకట సుబ్బయ్య పుత్రిక చి. సౌ. సువర్ణలకు 21వ తేదీన నూజివీడులో వివాహం జరిగింది.

• • •

విజయవాడ వాస్తవ్యులు శ్రీ గోపిసెట్టి రాధాకృష్ణమూర్తి కుమారుడు చి. పూర్ణచంద్రరావుకు శ్రీ ఇంటూరి వెంకటేశ్వరరావు కుమార్తె చి. సౌ. శోభారాణికి 24వ తేదీన విజయవాడలో వివాహం జరిగింది.

హైదరాబాద్‌లో సిటీ బస్‌లవల్ల కాలుష్య నివారణకు కార్యక్రమం

శ్రీ శరీన్ వివరణ

హైదరాబాద్, జూన్ 25: నగరంలోని సిటీబస్సులు ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా పొగ, ఇతర వాయువులు వదలకుండా వుండడానికి రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ వచ్చే ఆగస్టు నుంచి ఒక కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు గవర్నర్ సలహాదారుడు శ్రీ హెచ్. సి. శరీన్ నేడిక్కడ తెలిపారు.

సిటీబస్సులు ప్రజల ఆరోగ్యానికి భంగకరంగా, గ్యాస్‌లను వదులుతున్నందున ఉత్పన్నమైన వాతావరణ కాలుష్యసమస్యను పరిశీలించవలసిందని ప్రభుత్వం కార్పొరేషన్‌ను కోరిన పిమ్మట ఈ చర్య గైకొన్నట్లు ఆయన తెలిపారు.

ఇంతవరకు గైకొన్న చర్యలవల్ల ఇట్టి వాయువులను వదిలే సిటీ బస్సుల సంఖ్య 180 నుంచి 80 కి తగ్గినట్లు, ఈ విషయం చూడడానికి కార్పొరేషన్ ఆరుగురు సాంకేతిక అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు శ్రీ శరీన్ తెలిపారు.

జిల్లా ఆఫీసర్ల గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన

ఏలూరు, జూన్ 26: గతగురువారంనాడు యిక్కడ రెవిన్యూ బోర్డు ప్రథమ సభ్యుడు శ్రీ ఎ. కృష్ణస్వామి పశ్చిమ గోదావరి జిల్లా ఆఫీసర్ల గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన చేశారు. (మ. వి.)

ప్రకాశం జిల్లాలో అనావృష్టి సహాయకార్యక్రమాలకొనసాగింపు

రాష్ట్రప్రభుత్వానికి పిడతల రంగారెడ్డి అభ్యర్థన

హైదరాబాద్, జూన్ 25: పంటలకు అవసరమైన అనుకూల వాతావరణ పరిస్థితులను పరిశీలించడానికై ఇటీవల ప్రకాశం జిల్లాలో కనిగిరి, గిద్దలూరు తాలూకా, ఇతర ప్రాంతాలలో పర్యటించి వచ్చిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి నేడు ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ముందుగా అనుకొన్న దానికి భిన్నంగా వర్షాలు చాలా తక్కువగా వున్నాయని, ప్రకాశం జిల్లా అంతటా చాలా కొద్దిపాటి జల్లులు పడ్డాయని, తత్ఫలితంగా రైతులకు నిరాశా, నిస్పృహలు కలిగాయని అన్నారు. వ్యవసాయ పనులకు వర్షపాతం చాలనందున, కొన్ని ప్రాంతాలలో మినహా ఏ పంటకైనా నాట్లు పనులు జరగలేదని ఆయన అన్నారు.

గ్రామాలలో వేలాది వ్యవసాయ కూలీలు, నిరుద్యోగులకు పొట్టకూటికి ఏ పని దొరకనందున, మరికొద్ది నెలలపాటు అనావృష్టి సహాయ కార్యక్రమాలు కొనసాగాలని, ఇందుకు మరిన్ని నిధులను కేటాయించాలని శ్రీ రంగారెడ్డి కి చేసిన విజ్ఞప్తులలో తెలిపారు. సహాయ కార్యక్రమాలను కొనసాగించడానికి అవసరమైన ఉత్తర్వులను కలెక్టర్లకు జారీచేయాలని శ్రీ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాలలో నిరుద్యోగులైన వారికి చేతినిండా పని కల్పించడానికి ప్రయోజనాత్మకమయిన, ఉత్పత్తి ప్రయోజనాలుగల ప్రాజెక్టులను రూపొందించాలని జిల్లా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కూడా ఆయన అభ్యర్థించారు.

ప్రకాశం జిల్లాలో కనిగిరి, వెలిగండ్ల సమితుల సభ్యుల సమావేశంలో శ్రీ రంగారెడ్డి మాట్లాడారు. కనిగిరి తాలూకాలో భూములకు సాగర్ జలాలను లభింపచేయడానికి వీలుగా సాగర్ కుడి కాలువ త్రవ్వకం పనిని త్వరితగా సాగేటట్లు చేయాలని కనిగిరి పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ తిరుపతి నాయుడు, ఇతర సభ్యులు స్పీకర్‌కు సమర్పించిన విజ్ఞాపన పత్రంలో కోరారు. సబ్సిడీ స్కీము క్రింద ఇరిగేషన్ బావుల త్రవ్వడానికి రిగ్గుల్ని సప్లయి చేయాలని వారు కోరారు.

ఈ సమావేశాలలో జరిగిన చర్చలలో శ్రీ పులి వెంకటరెడ్డి, 'ఎం. పి.', శ్రీ పాపిరెడ్డి (ఎం. ఎల్. ఎ.) మాట్లాడారు.

అనవసరంగా జాప్యం అయిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిని అమలు జరపడానికి పరిపాలనా సంబంధమయిన అవరోధాలను తొలగించుకోడానికి జిల్లా, రాష్ట్ర అధికారులు సమితి సభ్యులతో ఒక సంయుక్త సమావేశం ఏర్పాటు కావాలని శ్రీ రంగారెడ్డి సూచన చేశారు.

అనంతరం శ్రీ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ టి. ఆర్. ప్రసాద్‌తో చర్చలు జరిపారు.

రాష్ట్రంలో కనివిని ఎరుగని విధంగా మంచినీటి కొరత

న్యూఢిల్లీ, జూన్ 26: దేశంలో గ్రామీణ ప్రాంతాలలో కొన్ని ప్రదేశాలు మినహా మంచినీటికి ఎద్దడి ఏర్పడింది. యు. ఎన్. ఐ. సంస్థ జరిపిన సర్వే ప్రకారం ఆంధ్రప్రదేశ్, అస్సాం, గుజరాత్, ఒరిస్సా, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌లలో మంచినీటి కొరత తీవ్రంగా ఉన్నట్లు తేలింది.

గత 30 ఏళ్లలో ఎన్నడూ లేనంత అధ్వాన్నంగా ఆంధ్రప్రదేశ్‌లో అతితీవ్ర నీటికరువు ఏర్పడింది.

పశ్చిమ బెంగాల్‌లో 400 మంది వ్యక్తులకు ఒకబావి, లేదా ఒక గొట్టపు బావి ఉన్నది. రాజస్థాన్‌లోని గ్రామీణులలో 80 శాతం మందికి మంచినీరు సప్లయి చేయవలసి యున్నది. తమిళనాడులో 190 గ్రామాలలో నీరులభించే అవకాశాలు శూన్యం అయినాయి.

అక్కడి ప్రజలు 5 కిలోమీటర్లు నడిచివెళ్లి మంచినీరు తెచ్చుకొంటున్నారు.

మైసూరులో 38 తాలూకాలలో మినహా మంచినీటి సమస్యలేదు. ఇటీవల అనావృష్టి వలన ఈ తాలూకాలలో నీటి కొరత ఏర్పడింది.

ఈ రాష్ట్రాలలో నీటికొరతను ఎదుర్కొనడానికి రాష్ట్రప్రభుత్వాలు తీవ్ర కృషి చేస్తున్నాయి.

వరుసగా గత మూడేళ్లుగా వర్షాలు లేనందున ఆంధ్రప్రదేశ్‌లో నీటికి ఎద్దడి ఏర్పడింది. ఈ ఏడాది మంచినీరు గత ఏడాదికన్నా 30 నుండి 60 శాతం తగ్గిపోయిందని అధికారవర్గాలవారు అంటున్నారు.

నీటిక్షామంవల్ల తూర్పు, దక్షిణ ప్రాంతాలు, రాయలసీమ, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో కొన్ని ప్రాంతాలు బాగా దెబ్బతిన్నాయి.

గత ఏడాది గ్రామీణ ప్రాంతాలలో నీటిసప్లయిని మెరుగుపరచడానికి రు. 17.61 కోట్లతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు క్రింద 6 ఏళ్లలో 27000 గొట్టపుబావులు, 5 వేల బావులను త్రవ్వుతారు.

33,996 గ్రామాలలో 16,149 గ్రామాలలో మంచినీరు లభించడంలేదని ఇటీవల సర్వేవలన తెలుస్తున్నది.

ఒరిస్సాలో గత 5 దశాబ్దాలలో పట్టణాలలో జనాభా పెరగడంవలన మంచినీటికి ఎద్దడి ఏర్పడింది. ఐదవ ప్రణాళికలో రు. 36 కోట్లతో ఒక ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వము అమలు జరుపనున్నది.

తమిళనాడులో 75 శాతం రాతి ప్రదేశం కావడంవల్ల ఎల్లప్పుడూ మంచినీటి సమస్యను ప్రజలు ఎదుర్కొనవలసి వస్తున్నది.

19000 గ్రామాలలో నీరులభించే అవకాశమే కనిపించడంలేదు. బావులను లోతుచేయడానికి ప్రభుత్వం ప్రతి ఏడూ రు. కోటి ఖర్చు చేస్తున్నది.

మీ బ్లేడు ఇక్కడుంది
ఎన్సర్
సోర్డ్‌షార్ప్
స్టెయిన్‌లెస్ స్టీల్
మృదువుగా క్షౌరం చేసుకోవటం కూడ ఒక సామాన్యమైన సొగసే. ఈ బ్లేడు రేజర్‌లో అమర్చండి. మీ గడ్డంపై నెమ్మదిగా గీయండి... మీ అందరికి ఆభేదము తెలుసు.
మీరు 'ఎన్సర్ సోర్డ్‌షార్ప్'ను క్రితం ఎప్పుడూ చూచి ఉండలేదు. సహజమే. ఇది నేటి క్రొత్త బ్లేడు


అన్ని బ్లేడులు ఒకే విధంగా ఉంటాయ్... కాని ఎన్సర్‌కు అంచు ఉన్నది
విక్రేత : డిస్కాన్ సేల్స్ ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి : 609, ప్రసాద్ చాంబర్స్, 6వ అంతస్థు, ఒపేరా హౌస్, బొంబాయి-400 004
మద్రాసు : 7-ఎ, లిథప్ వాలేస్ ఎవెన్యూ, మైలాపూర్, మద్రాసు-4
ensor SWORDSHARP STAINLESS STEEL
maa. TT. 2610A. TEL.

Anand STEEMET STEEL FOLDING FURNITURE
నా ఆఫీసుకు
అందమైన ఈ టేబుల్స్ కుర్చీలు, తేలికైనవి, దృఢమైనవి, సుఖమైనవి. ఉక్కు ట్యూబులు తుప్పుపట్టవు. పగలవు. సింథటిక్ షోప్ గిరలువదవ్వదు. విడనపుడు అదనపు కుర్చీలు, టేబుల్స్ పేర్చవచ్చు.

డిస్ట్రిబ్యూటర్లు
బీహార్‌కు : చౌధానీ ఎంపోరియం, ఆర్. కె. అవెన్యూ, పాట్నా—13, బీహార్.
మహారాష్ట్ర, గోవా, మరియు గుజరాత్: రాజేష్ ఏజన్సీస్, 381, డి.ఎన్. రోడ్, 17, ఏ, ఇస్మాయిల్ బిల్డింగ్, 3వ అంతస్తు, పోర్టు బొంబాయి—1.

ఆల్ స్టీల్ ఫోల్డింగ్ చైర్.
2 పొజిషన్ డైనింగ్ టేబుల్
Manufactured by: ANAND STEEMET INDIA PVT. LTD. Sales Office: 23, BRABOURNE ROAD, CALCUTTA-700001 Factory: INDUSTRIAL AREA PATNA-800013
వంపు సీటుతో క్రొత్త నమూనా అదనపు సౌఖ్యం కోసం ప్రత్యేకంగా తయారైంది.

ఆల్ స్టీల్ డీలక్స్ చైర్.
స్వింగింగ్ కాన్వాస్ చైర్
3 పొజిషన్ కాంపు కాట్
తమిళనాడుకు డిస్ట్రిబ్యూటర్లు: అప్సర ఏజన్సీస్, 303, ఎన్. ఎస్. సి., బోస్ రోడ్, మద్రాసు—1.
Anand STEEMET STEEL FOLDING FURNITURE
నా ఇంటికి
అందాన్ని విరజిమ్మే రంగురంగుల కుర్చీలు, మడతకుర్చీలు సుఖాన్నిస్తాయి. టేబుల్స్‌ను శుభ్రపరచడం పిల్లల ఆటలాంటిది. తడి గుడ్డతో తుడిస్తే దుమ్ము, మురికి, గ్రీజు, మచ్చలు కూడా పోతాయి. పాలిష్ చేసిన ఉక్కు ఫ్రేములను తుప్పుపట్టదు. పగలవు, ఆకర్షణీయమైన వెలసని రంగులు.

ఏ. పి. కి డిస్ట్రిబ్యూటర్లు: సెంచరీ ట్రేడింగ్ కో., సత్యనారాయణపురం, విజయవాడ—11
ఎం. పి. జబల్పూర్ ఫర్నీచర్ మార్ట్, 179, మార్వాడ్, ఘంటారాం చౌక్, జబల్పూర్—2.

ఇప్పుడు ట్రక్కుల ద్వారా ప్రతి రోజూ పార్సెల్ సర్వీసు
ప్రముఖ కంపెనీలయొక్క ప్రముఖ సరకు-రవాణా సంస్థ
పటేల్ రోడ్ వేస్ ప్రై. లి.
నం. 11-22-21, రాజా రంగయ్యప్పారావు వీధి, విజయవాడ-1 (అం.ప్ర.)
ఫోన్: 77183 • గ్రామ్స్: JETLINES
27-18-43, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, గవర్నర్ పేట, విజయవాడ-2 (అం.ప్ర.)
ఫోన్: 75676
టెలెక్స్: VIJ-047-224
PVI-TL

ఆహ్వానము

ఆంధ్ర రిక్రూట్స్ టీచర్సు అసోసియేషన్ జనరల్ బాడీ ది. 2.7.1973 సోమవారం సాయంత్రం 4 గంటలకు నిడుబ్రోలులో జయంతి మాంటిస్సోరి స్కూలునందు జరుగును. పెన్షను వగైరా విషయములు చర్చించబడును. రిక్రూట్సు ఉపాధ్యాయులందరు తప్పక హాజరు కావలసినదిగా ప్రార్థించబడుచున్నారు.

మునిపల్లె రామచంద్రరావు,
ఆహ్వాన సంఘాధ్యక్షులు.
24.6.73

అమ్మకం
విం సి యు కాటన్ (ప్రత్తి) పండే ప్రాంతం నడిబొడ్డులో 9 యకరాల ఫ్రీ హోల్డు స్థలంపై కొత్తగా నిర్మించబడిన ఫ్యాక్టరీ.
1. 28 డబుల్ రోలర్ జిన్స్.
2. పస్మిత నిలన్ కాటన్ బేలింగ్ ప్రెస్.
3. రోజుకు 50 టన్నుల వంతున ప్రత్తి విత్తనాలు ప్రాసెసింగ్ చేసేయూనిట్
సంప్రదించండి:
మేనేజర్: లక్ష్మీ ఇండస్ట్రీస్
గణపవరం, చిలకలూరిపేట, (ఎ.పి.)

వెల స్వల్పం శుభవార్త! అమ్ముడికము
శ్రీ మోహన్ లకీ పాస్ కీలు
3 వ త. గైడ్ రు. 1—60, 4 వ త. గైడ్ రు. 2—00, 5వ త. గైడ్ 2—50
6, 7, 8, 9, 10 త. ఇంటర్ మీడియెట్కు అన్ని సబ్జక్టులకు గలవు.
శ్రీ మోహన్ లకీ బెస్ట్ పేపర్లు
7 వ తరగతికి, 10 వ తరగతికి అన్ని సబ్జక్టులకు గలవు
శ్రీ మోహన్ పాకెట్ డిక్షనరీ
ఫుల్ క్యాలికో — 572 పేజీలు (ఇం—తె.) వెల రు. 2—25.
శ్రీ మోహన్ వ్యాకరణ మందారం 6, 7, 8, 9, 10. రు. 1—60
శ్రీ మోహన్ బుక్ డిపో
సామారంగం చౌక్, విజయవాడ-1,

డైరెక్టొరేట్ ఆఫ్ కరస్పాండెన్స్ కోర్సెస్ పంజాబ్ యూనివర్శిటీ, పాటియాలా.
అడ్మిషన్ నోటీసు
ఈ క్రింది కరస్పాండెన్సు కోర్సులలో అడ్మిషన్కు దరఖాస్తులు కోరబడుతున్నవి.
1. ప్రీ యూనివర్సిటీ — ఒక సం.రం కోర్సు.
2. బి.ఏ., (3 సం.రాల డిగ్రీకోర్సు), పార్టులు 1, 2, 3)
3. జ్ఞానీ — ఒక సం.రం కోర్సు.
4. పంజాబీ ప్రవేశ (ఇంగ్లీష్, హిందీ పంజాబీలలో బోధన) 1 సం. రం కోర్సు.
ప్రీ యూనివర్సిటీ నుండియు బి. ఏ., కు పంజాబీ ఇంగ్లీషులు బోధనా భాషలు అయితే పంజాబ్ గాక ఇతర రాష్ట్రాలనుంచి వచ్చే విద్యార్థులకు మాత్రమే ఇంగ్లీషు భాషలో బోధించబడును.
పరీక్ష వ్రాసే భాషగా విద్యార్థులు పంజాబీ లేదా ఇంగ్లీషు లేద హిందీ లేదా ఉర్దూలను ఎన్నుకోవచ్చు.
పంజాబ్ వెలుపలినుంచి వచ్చే విద్యార్థులకు బి. ఏ.. (టిడిసి) కోర్సులో ఇంగ్లీష్ బోధనా భాషగాగల విద్యార్థులకు, రక్షణ సిబ్బంది పిల్లలకు పంజాబీ కూడా చదవాలనే నిర్బంధం నుంచి ఎగ్జెంప్షన్ (మినహాయింపు) యివ్వడం విషయమై యూనివర్సిటీ పరిశీలిస్తున్నది. ఈవిషయంలో తుదినిర్ణయాన్ని యూనివర్సిటీ అధికారులు ఇంకా చెయ్యలేదు.
అడ్మిషనుకు తుదితేదీ 31—7—1973. వివరాలకు, ప్రాస్పెక్టసును, అడ్మిషన్ ఫారమును రు. 2— (కౌంటర్వద్ద) రు. 2—50 (పోస్టులో) రిజిస్ట్రార్ పంజాబీ యూనివర్సిటీ, పాటియాలాపేర ఎండార్సు చెయ్యబడిన పోస్టల్ఆర్డరు జతపరచి పంపి అసిస్టెంట్ రిజిస్ట్రార్, కరస్పాండెన్సు కోర్సెస్ పంజాబ్ యూనివర్సిటీ పాటియాలానుంచి పొందవచ్చును. డైరెక్టర్.

లోక్ సత్త చదవండి.
అనన్య సామాన్యమైన ప్రచారంకల
మరాఠీ దిన పత్రిక



వింబుల్డన్ టెన్నిస్ ప్రారంభం

లండన్, జూన్ 26: ఒక పెద్ద సంక్షోభం తర్వాత, ప్రపంచ ప్రముఖ టెన్నిస్ క్రీడాకారులు బహిష్కరించిన, వింబుల్డన్ టెన్నిస్ టోర్నమెంటు యథాప్రకారం పూర్వం వలె పూర్తి ఉత్సాహంతో ప్రారంభించబడింది.

నెంబర్ 1 సీడ్ నస్టాసె, ప్లాట్జ్ (పశ్చిమ జర్మనీ) ని 6—3, 7—5, 6—2 తో ఓడించుటలో అపూర్వ ప్రతిభ చూపాడు. మొదటి పోటీకి, వీరిద్దరూ సెంటర్ కోర్టులోకి అడుగిడగానే, వేలాది ప్రేక్షకులు బ్రహ్మాండమైన స్వాగతం చెప్పారు.

స్వీడిష్ బాలుడు బార్గ్, ప్రేమిజితలాల్ ను 6—3, 6—4, 9—8 లో ఓడించాడు. బార్ మొదట్లో 4 సర్వీసెస్ ఏస్లతో గేము గెల్చాడు. పోనుపోను పోటీ రక్తి కట్టింది.

ముఖర్జీ సోదరులు, ఆనంద్ అమృతరాజ్, 2వ రవుండుకు చేరారు. జె. జితసింగ్ ఓడాడు. చిరదీప్ ముఖర్జీ మొదట్లో తెరుకుగా ఆడినా ఎంగర్ట్ను, 6—4, 7—5, 8—9, తో ఓడించాడు. ఆనంద అమృతరాజ్ పయూజ్ మీర్ (పాకిస్తాన్)ను 6—4, 6—4, 9—8, ఓడించాడు.

రెండవ టెస్టు డ్రా అయ్యే అవకాశం

లండన్, జూన్ 26: ఇక్కడ ఇంగ్లండ్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్టు డ్రాగా ముగిసే అవకాశం కలిగింది. అయితే ఓటమి తప్పించుకొనుట ఇంకా ఖాయం కాలేదు.

న్యూజిలాండ్ తన మొదటి ఇన్నింగ్సులో 9 వికెట్లకు 551 పరుగులు చేసి, 298 పరుగుల ఆధిక్యం సాధించింది. కాంగ్డన్, పోలార్డ్ వరుసగా 2వ టెస్టులో సెంచరీ చేసిన ఘనత పొందాడు. న్యూజిలాండ్ టెస్టులలో చేసిన పెద్ద స్కోరు ఇదే.

పెద్ద ఓటమి ప్రమాదంలో పడిన తరుణంలో ప్రపంచ అగ్రశ్రేణి ఓపెనర్గా ఖ్యాతిగాంచిన బాయ్కాట్ జోరుగా బాట్ చేసి ఎమిస్తో మొదటివికెట్టుకు 115 పరుగులు చేయగా, ఇంగ్లండ్ ఓటమి తప్పించుకొనే అవకాశంకల్గింది. హువార్త్ బాయ్కాట్ (92), ఎమిస్(52) వికెట్లు తన బౌలింగ్లో తన కాచ్తో సాధించాడు.

52 వికెట్లు తన బౌలింగ్లో తన కాచ్తో సాధించాడు.

స్కోరు: 551 (కాంగ్డన్ 175, హేస్టింగ్స్ బర్గె 105, పొలార్డ్ 105, వాడ్సవర్త్ ఓల్డ్ 113—5వి)

విజయవాడ పాలిటెక్నిక్ ఛాంపియన్ షిప్

కాకినాడ, జూన్ 26: ఇక్కడ జరిగిన కోస్తా ఆంధ్ర ప్రాంతం అంతర్ — పాలిటెక్నిక్ 2 వ వార్షిక క్రీడోత్సవంలో విజయవాడ పాలిటెక్నిక్ ఛాంపియన్ షిప్, విశాఖ పాలిటెక్నిక్ 2వ బహుమతి పొందాయి.

స్థానిక మెడికో రిక్రియేషన్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన టేబుల్ టెన్నిస్ టోర్నమెంటులో ఫలితాలు:

సీ. సింగిల్స్: కె. సుభాష్ రెడ్డి, యం. కె. కిషోర్ 14—21, 21—13, 21—18, 21—
డబుల్స్: కె. శ్యామసుందర్, ఎ. శ్రీనివాసరావు ఆర్. వి. చిన్నారావు, జి. వి. రామారావు, 21—19, 21—19, 21—14 నావ్
మెడలిస్టు: ఎస్. పార్థసారధి—కె. రంగారావు 21—16, 21—14, డబుల్స్: చిన్నారావు ఆర్. వి. జి. కృష్ణారావు, జి. వి. రంగారావు, గల 21—1, 21—17 వెటరన్స్ ఆర్. వి. రామారావు, కె. సూర్యరాజు, 21—1, 21—1, మురళీధరరావు (రాజమండ్రి) స్పెషల్ బహుమతి ఇవ్వబడును.

శ్రీ గుళ్లపల్లి ఆదినారాయణ షష్ఠిపూర్త్యుత్సవం

ఒంగోలు, జూన్ 26: ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు శ్రీ గుళ్లపల్లి ఆదినారాయణ షష్ఠిపూర్తి మహోత్సవం జూన్ 23 న స్థానిక పి. వి. ఆర్. మున్సిపల్ హైస్కూలులో జరిగింది.

ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ అప్పులపాటి సుబ్రహ్మణ్యం, స్పీకర్ శ్రీ పిడతల రంగారెడ్డి, శ్రీ ఎస్. సుందరరావు, శ్రీ చిదానందస్వాములు, శ్రీ శివశంకర స్వాములను ఆహ్వానించారు.

సభకు స్పీకర్ శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ సుందరరావు సభను ప్రారంభించి శ్రీ ఆదినారాయణ గుణగణాలను ప్రస్తుతించారు. తాలూకానుండి వచ్చిన ఆవేశమంది స్వాతంత్ర్య యోధులను శ్రీ ఆదినారాయణ సత్కరించి, నూతన వస్త్రాలు బహూకరించారు.

శ్రీ శివశంకర స్వాములు, శ్రీరామచంద్రుని వెంకటప్పయ్య రచించిన గుళ్లపల్లి ఆదినారాయణ జీవిత చరిత్ర గ్రంథాన్ని ఆవిష్కరించి, గ్రంథకర్తను నూతన వస్త్రాలతో సత్కరించారు. శ్రీ రంగారెడ్డి శ్రీఆదినారాయణ పదవిని ఆశించని వ్యక్తి యని, ప్రజాసేవచేసిన యోధుడని శ్లాఘించారు. (మ. వి.)

మరమగ్గాలపై ధోవతులు, చీరల తయారీ నిషేధం

త్వరలో తమిళనాడు ప్రభుత్వ శాసనం

మదురై, జూన్ 26: మరమగ్గాలపై ధోవతులు, చీరలు, తువాళ్లు తయారు చేయడంపై నిషేధంవిధిస్తూ త్వరలో తమిళనాడు ప్రభుత్వం ఒక శాసనం చేయనున్నదని తమిళనాడు పరిశ్రమల, వ్యాయశాఖ మంత్రి శ్రీ ఎస్. మాధవన్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

పై పేర్కొన్నవాటి తయారీని చేనేత రంగానికి ప్రత్యేకించనున్నట్లు ఆయనచెప్పారు.

ఇలా చేనేత రంగానికి ధోవతులు, చీరలు, తువాళ్ల ఉత్పత్తిని ప్రత్యేకించే విషయమై ముఖ్యమంత్రి కొన్ని నెలల క్రితం ప్రధానికి లేఖ వ్రాశారని, అయితే, ఇంతవరకు సమాధానం రాలేదని ఆయన అన్నారు.

ఈ శాసనాన్ని తెచ్చే సందర్భంలో వ్యాయశాస్త్ర రీత్యాగాని, ఇతర విధాలగాని కేంద్రం నుంచి గాని ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని కూడా శ్రీ మాధవన్ స్పష్టం చేశారు.

నూలు కంట్రోలే ఉత్తర్వు అనులు పరిచిన తరువాత నూలు అభ్యం కాకపోవడానికి కేంద్రానిదే పూర్తి బాధ్యత అని ఆయన అన్నారు.

హైదరాబాద్ జూన్ 26

వికారాబాద్ వద్ద ఆర్. టి. సి. బస్సులను దోచుకున్న వ్యక్తులకోసం హైదరాబాద్ జిల్లా పోలీసు శాఖ, రాష్ట్ర సి. ఐ. డి. క్రైమ్ బ్రాంచ్ కలిసికట్టుగా తీవ్రంగా గాలిస్తున్నాయి. అయితే ఇంతవరకు ఎవరిని అరెస్టు చేయలేదు.

రేడియో

గురువారం జూన్ 28
శక 1895 ఆషాఢ 7

హైదరాబాద్ ఎ.405.4 మీ

ఉదయం: 6—00 వందేమాతరం 6—04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6—10 భక్తిరంజని 6—45 వాద్యగోష్ఠి 7—04 కార్యక్రమ వివరణ, 7—15 సంస్కృత పరిచయం 7—30 వాద్య సంగీతం 7—40 ప్రాంతీయ వార్తలు 8—20 విజయవాడవలె. మధ్యాహ్నం 12—05 ఎ. మద్దులేటప్ప. 12—40 కార్మికుల కార్యక్రమము 1—10 చిత్రసీమ 1—30 ఎ. మద్దులేటప్ప. సాయంత్రం 5—30 ఎల్. రాయస్వ క్లారినెట్ 5—55 సుఖసంసారం 6—05 ప్రాంతీయ వార్తలు 6—25 ప్రసార విశేషాలు 6—30 గ్రామలక్ష్మి 6—55 సేద్య సమాచారం 7—00 అనగ అనగ కథానిక 4—15 ఇల్లా వాకిలి 7—45 చిత్రసీమ 8—00 వ్యాధులు—వైద్యుల సలహాలు 8—15 లలితసంగీతం 8—45 జానపదగేయాలు 9—15 ఎ. మద్దులేటప్ప 9—30 అఖిలభారత నాటకం (విజయవాడనుండి రిలే) 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ ఎ 357.1 మీ

ఉదయం 5—55 వందేమాతరం శుభోదయం ప్రసార విశేషాలు 6—04 భక్తిరంజని 7—04 ప్రసార విశేషాలు 7—15 సంస్కృత పరిచయం 7—30 వాద్యబృందం 7—40 ప్రాంతీయ వార్తలు 8—2) నాదస్వరం. మధ్యాహ్నం 11—45 చిత్రతరంగిణి 12—05 కె. సత్యవతి 12—40 కార్మికుల కార్యక్రమము 1—10 పసిడిపంటలు 1—20 చిత్రతరంగిణి 1—30 నాదస్వరం 2—10 చిత్రతరంగిణి. సాయంత్రం 5—30 హైదరాబాద్ వలె 5—55 సుఖసంసారం 6—05 ప్రాంతీయ వార్తలు 6—15 స్థానిక ప్రకటనలు 6—20 చిత్రతరంగిణి 6—30 గ్రామలక్ష్మి 6—45 కబుర్లు 6—55 సేద్య సమాచారం 7—00 రసమాధురి 7—15 పంటసీమలు 7—45 యువభారతి 8—00 యువవేదిక 8—40 'చెణుకులు' రేడియో కార్టూన్ 9—30 అఖిలభారత నాటకం 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ.

ఉదయం 5—55 వందేమాతరం. మంగళగానం 6—04 కురళముదం, 6—10 తుదిప్పాడల్గళ్, 6—35 సంగీతామృతం, 7—00 తమిళమనం శక్తి పాడల్గళ్, 7—25 సంగీత మంజరి, 9—04 చిత్రగానం. మధ్యాహ్నం: 12—04 చిత్తా సుబ్రహ్మణ్యం: వీణ, 12—50 మెల్లిశై: ఎ. నిత్యకళ, 1—04 చిత్రగానం 2—10 వాద్యగోష్ఠి 3—04 చిత్తా సుబ్రహ్మణ్యం: వీణ. సాయంత్రం: 5—04 జ్ఞానం సంతానం 6—05 చిత్రగానం 6—15 వాద్యగోష్ఠి 7—00 చిత్రగానం 8—04 ఎమ్. ఎస్. పరాశివం 9—15 సంస్కృత కార్యక్రమము 9—30 అఖిలభారత నాటిక (తమిళం) 10—30 ఇన్నిశై నానుగిరిపేట్టై కృష్ణన్: నాదస్వరం 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ.

ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—05 తె. వా., 7—45 భక్తిగేయాలు. మధ్యాహ్నం: 12—30 తె. వా., 1—00 కార్యక్రమ వివరణ. సాయంత్రం: 4—13 కార్యక్రమ వివరణ, 6—30 మహిళామండలి, 7—04 కార్యక్రమ వివరణ, 4—05 తె. వా., 7—15 భారతం, 8—25 అంజలి, 11—00 ప్రసార సమాప్తి.









విజయవాడ	ఊర్వశి 70 ఎం ఎం (ఏ.సి)
విజయవాడ	శ్రీ వెంకటేశ్వర (ఏ.సి)
హైదరాబాదు	శాంతి (ఏ.సి)
హైదరాబాదు	రీగల్
సికింద్రాబాదు	అలంకార్
విశాఖపట్టణం	చిత్రాలయ
విశాఖపట్టణం	అలంకార్
గుంటూరు	శేష్.మహల్
గుంటూరు	విజయా
రాజమండ్రి	కుమారి
రాజమండ్రి	మినర్వా
నెల్లూరు	శ్రీ వెంకటేశ్వర
విజయనగరం	న్యూ పూర్ణా
కాకినాడ	మెజిస్టిక్
తెనాలి	గెయిటీ
భీమవరం	శ్రీ మారుతీ
గుడివాడ	శ్రీ గంగామహల్
మచిలీపట్టణం	శ్రీ నవకళా
ఏలూరు	శ్రీ పాండురంగా
అమలాపురం	లీలామహల్
శ్రీకాకుళం	శ్రీ ఆంజనేయ
తణుకు	శ్రీ వెంకటేశ్వర
ఒంగోలు	రామకృష్ణా (డీలక్స్)
తాడేపల్లిగూడెం	విజయా
పాలకొల్లు	శ్రీ మారుతీ
పుయ్యూరు	లక్ష్మి
కడప	అప్సర
కర్నూలు	శ్రీరామా (70ఎంఎం)
అనంతపూర్	శ్రీరామచంద్ర
తిరుపతి	మినీప్రతాప్
తిరుపతి	రామరాజ్ అండ్ ప్రతాప్
	(ఉదయం ఆటలు మాత్రమే)
బళ్ళారి	నటరాజ్ (70ఎం ఎం ఎయిర్ కూల్డు)
వరంగల్	లక్ష్మి
ఖమ్మం	శ్రీనివాస్

న్యూట్రిన్

పిల్లలు ఎదిగే సంవత్సరాలలో సహజంగా ఏం కావాలని కోరుతారు? మీరు మామూలుగా యివ్వగలిగే సంతోషపూరితమైన జీవితంతోపాటు ఎన్నెన్నో మధురపూరితమైన విందులు ఎదిగే వయస్సులో ఇచ్చే వారికి సంతోషభరితమైన సంభవాలు. వారికి పుష్టికరమైన పాలు, చక్కెర, మాల్టు, కోవెల సమ్మేళనంతో, నోరూరించి, సంతోషాన్ని చేకూర్చే న్యూట్రిన్ మిఠాయిలు యివ్వండి. కోకోనట్ బాన్ బాన్లు, ల్యాక్టో బాన్ బాన్లు, ఆరెంజ్ క్యాండీలు, కాఫీ టాఫీలు, ఇవేకాక మరెన్నో రకాలు!
మధురముగా పెరుగుటకు మనోహరమైన మార్గం
న్యూట్రిన్ కన్ఫెక్షనరీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, చిత్తూరు (ఆంధ్ర) (nutrine) ఉత్కృష్టమిఠాయి యిందు ఫలరసపూరిత విందు

Printed and Published by MADABHUSHI KRISHNASWAMI on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA. VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. H-6

ఆంధ్రప్రభ చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజంట్లుగల ప్రదేశాలలో

	ఏజంట్లద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు. పై.
ఒక్క నెలకు	4 — 88	—
3 నెలలకు	14 — 50	16 — 80
6 నెలలకు	29 — 00	33 — 60
సంవత్సరానికి	58 — 00	67 — 20

ఈ రేటు చందా అడ్వాన్సుగా చెల్లించినవారికిమాత్రమే వర్తించును.

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు 804999

సంపుటి : 38 సంచిక : 169 విజయవాడ 28-6-1973 గురువారం 6 పేజీలు 16 పైసలు

నాసికరాజు

ఇటలీ జూన్ 27. ప్రతి సంవత్సరం యిటలీలో జరిగే 'ముక్కు' పోటీలలో యీ ఏడు శ్రీ అట్టి లోసర్బీ (52) నాసికరాజుగా ఎన్నికయారు. ఆయన ముక్కు 64 మిల్లీమీటర్ల పొడవు, 38 మిల్లీమీటర్ల వెడల్పు వుందట. గత సంవత్సరం నాసికరాజుగా ఎన్నికైన శ్రీ లుగిరోసెట్టి ముక్కు యీయన ముక్కుకన్నా 5 మి. మీ. పొడవు ఎక్కువ. అయితే ఒకసారి నాసికరాజుగా ఎన్నికయినవారు తిరిగి పోటీ చేయ రాదనే నిబంధనవల్ల ఆయన యీ ఏడు పోటీలో పాల్గొనలేదు.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య సత్సంబంధాలపై ప్రధాని ఆశాభావం

విభేదాల పరిష్కారానికి ఢిల్లీ కృషి చేస్తున్నట్లు విదేశాల నుంచి తిరిగి రాగానే ప్రకటన

ఛత్తే - ఛత్తే

క్రాష్ పథకాలు సత్ఫలితాలనిస్తుంటే 5వ ప్రణాళికను రద్దుచేసి క్రాష్ పంచవర్ష ప్రణాళికను ఎందుకు ప్రవేశపెట్టకూడదండీ.

న్యూఢిల్లీ జూన్ 27 : ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య వివాదాలు తొలగి, ఉభయదేశాల మధ్య సత్సంబంధాలు నెలకొనగలవనే ఆశాభావాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ వ్యక్తంచేశారు. శ్రీమతి గాంధి యుగోస్లావియా, కెనడాలలో 12 రోజుల పర్యటనానంతరం నేటి ఉదయం ఇక్కడకు తిరిగివచ్చిన పిమ్మట విలేఖరులతో మాట్లాడుతూ పాకిస్తాన్‌తో సత్సంబంధాలకోసం ఇండియా కృషిచేస్తున్నదని కూడా తెలిపారు.

తాను పర్యటించిన దేశాలలో నాయకులు భారత ఉపఖండంలో మామూలు పరిస్థితి నెలకొనాలని వాంచిస్తున్నారని, ఈ లక్ష్యసాధనకు ఇండియా చేస్తున్న కృషి కూడా వారికి తెలుసునని శ్రీమతి గాంధి వక్కాణించారు.

ప్రధాని శ్రీమతి గాంధి ఎయిర్ ఇండియా బోయింగ్ ప్రత్యేక విమానం 'అన్నపూర్ణ'లో ఇక్కడకు రాగానే ఆమె మంత్రివర్గ సహచరులు, ముఖ్యమంత్రులు, పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్ అధ్యక్షుడు, సీనియర్ ప్రభుత్వాధికారులు, దౌత్య ప్రతినిధులు ఆమెకు ఘన స్వాగతం చెప్పారు.

ఈ ప్రత్యేక విమానం 15 నిముషాలు ఆలస్యంగా నేటి ఉదయం 7—30 గంటలకు పాలం విమానాశ్రయంలో ప్రత్యేకంగా అలంకరించిన ప్రాంతంలో దిగింది.

శ్రీమతి గాంధి తనకు స్వాగతం ఇవ్వవచ్చిన వారికి ప్రతి ఒక్కరికి ప్రత్యభివాదం చేశారు. అనేకమంది బాల బాలికలు ఆమెకు పూలదండలు, పుష్పగుచ్చాలు బహూకరించారు.

శ్రీమతి గాంధి చాక్లెట్ రంగు ప్రింటెడ్ చీరె కట్టుకున్నారు. రోమ్ నుంచి ప్రయాణం చేయడం వల్ల ఆమె కొంత అలసిపోయినట్లు కనుపించారు.

విమానాశ్రయంలో స్వాగతం పిమ్మట ప్రధాని విలేకరులతో మాట్లాడారు.

నిక్సన్ బ్రెజ్నేవ్ చర్చలు

ఇటీవల అమెరికా ప్రెసిడెంటు నిక్సన్, సోవియెట్ నాయకుడు శ్రీ లియొనీడ్ బ్రెజ్నేవ్‌ల మధ్య జరిగిన శిఖరాగ్ర చర్చలు సర్వత్రా శాంతికి దోహదం చేయగలవని, వాటివల్ల చిన్న దేశాలపై దుష్ఫలితాలుండవనే ఆశాభావాన్ని ప్రధాని వ్యక్తం చేశారు.

తాను అమెరికా, రష్యాల సంయుక్త ప్రకటన సారాంశాన్ని మాత్రమే చదివానని, ఆ ప్రకటనను కూలంకషంగా చదవవలసి వున్నదని శ్రీమతి గాంధి చెప్పారు.

చిన్న దేశాలపై దాని ప్రభావాలను గురించి ప్రశ్నించగా శ్రీమతి గాంధి "వాటిపై ఇందువల్ల దుష్ఫలితాలు వుండకపోవచ్చు..అయినా వేచి చూద్దాం" అని సమాధాన మిచ్చారు.

ఉపఖండంలో సత్సంబంధాల విషయంలో ఇండియావైఖరిని ప్రధానిపర్యటించిన దేశాలు ప్రశంసిస్తున్నాయా అన్న ప్రశ్నకు శ్రీమతి గాంధి సమాధాన మిస్తూ ఈ దేశాలన్నీ ఉపఖండంలో మామూలు పరిస్థితి నెలకొనాలని వాంచిస్తున్నాయని, ఇందుకు ఇండియా సాగిస్తున్న కృషి కూడా వాటికి పూర్తిగా తెలుసునని అన్నారు.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య విభేదాలను ఎవరూ కోరడంలేదని కూడా ప్రధాని స్పష్టం చేశారు

సమీప భవిష్యత్‌లో పాకిస్తాన్‌తో సత్సంబంధాలు నెలకొనగలవని ఆశిస్తున్నారా అన్న ప్రశ్నకు శ్రీమతి గాంధి ప్రత్యుత్తర మిస్తూ "అందుకోసం మనం శాయశక్తులా కృషి చేస్తున్నాము. సత్సంబంధాలు నెలకొని మామూలు పరిస్థితి ఏర్పడగలదనే ఆశిద్దాము" అన్నారు.

పరస్పర అభిప్రాయాలను గ్రహించే సదవకాశం

యుగోస్లావియా, కెనడాలలో తన 12 రోజుల నిర్విరామ పర్యటన, ఆ దేశాల నాయకులతో పరస్పరాభిప్రాయాలను తెలుసుకోడానికి ఒక ప్రయోజనకరమైన సదవకాశమని ప్రధాని అభివర్ణించారు. తరచుగా ఇలా ఒకరి అభిప్రాయాల నొకరు తెలుసుకోవడం అవసరమని ఆమె అన్నారు.

యుగోస్లావియా, కెనడా, రోమ్‌లలో తన పర్యటన ఫలితం గురించి ప్రశ్నించగా శ్రీమతి గాంధి ఇట్టి పర్యటనలు సత్సంబంధాల అభివృద్ధికి దోహదకారి అని, అందువల్ల వాటికోసం కృషి చేయుడం ప్రస్తుత ప్రపంచపరిస్థితులలో అవసరమని అన్నారు.

ఇండియాకు కెనడా ఆహారధాన్యాలు

ఆహార ధాన్యాలకు ఇండియా ప్రస్తుతం ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితి నివారణకు ఇండియాకు ఆహారధాన్యాలు సరఫరా చేయడానికి కెనడా ముందుకు వచ్చిందని ప్రధాని ధ్రువపరిచారు

అయితే కెనడా ప్రతిపాదన, షరతులు, వివరాల గురించి తాను చర్చించలేదని, ఈ వివరాలు త్వరలో నిర్ణయించబడగలవని శ్రీమతి గాంధి తెలిపారు

కెనడాలో పంటల కోతలు ఇంకా పూర్తి

మిగతా 2 వ పేజీలో

చైనాచే మరొక అణ్వస్త్ర పరీక్ష

బొంబాయి, జూన్ 24: చైనా నేడు మరొక అణ్వస్త్ర పాటవ పరీక్ష జరిపినట్లు ఇక్కడి భభా అణుశక్తి కేంద్రం ప్రకటించింది

ఈ పరీక్ష భారత కాలమానం ప్రకారం నేటి ఉదయం 9—25 గంటలకు లోప్‌నార్ ప్రాంతంలో జరిగినట్లు, నేటి ఈ ప్రయోగం శక్తి 1—2 మెగాటన్నుల మధ్యవుంటుందని ఈ కేంద్రం తెలిపింది.

ఈ ప్రేలుడుకు సంబంధించిన సంకేతాలను అణుశక్తి కేంద్రంలోని మైక్రోబేర గ్రాఫ్ పరికరాలు రికార్డుచేశాయి.

చైనా 1964 ద్వితీయార్థంలో అణుశక్తి పరీక్షలు ప్రారంభించిన పిమ్మట నేటితో 15 అణుశక్తి పరీక్షలు జరిపింది.

చెరుకువాడలో 20 ఇళ్లు దగ్ధం

ఆకివీడు, జూన్ 27 : ఇక్కడకు రెండు మైళ్లలో గల చెరుకువాడ గ్రామంలో సంభవించిన అగ్నిప్రమాదంలో 19 పూరిండ్లు, ఒక పెంకుటిల్లు, 100బస్తాల ధాన్యం, దగ్ధమైనాయి. అగ్నిబాధితులను సర్పంచ్ ఆహార వసతి కల్పించారు.

నిరాశ్రయులైన అగ్నిబాధితులను వెంటనే ఆదుకోవలసిందిగా శాసనసభ్యుడు శ్రీ దండు బోయిన పేరయ్య ప్రభుత్వానికివిజ్ఞప్తి చేశారు.

గుజరాత్‌లో కూడా సంక్షోభం: రాజీనామాకు ముఖ్యమంత్రి శ్రీ ఘనశ్యాం ఓజా నిర్ణయం

139 మంది కాంగ్రెస్ ఎమ్. ఎల్. ఏ లలో 70 మంది తిరుగుబాటు

ఫలితం: జులై మొదటివారంలో నూతన నాయకుని ఎన్నిక

న్యూఢిల్లీ జూన్ 27 గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ ఘనశ్యామ్ ఓజా తమ పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది కొత్తనాయకుని ఎన్నుకొనే నిమిత్తం గుజరాత్ కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ జులై 3 వ గాని లేదా నాలుగవ తేదీ గాని సమావేశం కావచ్చు.

నేటి ఉదయం హుటాహుటిని ఢిల్లీకి బయలుదేరి వచ్చిన శ్రీ ఘనశ్యాం ఓజా నేటి రాత్రి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో సుదీర్ఘంగా సమాలోచనలు జరిపారు.

ఇంతకు పూర్వం కేంద్ర హోంమంత్రి శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్‌తో, తమ రాష్ట్రానికి చెందిన యిద్దరు సీనియర్ ఎం.పి.లు— శ్రీజె సుఖ్‌లాల్‌హాథీ, శ్రీమనూభాయ్‌షా తోను కూడా ఆయన—సంప్రదింపులు జరిపారు.

139మంది లెజిస్లేచర్ పార్టీ సభ్యులలో 70 మంది తనపై తిరుగుబాటు చేసిన విషయాన్ని శ్రీ ఓజా ప్రధానికి నివేదించి, రాజీనామా చేయడానికి అనుమతించవలసిందిగా అభ్యర్థించినట్లు తెలుస్తున్నది.

రాజీనామా చేయడానికి అనుమతించాలన్న శ్రీ ఘనశ్యాం ఓజా అభ్యర్థనకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అంగీకరించినట్లు తెలుస్తున్నది.

శ్రీ ఓజా నాయకత్వం పట్ల అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ 70 మంది కాంగ్రెస్ లెజిస్లేటర్లు నేడు అహ్మదాబాద్ సమీపంలో సమావేశమై తీర్మానించిన కొద్దిగంటలలోనే శ్రీ ఓజా రాజీనామా చెయడానికి నిర్ణయించుకున్నట్లు వార్త వెలువడింది.

హోంమంత్రి శ్రీ దీక్షిత్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో చర్చల అనంతరం శ్రీ ఓజా పత్రికల వారితో మాట్లాడుతూ "కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వానికి గుజరాత్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చెయడానికి నేను నా సంసిద్ధతను వ్యక్తం చేశాను" అని చెప్పారు

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ ఘనశ్యామ్ ఓజా తన పార్టీ సభ్యులలో అధిక సంఖ్యాకుల మద్దతును కోల్పోయారు.

గుజరాత్ కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీలో మొత్తం 139 మంది సభ్యులున్నారు. 70 మంది నేడు సమావేశమై శ్రీ ఓజా నాయకత్వంలో తమకు నమ్మకంలేదని ప్రకటించారు. నేటి సమావేశానికి 66 మంది ఎం. ఎల్. ఏ.లు,ఇద్దరు మంత్రులు, ఇద్దరు డిప్యూటీమంత్రులు హాజరైనారు. గుజరాత్‌కు చెందిన అయిదుగురు లోక్‌సభసభ్యులు "పరిశీలకులు"గా వ్యవహరించారు.

ఎం. ఎల్. ఏ.లు ఒక ప్రకటనపై సంతకం చేయగా, మంత్రులు ఇదే ప్రకటన కలిగిన మరొక పత్రంపై సంతకాలుచేశారు. ఈ రెండు ప్రకటనలను "పరిశీలకులు" పార్టీ అధిష్ఠానవర్గానికి అందచేస్తారు. గుజరాత్ కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీలో అసమ్మతివాదుల వర్గానికి ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ చిమన్ భాయ్ పటేల్ నాయకత్వం వహిస్తున్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విదేశ పర్యటన ముగించుకొని తిరిగివచ్చిన కొన్ని గంటల వ్యవధిలోనే గుజరాత్ అసమ్మతివాదులు తమకు గల బలాన్ని ప్రదర్శించారు.

కొంతమంది మంత్రుల ఇళ్లల్లో నిర్బంధంలోగల మరొకపదిమంది ఎం.ఎల్.ఏ.లు కూడా అసమ్మతివర్గానికి మద్దతును ప్రకటించినట్లు అవర్గ ప్రతినిధి వెల్లడించారు. రేపు కాంగ్రెస్ వర్కింగ్‌కమిటి సమావేశం కానున్న తరుణంలో గుజరాత్ కాంగ్రెస్ అసమ్మతివాదుల సమావేశం జరిగింది. ఈసమావేశంలో ఆమోదించిన ఒక తీర్మానంలో శ్రీ ఓజా చేత లెజిస్లేచర్‌పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేసి, సభ్యుల విశ్వాసాన్ని పొందవలసిందిగా ఏ.ఐ.సి.సి. అధ్యక్షుడు శ్రీ ఓజాను ఆదేశించాలని స్పష్టంచేశారు.

శ్రీ ఘనశ్యామ్ ఓజా రేపు జరుగనున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొనడానికై ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

దురదృష్టం వరించిన సాముద్రిక శాస్త్రవేత్త

కౌలాలంపూర్, జూన్ 27:భారతీయ సాముద్రిక శాస్త్రవేత్త ఒకరు '13 దురదృష్టకరమైన సంఖ్య, అవి యిటీవల యిక్కడ ప్రకటించారు.

ఆయన యిక్కడరు. 15లక్షలమంది సాముద్రికం చెప్తున్నారు.

అయితే తాత్కాలికంగా వలసవచ్చిన వారు ధనార్జన చేయడం నేరమని కౌలాలంపూర్‌లో నిషేధాజ్ఞలున్నాయి.

ఆ చట్టం క్రింద ఆయనను వలస వ్యవహారాల అధికారులు అరెస్టుచేశారు.

అప్పటికి ఆయన 12 మందికి చేతులు చూచి భవిష్యత్తు చెప్పారు. 13వ వ్యక్తికి చేయి చూస్తుండగా అధికారులు అరెస్టు చేశారు, అందుకే '13 దురదృష్టకరమైన సంఖ్య' అని ప్రకటించారు.

ఇంతకీ ఆయన ఎవరో కాదు. కౌలాలంపూర్‌లో వలస వ్యవహారాల విభాగంలో డిప్యూటి అసిస్టెంట్ డైరెక్టరుగా పనిచేస్తున్నారట.

ఒండొరి అదృష్టాన్నే చెప్పిన ఆయన ముందుకు వస్తున్న తన దురదృష్టాన్ని గుర్తించలేక పోయారు.

పాంపిడో, బ్రెజ్నేవ్ శిఖరాగ్ర చర్చలు

పారిస్, జూన్ 27 : ఫ్రాన్సు అధ్యక్షుడు శ్రీ జార్జెస్ పాంపిడో సోవియట్ కమ్యూనిస్టు పార్టీ అధినేత శ్రీ లియొనిడ్ బ్రెజ్నేవ్‌లు నిన్న యిక్కడికి పశ్చిమంగా 50 కిలోమీటర్ల దూరంలో గల రాంపెల్ రాంబో యిల్లెట్ వద్ద శిఖరాగ్ర సమావేశం జరిపినట్లు తెలియవచ్చింది. ఈ చర్చలలో శ్రీ పాంపిడో, శ్రీ బ్రెజ్నేవ్‌లు వారి దుబాసీలు మాత్రమే పాల్గొన్నారు.

అమెరికా అధ్యక్షుడు శ్రీ నిక్సన్‌తో తాను జరిపిన చర్చల గురించి శ్రీ బ్రెజ్నేవ్ శ్రీ పాంపిడోకు తెలియజేశారని ఫ్రాన్సు ప్రతినిధి ఒకరు తెలిపారు.

తాను, శ్రీ నిక్సన్ ఫ్రాన్స్‌తో సహా ఇతర దేశాల గురించి చర్చించలేదని శ్రీ బ్రెజ్నేవ్ హామీ యిచ్చినట్లు ఆ ప్రతినిధి తెలిపారు.

నిర్దిష్ట కార్యక్రమ ప్రాతిపదికపై ప్రజాస్వామ్య ప్రతిపక్షాల ఫ్రంట్

చర్చలు జరుగుతున్నట్లు శ్రీ మొరార్జీ దేశాయ్ వెల్లడి

లక్నో, జూన్ 27: ప్రజాస్వామ్యంలో విశ్వాసం గల మత ప్రమేయం లేని ప్రతిపక్షాలతో నిర్దిష్ట కార్యక్రమం ప్రాతిపదికగా ఒక ఫ్రంట్‌ను ఏర్పాటు చేయడానికి ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని పాత కాంగ్రెస్ నాయకుడు శ్రీ మొరార్జీదేశాయ్ నేడిక్కడ సూచన ప్రాయంగా వెల్లడించారు.

అయితే ఈ చర్చల గురించిన వివరాలను వెల్లడించడానికి ఆయన నిరాకరించారు.

"సంప్రతింపులు జరుగుతూండగా వివరాలను వెల్లడించడం మూర్ఖత్వం. ముందుగానే సమాచారాన్ని వెల్లడిస్తే ఆదిలోనే హంసపాదు ఏర్పడుతుంది. రూపం ధరించినప్పుడు అది మీకు తెలియగలదు" అని ఆయన విలేఖరులతో అన్నారు.

'9 నెలలో శ్రీమతి గాంధి ప్రభుత్వ పతనం తథ్యం'

వచ్చే మార్చి నాటికి శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వాన గల కేంద్ర ప్రభుత్వం పతనం కాగలదని శ్రీ మొరార్జీ దేశాయ్ పునరుద్ఘాటించారు. దేశంలోని రాజకీయ పరిస్థితిని అంచనా వేసిన తర్వాత తానీవిధంగా జోస్యం చెప్పగలుగుతున్నానని ఆయన అన్నారు.

ప్రధాని పలుకుబడి ఇప్పుడు దేశంలో చెల్లుబాటు కావడంలేదని, బీహారులో ఆమె నియమించిన వ్యక్తిని పదవినుంచి తొలగించడం జరిగిందని శ్రీ మొరార్జీదేశాయ్ అన్నారు. గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లపై సూరపశ్చిమ బెంగాల్‌ల నాయకులు కూడా పదవులనుంచి నిష్క్రమించనున్నారు.

కేంద్ర ప్రభుత్వ పతనానికి దారితీస్తున్న మరొక కారణమేమిటంటే, అధికారపక్షం అనుసరిస్తున్న సరికాని విధానాల ఫలితాలవల్ల ఆర్థిక పరిస్థితులు క్షీణించడమే. ద్రవ్యోల్బణం పెరిగిపోతున్నది. శాంతి భద్రతల పరిస్థితి క్షీణిస్తున్నది. శాంతిభద్రతల పరిరక్షణ పథకాలే తిరుగుబాటు జరిపాయి. అన్నింటికన్న విచిత్రమైన విషయమేమిటంటే ఈ తిరుగుబాటుగురించి ప్రభుత్వానికి ముందుగా తెలియక పోవడమేనని ఆయన అన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలనను విధించడాన్ని గురించి శ్రీ మొరార్జీదేశాయ్ ప్రస్తావించి, అది "రాజ్యాంగాన్ని హత్యచేయడమే"నని అన్నారు. అక్కడ కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ వున్నది. అయినప్పటికి ఆ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్థితిలో లేదు. యు.పి. అసెంబ్లీని రద్దు పరచాలని ఆయన కోరారు.

యు. పి. నాయకత్వంలో మార్పుకు కాంగ్రెసు అధిష్ఠానవర్గం విముఖం

న్యూఢిల్లీ, జూన్ 27: ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ నాయకత్వాన్ని ప్రస్తుతానికి మార్చాలని కాంగ్రెస్ అధిష్ఠానవర్గం భావించడంలేదని తెలియవచ్చింది.

రాష్ట్రంలో ప్రజాప్రభుత్వాన్ని పునరుద్ధరించే సందర్భంలో, అవసరమైనట్లయితే శ్రీ కమలాపతి త్రిపాఠీస్థానే మరొక కొత్త నాయకుని ఎన్నికచేసే విషయాన్నే గురించి పరిశీలించడం జరగవచ్చు.

ఉత్తరప్రదేశ్‌లో కనీసం నాలుగైదు నెలల వరకు రాష్ట్రపతి పాలన జరగాలని పార్టీ అధిష్ఠానవర్గాలు సూచిస్తున్నాయి. ఆతరాత ప్రజా ప్రభుత్వం ఏర్పడకపోతే, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రాష్ట్రంలో ఎన్నికలు జరిగేవరకు రాష్ట్రపతి పాలనే సాగిస్తారు. రాష్ట్రపతి పాలన క్రింద రాష్ట్రంలో ఎన్నికలు జరపడమా, లేక, ప్రజాప్రభుత్వం క్రింద జరపడమా అని పార్టీ సీనియర్ నాయకులు తర్జనభర్జనలు జరుపుతున్నారు.

కరీంనగర్ జిల్లా మల్లారంలో 33 కిలో వాట్ల సబ్‌స్టేషన్ నిర్మాణానికి గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్ జూన్ 22 న శంకుస్థాపన చేశారు

ఇండియాకు 75 మిలియన్ డాలర్ల అమెరికా ఋణం

వచ్చే ఏడాది అందచేయనున్నట్లు అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ అధికారి వెల్లడి

వాషింగ్టన్, జూన్ 27 : వచ్చే ఆర్థిక సంవత్సరంలో 75 మిలియన్‌డాలర్ల ఋణ సహాయాన్ని భారతదేశానికి అందచేయాలని అమెరికా సంకల్పిస్తున్నది. బాంగ్లాదేశ్, యెమెన్‌లకుకూడా అభివృద్ధి ఋణాలను అందచేయాలని అమెరికాయోచిస్తున్నట్లు విదేశీ సహాయవిషయాలకు సంబంధించిన ఒక అధికారి నిన్న తెలియజేశారు.

భారతదేశానికి 76.5 మిలియన్ డాలర్ల మేరకు ఆర్థిక సహాయాన్ని అందచేయాలని తాము కాంగ్రెస్‌ను కోరినట్లు అంతర్జాతీయ అభివృద్ధి ఏజన్సీ (ఆసియా) అసిస్టెంటు అడ్మినిస్ట్రేటర్ శ్రీ డి. జి. మెక్‌డొనాల్డ్ సెనేటు విదేశీసంబంధాల కమిటికి తెలియచేశారు

ఆఫ్రికా తీరంలో భారత నౌక మునక

47మంది జాడతెలియని స్థితి

జిబౌటి, సోమాలిలాండ్, జూన్ 27 : గత సోమవారం రాత్రి సోమాలియా తీరంలో తుఫానుకు గురై తలక్రిందులైన భారతీయ నౌక "సాదీ" తాలూకు సిబ్బందిలో దాదాపు 47 మంది జాడ తెలియడం లేదని సమాచారం అందింది.

ఈ సాదీ నౌకను మక్కాకు యాత్రికులను తీసుకువెళ్లడానికి ఉపయోగిస్తుంటారు. మిగిలిన సమయాల్లో దీనిపై సరుకును తీసుకు వెళుతుంటారు.

ప్రమాదానికి గురైన సమయంలో ఈ నౌక 6,400 టన్నుల సిమెంటును తీసుకుని కొచ్చిన్ వైపు వస్తున్నది.

జాడతెలియనివారికోసం ఫ్రెంచి నౌకలు జరుపుతున్న గాలింపు కార్యక్రమాలను నిలిపివేసినట్లు తెలియవచ్చింది. ఇక వీరి గురించి ఆశలు వదులుకున్నట్లు అమెరికన్ నౌకాదళానికి చెందిన ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

"సాది సాగర జలాల్లో తలక్రిందులైన ఫలితంగా జాడ తెలియకుండా పోయినవారి సంఖ్య గురించి రక్షింపబడినవారి సంఖ్య గురించి పరస్పర విరుద్ధమైన సమాచారం అందుతున్నది. అమెరికన్ యుద్ధనౌక 16 మందిని రక్షించినట్లు, ఆరు శవాలను కూడా పట్టుకొనగలిగినట్లు "సాదీ" లో తెలియజేసింది. మొత్తం 98 మంది ఉన్నట్లు ఆ నౌక తెలియజేసింది.

అమెరికన్ యుద్ధనౌక ఇంజెలి నౌక, జపాన్‌కు చెందిన ఒక "ట్యాంకర్" "సాదీ" సిబ్బందిలో కొంతమందిని కాపాడాయి. రక్షింపబడిన వారిలో నౌక కెప్టెన్, ఆయన భార్య కూడా వున్నారు.

పశ్చిమంగా మళ్ళుతున్న త్రివేణి సంగమం

అలహాబాద్, జూన్ 27: గంగా—యమునా నదుల పవిత్ర సంగమం ఒడ్డున ఒక కిలోమీటర్ పశ్చిమంగా మళ్లింది.

గంగానదీజలాలు ఉధృత వేగంతో ప్రవహిస్తూ అంతకంతకు నిర్మల, నిశ్చలంగా ప్రవహించే యమునా నదిని లోపలకు నెడుతున్న రమణీయ దృశ్యాన్ని వేలాది యాత్రికులు యిక్కడ కుతూహలంతో చూస్తున్నారు.

ఈ సంగమ స్థలం అప్పుడప్పుడు తూర్పు వైపునకు మళ్లుతుంటుంది. అయితే ఈవిధంగా పడమటి వైపునకు ప్రవాహం మళ్లడం శుభసూచకమని పెద్దలు చెప్పున్నారు.

బొబ్బర్లపాలెంలో 49 ఇళ్లు దగ్ధం

కాకినాడ, జూన్ 27: రాజమండ్రి తాలూకా బొబ్బర్లపాలెం గ్రామంలో జూన్ 22వ తేదీన సంభవించిన అగ్నిప్రమాదంలో 49 ఇళ్లు దగ్ధంకాగా, 80కుటుంబాలు నిర్వాసులైనారు. ఈ ప్రమాదంవలన నష్టం రు. 72,000ల వరకు సంభవించినట్లు అంచనావేయబడింది. అగ్నిబాధితుల సహాయార్థం జిల్లా కలెక్టరు రు. 6,450 లు మంజూరు చేశారు. స్థానిక దాన్యులు 22 రాత్రి, 23 న అగ్నిబాధితులకు ఆహార వసతి కల్పించారు.

ఆలమూరులో 100ఇళ్లుదగ్ధం

పెనుమంట్ర, జూన్ 27 : పశ్చిమ గోదావరి జిల్లా పెనుమంట్ర సమితిలోని ఆలమూరు గ్రామంలో సంభవించిన ఘోర అగ్నిప్రమాదంలో 100 ఇళ్లకు పైగా దగ్ధంకాగా, దాదాపు 200 కుటుంబాలవారు నిరాశ్రయులైనారు. ఒక స్త్రీ మరణించింది. నాలుగు పశువులు అగ్నికి ఆహుతి అయ్యాయి.

జిల్లాపరిషత్, సమితి అధ్యక్షుల పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు

రాష్ట్ర పంచాయతిరాజ్‌మండలి కార్యవర్గం సుముఖత: జిల్లా అభివృద్ధి మండలులు ఏర్పాటుకు వ్యతిరేకత

హైదరాబాద్, జూన్ 27: జిల్లాపరిషత్ అధ్యక్షులు, పంచాయతీ సమితి అధ్యక్షులు, సర్పంచ్‌ల పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు జరగాలన్న సూచనకు ఆంధ్రప్రదేశ్ పంచాయతిరాజ మండలి కార్యవర్గం తన అనుకూలతను వ్యక్తం చేసింది.

పంచాయతిరాజ సంస్థలు పనిచేస్తున్న తీరుతెన్నులపై ఉన్నతాధికార సంఘం సమర్పించిన నివేదికపై కార్యవర్గం నిన్న, నేడు కూడా సమావేశమై చర్చించింది. అయితే ఉన్నతాధికార సంఘం సిఫారసు మేరకు జిల్లా అభివృద్ధిమండలి ఏర్పాటు పట్ల కార్యవర్గం తన వ్యతిరేకతను వెలిబుచ్చింది.

జిల్లాపరిషత్తు అధ్యక్షులు, సమితుల అధ్యక్షులు వేరుగా ఎన్నిక చేయబడిన సిబ్బంది అయినందువల్ల వారిపై జిల్లా అభివృద్ధి మండలి వంటి మరొక ఉన్నత సంస్థను ఏర్పాటు చేయవలసిన అవసరం లేదని అంతే కాకుండా అది వాంఛనీయం కూడా కాదని కార్యవర్గం స్పష్టం చేసింది.

పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర శాసన సభ్యులు సమితి, జిల్లాపరిషత్తుల ఎక్స్—అఫీషియో సభ్యులు కావలసిన అవసరం లేదని ఉన్నతాధికార సంఘం చేసిన సూచనను కూడా కార్యవర్గం తిరస్కరించింది

ఈ సంస్థల ప్రస్తుత ప్రతిపత్తిని మార్పుచేయరాదని, మహిళలకు, బలహీన వర్గాలకు ప్రాతినిధ్యం సమకూర్చడానికి పీలుగా కోఆప్షన్ పద్ధతులను కొనసాగించాలన్న అభిప్రాయాన్ని కార్యవర్గం వ్యక్తం చేసింది.

సీనియర్ ఐ.ఏ.ఎస్. ఆఫీసర్లను జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లుగా నియమించాలన్న సూచన పట్ల సమావేశం హర్షం ప్రకటించింది.

ఉద్యోగుల నియామకాలు, ప్రమోషన్లు యిచ్చు అధికారాలతో, జిల్లా సెలెక్షన్ కమిటీకు ఛైర్మన్‌గా జిల్లాపరిషత్ అధ్యక్షులను వ్యవహరించడానికి అధికారమివ్వాలని కూడా సమావేశం సూచించిందిది.

జిల్లాపరిషత్ అధ్యక్షులు, పంచాయతీ సమితి అధ్యక్షులు వేరుగా ఎన్నుకొనబడుతున్నందున ఒక వ్యక్తి ఒక పదవికి ఎన్నిసార్లు ఎన్నిక కావచ్చుననే విషయంపై ఆంక్షలు విధించడం తగదన్న అభిప్రాయాన్ని కార్యవర్గం వ్యక్తం చేసింది.

రాజమండ్రిలో పుస్తకాల షాపుల మూసివేత

రాజమండ్రి, జూన్ 27: జాతీయం చేసిన పాఠ్యగ్రంథాలు పరిశీలన కమిటి రాజమండ్రి వచ్చిన సందర్భంగా ఈ పాఠ్యగ్రంథాలపై అక్రమ కమీషన్ యిస్తున్నందుకు నిరసనగా నగరంలోని పుస్తకాల షాపులన్నీ నేడు మూసివేశారు.

శ్రీ ఎస్. ఆర్. రామమూర్తి ఈ కమిటీకి నాయకత్వం వహించారు.

శ్రీ ప్రమాదీచనామ సం॥ర జ్యేష్ఠ బహుళ త్రయోదశి
1973 జూన్ 28, గురువారం
త్రయోదశి రా. 10—40
కృత్తిక ఉ 7—26
వర్జ్యం: రా 10—18 మొ 11 47కు

సకలశక్తి పరివేష్టితయైన శ్రీ మాత

ఈ జగత్త్రయమునందేమి, భూలోక పరిణామగతియందేమి, ఆమె దర్శనమును కనుగుణముగ ఏది ఎటుల జరుగవలెనో నిర్ణయించుచు, దేవతలకెల్లపై స్థాయిలో వెలుగొందుచుండునది శ్రీమాతయే. ఆమె కార్యనిర్వహణముకొరకే ఆమె సకలశక్తులుసూ ఆమెసన్నిధిలో సర్వసిద్ధముగ నిరీక్షిపుంటవి. సృష్టి నవసృష్టి రీతులలో ఈ లోకగతుల నడుపు పనివిూద ఈ శక్తుల అంశలనే ఆమె క్రిందికి పంపుతూ వుంటుంది.

—శ్రీ అరవిందుడు

ఆంధ్రప్రభ
1973 జూన్ 28, గురువారం

పాకిస్తాన్ వైఖరిలో మార్పు వచ్చినదా?

భారత—బాంగ్లాదేశ్ సంయుక్త ప్రకటనలో ప్రస్తావించిన అన్ని విషయాలపై చర్చలకు పాకిస్తాన్ అంగీకరించడంతో మూడు మాసాలుగా ఏర్పడివున్న ప్రతిష్టంభన పరిష్కారానికి అవసరమైన పరిస్థితులు ఏర్పడినవి పాకిస్తాన్ వైఖరిలో పెద్ద మార్పు వచ్చినదని ఆశించేందుకు తగిన ఆధారాలు లేవు. అయినా సంయుక్త ప్రకటనపై భారత—పాకిస్తాన్ అధికారులు ముఖాముఖి చర్చలు జరపడంవల్ల ఇస్లామాబాద్‌కు ఏర్పడిన అపోహలు కొన్ని తొలగడానికి, తత్ఫలితంగా పాకిస్తాన్ సమాధాన వైఖరిని అవలంబించడానికి అవకాశం వుంది. యుద్ధ నేరస్థుల విచారణను నివారించడానికి పాకిస్తాన్ అనేక విధాలుగా ప్రయత్నిస్తూ వుంది. భారతదేశంలోని పాకిస్తాన్ యుద్ధఖైదీలను బాంగ్లాదేశ్‌కు తరలించకుండా ఆదేశం ఇవ్వాలని ప్రపంచ న్యాయస్థానానికి చేసిన విజ్ఞప్తి ఫలించే అవకాశం అంతగా లేదని ఇస్లామాబాద్ గ్రహించింది బాంగ్లాదేశ్ గుర్తింపునకు యుద్ధనేరస్థుల విచారణ విరమణను ఒక షరతుగా పాకిస్తాన్ ప్రభుత్వం విధించింది ఇందుకు సంబంధించిన తీర్మానం పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీలో చర్చకు రానున్నది. ఆ చర్చకు ముజీబ్‌తో ప్రారంభంకానున్న సంప్రతింపులు కొంతవరకు తోడ్పడ వచ్చునని భుట్టో ఆశిస్తున్నారు. ఈ వ్యవహారం సంతృప్తికరంగా, శీఘ్రంగా పరిష్కారం కావాలని పాకిస్తాన్ అధ్యక్షుడు కోరుతూ వుంటే ముజీబ్ సంప్రతింపులు ప్రారంభం కానున్న సమయంలో బాంగ్లాదేశ్ గుర్తింపునకు సంబంధించిన తీర్మానంపై జాతీయ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రతిపాదించరు. బాంగాదేశ్‌ను గుర్తించడానికి ఏ షరతులు విధించారో ఆ షరతులకు సమాధానం సంయుక్త ప్రకటనలో వున్నదనే విషయం భుట్టోకు తెలుసును. కాని ఆశలు తీర్చుకునేందుకు కావలసిన నైతిక, మానసిక శక్తి లేనందున భుట్టో వక్రమార్గాలను అనుసరింపవలసి వస్తున్నది.

యుద్ధనేరస్థులుగా బాంగ్లాదేశ్ పేర్కొన్న 195 మందిని మినహాయించి మిగతా యుద్ధఖైదీలందరినీ విడుదలచేయడానికి భారత, బాంగ్లా ప్రభుత్వాలు సిద్ధంగా వున్నప్పుడు భుట్టో నేరస్థుల విచారణను ఈ సమస్యనుమించి వేరుచేసి ఖైదీలవిడుదలకు అవసరమైన ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు ముందు ప్రయత్నింపవలసి వుండెను పాకిస్తాన్ అధ్యక్షుడు భుట్టో స్వయంగా కల్పించుకున్న చిక్కుల నుంచి బయటపడేందుకు గల అవకాశాలను ఒకదానితరువాత ఒకటిని జారవిడుస్తూ వున్నారు. తన నీడనే తను నమ్మజాలని స్థితిలోవున్న భుట్టోను ఇతరులు ఎవరూ రక్షింపలేరు. యుద్ధ నేరస్థుల విచారణను గురించే గాక. వారు బాంగ్లాదేశ్‌లోని బీహారీలను పాకిస్తాన్‌కు రానివ్వడం గురించి కూడా భయపడుచున్నాడు, బాంగాదేశ్‌లోని బీహారీలు పాకిస్తాన్‌కు వస్తే 1971వ సంవత్సరం సంఘటనలలో తన పాత్ర వెల్లడి అవుతుందన్న ఆందోళననే భుట్టో వీరి విషయంలో సబబైన వైఖరిని ప్రదర్శించక పోవడానికి కారణం బాంగ్లాదేశ్‌లోని బీహారీలను పాకిస్తాన్‌కు పంపె ఆలోచనను ఢాకా ప్రభుత్వం విరమించితే భుట్టో యుద్ధఖైదీల విడుదలకు, పాకిస్తాన్‌లోని బెంగాలీలను స్వదేశానికి పంపివేయడానికి అంగీకరింప వచ్చును. ఈ ఆలోచన వున్నందుననే భుట్టో సంయుక్త ప్రకటనలోని అంశములను మొత్తంగా గాక ఒకటొకటిగా విచారించాలని సూచించుచూ వచ్చారు.

పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీలో బాంగ్లాదేశ్ పరిగణనకు సంబంధించిన తీర్మానాన్ని ముజీబ్ సంప్రతింపులతోపాటు చర్చించాలన్న భుట్టో నిర్ణయం వివేకవంతమైనది గాదు. తీర్మానం వివరాలను పరిశీలించితే ముజీబ్ సంప్రతింపులు సఫలం కావాలని భుటో ఆశించడం లేదని స్పష్టమౌతున్నది భారతదేశంలో పాకిస్తాన్ యుద్ధఖైదీలందరినీ ఎటి షరతులులేక విడుదల చేసి, యుద్ధనేరాల విచారణను విరమించి, లోగడ తూర్పు పాకిస్తాన్‌లో నిర్మాణమైన ప్రాజెక్టుల తాలూకు విదేశీ ఋణాలను చెల్లించడానికి అంగీకరించితే అప్పుడు పాకిస్తాన్ బాంగ్లాదేశ్‌ను గుర్తించాలని జాతీయ అసెంబ్లీలో చర్చకు రానున్న తీర్మానం సూచించడం బట్టి భుట్టో మరికొంతకాలం యథాస్థితి కొనసాగడమే క్షేమకరమని భావిస్తున్నట్లు స్పష్టమౌతున్నది. పాకిస్తాన్ విదేశాంగ శాఖ స్టేట్ మంత్రి భారత విదేశాంగ మంత్రికి వ్రాసిన లేఖలో ఏమి తెలిపినా ముజీబ్ సంప్రతింపులలో పాకిస్తాన్ ప్రతినిధివర్గం అనుసరించే వైఖరి సమాధానం కుదరడానికి తోడ్పడే అవకాశం అంతగా లేదని ఈ తీర్మానంవల్లనే వెల్లడి అవుతున్నది. ఈ తీర్మానంలో విదేశీ ఋణాల చెల్లింపు సమస్యను చేర్చడం హాస్యాస్పదంగా వున్నా, ఆ షరతు భుట్టో మనస్తత్వాన్ని, కుత్సితపు ఆలోచనలను ప్రతిబింబిస్తున్నది. అధ్యక్ష పదవిని, అధికారాన్ని నిలుపుకోవాలన్న ఆత్రంలో భుట్టో వాటిని కోల్పోడానికి చేయవలసిన పనులనే చేస్తూవున్నారు. ఏదో ఒక ప్రమాణంలో తిరిగి-భారతదేశంపై సైనికచర్యలను ప్రారంభించి ఆ సంఘటననుంచి ఉత్పన్నమయ్యే సమస్యలలో ఈ సమస్యలు కలిసిపోయే పరిస్థితులను సృష్టించడానికి భుట్టో ప్రయత్నిస్తున్నారు. ఆక్రమిత కాశ్మీరులోని ప్రజలకు పాకిస్తాన్ పౌరసత్వం ఇవ్వాలన్న నిర్ణయం ఈ పరిణామాలనే సూచిస్తున్నది.

శ్రీ గురూజీకి అఖిలపక్ష మహాసభ శ్రద్ధాంజలి

హైదరాబాద్, జూన్ 27: అన్నిపార్టీల ప్రతినిధులు ఉస్మానియా యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు శ్రీ రావాడ సత్యనారాయణ అధ్యక్షతన హైదరాబాద్‌లోని వివేకవర్ధని మైదానంలో నిన్నరాత్రి సమావేశమై ఆర్.ఎస్.ఎస్. నాయకుడు శ్రీ గురూజీ స్మృతికి శ్రద్ధాంజలి ఘటించారు.

శ్రీ సత్యనారాయణ ప్రసంగిస్తూ "హిందూ సమాజ సంఘటనకు ఆజన్మాంతం కృషి జరిపిన శ్రీ గురూజీని కొందరు అపార్థం చేసుకొనడం విచారకరం అన్నారు.

ఆర్.ఎస్.ఎస్. నగరసంఘ చాలక్ శ్రీ బి.వి. సుబ్బారాయుడు తన ప్రసంగంలో 'భారతదేశ భావైక తత్వాన్ని కీలిచేసిన మహానాయకుడు, అని జోహారులర్పించారు.

భారతుసేవా శ్రమ్ శ్రీస్వామీజీ, శ్రీ సత్యానందజీ, తెలంగాణాలధ్యక్షుడు ప్రజాసమితి శ్రీ బి. సత్యనారాయణరెడ్డి రాష్ట్రీయ సేవికాసమితికిచెందిన శ్రీమతి బి నట్, శ్రీయుతులు ఉమాకాంత్‌నాయక్ చిన్మయామిషన్ సోషలిస్టుపార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎన్. నరసింహారెడ్డి, టి. ఎన్. రామారావు, కె. బి. సోమయాజులు, వి. రామచంద్రరావు, టి. ఎల్. కపాడియా చంగన్‌లాల్‌మైయనకి, ఇంద్రసేనరెడ్డి విద్యార్థి పరిషత్ కాశీచరణ్‌ఆర్య, వెంకట్‌రావ్ బెల్‌పాకర్ ప్రభృతులు శ్రీ గురూజీకి శ్రద్ధాంజలి ఘటించారు.

సభలో సంతాపతీర్మానాన్ని ఆమోదించి, రెండు నిముషాలుమౌనం పాటించారు.

శాసనమండలిసభ్యుడు శ్రీ వి. రామారావు కృతజ్ఞతలు తెలిపారు.

మాధవరెడ్డి కమిషన్ కార్యక్రమంలో మార్పు

హైదరాబాదు, జూన్ 27: కడప పోలీసు కాల్పులపై దర్యాప్తు జరుపుతున్న న్యాయమూర్తి మాధవరెడ్డి కమిషన్ ఇదివరలో ప్రకటించినట్లు జూన్ 28 నుంచి గాక జులై 5 నుంచి కడపలో వాదనలు వింటుందని కమిషన్ కార్యదర్శి ఇక్కడ ప్రకటించారు.

సాక్ష్య సేకరణ జూన్ 18 లో పూర్తి అయింది.

పాక్ యుద్ధఖైదీల కేసు: హేగ్ కోర్టులో తిరిగి విచారణ ప్రారంభం

దిహేగ్, జూన్ 27: బాంగ్లాదేశ్ విచారణ చేయ తలపెట్టిన 195 మంది పాక్ యుద్ధఖైదీలవిషయమై పాకిస్తాన్ తీసుకువచ్చిన ఆరోపణలగురించి అంతర్జాతీయ న్యాయస్థానంలో నిన్న మళ్ళీ ఆర్గ్యుమెంట్లు ప్రారంభమైనాయి. భారతదేశం పక్షాన ఈ కేసు విచారణలో కోర్టుకు హాజరు కావడంలేదు. అయితే, నెదర్లాండ్స్‌లోని తన రాయబారిద్వారా భారతదేశం అనేక కమ్యూనికేషన్లను న్యాయస్థానానికి పంపింది.

1948 డిసెంబరులో జెనీవాలో జరిగిన సమావేశం ఆమోదించిన సూత్రాల ప్రకారం ఏదేశమైనా తన ప్రజలను సామూహికహననం నేరాలను విచారించవచ్చునని, ఒకదేశ ప్రజలను మరొక దేశానికి అట్టి విచారణకు తరలించరాదని, కనుక పాక్‌యుద్ధఖైదీలను విచారణకై బాంగ్లాదేశ్‌కు తరలించరాదని పాకిస్తాన్ వాదిస్తున్నది.

ఇండో - పాక్ సంబంధాలు: ప్రధాని ఆశాభావం

1 వ పేజీ తరువాయి

కావలసి వుందని, అందువల్ల కెనడా సహాయం పూర్తి వివరాలు మరి కొంతకాలానికి గాని తెలియవని ప్రధాని అన్నారు

కెనడానుంచి దిగుమతుల వల్ల దేశంలో ఆహార రంగంలో క్లిష్ట పరిస్థితి తొలగుతుందా అన్న ప్రశ్నకు శ్రీమతి గాంధి సమాధానం ఇస్తూ ఈ ఏడాది ఇండియాలో వర్షాలు బాగుపడ్డాయని, అందువల్ల పరిస్థితి ఖచ్చితంగా మెరుగు కావచ్చునని చెప్పారు

గోధుమ సేకరణలో రాష్ట్రాల అధ్వాన్న పరిస్థితిని ఒక విలేఖరి ప్రధాని దృష్టికి తీసుకురాగా, తానిపుడే తిరిగి వచ్చినందున ఈ వివరాల గురించి పరిశీలించవలసి వుందని అంటూ "ఏ అంచనాకైనా రాబోయే ముందు ఈవిషయాల గురించి చర్చించవలసి వుంది" అని ఆమె చెప్పారు

అణ్వస్త్ర విధానం

అణ్వస్త్ర విషయంలో ఇండియా ఇష్టం వచ్చిన విధానాన్ని అవలంబించే అవకాశం వుంచుకోకుండా, ఒక స్పష్టమైన విధానానికి ఎందుకు కట్టుబడి వుండాలన్న ప్రశ్నకు శ్రీమతి గాంధి సమాధానమిస్తూ "మనం ఒక స్పష్టమైన విధానాన్ని నిర్ణయించుకున్నపుడు దాన్ని గురించి చెప్పడానికి ఎందుకు సంకోచించాలి" అన్నారు

ఆంతరంగిక సమస్యలు

ఒక ప్రశ్నకు శ్రీమతి గాంధి సమాధానమిస్తూ దేశం ఈనాడు అనేక ఆంతరంగిక సమస్యలను ఎదుర్కొంటున్న మాట నిజమేనని, తాను త్వరలోనే వీటిని గురించి పరిశీలించగలనని అన్నారు.

బీహార్‌లో శ్రీ కేదార్‌పాండే స్థానంలో నూతన నాయకుని ఎన్నిక బాధ్యత ప్రధానికే వదలివేసిన సంగతిని ఒక విలేఖరి గుర్తుచేయగా శ్రీమతి గాంధి "అవును. ఈ సంగతి తెలుసు. ఈవిషయం గురించి ఇందుకు సంబంధించిన వారితో సంప్రదించాలి" అన్నారు.

ప్రధానికి స్వాగతం ఇవ్వడానికి శ్రీ కేదార్ పాండే కూడా విమానాశ్రయానికి వచ్చారు.

త్వరలో కేంద్ర మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించ నున్నారా అన్న ప్రశ్నకు సమాధానం చెప్పడానికి శ్రీమతి గాంధి నిరాకరించారు.

తాను ఎక్కడైనా కొద్దికాలం విశ్రాంతి తీసుకునేవిషయం ఇంకా నిర్ణయించుకోలేదని శ్రీమతి గాంధి చెప్పారు.

బొంబాయిలో స్వాగతం

బొంబాయి, జూన్ 27: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి 12 రోజుల విదేశీ పర్యటనానంతరం ఎయిర్ ఇండియా బోయింగ్ విమానంలో నేటి తెల్లవారుజామున 4—55 గంటలకు ఇక్కడకు వచ్చారు.

ప్రధాని పయనిస్తున్న విమానం ఇక్కడ 45 నిముషాలున్న పిమ్మట 5—58 గంటలకు న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్ళింది.

ఇక్కడ విమానాశ్రయంలో శ్రీమతి గాంధికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ ప్రభృతులు స్వాగతం చెప్పారు.

మొదటి కార్యక్రమం ప్రకారం శ్రీమతి గాంధి నిన్న ఉదయం 11 గంటలకే ఢిల్లీ చేరుకోవలసి వుంది.

కాని ప్రధాని బోయింగ్ విమానంలో యాంత్రిక లోపంవల్ల ఆమె రోమ్‌లో అనుకోకుండా ఒకరోజు వుండవలసి వచ్చింది. బొంబాయి నుంచి పరికరాలు పంపిన పిమ్మట గాని బోయింగ్ విమానం రోమ్‌నుంచి రావడానికి వీలులేకపోయింది

ప్రభుత్వ గోధుమటోకు వ్యాపారం విఫలం

శ్రీ బాలాజీదాస్ విమర్శ

రాజమండ్రి, జూన్ 27: తూర్పు గోదావరి జిల్లా కమ్యూనిస్టు కమిటీ (మార్క్సిస్టు) కార్యదర్శి శ్రీ బి. ఎస్. బాలాజీదాస్ జూన్ 24 తేదీన ఇక్కడ జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగటం వల్ల మధ్యతరగతి ప్రజలు, కార్మికులు, విద్యార్థులు, వ్యవసాయ కూలీలు, దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారని చెప్పారు.

ప్రభుత్వం గోధుమ టోకు వ్యాపారం స్వాధీనం చేసుకోవడం, ధాన్యం సేకరణ పథకం విఫలం అయినాయని శ్రీ దాసు అన్నారు.

సి. పి. ఐ. (ఎం.) సి. ఐ. టి. యు., యువజనలీగ్‌ల అధ్వర్యాన ఈ సభ జరిగింది.

శ్రీయుతులు డి. శీరాములు జి. జనార్దనరావు ప్రభృతులు ప్రసంగించారు.

'సమస్యల సదవగాహనకు ఫలప్రదమైన పర్యటన'

యుగొస్లావియా, కెనడాలలో పర్యటనపై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అభివర్ణన

న్యూఢిల్లీ, జూన్ 27: యుగొస్లావియా, కెనడాలలో 12 రోజులపాటు తాను జరిపిన అధికార పర్యటన "అత్యంతఫలప్రదము, ప్రయోజనకరమైన"దని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు అభివర్ణించారు.

విదేశీ పర్యటనలో తన వెంటవచ్చినపత్రికా ప్రతినిధులతో శ్రీమతి గాంధి ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ ప్రపంచపరిస్థితులు శీఘ్రంగా మారుతూ, దేశాల సమస్యలు మరింత క్లిష్టమవుతున్న ప్రస్తుత తరుణంలో ఇట్టి సుహృద్భావ పర్యటనలు దేశాలమధ్య సంబంధాలను పటిష్టంచేయడంతో పాటు కొత్త ప్రాముఖ్యతను సంతరించుకుంటాయని అభిభాషించారు.

ఈ ఇష్టాగోష్ఠి సమావేశం ప్రధాని బృందం పయనిస్తున్న ఎయిర్ ఇండియాబోయింగ్ విమానం 'అన్నపూర్ణ' న్యూఢిల్లీలో దిగడానికి ముందు విమానంలోనే జరిగింది.

ఇండియా, కెనడాలు భౌగోళికంగాదూరం వున్నందున ఆప్రజలతో సంబంధాల పునరుద్ధరణ ఎప్పటికైనామంచిదని, అంతేగాక, ఇట్టిపర్యటనలవల్ల ప్రపంచంలో తలఎత్తే కొత్తసమస్యలపట్ల ఇతరదేశాల వైఖరిని అవగాహన చేసుకునే ప్రత్యేక అవకాశాలు కలుగుతాయని శ్రీమతి గాంధి వక్కాణించారు.

ప్రస్తుత తరుణంలో ఆర్థిక సంబంధాలు ముఖ్యమని తాను కెనడా నాయకులతో ఆర్థిక సమస్యలపై జరిపిన చర్చలకు అనుగుణంగా ఉభయ దేశాల అధికారులు తగు చర్యను గైకొనగలరని ప్రధాని చెప్పారు.

నిక్సన్, బ్రెజ్నెవ్‌ల చర్చల ఫలితాలగురించి ప్రశ్నించగా శ్రీమతి గాంధి "వేచిచూద్దాం" అన్నారు.

ప్రపంచంలో అగ్రరాజ్యాలమధ్య కుదురుతున్న నూతన ఒప్పందాల గురించి ప్రశ్నించగా ప్రధానిగతంలో ఈదేశాలు ప్రపంచంలోతమ పలుకుబడిని పెంచుకోడానికి కొత్త ప్రాంతాలను ఏర్పాటుచేసుకునే ధోరణిని అవలంబించేవని, అధోరణి దేశాలను విభజించేదని, అట్టి ఒప్పందాలు, అంగీకారాలను అలీన దేశాలు ఎప్పుడూ ప్రతిఘటిస్తున్నాయని వక్కాణించారు.

కెనడాలోని భారతీయవాణిజ్య వేత్తలతో జరిపిన చర్చలగురించి విలేఖరులు ప్రశ్నించగా శ్రీమతిగాంధి, వారు వాణిజ్య విస్తరణలోతామెదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారని చెప్పారు.

అంతర్జాతీయ మార్కెట్లలో భారతీయ వస్తువులధరలు పెరుగుతున్నవని, వాటి నాణ్యతకూడా బాగున్నదని, కాని వాటిని సరఫరా చేయడంలో అంతులేని జాప్యంవల్ల తాము పెక్కు సమస్యలను ఎదుర్కొంటున్నట్లువారు ప్రధానికి చెప్పినట్లు తెలిసింది.

భారతీయ వస్తువులకు తగినంత గిరాకీ వున్నదని శ్రీమతి గాంధి అంటూ ప్రపంచ మార్కెట్లలోకి విరివిగాప్రవేశిస్తున్న చైనా వస్తువులు కూడా కెనడాలో పెద్దమార్కెట్‌ను సృష్టించాయని అన్నారు.

శ్రీమతిగాంధి కెనడా పర్యటనలో పెక్కు చలనచిత్ర నిర్మాతలు, దర్శకులను కలుసుకొని కొన్ని డాక్యుమెంటరీచిత్రాలు కూడాచూశారు. ఇండియాలో కళాకారులు కూడా ప్రజాహితశక్తిని సద్వినియోగం చేస్తే, మనంకూడా సృజనాత్మకకృషిలో కీర్తి సంపాదించ గలమని శ్రీమతి గాంధి అన్నారు.

శ్రీమతి గాంధి తమ విదేశీ పర్యటనలో లండన్‌లో బ్రిటిష్ ప్రధాని శ్రీ ఎడ్వర్డ్ హీత్‌తోను, రోమ్‌లో ఇటలీ తాత్కాలిక ప్రధానితోను సంప్రదింపులు జరిపారు.

ప్రధాని వారుభయులతో భారత ఉపఖండంలో పరిస్థితి, యూరపులో పరిణామాల గురించి చర్చించారు.

న్యూఢిల్లీలో కెనడా హై కమిషనర్ "క్రొత్త నాటకంలో ప్రథమాంకం"గా అభివర్ణించిన ప్రధాని కెనడా పర్యటనవల్ల అక్కడి ప్రజలను మరింత సన్నిహితంగా అవగాహన చేసుకునేఅవకాశం కలిగినట్లు ప్రధాని చెప్పారు.

ఈ పర్యటనలో తాను కలుసుకున్న నాయకులందరితో రాజకీయ, ఆర్థికసమస్యలగురించి చర్చించినట్లు శ్రీమతిగాంధి చెప్పారు.

ఇపుడు తన కెనడా పర్యటన ఎంతో అవసరమని, ఎందుకంటే ఆగస్టులో అక్కడ జరిగే కామన్వెల్త్ ప్రధానుల సమావేశానికి తాను హాజరుకాలేక పోవచ్చునని, అపుడు పార్లమెంట్ సమావేశాలదృష్ట్యాతాను వెళ్ళలేకపోవచ్చునని ప్రధాని చెప్పారు

తమిళనాడులో పెట్రోలుపై అమ్మకం పన్ను హెచ్చింపు

శ్రీ గవర్నర్‌చే ఆర్డినెన్సుజారీ

మద్రాసు, జూన్ 27: పెట్రోలు, డీసెలు ఆయిలు, విమానాలకు ఉపయోగించే ఇంధనంపైన తమిళనాడు ప్రభుత్వం అమ్మకం పన్నును హెచ్చించింది. సినిమా టిక్కెట్లపై కూడా అదనపు సర్చార్జిని విధించడం జరిగింది.

రాష్ట్ర ఆదాయాన్ని తక్షణమే హెచ్చించే ఉద్దేశ్యంతో ఈ హెచ్చింపులు జరిగినట్లు గవర్నరు శ్రీ కె. కె. షా గతరాత్రి జారీచేసిన ఒక ఆర్డినెన్సు వివరించింది.

పెట్రోలు, విమానాలకు ఉపయోగించే ఇంధనాలపై అమ్మకంపన్నును లీటరుకు 12 పైసలనుంచి 15 పైసలవరకు, డీసెలు ఆయిలుపై 10 పైసలనుంచి 13 పైసలవరకు పెంచారు. ఈ హెచ్చింపులేట్లు వచ్చేనెల మొదటి తేదీనుంచి అమలులోకి వస్తాయి.

ఒక రూపాయిలోపు ఖరీదుగల సినిమా టిక్కెట్లపై 10 పైసలవంతున, ఒక రూపాయిపైన, 3 రూపాయలలోపుగల టిక్కెట్లపై 20 పైసలవంతున, మూడు రూపాయలపైగల టిక్కెట్లపై 30 పైసలవంతున అదనపు సర్చార్జిని విధించారు. ఈ మార్పులు వచ్చేనెల 10 వ తేదీనుంచి అమలులోకి వస్తాయి.

వచ్చేనెల సెప్టెంబరునుంచి రాష్ట్రంలో గల సారాయి దుకాణాలన్నింటిని మూసివేసి పాక్షికంగా మద్యపాన నిషేధాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని తమిళనాడు ప్రభుత్వం నిర్ణయించిన విషయం పాఠకులకు విదితమే. ఈ చర్యవల్ల రాష్ట్ర ఆదాయం ఏడాదికి దాదాపు రు. 11 కోట్లు తగ్గిపోతుంది.

అయితే ఈ నష్టాన్ని భర్తీచేసేటందుకు త్వరలో చర్యలు గైకొనడం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి లోగడ ప్రకటించారు.

సింగరేణి కార్మికుల సమ్మె నోటీసు

హైదరాబాద్, జూన్ 27: తమ కోర్కెలను సమ్మతించని పక్షంలో 27వ తేదీతర్వాత ఏదో ఒక రోజు నుండి సమ్మె చేస్తామని, సింగరేణి కాలరీస్ కార్మికసంఘం ఎ. ఐ. టి. యు. సి. యాజమాన్యానికి నోటీసుయిచ్చింది

కాలరీస్‌లోపని చేస్తూ వికలాంగులయిన, యితరత్రా అనారోగ్యాలకు గురి అయినవారిపై ఆధారపడినవారికి యిక్కడే ఉపాధికల్పించాలని వీరుకోరుతున్నారు.

మీ సందేహాలకు... సమాధానాలు

శ్రీ గిరి

[హస్త సాముద్రిక శాస్త్రవేత్త]

శ్రీమతి పి. యస్. ఆర్. (తణుకు) :
ఇతరులు మీకు తేలిగ్గా సలహా లివ్వవలసిన వ్యక్తులుకారు. జీవితంపట్ల మీ దృక్పథం చాలా ప్రత్యేకత కలిగి ఉంటుంది. కొన్ని సమయాల్లో మీ ప్రవర్తన యితరులకు బాధ కలిగించవచ్చు. మీరు ఎక్కువగా అపార్థాలకు గురవుతారు. అయినా మీరు లెక్కచేయ నవసరంలేని వ్యక్తిత్వం మీకు ఉంది. వీటన్నిటివల్ల మీ వైవాహిక జీవితం చిక్కులపాలై పోయింది. మీరు కొంతకాలం వరకు స్వతంత్రంగా వృత్తి ద్వారా జీవిస్తారు. మరో రెండేళ్ళవరకు మీరు కలుసుకోవటం జరగదు.

శ్రీ పి వి ఆర్ ఆర్ (రాజమండ్రి)
కొద్దికాలంలోనే అదృష్టం మీ ప్రక్కనుండి మిమ్మల్ని భాగ్య సీమల్లోకి నడుపుతుంది. మీరు యింటిని అమ్మలేరు. 1974 ఏప్రిల్ నుండి మీకు రెండువిధాల ఆదాయం లభిస్తుంది. మీ వ్యాపారం అభివృద్ధి చెంది, ఆర్థిక ఇబ్బందులనుంచి బయటపడతారు. మీరు ధైర్యంతో, కృత నిశ్చయంతో ముందుకు రావాలి. మీవయసు పెరుగుతున్న కొద్దీ బాధ్యతలు కూడా పెరుగుతాయి.

డాక్టర్ యం. యస్ ఆర్. (నరసరావుపేట) :
మీరు రెండు విధాలుగా ఆదాయాన్ని పొందాలి. స్వతంత్ర వృత్తిద్వారా, ఉద్యోగం ద్వారా పొందుతారు. ఈ సంవత్సరం నవంబర్ నుండి మీరు ఉద్యోగంలో తిరిగి ప్రవేశిస్తారు. భవిష్యత్తు గురించి మీరు ఆదుర్దాపడకండి. మీకు విజయం తథ్యం.

శ్రీ యం. వి. (గుంటూరు)
మీరు మరొక ఆరునెలల్లో తిరిగి ఉద్యోగంలో ప్రవేశిస్తారు. అయితే స్థలం మార్పు జరుగుతుంది డబ్బు లావాదేవీల్లో యితరులతో జాగ్రత్తగా వ్యవహరించండి. మీ 36 వ సంవత్సరం వరకు మీ ప్రగతిలో అనేక ఒడిదుడుకులు వస్తాయి, అనేక కష్టాలు ఎదురవుతాయి.

కుమారి బి. ఆర్. ఆర్. (కొవ్వూరు) :
మీరు కళారంగంలో పనికి వస్తారు. అదృష్టం ఉన్నందువల్ల ప్రజల్లో పేరు ప్రఖ్యాతులు సంపాదిస్తారు. మీరు సృజనాత్మక శక్తిగలవారు. అందువల్ల నటనద్వారా ప్రేక్షక లోకాన్ని మెప్పిస్తారు. ఇదే మీ విజయ రహస్యం. మీరు సినిమాల్లోగాని, డ్రామాల్లోగాని పనిచేయటం జరుగవచ్చు.

శ్రీ యం. జె. యం. (రాజమండ్రి) :
మీకు యిదివరలో పరిచయమైన అమ్మాయిని వివాహం చేసుకోరు. మీరు అతి సున్నిత స్వభావులు, ఉద్రేకపరులు ఇదే ప్రస్తుత మీ ఆందోళనకు కారణం. 1975 ద్వితీయార్థంలో మీ జీవితంలో పెద్ద మార్పు వస్తుంది. మీ ప్రేమాభిమానాల విషయంలో కూడా మార్పు వచ్చి మంచికే దారితీస్తుంది. మీ భార్యను పరిత్యజించబోరు. చక్కని వైవాహిక జీవితం మీకు లభిస్తుంది.

శ్రీమతి యం. జె. యం. (తెనాలి) :
మీరు కాన్సర్‌తో బాధపడుతారనే విషయం మీ రేఖల్లో సూచించబడటం లేదు. మొదట్లో రక్తప్రకోపం, వ్రణాలు, కురుపులు మొదలైనవాటితో బాధపడతారు. కాని మీ 28 వ సంవత్సరం నుండి వీటినుండి బయటపడి ఆరోగ్యంతో ఉత్సాహంతో కాలం గడుపుతారు.

శ్రీమతి ఏ. ఇ. వి. (కాకినాడ) :
ఆర్థిక లేమివల్ల మీ గృహ జీవితం ఏమీ దెబ్బతినదు. మీ పిల్లలను గురించి దిగులు పడవద్దు. వారికి మంచి భవిష్యత్తు వుంది. ఆర్థికంగా మీ భర్తనుండి మీకు ఏవిధమైన సహాయం లభించదు. మీరు ఏకాకిగా నడవాలి. మీ భర్త భవిష్యత్తు మీ చేతి రేఖలద్వారా తెలుసుకోలేరు.

శ్రీ ఆర్. కె. (పిఠాపురం) :
మీ బాధ్యతలను మీరు నెరవేర్చాలి. దీనిలోనుండి తప్పించుకోలేరు. కోర్టు తీర్పు మీకు అనుకూలంగా ఉండదు. న్యాయ చర్యాన్ని మీరు ఎదుర్కోవలసి ఉంటుంది. మీరు అధికారులను కసుగప్పలేరు.

కుమారి టి. ఐ. (వడలి) :
1974 తొలిమాసాల్లో మీకు వివాహం జరుగుతుంది. ఇప్పుడు మీ దృష్టిలో ఉన్న వ్యక్తినే మీరు వివాహం చేసుకుంటారు. ఈ విషయంలో మీ మిత్రుల సహాయం లభిస్తుంది. సుఖప్రదమైన వైవాహిక జీవితం మీరు అనుభవిస్తారు. జీవిత సమరంలో ఎదురువచ్చే కష్టాలను ఓర్పుతో అనుభవించటం నేర్చుకోవాలి.

శ్రీ యల్. ఆర్. (కపిలేశ్వరపురం) :
మీ గ్రహస్థితి ఎంత అనుకూలంగా ఉంది. మీ ఆలోచనలు సరైన మార్గంలో నడుస్తున్నాయి. మీ నిర్ణయాలు సక్రమంగా ఉంటాయి. మీకు అత్యంత సన్నిహితులైన స్నేహితురాలితో ఎడబాటు మీకు ఎంత లాభదాయకంగా పరిణమిస్తుంది. ఆమె మళ్ళీ మీ జీవితంలోకి ఎన్నడూ ప్రవేశించదు. మీరు మానసికంగా బాధపడినా అది త్వరలోనే సమసిపోతుంది.

శ్రీమతి ఏ. యక్. (కొండపల్లి) :
గత రెండేళ్ళనుండి మీ వైవాహిక జీవితం కష్టాలపాలైంది. అనుకున్నదానికంటే అనుకోనిదే ఎక్కువగా జరుగుతుంది. అది మీ చేతుల్లో లేదు. 1975 జూన్‌నుండి మీ గృహ జీవితం క్రమేణా బాగుపడుతుంది. మీ భర్త మీతో కలిసి సంసార జీవితాన్ని సాగిస్తాడు. అంతవరకు కొన్ని కష్టాలు తప్పవు.

శ్రీ కె. వి. ఆర్. (రాజమండ్రి)
మీకు ప్రమోషన్ రావాలంటే మరో 18 నెలలు వేచి యుండాలి. వచ్చే ఆరు మాసాల్లో మీరు అనేక కష్టాలను, వ్యతిరేకతను ఎదుర్కోవలసి వస్తుంది. చివరికి మీరు విజయం సాధిస్తారు. ఆర్థిక కష్టాలేవీ రావు. సుఖప్రదమైన జీవితం గడుపుతారు.

శ్రీ కె. యస్. యన్. (హుజూర్‌నగర్)
1974 ద్వితీయార్థంలో ఉద్యోగంలో మీరు పై స్థాయికి చేరుకుంటారు. మీరు ఎంత కాలంగా కోరుతున్న ఆశయం నెరవేరుతుంది. మీ 60 వ సంవత్సరంలో సర్వీసు నుండి రిటైరవుతారు. సుఖప్రదమైన జీవితాన్ని గడుపుతారు.

శ్రీ యన్. పి. జి. (ఒంగోలు) :
ఈ సంవత్సరం మీకు స్పెక్యులేషన్ బాగా లాభిస్తుంది. మీ ప్రస్తుత ప్రయత్నం మంచి లాభాలను తెస్తుంది. నవంబర్‌లో మీరు అనుకోని లాభాలు గడిస్తారు. దీని విషయంలో ఎటువంటి సందేహం అక్కరలేదు. ఆత్మ విశ్వాసంతో ముందడుగు వెయ్యండి.

పాఠకులు తెలియ చేయవలసిన వివరాలు :—
పేరు..........
పుట్టిన తేదీ..........
ప్రశ్న..........
అడ్రసు..........

ఈ వివరాలతో పాటు తెల్లటి కాగితంపై సిరాలో తీసిన కుడి అరచేతి ముద్ర కూడా పంపాలి.

పంపవలసిన చిరునామా :
శ్రీ గిరి, హస్త సాముద్రిక శాస్త్రవేత్త 1—4—1011, గోల్కొండ (క్రాస్‌రోడ్స్) హైదరాబాద్- 48.

లేఖలు :

యుద్ధఖైదీల విడుదల సమస్య

ఆర్యా,

భారతదేశంలోఉన్న 90,000 మందియుద్ధఖైదీల విషయం అంతర్జాతీయ సమస్యగా చేయాలని పాకిస్తాన్ ప్రభుత్వం ఎంతో ప్రయత్నం చేస్తున్నది. వీరి విడుదల తమ చేతిలో లేదని, భారత బంగ్లాదేశ్‌ల సంయుక్త అధికారంలో ఉందని, అందువల్ల బంగ్లాదేశ్ అనుమతి లేకుండా ఏమీ చేయలేమని భారత దేశం వివరించేసింది. బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని పాకిస్తాన్ గుర్తించలేదని పాకిస్తాన్‌వారి వాదన. అనేక దేశాలు బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించినా తమ స్వప్రయోజనాలకోసం పాకిస్తాన్ బంగ్లాదేశ్‌ను గుర్తించడంజరుగలేదు. ఈ కారణం వల్ల పాకిస్తాన్ యుద్ధఖైదీల విడుదల ప్రముఖ సమస్యగా రూపుదాల్చింది. ప్రపంచ మానవ హక్కుల చట్టం ప్రకారం వ్యక్తిగతమైన హక్కులు కొన్ని ఏర్పరచ బడ్డాయి.

పశ్చిమ బెంగాల్ వాస్తవ్యులు కొందర్ని యుద్ధ సమయంలో పాక్ ఏజంట్లు రావల్పిండికి తరలించడం జరిగింది. వారుపశ్చిమ బెంగాల్‌కు తిరిగి వచ్చి తమ ఆస్తిపాస్తుల్ని అనుభవించడానికి అనుమతించ లేదు. పై వ్యక్తులు పాకిస్తాన్‌కు స్వయంగా శరణాగతి కోరివచ్చి వున్నారనే ప్రచారం పాకిస్తాన్ చేస్తున్నది. అదేవిధంగా మరి కొందరు బంగ్లాదేశ్ వాసులను పాకిస్తాన్ ఏజంట్లు పాకిస్తాన్‌కు తరలించడం జరిగింది. వీరుతిరిగి బంగ్లాదేశ్‌కు వెళ్ళామన్నా పాకిస్తాన్‌వారు బంగ్లాదేశ్ ప్రభుత్వ మనేది లేదని స్వయంగా కావాలని వచ్చినవారు తిరిగి పోయే ప్రశ్న లేదని చెప్తున్నారు.

ఈ పై ఉదహరణలవల్ల అనేక ముఖ్య ప్రశ్నలు ఉదయిస్తాయి. సావర్కార్ ఉదంతం కూడా యీ సందర్భంలో ఉదహరించవచ్చు. సావర్కార్ తప్పించుకున్న సందర్భంలో ఫ్రెంచి పోలీసులు అతడిని పట్టియిచ్చేందుకు జరిగిన ప్రయత్నం జ్ఞప్తికి వస్తుంది. సావర్కార్ ఎప్పుడయితే ఫ్రెంచి భూభాగంలో పాదం మోపాడోఅప్పుడే అతడు ఫ్రెంచివారి ఆశ్రయం కోరినందువల్ల అతడిని అరెస్టు చేయడం తగదనే వాదనను హేగ్ న్యాయస్థానం త్రోసిపుచ్చింది.

అయితే, ఈ ప్రత్యేక కేసు వ్యక్తులయొక్క దొంగతనపు పలాయనం క్రిందకు రాదని తమ స్వస్థలాలకు వెళ్లాలనే కోరిక క్రిందకు రావచ్చునని భావించబడింది. ఈ విధమైన వ్యక్తిగత కేసులను ఇండియా బార్ అసోసియేషన్ వారు ప్రభుత్వ స్థాయిలో పరిశీలించడం అభిలషణీయం.

శ్రీమతి కె. ఇందిర.,
రాజమండ్రి.

రాజమండ్రి సెంట్రల్ జైలు పరిస్థితి

ఆర్యా,

ఈ జైలులో జరుగుతున్న అవినీతికి ఈ క్రింది కొన్ని ఉదాహరణలనిస్తున్నాను.

1. మాన్యువల్ ప్రకారం ఖైదీలకు యివ్వవలసిన రేషన్ సక్రమంగా యివ్వక జైలు మార్కెట్‌లోను, బయట మార్కెట్‌లోను అమ్ముకొనుచున్నారు. బియ్యము, పప్పు, నూనె కూరగాయలు, చింతపండు మొ. నవి జైలుకు రాకముందే కొంతభాగం బయట అమ్ముకుని కొంతభాగం జైలులో బహిరంగరహస్యమార్కెట్టు పెట్టి తమ ఏజంట్లచే అమ్మించుచున్నారు. ఖైదీలకు బక్కని, రోగిష్టివి అయిన మేకల మాంసం సప్లయి చేస్తారు. కూరగాయలు చూస్తే పుచ్చిపోయిన, కుళ్లిపోయినవిన్నీ యిస్తారు. అవి కూడా మనుషులు తినే విధంగా వండరు. వంటపాత్రలు కూడా కళాయి వేయించక తుప్పు పట్టి వుంటాయి. ఇటువంటి ఆహార పదార్థములు తినుట వలన ఖైదీల ఆరోగ్యం రోజురోజుకు క్షీణించిపోతూ యున్నది.

2. బట్టలు: మాన్యువల్ ప్రకారం సకాలంలో ఖైదీలకు యివ్వక బేళ్లకు బేళ్లు బయట మార్కెట్టులో అమ్ముకొనుచున్నారు. ఖైదీలకు యివ్వవలసిన బట్టలు ఖైదీలకే అమ్మబడతాయి. దుప్పటికి 3—50, టవల్ 1—00, షర్టు, నిక్కరు కలిపి 3—00 రూ. చొప్పున అమ్ముచున్నారు.

3. క్యాంటిన్: చక్కెర కలిపిన వేడినీళ్ళు లాగున వుండే కాఫీ, టీలు అధిక రేట్లకు అమ్ముచున్నారు. బీడీలు, సిగరెట్లు వ్యాపారులవద్ద నుంచి ఆ యా వస్తువులపై కమీషన్ తీసుకొనకుండా అధిక లాభాలను తీసుకొనుచున్నారు. క్యాంటిన్ ఖైదీలసౌకర్యార్థంగాక తమస్వలాభాలకు సాధనంగా నడుపుచున్నారు. ఇటువంటివి ఎన్నో ఉన్నాయి.

కనుక మేము కోరుతున్న దేమనగా జైలు మాన్యువల్ ప్రకారము ఖైదీల రేషన్ ఖైదీలకు సక్రమంగా చేరేటట్లు చూడాలి. ఖైదీలు తినేందుకు వీలుగా ఆహార పదార్థములు వుండాలి. బంగాళాదుంప, ఆకుకూర, నీరుల్లి వారమునకు కొకసారిసప్లయి చేయాలి. వంట, పాత్రలకు సకాలానికి కళాయివేస్తూ శుభ్రంగా వుంచాలి.

మాన్యువల్ ప్రకారం సకాలానికి క్రొత్త బట్టలివ్వాలి. ఖైదీలకందరికీ సిల్వర్ ప్లేట్లు, లోటాలు సప్లయి చేయాలి. క్యాంటిను వ్యాపార దృష్టితో గాక ఖైదీల సౌకర్యార్థం నడపాలి.

మహా సాహిత్యంతో సహా అన్ని పుస్తకాలు పేపర్లు సక్రమంగా ఎప్పటికప్పుడు యివ్వాలి.

శానిటేషన్ బాగుపరచాలి. సెప్టిక్ లెట్రిన్సు కట్టించాలి. దీర్ఘకాలం నుండి రిమాండులో వున్న ఖైదీలకు జైలు బట్టలు యివ్వాలి.

ప్రస్తుతము జైలుకు సప్లయి చేయబడే నీరు క్లోరైడ్‌కలిసి వుంటుందని ఆరోగ్యాలకు హానికరమని డాక్టర్లచే ధృవీకరింప బడింది. అందువల్ల త్రాగేందుకు గోదావరి నీరు సప్లయి అయ్యేటట్లు చూడాలి.

తక్కువకులము అనేపేరుతో నిర్బంధంగా తోటి పనిచేయించడం మాన్పించాలి.

ఇంటర్వ్యూల వద్ద జరిగే అవినీతి నివారించి బంధువులకే కాక, స్నేహితులకు కూడా ఇంటర్వ్యూలు యిచ్చేటట్లు ఏర్పాటు చేయాలి.

ఇక్కడ నయం కాని జబ్బులతో బాధపడుతున్న ఖైదీలను విశాఖ కె.జి.హెచ్.కు పంపే నియమం చేయించాలి.

మహిళా ఖైదీల పిల్లలకు బట్టలు జైలు తరపున ఏర్పాటు చేయాలి.

ఇట్లు,
నక్సలైట్ ఖైదీలు, రాజమండ్రి

గ్రహబలం

29-6-73 శుక్రవారం

శ్రీ ప్రమాదీచ జ్యేష్ఠ బ. చతుర్దశి రాత్రి 8—10 కు, రోహిణి ఉదయం 5—50 కు, మృగశిర తెల్లవారుజామున 4—0 కు, మాసశివరాత్రి. ఈరోజు ప్రయాణాది కార్యములు విడుచుట మంచిది—

మేషం: ఆరోగ్యం లోపిస్తుంది. ప్రమాదావకాశం వుంది. ప్రయాణాలలో జాగ్రత్త మంచిది. త్రిప్పట, శ్రమగల వ్యవహారాలు, కార్యక్రమాలు వుంటాయి. వృత్తిలో గుప్త మార్గాల ధనాదాయం వుంటుంది.

వృషభం: అనుకూలమయిన రోజు. వృత్తి ఉద్యోగాలు యోగదాయకంగా వుంటాయి. తగిన గౌరవం, ఆదాయం లభిస్తాయి. సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు వ్యాపిస్తాయి. ప్రయత్నాలు నెరవేరుతాయి.

మిథునం: వృత్తి వ్యాపారాలలో తీవ్రమయిన పోటీ, అధికభారం, బాధ్యతగల కార్యక్రమాలు, సంఘంలో వ్యతిరేక వాతావరణం, పాపకార్యాసక్తి — అపకీర్తి, భయం సంభవం కావచ్చు. మృగశిరవారు జాగ్రత్త చూపడం మంచిది.

కర్కాటకం: వృత్తి ఉద్యోగాలలో అదనపు బాధ్యతలు మీకు చిరాకు కలిగిస్తాయి. ఆందోళనగల వ్యవహారాలు ఎదురవుతాయి. కోపతాపాలు తగ్గించి శాంతంగా మీ కార్యక్రమాలు సాగించండి.

సింహం: ప్రయాణాలలో ప్రమాదావకాశాలున్నాయి. జాగ్రత్త మంచిది. మీ అదృష్టాన్నిగూర్చి అసూయాపరులు చర్చించుకొనే అవకాశం వుంటుంది. గుప్తంగా కాలం గడపటం మంచిది.

కన్య: కళత్రమూలకమయిన సమస్యలుంటాయి. పట్టుదలలు కోపతాపాలు అధికం. మీకార్యక్రమాలకు ఆటంకాలధికం. అయితే సంఘంలో పలుకుబడి వుంటుంది. చిత్త వారికి ఓర్పు అవసరం.

తుల: కుటుంబ సమస్యలే వేధిస్తాయి. శత్రురోగ ఋణాల ప్రభావంవున్నా అదుపు చేయగలరు. శ్రమానంతరం వృత్తి ఉద్యోగాలు రాణిస్తాయి. క్రమంగా ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

వృశ్చికం: శత్రురోగ ఋణాలను గూర్చి, అంతరంగికంగా ఆలోచిస్తారు. వృత్తి ఉద్యోగ రంగాలలో అదనపు బాధ్యతలు చికాకు కలిగిస్తాయి. నిద్రాభంగం కోపతాపాలు సంభవం. ఓర్పు మంచిది.

ధనుస్సు: బంధుమిత్రులతో సమస్యలుంటాయి. సుఖ—శాంతులు లోపిస్తాయి. వృత్తి ఉద్యోగాలలో శ్రమానంతరం ఫలితం వుంటుంది. ఖర్చులు అదుపు చేయాలని భావిస్తారు. కాని అది మీవల్ల కాదు.

మకరం: అనుకూలమయిన రోజు. చిరకాలం నుండి వున్న వ్యవహారాలు విజయవంతంగా పరిష్కరమవుతాయి. శత్రువులు పలాయన మంత్రం పఠిస్తారు. వృత్తి ఉద్యోగాలు యోగదాయకంగా వుంటాయి. కార్యసిద్ధి సంభవం.

కుంభం: కుటుంబ — ఆర్థిక — ఆరోగ్య సమస్యలతో సతమతమవుతారు. వృత్తి ఉద్యోగాలు నిలకడగా వుండవు. ఆహార విహారాలవల్ల జాగ్రత్త చూపడం మంచిది. ధనిష్ఠ వారికి ఓర్పు అవసరం.

మీనం: మీప్రవర్తన చూపరులకు విరసం కుశలంగా కనిపిస్తుంది. కుటుంబంలో సమస్య అధికంగా వుంటాయి. ఓర్పుగాయేర్పుగా కార్యక్రమాలు నిర్వహించండి.

గూఢచారి కారిగన్ — విలియమ్సన్, ఆర్చి గుడ్విన్

కోర్కెలకు సమ్మతిస్తే ఆందోళన విరమణ

అనుబంధ కళాశాలల అధ్యాపకుల సంఘం ప్రకటన

విజయవాడ, జూన్ 27 : అనుబంధ కళాశాలల అధ్యాపకుల న్యాయబద్ధమైన కోర్కెలను అంగీకరించే పక్షంలో వెంటనే ఆందోళన విరమించి విద్యా సంవత్సరాన్ని కాపాడడానికి సంసిద్ధంగా వున్నామని అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జె. ఎం. మాణిక్యాలరావు నిన్నిక్కడ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ ప్రభుత్వం చేసే ఏలాంటి ప్రతిపాదన నయినా యీ సంఘం అంగీకరిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

ఆ ప్రకటనలో యింకా యిలా వుంది :

గవర్నరు సలహాదారు శ్రీ శరీన్ చేసిన 28 వ తేదీ పత్రికా ప్రకటనలో అధ్యాపకుల సమ్మె విరమణ అవసరం గురించి ఆయన వెలిబుచ్చిన ఆతురతను అభినందిస్తూ సంప్రదింపులకు సంసిద్ధంగా వుండటాన్ని హర్షిస్తూ శ్రీ శరీన్‌కు తమ ఆదుర్దాను కార్యరూపంలో పెట్టి అధ్యాపకుల న్యాయసమ్మతమైన కోర్కెలను అంగీకరించ గలరని ఆశిస్తున్నాము. ఈ కళాశాల అధ్యాపకులు విద్యా సంవత్సరం రద్దు కాకుండా, చూచేందుకు విద్యా బోధన నిరాటంకంగా జరిగేందుకు అందరికంటే ఎక్కువగా ఆతృత పడుతున్నారని తెలియజేస్తున్నాము. శ్రీ శరీన్ ప్రకటనలో అధ్యాపకులను వేధిస్తున్న సమస్యల పరిష్కారానికి సహాయపడే ప్రతిపాదన ఏదీ లేనందుకు విచారిస్తున్నాము. ఎ. సి. టి. ఎ వారి డిమాండ్లను శ్రద్ధగా పరిశీలించి సత్వరమైన పరిష్కారానికి పూనుకోవాలని కోరుతున్నాము.

ప్రభుత్వము యింతవరకు తనకున్న ఆర్థిక యిబ్బందులను సాకుగా చెప్పి ప్రైవేటు కళాశాలల అధ్యాపకులకు న్యాయాన్ని తిరస్కరించడం జరిగింది. ప్రభుత్వం యీ న్యాయసమ్మతమైన కోర్కెలను తీర్చవ మరుక్షణంలో యీ సమ్మె విరమించడం జరుగుతుంది. అధ్యాపకుల కోర్కెలు న్యాయమైనవని ఒప్పుకుంటూనే ఆర్థిక యిబ్బంది సాకుతో ప్రభుత్వం అలసత్వం చూపించడం విచారకరం. యీ కోర్కెలు నెరవేర్చి నందువల్ల ప్రభుత్వానికి శ్రీ శరీన్ అనుకుంటున్నంత ఆర్థిక భారం వుండదు.

శ్రీ శరీన్ తమ ప్రకటనలో అధ్యాపకుల ఉద్యోగ భద్రతలను గురించి వెలిబుచ్చిన సదభిప్రాయాన్ని అభినందిస్తున్నాం. ప్రభుత్వం జారీ చేసిన జీ. ఒ. నెం. 1—02లోని హామీలను నిడుదవోలు పి. బి. ఎస్. కళాశాలలో బొత్తిగా అమలు పరచలేకపోవడంగమనార్హం. అట్టి సందేశాలలో ప్రభుత్వం నిస్సహాయం ఊరుకోక ఒక ఆర్డినెన్సు ద్వారా అట్టి నిరంకుశ పోకడలు ఆదుపులో పెట్టడం ముఖ్యమని అధ్యాపక సంఘం కోరుతున్నది.

హోరయుంటల్ కళాశాలలకు ఆర్థిక సహాయం క్రింద రు. 14 లక్షలు యివ్వగలిగిన ప్రభుత్వం ప్రయివేటు కళాశాలలకు రు. 7 లక్షలు యివ్వలేక నిస్సహాయత ప్రకటించడం మిక్కిలి విచారించదగిన విషయం.

ప్రైవేటు కళాశాలల అధ్యాపకులకు తప్ప మిగిలిన అందరికీ ప్రభుత్వం పెన్షన్ స్కీము వర్తింపజేసింది. కాబట్టి కళాశాలల అధ్యాపకులకు కూడి ఆ స్కీము వర్తింపజేసి అధ్యాపక లోకంలోవున్న అసంతృప్తిని అంతమొందించ వలసినదిగా ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాము.

1967 లో రాష్ట్ర ప్రభుత్వం అధ్యాపకులకు యు. జీ. సి. స్కేళ్లను వర్తింపక పోవడానికి డా చేసిన 80 శాతము ఆర్థిక సహాయములో కొంతభాగం అధ్యాపకులకు బకాయిలు చెల్లించక ఎందువల్ల యితరత్రా వినియోగం చేయవలసి వచ్చిందో ఆశ్చర్యకరంగా వుంది. ప్రభుత్వం 1968–69 నుండి ప్రయివేటు కళాశాలలకు రావలసిన గ్రాంట్లను ఎందుకు విడుదల చేయటోకూడా అర్థం కాదు. యీ డబ్బును వెంటనే విడుదల చేసి అధ్యాపకులకు మేలు చేయవలసిందిగా శ్రీ శరీన్‌ను కోరుతున్నాము.

విద్యా సంవత్సరం రక్షణ విషయంలో ఈ పన్నెండు రోజులు ఫలితాలు అధ్యాపకులకు తెలియనిదికాదు. అందువల్లనే జూన్ 11 నుండి మొదలుకావలసిన సమ్మె 20వ తేదీ వాటికి వాయిదా వేయడం జరిగింది.

కాబట్టి ప్రభుత్వం యీ న్యాయసమ్మతమైన కోర్కెలను ఎన్నించి వెంటనే కార్యాచరణకు పూనుకుని సమ్మె విరమణకు తోడ్పడి విద్యా సంవత్సర రక్షణకు వెనువెంటనే పూనుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

వినియోగ వస్తువుల ధరల హెచ్చింపు అక్రమం

న్యూఢిల్లీ, జూన్ 27: కేంద్ర ఎక్సైజు చట్టం, ఉప్పు చట్టంలో ఇటీవల చేసిన సవరణలను సాకుగా తీసుకొని సిగరెట్లు, సబ్బులు వంటి నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం అక్రమం అని ఆర్థిక మంత్రిత్వశాఖ వర్గాలవారు అభివర్ణించారు.

బడ్జెట్ సమావేశం చివర పార్లమెంటు ఆమోదించిన సవరణబిల్లు ఇంకా అమలులోకి రావలసి యున్నది.

1944లో చేసిన ప్రస్తుత శాసనంస్థానే సమగ్రమైన కేంద్ర ఎక్సైజు శాసనం ముసాయిదాను ఆర్థిక శాఖ రూపొందిస్తున్నది.

పార్లమెంటు వర్షాకాల సమావేశంలో ఈ బిల్లును ప్రవేశపెట్టి, సెలెక్టు కమిటీకి నివేదించవచ్చును. ఆదాయం పెంచడానికి ఈ సవరణలు ఉద్దేశించలేదు. అవి, ఎక్సైజు విధించే వస్తువుల ధరల అంచనా ప్రాతిపదిక అంటే టోకువాణిజ్యం ధరను చెక్కు చెదర కుండా చేయడంలోగల అస్పష్టతలను తొలగించడమే వాటి లక్ష్యం అని ఆ వర్గాలవారు అన్నారు.

ఆంధ్ర, తెలంగాణా యూనిట్ల క్రింద రాష్ట్ర సోషలిస్టుపార్టీ విభజన

బెంగుళూరు, జూన్ 27: ఆంధ్రప్రదేశ్ సోషలిస్టు పార్టీ ఆంధ్ర, తెలంగాణా ప్రాంత సంఘాలుగా విభజించబడింది. నాలుగురోజుల పాటు ప్రారంభమైన సోషలిస్టు పార్టీ జాతీయ కమిటీ ఈ నిర్ణయం తీసుకున్నది.

రాష్ట్ర పార్టీ కోరికపై ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల సంఘాలుగా విభజించడం జరిగిందని సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి సురేంద్ర మోహన్ తెలియజేశారు.

పట్టపగలు బ్యాంకులో దోపిడీ

కాన్పూర్, జూన్ 27: మొన్న యిక్కడ నేషనల్ అండ్ గ్రిండ్లే బ్యాంకులో పట్టపగలు రు. 31 వేలు దోచుకున్నారు.

ముగ్గురు వ్యక్తులు క్యాషియర్‌వద్దకు వెళ్లి కరెన్సీ నోట్లు లాక్కున్నారని, వారిలో ఒకడు సొమ్ముతో పారిపోయాడని పోలీసులు తెలియజేశారు. తక్కిన ఇరువురినీ బ్యాంకు ఉద్యోగులు ఎలాగో పట్టుకుని పోలీసులకు అప్పగించారు. వీరు తిరుచిరపల్లి వాస్తవ్యులని పోలీసులు వెల్లడించారు. దర్యాప్తు జరుగుతుంది.

హైదరాబాదు - బెంగుళూరు విమానంలో సాంకేతిక లోపం

హైదరాబాద్, జూన్ 27 : ఇక్కడనుండి గం. 9—25 లకు బయలుదేరవలసిన హైదరాబాద్ — బెంగుళూరు విమానం సాంకేతిక కారణాలవల్ల ఆరు గంటలు ఆలస్యంగా మధ్యాహ్నం గం. 3—45 లకు బయలుదేరింది.

భారత పాకిస్తాన్‌ల మధ్య అధికారుల స్థాయిలో చర్చలు

ఢిల్లీ వర్గాల ఖండన

న్యూఢిల్లీ, జూన్ 27: భారత, పాకిస్తాన్‌ల మధ్య అధికారుల స్థాయిలో ముర్రేలో జూలై మొదటివారంలో సంభాషణలు ప్రారంభం కాగలవని పాకిస్తాన్ వర్గాలు ముందుగా ప్రకటించడం సరియైనది కాదని, ఆదివారంనాడు పాకిస్తాన్‌నుండి వచ్చిన లేఖను ఇంకా పరిశీలిస్తున్నామని ఢిల్లీలో అధికార వర్గాలు వ్యాఖ్యానించారు.

ఏప్రిల్ 16 న ఇండియా, బంగ్లాదేశ్ సంయుక్త ప్రకటనపై చర్చలకు పాకిస్తాన్ సంసిద్ధతను వ్యక్తంచేసింది. భారత బాంగ్లాల మధ్య యుద్ధఖైదీల వ్యవహారంపై ఉత్తర ప్రత్యుత్తరాలు సాగినవని,, ఈసందర్భంగా ఇండియా, పాకిస్తాన్‌ల సమావేశం ఫలానా తేదీన జరగగలదని చెప్పడం ఉచితంకాదని అన్నారు.

పాకిస్తాన్ నుండి వచ్చిన లేఖ రెండుపేజీలని, అందులో ఇండియా కోరిన వివరణలు ఉన్నవీ లేనిదీ, పరిశీలించవలసి ఉన్నదని, అధికార వర్గాలవారు వివరించారు.

సైకిలు దొంగ అరెస్టు

కొత్తగూడెం, జూన్ 27: పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి.జోసెఫ్, ప్రవీణ్‌కుమార్ అను వ్యక్తిని అరెస్టు చేసి, ఇక్కడ సింగరేణి కాలరీస్ నుంచి అపహరింపబడిన రెండు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

చేతిగడియారం దొంగిలించిన నేరారోపణపై ఇక్కడ పంజాగుట్ట ప్రాంతానికి చెందిన శ్రీరాములు అనునతనిని పోలీసులు అరెస్టు చేశారు.

ఏటికొప్పాక లక్కబొమ్మల పనివారి భవనానికి శంకుస్థాపన

విశాఖపట్నం,జూన్ 27: రు. 25,000 లతో నిర్మించ నున్న ఏటికొప్పాక (ఎక్కపల్లి) లక్కబొమ్మల కార్మికుల సహకార పారిశ్రామిక సంఘ భవనానికి జిల్లాకలెక్టరు శ్రీ ఎస్. ఎన్. ఆచంట ఏటికొప్పాకలో శంకుస్థాపన చేశారు.

యలమంచిలి పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ వీసం సన్యాసినాయుడు అధ్యక్షత వహించారు.

వాణిజ్య పరిశ్రమల అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ డి. చంద్రశేఖరరావు ప్రసంగించారు.

బీహార్‌నాయకుని ఎన్నికపై ఢిల్లీలో తీవ్ర సంచలనం

కాంగ్రెసు అధ్యక్షునితో ఉభయవర్గాల చర్చలు ; ముఖ్యమంత్రి పదవికి ఎల్. ఎన్. మిశ్రా వైముఖ్యం

న్యూఢిల్లీ, జూన్ 27 : ముఖ్యమంత్రి పదవికి తను అభ్యర్థిగా బీహార్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ హరిహర్ మిశ్రా పేరును శ్రీ కేదార్ పాండే వర్గం సూచించడంతో బీహార్ కాంగ్రెసు పార్టీలో ఏర్పడిన సంక్షోభం నిన్న కొత్త మలుపు తిరిగింది.

ముఖ్యమంత్రి పదవికి శ్రీ హరిహరమిశ్రాను నిర్ణయించడానికి ప్రధాని మైముఖ్యంగా వున్న పక్షంలో, శ్రీ ఎల్. ఎన్. మిశ్రాను ఎన్నిక చేయాలని వారు కోరినట్లు తెలుస్తున్నది.

అయితే రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నిన్న కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్ శర్మను కలుసుకొని, తాను గాని, తన సోదరుడు శ్రీ జగన్నాథ మిశ్రాగాని ముఖ్యమంత్రి పదవిని స్వీకరించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.

పార్టీతో తమకు పూర్తి మద్దతు వున్నప్పటికీ, ముఖ్యమంత్రి పదవిని అంగీకరించే తలంపు లేదని తన సోదరుడు లలిత పూర్వకంగా స్పష్టం చేసినట్లు కూడా శ్రీ ఎల్. ఎన్. మిశ్రా చెప్పినట్లు తెలుస్తున్నది.

శ్రీ కేదార్‌పాండే పదవీచ్యుతుడు గావడంతో తిరుగుబాటువాదుల బలం పెరిగిందని అయితే వారు ప్రధాని నిర్ణయానికి కట్టుబడి వుండ గలరని ఆయన చెప్పారు.

శ్రీ కేదార్ పాండే కూడా తర్వాత కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్ శర్మను కలుసుకొని, రాష్ట్రంలోని పరిణామాలు గురించి వివరించారు.

రాష్ట్ర లెజిస్లేచర్ పార్టీ తీర్మానంపై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఒక నిర్ణయం తీసుకొనడానికి ముందుగా, కేంద్రపార్లమెంటరీ బోర్డు సమావేశమై బీహార్ కాంగ్రెసు వ్యవహారాలను గురించి చర్చింపవచ్చు.

లెజిస్లేచర్ పార్టీ అభ్యర్థనకు శ్రీమతి ఇందిరా గాంధి సమ్మతించవచ్చు. అయితే కొత్త నాయకుని నిర్ణయం ఆమె తనకు తానుగా చేయకపోవచ్చునని అభిజ్ఞవర్గాలవారు తెలియజేశారు.

అన్నిగ్రూపుల నాయకులతో సంప్రదించి, కొత్త నాయకుని ఎన్నికపై ఏకాభిప్రాయ సాధనకు ప్రధాని కృషిచేసే అవకాశమున్నది.

కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ నిన్నరాత్రి పత్రికల వారితో మాట్లాడుతూ నాయకత్వ సమస్యపై తుది నిర్ణయం 7 కొనవలసింది ప్రధాని మాత్రమే నని అన్నారు. అయితే శ్రీ ఎల్.ఎన్. మిశ్రాతో సహా ఎవరినైనా ముఖ్యమంత్రిగా ప్రధాని వాకుసట్ చెయవచ్చునని, ఆయన చెప్పారు.

రాష్ట్రంలో ప్రెసిడెంట్ పాలన విధించే సమస్య లేదని ఆయన స్పష్టం చేశారు.

ఇది ఇలా వుండగా శ్రీ సిద్ధార్థ శంకర్ రాయ్ కూడా నిన్నరాత్రి ఢిల్లీ చేరుకొన్నారు.

ఇజ్రేల్ రక్షణ మంత్రి శ్రీ మోషే డాయన్ రహస్య వివాహం

టెల్అవీవ్, జూన్ 27: ఇజ్రాయెల్ రక్షణమంత్రి శ్రీ మోషెడయాన్ గత రాత్రి రహస్యంగా వివాహం చేసుకున్నారు. ఇది ఆయన ద్వితీయవివాహం. శ్రీ డయాన్ వయస్సు 58 సంవత్సరాలు. పెళ్లికుమార్తె వయస్సు 47 సంవత్సరాలు. ఆమె ఆ నెలవే భర్త నుండి విడాకులు పొందింది. శ్రీ డయాన్ తన మొదటి భార్యకు విడాకులిచ్చి 18 నెలలయింది.

శ్రీ డయాన్ మొదటి వివాహం చేసుకోవడానికి ముందు ఇక్కడికి దొంగచాటుగా వలసవచ్చిన ఒక జర్మన్ యువతిని ఆర్యద్ధంగా వివాహంచేసుకొన్నారు. ఆ యువతి పాలస్తీనా పౌరసత్వం ఇప్పించడం కోసమే ఆమెను వివాహంచేసుకొన్నారు. వెంటనే శ్రీ డయాన్ ఆమెకు విడాకులు ఇచ్చారు.

ప్రభుత్వంతో సహకరించడానికి రైస్ మిల్లర్ల అంగీకారం

బియ్యం సప్లయిలో 'సంక్షోభం' నివారణకు కలెక్టరు చర్య

విజయవాడ, జూన్ 27 : మిల్లులెవీ, తదితర విషయాలలో పట్టుబట్టిన కృష్ణా జిల్లా రైసుమిల్లర్లు ఎట్టకేలకు దిగివచ్చి అన్నివ్యవహారాలలో యీ జిల్లా అధికారులతో సహకరించడానికి పూర్తిగా అంగీకరించారు.

కలెక్టరు క్యాంపు ఆఫీసులో కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ ఎన్. నారాయణ, ఇతర రెవిన్యూ అధికారులతో మిల్లర్లు నిన్నరాత్రి సమావేశమై చర్చలు జరిపిన ఫలితంగా మిల్లర్లు ఈ అంగీకారానికి వచ్చినట్లు తెలిసింది.

రైసుమిల్లర్లతో కలెక్టరు సమావేశం ఆవడానికి సంసిద్ధం అవుతుండగా విజయవాడ, గుడివాడ, మచిలీపట్నం, ఇతర ప్రాంతాల ప్రజల అవసరాల తీర్చడానికై సరిపడా బియ్యం సరఫరా చేసేందుకు జిల్లా అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

మిల్లర్లు బియ్యం విక్రయాల నిలిపివేసే ప్రమాదానికి భయపడకుండా ప్రజలు ఉన్న సమస్యలు చాలక ఈ కొత్త సమస్యను ఎదుర్కొనే తరుణంలో జిల్లా అధికారులు జిల్లాలో గ్రామ గ్రామాలలోగల ప్రజలకు నిరాటంకంగా బియ్యం సరఫరా చేయడానికి తమ యంత్రాంగాన్ని పటిష్టం చేశారు.

బియ్యం అమ్మకాలు నిలిపివేసి బియ్యం సప్లయిలో సంక్షోభం సృష్టించడానికి కొన్ని పట్టణాలలో మిల్లర్లు ప్రయత్నాలు సాగిస్తున్నట్లు వదంతులు వ్యాపిస్తుండగా, జిల్లాలోని అన్నిరైసుమిల్లులను కలెక్టరు దిగ్బంధం చేయించి, ప్రభుత్వం నుంచి 2 వేల టన్నుల బియ్యమే కాక, అదనంగా మిల్లులనుండి బియ్యం నిల్వల్ని స్వాధీనం చేసుకొనడానికి చర్యలు గైకొన్నారు.

గుడివాడనుండి, విడదరూనారాలలోని ఆహార కార్పొరేషన్ గిడ్డంగులనుండి లారీలలో బియ్యం నిన్నరాత్రి విజయవాడకు తరలిస్తున్నట్లు ఇక్కడకు అందిన వార్తలవల్ల తెలిసింది. పట్టణంలో 54 విక్రయ కేంద్రాలలోను, టోకు వ్యాపారుల ద్వారా వాడకందారులకు బియ్యం సప్లయికి ఏర్పాట్లు పూర్తి అయినవి. ఏ ప్రమాదాన్నైనా ఎదుర్కొనడానికి విజయ కృష్ణా సూపర్‌బజార్‌లో నిల్వలు, సంసిద్ధంగా ఉంచారు.

ప్రజలకు సరిపడా బియ్యం సరఫరాకు బందర్, గుడివాడలలో ఏర్పాట్లు గావించారు.

ప్రస్తుతం జిల్లా అధికారులవద్ద స్వాధీనం చేసుకున్న 3,50,000బస్తాల బియ్యమేకాక 65 వేల బస్తాలు నిల్వలు ఉన్నాయి. విజయవాడలో 600 క్వింటాళ్లు బియ్యం సరఫరాకు సంసిద్ధంగా ఉన్నాయి. అంతే ప్రమాణంలో మచిలీపట్నం, గుడివాడలలో సంసిద్ధంగా వున్నాయి.

ప్రజలకు బియ్యం లేకుండాచేసే సప్లయిలో సంక్షోభం సృష్టించడానికి కొన్ని వర్గాలు గైకొంటున్న మిల్లర్ల వ్యూహాన్ని పరిశీలించిన జిల్లా అధికారులు భావిస్తున్న, డిఫెన్సు చెస్తు, ఇతర భద్రతలను నిలిపివేసే ఆ సిబ్బంది ఈ అసాధారణ పరిస్థితివల్ల ఉత్పన్నమైన సమస్యను చూడడానికి నియుక్తం చేశారు. ప్రజలకు సరిపడా సరసమైన ధరకు బియ్యంసప్లయి చేసే విషయమై జిల్లా అధికారులు తీవ్రంగా యోచిస్తున్నారని ఒక జిల్లా ఉన్నతాధికారి నిన్న రాత్రి చెప్పారు.

జిల్లా అధికారుల హెచ్చరికకే చలించని జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ యిక్కడ సమావేశమై సంక్షోభంపై నిర్ణయం తీసుకుంటుంది.

నిడుదవోలు కాలేజి అధ్యాపకుల వేతనాలు

గ్రాంటులు అందనందున జాప్యం జరుగుతున్నట్లు అధ్యాపక సిబ్బంది ప్రకటన

నిడుదవోలు, జూన్ 27: నిడుదవోలులోని పి.బి.ఎస్. కాలేజి ఇన్‌చార్జి ప్రిన్సిపల్ శ్రీ లక్ష్మయ్య మరో 47 మంది కాలేజి అధ్యాపకులు వేరు చేసిన ఒక సంయుక్త ప్రకటనలో, ఆంధ్ర అనుబంధ కళాశాలల అధ్యాపకుల అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎం.జె. మాణిక్యాలరావు ఇటీవల చేసిన ప్రకటనలో ఈ కాలేజి అధ్యాపకుల వేతనాల చెల్లింపునకు సంబంధించి చేయబడిన ఆరోపణలను ఖండిస్తూ, కాలేజి పాలకవర్గం అధ్యాపకుల వేతనాల చెల్లింపులో ఏలాంటి జాప్యం చేయలేదని, అయితే ప్రభుత్వం నుంచి గ్రాంటులు రావడం ఆలస్యం చాలా ఆలస్యమైనందున మాత్రమే జాప్యం జరిగిందని అన్నారు. అంతేకాక పాలకవర్గం ఇంటరెస్ట్ ఫ్రీలోను నుంచి ఫిబ్రవరి వరకు వేతనాలు చెల్లించారని వారు అన్నారు. పేరుగా వేతనాలు చెల్లించడానికి ప్రభుత్వం నిర్ణయం గైకొన్న తరువాత నైనా తమకు వేతనాలు అందలేదన్నారు. పాలకవర్గం వేతనాలు చెల్లించడంలో విఫలమైనందువల్ల ప్రభుత్వం చెల్లించడానికి నిర్ణయం గైకొనలేదన్నారు.

పి.బి.ఎస్. కళాశాల అధ్యాపకులు ప్రస్తుతం జరుగుతున్న సమ్మెలో పాల్గొనడం లేదు. కాలేజీలో క్లాసులు శాంతియుతంగా జరుగుతున్నాయి. (ప. వి)

ఎలక్ట్రికల్ యింజనీర్ల నిరసనదినం

హైదరాబాద్, జూన్ 27: అసంతృప్తికరంగా వున్న తమ ఉద్యోగపరిస్థితులను మెరుగుపరచాలనికోరుతూ ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ యింజనీర్లు నేడిక్కడ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన దినం పాటించారు.

ఉరుగ్వేలో తిరుగుబాటు

ప్రెసిడెంట్‌చే సర్వాధికారాలు స్వాధీనం

మాంటివిడియో, జూన్ 27 : ఉరుగ్వే ప్రెసిడెంట్ జువాన్‌మెరియా బోర్డాబెర్రీ నేడు సైనికాధికారుల సహకారంతో రక్తపాత రహితంగా జరిగిన తిరుగుబాటులో సర్వాధికారాలు స్వీకరించారు.

పార్లమెంటును రద్దుచేసి "స్టేట్‌కౌన్సిల్"ను ఏర్పాటు చేస్తున్నట్లు తర్వాత ప్రెసిడెంటు ప్రకటించారు.

అంతకుముందు సైనికాధికారులు దేశంలోని అన్ని రేడియో స్టేషనులను స్వాధీనం చేసుకున్నారు.

కాశ్మీర్ గవర్నరుగా శ్రీ ఎల్. కె. ఝా

న్యూఢిల్లీ, జూన్ 27: శ్రీ ఎల్. కె. ఝాను జమ్మూ—కాశ్మీర్ గవర్నరుగా శ్రీ భగవాన్‌సహాయ్‌స్థానే నియమించినట్లు రాష్ట్రపతిభవన్ నుంచి వెలువడిన ప్రకటన తెలియజేస్తున్నది. ఈ నియామకం జూలై 2 వ తేదీనుంచి అమలులోకి వస్తుంది.

మరణం



శ్రీమతి క్రొవ్విడి వెంకట సత్యవతి
జననం : 4-6-1942
మరణం : 26-6-1973
మరువలేని
నీ
కె. వి. శీతారామారావు,
ఇన్‌స్పెక్టర్, సెంట్రల్ ఎక్సైజ్,
నూజివీడు.









'తెలుగు ప్రజల పురోభివృద్ధికి సమైక్యరాష్ట్రమే శరణ్యం'

కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం తీర్మానం

విజయవాడ, జూన్ 27 : కృష్ణాజిల్లా సమైక్యవాద కాంగ్రెసు కార్యకర్తల సమావేశం శ్రీ కాజ రామనాథం అధ్యక్షతన నిన్న విజయవాడలో వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగింది. మాజీమంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు సమావేశాన్ని ప్రారంభిస్తూ సమావేశాన్ని ఏర్పాటు చేసిన కార్యకర్తలను అభినందించారు.

రాష్ట్ర స్థాయిలో కాంగ్రెసు కమిటీ ఇంతవరకు లేకపోవడం విచారకరమని దుర్భిక్ష పరిస్థితిలో తీవ్రస్థాయిలో ఉన్నందున జిల్లా సమితి స్థాయిలలో కాంగ్రెసు కమిటీలు ఏర్పాటుచేయడం ఆవసరమని సూచించారు. శ్రీ కాజ రామనాథం తన ప్రసంగంలో ప్రభుత్వ విధానాలను వివరిస్తూ ఆహారధాన్యాల టోకు వ్యాపారం స్వాధీనం విషయంలో ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వెలిబుచ్చారు. పేద ప్రజలకు ఆహార ధాన్యాలను సక్రమంగా సరఫరా అవునట్లు కాంగ్రెసు వాదులు కృషిచేయాలని కోరారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ మాగంటి అంకినీడు ప్రసంగిస్తూ ఆరు మాసాలుగా సాగిన ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో ప్రత్యేకవాదులు పలికిన ప్రగల్భాలకు అంతులేకుండా ఉన్నదని అన్నారు. కాంగ్రెసుకు మెజారిటీ ఉన్నప్పటికీ రాష్ట్రపతి పాలన విధించడానికి దారితీసిన సంఘటనలను వివరించారు.

విజయవాడ శాసనసభ్యుడు శ్రీ దమ్మాలపాటి రామారావు నిడుమోలు శాసనసభ్యుడు శ్రీ కనుమూరు సోమేశ్వరరావు, సమావేశంలో ప్రసంగించారు. తొలుత డాక్టరు కోలేరు మధుసూదనరావు స్వాగతం పలుకుతూ ప్రసంగించారు.

తరువాత సమావేశం ఈ క్రింది తీర్మానాలను ఆమోదించింది.

తెలుగు ప్రజల సమగ్రాభివృద్ధికి, సహజ వనరులు పూర్తిగా వినియోగించుటకు ఉద్యోగావకాశాలను పెంపొందించుటకు రాష్ట్ర సమైక్యత చాలా అవసరమని ప్రాంతీయ తత్వాలకు తావులేకుండా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి చేయుటకు రాష్ట్ర సమైక్యత నిలబెట్టడానికి సత్వర పరిష్కారం అవసరమని సమావేశం అభిప్రాయ పడుతున్నది.

వర్షాలు రానందున నారుమళ్లు ఎండిపోతున్నవని, అందుచేత కృష్ణా కాలువలకు పుష్కలంగా నీరు విడుదల చేయాలని సమావేశం కోరింది.

ధరల పెరుగుదల అరికట్టి నిత్య జీవితావసర వస్తువులను చౌక డిపోలద్వారా సరఫరా చేయాలని సమావేశం కోరింది. జిల్లాలకు కేటాయించిన అభివృద్ధి గ్రాంట్లు మురిగిపోకుండా కాల వ్యవధిని పొడిగించి పనులను పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశం తీర్మానించింది.

నిన్న జరిగిన సమావేశానికి జిల్లా నలుమూలలనుండి 400 మంది కాంగ్రెసు కార్యకర్తలు హాజరయ్యారు. కృష్ణా జిల్లా సమైక్య కాంగ్రెసు సంఘం అధ్యక్షుడుగా శ్రీ మొవ్వ వెంకటేశ్వరరావును ఎన్నుకున్నారు. జిల్లా కమిటీని నియమించే అధికారాన్ని అధ్యక్షునకు అప్పగిస్తూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

'రెగ్యులరైజ్' కాని ఉద్యోగులకు త్వరలో పరీక్షలు

హైదరాబాద్, జూన్ 27: మూడు సంవత్సరాలు దాటినప్పటికీ "రెగ్యులర్" కాని ఉద్యోగుల వివరాలు పంపవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ విభాగాలను కోరింది. అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ ఈ విషయం తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆ వివరాలు అందిన పిమ్మట గ్రూపు—3 పరీక్షలకు హాజరు కాలేకపోయిన వారికి ఆ పరీక్షలు నిర్వహిస్తుంది— అని ఆయన వివరించారు.

కేంద్రమాజీ మంత్రి శ్రీ అబిద్ అలీ మృతి

బొంబాయి, జూన్ 27: కేంద్ర కార్మిక శాఖ మాజీ డిప్యూటీ మంత్రి శ్రీ అబిద్ అలీ నేటి ఉదయం ఇక్కడ హృద్రోగంతో మరణించారు. ఆయన వయస్సు 75 సంవత్సరాలు.

• • •

తునుకు, జూన్ 27: శ్రీ తాడేపేటి రామారావు (40) జూన్ 22 వ తేదీ సాయంత్రం తణుకులో మృతి చెందారు. ఆయన కొంతకాలం నుండి అస్వస్థతగా ఉన్నారు.



సంగ్రహ ప్రకటనలు

జ్యోతిష్యము

శ్రీరస్తు: నచ్చునిచో నగదువాపసు: శుభమస్తు ప్రాచీన రహస్యజ్యోతిశ్శాస్త్ర ప్రమాణములచే పేపిదయచే 1సం. ఏ సర్వవిషయ భవిష్యత్తు సత్ఫలితములు రు. 5లకే. పేరు,వయస్సువ్రాయవలెను. శ్రీ పల్లకుంకులజ్యోతిషాలయం,ఒంగోలు (ఎ.పి)

ఎడ్యుకేషనల్

హోమియోపతి

హోమియోపతి వైద్య విధానముపై తెలుగులో సమగ్రవంతమైన పోస్టల్ ట్యూషన్ ఇవ్వబడును (ప్రాస్పెక్టస్ కొరకు వ్రాయండి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ

27—1—24 ఏలూరు రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ—2

నెహ్రూ కాన్వెంటు స్కూలు
Recognised by the Govt.
హెచ్.బి. అశోక్‌నగర్, సిటీ బ్రాంచి, దిగుమర్తి వారివీధి, కాకినాడ.

ఆదర్శనీయమైన, ఉన్నతమైన ఆశయాలతో ఉత్తమ స్థాయిలో విద్యాబోధనతో బాలబాలికలకు ఉజ్జ్వల భవిష్యత్తు కాంక్షిస్తూ విద్యారంగములో విశిష్టమైన కృషి చేస్తున్న సంస్థ— నెహ్రూ కాన్వెంటు.

విద్యావేత్తలు, పురజనులు మరియు విద్యాశాఖాధికారులచే మన్ననలు పొంది, నర్సరీ మరియు 1నుండి 7వ తరగతి వరకూ నవీన బోధనా పద్ధతులతో ఉన్నతమైన క్రమశిక్షణ ఇవ్వబడుచున్నది.

''బాల్యంలో లభించే విద్య భావి జీవితానికి రక్ష''

మీ పిల్లలకు మంచి విద్య నందించుటకొరకు ఉత్తమ స్థాయిలో, ప్రశాంత వాతావరణములో మాచే నిర్వహింపబడు హాస్టల్‌లో చేర్పించదలచినవారు ఉచిత వివరముల కొరకు సొంత అడ్రసు గల 4''×9'' సైజు గల 20పైసల స్టాంపుతో కవరు పంపి పొందవచ్చును.

ఎం. ఆదినారాయణ, మేనేజింగ్ డైరెక్టర్.

కావలెను

లారీ ఖరీదుకు కావలెను: మంచి రన్నింగ్ కండిషన్ బెంజి— డాడ్జి— బెడ్‌ఫోర్డు, ఫార్గో గాని అమ్మదలచినవారు:
శ్రీ సూర్యా మిల్క్ సప్లయిస్, రామారావుపేట, ఫోన్: 316, కాకినాడ వారిని సంప్రదించవలెను.

ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠము
శ్రీ వా.జో.వే. సంస్కృత కళాశాల, కొవ్వూరు (ప.గో.)

ఈ క్రింది అర్హత గల పండితుల నుండి 300—25—600 స్కేలుపైన వేటి నుండి 10 రోజుల లోగా దరఖాస్తులు కోరబడుచున్నవి.
1. వ్యాకరణ విద్యాప్రవీణ— 1లేక2వ శ్రేణి
2. న్యాయవిద్యాప్రవీణ— డిటో
3. భాషాప్రవీణ (తెలుగు) డిటో

దరఖాస్తు నకలు ఆంధ్ర విశ్వవిద్యాలయము రిజిస్ట్రారు గార్కి పోస్టింగు సర్టిఫికెట్టుతో పంపవలెను. వా. శ్రీరాములు, కరస్పాండెంటు.

ఎస్. వి. ఎస్. కమిటీ హైస్కూలు, సీతారామపురం, వినుకొండ తాలూకా.

ఈ దిగువ పుద్యోగములకు అర్హతలు గల వారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తుదారులు 5—7—73 గురువారం 10 గంటలకు, స్కూలువద్ద జరుగు ఇంటర్వ్యూకు, ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావలసినదిగా కోరుచున్నాము. దరఖాస్తుకాపీ నకలును గుంటూరు విద్యాశాఖాధికారిగారికికూడా పంపవలెను.
1. హెడ్మాష్టరు: 1.ఏకౌంటు టెస్టు పాసై అనుభవముగలిగి 35 సం.ల లోపు వయసు గలవారు. ఎం. ఏ. బి. ఇడి., లకు ప్రాధాన్యత యివ్వబడును.
2. శిక్షకులు: 1 బి. ఇడ., చింతలచెర్వు వెంకటరత్నం.

బళ్ళారి సిటి మున్సిపాలిటీ

బళ్ళారి మ్యునిసిపల్ జూనియర్ కాలేజీలో జూనియర్ కాలేజీ, మరియు హైస్కూల్ తరగతులనిర్వహణకు నియమించుటకు తెలుగులో పోస్టు గ్రాడ్యుయేట్ల నుండి దరఖాస్తులు దిగువ సంతకం చేసినవారిచే 9—7—1973 తేది సాయంత్రం 5—00 గంటలవరకు ఆహ్వానించబడుతున్నవి.
అర్హతలు: తెలుగు లిటరేచర్‌లో ఎం. ఏ., 1 లేక 2 వ క్లాసు.
వయస్సు: 28 సం. రాల లోపు.
జీతం: అలవెన్సులు గవర్నమెంటు రేట్ల ప్రకారం.
దరఖాస్తులు అభ్యర్థి స్వదస్తూరీలోనే వుండవలెను. యోగ్యతా పత్రాల కాపీలు, దరఖాస్తు మ్యునిసిపల్ కమిషనర్, బళ్ళారి సిటి మ్యునిసిపాలిటీ బళ్ళారికి పంపవలెను.
ఇంటర్వ్యూలకు పిలువబడినవారికి టి. ఏ., మరియు డి.ఏ., లు యివ్వబడవు. మేనేజిమెంట్‌దే తుది నిర్ణయము.
షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతుల అభ్యర్థులకు ప్రాధాన్యమివ్వబడును. వారు రాకపోతే ఇతర కులాల అభ్యర్థులకివ్వబడును.
(సం.) సోమశేఖర్, మ్యునిసిపల్ కమిషనర్ ఇన్‌చార్జి, సిటీ మ్యునిసిపాలిటీ, బళ్ళారి.

ప్రకటన

బాపట్ల తాలూకా నిడుబ్రోలు గ్రామం ఉడతలపేటలోని భానిరెడ్డి బాపయ్య, వుత్తయ్య, రంగారావు మల్లిఖార్జునరావు గార్ల తాలూకు 9సెంట్ల స్థలమును అందులోని ఇండ్లతో సహా కొని తే. 10.5.73 దిన స్వాధీనపరచుకొంటిని. త్వరలో రిజిష్టరు కానున్నది. గాన పైవారి బాకీదార్లు, హక్కుదార్లు ఎవరైనా వున్నచో వారి ఆక్షేపణలను ఈ తేదీ నుండి 15 రోజులలోగా నాకు తెలుపుకొననిచో ఎట్టి ఆక్షేపణలు లేవని భావించబడును.

(సం) ఎం. గుల్జహార్ బేగం, పొన్నూరు, కేరాఫ్ ఎం.ఎ. వహాబ్, 24 6 1973 రిటైర్డు తహశీలుదారు.

కోర్టు ప్రకటన

ప రా శ్రీ అవనిగడ్డ డిమున్సబు కోర్టులో ఒ పి 2/73
1 గడ్డిపాటి రంగనాయకమ్మ
2 గడ్డిపాటి శివప్రసాద్ మై. పిటీషనర్లు
గాన దత్తత తల్లి గడ్డిపాటి రంగనాయకమ్మ

దివి తాలూకా నాగాయలంక గ్రామ కాపురస్తులు లేటు గడ్డిపాటి సత్యనారాయణ గారు వీలునామా వ్రాయకుండా చనిపోయినందున, పిటీషనర్లు సదరు సత్యనారాయణ గారికి వారసులమనిన్నీ సదరు సత్యనారాయణ గారి పేర వ్రాయబడిన ప్రోనోట్లు, బాకీలు వసూలు చేసికొనుటకు హక్కుదారులమని పిటీషను దాఖలు చేసినారు. ఆక్షేపణలున్నయెడల పై కోర్టు వారి యెదుట ది7.7.73 ఉదయం 10 30 గం లకు హాజరై చెప్పుకోవలెను

మండవ వెంకటేశ్వరరావు, పిటీషనర్ల అడ్వకేటు.

పి అండ్ టి డిపార్ట్‌మెంట్

బెంగుళూరులోని హెబ్బల్ ప్లాటులో పి అండ్ టి స్టాఫ్ క్వార్టర్స్ —ఫేజ్ 1 ఎస్ హెచ్. (SH) వాటర్ సప్లయి, శానిటరీ ఇన్‌స్టలేషన్స్ సమకూర్చుట. —నిర్మాణానికి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, సివిల్ డివిజన్ నెం. 2 (పి. అండ టి.) ఫస్ట్‌ఫ్లోర్, రాజేంద్రనగర్ పోస్టు ఆఫీసు బిల్డింగ్, బెంగుళూరు 560010 వారు 20.7.73 తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు ఐటం రేటు సీల్డు టెండర్లను ఆహ్వానిస్తున్నారు. అవిఅదే రోజు మధ్యాహ్నం 3—30 గంటలకు తెరువబడును. దీనికి అంచనా వేయబడిన ఖరీదు రు. 1,17,084. ఎర్నెస్టుమనీ రు. 2927.

షరతులు టెండరు ఫారాలు ఒక్కొక్కటి రు. 10.36 చొప్పున (వాపసు యివ్వబడదు) ఈ ఆఫీసునుంచి లేదా అసిస్టెంట్ ఇంజినీరు, సివిల్ సబ్—డివిజన్ (పి. అండ టి.) —3 బెంగుళూరు నుంచి ఆఫీసు పనిచేసే ఏరోజున అయినా మధ్యాహ్నం 3 గంటల లోపుగా 18—7—73 వరకు — ఒరిజినల్ కరెంట్ ఇన్‌కం టాక్సు క్లియరెన్స్ సర్టిఫికెట్, ఎన్‌లిస్టుమెంట్ దాఖలా, చూపి పొందవచ్చును. వివరాలకు 27—6—73 4—7—73 తేదీల నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవలెను.

davp 710 (297) 73

ఆగ్నేయ రైల్వే
టెండర్లు

1¼'' నుంచి ¾''సైజుల అమోదించబడిన శాంపిలు ప్రకారము గట్టి రాయి! బ్లాక్‌ట్రాప్/గ్రానైట్/రాయి బాలెస్టు సరఫరా చేసి గుట్టలుగా ఒట్టాడా చేయుటకు మరియు వాటిని వాల్తేరు డివిజను యొక్క పలాస— వాల్తేరు సెక్షనులో దిగువ తెల్పిన స్టేషన్ డిపోల వద్ద వాగన్లలోకి ఎక్కించుటకు వేరువేరు సీలువేయబడిన టెండర్లు Tender Notice No. 2/73/ML/WAT /Engg. కోరబడుచున్నవి.

(1) కోటబొమ్మాళి— 3,00,000ఘ. అ.లు. ఘనపరిమాణం విలువ రు. 2,70,000— (2) పొందూరు— 3,00,000 ఘ.అ.లు. ఘనపరిమాణం విలువ రు. 2,70,000 — మరియు (3) వాల్తేరు —2,05,930 ఘ.అ.లు. ఘనపరిమాణం విలువ రు.1,85,337

ధరావత్తు సొమ్ము (1) మరియు (2) నం. అయిటములకు ఒక్కొటికి రు6,750 (3) నం. అయిటముకు రు. 4,635—

టెండర్లు 31.7.1973 సా. 3.00 గం.ల వరకు తీసికొనబడి అదేరోజు సా.3.30 గం.లకు తెరువబడును.

వివరములు గల టెండరు ఫారములు (ఒకరిని మరొకరికి మార్చుకొనకూడదు) దిగువ తెల్పినవారి ఆఫీసు నుంచి పొందవచ్చును. ఇందుకు గాను వాల్తేరు నందలి ఈ రైల్వే డివిజనల్ కాషియర్ అండ్ పేమాస్టరుకు గాని, వాల్తేరు డివిజన్‌లోని ఏ స్టేషను మాస్టరుకు గాని రు. 5—లు చెల్లించి (వాపసు చేయబడదు) ఆ రసీదును హాజరు పెట్టవలెను.

డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్) వాల్తేరు.

స్క్రీన్ చదవండి
సుప్రసిద్ధమైన ఫిలిం వార పత్రిక

"నిక్సన్ చెప్పినది నిలువెల్లా అబద్ధం"
వాటర్‌గేట్ వ్యవహారంపై సెనేట్ విచారణలో జాన్‌డీన్ ఆరోపణ

వాషింగ్టన్, జూన్ 27: వాటర్‌గేట్ వ్యవహారం సంగతి ప్రెసిడెంట్ నిక్సన్‌కు మొదటినుంచీ తెలుసునని, ఈ తంత్రాంగంతో తన కేటువంటి ప్రమేయం లేదని ప్రెసిడెంట్ చెపుతున్న మాటలు నిలువెల్లా పచ్చి అబద్ధాలని సెనేట్ విచారణ కమిటీ ముందు రెండవరోజు సాక్ష్యంలో వైట్ హవుస్ న్యాయ వ్యవహారాల మాజీ సలహాదారు శ్రీ జాన్‌డీన్ ఆరోపించారు.

తాను నిజం చెపుతున్నానని, ఈ విషయాన్ని నిరూపించడానికి అవసరమైతే 'లైడిటెక్టర్ పరీక్ష'కు సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు.

రెండవరోజు ఆరుగంటలసేపు సాగిన విచారణలో శ్రీ జాన్‌డీన్ నగరుడు బెదురు లేకుండా, ప్రెసిడెంట్‌పై నిర్భయంగా ఈ ఆరోపణ చేసినప్పుడు, సెనేట్ సభ్యులతోపాటు, విచారణ ఆలకించడానికై వచ్చిన ప్రముఖులు, ఇతర ప్రేక్షకులు ఆశ్చర్యపోయారు.

జాన్‌డీన్ సాక్ష్యంతో వాటర్‌గేట్ వ్యవహారం మరింత తీవ్రరూపం ధరించిందనే చెప్పుకోవచ్చు.

ఏది నిజం? నిక్సన్ చెపుతున్నది నిజమా? జాన్ డీన్ చెపుతున్నది నిజమా? ఎవర్ని నమ్మడం అన్న ప్రశ్న విన్నటి విచారణలో నిజంగానే పెద్ద కలవరపాటు కలిగించిందనడం నిస్సందేహం.

ప్రెసిడెంట్ నిక్సన్‌కు రాజకీయ ప్రత్యర్థులైన వారందరిపై వైట్‌హవుస్ కత్తికట్టిందని, వైట్‌హవుస్ ఈసందర్భంగా 'శత్రువుల జాబితా' అన్న పేరుతో ఒక ప్రత్యేక జాబితాను తయారుచేసి ఉంచిందని శ్రీ జాన్‌డీన్ మరొక ఆరోపణ చేశారు.

వాటర్‌గేట్ పూర్వాపరాలన్నీ ప్రెసిడెంట్ నిక్సన్‌కు తెలుసు. దాన్ని కప్పిపుచ్చడానికి జరిగిన తంత్రాంగం కూడా ఆయనకు తెలుసు. నేను చెపుతున్నది పూర్తిగా నిజం. అవసరమైతే 'లైడిటెక్టర్' పరీక్షకు సిద్ధంగా ఉన్నాను' అని అన్నారు శ్రీ జాన్ డీన్.

వాటర్‌గేట్ వ్యవహారంపై లోగడ ఏప్రిల్ 17 వ తేదీన ప్రెసిడెంటు నిక్సన్ చేసిన ప్రకటన గురించి డెమొక్రటిక్‌పార్టీ సెనేటర్ శ్రీ జోసెఫ్ మోంటాయా ప్రశ్నించిన సందర్భంలో 'ప్రెసిడెంట్ చెప్పినది అబద్ధం' అని శ్రీ జాన్ డీన్ ఆవేశంతో అన్నారు.

ఏప్రిల్ 17 వ తేదీన చేసిన ప్రకటనలో ప్రెసిడెంట్ నిక్సన్ అన్న మాటలు ఇవి:

"ఈ వ్యవహారంలో ఎవరికి ప్రమేయం ఉన్నప్పటికీ, దాన్ని కప్పిపుచ్చడానికి జరిగే ప్రయత్నాలను నేను ఖండిస్తున్నాను.

సెనేటర్ శ్రీ మోంటాయా ఈ ప్రకటనను ఉదాహరించి "ప్రెసిడెంట్ నిక్సన్ నిజం చెపుతున్నట్టు మీరు విశ్వసిస్తున్నారా" అని ప్రశ్నించగా శ్రీ జాన్‌డీన్ "లేదు, లేదు" అని బిగ్గరగా సమాధానం చెప్పారు.

వైట్‌హవుస్ ప్రముఖ సలహాదారులైన హెచ్. ఆర్. హాల్డమన్, జాన్ ఎర్లిచ్‌మన్ లకువాటర్‌గేట్ వ్యవహారంతోపూర్తి సంబంధం ఉన్నదని ప్రెసిడెంట్ నిక్సన్‌కు అంతకుముందే తాను చెప్పానని, అయినప్పటికీ వైట్‌హవుస్ సిబ్బందిలో వారు కొనసాగుతూనే వచ్చారని, చివరికి వారు రాజీనామా ఇచ్చినప్పుడు కూడా, వైట్‌హవుస్ సిబ్బందిలో కొందరు ప్రశంసించారని, ఇది ప్రత్యేకించి గమనార్హమైన విషయమని శ్రీ జాన్‌డీన్ అన్నారు. వాటర్‌గేట్ వ్యవహారాన్ని మాఫీ చేయడానికి ప్రయత్నాలు జరిగిన సంగతి తనకు తెలియదని ప్రెసిడెంట్ నిక్సన్ మే 22 వ తేదీన చేసిన ప్రకటన "పూర్తిగా సరియైనది కాదు" అని కూడా శ్రీ జాన్‌డీన్ ఆరోపించారు.

"మాఫీ చేయడానికి ప్రయత్నాలు జరిగిన సంగతి ప్రెసిడెంట్‌కు తెలుసుననే నా నమ్మకం" అని అన్నారు ఆయన.

గ్రామోద్యోగుల పని భారం తగ్గించడానికి పథకం
ఉమ్మడి సలహామండలి పరిశీలన

హైదరాబాద్, జూన్ 27: ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ గ్రామోద్యోగుల సంఘం ప్రతినిధులు శ్రీకాకుళం, కర్నూలు, నిజామాబాద్, జిల్లా కలెక్టర్లు రివిన్యూ శాఖ డిప్యూటి కార్యదర్శిమున్నగు వారితో రాష్ట్ర స్థాయిలో ఉమ్మడి సలహా మండలి సమావేశం మొన్నజరిగింది. సమావేశానికి రెవిన్యూ బోర్డు ప్రధాన సభ్యుడు శ్రీ ఎ. కృష్ణస్వామి అధ్యక్షత వహించారు.

వసూళ్ళు వెమ్మదిగా జరుగడం సకాలంలో వ్యక్తిగతమైన రుణాలను చెల్లించక పోవడం వంటి ఎన్నో రోపాలను కూడా దర్యాప్తు జరిపే వరకు సస్పెండు చేస్తూ తమ పై అధికారులు తమపై ఎల్లప్పుడూ దపుర్జన్యం జరుపుతున్నారని గ్రామోద్యోగుల ప్రతినిధులు ఆరోపించారు. సర్వీస్ రూల్సు నుండి 54 వ నిబంధనను తొలగించాలని వారు కోరారు. అధికార దుర్వినియోగం, జరిగితే ఆ విషయం జిల్లా స్థాయిలో జరిగే ఉమ్మడి సలహా మండలిసమావేశంలో చర్చించి అప్పటి కప్పుడు పరిష్కరించుకోవచ్చునని ఛైర్మన్ అన్నారు.

తాలూకా కేంద్రాలలో జమాబంది కార్యక్రమాలు నిర్వహించేందుకు గ్రామోద్యోగులకు ప్రయాణపు అలవెన్సు మంజూరు చేయడానికి, సహకార సంస్థలు మనీఆర్డర్ ద్వారా గ్రామోద్యోగులకు పనిచేసినందుకు పారితోషికం చెల్లించడానికి మండలి తీర్మానించింది.

కొన్ని గ్రామాల అకౌంట్లులో అనవసరమైన వాటిని రద్దుచేస్తూ కొన్ని అకౌంట్లను సంఘటితం చేయడం ద్వారా గ్రామోద్యోగుల పనిభారం తగ్గించడానికి ఒక స్కీమును తయారుచేసే విషయమై బోర్డు పరిశీలిస్తున్నట్లు సభ్యులకు తెలిపారు. తుదిరూపం ఇచ్చిన పిమ్మట పరిశీలనకవర్గం ఈస్కీమును గ్రామోద్యోగుల సంఘానికి పంపిస్తారు.

పని మందకొడితనం కారణంగా సామూహికంగా శిక్షలు విధించడం న్యాయ స్థానాలకు వెళ్లడానికి గ్రామోద్యోగులకు సహాయం చేయడానికి సంబంధించి స్థానిక ఆఫీసర్లకు అవసరమైన ఉత్తరువులు చేయాలని ప్రభుత్వాన్ని ప్రతినిధులు కోరారు. కలెక్టర్ల నుండి సూచనలు అందిన పిమ్మట అవసరమైనప్పుడు వ్యవసాయేతర స్కూళ్ళు, డ్రైనేజి, బ్యారేజి వసూళ్ళకు అదనపు గ్రామోద్యోగిని నియమించడానికి సూత్రరీత్యా ఉమ్మడి సలహా మండలి అంగీకరించింది.

అధ్యక్షుడు శ్రీ జి. వాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ గ్రామోద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ డి. సత్యనారాయణ, రాయలసీమ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రంగారెడ్డి, కార్యదర్శి శ్రీ వై. సంజీవరావు, తెలంగాణా వతందార్ల సంఘం అధ్యక్షుడు శ్రీ రామకృష్ణ ఘాట్పల్లుక్కర్, కార్యదర్శి శ్రీ లక్ష్మ నరసింహారావు గ్రామోద్యోగ ప్రతినిధులుగా హాజరయ్యారు.

పారిస్, జూన్ 27: చైనా నేడు అణ్వస్త్ర పాటవ పరీక్ష జరిపినట్లు ఫ్రెంచి రేడియో ప్రకటించింది.

కాంగ్రెస్‌పార్టీ రక్షణకై రాజ్యాంగం దుర్వినియోగం
సోషలిస్టుపార్టీ విమర్శ: ప్రజా ప్రభుత్వాల ఏర్పాటుకై ఆంధ్ర, యు. పి. శాసనసభ్యులకు విజ్ఞప్తి

బెంగుళూరు, జూన్ 27: ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లలోని శాసనసభ్యులు తమ అసెంబ్లీలు రద్దు కానట్లుగానే భావించుకొనిసమావేశమై, స్పీకరును ఎనుకొని, మంత్రివర్గాలను ఏర్పాటు చేసి పరిపాలనసాగించాలని సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం విన్నకి రింది.

ఈ రెండు రాష్ట్రాల అసెంబ్లీలను సస్పెండు చేయడం ఆరాష్ట్రాల ప్రజలను "అవమానం చేయడమేనని, ఒక ప్రత్యేకమైన రాజకీయపక్షాన్ని కాంగ్రెస్, ఈపక్షంలోని ఒకవర్గాన్ని కాపాడేందుకు రాజ్యాంగంలోని 356వ అధికరణాన్ని "దుర్వినియోగం చేసినట్లయిందని ఒక తీర్మానంలో సోషలిస్టుపార్టీ జాతీయకార్యవర్గం ఆరోపించింది.

కాంగ్రెసు పార్టీలోని ఈ" నియంతృత్వ ధోరణిని ప్రతిపక్షాలు నిరోధించక పోయినట్లయితే, "త్వరలో బహిరంగంగానే ఢిల్లీ నుంచి నిరంకుశపాలన ప్రారంభం కాగలదని ఆ తీర్మానం హెచ్చరించింది.

ప్రతిపక్షాలకు చెందిన శాసనసభ్యులు కాంగ్రెస్‌పార్టీ అనుసరిస్తున్న ఈ నిరంకుశత్వాన్ని ఎదిరించాలి, అసెంబ్లీ హాలులో సమావేశం కావడానికిఏలులేనట్లయితే, ఎం. ఎల్. ఏ.లు వెలుపల సమావేశం కావాలి. "ప్రజా అసెంబ్లీని చూడడానికి వారు ఓటర్లను ఆహ్వానించాలి అని తీర్మానం పేర్కొన్నది.

ఆంధ్ర, ఒరిస్సా, మణిపూర్, యు.పి.లలో రాష్ట్రపతి పాలన విధింపుద్వారా ఏర్పడిన రాజ్యాంగ పరమైన సంక్షోభంపట్ల ఈజాతీయ కార్యవర్గం "ఆందోళన" వ్యక్తం పరిచింది. బీహార్‌లో త్వరలోను, మైసూరు, గుజరాత్ లలో తర్వాత, ఇదే జరుగవచ్చునని కార్యవర్గం ఆందోళన వ్యక్తం చేసింది.

30 న హైదరాబాద్‌కు శ్రీ కె. ఎల్. రావు రాక

హైదరాబాద్, జూన్ 27: నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖ కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు జూన్ 30వ తేదీ ఉదయం ఢిల్లీనుండి హైదరాబాదుకు వస్తారు.

ఆయన మరునాడు మద్రాసు వెళతారు.

పంజాబు విద్యాశాఖమంత్రి శ్రీ సర్దార్ ఉమ్రావ్‌సింగ్ జూన్ 29న బెంగుళూరు నుండి యిక్కడకు వచ్చి మరునాడు ఢిల్లీకి వెడలారు.

హోమియో కాలేజీలలో ఎం. బి. బి. ఎస్. అధ్యాపకులు
ప్రభుత్వ నిర్ణయంపట్లనిరసన

హైదరాబాద్, జూన్ 27: హోమియోపతిలో నాలుగు సంవత్సరాల డిగ్రీ పొందినవారిని నిర్లక్ష్యంచేసి, ఎం. ఎఫ్., ఎం. బి. బి. ఎస్. పట్టం పొందిన అభ్యర్థులను హోమియోపతి అధ్యాపకులుగా నియమించడానికి ప్రాధాన్యం యివ్వాలని ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం పట్ల హోమియోపతి డిప్లొమా పట్టాదారులు తీవ్రమైన ఆందోళన వెలిబుచ్చారు.

హైదరాబాద్‌లోని హోమియోపతి వైద్యుల సంస్థ యీ విషయంపై వ్యాఖ్యానిస్తూ హోమియోపతిలో డి. హెచ్. ఎం., డి. హెచ్. ఎం. ఎస్., డి. ఎం. ఎస్., ఎల్. సి. ఇ. హెచ్. వంటి కోర్సులు ఎం. బి. బి. ఎస్., ఎం. హెచ్. కోర్సులకంటె తక్కువ అని పరిగణించడం సబబు కాదు. హోమియోపతి డిప్లొమాలు పొందడానికి నాలుగేండ్లు కష్టపడవలసి ఉండగా, డి. ఎఫ్., ఎం. ఎఫ్. వంటి కోర్సులలో పట్టాలు ఎలాంటి పరీక్షను లేకుండా సంపాదించడం జరుగులోంది అని విమర్శించింది.

ఎల్లోపతి నుండి హోమియోపతి వైద్యానికి వచ్చినవారు హోమియో డిప్లొమా కోర్సులను రూపొందించడం వలన అవి అస్తవ్యస్తంగా తయారయాయని, డిప్లొమాలు పొందినవారు ఎం. బి. ఇ. ఆర్. ఎస్. డిగ్రీ పొందడానికి అనువుగా షార్ట్ కోర్సులను ప్రవేశపెట్టాలని, హోమియోపతి వైద్యులు కోరుతున్నారు.

హోమియోపతి వైద్య శాస్త్ర పట్టాల ప్రదానంలో జరుగుతున్న అవకతవకల గురించి ప్రస్తావించి అర్. ఎం. పి. సోమయాజి ఒక వైద్యుడు లండన్ వెళ్ళి ఎం. ఎఫ్. డిగ్రీ సంపాదించిన ఉదంతాన్ని వీరు ఉదహరించారు.

ఇదే విధంగా ఎం. బి. బి. ఎస్. ప్యాసై, హోమియోపతికాక ప్రిన్సిపాల్ గానున్న ఒకాయన తన కళాశాలలోని పరీక్షలకు కూర్చుని, తనేస్వయంగా డి.హెచ్. ఎం. పట్టా ప్రదానం చేసి కొన్న మరొక సంఘటనను కూడా ఉదహరించారు.

ఇలాంటి అవకాశాలను ఎం. బి. బి. ఎస్. వారికి కొనసాగించినట్లయితే హోమియోపతి వైద్య ప్రాశస్త్యం దెబ్బతింటుందని, వీరు ఆందోళన వెలిబుచ్చుతున్నారు.

ఇంగ్లీషు వైద్య విద్యాభ్యాసం చేసిన వారు నూతనంగా హోమియోకళాశాలలో, ఎనాటమీ, ఫిజియాలజీ, పెథాలజీవంటివి బోధించడానికి అర్హులు అన్న అభిప్రాయాన్ని వీరు అంగీకరించారు.

అసలు హోమియోపతికి, ఇంగ్లీషువైద్యానికి అన్ని విషయాలలోను యెంతోవ్యత్యాసం ఉంది. అందుచేత హోమియో కళాశాలల విద్యాబోధనకు, ఇంగ్లీషు వైద్యవిద్యాబోధనకు అంతరం ఉంటుంది అని వీరి వాదన.

హైదరాబాద్, జూన్ 27: దక్షిణ మధ్య రైల్వే స్టోర్స్ కంట్రోలర్ శ్రీ జి. సి. బసవరాజ సెలవు అనంతరం నిన్న యిక్కడ తన పదవి బాధ్యతలను శ్రీ ఎం. సుదర్శనం నుండి స్వీకరించారు.

రాష్ట్రంలో అన్ని సౌకర్యాలుగల గిరిజనవాడ నిర్మాణం

హైదరాబాద్, జూన్ 27: రాష్ట్రములో గిరిజన ప్రజలకోసం ఒక గిరిజనవాడను నిర్మించాలని ఇక్కడ అంతర్‌భారతిసర్వీసుక్యాంపు తలపెట్టింది.

వరంగల్లు జిల్లా ములుగు తాలూకాలోని ఏటూరునాగారం బ్లాకులో సుమారు 500 ఎకరాల ప్రాంతంలో వ్యవసాయ గిరిజనవాడ నిర్మాణం జరుగుతుంది. వచ్చే జూలై అఖరులోగా ఈ గిరిజనవాడ నిర్మాణం జరగవచ్చు.

రాష్ట్ర యువజన సర్వీసుల డైరెక్టరేట్ గిరిజన సంక్షేమశాఖ డైరెక్టరేట్ల సహకారంతో ఈగిరిజనవాడ నిర్మింపబడుతున్నది. నూతన గిరిజనవాడలోను, దాని పరిసర గ్రామాలలోను నివసించే గిరిజనుల సంక్షేమం పట్ల శ్రద్ధ చూపడం, వారి ఆర్థికాభ్యున్నతికి సహాయ పడడం కూడా చేయాలని తలపెట్టారు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన గిరిజనేతర సేవా సేవకులతోను, గిరిజనులతోను ఈ గిరిజనవాడ నిర్మింప బడుతున్నది. ఈ గిరిజనవాడలో అన్ని సౌకర్యాలు—విద్యాసంస్థలు,ఆసుపత్రులు,పార్కులు మార్కెట్లు, ఇతర జీవితావసరాలు— వుంటవి.

అంతర్‌భారతి సర్వీసు క్యాంపు కార్యక్రమంలో పీపల్స్ ఎస్ (?) శ్రీ గోపాలరావు ఎక్బోటే, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు, హైదరాబాద్ ఖాదీ సమితి కార్యదర్శి శ్రీ దాంధార్‌ఎం గేదార్, విద్యావేత్త శ్రీకృష్ణదత్తా సభ్యులుగానున్నారు. కన్వీనర్‌గా శ్రీ వి. బి. చంద్రశేఖరన్ వ్యవహరిస్తున్నారు.

వివాహాలు

భద్రాచలం, జూన్ 27: శ్రీ నీలంరాజు వెంకట శేషయ్య కుమారుడు చి.రవిప్రభునకు శ్రీ పలివెల నారాయణరావు కుమార్తె చి. సౌ. ఉమాసుందరీదేవికి జూన్ 24 న ఇక్కడ వివాహం జరిగింది.

• • •

శ్రీ అన్నంరాజు వెంకట సుబ్బారావు కుమారుడు చి. నరసింహ శివప్రసాద్‌కు, శ్రీ అబ్బరాజు చంద్రమౌళి కుమార్తె చి. ల. సౌ. సువర్చలాదేవికి జూన్ 20 న మంగళగిరిలో వివాహం జరిగింది.

• • •

శ్రీ అవంత్స సోమసుందర్ కుమార్తె చి.సౌ. కళ్యాణి కౌముదికి, ఏలూరు వాస్తవ్యులు శ్రీ అవసరాల వెంకట శేషగిరిరావు కుమారుడు చి. ప్రతాప్ కుమార్‌కు జూన్ 20 న వివాహం జరిగింది.

• • •

శ్రీ ఇంటూరి వెంకటేశ్వరరావు కుమార్తె చి. సౌ. రూపాదేవికి, బళ్లారి వాస్తవ్యులు శ్రీ ఉంచికట్ల కోటయ్య కుమారుడు చి. సోమశేఖర్‌కు (బి.ఎస్. సి.)కి జూన్ 24న వివాహం విజయవాడలో జరిగింది.

39 పాఠశాలల విద్యార్థులు పూర్తిగా పరీక్ష తప్పిన వైనం
జంటనగరాలలో

హైదరాబాద్, జూన్ 27: మే నెలలో నిర్వహించబడిన 10 వ తరగతి పరీక్షలకు జంటనగరాలలోని 225 పాఠశాలల నుండి హాజరయిన విద్యార్థులలో 39 పాఠశాలల విద్యార్థులు ఎవ్వరూ యీ పరీక్షలలో ఉత్తీర్ణులు కాలేదని సెకండరీ విద్యావ్యవహారాల బోర్డు ప్రతినిధి నిన్న యిక్కడ తెలిపారు.

అయితే ఒక బాలికా పాఠశాలతో సహా మొత్తం 4పాఠశాలలలో పూర్తిశాతం ఉత్తీర్ణులయారు.

జంటనగరాల నుండి 15,555 మంది విద్యార్థులు యీ పరీక్షలకు హాజరుకాగా 6,406 మంది మాత్రమే ఉత్తీర్ణులయారు.

తెలంగాణా ప్రాంతంలో యీ యేడాది 10వ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణులయినవారి శాతం 55.4.

జూలై 1 న గవర్నర్ బొంబాయి పయనం

హైదరాబాద్, జూన్ 27: ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ ఖండూభాయ్ కె. దేశాయ్ యిక్కడనుండి జూలై 1 వ తేదీన విమానంలో బొంబాయి వెళతారు.

ఆయన అక్కడనుండి అహమ్మదాబాద్‌కు వెళ్ళి జూలై 3 నుండి 6 వ తేదీవరకు అక్కడ వుంటారు.

గవర్నరు జూలై 8 వ తేదీన హైదరాబాద్‌కు తిరిగివస్తారు.

జూలై 17 న హైదరాబాద్ బంద్
విద్యార్థి నాయకులకు పిలుపు

హైదరాబాద్ జూన్ 27: ధరలపెరుగుదలకు పాటిని అదుపుచేయడంలో ప్రభుత్వవైఫల్యానికి నిరసనగా జూలై 17 వ తేదీన హైదరాబాద్ బంద్ జరపాలని ఆంధ్రప్రదేశ్ సమాజవాది యువజన సభ సమావేశంలో విద్యార్థి నాయకులు నేడిక్కడ పిలుపునిచ్చారు.

శ్రీ పి. ముత్యాలరావు యీ సభకు అధ్యక్షత వహించారు.

ఆయన ప్రసంగిస్తూ "ప్రైవేటు కళాశాలలను స్వాధీనంచేసుకోవాలని, తెలంగాణా ప్రాంతంలో యెక్కువ కళాశాలలను, పాఠశాలలను ప్రారంభించాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జంటనగరాలలో సాధారణ భీమా ఉద్యోగుల సమ్మె

హైదరాబాద్ జూన్ 27 జంటనగరాలలోని సాధారణ భీమాసంస్థలలో పనిచేస్తున్న వేయిమంది ఉద్యోగులు "తమసర్వీసు పరిస్థితులను మెరుగుపరచాలని, వేతనాలను సవరించాలని" కోరుతూ నేడిక్కడ సమ్మెచేశారు.

అఖిలభారత సాధారణ భీమా ఉద్యోగుల సంఘం యిచ్చిన పిలుపుననుసరించి యీ సమ్మెచేశారు.

ఢిల్లీ విద్యుచ్ఛక్తి శాఖ ఉద్యోగులచే సమ్మె విరమణ

న్యూఢిల్లీ, జూన్ 27: అధిక వేతనాలను కోరుతూ నిన్న ఉదయం 8 గంటలనుంచి సమ్మె ప్రారంభించిన ఢిల్లీలోని విద్యుచ్ఛక్తి శాఖోద్యోగులు దేశీయాంగమంత్రి శ్రీ దీక్షిత్ జోక్యం కల్పించుకొనడంతో గతరాత్రి సమ్మె విరమించారు.

వీరిసమ్మె మూలంగా, నిన్న అంతా రాజధానిలో విద్యుచ్ఛక్తి సరఫరాకు అంతరాయం కలిగింది.

ఎమర్జెన్సీ రిస్క్స్ ఇన్స్యూరెన్సు స్కీములు 1971
(గుడ్సు మరియు అండర్ టేకింగ్స్)

1973 జూలై, సెప్టెంబరు క్వార్టర్‌కు రేట్లు

1973 లో జూలై 1—నుంచి సెప్టెంబరు 30 తేదీవరకుగల క్వార్టర్‌కు భారత ప్రభుత్వం యీ క్రిందిరేట్లు తెలుపుతున్నది.

ఏ స్కీముక్రిందనైనా 30—6—1973 తేదీనాటికి అమలులోవున్న పాలసీ క్రింద ప్రీమియం చెల్లించ నవసరంలేదు

1973 జూలై 1వ తేదీని లేదా తర్వాత బొలిపోసిగా భీమాచెయ్యవలసిన గుడ్సు/ప్రాపర్టీసపైన, 30—6—1973 తేదీనాటికి అమలులో గల పాలసీ క్రింద భీమాచెయ్యబడిన గుడ్సు/ప్రాపర్టీస విలువ ఏదైనా హెచ్చితే ఆ హెచ్చుదలపైన ప్రీమియం చెల్లించవలసి ఉంటుంది.

''గుడ్సు'' స్కీము — ప్రతి రు. 100/— కు 6 పైసల వంతున లేదా భీమా విలువ మొత్తంలో భాగంపైన.

''అండర్ టేకింగ్స్'' స్కీము — ప్రతి రు. 100/— కి 10 పైసల వంతున, భీమా విలువ మొత్తంలో భాగంపైన.

ముఖ్యం:

ప్రీమియమును యీ క్రింద వివరించబడిన పద్ధుల క్రింద ట్రెజరీలోని ప్రభుత్వ ట్రెజరీ / స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలలో చెల్లించవలెను.

''గుడ్సు'' స్కీము —LII మిసలేనియస్ ఎమర్జెన్సీ (గుడ్స్) ఇన్సూరెన్స్ స్కీము 1971 ఇన్సూరెన్స్ ప్రీమియం.

''అండర్ టేకింగ్'' స్కీము —LII మిసలేనియస్ ఎమర్జెన్సీ రిస్క్స్ (అండర్ టేకింగ్స్) ఇన్సూరెన్స్ స్కీము 1971 ఇన్సూరెన్స్ ప్రీమియం.

ఈ ప్రీమియం గుడ్సు/ప్రాపర్టీస్ (1973 రెండవ క్వార్టర్ పాలసీల క్రింద భీమా చెయ్యబడిన నాటివిలువలో హెచ్చుదలపై) సందర్భాన్నిబట్టి అప్పటికప్పుడు భీమా చెయ్యవలసిన తేదీకి ముందుగా చెల్లించవలసి ఉంటుంది.

ది ఓరియంటల్
ఫైర్ అండ్ జనరల్
ఇన్స్యూరెన్స్ కో లిమిటెడ్
(గవర్నమెంట్ ఏజెంట్)

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు
ఆపరేషన్ సర్కిల్ : ఖమ్మం.
టెండరు నోటీసు 2 73-74

ఈ క్రింది సామగ్రిని దిగువ యివ్వబడిన వివరాల ప్రకారం సప్లయిచేయుటకు ప్రతి స్పెసిఫికేషన్‌కు విడివిడిగా ట్రిప్లికేట్‌లో దిగువ సంతకం చేసినవారిచే సీలువేయబడిన టెండర్లు ఆహ్వానించబడుతున్నవి, టెండర్లు 4.8.1973 తేదీ మధ్యాహ్నం 1 గంటవరకు స్వీకరించబడి అదేరోజున టెండరుదారుల లేదా వారి అధికారం పొందిన ప్రతినిధుల సమక్షంలో 3 గంటలకు తెరువబడును.

వరుస నెం.	స్పెసిఫికేషన్ ఎస్.ఇ./ఒ/కె.ఎం.ఎం. నెం 73/74	సామగ్రి పేరు	యూనిట్	సుమారుగా పరిమితి (యూనిట్లు)
1.	2.	3.	4.	55.
1.	పి—5	ఎం. ఎస్. బోల్టులు నటు సైజు 37×16 మి.మీ.	ఎం.టి.	5
2.	పి—6	డిటో 50×16 మి.మీ.		5
3.	పి—7	డిటో 65×16 మి.మీ.	ఎం.టి.	5
4.	పి—8	డిటో 75×16 మి.మీ	ఎం.టి.	5
5.	పి—9	డిటో 100×16 మి.మీ	ఎం.టి.	5
6.	పి—10	డిటో 150×16 మి.మీ	ఎం.టి.	6
7.	పి—11	డిటో 200×16 మి.మీ	ఎం.టి.	6
8.	పి—12	జి. ఐ. బోల్టులు నట్లు సైజు 75×12 మి.మీ	ఎం.టి.	3
9.	పి—13	అల్యూమినియం పెయింట్	లీటర్లు	1600
10.	పి—14	రెడ్ ఆక్సైడ్ పెయింట్.	లీటర్లు	4000
11.	పి—15	ఆంటి కొరోసివ్ బ్లాక్ పెయింట్.	లీటర్లు	1000
12.	పి—16	ఎం. ఎస్ వాషర్స్	ఎం.టి.	9
13.	పి—17	ఫ్యూజ యూనిట్ 100 ఎ	నెం.	3000
14.	పి—18	డిటో 200 ఎ	నెం.	550
15.	పి—19	డిటో 300 ఎ.	నెం.	200
16.	పి—20	జి.ఐ.వైర్. నెం. 8	ఎం.టి.	7
17.	పి—21	సిలికాజెల్	కెజి.	4000
18.	పి—22	పి.ఐ.వాక్స్.	నెం.	1800

అవసరమైన వివరాలిచ్చే పై స్పెసిఫికేషన్ కాపీలు ఒక్కొక్కదానికి రు. 5.20 (అమ్మకం పన్ను సహా) చీఫ్ అక్కౌంటెంట్, ఎక్స్పెండిచర్, ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండింటింగ్ ఇంజనీర్ ఆపరేషన్ ఏ.పి.ఎస్.ఇ.బోర్డు ఖమ్మంపేర క్రాస్‌చేసిన డిమాండ్‌డ్రాఫ్టు రూపంలో చెల్లించి దిగువ సంతకందారునుండి 5— 7— 1973 నుండి 30— 7—1973 వరకు పొందవచ్చును. ఇతర పద్ధతులలో చెల్లింపు అంగీకరించబడదు. స్పెసిఫికేషన్ల ఖరీదు క్రింద చెల్లించిన సొమ్ము ఏపరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

టెండరు విలువలో 2½% వంతున ఎర్నెస్టు మనీక్రింద డిమాండు డ్రాఫ్టు జతపరచబడని టెండర్లు కవరుపై ఇ. ఎం. డి. జతపరచబడినది. బోర్డు వారి పేమెంటు షరతులు అంగీకరించబడినది అని వ్రాయనిచో తెరవకనే తిప్పి పంపివేయబడును. ఈవిషయంలో ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

ఎర్నెస్టు మనీ క్రింద చెక్కులు, పోస్టల్ ఆర్డర్లు, మనియార్డర్లు అంగీకరించబడవు. ఎర్నెస్టుమనీ చెల్లించకుండ ఎగ్జెంప్షన్ కావాలనేసిందన్న అభ్యర్థనలు ఏపరిస్థితిలోను అంగీకరించబడవు. ఇతర ప్రభుత్వ శాఖల డిజిఎస్ అండ్ డి తో రిజిష్టరయినప్పటికీ అంగీకరించబడవు.

టెలిగ్రాఫ్ ద్వారా కొటేషనులు అంగీకరించబడవు. టెండరు ఫారాలు పోస్టులో పంపితే అందడంలో ఆలస్యమైనా, పోయినా ఈ ఆఫీసు ఏవిధముగానూ బాధ్యతవహించదు

స్పెసిఫికేషన్‌తో సహా ట్రిప్లికేట్‌లో జారీచెయ్యబడిన టెండరు ఫారాలనే ఉపయోగించవలెను—అన్ని ప్రశ్నలకు జవాబీయవలెను.

గడువు తేదీకి పిమ్మట అందిన టెండర్లు తెరవకనే తిరస్కరించబడును.

ఏటెండరుపైనా లేక అన్ని టెండర్లను ఏకారణమూ తెలుపకనే తిరస్కరించే అధికారం దిగువ సంతకందారుకు కలదు.

ఖమ్మం,
19—6—1973.
ఫోన్: 666 (ఆఫీసు)
41 (రెసిడెన్సు)
తంతి:"OPERATION"

బి. వి. దీక్షిత్
సూపరింటెండింగ్ ఇంజనీర్



వింబుల్డన్ టెన్నిస్

లండన్, జూన్ 27: వింబుల్డన్ టెన్నిస్ మహిళలపోటీలు నిన్న రెండవరోజున ప్రారంభ మయినవి. హెచ్చాలు జీన్‌మోషిట్‌కింగ్, గూలాగాంగ్, ఎవర్ట్ తమపోటీలు సులభంగా గెల్చారు

కింగ్, ఇటాలియన్ ఛాంపియన్‌ను 6—0, 6—2 తో, గూలాగాంగ్, స్టోవ్‌ను 6—3, 6—3 తో, ఎవర్ట్, బోనిసెల్లి 6—3, 6—3 తో ఓడించారు.

గేరక్‌మిశ్రా, జెడ్విక్ చెకొస్లొవేకియా పై 4—6, 4—6, 1—6 తో ఓడాడు మిశ్రా బాగాచేసే సర్వీస్ సరిగా చేయనందున, సులభంగానే ఓడాడు.

బోర్గ్, లాల్ పోటీలో మూడవసెట్టులో స్కోరు 38 పాయింట్లమేర సాగిన తర్వాత బోర్గ్ నెల్చాడు. ఇదొక ప్రపంచ రికార్డు. జోన్‌కోడ్స్, హిరాయిని 4—6, 6—4, 6—1, 6—3 తో, ఫెసండర్ (8వ సీడ్, ప. జర్మనీ), గుల్యాస్‌ను 4 సెట్లలో ఓడించారు

రెండవ క్రికెట్ టెస్టు డ్రా

లండన్, జూన్ 27: ఇక్కడ లార్డ్స్ గ్రౌండులో ఇంగ్లండ్, న్యూజీలాండ్‌మధ్య జరిగిన రెండవ క్రికెట్‌టెస్టు డ్రాగాముగిసింది. ఫ్లెచర్ 178 పరుగులతో సెంచరీ చేశాడు. ఆఖరిలో 9వ వికెట్టుకు ఆర్నాల్డు (23) తోడ్పాటుతో 92 పరుగులుచేయగా, ఇంగ్లండ్ ఓటమి తప్పించుకో గల్గింది. ఆర్నాల్డు బాటింగ్‌లోకి వచ్చిన వెంటనే అవుట్‌కావలసింది. ఫీల్డరుకాచ్ జారవిడిచాడు. తేనేటి వేళకుముందు కూడా ఇంగ్లండ్ ప్రమాదంనుండి తప్పించుకోలేదు. తేనేటి విరామం తర్వాత అర్ధగంటకు పోటీ డ్రాగా తేలింది. అంతవరకు ఆట ఒడుదుడుకులతో సాగి, పై వారిద్దరి ప్రతిభతో ఇంగ్లండ్ డ్రా చేసింది. మొదటిటెస్టులో కొద్దిలో ఓటమి పొంది ఈ టెస్టులో విజయం సాధించలేక పోవటం న్యూజీలాండ్ దురదృష్టమనే చెప్పాలి.

స్కోరు:

ఇంగ్లండ్: 253, 463 (9 వికెట్లకు) బాయ్‌కాట్ 92, ఎమిస్ 53, రూస్ 51 ఫ్లెచర్ 178, గ్రెగ్ 12, ఆర్నాల్డు 23, న్యూజీలాండ్: 551 (9 వికెట్లకు)

ఇప్పుడు ట్రక్కుల ద్వారా ప్రతి రోజూ పార్సెల్ సర్వీసు
ప్రముఖ కంపెనీలయొక్క ప్రముఖ సరకు-రవాణా సంస్థ
పటేల్ రోడ్‌వేస్ ప్రై. లి.
నెం. 11-22-21, కాకా రంగయ్యప్పారావు వీధి, విజయవాడ-1 (ఆం.ప్ర.)
ఫోన్: 77180 • గ్రామ్స్: JETLINES
27 10.49, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, గవర్నర్ పేట, విజయవాడ-2 (ఆం.ప్ర.)
ఫోన్: 75676
టెలెక్స్: VIJ-047-227
PVJ-TL

ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన క్రీడోత్సవాలు

శ్రీ ఎం. ఆర్. కృష్ణచే ప్రారంభం

హైదరాబాద్, జూన్ 27: ఆంధ్రప్రదేశ్ క్రీడామండలి అధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. కృష్ణ (ఎం.పి.) రాష్ట్ర విద్యార్థి యువజన క్రీడోత్సవాలకు నిన్న యిక్కడ ప్రారంభోత్సవం చేశారు.

10వ ప్రపంచ విద్యార్థి యువజనోత్సవాలకు సన్నాహకంగా జరుగుతున్న యీపోటీలు స్థానిక నారాయణగూడలోని వై. ఎం. సి. ఎ. ఆవరణలో జరుగుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజగోపాలాచారి అధ్యక్షత వహించారు.

రాష్ట్ర క్రీడోత్సవాల సన్నాహక సంఘం కన్వీనర్ శ్రీ భిక్షాపతి స్వాగతం చెప్పి, నివేదిక సమర్పించారు.

అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు శ్రీ మురళిరెడ్డి క్రీడాకారులచే ప్రతిజ్ఞ చేయించారు

వృద్ధాప్య పెన్షన్ల బకాయిలు వెంటనే చెల్లించడానికి ఏర్పాట్లు

ఏలూరులో శ్రీ శరీన్ హామీ; స్వాతంత్ర్య యోధుల దరఖాస్తుల పరిశీలనకు ప్రత్యేక సిబ్బంది

ఏలూరు, జూన్ 27: వృద్ధాప్యం పెన్షన్లకు చెల్లించవలసిన బకాయిలను వెంటనే చెల్లించ గలమని స్వాతంత్ర్య యోధులపెన్షన్ దరఖాస్తులను, టాక్సు పేయర్ల అప్పీళ్లను పరిశీలించడానికి ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయగలమని, రాష్ట్ర గవర్నరు సలహాదారు శ్రీ హెచ్.సి. శరీన్ పత్రికా విలేఖరులగోష్ఠిలో ప్రకటించారు.

లోటు ప్రాంతాలకు కావలసిన ధాన్యం సేకరించగలమని శ్రీ శరీన్ వివరించారు.

రాష్ట్రపతిపాలనకాలంలో అధికారులుసక్త పాత వైఖరిని అవలంబించుతున్నారనే సూచనను ఆయన తిరస్కరించారు. ప్రజాప్రభుత్వం త్వరగా నెలకొల్పడానికి తాము ఆతురతగా వున్నామని శ్రీ శరీన్ చెప్పారు.

హత్యానేరంపై ఒకనికి మరణ శిక్ష

శ్రీకాకుళం, జూన్ 27: నర్సయ్యపేట వాస్తవ్యుడు మందల రామారావు అనే వ్యక్తికి జూన్ 22వ తేదీన అడిషనల్ సెషన్స్ జడ్జి శ్రీ ఎం. గోపాలాచార్యులు మరణ శిక్ష విధించారు.

ఒంగోలు జిల్లాకు చెందిన ఒక బట్టల వ్యాపారస్థుడు శ్రీ ఇమ్మడిసెట్టి బాలయ్యను చంపి, అతనినుండి రు. 1,830 లను, మూడు బంగారు ఉంగరాలను దోచుకున్నాడని రామారావుపీద నేరం ఆరోపించబడింది. పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ జి. లక్ష్మణరావు పర్యవేక్షణలో పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ హిసాముద్దీన్, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సుదర్శనరావులు కేసు దర్యాప్తు చేశారు. (మ.వి.)

రేడియో

శుక్రవారం జూన్ 29

శక 1895 ఆషాఢ 8

హైదరాబాద్ ఎ.405.4 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, 6—04 మంగళధ్వని కార్యక్రమ వివరణ, 6—10 భక్తిరంజని, 6—45 వార్తగోష్ఠి, 7—04 కార్యక్రమ వివరణ, 7—25 సంకీర్తనం, 7—40 ప్రాంతీయ వార్తలు, 8—25 కె. చంద్రమవుళి, మధ్యాహ్నము: 12—05 కె. చంద్రమవుళి, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 చిత్రసీమ, 1—30 తరుణిమండలి, సాయంత్రము 5—30 విజయవాడవలె 5—55 సుఖ సంసారం 6—05 ప్రాంతీయ వార్తలు 6—25 ప్రసార విశేషాలు 6—30 మందారమాల 6—55 సేద్య సమాచారం 7—00 అనగ అనగ కథానిక 7—15 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7—40 రైతులకు సూచనలు 7—45 గీతమాలిక 8—15 ఎమ్. వేణుగోపాలరావు: వాద్యస్వరం 9—30 విజయవాడ వలె 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ ఎ 357.1మీ

ఉదయం: 5—55 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, 6—04 భక్తిరంజని, 7—04 ప్రసార విశేషాలు, 7-25 వీణ, వేణువు, 7—40 ప్రాంతీయ వార్తలు, 8—50 హైదరాబాద్ వలె, మధ్యాహ్నము: 11—45 చిత్రతరంగిణి, 12—05 జి.కె. సుబ్రహ్మణ్యం, 12—40 కార్మికుల కార్యక్రమం, 1—10 పసిడిపంటలు, 1—20 చిత్రతరంగిణి, 1—30 తరుణిమండలి, 2—10 చిత్రతరంగిణి, సాయంత్రము: 5—30 జి. కె. సుబ్రహ్మణ్యం. 5—55 సుఖసంసారం, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 స్థానిక ప్రకటనలు, 6—20 చిత్రతరంగిణి 6—30 పద్యపఠనం 6—45 కబుర్లు 6—55 సేద్య సమాచారం 7—00 రసమాధురి 7—15 పంట సీమలు 7—15 యువభారతి 8—15 ఉభయకుశలోపరి 8—30 యువభారతి 9—15 లలిత సంగీతం. 9—30 కర్ణ ప్రతాపం కథాకాలక్షేపం 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416 7 మీ,

ఉదయం: 5—55 వందేమాతరం మంగళగానం 6—04 కురళమూదం 6—10 తిరుప్పావై 7—00 తమిళ్‌మనం: ఇశై పాడల్‌గల్ 7—45 టి. ఎ. వారి హరన్: వేణువు 7—25 మెల్లిశై 7—45 టి. ఐ. హరిహరన్ వేణువు 9—04 చిత్రగానం మధ్యాహ్నము: 12—04 టి. కె. వెంకట్రామును 12—50 మెల్లిశై: ఎమ్. ఎస్. పద్మ 1—30 ఒ. ఇ. సరణి స్వామిపిళ్లై: పదస్వరం 2—10 వాద్య గోష్ఠి 2—30 టి. కె. వెంకట్రామన 3—04 కె.వి. చారుమతి, సాయంత్రము 5—00 టి. కె. సరణిస్వామి పిళ్ళై: వాదస్వరం 6—05 చిత్రగానం 6—15 వాద్యగోష్ఠి 7—00 చిత్రగానం 9—15 ఇన్నిశై: సరణి విజయలక్ష్మి ఆర్.శకుంతల 10—45 హిందూస్థానీ సంగీతం మహమ్మద్ రఫీ 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3మీ.

ఉదయం: 6—55 వందేమాతరం మంగళధ్వని 7—05 తె. వా. 7—45 మహిషాసుర మర్దిని స్తోత్రం మధ్యాహ్నము: 12—30 తె. వా. సాయంత్రము: 4—1ట3 కార్యక్రమ వివరణ 6—00 పద్యపఠనం 7—05 తె. వా. 8—15 కవిలోక్ ఏర్పాటునం (హిందీ) ముఖేష్ సంగ్ సహారి 8—30 ఇన్నిశై 11—00 ప్రసార సమాప్తి.

గాంధీవనం ప్రాజెక్టు ప్రారంభం

ఏలూరు, జూన్ 27: రాష్ట్ర గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్ నిన్న ఇక్కడకు దగ్గరలోగల పెదపాడులో పంచాయితీ భవనం ప్రారంభించారు. గాంధివనాన్నికూడా ఆయన ప్రారంభించారు. అతిథి గృహానికి శంకుస్థాపన చేశారు. ఆయన గ్రామస్థుల కృషిని, ప్రశంసించారు. పశ్చిమ గోదావరి భారతదేశానికి ధాన్యాగారమనీ, ఇతర ప్రాంతాలకు ఇక్కడనుండి బియ్యం ఎగుమతి చేయడానికి వీలున్నదనీ ఆయన అన్నారు. ప్రతివారికి మన దేశంలో ఎక్కువ హక్కులు గలవనీ, హింసాపూర్వకమైన పద్ధతులను అవలంబించ నవసరం లేదనీ భారత ప్రభుత్వం తన అభిప్రాయాన్ని ఎవరిమీదా రుద్దబోవటంలేదనీ ఆయన అన్నారు. ప్రజలు ప్రశాంతంగా ఏది మంచిదో, ఏది తమకు ఉపయోగకరంగానూ, రాష్ట్ర ఆర్థిక సంపదను పెంపొందించడానికి వీలుగా వుంటుందో దానిని గూర్చి నిర్ణయించుకోవాలనీ, అంగీకార యోగ్యమైన ఏ రాజీ సూత్రాన్ని అయినా ప్రభుత్వం బలపరచగలదని అన్నారు.

గాంధివనాన్ని సుందర వనంగా రూపొందించి ఆదాయం వచ్చే ప్రాజెక్టుగా చేసేందుకు ఆయన తన సంతృప్తిని తెలియజేశారు

ఎచ్చేసారి తాను తన కుటుంబంతో రాగలనని చెప్పారు ప్రజలు తమకాళ్లపైతాము నిలబడాలనీ ప్రతిదానికీ, ప్రభుత్వంపై ఆధారపడి వుండరాదనీ శ్రీ శరీన్ హెచ్చరించారు

జిల్లా కలెక్టరు శ్రీ ఎస్ ఆర్ గోవిందరాజన్ అధ్యక్షత వహించారు

రు 25 లక్షల వ్యయంతో 30 49 ఎకరాలలో రూపొందించిన ప్రాజెక్టు వివరాలను కలెక్టరు తెలియజేశారు.

జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ కళా వెంకటరావు నివేదిక చదివారు.

ప్రాజెక్టు ద్వారా వచ్చిన డివిడెండ్లను జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపినీడు పంచిపెట్టారు. హరిజన హాస్టళ్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడానికి తీసుకున్న నిర్ణయానికి గవర్నరు సలహాదారును ఆయన అభినందించారు. సమితి అధ్యక్షుడు శ్రీ జి. పి. కనకయ్య స్వాగతం చెప్పారు.

స్వయం ఉపాధి పథకం

శ్రీ శరీన్ అంతకు ముందు ఆటో రిక్షాలు, కుట్టు మిషన్లు, పాడిగేదెలు, స్వయం ఉపాధి పథకం క్రింద పంచిపెట్టారు. ప్రధానమంత్రి ఈ కార్యక్రమానికి అతి ప్రాధాన్యత ఇస్తున్నారని శ్రీ శరీన్ అన్నారు. హరిజనులకు శతాబ్దాలుగా జరిగిన అన్యాయాలను పేర్కొని మన మంతా వారికి చాలా ఋణపడి వున్నామనీ వారు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందనీ అన్నారు.

స్వయం ఉపాధి పథకం అమలుకు మన రాష్ట్రానికి రు. 6 కోట్లు కేటాయించినట్లుగా ఆయన చెప్పారు. బ్యాంకులు ఉదారంగా వ్యవహరించాలని కోరారు.

జిల్లా కలెక్టరు స్వాగతం చెప్పారు. జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ బాపినీడు ప్రభుత్వానికి వాయిదా సొమ్మును సక్రమంగా చెల్లించాలని ఈ పథకంవల్ల లాభం పొందేవారికి విజ్ఞప్తి చేశారు.

డి ఆర్ ఓ. శ్రీ టి ఆనందకుమార్ కృతజ్ఞతలు తెలిపారు

ఆర్.డి.ఓ కు బంగారుపతకం

కొవ్వూరు, జూన్ 26: రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ టి. మునిరత్నంకు "జిల్లాలో ఉత్తమ ఆర్. డి. ఓ. గా బంగారు పతకం లభించింది.

ఈ సందర్భంగా యిక్కడ జూన్ 22వ జరిగిన సభావేశంలో రెవిన్యూ బోర్డు ప్రథమ సభ్యుడు శ్రీ ఎ. కృష్ణస్వామి, శ్రీమునిరత్నంకు ఆ పతకాన్ని బహూకరించారు. కలెక్టర్ అధ్యక్షత వహించారు. జిల్లాలో కొవ్వూరు డివిజన్‌ను ఉత్తమ రెవిన్యూ డివిజన్‌గా రూపొందించినందుకు శ్రీ మునిరత్నంకు రోలింగ్‌షీల్డు కూడా బహూకరించ బడింది. (మ. వి)

భీమవరం తహశీల్‌దారుకు బంగారు పతకం

భీమవరం జూన్ 27: భీమవరం తహశీల్‌దారు శ్రీ పి. వి. సుబ్బారావు ఈ ఫసలీ సంవత్సరంలో భూమిశిస్తు వసూలు చేయడంలో అత్యంత కృషి సల్పి యిప్పటికే రు. 71 లక్షలను వసూలు చేసినందుకు ప్రభుత్వం వీరికి బంగారుపతకం బహూకరించింది. డిప్యూటీ తహశీల్‌దారు శ్రీ షరీఫ్‌కు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీ ప్రకాశరావుకు వెండి పతకాలు బహూకరింపబడ్డాయి. తాలూకా స్థాయిలో భీమవరం షీల్డు సంపాదించింది. (మ. వి.)

సభలు—సమావేశాలు

పశ్చిమ గోదావరి జిల్లా భారత స్కౌట్సు గైడ్సు వార్షిక సమావేశం జూన్ 29వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం గం. 4—00 కు తాడేపల్లిగూడెం మహాత్మాగాంధీ మున్సిపల్ టవున్ హాలు, ఆడిటోరియంలో కలెక్టర్ అధ్యక్షతన జరుగుతుంది.

• • •

నెల్లూరు జిల్లా కోవూరు తాలూకా ఇనమడుగు శ్రీ హరేరామ క్షేత్రంలో జూలై 1, 2, 3 తేదీలలో శత వార్షికోత్సవాలు [illegible] చేస్తారు.

రూ. 15/-లలోనే రేడియో

ఈ నూతన ట్రాన్సిస్టర్ క్రింద ... బ్యాటరీ సెట్లు ... పాకెట్ ట్రాన్సిస్టర్ పొంద వచ్చును. జపాన్ ... తయారు చేయబడినవి. వార్తలు, సంగీతం వినండి. ప్రపంచంలో ఎక్కడైనా స్పష్టంగా. ప్లాస్టిక్ రు 8— వి.పి.పి. పార్శిల్‌కు రాయండి. ఆమోదించబడక పోతే ధర తిరిగి చెల్లించబడుతుంది.
BUNTY RADIOS (B-12)
DURGIANA, AMRITSAR.

నేడే ప్రారంభం
యు. ఎస్. ఫరంస్ మెటీరియల్ హాండ్లింగ్ ఎక్విప్‌మెంట్ కేటలాగ్ ఎగ్జిబిషన్
పోర్ట్ జింఖానా క్లబ్ వద్ద సాయంత్రం 6—00 గంటలకు శ్రీ బి. కె. రావు, ఐ. ఎ. ఎస్. చైర్మన్, కొచిన్ పోర్ట్‌ట్రస్ట్ విశాఖపట్నం ప్రారంభిస్తారు.
ఎగ్జిబిషన్ జూన్ 29,30. ఫిలిం ప్రదర్శనలు రోజూ సా॥ 6 గం॥లు.



ఎడతెగని నీటి సరఫరా మరియు విశ్వసనీయ శక్తి కొరకు
బిబిసి
ఎలెక్ట్రిక్ మోటార్లు మరియు మోనోబ్లాక్ పంపింగ్ సెట్లు
• పరిశ్రమలలో, వ్యవసాయ రంగంలో అధిక అంతస్తులుగల భవనాలలోనూ విస్తారంగా వాడబడేవి.
• 75,000 యూనిట్లకు పైగా వాడకంలో వున్నాయి.
• ఒక సంవత్సరంపు పూర్తి గ్యారంటీ
భాంగర్ బ్రదర్స్ అండ్ కం. ప్రైవేట్ లిమిటెడ్
బొంబే-పూనా రోడ్, కల్వా, థానా
ఫోన్ 591604-591246



బిబిసి-విశ్వాసానికి మరో పేరు-
VAPI SM/73
అధికారం పొందిన డీలర్లు. మెసర్స్ శ్రీనివాస ఇంజనీరింగ్ కో, గాంధిరోడ్, కరీంనగర్, ఫోన్: 202. ★ మెసర్స్ శోభా ఇంజనీరింగ్, ఎలెక్ట్రికల్ అండ్ జనరల్ స్టోర్స్, నయారోడ్, హుజూరాబాద్, కరీంనగర్ జిల్లా. ★ మెసర్స్ కుమార్ ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ వర్క్సు, 8—931 జె.పి.ఎన్. రోడ్, వరంగల్—2. ★ మెసర్స్ జలీం లైట్‌హవుస్, స్టేషన్‌రోడ్, ఖమ్మం ★ మెసర్స్ శ్రీ వెంకటేశ్వర ఎలెక్ట్రికల్ స్టోర్స్, మెయిన్‌రోడ్, చిల్యాల్, ఫోన్: పి.పి. 35 ★ మెసర్స్ కె.ఎల్.ఎన్. ప్రసాద్ ఏజన్సీస్, పార్కు రోడ్, విజయవాడ—1. ★ ఫోన్: 7699. ★ మెసర్స్ కె. లక్ష్మణస్వామిసెట్టి అండ్ సన్స్, ధోన్ పోస్ట్. ఫోన్: 53 ★ మెసర్స్ కేశవపల్లి రంగారావు, జంగారెడ్డిగూడెం, ఫోన్: 54 ★ మెసర్స్ శ్రీ వెంకటేశ్వర మిల్ స్టోర్సు, మెయిన్‌రోడ్, రాజమండ్రి. ★ మెసర్స్ శ్రీ దేవికుమారి ఎలెక్ట్రికల్స్, 8/139—ఏ, పటేల్‌రోడ్, అనంతపూర్. ★ మెసర్స్ శివా ఇంజనీరింగ్ కో. స్టేషన్‌రోడ్, గుంటూరు. ★ శ్రీలక్ష్మీ రంగా అండ్ కో, మెయిన్‌రోడ్, గుంతకల్ ★ శ్రీ రామకృష్ణ ఇంజనీరింగ్ కో, మెయిన్‌రోడ్, నిడదవోలు ★ మెసర్స్ కల్చరల్ ఎలెక్ట్రికల్స్, బోస్‌రోడ్, తెనాలి.



సెంట్రల్ బ్యాంక్ నెలసరి వడ్డీ డిపాజిట్ స్కీములో నాకు రు 5000/— 61 మాసాలకు డిపాజిట్ వుంది. ప్రతినెల వడ్డీ రు 30—20 రొక్కం నేను సంపాదించు కుంటాను. అసలు చెక్కు చెదరకుండా అలాగే వుంటుంది.
ప్రతినెల మీ బిల్లులు చెల్లించుకోడానికి సులుగా నెలసరి వడ్డీ డిపాజిట్ స్కీములో పెట్టుబడి చేయండి.
డిపాజిట్లు 12 నెలలనుంచి 61 మాసాలకు, అంతకునించి అంగీకరించబడగలవు.
అప్పుడప్పుడు మత, విద్యా, ధర్మ సంస్థలకు ప్రత్యేక వడ్డీరేటు అనుమతించబడగలదు.
ఇతర వివరాలకు మా దగ్గర బ్రాంచి దర్శించండి.
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కుటుంబము అంతటికి
ఫోస్‌ఫోమిన్
వల్ల ఆరోగ్యము కలుగును



ఫోస్‌ఫోమిన్‌లో విటమిను బి కాంప్లెక్సు మరియు మల్టిపుల్ గ్లిసరోఫాస్ఫేట్లు ఉండుట వలన అది మీ కుటుంబమును బలముగా, చురుకుగా మరియు ఆరోగ్యముగా ఉంచుతుంది. మీయింట్లో శక్తినిచ్చే టానిక్ అగు ఫోస్‌ఫోమిన్ ఉంటే అలసట మరియు నీరసము అనే మాట ఉండదు. ఫోస్‌ఫోమిన్ చురుకుదనమును తిరిగి యిస్తుంది, ఆకలిని అధికము చేస్తుంది. శక్తిని పెంపొందిస్తుంది. దేహములో రోగనిరోధక శక్తిని కలిగిస్తుంది. ఫోస్‌ఫోమిన్‌తో మీ కుటుంబములో అందరూ ఆరోగ్యముగా ఉంటారు.



ఫోస్‌ఫోమిన్...
ఆకుపచ్చని పండ్ల రుచిగల విటమిన్ టానిక్
SQUIBB SARABHAI CHEMICALS
Shilpi HPMA-37/72 Tel.







Printed and Published by MADABHUSHI KRISHNASWAMI on behalf of Andhra Prabha (Pvt.) Ltd, and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3, Editor: PANDITARADHYULA NAGESWARA RAO

ANDHRA PRABHA. VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE
ఉదయం
THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★ Regd. No. H-6

వివేకానంద విద్యా నికేతన్ (గురుకుల్)
వసతి విద్యాలయము
నందిగామ (కృష్ణా జిల్లా)
5వ తరగతి వరకు రిక్రూట్ చేయబడును. 7, 10 మరియు మెట్రిక్ తరగతులకు శిక్షణ యివ్వబడును.
అన్ని సదుపాయములు గల హాస్టల్ కలదు
పున ప్రారంభం 6-7-73
వివరములకు కొమరగిరి కృష్ణమోహనరావు, వ్యవస్థాపక్

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి : 38 సంచిక : 160 విజయవాడ 29-6-1973 శుక్రవారం 8 పేజీలు 16 పైసలు

'సంతానములేనివారికి' మహత్తరఅవకాశం
ది. 2.7.73 మొదలు 4.7.73 వరకు విజయవాడలో బృందావన్ లాడ్జిలో డా.ఐ. అంకమ్మరావు ఎ. ఆర్. ఎ. సి. గారు మకాం చేసి అవుషధమివ్వగలరు.
స్త్రీలకు 3మా. సరిపడు అవుషధం రు. 80 నరముల బలహీనత, జీవకణములు సరిగా లేనిపురుషులకు 1 నెల అవుషధము: రు. 65 పూర్తి వివరములకు 0.25 పై స్టాంపుపంపవలెను.
డాక్టరు ఐ. అంకమ్మరావు, ఏ.ఆర్. ఏ. సి.
పేరాల, చీరాల (పోస్టు) ప్రకాశం (జిల్లా)

'ఆహారధాన్యాల టోకు వాణిజ్యం స్వాధీనానికి కృతనిశ్చయం'

పార్టీ విధానం మారబోదని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ పునరుద్ఘాటన

గరిష్ఠ స్థాయిలో గోధుమ సేకరణకై రాష్ట్రాలకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 28:

గోధుమ, బియ్యం హోల్ సేల్ వాణిజ్యాన్ని స్వాధీనంచేసుకోవాలన్న విధానంలో ఎట్టిమార్పు వుండదని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నేడు పునరుద్ఘాటిస్తూ గోధుమ సేకరణ కార్యక్రమాన్ని తీవ్రం చేయడానికి శాయశక్తులా కృషి చేయవలసిందిగా రాష్ట్రాలను కోరడానికి నిర్ణయించింది.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేడిక్కడ నాలుగు గంటలపాటు సమావేశమై ధాన్యం సేకరణ ధరను పెంచడానికి తిరస్కరించి, గరిష్ఠ స్థాయిలో ధాన్య సేకరణకు పెక్కు సూచనలను చర్చించింది.

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ వర్కింగ్ కమిటీ సమావేశానంతరం ఈ విషయాలను విలేఖరులకు తెలిపారు.

బియ్యం హోల్ సేల్ వ్యాపారాన్ని ఖచ్చితంగా వచ్చే ఖరీఫ్ పంట కాలంనుంచి స్వాధీనం చేసుకుంటారా అన్న ప్రశ్నకు శ్రీ యాదవ్ సమాధానం చెప్ప నిరాకరించారు.

అయితే గత అక్టోబర్లో గాంధీనగర్లో గైకొన్న విధానంలో ఎట్టి మార్పు వుండదని ఆయన పునరుద్ఘాటించారు.

గోధుమలు, బియ్యం హోల్ సేల్ వాణిజ్యాన్ని స్వాధీనం చేసుకోవాలన్న విధానాన్ని ప్రభుత్వం పునరాలోచిస్తున్నట్లు ఇటీవల కొన్ని అపోహలు కలిగాయి. కాని ఈ విధానం నుంచి వెనుదిరిగే ప్రసక్తి లేదని మాత్రం వర్కింగ్ కమిటీ స్పష్టం చేస్తున్నది. ఆవిధానం అలాగే కొనసాగుతుంది అని శ్రీ యాదవ్ విలేఖరులకు వివరించారు.

ఒక ప్రశ్నకు పార్టీ ప్రధాన కార్యదర్శి సమాధానం ఇస్తూ రాబి పంటకాలంలో గోధుమ సేకరణలో అనుభవండ్పుష్ట్యా ఖరీఫ్ కాలంనుంచి హోల్ సేల్ వాణిజ్యం స్వాధీనాన్ని వాయిదా వేయాలని నేటి సమావేశంలో ఏ సభ్యుడు సూచించలేదని చెప్పారు. పైగా రాబి కాలంలో తక్కువ గోధుమలు సేకరించడానికి దారితీసిన ప్రతిబంధకాలను తొలగించాలని సభ్యులు సూచించినట్లు ఆయన చెప్పారు.

వచ్చే ఎ. ఐ. సి. సి. సమావేశం గురించి కొద్దిసేపు చర్చ తప్ప నేటి సమావేశంలో ఆహార పరిస్థితిపైనే చర్చ జరిగింది. ధాన్య సేకరణ విషయంలో ఒక్క పంజాబ్ తప్ప మిగతా రాష్ట్రాలు తమ వాగ్దానాలను నెరవేర్చకపోవడం పట్ల సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.

రాబి కాలంలో గోధుమ సేకరణ ధరను పెంచవలసిన అవసరం లేదని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అభిప్రాయపడింది. అయితే మిగిలిన కొద్ది నెలల్లో ధాన్య సేకరణను పెంచడానికి పార్టీ స్థాయిలోను, పరిపాలనా స్థాయిలోను తగు చర్యలు గైకొనాలని అభిప్రాయపడ్డారు.

రాష్ట్రాలు శాయశక్తులా కృషిచేస్తే అసలు సేకరణలక్ష్యం 80 లక్షల టన్నుల్లో నా (ప్రస్తుత ధాన్యసేకరణ స్థాయి) 41 లక్షల టన్నులనుంచి, మరొక 15—20 లక్షల టన్నులకు పెంచడం సాధ్యమని వర్కింగ్ కమిటీ అభిప్రాయపడింది.

రాష్ట్రాలపై శ్రీ ఫక్రుద్దీన్ విమర్శ

వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్ చర్చను ప్రారంభిస్తూ ధాన్య సేకరణ విషయంలో కేంద్రానికి ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకు రాష్ట్రాలను నిశితంగా విమర్శించారు. ఈ విషయంలో హర్యానాకూడా వెనుకంజ వేస్తున్నదని, ఉత్తర ప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్ల గురించి చెప్ప పనిలేదని, ఒక్క పంజాబ్ మాత్రమే ధాన్యసేకరణలో చక్కగా కృషిచేసిందని ఆయన అన్నారు.

పంటలో కొంత భాగాన్ని ఇవ్వడానికి సంపన్న రైతుల వైముఖ్యం. పాలనా స్థాయిలో తగు చర్యలు గైకొనక పోవడం, ఈ పథకానికి పార్టీ మద్దతు లభించకపోవడం గురించి కూడా శ్రీ అహమ్మద్ ప్రస్తావించారు.

ఖరీఫు పంటకాలంలో టోకు వాణిజ్యం స్వాధీనానికి వెనుకాడే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేస్తూ రాబి పంటకాలంలో లోపాలను సవరించనిదే ఈ పథకం విజయవంతం కాదని హెచ్చరించారు.

గోధుమ సేకరణ లక్ష్యాలలో వైఫల్యానికి కారణం నగదు బహుమతుల వార్తలతో గందర

మిగతా 2 వ పేజీలో

ఢిల్లీలో ఎ.ఐ.సి.సి. సమావేశం

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 28 : ఈసారి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశం పార్లమెంట్ వర్షాకాల సమావేశం పిమ్మట ఇక్కడ ఆగస్టు ఆఖరునగాని, సెప్టెంబర్ ఆరంభంలో గాని జరుగుతుంది.

నేడిక్కడ జరిగిన పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశం ఈ మేరకు నిర్ణయం గైకొన్నది.

వర్కింగ్ కమిటీ సమావేశానంతరం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ విలేఖరులకు ఈ విషయం తెలుపుతూ అప్పటికి విదేశాంగ మంత్రి అల్జీర్స్లో అలీన దేశాల సమావేశానికి హాజరు కావలసి వున్నందున ఆ యనను సంప్రదించిన పిమ్మట ఎ.ఐ.సి.సి. సమావేశం తేదీలను నిర్ణయించనున్నట్లు చెప్పారు.

ఇది కొత్తగా ఎన్నికైన ఎ. ఐ. సి. సి. తొలి సమావేశం. కోల్కతాలో 1969లో కాంగ్రెస్లో చీలిక పిమ్మట ఎ. ఐ. సి. సి. ఎన్నికలు ఈ ఏడాదే తొలిసారిగా జరిగాయి.

కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్య కార్యక్రమం

జూన్ 30 న హైదరాబాదు రాక

న్యూఢిల్లీ, జూన్ 28: కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య జూన్ 30 తేదీ హైదరాబాద్కు వెళుతున్నారు. ఆయన అక్కడ 2, 3 రోజులు వుంటారు.

బలిమెల ప్రాజెక్టుద్వారా ఆంధ్రకు ఈ నెలాఖరు నుంచి విద్యుచ్ఛక్తి

విశాఖపట్నం, జూన్ 28: బలిమెల జల విద్యుత్ ప్రాజెక్టులో ఏర్పాటు కానున్న 60 మెగావాట్ల స్థాపితగల ఆరు జనరేటర్లలోను మొదటిది ఈ నెలాఖరు నుంచి పనిచేయడం ప్రారంభిస్తుందని ప్రాజెక్టు ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

దీనివలన ఉత్పత్తి అయే విద్యుచ్ఛక్తి ప్రస్తుతానికి ఆంధ్రప్రదేశ్కు విక్రయించబడుతుంది.

ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలు రెండూ సంయుక్తంగా బలిమెల ప్రాజెక్టును నిర్మిస్తున్నవి. దీనివలన ఆంధ్రప్రదేశ్కు ఇరిగేషన్ ప్రయోజనాలకై ఎందుటా నాటా వుండగా, విద్యుచ్ఛక్తి మొత్తం ఒరిస్సాకు చెందుతుంది.

వచ్చే నెల నుండి కొత్తగూడెం విద్యుత్ కేంద్రం పని ప్రారంభం

విశాఖపట్నం, జూన్ 28: వచ్చే నెలలో రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సరఫరా మెరుగు కాగలదని రాష్ట్ర గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్ నేడు ఇక్కడ అన్నారు.

శ్రీ శరీన్ పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాలలో పర్యటన ముగించుకుని నేడు విమానంలో హైదరాబాద్ వెళ్లారు.

కొత్తగూడెంలోని 110 మె. వా. 'బి' విద్యుచ్ఛక్తి కేంద్రం వచ్చే నెలలో పని చేయడం ప్రారంభించగలదని సర్క్యూట్ హౌస్లో జరిపిన ఒక ఇంటర్వ్యూలో వివరించారు.

కొత్తగూడెంలోగల "ఎ" కేంద్రంలో కొన్ని మార్పులు అవసరం అయ్యాయన్నీ, రెండు జనరేటర్ పచ్చిందని ఈ మార్పులు జరిగితే మరొక 10 మె. వా. విద్యుచ్ఛక్తి అదనంగా లభ్యం కాగలదని ఆయన అన్నారు.

వర్షాలు పడటంతో మాచ్ఖండ్లో ఉత్పత్తి పెరుగుతుందనీ, దిగువ సీలేరు బలిమెల ప్రాజెక్టులు త్వరలో పని చేయగలవని శ్రీ శరీన్ పేర్కొన్నారు. ఇదిగాక పరిసర రాష్ట్రాలనుండి విద్యుచ్ఛక్తిని అప్పుగా తీసుకోడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన చెప్పారు.

గోదావరి పరీవాహాలను విశాఖకు మళ్లించే పథకం వెంటనే అమలు జరపాలని కేంద్రాన్ని కోరామని శ్రీ శరీన్ చెప్పారు.

నక్సలైట్ల కార్యకలాపాలు కొన్ని జిల్లాలలో అగ్నిప్రాయమని ఆయన అన్నారు. ఆంధ్ర కళాశాలల అధ్యాపకుల సమ్మెను విరమించాలని వెంటనే పనిలోచేరాలనీ శ్రీ శరీన్ విజ్ఞప్తి చేశారు.

బీహార్ రాష్ట్ర నాయకత్వం

నేడో రేపో ప్రధానినిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 28: బీహార్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కి శ్రీ కేదార్ పాండే స్థానంలో కొత్తగా నాయకుని పేరు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఒకటి, రెండు రోజులలో సూచించగలరని తెలుస్తున్నది.

నేడు పార్టీ కేంద్రపార్లమెంటరీ బోర్డు సమావేశం అనంతరం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీచంద్రజిత్ యాదవ్ విలేఖరులతో మాట్లాడుతూ, పార్టీలో సమైక్యతను కాపాడడానికిగాను శ్రీ పాండే స్థానంలో కొత్త నాయకుని నిర్ణయించాలన్న లెజిస్లేచర్ పార్టీ అభ్యర్థనకు అంగీకరించారని తెలియజేశారు.

బీహార్లో కొత్త మంత్రివర్గం మూడు నాలుగు రోజులలో ఏర్పాటు కాగలదని కూడా శ్రీ యాదవ్ అన్నారు.

ఓజా రాజీనామా చేయడానికి అధిష్ఠాన వర్గం అనుమతి

న్యూఢిల్లీ, జూన్ 28: గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ ఘనశ్యామ్ ఓజా తన పదవికి రాజీనామా చేయడానికి కేంద్ర కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నేడు అనుమతించినట్లు తెలుస్తున్నది.

గుజరాత్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ వచ్చేవారంలో సమావేశమై, అధిష్ఠానవర్గం ప్రతినిధి పర్యవేక్షణలో కొత్త నాయకుని ఎన్నుకోగలదని కూడా తెలియ వచ్చింది.

జులై 4న గుజరాత్ నూతన నాయకుని ఎన్నిక

ఎ. ఐ. సి. సి. పరిశీలకునిగా శ్రీ స్వరణ్ సింగ్ హాజరయే అవకాశం

న్యూఢిల్లీ, జూన్ 28: శ్రీ ఘనశ్యామ్ ఓజా స్థానే గుజరాత్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నూతన నాయకుని ఎన్నిక నిర్వహణకుగాను ఎ. ఐ. సి. సి. పరిశీలకునిగా విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ను అధిష్ఠానవర్గం పంపగలదని భావించబడుతున్నది.

ప్రస్తుతసూచనలనుబట్టి పార్టీ సమావేశం జూలై 4వ తేదీనే జరుగవచ్చు. కేంద్ర పార్లమెంటరీబోర్డు ఈ విషయంపై ఇంకా ఒక ఖచ్చితమైన నిర్ణయం గైకొనవలసి ఉన్నది.

నూతన నాయకునిగా, శ్రీ కాంతిలాల్ ఘియాను కేంద్ర నాయకులలో పలువురు బలపరుస్తున్నప్పటికీ, కొత్త నాయకుని ఎన్నిక విషయంలో లెజిస్లేచర్ పార్టీకి స్వేచ్ఛ నివ్వాలని, దానికి అడ్డుతగిలే ఉద్దేశం తమకు లేదని హైకమాండ్ వర్గాలవారు అన్నారు. పార్టీ నిర్మాణ వ్యవహారాలు, పరిపాలనాదక్షత తోగల విశేషానుభవం దృష్ట్యా పార్టీ శాసన సభ్యులు శ్రీ చిమనభాయి పటేల్ను బలపర్చబోతున్నట్లు వార్తలు వెలువడ్డాయి.

ఇది ఇలా ఉండగా గుజరాత్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో అసమ్మతీయుల బలం 82 వరకు పెరిగిందని, మరొక 8 మంది సభ్యులు తమతోచేరుటకు కలపడానికి సిద్ధంగా ఉన్నారని అసమ్మతివర్గీయుల నాయకుడు శ్రీ చిమన్ భాయిపటేల్ అహమ్మదాబాద్లో నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

నిర్బంధంలో ఉంచిన 8 మంది శాసన సభ్యులలో మంత్రివర్గ పక్షంవారు విడుదల చేశారని, నేటిరాత్రి వారు తమవర్గంలో చేరబోతున్నారని శ్రీ చిమన్ భాయ్ పటేల్ అన్నారు.

ఇంకా మరెందరో శాసనసభ్యులు తమను కలిసికొంటున్నారని, తమవర్గీయుల సంఖ్య 90 వరకు పెరగగలదని అన్నారు ఆయన.

గుజరాత్ కాంగ్రెస్లో సంక్షోభం తలయెత్తిన గత మూడు నెలల్లోను శ్రీ చిమన్ భాయిపటేల్ బాహాటంగా ఒక ప్రకటన చేయడం ఇదే ప్రథమం.

లెజిస్లేచర్పార్టీలో బలా బలాలు తేల్చుకోవలసివస్తే అసమ్మతివర్గీయులకు పూర్తి విజయం తప్పదని ఆయన అన్నారు.

శ్రీ ఓజా నాయకత్వంపై 70 మంది శాసనసభ్యులు విశ్వాసం ప్రకటించిన సంగతి తెలిసినదే.

సిమ్లాలో ప్రధాని విశ్రాంతి రద్దు

పెక్కు ఆంతరంగిక సమస్యలతోపాటు, అంతర్జాతీయ సమస్యలపై ప్రధాని తన దృష్టిని కేంద్రీకరించి, వెంటనే కొన్ని నిర్ణయాలు తీసుకోవలసిన అవసరందృష్ట్యా జూన్ 29న సిమ్లాలో విశ్రాంతి తీసుకోడానికి లోగడ నిర్ణయించుకొన్న కార్యక్రమాన్ని ఆమె రద్దుచేసుకొన్నారు.

లక్నో, జూన్ 28 : అవినీతి ఆరోపణలపై ఎనిమిది మంది ఉద్యోగులను యు. పి. ప్రభుత్వం తొలగించింది.

ఛత్తే - ఛత్తే

ముందు మన గ్రూపు తగాదాల విషయం తేల్చుకోవాలి ద్రివ్వి. ఆహార కొరత, విద్యుత్ కొరత, ధరల పెరుగుదల వంటి సామాన్య విషయాలతో కలవకండి!

తిరిగి లోకో సిబ్బంది సమ్మె

ఏక్షణంలోఅయినా ప్రారంభం

మద్రాసు, జూన్ 28 రైల్వే లోకో సిబ్బంది ఏక్షణంలోనైనా సమ్మె ప్రారంభించే అవకాశం ఉన్నట్లు ఇక్కడ తెలుస్తున్నది. అఖిలభారత లోకో సిబ్బంది అసోసియేషన్ కేంద్ర కార్యవర్గ సభ్యులు మొదటిసారిగా నిన్న ఇక్కడ సమావేశమై తమ దీర్ఘ కాల కోర్కెలను సాధించడానికి తీసుకోవలసిన చర్యలు గురించి చర్చలు జరిపారు.

వివిధ రైల్వే మండలాలలో తమ ఇబ్బందులను పున పరిశీలించవలసిందిగా సిబ్బంది ఇటీవల సమ్మె జరిపారు. సమస్యలు పరిష్కారం కావడానికి మొదటిసారిగా అసోసియేషన్ సభ్యులు రైల్వే యంత్రాంగంపై సూటి చర్య తీసుకోడానికి చర్యలు తీసుకుంటున్నారు.

ఇండో చైనాలో యుద్ధచర్యల నిషేధం

బిల్లుపై నిక్సన్ వీటో

వాషింగ్టన్, జూన్ 28 ఇండోచైనాలో తిరిగి బాంబింగ్ జరుగకుండా నిషేధించడానికి ఉద్దేశించిన ఒక బిల్లును ప్రెసిడెంట్ నిక్సన్ వీటో చేసినట్లు కాంగ్రెసులోని విశ్వసనీయ వర్గాలవారు నిన్న వెల్లడించారు.

'రాష్ట్ర విభజన మినహా మరేదీ ప్రజలకు సంతృప్తికరం కాబోదు'

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి స్పష్టీకరణ: ఢిల్లీలో తెలంగాణా సమైక్యవాదుల చర్చలపై ఆంధ్ర కాంగ్రెస్ రహస్య సమావేశం విమర్శ

హైదరాబాద్, జూన్ 28: ఆంధ్రప్రదేశ్ విభజనతప్ప మరేది తమను, ప్రజలనుసంతృప్తి పరచ జాలదని ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడిక్కడ విలేఖరులకు స్పష్టం చేశారు.

కార్యాచరణ సంఘ కార్యవర్గం నేటిఉదయం రహస్యంగా సమావేశమైంది. శ్రీ సుబ్బారెడ్డి ఆ సమావేశానంతరం విలేఖరులతో మాట్లాడుతూ ఈ విషయం తెలిపారు.

కార్యవర్గం తమ రహస్య సమావేశంలో, రాష్ట్ర భవిష్యత్తుపై చర్చలకు కేంద్ర మంత్రులు శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, శ్రీ కె. సి. పంత్లు ఇక్కడకు రానున్న విషయం గురించి ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తున్నది.

ఆహ్వానిస్తేనే శ్రీ దీక్షిత్తో చర్చలు

"కేంద్ర నాయకులు ఇంకా చర్చలు కొనసాగించి, ఏదో ఒక పరిష్కార సాధనకు నిశ్చయించుకుంటే, వారిని తాత్కాలికంగాకలుసుకున్నందువ ఎట్టి ప్రయోజనం వుండదు. నేనావాయకులను కలుసుకోదలచలేదు అని శ్రీ సుబ్బారెడ్డి ఆ తర్వాత విలేఖరులకు తెలిపారు.

"కేంద్ర నాయకులు మమ్ము కలుసుకోడానికి కబురు చేస్తే, మేము మాతరపున ఒకరిద్దరిని వారి వద్దకు పంపగలం. వారు మా రాష్ట్ర విభజన అభ్యర్థనను పునరుద్ఘాటిస్తారని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

అవసరమైతే సహచరులు తనతో సంప్రదించడానికి వీలుగా తాను నగరంలోనే వుండగలనని ఆయన చెప్పారు.

రహస్య సమావేశంచర్చలు

నేటి రహస్య సమావేశంలో తెలంగాణా నాయకులైన శ్రీ కె. రాజమల్లు, శ్రీ జి. రాజారాంలు లోగడ షరతులు లేనిసమైక్యరాష్ట్రం, కొన్నిషరతులతోసమైక్యరాష్ట్ర వ్యక్తం చేస్తూ రూపొందించిన పథకాల గురించి చర్చించినట్లు తెలుస్తున్నది. అయితే తెలంగాణాలో ఈ ఉభయ పక్షాల ప్రతిపాదనలు ఆంధ్రప్రజలు

(మిగతా 2వ పేజీలో)

రాష్ట్రంలో రైతులకు భూమి తనఖా బ్యాంకు ఋణాలు

5వ ప్రణాళికాకాలంలో రు. 130 కోట్లమేరకు ఇవ్వాలనిసంకల్పం; ఈఏడాదిలో రు. 22కోట్లు

హైదరాబాద్, జూన్ 28: అయిదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో కొత్తగా 50 వేల బావులు త్రవ్వడానికి, 85 వేల పంపుసెట్లు ఏర్పాటు చేయడానికి, 1200 ట్రాక్టర్ల ట్రాక్టర్ల కొనుగోలు చేయడానికి గాను రైతులకు దీర్ఘకాలిక ఋణాల క్రింద రు. 130 కోట్లు ముందుగా ఇవ్వాలని రాష్ట్ర కేంద్ర భూమి తనఖా బ్యాంకు సంకల్పించింది.

బ్యాంకు ప్రతినిధి ఒకరు నేడిక్కడ ఈ విషయం తెలియజేశారు. ఈ అడ్వాన్సులతో రాష్ట్రంలో లక్ష ఎకరాల భూమిని అభివృద్ధిచేస్తారని ప్రస్తుత సంవత్సరంలో దీర్ఘకాలిక ఋణాల క్రింద రు. 22 కోట్లమేరకు సొమ్ము బ్యాంకు పంపిణీ చేస్తుందని ఆయన అన్నారు.

"రాష్ట్రంలో ప్రస్తుతం సుమారు 125 కోట్ల మేరకు ఋణాల బకాయిలున్నవి. రాజకీయ ఆందోళన వల్ల నాల్గవ ప్రణాళికలో, నిర్ణయించుకున్న రు. 100 కోట్ల అడ్వాన్సు బ్యాంకు సాధించలేకపోయింది. నాలుగేండ్లలోను ఇంతవరకూ రు. 63 కోట్ల మేరకు ఋణాలు ఇవ్వబడినవని అని బ్యాంకు ప్రతినిధి వివరించారు.

భూసంస్కరణల పరిమితి చట్టం కూడా ఒక కారణమైందని, దీనివల్ల 1972 సెప్టెంబరు నుండి 1973 జనవరి ఆఖరు వరకు భూమికి సంబంధించినరికార్డులను ప్రభుత్వం స్వాధీన పరుచుకున్నదని, ఆరికార్డు లేనందున బ్యాంకు అడ్వాన్సులు ఇవ్వలేకపోయిందని ఆయన చెప్పారు. 1971—72లో నిర్వహణ ఖర్చులన్నీ పోను బ్యాంకు రు. 1.22 కోట్ల నికరలాభం సంపాదించినట్లు ప్రతినిధి తెలియ జేశారు. రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చడానికి గాను ఇంతవరకు 4.22 లక్షల మంది రైతులు బ్యాంకుతో ముడిపడినది అని ఆయన చెప్పారు.

రాష్ట్ర కేంద్ర భూమి తనఖా బ్యాంకునకు 184 ప్రైమరీ బ్రాంచీలున్నాయి. పంజాబ్ తరవాత దేశంలో దీనికి రెండవ స్థానం లభించింది.

70 శాతం మేరకు ఋణాలు తిరిగి రాబట్టుకోలేక పోయిందంటు 60 ప్రైమరీ బ్యాంకు లను ఇకముందు అడ్వాన్సులు ఇవ్వ వలదని కేంద్ర భూమి తనఖా బ్యాంకు నిషేధం విధించిన సంగతి ప్రతినిధి వెల్లడించారు.

జై ఆంధ్ర, జైతెలగాణా కన్వెన్షన్

శ్రీ తెన్నేటి ప్రారంభిస్తారని శ్రీ సత్యనారాయణరెడ్డి ప్రకటన

హైదరాబాద్, జూన్ 28: జై ఆంధ్ర, జై తెలంగాణా కన్వెన్షన్ను శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రారంభోత్సవం జరుపుతారని తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ బి. సత్యనారాయణరెడ్డి నేడు ప్రకటించారు.

విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ సత్యనారాయణరెడ్డి ఈకన్వెన్షన్కు సుమారు 500 మంది ప్రతినిధులు రాగలరని అనుకుంటు న్నట్లు చెప్పారు.

ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎన్. జి. వో. లు, పర్కర్లు, లాయర్లు, డాక్టర్లు లాంటి వివిధ వర్గాలకు చెందిన నేర్పాటు వాదులను, స్వేచ్ఛాపూర్వకంగా రాష్ట్ర విభజన జరగాలని కోరే వివిధ సంస్థలవారిని, ఈ కన్వెన్షన్కు హాజరు కావలసినదిగా అభ్యర్థించినట్లు ఆయన తెలియ జేశారు.

హైదరాబాదులో సూర్య గ్రహణం కనిపించే వేళలు

హైదరాబాద్, జూన్ 28: జూన్ 30వ తేదీన ఏర్పడే అపూర్వమైన సంపూర్ణ సూర్య గ్రహణం హైదరాబాద్లో ఆ రోజు సాయంత్రం గం. 6-28 నుండి గం. 6-35 వరకు కనిపిస్తుందని, ప్రముఖ గోళ శాస్త్రవేత్త శ్రీ కె. ఎస్. ...... వెల్లడించినట్లు తెలియ జేశారు.

వైశ్య బ్యాంక్

త్వరలో క్రిందిచోట్ల
బ్రాంచీలను
ప్రారంభించనున్నది

రాజమండ్రి
హైదరాబాద్-అమీర్ పేట
కోయంబత్తూరు
సేలం
మద్రాసు - త్యాగరాజనగర్
బొంబాయి

నిలకడైన మరియు సురక్షితమైన
అభివృద్ధికి మీ డబ్బు
వైశ్య బ్యాంకు లోనే
భద్రపరచండి.

ది వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు: అవెన్యూ రోడ్, బెంగుళూరు-560002
చేర్మన్: యం. ఆర్. అర్స్



శ్రీ ప్రమాదీచనామ సం॥ర
జ్యేష్ఠ బహుళ చతుర్దశి
1973 జూన్ 29, శుక్రవారం
చతుర్దశి రా. 8—03
రోహిణి ఉ. 5—44
వర్జ్యం: ప 10—55 మొ. 12-24కు

శ్రీమాత విభూతులకు శరీరో పాధులు

"అవరలోకములోనికి అవతరింప జేయబడిన శ్రీమాత అంశవిభూతులే యుగయుగము లుగ మానవులచే వివిధనామములతో ఆరాధింప బడుచున్నవి. మానవచైతన్యపు ముసుగు చాటున భౌతిక జగత్తులో ఆమె శక్తి సాన్నిధ్యపు కిరణవిశేష మొకటి అభివ్యక్తి పొందుటకొరకే ఈశ్వర విభూతులవలె ఆమె విభూతులకును ఏవ్యక్తిరోపాధి కల్పనం జరుగుతూ వుంటుంది.

— శ్రీ అరవిందుడు.

1973 జూన్ 29 శుక్రవారం

సమైక్యాంధ్రప్రదేశ్ స్వభావం

షరతులులేని సమైక్య రాష్ట్రమా లేక కొన్ని షరతులకు లోబడిన సమైక్య రాష్ట్రమా అనే విషయంపై తర్కవితర్కములు, వాద ప్రతి వాదనలు అనవసరమే గాక నిరర్థకము కూడా. షరతులు లేని సమైక్యరాష్ట్రం అనేవరికి తమ అభివృద్ధి కొరకు, అభ్యుదయానికై ఇంతవరకూ వుంటున్న రక్షణలను కల్పించిన షరతులు రద్దుకావడంతో తమ అభివృద్ధికిగల అవకాశాలన్నీ తొలగిపోతున్నవని తెలంగాణా వారు ఆందోళన చెందడం సహజం. అవిధంగానే షరతులతో కూడిన సమైక్యరాష్ట్రం అనేవరికి ఇంత వరకూ రాష్ట్ర రాజధానిలో తమ కుంటున్న అసౌకర్యాలు, ఆత్మ గౌరవానికి భంగం కలిగిస్తున్న నిబంధనలు, రాష్ట్ర సమైక్యతకు హానికరంగా వుంటున్న వ్యవస్థ యథాతథంగా వుండగలవనే అను మానం ఆంధ్రప్రాంతంవారికి కల గడం సహజం. ఎందరు ఎన్ని ప్రతిపాదనలను ఏపేరున చేసినా అవి సమైక్యాంధ్రప్రదేశ్ స్వభా వాన్ని నిర్ణయించేవే గాని, ఉన్న రక్షణలను పూర్తిగా తొలగించేవి కాదు. మరొక రూపంలో ఇప్పటి రక్షణలను కొనసాగించేవీ గాదు. తెలంగాణావారి సర్వతోముఖాభి వృద్ధికి పూర్తి అవకాశాలను కల్పిస్తూ, ఆంధ్రప్రాంతంవారి ఆత్మగౌరవానికి భంగం కల్గించని, అందరితోపాటు సమానహక్కు లను కల్పించగల సమైక్యరాష్ట్రం సాధ్యంకాదా అన్న ప్రశ్నకు సాధించే సమాధానమే అసలు సమస్యలకు పరిష్కారం, ఆ పరి ష్కారాన్ని షరతులులేని సమైక్య రాష్ట్రంగా చిత్రించడం ఎంత అసమంజసమో, షరతులకు లోబడిన సమైక్యరాష్ట్రమని వర్ణించడం కూడా అంత అసమంజసమే.

రాష్ట్ర సమైక్యతకు హాని కరంగా పరిణమిస్తున్నవాటిని పూర్తిగా తొలగించివేయాలని సూచించినంతమాత్రాన తెలంగాణా అభివృద్ధికి అవసరమైన ఏర్పాట్లు రద్దుకావాలని కోరు చున్నారని వాదించడం ఎంత మాత్రం సబబుకాదు. ముల్కీ నిబంధనలు, ప్రాంతీయ సంఘము, ప్రత్యేక ఖాతావల్ల తెలంగాణాలో జరిగిన అభివృద్ధి మరొకవిధంగా జరగడానికి వీలున్నదా లేదా అనే విచారింపవలసి వున్నది. దురదృష్టవశాత్తూ ఇంతవరకు పరిష్కారంకొరకు ప్రయత్నిస్తు న్నట్లు ప్రవర్తిస్తున్నవారు-అందరూ కాకపోయినా కొందరు—షరతులు లేని సమైక్యరాష్ట్రమా, లేక షరతులతో కూడిన సమైక్యరాష్ట్రమా అన్న పదప్రయోగంమీదనే శుష్కమైన చర్చను సాగిస్తున్నారు. అందరికీ ఆమోదకరమైన పరిష్కారం ఈనాటి వరకూ లభ్యం కాకపోవడానికి ఈ చర్చలే కారణం. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలవారిలో ఈ పదప్రయోగాలు కల్పించిన భయసందేహాలను తొలగించడానికి ప్రయత్నం జరగకపోవడం అత్యంత విచారకరమైన విషయం. ఈచర్చ ఆ భయసందేహాలను ప్రోత్సహిస్తూ వాటికి ఆధారాలను కల్పిస్తున్నది. అందువల్లనే షరతులు లేని సమైక్య రాష్ట్ర స్వభావం గురించీ, షరతులతో కూడిన సమైక్యరాష్ట్ర స్వభావం గురించి విచారణ చేయ డానికి అవకాశం లేకుండా పోయింది. ప్రస్తుత చర్చలనుంచి, ప్రయత్నాల నుంచి ఆవిర్భవించే పరిష్కారం రాష్ట్ర సమైక్యతను పటిష్టం చేసేదే గాని ఉన్న షరతు లను తొలగించేదీ గాదు; క్రొత్త షరతులను ప్రవేశ పెట్టేదీ కాదు.

1956వ సంవత్సరంలో ఆంధ్ర, తెలంగాణా నాయకులు కుదుర్చు కున్న ఒప్పందంగాని 1969 జన వరిలో అప్పుడు నాయకులుగా వున్న ఆంధ్ర, తెలంగాణావారు కుదుర్చుకున్న ఒడంబడిక గాని, ముల్కీ నిబంధనలు ప్రాంతీయ సంఘము ప్రత్యేక ఖాతాలు గాని, రాష్ట్ర సమైక్యతను పటిష్టం చేయ లేకపోయినవని స్పష్టమైంది. 1956 ఒప్పందం ఒక మాదిరి సమగ్రాంధ్రరాష్ట్రం ఏర్పడేందుకు మాత్రమే తోడ్పడింది. ఆ ఒప్పం దం ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల మధ్య సఖ్యతను పెంపొందించి సమైక్యాంధ్రప్రదేశ్ ఏర్పడేందుకు ఉపయోగపడ లేదు ఆ తరువాత జరిగిన ఏర్పాట్లు కూడా ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల సమైక్య తను సాధింపలేకపోయినవి ఇవి అన్నీ రాష్ట్ర విచ్ఛిత్తిని తాత్కాలి కంగా నివారించడానికి మాత్రమే తోడ్పడినవి. 1956వ సంవత్స రంలో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ప్రప్రథమంగా సమైక్యాంధ్రప్రదేశ్ పరిరక్షణ మార్గాలపై, ఆంధ్రప్రదేశ్ సమైక్యతను పటిష్టం చేయడానికి అనుసరింప వలసిన విధానాలు, తీసుకోవలసిన చర్యలపై నిశితంగా పరిశీలన జరుగుతూవుంది. తుది పరిష్కారం లభించడంలో కొంత కాలహరణం జరిగినా, తిరిగితిరిగి ఆందోళనలకు అవకాశమివ్వని పరిష్కారం కుదర డానికి అత్యంత అనుకూలమైన పరిస్థితులు ఏర్పడినవి. కేంద్ర నాయకత్వం అభిమాన దురభి మానాలకు లొంగిపోక, రాష్ట్ర ప్రజల శ్రేయస్సును ప్రధానం గావించి ప్రవర్తించితే ఏ ప్రాంతా నికీ అన్యాయం చేయని, అందరికీ తృప్తినివ్వగల శాశ్వత పరిష్కా రాన్ని సులభంగా సాధింపవచ్చును.

ప్రయోజనకరమైన ప్రధాని పర్యటన

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి యుగస్లావియా, కెనడా దేశాల పర్యటన ప్రయోజనకర మైనదనే విషయంపై భిన్నాభి ప్రాయాలకు అవకాశం లేదు. పాకి స్తాన్ అధ్యక్షుడు జుల్ఫికర్ అలీ భుట్టో మొదట వివిధ దేశాలలోని దౌత్య ఉద్యోగుల వరకు ప్రతి ఒక్కరు భారతదేశం గురించి నిత్యం చేస్తున్న దుష్ప్రచారాన్ని భారత ప్రభుత్వ ప్రచారక సాధ నాలు ఖండింపగల స్థితిలో లేన ప్పుడు ప్రధాన మంత్రిగాని, విదేశాంగ మంత్రిగాని అప్పుడప్పుడు మిత్రరాజ్యాలనైనా సందర్శించి యథార్థవిషయాలను తెలియ చెప్పడం అవసరమౌతున్నది. విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ కొన్ని అరబ్ దేశాలను, పశ్చిమ యూరప్, మధ్యయూరప్ దేశాలను సందర్శించి ఆయాదేశాలతో భారత దేశానికిగల సంబంధాలను మెరుగు పరచడానికి ప్రయత్నిస్తూ, బాంగ్లాదేశ్ అవతరణ అనంతరం ఉప ఖండంలో ఏర్పడిన పరిస్థితులను, ఆ పరిస్థితులు ఏర్పడ్డానికిగల కార ణాలను వివరించి పాకిస్తాన్ ప్రచారంవల్ల కొందరికి కలిగిన అపోహలను తొలగించడానికి కృషి చేశారు. వీరి కృషి ఎంతవరకు ఫలించినదో, వీరి ప్రయత్నాలు ఎంతవరకు సఫలమైనవో క్రమంగా గాని వెల్లడికాదు. ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి యుగస్లా వియా, కెనడా, బ్రిటన్, ఇటలీ ప్రధాన మంత్రులతో జరిపిన సంప్రతింపులు ఆ దేశాలతో భారత దేశానికి చిరకాలంగా వుంటున్న స్నేహసంబంధాలను దృఢతరం చేయంలిగినవి. ఉపఖండ సమస్యల పరిష్కారానికి భారత ప్రభుత్వం సంవత్సరంగా తీసు కుంటున్నచర్యలను ఈ నాయకులు సరియైన దృక్పథంతో అర్థం చేసుకో కలిగినారు. ముఖ్యంగా ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి భారతదేశ సందర్శన తరువాత శ్రీమతి ఇందిరా గాంధి కెనడా పర్యటనకు వెళ్ళ డంలో ఒక విశేషం వుంది. కామన్వెల్తులో బ్రిటన్‌తోపాటు ఈ మూడు దేశాలు ప్రముఖపాత్ర వహించడానికి ఎక్కువ అవకాశా లున్నవి. భారతదేశం ఇదివరకే ఆస్ట్రేలియా, కెనడాలతో సన్నిహిత సంబంధాలను ఏర్పర్చుకోవలసి వుండెను. ఆర్థిక, పారిశ్రామిక రంగములలో కాకపోయినా ఇతర రంగములలో ఆస్ట్రేలియా. కెనడా, భారతదేశాలు ఒకే విధమైన సమస్యలను పరిష్కరించుకోవలసి వున్నవి.

వ్యవసాయరంగంలో ఆస్ట్రేలియా, కెనడాల అనుభవం గురించి భారత దేశం విశేషప్రయోజనాన్ని పొంద వచ్చును వర్తమాన సంవత్స రంలో భారతదేశం ఎదుర్కొం టున్న తీవ్ర ఆహార కొరతను తీర్చుకునేందుకు కెనడా ఎక్కు వగా సహాయపడగలదు. ఇది వరకె చైనా పెద్ద ఎత్తున కెనడా నుంచి గోధుమను దిగుమతి చేసు కునేందుకు ఏర్పాట్లు చేసుకున్నది. అయినా శ్రీమతి ఇందిరాగాంధి కెనడా ప్రధానితో జరిపిన సంప్ర తింపుల పర్యవసానంగా భారత దేశావసరాలకు గోధుమను ఎగు మతి చేయడానికి అటావా ప్రభుత్వం అంగీకరించింది. భారతదేశంలో అణుశక్తి కేంద్రాల స్థాపనకు కెనడా విశేషంగా సహాయం చేసింది. అణుశక్తిని శాంతియుత కార్యక్ర మాలకు మాత్రమే వినియోగించు కోవాలన్న విషయంపై రెండు దేశాలు ఒకే విధానాన్ని అనుస రించుతూ వచ్చినవి. ఇండో—చైనాలో ఏర్పడిన అంతర్జాతీయ కంట్రోలు కమిషన్‌లో భారతదేశం కెనడాతో కలిసి వ్యవహరిస్తూ వచ్చింది. ఆ కమిషన్ వ్యవహా రాల విషయంలో ఈ రెండుదేశాల ప్రతినిధులమధ్య కొన్ని అభిప్రాయ బేదాలు ఏర్పడినా కెనడా—భారత దేశ స్నేహసంబంధాల అభివృద్ధికి అవి ప్రతిబంధకం కాలేదు.

ప్రధానమంత్రి పర్యటనను ముగించుకుని స్వదేశానికి తిరిగి రాగానే వెల్లడించినట్లు ప్రపంచ సమస్యలు క్లిష్టమౌతూవున్న సమ యంలో ఇతర దేశాలనాయకులతో చర్చలు జరపి ఒకరి అభిప్రాయాల నొకరు తెలుసుకోవడం అవసరం. ముఖ్యంగా ఆ యా సమస్యలపట్ల ఒకే విధానాన్ని అనుసరిస్తున్న రాజ్యాల నాయకులు అప్పుడప్పుడు ముఖాముఖి చర్చలు జరుపుకున్నం దువల ఎక్కువ ప్రయోజనం వుంటుంది. ఆఫ్రికా ఆసియాఖండా లలో భారతదేశం ముఖ్యంగా ప్రధానమైన పాత్రను నిర్వహింప వలసి వుంటుంది. ఆస్ట్రేలియా, కెనడాలు భారతదేశంవలె విదేశాంగ వ్యవహారాల్లో అలీన విధా నాన్ని అనుసరింపకపోయినా హిందూ మహా సముద్రాన్ని శాంతిమండ లంగా వుంచేందుకు ఈ దేశాలు యుగొస్లావియా, బ్రిటన్‌లు కూడా తోడ్పడవచ్చును. కొలంబో పథ కాన్ని విస్తృతపరచడంద్వారా, ఆ ప్రణాళికా కార్యక్రమాలను వృద్ధి చేయడంద్వారా ఆర్థిక వాణిజ్యరం గాలలో ఈ దేశాలు మరింత సన్ని హితం కావడానికి అవకాశంవుంది. భారతదేశం క్రమంగా ఎగుమతి వ్యాపారాన్ని వృద్ధి పర్చుకోవల సిన అవసరం వున్నందున ఉన్నత స్థాయిలో వివిధ రాజ్యాలతో తరచు సంప్రతింపులు జరుపుకోవడం అవ సరం అట్టి కార్యక్రమ విజయానికి ప్రధాని పర్యటన ఎంతగానో తోడ్పడింది.

శ్రీకాళహస్తీశ్వరస్వామి మహా కుంభాభిషేకం

శ్రీకాళహస్తి, జూన్ 28 : శ్రీకాళహస్తీ శ్వరస్వామి మహాకుంభాభిషేకం కమిటీ సమా వేశం జూన్ 25న కంచిలో జరిగింది.

కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు చంద్రశేఖరేంద్ర సరస్వతీస్వామి సమావేశానికి హాజరైనారు.

ఇంకా శ్రీ పి.ఆర్.మాధవరావు, చైర్మన్ శ్రీ ఎ. శివశైలం, శ్రీ ఎ.ఎ.ఎల్.ఎ. ఆర్.సోమ నాథన్‌చెట్టియార్, శ్రీ కల్వసూర్యనారాయణ, శ్రీకె. వి. కృష్ణన్ శ్రీ పి.వి. సుబ్బారావు, శ్రీఎస్. ఎం.కె. పరశురామ గురుక్కల్ హాజరైనారు.

1974, ఏప్రిల్ 1వ తేదీన మహాకుంభాభి షేకం. ఉత్సవం జరపవలసినదిగా కామకోటి పీఠాధిపతి ఆదేశించారని ఎక్స్ — అఫిషియో కార్యదర్శి శ్రీ కె.కె. సత్యనారాయణ తెలియ జేశారు. ఆరోజు ఆనందనామ సంవత్సర, చైత్రశుద్ధనవమి వృషభలగ్నం, పునర్వసు నక్షత్రం ఉదయం గం 9—11 నిలు నుండి ఉదయం గం 10—11 నిల మధ్య ఈ ఉత్స వం జరపాలని కామకోటి పీఠాధిపతి నిర్ణ యించారు.

ఈ ముహూర్త నిర్ణయంతో బ్రహ్మశ్రీ అప్పకుట్టి శాస్త్రులు,కంచి,బ్రహ్మశ్రీఎం.వి. రామనాథ ఘనాపాఠి, ఇంకా అనేకమంది ఘనా పాఠిలు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల నాయకులతో నేడే భుట్టో సంప్రతింపులు

బాంగ్లా గుర్తింపుతోసహా అన్ని సమస్యలపై చర్చలకుఅంగికరించినట్టు శ్రీ వలీఖాన్ ప్రకటన

రావల్పిండి, జూన్ 28: పెక్కు అత్యవసర జాతీయ సమస్యలపై ఒక అంగీకారం సాధించే ప్రయత్నంలో ప్రెసిడెంట్ జల్ఫికర్ అలీ భుట్టో రేపు శుక్రవారం పార్లమెంట్‌లోని అన్ని పక్షాల నాయకులతో చర్చలు జరుప నున్నారు.

మాస్కో అనుకూల పక్షమైన నేషనల్ అవామీపార్టీ నాయకుడు శ్రీ ఖాన్ అబ్దుల్ వలీఖాన్ ఇక్కడ మూడురోజులపాటు ప్రాథమిక సంభాషణలు జరిపిన పిమ్మట నిన్న పెషావర్‌లో ఈ విషయం ప్రకటించారు.

శ్రీ వలీఖాన్ నిన్న వాయువ్య సరిహద్దు రాష్ట్ర అసెంబ్లీ లాబీలో విలేకరులతో మాట్లాడుతూ పాకిస్తాన్ తీవ్రమైన ఆర్థిక, రాజకీయ సమస్యలను ఎదుర్కొంటున్నదని, వీటి పరిష్కారానికి అన్ని పార్టీలు ఒకచోట సమావేశమైతే తప్ప ఇది తేలదని అన్నారు.

ప్రభుత్వం, ప్రతిపక్షాలు కూడా దేశ సమస్య లను పరస్పర సదవగాహనతో పరిష్కరించడా నికి ప్రయత్నిస్తున్నాయని శ్రీ వలీఖాన్ తెలిపారు.

మొన్న రావల్పిండిలో న్యాయ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ అబ్దుల్ హఫీజ పీర్జాదాతో జరిపిన ప్రాథమిక సంభాషణలు సంతృప్తికరంగా వున్నాయని శ్రీ వలీఖాన్ చెప్పారు.

ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజాస్వామ్య విధానాలను ఆయన ప్రశంసించారు.

రేపు ఈ చర్చలు ప్రెసిడెంట్ భుట్టో గత వారాంతం నుంచి విశ్రాంతి తీసుకుంటున్న ముర్రే సమీపంలోని ఒకవిశ్రాంతి కేంద్రంలో జరుగనున్నవి. గత రెండు వారాలుగా జరుగు తున్న రాజకీయ సమాలోచనల ఫలితంగా రేపే చర్చలు జరుగుతున్నట్లు ఇక్కడ భావిస్తున్నారు.

రేపటి చర్చలకు నాందిగా ఉత్తర బెలూచిస్తాన్‌కు చెందిన పార్లమెంటరీ పార్టీల నాయ కులు నేడు ప్రెసిడెంట్ భుట్టోను కలుసుకుం టున్నట్లు శ్రీ వలీఖాన్ చెప్పారు.

బెలూచిస్తాన్‌లోను, వాయువ్య సరిహద్దు రాష్ట్రంలోను రాజకీయ సంక్షోభాన్ని సావ ధాన పూర్వకంగా పరిష్కరిస్తే అందుకు ప్రతి ఫలంగా బంగ్లాదేశ్ సమస్యపై భుట్టో ప్రయ త్నాలను బలపరచడానికి అవామీపార్టీ, ఇతర ప్రతిపక్షాలుఅంగీకరించవచ్చుననేవూహాగానాలు వినిపిస్తున్నాయి.

ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా కొత్త చైర్మన్

బొంబాయి, జూన్ 27 : ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా వార్షిక సమావేశంలో స్టేట్స్‌మన్ పత్రిక మేనేజింగ్ డైరెక్టరు శ్రీ సి.ఆర్. ఇరానీని సంస్థ చైర్మన్‌గా నేడు ఎన్నుకున్నారు.

లైబ్రరీ పరికరాల ఉత్పత్తి కేంద్రం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 28 : లైబ్రరీ పరికరాలను ఉత్పత్తిచేసే లఘుపరిశ్రమ కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. భగవాన్‌దాసు నిన్న ప్రారంభోత్సవం చేశారు. జంటనగరాలలో ప్రారంభించిన స్వయం ఉపాధి పథకాలలో ఇది 641 వ కేంద్రం.

గ్రామీణ ప్రాంతాల ప్రజలు పట్టణాలకు వలస రావడం పెరిగినందున నిరుద్యోగ సమస్య తీవ్రరూపం దాల్చిందని, అందుచేత స్వయం ఉపాధి పథకాలకు ప్రాధాన్యం యివ్వవలసిన అవ సరం కలదని శ్రీ భగవాన్‌దాస్ అన్నారు.

లైబ్రరీ పథకాల ఉత్పత్తి కేంద్రం నిర్వ హిస్తున్నది కుమారి డి. ఇందిర. పరిశ్రమల డైరెక్టర్ శ్రీ నరేంద్ర లూథర్, అడిషనల్ డైరెక్టర్ శ్రీ జి. కుమారస్వామిరెడ్డి హాజ రయ్యారు.

కాంగ్రెసు కార్యవర్గం పునరుద్ఘాటన

1 వ పేజీ తరువాయి

గోళ పరిస్థితి ఏర్పడడమని, ఆయన చెప్పారు.

ప్రణాళికా మంత్రి శ్రీ డి. పి. ధార్ కూడా శ్రీ ఫక్రుద్దీన్ వైఖరిని గట్టిగా సమర్థిస్తూ లక్షలాది ప్రజలకు ప్రతి నెలా సక్రమంగా ఆహార ధాన్యాల సరఫరాకు టోకు వాణిజ్యం స్వాధీనం తప్ప మార్గాంతరం లేదని అవర్షపు పీడిత ప్రాంతాలకు బలహీన వర్గాల ప్రజలకు ఆహార ధాన్యాలను సరఫరా చేయవలసిన బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పించుకొ జాలదని అన్నారు.

పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ సి. సుబ్ర హ్మణ్యం, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రే కూడా ఖరీఫ్ పంట కాలంలో అనుకున్న ఫలితాలను సాధించలేమే రాబి పంటకాలంలో ధాన్యసేకరణ కార్య క్రమాన్ని జయప్రదం చేయాలని వక్కా ణించారు.

పలువురు సభ్యులు ఆహార ధాన్యాల వాణిజ్య కార్పొరేషన్‌లో లంచగొండితనాన్ని, అసమర్థ తను విమర్శించారు.

శ్రీ ప్రియరంజన్ దాస్ మున్షి సేకరణ విషయంలో పార్టీకి పాలనా యంత్రాంగానికి సమన్వయం లోపించిందని అన్నారు.

మాజీ మంత్రి శ్రీ కె. డి. మాలవ్యా కూడా టోకు వాణిజ్యం స్వాధీనాన్ని గట్టిగా బలపరుస్తూ ఇందుకు సహకరించని పార్టీ వారిని తీవ్రంగా విమర్శించారు.

సుబ్బారెడ్డి ప్రకటన

1 వ పేజీ తరువాయి

ఆశించినట్లు తెవనే ఏకాభిప్రాయం సమా వేశంలో వ్యక్తమైంది.

కార్యవర్గంలో మధ్యేమార్గవాదులు ఎట్టి రక్షణలు, షరతులు, ఒప్పందాలు లేకుండా ఇతర రాష్ట్రాలవలె పూర్తి సమైక్య రాష్ట్రాన్ని వాంఛించినట్లు అయితే తెలంగాణా నాయకులు ప్రతిపాదనలలేవీ ఆంధ్ర ప్రజలలో విశ్వాసాన్ని పెంపొందించలేక పోయాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు తెలిసింది.

సమైక్య రాష్ట్రాన్ని కోరుతున్న తెలంగాణా నాయకులు ఇంకా సర్వీసులలో నిష్పత్తి, ప్రాథమిక హక్కులకే భంగకరంగా రాష్ట్రంలోని ఒక ప్రాంతంవారికి ఉద్యోగాలలో రిజర్వేషన్‌లను దృష్టిలో వుంచుకొని వ్యవహ రించడంపట్ల కూడా వీరు విచారం వ్యక్తం చేశారు. ఇవేవీ న్యాయశాస్త్ర పరంగా చెల్ల వని, అంతేగాక తెలంగాణాఅభివృద్ధికి కేంద్రం నుంచి రు. 200 కోట్ల నిధులను కోరు తున్నారని వీరు అభిప్రాయ పడ్డారు.

గోరుచుట్టుపై రోకటిపోటు

తెలంగాణా సమైక్య వాదులు ఆంధ్రుల అభిప్రాయాలను నిర్లక్ష్యం చేసి ఢిల్లీలో చర్చలు జరుపుతున్న దోరణిని వీరు విమర్శిం చారు. పైగా వారు చేసే ప్రతిపాదనలు ఆంధ్రులకు గోరుచుట్టుపై రోకటిపోటు తప్ప మరేమీ కాదని ఒక సభ్యుడు వ్యాఖ్యానించినట్లు తెలిసింది.

ఇక కేంద్ర నాయకులతో చర్చలకు వెళ్ళ డమా లేక వారిని పట్టించుకోకుండా వుండ డమా అన్న విషయంపై ఉత్సాహభరితమైన చర్చ జరిగింది.

చర్చలకు ముందు అసలు కేంద్ర ప్రతి పాదన ఏమిటో కోరాలని మెజారిటీ సభ్యులు అభిప్రాయ పడినట్లు, అయితే ఆ తర్వాత తమను ఆహ్వానిస్తే మాత్రమే కేంద్రనాయ కులను కలుసుకొని రాష్ట్ర విభజనకై తమ అభ్యర్థనను పునరుద్ఘాటించాలని నిర్ణయించి నట్లు తెలిసింది.

సమస్యపట్ల కేంద్రం వైఖరిని ఈ సమా వేశం తీవ్రంగా విమర్శించింది.

తెలంగాణా సమైక్య వాదులు ఇంకా ప్రత్యేక రక్షణల గురించి మాట్లాడుతున్నం దున వారితో ఏకాభిప్రాయాన్ని ఆశించి ప్రయోజనం వుండదని సభ్యులంతా అభిప్రాయ పడ్డారు.

శ్రీ చెన్నారెడ్డితో శ్రీ సుబ్బారెడ్డి చర్చలు

ఇదిలా వుండగా శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేటి ఉదయం ప్రత్యేక తెలంగాణ కాంగ్రెస్ ఫోరం అధ్యక్షుడు డాక్టర్ యం. చెన్నారెడ్డితో చర్చలు జరిపారు. వారితోభయులు ప్రజాభి ప్రాయ సేకరణకు అంగీకరించినట్లు తెలు స్తున్నది.

శ్రీ సుబ్బారెడ్డితోపాటు శ్రీయుతులు పి. బసిరెడ్డి వి. కృష్ణమూర్తినాయుడు సాగి సూర్యనారాయణరాజు కూడా శ్రీ చెన్నారెడ్డిని ఆయన నివాసంలో కలుసుకొని సుదీర్ఘ సంభా షణలు జరిపారు

ఆఫ్రికా ప్రజల పాలిట అపర సంజీవి

అడిస్‌అబాబా, జూన్ 28 : అది ఒక విచిత్రమైన మొక్క. ఆ మొక్కనుండి తీసిన కొన్ని రసాయనాలను ఆఫ్రికాలోని రజకులు బట్టలుశుభ్రపరచడానికి ఉపయో గిస్తారు. అంటే యిది ఒక రకంగా సబ్బు వలె అక్కరకు వస్తుంది.

కాని వీనిలో నిక్షిప్తమై వున్న యీ రసాయనాలు 'బిల్ హార్జియా' అనే పరాన్నభుక్కు జీవిని సంహరించగలవని 9 ఏళ్ళక్రితం హెయిలీ సిలాస్సియో విశ్వ విద్యాలయం శాస్త్రవేత్త ఒకరు తన పరి శోధనలలో రుజువు చేశారు.

'బిల్‌హార్జియా' జీవి యీ ప్రాంతాల లోని మనుషుల కాలేయంలోను, రక్తం లోను జీవిస్తుంది. ఇందువల్ల యీ ప్రజల ఆరోగ్యం సరిగా వుండదు.

అత్యంత ప్రమాదకరమైన యీ రోగ క్రిములు ఒకరకం నత్తలద్వారా మనిషికి సంక్రమిస్తాయి.

కాని, పైన పేర్కొన్న మొక్క రసా యనాలతో బట్టలు ఉతికే ప్రాంతాలలో నత్తలు మరణించినట్లు శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఆయన పరిశోధనలు సాధిం చారు. ఫలితంగా ఇథియోపియాలో యీ రోగాని 50 శాతం నుండి 15 శాతం వరకు అరికట్ట గలిగారు.

ఈ ఫలితాలను దృష్టిలో ఉంచుకుని యీ రోగం వ్యాప్తిలోఉన్న యితర ప్రాంతా లలో కూడి నత్తలను సంహరించడానికై యీ మొక్కనుండి రసాయనాలను తీయ డానికి బృహత్ ప్రయత్నాలు జరుగుతు నాయి.

'సిగ్గు' నౌక

ఎడిన్‌బర్గ్, జూన్ 28 : ఎడిన్‌బర్గ్ లోని గ్రాంటన్ హార్బర్‌లో గత సంవత్సరం నుండి 'అనాధగా ఉండిపోయిన 'రైసన్' అనే వాణిజ్య నౌకను యిటీవల యిక్కడ జరిగిన వేలంలో ఒక స్కిప్పర్ 10,700 డాలర్లకు కొన్నాడు.

ఈ నౌక యజమానులు దీని మర మ్మత్తులకైన ఖర్చులు భరించలేక ఇక్కడ వదిలివేయడంతో దీనికి 'సిగ్గునౌక' అని పేరు పెట్టారు.

దీనిని క్రొత్తగాకొన్న శ్రీ ఆల్ఫ్రెడ్ గి (47 యీ నౌక మరమ్మత్తులకు యింకా 4 వేల డాలర్లు వ్యయమవుతుందని, దీనిని తన కుమారుని పేర 'క్రిస్టపర్ అని నామకరణం చేసి లండన్‌తో వాణిజ్య నౌకగా తిప్పుతానని వివరించారు.

బాంబు సోదరీమణులు

లండన్, జూన్ 28 : బెల్‌ఫాస్ట్ రెస్టా రెంటులో గత సంవత్సరం మార్చి నెలలో సంభవించిన బాంబు ప్రేలుడుకు కాళ్లు కోల్పోయిన జెన్నీ ఫెర్ మాకెనర్ (22) అనే యువతికి నష్టపరిహారంగా 50 వేల షిల్లింగులు యిచ్చారు.

తన సోదరి కుమారి రోజాలిన్‌కు వివాహ దుస్తులు కొన్న అనంతరం వీరి రెస్టారెంటుకు వచ్చారు.

ఈ ప్రమాదంలో కాళ్లు కోల్పోయిన రోజాలిన్‌కు 85 వేల షిల్లింగులు, గాయపడిన శ్రీ జేమ్సు మెక్ ఎర్న్ కు (17) 38,750 షిల్లింగులు నష్టపరిహారంగా యిచ్చారు

ఆహా ప్రపంచం

వేసవిలో జన్మిస్తే...

లండన్, జూన్ 28 : వేసవికాలంలో జన్మిస్తే రూపవర్ణాలలో అంతరం లేమీ రాదుకాని బుద్ధిమాంద్యం వుండగిస్తుంది ట. గ్రీష్మఋతువులో జన్మించిన పిల్లలు చదువులో వెనుకబడి వుంటున్నట్లు లండన్ లో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వానికి తెలియజేశారట

బుద్ధిమాంద్యంగలవిద్యార్థులను జాగ్రత్తగా సాకడానికి తెలివైన పిల్లలు చేసే రకరకాల అల్లర్లను అరికట్టడానికి అదనంగా సిబ్బందికావాలని కూడా వీరు ఫిర్యాదు చేశారు

భద్రతకై బాలల ఉద్యమం

లండన్, జూన్ 28 పాఠశాలలకు వెళ్లేపిల్లలకు ఎలాంటి ప్రమాదం లేకుండా చేయాలని వారికి సుఖంగా నిద్రపోయే ఏర్పాట్లు వుండాలని కోరుతూ 14 ఏళ్ళ జూలీ పార్టింగ్‌టన్ అనే విద్యార్థి నేతృత్వంలో యిటీవల డోవర్‌లో బాలల ఉద్యమం ప్రారంభమయింది.

స్కూలుకు వెళ్ళే బాల బాలికలకు లారీలు, మున్నగు మోటారు వాహనాల ధ్వని,వేగాలవల్ల విశ్రాంతి,భద్రతఉండటం లేదని వీరు ఆందోళన చేస్తున్నారు.

ఆముదం శిక్ష

"రక్తానికి రక్తమే ప్రతీకారం అనేది ప్రాచీన నానుడి. అయితే, అనాడు శిక్షలు కూడా నేరాలకు అనుగుణంగా విధించేవారు. ఇటీవల వర్జీనియాలో ఒక జడ్జీ కూడా ప్రాచీన పద్ధతి ననుసరించి ఒక శిక్ష వేశా రట.

ఆముదం సీసా దొంగిలించిన ముద్దా యికి జైలులో వున్నంతకాలం రోజూ మూడు చెంబుల ఆముదం పట్టించమని ఆయన తీర్పు యిచ్చారు.

లేఖలు :

అధ్యాపకుల సమ్మె: మేనేజిమెంట్ల అసోసియేషన్ వైఖరి

ఆర్యా ! ఆంధ్ర ప్రాంతంలో ప్రైవేటు అనుబంధ కళాశాలల అధ్యాపకులు జూన్ 20 వ తేదీ నుంచి సమ్మె చేస్తున్నారు. వీరు జీతాలు పెంచమని కోరడం లేదు. వారు కోరుతున్న అంశాలలో ముఖ్యమైనవి మూడు. 1. ఉద్యోగ భద్రత, 2. నెల నెల సక్రమంగా జీతాలందడం, 3. ప్రభుత్వ సహాయంలేని కళాశాలలకు ప్రభుత్వ సహాయం. మొదట కోరిక మాట అటుంచి తర్వాతి రెండు విషయాలకు పూర్తి బాధ్యత వహించ వలసినవి మేనేజిమెంట్లు. వారు ఈ విష యాల్లో పూర్తిగా నిస్సహాయులైన తర్వాత అధ్యాపకులు ఈ విషయాలపై ప్రభుత్వంతో పోరాటం ప్రారంభించారు. సంవత్సరాల తరబడి పేరుకుపోయిన జీతాల బకాయిలను ప్రభుత్వం నుండి రాబట్టే అధ్యాపకులకు అందించవలసిన బాధ్యత పూర్తిగా మేనేజి మెంట్లదే. కాని వారు పూర్తిగా ఆ బాధ్యత నిర్వహించడంలో విఫలులైన తర్వాతనే అధ్యాపకులు రంగంలో దిగారు. కాబట్టి మేనేజిమెంట్ల సంఘం ఈ విష యాల్లో అధ్యాపకులను సమర్థించ వలసిన నైతిక బాధ్యతను కలిగి ఉన్నది.

తద్విరుద్ధంగా జూన్ 22 వ తారీకున మేనేజిమెంట్ల అసోసియేషన్ వారు విజయ వాడలో సమావేశమై అధ్యాపకుల సమ్మె వల్ల ఏర్పడ్డ పరిస్థితుల్ని సమీక్షించి కొన్ని విడ్డూరమైన తీర్మానాలు చేసి పత్రికలకు విడుదలచేశారు. కేవలం మొసలి కన్నీళ్ల కారుస్తూ కాలేజీ మేనేజిమెంట్లు ప్రతి మాసం జీతాలు సక్రమంగా చెల్లించాలని బకాయిలను ఇటు ప్రభుత్వం విడుదల చేయాలని, ఇటు మేనేజిమెంట్లు అధ్యాపకు లకు ఇవ్వాలని తీర్మానాలు చేయడంవల్ల ప్రయోజనం ఉంటుందా? ఒక్కసారి చిత్తశుద్ధితో ఆలోచిస్తే తెలుస్తుంది ఇలాంటి తీర్మానాలు చేయడం వల్ల గతంలో ఎలాంటి మేలు జరగలేదని గతానుభవం తెలుపుతుంది.

ప్రభుత్వం విధించిన 3 సంవత్సరాల గడువు దాటినా మేనేజిమెంట్లు ప్రభుత్వ సహాయం లేని కళాశాలలకు గ్రాంట్లు ప్రభు త్వంనుండి రాబట్టుకోలేక నిస్సహాయ స్థితిలో పడిపోయాయి. తెలంగాణాలో గడువు లేకుండానే గత సంవత్సరం ప్రారంభించిన కళాశాలలకు కూడా గ్రాంట్లు ప్రసాదించారు. హారియంటల్ కళాశాలలకు కూడా గడువులు లేకుండా ఇచ్చారు. ఇలాంటి పరిస్థితుల్లో అధ్యాపకుల సంఘంవారు ఈ కళాశాలలకు గ్రాంట్లు కావాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తే వారు 2/3వంతులు మాత్రం ఇస్తామంటు న్నారు. తక్కిన ప్రైవేటు కళాశాలలకు శ్రీ డి. యస్. రెడ్డి కమిటీ సిఫారసు ననుస రించి నూటికి నూరుపాళ్ళ గ్రాంట్లు ఇస్తూ, కొత్త కళాశాలలవిషయంలో ఈ వివక్షణ తగ దని అధ్యాపకుల సంఘం ప్రభుత్వంతో పోరాడుతుంటే, మేనేజిమెంట్లు పూర్తిగా అధ్యాపకుల సంఘాన్ని సమర్థించవలసి ఉంది.

అలా కాక శల్యసారథ్యం చేయడం చాలా ఆశ్చర్యం కలిగిస్తుంది. అన్ ఎయిడెడ్ కాలేజీ లకు గ్రాంట్—ఇన్—ఎయిడ్ ఇవ్వాలని గతంలో మేనేజిమెంట్ల అసోసియేషన్ వారు తీర్మానాలు చేసారు. వాటివల్ల ప్రయోజనం లేకుండా పోయింది. ప్రభుత్వానికి చెవిటికి బట్టిన శంఖ మైంది.అసోసియేషన్ ప్రతినిధు లను జీతాలు ఇవ్వని కళాశాలల వారితో సంప్ర దించి జీతాలు సక్రమంగా అధ్యాపకులకు అందేట్లు చూడవలసిందిగా మేనేజిమెంట్ల అసోసియేషన్ మెంబర్లు కోరారు. ఇది ఆచ రణలో సాధ్యమా? ఒక్కసారి ప్రశాంతంగా ఆలోచిస్తే తెలుస్తుంది.

విద్యార్థులదగ్గర వసూలు చేసే ఫీజులు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల్లో సమానంగా ఉండాలని వీరెందుకు తీర్మానించరు? విద్యా ర్థుల చదువులపై వీరికే శ్రద్ధ ఉన్నట్టు పత్రికా ప్రకటనలు చేస్తున్న వీరు అవిష యంలో విద్యార్థుల రక్తాన్ని పీల్చడానికి వెను కాడరా?

మేనేజిమెంట్ల అసోసియేషన్‌వారి వింత వైఖరిని పరిశీలిస్తుంటే "అమ్మ పెట్టదు అడుక్కోనివ్వదు — అనే తెలుగు సామెత గుర్తుకు వస్తుంది. "ఆచార్య దేవోభవ అని సంఘంచే ఆరాధించబడ్డ అధ్యాపకుడు గత్యంతరంలేని పరిస్థితుల్లో సమ్మె చేస్తు న్నాడు. అటు ప్రభుత్వం ఇటు మేనేజిమెంట్లు గుర్తించాలి. మేనేజిమెంట్ల అసోసియేషన్ తన స్వైరభావపాత్రను వదిలిపెట్టి సహృద యంతో అధ్యాపకుల సమస్యల్ని పరిష్కరించ డానికి పూనుకోవాలి.

"ఒక అధ్యాపకుడు
గన్నవరం

గ్రహబలం

30-6-73 శనివారం

శ్రీ ప్రమాదీచ జ్యేష్ఠ బహుళ అమా వాస్య సాయంకాలం 5—30 కు, ఆర్ద్ర రాత్రి 2—10 కు, వటసావిత్రీవ్రతం, ఈరోజు సర్వకార్యములు విడుచుట మంచిది

సూర్యగ్రహణము

ఈనాడు సూర్యగ్రహణము హైదరా బాదులోను, దానిపరిసర ప్రాంతములలోను సాయంకాలం గం 6—27 నుండి సుమారు 10 నిమిషములు కనుపించును. ఆంధ్రప్రదేశ్ తక్కిన ప్రాంతములందు ఇది కనుపించదు మద్రాసులో సా. గం 6—12 నుండి. సుమారు 25 నిమిషములు, బెంగుళూరులో సా. గం 6—10 నుండి సుమారు 40 నిమి షములు ఈ గ్రహణము కనుపించును. ఇది కనుపించు ప్రాంతములలో నిత్యభోజ నాదులు ఆదివారం 1—7—73 వ ఉదయం సూర్యబింబ దర్శనము చేసిన తర్వాతనే చేయవలెను. ఈ కేతుగ్రస్త సూర్యగ్రహణము ఆర్ద్రానక్షత్రమందు సంభవించుటచే ఆర్ద్రా నక్షత్రజాతకుల గ్రహణము చూడరాదు. ఈశ్వరాభిషేకము మొదలగు శాంతిచేసి కొనవలయును. ఈ గ్రహణము మిథున, కన్యా, ధనూ, మీన, కటక, వృషభ, వృశ్చిక రాసుల వారికి మంచిదికాదు. ఆరు మాసముల లోపుగ చెడుఫలితము లుండును. మేష—సింహ—మకరరాసులవారికి మంచిఫలితములు నిచ్చును.తులా—కుంభరాసులవారికిమనశ్శాంతిని తగ్గించు మధ్య ఫలములనిచ్చును. నేడు— రేపు ప్రయాణములుచేయుట మంచిదికాదు.

మేషం: ఆందోళనతో — చిరాకుతో కొంత శాంతితగ్గినాశత్రుపరాజయం,వ్యవహారవిజయం, యత్నకార్యసిద్ధి, వృత్తి ఉద్యోగాభివృద్ధి— కీర్తిప్రతిష్ఠలవ్యాప్తి సంభవం.

వృషభం: శ్రీప్పట — శ్రమగలకార్యాలలో పాల్గొంటారు.వృత్తి ఉద్యోగాలు శ్రమకు గురిచేస్తాయి. వాగ్వాదాలు, కుటుంబ సమస్యలు — ప్రయాణాలలో ప్రమా దాలు సంభవం. జాగ్రత్తసూచన.

మిథునం కోపతాపాలు — చిరాకు — కార్య విఘ్నాలు, శత్రురోగబుణాల ప్రభావం, కళత్రమూలక సమస్యలు — వృత్తి ఉద్యోగాలలో చిరాకుసంభవం. ఆరుద్ర వారికి అన్నివిధాలా జాగ్రత్తసూచన. ముఖ్యవ్యవహారాలు వాయిదా వేయండి.

కర్కాటకం అంతరంగిక శత్రుభీతి, ప్రయా ణాలలో ప్రమాదావకాశాలు, వృత్తి ఉద్యోగాలలో శ్రమాధిక్యత. స్థానచలన సూచనలు — అవయోగం, కార్యవిఘ్నాలు సంభవం జాగ్రత్త మంచిది.

సింహం అనుకూలఫలితాలనరోజు. వృత్తి ఉద్యోగాలు యోగదాయకంగా.వుంటాయి. వ్యవహారాలు విజయవంత మవుతాయి శత్రురోగ బుణాల ప్రభావం అదుపులో వుంటుంది. కార్యసిద్ధి సంభవం.

కన్య బంధుమిత్రుల సమస్యలుంటాయి.వృత్తి ఉద్యోగాలలో క్షణంతీరిక వుండదు. సుఖ—శాంతులు లోపిస్తాయి. ముఖ్య కార్యాలు వాయిదా వేయడం మంచిది.

తుల ఆందోళన విడవండి. నిదానంగా మీ కార్యక్రమాలు సాగించండి. ఫలితం వుంటుంది. శత్రురోగ బుణాల ప్రభావం అదుపులో వుంటుంది. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. స్వాతి వారికి శ్రమాధిక్యత. ఒర్పుమంచిది.

వృశ్చికం కుటుంబసమస్యలధికంగావుంటాయి. మాట్లాడితే పొట్లాటలురావచ్చు. విషాగ్ని శస్త్రచోరాది ప్రమాదాలకు అవకాశం వుంది. ప్రయాణాలు — ప్రయత్నాలు వాయిదా వేయండి. జాగ్రత్తసూచన.

ధనుస్సు మీకుమనశ్శాంతి తక్కువ. నిలకడ లేని కార్యక్రమాలు, క్షణంతీరికలేని వృత్తి ఉద్యోగాలు కుటుంబ సమస్యలు చికాకు కలిగిస్తాయి. ఒర్పు అవసరం.

మకరం: శ్రీప్పట—శ్రమవున్నా కార్యసాధన చేయుగలరు. ప్రయాణాలలో జాగ్రత్త చూపడం మంచిది. శత్రువులు లొంగి వుంటారు. బుణభారం తగ్గుతుంది. వ్యవహారాలు విజయవంతంగా వుంటాయి. వృత్తిలో అభివృద్ధి వుంటుంది.

కుంభం ఆందోళనతో, నిద్రాభంగంతో చికాకు ఏర్పడుతుంది. ఒర్పుచూపితే కొన్ని కార్యక్రమాలు సాగించగలరు. వృత్తి ఉద్యోగాలలో పట్టుదలలకు పోవద్దు అతిథిశ్రమ వారికి అన్నివిధాలాజాగ్రత్తసూచన.

మీనం: ఇంట—బయట సమస్యలధికంగా వుంటాయి. వృత్తి ఉద్యోగాలలో నిరంతర శ్రమకులోనవుతారు. నిలకడలేని కార్య క్రమాలు విసిగిస్తాయి ఒర్పు మంచిది

గూఢచారి కారిగిన్

విలియమ్సన్, ఆర్చి గుడ్విన్



రాష్ట్ర సమగ్రత పరిరక్షణపై తెలంగాణా సమైక్యవాదుల విభిన్న ధోరణులు

శ్రీ పంత్‌కు రాజమల్లు, రాజారామ్ ప్రభృతులు నివేదించిన ప్రతిపాదనల వివరాలు

న్యూఢిల్లీ, జూన్ 28: ఆంధ్రప్రదేశ్‌లో సమగ్రతను అభిలషించే తెలంగాణా సమైక్యవాదులలో ప్రత్యర్థి వర్గ నాయకులయిన శ్రీ రాజమల్లు, శ్రీ రాజారామ్ రూపొందించిన ప్రతిపాదనలు స్వరూపంలో తప్ప వస్తుతః విభిన్నమైనవి కావని, సారాంశంలో ఇంచుమించు తేడా ఒక్కటేనని రాజధానిలోని పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.

తమ ప్రతిపాదనలలోని విభేదాలు మౌలికమైనవేనని తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రాజమల్లు, మాజీ తెలంగాణా మంత్రి శ్రీ రాజారామ్ పదేపదే నొక్కి చెప్తూ వచ్చారు.

ఈ విభేదాలను తొలగించడానికి రెండు వర్గాల మధ్య ఏకాభిప్రాయాన్ని సాధించడానికి సోమవారంనాడు కేంద్ర హోం వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్ జరిపిన ప్రయత్నం ఫలించలేదు. ఇతర నాయకులు వారిమధ్య ఏకాభిప్రాయం సాధించగలరని భావించడం హేతుకమేనని పరిశీలకులు విశ్వసిస్తున్నారు. ప్రధాని సెక్రటేరియట్ ఆహ్వానంపై ఢిల్లీ వచ్చిన ప్రత్యర్థి నాయకులు శ్రీమతి ఇందిరాగాంధీతో సమావేశం కొరకు నిరీక్షిస్తున్నారు. ఈలోగా, ఉభయ నాయకుల ప్రతిపాదనలను వ్రాతపూర్వకంగా శ్రీ పంత్ సేకరించారు.

ప్రజలు అనుకొన్నట్లుగా కాకుండా, రాజమల్లు పథకం వివాదాత్మకమైన ముల్కీ నిబంధనలను ఎంతమాత్రం వ్యతిరేకమైనది కాదు. 'ముల్కీ ఎవరు' అన్న ప్రశ్నకు హైకోర్టు సరికొత్త వ్యాఖ్యానం ఇవ్వడం వల్ల ఉత్పన్నమైన చిక్కు పరిస్థితి నుండి బయట పడేందుకు ఈపథకం మార్గాన్ని సూచిస్తున్నది.

సుదీర్ఘమైన, చట్టబద్ధమైన విధానాల ద్వారా పరిష్కారం కొరకు నిరీక్షించడానికి బదులుగా, వాంచూ కమిటీ సిఫార్సు చేసినట్లు స్థానిక ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి అనుండి అభ్యర్థులను తీసుకొంటూ, జిల్లా స్థాయిలో నాన్‌గెజిటెడ్ సిబ్బందిని రిక్రూట్ చేసుకోవాలని రాజమల్లు పథకం సూచిస్తున్నది.

నరాసరి రిక్రూట్‌మెంటు జరిగే మొదటి గెజిటెడ్ పోస్టులకు సంబంధించి, మహారాష్ట్రలో వలెనే మూడేసి జిల్లాల చొప్పున కమిషనర్ డివిజన్లుగా రాష్ట్రాన్ని భాగాలు చేయాలని, ఈ పోస్టులకు కూడా స్థానిక ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిల నుండి అభ్యర్థులను చేరుకొనవలసి వుంటుందని ఈ పథకంలో పేర్కొన్నారు. ఆయా ఎక్స్చేంజిలలో పేర్లు నమోదు చేసుకొని ఇతర ప్రాంతాలలోని అభ్యర్థులు తెలంగాణాలోని ఉద్యోగాలకై పోటీ పడడానికి ఈ ప్రతిపాదన వీలు కల్పిస్తున్నదని రాజారామ్ వర్గంవారు ఒకేఒక అభ్యంతరం చెప్పారు. జిల్లాలలో ముల్కీ నిబంధనలను నిరవధికంగా కొనసాగించడం ద్వారా తప్ప ఈపద్ధతిని నివారించడానికి చట్టరీత్యా చర్య ఏదీ లేదని రాజారామ్ వర్గంవారి అభిప్రాయం.

ఉమ్మడి ఆఫీసులు, రాష్ట్ర సెక్రటేరియట్ లలో ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల నుండి జరిగే నియామకాల నిష్పత్తి 2 : 1 ఉన్న సక్రమంలో 1980 లో జంట నగరాలలో ముల్కీ రూల్సును రద్దుచేయడానికి ఈవర్గంవారు సమ్మతిస్తార్యు తెలంగాణా ప్రజల శ్రేయః ప్రయోజనాలను పరిరక్షించడానికి చట్టరీత్యా రక్షణలు కల్పించినట్లయితే, ఈ ప్రతిపాదనపై ఏకాభిప్రాయాన్ని సాధించడం సాధ్యపడుతుంది.

తెలంగాణా ప్రాంతీయ కమిటీ స్థానే రాష్ట్ర ప్రణాళికా, అభివృద్ధి బోర్డు, రాయలసీమ అభివృద్ధి బోర్డు, సర్కార్ జిల్లాలలో వెనుకబడిన ప్రాంతాలకు అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని రాజమల్లు పథకం సూచిస్తున్నది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిర్వహించే పథకాలకు ప్రణాళికా వ్యయం, ప్రణాళికేతర వ్యయాన్ని రూపొందించడానికి, సమీక్షించడానికి రాష్ట్ర అభివృద్ధి బోర్డుకు పుష్కలంగా అధికారాలు వుండాలి. వెనుకబడిన ప్రాంతాలు ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి వీలుగా ఈ బోర్డుకు తగు నిధులను సమకూర్చి కేంద్ర ప్రభుత్వము తోడ్పడాలని రాజమల్లు పథకంలో ప్రతిపాదించారు.

జాతీయ ప్రాతిపదికపై రాష్ట్ర అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేసేంతవరకు మూడు ప్రాంతాలకు ప్రత్యేకించి అభివృద్ధి బోర్డులు ఉండాలని రాజారామ్ ప్రతిపాదనలో స్పష్టం చేశారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం అభివృద్ధి బోర్డువలె పని చేయడానికి వీలుగా, సర్వీసులు, విద్యా సంస్థలకు సంబంధించిన అధికారాలను తొలగించాలని ఈ పథకం కోరుతున్నది. రాయలసీమకు అభివృద్ధి బోర్డు కొనసాగగా, ఎట్టి కాలయాపన లేకుండా సర్కార్ జిల్లాలకు ఒక బోర్డును ఏర్పాటు చేయాలని ఈ పథకం నిర్దేశిస్తున్నది.

రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఏర్పాటులో ఇబ్బందులు

రాష్ట్ర ప్లానింగ్, అభివృద్ధి బోర్డు పోటీ ప్రభుత్వం వలె పనిచేయకుండా చేయడానికి బంధులు వున్నందున ఈ బోర్డుకు కొంతకాలం వరకు ఏర్పాటు చేయడం సాధ్యం కాదని రాజారామ్ వర్గం అభిప్రాయ పడుతున్నది. రాష్ట్ర బడ్జెట్‌లో తెలంగాణాకు ప్రత్యేక మయిన అకౌంట్లను రద్దుచేయాలన్న రాజమల్లు ప్రతిపాదనకు ఈవర్గం వ్యక్తం చేస్తున్న ప్రాతికూల్యం కేవలం సాంకేతిక పరమైనది. ఒక ప్రాంతానికి బదులు మరొక ప్రాంతం అభివృద్ధికి నిధులను మళ్లించడాన్ని నిరోధించే నిమిత్తము అన్ని జిల్లాల ఆదాయ, వ్యయాలను లెక్కలు చూడడమే రాష్ట్ర ప్లానింగ్ బోర్డు చేసే పని అని రాజమల్లు పథకంలో పేర్కొనగా, విడిగా అకౌంట్లు ఉండడం వల్లనే ఈ నిధుల మళ్లింపును నిరోధించవచ్చునని రాజారామ్ వర్గంవారు అంటున్నారు. ప్లానింగ్ బోర్డు సలహాలకన్నా రాష్ట్ర బడ్జెట్‌లో ఈ విడిఅకౌంట్లు ఉండాలని ఈ వర్గం కోరుతున్నది.

ఇంటిగ్రేటెడ్ సీనియర్ జాబితాల వల్ల ఉత్పన్న మయిన సర్వీసు సాధకబాధకాలను పరిష్కరించడానికి సుప్రీంకోర్టు లేదా హైకోర్టు జడ్జితో ఒక ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని రాజమల్లు పథకం సూచిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్‌కు వెలుపల గల హైకోర్టు నుండి జడ్జిని ట్రిబ్యునల్ న్యాయమూర్తిగా సెలెక్టు చేయాలని రాజారామ్ వర్గం అంటున్నది.

రాజధాని ప్రజల అవసరాలు తీర్చడానికై హైదరాబాద్‌లో సెంట్రల్ యూనివర్శిటీని వరంగల్‌లో రెసిడెన్షల్ యూనివర్శిటీని ఏర్పాటు చేయాలని రాజమల్లు పథకం కోరుతున్నది.

హైదరాబాద్‌లో సెంట్రల్ యూనివర్శిటీ రాజారాం వర్గంవారు అభ్యంతరం తెలుపడం లేదు. వరంగల్‌లో కొత్త యూనివర్శిటీని స్థాపించడంకన్నా తెలంగాణా విద్యార్థులకు ప్రత్యేకంగా ఉస్మానియా యూనివర్శిటీని నడపాలని ఈ వర్గం అభిలషిస్తున్నది.

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, గ్రామాలలో విస్తృత ఉపాధి అవకాశాలు సృష్టించడానికి రు. 200 కోట్లు కేంద్రం సహాయం చేయాలని రాజమల్లు పథకం సూచిస్తున్నది.

ఉద్యోగ అవకాశాలు, విద్యా సౌకర్యాలు, జంట నగరాలనుండి రాష్ట్ర ప్రభుత్వానికి లభించే రెవిన్యూ దృష్ట్యా తెలంగాణా ప్రాంతానికి జరిగే నష్టాలను గమనించి ఎంతవరకు కేంద్ర సహాయం అవసరమో శాస్త్రీయంగా అంచనావేయాలని రాజారామ్ వర్గం అన్నది.

మాజీ మంత్రి శ్రీ జె. వెంగళరావు, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. నరసారెడ్డి కూడా సభ్యులుగావున్న రాజమల్లు వర్గం తమ పథకం ఆంధ్ర ప్రాంతం సమైక్యవాదులకు ఆమోదయోగ్యంగా వుండగలదని భావిస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు బాహాటంగా తమ నిర్ణయాన్ని ప్రకటించకపోయినా, వారు ఈ ప్రతిపాదనలకు వ్యతిరేకత వ్యక్తం చేయడంలేదని రాజారామ్ గ్రూపు అన్నది. ఈ వర్గంలో ఇతర సభ్యులు మాజీ మంత్రి శ్రీ మాణిక్‌రావు, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీ సి. జగన్నాథరావు. ఈ రెండు పథకాల మధ్యగల విభేదాలను పరిష్కరించి, విస్తృతమైన ఏకాంగీకారాన్ని సాధించినట్లయితే, ప్రస్తుత రాజకీయ సంక్షోభాన్నుండి రాష్ట్రం బయట పడడానికి అవకాశం వుంటుంది అని పరిశీలకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

పాకిస్తాన్‌కు ఇండియా అధికారబృందం

ఢిల్లీ అంగీకరించినట్లు సమితికి వర్తమానం

న్యూయార్క్, జూన్ 28 : ఇండియాలోని పాకిస్తాన్ యుద్ధఖైదీలను స్వదేశానికి తరలించడానికి, పాకిస్తాన్ బాంగ్లాదేశ్‌లలోని పౌరులను పరస్పరం మార్పిడి చేసుకోడానికి ఇండియా, బాంగ్లాదేశ్‌లు సంయుక్తంగా చేసిన ప్రతిపాదన పురస్కరించుకొని ఒక అధికార బృందాన్ని పంపించడానికి ఇండియా అంగీకరించిందని ఇస్లామాబాద్ నుండి వర్తమానం అందినట్లు పాక్ ప్రభుత్వ ప్రతినిధి ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ కర్ట్ వాల్డ్‌హీమ్‌కు తెలియజేశారు. సమితి ప్రతినిధి శ్రీ విలియంపావెల్ నేడు ఈవిషయం ప్రకటించారు. దీనిపై వ్యాఖ్యానం కొరకు వాల్డ్‌హీమ్‌ను సమీపించలేదని ఆయన అన్నారు.

జూలై 1న జై ఆంధ్ర ఫ్రంట్, తెలంగాణా ప్రజాసమితి సమావేశం

విజయవాడ, జూన్ 28: జైఆంధ్ర ఫ్రంట్, తెలంగాణా ప్రజాసమితి ప్రతినిధుల సంయుక్త సమావేశం హైదరాబాద్ లోని రామకోటి తిలక్ రోడ్డులో సరోజినీదేవి హాల్‌లో జూలై 1వ తేదీ ఉ. 9.30 గం.లకు ప్రారంభమవుతుంది. సాయంత్రం 6.30 గం.లకు బహిరంగ సభ జరుగుతుందని జైఆంధ్ర ఫ్రంట్ ఉపాధ్యక్షుడు శ్రీ జి.సి. కొండయ్య విన్నఒక ప్రకటనలో తెలిపారు.

ప్రతినిధులు జూలై 1వ తేదీ ఉదయానికే చేరుకోవాలని, వసతి కాచిగూడా ముసన్నారు(?) కాపు విద్యార్థి హాస్టల్‌లో ఏర్పాటు చేయబడినదని ప్రతినిధి బాడ్జీలను జూలై 1వ తేదీ ఉదయం 8 గం.లకు సరోజినీ హాలులో యిస్తారని మిగిలిన వివరాలు సుల్తాన్‌బజార్ బ్యాంకు వీధిలోని ప్రజాసమితి కార్యాలయం పోన్: 44991 నుండి తెలుసుకోవచ్చునన్నారు.

నేడే హైదరాబాద్‌లో ఆనందమార్గీయుల ప్రదర్శన

హైదరాబాద్, జూన్ 28: ఆనందమార్గ ప్రచారక సంఘ తమ సంఘీయుల దేశంలో ప్రచారంలో వున్న వ్యతిరేకత వెనుకగల వాస్తవాలను వివరించే నిమిత్తం 29 వ తేదీన యిక్కడ ప్రదర్శన, బహిరంగసభ ఏర్పాటు చేస్తున్నట్లు, శివేశ్వరానంద అవధూత విన్న యిక్కడ విలేఖరులకు తెలియజేశారు.

అయిదుగురుఆనందమార్గీయులు అబిడ్స్ పెన్షన్‌బిల్ షాపింగ్ సెంటర్ వద్ద జూన్ 30 న నిరాహారదీక్ష చేస్తారు.

పుదుచ్చేరి, జూన్ 28 : హైదరాబాదులో నెలాఖరున జరిగే దక్షిణ ప్రాంతీయ మండలం సమావేశంలో పుదుచ్చేరిసర్కారు శ్రీ చెంచాల్(?), ముఖ్యమంత్రి శ్రీ ఫరూక్ మారికర్ పాల్గొంటారు.

జులై నాటికి వేతనాల సంఘం సిఫార్సులపై ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 28: కేంద్ర ఉద్యోగుల మూడవ వేతనాల సంఘం నివేదికపై జులై 23న పార్లమెంటు సమావేశాలు ప్రారంభమయ్యే నాటికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోగలదని తెలియవచ్చింది. వేతనాల సంఘం సిఫార్సుల పరిశీలనకు ఆర్థిక మంత్రిత్వ శాఖలో ఏర్పాటయిన ప్రత్యేక విభాగం అనుకున్న రీతిగా పనిచేస్తున్నది.

ఉద్యోగుల ప్రతినిధులతో జూలై 9న మంత్రివర సభ్యుల కమిటీ చర్చలు జరిపే నాటికే మూడు, నాల్గవ తరగతుల ఉద్యోగుల వేతనాలపై అభిప్రాయాలను మంత్రివర్గానికి నివేదిస్తారు. నివేదికపై ఆర్థిక శాఖ ప్రత్యేక విభాగం తన అభిప్రాయాలను సదాసరి(?) మంత్రివర్గానికి నివేదిస్తుంది.

ఉన్నతోద్యోగుల వేతనాలకు సంబంధించిన సిఫార్సులను సెక్రటరీల కమిటీకి అందజేస్తారు.

సెక్రటరీల కమిటీ యింకా ఏర్పాటు కాలేదు. ఇందులో మంత్రివర్గ కార్యదర్శికి స్థానం వుంటుంది. కేంద్ర సిబ్బంది ఎక్కువగా వున్న రైల్వే, రక్షణ, రవాణా మంత్రిత్వ శాఖల కార్యదర్శులకు కమిటీలో తప్పక ప్రాతినిధ్యం వుంటుంది.

వేతనాల సంఘం సిఫార్సులపై ఆయా మంత్రిత్వ శాఖల అభిప్రాయాలను ఆర్థిక శాఖ విభాగం సేకరిస్తూ వుంది. జూన్ 15 నాటికే వివిధ మంత్రిత్వ శాఖల అభిప్రాయాల సేకరణ పూర్తికావలసి వుండగా యింకా గడువు పొడిగించారు. రైల్వే సిబ్బంది వేతనాల పరిశీలనకు ప్రత్యేకంగా ఒక డైరెక్టర్‌కు బాధ్యత అప్పగించారు. రైల్వే బోర్డు తన అభిప్రాయాలను అందజేయవలసి వుంది. ఐ.ఏ.ఎస్. తరగతి ఉద్యోగులతో సమానమైన హోదాను తమ ఉన్నతోద్యోగులకు కూడా యివ్వాలని రైల్వే బోర్డు కోరుతున్నది.

ప్రస్తుత పరిస్థితులలో వేతనాల సంఘం మెజారిటీ సభ్యుల అభిప్రాయాలను ఆమోదించడం మంచిదనే సూచన వినిపిస్తున్నది. అనవసరమైన మార్పులకు, సవరణలకు కూడా కొందరు వ్యతిరేకిస్తున్నారు. మార్పులు, చేర్పుల వల్ల ఆందోళన రావచ్చునని వీరి భయం.

ప్రధాని ఇందిరాగాంధీ విదేశ పర్యటనకు బయలుదేరే ముందు జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ అభిప్రాయం వ్యక్తమయింది. ఐ.ఏ.ఎస్. తరగతి ఉద్యోగులతో సమానంగా తమ హోదా పెంచాలన్న మొదటి తరగతి ఉద్యోగుల కోర్కెలకు కూడా వ్యతిరేకత వున్నది. ఈ సూచన ఆమోదిస్తే రక్షణ శాఖలో 45 వేలు, సివిల్ సర్వీసులో 20 వేల మంది ఉద్యోగుల వేతనాలను సవరించవలసి వుంటుంది.

కలెక్టరుకు కృష్ణాజిల్లా రైస్‌మిల్లర్ల క్షమాపణ

విజయవాడ, జూన్ 28: కృష్ణా జిల్లా బియ్యం మరమిల్లుల యజమానుల సంఘ సర్వసభ్య సమావేశం కన్వీనర్ శ్రీ టి. రామబ్రహ్మం అధ్యక్షతను మొన్న జరిగింది. జిల్లా పరిపాలనా యంత్రాంగంపై లోగడ తమ సంఘం ప్రకటించిన ప్రకటనల పట్ల సమావేశం తన విచారాన్ని వెలియజేసి ఈ విషయమై కలెక్టరు వద్దకు ప్రతినిధి వర్గాన్ని పంపాలని తీర్మానించింది.

గుడివాడ, కైకలూరు, గుడ్లవల్లేరు, పెడన, బందరు, దివి, విజయవాడ గన్నవరం ప్రాంతాలకు చెందిన 15 మంది ప్రతినిధులు కలెక్టరును, జిల్లా రెవిన్యూ ఆఫీసరును కలుసుకుని ప్రస్తుత ప్రొక్యూర్‌మెంట్ విధానాన్ని అమలు జరపడంలో తాము అనుసరించిన వైఖరికి గాను క్షమాపణను చెప్పుకున్నారు. ఇకముందు ప్రభుత్వ ఉత్తర్వులను చిత్తశుద్ధితో అమలు జరుగగలవని హామీయిచ్చారు.

సమ్మె కొనసాగింపునకు ఉపాధ్యాయ ప్రతినిధుల నిర్ణయం

విజయవాడ, జూన్ 28: ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రాంతాలలో జూన్ 20 నుంచి నిరవధిక సమ్మె చేస్తున్న అన్ని ప్రయివేట్ కళాశాలల అధ్యాపక ప్రతినిధులు (కేంద్రసంఘం) నిన్న విజయవాడలో సమావేశమై యీ క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

తమ న్యాయమైన కోర్కెలను సంపూర్ణంగా ప్రభుత్వం అంగీకరించువరకు సమ్మె కొనసాగించబడుతుంది.

నిరవధిక సమ్మెలో అత్యంత ఉత్సాహముతో పాల్గొంటున్న అన్ని కళాశాలల్లో అధ్యాపకులను అధ్యాపకసంఘం అభినందిస్తున్నది. సమ్మెలో ఏకారణాలచేతనైనా చేరని అతి కొద్ది కళాశాలల అధ్యాపకులు వెనువెంటనే యీసమ్మెలో చేరి అధ్యాపక సంఘంయొక్క హస్తాలను బలిష్టం చేయవలసిందిగావిజ్ఞప్తి చేస్తున్నది.

సమ్మెను ఉధృతం చేయడానికి అవసరమైన కార్యాచరణ పద్ధతులను పోరాటసంఘం నిర్ణయిస్తుంది.

శ్రీ డాంగేకు గుండెజబ్బు

ప్రాగ్‌లో చికిత్స పిదప స్వస్థత

న్యూఢిల్లీ, జూన్ 28: భారతకమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ యస్. ఎ. డాంగే ఈ నెల 14న బుడాపెస్ట్‌లో గుండెపోటు వచ్చినట్లు, ఆయన పరిస్థితి ఇపుడు బాగుపడినట్లు నిన్న ప్రాగ్ నుంచి తిరిగి వచ్చిన అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కె. జి. శ్రీవాత్సవ తెలిపారు.

శ్రీ డాంగే పరిస్థితి గురించి ఆందోళన చెంద పనిలేదని, ఆయన ఇపుడు ప్రాగ్‌లో చికిత్స చేయించుకుంటూ విశ్రాంతి తీసుకుంటున్నారని ఆయన చెప్పారు.

శ్రీ డాంగే బుడాపెస్ట్‌లో హంగిరీ పార్టీ కేంద్ర కార్యాలయంలో శ్రీ జనోస్‌కదర్ మున్నగు హంగిరీనాయకులతో చర్చలు జరుపుతుండగా ఆయనకు గుండెనొప్పివచ్చినట్లు శ్రీ శ్రీవాత్సవ వివరించారు.

శ్రీ ఎ. కె. గోపాలన్ పరిస్థితి మెరుగుదల

కొచ్చిన్, జూన్ 28: గత సోమవారం నాడు గుండెనొప్పివల్ల ప్రైవేట్ నర్సింగ్ హోంలో చేర్చబడిన మార్క్సిస్టునాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ (యం. పి.) పరిస్థితి ఇపుడు మెరుగైనట్లు ఆయనకు చికిత్స చేస్తున్న డాక్టర్లు తెలిపారు.













సిలోన్ రేడియోలో జూలై 3, 4 తేదీలలో మ. గం. 3-45 నుండి గం. 4-15 ల వరకు "శారద" సంక్షిప్త శబ్దచిత్రం ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి.





నేడే చూడండి!
కర్నూలు - రవి పిక్చర్ ప్యాలెస్‌లో



సీడెడ్ : శ్రీ రమణా మూవీస్.

సంగ్రహ ప్రకటనలు

ఎడ్యుకేషనల్

త్రివిళపాడు ప్రభుత్వము హెూమియో పతిక్ రిజిస్ట్రేషనుకు నిర్వాహులుచేసెదము నూతన బిడ్ మెడిసిన్, లాబ్ టెక్నీషియన్ కోర్సు లకు దరఖాస్తులు కోరుచున్నవి ప్రాస్పెక్టసు ఉచితము
AMTC, 30 N V St Madras 21

తెలుగు, ఫిజిక్సులలో జూనియర్ లెక్చ రర్లు— 50% మార్కులకు తక్కువకాకుండా టీచర్లకొన్న పన్ను లేదా సెకెండ్‌క్లాసు పోస్టు గ్రాడ్యుయేట్లు కావలెను దరఖాస్తులు కరస్పాండెంట్ ఎన్ ఇ ఆర్ ఎం జూనియర్ కాలేజి గుడ్లవల్లేరు కృష్ణా జిల్లాకు ది 7—7—1973 వ గాని అంతకుముందు గాని చేరునట్లు పంపుతూ ఒక కాపీ డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసరు కృష్ణా, మచిలీపట్నంకు పంపవలెను

రేడియో ట్రాన్సిస్టరు మెకానిజంలో ఉత్తమ శిక్షణ, మాసంస్థలో శిక్షణ పొందిన వారికి గవర్నమెంట్ సర్టిఫికెట్లు ఇవ్వబడును హ్కాలర్‌షిప్పులు కూడా కలవు గవర్నమెంట్ ఉద్యోగములకు మరియు బ్యాంకుల ద్వారా బుణములు పొంది స్వంతముగా వ్యాపారము చేయ దలచుకొన్నవారికి మంచి అవకాశము. ప్రాస్పెక్టస్‌కు స్వంత చిరునామా కల స్టాంపు వేసిన కవరు పంపవలెను.

జవహర్ ఎలెక్ట్రానిక్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్
(Recognised and Aided by Govt of A P)
సూర్యరావుబజారు ఎదురుగా, విజయవాడ—2

పుడ్స్ పెట్స్ అండ్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా
పోస్టు బాక్సు నెం 15, ఫోన్ నెం
460, 468, 470
వారిచే

ఆయిల్ తీసివేసిన తవుడును సుమారు రోజుకు 50 టన్నులకు తక్కువకాకుండా 100 టన్నులకు మించకుండా కాకినాడలో వున్న వారి గోడవున్‌కు చేరవేయుటకు ట్రాన్స్‌పోర్టు కంట్రాక్టర్స్ వద్దనుండి సీలు వేసిన టెండర్లు 15—7—1973 తేదీ లోపుగా కోరబడుచున్నవి వివరములకు పై కంపెనీవారిని సంప్రదించుడు

స్థాపితం: 1950 ఫోన్ 73875
విజయ ట్యుటోరియల్ కాలేజీ
ప్రకాశంరోడ్డు, సూర్యారావుపేట,
విజయవాడ—2
క్లాసు ప్రారంభం 2—7—73
B A, INTER, S S C MATRIC,
హాస్టలు నేటరెటరీ

గత 23 సం నుండి విద్యార్థి లోకమునకు ఎనలేని సేవ చేయుచున్న సంస్థ
పోస్టు గ్రాడ్యుయేట్లు, రిటైర్డు హెడ్ మాస్టర్లు పనిచేయుచున్నారు
వివరములకు నిబంధనావళి చూడండి
ఆర్ కోటేశ్వర రావు ఎల్ చిరంజీవి,
M Sc MA, B Ed
ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వారిచే జరుప బడు అగ్రికల్చరల్ అండ్ డ్రాయింగు లోయర్ హయ్యర్ పరీక్షలకు 4నెలల శిక్షణ పొందుటకై 8 వ క్లాసు ప్యాసు లేక ఎస్. ఎస్. సి, పి యు సి, వొకేషనల్ ప్యాసు లేక ఫెయిల్ అయిన విద్యార్థినీ విద్యార్థుల నుండి దరఖాస్తులు కోర బడుచున్నవి హాస్టల్ వసతికలదు ఉద్యోగం గ్యారంటీగా పొందగలరు ఈ కోర్సులు ప్యాసు అయినవారు అగ్రికల్చరల్‌డిపార్టుమెంటులోను, హైస్కూల్సునందు, పంచాయితీ సమితులలో టీచర్సుగాను, ఫీల్డుమెన్సుగాను పనిచేసి నెలకు రు 180—250 వరకు జీతం పొంద వచ్చును "పోస్టల్ ట్యూషన్"కూడ కలదు
ఆంధ్రప్రదేశ్ అన్ని ప్రాంతములలోను మా ట్రైనింగ్ సెంటర్స్ కలవు పూర్తి వివరములు,అప్లికేషన్ కావలసినవారు రు 1 50 పై ఎం ఓ. చేసి పొందవలెను
ప్రిన్సిపాల్,
ESVT. INSTITUTE (Regd), Digumarty St KAKINADA-1

ఏజంట్లు కావలెను

1974 కాలెండర్లకు ఆర్డర్లు సేకరించుటకు ఏజంట్లు కావలెను శాంపిల్సుకు రు 30 — లు దరఖాస్తు చెయ్యవలెను
Mercury Offset Printers SIVAKASI

రు 500 — నెలకు పెట్టుబడి లేకుండా సంపాదించండి వివరములకు వ్రాయండి
Preet Textiles Ludhiana

1974 గ్లేజ పేపర్ బొమ్మల కాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను
THERES CALENDERS, P B No 157, SIVAKASI

కేలెండర్లు, లేబిల్సుకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను చక్కటి మిషన్ ఇంగ్లీషులో వ్రాయండి
JAYANTI ART OFFSET PRINTERS 27 MATHI ST, SIVAKASI

మా రంగురంగుల బొమ్మల కాలెండర్లకు మంచి కమీషన్‌పై ఆర్డర్లు కాన్వాసు చేయుటకు ఏజంట్లు కావలెను, ఇంగ్లీషులో వ్రాయుండి
The Champion Litho Press, Post Box No 184 Sivakasi

పుస్తకములు

రేడియో మెకానిజం ఇంటివద్దే పూర్తిగా నేర్చుకొనుటకు పూర్తి కోర్సు తెలుగు పుస్తకములు 3 భాగములు రు 23— సుభాష్ పబ్లికేషన్స్, చకిరేకల్, నల్లగొండ జిల్లా, ఏ పి

"అద్భుతావహ కుటీరపరిశ్రమలు" తెలుగు పుస్తకము. అనేక లాభదాయకమైన 'కుటీర పరిశ్రమల' వివరములు వ్రాసినారు. దీనివలన చాలామంది ప్రతినెల వేలకు వేలు సంపా దించుచున్నారు. దీనియందు 224 పుటలు గలవు వెల రు. 10 చేతివనులు 464 పుటలు వెల రు. 16 తపాలాఖర్చు 3 00
Cottage Industry (NP-31) P B No 1262 Anguri Bagh Market Delhi-6

జ్యోతిష్యము

రాబోవు 12 నెలల అదృష్టం

ఒక కార్డుపై మీ పేరు, తండ్రిపేరు ఒక పండు పేరు, సుమారు వయస్సు, మీఊరు, పంపితే, మా వంశపారంపర్యంగా వస్తున్న కేరళ జ్యోతిష్యము ప్రకారం వ్యాపారం, వృత్తి, ఉద్యోగం, ఆరోగ్యం, లాటరీ, ధన అదృష్టం వగైరా వివరములు, నెలవారీగా వ్రాసి వి పి. చేయబడును చార్జీ రు 2 40 ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఎం శాస్త్రి, టి వి, జ్యోతిష పండితులు, పాతూ రుపేట గుంటూరు 1 ఏపి.

వైద్యము

కడుపు నొప్పులు (ఆపరేషన్ లేకుండ పురుషుల వరవబీజ అరిహీవత వంశవ్యాధుల) స్త్రీల వ్యాధులకు గ్యారంటీ చికిత్స
ఎప్పుడు వర్కింగ్ హెూం, (రిజిష్టర్డు) చీరాల, ఒంగోలు జిల్లా, ఫోన్ 259

కావలెను

ఎన్ ఇ, ఆర్ ఎమ్ జూనియర్ కాలేజి గుడ్లవల్లేరు కృష్ణాజిల్లా

తెలుగు, ఫిజిక్సులలో జూనియర్ లెక్చ రర్లు కావలెను 50%— పైన మార్కులు గల యమ్ ఎ, యమ్ యస్ సి డిగ్రీ గల అభ్యర్థులు 7—7—'73 లేదీకి చేరు లాగున తమ దరఖాస్తులు కరస్పాండెంట్ గారికి పంపకొనవలయును
దరఖాస్తు కాపీ కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారికి పంపవలయును
కరస్పాండెంట్

ఆంధ్రలోని ఒక స్పిన్నింగ్ మిల్లులో స్టోరుకీపరు ఉద్యోగమునకు దరఖాస్తులు కోర బడుచున్నవి అభ్యర్థికి ఇంగ్లీష్, తెలుగు తెలిసి యుండి ఈపనిలో కనీసము 5 సంవత్సర ముల అనుభవము ఉండియుండవలెను కోరుకొను కనీస జీతము తెల్పుచు బాక్సు నెం 3188, కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ —3 కు వ్రాయండి.

ఏజంట్లు కావలెను

1974 కాలెండర్లకు ఆర్డర్లు సేకరించుటకు ఏజంట్లు కావలెను
JEEVAN CALENDRO CRAFTS, SIVAKASI (Phone 513)

ఎడ్యుకేషనల్

శ్రీ దుర్గామల్లేశ్వర ఓరియంటల్ హైస్కూలు
శ్రీ శివానంద సంస్కృత ఎలిమెంటరీ స్కూలు సత్యనారాయణపురము, విజయవాడ—11

1. హెడ్మాస్టరు బి ఏ బిఇడి అక్కోంటు టెస్టుతో
2. సంస్కృత పండితులు (గ్రేడ్—1 వ్యాకరణము, సాహిత్యము
3. సంస్కృత ఎస్ట్రన్సు — సెకెండరీ గ్రేడుతో

పూతనలు 1 దరఖాస్తులు, గజెటెడ్ ఆఫీసర్లచే ధృవీకరించబడిన సర్టిఫికెట్లు నకళ్ళు, 6—7—73 లోగానే చేర వలెను
2. దరఖాస్తు నకలు ఇన్‌స్పెక్టరు ఓరియంటల్ స్కూల్సు విజయవాడకు పంపవలెను
3. హెడ్మాస్టరుగా సంస్కృత భాషపరిచయము ×అదనికి ప్రాముఖ్య మీయ బడును

1. విద్యార్థులకు — నిత్యము భగవద్గీత పారాయణచేయబడును ఈ నమును నేర్పబడును
2. హాస్టలు వసతిగలదు
3. 10 వ తరగతి ప్యాసైనవారు, అన్ని కళాశాలలలోను సైన్సు — ఆర్ట్సు గ్రూపులతో ఇంటరుమీడియట్‌లో చేరవచ్చు భాషాప్రవీణ అడ్మిషన్ టెస్టు — విద్యాప్రవీణ ఎంట్రెన్సు ప్యాసైన వారితో (ప్రిలిమినరీ పరీక్షలకు కాలేజీలలో చేరవచ్చు ప్రైవేటుగా వెళ్ళ వచ్చు
4. తిరుపతిలోని కేంద్రీయ సంస్కృత విద్యాలయములో ఇంటరు చదువు వుడు నెలకు రు 75 — లు, బి ఎ చదువునప్పుడు నెలకు రు 100 — స్కాలరుషిప్పును పొందవచ్చు
5. 10 వ తరగతి ప్యాసైనవారు ఎల్ డి సి ఉద్యోగములు అన్నిడిపార్టుమెంటులలోను పొందవచ్చు

కరస్పాండెంటు,

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
మచిలీపట్నం డివిజన్ ఆఫీసు

తుర్లపాటి మల్లికార్జునరావు, మేనేజర్ బాటా షూస్టోర్ విజయనగరం—2 జీవితంపై మహావీర్ ఇన్స్యూరెన్స్‌కో కు కర్తగా జారీచేసిన 92410241 పాలసీ పోయినట్లు నోటీసు ఇవ్వబడినందున ఈ తేదీనుంచి మాకు ఒక నెల రోజులలోపుగ ఎట్టి అక్షేపణ అందని పక్షంలో డూప్లికేట్ పాలసీ జారీ చేయ్యబడును
మచిలీపట్నం ఎస్ టి రాజు,
29 6 '73 సీనియర్ డివిజనల్ మేనేజరు

టెండరు నోటీసు

గ్రామ పంచాయతీ కార్యాలయము, అమరావతి
Roc No 54/73 Dt 22 6 73

ఈ పంచాయితీ తాలూకు ఈదిగువ రోడ్డు పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు ది 9—7—73 వ తేదీ సాయంకాలము 3—30 గంటకు ఈ పంచాయితీ కార్య నిర్వాహక అధికారిరేగాని, లేక వారి అధికారం పొందినవారిచేగాని తీసుకోబడి అదే రోజు సా 4—00 గంటకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును ధరావత్తు చెల్లించని టెండర్లు అంగీకరించ బడవు ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును
1 రోడ్డుపనులు
ఎస్టిమేటు మొత్తము రు 5050 —
(సం) కె రామిరెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
గ్రామ పంచాయతీ, అమరావతి

విశాఖపట్నం జిల్లా పరిషత్

విశాఖపట్నం పోర్టు లేదా రైలు స్టేషన్ నుండి విశాఖపట్నం జిల్లా పరిషత్ ఆఫీసు వరకు కేరు గోదాములకున్నూ అచటినుండి జిల్లాలోగల వివిధ పంచాయితీ సమితులకున్నూ కేరు ఖాళీ సరఫరాలు రవాణా పనులు ఆయా గిడ్డంగులలో లోడింగ్ అన్‌లోడింగ్ మరియు పేర్చి పెట్టుటవులలో సహా చేయుటకు తారీ యజమానులనుండి ది 7—7—1973 సా 4 గంటలవరకు సీట్లు టెండర్లు కోరబడుచున్నవి ఇందుకు సంబంధించిన టెండరు పత్రములు కావలసిన వారు విశాఖపట్నం జిల్లా పరిషత్తు ఆఫీసు నుండి సెట్టు 1 కి రూ 5—15 పైలం పంపును విశాఖపట్నం ఉనరలు పొందునకు జమకట్టబడిన చలానా రూపములో చెల్లించి పొందవచ్చును టెండరు షెడ్యూల్సు తేదీ 25—6—73 నుంచి తేదీ 7 7 73 మధ్యాహ్నం 1 గంటలవరకు విశాఖపట్నం పరిషత్తు ఆఫీసునందు విక్రయించబడును దాఖలైన టెండర్లు తేది 7—7—1973 సాయంత్రం 5 గంటలకు అనువుయుంలో హాజరైయున్న టెండరర్ల సమక్షమున జిల్లా పరిషత్తు కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని జిల్లా పరిషత్తు ఆఫీసునందు తెరువబడును
(సం) వి గురుస్వామి,
కార్యదర్శి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రీ టెండరు నోటీసు

1973—74 సంవత్సరమునకు (అనగా 31—3—1974) వరకు కృష్ణా జిల్లా, బుద్ధవరం ఫీడ్ మిక్సింగ్ ప్లాంటు, గుడ్లవల్లేరు ఫీడ్ మిక్సింగ్ ప్లాంటు, బేకన్ ఫ్యాక్టరీ గన్నవరం మరియు విజయవాడ పౌల్ట్రీ మార్కెటింగ్ సెంటరులకు ఈ క్రింద పేర్కొనబడిన పశుగ్రాసం సరఫరా చేయుటకు రీ టెండర్లు ఆహ్వానించబడుచున్నవి

వరుస నెంబరు	వివరములు	సుమారు పరిమితి మెట్రిక్ టన్నులలో
1	మొక్కజొన్నలు	1580
2	జొన్నలు	1180
3	వేరుశనగ చెక్క	1228
4	ఆయిల్ తీసిన వేరుశనగ చెక్క	1228
5	పొట్టుతీసిన ప్రత్తి గింజల చెక్క	300
6	ఆయిల్ తీసిన బియ్యపు తవుడు	1200
7	బియ్యపు నూకలు	612
8	చేపల పొడి	84
9	మినరల్ మిక్చరు — (పందులకు)	10
10	ఉప్పు	200
11	క్షీరపెండలం పిండి	200
12	కొత్త గోనెసంచులు (డిడబ్ల్యు) (సైజు 70 సెంమీ × 100 సెంమీ)	30000

టెండరు ఫారములు వివరములతో సహా రు 5—15 (అయిదు రూపాయల పదిహేను పైసలు) ఎం ఒ ద్వారాగాని లేక ఆఫీసు పనిచేయు కాలములో ప్రాజెక్టు ఆఫీసరు ఫీడ్ మిక్సింగ్ ప్లాంటు, బుద్ధవరం, కృష్ణా జిల్లా, వారికి చెల్లించి పొందవచ్చును ప్రతి పదార్థమునకు రు 1000 (వెయ్యి రూపాయలు) డిపాజిట్ చేయవలెను టెండర్లు 21—7—1973 4 గంటల లోగా సదరు ఆఫీసుకు చేరవలెను అదేరోజు సాయంత్రము 4—30 గంటలకు టెండర్లు తెరువబడును
ప్రాజెక్టు ఆఫీసరు,
ఫీడ్ మిక్సింగ్ ప్లాంటు,
బుద్ధవరం

ది ఒరిస్సా ఫారెస్టు కార్పొరేషన్ లిమిటెడ్

(ఒరిస్సా ప్రభుత్వ సంస్థ)
భవానీపట్నం (కెండూ లీవ్స్ డివిజన్)
కెండూ ఆకుల వేలం అమ్మకం నోటీసుకు సవరణ

30 6—1973 కు నిర్ణయించబడిన కెండూ ఆకుల వేలం 5—7—1973కు పొడిగించబడింది అమ్మకానికి సంబంధించిన ఇతర షరతులలో మార్పు లేదు
ఫర్ ది ఒరిస్సా ఫారెస్ట్ కార్పొరేషన్ లిమిటెడ్
వి. కె దాస్,
డివిజనల్ మేనేజరు,
కెండూ లీవ్స్ డివిజన్,
భవానీపట్నం

విలువైన ఫ్యాక్టరీ అమ్మకం

[స్థలం (లీజ్ హెూల్డ్ ఇంటరెస్టు) బిల్డింగ్స్, మెషినరీ]

మెస్సర్స్ రిఫ్రాక్టరీస్ అండ్ సిరామిక్స్ ఎప్ 15, 16 ఇండస్ట్రియల్ ఎస్టేట్ ధవళేశ్వరం, తూర్పు గోదావరి జిల్లావారికి చెందినది
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్, హైదరాబాద్ వారిచే 1951 సం రిపు ఎస్ ఎఫ్ సి చట్టం 29 వ సెక్షన్ (*63 ఆఫ్ 1951*) క్రింద దఖలు పడిన అధికారాలతో
ధవళేశ్వరం ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని యూనిట్ నెం ఎప్ 15, 16 వద్దవున్న పై ఆస్తి స్థలంలోని లీజ్‌హెూల్డ్ ఇంటరెస్టుతో దానిలో నిర్మించబడిన బిల్డింగ్‌లు, షెడ్లు, కిల్న్‌లు, డ్రయ్యర్సు, చిమ్నీ, సెట్లింగ్‌ట్యాంక్, సింటిగ్రేటర్ చాంబర్ వగైరా పై యూనిట్‌లో అమర్చబడిన మెషినరీ, మైకా, ఫైర్‌బ్రిక్ ఇన్సులేషన్ (బ్రిక్స్) తయారుచేయుటకు ఉపయోగపడగలదు మంచివర్కింగ్ కండిషన్‌లో వున్నవి
కొందలచినవారు యూనిట్‌ను 1973 జూలై 4, 5, 6 తేదీలలో ఉదయం 10 00 గంటలకు సాయంత్రం 5—00 గంటలకు మధ్య తనిఖీ చేయవచ్చు తమ టెండర్లను సీలువేసిన కవర్లలో 1973 జూలై 10వ తేదీ సాయంత్రం 4 గంటలలోపుగా పదవ వచ్చు సీట్లు కవర్లు ఏ పి ఫైనాన్షియల్ కార్పొరేషన్‌కే అదేరోజున సాయంత్రం 5—00 గంటలకు 5—9—194, చిరాగ్ అలీలేన్, హైదరాబాద్—1 లోని తన ఆఫీసువద్ద ఏ పి స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్‌చే తెరువబడును కార్పొరేషన్‌కు హెచ్చు బిడ్‌ను అంగీకరించడానికి లేదా ఏకారణాలు తెలుపకనే తిరస్కరించడానికి అధికారం కలదు ఏపాటనైనా, కార్పొరేషన్ అంగీకరిస్తే పాట మొత్తంలో 25% పాటదారుచే అదేరోజున లేదా కార్పొరేషన్ నిర్ణయించవలసి తేదీని చెల్లించి, మిగిలినది ఆతర్వాత 30 రోజులలోపుగా చెల్లించవలెను. అలా చెల్లించని పక్షంలో డిపాజిట్ చేసిన మొత్తం స్వాధీనం చేసుకోబడును ఇతర వివరాలు ఏవైనా కావలసినచో దయచేసి మెసర్స్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ 5—9—194 చిరాగ్ అలీ లేన్, హైదరాబాద్—500001, వారిని ఆఫీసు పనిచేసే ఏరోజున అయినా సంప్రదించవచ్చు
ఓ. స్వామినాధరెడ్డి,
హైదరాబాద్, మేనేజింగ్ డైరెక్టర్
26 6 1973

విలువైన మెషినరీ అమ్మకం

మెస్సర్స్ కేబీ స్క్రూ ఎండ్ ఎండ్స్ అండ్ ఎక్విప్‌మెంట్సు కార్పొరేషన్, సి 3 మరియు సి—4 ఇండస్ట్రియల్ ఎస్టేట్, మౌలాలి, హైదరాబాద్—40
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్, హైదరాబాద్ వారిచే (1951 సం రిపు స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్స్ చట్టం సెక్షన్ 29 (63 ఆఫ్ 1951) క్రింద దఖలుపడిన అధికారాలతో)
అమ్మజూపిన మెషినరీలో చాలాభాగం దిగుమతి చెయ్యబడినది మాంటిస్సోరీ యూపరేటెడ్ తయారీకి ఉపయోగపడునది — మంచి వర్కింగ్ కండిషన్‌లో వున్నది
కొనదలచినవారు ఏపిఎస్ఎఫ్‌సి తో ముందుగా ఏర్పాటుపై మెషినరీ తనిఖీ చేసుకొని టెండర్లను సీలువేసిన కవర్లలో ది. 10—7—1973 తేదీ సాయంకాలం 4 గంటలలోపుగా పంపవచ్చు సీలువేసిన కవర్లు ఏపిఎస్ఎఫ్‌సి చే 5—9—194, చిరాగ్ అలీ లేన్, హైదరాబాద్‌లోని తన ఆఫీసులో 10—7—1973 తేదీ సాయంత్రం 5 00 గంటలకు తెరువబడును హెచ్చు పాటను (బిడ్) అంగీకరించ డానికి లేదా ఏ కారణము తెలుపకనే తిరస్కరించడానికి కార్పొరేషన్‌కు అధికారం కలదు కార్పొరేషన్ ఏపాటనైనా అంగీకరించినపక్షంలో పాట మొత్తంలో 25% అదేరోజున గాని, కార్పొరేషన్ నిర్ణయించవలసి తేదీని గాని, చెల్లించి మిగిలిన బాలెన్స్ ఆతర్వాత 30 రోజులలోపుగా చెల్లించవలెను అలా చెల్లించకపోతే డిపాజిట్‌మొత్తం స్వాధీనంచేసుకోబడును ఇతర వివరాలు ఏవైనా కావలసివుంటే 5—9—194 చిరాగ్‌అలీలేన్, హైదరాబాద్—500001 వద్ద ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్స్ ఆఫీసు పనిచేసే ఏరోజున అయినా సంప్రదించవచ్చు
ఓ. స్వామినాథరెడ్డి,
హైదరాబాద్, మేనేజింగ్ డైరెక్టర్
26 6 1973

నిధుల కొరత కారణంగా గోదావరి బ్యారేజ్ నిర్మాణం ఆగదు

రాజమండ్రిలో గవర్నరు సలహాదారు శ్రీ శరీన్ ప్రకటన

రాజమండ్రి, జూన్ 28 గవర్నరు సలహాదారు శ్రీ హెచ్ సి శరీన్ నిర్మాణంలో ఉన్న గోదావరి బ్యారేజిని మొట్టమొదటిసారి సందర్శించారు గోదావరి ఆనకట్టను 120 సంవత్సరాల క్రితం సర్ ఆర్థర్‌కాటన్ నిర్మించారు
గోదావరి బ్యారేజి సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఆర్ సి రావు బ్యారేజివద్ద ఇంతవరకు జరిగిన పనిని గురించి శ్రీ శరీన్‌కు తెలియ జేశారు 1974 జూన్‌కు నిర్మాణం పూర్తి కావచ్చునని ఆయన చెప్పారు 1973—74 బడ్జెట్‌లో రు 2 కోట్ల 71లక్షలు కేటాయించబడినదని, ఈ మొత్తంతో ధవళేశ్వరం వద్ద నిర్మాణ కార్యక్రమాలు చేపట్టవచ్చునని ఆయన అన్నారు

ధవళేశ్వరంవద్ద

శ్రీ శరీన్‌కు తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ సయద్ హైదర్ రజా, జిల్లాపరిషత్తు చైర్మన్, పోలీసు సూపరింటెండెంట్ స్వాగతం పలికారు
శ్రీ శరీన్ విలేఖరులతో మాట్లాడుతూ, నిధుల కొరత కారణంగా బ్యారేజి నిర్మాణ కార్యక్రమాలకు ఎట్టి అంతరాయం కలుగదని, ఆర్థిక సహాయం,ఉక్కు, సిమెంటు అందజేయబడుతుందని అన్నారు

సమ్మె న్యాయంకాదు

రాజ్యలక్ష్మి స్త్రీల కళాశాల అధ్యాపకురాలు టి సరస్వతి ఇచ్చిన విజ్ఞప్తికి సమాధానంగా, అధ్యాపకులు ఇట్టి క్లిష్టసమయంలో సమ్మె చేయుడం అన్యాయం అన్నారు విద్యార్థులు తమ విద్యా సంవత్సరం కాపాడుకొడానికి అధ్యాపకుల సహాయాన్ని కోరుతున్నారని ఆయన అన్నారు

బ్యారేజ్ కార్మికులకు వస్త్రాలు

శ్రీ శరీన్ బ్యారేజి మేస్త్రీలు సుమారు 50మందికినూతన వస్త్రాలు పంపిణీచేశారు

'కానుక' పత్రిక ప్రారంభోత్సవం

రాజమండ్రి, జూన్ 28 స్థానిక న్యాయవాది శ్రీ ఎం బి బి ఎస్ శర్మ సంపాదకత్వాన వెలువడిన "కానుక పత్రిక సాహిత్య మాసపత్రికను సినీ రచయిత డాక్టర్ సి నారాయణరెడ్డి జూన్ 26 వ ప్రారంభోత్సవం చేశారు
సభకు శ్రీ ఎస్ పి బి కె సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు సాహిత్య పత్రికను నిర్వహించడం సాహసోపేతమైన విషయమనీ, ఉన్నత ప్రమాణాలుగల సాహిత్య పత్రికల స్థాయిలో 'కానుక' ఉండగలదని తాము ఆశిస్తున్నామని ఆయన అన్నారు
గురుకుల కులపతి శ్రీ తన్నీరు బుల్లయ్య సభను ప్రారంభించారు
ఈ సందర్భంగా డాక్టర్ సి నారాయణరెడ్డినీ, సంగీత విద్వాంసుడు శ్రీ ఎం ఎస్ బాలసుబ్రహ్మణ్యశర్మను, నవలా రచయిత శ్రీ పోలాప్రగడ సత్యనారాయణమూర్తిని, డాక్టర్ కె వి చరియన్, కనక ప్రవాసి, నార్ని కేదారేశ్వరుడు, ప్రముఖ రంగస్థల నటుడు శ్రీ ఎన్ వి ఎల్ నరసింహాచార్యులు ప్రభృతులను వేదికపై శాలువలతో సన్మానించారు
శ్రీ నారాయణరెడ్డి తమ ప్రసంగంలో సాహిత్యం ఆధునికమా, ప్రాచీనమా అనేవివాదం కంటే ఈ రెండింటిలోని మంచిని సమన్వయ పరచుకుని ఆస్వాదించాలి అన్నారు పునాది లేనిదేభవనం ఉండదు ఇలాంటికి పొనక్కర లేదు ఎవరు ఏ భావంతో వ్రాసినా వారు చెప్పదలచుకొన్న విషయంలో భావంలో నిజాయితీని అభినందించాలి ఆంధ్ర సాహిత్యంలో అన్ని కావ్యాలు కలిసినా చరిత్రలో శాశ్వతంగా మిగిలేది శ్రీ విశ్వనాథ రామాయణ కల్పవృక్షం, రెండు మహాభారతం ఆంధ్ర పురాణం అని డాక్టర్ రెడ్డి అన్నారు
తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెలిపారు
శ్రీ శర్మ వందన సమర్పణ చేశారు.

మృతి

రాజమండ్రి, జూన్ 27 స్థానిక మున్సిపల్ హైస్కూలు సంస్కృత పండితులు శ్రీ గౌతమీవిద్యాపీఠం సంస్థకు చెందిన ఇక్కడి ఉచిత సంస్కృత పాటశాల ఉపాధ్యాయులు శ్రీ మేడికొట్ల బాబూరావు 32 జూన్ 24వ తేదీన హృద్రోగంవల్ల మృతిచెందారు వీరు సంస్కృతంలో కొన్ని గ్రంథాలు రచించారు వీరి స్మృతికి చింతాన సూచకంగా గౌతమీ గ్రంథాలయాన్ని మూసివేశారు మ వి

కామూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
శ్రీ శరీన్‌చే ప్రారంభం

తుణుకు, జూన్ 28 గవర్నరు సలహాదారు శ్రీ శరీన్ జూన్ 26 వ తేదీ రాత్రి కామూరు వెళ్ళి ప్రాథమికఆరోగ్యకేంద్రం భవనం ప్రారంభించారు సమితిఅధ్యక్షుడు శ్రీ మృత్యుంజయరావు సర్పంచ్ శ్రీ ధర్మరాజు, పలువురు అధికారులు హాజరైనారు తణుకు రహదారి బంగళాలో విన్న ఉదయం గవర్నరుకు సలహాదారు ప్రజల విజ్ఞప్తులను స్వీకరించారు, శాసనసభ్యుడు శ్రీ విజయ నరసింహరాజు కంతేరు, అజ్జరాము, కొత్తపల్లి గ్రామాలలో జరిగిన అగ్నిప్రమాదాలలోనిర్వాసితులైనవారికి సహాయం చేయవలసిందిగా కోరారు
ఉమ్మలపల్లి కులం నుండి సి ఆర్ పి దళాలను ఖాళీ చేయించవలసిందిగా ప్రజలు విజ్ఞప్తి చేశారు చేనేత కార్మికులు నూలు సరఫరాను, భవన నిర్మాణ పనివారు సిమెంటు సరఫరాను, రైతులు యిజ్ఞానాలు కొత్త సెస్సులు ఎగుమతులను గూర్చి విజ్ఞప్తి చేశారు
శ్రీ శరీన్ 69 ఇండ్లుగల హరిజన కాలనీకి వీరభద్రపురం శివారు వేల్పూరులో ప్రారంభోత్సవం చేశారు. కాలనీదాతలు అయిన తణుకు రోటరీ క్లబ్బు అధ్యక్షుడు శ్రీ రామచంద్రరావు క్లబ్ సాంఘిక సేవా కార్యక్రమాలు వివరించారు.
హరిజన కాలనీ నిర్మించినందుకు రోటరీ క్లబ్ సభ్యులను శ్రీ శరీన్ అభినందించారు

కొయ్యలగూడెంలో

శ్రీ శరీన్ కొయ్యలగూడెంకు 20 మైళ్ళ దూరంలో గల గిరిజన ప్రాంతంలో పర్యటించారు రాజంపాలెం హరిజనవాడకు ప్రారంభోత్సవం చేశారు జిల్లా కలెక్టరు అధ్యక్షత వహించారు కొయ్యలగూడెం సమితి అధ్యక్షుడు శ్రీ పి సూర్యచంద్రరావు స్వాగతం చెప్పారు
ప్రజలు వ్యవసాయాన్ని ఋణాల సౌకర్యాలను అభివృద్ధి చేయకోరాలని శ్రీ శరీన్ కోరారు
శ్రీ శరీన్ ఇంకా కొన్ని కార్యక్రమాలలో పాల్గొన్నారు

శ్రీ వడ్డి రంగారావుకు షష్టిపూర్తి సన్మానం

మచిలీపట్నం, జూన్ 27 ప్రముఖ కాంగ్రెస్ వాది శ్రీ వడ్డి రంగారావు షష్టిపూర్తి ఉత్సవసన్మానం జూన్ 22 న యిక్కడ శ్రీ ఎస్ టి జి వరదాచార్యుల అధ్యక్షతన జరిగింది శ్రీ ఎం జగన్నాధరావు స్వాగతం చెప్పారు శ్రీ ఎస్ వి గోపాలరావు ఉత్సవ సభను ప్రారంభించారు శ్రీయుతులు వరదాచార్యులు, విడియాల చంద్రశేఖరరావు, డాక్టర్ పి ఎస్ చలపతిరావు, బి నిరంజనరావు శ్రీ రంగారావు చేసిన అమూల్య సేవలను ప్రస్తుతించారు పలు పత్రిక సంఘాలవారు, సంస్థల వారి తరఫున శ్రీ రంగారావుకు సత్కారం జరిగింది శ్రీ రంగారావు కృతజ్ఞతలు తెలిపారు శ్రీ వి చంద్రశేఖరరావు వందన సమర్పణ చేశారు (మ వి)

ఇడుపూరులో శ్రీ పట్టాభి రామస్వామి ప్రతిష్ఠ

గిద్దలూరు, జూన్ 27 సూర్యాపురం తాలూకా ఇడుపూరు గ్రామంలో ప్రజలచే శ్రీ పట్టాభిరామస్వామి ప్రతిష్ఠ జూన్ 19 నుండి 21 వరకు జరిగింది శ్రీ బి ఎ సత్యనారాయణ, శ్రీమతి సాయిలక్ష్మమ్మగార్లచే కళ్యాణోత్సవం, శ్రీ టి చిన్నపిచ్చయ్యచే రథోత్సవం జరిగాయి అన్నదానం, కోలాటాలు, భజనలు నిర్వహింపబడ్డాయి మ వి

నర్సరావుపేట కిరాణా మర్చంట్సు సంఘం కార్యవర్గం

నర్సరావుపేట, జూన్ 26 నర్సరావుపేట కిరాణా మర్చెంట్సు సంఘం 1973—74 సంవత్సరాలకు ఈ క్రిందివారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు శ్రీ కొర్లిపర విశ్వమూర్తి ఈసందర్భంగా జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించారు
శ్రీ తిలకల కోటేశ్వరరావు అధ్యక్షుడు, శ్రీ ఆర్యసల్లి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షుడు శ్రీ జజ్జూరు వెంకట కోటేశ్వరరావు కార్యదర్శి, శ్రీ రాయపాటి వాసుదేవరావు సహాయ కార్యదర్శి, శ్రీ కోట నారాయణ కోశాధికారి, మరి 12 మంది సభ్యులు

మీ తలనొప్పులు అన్నీ మటుమాయమవుతాయి



ఒకే ఒక సారిడన్‌తో
(ట్రేడ్ మార్కు) 'రోష్'



ఒకే ఒక సారిడన్
నొప్పిని పోగొట్టును,
సేదదేర్చును,
నవోత్సాహమును
కలిగించును.
రోష్ వారి ఒక నాణ్యమైన తయారు

శ్రీ దోనేపూడి
ధర్మారావుగారు
మేనేజింగ్ పార్ట్నర్
నవభారత్ అగ్రికల్చరల్ అండ్ కమర్షియల్ కార్పొరేషన్.
నవభారత్ బ్రైర్సు విజయవాడ

ఎడియున్నేలోనే హృద్రోగముతో మరణించి భార్య బిడ్డలైన మమ్ములను, బంధు మిత్రులను దుఃఖసాగరమునలో ముంచివేసినారు

మరణము
ది. 21-6-73

ఇట్లు,
భార్య నరసమ్మ
కుమారులు నాగేశ్వరరావు రత్నప్రతాప్, రమేష్, విజయకుమార్.
కుమార్తె రూపకుమారి

కోదుకొండ సైనిక స్కూలు ప్రవేశ పరీక్షలకు
శిక్షణ నివ్వుటలో 12 సం ల ప్రశస్తి గాంచిన ఆదర్శ గురుకుల విద్యా సంస్థ ఇంటిని మరపించు చక్కని హాస్టలు వసతి.
1973 ఫలితములు 91% అడ్మిషన్లు ప్రారంభమైనవి
శ్రీ విద్యా విహార్
నవభారత కంపెనీ గెస్టుహౌస్ వద్ద రింగురోడ్డు, గుంటూరు—4.
ఇంకను బుషివాలీ, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్సు, డెహ్రాడూన్, మిలిటరీకాలేజి, ఎన్ డి ఏ, ఆర్మీ నేవీ ఎయిర్‌ఫోర్సు ప్రవేశపరీక్షలు
ప్రిన్సిపాల్. యం వి పూర్ణచంద్రరావు, బి ఎ, బి. టి

వాయిదాలపై ట్రాన్సిస్టర్



ఇప్పుడు ప్రసిద్ధమైన 1973 మోడల్ 5 సం. రాల గ్యారంటీ, వాటర్‌ప్రూఫ్ ఆల్‌వరల్డ్ ఫోర్ బ్యాండ్ ట్రాన్సిస్టరు. మంచి కాబినెట్‌లో రంగులద్దిన అమర్చబడినది నెలకు రు 5/-లకే లభిస్తుంది ధర రు 165 కు తగ్గించబడింది కొనేవారు పేరు, చిరునామా ఇంగ్లీషులో స్పష్టంగా రాసి పంపాలి రేడియో పార్శిల్ ద్వారా పంపబడుతుంది
VIJAY SALES (APV) Arjun Nagar, New Delhi-16

పంజాబ్ స్టేట్ లాటరీస్

25-6-1973 న జరిగిన 46 వ డ్రా ఫలితం

No PSL-FD-LA-II-73/-

ఈ క్రిందివి హెూషియార్‌పూర్‌లో జరిగిన పంజాబ్ స్టేట్ లాటరీ 46వ డ్రా ఫలితాలు

మొదటి బహుమతి 1 రు 1,00,000 పైన ట్రాక్టర్ సందర్భాన లేదా రు 3,000 ఒక్కొక్కం. సి—434924

మిగిలిన 3 సీరీస్‌లోను మొదటి బహుమతి గెలుపుటిక్కెట్టు నెంబర్ కల మహాడు టిక్కెట్లకు ఒక్కొకటి రు 200 — సంతృప్తి మహాడు కన్సొలేషన్ బహుమతులు

రెండవ బహుమతి 1 రు 25,000 లేదా ఒక కారు లేదా బహుమతి మొత్తానికి సరిపడే వస్తువు—విజేత కోరుకొనేది ఏదైనా సి—406177

మూడవ బహుమతి 8 ఒక్కొక్కటి రు. 1,000 —

సీరీస్ ఏ	సీరీస్ బి	సీరీస్ సి	సీరీస్ డి
508484	406763	402583	475155
431940	514423	419299	508091

నాలుగవ బహుమతి 8 ఒక్కొకటి రు 500

సీరీస్ ఎ	సీరీస్ బి	సీరీస్ సి	సీరీస్ డి
416342	428172	470158	453072
421752	506512	417075	416055

అయిదవ బహుమతి 800 ఒక్కొక్కటి రు 50 ప్రతిసీరీస్‌నుంచి చివరి మహాడు అంకెలు గలవి ప్రతిసీరీస్‌లోనుంచి డ్రా చెయ్యబడినది ప్రతిసీరీస్‌లోను వెయ్యేసి టిక్కెట్ల బ్లాకులన్నిటికీ అనువర్తించగలవు
సీరీస్ ఏ 100, సీరీస్ బి—321 సీరీస్ సి—633 సీరీస్ డి 664
అచ్చులో ఏర్పడు అయినా ఎడల డైరెక్టరేటు బాధ్యత వహించజాలదు.
1973 మే 26, జూన్ 3, జూన్ 11 తేదీలలో జరిగిన 1, 2, 3 ఏపీ డ్రాల వరిణ ప్రతిసీరీస్‌లోను యీ క్రింది నెంబర్లకు ఒక్కొక్కదానికి రు. 100 ల బహుమతి.

499327	421118	484434	484441	461490	434859
455854	427305	132866	472334	464426	440224
462496	441787	509920	497596	422913	475316
434062	487257	495724	509638	438239	415217
562704	592616	451690	553945	533552	423511
415601	403256	448566	478238	593849	55812
419827	437996	456688	418438	483370	483711
445633	525645	554435	463910	571380	517023
427441	580089	485511	456989	508384	442685
529686	561888	566767	432535	500673	403605

పంజాబ్ స్టేట్ లాటరీస్‌లో యీ క్రింది ఏజంట్లు తమ అమ్మకాలదృష్ట్యా ఒకటిరెండు మూడునాలుగుస్థానాలకు గెలుచుకొన్నారు

1. మెసర్స్ న్యూ పంజాబ్ లాటరీ ఏజన్సీ మెసర్స్ ఓంప్రకాష్‌దాస్, క్లాక్‌టవర్, లూధియానా.
2. మెసర్స్ ఖురానా బ్రదర్స్, 3—ఖర్నీద్ మార్కెట్, సదర్ బజార్, ఢిల్లీ.
3. ఎస్ పాల్, 13/1 మహాత్మాగాంధీరోడ్ కలకత్తా.
4. లాటరీ సిండికేటు, ఢిల్లీ

2 సర్వశ్రీ డి పి ఖుల్లార్ హెూషియార్‌పూర్ టి ఆర్ లాంబా జలంధర్ రాకేష్ గుర్దాస్‌పూర్ శ్రీమతి రాణీదేవి రోపర్ లు తమతమ జిల్లాలలో జిల్లాకు ప్రథమ స్థానంపొందారు.

3 మొదటి, రెండవ బహుమతులు విజేతలు తమ టిక్కెట్లు స్వయంగాఅందజేయవలసినదిగాను, ఇతరబహుమతుల విజేతలు తమ టిక్కెట్లను రిజిష్టర్డ్ పోస్టుద్వారా 25—7—1973 తేదీలోగాను అందజేయవలెను రిజిష్టర్డ్ పోస్టుద్వారా డైరెక్టరేట్ ఆఫ్ పంజాబ్ స్టేట్ లాటరీస్ ఎస్టేట్ ఆఫీసు, అనూర్‌బిల్డింగ్, 17 వ సెక్టర్, చండీఘర్‌కు అందజేయువలసిదిగాను కోరబడుతున్నారు

ముఖ్య ప్రకటన: 47 వ డ్రా 10-8-1973

మొదటి బహుమతి 1 రు 1,00,000+ఎంబాసిడార్ కార్
రెండవ బహుమతి 1 ఎంబాసిడర్‌కారు లేదా రు 25,000 లేదా బహుమతి విలువ మేరకు కోరకొనే ఏవస్తువైనా
మూడవ బహుమతి (1) రాజ్‌దూత్ స్కూటర్ లేదా రు 4,000లేదా బహుమతి మొత్తానికి సరిపడు ఏవస్తువైనా.
ఇంకా నెలాదిగా ఆకర్షణీయమైన ఇతర బహుమతులు
3—మినిడ్రాలు 6—7—73, 18—7—73, 30—7—1973
మొదటి బహుమతి (40) ఒక్కొక్కటి రు 100 —
రెండవ బహుమతి (80) ఒక్కొకటి రు 50 ప్రతిమినీ డ్రాలోను

డైరెక్టర్, పంజాబ్ స్టేట్ లాటరీస్.
చండీఘర్

అసెంబ్లీ రదుకు
ఎం. వి. సుబ్బరాజు విజప్తి

హైదరాబాద్, జూన్ 27: ఏ వర్గం కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్థితిలో లేనందున, రాష్ట్ర లెజిస్లేచర్‌ను రద్దు చేసి, తాజాగా ఎన్నికలు జరిపించాలని శ్రీ ఎం. వి. సుబ్బరాజు మొన్నొక ప్రకటనలో రాష్ట్రపతిని కోరారు. ఈనెల 27 న రెండు సమైక్యవాదవర్గాలకు చెందిన కాంగ్రెస్ శాసనసభ్యులతో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కార్యదర్శి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ సమావేశానికి ఆహ్వానింపబడుతున్న కాంగ్రెస్ శాసన సభ్యులు మైనారిటీ వర్గానికి చెందినవారు. వేర్పాటువాద వర్గాలకు చెందిన మిగిలిన కాంగ్రెస్ సభ్యులను బహిష్కరించినట్లుగా పరిగణించడంతో శ్రీ నరసింహారావుకు లెజిస్లేచర్‌లోని తనపార్టీలోనే మెజారిటీ సభ్యుల మద్దతు లేనట్లు తేలుతున్నది. కాంగ్రెస్ పార్టీలోనే ఈవిధమైన చీలిక రావడంవల్ల, రాష్ట్ర సమస్యకు ఒక పరిష్కారం అంటూ లభించినప్పటికి, ఆపార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే హక్కు కోల్పోయిందని శ్రీ సుబ్బరాజు తన ప్రకటనలో పేర్కొన్నారు.

సోమాలియా రాయబారిగా నియుక్తులైన శ్రీ బి. వి. సుబ్బారావు గౌరవార్థం జూన్ 24 న ఆంధ్రప్రదేశ్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యాన జరిగిన సభలో శాసనసభ స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి ప్రసంగిస్తున్న దృశ్యం.

భారీఎత్తున విద్యుత్ యంత్రసామగ్రి దిగుమతి
ప్రభుత్వానికి కమిటీ సిఫార్సు

న్యూఢిల్లీ, జూన్ 28: ఆరవ ప్రణాళిక నాటికలకు విద్యుచ్ఛక్తి అవసరాల నిమిత్తం 10 వేల మెగావాట్ల ఉత్పత్తికి అవసరమైన థర్మల్, హైడ్రో ఎలక్ట్రిక్ యంత్ర సామగ్రిని దిగుమతి చేయవలసిందని దేశంలోని యంత్ర సామగ్రి ఉత్పత్తి అవకాశాల పరిశీలన నిమిత్తం ఏర్పాటు చేసిన కమిటీ సిఫార్సు చేసింది. ఏడుగురు రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండళ్ళతో ఏర్పాటయిన కమిటీ నివేదిక ఇటీవలనే కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖకు అందచేయబడింది.

అయిదవ ప్రణాళిక కాలంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పెంచడానికి వెంటనే పథకాన్ని రూపొందించాలని, అవసరమయితే విదేశాల నుండి విద్యుచ్ఛక్తి యంత్ర సామగ్రిని దిగుమతి చేసుకోవాలని కమిటీ సిఫార్సు చేసింది. అయిదవ ప్రణాళికాకాలంలో 200 మెగావాట్ల యూనిట్లు వంతున 3000 మెగావాట్ల విద్యుచ్ఛక్తి యంత్రాలను దిగుమతి చేయాలని కమిటీ సిఫార్సు చేసింది. కొన్ని సిఫార్సుల మేరకు దిగుమతులను ప్రారంభించారు కూడా.

ఆరవ ప్రణాళిక ప్రారంభం నాటికే 500 మెగావాట్ల యూనిట్ల వంతున భారీ విద్యుత్ యంత్ర సామగ్రిని దిగుమతి చేయాలని కమిటీ సిఫార్సు చేసింది. 5 వ ప్రణాళికాకాలంలో హైడ్రో ఎలక్ట్రిక్ పథకాల ద్వారా 82 లక్షల కిలోవాట్లు, థర్మల్ కేంద్రాలద్వారా 130 లక్షల మెగావాట్లు, అణు విద్యుత్ కేంద్రాలద్వారా 7లక్షల కిలోవాట్లు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయాలని నిర్ణయించారు.

శ్రీనగర్‌లో జరిగిన రాష్ట్ర విద్యుచ్ఛక్తి మంత్రుల సమావేశం సూచన మేరకు ఈ కమిటీ ఏర్పాటయింది. అయిదవ ప్రణాళిక కాలంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పెంచడానికి దేశంలో యంత్ర సామగ్రిని ఉత్పత్తి అవకాశాలను పరిశీలించే నిమిత్తం కమిటీ ఏర్పాటయింది

ఇంతవరకు ప్లానింగ్ కమిషన్ ఆమోద ముద్ర లభించని, 106 లక్షల కిలోవాట్ల ఉత్పాదక శక్తిగల పథకాలను వెంటనే ఆమోదించి అమలు జరపాలని దేశంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పెంచడానికి ఇది ప్రాతిపదిక కావాలని కమిటీ సిఫార్సు చేసింది దేశంలో యంత్ర సామగ్రి లభ్యమయ్యే అవకాశాలు పరిశీలించిన అనంతరం 3000 మెగావాట్ల ఉత్పత్తికి వీలుగా అయిదవ ప్రణాళికాకాలం, లోనే యంత్రసామగ్రిని దిగుమతి చేయాలని వీటితో పాటు, యంత్ర సామగ్రికి అవసరమైన విడి పరికరాలను సేకరించాలని కమిటీ సిఫార్సు చేసింది.

ఆహారసంస్థ దిగుమతి చేసుకొన్న గోధుమలకు "నల్లతెగులు"

హైదరాబాద్, జూన్ 28: భారత ఆహారసంస్థ దిగుమతి చేసుకొన్న కొన్ని గోధుమలకు (నల్లతెగులు) శిలీంధ్రం సోకింది. ఇందువల్ల యీ గింజలువాడి పోయినట్లు నల్లగా కన్పిస్తాయి. వీటిలో ప్రతి 4 వేలగింజలకు 1 గింజకు యీ శిలీంధ్రం సోకినట్లు అధికారులు ప్రకటించారు

అందువల్ల పంపిణీకి విడుదలచేసే ముందు యీ నలుపుగింజలను వేరి వేయించడానికై ఆహారసంస్థ కృషి చేస్తున్నది.

అయితే యీ నెలలో ఎక్కువగోధుమలు విడుదలచేయవలసి వుండడంచేత అన్ని రేషన్‌షాపులకు శుభ్రపరిచిన గోధుమలు సరఫరా చేయడం అసాధ్యం కావచ్చును. అందుచేత నలుపుగోధుమలు కొనుగోలుచేసిన వినియోగదారులు ఆ గింజలను ఏరివేసి, నిత్యవాడకంలో వుపయోగించుకోవాలని ఆహారసంస్థ విజ్ఞప్తి చేసింది.

మహిళా లోకయాత్రా బృందానికి ఇటీవల జీలుగుమిల్లిలో మాజీమంత్రి శ్రీ మహర్షి రాజు ప్రభృతులు స్వాగతం చెప్పారు.

కేంద్ర మంత్రివర్గంలో మార్పులు వుండవట

న్యూఢిల్లీ, జూన్ 28 కేంద్ర మంత్రివర్గంలో మార్పులు చేసే యోచనవున్నదా అని విన్న పత్రికలవారు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని ప్రశ్నించగా, 'లేదు' అని ఆమె సమాధానమిచ్చారు.

చైనా అణ్వస్త్ర పరీక్ష: అమెరికా ధ్రువీకరణ

వాషింగ్టన్, జూన్ 28: చైనా నిన్న లోప్‌నార్ ప్రాంతంలో అణ్వస్త్ర పాటవ పరీక్ష జరిపినట్లు అమెరికా అణుశక్తి కమిషన్ ధ్రువపరచింది.

త్రివేండ్రం, జూన్ 28: 13 మంది కేరళ మంత్రులలోను ఎనిమిది మంది విదేశాలలో తయారయిన కార్లను ఉపయోగిస్తున్నారు. ఎనిమిది కార్లలోను ఏడింటిని టూరిస్టు డిపార్టుమెంటు నుండి కొన్నారు.

ఉత్తర బాంగ్లాదేశ్‌లో వరదల బీభత్సం
50 మంది మృతి: 15 లక్షల గ్రామాలు జలమయం: 20 లక్షలమంది నిరాశ్రయం

ఢాకా, జూన్ 28: ఉత్తర బాంగ్లాదేశ్‌లో 99 గ్రామాలకు ఉప్పొంగి, ముందుకు ఉరుకుతున్న వరదలు బీభత్సం సృష్టించి వేయడంతో, నేడు సమస్తమూ కోల్పోయి కట్టుబట్టలతోనైనా లేకుండా చెదిరి, చిరిగిపోయిన వస్త్రాలు ధరించిన దీనాతి దీనులయిన వేలాది స్త్రీ, పురుషులు, పిల్లలు ఆహారం, నిలువుండడానికి నీడకొరకు పట్టణాలవైపు పరుగిడుతున్నారు.

మహా ప్రవాహం ప్రాంత గ్రామాలను ముంచెత్తుతూ పరవళ్ళు త్రొక్కుతూ వస్తున్న వరదలు పొంగే దారినుండి 10 లక్షల మంది ప్రజలను ఇంతవరకు ఖాళీ చేయించారు. 20 వేల జనాభాగల గ్రామాలనుండి స్త్రీ పురుషులు వంటిమీద కట్టుబట్టలతో, తినడానికి తిండిలేక హాహాకారాలతో పట్టణాలవైపు ఆకలి దండోపం ఉండలుగా పడి పోతున్నారు.

వరదలవల్ల 20 లక్షలమంది పైగా నిరాశ్రయులైనట్లు, సమస్తమూ కోల్పోయారని కనీసం 50 మంది మరణించి వుంటారని, 1,500,000 గ్రామాలు వరద నీటిలో చిక్కుకొన్నాయని ప్రభుత్వ వర్గాల వారు వెల్లడించారు.

ఉత్తర బాంగ్లాదేశ్‌లో 26 వేల కిలోమీటర్ల ప్రాంతం అంతా జలమయం అయినట్లు ప్రభుత్వం అంచనా వేసింది. చాలా చోట్ల పంటలు పూర్తిగా నాశనమైనాయి. వార్తాప్రసారాలు, రోడ్లు, విచ్ఛిన్నమైనాయి.

వరద నీరు ఇంకా విస్తరిస్తూనే వుంది. జోగ్రా జిల్లాలో కొన్ని పశువులు కూడా నీటిపాలయినవి. ఇటీవల వరద నీరు తగ్గుముఖం పట్టిన జమల్‌పూర్‌లో మశూచి అంటు వ్యాధి ప్రబలింది. అంటువ్యాధులు రాకుండా నిరోధించడానికి వాక్సిన్‌లు కొరత ఏర్పడిందని వాక్సినేషన్ ఇవ్వడానికి పెద్ద యెత్తున కార్యక్రమం నిర్వహించడానికి రెడ్‌క్రాస్ సహాయం కోరినట్లు ఆరోగ్య అధికారులు చెప్పారు.

అస్సాంలో వరదలు

కరీంగంజ్, జూన్ 28: అస్సాంలో కుషియారా, లొంగై నదులు వరదలతో ఉప్పొంగుతున్నవి. ప్రమాద స్థాయిలను దాటి వరద నీరు ప్రవహిస్తున్నది. కుషియారా వరదవట్టం త్వరితగతిని పెరుగుతున్నది. సింగియా నదికి కూడా వరదలు వచ్చాయి.

ఈ వరదలలో కరీంగంజ్ మునిగిపోకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలైకొన్నారు. ఈ పట్టణంలో కొన్ని ప్రాంతాలు వరదనీటితో అప్పుడే జలమయం అయ్యాయి.

వివిధ గ్రామాలలో అగ్ని ప్రమాదాలు
పలివెల మాలపల్లిలో 45 ఇళ్లుదగ్ధం

కాకినాడ, జూన్ 28: కొత్తపేట తాలూకా పలివెల గ్రామ శివారు చినమాలపల్లిలో జూన్ 20 న సంభవించిన అగ్నిప్రమాదంలో 45 ఇళ్ళు దగ్ధం కాగా, 72 కుటుంబాలు నిరాశ్రయులైనారు. నష్టం రు. 26,000లు వుంటుందని అంచనా వేయబడింది.

జిల్లా కలెక్టరు అగ్నిబాధితుల సహాయార్థం రు. 7,150 లు మంజూరు చేశారు.

మునుకుదురులో 10 ఇళ్లుదగ్ధం

ఇక్కడకు నాలుగు మైళ్ళ దూరంలోగల మునికుదురు గ్రామంలో గత సోమవారంనాడు సంభవించిన అగ్నిప్రమాదంలో 10 ఇళ్ళు దగ్ధమైనాయి.

అగ్నిబాధితులకు వెంటనే సహాయం చేయాలనీ, మంటలు ఆర్పడానికి నీటి కొరత కూడా ఏర్పడినదనీ, పొన్నూరు—నిడుబ్రోలు మునిసిపల్ ప్రాంతంలో అగ్నిమాపకకేంద్రం ఏర్పాటు చేయాలనీ శాసనసభ్యుడు శ్రీ పి. రంగారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పలుప్రాంతాలలో పుస్తకవిక్రేతల హర్తాళ్
తమవ్యాపారంపట్ల ప్రభుత్వ వైఖరికి నిరసనగా

గుడివాడ, జూన్ 28: ఆంధ్రప్రదేశ్ పుస్తక విక్రేతల సంఘం పిలుపునుసరించి పట్టణంలోని పుస్తక విక్రేతలు నిన్న తమ దుకాణాలు మూసివేశారు. రాష్ట్రంలోని పుస్తక వ్యాపారం పట్ల చూపుతున్న నిర్లక్ష్య వైఖరికి పుస్తక విక్రేతలు నిరసనగా ఈ హర్తాళ్ జరిపారు.

అనకాపల్లిలో

అనకాపల్లిలోని పుస్తకాల దుకాణాలు అన్నీ నిన్న మూసివేశారు. కన్వీనరు శ్రీ బంగారురాజు తమకు ఇచ్చే 10 శాతం కమీషన్ చాలా తక్కువగావున్నదనీ ఖర్చులు పెరిగిపోయాయనీ అన్నారు.

జగ్గయ్యపేటలో

జగ్గయ్యపేటలోకూడా పుస్తక విక్రేతలు నిన్న హర్తాళ్ జరిపారు.

బందరులో

జాతీయం చేయబడిన పాఠ్యపుస్తకాలపైన రాష్ట్ర ప్రభుత్వం లోగడ పన్నెండున్నర శాతం కమీషన్ యివ్వడానికి అంగీకరించింది. ఇప్పుడు 10 శాతం మాత్రమే అనుమతించినందులకు నిరసనగా స్థానిక బుక్‌సెల్లర్స్, పబ్లిషర్లు నిన్న తమ దుకాణాలను మూసివేశారు.

ఇండియా విద్యార్థికి అవార్డు

న్యూఢిల్లీ, జూన్ 28: 'గణితశాస్త్ర సంకేతాలలో విశ్వస్వరూపావిష్కరణ' చేసిన 16 ఏళ్ళ విద్యార్థి అరవింద్ ఎస్. శ్రీవాస్తవకు యీ యేడాది అమెరికాలో యిచ్చే అత్యుత్తమ బహుమతి లభించినట్లు, 'సైన్స్ న్యూస్' పత్రిక ప్రకటించింది.

లక్నోలో జన్మించిన యీ చిరంజీవి అమెరికాలోని కొలరాడోలోహైస్కూలులో చదువుతున్నాడు.

వాటర్‌గేట్ వ్యవహారంలో తన పాత్ర గురించి వివరణకు నిక్సన్ సంసిద్ధత

వాషింగ్టన్, జూన్ 28: వాటర్‌గేట్ వ్యవహారంపై దర్యాప్తుసాగిస్తున్న సెనేట్ కమిటీ, ప్రధానసాక్షుల విచారణ పూర్తి చేసినపిదప ఈ వ్యవహారంలో తన పాత్ర గురించి ప్రెసిడెంట్ నిక్సన్ అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి సంసిద్ధత వెలిబుచ్చినట్లు వైట్‌హౌస్ సలహాదారు శ్రీ మెల్విన్ లయార్డ్ 'వాషింగ్టన్ పోస్ట్' పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు.

సెనేట్ కమిటీ విచారణ పూర్తికాగానే ప్రెసిడెంట్ నిక్సన్ పత్రికా విలేఖరుల గోష్ఠిలో అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పగలరని శ్రీ లయార్డ్ అన్నారు. అయితే ప్రధానమైన సాక్షుల ఆరోపణలకుతప్ప, ప్రతిసాక్షి చెప్పిన దానికీ ఆయన సమాధానం చెప్పక పోవచ్చునని శ్రీ లయార్డ్ వివరించారు.

డీన్‌పై వైట్ హౌస్ ఆరోపణ

ఇది ఇలా ఉండగా సెనేట్ కమిటీ ముందు వరుసగా రెండు రోజులపాటు ఇచ్చిన వాఙ్మూలంలో ప్రధానసాక్షి శ్రీ జాన్‌డీన్ వెల్లడించిన విషయాలు, ప్రెసిడెంట్ నిక్సన్‌పై బాహాటంగా ఆయన చేసిన ఆరోపణలు అమెరికన్ ప్రజలను సంక్షోభావస్థలోకి ముంచెత్తడంతో, దీనికి ప్రతిసవాల్‌గా జాన్‌డీన్‌పై ప్రత్యారోపణంతో వైట్‌హౌస్ సుదీర్ఘమైన ఒక ప్రకటన వెలువరించింది.

వాటర్‌గేట్ వ్యవహారం అంతటికీ మూలకారకుడు జాన్‌డీన్ అని, ఈ వ్యవహారంలో ప్రధానపాత్రధారి అతడే అని వైట్‌హౌస్ ఈ ప్రకటనలో ఆరోపించింది.

వైట్‌హౌస్ రూపొందించిన ఈ ప్రకటన పత్రాన్ని సెనేట్ కమిటీకి నివేదించారు.

విచారణసంఘసభ్యుడైన రిపబ్లికన్ పార్టీ సెనేటర్ శ్రీ ఎడ్వర్డ్ జె. గుర్నే వరుసగా నాలుగు గంటలసేపు జాన్‌డీన్‌ను ప్రశ్నించి తనవాదాన్ని ముగించబోతున్న సమయంలో వైట్‌హౌస్‌నుంచి ఈ ప్రకటన వెలువడింది.

రహస్యప్రశ్నలకు సాక్షి ఇచ్చిన సమాధానాలు పరిశీలనగా జట్టిచూస్తే వాటర్‌గేట్ వ్యవహారాన్ని కప్పిపుచ్చడానికి ప్రయత్నాలు జరిగిన సంగతి ఫిబ్రవరి లేక మార్చి నెలకుముందు ప్రెసిడెంట్‌కు తెలియదని స్పష్టమయిందని రిపబ్లికన్ సెనేటర్ ఎడ్వర్డ్ జె. గుర్నే వాదించారు.

"వాటర్‌గేట్ వ్యవహారానికి సంబంధించిన కుట్రాంగంలో ప్రధానపాత్రధారి జాన్‌డీన్. ముఖ్యంగా డెమొక్రాటిక్ పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన చోరీ వైర్ ట్యాపింగ్ రికార్డుల అపహరణకు సంబంధించిన [illegible] తెలిసినదీ ఈ చోరీ నిర్వహణకు పన్నిన పథకాన్ని అతడు ఆమోదించినదీ లేనిదీ స్పష్టంగా తేలకపోయినప్పటికి ఈ కుట్రాంగంలో అతడు ప్రముఖపాత్ర వహించాడన్నది సుస్పష్టం. అంతేగాక వాటర్‌గేట్ వ్యవహారాన్ని కప్పిపుచ్చడానికి జరిగిన ప్రయత్నాలకు అతడే మూలకారకుడు అనడానికి సందేహించదు. దీనికి ఇతరకారణాలు ఏమైనా ఆత్మరక్షణ ప్రధాన కారణమై వుండవచ్చు—అని వైట్‌హౌస్ ప్రకటన పేర్కొన్నది.

వాటర్‌గేట్ సంఘటనల గురించి తన కేమీ తెలియదని ప్రెసిడెంట్ నిక్సన్ మే 22 న చేసిన ప్రకటన తర్వాత వైట్‌హౌస్ ఈవ్యవహారంపై సమగ్రమైన ప్రకటన చేయడం ఇదే ప్రథమం.

ప్రెసిడెంట్ నిక్సన్ మాజీ ఎన్నికల ప్రచారాధికారి శ్రీ జాన్‌మిచెల్‌కు కూడా వాటర్‌గేట్ మాపివ్యవహారంలో సంబంధం ఉన్నదని ఈ ప్రకటన పేర్కొన్నది.

డెమొక్రటిక్ పార్టీ కార్యాలయంలో చోరీసంగతి బయటికి పొక్కిన రెండు రోజులతర్వాత గతజూన్ 19న వాటర్‌గేట్ వ్యవహారాన్ని కప్పిపుచ్చడానికి పథకం పన్నబడినట్లు ఈ సందర్భంగా జరిగిన రహస్య మంతనాలలో మాజీ అటార్నీ జనరల్ శ్రీ మిచెల్ కూడా పాల్గొన్నట్లు ఈ ప్రకటన పేర్కొన్నది.

బంగారు నగలు
అమూల్యములైన రత్నాలు
చక్కని వెండి సామగ్రి
నమ్మకంగా దొరికే చోటు—
1883 నుండి
142. తేవార్ రోడ్డు, మద్రాసు-1
ఫోన్: 31400

జనరేటర్లు

1 కె.వి.ఎ. నుండి 18 కె.వి.ఎ. వరకు, డీజలు/పెట్రోలుతో నడుపబడునవి రెడీ స్టాకుగా వెంటనే దొరకును.
హిందూస్థాన్ మెషీను క్రాఫ్ట్, 286, లింగిచెట్టి వీధి, మద్రాసు—1.

ఇప్పుడు
ట్రక్కుల ద్వారా ప్రతి రోజూ పార్సిల్ సర్వీస్
ప్రముఖ కంపెనీలయొక్క ప్రముఖ సరకు-రవాణా సంస్థ
పటేల్ రోడ్‌వేస్ ప్రై. లి.
నం. 11-22-21, రాజా రంగయ్యప్పారావు వీధి, విజయవాడ-1 (ఆం.ప్ర.)
ఫోన్: 77188 గ్రామ్స్: JETLINES
27.18.43, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, గవర్నర్ పేట, విజయవాడ-2 (ఆం.ప్ర.)
ఫోన్: 75676
టెలెక్స్: VIJ-047-227
PVI-TL

ఉచితము!
ఆరు ఆకర్షణీయమైన ఎ.జి.ఐ. క్రిస్టల్ వేర్ గ్లాసులు

TELEVISION RADIO
ప్రతి టెలిరాడ్ ట్రాన్సిస్టర్ లేక రేడియోతోనూ జూన్ జూలై మరియు అగస్టు నెలలలో కొనిన ఇవ్వబడును.
ఆర్.టి.-212 మోడల్‌కు తప్ప తక్కిన అన్ని మోడల్స్‌కూ ఈ బహుమతి ఇవ్వబడును.
త్వరపడండి - మీ ఉచిత బహుమతిని నియమిత కాలము ముగియకముందే పొందండి!
అసోసియేటెడ్ మార్కెటింగ్ ఏజెన్సీస్
మద్రాసు, బొంబాయి, ఢిల్లీ, బెంగళూరు మరియు హైదరాబాదు

మళ్ళీ మంచి రుచికరమైన ఆహారాన్ని ఆరగించి సంతోషంగా వుండండి
సంజైమ్ వాడిన అతిత్వరితముగా జీర్ణమగును
'సంజైమ్' 3 ప్రత్యేక విధాలుగా పనిచేస్తుంది
■ 'సంజైమ్' అన్నిరకాల పదార్థములను జీర్ణింపజేసి ఆకలిని పెంపొందించును.
■ 'సంజైమ్'కు ప్రత్యేకమైన మరుగ విప్పని గుణముండుట వలన వాయువులను తొందరగా నిర్మూలించి నొప్పిని అతి త్వరితముగా నివారింపజేయును.
■ 'సంజైమ్' ఆమ్ల గుణములను సెకండ్లలో హరించును.
మంచి జీర్ణశక్తి అనగా మంచి ఆరోగ్యము
నేడే 4 మాత్రలు కలిగిన ప్యాకెట్టు కొని చూడండి. ధర 49 పైసలు మాత్రమే.
SANZYME COMPOUND
యూని సాంకో లిమిటెడ్, బొంబే-26
PRATIBHA 102-1-TEL

మీరు బలహీనముగా వున్నప్పుడు, మీకు దగ్గు జలుబులు వదిలేటట్టు కనిపించదు
దీనికి పరిహార మేమిటంటే, దగ్గు జలుబులను ఎదుర్కొనేటప్పుడే, శరీరపు రోగనిరోధక శక్తిని పెంపొందించాలి. ఎర్ర లేబుల్ కల వాటర్‌బరీస్ కాంపౌండ్ మాత్రమే ఈ రెండు పనులను ఒకే సమయములో చేయగలదు. అది దగ్గు జలుబులకు ఉపశమనము కలిగిస్తుంది మరియు బలహీనతను పోగొట్టి శక్తిని పెంపొందించును.
ఇప్పుడు 2 సైజులలో లభిస్తోంది.

శక్తి, ఆరోగ్యమును నిలబెట్టుకొనుటకు...
వాటర్‌బరీస్ కాంపౌండ్ ఎర్ర లేబుల్
అత్యంత నమ్మకమైన కుటుంబ టానిక్.
వార్నర్-లాంబెర్ట్ వారి ఉత్కృష్టమైన తయారీ

WH. 2037

ఇప్పుడు రుచినిచ్చే విల్స్ ఫ్లేక్ ఎంతో బాగా చెల్లేది కూడా!
'71 మధ్యలో విల్స్ ఫ్లేక్ పరిచయం చేయబడినప్పుడు అది వెంటనే ప్రజాదరణ పొందినట్లు కనిపించింది. యిక నేడు విల్స్ ఫ్లేక్ దేశంలో అత్యధికంగా అమ్ముడయే ఫిల్టర్ సిగరెట్. ఇంత స్వల్ప సమయంలో అది సాటిలేనిదయింది
యీ అద్భుతమైన విజయానికి కారణమేమిటి? విల్స్ ఫ్లేక్ ప్రశస్తమైన పూర్తిగా ఎదిగిన వర్జీనియా పొగాకుల నుండి తయారు చేయబడింది. మీకు సంతృప్తికరమైన రుచినిచ్చేలా ఎంతో జాగ్రత్తగా మిళితం చేయ బడింది. పూర్తిగా అందజేసే ఫిల్టర్‌తో.
రుచినిచ్చే విల్స్ ఫ్లేక్‌కె సమయమిది


గరిష్ఠ ధర 10కి 98 పై. 20కి రు 1.95 స్థానిక పన్నుల ననుసరించి
ఇండియా టొబాకో కంపెనీ లిమిటెడ్ వారి శ్రేష్ఠమైన తయారీ.
విల్స్‌వారినుండి తిరుగులేని విజేత

చిత్ర సమీక్ష

టాక్సీ డ్రైవర్

ఉత్తమ ఇల్లాలైన లక్ష్మి, తన భర్త రాయ్ సాహెబ్ ఒక వేశ్యతో సంబంధం కలిగి ఉన్నాడని తెలుసుకుని అవమానం భరించలేక వెళ్ళిపోయింది. అప్పటికే ఆమె గర్భవతి.

రాయ్‌సాహెబ్ తరవాత విచార పడ్డాడు. భార్యకోసం వెదికించాడు. లాభం లేకపోయింది. కాలం గడిచింది. ఈలోగా లక్ష్మి, బంధువుల పంచన చేరింది. ఆమెకు పుట్టిన బిడ్డ అశోక్ పెద్ద వాడై టాక్సీడ్రైవర్‌గా జీవిస్తున్నాడు. అతను బిందియా అనే పేద పిల్లను ప్రేమించాడు.

రాయ్‌సాహెబ్ వద్ద మేనేజరు కపూర్. యజమాని అతన్ని కన్న బిడ్డలా చూచుకుంటున్నాడు. అయితే అతను దుష్టుడు. స్త్రీలోలుడు. రాయ్ సాహెబ్ సంపదను అపహరించా కుట్ర పన్నాడు.

ఒక సందర్భంలో లక్ష్మిని చూచాడు కపూర్ ఆమె కొడుకు అశోక్ టాక్సీడ్రైవర్ అనికూడా తెలుసుకున్నాడు. వాళ్ళిద్దరూ ఉంటే రాయ్ సాహెబ్ ఆస్తి తనకు రాదని గ్రహించాడు. అందుకుగాను లక్ష్మిని బెదిరించాడు. అడ్డు వస్తే అశోక్ దక్కడని చెప్పాడు. బిందియా పెళ్ళిమ్మకు డబ్బు ఆశపెట్టి, ఆ పిల్ల రాయ్ సాహెబ్ కూతురని, లక్ష్మి ఆమెను కని చనిపోయిందని నమ్మించి రుజువుకూడా చూపించాడు. రాయ్‌సాహెబ్ బిందియా నిజంగానే తన కూతురని నమ్మాడు.

ఈ స్థితిలో అశోక్ నిజం తెలుసుకుని కపూర్ మోసాన్ని ఎలా బయట పెట్టిందీ, పతాక సన్నివేశం. రాయ్ సాహెబ్, తన భార్యను తిరిగి కలుసుకోవడం, అశోక్, బిందియాలు పెళ్ళి చేసుకోవడం చిత్రానికి ముగింపు.


'అనామిక' లో జయభాదురి, సంజీవకుమార్, ఎ. కె. హంగల్

దర్శక నిర్మాత మహమ్మద్ హుస్సేన్ రూపొందించిన ఈస్ట్‌మన్ కలర్ హిందీ చిత్రం ఇది. రాయ్ సాహెబ్‌గా అశోక్ కుమార్ లక్ష్మిగా నిరూపారాయ్ గొప్పగా నటించారు. అశోక్‌గా విశాల్ ఆనంద్, బిందియాగా అనుపమ హుషారుగా తమ పాత్రలను పోషించారు. చిత్రంలో ఇంకా అసిత్‌సేన్, మోహన్‌చోటి, భగవాన్, సప్రూ, జానీవాకర్, రత్నమాల, టున్‌టున్ మున్నగువారున్నారు. ఒ. పి. నయ్యర్ సంగీతం హాయి గొల్పుతుంది.

మంచి కాలక్షేపాన్ని ఇచ్చే ఈ చిత్రాన్ని శ్రీ బాలాజీ పిక్చర్స్ వారు విడుదల చేశారు.

అనామిక

ఒకరాత్రి ఎవరో ఒక అమ్మాయిని ఒక కారులో నుంచి త్రోసివేశారు. ప్రఖ్యాత రచయిత దేవేంద్రదత్, అతని చాచాజీ మరొక కారులో వస్తూ ఇది చూచారు. చాచాజీ ఆ అమ్మాయిని ఇంటికి తీసుకునివచ్చి ఉపచారాలు, వైద్యం చేయించాడు. తెల్లవారగానే ఆ అమ్మాయి, తాను రచయిత దేవేంద్రదత్ భార్యనన్నది. భార్యలాగానే ప్రవర్తించింది. అయితే ఆ రచయితకు పెళ్ళేకాలేదు. అతను ఆ అమ్మాయిని పంపించివేయడానికి ప్రయత్నించాడు.

కాని డాక్టర్, ప్రమాదంలో ఆ అమ్మాయి జ్ఞాపకశక్తి కోలుపోయి ఉండవచ్చునని, ఆ దురదృష్టవంతురాలిని ఏ విధంగానూ బాధించవద్దని సలహా ఇచ్చాడు.

వూరు, పేరు తెలియని ఆ అమ్మాయిని రచయిత 'అనామిక' అని పిలుస్తూ వచ్చాడు. త్వరలోనే అనామిక అందరి అభిమానాన్ని చూరగొన్నది. రచయితకూడా ఆమెను ప్రేమించసాగాడు. ఒకనాడు ఒక పబ్లిషర్ అక్కడికి వచ్చి అనామికను చూచి చకితుడైనాడు. ఆ రాత్రే ఆమెను బలత్కారంగా ఎత్తుకుని పోయే ప్రయత్నం జరిగింది కాని, రచయిత అడ్డుకుని దానిని విఫలం చేశాడు. చాచాజీ సలహాపై దేవేంద్రదత్ అనామికను తీసుకుని సిమ్లా వెళ్ళాడు. అక్కడ ఒక హోటల్‌లో అనామిక ఫోటో ఒకటి అసభ్యకరమైన పోజులో కనిపించింది. దత్ ఆరాతీశాడు. బొంబాయిలో ఒక పబ్లిసిస్ట్ భార్య అని తెలిసింది. దత్ అతని దగ్గరికి వెళ్ళాడు. తనకు పెళ్ళేకాలేదని, 'మోడల్ గరల్' గా కొన్నాళ్ళు ఆమె తన దగ్గరున్నదని అతను చెప్పాడు. ఇంకా వివరాలు కావాలంటే కాబరేనర్తకి రుబాయ్‌కి తెలుసునన్నాడు.

అనామిక గత చరిత్ర పాపసంకిలమని భావించి దత్ ఆమెను ఇంట్లోనుంచి వెళ్ళగొట్టాడు. కాని చాచాజీ ఈ అభిప్రాయంతో ఏకీభవించలేదు. ఒకరోజు పేపర్లో అనామిక ఫోటో ప్రచురితమైంది. ఆమె వివాహిత అని తెలిసింది.

ఈ రహస్యం ఇంకా దుర్భేద్యంగా మారింది. అర్చన, కాంచన, శ్రీమతి కాశ్యప, ఇవన్నీ అనామిక పేర్లు. అసలు ఆమె ఎవరు? రచయిత భార్యనని ఆమె చెప్పడానికి కారణం ఏమిటి? అనామిక నిజంగానే జ్ఞాపకశక్తి కోలుపోయిందా? ఆమె గత చరిత్ర ఏమిటి? చివరకు ఈ రహస్యం పర్యవసానం ఏమిటి? ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలంటే చిత్రం మొదటి నుంచీ చివరవరకూ చూడవలసిందే.

అనామికగా జయభాదురి, రచయిత దేవేంద్రదత్‌గా సంజీవకుమార్, ఈ చిత్రంలో అద్భుతంగా నటించారు. అమ్మాయిలు కనపడగానే, పట్టపగలే కలలుకనే అస్రానీ ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తాడు. చాచాజీగా ఎ. కె. హంగల్, డాక్టర్‌గా ఇఫ్తెకర్ విలన్‌గా రాజేష్ బెహల్ బాగా నటించారు. చిత్రంలో ఇంకా బేబీసింకీ, నరేంద్రనాథ్, అచలాసచ్‌దేవ్ మీనాటి, శివరాజ్ మున్నగు వారున్నారు.

హెలెన్ నృత్యం చిత్రీకరణ చాలాబాగుంది. మునీర్‌ఖాన్ ఛాయాగ్రహణం, ఆర్.డి. బర్మన్ సంగీతం చిత్రానికి వన్నె తెచ్చాయి.

కథలోను, కథనంలోను కొంత పుంతలు త్రొక్కిన చిత్రం ఇది. అద్యంతమూ మంచి సస్పెన్స్‌తో ఉత్కంఠ కలిగిస్తూ, ఎక్కడా డల్‌నెస్ లేకుండా టెంపోతో నడుస్తుంది. పతాక సన్నివేశం గొప్పగా ఉంది. అన్ని తరగతుల ప్రేక్షకులనూ ఆకర్షించే ఈ చిత్రానికి రఘునాథ్ జలానీ దర్శకుడు, ఉషాకిరణ్ హుస్సేన్ నిర్మాత, రామకృష్ణ ఫిలింస్ వారు విడుదల చేశారు.

నిండు కుటుంబం

పి. సాంబశివరావు దర్శకత్వంలో అమరా రామసుబ్బారావు నిర్మించిన ఈ చిత్రం ఒక కుటుంబగాథా చిత్రం.

పేదరైతు బంగారయ్య కూతురు శాంతను దుర్మార్గుడైన ధర్మారావు పెళ్ళిచేసుకుంటానని నమ్మించగా ఆమె అతనితో వెళ్ళిపోయింది. అయితే అతను మోసం చేశాడు. గర్భవతి అయిన శాంత జీవితం అంధకారమైంది.

కూతురు వల్ల వచ్చిన అపనింద భరించలేక బంగారయ్య కన్నుమూశాడు బంగారయ్య పెద్ద కొడుకు మోహన్ పసివాడైనా గ్రామంలో అవమానం సహించలేక తల్లి అన్నపూర్ణమ్మను తమ్ముడు రామును వెంట పెట్టుకుని బస్తీకి వెళ్ళాడు అక్కడ నానా కష్టాలు పడి పైకి వచ్చాడు లక్షలు గడించాడు. తమ్ముణ్ణి చదివించాడు అయినా ఆడపిల్ల మూలంగా వచ్చిన నింద మాత్రం ఆ కుటుంబాన్ని వెన్నాడుతూనే ఉంది.

కాలంగడిచింది శాంత తనకూతురు రాధను నానా బాధలు పడుతూ చదివిస్తున్నది రాముా రాధ ప్రేమించుకున్నారు ధర్మారావుకు మరో భార్యవల్ల కలిగిన సంతానం మోహిని అవతారం. పెద్దమనిషిలా చెలామణి అవుతూ ద్రోహ బుద్ధితో ప్రవర్తించే నైజం ఆ బిడ్డకు నచ్చలేదు ఒక సందర్భంలో మోహినికి తండ్రి చేసిన అకృత్యం తెలిసిపోయింది శాంతను తన తండ్రి మోసగించాడని రాధ తన చెల్లెలు అని తెలుసుకున్నది తమ్ముడు అవతారం సహాయంతో మోహిని తన తండ్రి చేతనే శాంత తన భార్య అని ఎలా చెప్పించగలిగిందీ చెదిరిపోయిన అన్నపూర్ణమ్మ కుటుంబం తిరిగి ఒకటి అయి నిండుకుటుంబంగా ఎలా వెలిగిందీ చిత్రం పతాక సన్నివేశం. తుదకు మోహిని మోహన్ రాధ రాము పెళ్ళిళ్లతో కథ సుఖాంతమవుతుంది

శాంతగా అంజలీదేవి మోహన్‌గా జగ్గయ్య రామూగా కృష్ణ, మోహినిగా జమున, రాధగా విజయలలిత, ధర్మారావుగా నాగభూషణం, అతని వద్ద మేనేజరుగా అల్లురామలింగయ్య అవతారంగా సాక్షి రంగారావు అన్నపూర్ణమ్మగా నిర్మల నటించారు నటీనటులంతా తమ పాత్రల పరిధుల మేరకు చక్కగా నటించారు నరసింహమూర్తి మాటలు రాజేశ్వరరావు సంగీతం బాగున్నాయి ఛాయాగ్రహణం అప్పారావు. చివరవరకూ చిత్రం ఎక్కడా విసుగు జనించకుండా టెంపోతో నడిపించిన ఘనత దర్శకుడికి దక్కుతుంది

ఈ చిత్రాన్ని ఆంధ్రలో శ్రీ కల్యాణి పిక్చర్స్ వారు విడుదల చేశారు.

— రెంటాల


'నిండుకుటుంబం' లో కృష్ణ విజయలలిత

'సుల్తానాడాకూ' లో దారాసింగ్ పాల్గొన్న ఒక సన్నివేశం

సుల్తానా డాకూ

భోంటూ తెగకు చెందిన వాడు సుల్తానా (దారాసింగ్) ఈ తెగవారు దేశంలోని ఏ ప్రాంతంలోనైనా ఒక చోటునుంచి మరొక చోటుకు సంచారం చేస్తూ జీవిస్తూ ఉంటారు. సుల్తానా ప్రేమించిన బాలాన్ని (హెలెన్) జమీందార్ (హీరాలాల్) అత్యాచారం చేయబోగా సుల్తానా కాపాడినాడు. బ్రిటిష్ పోలీసు అధికార్లతో స్నేహం వున్న జమీందారు సుల్తాన్‌ని దొంగతనం ఆరోపించి నజీబాబాద్ దుర్గంలో నిర్బంధించ జేస్తాడు.

బ్రిటిష్ జైలునుంచి తనకు జరిగిన అన్యాయానికి పగ తీర్చుకొంటానని ప్రతిజ్ఞబూని సుల్తానా తన తెగవారితో తప్పించుకుపోతాడు. బందిపోటు దొంగగా మారతాడు. ధనికులను దోచుకొని పేదలకు దబ్బిస్తాడు. పేదలపాలిటి సంరక్షకు డైనాడు. వారికి ఏ అన్యాయం జరిగినా ప్రతిఘటించేనాడు. అతడే న్యాయానికి ప్రతిస్వరూపు డైనాడు.

బ్రిటిష్ పోలీసులు అతన్ని, అతని అనుచరులను నిర్మూలించడానికి అనేక ప్రయత్నాలు చేశారు. కాని ఫలించలేదు. ఎ. పిల్సెన్ వాడుల జరిపించడానికి వచ్చిన అధికారి కెప్టెన్ యంగ్ (అజిత్) అతనికి మిత్రుడైనాడు సుల్తానా భార్య తారను చంపి, అతని బిడ్డను స్వాధీనం చేసుకొన్నపుడు ఆ బిడ్డ కోసం అరెస్టు కాక తప్పలేదు. కెప్టెన్ యంగ్ సుల్తానాను ఉరితీయవలదని సిఫారసు చేసినా తమకు సింహ స్వప్నంగా పరిణమించిన సుల్తానాను ఆగ్రా సెంట్రల్ జైలులో ఉరితీశారు. కెప్టెన్ యంగ్ అతని కుమారుని రక్షణకు, చదువుకు తగిన ఏర్పాట్లు చేశాడు.

ఇప్పటికీ ఉత్తర హిందూస్థానంలో సుల్తానా కథలు చెప్పుకొంటారు. అతని సాహసాలను గురించిన పాటలు పాడుకొంటారు.

సుల్తానాగా దారాసింగ్ ఎంతో హుషారుగా నటించాడు. తారగా హెలెన్ నటించింది.

సప్రూ పోలీసు అధికారిగా నటించాడు. సర్దార్ సింగ్, శ్యాంకుమార్, సులోచన్‌సింగ్ ముంతాజు బేగం, రాజన్‌కపూర్ మున్నగువారు కూడా పాల్గొన్నారు. పద్మాఖన్నా నృత్యాలు బాగున్నాయి.

రాజశ్రీ పిక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా విడుదలైన యాక్షన్ థ్రిల్లర్ ఇది.

'టాక్సీడ్రైవర్' లో విశాల్ ఆనంద్, అనుపమ

ప్రపంచ మంతటిలో అత్యంత ప్రియమైన మీ ముద్దు బిడ్డ కోసం తయారయింది

ఉచితం గ్లాక్సో-3 110 గ్రా. ప్యాక్‌లు! గ్లాక్సో బేబీ పౌడర్ ప్రతి 100 గ్రా. డబ్బా కొన్నప్పుడు ఒక ప్యాక్ మరియు ప్రతి 400 గ్రా. డబ్బా కొన్నప్పుడు రెండు ప్యాక్‌లు ఉచితంగా ఇవ్వబడును.

సుకుమారమైన మీ బిడ్డ లాగానే ఎంతో మృదువైనది. కోమలమైన మీ బిడ్డ చర్మానికి తీరైనది. ప్రత్యేకంగా గ్లాక్సో వారిచే తయారు చేయబడింది. మీకు తెలుసు, గ్లాక్సో అంటే మీ బిడ్డ కోసం ఉత్తమోత్తమమైనది.

గ్లాక్సో బేబీ పౌడర్
100 గ్రా. మరియు 400 గ్రా.ల డబ్బాలలో

CMGBT-2-163

దేనినైనా సరే బాగా చూడగలిగేందుకు...
ఫిలిప్స్ ఫ్లూరసెంటు ల్యాంప్



అదనపు ఖర్చు లేకుండా ఎక్కువ వెలుగు నిచ్చేందుకు లోపలి భాగంలో చివరలు నల్లగా లేకుండా వుండేటట్లుగా అభివృద్ధిపరచబడినవి.

నిరంతరమైన పరిశోధన మరియు క్రొత్త మార్పులు చేస్తూండడం వలన ఫిలిప్స్, ఎప్పటివలెనే, ఇతరుల కన్నా ముందే వుంటుంది. ఫ్లూరసెంటు ల్యాంపులలో ట్రిపుల్ కాయిల్ మరియు ఏనోడ్ రింగ్ మొదటి సారిగా కలిగినవి TL మరియు TLF ల్యాంపులు. అంతేగాక, TLF ల్యాంపుల లోపలే వేయబడిన అద్దపు కోటింగ్ వుంటుంది. ఫలితం: తక్కువ విద్యుచ్ఛక్తి ఖర్చుతో హెచ్చు ప్రకాశవంతమైన, మంచి వెలుగుతోపాటు నల్లని చివరలు లేకుండా మీకు కావలసిన చోటల్లా వెలుగునిస్తుంది.

ఇది ఫిలిప్స్ పరిశోధనల ఫలితం

శ్రేష్ఠతను తెలిపే ఈ గుర్తు కోసం చూడండి



PHILIPS

చక్కని లైటు కావాలంటే ఫిలిప్స్ దానిని మొట్ట మొదట తయారుచేస్తుంది.

ఫిలిప్స్

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్

బొద్దుగా, విడివడని జంటలు

మేము విదేశము నుంచి రాగానే, మాకు తగిన శిశు ఆహారం దొరకదేమోనని మేము అనుకున్నాం.

అమూల్ స్ప్రే మాపై విజయం పొందేవరకు

దూది కొత్త రేటు చొప్పున పెరుగుతోంది. ఉమ ఆరోగ్యవంతమైన పోటీ పడుతోంది. బొద్దుగా, విడివడని జంట, వారు వెళ్లిన ప్రతి చోటా ప్రశంసలు పొందుతున్నారు.

ఈ జంటలకు చాలా విషయాల్లో సారూప్యం...అమూల్ స్ప్రే మరియు పెల్లుబికే మంచి ఆరోగ్యం.

మొట్టమొదటి వారం నుంచీ మీ పాపకు అమూల్‌స్ప్రే ఆరంభించండి. సులభంగా జీర్ణమయ్యే అమూల్‌స్ప్రే సంతులిత పోషకత్వాన్ని కల్పిస్తుంది. అవసరమైన విటమిన్లు మరియు ఖనిజములు. కావలసిన పెరుగుదల కోసం అధికమై, మెరుగైన నాణ్యతగల ప్రొటీన్. తల్లులు మరియు డాక్టర్లకు భారతదేశంలో సర్వాధిక విశ్వసనీయత అమూల్‌స్ప్రేలో అట్టి విశ్వాసం గలిగియుండుటలో ఆశ్చర్యం లేదు.

అమూల్‌స్ప్రే
తల్లిపాలకు ఆదర్శవంతమైన ప్రత్యామ్నాయం.

కైరా డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్, ఆనంద్, గుజరాత్

ASP-68-23

బొబ్బిలి కళాశాల వార్షిక క్రీడోత్సవాలు

బొబ్బిలి, జూన్ 28: రాజా ఆర్. ఎస్. ఆర్. కె. రంగారావు కళాశాల 11వ వార్షిక క్రీడోత్సవములు ఇటీవల జరిగాయి. కాలేజి కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ చెలికాని అచ్యుతరావు సభకు అధ్యక్షత వహించిరి. వార్షిక నివేదికను జనరల్ కెప్టెన్ డి. వి. జగ్గారావు సమర్పించిరి. పోటీలలో విద్యార్థినీ విద్యార్థులు, కాలేజీ ఉపన్యాసకులు, మరియు ముఖ్య అతిథులు గూడ ఎక్కువసంఖ్యలో పాల్గొనుట విశేషము. జిల్లా పోలీసుసూపరింటెండెంట్ శ్రీ ఆర్. ప్రభాకరరావు విజేతలకు బహుమతీ ప్రదానము గావించిరి.

రావు శ్రీనివాసరావు పురుషుల చాంపియన్ షిప్పును ఎ. నారాయణమ్మ స్త్రీల చాంపియన్ షిప్పును గెల్చుకొనిరి. బరువు ఎత్తుటలో ఎం. అప్పలనాయుడు ప్రథములుగాను, మిస్టర్ కాలేజీగా బి. సుదర్శనరావును నిర్ణయించడమైనది. సీనియర్సు: రావు శ్రీనివాసరావు 100,200,400,800,1500 మీటర్ల పరుగులలో, బి. సుదర్శనరావు డిస్కస్ త్రో, షాట్‌పుట్, జావలిన్ త్రో లలో, వై. రామచంద్రరావు, బ్రాడ్ జంపులోను, జి. సింహాచలం— ట్రిపుల్ జంపులోను, ఎం. రంగారావు హైజంపులోను ప్రథములు.

జూనియర్సు: బి. సూర్యనారాయణ 100మీ. లోను, యస్. కృపారావు 200-800 మీటర్లలోను, కె. సత్యము—షాట్ పుట్‌లో, సి. ఎ. రామలింగస్వామి జావలిన్ త్రోలో, యస్. సి. హెచ్. సన్యాసిరావు లాంగ్‌జంపులోను, జి. సింహాచలం హైజంపులోను ప్రథములు.

స్త్రీలు: ఎ.నారాయణమ్మ ప్రథమ 75మీ. పరుగు 75 మీ. స్కిప్పింగులోను, ఎ. నారాయణమ్మ షాట్‌పుట్‌లోను, యస్. విశాలాక్షి బాల్ త్రోలోను, పి. పద్మావతి మ్యూజికల్ చెయిర్సులోను ప్రథములు.

కళాశాల ఉపన్యాసకులు: యు. సీతారామరాజు 100మీటర్ల పరుగులో ప్రథములు.

లక్కీ గెస్సు బహుమతిని జిల్లా పోలీసు అధికారి శ్రీ ఆర్. ప్రభాకరరావు గెల్చుకొనిరి.

గుంటూరులో బ్రిడ్జి పోటీలు

గుంటూరు, జూన్ 28: 22వ వార్షిక బ్రిడ్జి చాంపియన్‌షిపు పోటీలు జూన్ 29న ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టరు శ్రీ కె. జయభారతరెడ్డి ప్రారంభిస్తారు. జులై 2వ రాత్రి శ్రీ ఆర్. కె. మునిస్వామి డి.ఐ.జి. బహుమతులు పంచుతారు

క్రీడాలోకం

ఆనంద్‌పై ముఖర్జీ గెలుపు

లండన్, జూన్ 28: ఇక్కడ జరుగుతున్న వింబుల్డన్ టెన్నిస్ పోటీలలో, ఇద్దరు భరత డేవిస్ కప్పు ప్రతినిధుల మధ్య జరిగిన పోటీలో, వెటరన్ జయదీప్ ముఖర్జీ, ఆనంద్ అమృత్ రాజను 3—6, 6—3, 6—2, 6—4 తో వోడించాడు.

విజయ్ అమృత రాజ్, టరర్ బుల్ (ఆస్ట్రేలియా) ను 6—4, 6—2, 6—4 వు వోడించాడు. తర్వాతరవుండులో జాన్‌లాయిడ్ (బ్రిటన్) తో ఆడాలి.

మహిళల విభాగంలో ప్రథమ సీడ్ మార్గరెటుకోర్టు, 2వ గ్రాండ్‌స్లామ్ అన్వేషణలో కాంట్స్‌కె 6—2 6—3 తో వోడించుటలో చాంపియన్ పోకడలన్నీ చూపించింది. ఇటీవల పోటీలలో కాలి నొప్పితో బాధపడింది. నిన్న పోటీలో ఆమె బాగానే కోలుకున్నట్లు కన్పించింది

ముఖ్యఫలితాలు:

పురుషులు: జాన్‌కెడ్స్ — మార్జానో — 6—0, 6—4, 6—3 టేయిలర్ — ఎష్ బ్రాడ్ 6—3, ●—2, 6—2 వో. జెవిడ్సన్ — ఫిల్లిన్సవూత్ 6—3, 6—4, 6—3

స్త్రీలు: డుర్—కల్‌విన్ 6—3, 6—0 ఎవర్ట్—పియురెల్లా 6—3, 6—3 వేడ్—ఫాక్స్ హోల్స్ 3—6, 6—2, 6—1 కసాల్స్—కిర్క్ 6—0, 6—1

పురుషుల డబుల్సులో వెష్టోసె కన్నోర్సత జతగా ఆడుతున్నాడు. వెడర్సి ఆడారు. కాని వారు మొదటి రవుండులోనే ఫారెల్. లాయిడె పై 3 సెట్లలోనే వోడారు.

చిరదీపుముఖర్జీ, అమెరికన్ లెప్టో హాండరి వెయిట్ హోల్ 6—3, 1—6, 1—6, 8—9 తో వోడాడు.

కార్పొవ్, క్రాజ్‌నాయ్ గెలుపు

లెనిన్‌గ్రాడ్, జూన్ 28: ఇక్కడ ప్రపంచ చదరంగం చాలెంజిర్స్ పోటీకు అర్హత పొందే టోర్నమెంటులో రష్యన్లు కార్పొవ్, క్రాచ్ నాయ్ జాయింటు విజేతలుగా వచ్చారు. వీరితో బాటు మూడవ అభ్యర్థిగా అమెరికన్ బైర్నె అర్హత సాధించాడు

ఈ టోర్నమెంటులో వైఫల్యం పొందిన వారిలో మాజీ చాంపియన్ టాల్, లార్సెన్, గ్లిగోరిక్, హైమికాల్ మొదలగు వారున్నారు. అశ్వస్థతవల్ల టాల్ బాగా ఆడలేక పోయాడు.

ఇతర వార్తలు

గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జరిగిన ఒక ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ పోటీలో విజయవాడ గోల్డెన్ జుబిలీ ఫుట్‌బాల్ క్లబ్ యస్. బి. యస్. కె జట్టును 2—1 గోల్సులో వోడించింది. జుబ్లీ క్లబ్ సభ్యుడు, సేలం గవర్నమెంటు బాలర్ శ్రీ వి. రామచంద్ర సేలం వెళ్లుతున్న సందర్భంలో ఈ పోటీ ఏర్పాటైంది. అతనికి తగురీతి వీడ్కోలు ఇవ్వబడింది

వరంగల్ జిల్లా పెద్దపల్లెలో జూన్ 20న హరిజన కాలనీకి శ్రీ శరీన్ ప్రారంభోత్సవం జరిపారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ గ్రామాల ప్రజల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి!

10 గ్రామాలలో విలేఖరుల బృందం పర్యటనానుభవాలు

విశాఖపట్నం, జూన్ 28: బాలచెరువు ప్రాంతంలో ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పనున్న ప్రాంతంలోని 10 గ్రామాల ప్రజల జీవితం త్రిశంకు స్వర్గంలా వున్నట్లుగా వుంది. అటు ఉక్కు ఫ్యాక్టరీ రావడంగాని లేక సహాయ కార్యక్రమాలు అమలు జరగటంగాని లేకుండున వరుసగా పలు సంవత్సరాలుగా అనావృష్టితో బాధపడుతున్న ఈ గ్రామాల ప్రజలు దుర్భర జీవితం అనుభవిస్తున్నారు.

నిన్న ఈ ప్రాంతాలలో పర్యటించిన విలేఖరుల బృందం అనేక చెరువులు, బావులు ఎండిపోవడం, రోడ్లు అధ్వానంగా వుండటం కనిపించినది.

అక్కడ చెప్పుకో తగిన సహాయ కార్యక్రమాలను చేటిని చేపట్టలేదు. ఎందుకంటే అక్కడచేసే ఖర్చు అంతా వృధా అవుతుంది. ఆ గ్రామా లున్నచోట్ల ఉక్కుఫ్యాక్టరీ నిర్మిస్తారు.

పనిలేదు

ఉక్కు ఫ్యాక్టరీ స్థలం వద్ద నిర్మాణ కార్యక్రమం ఏమీ జరగటంలేదు. విలేఖరులకు అక్కడ "పైలాన్" మాత్రం వుంది. అదీ పడిపోతున్నది. 1970 లో శ్రీమతి ఇందిరాగాంధీ ఈ "పైలాన్" ఆవిష్కరించారు.

1966 నాటి ధరలకు స్వాధీనం చేసుకున్న భూములకు గాను తమకు నష్ట పరిహారంగా చెల్లిస్తామని ప్రభుత్వంఅన్నదనిఆగ్రామాలలోని ప్రజలు చెప్పారు. అప్పుడు ఎకరా రు. 500 లు, రు. 600 లు వుండగా ఈనాడు రు. 10 నుండి రు. 30 వేల వరకూ వుంది.

చాలామందిరైతులకు ఎకరంకన్న తక్కువ భూమి వుంది.

విలేఖరులు గంగవరం, నెల్లిముక్కు, సిద్దేశ్వరం మొదలైన గ్రామాలలో పర్యటించారు.

గంగవరంలో సర్పంచ్, పెద్దలు తమను తొలగించరాదని అన్నారు.

నెల్లిముక్కువద్ద సర్పంచ్, పెందుర్తి సమితి ఉపాధ్యక్షుడు శ్రీ భూలోకరెడ్డి మాట్లాడుతూ 20 ఏండ్లుగా సాగు చేస్తున్నప్పటికీ భూములకు పట్టాలు లేనివారు చాలామంది వున్నారని అన్నారు.

ఉక్కుఫ్యాక్టరీ నిజంగా వస్తుందా?

ఉక్కు ఫ్యాక్టరీ నిజంగా వస్తుందా? అది వచ్చినా నిర్మాణంసని ప్రారంభించిన 8 సంవత్సరాలకు గాని ఉత్పత్తి ప్రారంభించదు. ఇప్పటి నుంచీ సహాయ కార్యక్రమాలు అమలు జరపకుండా మమ్మల్ని ఎందుకు శిక్షించడం? అని గ్రామస్తులు చాలాచోట్ల ప్రశ్నించారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ టి. విశ్వనాథం, భూములకు ఇప్పుడు ఇస్తున్న ధరలకన్న మూడురెట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. లేదా — వారికి వ్యవసాయానుకూలమైన భూములు, మంచినీటి సదుపాయం, సేద్యపు సౌకర్యాలు కలుగచేసి కుటీరాలు నిర్మించుకోడానికి సహాయపడాలని కోరారు.

6 గుణకారి మందులు
జలుబులకు
జోరైన చికిత్స
రబెక్స్

అతి త్వరగా జలుబును పోగొట్టుటకు—ముక్కు దిబ్బడను పోగొట్టుటకు, రొమ్ములో బిగువును విడగొట్టుటకు, దేహంలో వేడిని హెచ్చించుటకు —ప్రత్యేకంగా సూత్రీకరించబడింది.

జలుబులు చేయకమానవు—జలుబులను పోగొట్టక మానదు రబెక్స్

20 గ్రాముల మరియు 65 గ్రాముల సీసాలలో, 6 గ్రాముల డబ్బాలలో దొరకును.

కేంఫర్—కర్పూరము: నట్‌మెగ్—జాజి

everest/616a/ACW/(T)

లోక్‌సత్త చదవండి.
అనన్య సామాన్యమైన ప్రచారంతో
మరాఠీ దినపత్రిక

రేడియో

శనివారం జూన్ 30
శక 1895 ఆషాఢ 9

హైదరాబాద్ ఎ.405.4 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, 6—04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ, 6—10 భక్తిరంజని, శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, 6—45 వార్తాగోష్ఠి, 7—04 కార్యక్రమ వివరణ, 7—15 క్లారినెట్, వేణువు, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 చిత్రసీమ, 8—20 విజయవాడ వలె. మధ్యాహ్నం: 12—40 కార్మికుల కార్యక్రమం, 1—10 గానసుధ, 1—30 క్లారినెట్, వేణువు, 2—10 చిత్రసీమ. సాయంత్రం: 5—30 లలిత సంగీతం 5—55 సుఖసంసారం, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—25 ప్రసార విశేషాలు, 6—30 గ్రామసీమలు, 6—55 సేద్య సమాచారం, 7—00 అనగ అనగ కథానిక, 7—15 ఇల్లూ వాకిలి, 7—45 వార్తావాహిని, 8—00 మీరు కోరిన పాటలు, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము రసిక్‌లాల్ జి. అంధారియా: గాత్రం 11—04 ప్రసార సమాప్తి.

విజయవాడ ఎ 357.1మీ

ఉదయం: 5—55 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, 6—04 భక్తిరంజని శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం అన్నమాచార్య కీర్తన, 7—04 ప్రసార విశేషాలు, 7—15 పాలవెల్లి, 7—40 ప్రాంతీయ వార్తలు, 8—20 శృంగారం శేషాచార్యులు: వీణ. మధ్యాహ్నం: 11—45 చిత్రతరంగిణి, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 పసిడి పంటలు, 1—20 చిత్ర తరంగిణి, 1—30 ధర్మ సందేహాలు, 2—10 శృంగారం శేషాచార్యులు: వీణ. సాయంత్రం: 5—30 హైదరాబాద్ వలె, 5—55 సుఖసంసారం, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 స్థానిక ప్రకటనలు, 6—20 లలిత సంగీతం, 6—30 నవీరన్, 6—45 కబుర్లు, 6—55 సేద్య సమాచారం, 7—00 రస మాధురి, 7—15 పంటసీమలు, 7—45 వార్తావాహిని, 8—00 యువభారతి, 8—30 లలిత సంగీతం, 9—15 హైదరాబాద్ వలె, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, 11—04 ప్రసార సమాప్తి

మద్రాసు-ఎ 416.7 మీ.

ఉదయం: 5—55 వందేమాతరం, మంగళధ్వని, 6—04 కురళముదం, 6—10 తుదిప్పాడల్‌గళ్, 6—35 సంగీతామృతం కమల్ కైలాసనాథన్, నేదునూరి కృష్ణమూర్తి, 7—00 తనిఆవనం: ఇళైపాడకోగళ్, 7—25 వాద్య సంగీతం, 7—45 గాత్రం, 9—04 చిత్రగానం. మధ్యాహ్నం: 12—04 గాత్రం, 12—50 గీత మంజరి, 1—04 ఆర్. కోమలపల్లి, 1—30 చిత్రగానం, 2—10 వాద్యగోష్ఠి, 2—30 ఆర్. కోమలపల్లి, 3—04 పద్మా రాజశేఖరన్: వీణ, 3—30 గాత్రం 4—45 పద్మా రాజశేఖరన్: వీణ. సాయంత్రం: 5—04 రామనాథపురం వి వెంకటాచలం, 6—05 చిత్రగానం, 6—15 వాద్యగోష్ఠి, 7—00 చిత్రగానం, 8—30 ఇన్నిశై: మైసూరు వి. దొరైస్వామి అయ్యంగార్: వీణ, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, 11—04 ప్రసార సమాప్తి

మద్రాసు-బి 211.3 మీ.

ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—05 తె. వా., 7—45 హిందూస్థానీ సంగీతం. మధ్యాహ్నం: 12—30 తె. వా., 4—13 కార్యక్రమ వివరణ, సాయంత్రం: 6—30 రసమయి, 7—04 కార్యక్రమ వివరణ, 7—05 తె. వా., 7—15 ఇళయభారతం, 8—30 మద్రాసు ఎ వలె, 11—00 ప్రసార సమాప్తి.

పెండ్యాలచే జనరంజని నిర్వహణ

విజయవాడ, జూన్ 28: ప్రముఖ సంగీత దర్శకుడు శ్రీ పెండ్యాల నాగేశ్వరరావు జూన్ 30 న రాత్రి 8—30 గంటలకు వివిధ భారతి ద్వారా ప్రసారం అయ్యే జనరంజని ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తారు.



అందమైన వజ్రములు
ద్విగుణీకృతమైన
ఆనంద మిచ్చే బహుమతి...
అది మంచిదై వుండాలి
పైగా మీచే యివ్వబడింది
శ్రేష్ఠమైన వజ్రములకు
పేరు పొందిన
బాపాలాల్ & కంపెనీ
నగలు చేయువారు, రటన్ బజారు, మద్రాస్-3.

రేడియో డీలర్లు గమనించండి!
టోక్యో బజాజ్



1 బ్యాండ్ నుంచి
5 బ్యాండ్ల వరకు.
బ్యాటరీ ఏసి/డి. సి మెయిన్సు
ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ
రేడియోలు, ట్రాన్సిస్టర్లు
విక్రయిస్తున్నది.

పోర్టబుల్ మోడల్, చాలా చాలా చౌక. ఆకర్షణీయమైన 40 ప్రత్యేక మోడల్స్.
జపాన్ సాంకేతిక సహకారం కంట్రోల్స్ క్రింద ఉత్పత్తి చెయ్యబడుతున్నది
సౌత్ ఇండియాకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు
టోక్యో బజాజ్ ఎలెక్ట్రానిక్స్
అబిద్ రోడ్ (చందర్‌ఘాట్, హైస్కూల్ లేన్)
హైదరాబాద్-500001 (ఎ. పి.) ఫోన్: 34189.
ప్రాతినిధ్యం లేని ప్రాంతాలలో ఆకర్షణీయమైన షరతులు నిబంధనలపై డీలర్లు కావలెను. డీలర్‌షిప్‌కు దరకాస్తు చెయ్యండి.

ది ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

జిల్లా అధికారి వారి కార్యాలయము,
పి. బి, నెం. 30; సుబ్బలక్ష్మి నగర్,
విశాఖపట్నం-4.

నెం. ఇ6(3)/73. తే. 23.6.1973.

వేలం నోటీసు

ఈదిగువ నుదహరించిన చినిగిన గోనెలు మొదలగునవి ఆయా రోజులలో వేలము వేయుబడును.

వేలము విశాఖపట్నం ఆహారసంస్థ పోర్టువద్ద నున్న గోదాములలో వేయుబడును.

వ. నెం.	వస్తువు పేరు.	సుమారుసంఖ్య	వేలము తేదీ
1.	బి. టు. పెద్ద గోనెలు.	16,000	9.7.73
2.	అమెరికన్ గోనెలు.	2852	
3.	ఎరువుల గోనెలు (అమ్మోనియం ఫాస్ఫేట్)	14,600	10.7.73
4.	ఎరువుల గోనెలు.	55,8000	
5.	బి. టు. చిన్న గోనెలు.	54,000	11.7.73
6.	కార్బపోయట పాల పేపరు.	1100	12.7.73
7.	గ్యాసు ప్రూఫ్ కవర్లు.	20	
8.	హూవు ఐరను.	230 కె.జి.	
9.	ఇతర వస్తువులు ఇ. డి. వి. సి. డ్రమ్ములు.		

కావలసినవారు ప్రతీ పనిచేయు రోజున ఉ. 10 గం. నుండి సాయంత్రం గం. 4 వరకు తనిఖీ చేసుకొనవచ్చును. మిగిలిన వివరములకు ఈక్రింది వారిని సంప్రదించవలెను.

(జి. డి. ప్రభాకరరావు)
జిల్లా అధికారి. 25—6—73

రైతులకు సలహాలు

రాయలసీమ (కర్నూలు జిల్లా)లో నాటు పొగాకు పండించు పద్ధతులు



మీరు పండించే నాటు పొగాకు పంట యొక్క నాణ్యతనీ, దిగుబడినీ పుష్కలంగా వృద్ధి చేసుకోవచ్చు, మీరు గనక యీ క్రింద చెప్పబడిన పద్ధతులను విధిగా అనుసరిస్తే. కర్నూలు ప్రాంతంలోని భూములలో జరిపిన పరిశోధన, పరిశ్రమ వలన కలిగిన అనుభవం ఫలితంగా యీ పద్ధతులు రూపొందించబడ్డాయి.

నారుమళ్ళు: సరియైన భూమినే ఎన్నుకోండి—ఎన్నుకొన్న భూమికి

i) నారు పెరిగినంత కాలం నీరు లభ్యం అయ్యేలాగ చూడండి.

ii) నారుమళ్ళు తయారు చేసేటప్పుడు మాత్రం నీటిని యింకకుండా ఉండేలాగ చూడాలి. లేకపోతే, వర్షం పడినప్పుడు బ్లైటు (BLIGHT), మాగుడు తెగులు నారునంతటినీ పాడు చేయవచ్చు.

నారుమడిలో హెక్టారుకు 12 టన్నుల చొప్పున పెంటనూ, దీని తోబాటు ఎక్కువ పాస్ఫేట్ పాళ్ళుగల రసాయనిక ఎరువునూ వేసి నారు మళ్ళను తయారు చెయ్యండి.

ఐ.ఎల్.టి.డి. వారి వద్ద నుంచి లభ్యమయ్యే శ్రేష్ఠమైన పొగ విత్తులను మాత్రమే, హెక్టారుకు 2 కిలోగ్రాముల చొప్పున వెయ్యండి. వాతావరణం బాగా వేడిగా ఉంటే, విత్తనములను మూడు కిలోగ్రాముల దాకా పెంచండి. కావలసినదానికన్న ఎక్కువగా మొలకెత్తిన నారును, సాధ్యమైనంత త్వరలో తీసివేసి పలచన చెయ్యండి. జూలై ఆఖరి వారంలో మొదలు పెట్టి, జూలై మొదటి వారంలోగా విత్తనాలు చల్లటం పూర్తి చెయ్యండి.

సూచన: తడిగా ఉన్నప్పుడూ, అంతకు ముందూ, బోర్డో (BORDEAUX) మిశ్రమం వంటి మందుల్ని నారుమళ్ళలో చల్లండి.

భూమిని ఎన్నుకోనుట: నాట్ల కోసం ఎక్కువ లోతుగల నల్లరేగడి భూములనే ఎన్నుకోండి. దిగువగా ఉన్న భూములలోనూ, చవుడు భూములలోనూ, నాటు పొగాకును సాగు చేయకండి. ఎర్రరేగడి భూములు నాటు పొగాకు సేద్యానికి అనుకూలమైనవైనా, పిటిలో ఎక్కువ దిగుబడి రాకపోవచ్చు.

పంట మార్పిడి: క్రిందటి ఏడు పొగాకు పండించిన భూమిలో, మళ్ళీ యీ ఏడు పొగాకు పండించకండి. దీనివలన పీడలు, చీడలు, ముఖ్యంగా మల్లెపోడు తెగులు తగిలే ఆస్కారం ఉంది.

వేరుశెనగ, పెసర, యింకా యితర పప్పు దినుసులు పండించిన తర్వాత, యీ నాటు పొగాకు గనక వేస్తే బాగా పండుతుంది. జొన్నలు పండించిన తర్వాత గనక యీ పంటను వేస్తే, బాగా పెంటనూ, రసాయనిక ఎరువును వేస్తే తప్ప, నాణ్యత లోపించటమే గాకుండా, దిగుబడి కూడా దెబ్బ తింటుంది.

సాగుకు తయారు చెయ్యటం: క్రితం సారి పంట కోసిన వెంటనే భూమిని పెద్ద మడకతో లోతుగా దున్నించండి. దీనివలన పడిన వర్షం యింకి, భూమి కోసుకుపోకుండా కాపాడుతుంది. తర్వాత, ఒకటి రెండు సార్లు గొర్రుతో బాగా దున్నితే చాలు

ఎరువులు వెయ్యటం: బాగా చీకిన పెంటను హెక్టారుకు 12 టన్నుల చొప్పున వెయ్యండి, లేదా రాత్రికి 5000 గొర్రెల చొప్పున పొలంలోకి తోలండి. కర్నూలు ప్రాంతపు భూములలో ఫాస్ఫేట్ పాళ్ళు తక్కువ గనక, చీకిన పెంటతోబాటు హెక్టారుకు 125 కిలోగ్రాముల సూపర్ ఫాస్ఫేట్ గనక వేస్తే, చాలా మంచి ఫలితాల్ని సాధించవచ్చు.

పంట మార్పిడి ప్రకారం, రసాయనిక ఎరువును వెయ్యండి: వేరుశెనగ తర్వాత గనక పొగాకు పండిస్తే—హెక్టారుకు 125 కిలోగ్రాముల అమోనియమ్ ఫాస్ఫేట్‌ను (18 : 46) 50 కిలోగ్రాముల పొటాసియమ్ సల్ఫేట్‌తో కలిపి వెయ్యాలి.

జొన్న తర్వాత గనక పొగాకు పండిస్తే—హెక్టారుకు 175 కిలోగ్రాముల అమోనియమ్ ఫాస్ఫేట్‌ను (28 : 28), 50 కిలోగ్రాముల పొటాసియమ్ సల్ఫేట్‌తో కలిపి వెయ్యాలి.

ఇతర పంట మార్పిడులకు—హెక్టారుకు 125 కిలోగ్రాముల అమోనియమ్ ఫాస్ఫేట్‌ను (28 : 28) 50 కిలోగ్రాముల పొటాసియమ్ సల్ఫేట్‌తో కలిపి వేస్తే చాలు.

రసాయనిక ఎరువును నాగటి బొళ్ళలో, నాట్లకు కనీసం 3 నుంచి 4 వారాల ముందుగా, అంటే జూలై చివర నుంచీ, ఆగష్టు మొదలు లోపల కాలంలో వెయ్యాలి.

మొక్క నాటటం: పొగ నారును ఆగష్టు మధ్య నుంచి సెప్టెంబరు మధ్యలోగా నాటవచ్చును గాని, మంచి ఫలితాల కోసం, ఆగష్టు ఆఖరు వారం, సెప్టెంబరు మొదటి వారం మధ్యగల పక్షం రోజులలో నాటటం మంచిది. దృఢమైన, గట్టి, చీడలూ, పీడలూ సోకని నారునే నాటండి.

మొక్క నాటిన 10 రోజులలోగా మణియాదలు పూర్తి చెయ్యండి. నారు బలంగా నాటు కోవటం కోసం, తీవ్రమైన నష్టం కలిగించే (MILLI PEDS) రోకడిబండ పురుగులను చేతితో ఏరి వెయ్యాలి. లేదా వేరే రకంగా నివారించాలి.

అంతర కృషి: మొదట కొయ్య నాగలితో దున్ని అంతర కృషి చెయ్యాలి. కొయ్య నాగలితో దున్ని, ఇనపరేకులుగల నాగలితో దున్నాలి. తేమను భూమిలో పదిల పరచటం కోసం, భూమిలోని పగుళ్ళను పూడ్చాలి. మట్టి పట్టి పాడైన క్రింది ఆకులను (SAND LEAVES) తీసి వెయ్యాలి. పువ్వు పూసే ముందే మల్లెపోడును (బోక్రాలు) ఎప్పటికప్పుడు తీసివేసి పాతి పెట్టండి.

తలకొట్టుట: మొగ్గ రాగానే, 16 ఆకులను వదిలి, తల కొట్టాలి. వెంటనే రెద్ద తియ్యాలి. (పువ్వును తెంపి వెయ్యాలి). లేకపోతే తలకొట్టటం వలన వచ్చే పూర్తి ప్రయోజనం ఉండదు.

ఆకు రెలుచుట: మూడు దశలలో, క్రమమైన పద్ధతిలో ఆకు రెలచండి. పక్వానికి వచ్చిన ఆకులను మాత్రమే రెలచండి.

ప్రొద్దున్నే ఆకు రెలిచి, కట్టటం కోసం, వెంటనే నీడలోకి చేర వెయ్యండి. ఆకు విరిగి దెబ్బ తినకుండానూ, ఎండ తగలకుండానూ కాపాడండి

పశువులకు దూరంగా, నీడగల ప్రదేశంలో దీనిని ఉంచటం కోసం అరలను ఏర్పాటు చెయ్యండి వర్షం వలన పొగాకు పాడుకాకుండా జాగ్రత్తలు తీసుకోండి

మండె వెయ్యటం: ఆకు మధ్య భాగం (కాడ) పూర్తిగా ఆరిపోగానే, మండె వెయ్యాలి. మొదట్లో అరలలో నుంచి పొగాకును కృత్రిమ పద్ధతిలో తయారు చేయబడకుండా బయటకు తీయవచ్చును గాని, తర్వాత మాత్రం కృత్రిమ పద్ధతిలో పొగాకు తయారు చెయ్యటం అవసరం కావచ్చు. సరియైన పద్ధతులను గూర్చి ఐ.ఎల్.టి.డి. వారి విస్తరణ శాఖ సిబ్బంది మీకు సహాయపడటానికి ఎప్పుడూ సంసిద్ధులుగా ఉంటారు.

తేమ అంతటా సమంగా ఉండటం కోసం, ఎక్కువ వేడి ఉత్పత్తి కాకుండా ఉండటం కోసం, ఆకుల మండెలను తిప్పాలి. మండె వెయ్యటం కోసం పొగాకును కృత్రిమ పద్ధతిలో తయారుచేసినప్పుడు యీ విధంగా చెయ్యటం చాలా ముఖ్యం. మండెలు అవసరమైనంతగా ఆరిన తర్వాత, పొగాకును మార్కెట్‌కు తీసుకు వెళ్ళే ముందు, అది ఎక్కువగా ఆరిపోకుండా ఉండటం కోసం, వాటిని మూయబడిన చీకటి గదిలో, జొన్న గడ్డి అనరాగా పెట్టి, ప్లాస్టిక్ షీట్‌తో వాటిని కప్పాలి.

మార్కెటింగ్: క్రమమైన పద్ధతిలో పొగాకును బేళ్ళలో కట్టాలి.

పీడలు, తెగుళ్ళు: పీడలు, తెగుళ్ళ నివారణ కోసం, ఆమోదించబడిన క్రిమి సంహారక మందులనే వాడండి. ఈ విషయంలో ఐ.ఎల్.టి.డి వారి విస్తరణ శాఖ సిబ్బంది సలహాలని పొందండి.

పొగాకు పండించే రైతుల సదుపాయం కోసం,
ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్
వారిచే ప్రచురింపబడినది.

ఐ.ఎల్.టి.డి పొగాకు శాస్త్రీయ వ్యవసాయిక పద్ధతులకు మూలాధారము



UILTS 12 TL

ఈ ప్రకటనను కత్తిరించి మీ ఉపయోగం కోసం జాగ్రత్తగా భద్రపరచుకోండి.

జూలై 5 ఉదయం ఆటతో విడుదల!

అంజలీ పిక్చర్స్ కంబైన్స్ సమర్పించు:

భక్త తుకారాం

ఈస్ట్‌మన్ కలర్



దర్శకత్వం: వి. మధుసూదనరావు

నిర్మాత-సంగీతదర్శకుడు: ఆదినారాయణరావ్

మాటలు: వేటూరి

పాటలు: కృష్ణశాస్త్రి, దాశరథి, నారాయణరెడ్డి, ఆత్రేయ, వేటూరి

ఫొటోగ్రఫీ: V.S.R స్వామి W.I.C.A.S కళ: జి.వి.సుబ్బారావు, వాలి

నృత్యాలు: హీరాలాల్ ఎడిటింగ్: N.S.ప్రకాశం

లక్ష్మీ పిలింస్

విజయవాడ, గుంటూరు, తెనాలి, రాజమండ్రి, విశాఖపట్టణంలలో సంయుక్త 3 వ వారం

2 వ వారం

సీతారామాంజనేయ మూవీస్

నిండుకుటుంబం



నిర్మాత: అమరారామసుబ్బారావు

దర్శకత్వం: పి.సాంబశివరావు

సహకారనిర్మాత కొవిశెట్టి శివప్రసాద్

సంగీతం: యస్.రాజేశ్వరరావు



ఆంధ్ర: శ్రీకళ్యాణీ పిక్చర్స్

సీడెడ్: విజయశ్రీ పిక్చర్స్

మైసూర్: యం.యస్.కంబైన్స్

నైజాం: పి.యస్.ఆర్.పిక్చర్స్

విశాఖ శ్రీకాకుళం: బరస్సా ఇనార్త్;

విశాఖపట్నం బర్మారిసాత్రియేట్సు రిలీజ్.

VIJAYA

ఈ చిత్రముపై వ్యాసరచన పోటీలు ఫిలిం కల్చరల్ అసోసియేషన్, గుంటూరువారు నిర్వహించుచున్నారు. యిందు పాల్గొనదలచినవారు చిత్రముపై వ్యాఖ్యలు, విమర్శలు, 22-7-73 తేదీలోగా సెక్రటరీ, ఫిలిం కల్చరల్ అసోసియేషన్, కుమార్ బిల్డింగ్స్, కన్యాకారితోట, గుంటూరు-4 వ వ్యాసములు తెలుగులో వ్రాసి పంపవలెను. ఉత్తమ వ్యాఖ్యలకు బహుమతులు యివ్వబడును.

Printed and Published by MADABHUSHI KRISHNASWAMI on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA. VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE
ఉదయం
THE LARGEST CIRCULATED TELUGU DAILY ★★
Regd. No. H-6

'సంతానములేనివారికి' మహత్తరఅవకాశం
ది. 2.7.73 మొదలు 4.7.73 వరకు విజయవాడలో బృందావన్ లాడ్జిలో డా.జి. అంకమ్మరావు ఎ. ఆర్. ఎ. పి. గారు ప్రత్యక్షంగా చూచి అవుషధమివ్వగలరు.
స్త్రీలకు 3మా. సరిపడు అవుషధం రు. 80 నరములబలహీనత, జీవకణములు సరిగా లేనిపురుషులకు 1 నెల అవుషధము: రు. 65 పూర్తి వివరములకు 0.25 పై స్టాంపుపంపవలెను.
డాక్టరు జి. అంకమ్మరావు, ఎ.ఆర్.ఎ.పి.
పేరాల, చీరాల (పోస్టు) ప్రకాశం (జిల్లా)

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు
సంపుటి : 38 సంచిక : 161 విజయవాడ 30-6-1973 శనివారం 8 పేజీలు 16 పైసలు

కోరుకొండ సైనికస్కూలు ప్రవేశ పరీక్షలకు
శిక్షణ నిచ్చుటలో 12 సం. గా ప్రసిద్ధి గాంచిన ఆదర్శ గురుకుల విద్యా-సంస్థ. ఇంటిని మరపించు చక్కని హాస్టలు వసతి.
1973 ఫలితములు 91% అడ్మిషన్లు ప్రారంభమైనవి.
శ్రీ విద్యా విహార్ నవభారత కంపెనీ గెస్టుహౌస్ వద్ద రింగురోడ్డు, గుంటూరు—4.
ఇంకను బుసినాలీ, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్సు, డూరాడూన్ మిలిటరీకాలేజి, ఎన్. డి. ఏ, ఆర్మీ నేవీ ఎయిర్‌ఫోర్సు ప్రవేశపరీక్షలు.
ప్రిన్సిపాల్ : యం. వి. పూర్ణచంద్రరావు, బి. ఎ., బి. టి.

ఆంధ్రసమస్యపరిష్కారానికి రాజమల్లువర్గం ముసాయిదా పథకం

రు. 200 కోట్లతో వెనుకబడినప్రాంతాల అభివృద్ధితోపాటు, అందరికీ సమంగా ఉద్యోగావకాశాలు ఉండాలని సూచన

కేంద్రనాయకులరాకసందర్భంగా హైదరాబాద్‌లో రాజకీయసంచలనం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 29;

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రు. 200 కోట్లు కేటాయించాలని, ఎట్టిషరతులు లేకుండాఅన్ని ప్రాంతాలవారిని సమానంగా ఉద్యోగావకాశాలు కల్పించాలని సూచిస్తూ రాష్ట్ర సమైక్యత పరిరక్షణకు తెలంగాణా సమైక్యవాద నాయకులు శ్రీ రాజమల్లు, శ్రీ జలగం వెంగళరావులు కేంద్రానికి ఒక ముసాయిదా పథకాన్ని సమర్పించినట్లు తెలుస్తున్నది.

రాష్ట్రపతిపాలన రద్దు అయి, ప్రజాప్రభుత్వం ఏర్పడే పక్షంలో లెజిస్లేచర్‌పార్టీ నాయకత్వంలో మార్పురావడం తథ్యమని, ఎట్టి పరిస్థితులలోను ప్రస్తుత నాయకుడు కొనసాగే అవకాశం లేదని తెలుస్తున్నది.

తెలంగాణా కాంగ్రెసు సమైక్యవాదులలోని రెండు వర్గాలవారు ఢిల్లీలో శ్రీ కె. సి. పంత్‌తోను, ఇతర కేంద్ర నాయకులతోను చర్చలు జరిపిన పిమ్మట నేడిక్కడకు తిరిగి వచ్చారు.

ప్రాంతీయ సంఘం చైర్మన్ శ్రీ కె. రాజమల్లు, మాజీ మంత్రులు శ్రీ జలగం వెంగళరావు, పి. నరసారెడ్డి, షరతులు వుండరాదంటున్న వర్గం జి. రాజారాం, యం. మాణిక్‌రావు, డిప్యూటీ స్పీకర్ సి. జగన్నాధరావు షరతులు వుండాలన్న వర్గం ప్రభృతులు ఢిల్లీలో వారంరోజులపాటు కేంద్ర నాయకులతో చర్చలు జరిపారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు రేపు ఇక్కడకు తిరిగి రానున్నారు.

దక్షిణ మండలి సమావేశానికి హాజరయే నిమిత్తం కేంద్ర హోం మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ రేపు ఇక్కడకు వస్తున్నప్పటికీ, ఇక్కడ రాష్ట్ర సమస్యపై సమగ్రంగా చర్చలు జరపడానికి వ్యవధి వుండకపోవచ్చునని, అందువల్ల చర్చలు జరిగే సూచనలు లేవని తెలుస్తున్నది.

ఉభయపక్షాల [illegible] రాజకీయ సంక్షోభం పరిష్కారానికై, అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని రూపొందించే లక్ష్యంతో, తెలంగాణా కాంగ్రెసు సమైక్యవాదులందరితోను వచ్చే నెలలో కేంద్ర నాయకత్వం మరొక పర్యాయం చర్చలు జరపవచ్చు.

తెలంగాణా కాంగ్రెసు సమైక్యవాదులలో ప్రతిపాదనలను లిఖిత పూర్వకంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్‌కు సమర్పించడం జరిగింది.

సమైక్య రాష్ట్రానికి అవరోధంగా వున్న ప్రాంతీయ సంఘం, ముల్కీ రూల్సు వంటి అన్ని అంశాలను రద్దుచేయాలని శ్రీ కె. రాజమల్లు నాయకత్వంలోని వర్గం కోరగా, మాజీ మంత్రి శ్రీ జి. రాజారామ్ వర్గం మాత్రం ముల్కీ నిబంధనలను తెలంగాణా జిల్లాలకు మాత్రమే పరిమితం గావించి, రాష్ట్ర రాజధానిని స్వేచ్ఛా మండలంగా చేయాలని సూచించడం జరిగింది. ప్రాంతీయ సంఘం రద్దు ప్రతిపాదనను ఈ వర్గం గట్టిగా వ్యతిరేకిస్తున్నది. ఈ వర్గం చేసిన ప్రతిపాదనలను మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మద్దతు వున్నట్లు తెలుస్తున్నది.

రాజీ పథకం

అందువల్ల ఈ రెండు వర్గాలు సమర్పించిన పథకాలను సమన్వయపరచి, కొత్త పథకాన్ని రూపొందించే కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రిత్వశాఖ నిమగ్నమై యున్నదన్న తెలుస్తున్నది. కొత్త పథకం అభిప్రాయాలను పూర్తిగా సంతృప్తి పరచకపోయినప్పటికీ, ఉభయ ప్రాంతాల ప్రజల గౌరవ ప్రతిష్టలకు భంగం కలిగించబోదని తెలుస్తున్నది.

మిగతా 2వ పేజీలో

ఛలే - ఛలే

అయ్యా! ఇక్కడ సమస్యలేవీ లేవండీ ఆహార ధాన్యాలు ప్రజలకు కష్టం లేకుండానే దొరుకుతున్నాయి.

కెనడా, యుగోస్లావియా దేశాలలో 12 రోజులపాటు పర్యటించి ప్రధాని ఇందిరాగాంధి 27న తిరిగి ఢిల్లీ వచ్చినప్పుడు పాలం విమానాశ్రయంవద్ద హోంమంత్రి ఉమాశంకర్ దీక్షిత్ పూలగుత్తిని అందజేస్తున్న దృశ్యం. శ్రీ కరణ్ సింగ్, ఇతర ఉన్నతాధికారులను చిత్రంలో చూడవచ్చు.

ఉపాధ్యాయుల సమ్మె విరమణకు తిరిగి శ్రీ శరీన్ విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 29 : ఆంధ్ర ప్రాంతంలోని ఎయిడెడ్ కళాశాల అధ్యాపకులు తమ విధులకు హాజరు కావలసిందిగా ప్రభుత్వం నేడు మరొకసారి విజ్ఞప్తిచేసింది. ఆంధ్రప్రాంతం కాలేజీలలోని విద్యార్థులు, ప్రత్యేకించి రానున్న 15 రోజులలో ఫైనల్ పరీక్షలు వ్రాయనున్న విద్యార్థుల విషయంపట్ల ప్రభుత్వం చాలా ఆందోళన చెందుతున్నదని గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్ నేడు పత్రికా విలేఖరులతో అన్నారు. అధ్యాపకుల అత్యవసర అభ్యర్థనలను లోగడే ప్రభుత్వము తీర్చింది అని, కాలేజీలకు ఎంత సహాయము చేయాలో నిర్ధారిస్తున్నారని, ఈ కాలేజీలలో బకాయిలు ఇవ్వవలసి వుంటే ప్రభుత్వము తాత్కాలికంగా అడ్వాన్సు మొత్తాలు చెల్లిస్తుందని శ్రీ శరీన్ అన్నారు. త్వరలో ఈ మేరకు ఒక ప్రకటన వెలువడుతుందని ఆయన అన్నారు.

4వ తరగతి సిబ్బందికి శలవులు

ఇతర ఉద్యోగులతో సమానంగా హెచ్చింపు

హైదరాబాద్, జూన్ 29: నాల్గవ తరగతికి చెందిన శాశ్వత ఉద్యోగుల సర్వీసు నిబంధనలను మెరుగు పరిచే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం, వారికి ఇతర ఉద్యోగులవలెనే శలవు (ఎర్న్‌డ్‌లీవు) సౌకర్యాన్ని కలిగించాలనినిర్ణయించింది. 15 సంవత్సరాలుగాని, అంతకు పైగాగాని సర్వీసువున్న శాశ్వత నాల్గవ తరగతి ఉద్యోగులకు ఇతర ఉద్యోగుల వలెనే 1/11 వంతున జీతంమైన శలవు లభిస్తుంది. అంతేకాక ప్రస్తుతంలో వలె 50 రోజులుకాక, ఒకే పర్యాయం 60 రోజుల వరకు శలవు తీసుకొనవచ్చు అని రాష్ట్ర గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్ లేఖరుల సమావేశంలో వెల్లడించారు.

ఇంతవరకు నాల్గవ తరగతి ఉద్యోగులకు 1/22 వంతున మాత్రమే శలవు లభిస్తున్నది.

మద్రాసు, జూన్ 29: రాజభవన్ ప్రధాన ద్వారం ఎదుట శుక్రవారం ఉదయం నిరాహార దీక్ష ప్రారంభించడానికి ప్రయత్నించిన 6గురు ఆనందమార్గ్ కార్యకర్తల్ని పోలీసులు నిర్బంధంలోకి తీసుకొన్నారు.

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ ఓజా రాజీనామా

పార్టీశ్రేయస్సుదృష్ట్యా పదవినుంచి నిష్క్రమణ: త్వరలోనే నూతననాయకుని ఎన్నిక

అహమ్మదాబాద్, జూన్ 29 గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ ఘనశ్యామ్ ఓజా [illegible] తన పదవికి [illegible] రాజీనామా [illegible] గత ఐదు నెలలుగా పార్టీ నాయకత్వంలో మార్పును కోరుతున్న అసమ్మతి వర్గీయుల అభ్యర్థనపై చెలరేగుతున్న రభస ఒక కొలిక్కి వచ్చింది.

నేటి ఉదయం ఢిల్లీనుంచిరాగానే గవర్నర్‌కు రాజీనామా లేఖను సమర్పించిన శ్రీ ఓజా ఆ తర్వాత విలేఖరులతో మాట్లాడుతూ శాసన సభాపార్టీ నూతన నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరగడానికి తాను తోడ్పడగలనని తెలిపారు.

శ్రీ ఓజా సతీసమేతంగా నేటి ఉదయం ఢిల్లీ నుంచి ఇక్కడకు రాగానే, నేరుగా రాజభవన్‌కు వెళ్ళి రాష్ట్ర గవర్నర్ శ్రీ కె. కె. విశ్వనాధన్‌కు తమ రాజీనామా లేఖను సమర్పించారు. ఆయన గవర్నర్‌తో 25నిముషాలపాటు సంప్రదింపులు జరిపారు. గవర్నరు ఆ రాజీనామాను ఆమోదించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగే వరకూ పదవిలో వుండవలసిందిగా శ్రీ ఓజాను కోరారు.

ఆ తర్వాత వారుభయులు పోటోగ్రాఫర్లు పోటోలు తీసుకోడాని వీలుగా నిలుచున్నారు.

విమానాశ్రయంలో శ్రీ ఓజాకు నలుగురు అసమ్మతివర్గీయులు మినహా మిగిలిన మంత్రులందరూ స్వాగతం చెప్పారు. 30 మంది కాంగ్రెస్ శాసనసభ్యులు కూడా [illegible].

పార్టీలో [illegible] ప్రభుత్వానికి నాయకుడైన శ్రీ ఓజా పార్టీలో ఇంత కలహాలవల్ల [illegible] వచ్చింది. శాసనసభా పార్టీలో బలంలేక పదవి నుంచి నిష్క్రమించిన రాష్ట్ర ముఖ్యమంత్రులలో శ్రీ ఓజా రెండవవారు. మొదట డాక్టర్ జీవరాజ మెహతా కూడా 1963లో ఇలాగే నిష్క్రమించారు.

త్వరలో నూతన నాయకుని ఎన్నిక

గవర్నర్‌కు రాజీనామా సమర్పించిన పిమ్మట శ్రీ ఓజా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తాను ఎక్కడ ఏ హోదాలో వున్న గుజరాత్ ప్రజలకు సేవ చేయుగలనని తెలిపారు.

"పార్టీ ప్రతిష్టకు కళంకం తెచ్చే ముఠా తత్వాలకు స్వస్తి చెప్పడానికి ఎంతటి మూల్యమైనా చెల్లించాలి" అని ఆయన అన్నారు.

నూతన నాయకుని ఎన్నికకు శాసన సభా పార్టీ సమావేశం త్వరలోనే జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ఎన్నిక పర్యవేక్షణకు పార్టీ అధిష్టానవర్గం ఒక పరిశీలకుని పంపుతుందని, అయితే పరిశీలకునిగా ఎవరిని పంపాలో [illegible] శ్రీ ఓజా [illegible].

అసమ్మతి వర్గీయుల ప్రదర్శనలగురించి శ్రీ ఓజా ప్రస్తావించి అది కేవలం [illegible] అన్నారు.

"నేను ఢిల్లీ వెళ్ళడాని ముందే రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నాను మార్చి20నే నేను రాజీనామాకు సంసిద్ధత వ్యక్తం చేసినందున కేవలం అధిష్టానవర్గం అనుమతికోసమే ఢిల్లీ వెళ్ళాను" అని ఆయన వివరించారు.

పదవికి రాజీనామా చేయవలసిన ముందు మంత్రివర్గ సహచరులను, ఇతరులను సంప్రదించలేదేమని ప్రశ్నించగా ఆయన ఎప్పుడు ఏ పదవి కైనా నిర్ణయించే హక్కు నాయకునిగా తనకు వుందని చెప్పారు.

"ఈ విషయంలో నేను కొందరు సహచరులకు బాధకలిగించినా, నాయకునిగా నాహక్కును వదులుకో దలచలేదు" అని ఆయన అన్నారు.

ఒక ప్రశ్నకు శ్రీ ఓజా సమాధానమిస్తూ నూతన నాయకుని పదవికోసం ఎవరు పోటీ చేస్తున్నారో తనకు తెలియదన్నారు.

(మిగతా 2వ పేజీలో)

బీహార్ ముఖ్యమంత్రిగా శ్రీ అబ్దుల్ గఫూర్

ఢిల్లీలో సుదీర్ఘ చర్చలపిమ్మట ఉభయపక్షాల అంగీకారం: కొత్తమంత్రివర్గంలో శ్రీ పాండేకు స్థానం

న్యూఢిల్లీ, జూన్ 29: బీహార్ ముఖ్యమంత్రి పదవికి రాష్ట్ర శాసన మండలి అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ గఫూర్‌ను ఎన్నుకోడానికి ఉభయ వర్గాలు ఒక అంగీకారానికివచ్చాయి.

కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాల్‌శర్మ శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, శ్రీ సిద్ధార్థ శంకర్‌రే, బీహార్ మాజీ గవర్నర్ శ్రీ డి. కె. బారువాలతో సుదీర్ఘ సంభాషణల జరిపిన పిమ్మట నేటి తెల్లవారు జామున ఈ అంగీకారం కుదిరింది.

ఆ తర్వాత మాజీ ముఖ్యమంత్రి శ్రీ కేదార్ పాండేను, శ్రీ లలిత్‌నారాయణ మిశ్రాలను పిలిపించారు. శ్రీ అబ్దుల్‌గఫూర్ కూడా వారితో వచ్చారు.

ఉభయ పక్షాలనాయకులైన శ్రీ పాండే, శ్రీ మిశ్రాలు ప్రధానికి వ్రాసిన ఒక లేఖలో శ్రీ గఫూర్‌ను శాసనసభాపార్టీ నాయకునిగా నిర్ణయిస్తే ఆయనను తాము పూర్తిగా బలపరచగలమని హామీఇచ్చినట్లు తెలుస్తున్నది.

రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభాపార్టీ జూన్ 24న సమావేశమై, శ్రీ పాండే వారసుని నిర్ణయ బాధ్యతను ప్రధానికి వదలివేసింది. కాంగ్రెసు అధ్యక్షుడు ప్రధానితో సంప్రదించిన పిమ్మట నేటి అంగీకారం గురించి ఒక ప్రకటన చేయవచ్చు.

కాంగ్రెసు అధ్యక్షుని నివాసంలో నేటి తెల్లవారు జామున మూడు గంటల వరకు జరిగిన చర్చలలో కొత్తమంత్రివర్గం ఏర్పాటు విషయమై ఒక ప్రాథమిక అంగీకారం కుదిరినట్లు తెలుస్తున్నది. పార్టీలో అన్నివర్గాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం ఇచ్చి, శ్రీ కేదార్ పాండేనుకూడా మంత్రివర్గంలో చేరడానికి ఆహ్వానించవచ్చునని తెలుస్తున్నది.

ప్రధానికి శ్రీ మిశ్రా, శ్రీ పాండేల హామీ

బీహార్ కాంగ్రెస్‌లో ఉభయ పక్షాల నాయకులైన కేంద్ర రైల్వేమంత్రి శ్రీ యల్. యన్. మిశ్రా, శ్రీ కేదార్ పాండేలు ప్రధానికి వ్రాసినలేఖలో బీహార్ కొత్త ముఖ్యమంత్రిగా శ్రీ అబ్దుల్ గఫూర్‌ను బలపరచగలమని హామీ ఇచ్చారు.

నేటి తెల్లవారు జామున వరకూ సీనియర్ కాంగ్రెస్ నాయకుల 5 గంటల పాటు సుదీర్ఘ సంభాషణ పిమ్మట వారిరువురూ ప్రధానికి ఉమ్మడిగా వ్రాసిన లేఖపై సంతకాలు చేశారు.

తాము శ్రీ గఫూర్ అభ్యర్థిత్వానికి మద్దతులమని, శ్రీమతి ఇందిరాగాంధి తుది నిర్ణయానికి బద్ధులై వుండగలమని వారు ఆ లేఖలో పేర్కొన్నారు.

పార్టీ శ్రేయస్సు దృష్ట్యా శ్రీ కేదార్ పాండే స్థానంలో ఆయన వారసుని నిర్ణయించవలసిన బాధ్యతను ప్రధానికి అప్పగిస్తూ జూన్ 24న ఎ. ఐ. సి. సి. పరిశీలకుడు శ్రీ సిద్ధార్థ శంకర్ రే సమక్షంలో జరిగిన శాసన సభా పార్టీ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించిన సంగతిని వారా లేఖలో గుర్తుచేశారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యస్. డి. శర్మ నివాసంలో గత అర్ధరాత్రి జరిగిన ఈ సమావేశంలో కేంద్ర హోంమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, శ్రీ సిద్ధార్థ శంకర్ రే, ఇటీవలవరకూ బీహార్ గవర్నర్‌గా వున్న కేంద్ర పెట్రోలియం మంత్రి శ్రీ దేవకాంత్ బరువాలు పాల్గొన్నారు.

ఈ సమావేశం గత రాత్రి 9—30 గంటలకు ప్రారంభమై నేటి తెల్లవారు జాము వరకూ జరిగింది. 12—30 గంటలకు శ్రీ కేదార్ పాండేను, ఆ తర్వాత శ్రీ యల్. యన్. మిశ్రాను పిలిపించారు.

హైదరాబాద్ మునిసిపల్‌సిబ్బందికి కరువుభత్యం హెచ్చింపు

హైదరాబాద్, జూన్ 29: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కరువుభత్యం రేట్లతో సమానంగా సిటీమునిసిపల్ ఉద్యోగులకు కరువు భత్యాన్ని హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ హెచ్చించింది. కరువుభత్యం బకాయిల్ని జూలై 6వ తేదీన చెల్లిస్తారని స్పెషల్ ఆఫీసర్ శ్రీ సి. ఎస్. శాస్త్రి నిన్న కార్మికుల సమావేశంలో చెప్పారు.

గత కొద్ది కాలం నుండి రాష్ట్రప్రభుత్వ సిబ్బందితో సమానంగా రు. 3 ల చొప్పున కరువు భత్యంపెంచాలని హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఉద్యోగులు అభ్యర్థిస్తున్నారు.

పశ్చిమ జర్మనీమార్క్‌విలువ సవరింపు

బాన్, జూన్ 29: పశ్చిమ జర్మనీ ప్రభుత్వం నేడు మార్క్ విలువను 5.5 శాతం పెంచుతూ సవరించినట్లు అధికార పూర్వకంగా ప్రకటించారు.

గోధుమ సేకరణ ధర నిర్ణయం

శ్రీ ఎ. పి. షిండే హామీ

న్యూఢిల్లీ, జూన్ 29: ఈ సీజన్‌లో గోధుమ సేకరణ ధరలో హెచ్చింపు వుండబోదని వచ్చే ఏడాది ప్రొక్యూర్‌మెంట్ ధరను నిర్ణయించే సమయంలో రైతుల శ్రేయః ప్రయోజనాలను సందర్శించడంజరుగుతుందని వ్యవసాయ శాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు హామీ ఇచ్చారు.

ఉత్తరప్రదేశ్‌లో బులంద్‌షహర్ జిల్లాలో ముండిష్యాము నగర్‌లో రైతులను వుద్దేశించి మాట్లాడుతూ శ్రీ షిండే మండీలోని మూడు అధికార ప్రొక్యూర్‌మెంటు కేంద్రాలు ఒక రోజులో 2000 క్వింటాల్స్ గోధుమలు సేకరించావుని అన్నారు. అంతవరకు ఈ జిల్లాలో గరిష్ట ప్రమాణంలో గోధుమను సేకరించారని ఆయన అన్నారు.

దక్షిణాది రాష్ట్రాలకు ఒకే విద్యుచ్ఛక్తి గ్రిడ్

నేడే ప్రారంభమయ్యే ప్రాంతీయ మండలి సమావేశంలో పరిశీలన

హైదరాబాద్, జూన్ 29: దేశమంతటా విద్యుచ్ఛక్తి కొరతను అరికట్టే విషయంలో కేంద్ర విధానం దక్షిణాదికి ఒక విద్యుచ్ఛక్తి గ్రిడ్‌ను ఏర్పాటుచేయడం, అత్యవసర వస్తువుల ధరల పెరుగుదలను అరికట్టడం, బొగ్గు రవాణా స్వేచ్ఛగా జరగడం, పెరిగిపోతున్న నిరుద్యోగ సమస్యనుఎదుర్కోడానికి కేంద్రం ఆర్థిక సహాయంచేయడం, నేరాలుజరిపేఅంతరరాష్ట్ర ముఠాలపై సమన్వయమైన చర్యకైకొనడం వంటి విషయాలను రేపు ఇక్కడ జూబిలీ హాలులో జరిగేదక్షిణరాష్ట్రాల మండలి సమావేశంలో చర్చకువచ్చేసూచనలు కన్పిస్తున్నాయి.

మిగులు రాష్ట్రమైన ఆంధ్రరాష్ట్రం నుంచి బియ్యాన్ని తరలించే విషయాన్ని కేరళ ప్రస్తావించగలదని భావిస్తున్నారు.

వర్షాలు ప్రారంభం కావడంతో మైసూరులో హైడల్ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పరిస్థితి మామూలు స్థితి నెలకొంటున్నది. ఆంధ్రకు 15 మెగావాట్లు, తమిళనాడుకు 20 మెగావాట్లు విద్యుచ్ఛక్తి అందచేయడానికి మైసూరు అంగీకరించింది. ఆంధ్రకు ఇంకా ఎక్కువ విద్యుచ్ఛక్తి అందచేసే విషయమై సంప్రదింపులు జరుగుతున్నాయి.

క్రూడ్ ఆయిల్ ధర హెచ్చింపు

న్యూఢిల్లీ, జూన్ 29: దేశీ నూనె కంపెనీల ద్వారా దిగుమతి అవుతున్న క్రూడ్‌ఆయిల్ ధర జూన్ 1 నుంచి బ్యారల్‌కు 10 సెంట్లు పెంచడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

బర్మాషెల్, కాల్టెక్స్ కంపెనీలద్వారా దిగుమతి అవుతున్న క్రూడ్ ఆయిల్‌కు బ్యారల్ ఒక్కింటికి2.35 అమెరికన్ డాలర్ల రేటు చొప్పున దేశీ నూనె ద్రవ్యాన్ని విడుదల చేయడానికి ప్రభుత్వం అనుమతించినట్లు పెట్రోలియం, రసాయనిక ద్రవ్యాల మంత్రిత్వశాఖ వర్గాలవారు తెలియ జేశారు. ఎస్సో కంపెనీ దిగుమతి చేస్తున్న క్రూడ్ ఆయిల్‌కు 2.23 అమెరికన్ డాలర్ల చొప్పున చెల్లించడం జరుగుతున్నది.

ఏప్రిల్ లో బ్యారల్‌కు 9 సెంట్లు పెంచడానికి నూనె కంపెనీలు అనుమతించబడినాయి.

"నాకు అవసరమైన ఔషధం డబ్బు"



అంటున్నాడు ఈ డాక్టరు

మంచి డాక్టరు. లాభసాటి ప్రాక్టీసు. అయితే నేం? ఆయన క్లినిక్‌లో ఒక ఎక్స్‌రే యంత్రం పెట్టుకోడానికి వెంటనే డబ్బుకావాలి. ఆయన మార్గదర్శి సభ్యుడే గనక, ఏం చేయాలో తెలుసు. సులభమైన వాయిదాల చెల్లింపు పద్ధతిమీద, కావలసిన డబ్బు సత్వరం సేకరించుకో గలిగాడు. అవును మార్గదర్శిమంతే కి ఇంకెక్కడనుకుంటున్నారు ?

మార్గదర్శి సభ్యులైతే, మీరూ తెలివిగా లాభసాటి పొదుపు చేయుటయే కాకుండా, అధిక ప్రయాస లేకుండా సత్వరం కావలసిన డబ్బు సేకరించుకో గలుగుతారు. డబ్బు చింతలు లేకుండా చేయడానికి మార్గదర్శి డాక్టరిచ్చే ఔషధం లాంటిది.

'డబ్బుకోసమేనా మీ చింత? మార్గదర్శి ఉన్నది మీ చెంత!

మార్గదర్శి చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

అబిద్ సెంటర్, హైదరాబాదు-500001 ఫోన్: 46225 • రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు 500003 ఫోన్: 76006 • బీసెంటు రోడ్, విజయవాడ-2 ఫోన్ : 72270 • మెయిన్ రోడ్, విశాఖపట్నం-1 ఫోన్ : 2424 • మెయిన్ రోడ్ గుంటూరు-3 ఫోన్ : 20055

కొత్త చీటీలు

50000 రు 1000 నెలకి 50 నెలలు

20000	రు 400 నెలకి	50 నెలలు	•	5000	రు 100 నెలకి	50 నెలలు
10000	రు 200 నెలకి	50 నెలలు	•	2500	రు 100 నెలకి	25 నెలలు
5000	రు 200 నెలకి	25 నెలలు	•	2500	రు 50 నెలకి	50 నెలలు

kiron mcf-14

శ్రీ ప్రమాదీచనామ సం॥ర
జ్యేష్ఠ బహుళ అమావాస్య
1973 జూన్ 30 శనివారం
అమావాస్య నా. 5—24
ఆర్ద్ర రా. 2—04
వ 11—39 ము. 1-08 కు

కర్ణాటక సూత్రధారిణి
ఈ భూలోక క్రీడ అంతా ఒక నాటకం
దీనికి సూత్రధారిణి శ్రీ మాయే
తానికం తనకు ... ఆమెయే
నాటక ప్రదర్శనం నడిపిస్తూ వున్నది
తాను కూడ మాయా వేషం ధరించిన
— శ్రీ ...

ఆంధ్రప్రభ
1973 జూన్ 30 శనివారం

ఆహార సమస్యపై కార్యవర్గం చర్చలు

ఆహార ధాన్యం టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవాలనే ప్రభుత్వ నిర్ణయానికి తిరుగులేదని కాంగ్రెసు కార్యవర్గం పునరుద్ఘాటించవలసిన అవసరం లేదు. గురువారం జరిగిన కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో ఈ విషయంమీద జరిగిన సుదీర్ఘ చర్చను పరిశీలిస్తే చర్చలో పాల్గొన్నవారికి చాలా సమస్య అవగాహన లేదనే అభిప్రాయం కలుగుచున్నది. బియ్యం టోకు వ్యాపారాన్ని ఇప్పట్లో ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలో కార్యవర్గం నిర్ణయించకపోవడంబట్టే గోదుమ టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవడంలో ప్రభుత్వం తొందరపాటుగా వ్యవహరించినట్లు సభ్యులు గ్రహించారని స్పష్టమౌతున్నది. గోదుమ టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న తరువాత సేకరణ చాలా అసంతృప్తికరంగా జరుగుతున్నట్లు కాంగ్రెసు కార్యవర్గం తెలుసుకోగలిగిందే గాని సేకరణను జయప్రదం చేయడానికి తీసుకోవలసిన చర్యలపై గురువారం సమావేశం ఒక నిర్ణయానికి రాలేకపోయినది. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ, ఆహారశాఖా మంత్రి, ప్రణాళికాశాఖా మంత్రి గోధుమను పండించే రాష్ట్రాల ముఖ్యమంత్రులతో విడివిడిగా చర్చలు జరపాలని కార్యవర్గం చేసిన సూచనవల్ల పరిస్థితులు మెరుగయ్యే అవకాశం లేదు. ఇటీవల జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం పరిస్థితులను చర్చించి గోదుమ సేకరణను జయప్రదం చేయడానికి తీసుకోవలసిన చర్యంపై కొన్ని నిర్ణయాలు చేసింది. తిరిగి ముఖ్యమంత్రులతో కేంద్ర మంత్రులు విడివిడిగా చర్చించినందువల్ల ఏమి ప్రయోజనం వుంటుందని కార్యవర్గం భావిస్తున్నదో తెలియదు. సేకరణధరను పెంచరాదని తీర్మానించిన తరువాత రైతులకు ఏ ఆశలు చూపి ధాన్యం సేకరించాలని కార్యవర్గం ప్రభుత్వానికి సలహా ఇస్తుందోకూడా తెలియదు.

పెద్దరైతులు అధిక ధరలను ఆశించి ధాన్యాన్ని దాచి వుంచుతున్నారనే కార్యవర్గ ఆరోపణ యథార్థమైతే ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలవల్ల ఈ కార్యక్రమం విజయవంతం కాదు. విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న గోధుమ నాసిరకంగా వుంటున్నట్లు ఫిర్యాదులు వస్తున్నవి. అనేక ప్రాంతాలలో ప్రజలకు కనిష్ట ప్రమాణంలో కూడా తిండిగింజలు దొరకడంలేదు. పరిస్థితులు రోజురోజుకూ విషమిస్తూవుంటే కాంగ్రెసు కార్యవర్గము, కేంద్ర ప్రభుత్వము పటిష్ఠమైన ఆహారవిధానాన్ని రూపొందింపలేకుండా వున్నవి. గోదుమ టోకు వ్యాపారం స్వాధీనం చేసుకునే ప్రయోగం విఫలమైందని అంగీకరించే ధైర్యం ప్రభుత్వానికి లేదు. అందువల్లనే లోపాలను సవరించుకునేందుకు ప్రయత్నం చేయలేకుండా వున్నది. ప్రజలలో ఏర్పడిన అసంతృప్తి తీవ్రరూపం దాల్చేవరకూ ప్రభుత్వం ప్రమాదాన్ని గ్రహించే సూచనలు కన్పించడం లేదు. వచ్చే పంటవరకూ ఈ విధంగానే కాలం గడిపితే పరిస్థితి దానికదిగా సర్దుబాటై వప్పుడు టోకు వ్యాపారం స్వాధీనం వల్ల ప్రజలకు మేలు జరిగిందని నిరూపించవచ్చునని కేంద్ర ప్రభుత్వం ఆశిస్తూ వుండవచ్చును. కాని ప్రభుత్వానికి ఆ అవకాశం కూడా లభించదు.

కార్యవర్గ సమావేశంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, మరికొందరు ఆహార కార్పొరేషన్‌ను తీవ్రంగా విమర్శించి నప్పుడు, ఏ రాష్ట్రానికా రాష్ట్రం ప్రత్యేకించి ఆహార కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎక్కువ ప్రయోజనం వుంటుందని సూచించినప్పుడు కార్యవర్గం ఈ విషయాలను శ్రద్ధగా గమనించకపోవడం ఆశ్చర్యంగావుంది. ఆహార కార్పొరేషన్ అసమర్థత వల్లనే తరచు అనేక ప్రాంతాలలో కృత్రిమకొరత ఏర్పడుతూవున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రులు చాలా కాలంగా ఈ ఆహార కార్పొరేషన్ అసమర్థతను గురించి వెల్లడిస్తూ వున్నా కేంద్ర ప్రభుత్వం ఈసంస్థ పని తీరుపై విచారణనైనా జరిపించలేదు. గోదుమ టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న తరువాత కేవలం ధాన్య సేకరణకు ఈ కార్పొరేషన్ అవసరం వున్నదా? ధాన్య సేకరణ కార్యక్రమాన్ని కూడా ఆహార కార్పొరేషన్ సంతృప్తికరంగా నిర్వహింపలేకపోయింది.

ఈ పరిస్థితులు అన్నింటినీ సరిదిద్దుకొనక ప్రభుత్వం బియ్యం టోకువ్యాపారాన్ని కూడా స్వాధీనం చేసుకున్నట్లయితే దేశంలో ధాన్యం వుండికూడా కరువు ఏర్పడే ప్రమాదం వున్నది. ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం బియ్యం టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవడానికి సంబంధించిన వివరాలను వెల్లడించలేదు. ధాన్యం ధరను కోతలకు ముందు ప్రకటింపదలచినట్లు కేంద్ర ఆహార వ్యవసాయ శాఖా మంత్రి ప్రకటించారు. ధరలను వ్యవసాయ తరుణం ప్రారంభం కావడానికి ముందు ప్రకటించకలిగితే గాని రైతులు అధికోత్పత్తికై ప్రత్యేకంగా కృషి చేయరు. ఈ పంటకాలం నుంచే బియ్యం టోకువ్యాపారాన్ని కూడా స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించితే వెంటనే ధాన్యం ధరలను ప్రకటించి అధికోత్పత్తికి అవసరమైన సదుపాయాలన్నింటినీ కల్పింపవలసి వుంటుంది. అధికోత్పత్తి లేనప్పుడు ప్రభుత్వం టోకు వ్యాపారాన్ని స్వీకరించడం వివేకవంతంగాదు. ప్రభుత్వం ఇంతవరకూ సరియైన ఆహార వ్యవసాయ విధానాన్ని రూపొందించుకోలేక పోయినందుననే పరిస్థితులు తరచు విషమిస్తూవున్నవి. ప్రభుత్వం ఉన్నత స్థాయిలో ఈ విషయాలను విచారించి లోపరహితమైన విధానాన్ని రూపొందింపవలసిన అవసరం ఏర్పడింది. ఇది గ్రహించాలి.

మరొక రాష్ట్ర మంత్రివర్గ పతనం

రాష్ట్ర శాసనసభలకు 1972వ సంవత్సరం ఎన్నికలలో సుస్థిర మంత్రివర్గాలను నెలకొల్పడానికి కావలసిన సంఖ్యాబలాన్ని సంపాదించినా అధికార కాంగ్రెసు ఏర్పాటుచేసిన మంత్రివర్గాలు ఒకటితరువాత ఒకటి పడిపోతూ వున్నవి. ఆంధ్రప్రదేశ్‌లో మంత్రివర్గం రాజీనామా ఇవ్వవలసి రావడానికి ప్రత్యేక పరిస్థితులు కారణమైతే ఉత్తరప్రదేశ్, బీహార్, గుజరాత్ రాష్ట్రాలలో మంత్రివర్గాలు పడిపోవడానికి ప్రత్యేక కారణాలు కన్పించవు ఎన్నికల అనంతరం అన్ని రాష్ట్రాలలోనూ ముఖ్యమంత్రి నియామకమే గాక మంత్రుల నియామకం కూడా ప్రధాన మంత్రి, కాంగ్రెసు అగ్ర నాయకుల సలహామీదనే జరిగినవి. ప్రధాన మంత్రి స్వయంగా రాష్ట్రాలలో కాంగ్రెసుపక్ష నాయకులను నియమించారని పార్టీసభ్యులందరికీ తెలుసును. నాయకునిలో అవిశ్వాసాన్ని ప్రకటించడమంటే పరోక్షంగా ప్రధాన మంత్రిలో అవిశ్వాసాన్ని ప్రకటించడమే అవుతుందని కూడా వీరికి తెలుసును. అయినా బీహార్‌లోనూ, గుజరాత్‌లోనూ కాంగ్రెసు పక్ష నాయకునిపట్ల అధిక సంఖ్యాకులు అవిశ్వాసాన్ని ప్రకటించగా కాంగ్రెసు అధిష్ఠానవర్గం పార్టీలో ఇంత అసంతృప్తి ఏర్పడ్డానికి కారణాలు తెలుసుకునేందుకు ప్రయత్నింపకపోవడం ఆశ్చర్యంగా వుంది.

పార్టీలో కలతలు ప్రారంభమై నాయకత్వంలో మార్పులు జరగాలని ఆందోళన ప్రారంభమైనప్పుడు అధిష్ఠానవర్గం కాంగ్రెసు కార్యదర్శివి ఒకరిని పంపి భిన్నవర్గాల మధ్య రాజీ చేయించడానికో లేక నాయకుడు అధిక సంఖ్యాకుల విశ్వాసాన్ని యథార్థంగా కోల్పోయినాడో లేదో తెలుసుకునేందుకు మాత్రమే ప్రయత్నిస్తూ వచ్చింది. ఈ పరిస్థితి ఏర్పడ్డానికి బాధ్యులు ఎవరో తెలుసుకునేందుకు అధిష్ఠానవర్గం ఇంతవరకూ ప్రయత్నించనే లేదు మంత్రివర్గాలు అవినీతి పాలైనట్లు బుజువైతే బహిరంగంగా విచారణ జరిపించడంవల్ల పార్టీనుంచి అవినీతిపరులను తొలగించడం సాధ్యమౌతుంది. అధిష్ఠానవర్గం అట్టి విచారణను జరిపించడానికి సాహసింపలేకుండావున్నది. కేవలం కొందరికి మంత్రిపదవులు లభించనందున వారు అసంతృప్తి చెంది మంత్రివర్గాలను మార్చడానికి ప్రయత్నిస్తున్నట్లు ధృవపడితే వీరిపై చర్య తీసుకోలేని నిస్సహాయ స్థితిలో అధిష్ఠానవర్గం వుండిపోవడం చూస్తే పార్టీ వ్యవహారాలపై ఎవరికీ ఎట్టి అధికారం లేదన్న అధికారం లేదన్న అభిప్రాయం కలుగుతూ వుంది. రాష్ట్రాలలోని కాంగ్రెసు పక్షాలలో ప్రబలుతున్న తిరుగుబాటు ధోరణులను, కాంగ్రెసువాదులలో ప్రబలుచున్న అధికార వ్యామోహాన్ని అరికట్టడానికి తీవ్రమైన చర్యలు తీసుకోలేని పక్షంలో రాష్ట్రమంత్రివర్గాలు ఏవీ స్థిరంగా వుండవు.

ప్రధాన మంత్రి ఒకసారి ఒక రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఒక వ్యక్తిని ఎన్నిక చేసినప్పుడు ఆ వ్యక్తిని సమర్థింపవలసిన నైతిక బాధ్యత అధిష్ఠానవర్గంపై వున్నది. ప్రధానమంత్రి ఎన్నిక చేసిన ముఖ్యమంత్రులు ఒకరి తరువాత ఒకరు ఆ పదవులను వదులుకోవలసిన పరిస్థితులు ఏర్పడగా, ప్రధానమంత్రి నాయకత్వంనుంచి తప్పుకోవలసిందని సలహాలివ్వడం చూస్తే ప్రధానమంత్రికే వారి నిర్ణయంలో నమ్మకంలేదని వెల్లడిఅవుతున్నది. నాయకులను కేవలం వ్యక్తిగతమైన కారణాలపై నిర్ణయించితే ఫలితం ఇలాగే వుంటుంది. కేంద్ర నాయకత్వం రాష్ట్రాలలో ముఖ్యమంత్రులను నియమించి ఆ మంత్రులను నిలబెట్టలేనప్పుడు అసలు నాయకులను ఎన్నిక చేయడాన్ని విరమింపవలసి వుంటుంది. కాని బీహార్, గుజరాత్, ఉత్తర ప్రదేశ్ అనుభవాలనుంచి అధిష్ఠానవర్గం ఏమీ నేర్చుకున్నట్లు కన్పించదు. కేంద్రంలో మంత్రిగావున్న ఓఝూను ప్రధానమంత్రి గుజరాత్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పంపినారు. రెండుమాసాలుగా పార్టీలో శ్రీ ఓఝూపై తిరుగుబాటు జరుగుతూవున్నా ప్రధానమంత్రి తిరుగుబాటుదారులను మందలించడానికి బదులు తృప్తిపరచడానికిప్రయత్నించారు. తత్ఫలితంగా శ్రీ ఓఝూ గుజరాత్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా ఇవ్వవలసి వచ్చింది. మూడురోజులలో ఇద్దరు ముఖ్యమంత్రులు రాజీనామా చేయవలసి రావడం అధిష్ఠానవర్గానికేమాత్రం ప్రతిష్ఠాకరంగా లేదు.

మణిపూర్‌లోని కాంగ్రెసేతర మంత్రివర్గాన్ని వదలివేస్తే ఈ అయిదారు మాసాల్లోనూ అయిదుగురు కాంగ్రెసు ముఖ్యమంత్రులు పదవులనుంచి తప్పుకోవడం జరిగింది. అయినా అధిష్ఠానవర్గం ఈ పరిణామాలకు కలవర పడుచున్నట్లే కన్పించదు. బీహార్‌లోనూ, గుజరాత్ లోనూ ముఖ్యమంత్రులను నియమించే బాధ్యతను తిరిగి అధిష్ఠానవర్గం స్వీకరిస్తూ వుంది. ఈ పద్ధతి విఫలమైనప్పుడు అధిష్ఠానవర్గం తిరిగి ఆ బాధ్యతను స్వీకరించడం గౌరవప్రదంగాలేదు. కాంగ్రెస్ పార్టీ నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరగాలని, అలా జరిగితే పార్టీలో ఐకమత్యం బలపడుతుందని అధిష్ఠానవర్గం దురభిప్రాయపడుతూ వుంది. అలాగాక నాయకుని ఎన్నుకునే బాధ్యతను ఆయా రాష్ట్ర శాసనసభల కాంగ్రెసు పక్షాలకు వదలివేస్తే పరిస్థితులు ఇలా విషమించవు. రాష్ట్రాల ముఖ్యమంత్రులు అధిష్ఠానవర్గంపట్ల వినయవిధేయతలు కలిగివుండేందుకు అధిష్ఠానవర్గమే ముఖ్యమంత్రులను నియమించడం అవసరమన్న భావం సరియైనదికాదు. గుజరాత్ మంత్రివర్గ పతనానంతరం అయినా అధిష్ఠానవర్గం రాష్ట్రాలపట్ల అనుసరింపవలసిన విధానాన్ని మార్చుకొనక తప్పదు.

సూర్యగ్రహణ పరిశోధన

భూగోళం మీద సూర్యుని ప్రభావం చాలా వుంది. సూర్య కిరణం వేసే భూమి మీదనున్న చరాచరములన్నీ పొందుతున్నాయి. క్షణానికి 1,87,000 మైళ్ళు వేగముతో పయనించే శక్తి ప్రసరణ తరంగాలద్వారా సూర్యుని నుంచి భూమి మీద వుండే సమస్త జీవరాశికి మన నిత్యజీవితానికి ఉపయోగపడే శక్తి అందుతున్నది. చివరకు పర్వతాలు కూడా సూర్యుని వేడి వల్లనే సముద్రములు, నదులనీరు ఆవిరిగామారి కురుస్తున్నది. సమస్త జీవకోటికే కాదు భూమికి, మిగిలిన గ్రహాలకు ఉప గ్రహాలకు అన్నిటికీ సూర్యుడే ఆధారం సూర్యుడు లేనిదే ఏమీలేదు.

సూర్య గ్రహము భూమికి సుమారు 9 కోట్ల 28 లక్షల మైళ్ళ దూరంలో వుండి కూడా భూమినితనచుట్టూతిప్పుకుంటున్నది సూర్యునిచుట్టూ తిరిగే టప్పుడు తన చుట్టూ తాను పడమరనుంచి తూర్పుకు తిరుగుతున్నది. ఇందువల్లనే సూర్యుడు తూర్పు నుంచి పడమర దిశగా ప్రయాణిస్తున్నట్లు మనకు కనిపిస్తున్నది. భూమి సూర్య మండలాన్ని చుట్టి వస్తుంటే, భూగోళంచుట్టూ చంద్రుడు ప్రదక్షిణ చేస్తున్నాడు. ఇలా తిరగడం వలన భూమితోబాటు, సూర్యుని చుట్టూ కూడా చంద్రుడు తిరుగుతున్నాడు. ఈ భ్రమణ వలన రాత్రి, పగలు, ఋతువులు కలుగుతున్నాయి.

అమావాస్యనాడు భూమి, చంద్రుడు, సూర్యుడు ఒకే వరసలో వుంటారు. ఒకానొక అమావాస్య నాడు సూర్యుని చుట్టూ భూమి తిరిగే టప్పుడు చంద్రుడు అడ్డంరాగా, చంద్రుని నీడ భూమిమీద పడుతుంది. ఆ నీడ పడినమేర అంతా సూర్యుడు కనిపించడు పూర్తిగా కనిపించకపోతే సంపూర్ణ సూర్య గ్రహణం, కొంతమేర కనిపిస్తే పాక్షిక సూర్య గ్రహణం అంటారు మనం చూస్తూ వుండగానే జరిగే ఈవ్యవహారం సుమారు మూడునిమిషాలు వుండవచ్చు అయితేమిక్కిలి గరిష్ట కాల పరిమితి 7 నిమిషాల 40 సెకండ్లు.

మన పూర్వులు గ్రహాలను దేవుళ్ళగా పూజించారు ఇప్పటికీ అలా భావించి పూజిస్తున్నారు. గ్రహణాల గూర్చి వివిధ ప్రాంతాలలో వివిధరకాల కథలు కూడా ప్రచారంలో వున్నాయి. క్షీరసాగర మథనం తరువాత, విష్ణువు జగన్మోహినీ అవతారములో రాక్షసులను మోసం చేసి దేవతలకు మాత్రమే అమృతం పంచి పెడుతుండగా, రాహువు, కేతువు అనబడే ఇద్దరు రాక్షసులు విష్ణువు చేస్తున్న మోసం గమనించి దేవతల సరసన దొంగచాటుగా వచ్చి కూర్చుంటారు ఇది గమనించిన సూర్య చంద్రులు విష్ణువుకు చెబుతారు వీరి ద్వారా అలా చెప్పారనే కోపంతో రాహువు, కేతువు అనబడేరాక్షసులిద్దరూ సూర్యచంద్రులను మింగివేసి వదిలిపెడ్తారు. ఇవే గ్రహణాలని పురాణ కథలలో చెబుతారు

ఏది ఏమైనా ఇప్పటికీ భూగోళంలో జరిగే ఈ సూర్యుని పరిశీలించడానికి, సంపూర్ణ సూర్య గ్రహణం కనిపించేచోట ఎంత దూరమైనా వెళ్ళి శాస్త్రజ్ఞులు పరిశోధనలు జరుపుతారు. పూర్వము ప్రకృతిలో ఏర్పడే ఇటువంటి పరిణామాలను పరిశీలించడానికి వీలయ్యేది కాదు. ఈనాడు ఇటువంటి పరిణామాలను పరిశీలించడానికి అధునాతనమైన పరికరాలు, పురోగమించిన శాస్త్ర విజ్ఞానము తోడ్పడుతున్నది. ఇంకా ఆధునిక యంత్రాల సహాయంతో మునుపులా కాకుండా సమగ్రంగా సవివరంగా పరిశోధనలు జరుపడానికి వేడవీలున్నది.

ఇటువంటి పరిశోధనలు జరుపడానికి ఈ సారి చక్కటి అవకాశం వచ్చినది. జూన్ 30వ తేదీన సంపూర్ణ సూర్యగ్రహణం ఏర్పడుతున్నది. ఆ రోజున మానవుడు తనకు లభ్యమైన అన్ని అవకాశాలను ఉపయోగించి అన్ని సాధన సంపత్తులతో సౌరకుటుంబములోని రహస్యాలను వెలికి తీయడానికి ప్రయత్నించబోతున్నాడు.

ఈ సంపూర్ణ సూర్యగ్రహణాన్ని బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచ్ శాస్త్రవేత్తలు శబ్ద వేగానికి మించి ప్రయాణించే కంకార్డ్ విమానం ద్వారా పరిశీలిస్తారు. సూర్యగ్రహణం పట్టే సమయంలో చంద్రుని నీడ ఆఫ్రికాఖండం మీదుగా ప్రయాణిస్తుంది. ఆ సమయంలో ఈ బ్రహ్మాండమైన విమానం రెండు వేల మైళ్ళ మేర ఆ నీడను వెన్నాడుతుంది. సూర్య గ్రహణ దృశ్యాన్ని శాస్త్రవేత్తలు చక్కగా చూడడానికి వీలుగా విమానం పై భాగంలో ప్రత్యేకమైన కిటికీలు ఏర్పాటుచేస్తున్నారు. పరిశోధనకు అన్నివిధాలా అనుకూలముగా వున్న ఈ కంకార్డ్ విమానం చంద్రుని నీడను రెండు వేలమైళ్ళ మేర ఆఫ్రికా ఖండము మీదుగా వెంటాడుతుంది భూమికి పదివేల మైళ్ళ ఎత్తున ఎగురుతూ సూపర్‌సానిక్ వేగంతో పయనించే కంకార్డ్ "00", శాస్త్రవేత్తలు సూర్యగ్రహణాన్ని 80 నిమిషాలసేపు చూడటానికి అవకాశము కల్పిస్తున్నది.

సంపూర్ణ సూర్యగ్రహణం రోజున మనము ఒక గాజు పెంకును తీసుకుని దానికి బాగా మసి పట్టించి దానిని కంటి దగ్గర పెట్టుకుని చూస్తాము. ఇలా చూసినప్పుడు గుండ్రని బింబం కనిపిస్తుంది. మామూలుగా ఇలా మనం గ్రహణాన్ని చూడటానికి 8 నిమిషాలసేపు కూడా పట్టదు. కాని ఈ కంకార్డ్ విమానం పై భాగంలో అమర్చిన కిటికీల ద్వారా శాస్త్రవేత్తలు ఈ అద్భుత దృశ్యాన్ని ఎనభై నిమిషాలసేపు పరిశీలించగలరు. ఇట్టి కీలకమైన ప్రదేశంనుంచి ఇంతకు ముందెన్నడూ ఏ మనిషి చూడలేని సూర్యగ్రహణ సన్నివేశాన్ని వీరు తిలకించగల అదృష్టవంతులు.

జూన్30న తేదీనాడుఅమావాస్య. అమావాస్యనాడు భూమికి, సూర్యునికి మధ్య చంద్రుడు వుంటాడు. అలా చంద్రుని నీడ భూమిమీద పడినంతమేరా సూర్యుడు కనిపించడు. ఇలా చంద్రునివల్ల ఏర్పడిన నీడ ఫలితంగా సూర్య బింబం ఒక నలుపు రంగు పళ్లెం వలె కనిపిస్తుంది. గగన మంతటా అంధకారం అలుముకుంటుంది. సూర్యునికి అతిసన్నిహితంగా వుండే నక్షత్రాలు కూడా సుస్పష్టంగా కనిపిస్తాయి.

సూర్యబింబం చుట్టూ వెలుతురు అంచు కడుతుంది పై పొర ఫోటోస్ఫియర్ కనిపిస్తుంది. సూర్య వాతావరణంలో మిక్కిలి పై పొర అయిన 'కరోనా' సూర్యుడికి కిరీటము లాంటిది, పల్చటివాయువులు ఆ అంచుచుట్టూ చూడటానికి వీలవుతుంది

పూర్తిగా ఇటువంటి దృశ్యాన్ని చూడటానికి చంద్రుని నీడకు మధ్యలో వుండాలి ఒక ప్రదేశంలోనే నిలబడి సంపూర్ణ సూర్యగ్రహణాన్ని దీర్ఘకాలం చూడటానికి వీలుకాదు. అందువల్ల శాస్త్రవేత్తల తమ పరికరాల సహా కొంతదూరం ప్రయాణించడం అవసరం.

సూర్యగ్రహణాన్ని సమగ్రంగా పరిశీలించడానికి భూగోళం మీద వీలైన ప్రాంతం మారిటోనియా ఇక్కడ మరో విశేషం మేఘాలులేని నిర్మలమైన ఆకాశం ఎల్లప్పుడూ వుంటుంది ఈచంద్రునినీడ మారిటోనియా నుంచి మాలి, నిగర్ చాద్, సూడాన్, కీన్యాల మీదుగా పయనిస్తుంది సోమాలీ రిపబ్లిక్‌లో తీరాన్ని దాటుతుంది. ఈ మొత్తం దూరం ప్రయాణానికి 4 నిమిషాల 27 సెకండ్లు పడుతుంది.

పలువురు ఖగోళ శాస్త్రజ్ఞులు తరుచు గ్రహణ పరిశీలనలు జరుపుతూ పలిసారి కలుసు. కుంటూ వుంటారు. ఇటీవల కాలంలో యాత్ర సంస్థలవారు పెద్ద ఎత్తున పరిశోధనా యాత్రలు నిర్వహించడం ద్వారా గ్రహణ పరిశోధన చక్కగా జరుగుతున్నది. సముద్రం మీద నుంచి గ్రహణ పరిశీలనకు చక్కని అవకాశాలుంటాయి లంగుపల్లి నౌకాయాత్రలద్వారా గ్రహణ పరిశీలన విరివిగా కొనసాగుతున్నది జూన్ నెలలో మూడు నౌకలు అవుత్సాహిక ఖగోళ శాస్త్రవేత్తలతో, ఏవోద యాత్రికులతో మారిటోనియా సముద్రానికి యాత్రకు వెడుతున్నవి. ఈ నౌకలలో వుండే మామూలు సౌకర్యాలతో బాటు ఖగోళశాస్త్రం, విజ్ఞానశాస్త్రం, ఫోటోగ్రఫీ నావిగేషన్, నాటకం, ఆఫ్రికన్ సంస్కృతి అన్ని అంశాలపై లెక్చర్ కోర్సులతో పాఠశాల కూడా నిర్వహిస్తారు శాస్త్రవేత్తలునున్నిత మైన పరికరాలను భూమిపైన మాత్రమే ఉపయోగించడానికి మొముఖంగా వుంటారు. అయితే ఈ నౌకలలో కూడా పరికరాలకు నష్టం జరుగకుండా ఏర్పాటుచేయడం వల్ల సూర్యగ్రహణ ఫోటోలను తీయడానికి వీలైన సాధన సామగ్రిని తీసుకు వెళ్తారు. రోదసీ పరిశోధనా కేంద్రాలద్వారా ప్రసారమయ్యే వాతావరణ విశేషాలనుబట్టి వాతావరణం సరిగా ఉండని పక్షములో ఆకాశం నిర్మలంగా కనిపించే ప్రదేశాలకు ఈనౌకలు ప్రయాణం చేస్తాయి.

—ప్రసూన

మధ్యప్రదేశ్‌లో వెదురు అడవుల జాతీయకరణ

రాష్ట్రమంత్రివర్గం నిర్ణయం: అసమ్మతివర్గంపై ముఖ్యమంత్రి విజయంగా పరిశీలకుల భావన

భోపాల్, జూన్ 29 : మధ్యప్రదేశ్‌లో అసమ్మతి వర్గీయుల కుయుక్తులను భగ్నం చేయడంకోసం, ముఖ్యమంత్రి శ్రీ పి సి సేఠీ నేడు రాష్ట్రంలో వెదురు అడవులను జాతీయకరణకు మంత్రివర్గం నిర్ణయించిటట్లు చేయడంలో విజయం సాధించారు. ముఖ్యమంత్రి ఆకస్మికంగా గైకొన్న ఈ చర్య అసమ్మతి వర్గీయులను ఆశ్చర్యంలో ముంచివేసింది.

బీహార్, గుజరాత్ ముఖ్యమంత్రులను అక్కడ అసమ్మతి వర్గీయులు పదచ్యుతి గావించడంతో, మధ్యప్రదేశ్‌లో కూడా అసమ్మతి వర్గీయులు వెదురు అడవులపై రాయల్టీ చెల్లింపు సమస్యను అసరాగా తీసుకొని ముఖ్యమంత్రి శ్రీ సేఠీని దెబ్బకొట్టాలని వ్యూహం పన్నుతున్నట్లు రాష్ట్ర రాజధానిలో వార్తలు వెల్లువడిన తరుణంలో ముఖ్యమంత్రి శ్రీ సేఠీ మిక్కిలి చాకచక్యంతో వ్యవహరించి, మొత్తం వెదురు అడవులను జాతీయం చేశారు.

వెదురు అడవులపై రాయల్టీ చెల్లింపు సమస్యపై వివాదం తలయెత్తడం, ఆ తర్వాత శ్రీ సి. వి. తివారీనుంచి అటవీశాఖ తొలగించడం ముఖ్యమంత్రి శ్రీ సేఠీ నాయకత్వానికి తార్కాణమని, పోటీవిజన పట్ల ఆయనకు నమ్మకంలేదని బుజువు చెస్తున్నదని అసమ్మతి వర్గీయులు ఫిర్యాదు చేస్తున్నారు.

వెదురు అడవుల జాతీయకరణకు సంబంధించి మంత్రివర్గం నిర్ణయించినప్పుడు, సమావేశానికి శ్రీ తివారీ హాజరవలేదు. ఆయన ఢిల్లీ వెళ్ళారని, ముఖ్యమంత్రి వివరించారు.

శ్రీ కె సి పంత్‌తను, తర్వాత శ్రీ రాజమల్లు వర్గంతను తాము ఢిల్లీలో జరిపిన చర్చలు గురించి రాజారావ్ వర్గం సభ్యులు వివరించడంతో, శ్రీ రాజారావ్, శ్రీ కె రాజమల్లు వర్గాలు సమర్పించిన పథకాల మధ్య సువులిక వ్యత్యాసం స్వభావం వెల్లడయింది.

రాజమల్లు పథకంపట్ల ఆంధ్ర సమైక్య వాదులు అసంతృప్తి వ్యక్తంచేశారు ముల్కీ రూల్సే నిర్వచనంపట్ల, దానిని జిల్లాలలో మొదటి గెజెటెడ్ ఉద్యోగుల వరకు పరిమితం చేయడం పట్ల వారు తమ అసంగీకారాన్ని వ్యక్తం చేశారు జిల్లాలో రిక్రూట్‌మెంట్ నాన్ గెజెటెడ్ ఉద్యోగాలకు మాత్రమే పరిమితం కావాలని వారు అంటున్నారు. కనీసం రిక్రూట్‌మెంట్‌కు జోనల్ పద్ధతి కూడా పనికిరాదని వారు స్పష్టం చేస్తున్నారు.

రాష్ట్ర విభజన సాధనకై మునుస్వామి కమిటీ కార్యక్రమం

ఇది ఇలా వుండగా, రాష్ట్ర విభజన సాధనకై, మునుస్వామి కమిటీ ఒక కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ కార్యక్రమం ప్రకారం జిల్లాపరిషత్ అధ్యక్షులు, పంచాయతీ సమితుల సహాయ, సహకారాలతో జిల్లా సదస్సులు నిర్వహింపబడతాయి స్థానిక ప్రత్యేక రాష్ట్రవాద లెజిస్లేటర్లు కూడా పాల్గొంటారు

తమ వైఖరికి మద్దతునిచ్చే నిమిత్తం ఆంధ్ర సమైక్య వాదులు నేడు సమావేశం కానున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

చర్చలకు తమను ఆహ్వానించే వక్తలలో, శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌ను, శ్రీ కె. సి. పంత్‌ను కలుసుకోవాలా లేదా, అనే విషయమై ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సంఘం కార్యవర్గం ఇంకా ఎట్టి నిర్ణయం గైకొనలేదు.

ఆహ్వానం వస్తే ఏమిచేయాలి అనే విషయంలో విభిన్నాభిప్రాయాలను వారు వ్యక్తం చేస్తున్నారు.

కేంద్ర నాయకులతో కలుసుకోవడంవల్ల ప్రయోజనం శూన్యము, పైగా అట్టి సమావేశాలు ఆంధ్ర ప్రజలను గందరగోళ పరచగలవని, ప్రత్యేకవాది నాయకులను అపఖ్యాతిపాలు చేయగలవని ఒక వర్గం వాదిస్తున్నది. అయితే మరొక వర్గంమాత్రం, కేంద్ర నాయకులు ఆహ్వానిస్తే తప్పనిసరిగా వారిని కలుసుకోవాలని కోరుతున్నది.

రాజమల్లు వర్గం ముసాయిదా పథకం

1 వ పేజీ తరువాయి

ఏమైనప్పటికీ, కేంద్ర హోం మంత్రిత్వశాఖ రూపొందిస్తున్న కొత్త పథకం ఏ రూపంలో వుండగలదో, చివరకు దాని స్వభావం ఏవిధంగా వుండగలదో ఇప్పుడే చెప్పడం కష్టసాధ్యమని రాజకీయ పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.

సమైక్య వాదులలో సమైక్యాన్ని కేంద్ర నాయకత్వం ఇంకా సాధించవలసి వున్నదృష్ట్యా, ఉభయ ప్రాంతాలకు చెందిన ప్రత్యేక నాయకులతో చర్చలు జరపడానికి మరి కొంత కాలం పట్టగలదని ఈ వర్గాలవారు భావిస్తున్నారు.

హైదరాబాదులో తీవ్ర రాజకీయ సంచలనం

ఢిల్లీనుంచి తెలంగాణా సమైక్యవాద నాయకులు తిరిగి రావడం, ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డితో సహా ఆంధ్ర ప్రత్యేక వాదులందరూ ఇక్కడ వుండడంతో, రాజధానిలో తీవ్ర రాజకీయ సంచలనం కానవస్తున్నది.

శాంతియాగో, జూన్ 29. చిలీ ప్రెసిడెంట్‌ను కూలద్రోయడానికి పన్నిన కుట్ర భగ్నమైనదని, ప్రెసిడెంట్ సాల్వడార్ స్వయముగా ఈ కుట్రను భగ్నంచేశారని సైనికాధికారి ఒకరు వెల్లడించారు.

శీఘ్రగతిని శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి

5వ ప్రణాళికలో రు.76కోట్లు సమకూర్చాలని ప్రధానికి స్పీకర్ శ్రీ రంగారెడ్డి అభ్యర్థన

హైదరాబాద్, జూన్ 29. శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టును 5వ ప్రణాళికాకాలం అంతానికి ముందే పూర్తి చేయాలని ప్రధాని, ప్రణాళికా మంత్రి, విద్యుచ్ఛక్తి మంత్రి ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్‌లకు వ్రాసినలేఖలలో రాష్ట్ర శాసన సభ స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి అభ్యర్థించారు.

రాష్ట్రంలో తీవ్రమైన విద్యుత్ కొరత దృష్ట్యా, రాయలసీమలో అనావృష్టికి గురి అయ్యే ప్రాంతాలలో ఇదొక్కటే ప్రాజెక్టు అవడంవల్లను త్వరితగతిని ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని శ్రీ రంగారెడ్డి అన్నారు.

ఈ ప్రాంతంలో విద్యుచ్ఛక్తి అభివృద్ధి ఒక్కటే ఆ ప్రాంతానికి విముక్తి కల్పించగలదని, ఈ ప్రాంతం పారిశ్రామికీకరణకు దోహదం చేసే, భావులతో నీటి పారుదలకు సౌకర్యం ఏర్పడగలదని ఆయన అన్నారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు త్వరలో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధులను సేకరించడం చాలా ముఖ్యం అని ఆయన అన్నారు

నిత్యమూ క్షామంతో పీడింపబడే రాయలసీమ అభివృద్ధికి ఈ ప్రాజెక్టు ఎంతైనా తోడ్పడగలదు, కాబట్టి ఈ ప్రాజెక్టు పట్ల ప్రత్యేక శ్రద్ధాసక్తులు కనపరచాలని ఆయన ప్రధానికి విజ్ఞప్తి చేశారు నిర్ణీత కార్యక్రమం ప్రకారం 1972లోనే పూర్తికావలసిన ఈ ప్రాజెక్టు నిధులు సరిగా కేటాయించనందున ఈ ప్రాజెక్టు పనులలో ప్రగతిని సాధించలేకపోయినట్లు ఆయన తెలిపారు పెరిగే ధరలు వల్ల ప్రాజెక్టువ్యయం మొదట అంచనా వేసిన రు 38 48 కోట్ల నుండి రు 126 25 కోట్ల స్థాయికి పెరిగిందని ఆయన అన్నారు కష్టమైన, ప్రమాదకర మయిన పనులు ముందే పూర్తి అయినందున, 1977 జూన్ నెలనాటికి ఈ ప్రాజెక్టురా మొదటి యూనిట్ 110 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ప్రారంభించడం సాధ్యమేనని, 1978 సంవత్సరాంతానికి మొత్తం నాలుగు యూనిట్లు పనిచేయడం ప్రారంభింపగలవని ఆయన అన్నారు.

అయితే ఇందుకు 5వ ప్రణాళికలో సరిపడా నిధుల్ని కేటాయించవలసి యున్నదని ఆయన అన్నారు

ప్రస్తుత సంవత్సరానికి కేటాయించిన నిధులు రు 5 కోట్లు మాత్రమేనని, ఈ రేటున-అసలు ఈ ప్రాజెక్టు పూర్తిఅవుతుందా అన్న సందేహం కలుగుతున్నది ప్రాజెక్టువ్యయం సంవత్సరానికి పెరుగుతున్న రేటు దృష్ట్యా ఈ కేటాయింపులు చాలవని ఆయన అన్నారు.

భారీ వర్షాలకు 9 మంది మృతి

మెహబూబ్‌నగర్ జిల్లాలో

హైదరాబాద్, జూన్ 29: మెహబూబ్ నగర్‌జిల్లాలోని కొల్లాపూర్ అడవులలో బుధవారం భారీవర్షాలు ఫలితంగా 9 మంది మరణించారు ఇంతవరకు 4 గురి శవాలు దొరికాయి అని శాసనసభ్యుడు శ్రీ కె రంగదాస్ చెప్పారు. మృతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన గవర్నరు సలహాదారు శ్రీ శరీన్‌కు విజ్ఞప్తి చేశారు.

కాశ్మీర్ నుంచి లడక్ వేర్పాటు సూచనకు తిరస్కృతి

శ్రీనగర్, జూన్ 29 పరిపాలనా సౌలభ్యం కోసం లడఖ్‌ను జమ్ము కాశ్మీర్ నుంచి విడగొట్టి కేంద్రపాలిత ప్రాంతంగా చేయాలన్న కోర్కెను కాంగ్రెసుకు చెందిన మొత్తం ఏడుగురు ప్రముఖ లడఖ్ నాయకులు నేడు తీవ్రంగా వ్యతిరేకించారు.

కాశ్మీర్ మంత్రి శ్రీ సోనమ్ వాంగ్యాల్, కాశ్మీర్ డిప్యూటీ మంత్రి శ్రీ కాచూ మహమ్మద్ అలీతో సహా మొత్తం ఏడుగురు ప్రముఖులు ఒక ప్రకటనచేస్తూ జమ్ము కాశ్మీర్ నుంచి లడఖ్‌ను విడదీయాలన్న కోర్కె ప్రమాదకరమైనదని స్పష్టం చేశారు.

లడఖ్‌ను కేంద్రపాలితప్రాంతంగ ప్రకటించాలని కోరినందుకు, లడఖ్ బుద్ధవిహార్ కార్యదర్శి శ్రీ లామా లాబ్జెంగ్‌ను వారు తీవ్రంగా విమర్శించారు.

ఇండియాకు నార్వేనుండి రు.6 కోట ఎరువులసప్లయి

న్యూఢిల్లీ, జూన్ 29 ఇండియాకు నార్వే 3 సంవత్సరాల వ్యవధిలో రు 6 57 కోట్ల విలువగల ఎరువుల్ని సప్లయి చేస్తుంది. ఆహారోత్పత్తిని పెంచడానికి, భారత వ్యవసాయఅభివృద్ధికి సహాయంగాను నార్వే ఈ ఎరువుల్ని లెక్కగా ఇస్తున్నది.

1973—74 ద్వితీయార్థంలో 32 వేల టన్నుల ఎరువులను నౌకలో సప్లయి చేస్తారు.

ఈ ఏడాది రు 2 74 కోట్లు విలువగల ఎరువులు సప్లయి చేస్తుంది ఈ మేరకు న్యూఢిల్లీలో ఒక ఒప్పందంపై సంతకాలు జరిగాయి

గ్రహబలం

1-7-73 ఆదివారం

శ్రీ ప్రమాదీచ ఆషాఢ శుద్ధ పాడ్యమి పగలు 2-55కు. పునర్వసు రాత్రి12 28 (తిథిద్వయం- పాడ్యమి— విదియ) ఉత్తర శృంగ చంద్రోదయము గ్రహణకాలి అగుటచే ఈ రోజు ప్రయాణాది కార్యములు విడుచుట మంచిది

మేషం శత్రువులు లొంగి వుంటారు. ఋణాల భారం తగ్గుతుంది శుభ— పుణ్యకార్యాలకు, నూతన వస్తువులకు ధనవ్యయం చేస్తారు. సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు వృద్ధిపొందుతాయి వృత్తి ఉద్యోగాలు అభివృద్ధిదాయకంగా వుంటాయి. కార్యసిద్ధి సంభవం.

వృషభం వృత్తివ్యాపార రంగాలలో పోటీవున్నా ఆర్థిక ప్రోత్సాహం వుంటుంది ఆధ్యాత్మిక సాహిత్య కళా రంగాలలో మీ కృషిఫలించి గౌరవం పొందుతారు. సజ్జన సాంగత్యం, కార్యసాఫల్యం సంభవం.

మిథునం కళత్రమూలక సమస్యలుంటాయి. వృత్తి ఉద్యోగాలలో శ్రమాధిక్యత వుంటుంది. వ్యయ ప్రయాసలు గల కార్యక్రమాలలో పాల్గొంటారు. కాని భోజన సౌఖ్యం సంభవం.

కర్కాటకం ఆంతరంగిక శత్రుభీతి, ఆరోగ్య లోపం, వ్యయ ప్రయాసలు గల కార్యక్రమాలు వున్నా విందులు విలాసాలలోమునిగి తేలతారు. ప్రయాణాలలో జాగ్రత్త చూపండి.

సింహం శత్రువులు లొంగివుంటారు. ఋణ భారం తగ్గుతుంది. వృత్తిలో గుప్తమార్గాల ధనాదాయం వుంటుంది ప్రయత్నాలు ఫలిస్తాయి. సంతానవర్గంవారి సమస్యలు కొన్ని వుంటాయి

కన్య ఆధ్యాత్మిక ... వృత్తి ఉద్యోగాలు అదృష్ట దాయకంగా వుంటాయి. ప్రయత్నాలు శీఘ్రంగా నెరవేరుతాయి. ఆధ్యాత్మిక-వ్యాసంగం, విందులు విలాసాలు సజ్జన సాంగత్యం సంభవం.

తుల శత్రు రోగ ఋణాల ప్రభావం అదుపులో వుంటుంది. వృత్తి ఉద్యోగాలు బాధ్యతకు లోనుచేసినా గౌరవ ప్రదంగా సాగిపోతవి. సాహిత్య కళా వైజ్ఞానిక వ్యాసంగం, బంధు మిత్ర సమాగమం సంభవం.

వృశ్చికం ఒక ప్రక్క ఆదాయం వున్నా మరొక దారిన వ్యయం జరుగుతూనే వుంటుంది. విందులకు విలాసాలకు, బంధు మిత్రులకు ధనవ్యయం చేస్తారు. కార్యక్రమాలు వాయిదా వేయండి. ప్రయాణాలు చేయవద్దు.

ధనుస్సు కుటుంబ సమస్యలున్నా సౌఖ్యం వుంటుంది మీ సరస ప్రసంగాలు వివాదంగా మారనీయకుండా చూడండి. అధిక ఆహార భక్షణం వల్ల ఆరోగ్యం భంగపడవచ్చు. జాగ్రత్త సూచన. వృత్తిలో కొంత ప్రోత్సాహం వుంటుంది.

మకరం శత్రు రోగ ఋణాల ప్రభావం అదుపులో వుంటుంది వృత్తి ఉద్యోగాలలో పోటీని ఎదుర్కొని మంచి ఫలితం పొందుతారు విందులు విలాసాలు, బంధుమిత్ర సమాగమం సంభవం

కుంభం ప్రయాణావకాశాలున్నాయి. త్రిప్పట, శ్రమగల కార్యాలు క్రమంగా ఒక దారికి వస్తాయి. వృత్తి ఉద్యోగాలు బాధ్యతకు లోనుచేసినా గుప్తమార్గాల ధనాదాయం వుంటుంది. పూర్వాభాద్ర వారికి సమస్య అధికం.

మీనం బరువు బాధ్యతలధికంగా గల కార్యక్రమాలలో పాల్గొంటారు వృత్తి ఉద్యోగాలలో ప్రోత్సాహం లభిస్తుంది. సంఘంలో పలుకుబడి వుంటుంది

గూఢచారికారిగిన్ — విలియమ్సన్, ఆర్చి గుడ్విన్



ముల్కీ రూల్సు పూర్తి రద్దువల్ల ప్రమాదాలు

కేంద్రనాయకులకు రాజారామ్ విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 29 తెలంగాణా జిల్లాలో ముల్కీ నిబంధనల అమలు తొలగించే ఎట్టి ఏర్పాటు అయినా, రాష్ట్ర వ్యాప్తంగా అధికార పరిమితులు సెక్రటేరియట్ లోని ఉమ్మడి కార్యాలయాలలో ఆంధ్ర, తెలంగాణా లవారీ ప్రస్తుతం ఉన్న నిష్పత్తి 21 కి భంగం కలిగినా తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవలసి ఉంటుందని తెలంగాణా నాయకుడు శ్రీ జి రాజారామ్ ఢిల్లీలో కేంద్ర నాయకులకు చెప్పినట్లు తెలుస్తున్నది

శ్రీ రాజారామ్ ఢిల్లీనుంచి నేడిక్కడకు తిరిగి వచ్చారు.

మరి ఇద్దరు శ్రీ మాణిక్‌రావు, శ్రీ జగన్నాథరావులతో కలిసి శ్రీ రాజారామ్ శ్రీ పంత్‌కు ఒక ఎ వి సమర్పించారు దీని ప్రకారం ముల్కీ నిబంధనలను తెలంగాణా ప్రాంతంలో 1980 తరవాత ఉంచవు

శ్రీ రాజమల్లు కూడా శ్రీ జె వెంగళరావు, శ్రీ పి నరసారెడ్డితో పాటు నేడిక్కడికి తిరిగి వచ్చారు. ప్రాంతీయ సంఘం, ప్రత్యేక బడ్జెట్ తో సహా అన్ని అవరోధాలూ తొలగించాలని ఆయన కేంద్ర నాయకులకు స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది రాష్ట్రంలో ముల్కీ నిబంధనలు వ్యుల ప్రాయమైనవని ఆయన అభిప్రాయ పడుతున్నారు.

ఆంధ్ర సమైక్యతా వాదులు, ఆంధ్ర వేర్పాటు వాదులలో కూడా చాలా మంది శ్రీ రాజమల్లు పథకాన్ని ఆమోదించడానికి ఇష్టపడుతున్నారని శ్రీ పంత్ శ్రీ రాజారామ్‌కు చెప్పినట్లు భావించబడుతున్నది. దానిమీదట శ్రీ రాజారామ్, అలా అయితే కేంద్రం దీనినే అమలు జరపడానికి పూనుకోవచ్చునని, అయితే తెలంగాణాలో అగ్నిజ్వాలలు రేకెత్తితే అందుకు తాను బాధ్యుడను కానని శ్రీ పంత్‌కు స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది.

గుజరాత్ ముఖ్యమంత్రి రాజీనామా

1 వ పేజీ తరువాయి

తనను బలపరిచేవారిలో ఎవరైనా పోటీ చేస్తున్నారా అని ప్రశ్నించగా ఏకగ్రీవంగా నాయకుని ఎన్నికకు తాను కృషి చేయగలనని శ్రీ ఓజా చెప్పారు

పార్టీలో అన్నివర్గాలకు ఆమోద యోగ్యంగా నూతన నాయకుని ఎన్నిక సాధ్యంకాగలదనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు పార్టీలో ముఠా తత్వాలు కొత్త కాదని, ప్రధానిల హోంపై పార్టీ నాయకునిగా తన ఎన్నిక సమయంలో కూడా పార్టీలో పెక్కు ముఠాలు వున్నవని శ్రీ ఓజా చెప్పారు.

“అయితే వారందరినీ నేను ఒకటిగా చేయలేక పోయాను” అని ఆయన అన్నారు.

పార్టీ శ్రేయస్సు దృష్ట్యా నిష్క్రమణ

కొన్ని 'అభ్యుదయ విరోధక' శక్తులు అసమ్మతి వర్గీయులతోపాటు పెట్టుకున్నవని శ్రీ ఓజా ఆరోపించారు అయితే ఆ అభ్యుదయ శక్తులతో పోరాటం నుంచి తాను వెనకకు తగ్గడం లేదని, పార్టీ శ్రేయస్సు దృష్ట్యా మాత్రమే తాను పదవి నుంచివైదొలుగుతున్నానని శ్రీ ఓజా స్పష్టం చేశారు

“ఇది నా పరువు ప్రతిష్టలకు సంబంధించిన సమస్య కాదు పార్టీ కార్యక్రమాలను అమలు చేయవలసిన బాధ్యత ఈ పదవికి వున్నది గత 15 నెలలుగా ఇందుకు ఎంత కృషిజరిగినా, వర్గ విభేదాలవల్ల పార్టీ ప్రతిష్ట నానాటికి క్షీణిస్తున్నది అందువల్ల దీనికి స్వస్తి చెప్పదలచుకున్నాను” అని శ్రీ ఓజా ప్రకటించారు

తనను ఏకగ్రీవంగా పార్టీ నాయకునిగా ఎన్నుకున్నందుకు శాసన సభ్యులందరికి శ్రీ ఓజా కృతజ్ఞత తెలుపుతూ తాను ఎవరికైనా బాధ కలిగిస్తే అందుకు విచారిస్తున్నానని “నేను రాజీనామా చేసినా ఎవరిపై ఎట్టిద్వేషం లేదు” అని అన్నారు

తనకు మెజారిటీ వున్నదని అసమ్మతివర్గీయులు చెప్పుకోవడానికి, తన రాజీనామాకు ఎట్టి సంబంధం లేదని శ్రీ ఓజా స్పష్టం చేశారు

పార్టీలో వివాదాలకు స్వస్తి చెప్పడానికే ఈ చర్య తీసుకొన్నానని, ఈ వివాదాలు సిద్ధాంత పరమైనవి కూడా కావని, అసమ్మతివర్గం మంత్రులు అసమ్మతివర్గీయులతో కలిసేకంటె వారు బహిరంగంగా రాజీనామా చేసివుండవలసిందని ఆయన అన్నారు.

శ్రీ ఓజా రాజీనామా చేయాలని గత బుధవారం నాడే ఢిల్లీలో ప్రతిపాదించారు

ఆయన ప్రతిపాదనను కేంద్ర పార్లమెంటరీ బోర్డు నిన్న ఆమోదించింది

రాజీనామాకు దారితీసిన పరిస్థితులు

అహమ్మదాబాద్, జూన్ 29 గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ ఘనశ్యామ్ ఓజా నేడు తన పదవికి రాజీనామా చేయడంతో పార్టీలో ఐదు నెలల నుంచి ఏర్పడిన ప్రతిష్టంభనకు తెరపడింది

1969లో పార్టీలో చీలిక పిమ్మట రాష్ట్రంలో మొదటి కాంగ్రెస్ మంత్రివర్గ నాయకుడైన శ్రీ ఓజా 409 రోజులు అధికారంలో వున్నారు

ఆయన పార్టీ నాయకునిగా ఏకగ్రీవంగా ఎన్నికై 1972 మార్చి 18న పదవీస్వీకారం చేశారు ఆ తర్వాత శ్రీ ఓజా అహమ్మదాబాద్ జిల్లాలో దెహగామ్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ఎన్నికైనారు

శ్రీ ఓజా 1941 ఎన్నికలలో రాజకోట నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికై, కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖ స్టేటుమంత్రిగా నియమితులయ్యారు

అయితే రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభాపార్టీ నాయకుని ఎన్నికపై ఏకాభిప్రాయం కుదరక, ఆ బాధ్యత ప్రధానికి వదిలి వేయడంతో శ్రీ ఓజా తిరిగి రాష్ట్ర రాజకీయాలలో ప్రవేశించారు

పార్టీ అధిష్టానవర్గం అప్పుడు శ్రీ ఓజా పేరును సూచించగా, ఆయన నాయకుని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

నేడు శ్రీ ఓజా రాజీనామాతో పార్టీ నాయకత్వ మార్పు సమస్యపై గత ఐదు నెలలుగా పార్టీలో చెలరేగుతున్న సంక్షోభం ఒక కొలిక్కి వచ్చింది

ముఖ్యమంత్రి చర్యను అసమ్మతివర్గీయులు నిరసిస్తూ వచ్చారు

పార్టీలో అంతర వివాదం గత డిసెంబర్‌లో పి సి సి అధ్యక్షుని ఎన్నిక సమయంలో తలెత్తింది

అప్పుడు ఎనిమిది అధికారవర్గం అభ్యర్థిగా శ్రీ హోజా, వ్యవసాయమంత్రి శ్రీ రతూభాయ్ దేశాయ్ ఇతర మంత్రులు శ్రీ చిమన్‌భాయ్ దాస్ను నిర్ణయించగా, అప్పటి విద్యుచ్ఛక్తి, పరిశ్రమల మంత్రి శ్రీ బిపిన్‌భాయ్ పటేల్, ఆర్థిక మంత్రి శ్రీ కాంతిలాల్ ఘియా మద్దతుతో ఒక అభ్యర్థిని పోటీ ఎన్నికనిర్ణయించారు.

కాని ఈ అసమ్మతి వర్గీయుల అభ్యర్థి ఆ ఎన్నికలో ఓడిపోయారు. అయితే గత జనవరి 27న శ్రీ హోజా మంత్రివర్గంలో మార్పులు చేసి విద్యుచ్ఛక్తి, పరిశ్రమలమంత్రి శ్రీ పటేల్‌ను ప్రణాళికాశాఖకు మార్చడంతో శ్రీ ఓజాపై వ్యతిరేకత మొదలైంది

నాయకత్వం మార్పు సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవలసిందని పార్టీ అధిష్టానవర్గం ఆదేశించినా ఈ సౌహార్ద్ర సంభాషణలలో వాగ్దానం చేసిన శ్రీ హో– అంత ఉత్సాహంగా ముందుకు రాకపోవడంతో సౌహార్ద్ర సాధనకు శ్రీ వార్ని ప్రయత్నాలు విఫలమయ్యాయి.

ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ కమిటీకి హనుమయ్య సంజాయిషీ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 29 కేంద్రపార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె రఘురామయ్య ఇటీవల గుంటూరు జిల్లాలో పర్యటించినప్పుడు, ఆయన ప్రసంగించిన సభావేశాలకు అధ్యక్షత వహించినందుకు ప్రత్యేక రాష్ట్రవాదులైన ఇద్దరు ప్రముఖులు— శ్రీ చేబ్రోలు హనుమయ్య, శ్రీ రత్తయ్యలను ఆంధ్రకాంగ్రెస్ కార్యాచరణ సంఘం కార్యవర్గం సంజాయిషీ అడిగినట్లు తెలుస్తున్నది.

మంత్రి సభావేశాలు తన నియోజకవర్గంలో జరిగినవని, అందువల్ల సభావేశాలకు తాను విధిలేక అధ్యక్షత వహించవలసి వచ్చిందని శ్రీ హనుమయ్య వివరించినట్లు తెలుస్తున్నది అంతేకాకుండా తన ప్రసంగంలో రాష్ట్ర విభజనపై తన వైఖరిని విడనాడలేదని కూడా ఆయన తెలియ జేశారు.

శ్రీ రఘురామయ్య కూడా తమ ప్రసంగంలో చాలా జాగరూకతతో వ్యవహరించారని, ఆంధ్రులకు గౌరవ ప్రదంగా వుండే పరిష్కారం కుదరగలదన్న ఆశాభావాన్ని మాత్రమే ఆయన వ్యక్తం చేశారని చెప్పినట్లు తెలుస్తున్నది.

శ్రీ హనుమయ్య తెలియ జేసిన కారణాలను కార్యవర్గం పరిశీలించింది.

కె. సి. పంత్ వైఖరిపట్ల తీవ్ర అధిక్షేపణ

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ కె సి పంత్ ఇటీవల హైదరాబాద్ వచ్చినప్పుడు, ప్రత్యేక రాష్ట్రవాద నాయకులకు ఆయన ఆహ్వానాలు పంపిన తీరుపట్ల ఆంధ్రకాంగ్రెసు కార్యాచరణసంఘం కార్యవర్గ సభ్యులు తీవ్ర అధిక్షేపణను తెలియజేశారు.

పోలీసు ఆఫీసర్ల ద్వారా పోనులలో ఈ ఆహ్వానాలు పంపబడినవని వారు పేర్కొన్నారు. కేంద్రమంత్రి తమపట్ల సవ్యంగా వ్యవహరించక పోవడంపట్ల వారు విచారం వెలిబుచ్చారు.

రు. 15 లక్షలతో ఉస్మానియా సెంట్రల్ లైబ్రరీ నిర్మాణం

శ్రీ ఎం. ఆర్. పాయ్‌చే శంకుస్థాపన

హైదరాబాద్, జూన్ 29 ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ యూనివర్సిటీ వైస్—చాన్సలర్ శ్రీ ఎం. ఆర్. పాయ్ నిన్న రు 15 3 లక్షల లైబ్రరీ భవనానికి శంకుస్థాపన చేశారు నాలుగు అంతస్తులుగల ఈ భవనాన్ని యూనివర్సిటీ ఆవరణలో నిర్మిస్తున్నారు 1974, జూన్ నాటికి ఈ భవనం పూర్తి అవుతుంది ఈ లైబ్రరీలో 15 లక్షల గ్రంథాలు వుంటాయి.

కొత్త హాస్టల్ భవనాలకు కూడా శ్రీ పాయ్ శంకుస్థాపన చేశారు వెటరినరీ కాలేజీకి చెందిన 300 మంది విద్యార్థులకు ఈ హాస్టళ్ళలో వసతి సౌకర్యం వుంటుంది ఈ హాస్టల్ నిర్మాణానికి రు 19 లక్షలు ఖర్చు అవుతుంది. 1974 నవంబరు నాటికి పూర్తి అవుతుంది

జాతీయం చేసిన బ్యాంకుల ఆఫీసర్లకు ప్రామాణిక వేతనాలు

న్యూఢిల్లీ, జూన్ 29 జాతీయం చేయబడిన బ్యాంకులలో ఆఫీసర్లకు ప్రామాణిక వేతనం స్కేళ్లను రూపొందించే నిమిత్తం, తృతీయ పే కమిషన్ సభ్యుడైన ప్రొఫెసర్ ఆర్ ఆర్ పర్లే అధ్యక్షతన ఒక కమిటీని ఆర్థిక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసింది

మాజీ ఎమ్ పి శ్రీ ఎన్ ఎమ్ జోషి, కెనడా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్, చైర్మన్ శ్రీ సి పి జె ఎత్త, ఆర్థిక మంత్రిత్వశాఖ లోని జాయింట్ సెక్రటరీ శ్రీ జి ఎమ్ బల్సావరి ఈ కమిటీలో పార్ట్ టైమ్ సభ్యులుగా వ్యవహరిస్తారు.

ఆరు నెలల్లోగా నివేదిక సమర్పించాలని కమిటీని ఆదేశించడం జరిగింది

మధ్యప్రదేశ్‌లో వెదురు అడవుల జాతీయకరణ

భోపాల్, జూన్ 29 రాష్ట్రంలోని అన్ని వెదురుఅడవులను వచ్చే అక్టోబర్ నుంచి జాతీయం చేయాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ పి సి సేథి నేడిక్కడ ప్రకటించారు.

'పార్టీనాయకత్వంనుంచి శ్రీ పి. వి. నిష్క్రమించాలి'

లేనిపక్షంలో శ్రీ కేదార్ పాండే ఎదుర్కొన్న పరిస్థితి తప్పదని ఇస్మాయిల్ హెచ్చరిక

హైదరాబాద్, జూన్ 29 రాష్ట్ర కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ మాజీ అధ్యక్షుడు శ్రీ మొహమ్మద్ ఇస్మాయిల్ నేడిక్కడ ఒక ప్రకటనచేస్తూ, గుజరాత్‌లో శ్రీ హోజాలాగే, రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వానికి రాజీనామాచేసి హుందాతనాన్ని ప్రదర్శించవలసిందిగా శ్రీ పి. వి నరసింహారావుకు విజ్ఞప్తి చేశారు.

ఇటువంటి చర్యవల్ల శ్రీ నరసింహారావుకు సమైక్య వాదులు, వేర్పాటువాదుల ప్రశంసలు లభించగలవు. రాష్ట్ర సమస్యకు సత్వరమే పరిష్కారాన్ని కనుగొనడంలో ఇది తోడ్పడుతుంది.

“అయితే ఆయన ఇంకా పార్టీనాయకత్వం కోసం పట్టుబట్టే పక్షంలో, బీహార్‌లో శ్రీ కేదార్ పాండే ఎదుర్కొన్న పరిస్థితే ఆయనకూ తప్పదు” అని శ్రీ ఇస్మాయిల్ హెచ్చరించారు

శ్రీ ఇస్మాయిల్ కాంగ్రెస్ వాదులకు, ప్రత్యేకించి తెలంగాణా సమైక్య వాదులకు ఒక విజ్ఞప్తి చేస్తూ, ఆంధ్ర ప్రాంతానికి ఆమోదకరమైన పరిష్కారాన్ని సాధించే విషయంలో సత్వరమే ఒక అవగాహనకువచ్చి, రాష్ట్ర సమైక్యతను కాపాడాలని కోరారు

ప్రస్తుత స్థితినే కొనసాగించాలని పట్టుబడుతున్న తెలంగాణా సమైక్య వాదులు మారుతున్న కాలానికి అనుగుణంగా రాజకీయ విజ్ఞతను ప్రదర్శించి, తమ పట్టుదలను సడలించుకోవాలని కోరారు

ప్రస్తుత స్థితిలో సంకుచిత దృక్పథంతో వ్యవహరిస్తే, అది వేర్పాటు ఉద్యమానికి తోడ్పడుతుంది విశాల దృష్టిలో వ్యవహరించినట్లయితే, అది రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు ప్రయోజనం కల్గించగలదని ఆయన అన్నారు

ఉభయ ప్రాంతాల వేర్పాటు వాదులు అఖిల భారత స్థాయిలోని పరిణామాలను దృష్టిలో వుంచుకొని రాష్ట్ర సమస్యను పరిశీలించగలరన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తపరిచారు

రాష్ట్ర సమస్యను పరిష్కరించడంలో కేంద్రం శ్రద్ధ చూపుతున్నందుకు శ్రీ ఇస్మాయిల్ సంతోషం వ్యక్తపరిచి, రేపు ఇక్కడికి వస్తున్న కేంద్ర నాయకులు శ్రీ దీక్షిత, శ్రీ కె సి పంతల పట్ల కాంగ్రెస్ వాదులందరు విశ్వాసాన్ని వ్యక్తం చేయగలరన ఆశాభావం ప్రకటించారు

వృద్ధ విప్లవ యోధుడు జగదానంద ముఖర్జీ మృతి

కలకత్తా, జూన్ 29. విప్లవకారుడు జగదానందముఖర్జీ నిన్న గుండెపోటు వచ్చి మరణించారు ఆయన వయస్సు 62సంవత్సరాలు. జగంతల్‌పార్టీ క్రియాశీలక సభ్యులలో ఆయన ఒకరు 1933లో ఆయనకు అండమాన్‌లకు ద్వీపాంతరవాస శిక్ష విడింది స్వాతంత్ర్య రజతోత్సవాలలో ఆయనకుతామ్రపత్రం బహూకరించారు

జెనీవా, జూన్ 29 అంతర్జాతీయ కార్మిక సంస్థ అడ్మినిస్ట్రేటివ్ కౌన్సిల్ చైర్మన్ పదవికి మెక్సికో ప్రతినిధి శ్రీ ముహోజ్ లెడ్ నిన్న ఎన్నికయ్యారు.

తమిళనాడులో స్టాంప్ డ్యూటీ పెంచుతూ గవర్నర్ ఆర్డినెన్స్

మద్రాస్ జూన్29 -తమిళనాడులో సెప్టెంబర్ 1 నుంచి మద్యనిషేధాన్ని తిరిగి పాక్షికంగా ప్రవేశపెట్టనున్నదృష్ట్యా, ఆదాయంలో రాగల నష్టాన్ని భర్తీ చేసే నిమిత్తం తమిళనాడు ప్రభుత్వం ఇతర్ర్తా పన్నులను హెచ్చించడం ప్రారంభించింది ఆస్తికి సంబంధించిన మార్కెట్ విలువపై స్టాంపుడ్యూటీని అరశాతం మేరకు రాష్ట్ర ప్రభుత్వం హెచ్చించింది.

నిన్నరాత్రి ఈ మేరకు గవర్నర్ కె కె. షా ఒక ఆర్డినెన్సును జారీ చేశారు

స్టాంపుడ్యూటీ పెంచినందువల్ల అదనంగా ఎంత ఆదాయంరాగలదో వెంటనేతెలియరాలేదు. అయితే రాష్ట్రంలోని అన్ని కల్లుదుకాణాలను సెప్టెంబర్‌నుంచి మూసివేయాలని నిర్ణయించినదృష్ట్యా, దాదాపు రు 11 కోట్ల మేరకు రాష్ట్ర ప్రభుత్వం వనరులను అన్వేషించవలసివుంది

ఉస్మానియా సెనెట్‌కు 63 మంది అభ్యర్థుల నామినేషన్లు

హైదరాబాద్, జూన్ 29 ఉస్మానియా యూనివర్సిటీ సెనేట్‌లో 20స్థానాలకు జరిగే ఎన్నికలు సందర్భంగా రిజిస్టర్డ్ గ్రాడ్యుయేట్ల నియోజకవర్గంనుండి 62 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. నామినేషన్లను పంపడానికి నిన్నటితో గడువు ముగిసింది జూలై 2న నామినేషన్ల ఉపసంహారణ

విలువిద్యలో యువకులకు శిక్షణ

రాష్ట్ర స్పోర్ట్సు కౌన్సిల్ నిర్ణయం

హైదరాబాద్ జూన్ 29 దేశంలోమొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్సు కౌన్సిల్ విలువిద్యలో తీవ్రస్థాయిలో శిక్షణ, కోచింగ్ చేపట్టనున్నది విలువిద్యలో రాష్ట్రంలోని గిరిజన యువకుల నైపుణ్యాన్నుండి ప్రయోజనం పొందుతూ ఈ శిక్షణ చేపట్టుతున్నారు

ఈతలోకూడా శిక్షణ ఇవ్వడానికి కౌన్సిల్ నిర్ణయించిందని, కోస్తా ప్రాంతంలో జాలరి యువకుల నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడానికి పూనుకొన్నట్లు కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. కృష్ణ (ఎం.పి) నిన్న చెప్పారు

అఖిలభారత స్పోర్ట్సు కౌన్సిల్ ఆగస్టు [illegible] న [illegible] శ్రీ కృష్ణ చెప్పారు.





నేడే మ్యాట్నీతో ప్రారంభం!
వైజాగ్ - శ్రీ సరస్వతీలో
కిస్! కిస్! A
(సినిమా స్కోప్ కలర్)
పెద్దలకు మాత్రమే !
మూర్తి పిక్చర్స్ రిలీజ్.
SUVARNA

విజయవంతమైన 3 వ వారం
గుంటూరు- శ్రీ విజయలక్ష్మి
జంగల్ మే మంగల్
ఈస్ట్‌మన్ కలర్
పూర్తి వినోద భరిత క్రయిం సస్పెన్సు చిత్రం! వెరైటి రిలీజ్
నేడే చూడండి !
నరసరావుపేట - ఏంజిల్ టాకీస్
వెరైటీ రిలీజ్.

స్క్రీన్ చదవండి
సుప్రసిద్ధమైన
ఫిలిం వార పత్రిక











సంగ్రహ ప్రకటనలు

పుస్తకములు

రేడియో మెకానిజం ఇంటివద్దే పూర్తిగా నేర్చుకొనుటకు పూర్తి కోర్సు తెలుగు పుస్తకములు 3 భాగములు రు. 23- సుభాష్ పబ్లికేషన్స్, నకిరేకల్, నల్లగొండ జిల్లా, ఏ.పి.

అమ్మకం

60 వాట్ ఏ బంక్ మోటారు ఇంగ్లీష్ ఓరిజినల్.
వివరములకు: వి హనుమంతరావు, శ్రీ గోపాలకృష్ణా టాకీస్, పోష్: నెం 66, ఏలూరు

ప్రారంభంలో రావున్నచెల్లించవలసిన అవసరం లేకుండా ఇతర వాయిదా పద్ధతులలోను 'మోడి' మిషన్లలభించగలవు. వెల్డింగ్, ట్రాన్స్‌ఫార్మర్లు, లేతులు, ప్రింటింగ్, బాండ్‌సాలు ఆల్రివిలు, హైవని—వారు వాళ దక్షిణాదిని వేలాదిగా మెసిన్లు పనిచేస్తున్నాయి !! అయిదేళ్ల గ్యారంటీ. తక్షణం డెలివరి. 'మోడి' 68/బి పోష్ట్ తంబుచెట్టి వీధి, మద్రాసు—1.

FINANCIAL

భూమి కల్పడము, షేపులు ఫినోటింగ్ వాహనములు, మిల్లులు, ఫ్యాక్టరీలు, హోటళ్ళు మొదలగు వర్గ రాపిడి అభివృద్ధి నిమిత్తము ఋణములు దూరపు రుణాలు మంచివడ్డీకి ఋణాలు ఇవ్వబడును.
వివరములకు: SHAH & COMPANY 101 C. P. Tank Road, Bombay-4
ఉత్తరములు ఇంగ్లీషులోనే వ్రాయవలెను.
ఫోన్ నెం. 339092

ఎడ్యుకేషనల్

హోమియోపతి

హోమియోపతి వైద్య విధానమును తెలుగులో సమగ్రమైన కరస్పాండెన్సు కోర్సు ద్వారా బోధించబడును. ప్రాస్పెక్టసుకొరకు వ్రాయండి.
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి
27—1—24 ఏలూరు రోడ్డు, సూర్యారావుపేట, విజయవాడ—2.

S.S.R.J. Arts & Science College Khammam
(of Jyothi Education Society)
ఈ క్రింది కోర్సులకు ప్రవేశము గలదు—
ఇంటర్మీడియట్ తెలుగు మీడియం — మాథమాటిక్స్, బయలాజికల్ సైన్స్, హ్యూమానిటీస్, కామర్సు,
డిగ్రీ ఇంగ్లీషు మరియు తెలుగు మీడియం
బియస్. సి., —యంపి.సి., బి. జడ్. సి.,
బి. ఏ., —హిస్టరీ, పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్.
బి. ఏ., —పాలిటిక్సు మరియు ఇంగ్లీష్ లిటరేచర్.
బి. కాం.ఆడిటింగ్, ఎడ్వాన్స్ ఎకౌంట్స్.
చేరకోరువారు రూ. 2 — స్వయముగా లేదా రూ. 2—60 మనియార్డరుద్వారా చెల్లించి, అప్లికేషన్, ప్రాస్పెక్టసు పొంద వచ్చును.
అప్లికేషన్ ఆఖరు తేదీ 1—8—73 ముల్కీ నిబంధన లేదు
కె. రామమోహన్, ప్రిన్సిపాల్.

టెండరు నోటీసు

పుడ్స్ ఫాట్స్ అండ్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా
పోష్టు బాక్సు నెం. 15, ఫోన్ నెం 460, 468, 470
వారిచే

ఆయిల్ తీసివేసిన తవుడుము మఫూరు రోజుకు 50 టన్నులకు తక్కువకాకుండా, 100 టన్నులకు మించకుండా కాకినాడలో వున్న వారి గోడవున్స్‌కు చేరవేయుటకు ట్రాన్స్‌పోర్టు కంట్రాక్టర్స్ వద్దనుండి సీలు వేసిన టెండర్లు 15—7—1973 తేదీ లోపుగా కోరబడుచున్నవి వివరములకు పై కంపెనీవారిని సంప్రదింపుడు.

ఏజంట్లు కావలెను

1974 కాలెండర్లు, డైరీలు, పర్సులు ప్లాస్టిక్ వింత సామగ్రి, టిన్ కాలెండర్లకు పార్టు టైములో ఆర్డర్లు సేకరించి కలకు రు. 400 — ఆర్జించండి Pratibha Calender Corporation, Lucknow

మా రంగురంగుల బొమ్మల కాలెండర్లకు మంచి కమీషన్‌పై ఆర్డర్లు కాన్వాసు చేయుటకు ఏజంట్లు కావలెను. ఇంగ్లీషులో వ్రాయుండి.
The Champion Litho Press, Post Box No. 184, Sivakasi

1974 కాలెండర్లకు ఆర్డర్లు సేకరించుటకు ఏజంట్లు కావలెను. శాంపిల్సుకు రు. 30 — తో దరఖాస్తు చెయ్యవలెను.
Mercury Offset Printers SIVAKASI.

1974 కాలెండర్లకు ఆర్డర్లు సేకరించుటకు ఏజంట్లు కావలెను.
JEEVAN CALENDRO CRAFTS, SIVAKASI (Phone: 513)

1974 బొమ్మల కాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు కమీషన్ ఏజంట్లు కావలెను డిపాజిట్ రు. 20— ముఖ్యం. ఇంగ్లీషులో వ్రాయండి.
MAJESTIC OFFSET PRINTERS, Post Box 99, SIVAKASI.

కావలెను

ప్రింటింగు ట్రెడిల్ 10''×15'' కావలెను. ప్రింటింగు సామాగ్రికావాలి. అమ్మదలచినవారు చల్లపల్లి రంగారావు సత్యనారాయణపురం, విజయవాడ. 520011 (ఇండియా)

మరణం

రిటైర్డ్ ఐ. సి. ఐ. ఆఫీసరు, విజయా మెడికల్ సిండికేట్ మాజీ భాగస్వామి అయిన శ్రీ శిఖా కామేశ్వరరావు (K. R. Sikha) ఈ జూన్ నెల 25 వ తేదీ రాత్రి కొద్ది కాలం అనారోగ్యంతో బాధపడి విశాఖపట్టణంలో తమ కుమార్తెలను, మనుమలను ఆశేష బంధుమిత్రులను దుఃఖ సాగరమున ముంచి స్వర్గస్థులైనారు.

నోటీసు

విజయవాడ మునిసిపాలిటి

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వారిచే ఆమోదము పొందిన విజయవాడ మునిసిపాలిటి మాస్టరు ప్లాను ననుసరించి లేఅవుటు ఆమోదము పొందకుండా ఇళ్లస్థలములు అమ్మకూడదు, కొనకూడదు. అట్లు అమ్మిన వారు కొన్నవారు ఆంధ్రప్రదేశ్ మున్సిపాల్టీ ఆక్టు ననుసరించి శిక్షార్హులు. (స) జి. పి. రావు, తే. 4.6.1973 కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్.

టెండరు నోటీసు

గుంతకల్లు మునిసిపాలిటి

ఈ దిగువ కనబరచిన పనికిగాను సీలు వేసిన టెండర్లు 9—7—73వ తేదీ సాయంత్రము 4 గంటల వరకు మున్సిపల్ కమీషనరు గారిచే గాని లేక వారి అధికారము పొందిన వారిచే గాని తీసుకొనబడి అదేరోజు సాయంత్రము 4—30 గంటలకు హాజరైన టెండరుదార్ల లేక వారి అనుమతిపొందిన ఏజెంట్ల యెదుట తెరువబడును.
పనిపేరు :—
1. తిమ్మాపురంలోని హెడ్‌వాటరు వర్క్సు బావిని లోతు చేయుట.
ఎస్టిమేటు మొత్తం రు. 95,000—
ధరావత్తు మొత్తం రు. 4750—
టెండరు షెడ్యూలు ధర రు. 10—
ధరావత్తు మొత్తము పురపాలక ఖజానాలో చెల్లించి చలాను టెండరు షెడ్యూలునకు జతపరచవలయును.
పై టెండరు షెడ్యూలు ఇతర వివరములు పొందగోరువారు ఆఫీసు పనిచేయు కాలమున తేది: 5—7—73 నుండి 9—7—73 వరకు కార్యాలయమున నందు నమోదుపరచిన మొత్తము మున్సిపల్ ట్రెజరీ నందు కట్టి మున్సిపల్ ఇంజనీరుగారి ఆఫీసు నందు పొందవచ్చును. సదరు మొత్తము ఎట్టిపరిస్థితులందు వాపసు చేయబడదు.
(sd) I. L. NARASIMHAM, Commissioner, Guntakal Municipality, Date 21-6-73

ఆర్ సి. బి 2—777—173

ప్రభుత్వము వారిచే నిర్వహించబడున్న హాస్టల్సుకు సేకు సర్ఫిచరు సప్లయిచేయుటకు సీలువేసిన టెండర్లు డి. 13.7.73 తేదీ సాయంకాలము 3గం.ల లోగా విస్సాకోడేరు పంచాయతి సమితి, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ వారిచే కోరబడుచున్నవి. టెండర్లు అదేరోజు సాయంత్రము గం.3 టెండరుదార్ల సమక్షమున బి.డి.వో. గారిచే గాని వారి అధికారము పొందిన మరియొకరిచే గాని తెరువబడును. వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవలెను.
కె. నరసింహారావు
బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసర్, పంచాయతీ సమితి, విస్సాకోడేరు, ప.గో. జిల్లా.

ఆర్.ఒసి నెం. 32/73డి 26—6—73
గ్రామ పంచాయతీ కార్యాలయం, కోరుకొల్లు

కృష్ణా జిల్లా కైకలూరు తాలూకా కోరకొల్లు గ్రామ పంచాయతీకి ఈ దిగువ తెల్పిన స్టేషనరీ సామానులు వగైరా సప్లయి చేయుటకు గాను డి. 5.7.73తేదీ సాయంకాలము 2గంటల వరకు సీల్డు టెండర్లు పంచాయతీ కార్యాలయము నందు స్వీకరించబడును. అదేరోజు సాయంకాలం 3గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో ఈ పంచాయతీ కార్యనిర్వహణాధికారి గారిచే టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.
1. 1973—74 సంవత్సరమునకు కావలసిన స్టేషనరీ సామానులు సప్లయి చేయుట.
ధరావత్తు రు. 20 —
2. 1973—74 సంవత్సరమునకు వీధి దీపములకు కావలసిన ఎలక్ట్రికల్ ట్యూబులైట్లు 40డబ్ల్యు. వగైరా సప్లయి చేయుట.
ధరావత్తు రు. 50 —
3. 1973—74 పబ్లిక్ హెల్త్ సామానులు సప్లయి చేయుట.
ధరావత్తు రు. 10 —
నోటు: ఎలక్ట్రిక్ సామానులకు కంపెనీ పేరు రేటు వగైరాలు వివరములు తెలుపవలెను.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, గ్రామ పంచాయతీ కార్యాలయము కోరుకొల్లు, 26—6—73.

CHANGE OF NAME

1. Eswara Krishna Murthy, B Com son of Eswara Chinnappa Sastry, aged 28 years, working at satistical crerk Municipal Office, Hindupur, and residing at door No. 4-2-33, Nanppa Nagar, Hindupur town, Hindupur town police station Hindupur taluk Anantapur district, here by give public intimation of my intention to change my existing name as "MAHANKALI KRISHNA MURTHY".
(Sd.) E. KRISHNA MURTHY.

జ్యోతిష్యము

5 నం. లలో మీ అదృష్టము.

తెలుసుకొనే వారు, కార్డుపై వందుపేరు మమూరు వయస్సు, కార్డు వ్రాసే స్థలం, పూర్తి పేరు, అడ్రసు వ్రాయండి. కేరళ జ్యోతిషశాస్త్ర రీత్యా విద్య, ఉద్యోగము వ్యాపారం, స్త్రీ సుఖము, లాటరీ, అదృష్టము మొదలయినవి వివరములు వ్రాసి రు. 3.50కు వి.పి.చేయబడును. వంశపారంపర్యంగా ప్రఖ్యాతి గాంచిన పండిట్ ఖాన్ జ్యోతిషాలయం, గిరి రోడ్డు, బాలాజీరావు పేట, తెనాలి—2.(ఏ.పి.)

ఆగ్నేయ రైల్వే
నోటిఫికేషన్

ఈ క్రింది స్టేషన్ల నుంచి తిరుపతి ఈస్ట్‌కు 2వ నెంబరు రైలు గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడ వరకు, విజయవాడ నుంచి నెం. 88—తిరుమల ఎక్స్‌ప్రెస్‌లో తిరుపతి ఈస్ట్ వరకు ప్రయాణం చేసే ప్రయాణికుల సౌకర్యానికి 1.7.73 నుంచి మూడవ తరగతిలో తిరుపతి ఈస్ట్ వరకు ''త్రూటిక్కెట్లు'' లభించగలవు.
హైదరాబాద్, సికింద్రాబాద్, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం.
ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవలసినదిగా ప్రజలు కోరబడుతున్నారు.
చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్, సియుబి 129/73—74

ది ఒరిస్సా ఫారెస్టు కార్పొరేషన్ లిమిటెడ్

(ఒరిస్సా ప్రభుత్వ సంస్థ)
భవానీపట్నం (కెండూ లీవ్స్ డివిజన్)
కెండూ ఆకుల వేలం అమ్మకం
నోటీసుకు సవరణ

30—6—1973 కు నిర్ణయించబడిన కెండూ ఆకుల వేలం 5—7—1973కు వాయిదా వేయబడింది. అమ్మకానికి సంబంధించిన ఇతర షరతులలో మార్పు లేదు.
ఫర్ ది ఒరిస్సా ఫారెస్ట్ కార్పొరేషన్ లిమిటెడ్
పి. కె. దాస్, డివిజనల్ మేనేజరు, కెండూ లీవ్స్ డివిజన్, భవానీపట్నం.

విశాఖపట్టణం పోర్టు ట్రస్టు
టెండరు నోటీసు

''8వ నెంబరు జెట్టీ ఎక్స్‌టెన్షన్ పని''కి రు. 91,727 — అంచనా వేయబడిన ఖర్చుపై నిర్ణీత ఫారంలో సీలువేసిన టెండర్లు అనుభవం గల కాంట్రాక్టరుల నుంచి ఆహ్వానించబడుచున్నవి. టెండర్లు ఆదేరోజున హాజరు-కాదగు టెండరుదార్ల సమక్షంలో టెండరు కమిటీచే మధ్యాహ్నం 3.05 గంటలకు పిమ్మట తెరువబడును.

2. టెండరు ఫారాలు స్పెసిఫికేషన్లు పొందుటకు ఫైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అక్కౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్నం పోర్టుట్రస్టు (రివెన్యూ ఎర్నింగ్ సెక్షన్)కు టెండరు ఫారాల సెట్టు 1కి రు. 10— (పది రూపాయలు మాత్రం) చొ.రొక్కం చెల్లించవలెను. ఫైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అక్కౌంట్స్ ఆఫీసర్ నుంచి తీసుకొన్న రొక్కం రసీదును టెండరుఫారాలు కోరుతూ చీఫ్ ఇంజనీర్ విశాఖపట్నం పోర్టుట్రస్టుకు పంపే అభ్యర్థనకు జతపరచవలెను. దరఖాస్తులో (1) ఏ పనికోసం సొమ్ము డిపాజిట్ చేసినది (2) టెండరు పెట్టదలచిన కంట్రాక్టరు పేరు (3) అతని చిరునామా స్పష్టంగా సూచించవలెను.

3. టెండరు ఫారాల ఖరీదు మని యార్డరుద్వారా చెల్లించిన పక్షంలో ఏపని కోసం టెండరు ఫారాలు కావలసినదీ మని యార్డరు కూపనులో స్పష్టంగా వ్రాయవలెను. వివరాలు స్పష్టంగా తెలియజేయక పోతే టెండరు ఫారాలు జారీచెయ్యబడక పోవచ్చు. దీనికి పోర్టుట్రస్టు బాధ్యత వహింపజాలదు.

4. టెండర్లు పెట్టదలచిన వారు గత మూడు సంవత్సరాలలోను రు92,000 కు తక్కువ ఖర్చుగాని యుటువంటి పనులు చేసివున్న దాఖలా చూపవలెను. ఈ వివరాలు టెండరు కోసం పెట్టే దరఖాస్తుతో పాటే పంపవలెను. అలా చెయ్యకపోతే టెండరు ఫారాలు జారీచెయ్యబడవు. చెల్లించిన సొమ్ము వాపసు ఇవ్వబడదు.

5. పై విషయాలు అలా వుండగా టెండరు ఫారాలను ఏపార్టీకైనా ఏకారణము తెలుపకనే జారీచెయ్యకుండా వుండే అధికారం చీఫ్ ఇంజనీరుకు కలదు.
చీఫ్ ఇంజనీర్,

కౌలుకు

విజయవాడ బందరు రోడ్ ప్రక్క మొహియుద్దీన్ ఎస్టేట్స్‌లోని 2000 గజాల స్థలం ఆఫీసులకు గోడవున్‌లకు అనుకూలమైనది లభించగలదు. డిజైన్ ప్రకారం బిల్డింగు నిర్మించి లీజుకు ఇవ్వబడును. సంప్రదించండి:
ఏ జె మోహనరావు, బృందావన్ కాలనీ,
ఫోన్: 74133 లేదా 73247 విజయవాడ.

రీజనల్ ఆఫీసు :
ఆంధ్రప్రదేశ్

ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ 9—9—23 హిల్‌ఫోర్టురోడ్, హైదరాబాద్
No. AP/AG-2(4)-1/70-III

టెండరు నోటీసు

రీజనల్ ఆఫీసు, ఎంప్లాయీస్ స్టేట్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్, 5—9—23, హిల్ ఫోర్టు రోడ్, హైదరాబాద్—4 వారికి 82 ఫారాలు (కాగితం ఖరీదులో సహా) ముద్రించి యివ్వడానికి పేరుపొందిన ముద్రణాలయములు, ఫరంల నుంచి సీలువేయబడిన టెండరు కోరబడుతున్నవి. టెండర్లు దిగువ సంతకం చేసిన వారిచే 20.7.1973 తేదీ మధ్యాహ్నం 1.00 గంట వరకు స్వీకరించబడి 20.7.1973 తేదీ మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. అచ్చు వేయవలసిన ఫారాలకు సంబంధించిన పూర్తి వివరాలు వాటి స్పెసిఫికేషన్లు, టెండరు షరతులు నిబంధనలు సహా ఉచితంగా ఈ ఆఫీసు నుంచి 19.7.1973 వరకు ఆఫీసు పనిచేసే ఏ రోజున అయినా ఉదయం 10 గం.ల నుంచి సాయంత్రం 5గంటలు లోపుగా పొందవచ్చును.
సుమారు టెండరు మొత్తం విలువలో 1% రొఖ్ఖపూర్వకంగాగాని డిమాండు డ్రాఫ్టు ద్వారా గాని టెండరుతో పాటు డిపాజిట్ చెయ్యవలెను. డిపాజిట్ చెయ్యవలసిన మొత్తం సరిగా ఎంతో ఈ ఆఫీసు నుంచి తెలుసుకోవచ్చును. లేదా టెండరు షరతులతో పాటు జతపరచే ముద్రించవలసిన ఫారాల స్టేట్‌మెంటులోని ఆరవ కాలంలో తెలియజేసిన విధంగా లెక్కవేసుకోవచ్చును. టెండరు షరతుల కాపీలు ఈ ఆఫీసులో లభించగలవు.
నెగ్గిన టెండరుదారు ఆర్డరు మొత్తంలో 5% రొఖ్ఖం డిపాజిట్ చెయ్యవలసివుంటుంది.
టెండర్లలో తెలిపే రేట్లు టెండర్లు తెరిచే తేదీ నుంచి 6నెలలు వాలిడ్‌గా (అమలులో) వుండవలెను.
ఎస్. ఎల్. సాహ్నీ, రీజనల్ డైరెక్టరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
టెండరు నోటీసు

చిత్తూరు వంటలి పాల్టీ పారమునకు కేంద్రీయవీర్యసేకరణకేంద్రము తిరుపతికును కొల్లక్షేత్రము అలూరు, నెల్లూరు జిల్లా, ఈ క్రింద కవిన ఆహార దినుసులు 1.4.73 నుండి 31.3.74 వరకు కావలసియున్నది. కావున సీల్డు టెండర్లు 10.7.73 సాయంకాలము 3గంటల వరకు దాఖలు చేయ కోరబడుచున్నది.

1. పరిమాణము: } ఈ క్రింద నుదహరింపబడినది.
2. ఎస్టిమేటు ఖరీదు: }
3. కాంట్రాక్టు కాలము: 1.4.73 నుండి 31.3.74 వరకు.
4. టెండరు డాక్యుమెంట్లు మరియు షరతుల కాపీ ఖరీదు: రు. 5.15 న.పై తిరుగు జమరాదు.
5. టెండరు డాక్యుమెంట్లు జారికి కాలపరిమితి: 10.7.73 సాయంత్రం 3గం.ల వరకు.
6. చెల్లించవలసిన ఎర్నెస్టుమనీ డిపాజిటుసొమ్ము: రు. 500 ఒక సామగ్రికి రు. 1000 ఒకటి కంటె మించిన సామగ్రులకు.
7. టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేదీ: 10.7.73 సాయంత్రం 3గం.ల వరకు

టెండరు ఫారములు యితరులకు మార్చకూడదు. డాక్యుమెంట్లు పనిదినములందు ఏవాడైనను 10.7.73 సాయంత్రం 3 గం.ల వరకు పౌల్ట్రీ ఆఫీసరు, పౌల్ట్రీ ఫారము, చిత్తూరు నుండి పొందవచ్చును.
ఈ క్రింది సంతకందారు తక్కువ టెండరును అంగీకరింపవలసిన బాధ్యతను వహించరు. మరియు ఏ వివరములు తెలుపకనే ఏ టెండరునైనను లేక అన్ని టెండర్లను నిరాకరించుటకు లేక ఏ ఒక్క టెండరునైననూ లేక అన్ని టెండర్లను నిరాకరించుటకు అధికారము కలిగియున్నారు.

వివరముల అనుబంధము

వ. నం.	సామాన్లు	కేంద్రీయ వీర్యసేకరణకేంద్ర తిరుపతి	కోళ్ల పారము చిత్తూరు	కోళ్ల పారము అలూరు నెల్లూరు జిల్లా
		మెట్రిక్ టన్నుల	మెట్రిక్ టన్నుల	మెట్రిక్ టన్నుల
1.	పాలిష్‌తవుడు (Rice Bran a De-oiled Rice bran)	10	40	7
2.	వేరుశనగ పిండి (హల్లరు)	7	40	5
3.	మొక్కజొన్న జొన్న సజ్జ వగైరా.	12	50	10
4.	ఎండుచేపలు	—	12	1

పౌల్ట్రీపారము చిత్తూరు. జె. పెద్దిరెడ్డి, పౌల్ట్రీ ఆఫీసరు

స్టాకు నుంచి లభించును/ త్వరలో డెలివరీ

కంట్రోల్ పానెల్‌తో జనరేటింగ్ సెట్లు
2.5 KVA 1 Ph. 230 V.
6 KVA 1 Ph 230 V.
12.5 KVA AC 3 Ph 440 V.
18.75 KVA AC 3 Ph. 440 V.
25 KVA AC 3 Ph. 440 V.
34/38 KVA AC 440 V.
40/43 KVA AC 3 Ph 440 V.
50 KVA AC 3 Ph. 440 V.
75 KVA AC 3 Ph. 440 V.
110 KVA AC 3 Ph. 440 V.
125 KVA AC 3 Ph. 440 V.
160 KVA AC 3 Ph. 440 V.
సంప్రదించండి:
న్యూ ఈరా ఇంజనీరింగ్ కో.
128, మెడోస్ స్ట్రీట్, ఫోర్టు, బొంబాయి—1 టెలిఫోన్: 258192, 258536,259556
మరియు 1/11 ఎర్రబాలుచెట్టి స్ట్రీట్, మద్రాసు—1, టెలిఫోన్: 23502, 21238.

ఆఫీస్ ఆఫ్ ది అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్
వేలం నోటీసు

మెసర్స్ యునైటెడ్ సీఫుడ్స్ (ప్రైవేటు లిమిటెడ్) తడ, సూళ్లూరుపేట తాలూకా, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారికి చెందిన క్రింద వివరించబడిన ఆస్తులు 26.7.73 తేదీ ఉదయం 11గం.లకు సూళ్లూరుపేట తహసీల్దార్‌చే గాని లేదా ఆయన అధికారం పొందిన మరొక ఆఫీసర్‌చే గాని ట్రావెలర్స్ బంగళా వద్ద రెండు యూనిట్లుగా వేలము వేయబడును (1) స్థలం బిల్డింగులు (2) మెషినరీ, ఆస్తుల సవివరమైన షెడ్యూలు తాసిల్దార్, సూళ్లూరుపేట, నెల్లూరు జిల్లా (ఏ పి) వారి నుంచి గాని లేదా అసిస్టెంటు డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్, నెల్లూరు నుంచి గాని లేదా నెల్లూరు జిల్లా కలెక్టరు నుంచి గాని పొందవచ్చును పాటలో పాల్గొనగోరే వారు షరతులు, నిబంధనలు ఇతర వివరాలు తాసిల్దార్ సూళ్లూరుపేట, నెల్లూరుజిల్లా (ఏ పి) వారి నుంచి పొందవచ్చును పాటదారులు పైన పేర్కొన్న వేలంలో ఒక యూనిట్‌కు గాని, రెండు యూనిట్లకు జరిగే పాటలలో గాని పాల్గొనవచ్చును
వేలం వేయబడే ఆస్తుల సంగ్రహవివరాలు
1) యూనిట్ 1
స్థలం, బిల్డింగులు
1. స్థలం—యకరాలు 3—36 సెంట్లు సర్వే నెం 114 1 తడ—ఖండ్రిక
2. పక్కా బిల్డింగులు 44 అంకణాలు
3. జింకు రేకుషెడ్లు 15 అంకణాలు
59 అంకణాలు
2) యూనిట్ 2
రొయ్యలు చేపలు వగైరా ఎగుమతికి డీప్‌ఫ్రీజింగ్ ప్లాంట్ మెషినరీ
1. ఒక పెకూప్‌షా (ఫ్రాయెన్—12 కంప్రెసర్ 30 టన్నుల ఫ్రిజిరేజి కెపాసిటి కలది 10 హెచ్‌పి మోటార్ కండెన్సర్ దానికి సంబంధించిన ఇతర యాక్సెసరీలు
2. ఒక జాక్‌స్టోన్‌ప్లేట్ కాంటాక్ట ఫ్రీజర్ (ఇంగ్లండ్ తయారు) 1½ టన్నుల ఫ్రీజింగ్ కెపాసిటీ సెల్ఫ్ కంటెయిన్డ్ మెషినరీ
3. అన్ని పైప్‌లైన్లు (Freen) వాప రేటర్ ఆయిల్సు సహా
4. మూడు 2 హెచ్ పి మోటార్లు వాటర్ పంపులతో సహా
5. మెషినరీకి చెందిన పూర్తి ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్
6. ఫ్రీజింగ్ ట్రేలు, టేబుల్సు, జిఐ డమ్ములు సహా ప్రాసెసింగ్ ఎక్విప్‌మెంటు
సి. నర్సింగ్‌రావు, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్,

మున్సిఫ్ పదవులకు అభ్యర్థుల ఎన్నికపై రిట్ పిటిషను

(ఆంధ్రప్రభ ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 29 : రాష్ట్ర వ్యాప్తంగా 130 మున్సిఫ్ ఖాళీ స్థానాలకు గతనెలలో సర్వీస్ కమిషన్ అభ్యర్థులను ఎన్నిక చేసిన పద్ధతిని సవాల్‌చేస్తూ శ్రీ కె. వి. వి. విశ్వేశ్వరరావు, మరి ఏడుగురు దాఖలుచేసుకున్న రిట్ పిటిషన్ విచారణకు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. రామచంద్రరావు అంగీకరించారు. గత సంవత్సరం అక్టోబరు నెలలో సర్వీస్‌కమిషన్ పరీక్షలను నిర్వహించింది.
వ్రాత పరీక్షలలో పిటిషనర్లు కృతార్థులయి ఇంటర్వ్యూకు కూడా వెళ్లినప్పటికీ చివర సెలక్షన్‌లో ఎన్నిక కాలేదు.
సర్వీస్ కమిషన్ రూల్సు ననుసరించి అభ్యర్థుల ఎన్నిక విషయంలో హైకోర్టు జడ్జి పాల్గొనవలసి ఉన్నప్పటికీ అభ్యర్థులకు మార్కులను యివ్వడంలో హైకోర్టు జడ్జికి స్థానం లేకుండా చేశారని, ఇది రాజ్యాంగం 234 నిబంధనకు విరుద్ధమని పిటిషనర్లు పేర్కొన్నారు.
ఇటీవల కొన్ని రిట్‌పిటిషన్ల విచారణకు సమ్మతిస్తూ, గత అక్టోబరులో జరిగిన పరీక్షల వ్రాత ప్రతులను సీలుచేసి వుంచవలసిందని సుప్రీంకోర్టు ఉత్తర్వు చేసిన విషయం తెలిసినదే.

కేరళలో రోడ్డు ప్రమాదాలు 373 మంది మృతి

త్రివేండ్రం, జూన్ 29: కేరళలో 1972—73లో సంభవించిన రోడ్డు ప్రమాదాలలో 373 మంది మరణించారు.
కేరళ హోంశాఖ మంత్రి శ్రీ కె. కరుణాకరన్ రాష్ట్ర శాసనసభలో నిన్న ఈ విషయం వెల్లడించారు.
ఈ సంవత్సరంలో 1,939 ప్రమాదాలు సంభవించాయని, 1,767 మంది గాయపడ్డారని, యికముందు అలాంటి ప్రమాదాలు జరగకుండా నిరోధించేటందుకు తగుజాగ్రత్త తీసుకొంటారని, ఆయన వివరించారు.

ఆగ్నేయ రైల్వే
నోటిఫికేషన్

Notice (no: Engg/L/GMF/IX)
ఖుర్దా రోడ్ డివిజన్‌లో వ్యవసాయానికి లైసెన్సు యివ్వబడిన భూముల ఆక్రమణ
పేజా విషయంలో
వ్యక్తిగతంగా లైసెన్సీలకు నోటీసులు జారీచెయ్యబడినప్పటికీ వారు తమ భూముల శిస్తు (Rent) యివ్వడానికిముందుకు రానందున ఆగ్నేయ రైల్వే ఖుర్దారోడ్ డివిజన్‌లో పూరి—ఖోర్ధా బ్రాంచి, బరంగ్—రజతఘర్ రిమోడెల్ లైన్‌మెంటు సహా ఛత్రక్, పలాసా స్టేషన్ల మధ్య గల రైల్వేభూములు సేద్యం చేసుకొంటున్న వారందరికీ 1.7.73 నుండి 30.6.1974 వరకు సంవత్సరానికి యివ్వవలసిన శిస్తు—బకాయిలు ఏమైనా వుంటే వాటితో సహా ఈ నోటీసు ప్రకటించిన తేదీ నుంచి 30 రోజుల లోపుగా చెల్లించి తమ టెంపరరీ లైసెన్సులు పునరుద్ధరించుకోవలసిందని అలా చెయ్యకపోతే రైల్వే భూములను అనధికారంగా ఆక్రమించుకొన్నవారుగా భావించి వారిని రైల్వే భూమి నుంచి వెళ్లగొట్టడానికి చట్టరీత్యా చర్య తీసుకోబడగలదని యిందు మూలంగా హెచ్చరించబడుతున్నారు.
ఈ నోటీసు లైసెన్సీలపై జారీ చెయ్యబడినట్లుగానే భావించబడగలదు.
15.6.1973 తేదీని జారీ చెయ్యబడినది.
డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్) ఖుర్దారోడ్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు
ఆపరేషన్ సర్కిల్ : నెల్లూరు.
టెండరు నోటీసు

పై కవరుపై (1) టెండరు స్పెసిఫికేషన్ నెం. .... గడువు తేది........ .... ఎర్నెస్టుమనీ క్రింద రు. .... లకు డిమాండు డ్రాఫ్టు నెం. .... జతపరచబడినది బోర్డువారి పేర పేమెంట్ షరతులు అంగీకరించబడినవి'' అని వ్రాసి ట్రిప్లికేట్‌లో పంపిన సీలువేసిన టెండర్లు 16—7—73 తేదీ మధ్యాహ్నం 12—00 గంటలవరకు దిగువ సంతకం చేసినవారిచే స్వీకరించబడి అదేరోజున మధ్యాహ్నం 3—00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును.

టెండరు స్పెసిఫికేషన్	దేనికోరకు స్పెసిఫికేషన్.	అందవలసిన గడువు తేదీ
జిఎస్‌టి. 1/73—74	ఆఫీసు వాడకానికి స్టేషనరీ నిమిత్తం.	16—7—73 (మధ్యాహ్నం 12 గంటలు)

పై సప్లయికి సంబంధించిన సవివరమైన స్పెసిఫికేషన్ స్పెసిఫికేషన్ 1—కి రు. 5—15 వంతున చీఫ్ అక్కౌంటెంట్ ఆపరేషన్ నెల్లూరు వారిపేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నెల్లూరులో సొమ్ముచెల్లించబడదగు విధంగా తీసుకొన్న డిమాండు డ్రాఫ్టు గాని రొక్కంగాని మనియార్డరు గాని చెల్లించి మా ఆఫీసు చీఫ్ అక్కౌంటెంట్ ఆపరేషన్, నెల్లూరు నుంచి ఆఫీసు పనిచేసే ఏరోజున అయినా 1—7—73 నుండి 16—7—73 వరకు ఉదయం 11 గం. నుంచి మధ్యాహ్నం 3 గం. లోపుగా పొందవచ్చును. టెండరు స్పెసిఫికేషన్ క్రింద చెల్లించినసొమ్ము ఏపరిస్థితిలోను తిరిగి యివ్వబడదు.
పోస్టులో జరిగే ఆలస్యాలకు డిపార్టుమెంట్ బాధ్యత వహించజాలదు. ఏ టెండరునైనా లేక అన్ని టెండర్లను ఏకారణాలు తెలుపకనే తిరస్కరించుటకు దిగువ సంతకందారు అధికారం కలిగివున్నారు. ఎర్నెస్టుమనీ పూర్తి మొత్తానికి డిడి జతపరచబడని టెండర్లు కవరుపై పేరాలో సూచించినట్లు వివరాలు వ్రాయని టెండర్లు తెరువకనే త్రిప్పి పంపివేయబడును.
సూపరింటెండింగ్ ఇంజనీరు, ఆపరేషన్ : నెల్లూరు.

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

రీజనల్ ఆఫీసు,
10—2—2 ఏ.సి.గార్డ్స్, హైదరాబాద్—4.

టెండర్లకు ఆహ్వానం నోటీసు

ఈదిగువ ఉదహరించిన పనికిక్లాసు 3 కేటగరికి చెందిన సి.పి.డబ్ల్యుయు.డి./ఎం.ఇ.ఎస్/ రాష్ట్ర పి. డబ్ల్యుయు.డి/ రైల్వేల అప్రూవుడు కాంట్రాక్టరులనుంచి సీలువేయబడిన టెండర్లు 9—7—1973 మధ్యాహ్నం 3 గంటలవరకు స్వీకరించబడును.

వరుస నెం.	పని వివరము.	పనిచేయు చోటు.	ఇ. ఎం. డి. రు.	పూర్తి చేయు గడువు.
1.	సత్తెనపల్లి హైదరబాద్ రైస్ మిల్లువద్ద ఇంటర్నల్ రోడ్డు వేయుట.	సత్తెనపల్లి	1,500 —	4 నెలలు

టెండరు డాక్యుమెంట్ల కోసం దరఖాస్తులు స్వీకరించు తుది తేదీ 2—7—1973.
టెండరు డాక్యుమెంట్ల ఖరీదు. రు. 15 — (పదిహేను రూపాయలు మాత్రం) 2—7—73 లోపుగా రొక్కంగా రీజనల్ ఆఫీసు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్—4 లో గాని, సీనియర్ రీజనల్ మేనేజరు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్—4 పేర డిమాండు డ్రాఫ్టుగాగాని, అడ్రెస్డు లేదా నగదుల రసీదు టెండర్ల కోసం పంపే దరకాస్తుకు జతపరచవలెను. మనియార్డర్లు అంగీకరించబడవు.
2—7—1973 కు పిమ్మట అందిన దరకాస్తులు పరిశీలించబడవు.
వివరాలుకల టెండరు డాక్యుమెంట్లు 4—7—1973 నుండి 7—7—73 వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సివిల్ ఎఫ్.సి.ఐ. హైదరాబాద్ వారి ఆఫీసులో ఆఫీసు పనిచేసే ఏ రోజున అయినా ఉదయం 10 గంటలనుంచి సాయంత్రం 5 గంటలలోపుగ పొందవచ్చును.
పైన సూచించిన ఎర్నెస్టుమనీ సీనియర్ రీజనల్ మేనేజర్ ఎఫ్.సి.ఐ. హైదరాబాద్ వారి పేర డిమాండ్ డ్రాఫ్టురూపంలో గాని రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియాచే గ్యారంటీ చెయ్యబడిన ఏ షెడ్యూల్డు బ్యాంకునుంచయినా తీసుకున్న డిపాజిట్ ఎట్ కాల్ రిసీట్ రూపంలోగాని ప్రతీ టెండరుకు జతపరచవలెను. ఇ. ఎం. డి. లేకుండావచ్చిన టెండర్లు తిరస్కరించబడగలవు.
అవసరమైతే పైన సూచించబడిన ఎర్నెస్టుమనీ మించని సొమ్మును అడిషనల్ సెక్యూరిటీ క్రింద చెల్లించవలసినదిగా కోరే అధికారం దిగువ సంతకందారుకు కలదు.
సీలువేయబడిన కవర్లలో టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సివిల్ ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రీజనల్ ఆఫీసు, హైదరాబాద్ వారికి 9—7—1973 తేదీ మధ్యాహ్నం 3—00 గంటలలోపుగా చేరవలెను. అవి అదేరోజున మధ్యాహ్నం 3—30 గంటలకు తెరువబడును.
ఏ టెండరునైనా ఏకారణాలు తెలుపకుండానే తిరస్కరించడానికి లేదా అంగీకరించడానికి దిగువ సంతకం చేసినవారికి అధికారం కలదు.
టెండరు షెడ్యూలు క్లాసు 3 కేటగరికి చెందిన అప్రూవుడు కాంట్రాక్టర్లనుండి తమ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ చూపినపుడు మాత్రమే జారీచేయబడును.
సీనియర్ రీజనల్ మేనేజర్

లోక్‌సత్త చదవండి.
అనన్య సామాన్యమైన ప్రచారంకల మరాఠీ దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పి. డబ్లియు. డి. భవన రహదార్లు శాఖ
చిట్ టెండరు నోటీసు నెం. 9, డి-4, 73-74

తేది: 19—6—73

ఈ దిగువ పేర్కొనబడిన పనులకు లమ్‌సమ్ కంట్రాక్టు పద్ధతిపై శ్రీ సూపరింటెండింగు యింజనీరు పి.డబ్ల్యు.డి. భవన రహదారుల శాఖ. కాకినాడ సర్కిలు, కాకినాడ వారిచే సీలువేసిన టెండర్లు నమోదు చేయబడిన పని కెదురుగా నుదహరించబడిన పనికి తరగతికి చెందిన మరియు పేరుపొందిన కంపెనీల వారి వద్ద నుండి కోరబడుచున్నవి. టెండర్లు 10—8—73 సాయంత్రము 3—00 గంటల వరకు తీసుకొనబడును. అదే రోజున 3—30 గంటలకు టెండర్లు తెరువబడును.

వ.నెం.	పనిపేరు	ప్రథమ ధరావత్తు సొమ్ము	ధరావత్తు సొమ్ము ఎవరు ఖాతాకు కట్ట వలసినది.	టెండరు షెడ్యూలు ఖరీదు అమ్మకపు పన్నుతోసహా	పనిపూర్తి చేయు కాలము	పనికి టెండరు పెట్టుటకు అర్హులైన కాంట్రాక్టర్లు
1.	మెయిన్‌వర్క్సు: పామర్రు పాలకొల్లు రోడ్డు అభివృద్ధి పరచుటకు సబ్‌వర్క్సు: —డిటో— భీమవరము పాలకొల్లు రోడ్డు కి.మీ. 6.00 నుండి 12.00 వరకు.	రు. 14000	ఎగ్జిక్యూటివ్ యింజనీరు పి.డబ్ల్యు.డి. భవన రహదార్లు శాఖ స్పెషల్ డివిజను భీమవరము	రు. 103,00	12నెలలు	2వతరగతి ఆపై కంట్రాక్టర్లు
2.	—డిటో— భీమవరము పాలకొల్లు రోడ్డు కి.మీ. 12.00 నుండి 15.00 వరకు.	10800	డిటో	డిటో	డిటో	3వ తరగతి ఆపై కంట్రాక్టర్లు
3.	—డిటో—భీమవరము పాలకొల్లు రోడ్డు కి.మీ. 15.00 నుండి 18.00 వరకు.	5800	డిటో	డిటో	డిటో	డిటో
4.	—డిటో— భీమవరము గుడివాడ రోడ్డు కి.మీ. 13.028 నుండి 18.058 వరకు.	3300	డిటో	డిటో	డిటో	డిటో

టెండరు పత్రముల కొరకు దరఖాస్తులను శ్రీ సూపరింటెండింగ్ యింజనీరు పి.డబ్ల్యు.డి. భవన రహదార్ల శాఖ, కాకినాడ సర్కిలు కాకినాడ వారికి పంపుచు వాటితో పాటు నకాను నిర్దేశించబడిన మొత్తమునకు ''పి.డబ్ల్యు 3 ఆదర్ రిమిటెన్సు'' ఎమౌంటు పైన పేర్కొనబడిన ఆయా మొత్తమునకు ఆయా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారికి జమచేసి దానితో నమోదు చేయబడిన ధృవపత్రము నకలు పంపుచు ది. 31—7—73 సాయంత్రము 5గంటల లోపున చేరునట్లు పంపవలెను. టెండరు పత్రములు ది1—8—73 నుండి 6—8—73 వరకు శ్రీ సూపరింటెండింగ్ ఇంజనీరు భవన రహదార్ల శాఖ కాకినాడ వారు నుండి పొందవచ్చును. శ్రీ సూపరింటెండింగ్ ఇంజనీరు వారు ఏ కారణము చేతనైనను తగిన విధముగా నిరూపించనవసరము లేకయే తమ ఇష్టమును బట్టి ఏ టెండరునైనను తిరస్కరించుటకు అధికారమును పొందియున్నారు.
ఎట్టి పరిస్థితులలోను టెండరు పత్రముల కొరకు జమచేసిన సొమ్మును వాపసు చేయబడదు. టెండరు పత్రములు పోస్టులో పంపబడవు.
టి. కృష్ణమూర్తి,
సూపరింటెండింగ్ యింజనీరు, పి.డబ్ల్యు.డి. భవన రహదార్ల శాఖ, కాకినాడ.

మునిస్వామి కమిటీ సిఫార్సుల ప్రకారం భవిష్యత్ కార్యక్రమం

ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సంఘం కార్యవర్గం నిర్ణయం; తిరిగి 30న సమావేశం

హైదరాబాద్, జూన్ 29 మునిస్వామి కమిటీ సమర్పించిన ప్రతిపాదనల ప్రకారం ప్రత్యేకమైన తన కార్యక్రమాన్ని రూపొందించుకునేందుకు సాగిపోవాలని ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సంఘం కార్యవర్గం నిన్న సాయంత్రం నిర్ణయించింది.

జూన్ నెలాఖరులోగా కర్నూలులో ప్రారంభించి జిల్లా పర్యటన జరపాలని మునిస్వామి కమిటీ సిఫార్సు చేయడం జరిగింది. కార్యవర్గం ఈ కమిటీ సిఫార్సులను ఆమోదిస్తూ, విస్తరంగా ఒక కార్యక్రమం తయారు చేయవలసిందిగా శ్రీ మునిస్వామిని కోరింది. ఆయన ఆ సమావేశం ఏర్పాటుచేసే నివేదిక ఆ విస్తారు కార్యక్రమానికి తుది రూపం ఇచ్చే నిమిత్తం కార్యవర్గం జూన్ 30న సమావేశమవుతుంది.

నిన్నటి కార్యవర్గ సమావేశం ముగిసిన తర్వాత శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు విలేకరులతో మాట్లాడుతూ, ఆంధ్ర, తెలంగాణా వేర్పాటు వాదుల సమన్వయ సంఘాలు త్వరలో సమావేశమై లెజిస్లేటర్ల సంయుక్త సమావేశంతో సహా కార్యక్రమాన్ని ఖరారు చేస్తుందని తెలియజేశారు.

శ్రీ రాజమల్లు లేదా శ్రీ రజాకార్ ప్రతిపాదనలను గురించి కార్యవర్గం చర్చించిందా అని ప్రశ్నించగా, అందుకు శ్రీ కృష్ణమూర్తి నాయుడు, "వాళ్ళ పథకాలతో మాకు నిమిత్తంలేదు మాకు కావలసిందల్లా రాష్ట్ర విభజన అని సమాధానం చెప్పారు.

కార్యవర్గం నిన్న మధ్యాహ్నానికి ముందు, సాయంత్రం కూడా రెండుసార్లు సమావేశమై చర్చలు జరిపింది.

మునిస్వామి కమిటీ నిన్న సమర్పించిన తాత్కాలిక నివేదిక అంత తృప్తికరంగా లేదని అందువల్ల సమగ్రమైన నివేదిక నేడు సమర్పించవలసిందిగా కోరడం జరిగిందని శ్రీ కృష్ణమూర్తి నాయుడు తెలియజేశారు.

మునిస్వామి కమిటీలో కొందరు సభ్యులు రాష్ట్ర విభజనపై ప్రజల శాసనసభ్యుల అభిప్రాయం తెలుసుకొని లక్ష్యసాధనకు పోరాటం తీవ్రతరం చేయడానికై తిరిగి ఆంధ్ర జిల్లాలలో పర్యటించాలని భావించారని, అంతే అలాంటి పర్యటన అవసరం లేదని కార్యవర్గం అభిప్రాయ పడ్డదని ఆయన అన్నారు. కనుకనే నేడు సమగ్రమైన నివేదిక సమర్పించవలసినదిగా కమిటీని కోరామని అన్నారు.

ఇటీవల జరిగిన ఆంధ్ర, తెలంగాణా కాంగ్రెస్ సమన్వయ సంఘాల సంయుక్త సమావేశంపై శ్రీ పి. ఓబిరెడ్డి అందజేసిన నివేదికను కూడా కార్యవర్గం పరిశీలించినదని శ్రీ కృష్ణమూర్తి నాయుడు వివరించారు. తెలంగాణా వేర్పాటు వాదులతో సంప్రదించి కార్యక్రమం నిర్ణయించడానికి అధికారం ఇచ్చామని ఆయన అన్నారు. ఉభయ ప్రాంతాల వేర్పాటు వాదులైన కాంగ్రెస్ శాసనసభ్యుల సంయుక్త సమావేశం ఏ తేదీన జరగవలసినదీ కూడా రెండు సమన్వయ సంఘాలూ నిర్ణయిస్తాయని ఆయన వెల్లడించారు. రాష్ట్ర విభజనపై అభిప్రాయ సేకరణకు కార్యవర్గం వైమనస్యం చూపడంలేదని త్వరలోనే అది జరగవచ్చునని విలేకరుల ప్రశ్నలకు జవాబు చెపుతూ శ్రీ కృష్ణమూర్తి నాయుడు స్పష్టం చేశారు. రాజకీయ సమస్యకు శాశ్వత పరిష్కారం కుదరనిదే ముందుగా ప్రజా ప్రభుత్వం ఏర్పరచడానికి తాము సుముఖంగా లేమని కూడా ఆయన అన్నారు.



పెదపాడు గాంధీవనం వద్ద అతిథి గృహానికి ఆంధ్రప్రదేశ్ గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్ గత మంగళవారంనాడు శంకుస్థాపన జరిపినప్పటి దృశ్యం. పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్ పెదపాడు సమితి అధ్యక్షులు శ్రీ గాంపాట కనకయ్యలను చిత్రంలో చూడవచ్చును

అమెరికా సాంకేతిక సహకార పథకం ముగింపు

న్యూఢిల్లీ, జూన్ 29 ఇంతవరకు అమెరికా చేస్తున్న సాంకేతిక సహకార పథకం, ఈ నెల 30వ తేదీతో ముగుస్తుంది.

ఫలితంగా ఈ పథకం క్రింద మన దేశంలో పనిచేస్తున్న సాంకేతిక నిపుణుల సంఖ్యను తగ్గిస్తారు.

1972 సెప్టెంబరు 30 నుండి అమెరికా ఇండియాల మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని దశలవారీగా తగ్గించాలని నిర్ణయించారు.

ఆ ప్రకారం ఈ సంవత్సరం జనవరి, ఏప్రిల్ నెలలో రెండు పథకాలను ముగించారు. మిగిలిన 4 పథకాలను ఈ నెలాఖరు వాటికి ముగిస్తారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయాల అభివృద్ధి, భూమి, నీటి పారుదల వ్యవహారాలూ, గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ సహకార పథకాలు, శాస్త్రీయ విద్యా బోధన రంగాలలో యింత వరకు అమెరికా యిస్తున్న సాంకేతిక సహకారాన్ని యికముగిస్తారు.

రు. 12 లక్షలు విలువచేసే నిత్యావసర వస్తువుల స్వాధీనం

బెంగుళూరు, జూన్ 29 మైసూరు నుండి కేరళ, మహారాష్ట్రలకు నిత్యావసర వస్తువుల అక్రమ రవాణా నిరోధించబడిందని, పోలీసులు ఈ నెల 25, 26 తేదీలలో మెరుపు దాడులు జరిపి సుమారు రు 12 లక్షల విలువచేసే ఆహార ధాన్యాలను, కరసనాయిలు, సిమ్మెంటులను స్వాధీనం చేసుకున్నారని, మైసూరు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ సి. వి. ఎస్. రావు నేడిక్కడ విలేఖరులకు తెలిపారు.

భారత్ యువక్ సమాజ్

న్యూఢిల్లీ, జూన్ 29 భారత్ యువక్ సమాజ్ వచ్చేసంవత్సరం కోటిమంది సభ్యులను చేర్చడానికి నిర్ణయించినట్లు యీ సమాజ్ సలహాదారు కుమారి సరళ పరాశర్ మొన్న యిక్కడ తెలియజేశారు.

భారత్ యువక్ సమాజ్ విశ్వవిద్యాలయాలలో, కళాశాలలలో శాఖలు నిర్వహిస్తుందని, అవినీతిని ఎదిరించే నిమిత్తం యువకులను సమాయత్తం చేయడానికి సమాజ్ ఉద్యమం నిర్వహిస్తుందని, ఆమె వివరించారు.

వామపక్షాలతో సర్దుబాట్లకు సోషలిస్టుపార్టీ యోచన

కాంగ్రెస్‌పై సమష్టి ప్రతిఘటనకు వ్యూహం

బెంగుళూరు, జూన్ 29 మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీతో సహా అన్ని వామపక్షాలతో ఏదో ఒక విధమైన అవగాహనను ఏర్పరుచుకునే సమస్యను సోషలిస్టుపార్టీ తీవ్రంగా పరిశీలిస్తున్నదని పార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ వినోద్‌కుమార్ తెలియజేశారు.

తమపార్టీ జాతీయ కార్యవర్గ నాలుగవ రోజు సమావేశం వివరాలను గురించి శ్రీ వినోద్ కుమార్ పత్రికలవారికి వివరిస్తూ, ఈసమస్యపై వివిధ అవకాశాల గురించి కార్యవర్గం ఇంకా పరిశీలిస్తున్నదని అన్నారు.

దేశ ఆర్థిక, రాజకీయ పరిస్థితిని పరిశీలించడంతో పాటు, ఆచార్య జె. బి. కృపలానీ, ఎస్. ఎమ్. జోషి, డాక్టర్ ఫరీద్(యు. పి.)ల నుంచి అందిన మూడులేఖలను గురించి కూడా చర్చించినట్లు ఆయన వివరించారు.

కాంగ్రెసుకు వ్యతిరేకంగా, ప్రతిపక్షాలు సమష్టిగా వ్యవహరించేందుకు వ్యూహాన్ని రూపొందించి, చర్చించే నిమిత్తం జులై 7వ తేదీన తాము ఢిల్లీలో ఏర్పాటు చేసిన ప్రతిపక్ష నాయకుల సమావేశానికి హాజరుకావలసిందిగా ముగ్గురు సోషలిస్టు నాయకులు—శ్రీ హెచ్. వి. కామత్, శ్రీ మధులిమాయే, శ్రీ ఎన్. జి. గోరేలను ఆ లేఖలో ఆచార్య కృపలానీ ఆహ్వానించారు.

శ్రీ జోషి, డాక్టర్ ఫరీద్‌లు వామపక్షాలతో సర్దుబాటు కుదుర్చుకోవాలని తమ లేఖలలో సుముఖత వ్యక్తం చేశారు.

ముఖ్యమైన సమస్యపై ప్రభుత్వంపై సమిష్టిగా పోరాటం జరపడానికి దేశంలోని వామపక్షాలన్నీ ఐక్యం కావాలని తమపార్టీలో పలువురు ప్రగాఢంగా అభిప్రాయపడుతున్నట్లు శ్రీ వినోద్‌కుమార్ తెలియజేశారు.

రష్యాచే మరొక ఉపగ్రహ ప్రయోగం

మాస్కో, జూన్ 29 సోవియట్ రష్యా కాస్మాస్—576 కృత్రిమ భూ ఉపగ్రహాన్ని మొన్న ప్రయోగించినట్లు టాస్ వార్తాసంస్థ తెలిపింది.

ఈ ఉపగ్రహం శాస్త్రీయ పరిశోధనలు నిర్వహించడానికి నిర్దేశించ బడింది.

కేరళలో 15 వేల ఉద్యోగాలకు 10 లక్షల దరఖాస్తులు

తిరువేంద్రం, జూన్ 29 కేరళలో ప్రత్యేక ఉపాధి పథకం క్రింద 15 వేల ఉద్యోగాలకు పదిలక్షల దరఖాస్తులు వచ్చినట్లు రాష్ట్ర ఆర్థికమంత్రి డాక్టర్ కె. జి. అడియోగి నేడు అసెంబ్లీలో తెలిపారు.

ఒక కాంగ్రెస్ సభ్యుని కాల్ అటెన్షన్ తీర్మానానికి మంత్రి సమాధానం ఇస్తూ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఇంత పెద్దసంఖ్యలో దరఖాస్తులు రావడం ఇదే ప్రథమమని, వీటిని పరిశీలించడానికి అదనపు సిబ్బందిని సమకూర్చినట్లు చెప్పారు.

బందరు ఆస్పత్రికి రోటరీక్లబ్ బహుమతి

మచిలీపట్నం, జూన్ 29 గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంటు డాక్టర్ ఎల్ సూర్యనారాయణ బందరు ప్రభుత్వ హెడ్‌క్వార్టర్సు ఆస్పత్రి సూపరింటెండెంటు డాక్టర్ టి సూర్యప్రకాశరావుకు "సక్షన్ ఎవాక్యుయేటర్" పరికరాన్ని అందచేశారు. ఈ పరికరం బందరు రోటరీ క్లబ్ విరాళంగా ఇచ్చింది.

ఈ సందర్భంలో జరిగిన సభకు డాక్టర్ ఎం సుబ్బారావు అధ్యక్షతవహించారు. ఈ పరికరం కుటుంబ నియంత్రణ కార్యక్రమం అమలు జరగటంలో ఉపయోగపడుతుంది. దీనివిలువ రు 1,600 లు వుంటుంది.

డాక్టర్ సూర్యనారాయణ రోటరీక్లబ్ కృషిని ప్రశంసించారు.

జులై 7 నుండి ప్రభుత్వ హాస్టళ్ళ ప్రారంభం

బందరు, జూన్ 29 కృష్ణాజిల్లాలోని ప్రభుత్వ హాస్టళ్లను జులై 7 తేదీన తెరుస్తారని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శ్రీ పి వెంకటేశ్వరరావు తెలియజేశారు.

బిట్రగుంటలో రైల్వేవాగెన్ దోపిడీ : కాల్పులలో ఒకరి మృతి

హైదరాబాద్, జూన్ 29 బిట్రగుంట స్టేషన్‌లోని మార్షలింగ్ యార్డులో ఒక వాగన్‌ను దోచుకోడానికి గతరాత్రి కొందరు వ్యక్తులు ప్రయత్నించిన సందర్భంగా రైల్వే పోలీసులు జరిపిన కాల్పులలో ఒకరు అప్పటి కప్పుడే మరణించినట్లు నేడిక్కడకు అందిన అధికార సమాచారం వల్ల తెలిసింది.

దాదాపు 30 మంది వ్యక్తులున్న ముఠా ఒకటి గతరాత్రి కొత్త మార్షలింగ్ యార్డులోని ఒక వాగన్‌ను పగులగొట్టి, అందులో సామానులను దోచుకోసాగిందని దక్షిణ మధ్య రైల్వే అధికార వర్గాలవారు తెలిపారు.

అపుడు గస్తీలో వున్న ఇద్దరు రైల్వే పోలీసులను చూడగానే ఆ ముఠా, వారిపై రాళ్ళు రువ్వి వారిని గాయపరచింది.

దానితో రైల్వే పోలీసులలో ఒకరు ఒక తూటా ప్రేల్చగా ముఠాలోఒకవ్యక్తి అపుడే మరణించాడు.

మరణించిన వ్యక్తి మాజీ నేరస్తుడని తెలుస్తున్నది.

ఇండియాకు అమెరికా ఎగుమతిఋణాల రద్దు ప్రతిపాదనకు తిరస్కృతి

వాషింగ్టన్, జూన్ 29 దాదాపు 93 వేలమంది యుద్ధ ఖైదీలను విడుదల చేయకుండా, నిర్బంధంలో వుంచిన దృష్ట్యా ఇండియాకు ఎగుమతి ఋణాల మంజూరును రద్దు చేయాలని శ్రీ చార్లెస్ విల్సన్ డెమో(క్రాట్—టెక్సాస్) చేసిన సూచనను ప్రతినిధి సభకు చెందిన విదేశ వ్యవహారాల సంఘం నిన్న త్రోసిపుచ్చింది.

వర్ధమాన దేశాలకు అమెరికా వస్తువుల ఎగుమతిపై ఏడాదికి 100 కోట్ల డాలర్ల వరకు ఆర్థిక సహాయం సమకూర్చడానికి ఎగుమతుల అభివృద్ధి ఋణనిధిని సృష్టించడానికి సభ తన ఆమోదాన్ని తెలియజేసింది.

వాటర్‌గేట్ వ్యవహారం విచారణలో సాక్షిగా నిక్సన్‌ను పిలిపించే విషయమై మీమాంస

వాషింగ్టన్, జూన్ 29 వైటుహవుస్ న్యాయ వ్యవహారాల మాజీ సలహాదారు శ్రీ జాన్ డీన్ నిన్న నాలుగవరోజున సెనేటు విచారణ కమిటీముందు సాక్ష్యమిస్తూ, తనకు అద్భుతమైన జ్ఞాపకశక్తి కలదని, ప్రెసిడెంట్ నిక్సన్‌పై తాను చేసిన ఆరోపణలన్నీ నూటికి నూరుపాళ్ళు నిజమైనవేనని స్పష్టంచేశారు.

వైటుహవుస్ తరపున అడగవలసిన ప్రశ్నావళిని ప్రెసిడెంట్ నిక్సన్‌కు ప్రత్యేక న్యాయవాదిగా వ్యవహరిస్తున్న ఫ్రెడ్ బజర్ట్ సమర్పించగా, ప్రశ్నావళిని సెనెటర్ డేనియల్ చదివారు.

వైర్‌టాపింగ్ వ్యవహారాన్ని కప్పిపుచ్చుకొనడానికి ప్రెసిడెంట్ నిక్సన్‌తో పాటుఆయన అగ్రసలహాదారులుసమిష్టిగా కుట్రాలోచన రూపొందించారని శ్రీ జాన్ డీన్ నిశయంగా పునరుద్ఘాటించారు.

తనకు అద్భుతమైన జ్ఞాపకశక్తి వున్నదని, అయితే ఆజ్ఞాపకశక్తి టేపు రికార్డర్ మాదిరిగా లేదని అంటూ, సెప్టెంబర్, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ లలో తాను శ్రీ నిక్సన్‌తో జరిపిన సంభాషణల వివరాలను, అప్పుడు తనకుకలిగిన అనుభూతిని శ్రీ డీన్ వివరించారు.

ప్రాసిక్యూషన్ నుండి తప్పించుకోవడం కోసమే, పన్నిన వ్యూహంలో భాగంగా తాను ఉద్దేశపూర్వకంగా రహస్య... [illegible] ... శ్రీ జాన్ డీన్ ... [illegible]

ప్రెసిడెంట్ నిక్సన్‌ల తాను జరిపిన సమావేశాలవివరాలనుఎప్పటూ తాను టేప్స్ ప్రాసుకోలేదని, ఎందుకంటే ఆ సమావేశాలలో చెప్పబడిన కొన్ని విషయాలు ప్రెసిడెంట్ దోషిగా నిర్ధారించగల రీతిలో వున్నాయని శ్రీ జాన్‌డీన్ అన్నారు.

రహస్య సమాచారం బయటపడే ప్రమాదం వున్నందున, నిక్సన్‌తో జరిపిన సమావేశం గురించి డాక్యుమెంట్లను తాను తయారుచేయలేదని ఆయన చెప్పారు.

నిక్సన్‌ను విచారణకు రప్పించే అవకాశం లేదు

వాటర్‌గేట్ వ్యవహారం విచారణ జరుపుతున్న కమిటీముందుకు సాక్ష్యమివ్వడానికి అమెరికా ప్రెసిడెంట్ రిచర్డ్ నిక్సన్‌ను పిలిపించే అవకాశాలు విన్న మరింత బలహీనపడినట్లు డి పి ఏ, వార్తా సంస్థ తెలియజేసింది.

ఈమేరకు మొన్న ఇద్దరు కమిటీ సభ్యులు చేసిన వ్యాఖ్యలకు తోడు, నిన్న సెనెటర్ శామ్ ఎర్విన్ వైట్‌హవుస్ న్యాయ వ్యవహారాల మాజీ సలహాదారు శ్రీ జాన్ డీన్‌ను విచారణ కమిటీముందు ప్రశ్నిస్తూ మరికొన్ని వ్యాఖ్యలు చేయడంతో, నిక్సన్‌ను కమిటీముందు పిలిపించడం తథ్యమని అభిప్రాయం ఏర్పడింది.

శ్రీ డీన్ ప్రెసిడెంట్ నిక్సన్‌పై చేసిన ఆరోపణలు నిజమేనని నిరూపించడానికి నిక్సన్‌కు బదులు, మరెవరినైనా పిలిపించి ... [illegible] ... అని శ్రీ జాన్ డీన్ సమాధానమిచ్చారు.

శ్రీ జాన్ డీన్‌ను అడిగిన ప్రశ్నలపై వ్యాఖ్యానించడానికి సెనేటర్ ఎర్విన్ నిరాకరించారు. "ఎవరికి తోచినట్లు వారు భావించవచ్చునని జర్నలిస్టులతో సెనేటర్ ఎర్విన్ అన్నారు.

వైట్‌హౌస్ ప్రతినిధి ప్రకటన

సెనేట్ కమిటీ ముందు సాక్ష్యమివ్వడానికి రావలసిందిగా వచ్చే ఎట్టి ఆహ్వానాన్నయినా ప్రెసిడెంట్ నిక్సన్ అంగీకరించక పోవచ్చునని వైట్‌హవుస్ ప్రతినిధి హెరాల్డ్ వారెన్ నిన్న రాత్రి ఒక ప్రకటనలో తెలియజేశారు.

సెనేట్ కమిటీ ముందు హాజరుకావాలని ప్రెసిడెంట్ నిక్సన్‌కు తాఖీదు జారీచేసే అవకాశం గురించి ప్రశ్నించగా, "అది రాజ్యాంగ విరుద్ధం కాగలదు" అని ఆ ప్రతినిధి సమాధానమిచ్చారు.

సెనెటర్ కెన్నెడీ ప్రకటన

ప్రెసిడెంట్ నిక్సన్ రాజకీయ శత్రువుల జాబితాలో తనపేరు కూడా వుండడం పట్ల సెనెటర్ ఎడ్వర్డ్ కెన్నెడీ నేడు హర్షం ప్రకటించారు. అయితే రాజకీయ ప్రయోజనాలకోసం ప్రభుత్వ ఏజెన్సీలను అవినీతి పాలుచేయడం ఎట్ల ఆయన ఆందోళన వ్యక్తంచేశారు.

నిక్సన్ రాజకీయ శత్రువుల జాబితా

నిక్సన్ రాజకీయ శత్రువుల జాబితాలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు రిచర్డ్ మెక్‌నమారా పేరు కూడా వున్నది. సెనేట్ కమిటీ వైట్‌హవుస్ న్యాయవాది సమర్పించిన నిక్సన్ రాజకీయ శత్రువుల జాబితాలో ఈ క్రిందివారి పేర్లు కూడా వున్నాయి—

ఇండియాలోని మాజీ రాయబారి ప్రొఫెసర్ గాల్‌బ్రెత్, సెనెటర్ ఫుల్‌బ్రైట్, సెనెటర్ మెక్ గవర్న్, సెనెటర్ ఎడ్వర్డ్ కెన్నెడీ, సెనెటర్ మస్కీ, అలబామా గవర్నర్ జార్జి వాలెస్, న్యూయార్క్ మేయర్ లిండ్సే, హార్వర్డ్ చారిత్రకవేత్త ఆర్థర్ ష్లెసింగర్‌లు.

వీరితోపాటు పలువురు జర్నలిస్టులు, ట్రేడ్‌యూనియన్ నాయకుల పేర్లు కూడా ఈజాబితాలో వున్నాయి.

నానాటికి తగ్గుతున్న నిక్సన్ పలుకుబడి

న్యూఢిల్లీ, జూన్ 29 ప్రెసిడెంట్ రిచర్డ్ నిక్సన్ ప్రాబల్యం రోజు రోజుకు తగ్గిపోతున్నట్లు ఇటీవల జరిగిన అభిప్రాయ సేకరణలో వెల్లడయింది.

ప్రెసిడెంట్‌గా శ్రీ నిక్సన్ చేస్తున్న చర్యల పట్ల తమకు ఏమాత్రం విశ్వాసం లేదని 65 శాతంమంది తెలుపగా, 24 శాతం మంది మాత్రమే నిక్సన్ చర్యలను సమర్థించారు.

అభిప్రాయ సేకరణ ఫలితాలను నిన్ననే ప్రకటించడం జరిగింది.

ఇప్పుడు
ట్రక్కుల ద్వారా ప్రతి రోజూ పార్సెల్ సర్వీస్
ప్రముఖ కంపెనీల యొక్క ప్రముఖ సరకు రవాణా సంస్థ
పటేల్ రోడ్‌వేస్ ప్రై. లి.
నం. 11-22-21, శాకా రంగయ్యప్పారావు వీధి, విజయవాడ-1 (ఆం.ప్ర.)
ఫోన్ : 77183 • గ్రామ్స్ : JETLINES
27-18-48, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, గవర్నర్ పేట, విజయవాడ-2 (ఆం.ప్ర.)
ఫోన్ : 75676
టెలెక్స్ : VIJ-047-227
PVJ-TL

బెంగాల్ వాటర్ ప్రూఫ్ వర్క్స్ (1940) లిమిటెడ్.
41. షేక్స్పియర్ సరణి. కలకత్తా-700017
377. దాదాభాయ్ నౌరోజీ రోడ్. ఫోర్ట్, బొంబాయి- 400001
రిజిస్ట్రార్: ఫువకకోట
naa.ow.732 T

మొట్టమొదటి సారిగా ప్రవేశపెడుతున్నాము



అతి తేలికైన పోలియెస్టర్-కాటన్ చీర

మిమ్మల్ని చల్లగా ఉంచుతుంది



కాని ఒంటికి అతుక్కు పోదు

Shilpi-2-CM-2/73 1

కెలి-బ్లెండ్ పోలివాయిల్ చీర

ధర: రు. 75 – రు. 85

అన్ని రకములను వీరివద్ద చూడండి :

కాలికోట్ రిటెయిల్ షాపులు : 4–1–851, అబిడ్ రోడ్, హైదరాబాద్–1 ★ కోతేశ్వరరావు రోడ్, గవర్నరుపేట, విజయవాడ–2 ★ నేషనల్ బిల్డింగ్స్, మెయిన్ రోడ్, విశాఖపట్నం–2 ★ ఎక్స్‌క్లూజివ్ స్టాకిస్టులు : కేవల్‌చంద్ ధూల్‌చంద్, 4–2–10, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్ ★ పురిరాం అండ్ కో., 5–1–837, సుల్తాన్‌బజార్, హైదరాబాద్ ★ నిరంజన్‌పాలెస్, బషీర్‌బాగ్, గాంధీ మెడికల్ కాలేజీ ఎదుట, హైదరాబాద్ ★ పన్నాలాల్ హిరాలాల్, కొత్తగూడెం, ఖమ్మంజిల్లా ★ మెహతా అండ్ సన్స్, స్టేషన్‌రోడ్, గుల్బర్గా ★ కన్నూర్ (ష్ణోసియ్యా అండ్ సన్స్), క్లాత్‌బజారు, రాయచూర్ ★ వి. సబ్బాసివాయ్యా, కెరాఫ్ వెంగా వెంకట సత్యనారాయణ అండ్ బ్రదర్స్, అనకాపల్లి.

కేంద్రప్రభుత్వ శాఖలలో 29.2 లక్షలమంది ఉద్యోగులు

న్యూఢిల్లీ, జూన్ 29 1971 మార్చి 31 వ తేదీకి కేంద్ర ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖలలో 29.2 లక్షల మంది పనిచేస్తున్నారని వారిలో 27 లక్షల మంది రెగ్యులర్ ఉద్యోగులని కేంద్ర కార్మిక పునరావాస శాఖకు చెందిన ఉద్యోగ శిక్షణ డైరెక్టరేట్ జనరల్ ఒక రిపోర్టులో తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులపై జరిపిన సర్వేలో ఈ వివరాలను ప్రకటించారు.

ఒక్క రైల్వే మంత్రిత్వ శాఖలోనే 50.9 శాతం ఉద్యోగులు ఉన్నారు. రక్షణ (సివిలియన్స్) మంత్రిత్వశాఖ 17.6 శాతం ఉద్యోగులకు అవకాశం కల్పించింది. కమ్యూనికేషన్స్, ఆర్థిక మంత్రిత్వశాఖలలో వరుసగా 14.3, 4.4 శాతం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. మిగిలిన మంత్రిత్వ శాఖలు 12.8 శాతం ఉద్యోగులకు కల్పించారు.

వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థలలో 67,400 మంది పనిచేస్తున్నారు. రెగ్యులర్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల మొత్తంలో 74.1 శాతం మంది పర్మనెంట్ ఉద్యోగులు ఉన్నారు. 54,000 మంది ఉద్యోగులలో 2 శాతం గెజిటెడ్ ఆఫీసర్లు, 98 శాతం నాన్‌గెజిటెడ్ ఆఫీసర్లు ఉన్నారు.

డైరెక్టరేట్ జనరల్ జరిపిన పరిశీలన ప్రకారం ఒక గెజిటెడ్ అధికారికి 49 నాన్ గెజిటెడ్ అధికారులు ఉంటారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులలో 97 శాతం ఉద్యోగులు పురుషులు, ... చెందినవారు ... 50 శాతం రెగ్యులర్ ఉద్యోగులు రు 150 కంటె తక్కువ జీతాలను తీసుకుంటున్నారు. నంద మందిలో ముగ్గురు మాత్రం రు 500 అంతకంటె ఎక్కువ జీతాలను తీసుకుంటున్నారు.

ఇంటర్ పార్యగ్రంథం సెలెక్షన్ విమర్శ

హైదరాబాద్, జూన్ 29 ప్రభుత్వం నిర్ణయించిన పాఠ్య ప్రణాళికను నిర్లక్ష్యం చేస్తూ, 2 సంవత్సరం ఇంటర్ మీడియట్ ఓపెన్ ... పాఠ్య గ్రంథాల సెలెక్షను చేయడంలో ... సెలెక్షన్ కమిటీ చేసిన నిర్ణయాన్ని ఆ రాష్ట్ర ... పాఠ్య గ్రంథాల ప్రచురణకర్తలు తీవ్రంగా విమర్శించారు.

సౌత్ గ్రంథాల ప్రచురణకర్తల ఇటీవల హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్ బుక్ పబ్లిషర్స్ ... సమావేశమై, సెలెక్షన్ కమిటీ నిర్ణయాన్ని వెంటనే ... 1973 మార్చి 4 ... ప్రకటన ... సెలెక్షన్ జరపాలని ... తీర్మానించారు.

సేవింగ్స్ డ్రా

బొంబాయి, జూన్ 29 గుజరాత్ సేవింగ్స్ యూనిట్ 15 వ గిరిబీ హాగావో రిఫండబుల్ స్కీమ్‌కు సంబంధించిన మొదటి డ్రా జూలై 1 వ తేదీన బొంబాయి ... ఉదయం 9-30 గంటలకు జరుగును.

స్పీకర్ శ్రీ రంగారెడ్డి కనిగిరిసమితి సందర్శన

కనిగిరి, జూన్ 29 ఆంధ్ర దేశ్ శాసనసభ స్పీకర్ శ్రీ పి రంగారెడ్డి కనిగిరి సమితిని సందర్శించి జూన్ 21న తేదీన సమితి సర్వసభ్య సమావేశాన్ని ప్రారంభించారు. సమితి అధ్యక్షుడు శ్రీ గొల్ల లింగాలినాయుడు సమితి లోని గ్రామాలను, ప్రజలకు చేకూర్చవలసిన సౌకర్యాలను గురించి వివరించారు. రైతులకు అన్ని పైర్లకు సకాలంలో ఎరువులు సరఫరా చేయాలని సౌర్, పాలేటి పథకం త్వరగా పూర్తి చేయాలని, రోడు పనులు త్వరితంగా చెయాలని ఆయన కోరారు.

శాసన సభ్యుడు శ్రీ ఎస్ పాపిరెడ్డి కనిగిరి తాలూకాకు రు 33 లక్షల తో కూడిన పథకం ప్రభుత్వం మంజూరు చేసినప్పటికి ఇంతవరకు ... కూడా డబ్బు ఖర్చుపెట్ట లేదని, రు 11 లక్షలు మంచి నీటి పథకానికి కేటాయించినా దానిని అమలు జరపలేదని, పి డబ్ల్యు డి సంబంధమైన పనులు, రెండవ క్లస్టర్ పథకం, నీటిపథకం, డ్రైనేజి పథకం మంజూరుకు సహాయపడ వలసిందిగా విజ్ఞప్తి చేశారు.

పార్లమెంట్ సభ్యుడు శ్రీ పులివెంకట రెడ్డి కనిగిరి తాలూకా దుర్భర పరిస్థితులను వివరించారు.

శ్రీ పి రంగారెడ్డి ఎలువురు ప్రతినిధులు చెప్పిన విషయాన్నీ విని తగిన సహాయమందించగలనని అన్నారు. బోడవార సర్పంచ్ శ్రీ వీరాంజనేయులు కూడా మాట్లాడారు. సమితి అధ్యక్షుడు వందన సమర్పణ చేశారు.

రాంచి, జూన్ 29 రిజర్వ్ బ్యాంక్ ... హెవీ ఇంజనీరింగ్ కార్పొరేషన్ కొత్త మేనేజింగ్ డైరెక్టర్ ... నియామకం ... ద్వారా తెలిసింది.

హనుమకొండ పంచాయితీ సమితిలో జూన్ 20 న ఇరిగేషను బావులను గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్ సి శరీన్ పరిశీలిస్తున్నప్పటి దృశ్యం

కాకినాడ ఎరువుల ఫ్యాక్టరీ ఉత్పత్తి నాటికి రేవు అభివృద్ధి

—శ్రీ శరీన్ హామీ

కాకినాడ, జూన్ 29 ఎరువుల ఫ్యాక్టరీ మరే ప్రదేశానికి తరలించే ప్రశ్న లేదని హామీ ఇస్తూ ఆ ఫ్యాక్టరీ పనిచేయడం ప్రారంభించే సమయానికి 1977 లోపున కాకినాడ పోర్టు అభివృద్ధి చేయబడుతుందని గవర్నరు సలహాదారు శ్రీ హెచ్ సి శరీన్ మొన్న ఇక్కడ స్వయం ఉపాధి పథకాన్ని ప్రారంభించి, నిరుద్యోగులైన విద్యావంతులకు మంజూరు ఉత్తర్వులను అందజేస్తూ అన్నారు.

ఆయన గిరిజనులకు భూపట్టాల ప్రదానం కూడా చేశారు.

అంతకు ముందు ఆయన ఇక్కడకు రాగానే లాంచిలో సముద్రములోకి వెళ్ళి అక్కడనుంచి ఎరువులు ఫ్యాక్టరీ స్థలాన్ని చూచారు. పోర్టు ఆఫీసర్ కెప్టెన్ ఎం సత్యానందం, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం ఎస్ సంజీవిరావులు ఆయనకు పోర్టు వద్ద స్వాగతం చెప్పారు. ఆయన వెంట కలెక్టరు శ్రీ సయ్యద్ హైదర్‌రజా జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జి హనుమంతనాయుడు వున్నారు.

ఎరువుల ఫ్యాక్టరీ, పోర్టు అభివృద్ధికి సంబంధించిన సమస్యలు పరిశీలించడానికే తాను ఇక్కడకు వచ్చానని శ్రీ శరీన్ అన్నారు. స్వయం ఉపాధి పథకం అంటున్న పథకాన్ని ప్రత్యేక ఉపాధి పథకమని గానీ, ఉపాధి ఉత్పాదక పథకమనిగానీ అనాలని శ్రీ శరీన్ అన్నారు. ఈ పథకాలు విజయవంతం కావడానికి బ్యాంకు పత్రాల పరిశీలనను, సొమ్ము చెల్లింపులను శీఘ్రంగా జరపాలని బ్యాంకులకు విజ్ఞప్తి చేశారు.

ఆర్థిక, సాంకేతిక అవకాశాలను వినియోగించుకొని జాతీయ సంపద అభివృద్ధి కృషి చేయవలసిందిగా ఆయన నూతనపారిశ్రామికులకు విజ్ఞప్తి చేశారు. పట్టణ ప్రాంతాలలోను గ్రామీణ ప్రాంతాలలోనుకూడా పరిశ్రమలు నెలకొల్పినవే గాని అభివృద్ధి సాధ్యంకాదన్నారు.

రాష్ట్రంలో చతుర్థ ప్రణాళికాంతానికి 800 మెగావాట్లు, ఐదవప్రణాళిక ఆఖరుకు 2300 మెగావాట్ల విద్యుచ్ఛక్తి అదనంగా ఉత్పత్తి కాగలదని ఆయన అన్నారు.

కాలేజీలలో ఇంగ్లీషు మీడియం సెక్షన్లు ప్రారంభించడానికి చేసిన విజ్ఞప్తిపై, ఆయన ప్రజా ప్రభుత్వం గైకొన్న దీర్ఘకాల రాజకీయ ప్రధాన నిర్ణయానికి విరుద్ధంగా తానేమీ చేయజాలనన్నారు.

అంతకుముందు ఆఫీసర్ల క్లబ్‌లో జరిగిన ఈ సమావేశానికి జిల్లా కలెక్టరు శ్రీ సయ్యద్ హైదర్‌రజా, స్వాగతం చెబుతూ స్వయం ఉపాధి పథకం క్రింద 400 పథకాలు ఆమోదింపబడినవన్నారు. ఇంతవరకు పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో 287 పథకాలకు ఆర్థిక సహాయం చేయడానికి అంగీకరించ బడిందనిఅన్నారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం ఎస్ సంజీవరావు, కాకినాడకు ఎరువుల ఫ్యాక్టరీమంజూరు లభింపజేసినందుకు పోర్టు అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు కృతజ్ఞత వెల్లడించి కాకినాడకు మిక్కిలి పెద్దదైన ఇండస్ట్రియల్ ఎస్టేట్‌ను మంజూరు చేయవలసిందిగా కోరారు. ధవళేశ్వరంలో థర్మల్ విద్యుత్‌కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలో ఎగుమతులు జరిపే మండలాన్ని ఏర్పాటు చేయాలనీ, దానిని కాకినాడలో నెలకొల్పాలనీ కోరారు. కాకినాడలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులలో ఇంగ్లీషు మీడియం సెక్షన్లను మంజూరు చేయాలనీ కూడా ఆయన కోరారు.

పరిశ్రమల డిప్యూటీ డైరెక్టరు శ్రీ కె నరసింహారావు వందన సమర్పణ చేశారు.

మహిళా సంక్షేమకేంద్రం ప్రారంభోత్సవం

గవర్నరు సలహాదారు శ్రీ హెచ్ సి శరీన్, మొన్న ఇక్కడ మహిళా సంక్షేమ కేంద్రానికి ప్రారంభోత్సవం ... మహిళలు వెనుకబడిన వర్గానికి చెందినవారు కారనీ, వారు ఇళ్ళనెలుపల తమ శక్తిని సమాజసేవలో వినియోగించాలనీ అన్నారు. ఇలాటి కేంద్రాలలో మహిళలకు వివిధ కళలలో ఎప్పుడుఅద్వారా శిక్షణ ఇవ్వవచ్చునన్నారు. భారత దేశంలో తయారయే వాణ్యమైన వస్తువులకు విదేశాలలో గిరాకీ వున్నందున పేద స్త్రీలు వాటిని ఉత్పత్తి చేసి ఆదాయాన్ని పొందవచ్చునన్నారు.

గోదావరి ... నిధులు సమకూర్చడానికి ప్రయత్నిస్తానని శ్రీ శరీన్ అన్నారు.

రాష్ట్రంలో మామూలు పరిస్థితులు

జీపు లారీని ఢీకొనగా ఇద్దరి మృతి

మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాఖపట్నం, జూన్ 28 చిట్టివలస—విశాఖపట్నం రోడ్డుపై పెద్దిపాలెం వద్ద గత సోమవారంనాడు ఒక జీపుకారు లారీని ఢీకొనగా సంభవించిన ప్రమాదంలో ఇద్దరు మరణించారనీ, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారనీ ఇక్కడకు అందిన సమాచారం వలన తెలుస్తున్నది.

సింగనబండ నుంచి విశాఖపట్టణం వైపు వెడుతున్న ఆ జీపుకారులో పిల్లలతో సహా 15 మంది ఒక వివాహ బృందం వున్నారనీ, ఆ జీపు అదే దిక్కుగా ప్రయాణం చేస్తున్న ఒక లారీని దాటిపోవడానికి ప్రయత్నించగా ఎదురుగా వస్తున్న మరొకలారీని ఢీకొన్నదనీ జిల్లా పోలీసుసూపరింటెండెంట్ శ్రీ పి సత్యనారాయణరెడ్డి తెలియజేశారు. ఇరవై సంవత్సరాల వయసుగల ఒక యువకుడు అక్కడికక్కడే మరణించగా మరొకరు అదే రోజున కె జి ఆసుపత్రిలో మరణించారు. తీవ్రంగా గాయపడిన వారిద్దరినీ కె జి ఆసుపత్రిలో చేర్చారు.

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అబిద్ ఆలీ మృతికి గవర్నరు సంతాపం

హైదరాబాద్, జూన్ 29 ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ ఖండూభాయ్‌దేశాయ్ పాత కాంగ్రెస్ నాయకుడు, విద్యాశాఖ మాజీ ఉపమంత్రి శ్రీ అబిద్‌ఆలీ స్మృతికి మొన్న యిక్కడ సంతాపం ప్రకటించారు.

ఆయన మరణంవల్ల దేశం ఒక ... వాదిని, అంకితమైన దేశభక్తుని కోల్పోయింది—అని గవర్నరు సంతాప సందేశంలో పేర్కొన్నారు.

భద్రాచలం దేవస్థానానికి సినీనటుల విరాళం

భద్రాచలం, జూన్ 29 భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆవరణలో ఇటీవల 'అందాలరాముడు' చిత్రానికి కొన్ని దృశ్యాలు తీసుకున్న సందర్భంలో అక్కినేని, లత, రాజబాబు, జానియర్ కాంచన, నాగభూషణం, చిత్రనిర్మాతలు దేవస్థానానికి రు 1116 విరాళాన్ని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ పి నాగిరెడ్డికి అందజేశారు.

నటీనటులను అక్కినేని ఫాన్స్ ఘనంగా సత్కరించారు.

వివాహాలు

పేటేరు, జూన్ 29 శ్రీ అడిగోపుల చెంచయ్య కుమారుడు చి చిరంజీవి ... శ్రీ వీరన్న కుమార్తె ... వివాహం ... నెల 10 వ తేదీన వివాహం జరిగింది.

వరంగల్ జిల్లా చేనేత పారిశ్రామికుల దుస్థితి

వరంగల్, జూన్ 29 వరంగల్ జిల్లాలోని చేనేత పారిశ్రామిక కుటుంబాలు నూలు దొరకక మగ్గములపై జీవించే చేనేతపారిశ్రామికులు చేతినిండా పనిలేక కడుపునిండా తిండిలేక ఆకలితో అలమటించేదుస్థితి చేకూరిందని జిల్లా చేనేత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కూచన రాజవీరు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఆయన ఇంకా ఇలా అన్నారు: "నూలు కంట్రోలు ఉత్తర్వు మార్చి 13 వ తేదీన వెలువడిన నాటి నుండి చేనేత పరిశ్రమకు చేనేత పరిశ్రమపై ఆధారపడి జీవించే పారిశ్రామికులకు తీవ్ర ప్రతిష్టంభన ఏర్పడింది. ఏప్రిల్ నెలలో జారిచేయబడిన ఉత్తర్వు అమలు పరుచడంలో ప్రభుత్వ యంత్రాంగం చర్య తాబేటి నడకగా తయారైంది."

"కంట్రోలు పెట్టిన పిదప అధికార్ల అలసత్వం అసమర్థత అవినీతివల్ల పర్మిట్ల జరిలో జాప్యం జరుగుతున్నది మగ్గాలజాబితా తయారైన వాటికి మగ్గానికి కోట అడహక్ నూలు సరిగా అందక పోవడం వల్ల చేనేత పారిశ్రామికులు ఆఫీసులచుట్టు పడిగాపులు కాస్తున్నారు. మార్చినెల కోటాకు దొరికిన పర్మిట్లకు పెడరేషన్ డిపోలో నూలు దొరకక కూడ చాలా అవస్థలకు గురి యగుచున్నారు."

"చేతినిండా పనివున్నప్పుడే కడుపునిండా తిండి దొరికేది కాదు. నూలు లేదు పనిలేని యీ దుస్థితిలో జీవితావసర వస్తువుల అధిక ధరల సంకటస్థితిని యెదుర్కొనక కొనుగోలు శక్తి ఉడిగిన చేనేత పారిశ్రామికుల దుస్థితి అంధకారబంధురమై పోగలదు. కావున పారిశ్రామికుల ప్రాణాలను కాపాడుటకు ప్రభుత్వము వారు సత్వరమే నూలు సప్లయికి తగు చర్యలు గైకొనాలని" వారు ఆ ప్రకటనలో తెలిపారు.

నూలు సరఫరా కంట్రోలు విధానం విఫలం

శ్రీ ప్రగడకోటయ్య ప్రకటన

విజయవాడ, జూన్ 29 మరమగ్గాల ఏరెలు, దోవతులు, తువాళ్ళు ఉత్పత్తి చేయడాన్ని నిషేధిస్తూ, తమిళనాడు ప్రభుత్వం త్వరలో శాసనం తయారుచేయనున్నందుకు ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య హర్షం ప్రకటించి, మిగిలిన రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత పరిశ్రమకు రక్షణకల్పించడానికై ఇటువంటి చర్య గైకొనడం అవసరమన్నారు. ఇతర రాష్ట్రాలలోని వస్త్రాల మిల్లులు, మరమగ్గాలు, తయారుచేసే ఏరెలు, దోవతులు, తువాళ్ళు తమిళనాడు మార్కెట్‌లోకి రాకుండా చర్య తీసుకోవాలని ఆయన తమిళనాడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నూలు సరఫరాకై ప్రభుత్వం అనుసరిస్తున్న కంట్రోలు పంపిణీవిధానం పూర్తిగా విఫలమైనదనీ, రాష్ట్రంలో లక్షలాది చేనేత కార్మికులకు నూలు సక్రమంగాఅందక ఇబ్బంది పడుతున్నారనీ ఆయనన్నారు. వీరిలో చాలా మందికి మార్చి కోటలే లభించలేదని ఏప్రిల్ కోటా సంగతి భగవంతునికి తెలియాలని ఆయనన్నారు.

అధ్యాపకుల కోరికలు ఆమోదించాలి

ప్రభుత్వానికి గుడివాడ బార్ అసోసియేషన్ విజ్ఞప్తి

గుడివాడ, జూన్ 29 అనుబంధ కళాశాలల అధ్యాపకుల న్యాయమైన కోరికలను ఆమోదించవలసిందిగా గుడివాడ బార్ అసోసియేషన్ నిన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ప్రభుత్వ కాలేజీలలో వంటిహక్కులనే అనుబంధ కళాశాలల అధ్యాపక సిబ్బందికి కూడా కల్పించాలని కూడా కోరారు. ప్రభుత్వము, అధ్యాపక సిబ్బంది కూడా సమాజం శ్రేయస్సు దృష్ట్యా, వెంటనే సమ్మె విరమించ ... కల్పించాలని బార్ అసోసియేషన్ ... చేసింది.

శ్రీ కె లక్ష్మణస్వామి అధ్యక్షత వహించారు.

రు. 25 లక్షల వ్యయంతో దక్షిణ మధ్య రైల్వేలో ప్రయాణీకులకు సౌకర్యాలు

హైదరాబాద్, జూన్ 29 1973—74లో రైలు ప్రయాణీకుల సౌకర్యార్థం కొన్ని వసతులను కల్పించడానికి రైల్వే బోర్డు దక్షిణ మధ్య రైల్వేకు రు 25 లక్షలను కేటాయించినదని రైల్వే సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ టి వి రాజానిన్నయిక్కడ తెలియ జేశారు.

దక్షిణ మధ్య రైల్వే ప్రయాణీకుల సౌకర్యార్థం పరిశీలక సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ, 1972—73లోరు 32.10 లక్షలు ఖర్చు కాగలదని, 1974—75 సంవత్సరానికి రు 40 లక్షలు కేటాయించవలసిందిగా రైల్వే బోర్డును కోరనున్నామని అన్నారు.

1974—75 లో ప్రయాణీకుల సౌకర్యార్థం కల్పించవలసిన వసతులకు ఒక కార్యక్రమం రూపొందించబడినదని, ఈ కార్యక్రమం క్రింద విశ్రాంతి గదులకు బదులుగా ప్లాట్ ఫారమ్‌లపై కప్పు వేయబడగలుతుందని శ్రీ రాజ చెప్పారు.

స్టేషన్ల విద్యుద్దీకరణ, ప్లాట్‌ఫారమ్ విస్తరణ, వాటర్ కూలర్లును, ఫలహార శాలలను ఏర్పాటు చేయడం, మరికొన్ని అంశాలపై సంఘం చర్చలు జరిపినది.

ప్రయాణీకులకై కల్పించబడిన సౌకర్యాలను వారు సక్రమంగా వినియోగించుకునేలా చూడడానికి కృషి చేయాలని ఆయన సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

జంటనగరాలలో షెల్టర్లు

రు 5 లక్షలతో ఆర్. టి సి. చే నిర్మాణం

హైదరాబాద్, జూన్ 29 జంటనగరాలలోని కొన్ని ముఖ్యమైన ట్రాఫిక్ పాయింట్ల వద్ద ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్‌వారు రు 5 లక్షల వ్యయంతో కొన్ని షెల్టర్లను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న కొన్ని షెల్టర్లను మరమ్మత్తు కూడా చేశారు.

ప్రయాణీకుల సౌకర్యార్థం హెచ్చు సంఖ్యలో షెల్టర్లను ఏర్పాటు చేయడానికి ఆర్ టి సి ఒక పథకం రూపొందించింది. ఈ పథకం క్రింద వదాన్యులు, వ్యాపార వేత్తలు, హోటళ్ళు, ఇతర సంస్థలవారు ఈషెల్టర్లను సాంఘికసంక్షేమార్గం షెల్టర్లను నిర్మించవచ్చును. షెల్టరునమూనా కూడా ఆర్ టి సి వారే రూపొందించారు. వీటిని నిర్మించేవారు అయిదు సంవత్సరాలపాటు 6 షెల్టర్లపై అడ్వర్టయిజ్‌మెంట్లనువేసుకోవచ్చును. ఆతరువాత షెల్టరు ఆర్ టి సి వారికి చెందుతుంది. ప్రస్తుతంఉన్న షెల్టర్లను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజలు సహకరించాలని ఆర్ టి సి వారు విజ్ఞప్తి చేశారు.

బొంబాయి, మద్రాసువంటి నగరాల్లో ప్రయాణీకులసౌకర్యార్థం మునిసిపాలిటీ షెల్టర్లను నిర్మించి వాటిని రాష్ట్రరవాణా కార్పొరేషన్‌వారికి ఇస్తున్నారు.

షెడ్యూల్డు తెగలుగా సుగాలీల పరిగణన

పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టడానికై కేంద్రం యోచన

హైదరాబాద్, జూన్ 29 తెలంగాణాతోపాటు మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో లంబాడీలను లేదా సుగాలీలను షెడ్యూల్డు తెగలుగా ప్రత్యేకంగా గుర్తించడానికి పార్లమెంటులో ఒక బిల్లును ప్రవేశపెట్టే విషయమై కేంద్రం పరిశీలిస్తున్నది.

రాష్ట్ర కాంగ్రెస్ ఉన్నతాధికార సంఘం సభ్యుడు శ్రీ ఎ చక్రపాణికి కేంద్ర హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ రామ్‌నివాస్ మీర్ధా వ్రాసిన లేఖలో ఈ విషయం వెల్లడించారు.

ఈ పోగా వెనుకబడిన తరగతులకు అనుమతించిన సదుపాయాలనే సుగాలీలకు కూడా విస్తరింప చేయాలని శ్రీ మీర్ధా ఆలేఖలో తెలియ చేశారు.

శ్రీ కె. సి పి. డైరెక్టరు శ్రీ రాఘవరావుకు జోహారు

ఉయ్యూరు, జూన్ 29 ఉయ్యూరు కె సి పి లిమిటెడ సంస్థ డైరెక్టర్ శ్రీ ఎ వి రాఘవరావు మృతికి సంతాపం ప్రకటించే నిమిత్తం కె సి పి ఆఫీసర్లు, సిబ్బంది, సర్కారులు, రాయల్ ... రిక్రియేషన్ క్లబ్, ... సంస్థ ఆవరణలో సభ జరిపారు. కె సి పి సంస్థ అభివృద్ధికి తోడ్పడిన శ్రీ రాఘవరావు సేవలను పలువురు కొనియాడి ఆయనకు జోహార్లు అర్పించారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎన్నికలు

గిద్దలూరు, జూన్ 29 వ్యవసాయ మార్కెట్‌కమిటి, ఎన్నికాధికారి, ఒంగోలు అసిస్టెంటు డైరెక్టర్ శ్రీ పి వి సీతారామశాస్త్రి అధ్యక్షతనసమావేశమై, అధ్యక్షులుగా గిద్దలూరు వాస్తవ్యుల శ్రీ పెరికంది వెంకటరామిరెడ్డి ఉపాధ్యక్షులుగా ... వాణ్యమ్మ ... ఎన్నుకొన్నారు.

ఆగ్నేయ రైల్వేలోని మరికొన్ని రైళ్ళలో 2 వ తరగతి రద్దు

కలకత్తా, జూన్ 29 జూలై 1 నుండి 4 రైళ్లల్లో, జూలై 2 నుండి 3 రైళ్లల్లో, జూలై 3 నుండి మరో రైల్లో రెండవ తరగతి వసతి తొలగించి వేయాలని ఆగ్నేయ రైల్వే నిశ్చయించడంతో ఈ మండలంలో రెండవ తరగతి సౌకర్యం వున్న ఘనత ఒక జతరైళ్లకే దక్కుతుంది అవి2 అపుహావురా— బొంబాయి మెయిల్, 1 డవున్ బొంబాయి — హావురా మెయిల్.

ఈ విధంగా రద్దుకానున్న రెండవ తరగతి స్థానంలో మూడవ తరగతి రిజర్వేషన్ బోగీలను ప్రవేశ పెడతారు.

రెండవ తరగతి వసతి రద్దు కానున్న హౌరా పూరీ ఎక్స్‌ప్రెస్ ఎగువ దిగువ రైళ్లల్లో, హావురా— రూర్కేలా ఎక్స్‌ప్రెస్ ఎగువ దిగువ రైళ్లలో, హావురా—రాంచి— హాటియా ఎక్స్‌ప్రెస్ ఎగువ దిగువ రైళ్లల్లో, మూడవ తరగతి బోగీలను ప్రవేశ పెడతారు.

3 అప్ హావురా — మద్రాసు మెయిల్లో జూలై 1 నుండి రెండవ తరగతి టూ—టయిర్ కోచీని ప్రవేశపెడతారు. ఈ విధంగానే 4 డవున్ మద్రాసు — హావురా మెయిల్లో జూలై 3 నుండి రెండవ తరగతి స్థానే టూ—టయిర్ రిజర్వేషన్ కోచి ఏర్పాటవుతుంది.

క్రమేణా రెండవ తరగతి వసతిని రద్దుచేస్తాటిస్తానే 3 వ తరగతి బోగీలను ప్రవేశపెట్టాలని బోగడ రైల్వేలు ప్రకటించిన పద్ధతి కనుగుణ్యంగా ఈ మార్పులు జరిగాయి. ఈ నిర్ణయాను సారం ఆగ్నేయ రైల్వేలో రెండు దఫాలు వేరో గేజులోని అన్ని రైళ్లతోపాటు బ్రాడ్‌గేజి మార్గంలో మొత్తం 21 జతల రైళ్లల్లో 2 వ తరగతి వసతి రద్దు చేయబడింది.

తొలిసారిగా ఆగ్నేయ రైల్వే 1972 నవంబరు 15 న ప్రయోగాత్మకంగా అనేక రైళ్లల్లో 2 వ తరగతి రద్దు చేసిన విషయం ఆంధ్రప్రభ పాఠకులకు విదితమే.

వర్తకుని వంచించ ప్రయత్నించిన ముగ్గురు వ్యక్తుల అరెస్టు

హైదరాబాద్, జూన్ 29 అసలైన కరెన్సీ నోట్లకు బదులు, రెట్టింపు పోర్జరీ కరెన్సీనోట్లు ఇవ్వగలమని సికింద్రాబాద్‌కు చెందిన ఒక వర్తకుడిని నమ్మించి మోసగించ యత్నించిన సందర్భంగా పోలీసులు యింటెలిజెన్స్ ... ఇక్కడ విజయవాడ సమీపంలోనిపోరంకికి చెందిన ముగ్గురిని అరెస్టు చేశారు.

కృష్ణారావు, నాగేశ్వరరావు అనే ఇద్దరు వ్యక్తులు వెంకటేశ్వరరావు అనే వ్యక్తితో కలిసి సికింద్రాబాద్‌కు చెందిన వర్తకుడు శ్రీ హనుమంతరావుకు అసలు కరెన్సీకి బదులు, రెట్టింపు పోర్జరీ కరెన్సీ ఇవ్వగలమని హామీ ఇచ్చారు. ఆ వర్తకునికి మరింత నమ్మకం కలగడానికి వారు ఆయనకు రెండు అసలైన పది రూపాయల నోట్లు కూడా ఇచ్చారు.

శ్రీ హనుమంతరావు ఈ సమాచారాన్ని పోలీసులకు తెలుపగానే సెంట్రల్ క్రైం బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ హాసేన్‌ఖాన్ ఒక వ్యూహం ప్రకారం యిక్కడ ... ఒక హోటల్‌వద్ద ఈ ముగ్గురిని ఎం ... తీసుకుని విచారిస్తున్నారు. పోలీసు అసిస్టెంట్ కమీషనర్లు శ్రీ బి ... రెడ్డి, శ్రీ కె నరసింహా ఈ కేసు గురించి దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్ర పంచాయతీ రాజ్ చాంబర్ సిఫార్సులపట్ల హర్షం

హైదరాబాద్, జూన్ 29 రాష్ట్ర అభివృద్ధి అధికారుల ... సంఘం ... ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ... రాష్ట్ర పంచాయతీ రాజ్ చాంబర్ ... రాష్ట్ర ... సమావేశం ... అధ్యక్షుడు శ్రీ ... హర్షం వ్యక్తం చేశారు.

... రాష్ట్రంలో వ్యవసాయ, పారిశ్రామిక, సహకార ... ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నక్సలైట్ నాయకుడు దిలీప్ కుందూ అరెస్టు

మిడ్నపూర్, జూన్ 29 ప్రముఖ నక్సలైట్ నాయకుడు, బెంగాల్, బీహార్, ఒరిస్సా ప్రాంతాల సి పి ఐ ఎం ఎల్ పార్టీ కార్యదర్శిఅయిన శ్రీ దిలీప్‌కుందూను ఖరగ్‌పూర్‌లో మొన్న అరెస్టు చేశారు.

బీహార్ ప్రాంతంలో ఉగ్రవాదపార్టీ కార్యకలాపాల నిర్వహిస్తున్న శ్రీ కుందూ ఖరగ్‌పూర్‌లో ... ప్రయత్నిస్తున్నారు.



అత్యధిక వెల 90 పైసలు 10.
స్థానిక పన్నులు అదనం
ఇండియా టొబాకో కంపెనీ లిమిటెడ్‌వారి శ్రేష్ఠమైన తయారీ.

నర్సరావుపేట యూనిట్ గ్రామాధికార్ల సమావేశం

నర్సరావుపేట, జూన్ 29 నర్సరావుపేట యూనిట్‌కు చెందిన గ్రామాధికార్లు [illegible] రులు జూన్ 22 వ తేదీన తమ సంఘం [illegible] క్కులు శ్రీ సి హెచ్ గోవిందరెడ్డి అధ్యక్ష [illegible] స్థానిక యు.ని బి ఒ హాలులో సమా[illegible] వ్యవసాయ "క్రాష్" కార్యక్రమాన్ని [illegible]ంచారు. [illegible] వ్యవసాయశాఖ నుండి తమ ద్వారా రైతు [illegible] సరఫరా చేయవలసిన విత్తనములకు డిపాజిట్లు ఎక్కువమొత్తం ఆలస్యమువేసి యున్న వలెనని, ఖర్చుగాక మిగిలిన విత్తనములు వాపసు తీసుకునే ఏర్పాట్లపైన మాత్రమే తమ స్వంత బాధ్యతపై విత్తనముల పంపిణీ బాధ్యత స్వీకరించబడగలదని తీర్మానించారు.

సమావేశములో జిల్లా కార్యదర్శి శ్రీ యస్. వి. క్రిష్ణారావు, వినుకొండ బ్లాక్‌యూనిట్‌కు చెందిన శ్రీ కె యల్. రెడ్డి ప్రసంగించారు. (మ. వి)

మీకు జ్ఞాపకం ఉందా మీ సైకిల్ ఎంతో బాగా నడిచిన ఆ రోజు—అది క్రొత్తగా ఉన్నప్పుడు?

ఇవాళ కూడా అదే విధంగా నడుస్తుంది— త్రీ-ఇన్-వన్ ఆయిల్ సంరక్షణతో

నిదానికి మీ సైకిలు ఎన్ని పాట్లు పడాలని? పాడైపోయిన రోడ్లు, ఎండ, వాన, బురద, దుమ్ము, అన్నీ దాని పాలే. అందువలన వయసు మీరే ముందే వృద్ధాప్యం వస్తే, దాని తప్పేముంది చెప్పండి?

మూడు రకాలుగా పనిచేసే త్రీ-ఇన్-వన్ ఆయిల్ మీ సైకిల్‌కు మూడు రకాలుగా రక్షణ కల్పిస్తుంది—

మృదుత్వాన్ని ఎప్పుడూ ఉండేలాగ ఇష్టే పెట్టుతుంది—అందుకే సాఫీగా, సునాయాసంగా నడుస్తుంది

సాఫీగా ఉంచుతుంది —ఎందువల్లనంటే మిగతా నూనెలకన్న పల్చనైనది, దుమ్ము వగైరాలను పేరుకోనియ్యదు గనక.

తుప్పు పట్టనియ్యకుండా కాపాడుతుంది —ఎందువల్లనంటే తుప్పు నుండి సంరక్షించగల ప్రత్యేకమైన పదార్థం దీనిలో ఉంది గనక

సైకిల్‌ను ఎప్పుడూ సర్కిక్రొత్తగా ఉంచుకోదలుచుకుంటే త్రీ-ఇన్-వన్ ఆయిల్ ఎప్పుడూ తప్పని సరిగా వాడండి.

మీరు మీ వస్తువులను ఎట్టి పరిస్థితులలోనైనా పూర్తిగా సరిగ్గా ఉంచుకోవాలంటే మాత్రం, త్రీ-ఇన్-వన్ ఆయిల్ వాడకుండా మీకు అది సాధ్యం కాదు.

త్రీ-ఇన్-వన్ ఆయిల్

మృదువుగా ఉంచుతుంది! సాఫీగా నడిపిస్తుంది!! తుప్పు పట్టనియ్యదు!!!



SM/3/6 tel * Licensed User of T. M.: Geoffrey Manners & Co Ltd.

సోమేశ్వరస్వామి కళ్యాణోత్సవాలు

పిఠాపురం, జూన్ 29: పిఠాపురం తాలూకా మల్లాం గ్రామంలో బాలాత్రిపుర సుందరీ సమేత శ్రీ సోమేశ్వరస్వామివారి కళ్యాణ మహోత్సవములసందర్భమున వైజ్ఞానిక కార్యక్రమములు ఈ నెల 11 నుంచి 15వ తేదీ వరకు జరిగాయి. ఈ కార్యక్రమములు శ్రీయుతులు కొప్పుల వెంకట కొండలరావు, పెన్నా సూర్యారావు, తుమ్మల శ్రీరామమూర్తి, బుద్దా వెంకట విశ్వేశ్వరరావు ప్రభృతుల సహాయ సహకారములతో జరిగాయి.

శ్రీ వేలూరి సూర్యనారాయణశాస్త్రి "అద్వైతము — శంకరులు" పై ఉపన్యాసము, శ్రీ వై. బాలసుబ్రహ్మణ్యమూర్తి దేవాలయము — సంస్కృతి పై ఉపన్యాసము, "శాంతిశ్రీ బౌద్ధము" "స్వాతంత్ర్యం" వారి కథ, శ్రీ బాలుబు వెంకట రామమూర్తి "ఉషాపరిణయం", శ్రీమతి డాక్టర్ పి విశాలాక్షి కుమారి "ప్రాచీన సాంప్రదాయము — భారతీయ తత్త్వము, ఉపన్యాసము", శ్రీ నిట్టల ప్రకాశ్ "నవ్యాంధ్ర యుద్ధం" బుర్రకథ, శ్రీ క్రోరా చంద్రశేఖరశాస్త్రి కంచుఢక్కా (శ్రీనాథుని పద్యములతోకూడిన ప్రసంగం), శ్రీ మాతా నిరంజనానందగిరి "గీతాతత్త్వము" శ్రీమాన్ శ్రీనివాస అప్పలాచార్యులుగారు "విశిష్టాద్వైతము — రామానుజులు", "రామాయణము — విశిష్టాద్వైతము", "సాహిత్యము — ప్రజలు" ఉపన్యాసములు, శ్రీ కంభంపాటి లక్ష్మీనారాయణ శాస్త్రి వయొలిన్, శ్రీ కోలంక మల్లేశ్వరరావు మృదంగం, "త్యాగయ్య సంగీత వాద్య కచేరి" శ్రీ మహీధర జగన్మోహనరావు "శక్తిపై క్రాంతి" ఉపన్యాసము, కుమారి యల్లాబండి రూ "దమయంతి స్వయంవరం" హరికథ మొదలగు వైజ్ఞానిక కార్యక్రమములు జరిగాయి.

కాళహస్తిలో త్యాగరాజు ఉత్సవాలు

శ్రీకాళహస్తి, జూన్ 29: శ్రీకాళహస్తిలో త్యాగరాజ ఉత్సవాలు జరిగిని గత శుక్రవారం ఉదయం శ్రీ త్యాగరాజస్వామి వారి చిత్రపటమును భక్తి పథ భవనము నుండి నాదస్వర విద్వాన్ శ్రీ వి. గురవయ్య బృందంవారి మంగళ వాద్యములతో శ్రీకాళహస్తీశ్వరుని ఆలయమందలి శతస్తంభ రాయలమంటపము వరకు తీసుకొని వచ్చినారు. అనంతరం భక్త పథ నిలయ విద్యాంసులు హరినామ సంకీర్తన లగావించారు. ఆనాటి రాత్రి జరిగిన కార్యక్రమములో చెన్నై వాస్తవ్యురాలు కుమారి జి రామకుమారి భాగవతారిణి హరికథా కాలక్షేపం చేశారు.

శనివారం రాత్రి మద్రాసు వాస్తవ్యులు రేడియో గాయకురాలు శ్రీమతి పద్మాక్షి శ్రీధర్‌బృందంచేపాటకచ్చేరి జరిగింది ఆదివారం రాత్రి మద్రాసు వాస్తవ్యులు వైదేహి శ్రీమతి వసంత శరవణన్ మరియు శ్రీమతి కమల నారాయణస్వామి వీణ కచ్చేరి జరిగింది. ఈకార్యక్రమానంతరం మద్రాసు వాస్తవ్యులు తిరువళ్లి సిస్టర్స్ కృష్ణకుమారి పద్మావతి మరియు ఇందువతి భరతనాట్యం ప్రదర్శించారు

సోమవారం శ్రీ కాళహస్తి తాలూకా నాయీ బ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యమున నాదస్వర విద్వాంసులు రేడియో ఆర్టిస్టు అయిన శ్రీయుతులు దాలయ్య, కోటయ్య బృందం వారుమంగళ వాద్యములతో తిరువీధుల లవుత్సవం జరిగినది శ్రీ వి ఆర్.ఆర్. ఆచార్య వందన సమర్పణ గావించారు. మ వి.

టెక్స్‌టైల్ సెంటర్

విజయవాడ, జూన్ 29 : భారతదేశంలో ప్రముఖ మిల్లులు తయారుచేసేఅన్నిరకముల వస్త్రములను విక్రయించే టెక్స్‌టైల్ సెంటర్ పోరూముకు జూన్ 20 వ తేదీ ఉదయం ఇక్కడ బీసెంటురోడ్డులో శాస్త్రోక్తంగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ పోరూమును మద్రాసు నిపుణులు తీర్చి దిద్దారు.

అణ్వస్త్ర యుద్ధ ప్రమాద నివారణకు నిజమైన అవకాశాలు

గతంలోకంటె ఇపుడు హెచ్చుగా వున్నట్లు పారిస్ విందులో శ్రీ బ్రెజ్నేవ్ ఉద్ఘాటన

పారిస్, జూన్ 29. ప్రాచ్య పాశ్చాత్య దేశాల మధ్య సంబంధాల అభివృద్ధికి అణ్వస్త్ర యుద్ధ ప్రమాద నివారణకు ఇపుడు నిజమైన అవకాశాలు ఏర్పడినట్లు సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్ మొన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

ఫ్రెంచి ప్రెసిడెంట్ శ్రీ జార్జెస్ పాంపిడో నిన్న మధ్యాహ్నం తన గౌరవార్థం చేసిన విందులో శ్రీ బ్రెజ్నేవ్ ప్రసంగిస్తూ "ప్రచ్ఛన్న యుద్ధ ప్రమాదాలను అధిగమించడానికి ఇప్పటికే ఎంతో కృషి జరిగిందని వక్కాణించారు.

"నా అమెరికా పర్యటన ఫలితాలవల్ల కలిగిన ఆశలు ఫలించాయి" అని ఆయన తెలిపారు.

అణ్వస్త్ర యుద్ధ నిరోధానికి అమెరికాతో కుదిరిన ఒప్పందం ప్రాముఖ్యత గురించి ఆయన వక్కాణిస్తూ "ఈ రెండు దేశాల మధ్య అణ్వస్త్ర యుద్ధాన్ని నిషేధించడమేగాక ఇతర దేశాలకు కూడా అణ్వస్త్ర యుద్ధ ప్రమాదాన్ని తొలగించడానికి తగినన్ని చర్యలు తీసుకొనడం" ఒప్పందం ధ్యేయమని అభిభాషించారు.

యూరప్ ఖండమంతటా శాంతియుత సహకారం విషయంలో సోవియట్ యూనియన్, ఫ్రాన్సు ప్రముఖ పాత్ర వహించగలవనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

యూరప్ వ్యవహారాలలో రష్యా, ఫ్రాన్సుల మధ్య సహకారానికి ఎన్నో అవకాశాలు గలవని శ్రీ బ్రెజ్నేవ్ అన్నారు.

వియత్నాంలో శాంతి ఒప్పందం పట్ల శ్రీ బ్రెజ్నేవ్ హర్షం వ్యక్తం చేస్తూ ఆఒప్పందం ప్రపంచంలో అత్యంత తీవ్రమైన సమస్యలలో ఒక దానిని పరిష్కరించిందని అలాగే పశ్చిమాసియాలో కూడా ఒక పరిష్కారం అవసరమనే అభిప్రాయం బలపడుతున్నదని అన్నారు.

ప్రెసిడెంట్ పాంపిడో కూడా విందులో ప్రసంగిస్తూ శ్రీ బ్రెజ్నేవ్‌తో తాను జరిపిన చర్చలు తానాశించిన విధంగానే జరిగాయని తాము మరొకసారి సమావేశం కాగలమని ఈ సమావేశాలు తమ ఉభయ దేశాల ప్రజలకు యూరప్‌కు, ప్రపంచ శాంతికి తోడ్పడగలవని అభిభాషించారు.

ఆయన శ్రీ బ్రెజ్నేవ్‌ను ఉద్దేశించి "నేను మిమ్ములను వ్యక్తిగతంగా కలుసుకొని మన సంబంధాలను ఉత్తరం చేసుకోనికెప్పుడూ సిద్ధమే" అన్నారు

వచ్చే ఏడాది శిఖరాగ్ర సమావేశం

పారిస్, జూన్ 29. ఫ్రాన్స్ ప్రెసిడెంట్ పాంపిడో సోవియట్ నాయకుడు శ్రీ బ్రెజ్నేవ్‌ల మధ్య మూడు రోజుల చర్చలు నిన్న ముగిసిన పిమ్మట వెలువడిన ఒక అధికార ప్రకటనలో ఫ్రాన్స్, రష్యాల మధ్య సహకారాన్ని పటిష్ఠం చేయడానికి ఆ రెండుదేశాలు తమ దృఢ నిర్ణయాన్ని వ్యక్తం చేశాయి.

'టాస్' ఈ విషయం తెలుపుతూ ఈ ఉభయ దేశాల నాయకులు వచ్చే ఏడాది ఆరంభంలో శిఖరాగ్ర సమావేశం జరుపగలరని తెలిపింది.

మూడు రోజులపాటు జరిగిన చర్చలలో ఈ ఉభయ నాయకులు తమ రెండు దేశాలు మధ్య సదవగాహన అభివృద్ధికి ఫ్రాన్స్, రష్యాల శిఖరాగ్ర సమావేశాలు అవసరమని వక్కాణించారు.

సోవియట్ యూనియన్‌ను సందర్శించ వలసిందన్న శ్రీ బ్రెజ్నేవ్ ఆహ్వానాన్ని ప్రెసిడెంట్ పాంపిడో అంగీకరించినట్లు ఆ ప్రకటనలో తెలిపారు. శ్రీ బ్రెజ్నేవ్ మాస్కోకు తిరిగి వెళుతూ ఆయనను ఆహ్వానించారు.

సిక్సన్, బ్రెజ్నేవ్ నిర్ణయాలకు సవాల్

చైనా అణ్వస్త్ర పరీక్షపై పరిశీలకుల వ్యాఖ్య

పెకింగ్, జూన్ 29 చైనా ఇటీవల జరిపిన ఉదజని బాంబు పాటవపరీక్ష నిక్సన్, బ్రెజ్నేవ్‌ల శిఖరాగ్ర నిర్ణయాలకు, అణ్వస్త్ర యుద్ధ నివారణ, ప్రపంచ శాంతి పరిరక్షణకై జరిగిన ఒప్పందాలకు ప్రత్యక్ష సవాలుగా నంటిదని పెకింగ్‌లోని దౌత్యపరిశీలకులు వ్యాఖ్యానించారు.

ఇతర దేశాల ప్రయోజనాలతో నిమిత్తం లేకుండా ప్రపంచ సమస్యలను పరిష్కరించే బాధ్యత తమమీదే ఉన్నట్టు, రష్యా, అమెరికాలు వ్యవహరించడంపట్ల చైనా తన నిరసన భావాన్ని ఈ రూపేణా వ్యక్తం చేసినట్లు భావించవలసి వస్తుందని పరిశీలకులు అన్నారు.

మాస్కో ప్రకటన

చైనా కొత్తగా జరిపిన అణ్వస్త్ర పాటవ పరీక్షపై సోవియట్ పత్రికలు విస్మయం ఎట్టి వ్యాఖ్యానం చేయకుండా, జపాన్, ఆస్ట్రేలియాల నిరసన ప్రకటనలతో, కేవలంవార్తను మాత్రం ప్రచురించాయి.

నిక్సన్, బ్రెజ్నేవ్‌ల ఒప్పందాలకు సవాల్ చైనా ఈ అణ్వస్త్ర పరీక్ష జరిగినట్టు మాస్కో లోని దౌత్యవర్గాలవారు భావిస్తున్నారు.

సమితి కార్యదర్శి విచారం

చైనా అణ్వస్త్ర పరీక్షపట్ల మిత్రరాజ్య సమితి కార్యదర్శి శ్రీ కర్ట్ వాల్డీమ్ 'విచారం' వ్యక్తంచేశారు

అణ్వస్త్ర పరీక్ష జరపడానికి ఫ్రాన్స్ సాగిస్తున్న సన్నాహాలు తన కెంతో బాధ పని కూడా ఆయన ఆవేదన వెలిబుచ్చారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిలిపివేయు సిన తక్షణావశ్యకతను గురించిమిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో వచ్చే సమావేశం చర్చించనున్నది

జపాన్ అధిక్షేపణ

లానార్ ప్రాంతంలో చైనా కొత్తగా జరిపిన అణ్వస్త్ర పరీక్షపట్ల తీవ్ర అధిక్షేపణ తెలియచేస్తూ, జపాన్ ప్రభుత్వం చైనాకు ఒక లేఖ పంపినట్లు 'టాస్' వార్తా సంస్థ పేర్కొన్నది

శాసన సభ్యులకు రైల్వే పాస్‌ల బదులు కూపన్లు

తిరువేంద్రం, జూన్ 29 కేరళ శాసన సభ్యులకు ఆరువేల మైళ్ళవరకు దేశంలో ప్రయాణం చేయడానికి ఇకనుంచి రైళ్ళలో మొదటి తరగతి ప్యాస్‌ల బదులు రైల్వే కూపనులు ఇస్తారు.

ప్యాస్‌ల బదులు ఈకూపన్ల పద్ధతిని ప్రవేశపెట్టే ఒక సవరణ బిల్లును రాష్ట్ర శాసనసభ నేడు ఎట్టి చర్చలేకుండా ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఆర్థికమంత్రి డాక్టర్ కె జి. అడియోడి ఈబిల్లును ప్రవేశపెడుతూ రైల్వేబోర్డు కోరిక దృష్ట్యా ఈసవరణ చేసినట్లు చెప్పారు.

సత్యవరంలో హరిజనులకు నివేశనస్థలాలకు పట్టాలు

సత్యవరం, జూన్ 29. పశ్చిమ గోదావరిజిల్లా సత్యవరం గ్రామంలో హరిజన పేటలోని ప్రత్యేక ఎలిమెంటరీ పాఠశాల ప్రారంభోత్సవం ఇటీవల జరిగింది. ఈసందర్భంగా జరిగినసభకు ప్రాజెక్టు ఆఫీసరు శ్రీ ధన్వంతరరెడ్డి అధ్యక్షత వహించారు. ఆ సభలో కలెక్టరు శ్రీ గోవిందరాజన్ 30 మంది హరిజనులకు నివేశన స్థలాలకు పట్టాలను పంచిపెట్టారు హెచ్చు లాభంబడి వంగడాలను సాగుచేసి అధికోత్పత్తికి తోడ్పడాలని గ్రామస్థులకు కలెక్టరు విజప్తిచేశారు.

కొత్తభావయ్య చౌదరిమృతికి ప్రొఫెసర్ రంగా సంతాపం

నిడుబ్రోలు, జూన్ 29. సంగం జాగర్లమూడి వాస్తవ్యులు చరిత్ర పరిశోధకుడు పండితుడు, అయిన శ్రీ కొత్త భావయ్య చౌదరి జూన్ 22 వ తేదీన మరణించారు. ప్రొఫెసర్ ఎన్. జి. రంగా శ్రీ భావయ్య చౌదరి మృతికి తన గాఢ సంతాపం తెలియచేస్తూ —శ్రీ చౌదరి చిలుకూరి వీరభద్రరావు, డాక్టర్ ఎం. ఎం. రామారావు, ఎం. సోమశేఖరశర్మగార్ల వంటి ప్రముఖ చరిత్రకారుల అడుగుజాడలను అనుసరించి విశిష్ట స్థాగల పండితుడుగా ప్రసిద్ధికెక్కారని జోహార్లు అర్పించారు. ఆయన కుటుంబానికి ప్రొఫెసర్ రంగా సానుభూతి తెలియజేశారు.

సంఘర్షిత ప్రాంతాల్లో సంచార శాంతిదళాలు

సైగాన్, జూన్ 29: వియత్నాంకాల్పుల విరమణకు ముప్పు కల్గించే సంఘర్షిత ప్రాంతాలను దర్శించేటందుకు సంచార శాంతి పరిరక్షక దళాలను నెలకొల్పాలని తాత్కాలిక విప్లవ ప్రభుత్వం, సైగాన్ సైనికప్రధాన కార్యాలయంనిన్న సూత్రప్రాయంగా అంగీకరించాయి. అయితేఈదళాలు సంఘర్షణ జరిగే ప్రాంతాలకు వెళ్ళినప్పుడు అవినిరవేర్చవలసిన బాధ్యతలగురించి ఇంకా రెండు పక్షాలమధ్య ఒక అంగీకారం కుదరలేదు.

పసికందుల వెన్నెలచిందులు

శ్రీ గిరిజా గైడ్స్

3.4.5 తరగతులకు ప్రతిగైడునందు అన్నిసబ్జక్ట్సుడంటాయి! ఏదో మాప్రతి!

ఏ. వి. రాఘవరావు, ఎం.ఎస్‌సి. బి.ఇ.

21-6-1916 — 27-6-1973

డైరెక్టర్ :

ది కె. సి. పి. లిమిటెడ్

ది ఇమ్‌కో (EIMCO) కె. సి. పి. లిమిటెడ్

ది ఆంధ్ర సిమెంట్ కో. లిమిటెడ్

ది కె. ఐ. సి. లిమిటెడ్

పార్టనర్ :

పయనీర్ కన్‌స్ట్రక్షన్ కో. లిమిటెడ్

మరియు ఇతర సంస్థలు.

మేము విదేశాలకు వెళ్ళుచున్నాము!

నాణ్యతయే మా ప్యాస్‌పోర్టు

వివరణ: ప్లాస్టిక్ ఎమల్షన్ పెయింట్

మా కలకత్తా ఫాక్టరీ 1973, మే నెలలో ఒక ఎగుమతి ఆర్డరుతో తిరిగి తెరువబడింది. ఈ ఫాక్టరీ రెండు దశాబ్దాల పైబడి వివిధ నిమిత్తాలకు పెయింట్లను నిక్కచ్చియైన నాణ్యతా పరిరక్షణతో ఉత్పత్తి చేస్తున్నది.

గతంలోవలెనే తమ సహకారము నందజేయవలసినదిగా మా ఖాతాదార్లకు, సరఫరాదార్లకు, హితైషులకు విన్నవిస్తున్నాము.

adlink/EIP/23/73

ఈస్ట్ ఇండియా పెయింటు అండ్ కెమికల్ వర్క్స్ లిమిటెడ్

కలకత్తా — పెందుర్తి, విశాఖపట్నం (ఆం. ప్ర) — మద్రాసు

ఫోన్లు : 56–3282/83–3972 43 అండ్ 44 22368

శీకాం

ఫ్లోరసెంట్ దీపపు అమరికలు

క్రాంప్టన్ ఇంజనీరింగ్‌వారి విశిష్టత మరియు సేవల మద్దతు గల్గివున్నాయి

సీకాం ఫ్లోరసెంట్ దీపాల అమరికలు వ్యాపార పారిశ్రామిక మరియు అలంకార సంబంధమైన అవసరాలకు అనుగుణ్యంగా వివిధ శ్రేణు లో లభిస్తాయి



ది క్రాంప్టన్ ఇంజనీరింగ్ కంపెనీ (మద్రాసు) లిమిటెడ్

49/51, సెకండ్ లైన్ బీచ్, మద్రాసు 600001

బ్రాంచీలు. బెంగళూరు - కోయంబత్తూరు - ఎర్నాకులము - మధురై - సికింద్రాబాదు - విజయవాడ,

ఆఫీసులు: బొంబాయి - కలకత్తా.

CE/7591

నాల్గవ రౌండులో విజయ్ అమృతరాజ్

లండన్ జూన్ 29 ఇక్కడ జరుగుతున్న వింబుల్డన్ టెన్నిస్ చాంపియన్‌షిప్స్‌లో భారత చాంపియన్ విజయఅమృతరాజ్ బ్రిటిష్ యువకుడు లాయిడ్‌ను 5 సెట్లలో ఓడించి నాల్గవరౌండు చేరాడు

విజయ్ మొదటి రెండు సెట్లు7—5, 6—4తో గెల్చిన తర్వాత బ్రిటీషర్3—6 2—6తో 2సెట్లు తీసుకొన్నాడు ఆఖరిసెట్లు జాగ్రత్తగా ఆడి ఆదను చిక్కనివేం 11వ గేము లాయిడ్ సర్వీసు నుండి చేపట్టి తన సర్వీస్‌తో పోటే ముగించాడు

ఇప్పటివరకు పోటీ. మేం ప్రథమ సీడ్ నష్టాసె 17నం.ం బోర్ (స్వీడన్) ప్రేక్షకులను ముఖ్యంగా పిన్నవయస్కులను విశేషంగా ఆకర్షిస్తున్నారు వారి ఆటలో నైపుణ్యం కూడా దీనికి ఎంతో దోహదమిస్తోంది.

మహిళలలో కోర్టు ఎవర్ట్ కింగ్, గులాగాంగ్ మిగిలిన వారికన్నా ఎక్కువ ప్రజ్ఞ చూపుతున్నారు ఇందుచే వీరు నల్గురు సెమీ ఫైనలు చేరుట తథ్యమనిపిస్తుంది.

కల్లిచారన్ సెంచరీ

ఎడ్జ్‌బోర్స్టన్, జూన్ 29. ఇక్కడ రాబర్ట్స్ జట్టుతో 3 రోజుల పోటీలో, వెస్టిండీసు క్రికెట్ జట్టు 378 పరుగులు చేసింది బహదూరుకుడుగా బాట్‌చేసి, లెఫ్ట్‌హాండర్ కల్లిచారన్ 3 సిక్సర్లు, 13 బౌండరీలతో 113 పరుగులు చేసేశాడు. ఒక బంతి సెవిలియన్ ఆర్ధము పగుల గొట్టింది. జూలియన్ కూడా 5 సిక్సర్లు చేశాడు స్కోరు.

వెస్టిండీసు జట్టు. 328(ఫ్రెడరిక్స్39, కల్లిచరన్ 113, జూలియన్ 55, వేడి94—3వి, అలం 99—3వి,)

నేపాల్‌కు అమెరికా కొత్త రాయబారి

శాన్‌క్లెమెంటే, జూన్ 29: నేపాల్‌లో అమెరికా రాయబారిగా శ్రీ విలియం కార్గోను (56) నామినేట్ చేసినట్లు ప్రెసిడెంట్ నిక్సన్ నిన్న ప్రకటించారు

శ్రీ కార్గో ఇప్పుడు విదేశాంగశాఖ ప్రణాళిక, సమన్వయ విభాగంలో అధికారిగా పని చేస్తు న్నారు.

శుచిత్వం! త్వరపడండి!

TGL

జులై 2 వ తేదీ నుంచి మా టిజిఎల్ సుధా ప్రీత్ గోధన్ పశుగ్రాసం పొడర్లు ఒకేసారి భారీ కొనుగోలుకు అనుకోని అద్భుతమైన బంపర్ బహుమతి పొందుటకు మా టిజిఎల్ బ్రాండ్ కాటిల్‌ఫీడ్ డీలర్‌తో వెన్వెంటనే సంప్రదించండి బహుమతులను చాలకాలం యివ్వడానికి హామీ ఇవ్వజాలము స్టాకు బహుపరిమితము మీపశువులు మరింతగా పాలుఇవ్వడానికి ఉచిత కాన్కలతో మీ వస్త్రాలు మరింత తెల్లగా చేసుకోడానికి మా బ్రాండ్ పశుగ్రాసాలనే వాడండి

ఇంకా ఇతర వివరాలకోసం మీ స్థానిక ఏజంటును సంప్రదించండి

ప్రాతినిధ్యం లేని ఏరియాలలో డీలర్‌షిప్‌కు దరఖాస్తులు కోరబడుచున్నవి

మెస్సర్స్ టి. జి. లక్ష్మయ్యశెట్టి అండ్ సన్స్

కాటిల్‌ఫీడ్ డివిజన్,

పోస్ బాక్సు నెం 28 ఆదోని - 518301

Printed and Published by MADABHUSHI KRISHNASWAMI on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITARADHYULA NAGESWARA RAO